THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 4
6 పేజీలు వెల : ఏడు నయాపైసలు
విజయవాడ: సోమవారం
4-1-1960

ఘరానా ప్రయాణీకులు

ఢిల్లీ, జనవరి 3:—

ఈ ఆర్థిక సంవత్సరంలో 26 లక్షల మంది టిక్కెట్లు లేని ప్రయాణీకులు పట్టుబడ్డారు. వీరి వద్దనుంచి రైల్వే ఉద్యోగులు మొత్తం రూ 57 లక్షలు జరిమానాల క్రిందా, టిక్కెట్లు మూల్యం క్రిందా వసూలుచేశారు. టిక్కెట్లు లేని ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్నదని రైల్వేవారి అంచనా.

ఉద్యోగులుచేసే అక్రమాల విచారణకు శాశ్వతఏర్పాట్లు చేయాలి

దక్షత కలవారితో పరిపాలన సాగించాలని దేశముఖ్ హితవు

కాంగ్రెసులో సమర్థుల సంఖ్య లోపించి అభివృద్ధి సరిగా సాగడంలేదని విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, జనవరి 3:—

ఉన్నతమయిన పదవులలో ఉన్నవారు చేసే అక్రమాలను విచారించుతూ ఉండడానికి ఒక శాశ్వత ఉన్నతాధికార న్యాయ విచారణ సంఘాన్ని నియమించాలని తాను లోగడ చేసిన ప్రతిపాదన, అవినీతి నిర్మూలనకు ఏకైక మార్గమని, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి ద్వారకానాథ్ దేశముఖ్ అన్నారు.

ఎప్పటికప్పుడు అవసరాన్నిబట్టి విచారణకు ఏర్పాట్లు చేయాలని కాంగ్రెసు కార్యవర్గం చేసిన ప్రతిపాదన ఆమోదయోగ్యమయినది కాదని శ్రీ దేశముఖ్ అన్నారు. పెద్దపెద్ద ఉద్యోగాలు చేస్తున్నవారు చేసిన అక్రమాలను గురించి తనవద్ద కొంత సమాచారం ఉన్నదనీ, తగు న్యాయ విచారణకు ఏర్పాట్లు చేస్తే ఆ సమాచారాన్ని తాను ఆ విచారణ సంఘానికి అందజేయగలననీ ఆయన చెప్పారు.

వివిధ సమస్యలపై మాట్లాడుతూ శ్రీ దేశముఖ్ ఇలా చెప్పారు:

"శ్రీ నెహ్రూ నిజాయితీగలవ్యక్తి. మంచి పరిపాలన కావాలని ఆశించేవారే. కాని నాకు ఇటువంటి సమాచారం అందించిన వారి పేర్లు శ్రీ నెహ్రూకు కూడా తెలియజేయలేను. నిష్పక్షిక ఉన్నతాధికార సంఘం ఏర్పడితే వారికి ఈ సమాచారం అందించవచ్చు."

"చైనాతో పేచీలో నడిచిన ఈ సమయంలో జాతీయ ప్రభుత్వం ఒకటి ఏర్పడడం అత్యవసరం. కాంగ్రెసు వారు ప్రజా సోషలిస్టులు కలవాలని కాంగ్రెసు సోషలిస్టులు చేస్తున్న సూచన సరి అయినదే. వీరితో సర్వోదయ వాదులు కూడా కలవవచ్చును. అభివృద్ధి ప్రణాళికల అమలులో కేంద్ర ప్రభుత్వమూ రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు దక్షతతో వ్యవహరించలేక పోతున్నాయి. ఏర్పడబోయే మహారాష్ట్రలో కూడా కాంగ్రెసేతరులను కొందరిని కలుపుకుని మంత్రివర్గం ఏర్పాటు చేయడం మంచిది. దేశభక్తిగల అన్ని పక్షాలనుంచీ తగు వ్యక్తులను ఎన్నుకోవాలి. ఇప్పుడు కాంగ్రెసులో దక్షతకలవారు ఎక్కువ మంది లేరు. అభివృద్ధి ప్రణాళికల అమలుకు అన్ని కార్యక్రమాలకంటే ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి. చైనాతో వివాదమూ ప్రస్తుతం ప్రముఖ సమస్యే. అందువలన నిపుణులు నిజాయితీ కలవారే పరిపాలన సాగించాలి."

"తృతీయ ప్రణాళికకు పెట్టుకున్న రు.10 కోట్ల అంచనా పెద్దదేమీ కాదు. ఆ మాటకు వస్తే ద్వితీయ ప్రణాళిక అంచనా ఎక్కువ అని అప్పట్లో కొందరువిమర్శించారు. కానీ, ద్వితీయ ప్రణాళిక అమలు అవుతున్నది. ద్వితీయ ప్రణాళిక ఫలితాలు చేతికందడం ప్రారంభమవుతే తృతీయ ప్రణాళికకు చాలా ధనం దేశంలో లభిస్తుంది. విదేశాలు కూడా సహాయం చేయడానికి సుముఖంగా ఉన్నాయి. భారీ పరిశ్రమలను వృద్ధి చేయాలని ప్రధాన మంత్రి ప్రయత్నించడం మంచిపనే, అయితే కుటుంబ నియంత్రణం బాగా సాగాలి."

"త్వరలో ఏర్పడబోయే మహారాష్ట్రకు బొంబాయి రాష్ట్రమని పేరు పెట్టరాదు. మహారాష్ట్ర అనడమే సమంజసం. రాష్ట్రాల హద్దుల నిర్ణయానికి ఒకే పద్ధతిని అనుసరించాలి. భాషా రాష్ట్రాలను ఏర్పాటు చేస్తున్నప్పుడు భాషకే ప్రాముఖ్యం ఇవ్వడం ఉచితం. ఆంధ్ర మద్రాసుల సరిహద్దులను శ్రీ పటాస్కర్ చేత నిర్ణయింపచేసినట్లే మైసూరు, బొంబాయి, మహారాష్ట్ర, గుజరాత్ సరిహద్దులను కూడా నిర్ణయింపచేయాలి. ఒక్కొక ప్రాంతానికి ఒక్కొక్క పద్ధతిని అనుసరించరాదు."

న్యూఢిల్లీ, జనవరి 3:—

కామన్వెల్తు దేశాల రేడియో ప్రసార సమావేశం జనవరి 22 న న్యూఢిల్లీలో సమావేశం కాగలదని, ఉపరాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ దీనిని ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

నాగా దుండగీండ్రకై సైనికదళాల వేట

ఈ చర్యలు ఫలించేందుకు కొంతకాలం పట్టవచ్చునని అధికారవర్గాల భావన

షిల్లాంగ్, జనవరి 3:—

భారత సైనికదళాలు, అస్సాం సరిహద్దు రక్షణ దళాలు నాగా తిరుగుబాటుదార్ల కోసం అస్సాం—నాగాకొండ ప్రాంతాలలో వెదకటం ప్రారంభించింది.

ఈ మధ్య సాయుధ నాగా తిరుగుబాటుదారులు గ్రామాలపైనా, పట్టణాలపైన దాడులు జరిపి లూటీలు దోపిడీలకు దిగుతున్న కారణంచేత సైనికదళాలచే ఈ చర్య తీసుకో బడుతుంది.

ఈ విషయం తెలియజేసిన అధికారవర్గాల వారు, ఇంతవరకు ఒకటి రెండు సందర్భాలలో నాగా తిరుగుబాటుదారులు ఒకటి రెండు సార్లు కాల్పులు జరపటం తప్పితే ఈ సైనిక దళాలకు, వారితో తీవ్రసంఘర్షణ కలుగలేదు.

గత పదిరోజులనుంచీ ఈ నాగా తిరుగుబాటుదారుల చర్యలను పరిశీలిస్తే వారు గెరిల్లా పద్ధతులను అనుసరిస్తూ, "దెబ్బతీసి, లూటీచేసి, పారిపోవటం"గా వున్నదని ఈ వర్గాలవారు తెలియజేస్తున్నారు.

ఈ తిరుగుబాటుదారులకు ఆ ప్రాంతంలోని క్లిష్టమైన కొండప్రాంతాలను గూర్చి బాగా తెలిసియుండటం వారికి ప్రయోజనకరంగా పరిణమించుటవలన, సరిహద్దు రక్షణ దళాలకు ఈ దుండగీండ్రను ఆ ప్రాంతంనుంచి పారద్రోలటానికి కొంత వ్యవధి అవసరం కావచ్చునని ఈ వర్గాలవారు తెలియజేస్తున్నారు.

ఈ మధ్య జరుగుతూ వచ్చిన నాగా తిరుగుబాటుదారుల చర్యలు ప్రతి సంవత్సరం శీతాకాలంలో జరిగే దాడులుగా అధికారవర్గాలవారు పేర్కొంటున్నారు.

గత సంవత్సరాలలో వారు జరుపుతూ వచ్చిన దాడులతో పోల్చిచూస్తే, ఈ సంవత్సరం దాడులు కేవలం స్వల్పమైనవేననీ, ఇవి కొంతమంది తిరుగుబాటుదారులు వారిమనుగడకు నిస్పృహతో జరుపుతున్న చర్యలుగా వున్నవనీ వారన్నారు. ఈ దాడులలో ప్రధానంగా వారిఉద్దేశంగా కనిపించేది ఆస్తులను, ఆయుధాలను, మందుగుండు సామగ్రిని లూటీచేయటంగా కనిపిస్తూవున్నదని పరిశీలకులు తెలియజేస్తున్నట్లు ఈ వర్గాలవారు అంటున్నారు.

టున్సాంగ్ ప్రాంతంలోని నాగా కొండప్రాంతాలలో గ్రామీణుల సహకారం ఈ తిరుగుబాటుదారులకు లేదని చెప్పేందుకు తగిన సాక్ష్యాధారాలు వున్నాయని ఈ వర్గాలవారు అన్నారు

శ్రీ సంజీవరెడ్డిగారి బెంగుళూరు ప్రయాణం

సదాశివనగర్ (బెంగుళూరు) జనవరి 3:—

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నిక అయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఇక్కడకు హైదరాబాద్ నుంచి జనవరి 11 వ తేదీన ఒక ప్రత్యేక విమానంలో వస్తారు.

ఇక్కడ హిందూస్థాన్ విమానాశ్రయంలో విమానందిగడంతోనే శ్రీ సంజీవరెడ్డిగారిని నగర రాజవీధులలో ఊరేగిస్తూ ముందు మేయో హాలుకు తీసుకు వెడతారు. అక్కడ ఆయనకు బెంగుళూరు మునిసిపల్ కార్పొరేషన్ వారు పౌర సన్మానం జరుపుతారు.

ఆస్ట్రేలియాలో వడగాడ్పుల బీభత్సం

అనేకమంది మరణం

అడిలాయిడ్, జనవరి 3:—

మధ్య ఆస్ట్రేలియాలో తీవ్రమైన వడగాల్పుల ఫలితంగా చాలామంది మరణించారు. అకస్మాత్తుగా ఉష్ణోగ్రత 100 డిగ్రీలు దాటింది. దక్షిణ ఆస్ట్రేలియాలో 123.2 డిగ్రీలవరకు ఉష్ణోగ్రత పెరిగింది. ఇంత ఉష్ణోగ్రత మరెన్నడూ లేదు. ఒకవైపు పశ్చిమ దిశనుండి చల్లని వాయుపవనాలు రావడం ప్రారంభమవుతున్నాయి. కాని యింకా ఉష్ణోగ్రత తగ్గలేదు.

వడగాల్పులు భరించలేక కంగారు జంతువులు, పక్షులు, నీళ్లకోసం నివాస గృహాలపై దాడిచేసినట్లు ఇక్కడకు చేరినవార్తలు తెలుపుతున్నాయి.

తక్సింగ్‌వద్ద విమాన ప్రమాదం

8 మంది మరణించినట్లు భావన

కలకత్తా, జనవరి 3:—

భారత దేశం ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో ఆహార పదార్థాలను అందజేయడానికి వినియుక్తమైన ఒక డకోటా విమానం నేడు భారత్—టిబెట్టు సరిహద్దులోని తక్సింగుకు చేరువగా కూలిపోయింది. విమానంలోని ఎనమండుగురు మరణించిఉండాలని నేడు డమ్ డమ్ విమానాశ్రయానికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

భారత వైమానిక దళానికి చెందిన ఈ విమానం నేటి ఉదయం 9—30 గంటలకు బయలుదేరింది. ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని అధికారుల నుంచి ప్రమాదం వర్తమానం అందగానే ఒక విమానం బయలు దేరి వెళ్ళిందని, శిధిలమైపోయిన విమానాన్ని కనుగొన్నదని తెలుస్తున్నది.

ఈ విమాన ప్రమాదంలో ముగ్గురు కెప్టెన్లు, ఒక రేడియో ఆఫీసరు, నలుగురు ఇంకా పరివారంలోనివారు మొత్తం ఎనిమిదిమంది మరణించి వుంటారని భావింప బడుతున్నట్లు ఐ. ఏ. సి. అధికారులు తెలియ జేస్తున్నారు.

జిల్లా కేంద్రాలలో మంత్రివర్గ సమావేశాలు

జైపూర్, జనవరి 3:—

జిల్లాకేంద్రాలలో మంత్రివర్గం సమావేశాలు జరపడానికి రాజస్థాన్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఆయాజిల్లా పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ్యులు, జిల్లా ప్రముఖులు, పంచాయతీ అధ్యక్షులతో వ్యక్తిగతంగా సంభాషణలు జరిపి అభివృద్ధి కార్యక్రమాలపై నిర్ణయాలు తీసికోడానికి వీలుగా రాజస్థాన్ ప్రభుత్వం పైవిధంగా నిర్ణయించింది.

కైరోలో ఆశ్రయాన్ని కోరిన చైనా ఉద్యోగి

కయిరో, జనవరి 2:—

గత ఆదివారంనాడు భారత రాయబారి కార్యాలయానికి వచ్చినప్పుడు వారిచే రాజకీయ ఆశ్రయం తిరస్కరించబడిన చైనా దేశస్థుడు ఇప్పుడు యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ అధికారులను ఆశ్రయం ఇవ్వవలసిందిగా కోరినట్లు నేడు ఇక్కడ తెలియవచ్చింది.

ఈ చైనా దేశస్థునిపేరు చియాంగు కువారిన్. అతడు చైనీస్ ప్రభుత్వ యాజమాన్యానగల న్యూస్ ఏజెన్సీ సిన్‌హువా కయిరో శాఖలో క్యాషియర్‌గా పనిచేశాడట. అతడు తన ఆఫీసునుంచి వెళ్ళిపోయి ఇక్కడ భారత రాయబారి కార్యాలయంలో ఆశ్రయం కోరేవరకు ఆ ఉద్యోగంలోనే ఉన్నాడట.

తన చర్యకుగల తగిన కారణాలను తెలియజెయ్యనందున రేక ఏవిధమైన గుర్తింపుపత్రాన్ని అందజెయ్యలేకపోయినందున తన కార్యాలయాన్ని విడిచి వెళ్ల వలసిందిగా ఆ చైనా దేశస్థుని భారత రాయబార కార్యాలయాధికారులు కోరారు. అందుకు ఆయన నిరాకరించినందున అధికారులు యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ అధికారులకు తెలియజెయ్యగా వారు చియాంగు కువారిన్‌ను తమఅధీనంలోకి తీసుకున్నారు.

అంతట చైనీస్ రాయబారి యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ విదేశ కార్యాలయానికివెళ్లి చియాంగు కువారిన్ ఎక్కడ వున్నదీ తెలుసుకొని అతనిని విడుదలచేయాలని కోరినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదు, జనవరి 3 :—

హైదరాబాదు క్రైంబ్రాంచి పోలీసులు నిన్న 'అడపిగా' అనే కన్నపు దొంగను అరెస్టుచేసి అతనివద్దనుంచి సుమారు వెయ్యి రూపాయల విలువగల టైపురైటర్లు, సైకిళ్లు తదితర వస్తువులు వశపరచుకున్నారు. దర్యాప్తు సాగుతున్నది



దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీలో మొదటి కొలిమికి రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ డిసెంబరు 29 నాడు ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రపతి ఒక "మీటను నొక్కగానే కొలిమి పని ప్రారంభించి, కరగిన ఉక్కు ప్రవహించ సాగింది

కాశ్మీరు భూభాగాన్ని చైనా, పాకిస్తాన్‌లు ఎన్నటికీ ఆక్రమించుకోలేవు

కాశ్మీరు ప్రధాని శ్రీ బక్షి గులాం మహమ్మద్ ప్రకటన

జమ్ము, జనవరి 3:—

పశ్చిమ సరిహద్దులో పాకిస్తాన్‌నుంచి, ఉత్తర సరిహద్దులో చైనానుంచి యిప్పటికి కాశ్మీర్‌కు బెదరింపులు జరుగుతూనే వున్నప్పటికీ ఈ దేశాలు కాశ్మీర్‌లో ఏభాగాన్ని ఎప్పటికీ ఆక్రమించుకోలేవని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

ఇక్కడకు 32 మైళ్ల దూరంలోని సరిహద్దు గ్రామం పియోరిన్‌తో జరిగిన బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ, యీ దేశాలకు తగు సమాధానం యివ్వడానికి జమ్మూ కాశ్మీరుల ప్రజలు సిద్ధంగా ఉన్నారని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ అన్నారు.

శ్రీ నెహ్రూ నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసం ఉంచి ఆయన శక్తి స్తోమతలను, బలపరచవలసిందని కాశ్మీరు ప్రధాని అన్నారు

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు: "కాశ్మీరు విషయంలో పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ ధోరణి వేరుగా ఉంది. ఇటువంటి బెదరింపులు మేము, జిన్నా, లియాకత్ ఆలీ, మహమ్మదాలీ, ఫిరోజిఖాన్ నూన్, ఇస్కందర్ మీర్జాలనుంచి వినే ఉన్నాం. తమ నిశితత్వాన్ని దేశం మిగిలిన భాగంతో జతపరచుకొని వున్న మా ప్రజలు సంకల్పబలాన్ని యీ నినాదాలు ఏమీ సడలింపజాలవు"

కాశ్మీరు ప్రభుత్వం దారిద్ర్యాన్ని క్షుధార్తిని, నిరక్షరాస్యతను నిర్మూలించడానికి కృతనిశ్చయమై వుంది దీని కోసం పెద్ద పెద్ద ప్రాజెక్టులను తలపెట్టింది. జమ్మూ ప్రాంతంలోని ప్రతాప్ కాల్వ 1,25,00000 రూపాయల ఖర్చుపై పునర్నిర్మించబడుతూవుంది. ఇది పూర్తికావడంతో 25,000 యకరాల భూమి సాగుబడికి యీ కాల్వ ఉపయోగించగలదు.

మే 1 వ తేదీనుంచి సత్యాగ్రహం

కోయంబత్తూరు, జనవరి 3:—

తమ కోర్కెలకు కేంద్ర ప్రభుత్వం మే మొదటి తేదీలోపుగా అంగీకరించని పక్షంలో ఆ తేదీనుంచే సత్యాగ్రహం చెయ్యడానికి యిక్కడకు చేరువగా వున్న చెనిమలైలో నిన్న సమావేశమైన అఖిలభారత సోషలిస్టు పార్టీ కొత్త కార్యవర్గం నిర్ణయించుకుంది.

1959 నవంబరులోనే తెలుపబడిన ఈ కోర్కెలు ధరల విధానానికి భాషా విధానానికి సరిహద్దులో చైనా ఆక్రమిత ప్రాంతాల పునరాక్రమణకు భారత సరిహద్దుల భద్రతకు సంబంధించినది.

హైదరాబాదు, జనవరి 3 :—

1959 అక్టోబరు పూసొంతంనాటికి ఆంధ్రప్రదేశ్‌లో 2445100 ఎకరాలలో వేరుశనగ పంట క్రిందు పున్నట్లు అంచనావేయబడింది. గత అయిదు సంవత్సరాలు సగటుకన్నా యిది నూటికి నాలుగు పంతులు తక్కువ.

సోవియట్ ప్రతినిధివర్గం

ఢిల్లీ, జనవరి 2 :—

ఆరుగురు విద్యావేత్తలతో కూడిన ప్రతినిధివర్గం ఒకటి రష్యానుంచి ఇవాళ ఢిల్లీ వచ్చింది. భారత ప్రభుత్వ ఆహ్వానంపైన మూడువారాల పాటు భారతదేశంలో పర్యటించడానికిగాను ఈ ప్రతినిధివర్గంవారు వచ్చారు.

శీఘ్రగతిని పారిశ్రామిక అభివృద్ధి సాధన అగత్యం

—శ్రీ నెహ్రూ ఉద్బోధ

బొంబాయి, జనవరి 3:—

దేశంలో పారిశ్రామికాభివృద్ధి కార్యకలాపాలను మరింత చురుకుగా సాగించవలసిన అగత్యాన్ని గురించి, ఆ లక్ష్యసాధనకై అవిరళ కృషి చేయవలసిందిగా ప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెస్ వర్కర్లను ఉద్బోధించారు.

నేటి ఉదయం కాంగ్రెస్ వర్కర్ల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా యిలా వివరించారు:

"భారత దేశ అభ్యుదయ సాధనకు పారిశ్రామిక విప్లవం అత్యంత అవసరం. మనం మరింతగా కష్టించి కృషిచేసి నప్పుడే ఈ మహత్తర విప్లవాన్ని సాధించ గల్గుతాము. సోషలిజం స్థాపనకు అట్టి విప్లవం ఒక్కటే మార్గం.

"సోషలిస్టు సహకార శ్రేయో రాజ్యసాధనే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం. ఈ లక్ష్యం మన రాజ్యాంగ ఆమోదాన్ని పొందినట్టిది. ప్రతి వ్యక్తికి అభివృద్ధిపొందటానికి సమానంగా అవకాశం లభించేటట్టు చేయడమే సోషలిజం అంటే అర్థం. అంతే కాని, అందరు వ్యక్తులు సమానులేననడం సరికాదు.

"అభివృద్ధి పొందడానికి అందరకు ఎట్టి విచక్షణా లేకుండా సమానంగా అవకాశాలు లభింపజేయబడగల పక్షంలో, తనకుసహజమైన మార్గంలో యిచ్చ వచ్చిన రీతిని వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచు కోవడం వ్యక్తుల శక్తిసామర్థ్యాలపై ఆధారపడి వుంటుంది.

ప్రపంచంలో ఒక శతాబ్దానికి పైగా కష్టించి కృషిచేసి సౌభాగ్యవంతములుగా రూపొందిన దేశాలన్నీ కూడా అవి కేపిటలిజంలో నమ్మకం కలిగి వున్నవైనా, మరే "ఇజం" లో నమ్మకం కలిగి వున్నవైనా — సోషలిజం ప్రభావం క్రిందికి రావడం తప్పలేదు.

"ప్రతి దేశానికి దాని సొంత సమస్యలు వుంటూవుంటాయి. అందుచేత, ఇండియా సోషలిజం సాధనకై ఇతర దేశాలు అనుసరించిన పద్ధతులను అనుసరించ గోరడంలేదు. అది అమెరికా, రష్యావంటి భాగ్యవంత దేశాల అనుభవాల నుంచి నేర్చు కొన దగిన విషయాలను నేర్చు కొనవలసి వుంటుంది. అంతే. అయితే, తన సమస్యలను పరిష్కరించు కోవడానికి ఇండియా ప్రజాస్వామ్య విరుద్ధ పద్ధతులను అనుసరించ జాలదు కూడా.

"మన దేశంలో జనాభా విపరీతంగా పెరిగి పోతున్నది. ఈ సమస్యను సమర్థంగా ఎదుర్కొనడానికి మనం ఆహారోత్పత్తిని, వస్తూత్పత్తిని పెంపొందించుకొనడం ఎంతైనా అవసరమని నేను వేరే చెప్ప నక్కరలేదు.

"దేశంలో సోషలిజం స్థాపనకు సంబంధించినంత వరకు కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్ర పార్టీ అనుసరిస్తున్న వైఖరి మాత్రం విమర్శనీయంగా వున్నది.

"ప్రజలకు, పరిపాలనా యంత్రాంగానికి మధ్య పరస్పర సమన్వయంకుదిర్చే ఆశయంతోనే మన పంచవర్ష ప్రణాళికలు రూపొందించబడ్డాయి. మన పరిపాలనా యంత్రాంగంలో అక్కడక్కడ ఏవో కొన్ని లోపాలు వున్నప్పటికీ మొత్తంమీద అది సంతృప్తికరంగానే వున్నదని చెప్పాలి.

"అన్నిరంగాలలోను వికేంద్రీకరణకూడా చాలా అవసరం. బాధ్యతలను పంచుకొని పని చేసినప్పుడే మన కృషి మరింత వేగంగాను, సమర్థంగాను సాగుతుంది.

గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి సప్లయి వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించ వలసిన అగత్యం నేడు ఇంకా ఎంతగా నైనా వున్నది. ఇట్టి సమస్యలను మనం సత్వరంగా పరిష్కరించు కోవాలి.

బొంబాయి రాష్ట్ర విభజన ప్రసక్తి తెచ్చి, రాష్ట్ర విభజనకు నిర్ణయం జరిగిందనీ, ప్రజలందరు మొత్తం దేశం శ్రేయస్సును దృష్టిలో వుంచు కొని సమైక్య భావంతో కృషి చేయాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు. కాంగ్రెస్ వర్కర్లు ఇతర పార్టీల వారు చేసే వాదాలకు, విమర్శలకు భయపడరాదనీ, అయితే వారు ఇతర పార్టీల వారిని పనిబట్టి విమర్శించడం కూడా తగదనీ ఆయన హితవు చెప్పారు.

ఇజ్రాయిల్‌లో సహకార వ్యవసాయం

పరిశీలనకు భారతీయ ప్రతినిధుల ప్రయాణం

హైదరాబాదు, జనవరి 3:—

ఇజ్రాయిల్‌లో సహకార వ్యవసాయాన్ని గురించి ఆరు మాసాలపాటు పరిశీలన జరిపే నిమిత్తం భారతదేశంనుంచి బయలుదేరి వెడుతున్న జట్టులో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా పాల్గొనడానికి శ్రీయుతులు బాల్‌చంద్ శ్రీనివాసరావు, ఆర్. కె. రామలింగారెడ్డి శ్రీమతి అనంత లక్ష్మీదేవి గార్లను రాష్ట్ర సర్వసేవా సంఘంవారు నిర్ణయించారు. అఖిల భారత సర్వసేవా సంఘానికీ, భూదానోద్యమునకు సంబంధించిన 32 మంది సభ్యులతో కూడిన ఈ జట్టు ఫిబ్రవరి ఆఖరు వారంలో ఢిల్లీనుంచి ఇజ్రాయిల్‌కు బయలు దేరుతుంది.

తృతీయ ప్రణాళికలో పశుపోషణాభివృద్ధి

200 కోట్లు ఖర్చు చేస్తామని మంత్రి వెల్లడి

మైసూరు, జనవరి 3:—

తృతీయ ప్రణాళికలో పశుపోషణ, మిశ్ర వ్యవసాయం అభివృద్ధికి 200 కోట్లరూపాయలు ఖర్చుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేంద్ర వ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి కృష్ణప్ప నేడిక్కడ వెల్లడిచేశారు.

పశువుల ఉత్పత్తి, పోషణగురించి ప్రభుత్వం శాసనంచేసే విషయమై పరిశీలిస్తున్నదని శ్రీ కృష్ణప్ప పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

కాయకూరలు, పండ్లు, పాలు, చేపల ఉత్పత్తిని పెంపదండ్వారా దేశంలోని ఆహార కొరతను నివారించాలని శ్రీ కృష్ణప్ప అన్నారు.

సంక్రాంతి ప్రత్యేక సంచిక
ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
80 పేజీలు 25 న. పై.
ఈ సంచికలో
ప్రఖ్యాత సినీతార శ్రీమతి భానుమతీ రామకృష్ణ
'వస్త్రాపహరణం"
ప్రముఖ రచయిత శ్రీ పాలగుమ్మి పద్మరాజుగారి
శ్రీమతి అంజలీదేవి. ఆదినారాయణరావుగార్లతో పరిచయం
శ్రీ అమరేంద్ర "త్రివేణి"
శ్రీ మునిమాణిక్యం నరసింహారావు— సీతన్న సాక్ష్యం
శ్రీ తాళ్లూరు నాగేశ్వరరావు— అంతర్లాపి
శ్రీ సి. నారాయణరెడ్డి— కర్పూర వసంతరాయలు
శ్రీమతి కొమ్మూరి పద్మావతీదేవి— అనుకోని సంఘటన
శ్రీ రావూరి సత్యనారాయణరావు— మధుపర్కాలు
శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి— చచ్చినా చావని చందు
శ్రీ 'రాఘవ — వెన్నెల మెట్లు
ప్రేమదావనం, ముగ్గులు, డిజైనులు, వ్యాసాలు, చిత్రప్రిత.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

ఆధీకార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలోను		పోస్టుద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

డాక్టరుగా వుండండి!

ఇంటివద్ద ఉన్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజినుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

అప్పర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

మైలేజి 0.0 నుంచి సీలేరునది జంక్షన్ వరకు టైల్‌రేస్ కాలువ త్రవ్వకం.

పై పనికి 15—2—'60 సా. 3 గం.వరకు హైదరాబాద్ (దక్కన్) 4, ఖైరతాబాద్ (పి.ఒ) సివిల్ అండ్ ఇన్వెస్టిగేషన్స్ సూపరింటెండింగు ఇంజనీరుగారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును.

అగ్రిమెంటు ఫారం: రూ. 2.

ధరావతు సొమ్ము డిపాజిట్టు:

రూ. 93,025 లు చలాను రూపంలో మాత్రమే తీసుకొనబడును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు:—రూ. 51లు (అమ్మకం పన్నుతోసహా)

సదరు సొమ్ము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ట్రెజరీలో గాని, "XLVI మిస్‌లేనియస్, స్పెసిఫికేషన్ల అమ్మకం — ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు" హెడ్ క్రింద చెల్లించవలెను.

పూర్తి చేయవలసిన కాలం: 1961 జూన్ లోగా.

టెండరు డాక్యుమెంట్లు 11—1—'60 నుండి ఇవ్వబడును.

టెండరు వివరములు, నిర్దిష్టమైన షెడ్యూల్ ఫారములు, ధరావతుతో దరఖాస్తు మీద ఆఫీసు వేళలలో 11—1—'60 నుంచి 13—2—'60 వరకు, హైదరాబాద్ (దక్కన్) 4, ఖైరతాబాద్, సివిల్ అండ్ ఇన్వెస్టిగేషన్స్, సూపరింటెండింగు ఇంజనీరు ఆఫీసునుంచి పొందవచ్చును. ఈ పరిస్థితులలోను వాయిదా వేయబడదు.

సూపరింటెండింగు ఇంజనీరు, ఇన్వెస్టిగేషన్స్, ఖైరతాబాద్ పి.ఒ. హైదరాబాద్ (దక్కన్).

Telegram: HYDRAULICS

ప్రకటన

సోమశిలనదిపై కైరనాలిప్ప రిజర్వాయరు ముందుభాగాన వంతెన నిర్మాణమునకై ఈ కార్యాలయంచే లోగడ టెండర్లు కోరడమైనది. ఈ సందర్భంలో టెండర్లు, స్పెసిఫికేషన్లు కాంక్రీట్ నిర్మాణములవంటి ప్రత్యామ్నాయ డిజైనులు అవసరమైన డిజైను లెక్కలు, డ్రాయింగులు, స్పెసిఫికేషనులు, అంచనాలు మొదలైన వాటన్నింటితోసహా ఇవ్వవచ్చుని ఇందుమూలముగా తెలియజేయడమవుతున్నది. పని పూర్తిచేసే గడువుకు కూడా పేర్కొనవలెను. అయితే పునాదులు, స్తంభాల Piers నిర్మాణము మూడు నెలలలోపుగాను, మిగతా పనులన్నీ మరో మూడు నెలలలోపుగాను పూర్తి కావడం అవసరం.

ఆర్. సి. సి. బ్రిడ్జికై ప్లానులూ, షెడ్యూలు లోగడ ప్రకటింపబడినట్లుగా 20.1.'60 తేదీనుంచిగాక 16.1.'60 తేదీనుంచే లభింపజేయబడుతాయి.

(సం.) ఎన్. హసన్ ఆలీ,
సూపరింటెండింగు ఇంజనీరు, ప. ప. శాఖ.,
అనంతపురం సర్కిలు.

ప్రకటన

పలమనేరులోని శ్రీ శేగు నరసింహులుచెట్టి తన స్వంత బాధ్యతమీద ఆంధ్రప్రభ, దిన, వార పత్రికలు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, స్క్రీన్ అమ్మడానికి 10—1—'60 నుంచి మా కున్నం (చిత్తూరుజిల్లా) ఏజెంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజర్, విజయవాడ.

నందిగామ ఉపాధ్యాయులసభ

నందిగామ, డిసెంబరు 31:— ఈ మధ్యాహ్నం స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు, శ్రీ యన్. కృష్ణయ్య అధ్యక్షతను సమావేశమయ్యారు. అధ్యక్షులు ఈ టరములో పాఠశాల యందు జరిగిన కార్యక్రమాలను సమీక్షించి, ఉపాధ్యాయులు చేసిన సమిష్టి కృషిని ప్రశంసించారు. నూతన సంవత్సరాభినందనలు తెలిపారు. ఆనంతరం శ్రీ వెంపటి, పురుషోత్తం ప్రారంభిస్తూ నేటి విద్యాభివృద్ధి కేవలం ఒక్క ఉపాధ్యాయుడి మీదనే గాక, తల్లి దండ్రులు, విద్యార్థులు, మేనేజిమెంటు ప్రభుత్వం మీద కూడా ఆధారపడిఉందని, ఉపాధ్యాయులు కష్టపడి పని చేయాలని, "టీచర్సు గిల్డు"ను బలపర్చు కోవటం ద్వారా ఉపాధ్యాయులు హక్కులను సాధించు కొన గలరని చెప్పారు. నాగులపల్లి సీతారామయ్య సభకులకు కృతజ్ఞత తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో చెరకు చక్కెర ఉత్పత్తి

"ఆంధ్రప్రదేశ్‌లో పంచదారపరిశ్రమలేదు. కాని చెరుకున్నచోట పంచదార పరిశ్రమే!" అన్న సూక్తి ఒక దృష్ట్యా గమనిస్తే సమంజసమే ననిపిస్తుంది. ముఖ్యంగా వ్యవసాయిక ప్రాధాన్యంగల మన రాష్ట్రానికి ఈ సూక్తి వరిపోతుంది. రాష్ట్ర వ్యవసాయిక, పారిశ్రామిక సంపద విషయంలో చెరకు, పంచదార పరిశ్రమ చాలా ప్రధాన పాత్ర వహిస్తుంది. అందువలన ఈ పరిశ్రమకు సంబంధించిన ఇటీవలి అభివృద్ధులను ఈనెల మొదటివారంలో వాల్తేరులో జరిగె నాలుగవ అఖిలభారత చెరకు పరిశోధకుల మహాసభలో అతి వివరంగా చర్చించవలసి ఉంది.

చెరకు పండే ప్రాంతాల వివరాలు

ప్రపంచంలో చెరకు పండించే 150 లక్షల ఎకరాలలోనూ భారతదేశం సుమారు 50 లక్షల ఎకరాలలో చెరకు పండిస్తోంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తి 1,89,500 ఎకరాలు, లేక భారతదేశపు పంటపండే విస్తీర్ణంలో సుమారు 3.8 శాతం ఉంటుంది. అయితే ఆంధ్ర

శ్రీ డి. విశ్వనాథరెడ్డి
(వ్యవసాయశాఖ డైరెక్టరు)

ప్రదేశ్‌లో వివిధ సేద్యాలకు వినియోగిస్తున్న 28,000000 ఎకరాలలో సుమారు 0.68 శాతం చెరకుకు వినియోగపడుతున్నది.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణా, చిత్తూరు, అనంతపురం, నిజామాబాదు, మెదక్ జిల్లాలకు యీ ఉత్పత్తికి అగ్ర తాంబూలం ఇవ్వాలి. జిల్లా ఒక్కింటికి 5,000 ఎకరాలకు పైగా యీ పంటకు వినియోగపడుతున్నది. అయితే నిజామాబాదు ఉత్పత్తి గరిష్టపరిమితి కలిగి ఉన్నదని ఈక్రింది పట్టి చూస్తే బోధపడుతుంది.

ఆంధ్ర ప్రదేశ్ చెరకు ఉత్పత్తి ప్రాంతాల జిల్లా వారీ పట్టిక:

చెరకుపంట (ఎకరాలలో) (1958—59) నాటికి.

1. శ్రీకాకుళం	19,600
2. విశాఖపట్నం	33,600
3. తూర్పు గోదావరి	24,600
4. పశ్చిమ గోదావరి	20,000
5. కృష్ణా	11,800
6. గుంటూరు	700
7. నెల్లూరు	....
8. కడప	1,700
9. చిత్తూరు	22,700
10. అనంతపురం	8,500
11. కర్నూలు	500
12. మహబూబ్ నగర్	300
13. హైదరాబాదు	1,600
14. మెదక్	7,900
15. నిజామాబాదు	35,800
16. ఆదిలాబాదు	200
17. కరీంనగరు	....
18. వరంగల్లు	....
19. ఖమ్మం	....
20. నల్లగొండ	....
ఎకరాలు మొత్తం	1,89,500

ఈ యీ ప్రాంతాలలో వాతావరణ, ఇతర పరిస్థితుల ననుసరించి ఉత్పత్తి పెరుగుదలలు ఉంటాయి. ఉత్తర కొసజిల్లాలయిన శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో సాంవత్సరిక వర్షపాతం అధికంగా ఉంటుంది. (40 అంగుళాలు లేదా ఆపైన). ఇక డెల్టా ప్రాంతమైన తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణా జిల్లాలలో సంవత్సరంలో అధికభాగం వర్షపాతానికి తోడు, పుష్కలంగా నదీజలాలు లభ్యమవుతాయి. చిత్తూరు, అనంతపురం జిల్లాలలో చెరకు పంట, ఇతర ఏ పంటలకన్నా ఉత్పత్తి ఎకరాకు నికరమైన లాభాన్ని ఇవ్వగలుగుతుంది. అదిగాక మిగతా పంటలన్నీ వర్షాభావంవల్ల పాడైనప్పటికిన్నీ చెరకుమాత్రం ఎంతోకొంతఉత్పత్తిని ఇస్తుందే గాని పూర్తిగా పాడవదు. నిజామాబాదు జిల్లాలో చెరకు ఉత్పత్తికి నిరంతర నీటి సరఫరా లభ్యమవుతోంది. మెదక్ జిల్లాలో పొలాలకు వలసిన నీటిని చెరువులనుంచి, బావుల నుంచి తోడతారు.

చెరకు ఉత్పత్తి, వినియోగం

ఆంధ్ర ప్రదేశ్‌లో చెరకు ఉత్పత్తి 63,58,000 టన్నులు ఉంటుందని అంచనా. ఈ ఉత్పత్తిలో సుమారు 15,68,514 టన్నుల చెరకును 1957—58 లో తెల్ల పంచదార ఉత్పత్తికి వినియోగించారని సమాచారం అందింది. అదే సంవత్సరంలో బెల్లపునాటు దానికీ, ఇతర అవసరాలకు 6,35,800 టన్నుల ఉత్పత్తిని వినియోగించారు. మిగతా భాగం బెల్లం తయారీకి వినియోగించారు.

పంచదార ఉత్పత్తి

ఉత్పత్తి బహుకొద్దికాలంలో పనిచేసిన చిన్న ఫ్యాక్టరీని మినహాయిస్తే ప్రస్తుతం రాష్ట్రం మొత్తం మీద 11 పంచదార ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. వీటిలో బొబ్బిలి ఫ్యాక్టరీ మొదటిది. (1934). దీనితర్వాత 1935 వరకుగా తుమ్మపాల, ఏటికొప్పాక ఫ్యాక్టరీలు, మరుసటి సంవత్సరంలో ఉయ్యూరు ఫ్యాక్టరీ అవతరించాయి. నిజాం పంచదార ఫ్యాక్టరీ మొదటి విభాగం 1938—39 నాటికి పని ప్రారంభించింది. 1940 లో సీతానగరం దగ్గర, 1943 లో సామర్లకోట దగ్గర పంచదార ఫ్యాక్టరీలు తలెత్తాయి. 1950—51 లో పిఠాపురం పంచదార ఫ్యాక్టరీ, మరుసటి సంవత్సరం తణుకు "ఆంధ్రా పంచదార ఫ్యాక్టరీలు" లేచాయి. 1951—52 నాటికి నిజాం పంచదార ఫ్యాక్టరీ రెండవ విభాగం కూడా పని ప్రారంభించింది. దార్లపూడి సహకార పంచదార ఫ్యాక్టరీ ప్రయోగాత్మకంగా 1951—52 లో పనిని ప్రారంభించింది. తర్వాత సంవత్సరంనుంచి ఉత్పత్తికి పూనుకుంది. చల్లపల్లి, నగరం పంచదార ఫ్యాక్టరీలు 1957 58 నాటివి.

ఫ్యాక్టరీల రోజువారీ చెరకు వాడక సామర్థ్యములు యీ క్రిందివిధంగా ఉన్నట్లు సమాచారం అందింది.

ఫ్యాక్టరీ పేరు	చెరకు వాడకశక్తి (టన్నులలో)
సీతానగరం	300
బొబ్బిలి	450
తుమ్మపాల	450
ఏటికొప్పాక	600
పిఠాపురం	900
సామర్లకోట	700
తణుకు	1,000
ఉయ్యూరు	2,500
చల్లపల్లి	800
నగరం	800
నిజాం పంచదార ఫ్యాక్టరీ (మొదటి విభాగం)	1,200
నిజాం పంచదార ఫ్యాక్టరీ (రెండవ విభాగం)	2,000
మొత్తం	11,700.

ఇవికాక తూర్పు గోదావరిలో పెల్లూరు ఫ్యాక్టరీలో 1959—60 పంట కాలంలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని భావిస్తున్నారు. మరి రెండు సంవత్సరాలలో మూడు ఫ్యాక్టరీలు స్థాపన కాగలవని ఆశిస్తున్నారు. చోడవరం (విశాఖజిల్లా), ఆమదాలవలస (శ్రీకాకుళం జిల్లా), చిత్తూరు (చిత్తూరు జిల్లా). ఈ నాలుగు చెరకు ఫ్యాక్టరీలు సుమారు 3,800 టన్నుల చెరకును రోజూ వినియోగించుకోగలవు. ఈవిధంగా, మరి రెండేళ్లకు రాష్ట్రంలో అన్ని ఫ్యాక్టరీలు రోజువారీ చెరకు వాడకం 15,500 టన్నులు అవుతుంది. 140 రోజుల చెరకు పిప్పిచేసే కాలంలోనూ, పంచదార ఉత్పత్తికిగాను 21,70,000 టన్నుల చెరకు ఖర్చవుతుంది.

చక్కెర ఉత్పత్తి పెరుగుదల సూచిక

1958 '59 సంవత్సరాంతానికి రాష్ట్రంలోని ఫ్యాక్టరీ ఉత్పత్తి వివరాలు యీ క్రింది విధంగా ఉన్నాయి.

రాష్ట్రంలోని పంచదార పరిశ్రమ ఒక నిర్ణీత పద్ధతిలో పంచదారను ఉత్పత్తి చేయలేకపోయింది ఏమయినప్పటికీ, గత ఆయిదేళ్ల చివరి సంవత్సర ఉత్పత్తి, మొదటి సంవత్సరపు ఉత్పత్తి కన్న తక్కువగా ఉంది. సగటు పంచదార ఉత్పత్తి 1954—'55 లోని 10.27 శాతం గరిష్ట ప్రమాణం నుంచి 9.38 శాతం (1956—'57) కు పడిపోయింది. వచ్చే రెండు సంవత్సరాలు మరికొన్ని బాగుండవచ్చు. మొత్తం పంచదార ఉత్పత్తి దృష్ట్యా మొదటినాలుగు సంవత్సరాలలో అభివృద్ధి సూచనలు కన్పించి నప్పటికిన్నీ చివరి సంవత్సరానికి వచ్చేసరికి 1957—'58 ఉత్పత్తిలో 20 శాతం తగ్గిపోయింది.

1958—'59 లో కనిష్ట ఉత్పత్తులకు కారణమయిన ఫ్యాక్టరీలను దర్శించి 1957—'58 నాటి ఉత్పత్తులకు పోల్చి చూసుకుని అడ్డంకుల నివారణగురించి యోచిస్తేనే తప్ప రాష్ట్రములో ఉత్పత్తి అభివృద్ధి సాధ్యంకాదు.

1958—'59 లో చెరకు పిప్పిచేసే కాలం, చెరకు పరిమాణం, ఒక్కొక్క ఫ్యాక్టరీ పంచదార ఉత్పత్తి 1957—58 కంటె చాలా తక్కువని రూఢి అవుతోంది. ఒక్క సామర్లకోట ఫ్యాక్టరీ ఉత్పత్తిలో తప్పిస్తే ఇతర ఏ ఫ్యాక్టరీ ఉత్పత్తులలోనూ సుక్రోజు పాలు తక్కువగా ఉంది.

చెరకు పిప్పిచేసే కాలం తక్కువ కావడంవల్ల 1958—'59 సంవత్సరానికి తగినంత పంచదార ఉత్పత్తి కాలేదు. ఇందుకు కారణం బెల్లపు ధరలు పెరగడం, చెరకుకు బదులు యితర పంటలు పండించడం. ఈ కారణాలవల్ల బెల్లపుతయారీ ఆవశ్యకత పెరిగింది. అయితే పంచదారలో 'సుక్రోసు' పాలు క్రిందటి సంవత్సరం కంటె ఎక్కువగా ఉన్నట్లయితే యింకా ఎక్కువ పంచదార ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉండేది.

పంచదార రకం పంటకుచేసిన నత్రజని ఎరువులు, నీటి సరఫరామీద ఆధారపడి వుంటుంది. అనకాపల్లిలో జరిగిన పరిశోధనల ఫలితంగా విత్తు నాటిన మూడునెలల లోగా ఎరువు వేయడంవల్ల నిర్ణీత వ్యవధులలో నీటి సరఫరా చేయడంవల్ల చెరకుకు మంచి రసం పట్టగలదని తేలింది. సామర్లకోట అధికారులుఈ పరిశోధనా ఫలితాలను ఆదర్శంగా తీసికొని నిర్ణీత ధరకు కొన్ని భూములను రైతులకు యిచ్చి ప్రయోగాలు యీవిషయమై జరుపుతున్నారు. 1958—59 సంవత్సరపు ఫలితాలను బట్టి యీ ప్రయోగంలో సామర్లకోట ఫ్యాక్టరీ విజయాన్ని సాధించినట్టు బోధపడుతుంది. అందుకు మేలురకం చెరకు ఉత్పత్తి శాస్త్రయుక్తమైన పద్ధతుల అనుసరణ అవసరం.

అయితే ఫ్యాక్టరీలలో చాలా విషయాలు ఉత్పత్తి విషయంలో బాధ్యత కలిగివుంటాయి. ఉదాహరణకు ఈ ఉత్పత్తికి మంచిరకపు చెరకు చాలా అవసరం. కనీస పరిమాణం గల చెరకుమంచి బాగా పంచదారను రాబట్ట గలిగితే, ఆ పరిమాణ ఉత్పత్తిధర తగ్గుతుంది. ఈ విషయంలో నిజాం పంచదార ఫ్యాక్టరీదే పైచేయి.

తణుకు ఫ్యాక్టరీ పంచదార వుత్పత్తి 1954, '55 నాటికి 10.97 శాతం ఉన్నది. 1958—'59 నాటికి 9.77 శాతానికి పడిపోయింది. అంటే క్రమంగా ఉత్పత్తిలో తరుగుదల కన్పిస్తోంది. ఇక పై ఫ్యాక్టరీలలో ఏ ఒక్కటికూడా ఏది శాతాన్ని దాటి పోలేక పోయింది. నిజాం ఫ్యాక్టరీలో మాత్రం 1955—56 నాటికి తక్కువ ఉత్పత్తి వున్నా 1956—57 నాటికి విజృంభించి గరిష్ట ప్రమాణాన్ని అందుకొంది.

పంచదార ఫ్యాక్టరీలలో తయారయినా దాని ప్రాతిపదిక పొలంలోనే పని ఒప్పుకోక తప్పదు. అందువల్ల మేలురకపు చెరకు ఉత్పత్తి, ఎక్కువ సుక్రోసు పాలు గల పంచదార ఉత్పత్తి కావడానికి తగిన ఎరువుల వాడకం — యిదిన్నీ అమ్మకపు ధరలను తగ్గించడానికి సహకరిస్తాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ నిర్ణయించిన వివిధ పద్ధతులు ఇందుకు చాలా సహకరిస్తాయి. నిజాం ఫ్యాక్టరీలో పిప్పి చేయబడే చెరకు 16 నుంచి 18 నెలల నిలవ చేసినదయి వుంటుంది. అందువల్లనే మేలురకం పంచదార రాబట్టే అవకాశం ఉన్నాయి. అయితే మిగతా ప్రాంతాలపంట విధానాల దృష్ట్యా యీ తరహా పంట (16 నుంచి 18 నెలలు నిలవసరుకు) ప్రస్తుతం మంచిది కాదు. తణుకు ఫ్యాక్టరీలో ఒక సంవత్సరంలోపు పాతబడిన చెరకును పిప్పిచేసి మంచి ఫలితాలను పొందు తున్నారు.

మేలురకపు పంచదార ఉత్పత్తి కావాలంటే

ఐ. యల్. టి. డి. సిబ్బంది సంఘం

దక్షిణ ప్రాంతశాఖ వార్షికోత్సవం

రాజమండ్రి, జనవరి 2:— ఐ. యల్. టి. డి. కంపెని సిబ్బందిసంఘ (దక్షిణ మండలం) 13వ వార్షికోత్సవం సంఘాధ్యక్షుడు శ్రీ బి. యస్. మల్లికార్జునరావు అధ్యక్షతను జరిగింది. పోలవరం బ్రాంచి మేనేజరు శ్రీ పి. వి. క్రిష్ణయ్య జాతీయ పతాకాన్ని యెగుర వేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ యం. గౌతమశర్మ ప్రతినిధులకు, సదస్యులకు స్వాగతం చెప్పారు. దక్షిణ మండలంలోని అన్ని బ్రాంచీల నుండి వచ్చిన 800 మంది ప్రతి నిధులు యీ సభలో పాల్గొన్నారు.

ఐ. యల్. టి. డి. కంపెని రాజమండ్రి మేనేజరు శ్రీ యస్. ఆర్. సి. ఫోర్బ్సు పరిశోధనాధికారి డాక్టరు యస్. యస్. రెడ్డి యింకా అనేక మంది కంపెని ఆఫీసర్లు సభలో పాల్గొన్నారు.

అఖిల భారత భారతీయ జాతీయ మజ్దూర్ సంఘాధ్యక్షుడు శ్రీ దత్తోపంత్ ఠెంగడే ప్రారంభోత్సవం జేస్తూ యీసంస్థ స్థాపకులు ప్రథమాధ్యక్షులైన స్వర్గీయ పి. ఆర్. రే, కర్మకు జోహార్లర్పించారు. ఈ సంఘం ఒక యూనిటి హౌసును నిర్మించు కొన్నందుకు సహకార ఎరువుల సంఘాన్ని చక్కగా నడుపుతుంటూ ఇందుకు భీమా పథకం సంపాదించినందుకు అభినందించారు. ఈసంవత్సరం మార్చి 4వ తారీఖున ప్రస్తుతం మేనేజిమెంటుతో వున్న ఒడంబడిక రద్దు అవుతుంది గనుక, మళ్లీ కొత్త ఒడంబడిక చేసు కొనేటప్పుడు ప్రావిడెంటు ఫండుకు యజమాన్లు యిచ్చే విరాళాన్ని 6—¼% నుంచి 8—1/8% కు పెంచాలని, కరువు భత్యం ప్రస్తుతం జీవన ప్రమాణానికి అనుగుణ్యంగా వుండాలనీ అలాంటి దానిలో సగం సొమ్ము అసలు జీతంలో కలవాలని జీతంస్కేళ్లు పెంచాలనే యీ అంశాలను ఒడంబడికలో చేర్చు కోవాలని స్టాఫ్ అసోసి యేషన్ వారికి సలహా లిచ్చారు.

సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. తిరుమలరావు అనేకమంది కంపెని వుద్యోగుల నుండి, శ్రీయుతులు పీటర్ అవార్సు, జి. రామానుజం వంటి కార్మిక నాయకుల నుండి వచ్చిన సందేశాలను చదివారు.

శ్రీ పావిశాల గోపాలకృష్ణయ్య యీసంఘంలోని సభ్యులందరు మధ్య తరగతికి చెందిన బాధాగ్రస్తులైనవారని, కంపెని అత్యధిక లాభాలు సంపాదించుచున్నప్పటికీ వీరివట్ల యెట్టి సానుభూతి కనబరచుట లేదని చెప్పుతూ సీజను లేని సమయంలో నిరుద్యోగులయ్యే పనివారలకు సంవత్సరం పొడుగునా పని వుండుటకు ఆంధ్ర దేశంలో ఒక సిగిరెట్టు ఫ్యాక్టరీని యీ కంపెని స్థాపించాలని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ డి. యస్. రాజు యీసంఘం వారి న్యాయ మైన కోర్కెల పట్ల కంపెని సానుభూతితో వ్యవహరిస్తున్నదని తాము ఆశిస్తున్నామని దేశంలోని శ్రమజీవులంతా దేశరక్షణ విషయంలోను తదితర జాతీయాభివృద్ధి కార్య క్రమాలలోను దేశ భక్తితో ప్రవర్తించాలని చెప్పారు.

శ్రీ అవసరాల రామారావు యీ సంఘంలోని సభ్యులు చాలా మంది సంవత్సరంలో యెక్కువ భాగం పనిపాట్లు లేకుండా వుండి పోతున్నందుకు తమ విచారాన్ని ప్రకటించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. వి. కె. వల్లభరావు శ్రమ జీవుల కష్ట నిష్ఠూరాలను గురించి వివరించి యీ సంఘం వారు తమ కోర్కెలను సాధించుటలో వర్కర్సు యూనియన్ సహకారాన్ని సంపాదించుకోవాలని, కంపెనికి యెంత లాభం వస్తుందో ఒక అంచనా వేసుకొని అప్పుడు తమ కోర్కెలను కంపెని ముందు పెట్టి సాధించాలని వుద్బోధించారు.

శ్రీ బి. యస్. మల్లికార్జునరావు తమ అధ్యక్షోపన్యాసంలో కార్మిక సంఘాల న్యాయమైన కోర్కెలపట్లకూడా ప్రభుత్వం యెట్టి శ్రద్ధ కనబరుచుట లేదనీ, అందుకు ముఖ్యంగా బలమైన కార్మిక సంఘాలు లేక పోవుట కొంత వరకు కారణమని, యెన్నిక అప్పుడు కార్మికోద్యమం పట్ల సాను భూతి లేని వారిని శాసన సభలలోకి పంపడం కూడా కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రబల నిదర్శన మని చెప్పారు. శ్రమ జీవులు తమ కోర్కెలకు సంబంధించిన అన్ని విషయాలను ప్రజలలో విరివిగా ప్రచారం చేసిన తర్వాత పోరాటానికి దిగాలని, ప్రభుత్వం యజమానుల మాటలను శ్రద్ధతో వింటున్న దేగాని కార్మికుల కష్ట నివారణ పట్ల సానుభూతి కనబరచడం లేదని అన్నారు.

రాజమండ్రి బ్రాంచి అసోసియేషన్ తరపున శ్రీ యస్. రాజమన్నారు వందన సమర్పణ గావించారు.

న్యాయశాఖామంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 2:— న్యాయశాఖామంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడు జనవరి 4 న నల్లగొండ జిల్లాలోని తిప్పర్తికి కారులో వెళ్లి ఆరాత్రికే హైదరాబాదుకు తిరిగివస్తారు.

మరునాడు భువనగిరి వెళ్లి సాయంకాలానికి తిరిగి నగరం చేరుకుంటారు.

ఫ్యాక్టరీ నిర్వాహకులు, ప్రభుత్వం చేయి కలిపి చెరకు పంటదారులకు తగిన సదుపాయాలను, ఎరువులను సరఫరా చేయాలి. చెరకు రకాన్ని వ్యవసాయిక పద్ధతులపై పెంచవచ్చు — అన్న విషయాన్ని వ్యవసాయదారులు గుర్తించడానికి తగిన విద్యాబోధన చేయ్యాలి.

ముగింపు

రాష్ట్రంలోని వ్యవసాయిక విధానంలో తగు మాత్రం మార్పులు తీసుకు వచ్చినట్లయితే మేలు రకపు చెరకు పంట, పంచదార ఉత్పత్తి సాధ్యమవుతుంది. ఫ్యాక్టరీ శ్రేయస్సు మాత్రమే కాకుండా, దేశపు శ్రేయస్సును కూడా గుర్తించి మంచి పద్ధతుల అవలంబించినచో మేలురకపు చెరకు ఉత్పత్తికి ప్రయత్నాలు జరపాలి. ఈ ప్రయత్నాల వలన చౌక ధరలకు పంచదార లభ్యమవడమే కాకుండా, యిటు రాష్ట్రానికీ అటు దేశానికీ సౌభాగ్యం చేకూరగలదు.

సాంకేతిక నైపుణి అవసరం

విద్యార్థులకు చీఫ్ఇంజనీరు హితవు

(ప్రత్యేక విలేఖరి)

వరంగల్లు, జనవరి 3: స్థానిక ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాల లలిత కళా విభాగానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. ఏ. ఖాదర్ "దేశంలో పారిశ్రామికాభివృద్ధికి ఇంకా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులూ కావాలి. ఈనిపుణులు తగినంత మంది లేకపోవడంవలన గత పదీ సంవత్సరాలుగా దేశం ముందుకు సాగిలేక పోతున్నది" అన్నారు.

"చాలా పెద్ద పథకాలు సరియైన సాంకేతిక నిపుణులు లేమివలన ప్రభుత్వం ఆపు జేయ వలసి వస్తోంది" అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు: దేశంలో ఆర్థిక పరిస్థితులు బాగుండాలంటే ఇంకా ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులూ కావాలి. ఇందుకు వలయు అవసరాలన్నీ మన దేశం తీర్చ లేకపోతే విదేశాలనుంచి వాటిని దిగుమతి చేసుకోవాలి. ఈ అడ్డంకుల వన్నిటినీ ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి సాంకేతిక సంస్థలను స్థాపించి నప్పటికీ, దేశంలో యింకా చాలా సంస్థలు స్థాపించాలి అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ప్రత్యేక ఉద్యోగి, శ్రీ ముద్దు కృష్ణుడు ప్రసంగిస్తూ — వరంగల్లు ప్రజలు ప్రాంతీయ సాంకేతిక కళాశాల అభివృద్ధికి చేయూత నివ్వాలి అన్నారు.

అంతకుముందు శ్రీ ముద్దు క్రిష్ణుడు సభకు ఆహ్వానం తెలియ జేశారు. మహమ్మద్ అహ్మద్‌ఖాన్ వందన సమర్పణ చేశారు.

తర్వాత నాటికలు జరిగాయి. "గాలిమేడలు" నాటకంలో నౌకరు పాత్ర ధరించిన శ్రీ జి. డి. మురలికి ప్రథమ బహుమతి వచ్చింది. జానపద గేయాలు గానంచేసిన శ్రీ నరేష్ బృందం వారికి బహుమతి లభించింది.

పాకిస్తాన్‌తో మంతనాలు

శ్రీ స్వరణ్‌సింగ్ లాహోరు ప్రయాణం

ఢిల్లీ, జనవరి 2:— పశ్చిమ సరిహద్దు తగాదా విషయమై మంతనాలు సాగించేందుకు నియమితమైన ప్రతినిధి వర్గ నాయకుడుగా కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనముల శాఖా మంత్రి శ్రీ స్వరణ్‌సింగు యీనెల 4 న లాహోరు వెళ్తారు. చర్చల తుది దినాలుగా 4, 5 తేదీలను నిర్ణయించారు. 6 వ తేదీ ఆయన రావల్పిండిలో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకొని ఆ మర్నాడు తిరిగి లాహోరుకు వస్తారు. ఈ చర్చల తుట్టతుది సమావేశం ఢిల్లీలో 8 నుంచి రెండురోజుల పాటు జరుగుతాయి.

కడపజిల్లాలో శ్రీ ఆర్. కె. పాటిల్ పర్యటన

ఆనందాశ్రమం, జనవరి 1— కడపజిల్లా బద్వేలు ప్రాంతంలోని గ్రామదాన గ్రామాలలో జరిగిన నవనిర్మాణ కార్యక్రమాన్ని గురించి పరిశీలించడానికని శ్రీ ఆర్. కె. పాటిల్ (అఖిల భారత నవనిర్మాణ సంచాలకుడు) ఇక్కడ గ్రామాలలో పర్యటించారు. శ్రీ ప్రభాకర్ జీ (సర్వోదయ మండలి కన్వీనరు), శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి వీరితో పర్యటనచేశారు. కడప జిల్లా నవనిర్మాణ సమితి కార్యదర్శి శ్రీ వి. వీరబ్రహ్మం పర్యవేక్షణ క్రింద యాత్రా కార్యక్రమం కొనసాగింది.

పోరుమామిళ్ల గ్రామంలో శ్రీ పి. బాలిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామదాన కార్యకర్తల సమావేశం జరిగింది. ఇక్కడ నవనిర్మాణ విషయంలో ముఖ్యంగా మద్యపాన నిషేధం గూర్చి చర్చించారు. మల్లేపల్లి గ్రామంలో శ్రీ రామలింగారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేశారు. నరసన్నపల్లె (నమూనా గ్రామదాన గ్రామం)లో సమావేశం జరిపారు. శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యం వహించారు. శ్రీ పాటిల్ ఇందులో గ్రామస్థులను గ్రామదానం గూర్చి అనేకవిధాలుగా ప్రశ్నలువేసి తెలుసుకొన్నారు. కందిమల్లయపల్లె (మఠం)లో శ్రీ ప్రభాకర్‌జీ, సాధూజీ, జిల్లా కో—ఆపరేటివ్ రిజిస్ట్రారుగారితో గ్రామదాన కార్యకలాపాలన్ను గూర్చి చర్చించారు. పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. చెన్నారెడ్డి ఆధ్వర్యాన మొదటి నమూనా గ్రామదాన గ్రామం నరసింహాపురంలో సభ జరిపారు. ఇక్కడ ఇంతవరకూ జరిగిన నిర్మాణాన్ని పరిశీలించినమీదట శ్రీ పాటిల్ గ్రామస్థులను ప్రశ్నించి గ్రామదాన విషయంగా వారికున్న అభిప్రాయాలను, అనుభవాలను తెలుసుకొన్నారు. అనంతరం శ్రీ పాటిల్ చుట్టుపట్ల గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు తమ సందేశం అందజేశారు. తిమ్మరాజుపల్లెలో సమావేశం జరిపారు. చెన్నంపల్లె గ్రామంలో గ్రామదాన కార్యకర్తల సెమినారు జరిగినది. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామదాన గ్రామస్థులు, గ్రామోదయ సమితి సభ్యులు దాదాపు వందమంది పాల్గొన్నారు. తమ కష్టనిష్ఠూరాలను విన్నవించిన తదుపరి గ్రామ ప్రజలు ముఖ్యంగా మూడు వర్గాలను గురించి ఆవసరమున్నట్లు తెలిపారు. ఉత్పత్తికి భూమి, వ్యవసాయ పరికరాలు—రెండు, పరిశ్రమలలో ఖాదీ, చర్మకార పరిశ్రమల గూర్చి — మూడు గృహవసతులను. సమిష్టి జీవనానికి పై మూడు కొరతలు తీరాలని గ్రామదాన గ్రామస్థులు కోరుతున్నారు.

శ్రీ పి. చెన్నారెడ్డి, శ్రీ డి. నారాయణరెడ్డి, శ్రీ వై. కృష్ణమూర్తి, శ్రీ మాలేపాటి సుబ్బరాయుడు, శ్రీ బి. చెన్నప్ప, శ్రీ ఆర్. సుబ్బరాయుడు గుప్త, శ్రీ ఎస్. ఏ. స్వామిగుప్త, శ్రీ బి. జోసెఫ్, శ్రీ పద్మనాభశాస్త్రి, శ్రీ శేషవర్మ, శ్రీ రామకృష్ణ, శ్రీ వీరనారాయణరెడ్డి తదితరులు సెవ్విహారులతో పాల్గొన్నారు.

మునిసిపల్ ప్రాథమిక ఉపాధ్యాయులు

జనవరి ఆఖరువారంలో విజయవాడ సమావేశం

విజయవాడ, జనవరి 1:— విజయవాడ మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు టీచర్సు యూనియన్ కార్యవర్గం అధ్యక్షులు శ్రీ వి. శామ్యూల్ అధ్యక్షతను హిందీ భవనంలో నేడు సమావేశమై, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ప్రైమరీ టీచర్సు కాన్ఫరెన్సు విజయవాడలో జనవరి ఆఖరువారంలో జరుపుటకు తీర్మానించుతూ, ఈ విషయమై అవసరమైన చర్యలు తీసుకొనవలసినదిగా యూనియన్ కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తిని కోరుతూ తీర్మానించారు.

జాతీయ నాయకులు, మేధాసంపన్నులు, స్వాతంత్ర్య సమర రథసారధి అయిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి మరణానికి సంతాపాన్ని వెల్లడిస్తూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ పరిషత్ కవున్సిలుకు యూనియన్ తరఫున ప్రతినిధిగా శ్రీ శంకర కృష్ణమూర్తిని పంపుటకు నిర్ణయించారు.

కృష్ణాజిల్లా ప్రాథమికోపాధ్యాయ పరిషత్ కవున్సిలుకు ఈ క్రిందివారిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు పొందూరి వెంకటేశ్వరరావు, వి. శామ్యూల్, జనాబ్ అబ్దుల్ రషీద్, శ్రీమతి పి. సుశీల.

మునిసిపల్ ప్రాథమికోపాధ్యాయులందరి నూతన జీతాల స్కేళ్లు నిర్ణయించి వెంటనే లోకల్ ఫండు ఎకవుంట్సు పరిశీలనాధికారికి అంగీకారమునకు పంపించేందుకు సత్వర చర్యలు తీసుకొనవలసినదిగా విజయవాడ మునిసిపల్ స్పెషల్ ఆఫీసరును కోరుతూ మరొక తీర్మానం చేశారు.

నిజాం చక్కెరమిల్లు

మజుదూరు సంఘసమ్మె నోటీసు

హైదరాబాదు, జనవరి 2:— ఆహార పదార్థాలను తక్కువ ధరకు సరఫరా చేయనిచో జనవరి పదకొండవ తేదీ నుంచి సమ్మె చేస్తామని నిజాం పంచదార ఫ్యాక్టరీ మజ్దూర్ సంఘం యజమానులకు నోటీసు యిచ్చింది.

ఈ పంచదార ఫ్యాక్టరీలో ప్రభుత్వానికి అధికారం కలుగ జేసేందుకుఉండ వలసిన వాటాలున్నాయి. కాబట్టి యాజమాన్యంలో ప్రభుత్వానికి భాగం ఉంది. ప్రస్తుతం కార్మికులకు యిచ్చే వేతనాలు భత్యాలు సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పునుబట్టి యిస్తున్నామనీ ఈతీర్పు ఈ సంవత్సరం జూలై 31వ తేదీ వరకులమలులో ఉంటుందనీ, కార్మికులు తమ కోర్కెను తీర్చ లేదని సమ్మె చేస్తే ఆసమ్మె చట్ట విరుద్ధ మౌతుందనీ, ఆహార పదార్థాల ధరను కొంత యజమాన్లు భరిస్తే అది కరువు భత్యం హెచ్చించినట్లు అవుతుందనీ యజమాన్లు ప్రకటించారు.

ప్రభుత్వ శాఖ జారీ చేసిన లెక్కలనుబట్టి ఆహార పదార్థాలధర హెచ్చినటుల కనుపించదనీ, అయినప్పటికీ చవకధరల దుకాణాన్ని తెరవటానికి యజమాన్లు అంగీకరించారనీ, ఈ పరిస్థితిలో మజ్దూర్ సంఘం సమ్మె చేయ కూడదని యజమాన్లు విజ్ఞాపన చేశారు.

నిడదవోలుకు శ్రీ బి. ఎస్. మూర్తిరాక

నిడదవోలు, జనవరి 1:— కలకత్తా మెయిలులో ఇటీవల రాజమండ్రి వెళ్తున్న కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తికి రైలుస్టేషనులో అనేక మంది స్వాగతమిచ్చారు. శ్రీ గ్రంధిసూకరాజు నాయకత్వాన నిడదవోలు—భద్రాచలం రైలు మార్గ నిర్మాణ సలహా సంఘ సభ్యులు మంత్రిని కలుసుకొని, ఈ సందర్భంలో ఇంతవరకు జరిగిన కృషిని గురించి వివరించారు. కేంద్రంలో ఇందు నిమిత్తం చేయవలసిన సహాయాన్ని తాను చేయగలనని వాగ్దాన మిచ్చారు. సమాజాభివృద్ధి కేంద్రాలు, జాతీయవికాస కేంద్రాలు చేస్తున్న కార్యకలాపాలు సామాన్య మానవుని ఆశించినంతగా ఉత్తేజపరచ లేక పోతున్నవని శ్రీ గోవరాజు వెంకటానందం అనగా, ఇకనుండి పేదవాని స్థాయి నుండి ఈ కార్యకలాపాలు జరిగేటట్లుగా చేస్తున్నామని మంత్రి అన్నారు. మెహెర్‌ట్రస్టు అధ్యక్షుడు శ్రీ తాడిమేటి సూర్యకుటుంబశాస్త్రి శ్రీమూర్తికి శ్రీ అవతార్ మెహెర్ బాబా ఫోటో, అందుకు సంబంధించిన సారస్వతం సమర్పించారు. శ్రీమూర్తికి అభినందనలు సమర్పించినవారిలో 'ఆదిశక్తి' సంపాదకుడు శ్రీ ఇర్లపాటి వెంకన్న, ఎం. వి. నందాగార్లు, స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ దిరిశాల వెంకటరత్నం గార్లు గలరు.

వరంగల్లుజిల్లా పరిషత్తు

వరంగల్లు, జనవరి 3:— స్థానిక జిల్లా పరిషత్తు మొదటి సమావేశం 1వ తేదీన శ్రీ క. వెంకటరాం నరసయ్య అధ్యక్షతన జరిగింది. జిల్లా పరిషత్తు అధ్యక్షులు గృహంవద్ద స్థానిక ఇంజనీరు ఆఫీసులో టెలిఫోను ఏర్పాటు, జిల్లా పరిషత్తు శాశ్వత మంజూర్లను పెంచడం, జిల్లా పరిషత్తు బంగ్లా నిర్వహణ—వీటి గురించి తీర్మానాలు జరిగాయి. పరిషత్తు మంజూరు అధికారాన్ని 857 రూపాయలనుంచి 1000 రూపాయలకు పెంచాలని నిర్ణయిస్తూ తీర్మానం జరిగింది.

వరంగల్లుపరిషత్తు కాంగ్రెసుపార్టీ

వరంగల్లు, జనవరి 1:— వరంగల్లు జిల్లా పరిషత్తు, కాంగ్రెసుపార్టీ సమావేశమయి కార్యవర్గ సంఘ సభ్యులుగా యీక్రింది వారిని ఎన్నుకుంది.

శ్రీ క. వెంకట్రామ నరసయ్య అధ్యక్షుడు. శ్రీ పి. ధర్మారెడ్డి ఉపాధ్యక్షుడు, శ్రీ క. లక్ష్మారెడ్డి కార్యదర్శి.

సభ్యులు శ్రీయుతులు బి. కేశవరెడ్డి, మీర్జా గుకూర్ బేగ్, బి. రంగ నాయకులు, పి. సోమ నరసింహారెడ్డి.

లేఖలు:

ఎక్కువ పంట పండేచోట అందుబాటులో లేని ధరలు

ఆర్యా,

తక్కువ పండిన రాష్ట్రంలో కంటె ఎక్కువ పండిన రాష్ట్రంలోనే హెచ్చు ధరలు, ఆహారధాన్యాలు ప్రజలకు అందుబాటులో లేక పోవటం విచారకరంగా ఉంది. ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న ప్రాజెక్టుల గురించి ఎంత ప్రచారం సాగించినా ప్రజలకు సంతృప్తి కలుగుతుంది. రైతు కష్టములు గమనించ వలసిన పనిలేదని, వారికి కావలసిన ఎరువులు వగైరా, సరియైన ధరలకు అందుబాటు చేయు నవసరం లేదని ఎవ్వరు అనరు. ఇవి రెండూ పరిష్కరించుట మీదనే మన తుష్టి పుష్టి ఆధారపడి వున్నమాట నిజం. ఈ అధిక పంటలు పండించుటకు రైతు ఒక్కడేకాదు, రెక్కలు ముక్కలు చేసుకొని అతనికి సహాయ పడేకూలి, చిన్న, పెద్ద, పని ముట్లను తయారు చేసి యిచ్చే చేతి పనివారలు కూడా భాగస్వాములు కారా? అందు చేతనే బహుశః మన ముఖ్యమంత్రి ఆంధ్రను ప్రత్యేక ఆహారమండలంగా చేయాలని ఇతర రాష్ట్రాలకు కావలసిన బియ్యాన్ని ఆంధ్ర ప్రభుత్వమే సేకరించి సరఫరా చేస్తుందని చెప్పారు. కానికేంద్రం ససేమిరా అని అంటున్నది. ఇది హర్షించ వలసిన విషయం కాదు.

కేంద్రం సేకరించే ధరలకు మన రాష్ట్రంలో కూడా బియ్యం అమ్మించితే మానిక ఒక రూపాయికు లభించటం కష్టం కాదు. అంత వరకు చౌకడిపోలు హైదరాబాదు నగరంలో నెలకొల్పి నట్లు గానే ఇతర ప్రాంతాలలో నెలకొల్పటం అవసరం. మన ప్రభుత్వం పరిస్థితులను నచ్చ చెప్పి కేంద్రాన్ని ఒప్పించి, కావలసిన మేరకు తామే ధాన్యం కొనుగోలు చేసి సరఫరా చేస్తే ఆంధ్ర ప్రదేశ్‌లో ఎవ్వరు అంతగా ఆలజడి పడవలసిన అవసరం లేదని భావిస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇందుకు ప్రయత్నించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
అక్కల కోటయ్య, చీరాల.

ఉపాధ్యాయులు—క్రొత్త స్కేళ్లు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ వేతన నిర్ణాయక సంఘం సూచించిన ఉపాధ్యాయుల స్కేళ్ళు ఎంత అసమంజసంగా వున్నాయో విజ్ఞులైన వారందరికి తెలుసు. పోనీ మంచో చెడో ఆస్కేళ్ళు నైనా అమలు జరుపుతున్నారా అంటే అందులోనూ అంతులేని జాప్యం జరుగుతోంది.

నివేదిక ప్రకటించి సంవత్సరం దాటిపోయినది. దానిమీద ప్రభుత్వం తన నిర్ణయాలను జి. ఒ. రూపంగా ప్రకటించి కూడా ఆరు మాసాలుగడచినది. ప్రభుత్వోద్యోగు లందరూ క్రొత్త స్కేళ్ళను తీసికొంటున్నారు. కాని జిల్లా పరిషత్తులలో (నిన్న మొన్నటి జిల్లా బోర్డులు) పని చేస్తున్న వేలాది ఉపాధ్యాయులకు మాత్రం ఈనాటికి కూడా క్రొత్త స్కేళ్ళను అమలు జరుపలేదు. ఇంతవరకు గుంటూరు జిల్లా పరిషత్తు ఆయా ఉపాధ్యాయుల యోగ్యతలను సర్వీసును బట్టి క్రొత్త స్కేళ్లలో వారి జీతాన్ని నిర్ణయించి పై అధికారులకు పంపనట్లు తెలుస్తున్నది. ఈవిషయంలో జరుగుతున్న కాలయాపన మిక్కిలి శోచనీయంగా ఉంది. క్రొత్త స్కేళ్ళకు సంబంధించిన జి. ఒ. లో కొన్ని తరగతుల ఉపాధ్యాయులకు ఏ స్కేలు వర్తిస్తుందో స్పష్టంగాలేదు. ఉదాహరణకు ప్రస్తుతం 40—1—60 స్కేలులో పని చేస్తున్న జూనియర్ పండితులకు 45—120 స్కేలు వర్తిస్తుందో లేదో స్పష్టంగా లేదు. 60—4—120 స్కేలులో ఉన్న గ్రేడ్ ఒకటి పండితులకు వర్తించే క్రొత్త స్కేలు ఏదో వివరించలేదు. ఇటువంటి లోపాలను అవకాశంగా తీసికొని జిల్లా పరిషత్తు మొత్తం ఉపాధ్యాయుల స్కేళ్ళ నిర్ణయంలో వివరీతమైన జాగు చేయుటం ఏమాత్రం న్యాయం కాదు. అనుమానాలున్న అంశాలపై ప్రభుత్వ వివరణను కోరుతూ అసందిగ్ధంగా ఉన్న స్కేళ్ళను వెంటనే అమలు జరపాలి. ప్రభుత్వంకూడా అస్పష్టంగాను, వివాద గ్రస్తంగాను ఉన్న అంశాలను వెంటనే స్పష్టీకరిస్తూ ఉత్తరువులంపి అన్ని తరగతుల ఉపాధ్యాయులు ఆలస్యం లేకుండా నూతన వేతనాలను పొందే అవకాశం కల్పించ వలసినదిగా అభ్యర్థిస్తున్నాను. అవసరమైతే జిల్లా పరిషత్తులకీ సందర్భంలో తాత్కాలికంగా అదనపు సిబ్బంది నిచ్చి యైనా ఉపాధ్యాయులకు న్యాయం కలిగించాలని మనవి.

ఇట్లు,
వై. బాపయ్య, గుంటూరు జిల్లా ఉపాధ్యాయుల గిల్డు కార్యదర్శి.

నిమ్నజాతీయ సంక్షేమసంఘం

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ నిమ్న జాతీయ సంక్షేమ సంఘం ఏర్పడి ప్రతిజిల్లా యందు శాఖలను స్థాపించింది. బెజవాడలో కృష్ణాజిల్లా నిమ్నజాతీయసంఘం పనిజేస్తుంది.

ఈ సంఘం యొక్క ముఖ్యోద్దేశం నిమ్నజాతినుండి పైకివచ్చి ఉద్యోగాలు చేయుచున్న వారలందరూ స్వజాతికి సేవ జేయుటయే. ఇది రాజకీయ, మత ప్రసక్తి లేకుండా ఏర్పడింది.

నిమ్న జాతీయ ఉద్యోగు లెల్లరూ ముందుకువచ్చి యీసంఘంలోసభ్యులుగాచేరి తామెల్లరూ సంఘ పురోభివృద్ధికి భావి కార్య నిర్వహణకు చేయూత నీయ గోరెదను.

వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాయండి.

ఇట్లు,
వి. వాసుదాసు, కార్యదర్శి, కృష్ణాజిల్లా నిమ్న జాతీయ సంక్షేమ సంఘం, పైలరుపేట, విజయవాడ —

చీరాల గోపాలపార్కు మార్పు జరగరాదు

ఆర్యా!

చీరాలపట్టణం నడిబొడ్డున సర్వదివంపబడ్డ గోపాల పార్కు గలదు. ఈ పార్కు సుమారు 25 సంవత్సరాలనాడు పట్టణానికి కేంద్రమైన ప్రదేశంలో చీరాల, పేరాల గ్రామాలకు అందుబాటు స్థలంలో నిర్మించారు. పట్టణానికి శోభ నిచ్చుచున్నది. ఆ పార్కులో ఒక గ్రంధాలయం, రేడియోహాల యుండుటవలన పట్టణ ప్రజలకు దినపత్రికలు చదువుటకు, రేడియో వార్తలు వినుటకు, విశ్రాంతిగా ప్రశాంత వాతావరణంలో కాలం గడుపుటకు ఆహ్లాదకరంగా ఉంటూ యున్నది.

ప్రస్తుతం మునిసిపల్‌కవున్సిలు గోపాలపార్కు అక్కడనుండి తొలగించుటకు, మరల పేరాల విస్సను కాంపౌండుదగ్గర పార్కు నిర్మించుటకు, నిర్ణయించినట్లు తెలియుచున్నది. కొన్ని సంవత్సరాల తరబడి పట్టణానికి కేంద్రమైన ప్రదేశంలో ప్రజలకు అందుబాటులో యుండి ప్రశాంతత చేకూర్చుచున్న పార్కును తొలగించి పట్టణానికి వెలుపలి ప్రాంతంలో ప్రజల సంచారం అంతగా లేని మారుమూల ప్రాంతంలో మరల పార్కు నిర్మించుట మిక్కిలి శోచనీయం. పేరాల విస్సను కాంపౌండుదగ్గర నిర్మించబోవు పార్కు ప్రజలకు అందుబాటులో లేని కారణాన నిరుపయోగమై, నిర్మానుష్యమై యుండునని వేరుగ చెప్ప నవసరం లేదు. గాన మునిసిపల్ కవున్సిలు ఆ సంకల్పము విరమించి గోపాల పార్కును నూతనపగల పలువిధాలైన ఫల, పుష్ప మొక్కలతో సుందర వనంగా అభివృద్ధి పరచవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,
శింగిరేసు కేశవరావు, పేరాల.

యుద్ధము—జ్యోతిషము

ఆర్యా,

ఇటీవల బెంగుళూరు జ్యోతిష్కు లొకర అప్పటి పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ చైనాతో వివాదం 1962 నాటికి సామరస్యముగానే తేలిపోగలదనియు, ఇది నమ్మితీరడానికి ఉదాహరణముగా లోగడ చైనా — భారతదేశాల ఒడంబడికలు (బహుశా 1954 లోని పంచశీల) జరిగిననాటి గ్రహగతుల ననుసరించి తాము ప్రవచించినట్లుగానే ఆనాటి ముహూర్తము మంచిది కాకపోవుటచేత ఈనాడు చైనా — భారతదేశ సంబంధాలు వికటించాయనియు పేర్కొన్నారు.

జనమైనా పుట్టినప్పటి (1949 అక్టోబరు) నుండియు — ప్రధానముగ 1951 జూలై నుండియు — ఆది సామ్రాజ్య విస్తరణ కాంక్షగల దేశమనియు, దురాక్రమణోద్దేశ్యముగల దురహంకార పూరితము నైనిక విరంకుశ రాజ్యమనియు, ముందుగ టిబెట్ దేశమును దాని అంతర్భాగముగ రూపొందించుకొని దానిని సైనికదేశముగ తీర్చి దిద్దినదనియు, తదనంతర మది టిబెట్ నుండి భూటాన్, సిక్కిం, నేపాల్, బర్మా, పాకిస్తాన్, భారతదేశ భూభాగములను ముట్టడింప యత్నించుచుననియు నేను నా గ్రంథములలోను పత్రికా వ్యాసంగములందును పలుమారు చాటితిని.

అంతేకాదు 1961 అక్టోబరునుండి 1963 డిసెంబరు పర్యంతము శని కేతువులకలయిక మకర రాశిలో సంఘటించును. ఆ సమయముందు ప్రధానముగ 1961 అక్టోబరునుండి 1962 మార్చి పర్యంతము గల మాస మధ్యకాలమందు మూడవ ప్రపంచ మహా యుద్ధము ఆగ్నేయాసియా ఖండమున చెలరేగు సూచనలు అధికముగా కలవు. ఎందుచేత నను సంప్రదర్శములకు శాస్త్ర సమాధానమును కనుగొన యత్నించినచో కమ్యూనిస్టు చైనా దేశము కన్నుమిన్ను గానని సైనిక నియంతృత్వ దృష్టతముతో తన సేనలను భారతదేశ భూభాగములను ముట్టడించుటకై ఆటు బర్మానుండియు, ఇటు నేపాలునుండియు నడిపించునని స్పష్టము కాగలదు.

కె. యస్. స్వామి, విజయవాడ.

రాయదుర్గం తాలూకాలో పరిస్థితులు

ఆర్యా,

రాయదుర్గం తాలూకాలో కరువు పరిస్థితులు పొడచూపుతున్నవి. ఈ కోతల కాలంలో కూడా చాలామంది రైతు కూలీలకు పనులు లేక బాధపడుతున్నారు. అందుచేత ప్రభుత్వం, ఫిర్కావారిగా, చౌకధాన్యపు డిపోలు తెరచి నివారణపనులు ప్రారంభించి, శిస్తు బకాయీలు, వాయిదా వేస్తూ సంపూర్ణమైన శిస్తు రిమిషన్ ఇవ్వాలని కోరుతున్నారు.

ఇట్లు,
విన్నాణి.
రాయదుర్గం తాలూకా పెరుకుజీవనజాతులకంటము

విజయవాడ కృష్ణలంకలో దోమకాటు

ఆర్యా,

సుమారు రెండు నెలలుగా విజయవాడ కృష్ణలంకలో ప్రతియింట వివరీతమైన దోమకాటుతో బాధపడుతున్నారు. ఈ దోమకాటు కారణంగా మలేరియా వ్యాపించునేమో యని ప్రజలలో ఆందోళన యెక్కువ కనుపించుచున్నది. ప్రత్యేకంగా మునిసిపల్ ఆరోగ్యశాఖ దోమకాటు నివారణకు వెంటనే చర్య తీసికోవలసినదిగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు,
విస్సంశెట్టి కృష్ణమూర్తి, కృష్ణలంక పేటాసి.

కొండకర్ల మహిళామండలి

కొండకర్ల, జనవరి 1:— కొండకర్ల గ్రామంలో అచ్యుతాపురం బ్లాక్ గ్రామసేవక్ కుమారి చాగంటి విజయలక్ష్మిగారి ప్రోత్సాహం వలన ఇటీవల మహిళామండలి స్థాపించారు. ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు. అధ్యక్షురాలు: శ్రీమతి మిన్నుల అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలు: శ్రీమతి బి. బీజాన్, కార్యదర్శిని: శ్రీమతి గరిమెళ్ల విజయలక్ష్మి, సహాయకార్యదర్శిని: కుమారి మల్లాది సత్యాత్రిబాయి. శ్రీమతి పి. లలిత, ఎమ్మెల గృహలక్ష్మి, మిన్నుల కాంతమ్మ, జోగెమ్మ, కుమారి నాగరత్నం, కె. వెంకటరత్నం, మిన్నుల సీతారామలక్ష్మి, అమ్మాజీ, మిన్నుల లక్ష్మి శ్రీమతి చిట్టెమ్మ అల్లివరపు సూరమ్మగార్లు. కార్యదర్శిని విజయలక్ష్మిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

'కమ్యూనిస్టుల చేతిలో కీలుబొమ్మలు కారాదు'

కార్మికులకు హెచ్చరిక

రాజమండ్రి, జనవరి 2:—
తూర్పుగోదావరి జిల్లా భారతీయ జాతీయ మజ్దూర్ సంఘ ఆధ్వర్యాన నిన్న సాయంకాలం శ్రీ వి. వి. సోమయాజులు అధ్యక్షతను సభ జరిగింది.

అఖిల భారత జాతీయ మజ్దూర్ సంఘాధ్యక్షులు శ్రీ దత్తోపంత్ ఠంగడే భారత కార్మిక సమస్యలపైన కమ్యూనిస్టుల జాతీయ వ్యతిరేక ధర్మాలపైన, చైనాతో సరిహద్దు వివాదంపై శ్రీ నెహ్రూ ప్రదర్శిస్తున్న వైఖరిపైన విమర్శిస్తూ ప్రసంగించారు.

ఠంగడే తన ఉపన్యాస క్రమంలో నెహ్రూ ప్రభుత్వం తలపెట్టిన పంచవర్ష ప్రణాళికలు కార్మిక నాయకులతోగాని, సంఘాలతోగాని సంప్రదించినవి కావని అవి విఫలమైతే బాధ్యత ప్రభుత్వానిదేగాని కార్మికలోకానికి చెందదని చెప్పారు. భారతీయ జాతీయ మజ్దూర్ సంఘం భారతీయ సంస్కృతికి, సాంప్రదాయాలకు అనుగుణ్యంగా కార్మికు లందరిని సంఘటితం చేయుటయే పరమావధిగా పెట్టుకున్నదన్నారు.

దేశభక్తి రహితులైన కమ్యూనిస్టుల చేతుల్లో కార్మికవర్గం కీలుబొమ్మలు కాకూడదని హెచ్చరించారు. చైనావట్ల నెహ్రూ దృఢమైన వైఖరిని ప్రదర్శించేటట్లు భారత ప్రజలందరు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలసిందని చెప్పారు.

శ్రీ వి. వి. సోమయాజులు వందన సమర్పణ చేశారు.

సహకార మంత్రుల సమావేశం

జనవరి చివర జయపూర్‌లో

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 2:—
జాతీయాభివృద్ధి సంఘం నిర్ణయించినమేరకు దేశంలో సహకార విధానాలను అమలుజరపడంలో ఉత్పన్నమైన వివిధ సమస్యలను గురించి ఈ నెల చివర జయపూర్‌లో జరిగే వివిధ సమావేశాలలో చర్చిస్తారు.

జనవరి 31వ తేదీన వివిధ రాష్ట్రాల సహకార శాఖల మంత్రులు జయపూర్‌లో సమావేశ మవుతారు. ఈ సమావేశానికి కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖ మంత్రి అధ్యక్షత వహిస్తారు. జనవరి 29వ తేదీన సహకార సంఘాల రిజిస్ట్రార్ల సమావేశం ప్రారంభ మవుతుంది.

ఫిబ్రవరి రెండవ తేదీన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల మధ్య, దేశంలోని వివిధ సహకార సంఘాల ప్రతినిధుల మధ్య చర్చలు కొనసాగుతాయి. సహకారోద్యమం జయప్రదంగా సమర్థవంతంగా అమలుజరపడానికి అనధికార సంఘాలు నిర్వహించాల్సిన పాత్ర చాల ముఖ్యమైందని కాబట్టి, ఈ సందర్భంలో చర్చలు స్వేచ్ఛగా, నిర్మొగమాటంగా జరుగుతాయని తెలుస్తోంది.

ఖమ్మంజిల్లా పరిషత్తు స్థాయీ సంఘాలు

ఖమ్మంమెట్టు, జనవరి 1:—
ఖమ్మంజిల్లా పరిషత్ సమావేశం నిన్న శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షతను జరిగింది. క్రింద సూచించిన స్థాయీసంఘాలకు సభ్యులను ఎన్నుకొన్నారు.

ప్రణాళిక, జాతీయవిస్తరణ, అభివృద్ధి దారుల శాఖలకు: శ్రీయుత కందిమళ్ళ వెంకట రామారావు, బొడ్డానర్సయ్య, శీలం సిద్ధారెడ్డి, వీరవాచనేని ప్రసాదరావు, యం. కన్నప్ప, అక్బర్ అలీఖాన్ మరియు గెల్లా కేశవరావు.

ఆహార వ్యవసాయ, సహకార, పశుపోషణ అటవీ నీటివనరులు, విద్యుచ్ఛక్తి శాఖలకు: శ్రీయుత నుగ్గెల సత్యనారాయణ, పానుగంటి పిచ్చయ్య, నాదెళ్ల శంకర్రావు, చింతనిప్పునర్సయ్య టి. బి. విఠల్‌రావు, ఆర్. వీరయ్య, వెల్లంపల్లి రామచంద్రయ్యగార్లు.

పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు శాఖలకు: శ్రీయుత ఎర్రం సత్యనారాయణ, శ్రీమతి తారాబాయి మోరియా, శ్రీమతి కోట సావిత్రమ్మ, శ్రీయుతు బోజెడ్ల వెంకటనారాయణ, కె. ఎల్. నరసింహారావు, బొమ్మకంటి సత్యనారాయణ, వర్దా లక్ష్మీనరసింహారావు,

విద్య, వైద్య, మరియు సాంఘికాభివృద్ధి శాఖలకు: శ్రీయుత జలగం కొండలరావు, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, మిస్టర్ ఎర్నెస్ట్ గైడన్, అబ్బూరి రామారావు, రావులపాటి సత్యనారాయణ ఎస్. పెద్దన్న, కె. సత్తెయ్య, శ్రీమతి కేతేపల్లి అన్నపూర్ణమ్మగార్లు.

పన్నులు, ఆర్థిక శాఖలకు: శ్రీయుత శీలం సిద్ధారెడ్డి, తోటకూర వెంకటప్పయ్య, కోట పున్నయ్య, ఎమ్. ఆనందం, లక్కినేని నర్సయ్య, కె. సుదర్శనరావు, హీరాలాల్ మోరియాగార్లు.

పరిషత్ సభ్యులు మూడిమళ్ళ, ఇల్లెందు, ఖమ్మం, సముతులను బ్లాకులుగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గూడూరు సారస్వత సమాలోచన

గూడూరు, జనవరి 1:—
నిన్న సాయంకాలం శ్రీ అనపల్లి సుబ్బరామ రెడ్డి అధ్యక్షతన జరిగిన సుహృద్గోష్ఠికి, పట్టణ పండితులు, రసజ్ఞులు చాలామంది విచ్చేశారు.

శ్రీ సుబ్బరామిరెడ్డి ప్రాచీనాంధ్ర సారస్వత సమాలోచనచేస్తూ ఇలా అన్నారు: ప్రాచీనాంధ్ర భారతీ దివ్య వైభవం ఈ నాడు మనం భావన చేసి చూచినప్పుడు, "గతకాలంమేలు, వచ్చుకాలం కంటెన్" అను మహాకవి సూక్తి, మనస్మృతి పథాన్ని వీడదు. అనాడు ఆంధ్ర నగరంలో కవితా సరస్వతికి జరిగిన తిరునాళ్ళ సంబరాలు మన జీవితకాలంలో చూడబోవని నిరాశపడక తప్పదు. సాహిత్యోపాసకులు పోషకులైన ఆ రసిక ప్రభువులును, రస స్వరూపులు మహామేధావులైన ఆ కవులను పురావాఙ్మయావలోకన చేసినపుడు ఈ తెలుగు గడ్డలో మరల అవతరిస్తారా అని పిస్తుంది. అనాటివలె ఆంధ్రవాణి వినోద విహారాలు ఈ తరాలం లేకుండుటకు రాజకీయ మత సాంఘికాలైన పరిస్థితులే ప్రబల కారణ మనక తప్పదు. స్వాతంత్ర్యం సిద్ధించిన ఈ శుభ కాలంలో నైనా కొడిగట్టిఆరనున్న జాతీయత వెలుగు బారులుండన్న ఆశ అంకురింపక మానదు. ఈనాడు ఒక మహాకవికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ సముపేతమైన స్థాన మొసగిన దనుట ప్రశంసార్హ విషయం. ఉచితమెంచి శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిని శాసనమండలి సభ్యునిగా నియమించి నందుకు మన గవర్నరు శ్రీ భీమసేన్ సచారు అభినందనీయులు.

విద్వాన్ శ్రీ మండివర్తి కొండమాచార్యులు శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి కూలంకష విద్యా వైదుష్యాన్ని లోకజ్ఞతను ఉగ్గడిస్తూ వారికి గల మహాకవి బిరుద మెట్లు సార్థకమౌ 'శివ భారత కావ్య' మందలి కొన్ని ఘట్టాలను చదివి వెల్లడించారు. శ్రీయుతులు వొగ్గు వెంకట సుబ్బయ్యశ్రేష్ఠి శివభారత రచనలోని విస్తు జన్నులు కీర్తించారు. శ్రీమాన్ బి. రంగాచార్యులు మంగళాచరణంతో సభముగిసింది.

జనవరి నెల 13, 14 తేదీలలో నెల్లూరు పట్టణ వి. ఆర్. కళాశాల 'అఖిలభారత జమాఅతె ఇస్లామీ' ప్రాంతీయ వార్షిక సమావేశం జరుగుతుందని సమావేశ కార్యదర్శి, ఆంధ్ర ప్రాంత అమీర్ అబ్దుల్ అజీజ్ గారు తెలియ జేస్తున్నారు.

అస్పృశ్యతానివారణ

ఆచార్య భన్సాలి కార్యక్రమం

వినయాశ్రమం, జనవరి 1:—
ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘము తరఫున ఏర్పాటు చేయబడిన అస్పృశ్యతా నివారణ ప్రచార సందర్భములో ఆచార్య భన్సాలిగారు నేటిఉదయం 10 గంటలకు విజయవాడ నుంచి వినయాశ్రమం వచ్చారు.

వారితోపాటు శ్రీ చెరుకువాడ వెంకట నరసింహం పంతులు, శ్రీ పుటుకూరి నరసింహారావు, శ్రీ పాండురంగ కుక్డేజీ, శ్రీ బొడ్డపాటి సుబ్బారావుగారలు వున్నారు.

ఆశ్రమ ప్రాంగణంలో శ్రీ తుమ్మల జనవయ్య, శ్రీమతి దుర్గాంబగారలు ఇతర ఆశ్రమ వాసులు మంగళహారతులతో స్వాగతమిచ్చారు.

శ్రీ స్వామీ సీతారాం శ్రీ భన్సాలిగారలు ఒకరి నొకరు గాఢాలింగనం చేసుకున్నారు.

భోజనానంతరం శ్రీ స్వామీ సీతారాం శ్రీ భన్సాలిగారలు అస్పృశ్యతా నివారణావశ్యకతగురించి, అణుబాంబుల ప్రయోగాల నిషేధం గురించి చర్చించుకున్నారు.

సాయంత్రం శ్రీ భన్సాలిగారు ఆశ్రమంలో ఒక వేపమొక్కను నాటారు.

ఆ తరువాత కావూరులో జరిగిన బహిరంగ సభలో శ్రీ భన్సాలి శ్రీ చెరుకువాడ నరసింహం గారలు అస్పృశ్యతానివారణగురించి ఉపన్యసించారు.

ఆచార్య భన్సాలిగారు జనవరి 3 వ ఉదయం రైలులో విజయవాడ నుంచి మధిరమీదుగా సిరిపురం గ్రామం వెళ్ళి 13 జనవరి వరకు సిరిపురం కేంద్రంగా పెట్టుకొని పరిసర గ్రామాదులలో హరిజనోద్ధరణ, అస్పృశ్య నివారణ గురించి ప్రచారం చేస్తారు. జనవరి 15 వ గోపవీడు గ్రామంలో ఆంధ్రప్రదేశ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్‌గారు ప్రారంభించనున్న హరిజన కాన్ఫరెన్సులో పాల్గొని 16 వ తేదీన కెందుకూరు, తక్కెళ్ళపాడు, వగనవీడు గ్రామాలలో జరుగు బహిరంగ సభలలో ఉపన్యసించి 17 వ తేదీకి విజయువాడ వచ్చెదరు.

డిసెంబరు 25 నుంచి 31 వ తేదీవరకు ఆచార్య భన్సాలి తిరువూరు తాలూకా గోపవీడు, అమ్మిరెడ్డిగూడెం, కొమిరె, గంపలగూడెం, ఆర్లపాడు, ముష్టికుంట్ల, చిట్యాల, తిరువూరు, అక్కపాలెం గ్రామాలలోను, మధిరతాలూకా మామునూరు, పేరువంచ గ్రామాలలోను అస్పృశ్యతా నివారణ గురించి బహిరంగసభలలో ఉపన్యసించారు.

"నేను బాపూజీచే తయారు చేయబడ్డ మనిషిని. వారి సన్నిధిలో చాలా సంవత్సరాలుండే అదృష్టం నాకు జీవితంలో లభించినది. గాంధిజీకి హరిజనులంటే ఎంత ప్రేమో అందరికీ తెలిసిన విషయమే. ఈనాడు గాంధిజీ లేకపోయినా గాంధిజీ అనుయాయులకు వారి జీవితాశయాలను గురించి ప్రజలలో ప్రచారం చేయుట ఎంతో అవసరమై యున్నది. స్వాతంత్ర్యంవచ్చి 12 సంవత్సరాలైనా, జరగవలసినంత హరిజనోద్ధరణ జరుగుటలేదు. ఈనాడు బాపూజీవించి ఉంటే నేటి దీన జనుల జీవిత బాధలు చూచి రక్తాశ్రువులు కార్చేవారు. అదృష్టవంతులు కాబట్టి గాంధిజీ ఈస్థితి చూడకుండా చాటిపోయారు. ఈనాడు దేశంలో గల దరిద్రం, బాధలు చూచి ఉపవాసం చేసి, మరణించటం కంటే జీవించి ఉండటమే కష్టతరంగానూ, భారంగానూ వుంది.

శరీరంలో ఓపిక లేకపోయినా, కాళ్ళలో బలం లేకపోయినా, సరిగా వినబడలేని స్థితిలో వున్నా, గాంధిజీ కలలు కన్న రామరాజ్య ప్రచారానికై, గాంధిజీకి అత్యంత ప్రియతమమైన హరిజనోద్ధరణ, అస్పృశ్యతా నివారణ ప్రచారము సల్పక లేకుంటూ గ్రామాల వెంట ప్రచారం చేయాలని వుంది.

"అస్పృశ్యత హిందూధర్మానికికళంకం, మానవ ధర్మానికే విరుద్ధం. కుక్కలను, పిల్లులను మనం ఇంట్లోకి రానిస్తాము, కాని తోటి మానవుల్ని ఇంట్లోకి రానియ్యం! ఈ స్థితి ఏ దేశంలోనూ లేదు. ఈ హరిజనులంతా వారికి జరుగుచున్న సంఘంలోని అమర్యాద సరిగా అర్థంచేసుకుంటే, సంఘ భవిష్యత్తు, దేశ భవిష్యత్తు ఏమగునో ఆలోచించండి! గాంధిజీ కలలుకన్న రామరాజ్య నిర్మాణమునకై, శ్రేయోరాజ్య స్థాపనకై అంతా వ్యక్తిగత బాధ్యతలను గుర్తించి, సహకరించవలసినదని" ఆచార్య భన్సాలి ప్రతి సభలోనూ ఉపన్యసించారు.

రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ డిసెంబరు 27 వ కలకత్తా రాజభవనంలో జరిగిన భారతీయ హిందీ పరిషత్తు స్నాతకోత్సవంలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు బహుమతులనూ, డిప్లొమాలను అందజేశారు.

రైల్వే సిబ్బందికి ఉచిత ప్యాసులు

వేతనసంఘం సూచనపై త్వరలో నిర్ణయం

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 2:—
ఉచితంగా ప్రయాణంచేయుడానికి వీలుగా రైల్వే ఉద్యోగుల కిప్పుడు ఇచ్చే ప్యాసులు, ప్రివిలేజి ఆర్డర్ల సంఖ్యను తగ్గించాలని వేతన నిర్ణాయక సంఘం చేసిన సిఫార్సు గురించి త్వరలోనే రైల్వే బోర్డు ఒక నిర్ణయం తీసికొంటుందని తెలుస్తుంది.

రైల్వే ఉద్యోగులు టికెట్టు లేకుండా ప్రయాణ చేసే ఆచారం ఇతర దేశాల్లో కూడా అమల్లో వుంది. కాబట్టి ఇండియాలో మాత్రం ఇదేమీ కొత్త కాదు. సెలవుమీదగాని, పనిమీదగాని ఇతర దేశాల్లో పర్యటించేటప్పుడు గూడ రైల్వే ఉద్యోగులకు సౌకర్యం వుంటుంది.

1935 వరకు రైల్వే మొదటి తరగతి, ఉద్యోగులు తమ కిష్టమొచ్చినన్ని ప్యాసులను ఉపయోగించుకొనేవారు. ఆ తరువాత ఈ సంఖ్యకు 12 ప్యాసులకు పరిమితంచేశారు. 1948లో వీరికి ఆరు ప్యాసులను మాత్రం ఇచ్చే ఏర్పాటుచేశారు. అయితే మొదటి తరగతి ఉద్యోగులకు 12 ప్రివిలేజి ఆర్డర్లు ఇచ్చేవారు.

ప్రస్తుతం మొదటి తరగతి, రెండవ తరగతి రైల్వే ఉద్యోగులకు ఆరు ప్యాసులు, ఆరు ప్రివిలేజి ఆర్డర్లు ఇస్తున్నారు. మూడవ తరగతి, నాలుగవ తరగతి ఉద్యోగులకు రెండు ప్యాసులు, ఆరు ప్రివిలేజి ఆర్డర్లు ఇచ్చే ఏర్పాటు వుంది. మొత్తం కుటుంబంలోనివారందరకు ఈ సౌకర్యం వుంటుంది.

అయిదు సంవత్సరాల సర్వీసు అనంతరం మూడవ తరగతి, నాలుగవ తరగతి ఉద్యోగులకు మూడు ఉచిత ప్యాసులు ఇస్తారు.

రైల్వే ఉద్యోగులకున్న ఈ సౌకర్యాలు చాల ఎక్కువని వేతన నిర్ణాయక సంఘంవారు భావిస్తున్నారు. రైల్వే ఉద్యోగులందరకు సంవత్సరానికి రెండు ఉచిత ప్యాసులు, రెండు ప్రివిలేజి ఆర్డర్లు ఇస్తే చాలని వేతన నిర్ణాయక సంఘం సూచించింది.

భవిష్యత్తులో

క్రుశ్చేవ్ నిరాయుధ పథకం అమలు జరిగితే....

లండన్, జనవరి 1:—
మాస్కో రేడియో శ్రోతలకు భవిష్యత్తులోకి తొంగిచూచే అవకాశం నిన్న లభించింది. అలా తొంగిచూడగా, ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధి సంస్థ సర్వసేనాని జనరల్ లారిస్ నోర్‌స్టాడ్ వాషింగ్టన్‌లోని యుద్ధతంత్ర కార్యాలయం సంరక్షకుడుగా వుంటూండడం వారికి కనుపించింది.

శ్రీ నికితా కృశ్చేవ్ సంపూర్ణ నిరాయుధీకరణ ప్రతిపాదనలను యావత్ప్రపంచం ఆమోదించిన సమయమది. అప్పుడు "కాలయంత్రం" లో ఒక రష్యన్ దంపతులు, వారితోపాటు శ్రోతలు అమెరికా యాత్ర ప్రారంభించారు.

వారికి ఒక బికారి ఎదురయాడు. అతడు ఒకప్పుడు ఆయుధాల ఉత్పత్తిని బ్రహ్మాండంగా సాగించి ఇప్పుడు దివాలాతీసివున్న ఇడా పారిశ్రామికుడు. జనరల్ నోర్‌స్టాడ్‌ను గురించిన "మంచి విశేషాలు" తాను చెపుతానని ఇలా ప్రారంభించాడు.

"అతగాడు చాలా క్షేమంగా వున్నాడు. వాళ్ళ కాళ్ళూ, వీళ్ళ కాళ్ళూ పట్టుకుని అమెరికా యుద్ధతంత్ర కార్యాలయంలో ఉద్యోగం సంపాదించాడు."

కాని "అమెరికా యుద్ధతంత్ర కార్యాలయం అంటూ ఇప్పుడు లేదే?" రష్యా దంపతుల సందేహం.

"లేకేం ? ఉంది. అయితే, ఇప్పుడు సమితి విద్యా శాస్త్ర విజ్ఞాన సాంస్కృతిక సంఘ కార్యాలయం అక్కడ వుంది. అక్కడ నోర్‌స్టాడ్ ద్వార పాలకుడుగా పనిచేస్తున్నాడు. ఆ పనికి అతగాడి అభ్యంతరం ఏమీలేదు. కాని, పని చాలా తేలికగా వుందనిమాత్రం అంటున్నాడు. బాగా కులాసాగానే వున్నాడు" పతితుడైన పారిశ్రామికుడి సమాధానం.

ఆ తరువాత, యాత్రికులు "వైట్‌హౌస్"కు కారులో వెళ్లారు. ఇది కేవలం అమెరికా పంచమ నౌకాదళాన్ని రద్దుచేయగా వచ్చిన డబ్బుతో నిర్మించిన పట్టణం.

ఒక హోటల్‌లో వారు ఆగారు. అక్కడ వున్న వారంతా భారతీయుల ఫక్కీలో దుస్తులు వేసుకుని వున్నారు. ఇది బడుగుదేశాలకు సోవియట్, అమెరికాలు ఉమ్మడిగా సాయంచేయడం ఫలితంగా భారతదేశం విశేష సంపదంతో తులతూగుతూ వుండడానికి చిహ్నం.

ఇండో పాక్ ఆర్థిక సంభాషణలు

రెండవరోజు చర్చ వివరాలు

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 2:—
రెండు దేశాలకు సంబంధించిన ప్రభుత్వ ఋణాలు, పెన్షన్లు గురించి ఇండియా, పాకిస్తాన్ ఆర్థిక వ్యవహారాల నిపుణులు చర్చించారు.

రెండవ రోజున జరిగిన చర్చలు సంతృప్తికరంగా వున్నట్లు తెలుస్తోంది. మొత్తం ఐదు గంటల పాటు వీరు చర్చించారు.

రైల్వేలు, తంతి, తపాలాశాఖలు తప్ప మిగిలిన వానిని గురించి ఉదయం చర్చించారు. రైల్వే తంతి, తపాలాశాఖల గురించి క్రిందటినెలలో జరిగిన సమావేశంలోనే ఒక నిర్ణయానికి వచ్చారు.

మధ్యాహ్నంపూట తిరిగి ప్రారంభమైన సమావేశం రక్షణశాఖ ఆస్తుల గురించి చర్చించారు.

సరిహద్దుల చర్చకు పాక్ ప్రతినిధులు

పశ్చిమ పాకిస్తాన్, తూర్పు పంజాబుల సరిహద్దు వివాదాల గురించి ఇండియాతో జరిగే సంప్రదింపులలో పాల్గొనే ప్రతినిధుల పేర్లను పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రతినిధివర్గంలో మొత్తం 14మందిసభ్యులుంటారు. జనవరి నాలుగునుండి ఏడువరకు లాహోర్‌లోను, ఆ తరువాత జనవరి ఎనిమిదినుండి11వరకు ఢిల్లీలోను ఈ సంప్రదింపులు కొనసాగుతాయి. ఈ ప్రతినిధివర్గంలో పాక్ విదేశ వ్యవహారాలశాఖ, రక్షణ, నీటిపారుదలశాఖల నిపుణులు సభ్యులుగా వుంటారు. ఢిల్లీలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ కూడ ఈ చర్చల్లో పాల్గొంటారు. పాక్ దేశీయ వ్యవహారాల మంత్రి జెడ్జెన్ షేక్ ఈ ప్రతినిధివర్గానికి నాయకుడు.

బ్రహ్మపుత్రపై వంతెన

జనవరి 10న నెహ్రూచే ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 2:—
గౌహతి సమీపంలో అమీరొగాంవద్ద బ్రహ్మపుత్రానదిపై వంతెనకు ప్రధాని నెహ్రూ జనవరి 10 వ శంకుస్థాపన చేస్తారు.

రైలు వంతెనగాని రోడ్డు వంతెనగాని ఇంత వరకూ లేని పెద్దనది భారత దేశంలో బ్రహ్మపుత్ర ఒక్కటే. 1,635 మైళ్ళ పొడుగున్న ఈ నదికి ఖారీ రహదారికి పనికివచ్చే వంతెన ఇంతవరకూ ఈ కట్టబోయే వంతెన ఒక్కటి మాత్రమే. ఇంతవరకూ అమీన్‌గాం పాండవాల మధ్య ఇల్లకట్టులో జనాన్ని సరుకులను నది కీద్దరినుంచి అద్దరికి చేరుస్తూ వచ్చారు.

పదికోట్ల రూపాయల ఖర్చుతో, రైలుకూ, రహదారికీ రెండు అంచెలుగా ఈ వంతెనను 1962 సర్వర్తువులోగా పూర్తిగా నిర్మిస్తారు. రైలు బ్రిడ్జిలో ఇటూ అటూ మీటర్ గేజి పట్టాలు ఉంటాయి. క్రింది బ్రిడ్జిలో 24 అడుగుల వెడల్పు రోడ్డు ఇరుప్రక్కలా ఆరారు అడుగుల పేవ్‌మెంట్లూ ఉంటాయుట. బ్రిడ్జి అడుగు నది తటానికి (వరదగేతకు) సంభై అడుగుల ఎత్తున ఉంటూ పడవలు తిరిగేందుకు అడ్డం లేకుండా ఉంటుంది. ఈశాన్య సరిహద్దు రైల్వేశాఖ పెంక అధ్వర్యాన్నే ఈపని అంతా జరుగుతాంది. బ్రిడ్జి పొడుగు 4,258 అడుగులు. మధ్య 400 అడుగుల కొక్కొక్కటి చొప్పున పది స్తంభాలు ఉంటాయి. ఇటూ అటూ 109 అడుగుల దూరాన ఒడ్డు ఉంటుంది. నది మామూలు రోజుల్లో చాలా ప్రశాంతంగా ఉండేచోటుల్లో అమీన్‌గాం ప్రశస్తమని ఈ వంతెన ఇక్కడ నిర్మిస్తున్నారు. బ్రిడ్జి పునాదులు నీటిలో 167 అడుగుల లోతువరకు దింపుతారు.

నేపాలు పార్లమెంటరీ ప్రతినిధివర్గం

మద్రాసు, జనవరి 2:—
శ్రీకృష్ణప్రసాద్ ఉపాధ్యాయ నాయకత్వాన భారతదేశం పర్యటిస్తున్న నేపాలు పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఈ రోజు ఉదయం బెంగుళూరు నుంచి ప్రత్యేక విమానంలో మద్రాసు చేరింది. ఇందు మొత్తం ఇరవై యిద్దరు సభ్యులున్నారు.

తమ పర్యటన సందర్భంలో కేంద్ర, రాష్ట్ర శాసనసభ్యులు పలువురితో తాము చర్చించే అవకాశం కలిగిందనీ, భారత, నేపాళ దేశాల మైత్రిబంధం తమ రాకవల్ల మరింత దృఢపడగలదని తామాశిస్తున్నామనీ శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

పెరంబూరు రైలుపెట్టెల ఫ్యాక్టరీ, మహాబలిపురం, బకింగుహాం కర్నాటిక్ మిల్లులు, గిండీ ఇండస్ట్రియల్ ఎస్టేట్, మద్రాసు శాసనసభలు మొదలైనవి చూచి ప్రతినిధివర్గం ఆదివారంరాత్రి కలకత్తాకు పయనమై పోతుంది.

రొడీషియాలో క్రొత్త రాజకీయ పక్షం

మాంక్టన్ కమీషను పట్ల వైముఖ్యం

శాలిస్బరి (దక్షిణ రొడీషియా) జనవరి 2:—
"ఆఫ్రికన్ ప్రజలను వంచించే నిమిత్తమే మాంక్టన్ కమిషన్ నియమించబడింది" అని ఇక్కడ క్రొత్తగా ఏర్పడిన నేషనల్ డెమొక్రాటిక్‌పార్టీ తన ప్రారంభ సమావేశంలో ప్రకటించింది.

జాతివిచక్షణను తాను ఎంతమాత్రం సహించబోనని చెప్పుకొంటున్న ఈ క్రొత్త పార్టీలో ప్రస్తుతం సభ్యులుగా వున్నవారందరు ఆఫ్రికనులే. మాంక్టన్ కమిషన్‌తో తాను సహకరించబోనని ఈపార్టీ ప్రకటించింది.

రొడీషియా — న్యాసలెండ్ ఫెడరల్ రాజ్యాంగం పనిచేస్తున్న తీరును పరిశీలించే నిమిత్తం ఇటీవలనే బ్రిటిష్ ప్రభుత్వం మాంక్టన్ కమిషన్‌ను నియమించిన సంగతి చదువరులకు విదితమే.

ఆఫ్రికన్ ప్రజలలో సమైక్యాన్ని సాధించ డంద్వారా అఖిల ఆఫ్రికా స్వాతంత్ర్యోద్యమాన్ని తాను బలపరచగలనని ఈ పార్టీ స్పష్టంచేసింది.

లావోస్ రాజధానిలో ప్రశాంతి

వియంట్సైన్, జనవరి 2:—
శ్రీ ఫూయా సేనాని కోనే ప్రభుత్వం రాజీనామా చేసిన తరువాత లావోస్ రాజధాని నగరం వియంట్సైన్ నేడు ప్రశాంతంగానే వుంది. శ్రీ సేనాని కోనే ప్రభుత్వం ఎన్నికల శాసనం విషయమై వచ్చిన అభిప్రాయభేదాలు కారణంగా రాజీనామా చేసింది.

నగరమంతటా సైనిక కావలా ఏర్పాటు చేయబడింది.

సేనాని శ్రీ కోనే ప్రభుత్వం తన రాజీనామాను గత బుధవారంనాడు సమర్పించగా మరునటి రోజున అది ఆమోదించబడింది.

లావోస్ రాజు ఆ తరువాత, ముగ్గురు సేనానులను ప్రభుత్వ అధికారం స్వీకరించి దేశంలో శాంతి భద్రతలను కాపాడవలసిందిగా కోరారు.

చైనాకు బ్రిటిష్ ఉక్కు సామగ్రి

లండన్, జనవరి 2:—
చైనాకు 2,500,000 స్టెర్లింగుల విలువగల ఉక్కు వస్తువులను సప్లయి చేయడానికి ఏర్పాట్లు చేసుకున్న తర్వాత ఆ దేశం నుంచి ఇద్దరు బ్రిటిష్ వర్తకులు తిరిగి లండన్ వచ్చారు.

ఈ ఇద్దరిలో ఒకరు శ్రీ పీటర్ ఆడమ్స్, రెండవవారు శ్రీ జార్జ్ హావీస్. వీరిద్దరు లండన్ వర్తకుల, నౌకా వాణిజ్య సంస్థ ప్రతినిధులు.

చైనీస్ దిగుమతులకు క్రొత్త పెన్నీ పద్ధతిని ప్రవేశపెట్టడానికి ఇక్కడి ప్రభుత్వం చర్యలను తీసికొనని పక్షంలో చైనాతో ఇంకా ఎక్కువగా వ్యాపారం జరపడం సాధ్యమయి వుండేదని శ్రీ ఆడమ్స్ తెలిపారు.

క్రొత్త పెన్నుల పద్ధతిపట్ల చైనీస్ వాణిజ్య శాఖాధికారులు తీవ్రమైన అసంతృప్తిని ప్రకటించినట్టు ఆయన వెల్లడించారు.

ఒరిస్సాలో బియ్యంపై కొనుగోలు పన్ను

భువనేశ్వర్, జనవరి 3:—
మాటికి రూపాయి చొప్పున ధాన్యం పై కొనుగోలు పన్నును విధించాలని ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వపు పత్రికా ప్రకటనలో ఇలావుంది. "మాటికి రూపాయి చొప్పున బియ్యం పైన అమ్మకం పన్ను ఇంత వరకు వుంటువుంది. అయితే, ఈ సంవత్సరం జనవరి నుంచీ అదే రేటువ— మాటికి రూపాయి చొప్పున— బియ్యం పైన ప్రస్తుతం వున్న అమ్మకం పన్నుకు బదులు కొనుగోలు పన్ను విధించడం జరుగుతుంది."

ఇంత వరకు పన్ను విధింపు కాకుండా వున్న ధాన్యంపైన కూడా మాటికి రూపాయిచొప్పున కొనుగోలు పన్ను ఈ సంవత్సరం జనవరి నుంచీ అమలులోకి వస్తుందంటున్నారు.

ఢిల్లీ, జనవరి 3:—
పశ్చిమ జర్మనీలోని క్రుప్ సంస్థ అధిపతి శ్రీ ఆల్‌ఫ్రెడ్ క్రుప్ వాన్ బోహ్లెన్ అండ్ హాల్బాచ్ నేటరాత్రి ఇక్కడకు వచ్చారు.

ఆయన ప్రధానమంత్రిని, ఆర్థిక మంత్రిని ఇవాళ కలుసుకుంటారు. రేపు ఆయన ఉక్కు గనుల ఇంధనాల మంత్రిని కలుసుకుని, ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనను సందర్శించారు.

ప్రభుత్వ సంస్థలకు కూడా కార్మిక శాసనాల వర్తింపు

కార్మిక మంత్రుల సమావేశ చర్చాంశం

న్యూఢిల్లీ, జనవరి 3:—
పబ్లిక్ రంగంలోని వ్యాపార సంస్థలకుగూడా కార్మిక శాసనాలు వర్తింపజేసేవిషయం ఇచట రెండురోజులపాటు సమావేశమవుతూ ఉన్న కార్మికమంత్రుల సమావేశంలో ముఖ్యంగా చర్చకు వచ్చింది.

పబ్లిక్ వ్యాపార సంస్థలకు వర్తింపజేస్తున్న కార్మిక శాసనాలను పబ్లికు వ్యాపార సంస్థలకు వర్తింపజేయ్యకపోవడం దేశంలో చాల విమర్శకు గురి అవుతోంది.

తాము పనిచేస్తున్నది లాభదృష్టితో కాదు గనుక ఆ కట్టుబాటు తమకు వర్తించరాదని పబ్లిక్ వ్యాపార సంస్థలవారు తప్పించుకొన యత్నించడం మంచిది కాదని, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక హెచ్చరించి ఉన్నదికూడ.

ఆటు కార్మిక శాసనాలను అమలు జరిపేదీ, ఇటు పబ్లికు వ్యాపార సంస్థలను నడిపేదీకూడ ప్రభుత్వమే అయివుండుటవల్లను, పబ్లికు వ్యాపార సంస్థల నిర్వహణం క్రొత్తయై కార్మిక వివాదాల పరిష్కరణకు తగిన పద్ధతులను ప్రభుత్వ మింకా రూపొందించుకోలేక పోతున్నందు వల్లనూ, ఈ చిక్కు ఏర్పడుతున్నట్లు సమర్థిస్తున్నవా రున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది సాకుగా తీసికొని ఈ సమస్యను దాటవెయ్యటం యుక్తం కాదనే భారత ప్రభుత్వ కార్మికశాఖ భావిస్తోంది.

కార్మిక మంత్రులు చర్చించబోయే మరొక విషయం, 1948 కనీసపు వేతనాల చట్టం అమలుకు సంబంధించినది. ఆ చట్టం ప్రకారం, చట్టం షెడ్యూలులో ఉదాహరించబడ్డ సంస్థలకు కనీసవేతనాల నిర్ణయం 1959 డిసెంబరులోగా జరగాలి. అలా కానప్పుడు, తరువాత జరిగే కనీస వేతన నిర్ణయాలకు చట్టంలో తగు సవరణలు పొందుపరచ వలసి ఉంటుంది. చట్టాన్ని ఏవిధంగా సవరించాలి, అనేది ఇప్పుడు తేలవలసిన సమస్య.

రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వాలే తమకు విశిష్ట శాసనాలు రూపొందించుకోడానికి అవకాశమిస్తూ, కేవలం కేంద్రప్రభుత్వానికి సంబంధించిన సంస్థల విషయంలో మాత్రమే తగిన సవరణలు చట్టంలో ప్రవేశ పెట్టడం బాగుంటుందని ఒక ఆలోచన.

పరిశ్రమలో క్రమశిక్షణ విషయం కూడ ఈ కార్మికమంత్రుల సమావేశంలో చర్చకు వస్తుంది, 1958 మేనుండి ఈ విషయంలో ఒక నిబంధనావళి అమలులో వుంది. ఇందువలన నిరుటికంటె ఈయేడు పరిశ్రమల్లో పన్నమైన పనిగంటల సంఖ్య కొంత తగ్గినట్లున్నా, ఆ నిబంధనావళి తత్త్వం ఇంకా పరిశ్రమల యజమానులకూ కార్మిక సంఘాలకూ సరిగా వంటపట్ట లేదు గనుక దానినింకా పట్టిష్టం చేసే ఉపాయాలను కార్మికమంత్రు లాలోచిస్తారు.

హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో విచారణకున్న కార్మిక వివాదాలను రాజీ పద్ధతిలో పరిష్కరించేటందుకు కూడా భారత ప్రభుత్వం ఒక పద్ధతి ఆలోచిస్తోంది.

కర్మాగారాల్లో ప్రమాద సంఘటనలు తగ్గించడానికీ, కార్మిక సంఘాలకు ఉచితంగా లీగల్ సహాయం అందివ్వడానికీ సంబంధించిన చర్చలు కూడ సమావేశంలో జరుగుతాయి.

జనసంఘ మహాసభ

నాగపూరులో జరపాలని నిర్ణయం

నాగపూరు, జనవరి 2:—
భారతీయ జనసంఘం ఎనిమిదవ వార్షిక సమావేశాన్ని నాగపూరులో జనవరి 23 నుంచి మూడు రోజులపాటు జరపాలని నిర్ణయించారు.

పార్టీ సాధారణ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి ఈ విషయాన్ని ప్రకటిస్తూ, మహాసభా ఏర్పాటుకు పట్వర్ధన్ మైదానాన్ని ఉపయోగించు కొవడానికి బొంబాయి ప్రభుత్వం అంగీకరించిందనీ, సభాస్థలానికి రఘూజీ నగర్ అని నామకరణం జరుగుతుందనీ ప్రకటించారు.

సమావేశం శ్రీ పీతాంబర్‌దాస్ అధ్యక్షతను జరుగుతుందనీ, దీనికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు మూడు వేల మంది హాజరవుతారని కుంటున్నారనీ ఆయన తెలియజేశారు.

శ్రీకవిరాజమూర్తి కాంగ్రెసులో ప్రవేశం

ఖమ్మం, జనవరి 1:—
ఖమ్మం జిల్లా రైస్‌మిల్లు ఆయిల్ మిల్లుల మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి ఖమ్మం పురపాలక సంఘ మజ్దూర్ సభ, అధ్యక్షుడు శ్రీ కవిరాజ మూర్తి తన బృందంతో సహా కాంగ్రెసు సభ్యత్వాన్ని స్వీకరించి కాంగ్రెసులో ప్రవేశించినట్లు నేడు స్వయంగా ప్రకటించారు.

బియ్యం, నూనె మిల్లుల కార్మికులూ, పురపాలక సంఘ కార్మికులూ, వారి నాయకులూ, లోగడ పి. ఎస్. పి. పలుకుబడి క్రింద ఉంటూ వుండేవారు. యీ పరిస్థితివల్ల వీరిలో చాలాభాగం కాంగ్రెసు సభ్యత్వాలు స్వీకరించే అవకాశాలు పూర్తిగా కలిసివస్తున్నాయి. (వ్య. వి.)

ఇల్లెందు పశువుల ఆసుపత్రిలో పనిముట్లులేవట

ఇల్లెందు, జనవరి 1:—
ఇల్లెందు పశువుల ఆసుపత్రిలో పనిముట్లు లేవట. ఇక్కడ పశువుల ఆసుపత్రిలో పనిముట్లు లేక తగినవైద్యం జరుగుట లేదట. వారం రోజుల క్రిందట ఒకబర్రె ఈనలేకుండా అవస్థ పడుతూవుంటే ఆసుపత్రికి తీసుకవెళ్లగా సరియైన పనిముట్లు లేవని డాక్టరుగారు తెలిపారని తెలియవచ్చింది. ఇల్లెందు వెనుకబడిన ప్రాంతం కనుక వెంటనే ఇక్కడ ఆసుపత్రిలో తగిన పరికరాలు ఏర్పాట్లుచేసి ఇకముందు పశువుల మరణాన్ని అరికట్ట గలరని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

దేశ అవసరాలకు తగిన ఉత్పత్తి

సాంకేతిక సమావేశంలో శ్రీ బినానీ సూచన

హైదరాబాదు, జనవరి 2:—
ఏదేశానికి ఆదేశం చాలావరకు స్వయం సమృద్ధిని సాధించాలను కుంటుందనీ, కాబట్టి చాలా రంగాలలో దేశంలో అమ్మకాల పైనే ఆధార పడి ఉండ వలసి వస్తుందనీ శ్రీజి.డి. బినానీ ప్రమాణాల సంస్థ సమావేశంలో చెప్పారు.

శ్రీ బినానీ కలకత్తా బినానీ లోహ కర్మాగారానికి డైరెక్టరు. భారతప్రమాణాల సంస్థ సాంకేతిక సమావేశానికి అధ్యక్షుడు. ఒక్క ఇనుమును మినహాయించి మిగతా లోహాల విషయాన్ని ఈ సమావేశంలో చర్చించారు.

ఇతర దేశాలలో ప్రమాణాలను తెలుసుకోటం చాలా అవసరమనీ, ఉత్పత్తికి కావలసిన ముడిసరుకు అందుబాటులో ఉందా, లేదా అని ప్రమాణాలను ఏర్పరచటంలో నిర్ధారణ చేయాలని శ్రీ బినానీ సూచించారు.

దేశంలో వివిధ లోహాల ఉపయోగం ఉత్పత్తి ఎక్కువగా జరుగు తూందనీ, ద్వితీయ ప్రణాళిక మిగతా కాలంలోనూ, తృతీయ ప్రణాళికా కాలంలోనూ వీటిలో అభివృద్ధిని సాధించటానికి ఆలోచిస్తున్నారనీ శ్రీ బినానీ చెప్పారు.

ప్రమాణాలు కొనుగోలు దారునకు సహాయపడతాయనీ, కొనుగోలుదారు అవసరాలను బట్టి సమాత్తర్తిని జరిపి, ఎగుమతులను వృద్ధిచేయాలనీ శ్రీ బినానీ సూచించారు. వివిధ లోహాల క్రమంలో ఇప్పటికే ప్రమాణాలను నిర్ణయించారనీ, కొన్ని ప్రమాణాలు ఎప్పటినుంచో అమలులో ఉన్నాయనీ, అనుభవాన్ని బట్టి ఈ ప్రమాణాలను సమీక్షించ వలసిన సమయం ఆసన్నమయిందనీ శ్రీ బినానీ చెప్పారు.

ఈ సమావేశానికి చాలామంది ప్రతినిధులు హాజరయ్యారు. పదమూడు పత్రాలపైన చర్చ జరిగింది. ఉత్పత్తిని వృద్ధిచేసే అంశాలను పేర్కొన్నారు. నూతన ప్రమాణాలను స్థిరపరిచేందుకు తగిన సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

హైదరాబాద్, జనవరి 2:—
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ అధ్యక్షుడుగా శ్రీ జి. ముత్తారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనియన్ ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కె. రామచంద్రారెడ్డి, షబ్బీర్ హుస్సేన్ సంయుక్త కార్యదర్శులుగా శ్రీయుతులు పి. రామయ్య, టి. లక్ష్మీరెడ్డి, గార్లు నియుక్తులయ్యారు.

శ్రీ వామనరావు అంగూజీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు.

ఆంధ్రరాష్ట్ర సహకార బ్యాంకు కార్యవర్గం

విజయవాడ, జనవరి 3:—
ఆంధ్ర రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నిర్వాహకుల సమావేశంలో 1960—62 సంవత్సరాలకు ఈ క్రింది కార్య వర్గాన్ని ఎన్నుకున్నారని కార్యదర్శి తెలియ జేస్తున్నారు.

శ్రీ ఆర్.దశరథరామరెడ్డి, అధ్యక్షుడు, శ్రీ పి. వి. సుబ్బయ్య చౌదరి ఉపాధ్యక్షుడు,సభ్యులు శ్రీయుతులు పి. యల్. యస్. రాజు, జె. లక్ష్మయ్య నాయుడు, బి. వెంకట రత్నం, ఎల్. వి. సుబ్బారావు, పి. కేశవరావు.

సంఘ నాయకత్వంలో కార్మికుల బాధ్యత

శ్రీ జగజీవనరామ్ వివరణ

మద్రాసు, జనవరి 2:—
కార్మికులు విశాల దృక్పథాన్ని అలవరచుకొని, నైతిక ధర్మాలకు కట్టుబడి, తమ విశ్వాసాలలోని లోపాలను, అసమగ్రతను సమగ్రంగా గ్రహించ నిదే సమాజంలో తనకు అర్హమైన ప్రముఖబాధ్యత నది నిర్వహించజాలదని భారత ప్రభుత్వ రైల్వే శాఖామంత్రి శ్రీ జగజీవనరామ్ నేడు యిక్కడ చెయ్యవలసిన ప్రసంగంలో పేర్కొన్నారు.

సమావేశాన్ని ప్రారంభించ వలసిన శ్రీ జగజీవనరామ్ రాజాలక పోవడంవల్ల ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి సమావేశం ప్రారంభించారు. రైల్వేమంత్రి ప్రసంగం చదవబడింది. ఈ ప్రసంగంలో ఆయన ఈవిధంగా అన్నారు.

"స్వాతంత్ర్య సిద్ధికి పిమ్మట కార్మికుల అవసరాల ఆశయాల గుర్తింపు పెక్కు శాసనాలకు దారితీసింది. ఈ శాసనాలు కార్మికుల పరిస్థితిని చక్కబరచడానికి బహువిధాల తోడ్పడ్డాయి. అయితే నవభారత నిర్మాణంలో తాము నిర్వహించ వలసిన మహత్తర బాధ్యతతో పొత్తు చూసినపుడు ఈ సౌకర్యాలంత ప్రధానమైనవి కానేరవు.

"దేశం అనుసరించే విధానాల నిర్ణయంలోనే కార్మికులు ఎక్కువ శ్రద్ధాసక్తులు వహించాలి. కొత్త దృక్పథాలను అలవరచుకోవాలి. క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి వర్తించాలి. జట్టుగా కలిసిమెలిసి పనిచెయ్యడంలోని ప్రాముఖ్యాన్ని గుర్తించాలి. యజమానులు కూడా దీనిని గ్రహించాలి. యజమానులు, కార్మికులు పరస్పర విశ్వాసము పెంపొందించుకోవాలి. అప్పుడే ఎక్కువగా ఉత్పత్తిని సాధించే అవకాశం వుండగలదు."

ఆంధ్రా బాడ్మింటన్ జట్టుకు పాలకొల్లులో సన్మానం

పాలకొల్లు, జనవరి 3:—
జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలలో విజయము పొందిన ఆంధ్రజట్టుకు పాలకొల్లులో సన్మానం జరిగింది.

పాలకొల్లు కాస్మోపాలిటన్, బాల్ బాడ్మింటన్ క్లబ్బుల ఆధ్వర్యాన పెద్ద ఊరేగింపుతో ఆంధ్ర జట్టు సభ్యులను ఊరేగించారు.

శ్రీ పానకాలరాయ రామమోహన క్లబ్‌లో సబ్‌మేజిస్ట్రేటు శ్రీ పి. కృష్ణలు నాయుడుగారి అధ్యక్షతను సన్మానసభ జరిగింది.

శ్రీయుతులు అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి, శాసనసభ్యులు దాసరి పెరుమాళ్ళు, బొళ్ల వెంకట సుబ్బారావు, కలగ శంభుప్రసాద్, శ్రీ ఈరంకి సూర్యనారాయణ, వై. కామేశ్వరరావు ఆంధ్ర జట్టును అభినందించారు.

ఆంధ్ర జట్టుకు శ్రీ సూర్యనారాయణ నాయకత్వం వహించారు. వీరు సహకార శాఖోద్యోగి. ప్రస్తుతం తణుకులో పని చేస్తున్నారు. మిగిలిన సభ్యులు శ్రీ వేణుగోపాల్ (కూనవరం) శ్రీ విల్లా మల్లన్న (పెనుగొండ) దామర్ల భావన్నారాయణ (చీరాల) వై. రంగాచారి (సామర్లకోట).

ఈ జట్టును ఏర్పి కూర్చినవారు పాలకొల్లు బాల్ బాడ్మింటన్ క్లబ్బువారు. ఈ జట్టుకు శ్రీ విల్లా మల్లన్న (పెనుగొండ) శ్రీ రేపాక సూర్యనారాయణ (పాలకొల్లు), శ్రీ పి. వి. రాజు (పాలకొల్లు) ప్రోత్సాహకులు సన్మానానంతరంఅల్పాహార విందు జరిగింది.

తోట రామయ్య హత్య కేసు

ఇద్దరికి యావజ్జీవ ఖైదు

మంగళగిరి, డిసెంబరు 30:—
గుంటూరుజిల్లా అడిషనల్ జడ్జి శ్రీ మధుసూధనరావు జిడుగు గ్రామ కాపురస్థుడు తోట రామయ్య హత్య కేసులో గాదె చిన వీరారెడ్డి, యర్రం రత్నారెడ్డిలకు యావజ్జీవ ఖైదు విధిస్తూ 28 న తీర్పు చెప్పారు.

సత్తెనపల్లి తాలూకా జిడుగు గ్రామంలో 13—8—59 తేదీ రాత్రి తోట రామయ్యను గాదె చినవీరారెడ్డి, యర్రం రత్నారెడ్డిలు హత్య చేసినట్లు అమరావతి పోలీసువారు నేరారోపణ చేస్తూ జుడిషియల్ సెకండు క్లాస్ మాజిస్ట్రేటు కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు విచారించి సెషన్సుకు పంపారు. (మ.వి.)

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్
— సంపూర్ణ దక్షిణదేశ యాత్ర —
26-1-60 తేదీన తిరుపతినుండి యాత్ర ప్రారంభించబడును.
4-2-60 రథసప్తమి పర్వదినమందు, బంగారుపల్లికి, వెండి వృషభవాహన మహోత్సవము చూచి తరించుట కొరకై ఈ యాత్ర ఏర్పాటు చేయబడినది.
50 క్షేత్రములు రు. 125/— లు అన్నిఖర్చులతోసహా
వివరములకు: కె. యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి — చిత్తూరుజిల్లా.



సరిహద్దులను బ్రిటన్ తేల్చలేదట

—చైనా వింతవాదం

ఢిల్లీ, జనవరి 3:—

"భారత ప్రభుత్వంతో వివాదాలు కొనసాగించటం చైనాకు యిష్టం లేదు. అయినా బ్రిటిష్‌వారు కొన్ని సరిహద్దు-తగాదాలను పరిష్కరించకుండా వదలిపోవడంచేతనూ, చైనా ఒప్పుకోవటానికి వీల్లేని అనేక ఆరోపణలుండటంవల్లనూ పాతచరిత్రనంతా పునశ్చరణం చేయవలసి వస్తోంది" అని చైనా రాయబార కార్యాలయం విడుదలచేసిన వివరణపత్రంలో వుంది.

అర్థబలం, అంగబలం గల పరిపాలకులు రాజ్య విస్తరణకై దురాక్రమణకు పూనుకోవటం చైనాలో ఆనువాయితీగా వస్తూన్న దేనన్న భారతీయు ఆరోపణను ఖండిస్తూ, చైనా ఎన్నడూ పొరుగువారికి తీరా వహం గా ప్రవర్తించదనీ, ఏ దేశంపైకూడా తమకు అలాంటి వాంఛ లేదని చైనావారి సమాధానంలోవుంది. చైనావారి జనాభా, పరిశమలూ అభివృద్ధి చెందుతున్నంత మాత్రాన పొరుగువారు భయపడటంలో అర్థంలేదని కూడా సమాధానంలో వుంది.

పరిష్కారానికి పనికిరాదు

చైనా సమాధానంపై అభిజ్ఞులభావన

ఢిల్లీ, జనవరి 3 :—

భారత—చైనాల సరిహద్దు సమస్యపై చైనా పంపిన సమాధానం, సమస్యా పరిష్కారానికి పనికివచ్చేది కాదని అభిజ్ఞులు అంటున్నారు.

అయితే చైనా అనేక అంశాలను గురించి ప్రస్తావించింది. వీటన్నింటికీ సవివరంగా సమాధానం తయారు చేయుడానికి భారత విదేశాంగ శాఖకు కొంతకాలం పడుతుంది.

లడక్ పైనా, భారత ఈశాన్య సరిహద్దుల పైనా తనకు చరిత్ర దృష్ట్యా హక్కులు ఉన్నవని చైనా వాదిస్తున్నది.

భారతదేశంవలెనే చైనాకూడా సత్వర శాంతియుత పరిష్కారాన్నే వాంఛిస్తున్నది. కానీ, పరిష్కారానికి అనుకూలమయిన ధోరణిని మాత్రం చూపడంలేదని అభిజ్ఞులు చెప్పున్నారు.

చంద్రపదార్థం తెచ్చే ప్రయత్నం

రష్యాచే త్వరలో రాకెట్ ప్రయోగం

మాస్కో, జనవరి 3:—

చంద్రగ్రహం ఏవదార్థంతో రూపొందిందో, ఆ పదార్థాన్ని తెప్పించడానికి రష్యన్ శాస్త్రవేత్తలు పూనుకున్నారనీ, త్వరలో ఒక రాకెట్‌ను చంద్రమండలానికి పంపి కొంత చంద్రపదార్థాన్ని తెచ్చే ఏర్పాటు చేస్తారనీ డాక్టరు డ్మిత్రి ష్చెర్బకోవ్ తెలియ జేశారు.

ఈశాన్య సరిహద్దున ముఖ్యనిర్మాణాలు

ఢిల్లీ, జనవరి 3 :—

ఇటీవల సరిహద్దు అతిక్రమణల దృష్ట్యా ఈశాన్య సరిహద్దు ప్రాంతాన ఇంతవరకు దుర్గమప్రదేశాలలో రహదారులు, విమానాశ్రయాల నిర్మాణ కార్యక్రమాన్ని శీఘ్రం అరంభించే ప్రతిపాదనను ఈశాన్య సరిహద్దు ప్రాంత పరిపాలనా సలహాదారు ప్లానింగు కమిషన్‌కు అంద జేశారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతపు అభివృద్ధికిగాను ఆదిలోకంటె ఈ ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ డబ్బు కేటాయించ వలసిన అవసరం కలిగే ప్రతి పాదనలివి. వీటిపైన వివరంగా చర్చ వచ్చేవారంలో జరగవచ్చు.

ఈ ప్రతిపాదనలను గురించి, తదితర విషయాలపైన ప్లానింగు కమిషన్‌తోను, విదేశ వ్యవహారాల శాఖతోను సంప్రదింపులు జరుపుడానికి గాను శ్రీ రుస్తుంజీ ఆయనతో పాటు ఈశాన్య సరిహద్దు ప్రాంతపు అభివృద్ధి వ్యవహారాల కమిషనర్ ఇక్కడకు వచ్చారు.

రైల్వేల రక్షణకు పోలీసు కుక్కలు

ఢిల్లీ, జనవరి 2 :—

రైల్వే రక్షణ దళాలకు సహాయంగా పోలీసు కుక్కల దళాలను ఏర్పాటు చేయవలసిందిగా, రైల్వే మండలాలు ఎనిమిదింటికీ ఉత్తరువులు వచ్చాయి. ఇంతవరకూ ఒక్క దక్షిణ రైల్వేకు మాత్రమే ఇలాంటి కుక్కలదళం వున్నది. వీటి వల్ల ఎన్నో నేరాలు ఆచూకీ తెలిసింది.

ఈ విషయమై బరోడా మహారాజాతో సంప్రదింపులు జరుగుతున్నాయి. కావలసినన్ని మేలుజాతి కుక్కలను రైల్వేవారికి అమ్మేటందుకు, ఆయన మాట యిచ్చినట్లుకూడా తెలుస్తోంది.

వరంగల్లులో బీదస్త్రీలకు వసతి

వరంగల్లు, జనవరి 1:—

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 25 మంది బీద స్త్రీలకు వసతి కల్పించ డానికి నిశ్చయించిందని మహిళా సహకార సంఘ ఉద్యోగి తెలియ జేస్తున్నారు.

మహిళా సహకార ఉద్యమానికి గాను వరంగల్లులో మహిళా సహకార కేంద్ర స్థాపనకు 1959—60తో 14,000 రూపాయలు మంజూరు చేసింది.

పశ్చిమ జర్మనీలో నాజీ నినాదాలు

బాన్‌కు అపఖ్యాతి భయం

బాన్, జనవరి 2:

పశ్చిమ జర్మనీలోని వివిధ ప్రాంతాలలో సెమిటిక్ జాతుల ప్రతికూల నినాదాలను రేకెత్తించడం పశ్చిమ జర్మనీకి అపఖ్యాతి తీసికొని రావడానికి అలపెట్టిన పన్నాగ ప్రణాళికలో భాగంగా వున్నదని విశ్వసిస్తున్నట్టు పశ్చిమ జర్మన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

నేషనల్ సోషలిజం నినాదాలతో, చిహ్నలతో భవనాలను, కట్టడాలను, గృహాలను అపవిత్రం చేస్తున్నారన్న వార్తలు పశ్చిమ జర్మన్ ప్రభుత్వానికి, జర్మన్ ప్రజలకు అమితాందోళన కలిగించివని ఆ ప్రకటన తెలుపుతున్నది.

ఈ సంఘటనల గురించి పోలీసులు విస్తృతంగా విచారణలు జరుపుతున్నారని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

"దోషులైన ప్రజలపై తగు చర్యలను తీసికొని అట్టి సంఘటనలు తిరిగి జరగకుండా నివారించడానికి పోలీసులు శాయశక్తులా కృషి చేస్తారు" అని ఈ ప్రకటన తెలుపుతున్నది.

అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నిక

సెనేటర్ కెన్నడీ పోటీ

వాషింగ్టన్, జనవరి 2:—

అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేయడానికి డెమొక్రాటిక్ నామినేషన్‌ను కోరనున్నట్టు సెనేటర్ జాన్ కెన్నడీ నేడు అధికార పూర్వకంగా ప్రకటించాడు.

శ్రీ కెన్నడీ యువకుడు. మాసాచూసెట్ సెనేటర్, రోమన్ కాథలిక్.

వచ్చే నాలుగు సంవత్సరాలలో, కొత్త అధ్యక్షుడు అధికారంలో వుండగల గడువు అమెరికా అధ్యక్షుడు ఈ శతాబ్దానికల్లా అత్యంత ప్రధానమైన నిర్ణయాలను తీసికొనవలసి వుండగలదని శ్రీ కెన్నడీ తన ప్రకటనలో పేర్కొన్నాడు.

శ్రీ బి. శివానందరావు

బొంబాయి టెలిఫోన్ల జనరల్ మేనేజరుగా నియామకం

హైదరాబాద్, జనవరి 2 :—

తంతి తపాలా శాఖ డైరెక్టరు శ్రీ బి. శివానందరావును బొంబాయి టెలిఫోన్ల జనరల్ మేనేజర్‌గా నియమించారు. నేటి సాయంకాలం వీరు డైరెక్టరు చార్జి ఎదిలి నూతన పదవిని స్వీకరించటానికి బొంబాయి వెళ్ళారు.

ప్రాథమిక అవసరాలు తీర్చగానే సోషలిజం సిద్ధించదు

—:x:—

వాణిజ్య పరిశ్రమల మండలుల విందులో శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాదు, జనవరి 3:—

సోషలిజం ప్రపంచంలోకి ఒక ప్రవాహంగా చొచ్చుకు వస్తుందనీ, ఈ ప్రవాహానికి ఏదీ అడ్డుతగలలేదనీ, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్నరాత్రి ఉద్ఘాటించారు. అయితే అధికసంఖ్యాక ప్రజల ప్రాథమిక అవసరాలు తీరేటటుల సమభాగంలో పంపకం జరిగితే సోషలిజానికి తల దిమ్మెక్కి నిదురపోతుందని చెప్పారు.

ప్రయివేటు రంగానికీ, ప్రభుత్వ రంగానికీ మధ్య ఎట్టి విభేదం ఉండనక్కరలేదని శ్రీ సంజీవరెడ్డి ఇలా చెప్పారు:

"దేనికి తగిన స్థానం దానికి ఉంది. ప్రజల జీవన ప్రమాణాలను పెంచటంలో రెండూ దేనికి తగిన ప్రముఖ పాత్రను అది నిర్వహించవచ్చు. అభివృద్ధిరంగం చాలా విశాలమైనది. పోటీ లేకుండా సాధించవలసిన సమస్యలు చాలా క్లిష్టమైనవి. ఈ సమస్యలను ప్రయివేటు రంగం జయప్రదంగా సాధించగలదు."

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపరిశ్రమల మండలుల సమాఖ్య జూబిలీ హాలులో ముఖ్యమంత్రి గౌరవార్థం ఒక బ్రహ్మాండమైన విందు ఏర్పాటు చేసింది. ఈ విందుకు పురప్రముఖులు ఎందరో హాజరయ్యారు. ఈ విందు సందర్భంలో చేసిన ఒక ఉపన్యాసానికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ పైన ఉదహరించిన విషయాలను పేర్కొన్నారు.

రెండు ప్రణాళికల ఫలితంగా సకటు ఆదాయము పెరిగినా, నూటికి యాభై మందికి కొనుగోలు శక్తి లేకపోవటం విషాదకరమని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"ఒక కుటుంబానికి వచ్చే కనిష్ట ఆదాయం చూస్తే నాకు దారుణంగా ఆశ్చర్యం వేసింది. ఇది చాలా తక్కువ ఆదాయం. ఈ ఆదాయం కుటుంబీకులు తినటానికి తిండికి, కట్టటానికి బట్టకి సరిపోదు. కనీసం కుటుంబానికి సాలీనా ఒక వెయ్యి రూపాయల ఆదాయం వచ్చేటటుల చూడాలి. ఈ కనీస ఆదాయాన్ని చేకూర్చలేనిచో మన పథకాలు నిరర్థకం. ఈ కనీస ధర్మాన్ని నిర్వహించలేని ప్రయివేటు రంగం కాని, ప్రభుత్వ రంగం గాని నాకు గిట్టదు. సమాజం సమగ్రంగా అభివృద్ధి పొందితేనే దేశం అభివృద్ధిపొందిందని చెప్పాలి." అని శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు.

గత శతాబ్దంలో పరిశ్రమాభివృద్ధి కొద్దిమంది చేతులలోనే ఉందనీ, పరిశ్రమల అభివృద్ధికి కావలసిన బొగ్గు, విద్యుచ్ఛక్తి, తదితర ఆధారాలను పెంపొందించనందున గత శతాబ్దంలో అసలు అభివృద్ధి జరగలేదనే చెప్పాలనీ, ఇప్పటికీ భారతదేశం వెనకటి శతాబ్దంలో జీవిస్తూ ఉందనీ, బొగ్గు, విద్యుచ్ఛక్తిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పట్టుదలతో కార్యక్రమాలను అమలు పరుస్తూందనీ ముఖ్యమంత్రి వివరించారు.

వాణిజ్య మండలి తమకి గౌరవం చేసినందుకు, ముఖ్యమంత్రి తమ కృతజ్ఞతను వెల్లడించారు. సామాన్యంగా నూతన ముఖ్య మంత్రికి ఈ గౌరవం చేస్తారనీ, ఆటులగాక, వెళ్ళిపోతున్న ముఖ్యమంత్రికి గౌరవం చేయటం ప్రత్యేకించి తనకు ఆనందాన్ని కలుగజేస్తూందని హర్షధ్వానాల మధ్య శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"అధ్యక్షులు శ్రీ తయాబ్జీ చేసిన ఉపన్యాసాన్ని శ్రద్ధతో విన్నాను. వారు కోరిన కోర్కెలు చాలా తక్కువ. సులభమైనవి. దేశాన్ని దృష్టిలో పెట్టుకుని వీటిని కోరారు. వాణిజ్య మండలుల సమాఖ్య మూడవ ప్రణాళికను దృష్టిలో ఉంచుకుని ప్రజల వాంఛలను తెలియ పరిచింది," అని ముఖ్యమంత్రి చెప్పారు.

సోషలిజానికి మత్తుమందు ఇచ్చి నిద్రపోగొట్టటం చాలా అవసరమని సమాఖ్య అధ్యక్షులు శ్రీ తయాబ్జీ చెప్పారు. ముఖ్యమంత్రి ఈ అభిప్రాయంతో ఏకీభవించలేదు. అందరి ప్రాథమిక అవసరాలు తీరిస్తే సోషలిజం నిదురపోతుందన్నారు.

"ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలలో వెనకబడి ఉంది. అత్యవసర ఆహార పదార్థాలలో మనరాష్ట్రం మిగులు రాష్ట్రం. పంచదార, సిమెంటు, బొగ్గు వీటిలో ఇతర రాష్ట్రాలకు తీసిపోదు. అయితే మనకు పెద్ద పరిశ్రమలు లేవు. విదేశ మారకానికి ఇవి అవసరం," అని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

ఎరువుల ఫ్యాక్టరీ త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించటం తథ్యమనీ రెండు మూడు సంవత్సరాలలో ఎరువులు బయటికి రాగలవనీ, తన తరవాత ముఖ్యమంత్రిగా వచ్చే వ్యక్తి ఈ పథకానికి వాస్తవ రూపం కలుగజేస్తారని విశ్వసిస్తున్నాననీ ముఖ్యమంత్రి చెప్పారు.

ఈసందర్భంలో ప్రయివేటురంగం ముందుకు రావటం లేదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ముప్పదికోట్లు దీనికి పెట్టుబడి పెట్టటానికి బదులు ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించి ఉండేదని అయితే ప్రయివేటు రంగం నుంచి తగిన ప్రోత్సాహం లేదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కొంతమంది అమెరికా, రష్యా కంపెనీలతో ఈవిషయాన్ని గూర్చి రాయబారాలు జరుపుతున్నామని చెప్పారనీ, ఎరువులు రైతులకు ముఖ్యమైన అవసరం గనుక ప్రభుత్వం వీరి రాయబారాలు సఫలమయ్యే వరకూ వేచి యుండలేదనీ, సకాలంలో ప్రభుత్వం తగిన చర్య తీసుకుందనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. కాని ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వం పోటీదృష్టితో ప్రారంభించడం లేదన్నారు.

కబాడీ కో—కోలలో బొంబాయి విజయం

విజయవాడ, జనవరి 3:—

జాతీయ కబాడీ, కో—కో ఛాంపియన్‌షిప్ పోటీలలో అన్నింటా బొంబాయి విజయాన్ని సాధించింది. మహిళల కబాడీ, కో — కో పోటీలలో ట్రాఫీలను పొందింది. పురుషుల కబాడీలో రైల్వేల జట్టుతో ట్రాఫీని పంచుకున్నది.

ఈ ఆటల పోటీలు గత ఐదు రోజుల నుంచీ ఇక్కడ జరుగుతున్నాయి.

క్రికెట్ టెస్టు

ఆస్ట్రేలియాచే 229 పరుగులు

బొంబాయి, జనవరి 3 :—

ఆస్ట్రేలియా భారత జట్టుల మధ్య జరగుచున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీలో నేడు ఆట ముగిసేసమయానికి ఆస్ట్రేలియా ఆటగాండ్రు రెండు వికెట్ల నష్టానికి 229 పరుగులు చేశారు. ఆస్ట్రేలియా బాట్సుమెన్ హార్వే, ఓనీల్ వరుసగా 85, 80 పరుగులు చేశారు.

హైదరాబాదుచే 332 పరుగులు

రంజీ పోటీలు

హైదరాబాదు, జనవరి 3 :—

రంజీట్రాఫీ పోటీల సందర్భంగా ఇక్కడ ఆంధ్ర, హైదరాబాదులమధ్య జరుగుచున్న పోటీలు, నేడు ఆటముగిసేసరికి 332 పరుగులు చేసి హైదరాబాదుఆటగాండ్రు ఔట్ అయ్యారు.

మొదటి ఇన్నింగ్సులో 266 పరుగులుచేసి ఆంధ్ర జట్టు ఔటుఅయింది.

కృష్ణన్ ప్రతిభ

టెన్నిస్‌లెండు పైనల్సుకు విజయం

కలకత్తా, జనవరి 3 :—

భారత టెన్నిస్ ఛాంపియన్ రామనాథ కృష్ణన్ ఆసియా లాన్ టెన్నిస్ పోటీలు సింగిల్సు, డబుల్సు పైనల్సు, రెండుపోటీలలోను ఘన విజయం సాధించారు.

సింగిల్సులో నేడు అమెరికా ఆటగాడు బారీ మాకేను కృష్ణన్ వోడించాడు.

స్కోరు వివరాలు: 4—6, 6—3, 6—4. డబుల్సు పైనల్సులో సురేష్ కుమార్‌తో కలసి రామనాథ్ కృష్ణన్ విజయం సాధించాడు.

అగస్టా, జనవరి 3 :—

కీర్తిశేషుడైన అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ సోదరి ఎలినార్ డల్లెస్ సతికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నిన్న తన అంతరంగిక మంత్రిహోదాయిచ్చి గౌరవించాడు.

అమెరికా విదేశాంగ కార్యాలయంలో ప్రత్యేక పరిశోధకురాలుగావున్న ఈమె నాలుగు నెలపాటు యూరప్, ఆసియాలలో పరిశోధన కృషి సందర్భంగా ఈ హోదాతో పర్యటించ గలదని వైట్ హౌస్ ప్రతినిధి అన్నాడు.

రక్షణశాఖ సంస్థలలో సాంకేతిక సిబ్బంది తర్ఫీదు

—:x:—

ఆలోచనలో వున్నట్లు రక్షణ మంత్రి వెల్లడి

లోనావ్లా, జనవరి 3:—

రక్షణశాఖ విద్యాలయాల్లో సాంకేతిక సిబ్బందికి శిక్షణ నివ్వాలనే ప్రతిపాదనను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఐ.ఎన్.ఎస్. శివాజీ నౌకలో మొట్టమొదటి నౌకా ఇంజనీరింగు కళాశాలకు లాంఛన పూర్వకంగా ప్రారంభోత్సవంజరుపుతూ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ విషయాన్ని తెలియజేశారు.

సాంకేతిక సిబ్బందిని తయారు చేయుడానికి రక్షణశాఖ విద్యా సంస్థలను వినియోగించాలని ప్రధానమంత్రికి తాను సూచించానని ఆయన అన్నారు. మూడవ ప్రణాళికలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలనిర్వహణకు గాను రాబోయే ఐదు సంవత్సరాలలోను ఒకలక్ష 30 వేల మంది ఇంజనీరులు దేశానికి ఆవసర మవుతారని ఆయన తెలియజేశారు. ఈ లక్ష్య సాధన ఇంజనీరింగు కళాశాలలలో సాధ్యం కాదనీ, అవసర మైనంత సిబ్బందికి శిక్షణ నివ్వడానికి వివిధమైన ఇతర సంస్థలలో అన్ని విధాలా ప్రయత్నించాలనీ ఆయన అన్నారు.

భారత వైమానిక బల విమానంలో ఇక్కడికి వచ్చిన రక్షణ మంత్రికి ఐ. ఎన్. ఎస్. శివాజీ కమాండెంట్ కెప్టెన్ బి. పి. సిన్హా, ఫ్లాగు ఆఫీసర్ రాయల్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్, ఢిల్లీలోని నౌకా కార్యాలయపు నౌకా ఇంజనీరింగు డైరెక్టర్ కెప్టెన్ బి. ఎస్. బసవన్ స్వాగతం చెప్పారు.

ఐ. ఎస్. ఎస్. శివాజీలోని ది భారతదేశంలోని మొట్టమొదటి నౌకా ఇంజనీరింగు కళాశాల. ఇక్కడి విద్యార్థుల వందన స్వీకరణానంతరం రక్షణ మంత్రి కళాశాలకు లాంఛన పూర్వకంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భాన శ్రీ మీనన్ మాట్లాడుతూ, శాస్త్ర, సాంకేతిక విషయాలలో జరిగిన తాజా అభివృద్ధులను విద్యార్థులు తెలుసుకుంటూ వుండాలని శ్రీ మీనన్ సలహా ఇచ్చారు. నౌకా సిబ్బంది ప్రజలనుంచి వేరైపోక, తమ విజ్ఞానంవల్ల సమాజ వ్యవహారానికి ప్రయోజనం కలిగించ వలసిందని కూడా ఆయన అన్నారు.

జాతీయ ప్రణాళికలలో దేశాభివృద్ధి విషయంలో ఇంజనీరులు ప్రముఖపాత్ర వహించవలసి వుందని శ్రీ మీనన్ అన్నారు. అందువల్ల, శాస్త్రవిజ్ఞానానికి వ్యతిరేకంగా నౌకా సిబ్బందిలో ఆనాదిగా వున్న ద్వేషభావం తొలగి పోవాలి. నిజానికి సాంకేతిక సిబ్బందికి సమాజంలో గౌరవస్థానం లభించాలని కూడా ఆయన అన్నారు.

1957 జూలై నుంచి పనిచేస్తున్న ఈ కళాశాలలో యాభైమంది విద్యార్థులున్నారు. వీరిలో 14 మంది సింహళపు రాయల్ నౌకా దళానికి చెందినవారు. జాతీయ రక్షణ విద్యా పరిషత్తులో పరీక్ష అయిన నౌకా విద్యార్థులకు ఇందులో ప్రవేశమిస్తారు. ఒకసారి ఆరుమాసాలపాటు గడిపిన అనంతరం ఈ నౌకా విద్యార్థులను నౌకా, ఇంజనీరింగు కళాశాలకు తెస్తారు. అక్కడ వీరికి రెండున్నర సంవత్సరాలపాటు ఇంజనీరింగు సంబంధించిన ప్రాథమిక విషయాలను బోధిస్తారు. పాఠ్యక్రమంలో ఇంజనీరింగుకు సంబంధించిన అనేక సిద్ధాంత విషయాలు, ప్రయోగ విషయాలు వున్నాయి. ఈ కళాశాలలో పరిశ్ర...

అయి వెళ్ళిన నౌకా ఉద్యోగిని సాంకేతిక విశ్వవిద్యాలయంలో డిగ్రీని పొందిన వానితో సరిసమానంగా పరిగణిస్తారు.

ఇంతకు పూర్వం కెప్టెన్ సిన్హా, రక్షణ మంత్రికిస్వాగతమిస్తూ, పదిహేను ఏళ్ళక్రిందట ఈ సంస్థ ఏర్పాటైనప్పటినుంచి 12 వందల మందికిపైగా ఐ. ఎన్. ఎస్. శివాజీలో శిక్షణ ఇవ్వడం జరిగిందనీ వారు నౌకా శాఖలో శిక్షణ ముగించిన తరువాత పౌర జీవితంలో పెద్ద ఉద్యోగాలు చేస్తూ, భారత పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతున్నారనీ తెలియజేశారు.

ఓడలకు సంబంధించిన సకల విద్యలకు రాబోయే సంవత్సరాలలో ఇది కేంద్రం అవుతుందనే ఆశాభావాన్ని కూడా ఆయన వెలిబుచ్చారు.

విశ్వవిద్యాలయాల కర్తవ్యం

ప్రత్యేక ప్రావీణ్యం గరపడం ముఖ్యమని నెహ్రూ ఉద్బోధ

బొంబాయి, జనవరి 3:—

"విజ్ఞాన శాస్త్రాలు చాలా విస్తృతమైన విషయాలు. అవి నానాటికి విస్తృతతరంగా వర్ధిల్లుతున్నవి. ఈ పరిస్థితిలో విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు ప్రత్యేక ప్రావీణ్యం కరపవలసిన విషయాలపై తమ దృష్టిని కేంద్రీకరించడం సముచితం కాగలదు. ఇది మనకు తోడ్పాటుగా మాత్రమే కల సాధనసంపత్తిని సద్వినియోగ పరచుకొనడానికి చక్కగా తోడ్పడగలదుకూడా" అని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ భారత వైజ్ఞానికశాస్త్ర సంస్థ 46వ వార్షికోత్సవ సమావేశంలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

ఆయన ఇంకా యిలా

"మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట మరికొన్ని విశ్వ విద్యాలయాలతోపాటు అనేక విజ్ఞాన శాస్త్ర శాఖలలో మనం పరిశోధనా సంస్థలను నెలకొల్పు కున్నాము. వీటిలో భారత శాస్త్రవేత్తలు దేశీయాభ్యుదయ సాధన దృష్టితో అవిరళ కృషి కొన సాగిస్తున్నారు. ఈవిధంగా మనం స్థాపించుకొన్న క్రొత్త సంస్థలతో విజ్ఞాన శాస్త్ర పారిశ్రామిక పరిశోధనసంస్థ, జాతీయ పరిశోధనాలయాలు, రక్షణ శాస్త్ర పరిశోధన కేంద్రాలు, అణుశక్తి పరిశోధన క్షేత్రం ముఖ్యమైనవి.

"కాని, చాలినంతగా సాధన సామగ్రిని సకూర్చ డానికి, యువక శాస్త్ర వేత్తలకు పరిశోధనలు జరపడానికి ఇతోధికంగా అవకాశాలను సమకూర్చ డానికి ఇప్పుడు అధిక తర ప్రాముఖ్యమివ్వడం ఎంతైనావసరం. పరిశోధనలజరిపని అధ్యాపకుడు కేవలం పుస్తకాలనుంచి సేకరించిన విజ్ఞానాన్ని ప్రసాదించడం ద్వారా శాస్త్రాధ్యయనంలో విద్యార్థులకు సాయపడజాలడు.

"ఇక ట్రాంబేలో అణుశక్తి పరిశోధన క్షేత్రం నెలకొల్పించ బడినప్పటినుంచి ఇంతవరకు దానిలో, అనేక యూనివర్శిటీల కలిపి తయారు చేసినవారికంటె ఎక్కువమంది యువక శాస్త్ర వేత్తలు తయారైనారు. ఈసంస్థలలో తయారైన శాస్త్రవేత్తల యోగ్యత పెక్కు అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల సమావేశాలలో గుర్తించ బడింది కూడా.

"నిజానికి, అణుశక్తి శాస్త్ర రంగంలో ముఖ్యంగా మన దేశంలో దానికి తగినంత దృఢమైన పారిశ్రామిక పునాదులు లేవనే విషయాన్ని జ్ఞప్తి యందుంచు కుంటే, చెప్పుకోదగినంత అభివృద్ధి సాధించ బడిందనడం స్పష్టమే. ఈ రంగంలో మనం సాధించిన అభివృద్ధి ఉత్తమోత్తమమైన తరగతికి చెందినట్టిదని మనం చెప్పుకొన బోవడం లేదు. కాని, రెండు మూడేళ్ళ స్వల్పకాలంలో ఇంత సాధించగల్గడం సామాన్య విషయమేమీ కాదు. ప్రపంచంలోనే నేడు అభివృద్ధిలో వున్న అనేక దేశాలు ఈ విషయాన్ని గుర్తించాయి. ఇప్పుడు మనభారతశాస్త్రజ్ఞులు పాశ్చాత్య దేశాల శాస్త్రజ్ఞులతో పోల్చి చూస్తే ప్రజ్ఞలో, ప్రతిభలో తీసిపోరనడం అత్యుక్తి కాబోదు."

తరవాత, రక్షణ శాస్త్ర పరిశోధన కేంద్రాలను గురించి ప్రస్తావించి ఈ కేంద్రాలు సమర్థమైన ప్రొఫెసరు ఎస్. కొఠారి నాయకత్వం క్రింద అత్యద్భుతమైన కృషి సాగిస్తున్నవని చెప్పి శ్రీ నెహ్రూ, ఈ కేంద్రాలు, విజ్ఞాన శాస్త్ర పారిశ్రామిక పరిశోధన సంస్థ, జాతీయ పరిశోధనాలయాలు, అణుశక్తి పరిశోధనక్షేత్రం సాధిస్తున్న విజయాలను శాంతియుత ప్రయోజనాల కోసం, మొత్తం ప్రజల స్థితి గతులను మెరుగు పరచ డానికి వినియోగించు కోవడల్సి కొన్నామని స్పష్టం చేశారు.

సర్వతో ముఖాభివృద్ధి పొందాలంటే ఏదో ఒక్క రంగంలో అభివృద్ధి సాధిస్తే చాలదని మొత్తం అన్ని రంగాలలోను అభివృద్ధి జరగాలనీ, ఇదే ఇప్పటి శాస్త్రజ్ఞులకు, ముందుతరాలు శాస్త్రజ్ఞులకు కూడా లక్ష్యంగాఉండాలనీ ఆయన ఉద్బోధించారు.

స్వతంత్రపార్టీ, కమ్యూనిస్టుపార్టీ పోకడలు 19వ శతాబ్దంనాటివి

—:x:—

ప్రజల నిత్య అవసరాలను సరిగా తీర్చడమే కాంగ్రెసుధ్యేయమని శ్రీ నెహ్రూ వివరణ

బొంబాయి, జనవరి 2:—

బొంబాయి ప్రాంతీయ కాంగ్రెసుసంఘం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ, భారత కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్రపార్టీల విధానాలు, ఆశయాలు పాతకాలపువనీ 19వ శతాబ్దానికి చెందినవనీ అన్నారు.

ఆహారం, నివాసం, వస్త్ర ధారణం, విద్య వైద్యం మొదలయిన జీవితావసరవస్తువులు పట్టి దేశంలోని ప్రజలందరికీ సమాన అవకాశాలను కల్పించటం కాంగ్రెసు ధ్యేయమని ఆయన అన్నారు. శ్రీ నెహ్రూ సుమారు 80 నిమిషాల సేపు ప్రసంగించారు. వేలాది ప్రజలు నిశ్శబ్దంగా విన్నారు. కమ్యూనిస్టులనూ, పెట్టుబడిదారులనూ విమర్శిస్తూ ఆయన గంటసేపు ప్రసంగించారు. చైనా దురాక్రమణ గురించి, బొంబాయి విభజనను గురించి తుదిలో ఐదేసి నిమిషాలసేపు ప్రసంగించారు. ప్రస్తుతం సాధ్యమైనంతవరకు సాంఘిక అసమానత్వాన్ని రూపుమాపేటందుకు గాను, సరియైన పథకాన్ని తయారుచేయాలని ఆయన చెప్పారు.

"మనదేశం ప్రగతి ప్రవాహ మధ్యంలో వుంది. అవతలి తీరం చేరేందుకు ఇదివరకటికన్న మిన్నగా కష్టపడాలి. తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేసిన శ్రమ అంతటికీ సత్ఫలితాలను తప్పక చూడగలం." అన్నా రాయన.

పశ్చిమ రాజ్యాలూ, జపాన్ మినహా మిగతా ఆసియా ఆఫ్రికాలన్నీ ముఖ్యంగా భారతదేశమైనాలు పురోభివృద్ధి సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయని ఆయన చెప్పారు.

బొంబాయి రవాణా పనివారి సమ్మెను గురించి మాట్లాడుతూ, ఆంతరంగిక విభేదాలెన్నివున్నా రైల్వే విమాన, రోడ్డు రవాణాల పనివారు ప్రజలసౌకర్యాన్నివిస్మరించరాదనీ, ఏమైనా సమ్మె విరమించినందుకు సంతోషంగా వుందనీ అన్నారు. వారి తగాదాను పరిష్కరించినందుకు శ్రీ చవాన్ ప్రశంసించారు.

శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలతో రష్యా, అమెరికా వూహాతీతంగా అభివృద్ధి సాధించారని అన్నారాయన. ఆయన ఆదివారం జరుగనున్న భారతీయ శాస్త్ర మహాసభకు హాజరయేందుకు ఇక్కడకు వచ్చారు. బ్రిటిషు పరిపాలన ముగియటంతోనే భారతదేశంలో రాజకీయ విప్లవం అంతమైందనీ, ఇప్పుడు సాంఘిక, ఆర్థిక విప్లవానికి లోను కావలసివుందనీ, అందుకే పంచవర్ష ప్రణాళికలు రూపొందుతున్నాయనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ శాసనాల ద్వారా దేశ సౌభాగ్యం సాధించలేమని, ప్రజల సమ్మెకృతతో మాత్రమే సాధించగలమని ఆయన అన్నారు. ప్రణాళికల పట్ల స్వతంత్రపార్టీవారి వ్యతిరేకతను విమర్శిస్తూ, అమెరికాలో మైతం పెట్టుబడిదారుల సోషలిజంకు అభిముఖంగా సమీపిస్తున్నారని అన్నారు. వివాదాలు అల్లరల్లా చేసే కమ్యూనిస్టులు మానసికంగా చాలా వెనుకబడి వున్నారనీ, శతాబ్దం క్రింద కారల్‌మార్క్సు నిర్వచించిన సిద్ధాంతాలనే వారు ఇప్పటికీ పట్టుకుని సాగలాడుతున్నారనీ, ఇప్పటి సమస్యలను మార్క్సు వూహించటం ఎలా సాధ్యమని కూడా శ్రీ నెహ్రూ విమర్శించారు.

"1960 లో ప్రజలు ఆత్మ విశ్వాసంతో అనేక సమస్యలను ఎదుర్కోవలసివుంది. సమ్మెలు దేశానికి చాలా అపాయకరం. పొలాలలో, కర్మాగారాలలో, కార్ఖానాలలో సంపదను నిరివిగా సత్వరంగా వుత్పత్తి చేయాలి" అన్నారు.

బొంబాయి ప్రాంతీయ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రతిలాల్ గాంధీ, బొంబాయి విభజనానంతరం ప్రజలు జరిగిందాన్ని మరిచిపోయి పరస్పర సహకారంతో కృషిచేస్తారని తాను ఆశిస్తున్నానని తెలిపారు.

తర్వాత జాతీయ గీతం పాడుతూండగా, ఒక వృద్ధుడు శ్రీ నెహ్రూను కలుసుకోవాలంటూ బిగ్గరగా పిలిచాడు. జాతీయ గీతం ముగిసేవరకూ నిశ్శబ్దంగా వుండమని శ్రీ నెహ్రూ వృద్ధునికి సైగచేసి ఆతనినితీసుకుని రావలసిందిగా శ్రీ కె. షాతో చెప్పారు. అవృద్ధుడు శ్రీ నెహ్రూ ఫోటో కావాలని కోరినట్టు తర్వాత తెలిసింది. రాజభవనానికి వెళ్ళేముందు కొద్దిసేపు ఆయన వృద్ధునితో సంభాషించారు.

జాతీయ వ్యక్తిత్వం

మతవిద్యద్వారా నెలకొల్పాలని శ్రీ రాజేంద్రప్రసాద్ హితవు

పాట్నా, జనవరి 3:—

"జాతీయ వ్యక్తిత్వం" నెలకొల్ప డానికి మత విద్యాబోధ అవసరమని చెప్తూ, అన్ని విద్యాసంస్థలూ యీ పనికి పూనుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ హితవు చెప్పారు.

42వ అఖిలభారత సిక్కుల విద్యా సమావేశానికి నిన్న ప్రారంభోత్సవం జరుపుతూ మత విషయక విద్యా విధానంలేని ప్రస్తుత పాఠశాలల లోపాన్ని ఎత్తి చూపారు రాష్ట్రపతి.

పతివ్రతం లక్ష్యం, సచ్ఛీలం, బుజువర్తన లేకనుక విద్యార్థులకు మత విషయక మైన విద్య ఎంతైన అవసరం. అయితే ఏకక్కమతాన్ని ఎత్తుకొని యీ లక్ష్యాన్ని సాధించ ప్రయత్నించినా, ప్రభుత్వం దృష్ట్యా సమతకు భంగం కనుక ప్రభుత్వం ఆధీనంలోలేని సంస్థలే యీపనిని సాధించాలని ఆయన అన్నారు.

ఇవాళలోపూర్తికానున్న ఈసమావేశానికి దేశం నలుమూలలనుంచి 600 మంది ప్రతినిధులు, 600 మంది అతిథులు తండోపతండాలుగా ప్రేక్షకులు వచ్చారు.

సిక్కుల 10వ గురువు, గురు గోవిందసింగు మూడువందల ఏళ్ళ క్రితం పుట్టిన హరమందిరంలో యీ సమావేశం జరిగింది. సుమారు వెయ్యి డేరాలతో అందంగా ఏర్పాటైన యీ స్థలం ఉత్సాహంతో భక్తితో మునిగివుంది.

శ్రీ ఇందర్ సింగు (కాన్పూరు) సభకు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ సురేంద్రసింగు మజీతియా రాజేంద్రప్రసాద్‌కు, ఇతర ప్రతినిధులకు స్వాగతం పలికారు.

(పి. టి.)

శ్రీ లలితకళా నికేతన్

రాజమండ్రి, జనవరి 1:—

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం విజయనగరం సంగీత కళాశాల ప్రిన్సిపాల్ యీ పట్టణంలోని శ్రీ లలితకళా నికేతన్, ఆర్థిక స్థితిగతులను సంఘం ఆస్తిఋణాలను పరిశీలించి ఒక నివేదికను పంపాలని కోరారు. శ్రీ లలిత కళా నికేతన్ రాజమండ్రిలో ఒక మంచి నివేశన స్థలంలో గ్రంథాలయానికి లలిత కళాభివృద్ధికి ఒక భవన నిర్మాణంకోసం ప్రభుత్వ ధనసహాయాన్ని అర్థించింది.

ఈ విషయమై నివేదికను సత్వరమైనంత త్వరలో పంపాలని ప్రిన్సిపాల్‌ను ప్రభుత్వం కోరిందని చెబుతున్నారు.

వలసలలో బెల్జియంరాజు పర్యటన

కాంగో ప్రజలచే స్వాతంత్ర్యంకోసం విజ్ఞప్తి

బ్రసెల్స్, జనవరి 2:—

బెల్జియం రాజు బాడోయిన్ బెల్జియం వలస ప్రాంతంగా నున్న బెల్జియన్ కాంగో దేశంలో 16 రోజులపాటు పర్యటించిన పిమ్మట నేడు ఇక్కడికి తిరిగి వచ్చాడు.

బెల్జియన్ కాంగో ప్రజలు తమకు స్వాతంత్ర్యాన్ని కోరుతూ గౌరవాభిమానాలతో రాజుకు స్వాగతం చెప్పారు.

ఇరవైతొమ్మిదేళ్ల వయస్సుగల రాజా బెల్జియన్ కాంగోను సందర్శించినప్పుడాయనమంత్రి ఎం. అగస్ట్‌డే ష్టరెనెల్ ఆయనవెంట వున్నాడు.

ఆయన తమ పర్యటనానుభవాలను గురించి తెలియజేస్తూ ఇలా అన్నాడు:

"ఉద్రిక్తత తగ్గుతున్నది. కాని సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే వున్నవి."

ఆయన కాంగోలోని ఆరు రాష్ట్రాల రాజధాని నగరాలను, బెల్జియన్ ధర్మకర్తృత్వ ప్రాంతమైన రువాండా పరిపాలన కేంద్రాన్ని సందర్శించారు.

పెక్కుచోట్ల ప్రజలు "స్వాతంత్ర్య మివ్వాలి" "రాజు వర్ధిల్లాలి" అన్న నినాదాలు చేస్తూ రాజుకు స్వాగతం చెప్పారు.

వచ్చే సంవత్సరారంభంలో జనరల్ ఎన్నికలు జరపవలెననీ, సర్వస్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపింపవలెననీ, స్వయం నిర్ణయాధికారం గల ఆరు కాంగో రిపబ్లికన్‌లతో ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయవలెనని స్థానిక రాజకీయ నాయకులు విజ్ఞప్తి చేశారు.

1960 వ సంవత్సరం మధ్యనాటికి బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని నెలకొల్పి నాలుగేళ్లలో స్వాతంత్ర్యాన్ని యివ్వడానికి బెల్జియం అంగీకరించింది.

నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో శ్రీ ఎం. డీ. ష్టరెనెల్ ముచ్చటిస్తూ ఇలా అన్నాడు.

"ప్రతిచోట ప్రజలు గొప్ప సంతృప్తితో గౌరవాభిమానాలతో రాజుకు స్వాగతం చెప్పారు. రాజు జరిపిన పర్యటన అత్యంత ఫలదాయకమైనది. అయితే ఇంకా సమస్యలు అన్నీ అపరిష్కృతంగానే వుండవచ్చు. కాని వాటి పరిష్కారానికి బ్రసెల్స్‌లో రవుండు టేబుల్ సభ జరుగుతుంది."

రాష్ట్రకలశం

ఢిల్లీ, జనవరి 2:—

పంటల దిగుబడి అత్యధికంగా జరిగిన రాష్ట్రానికి బహూకరించతగ్గ "రాష్ట్ర కలశం" స్వరూపం ఏవిధంగా ఉండాలో సూచింపమని కళాకారులను కేంద్ర ఆహారశాఖ వారు కోరుతున్నారు. ధాన్యోత్పత్తి భావాన్ని సముచితంగా సూచించేదిగా ఈస్వరూపం వుండాలి.

అత్యుత్తమ స్వరూపాన్ని సూచించిన వారికి ఐదువందల రూపాయల బహుమానం నిస్తారు.

ఈ "రాష్ట్ర కలశం" ధాన్యంతో నిండినదిగా కూడా వుండాలి.

ఈ స్వరూప నిర్ణయాన్ని గురించి పోటీలో పాల్గొనడానికి ప్రవేశరుసుము లేదు. అందరూ ఎన్ని నమూనాలనైనా పంపుకోవచ్చు. బహుమానాన్ని పొందిన నమూనా కేంద్ర ఆహారశాఖ విస్తరణ విభాగం వారి ఆస్తి అవుతుంది.

నమూనాలు పంపుకోవడానికి ఆఖరు తేదీ జనవరి ఎడి.

దేశంలో ఉక్కు ఉత్పత్తి

కావలసినంతగా పెంచుటకు ప్రభుత్వ పథకం

(మన ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, జనవరి 2:—

తృతీయ పంచవర్ష ప్రణాళిక జరిగే కాలంలోనూ, ఆ తరువాతనూ, దేశంలోని పరిశ్రమలకు కావలసివచ్చే పలురకాల ఉక్కునన్నింటికి అనువైన ఉత్పత్తి పథకాన్నిభారత ప్రభుత్వం తాత్కాలికంగ రూపొందించింది.

పరిశ్రమలకు అత్యవసరమై, ఈనాడు పర దేశాలనుండి మాత్రమే దిగుమతి చేసుకోబడుతున్న ప్రత్యేకపు రకాల ఉక్కును (సుమారు 73 లక్షల టన్నులవరకూ) దేశంలోనే ఉత్పత్తి చేయుంచాలనే కోర్కెతో ప్రభుత్వం ఈ పథకం తయారు చేసింది.

రూర్కెలా,భిలాయ్, దుర్గాపూర్‌లలో ఆయ్యే ఉక్కు ఉత్పత్తిని దేశావసరాలకు అనుగుణంగా కూడగట్టుకొనిరావడానికై ఒక సంఘాన్ని ప్రత్యేకంగా నియమించబోతున్నారు.

భోపాలులో మరొక పెద్ద ఉక్కు కర్మాగారం నిర్మాణమవుతుంది. ఇదిగాక, రాజస్థానం, కర్ణాటకం, సేలంమొదలైన ప్రాంతాల్లోకూడా చిన్న చిన్నకర్మాగారాలు మరికొన్నివెలియబోతున్నాయి.

పరిశ్రమలో క్రమశిక్షణ

—:x:—

నియమావళిని ఎల్లరూ పట్టుదలగా పాటించాలని శ్రీ నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 3:—

పరిశ్రమల్లో క్రమశిక్షణ నియమావళిని ఎల్లరూ పట్టుదలగా పాటించాలని, భారత ప్రభుత్వ కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు రాష్ట్ర కార్మిక మంత్రుల సమావేశాన్ని ఉపక్రమిస్తూ హెచ్చరించారు.

యజమాని—కార్మిక సంబంధ బాంధవ్యాలను సరియైన పద్ధతిలో చక్కదిద్దటం కోర్టు లావలన కానేరదని, మూడుపక్షాలవారూ చర్చించి రూపొందించిన క్రమశిక్షణ నియమావళి దేశంలోని పారిశ్రామిక జీవనాని కొక క్రొత్త వెలుగు ప్రసాదించిందనీ, శ్రీ నందా అన్నారు.

క్రమశిక్షణ నియమావళిని ఇప్పుడు దేశంలో అమలులో ఉన్న చట్టాలకు ప్రత్యామ్నాయంగా భావించరాదని హెచ్చరిస్తూ శ్రీ నందా, క్రమశిక్షణ నియమావళి ఉల్లంఘన చట్టోల్లంఘనం కూడా అయినప్పుడు, కఠినమైన దండనలు తప్పనిసరిగా విధించాలన్నారు.

దౌర్జన్యాన్ని ఏ రూపంలోనూ సహించడానికి వీలులేదనీ, వెంటనే దానిని తీవ్రంగా అణచివేయాలనే ఉంటుందనీ ఉద్ఘాటిస్తూ, శాంతి భంగకరమైన పరిస్థితులు దేశంలో ఎక్కడ తలయెత్తినా ఇతరులు ఉపేక్ష చేసి వూరుకోడానికి వీలులేదనీ, అందుకనే దానికంతకీ సమానంగా వర్తించే పారిశ్రామిక బాంధవ్యాల నిరూపణ కొరకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తోందనీ అన్నారు శ్రీ నందా.

దేశంలోని కార్మిక శాసనాలన్నీ ప్రయివేటు రంగంలోనిసంస్థలకు వర్తించినట్లే పబ్లిక్ రంగంలోని సంస్థలకు కూడా వర్తించాలనీ, ఇందులో ఎలాంటి మినహాయింపూ చేయడానికి వీలులేదనీ ఆయన ఉద్ఘాటించారు.

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు పథకం సత్ఫలితాలనే ఇచ్చిందనీ, దీనిలోపాల నింకా సవరించడానికి డాక్టరు ఏ. లక్ష్మణస్వామి మొదలియారు అధ్యక్షతను ఒక కమిటీ ఇదివరకే నియమించబడ్డదనీ, చెప్పుతూ, ఆస్పత్రులలో స్థలం లోపం లేకుండా ఉంటే ఈ పథకం ఇంకా చక్కగా అమలులు జరిగే అవకాశం ఉంటుందన్నారు.

క్రమశిక్షణ నియమావళిని అమలు జరిగించే పనిని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఒక స్పెషలాఫీసరుకు అప్పగించాలనీ,కార్మిక మంత్రులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఉండాలనీ ఆయన సూచన.

రష్యా భాషలో ప్రేమ్‌చంద్ రామకథ

ఢిల్లీ, జనవరి 2:—

మున్షీ ప్రేమ్‌చంద్ వ్రాసిన "రామకథ" అనే బాల సాహిత్యాన్ని మాస్కోలో రష్యా భాషలో ప్రచురించినట్లు ఇక్కడికి చేరిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఈ పుస్తకంలో సోవియట్ చిత్రకారుడు బోరిస్‌డెఖ్ టెరెవ్ రచించిన నీటిరంగు చిత్రాలు కూడా ఉన్నాయి.

సోవియట్ భారతీయ విజ్ఞానవేత్త నటాలీ వ్యాసు సేవా తనపీఠికలో "రామాయణం" పుట్టుపూర్వోత్తరాలను, మున్షీ ప్రేమ్‌చంద్ జీవిత విశేషాలను, కృతులను వివరించారు. "రామాయణం" పిల్లలు చదువుకొనడానికి వీలుగావ్రాస్తూ కూడా అందులోని ఉదాత్త మానవతా భావాలను చర్యలను మున్షీ ప్రేమ్‌చంద్ వివరించగలిగారని నటాలియాసు సేవా తెలియజేశారు.

మున్షీ ప్రేమ్‌చంద్ పుస్తకాన్ని ఒక లక్ష 15వేల ప్రతులు అచ్చు వేశారు.

గూడూరులో చౌకడిపోల ఆవశ్యకత

గూడూరు, జనవరి 1 :—

భారతీయ మైకామజ్దూర్ సంఘ కార్యవర్గం వారు సబ్ కలెక్టరుని కలుసుకొని పట్టణంలో చౌక డిపోలను ప్రభుత్వంవారు ఏర్పాటు చేయవలసిందిగా అభ్యర్థించారు. సంతకాలతోకూడిన విజ్ఞప్తి వారికి అందజేశారు. ప్రతినిధివర్గానికి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. శీతారాం, కార్యదర్శి శ్రీ కె. వెంకట సుబ్బయ్య, కోశాధికారి శ్రీ యం. రాధాకృష్ణారెడ్డి గారలు నాయకత్వం వహించారు. సబ్ కలెక్టరు తను సాయశక్తులా కృషిచేస్తామని చెప్పారని తెలియవచ్చింది.

రేడియో

జనవరి 5 మంగళవారం

విజయవాడ 357.1 మీ.

ఉ: 6—30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6—35 వాద్య సంగీతం, 6—40 భక్తిరంజని, దేవీస్తుతి: పి. రామకృష్ణయ్య, వింజమూరిలక్ష్మి 7—00 తె. వా. 7—15 జె. సుబ్బులక్ష్మి: వీణ, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మ. 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదునుండి రిలే) 1—0 పేరంటము, 1—30 హరి హనుమచ్ఛాస్త్రి, 1—50 తె. వా. 3—30 వేణువు: నిలయవిద్వాంసుడు, 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్‌నుండి రిలే) 4—15 వాతావరణ సూచన, సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహితీ నందిని, అందమైన కథ, కథానిక, రచన: అవసరాల రామకృష్ణారావు, 7—45 పిల్లల పాటలు, 8—00 జె. సుబ్బులక్ష్మి: వీణ, 8—30 కల్పలత, శ్రోతలు కోరినపాటలు, 9—00 ఆం. వార్తలు, 9—15 ముస్వామి దీక్షితర్, రాగతాళ మాలిక, ఎస్. వరసింహులు, ఎస్. గోవిందరాజన్ 9—30 ఆకాశవాణి రికార్డింగు 10—00హరి హనుమచ్ఛాస్త్రి 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉ. 6—30 సుప్రభాత్ 6—35 కార్యక్రమ వివరణ 6—40 భక్తిరంజని 7—00 తె. వా. 7—15 విజయవాడవలె. 7—45 సంగీతశిక్షణ 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—30 హిందూస్థానీ సంగీతపాఠం, మ. 12—30 కార్మికులకార్యక్రమము 1—00 దొందూశాస్త్రి కుష్పూర్‌కర్: హిందూస్థానీ గాత్ర సంగీతం 1—30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు 1—50 తె. వా. 2—10 షయొలిన్: నిలయ విద్వాంసుడు 2—15 ఉ. వా. 2—20 పాఠశాలలకు (ఉర్దూ) 2—50 వాతావరణ సూచన 3—45 ఉన్నత పాఠశాలలకు సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయవార్తలు 6—15 కన్నడ శ్రోతలకు 7—00 తె. వా. 7—15 మరాటీ శ్రోతలకు 7—30 సాహిత్య నందిని (విజయవాడనుండిరిలే) 7—45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7—50 ప్రసంగము (ఉర్దూ) 8—00 శ్రోతలు కోరిన పాటలు 8—30 జె. నటరాజన్ 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 శాస్త్రీయ సంగీత్ 10—00 దొందూశాస్త్రి కుష్పూర్‌కర్: హిందూస్థానీ గాత్ర సంగీతం 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉ. 6—30 హైదరాబాద్ ఎ వలె, మ. 12—30 హైదరాబాద్ ఎ వలె 2—10 గాత్ర సంగీతం 2—20 ఎస్. శ్రీనివాసశర్మ: వయొలిన్ 2—50 వాతావరణ సూచన 3—45 హైదరాబాద్ ఎ వలె సా. 6—00 హైదరాబాద్ ఎ వలె 6—15 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా. 7—15 గ్రామస్థులకార్యక్రమము 7—30 హైదరాబాద్ ఎ వలె 7—45 ఎస్. శ్రీనివాసశర్మ: వయొలిన్ 8—00 హైదరాబాద్ ఎ వలె 9—00 ఆం. వా. 9—15 శాస్త్రీయసంగీతం 9—30 హైదరాబాద్ ఎ వలె 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉ. 6—55 మంగళగానం 7—15 ఉ. వా. 7—30 కమలానాగనాథన్: వయొలిన్ 8—00 మధుర సంగీతం మ. 1—00 తె వా ర్త 1—15 వాద్యగోష్ఠి 1—30 గానమంజరి 1—40 హిం. వా. 1—50 గీతమంజరి 2—00 ఉ. వా. 3—10 వి రామసంగీతం 5—15 వాతావరణ సూచన సా. 5—30 సిడా మంగళం. శ. కృష్ణమూర్తి: వేణువు, 7—15 ఉ. వా. 7—30 చిత్రగానం 7—45 తిరుచ్చి వలె 9—00 సంగీతమాల, మధురై బి. ఎ. రామమూర్తి, ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, ఘంటసాల వెంకటేశ్వరరావు 9—15 హిందీ పాఠము, పి. వి. చలపతీశ్వరరావు 9—30 తిరుచ్చి వలె 9—50 ఒలివిడు, పారస్పరతపంచిక (తమిళము) 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉ. 6—55 మద్రాస్ ఎ వలె 7—00 తె.వా. 7—15 సంగీతమంజరి 7—30 మద్రాస్ ఎ వలె 8—00 ఆం. వా. మ. 1—00 మద్రాస్ ఎవలె 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి 1—50 తె. వా. 2—00 మధురగీతం సా. 5—30 పాశ్చాత్య సంగీతం 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లము) 6—00 ఆం. వా. 6—05 మద్రాస్ ఎ వలె 6—15 ఎస్. రంగమణి 7—00 తె. వా. 7—15 గోటువాద్యం: నిలయవిద్వాంసుడు, 7—30 తిరుచ్చివలె 7—45 మద్రాస్ ఎ వలె 9—00 ఆం. వా. 9—15 పోర్కాలం, నాటిక (తమిళము) 9—30 ప్రకటింప బడును 10—30 ప్రసార సమాప్తి.

వికారినామ సంవత్సరం

పుష్యశుద్ధ షష్టి

1960 జనవరి 4 సోమవారం

శుద్ధ షష్ఠి ప. 3—51 గం. వరకు
పూర్వాభాద్ర రా. 6—57 గం. వరకు
వర్జ్యం: తె. 4—45 మొ. 6—23 గం. వ.

స్వతంత్రపార్టీ సమావేశాలు

బాపట్ల, జనవరి 3 :— బాపట్ల నియోజకవర్గానికి చెందిన 100 మంది "స్వతంత్ర పార్టీ" సభ్యులు డిసెంబరు 29 న శ్రీ జె. చంద్రమౌళి అధ్యక్షతన సభ జరుపుకున్నారు. గుంటూరు జిల్లా స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ బి. వి. శివయ్య ప్రసంగిస్తూ సభ్యత్వాన్ని పెంచడం ద్వారా ప్రజలు తమ శక్తిని గుర్తించేట్టు చెయ్యాలి. ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ఎదుర్కొనగల మన్న విశ్వాసాన్ని ప్రజల్లో పునరుద్ధరించాలి అన్నారు. ఇంకా యీ సభలో శ్రీ పి. కోటేశ్వరరావు, శ్రీ బి. సుబ్బారావు, శ్రీ ఎల్. వెంకయ్య చౌదరి ఉన్నారు.

రాజమండ్రి కళాశాల శతవార్షికోత్సవాలు

త్వరితగతిని సన్నాహాలు

రాజమండ్రి, డిసెంబరు 31:— ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. రాజమన్నార్ అధ్యక్షతను 29 న జరిగిన ఆర్ట్సు కళాశాల కార్యాచరణ సంఘ సమావేశంలో 1960 ఫిబ్రవరిలో జరుగనున్న శతవార్షికోత్సవాలను జయప్రదంగా చేయుటకు విద్యార్థులు కృషి చేయవలసిందిగా కళాశాల యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. వి. చలపతిరావు విజ్ఞప్తి చేశారు.

శతవార్షికోత్సవాల నిర్వహణ బాధ్యత పూర్వ విద్యార్థుల మీదనే గాక ప్రస్తుత విద్యార్థులమీద గూడా సమానంగా వున్నదని చెప్పారు. ఫిబ్రవరి 2న సాంస్కృతిక దినోత్సవం, 3న, కళాశాల దినోత్సవం జరుపుటకు కళాశాల దినోత్సవానికి శ్రీయుతులు దేవరాజ సత్య సుబ్రహ్మణ్యం (ఏలూరు కళాశాల ప్రిన్సిపాల్), డాక్టరు పేకు మళ్ల రామారావు (చీరాల కళాశాల ప్రిన్సిపాల్) డాక్టరు ఏ. యల్. నారాయణరావు, (కాకినాడ వైద్య కళాశాల ప్రిన్సిపాల్) లలో ఒకరిని ఆహ్వానించుటకు నిర్ణయించారు. సాంస్కృతిక దినోత్సవాలలో ప్రసంగించుటకు సర్వశ్రీ పుట్టపర్తి శ్రీనివాసాచారి, బందా కనకలింగేశ్వరరావు, ప్రయాగ నరసింహశాస్త్రి, మామిడిపూడి వెంకట రంగయ్య, పెద్దాడ రామస్వామి, వెంకట్రామన్, డా: పి. శ్రీదేవి ప్రభృతులను ఆహ్వానించుటకు నిర్ణయించారు.

అనంతరం జరిగిన శతవార్షికోత్సవసంఘ, కళాశాల యూనియన్ సంయుక్త సమావేశంలో ఆచార్య దామెర్ల వెంకట్రావు గారు శతవార్షికోత్సవాల కార్యక్రమాన్ని విపులంగా వివరించారు. కళాశాల పూర్వవిద్యార్థి కీ: శే: భమిడిపాటి కామేశ్వరరావు గారి తైలవర్ణ చిత్రాన్ని కళాశాలకు బహూకరించుటకు కళాశాల యూనియన్‌కు శతవార్షికోత్సవ సంఘం హామీ యిచ్చింది.

శతవార్షికోత్సవంలో ప్రదర్శనం తదితర కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం రు 5,000 రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ సంఘానికి విరాళంగా యిచ్చారని ప్రకటించారు.

విజయవాడ సైకిల్‌రిక్షా యజమానుల సంఘం

విజయవాడ, డిసెంబరు 31:— శ్రీ కోడే బోయిన చిన పిచ్చియ్య అధ్యక్షతన విజయవాడ సైకిల్ రిక్షా యజమానుల సంఘ కార్యవర్గం సమావేశమయి, దేశనాయకులలో ప్రముఖులు, గాంధీజీ భాష్యకర్త, ఆంధ్ర లోకానికి భీష్మాచార్యుడు అయిన శ్రీ పట్టాభి మరణానికి గాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.

విజయవాడ పట్టణ యువజన కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బుద్ధా రాములు ఆకస్మికంగా మరణించడం సోదర సంఘీయులందరికీ తీరనిబాధ కలుగ జేసిందంటూ సంతాపాన్ని తెలియ చేశారు.

ఈమధ్య మన సంఘ సభ్యులలో ఒకరైన శ్రీ బొల్లు సంజీవరావు అకాల మరణం పట్ల వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు.

గుంటూరులో కుసుమకుమారి ఉత్సవాలు

గుంటూరు, డిసెంబరు 31:— గుంటూరు శ్రీ కుసుమ హరనాథ సేవా సమితి అధ్యక్షుడు సభ్యుల ఆధ్వర్యాన, శ్రీ కుసుమ కుమారిదేవి 90వ జన్మదిన వార్షికోత్సవ సందర్భాన సప్తాహం ఏర్పాటు చేశారు. ఉత్సవం శ్రీమతి విమలా దేవి సమక్షాన ప్రారంభించారు.

రాత్రింబవళ్లు ప్రభు నామ సప్తాహం భక్తులు నిర్విరామంగా జరిపారు. ఉపన్యాసాలు హరికథా కాలక్షేపాలు ఏర్పాటు చేశారు.

శ్రీమతి విమలా దేవి జిల్లా జడ్జి శ్రీ షరఫుద్దీన్ అహమద్, శ్రీ ఎన్. మధుసూదనరావు గార్లు, శ్రీ కుసుమ హరనాథ సేవా సమితి అధ్యక్షుడు శ్రీ టి. వెంకటరావు, శ్రీ తెల్లాకుల జాలయ్య, శ్రీ తుమ్మపూడి శ్రీరాములు గార్ల సమక్షమున 500మంది, అంధులు, వికలాంగులకు వస్త్ర దానం చేశారు. ప్రభునామ సంకీర్తనతో పుర వీధులందు వూరేగింపు జరిగింది. 22న శ్రీ టి. వెంకటరావు గృహంలో సుమారు 600 మంది బీదలకు అన్నదానం చేశారు. 500 అల్యూమినియం జల పాత్రలు పంచారు. 23న శ్రీ ధూళిపాళ్ళ వెంకట రత్నం బీదలకు అన్నదానం చేశారు. ఉత్సవంలో మొత్తం 5 దినాలు శ్రీ టి. వెంకటరావు గృహావరణంలో సుమారు 5,000 మంది బీదలకు అన్నదానం జరిగింది. శ్రీ టి. వెంకటరావు ఉత్సవం జయప్రదమగుటకు చాలా సహాయపడ్డారు. డా: పి. సుబ్రహ్మణ్యంగారు, శ్రీ టి. రాములు, వి. గురునాథం, కె. గుర్లింగాచారి జి. సుబ్రహ్మణ్యం గార్ల తదితర ప్రభు భక్తుల సహాయ సంపత్తులతో ఉత్సవం జయప్రదంగా జరిగినది.

మంగళగిరి హిందీ ప్రేమీమండలి

మంగళగిరి, డిసెంబరు 31:— హిందీ ప్రేమీ మండలి యావరణలో శ్రీ మల్లెల నరసింహమూర్తి అధ్యక్షతను సర్వసభ్య వార్షిక సమావేశం జరిగినది.

అధ్యక్షుడు శ్రీ బొమ్ము నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు పి.ఆర్. రామానుజాచార్యులు, ప్రధానకార్యదర్శి శ్రీ చేతనభొట్ల హనుమంతరావు, సహాయ కార్యదర్శి శ్రీ అంగలూరి శఠకోపాచార్యులు, కోశాధికారి శ్రీ పొట్టి సుబ్రహ్మణ్యం, డా: అట్లూరి గోపాలకృష్ణమూర్తి, అన్నె సంజీవయ్య చౌదరి, రావూరి రామకోటయ్య అప్పపురెడ్డి వెంకట్రామరెడ్డి, భీమిరెడ్డి వెంకటరెడ్డి, భీమిరెడ్డి రామిరెడ్డి, జొన్నాదుల రామారావు, గోలి నాగన్న, వాల్యపంతం కృష్ణమా చార్యులు, ఉడతా శ్రీరామమూర్తి గారలు. మొదటి నుండి సంస్థను ప్రోత్సహిస్తున్నటు వంటి శ్రీ కె.వి. యస్. చౌదరి సమితి అధ్యక్షుడయినందుకు, నీలం సంజీవ రెడ్డి కాంగ్రెసు అధ్యక్షుడయినందుకు అభినందనలు తెలియ చేశారు.



పెంటపాడు (పశ్చిమగోదావరిజిల్లా) లో డిసెంబరు 14 నుండి 19 వరకు ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ బేసిక్ ట్రైనింగు కళాశాలలో ప్రాథమిక విద్యపై జరిగిన మొదటి గోష్ఠి సందర్భంలో ప్రతినిధిబృందం.

ఉపాధ్యాయులకు కొత్తస్కేళ్ళు

వెంటనే అమలుజరపాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 2 :— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ యం. రామచంద్రరావు, కార్యదర్శి శ్రీ ఏ. పూర్ణచంద్రరావుగార్లు విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావును కల్సుకుని జిల్లా పరిషత్తుల క్రింది, ఎయిడెడ్ మేనేజిమెంట్ల క్రింద పనిచేసే ఉపాధ్యాయులకు కొత్త వేతనాల స్కేళ్లను అమలు జరపడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలనీ, రానున్న మార్చి 31 లో నే వారికి ఇవ్వవలసిన బకాయీలను చెల్లించాలనీ కోరారు. 1958 నవంబరు నుంచి ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన బకాయీలను చెల్లించవలెనని ప్రభుత్వం వివిధ మేనేజిమెంట్లకు సూచించాలనీ, మేనేజిమెంట్లు యీ అదనపు వ్యయం భరించడానికి అశక్తతను తెలిపితే ప్రభుత్వం వాటికి సహాయపడాలనికూడా వీరు కోరారు. ఈ ఉపాధ్యాయ ప్రతినిధులు విద్యాశాఖ కార్యదర్శిని, డైరెక్టరును కూడా కల్సుకుని తమ కోరికలను తెలియజేశారు.

రాజమండ్రిలో పశుప్రదర్శనం

రాజమండ్రి, డిసెంబరు 30:— పశువైద్య ఆసుపత్రిలో జరిగిన పశుప్రదర్శన సందర్భంలో యిటీవల, అడిషనల్ జిల్లా జడ్జి ఎల్. ఏ. నరసింహారావు గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ టి. రామమోహన రావు పశుజాతులు వాటి ప్రాముఖ్య స్థానింగులో పెడుతున్న పథకాన్ని గూర్చి ప్రసంగించారు.

కాలిజేషన్ యిన్‌స్పెక్టరు శ్రీ సి. సాంబశివరావు యింజక్షన్ల గర్భోత్పత్తి, వాటి లాభాలు కీలక గ్రామాలు వాటి ప్రాముఖ్యం ద్వారా పశు సంపదను పెంపొందించుట, విదేశ పశువులకు మన పశువులకు వ్యత్యాసం, పాడి పశువుల ప్రాముఖ్యం మొదలైన విషయాలను గూర్చి ప్రసంగించారు.

ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులకు చెందిన పశువులకు, కుక్కలకు, కోళ్లకు శ్రీ సాంబశివరావు బహుమతులిచ్చారు. ప్రదర్శనలో పశు పోషణశాఖ కృత్రిమ గర్భోత్పత్తి విషయాలను ప్రదర్శించారు. ప్రదర్శనలో సుమారు 200 పశువులు పాల్గొన్నవి. ఈ ప్రదర్శన ప్రారంభోత్సవం శ్రీ టి. రామమోహనరావు చేశారు. ఈ ప్రదర్శనలో యింజక్షన్ల వల్ల పుట్టిన దూడలు కూడా వున్నవి.

కాకినాడ పశువైద్య సర్జను శ్రీ కె. యల్. నర్సు మందు సహాయము చేశారు.

రావులపాలెంలో యువజనోత్సవాలు

తూ: గో: జిల్లా రావులపాలెంలో సంక్రాంతి యువజనోత్సవాలు జనవరి 12, 13, 14, 15 తేదీలలో భారీఎత్తున జరుగుతాయి.

ఉత్సవాలకు శ్రీ మంతెన సుబ్బరాజు ప్రారంభోత్సవం చేస్తారు. నాలుగు రోజులూ ప్రముఖుల ఉపన్యాసాలు, ఆటలు, పాటలు, నాటికల పోటీలు ఏర్పాటు చేస్తారు. ఆటల పోటీలకు దరఖాస్తులు జనవరి 5 లోగా పంపాలి.

స్పోర్ట్సు, నాటికల దరఖాస్తులు జనవరి 8 లోగా "కార్యదర్శి" రిక్రియేషన్‌క్లబ్—రావులపాలెం కొత్తపేట తాలూకా, తూ: గో:జిల్లా కుపంపాలి".

ప్రొద్దుటూరులో నూరు కుళాయిల ఏర్పాటు

అభ్యర్థనకు చీఫ్ ఇంజనీర్ నిరాకరణ: పునరాలోచించాలని కౌన్సిల్ విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ప్రొద్దుటూరు, జనవరి 1 :— ఈ పట్టణంలో నూరు ఇండ్లకు నీటికొళాయిల సౌకర్యం కలిగించుటకు పురపాలక సంఘం చేసిన అభ్యర్థనను ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్ నిరాకరిస్తూ, ప్రస్తుతం ఈ పట్టణంలో అమలునందున్న నీటి సరఫరా ప్రణాళిక పూర్తి అయేంతవరకూ వీలుపడదని తెలిపారు. చీఫ్ ఇంజనీర్ ఈ విషయాన్ని పునరాలోచించాలని పురపాలకసంఘం కోరింది.

జాతీయ ప్రముఖ నాయకులలో నొకరైన కీర్తిశేషులు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు అస్తమించినందుకు, స్థానికంగా వైద్యవృత్తియందు అశేష ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న డాక్టరు ఎ. లక్ష్మీనరసయ్యగారి అకాల మరణానికి, స్థానిక ఆర్యవైశ్య ప్రముఖుడు శ్రీ నారాయణ సుబ్బరామయ్య శ్రేష్ఠి మరణానికి పురపాలకసంఘం సంతాపాన్ని వెలిబుచ్చుతూ, వారి కుటుంబాలకు సానుభూతులను తెలియజేశారు. శ్రీ జాటూరు వేమయ్య తీర్మానాన్ని ప్రతిపాదించగా, శ్రీ మంచాల కృష్ణయ్య బలపరిచారు. తీర్మానాన్ని యేకగ్రీవంగా ఆమోదించారు. సభ్యులందరును నిలబడి రెండు నిమిషాలు మౌనంగా ప్రార్థించారు.

30 న జరిగిన పురపాలక సంఘ సాధారణ సమావేశానికి చైర్మన్ శ్రీ సోమిశెట్టి చిన్న సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక మున్సిపల్ హైస్కూలులో విద్యార్థుల సంఘాన్ని పునర్వ్యవస్థీకరించు సందర్భంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోరిక మేరకు 1959—60 సంవత్సరంనుండి ప్రతివిద్యార్థి వద్ద సంవత్సరానికి ఒక్క రూపాయను వసూలు చేయుటకు అనుమతిస్తూ తీర్మానించింది.

కోనేటి కాల్వ రోడ్డును రాకపోకల కనుకూలంగా నుండునట్లు మరమత్తు చేయించాలని శ్రీ మంచాల కృష్ణయ్య ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ, మరమత్తుకు అంచనాలను తయారు చేయాలని మునిసిపల్ ఇంజనీరును కోరారు.

మునిసిపల్ పార్కునకు "కొప్పరపు సుబ్బయ్యగారి మెమోరియల్ పార్కు" అని నామకరణం చేయాలని శ్రీ మార్కాపురం సుబ్బన్న ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అధిక సంఖ్యాక సభ్యులు ఆమోదించారు. శ్రీ సుబ్బయ్య శ్రేష్ఠి తమ్ముడు శ్రీ కొప్పరపు బాలయ్యశ్రేష్ఠి కపుర్నిబుసుడు బహూకరించు శ్రీ సుబ్బయ్యశ్రేష్ఠి శిలాప్రతిమను పార్కులో నెలకొల్పుటకు కూడా సమ్మతించారు.

మేలురకపు పశువుల అభివృద్ధికై కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాన్ని యీ పట్టణంలో నెలకొల్పుటకు తగిన స్థలాన్ని కొని, ప్రభుత్వానికిచ్చుటకు, ప్రభుత్వం కేంద్రాన్ని నిర్వహించాలని శ్రీ కె. యస్. సుబ్బారావు ప్రతిపాదించిన తీర్మానంకూడా ఆమోదించారు.

నంద్యాల పురపాలక సిబ్బందికి ఇళ్లు

అప్పుకు ప్రభుత్వానికి విజ్ఞప్తి

నంద్యాల, జనవరి 1 :— నిన్న సమావేశమైన పురపాలకసంఘం తన సిబ్బంది, కమీషనరు, హెల్తుఆఫీసరు, ఇంజనీరుల నిమిత్తం ఇండ్లుకట్టుటకు రు. 14,400 అప్పుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

అత్యవసర అంచనాల మంజూరు హక్కు

పురపాలక సంఘాధ్యక్షునకు బదలాయిస్తూ తీర్మానం

కాకినాడ, డిసెంబరు 31:— అత్యవసర అంచనాలకు రెండువందల యాభై రూపాయలవరకూ మంజూరు చేసే అధికారాన్ని, కాకినాడ పురపాలక సంఘాధ్యక్షుడు, శ్రీ యస్. అప్పారావుకు కలుగజేస్తూ ఒక తీర్మానాన్ని పురపాలక సంఘం ఆమోదించింది. ఈ తీర్మానానికి తీవ్రమైన ప్రతిఘటన ఉన్నా తీర్మానం నెగ్గింది.

పన్నుల అప్పీళ్ళపై అంతిమ నిర్ణయం చేసే అధికారాన్ని పన్నుల అప్పీళ్ళ సంఘానికి బదలాయిస్తూ మరొక తీర్మానాన్ని, పట్టణ అభివృద్ధి పథకాల విషయంలో పట్టణ అభివృద్ధి పథకాల సంఘానికి ఇటువంటి అధికారాన్నే కలుగజేస్తూ ఇంకొక తీర్మానాన్ని పురపాలక సంఘం ఆమోదించింది.

సంఘాధ్యక్షుడు శ్రీ యస్. అప్పారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఎ. రామం, కె. సత్యనారాయణ, భమిడిపాటి సత్యనారాయణ, తదితరులు అత్యవసర అంచనాల తీర్మానాన్ని బలపరిచారు. ప్రతిపక్ష సభ్యులు డాక్టర్ యం. కె. విశ్వనాథం, శ్రీ సి. వి. కె. రావు, తీర్మానాన్ని తీవ్రంగా ప్రతిఘటించారు. జిల్లా మునిసిపాలిటీల చట్టంలోని 68 వ సెక్షనుకు ఈ తీర్మానం వ్యతిరేకంగా ఉందన్నారు.

కంట్రాక్టుల కమిటీ ఇదివరకే ఉండి కాబట్టి, అధ్యక్షునకు ఈ అధికారాన్ని కలుగజేస్తే అధికార దుర్వినియోగం జరగవచ్చునని ఇరుపురు సభ్యులు వాదించారు. తీర్మానాన్ని ఓటుకు పెట్టగా అనుకూలంగా 19 ఓట్లు ప్రతికూలంగా 10 ఓట్లు వచ్చాయి.

పన్నుల అప్పీళ్ళ సంఘానికీ, పట్టణ అభివృద్ధి సంఘానికి అధికారాలను బదలాయించటం సదాచారం కాదనీ, ప్రజా స్వామ్య సూత్రాలకు విరుద్ధమనీ, దీనివలన పురపాలక సంఘపు హక్కులకు భంగం కలుగజేసినటుల అవుతుందనీ, శ్రీయుతులు పి. రామచంద్రరావు, డాక్టర్ యం. కె. విశ్వనాథం, సి. వి. కె. రావు, తీర్మానాలను ప్రతిఘటిస్తూ మాట్లాడారు. తీర్మానాలకు అనుకూలంగా 13 ఓట్లు ప్రతికూలంగా 10 ఓట్లు వచ్చాయి.

భారత ప్రమాణాల సంస్థ

డాక్యుమెంటేషన్ శాఖ సమావేశం

హైదరాబాద్, జనవరి 1:— పుస్తకాలు, పత్రికలలో ప్రకటించిన వ్యాసాలు, తదితరత్రా ముద్రించిన పత్రాలు వీటిని సేకరించి తరగతి వారిగా విభజించి పట్టీలను తయారుచేసే కళ డాక్యుమెంటేషన్ అని డాక్టర్ రంగనాథం వివరించారు.

భారత ప్రమాణాల సమావేశంలో డాక్యుమెంటేషన్‌శాఖ సభకు డాక్టర్ రంగనాథం అధ్యక్షత వహించారు.

ఒక విషయాన్ని గూర్చి ఇంతవరకు వెల్లడిచేసిన అభిప్రాయాలను సేకరించి జాబితా తయారు చేయుటంలో నాలుగు శాఖలున్నాయని శ్రీ రంగనాథన్ చెప్పారు. ప్రజనాత్మకంగా కొన్ని ఉంటాయనీ పిపి సందర్భంలో ప్రమాణాలను ఏర్పాటు చేయటం కష్టమనీ చెప్పారు. అచ్చయిన పుస్తకాలు, పత్రికలు, మొదలగు వాటిలో ప్రమాణాలను నిర్ణయించవచ్చు నన్నారు.

భారత ప్రమాణాల శాఖ కొన్ని విషయాలపై ప్రమాణాలను తయారు చేసింది. ఒక పుస్తకంలోని ముందు పుటలు ఎల ఉండవలసిందీ, శీర్షికలను ఎలా సంగ్రహపరిచేదీ, పత్రికల రూపు ఎలా ఉండవలసిందీ మొదలగు విషయాలలో ప్రమాణాలను ఏర్పాటు చేసింది. పుస్తక శీర్షికపుట వెనుక రచయిత తన అభిప్రాయాన్ని వెల్లడించాలనీ, ఈ విధానాన్ని అంతర్జాతీయ స్థాయిలో అమలు పరిచేటులు చూడాలని భారత ప్రమాణాల సంస్థ సూచించింది.

ఈ సమావేశంలో పదమూడు పత్రాలను చర్చించారు.

ఏలూరు హిందీ ప్రేమీ మండలి

ఏలూరు, డిసెంబరు 31:— హిందీ ప్రేమీ మండలి సర్వసభ్య సమావేశం రామచంద్రరావు పేటలోని ప్రేమీ మండలి మహావిద్యాలయ భవనంలో మండలి అధ్యక్షుడు శ్రీ శిర్ల బ్రహ్మయ్య, అధ్యక్షత క్రింద జరిగింది.

కార్యదర్శి శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు వార్షిక నివేదికను చదివి సమర్పించారు. గత సంవత్సరపు జమా ఖర్చులను రాబోవు సంవత్సరపు బడ్జెట్టును సభ్యులు ఆమోదిస్తూ తీర్మానించారు.

అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య మండలి కార్యకలాపాలను సమీక్షించి, హిందీ స్వరూప స్వభావాలను, దాని ప్రాధాన్యాన్ని వివరించారు.

నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. ఏకగ్రీవంగా యీ క్రిందివారు ఎన్నికైనారు. శ్రీ శిర్ల బ్రహ్మయ్య (అధ్యక్షుడు) శ్రీ దుగ్గిరాల (రాజశేఖరరావు, శ్రీ తూము వెంకటేశ్వరరావు (ఉపాధ్యక్షులు) శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు కార్యదర్శి) శ్రీమతి సూరంపూడి రాధాదేవి, శ్రీ పిన్నింటి సత్యనారాయణ (సహాయకార్యదర్శులు) శ్రీయుతులు అద్దంకి శ్రీ రంగాచార్యులు, పువ్వుల ఈశ్వరరావు, కొత్తమాసు కృష్ణారావు, మద్దినేని వెంకటేశ్వరరావు,తుమ్మల పూర్ణచంద్రరావు, శేషం కూరత్వార్యార్, జనాబ్ సయ్యద్ అబ్దుల్‌గని సాహెబు, తోలాపు తమయ్య, పచ్చిగొళ్ల ఆది రామారావు(సభ్యులు)

తివాసీ పరిశ్రమ

శ్రీ బి. యస్. మూర్తి సూచన

ఏలూరు, డిసెంబరు 31:— కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖల ఉప మంత్రి శ్రీ బి. యస్. మూర్తి 29 న స్థానిక తివాసీ పరిశ్రమ కేంద్రాన్ని తిలకించారు. తివాసీ పరిశ్రమల నేత పని వారల సంఘాధ్యక్షుడు శ్రీ యఫ్. ఇ. బర్‌డర్, కార్యదర్శి మహమ్మద్ సులేమాన్ సాహెబ్ గార్లు మంత్రికి స్వాగత మిచ్చారు. తివాసీ పనిని తిలకించారు. తివాసీ పరిశ్రమను ఎదుర్కొనుచున్న వివిధ సమస్యలను గురించి విన్నారు.

శ్రీ బి.యస్. మూర్తి వాటిని సావకాశంగా విని ప్రస్తుతం క్షీణించి పోతున్న యీ తివాసీ నేత పరిశ్రమాభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికను తయారు చేసి ప్రభుత్వానికి అందచేయ వలసిందనియు, విదేశాల్లో యీ భారత తివాసీలను దిగుమతి చేసు కొంటున్న వారల అవసరాలను అభిరుచులను తెలుసు కోవడానికి ఒక రాయబార వర్గాన్ని పంపడం ఎంతైనా అవసరం ఉందని అన్నారు.

తరువాత శ్రీ మూర్తి గౌరవార్థం శ్రీ మహమ్మద్ సులేమాన్ సాహెబ్ విందిచ్చారు. విందులో అధికార, అనధికారులు చాలా మంది పాల్గొన్నారు. వారిలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు, అసెంబ్లీ సభ్యుడు డాక్టరు యం. రంగయ్య, జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కనీస వేతనాల సలహా సంఘ సభ్యుడు శ్రీ యఫ్. ఇ. బర్‌డర్ ఉన్నారు.

కాకినాడ

గొల్లపాలెం పంచాయతీ సమితి, సమితి అధ్యక్షుడు శ్రీ డి. వి. సూర్యనారాయణరాజా అధ్యక్షతన యిటీవల సమావేశమై సమితి తాలూకు అయిదు స్థాయీసంఘ సభ్యులను ఎన్నుకొన్నారు.

కాకినాడ సూర్యకళా మందిర నిర్మాణం

సంపూర్తికి ఇంకా నలభైవేల రూపాయలు అవసరమని కార్యదర్శి వెల్లడి

కాకినాడ, డిసెంబర్ 31 :— సూర్యకళా మందిర్ నిర్మాణం పూర్తి అవటానికి నలభై వేల రూపాయల మొత్తం ఇంకా కావలసిఉంది. రాష్ట్రంలో గాన—నృత్య—నాటక థియేటరు ఇది ఒక్కటే.

సరస్వతీ గానసభ కార్యదర్శి 1959 నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. సూర్యకళా మందిరం వీరి ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు.

థియేటర్‌లో సౌండ్ పరికరాలను, తదితర సామగ్రిని అమర్చటానికి ఈ మొత్తం కావాలని నివేదికలో తెలియబరిచారు.

సరస్వతీ గానసభ సర్వసభ్య సమావేశం నిన్న జరిగింది. ఈ క్రిందివారిని కార్య నిర్వాహకులుగా ఎన్నుకున్నారు:—

అధ్యక్షుడు: శ్రీ కె. యస్. నరసింగరావు, ఉపాధ్యక్షుడు: శ్రీ దంటు భాస్కరరావు, కార్యదర్శి, కోశాధిపతి, సూర్యకళా మందిర కార్యదర్శి: శ్రీ సి. యస్. శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి: యం. జగన్నాథాచార్యులు, సభ్యులు. శ్రీయుతులు డాక్టరు లక్కరాజు సుబ్బారావు, యం. పళ్ళంరాజు, యం. వి. శాస్త్రి, ఇ. వి. ఆర్. సుబ్బారావు, కె. నారాయణస్వామి, కె. సూర్యనారాయణమూర్తి, యం. యస్. నాయకర్, వి. పట్టాభిరామయ్య, బచ్చు వెంకటాచలం.

శ్రీ బుద్ధా రాములు మృతికి పలువురి సంతాపం

విజయవాడ, జనవరి 1 :— సావారంగం చౌకులో పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ బుద్ధారాములు అకాల మరణమును గురించి పట్టణ యువజన కాంగ్రెసు సంఘం ఏర్పాటు చేసిన సంతాప సభకు అధ్యక్షత వహిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ యువజనకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ జె.రాధాకృష్ణ రెడ్డి కన్నీరుకారుస్తూ యిలా తన సంతాపాన్ని ప్రకటించారు:

శ్రీ రాములు విజయవాడలో పట్టణయువజన కాంగ్రెస్ సంఘాన్ని నిర్మాణంచేసి అనుకోని అభివృద్ధి సాధించిన సాహసోపేత కార్యదక్షుడు. నాకు మూడేండ్లనుండి ముఖ్య మిత్రుడై ప్రాణ తుల్యుడై పోయినాడు. కాంగ్రెసుకు నమ్మిన బంటై అన్నివర్గాల అభిమానానికి ఆదర్శజీవి అయినాడు. రెవెన్యూ ఫోరంపేరుకు స్థలాల పట్టాల కార్యక్రమంలో హైదరాబాద్ వచ్చి రాత్రి 11 గంటలవరకు నాతో కలసి మెలసి ఉండి ఆకస్మికంగా అదృశ్యుడైపోయి తీరని సంతాపంలో ముంచివేసినాడు. ఇలాంటి మిత్రుడిక మాకు లభింపడు. పట్టణ యువజన కాంగ్రెసు సంఘం మూల బురుజు కూలిపోయినట్టయింది. ఇంత ఆదర్శ సంఘ సేవకుడులభించడంకూడాకష్టమే. ఈనివారంతో కుంగిపోకుండా పట్టణ యువజనకాంగ్రెసు సంఘం అతను వదలిపోయినఆశయాన్నిసాధించి అతనిని అమరజీవిని చేయ్యాలని కోరుతున్నాను." చీఫ్ ఆర్గనైజరు శ్రీ పిళ్ళా వెంకటరత్న కవి దుఃఖ కంఠంతో అతని చెలిమిలో ఉన్న అనుభవాలు వివరించారు. పద్యాలు చదివారు.

డాక్టర్ కె. అచ్చమాంబ శ్రీరాములుగారి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ శ్రీరాములు నా ఎన్నికదగ్గరనుండి నాకు అప్తమిత్రుడై పోయినాడు. తీయని హృదయంతో మాట్లాడి, నిష్కళంకమైన ప్రేమ వర్షించే వ్యక్తులు వేళ్లపై ఉంటారు. అందులో వీరొకరు. అలాటి మిత్రుణ్ణి, కాంగ్రెసు పరమ భక్తుణ్ణి, కోల్పోవడం నాకునేనే కోల్పోయినట్లనిపిస్తుంది దన్నారు. శ్రీ చదలవాడ పిచ్చయ్య అశ్రుపూరితమైన కంఠంతో "రాములుగారి లాంటి సంఘసేవకుణ్ణి మరి చూడబోమేమోనని అనిపిస్తుంది. నిజమైన సంఘోపజీవి సంఘ సేవలోనే మరణిస్తాడు, అందుకు నిదర్శనం. శ్రీపొట్టి శ్రీరాములు మొదలైనవారు. వారు యిలానే అయిపోయారు. యీ మూడేండ్లనుండి ఆయన నిస్వార్థ జీవితం చూచి నేనాశ్చర్య పడుతూ ఉంటేవాడిని. ఈ మంచి హృదయమే నాకాయన్ని తియ్యమామిడి పండులాగు చేసింది. ఇలాంటి వ్యక్తి మరణించడం చూస్తే జీవితం మీద నిరాశ కలుగుతుంది." అంటూ దుఃఖంలో మునిగిపోయారు. సిటీ కన్వీనియన్సు లేబర్ యూనియన్ తరపున కార్యదర్శి శ్రీ బాయన అప్పారావు, శ్రీ రాయని రాములు, శ్రీ మళ్లెల శ్రీరామమూర్తి, మరి కొందరు తమ సంతాపాన్ని ప్రకటిస్తూ ప్రసంగించారు. శ్రీ మాధవపురి వెంకటరత్నకవి పద్యాలతో శ్రీ రాములుగారి గుణగణాలను వర్ణిస్తూ తన ఆవేదనను ప్రకటించారు. రాత్రి 10 గంటలకు సభ సమాప్తమైంది.

కబాడి, కో-కో పోటీలు

శనివారం ఆటల వివరాలు

విజయవాడ, జనవరి 2:— ప్రత్యేకంగా నిర్మించబడిన స్టేడియంలో నేటి మధ్యాహ్నంజరిగిన జాతీయ కబాడి ఛాంపియన్‌షిప్ సెమీ — ఫైనల్స్ పోటీలో ఆంధ్రజట్టు హైదరాబాదు జట్టుతో సమానమైన ప్రజ్ఞ ప్రదర్శించేందుకు చాలా కష్టపడవలసి వచ్చింది.

ఆట మధ్య భాగంలో ఆంధ్రజట్టు పుంజుకొని ఒకేసారి ఒకటితర్వాత ఒకటిగా 5 పాయింట్లను సంపాదించటంతో హైదరాబాదుతో సమానమైంది. తీవ్రంగా జరిగిన ఈ పోటీలో ఇరుపక్షాలవారూ సమానంగా 16 పాయింట్లు సంపాదించటంతో ఆట పూర్తయింది.

కబాడి (పురుషుల) ఛాంపియన్‌షిప్ పోటీలో బొంబాయి, రైల్వేస్, కొల్హాపూర్ వారు సెమీ—ఫైనల్సుకు వచ్చారు.

రైల్వేస్—మైసూరు మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్స్ పోటీలో రైల్వేస్‌వారు ఆట ప్రథమ భాగంలోనే బాగాఆడి 23 పాయింట్లు సంపాదించుకొన్నారు. రైల్వేస్‌కు 36 పాయింట్లు, మైసూరుకు 10 పాయింట్లు రావటంతో రైల్వేస్ గెలిచి సెమీ — ఫైనల్సుకు వచ్చింది.

బొంబాయికి 37 పాయింట్లు, పశ్చిమ బెంగాల్‌కు 14 పాయింట్లు రావటంతో బొంబాయి, పశ్చిమబెంగాల్‌ను ఓడించింది. పంజాబ్‌కు 29 పాయింట్లు, ఒరిస్సాకు 7 పాయింట్లు వచ్చాయి. పంజాబ్, ఒరిస్సాను ఓడించింది.

కబాడి (స్త్రీలు) ఛాంపియన్‌షిప్ పోటీలో కొల్హాపూర్ చాలా సులభంగా ఆంధ్రపై విజయాన్ని సాధించగలిగింది. అపజయాన్ని ఎదుర్కొంటున్నా ఆంధ్రజట్టు ఉత్సాహంతో చివరవరకూ ఆట ఆడింది. కొల్హాపూర్‌కు 52, ఆంధ్రకు 8 పాయింట్లు వచ్చాయి.

బొంబాయి —కొల్హాపూర్ జట్లమధ్య స్త్రీల కబాడి ఛాంపియన్‌షిప్ పోటీ రేపు జరుగుతుంది.

జాతీయకో — కో (పురుషులు) పోటీలో ఆంధ్ర సులభంగా విజయం సాధించి రేపు ఆడబోయే ఫైనల్సుకు వచ్చింది.

ఆంధ్రకు, హైదరాబాద్‌కు మధ్య ఏర్పడిన అనిశ్చితస్థితిని (టై) తొలగించటానికి రేపు మరల పోటీ జరుగుతుంది.

ఈ ఉదయం ఆడిన ఆటల వివరాలివి:

కబాడి (పురుషులు) మధ్యభారత్ 132 ఉత్తరప్రదేశ్‌కు 39. మధ్య భారత్ గెలిచింది.

కొల్హాపూర్‌కు 65, మధ్య ప్రదేశ్‌కు 22; కొల్హాపూర్ మధ్యప్రదేశ్‌ను ఓడించింది.

25 — 17 స్కోరుతో మద్రాస్, రాజస్థాన్ మీద విజయాన్ని సాధించింది.

కబాడి (స్త్రీలు: 26 — 18 స్కోరుతో హైదరాబాద్ మధ్యభారత్‌నుఓడించింది. ఉభయ పక్షాలూ సమానమైన ప్రతిభను ప్రదర్శించాయి.

కో — కో పురుషులు: కొల్హాపూర్ — మధ్యభారత్ స్కోరు: 13—4, ఒక ఇన్నింగ్సు, 9 పాయింట్లు రావటంతో కొల్హాపూర్ మధ్యభారత్‌పై విజయం సాధించింది.

బొంబాయికు 14, మైసూరుకు 7 పాయింట్లు రావటంతో మైసూరునుఓడించి బొంబాయి విజయాన్ని సాధించింది.

పులిచెర్ల సమితిలో కార్యకలాపాలు

తిరుపతి, జనవరి 1:— పులిచెర్ల పంచాయతీ సమితికి చెందిన ఐతేపల్లిలో ఐతేపల్లి, భీమవరం, శేషాపురం, పుల్లయ్యగారి పల్లె, కొటాల, ముంగిలిపట్టు, అదెనపల్లె, పంచాయతీ అధ్యక్షులు రైతులు ఇటీవల సమావేశమైనారు. పులిచెర్ల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పల్లిపేడు రాజారెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు, రైతులు, తమ తమ గ్రామాలకు కావలసిన ముఖ్యావసరాలను గూర్చి విజ్ఞప్తి చేసుకున్నారు. అన్నె గాదంగి, అదమ్మ అగ్రహారం, వడ్డేపల్లి, కల్వోడ్‌పల్లి గ్రామ పంచాయతీ అధ్యక్షులు రైతులు గాదంకిలో బుధవారంనాడు సమావేశమైనారు.

శ్రీ ధర్మయ్యనాయుడు అధ్యక్షతన శ్రీ రాజారెడ్డి గాదంకి గ్రామానికి విద్యుచ్ఛక్తి దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. దొరస్వామినాయుడు శ్రీ బి. లక్ష్మణ రెడ్డి ఉపన్యసించారు. శ్రీ మునుస్వామి వందన సమర్పణ చేశారు.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన తర్యను గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothi (AM13,) Jullundur City

ఆసియా తటస్థ రాజ్యాలు రక్షణకు సంఘటితపడాలి

:x:

అజాగ్రత్తతోకూడిన నేపాల్ విధానం ఆసియాకే ప్రమాదకరమని ఆచార్య రంగా భావన

న్యూఢిల్లీ, జనవరి 2:—

అగ్రరాజ్యాల దురాక్రమణలనుండి తావివ్వకుండా వుండేందుకుగాను తటస్థ రాజ్యాలన్నీ పరస్పరం రక్షణ ఏర్పాటు చేసుకునేందుకుగాను కలిసి సంఘటితం కావాలని కంబోడియా ప్రధాన మంత్రి శ్రీ సిహనోక్ చేసిన సూచనపట్ల తన హర్షాన్ని వెలిబుచ్చుతూ భారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా ఇవ్వాళ ఒక ప్రకటన చేశారు.

ఆచార్య రంగా ఇలా అన్నారు:

"కమ్యూనిస్టు చైనా దురాక్రమణ వాంఛ నుండి తమ్ము తాము సంరక్షించుకునేందుకుగాను దక్షిణ, ఆగ్నేయా ఆశియాలోని తటస్థ రాజ్యాలు తమ మధ్య పరస్పరం రక్షణ ఒడంబడికలను చేసుకోవాలని రాజాజీ ఈమధ్య చేసిన సూచనకు అలాంటిదే మన ప్రధాన మంత్రికి సన్నిహిత మిత్రుడుకూడా చేసిన సూచన సన్నిహితంగా వున్నది."

ఆచార్యరంగా ఇంకా ఇలా అన్నారు:

"చైనా దురాక్రమణ అవతారం దాల్చిన దృష్ట్యా పంచశీల విధానం తగనిదిగానూ, తటస్థ విధానం ఆచరణ సాధ్యం కానిదిగానూ అయింది. చైనా సరిహద్దులలో ఏ ఒక్కదేశమూ కూడా చైనా దురాక్రమణ వాంఛలనుండి సంరక్షించుకునేందుకు వీలుగా పారిశ్రామికాభివృద్ధిని సాధించుకుంటూ రక్షణ దళాలను అభివృద్ధి పరచుకునేందుకు ఆశించజాలదు. ఆ దేశాలు సమైక్యంగా రక్షణకోసం సంఘటితపడితే తప్ప మరే చర్యలు చైనా దురాక్రమణ ఉధృతిని అణచజాలవు. ఆ రీతిగా జరగనియెడల మన పొరుగు హిమాలయా రాజ్యము, మన మిత్రరాజ్యాలు అయిన నేపాల్ అనుసరిస్తున్న అజాగ్రత్త, ఔదాసీన్యతలతో కూడిన తటస్థ విధానం ఈ ఆసియా ప్రాంతాని కంతకూ ప్రమాదకరంగా పరిణమించవచ్చును."

దేశాభివృద్ధికి మనుష్య సంపద వినియోగం

మహాలనోబిస్ సూచన

మద్రాసు, జనవరి 2:—

నిరర్థకంగా ఉండిపోయిన మానవశక్తి, ప్రకృతి సంపద ఉత్పత్తిని పెంచడానికి సమర్థవంతంగా వినియోగించుకున్నప్పుడే దేశాభివృద్ధి జరుగగలదని భారత అర్థ గణాంక సంస్థ డైరెక్టరు ప్రొఫెసరు మహాలనోబిస్ నేడిక్కడ అన్నారు.

భారత కార్మిక ఆర్థిక వ్యవహారాల సంఘం సమావేశంలో అధ్యక్షోపన్యాసమిస్తూ దేశాన్ని శీఘ్రగతిని పారిశ్రామిక వంతం చేయడానికి, ప్రణాళికా పద్ధతిని వినియోగించడం జరుగుతున్నదన్నారు.

ఈ సమావేశానికి ఉత్తరప్రదేశ్ గవర్నరు వి. వి. గిరి ప్రారంభోత్సవం జరిపారు.

గత ఏడెనిమిది సంవత్సరాలలో జాతీయాదాయంలో నూటికి అయిదువంతులనుండి పది, పదకొండు వంతుల వరకు పెట్టుబడులు పెట్టడం పెరిగిందనీ, దీనితో కొంతవరకు దేశంలో పరిశ్రమలు అభివృద్ధి అయ్యాయని మహాలనోబిస్ అన్నారు. దేశంలో పబ్లిక్ ప్రైవేటు రంగాలు ఒకదాని సరసన ఒకటి అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కాని దేశంలోని కార్మికులు బాగా సుసంఘటితం కాలేదన్నారు. ప్రభుత్వం శాసనాల ద్వారా పరిపాలనలోను కార్మికులకు రక్షణ ఇస్తున్నదని మహాలనోబిస్ అన్నారు.

అదనంగా ఉన్న కార్మికులను తొలగించినప్పుడు అలాంటివారికి ఉద్యోగాలుచూపించుటకై ఒక లేబర్ రిజర్వు సర్వీసును ప్రారంభించాలని మహాలనోబిస్ సూచన చేశారు.

బాగా అభివృద్ధిచెందిన దేశాలననుసరించి యీ సూచన చేయలేదని ఇది భారతీయ పరిస్థితులకు అనుగుణంగా ఉండగలదని ఆయన అన్నారు.

కార్మికులలో నిరుద్యోగం నివారించడానికి, తన ప్రతిపాదన తోడ్పడగలదని, నిరుద్యోగ భీమాకు బదులు యీ ప్రతిపాదనను అమలు జరుపవచ్చునని శ్రీ మహాలనోబిస్ అన్నారు.

లేబర్ రిజర్వు సర్వీసులో నమోదు చేయబడిన కార్మికులకు ఉద్యోగాలను చూపించులో ప్రభుత్వానికి ప్రధాన బాధ్యత ఉండాలన్నారు. పనిలోనుండి తొలగించబడి లేబర్ రిజర్వు సర్వీసులో నమోదైన కార్మికునకు, తాను సంపాదిస్తున్న జీతంలో సగం లేక పాలుగింట మూడు వంతులు ఇవ్వాలని సూచించారు. అయితే, యీ సర్వీసులో నమోదైన కార్మికులు ప్రభుత్వం చూపించిన ఉద్యోగాలను తప్పనిసరిగా స్వీకరించి తీరాలన్నారు.

లేబర్ రిజర్వు సర్వీసు శాఖకు అయ్యే ఖర్చులో కొంత ప్రభుత్వం, పరిశ్రమలు భరించాలని, మిగిలినది కార్మికులకు పనిచేయించడం ద్వారా సంపాదించవచ్చునన్నారు. దీనికై పరిశ్రమలమీద కొంతవరకు పన్నులను విధించవచ్చునన్నారు.

లేబర్ రిజర్వు సర్వీసును ఏర్పరచడం కార్మికులకు చాలా లాభదాయకమని మహాలనోబిస్ అన్నారు.

కార్మికుల ఆదాయం

1957 ముందు 18 సంవత్సరాలలో కార్మికుల ఆదాయాలలో అభివృద్ధి జరుగలేదని జీవన ప్రమాణానికి అనుగుణంగా జీతాలు పెరగలేదని, పైగా కొంతవరకు తగ్గినట్లు కనబడుతున్నదన్నారు.

కొద్దిసంవత్సరాలనుండి కార్మికుల శ్రేయస్సుకోసం ప్రభుత్వం అనేక శాసనాలు చేసినా వారి ఆదాయాలలో పెద్ద మార్పేమీ రాలేదన్నారు. కార్మికుల పరిస్థితులు ఇలా ఉన్నపుడు త్వరితగతిని దేశాభివృద్ధి సాగించాలని కార్మిక ఆర్థిక వ్యవహారాల నిపుణులు కోరడం సమంజస మన్నారు.

దేశంలో కార్మికుల సరాసరి ఉత్పత్తి ప్రమాణం పెరగలేదని, పైగా తగ్గిన సూచనలు కనిపిస్తున్నవని మహాలనోబిస్ అన్నారు. బాగా అభివృద్ధి చెందిన దేశాలలో కార్మిక సంస్థల వలెనే మన దేశంలోని కార్మిక సంస్థలు తమ వ్యవహారాలను నిర్వహించుచున్నవని, దేశంలోని వాస్తవ పరిస్థితులను కార్మిక సంస్థలు గుర్తించడం లేదని మహాలనోబిస్ అన్నారు. కార్మికుల నుద్దేశించి ప్రభుత్వం చేస్తున్న శాసనాలు భారత పరిస్థితులకు అనుగుణంగా ఉన్నవా, లేదా, లేక అభివృద్ధి చెందిన దేశాలను అనుకరించడం జరుగుచున్నదా అనే ప్రశ్నలు పరిశీలించవలసి వున్నదన్నారు.

కార్మికులకు సరియైన ఉద్యోగ రక్షణ, ఉండడం మంచిదేనని చెబుతూ, వీలయినంత ఎక్కువగా దేశాభివృద్ధికి నిరుద్యోగులకు — ఉద్యోగ వసతి కల్పించడానికి వీలుగా ప్రభుత్వ కార్మిక విధానం ఉండాలని మహాలనోబిస్ అన్నారు.

శ్రీ గిరి ప్రసంగం

ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి ప్రసంగిస్తూ పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించవలసిన సమయం వచ్చిందన్నారు.

దేశం తన పరిశ్రమలు అభివృద్ధి చెందాలని యజమానులు నిజంగా అభిలషిస్తూ ఉంటే, యజమానుల, కార్మికుల మధ్య సంబంధాల నిజస్వరూపాన్ని అర్థంచేసుకోవాలని శ్రీ వి. వి. గిరి అన్నారు. నేడు యజమానులు, కార్మికులు పరస్పరారోపణలు చేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని, ఎప్పుడైనా ప్రశాంతత ఏర్పడితే అవి తాత్కాలికమే నన్నారు.

దేశంలో ఆర్థికాభివృద్ధిని ఇలాగే కొనసాగించడానికి సరియైన కార్మిక విధానాన్ని అనుసరించాలన్నారు.

దేశమంతటా పరిశ్రమలలో ప్రశాంత పరిస్థితుల నెలకొల్పే యజమానులు, కార్మికుల మధ్య చక్కని సంబంధాలు నెలకొల్పాలంటే కార్మిక సంస్థలను యజమానులు పూర్తిగా గుర్తించి తీరాలన్నారు.

పరిశ్రమల తగాదాలను నివారించడానికి ఉన్న స్థాయిలలోనూ యజమానులు, కార్మిక ప్రతినిధులతో గూడిన సంయుక్త సంఘాలు ఉండాలని శ్రీ వి. వి. గిరి సూచించారు.

యజమానులు, కార్మికులు ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన త్రైపాక్షిక, ద్విపక్ష సంఘాలను శాశ్వతంగా ఏర్పరచడం అవసరం అన్నారు.

పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన వివిధ పథకాలను జయప్రదంగా అమలు జరపాలంటే తమ శక్తి యుక్తులను వెలిబుచ్చటానికి, వినియోగించడానికి కార్మికులకు సంపూర్ణావకాశాలను కల్పించాలని శ్రీ గిరి అన్నారు.

ప్రభుత్వ రంగం ప్రైవేటు రంగానికి అన్ని విషయాలలోనూ ఆదర్శవంతంగా ఉండాలన్నారు.

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

కేరళలో ప్రజా సోషలిస్టుల ప్రచారం

శ్రీ అశోక్ మెహతాచే ప్రారంభం

ఇరింజలకుడ, జనవరి 2 :—

ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నిన్నరాత్రి ఇరింజలకుడ నియోజకవర్గంలోని తమపార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ, కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేసిన సందర్భంలో కేరళలోని ప్రజాస్వామిక పక్షాలమధ్య ఐక్యత ఏర్పడిందనీ, అది యిప్పుడు మరింత బలీయంగా సుస్థిరమైందని అన్నారు.

ప్రజాస్వామిక పక్షాల యీ సమైక్యభావం ముందు ముందు చాలాకాలం యిలాగే కొనసాగాలని కేరళ ప్రజలు కోరుతున్నారనికూడా ఆయన చెప్పారు.

ప్రతిపక్ష ప్రజా భావ తరంగాల తాకిడికి కమ్యూనిస్టులు ఎన్నికలలో ఓడిపోవటం తథ్యమని కూడా ఆయన అన్నారు. 1957 ఎన్నికలలో, ప్రతి 9 మందిలోనూ 6 గురు ఓటర్లు మాత్రమే ఓటింగులో పాల్గొన్నారనీ, ఆ ఆరుగురిలోనూ రెండు ఓట్లు మాత్రమే కమ్యూనిస్టులకు దక్కాయని ఆయన చెప్పారు. "కాని, ఈ సారి ప్రతి ఓటరూ ఎన్నికలో పాల్గొంటారు. తొమ్మిదింట కనీసం 7 అయినా ప్రజాస్వామికపక్షాలకు దక్కుతాయి" అన్నారు ఆయన.

విద్యాభివృద్ధి బాధ్యత

శ్రీ వెంపటి పురుషోత్తం భావన

నందిగామ, జనవరి 2:—

స్థానిక బోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు శ్రీ యస్. కృష్ణయ్య అధ్యక్షతను నిన్న సమావేశమైనారు. ఆసభను శ్రీ వెంపటి పురుషోత్తం ప్రారంభిస్తూ, నేటి విద్యాభివృద్ధి కేవలం ఒక్క ఉపాధ్యాయుడి మీదనేకాక, తల్లి దండ్రులు, విద్యార్థులు, పాలక వర్గం, ప్రభుత్వాల మీదకూడా ఆధార పడియున్నదని, ఉపాధ్యాయులు కష్టపడి పనిచేయాలని, "టీచర్సు గిల్డు" ను బలపర్చు కొనుట ద్వారా ఉపాధ్యాయుల హక్కులను సాధించుకొనాలని హెచ్చరించారు. "ఎల్లప్పుడు ఉపాధ్యాయుల మేలుకొరకు కృషి చేస్తానని వాగ్దానం" చేశారు. పిమ్మట నాగులపల్లి సీతారామయ్యగారి అభివందనాలతో సభ ముగిసింది.

డిసెంబరు 28 న హైదరాబాదులో జరిగిన 6 వ భారత ప్రమాణీకరణ సంఘ సమావేశం సందర్భంలో శ్రీమతి లలితానవార్ (ప్రసంగిస్తున్నవారు) ఒక ప్రదర్శనను ప్రారంభించారు.

వార్తాపత్రికల అభివృద్ధి

:x:

తమ జోక్యం లేకుండానే కల్పించేందుకు ప్రభుత్వ ప్రయత్నం

—శ్రీ కేస్కర్ అభిభాషణ

రీవా, జనవరి 2 :—

వార్తా పత్రికా పరిశ్రమలో జోక్యం కల్పించుకోకుండా ఉంటూనే దాని అభివృద్ధికి దోహదం చెయ్యాలని భారత ప్రభుత్వం అభిలషిస్తున్నట్లు, కేంద్ర సమాచార శాఖామంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేడిచట వింధ్యప్రదేశ్ ప్రాంతీయ సంఘం మూడవ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ప్రభుత్వ జోక్యం లేకుండా స్వతంత్రంగా పత్రికలు వ్యవహరించాలని ప్రభుత్వం కోరుతున్నదనీ, పత్రికల విమర్శలు నిర్మాణాత్మకంగా వుంటే దేశాని కది మేలు చేకూరుస్తుందనీ, అన్నారు శ్రీ కేస్కర్.

యూరపియన్ దేశాలతోనూ, కొన్ని ఆసియా దేశాలతోనూ పోల్చిచూసుకుంటే, మనదేశంలో వార్తాపత్రికలు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నాయని చెపుతూ శ్రీ కేస్కర్ జపానులోని ఒక డజను వార్తాపత్రికలు పది లక్షలకంటే పైగా అమ్ముడుపోవడం ఉదాహరణగా పేర్కొన్నారు.

గ్రామీణుల సమస్యలు అవగాహనచేసికొని వారికి అర్థమయ్యే భాషలో పత్రికలను వెలువరించటం అత్యావశ్యకమని శ్రీ కేస్కర్ హెచ్చరిక.

మద్రాసు సంగీతోత్సవ విశేషాలు

మద్రాసు, డిసెంబరు 31:—

బుధవారం శ్రీ అరియకుడి రామానుజయ్యంగారు అద్భుతమైన పాటకచ్చేరీ చేశారు. 72 ఏండ్ల వయస్సులో, ఆయన ప్రతిభ మరింత అతిశయించినదేగాని ఏమాత్రమూ తగ్గలేదు. ఆయన నిజంగా 'సంగీత మార్కండేయు' డనిపించింది.

'అరియకుడి బాణి' లోని సకల విశిష్టతలూ ఆనాడు అపూర్వ శోభతో దీపించాయి. ఆ ఉత్సాహం, ఆ చైతన్యస్ఫూర్తి వర్ణనాతీతం. ఆ గమక వైభవం మనల్ని అట్టే సమ్మోహితుల్ని చేసివేస్తాయి. తోడిరాగం ఆలపించేటప్పుడూ, కాంభోజిలో రాగం, తానం, పల్లవి పాడేటప్పుడూ శ్రీ అరియకుడి మరీ మిన్నంటి పోయారు.

ప్రధాన గాయకుని తన మృదంగ వాద్య ప్రతిభచే ప్రక్కకు నెట్టివేసే అతిశయిల్లగల ప్రజ్ఞాశాలి శ్రీ పాలఘాట్ మణి అయ్యర్ మృదంగం సభను మరింత రక్తి కట్టించింది. విడిగా వాయించిన సందర్భంలో శ్రీ మణి అయ్యర్ అడుగడుగునా పులకరింతలు కలిగేటట్లు వాయించారు.

మాస్టరు కృష్ణన్ వాయులీన వాద్యం సర్వవిధాలా కచ్చేరీ హుందాతనానికి అనుగుణంగానుంది.

శ్రీమతి బాలసరస్వతి నాట్య ప్రదర్శనం మరొక గొప్ప విందుసేత. నాట్యం ఆమెకు ప్రకృతిసిద్ధంగా అలవడిన విద్య అనిపిస్తుంది. నాట్య సంప్రదాయం ఆమెలో సర్వాంగీణంగా మూర్తీభవించి సాక్షాత్కరిస్తుంది. రసభావంలో తన్మయురాలై కాని ఆమె నాట్యం చెయ్యలేదు. ఆమె అభినయం నిజంగా ఒకవిధమైన దివ్యానుభూతి విశేషమే.

శ్రీమతి బాలసరస్వతి నాట్య ప్రదర్శనాలు చూచే భాగ్యం ఈమధ్య రసిక లోకానికి కలగడం లేదు. నేటి ప్రదర్శనం ఆలోటు తీర్చింది.

శ్రీ సి. పి. జ్ఞానసుందరం పాటకచ్చేరీలో కీ. శే. నాయనాపిళ్లె బాణీ లక్షణాలు గుర్తుకు వచ్చాయి. శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్ కచ్చేరీ సంగీతవిద్యలో ఆమెకు గల ప్రత్యేక ప్రావీణ్యాన్ని మరొకసారి ప్రత్యక్షంగా నిరూపించింది. శ్రీ ఎంబార్ విజయరాఘవాచారియర్ హరికథాగానములో వారి వైదుష్య విశేషం నిండి తొణికిసలాడింది. ఇట్లే మరికొందరి ప్రదర్శనలు జరిగాయి.

బొంబాయి బస్సుపనివారి సమ్మె విరమణ

బొంబాయి, జనవరి 2—

నాలుగు రోజులుగా 20,000 మంది బొంబాయి బస్సు, ట్రాము పనివారు చేస్తున్న సమ్మె అర్థరాత్రికి ముగిసింది. ఇవాళ ఉదయం అంతా పనుల్లోకి వచ్చేశారు. రవాణా సౌకర్యాల అసంతృప్తి విషయమై వీరు సమ్మె జరిపారు.

సమ్మె ముగిసిన అనంతరం ఎవరి పనులలోకి వారు త్వరత్వరగా చేరిపోయి ఉదయమేయేసరికి ప్రశాంతతనూ, పునరుజ్జీవాన్ని కలిగించారు.

ఈ సమ్మె పనివారల కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మాట్లాడుతూ, రాత్రి బస్సు నిర్వాహకులకు, తమకూ మధ్య జరిగిన ఒడంబడిక చాలా సంతృప్తి కలిగించిందని అన్నారు.

త్వరలో బొంబాయి విభజన బిల్లు

శ్రీ నెహ్రూ ప్రకటన

బొంబాయి, జనవరి 2:

ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, బొంబాయి విభజన బిల్లు సిద్ధమవుతూందనీ, పూర్తికాగానే బొంబాయి ప్రభుత్వానికీ, రాష్ట్ర శాసన సభకు యీ మాసాంతంలోగానీ, ఫిబ్రవరి ప్రారంభంలోగానీ పంపవచ్చునని తెలియజేశారు. విభజన సరిగా ఏ తేదీకి జరుగుతుందో తెలిదని చెప్తూ శ్రీ నెహ్రూ, "తేదీ ఎప్పుడైతేనేం, ఈ విభజన మూడు నెలలే కాని యింకా ఎక్కువే కాని, ప్రజలలో ద్వేషానికీ వివాదానికీ తావు లేకుండా, స్నేహపూరిత వాతావరణంలో యీ తగాదా సమస్యను పరిష్కరించు కోవాలి," అన్నారు.

ఉత్తర బొంబాయి లోని శివాజీ పార్కులో జరిగిన యీ బహిరంగసభకు సుమారు 2లక్షలకు పైగా జనం హాజరయ్యారు. ప్రసంగం తుదిలో శ్రీనెహ్రూ రాబోతున్న బొంబాయి విభజనను పునరుద్ఘాటించి నప్పుడు సభలో హర్ష ధ్వానాలు చెల రేగాయి.

బొంబాయి విభజనను అందుకు సంబంధించిన ప్రజల అందరి పూర్తి సహకారంతో పరిష్కరించాలనేది తన వుద్దేశ్యమని ఆయన చెప్పారు.

"బిల్లు ప్రకటన అయింతర్వాత వివరాలన్నీ మీకే తెలుస్తాయి. బొంబాయి శాసన సభలోనూ, పార్లమెంటులోనూ కూడా దీన్ని గురించి చర్చిస్తారు."అని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

బొంబాయి రాష్ట్రం ప్రస్తుతం వున్న విధంగానే ద్విభాషా రాష్ట్రంగా వుండటమే మంచిదని తన వ్యక్తిగతాభిప్రాయమనీ, శ్రీ వై. బి. చవాన్ నాయకత్వాన గత మూడు సంవత్సరాలుగా చాలా అభివృద్ధి సాధించిందనీ, ఆయన చెప్పారు.

దేశంలోని ఒక రాష్ట్రంతో మరొక రాష్ట్రాన్ని పోల్చటం తనకు యిష్టం లేక పోయినా, బొంబాయి రాష్ట్రం అన్నింటి కన్న మిన్న అనే దృష్టి తనకు మొదటి నుంచీ వున్నదని ఆయన చెప్పగానే సభలో చాలాసేపు హర్షధ్వానాలు చెలరేగాయి.

బొంబాయి నగరాన్ని గురించి ప్రస్తావిస్తూ, భారత దేశంలోనూ, ప్రపంచంలోనూ కూడా, బొంబాయి చాలా అందమైన పట్టణాల్లో ఒకటి అనీ, ఈ దేశంలోని వారేకాక, ప్రపంచంలోని వివిధ దేశీయులు యిక్కడ కలసి మెలసి వుంటున్నారనీ, యీ ఐక్యతా భావం ముందు ముందు కూడా కొనసాగు తుందనే, తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

పశ్చిమకృష్ణా అంతర్ పాఠశాలల ఆటలు

కంచికచర్లలో 4న ప్రారంభం

కంచికచర్ల, జనవరి 2 :—

పశ్చిమ కృష్ణాజిల్లా అంతర్ ఉన్నత పాఠశాలల తొమ్మిదవ సాంవత్సరిక ఆటలపోటీలు కృష్ణాజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ఇక్కడ ఈ నెల 4 నుండి ప్రారంభమవుతాయి. ఈ పోటీలలో పశ్చిమ కృష్ణాజిల్లాకు సంబంధించిన 60 ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటారు. 11 న అంతిమ పోటీలు జరుగుతాయి. ఆనాటి సమావేశానికి కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. పశ్చిమ కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి యస్. శివరామమ్మ గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానంచేస్తారు. శ్రీ వెంపటి పురుషోత్తం, పి. శ్రీరామమూర్తి గారలు ఉపన్యసిస్తారు.

ప్రమాణాల ప్రయోజనం

డైరెక్టరు వర్మ ప్రకటన

హైదరాబాదు, జనవరి 2:—

ప్రమాణాలను ఏర్పరచటంతో పరీక్ష జరపటం సులభమవుతుందనీ, దీనివలన ముందు ఇంకా పరిశోధనలు జరిపి ప్రమాణాలను అభివృద్ధి పరచటానికి వీలవుతుందనీ, భారత ప్రమాణాలసంస్థ డైరెక్టరు లాల్ సి. వర్మ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

ఈ సంస్థ సమావేశాలు నేటితో ముగిశాయి. ఏ దశలోను ప్రమాణాలు స్థిరపడి పోయాయనుకోటానికి వీలులేదనీ, ఎప్పటి కప్పుడు ప్రమాణాలను మెరుగుపరచి అమలు పరుచుకోవాలనీ శ్రీ వర్మ చెప్పారు. హైదరాబాదులో జరిపిన సమావేశం వలన సత్ఫలితాలు లభిస్తాయనుకుంటున్నానని శ్రీ వర్మ చెప్పారు. అనేక సమస్యలను చర్చించి సభికుల దృష్టికి తీసుకు వచ్చామన్నారు. ప్రమాణాలను అభివృద్ధి పరచటమేగాక అంతర్జాతీయ ప్రమాణాలను అందుకుని ఎగుమతులను వృద్ధి చేయాలన్నారు.

దేశంలోని ప్రతి కంపెనీ, ప్రతి ఫ్యాక్టరీ ఉత్పత్తిలోను, ఉత్పత్తి చేసిన వస్తువుల అమ్మకంలోను మంచి ప్రమాణాలను ప్రవేశపెట్టి మేలు రకపు వస్తువులను ఉత్పత్తి చేస్తారని ఆశిస్తున్నానని శ్రీ వర్మ పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు. ప్రతి స్థాయిలోను వస్తువులపై సర్టిఫికేట్ గుర్తులనువేయటం ఆచరణీయ మన్నారు. ఇలా చేయటంతో ఎగుమతులు వృద్ధి పొందుతాయన్నారు. భారత ప్రమాణాల సంస్థ లాభాలకోసం పనిచేయటంలేదనీ, ఖర్చులకు సరిపోయే ఫీజును మాత్రం వసూలు చేస్తుందనీ, ప్రమాణాలను ప్రవేశ పెట్టటంతో పరిశ్రమలకు ఎక్కువ లాభం వస్తుంది గనుక ఈ మాత్రం ఫీజు సంతోషంగా చెల్లించుకోగల రన్నారు.

మురుగు నిర్మూలన

పంజాబు ప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ, జనవరి 1:—

పంజాబులో వివిధ ప్రాంతాలయందు మురుగునీరు నిల్వకుండా చెయ్యడంకోసం జనులచేత నిర్బంధంగా కష్టం చేయించడానికి తాము రాష్ట్ర అసెంబ్లి బడ్జెటు సమావేశంలో ఒకబిల్లు ప్రవేశపెట్టదలచినట్లు ముఖ్యమంత్రి సర్దారు ప్రతాప్‌సింగ్ కైరాన్ ఈరోజున వెల్లడించారు.

పారుదల సౌకర్యంలేక మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతున్న కారణంచేత రాష్ట్రంలో కోట్లకొలది రూపాయల విలువగల ఆహార ధాన్యం ఏటా నష్టమైపోతున్నదని శ్రీ కైరాన్ అన్నారు. ఆయన సంకల్పించిన బిల్లు ప్రకారం ఆయా ప్రాంతాలలో యుక్త వయస్సు వచ్చిన ప్రతివ్యక్తీ, నీటిమురుగు పోగొట్టి భూములను తిరిగి సాగుకు తెచ్చే నిమిత్తం రోజుకు ఎనిమిది గంటలు సగం వేతనానికే విధాయకంగా పనిచెయ్యాలి.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం పంజాబు విభాగంలోని ఒక సభలో ఉపన్యసిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ ఇలా పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లలితకళల అకాడమీ

:x:

త్వరలో ఏర్పడనున్నట్లు విద్యామంత్రి వెల్లడి

హైదరాబాద్, జనవరి 2:—

రాష్ట్రస్థాయిలో లలితకళల అకాడమీని ఏర్పాటు చేయడానికి ప్రాథమిక చర్యలు పూర్తి అయినవనీ, త్వరలో యిందుకు సంబంధించిన అధికార ప్రకటన వెలువడగలదనీ ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు వెల్లడిచేశారు.

శ్రీ పట్టాభిరామారావు నేడిక్కడ ఎగ్జిబిషన్ థియేటరువద్ద 10 నుంచి 19 వ శతాబ్దం వరకుగల సోవియట్ రష్యా ప్రజల శిల్పవస్తువుల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆంధ్రప్రదేశ్‌కు సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీలు యిదివరకే నెలకొల్ప బడ్డాయనీ లలితకళల అకాడమీ స్థాపనతో రాష్ట్రంలో లలిత కళాభివృద్ధి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు కాగలదనీ అన్నారు. ఒక దేశంయొక్క అభివృద్ధి విషయంలో లలిత కళలూ, సంస్కృతి ప్రముఖ పాత్ర వహిస్తాయని వీటిని ప్రోత్సహించక పోతే ఏ దేశమూ అభ్యున్నతిని పొందజాలదనీ కూడా చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వాన వీటికి తగిన ప్రోత్సాహ మీయబడుతున్నందుకు తను ఆనందిస్తున్నా నన్నారు. ఆధునిక దేశాభివృద్ధి విషయంలో శిల్పశాస్త్రం ప్రముఖస్థాన మాక్రమిస్తుందన్నారు.

హైదరాబాదు ఆర్టు సొసైటీ అధ్యక్షుడు శ్రీ యల్. యన్. గుప్తా మంత్రికి స్వాగత మిచ్చారు. శ్రీ యం. నరసింగరావు వందనసమర్పణ చేశారు.

ఉక్కు కర్మాగారాల విస్తరణ పథకాలు

సమన్వయపరచేందుకు కమిటీ

న్యూఢిల్లీ, జనవరి 2:—

ప్రభుత్వరంగంలోని మూడు ఉక్కు కర్మాగారాల విస్తరణ పథకాలను రూపొందించడంలో నిమగ్నమైన వివిధ సంస్థల కృషిని సమన్వయపరచే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ కమిటీలో రూర్కేలా, భిలాయ్, దుర్గాపూర్ కర్మాగారాల జనరల్ మేనేజర్లు, ఉక్కు, గనులు, బొగ్గు మంత్రిత్వశాఖల ఒక్కొక్కదానికి చెందిన ఒక్కొక్క ప్రతినిధి, హిందూస్తాన్ స్టీల్ లిమిటెడ్ నిర్మాణ విభాగపు జనరల్ మేనేజరు, భారత ప్రభుత్వ ఇనుము, ఉక్కు కంట్రోలర్‌గార్లు సభ్యులుగా వుంటారు. ఇనుము, ఉక్కు శాఖ ప్రతినిధి కమిటీకన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

ఢిల్లీలో 1,500 మంది రైతులు

వ్యవసాయ ప్రదర్శనాన్ని దర్శించే నిమిత్తం రాక

ఢిల్లీ, జనవరి 2 :—

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనాన్ని దర్శించటానికి పంజాబు, బొంబాయిల నుంచి వచ్చిన 1,500 మంది వ్యవసాయదారుల బృందం, కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. డేను ఆయన నివాసంవద్ద నిన్న కలుసుకున్నారు. వ్యవసాయదారులతో సంభాషిస్తూ, ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనలోని వివిధ శిబిరాలను సందర్శించటంవల్ల వారి కెంతో ప్రయోజనంవుంటుందనితాను నమ్ముతున్నాననీ, వారు వారి స్వస్థానాలకు తిరిగి వెళ్ళిన తర్వాత వ్యవసాయ రంగంలో వివిధదేశాలు సాధించిన అభివృద్ధిని నలుగురికీ తెలియపరచాలనీ అన్నారు.

అలా తాము నేర్చుకొని, యితరులకు తెలియచెప్పినప్పుడే వారు యింతదూరం వచ్చి ప్రదర్శనాన్ని సందర్శించిన ఫలితం వుంటుందని కూడా ఆయన అన్నారు.

సమాజాభివృద్ధి కేంద్ర ప్రాంతాలనుంచి వచ్చిన వ్యవసాయదారుల సందర్శన కార్యక్రమం కేంద్ర సమాజాభివృద్ధిశాఖ ఆధ్వర్యంక్రింద నిర్వహించబడుతోంది.

ఈ సందర్భంలో అక్కడేవున్న ప్రఖ్యాత అమెరికా రచయిత శ్రీ ఎడ్గార్ స్నో, భారతదేశంలో సోషలిజం, యిక్కడి సంస్కృతికీ, సాంప్రదాయానికి సమన్వయించే విధంగా అభివృద్ధి చెందాలనీ, అన్నిదేశాలలోనూ ఒకే విధమైన సోషలిజం మనజాలదనీ అన్నారు. భారత వ్యవసాయదారులు కున్నముఖ్యమైన యిబ్బందులల్లా, అధిక జనాభా, అల్ప వుత్పత్తీ, సాగుచేయుతగిన భూమి కొరతనీ తమ దేశంలో అధికోత్పత్తి సమస్యగా వుందనీ అన్నారు. అమెరికా అన్నివిధాలా భారతదేశానికి సహాయం చేయగలదని కూడా ఆయన చెప్పారు.





THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 5
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: మంగళవారం
5-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801556

భారతదేశంలో సైకిల్ యుగం

బొంబాయి, జనవరి 4:—

భారతదేశం అణుయుగంలోకి ప్రవేశించిందని ఎవ్వరూ అనలేరుగానీ, బై సికిల్ యుగంలోకి మాత్రం ప్రవేశించిన దనేది స్పష్టం అని శ్రీ నెహ్రూ అన్నారు. బొంబాయి విశ్వ విద్యాలయపు రసాయనికశాస్త్ర పరిశోధనశాఖ వజ్రోత్సవాన్ని ప్రారంభిస్తూ గ్రామాలకు కూడా నవీన విజ్ఞాన సమాచారాన్ని అందజేయడం అవసరమన్నారు శ్రీ నెహ్రూ.

పరిశ్రమలలో ప్రశాంతతకు బహునాయకత్వం అడ్డంకు

ప్రభుత్వం స్వయంగా కల్పించుకుని పరిష్కార కృషి చేయాలి

నిబంధనల, చట్టాల, తీర్పుల అమలుకు ప్రత్యేకోద్యోగులు

ఆమోదించని సంఘాలను లెక్కచేయరాదని రాష్ట్రాల కార్మికమంత్రుల నిర్ణయం

ఢిల్లీ, జనవరి 4:—

పరిశ్రమల నిబంధనావళిని సరిగా అమలుచేయడానికి కార్మికుల లోనూ, యజమానులలోనూ గల బహునాయకత్వం అడ్డంకుగా ఉన్నదని రాష్ట్రాల కార్మికమంత్రుల సమావేశంలో ప్రముఖాభిప్రాయంగా కానవస్తున్నది.

ఇన్ని సంఘాలు ఉండడంవలన నిబంధనావళిని ఆమోదింపజేయడం అసాధ్య మవుతున్నదని వీరు అభిప్రాయ పడుతున్నారు. సమావేశానికి కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

నిబంధనావళిని ఆమోదించవలసినదిగా ప్రతి సంఘాన్ని విడివిడిగా కోరాలని వీరు నిర్ణయించారు.

ఒక కేంద్ర సంఘానికి అనుబంధంగా ఉన్న సంఘాలచేత నిబంధనావళిని ఆమోదింపచేయడం సులువవుతున్నది. పరిశ్రమల ప్రశాంత నిర్వహణకు, చిన్న చిన్న సంఘాలవల్ల, ఈ నిబంధనావళిని ఆమోదింపజేయడంలో అడ్డంకులు కలుగుతున్నాయి. ఇటువంటి సంఘాలు ఇంకా తమ పెట్టుబడులు కొనసాగిస్తే, అటువంటి సంఘాలకు ప్రభుత్వ సహకారం ఉండరాదని కూడా వీరు నిర్ణయించారు.

నిబంధనావళిని, చట్టాలను తీర్పులను అమలు చేయడంవిషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించడానికి ఒక ఉద్యోగిని నియమించాలని శ్రీ నందా చేసిన సూచనను మంత్రులు ఆమోదించారు.

నిబంధనావళి ఆమోదానికి సంబంధించిన సమావేశాలకు మంత్రులే అధ్యక్షత వహించాలనే సూచనను కూడా ఆమోదించారు. ఇందుకు అవసరమయిన సంఘాలను నియమించని రాష్ట్రాలలో ఎత్వరలో నియమించాలని నిర్ణయించారు.

ప్రభుత్వ దృష్టికి అధికారికంగా వచ్చినా రాకున్నా, అలజడులను ఆందోళనలను అన్నింటిని కార్మికశాఖ గమనించి, నిబంధనల అమలు ఎలా సాగుతున్నదో చూడడం అవసరమని కూడా సమావేశంలో నిశ్చయించారు. ప్రభుత్వం తనకు తానే జోక్యం పుచ్చుకుని తగు పరిష్కార మార్గాలను చూడాలి. ఇందుకోసం ఇరుపక్షాలలో ఎవ్వరుగానీ ప్రభుత్వాన్ని కోరనక్కరలేదు.

ప్రావిడెంటుఫండు రేటు పెంపకం

పరిశ్రమల యజమానులకు శ్రీ నందా సూచన

ఢిల్లీ, జనవరి 3:—

ప్రావిడెంటుఫండు రేటును 6¼% నుంచి 8 1/3% పెంచగల స్తోమత ఏ పరిశ్రమకు వున్నదీ అనే విషయాన్ని కనుగొనవలసిందిగా భారత ప్రభుత్వం పరిశ్రమల యజమానుల సంఘాన్ని కోరింది. వారు యీవిషయం తేల్చుకోలేకపోయినట్లయితే ప్రభుత్వమే ఒక సంఘాన్ని స్థాపించాలని ప్రతిపాదించింది.

రాష్ట్ర కార్మిక మంత్రుల సభలో మాట్లాడుతూ, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జి. ఎల్. నందా పై విశ్వయాన్ని తెలియ జేశారు. ప్రావిడెంటుఫండు రేటు విషయం అందరూ ఒప్పుకున్న విధానమే అయినా యింతవరకూ ఏవరూ దీనిని ఆచరణలో పెట్టలేదు. ఇందుకు ముఖ్యకారణాలను వివరిస్తూ, భారత దేశంలో అన్నిటికంటె భారీ పరిశ్రమ అయిన వస్త్ర పరిశ్రమ మొన్నమొన్నటివరకూ కష్ట పరిస్థితులలోనేవుందన్నారు.

రేటు పెంపకం అనేది అన్నింటికీ వర్తించరాదని, ఆదనపు భారాన్ని వహించగల కొన్ని పరిశ్రమలకు మాత్రమే వర్తింప చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కూడా ఆయన చెప్పారు. అయితే స్తోమతను నిర్ణయింపటంలో ఆయా పరిశ్రమలకూ, ఉత్పత్తులకూ తలకు మించిన భారంగా పరిణమించకుండా జాగ్రత్త తీసు కోవాలన్నారు శ్రీ నందా.

ముఖ్యమంత్రి పదవి

తెలంగాణా వ్యక్తికే ఇవ్వాలని కె. వి. రంగారెడ్డి పునరుద్ఘాటన

హైదరాబాద్, జనవరి 4.—

తెలంగాణా వ్యక్తినే ముఖ్యమంత్రిని చేయాలని రెవిన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నేడు తిరిగి నొక్కి చెప్పారు. అయితే ఈ విషయాన్ని అధికసంఖ్యాకులుగా వున్న ఆంధ్ర ప్రాంతం సభ్యులే నిర్ణయించాలని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డికి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుకి నిన్న సాయంకాలం జరిగిన సంభాషణలు విఫలమైనందువ శ్రీ సత్యనారాయణరాజుకి, తనకు మధ్య పోటీ జరుగనున్న వదంతులగురించి తనకేమీ తెలియదని శ్రీ రంగారెడ్డి చెప్పారు. తనకు సంబంధించినంతవరకు ముఖ్యమంత్రి పదవి తాను ఆశించటంలేదనీ, అందుకోసం ఎలాంటి ప్రచారంచేయలేదని శ్రీ రంగారెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రిపదవివిషయంలో తాను శ్రీ సంజీవరెడ్డితో ఏమీ చర్చించలేదని ముఖ్యమంత్రిపదవికి తెలంగాణా అభ్యర్థిని పుంపటానికే శ్రీ సంజీవరెడ్డి సుముఖంగా వున్నారన్న విషయం తన కేమీ తెలియదని కూడ ఆయన చెప్పారు.

పార్టీనాయకునిఎన్నిక ఏకగ్రీవంగా జరగటం తనకు ఇష్టమనీ. పోటీమూలంగా రాష్ట్రానికి చిక్కులు ఏర్పడ్తాయనీ అందుచేత సాధ్యమైనంతవరకు పోటీలేకుండా చేయాలని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రిగా కేంద్రమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని ఎన్నుకొనే అవకాశం ఏర్పడ్డ ఎడల ఏమి సురించి ప్రశ్నించగా శ్రీ గోపాలరెడ్డి ముఖ్యమంత్రిపదవికి అంగీకరిస్తారా? అని ఆయన తన ఆశ్చర్యం ప్రకటించారు. ఢిల్లీలో శ్రీ గోపాలరెడ్డి చాల సంతోషంగా వుంటున్నారనీ,అందుచేత పార్టీ నాయకత్వానికి ఆయన ఏ పరిస్థితిలోను అంగీకరించకపోవచ్చునని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

నిరాయుధీకరణకు రష్యా సిద్ధంగా ఉంది

రష్యా ప్రధాని ప్రకటన

మాస్కో, జనవరి 3:—

నిరాయుధీకరణ సమస్య ప్రస్తుత కాలంలో చాలా ముఖ్యమైనది. సమస్య అన్నిటిలోనూ పెద్ద సమస్య అది అని శ్రీ నికితా కృశ్చేవ్ పై విషయాలు చెప్పారు.

పది దేశాల నిరాయుధీకరణ సంఘానికి సంబంధించిన, రాబోయే జినివా సమావేశం గురించి ప్రసంగిస్తూ శ్రీ కృశ్చేవ్ — ప్రపంచం పరిస్థితులలో ఒక్కసారి ఏర్పడనిదే ఈ సంఘం తన పనిని ప్రారంభించే అవకాశం ఉండదని అన్నారు.

పూర్తి నిరాయుధీకరణ ఆవశ్యకతను అన్ని దేశాల ప్రభుత్వాలూ గుర్తించి, ఆచరణకు అన్నివిధాలా సహకరిస్తాయన్న ఆశ వున్నది.

ఇలా జరిగినట్లయితే "అనాదిగా మానవుడు ఆకాంక్షిస్తున్న ప్రశాంతతనూ, యుద్ధాలూ, ఆయుధాలు అక్కరలేని ప్రశాంత జీవితాన్ని కల్పించినందుకు 1960 సంవత్సరం చరిత్రలో స్థానం పొందగలదని" అన్నారు శ్రీ కృశ్చేవ్.

అణ్వస్త్ర పరీక్షల యెడ రష్యా స్థితిని గురించి ప్రసంగిస్తూ "అన్ని రకాల అణ్వస్త్రాల పరీక్షలను విసర్జించడానికి రష్యా సిద్ధంగాఉన్నది" అన్నారు.

"పూర్తిగా అణ్వస్త్రాలను విసర్జించే తీర్మానం ఆమోదానికి దేశం సిద్ధంగా ఉన్నది. అందుకు కావల్సిన అన్ని నిబంధనల గురించి ఆలోచనలు జరిగాయి. ఇక పశ్చిమ వర్గాలవారిమీదే బాధ్యత ఉంది" —అన్నారు.

"సోవియట్ ప్రభుత్వం నిరాయుధీకరణకు అంగీకరించింది. పశ్చిమ రాజ్యాలు కూడా ఆ విధంగానే చేసినట్లయితే అస్త్రాలను ఇక ముట్టుకోము" అన్నారు.

"దేశాలమధ్య అన్యోన్య సహకార ఒప్పందాలకు మేం సిద్ధంగా ఉన్నాం."

"మాకు పెదిధమైన ప్రణ్ణిస్తు, ప్రత్యక్ష యుద్ధాలు అక్కరలేదు. ప్రపంచంలోని ఏ దేశపు పర్యాటకుడయినా సోవియట్ భూమికి వచ్చి పర్యాటకం నెరపుకొని, సంబంధాలు పెట్టుకోవచ్చు" అన్నారు శ్రీ కృశ్చేవ్.

సోవియట్ అంతరిక్ష విజయాల గురించి చెప్తూ "ఈ విషయంలో దేశం యింకా పురోగామిలో నున్నది" అన్నారు.

లాహోరు, జనవరి 4:—

పాకిస్తానుతో సరిహద్దు సంభాషణలు జరుప నున్న ప్రతినిధి వర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ నేడిక్కడకు చేరారు.

ఇండియాకు మాంట్ గోమరీ ప్రయాణం

నెహ్రూతో ఏమిచర్చించేదీ తనకే తెలియదని ప్రకటన

లండన్, జనవరి 4—

ఫీల్డు మార్షల్ వైకౌంట్మాంట్ గోమరీ పూర్తిగా స్వంతపనిమీద ఇవ్వాళ లండన్‌నుండి భారతదేశానికి బయలుదేరారు.

ఆయన మ్యా ఢిల్లీలో భారత ప్రధాన మంత్రి నెహ్రూతో బసచేస్తారు.

ఫీల్డు మార్షల్ లార్డ్ మాంట్ గోమరీ లండన్ విమానాశ్రయం విడిచిపెట్టబోయేముందు "శ్రీ నెహ్రూ నాకు మంచి స్నేహితుడు" అని చెప్పారు.

శ్రీ నెహ్రూతో చైనా భారత సరిహద్దు వివాదంగాని లేక ఏితర సమస్యలనుగూర్చిగాని చర్చిస్తారా అని అడుగగా, ఆయన "మీకు ఎప్పుడూ తెలియదు. ఒకరు ఏమి చర్చించున్నారోగూడా వారి కెప్పుడూ తెలియదు" అని సమాధానం చెప్పారు.

"నేను ఈమధ్య దక్షిణాఫ్రికా వెళ్ళినప్పుడు అలాంటి గందరగోళం కల్పించారు. కాని ప్రతి ఒక్కరూ అలాంటి గందరగోళాలకు అలవాటు పడిపోయారు" అని ఆయన అన్నారు.

ఫీల్డు మార్షల్ వచ్చే శనివారంనాడు లండన్ తిరిగి వస్తారు.

ఇండో-పాక్ చర్చలపై త్వరలో ఆర్థిక మంత్రుల సమీక్ష

ఉభయ ఉద్యోగ ప్రతినిధివర్గాల సంయుక్త ప్రకటనలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 4:—

ఇండో - పాక్ ఆర్థిక సంభాషణలు నేటితో సమాప్త మయ్యాయి. సమావేశానంతరం ఇరుదేశాల ప్రతినిధులు సంయుక్త ప్రకటన చేస్తూ, రెండుదేశాల ఆర్థికమంత్రుల సమావేశంలో ఇంతవరకు జరిగిన చర్చలపై సమావేశం జరుగుతుందని వెల్లడిచేశారు.

రెండు దేశాలకు చెందిన ఆర్థిక నిపుణులు ఉద్యోగులు తమసంభాషణలు మైత్రీపూర్వ వాతావరణంలో కొనసాగాయని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

విభజనకు లోనయిన రెండు దేశాలలోని రాష్ట్రాలు, ఇరుదేశాలకు చెందిన ఆదాయ వ్యయ పట్టికలలో చేర్పదగిన వివరాలపై ఈ చర్చలలో అంగీకారంకుదిరిందని ఈ ప్రకటనలో వెల్లడిచేశారు. మిగిలిన చర్చనీయాంశాలపై తగిన సమాచారం లభించనందున అంగీకారం కుదరలేదని, వీనిపరిష్కారం రెండు దేశాల ఆర్థిక మంత్రులకు వదలివేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి ఆర్థిక శాఖ కార్యదర్శి మజీద్ నాయకత్వం వహించారు. భారతప్రతినిధి వర్గానికి కేంద్ర ఆర్థికశాఖలో ప్రత్యేక కార్యదర్శి శ్రీ రంగాచారినాయకత్వం వహించారు.

ఇండో పాక్ ప్రతినిధివర్గాలు జారీచేసిన ప్రకటన పూర్తిపాఠ మిది:

"దేశ విభజన ఫలితంగా రెండుదేశాలమధ్య అపరిష్కృతంగా ఉండిపోయిన అనేకముఖ్య సమస్యలపై రెండుదేశాలకు చెందిన ప్రతినిధులు గతవారంలో చర్చలు జరిపారు. నాలుగు రోజులపాటు జరిగిన సంభాషణలు నిన్నటితో సమాప్త మయ్యాయి. సంభాషణలు పూర్తిగా మైత్రీపూర్వవాతావరణంలో జరిగాయి. విభజనకు గురిఅయిన రాష్ట్రాలు, రెండు దేశాల ప్రభుత్వాల ఆదాయవ్యయ పట్టికలలో చేర్పదగిన వివరాలపై జరిగిన చర్చలు ముగిశాయి. వీనితో చాలావాటిపై అంగీకారం కుదిరింది. మిగిలినవానికి సంబంధించిన వివరాలు అందనందున, రెండుదేశాల ఆర్థిక మంత్రులు పరిశీలించిన అనంతరం, వీనిని పరిష్కరించడం జరుగుతుంది.

వీనితోపాటు ఇంతవరకు రెండుదేశాల మధ్య అపరిష్కృతంగా నిలిచిపోయిన ఆర్థిక సమస్యలపై చర్చలు జరిపారు. వీటి పరిష్కార మార్గాల గురించికూడ ఆలోచించారు. ఈ సమావేశఫలితాలను తమ తమప్రభుత్వాలకు ఇరుదేశాల ప్రతినిధులు నివేదిస్తారు.

ఢిల్లీలో జరిగిన చర్చలపై రెండుదేశాల ఆర్థిక మంత్రులు సమీక్షించడం జరుగుతుంది. అప్పుడే అన్నివివరాలు బయటపెట్టడం జరుగుతుంది. రెండుదేశాల ఆర్థిక మంత్రుల సమావేశం జరిపే తేదీ, స్థలం గురించి త్వరలో నిర్ణయం జరుగుతుంది."

న్యూఢిల్లీ, జనవరి 4:—

ప్రధాన మంత్రి నెహ్రూ ఇవ్వాళ మధ్యాహ్నము బొంబాయి నుంచి ఢిల్లీకి తిరిగివచ్చారు.

వాసిష్ఠనదిపై వంతెనకు ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

హైదరాబాదు, జనవరి 4:—

కలకత్తా - మద్రాసు జాతీయ రహదారిపై సిద్ధాంతం సమీపంలో వాసిష్ఠనదిపై రు. 94 లక్షల వ్యయంతో నిర్మింపనున్న వంతెనకు ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు శంకుస్థాపన చేశారు.

ఈవంతెనపొడవు 3,132 అడుగులుంటుంది. నీటి అడుగున 150అడుగుల లోతున పునాదులు వేసేందుకు తొమనుంచి ఇసుక తగిలేవరకుగుంట ఆకారపురెండుసూతులు త్రవ్వబడి దానిపైన ఈ బ్రిడ్జి నిర్మింపబడుతుంది. ఈ బ్రిడ్జికి దిగువను ప్రవహించే అధికతమమైన నీరు సెకండు లక్షల క్యూసెక్కులవరకు వుంటుందని అంచనావేయబడింది. అందుచేత 3,000 అడుగులమేరకు నదిని విస్తరింపజేసేందుకు ప్రతిపాదన జరిగింది. ఈ రెండు సూతుల ఆధారంపైనా వంతెన అంతా కాంక్రీటుతో నిర్మింపబడుతుంది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 285 టన్నుల ఉక్కు కావలసి వుంది. అవసరమైన ఉక్కు, సిమెంటు సకాలంలో అందేయెడల వంతెన నిర్మాణం మూడు సంవత్సరాలలోపూర్తి అవుతుంది.

కలకత్తా—మద్రాసు జాతీయ రహదారిని ఏలూరు—రాజమండ్రిల మధ్య కొనసాగుండా మరలించేందుకు భారత ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ననుసరించి ఈ వంతెన ఆవశ్యకమైంది గోదావరి ఉభయబాహువులైన గౌతమి, వాసిష్ఠలపైగల రెండు వంతెనలలో ఇది ఒకటి. ఒకకోటి డెబ్బదిరెండులక్షల రూపాయల వ్యయంతో నిర్మింపబడే గౌతమిపై వంతెన తొంబదినాలుగులక్షల రూపాయల వ్యయంతో వాసిష్ఠపై నిర్మింపబడే వంతెనకాక ఈ మధ్య ఈ జిల్లాలో జరిగిన 70 మైళ్ళ రోడ్డుపైన ఇంకా ఒకకోటి నాలుగులక్షల రూపాయల వ్యయంతో అనేక చిన్న చిన్న రోడ్డులను కలిపే వివిధ చిన్న వంతెనల నిర్మాణం కూడా జరుగుతున్నది.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు అధ్యక్షత వహించారు.

జాతీయ రహదారుల చీఫ్ ఇంజనీరు శ్రీ ఎస్. దురానీ ముఖ్యమంత్రిని వంతెనను శంకుస్థాపన చేయవలసినదిగా కోరుతూ ఈ వంతెనకు పునాదులువేయటం మిక్కిలి కష్టమైన సమస్య అన్నారు.

కాకరపర్రు, ఖండవల్లి, ప్రస్తుతం స్థలం, ఇక్కడకు ఎనిమిది మైళ్లలో ఇంకొక్కస్థలం మధ్య నాలుగు స్థలాలు పరిశీలింపబడ్డవనీ, చివరకు ఈ స్థలాన్ని వంతెన నిర్మాణానికి తగినదిగా రాష్ట్ర ప్రభుత్వ నలుగురు చీఫ్ఇంజనీర్ల కమిటీ నిర్ణయించిందని శ్రీ దురానీ అన్నారు.

ఖమ్మంమెట్టులో భారత రిపబ్లికడే టోర్నమెంట్లు జనవరి 26 నుండి జరుపుటకు శ్రీ జలగం వెంగళరావుగారి అధ్యక్షతను జరిగిన స్థానిక టోర్నమెంట్సు కమిటీలో నిర్ణయించబడింది.

సహకార వ్యవసాయ సంఘాలు ఐచ్ఛికంగా ఏర్పడాలి

రాష్ట్రప్రభుత్వం నియమించిన శ్రీ అనంత రామన్ కమిటీ సిఫారసు

హైదరాబాదు, జనవరి 4:—

రాష్ట్రంలో సహకార వ్యవసాయసంస్థలు ఐచ్ఛికంగా ఏర్పడాలని ప్రారంభంలో వ్యవసాయ కార్మికుల సంఘాల క్రింద ఉన్న 65 వేల ఎకరాల భూమిలో సహకార, ఉమ్మడి వ్యవసాయ విధానాలను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రభుత్వం నియమించిన స్పెషల్ కమిటీ నేడు సిఫార్సు చేసింది.

రాష్ట్రంలో ఎలాంటి సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటుచేయాలో సిఫార్సు చేయుడానికి రివెన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. యల్. అనంతరామన్ అధ్యక్షతను ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. సహకార సంఘాలకు ప్రభుత్వం ఏపద్ధతిలో సహాయం చేయాలో, ఏయే పద్ధతుల ననుసరించడం ద్వారా సహకార వ్యవసాయ సంఘాలను అభివృద్ధి పరచాలో, సూచించవలసిందని ఆంధ్ర ప్రభుత్వం ఈ సంఘాన్ని ఆదేశించింది.

ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఈ స్పెషల్ కమిటీ మూడు రకాల సహకార వ్యవసాయ సంఘాలను సూచించింది. ఈ మూడు పద్ధతులద్వారా సహకారవ్యవసాయం సాగించవచ్చునని కమిటీ స్పష్టం చేసింది.

(1) సర్వీస్ సహకార సంఘాల పద్ధతులలో పాక్షిక సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయడం. (2) 'ఏ' తరగతి సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు. (3) 'బి' తరగతి సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు.

సకలార్థసాధక సహకార సంఘం ఉన్న గ్రామాలలో చిన్నచిన్న వ్యవసాయసంఘాలు ఏర్పాటు చేయడం అవసరమని ఈ సంఘం సూచించింది. ప్రభుత్వ భూములలోను, దేవాలయ భూములలోను 'బి' తరగతి సహకార, ఉమ్మడి వ్యవసాయ సంఘాలను ఏర్పాటుచేయడం సాధ్యంకాగలదని వీరు తమనివేదికలో స్పష్టం చేశారు.

సహకార సంఘాలలో సభ్యులను చేర్చించే టప్పుడు ఎలాంటి నిర్బంధం ఉండరాదు. ఈ సహకార సంఘాలలో భూమి ఉన్న రైతులూ, కవులుదార్లు కూడా సభ్యులుగా చేరవచ్చు. కాని 'ఏ' తరగతి సహకార వ్యవసాయ సంఘాలలో సభ్యత్వం భూమి ఉన్న రైతులకు మాత్రం పరిమితం చేయాలి. తమభూముల నన్నిటిని కలిపి సహకారవ్యవసాయంచేయడానికి అంగీకరించినప్పుడే వారిని సభ్యులుగా చేర్చుకొంటారు.

'బి' తరగతి సహకార వ్యవసాయ సంఘాలలో భూమిలేని వ్యవసాయకూలీలకుగూడ సభ్యత్వ ముంటుంది. ఈ సంఘాలలో అన్ని రకాల వ్యవసాయదారులు సభ్యులుగా చేరవచ్చు. ఒక ఎకరం మాగాణికి తక్కువగా ఉన్న రైతులు అయిదు ఎకరాలు లోపున ఉన్న రైతులు ఈ సంఘాలలో చేరవచ్చు.

అయితే తమభూములనే సహకార వ్యవసాయానికి అంగీకరించిన తరువాత కనీసం అయిదేండ్లపాటు సహకారసంఘంలో సభ్యులుగా ఉండితీరాలి.

సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘం ఏర్పరచడానికి కనీసం 100 ఎకరాల మాగాణి, 500 ఎకరాల మెట్టభూమి ఉంటే చాలు.

'ఏ' తరగతి సహకార వ్యవసాయ సంఘాలలో సభ్యత్వమున్నవారికి వారి వారి భూముల నిష్పత్తుల ననుసరించి ఉత్పత్తులో వాటాలు పంచాలి. దీనితోపాటు మొత్తం ఉత్పత్తిలో కొంత నిర్ణీతశాతం వీరికి చెల్లించాలి.

సహకార వ్యవసాయసంఘాలలో సభ్యులకు ఉత్పత్తిలో ప్రోత్సాహకరమేందుకు, కొన్ని విధానాలు అనుసరించడం అవసరం. ఉదాహరణకు ఉత్పత్తిలో కొంత భాగాన్ని ప్రత్యేకించి, బాగా పనిచేసినవారికి బోనస్ రూపేణా ఇవ్వాలి. ఈ బోనస్ సహకారవ్యవసాయ సంఘాల సభ్యులు సంపాదించే కూలిరేటు ననుసరించి ఉంటుంది.

పాక్షిక సహకార వ్యవసాయ సంఘాలలో సభ్యులు తమకు కావలసిన అప్పులు, విత్తనాలు, పరికరాలు తమ సంఘంనుండి స్వీకరించవచ్చు.

'ఏ' తరగతి 'బి' తరగతి సహకార వ్యవసాయ సంఘాలకు ఎలాంటి సహాయం అందించాలో ఈ కమిటీవారు కొన్ని సూచనలు చేశారు. 'ఏ' తరగతి సంఘాలకు మొదటి ఐదుసంవత్సరాలలో వాని పరిపాలనా నిర్వహణకయ్యే ఖర్చు భరించడానికి ప్రభుత్వం కొంత సబ్సిడీలు ఇవ్వాలి. అట్లే వ్యవసాయంతోపాటు ఇతర ఉపవృత్తులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఋణాలను ఇవ్వాలి. ఈ అప్పులను ప్రభుత్వం నేరుగాగాని, లేక సహకార బ్యాంకుల ద్వారాగాని రైతులకు అందించవచ్చు.

'బి' తరగతి సంఘాలలో భూములను ప్రభుత్వ వ్యయంతోనే సాగులోకి తీసికొనిరావాలి, ఆ ఖర్చుని వాయిదాలమీద తీసికోవాలని ఈ సంఘం సూచించింది.

మాములూ పరిస్థితులుగల ప్రత్యేక ప్రాంతాలలో ప్రారంభప్రయోగాలు మొదలుపెట్టవచ్చునని, ప్రభుత్వ భూములమీద, వ్యవసాయ కార్మికుల సహకార సంఘాల క్రింద వున్న భూములమీద ఈ ప్రయోగాలు బాగా జరపగల వీలున్నదని ఈ సంఘం అభిప్రాయపడింది.

వ్యవసాయం, సహకారం, రెవిన్యూ శాఖల మంత్రులు,వ్యవసాయశాఖ డైరెక్టర్, నీటిపారుదల చీఫ్ ఇంజనీర్, డెవలప్‌మెంట్ కమీషనర్, ఒక రెవిన్యూ బోర్డు సభ్యుడు, సహకార సంఘాల రిజిస్ట్రారూ, మరికొందరు అనధికార సభ్యులతో రాష్ట్రస్థాయిలో సహకార వ్యవసాయంపై ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలని కూడ ఈ సంఘం సూచించింది.

రాష్ట్ర సంఘం అదుపులో పనిచేయటానికి జాయింట్ రిజిస్ట్రార్ హోదాగల ఒక ఆఫీసర్‌ని నియమించవచ్చునని ఈ సంఘం సూచించింది.

ప్రయోగాత్మక పథకం ఎలా పనిచేసిందీ చూసిన తరువాత రాష్ట్రంలో సహకారవ్యవసాయానికి సంబంధించిన ఒక చట్టాన్ని ప్రభుత్వం తయారుచేయవచ్చునని కూడ వీరుసూచించారు.

ఈ సంఘంలో శ్రీయుతులు సహకార సంఘాల రిజిస్ట్రార్ జి. విశ్వనాధంచెట్టి, కమ్యూనిస్టు ప్రతిపక్షనాయకుడుమఖ్దూం మొహియుద్దీన్, జె. రఘోత్తమరెడ్డి, వేములకూర్మయ్య, పి. వి. నరసింగరావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ డి. విశ్వనాధరెడ్డి, రెవిన్యూ కార్యదర్శి రావ్‌లాల్, ఆర్థికశాఖ ఉపకార్యదర్శి కె. సుబ్రహ్మణ్యం, డెవలప్‌మెంట్ కమీషనర్ సి. నరసింహం, ఎం. వెంకటరాజు, నాదమునిరెడ్డి సభ్యులుగా వున్నారు.

ధాన్యం ధరల సవరింపు ఉత్తర్వు

హైదరాబాద్, జనవరి 4:—

ఆంధ్రప్రదేశ్ లో బియ్యం, ధాన్యం ధరలను నిర్ణయిస్తూ జారీ చేసిన 1959 ధరల కంట్రోలు ఉత్తర్వును ఇప్పుడు భారత ప్రభుత్వం సవరించింది.

ఈ సవరణ ఉత్తర్వు ననుసరించి బియ్యం ధరలో కొంత తగ్గుదల, ధాన్యం ధరలో కొంత పెరుగుదల జరిగింది.

ఈ సవరణ ననుసరించి బస్తాతో సహా ఒక మణుగు బియ్యం ధర వివిధ ప్రాంతాలలో ఈ దిగువరీతిని నిర్ణయించింది:

కృష్ణా, ఉభయ గోదావరులు, గుంటూరు, వరంగల్లు, నిజామాబాదు, చిత్తూరు, శ్రీకాకుళంజిల్లాలు: సన్నకుసుమ రు. 17.64, ఢిల్లీ భోగాలు రు. 18.14, సన్నాలు రు. 18.14, సన్న కృష్ణకాటుకలు రు. 19.80, కిచిలీ రు. 20.39, బంగారుతీగలు రు. 22.14, ఇతర ములు రు. 17.61, ముతకసల్లార్లు ఇతరములు రు. 15.64, గరికలు రు. 16.14, బసంగి రు. 16.14, కుసుమ రు. 16.89, రాసిలు రు. 16.89, అక్కుళ్లు రు. 17.14.

న్యూఢిల్లీ, జనవరి 4:—

సింగపూరులో బ్రిటిష్ హైకమీషనర్‌గా నియమితులైన ఎర్ల్ ఆఫ్ సెల్కిర్కు నేడు ఢిల్లీకి వచ్చారు. నేటిఉదయం లాంఛనప్రాయంగా రక్షణమంత్రి కృష్ణమీనన్‌ను కలుసుకొన్నారు. రెండు రోజులపాటు ఈయన ఢిల్లీలో ఉంటారు.

శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయుల ఆందోళన

రెండు నెలలుగా జీతాలు బట్వాడా కాలేదని శాసనసభ్యుడు శ్రీ సత్యనారాయణ ప్రకటన

శ్రీకాకుళం, జనవరి 4:—

శ్రీకాకుళం జిల్లాలో గత రెండు నెలలనుంచీ ఉపాధ్యాయులకు ప్రభుత్వం జీతాలు బట్వాడాచేయని కారణంచేత వారు నానా ఇబ్బందులకు గురిఅవుతున్నారని శాసనసభ్యుడు శ్రీ చౌదరి సత్యనారాయణగారు ఒక ప్రకటనలో తెలియజేస్తూ, వారి జీతాలు బట్వాడా చేయించేందుకు వెంటనే ఉత్తర్వులు తంతిపూర్వకంగా ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఆయన ఇంకా ఇలాతెలియ జేస్తున్నారు: ఉపాధ్యాయులు ప్రతినిధివర్గాలు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనంలేకపోయింది. జిల్లాపరిషత్తు, జిల్లా కలెక్టరు, జిల్లాట్రెజరీ ఆఫీసరు, అక్కౌంటెంటు జనరల్, ప్రభుత్వాలమధ్య సమన్వయత కన్పించటంలేదు. జిల్లాలో ఉపాధ్యాయులు మిక్కిలి ఆందోళన చెందుతున్నారు. సంక్రాంతి పండుగ త్వరలో రానున్నది. ప్రభుత్వం వారి జీతాలను వెంటనే బట్వాడా చేయించాలని కోరుతున్నాను.

భారత-పాక్ పశ్చిమ సరిహద్దులు

లాహోరులో సంభాషణలు ప్రారంభం

లాహోరు, జనవరి 4:—

భారత—పాకిస్తాన్ ప్రతినిధివర్గాలు పశ్చిమ పాకిస్తాన్—భారతదేశం సరిహద్దు వివాదంలో పరిష్కారంకాకుండా నిలిచిపోయిన విషయాలను పరిష్కరించుకొనేందుకుగాను సద్భావయ వాతావరణంలో ఇవ్వాళ ఇక్కడ పాకిస్తాన్ ప్రభుత్వ భవనంలోని దర్బారు హాలులో సమావేశమైనాయి.

ఈ సమావేశం ఐదురోజులపాటు సాగుతుంది. ఇవ్వాళ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం మూడు గంటలసేపు జరిగింది.

ఈ సమావేశానికి పాకిస్తాన్ ఇంటీరియర్ మంత్రి, పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు అయిన లెఫ్టినెంట్ జనరల్ శ్రీ కె. ఎం. షేక్ అధ్యక్షత వహించారు.

వై[illegible] ప్రారంభోపన్యాసంలో, బహిరంగ సమావేశాలు జనవరి [illegible] నిషేధిస్తూ [illegible] ఉత్తర్వు జారీచేశారు. గతనెలలో ఇక్కడ జరిగిన [illegible] పోలీసు [illegible] నిరసనగా ప్రదర్శనలు జరపడానికి [illegible] నిషేధాజ్ఞలను జారీచేశారు.

రైల్వే గూడ్సుపై రాళ్ళ వర్షం

హైదరాబాదు, జనవరి 4:—

గుండ్లకమ్మ లెవెల్ క్రాసింగుపెట్టి రాళ్ళు విసరబడడంచేత రైల్వే గూడ్సు గార్డుకు దెబ్బలు తగిలినట్లు తెలిసింది. దొనకొండ — గుంటూరు మార్గంలోగల ఈ క్రాసింగువద్ద పది మంది ఇరవైమంది గుంపుగావుండి ఈ దుండగం చేశారని తెలుస్తోంది.

భారత రైల్వే చట్టం 127 నిబంధన క్రింద ఈ సంఘటన గురించి రైల్వే పోలీసులు చర్య తీసుకున్నారు.

ఇండో పాక్ ఆర్థిక మంత్రుల సమావేశం

మార్చి. ఏప్రిల్ మాసాలలో కరాచీలో జరుగనున్నట్లు వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 4—

వచ్చే మార్చి, ఏప్రిల్ మాసాలలో ఇండియా, పాకిస్తాన్ ఆర్థిక మంత్రుల సమావేశం కరాచీలో జరుగుతుందని విశ్వసనీయంగా తెలుస్తోంది. రెండు దేశాలమధ్య గతవారంలో జరిగిన చర్చలు నిన్నటితో సమాప్తమయ్యాయి. ఆదాయంపన్ను బకాయిలు, దక్షిణశాఖ డిపోలకు చెందిన ఒకటి రెండు విషయాలపై తప్ప, మిగిలిన అన్నింటిపైన ఈ చర్చలలో న్యాయంగా ఏకాభిప్రాయం కుదిరింది. ఈ సమావేశంలో పరిష్కృతంగాని సమస్యలపై రెండు దేశాల ఆర్థిక మంత్రులు తమ సమావేశంలో చర్చించి, ఒక అంగీకారానికి వస్తారు.

గతవారంలో జరిగిన సంభాషణలలో రెండు దేశాలలోని రైల్వే, తంతి తపాలా శాఖల నిధుల విభజన విషయంలోను, విభజనకు గురి అయిన పంజాబు, బెంగాల్, అస్సామ్ రాష్ట్రాలకు చెందిన ఆర్థిక సమస్యలపై అంగీకారం కుదిరింది.

ఆదాయం పన్ను బకాయిల విషయం పాకిస్తాన్ మితిమీరిన గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నట్లు తెలుస్తోంది. క్రిందటిసారి ఆర్థిక మంత్రులు ఢిల్లీలో సమావేశ మయినందున, ఈసారి రెండుదేశాల ఆర్థిక మంత్రుల సమావేశం కరాచీలో జరుగుతుంది. పాకిస్తాన్ ఆర్థికమంత్రి భారత ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్‌ని ఆహ్వానించవాడు కూడా.

జొన్నలగడ్డలో యువతీ యువకుల హత్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

మంగళగిరి, జనవరి 4:—

అమరావతి పోలీసు స్టేషన్ ప్రాంతంలో ఉన్న జొన్నలగడ్డ గ్రామంలో ఒక బావిలో రెండు శవాలు (ఒక యువతి, ఒక యువకుడు) కానవచ్చాయి. వీటిని పరీక్షనిమిత్తం పోలీసులు గుంటూరు ఆసుపత్రికి పంపించారు.

వీరిద్దరినీ ఎవ్వరో హత్యచేసినట్లు పంచాయితీదార్లు తేల్చారు. ఈ యువకుని పేరు లింగమల్లి సాంబశివరావు (18 ఏళ్లు)అనీ, యువతి పేరు పేర్ని సామ్రాజ్యం (18 ఏళ్లు) అనీ తెలుస్తున్నది. ఈమె సుబ్బయ్య అనే జొన్నలగడ్డ నివాసి భార్య.

ఈహత్యలమూలాన ఊరిలోనూ చుట్టుప్రక్కలా చాలా అలజడి కలిగింది. ఈ హత్య డిసెంబరు 31 రాత్రి జరిగి ఉండవచ్చునని అనుకుంటున్నారు.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార వియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను	పోస్టుద్వారా
	రూ. నప్పై.	రూ. నప్పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

కృష్ణా జిల్లా నూజివీడు కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ లిమిటెడ్, నెం. 2170 కు గోడవును నిర్మాణము నిమిత్తం ఈ క్రింది ఉదహరించిన ఎస్టిమేటు మొత్తంకు సీల్డు టెండర్లు తీ. 16—1—1960 తేదీ శని వారం మధ్యాహ్నం 1 గంటవరకు ప్రెసిడెంటు గారిచే నూజివీడు కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ ఆఫీసులో తీసుకొనబడును. గాన కంట్రాక్టర్లు ఆదరోజున ఆఫీసులో డిపాజిట్టు కట్టి సీల్డు టెండర్లు దాఖలు చేయగోరుచున్నాము. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును. టెండరు ఫారములు సొసైటీ ఆఫీసులో రుసుము చెల్లించి 12—1—60 వ తేదీలోగా పొందవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రూ. 30,000 లు.
టెండరు డిపాజిట్టు రూ. 750 లు.

మూడల వెంకటేశ్వరరావు, ప్రెసిడెంటు.

శ్రీ క్షేత్ర రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం, పాలకొల్లు, నరసాపూరుతాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా.

దేవస్థానం కాఫీహోటల్ బిల్డింగు రిమాడలింగు చేసే పనికి సీల్డు టెండర్లు పై దేవస్థానం ఎగ్జిక్యూటివు ఆఫీసరుకు 21—1—60 ఉ. 11 గం. వరకు చేరులాగున కోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 7,500—లు టెండరు షెడ్యూళ్లు, షరతులు ఒక్కొక్కటికి రు 1—చెల్లించి సదరు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు నుండి పొందవచ్చును.

(సం.) ఎమ్. రుద్రయ్య బి. ఏ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

సంతవేలూరులోని శ్రీ శిగు నరసింహాలుచెట్టి తమ స్వంత బాధ్యతపై ఆంధ్రప్రభ, దిన, వార పత్రికలు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, స్క్రీన్ అమ్మడానికి 10—1—'60 నుంచి మా కుప్పం (చిత్తూరుజిల్లా) ఏజెంటుగా నియమింపబడెను.

సర్క్యులేషన్ మేనేజర్, విజయవాడ.

ఇందుకు సంబంధించిన యావన్మందికి ముఖ్యముగా మా జగ ప్లాస్టిక్ బటన్సు ఖాతాదారులకుతెలియపరచునదేమనగా, విజయవాడ, సందిపేట వారి వీధి, పో. బా. నం. 109, మెసర్సు విజయ ఏజన్సీసవి మా ఏజంట్లుగా చేయబడిన నియామకము 1—2—60నుంచి రద్దు చేయబడును.

మా తరువాత ఆర్డర్లు బుక్‌చేసే నిమిత్తం మరొక ఏజంటును నియమించే వరకు మా ఖాతాదారులందరు తమ ఆర్డర్లను సరాసరి మాకే పంపవలసిందిగా కోరుతున్నాము. సదరు ఏజంటు నియామకము త్వరలో ప్రకటింపబడును. పైన తెలిపిన విజయ ఏజన్సీస్‌కు మా ఖాతాదారులు తమ శ్రేయస్సుకోసమే ఎట్టి అడ్వాన్సులు చెల్లింపకూడదనియు. అలా చెల్లించినచో వాటికి మేము బాధ్యులము కామనియు ప్రకటించుచున్నాము.

జగ బటన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కోయంబత్తూర్.

రష్యా-చైనాల అభినందనలు

హాంకాంగు, జనవరి 3:—

సోవియట్—చైనా ప్రభుత్వాలూ, కమ్యూనిస్టు నాయకులూ నూతనసంవత్సరాదికి పరస్పర సౌహార్ద అభినందనలు తెలుపుకున్నారని నవ చైనా వార్తాసంస్థ నేడు తెలిపింది.

ఉభయదేశాల మధ్య విడదీయరాని ఐక్యత, స్నేహసౌభ్రాతృత్వాలూ 1960 లో గాఢతర మవుతాయని ఆశిస్తున్నట్లు రష్యా సందేశంలో, పేర్కొన్నది. రష్యా నాయకత్వాన సోషలిస్టు రాజ్యాల మధ్య ఐక్యత వర్ధిల్లగలదని చైనా సందేశం ఆశాభావం ప్రకటించింది. రష్యా ప్రధాని శ్రీ నికిటా కృశ్చేవ్, అధ్యక్షుడు క్లెమెంటి వోరోషిలోవ్‌లను సంబోధిస్తూ, చైనా సందేశంలో కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మావోసేటుంగు, ప్రధాని చౌ—ఎన్—లై, ఇతర ప్రముఖులు సంతకాలు చేశారు.

"చైనా—రష్యా ప్రధాన ఆశయం ఐక్యత. ఉభయదేశాల మధ్య స్నేహ సౌభ్రాతృత్వాలను పెంపొందించటానికి, సోవియట్ నాయకత్వాన సోషలిస్టు రాజ్యాల ఐక్యతను గాఢతరం చేసేందుకు మేము శాయశక్తులా ప్రయత్నిస్తాం" అని కూడా చైనా సందేశంలో వున్నది.

రష్యా సందేశంపై శ్రీ కృశ్చేవ్, శ్రీ వోరోషిలోవ్ సంతకాలు చేశారు.

ప్రారంభోత్సవ వృత్తి

బొంబాయి, జనవరి 4:—

"ప్రారంభోత్సవాలు జరపడం కడకు వృత్తిగా తయారైందా ఏమిటిచెప్మా అని నాకు సందేహం, ఆశ్చర్యం కలుగుతున్నా" యని ప్రధాని నెహ్రూ నేడిక్కడ బొంబాయి విశ్వవిద్యాలయానికి చెందిన కెమికల్ టెక్నాలజీ విభాగం రజతోత్సవాలను ప్రారంభిస్తూ పేర్కొన్నారు. శ్రీ నెహ్రూ నేడిక్కడ జరిపిన ప్రారంభోత్సవాలలో ఇది మూడవది.

ఇంతకు ముందు ఆయన ఇండియన్ సైన్సు కాంగ్రెస్ 47వ సమావేశానికి, ఆ సమావేశానికి సంబంధించే ఏర్పాటు చేయబడిన ఒక విద్యా ప్రదర్శనకి ప్రారంభోత్సవాలు చేశారు.

వికారినామ సంవత్సరం

పుష్యశుద్ధ సప్తమి
1960 జనవరి 5 మంగళవారం
శుద్ధ సప్తమి ప. 3—45 గం. వరకు
ఉత్తరాభాద్ర రా. 7—28 గం. వరకు
వర్జ్యం: లేదు.

ఆంధ్రప్రభ
1960 జనవరి 5, మంగళవారం

అవినీతి నిర్మూలనం

దేశంలో అవినీతి పెరిగింవనీ దాని విషయంలో అత్యవసరమైన చర్యలు తప్పక తీసుకోవలసివుందనీ, ప్రభుత్వాలు, కాంగ్రెసు కార్యవర్గం, ప్రతిపక్షాలు — దేశపరిపాలన సక్రమంగా ఉండాలన్న అంతరంగల పెద్దలందరూ పదే పదే హెచ్చరిస్తూనే వున్నారు. ప్రభుత్వాలు కూడా ఎప్పటికప్పుడు అవినీతి కేసుల విచారణలను సాగిస్తూ, శిక్షలను విధిస్తూ, తమకు తోచిన విధంగా అవినీతి నిర్మూలన కుపక్రమిస్తూనే వున్నాయి.

శ్రీ దేశ్ ముఖ్ ఈ విషయంపై చాలాకాలంనుంచి తీవ్రంగా కృషి చేస్తున్న ప్రముఖులలో ఒకరు. గత అక్టోబరులో, మద్రాసు విశ్వవిద్యాలయ యాజమాన్యంకింద అవినీతినిర్మూలనపై తీవ్రపరిశీలనాయుత్తమైన సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు.

అత్యున్నతస్థాయిలో నిష్పాక్షికులైన ప్రముఖ ఉదాత్త పురుషులతో కూడిన ఒకసంఘం నిత్యం జాగ్రతతో అవినీతి విచారణలకై నియమింపబడాలని, ఎప్పటికప్పుడు ఈ సంఘం తన చర్యలను తీర్పులను, వార్షిక నివేదికలరూపంలో వెల్లడించాలని శ్రీ దేశ్ ముఖ్ ఆనాడు ప్రబోధించారు. నిన్న పత్రికావిలేఖరుల గోష్టిలో మరల ఇదే అభిప్రాయాన్ని వారు పునరుద్ఘాటించారు.

ప్రజలలో గాని, ఉద్యోగులలోగాని, తదితర వ్యాపార పారిశ్రామిక రంగాలలోగాని అవినీతి పెచ్చుపెరగటం విషయం పరిచలితంగా ఆలోచించవలసినది ప్రభుత్వాలు. కేంద్ర మంత్రులు, రాష్ట్రముఖ్యమంత్రులు, ఉన్నత పాలకోద్యోగులు, అనేక విషయాలపై, నిత్యం సమష్టి సమావేశాలు జరిపి నిర్ణయాలు తీసుకోవటం నిత్య ప్రచారాలలో ఉన్న విషయమే. కాని, అవినీతి విషయంలో ఈ పాలకాధిపతులు, ప్రధానులు, ముఖ్యమంత్రులు, ప్రభుత్వస్థాయిలో అట్టి ఆత్మ పరిశీలనలు జరిపి సిద్ధాంత నిర్వచనాలు చేసికొన్న తీర్మానాలు గాని, తీర్పులుగాని ప్రచారంలో కనుపించకపోవటం, కేవలం, ప్రభుత్వ అధికారుల ప్రచార విముఖత్వం అని అనుకోటం కష్టం.

కాంగ్రెసు ముఖ్యకార్యవర్గం గాని, కాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గంగాని, తమ మెజారిటీ సభ్యులు అధికారంలో కల ప్రైవేటు సంస్థలే తప్ప, లాంఛనికంగా ప్రభుత్వం మాత్రం కావు. అందుచేత వీరి తీర్మానాలకు ప్రభుత్వ పుద్యోగుల విధానాలపై ప్రభావం వుండవచ్చునుతప్ప అంతవుండటంకష్టం. ఇదేపని ప్రభుత్వ అధికారుల స్థాయిలో తీవ్ర నిష్టతో జరిగి, ఆ చర్చా ఫలితాలు అధమం యిప్పటికి వున్న చట్టాల అనకాశంలోనైనా, వెంటనే ఆచరణలోకి రాగలిగితే, ప్రభుత్వ, పెద్ద, చిన్న పుద్యోగులలోని అవినీతిని సక్రమంగా, తేలికగా ప్రభుత్వమే చాలావరకు అరికట్టగలుగుతుంది. అవిధమైన సంస్కారణ అంతరంగికంగా పాలకరంగంలోనే జరిగినప్పుడు, ఉన్నత ప్రజారంగాలలో అవినీతినిర్మూలనకు ప్రభుత్వం ఆత్మవిశ్వాసంతో పుపక్రమించటానికి అవకాశ ఏర్పడుతుంది.

శ్రీ దేశ్ ముఖ్ సూచించినట్లు నిత్యం ఒక విచారణ సంఘం ఏర్పడినా, ఏ అవినీతి ఘట్టానికి ఆ అవినీతిఘట్టంలో ప్రభుత్వ సమ్మతితో ఒకవున్నత న్యాయవిచారణ సంఘం ఏర్పడినా, జరిగిన నేరానికి తగినంత శిక్ష, సంస్కరణమూ, నిష్పాక్షికంగా, పెద్ద-చిన్న తారతమ్యం లేకుండా తీర్పు ప్రకారం అమలు జరుగుతాయని విశ్వాసం పుద్యోగులలోనూ, ప్రజలలోనూ కల్పించటంమాత్రం అత్యవసరం. ఒకే నేరానికి తమకు అనుకూలమైన తీర్పుగాని, సూచనల నివేదికగాని వచ్చే వరకూ విచారణ సంఘాలను మార్చుకొంటూ పోవటం ప్రజా విశ్వాస సేకరణకు పద్ధతికాదు. అవినీతి పెరుగుదలకు అత్యంత రహస్యం కాబోదు.

శ్రీ దేశ్ ముఖ్ వివరించినట్లుగా, యుద్ధానంతర పరిస్థితులన్నీ అవినీతికి దోహదకారులే కావచ్చును. కాని, సంఘంలో పరిస్థితులు ప్రచండంగా మారుతున్నప్పుడు ప్రజలు ధర్మం అవగాహన చేసుకొనే పద్ధతి కూడా అంతటి శీఘ్రగతిలోనే మార్పులు చెందుకొంటూ వస్తుంది. అవినీతిరూపంలో కనబడని సామాన్య మర్యాదలు, నీతులు ప్రజలను ప్రతారిస్తూనే ఉంటాయి. ఆ సమయాలలో ప్రభుత్వం నీతిచట్టం యొక్క గ్రంథ స్వరూపాన్ని నిత్యం ప్రజ్వలితంగా ఆచరణరూపేణా ప్రజలలో ప్రచారంలో నిలబెట్టవలసి ఉంటుంది. వ్యక్తులనుబట్టి ధర్మంకాక, ధర్మాన్ని బట్టి వ్యక్తులు పరివర్తన చెందేందుకు ప్రభుత్వాలు కృషి చేసిననాడు పరిమిత పరిధులలో ప్రయోజనకరాలైన ఆశ్రిత పక్షపాతం, బంధుప్రేమవంటి పూర్వమర్యాదలు విచ్చలవిడిరూపంలో అవినీతి రాక్షసత్వానికి రూపం కల్పించకుండా నశిసిపోతాయి.

"లోకాన్ని గుర్తించే నేర్పు రచయితకు ప్రధానం"

శ్రీ జమ్ములమడక మాధవరాయ శర్మ అభిభాషణ

రాజమండ్రి, జనవరి 3:—

"లోకాన్ని గుర్తించే నేర్పు రచయితకు లేకపోతే ఆ రచన ప్రకాశించదు. కాని యిందుకు రాజకీయాలు అడ్డువస్తున్నాయి. వీటికి లొంగిపోయే రచయిత మన కనవసరం. అన్నివర్గాల రచనలూ చేసేవారు విరివిగా రావాలి" అని యీ నెల 1న యిక్కడ విక్రమ హాలులో జరిగిన సాహిత్య గౌతమీసభలో శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ ఉద్బోధించారు.

"కొందరు శ్రమ జీవులను వంచన చేయడం లోకానికి హాని. అధికారులే ఈ వంచన చేశారు. శాసకులున్నూ ఇందుకు సహకరించారు. శాసకులు తమ బలం కోసం అసు యాయులను సిద్ధపరచుకొని వారికే పదవులిస్తున్నారు. పాలక స్వామ్యాన్ని గుర్తించి బుద్ధి జీవులు జాగ్రత్తపడాలి". అన్నా రాయన. స్వాగతనారులు శ్రీ కవుక్ ప్రవాసి ఉన్న శ్రీ గార్లు స్వాగత వచనాలు పలికారు. శ్రీజోన్నల గడ్డ మృత్యుంజయరావు కాళిదాసు కుమార సంభవానికి తాను చేస్తున్న అనువాదకావ్యం పఠించి అనువాద పద్ధతిని వివరించారు. అధ్యక్షత వహించిన శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"విప్లవం శాంతించాక చదువుకున్న వారే అభ్యుదయం కలిగించగలరు. కేవలం రాజనీతి తెలిసిన వారికిది తెలియదు. వ్యాస వాల్మీకాదులు విప్లవానంతరం శాంతి కల్గించినవారే. చాణక్యుడు గెలిచినట్లుగా ఓడి ఓడినట్లు కనిపించిన రాక్షసునికి విజయం సంపాదించి లోక వ్యవస్థను భద్రం చేశాడు. తెలివి తేటలు లేకుండా భయపడేవ్యక్తి ఎంత భక్తి కలవాడయినా ప్రయోజనం లేదు. ప్రజ్ఞావిక్రమాలున్నా భక్తి లేకపోతే ప్రయోజనంలేదు. ప్రజ్ఞావిక్రమ భక్తులు మూడూ కలియాలని చాణక్యుడే అనగలడు. మనమే దానిని అందుకోగలము.

ఈనాడు ఒక అవ్యవస్థ వచ్చింది. అది సర్దుకుంటేనే గాని రచయిత రాణించడు. ఆత్మ సంగ్రహంతో లోక సంగ్రహమూ, పాండిత్యంతో వైదగ్ధ్యము కలియాలి ప్రీతియుత్సత్తులు సమరసించాలి.

కేవలప్రతిభ అపస్మారమే

సంప్రదాయాన్ని అనుసరించ నివ్వకుండా అవరోధించే ప్రతిభ అపస్మారం వంటిది. పాండిత్యాను సరణమే దీనికి ఔషధం. అసంద మార్గంలో ఆదర్శరీతి ఉండాలని ఉపనిషదుక్తి.

ఇవి రాజకీయ వ్యక్తులు పండిత సహవాసంతో మెలగవలసిన రోజులు. అంతేకాని వారిచే కైవారాలు పట్టించుకొనరాదు. పామరులకూ విజ్ఞానులకూ మధ్యవున్న ఇనుపకోటలు ఛేదించక పోతే సామరస్యం రాదు. నేటి రచయిత కిదే లక్ష్యం.

పంచశీల

"యశోర్థములూ, వ్యవహార దక్షతా, బాధశాంతి,రసానందమూ, ఉపదేశమూ ఈ అయిదూ కలిసి వచ్చుదే.మంచి రచన వస్తుంది. త్రైలోక్య భావానుకీర్తనం కావాలంటుంది నాట్యవేదం. ఈధోరణిలో సమకాలీన రచనలను ఆస్వాదించగల నేర్పు నశించకూడదు. ప్రతిపక్ష భావాలను తన రచనా వివేకముతో సాటివారికి అందించాలి. యుక్త భావాభివాన కవుశలం ముఖ్యం. నయ నీతి లేకపోతే రచయిత లోకాన్ని అందుకోలేడు. వైదేశిక విజ్ఞానాన్ని దేశీయ విజ్ఞానంతో సరిజూచుకుంటు స్వీకరించాలి.

ఈమధ్యలో వచ్చిన సారస్వత రీతులను దుయ్యబట్టడం కంటె ప్రతిక్రియ ననుసరించటం రచయితలపని. అప్పుడు లోకచిత్తం వశీకృతమయి చక్కని సారస్వతం వస్తుంది. వర్గ నిందా పర సాహిత్యం మంచివాళ్ళనూ పాడు చేసింది. సారస్వతానికి నిత్య జీవితానికి సంబంధం సాధించక పోతే రచనలూ మిగలవు, లోకమూ మిగలదు. చిత్ర నాట్య సంగీత సాహిత్యాలకు ఒకదానికంటె ఒకటి గొప్పదే అనే పెడవాదం పట్టకుండా సామరస్యం సాధించడం మనకర్తవ్యం. మనకు గవ్యమహా సాహిత్యాన్ని మన లక్షణంతో పరిశీలించక పోవడం అపచారం".

అకాడమీ కర్తవ్యం

"సాహిత్య అకాడమీ తన సభ్యులతో ఈ సమన్వయం సాధిస్తే మహాకార్యం నెరవేర్చినట్లే! అకాడమీ ఈపని చెయ్యదనే అవిశ్వాసం నాకింకా గలగలేదు.

నేటివరకూ వచ్చిన ఆంధ్ర సాహిత్య మంతా కమనీయ కామినీ కబరీ భరంలా నాకు ఒక్కటిగానే కనిపిస్తోంది. చక్షుఃపారణ మయిన లావణ్యమును ఆస్వాదించడం సహృదయులకు కావాలి. ఇది యోగ్యనేత్ర తంత్రం.

నాకు ప్రాచీన లక్షణాలు అక్కరలేదు. కొత్త లక్షణం నిర్మించండి! అని ఎవరెవరో అంటున్నారని వారూవారూ అనడం న్యాయం కాదు. వాచ్య వాచకాలనూ, వ్యంజ్యవ్యంజకాలనూ రచయిత గుర్తిస్తేనే కాని రచనకు రచనాత్వ సిద్ధిలేదు. రచనకంటె రచయితకు ప్రాముఖ్య మిచ్చి ఒక అకార్యం చేస్తున్నాం. ఎంత వైవిధ్యంతో ఉన్నా రసమయ కావ్య ప్రపంచంలో ఏకత్వమే గోచరిస్తుంది. ఆంధ్ర దేశంలో ఆంధ్ర రచనలే కాక సంస్కృతాది రచనలు వస్తున్నాయి" శ్రీ మాధవరామశర్మ తన ప్రసంగంలో విశ్వనాథ సత్యనారాయణ రచించిన రామాయణ కల్పవృక్షాన్ని ప్రశంసించారు.

పర్ష్యాపై ఇరాక్ దురాక్రమణ యత్నం

టెహరాన్ ఆరోపణ

టెహరాన్, జనవరి 3:—

తన సరిహద్దులో దురాక్రమణ జరపడానికి ఇరాక్ చేసిన ప్రయత్నం ఫలితంగా సరిహద్దులో స్థిరపడిన కొంతమంది పర్ష్యన్ పౌరులు దుర్మరణం పాలుకావడం, ఇరాక్‌నుంచి 9,000 మంది పర్ష్యన్ పౌరులు పర్ష్యాకు వలసగా రావడం సంభవించిందని పర్ష్యా నేడు ఆరోపించింది.

సరిహద్దు విషయమై ఒడంబడికకు సంప్రతింపులు జరపడానికి ఒక సంయుక్త సంఘాన్ని నియమించాలని పర్ష్యా ఎన్నిసార్లు ప్రతిపాదించినా ఇరాక్ ఇంతవరకూ సమాధానమే చెప్పలేదని, అబడాన్ పెట్రోల్ శుద్ధి కర్మాగారానికి సమీపంలో వున్న ఈసరిహద్దు ప్రాంతంలో ప్రస్తుతం ఏర్పడినపరిస్థితిని పర్ష్యా ఉపేక్షించి యూరుకో జాలదని ఈ సందర్భంలో పర్ష్యన్ విదేశాంగ కార్యాలయంచేసిన ప్రకటనలో స్పష్టం చేసింది.

ఇరాక్ పర్ష్యాపై వ్యతిరేక ప్రచారం చేయడం ద్వారా పర్ష్యాపై తన ప్రజలలో విద్వేషాన్ని రెచ్చగొడు తున్నదని ఈ ప్రకటన ఆరోపించింది కూడా.

చర్చలకై తిరిగి నెహ్రూకు ఆహ్వానం

చైనా కొత్తలేఖపై రాయబారవర్గాలవ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 3:—

భారత — చైనా సరిహద్దు వివాదంపై సత్వరమే చర్చలుజరపడంకోసం తనకు వీలైన తేదీన, తనకు అనుకూలమైన ప్రదేశంలో శ్రీ చౌ ఎన్—లైను కలుసుకోవలసిందిగా శ్రీ నెహ్రూను చైనీస్ ప్రభుత్వం తిరిగి ఆహ్వానించినట్టు చైనీస్ ప్రభుత్వం కొత్తగా వ్రాసిన లేఖపై వ్యాఖ్యానిస్తూ ఇక్కడ రాయబార వర్గాలు పేర్కొన్నవి.

చైనీస్ ప్రభుత్వం తన వైఖరిలో ఎట్టి మార్పును సూచించక పోయినప్పటికీ ఉభయులకు అంగీకార యోగ్యమైన ఒడంబడిక కుదుర్చుకొనవలెనని పదేపదే అనడంలో చైనీస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని, ఆతురతను పరీక్షించడానికి తాను శ్రీ చౌ ఎన్—లైను కలుసుకొనడానికి ప్రధాని అంగీకరించడమా లేదా అన్న సమస్య ఇండియా ప్రభుత్వం పరిశీలించవలసిన ప్రధానాంశంగా కనిపిస్తున్నదని వారు తెలిపారు. చైనా దురాక్రమణ జరిపిందనీ,

చైనా తన భూభాగాన్ని విస్తరింపజేసు కొంటున్నదని విస్తరింపజేసు చేయబడిన ఆరోపణలను దృష్టిలోవుంచుకొని భారతప్రభుత్వవాదానికి సమాధానంగా చరిత్రకు సంబంధించిన పూర్తి భోగట్టాను ఉదాహరించినట్టు చైనీస్ ప్రభుత్వం తన లేఖలో ప్రకటించిన దానినిబట్టి చైనీస్ ప్రభుత్వం దృష్టిలో రాజీ పథకం ఏదో వుండవచ్చునని రాయబార పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

ఉస్మానియాలో విద్యార్థి సైనిక శిబిరం

శాశ్వతంగా ఏర్పాటుకు ఉపాధ్యక్షుని ఆలోచన

హైదరాబాదు, జనవరి 4:—

ఉస్మానియా విశ్వకళా పరిషత్తు ఆవరణలో జాతీయ విద్యార్థి సైనిక శిబిరాన్ని శాశ్వతంగా ఏర్పాటు చేసే విషయమై దళ సేనాని మేజర్ ఎమ్. ఎన్. షరీఫ్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్.రెడ్డి తెలియ జేశారు.

విశ్వకళా పరిషత్తు ఆవరణలో పన్నెండవ కేంద్ర వార్షిక శిక్షణ శిబిరపు ఉత్సవ సమయాన నిన్న బహుమతులు పంచి పెడుతూ వైస్ చాన్సెలర్ ఈవిధంగా తెలియ జేశారు.

బాలురలోను, బాలికలలోను అత్యుత్తమైన సైనిక ప్రావీణ్యాన్ని ప్రదర్శించిన వారికి ఏటేటా పెందుతూ వుండే పద్ధతిని రెండు బహుమతులను తాను ఏర్పాటు చేస్తానని శ్రీ రెడ్డి ప్రకటించారు.

జాతీయ విద్యార్థి సైనిక దళంలోకల్లా సీనియర్ ఉద్యోగి అయిన కెప్టెన్ అహమ్మదియూన్ శిబిర నివేదికను చదివారు. ఈశిబిరంలో హైదరాబాదు, సికిందరాబాదు, వరంగల్ ఖమ్మంల నుంచి వచ్చిన సీనియర్ దళం 'సైనిక శాఖ' సైనికులు, జూనియర్ శాఖ సైనికురాండ్రు వున్నారనీ, మైసూరు విద్యార్థి సైనిక దళపు ఐదుగురు విద్యార్థి సైనికులు, ఒక ఉద్యోగికూడా పాల్గొన్నారనీ ఆయన తన నివేదికలో తెలియ జేశారు.

పదహారు మంది విద్యార్థి సైనిక దళోద్యోగులు, ఐదు వందల మందివిద్యార్థిసైనికులు బాలుర శిబిరంలోనూ, పది మంది సైనికోద్యోగినులు, నాలుగు వందల మంది సైనికురాండ్రు బాలికల శిబిరంలోను వున్నారు.ఇంతే గాక, జనవరి 26న ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనడానికిగాను ఇద్దరు ఉద్యోగులను నలభై రెండు మంది విద్యార్థి సైనికులను ఎన్నిక చేసిన వారికి గట్టి శిక్షణ నివ్వడం జరిగింది.

జాతీయ విద్యార్థి సైనిక కేంద్రాలకు ఆయుధ సామగ్రిని నిల్వ చేయు తగ్గ చోటు కొన్నికళాశాలలలో లభించడం కష్టంగా వున్నదని కెప్టెన్ అహమ్మదియూన్ తెలియ జేశారు. అందువల్ల తను తోడ్పాటు నివ్వ వలసిందని వైస్ చాన్సెలర్‌ను, కళాశాలల ప్రిన్సిపాలులను ఆయన కోరారు.

సెకండ్ లెఫ్టినెంట్ ఎస్. ఎ. అహమ్మద్ నిర్వహించిన ఆటల పోటీలలో నెగ్గిన వారికి శ్రీ డి. ఎస్. రెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

సంక్రాంతికి ఆంధ్రలో అంగళ్ళచట్టం సడలింపు

హైదరాబాద్, జనవరి 3:—

అంగళ్ల చట్టం నిబంధనల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ లేబర్ కమీషనరు సంక్రాంతికి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లో అంగళ్ల చట్టం వర్తించే పట్టు ప్రాంతాలలో జనవరి 3 నుంచి 17వరకు యీ క్రింది నిబంధనలను సడలించారు:

(1) వారాంతపు శలవులకు బదులు ఒకనెలలోగా వేరే శలవులు ఇవారు. (2) పై చట్టం ననుసరించి అదనపు పని వేతనం యిస్తారు.

కన్యాకుమారి గుడిలో కులవివక్షత

ఆరోపణలు నిరాధార మైనవని మంత్రి సమాధానం

మద్రాసు, జనవరి 4:—

దేవాలయానికి వెళ్ళిన ఏభక్తుడైనా పూజారికి అక్షులు ఇవ్వటం ప్రారంభించి ఏది అక్రమంగా ప్రవర్తించాడన్న ఆరోపణపై అక్కడి కక్కడే చర్య తీసికొన నారంభిస్తే దేవదర్శనానికి పూజకు వచ్చే అసంఖ్యాక భక్తులకు అసౌకర్యం కలిగించినట్లు! అవుతుందని మద్రాసు రాష్ట్ర హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

కన్యాకుమారిదేవాలయంలోని పూజారి అసభ్యంగా ప్రవర్తించాడని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి వ్రాసిన లేఖ తనకు చేరినదనీ, కన్యాకుమారి దేవాలయంలోని పూజారి ప్రసాదాన్ని తనకు మామూలు పద్ధతిలో అందియ్యకుండ విసిరి మీద వేశాడని శ్రీ రామస్వామి తన లేఖలో వ్రాశాడనీ మంత్రి చెప్పారు. అను, బ్రాహ్మణేతరులను విభేదంతో చూస్తున్నారని కన్యాకుమారి దేవాలయంలో బ్రాహ్మణు కూడ శ్రీరామస్వామి తెలియ చేశారు.

ఈ ఆరోపణలు నిరాధారమైనవని శ్రీరామస్వామి లేఖను తానిప్పుడు పరిశీలిస్తున్నానని, కేంద్ర ఉపమంత్రి వచ్చినప్పుడు ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరమని, దేవాలయంలోని పరిస్థితిని కేంద్రమంత్రి పూర్తిగ అపార్థం చేసికొన్నట్టున్నదనీ శ్రీ భక్తవత్సలం అన్నారు.

శ్రీ రామస్వామికి తాను త్వరలోనే ఒక లేఖ వ్రాస్తాననీ, ఏమైనా దేవాలయాలు, వాటిలో నమ్మకం ఉన్న వారికోసమే ఉన్నాయని, వాటిని సక్రమంగా నిర్వహించటానికి సమానత సభ్యతలను అతిక్రమించినంత వరకు సంప్రదాయం మీద ఆధార పడటమే మంచి మార్గమనీ శ్రీ భక్తవత్సలం అన్నారు.

"పూజారుల పద్ధతినే పూర్తిగా తీసివేయటానికి నేను అంగీకరించను. ధర్మ సత్రాలలో కూడ ప్రయాణీకులను క్రమంలో చూడటానికి ఎవరో ఒక వ్యక్తిఉండక తప్పదు. సమానత అన్న భావాన్ని మితిమీరి సాగదీయ కూడదు. పూజారి గర్భగుడిలోకి పోతున్నాడు కనుక ప్రతివారికి ఆ అవకాశం ఉండాలన్నంతదాకా సాగించ కూడదు" అని శ్రీ భక్తవత్సలం అన్నారు.

కన్యాకుమారి దేవాలయంలోని పూజారులు ప్రత్యేక తెగకు చెందిన వారనీ, వారికి కొన్ని విశిష్టమైన ఆచారాలున్నాయనీ, ఉదయం స్నానాలు ముగించుకొని గర్భగుడిలోనికి ప్రవేశించిన పూజారి తిరిగి అక్కడి కార్యక్రమంపూర్తి అయ్యేటంత వరకు తిరిగి బయటకి రాడనీ, ఒక వేళ బైటికి వస్తే మళ్ళలోనికి పోయేటప్పుడు స్నానం చేసి వెళ్ళటం వారి ఆచారమని అందు చేత భక్తులకు ప్రసాదం ఇచ్చేటప్పుడు వారు బైటికి రారనీ, ఆకారణంగా పూజారి భక్తునికి కొంత దూరంలో ఉండటం, అలా దూరంలో ఉండే ప్రసాదం విసిరి వేయటం వారి సంప్రదాయమని శ్రీ భక్తవత్సలం వివరించారు.

స్వరణ్‌సింగుతో క్రుప్ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 3:—

రూర్కేలా ఉక్కు కర్మాగారం పూర్తి అయిన తరువాత అది, భారత, జర్మన్ ప్రజలకు గర్వకారణం కాగలదని ఉక్కు గనుల శాఖమంత్రి సర్దార్ స్వరణ్‌సింగు పశ్చిమ జర్మనీ పారిశ్రామిక వేత్త క్రుప్‌తో నేడన్నారు. ఈ కర్మాగార నిర్మాణం నుండి భారత, జర్మనీ ప్రజలు ఇరువురు గుణపాఠాలు నేర్చుకోతగినవి చాలా ఉన్న వన్నారు.

నేటి ఉదయం సర్దార్ స్వరణ్‌సింగును క్రుప్ కలుసుకొన్నాడు.

దేశం ఉక్కు, పెట్రోల్ పరిశ్రమలు మొదలైన వానిని ముందు ముందు అభివృద్ధి చేసే విధానం గురించి స్వరణ్‌సింగు క్రుప్‌కు వివరించినట్లు తెలుస్తోంది.

భారతదేశంలో జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధి పట్ల క్రుప్ తన సంతృప్తిని తెలియజేశారట.

అస్సామ్ సరిహద్దు దగ్గర విమాన ప్రమాదం

కాల్పుల ఫలితమని వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి) కలకత్తా, జనవరి 4:—

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో నిన్న భారత విమానం కూలిపోవడానికి కారణం క్రిందనుండి జరిపిన కాల్పులేనని కొందరు అధికారవర్గాలద్వారా తెలుస్తోంది.

అస్సామ్ సరిహద్దు దగ్గర దుర్గమ పర్వతారణ్యాలలో ఆహారపదార్థాలను అంద జేయడానికి వెళ్ళిన డకోటా విమానం నిన్న కూలిపోయి అందులోని ఏనమండుగురు మరణించిన విషయం పాఠకులకు విదితమే.

మాక్ మెహన్ సరిహద్దుకు దక్షిణ దిశ ఆరు మైళ్ల దూరంలో విమానం కూలి పడింది. విమానం పూర్తిగా కాలిపోయింది కూడా.

నిన్న ఉదయం జోర్హాట్ విమాన కేంద్రం నుంచి బయలు దేరిన ఈ విమానం కూలి పడినట్లు అధికారులు మండి పర్వమానం రాగానే అన్వేషణ నిమిత్తం కొన్ని విమానాలు బయలు దేరి పోయాయి.

ఈ విమాన ప్రమాదానికి కారణాలు ఇంత వరకు పూర్తిగా తెలియడం లేదు. అయినా అన్వేషణకు సంబంధమున్న అధికారవర్గాలవారు కాల్పుల ఫలితంగానే ఈ విమానం కూలిపోయిందన్న అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. హిందూస్థాన్ స్టాండర్డు దినపత్రిక నేటి ఉదయం సంచికలో కాల్పుల ఫలితంగానే ఈ విమానం కూలి పడి నట్టు తెలుస్తోందని ప్రకటించింది. కాని ఈవార్త ఎక్కడ నుండి అభ్యమయిందో మాత్రం ఈ పత్రిక వెల్లడించ లేదు.

సరిహద్దు దగ్గరున్న రసురియా విమాన కేంద్రం నుండి ఈ విమానం బయలు దేరిన వార్త నిజమేనని ధృవ పడింది. అస్సామ్ సరిహద్దు ప్రాంతాల్లోవున్న దుర్గమారణ్యాలు. 1300 నుంచి 14 వేల అడుగుల ఎత్తున్న మెట్ట ఎల్లాలతోగూడిన అరణ్యాలలో మైదాన ప్రాంతాలను చేరడానికి 15 రోజులు పడుతుంది అందు చేత ఈ ప్రాంతాలలో నివసించే వారికి ప్రభుత్వోద్యోగులకు సరిహద్దు కావలా వారికి విమానాల ద్వారా ఆహార పదార్థాలను అంద జేస్తారు.

ఇంత వరకు ఈ విమాన ప్రమాదానికి కారణాలు గురించి అధికార రీత్యా ఏ ప్రకటన జరగలేదు. ప్రభుత్వం ఈ ప్రమాదానికి కారణాలు గురించి పరిశీలన పూర్తి చేయ లేదు.

లేఖలు:

ఒంగోలులో నీటి కరువు

అయ్యా!

ఒంగోలు పట్టణము ప్రస్తుతము 40 వేల జనాభా గలిగి రెండవతరగతి మునిసిపాలిటీగా యున్నది. పెద్ద వ్యాపారకేంద్రము, రాకపోకలకు కూడలి. నెల్లూరు గుంటూరు జిల్లాలను కలుపుచూ తాలూకాకేంద్రముగ రివిన్యూ డివిజనల్ ఆఫీసు, ఇతరప్రభుత్వఆఫీసులు కలిగి యున్నది. ఒంగోలు జాతి పశువుల ద్వార గూడ దీనిపేరు ప్రపంచప్రసిద్ధి చెందినది.

ఇట్టి పట్టణము ప్రస్తుతము త్రాగుటకు సహితము నీరులేక పట్టణ ప్రజలు, ప్రతినిత్యము వచ్చిపోవు వేలాది ప్రజలు నానా యిబ్బందిపడు చున్నారు. పట్టణములోని స్వంత బావులన్నియు పూర్తిగ ఎండిపోయినవి. మునిసిపల్ బావులలో మాత్రము కొద్దికొద్దిగా నీరు ఉన్నది. రాత్రింబగళ్ళు పడిగాపులు గాచినను బిందెడు నీరు దొరుకుటలేదు. పట్టణమునకు మంచినీరు సరఫరాచేయు రంగారాయుడు చెరువు పూర్తిగ ఎండిపోయినది. గతవారం పదిరోజుల నుంచి పరిస్థితి తీవ్రరూపము దాల్చినది. ఇంక వారం పదిరోజులలో ఈ కొద్దిపాటి నీరున్ను దొరకదని ప్రజలు భయపడుచున్నారు. ఎండలు తీవ్రముగ నున్నవి. వర్షములు కురియు సూచనలు లేవు. ఏప్రియల్ మే నెలల గతి ఏమని ప్రజలు అందోళన చెందుచున్నారు. పరిస్థితి ఈవిధముగ కొనసాగిన ప్రజలు వలసపోవలసిన స్థితి ఏర్పడును.

డిసెంబరు మాసములో సహజముగ నుండు ఆర్థిక ఇబ్బందుల వలన పనులు లేక నానాఇబ్బంది పడు కూలిజనము నీరు తేనందున నిరుద్యోగులైరి. బేలుదారులు, వడ్డంగులు, ఇటుక, పెంకు కోయువారు,వారిమీద ఆధారపడిన యితర కూలీలుఇంకా అనేక తరగతుల పనివారలు నిరుద్యోగులై తిండికి సహితము యిబ్బంది పడుచున్నారు. ఫలితముగ పట్టణ ఆర్థిక పరిస్థితి దెబ్బతినుచున్నది.

ఇక చాకళ్ళు పడు బాధ చెప్పనక్కరలేదు. పట్టణమునకు 10 మైళ్ళ దూరమునవున్న ముసి నదికిగాని, గుండ్లకమ్మ నదికిగాని పోయి గుడ్డలుదికి తేవలసి వచ్చుచున్నది.

ప్రతివీధి దుర్గంధముగ నున్నది. అట్టడుగు బురదనీరు త్రాగుటవలనను రోజూ వాడుకొనుటవలనను అంటువ్యాధులు వచ్చి పట్టణ ఆరోగ్యము మొత్తము విన్నాభిన్నముగు పరిస్థితి ఏర్పడనున్నది.

ఒంగోలు మునిసిపాలిటీ 1876లో ఏర్పడినది. డిస్ట్రిక్టు మునిసిపాలిటీ యొక్క పుట్టుకకు ముందుగా టౌను ఇంప్రూవుమెంటు యాక్టుకు లోబడి మునిసిపాలిటీ ఏర్పడినది. అప్పుడు ఆంధ్ర ప్రాంతములో ఏర్పడిన 10, 12 మునిసిపాలిటీలలో నిదిఒకటి. మునిసిపాలిటీ ఏర్పడినది మొదలు పట్టణమునకు గల నీటి కొరత పరిష్కారములనుగురించి పరిశోధనలు జరుగుచున్నవి. 1890లో ప్రప్రథమముగ నొక సూచనచేయబడినది. క్రమేపి1909 నాటికి ఏడు సూచనలు చేయబడినవి. అందు గుండ్లకమ్మ నీటి సరఫరాస్కీముఒకటి. ఈపరిశోధనలు సూచనలు జరుగుచుండగా ప్రభుత్వమువారు 1907లో నీటివన్ను 1908 ఏప్రియల్‌నుండి విధించవలసినదిగా మునిసిపాలిటీవారికి ఉత్తరువులిచ్చిరి. ఆ ఉత్తరువుమేరకు మునిసిపాలిటీవారు 3వ్వర శాతము నీటివన్ను విధించిరి. పై చెప్పిన 7 సూచనలు పరిశీలన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ వారు ఇండియా ప్రభుత్వ భూగర్భ పరిశోధన డైరెక్టరు సలహా కోరిరి. అందుపై ఇండియా ప్రభుత్వ భూగర్భ అసిస్టెంటు డైరెక్టరు 1907లో ఈ పట్టణము వచ్చి పరిశోధన జరిపి పట్టణమునకు సరిపోవు నీరు పట్టణ పరిసర ప్రాంతములలో దొరకుట దుర్లభమని పదిమైళ్ళ దూరమునవున్న గుండ్లకమ్మ నీరు తెచ్చినగాని సమస్య పూర్తి పరిష్కారము గాదనిరి.

తదుపరి కౌనిటరీ బోర్డువారి తీర్మానము ననుసరించి రాష్ట్ర ప్రభుత్వము 1913—14 ఆర్థిక సంవత్సరంలో ప్లానులు. ఎస్టిమేట్లు తయారు చేయవలసిన, పరిశోధన జరుప వలసిన 28 స్కీముల జాబితాను1913 జనవరిలో ప్రకటించిరి. అందున్న ఆరు ఆంధ్ర పట్టణములలో ఒంగోలుఒకటి. ఆ ఉత్తరువులో గవర్నమెంటువారు ఒంగోలు నీటికొరతవిషయంప్రత్యేకముగ నుదహరించిరి. కాని, అది అడుగునపడి పోయినది.తదుపరి 1919లోఒకసారి ఎస్టిమేట్ చేయబడి ఆగిపోయినది. 1936లో6.25 లక్షలకు ఎస్టిమేటుచేయబడి కొంతరాద్ధాంతముజరిగి 1941 లో ఆగిపోయినది. మరల 1950లో 20 లక్షలకు రివైజుచేయబడి ఉమ్మడిమద్రాసు రాష్ట్రంలో 10వ స్థానమీయబడెను. ఎన్ని మెమోరాండములు, స్వాగతపత్రాలు యిచ్చినను ఉమ్మడి రాష్ట్రంలో ముందు స్థానం లభించలేదు. 1953లో కర్నూలు ముఖ్య పట్టణముగ ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు ముఖ్య మంత్రిగ ప్రత్యేకాంధ్ర రాష్ట్ర మేర్పడెను. ఒంగోలు వాసులు నీటి సరఫరా స్కీము అమలుజరుగునని ఆశించిరి. కాని వారి యాశ అడియాసలయ్యెను.అవిశ్వాస తీర్మానము వచ్చుట ప్రకాశం పంతులుగారి ప్రభుత్వము పడిపోవుట, జనరల్ ఎన్నికలు వచ్చుట, పంతులుగారు ఒంగోలు నియోజక వర్గ మంచి పోటీచేయుట, అత్యధిక మెజారిటీతో గెలుపుట జరిగినది. ఇక స్కీము అమలుజరుగుట తథ్యమనిరి. కాని స్కీము అమలు జరుగలేదు. రెండు సంవత్సరముల క్రిందట మరల ప్లానులు ఎస్టిమేట్లు వేసి స్కీముఅమలుకు 31లక్షలు కావలయుననిరి. ఈ స్కీమును మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చితిమని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి గారు సప్లిమెంటరీ బడ్జెటు చర్చల సందర్భంలో చెప్పిరి. ఇది కడు విచారకరము. 1890 నుంచి నీటి స్కీము కొరకు జరుగు ప్రయత్నములు ఒంగోలు కున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఇప్పటికిన్నీ అమలుజరుగకుండుట కడు శోచనీయము.

అంతియేగాక ప్రతి 4,5 సంవత్సరములకొకసారి నీటికొరత ఏర్పడుట చాల ధనము నీటి స్కీము ఫండునుంచి వ్యయమగుట జరుగుచున్నది. ఈవిధముగ స్కీము డబ్బు కొరవడుచున్నది. కాని స్కీము మాత్రము అమలు జరుగుటలేదు.

కనుక ప్రభుత్వము వారు ఈ పట్టణ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, ఈ సంవత్సరమేర్పడిన భీకర నీటి కరువు దృష్ట్యా, పట్టణ పెరుగుదల ప్రాధాన్యత దృష్ట్యా ఈ క్రింది సూచనలు అమలు జరుపవలయును:

(1) శాశ్వత పరిష్కారముగ గుండ్లకమ్మనీటి సరఫరా స్కీమును ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభింప వలయును.

(2) స్కీము అమలుకు కొంత వ్యవధి అవసరం గనుక తక్షణము వారం పదిరోజులలో నీరు సరఫరా చేయుటకు ఏర్పాటు చేయవలయును.

ఇట్లు,
కాశీవఝుల సాంబయ్య.

గోదావరి రైల్వేస్టేషన్ అభివృద్ధి సమస్య

అయ్యా!

1956లో పుష్కరాలనాడు గోదావరి రైల్వే స్టేషన్‌కు రెండో ప్లాట్‌ఫారం, రెండో రైలు మార్గం, తాత్కాలికంగా క్రాస్‌బ్రిడ్జి నిర్మించడం జరిగింది. నాటినుండి నేటివరకు యీ ప్లాట్‌ఫారం మీద ప్రయాణీకులకు తగుసౌకర్యాలు లేక ఎండలకు కాళ్ళు నెత్తి కాలుతూ, వర్షాకాలం వానలకు తడుస్తూ వుండటమే జరుగుతోంది. కనీసం ప్రయాణీకులకు నీడకై షెడ్డు వేయకపోవడం శోచనీయం. ఈ విషయంపై రెండు సంవత్సరాలుగా ప్రజలు ఆందోళన చేస్తున్నా రైల్వే అధికారులు మిన్నకుండుట విచారకరం. స్థానిక రైల్వే అధికారుల నడిగితే ప్రయత్నాలు సాగుతున్నా యనడమే గాని, ఎంత కాలమో ప్రయాణీకులు అవస్థలు పడటో అర్థం గాదు. ఇప్పుడు రెండు లైన్ల మీదుగా వుంటున్న క్రాస్‌బ్రిడ్జి దఫదఫాలుగా రిపేర్లు జరుపుతున్నారు. దీనిస్థానే శాశ్వతంగా గట్టి (ఇనుప) బ్రిడ్జి నిర్మించడం అత్యవసరం.

రైల్వేకు ఎంతో ఆదాయం చేకూరుస్తున్న గోదావరి రైల్వే స్టేషను అభివృద్ధికి నోచుకోక, యదాతథంగా వుండడం, రెండు సంవత్సరాలుగా నిర్మించిన రెండో లైను, ప్లాట్ ఫారము, అందుపై అధికారులు శ్రద్ధచూపకపోవడం ఆశ్చర్యంగా వుంది. ఇకనైనా రైల్వే వారు వెంటనే చర్యలు తీసుకొని ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను.

ఇట్లు,
"రాజన్న"
రాజమహేంద్రవరం.

ప్రాంతీయ భాషల నుడికారాలు, సామెతలు

హిందీలో చేర్చుకోవాలని గాడ్గిల్ విజ్ఞప్తి

అలహాబాదు, జనవరి 3 :—

భారతదేశంలోని వివిధ ప్రాంతీయ భాషలలోని సామెతలను, నుడికారాలను చేర్చుకుని హిందీ భాషను అభివృద్ధి చేయాలని పంజాబు గవర్నర్ శ్రీ యన్. వి. గాడ్గిల్ నేడు హిందీ భాషావాదులకు సూచించారు.

హిందీ సాహిత్య సమ్మేళన విద్యాపీఠ స్నాతకోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ, జాతీయ భాషగా హిందీని రాజ్యాంగం గుర్తించినప్పటికీ, దేశం ప్రజలందరు ఆ భాషను తమంతట తామే జాతీయ భాషగా అంగీకరించినప్పుడే హిందీ భాషకు ప్రముఖస్థానం రాగలదనిఅన్నారు.ప్రజలు అంగీకరించినప్పుడే హిందీ ప్రభుత్వభాషగా గుర్తించబడగలదని శ్రీ గాడ్గిల్ స్పష్టంచేశారు. దేశంలోని ప్రాంతీయ భాషలలో ఉన్న ముఖ్యమైన సామెతలను, నుడికారాలను హిందీలోకి చేర్చుకోవడం చాల అవసరమన్నారు. ప్రజలకు సుబోధకంగా ఉండటానికి వీలుగా అవసరమైన దీర్ఘ సమాసాలు, ఛాందస ధోరణులు విడనాడాలన్నారు. హిందీ జాతీయ భాషగా మాత్రమే కాక, అంతర్జాతీయ భాషగా గుర్తింతబడాలని తను కోరుచున్నానని గాడ్గిల్ అన్నారు.

హిందీని ప్రచారం చేసే బాధ్యత ప్రధానంగా హిందీవాని ప్రాంత ప్రజలపై ఉన్నదన్నారు. ఇతరులపై హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి హిందీవాదులు ప్రయత్నించరాదన్నారు. భారతదేశంలో హిందీ భాషను మాట్లాడే ప్రజలు నూటికి 22 వంతులు మాత్రమే కలరన్న విషయం గుర్తించడం అవసరమని గాడ్గిల్ అన్నారు.

రాజ్యాంగ రీత్యా 1965 నాటికి హిందీ అధికార భాషగా గుర్తించబడాలని ఉన్నప్పటికీ, పార్లమెంటులో ఇటీవల జరిగిన చర్చలవల్ల, అధికార భాషా సంఘం సమర్పించిన నివేదికవల్ల హిందీ భవిష్యత్తు అగమ్యస్థితిలో పడిపోయిందని శ్రీ గాడ్గిల్ అన్నారు. 1965 తరువాత కూడ హిందీతోపాటు ఇంగ్లీషు ఉపయోగించడం జరుగుతుందని, చెబుతూ, దీన్నిబట్టి చూస్తే దేశాన్ని రెండు భాషలు మాట్లాడే జాతిగా రూపొందించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తోస్తున్నదని, శ్రీ గాడ్గిల్ అన్నారు. హిందీని ప్రభుత్వ భాషగా గుర్తిస్తూ స్పష్టంగా అధికార ప్రకటన చేయడం అవసరం అన్నారు.

లిపి గురించి మాట్లాడుతూ దేవ నాగరలిపి చాల ఉత్తమమైనదని వివిధ ప్రాంతీయ భాషల పదాలను దేవనాగరలిపిలో వ్రాసినప్పటికీ ఉచ్చరించడం సులభమని ఆయన వివరించారు.

రైల్వేమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఈ స్నాతకోత్సవానికి ప్రారంభోత్సవం జరిపారు.

జయసింహచే సెంచరీ

హైదరాబాదులో రంజీ పోటీలు

హైదరాబాదు, జనవరి 3:—

ఆంధ్ర హైదరాబాదు జట్లులకు ఇక్కడ జరుగుచున్న రంజీ క్రికెట్ పోటీలకు హైదరాబాదు జట్టు కెప్టెన్ జయసింహా 124 పరుగులు చేశారు. 332 పరుగులు చేసి హైదరాబాదు జట్టు నేడు ఔటు అయింది. మొదటి ఇన్నింగ్సులో ఆంధ్రజట్టు 266 పరుగులు చేసింది.

న్యూఢిల్లీ, జనవరి 4:—

ప్రధాన మంత్రి నెహ్రూ ఇవ్వాళ మధ్యాహ్నము బొంబాయి నుంచి ఢిల్లీకి తిరిగివచ్చారు.

యస్.యస్.యల్.సి. పరీక్షా ఫలితాలు

అక్టోబరు 1959 లో జరిగిన యస్. యస్. యల్. సి. పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు.

ANDHRA 'VARSITY

Private Candidates—Regular

SRIKAKULAM

1 4 to 6 9 10 19 20 22 23 25 30 to 35 39 40 43 45 to 48 50 52 55 to 58 60 62 63 65 71 73 75 77 80 83 85 86 88 97 98 102 to 104 110 111 116 117 121 128 132 133 139 142 145 147 153 158 159 167 169 172 173 180 182 183 190 193 198 199 206 14 19 21 22 35 42 to 45 47 51 55 58 60 to 62 67 70 72 73 76 80 82 85 94 97 302 04 11 12 17 19 23 28 29 32 33 42 45 48 49 51 53 60 62 67 67A 410 412 414 18 19 25 26 29 30 35 39 42 48 53 62 63 66 68 69 75 76 89 92 93 97 to 99.

501 2 5 7 8 12 13 15 to 18 24 25 31 34 to 36 38 43 45 47 to 49 55 63 68 71 74 77 80 to 82 92 93 95 98 601 2 4 6 10 12 15 17 18 24 31 33 to 35 39 40 45 53 57 58 61 to 63 66 to 68 74 to 76 79 81 83 87 92 to 94 96 98 700 to 703 10 12 13 15 to 17 19 20 41 44 and 45.

VISAKHAPATNAM

748 54 57 58 70 73 75 to 77 79 to 81 84 89 91 94 99 801 2 9 10 12 15 19 to 21 23 25 29 to 32 34 35 37 41 46 to 48 51 52 53 56 60 to 62 66 67 70 72 to 74 77 78 84 85 89 96 98 to 900 1 6 8 9 17 19 21 23 26 28 30 36 43 48 51 53 55 58 69 73 76 79 80 84 85 90 91 95.

1001 2 4 5 11 13 15 17 to 19 26 28 34 35 37 42 44 51 57 64 69 71 73 76 81 87 to 89 113 16 18 25 28 29 31 34 38 to 40 42 46 47 49A 51 54 58 to 61 66 69A 72 to 75 81 83 86 to 89 203 5 20 to 23 26 to 28 32 34 to 45 52 76 81 86 88 93 94 99 301 to 3 5 to 8 10 12 14 to 16 18 to 20 22 23 26 30 35 38 39 49 51 to 53 55 58 to 61 63 76 83 84 86 to 88 90 96 97 403 5 9 to 12 15 17 18 21 24 27 to 29 34 40 43 50 53 54 60 65 66 73 78 80 96 530 32 to 34 37 38 42 53 62 to 64 74 to 76 78 80 83 85 89 91 603 6 8 12 14 18 19 21 to 24 26 30 32 to 35 41 48 51 to 57 59 61 64 65 67 to 69 72 73 75 76 78 79 85 88 90 91 93 95 99 700 2 3 7 10 11 18 21 22 26 31 44 46 to 48 50 51 62 68 70 71 73 76 78 to 80 82 84 86 87 89 90 93 94 96 98 800 2 3 9 12 14 17 19A 45 47 54 56 58 63 69 71 75 79 82 86 to 1888.

EAST GODAVARI

1899 901 2 5 6 9 16 22 27 29 30 33 to 35 44 48 50 57 60 68 73 74 76 to 78 80 81 83 85 88 89 91 93 96 to 99.

2000 01 03 05 06 10 to 15 22 to 25 27 to 29 32 33 35 43 45 47 49 50 52 60 to 62 64 to 66 69 to 73 75 78 80 to 82 84 to 86 88 90 91 94 95 98 102 03 08 10 12 14 16 18 19 22 24 25 27 28 31 to 33 35 36 40 42 to 44 47 to 50 52 54 to 56 59 61 62 63 66 69 70 73 77 78 81 82 84 86 88 89 92 202 8 13 16 21 23 25 27 30 32 to 34 39 40 43 51 54 56 57 60 71 74 to 82 84 to 89 92 95 99 301 4 6 10 to 13 18 19 21 22 24 26 31 34 36 37 39 41 to 43 46 48 56 61 62 64 71 72 76 78 79 82 83 85 to 87 90 94 402 to5 9 10 15 19 20 22 to 24 26 29 31 32 38 39 44 45 47 52 to 56 58 to 60 62 to 64 67 69 70 73 74 80 85 90 93 96 99 500 to 2 5 9 17 22 23 26 27 30 36 42 48 49 54 60 61 69 70 73 to 75 78 80 84 to 88 90 94 95 98 99 602 3 5 to 10 12 20 23 27 28 33 to 35 40 79 to 81 83 to 84 87 89 90 92 94 95 700 4 5 7 9 12 25 29 38 46 48 49 51 55 58 59 66 68 to 70 72 76 77 80 82 85 87 90 91 93 94 96 98 99 801 2 5 8 9 14 15 19 to 21 24 25 and 53 55 57 59 65 74 75 78 82 83 85 to 90 93 94 902 10 12 15 16 25 28 to 32 34 35 37 39 41 42 45 51 58 60 61 64 to 67 71 72 75 80 82 92 93 95.

3002 to 4 8 16 22 23 27 28 32 34 38 41 49 56 61 63 67 72 73 83 93 96 to 98 100 4 6 to 8 10 13 14 16 18 21 22 24 25 28 30 33 36 37 40 41 43 46 47 50 56 59 64 to 66 68 74 to 77 82 84 86 89 94 96 99 200 3 6 19 30 32 34 36 39 52 56 58 64 68 69 74 76 85 86 88 90 91 95 99 300 2 4 6 17 18 27 31 35 36 40 41 50 53 to 56 59 66 69 to 71 73 75 78 80 96 411 12 16 20 21 28 to 30 34 36 46 48 52 53 61 75 77 78 84 87 88 93 504 07 14 17 21 28 32 43 49 52 56 59 to 61 69 76 80 605 15 26 34 37 38 43 49 51 51A 52 715 33 34 38 40 43 52 56 58 61 62 68 69 72 to 76 87 88 92 95 98 800 4 5 10 19 30 34 71 80.

WEST GODAVARI

3883 84 86 95 97 98 900 2 3 5 8 9 12 to 14 20 23 28 29 34 43 45 46 48 55 65 66 68 73 75 to 79 82 83 85 87 88 90 92 93 95 96 99.

4000 3 8 10 11 13 14 17 19 22 to 32 36 to 40 42 43 45 to 47 50 to 52 55 63 66 67 69 71 72 75 77 to 79 85 86 90 94 96 98 106 10 15 16 18 19 24 28 31 36 40 42 45 47 49 50 54 56 57 to 59 62 64 68 71 76 80 to 82 86 87 90 93 96 98 to 200 7 22 29 32 39 47 48 51 56 60 to 63 66 70 74 82 87 93 94 96 97 300 2 5 8 12 13 15 16 23 28 29 31 34 37 42 43 58 to 60 62 64 67 to 69 74 77 79 80 84 to 86 88 89 99 400 3 to 9 14 to 16 18 19 23 to 25 29 34 41 43 46 49 to 51 54 58 60 62 64 65 71 72 74 75 80 to 82 84 to 86 88 91 95 501 5 6 10 11 19 20 22 25 28 30 to 33 36 37 39 40 45 46 54 57 59 61 to 63 65 70 73 74 79 81 to 83 86 89 91 92 97 600 1 3 4 7 9 11 13 14 19 20 23 24 28 30 33 34 36 37 42 to 44 48 52 54 to 58 60 64 65 67 74 76 79 83 to 85 95 763 65 68 69 73 to 76 82 89 95 802 16 20 22 29 30 32 36 44 47 48 50 to 52 57 59 63 70 to 73 75 90 91 96 903 10 13 14 20 23.

KRISHNA

4955 59 60 62 to 67 72 to 74 76 81 88 91 94 96 97.

5002 to 4 8 11 14 24 26 31 to 34 36 38 42 to 44 48 53 55 58 60 61 65 69 to 71 74 to 77 79 80 87 88 92 93 96 to 98 101 4 13 17 21 26 28 30 33 36 38 39 41 42 45 47 49 to 54 56 57 59 64 to 67 69 72 75 79 80 82 84 86 89 91 to 93 96 200 to 2 5 6 9 12 to 15 17 19 to 21 25 27 30 33 to 35 39 40 42 45 49 51 to 57 62 65 66 72 73 79 88 89 93 95 303 4 8 9 11 17 18 23 30 32 37 to 39 42 47 to 49 51 54 56 60 62 63 65 71 74 87 93 94 96 99 400 3 4 14 20 25 26 28 32 34 35 38 40 42 44 46 48 50 52 54 to 57 61 66 68 71 to 73 76 78 80 82 84 85 87 90 93 97 98 500 8 10 12 14 15 19 23 24 27 29 30 32 33 35 36 39 44 44A 45 47 50 51 53 56 58 59 62 64 65 67 68 72 to 75 77 to 80 83 84 86 to 92 95 96 98 604 5-A 6 to 8 11 18 20 25 29 31 34 36 72 to 78 80 84 93 99 706 8 10 12 13 17 20 22 33 35 37 39 41 48 52 54 57 61 62 68 70 72 74 to 77 79 82 84 91 93 97 99 803 5 13-A 14 16 23 25 52 53-A 54 55 59 61 to 65 69 73 79 84 to 86 89 95 to 97 99 to 901 4 5 8 to 12 16 20 21 23 25 27 30 32 34 to 36 39 40 49 58 65 66 78 80 to 82 84-A 90 95 98.

6004 5 11 18 21 25 28 29 31 32 34 37 40 44 49 50 52 54 60 72 to 74 78 to 80 82 to 86 91 93 to 97 100 6 10 11 13 15 16 31 to 33 37 38 40 to 42 44 46 to 48 49 to 51 57 58 60 63 64 66 68 71 73 76 79 80 85 86 90 91 94 to 97 201 2 7 9 10 13 14 16 18 to 23 25 to 28 31 to 33 35 41 to 43 45 47 49 50 54 56 57 59 61 63 66 70 72 75 77 78 81 84 87 88-A 95 97 99 303 5 7 11 46 to 51 54 to 57 63 64 70 79 80 82 to 86 89 93 98 400 8 9 13 20 25 29 32 34 56 58.

GUNTUR

6465 66 69 71 73 74 77 85 86-A 87 to 91 94 97 98 500 to 7 9 11 12 16 22 24 26 34 35 40 42 43 47 48 50 51 53 54 57 60 67 70 73 74 76 79 81 82 86 87 89 92 94 to 98 602 to 5 9 to 11 14 16 17 19 20 22 25 to 28 31 to 33 35 to 39 41 43 46 49 to 52 55 56 60 64 70 74 77 to 80 83 86 90 97 to 701 3 6 7 10 13 20 21 23 25 to 27 29 to 31 34 36 37 39 40 43 44 46 51 54 56 59 60 62 63 67 69 70 73 75 77 82 84 86 87 89 90 92 93 95 96 98 99 801 3 7 8 10 13 15 20 22 23 27 30 31 33 40 43 44 46 to 51 53 to 55 59 63 to 69 73 to 75 79 to 81 84 85 88 to 93 96 98 907 17 20 32 46 47 49 57 58 64 66 69 70 75 79 80 84 88 90 93.

7001 2 4 5 8 10 12 18 23 27 30 32 34 40 41 43 to 46 50 54 55 58 to 60 62 65 67 69 70 73 74 76 83 84 86 96 97 99 104 5 7 8 10 11 18 27 to 29 33 35 43 45 47 49 53 56 to 61 63 65 69 73 74 76 to 78 80 to 82 87 93 96 98 99 201 2 4 10 to 12 14 17 18 22 24 26 27 30 32 38 39 45 46 49 50 54 57 60 to 67 76 77 81 84 85 89 to 91 98 98-A 99 300 3 4 10 12 to 15 19 22 24 27 28 30 31 35 37 to 39 43 47 49 to 51 53 54 56 63 71 73 75 77 78 80 84 86 93 94 96 98 400 4 5 9 13 16 26 84 85 503 6 9 11 12 16 to 18 21 to 23 25 26 27 43 47 to 51 53 55 58 60 72 73 76 79 82 84 90 91 95 97 98 600 2 4 9 13 to 16 20 to 22 24 to 26 32 to 34 36 37 39 to 41 43 46 48 to 53 55 62 to 65 69 76 77 79 82 85 86 90 724 38 40 41 43 47 48 52 53 57 60 63 64 70 80 87 88 92 to 95 97 802 5 6 10 13 to 15 19 20 27 28 30 33 35 37 to 40 43 45 48 50 52 54 56 63 to 65 68 to 70 73 to 77 79 to 82 85 86 88 90 91 93 98 99 901 to 4 8 12 15 16 20 21 23 25 to 28 30 35 to 38 40 42 to 44 48 54 to 56 59 61 63 64 66 69 70 72 to 74 76 79 87 to 89 97.

8001 4 6 8 10 16 18 20 24 33 35 38 41 43 to 45 47 50 to 54 56 58 60 62 63 65 67 to 72 78 79 81 92 94 95 97 104 6 to 8 11 to 14 23 to 25 28 31 32 34 36 39 to 41 43 44 47 48 50 52 53 58 59 61 63 to 65 67 to 69 72 204 to 6 10 14 16 24 28 31 33-A 34 39 53 59 60 62 64 67 69 72 74 to 76 80 84 86 89 93 to 95 97 to 300 18 23 25 26 28 32 41 48 50 52 to 55 58 59 61 64 66 72 78 80 81 84 85 87 88 93 96 98 401 to 3 8 9 16 19 to 21 29 33 34 37 39 39-A 40 40-A 41 43 44 46 51 57 58 65 67 69 to 76 78 81 82 85 87 88 90 92 95 to 97 500 4 5 8 9 14 15 16 18 19 22 23 25 26 30 34 to 38 40 to 42 45 46 48 50 51 53 54 57 61 62 63 65 69 72 80 81 84 86 87 91 97 to 99 601 2 6 to 9 15 18 23 25 27 28 33 34 37 39 42 to 46 49 54 58 60 62 77 81 82 85 86 89 91 92 94 96 to 98 708 12 13 15 22 47 to 49 51 55 56 58 62 68 70 to 72 80 83 93 94 98 99 801 6 7.

Private Candidates—Teachers

SRIKAKULAM: 12827, 33 to 35 and 12880.
VISAKHAPATNAM: 12939 only.
EAST GODAVARI: 12963 only.
WEST GODAVARI: 13003 and 13025.
KRISHNA: Nil.
GUNTUR: 13049 13082 and 13086.

SRI VENKATESWARA UNIVERSITY

Private Candidates Regular

NELLORE

The following is the provisional list of Register Numbers of the Secondary School Leaving Certificate holders who appeared for the Public Examination in October, 1959 and are declared elegible for admission into courses of study of the Andhra and Sri Venkateswara Universities in the year 1960-61 and succeeding years. This provisional list is subject to final confirmation by the Universities.

8819 20 23 26 27 29 33 34 49 54 57 to 60 64 67 69 to 73 75 to 77 79 81 83 86 90 95 to 902 4 5 10 11 14 17 26 31 32 34 to 36 39 40 42 43 46 49 52 to 54 58 64 to 71 79 to 82 86 87 89 91 92 94 to 96 98 99

9001 2 4 5 11 14 19 22 23 25 to 27 33 34 37 40 43 46 50 to 52 54 56 to 59 61 to 63 66 70 72 73 75 77 79 82 to 87 89 91 92 94 96 98 99 102 6 10 12 14 17 to 19 26 35 36 41 46 49 52 55 56 59 64 69 71 75 77 80 82 90 to 92 95 99 201 to 4 6 to 8 12 to 16 19 26 28 29 34 to 36 38 39 41 43 45 47 49 50 54 55 60 62 66 67-A 332 35 39 to 41 43 48 50 54 55 58 59 64 65 67 69 72 75 76 82 83 87 88 91 92 97 406 11 12 14 20 to 24 26 28 29 35 36 37 42 45 to 47 49 51-A and 9493.

KURNOOL

9504 5 10 20 35 40 44 51 50 60 62 65 83 90 to 92 94 95 605 13 25 26 44 49 58 60 62 65 69 71 72 74 75 79 80 83 86 89 90 94 96 97 700 3 5 6 9 27 30 to 32 37 39 40 44 47 52 54 58 61 68 70 71 74 to 76 82 85 87 89 90 98 800 1 7 11 12 14 15 17 19 21 23 29 31 38 43 50 51 58 60 943 45 46 48 51 52 54 56 58 59 64 66 67 72 to 74 76 to 81 83 85 89 90 98 99 100.

10001 12 15 28 30 34 to 36 38 39 42 44 to 46 49 51 57 62 84 85 88 91 93 102 4 9 11 to 13 15 20 24 33 41 44 45 47 to 49 69 79 80 82 85 87 88 94 98 200 2 11 12 18 19 21 27 28 30 36 37 40 to 43 48 50 54 to 60 62 62-A 65 90.

ANANTAPUR

10308 10 14 16 17 19 to 21 23 to 26 28 to 31 36 to 38 40 45 to 47 59 62 67 72 73 79 83 to 88 90 96 99 400 4 5 9 11 12 21 30 31 33 36 to 38 42 44 to 46 50 51 53 60 61 63 67 69 70 86 87 94 500 2 3 5 10 11 17 to 19 26 28 to 33 35 38 42 43 46 49 to 51 58 60 61 67 68 71 74 to 79 81 84 85 89 90 94 98 600 1 4 12 13 15 17 19 to 21 23 29 32 33 39 43 45 47 48 50 to 53 60 to 62 66 68 70 72 to 75 82 83 85 to 87 90 96 701 3 9 14 15 18 20 21 23 26 28 33 39 41 46 48 50 54 56 to 58 64 65 69 71 to 74 78 79 84 90 92 93 95 802 8 10 15 17 24 25 27 29 31 to 34 36 39 to 41 48 50 52 57 to 59 70 75 79 80 82 84 85 91 99 906 9 13 14 18 22 to 26 55 82 83 86 87 93 97

11001 to 3 5 to 7 9 12 17 19 21 29 32 35 36 39 42 46 49 51 53 55 56 56-A 57-A 58 61 66 to 69 72 77 78 86 89 91 93 95 to 97 101 7 17 18 20 25 to 27 29 30 32 42.

CUDDAPAH

11145 48 49 51 53 56 59 63 65 to 67 69 72 73 78 79 84 86 87 91 95 97 201 to 06 08 to 10 12 13 16 18 to 23 26 27 33 35 37 39 40 42 43 45 46 49 53 55 56 58 61 64 67 68 70 72 74 77 81 85 to 87 90 91 93 95 96 98 300 01 03 05 08 12 to 14 17 18 21 25 26 30 32 37 38 40 45 47 to 49 56 57 61 65 84-A 85 93 95 to 97 400 01 03 05 to 07 09 10 14 16 19 21 26 30 31 34 35 37 39 to 43 45 46 48 50 55 62 63 67 to 71 73 75 to 81 85 86 91 92 94 95 97 504 13 to 15 18 20 23 to 25 29 34 35 37 38 44 50 53 53-A 58 to 60 63 65 to 67 75 76 79 80 618 20 21 24 27 30 35 37 to 39 43 45 47 51 52 54 55 58 59 64 to 66 68 78 79 82 94 96 98 to 700 06 09.

CHITTOOR

11730 31 35 38 42 44 45 50 52 54 to 58 60 66 68 69 71 73 to 76 78 80 83 84 87 93 96 98 to 803 05 06 08 09 11 14 16 19 20 23 to 25 27 32 33 38 42 46 to 48 50 51 54 56 to 59 923 27 30 32-A 33 42 44 to 46 48 50 52 53 59 62 64.

12003 05 07 09 10 15 22 32 36 43 49 50 52 53 55 59 62 63 78 79 82 85 86 91 to 93 96 to 99 102 05 06 09 10 12 to 17 24 27 31 33 35 40 43 44 51 55 56 62 63 66 67 71 90 91 94 95 200 02 to 04 09 11 25 27 33 37 38 41 to 43 48 51 53 57 64 to 67 75 to 77 82 86 88 to 91 96 99 300 04 06 08 10 to 13 15 19 20 24 25 28 to 31 33 to 39 46 47 49 51 52 54 55 58 61 63 67 69 70 74 78 to 80 82 83 86 to 88 93 to 95 400 02 03 05 06 09 10 13 15 21 22 24 25 28 32 38 39 44 45 48 50 52 53 57 59 62 63 65 67 71 73 76 78 80 to 82 89 91 92 94 97 99 501 04 to 06 08 11 to 13 16 18 to 21 24 71 to 74 77 79 83 86 89 91 95 96 98 600 01 03 04 17 to 20 22 26 27 38 39.

HYDERABAD

12642 44 to 46 52 to 54 57 to 59 62 65 67 69 70 72 73 75 to 81 84 to 86 89 90 92-A 93 94 96 to 99 703 to 06 08 10 20 23 24 34 to 36 44-A 61 65 72 73 75 76 and 80.

Private Candidates—Teachers

NELLORE: 13096 98 125 and 13129.
KURNOOL: Nil.
ANANTAPUR: 13176 Only.
CUDDAPAH: 13209 Only.
CHITTOOR: 13221 Only.

PRIVATE (OSSLC)

Andhra University

VISAKHAPATNAM: 12795 Only.
EAST GODAVARI: 12799 Only. 12801 and 12802.
GUNTUR: 12813 and 12815.

Sree Venkatesvara University

NELLORE: Nil.
KURNOOL: 12818 19 and 21.
CHITTOOR: 12825.

The results of the candidates whose S.S.L.Cs. are not received for completion or those held under objection or those reported to have resorted to malpractice at the Public Examination are withheld. The results of the underaged candidates belonging to Sri Venkateswara University are withheld. Separate communication will be sent to such underaged eligible candidates.

Such of the private candidates who have appeared for the SSLC Public Examination, October, 1959 and are desirous of appearing for the SSLC Public Examination, March 1960, may remit the fee of Rs. 16|- if they are offering for four or more subjects and Rs. 11|- if they are offering three subjects or less from 5-1-1960 to 20-1-1960 and submit their applications with enclosures on or before 22-1-1960. Belated applications will not be accepted even on payment of penal fee. Applications from the candidates other than those who appeared for October, 1959 will not be accepted.

ప్రకటన

జనతా కాలేజి, గుంటూరు 1.

కనీసము ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్, ప్యాసైనవారు భారత రాష్ట్ర ప్రభుత్వములచేరిక్లైజు కాబడి, గొప్ప ఉద్యోగ అవకాశములుగల ఎ. సి. డబ్ల్యు. ఎ.(లండన్) ఎ. ఐ. సి. డబ్ల్యు. ఎ. (ఇండియా) తప్పినవారు డి. కాం (ఢిల్లీ, బొంబాయి) కోర్సులు చదువవచ్చును.

క్లాసులు ప్రారంభం: 15—1—1960.
పూర్తి వివరములకు రు 1 లు ఎం. ఒ. పంపవలెను.

డా. కె. వి. యస్. రావ్, ప్రిన్సిపాల్.

మానవ జీవితాన్ని సుఖమయంచేయాలి

శాస్త్రజ్ఞులకు శ్రీ శ్రీప్రకాశ విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 3:—

వైజ్ఞానిక రంగంలో ఘనతర విజయాలు సాధిస్తున్నప్పటికీ మానవ జీవితంలో తృప్తి, సుఖం కానరావడంలేదని, కావున మానవజాతికి సంతృప్తిని, ఆనందాన్ని కలిగించడానికి అనుసరించదగు విధానాలను అమిత జ్ఞాన సంపన్నులగు శాస్త్రజ్ఞులు కనుగొనవలెనని బొంబాయి గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ నేడు ఇక్కడ భారత విజ్ఞాన శాస్త్రసభ 47 వ సమావేశానికి హాజరైన ప్రతినిధులకు స్వాగతం చెబుతూ విజ్ఞప్తి చేశారు.

వైజ్ఞానిక శాస్త్ర పురోభివృద్ధితో పాటు మానవజీవితం సుఖవంతం కాకపోవడం విచారకరమని, మానవకోటి సంతృప్తితో సుఖవంతమైన జీవితాన్ని గడపడానికి వైజ్ఞానిక శాస్త్రాలు తోడ్పడం లేదని అర్థమవుతున్నదని ఆయన తెలిపారు.

వైజ్ఞానిక రంగంలో సాధించే ఘనతర విజయాలు మానవకోటికి సుఖాన్ని చేకూర్చని పక్షంలో అవి నిష్ప్రయోజనం కాగలవని ఆయన పేర్కొన్నారు.

మన ప్రాచీన మతాన్ని అనుసరించి కామ క్రోధ మద మాత్సర్యాదులే మానవునికి పరమ శత్రువులు అనీ, అవే ప్రపంచంలో అన్ని కల్లోలాలకు కారణ భూతములనీ, వాటిని నిర్మూలించి మానవకోటికి సుఖప్రాప్తి కలిగించడానికి శాస్త్రజ్ఞులు తోడ్పడవలెనని శ్రీ శ్రీప్రకాశ విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు ప్రారంభోత్సవం జరిగిన తర్వాత ఈ వారంలో వివిధ సమావేశాలు జరిపి ప్రత్యేకమైన శాస్త్ర సమస్యలు గురించి చర్చించడానికి కొన్ని ప్రత్యేకమైన సంఘాలుగా సభవారు విడిపోయినారు.

అమరావతిలో బియ్యం మిల్లు

మంగళగిరి: జనవరి 3:—

గుంటూరు జిల్లా అమరావతి క్షేత్ర ప్రాంతములలో చెరువుల క్రింద చాలాభూములు సాగవుతూ వరిపంట పండు తున్నది. ఇక్కడ ధాన్యం బియ్యంగా మార్చు కొనుటకు మిల్లు సౌకర్యంలేక రైతులు చాలా ఇబ్బందులు పడు తున్నారు. బియ్యం ఇతర ప్రాంతాల నుంచి హెచ్చు ధరలకు కొనవలసి వస్తున్నది. నాగార్జున సాగరు క్రింద ముందు ముందు చాలా భూములు వరిపంటకు వచ్చి చాలా హెచ్చు వరిపంట పండనుగాన ప్రభుత్వము వారు కో ఆపరేటివ్ పద్ధతిమీదగాని, ఇతరులను ప్రోత్సాహపరిచిగాని ఒక రైస్ మిల్లు ఏర్పాటు చేయించి రైతులకు సౌకర్యములు కల్పించ మని కోరు తున్నారు. (మ. వి.)

శాస్త్ర ప్రవీణులకు విదేశ నివాసాపేక్ష

కూడదని నెహ్రూ విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 4:—

విదేశాలలో ఎక్కువ ఆకర్షణలు, సౌకర్యాలు ఉన్నవనే సాకుతో భారతీయ శాస్త్ర పరిశోధకులు కొందరు విదేశాలలో ఉండిపోవడం శోచనీయమని శ్రీ నెహ్రూ అన్నారు.

స్వదేశీయులపట్ల కొన్నిబాధ్యతలు, బంధనాలు తమకు ఉన్నవనే సంగతి ఈ శాస్త్రవేత్తలు విస్మరించరాదని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

శాస్త్రీయ పరిశోధక కార్యకర్తల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ పై విధంగా అన్నారు.

భారత దేశంలో ప్రస్తుత పరిస్థితులలో ఆకర్షణలు, సౌకర్యాలు ఎక్కువగా లేనిమాట నిజమే అయినా, అభివృద్ధికోసం కృషిచేస్తున్న దేశం కాబట్టి శాస్త్రవేత్తలందరూ తమ తమ కృషిని ఇక్కడే సాగించాలనీ, తోడ్పడాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ ఇలా ప్రసంగించారు: "ఇటువంటి సంఘం ఒకటి ఉన్నట్లు మాకు తెలియదు. ఈ సంఘానికి ప్రభుత్వ సహాయం కావాలని అధ్యక్షుడు శ్రీ మహలనోబిస్ చెప్పారు. దీనిని ప్రభుత్వం నెలకొల్పలేదు. ప్రభుత్వం ఎందువలన సహాయం చేయాలో బోధపడడం లేదు. ప్రభుత్వానికి అనేక సమస్యలు ఉండనే ఉన్నాయి. శాస్త్ర పరిశోధన కార్యకర్తలుకూడ కార్మిక సంఘాలలాంటి సంఘాలను స్థాపించు కొనవచ్చునేమో నేను చెప్పలేను. పరిశోధనలు పెరుగుతున్నాయి. కార్యకర్తల సంఖ్య పెరుగుతున్నది. వారి పరిశోధన మెరుగుకావడం ఎలా అనేదే ప్రశ్న. ప్రభుత్వము, వాణిజ్య సంస్థలు, విద్యాలయాలుకూడా పరిశోధనలు సాగిస్తున్నాయి.

"ప్రభుత్వమే శాస్త్రీయ పరిశోధనకు అసంఖ్యాకంగా కార్యకర్తలను నియమించుతున్నది. ఇంకా అనేక పరిశోధనా సంస్థలు నెలకొననున్నాయి. విశ్వవిద్యాలయాలుకూడా పరిశోధనలను విస్తృతంచేస్తున్నాయి. పరిశోధకులకు ఏమైనా ప్రయోజనాలు చేకూర్చడం ముఖ్యమే కానీ, ఈ పరిశోధనలమూలంగా దేశాభ్యుదయం సాధించడం ముఖ్యం. దానికి అనువుగానే ఏ పనైనా జరగాలి. నేను, శాస్త్ర పరిశోధన శాఖ మంత్రితో ఈ విషయమై మాట్లాడాను. పరిశోధకులకు తగు సౌకర్యాలను కల్పించాలని నిశ్చయించాము."

శ్రోతలకు దూరంగా వేదిక ఏర్పాటు

శ్రీ నెహ్రూ విచారం

బొంబాయి, జనవరి 4:—

సైన్సు కాంగ్రెసు మహాసభలో ఏర్పాటు చేసిన వేదికను చూసి శ్రీ నెహ్రూ ఇకముందు తాను ఇటువంటి సమావేశాలకు రాకుండా ఉంటే బాగుంటుందన్నారు.

"దీని మూలాన శ్రోతలకు, ఏర్పాట్లు చేసిన వారికి, ఉపన్యాసం చెప్పడానికి వచ్చిన వారికీ, అందరికీ కష్టం కలిగింది. నేనింక ఇటువంటి సభలకు రాను. ఇలా అంటున్నందుకు మీరు క్షమించాలి" అన్నారు శ్రీ నెహ్రూ.

శ్రోతలకు ఇంతదూరానవేదిక ప్రసంగించడం తనకు అలవాటు లేదనీ, వచ్చిన ప్రతినిధులలో ఒక్కరినీ తాను గుర్తించలేక పోయినానని శ్రీ నెహ్రూ విచారపడ్డారు. పైగా తాను మాట్లాడే చోటున, ముఖానికి ఎదురుగా సూర్యకిరణాలు వచ్చి పడ్డాయని శ్రీ నెహ్రూ చెప్పారు.

తర్వాత బొంబాయి విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ అద్వానీ కృతజ్ఞతాభివందనలు తెలియ జేస్తూ వేదిక ఏర్పాట్లలో జరిగిన తికమకలకు విచారం వెలిబుచ్చారు.

జపానులో హిమవర్షం

అయిదుగురు మరణించినట్లు వార్త

టోకియో, జనవరి 3:—

జపాను ఆల్ప్సు పర్వతాలనుండి బయల్దేరిన మంచు పర్వాల ఫలితంగా అయిదుగురు మరణించారని తెలుస్తోంది.

జపాను ఆల్ప్సులోని 6,000 అడుగుల ఎత్తుగల హిమవర్షం ఫలితంగా అయిదుగురు స్కీయర్లు మరణించినట్లు పోలీసులు తెలియజేశారు. స్కేటింగుకి వెళ్ళిన, ఈ అయిదుగురి బృందం ఇళ్ళు చేరకపోయేసరికి నేడు 20మంది పోలీసు సిబ్బంది పర్వతాలలో వెదక డానికి బయల్దేరారు.

జపాను పర్వతాలలో ఇంకా ఎనిమిదిమంది కనిపించడం లేదని తెలుస్తోంది.

వాయుభక్షణే అనుకూలమంట

లండను, జనవరి 4:—

డాక్టర్ బర్బరా మూర్ అనే 56 సంవత్సరాల ఆహార శాస్త్రవేత్త నిన్న రేడియోలో ప్రసంగిస్తూ అప్పుడప్పుడు వాయు భక్షణ మాత్రం చేసి బతకాలనిపిస్తుంది — అన్నారు.

ఇటీవల ఈమె ఎడింబరో నుంచి లండనుకు ఒక వారంరోజుల్లో 373 మైళ్ళు కాలినడన ప్రయాణం చేశారు.

ఆరేడేళ్ళుగా తను కాయగూరలు, పళ్ళరసాలు మాత్రమే తీసుకు బతుకుతున్నట్లు తెలియజేశారు.

"ఈ పళ్ళరసాలుకూడా మానివేసి వాయుభక్షణ మాత్రం చేసి బతకాలని అనిపిస్తూంటుంది. అప్పుడప్పుడు పర్వత ప్రాంతాలలో ఉండేటట్టు ఐతే రెండు మూడు నెలలకి ఒక్కసారి అలా భక్షణం వీలవుతుంది నాకు" అన్నారు ఆవిడ.

సౌర కుటుంబపు వయస్సు

4, 950, 000, 000 సంవత్సరాలకి నిర్ణయం

బర్కిలీ, జనవరి 3:—

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ జాన్ హెచ్. రేనాల్డ్సు ఉత్తర డకోటాలోని రిచర్డ్‌టన్‌లో 40 ఏళ్ల క్రితం పడిన ఉల్కను పరిశీలించి, సౌరకుటుంబపు వయస్సు 4,950,000,000 సంవత్సరాలు ఉంటుందని అన్నారు.

ఈఉల్కలోని రేడియో ధార్మిక వాయువు, ఎక్సినాన్ 129, పరిమాణాన్ని లెక్క కట్టడం జరిగిందన్నారు. ఇదివరకు చూసిన ఏ పదార్థంలోని దుర్లభమైన యీ వాయువు యింత కొంతం లభించలేదని అన్నారు.

అయొడిన్ 129 లోని రేడియో ధార్మిక శక్తి క్రమంగా క్షీణించడం వల్ల యీ వాయువు ఉత్పన్న మౌతుందని తెలుస్తోంది.

ఇదివరకు భూగర్భ శాస్త్రజ్ఞులు గుణించిన లెక్కలతో యీ లెక్కలుగూడా సరిపోయాయి. అప్పటి లెక్కల ప్రకారం సౌరకుటుంబపు వయస్సు 50,000 లక్షల సంవత్సరాలు.

విదేశ విమానాశ్రయంలో భారతీయుల నిలుపుదల

గాస్పోర్ట్, జనవరి 4:—

పశ్చిమ జర్మనీ వలసయాత్ర వ్యవహారాల ఉద్యోగులు డసెల్‌డోఫ్ నుంచి వస్తున్న విమానాన్ని కలిశాక ఇచ్చిన ఉత్తరువులను పురస్కరించు కుని 5 గురు భారతీయులను నిన్న పోలీసు ఠాణాలో ఆపివేయడం జరిగింది.

వాషింగ్టన్ విమానాశ్రయంలో వీరిని పోలీసులు విచారించారు.

ఇవాళ ఉదయం పదిగంటలకు వారిని తిరిగి డసెల్‌డోఫ్‌కు పంపేస్తారు.

దక్షిణ దేశంలో క్రితం సంవత్సరం జరిగిన సంఘటనల్లాగే యిది కూడా వున్నదనీ, వారి ప్యాస్‌పోర్టులు సరిగా లేనందున అపుడల జరిగిందనీ పోలీసు శాఖ ప్రతినిధి అన్నారు.

జైపూర్, జనవరి 3:—

జిల్లాకేంద్రాలలో మంత్రివర్గం సమావేశాలు జరపడానికి రాజస్థాన్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఆయాజిల్లా పార్లమెంటు, రాష్ట్రశాసన సభ్యులు, జిల్లా ప్రముఖులు, పంచాయతీ అధ్యక్షులతో వ్యక్తిగతంగా సంభాషణలు జరిపి అభివృద్ధి కార్యక్రమాలపై నిర్ణయాలు తీసికోడానికి వీలుగా రాజస్థాన్ ప్రభుత్వం పైవిధంగా నిర్ణయించింది.

భారత-పాక్ ఆర్థిక చర్చలు

ప్రోత్సాహకరంగా జరిగిన సూచన

(మన ప్రత్యేక విలేఖరి)

ఢిల్లీ, జనవరి 3:—

భారత పాకిస్తాన్ ఆర్థికోద్యోగుల మధ్య గత నాలుగు రోజులుగ ఇక్కడ జరుగుతున్న సంభాషణలు ఇవాళ పూర్తి అయినాయి. తుది నిర్ణయాలు చేయుడానికిగాను ఉభయ దేశాల ఆర్థిక మంత్రులు త్వరలో సమావేశ మవుతారను కుంటున్నారు.

అనేక సమస్యలపైన అధికారుల మధ్య కుదిరిన ఏకీభావాన్ని ఈ ఇద్దరు మంత్రులు ధృవపరచడమే గాక, పరిష్కారం సాధ్యం కాకుండా వున్న కష్టమైన గిడ్డంగులవంటి సమస్యలను కూడా చర్చించవలసి వుంది.

ప్రభుత్వ ఋణం, అంచనా, తంతి, తపాలా, రైల్వేశాఖల ఆస్తుల పంపకాలవిషయంలోను, అవిభాజ్య పంజాబు, బెంగాలు, అస్సాము రాష్ట్రాల సమస్యల విషయంలోనూ స్థూలంగా ఏకీభావం కుదరడం అధికారుల స్థాయిని ఇంతవరకూ వరసగా జరిగిన చర్చలు సాధించిన నిర్దిష్ట విజయాలని అంటున్నారు.

ఢిల్లీలో ప్రస్తుతం జరిగిన సమావేశంలో చాలా అభివృద్ధి జరిగిందని అభిజ్ఞ వర్గాలవారు తెలియ జేస్తున్నారు.

ఈ ఉభయ ఉద్యోగ బృందాలవారు రేపు కూడా కొద్దిసేపు సమావేశమవుతారు. కరాచీ, ఢిల్లీలనుంచి ఒకేసారిగా రేపు సాయంత్రం విడుదల చేయునున్న ప్రకటన వివరాలకు తుది రూపమివ్వ డానికిగాను జరుగుతున్న సమావేశ మిది.

తృతీయ ప్రణాళికలో వ్యవసాయం పట్ల శ్రద్ధ

ద్వితీయ ప్రణాళికకంటే రెట్టింపు ధనం కేటాయింపు

(మన ప్రతినిధి)

ఢిల్లీ, జనవరి 3:—

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి కేటాయించిన మొత్తానికి దాదాపు రెట్టింపు మొత్తాన్ని తృతీయ ప్రణాళికలో కేటాయించటం జరుగవచ్చు.

ఆహార వ్యవసాయశాఖ వెయ్యి కోట్ల రూపాయలకోసమూ, సమాజాభివృద్ధి ప్రాజెక్టుల క్రింద మరి 485 కోట్ల రూపాయలకోసమూ చేసిన ప్రతిపాదనలు కొంత కోతతో ఆమోదం పొందవచ్చు. ఈ కోత ఒక రెండు, మూడు వందల కోట్ల వరకూ వుండవచ్చు.

ద్వితీయ ప్రణాళికలో వ్యవసాయం కోసం 281 కోట్ల రూపాయలు, సమాజాభివృద్ధి పథకాల క్రింద వ్యవసాయానికిగాను మరి 50 కోట్లు కేటాయించారు.

తృతీయ ప్రణాళికలో కల్లా పెద్ద మొత్తం కేటాయింపు చిన్నరకం నీటి వనరులకుగాను జరగవచ్చు. ఈ మొత్తం 254 కోట్ల రూపాయలు, సమాజాభివృద్ధి ప్రాజెక్టుల క్రింద మరి 85 కోట్ల రూపాయలు దాకా వుండవచ్చు. దీనితో పోల్చి చూస్తే, ద్వితీయ ప్రణాళికలో 92 కోట్ల రూపాయలు, 50 కోట్ల రూపాయలు, ప్రథమ ప్రణాళిక కాలంలో 77 కోట్ల రూపాయలు కేటాయింపు మాత్రమే జరిగింది.

తరువాత ప్రాధాన్యం భూసార రక్షణకు లభించింది. ఇందుకుగాను 115 కోట్ల రూపాయల కేటాయింపు జరుగవచ్చు. ద్వితీయ ప్రణాళికలో కేటాయించినమొత్తం ఇరవై కోట్ల రూపాయలు.

ముఖ్యమైన ఇతర పద్దు లివి: మొక్కల సంరక్షణకు 28 కోట్లు, విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలకు 35 కోట్ల రూపాయలు, వ్యవసాయ పరికరాలకు 30 కోట్ల రూపాయలు, విస్తరణ, శిక్షణ కార్యక్రమాలకు 38 కోట్ల రూపాయలు, పరిశోధనలకు 38 కోట్ల రూపాయలు, పశు పోషణకు 80 కోట్ల రూపాయలు, పాడి పరిశ్రమకు 60 కోట్ల రూపాయలు, మత్స్య పరిశ్రమ కేంద్రాలకు 45 కోట్ల రూపాయలు, అడవుల అభివృద్ధికి 50 కోట్ల రూ. గ్రామారణ్యాలకు 20 కోట్ల రూపాయలు.

ఎరువులను దిగుమతి చేసుకొనడానికి వెచ్చించిన డబ్బు మాటికి నూరుపాళ్లు తిరిగి దక్కగా, ధాన్యాల దిగుమతికి వెచ్చించే డబ్బు వల్ల ప్రతిఫలం ఏమీవాదక్కటవే అభిప్రాయాన్ని ఆధారంగా చేసుకుని రసాయన ఎరువుల అభ్య[illegible] మయోటుట్లు చేయడానికి ఎంతో ప్రాధాన్య మిస్తున్నారు. ప్రస్తుతం పదిలక్షల 50 వేల టన్నుల రసాయన ఎరువులు అవసరమౌతా వుండగా పదిలక్షల టన్నులు మాత్రమే లభ్యమౌతున్నట్లు అంచనా వేశారు. ఈ ఎరువుల ఉత్పత్తికి గాను అదనంగా ఏర్పాటు చేయాలను కుంటున్న కర్మాగారాలు పని ప్రారంభించేవరకు వీటిని దిగుమతి చేసుకోవడం అవసరం. ఈ అదనపు కర్మాగారాలు పని ప్రారంభించడానికి ఐదు మొదలు ఏడు సంవత్సరాల దాకా పట్ట వచ్చు.

ఆసియా సంగీతకళా కేంద్రం

అమెరికాలో సంఘస్థాపన

మద్రాసు, జనవరి 3:—

ఆసియా ఖండపు సంగీత కళా సాధనకూ, లాభ వృద్ధికీ అమెరికా యునైటెడ్ స్టేట్సులో ఒక సంఘం స్థాపిస్తున్నారు.

దీనికి సంబంధించిన మొదటి సమావేశం జనవరి నెల మధ్యలో జరుగుతుంది.

అమెరికాలోని ఏషియాటిక్ సొసైటీ ఆధ్వర్యాన ఈ సంఘ స్థాపన జరిగింది. శ్రీ పి.సి. షర్బర్ట్ ఈ సొసైటీకి డైరెక్టరు.

సంగీతోత్సవాలు జరుపుతున్న మద్రాసు మ్యూజిక్ అకాడమీకి ఈయన ఒక ప్రత్యేక సందేశం పంపుతూ ఆసియాఖండపు సంగీత కళాభ్యుదయంపట్ల తమ సొసైటీ విశేష శ్రద్ధ వహిస్తూ ఉన్న దన్నారు.

కర్నాటక సంగీతంతోపాటు భారతీయ సంగీతానికి సంబంధించిన రికార్డులో ఏషియాటిక్ సొసైటీవద్ద ఉన్నవనీ, వీటి ప్రతులను ఇప్పుడు క్రొత్తగా స్థాపించే సంఘానికి బహూకరించ బోతున్నామనీ అన్నా రాయన.

"ద్వారం" తనికచేరి

మద్రాసు, జనవరి 3:—

శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు గతరాత్రి గొప్ప ఫిడేలు తనికచేరీ చేశారు. ప్రదర్శనం అత్యుత్తమ శైలిలో నడచి శ్రోతలకు తన్మయత్వం కలిగించింది.

బిలహరి వర్ణంతో ప్రారంభించి, రెండవ అంశమైన శుద్ధబంగాళ రాగాలాపనతోనే అమాంతం కళాశిఖరాలకు రెక్కలు కట్టుకొని ఎగిరారు నాయుడుగారు. 'రామభక్తిసామ్రాజ్యం' అనే త్యాగరాజ కీర్తన వాయించిన తీరు అత్యంత మనోజ్ఞంగా ఉంది. పిమ్మట రామప్రియ రాగంలో శ్రీ పట్నం సుబ్రహ్మణ్య అయ్యరు 'కృతి 'కోరిన వరము' 'కాంభోజి' రాగంలో కవివరిమాట' అనే త్యాగరాజ కృతి మొదలైనవి వాయించారు. ప్రశాంతి పూర్వకమైన ధ్యాన నిమగ్నతను వెలార్చుకుంటూ విస్తరిల్లే శ్రీ ద్వారం శైలియందలి సహజ లక్షణాలన్నీ మేలైన ఆయన బిలుగు వనితనంతో సహా కచేరిలో చక్కగా వ్యక్తమైనాయి.

ఫ్యాఫిల్డ్, జనవరి 3:—

సింగపూరుకు బ్రిటిష్ కమిషనర్‌గాను, ఆగ్నేయఆసియాకు బ్రిటిష్‌కమిషనర్—జనరల్ గాను కూడా నియమితుడైన లార్డ్ సెల్‌కిర్క్ లండన్‌నుంచి విమానంలో నేటి రాత్రి ఇక్కడకు వచ్చారు. ఈయన ఇక్కడ రెండు రోజులుండి ప్రెసిడెంట్ ప్రసాద్‌ను, ప్రధాని నెహ్రూను కలుసుకొన్న పిమ్మట జనవరి ఆరవ తేదీకి సింగపూర్ వెళ్లి తన పదవులను స్వీకరిస్తారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ కౌసలేంద్రరావు

నాగపూరులో స్మారక చిహ్నం స్థాపనకు విరాళాలకై విజ్ఞప్తి

నాగపూరు, జనవరి 4:—

ప్రసిద్ధ న్యాయమూర్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన కీర్తిశేషులు శ్రీ రామినేని కౌసలేంద్రరావుగారి కీర్తి ప్రతిష్ఠలను చిరస్థాయి కావించడం కోసం నాగపూరులో ఆయనకు సముచిత స్మారక చిహ్నాన్ని నెలకొల్పడానికి ఉదారంగా విరాళాలు ఇచ్చి తోడ్పడవలెనని పలువురు ప్రముఖులతో కూడిన స్మారక సంఘం వారు విజ్ఞప్తి చేశారు.

నాగపూరు హైకోర్టు రిటైర్డు జడ్జీ డాక్టరు డబ్ల్యు. ఆర్. పురాణిక్ అధ్యక్షుడుగా ఏర్పాటు చేయబడిన రావు స్మారక సంఘంవారు తమ విజ్ఞప్తిలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"న్యాయమూర్తి కీర్తిశేషులు శ్రీ కౌసలేంద్రరావుగారి స్మారకార్థం సముచిత స్మారక చిహ్నం నెలకొల్పడానికి ఆయన మిత్రులు, అభిమానులు నిశ్చయించారు.

"న్యాయమూర్తి శ్రీ రావుగారు మనదేశంలో జన్మించిన గొప్ప ప్రతిభావంతులలో ఒకరన్న విషయం జగద్విదితం. కృష్ణాజిల్లాలో కుమ్మమూరు వారి స్వగ్రామం. ఆయన 37 యేళ్ళ వయస్సుకే అడ్వకేట్ — జనరల్‌గా నియమితులైనారు. ఇంత చిన్నవయస్సులో ఆ పదవిని అలంకరించిన వారిలో దేశంలో ఆయనకు సాటి ఎవ్వరూ లేరు. హైకోర్టుకు న్యాయమూర్తిగా చిన్న వయస్సులో నియుక్తులైన వారిలో ఈయన ఒకరు. ఆయన న్యాయవాదిగా తన జీవితాన్ని ప్రారంభించినప్పటినుంచి ఉన్నత సంప్రదాయాలను స్థాపించారు. న్యాయశాస్త్రాన్ని నిర్దుష్టంగా, విస్పష్టంగా వ్యక్తీకరించడంలో, ఆయన పేరు ప్రఖ్యాతులను ఆర్జించారు.

"ఆయన కార్యకలాపాలు న్యాయ శాస్త్రానికి మాత్రమే పరిమితం కాలేదు. ఆయన ప్రతిభా విశేషాలు ఎంత నిరుపమానమైనవో ఆయన కార్యరంగంకూడ అంత అసమానంగా విస్తృతమైనది.

"1944 లో రేవా సంస్థానంలో పరిపాలన వ్యవస్థలో ప్రవేశపెట్టదగు సంస్కరణలను సూచించడం కోసం నియమించబడిన కమిషన్‌లో ఆయన పనిచేశారు.

"ఆయన 42 వ యేట పైవాప్స్ కమిషన్ సభ్యుడుగా భారతప్రభుత్వంచే నియుక్తులైనారు. ఆయన కమిషన్ నివేదికకు అనుబంధంగా వ్రాసిన 'నోట్' ఇప్పటికీ కమిషన్ చర్చలకు, సిఫారసులకు మార్గదర్శకంగా వున్నది. ఆయన సాంఘిక సేవలో కూడ అమిత శ్రద్ధాసక్తులు వహించారు. నాగపూరులో న్యూ ఇంగ్లీష్ హైస్కూల్ వంటి పెక్కు సంస్థల నిర్వహణలో ప్రముఖ పాత్రను నిర్వహించారు. లేడీ అమృతబాయి దాగా కాలేజీ, నాగపూరు స్కూల్ ఆఫ్ ఆర్ట్సు, తదితర సంస్థల నిర్వహణలో కూడ ఆయన ప్రధాన పాత్రను నిర్వహించారు. దాజీ అమృతబాయి దాకా కాలేజి మాదిరి సంస్థ మెరుకటి మధ్యప్రదేశ్‌లో ఇదొక్కటే కలదు. దానిని ఆయన మేనమామ కీర్తిశేషులు డాక్టర్ ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారు సంస్థాపించారు.

"నాగపూరులో ఇట్టి బహుముఖ ప్రజ్ఞావంతుడైన శ్రీ కౌసలేంద్రరావుగారికి స్మారక చిహ్నం నెలకొల్పడం సముచితం. ఆయనకు సముచిత స్మారక చిహ్నం నెలకొల్పబడవలెనని సూచించగానే ఆయన సేవచేసిన పెక్కు సంస్థలు, ప్రజలు దానిని బలపరిచారు. ఈ లక్ష్యాలను దృష్టిలో వుంచుకొని నిధిని వసూలుచేసే స్మారక చిహ్నం నెలకొల్పడానికిపూనుకొనే నిమిత్తం ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

"దేశమంతట గల పెక్కుమంది ప్రముఖులు ఈ కమిటీ కార్యకలాపాలను గురించి శ్రద్ధతో తెలుసుకొని విశేషమైన ఆదరణ చూపారు. అప్పటి మధ్యప్రదేశ్ గవర్నర్ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు స్వయంగా 1,000 రూపాయలను విరాళంగా పంపి కమిటీ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిపారు. పలువురు ప్రముఖులు విరాళాలు ఇవ్వగలమని వాగ్దానం చేశారు. పెక్కుమంది విరాళాలు పంపుతున్నారు.

"ఈ కమిటీవారు సంకల్పించిన స్మారక చిహ్నాన్ని నాగపూరు ఆంధ్ర క్లబ్‌వారు తమ ఆవరణలో నిర్మిస్తారు. ఈ కమిటీవారు తాము వసూలుచేసిన నిధిని ఆంధ్ర క్లబ్‌వారికి అప్పగిస్తారు. "జస్టిస్ ఆర్. కౌసలేంద్రరావు మెమోరియల్ బిల్డింగ్" అని ఆ భవనానికి పేరు పెడతారు.

"ఈ ఉత్తమ కార్యానికి ఉదారంగా విరాళాలు ఇచ్చి తోడ్పడవలసిందిగా కమిటీవారు దాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ట్రెజరర్, రిటైర్డు హైకోర్టు జడ్జి శ్రీ పి. పి. దేవ్ (వెస్ట్ హైకోర్టు రోడ్డు, నాగపూరు)కు గాని, కమిటీ సభ్యులకు గాని విరాళాలను పంపవచ్చును."

ఈ స్మారక సంఘంలో శ్రీ మనోహర్ డబ్ల్యు. పురాణిక్ (కార్యదర్శి) శ్రీ ఎం. సీతారామయ్య (సంయుక్త కార్యదర్శి), శ్రీ ఎం. పి. దూబే (డిప్యూటీ మంత్రి, భోపాల్) రావు బహదూరు ఎన్. జె. నాయుడు, శ్రీ వి. ఎన్. స్వామి (ఎం. పి. చాందా), డాక్టర్ ఆర్. ఆంజనేయులు, శ్రీ సి. వి. ఎన్. రావు, శ్రీ ఎస్. వి. నాయుడు, శ్రీ కె. ఎం. కె. శంకర రావు గార్లు మొదలైనవారు సభ్యులుగా వున్నారు.

ఇంతవరకు విరాళాలు ఇచ్చిన దాతలపేర్లు ఇవి: శ్రీయుతులు పవయుగ్రఫిలిప్పు రు. 250, పిన్నమానేని గంగాధరరావుగారు. 250, శ్రీ రామకృష్ణ రైస్ అండ్ ఆయిల్ మిల్ కంట్రాక్టర్సు, విస్సన్నపేట రు. 250—, వంగవీటి నాగేశ్వరరావు, పెటమట రు. 100— లు, సుబ్రహ్మణ్యేశ్వర రైస్ మిల్ కంట్రాక్టర్లు, మచిలీపట్నం రు. 116—, లక్ష్మీ రైస్‌మిల్ కంట్రాక్టర్లు రు. 50— లు, రాజ్యలక్ష్మి రైస్ మిల్ కంట్రాక్టర్ల కంపెనీ, మచిలీపట్నం రు. 50— లు, మహాలక్ష్మి బంగార్డ్ రైస్‌మిల్ కంట్రాక్టర్లు, మచిలీపట్నం రు. 116— లు, ధనలక్ష్మి విలాస్ రైస్‌మిల్ కంట్రాక్టర్సు, గుడ్లవల్లేరు రు. 116— లు. సన్నాల గోపాలరావునాయుడు గారు చెయిర్మన్, మచిలీపట్నం మునిసిపాలిటీ రు. 50— లు, చలసాని కుటుంబరావు, భట్లపెనుమర్రు రు. 50— లు, చలసాని కృష్ణమూర్తి, భట్లపెనుమర్రు రు. 50— లు, అట్లూరు భాస్కరరావు, విజయవాడ రు. 20, చెరుకూరు అంజయ్యగారు, విజయవాడ రు. 116— లు, చలసాని సత్యనారాయణమూర్తి, విజయవాడ రు. 116— లు, పిన్నమానేని వెంకట సుబ్బారావు, విజయవాడ రు. 100— లు, యలమంచిలి వెంకటేశ్వరావు విజయవాడ రు. 125— లు, చెన్నుపాటి రాయకోటయ్య పటమటలంక రు. 116—చెన్నుపాటిసత్యనారాయణపడమటలంక రు. 100—లు, కాట్రగడ్డ రఘురామయ్య పడమట రు. 100లు వల్లూరి కేశవరావు పటమటలంక రు. 100లు, చెన్నుపాటి కృష్ణమూర్తి పటమటలంక రు. 100— లు.

మలయానుంచి రబ్బరు దిగుమతులు

కౌలాలంపూరు, జనవరి 3:—

మలయానుంచి రబ్బరు దిగుమతులను భారత ప్రభుత్వం యింకా ఎక్కువ చేస్తుందని భారత ఇంజనీరింగు ఎగుమతుల అభివృద్ధి సంఘం ప్రతినిధులు ముగ్గురు నేడు తెలిపారు.

కలకత్తాలోని "మురేకార్ జరత్ ఫౌండరీ లిమిటెడ్" కు సంబంధించిన శ్రీ కె. ప్రసాద్, భారతదేశం పారిశ్రామికంగా అత్యంత త్వరిత గతితో పురోగమిస్తున్నదని, ఉత్పత్తి పెరుగుతున్న కొద్దీ ముడి పదార్థాల అవసరం ఎక్కువకావడం సహజమనీ చెప్పారు. "ముఖ్యంగా రబ్బరు అట్టిటంకాలే అత్యవసరమైన ముడి పదార్థం. మా అవసరాలు పెరుగుతున్న కొద్దీ, మలయానుంచి మరింత అధికంగా దిగుమతి చేసుకుంటాం," అనికూడా ఆయన అన్నారు.

అంటార్కిటిక్ యాత్రికుల తిరుగుప్రయాణం

అంటార్కిటిక్, జనవరి 3:—

దక్షిణ ఆఫ్రికా అంటార్కిటిక్ యాత్రికులు దక్షిణ తెల్లజాతి స్థావరాలలోని క్వీన్ మాండుకు సమీపంలోకి వచ్చారని, ఇక 48 గంటలలో తీరాన్ని అందుకోగలరని తెలుస్తున్నది. తీరానికి 170 మైళ్ల దూరానే మంచులో యిరుక్కొని నెల తర్వాత బయటపడ్డ యీ బృందం తీరానికి చేరాక ఆటవిడుపు అనుభవించ డానికి ఉవ్విళ్లూరుతున్నారు.

శుక్రవారం రాత్రి వరకూ వోడ సుముఖంగానే ప్రయాణం చేసింది. అయితే, నిన్న మళ్లీ నాలుగు గంటల పాటు మంచులో యిరుక్కొంది.

విపణివీధి

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 4:—

వేరుశనగ (531 సౌనుల భారువ)	
కోరమండల్	175.00
వేరుసెనగనూనె (500 సౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎఫ్. ఎఫ్. ఏ. రెడీ	342.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలనూనె (500సౌనులభారువ)	325—00
కొబ్బరినూనె (37 సౌనుల డబ్బా)	
క్వీలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 సౌనుల బస్తా)	25—75

మద్రాసు బులియన్ మార్కెట్టు

మద్రాసు, జనవరి 4:—

సావరన్ (చిల్లర ధర)	83-8-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	128-8-0
మూసా బంగారంరెడీ (తులం)	125-8-0
వెండికడ్డీరెడీ (100 తులాలు)	215-0-0
,, (చిల్లర ధర 1 (తులం)	2-3-0

ఫోను:875

విజయ ట్యుటోరియల్ కాలేజి

ప్రకాశం రోడ్, సూర్యారావుపేట. విజయవాడ-2.

S. S. L. C.

జనవరి 1960 మార్చి, పరీక్షలకు తరగతులు ప్రారంభం.

సక్రమ శిక్షణ - మంచి ఫలితములు.

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ప్రత్యేక శ్రద్ధ, హాస్టలు వసతులు చక్కని లేబరేటరీ గలదు.

నిబంధనావళి: 25 న. పై. ప్రిన్సిపాల్: యల్. వీరభద్రరావు M.A.

నాజీతత్వ పునరుద్ధరణకు పశ్చిమ జర్మనీలో రహస్య కృషి

:x:

యూదులను హింసించడానికి 50 వేల మంది యువతీ యువకుల తరిబీదు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) లండన్, జనవరి 4 :—

యూదులను ఒక నిర్ణీత దినంనాడు అంతంచేసివేయడం కోసమని పశ్చిమ జర్మనీలో 50 వేలమంది యువతీ యువకులకు కొందరు రహస్యంగా శిక్షణ నిస్తున్నట్లు తెలియవచ్చింది.

పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం మిగిలిఉన్న 30 వేలమంది యూదులను వెళ్లగొట్టివేయడమే వీరి లక్ష్యమట.

ఈ నాజీ ముఠావారు జర్మనీలో వివిధ ప్రదేశాలలో ఈమధ్య స్వస్తిక చిహ్నాలను ప్రదర్శనకు పెట్టుతున్నారు అని జర్మనీ పోలీసు శాఖద్వారా తెలుస్తున్నది. నాజీలు ధరించి నటువంటి దుస్తులను, బూట్సులను, బెల్టులను, కత్తిని ధరించడం ఈ నవ నాజీ ముఠాదారులు ఆచారంగా పెట్టుకున్నారు. రైన్‌లాండ్‌లో వీరికొక రహస్య ఆయుధాగారం కూడా ఉన్నట్లు పోలీసులకు అనుమానం.

ఇటీవల నాజీ ప్రముఖులు కొందరు ఫ్రాంక్‌ఫర్ట్‌లో సమావేశమై ఏడు నాజీ సంఘాలను సమాఖ్యగా కలిపివేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సమాఖ్యకు 'జాతీయ జర్మనీ యువ ఉద్యమం' అనిపేరు. "విదేశీయుల నాయకత్వం కింద మేము సైనికులుగా పనిచేయము" అనేది వీరి ముఖ్య నినాదం. వీరి ప్రత్యక్ష చర్యలకు అంతిమలక్ష్యం యూదులను తుడిచివేయడం—జర్మనీచరిత్రను తాజాగా వ్రాయడం. కొద్దిమంది యూదులను మాత్రమే హిట్లర్ ప్రభుత్వం తుడిచిపెట్టగలిగినదనీ, జర్మనీ పునరావిర్భావానికి ప్రస్తుతం కృషిచేయుడం అవసరమనీ, నాజీలు ప్రత్యేక శిబిరాలు పెట్టి చాలామందిని చిత్రహింస చేసి చంపారనడం అమెరికా మొదలైన దేశాలు చేసిన దుష్ప్రచారం మాత్రమే అని వీరు ప్రచారం చేస్తున్నారు.

మానవ చర్మంపై కాంతి ప్రభావం

ప్రాతిపదికగా మలోచనాల తయారీ

లండన్, జనవరి 3:—

'కాంతి' పట్ల మానవ చర్మానికి గల ప్రతీకార ధర్మాన్ని ప్రాతిపదికగా ఒక సోవియట్ వైద్యుడు, గుడ్డివారికి మలోచనాలను తయారు చేసినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

ఈ 'కళ్ళద్దాలను' ధరించిన అంధులు తమ్ము తాము చూడగల్గటమే కాక, సూర్యకాంతిలో వున్న [illegible] చూడ గలరట. వెలుగు మూలంగా చర్మం మీద కలిగే స్పర్శ జ్ఞానాన్ని పెంచే సాధనాన్ని కనుగొనటానికి పరిశోధనలు సాగుతున్నాయి.

ఉద్యోగంకోసం సత్యాగ్రహం

[illegible], జనవరి 4 :—

విజయవాడ పోస్టాఫీసులో బంట్రోతుగా పనిచేసిన శ్రీ యల్. దుర్గారావు, అతనిని ఉద్యోగంనుండి తొలగించివుండగా, తిరిగి తనను ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరుతూ కర్నూలులోని తంతితపాలాశాఖ డైరెక్టరు కార్యాలయం ఎదుట సత్యాగ్రహం ప్రారంభించాడు. తనను ఉద్యోగంలో చేర్చుకునేవరకూ సత్యాగ్రహం కొనసాగిస్తానని అతడు ప్రకటించాడు.

హైదరాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 4:—

సన్న బియ్యం(పాతవి)	74.00	నుండి	86.00
,, (కొత్తవి)	62.00	నుండి	67.00
మొగలిబియ్యం	56.00	నుండి	57.00
ఉక్కుల్ల బియ్యం	57.00	నుండి	58.00
19 నెం. బియ్యం	59.00	నుండి	60.00
24 నెంబరు	75.00	నుండి	78.00
ఎస్. కె. కె	73.00	నుండి	75.00
డి. బి.	71.00	నుండి	72.00
గోధుమ (బన్సీ)	75.00	నుండి	95.00
జవార్ (గుండు)	51.00	నుండి	53.50
జవార్ (బద్ద)	41.50	నుండి	42.50
జవార్ (పసుపు)	39.00	నుండి	41.62
పెసలు	48.68	నుండి	49.00
పెసరపప్పు	68.00	నుండి	70.00
కందిపప్పు (చిన్నది)	52.25	నుండి	53.59
కందిపప్పు (పెద్దది)	71.50	నుండి	73.00
మినుములు	44.00	నుండి	48.75
మినపప్పు	68.00	నుండి	70.00
బెల్లం	55.00	నుండి	64.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 4:—

వెండి	
హోపెనింగ్	209—8—0
క్లోజింగ్	210—8—0
బంగారం	
హోపెనింగ్	125—10—0
క్లోజింగ్	125—14—0

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, జనవరి 4:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు

హోపెనింగ్	17.68
క్లోజింగ్	17.77
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	69.00
ఆముదాలనూనె రెడీ	15.00
వేరుసెనగ రెడీ (పొట్టు)	60.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	65.00
వేరుసెనగరెడీ మద్రాసు	62.00
వేరుసెనగ నూనె రెడీ	17.00
వేరుసెనగ పిట్టు	23.50
ఆము విత్తనాలు	53.00
ప్రత్తి విత్తనాలు	45.00
,, (అట్ట)	39.00

ఆస్ట్రేలియాలో విచిత్ర హత్యలు

సిడ్నీ, జనవరి 4:—

పెర్త్ పోలీసులు ఇప్పుడు ఒక జటిల సమస్యా పరిష్కారానికి పూనుకున్నారు. దారుణంగా ఇద్దరు యువతులహత్య జరిగింది. ఈ హత్యలు అనేక విధాల ఒకదానిని మరొకటి పోలివుండడంవల్ల వీటిమధ్య వుండతగ్గ సంబంధాన్ని వారు విచారిస్తున్నారు. ఇద్దరు యువతులూ సకల విలాసాలకూ నిలయమైన చోట్ల వివస్త్రలుగ, ఒంటరిగా నిద్రపోతూ, తెల్లవారుజామున కత్తిపోట్ల వల్ల మరణించారు.

జూలియన్ బ్రూవర్(22) అనే యువతి ఇంటికి గతవారం డిటెక్టివ్‌లు వెళ్ళవలసి రాగానే వారికి ఈ రెండు హత్యల మధ్య సామ్యమున్నట్లు స్ఫురించింది.

ఆండ్రూస్ డాని (30) అనే [illegible] ఆమె ప్రియుడు. అతడు ఉదయం గోల్ఫు ఆటకు ఆమెను తీసుకు పోదామని తొమ్మిది గంటలకు రాగా రక్తసిక్తమైన ఆమె నగ్నదేహం అతడికళ్ళ బడింది. ఆ క్రిందటిరాత్రి బ్రూవర్ కన్యతో తాను సుమారు పదకొండు గంటలకు తిరిగివచ్చి దాదాపు అర్ధరాత్రి వేళ వెళ్ళిపోయానని అతడు పోలీసులకు తెలియజేశాడు.

ఆమె పడివున్న గది ఎంతో చక్కగా అలంకరించి యున్నది. అక్కడ పోట్లాట గడబిడ జరిగిన నిదర్శనాలేవీ పోలీసులకు కనుపించలేదు. దీనినిబట్టి, దాడి చేసిన వ్యక్తి మరణించిన యువతికి సన్నిహిత మిత్రుడు విశ్వసనీయుడు అయివుండాలని, లేకపోతే నిద్రపోతూవుండగానైనా ఈమె హత్య జరిగివుండాలని వారు నిర్ణయించారు.

పక్కవాటాలలోనివారు రాత్రి తమ కేమీ గడబిడ వినిపించలేదని అన్నారు. బ్రూవర్‌కన్య పెంపుడుకుక్క మొరుగుడులయినా వారికి వినిపించలేదు. ఆ రాత్రంతా ఆ కుక్క బ్రూవర్ కన్యతో పాటేవుంది. ఎవరైనా ఇంట్లో ప్రవేశిస్తే మొరిగేఅలవాటుకూడా దానికి వుంది. దాని లోపలికివచ్చి బ్రూవర్‌కన్య మృతదేహాన్ని చూచినప్పుడు యథావిధిగా ఆకుక్క మొరిగింది.

దుర్మరణంపాలైన ఈ సుందరి కలిగిన ఇంటివారమ్మాయి. చాకోలేట్ పారిశ్రామికుల కుటుంబానికి చెందినది. దుస్తుల తయారు, గృహాలంకరణ విద్యల నభ్యసించింది. కులాసాగా జీవితం గడపడం అంటే ఈమెకు విపరీతమైన ఇష్టం. అంతేకాక, గోల్ఫ్ ఆటమీద చాలా శ్రద్ధ కూడాను. పెర్త్‌లో జీవించాలని ఈమె మెల్బోర్న్ నుంచి ఇటీవలే వచ్చింది.

మెల్బోర్న్ నుంచి ఇటీవలే వచ్చిన మరొక యువతికూడా ఇదేవిధమైన పరిస్థితులలో హత్యకు గురి అయింది. ఈమె పేరు నినా బెర్గ్‌మన్. వయసు 33 సంవత్సరాలు. బ్రూవర్ కన్య వుంటున్న చోటుకు దగ్గరలోనే ఒక ఇంట్లో ఆమె మృతదేహం కత్తిపోట్లతో, నగ్నంగా కనుపించింది. ఈ హత్యకూడా తెల్లవారుజామునే జరిగింది. ఈనేరం ఆచోకీని డిటెక్టివ్‌లు ఇంత వరకు పసికట్టలేకపోయారు.

ఈ రెండుహత్యలలోను హత్యకు ఉపయోగించిన ఆయుధాలు దొరకలేదు. హత్యకు గురి అయినవారిద్దరూ సుందరాంగులు. ఇద్దరూ పదిమందితో తిరగడం కులాసాగా జీవించడం అంటే ఇష్టపడేవారు. తెలివైనవారు. కలిగినవారు. రెండు సందర్భాలలోనూ ప్రాణాన్ని బలిగొన్న కత్తిపోటు తప్పితే, హత్య సందర్భాన వారు ప్రతిఘటన చూపిన నిదర్శనాలు కాని, ఆత్మరక్షణ చేసుకున్న నిదర్శనాలు కాని ఏమీ లేవు.

బర్మింగ్ హామ్‌లో

పాలైన్ బ్లానీ అనే 18 సంవత్సరాల అమ్మాయిని హత్యచేశాడని ఒక ఫ్యాక్టరీ ఫోర్‌మన్‌పైన ఆరోపణ జరిగింది. ఇక్కడి క్రైస్తవ యువతీ సమాజపు హాస్టల్‌కు సమీపాన ఒకఇంట్లో ఈమె దేహం, దాదాపు వివస్త్రంగా కనుపించింది. ఇక్కడే గతమాసంలో మరొక అమ్మాయి హత్య కూడా జరిగింది.

స్టెఫానీ బెయర్డ్ (28) అనే ఆమెను చంపి, తల ఎవరు నరికివేశారో కనుగొనడానికి పోలీసులు ఇంకా వెతుకుతున్నారు.

నేరారోపణ జరిగిన వ్యక్తి శనివారంనాడు లండన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన పేరు చార్లెస్ జేమ్స్ గుడ్వా అనీ, తను ప్లాస్టిక్ ఫ్యాక్టరీ ఫోర్‌మెన్‌ను అనీ, తనవయసు 47 సంవత్సరాలు అనీ, బ్లానీ కన్య హత్యసందర్భంలో పోలీసులు తనకోసం వెదుకుతున్నారనీ చెప్పుకున్నాడు.

గుడ్వాని ముందు లండన్‌లో అనేక విషయాలను గురించి ప్రశ్నలడిగి, అనంతరం బర్మింగుహామ్‌కు డిటెక్టివులు కారులో తీసుకువెళ్లారు.

షెడ్యూల్డ్ కులాలవారికి భూమి పంపకం

గత సంవత్సరం వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 4:—

1958—59 సంవత్సరంలో షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన భూములు లేని వ్యవసాయకూలీలకు 62 లక్షల ఎకరాలకుపైగా భూమి ప్రత్యేకించబడినదని నేడిక్కడ వెలువడిన అధికార పూర్వకమైన ఒక పత్రికా ప్రకటన వలన తెలుస్తున్నది.

భూదానం ద్వారా లభించిన భూములనుంచి, బంజరు భూములనుంచి ఈ కేటాయింపు జరిగింది.

కేంద్ర పాలిత రాష్ట్రాలైన మణిపూర్, త్రిపురకాక ఆంధ్రప్రదేశ్, బీహార్, బొంబాయి, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పంజాబు రాజస్థాన్, పశ్చిమ బెంగాలులు దానికి దీనికి సంబంధించిన సమాచారాన్ని అందించినవి. అన్ని రాష్ట్రాలలోకి బొంబాయి చాల ఎక్కువ భూమిని పంచింది. 39 లక్షల ఎకరాలు కేటాయించింది. వెనుకబడిన తరగతుల రంగానికి ప్రత్యేకించిన నిధినుంచి ఈ భూములు పొందినవారికి ఆర్థికసహాయంకూడ కొంత ఇచ్చారు. 1958—59 సంవత్సరంలో రు. 78 లక్షలు ఇచ్చారు. ఈ మొత్తంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఇచ్చాయి. కేంద్రం ప్రారంభించిన పథకాలకు సుమారు రు. 40 లక్షలు కేటాయించారు.

వెనుకబడిన తరగతుల కన్నింటికి కలిపి రెండవ ప్రణాళికలో రు. 91 కోట్లు ఖర్చుపెట్టవలసి ఉన్నది. వెనుకబడిన తరగతులకు ప్రత్యేక సహాయం చేయటంకోసం ఈ మొత్తాలు ఉద్దేశించబడినవి.

జమ్మూ, కాశ్మీర్ రేడియో స్టేషన్లచే పాకిస్తాన్ వ్యతిరేక ప్రచారం నిలిపివేత

న్యూఢిల్లీ, జనవరి 3:—

జమ్మూ, కాశ్మీరులు రేడియో స్టేషను పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ప్రసారాలను చేయడం మానివేశాయి.

కేవలం ఇండియాకు వ్యతిరేకంగా ప్రచారంచేయడానికే స్థాపింపబడిందని అంతర్జాతీయంగా కూడా పేరువడిన ఆజాద్ కాశ్మీరు రేడియో మాత్రం, కొంత తీవ్రతను తగ్గించి నప్పటికీ, ఇప్పటికీ ఇండియా వ్యతిరేక ప్రచారం కొనసాగిస్తూనే వున్నది.

జమ్మూ, కాశ్మీరుల రేడియో స్టేషన్లు ఆల్ ఇండియా రేడియో కంట్రోల్ క్రింద వున్నవి. ఇంతవరకు ఈస్టేషన్లు కాశ్మీరుసమస్యకు సంబంధించిన సమాచారాన్ని ప్రసారం చేస్తూ వచ్చాయి.

నీరా తాళ్లకు లైసెన్సు రుసుం రద్దు చేయాలి

:x:

తాటిబెల్లపు సలహాదారు శ్రీ నాయక్ సూచన

నిడదవోలు, జనవరి 3—

ఆంధ్రప్రదేశ్‌లో నీరాకోసం గీసే తాళ్ళకు తాడి ఒకటికి రు. 3-25 నయాపైసల చొప్పున ఇప్పుడు లైసెన్సుఫీజుక్రింద చెల్లించే రుసుము రద్దుచేయాలని శ్రీ గజానన్ నాయక్ సలహా యిచ్చారు. దీనివలన తాటిబెల్లపు పరిశ్రమ వృద్ధిపొందగలదన్నారు.

శ్రీ గజానన్ నాయక్ బొంబాయి రాష్ట్ర ఖాదీ, గ్రామ పరిశ్రమల సంఘం, తాటి బెల్లపు సలహాదారు. వీరు ఇటీవల హైదరాబాదు, తూర్పు గోదావరి జిల్లాలలోని సీతానగరం వెళ్ళారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కలుసుకున్నామనీ, లైసెన్సు ఫీజుక్రింద యిచ్చే రుసుమును రద్దుచేయాలని సూచించామని ఆంధ్రప్రభ ప్రతినిధితో చెప్పారు. ఈ రుసుము రద్దుచేస్తే తాటిబెల్లపు పరిశ్రమ వృద్ధి పొందుతుందన్నారు. పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. భగవంతరావుని కూడా శ్రీ నాయక్ కలుసుకున్నారు.

రాష్ట్రంలోనున్న నీరా దుకాణాలను నిపుణులచేత తనిఖీ చేయించాలనీ, గీతాశ్రామికులకు వృత్తి లభించేందుకు రాష్ట్ర మంతటా నీరా దుకాణాలను స్థాపించేటులు చూడాలనీ, ఆబ్కారీ మంత్రి శ్రీ డి. సంజీవయ్యతో మాట్లాడుతూ శ్రీ నాయక్ సూచించారు.

చేనేత పరిశ్రమ వృద్ధికి అవకాశాలు

చేనేత పనివారి సమావేశంలో సంపూర్ణానంద్ వివరణ

లక్నో, జనవరి 3—

దేశంలో వాడకానికి చేనేత బట్టలనే వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయిస్తే, దాని కనుగుణంగా మిల్లువస్త్రాలకంటె కొంతవరకు ఖరీదు ఎక్కువయినప్పటికీ చేనేత వస్త్రాలను కొనడానికి ప్రజలు సిద్ధపడినప్పుడు, చేనేత వస్త్ర పరిశ్రమ బాగా అభివృద్ధి చెందగలదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్ నేడిక్కడన్నారు.

మిల్లు బట్టలు అందరి అభిరుచులను తీర్చలేవని, ఆయన అన్నారు. అఖిల భారత చేనేత కార్మికుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, దేశంలో బట్టల మిల్లుల పరిశ్రమ ఒకవైపు ఉన్నప్పటికీ, చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలున్నాయని డాక్టర్ సంపూర్ణానంద్ వివరించారు. పెద్ద ఎత్తున వస్త్రాలను ఉత్పత్తి చేయడానికి మిల్లులు అవసరమైనప్పటికీ కంటికింపైన చిత్రవిచిత్ర వస్త్రాలను తయారు చేయడానికి చేనేత పరిశ్రమకు ఎక్కువగా అవకాశాలున్నాయని డాక్టర్ సంపూర్ణానంద్ వివరించారు.

మిల్లులలో పనిచేసేవారికి తమ పనిలో ఆసక్తి ఉండదని, పైగా మిల్లులు దేశంలో అనేక మురికి పేటలకు కారణభూతమయ్యాయని స్పష్టం చేశారు. చేనేత పరిశ్రమకు ఇలాంటి ఇబ్బందులు లేవన్నారు.

భూమిపై ఒత్తిడి తగ్గించేందుకు, నిరుద్యోగ సమస్య నివారణకు, చేనేత పరిశ్రమ తోడ్పడగలదన్నారు. జీవితావసర వస్తువులను ఉత్పత్తి చేసేవారికి సంఘంలో గౌరవస్థానం ఉండాలన్నారు.

చేనేత కార్మికులకు తగిన రీతిగా ప్రభుత్వం సహాయం చేయలేకపోతున్నమాట నిజమేనని అంగీకరిస్తూ, ఈ సమస్య ప్రభుత్వాన్ని విమర్శించినంతమాత్రాన అసలు సమస్య పరిష్కారం కాదన్నారు. కాబట్టి ప్రస్తుతం, విమర్శలు విడనాడి, సహకరించడం అవసరమని డాక్టర్ సంపూర్ణానంద్ అన్నారు.

ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, ఆంధ్ర, బీహార్, మధ్యప్రదేశ్, మైసూర్, బొంబాయి, యు. పి. రాష్ట్రాలనుండి సుమారు 800 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశానికి ఆచార్య రంగాగారు అధ్యక్షత వహించారు. దేశంలోని చేనేత పరిశ్రమను పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం వచ్చిందని ఆచార్య రంగాగారు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

చేనేత కార్మికులలో నూటికి 40 మంది మాత్రమే సహకార సంఘాలలో చేరారని, ఆచార్య రంగాగారు అన్నారు. అఖిలభారత చేనేత పరిశ్రమ సంస్థ పదేపదే చేసిన సిఫారసులను ప్రభుత్వం గమనించకుండా, చేనేత పనివారికి ప్రభుత్వం సహాయం చేయడం లేదని విమర్శించారు.

సహకార సంఘాల వెలుపల ఉన్న చేనేత పనివారుకూడా దేశాని కవసరమైన బట్టలను ఉత్పత్తి చేస్తున్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించడానికి నిరాకరిస్తున్నదని ఆచార్య రంగాగారు అన్నారు.

ప్రభుత్వం పెద్దపెద్ద పరిశ్రమలకు సహాయం చేస్తున్నదని, స్వయంకల్పిత వృత్తిపై ఆధారపడుతున్న బీద చేనేత పనివారికి సహాయం చేయడంలేదని శ్రీ ఆచార్య రంగాగారు విమర్శించారు.

సహకార సంఘాలద్వారా విద్యుచ్ఛక్తితో నడిచే మగ్గాలను ప్రవేశపెట్టే విధానం హానికరమని, ఇలాచేస్తే దేశంలోని ఒక కోటి మంది చేనేత పనివారు తమ వృత్తులను కోల్పోయే ప్రమాదం ఉందని రంగాగారు విమర్శించారు.

ఖాదీకమీషన్‌వలెనే స్వతంత్రాధికారాలుగల ఒక సంస్థకు చేనేత పరిశ్రమ వ్యవహారాలను నిర్వహించడానికి ఏర్పరచాలని శ్రీ రంగాగారు సూచించారు. ఇప్పుడున్న అఖిలభారత చేనేత పరిశ్రమసంస్థ స్థానే ఇలాంటి స్వతంత్రసంస్థను ఏర్పరచాలన్నారు.

అన్నింటికి ముఖ్యంగా చేనేత పనివారికి దేశంలో మార్కెట్ సౌకర్యాలు ఎక్కువ కల్పించాలని, ఆయన కోరారు. కాని ప్రభుత్వం ఈ విషయంలో అంత ఆసక్తిని కనపరచడంలేదని విమర్శించారు.

యు. పి. ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ బలదేవ్ సింగు ఆర్య ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

పాలకొల్లు మున్సిపల్ సిబ్బంది రాయబారం

పాలకొల్లు, జనవరి 3:—

"పాలకొల్లు మున్సిపల్ సిబ్బంది. 50మంది జనవరి 1న చైర్మన్ శ్రీ చోడిశెట్టి సూర్యారావు, కమీషనర్ శ్రీ ఆర్. రామానుజులు నాయుడు గార్లను కలుసుకొని సిబ్బందికి కావలసిన సౌకర్యాలను విన్నవిస్తూ నూతన స్కేల్సు 1959 అక్టోబరు 1 నుండిగాక గవర్నమెంటు నాన్ గెజెటెడ్ ఉద్యోగులకు చెల్లిస్తున్నట్లు 1958 నవంబరు 1 నుండి యిచ్చే ఏర్పాటుచేయాలని కోరారు.

గృహవసతిలేని సిబ్బందికి కాలనీ ఏర్పాటుచేసి సౌకర్యం కలుగజేయాలని కూడా కోరారు.

చైర్మెన్, కమీషనర్లు యిద్దరూ యీ విషయాలపై చేయుతగిన సహాయం చేస్తామని వాగ్దానం చేశారు.

(4 వ కాలం తరువాయి)

ఉన్నవారు మరొక 15 లక్షలమంది వున్నారనీ, దేశంలోగల మానసిక ఆస్పత్రులన్నింటిలోను మొత్తం 15 వేలలోపుగా మంచాలున్నాయనీ. అర్హతలుగల మానసికవైద్యులు దేశంలో 100 మంది వున్నారనీ, అయితే అర్హతలు లేకపోయినా కొంత అనుభవంసంపాదించినవారు ఒక వెయ్యిమంది వున్నారనీ ఈ లేఖలో కేంద్రప్రభుత్వం వివరించింది. అందుచే మనోవ్యాధుల ఆస్పత్రులలో తగినన్ని మంచాలు ఏర్పరచటం, ప్రతి సంవత్సరం తగినంతమంది వైద్యులకు శిక్షణ గరపటం అనేవి కొన్ని దశాబ్దాలవరకు తీరే సమస్యలుకావనీ, అందుచేత మనోవ్యాధుల నిరోధానికే తగినంత కృషిచేయటం ప్రయోజనకారి కాగలదనీ కేంద్ర ఆరోగ్యశాఖ సూచించింది.

గుంటూరులో చక్కెర కొరత

త్వరలో తీరగలదని కలక్టర్ హామీ

గుంటూరు: జనవరి 3:—

గుంటూరు జిల్లాలో చక్కెర కొరత ఒక వారంలోపల నివారణ అవుతుందని, బోధన్ ఫ్యాక్టరీ నుంచి చక్కెర వ్యాగనులు బయలుదేరినవని కలెక్టరు శ్రీ ఎం. ఏ. హాలీం ఆంధ్రప్రభ విలేఖరితో చెప్పారు.

ఒక నెల రోజులనుంచి చక్కెర పట్టణంలో దొరకడం లేదు. కొట్లలో వీశ రూ. 3—వరకు పలుకు తున్నట్లు తెలుస్తోంది. డిసెంబరు కోటా ఇంత వరకు రాలేదు.

బోధన్ ఫ్యాక్టరీ నుంచి తెనాలి, ఒంగోలు, బాపట్ల మొదలగు ప్రాంతాలకు చక్కెర వ్యాగనులు వచ్చాయని, గుంటూరుకు 4 రోజులలో వస్తాయని అన్నారు. తమవద్ద గిడ్డంగులలో యున్న చక్కెర విడుదల చేసినప్పటికీ చాలలేదని హాలీంచెప్పారు.

ఒంగోలులో నీటి కరువును గురించి మాట్లాడుతూ ప్రభుత్వం తగిన చర్య తీసి కుంటున్నదని, పబ్లిక్ హెల్త్ సూపరెంటెండింగు ఇంజనీరు వచ్చి పరిశీలించారని, ప్రస్తుత పరిస్థితిమెరుగుపరుచుటకు మునిసిపాలిటీ వారు పక్కగ్రామాలనుంచి లారీలలోనీరు సరఫరా చేస్తున్నారని, రైల్వే అధికారులను వ్యాగనులద్వారా నీరుసప్లయి చేయవలసినదిగా కోరామని హాలీం చెప్పారు.

పిల్లల ఆరోగ్యాన్ని ముందుగా చూడాలి

:x:

మహబూబాబాదు పాలపంపిణీ కేంద్ర ప్రారంభోత్సవంలో శ్రీ మందుముల సలహా

మహబూబాబాదు, జనవరి 3—

ఎదుగుచున్న పిల్లల ఆరోగ్యసమస్యను ప్రప్రథమంగా పరిష్కరించాలని. నేడు దుర్బలులుగానున్న పిల్లలు భవిష్యత్తులో దేశానికి భారంగా తయారవుతారని ఆంధ్రప్రదేశ్ దేశ వ్యవహారాల మంత్రి శ్రీ యం. నరసింగరావు ఉద్ఘాటించారు.

పోషణ తక్కువైన బీద పిల్లలకు పాలు సరఫరా చేసే కేంద్రానికి శ్రీ నరసింగరావు ప్రారంభోత్సవం జరిపారు. తాలూకా భారత సేవక సమాజం వారి ఆధ్వర్యాన ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

పెద్దవారు పాలను కావలసినన్నే త్రాగి, మిగతా వాటిని అవసరమైనపిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఇవ్వాలని మంత్రి చెప్పారు. ఇలా చేయుటం వల్ల కల్తీలేని మంచిపాలు పోషణ తక్కువైన బీద పిల్లలకు లభించగలవన్నారు.

"అమెరికా ఉచితంగా పాలపొడిని భారత సేవక సమాజం వారికి ఇస్తుంది. 150మంది పిల్లలకు ప్రతిదినం ఆరునెలలపాటు తాలూకా భారత సేవక సమాజం పాలను పంచి పెట్టటానికి పూనుకుంది. సమాజం వారు పిల్లలకు కార్డులను ఇచ్చారు. వీరికే ఉదయపు పూట సమాజం పాలను సరఫరా చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఆగకుండా సమాజంవారు ఉత్సాహంతో నిర్వహించాలనీ విజ్ఞాపన చేస్తున్నాను. పిల్లల బరువు అప్పుడప్పుడు తూకంతో తెలుసుకుని ఒక రిజిష్టరులో నమోదు చేయాలి. వీరిని అప్పుడప్పుడు వైద్యునిచే పరీక్ష చేయించాలి. పాలపొడిని వచ్చినట్లుగా పంచిపెడితే కొంత క్లిష్ట పరిస్థితి ఏర్పడవచ్చు. కాబట్టి దీని విషయంలో సమాజం వారు శ్రద్ధ వహించాలి," అని మంత్రి ప్రసంగించారు.

అంతకుముందు మంత్రి రావటంతోనే జె. యం. రెడ్డి మంత్రికి పుష్పమాలను సమర్పించారు. వరంగల్ జిల్లా భారత సేవక సమాఖ్య కన్‌వీనరు శ్రీ చంద్రమౌళీశ్వరరావు మంత్రికి స్వాగతంచెప్పారు.

రాష్ట్ర భారత సేవక సమాజ సభ్యుడు శ్రీ జి. ఆర్. రెడ్డి సభలో మాట్లాడారు. శ్రీ ఏ. వి. రాజయ్య సభ్యులకు వందనాలర్పించారు.

భారత సేవక సమాజం వారు కోరినందున మంత్రి స్వయంగా పాలను నవ్వు ముఖాలతో నున్న పిల్లలకు పంచిపెట్టారు. చిన్న బిడ్డల చేతుల నున్న పాత్రలలో మంత్రి పాలను పోశారు. శ్రీ రఘోత్తమరెడ్డి, సర్వోదయ నాయకుడు సాధు సుబ్రహ్మణ్యం పాలను పిల్లలకు పంచి పెట్టారు.

శ్రీయుతులు జె. జె. రెడ్డి, యన్. యన్. రెడ్డి, హయగ్రీవాచారి, ఆనందరావు, డాక్టరు గోపాలరావు తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఉద్యోగులు చాలామంది ఈ సమావేశానికి వచ్చారు.

'వేతన సంఘ నివేదిక తుదిభాగాన్ని ప్రకటించాలి

:x:

ఉపాధ్యాయుల కనీసవేతనం పెంచాలని రాష్ట్ర మండలి తీర్మానాలు

హైదరాబాద్, జనవరి 4 :—

వేతన నిర్ణాయక సంఘం నివేదికలోని తుదిభాగాన్ని త్వరగా ప్రకటించాలని గతవారంలో ఇక్కడ సమావేశమైన ప్రభుత్వోపాధ్యాయుల రాష్ట్ర మండలి ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

ఈ తుది భాగంలో సెలవులు, ఉద్యోగవిరమణ, వయోపరిమితి ఫించన్‌లు మొదలైన ఉద్యోగ నిబంధనలపై వేతన నిర్ణాయక సంఘం తన సిఫారసులు వ్రాసింది.

ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇటీవల అమలు పరచిన కనీస వేతనాన్ని ఇంకా పెంచాలనీ ఇంక్రిమెంట్ల విషయంలో కొంత ఉదారత చూపాలని కూడ ఈ తీర్మానం కోరుతున్నది. హయ్యర్ గ్రేడువారికి ప్రస్తుతంవున్న రు. 30—60 స్కేలుకి బదులు రు. 40—4—80 స్కేలు ఇయ్యాలనీ, మెట్రిక్ ట్రెయినింగు అయిన వారికి ప్రస్తుతం వున్న స్కేలుకి బదులు 55—5—120 ఇయ్యాలనీ, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్లకు సీనియర్ మెట్రిక్ ట్రెయినింగువారికి 75—5—120—6—150 ఇయ్యాలనీ ఈ సమావేశంలో సూచించారు. ట్రెయినింగు పొందిన పట్టభద్రులకు 100—5—120—10—200 ఇయ్యాలనీ సీనియర్ పట్టభద్రులకు 150—10—200—20—300 ఇయ్యాలనీ సూచించారు.

వేతన సంఘ నివేదికలోని సిఫారసులను మంత్రి వర్గ ఉపసంఘం సవరించి వుండటంచేత ఉపాధ్యాయుల విషయంలో ఈ పునఃపరిశీలన కొత్త విషయమేమీ కానక్కరలేదని ఈ తీర్మానం పేర్కొన్నది. ఉపాధ్యాయులకు వారివారి ఉద్యోగాలనుబట్టి కాక అర్హతలనుబట్టి వేతన సంఘ సిఫారసులను అమలుచేయవలసిందిగా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఉపాధ్యాయుల నియామకంలో మెట్రిక్ ట్రెయినింగుని కనీసపుఅర్హతగా గుర్తించాలని కోరుతూ హయ్యర్ గ్రేడ్ ట్రెయినింగు వారిని తీసికోవాలని ప్రభుత్వం తీసికొన్న నిర్ణయం తిరోగమనంగా వున్నదని వర్ణించారు.

ఇతర విషయాలతోపాటు ప్రస్తుత విద్యా విధానం, విద్యాప్రమాణాల పతనం, పరీక్షా విధాన సంస్కరణ, ఉపాధ్యాయులకు మార్గం చూపే గ్రంథాల ప్రచురణ మొదలైన విషయాలనుగూడ చర్చించి తీర్మానాలు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి దేశంలోని ప్రధాన రాజకీయ సంస్థకు అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు ఈ మండలి తన అభినందనలు తెలియజేసింది, కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ సంజీవరెడ్డి దేశానికి అమూల్యమైన సేవచేయగల రనటంలో తన కెలాంటి సందేహంలేదని కూడ మండలి పేర్కొన్నది.

తెలంగాణాలోని 15 వేల పైచిలుకు ఉపాధ్యాయులకు వేతన నిర్ణాయక సంఘం సిఫారసుచేసిన స్కేళ్ళు అందటంలేదనీ, దీనిపై మండలి కోరిన కనీసపు సర్దుబాట్లు చేయుటంలో జరుగుతున్న జాగుకి ఈ సమావేశం తన తీవ్ర విచారాన్ని ప్రకటిస్తూ, మరొక తీర్మానం చేసింది. ఈ అవసరమైన జాగువల్ల తెలంగాణా ఉపాధ్యాయులలో నిరాశా నిస్పృహలు ప్రబలుతున్నాయనీ, ఈ పరిస్థితిని కొనసాగనిస్తే వారి నైతికశక్తి దెబ్బతిన వచ్చునని కూడ ఈ తీర్మానంలో వివరించారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆధ్వర్యాన 1958 అక్టోబరులో ఉపాధ్యాయుల ప్రపంచ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రోనాల్డ్ గోల్డ్ అధ్యక్షతన జరిగిన ప్రవీణులసమావేశం చేసిన సిఫారసులను ఆమోదిస్తూ మరొకతీర్మానం చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన సాంఘిక, ఆర్థిక సమస్యలమీద, ఉపాధ్యాయుల వేతనాలు నిర్ణయించటంలో అనుసరించవలసిన సూత్రాలు ఉద్యోగవిరమణవయఃపరిమితిని నిర్ణయించటంలో అనుసరించవలసిన సూత్రాలు గురించి సమాఖ్య కొన్ని సిఫారసులు చేసింది.

"సంఘంలో [illegible] స్థానంమూలంగా, విద్య సాధించవలసిన ఆదర్శాలవలన విద్యాబోధన ప్రధానమైన సాంఘిక సేవ, ప్రజాసేవ అవుతున్నది. ప్రభుత్వాలు సాంఘిక, ఆర్థిక, సంస్కృత్యాది సర్వరంగాలలోని నాయకులు మానవజాతి నైతిక, భౌతికాభ్యుదయంలో విద్యాబోధన ఒక పెద్ద పెట్టుబడివంటిదని గమనించాలి" అని ఈ తీర్మానంలో వున్నది. ఏ విద్యావిధాన సామర్థ్యమైనా ఉపాధ్యాయవర్గంమీద ఉపాధ్యాయుల వ్యక్తిగత శక్తియుక్తులు చాకచక్యంమీద ఆధారపడి

పాలకొల్లు బట్టల వర్తక సంఘం

పాలకొల్లు, జనవరి 3:—

పాలకొల్లు బట్టలు నూలువర్తక సంఘం పదిహేనవ వార్షికోత్సవం శ్రీ బొల్లా వెంకట సుబ్బారావు (మాజీ చైర్మన్) అధ్యక్షతను జరిగింది శ్రీ అత్యం మామిళ్లయ్య కార్యదర్శి నివేదిక సమర్పించారు.

శ్రీయుతులు, బొండాడ వెంకటరాజగుప్త, బంగారు రామారావు, బంగారు చిననరసింహ్మారావు, పి. కె. శర్మ, కలగల లక్ష్మీకాంతరావుగార్లు సంఘాభివృద్ధిని గురించి ప్రసంగించి సంఘానికి శాశ్వతభవనం ఏర్పరచాలనీ, యిందుకోసం అందరూ సహకరించాలనీ అన్నారు.

శ్రీ పట్టాభి సీతారామయ్యగారి మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

ఆక్ట్రాయి పన్ను ప్రవేశ పెట్టవద్దని ప్రభుత్వాన్ని మున్సిపాలిటీలను కోరుతూ మరొక తీర్మానం చేశారు.

రామగుండంస్థలం భవనంనిమిత్తం శాంక్షను చేయుమని ప్రభుత్వాన్ని కోరారు.

నవారు, బనియన్లు, రెడీమేడ్ దుస్తులపై అమ్మకంపన్ను తొలగించవలసిందిగా కోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

వెంటనే "హైపవర్" ట్రాన్సుఫార్మర్‌లను పట్టణంలో నెలకొల్పి విద్యుచ్ఛక్తి బాగా సరఫరా చేయాలనివిద్యుచ్ఛక్తి అధికార్లకు విజ్ఞప్తిచేశారు.

నూతన సంవత్సరమునకు యీ క్రింది కార్య నిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు: శ్రీ బంగారురామారావు (ప్రెసిడెంట్) శ్రీ కారుమూరి రామగోపాల సుబ్రహ్మణ్యం (వైస్ ప్రెసిడెంట్) శ్రీ అత్యం మామిళ్లయ్య శ్రీ [illegible] గంగరాజు (కార్యదర్శులు) శ్రీ బొండాడ వెంకట రాజగుప్త (కోశాధికారి.) (మ. వి.)

శ్రీ బుద్ధా రాములు మృతికి సంతాపం

విజయవాడ, జనవరి 4 :—

శ్రీ పొట్టి శ్రీరాములు కాంగ్రెసు సేవాదళం పూర్ణానందంపేటలో వారి సర్వసభ్య సమావేశం జరిపి శ్రీ బుద్ధా రాములు మృతిపట్ల సంతాపం ప్రకటించారు. సభకు మాజీ కౌన్సిలరు శ్రీ శృంగవరపు జగ్గారావు అధ్యక్షత వహించారు.

రామగుండం థర్మల్ స్కీము కార్మికులసమ్మె నోటీసు

కాగజ్‌నగర్ అరెస్టులఫలితంగా

హైదరాబాద్, జనవరి 4—

కాగజ్‌నగర్‌లోని సిర్పూరు పేపర్‌మిల్సు ఉద్యోగి ఇంటిని లూటీచేసి నిప్పుపెట్టబడిన సందర్భంలో అరెస్టుచేయబడిన భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు హైదరాబాదుశాఖ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి ప్రభృతులను వెంటనే విడుదల చేయాలనీ, అలా జరగనియెడల సమ్మె జరుపుతామనీ రామగుండం థర్మల్ స్కీము కార్మికులు 1,500 మంది యజమానులకు సమ్మెనోటీసు యిచ్చారు.

ఈ సందర్భంలో 12 మంది వాలంటీర్లు రామగుండంనుంచి బయలుదేరి కాగజ్‌నగర్ వెళ్లారనీ, అక్కడ పరిస్థితి ప్రశాంతంగా వున్నదనీ ఇవ్వాళ ఇక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

అరెస్టుచేయబడినవారి తరఫున దాఖలుచేయబడిన 23 దరఖాస్తులు సిర్పూర్ మున్సిఫ్ మేజిస్ట్రేటు నిరాకరించారు.

ఆంధ్రపై హైదరాబాదు విజయం

రంజీట్రోఫీ క్రికెట్ పోటీలు

హైదరాబాద్, జనవరి 4:—

ఇక్కడ జరుగుచున్న దక్షిణ మండలం రంజీ పోటీలో ఆంధ్రపై హైదరాబాదు ఎనిమిది వికెట్ల తేడాతో విజయం పొందింది. ఆటపూర్తి కావడానికి 65 నిమిషాలు ముందుగా వీరు విజయం సాధించారు.

స్కోరు వివరాలు:

ఆంధ్ర: 266, 133 పరుగులు.

హైదరాబాద్: 332, మొదటి ఇన్నింగ్సు రెండు వికెట్లకు 74 పరుగులు.

విజయవాడ క్రికెట్ పోటీ

స్టేటు బ్యాంకు జట్టుపై క్రికెట్‌క్లబ్బు విజయం

విజయవాడ, జనవరి 4 :—

నిన్న ఆంధ్ర వ్యాయామకళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ పోటీలో స్టేట్ బ్యాంక్ జట్టుపై విజయవాడ క్రికెట్ క్లబ్ జట్టు 133 పరుగులు తేడాతో విజయం సాధించింది. క్రికెట్ క్లబ్బు, జట్టుకు చెందిన బాబు, పరమహంస, ప్రసాద్, గణపతిరావుగార్లు వరుసగా 38, 22, 51, 41 పరుగులు చేశారు. మొత్తం 155 పరుగులు చేశారు. స్టేట్ బ్యాంక్ జట్టు 22 పరుగులు మాత్రమే చేయగలిగింది.

కాకినాడ జిల్లా గ్రిగ్సు పోటీలు

తుని, జనవరి 3:—

కాకినాడజిల్లా (గిగ్సు) ఆటలపోటీలు డిశంబరు 28నుండి జనవరి రెండువరకు ఇక్కడ యస్. ఆర్. హైస్కూలు మైదానంలో జరిగాయి. పోటీల ప్రారంభమునకు ముందు పెద్ద పూరేగింపు జరిగింది. తునిలోని ప్రధానమైన వీధిగుండా ఈఊరేగింపు కొనసాగింది.

కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి ఈపోటీలకు ప్రారంభోత్సవం జరిపారు. ప్రిలిమినరీ జోన్ పోటీలు మూడురోజుల్లో ముగిశాయి. 30 వతేదీన జరిగిన సభకు జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ చంద్రశేఖరరావుగారు పోటీలలో గెలిచినవారికి బహుమతులు పంచి పెట్టారు. యస్. ఆర్. హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ పి. వెంకటరత్నం తుదిపలుకులతో సభ ముగిసింది.

కాకినాడ జిల్లా (గిగ్సు) అసోసియేషన్ సెంట్రల్‌జోన్‌పోటీలకు ఒకటవ తేదీన శ్రీ అప్పలరాజా బహద్దూర్ ప్రారంభోత్సవం జరిపారు. రెండవతేదీ జరిగిన సభకు విద్యాశాఖ [illegible] డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ విద్వాన్ ఎస్. సుబ్రహ్మణ్యం గారు గెలిచినవారికి బహుమతులుపంచి పెట్టారు.

ఈ పోటీలలో (గిగ్సు) షీల్డు పిఠాపురం [illegible] గవర్నమెంటు హైస్కూలుకు లభించింది.

శ్రీ కె. కృష్ణస్వామి, శ్రీ బి. రామమోహనరావుగారికి గ్రిగ్సు మెడల్సు లభించాయి.

గెలిచిన పోటీల ఫలితాలు ఇవి:

(1). ఫుట్‌బాల్: పెద్దాపురం లూథరన్ హైస్కూలు (విన్నర్సు) మండపేట బోర్డు హైస్కూలు (రన్నర్సు)

(2). వాలీబాల్: అనపర్తి యస్. ఆర్. బి. హైస్కూల్ (విన్నర్సు), తుని యస్. ఆర్. హైస్కూలు (రన్నర్సు).

(3). హాకీ: పి. ఆర్. సి. హైస్కూలు (విన్నర్స్), కాకినాడ మెక్లారిన్ స్కూలు(రన్నర్స్).

(4). బాస్కెట్‌బాల్: పిఠాపురం గవర్నమెంటు హైస్కూలు (విన్నర్స్), మండపేట బోర్డు హైస్కూలు (రన్నర్స్).

(5). సీనియర్ కబాడీ: తుని యస్. ఆర్. హైస్కూలు, సామర్లకోట బోర్డు హైస్కూలు, కాకినాడ యమ్. యస్. యన్. సి. యమ్. పి. హైస్కూలు (విన్నర్స్).

ఈపోటీల నిర్వహణకు తుని రాజా హైస్కూలు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శ్రీ వి. ధర్మరాజుగారు ఎక్కువగా తోడ్పడ్డారు.

మానసిక వ్యాధులకు ప్రత్యేకశాఖ అవసరం

:x:

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జనవరి 4:—

తగిన నిపుణులు దొరికే రాష్ట్రాలలో ఆరోగ్యశాఖలో మనోవ్యాధుల శాఖను కూడ ఏర్పాటుచేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ రాష్ట్రాలకు సూచించింది.

మూడవ ప్రణాళికలో మానసిక వ్యాధులకు సంబంధించిన పథకాలను గురించి రాష్ట్రాలకు వ్రాసిన ఒక లేఖ ప్రస్తుత మానసికారోగ్య కార్యకలాపాలను సక్రమంగా ప్లాన్‌చేయడంకోసం ఆయాప్రాంతాలలోని మానసికవ్యాధుల ప్రమాదాన్ని ప్రకృతిని అంచనాకట్టటం అవసరమని కేంద్రమంత్రిత్వశాఖ సూచించింది. మానసిక వ్యాధులవిస్తృతిని కనుగొనటంకోసం కొన్ని నగరాలలోను గ్రామప్రాంతాలలోను నమూనా పరిశీలన చేయించాలని కూడ సూచించారు. ఐదులేక పది ఏళ్ళ గడచినతరువాత 'పిచ్చి' ఎన్నైనా పెరిగిందేమో తిరిగి పరిశీలనచేయాలని కూడ సూచించారు.

మానసిక అనారోగ్యాన్ని తొలగించటానికిగల సాధన సంపదలను గురించి మానసికవ్యాధులపట్ల ప్రజల వైఖరిగురించి కూడ పరిశోధన జరగటం అవసరమని కేంద్రమంత్రిత్వశాఖ సూచించింది.

అలాగే పిల్లల మానసికవ్యాధులను గురించి వివిధప్రాంతాలలోని ఆత్మహత్యల సంఖ్యనుగురించి కూడ పరిశీలనచేయించాలని సూచించింది.

మానసిక ఆరోగ్యానికి సంబంధించి మూడవ ప్రణాళికలో ఏర్పాటుచేయవలసిన సంస్థలను, కృషిని గురించి కూడా కేంద్రం రాష్ట్రాలకు వివరించింది.

మానసిక వ్యాధుల ఆస్పత్రులలో రోగుల సంఖ్యను అదుపులో వుంచాలనీ దీర్ఘకాలపు ఉన్మాదులను కొద్దిపాటి వ్యాధిగలవారిని ఆస్పత్రులకు సమీపాన వుండే ప్రత్యేకసంస్థలకు మార్చాలనీ కేంద్ర ఆరోగ్యశాఖ సిఫారసుచేసింది.

మానసిక అనారోగ్యాలను ఎదుర్కొనటానికి కావలసినవైద్యులను తయారుచేయటానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసికోవాలనీ స్టయిఫండులద్వారా విద్యార్థులను ప్రోత్సహించాలనీ కేంద్ర సూచించింది.

ప్రజారోగ్యశాఖలోని వైద్యులకు నర్సులకు నిపుణులకు కూడ ఈ శిక్షణ ఇప్పించటం అవసరమని కేంద్రం సలహా ఇచ్చింది.

మానసిక వైద్యాలయాలలో వుంచి వ్యాధులు నయంచేయవలసిన మానసిక వ్యాధు లున్నవారు భారతదేశంలో 15 లక్షలమంది వున్నారనీ, వైద్యాలయాలలో వుంచకుండానే నయంచేయగల వ్యాధి

(మిగతా 4 వ కాలంలో)

రేడియో

జనవరి 6 బుధవారం

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 వాద్య సంగీతము, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వరి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం స్త్రీలకు (హైదరాబాద్ నుండి రిలే), 1—30 ఆకాశవాణి రిపోర్టులు, 1—50 తె. వా., 3—30 వీణ: నిలయ విద్వాంసుడు, 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే), 4—15 వాతావరణ సూచన. సాయంత్రం: స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 7—40 లలిత సంగీతం: పి. రమణకుమారి, 8—00 'కుదిరిన సంబంధం: నాటిక (మద్రాస్ నుండి రిలే), 8—50 బిస్మిల్లా, బృందం: శహనాయ్, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: పి. రమణకుమారి, 9—30 వివేకానంద చరితం: కథా కాలక్షేపం, — వై. తాతారావు భాగవతార్, 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 పి. ఎస్. లక్ష్మి: గోటువాద్యం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీత పాఠం. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1—00 మహిళా సమాజం, 1—30 పి. ఎస్. లక్ష్మి: గోటువాద్యం, 1—50 తె. వా., 2—00 శాస్త్రీయ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 పాఠశాలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 రికార్డులతో కూర్చిన కథ స్వీయకవిత (ఉర్దూ), 7—00 తె. వా. 7—15 ఆదాన్ ప్రదాన్—తెలుగు వాఙ్మయకే గౌరవ్ (గంభ: మొల్లకృత్ రామాయణ్ ప్రసంగం, 7—30 రేడియో వార్తావాహిని, 7—40 వివాహ సంగీతము, 7—45 సుగమ్ సంగీత్, 8—00 కుదిరిన సంబంధం: నాటిక (మద్రాస్‌నుండిరిలే), 8—50 సుగమ్ సంగీత్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 సంగీత కచేరీ, 11—00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 నాదస్వరం, 2—20 ఎస్. ఎస్. ~~మజుందార్~~, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 లలిత్ సంగీత్ (విజయవాడ నుండి రిలే), 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 ఇ. వా., 7—30 ఎస్. వి. పార్థసారథి, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీత మంజరి, 2—00 ఇ. వా., 3—20 వివాహ సంగీతం, 5—15 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 శేమ్మాంగుడి ఎస్. వెంకటరామన్: వీణ, 8—00 ఎస్. పి. సౌందరవల్లి, 8—50 వాద్య సంగీతం, 9—00 కె. గోపాలస్వామి చెట్టి, 9—30 సంగీతవల్లిక—వాద్య సంగీత సమ్మేళన కార్యక్రమము, 9—45 కె. ఎ. స్వామినాథన్: నాదస్వరం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.8 మీ.

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 ఇ. వా., 7—15 వాద్య గోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గాత్ర సంగీతం, 1—50 ఇ. వా., 2—00 లలిత సంగీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—15 కదంబం, 7—00 ఇ. వా., 7—15 బృందగానం, 7—30 ఇంటి ఆవరణలో తోట పెంపకం—ప్రసంగం: బి.ఎ. రామారావు, 7—40 సంగీతమాల, 8—00 కుదిరిన సంబంధం నాటిక — రచన: కొడవటిగంటి కుటుంబరావు, 8—30 బి. కృష్ణమూర్తి, 9—0 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

దక్షిణ భారత హిందీప్రచారసభ ఆంధ్ర ప్రారంభిక పరీక్షలు

హైదరాబాద్, జనవరి 1:—

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర కార్యదర్శి ఇట్లు ప్రాస్తున్నారు. 1960 ఫిబ్రవరి నెలలో జరుగుతున్న దక్షిణ భారత హిందీ ప్రచార సభ—ఆంధ్ర (ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష, పరీక్షలకు విలంబశుల్కంతో సహా దరఖాస్తు ఫారాలు స్వీకరించు ఆఖరుతేదీ ప్రత్యేక పరిస్థితిలో 7 వరకు పొడిగించటం జరిగింది. ఆ తేదీ తరువాత చేరు దరఖాస్తు ఫారాలు స్వీకరించేది లేదు. విలంబ శుల్కం ప్రాథమిక, మధ్యమ పరీక్షలకు దరఖాస్తు ఫారం ఒకటికి నాలుగణాలు, రాష్ట్రభాష పరీక్ష దరఖాస్తు ఫారం ఒకటికి ఎనిమిదణాలు.

పరిశ్రమలకు సహాయం

ఏనాడూ నిరాకరించలేదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, జనవరి 4:—

వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్యలో ప్రసంగిస్తూ విన్న శ్రీ సంజీవరెడ్డి యిలా అన్నారు.

"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికాలంలో ప్రయివేటురంగంలోనివారు పరిశ్రమలు నెలకొల్పేందుకు సహాయపడడానికి నేనెన్నడూ నిరాకరించలేదు. నిజానికి సహాయంకోసం ఎవరూ నావద్దకు రాలేదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటురంగాన్ని నిర్లక్ష్యంచేసి ప్రభుత్వ రంగానికి ప్రాధాన్యమిస్తున్నదని ఎవరూ నిందించలేరు.

నేనుగాని, ఆ మాటకొస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగాని ఎప్పుడూ ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిస్తుందని నేను హామీ యిస్తున్నాను. ప్రభుత్వ, ప్రయివేటురంగాలమధ్య వున్నవంటున్న అభిప్రాయభేదాలపై ఎక్కువ ప్రచారం జరుగుతున్నదని నా అభిప్రాయం. రెండు రంగాలూ అభివృద్ధిచెందడానికి తగిన అవకాశాలున్నవని నా నమ్మకం. ప్రయివేటు రంగం ఎన్నో విషయాలలో ప్రముఖ పాత్ర వహించవచ్చు. వారు మరో పంచదార ఫ్యాక్టరీ నెలకొల్పవచ్చు. కాగితం ఇప్పుడు అత్యవసరం. మార్కెట్‌లో కాగితం ధర విపరీతంగా వుంది. ప్రయివేటు రంగం తన దృష్టిని యెందువల్ల దీనిపై మరల్చదు? ప్రభుత్వం వీరికి అవసరమైన ముడిపదార్థాలన్నీ అందజేయగలదు. ఇలాగే ఉక్కు కర్మాగారం నెలకొల్పవచ్చు. ప్రయివేటు వ్యక్తులువీటికోసం తమ ప్రతిపాదనలతో ముందుకు రావడాన్ని ఎవరు నిరోధించారు? వారెందుకు జంకుతున్నారో నేను అర్థంచేసుకొనలేకపోతున్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో మరొక రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీకి మంచి అవకాశమున్నది. ఇందుకు న్యాయసమ్మతమైన సదుపాయాలన్నిటినీ ప్రయివేటు రంగానికి ప్రభుత్వం కల్పిస్తుంది. గత అయిదు సంవత్సరాలనుంచీ ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రయివేటు రంగం ఏమీ కృషిచేయలేదు. నేను పేర్కొన్న పరిశ్రమలలో కొన్నిటినినెలకొల్పేందుకు నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలను గురించి ఫెడరేషన్ యోచించగలదని భావిస్తున్నాను. ఈ సందర్భంలో ఢిల్లీలో నా సహాయం ఏదైనా అవసరమైతే సంతోషంతో చేస్తాను. నేను కాంగ్రెస్ అధ్యక్షుడనైనా నా స్వరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు సహాయకుడుగా వుంటాను. ప్రభుత్వ పన్నుల విధానంవల్ల ప్రయివేటు రంగంవారు జంకుతున్నారని ఫెడరేషన్ అధ్యక్షుడు చెప్పినదానితో నేను ఏకీభవించను. భూస్వామి ప్రభుత్వానికి చెల్లిస్తున్న పన్నుము గురించి ఫెడరేషన్‌వారు తెల్సుకుంటే వ్యాపారం, పారిశ్రామిక రంగాలవారు ప్రభుత్వానికి చెల్లించే పన్నులు దానిపై బాగా తక్కువని గుర్తిస్తారు. భూస్వామి తన భూమి శిస్తుకాక అదనంగా నీటిధర, సర్‌ఛార్జి, వాణిజ్య పంటలపై సర్‌ఛార్జి మొదలైనవి చెల్లించాలి. దేశశ్రేయస్సుకోసం భూస్వామి స్వచ్ఛందంగా త్యాగం చేస్తుండగా పన్నులు చెల్లించే యితర చిన్నరంగాలవారు ఎందువల్ల దేశంయొక్క, ప్రజలయొక్క శ్రేయస్సుకోసం త్యాగంచెయ్యరో కారణం కనపడడంలేదు. పరిశ్రమలు ఎక్కువ పన్నులు చెల్లిస్తే అది భావితరాలకే మంచిది. ప్రభుత్వం ప్రారంభించిన విద్యుత్పథకాలు పరిశ్రమల ప్రయోజనంకోసమే కనుక పారిశ్రామికనేతలు ప్రజలతోబాటు తమ సౌభాగ్యాన్ని పంచుకోవాలి. విలాస పరిశ్రమలపై సొమ్ము వృథాచేసే శక్తి మనదేశానికి లేదని ఫెడరేషన్ అధ్యక్షుడు చెప్పినదానితో నేను ఏకీభవిస్తాను. ప్రయివేటు రంగంవారు ఎక్కువ పరిశ్రమలు నెలకొల్పడంలో అభిలాష చూపక పోవడం, పన్నులు చెల్లించడానికి విముఖత చూపడం జరిగితే కేంద్రాన్ని అప్పులు కోరడానికి వారికి హక్కు ఎక్కడున్నది?"

స్వరాజ్యసిద్ధి తర్వాత యీ 12 సంవత్సరాలలోనూ భారతదేశం అభివృద్ధిని సాధించిందని, ప్రజాస్వామిక వ్యవస్థలో యిది గణనీయమైన విజయమేనని కూడా రెడ్డిగారన్నారు.

శ్రీ బి. కె. నెహ్రూ వందనసమర్పణచేశారు.

నిడదవోలులో రక్తదాతకు సన్మానం

నిడదవోలు, జనవరి 1:—

స్వతంత్రభవనంలో రక్తదాత శ్రీ ఎస్. వి. నరసింహారావుకి స్థానిక యువజన సంఘం ఆధ్వర్యాన ఇటీవల సన్మానం జరిగింది. సభకు శ్రీ తాడిమేటి సూర్యకుటుంబశాస్త్రి అధ్యక్షత వహించారు. డాక్టరు బి. వి. ఎల్. ఎస్. రాజాగారు శ్రీ నరసింహారావుని పరిచయంచేస్తూ వారు గొప్ప ఫుట్‌బాలు ఆటగాడని, ఒకసారి ఒక జీవు ప్రమాదంలో చిక్కుకొన్న కారణంగా ఈయన ఆనాడు రక్తదానం విలువను గ్రహించి, ఉపక్రమించారని చెప్పారు. పిమ్మట రక్తదాత శ్రీ నరసింహారావు మాట్లాడుతూ, వైద్యులు ఇంక నీ రక్తం పనికిరాదని చెప్పేటంతవరకు, నాజీవితం పొడుగునా రక్తదానంచేయ నిశ్చయించుకొన్నానని, ఇప్పటికి ముప్పది మూడు సార్లు రక్తదానం చేయడం జరిగిందనీ, చెప్పారు. రక్తదానం ఎలాచేయాలో, ఎట్టివారుచేయాలో, మొదలగు విషయాలన్నీ విపులంగా చెప్పారు. శ్రీ గోపరాజు వెంకటానందం మాట్లాడారు. శ్రీ టి. వి. రత్నం రక్తదాత శ్రీ నరసింహారావుకు కాశ్మీరు శాలువను సమర్పించి సన్మానంచేశారు. శ్రీ టి. వి. రత్నం వందనాలతో సభముగిసింది.

స్థానిక ఆఫీసర్లక్లబ్బులో కూడా రక్తదాత శ్రీ ఎస్. వి. నరసింహారావుకి సన్మానం జరిగింది. సభకు క్లబ్బు అధ్యక్షుడు వి. మల్లికార్జునరావు గారు అధ్యక్షత వహించారు. డాక్టరు బి. వి. ఎల్. ఎస్. రాజాగారు ప్రసంగించారు.

శ్రీ కాళ్ళూరి వ్యాసమూర్తి ప్రసంగాలు

పాలకొల్లు, డిసెంబరు 31—

విజయనగరం వాస్తవ్యుడు, సంస్కృతాంధ్ర పండితుడు, శ్రీ కాళ్ళూరి వ్యాసమూర్తి పాలకొల్లు పెద గోపురంలో పాలకొల్లు సంస్కృతి సమితి ఆధ్వర్యాన వాల్మీకి రామాయణం, సంస్కృతాంధ్ర భారతంపై సవిమర్శనంగా ఉపన్యసిస్తున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో, కొవ్వూరు, తణుకు, భీమవరం, నర్సాపురాలలో ఉపన్యాసాలిచ్చి పాలకొల్లు విచ్చేశారు. శ్రీ వ్యాసమూర్తియింకా కొంతకాలం యిచ్చటనే ఉపన్యాసాలు యివ్వవలెనని ఆంధ్రులు కోరుతున్నారు.

అఖిలభారత దంతవైద్య సభ

గవర్నర్ పవార్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 3:—

అఖిల భారత దంతవైద్య మహాసభ నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమయింది. ఆంధ్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

దేశం నలు మూలల నుండి సుమారు రెండు వందలమంది దంత వైద్యులు యీ మహాసభలో పాల్గొంటున్నారు.

ఆంధ్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, ప్రసంగిస్తూ దేశంలో ఇంతవరకు దంత వైద్యంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించారు. అభివృద్ధి కొంతవరకు జరిగినప్పటికీ, ఇంకా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దంత వైద్యం కోసం రెండవ ప్రణాళికలో మొత్తం ఒకటిన్నర కోటి రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. 'దేశమంతటా 250 దంత వైద్య కేంద్రాలను స్థాపించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వచ్చే కొంది సంవత్సరాలలో మరికొన్ని దంత వైద్య కళాశాలలు స్థాపించబడగలవని శ్రీ భీమసేన్‌సచార్ అన్నారు. ఇప్పుడున్న దంత వైద్య కళాశాలలు దేశావసరాలను తీర్చలేవన్నారు.

సరియైన దంతవైద్య నిపుణుల కొరతతో పాటు దంత వైద్య కేంద్రాలను అవసరమైన సామగ్రిని సేకరించుటలో చాలా చిక్కులు, ఎదుర్కోవలసి వస్తున్నదన్నారు. దేశంలో ఈ లోపాలున్నప్పటికీ ఉన్నవాటిని బాగా వినియోగించుకోవడం ద్వారా యీ లోపాలను సర్దుబాటు చేసుకోవాలని సూచించారు.

దంతాలు చెడిపోవడానికి కారణమైన కొన్ని దురలవాట్లను మాన్పించడానికి దేశంలో బాగా ప్రచారం జరగాలని శ్రీ సచార్ అన్నారు. ఎక్కువ తీపి పదార్థాలు చాకొలెట్లు, పెప్పరమింట్లు మొదలైన పదార్థాలు సదా వినియోగించడం మంచిది కాదని ప్రజలకు తెలియ, బరచాలన్నారు.

1946 లో దంతవైద్య సంఘం ఏర్పడినప్పటినుండి ఇంతవరకు సాధించిన విజయాలు గురించి అధ్యక్షోపన్యాసంలో డాక్టరు జాకోబ్ సమీక్షించారు. దంత వైద్యానికి సంబంధించిన శాస్త్ర సంబంధమైన కార్యకలాపాలను ప్రోత్సహించడానికి దంతవైద్య సంఘం యేర్పడిందన్నారు. దేశమంతటా సుమారు ఆరు వేలమంది దంత వైద్యులున్నప్పటికీ యీ సంఘంలో 963 మంది మాత్రమే సభ్యులుగా ఉన్నారని డాక్టరు జాకోబ్ అన్నారు. యితర దంత వైద్యులు కూడా యీ సంఘంలో చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొవ్వూరు పంచాయతీ సమావేశం

కొవ్వూరు, డిసెంబరు 31:—

పంచాయతీ బోర్డు యిటీవల అధ్యక్షుడు శ్రీ చామర్తి లక్ష్మి వెంకటరమణారావు అధ్యక్షతను సమావేశమై పంచాయతీ బోర్డు మాజీ అధ్యక్షుడు, కొవ్వూరు సహకార గృహనిర్మాణ సంఘ మాజీ అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది శ్రీ తల్లా ప్రగడ వెంకట చలపతిరావు మరణించి నందుకు సంతాపం వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేశారు.

శ్రీ చలపతిరావు ప్రముఖ న్యాయవాదిగా పేరెన్నికగని, పంచాయతీ బోర్డు ఉపాధ్యక్షుడుగా 1942లో కొద్దికాలంచేసి తదుపరి అధ్యక్షుడుగా 1943 జూన్ నుండి 1950 జూన్ వరకు పని చేశారు. మరి 1948 నుండి 1953 వరకు కొవ్వూరు సహకార గృహనిర్మాణ సంఘం అధ్యక్షుడుగా బాపూజీనగర్ నిర్మాణానికి కారకులైనారు.

శ్రీ చలపతిరావుకి ఒక భార్య, ఆర్గురు పుత్రులు, అయిదురు కుమార్తెలు గలరు. కొద్ది సంవత్సరాల క్రితమే శ్రీ చలపతిరావు తమ న్యాయవాద వృత్తి ఏలూరులో ప్రారంభించారు. న్యాయవాది సంఘం సంతాప తీర్మానం చేసింది.

గుడివాడప్రాంత లారీ యజమానుల సంఘం

గుడివాడ, జనవరి 1:—

గుడివాడ ప్రాంతంలోని లారీయజమానులు 60 మంది శ్రీ కె. వి. యం. రావు అధ్యక్షతను సమావేశమై గుడివాడ మోటారులారీ యజమానుల సంఘం స్థాపించుటకు నిర్ణయించి యీ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు శ్రీ అద్దుమిల్లి వెంకట్రామయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ నుంకర సీతయ్య, కార్యదర్శి శ్రీ గుళ్లపల్లి సుందర కుటుంబరావు, సహాయ కార్యదర్శి శ్రీ కామారి పట్టాభిరామయ్య, మరి 11 మందిని కార్యవర్గ సభ్యులు ప్రభుత్వం నిబంధనల ప్రకారం సరకులు రవాణాకు లారీకి గిట్టుబాటు రేటును పొందేటందుకుగాను సంఘం కృషిచేయుటకు తీర్మానించారు. సంఘం ఆర్గనైజరుగా శ్రీ కె. వి. యం. రావుని నియమించారు.

పాలకొల్లులో అంగళ్ల చట్టంక్రింద జరిమానాలు

పాలకొల్లు, జనవరి 1:—

పాలకొల్లు మేజిస్ట్రేటు శ్రీ పి. శాస్త్రులు నాయుడు సెలవురోజున కొట్లు తెరచి అమ్మినందులకు ఒక యుదువ వర్తకునికి, ఒక అదరాల వర్తకునికి, మరొక ఎలక్ట్రికల్ స్టోర్సు యజమానికి ఒక్కొక్కరికి రు 5 జరిమానా విధించారు. పాలకొల్లు లేబర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ముండల శేషగిరాపుమూర్తి ఈ కేసులను పెట్టారు.

(ము. వి.)

కాంగ్రెసులో ఇద్దరు ప్రజా-సోషలిస్టుల చేరిక

వరంగల్లు, జనవరి 1:—

శ్రీ పి. ఉమారెడ్డి, శ్రీ కొర్నేల్ అనే ఇద్దరు ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యులు కాంగ్రెసులో సభ్యులుగా చేరారని వరంగల్లు జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కె.కనకరత్నమ్మ తెలియజేశారు. ఇంకా మరి కొంత మంది ప్రజా సోషలిస్టు పార్టీల సభ్యులు కూడా కాంగ్రెసులో కలిసినట్లు తెలుస్తోంది.

తెలుగునాడు

భువనగిరి

నల్లగొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉపాధ్యాయ సమితి (భువనగిరి) ఎన్నికలలో ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: శ్రీ ఎ. హనుమంతరెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ టి. రంగయ్య, కార్యదర్శి: శ్రీ యం. లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి: శ్రీ యం. సత్యనారాయణ, కోశాధికారి: శ్రీ శివలింగము, కార్యవర్గ సభ్యులు: శ్రీ బి. జగన్నాథరావు, శ్రీ డి. రంగయ్య, శ్రీ పి. వెంకటనారాయణ, శ్రీమతి సి. కిరీట, శ్రీ యస్. నాగేశ్వరరావు, శ్రీ బి. జనార్దన్, శ్రీ పిచ్చయ్య, పి. సత్యనారాయణ, శ్రీ చంద్రనారాయణ, శ్రీ నారాయణరెడ్డిగార్లు.

కొండకర్ల

యలమంచిలి తాలూకా కొండకర్ల గ్రామంలో జనపరెడ్డి అప్పలనాయుడుగారి అధ్యక్షతను మండలి కాంగ్రెసు సమావేశం జరిగినది.

కాంగ్రెసు అగ్రనాయకులలో ఒకరైన శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు. శ్రీ పి. వి. జి. రాజు, వారి పర్గం కాంగ్రెసులో చేరినందులకు హర్షం తెలియజేస్తూ శ్రీ రాజుని కొండకర్ల తీసికొనివచ్చుటకు తీర్మానించారు. పార్టీ అభివృద్ధి, అధికంగా సభ్యులను చేర్చుట గురించి సహాయ కార్యదర్శి శ్రీ గిరిమొల్ల కామేశ్వరరావు పెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ భీమిసెట్టి లక్ష్మణస్వామి గ్రామాలలో ప్రచారము చేయుటకు పెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ నేమాల కొండయ్య వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

వెస్తరపల్లి

అనంతపురంజిల్లా కల్యాణదుర్గం తాలూకా వెస్తరపల్లి గ్రామ యువజన మండలి సమావేశం జరిగింది.

బోర్డు అధ్యక్షుడు శ్రీ టి.ఆర్. చన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ ఆర్. హనుమంతప్ప తదితరులు హాజరయ్యారు.

ఈ క్రిందివారిలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంటుగా శ్రీ బి.టి. చన్నరాయప్ప, ఉపాధ్యక్షునిగా శ్రీ యం. చిన్న గంగన్న, కార్యదర్శిగా శ్రీ బి. హసన్, కోశాధికారిగా శ్రీ బి. కె. లింగన్నగార్లు ఎన్నికయ్యారు.

పై యువజనమండలికి శ్రీ కె. కుంటయ్య హార్మోనియంను దానం చేశారు.

ప్రొద్దుటూరు

జార్జికారొనేషన్‌క్లబ్బులో ప్రభాకర్ ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్ శ్రీ వి. కొండారెడ్డి ఆధ్వర్యాన 'సీతంరాజు' గారు వ్రాసిన "పెళ్ళి" అను సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. సభలో మహాకవి శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి, జిల్లా మునసబు శ్రీ యం. నరసింహాచారి, ఆశీర్వదించారు. అందులో పాల్గొన్న శ్రీ జి. ఓబులరెడ్డి, ఎద్దుల వీరభద్రయ్య, వి. శశిభూషణ్, ఆర్. శ్రీనివాస్, బి. రమణ్, శ్రీమతి కాంతకుమారి, యస్. వాసుదేవయ్య, యం. రామకృష్ణారావ్, బి. సుబ్రహ్మణ్యం, డి. జాఫర్ హుసేన్, పోసా నారాయణ, తమ తమ పాత్రలను చక్కగా నటించారు.

అధ్యక్షుడు తమ తుది పలుకులలో ప్రదర్శనాదానాన్ని నటనాకుశల్యాన్ని శ్లాఘించారు. శ్రీ బి. యల్. నరసింహం వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

తుని

హిందీ ప్రేమీమండలి కార్యాలయంలో శ్రీ ఈరంకి వెంకటరావు అధ్యక్షతను ప్రేమీమండలి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: శ్రీ ఈరంకి వెంకటరావు, ఉపాధ్యక్షుడు: శ్రీ బొండాడ సూరరాజు, శ్రీ కోరుపొండ రామలింగయ్య, కార్యదర్శి: శ్రీ పి. అప్పయ్యలింగము సహాయ కార్యదర్శి. శ్రీ పి. వెంకటరత్నం, శ్రీ వి. అన్నయ్యశాస్త్రి, శ్రీ కె. వి. వి. ఎస్. సోమయాజులు, శ్రీమతి దాకూరు లక్ష్మి కుమారి, శ్రీ చెరుకూరి లోవరాజు, శ్రీ పి. వి. యస్. ఆర్. కృష్ణారావుకార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు.

మెంటాడ

విశాఖజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజా సాగి. సూర్యనారాయణరాజుకి, గజపతి నగరం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ బుద్ధరాజు అప్పల నరసింహరాజుకి, మెంటాడ పౌరులు మాధ్యమిక పాఠశాలలో సన్మానంచేశారు. సభకు శ్రీ సోమయాజులు, శ్రీ బొచ్చా ఆదినారాయణ శ్రీ గంట్యాన సూర్యనారాయణ గారలు విచ్చేశారు. శ్రీ ముప్పిడి వెంకటకామరాజు స్వాగతం చెప్పారు. శ్రీ ఎస్.వి.గంగరాజు శ్రీ పి.వి.నారాయణ రాజు, శ్రీ కె. వీరభద్రరావు గార్లు ప్రసంగించారు. శ్రీ రాజా సూర్యనారాయణరాజు అప్పల నరసింహరాజుగార్లు సన్మానానికి సముచిత సమాధానమిచ్చారు.

మధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా చేయుటకు శ్రీ బి. అప్పల నరసింహారాజు, శ్రీ ఎస్. వి. గంగరాజు, శ్రీ పి. సీతారామమూర్తి మొదలగువారు విరాళా లిచ్చారు. మరికొందరు గదులు కట్టించుటకు వాగ్దానం చేశారు. శ్రీ ముప్పిడి సీతారామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

తిమ్మాపురం

కళ్యాణదుర్గం తాలూకా తిమ్మాపురం శ్రీ దక్కరుబాషా సీనియర్ బేసిక్ పాఠశాల ఆటస్థలంలో పిల్లల పార్కుకు ప్రారంభోత్సవం, పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. ఉమాపతి జరిపారు. శ్రీ టి. వాసుదేవయ్య, అధ్యక్షతన సమావేశం జరిగింది. పిల్లలకు ఆటల ప్రాముఖ్యాన్ని గూర్చి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ హెచ్. కె. హనుమంతరావు, యితరులు ఉపన్యసించారు. సమావేశానంతరం పిల్లలకు తినుబండారాలు పంచారు.

యూదేపల్లి

దేశ నాయకులైన డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి మరణానికి యూదేపల్లి గ్రామ సకలార్థ సహకార పరపతి సంఘ అధ్యక్షుడు శ్రీ బండి నారాయణమూర్తి అధ్యక్షతన సభ్యులు హాజరై గాఢసంతాపం తెలిపారు.

విజయవాడ

శ్రీ నమ్మి సూర్యనారాయణ అధ్యక్షతను శ్రీ వేణుగోపాల నాట్యమండలి సర్వసభ్య సమావేశంలో శ్రీ బుద్ధా రాములు ఆకస్మిక మరణానికి అమిత సంతాపాన్ని వెలిబుచ్చుతూ, విజయవాడ పట్టణం యోగ్యుడైన మంచి ప్రజాసేవకుని కోల్పోయిందని, పట్టణ యువజన కాంగ్రెసు కార్యదర్శిగా యీ నాట్యమండలి నెంతో ప్రోత్సహించిన కళాజీవి అని, యీ వెలితి త్వరలో తీరేదిగాదని శ్రీ బొట్టా కొండలరావు పలికారు.

వారి ఆత్మకు శాంతి చేకూరగలందులకు భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానించారు.

భీమవరం

భీమవరం కళాశాల విద్యార్థిసంఘం అఖిల భారత నేషనల్ బాల్ బాడ్మింటన్ ఆటగాళ్ల గౌరవార్థం కళాశాల ఆవరణల సమావేశం జరిపారు. శ్రీ రామస్వామి (అఖిల భారత బాల్ బాడ్మింటన్ అధ్యక్షుడు) అధ్యక్షుడుగానున్నారు. వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన ఆటగాళ్లకు సన్మానపత్రం విద్యార్థుల తరఫున కార్యదర్శి సమర్పించారు. శ్రీ రాయసం సోమేశ్వరరావు ప్రారంభోపన్యాసంలో అతిథులకు స్వాగతమిచ్చారు. శ్రీ రామస్వామి, పలువురు అతిథులు విద్యార్థులను అభినందించారు. కార్యదర్శి శ్రీ వెంకటాచయ్య కృతజ్ఞత సమర్పణతో సభ ముగిసింది.

రామవరం

పంచాయతీ ఆవరణలో శ్రీ మల్లిడి వీరారెడ్డి అధ్యక్షతను నల్లమిల్లి బస్విరెడ్డి. భాగవతార్‌గారి అన్నమయం గురించి సంతాపసభ జరిపారు. వీరి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ పలువురు రుపనసించారు.

రాయదుర్గం

బొమ్మక్క పల్లెలో సమితి ప్రాథమిక పాఠశాల ప్రారంభం కంబమూరు బ్లాకు పుపాధ్యక్షుడైన శ్రీ హెన్నూరు రెడ్డి జరిపారు, సభకు కాంగ్రెసు నాయకుడు శ్రీ ఆసూరు జయచాద్యులు అధ్యక్షత వహించారు. నిప్పాణి, గోపీనాథ్‌సూరా గ్రామాల్లో కలతలు మానిఐక్యత పెంపొందింపు కోవాలన్నారు. సాంఘిక శ్లేమ ఆఫీసరు శ్రీ రామమూర్తి బాల బాలికల వినోదాలు జరిపారు. సమితి పరంగా బ్లాకు ఆఫీసరు నాగరాజరావు గారు గ్రామస్థులను అభినందించారు.

పరుచూరు

పరుచూరు నియోజకవర్గం స్వతంత్ర పార్టీ సభ్యులు, అభిమానులు సుమారు 250 మంది డిసెంబరు 28న సమావేశమయ్యారు.

జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ జె. చంద్రమౌళి సభకు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ బి. వి. శివయ్య మాట్లాడుతూ వివిధ జీవిత రంగాలలో స్వతంత్ర పార్టీ ప్రజల ఆకర్షణను ఎలా పొందగలుగు తున్నదో వివరించారు. అయితే పార్టీ సభ్యులు, అభిమానులు సహకారాన్ని, త్యాగాన్ని వినియోగించు కోవాలి. అప్పుడే పార్టీ తనశక్తిని చూపగలదు అని చెప్పారు. పార్టీ సద్దుతులకు యిష్టపడే వ్యక్తి అను కనీసం కుటుంబానికి ఒక్కరి నయినా పార్టీలో చేర్పటం అవసరం అని అన్నారు.

ఆటు తర్వాత సహాయ కార్యదర్శి శ్రీ పి. కోటేశ్వరరావు గారు ప్రసంగించారు. సభకు హాజరయిన వారిలో శ్రీ కొల్లా రామయ్య, శ్రీ పి. రత్తయ్య, శ్రీ బి. సుబ్బారావుగారు వున్నారు.

పార్టీ సభ్యులు వివిధ గ్రామాల ప్రజలను పార్టీలో చేర్చడానికి 2,000 దరఖాస్తు ఫారాలను తీసు కున్నారు.

అమ్మకంపన్ను సవరణ బిల్లుపట్ల అసమ్మతి

తాడేపల్లిగూడెం, జనవరి 1:—

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమ్మకం పన్ను సవరణబిల్లు వర్తకలోకముకు తీరని నష్టము, గౌరవ ప్రతిష్ఠలకు భంగకరముగా వున్నందున, తమ అసమ్మతి తెలియజేస్తూ ఆ సవరణలను ఉపసంహరించుకో వలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ, లేదా, ఆంధ్రప్రదేశ్‌లోని వర్తకుల అందరి అభిప్రాయము సేకరించి తదనుగుణంగా మార్పులు చేయుంచ వలసిందని కోరుతూ" నిన్న ఇక్కడ శ్రీ రాచపూడి వెంకట సుబ్బారావు అధ్యక్షతను సమావేశ మయిన ఆంధ్రప్రదేశ్ బెల్లం వర్తకసంఘ సమాఖ్య కార్యవర్గం తీర్మానించారు.

ముందుగా డాక్టరు పట్టాభి సీతారామయ్య గారి మరణమునకు సానుభూతి తెలియజేశారు.

అత్తిలి వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ దూమిసెట్టి నాగభూషణం కార్యనిర్వాహకవర్గం సభ్యులకు స్వాగతం చెప్పారు.

బెల్లం వర్తకసంఘ సమాఖ్య కార్యదర్శి శ్రీ దూడి మాణిక్యం, గుంటూరుమునిసిపల్ చైర్మన్‌గా ఎన్నికయిన శ్రీ రాచపూడి వెంకట సుబ్బారావుకి (బెల్లం వర్తకసంఘసమాఖ్య అధ్యక్షుడు) సన్మానపత్రం సమర్పించారు. శ్రీయుతులు గ్రంధి కన్నయ్య పంతులు (అనకాపల్లి) యస్. లక్ష్మీనారాయణ (తెనాలి) సుంకర మునలయ్య (భీమవరం) మద్దుల బాపిరాజు (అత్తిలి) ప్రభృతులు మాట్లాడారు.

శ్రీ దాడి మాణిక్యం అధ్యక్షునివారిని దుశ్శాలువతో సన్మానించారు.

ప్రాచీన సంస్కృతిలోని ఉత్తమ గుణాలు

పరిరక్షించుకోవాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

బొంబాయి, జనవరి 3:—

సంప్రదాయాల వూబిలో దిగబడి ఉన్న సమాజం స్థానే సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాల సహాయంతో నవ సమాజాభివృద్ధికి నేడు జరుగుతున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

కాని, పాత సంప్రదాయాలను, సంస్కృతిలో ఉన్న మంచి లక్షణాలను అలానే కాపాడుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

ఇండియన్ సైన్సు కాంగ్రెసు అసోసియేషన్ వారి 'భారత దేశంలో విజ్ఞాన శాస్త్రం—సాంస్కృతిక విలువలు' అన్న శీర్షికపై గోష్ఠిని ప్రారంభిస్తూ, నేడు సమాజంలో అనుక్షణం మార్పులు సంభవిస్తున్నవని, కాని యీ మార్పుల వేగంలో కొట్టుకొనిపోతూ గతకాలం సంస్కృతిలోని మంచిని మరచిపోవడం జరిగితే అది మొత్తం భారతావనికే దురదృష్టం కాగలదన్నారు.

సంస్కృతికీ, విజ్ఞాన శాస్త్రానికీ మధ్య వైరుధ్యం లేదని అనేక సమస్యల పరిష్కారానికి విజ్ఞాన శాస్త్ర సహాయాన్ని భారత దేశం కోరక తప్పదన్నారు. సమాజంలో మార్పులు తప్పవిసరి అన్నారు.

భారత ప్రజల సంస్కృతి గురించి వివరించడం చాలా కష్టమని ప్రధాని నెహ్రూ అన్నారు. ఉత్తర హిందూస్థాన్‌లోని రైతులు నిరక్షరాస్యులైన తులసీదాసు రామాయణంలోని భాగాలను ఏకధాటిగా గానం చేయగలరని ఉదహరించారు. వీరి జీవితంపై రామాయణ ప్రభావం ఎక్కువ కలదని, తమ నిత్యజీవితంలో ఎలాంటి సన్నివేశాలు వచ్చినా రామాయణం నుండి ఉదహరించడం మామూలైందన్నారు. ఇలాంటి సాంస్కృతిక విశేషాలను విరూపించడం తగదు అని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు. సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాల సహాయంతో ఉత్పత్తిని పెంచడానికి వీలుండగలదన్నారు.

సమాజంలో విజ్ఞాన శాస్త్రం వల్ల గలిగే మార్పులను పరిశీలించడం ఉత్సాహకరంగా ఉండగలదన్నారు. సమాజంలో జరిగే మార్పుల నుండి తప్పించుకొని దూరంగా ఉండిపోవడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. రైల్వేలు దేశమంతటా ప్రవేశపెట్టిన తరువాత దేశం మొత్తం మీద సమాజానికి సంబంధాలలో మార్పులు వచ్చాయన్నారు.

భారతీయ సమాజం సంప్రదాయాలకు కట్టుబడిందన్నారు. అంటే సాంకేతికంగా అభివృద్ధి చెందలేదని అర్థం చేసుకోవాలని చెబుతూ విజ్ఞానానికి సాంకేతిక శాస్త్రాల సహాయం లేనిదే దేశాన్ని అభివృద్ధిపరచడం సాధ్యంకాదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

నాల్గవ బోయింగ్ జెట్ విమానం

కొనుగోలుకు ప్రభుత్వానుమతి

ఢిల్లీ, జనవరి 2:—

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ నాలుగు కోట్ల రూపాయల ఖర్చుతో నాలుగవ బోయింగు 707 జెట్ విమానాన్ని కొనాలన్న సూచనను భారత ప్రభుత్వం ఆమోదించింది.

ఇందుకు డబ్బును ప్రభుత్వం ఇస్తుంది. ఈ నాల్గవ బోయింగు జెట్ విమానం 1961 తొలి జూలనాటికి అందవచ్చు.

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ మూడు బోయింగు 707 జెట్ విమానాలను 1956 లో కొన్న విషయం జ్ఞాపకం చేయవలసి వుంది. వీటిని ఈ సంవత్సరం మొదటి మూడు మాసాలలో అందజేయడం జరిగింది.

ఈ మూడు విమానాలను 1960 ఏప్రిల్ నుంచి భారతదేశం, బ్రిటన్‌ల మధ్య, భారతదేశం, జపానుల మధ్య రాకపోకలకు వినియోగించాలని ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ అనుకుంటున్నది.

లండన్ వరకు వున్న తమ విమాన ప్రయాణాలను అట్లాంటిక్ మహాసముద్రం మీదుగా న్యూయార్కు వరకు 1960 మధ్యకాలం నాటి నుంచి పొడిగించాలని ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌వారు అనుకుంటున్నారు.

ప్రస్తుతం ఈ సంస్థకు మూడు జెట్ విమానాలున్నాయి. అమెరికాకు రాకపోకలను నిర్వహించడానికి ఈ విమానాలు చాలవు. ఎప్పుడైనా ఒక విమానం బాగుచేయవలసి వచ్చికాని, మరే కారణంవల్లగాని ఎక్కడైనా ఆగిపోవలసి వస్తే, ఆ కారణంగా రాకపోకల నిర్వహణ దెబ్బతింటుంది. నాల్గవ బోయింగు జెట్ విమానం వుంటే ఇటువంటి ఇబ్బందులను తట్టుకొనడానికే గాక, ప్రయాణ మార్గాలను విస్తరింపజేసి, ఇతర విమాన సంస్థలపోటీగా రాకపోకలను నిర్వహించడానికీ వీలవుతుంది.

రూర్కెకు విషప్రయోగం

ఆస్ట్రేలియా ఫాస్టు బౌలర్

బొంబాయి, జనవరి 3:—

ఆస్ట్రేలియా ఫాస్టు బౌలర్ రూర్కెకు విషప్రయోగం జరిగినట్లు తెలుస్తోంది. కాన్పూరు పోటీ సందర్భంలోనే ఆయనకు, భోజనంలో విషం కలిపి పెట్టారట. చికిత్స చేస్తున్నా ఇంకా నయం కానందున వెంటనే విమానంలో ఆస్ట్రేలియాకు పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి. బహుశా బుధవారం విమానంలో పంపుతారు. విషప్రయోగ ఫలితంగా రూర్కె మిగిలిన పోటీలలో పాల్గొనలేక పోవడం ఆస్ట్రేలియా జట్టుకు చాలా నష్టకరం.

రెసిఫూట్ జాతీయనాయకునిమరణం

ఖార్టూమ్, జనవరి 3:—

రెసిఫూట్ ప్రముఖ జాతీయ నాయకులు ఇబ్రహిం మూసా మదిబో మరణించారు. అతని వయస్సు 77 సంవత్సరాలు.

ఆయన మహారిస్టు పార్టీ ముఖ్య సభ్యులుగాను, సుదాన్ సెలెక్ట్ సంఘ కార్యవర్గ సభ్యులుగాను ఉన్నారు.

ఆజాద్ మహమ్మద్ — నిడదవోలు ఓటర్ల జాబితా సవరణావశ్యకత

నిడదవోలు, జనవరి 1:—

నిడదవోలులోని విద్యావంతుల యువజన సంఘం ఇటీవల శ్రీ ఎస్. వి.వి. ఆర్. ఆంజనేయులుగారి అధ్యక్షతను సమావేశమై, స్థానిక పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులను అభినందిస్తూ తీర్మానించారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన వ్యక్తులు, గ్రామంలో లేని వ్యక్తులు ఎక్కువగా వున్నందున, ఓటర్ల పట్టీని సవరించ వలసిన ఆవశ్యకతను గురించి జనాబ్ ముస్లిమస్తాన్ షరీఫ్‌గారు వివరించారు. నిడదవోలు భద్రాచలం రోడ్డు రైలుమార్గాన్ని వెంటనే నిర్మించవలసిన ఆవశ్యకతను ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఇందుకు కృషిచేస్తున్న స్థానిక సలహా సంఘానికి అవసరమైన సహకారం ఇవ్వాలని కూడా తీర్మానించారు. జనాబ్ మహమ్మద్ జానీగారి వందనాలతో సభ ముగిసింది.

లఘుపరిశ్రమల స్థాపనకు ప్రభుత్వానుమతి అనవసరం

ఢిల్లీ, జనవరి 3:—

ఏయే పరిశ్రమల స్థాపనను గురించిన పరిస్థితులను భారత ప్రభుత్వం వివరించింది. పరిశ్రమలను చిన్న ఎత్తున స్థాపించేటందుకు ఎవరికైనా ఆవకాశం వుందనీ, పనివారిని నియమించవలసివుందనీ, విద్యుచ్ఛక్తి వుపయోగించని సంస్థలలో 50 మందికి లోపు, వుపయోగించే వట్ల 100 మందికి లోపు పనివారిని నియమించాలని, ఇలాంటి పరిశ్రమలకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల లాంఛన అనుమతులు అవసరం లేదనికూడా ప్రభుత్వ పత్రికా ప్రకటన తెలియజేసింది.

అయితే, 6 రోలింగు మిల్లుల విషయంలో మాత్రం మినహాయింపు వుంది. 50 మందికి లోపు పనివారినే నియమించినప్పటికీ వీటికి మాత్రం ఇనుము, ఉక్కు కంట్రోలర్ల అనుమతి అవసరం.

పారిశ్రామిక (అభివృద్ధి, నిబంధనల చట్టం) షెడ్యూలులో పేర్కొన్న వస్తువులన్నింటిని చిన్న ఎత్తులో ఉత్పత్తి చేసేందుకు కూడా అనుమతి అక్కరలేదని ప్రకటన వివరించింది.

"కొత్తగా పరిశ్రమను ప్రారంభించేముందు, ముడి పదార్థాల సరఫరా విషయంపై లఘు పరిశ్రమ యజమానులు, పరిశ్రమల డైరెక్టర్లతో సంప్రదింపులు జరిపి సలహాలు పొందవచ్చును. ఉక్కు, ఇనుముకు సంబంధించని లోహాలు సరఫరా చేసేందుకు వీరినుంచీ, జాతీయ లఘు పరిశ్రమల సంఘం వారినుంచీ కూడా సహాయం లభిస్తుంది" అని కూడా అధికార పత్రికా ప్రకటన తెలియజేసింది.

తవుడునుంచి వంటనూనె

కేంద్ర ఆహారపరిశోధనసంస్థచే తయారు

ఢిల్లీ, జనవరి 2:—

వడ్లు మరలో వడ్లు మర పట్టినప్పుడు, వడ్లు చేతితో దంచినప్పుడు వచ్చే తవుడునుంచి తినడానికి ఉపయోగ్య పడతగ్గ మేలురకం నూనె తయారుచేసే పద్ధతి కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనాలయంవారుకని పెట్టినట్లు ఇక్కడ ఒక అధికారవార్త తెలియజేస్తున్నది.

ధాన్యంలో, బియ్యం, తవుడు నూటికి ఆరు మొదలు పదమూడు పాళ్ళ దాకా వుంది. ఈ తవుడులో నూటికి పదిహేను మొదలు 22 పాళ్ళ దాకా నూనెవుంది.

ఈ తవుడు—నూనె కిలోకు అర్ధరూపాయి వుంటుందని అంచనా వేసినట్లు ఈ పత్రిక ప్రకటన తెలియజేస్తున్నది.

పచడదార పరిశ్రమతో ఉపఫలంగా లభించే ఆల్కహాలును ఉపయోగించి తవుడులోనినూనెను విడగొడుతున్నారు.

పత్రికా ప్రకటనలో ఇంకా ఇలావుంది: బియ్యపు నూనెలో విటమినులు దండిగా వున్నాయి. వంటకు, వనస్పతి తయారీకి కూడా ఉపయోగకరమైనది. వనస్పతిని తయారు చేయడానికి కూడా దీనిని వాడవచ్చును.

మద్రాసులో సంగీత సదస్సు

మణిఅయ్యరుకు "సంగీత కళానిధి" బిరుదు

మద్రాసు, జనవరి 3:

విద్వాన్ మధురమణి అయ్యర్‌కు యీ రోజున సంగీత సదస్సులో 'సంగీత కళానిధి' బిరుద ప్రదానం జరిగింది.

మ్యాచ్‌ఫీల్డ్ ఆలిండియా రేడియో డైరెక్టరు జనరలు శ్రీ జె. సి. మాథుర్ ఈ బిరుద ప్రదానకాండ నిర్వహించారు.

పాల్‌ఘాట్ సుబ్బయ్యర్ (సుప్రసిద్ధ వాగ్గేయకారులు) శర్మాదేవి సుబ్రహ్మణ్య శాస్త్రి (సుప్రసిద్ధ వైణికులు), ఆర్. శ్రీనివాసన్ (తిరువనంతపురం మహారాజావారి కళాశాల సంగీత శాస్త్రాచార్యులు, గొప్ప గాయకులు, హరికథకులు), యస్. యస్. రతన్ జన్కర్ (ఇందిరకళా సంగీత విద్యాలయం ఖైరాగఢ్ మధ్యప్రదేశ్ (ఉపాధ్యక్షులు, ఉత్తర దక్షిణ భారతీయ సంగీతాల సమన్వయ గాయకులు చేసినవారు), వీరికికూడ గౌరవపట్టము శ్రీమతి సమ్మానించడం జరిగింది.

సంగీతంలో భిన్నసంప్రదాయాలను నిలబెట్టుకుంటూ రావడమే కాక, ఉత్తర, దక్షిణ భారతీయ సంగీతాలసమన్వయానికి కూడ విశేష కృషి యొనర్చిన మ్యూజిక్ అకాడమీని ప్రశంసిస్తూ శ్రీ మధుకర్ పామర ఆనరరీమైన సంగీతాభివృద్ధికి కూడ మ్యూజిక్ అకాడమీ వంటి సంస్థలు నాయకత్వం వహించాలన్నారు.

ప్రాథమిక ఉన్నత విద్యాసంస్థలయందలి విద్యార్థులకు కొంత సంగీత పరిచయమున్నట్లైనచో అవశ్యక మని చెప్తూ, దురదృష్ట వశాత్తు అన్నిరోజుల రాలేదన్నారు. విద్యాలయాలలో సంగీతోపాధ్యాయులను నియమించవలెను. ఉత్తమ సంగీతం వినిపించే రికార్డులు సేకరింతు అట్టేపెట్టి బాలురకు, విద్యార్థులకు వాటిని రేడియో కార్య క్రమాలతోపాటు వారానికొకసారి వినిపిస్తూ సంగీతాభిరుచి దేశంలో వృద్ధి చెందగలదని ఉపన్యసించారు.

ఉచితం! 1960 సం. అందమైన క్యాలెండరు ఉచితం!



క్వీన్స్ గ్రైప్ వాటర్ ప్రతి సీసాతో

క్వీన్స్ బ్లాక్‌టూత్ పౌడర్ ప్రతి పెద్దసీసాతో

పైన తెలిపిన క్యాలెండరు ఉచితం.

Sole Agents: BHOGILAL PREMCHAND & CO., Bombay-2.

IMANI DIESEL ENGINES

ఇండియాలో "ఇమాని" ఇంజన్లు

1. దక్షిణ యతరాల తరబడి నేలను నీటితో తడుపుతున్నవి

2. ఫలవంతమైన చెరకు గడలను పిండే క్రషర్లను నడుపుతున్నవి.

3. వందలాది చిన్న వర్కుషాపులు పనిచేసేట్టు తోడ్పడుతున్నవి.

ఈవిధంగా వేనకువేలు యింజన్లు మనదేశ గ్రామీణఆర్థిక వ్యవస్థలలోను, ఇస్తే ప్రాంతాలలోను తమపాత్రను నిర్వహిస్తున్నవి.

కుల్కో ఇంజనీరింగ్ వర్క్సు లిమిటెడ్., ఇచ్చల్‌కరంజి (కొల్హాపూర్ జిల్లా)

క్రీడాలోకం

కో-కో పోటీలలో బొంబాయి గెలుపు

:x:

కబాడీలో రైల్వే జట్టుతో సంయుక్త విజయం

విజయవాడ, జనవరి 3:—

జాతీయ కబాడీ, కో-కో ఆటలపోటీలో బొంబాయి జట్లకు అన్నిటిలోను జయం లభించింది. గత అయిదు రోజులనుండీ ఈ ఆటల పోటీలు సాగాయి. నేటి మధ్యాహ్నం మూడు ఆటలలో అంతిమ పోటీ ఆటలు జరిగాయి. కబాడీ (స్త్రీలు), కో-కో లో ట్రాఫీలు బొంబాయి జట్లు సంపాదించాయి. ఇక కబాడీ ట్రాఫీని బొంబాయిజట్టు రైల్వేజట్టుతో జయాన్ని పంచుకుంది.

ఆంధ్రా, బొంబాయి జట్లు ఫైనల్సు ఆడుచుండగా, ప్రేక్షకులలో కొంతమంది అధికంగా అల్లరి చేసినందున కో—కో ఆటను ఆపి, తరవాత ఆడిన్దామనుకునే పట్టుంకూడా పొడచూపింది. ఆట ప్రారంభంలో ఆంధ్ర జట్టు మూడు పాయింట్లను సంపాదించుకుంది. ఆటుపిమ్మట బొంబాయి జట్టు పాయింట్లను సాధించటం ప్రారంభించింది. కో—కో ఆటను అభిమానించే ఆంధ్రులలో అంతటా అలజడి ప్రారంభమయింది.

పెద్ద గందరగోళం జరిగి, రిఫరీలపైన దుడుకుతనంగా ప్రవర్తించారు. ఈ గందరగోళాన్ని ఆసరాగా చూచుకుని మూకలు ఆట స్థలంలో ప్రవేశించి విచ్చలవిడిగా తిరగసాగారు.

ఇంత గందరగోళంలో తిరిగి ఆట ప్రారంభించడం కష్టమయింది. కో—కో ఫెడరేషన్ ఆటను వాయిదా వేద్దామని నిర్ణయించింది. కాని ఈ ఆటల పోటీల వ్యవస్థాపక సంఘ కోరికపై ఈ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆట తిరిగి సాగించారు. వ్యవస్థాపక సంఘాధ్యక్షుడు శ్రీ జి. యస్. రాజు, విజయవాడ పురపాలక సంఘ ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్, డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ పి. కామేశ్వరరావునాయుడు, తదితరులు చేసిన విజ్ఞప్తులు కొంతవరకు పనిచేశాయి. పోలీసులు, సాయుధ రిజర్వు పోలీసులు ఆటస్థలానికి వచ్చారు. మరే సంఘటనలు జరగకుండా ఆట సాగింది.

కొల్హాపూర్ జట్టును రైల్వేజట్టు జయించి ఫైనల్ ఆటలో ప్రవేశించింది. కాని సెమీఫైనల్సులో, మొదటి నిర్ణయం ప్రకారం కొల్హాపూర్ జట్టు బొంబాయి జట్టుతో ఆడవలసి ఉండేది. ఈ ఉదయం వేసిన చీట్లలో కొల్హాపూర్ జట్టు రైల్వే జట్టుతో ఆడాలని తేలింది. దీనికి కొల్హాపూర్ జట్టు నిరసన తెలుపుతూ జ్యూరీకి అప్పీలు చేసింది. కాని ఈ అప్పీలును జ్యూరీ త్రోసి పుచ్చింది.

రైల్వే జట్టు, కొల్హాపూర్ జట్టు రెండూ కూడా జాగరూకతతో ఆట ఆడాయి. కొల్హాపూర్ జట్టు పన్నెండు పాయింట్లను సంపాదించుకుని జయం పొందటానికి సిద్ధంగా ఉంది. కాని ఆఖరి అయిదు నిమిషాలలో రైల్వే జట్టు చాలా పాయింట్లను సాధించింది. తుదకు కొల్హాపూర్ జట్టు సాధించిన 12 పాయింట్లను సంపాదించుకుంది. రెండుసార్లు అదనపుకాలాన్ని ఇచ్చినా రెండు జట్లు పాయింట్లమతెక్కుకోలేకపోయాయి. ఆటను తిరిగి ఆడారు. వల్లె నిమిషాలవరకూ ఇరుపక్కాలు ముందుకు పోలేకపోయాయి. తుది అయిదు నిమిషాల్లో రైల్వే జట్టు పాయింట్లను గెలుచుకుంది. ఫైనల్సులో ప్రవేశించింది.

మిగతా సెమీఫైనల్సులో బొంబాయి ఆంధ్రాను ఓడించింది, 5—2. ఏ. శివగిరిరావు నాయకత్వాన ఆంధ్రా జట్టు ఎదుర్కోటం ప్రారంభించింది.

అంతకుముందు ఆంధ్రా జట్టు హైదరాబాద్ జట్టుతో తిరిగి ఆడి, హైదరాబాద్ జట్టును ఓడించింది 40—14. రెండువందల పౌన్ల బరువుగల హైదరాబాద్ జట్టులోని లీలాకుమార్ పట్టుబడటం ఆటలో వింత.

కబాడీ (స్త్రీలు) ఆటలో మార్జహాన్ నాయకత్వాన ఆంధ్రా జట్టు మధ్యభారత్ జట్టును ఓడించింది, 18—14. ఆంధ్రా జట్టులో చిక్కెన్నమ్మ చాలా పాయింట్లను సాధించింది.

కబాడీ ఫైనల్సు

కబాడీ (పురుషులు) ఫైనల్సు ఆటలో రెండు జట్లు ఎక్కువ శ్రద్ధ చూపుతూ ఆట సాగించాయి. రైల్వే జట్టు నాయకుడు నూపీ బోసు, రాజారాం పవార్ బొంబాయి జట్టు నాయకుడు. ఇరుపక్కాలు ఏకధాటిగా ఆడాయి. ఆటకాలం అయిపోయి, రెండుసార్లు అదనపు కాలాన్ని కేటాయించినా ఎట్టి నిర్ణయానికీ ఆట రాలేదు. అందువేత ట్రాఫీని ఇరుపక్కాలు అనుభవించాలని నిర్ణయించారు.

కో—కో పోటీలో బొంబాయి జట్టుకు రాజా జెప్టే కెప్టెన్. ఆంధ్రా జట్టుకు నాయకుడు రాఘవ్వరావు. ఆటమధ్యలో కొంతసేపు జరుగలేదు. బొంబాయిజట్టు ఆంధ్రా జట్టును ఓడించింది. 8—6. (ఒక ఇన్నింగ్ రెండు పాయింట్లు).

కబాడీ (స్త్రీలు) పోటీలో సీమాకాదేకర్ బొంబాయిజట్టుకు, మధ్యప్రదేశ్ జట్టుకు హిరా మంత్రి నాయకత్వం వహించారు. మధ్యప్రదేశ్ జట్టు ఓడిపోయింది. 18—14.

జాతీయ ఛాంపియన్షిప్ (స్త్రీలు) ట్రాఫీ బొంబాయి జట్టుకు లభించింది. 1955 లో ఈ ట్రాఫీని ప్రారంభించినప్పటినుంచీ ట్రాఫీ బొంబాయి జట్టుకే లభిస్తూంది.

క్రిందటి సంవత్సరం రైల్వే జట్టుకు ట్రాఫీ వచ్చింది. ఈ సంవత్సరం బొంబాయి జట్టుతో భాగం పంచుకున్నారు. ఆట "డ్రా" అయినందున మూడు సార్లు ఆడినా ఎట్టి నిర్ణయం జరగలేదు.

శ్రీ జి. యస్. రాజు సతీమణి, శ్రీమతి గోకరాజు సుదర్శనమ్మ ట్రాఫీలను గెలుపొందిన వారికి ఇచ్చారు. నాలుగు ప్రాంతీయ ట్రాఫీలను, ఆటల పోటీలలో పాల్గొన్న జట్లకు ఇచ్చారు. దక్షిణ రైల్వే మండలి డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పి. కె. మాధవమీనన్ పోటీలను యువకులు ఉత్సాహంతో వడపాలని విజ్ఞప్తించారు.

ఆటల పోటీల వ్యవస్థాపక సంఘాధ్యక్షుడు శ్రీ జి. యస్. రాజు సభికులకు అభినందనలు తెలిపారు. కబాడీ, కో—కోల జండాలను దించి ఆ యా సమాఖ్యలకు అందజేశారు.

ఈ పోటీలలో 372 మంది ఆటగాండ్రు పాల్గొన్నారు. వీరందరికీ వ్యవస్థాపక సంఘం విందు ఏర్పాటు చేసింది. జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలను విజయవాడలో జరిపే హక్కును కలుగజేసినందుకు ఆంధ్రుల తరపున శ్రీ జి.ఎస్. రాజు సంతోషాన్ని ప్రకటించారు. కబాడీ, కో—కో సమాఖ్యల తరపున, పోటీలలో పాల్గొన్న ఆటగాండ్ర తరపున శ్రీ కె. జి. నెరూర్కర్, శ్రీ యస్. కె. తూతే, శ్రీ బి. పి. త్రిపాఠీ వ్యవస్థాపకులు ఇచ్చిన ఆతిథ్యానికి కృతజ్ఞతా పూర్వకవందనాలర్పించారు.

ఆస్ట్రేలియాచే 229 పరుగులు

ఓనీల్, హార్వేల బ్యాటింగ్ నైపుణ్యం

బొంబాయి, జనవరి 3:—

ఆస్ట్రేలియా, ఇండియాల మధ్య జరుగుచున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీలో నేడు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా ఆటగాండ్రు రెండు వికెట్లు నష్టానికి 229 పరుగులు చేశారు.

మధ్యాహ్న సమయంనుండి ఆస్ట్రేలియా ఆటగాండ్రు హార్వే, ఓనీల్ అడ్డులేకుండా సాయంత్రంవరకు బ్యాటింగు చేశారు.

వీరిరువురు వరుసగా 85, 80 పరుగులు చేశారు.

నేటి ఉదయం ఆస్ట్రేలియా జట్టు 17పరుగులతో ఆట ప్రారంభించింది. మధ్యాహ్న సమయవరకు మాక్డొనాల్డ్, స్టీవెన్సు బ్యాటింగుచేశారు. మొత్తం 83 నిమిషాలలో వీరు 43 పరుగులు చేశారు. ఆ తరువాత నాదకర్ణి చేతుల్లో వీరిద్దరు ఔట్ అయ్యారు.

భోజన విరామం తరువాత హార్వే, ఓనీల్ బ్యాటింగు ప్రారంభించారు. ఇండియా తరపున నాదకర్ణి బవులింగు, నిర్విరామంగా కొనసాగిన హార్వే, ఓనీల్ల బ్యాటింగు నేడు కన్నులపండువుగా వుంది.

ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియనులు సాధించిన పరుగులకు, ఇండియా మొదటి ఇన్నింగ్సులో సాధించిన పరుగుల తేడా కేవలం 60 పరుగులు మాత్రమే.

మధ్యాహ్నం తరువాత వెన్నుపోటుతో ఉమ్రిగర్ ఆటనుండి విరమించాల్సివచ్చింది. ఆట్లే సలీమ్ (దురాని) వేలుకు దెబ్బతగలడంచేత రంగంనుండి విరమించుకొన్నారు. ఆస్ట్రేలియన్ల బ్యాటింగు ఎంత బాగున్నప్పటికీ, వారు సాధించిన పరుగుల వేగం ఏమంత ఎక్కువకాదు. తమకు బెణుకు లేకుండా నాదకర్ణి వేసిన బవులింగు ఫలితంగా ఆస్ట్రేలియన్లు అధికంగా పరుగులు చేయలేకపోయారు.

ఆస్ట్రేలియన్లు ఇంతకంటె వేగంగా పరుగులు సాధించకపోతే ఈ పోటీ ఫలితం ఎలా వుంటుందో నిర్ణయించడం చాలా కష్టం.

ఆస్ట్రేలియా బాట్సుమెన్లలో హార్వే ముఖ్యుడు.

మొదటి ఇన్నింగ్సులో 289 పరుగులు చేసి, భారతీయ ఆటగాండ్రు ఔట్ అయ్యారు.

స్కోరు వివరాలివి:

ఇండియా (మొదటి ఇన్నింగ్సు):—

	పరుగులు
పంకజరాయ్ (డేవిడ్సన్)	6
కంట్రాక్టర్ (మెకిఫ్)	108
ఉమ్రిగర్ (డేవిడ్సన్)	0
బేగ్ (డేవిడ్సన్)	50
బోర్డె (మెకిఫ్)	26
రామచంద్ (మెకిఫ్)	20
కుందేరామ్ (లిండ్వల్)	19
నాదకర్ణి (నాట్ ఔట్)	18
సలీమ్ (బీనాడ్)	18
గార్డ్ (డేవిడ్సన్)	7
ఎక్స్ట్రాలు	17
మొత్తం ...	289

వికెట్లు పడిపోయిన దశలు:
1—21, 2—21, 3—154, 4—19 5—193, 6—203, 7—229, 8—246, 9—272.

బవులింగు వివరాలు:
డేవిడ్సన్ 62—4, లిండ్వల్ 56—1, మాకీ 11—0, మెకిఫ్ 79—4, బీనాడ్ 64—1.

ఆస్ట్రేలియా (మొదటి ఇన్నింగ్సు):

	పరుగులు
మాక్డొనాల్డ్ (నాదకర్ణి)	36
స్టీవెన్సు (నాదకర్ణి)	22
హార్వే (నాట్ ఔట్)	85
ఓనీల్ (నాట్ ఔట్)	80
మొత్తం ...	229

వికెట్లు పడిపోయిన దశలు :— 1—60, 2—63.

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: — Neelamraju Venkata Seshaiah.

పాల ఫ్యాక్టరీ స్థాపనకోసం గుడ్లవల్లేరును ఇటీవల ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ నిపుణులు దర్శించినపుడు.
రాజమండ్రి ఆదర్శ మహిళా సంస్థ నవమ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. (ఎడమనుంచి కుడికి) శ్రీమతి బి. కె. వెంకటరమణమ్మ (వ్యవస్థాపకురాలు). శ్రీ కె. వి. నటరాజన్ (సబ్‌కలెక్టరు). శ్రీ నిడమర్తి నరసింహం (మునిసిపల్ చైర్మన్).

అస్సాంలో బియ్యం, వడ్ల ధరల నిర్ణయం

ఢిల్లీ, జనవరి 3:—

ఇంతవరకూ అస్సాం రాష్ట్రంలో అమలులో వుంటున్న వుత్తరువును తొలగించి, కేంద్ర ప్రభుత్వం 1960 సంవత్సరపు బియ్యం, వడ్ల ధరల నిర్ణయ వుత్తరువునుజారీ చేసింది.

ఈ కొత్త వుత్తరువు జనవరి 1 నుండీ అమలులోకి వచ్చింది. రాష్ట్రంలోని మూడు మండలాలలోనూ బియ్యం, వడ్ల అత్యధిక అత్యల్ప ధరల నిర్ణయం జరుగుతుంది. శీతాకాలపు పంటలు, శిశిరకాలపు పంటల్లో వివిధరకాలనూ, రగతులనూ నిర్ణయిస్తుంది. ఇంతవరకూ శీతాకాలపు ముతకరకం బియ్యం, వడ్లు మాత్రమే వుత్తరువుకు వర్తించేవి. ఈ వుత్తరువు వలన అన్నిరకాల బియ్యాన్నీ, వడ్లనూ అస్సాం ప్రభుత్వం లెవీ చేయగలదు.

యాత్రికుల సంస్థ ఏర్పాట్లు

నవాశివనగర్, జనవరి 3:—

కాంగ్రెసు మహాసభలకు హాజరయే ప్రతినిధులనూ, ప్రముఖులనూ మైసూరు రాష్ట్రంలోని విశేష స్థలాలకు తోడ్కొని పోయి చూపించేటందుకుగానూ, యాత్రికుల సంస్థవారు యిక్కడ అన్ని ఏర్పాట్లూ చేస్తున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యాత్రికుల సమాచార శాఖలూ, బెంగుళూరులోని వివిధ యాత్రికుల సంస్థలూ, సాధ్యమైనంత తక్కువ ఖర్చులో యాత్రలు జరిగేందుకు అన్ని వసతులూ ఏర్పాటు చేస్తామని యీ సంస్థవారికి హామీ ఇచ్చాయి. కాంగ్రెసు సభలు జరిగే తరుణంలో బృందావన వుద్యానాలలో దీపాలంకరణ ఏర్పాట్లు చేయవలసిందని కూడా వీరు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ప్రతినిధులకూ యితర ప్రముఖులకూ, శ్రీరంగ పట్టణం, మైసూరు, శివసముద్రం, సోమనాథపురం, శారవతీ ప్రాజెక్టు, హంపీ, తుంగభద్ర ప్రాజెక్టు, నంది కొండలూ చూపుతారు. ఆంధ్ర ప్రాంతంలో పొరుగుసేవున్న తిరుపతి, తిరువానూరులను కూడా చూపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలోని కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల పరిశ్రమలను కూడా వారచూపిస్తారు.

మైలవరం సమితి ప్రాథమికోపాధ్యాయుల సభ

మైలవరం సమితి ప్రాథమికోపాధ్యాయుల సభ జనవరి 9 శనివారం మధ్యాహ్నం గం. 1 నుండి గడ్డమణుగు కొండూరులో డా. జి. రామచంద్రరావు అధ్యక్షతన జరుగును. జాతీయ టీచర్స్ యూనియన్ నాయకులు డా. కోనేరు మధుసూదనరావు సభను ప్రారంభిస్తారు.

గాంధీజీ శిష్య ప్రముఖుడు శ్రీ జె. సి. కుమరప్ప

:x:

(శ్రీ ఏ. యల్. మెహతా)

20 వ శతాబ్దం భారతదేశ ఆర్థిక చరిత్రను ఎవరైనా రచిస్తే, అందులో డాక్టర్ జె. సి. కుమరప్పకు అద్వితీయ స్థానం ఇవ్వక తప్పదు. డాక్టర్ కుమరప్పకు నేటితో 68 ఏండ్లు నిండాయి. జనవరి 4 వ తేదీన ఆయన 69 జన్మదినోత్సవం దేశమంతటా చేసుకున్నాం. గాంధీగారు ఖాదీ ఉద్యమాన్ని ప్రారంభించిన తరువాత పది సంవత్సరాలకు డాక్టర్ కుమరప్ప ఆ ఉద్యమంలో చేరారు. కొంత ఆలస్యంగా చేరినప్పటికీ ఆ తరువాత ఖాదీ ఉద్యమంలో పూర్తిగా లీనమైపోయారు. 1929 లో డాక్టర్ కుమరప్ప ఖాదీ ఉద్యమంలో చేరారు. అప్పటినుండి దేశమంతటా ఖాదీ ఉద్యమం వ్యాప్తిచేయడం తన జీవిత లక్ష్యంగా భావిస్తూ డాక్టర్ కుమరప్ప కృషి చేస్తున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మాణము చేసేందుకై ఖాదీ ఉద్యమాన్ని విస్తృత పరచాలని 1934 లో గాంధీజీ నిశ్చయించినప్పుడు ఆ మహాభారాన్ని నిర్వహించే బాధ్యతను గాంధీజీ, కాంగ్రెసుపార్టీ డాక్టర్కుమరప్ప పైనపెట్టారు. కాబట్టి అఖిల భారత గ్రామీణ పరిశ్రమల సంఘాన్ని స్థాపించినవారు మహాత్మా గాంధీజీ అయినప్పటికీ ఈ సంస్థ కార్యకలాపాలలో మొదటినుండి డాక్టర్ కుమరప్ప పాల్గొంటున్నారు. ఈ విధంగా అఖిలభారత గ్రామీణపరిశ్రమసంఘానికి డాక్టర్కుమరప్పకు అవినాభావ సంబంధం ఏర్పడి ఉంది.

సరిగ్గా 25 సంవత్సరాల క్రితం గాంధీజీ నాయకత్వాన కాంగ్రెసుపార్టీ 'స్వదేశీ' అంటే ఏమిటో నిర్వచించింది. 20 వ శతాబ్దం ప్రారంభంనుండీ స్వదేశీ ఉద్యమం ప్రాముఖ్యతను కాంగ్రెసు ఆమోదించింది. సామాన్య ప్రజల ప్రయోజనాలను ప్రతిబింబించడం కాంగ్రెసు పార్టీ ప్రధానాశయం కాబట్టి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మాణము చేయడం తన బాధ్యతలలో ముఖ్యమైనదిగా కాంగ్రెసు గుర్తించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మాణం చేయడం తన బాధ్యతగా కాంగ్రెసు గుర్తించడంతో, తరతరాలుగా వస్తున్న పాత పరిశ్రమలను, కొత్తగా కొన్ని పరిశ్రమలను గ్రామసీమలలో అభివృద్ధి చేయాల్సిన అవసరం వచ్చింది. గాంధీజీ నాయకత్వంక్రింద, ఆయన సూచన మేరకు, ఈ పునర్నిర్మాణ కార్యక్రమం నిర్వహించే బాధ్యత డాక్టర్ కుమరప్ప నాయకత్వాన ఒక సంఘానికి కాంగ్రెసు పార్టీ అప్పగించింది. స్వదేశీ ఉద్యమాన్ని పెంపొందించాలన్న కాంగ్రెసు పార్టీనిర్ణయానికిఅనుగుణంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచడానికి గత 25 సంవత్సరాలుగా డాక్టర్ కుమరప్ప కృషిచేస్తూ వచ్చారు. అదే ఆయన జీవితలక్ష్యంకూడా. దేశంలో నూటికి నూరుపాళ్లు స్వదేశీ ఉద్యమం ప్రవేశపెట్టాలని వాదించేవారిలో డాక్టర్ కుమరప్ప ప్రముఖులు. జాతీయార్థికాభివృద్ధి ప్రణాళికలో ఒక భాగంగా గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే కార్యక్రమానికి శాశ్వత పునాదులు వేసినవాడు కుమరప్ప.

దేశాభివృద్ధికి డాక్టర్ కుమరప్ప చేసిన సేవ ఇంతేకాదు. గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలోని అన్ని విషయాల పట్ల డాక్టరు కుమరప్ప ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమం అమలు జరుపుటలో కృషిచేశారు. కేవలం మెప్పుకోసం ఆయన ఈ పనిచేయలేదు. స్వదేశ ఉద్యమంలో అచంచల విశ్వాసమున్న వ్యక్తిగాబట్టే డాక్టర్ కుమరప్ప యధాశక్తి ఈ కార్యక్రమం అమలు జరుపుటలో పాల్గొన్నారు. గాంధీజీ అనుచరులలో కుమరప్ప ప్రత్యేక స్థానముంది. అనేక విషయాలపై స్వయంగా గాంధీజీతో చర్చించేవారు. ప్రధానంగా ఆర్థిక విషయాలు పట్లం థించిన కార్యక్రమం రూపొందించుటకుముందు గాంధీజీతో ఆయన చర్చించి, అవసరమైన చోట్ల సలహాలు ఇచ్చేవారు. ఈవిధంగా గాంధీజీ గారి ఆర్థిక కార్యక్రమాలపై డాక్టరు కుమరప్ప ప్రభావం ఉండేది. ఏ కార్యక్రమాన్ని అమలు జరిపినప్పటికీ సత్యాహింసల సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండగలదా అని గాంధీజీ పరీక్షించినట్లే, డాక్టరు కుమరప్ప గూడ తన కార్యక్రమాలను పరీక్షించేవారు.

డాక్టరు కుమరప్ప క్రైస్తవ కుటుంబంలో పుట్టారు. గత 30 సంవత్సరాలుగా విజ్ఞమైన క్రైస్తవుడుగా ఆయనతనజీవితాన్నికొనసాగించారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అన్నిరకాల అన్యాయాలకు వ్యతిరేకంగా ఇంతకాలం పోరాడిన మహా యోధుడు డాక్టరు కుమరప్ప. సత్యం, న్యాయం ఈ రెంటికి అవినాభావ సంబంధం ఉంది. సత్యం, న్యాయం, ఈ రెండు ఆదర్శాల కనుగుణంగా, సంఘ పునర్నిర్మాణం చేయడానికై తన మేధస్సును, శక్తి యుక్తులను డాక్టర్ కుమరప్ప వినియోగించారు. తానునమ్మిన సిద్ధాంతాలను నిర్భీతిగా ప్రచారం చేయడానికి డాక్టర్ కుమరప్ప వెనుదీయడు. ఆయన తన రాజకీయ జీవితంలో అనేకపోరాటాల్లోపాల్గొన్నప్పటికీ, అహింసా పద్ధతులను విస్మరించలేదు. మాటిగా తాను నమ్మిన సత్యాన్ని ఎవరితో చెప్పడానికైనా జంకడు. డాక్టరు కుమరప్పలో ద్వేషం, ఈర్ష్యలకు తావులేదు. పైగా ఎదుటివారి నర్దంచేసుకోవాలనే ఆసక్తి సహృదయత్వం ఆయనలోఉంది. తనఅనుచరులలోను బలహీనుల పట్లగాని, ప్రతిపక్షులలో ఎంత ఉన్నత స్థానంలో ఉన్నవారిపట్లగాని, డాక్టర్ కుమరప్ప ఎప్పుడు ప్రేమాదరణలు చూపేవారు.

పశ్చిమ సరిహద్దు చర్చలు

:x:

భారత-పాక్ బృందాల మధ్య లాహోరులో ప్రారంభం

లాహోరు, జనవరి 3

పశ్చిమ పాకిస్తాన్ — భారత సరిహద్దున అపరిష్కృతంగా వున్న సమస్యలను పరిష్కరించడానికిగాను భారత పాకిస్తాన్ ప్రభుత్వ ఉన్నతాధికార ప్రతినిధి వర్గాలవారు రేపు ఇక్కడ సమావేశం కాబోతున్నారు.

ప్రభుత్వ భవనంలోని దర్బారు మందిరంలో సాయంత్రం మూడుగంటలకు సమావేశం ప్రారంభమౌతుంది. భారత ప్రతినిధివర్గంవారు ఈ భవనంలోనే బసచేస్తారు.

కేంద్ర ప్రభుత్వపు ఉక్కు, ఇంధనాలు విద్యుచ్ఛక్తి మంత్రి సర్దార్ స్వరన్సింగు నాయకత్వాన భారత ప్రతినిధివర్గం ఢిల్లీనుంచి రేపు ఉదయం ఇక్కడకు వస్తుంది. ప్రతినిధివర్గ సభ్యులకు పాకిస్తాన్ దేశీయాంగమంత్రి ఆదేశ ప్రతినిధివర్గ నాయకుడు అయిన జనరల్ కె. ఎమ్. షేక్, ఆ ప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులు స్వాగతం చెపుతారు.

భారత—తూర్పు పాకిస్తాన్ సరిహద్దుకు సంబంధించిన అపరిష్కృత సమస్యల పరిష్కారానికి గత ఆగస్టులో విజయవంతంగా సంప్రదింపులు నిర్వహించిన సర్దార్ స్వరన్ సింగుకు, జనరల్ షేకును కూడా రేపటి సమావేశం అప్పటి సన్నిహిత సంబంధాన్ని పునరుద్ధరింపచుకునే దిగవుంటుంది.

రేపు ప్రారంభమవుతున్న సంభాషణల విజయం విషయంలో జాగ్రత్తగా ఆశాభావాన్ని వెలిబుచ్చుతున్నారు. ఈ ప్రతినిధివర్గాలవారు పరిష్కరించిన తూర్పు సమస్య అంత క్లిష్టమైనవి పశ్చిమ సరిహద్దు సమస్యలు అనే సత్యాన్ని అధారంగాతీసుకుని వీరు ఈ ఆశాభావాన్ని వెలిబుచ్చుతున్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం వారు ఇటీవల విడుదల చేసిన కరపత్రంతో, తమ ప్రతినిధివర్గంలో ఎవరెవరువుంటారో తెలియ జేశారు. ఉభయ దేశాలమధ్య ఇరుగుపొరుగు సంబంధాలను ఇంకా బాగుచెయడం కోసం అధ్యక్షుడు అయూబ్ ఖాన్, ప్రధానమంత్రి నెహ్రూలు కృతనిశ్చయులై జరుపుతున్న కృషిలో ఇదిమరొకటి అనికూడా అందులో తెలియ జేశారు.

పశ్చిమ సరిహద్దు విషయంలో ఉభయ దేశాలమధ్యమొత్తంమీద ఐదు వివాద విషయాలున్నట్లు తెలుస్తున్నది. ఏటిలో నాలుగు పంజాబు ప్రాంతంలో రాడ్క్లిఫ్ తీర్పుకు అన్వయం చెప్పటానికి సంబంధించినవి. ఐదవది పశ్చిమ పాకిస్తాన్ సింధ్ ప్రాంతానికి బొంబాయి రాష్ట్రంలోని కచ్‌కి మధ్య కచ్‌లోని చాడ్‌బెట్ అనే గడ్డి మైదానాన్ని గురించినది.

పంజాబు ప్రాంతంలోని వివాదాలు ఫిరోజ్పూర్ జిల్లాలోని సట్లెజునదిపైనవున్న సులేమాన్కీ, హుస్సేనీవాలా హెడ్‌వర్క్సును, పశ్చిమ పాకిస్తాన్‌లోని, లాహోర్ జిల్లాను ఆనుకొనివున్న అమృతసర్ జిల్లాలోని చాక్ లాడ్‌కే సార్హా మార్జా గనుల పరిహద్దులను గురించినవి.

జనరల్ షేక్ రావల్పిండినుంచి లాహోర్ నిన్న రావడంతో పాకిస్తాన్ ప్రతినిధివర్గం వారందరూ ఇక్కడకు చేరినట్లే. వారు, పాకిస్తాన్ ప్రభుత్వపు ఆహారకార్యదర్శి శ్రీ ఎ. జె. ఖాన్, పశ్చిమ పాకిస్తాన్‌పై నికపాలనోద్యోగి లెఫ్టినెంటు జనరల్ బాక్తియార్‌రాణా, విదేశ కార్యాలయ సంయుక్త కార్యదర్శి శ్రీ జె. జి. ఖరాన్, ఢిల్లీలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ అతాఉల్లా, విదేశ కార్యాలయ ఉపకార్యదర్శి బ్రిగేడియర్ షైదుద్దీన్‌ఖాన్, పశ్చిమ పాకిస్తాన్ రేంజర్స్ డైరెక్టరు జనరల్. ఈ సభ్యులు సంప్రదింపుల సందర్భాన పాకిస్తాన్ ఏ వైఖరి నవలంబించాలో దానికి తుది రూపమివ్వడానికై జనరల్ షేక్‌తోపాటు తమలోతాము మంతనాలు జరుపుకుంటున్నారు.

జనరల్ షేక్ లాహోర్ బయలు దేరడానికి పూర్వం పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కూడా కలుసుకున్నారు.

భారత ప్రతినిధి వర్గంలో ఒకరైన పాకిస్తానులోని భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ కె. వి. పద్మనాభన్ నేడు కరాచీనుంచి ఇక్కడకు వచ్చారు. ఇతర సభ్యులు సర్దార్ స్వరన్ సింగుతోపాటు రేపు ఇక్కడకు వస్తారు. వారు: కామన్వెల్తు కార్యదర్శి శ్రీ ఎ. దేశాయ్, పాకిస్తానులో భారత హైకమిషనర్ శ్రీ రాజేశ్వర్ దయాల్, పశ్చిమ ప్రాంత సేనాని లెఫ్టినెంటు జనరల్ థాపర్, పంజాబు ప్రధానకార్యదర్శి శ్రీ మంగత్‌రాయ్, పంజాబు ఆర్థిక కమిషనర్ శ్రీ గ్యాన్‌సింగు కాహ్లోన్, రాజస్థాన్ రెవిన్యూ బోర్డు అధ్యక్షుడు శ్రీ శ్యామ్‌లాల్.

సర్దార్ స్వరన్‌సింగు, భారత ప్రతినిధివర్గంలోని సభ్యుల గౌరవార్థం జనరల్ షేక్‌విందు చేస్తున్నారు.

ఈ ప్రతినిధివర్గాలవారు మంగళవారం నాడు ఉదయం, సాయంత్రం కూడా సమావేశమవుతారు. ఆరాత్రి రాష్ట్ర సైనిక శాసన నిర్వహణాధికారి లెఫ్టినెంటు జనరల్ బాక్తియార్ రాణా పి. గౌరవార్థం విందు చేస్తారు.

ఆయుర్వేద యునానీలను పునరుద్ధరించాలి

:x:

కేంద్ర భారతీయవైద్యమండలి సమావేశంలో రాజస్థాన్ గవర్నరు ఉద్ఘాటన

జైపూర్, జనవరి 3:—

ఆయుర్వేదం, యునానీవైద్య విధానాలను పునరుద్ధరించి వాటిలోని సత్యాన్ని ఎల్లరకు విశదమై సామాన్యవిజ్ఞానంతో అధ్యయనంపెట్టి చేయాలని రాజస్థాన్ గవర్నరు శ్రీ గురుముఖ్ నిహాల్‌సింగు ఉద్ఘాటించారు.

కేంద్ర భారతీయ వైద్యమండలి ప్రథమ సమావేశాన్ని ప్రారంభిస్తూ భారతీయ ఆధునిక వైద్యవిధానములను మేళవించటమే నేటి ప్రధాన కర్తవ్యమని రాజస్థాన్ గవర్నరు అన్నారు.

శాస్త్రానికి జాతిమత విభేదాలులేవని గవర్నరు అంటూ, డాక్టర్లు, వైద్యులు, హకీములు విజ్ఞానాన్ని, అది ఎక్కడనుండి ప్రాదుర్భవించినాసరే దానిని నేర్చుకునేందుకు ఉత్సుకతను కనపరచాలని అన్నారు. వివిధ వైద్య విధానాలను గూర్చి భారత దేశంలో సాగుతున్న వాదోపవాదాలు కేవలం నిష్ప్రయోజనకరం మాత్రమేగాక వాటివలన ఎవరికీ ఉపయోగం జరుగదు. అన్ని వైద్య విధానాలు మానవుల వ్యాధులను నివారించేందుకై ఉద్దేశింపబడినవైనందున, ఆసాంతానికి ఏయే వైద్య విధానం ఎంతెంతవరకు విజయం సాధించినదీ నిర్ణయించేందుకు మూలభసాధ్యం కావాలి అని గవర్నరు అన్నారు.

ప్రస్తుత విజ్ఞాన శాస్త్ర యుగంలో వైద్య శాస్త్రం అభివృద్ధి పొందుతున్న సమయంలో, అవి ఆధునిక అభివృద్ధినీ, అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని గ్రహించేందుకు ప్రయత్నించటం వలన దేశీయ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ముఖ్యంగా గ్రామాలలో అధిక ధనవ్యయంతో పనిలేని, వైద్యవిధానాన్ని సమకూర్చిన వారవుతారు అని శ్రీ నిహాల్ సింగు ఉద్ఘాటించారు.

ప్రజారోగ్య స్థాయిని పెంచేందుకు తీసుకోబడే చర్యలలో ఆయుర్వేదం, యునానీ, వైద్య విధానాలు ప్రముఖపాత్ర వహించవలసియున్నవి అని గవర్నరు అన్నారు.

భారత దేశం ఔషధోపయుక్తములైన మూలికలు, మొక్కల విషయంలో మిక్కిలి సౌభాగ్యవంతమైనది కావటమేగాక వాటిలో కొన్నిటికి అంతర్జాతీయ మార్కెట్టుకూడా లభించింది.

ఈ విషయంలో పరిశోధనలు ఇతోధికంగా సాగిస్తే, మిక్కిలి ప్రయోజనకరమైన ఫలితాలు లభిస్తాయి అని గవర్నరు అన్నారు.

ప్రతి ఆయుర్వేద సంస్థలోనూ పరిశోధన కేంద్రం ఉండవలసిన ఆవశ్యకతను గూర్చి కవిరాజ్ ధర్మానంద కేశ్వానీ తమ అధ్యక్షోపన్యాసంలో అన్నారు. దేశీయ వైద్య విధానమైన ఆయుర్వేదాన్ని పునఃప్రతిష్ఠించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనేక ఇతర విషయాలతోపాటు దీనికి డబ్బుకొరత కూడా కావటం దురదృష్టకరమని ఆయన అన్నారు. పరిశోధనలు జరుపబడుచున్న కేంద్రాలు ప్రస్తుతం రెండో, నాలుగో మాత్రమే ఉన్నాయనీ, ప్రతి ఆయుర్వేద సంస్థలోనూ పరిశోధన కేంద్రం ఉండటం అవసరమనీ శ్రీ కేశ్వానీ అన్నారు.

క్రీ.పూ.3,500 ఏళ్లనాటి శిశు ఖనన పాత్ర

అమ్మాన్, జనవరి 3:—

జెరికో ఉత్తరంగా పనిచేస్తున్న పురాతత్వ శాస్త్ర పరిశోధకులకు క్రీస్తుకు 3,500 సంవత్సరాలకు పూర్వం శిశువుల ఖననానికి ఉపయోగించే ఒక పాత్రను కనుగొన్నారని అమ్మాన్ లోని పురావస్తు పరిశోధన శాఖాధికారి డాక్టర్ అవి దజనీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

జెరోనీ జలగర్భంలోని ప్రాచీన నగరాలు, సౌధాలు, గోపురాలను కనిపెట్టడానికి చేసిన ప్రయత్నాలు ఇంతవరకు ఫలించలేదనికూడా డాక్టరు దజానీ అన్నారు.

నిరాయుధీకరణ సమస్య

కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, జనవరి 3:—

ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిలోను నిరాయుధీకరణ సమస్య చాలా ముఖ్యమైందని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నేడు అన్నారు. అర్జెంటీనా పత్రికాధిపతి రాబర్ట్ నోబెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నిరాయుధీకరణ సమస్యా పరిష్కారం విషయంలో అన్ని దేశాలూ ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయని శ్రీ కృశ్చేవ్ స్పష్టంచేశారు.

ప్రపంచమంతటా సంపూర్ణ నిరాయుధీకరణ జరగాలన్న తమ ప్రతిపాదనల గురించి పూర్తిగా వివరించిన అనంతరం శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు:

"మా ప్రతిపాదనలపై వోటింగు జరిగితే అన్ని దేశాలలోని ప్రజలు అత్యధిక సంఖ్యలో సమర్థిస్తారనుటకు ఏమాత్రం సందేహంలేదు."

ఈ ప్రతినిధివర్గాలవారు బుధవారంనాడు రావల్పిండి వెడతారు. అక్కడ వారి గౌరవార్థం పాకిస్తాన్ అధ్యక్షుడిచ్చే విందులో పాల్గొంటారు. ఆ సాయంత్రమే లాహోరు తిరిగివచ్చి పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు ఇచ్చే విందులో హాజరవుతారు. ఉభయ ప్రతినిధి వర్గాలవారు జనవరి ఎనిమిదినుంచి పదకొండు వరకు తమ సంభాషణలను తిరిగి జరపడానికి గాను ఒక ప్రత్యేక భారత విమానంలో లాహోరునుంచి ఢిల్లీకి బయలుదేరుతారు.

సౌఖ్యానికి వాడండి
ఛాంపియన్
బనియన్లు

సి. కె. సేన్ & కో.
ప్రైవేట్ లిమిటెడ్.
ఆయుర్వేద ఔషధములు
ఆసవాలు, అరిష్టములు,
తైలములు, ఘృతములు,
దేశీయమందులు, సిరప్పులు
వగైరా 1878 నుంచి
తయారుచేయువారు.
చ్యవనప్రాశ
దగ్గు, జలుబు వగైరాలకు
సిద్ధౌషధము
మకరధ్వజ
మా మకరధ్వజ సాటిలేనిది.
శ్రేష్ఠమైనదని, శుద్ధముగా
తయారుచేయబడినదని
పేరుపొందినది.
జబాకుసుం హౌస్
34, చిత్తరంజన్ అవెన్యూ
కలకత్తా-12.
ఆంధ్రదేశ డిస్ట్రిబ్యూటర్లు:
శ్రీపతి మెడికల్ కన్సరన్,
బోస్ రోడ్, తెనాలి.

కావలెను
లోకోమైప్ బాయిలర్
రేటింగ్సు 400/500, ప్రజర్
150 పౌ. లు. కావలెను.
వివరములకు:
నేషనల్ ప్రాడక్ట్సు,
బెంగుళూరు-1.

స్త్రీలు మూత్రాశయపు
జబ్బులతో బాధపడతారు
35 సం. పై బడిన స్త్రీ పురుషులు మూత్రాశయపు వ్యాధులతో విశేషముగా దౌర్బల్యముపొందుదురు. వెన్నుపోటు, కీళ్ళనొప్పులు, బాధతోకూడిన మూత్రవిసర్జన, రాత్రి వేళ పగలు తరచుగా మూత్రము విడుచుట, కాళ్ళ నొప్పులు, నిద్రలేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును. జ్వరము కూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం. నుంచి యీ మూత్రాశయపు వ్యాధులకు వేలకొలది రోగులు సిస్టెక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. నేడే సిస్టెక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణమిచ్చును. తప్పక తృప్తినివ్వగలదు. పూర్తిగా, విస్తృత చేకూరనిచో వైద్యుని సంప్రదించండి.

ప్రకటన
సిండికేట్ బ్యాంకు
కొత్త బ్రాంచి
రాజమండ్రిలో
(నం. 16/332, హాస్పిటల్ రోడ్డు, రాజమండ్రి)
1—2—60 తేదీ ప్రారంభింపబడును.
కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లి.
హెడ్డాఫీసు: ఉడిపి.

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 6
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: బుధవారం
6-1-1960

THE PREMIER NATIONALIST "TELUGU DAILY"

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

శిఖరాగ్రానికి పై అగ్రం

వియన్నా, జనవరి 5:—
మే 16 నాడు అగ్రరాజ్య నాయకుల సమావేశం ప్రారంభించడానికి ముందుగా, ఒక ఆశ్చర్యకరమైన ప్రయోగాన్ని రష్యా చేయ సంకల్పించిందట. మనిషిని పెట్టిన స్పుత్నిక్ ను ప్రయోగించి, ఆ మనిషిని మళ్లీ భూమిమీదకు దింపే ప్రయత్నం చేస్తారని చెప్పుతున్నారు.

శీతాకాలం వెళ్లగానే సరిహద్దులపై చైనా తిరిగి విజృంభిస్తుందా?

సోవియెట్ సామగ్రితో గర్తాక్ ప్రాంతంలో సైనిక సంరంభం

హిమాలయాలలోని కీలక స్థానాలలో భారత ప్రభుత్వపు రక్షణ ఏర్పాట్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఢిల్లీ, జనవరి 5:—
హిమాలయాలలో 2,500 మైళ్ల పొడవున ఉన్న భారత-చైనా సరిహద్దులపై భారత ప్రభుత్వం తగు జాగ్రత్తలు వహించిందని తెలియవచ్చింది. శీతాకాలం అయినప్పటికీ, కీలక స్థానాలన్నింటిలోనూ రక్షణ ఏర్పాట్లుచేసి ఏ సంఘటనను ఎదుర్కొనడానికైనా సరే సదా ఆయత్తులై ఉంటున్నారు.

చైనావారు సర్వసన్నద్ధంగా హిమాలయాలలోని సరిహద్దులవెంట తమ సైనికులను మోహరించి ఉంచారు. అవసరమైన రోడ్లనూ, విమానాశ్రయాలనూ, సమాచార ప్రసార సౌకర్యాలనూ ఏర్పాటు చేసుకున్నారు. ఇంకా అవసరమైన పరిశీలనలు సాగిస్తూనే ఉన్నారు.

చైనా సైనికులు వాడుతున్న సామగ్రి అంతా రష్యాలో తయారయినదే. కార్లు, విమానాలు, ఆయుధాలు - అన్నీ రష్యానుంచి తెచ్చుకున్నవేనని విదితమవుతున్నది.

రక్షణశాఖ ఉద్యోగులు వివరాలు చెప్పడానికి వెనుకాడుతున్నప్పటికీ, భారతీయ రక్షణదళాలు సరిహద్దుల కాపలాలో సంపూర్ణంగా నిమగ్నమై [illegible] సంచారానికి అనువుగాని ప్రాదేశిక పరిస్థితులను లెక్కచేయకుండా పట్టుదలతో వ్యవహరిస్తున్నారనీ విశ్వసనీయంగా తెలియవస్తున్నది.

టిబెట్ లో గర్తాక్ ప్రాంతమంతా చైనా సైనిక సంరంభంతో నిండిపోయి వుంది. ఈ శీతాకాలం ముగిసిపోగానే దాడులు ప్రారంభించడానికి సంసిద్ధమవుతున్నట్లు అనుకోవలసి వస్తున్నది. అభిజ్ఞులు చెప్పున్న మాటలనుబట్టి చైనావారు తాము దురాక్రమణ చేసిన ప్రాంతాలలో సుస్థిరంగా ఉండడానికి ఇంత సంరంభమూ సాగిస్తున్నట్లు విదితమవుతున్నది.

రక్షణ మంత్రి పర్యటన

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఇటీవల లడఖ్ ను సందర్శించారు. చైనావారు దుశ్చర్యలు జరిపిన చిషూల్ ప్రాంతాన్ని, అక్కడి విమానాశ్రయాన్ని చూసి వచ్చారు. 14,500 అడుగుల ఎత్తున ఉన్న ఆ కీలక ప్రాంతాన్ని చూసి వచ్చిన మొదటి మంత్రి శ్రీ మీనన్. ఆయన వెళ్లిన కొన్నిచోట్లకు కొద్ది గజాల దూరంలోనే ఆక్రమంగా తిష్ఠవేసుకుని ఉన్న చైనా సైనికులు ఉన్నారు. శ్రీ మీనన్ అక్కడ కొద్ది గంటలు మాత్రమే గడిపినప్పటికీ వారి పర్యటన మన సైనిక వీరులకు ఎంతో ఉత్సాహం కలిగించిందని చెప్పవచ్చు. అక్కడ హిమవర్షంతో సతమతమవుతూ కూడా సంతోషంతో మన సైనికులు కాపలాకాస్తున్నారు. ఆ ప్రాంతమంతా మంచుమయమై ధవళ శిఖరాలతో రమణీయంగా కానవచ్చేదే అయినా, నిర్మానుష్యమైనది. కొరుక్కు తినే చలి ఆ సహజ సౌందర్యాన్ని కానరానీయదు. అసలు శ్రీనగర్ నుంచి లే వరకూ విమానాన్ని నడపడమే ఒక సాహసం. అక్కడి వాతావరణం అటువంటిది.

లడఖ్ ప్రాంతీయులు కూడా చాలా పట్టుదలగా ఉన్నారు. "దేశ గౌరవాన్ని కాపాడడానికి మా ప్రాణాలకైనా తెగించి కృషి చేస్తాము" అని లడఖీయులు రక్షణమంత్రికి మాట ఇచ్చారు.

శ్రీ మాక్మిలన్ పర్యటన కాంక్ష

చైనాకు కూడా వెళ్తారట

లండన్, జనవరి 5 :—
బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ తమ పదవీకాలంలోగా చైనానూ, ఇంకా అనేక ఇతర దేశాలనూ అధికారరీత్యా సందర్శించాలనుకుంటున్నారు.

ఈ పర్యటన విషయమై వచ్చే మేలో కామన్ వెల్తు దేశాల ప్రధాన మంత్రుల సమావేశంలో చర్చ జరుగుతుంది.

అమెరికా రష్యాల మధ్య పేరుకున్న విభేదాలను రూపుమాపింది శ్రీ మాక్మిలనేననీ, ఈసారి అలాగే చైనా, అమెరికాల మధ్య స్నేహబాంధవ్యాలను కుదుర్చుతారని వాషింగ్టన్ అధికారులు భావిస్తున్నారు.

నీటిని చౌకగా శుభ్రంచేసే పద్ధతి

జర్మన్ పారిశ్రామిక ప్రముఖుడు క్రుప్ వివరణ

ఢిల్లీ, జనవరి 4:—
ప్రపంచ విఖ్యాత పారిశ్రామిక మహాసంస్థ అయిన క్రుప్ అధిపతి శ్రీ ఆల్ ఫ్రెడ్ క్రుప్ వాన్ బోహ్లెన్ అండ్ హాల్బాచ్ నేడిక్కడ పత్రికా విలేఖర్లతో ఇష్టాగోష్ఠి జరుపుతూ, భారత దేశం వంటిదానికి విప్లవాత్మకమైన సదుపాయాలు కల్పించగల ఒక పద్ధతిని తెలియజేశారు. ఇది నీటిని త్రాగడానికి వీలుగా శుభ్రపరిచే పద్ధతి. ఈ పద్ధతిని ఆయన సంస్థ రూపొందించింది.

"మంచినీటి మోటారు"ను క్రుప్ సంస్థవారు తయారుచేశారు. ఇది ఒక మోటారు లారీ పరిమాణంలో వుంది. ఇది గ్రామ గ్రామానికి తరలివెళ్లి, ఎంతో మురికి గుంటలలోని నీటిని కూడా శుభ్రపరచగలదు.

ఈ పద్ధతిని మూడు సంవత్సరాల క్రిందట రూపొందించడం జరిగిందనీ, ఇది "బాగా విజయవంతం" అయినట్లు అప్పటినుంచి జరిగిన పరీక్షలు వెల్లడించాయనీ క్రుప్ అన్నారు. వ్యాపార రీత్యా ఇది ఏపాటి ప్రయోజనకరమో ఇంకా పరిశీలించి చూడలేదనీ, అందువల్ల ఇది ఎంత ఖరీదు అవుతుందో తాను అంచనా చెప్పలేననీ, అయితే ఇది "చాలా తక్కువగా" వుంటుందని తాను భావిస్తున్నానని ఆయన తెలియజేశారు.

అనావృష్టి వంటి విపత్కర సమయంలో క్రుప్ సంస్థ రూపొందించిన పద్ధతి ప్రజలకు ఎంతో ఉపయోగకరం కాగలదు.

శ్రీ క్రుప్ త్వరలోనే రూర్కెలా వెడుతున్నారు. ఈ సందర్భాన, అక్కడి ఉక్కు కర్మాగారంలోని వివిధ భాగస్వాముల మధ్య సహాన్వయ కృషి లోపించినట్లు వెలువడిన ఫిర్యాదులను పరిశీలించి, ఈ పరిస్థితిని ఎలా బాగుపరచవచ్చునో ఆలోచిస్తారు.

వివిధ ఆసియా, ఆఫ్రికా దేశాలలో ఇటీవల పర్యటించిన అనంతరం శ్రీ క్రుప్ భారతదేశానికి వచ్చారు. రూర్కెలాలో బ్లాస్టు కొలిమి ప్రారంభోత్సవ సందర్భంగా ఆయన ప్రధానంగా వస్తున్నారు. ఇక్కడ ఆయన నాలుగువారాలపాటు వుంటారు. ఈ సమయంలో ఆయన ఇక్కడి ప్రముఖులతో చాలామందిని కలుసుకుంటారు.

క్రుప్ సంస్థ చరిత్ర ఇతిహాస సదృశ్యం. గత యుద్ధానంతరం ఈ సంస్థ "పునరుద్భావం" పొందిన తీరు అత్యద్భుతం. 1948 ఈ సంస్థలో 25 వేల మంది పనిచేస్తూ వుండేవారు. 1958 నాటికి వీరి సంఖ్య ఒక లక్షకు పెరిగింది.

ఆదిలో క్రుప్ సంస్థ ఆయుధాలను ఉత్పత్తి చేయడం ద్వారా ఖ్యాతిగాంచింది. అయితే వాటి ఉత్పత్తిపైన ఇపుడు ఆ సంస్థ కేమీ శ్రద్ధ లేదు. ఇందుకు, ఆ సంస్థకు ఇప్పుడు అధిపతి అయిన ఆల్ ఫ్రెడ్ క్రుప్ అవలంబిస్తున్న వైఖరే ముఖ్య కారణం. లీప్జిగ్ ప్రదర్శనలో క్రుప్ సంస్థవారు ఏర్పాటుచేసిన విభాగాన్ని సందర్శించిన మీదట శ్రీ క్రుశ్చేవ్ అంతటి వ్యక్తి ఆ సంస్థ క్షేమంగా వుండాలని ప్రకటించాడు.

శ్రీ ఆల్ ఫ్రెడ్ క్రుప్ గొప్ప కళాభిమాని కూడాను. దక్షిణ భారత దేశంలో తాను పర్యటించినప్పుడు కొన్ని చారిత్రక కళానిలయాలను తాను సందర్శించాలనుకుంటున్నానని ఆయన అన్నారు.

జూరిచ్ లో ఏర్పాటు చేసిన "ఐదువేల సంవత్సరాల భారతీయ కళ" ప్రదర్శనకు చాలా కళాఖండాలను పంపినందుకు భారతదేశానికి జర్మని ప్రజల కృతజ్ఞతను ఆయన తెలియజేశారు.

ఆహార ధాన్య వర్తకం

లైసెన్సుదారుల బాధ్యతలు

హైదరాబాదు, జనవరి 4—
ఆహార ధాన్యాల వర్తకులకు లైసెన్సు జారీచేసే 1958 ఉత్తర్వులోని క్లాజును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సవరించింది. లైసెన్సులోని షరతులను అమలుపర్చకపోయినా, ఉల్లంఘించినా లైసెన్సుదారు బాధ్యతను ఇకముందు తప్పించుకోలేడు. షరతుల ఉల్లంఘనకు పూర్తి బాధ్యతను లైసెన్సుదారు ఈ సవరణవల్ల వహించాలి.

ఇక్కడినుంచి ఆయన పారిస్, రోము, వియన్నా నగరాలకు వెడతారు.

భారత దేశం అమలు జరుపుతున్న అభివృద్ధి ప్రణాళికలకు పెట్టుబడి పెట్టి, ఆవిధంగా సాయపడాలని తనదేశ పారిశ్రామికులు వాంఛిస్తున్నారని తెలియజేశారు. అయితే, పెట్టుబడి పెట్టతగ్గ ధనం చాలా ఎక్కువలేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

పశ్చిమ జర్మని ఇప్పటికే బ్రెజిల్ వంటి కొన్ని దక్షిణ అమెరికా దేశాలలోను, కెనడాలోను పెట్టుబడి పెట్టి వుందని శ్రీ క్రుప్ అన్నారు.

తృతీయ ప్రణాళికలో రూర్కెలా ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తిని రెట్టింపు చేసే విషయంలో భారత ప్రభుత్వానికి తోడ్పడేందుకు తన సంస్థ సంతోషపూర్వకంగా ఒప్పుకొంటుందని కూడా ఆయన అన్నారు. అయితే, ఇందుకు తన సంస్థ భారత దేశానికి ఎంత ఋణ మివ్వగలదనేది పశ్చిమ జర్మని ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన మీదట నిర్ణయించవలసివుంది.

అధిక శక్తి పరికరాల ఉత్పత్తి కర్మాగారాన్ని ఏర్పాటు చేసే విషయమై కూడా తన సంస్థ ప్రభుత్వానికి సూచన చేసిందనీ, దీని విషయం ఇంకా సమాలోచనలు జరుగుతున్నాయనీ క్రుప్ తెలియజేశారు.

ప్రభుత్వ సంస్థలు నిబంధనల మినహాయింపు కోరరాదు

కార్మిక మంత్రుల సూచన: ప్రమాదాల అవకాశాలు ఉండరాదని హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, జనవరి 5 :—
ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక సంస్థలుకూడా ఇతర వాణిజ్య పారిశ్రామిక సంస్థలు అనుసరిస్తున్న నిబంధనావళిని అనుసరించాలనీ, మినహాయింపులు కోరరాదనీ, రాష్ట్ర కార్మిక మంత్రుల సమావేశంలో సూచించారు.

పరిశ్రమలలో గత 20 సంవత్సరాలలోనూ ప్రమాదాలు ఎక్కువవుతున్నాయనీ, ప్రమాదాలకు అవకాశం లేనివిధంగా తగు రక్షణలను కల్పించడం అవసరమనీ వీరు అభిప్రాయపడ్డారు.

నిన్నటితో మంత్రుల సమావేశం సమాప్తం అయింది.

ఫ్యాక్టరీలను అజమాయిషీ చేయడానికి, ప్రమాదాలు వాటిల్లకుండా, ఆరోగ్యం చెడకుండా తగు ఏర్పాట్లు సూచించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు.

తగు ఏర్పాట్లు సూచించే పనివారికి బహుమతులు ఇవ్వాలనీ, మంచిఏర్పాట్లు చేసే సంస్థలకు జాతీయ బహూకృతులు ఏర్పాటుచేయాలనీకూడా మంత్రులు నిర్ణయించారు.

ఆరోగ్య భీమా సౌకర్యాలు

ఆరోగ్యభీమా పథకం క్రిందకువచ్చే 500 మంది పనివారు ఉన్న ప్రతిప్రాంతానికీ ఈ పథకాన్ని వర్తింపచేయాలనీ, లోగడ 1,500 పనివారు ఉండాలనే షరతును ఇలా మార్చాలనీకూడా నిర్ణయించారు. పనివారికోసం, వారికుటుంబాలకోసం తగు సౌకర్యాలుగల ఆసుపత్రులను నెలకొల్పాలని కూడా వీరు తీర్మానించారు.

కనీస వేతన నిర్ణయ చట్టాలను ఏరాష్ట్రానికి ఆ రాష్ట్రమే చేసుకోవాలనీ, అయితే 31 డిసెంబరు 1959 నాటికి ఇటువంటి శాసననిర్మాణం జరగాలని చేసిన నిర్ణయం మారదనీ, సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ నందా అన్నారు. ఇంతవరకూ తగు చట్టాలు చేయనిరాష్ట్రాలు త్వరగా చేయాలని ఆయన హెచ్చరించారు.

హైదరాబాద్, జనవరి 5—
భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు యొక్క హైదరాబాద్ శాఖ కార్యక్రమాల పరిశీలనను ముగించి శ్రీ కులకర్ణి తిరిగి నేడు బొంబాయి వెళ్లారు.

శ్రీ కులకర్ణి యీసందర్భంలో వరంగల్ జైలులో వున్న శ్రీ జి. సంజీవరెడ్డి, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ అంజయ్య, శ్రీ ఎం. ఎస్. రాజలింగప్ప గార్లను పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారిని, ఇతర కార్మిక నాయకులను కలుసుకొన్నారు.

ఈశాన్య సరిహద్దున కూలిన విమానంలో 8 మంది మరణం

న్యూఢిల్లీ, జనవరి 5 :—
ఆదివారంనాడు ఈశాన్య సరిహద్దున కాలి పడిపోయిన ఇండియన్ ఎయిర్ లైన్సు విమానంలోనివారు ఎనమండుగురూ చనిపోయినట్లు, ఇచటి విదేశాంగ వ్యవహార శాఖ నుండి అధికారరీత్యా తెలియవస్తోంది.

ఇండియా టిబెట్ సరిహద్దున చెక్సన్ వద్ద ఆహారాలు, సరఫరాలు పడవేసేపనిమీదవెళ్తూ ఈ విమానం కూలిపోయింది.

విదేశ సైన్యాలు విమానాన్ని కాల్చి కూల్చాయన్న వార్తలను అధికారనాయకులొకరు ఖండించారు.

హైదరాబాదు, జనవరి 5—
అదిలాబాదు జిల్లాలో గవర్నరు పర్యటన కార్యక్రమంలో మార్పు జరిగిందని అదిలాబాదు జిల్లాకలెక్టరు శ్రీ శ్రీనివాసాచారి ప్రకటించారు.

మంచిర్యాలకు జనవరి 7 కు బదులు జనవరి 6 నాటికే గవర్నరు వస్తారు.

జంట నగరాల్లో బిక్షుక గృహాలు

హైదరాబాదు, జనవరి 5—
జంట నగరాల్లో సికింద్రాబాదు పట్టణం శివార్లలో ఉన్న లాలాపేటలో 80 నుంచి 100 మంది బిక్షుకులకు సరిపడే వసతి గృహం నిర్మించాలని నిశ్చయించారు.

కేంద్ర సంఘ శ్రేయస్సు, యువకుల రక్షణశాఖ కార్యక్రమం క్రింద హైదరాబాదులో కూడా ఇటువంటి వసతి గృహాన్ని నిర్మిస్తారు.

రోజు రోజుకూ జంటనగరాల్లో పెరిగిపోతున్న బిక్షకప్రవృత్తిని రూపుమాపడానికి వీటిని నిర్మిస్తున్నారు.

నెల్లూరు, తిరుపతులలో ఉన్న బిక్షుక గృహాలను కూడా స్థానిక అధికారుల నిర్వహణకు వప్పగిస్తారు.

ఒక్కొక బిక్షకునికి నెలకు 30 రూపాయల వంతున ఖర్చు అవుతుందని అంచనా.

ఈ ఖర్చును రాష్ట్రప్రభుత్వం, నగరపాలక సంఘం, కేంద్ర ప్రభుత్వం వరుసగా 37.5, 25, 37.5 శాతం ప్రకారం భరిస్తాయి. అదనపు వ్యయం రాష్ట్ర ప్రభుత్వం, నగరపాలన సంస్థ సమంగా భరిస్తాయి.

కర్నూల్ కేసు

హైకోర్టులో అప్పీలుకు ప్రభుత్వ నిశ్చయం

చండీఘర్, జనవరి 5:—
కర్నూల్ హత్యల కేసులో ఢిల్లీ అడిషనల్ సెషన్సు జడ్జి తీర్పుపై హైకోర్టులో అప్పీలు దాఖలు చేయటానికి పంజాబ్ ప్రభుత్వం నేడు నిశ్చయించింది.

నిరాయుధీకరణ

వచ్చేపదేండ్లలో కొంతజరిగి తీరుతుందని నెహ్రూ భావం

లండన్, జనవరి 5—
వచ్చే పది సంవత్సరాలలోను చాలవరకు నిరాయుధీకరణజరిగితీరుతుందని ప్రధాని శ్రీ నెహ్రూ గత రాత్రి ఒక ఫిల్మ్ ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రచ్ఛన్న యుద్ధం ఉద్రిక్తత తగ్గిపోతున్నట్లు ఇప్పటికే కొన్ని చిహ్నాలు గోచరిస్తున్నాయనీ, క్రమంగా ఈ సడలింపు మరింత కాగలదని తాను భావిస్తున్నానని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఎవరో వచ్చి మీదపడతారన్న భయం నివృత్తి కావటం ముందు అవసరమని, తన భావాలను విస్పష్టం చేసికోవాలని రష్యాకు కోరిక వున్నదని తాను అనుకోవటంలేదనీ, అయితే ఏదో కొంత సాధించి ప్రపంచాన్నిమెప్పించాలన్న వాంఛవుండటం సహజమేననీ శ్రీ నెహ్రూ చెప్పారు.

వచ్చే పదేండ్లలోను కామన్ వెల్తు చాల ముఖ్య పాత్ర వహించవలసివున్నదని తాను భావిస్తున్నట్లు కూడ ఆయన చెప్పారు.

ప్రపంచ సమస్యల పరిష్కారానికి తగు వాతావరణం సృష్టించగల శక్తి కామన్ వెల్తుకి వున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

భారత—చైనాలు రెండూ తమ తమ మార్గాలలో చుట్టుపట్ల దేశాలపై తమ పలుకుబడిని ప్రసరింపచేయగలవనటంలో ఎలాంటి సందేహం లేదనీ, భారతదేశంలో మేము మంచిని చేసిన పక్షంలో ఆ మంచి ఇతర దేశాలను కూడ కదలించగలదనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు :
"శాస్త్రీయ పరిశోధనలు, పారిశ్రామికీకరణ సాధించిన దేశాలకే బలం వుంటుంది. చైనా—భారతదేశాలు, ఆఫ్రికా, ఆసియాలలోని ఇతర దేశాలు ప్రజల జీవితావసరాలను ముఖ్యంగా ఆహారాన్ని అందించటంలో వచ్చే పది సంవత్సరాలలో చాల తీవ్రంగా కృషిచేయవలసి వుంటుంది."

బ్రిటిష్ కామన్వెల్తులో ఇటీవలి సంవత్సరాలలో వచ్చిన మార్పులను గురించి ప్రస్తావించి కామన్ వెల్తు చాల సమరస భావాన్ని సర్దుబాటుగా గుణాన్ని ప్రదర్శించినదని శ్రీ నెహ్రూ అన్నారు.

దేవాదాయాల దుర్వ్యయం

పరిశీలనకు కమిటీ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 5 :—
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జంట నగరాలలోని దేవాలయాలు, ధర్మసంస్థలు, మఠాలు, ధర్మశాలలు మొదలైన వాటి నిర్వహణ అసంతృప్తిగా ఉన్నందున లోపాలను దుర్వ్యయాలను పరిశీలించేందుకై న్యాయ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణ స్వామి అధ్వర్యాన ఒక యదార్థ నిరూపణ సంఘాన్ని నియమించారు. నేటి సాయంత్రం ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనలో జంట నగరాలలో ఇట్టి సంస్థలలో చాలా దుర్వ్యయాలు జరుగుతున్నందున ఇట్టి సంఘం అవసరమైందని తెల్పారు.— ప్రజలు కూడా సహకరించి దుర్నీతిని అరికట్టేందుకు వ్యక్తులెవరైనా ఇళ్లు ప్రజాధనాలను అక్రమంగా స్వభుక్తం చేసుకొంటున్నకేసులుంటే వ్రాతమూలకంగా గాని, మౌఖికంగా గాని సివిల్ సెక్రెటేరియట్ లో యీ సంఘానికి తెలుపవల్సిందిగా కోరారు.

నైఋతి ఆఫ్రికా ప్రభుత్వ దౌర్జన్యాలు

హామర్ షెల్డ్ కు రష్యా లేఖ

మాస్కో, జనవరి 4 :—
నైఋతి ఆఫ్రికాలోని వాండెట్ లో ఆఫ్రికనులను బహిష్కరించటం ఆపుచేసేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా, రష్యా మిత్రరాజ్యసమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ ను కోరింది.

దక్షిణాఫ్రికా అధికారుల చర్యలు మిత్రరాజ్య సమితి నిబంధనలకూ, విశ్వమానవ హక్కులకూ విరుద్ధంగా వున్నాయనీ, అనేక అల్లర్లకూ, తిరుగుబాట్లకూ దారితీస్తున్నాయనీ, ఈవిషయంలో వారు నిందార్హులనీ, రష్యా హామర్ షెల్డ్ కు డిసెంబరు 30న వ్రాసిన లేఖలోవుంది.

ఈ లేఖను సమితిలో రష్యా శాశ్వత ప్రతినిధి అయిన అర్కడీ సోబోలెవ్ ద్వారా పంపారు.

బలవంతంగా ప్రవాసం పంపటంవల్ల నైఋతి ఆఫ్రికా ప్రజలు తిరుగుబాటుచేయగా అధికారులు ఆయుధాలు ప్రయోగించారని, రష్యా తన లేఖలో ఆరోపించింది.

డిసెంబరు 15న కెరినా అనే పేరుతో ఒక నైఋతి ఆఫ్రికను శ్రీ క్రుశ్చేవ్ కు ఒకఫిర్యాదు దాఖలు చేశాడు. ఈ వ్యక్తి తమజాతి తరపున సమితికి కూడా హాజరవుతున్నారు.

పరిస్థితి చాలాక్లిష్టంగావుందనీ, తగినచర్యలు వెంటనే తీసుకోకపోతే యింకా ఘోరమైన రక్తపాతం కూడా జరుగుతుందనీ కెరినా తెలియజేశాడు.

మాంట్గోమరి రాక

ఢిల్లీ, జనవరి 5 :
ఫీల్డ్ మార్షల్ మాంట్గోమరీ ఈఉదయం లండన్ నుంచి వచ్చారు. వారు శ్రీ నెహ్రూకు అతిథిగా ఉంటారు. పాలం విమానాశ్రయంలో జనరల్ తిమ్మయ్య ఫీల్డ్ మార్షల్ కు స్వాగతమిచ్చారు.

రెండేళ్లలో చైనా అణ్వాయుధ పరీక్ష

రష్యా సాయంతో సాగించనున్నదని అమెరికా పత్రిక వివరణ

వాషింగ్టన్, జనవరి 5:—
మొదట్లో తాను వేసికొన్న అంచనాకంటే కనీసం ఆరేళ్లముందుగా 1961 చివర్లోగానీ లేక 1962 ప్రారంభంలోగానీ చైనా తన మొటమొదటి అణ్వస్త్రాన్ని పేల్చి పరీక్ష చేయగలదని ఒక అమెరికా పత్రిక వెల్లడించింది.

హాంగ్ కాంగులోని చైనా వర్గాల ద్వారా ఈ వార్త తెలియవచ్చినట్లు చెప్పింది కాని, ఆ వ్యక్తులు ఎవరో ఈ పత్రిక వెల్లడించలేదు.

చైనా శాస్త్రీయ సాంకేతిక సహాయం చేయటానికి రష్యా ఒక ఒప్పందం మీద సంతకాలు చేసినదనీ, ఆ ఒప్పందం ప్రకారం అణ్వాయుధాల ఉత్పత్తికి కావలసిన ముడిపదార్థాలను, యురేనియం, ప్లుటోనియంలను చైనాకు రష్యా సరఫరా చేస్తున్నదని కూడ ఈ పత్రిక వ్రాసింది.

చైనాకు ఒక న్యూక్లియర్ రియాక్టర్ని నిర్మించుటకు కూడ రష్యా వాగ్దానం చేసినదనీ, చైనా మొట్టమొదటి రియాక్టర్ పెకింగు నగరం వెలుపల ఇప్పటికే పనిచేస్తున్నదనీ, ఇంక కొన్ని రియాక్టర్లు నిర్మాణంలో ఉన్నాయనీ ఈ పత్రిక వెల్లడించింది.

చైనా సైనిక ప్రయత్నాలకు సింకియాంగ్ రాష్ట్ర ముఖ్య పట్టణమైన 'ఉరుంచి' కేంద్రముగా ఉన్నట్లున్నదని ఈ పత్రిక అంటున్నది.

ఈ పత్రికలో ఇంక ఇలా ఉన్నది. "సింకియాంగు రాష్ట్ర ముఖ్య పట్టణంలో చైనా రష్యాలు కలిసి టిబెట్, సింకియాంగుల లోని ముడి యురేనియంని శుద్ధి చేయటానికి సంయుక్తంగా ఒక కర్మాగారాన్ని నిర్వహిస్తున్నవి. ఈ కర్మాగారంలో శుద్ధి చేయబడిన యురేనియం సోవియట్ మధ్య ఆసియాకు పంపి, సంపన్నమైన యురేనియం తయారు చేసి దానిని తిరిగి చైనాకు కొనివస్తున్నారు."

పూర్తి అణుబాంబు తయారుచేసేటంత వరకు చైనావారు వేచి ఉండకుండా, త్వరలోనే అణ్వస్త్రాన్ని ప్రేల్చుతారనీ, సైనికోపయుక్తమైన బాంబుని తయారుచేయటం కంటె అణ్వాయుధ శక్తి తనకుకూడ ఉన్నదని విదితం చేయటమే చైనా భావమని ఈ పత్రిక అంటున్నది.

కలకత్తా, జనవరి 5:—
రైల్వే బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ పి. సి. ముఖర్జీ మృతి చెందారు. ఆయన వయస్సు 56. భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

ఇటలీలో రైలు ప్రమాదం

25 మంది మరణం

మిలాన్, జనవరి 5—
మిలాన్ సమీపంలోగల మొంజా స్టేషను వద్ద రైలు పట్టాలు తప్పి పడటం వల్ల దారుణ ప్రమాదం సంభవించింది. లోగడకొన్ని సంవత్సరాల్లో ఇలాంటి ప్రమాదం జరుగలేదు. పాతికమంది మరణంతో పాటు వందమందికి పైగా గాయపడ్డారని ఇక్కడికి చేరినవార్తలు తెలుపుతున్నాయి.

జర్మనీలో నాజీ వ్యతిరేకోద్యమం

బోన్, జనవరి 4:—
పశ్చిమ జర్మనీలో క్రొత్తగా తలెత్తుతున్న నాజీతత్వాన్ని తుద ముట్టించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రముఖ రాజకీయ నేతలు చర్చలు జరుపుతున్నారు. క్రిస్మస్ సందర్భంలో ప్రతిచోటా స్వస్తికచిహ్నాలు వెలసిన విషయం పాఠకులకు విదితమే.

నాజీతత్వ ప్రతికూల చర్యలను పటిష్ఠం చెయ్యాలని పత్రికలన్నీ పుద్ఘాటించాయి.

పశ్చిమ జర్మనీ పార్లమెంటు యీవిషయమై వచ్చే గురువారంనాడు చర్చలు జరుపుతుంది.

దర్యాప్తుల ఫలితం తెలిసేవరకూ యీవిషయంపై పార్లమెంటులో చర్చ జరగకూడదని క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ ప్రముఖుడు ఒకరు అన్నారు.

వారాంతంలో యూదులకు వ్యతిరేకంగా జరిగిన ప్రచారాన్ని విమర్శిస్తూ వార్తాపత్రికలు వెంటనే తగిన చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని పునరుద్ఘాటించాయి.

నాయకుని ఎన్నికలో రాజీ కుదర్చడానికి కృషి

కడవరకు చేయగలనని శ్రీ సంజీవరెడ్డి హామీ

(ఆంధ్రప్రభ విలేకరి) హైదరాబాదు, జనవరి 5:—
శాసనసభలో కాంగ్రెసుపార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగడానికి 'చివరివరకు' తాను ప్రయత్నించగలనని ఆంధ్ర ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు నేడిక్కడన్నారు.

పత్రికా ప్రతినిధులతో తన ఇంటిదగ్గర ప్రసంగిస్తూ, జనవరి 10వ తేదీన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరుగుతుందని, ముఖ్యమంత్రి ఎన్నికలో రాజీ కుదర్చడానికి తాను అన్నివిధాల ప్రయత్నించగలనని సంజీవరెడ్డిగారన్నారు.

ముఖ్యమంత్రి ఎన్నిక విషయమై రాజీకుదుర్చుకోడానికి తనకు, అల్లూరి సత్యనారాయణరాజుగారికి జరిగిన చర్చలు విఫలమయిన సంగతినిజమేనా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ తమ మధ్య జరిగిన సంభాషణలు విఫలం అయినవన్న ప్రశ్నే లేదన్నారు.

"సంభాషణలంటూ జరిగితే, విఫలంకావడం అంటూ జరగనే జరగదని" శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టంచేశారు.

మధిరకు ఆచార్య భన్సాలీ ఆగమనం

మధిర జనవరి 4—
ఆచార్య భన్సాలీగారు యీరోజు విమానాశ్రయం నుండి మధిరకు వచ్చారు. వీరు గత రెండు మూడు రోజులనుండి స్వామి సీతారాం సంభాషణలు జరిపారు.

బాబూజీ :

" పాత కాలండర్ ఎక్కడ? దానిమీద పాల లెక్క రాశానే ! "

బ్రిటన్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి

జనవరి 7 న హైదరాబాదుకు రాక

హైదరాబాద్, జనవరి 5—
బ్రిటన్ కామన్ వెల్తు వ్యవహారాలమంత్రి సి. జె. ఎల్. ఆలోర్బ్స జనవరి ఏడవ తేదీన హైదరాబాద్ వస్తారు. ప్రస్తుతం ఆయన భారత దేశంలో పర్యటిస్తున్నారు. ఒక రోజు మాత్రమే ఆయన హైదరాబాద్ లో వుంటారు.

దూర ప్రయాణీకులకు రైళ్లలో వార్తా శ్రవణం

త్వరలోనే ఏర్పాట్లు

(మన ప్రత్యేక విలేఖరి)
న్యూ ఢిల్లీ, జనవరి 4:—
ఎయిర్ కండిషన్ చేసిన ఎక్స్ ప్రెస్ రైళ్లలో న్యూఢిల్లీనుంచి హౌరాకు, న్యూఢిల్లీనుంచి మద్రాసుకు దూరప్రయాణాలు చేసే ప్రయాణీకులకు యిటుపైన ప్రయాణ సమయాలలో జాతీయ, అంతర్జాతీయ సంఘటనలను గురించిన తాజా వార్తలను తెలుసుకోగలుగుతూ వుంటారు.

ఆలిండియా రేడియో న్యూస్ బులెటిన్లను ఉదయం 8 గంటలకు, రాత్రి 9 గంటలకు ప్రతిరోజు బ్రాడ్ కాస్ట్ చేసే ఏర్పాట్లు ఉత్తర రైల్వేలో జరిగాయి. వేర్వేరు భాషలలో బ్రాడ్ కాస్ట్ చేసే వార్తలు కూడా ప్రయాణీకులు వినగలుగుతారు. రైలు నడుస్తూ వుండగానే రేడియోలో చేసిన సంగీతం, యంత్ర సంగీతం కూడా ప్రయాణీకులకు వినిపించడం జరుగుతుంది.

విమాన వేగంలో గరిష్ఠ ప్రమాణం

రష్యా వైమానికుని ప్రజ్ఞ

మాస్కో, జనవరి 4:—
విమానాన్ని వేగంగా నడిపే విషయంలో సోవియట్ యూనియన్ ఏర్పరచిన నూతన గరిష్ఠ ప్రమాణాన్ని అంతర్జాతీయ విమాన యాన సమాఖ్య ధృవీకరించింది.

"ఇ—66 ఒకే టర్బో జెట్ యంత్రం గల విమానంతో ఒక సోవియట్ వైమానికుడు గంటకు 2,388 కిలోమీటర్ల (1490 మైళ్లు) వేగాన్ని సాధించాడు. ఇంతకు పూర్వపు గరిష్ఠ వేగం గంటకు 2,259 కిలోమీటర్లు (సుమారు 1,412 మైళ్లు). "ఎఫ్—104" విమానంలో ఒక అమెరికా వైమానికుడు ఆ మే మాసంలో ఈ వేగాన్ని సాధించాడు.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	ఏజెంట్లు ద్వారా	పోస్టుద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

కృష్ణా జిల్లా దివితాలూకా కోడూరు గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే వారి ఆఫీసులో తా 20—1—1960 తేది సాయంకాలము 4 గంటలవరకు ఈ దిగువ పేర్కొనబడిన పనికి గాను సీలు వేయబడిన టెండర్లు అంగీకరించబడును. దాఖలు చేయబడిన టెండర్లు ఆదేశ సాయంకాలము గం. 4—15 ని.లకు తెరువబడును. టెండరు డిపాజిట్టు చెల్లించనివారి టెండర్లు అంగీకరించబడవు. నదరుపనికి టెండరుఫారం ఖరీదు ఒక రూపాయి. ఇతర వివరములు పంచాయితీ ఆఫీసులో ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

పనిపేరు:

[illegible] తోటలో ఓపెన్ ఎయిర్ థియేటర్ కట్టుట.

ఎస్టిమేటు మొత్తం రు. 1550 లు.

టెండరు డిపాజిట్టు రు 77—50 న.పై.

(సం) వై. రామబ్రహ్మయ్య, బి. ఎ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

[illegible] పంచాయితీ (గుంటూరు జిల్లా)

ఈ క్రింద పేర్కొనబడిన [illegible] టెండర్లు 20—1—1960 వ తేది [illegible] పంచాయితీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారు [illegible] తెలుసుకొనవచ్చును.

1. [illegible] — (59—60). డిపాజిట్టు రూ. 10— లు.
2. [illegible] — డిపాజిట్టు రూ. 5— లు.
3. [illegible] — ఎస్టిమేటు రూ. 750— లు. డిపాజిట్టు రూ. 38— లు.
4. [illegible] — ఎస్టిమేటు రూ. 1000— లు. డిపాజిట్టు రూ. 50— లు.

(సం.) [illegible], ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

[illegible] పంచాయితీ

[illegible] 11—1—1960 [illegible] 3—30 [illegible] 5% [illegible] తెలుసుకొనవచ్చును.

1. [illegible] గ్రావెలు వేయుట. ఎస్టిమేటు మొత్తం రూ. 330— లు.
2. హరిజనపేట రామాలయమువీధి గ్రావెలుతో మరమ్మతు చేయుట. ఎస్టిమేటు మొత్తం రూ. 460— లు.
3. [illegible] వారి వీధి మెటలుతో మరమ్మతు చేయుట. ఎస్టిమేటు మొత్తం రూ. 1,100— లు.
4. 3 వ నెం. [illegible] వీధి మెటలుతో మరమ్మతు చేయుట. ఎస్టిమేటు మొత్తం రూ. 1,450— లు.
5. [illegible] వీధి మెటలుతో మరమ్మతు చేయుట. ఎస్టిమేటు మొత్తం రూ. 1,500— లు.
6. [illegible] రోడ్డు (హరిజనపేట [illegible] నుండి శ్రీ [illegible] రామారావుగారి చావడివరకు) మెటలుతో మరమ్మతు చేయుట. ఎస్టిమేటు మొత్తం రూ. 1,600— లు.
7. హరిజనపేట [illegible] రోడ్డు మెటలుతో మరమ్మతు చేయుట. ఎస్టిమేటు మొత్తం రూ. 1,750— లు.

యస్. ఎ. [illegible], బి. ఎ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

తెనాలి డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టు [illegible] ఓ. యస్. 187—59 దావాలో [illegible] అయిన గుంటూరు జిల్లా [illegible] దాపులూరు గ్రామంలోని పట్టా నెం. 730 సర్వే నెం. 380—1 ఎ 36½ సెంట్ల స్థలములో అందలి సినిమాహాలు, [illegible] [illegible] తా. 10—1—60 తేది మధ్యాహ్నం 1 గంటకు సదరు సినిమా హాలులో బహిరంగ వేలం వేయబడును. అందరూ పాల్గొనవచ్చును. [illegible] రూ. 18000— లు. వేలంపాట డిపాజిట్టు రూ. 1000— లు. ముందుగా చెల్లించవలెను. [illegible] మొత్తం పాటదారు అప్పుడే చెల్లించవలెను.

పి. వి. [illegible]

వికారినామ సంవత్సరం

పుష్యబహుళ అష్టమి

1960 జనవరి 6 బుధవారం

శుద్ధ అష్టమి సా. 4—9 గం. వరకు

రేవతి రా. 8—29 గం. వరకు

వర్జ్యం: ఉ. 7—58 ను. 9—38 వ.

ఆంధ్రప్రభ

1960 జనవరి 6, బుధవారం

చక్కని సూచన

మద్రాసులో మొన్న విద్వాన్ శ్రీ మధుర మణిఅయ్యర్ కు 'సంగీత కళానిధి' బిరుదప్రదానం చేసిన సందర్భాన సంగీత సదస్సుకు అధ్యక్షత నిర్వహిస్తూ ఆలిండియా రేడియో డైరెక్టరు జనరలు శ్రీ జె. సి. మధుర్ సంగీత అకాడమీకి చేసిన హెచ్చరిక దేశహితైషులైన గానకళాతపస్వులెల్లరూ తప్పక హృదయస్థం చేసుకో దగ్గది.

సంగీత అకాడమీ మన శాస్త్రీయ సంప్రదాయాలను రక్షించడానికీ, పోషించడానికీ ఎంతో కృషి చేస్తున్న మాట నిజం. ఉత్తర, దక్షిణదేశ సంగీత సంప్రదాయాల అవగాహనకూ సమన్వయానికీ కూడ అకాడమీ విశేషప్రయత్నం చేస్తున్నది. ఇవేమీ అల్పలక్ష్యాలు కావు. భారతీయ సంగీత కళాభ్యుదయ సాధనకు ఆయువు పట్టవదగిన కృషే ఇది. ఆ కృషిని విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అకాడమీని ఎంతేని ప్రశంసించక తప్పదు.

కాని, అంతటితో మనకృతార్థులమైనట్లు, మనం చేయవలసిన దేమీ లేనట్లు అనుకుంటే మాత్రం సంగీతకళకూ, భారతదేశానికిగూడ గొప్ప లోటు కల్పించిన వాళ్ళమవుతామనుట నిశ్చయం. మన సంగీతసాధన భారత జనతా హృదయాన్నీ, యువజన హృదయాన్నీ ఆకర్షించి ఆకట్టుకునేది గా ఉండాలి. అప్పుడే మన సాధన సమగ్రత నందుకోగలిగేది.

ఉత్తమ సంగీతం జనసామాన్యంకోసం కాదు; ఉత్తమ సంస్కారులైన రసజ్ఞులకోసం, అని అనుకోవడం ఆ దివ్యశక్తిని సంకుచిత పరచడమే. జనసామాన్యానికి ఉత్తమ రసజ్ఞత లేకపోవచ్చు. కాని, జన సామాన్యంలో ఉత్తమ రసజ్ఞతను మేల్కొలపడం మాత్రం కళాస్రష్టకు విధాయకం. ఆ బాధ్యతను గుర్తెరుగనేరని కళాస్రష్ట పరిపూర్ణుడు కానేరడనే చెప్పాలి.

ఇక్కడ గమనించవలసిన దేమంటే సంగీతం జనసామాన్యానికి గూడా కావాలి; ఉత్తమ రసజ్ఞునికే కాదు. 'పశుర్వేత్తి, శిశుర్వేత్తి, వేత్తి గానరసం ఫణిః' అని ఊరికే అనలేదు పెద్దలు. ఆ మాటకు వస్తే, వారికే ప్రధానంగా కావాలి సంగీతం. కళాస్రష్ట వారి అంతస్థుకు తాను దిగుతూ, క్రమంగా తన అంతస్థుకు వారిని లేవనెత్తుకోవాలి. అతడీ బాధ్యతను నిర్వహించ నిరాకరిస్తే, జనసామాన్యానికెలాగూ సంగీతం కావాలిగనుక, కొకకారు కళాస్రష్టల పాలిట పడిపోతారు. వారి సంస్కారాలు మరింత దిగజారిపోతాయి. భారతీయతకే క్రమేణా వారు దూరమైపోయినా ఆశ్చర్యపడవలసిన పని ఉండదు. వారిలో ఉత్తమ సంస్కారం కలిగించవలసిన బాధ్యతను చేతులారా మనం జారవిడిచి, వారికి సంస్కారం లేదని పిమ్మట వారిని నిందిస్తే ఏమి ప్రయోజనం?

ఈ పరమార్థం గుర్తించగలిగినందువల్లనే శ్రీ మధుర్, జనసామాన్యాన్నీ, యువజనాన్నీ ఆకర్షించే సంగీతాన్ని సృష్టిచేసే మహాకార్యం కూడా మీరే వహించండని సంగీత అకాడమీని హెచ్చరించారు. 'అపాత మధుర' మని ప్రసిద్ధిచెందిన సంగీతం, జనసామాన్యానికిసైతం అపాతమధురంగా ఉండవలసిన దే.

జనసామాన్యం సినిమా సంగీతానికి అంతగా ఎగబడుతున్న దెందుకు? వారిని ఇట్టే ఆకర్షించే గుణ మేదో అందులో ఉన్నది. ఆ ఆకర్షణ ఒక ఉత్తమ కళాతపస్వి సాధించినదైతే, దానిలో ఎంతో పరమార్థముంటుంది. లేనియెడల అది అనర్థదాయకంగా కూడ పరిణమించవచ్చు. అనర్థానికి చూస్తూచూస్తూ అవకాశమిచ్చి, దేశం చెడిపోతున్నదని తరువాత ఏవగించుకుంటే కలిసివచ్చే దేమీ ఉండదు.

ప్రతి విద్యాలయంలోనూ ఉత్తమ సంగీతానికి మచ్చుతునకలైన పాటలని రికార్డుల ద్వారా విధాయకంగా వారానికొక గంటసేపు విద్యార్థులకు వినిపించి, తద్వారా వారిలో ఉత్తమసంగీత రసజ్ఞతకు బీజాలు నాటాలన్న శ్రీ మధుర్ సూచనకూడా అవశ్యం ఆచరణలో పెట్టదగ్గది.

జనతా హృదయంలో రసజ్ఞతకు క్రమేణా గట్టిపునాది వేసుకొంటూ సంస్కృతి మహాసౌధం నిర్మించడానికి పూనుకోడ మిది. ఈ మహాప్రయత్నంలో భక్తికి ఎంతేని ప్రముఖస్థానముంది. మన జనతా హృదయం భక్తికింకా దూరం కాలేదు. సంగీతానికీ, భక్తికీ అవినాభావసంబంధం ఉంది. ప్రతి దేవాయతనంలోనూ ఈ భక్తి సంగీతం పొంగులువారేటట్లు చేయవలసిన బాధ్యత దేవాయతనాధికారులది. ఈ ప్రయత్నాలన్నిటిచేతనూ మన జనతా హృదయమున రసతంత్రులు మ్రోగి, తద్వారా వారి జీవన సంపద పునీతం కావడంకంటే కోరదగిన దేమున్నది?

నేరాల సంఖ్యల తారుమారు

శ్రీ ఫిరోజ్‌గాంధి ప్రకటనపై పంజాబు ప్రభుత్వం జవాబు

చండీఘర్, జనవరి 5:— పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరన్ కాంగ్రెసు కార్యవర్గానికి, పార్లమెంటు సభ్యులకూ తెలియపరచిన నేరాలసంఖ్యను గురించి శ్రీ ఫిరోజ్ గాంధి ఆరోపణ చేసిన ప్రకటనలో నిజాన్ని తారుమారుచెయ్యటం జరిగిందని, నిజానికి రాష్ట్రంలో నేరాలపరిస్థితి బాగా తక్కువైందని [illegible] ప్రభుత్వప్రకటన వివరించింది.

ఇతరరాష్ట్రాలతో పోల్చుకుంటే పంజాబులో హత్యలూ, దోపిడీలూ, దారులూ, మానభంగాలూ దొంగతనాలూ బాగాతక్కువని 1957 లో నమోదైన నేరాల సంఖ్యను బట్టి ఋజువు కాగలదని కూడా ప్రకటనలో ఉన్నది.

[illegible] 2,582 [illegible] 29,08,200 [illegible] ప్రభుత్వ ప్రకటన.

1959 మొదటి మూడు నెలల్లో 4433 నేరాలు జరిగితే తర్వాత మూడు నెలల్లో 4931 కు పెరగటాన్ని గురించిన ఫిరోజ్ గాంధి సూచనకు సమాధానంగా, ఆ పెరుగుదల [illegible] అని ప్రకటన తెలియజేసింది.

మోసాలు, దొంగసొత్తుల సంఖ్య పెరగటం కూడా పోలీసుల ప్రతిభకు నిదర్శనం అని ప్రకటన తెలిపింది.

కేంద్రప్రభుత్వ మంత్రివర్గ కార్యాలయానికి గాని, కేంద్ర హోం శాఖకుగాని, వివిధ రాష్ట్రాలలోని నేరాల సంఖ్యలను సేకరించటానికి, ప్రత్యేక సంస్థ ఒకటి ఉందని శ్రీ ఫిరోజ్ గాంధి పొరబడుతున్నట్లు తోస్తుంది. ఈ వివరాలన్నీ రాష్ట్రాలు పంపిస్తవి. అలాగే శ్రీ ఫిరోజ్ గాంధి ఉదహరించిన సంఖ్యలు కూడా పంజాబు ప్రభుత్వం పంపినవే" అనికూడా ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

సంస్మరణం:

శ్రీ గురజాడ అప్పారావు

శ్రీ వంగోలు ముని సుబ్రహ్మణ్యం

నా స్వస్థలము ఒంగోలు. 1903 వ సంవత్సరంలో ఒంగోలులో నేను మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసై 1904వ సంవత్సరములో ఎఫ్. ఏ. చదువుటకు విజయనగరం చేరితిని. నాతలిదండ్రులు సంసారముతోసహా నాచదువునిమిత్తం విజయనగరం చేరిరి. ఆర్థికపరిస్థితి కొంత లోపించి నందున మాతండ్రిగారియందుండిన విశేష గౌరవమునను సరించి శ్రీ గురజాడ అప్పారావుపంతులు వారు నాచదువుకొరకు శ్రీ రేవా సర్కారువారి సహాయం చేయింతునని మా తండ్రిగారికి చెప్పిరి. 1905 వ సంవత్సరము ఎఫ్. ఏ. పరీక్షకు వెళ్ళి నేను తప్పిపోతిని. 1906 వ సంవత్సరములో ప్రయివేటుగా ఎఫ్. ఏ. చదువుచూ మాతండ్రిగారి బలవంతముమీద నేను విజయనగరం సంస్థానము ఆఫీసులో నెలకు రు. 10 ల జీతంమీద గుమాస్తాగా నుంటిని. అట్టిసమయములో మా తండ్రిగారు ఒకనాడు నన్ను శ్రీ అప్పారావు పంతులువారివద్దకు తీసికొనిపోయి నాసంగతి వారితో ముచ్చటించగా, వారు నన్ను సంస్థానం ఆఫీసుకు పోవుట మానివేసి ప్రతిదినం ఉదయం 7 గంటల నుండి 10 గంటలవరకు తమయింటివద్దనుండి వారు చెప్పినపని చేయుచుండుమని నాకు చెప్పిరి.

పదిరూపాయల గుమాస్తాగానుండుట చాల అవమానకరమని తలంచియుండిన నాకు అప్పారావుపంతులువారియింట పనిచేయుట విశేష సంతోషదాయక మయ్యెను. ఆ మరునాటినుండి నేను ఉదయం 7 గంటలకు అప్పారావు పంతులు వారి యింటవద్ద హాజరగుచుంటిని. వారి వద్ద తెలుగు, సంస్కృత గ్రంథములును మనదేశమందలి శిలాశాసనముల రికార్డులుగల ఎపిగ్రాఫికా ఇండికా, ఇండియన్ ఏన్‌టిక్వెయిరీ, నెల్లూరుజిల్లా శాసనములు,కొన్ని గ్రంథములును మూడు, నాలుగు బీరువాలలో నుండెడివి. ఆ కాలములో విజయనగరం సంస్థానము దావా విశాఖపట్టణము జిల్లాకోర్టులో జరుగుచుండెను. ఆ వ్యాజ్యమునకు సంబంధించిన వంశవృక్షములును, విజయనగర మహారాజుల బంధువులయొక్క వంశ ముల వివరములను తెలుపు కొన్ని పద్యకావ్యములు, వచనగ్రంథములుకూడా నుండెను. ఈ గ్రంథములు నేనుచదివి అందలి వంశములు వివరముగ వ్రాసి అందలి పద్యములకు ఇంగ్లీషు తర్జుమా చేయుటయు, అవన్నియు అచ్చొత్తించుటయు నావనిగా నిర్ణయింపబడెను. ఇదిగాక ఆంధ్రకవులు వ్రాసిన ప్రబంధకావ్యములలోని ప్రథమాశ్వాసములలో కృతిపతియొక్కయు, కృతికర్తయొక్కయు వంశావళులుదెలుపు పద్యములు తీసి అందుండు చారిత్రకవిషయములు విడదీసి, శిలాశాసనములలోని రాజులయొక్కయు, మంత్రులయొక్కయు జీవితకాలముల ఆధారము వల్ల ఆంధ్రకవులయొక్కయు, వారిని పోషించిన కృతిపతులగు రాజులయొక్కయు కాలనిర్ణయము చేయవలసియుండెను.

అప్పారావు పంతులువారు నాకు మార్గము చూపి, పనులు ప్రారంభింపచేసి, వదలివేసినంతనే నేనా పనులన్నియు కడుత్వరితముగా పూర్తి చేయుచుంటిని. ఇంగ్లీషు సారస్వతమునందును, తెలుగు సారస్వతమునందును అదివరకే విశేష శ్రద్ధవహించియుండిన నాకు అప్పారావుపంతులు నిర్ణయించిన పనులు లేయింపవళ్ళు చేయుటకు విశేషఉత్సాహము కలిగియుండెను. మేము చేసిన ఆంధ్రకవులకాలనిర్ణయములకుమఅప్పటికిముందే శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు వ్రాసియుండు కవులచరిత్రలోని కాలనిర్ణయములకును కొంత భేదభావము ఉండెను. ప్రత్యేకముగా గురజాడ అప్పారావుపంతులువారి పేరుతో నొక ఆంధ్రకవులచరిత్రను వ్రాసి ప్రచురించవలెనను పని మా ఉద్దేశమై యుండెను.

నేను పంతులువారివద్ద చేరిన నాటినుండియు ఒకే వారికి నాయందు విశేషప్రేమ గలిగిన సూచనలు నా కగుపడినవి. నాకును వారియందు భక్తి విశ్వాసములు బాగుగా అంకురించినవి. కొలదికాలములకే నేను వారి పిల్లలతో సమానుడనైతిని. వారును, వా రింటికివచ్చువారందరును అట్లే నన్ను పరిగణించియుండిరి. గుర్రపుబండిమీద వా రెక్కడికైనా వెళ్ళునపుడు నేనుకూడా పోవుచుంటిని. రెండు, మూడు వారములు విశాఖపట్నములో సంస్థానము దావాజరుగు కాలములో అప్పారావుపంతులుగారు అక్కడ నుండిరి. వారితో గూడ నేనుంటిని. మహారాజావారి వకీళ్ళు కే. శే. సర్ ఏ. కావ్యలయ్యంగారును, వారిల్లుడు ఎస్. శ్రీనివాసఅయ్యంగారును.ఎస్. శ్రీనివాసయ్యంగారు వారి బంగళాలో మే ముంటిమి. సాయంత్రం విశాఖపట్టణము బీచిమీద గుర్రపుబండిలో శ్రీనివాస అయ్యంగారు, అప్పారావుపంతులుగారు, నేను షికారుకు వెళ్ళుచుండెడివారము.

శ్రీనివాసఅయ్యంగారు ప్రఖ్యాతులైన లీగల్ ప్రాక్టీషనరుగల హైకోర్టు వకీలు. వారు చిన్నతనంలో బి. ఏ. క్లాసులో చదివిన షేక్స్పియర్, మిల్టన్‌మున్నగు కవుల గ్రంథములయందలి విశేషములు వారును, అప్పారావుపంతులువారును ముచ్చటించుకొనుచుండిరి. మధ్యమధ్య నేను కాలేజీలో చదువుచుండు షేక్స్పియర్‌నాటకములందలి కొన్నివిషయములను శ్రీనివాసఅయ్యంగారు నన్ను ప్రశ్నించుచుండిరి. వా రడిగిన ప్రశ్నలకు నేను సంతృప్తికరముగ ప్రత్యుత్తరము లిచ్చినప్పుడు అప్పారావు పంతులు నన్ను మెచ్చుకొనుచుండువారు. శ్రీనివాస అయ్యంగారు నేను చిన్నవాడనయ్యును ఇంగ్లీషు సారస్వతమునందు చక్కని పరిచయము కలిగియుంటినని నన్ను కొనియాడువారు. నేనును వారల మన్ననల యందు కొంత గర్వపడుచుంటినని వేరుగ చెప్పవలెనా?

ఏబదిరెండు సంవత్సరముల క్రిందటి విషయమునకు నేను కొంత అత్యుక్తి చేయుచున్నటు కడు లేపమేగాని, ఈ వృత్తాంతమువల్ల అప్పారావు పంతులవారికి ఇంగ్లీషుసారస్వతమునందుగల అఖండపాండిత్యము, వారి అనుసరణియందుగల అవిచ్ఛిన్నమైనయుగు ప్రేమయు, వారిసహజపుదార్యశీలములును తెలుపుటకుకొంత అవసరమనితోచినందున ఇట్లు వ్రాయవలసివచ్చినది. పంతులువారికిని నాకును సంభవించిన యనుబంధము. వైజ్ఞానికమే గాని లౌకికముకాదు. వారికిని, నాకును గల సంబంధము గురుశిష్య(న్యాయము)ననుసరించి యుండెను. కాలేజీలోస్నేహితులు తరుచుగా జాన్సన్ బాస్వెల్ సంబంధము నా విషయమున చెప్పుచుండెడివారు. అట్టి అనుబంధమునాకు ఆధ్యాత్మికాభివృద్ధి దాయకమని నేను చెప్పుకొనుట న్యాయమై యుండునుగాని, నాసాంగత్యమువల్ల పంతులవారికి ఆత్మవికాసము కలిగినదని వారు చెప్పుట కొంతవరకు ఒకవిధమగు వైపరీత్యముగ గనుపడగలదు. నేనువిజయనగరమునందు విద్యపూర్తి చేసి, నెల్లూరులో వేరు ఉద్యోగములో జేరియుండిన తరుణములో శ్రీ అప్పారావుపంతులుగారు నాకు ఎట్లు ఉత్తరము వ్రాసిరో జూడుడు:

"నాకును నీకును గల అనుబంధమువల్ల నీకు సారస్వతసంబంధమగు ఉత్సాహము జనించినదని నీవు చెప్పినయెడల నావెనుక రానున్న నీకారు యువకులు మాకన్న ఎక్కువగా సారస్వతపోషణ జరుపగలరని నా నానమ్మకము. నీసాంగత్యమువల్ల నాకు ఆత్మవికాసము విస్తరించినది."

అప్పారావు పంతులువారి సహజసాత్వికస్వరూపమున కీ వాక్య మొక్కటియే తార్కాణము.

పంతులుగారి ఔదార్యం

నా విషయములో రేవా సర్కారువారితో జెప్పి నాకు కొంత విశేష ద్రవ్య సహాయముచేయించవలయునని పంతులుగారికి అభిప్రాయ ముండెను. కాని, నాగ్రహస్థితి దద్విరుద్ధముగానున్నందున వారి ప్రయత్నములు ఫలించినవికావు. పంతులు వారివద్ద గ్రంథకాలక్షేపము జేయుచుండు నా మనోభావములకు సంతృప్తికరముగా నుండెను గాని, ఆర్థికభాగము పూజ్యముగు యుండెను. ఇంతలో నేను ఎఫ్. ఏ. పరీక్ష ప్యాసుఅయినట్లు వర్తమానం వచ్చినందుకు పంతులువారు చాల సంతోషించిరి. నాతోగూడ ప్యాసు అయినవారు కాలేజీలో జేరియుండిరి. బి. ఏ. క్లాసు ప్రారంభమయి వారము దినములు దాటెను. ఇందువిషయములో నేను పంతులుగారితో ముచ్చటించలేదు. ఇంటియందు మా తండ్రిగారు విజయనగరం వదలి నకుటుంబముగా ఒంగోలు జేరు ప్రయత్నములు జేయుచుండిరి. ఒకనాడు మధ్యాహ్నము రెండుగంటలకాలమునకు ఎందుకో జోడుగుర్రములబండియొకటి పంతులుగారియింటివద్దకు వచ్చినది. మరికొందరితో పంతులుగారు ఎక్కడికో బోవుచుండిరి. ఇంతలో నే నుండుతావునకు పంతులుగారు వచ్చి నీవుగూడ రమ్మని పిలిచిరి. నేనుగూడ బండెక్కి వెళ్ళితిని. కాలేజీవద్ద బండి నాపి, వారివెంట నన్ను రమ్మని పిలిచి, మేడమీద ప్రిన్సిపలుగారి రూములోనికి నన్ను దీసికొని పోయి, నన్ను బి.ఏ.క్లాసులో జేర్చుకొనుమనియు, నాకాలేజీజీతములు మహారాజావారిద్వారా వచ్చునట్లు జేసెదననియు పంతులువారు ప్రిన్సిపాలు వారితోజెప్పి, నన్ను బి. ఏ. క్లాసులో జేరిపించి వారు వెళ్ళిరి. పైకి వెల్లడింపకయున్నను నా విషయము వారిమనస్సున లేకపోలేదుగదా యని నాకు అచ్చెరువు జనించెను. కాలేజీలో నేను జదువుచుండినను ఉదయం 7 గంటలమొదలు 9 గంటలవరకు అప్పారావుగారి యింటివద్దనుండుట జరుగుచుండెను. సంస్థానం వ్యాజ్యము తీర్మానము జరుగుచుండుటలో మహారాజావారు స్వస్థచిత్తముతోనుండు సమయము పంతులువారికి దొరుకలేదు. నాకు కాలేజీఫీజు కట్టుటకు అవకాశం యేర్పడలేదు. మూడు మాసములైన తరువాత ప్రిన్సిపలువారు నన్ను క్లాసునుండి బంపివేసిరి. ఈసంగతి పంతులువారికి నేను చెప్పినతోడనే బండెక్కించుకొని నన్నుకోటలోనికిదీసుకొనిపోయి, న్యాయశాఖ మానేజరింటెండెంటుతోకొంతమాట్లాడి, నేను వారివద్ద పనిచేసినందుకు అరవైరూపాయలు బిల్లుచేసి నాకు యిప్పించి, జీతము కట్టుమని పంపిరి. ఇట్లు ప్రతిటరములోను 60 రూ. బిల్లుచేసి నా కిప్పించగా నేను టరంఫీజు కట్టుచుంటిని. నాపరీక్షఫీజు కట్టుటకు సర్కీలు 60 రూ. బిల్లుచేసి యిప్పించిరి. అప్పుడు బి.ఏ. పరీక్షకు మద్రాసు పోవలసియుండెను. నేను మద్రాసు వెళ్ళియుండి విశేష జబ్బు పడితిని. మహారాజా సర్కారువారుఅడ్మిరాల్టి హౌస్‌లో వున్నారని తెలిసి పోస్టుకార్డు వ్రాయగా, వెంటనే నన్ను అప్పటకువచ్చి కనపడుమని పంతులుగారు నాకు ప్రత్యుత్తరమువ్రాసిరి. నేను అడ్మిరాల్టి హౌస్‌కు వెళ్ళి రెండుదినము అక్కడే పంతులుగారితో నుంటిని. నాకు కావలసిన వైద్యముచేయించి పంతులుగారు మోటారుకారులో నన్ను తీసుకొనివచ్చి నే నుండు స్టూడెంట్సు హోంలో వదలిరి. అడ్మిరాల్టి హౌస్‌లోనుంచి బయలుదేరునప్పుడు పంతులుగారు తన సందుకుపెట్టెతీసి అందుండిన పైకమంతయుతీసినాకిచ్చిరి. అది నేను లెక్కబెట్టగా ఎనభై రూపాయలుండెను. ఇట్లు పంతులుగారి ఔదార్యము వల్లను, నాయందలి అఖండ ప్రేమాతిశయమువల్లను నేను బి.ఏ. పరీక్ష ప్యాసు అయితిని.

సారస్వతవిమర్శ

1909 సంవత్సరం జనవరి నెలలో నేను బి. ఏ. పట్టభద్రుడనై నెల్లూరులో హైస్కూలు మేష్టరుగా ప్రవేశించితిని. అక్కడ ఆరుమాసములుపనిచేసినతరువాతకాకినాడకాలేజీలో ఇంగ్లీషుట్యూటరుగా మూడు సంవత్సరములు పనిచేసియుంటిని. ఈ కాలములో అప్పారావు పంతులుగారికిన్నీ, నాకున్నూ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములు నా జీవితములో నేను గర్వముతో చెప్పుకొనదగినభాగముగా నెంచదగి యున్నది. ఉత్తరముద్వారా పంతులుగారు నాకు ఎన్నిరకములగు విజ్ఞానములను ఉపదేశించియుండిరి. వారు నాకు వ్రాసిన ఉత్తరములు నేను కడు జాగ్రత్తతో భద్రపరచియుంచినాను.

అప్పారావుపంతులుగారు సారస్వతవిమర్శలో విశిష్టవ్యక్తిత్వం గలవారు. అట్టివిమర్శ నేర్చుకొనుమని నన్ను అనేకమార్లు ప్రోత్సహించువారు. ఉత్తరములద్వారా ఆవిద్య నేను నేర్చుటకు వారు నాకు తోడ్పడిరి. వారు నాకు వ్రాసిన ఉత్తరములలోని కొన్నివిమర్శలుమాత్రము ఇందు దెల్పెదను.

(1) Existing plays in Telugu are poor stuff, though some do not lack poetic merit or imagination, like Venkataraya Sastri's **Prataparudriyam**. You will find even in that play, whole pages which neither advance the plot nor help to develop character. The one thing I like about that work is, the atmosphere of literary and patriotic romanticism which the poet has successfully conjured up in dramatising one of the most stirring episodes in the history of our country. But the historical colouring is false, and the improbabilities transcend literary licence.

ఇంగ్లీషుభాషయందు పంతులుగారికి యుండు గంభీరమును, తేటోసంతమునైన ప్రజ్ఞకు ఈ రెండు మూడు వాక్యములే నిదర్శనము. గ్రంథవిమర్శ సందర్భమున పంతులుగారి వాక్యపటిమకే నిదర్శనము దృష్టాంతము. పై వాక్యములకు తెలుగు అనువాదము ఎంత వెక్కిరించినట్లున్నదో చూడుడు:

"ప్రస్తుత కాలమందు తెలుగు నాటకము లన్నియు శుద్ధ చెత్తయని చెప్పవలసి యున్నది. అయితే, వేంకటరాయశాస్త్రిగారి ప్రతాపరుద్రీయమువంటి కొన్ని నాటకములందు కవితాప్రౌఢియు, కల్పనాచాతురియు లేవని చెప్పుటకు వీలులేదు. ప్రతాపరుద్రీయ నాటకమందు కూడా ఎన్ని పుటలు త్రిప్పినను కథను విస్తరింపజేయునట్టియు,పాత్రపోషణ కనుకరించునట్టియు భాగములు కనబడుచున్నవి. ఈ నాటకమందు నాకు బాగుగా నచ్చిన విషయ మొక్కటేమాత్రమున్నది. అదేదనగా—పారుషోద్రేకముల పురిగొల్పగల మనదేశచరిత్రయందలి యొకానొక కథనికను, నీ కవి నాటకరూపముగ ప్రదర్శించుటలో నొక యుత్తమ దేశభక్తి పూరితమగు సారస్వత వాతావరణమును సృష్టించుకొని తన కల్పనాచాతురిని బహుప్రశంసనీయముగా నిరూపించి యున్నారు. అయితే, యీ నాటకమందలి చారిత్రక వన్నెలు సత్యములు కావు. ఇందలి అసంభావిత రంగములు సారస్వతకట్టుబాట్లను అతిక్రమించి యున్నవి.'

2. వేంకటరాయశాస్త్రిగారి ఉషా నాటకమును గురించి పంతులవారు నాకు వ్రాసిన యుక్కఉత్తరమం దిట్లు విమర్శించి యున్నారు:

"Mr. Venkataraya Sastri sent me a copy of Usha. Poor Venkataraya Sastri has no idea of art. He resorts to Vishkambhakas to tell the story like Greek choruses, and English Prologues. I never thought that Venkataraya Sastri was so puerile, and lacking in healthy imagination. One act is Pradyumna Viraha, and another act is Usha's Viraha, in the old conventional style, lotus eaters, moonbeams and what not. No action, no character. The passage of love between Bana's nephew and Usha's wet-nurse, is conceived in bad taste, and is extremely vulgar. Mr. Sastri thinks that buffoonery is wit."

వేంకటరాయశాస్త్రిగారు తన ఉషానాటకము నా కంపియున్నారు. పాపము,వేంకటరాయశాస్త్రిగారికి కవితా కళలంటే ఏమియూ తెలియదు. కథ చెప్పుటకొరకు గ్రీకు కావ్యములలోని "కోరసు"ల వలెనూ, ఇంగ్లీషు కావ్యములలోని "ప్రోలోగ్సు" వలెనూ, వేంకటరాయశాస్త్రిగారు విష్కంభకములను ప్రవేశపెట్టియున్నారు.వేంకటరాయశాస్త్రిగారింత పసిబిడ్డల మనోభావములు గలవారనిగాని, సహజవిలక్షణమగు కల్పనాచాతురి లేనివారనిగాని నే ననుకొని యుండలేదు. ఒక అంకమున ప్రద్యుమ్న విరహము, మరొక అంకమున ఉషావిరహము, మామూలు ప్రాతపద్ధతియు, కైరవియు, విషయలోలురు, భోజనప్రియులు, చంద్రకిరణతాపము—ఇత్యాది ప్రాచీనభావములకు లెక్కలేదు. పాత్రౌచిత్యము లేదు, పాత్రాభినయము లేదు. బాణాసురుని మేనల్లునికి, ఉషయొక్క చెలికత్తెకును జరిగిన శృంగారచేష్టలు ఔచిత్యమునకు భంగకరములు, బూతుపంచాంగము. శాస్త్రిగారు హాస్యమే చమత్కార మనుకుంటున్నారు."

కన్యాశుల్కము

అప్పారావుపంతులువారి ప్రఖ్యాతి, వారిచే రచింపబడిన కన్యాశుల్క నాటకమునకే ముఖ్యముగా జెందియున్నది. ఈ నాటకమునందలి భాష వాడుక భాష. ఇందలి భావములు సదాచార, దురాచార విమర్శకములు. ఇందలి యుద్దేశ్యము సభ్యము నందు కన్యాశుల్కమను దురాచార నిర్మూలనము. ఎట్టి దృష్టితో చూచినను ఇందలి కావ్యరచనయు, పాత్రపోషణయు, కథానిర్వాహణముకూ—అన్నీ పంతులువారి స్వంతసృష్టి, మాతనవక్కీ. అప్పట్లో కన్యాశుల్కము రెండవ ముద్రణము జరుగుచుండెను. నేను నెల్లూరులో ఉపాధ్యాయుడుగా నుండుకాలములో—అనగా1909సంవత్సరములో ప్రూఫులు నా కంపబడియుండెను. నేను జూచి అచ్చుకు బంపియుంటిని. కొన్ని సందర్భములలో పంతులువారికిని,నాకును భేదాభిప్రాయము గలిగి ఉత్తర ప్రత్యుత్తరములద్వారా చర్చజరిగియుండెను. మీనాక్షి యను వాళ్ళ వితంతువును, మధురవాణి యను వేశ్యయు గనువడు నాటకరంగములు ఔచిత్య వ్యతిరేకములనియు,నైతికవిరుద్ధప్రయోజనకారులనియు, ఆ భాగముల ప్రదర్శనము యువకులగు బాల బాలికలకు శ్రేయోదాయకము లని గావనియు నేను విమర్శించి యుంటిని. అందులకు పంతులుగారు ఉదకమండలమునుండి నాకు వ్రాసిన ఉత్తరములో కొన్నిభాగము లిందు వ్రాయుచున్నాను:

True, the scenes in which Minakshi appears are not very edifying. For one thing, I can quote precedents. To begin with, in Shakespeare, Doll Tearsheet, and Mine Hostess Dame Quickly in Henry IV, Henry V and Merry wives, make a most interesting group with Sir John Falstaff. Not edifying persons any of them. But Falstaff the reprobate represents the high-water-mark of Shakesperian humour — Falstaff, who lives in the reeking atmosphere of a bawd house. Otway, if I remember right, has a disgusting scene, in his "Venice preserved" — a high dignitary of state demeaning himself before a courtesan.

Realistic writing, must certainly bring up some elements which jar on one's moral sense, in spite of artistic idealisation. Growing up in the company of your uncle Ongolu Pattabhiramamurti, *you abhor immorality*. A nautch girl shocks you. I congratulate you on your fine moral sense. That is why I do not want to discuss the matter in full with you. But I believe you are wise beyond your years.

Poetic justice is not what it was at one time. I paint life, artistically idealising of course. Though art is my master, I have a duty to society. Therefore, one question the reader may ask. Have I made vice attractive? I have not! In the first edition, Madhuravani was colourless iniquity. Now, she is fully drawn. I am myself fascinated with Madhuravani. So I reformed her in the last act. You cannot now quarrel.

The book has gained an unobtrusive, but strong moral purpose. You will find that I do not at all trifle with life. I take it quite seriously, a very difficult matter, in a book bubbling with laughter.

Do not forget the humanity of a nautch girl. Her joys and sorrows are as serious a matter as yours or mine. How is an unchaste wife or a rakish husband (and society teems with both) better than a nautch girl, who is not a fraud in this sense, that her label is correct? She breaks no marriage bond!

The fact is, the study of anthropology has necessitated a readjustment of social ideas. There is no use of blinking facts. What is the meaning of making so much of the sexual tie? Do not think that I am sexuall tie? Do not think that I am tution of marriage in the history of social evolution. Humanity progressed much in knowledge during the past two centuries, and thinking men have begun to examine old ideas and ideals. If the institution of marriage has conduced to progress, it must not be forgotten that the idea of the inviolability of the marriage tie was the cause of untold tragedies. The tale is not complete yet. Among Englishmen marriage has become a Civil Contract. Shelley and George Eliot scouted it. Modern woman will re-write human history.

THE SEXUAL THEME

The love plot is disappearing or is taking a subordinate place in higher fiction. Why does literature ring endless changes on the theme of sexual love? Note the word sexual. It has an ungainly physical basis. Why does not an young man fall in love with a jaded beauty of fifty? Like steaming victuals or a blushing *rose, a young woman ministers to the senses*. You do not care for cold food or a faded rose — no more for a jaded beauty. That the bread rots, or that a rose goes into dust, does not prevent your enjoyment of them, when they are fresh and appeal to the senses. The Vedantin's transciency of life and beauty is not a valid argument for abstention. It is, on the other hand, a strong argument for enjoyment. Sin lies in over-doing, and over-doing tells soon enough.

Both in life and in literature, sexual pleasures must take their proper place. They are made too much of now. Cato lent his wife, to whom I forget. Read your epics and Puranas.

I want you not to blink facts. Take the lancet, cut deep and analyse. The real love that deserves to be idolised is the Love of Man, what Christ taught or was supposed to have taught, with the limitations due to his age, what Shelly taught as a poetic fancy, and what Buddha taught as a living faith. When Buddhism was stamped out, India committed a religious suicide.

"నిజమే! కన్యాశుల్కములో మీనాక్షి కనుబడే రంగములు విశేషగౌరవాస్పదములు కావు, మాటవరుసకు షేక్స్పియర్ నాటకములలో కొన్ని దృష్టాంతములు జూపెదను. హెన్రీ ఫోర్త్, హెన్రీ ఫిఫ్త్, 'మెర్రీవైవ్సు ఆఫ్‌విండ్సర్' అను నాటకములలో వచ్చే పాత్రలు కొన్ని (డాల్, టేర్‌షీట్, మిస హోస్టెస్, డేమ్ క్విక్లీ) అను పాత్రలున్నూ, సర్ జాన్ ఫాల్‌స్టాఫ్ అను పాత్రయు, వీరిలో ఒక్కరుగాని మర్యాద గౌరవములుగల పాత్రలు కారు. అయితే, కేవలము అవినీతుడగు ఫాల్‌స్టాఫ్ అను పాత్రయందు షేక్స్పియర్ మహాకవియొక్క హాస్యరస పోషక వైదుష్యము ఉక్కువగా గనుపడుచున్నది. ఫాల్‌స్టాఫ్ అను పాత్రయొక్క నివాసము దుర్నీతులగు స్త్రీ పురుషులు చేరునట్టి అసహ్యకరమగు గృహము. ఓట్‌వే అను ఇంగ్లీషు కవియొక్క 'వెనిస్ ప్రిజర్వ్డ్' అను నాటకమందు ఒకమర్యాదగల రంగ మున్నది. అందు గౌరవప్రదమగు ప్రభుత్వోద్యోగి యొకడు [illegible] చెంది యూతని గౌరవము పతనము గావింపబడి యున్నది."

(ఇంకావుంది)

పోచంపాడు ప్రాజెక్టుపై బొంబాయి ఆక్షేపణలు

అవసర వివరణలు అందజేస్తున్నట్లు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రకటన

హైదరాబాద్, జనవరి 5:— ఆంధ్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, పోచంపాడు ప్రాజెక్టు విషయమై బొంబాయి ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రితో ఈనెల రెండవ తేదీన సంభాషించిన పిమ్మట ప్రాజెక్టుపై బొంబాయి ప్రభుత్వం తెలిపిన ఆక్షేపణల విషయంలో త్వరలోనే ఒడంబడిక కుదరగలదని తాను విశ్వసిస్తున్నా నన్నారు.

రెండు రాష్ట్రాలలోకి ప్రవహించే గోదావరి జలాల పరిమితి, వినియోగాలకు సంబంధించిన కొన్ని వివరాలను బొంబాయి ప్రభుత్వం కోరిందని శ్రీ నరసింగరావు పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

ఈ వివరాలను బొంబాయి ప్రభుత్వం చీఫ్ ఇంజనీర్‌కు అందజేయవలసినదని, చర్చలు జరపవలసిందనీ ఆంధ్రప్రభుత్వం చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించావాని, వచ్చే కొలది వారాలలోను ఒడంబడిక కుదరగలదనే తాను విశ్వసిస్తున్నాననీ మంత్రి శ్రీ నరసింగరావు పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నారు.

అనంతపురంజిల్లా పరిషత్తు సంఘాలు

అనంతపురం, జనవరి 4:— జిల్లా పరిషత్తు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఏ. చిదంబర రెడ్డి అధ్యక్షతన 2న సమావేశమై యీ క్రిందిది సభ్యులను ఆయా స్థాయీ సంఘాలకు ఎన్నుకొన్నది:

ప్రణాళికలు, రహదారులు, సమాజాభివృద్ధి: శ్రీ జె.సి. నాగిరెడ్డి, శ్రీ డి. వెంకటసిద్దారెడ్డి, శ్రీ యమ్. రాజారావ్, శ్రీ జి.నరసిరెడ్డి శ్రీ జి. సి. వెంకన్న, శ్రీ వై. హనుమంతరెడ్డి, శ్రీ జె.సి. నరసింహులు.

వ్యవసాయము, పశుపోషణ, సహకారం:— శ్రీ యస్. సి. శేషాద్రి, శ్రీ యస్. నారాయణప్ప, శ్రీ డి. వెంకట రంగారెడ్డి, శ్రీ ఇ. వెంకట రమణారెడ్డి, శ్రీ వి.కె. ఓబిరెడ్డి, శ్రీ జి. లింగా రెడ్డి, శ్రీ కె. వి. నారాయణ రెడ్డి (సహకారం.)

గ్రామీణ, కుటీర, చిన్నతరగతి పరిశ్రమలు: శ్రీ కల్లూరి సుబ్బారావు, శ్రీ పప్పూరి రామాచారి, శ్రీ వి. పి. రుద్రప్ప గౌడ్, శ్రీ పి. రాజాచారి, శ్రీ ఐ. బయ్యారెడ్డి, శ్రీ పి. సదాశివరెడ్డి, శ్రీ సి.వి. సుబ్రమణ్యం (పరిశ్రమలు).

విద్య, వైద్యం, సమాజ సంక్షేమం:— శ్రీ పి. ఆంథోని రెడ్డి, శ్రీ పి. వెంకట రమణప్ప, శ్రీ ఐ.సదాశివన్, శ్రీ ఐ. ఓబయ్య, శ్రీ బి. వి. బయ్యపరెడ్డి, శ్రీ డి. నాగిరెడ్డి, శ్రీమతి యస్. యశోదమ్మ (స్త్రీ సభ్యురాలు), శ్రీ బి. చెన్నప్ప (హరిజన సభ్యుడు).

పన్నులు, ఆర్థిక వ్యవస్థ

శ్రీ కె.వి. వేమారెడ్డి, శ్రీ టి. రామచంద్రారెడ్డి, శ్రీ పి. బయ్యప రెడ్డి, శ్రీ పి. లక్ష్మప్ప, శ్రీ యల్. చిన్నపరెడ్డి, శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ వై. సి. తిమ్మారెడ్డి.

నిడదవోలు, జనవరి 4:— పంచాయితీ కార్యాలయంలో నూతనంగా ఎన్నిక అయిన పంచాయితీ సభ్యులు ఇటీవల సమావేశమై, స్త్రీ సభ్యుల స్థానానికి శ్రీ కొంపెల్ల కామేశ్వరరావు సతీమణి శ్రీమతి కొంపెల్ల సుబ్బులుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అణుశాస్త్రవేత్త శ్రీ బోర్‌కు సన్మానం

బొంబాయి విశ్వవిద్యాలయంలో

(మన ప్రత్యేక విలేఖరి)

బొంబాయి, జనవరి 4:— పదార్థ విజ్ఞానశాస్త్రంలో నవీన సిద్ధాంతాలను కనిపెట్టిన ప్రపంచ ప్రసిద్ధ విజ్ఞానశాస్త్రవేత్త ప్రొఫెసర్ నీల్స్ హెన్రిక్ డేవిడ్ బోర్‌కు బొంబాయి విశ్వవిద్యాలయం సోమవారంనాడు కాలానుగతికమైన పరిషత్ సంప్రదాయాలకు అనుగుణంగా "డాక్టర్ఆఫ్‌లాస్" బిరుదమిచ్చిసత్కరించింది.

1922 లో పదార్థ విజ్ఞానశాస్త్రానికి ఈయనే నోబెల్ బహుమతి పొందారు.

బొంబాయి విశ్వవిద్యాలయం తన 102 సంవత్సరాల మనుగడలోను 16 మంది వైజ్ఞానికులకు బిరుదు సత్కారం చేసింది.

స్నాతకోత్సవ మందిరంలో ఈ కార్యకలాపం జరిగిన సందర్భాన ప్రముఖ విద్యావేత్తలు, భారత వైజ్ఞానికుల మహాసభ ప్రతినిధులు హాజరైనారు.

గౌరవ బిరుద స్వీకారానికి పిమ్మట ప్రొఫెసర్ నీల్స్ హెన్రిక్ డేవిడ్‌బోర్ విజ్ఞాన శాస్త్రానికి ఏకైక గమ్యం సత్యాన్వేషణమేనని, వైజ్ఞానికులందరూ తమమధ్య సహకారం పెంపొందించుకోవాలని విజ్ఞాపన చేశారు.

విజ్ఞాన సాంకేతిక రంగాలలో సాగిన పరిశోధనల ఫలితంగా మానవజాతికి ఎదురైన మహాపాయ ప్రమాదాన్ని తొలగించడమే నాగరికత నేడు ఎదుర్కొంటున్న సవాల్ అని ఆయన అన్నారు.

మన పరిస్థితిని గ్రహించడంలో ప్రపంచ ప్రజల మధ్య సహకారం పెంపొందడం వల్లనే ఈ సవాల్‌ను ఎదుర్కొనవచ్చు నని, ప్రపంచంలో అణువిజ్ఞాన సంస్థల అభివృద్ధి మానవ సంక్షేమాభివృద్ధికి అపూర్వావకాశాలను కల్పిస్తున్నదని మానవునిలో విజ్ఞానం అతిశయించిన కొలదీ మానవ జీవితాన్ని తీర్చిదిద్దవలసిన బాధ్యతలు కూడా ఎక్కువైనవని ప్రొఫెసర్ నీల్ హెన్రిక్ డేవిడ్ బోర్ అన్నారు.

తాను విజ్ఞాన శాస్త్ర రంగంలో స్వయంగా సాధించిన ఘనత, విజయం ఏదీ లేదని, ఏదైనా అభివృద్ధిని సాధించివుంటే తోటి వైజ్ఞానికులతో కలిసే సాధించి వుండవచ్చునని ఆయన నమ్రతతో చెప్పారు.

ప్రాచీన మానవ నాగరికతకు, సంస్కృతికి, ప్రకృతి సౌందర్యానికి నిలయమైన భారతదేశ సందర్శన తనకు అద్భుతమైన అనుభూతిని కలిగించిందని, శ్రీ నెహ్రూ, ఆయన సహచరుల నాయకత్వంలో భారత దేశం విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర రంగాలలో పురోభివృద్ధి పొందగలదని కూడా ప్రొఫెసర్ బోర్ అన్నారు.

ఈ బిరుద పత్రాన్ని అందజేస్తూ బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ్ "ఇటువంటి సన్మానాలు మీరు అనేక దేశాలనుంచి అందించారు. ఇది మాకు [illegible] కాని విశ్వవిద్యాలయం తరఫున మీకు ఇదొకటి చిరస్మరణీయమైన సంఘటన" అన్నారు.

ప్రొఫెసర్ బోర్ కోపెన్‌హాగెన్‌లో 1885 అక్టోబర్ ఏడవ తేదీన జన్మించారు. పదార్థ, అణు విజ్ఞాన శాస్త్రంలో అనేక పరిశోధనలు చేశారు.

1920 లో కోపెన్ హాగెన్‌లోని అణుశక్తి పరిశోధన కేంద్రంలో డైరెక్టర్‌గా చేరారు. ఇప్పటివరకు ఆయన ఆపదవిలో వున్నారు.

ఈ కార్యకలాపం పూర్తి కాగానే విశ్వవిద్యాలయము విద్యార్థులు ఆయన ఆట గ్రాఫ్ కోసం ఒకరినొకరు త్రోసుకొనడం ప్రారంభించగా విశ్వవిద్యాలయాధికారి డాక్టర్ జి. ఆర్. పరిక్ వచ్చి ఆయనను గొనిపోయారు.

షాద్‌నగర్ తాలూకాకు 9 గ్రామాలు బదలాయింపు

హైదరాబాదు, జనవరి 4:— హైదరాబాదు జిల్లా చేవెళ్ల తాలూకాలోని తిమ్మాపురం, కొత్తూరు, గూడూరు, మల్లాపురం,తిగాపురం, చేగూరు, మామిడిపల్లి, ఏదులపల్లి, పిరాపల్లి ఈ తొమ్మిది గ్రామాలను జనవరి 1వ తేదీ నుంచి మహబూబ్‌నగర్‌జిల్లా షాద్‌నగర్ తాలూకాకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బదలాయించింది.

పారిస్, జనవరి 4:— నోబెల్ బహుమతి పొందిన రచయిత అల్బర్ట్ కేమస్ కారు ప్రమాదంలో మరణించారు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మా భవాని జంపకానాలకు దుప్పట్లకు ఏజంట్లు కావలెను. వివరములకు దిగువ అడ్రసుకు వ్రాయండి:

RELUX TEXTILES
Jambai, P. O. (via) Bhavani. S. India

మా భవాని సిల్కు, కాటన్ జంపకానాలకు, దుప్పట్లకు ఆర్డర్లు బుకింగుకు కమీషన్ మీద ఏజంట్లు కావలెను. వివరములకు:

KUMARESAN TEXTILES
P. B. No.61 Bhavani P. O. (via) Erode.

కారు అమ్మకం

స్టుడిబేకర్—కింగ్ 1955 మోడల్, కొద్దిగా వాడబడింది—మంచి స్థితిలో ఉన్నది—వివరములకు: మద్ది రంగనాధ్ రాయ్, గుంటూరు.

తూర్పు గోదావరి జిల్లా గయాళు భూములు

: x :

వ్యవసాయకూలీ సహకార సంఘాలకు ఇవ్వాలని అభ్యర్థన

రామచంద్రపురం, జనవరి 4:—

ఉమ్మడి సహకార వ్యవసాయ ఉద్దేశాల సార్థకతకు జిల్లాలో గల లంకభూములు, గయాళు భూములు, దేవస్థాన భూములు, రైల్వే భూములు నిరాటంకంగా తమ యూనియన్‌ద్వారా సమీపాన గల సంఘాలకు సంఘాలు లేనిచోట లీద హరిజనులకు స్వాధీనపర్చి, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని తూర్పుగోదావరిజిల్లా వ్యవసాయ కూలీ సహకారసంఘాల యూనియన్ మహాసభ అభ్యర్థించింది.

శ్రీ వాడపల్లి ఆశ్రమంలో భారత ప్రభుత్వ సమాజాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి అధ్యక్షతను తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ కూలీ సహకార సంఘాల యూనియన్ 'ద్వితీయ' మహాసభ ఇటీవల జరిగింది. సభకు జిల్లాలో 52 సంఘాలనుండి ప్రతినిధులు వాయుకులు, ప్రజలు సుమారు అయిదు వందల మంది హాజరైనారు. సభ ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు, (తూ, గో, జిల్లా ఎఫ్.యల్. సి. సొసైటీల యూనియన్ ప్రెసిడెంట్) శ్రీ లొల్ల సరసింహం, మంత్రిని పూలమాలలతో గౌరవించారు. కుమారి లీల, మీరా ప్రార్థన గీతాలు పాడారు. యూనియన్ కార్యదర్శి శ్రీ దండంగి అప్పారావు స్వాగతపత్రం చదివారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు శ్రీ బొజ్జా అప్పలస్వామి సభను ప్రారంభిస్తూ హరిజన సంఘాల అభ్యుదయాన్నిగూర్చి ఉమ్మడి వ్యవసాయ పద్ధతుల పెంపొందింపుటనుగూర్చి, మాట్లాడారు. సంఘాభివృద్ధినిగూర్చి శ్రీ మీరా మారయ్య మాట్లాడారు. శ్రీ బి. యస్. మూర్తి, హరిజనులకు ప్రభుత్వ సహకారం గురించి చెప్పారు.

ఏకగ్రీవంగా ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు:

నిమ్నజాతుల సాంఘిక దురవస్థకు, అభ్యుదయానికి తోడ్పడిన కీ. శే. డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి అకాలమరణానికివింతిస్తూ వారి ఆత్మ శాంతి పొందుటకు భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వం శ్రీ బి. యస్. మూర్తిని భారత ప్రభుత్వ ఉపమంత్రిగాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ సంజీవికంఠంని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషనుకు సభ్యుడుగాను నియమించి నిమ్నజాతి అభ్యుదయానికి తోడ్పడి నందులకు అభినందించారు. చైనా దురాక్రమణను నిరసిస్తూ భారతదేశాన్నికాపాడు నిమిత్తం నిమ్నజాతులు సిద్ధపడతారన్నారు. యూనియన్‌ను గుర్తించాలని కోరారు. గ్రామాలలోవున్న లంకభూమిలో మూడవవంతుబహిరంగ వేలంవేయు పద్ధతి రద్దుపరచి కనీసం ఐదు సంవత్సరాలకు తక్కువకాని కాలపరిమితిలో యూనియన్‌ద్వారా హరిజన సంఘాలకు కవులుకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

గ్రామాలలో సుమారు 20 సం. నుండి హరిజనులు శ్రమదానంచేసి, పెట్టుబడికి ధనం వ్యయపర్చి, వరి, మెట్టపంట సాగుచేయుచున్న గయాళు భూములపై ప్రభుత్వం యీ సంవత్సరం (శ. శ 1369) విధించిన అధికపన్నులు పూర్తిగా రద్దుపరచి, ఆ భూములు ప్రస్తుతం ఆక్రమణలోవున్న హరిజన సంఘాలకు వ్యక్తిగతంగాను ఉచిత పట్టాలుమీద యూనియన్ ద్వారా మంజూరు చేయాలని ప్రభుత్వాన్నికోరారు.

సెంట్రల్ బ్యాంకులు వ్యవసాయకూలీ సహకార సంఘాలకు సకాలంలో ఋణాలు మామూలు ప్రకారం మంజూరు చేయుటకు బ్యాంకులకు ఉత్తర్వులు జారీచేయుంచాలని, యూనియన్‌కు సంబంధించి ప్రత్యేక ఆర్థిక బ్యాంకును స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఢిల్లీలో యేర్పాటు చేసిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనానికి ప్రతిపంచాయతీ సమితీ నుండి నలుగురు రైతులను ఉచితంగా ప్రభుత్వ ఖర్చులపై పంపించాలని ప్రభుత్వం ఉద్దేశించినందున అభినందిస్తూ, వారిలో అధమం ఒక్కొక్క హరిజనుడను సమర్థత గలవారిని యూనియన్ ద్వారా పంపుటకు ప్రభుత్వాన్ని కోరారు.

త్రివేణిలో క్షురకుల సమ్మె

ప్రయాగ, జనవరి 5:—

ఈనెల 15 నుంచి ఇక్కడ జరుగనున్న అర్ధకుంభ మేళా సందర్భంలో, సమ్మె చేయాలని త్రివేణి సంగమంలో వుండే క్షురకులు తీర్మానించుకున్నారు. ఈ లోగా వారి కష్టనష్టాలను తీర్చకపోయినట్లయితే సమ్మె చేయుటం ఖాయమని తమ లైసెన్సు రుసుము నాలుగున్నర రూపాయల నుంచి 5 రూపాయలకు పెంచి వందుకుగామా వీరు నిరసన తెలుపుతున్నారు. క్షురక కాలంలన్న అవరణలో క్షురకులే స్వచ్ఛంద సేవకులుగా వుండాలని కూడా వీరు మేళా అధికారులను కోరారు.

తమ కోరికలు తీర్చేవరకు లైసెన్సులు తీసుకోరాదని కూడా వారు తీర్మానించుకున్నారు.

రష్యా సుప్రీంకోర్టు అధ్యక్షుని ఢిల్లీ ప్రయాణం

మాస్కో, జనవరి 5:—

సోవియట్ సుప్రీం కోర్టు అధ్యక్షుడు శ్రీ అలెక్సి గోర్కిన్, ఒక న్యాయవాద ప్రతినిధి వర్గ నాయకుడుగా, భారత దేశంలో పర్యటించడానికి వెళ్తున్నారు. నిన్నరాత్రి భారత రాయబారి కార్యాలయంలో శ్రీ గోర్కిన్ కు విందు చేశారు.

వాటర్ వర్క్సు పనివారి సమ్మె

జంటనగరాల ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 4:—

హైదరాబాద్ వాటరు వర్క్సు డివిజన్ పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటన చేస్తూ, జనవరి 6 వ తేదీ నుంచి హైదరాబాదు వాటరు వర్క్సు పనివారు కాల నిర్ణయం లేకుండా సమ్మె చేయనున్నందున హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో ప్రజలు సమ్మె కాలంలో తమకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని హెచ్చరించారు. విద్యుచ్ఛక్తి ఉద్యోగులు కూడా సమ్మె చేస్తున్నందున పంపింగుకు ఆటంకం కలుగుతుంది. ఈ సందర్భంలో నారాయణగూడాలో ప్రభుత్వం తాత్కాలికంగా ఒక టెలిఫోన్ (నెం. 34738) ను ఏర్పాటు చేసింది.

పప్పుచెట్టి విషాదగాథ

హైదరాబాదు, జనవరి5:—

చిత్తూరు జిల్లా గుంటికోటనివాసి పప్పు చెట్టి, ఏర్పారి పెంటి తిరనాలకు వెళ్ళారు. పూరేగింపులో ఒక చేత తుపాకీ మందున్న కుండనీ, మరొక చేత నిప్పు కొరివిని పట్టుకొని ముందు నడుస్తున్నాడు. ఎందుకో అగ్గి,తుపాకీ మందును తీద్దామని అను కుంటుండగా నిప్పు రవ్వలు పడి మందు పేలింది.ఫలితంగా ఛాతీపైనా చేతులపైనా తీవ్రమైన గాయాలు తగిలాయి. చిత్తూరు జిల్లా ఆస్పత్రిలో చేర్చారు. స్థానిక మేజిస్ట్రేటు మరణ వాజ్మూలం తీసు కున్నారు.

పట్టణ ప్రైవేటు ఉపాధ్యాయ సమ్మేళనం

విజయవాడ, జనవరి 5:—

శ్రీ కవికుమార్ పాఠశాలలో శ్రీ కప్పగంతుల సత్యనారాయణ అధ్యక్షతను ప్రైవేటు ఉపాధ్యాయ సమ్మేళనం జరిగింది. కన్వీనరు శ్రీ మాధవపురి వేంకటరత్నకవి సమ్మేళనావశ్యకతను వివరించారు.

దేశానికి, విద్యార్థి మానసిక చైతన్యానికీ మూలపురుషుడయిన ఉపాధ్యాయులలో అన్నైక్యత అనేది ఒక అంటురోగమని కేవలం ప్రజలసానుభూతితో జీవించే ప్రైవేటు ఉపాధ్యాయులకు బలియమైన సంఘం లేకపోవటం దురదృష్టకరమని శ్రీయుతులు చల్లపల్లి రాజేశ్వరరావు, పుచ్చా సీతారామయ్య, కొన్నూరు మహంకాళిశాస్త్రి, అక్కవరం వీరభద్రరావు, మద్దాలి సత్యనారాయణ, మద్దాలి వెంకటేశ్వరరావు, పోతరాజు సత్యనారాయణ పంతులు, పుసులూరు కుమారస్వామి, కపిరెడ్డి సత్యనారాయణ, బలివాడ సత్యనారాయణ, కల్లా ప్రగడ సుబ్బారావు, జె. శంకరదేవ్, జె. ఎన్. సుబ్బారావుగార్లు మాట్లాడారు. శ్రీ పిల్లా వెంకటరత్నకవి ఉపాధ్యాయుల కట్టుబాట్లు చాలా అవసరమని హెచ్చరించారు.

పట్టణంలో మారుమూలల్లో ప్రైవేటు స్కూళ్లను నిర్వహిస్తున్న మిగతా ఉపాధ్యాయులందరినీ సంఘంలో చేర్చుటకు ఉపసంఘాన్ని నిర్ణయిస్తూ "శ్రీ విజయవాడ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం" అను పేరును నిర్ణయిస్తూ తీర్మానించారు.

శ్రీ బుద్ధా రాములు అకాల మరణానికి సంతాప సూచకంగా సభ్యులంతా రెండు నిముషాలు మౌనం వహించి సానుభూతి ప్రకటించారు. కన్వీనరు శ్రీ మాధవపురి వేంకటరత్నకవి వందనాలతో సభ ముగిసింది.

శృంగవరపు కోట పంచాయతీసమితి అధ్యక్షుడు: శ్రీ ఏ. దశావతారం

పెంటపాడు పంచాయతీ అధ్యక్షుడు: శ్రీ ఐట్టా సూర్యప్రకాశరావు

ఈశాన్య సరిహద్దున విమానపతనసంఘటన

: x :

కారణాలు ఇంకా తెలియవు

కలకత్తా, జనవరి 5:—

మెక్‌మోహన్ రేఖకు చాలా సమీపంలోకూలిన ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ విమానం ఏ ప్రమాదానికి గురి అయిందనేది ఇంకా నిగూఢంగానే వుంది. ఆ రేఖవద్దకాని, లోపలకాని వున్న విదేశబలాలు దానిని పడగొట్టి వుంటాయని అనుమానిస్తున్నారు.

కార్పొరేషన్ జనరల్ మానేజరు ఎయిర్‌మార్షల్ పి. సి. లాల్ ఈ విమానం కూలిపోయిన చోట హెలికాప్టర్‌లో దిగాలని ఇవాళ ప్రయత్నించి విఫలుడయాడు. ఈ విమానం కూలిపోవడాన్ని ఒక అసాధారణ సంఘటన అనేకంటె ఒక సంఘటన అని వర్ణిస్తున్నారు.

కూలిపోయిన విమానం రెండు పనులు చక్కపెట్టడంకోసం అక్కడ ప్రయాణం చేస్తున్నది. ఒకటి ఆహారపదార్థాలను క్రిందికి పడవేయుడం, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని టాస్కింగు సమీపాన కొత్తగా నిర్మించిన విమానాశ్రయాన్ని పరిశీలించడం కూడా దీని కర్తవ్యం.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌లో కల్లా కాకలుతీరిన సీనియర్ కెప్టెన్ల ఆ విమానంలో ప్రయాణంచేస్తూ వుండడానికి గల కారణాన్ని ఈ రెండవ కర్తవ్యం వివరిస్తున్నది. విమానము మంటలలో క్రింద పడేటప్పుడు, దానికి కెప్టెన్ గంగూలీ సారథ్యం వహిస్తున్నారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ కెప్టెన్లలో అత్యంత సమర్థుడని నమ్మతగినవారిలో ఇతడొకడు.

ఈ ప్రమాదాన్ని విమానం కూల్చివేసిన సంఘటనగా వర్ణిస్తూ కొన్ని కలకత్తా పత్రికలలో వెలువడిన ప్రకటనలను ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ఉద్యోగులు ఖండించినట్లు తెలుస్తున్నది. అయితే, ఈ విమానం కూల్చివేయబడినట్లు పరిస్థితులు సూచిస్తున్నాయనే కథనాన్ని అంటిపెట్టుకుని వుండేవారు ఈ ఖండనకు ఇవ్వవలసినంత విలువను ఇవ్వడంలేదు. విమానం కూలిపోవడానికి గల కారణాన్ని వివరించడంగాని, బాధ్యతాయుతులైన సాంకేతికనిపుణులు అవిమాన శిథిలాలను అది కూలిపోయినచోట పరిశీలించడంకాని జరగని సమయాన ఈ ఖండన జరగడంవల్ల దీనికి వీరు అమోదించవలసినంతగా ఆమోదించడంలేదు.

కీ. శే. రేబాల పట్టాభిరామిరెడ్డి వర్థంతి

నెల్లూరు, జనవరి 4 :—

నిన్నసాయంకాలం అనాథ శిశుశరణాలయంలో కీ, శే, శ్రీ రేబాల పట్టాభిరామిరెడ్డి వర్థంతి పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షతన జరిపారు. కార్యదర్శి శ్రీ సుంకు చెంగ్రాయ శెట్టి శరణాలయంఅభివృద్ధిని వివరించిన మీదట శ్రీ లక్ష్మీ నరసారెడ్డి మాట్లాడుతూ, కీ, శే, పట్టాభిరామిరెడ్డిగారు యీ శరణాలయం స్థాపకుల్లో ఒకరని, దీనిఅభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. నేడు యిక్కడ ఆశ్రయం, ఉచిత విద్య, భోజన, వసతి సౌకర్యాలు పొందుతున్న బాలబాలికలు తమ భవిష్యత్ జీవితంలో యీ సంస్థపట్ల కృతజ్ఞత కలిగి ఉండాలని ఉద్బోధించారు. శరణాలయం నిర్వహణ ఖరులకుగాను ఒక్కదినంఖర్చు నిరాశ మివ్వగలిగిన 365 దాతలను యేర్పాటు చేయుటకు ప్రయత్నించవలసినదిగా సూచించారు.

శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు మాట్లాడుతూ కీ, శే, పట్టాభిరామిరెడ్డిగారు తమ దాతృత్వశీలం ద్వారా వారి వంశానికేగాక మండలానికి కూడా యశస్సు సముపార్జించారని చెప్పారు. శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి, రెడ్డిగారు సుందరమైన విగ్రహమేగాక గుణసంపద కలిగిన వ్యక్తి అని పేర్కొన్నారు. భగవంతుడుఅనాథులుగా సృష్టించిన వారికి యీ శరణాలయం చేస్తున్న సహాయం ప్రశంసనీయమని, యీ విషయాన్ని బాలబాలికలు మరువరాదని అన్నారు. వి. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డి పట్టాభి రామిరెడ్డిగారు దయార్ద్ర హృదయులని,విద్యార్థులకు ఉదారంగా సహాయపడిన దాతఅని కొనియాడారు. కార్యదర్శి వందన సమర్పణతో సభముగిసింది.

నెల్లూరు అనాథ శరణాలయం సహాయార్థం గత శనివారం రాత్రి స్థానిక పురమందిరంలో ఫ్రండ్స్‌యూనియన్ 'గయోపాఖ్యానం' నాటకం ప్రదర్శించారు.

ముక్కోటికి తెప్ప ఉత్సవం

నెల్లూరు, జనవరి 5 :—

నెల్లూరు మూలాపేటలో శ్రీ మూలస్థానేశ్వర స్వామికి రాబోవు ముక్కోటి యేకాదశినాడు అనగా 9 వ సాయంకాలం 5 నుండి కోనేటిలో గొప్ప తెప్పఉత్సవం జరుగుతుంది. 13 వ ఆ దేవాలయంలోనే శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి రుద్రాభిషేకం జరుగుతుంది.

శ్రీ విఠలేశ్వర కళాసమితి

సికింద్రాబాద్, జనవరి 4:—

శ్రీ విఠలేశ్వ కళా సమితి శ్రీ తోట పాండురంగం అధ్యక్షతన మొలల రంగయ్య గారి హాలులో సర్వ సభ్య సమావేశమై నూతన సంవత్సరానికి కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్ను కున్నారు.

అధ్యక్షుడు: శ్రీ పిల్లి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు: శ్రీ కూరపాటి నారాయణ రాజు, కార్యదర్శి: శ్రీ శ్రీపతి రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి: శ్రీ. టి. వెంకటరావు, కోశాధిపతులు: శ్రీ తోట దేవదాసు, శ్రీ దాస మాధవరావు.

కార్యవర్గం: శ్రీ సేగూరి సత్యపాల్, శ్రీ తోట సుదర్శన్‌రావు, శ్రీ టి. కృష్ణారావు, శ్రీ పర్మిశెట్టి. నర్సింగరావు.

శ్రీ ముసిరి సుబ్రహ్మణ్యాఅయ్యర్ విద్యా వైదుష్య ప్రదర్శనం

(శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావు)

డిసెంబరు 28 న శ్రీ ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యరుగారి పాట కచేరి మ్యూజిక్ అకాడమీలో జరిగింది. వైమూరు టి. చౌడయ్యగారి వయొలిన్, పళని సుబ్రహ్మణ్య పిళ్ళగారి మృదంగము, ఉమయాళ్పురము విశ్వనాథ అయ్యరు ఘటము వీరికి పక్క వాద్యములు.

శ్రీ సుబ్రహ్మణ్య అయ్యర్ పాటను గురించి వ్రాయ బూనటము ఒక సాహస కార్యమే. ఈనాటి సంగీతమునకు వన్నె తెచ్చిన వారిలో వీరొకరు. ప్రతిభా వంతులు. తెలుగు సాహిత్య రంగములో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి స్థానము వంటిది. కర్ణాటక సంగీతము వందు వీరి స్థానము.

వీరు త్యాగరాజ శిష్య పరంపరకు చెందిన శ్రీ సభేశ అయ్యరు గారి శిష్యులు. సభేశ అయ్యరు "నెరవల్"పాడుట యందు చాల నిపుణులు. నెరవల్ పాడు తుంటే సాహిత్యాక్షరములు స్థానములు మార కుండా గంభీరంగా భావ పుష్టిని పూరించు పద్ధతి వీరిది. వారి శిష్యులు శ్రీ సుబ్రహ్మణ్య అయ్యర్ పాటలో అంశము పరిపూర్ణముగా కనిపిస్తుంది.

శాస్త్రము, సంప్రదాయము, వణితి, పేటి విషయములో వీరుచూపుశ్రద్ధ మెచ్చతగ్గది. భావ పుష్టి, ఉదాత్తత, సంగీత విద్యాంసులకు సైతం అంతు విశిష్ట శైలి, పాండిత్య గరిమ గలిగిన గాయక శ్రేష్ఠులు. పలుకు పలుకుకూ అర్థం ఉంటుంది. భావావేశం కంటె భావౌన్నత్యం ఎక్కువ. వీరిశైలిలో జన సామాన్యాన్ని గిలిగింతలు పెట్టే శోకులు, తమాషాలు, చమత్కారాలు మచ్చుకు కూడా కనిపించవు.ఒక్కొక్క సంగతిలో ఎంతో హుందాతనం విలక్షణత ఉట్టిపడుతూ ఉంటవి. వీరి పాట అర్థం చేసుకోవటానికి సంస్కారము,పాండిత్యము, ఓపిక కావాలి. కచేరి వింటున్నంత సేపు నలు దిక్కులా విస్తరించి, వూడలు దిగిన పవిత్ర వట వృక్షము క్రింద ప్రశాంతంగా కూర్చున్నట్లుంటుంది.

ఖమాసు రాగములోని పదవర్ణ ముతో కచేరి ప్రారంభించారు. తరువాత మాయామాళవగౌళలో "మేరు సమాన" అనే త్యాగరాజ కీర్తన పాడారు. శ్రుతి శుద్ధంగా సుస్వరంతో గొంతు నిండా వీరు పాడుతూంటే, మేరు సమాన ధీరుడు ఆ శ్రీరాముడు నడచివస్తున్నట్లే ఉంది. ఆనంద భైరవి రాగములో "రాగము, తానము, పల్లవి"పాడారు. రాగము పాడేప్పుడు తానము, నెరవల్, స్వరము పాడేప్పుడు,అడుగడుగు ఒక విశేషము ఉంటూనే వుంది.

పాశ్చాత్య వయొలిన్ విద్వాంసుని ప్రశంస

జనవరి 3వ తేదీన హొవర్డు బోట్‌రైట్ గారు శ్రీ మధురమణిఅయ్యరు గారికి"సంగీత కళానిధి" బిరుదు ప్రదాన సందర్భంలో ప్రసంగిస్తూ, ఇలాంటి సంగీత ఉత్సవాలు జరగటం, మీ సంగీత విద్యాంసులను మీరెంతో ఆప్యాయతతో గౌరవించు కోవటం నన్నెంతో ముగ్ధుణ్ణి చేశాయి. మా సంగీత సంప్రదాయాల్లోకొన్ని యిబ్బందు లున్నాయి. కృతి కర్త వేరు. ఆకృతులను ప్రదర్శించే కళాకారులు వేరు. ఇక్కడ అల్లా లేకుండా, కళాకారునకు స్వంత కల్పనకు ఎంతో అవకాశము ఉండటం వల్ల తనే సంగీతమును సృష్టించు కుని తనే పాడుకుంటు న్నాడు. ఇది ఎంతైనా హర్షించ వలసిన విషయము."అన్నారు. వీరు పాశ్చాత్య సంగీత వయొలిన్ విద్యాంసులు. మొన్న వీరి సంగీత కార్యక్రమము మ్యూజిక్ అకాడమీలో జరిగింది.

మద్రాసు రాష్ట్రంలో బియ్యం ధరల తగ్గుదల

: x :

ఈ యేడాదిలో ధాన్యసేకరణ ఉండదని ఆహార మంత్రి ప్రకటన

మద్రాసు, జనవరి 5—

మద్రాసు రాష్ట్రంలో వచ్చే కొన్ని మాసాలలో ప్రధానమైన కొత్త వరిపంట మార్కెట్టుకు వచ్చినప్పుడు ధాన్యసేకరణ జరపరాదని నిశ్చయించినారనీ, బియ్యానికి, ధాన్యానికి కంట్రోలు ధరలు ఏవీ వుండవనీ ఆహారమంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు వెల్లడించారు.

ఈ యేడు పంటల పరిస్థితులు సంతృప్తికరంగా వున్నందున, బియ్యం, ధాన్యం ధరలు క్రమంగా తగ్గుతున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నదని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న 2,000 కు పైగా చౌక ధాన్యం దుకాణాలు అన్నీ ఈనెల ఆఖరునాటికి మూసివేయబడగలవనీ, అయితే జులై, నవంబర్ మాసాల మధ్య ధరలు పెరగగలవని ప్రభుత్వం భావిస్తున్నదనీ, కావున ఆరోజులలో పేద ప్రజలకు సరసమైన ధరలకు బియ్యం సప్లయి చేయడానికి ఎన్ని చౌకధాన్యం దుకాణాలు అవసరమైతే అన్నీ కూడ ప్రారంభించడానికి ప్రభుత్వం తగు చర్యలను తీసికొనగలదని ఆయన తెలిపారు.

ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం జారీచేసిన పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొనబడింది :

"ఈయేడు వాతావరణ పరిస్థితులు బాగా వున్న కారణాన వరిపంట బాగా పండింది. ధరలు కూడ క్రమంగా తగ్గుతున్నవి. కొత్త సాంబ పంట మామూలు జరిగి మార్కెట్టులోకి వస్తే ధరలు ఇంకా పడిపోతాయి. కావున ధరలు అసాధారణంగా పెరిగే ప్రమాదం లేకుండా మార్కెట్టులో సాధారణ ఆర్థిక శక్తులు పని చేయనివ్వడానికి పరిస్థితులు చాల అనుకూలంగా వున్నవి.

"జులై తర్వాత కొన్ని మాసాలలో ధరలు పెరిగే అవకాశం వుంటుందని ప్రభుత్వానికి తెలుసు. ఆరోజులలో చౌక ధాన్యం దుకాణాలను పరిధిగా నిర్వహించడం కూడ అవసరం కావచ్చు. అవసరమైనప్పుడు చౌక ధాన్యం దుకాణాలను తెరిస్తే వాటికి కావలసినంత బియ్యం కేంద్ర ప్రభుత్వం నిల్వలనుంచి అందించగలదని ప్రభుత్వం భావిస్తున్నది. ఇటీవల భారత ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పుడు ఈ పరిస్థితి ధ్రువపడింది.

"రాష్ట్ర ఆహార సలహా సంఘాన్ని ప్రభుత్వం సంప్రతించింది. ప్రస్తుత పరిస్థితులలో ధాన్య సేకరణ వాంఛనీయం కాదని ఆ సంఘం సూచించింది. ఉత్పత్తిదారులకు, మిల్లర్లకు ఎట్టి ఇబ్బందులు కలిగించవలసిన అవసరం లేకుండా ఉంటే ధాన్య సేకరణ లేకుండానే ధరలను తగ్గించవచేయుటం సాధ్యం కాగలదని కూడ ఆ సంఘం అభిప్రాయం. కాని ఈ సంవత్సరము ధాన్య సేకరణ వుండాలని సలహా సంఘంలో నిద్దరు సభ్యులు కోరారు.

"ఈ అంశాల నన్నిటిని పరిశీలించిన పిమ్మట త్వరలోనే మార్కెట్టులోకి రానున్న సాంబ పంటను సేకరించరాదని ప్రభుత్వంనిశ్చయించింది. బియ్యానికి, ధాన్యానికి కూడ కంట్రోల్‌ధరలు నిర్ణయింపబడవు."

"కలవారు ప్రజాసంస్థలకు సహాయ పడాలి"

అనంతపురం, జనవరి 4 :—

"కలవారు సమాజ పురోభివృద్ధికి యథోచితంగా విరాళాలు యివ్వాలని శ్రీ దూబగుంట వెంకప్ప యీ గ్రామంలో ప్రసూతి చికిత్సా కేంద్రానికి కావలసినస్థలము, వెయ్యిరూపాయలు విరాళం యివ్వటం చాలా ప్రశంసనీయం. వారిని నేను అభినందిస్తున్నాను" అని కుంటిమద్ది గ్రామంలో జరిగిన హరిజన దినోత్సవానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ జగన్నాథాచారి అన్నారు.

జిల్లాలో జరిగిన అభివృద్ధిని సమీక్షిస్తూ ప్రజలు ప్రణాళికలు విజయవంతం కావటానికి సహకారం యివ్వాలని జిల్లా ప్రచారశాఖోద్యోగి శ్రీ వరసింహారావు, రివెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ రాంసింగ్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరమణారెడ్డి విజ్ఞప్తి చేసారు. శ్రీ జగన్నాథాచారి బహుమతి ప్రదానం చేశారు.

తరువాత కుంటిమద్ది పాఠశాల బాలబాలికలు నాట్యనాటక ప్రదర్శనలు చేశారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ గుప్త వందన సమర్పణ చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

అనంతపురం జనవరి 4—

కూడేరు పంచాయతీ సమితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆత్మకూరు గ్రామంలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎ. చిదంబరరెడ్డి ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా వైద్యాధికారి శ్రీ యం.పి. శర్మ చెరి ఐదువేలు విరాళాలు యిచ్చిన శ్రీ ఓబులప్ప, శ్రీ వెంకటేశప్ప రెడ్డి గార్లను అభినందించారు. శ్రీ ఓబులప్ప చిత్రపటాన్ని శ్రీ ఆందోవిరెడ్డి, శ్రీ వెంకటేశప్ప చిత్రపటాన్ని శ్రీ లక్ష్మన్న గార్లు ఆవిష్కరించారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పోతిరెడ్డి అతిథులను ఆహ్వానించారు.

పెనుగొండ పంచాయతీ సమావేశం

మార్టూరు, జనవరి 4 :—

పెనుగొండ మేజరు పంచాయతీ డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి మృతికి విచారాన్ని ప్రకటిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. దివంగతులైన పట్టాభిగారి కుటుంబానికి తమ సానుభూతిని పంపించారు.

పరిషత్ సభలలో పొగ త్రాగరాదు

కాఫీ, మంచినీరు త్రాగవచ్చు

అనంతపురం, జనవరి 5:—

"పరిషత్తు సమావేశాలలో సభ్యులు పొగ త్రాగటం, మర్యాదగా వుండదు. మరీ తృష్ణను చంపుకోలేని వారు నిశ్శబ్దంగా బయటికి వెళ్ళి పొగత్రాగుడు అయినతర్వాత లోపలికి రావటం బావుంటుంది. సభా మర్యాదను కాపాడినట్లుంటుంది."

జిల్లా పరిషత్తు సమావేశంలో సభ్యులు పొగ త్రాగుండగా పొగ త్రాగవచ్చా అని సభ్యుడు శ్రీ ఎన్. సి. శేషాద్రి అడిగిన ప్రశ్నకు సమాధానంగా అధ్యక్షుడు శ్రీ ఎ. చిదంబరరెడ్డి పైవిధంగా చెప్పారు.

అయితే మంచినీరు గానీ,కాఫీ గానీ త్రాగటానికి అభ్యంతరం లేదన్నారు. "అదే అవకాశం పొగ త్రాగటానికి మాత్రం ఎందుకు కలుగచేయ కూడదు?" అని కొంతమంది సభ్యులు వాదించారు కానీ, అధ్యక్షుని నిర్ణయమే ఖాయమైంది. (మ. వి.)

ఇండియన్ బాలెట్ సెంటర్ వార్షికోత్సవం

మద్రాసు, జనవరి 5:—

ఇండియన్ బాలెట్ సెంటర్ నాల్గవ వార్షికోత్సవాలు త్యాగరాజనగర్ 'వాణీమహల్'లో 8 వ సాయంకాలం 6 గంటలకు శ్రీ పి. వి. రాజమన్నార్ అధ్యక్షతన జరుగుతాయి.

విద్యుచ్ఛక్తి,పి.డబ్ల్యు.డి. ఉద్యోగుల వేతనాలు

: x :

మంత్రి శ్రీ నరసింగరావు ప్రకటన

హైదరాబాదు, జనవరి 5:—

విద్యుచ్ఛక్తి పి. డబ్ల్యు.డి వర్కుషాపులు, వాటరు వర్క్సు శాఖ విషయంలో వెలువడిన, అలవెన్సులు, సవరించిన వేతనాలు అమలు జరపాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె.వి.నరసింగరావు నేడు ప్రకటించారు. ఇది 8756 మంది పనివారికి వర్తిస్తుందని 11. 89 రూపాయలు ఖర్చు కాగలవని ఆయన అన్నారు. హనుమంతరావు కమిటీ సిఫార్సులను పరిశీలించే నిమిత్తం ప్రభుత్వంచే నియమితుడైన స్పెషల్ ఆఫీసరు అంద చేసిన నివేదిక దృష్ట్యా యీ నిర్ణయం రూపొందించబడిందని కూడా మంత్రి అన్నారు.

ఈనిర్ణయాలను అమలు జరపడం వల్ల విద్యుచ్ఛక్తి శాఖలోని 7500 మంది పనివారికి పి. డబ్ల్యు. డి. వర్క్సు షాపులలో9610 మంది పనివారికి హైదరాబాదు వాటరు వర్క్సులోని 643 మందికి ప్రయోజనాలు సిద్ధించగలవన్నారు.

తూర్పు ఆసియా కాల్బలాధిపతి

ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 4:—

తూర్పు ఆసియా కాల్బలాధిపతి జనరల్ సర్ రిచర్డ్ హాల్ ఒక ప్రత్యేక విమానంలో నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. భారతదేశంలో ఈయన పదిరోజు లుంటారు.

భారత ఉపసైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ వడాలియా విమానాశ్రయంలో ఆయనకు స్వాగతమిచ్చారు. సిక్ రెజిమెంట్ ఇచ్చిన సైనిక వందనాన్ని సర్ రిచర్డ్ హాల్ పరిశీలించారు.

జనరల్ హాల్ రేపు రక్షణ మంత్రిని, రక్షణ శాఖకార్యదర్శిని, భారతసైన్యాధిపతిని చూస్తారు.

ఆస్ట్రేలియాకు 387 పరుగులు

బొంబాయిలో క్రికెట్ టెస్టు పోటీ

బొంబాయి, జనవరి 5—

ఆస్ట్రేలియా — ఇండియాల మధ్య జరుగుతున్న మూడవ టెస్టుపోటీ మొదటి ఇన్నింగ్సులో ఆస్ట్రేలియా జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది.

ఆ తరువాత భారత జట్టు బ్యాటింగ్ ప్రారంభించి నేడు ఆట ముగిసేసరికి ఒక వికెట్ నష్టంలేకుండా 92 పరుగులు చేసింది. కంట్రాక్టర్ 32, పంకజ్ రాయ్ 52 పరుగులు చేశారు.

కృశ్చేవ్, నెహ్రూల సమావేశం

ఇంకా వార్త ధ్రువపడలేదట

మాస్కో, జనవరి 4:—

వచ్చే నెలలో న్యూ ఢిల్లీలో ప్రధాని శ్రీ నెహ్రూను సోవియట్ ప్రధాని శ్రీ నికిటాక్రుశ్చేవ్ కలుసుకోవచ్చునన్న విషయం నేడు ఇక్కడ ధ్రువపరచబడలేదు.

ఇండొనేసియా వెళ్తూ న్యూ ఢిల్లీలో శ్రీ కృశ్చేవ్ తప్పక ఆగి శ్రీ నెహ్రూను కలుసుకోగలరని ఇక్కడ భారత రాయబారి కార్యాలయాధికారులు అనుకున్నారు.

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు మార్షల్ క్లిమెంట్ ఒరోషిలోవ్ ఈనెల ఆఖరులో భారతదేశాన్ని సందర్శించినప్పుడు శ్రీ కృశ్చేవ్ శ్రీ నెహ్రూ సమావేశాన్ని గురించి సూచించవచ్చునని భావింపబడుతున్నది.

సహారాలో అణ్వస్త్ర పరీక్షలు

నిరసన తెల్పడానికి వచ్చిన బృందం పోలీసులచే అరెస్టు

వొగడుగా, జనవరి 4—

సహారాలో జరిగే ఫ్రాన్సు అణ్వస్త్ర పాటవ పరీక్షలపట్ల నిరసన తెలుపుతూ, అణ్వస్త్ర పాటవ పరీక్షలు జరిగే ప్రదేశంలో సత్యాగ్రహం జరపడానికి వచ్చిన బృందంలోని ఏడ మందుగురిని పోలీసులు నిన్న నిర్బంధించారు. వారు 'ఘనా' నుండి సహారాలో ప్రవేశించారు. పోలీసులు తిరిగి వారిని ఘనా సరిహద్దుఅవతల వదిలిపెట్టారు.

ఈ బృందానికి బ్రిటిష్ క్రైస్తవ గురువు రెవ. మైకేల్‌స్కాట్ నాయకుడు.

అందంగా కనపడండి
ఠీవిగా నడవండి



తయారుచేసినవారు: బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

డాక్టరుగా వుండండి
ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్‌ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచితప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.
HIND HOMEOPATHIC College, (A.P.) Sonepat (Pb)

పర్గోలాక్సు
తీయైన, సుఖవిరోచనమాత్రలు
2 TABLETS PACKET ONE ANNA
DAWN & COMPANY (PRIVATE) LTD.
419 F, KALBADEVI ROAD, BOMBAY 2.

వైవాహిత దంపతులకు అపూర్వ గ్రంథము
MARRIED LIFE!
(88 చిత్రములతో)
ధర రు 5/— వి.పి.పి. చార్జీలు రు 1/—
KENDRIYA PUSTAK BHANDAR (A. P.), Aligarh.

ఉబ్బసం నివారణకు
బ్రోవోన్
పీల్పు మందు వాడండి
బిడిల్ సాయర్ అండ్ కో.
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.
25, దలాల్ వీధి, బొంబాయి.



మాటల ఉచ్చారణలో ఎక్కువ శ్రద్ధ అవసరం

"భక్తిరంజని" కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా చేయటానికి సలహా సంఘ సూచన

విజయవాడ, జనవరి 4:—

ఆల్ ఇండియా రేడియో హైదరాబాదు, విజయవాడ కేంద్రాల నుండి ప్రసారం చేసే "భక్తిరంజని" కార్యక్రమంలోని విషయాలను, సమర్పణను ఇంకా అభివృద్ధి చేయాలని. ఉచ్చారణ మరింత స్పష్టంగా ఉండాలనీ రెండు కేంద్రాల కార్యక్రమ సంయుక్త సలహా సంఘ సమావేశం సూచించింది.

ఆల్ ఇండియా రేడియో డైరక్టరు జనరల్ శ్రీ జె. సి. మాథుర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సంఘ సభ్యులు పూటుకూరి లక్ష్మీకాంతమ్మ, డాక్టర్ యస్. డి. వద్వేల్కర్, ప్రొఫెసరు ఏస్వి అప్పారావు, శ్రీ డి. కె. కేల్కర్, శ్రీ వి కూర్మయ్య, శ్రీ పి. రామాచార్యులు సమావేశానికి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా సంబంధాల ఉద్యోగి శ్రీ నరేంద్ర లూథర్ హైదరాబాదు స్టేషన్ డైరెక్టరు శ్రీ జి. పి. యస్. నాయర్, విజయవాడ అసిస్టెంటు స్టేషన్ డైరక్టరు శ్రీ టి. శంకరన్, ఉభయ కేంద్రాల కార్యక్రమ సిబ్బంది సీనియర్ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అందరూ మెచ్చుకునే భక్తిరంజని కార్యక్రమంలో మాటలను సుస్పష్టంగా ఉచ్చరించేందుకు ఎక్కువశ్రద్ధ తీసుకుంటే ఈ కార్యక్రమం ఎక్కువగా రాణిస్తుందని సంఘం సూచించింది. వివిధ ప్రాంతాలలోని సంగీతాన్ని భక్తిరంజని కార్యక్రమంలో వినిపించేందుకు భక్తికి సంబంధించి గానంచేసే వారిపేర్ల జాబితాను తయారుచేసి వారినికూడా ఉపయోగించుకోవాలని అధ్యక్షుడు సూచించారు. ఈ కార్యక్రమం చాలామందికి ఆనందం కలుగ జేస్తుంది గనుక దీని ప్రసారం ఆపకూడదని సభ్యులు అభిప్రాయ పడ్డారు.

పాఠశాలలకొరకు ప్రసారంచేసే సంస్కృత పాఠాలకు సంఘం సంతృప్తిని వెల్లడించింది. స్త్రీలకు, పిల్లలకు ఉపకరించే మంచి సుభాషితాలను కూడా వీటితోపాటు ప్రసారంచేస్తే బాగుంటుందని అధ్యక్షుడు సూచించారు. అందరికీ తెలిసేటట్లుగా సులభ శైలిలో శ్లోకాలను రచించి ప్రసారంచేస్తే సంస్కృత భాషకు బాగా ప్రచారంలోకి తీసుకు రావచ్చునన్నారు.

సంభాషణలను బాగా రిహార్సలులో రాసాడలనీ, కొన్నిభాగాలను రికార్డుచేసి పాత్రధారులకు వినిపించాలని సంఘం సూచించింది. రేడియో నాటకాలలోకూడా ఈ పద్ధతిని పాటించాలని సూచించారు.

స్త్రీలకార్యక్రమాలలో తరుచుగా గృహవస్తువిధి తీసుకురావటం అవసరం లేదన్నారు.

పారిశ్రామిక కార్మికులకు, విశ్వవిద్యాలయాలకు ఉద్దేశించిన కార్యక్రమాలను కూడా సంఘం సమావేశంలో చర్చించారు.

భారత సంఘ సేవకుల మహాసభ

నూతన కార్యవర్గం

హైదరాబాదు, జనవరి 5:—

భారత సంఘ సేవకుల మహాసభకు యీ క్రింది కార్యవర్గం ఎన్నికయినది:—

అధ్యక్షుడు: శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, కార్యదర్శి: శ్రీమతి మేరీకల్లన్‌వాలా జాధవ్. కోశాధికారులు డాక్టర్ జీవరాజ్ మెహతా, శ్రీ వాసుదేవ నాయర్, సంయుక్త కార్యదర్శులు, శ్రీమతి: నఫీస్ బద్రీన్ అహమ్మద్, శ్రీమతి సేంతతా గుప్త, శ్రీ పి. మహేంద్రనాద్ సేన్. సభ్యులు:—శ్రీయుతులు, యస్. వి. యస్. ప్రసాదరావు, మునీర్ జోరీ, రోడామిస్త్రీ, యస్.యన్. సిన్హా, దరోగారాయ్, సుశీల్ సిన్హా, జాకినా కరీంభాయ్, జి. ఆర్. బి. బిల్లిమోరియా, ఎ. బి. కామత్, మద్‌మోహిని సెహగల్, యం. యస్. గోరే, పి.డి. కుల్కర్ణి, ఎ.యస్. రామారావు, టి. వి. రామచంద్ర అయ్యర్, టి. వి. సుధారెడ్డి, డి. సి. కొఠారి, యస్. వాసుదేవరావు, యస్.ఆర్. వెంకటరామన్, రాధాకమల్ ముఖర్జీ, యస్. సి. చెతుర్వేది సుశీల్‌చంద్ర, సుగతాదాస్‌గుప్త, పి. కె. బిశ్వాస్, పి. ఆర్. సేన్, యం. సి. వానావతి, నౌరియారాం, డా. యస్.భాటియా, యణ. యస్. మరికెకేర్, యం. భాక్లే, ఎ.ఆర్. వాడియా, యస్. యస్. రనడే, కె. యస్. జార్జి, ఇంద్ర. యస్. తయాల్, సి.పి.గోయాల్.

సర్వస్త్రీ సహకారసంఘం

మధిర, జనవరి 5:—

గుంటుపల్లి—గోపవరం సహకార పరపతి సంఘ కార్య వర్గానికి అందరూ స్త్రీలే ఎన్నికయ్యారు. అధ్యక్షురాలు:—శ్రీమతి జవ్వాజి అన్నపూర్ణమ్మ, కార్యదర్శి:— శ్రీమతి సోమయాజుల అన్నపూర్ణమ్మ, కోశాధికారిణి:—శ్రీమతి మందడపు వెంకటనరసమ్మ. సభ్యురాండ్రు శ్రీమతి వేములపల్లి లక్ష్మమ్మ. శ్రీమతి మందడపు శేషమ్మ, కార్యవర్గ సభ్యు లందరూ స్త్రీలే కావడం రాష్ట్రం మొత్తం మీద ఇదే మొదలు. (మ. వి)

బొంబాయి, జనవరి 5:—

టాటా ఇనుము, ఉక్కు కంపెనీకి చెందిన జెంషెడ్‌పూరుకర్మాగారంలో 1959 నవంబర్‌లో కంటె డిసెంబర్‌లో అన్ని రంగాలలోను ఉత్పత్తి పెరిగింది.

ఈ కంపెనీవారు నేడు ఇక్కడ విడుదలచేసిన సంఖ్యల వివరాలు ఇవి:

నవంబర్‌లో 104,000 టన్నుల మేరకు అమ్మకానికి సిద్ధిత ఉక్కును ఉత్పత్తి చేయగా డిసెంబర్‌లో దాని ఉత్పత్తి 108,600 టన్నులకు పెరిగింది.

పురపాలక సంఘాల సిబ్బంది

ముఖ్యమంత్రికి విజ్ఞాపన

గుంటూరు, జనవరి 5 :—

వేతన నిర్ణాయక సంఘ నివేదిక రెండవ భాగంలో చేసిన సిఫార్సుల సందర్భంలో ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల సిబ్బంది ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది.

రాష్ట్రప్రభుత్వ సిబ్బందికి, స్థానిక సంస్థల సిబ్బందికి జీతభత్యాల స్కేళ్లలోనున్న తేడాలను రద్దుచేస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యకు తమ కృతజ్ఞతను ఈ విజ్ఞాపన పత్రంలో తెలియ బరిచారు.

ప్రభుత్వ సిబ్బందికి అమలు పరచినటుల నూతనస్కేళ్లను తమకుకూడా 1958 నవంబరు 1 నుంచీ అమలులో పెట్టాలనీ, స్పెషల్ గ్రేడ్ మేనేజర్ల స్కేళ్లను రు 150 లతో గాక రు 180 నుంచీ ప్రారంభించాలనీ, అకౌంటర్ల స్కేళ్లను బిల్ కలెక్టర్ల స్కేళ్లతోపాటు పెంచాలనీ, రివిన్యూ ఆఫీసర్ల స్కేళ్లను అకవుంటెంట్ల స్కేళ్లతో సమంగా పెంచాలనీ, ఈ విజ్ఞాపన పత్రంలో తెలియబరిచారు.

పుస్తకాలపై అమ్మకపు పన్ను తొలగించండి

విజయవాడ, జనవరి 5 :—

విజయవాడ ప్రచురణ కర్తల సంఘ సర్వసభ్యసమావేశం ఇటీవలదివ్యజ్ఞానసమాజభవనంలో జరిగింది. ఈ సమావేశంలో పుస్తకాలపై అమ్మకం పన్ను విషయమై యీ క్రింది తీర్మానం యేకగ్రీవంగా ఆమోదించారు.

"మనదేశంలో పలు రాష్ట్రాలలో పుస్తకాలపై అమ్మకపు పన్ను లేదు. కాని మన రాష్ట్రంలో మాత్రం అలాగే వుంది. ఈ అమ్మకపు పన్నును కనీసం 1960 ఏప్రిల్ నుంచైనా తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము. విజ్ఞానాభివృద్ధికి అవసరమైన పుస్తకాలపై అమ్మకపు పన్నును తొలగించవలసిందిగా కోరుతున్నాం. ఇందుకొరకు ఆందోళనచేయవలసిందిగా కాలేజి యూనియన్లను, పుస్తకవిక్రేతలను, గ్రంథాలయాలను, పంచాయతీలను కోరుతున్నాము.

ఇందుకొరకు ఒక విజ్ఞప్తిని తయారుచేసి సంతకాలు చేయించి జనవరి నెలలోగాని, ఫిబ్రవరి నెలలో గాని రాష్ట్రప్రభుత్వం వద్దకు ఒక రాయబారవర్గాన్ని పంపేందుకు కూడా తీర్మానించారు. పత్రికలు మా యీ విజ్ఞప్తిని ప్రకటించి, సంపాదకీయ వ్యాఖ్యద్వారా మా యీ ఆందోళనను బలపర్చవలసిందిగా కోరారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ ఎన్నిక

బందరు, జనవరి 4:—

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్‌కు కృష్ణాజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి అభ్యర్థిని ఎన్నుకొనవలసియున్నది. ఈ అభ్యర్థిత్వానికి కాంగ్రెసు కార్యకర్త, యువకుడు, ఉత్సాహవంతుడు, గన్నవరం తాలూకా గారపాడు పంచాయతీ అధ్యక్షుడు అయిన శ్రీ పాతూరి కృష్ణమూర్తికే మన కాంగ్రెసు సానుభూతిపరుల ఓట్లు ఇప్పించి విజయం చేకూర్చాలని కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ తమ్మా బత్తుల లక్ష్మీనరసయ్య వ్రాస్తున్నారు.

శ్రీ కాచిబొట్ల కామేశ్వరరావుకి సన్మానం

నిడదవోలు, జనవరి 4:—

శ్రీ గోలింగేశ్వరస్వామి దేవాలయంలో సుమారు 10 రోజులనుండి వివిధ పురాణాలను గురించి ఉపన్యాసిస్తున్న ఉపన్యాసకేసరి శ్రీ కాచిబొట్ల కామేశ్వరరావుకి శ్రీ పెద్దింటి దీక్షితదాసు భాగవతారు అధ్యక్షతన సన్మానం జరిగింది. దేవాలయం ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ ఎన్. పాపయ్య సభికులకు స్వాగతమిస్తూ, ఉపన్యాసకేసరికి నూతన వస్త్రాలు, ప్రజలు విరాళంగా యిచ్చిన రొక్కం పురజనుల తరపున సమర్పించారు. తాడిమేటి సూర్యకుటుంబశాస్త్రి, వి. వి. పురుషోత్తం, ప్రభాకర సూర్యనారాయణశర్మ, గోపరాజు వెంకటానందం, చర్ల సుశీల గార్లు శ్రీ కామేశ్వరరావు ఉపన్యాసాలనుగ్రహించి ప్రశంసిస్తూ మాట్లాడారు. శ్రీ కామేశ్వరరావు ఉచిత రీతిని సమాధానమిచ్చిన తర్వాత, దేవాలయం ఎగ్జిక్యూటివు ఆఫీసరు వందనాలతో సభముగిసింది.

కీ॥ శే॥ డా॥ వెంకటపతివర్మ

విజయనగరం, జనవరి 3 :—

గతనెల 22 న మరణించిన డాక్టర్ వి. బి. వెంకటపతి వర్మకు శ్రద్ధాంజలి సమర్పించే నిమిత్తం డాక్టర్ బి. వి. సంజీవరావు (స్థానిక సహకార బ్యాంకు డైరెక్టర్ల బోర్డు చైర్మన్) అధ్యక్షతను సభ జరిగింది. వర్మగారి గుణగణాలను గురించి శ్రీయుతులు యస్. వెంకటపతిరాజు, డాక్టర్ యం. రామమోహనరావుగార్లు ప్రసంగించారు.

32 సంవత్సరాల ప్రాయం గల వర్మగారికి భార్య, ఒకకుమారుడు, ఒకకుమార్తె వున్నారు.

ప్రజాస్వామ్యాన్ని సంరక్షించుకోవాలి

ఆచార్య వెంకటరంగయ్య సలహా

వాల్తేరు, జనవరి 4:—

ఆంధ్ర విశ్వవిద్యాలయ చరిత్ర, అర్థశాస్త్ర, రాజకీయశాస్త్ర సంఘ సభలో ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారు ప్రసంగించారు. సభకు సర్వేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. విద్యార్థులను సంబోధిస్తూ వెంకటరంగయ్యగారు యిలా అన్నారు. "విద్యావంతులంతా ప్రస్తుతం దేశంలో ఏంజరుగుతున్నదో తెలుసుకోవలసిన అవసరం ఎంతెనావుంది. మనముందు తరాలవారు ఏ పాత్రను వహించ బోతున్నారో వూహించలేక పోతున్నాం. మనం గర్వించదగ్గదల్లా ఏమంటే వెనుకబడిన జాతులు వెలుగును చూస్తున్నాయి. స్త్రీలకు అగ్రస్థానం లభిస్తున్నది. కులాలన్నీ కలిసి పోతున్నాయి. జీవన ప్రమాణం పెరుగుతోంది. నిరంకుశ పాలనను పారద్రోలి, ప్రజాస్వామ్యంలో కదిలిపోతున్నాం. ఆ ప్రజాస్వామ్యాన్ని జాగ్రత్తగా భద్రపరచుకొనేందుకు ముఖ్యంగా విద్యావంతులంతా నడుంకట్టాలి. మనం విద్యావంతులమే నప్పటికీ మన ఆచార వ్యవహారాలను మన సంప్రదాయాలను చాలవరకు నిలబెట్టుకోవాలి. అనుభవశాలురు, పండితులు అడుగుజాడలలో పిన్నలు తమ వూహలను నిజంచేసుకోవచ్చు. విద్యార్థులెప్పుడూ కష్టపడి చదువుతూ సత్యాన్వేషణలోనే వుండాలి" సంఘ కార్యదర్శి శ్రీ అల్లూరి సీతారామరాజు వందన సమర్పణతో సభముగిసింది.

సాహిత్య విమర్శలు: కాలగతి ప్రభావం

విజయవాడ, జనవరి 4:—

విజయవాడ సాహితీ సమితి గోష్ఠి సమావేశం నిన్న సాయం కాలం ప్రజాశక్తి నగర్‌లో జరిగింది. శ్రీ బాల వెంకటరెడ్డి 'నిరుద్యోగ పిశాచం' పేరున వ్రాసిన పద్యాలను, శ్రీఅడుసుమిల్లి "ఒక్కక్షణం" అనే గేయాన్ని చదివారు. శ్రీ జె. ప్రకాశ్ రంగయ్యపాలెం'కథ చదివారు. శ్రీ మహీధర రామమోహన్‌రావు "సాహిత్యం లోసామాజిక పరిస్థితుల ప్రతిబింబాలు" అనే సమస్యను విమర్శిస్తూ మహా భారతంలోని శకుంతలోపాఖ్యానం, కాళిదాసుని "అభిజ్ఞాన శాకుంతలం", నండూరి బంగారయ్యగారి "శాకుంతల విమర్శనం" అనే రచనలను గూర్చిన వ్యాసం చదివారు.

రచనా సాంప్ర దాయాల పేరుతోనో, ఔచిత్యానౌచిత్యాది నైతిక సాంప్రదాయాలపేరుతోనో, ఆదర్శ చిత్రణం అభిప్రాయంతోనో కాలం రచనల్లోంచి తొంగి చూస్తూనే వుంటుంది. "కవి తన బ్రతికి యున్న కాలాన్ని రచనలలో ప్రతి బింబింప చేయాలన్నది"—ఒకరు విధించేదికాదు. ఇష్టం వున్నా లేకపోయినా కవికాలం రచనలలో ప్రతిబింబిస్తుంది.—అనేది ఆయన వ్యాసానికి ప్రధాన వస్తువు.

తర్వాత శ్రీ పోరాజీ వ్రాసిన "తొలిమలుపు" నవల నుంచి పది ప్రకరణాలను చదివి వినిపించారు.

విజయవాడ బట్టల వర్తక గుమస్తాల సంఘం

విజయవాడ, జనవరి 4—

విజయవాడ బట్టల వర్తక గుమాస్తాల సంఘం శ్రీ గొడవర్తి రత్తయ్య అధ్యక్షతను జరిపిన సాధారణ సభా సమావేశంలో యీ దిగువ తెలిపినవారు కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గొడవర్తి రత్తయ్య, అధ్యక్షుడు, మామిడి రామారావు ఉపాధ్యక్షుడు, వల్లూరి ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి, పగిడిమర్రి నాగేశ్వరరావు సహాయకార్యదర్శి, అనుమాల వెంకటేశ్వర్లు కోశాధికారి, రాయవరపు సుబ్బారావు, సభ్యులు నంబూరు గోపాలరావు, పంబాని అప్పారావు, పి. కె. రామయ్య, ఆచంట వీరవెంకట సుబ్రహ్మణ్యం, పరుచూరి సుబ్బారావు, ఆచంట వెంకటేశ్వర్లు, వల్లభనేని సత్యనారాయణ, గోకరవపు పాండురంగారావు, అత్యం రామలింగేశ్వరరావు గారలు.

సంఘ ఆరవ వార్షికోత్సవం జనవరి 31 న జరుపుటకు అందుకు కావలసిన కార్యక్రమం కార దర్శి ఏర్పాటు చేయుటకు తీర్మానించారు.

ఆంధ్రరత్న హిందీ ప్రేమీమండలి

చీరాల, జనవరి 4—

ఆంధ్ర రత్న హిందీ ప్రేమీ మండలి సమావేశం నిన్న శ్రీ రావుల దేవేంద్ర నాథం పంతులు అధ్యక్షతను జరిగినది. సంవత్సరానికి జరుగవలసిన కార్యక్రమం, ఆదాయ వ్యయ పట్టికలను చర్చించి ఆమోదించారు. ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీ రావుల దేవేంద్రనాథం పంతులు — అధ్యక్షుడు, శ్రీ వడ్డె నాగేశ్వరరావు — ఉపాధ్యక్షుడు, శ్రీ గుగ్గిలం రామసుబ్బారావు — కోశాధికారి, శ్రీ గోరంట్ల వెంకటేశ్వరరావు — కార్యదర్శి, శ్రీయుతులు చుండూరి శేషగిరిరావు, కె. బుచ్చిరామయ్య, కె. పాండురంగారావు, యం. నాగేశ్వరరావు, అక్కల కోటయ్య, కోట మల్లికార్జునస్వామి, గుగ్గిలం రామసుబ్బారావు, బి. బలరామకృష్ణమూర్తి, ఊటుకూరి ఉపేంద్రగుప్త, శ్రీమతి నల్లాం చక్రవర్తి సీతాదేవిగార్లును. ఆంధ్రప్రదేశ్ శాఖ దక్షిణ భారత హిందీ ప్రచార్ సభకు ప్రతినిధులుగా ఎన్నుకున్నారు. 15 మంది సభ్యులతో ఒక కార్యనిర్వాహకవర్గాన్ని కూడ ఎన్నుకున్నారు.

కొండపల్లిలో గ్రిగ్ ఆటల పోటీలు

కొండపల్లి, జనవరి 4:—

గ్రిగ్ ఆటల పోటీలకు మైలవరం బ్లాకు అధ్యక్షుడు శ్రీ నూజానేని నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు. జిల్లాలోని ఇరువది పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. హెడ్మాష్టరు శ్రీ ఐ. వి. కృష్ణమూర్తి స్వాగతంచెప్పి, ఆటలలో ఉత్సాహం, క్రమశిక్షణచూపవలసినదిగా కోరారు. నే అవరం హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ యస్. వి. తరుణీరావు వందన సమర్పణ చేశారు.

ఉక్కు ఉత్పత్తి పెరుగుదల

జెంషెడ్‌పూర్ వర్క్సులో డిసెంబర్‌లో జరిగిన కృషి

బొంబాయి, జనవరి 5:—

టాటా ఇనుము, ఉక్కు కంపెనీకి చెందిన జంషెడ్‌పూర్‌కర్మాగారంలో 1959 నవంబర్‌లో కంటె డిసెంబర్‌లో అన్ని రంగాలలోను ఉత్పత్తి పెరిగింది.

ఈ కంపెనీవారు నేడు ఇక్కడ విడుదలచేసిన సంఖ్యల వివరాలు యివి:

నవంబర్‌లో 1,04,000టన్నులవరకుఅమ్మకానికి సిద్ధిత ఉక్కును ఉత్పత్తి చేయగా—డిసెంబర్‌లో దాని ఉత్పత్తి 1,08,600 టన్నులకు పెరిగింది.

క్రిందటి నవంబర్‌తో సగంశుద్ధిచేయబడిన ఉక్కును 35,100 టన్నులను పూర్తిగా, శుద్ధిచేసిన ఉక్కును 68,900 టన్నులను ఉత్పత్తి చేయగా—డిసెంబరులో వరుసగా 36,000 టన్నుల, 72,600 టన్నుల ఉక్కు ఉత్పత్తి అయింది.

నవంబరుతో 128,900 టన్నుల దుక్కఇనుముఉత్పత్తికాగా డిశంబర్‌లో 136,000టన్నుల వరకు ఉత్పత్తి పెరిగింది. ఉక్కు కడ్డీల ఉత్పత్తి 1,29,900 టన్నులనుంచి 139,100 టన్నుల వరకు పెరిగింది.

దుర్గాపూర్ కర్మాగారం

పని ఆగినదన్న వార్తలు నిజంకావని వివరణ

దుర్గాపూరు, జనవరి 5 —:

దుర్గాపూర్‌లోని మొదటిబ్లాస్ట్ ఫర్నేస్ పనికి అంతరాయంకలిగినదని కలకత్తాలోని కొన్ని పత్రికలలో పడిన వార్తలు నిజంకావని దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం జనరల్ మేనేజరు ప్రకటించారు.

ఇలాంటి బ్లాస్ట్ ఫర్నేస్‌ల ఆరంభదశలో మామూలుగాకలిగే కొద్దిపాటి చిక్కులు తప్ప ఇతరత్రా ఎలాంటి అడ్డంకులు రాలేదని, యంత్రాలలోకూడా ఎలాంటి లోపంలేదని, అందుచేత ఎవరిమీద ఫిర్యాదు చేయటం అనవసమన్యే లేదని ఆయన తన ప్రకటనలో వివరించారు. ఈ ఫర్నేసునుంచి ప్రస్తుతం ఇనుము చాల కొద్దిగ తయారవుతున్నమాట నిజమేననీ, అయితే ఇది పనిప్రారంభించి కొద్దిరోజులేనన్న విషయం గుర్తుంచుకోవాలనీ ఆ ప్రకటనలో అన్నారు.

మొదటి బ్లాస్ట్ ఫర్నేస్‌లో ఇనుము ఉత్పత్తి ఆగిపోయినదనీ, దీనిమూలంగా రోజుకి 50 వేలు నష్టం వస్తుందనీ, దీనిపై 'ఇస్కన్' అధికారులను సంజాయిషీ అడగటోతున్నారని విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చినదని కొన్ని కలకత్తా పత్రికలు నిన్న వ్రాసినవి.

శ్రీ గడియారం వెంకట శేషశాస్త్రికి సన్మానం

ప్రొద్దుటూరు, జనవరి 4:—

మహాకవి శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిని యెగువ శాసన సభకు సభ్యులుగా నియమించిన సందర్భంలో వారిని సన్మానించు నిమిత్తం మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయ సంఘం నిన్న సాయంకాలం ఒక సమావేశాన్ని యేర్పాటు చేసింది.

శ్రీ ఆర్. సీతారామయ్య అధ్యక్షత వహించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. జగన్నాధరావు తమ సహోపాధ్యాయులు యిట్టి ఉన్నత పదవిని అలంకరించడ తమకు గర్వకారణమని యీ నిర్ణయం చేసినందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అభినందనీయమైనదని అన్నారు.

పలువురు ఉపన్యాసకులు శ్రీ శాస్త్రి గుణగణాలను ప్రశంసిస్తూ, వారు ఇదివరలో ఉపాధ్యాయ వృత్తియందుండినందున ఉపాధ్యాయుల నెదుర్కొంటున్న సమస్యలతోపాటు, విద్యావిధానంలోని లోటుబాట్లు చక్కగా అవగాహనై యున్నవని, వీటిని తగిన రీతిని పరిష్కరించుటకు సంస్కరించుటకు కృషి సలుపగలరన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

శ్రీయుతులు ఎస్. గంగిరెడ్డి, సి. కృష్ణమూర్తి శాస్త్రి, ఎన్. మునివరరాజు, సి. సయ్యద్ పీరాన్‌సాహెబ్, వి. శేషాచార్లు, టి. చంగయ్య, యం. దిబ్బారెడ్డి, కె. వెంకటసుబ్బయ్య, కె. మునెయ్య, ఎ. రామమూర్తి, సి. పార్థసారధి, పి. సూరప్రకాశరావు, బి. ఎన్. నారాయణ, టి. శీతురామయ్య, పద్మనాభయ్య వి. ఎస్ నారాయణ, ఎ. సుబ్రహ్మణ్యం గార్లు శ్రీ యీ సందర్భాన శ్రీ శాస్త్రి ప్రతిభా విశేషాలను గురించి ప్రసంగించారు.

శ్రీ ఆర్. సీతారామయ్య ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి నియామకం చేయుటలో శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రతిభా విశేషాలనే ప్రాతిపదికగా తీసుకొని నియామకం జరిగినదని, యీ నిర్ణయానికి యావదాంధ్ర గర్వించదగినదనియు శ్రీ శాస్త్రి పార్టీలం కతీతంగా వ్యవహరించి, తమ పాత్రను సక్రమంగా నిర్వహించగలరన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

శ్రీ గడియారం వెంకట శేషశాస్త్రి ఉపాధ్యాయ సంఘాన్ని అభినందిస్తూ తాము ఏదైనా చేయుటకు తమ మిత్రుల సౌజన్యం సుహృద్భావం ఎంతైనా అవసరమని, తమ నియామకానికి తమ సామర్థ్యం కంటే పూర్వజన్మ సుకృతమే కారణమని నుడివారు.

కార్యదర్శి శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం అభివందనాలతో సభ ముగిసింది. అతిథి గౌరవార్థం అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

ఇసుకపల్లిలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం

రేపల్లె, జనవరి 4 —

ఇసుకపల్లిలో పురపాలక సంఘం ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలకు నిన్న తాలూకా తాసిల్దార్ శ్రీ ఎస్. బాలాజీసింగు ప్రారంభోత్సవం చేశారు. చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కొరటాల సత్యనారాయణ మాట్లాడారు.

ఇండో-పాక్ చర్చలలో ఇరుపక్షాలసౌమనస్యం

సత్ఫలితాలు రాగలవని శ్రీ స్వరణ్‌సింగ్ ఆశ

లాహోరు, జనవరి 5:—

"భారత-పాకిస్తాన్ చర్చలు, మైత్రీయుతమైన వాతావరణంలో, పరస్పరం అర్థంచేసుకొనే వైఖరి, నమ్మకాలవల్ల, సుముఖంగా ఫలించగలవని నేను పరిపూర్ణంగా నమ్ముతున్నాను" అని భారత ప్రాతినిధ్య నాయకులు సర్దార్ స్వరణసింగ్ నిన్న ఇక్కడికి రాగానే అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వ భవనంలో ఉభయదేశ ప్రతినిధుల ఐదురోజుల చర్చలు నిన్న ప్రారంభమయాయి.

నిన్నటి సమావేశం సాయంత్రం మూడుగంటలకు ప్రారంభమై మూడుగంటలసేపు సాగింది. పాకిస్తాన్ ఆంతరంగిక మంత్రి, పాకిస్తాన్ ప్రతినిధ్య నాయకుడు నిన్నటి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఫిరోజ్‌పూర్ జిల్లాలో సట్లేజునదిపై సులైమ్మాకీ హుస్సేనివాలా హెడ్ వర్క్సు విషయం, లాహోర్, అమృత్‌సర్ జిల్లాల సరిహద్దున సర్జామిర్జా, చాక్‌లేక్ గ్రామాల విషయం తగాదాలు చర్చింపబడ్డాయి.

విమానంనుంచి దిగగానే సర్దార్ స్వరణ్‌సింగు పాకిస్తాన్ ప్రజకు భారత ప్రజనుండి అభినందనలు తెస్తున్నానంటూ అక్కడివారిని సంబోధించారు.

"ఉభయ దేశాల ప్రజలూ, మైత్రీబంధాలు దృడంకావాలనీ, తత్ఫలితంగా ముందుకు సాగి అభివృద్ధి సాధించాలనీ గాడంగా వాంచిస్తున్నారనే నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను." అని స్వరణ్ సింగు అన్నారు.

తూర్పు సరిహద్దు విషయంలో నూన్—నెహ్రూ ఒడంబడిక అమలుజరగలేదన్న పాకిస్తాన్ సందేహాలకు సమాధానం ఇస్తూ, "తూర్పు సరిహద్దుల విషయం చర్చలు జరగగానే యిచ్చిన సంయుక్త ప్రకటనలో ఉభయ దేశాలూ నూన్—నెహ్రూ ఒడంబడికను అమలుజరపటానికి దృడనిశ్చయంతో వున్నట్లూ, ఇతర నిర్ణయాలుకూడా జరిగినట్లు ప్రకటింపబడింది. అప్పటినుంచి ఒడంబడికను అమలుపరచటానికి ఇండియా, పాకిస్తాన్‌లు నిశ్చిత చర్యలు గైకొన్నాయి. తూర్పు సరిహద్దు నిర్ణయానికి చర్యలుతీసుకోటం భూతల సైన్యాలను ఆ పనిపై నియమించటం జరిగింది. భారతదేశంలో కొన్ని భాగాలను, నామకః కూడా పాకిస్తాన్‌కు మార్పిడి జరపటం విషయం, సుప్రీం కోర్టు విచారణలో వుంది. అదిజరిగాక మళ్లీజరిగిన పనిలో ఎవరూతప్పులు పట్టే అవకాశం వుండదు." అని సర్దార్ స్వరణసింగు అన్నారు.

శ్రీ సింగు వెల్లడించిన భావాల ఆర్ద్రతకు అనుకూలంగా జవాబిస్తూ జనరల్ షేక్ శ్రీ సింగును ఆహ్వానించటం, వారితో సరిహద్దు సమస్యలపై మళ్లీ సౌమనస్యంతో చర్చలు జరిపే అవకాశం లభించటం తనకెంతో సంతోషంగావుందని అన్నారు.

"గత సమావేశంలో ఇచ్చిపుచ్చుకోటాలు మన్న భావంతో చర్చలను ఫలోన్ముఖంగా శ్రీ సింగు నడిపి వుండబట్టే, ఇప్పుడుకూడా అదే పద్ధతిని వారు చర్చలను సాగించగలరని పశ్చిమ సరిహద్దు విషయంలో ఉభయుల మధ్య వివాదాలున్నీ చక్కగా పరిష్కారం కాగలవని నేను విశ్వసిస్తున్నాను" అని జనరల్ షేక్ అన్నారు.

విద్యుచ్ఛక్తి, పి. డబ్లియు. డి. శాఖల పనివారి సమ్మె

హెచ్చుజీతాల ప్రకటనఫలితంగా ప్రయత్న విరమణ

హైదరాబాద్, జనవరి 5—

ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాఖ, పబ్లిక్ వర్క్సు శాఖల పనివారు ఈనెల 6వ తేదీ నుంచి చేయసమకట్టిన సమ్మె ప్రయత్నం విరమించబడింది.

ప్రభుత్వం పనివారి జీతాలను పెంచుతూ ప్రకటన జేసినందున పైవిధంగా నిర్ణయం జరిగింది.

గోదావరి జలాలపై బొంబాయిలో చర్చలు

అసంపూర్ణంగా జరిగినట్లు శ్రీ నరసింగరావు వెల్లడి

హైదరాబాదు, జనవరి 5 :—

పోచంపాడు ప్రాజెక్టు విషయమయి బొంబాయి, ఆంధ్రరాష్ట్రాల పబ్లిక్ వర్క్సు మంత్రుల మధ్య సంభాషణలు అసంపూర్ణంగా ముగిసాయని పబ్లిక్ వర్క్సు మంత్రి నరసింగరావుగారు నేడు తెలియజేశారు. గోదావరిపై పోచంపాడు ఆనకట్ట నిర్మించి తెలంగాణాలో అయిదు లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలని ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టిన విషయం పాఠకులకు విదితమే.

బొంబాయిలో సంభాషణలు జరిపి నేడే పబ్లిక్ వర్క్సు మంత్రి నరసింగరావుగారు ఇక్కడకు వచ్చారు. గోదావరి నదిలో ప్రవహించే నీటి పరిమాణం వివరాలు గురించి రెండు రాష్ట్రాలు ఈ నీటిని ఉపయోగించుకొంటున్న వివరాలు గురించి సమాచారం కావాలని బొంబాయి ప్రభుత్వం కోరిందని శ్రీ నరసింగరావుగా రన్నారు.

త్వరలోనే రెండు రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు సమావేశమై చర్చిస్తారని పూర్తి అంగీకారానికి రావడానికి త్వరలోనే రెండు రాష్ట్రాల మంత్రులు సమావేశమవుతారని వెల్లడిచేశారు.

పోచంపాడు ప్రాజెక్టు గురించి త్వరలోనే ఆంధ్రప్రదేశ్ తన కార్యక్రమాన్ని కొనసాగించడానికి వీలుగా ఒక నెలలోపల ఈ సమస్యపై పరిష్కారం కుదరాలని బొంబాయి ప్రభుత్వం ఆతృత పడుతున్నదని శ్రీ నరసింగరావుగారు అన్నారు.

శాసనసభ కాంగ్రెసు నాయకుని ఎన్నిక

ఉభయగోదావరి జిల్లాలలో శ్రీ అల్లూరికి శాసనసభ్యుల మద్దతు

మన విలేకరి

పాలకొల్లు, జనవరి 5 :—

అఖిల భారత కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు నిన్నటి దినం తన స్వగ్రామమైన జిన్నూరుకు రాగా ఆయన మిత్ర బృందం ఆయనను సందర్శించి నూతన సంవత్సర శుభాకాంక్షలను అందజేసింది. ఉభయ గోదావరి జిల్లాలలోని కాంగ్రెసు శాసన సభ్యులు ఇంచుమించు అందరూ శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి గారి ఇంటివద్ద శ్రీ రాజుగారిని కలుసుకొని శాసన కాంగ్రెసు పక్షనాయకుని ఎన్నికలో వారికి తమ సంపూర్ణ సహకారాన్ని వాగ్దానం చేశారు.

ఈ నెల 10వ తేదీ జరుగనున్న నాయకుని ఎన్నికలో పోటీ తప్పదని అట్టిపోటీలో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల శాసన సభ్యులు దాదాపు అంతా శ్రీ సత్యనారాయణ రాజుగారికే ఓటు చేయనున్నారని శ్రీ అల్లూరి ఆంతరంగిక వర్గాలనుంచి తెలుస్తున్నది.

శ్రీ రాజు రేపు ఉదయం హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. అక్కడనుండి నాలుగైదురోజులుండి కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ సంజీవ రెడ్డిగారితో 11వ తేదీ ఉదయం బెంగుళూరుకు బయలుదేరుతారు.

కాంగ్రెసు సభానంతరం శ్రీ అల్లూరి ఎన్నికల ప్రచారానికై కేరళకు వెళ్లగలరు.

దంత వైద్య వృత్తి

ఆకర్షవంతం చేయాలని హైదరాబాద్‌సభ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 5:—

దంతవైద్య అధ్యాపకులకు, ప్రభుత్వ ఆసుపత్రులలోను, ఆరోగ్య కేంద్రాలలోనూ పని చేయుటానికి చేరిన వైద్యులకు మంచి వేతనాలు ఇయ్యాలని అఖిల భారత దంతవైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టరు ఎస్. సి. బనోర్జీ నేడిక్కడ దంతవైద్య మహాసభ తుది సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం దేశంలో దంత వైద్య కళాశాలలు పది ఉన్నాయనీ త్వరలో ఇంకా ఒకటి రెండు కళాశాలలు ప్రారంభింపకోవచ్చుననీ, అయితే శక్తి సామర్థ్యాలు గల అధ్యాపకులు, లేకుండా కేవలం కళాశాలలు పెంచుకొన్నందువలన ప్రయోజనం ఉండదనీ, దేశంలో అలాంటివారు ఉన్నప్పటికీ అధ్యాపకుల ఉద్యోగ నిబంధనలు, వేతనాలు ఆకర్షవంతంగా లేకపోవటం చేత వారందరు అధ్యాపక వృత్తిలో చేరకుండా సొంతంగా ప్రాక్టీసు చేసుకుంటున్నారని డాక్టరు బనోర్జీ అన్నారు.

దంతవైద్య అధ్యాపకులు కావలసి వచ్చినపుడు అధ్యాపక వృత్తిలో అనుభవం ఉన్నవారే కావాలని పట్టుపడుతున్నారనీ దంత వైద్యం భారత దేశంలో ఇంకా ప్రారంభ దశలోనే ఉండటం చేత అలాంటి అభ్యర్థులు దొరకరనీ, అందుచేత ఆ నిబంధనను సడలించి యువకులకు ప్రోత్సాహమివ్వాలని ఆయన సూచించారు.

భారత దేశంలో ఐదు విశ్వవిద్యాలయాలలో దంత వైద్యం బోధిస్తున్నారని అయితే ఒక్క బొంబాయి విశ్వవిద్యాలయంలో మాత్రమే ప్రత్యేకంగా దంత వైద్య శాఖ ఉన్నదని మిగిలిన విశ్వవిద్యాలయాలలో కూడా దీనిని ప్రత్యేక శాఖను చేయాలని డాక్టరు బనోర్జీ అన్నారు.

దంత వైద్య విద్యను బోధిస్తున్న కళాశాలలో కూడా తగిన వసతులు లేవనీ, పరిశోధన చేసికునే అవకాశాలు ఆధునిక కాలంలో చాలా అవసరమనీ దంత వైద్య పరిశోధనలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం ప్రైవేటు సంస్థల కృషితో కొంతవరకు తీరుతున్నదనీ, ఏరంగంలోనైనా మానవకృషి ఉత్తమంగా సాగాలంటే ప్రైవేటు రంగం మీదనే ఆధారపడాలనీ ఆయన అన్నారు.

దంత వైద్యవృత్తి మంచి జీవితావకాశాలను ఇచ్చేదిగా ఉండాలనీ, అధ్యాపక వృత్తిలో వైద్యవృత్తిలో ప్రభుత్వోద్యోగులుగా చేరినవారికి ప్రభుత్వం మంచి వేతనాలు ఇచ్చి ఆకర్షించనిదే యువకులు యీ వృత్తిలోకి రారనీ, దేశంలో దంతవైద్యుల కొరత తీరదనీ ఆయన చెప్పారు.

సొంతంగా ప్రాక్టీసు చేసుకునే దంత వైద్యులకు కూడా అనేకమైన చిక్కులు ఎదురవుతున్నాయనీ, అయితే ఇవన్నీ మానవ కల్పితమైన చిక్కులనీ, ముఖ్యంగా దంతవైద్య పరికరాలు సరైనవి లభ్యం కావటం లేదనీ డాక్టర్ బనోర్జీ చెప్పారు. సరైన పరికరాలు దొరకక నాసిరకం పరికరాలతో వైద్యం చేయవలసి వస్తున్నదనీ, ఇది ప్రజా క్షేమానికి విరోధమనీ ఆయన అన్నారు.

లెబనాన్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శలు

పార్లమెంటులో విశ్వాసరాహిత్య తీర్మానం ఓటమి

బీరూట్, జనవరి 5 :—

లెబనాన్ ప్రభుత్వంపై పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానం నేడు వీగిపోయింది. 25 వోట్ల మెజారిటీతో ప్రభుత్వం గెలిచింది.

మధ్యప్రాచ్య దేశాలలో పార్లమెంటులున్న కొద్ది దేశాలలో లెబనాన్ ఒకటి. ఇందుకు లెబనాన్ ప్రజలు సాధారణంగా గర్వంగా చెప్పుకొంటారు.

పార్లమెంటులో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించారు. కాని అధ్యక్షుడు చియాబ్‌పై ప్రత్యక్షంగా వీరు విమర్శలు కొనసాగించడంలేదు. ఇంతవరకు లెబనాన్ అధ్యక్షుడు చియాబ్‌పై విమర్శలు రాలేదు. కాని నేడు కొంతవరకు బాహాటంగా ఈ విమర్శలుపార్లమెంటులో జరిగాయి.

ఎంతో ప్రశాంతంగా వున్న లెబనాన్ రాజకీయ రంగంలో ఈ సంక్షోభం రావడానికి కారణాలు కొన్ని వున్నాయి. డిసెంబరు 16తో పార్లమెంటు ప్రభుత్వానికిచ్చినవిశేషాధికారాలు అంతమయ్యాయి ఈ అధికారాలు అంతమయ్యేలోపల అనేక డిక్రీల ద్వారా పరిపాలనారంగంలకి అనేక మార్పులు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రభుత్వం ప్రతిపక్షాల విమర్శకు గురికావడానికి కారణం ఈ సంఘర్షణలే. అయితే ఈ విమర్శలు ప్రధానంగా సంఘర్షణపై కేంద్రీకరించబడలేదు. ఉన్నత స్థానాలలో కొత్తవారి నియామకం గురించి కొందరు ఉద్యోగులపైన ఈ విమర్శలు చెలరేగాయి. పరిపాలనారంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టాలని లెబనాన్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్ర సంస్కరణల సంఘం సిఫార్సులను స్థూలంగా అందరూ ఆమోదించారు. ఈ సంఘాన్ని ఒక సంవత్సరం క్రిందట లెబనాన్ ప్రభుత్వం నియమించింది.

విమర్శలు పార్లమెంటులోను, బయట చెలరేగుతున్నా ప్రభుత్వం బలహీనస్థితిలోలేదు. ముందుకంటె పటిష్ఠంగా వుంది. పార్లమెంటులోని షియా ముస్లిమ్ ప్రతినిధులు ఉద్యోగాల విషయంలో తమకు సరియైన ప్రాతినిధ్యం లేదని విమర్శిస్తున్నారు. లెబనాన్ జనాభాలో షియా ముస్లిమ్‌లు సగం భాగమున్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో తాము చేయగలిగినంత చేయగలిగామని ప్రభుత్వం ఈ విమర్శకు జవాబుగా చెబుతోంది. పార్లమెంటులోని షియా ముస్లిమ్ ప్రతినిధులతోపాటు పత్రికలు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తాయి. ప్రత్యేకంగా కొన్ని మతాలకు చెందిన వారికే ఉద్యోగాలు ఇస్తున్నవని పత్రికలు, ఇతరులు పార్లమెంటును విమర్శిస్తున్నారు.

పరిస్థితి ఒకవైపు ఇలా వుంటే లెబనాన్ ఆర్థిక పరిస్థితి కుదుటపడుతోంది. 1959 లో ఆర్థిక పరిస్థితి బాగుంది. క్రిందటేడు కంటె ఈఏడాది చాల మెరుగు. 15 లక్షల జనాభా వున్న ఈచిన్న దేశంలోబ్యాంకు డిపాజిట్లు తొమ్మిదికోట్ల పౌండ్ల వరకు పెరిగింది. ప్రతి వారం కొత్త కంపెనీలు ఏర్పాటవుతున్న వార్తలు పత్రికల్లో వెలువడుతున్నాయి. సాధారణంగా ఈ కంపెనీలకు కావలసిన పెట్టుబడి ప్రక్కన వున్న అరబ్‌దేశాలనుండి వస్తోంది.

దేశంలోని భూముల విలువ బాగా పెరిగిపోయింది. పర్షియన్ జలసంధి ప్రాంతాలలోని షేకులు దేశంలోని భూములను కొనివేయుడం ప్రభుత్వానికి కొంత ఆందోళన కలిగిస్తున్నది.

ఇటీవల అరబ్ రిపబ్లిక్, లెబనాన్, సౌదీ అరేబియాల మధ్య కుదిరిన వర్తక ఒడంబడిక లెబనాన్ ఆర్థిక వ్యవస్థకు బాగా తోడ్పడగలదు. సిరియాలో మార్షల్ అమీర్‌ను తన ప్రతినిధిగా నాజర్ నియమించిన అనంతరం లెబనాన్‌పట్ల సిరియన్ అధికారుల వైఖరిలో మార్పులు వచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

లెబనాన్ ఆర్థిక పరిస్థితి ఒకవైపు బాగున్నా, విమర్శకు గురికాగల కొన్ని పరిస్థితులు లేకపోలేదు. దేశంలోని ప్రజలలో ఎక్కువ భాగం బీదవారు. దక్షిణ ప్రాంతంలో నివసించే షియా ముస్లిమ్ ప్రజలు ఎక్కువగా బీదవారు. వారి ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయి. ఇరాక్ పెట్రోల్ కంపెనీ యిచ్చే రాయల్టీలను వినియోగించుకొని దేశంలో జలవిద్యుచ్ఛక్తి పథకాలను అమలుజరపడానికి, రవాణా సౌకర్యాలను ఎక్కువ చేయుడానికి చివరకు లెబనాన్ ప్రభుత్వం నిశ్చయించింది. దీనిపై ప్రభుత్వం ఒక ప్రణాళికను ఆమోదించింది కూడా.

మధ్యప్రాచ్య దేశాలలో ఒక ఇజ్రాయిల్ తప్ప మిగిలిన అన్ని దేశాలలోకంటె లెబనాన్ ప్రజల జీవన ప్రమాణం ఎక్కువగా వుంది. ఇజ్రాయిల్‌కు విదేశసహాయం ఎక్కువగా వుంది. ఇజ్రాయిల్‌తో పోల్చినప్పుడు లెబనాన్‌కు విదేశసహాయం తక్కువ. ఇలాంటి పరిస్థితుల్లో గూడ లెబనాన్ ప్రభుత్వం తన ప్రజల జీవన ప్రమాణాలను పెంచగలగడం ప్రశంసనీయమని చెప్పకతప్పదు.

మిర్యాలగూడెం వ్యవసాయ మార్కెట్టు

హైదరాబాదు, జనవరి 5—

మిర్యాలగూడెం బ్లాకుకు వ్యవసాయమార్కెట్టు నిర్మించే నిమిత్తం ఒక స్థలాన్ని త్వరలో స్వాధీనం చేసుకోవలసిందిగా ప్రభుత్వానికి, మిర్యాలగూడెం పురపాలక సంఘాధ్యక్షుడు, మిర్యాలగూడెం మండల కాంగ్రెసు సంఘాధ్యక్షుడు, మిర్యాలగూడెం వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మిర్యాలగూడెం పరిసర గ్రామపంచాయతీల అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. ఒక స్థలాన్ని ఇంతకుముందే పట్టణ ప్లానింగు ఉద్యోగి, తదితర ఉద్యోగులూ పరీక్షించి తగినదిగా నిర్ణయించారు.

హైదరాబాద్‌లో శ్రీ కుమరప్ప జన్మదినోత్సవం

హైదరాబాదు, జనవరి 5—

గాంధీమహాత్ముని ముఖ్య శిష్యుడైన శ్రీ జె. సి. కుమరప్ప రక్తపు పోటుకు మద్రాసు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి 69 వ జన్మదినం నిన్న గాంధీ భవనంలో జరిగింది. వారి ఆరోగ్యం కోసం బైబిలు, భగవద్గీత, ఖురాన్‌లను పఠించి దైవ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండలి ఆధ్వర్యాన జరిగింది. బొగ్గులకుంటలోని వినోబా రాత్రి పాఠశాలలో కూడా వారి ఆరోగ్యం కోసం ప్రార్థనలు చేశారు.

తెలుగులో చిన్న కథల పోటీ

జరపటానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

విజయవాడ, జనవరి 4—

తెలుగులో చిన్న కథలపోటీని ఆంధ్రప్రదేశ్ సమాచార ప్రజా సంబంధాల శాఖ నడుపుతుంది.

ఈ విషయం డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్ నేటి సాయంకాలం పత్రికా విలేఖరులకు ప్రభుత్వ అతిథి భవనంలో తెలియబరచారు. యీ పోటీకి సంబంధించిన వివరాలు కొద్ది రోజులలో ప్రకటిస్తారని చెప్పారు.

అధికోత్పత్తి పథకం

పశ్చిమ జర్మనీతో భారతదేశం సంప్రతింపులు

న్యూ ఢిల్లీ, జనవరి 5—

పశ్చిమ జర్మనీ సహాయంతో భారత దేశంలోని ఆరు జిల్లాలలో నమూనా పద్ధతి మీద తీవ్రతర వ్యవసాయోత్పత్తి పథకాన్ని అమలు చేయటం గురించి జర్మనీ రాయబార కార్యాలయం ద్వారా కేంద్ర వ్యవసాయశాఖ జర్మనీతో సంప్రదిస్తున్నదని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు పశ్చిమ జర్మనీ పారిశ్రామికవేత్త శ్రీ ఆల్‌ఫ్రెడ్ క్రుప్‌తో చెప్పారు.

రాష్ట్రానికొక జిల్లా చొప్పున ఏడు రాష్ట్రాలలో ఫోర్డ్ సంస్థ సహాయంతో ఒక వ్యవసాయోత్పత్తి పథకం అమలు చేస్తున్నామనీ, పశ్చిమ జర్మనీ సహాయంతో మిగిలిన ఆరు రాష్ట్రాలలోకూడ అలాంటి పథకాన్ని అమలు చేయవచ్చుననీ శ్రీ పాటిల్ చెప్పారు.

ప్రస్తుతం భారత దేశంలో పర్యటిస్తున్న శ్రీ క్రుప్‌తో భారతదేశ వ్యవసాయ సమస్యను గురించి చర్చిస్తూ జనసంఖ్య పెరిగినందువలన ఆహార పదార్థాల అవసరాలు పెరగటంచేత, ప్రజల కొనుగోలుశక్తి పెరగటంచేత పట్టణాలు త్వరత్వరగా పెరుగుతూ పల్లెలు తగ్గటంచేత, అభివృద్ధి కార్యక్రమాల వ్యయం అధికం కావటంచేత, చలామణిలో ఉన్న ధనం పెరగటంచేత భారత దేశ ఆహార సమస్యలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని శ్రీ పాటిల్ చెప్పారు.

అయితే వచ్చే ఐదు లేక 7 సంవత్సరాలలో ఆహారోత్పత్తిని కొంతవరకు పెంచదలచామన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు. భారత దేశానికి కావలసిన ఉత్పత్తి సాధనాలన్నీ ఉన్నాయనీ, వాటినన్నింటిని సముగ్రంగా వినియోగించుకోగలిగితే అధికోత్పత్తికి చాల అవకాశా లున్నాయని శ్రీ పాటిల్ వివరించారు.

వైద్య విద్వాన్ పరీక్షలు

విజయవాడ, జనవరి 5:—

వైద్యవిద్వాన్ పరీక్షలు 1960 ఏప్రిల్ 4 నుండి శ్రీకాకుళం, విజయనగరం, కొత్తపేట ఏలూరు, విజయవాడ, తెనాలి, నెల్లూరు, గుంతకల్లు, హైదరాబాదు, వరంగల్లు, కేంద్రాలలో జరుగుతాయనీ, పరీక్ష దరఖాస్తులు, రుసుము ఫిబ్రవరి 15 తేదీలోగా పరీక్షా కార్యదర్శికి చేరాలని, వివరాలకు నాల్గణాలు పంపాలని పరీక్షా కార్యదర్శి శ్రీ కం. విష్ణువర్ధనరావు తెలియచేస్తున్నారు.

హైదరాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 5:—

సన్న బియ్యం (పాతవి)	74.00 నుండి 88.00
,, (కొత్తవి)	62.50 నుండి 68.00
ముతకబియ్యం	56.00 నుండి 57.00
అక్కుళ్ళు బియ్యం	57.00 నుండి 58.50
19 నెం. బియ్యం	59.00 నుండి 60.00
24 నెంబరు	75.00 నుండి 78.00
ఎస్. కె. కె	72.00 నుండి 75.00
డి. బి.	71.00 నుండి 72.00
గోధుమ (బన్సీ)	70.00 నుండి 95.00
జవార్ (గుండు)	51.00 నుండి 53.00
జవార్ (అద్దా)	41.50 నుండి 42.50
జవార్ (పసుపు)	41.00 నుండి 42.00
సెనలు	45.00 నుండి 49.00
పెసరపప్పు	68.25 నుండి 70.00
కందిపప్పు (చిన్నది)	50.00 నుండి 63.00
కందిపప్పు (పెద్దది)	65.00 నుండి 75.00
మినుములు	51.50 నుండి 53.75
మినపప్పు	71.50 నుండి 73.00
బెల్లం	53.75 నుండి 64.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 5:—

వెండి	
హాపెనింగ్	210-0-0
క్లోజింగ్	209—8—0
బంగారం	
హాపెనింగ్	125—10—0
క్లోజింగ్	125—10—0

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, జనవరి 5:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు

హాపెనింగ్	17.90
క్లోజింగ్	17.84

ఈ క్రిందివి రెడీ రేట్లు

ఆముదాలు రెడీ	65.00
ఆముదాలనూనె రెడీ	16.00
వేరుసెనగ రెడీ (బోల్డు)	60.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	65.00
వేరుసెనగరెడీ మద్రాసు	62.00
వేరుసెనగ నూనె రెడీ	17.25
వేరుసెనగ పిట్టు	23.50
అవిసె విత్తనాలు	53.00
ప్రత్తి విత్తనాలు	45.00
,, (లక్ష్మి)	39.00

[illegible], జనవరి 4—

నూతన సంవత్సర సందర్భంగా బెంగాలీటీముకు ఆంధ్ర కళాసమితి టీముకు చెడుగుడు పోటీ జరిగింది. ఆంధ్ర కళాసమితి టీము ఎక్కువ స్కోరుతో గెలుపొందింది.

స్కోరు: ఆంధ్ర 42, బెంగాలీ 19.

కన్యాకుమారి దేవాలయంలో సంఘటన

బహిరంగ విచారణ జరపాలని కేంద్రానికి గాంధీ సంఘం అభ్యర్థన

సాన్నూరు, జనవరి 2:— కన్యాకుమారి దేవాలయంలో, కేంద్రరైల్వే ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామిగారికి జరిగిన అవమానమునకు యిక్కడ స్థానిక గాంధీ బంగళాలో సమావేశమైన హరిజన, హరిజన క్రైస్తవ కార్యకర్తలు తమ ఆందోళనను వ్యక్తముచేస్తూ ఒక తీర్మానం చేశారు. సమావేశానికి గాంధీ సంఘంఅధ్యక్షులు శ్రీ తమనంపల్లి అప్పలరాజుగారు అధ్యక్షత వహించారు.

ఈ తీర్మానంలో, కన్యాకుమారి దేవాలయంలో ప్రసాదం యిచ్చే సందర్భములో కేంద్రరైల్వే ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామిగారికి జరిగిన అవమానమునకు ఆందోళన ప్రకటిస్తూ, ఈ అవమానము యావద్భారతదేశంలోని హరిజనులకేగాక, భారత రాజ్యాంగానికి అవమానము జరిగినట్లు భావించారు.

హరిజన నాయకులు, అందులో కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యమైన హోదాలోవున్న ఒక ప్రముఖ వ్యక్తికే హరిజనుడనే నెపముచేత అవమానము జరిగినప్పుడు, మామూలు హరిజనుల సంగతి యిక చెప్ప నక్కర్లేదని తీర్మానంలో పేర్కొనబడింది.

ఈ సంఘటనపై బహిరంగ విచారణ జరిపి, అవమానించిన పూజారిపై చట్టరీత్యా తగిన చర్య తీసుకోవాలని కేంద్రప్రభుత్వానికి ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

యస్. డి. పి. కాంగ్రెసులో ప్రవేశం

ఐదు వేల సభ్యత్వం చేర్పించాలని తీర్మానం

విజయవాడ జనవరి 4— కృష్ణాజిల్లా సోషలిస్టు డెమోక్రాటిక్‌పార్టీ కార్యకర్తల సమావేశము నిన్న సాయంత్రం విజయవాడలో శ్రీ పి. జయరాంగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశమునకు 200 మంది కార్యకర్తలు జిల్లా వివిధ ప్రాంతములనుండి వచ్చారు. శ్రీ జి.వి.యల్. నరసింహారావు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రస్తుత ఆంధ్ర రాజకీయ పరిస్థితులను వివరించి యస్.డి.పి. కార్యకర్తలందరు కాంగ్రెసులో చేరవలసినదిగా కోరారు. శ్రీ గుత్తా రాజారావు యం. యల్. సి. మాట్లాడుతూ సోషలిస్టుపార్టీ చరిత్రను, కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నిర్మాణమునుంచి యస్. డి. పి. గా ఆంధ్రలో రూపొందువరకూ విచ్ఛిన్నమై కాంగ్రెస్‌లో గలిగిన వివిధ మార్పులనుగూడా పేర్కొని నేడు కాంగ్రెస్, సోషలిస్టు సమాజ నిర్మాణమునకు పూనుకున్నందున కార్యకర్తలందరును కాంగ్రెసులోచేరి సోషలిజం ఆశ్యాలను సాధించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌పార్టీ ప్రజాస్వామిక సోషలిజం సిద్ధాంతములను స్వీకరించి సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాదులు వేస్తూ దేశాన్ని ముందుకు తీసుకొని పోవుచున్న పరిస్థితులలో వేరే ప్రజాస్వామిక సోషలిస్టుపార్టీ అవసరం లేదని గుర్తించి ప్రజాస్వామిక సోషలిస్టు వ్యవస్థను నిర్మించుటకుగాను కృష్ణాజిల్లా యస్. డి. పి. కార్యకర్తలు కాంగ్రెసులో మూకుమ్మడిగాచేరి. జిల్లాలో పార్టీకి 5,000 మంది ప్రాథమిక సభ్యులను చేర్పించాలని శ్రీ ఆర్. చంద్రశేఖరంగారు ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించారు.

రాజమండ్రిలో ప్రాథమిక పాఠశాల

శ్రీ పాయ్‌చే శంకుస్థాపన

రాజమండ్రి, జనవరి 4:— ఇన్నీసుపేటలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు పునాదిరాయివేస్తూ, ఆంధ్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్ విద్యార్థులలో క్రమశిక్షణను అలవర్చుటకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంపూర్ణ కృషిచేయాలని కోరారు. ప్రాథమిక విద్య రోజుల్లోనే విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని కోరారు. జిల్లా కలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. వైస్—ఛైర్మన్ శ్రీ జి. ఎస్. బాలాజీదాసు అభివందన అర్పించారు.

ఛైర్మన్ శ్రీ విదమర్తి వెంకటనరసింహంగారి అధ్యక్షతను శంచర్లపేటలో మాతా శిశు శరణాలయంలో పాయ్ దంపతులు వనమహోత్సవం జరిపారు. కమీషనరు శ్రీ కె. రామకృష్ణయ్య చౌదరి వందనసమర్పణతో సభ ముగిసింది.

చీరాలలో కుష్టు నిరోధక వారోత్సవం

చీరాల, జనవరి 2:— స్థానిక రోటరీక్లబ్, చీరాల మున్సిపాలిటీ వారి యాజమాన్యాన కుష్టునిరోధక వారోత్సవం జరిగింది. మున్సిపల్ ఛైర్మన్ శ్రీ వడ్డె నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు రావుల దేవేంద్రనాథం పంతులు, డాక్టర్ వై. వి. ప్రతాపకుమార్, డాక్టర్ ఎస్. సదానందరావు, డా. వెంకటస్వామి, కోట రాములు, జి. ఆనందరావుగార్లు తదితరులు కుష్టువ్యాధిని గురించి, నివారణోపాయాన్ని గురించి బాధితులకు చేయవలసిన సహాయాన్ని గురించి ఉపన్యసించారు. శ్రీ యార్లగడ్డ రామనాథబాబు చౌదరి మాట్లాడుతూ మున్సిపాలిటీవారు ఈ విషయంలో ముందంజవేసి, కుష్టురోగుల స్వస్థానిర్మాణానికి పూనుకోవలెననీ తనకు తోచిన సహాయం చేస్తానని వాగ్దానంచేశారు. మున్సిపల్ కమీషనరు శ్రీ సయ్యద్ హుస్సేను వందన సమర్పణ గావించారు.

రామవరపు పంపింగు పథకం అమలు

శీఘ్రంగా జరగాలని ప్రభుత్వానికి సీతానగరం సమితి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) రాజమండ్రి, జనవరి 4:— రామవరపు పంపింగ్ పథకం తక్షణమే అమలు జరపాలని ప్రభుత్వాన్ని సీతానగరం సమితి కోరుతూ తీర్మానించింది.

నేటి మధ్యాహ్నం యిక్కడకు యేడుమైళ్ళ దూరంలోవున్న ముంగలంక గ్రామంలో సీతానగరం పంచాయతీ సమితి సభ్యుల సమావేశం, దాని అధ్యక్షుడు శ్రీ చిట్టూరి వెంకట దుర్గాప్రసాదరావు అధ్యక్షతను జరిగింది.

ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు. ఏటిప్రక్కనవున్న గ్రామస్థుల ఉపయోగార్థం తొర్రేడులో ఒక ఉన్నత పాఠశాలను నెలకొల్పవలసిందిగా జిల్లాపరిషత్తును కోరుతూ, దానికి చుట్టుప్రక్క గ్రామస్థుల అందరి హృదయపూర్వకమైన సహకారం వుంటుందని తీర్మానించారు. సీతానగరం బ్లాకు పంచాయతీ సమితి గ్రామీణప్రాంతంలో చట్టాన్ని అనుసరించి ప్రకాశ్‌నగర్, క్వారీపేట, పిడింగొయ్యి, వెంకటాపురం మొదలైనచోట్ల యిండ్లకు, క్వారీలకు, యితర వివేశనలకు పన్నులు వేయుటానికి తీర్మానించారు. ప్రస్తుతం చిన కొండేపూడిలోవున్న పంచాయతీ సమితి కార్యాలయానికి సిబ్బందికి భవన నిర్మాణాల నిమిత్తం కత్తిరాంబాబు ఇచ్చిన 2 ఎకరాలు 50 సెంటులను వుపయోగించుకొని కార్యాలయాన్ని మార్చువెయ్యడానికి తీర్మానించారు. ఈ సమితిలో యింతవరకు విద్యుచ్ఛక్తి లేని గ్రామాలన్నింటికి వెంటనే విద్యుచ్ఛక్తి సరఫరా చేయించమని తీర్మానించారు. పొగాకు పంట ఈ ప్రాంతంలో గత 2 సంవత్సరాలనుండి సరిగాలేక రైతాంగం దెబ్బతింటూ వస్తూన్నందున యికరం 1 టికి 4 రూపాయల వాణిజ్య పంట పన్ను వసూలును యీ సంవత్సరం వసూలు వెయ్యవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సీతానగరం కేంద్రంలో వ్యవసాయంమీద,గృహపరిశ్రమలమీద ఫలపుష్పాలనిచ్చే మొక్కల పెంపకం విషయంలోనూ, అవసరమైన గ్రంథాలను, పత్రికలను సేకరించి ఒక గ్రంథాలయాన్ని నడపడానికి తీర్మానించారు.

బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. సుబ్బారావుశాస్త్రి, సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కోరుపు రామచంద్రరావుగార్లు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ పోలిన వెంకటదుర్గం ఆగంతుకులైన సభ్యులకు తేనీటివిందు చేశారు. (మ. వి.)

వైద్యనాథయ్యరు బాణి

విద్వాన్ శ్రీ బి. కృష్ణమూర్తిశాస్త్రి ప్రదర్శన

మద్రాసు, జనవరి3:— ఇక్కడ నిన్నటి సంగీత సదస్సు ప్రవీణుల సమావేశంలో విద్వాన్ శ్రీ బూడలూరు కృష్ణమూర్తిశాస్త్రిగారు రాగం విస్తరించే పద్ధతీ, కృతి పాడే పద్ధతులను గూర్చి ప్రయోగాత్మకంగా చక్కని ప్రసంగం చేశారు. శ్రీ కృష్ణమూర్తిగారుకోనేరిరాజపురం వైద్యనాథఅయ్యరు గారిశిష్యులు.గాత్రంలోనూ, గోటువాద్యంలోనూ నిపుణులు వీరిప్రసంగం ఈ రెండింటిలోనూ వీరికి గల ప్రజ్ఞాతిశయం వ్యక్తం చేయటమే గాక, వీరి గురువుల గాన ప్రదర్శనంలోని భావగాంభీర్యం ఎటువంటిదో కూడా శ్రోతలకు పొడగట్ట జేసింది.

హంసధ్వని, యదుకుల కాంభోజి, మాయమాళవ గౌళ, ధన్యాసి ఈ నాలుగు రాగములూ వీరు ఆలాపించి, మొదటి రెండింటికీ దీక్షితుల వారి కృతులను, చివరి రెండింటికీ త్యాగరాజ కృతులనూ పాడుతూ స్వర కల్పన చేశారు.

వీరి ప్రదర్శనాన్ని మెచ్చు కొంటూ అధ్యక్షులు శ్రీ మణిఅయ్యర్ సంగీత సదస్సు సార్థకమయ్యేది ఇటు వంటి ప్రదర్శనంతోనేనన్నారు. కే. కే. వైద్యనాథ అయ్యరు గారి పాట వినే భాగ్యం తనకు కలుగలేదనీ, ఆయనబాణీని అనుసరించిన రాజరత్నం పిళ్ళె గారి నాదస్వర వాద్యం మాత్రమే వినే అవకాశం కలిగిందనీ, ఇటువంటి పెద్దల ప్రదర్శనాలు తరచు వింటూ వుంటే పిన్నల భావనాశక్తి బాగావిజృంభించ గలదనీ అన్నారాయన.

శ్రీ అలన్‌హోవనెస్ పియానో ప్రదర్శన

ఆర్మీనియన్ జాతీయుల సంగీతపద్ధతులను గూర్చి శ్రీ అలన్‌హోవనెస్ పియానో ప్రదర్శన పూర్వకమైన ప్రసంగ మొకటి చేశారు.

1936 లో చనిపోయిన గోమిదాన్ అనే ఆర్మీనియన్ గాయకుడు విషమగతిలో రచించిన నాలుగు పాటలు పియానోపై వాయించారు. విషమగతి గేయ రచన మధ్య ప్రాచ్య పర్వత ప్రాంతంల్లో ప్రముఖంగా కాన వస్తుంది.

ఆర్మీనియా దేశపు జానపద గేయాలను గూడ కొన్నిటిని శ్రీ హోవనెస్ వాయించారు. ఇందులోనూ విషమగతి రచనే కానవస్తుంది.

శ్రీ హోవనెస్‌గారు తరువాత తన సొంత రచనలు కొన్ని వాయించారు. వీరికి ఉత్తర హిందుస్థానీ సంగీతంలో కొంత పరిచయం ఉంది. కర్నాటక సంగీత పద్ధతులు తెలుసుకోవాలనే అభిలాష వ్యక్త పరిచారు..

సంగీత సదస్సు విశేషాలు

మద్రాసు, జనవరి 4:— నిన్న సంగీత సదస్సులో, మహారాజపురం విశ్వనాథ అయ్యరు కచేరి చేశారు. లక్ష్యజ్ఞానాన్ని మించి లక్ష్యజ్ఞానానికి విశేషంగా ప్రాధాన్యమిచ్చే గాయక శ్రేష్ఠులు వీరు. అందుచే వీరి ప్రదర్శనం లక్షణస్ఫూర్తిత్వాలెన్ని ఉన్నా నిత్య నూతనమైన విజృంభణంగా శ్రోతల హృదయాలను కైవసం చేసుకుంటూ ఉంటుంది.

'కీరవాణి' లో రాగం, తానం, పల్లవి ఈ కచేరీలో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది. శ్రీ టి. సుందరేశ అయ్యరుగారు వీరికి తోడై ఈ రాగానికి మరింత అద్భుతమైన రూప కల్పన చేశారు.

శ్రీ వి. రామభద్రన్ మృదంగంలో గొప్ప సంయమం, శ్రీ వి. రామభద్రన్ ఘటంలో గొప్ప ఉత్తేజం గోచరించాయి.

వైజయంతిమాల నాట్య ప్రదర్శనం

వైజయంతిమాల నాట్య ప్రదర్శనం ఆమె నాట్యకళా వైదుష్యాన్నంతనీ ఒక్కపాటుగా గుప్పినట్లుంది. సినిమాతారగా వూపిరిసలపని కార్యక్రమాలుండికూడా, ఆమె తన భరతనాట్య విద్యా కౌశల్యాన్ని ఎప్పటి కప్పుడు పదును పెట్టుకుంటూ రాగల్గడం గొప్ప విశేషం.

'ఆండాళ్ళు' అనే నృత్య కల్పనలో ఆమె నిజంగా ఆ పరమ భక్తురాలే సాక్షాత్తుగా దిగివచ్చినట్లు అద్భుతంగా నాట్యం చేసింది.

రేపల్లెలో మార్కెట్

రేపల్లె, జనవరి 4:— పురపాలక సంఘం 7 వ వార్డులో నూతనంగా నిర్మించిన మార్కెట్టును ఛైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ ప్రారంభోత్సవం చేశారు. సభకు డా. కె. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ మేకా రామకోటేశ్వరరావు, శ్రీ వేమూరు రామావధాని మాట్లాడారు. కమీషనర్ శ్రీ పి. సుబ్రహ్మణ్యం యీ మార్కెట్టు నిర్మాణానికి జరిగిన కృషిని తెలియపరచారు. శ్రీ వేమూరి రామావధాని అల్పాహారవిందు గావించారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ కార్మికులు

జనవరి 15 నుంచి సమ్మె చేస్తామని బెదరింపు

హైదరాబాదు, జనవరి 4:— జనవరి 15వ తేదీలోపుగా తమ కోరికలను ఆమోదించనియెడల ఆతేదీనుండి సమ్మెచేస్తామని బెదరిస్తూ, సికిందరాబాదు కంటోన్‌మెంటు మునిసిపల్ మజ్దూరుసభ, కంటోన్‌మెంటు బోర్డు ఎక్జిక్యూటివ్ ఆఫీసరుకు సమ్మె నోటీసును ఇచ్చారు.

పారిశుద్ధ్య సిబ్బందికి సెలవు దినాలు మంజూరు చేయాలనీ, వారిని కొకరోజు సెలవు ఇవ్వాలనీ, ఇతర సదుపాయాలు కలిగించాలని ఈ కార్మికుల కోరికలలో వున్నాయి.

రైళ్ళేలు, తంతి తపాలా శాఖలలోవలె కంటోన్‌మెంటులోకూడా ఉద్యోగాలకు ఖాళీ యేర్పడేయెడల ఇప్పుడు పనిచేస్తున్న కార్మికుల కుమారులను, వారి బంధువులను నియమించాలని కూడా ఈ కార్మిక యూనియన్ కోరికలలో వున్నది.

తుపాకిమందు ప్రేలి తీవ్రమైన గాయాలు

హైదరాబాదు, జనవరి 4 :— చిత్తూరుజిల్లా, పీల్లారిపెంట గ్రామస్థుడు పాపుచెట్టి అనే ఒక వ్యక్తిని విచిత్రమైన పరిస్థితిలో చిత్తూరుజిల్లా ఆస్పత్రిలో చేర్చారు. అతని చేతులమీద, రొమ్ముమీద గాయాలు ఉన్నాయి. స్థానిక మేజిస్ట్రేటు అతనివద్ద మరణ వాఙ్మూలం తీసి కొన్నాడు.

తుపాకి మందుగల ఒక కుండీను పట్టుకొని ఒక వూరేగింపుముందు నడుస్తుండగా ఆకస్మాత్తుగా ఆమందుప్రేలి పాపుచెట్టికి తీవ్రమైన గాయాలు తగిలాయని నేడిక్కడ చేరిన అధికార పూర్వక వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

ఒక చేతిలో మందుకుండీ, మరొకచేతిలో నిప్పుతో నడుస్తూ ఒకచోట క్రిందికి వంగి నప్పుడు ఆ నిప్పురవ్వపడి మందుప్రేలి ఈ ప్రమాదం జరిగిందనికూడా తెలిసింది.

రాజమండ్రి మహిళల క్లబ్ సహాయార్థం ప్రదర్శనలు

రాజమండ్రి, జనవరి 4:— మహిళల రిక్రియేషన్ క్లబ్ నివేదిక కిశోర్ విహార్ భవన నిర్మాణ సహాయార్థం హనుమాన్ టాకీసులో వినోదప్రదర్శనాలు 25 వ యేర్పాటు చేశారు. కలెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శిని శ్రీమతివల్లీ షన్ముఖరావు నివేదికను సమర్పిస్తూ పువారులైన పౌరులనుండి యీ భవన సహాయార్థం పదివేల రూపాయలు వసూలైందని చెప్పారు. తర్వాత శ్రీ హెరాల్డ్ బ్రిగ్‌హవుసు రచించిన "ది హోలోయర్సు" అనే ఆంగ్ల నాటకాన్ని, హెన్రీరెన్ను హెవెల్ రచించిన "జెన్‌వాగన్" అనే ఆంగ్ల నాటకాన్ని "పాపాయి నాదాన్ని" అనే తెనుగు అనువాదాన్ని ప్రదర్శించారు. ఇందులో పాల్గొన్నవారందరూ ప్రభుత్వ వివిధ శాఖలకు చెందిన పెద్ద వుద్యోగుల భార్యలు, యితర పురప్రముఖుల సతీమణులు. రెండు నాటకాలు చక్కగా రక్తికట్టాయి. తరువాత కొన్ని నాట్య ప్రదర్శనాలు, కుమారి పి. మీనాక్షి, కుమారి దేవకి చౌదరిలు ప్రదర్శించారు.

జిల్లాకలెక్టరు భార్య బహుమతి ప్రదానం చేశారు.

హిందూస్థాన్ లివరు

బహుమతి ప్రదానం

రాజమండ్రి జనవరి 4: హిందూస్థాన్ లివర్సు లిమిటెడ్ తను లక్సు సబ్బు ప్రదర్శనాలంకరణ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులిచ్చే సందర్భంలో నిన్న సాయంకాలం శాంతినివాసులో అల్పాహారవిందు చేశారు. శ్రీ సత్యనారాయణ ఫాన్సీ యెంపోరియంకు ప్రథమ బహుమతిగా సైకిల్, ఏలుకొండ వెంకన్న ఫాన్సీ షాపుకు ద్వితీయ బహుమతిగా టేబిల్‌ఫాన్ బహూకరించారు. ఆంధ్రా సేల్సు మేనేజరు శ్రీనివాస కోదండపాణిగార్లు యీ బహుమతి ప్రదాన కార్యక్రమం చక్కగా యేర్పాటు చేశారు.

ప్రభుత్వ పరంగా ధాన్య వ్యాపారం

వర్తకుల ప్రాతికూల్యం

కాన్పూరు, జనవరి 4:— ఆహారధాన్యాలలో ప్రభుత్వం వ్యాపారాన్ని నిర్వహించాలన్న ప్రతిపాదనపట్ల ప్రాతికూల్యాన్ని తెలియజేస్తూ ఆవిధానం దేశంలో "కొరత" ను పంచిపెట్టడానికి మాత్రమే దారితీయు గలదని అఖిలభారత ఆహారధాన్యాల వర్తకులసమాఖ్యవారు పేర్కొన్నారు.

ఈ ఫెడరేషన్ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై ఆమోదించినతీర్మానంలో ఇలా ప్రకటించబడింది.

"ఆహారసమస్యకు దీర్ఘ కాల ప్రణాళిక ఒక్కటే పరిష్కార మార్గం. తృతీయ ప్రణాళికలో వ్యవసాయానికి ప్రథమస్థానాన్ని కల్పించి దానిని అభివృద్ధి పరచడంకోసం మొత్తం కనీసం 1,750 కోట్ల రూపాయల పెట్టుబడిని కేటాయించాలని కోరుతున్నారు. 1966 నాటికి అదనంగా 10 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయుటద్వారా దేశం స్వయం సమృద్ధిని పొందాలి.

"మొత్తం దేశానికి ఒకే ఆహార మండలాన్ని ఏర్పాటు చేయాలి. ఆహార రంగంలో సమైక్య భావాన్ని పెంపొందించడానికి సత్వరమే తగు చర్యలను తీసికొన వలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

"మొత్తం దేశానికి ఒకే ఆహార మండలాన్ని ఏర్పాటు చేసే లోపల నాలుగు మండలాలను ఏర్పాటు చేయాలి. మొదటిది మధ్యప్రదేశ్ — బొంబాయిజోన్, రెండవది రాజస్థాన్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్. మూడవది బీహారు, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, అస్సాం, మణిపూరులకు, నాలుగవది మిగిలిన దక్షిణరాష్ట్రాలకు."

ఈ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ హసన్ ప్రెస్ విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ఆహారమంత్రి సూచించినట్లు 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిల్వచేసిన పక్షంలో ప్రజలలో తిరిగి విశ్వాసాన్ని కలిగించడం సాధ్యం కాగలదని దేశమంతట ధరలు స్థిరంగా వుండేటట్టు చూడడానికి తోడ్పడగలదని పేర్కొన్నారు.

శ్రీ జె. సి. కుమరప్ప సన్మాన సభ

69 వ జన్మదినోత్సవం

మద్రాసు జనవరి 4:— గాంధేయ ఆర్థికవేత్త శ్రీ జె.సి. కుమరప్పను ఆయన 69 వ జన్మదినోత్సవ సందర్భాన ఇక్కడొక బహిరంగసభలో సన్మానించారు.

శ్రీ కుమరప్ప గత రెండు సంవత్సరాలుగా అస్వస్థగా వున్నారు. స్నేహితులు, అభిమానుల శుభాకాంక్షలను స్వీకరించి తనకు త్వరలో తిరిగి స్వస్థత చేకూరాలంటూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ శ్రీ నెహ్రూ ప్రభృతుల వద్దనుంచి వచ్చిన సందేశాలను వినడానికై ఆయన ఆసుపత్రిలో తన మంచం దిగివచ్చారు.

సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, "కుమరప్ప జన్మదినోత్సవ సంఘం" అధ్యక్షుడు అయిన శ్రీ కె. కామరాజ నాడార్ అధ్యక్షత వహించారు.

రాజమండ్రి పురపాలక ప్రాథమికోపాధ్యాయ సంఘం

రాజమండ్రి, జనవరి 4: పేరకవీధి పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలలో శ్రీ బులుసు సూర్యనారాయణ అధ్యక్షతను పురపాలక ప్రాథమికోపాధ్యాయులు సమావేశమై యీ క్రింది కార్యవర్గంతో రాజమండ్రి పురపాలక ప్రాథమికోపాధ్యాయ సంఘాన్ని స్థాపించుకున్నారు. అధ్యక్షుడు: టి. యల్. యన్. రెడ్డి. ఉపాధ్యక్షుడు: కాకరాల కామేశ్వరరావు. కార్యదర్శి: కె. యన్. ప్రకాశరావు సహాయ కార్యదర్శి: సి. హెచ్. శ్రీరామమూర్తి సభ్యులు: షేకు సుభాన్‌అలీ కోటమర్తి వీరవెంకట సుబ్బారావు యస్. వీర్రాజు యం. గోదావరి బి. హెచ్. యజ్ఞనారాయణ కె. వి. సోమయాజులు. శ్రీమతి జి. వెంకయ్యమ్మ శ్రీమతి కె. జయలక్ష్మి గెడ్డాడ దుర్గాస్వామి జెట్టి సూర్యనారాయణ యిల్లపల్లి కూర్మారావు గోవిందలూరి సత్యనారాయణ గారలు.

విజయవాడ హోమియో వైద్య సంఘం

విజయవాడ, జనవరి 3:— విజయవాడ పట్టణ హోమియోపతి వైద్య సంఘ సర్వసభ్య సమావేశము ఇవ్వాల డా. గాదిరాజ వెంకటేశ్వరరావు అధ్యక్షన జరిగింది. విజయవాడలో స్థాపింపబోవు హోమియోకళాశాల ఉచిత వైద్యశాలలనుగూర్చి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, గా, శ్రీ టి. యస్. మూర్తితో విజయవాడలో జరిపినసమాలోచనలను సభ్యులకు తెలిపారు. అనంతరముదా, తాడికొండ కామేశ్వరరావు ప్రసంగించారు. డా.ప్రకాశరావు వందన సమర్పణ గావించారు.

కాకినాడ కోర్టుల సర్వెంట్సు యూనియన్

రజతోత్సవం

కాకినాడ, జనవరి 2:— కాకినాడ సివిల్‌కోర్టుల సర్వెంట్సు యూనియన్ రజతోత్సవం నిన్న జరిగింది. శ్రీ ఎం. జి. సోమయాజులు (ఫస్టు అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు) అధ్యక్షత వహించారు. యూనియన్ తాలూకు చనిపోయిన సభ్యుల జ్ఞాపకార్థం సభవారు రెండునిమిషాలు మౌనం వహించారు. యూనియన్ కార్యదర్శి శ్రీ వై. వి. యస్. కృష్ణంరాజు స్వాగత పత్రము చదివారు. శ్రీ కె. అప్పారావు (ప్రిన్సిపాల్ సబార్డినేటుజడ్జి) తమ ప్రారంభోపన్యాసములో యూనియన్ ఆశయాలను, ప్రశంసించారు. సోమయాజులు తమ అధ్యక్షోపన్యాసంలో యూనియన్‌వారుచేసిన సేవను కొనియాడుతూ పెక్కుసిద్ధాంతాలకంటె కొద్ది ఆచరణ మేలన్నారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరత్నం 1935 లో ప్రారంభించబడినఈయూనియన్ చరిత్రనువివరించారు. శ్రీయుతులు చావలి రామ సోమయాజులు, ఎం. వి. శాస్త్రి, పొన్నాడ సుబ్బారావు, గాదేపల్లి వెంకట్రావు,ఎస్. గోపాలరావు, కస్సా నారాయణ, బి. కృష్ణమాచార్యులు, టి. జగన్నాథరావుగార్లు కూడా ఈ సందర్భంలో ఉపన్యసించారు. అతిథులకు అల్పాహారవిందు జరిగింది.

ఒంగోలు మంచినీటి సమస్య

ప్రభుత్వ సాయంకొరకు ఉపసంఘం నియామకం

ఒంగోలు, జనవరి 3 :— మంచినీటి ఎద్దడి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వ సహాయం పొందటానికి ప్రయత్నించేందుకుగాను ఒంగోలు పురపాలక సంఘం ఒక ఉప సంఘాన్ని నియమించింది.

ఒంగోలు పురపాలక సంఘం అత్యవసర సమావేశం నిన్నసాయంకాలం అధ్యక్షుడు శ్రీ వరద నారాయణరావు అధ్యక్షతన జరిగింది.

ఒంగోలు మునిసిపాలిటి పరిపాలనా నివేదికను ఆమోదించారు.

కూరగాయల మార్కెట్టు నిర్మాణానికి 79 వేల రూపాయల ఎస్టిమేటును ప్రభుత్వము మంజూరు చేసింది. అందులో రు 30 వేలు అప్పుగా మంజూరు చేశారు.

ఈ పట్టణానికి పరిసర గ్రామాల కొరకు, శాశ్వత ఫైరుస్టేషన్ నెలకొల్పటానికి కవున్సిల్ తీర్మానించింది.

ఈ పట్టణానికి సరియైన మురుగుకాలువల పథకంలేదు. మునిసిపాలిటీ రు 32550 లు మురుగు కాలువల నిర్మాణానికి ఖర్చుపెట్టింది మంచినీటి నల్లాయి పథకంలేదు. గుండ్లకమ్మ నుండి నీరు నల్లాయిచేయు ప్రతిపాదనలను ప్రాథమిక దర్యాప్తు చేసింది. కోదండంబావి, పవర్‌హవుస్ బావినుండి, నీరు నల్లాయి చేస్తున్నారు.

మునిసిపాలిటీ హైస్కూలు భవననిర్మాణం జరుగుతూంది. ఈ భవన నిర్మాణానికి రు 95 వేల రూపాయలు ఎస్టిమేటు చేశారు. ప్రభుత్వం రు35625 లు అడ్వాన్సు గ్రాంటు మంజూరు చేసింది.

ఈ పరిపాలనా నివేదికపై శ్రీ ఎ. వి. సుబ్బారావు మాట్లాడుతూ మునిసిపాలిటీవారు నెరవేర్చినవి. వివిధ రకములైన కేసులు, యీరిపోర్టులో పేర్కొనలేదనీ, రిపోర్టు పక్షపాతంగా ఉందనీ, సీటిపన్నులు, మురుగు కాలువలనిధులు వివిధ పనులకు మరలించారనీ, ప్రజల సౌకర్యాలను విస్మరించారనీ జనవత్తిడిగల ప్రాంతాలలో, విద్యుచ్ఛక్తి దీపాలు వేయక, పక్షపాతంతో వదిలి వేశారనీ, దావాలను సరిగా వ్యవహరించక, మునిసిపాలిటీని ప్రమాదములో పెట్టారనీ, టెండర్లు పిలువకుండాను, క్వొటేషన్లు అడుగకుండా వస్తువులుకొరిదు చేశారనీ, విమర్శించారు.భూమి పన్నునుండి రూపాయికి మూడుణయాపైసలు ఒంగోలు మునిసిపాలిటికి యిప్పించవలెననియు తాలూకాలోని గ్రామ ప్రజలుగూడ, యీ మునిసిపాలిటి సౌకర్యములు ననుభవించుచున్నారని పేర్కొనిరి.

ఒంగోలులో నీటికరువు పరిస్థితులు మంత్రులకు సమగ్రముగా వివరించి, ప్రభుత్వమునుండి తగిన సహాయము పొందునిమిత్తం శ్రీ వరదా నారాయణరావు శ్రీ చెర్వురామకృష్ణ, శ్రీ దాసరి నారాయణరావులను హైదరాబాదుకు రాయబారము పంపటానికి తీర్మానించారు.

ఒంగోలును నీటికరువు ప్రాంతముగా ప్రకటించి, ప్రభుత్వము నివారణోపాయముల నాలోచించి, రాష్ట్రకరువు నిధినుండి డబ్బు మంజూరు చేయవలెననే శ్రీ కొప్పరపు బ్రహ్మానందరావు తీర్మానాన్ని ఆమోదించారు.

ఒంగోలు సరస్వతీ గ్రంథాలయమును, మునిసిపల్ మేనేజిమెంటు క్రిందకు తీసుకొని, మునిసిపల్ సరస్వతీ గ్రంథాలయము" అను నామకరణం చెయ్యాలని నిర్ణయించారు.

పోలీసు బాలానంద సంఘం

మంగళగిరిలో ఏర్పాటు

మంగళగిరి, జనవరి 4 :— మంగళగిరిలో పోలీసు బాలానంద సంఘం పేరుతో బాలబాలికలకు శిక్షణయిచ్చేందుకు ఒక నూతన సంఘం స్థాపించబడింది. దీనిప్రారంభోత్సవం మంగళగిరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె.వి. సుబ్బయ్య చౌదరి అధ్యక్షతను జరిగింది. పోలీసు సర్కిల్ యినస్పెక్టరు శ్రీ సి. వి. ఆర్. కృష్ణారావు, సబ్‌యినస్పెక్టరు శ్రీ జె. బలరామకృష్ణ, దివాకాని బాలానందసంఘ శిక్షణ సంఘ నిర్వాహణకర్త పి. సుబ్బారాయుడు బాలానందసంఘ ఆశయాలు క్రమశిక్షణ అభివృద్ధినిగూర్చి మాట్లాడారు.

మంగళగిరి పోలీసు యినస్పెక్టరు నిర్వాహణ క్రింద బాల, బాలికలకు శిక్షణయివ్వబడుచున్నారు. బాలబాలికలకు పలహారములు పంచారు. శ్రీ లింగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

శ్రీ విశ్వనాథచే 'రామాయణ కల్పవృక్ష' పఠనం

రాజమండ్రి సాహిత్య గౌతమీ సభలో

రాజమండ్రి, జనవరి 3:— "చాలా కష్టపడి ఈ రామకథ వ్రాస్తున్నాను. పాఠకునిలో కొంత శక్తివుండి అర్థంచేసుకోగల గాలి. కష్టంగానే వ్రాస్తున్నాను. ఏమంటే అది అలానే వ్రాయాలి గనక. ఇది రామకథ. అంతే. ఇంతకంటె ఏంచెప్పను ? రామాయణ పఠనంతో పరిశిష్ట జీవితం గడపాలనుకుంటున్నాను."

అంటూ కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ఇటీవల విశ్రమహోలులో జరిగిన 'సాహిత్య గౌతమీ' మహాసభలో శ్రీమద్రామాయణ కల్పవృక్ష పఠనానికి ఉపక్రమించారు.

సదస్యులకూ, కల్పవృక్ష కవికీ స్వాగతం చెబుతూ, సాహిత్య గౌతమి సూత్రధారి శ్రీ 'ఉషశ్రీ' ఇలా అన్నారు :

"నానా రుచిరార్థ సూక్తినిధి అయిన నన్నయ భట్టారకుని నగరంలో కాళిదాస మహాకవి జయంతి నాడు ప్రారంభమయిన 'సాహిత్యగౌతమి' ఈనాడు సత్యనారాయణగారి కల్పవృక్ష పఠనానికి నోచుకున్నది. 'అవిచ్ఛిన్నాంధ్ర కవివరంపరా వాహిని సంసారం'లో శ్రీ విశ్వనాథ ప్రభృతులు ఏ ఇద్దరో ముగ్గురో అని శ్రీ మధునాపంతులవారూ, 'వారి సమకాలికత్వం నా మహాభాగ్య'మని శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారూ, "కవిష్మాకధిష్మిత విశ్వనాథ:" అని శ్రీ జమదగ్ని శర్మగారూ పలికిన వాక్యాలే కల్పవృక్ష కవియైన శ్రీ విశ్వనాథకు పరిచయ వాక్యాలుగా చెబుతున్నాను. విశ్వనాథలో ఆత్మప్రత్యయం వున్నదని రూఢిగానే చెప్పవచ్చు. జమదగ్నిగా రన్నట్టు నన్నయ తిక్కనాదులలోనూ అది వున్నది. స్త్రీకి సౌందర్యమూ, పురుషుడికి ప్రతిభా రాణించాలంటే అహంకారం వుండాలి. ఈ అహంకారం అలంకారమే అవుతుంది. విశ్వనాథ అద్వైతి కనక ఆయన అహం ప్రత్యయం. 'అహం బ్రహ్మస్మి' వంటిది. అలపుస్వాదు రసావతార ధిషణాహంకార సంభార దోహల బ్రాహ్మీమయ మూర్తియైన శ్రీ విశ్వనాథను వేదిక నలంకరించవలసిందిగా కోరుతున్నాను."

కల్పవృక్ష కవికి సూత్రధారి శ్రీ 'కనక్ ప్రవాసి' చందన తాంబూలాలు సమర్పించి కర్పూరహారం కైసేసిన అనంతరం శ్రీ మదిర శివరామకృష్ణశాస్త్రి నూతన వస్త్రాలు సమర్పించారు.

శ్రీ మల్లంపల్లి శరభయ్యగారు శ్రీ విశ్వనాథను అభినందిస్తూ రెండు పద్యాలు చదివారు. సభకు విచ్చేసిన 'జయంతి' పత్రికా సంపాదకులు శ్రీ జువ్వాడి గౌతమరావుగారు కల్పవృక్షావతారికలోని "బుసిపేటంటి నన్నయ్య రెండవ వాల్మీకి" అనే పద్యం చదివి "ఈ కవులందరి గుణాలూ మూర్తీభవించిన వ్యక్తిగా విశ్వనాథ నాకు కనిపిస్తారు" అన్నారు.

పిమ్మట, శ్రీ విశ్వనాథ రామాయణ కల్పవృక్షం సుందరకాండలో సంధ్యాఖండం పఠిస్తూ ఇలా వివరించారు :

"మంతతొచు ప్రశస్తమాజితుందరముల్లై..." ఈ సీసపద్యములో హనుమంతుడు కుప్పించి మింటికి ఎగురబోతుండగా ఆ పర్వతం సముద్రం లోకి దిగబడింది. నీరు గుంటలుగా చేరింది దాని మీద. ఈ పద్యంలో మొదటి మూడు పాదాలలో వర్ణన చేస్తూ ఉపమలు చెప్పాను. నాలుగవ పాదం కూడ ఆదేవిధంగా వర్ణించడం అందరూ చేస్తారు. అది పరిపాటి. కాని నేను నాలుగవ పాదంలో కథ చెప్పాను. తరువాయి గీతపద్యంలో మళ్ళీ వర్ణనచేశాను. ఇలా చేయడంలో ఒక విశిష్టత సాధించబడింది.

"మింటి కెగిరిన హనుమంతుడు..." ఈ వచనంలో హనుమంతుడు ఆకాశంలో దూకుతూ పోతున్నవిధంగా వర్ణించాను. "పూచిన నూవు చేనిమీద నేను తూనీగటోలె, పచ్చని వరిచేలమీద పాలపులుగు పిమ్మకునోలె..." ఇలా ఎన్నో కొత్త కొత్త ఉపమానాలు వాడాను. "వెనుక నుండి కుప్పించి దూకుచున్న మనుబిడువలె తోచి ..." ఇందులో 'మనుబిడు' ఏమిటో కాదు. మను చరిత్ర ద్వితీయాశ్వాసంలో "అద్దంబు నిడుపు నా పడ్డగతి మన్నుబిళ్ళు దొంకలనుండి క్రేళ్ళు దాట..." అనే పద్యంలో వున్న మన్నుబిళ్ళే !

"కపిరాట్కంఠ వినిర్గ తారవ..." ఈ పద్యం చూడండి. ఇందులో హనుమంతుడు చేసిన శబ్దం వర్ణితమయింది. అతడూ వానరుడే కాబట్టి వానరకంఠంనుంచి నిర్గమించే శబ్దం ఎట్లా వుంటుందో స్ఫురించేటట్లు వర్ణములు సంయోజనచేసి సమాస రచన చేశాను. అది భావుకులకు స్ఫురిస్తుంది. తిరిగి జాంబవంతుడు చేసిన ప్రతిధ్వనిలో 'ఎలుగుగొడ్డు' కంఠం స్ఫురింపజేశాను. దానికి అనువుగా సమాసరచన చేశాను. 'బుక్కస్వామి'లోని 'క్క'కార ప్రాసకూడ ఈ విషయాన్ని తోపింపచేయటానికి తోడ్పడుతుంది. హనుమ చేసిన శబ్దంలో పలికినట్లూ, 'బుక్కపతి' చేసిన శబ్దంలో పలికినట్లూ చదివేవాళ్ళకి ఆ తేడా తెలియాలని ఆ విధంగా వ్రాశాను."

"మూగిరి స్వనంగ సంతతి..." ఇందులో చూడండి. ఒకడు ఒక మహాకార్యాన్ని సాధించడానికి వెళ్లి తిరిగివచ్చినప్పుడుఅతనిపక్షంవాళ్ళు చూపించే ఆనందం, ఆదుర్దా ఎలా వుంటుందో వెల్లడి అయ్యేలా చెప్పాను."

"కనిపించినది సీత కనిపించినదటంచు నిట్టనిటారుగా నిలువబడియె..." ఇందులో హనుమంతుని సర్వభావాలా ఏయే విధంగా, చేష్టలు ఏ రీతిగా జరిగాయో—నవ్వూ, బిగింపూ, కోపం మొదలయిన అనుభావాది విశేషాలా చెప్పాను."

"శీతాంశు కిరణముల్ చివరం నెత్రనైన విధాన రోచె వానరచయంబు..." ఇందులో వానరుల అప్పటి స్థితి వర్ణితమయింది. అంగదుడు సీతాదేవి రావణుని శిక్ష్మచేయుదో...ఇత్యాదిగా ప్రశ్నించాడు. ఈ ప్రశ్నలు అంగదునిచేత వేయించడంలో నో సొగసు వుంది. ప్రతి జీవీ తన అనుభవాన్నిబట్టే ఇతరుల విషయాలను వూహిస్తుంది."

"ఈ కథ చెప్పడంలో ఒక విలక్షణమయిన శిల్పం వుంది. హనుమ వచ్చి అక్కడ జరిగిన కథంతా ఏకరవుపెట్టడంలో విశేషంలేదు. ఏదో ప్రసంగంలో అక్కడి విశేషాలు ఒక్కొక్కటే చెప్పబడుతున్నట్లు కథ నడిపాను."

"ఆమె మనలను దయచూచుచున్నమాట అన్నీ మనల దహించేటన్నమాట..." ఇవి పూరాలే అన్న మాటలాడు, తన తోకకు గుడ్డలు చుట్టి, నూని పోసి నిప్పుపెట్టి లంకలో త్రిప్పినప్పుడు తనకు వేడిమి కలుగలేదని హనుమంతుడు చెప్పడం ఆ తోకను తూనిక వానరులు సీతాదేవి అస్తిత్వం తెలుసుకున్నారు. హనుమ తోకకు నిప్పు ముట్టిస్తే ఏం జరుగుతుందో అతని మహత్వం తెలిసిన జాంబవంతుడు గ్రహించాడు. "ఆంజనేయుని తోక చిచ్చుబడునులాంటేల తెచ్చుకొనిరి" అని జాంబవంతుడు అనడంలో ఆదే విశేషం.

"నీవు పోగల్గుదు నీవు రాగల్గుదువు.." ఇది నిత్యవ్యవహారంలో జరిగే సంభాషణను తలపించే ధోరణిలో వ్రాశాను. "పతివంపు నన్నుని వలదనా కనిపించు..." హనుమంతుని దేవతలు చూడడం గురించి చమత్కారంగా చెప్పాను.

శ్రీ వేగేశ్న సత్యనారాయణరాజు

భీమవరంలో ఘనసన్మానం

భీమవరం, జనవరి 1:— ప్రముఖ సహకారవాది శ్రీ వేగేశ్న సత్యనారాయణరాజుకు వారి 57 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని యిచ్చట, వర్తకసంఘ భవనంలో బ్రహ్మాండమైన సన్మానం జరిగింది. సన్మాన సభకు కృష్ణా కో—ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ పొలవరపు నాగేశ్వరరావు చౌదరి అధ్యక్షత వహించారు. భీమవరం కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనాథరావు సభను ప్రారంభించారు. పండితుల వేదాశీస్సులతో కార్యక్రమం ఉపక్రమించబడింది.

శ్రీ నాగేశ్వరరావుచౌదరి తమ అధ్యక్షోపన్యాసంలో, దేశసేవా పోరాటంలో శ్రీ రాజుగారి కార్యదీక్ష, సహకార రంగంలో ఆయన, చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఆయనవాటియే తరం వారికి ఆదర్శపురుషుడుకాగలరన్నారు. భీమవరం తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ దిన్ని వెంకటరెడ్డినాయుడుసభికులకు స్వాగతంచెప్పారు. ఆంధ్రస్టేటు కో—ఆపరేటివు బ్యాంకుడైరక్టరు శ్రీ పద్దాం శ్రీరంగనాయకులు సన్మాన పత్రములు సమర్పించారు. శ్రీ వేగేశ్న వెంకటసోమరాజు మంగళాచరణం జరిపారు. శ్రీ యర్రా చంద్రరావు నాయుడు అధ్యక్ష సంఘం తరపున కాశ్మీరుశాలువను శ్రీ రాజుగారికి బహూకరించారు. రాజుగారికి బహూకరించిన కానుకలలో శ్రీ కాకర్లమూడి వెంకటేశ్వరరావునాయుడుగారు యిచ్చిన గౌతమ బుద్ధుడు, ఏసుక్రీస్తు, గాంధీజీల శిల్పం సభికులను బాగా ఆకర్షించింది.

శ్రీ కొత్తపల్లి వెంకట్రాజు, తంగుటూరి శేషారావు పంతులు, శ్రీ పోపాల వెంకట్రామయ్య ఆశీర్వదించారు. శ్రీ కొలపల్లి లక్ష్మయ్యనాయుడు పోడూరి జోగయ్య, కొప్పుల అప్పలరామయ్య, తటవర్తి కృష్ణమూర్తి, పిమ్మట నంగయ్య నాయుడు ఉపన్యసించారు.

శ్రీ కాకర్లమూడి రంగపతిరావునాయుడు వందన సమర్పణ గావించారు.

తెలుగులో కథానికల పోటీలు

ఆంధ్రప్రభుత్వ నిర్ణయం

విజయవాడ, జనవరి 4:— తెలుగులో కథానికల పోటీని జరపడానికి ఆంధ్రప్రభుత్వ సమాచారశాఖ నిర్ణయించింది. ఈ విషయాన్ని పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ సమాచారశాఖ డైరక్టరు శ్రీ నరేంద్ర లూథర్ వెల్లడించారు.

శ్రీ లూథర్ తమ శాఖ ఏవిధంగా పనిచేస్తున్నదీ, "ఆంధ్రప్రదేశ్" పత్రికను ఆకర్షణీయంగా తయారుచేయ అనుకుంటున్నది వివరించారు.

కథల పోటీల వివరాలు త్వరగా ప్రకటించగలరు.

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

నిడదవోలు, జనవరి 1:— నిడదవోలుబ్లాకు మూడవ గ్రామసహాయకుల శిక్షణ శిబిరం నిడదవోలు సమీపగ్రామం కోరుమామిడిలో నిర్వహించబడింది. ఈ శిక్షణ శిబిర నిర్వహణ డిసెంబరు 28 వ తేదీనుండి 30 వ తేదీవరకు మూడురోజులు జరిగింది. పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు పతాకాన్ని ఎగురవేశారు. నిడదవోలు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పెనుగొండ కాశీవిశ్వనాథం శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. కోరుమామిడి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఉప్పల గోపాలకృష్ణమూర్తి ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

వ్యవసాయ, పశు ప్రదర్శనాలు నిర్వహింపబడ్డాయి. ఈ మూడు రోజులు వైజ్ఞానిక నాటికలు, బుర్రకథలు మొదలైనవి జరిగాయి. సోషలు ఎడ్యుకేషను ఆర్గనైజరు శ్రీ బి. హెచ్. సూర్యనారాయణమూర్తి శిక్షణ పొందుతున్న విద్యార్థుల బాధ్యతలను గురించి ఉపన్యసించారు.

శ్రీ కాశీ యాత్రా స్పెషల్

ఉత్తర హిందూదేశ యాత్ర

13—2—1960 తేదీ శుభముహూర్తమున వాల్తేరునుండి బయలుదేరును.



రిజర్వుచేయబడిన కేరేజీలలో ప్రయాణము సుఖముగాచేయవచ్చును. మహాశివరాత్రికి శ్రీ కాశీవిశ్వేశ్వరుని దర్శనము.

3 వ క్లాసు టిక్కెట్టు, భోజనము, వసతులు, ఖర్చులతో సహా రు. 275/— 29—1—60 తేదీ లోపున 25/— రూ. లు అడ్వాన్సు పంపి రిజర్వుచేసికొనవలెను.

పూర్తి వివరములకు: లక్ష్మీ వైజర్, ఏవంబర్ సీతారాం, C/o కె.వి. కామేశ్వరరావు, హోల్‌సేల్ క్లాత్ మర్చంటు, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం. Phone: 728.

రేడియో

జనవరి 7 గురువారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్ 6—35 కార్యక్రమ వివరణ 6—40 భక్తిరంజని 7—00 తె. వా. 7—15 విజయవాడ వలె 7—45 సంగీత శిక్షణ 8—00 ఆం. వా., 8—15 హిం. వా. 8—30 హిందూస్థానీ సంగీత పాఠము. మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమము నాగార్జున సాగరం కథ. 1—00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ) 1—30 ప్రభావతీ ముష్రిఫ్: హిందూస్థానీ గాత్ర సంగీతం 1—50 తె. వా. 2—00 శాస్త్రీయ సంగీత్ 2—10 ఉ. వా. 2—20 పాఠశాలలకు (ఉర్దూ) 2—50 వాతావరణ సూచన 3—45 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే) సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 మరాఠీ శ్రోతలకు 7—00 తె. వా. 7—15 కథానిక (ఉర్దూ) 7—30 ప్రసంగము 7—45 రాగం తానం పల్లవి (విజయవాడ నుండి రిలే) 8—40 విరామ సంగీతం 8—45 సుగమ్ సంగీత్ 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 అఖిల భారత ప్రబంధ కార్యక్రమము మను చరిత్ర అల్లసాని పెద్దన కృతము నిర్వహణ: దేవులపల్లి వెంకటశాస్త్రి 10—00 ప్రభావతీ ముష్రిఫ్: హిందూస్థానీ గాత్ర సంగీతం 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె 1—00 ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం 1—30 హైదరాబాద్ ఎ వలె 2—10 శాస్త్రీయ సంగీతం 2—20 ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం 2—50 వాతావరణ సూచన 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె 6—15 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 హైదరాబాద్ ఎ వలె 9—15 ఎ. మీనాక్షిదేవి: అరిక్ సంగీత్ 9—30 హైదరాబాద్ ఎ వలె 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం ప్రసార విశేషాలు 6—35 వాద్య సంగీతం 6—40 భక్తిరంజని 7—00 తె. వా. 7—15 నిడమానూరు రంగయ్య: నాదస్వరం సి. ఎస్. మునిరామయ్య: డోలు 7—45 సంగీత శిక్షణ 8—00 ఆం. వా. 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1—00 కె. రంగస్వామి 1—50 తె. వా. 3—30 వయొలిన్: నిలయ విద్వాంసులు 3—45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 ప్రసంగము (హైదరాబాద్ నుండి రిలే) 7—45 రాగం తానం పల్లవి 8—40 కె. రంగస్వామి 9—00 ఆం. వా. 9—15 ఫిల్మ్ సంగీతం 9—30 అఖిలభారత ప్రబంధ కార్యక్రమము 'మను చరిత్ర అల్లసాని పెద్దన కృతము' (హైదరాబాద్ నుండి రిలే) 10—00 నిడమానూరు రంగయ్య : నాదస్వరం సి. ఎస్. మునిరామయ్య: డోలు 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళగానం 7—15 త. వా. 7—30 ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 8—00 మధుర గీతం. మధ్యాహ్నం: 1—00 మహిళా మండలి 1—30 గానమంజరి 1—40 హిం. వా. 1—50 గీతమంజరి 2—00 త. వా. 2—10 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 బి. కృష్ణస్వామి: నాదస్వరం 7—15 త. వా. 7—40 వాద్య సంగీతం 7—45 రాగం తానం పల్లవి (విజయవాడ నుండి రిలే) 8—40 వాద్య సంగీతం 8—45 సంగీతమాల టి. వి. రత్నం 9—00 శారదా శంకర్ 10—00 సంగీతామృతం ఎస్.ఎస్. దండపాణి దేశికర్ 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె 7—00 తె. వా. 7—15 సంగీత మంజరి 7—30 మద్రాస్ ఎ వలె 8—00 ఆం. వా.. మధ్యాహ్నం: 1—00 కదంబం 1—30 ఆం. వా. 1—40 గాత్ర సంగీతం 1—50 తె. వా. 2—00 లలిత సంగీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము) 6—00 ఆం. వా. 6—05 మద్రాస్ ఎ వలె 6—15 ఏ. మురళీధన, 7—00 తె. వా., 7—15 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 7—45 మద్రాస్ ఎ వలె, 8—30 శ్రోతలు కోరిన పాటలు 9—00 ఆం. వా. 9—25 వాద్య సంగీతం, 9—30 అఖిలభారత ప్రబంధ కార్యక్రమము 'మనుచరిత్ర', 10—00 మద్రాస్ ఎ వలె, 10—30 ప్రసార సమాప్తి.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 8 న ప్రారంభం

ఢిల్లీ, జనవరి 4:—

పార్లమెంటు బడ్జెటు సమావేశం ఫిబ్రవరి 8 నుండి ప్రారంభమౌతుంది. లోక్‌సభ, రాజ్యసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఉపన్యసించడంతో ఇది ప్రారంభమౌతుంది.

ఈ సమావేశం సుమారు మూడు మాసాలపాటు జరిగి, మే తొలిరోజులలో కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలో శ్రీ నెహ్రూ పాల్గొనడానికి వీలుగా ఏప్రిల్ మాసాంతం నాటికి ముగియవచ్చు.

ఫిబ్రవరి 29 న ప్రతిపాదన జరుగనున్న సాధారణ బడ్జెటును, అంతకు కొద్ది రోజుల ముందు ప్రతిపాదన జరుగనున్న రైల్వే బడ్జెటును గురించి సమాలోచనలు జరుపడం, వాటిని ఆమోదించడం రాబోయే సమావేశంలో జరుగనున్న ముఖ్యమైన పనులు.

ఈ సమావేశంలో విచారణకు రానున్న ముఖ్యమైన సవరణలలో ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని మహారాష్ట్ర, గుజరాతులుగా విభజించడం ఒకటి.

మత్స్య పరిశ్రమకు జపాను సహాయం

న్యూఢిల్లీ, జనవరి 4:—

భారత దేశంలో మత్స్యపరిశ్రమ కేంద్రాలను అభివృద్ధిపరచడానికి, మత్స్య ఉత్పత్తులను భద్రపరచి విక్రయించడానికి కంపెనీలను స్థాపించడంలో జపాను ప్రభుత్వం సహాయ సహకారాలను పొందడానికి కల అవకాశాలను గురించి పరిశీలించే నిమిత్తం ఈ మాసాంతంలో ఇండియానుంచి ఒక అధికార ప్రతినిధివర్గం జపానుకు వెళ్లగలదని భావించబడుతున్నది.

ఈ ప్రతినిధివర్గంలో అధికారులు సభ్యులుగా వుంటారు. కేంద్ర ప్రభుత్వం ఆహార వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ కిషన్‌చంద్ ఈ జట్టుకు నాయకత్వం వహిస్తారు. అసిస్టెంట్ ఫిషరీస్ డైరెక్టర్ శ్రీ కె. చిదంబరం, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మత్స్య పరిశ్రమ నిపుణుడు ఒకరు సభ్యులుగా వుంటారు.

ఈ విషయమై ఇదివరకే ఇష్టాగోష్ఠి పూర్వకంగా జరిగిన రాయబారాలను బట్టి ఈ రంగంలో జపనీస్ ప్రయివేట్ పెట్టుబడులకు, సహాయానికి జపనీస్ ప్రభుత్వం ప్రోత్సాహమివ్వగలదని తెలుస్తున్నది.

అయిదుగురు భారతీయుల ప్యాస్‌పోర్టులకు ఆక్షేపణ

న్యూకాసిల్, జనవరి 4:—

గత శనివారంనాడు న్యూకాసిల్ విమానాశ్రయంలో దిగిన తర్వాత కస్టడీలో గత వారాంతం గడిపిన అయిదుగురు భారతీయులు తిరిగి నేడు [illegible] వెళ్లారు. ఈ అయిదుగురు వ్యక్తులలో ముగ్గురు బాలురు కలరు.

ప్యాస్‌పోర్టులు సక్రమంగా లేని కారణాన విమానాశ్రయంలో దిగడానికి అనుమతి నిరాకరించినట్లు భారతీయులకు అధికారులు తెలియజేశారు.



తామర?

కెంప్ కంపెనీవారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్ వాడండి

కెంప్ & కం. లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - మద్రాసు

ఉబ్బసము రొమ్ముపడిశము జలుబు అరికట్టు విధము

ఊపిరి బిగదీయుట, దగ్గు, శ్లేష్మము, గొంతు పొంగు, ఉబ్బసము, రొమ్ము పడిశము, జలుబు మొదలగు వ్యాధులతో బాధపడువారు ... మెండకో (MENDACO)ను మీ కెమిస్టువద్ద కొనండి.

డాక్టరుగా వుండండి!

ఇంటివద్ద వున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.



విజయవాడ శ్రీ బృందావన పాలసరఫరా సంఘ ద్వితీయ వార్షికోత్సవానికి కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు ప్రారంభించారు.

శ్రీ డా. ఎయెల్ కవి సన్మానసభలో పాల్గొన్న శ్రీ మరుపిళ్ల చిట్టి, శ్రీ వేమల కూర్మయ్య, కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రభృతులు

ఆర్థికాభివృద్ధి కృషితో రక్షణకు తగు చర్యలు

—:x:—

ఢిల్లీలో మంత్రుల చర్చలు

(మన ప్రత్యేక విలేఖరి) న్యూఢిల్లీ, జనవరి 4:—

ఆర్థికాభివృద్ధి కృషిని సడలించకుండా రక్షణావసరాలను ఎదుర్కొనడానికి వీలుగా పరిపాలనను పటిష్ఠం చెయ్యగల మార్గాలను గురించి అత్యున్నత స్థాయిని చర్చలు జరిగాయి.

ద్వితీయ ప్రణాళికా నిర్వహణలో కలిగిన అనుభవం దృష్ట్యాను, తృతీయ, చతుర్థ ప్రణాళికల పరంగా నిర్వర్తించవలసిన బాధ్యతల దృష్ట్యాను ఈ చర్చలు జరిగాయి.

నాలుగు రోజుల పాటు మంత్రుల మధ్య జరిగే ఈ చర్చలు చైనా—భారత సరిహద్దు విషమ పరిస్థితి సందర్భంగా హెచ్చగల రక్షణావసరాలను గురించి, వచ్చే సంవత్సరపు బడ్జెట్టును గురించి, తృతీయ ప్రణాళికను గురించి కూడా సంభాషణలు జరగగలవు.

భారత భూభాగంలో చైనీస్ దురాక్రమణ ప్రారంభమైనది మొదలు ప్రధాని శ్రీ నెహ్రూ, రక్షణ విషయం ప్లానింగులో భాగంగా పరిగణించవలసిందని నిజానికి రెండింటికీ మధ్య ఘర్షణ లేదని చెబుతున్నారు.

రక్షణ పాటవాన్ని ఆయుధాల ఉత్పత్తికి పెద్ద పెద్ద మొత్తాలను హెచ్చించడం ద్వారాగాక పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు పునాదులు వెయ్యడం ద్వారానే బలపరచవచ్చునని ప్రధాని శ్రీ నెహ్రూ అభిప్రాయపడుతున్నారు.

చైనా — ఇండియాల వివాదాన్ని "దీర్ఘకాలిక సమస్యగా భావించాలనీ, ఈ సమస్య నెదుర్కొనడానికి దేశంలో భారీ పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడమే మార్గమనీ, అయితే దీనికోసం ప్రజలు ఎక్కువగా త్యాగం చెయ్యడం అవసరమనీ శ్రీ నెహ్రూ తలపోస్తున్నారు.

2,500 మైళ్ల పిడివిగల చైనా—భారత సరిహద్దు రక్షణకు సైనిక చర్యలు తీసుకొనే సందర్భంలో దేశం ఆర్థికాభివృద్ధికి అంతరాయం ఏర్పడరాదని కూడా భారత ప్రధాని అభిప్రాయపడుతున్నారు.

సాగుకు కొరగాని భూమి శిస్తు

నిర్ణయించే హక్కును ప్రభుత్వానికి కలుగజేసే బిల్లు

హైదరాబాదు, జనవరి 4:—

వ్యవసాయానికి ఉపయోగించని భూములకు శిస్తు నిర్ణయించే అధికారాన్ని ప్రభుత్వానికి కలుగ జేసే బిల్లు ప్రభుత్వ గెజిట్‌లో ప్రకటించారు.

శిస్తు నిర్ణయించే నిబంధనలను రచించే హక్కు ప్రభుత్వానికి ఈ బిల్లు కలుగ జేస్తుంది. నిబంధనలను నిర్ణయించిన పిమ్మట వాటిని గెజిట్‌లో ప్రకటిస్తారు.

గృహనిర్మాణాలకు పెట్టుబడి

భీమాసంస్థ పథకం

బొంబాయి, జనవరి 4:—

గృహ నిర్మాణ పథకాలకు పెట్టుబడి పెట్టే ప్రణాళికకు తుది రూప మివ్వడం జరిగినట్లు జీవిత భీమా కార్పొరేషన్ ఇవాళ ప్రకటించింది.

కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఎ. గోపాలకృష్ణన్ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కార్పొరేషన్ నిర్ణయించిన పథకం ప్రకారం గృహ నిర్మాణానికి గాను సహకార సంఘాలకు పబ్లిక్ లిమిటెడ్ సంస్థలకు పట్టాదారులకు ఋణాలు మంజూరు చేస్తారు. సహకార సంఘాలలో గృహ నిర్మాణానికి పెట్టుబడి పెట్టే సహకార సంఘాలకు మాత్రమే ఈ ఋణాలు మంజూరు చేస్తారు. ఈ సహకార సంఘాలకు కూడా, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు హామీ నిచ్చి నప్పుడు మాత్రమే అటు వంటి ఋణాలివ్వడం జరుగుతుంది. వసూలుచేసే వడ్డీ రేటు సాలుకు నూటికి ఐదు రూపాయలు వుంటుందని కూడా ఆయన అన్నారు.

ఒక పబ్లిక్ లిమిటెడ్ సంస్థ యొక్క ఏ గృహ నిర్మాణ పథకం క్రింద నైనా ఇండియాలో నున్న ఆస్తుల మొదటి తనఖాపైన కూడా ఋణాల మంజూరు జరుగు తుందని శ్రీ గోపాల కృష్ణన్ తెలియ జేశారు. అటు వంటి సందర్భాలలో, ఆస్తి విలువలో నూటికి 70 వంతులను మించి ఋణం ఇవ్వరనీ, దానిపైన నూటికి ఆరున్నర తక్కువ కాకుండా వడ్డీ వుంటుందనీ సకాలంలో ఋణాన్ని చెల్లిస్తే నూటికి అర్ధరూపాయి ముదరా ఇవ్వడం జరుగు తుందనీ, ఏ ఋణమైన ఇరవై ఏళ్ల గడువును మించి ఇవ్వడం జరగదని ఆయన అన్నారు.

బ్యాంకి ఉద్యోగి హత్యానేరం

ముద్దాయిల అప్పీళ్ళపై తీర్పు వాయిదా

(మన ప్రత్యేక విలేఖరి) మద్రాసు, జనవరి 4:—

ఆంధ్ర బ్యాంకు గుమాస్తా హత్యకేసులో రెండవ అడిషనల్ సిటీ సెషన్స్ జడ్జి మరణదండన విధించిన పిదప ముద్దాయిలు కె. నారాయణస్వామిని, విజయకుమార్ ఉరఫ్ సక్‌దేవసింగ్ చేసుకొన్న అప్పీలును విచారించిన హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ ఎస్. సోమసుందరం, పి. ఎన్. రామస్వామి నేడు తీర్పుకు వాయిదా వేశారు.

ఈ అప్పీళ్ల విచారణ నేడు ఉదయం ప్రారంభమై, మధ్యాహ్నానికి ముగిసింది.

1956 నవంబరు 14 వ తేదీని ముద్దాయిలిద్దరూ త్యాగరాజనగర్ ఆంధ్రబ్యాంకు బ్రాంచి సబ్—ఏజంటుగా వున్న ఎం. ఎస్. సూర్యనారాయణను, యిప్పటికీ జాడ తెలియకుండా పోయిన యోగి ఉరఫ్ జోగిందర్‌లతో కలిసి కుట్రపన్ని కారులో ఎత్తుకు పోయి, రిజర్వుబ్యాంకి కొత్త భవనాలకు ఎదురుగా హత్యచేశారని, మొదటి ముద్దాయి హతుని మృతదేహాన్ని చెంగల్పట్టుకు చేరువగావున్న పరనూర్ వద్ద ఒక పొదవద్ద వదిలి వేసి వచ్చినట్లు ఆరోపణ జరిగింది.

మొదటి ముద్దాయితరఫున శ్రీ వి. టి. రంగస్వామి అయ్యంగార్, రెండవ ముద్దాయి తరఫున శ్రీ సి. డి. నటిజార్, ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి.ఎస్. కైలాసం హాజరైనారు.

బీహారులో గోవధ నిషేధం

మంత్రి శ్రీ జగత్‌నారాయణ్‌లాల్ ప్రకటన

పాట్నా, జనవరి 5:—

రాష్ట్ర మంతటా గోవధను నిషేధించే శాసనం త్వరలోనే జారీ అవుతుందని రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ జగత్ నారాయణలాల్ తెలియజేశారు.

శ్రీ లాల్ రాష్ట్ర గోసేవక సమాజ్‌కు అధ్యక్షుడు.

ఆవులు, దూడల వధ గత అక్టోబరునుంచే నిషేధంలో వున్నా ఉపనిబంధనలు యింకా రూపొందలేదు. ఈ ఉప నిబంధనలు కూడా 15 రోజులలో రూపొంది, రాష్ట్ర మంతటా అమలులోనికి వస్తాయని ఆయన తెలియజేశారు.

గోవధను దేశంలో నిషేధించే 1959 బీహారు గోగణాభివృద్ధి చట్టం 37వ సెక్షనును సవరణచేయవలసిన అవసరం వుందని బీహారు గోసేవక సమాజం కార్యదర్శి శ్రీ శి. ఎస్. మాంకాద్ అన్నారు.

సిరిపూర్ సంఘటనలు

శ్రీ కులకర్ణి విచారణ

హైదరాబాదు, జనవరి 4:—

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వాసవదాచే సిరిపూర్‌లో జరిగిన సంఘటనలను గురించీ, అరెస్టులను గురించీ విచారణ జరిపే నిమిత్తం నియమితుడైన శ్రీ కులకర్ణి (అఖిలభారత రైల్వే పనివారి ఫెడరేషన్) నేడు సిరిపూర్‌లో తన విచారణను ముగించారు. సిరిపూర్‌లో ఆయన భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ యూనియన్‌ల ప్రముఖు లందర్నీ కల్సు కొనడమేగాక యజమానులను కల్సుకుని వారు చెప్పిన విషయాలనూ, యిందులో సంబంధం లేని స్వతంత్రుల అభిప్రాయాలనూ కూడా తెల్సుకున్నట్లు విన వచ్చింది.

సిరిపూర్, సిరిసిల్కు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి

హైదరాబాదు, జనవరి 4:—

సిరిపూర్, సిరిసిల్కు ఫ్యాక్టరీలలో రోజుకు 116 టన్నుల కాగితం, 10,300 పౌనుల నూలు ఉత్పత్తి అవుతున్నదని తెలుస్తున్నది. ఇంత వరకూ ఎన్నడూ యింత ఎక్కువ ఉత్పత్తి సాధించబడ లేదు. ఈ ఫ్యాక్టరీలు యిప్పుడు మామూలు పద్ధతిలో పని చేస్తున్నాయి.

యలమంచిలి తాలూకా పశు ప్రదర్శనం

యలమంచిలి, జనవరి 4:—

యలమంచిలి తాలూకా పశుప్రదర్శనం నిన్న ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి శాఖ సహాయంతో యీ గ్రామంలో జరిగింది. పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పందులు, కుక్కలను 2 0 మంది ప్రదర్శనానికి తీసుకొని వచ్చారు. ఉదయం 9 గంటలకు శ్రీ పొరుగంటి సోమసుందరం జెండాప్రతిష్ఠ గావించారు. శ్రీ పి. వి. సూర్యనారాయణరాజు ప్రదర్శనకు ప్రారంభోత్సవం గావించారు. మధ్యాహ్నం నుంచి పశువుల నిర్ణయం గావించారు. శ్రీ శెట్టి సూర్యారావు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. పశుప్రదర్శనాల ప్రాముఖ్యాన్నిగూర్చి అధ్యక్షుడు ముచ్చటించారు. డాక్టరు బి. వి. రాజు పశుగణాభివృద్ధి, కోళ్ల పెంపకం మొదలగు విషయాలు ముచ్చటించారు. వెండి కప్పులు, పతకాలు, స్టీల్‌సామాన్లు మొత్తం 50 కి పైగా బలిష్టమైన పశువుల యజమానులకు శ్రీ బి. ప్రసాదరావు పంచిపెట్టారు. డాక్టరు సి. ఎస్. ప్రకాశరావు వందన సమర్పణతో సభముగిసింది.

యస్. యస్. యల్.సి. ప్రయివేటు విద్యార్థులు

హైదరాబాద్, జనవరి 4:—

ఎస్. ఎస్. యల్. సి. పరీక్షకు ప్రయివేటుగా వెళ్ళే విద్యార్థులు పరీక్ష రుసుమును చెల్లించేందుకు, 1960 జనవరి 20 వ తేది ఆఖరితేదీగా నిర్ణయిస్తూ పత్రికాప్రకటన నేడు వెలువడింది.

జాతీయ రహదార్ల అభివృద్ధి పథకం

—:x:—

గుంటూరు - విజయవాడ - నందిగామ రోడ్డుపట్ల శ్రద్ధ

హైదరాబాద్, జనవరి 4—

భారత రహదార్ల అభివృద్ధికి తయారుచేసిన ఉన్నత పథకాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్‌లో 45 మైళ్ళ పొడవు (విజయవాడ—గుంటూరు మధ్యనున్న రోడ్డు, విజయవాడ—నందిగామ మధ్యనున్న రోడ్డు) రెండు జాతీయ రహదార్లను "ఎక్స్‌ప్రెస్ రోడ్లు"గా పరిగణిస్తారు.

విజయవాడవద్ద కృష్ణానదిపైన రెగ్యులేటర్-రోడ్డు బ్రిడ్జిని నిర్మించిన కారణంగా రద్దీ ఎక్కువయింది. ఈ రహదారిని ఉన్నత స్థాయిలోకి మార్చటానికి ఏడుకోట్ల ఇరవై లక్షల రూపాయలు ఖర్చవుతాయి.

ఉన్నత స్థాయికి చెందిన ఈ పథకం వల్ల భారతదేశంలో వెయ్యి మైళ్ళవరకు ఇరవై సంవత్సరాలలో కొన్ని రోడ్లను "ఎక్స్‌ప్రెస్ రోడ్లు"గా మారుస్తారు. ఈ పథకం మూడవ ప్రణాళిక ప్రారంభంలో అమలులోకి వచ్చి ఇరవై సంవత్సరాల కాలంలో పూర్తి అవుతుంది.

బొంబాయిలో చీఫ్ ఇంజనీర్ల సమావేశం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్‌లో 37 871 మైళ్ళ రోడ్లను అభివృద్ధిపరచాలని ఈ సమావేశంలో లక్ష్యంగా నిర్ణయించారు. జాతీయ రహదార్ల క్రింద 1,040 మైళ్ళు, రాష్ట్ర రహదార్ల క్రింద 2,405 మైళ్ళు ఈ లక్ష్యంలోనే చేరతాయి. ఇరవై సంవత్సరాల కాలంలో ఆంధ్ర ప్రదేశ్‌లో 86 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టటానికి కేటాయించారు. తృతీయ ప్రణాళికలో రు. 21—50 కోట్లను కేటాయించారు. 371 మైళ్ళ రాష్ట్ర రహదార్లను జాతీయ రహదార్లుగా మార్చటానికి 187 లక్షలను కేటాయించారు. వీటితో చేరి ఆంధ్ర ప్రదేశ్‌లో జాతీయ రహదార్లకు మొత్తంఖర్చు రు.30.07 కోట్లవుతుంది.

మూడవ ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి రు. 45.07 కోట్లను కేటాయించింది.

రెండవ ప్రణాళికా కాలంలో 593 మైళ్ళ పొడవు కొత్తరోడ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. (ఇవి తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు చెందినవి) 223 బ్రిడ్జిలనిర్మాణం 778మైళ్ళు, ఆ యా చోట్ల రోడ్ల స్థాయిని పెంచటం, 175మైళ్ళ జాతీయరోడ్లను అభివృద్ధిచేయటం ద్వితీయ ప్రణాళికలో లక్ష్యంగా నిర్ణయించారు. నిధులు సమకూర్చి పథకాలు అనుకున్నట్టుల అమలుజరిగే పక్షంలో జాతీయ రోడ్లు 1,400 మైళ్ళు, రాష్ట్ర ప్రభుత్వపు రోడ్లు 10,244 మైళ్లు, జిల్లాబోర్డుల రోడ్లు 9,939 మైళ్ళు అభివృద్ధి పొందుతాయి.

1,400 జాతీయ రోడ్లలోను 92 మైళ్ళు సిమెంటు కాంక్రీటు రోడ్లు, 1,055 మైళ్ళు తారురోడ్లు, మిగతావి గ్రాంటుల కింద నిర్వహించేవి.

రాష్ట్ర ప్రభుత్వం ద్వితీయ ప్రణాళికలో 722 లక్షల రూపాయలను కేటాయించింది. రు. 561—34 లక్షలను మాత్రం ఈకాలంలో ఖర్చుపెట్టటానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మిగతా మొత్తం తృతీయ ప్రణాళికా కాలంలో ఖర్చుపెడతారు.

ప్రథమ ప్రణాళికా కాలంలో పూర్తి కాని పనులను రెండవ ప్రణాళికా కాలంలో పూర్తి చేయాలనుకున్నారు. వీటికి రు. 171—30 లక్షలు ఖర్చవుతుంది. జాతీయ రోడ్లకు రు. 681—07 లక్షలు రెండవ ప్రణాళికలో కేటాయించారు. కొత్త పనులకు రు.436.94 లక్షలు, మొదటి ప్రణాళికా కాలంలో పూర్తి కాని పనులకు రు. 144.13 లక్షలు రెండవ ప్రణాళికా కాలంలో ఖర్చుపెట్టి ఆ యా పనులను నిర్వహించాలనుకున్నారు.

శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకుడు

శ్రీ అల్లూరికోసం పశ్చిమగోదావరి కాంగ్రెసు కార్యకర్తల సూచన

తణుకు, జనవరి 5:—

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ, శాసన మండలి కాంగ్రెసు పక్ష సభ్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును ఏకగ్రీవంగా నాయకునిగా ఎన్నుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానించారు.

నిన్న వెంకటేశ్వర టాకీసులో జరిగిన ఈ సమావేశానికి రెండు వేలమంది కార్యకర్తలు హాజరైనారు. శ్రీ కలిదిండి విజయ నరసింహ రాజు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతను సాధించిన సోషలిస్టు భావాలుగల శ్రీ అల్లూరి నాయకునిగా ఎన్నుకోవాలన్న తీర్మానాన్ని శ్రీ పరకాల శేషావతారం ప్రతిపాదించారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ బలపర్చారు. (మ. వి.)

అరబ్ రిపబ్లిక్‌లో సిరియన్ మంత్రి రాజీనామా

కైరో, జనవరి 4:—

అధ్యక్షుడు శ్రీ నాసర్, సిరియా ఆర్థిక మంత్రి శ్రీ ఖలీల్ కల్లాస్ రాజీనామాను గత రాత్రి ఆమోదించారు. రాజీనామాకు కారణాలేమీ తెలుపలేదు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ కేంద్ర ప్రభుత్వంనుంచి రాజీనామా చేసిన బాత్ అరబ్ సోషలిస్టుపార్టీ సభ్యులలో యీయన 5 వవాడు.

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 5:—

	రూ. న.పై.
బంగారం మూసీ	126.25
సావరిన్	83.12
వెండి 100 తు.	207.75
వెండి 1 తు.	2.12

వ్యాపార వీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 5:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	154.00
ఇండియన్ ఇనుము	రు.	22.84
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	764.25
బంగారం (మాఖం)	రు.	127.78
వెండి (మాఖం)	రు.	213.62
ఆముదాలు (మే)	రు.	172.00
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	196.50
లిన్‌సీడ్ (మే)	రు.	34.62
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	150.00
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 5:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	177.00 నుండి 178.00
పీనట్	172.00 నుండి 173.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎ. ఎస్. ఏ. రెడీ	344.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలనూనె (500పౌనులబారువ)	325—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్వలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	25—75

మద్రాసు బులియన్ మార్కెట్లు

మద్రాసు, జనవరి 5:—

సావరన్ (చిల్లర ధర)	83-8-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	128-12-0
మూసా బంగారంరెడీ (తులం)	125-12-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	215-8-0
,, (చిల్లర ధర 1 (తులం)	2-3-0

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 5:—

బంగారం రెడీ	రు 127—6—0
,, ఫార్వర్డు	128—0—0
వెండి రెడీ	212—5—0
,, ఫార్వర్డు	214—8—0
సావరిన్	81—4—0



BINNY—a great name in textiles



*దూది నాణ్య పరీక్ష

దూది సన్నంగా ఉందో లేదో ఈ యంత్రంలో తెలుస్తుంది. వివిధరకాల బిన్నీ గుడ్డల తయారీకి తగిన సరైనరకం దూదిని సాంకేతిక ప్రవీణులు ఏరి తీయడానికి ఈ యంత్రం తోడ్పడుతుంది. ప్రత్యేకంగా ఏరి తీసిన దూదినే బిన్నీ గుడ్డలకు ఉపయోగిస్తారు. అందుకనే బిన్నీ గుడ్డలు చాలకాలం ఉంటవి.

బిన్నీలో ప్రతియేడు దాదాపు 8 కోట్ల గజాల గుడ్డ తయారవుతుంది. అక్కడ తయారయ్యే గుడ్డల్లో కొన్ని రకాలు ఇవి:

షర్టింగులు - కాకి డ్రిల్లులు - చలవచేసిన, అద్దకం వేసిన డ్రిల్లులు - తువాళ్లు - ముడతలు పడని సూటింగులు - టస్సార్స్ - యూనియన్ గుడ్డలు, సిల్కు చీరలు - రగ్గులు మొదలైనవి.

బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్కుమిల్సు కంపెనీ లిమిటెడ్
మేనేజింగ్ ఏజంట్లు : బిన్నీ & కో (మద్రాసు) లిమిటెడ్.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 7
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: గురువారం
7-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

హిందూ మహాసముద్రంలో రష్యా పరిశోధన నౌక

లండన్, జనవరి 5:— మహాసముద్ర శాస్త్ర పరిశోధనలు జరిపే విత్యాజ్ అనే సోవియట్ నౌక హిందూమహాసముద్రంలో పరిశోధనలు జరుపుతూ కొలంబోనుంచి ప్రయాణం ప్రారంభించినట్లు సోవియట్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఆంధ్ర ముఖ్యమంత్రి పదవికి శ్రీ దామోదరం సంజీవయ్య

శాసనసభ కాంగ్రెసుపార్టీ విభిన్నవర్గాల ఏకగ్రీవామోదం

జనవరి 10న లాంఛనంగా ఎన్నిక

హైదరాబాదు, జనవరి 6:— ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి వారసుడుగా ఆంధ్ర శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడుగా, పార్టీలోని విభిన్న వర్గాలవారు ఆంధ్రప్రదేశ్ కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య గారిని ఇవ్వాళ అంగీకరించారు.

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీ సంజీవరెడ్డిగారి స్థానే పదవీస్వీకారం చేస్తున్న శ్రీ సంజీవయ్య (38) అందరిలోకీ వయసులో చిన్నవాడైన ప్రథమ హరిజన ముఖ్యమంత్రి కాగలరు.

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ జనవరి 10 వ తేదీన సమావేశం కానున్నది. శ్రీ సంజీవరెడ్డి 11 వ తేదీని విమానంలో బెంగుళూరు పోతారు. అంతకుముందే ఆయన పార్టీ నూతన నాయకునికి ఛార్జీ అప్పగిస్తారు.

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజులమధ్య కుదిరిన రాజీ ఫలితంగా శ్రీ సంజీవయ్య నాయకుడు కాబోతున్నారు. పార్టీ నాయకుని ఎన్నికలో పోటీలేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక జరగటంకోసం తనకు మెజారిటీ ఉన్నా పోటీ చేయకుండా శ్రీ సంజీవయ్య అభ్యర్థిత్వానికి అంగీకరించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు నేటి ఉదయం శ్రీ సంజీవరెడ్డిని కలిసికోగా ఆయన శ్రీ సంజీవయ్య అభ్యర్థిత్వానికి తన తుది ఆమోదం తెలియచేశారు.

అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి కాను బ్రహ్మానందరెడ్డిగార్లు ముఖ్యమంత్రి ఎన్నిక సందర్భంలో వీరిపేర్లే ఇంతవరకు ప్రధానంగా వినవడుతూ వచ్చాయి. సంజీవయ్యగారికే అందరూ ఓటుచేయాలని వీరిరువురు విజ్ఞప్తి చేస్తారని తెలుస్తోంది.

జీవిత సంగ్రహం

కర్నూలు జిల్లాలోని పెద్దపాడు గ్రామంలో 1921 ఫిబ్రవరి 14 వ తేదీన శ్రీ దామోదరం సంజీవయ్యగారు జన్మించారు. అనంతపురం కాలేజీలో విద్యాభ్యాసం. బి. ఎ. డిగ్రీ తీసికొన్న తరువాత మద్రాసులో లా కళాశాలలో చేరారు.

1950 లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 1952 లో జరిగిన జనరల్ ఎన్నికల్లో రాష్ట్ర శాసనసభకు పోటీచేసే నిమిత్తం పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. శ్రీ రాజగోపాలాచారి మంత్రివర్గంలో సహకార, గృహనిర్మాణ శాఖల మంత్రిగా పనిచేశారు. 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడ శ్రీ సంజీవయ్యగారు మంత్రిగానే ఉన్నారు. ప్రకాశం మంత్రివర్గం రాజీనామా తరువాత జరిగిన మధ్యంతరం ఎన్నికల్లో ఆయన మరల పోటీచేసి విజయం పొందారు. ఆ తరువాత ఏర్పడిన గోపాలరెడ్డిగారి మంత్రివర్గంలో కూడా శ్రీ సంజీవయ్యగారు వాణిజ్యపు పన్నులు, సహకారశాఖలను నిర్వహించారు.

1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడ సంజీవరెడ్డిగారి మంత్రివర్గంలో ఆయనను తీసికోవడం జరిగింది. ప్రస్తుతం శ్రీ సంజీవయ్యగారు స్థానికసంస్థలు, కార్మికశాఖలను నిర్వహిస్తున్నారు.

కాశ్మీర్‌పై చైనా పాకిస్తాన్‌ల కలలు

ఎన్నటికీ నెరవేరబోవని బక్షీగులాం ప్రకటన

(మన విలేఖరి)

జమ్మూ, జనవరి 6:— జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం తమ స్వంత భూభాగమేనని, ఇప్పుడు, ఆతర్వాత తాము దాని నాక్రమించుకోగలమని చైనా, పాకిస్తాన్‌లు విశ్వసిస్తున్నట్లు తోస్తున్నదని కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ ఇక్కడకు 23 మైళ్ళ దూరంలోని సరిహద్దు గ్రామం వంవేపూర్‌లో నిన్న సాయంత్రం జరిగిన బహిరంగ సభలో పేర్కొన్నారు.

"వారి కల ఎప్పటికీ నెరవేరబోదు. కాశ్మీరు ప్రజలు తమభావిత్వాన్ని ఈవరకే భారత ప్రజలతో జతపరుచుకొన్నారు" అని కాశ్మీరు ప్రధాని అన్నారు.

రామ్‌పూర్ దగ్గర జరిగిన మరొక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ త్వరలోనే రాష్ట్రంలో పెక్కుచోట్ల గొట్టం బావులు త్రవ్వించడానికి ఆ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని కూడా ఆయన అన్నారు.

కష్టపడి పనిచెయ్యవలసిందని, ఒకదానికి ఉత్పత్తి హెచ్చించవలసిందనీ, రెండు పంటలు పండించడం విషయంలో ప్రభుత్వోద్యోగులు త్వరలోనే ప్రయోగాలు ప్రారంభించగలరని కూడ ప్రధాని అన్నారు.

బొగ్గుగని ప్రమాదంలో 16 మంది మృతి

మధ్యప్రదేశ్‌లో దామువా గనివద్ద దుస్సంఘటన

నాగపూరు, జనవరి 6:— దామువాలోని ఒక బొగ్గుగని నిన్న సాయంత్రం జలప్రళయానికి గురికాగా పదహారుమంది గని కార్మికులు మరణించినట్లు బొగ్గుగని యజమానుల ఏజంటులైన సి. పి. సిండికేట్ వారికి వచ్చిన తొలివార్తలవల్ల తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్‌లోని చింద్వరాకు సమీపాన ఇక్కడికి సుమారు 120 మైళ్ళ దూరాన ఈ దామువా వుంది.

ఈ ప్రమాదానికి సంబంధించిన ఇతర వివరాలేవీ నాగపూర్‌లో ఈ ఉదయంలభ్యం కాలేదు.

కాని, గనిలోనుంచి నీటిని తోడడానికి గాను నాగపూర్, తదితర ప్రదేశాలనుంచి పంపులను త్వరితగతిని అక్కడికి పంపడం జరిగినట్లు మధ్యప్రదేశ్ రాజధాని అయినభోపాలులోని అధికారవర్గాలకు చేరిన అసమగ్ర వార్తలవల్ల తెలుస్తున్నది.

విపరీత వర్షాలకారణంగా రక్షణ చర్యలకు ఈ ఉదయం అంతరాయం కలిగిందని భోపాలుకు చేరినవార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ బొగ్గుగనిలో సుమారు 3,500 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ గనినుంచి నెలకు తొమ్మిదివేలటన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది.

కన్హాన్‌వేలీ కోల్ కంపెనీవారు ఈ బొగ్గుగని ఖామందులు. సి. పి. సిండికేటు వారు ఈ కంపెనీకి ఏజంటులు.

ఆఫ్రికా పర్యటనకు బ్రిటిష్‌ప్రధాని పయనం

లండన్, జనవరి 5:— బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఆఫ్రికాలో ఆరు వారాలపాటు 17 వేల మైళ్ళ దూరం ప్రయాణం ప్రారంభించడానికై ఘనా రాజధాని అక్రాకు నేటిరాత్రి బయలు దేరి వెళ్ళారు.

శ్రీ మాక్మిలన్ వెంట ఆయన భార్యకూడా ప్రయాణం చేస్తున్నది. వీరు ఎక్కడా ఆగకుండా రాత్రి అంతా విమాన ప్రయాణం చేస్తారు.

లండన్ విమానాశ్రయమ్నుంచి బయలుదేరుతూ, ఆఫ్రికా సమస్యల పూర్వాపరాలను కొంత అవగాహన చేసుకొనడానికి తోడ్పడుతుందనిఆశిస్తున్నానని శ్రీ మాక్మిలన్ అన్నారు. "కొందరివలె మనం నిరాశ పూరితులం కాకపోవచ్చు. ఇవి ఆఫ్రికా ఎంతో ఉత్సాహవేశాలతో వుండ తగ్గదినాలు.

"కామన్వెల్త్‌ను మనం ఎంతవరకు వర్ధిల్ల చేయాలను కుంటామో అంతవరకే అది వర్ధిల్లుతుంది. వ్రాతమూలకంగాను, తంతివార్తల ద్వారాను, ఇంకా ఇతరవిధాలుగాను మనం సంప్రదింపు లనుసాగిస్తూవుంటాం. అది ఎల్లప్పుడూ జరుగుతూనే వుంటుంది.

"అయినప్పటికీ అంతకంటె ఇంకా ఎక్కువ మనకు అవసరమని, బ్రిటిష్ మంత్రులకు, కామన్వెల్త్‌లోని నూతనదేశాలమంత్రులకు మధ్య సంప్రదింపులుఒకరి అనుభవాలను మరొకరు తెలియ చెప్పుకొనడం, ఒకరు మరొకరి విజ్ఞానాన్ని అధికం చేయడం అవసరమని నేను భావిస్తున్నాను".

ఘనాకు ఆగమనం

అక్రా, జనవరి 6:— బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు. ఆఫ్రికాలో వున్న కామన్వెల్త్ దేశాలన్నింటిలోను ఆయన షుమారుగా పర్యటిస్తారు.

సతీసమేతంగా వచ్చిన శ్రీ మాక్మిలన్ ఘనాలో ఆరు రోజులు గడిపిన పిమ్మట నైగీరియా ముఖ్యనగరం లాగోస్‌కు వెళ్తారు.

బాబ్బాణి :

"జ్యోతిష్కులు 1960 గడ్డు సంవత్సరం అంటున్నారు - పన్నులు పెరుగుతాయా ? ఏమిటి ?"

మాంట్గోమరీ-నెహ్రూల చర్చలు

ఫీల్డు మార్షల్ ఢిల్లీలోని చైనా రాయబారితో చర్చించినట్లు కూడా వార్త

న్యూఢిల్లీ, జనవరి 5:— ఇవ్వాళ ఉదయం ఇక్కడకు చేరిన ఫీల్డుమార్షల్ వైకౌంట్ మాంట్‌గోమరీ ప్రధానమంత్రి నెహ్రూతో భారత-చైనా వివాదంతో సహా అంతర్జాతీయ పరిస్థితిపై చర్చలు జరిపారు. చైనా రాయబారికూడా సమావేశం జరిపినట్లు తెలుస్తోంది.

ఫీల్డు మార్షల్ మాంట్ గోమరీ భారత ప్రధానమంత్రికి అతిథిగా వున్నందున వీరిరువురికీ ఈ రీతిగా చర్చించేందుకు మంచి అవకాశం కలిగింది.

ఆ తరువాత శ్రీ మాంట్ గోమరీ న్యూఢిల్లీలోని చైనా రాయబారిని కలుసుకున్నట్లు తెలుస్తోంది. చైనా రాయబారితో ఆయన జరిపిన సమావేశంలో ఏమి చర్చించారో తెలియక పోయినప్పటికీ ఈ సమావేశం ఆయన నిర్ణయించుకున్న కార్యక్రమాన్ననుసరించే జరిగిందని తెలుస్తోంది.

ఫీల్డుమార్షల్ మాంట్ గోమరీ ఇప్పటికిప్పుడే సోవియట్ ప్రధానమంత్రి కృశ్చేవ్‌ను కలుసుకున్నారు. భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. ఆయన పెకింగ్ సందర్శించాలని భావిస్తున్నారు.

అయితే ఇక్కడ బ్రిటిషు పద్ధతి ననుసరించి ఆయన న్యూఢిల్లీనుండి, పెకింగుకు వెళ్తారు. ఆయన ఇక్కడనుండి లండన్‌కు పయన మవుతారు.

ఇవ్వాళ మధ్యాహ్నం ఫీల్డుమార్షల్ మాంట్‌గోమరీ, భారత అధ్యక్షుడు డా. రాజేంద్రప్రసాద్‌ను సందర్శించి, వారితో తేనీటి సేవించారు. ఈ ఇరువురు సుమారు అరగంటసేపు సమావేశం జరిపారు.

భారత ఉపాధ్యక్షుడు డా. రాధాకృష్ణన్‌ను కూడా ఆయన కలుసుకున్నారు.

రేపు బుధవారంనాడు ఆయన భారత హోమ్‌మంత్రి పండిత్ పంత్, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయిలను కలుసుకుంటారు. శ్రీ కె. యం. పణిక్కర్ శ్రీ మాంట్ గోమరీని చూస్తారు.

గురువారంనాడు ఫీల్డుమార్షల్ మాంట్ గోమరీ, భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, ఆయన సహచరులైన భారత రక్షణ మంత్రిత్వశాఖ, ఇతర ఉన్నతాధికారులను కలుసుకుంటారని తెలుస్తోంది.

సింగపూరుకు సెల్‌కిర్క్ ప్రయాణం వాయిదా

న్యూ ఢిల్లీ, జనవరి 5:— సింగపూరులో బ్రిటిష్ హైకమిషనర్‌గా నియమితులైన ఎరల్ సెల్‌కిర్క్ తన సింగపూరు ప్రయాణాన్ని రేపటివరకు వాయిదా వేసుకున్నారు. ఆయన తొలుత ఇవ్వాళ ఇక్కడ బయలుదేరి కలకత్తామీదుగా సింగపూరు వెడదా మనుకున్నారు. తిరిగి ఇప్పుడు తన ప్రయాణాన్ని రేపటికి వాయిదా వేసుకున్నారు. ఆయన జనవరి 3 వ తేదీన ఇక్కడికి వచ్చి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకున్నారు. నేడు ఆయన ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రభృతులను కలుసుకున్నారు.

కార్మిక సమస్యల విషయమై త్రైపాక్షిక సంస్థ నిర్ణయాలు

ప్రభుత్వ నిర్ణయాలు కానేరవన్న భారత ఆర్థిక మంత్రిత్వశాఖ వైఖరిపై రగడ

న్యూ ఢిల్లీ, జనవరి 5:— ఈ రోజు ఉదయం ఇక్కడ కార్మిక విషయాలనుగూర్చిన స్థాయి సంఘం సమావేశమైనప్పుడు, అఖిలభారత ట్రేడు యూనియన్ కాంగ్రెసు ప్రతినిధులు త్రైపాక్షిక మహాసభ నిర్ణయాల పట్ల భారత ఆర్థిక మంత్రిత్వశాఖ వైఖరికి నిరసనగా సభనుండి లేచిపోతామని హడావుడి చేసి, సభలో ఆ విషయంకూడ చర్చించవచ్చునని కార్మిక మంత్రి శ్రీ నందా చెప్పినమీదట తమ సంకల్పం విరమించి చర్చల యందు పాల్గొనడానికి సమ్మతించారు.

శ్రీ నందా ప్రారంభోపన్యాసం తర్వాత ఈ రగడ జరిగింది. సభనుంచి లేచిపోవలదుటకు కారణంవివరిస్తూ అఖిలభారత ట్రేడుయూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు డాక్టర్ సేన్, 1958 డిసెంబరు 29 వ తేదీన శ్రీ నందా శ్రీ డాంగేకు వ్రాసిన లేఖలో త్రైపాక్షిక మహాసభనిర్ణయాలకు మూడు పార్టీలవారూ బద్ధులు కావలసినదేనని తెల్పియుండగా, ఆర్థిక మంత్రిత్వ శాఖవారు కేంద్ర వేతనసంఘంవారికి వ్రాసిన లేఖలో మహాసభ నిర్ణయాలపై కేంద్రప్రభుత్వ మింకా తమ ఆమోదముద్ర వేయలేదు గనుక అవి ప్రభుత్వ నిర్ణయాలుగా పరిగణించ వీలులే దన్నారనీ, కార్మికులకు అనుకూలమైన నిర్ణయాలనుఅమలుజరిపే విషయంలో యజమానులు కలిసిరావడంలేదంటే అర్థం చేసుకోవచ్చుననీ, ప్రభుత్వం ఇలా ప్రతిబంధకాలు కల్పించడం ఎంతమాత్రమూ బాగాలేదనీ అన్నారు.

శ్రీ నందా దీనికి సమాధానం చెప్పుతూ, కార్మిక విధానానికి సంబంధించిన చిక్కులను విశదీయడంలో త్రైపాక్షిక సభ చేస్తున్న పని చాల ఉపయోగకరంగా ఉంటున్నదనీ, లేచిపోతామని బెదిరించడం సంస్థకు ఏవిధంగానూ ఉపకరించ నేరదనీ, ట్రేడుయూనియన్ కాంగ్రెసువారు తమ ఆక్షేపణ లేమైనా ఉంటే ఇక్కడ చర్చించడంవల్ల ఎక్కువ ప్రయోజనం కలుగ గలదనీ అన్నారు.

అంతట డాక్టరు సేన్ తన సంకల్పం విరమించుకొని సభలో ఉండిపోవడం జరిగింది.

ఈ సందర్భంలో, ట్రేడుయూనియన్ కాంగ్రెసు వైఖరిని విమర్శిస్తూ, యజమానుల ప్రతినిధి శ్రీ యస్. హెచ్. తాతా, కార్మికులను గాని, ప్రభుత్వమునుగాని తా మధిక్షేపించే విషయాలెన్నో ఉన్నాయనీ, అయినా తామెప్పుడూ ఇలా లేచిపోతామని బెదిరించి యుండలేదనీఅన్నారు. కొన్ని కార్మిక సంఘాలు పరదేశాలపై భక్తి పెట్టుకొని దేశంలో పారిశ్రామిక శాంతికి భంగం కలిగించే పనులు చేస్తున్నందువల్ల పరిస్థితిని చక్కదిద్దడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చాలా దుర్ఘటంగా ఉంటున్నదని చెప్పుతూ ట్రేడు యూనియన్ కాంగ్రెసువారు గనుక ఇప్పుడు సభలోనుంచి లేచిపోవడం సంభవిస్తే త్రైపాక్షిక సమావేశాల ప్రయోజనాలనుగూర్చిన తమ వైఖరిని పునస్సమీక్ష చేసుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

ఇజ్రాయేల్ విమానాల చే సరిహద్దుల అతిక్రమణ

జోర్డాన్ ఫిర్యాదు

అమ్మాన్, జనవరి 5:— ఇజ్రాయేల్ జెట్ విమానాలు జోర్డాన్ భూభాగంలోనికి పాతికమైళ్ళు చొచ్చుకు వచ్చినట్లు జోర్డాన్ సైనిక ప్రతినిధి ఒకాయన నేటిరాత్రి తెలియజేశారు.

అవి ఇజ్రాయేల్‌కు తప్పించుకుని పోయేలోపల వాటిని జోర్డాన్ ఫైటరు విమానాలు 10 మైళ్ళ దూరం వెంటాడాయనికూడా ఆయన అన్నారు.

అమ్మాన్‌కు ఉత్తరంగా సుమారు 20 మైళ్ళదూరాన ఉత్తర జోర్డాన్‌లో అరవ్ ప్రాంతాన ఇలా వెంటాడడం జరిగింది.

యుద్ధవిరమణ సంఘానికి జోర్డాన్ ఫిర్యాదు చేసిందనీ, ఈ సంఘటనను పర్యాలోచించడానికై అత్యవసర సమావేశం జరగాలని కోరిందనీ ఈ ప్రతినిధి తెలియజేశారు.

యుగోస్లావియా ఇండియాల వ్యాపారం

పెరుగుదలకు అవకాశాలు

న్యూఢిల్లీ, జనవరి 5:— ఇండియా యుగోస్లావియాల మధ్య ఒక కొత్త వాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తుతం రెండుదేశాల అధికారులకు సాగుతున్న సంభాషణల దృష్ట్యా రెండు దేశాల మధ్య వ్యాపారం ఇప్పటి కంటె బాగా పెరుగగల అవకాశం కానవస్తున్నది.

మూడవ ప్రణాళికా కాలంలో భారత దేశానికి యుగోస్లావియా రు. 10 నుంచి 15 కోట్లవరకు ఋణం ఇయ్యగల అవకాశాలను గురించి ప్రస్తుతం సంభాషణలు సాగుతున్నవి. ఈ ఋణాన్ని తిరిగి చెల్లించే పరిస్థితుల గురించి శాస్త్రీయ సాంకేతిక రంగాలలో పరస్పర సహాయం గురించికూడా ఈ సంభాషణలలో ప్రస్తావిస్తారు.

చర్మ శుద్ధి కర్మాగారాల విషయంలో యుగోస్లావియా సహకారం ఇస్తే బాగుంటుందని భావిస్తున్నారు.

టోకియోలో జరిగిన అంతర్జాతీయ వాణిజ్య సుంకాల సంస్థ సమావేశంలో పాల్గొని బెల్‌గ్రేడ్ తిరిగి వెళుతూ యుగోస్లేవియా, వాణిజ్యమంత్రి ఇక్కడ దిగి కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ మనూభాయి షాని కల్సికొని మాటాడుతూ భారత దేశ తృతీయ ప్రణాళికకు యుగోస్లావియా ఇవ్వగల ఋణం గురించి సూచన అందించారు.

ఈ వ్యాపార సంభాషణలు రేపు కూడా జరుగుతాయి.

జెకోస్లోవాకియా పార్లమెంటరీ ప్రతినిధివర్గం

ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 6— జెకోస్లోవేకియా పార్లమెంటరీ ప్రతినిధి వర్గం వారు బొంబాయి నుంచి విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు. ఈ ప్రతినిధి వర్గానికి నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ జడెనిక్ ఫెర్లింగర్ నాయకత్వం వహించారు. ఆయన వయసు 68 యేళ్లు. మొత్తం ఎనిమిదిమంది సభ్యులు వున్నారు.

ఈ ప్రతినిధివర్గం వారికి విమానాశ్రయంలో లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ కృష్ణమూర్తిరావు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, పార్లమెంటు కార్యాలయోద్యోగులు స్వాగతం చెప్పారు. జెకోస్లోవాకియా, సోవియెట్ యూనియన్, తదితర తూర్పు యూరపు దేశాల రాయబార ప్రతినిధులు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

వివియన్‌బోస్ కమీషన్ డాల్మియా అర్జీ త్రోసివేత

న్యూ ఢిల్లీ, జనవరి 5:— డాల్మియా — జైన్ కంపెనీలలో కొన్నిటి వ్యవహారాలగురించి విచారణ జరపడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన వివియన్‌బోస్ కమిషన్ కార్యక్రమాలను నిలుపుదల చేయాలని కోరుతూ ఆలెన్‌బెర్రీ అండ్ కంపెనీవారు, శ్రీ రామకృష్ణ దాల్మియా పెట్టుకున్న అర్జీని నిరాకరిస్తూ సుప్రీంకోర్టు నేడు ఉత్తరువు చేసింది.

వివియన్‌బోస్ కమిషన్ పరిపాలన సంబంధమైన సంఘమాత్రమేననీ, అర్జీదారులు వాదించినట్లు అది కోర్టుగాని, పరిమితమైన అధికారాలతో ఏర్పాటు చేయబడిన జుడిషియల్ ట్రిబ్యునల్‌గాని కాదని నిర్ణయిస్తూ పంజాబ్ హైకోర్టు జారీచేసిన ఉత్తర్వుపై తాము దాఖలుచేసిన అప్పీల్ దరఖాస్తును పరిష్కరించేవరకు కమిషన్ కార్యక్రమాలను నిలుపుదల చేయాలని పిటిషనర్లు కోరారు.

అప్పీల్ దరఖాస్తును త్వరితంగా విచారణ జరపవలెనని కూడ కోర్టు ఉత్తరువు చేసింది.

1958-59 లో భారత దేశ ఆర్థికాభివృద్ధి

క్రిందటేడు కంటె మెరుగని కొలంబో ప్రణాళిక సలహా సంఘం వెల్లడి

న్యూ ఢిల్లీ, జనవరి 6:— 1958-59 సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ కొన్ని ఇబ్బందులకు గురిఅయినా, మొత్తం వెనుకటి సంవత్సరంతో పోల్చినప్పుడు అభివృద్ధి జరిగిందని కొలంబో ప్రణాళిక సలహా సంఘం ప్రకటించింది.

1958—59 సంవత్సరంలో జరిగిన ఆర్థికాభివృద్ధి గురించి కొలంబో ప్రణాళిక సంఘంవారు నివేదికను ప్రకటించారు. 1958 59 లో విదేశమారక ద్రవ్యం నిల్వలో తగ్గిపోవడం ఎక్కువగా జరిగిందని యీ నివేదికలో పేర్కొన్నారు. కాని వెనుకటి సంవత్సరం కంటే బడ్జెటు లోటు మాత్రం తక్కువని యీ నివేదిక చూపుతోంది. కొలంబో ప్రణాళిక సలహా సంఘం నివేదికలోని వివరాలివి:

1956—57 లో విదేశమారక ద్రవ్యం నిల్వలు 221.3 కోట్ల రూపాయలుంది. ఆ తరువాత 1957—58 లో యీ నిల్వలు 259.9 కోట్లవరకు పెరిగింది. 1958—59లో 46.6 కోట్ల వరకు విదేశమారక ద్రవ్యం నిల్వలు పడిపోయాయి.

కాని బడ్జెటు లోటులు తగ్గాయి. 1958—59 సంవత్సరంలో దేశం మొత్తంమీద రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల బడ్జెటు లోటు 1560 కోట్ల రూపాయలు కాగా 1957—58 లో 499.0 కోట్ల రూపాయలవరకు యీలోటు ఉంది.

1958 59 సంవత్సరంలో ప్రభుత్వం కొత్తవిధానాలను ఏమీ అవలంబించలేదు. అంతకుముందు సంవత్సరంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానాలనేయీ సంవత్సరం కొనసాగించింది. ప్రధానంగా దేశంలోవున్న ఆర్థిక వనరులను ప్రభుత్వ ఆర్థిక విధానాలకు మధ్య గల వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రయత్నం జరిగింది. ఎగుమతులను బాగా హెచ్చించి దిగుమతులను బాగా తగ్గించడానికి ప్రయత్నం జరిగింది. ద్వితీయ ప్రణాళికా కాలంలో స్వదేశంలోనూ విదేశాలనుంచి లభించే పెట్టుబడులు ఆర్థిక సహాయం గురించి పునఃపరిశీలన జరిగింది. ప్రధానంగా దేశంలోని ఆర్థిక వనరులకు అనుగుణంగా ప్రణాళికను మార్పు చేయడానికే యీ పునఃపరిశీలన జరిగింది.

మొత్తం క్రిందటేడు యీ సంవత్సరం ఆర్థికపరిస్థితి మెరుగుఅయినట్లు కనపడింది. దీనికి ప్రధాన కారణం వ్యవసాయరంగంలో ఉత్పత్తి పెరగడమే కొంతవరకు విదేశసహాయం పారిశ్రామికరంగంలో కొంత ఉత్పత్తి పెరుగుదల ఆర్థికపరిస్థితి మెరుగు కావడానికి కారణమని చెప్పవచ్చు.

కాని ఆర్థికవ్యవస్థకు మరింత ఇబ్బందులు కల్పించకుండా దేశంలో మరింతవేగంగా అభివృద్ధిని సాగించడమే ఇప్పటికీ ప్రధానకారణం.

1957—58 సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి అంతకుముందు సంవత్సరం కంటే నూటికి పదిపంతులు తగ్గింది ఇందుకు కారణం వర్షాభావం, మొదలైన ఈతిబాధలేనని చెప్పవచ్చు. 1958—59 లోకంటే అంతకుముందు ఏడుకంటెహెచ్చు మొత్తం 7.3 కోట్ల టన్నులు ఆహారధాన్యాలు ఉత్పత్తి జరిగింది. ఇది అంతకుముందు సంవత్సరం కంటె నూటికి 18 పంతులు ఎక్కువ.

1958—59 విదేశాలనుండి 34 లక్షల టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవటం అయింది. 1957—58 లో 36 లక్షల టన్నులధాన్యం దిగుమతి అయింది. ప్రభుత్వం గిడ్డంగులలో నిల్వధాన్యం తగ్గింది.

వాణిజ్యపు పంటలు కూడా 1958—59 లో హెచ్చాయి. పారిశ్రామికోత్పత్తి నూటికి 1.7 పంతులు మాత్రమే పెరిగింది. 1951తో పోల్చినపుడు 1958—59 లో జరిగిన పారిశ్రామికోత్పత్తి 141 పంతులు

కృశ్చేవ్‌కు ఇండియా ఆహ్వానం

మాస్కో, జనవరి 6— వచ్చే నెలలో ఇండోనీషియాకు వెళ్లేటప్పుడు ఇండియాకు కూడా ఒకసారి వచ్చివెళ్ళవలసిందిగా సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌ను ఇండియా ప్రభుత్వం ఆహ్వానించింది.

మాస్కోలోని భారతరాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ నేడు క్రెమ్లిన్‌కు వెళ్ళి ఈ ఆహ్వానాన్ని సోవియట్ ప్రధానికి అందజేశారు.

శ్రీ కృశ్చేవ్ ఈ ఆహ్వానాన్ని తప్పక ఆమోదించవచ్చునని తెలుస్తున్నది.

లావోస్‌లో తిరిగి రాజప్రభుత్వం

పారిస్, జనవరి 6— లావోషియన్ సైన్యం పరిపాలనాధికారాన్ని తిరిగి మహారాజుకు అప్పచెప్పినట్లు నేడిక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తోంది.

గత ఆదివారం ప్రభుత్వం పతనంకాగానే సైన్యం రాజ్యపాలన స్వీకరించిందనీ, కొత్త ప్రభుత్వం ఏర్పడేదాకా ఈచర్య అవసరమైనదని మహారాజుకు తెలిపినట్లు వార్తలు వచ్చాయి.

నిన్న జరిగిన ఒక సైనిక ప్రకటనలో ఇల్లా వున్నట్లు పారిస్‌కు వార్తలు చేరాయి:

"ఈ మధ్యాహ్నం సేనానాయకులు మహారాజును సందర్శించారు. తాము చేయవలసినపని పూర్తి అయినట్లు తెలుపుతూ సైన్యాధ్యక్షుడు ఒక ఉత్తర్వాన్ని అందించాడు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినందువల న్యాయపాలనను పునఃప్రతిష్ఠించడం దేశంలో శాంతిభద్రతల్ని సమకూర్చుకోవడం తమ వంతు పని అయిందన్నారు.

శాసనసభా ప్రభుత్వం లేనినాడు న్యాయంగా మహారాజునైన పరిపాలన మహారాజుకు అప్పచెప్పుతున్నామంటూ, పరిపాలన వ్యవహారాలు చూసుకొంటూ ఎన్నికలు జరపవలసిందని కోరుతూ మహారాజపట్ల తమ రాజభక్తిని వెల్లడించారు."

జోర్డాన్‌పై ఇజ్రాయల్ విమానాలు

వార్త నిజంకాదని ఖండన

టెల్ అవీవ్, జనవరి 6— ఇజ్రాయల్‌కి చెందిన రెండు జెట్ విమానాలు జోర్డాన్ భూభాగంలోకి 25 మైళ్ళ లోపలికి వెళ్లగా జోర్డాన్ యుద్ధ విమానాలు తరిమివేసినవని నిన్న అమ్మాన్ నుంచి వెలువడిన వార్త నిజంకాదని నేడిక్కడ ఒక సైనికాధికారి తిరస్కరించాడు.

అలాంటి సంఘటన జరిగినట్లు తమ కేమీ తెలియదని, జోర్డాన్ వార్తలో సత్యం లేదని ఆ సైనికాధికారి చెప్పాడు.

అమ్మాన్‌కి 25 మైళ్ళ ఉత్తరంగా అరవ్ ప్రాంతంలో జోర్డాన్ ఫైటర్లు ఇజ్రాయల్ విమానాలను తరిమివేసినవని జోర్డాన్ సైనిక ప్రతినిధి గతరాత్రి అమ్మాన్‌లో చెప్పాడు.

రాజ్యాంగం సవరణ బిల్లు

ప్రసిడెంటు ప్రసాద్ ఆమోదం

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 6 — ఇటీవలనే పార్లమెంటు ఆమోదించిన రాజ్యాంగం ఎనిమిదవ సవరణ బిల్లును ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్ ఆమోదించారు. దీనితో నేటినుండి ఈ బిల్లు అమలులోకి వచ్చింది.

షెడ్యూల్డు కులాలవారికి పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలలో 1970 వరకు కొన్ని స్థానాలను రిజర్వుచేయుడానికి ఈ సవరణ బిల్లు ఉద్దేశించబడింది. ఆంగ్లో ఇండియన్లకు కొన్ని స్థానాలను 1970 వరకు రిజర్వు చేయుడానికి ఈ బిల్లు అనుమతిస్తుంది. 1960 తో ఈ ప్రత్యేక ప్రాతినిధ్యం అంతమయ్యేది. సమాజంలో వెనుకబడిన కులాలవారిని ఇతర వర్గాల స్థాయికి తీసికొని రావడానికి వీలుగా ఈ సవరణ బిల్లును ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన విషయం అందరకు తెలిసినదే.

ఈ సవరణ బిల్లును ఇంత త్వరగా పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి మరొక కారణముంది. కేరళలో 1960 ఫిబ్రవరిలో జరిగే మధ్యంతర ఎన్నికల దృష్ట్యా షెడ్యూల్డు కులాలవారికి తక్షణమే రక్షణ కల్పించే నిమిత్తం ప్రభుత్వం ఈ సవరణబిల్లును ప్రవేశపెట్టింది.

కాంగ్రెసు మహాసభకు విడిది ఏర్పాట్లు

బెంగుళూరు, జనవరి 6:— ప్రధాని నెహ్రూ ఇక్కడికి జనవరి 11 వ తేదీ సాయంత్రం, 65 వ కాంగ్రెసు మహాసభలో పాల్గొనడానికి వస్తారు.

సదాశివనగరానికి అంటివున్న బెంగుళూరు రాజభవనం ఆవరణంలో రాజకుటీరంలో శ్రీ నెహ్రూ బస చేస్తారు.

అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ సంజీవరెడ్డి కూడా ఆదేరోజున అయితే మరో పదుగంటలముందేనా వస్తారు. విమానాశ్రయంనుండి శ్రీ సంజీవరెడ్డి కార్పొరేషన్ భవనంలో పౌరసన్మాన స్వీకరణకై సరాసరివెళ్తారు. తర్వాత శ్రీ రెడ్డి అలంకృతమైన జీపులో బెంగుళూరుపురవీధులలో ఊరేగుతూ సదాశివనగరం చేరుకొంటారు. వారి విడిది కూడా అక్కడే. కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకు కూడా విడిది సదాశివనగర్‌లోనే ఏర్పాటైంది. జనవరి 12, 13న జరిగే ప్రత్యేక సమావేశాలకు ఒక పెండిలి పందిరి ఏర్పాటుచేశారు. సదాశివనగరంలో వీరికేకాక ఇంకా వలంటీర్లకు, ఎ.ఐ.సి.సి. సభ్యులు తదితరులు అనేకులకు కూడా విడిది ఏర్పాటు చేశారు.

బట్టలదుకాణం దోపిడి

వరంగల్, జనవరి 6— గడచిన రాత్రి శ్రీ పెందాల బుచ్చయ్యగారి పేరున్న బట్టల దుకాణంలో దొంగలుపడి వేలు రూపాయలు విలువగల వస్త్రాలు [illegible] ఎత్తుకొని పోయినట్లు [illegible]

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను	రూ. నపై.	పోస్టుద్వారా రూ. నపై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

గజ్జి దురద

[illegible]

సంగ్రహ ప్రకటనలు

మీటింగు నోటీసు

మహిళల సంక్షేమ సహకార సంఘము అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ, విజయవాడ.

పై సంఘముయొక్క సర్వసభ్య సమావేశము ది 17—1—60 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ఫ్యాక్టరీ ఆవరణయందు జరుగును. సభ్యులందరికీ మీటింగు నోటీసులు బట్వాడా చేయబడినవి. సభ్యులెవరికైనా నోటీసులందనిచో ఈ ప్రకటనయే నోటీసుగా భావించి సమావేశమునకు హాజరు కావలెను.

ఉం. యస్. మూర్తి, కార్యదర్శి.

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద జూట్ మిల్లుకు స్పిన్నింగు అండ్ వీవింగు సూపర్‌వైజర్లు కావలెను. అభ్యర్థులు తెలుగు మాట్లాడగలిగి ఉండవలెను. అర్హతలు, అనుభవమునుబట్టి జీతం ఇవ్వబడును. వయసు మొదలైన వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపవలెను. బాక్సు నం. 18 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద జూట్ మిల్లులో అసిస్టెంట్ లేబర్ వెల్ ఫేర్ ఆఫీసరు ఉద్యోగానికి ఆంధ్రప్రదేశ్ వెల్ ఫేర్ ఆఫీసర్ల రూల్సు ప్రకారము అర్హతలు కలిగివున్నవారినుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. అభ్యర్థులు తెలుగు తెలిసి ఉండవలెను. ప్రారంభవేతనం నెలకు రు. 250 — పూర్తి వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపవలెను. బాక్సు నం. 17 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

గేదె పోయినది

బంగ కొమ్ములు, గోధుమ రంగు, పొడుగు పళ్ళు, పొడుగు ఎరుపు 3 వ తేదీ రాత్రినుండి కనిపించుటలేదు. ఆచూకీ తెలిపినవారికి బహుమతి ఇవ్వబడును.

అన్నె రామశేషయ్య, పెదవడ్లపూడి.

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా తణుకుతాలూకా అరవల్లి పంచాయితీ ఏరియాలోని ఈ దిగువ పనులకు సీలువేసిన టెండర్లు ది 17—1—1960 తేదీ ఉదయం 11 గంటలకు పంచాయితీ ఆఫీసులో ప్రెసిడెంటుగార్కి దాఖలు చేసుకొనవలెను. ప్రతి టెండరుకు మాటికి 2—0—0 రూపాయలు చొప్పున టెండరు డిపాజిట్టు ప్రెసిడెంటుగార్కి కట్టి, రశీదు తీసుకొని సదరు రశీదు టెండరుతో జతపర్చి తంపవలయును. టెండర్లు అదేరోజున సాయంకాలం 4 గంటలకు ప్రెసిడెంటు గారిచే తెరువబడి తక్కువ టెండరుదారుపేర టెండరు ఖాయపర్చబడును. ఎస్టిమేట్లకు సంబంధించిన ఇతర విషయములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

1. వెలగలవారివీధి క్వారీ రబ్బిష్ పరచి రోడ్డు పోయుట. ఎస్టిమేటు రేటు రు 700.
2. పోలావారివీధి క్వారీ రబ్బిష్‌పరచి రోడ్డు పోయుట. ఎస్టిమేటు రేటు రు 1250.
3. సత్తివారివీధి క్వారీ రబ్బిష్‌పరచి రోడ్డు పోయుట. ఎస్టిమేటురేటు రు 700.
4. సత్తి సూర్యనారాయణరెడ్డిగారివీధి క్వారీ రబ్బిష్‌పరచి రోడ్డు పోయుట. ఎస్టిమేటు రేటు రు 350.
5. మునసబుగారివీధి క్వారీ రబ్బిష్ పరచి రోడ్డు పోయుట. ఎస్టిమేటు రేటు రు 350.
6. సేదేపువారి వీధిని లిటరిన్ స్లైట్ మట్టితో ఎత్తుచేయుట. ఎస్టిమేటు రేటు రు 140.
7. మార్కెట్టులో 4 టెంపరరీ తాటాకు కప్పు షెడ్డు, కంట్రీవుడ్‌తో నిర్మించుట. ఎస్టిమేటురేటు రు 2000.

శ్రీ సత్తి సూర్యనారాయణరెడ్డి, ప్రెసిడెంటు.

రాఘవ నాటకోత్సవాలు

విజయనగరం, జనవరి 4 :— రాఘవ నాటకోత్సవ సంఘ కార్యవర్గం వారు ఇక్కడ సమావేశమై 1960 ఏప్రిల్ 16నుంచి ఆ సంఘ పదకొండవ వార్షికోత్సవాలను విజయనగరంలో జరపాలని నిర్ణయించారు. ఈ సందర్భంలో నాటకాలు,నాటికల పోటీలు ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి నాటకాలకు పది రూపాయలు, నాటికలకు అయిదురూపాయలు ప్రవేశ రుసుం నిర్ణయించారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన నాటక సంఘాలవారు 1960 మార్చి 5 తేదీలోగా తమదరఖాస్తులు పంపాలని కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు కోరుతున్నారు.

వికారినామ సంవత్సరం

పుష్య శుద్ధ అష్టమి
1960 జనవరి 6 బుధవారం
శుద్ధ నవమి సా. 5—6 గం. వరకు
అశ్విని రా. 10—2 గం. వరకు
వర్జ్యం: రా. 5—46 ము. 7—28. వ.

ఆంధ్రప్రభ

1960 జనవరి 7, గురువారం

ఆంధ్ర పతాక

శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకునిగా శ్రీ నీలం సంజీవరెడ్డి గారి స్థానంలో కార్మికశాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారిని ఎన్నుకొనడానికి ఆంధ్రకాంగ్రెసు శాసనసభ్యు లన్నివర్గాలవారు అంగీకరించారన్నవార్త మువ్వాటికీ ముదావహం.

అన్నివిధాలా ఆనందించదగిన, అభినందనీయమైన ఇట్టి సువార్తకే ఇన్నాళ్లుగా మేము ఎదురుచూస్తున్నాము. శ్రీ సంజీవరెడ్డిగారు కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్నుకొనబడినందుకు నాడెంతగా హర్షించామో, నేడు ఆంధ్రకాంగ్రెస్ శాసనసభ్యులు చేసిన ఈ నిర్ణయానికి అంతకంత ఆనందిస్తున్నాము.

శ్రీ సంజీవయ్యగారు శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకునిగా, తద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వరించబడగలరని ముందుగా మేము ఊహించగలిగామని కాదు. వాస్తవంలో నాయక పదవికి అభ్యర్థులుగా పేర్గాంటున్న ముగ్గురు వ్యక్తులలో శ్రీ సంజీవయ్యగారిపేరు ఇన్నాళ్ళ మాటవరసకైనా సూచించబడలేదు. అందుచేత, ఈవార్త మాకేకాదు. మొత్తం రాష్ట్రానికే వింతగా తోచవచ్చు. అంతేకాదు; శ్రీ సంజీవయ్యగారికి సయితం కడపటిక్షణం వరకు ఈ మాట ఎంతో వింతగా తోచిందన్నా ఆశ్చర్యం చెందనక్కరలేదు. అయితే, ఎంత వింతైనా ఇది మనమార సంతోషించదగిన వింత. ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యుల సమైక్యతకు, సమయజ్ఞతకు, సముదాత్తతకు మచ్చుతునకగా, మకుటాయమానంగా పరిగణించదగిన వింత.

శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షపీఠ మధిష్ఠించడం కారణంగా మొత్తం దేశానికి మేలు కలిగినా, ఆంధ్రరాష్ట్రానికి లోటు వాటిల్లగలదేమో నని మొదట మేము అనుమానించిన మాట యథార్థమే. కాని, నాయకుని ఎన్నిక సందర్భంలో ఆంధ్రకాంగ్రెసు శాసనసభ్యులు ప్రదర్శించిన ఐకమత్యాన్ని, పాటించిన రాష్ట్ర సంక్షేమాన్ని బట్టి ఆదిలో మాకేర్పడిన అనుమానలేశంకూడా ఇప్పుడు అంతరించింది.

ఆంధ్రులు తమలో తాము పోరాడుకుని అన్యులచే చెప్పించుకొనేవరకు స్వీయ క్షేమాన్ని కానలేరనే అపవాదు పటాపంచలైంది. అతుకు అతుకే కాని, ఆంధ్ర, తెలంగాణాల హృదయాలు ఏకంకావనే శకునపక్షుల జోస్యాలు నిరాధారాలని తేలినవి. ఆంధ్ర విజయపతాక అఖిల భారత కాంగ్రెసు వేదిక పైవలె, హైదరాబాద్ ప్రభుత్వరంగంపై కూడా ఇతోధికంగా, వైభవోపేతంగా వెలయగలదని రూఢమైంది.

నలభై వసంతాలైనా పూర్తి కాని ప్రాయంగల శ్రీ సంజీవయ్య యావద్భారతవర్షంలో, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రు లందరిలో చిన్నవాడు. వయస్సుకు చిన్నవాడే కాని, బుద్ధి వికాసంలో, పరిపాలనానుభవంలో, నిరాడంబరమైన దేశసేవానురాగంలో పెద్దలకు దీటైనవాడు.

అంతకంటె మరొక విశేషం. ఇంతవరకు భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వంకూడా హరిజన ముఖ్యమంత్రిని కలిగివుండలేదు. అట్టి గౌరవాన్ని ముందుగా తాను దక్కించుకుని, అన్య రాష్ట్రీయులకు మార్గదర్శులు కావడం ఆంధ్రులకు గర్వకారణం.

నాయకుని ఎన్నిక విషయంలో కడపటి క్షణంవరకు ఏకగ్రీవాను మోదం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డిగారు చేసిన శపథానికి వారిని అభినందిస్తున్నాము. తమ తమ బలాలను కూడకట్టుకుని కడవరకూ పటుదల చూపినా రాష్ట్ర శ్రేయస్సునే కాంక్షించి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారలు పోటీ నుంచి విరమించుకుని శ్రీ సంజీవయ్యగారిని బలపరిచినందుకు మరింతగా వారిని అభినందిస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్ భావిభాగ్యోదయానికి ఇది శుభసూచకంగా తలపోస్తున్నాము.

రొడీషియాలో జాతి విచక్షణ

భారతీయ వ్యాపారస్తుని అనుభవం

శాలిస్బరీ, దక్షిణరోడీషియా, జనవరి 5:— బులవాయో హోటళ్లలో బస చెయ్యడానికి అక్కడి హోటళ్లు నిరాకరించినందున ఎస్. కె. గుప్త అనే భారతీయ పూలుమిల్లు మేనేజరు నేడు విమానంలో శాలిస్బరీకి వచ్చి ఒక హోటల్లో బస చేశాడు.

బులవాయోలో తనకు జరిగిన అమర్యాద రొడీషియన్ ఫెడరేషన్, ఇండియాల మధ్య వాణిజ్యానికి నష్ట దాయకం కాగల దని శ్రీ గుప్త అన్నారు.

''నగరంలో వుండడానికే వీలులేకపోతే వర్తకం చెయ్యడం ఎలాగ?'' అని శ్రీ గుప్త ప్రశ్నించారు. తాను ప్రపంచం అంతా పర్యటించానని, ఇటువంటి అవమాన కరమైన ప్రవర్తనను ఎక్కడా చూడలేదని కూడా శ్రీ గుప్త అన్నాడు. ఆయన రేపు న్యాసాల్యాండ్‌కు బయలుదేరి వెడుతున్నారు.

ఒంగోలు నీటి సరఫరా సంఘం

నీటి ఎద్దడి నివారణకు కృషి

ఒంగోలు, జనవరి 5:— ఒంగోలు నీటిసరఫరా సంఘం సమావేశం శ్రీ చెరువు సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతను జరిగింది. ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు.

నీటి ఎద్దడి నివారణ సాధన కొరకు ప్రభుత్వం వద్దకు పురపాలక సంఘం తరపున వెళ్లనున్న సంఘంతో సహకరించి,ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి నివేదించుటకు ఒక రాయబార వర్గాన్ని ఏర్పర్చుటకు సమావేశ కర్తలకు అధికార మిచ్చారు.

రాయబార వర్గంలో పాల్గొనుటకు ఒంగోలు వర్తకుల సంఘం తరఫున ఒకరిని పంపించ వలసిందిగా వర్తకుల సంఘాన్ని కోరారు.

శ్రీ చావలి కోటయ్యను నీటి సరఫరా సంఘంలో సభ్యులుగా కో—అప్టు చేసుకొంటూ తీర్మానించారు.

కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గం

మచిలీపట్నం, జనవరి 5:— కృష్ణాజిల్లా కాంగ్రెసుకు ఈ క్రింది కార్యవర్గాన్ని అధ్యక్షుడు శ్రీ మేకా రంగయ్యప్పారావు ప్రకటిస్తున్నారు.

మరుపిళ్ల చిట్టి, పిన్నెంటి పమిడేశ్వరరావు, చెన్నుపాటి రామకోటయ్య, తమ్మాబత్తుల లక్ష్మీనరసయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, మండలీ వెంకట కృష్ణారావు, వేముల కూర్మయ్య, మాగంటి రామయ్య, పేట బాపయ్య, కమ్మెల అప్పారావు, శ్రీమతి వల్లభనేని కమలకుమారి, లంక కనకయ్య, పడ్డి రంగారావు, గుత్తా వెంకట సత్యనారాయణరావు, ఇటూరి కోటేశ్వరరావు, సుంకా కృష్ణమూర్తి, బండి తిరుపతయ్య గారలు.

హైదరాబాదు, జనవరి 6:— విశాఖజిల్లాలో ఈ క్రింది స్థలాలలోని డిప్యూటీ తాసిల్దారు ఆఫీసులను తీసేసి, ఆయా తాలూకా ఆఫీసులలో జనవరి 1 వ తేదీనుంచి కలిపివేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తరువులు పంపింది. ఆయా స్థలాలకు సంబంధించిన తాలూకా ఆఫీసుల పేర్లువి:

(1) కొతారట్ల సర్సీపట్నం (2) సబ్బవరం అనకాపల్లి (3) భోగాపురం—భీమునిపట్నం (4) కోడూరు—చోడవరం (5) నక్కపల్లి యెలమంచిలి (6) గజపతినగరం—విజయనగరం (7) లక్కవరపుకోట—శృంగవరపుకోట.

సంస్మరణం: శ్రీ గురజాడ అప్పారావు

శ్రీ వంగోలు ముని సుబ్రహ్మణ్యం

(నిన్నటి సంచిక తరువాయి)

మానవపరిస్థితులు ఉన్నవి యున్నట్లు వ్రాసిన యెడల కొందరి నైతికదృష్టి భావములకు కష్టముగా నుండక తప్పదు. కవి ఎంత కళాపై పుణ్యముతో నట్టి కావ్యములు వ్రాసినను పైన చెప్పిన విధముగనే యుండును. నీ పినతండ్రి ఒంగోలు పట్టాభిరామమూర్తి సాంగత్యఫలితముగ నీకు అవినీతి అనిన పరమ అసహ్యము, దుర్భరము. వేశ్య అనిన నీకు అతిభయావహమగు విషయము. ఇట్టి సునిశితమగు దృష్టి యుండినందుకు నాకు సంతోషమే. అందువల్లనే ఈ విషయములు నీతో నేను వాదనచేయుటకు ఇష్టపడను. నీ వయస్సుకు మించిన జ్ఞానవంతుడవు నీవు.

కవితాన్యాయము (పొయటిక్ జస్టిస్) అనునది పూర్వముండిన విధముగా నిప్పుడు గ్రహింపబడుట లేదు. మానవజీవితమును నేను చిత్తరువు వ్రాయుచున్నాను. కళాచతురతతో ఆదర్శప్రాయముగా నేను మానవజీవితమును నిరూపించుచున్నాను. కవితాకళకు నేను భృత్యుడనే గాని, సంఘమునకు కూడా నేను కొంత బాధ్యత వహించియున్నాను. కనుక చదువరు లోకవిధముగ ప్రశ్నించవచ్చును. నా కావ్యమునందు పాపమును గాని, దుర్బుద్ధతను గాని నేను ఆకర్షణీయముగా జేసితినా? నేనెంత మాత్రమును అట్లు జేసినవాడను గాను! కన్యాశుల్క ప్రథమ ముద్రణమునందు మధురవాణి ఎట్టి వన్నెలును లేని దోషియు, పాపియునై యుండెను. ఈ రెండవ ముద్రణమున ఆ పాత్ర సంపూర్ణముగా మార్చి వ్రాయబడియున్నది. మధురవాణి నాకే యిప్పుడు పరమానందమును గొలుపుచున్నది. కడపటి అంకములో దానిని పూర్తిగా సంస్కరించియున్నాను. ఇకను నీకును నాకును తగాదా అవసర ముండదు.''

(కన్యాశుల్కముయొక్క యిప్పటి స్వరూపమునకు నేను బెంచిన వివాదమే కారణమని దీనివల్ల తెలియుచున్నది.)

''నా కన్యాశుల్క నాటకము పైకి ప్రత్యక్షముగా గనుపడకపోయినను దృఢతరముగు నైతిక ప్రయోజనము కలిగినదై యున్నది. ఈ నాటకమునందు నేను మానవజీవితముతో చెల్లాటలాడుట లేదు. మానవజీవితమును నేను తృణీకరించుట లేదు. మానవజీవితము కడు ప్రాముఖ్యమగునదియు, ప్రతి ఒక్కడును బాధ్యతవహించి సుఖవంతముజేయు ప్రయత్నములు చేయవలసినదియు నని నా మతము. కన్యాశుల్కమును మొదలునుండి చివరివరకు నిట్టి బాధ్యతాయుత భావముతో వ్రాసియున్నాను. హాస్యరసభూయిష్ఠము, పలుమారు నవ్వులు బుట్టించు నాటకమును ఇట్టి భావముతో నడుపుట సులభమైన పని గాదు.

వేశ్యాస్త్రీకూడ ఒక మానవవ్యక్తి అని మరువకుము, ఆమెయొక్క సుఖ దుఃఖములు, నీయొక్కయు నామెయొక్కయు సుఖదుఃఖము లెంత గణనీయములో, అంతగణనీయములు. సంఘమునందు స్త్రీలలోనూ, పురుషులలోనూ ఎన్ని వేలమంది వ్యభిచరించువారు లేరు? వివాహములుచేసుకొనియుండు వారిట్లు అసంఖ్యాకులు వ్యభిచరించుచుండ వేశ్యయగు స్త్రీ వారలకన్న ఉత్తమురాలు కదా! వేశ్య అనునది సంఘమును మోసగించుటలేదు. దాని జీవితమున నిజమగు ప్రమాణముతో నడచుచున్నది గాని అబద్ధపు ప్రమాణములతో నడచుట లేదు. అది వివాహ ప్రమాణమును భంగపరుచుటలేదు.

నిజస్థితి చూడగా నిట్లున్నది: జంతు జీవనమునకు వ్యతిరిక్తమయినది మానవజీవితము. ఇట్టి మానవజీవితము సృష్టి మొదలు పొందిన వివిధ పరిణామములను నిరూపించు శాస్త్రము ఇంగ్లీషున ఆంత్రోపాలజీ అందురు. ఆ శాస్త్ర విమర్శ ప్రపంచమున ఎక్కువ అగుకొలదిని సాంఘిక భావములు కాలానుగుణ్యముగా మార్పుకొనవలసిన అవశ్యకము యేర్పడుచున్నది. ప్రత్యక్షముగ గనుపడు విషయములను దాచుకొని కప్పిపెట్టుటవల్ల ప్రయోజనము లేదు. స్త్రీపురుష బంధమునకు అనవసరముగు ప్రాముఖ్యత యిచ్చుటలో అర్థమేమి? సాంఘిక పరిణామమునందు వివాహమను సంస్థవల్ల సంఘమునకు కూడిన మహోపకారమును నేను గమనించకపోయినవాడను కాను. గడచిన రెండు శతాబ్దములలో మనుష్యజాతి అనేకవిధముల విజ్ఞానాభివృద్ధి జెందియున్నది. ప్రాచీనభావములను, ప్రాచీన ఆదర్శములను బుద్ధిమంతులు నూత్న దృష్టితో పరీక్షించుచున్నారు. వివాహమను సంస్థ మానవ సంఘాభివృద్ధికి మిక్కిలి తోడ్పడినది నిజమే. అయితే, వివాహ బంధము దుర్భేద్యమను సూత్రము ఎన్ని ప్రబలమైన ఘోరములకు కారణమయి యున్నదో గమనించుము. ఇంతియే కాదు. ఇంగ్లీషువారు వివాహ సంబంధమును సివిలుకంట్రోలు క్రిందకు తెచ్చుకొని యున్నారు. ఇంగ్లీషువిద్వాంసులు, కవులునగు షెల్లీ—జార్జిఎలియట్ అనువారు వివాహమనుభావమునే ఎగరగొట్టి వేసియున్నారు. ఆధునిక స్త్రీ మానవచరిత్రమును తిరుగ వ్రాయుటకు సమకట్టి యున్నది.

సారస్వతమందలి ఉత్తమ కల్పనలలో నేటి కాలమందు శృంగారకథానికకు ప్రాముఖ్యత తొలగిపోవుచున్నది, తగ్గి పోవుచున్నది. స్త్రీపురుషుల ప్రేమ బంధమును గురించి సారస్వత కావ్యములయందు ఎందుకు నిరంతరము భేదభావములు కనుపడుచున్నవియో యోజింపుడు. స్త్రీ పురుష ప్రేమ సంబంధ పరిభాషలో యొకవిధమగు అసభ్యత కనుబడుచున్నది. ఒక మాటకు జవాబు చెప్పండి—ఒక సుందరయువకుడు కళాకాంతులు కోల్పోయిన ఏబది సంవత్సరముల వయసుగల సుందరిని ఏల ప్రేమింపడు? ఘుమఘుమ లాడుచూ సాగల్పారుభోజనపదార్థములును, సువాసనల వెదజల్లు వికసించిన రోజా పుష్పములు ఎట్లు ఇంద్రియముల నాకర్షించుచున్నవో అట్లే యొక సుందరయువతియు ఇంద్రియముల నాకర్షించుచున్నది. చలిదియన్నమునుగాని, వాడిపోయిన గులాబీపువ్వును గాని, నీవు లక్ష్యపెట్టవుకదా! అట్లే ముదుసలి సుందరినికూడా నీవు యిష్టపడవు. భోజనపదార్థము కుళ్ళుచున్న దనికాని, గులాబిపుష్పము ఎండి పాడియ్యైపోయిన దనిగాని మీరు చెప్పుటలో అట్టి వస్తువులు రసవంతములుగను, మనోహరములుగను మండు కాలముతోనాటిని గ్రహింపకూడదని యర్థము లేదు. పదాంతియొక్క ''జీవితము క్షణ భంగురము, సౌందర్యము అశాశ్వతము'' అను సిద్ధాంతములు ఇంద్రియ సుఖములు విడవడగిన పనులకు తగిన కారణములు కావు. బాగుగా యోచించిన యెడల అట్టి వాదములవల్ల అట్టి సుఖములు అనుభవింపదగినవియే నని ధ్వనపడగలదు. దోషమెప్పుడున అతిలోలత్వములో నుండును. అతిలోలత్వముయొక్క ఫలితములు వెంటనే కనబడును.

మానవ జీవితములోగాని, సారస్వత కల్పనలగాని స్త్రీపురుష సుఖములకు తదుచితస్థానము లుండవలెను. అట్టి విషయములకు మనము అనుచిత ప్రాధాన్యమిచ్చినందున అనేక చిక్కులు కలుగుచున్నవి. రోమునుడగు కేటో యనువాడు తనభార్యను ఎవరికో బదులు యిచ్చినట్లున్నది. మా కావ్యములు, ఇతిహాసములు, పురాణములు జదువుడు. ఇట్టివి ఎన్నియో గలవు.

స్వతస్సిద్ధమగు సంగతులను నీవు దాచవద్దు: మభ్యపెట్టవద్దు — అని నిన్ను కోరుచున్నాను. డాక్టరు రోగికి శస్త్రచికిత్స జేసిన విధమున సంఘ విషయములలో రుగ్మతగల చోట్ల కత్తి దీసికొని లోతుగ గోసి, అందలి వివిధ భాగములను విడదీసి పరీక్షింపుడు. మనము మూర్తీభవింప జేయవలసిన ప్రేమ మానవప్రేమ. అదియే ఏసుక్రీస్తు బోధించినది. ఏసుక్రీస్తు జీవించియుండిన కాల దేశ పరిస్థితులకు దగినట్లు మానవ ప్రేమయను భావము నాతడు అప్పట్లో బోధించి యుండెను. అట్టి భావమునే ఇంగ్లీషు కవీశ్వరుడగు షెల్లీ అనువాడు 'కవితా విలాసము' అని జెప్పియున్నాడు. దానినే బుద్ధదేవుడు 'సనాతన మతము' గ ఉపదేశించి యున్నాడు. హిందూదేశమునుండి బౌద్ధమత మెప్పుడు తరిమివేయబడెనో అప్పుడే ఈ దేశము అధ్యాత్మిక ఆత్మహత్య చేసుకొనియెను.''

ఈ యుత్తరము వచ్చిన తరువాత తిరిగి నేను కన్యాశుల్కమును చదివితిని. ఈ యుత్తరమున వ్రాసిన పరీక్షాసూత్రము నేను ''పాపమునుగానీ, దుర్బుద్ధతనుగానీ ఆకర్షణీయముగా జేసితినా?'' అని పంతులవారు నన్నడిగెరి. సంఘము నందున్న దుర్నీతిని శస్త్రవైద్యుడు వ్రణచికిత్స చేసిన విధమున ముక్కలుగా గోసి, కన్నీరు కార్చించి, పొట్టబగుల నవ్వించి, కావ్యముయొక్క యుద్దేశ్యము నిర్వర్తించి, సంఘమును అవిషయముతో సంస్కరించిన మహానుభావుడు పంతులవారు.

పంతులవారు ముందు జరుగబోవు సంగతుల నిరూపించిన జ్యోతిష్కుడు. ''మోడరన్ వుమన్ విల్ రీరైట్ హ్యూమన్ హిస్టరీ'' ఎట్టి ప్రగల్భమగు వాక్యము? ఈ వాక్యము 1909 వ సంవత్సరములో వ్రాయబడినది. అప్పుడు స్త్రీలకు విద్యలేదు. ఉద్యోగములు లేవు. శాసనసభలయందు స్థానములు లేవు. అంతర్జాతీయ రాజకీయ సంస్థలలో హిందూస్త్రీకి స్థానముండగలదని స్త్రీలుగాని, పురుషులుగాని కలలోనైనా అనుకొని యుండలేదు. నేడు సరోజినీదేవియు, విజయలక్ష్మీ పండితయు దేశచరిత్రను తిరుగ వ్రాసిరో లేదో చదువరులే గ్రహింతురు గాక!

మరియొక యుత్తరము

స్త్రీ పురుషులు ప్రపంచమునం దున్నవరకు ఈ రెండుజాతుల పరస్పరసాంఘిక ఉజ్జీవనము సంఘమే సర్దుబాటు చేసుకొనుచున్నది. పంతులవారు వాడినమాట రీఏడ్జస్ట్‌మెంట్ సొంపుగ నున్నది. ఈ విషయమే తరువాత మరియొక యుత్తరమున పంతులవారు విశదీకరించి యున్నారు.

I want that sexual relations should be thoroughly analysed, shutting out the red light of conventional sentiment from the laboratory. View it biologically and historically, and learn to rate it at its true value. You love truth in life. Why don't you love truth in sentiment? I can imagine what thraldom woman has suffered under man. Can't you? Try to imagine what wives think of poor husbands, ugly husbands, bad husbands, and weak husbands. Study married life around you. You will perhaps ask, what of bad wives, ugly wives, etc.? But they are slaves, and we expect a higher kind of purity from them than they from us. That makes all the difference. Suppose, you actively abhor all men who are not pure. How many of your friends will be left for you? If woman is unhappy because man expects more than woman can give, man is unhappy because woman cannot admire him as he could wish. What is jealousy? A husband is not beautiful. A woman cannot admire his person. She cannot help admiring a beautiful stranger. But that she should not. How impossible? A husband is a fool, but the wife must admire his wisdom! You can enlarge.

* * *

I view the sexual question like this. There are laws imposed by society. It is our duty to respect them. Such a law is the law that regulates sexual relations. It is a crime to violate it, except when you feel that the social law is defective, and you want to reform it, openly of course. If you obey the law, you should not be debarred from scrutinising it, if need be. I admire the sentiment of purity. But what is the extent or the exact nature of the sentiment, its genisis and working? And wherein lies that purity? I believe that the present social laws set up an unattainable standard, and lapses are numerous. It is time we tell the truth to ourselves. I dilate because my next play touches this problem.

దీనికి అనువాదము

''స్త్రీ పురుష సంబంధ వ్యవహారములు సంపూర్ణముగా విడదీసి పరీక్షింపవలసినదని నా యభీష్టము. ఇట్లు పరీక్షించుటలో ఫొటోగ్రాఫు తీయువాడు తన పెట్టెలోనికి ఎర్రకిరణముల నెట్లు రానియ్యకుండా జాగ్రత్తపడి పరీక్షించునో అట్లే అనుసూతముగా, మన మనస్సున నాటుకొని బోయిన మనోభావములను పరీక్షాస్థలములోనికి రానివ్వకుండా మనము పరీక్షింపవలెను. శారీరశాస్త్ర సూత్రములను గమనించి పరీక్షించవలెను. చారిత్రకదృష్టితో పరీక్షింపవలెను. ఇట్లు పరీక్షించి, నిజమగు నిర్ణయములు చేయవలెను. మానవజీవితము విషయములో నీవు సత్యమును ఆరాధించెదవుగదా! పైన చెప్పిన విధమున అనుసూతముగా మనస్సున నాటుకొనిపోయిన మనోభావములయందలి సత్యమును నీవు ఏల అన్వేషింపవు? పురుషుని క్రింద స్త్రీ యెటువంటి బానిసత్వము ననుభవించుచున్నదో నేను వూహించగలను. స్త్రీలు తమభర్తలు నేరవారైనవారినిగాని, కురూపులగువారినిగాని, దుష్టులగువారినిగాని, బలహీనులయినవారినిగాని ఊహాయుకులగు వారిని గానీ గురించి యెట్లు తలచుకొనుచుందురో కొంచెమని వారువూహించుకొనుటకు యత్నింపుడు. నీ చుట్టు నుండు భార్యాభర్తల జీవితములను జాగ్రత్తతో విమర్శించి చూడుడు.

దుష్టులగు భార్యలు, కురూపులగు భార్యలు ఉన్నవారు లేరా అని నీవు అడుగవచ్చును. అట్టి స్త్రీలు బానిసలు. స్వతంత్ర హీనలు. భార్యలు తమ భర్తలయందు దుండగోరు సద్వర్తనముకంటె ఎక్కువ సద్వర్తనము భార్యలందు భర్తలుండగోరుచున్నారు. ఇదియే స్త్రీలకు, పురుషులకు నుండు వ్యత్యాసము. పురుషులలో నీకు ఎంతోమంది స్నేహితు లున్నారు కదా! వారిలో సద్వర్తన పరులుగాని, వారలనందరిని ద్వేషించెదవన్న దీక్షతో వారల గుణగణముల పరీక్షించెదవుగాక! నీ స్నేహితులలో అట్టిపరీక్షలో సద్వర్తనులుగా నిలుచువారెందరుండగలరో లెక్కింపుడు. పురుషుడు కోరునంతటి సుగుణసంపత్తి వాని కివ్వజాలక స్త్రీ దుఃఖభాగిని అగుచున్నది. పురుషుడు కోరుకొనునంత విశ్వాసభక్తితో స్త్రీ తనను ఆరాధించుటలేదని పురుషుడు దుఃఖపడుచున్నాడు. ఈర్ష్య అనగా నిదియేగదా! ఒకభర్త అందగాడు కాదు, అతనిభార్య ఆతనిని మోహింపజాలదు, అందగాడగు అన్యుని ఆమె మోహింపకుండుట నామెకుసాధ్యముకాదు. అట్లు ఆమె చేయుటకు వీలుపడదు. ఎంత దుస్సాధ్యము! ఒక భర్త బుద్ధిహీనుడు అయినను అతని విజ్ఞానమును భార్య కొనియాడితీరవలెను. ఈ విధముగా విస్తరించుకొనవచ్చును.

స్త్రీ పురుష సమన్వయ నేనిట్లు నిరూపించదలచినాను. సంఘము కొన్ని ధర్మములను నిర్ణయించియున్నదికదా! అట్టి ధర్మములను మనము గౌరవించవలసినది. మనకు విధియై యున్నది. స్త్రీ పురుషుల పరస్పర సంబంధముల నియమించుధర్మములు కొన్ని యున్నవి. అట్టి ధర్మముల నతిక్రమించుట నేరము, దోషము. కానీ ఒక సాంఘికధర్మము లోపభూయిష్ఠమయినదనియు దానిని సంస్కరింప వలెసినదనియు నీవు నిక్కముగ నమ్మినవాడ వగునెడల అట్టి ధర్మమును నీవు అతిక్రమించ వచ్చునుగాని అట్టిపని బాహాటముగ చేయవలెను. రహస్యముగా జేయరాదు. అట్టి ధర్మమును నీవు అనుసరించుచు నున్న యెడల అవసరమైనప్పుడు దాని యుక్తాయుక్తముల నీవు స్వంతముగా విమర్శించి పరీక్షించుటకు నీకు ఎట్టి ప్రతిబంధకము నుండకూడదు. నీతి నైర్మల్యభావముల నేను కొనియాడుదును. అయితే అట్టి భావములయొక్క నిజస్వరూపమెట్టిది? దాని పుట్టుక యెట్టిది? దాని నడక ఎట్టిది? ఆలోచించవలసి యున్నది. అట్టి నైర్మల్యము ఎక్కడ యున్నది? ప్రస్తుతము అమలులోనున్న సాంఘిక ధర్మములు అందరాని ఆదర్శముల నిర్ణయించి యున్నవని నా నమ్మిక. అట్టిఆదర్శములజేరజాలక జారిపోవుటయు అసంఖ్యాకములు, మన మనస్సాక్షికి సత్యము మనమే జెప్పుకొనవలసిన సమయము ఆసన్నమయినది. ఈ విషయము కొంత విస్తరించి వ్రాసినాను. ఎందుకనగా నేను వ్రాయుచుండు రెండవ నాటకమునందీ భావములన్నియు నిరూపించదలచియున్నాను.''

బిల్హణ చరిత్రము

వారు వ్రాయుచుండిన రెండవ నాటకము బిల్హణ చరిత్రము. అది అచ్చుపడినట్లు తోచదు. నాకు వారు వ్రాసినయొక ఉత్తరములో నిట్లున్నది.

"I am engaged in writing a drama on the story of Bilhana, to show that spoken dialect lends itself to the expression of higher emotions."

అనగా ''నేను ఇప్పుడు బిల్హణ చరిత్ర మనునాటకము వ్రాయుచున్నాను. వాడుకభాష ఉన్నత మనోభావముల నిరూపణకు చక్కగ ఉపకరించగలదని ఈనాటకములో నేనువిశదపరవ దలచి యున్నాను.''

వాడుకభాష

గురజాడ అప్పారావు పంతులవారు తెలుగున వాడుక భాషా ప్రచారమునకు మూల పురుషుడని లోక విదితముగని, నేను పయిన వారి యుత్తరములలో నుండు దీర్ఘ వ్యాసముల వల్ల నిరూపించిన, వారి ఇంగ్లీషు సారస్వత పరిచయము గాని, ఆంత్రోపాలజీ, బయాలజీ, సోషియాలజీ మున్నగు శాస్త్ర సూత్రములు తెలుగు కావ్య రచనలకు అన్వయింపజేయుటగాని, వారు వ్రాసియుండు కావ్యములు వాస్తవిక రచన అను విధానముననుసరించి యుండుట, కళా చాతుర్యమును సాంఘిక సంస్కరణ దృష్టిని రెంటిని మేళవింపజేసి అప్పారావు పంతులు కన్యాశుల్కము రచించి యుండిన సంగతి గాని బహుమందికి దెలియదు. ఇట్లు కావ్యమునకు శాస్త్రీయదృక్పథము నిచ్చి అట్టి కావ్యము బహుజనోపయోగకరము జేయవలయునన్న అట్టి కావ్యమును వాడుక భాషలో వ్రాసి తీరవలయును. ఇది గమనింపని వారికి కన్యాశుల్కము బూతు పంచాంగము. కన్యాశుల్కమువంటి కావ్యము వ్రాయవలయునని ఎందరో వెనుక అర్ధ శతాబ్దమునుండియు జేయుచున్న ప్రయత్నములు నేను జూచి నవ్వుకొనుచున్నాను. వాడుక భాషలో వ్రాసినంత మాత్రాన అప్పారావు పంతులంత వారలమైనామని అట్టివారి అభిప్రాయము. వాడుక భాషయనగా గ్రామ్య భాషయని మరి కొందరి నమ్మకము. వాడుక భాషయనగా పంతులవారి నిర్వచనము నాగరకులు మాట్లాడు భాష. నాకువ్రాసిన యొక యుత్తరములో నిట్లున్నది.—

"I want young men like you to create a good tradition of good writing in polite spoken speech."

అనగా ''నీవంటి యువకులు, నాగరకులు మాట్లాడు భాషలో చక్కని వ్రాతలువ్రాయుట యను విధానమును, నిర్మాణము జేయవలయునని నాయాశయము.'' వారు నాతో అనేక మార్లు ఇట్లు ముచ్చటించి యుండిరి. ''ఒక గొప్ప సంస్కృత పండితుడు గాని, ఆంధ్ర పండితుడు గాని తన ఇంటి యందు తన భార్యతోగాని, బిడ్డలతోగాని స్నేహితులతో గాని మధురమైన స్వాభావిక నాగరిక భాష యగు తేట తెలుగున మాట్లాడును గదా! అట్టి భాషలో వ్రాయుట కాతడు ఎందుకు సిగ్గుపడుతాడు?''—పంతులవారి పద్ధతిన తేట తెలుగు వాడుక భాషలో వ్రాయుట, మనమనుకున్నంత సులభమైన పనిగాదు.

నీలగిరి పాటలు

పంతులుగారి కవితాకౌశలము నీలగిరి పాటలలో నెక్కుడుగ గనుపడుచున్నది. ఉదకమండలమందు వారు తరుచుగ నుండుట తటస్థించుచున్నందున అచ్చటి ప్రకృతివైచిత్ర్యము మనసున నాటి కవితా ధోరణి పొర్లినందున బయల్పడిన పాటలు. ఇప్పుడా పాటలను నేను మరచి వున్నాను గనుక విశేషించి వ్రాయజాలకున్నాను. వారు నాకు వ్రాసిన ఒక లేఖలో నిట్లు వ్రాసియున్నారు. ''నీలగిరి పాటలు పుస్తకము నీకు చేరివుండునని తలుస్తాను. చేరియున్న యెడల నీవు నా కన్యాశుల్క నాటకమునకు విమర్శ వ్రాయునపుడు నీలగిరి పాటలకు గూడ విమర్శ వ్రాయుము.'' వారి ఆజ్ఞానుసారము కన్యాశుల్కనాటకమునకును, నీలగిరి పాటలకును గూడ నేను 1909—1910 సంవత్సరములో విమర్శలు వ్రాసియుంటిని. హిందూ పత్రికలో ప్రచురణ అయ్యెను గాని, కాపీ యిప్పుడు నావద్దలేదు.

వారిప్రతిభ బాగుగ బయల్పడలేదు

అప్పారావు పంతులు కంటె, సన్నని మానవుని నేను జూడలేదు. వారు రెండుమూడు షర్టులు, రెండుమూడు కోట్లు వేసుకుంటే ఒక ఆకారంగా నుండేవారు. వారి ఆరోగ్యము యెప్పుడును తృప్తికరముగ నుండుట లేకపోయెను. వారి యుద్యోగము వారికి కొంచెమైన వెసలికనిచ్చునది గాకుండెను. ఈ మున్నగు కారణములవల్ల వారు తలపెట్టిన గ్రంథములన్నియు పూర్తియగుటకు అవకాశము లేకపోయెను. నేను వారితోగూడ రెండు సంవత్సరములు జేసిన సారస్వత కృషి అకస్మాత్తుగ విడిచివచ్చునట్లు తటస్థించెను. అట్టి అసంపూర్తియైన కృషి అక్కడనే అంతరించెను. ఇందులకు వారు వగచుచు నాకు వ్రాసినయుత్తరములో నిట్లున్నది. ''నీవు విజయనగరములో నుండిన యెడల మనము చేయజాలిన పని యెన్నియో వుండునుగదా!''

అమ్మకం పన్ను సవరణ బిల్లు

:x:

వాణిజ్య మండలుల సమాఖ్య: అధ్యక్షుడు శ్రీ త్యాబ్జీ విమర్శ

హైదరాబాదు, జనవరి 6:— ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సి. యస్. త్యాబ్‌జీ నిన్న అమ్మకపుపన్ను సవరణలబిల్లు విషయమై రాష్ట్ర ఆర్థికమంత్రికి సమర్పించిన విజ్ఞప్తిలో అమ్మకపు పన్ను ఉద్యోగులు వర్తకుల ద్రవ్యాన్ని తనిఖీచేయడం, అధికారులు నిర్ణయించిన పన్ను విషయమై కోర్టులకు అపీలుచేసే అవకాశాన్ని నిషేధించడంపట్ల నిరసన తెల్పారు.

అధికారాలను ఉద్యోగుల ఆధీనం చేయడం వల్ల ప్రభుత్వానికి ఎటువంటి లాభమూ లేకపోవడమే కాకుండా, ప్రభుత్వపు హోదాకూ, గౌరవానికీ భంగం వాటిల్లగలదని అన్నారు. ఇందువల్ల సామాన్యపౌరుని ప్రజాస్వామిక హక్కులకు భంగంకలగడమే కాకుండా, ఈ ఉద్యోగుల దయా దాక్షిణ్యాలపై వారి బ్రతుకులు ఆధారపడవలసి వస్తుందని, అందులో కొందరు ఉద్యోగులు పూర్తి అనుభవం లేనివారవడంవల్ల పనులు సక్రమంగా సాగవని శ్రీ త్యాబ్‌జీ అన్నారు.

ఈ బిల్లులో 13 వ నిబంధన ప్రకారం వర్తకుల ద్రవ్యాన్ని తనిఖీచేసే పద్ధతి అనవసర ఇబ్బందులకు కారణమవుతుంది. అదీగాక, రోజులో ఏక్షణాన్నయినా పద్దులను చూపడానికి వర్తకులు సిద్ధపడలేరు. సాయంకాలం వేళల్లో మాత్రమే ద్రవ్యాన్ని లెక్కచూసుకొంటారు. ఇక చిన్నవర్తకులు సాధారణంగా ప్రతిరోజూ పద్దులు చూసుకోరు. అవకాశాన్ని, అవసరాన్ని బట్టి తీరికవేళల్లో లెక్కలు వేసుకుంటారు. ఎందువల్లనంటే అమ్మకం సాగిస్తున్న ఒక్కవ్యక్తే అన్నిపనులూ చూస్తుండాలి. అంత చిన్న వర్తకులకు ప్రత్యేకకోశాధికారిని, గుమాస్తాను ఏర్పాటుచేసుకునేందుకు స్తోమతు చాలదు.

ఇక రెండో విషయం: ద్రవ్యమంతా ఒక్క అమ్మకం వల్ల లభ్యమైనదీ అయి ఉండదు. ఒకొక్కప్పుడు వాటాదార్ల రక్షణకోసం డబ్బు వర్తకుల దగ్గర దాచుకొంటారు. కొంత ద్రవ్యం విడుదల చేయవలసిన వస్తువులకు అడ్వాన్సుగా వస్తుంది. అయా పద్దులన్నీ అమ్మకపు పద్దులలో కాకుండా ''అనామతు చిట్టా'' లలో చేరుతాయి. ఒకొక్కప్పుడు కుటుంబ స్నేహితులుగాని, బంధువులుగాని ద్రవ్యాన్ని దాచుకోవచ్చు.

అమ్మకపు పెరుగుదలను దాచిన దొంగవర్తకులవిూద సత్వరచర్యను తీసుకొనడానికి ఉద్యోగులకు సర్వాధికారాలూ ఉన్నాయి. పద్దులను చూసిన వెంటనే వర్తకులు కన్ను కప్పుతున్నదీ లేనిదీ వెంటనే పోల్చేయవచ్చు. ఎందుకంటే చిల్లరవర్తకులు తమసరకులన్నింటినీ టోకు వర్తకులదగ్గర్నుంచి తెచ్చుకొంటారు. టోకు వర్తకుల పద్దులన్నీ, ఉద్యోగులకు యిదివరకే తెల్సివుంటాయి. అందువల్ల యిదేమీ కష్టమైన పని కాదు. ద్రవ్యపుపద్దులను చూసేకంటె అమ్మకపు, కొనుగోలుదార్ల పద్దులను పోల్చిచూడడంవల్ల విషయాలన్నీ బోధపడతాయి.

విజ్ఞప్తిలో యిలా వుంది: ''పన్ను ఎగవేసే దొంగవర్తకుల ఉనికిని ఈ సమాఖ్య కాదనదు. కాని అకారణంగా ఉద్యోగులకు సర్వాధికారాలూ సంక్రమింపజేయాలన్న విషయాన్ని అంగీకరించదు. ప్రస్తుతంఉన్న అధికారాలనే చాలామంది అధికారులు దుర్వినియోగంచేస్తున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

ఆదాయపుపన్ను విధింపువిషయంలో అధికారుల నిర్ణయాలపై కోర్టుకు అపీలుచేసే హక్కును తొలగించే నిబంధనవల్ల వర్తకులు చాలా అసౌకర్యాలకు లోనుగావలసివస్తుందని సమాఖ్య భావిస్తున్నది. పన్నువిధింపు సహేతుకంగా ఉన్న పక్షంలో కోర్టులు ఎలాగూ కలుగజేసుకోవు. కాని యీ కొత్త నిబంధనవల్ల పన్నువిధింపు సహేతుకంగా లేకపోయినప్పటికీ ఎదిరించే అవకాశం ఉండదు. అధికారులదే తుదినిర్ణయం. ''ఈ నిర్ణయం పౌరుడి ప్రాథమిక హక్కునే భంగం పర్చడం కాకుండా, పరిపాలనావిధానానికే ముప్పు తెస్తుంది.''

అడ్డుతగుల్తున్న కష్టాలను ఎదుర్కొనడానికి కోర్టుల బహిష్కరణ ఎలా సహకరిస్తుందో సమాఖ్య అర్థంచేసుకొనలేకపోతున్నది. సాధారణంగా ఏ న్యాయస్థానం అవసరమయి, న్యాయం జరగని పరిస్థితులు మినహాయిస్తే మామూలు పన్నువిధింపుల విషయంలో కల్పించుకోదు. ఈ సమయాల్లో అధికారులు తమ పన్నుల విధింపు అక్రమపద్ధతిలో జరుగుతున్నదీ లేనిదీ గుర్తించే అవకాశం వుంటుందని సమాఖ్య భావిస్తోంది.

స్థానిక సంస్థల ఉద్యోగుల అసంతృప్తి

వేతనసంఘ నివేదికపై మంత్రికి విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 5:— ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం మునిసిపల్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచడాన్ని హర్షించినప్పటికీ, వేతనసంఘ నివేదికలో రెండవ భాగంలోని సిఫార్సులను అక్టోబరు 1959 నుంచి కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు వలెనే నవంబరు 1958 నుంచి ప్రవేశపెట్టవలసినదని తెలియ జేసింది. ప్రస్తుతం తమకు ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు లభించినా యిందు మూలంగా 11 నెలల అదనపు వేతనం నష్టమైందనీ ఈ విజ్ఞప్తి సారాంశం.

వేతన సంఘం నిర్ణయించిన ప్రకారం కాకుండా ఈ క్రింది ఉద్యోగాలకు మాత్రం అదనపు వేతనాలివ్వాలని విజ్ఞప్తిలో ఉంది. (వేతనసంఘం నిర్ణయం బ్రాకెట్లలో సూచన జరిగింది.)

అటెండర్లు 41—2—65 (30—1—45), స్పెషల్ గ్రేడుమేనేజర్లు 180 (150—300), అకవుంటెంట్లు 150 — 250 (140—200), ఎలక్ట్రికల్ అకవుంటెంట్లు 150— 250 (వేతన సంఘం నిర్ణయంలో లేదు), బిల్డింగు సూపరింటెండెంట్లు 100—200 (వేతన సంఘం నిర్ణయంలో లేదు)

జీవన వ్యయ సూచన ఆధారంగా నగర, ఇంటి అద్దెలలవెన్సులు పెంచాలని ఈ విజ్ఞప్తిలో అర్థించారు.

కొప్పరవాండ్రపల్లె రోడ్డు ప్రారంభోత్సవం

తిరుపతి, జనవరి 4:— చంద్రగిరి పంచాయితీ సమితి ప్రాంతంలో పర్యటించిన మైసూరు ప్లానింగు ఉపమంత్రి శ్రీ హెచ్. సి. లింగా రెడ్డి కొప్పరవాండ్ర పల్లెలో గ్రామప్రజలు వేసిన రోడ్డుకు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ. యం. పట్టాభి రామరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ. ఏ. సామిరెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 6:—

తాతా స్టీల్ ఆర్డినరీ	రు.	153.50
ఇండియన్ ఇనుము	రు.	22.84
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	762.00
బంగారం (మాఘం)	రు.	128.53
వెండి (మాఘం)	రు.	213.69
ఆముదాలు (మే)	రు.	168.87
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	196.50
లిన్‌సీడ్ (మే)	రు.	34.50
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	150.50
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		21.12

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 6:—

	రూ. నపై.
బంగారం మూసా	126.25
సావరిన్	83.25
వెండి 100 తు.	207.25
వెండి 1 తు.	2.12

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 6:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	177.00 నుండి 178.00
పీనట్	172.00 నుండి 173.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎఫ్. ఎఫ్. ఏ. రెడీ	350.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరుపత్తూరు) ఆముదాలనూనె (500పౌనులబారువ)	325—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
కొచ్చిన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	25—75

మద్రాసు బులియన్ మార్కెట్లు

మద్రాసు, జనవరి 6:—

సావరన్ (చిల్లర ధర)	83-8-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	128-14-0
మూసా బంగారంరెడీ (తులం)	126-4-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	215-8-0
,, (చిల్లరధర 1 (తులం)	2-3-0

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 6:—

బంగారం రెడీ	రు 127—12—0
,, ఫార్వర్డు	128—8—0
వెండి రెడీ	212—5—0
,, ఫార్వర్డు	214—1—0
సావరిన్	81—8—0

నేపాలులో రహదారుల అభివృద్ధి

—:x:—

రష్యా నిపుణుల ప్రాథమిక నివేదిక అందిన వైనం

ఖాట్మండు, జనవరి 5:—

దేశంలో తూర్పు—పడమరగా ఈ కొనసుంచి ఆ కొనవరకు రహదారి నిర్మాణాన్ని గురించిన ప్రాథమిక నివేదికను రష్యా సర్వేయర్లు నేపాలు ప్రభుత్వానికి అందజేశారు.

ఇంకా ఎక్కువ ప్రాంతాలకు విస్తరింపజేయాలని నేపాలు కోరితే ఈ రహదారి ఏడువందల మైళ్ళ పొడవు అవుతుంది. అదిగాక ఇంకా తక్కువ పొడవు కావాలంటే అది 519 మైళ్ళే వుంటుంది.

ఈ రహదారి దేశపు రెండు కొసలను కలుపుతూ పర్వతాలవెంట నిర్మాణం జరుగుతుంది. ఇలా సరాసరి రాక పోకలకు వీలైన మార్గం ప్రస్తుతం కాదు. దేశంలో ఒక భాగాన్నుంచి మరొక భాగానికి వెళ్లాలంటే భారత భూభాగాన ప్రవేశించవలసి వస్తున్నది.

నేపాలులో సోవియట్ యూనియన్ జరుపుతున్న మూడుకోట్ల రూపాయల ఆర్థిక ఒడంబడిక ప్రకారం నేపాలు ప్రభుత్వం తరఫున రష్యా నిపుణులు ఈ సర్వే జరిపారు. ఈ ఒప్పందం వల్ల నేపాలుకు రెండు ఫ్యాక్టరీలు, ఒక అనువర్తి ఒకజల విద్యుత్పత్తి కేంద్రం లభిస్తాయి.

ఈ ఒప్పందం ప్రకారం రహదారి సర్వే జరుగుతున్నది. అయితే దీని నిర్మాణం జరపడం ఈ ఒప్పందంలో చేరలేదు. ఈ నిర్మాణం నేపాలు ప్రభుత్వపు తాజా నిర్ణయం పైన ఆధారపడి వుంటుంది.

నేపాలు రాజ్యంలోని వివిధ ప్రాంతాలను విమానాలలో ప్రయాణం చేస్తూ పరిశీలించడం, భూమిపైన పరిశీలనలు జరపడం ఈ తొలి సర్వేలో జరిగిన పని.



పట్టణాలలో నివసించేవారి అభివృద్ధిని గూర్చి ఈ మధ్య హైదరాబాదులో జరిగిన గోష్ఠిలో పాల్గొన్న ప్రతినిధులు: శ్రీ వి. వి. గిరి, శ్రీ జీవరాజ్ మెహతా, శ్రీమతి మేరీక్లబ్‌వాలా జాదవ్, శ్రీమతి వాహాబుద్దీన్ అహ్మద్, శ్రీ జానకి పెర్షాద్, శ్రీ యస్. వి. యస్. ప్రసాదరావు మున్నగువారు ఈ చిత్రంలో వున్నారు.

రష్యాలో భారత రాయబారి

జనవరి 9 న ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 5:

సోవియట్ యూనియన్‌లో భారత రాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్, భారత ప్రభుత్వంతో సమాలోచన కోసం జనవరి 9న న్యూఢిల్లీ వస్తారు.

భారత—చైనా వివాదంలో సోవియట్ యూనియన్ తటస్థ వైఖరి అవలంబిస్తున్నట్లు కన్పిస్తున్నప్పటికీ, శ్రీ మీనన్ ఢిల్లీవచ్చిన తరువాతనే ఈ విషయమై వివరాలు తెలిసే అవకాశం కలుగుతుంది.

భారత రాయబారితో సంప్రదించిన తరువాత భారత దేశంలో శ్రీ వొరొషిలోవ్ కార్యక్రమానికి తుది రూప మివ్వబడుతుంది. సోవియట్ అధ్యక్షుని వెంట ఒక ఉన్నతాధికార సంఘం కూడా వస్తున్నందున వారి 15రోజుల పర్యటనలో స్వేచ్ఛా భారత దేశ సమగ్ర స్వరూపాన్ని వారు దర్శించేందుకు వీలుగా జాగ్రత్త తీసుకొన బడుతున్నది.

శ్రీ వొరొషిలోవ్ నేపాలు సందర్శించేందుకు కూడా ఈ మధ్య నిర్ణయించుకొన్నందున, ఆ దృష్ట్యా ఇదివరలో తాత్కాలికంగా నిర్ణయింపబడిన కార్యక్రమం సవరించ వలసిన అవసరం కలుగుతోంది.

కాంగ్రెస్ అధ్యక్షపదవికి తాను తిరిగి యత్నించని కారణం

శ్రీమతి ఇందిరాగాంధీ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 5:—

అనారోగ్యం వల్లను, ఇతర కారణాలవల్లను, కాంగ్రెస్ అధ్యక్షపదవికి తిరిగి ఎన్నిక కావడానికి తాను నిరాకరించానని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడ పేర్కొన్నారు.

తాను తిరిగి ఎన్నికకు ప్రయత్నించని కారణాలను విపులీకరించకుండానే తాను తరవాతి టరమ్‌కు కూడా అధ్యక్షపదవిని కొనసాగించని షరతుపైనే అధ్యక్షపదవి కాలం మధ్యలో ఆ పదవికి అంగీకరించానని ఆమె అన్నారు.

ఆలిండియా కాంగ్రెస్ కార్యవర్గం సిబ్బంది తనకు వీడ్కోలు విందు చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ, తాను కాంగ్రెస్ అధ్యక్షపదవినుంచి తప్పుకొన్నప్పటికీ కాంగ్రెస్‌కు సేవ చేస్తూనే ఉండగలనని, సంస్థకు తాను ఎప్పుడు అవసరమైనా అప్పుడువచ్చి పనిచేస్తూ వుండగలనని ఆమె అన్నారు.

ఈ విందు సందర్భంగా ప్రధాని, కేంద్ర మంత్రులు, స్థానిక కాంగ్రెసు నాయకులుకూడా హాజరైనారు.

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, పుండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్దస్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:—

ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.

ఇండియా, జపాన్‌ల మధ్య ఒడంబడిక

రెండుచోట్ల పన్ను వసూలు నివారణ సందర్భంగా

న్యూఢిల్లీ, జనవరి 6:—

ఇండియా, జపాన్‌ల మధ్య రెండు చోట్ల రాబడిపన్ను వసూలు చెయ్యకుండా వారించడం విషయంలో ఒడంబడికపై నేడు ఇక్కడ సంతకాలు జరిగాయి.

ఢిల్లీలో జపాన్ కొత్త రాయబారి డాక్టర్ షిరోషిమానూ, భారత ప్రభుత్వ పౌరవ్యయ శాఖమంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ఈ ఒడంబడికపై సంతకాలు చేశారు.

ఈ ఒడంబడిక ధ్రువీకరణ జరగ వలసివుంది అది జరగ గనే ఇండియాలో అది ఏసంవత్సరం జనవరి మొదటి తేదీకి పిమ్మట ధ్రువీకరణ పత్రాలమార్పు జరుగుతుందో దానికిముందు సంవత్సరం ఇండియాలోని రాబడికి ఈ ఒడంబడికఅనువర్తిస్తుంది.

టోకియోలో గతఅక్టోబరు లో భారత, జపాన్ ప్రభుత్వాల ఉద్యోగుల మధ్య జరిగిన సంభాషణల ఫలితంగానే ఈ ఒడంబడిక జరిగింది.

తృతీయ ప్రణాళికలో నూనె ఉత్పత్తి

నూనెగనుల పరిశోధన సంఘ సమావేశంలో చర్చ

డెహ్రాడూన్, జనవరి 5:—

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో నూనె గనుల పరిశోధనల ప్రణాళిక వివరాలపై తుది చర్చలు జరిపేందుకు గాను భారత ప్రభుత్వం నూనె, సహజ వాయువుల సంఘం సమావేశమయింది. సమావేశానికి కేంద్ర గనులు నూనె శాఖామంత్రి శ్రీ కె.డి. మాలవియా అధ్యక్షత వహించారు.

రష్యా ఆర్థిక సంబంధాల శాఖ అధ్యక్షుడు స్కాచ్‌కోవ్ పర్యటన కాలంలో జరిగిన ప్రతిపాదనలకు కూడ యీసమావేశంలో తుది రూపు దిద్దుతున్నారు.

నూనె సహజ వాయువుల డైరెక్టరు శ్రీ నెగి ఒక డ్రిల్లింగు ఇంజనీరూ యీ విషయం సంప్రదించే నిమిత్తం త్వరలో రష్యా వెళ్తున్నారు.

ఫిబ్రవరిలో రష్యా వాణిజ్య మంత్రి యీ దేశానికి వచ్చినప్పుడు రష్యానుంచి లభించవలసిన సహాయాన్ని గురించి ఆయనతో చర్చిస్తారు.

నేపాలు ప్రధానమంత్రి

జనవరి 24న ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, జనవరి 5:—

నేపాల్ ప్రధానమంత్రి శ్రీ బి. పి. కోయిరాలా జనవరి 24 వ తేదీన న్యూఢిల్లీ వస్తారు. భారత రిపబ్లిక్ దినోత్సవాలు వీక్షించే ప్రముఖులలో వీరొకరు.

హిమాలయా రాజ్యాలన్నిటిలో పెద్దదైన నేపాల్ ప్రధానమంత్రిగా శ్రీ బి. పి. కోయిరాలా భారతదేశానికి రావటం ఇదే మొదటిసారి.

ఆయన భారతదేశంలో ఒకటి లేక రెండు వారాలు పర్యటిస్తారనీ వారివెంట ఒక ఉన్నతాధికార సంఘం కూడా వుంటుందనీ తెలుస్తోంది.

పంజాబ్‌లో క్షామం

రెవిన్యూమంత్రి వెల్లడి

చండీఘర్, జనవరి 5:—

గుర్గాన్ జిల్లా ఫిరోజ్‌పూరు —జిర్కా తహసీలులో ఏభై ఆరు గ్రామాలు క్షామ పరిస్థితుల ననుభవిస్తున్నాయని పంజాబ్ రెవిన్యూ మంత్రి రావ్ బీరేంద్ర సింగు నేడు వెల్లడించాడు.

ఈ గ్రామాలు 200 చదరపు మైళ్ల విస్తీర్ణంలో రాజస్థాన్ సరిహద్దులలో ఉన్నాయి. జనాభా 50,000. దీర్ఘకాలంగా వానలు లేక పంటలు మాడిపోవటం వల్ల క్షామ పరిస్థితులు సంభవించాయని రెవిన్యూమంత్రి అన్నారు. యీ గ్రామాలలో చెరువులు త్రవ్వించడానికి సంకల్పిస్తున్నారు.

అస్సాంలో డాకీ వద్ద సరిహద్దుల నిర్ణయం

భారత—పాకిస్తాన్ ఉద్యోగుల మధ్య చర్చలు

షిల్లాంగ్, జనవరి 5:—

అస్సాంలోని డాకికి చేరువగా వున్న పియాన్ నదీప్రాంతంలో రెండు దేశాలమధ్య సరిహద్దు నిర్ణయంపై తృప్తికరమైనఏర్పాట్లు చేసుకొన్నామని భారత, పాకిస్తాన్‌ల సైనిక, పోలీసు శాఖాధికారులు అన్నారు.

వీరు నేటి ఉదయం మూడుగంటలసేపు కలుసుకొన్నారు. తిరిగి రేపు నేటి సమాలోచనల నివేదికపై సంతకాలు చేసే నిమిత్తం సమావేశమవుతారు.

ఇంతవరకు ఈ ప్రాంతంలో నిర్ణయింకాని సరిహద్దులకు సంబంధించి ఆచరణసాధ్యమైన ఏర్పాట్లు చేసుకొనడాన్ని గురించిన సందర్భంలో గత సెప్టెంబర్ మాసాన ఢిల్లీలో అత్యున్నతస్థాయి సమావేశం జరిగినపుడు నిర్ణయించిన నియమావళిని కూడ సమీక్షించారు.

సంభాషణలు సామరస్యపూర్వక వాతావరణంలో జరిగినవని సమావేశ వర్గాలవారు తెలుపుతున్నారు.

నిన్న యిక్కడికి వచ్చిన పాకిస్తాన్ ప్రతినిధులకు అస్సాం గవర్నర్—జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేష్ విందు చేశారు.

పాకిస్తాన్ ప్రతినిధులుగా తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ డైరెక్టర్—జనరల్ బ్రిగేడియర్ షహబాద్‌ఖాన్, సెక్టర్ కమాండర్ లెఫ్టినెంట్‌జనరల్ సర్దార్‌ఖాన్, మేజర్ నియాజీలు వచ్చారు. భారత ప్రతినిధివర్గంలో బ్రిగేడియర్ ఫసీరామ్ లెఫ్టినెంట్ కర్నల్ ఎస్. ఎస్. పండిట్, అస్సాంరాష్ట్రం డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ బి. కె. దేబ్ వున్నారు.

దుర్గాపూర్ ఫ్యాక్టరీలో ఉత్పత్తికి ఆటంకం

—:x:—

ఉక్కు కర్మాగారం తొలి కొలిమిలో 'తెడ్లు' సరిగా పనిచేయని కారణంగా

న్యూ ఢిల్లీ, జనవరి 5:—

దుర్గాపూరు ఉక్కు కర్మాగారానికి చెందిన తొలి కొలిమిలో దుక్క ఇనుము ఉత్పత్తికి కలిగిన ఆటంకం గురించి జనరల్ మేనేజర్ పంపగల సమగ్రమైన నివేదికకోసం భారత ప్రభుత్వం ఎదురు చూస్తున్నదని నేడు ఇక్కడ తెలియవచ్చింది.

ఈ కొలిమికి పదకొండు రోజుల క్రితమే రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవంచేశారు. ఇందులో రోజుకు ఒకవెయ్యి టన్నుల దుక్క ఇనుము ఉత్పత్తి కావలసివున్నది.

ఈ కొలిమిలో ఉత్పత్తికి ఆటంకం కలిగినట్టు కేంద్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ మంత్రిత్వ శాఖవారికి టెలిఫోను ద్వారా తెలియజేశారు.

ఈ కొలిమిలో ఉత్పత్తికి ఆటంకం కలగడానికి కల కారణం తీవ్ర మైనదని తేలిన పక్షంలో భారత ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్య తీసికొన గలదని భావింప బడుతున్నది.

ఈ కొలిమిలో తయారయిన దుక్కఇనుమును మోసుకుపోయే "లాడిల్స్" సరిగా పనికి రాకపోవడం వలననే ఉత్పత్తికి ఆటంకం కలిగినట్లు తెలుస్తున్నది. ఈ కారణం చేతనే చక్కగా పనిచేస్తున్న కొలిమిని నిలిపివేయవలసి వచ్చిందట.

దుర్గాపూరు ఉక్కు ఫ్యాక్టరీని "ఇస్‌కాన్" అనుకున్న బ్రిటిష్ కంపెనీలు నెలకొల్పుతున్నవి.

పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దు వివాదాలపై చర్చల సరళి

—:x:—

తృప్తికరంగా వున్నట్లు భారత, పాకిస్తాన్ ప్రతినిధివర్గాల నాయకుల ప్రకటన

లాహోరు, జనవరి 5:—

పశ్చిమ సరిహద్దు సమస్యలపై అయిదు రోజులపాటు జరిగే సంభాషణలలో తొలిఘట్టం పూర్తికాగానే భారత, పాకిస్తాన్ ప్రతినిధివర్గాల నాయకుల చర్చలు "తృప్తికరంగానే కొనసాగుతున్న"వని భారత - పాకిస్తాన్ ప్రతినిధివర్గాల నాయకులు అన్నారు.

భారత ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వరణ్‌సింగ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చర్చలలో అప్పుడే కొంతవరకు ఫలితం కనిపించిందన్నారు.

సంభాషణలు అనుకూలంగా సాగుతున్నవని పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ షేక్ అన్నాడు.

ఇండియా, పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దు వివాదాల పరిష్కారానికే ప్రస్తుతం ఉభయదేశాల ప్రతినిధుల మధ్య సంభాషణలు జరుగుతున్నాయి. వీరు రెండురోజులపాటు లాహోరులో జరిపిన సంభాషణలు పూర్తి అయ్యాయి. జనవరి ఎనిమిదవ తేదీనుంచి ఢిల్లీలో చర్చలు కొనసాగిస్తారు.

నిన్న వీరు నియమించిన ఉపసంఘం నేటి మధ్యాహ్నం సమావేశం జరిపింది. ప్రధాన ప్రతినిధివర్గం సర్వసభ్య సమావేశం కూడా నేటి మధ్యాహ్నం జరిగింది. ఉభయ ప్రతినిధివర్గాలు కొన్ని విషయాలను గురించి పరస్పరంగా స్పష్టీకరణ కోరాయి.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్ ఖాన్‌తో కలిసి విందారగించడానికై వీరు రేపు రావల్పిండి వెడుతున్నారు. సాయంకాలం లాహోరుకు తిరిగివచ్చి గురువారం ఉదయం ఢిల్లీకి విమానంలో బయలుదేరుతారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో మత్స్య పరిశ్రమ

హైదరాబాదు, జనవరి 6:—

1958—59 సంవత్సరంలో మహబూబ్ నగర్ జిల్లా మత్స్య పరిశ్రమలో మంచి ఫలితాన్ని సాధించింది. మత్స్య పరిశ్రమశాఖవారి అధీనంలోవున్న 17 వేల ఎకరాలలో ఎకరానికి 50 పౌనులు చొప్పున చేపలు లభించాయి. మత్స్యశాఖ ఎన్నుకున్న 12 తటాకాలలోనూ 14 టన్నుల వరకూ ఉత్పత్తి అయినాయి. వీటి ఆదాయం 4, 972 రూపాయలు.

చేపపిల్లలతో పోషించటంవల్ల ఉత్పత్తి అధికంగా వుంటుందని కనుగొన్నారు. స్థానిక జాలరులు కూడా సరియైన చేపలను అనువైన తటాకాలను ఎన్నుకోవలసిన అవసరాన్ని గుర్తించారు. 1959 60 లో 1353400 చేపపిల్లలను విత్తుచేస్తారని అంచనావేశారు.

అలహాబాద్ విద్యార్థి విడుదల

హెబియస్ కార్పస్ దరఖాస్తుపై

అలహాబాదు, జనవరి 5:—

నైనీ సెంట్రలు జైలులోవున్న ఇస్లామ్ బేగ్ చంగేజీని విడుదల చేయవలసిందిగా అలహాబాదు హైకోర్టులో, న్యాయమూర్తులు శ్రీ రాయ్ శ్రీ యూనియల్‌లు హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఉత్తరువు జారీచేశారు. ముద్దాయిని స్వాధీనంలో వుంచటం న్యాయసమ్మతం కాదనీ, అతన్ని విడుదల చేయాలనీ న్యాయస్థానం తీర్పు చెప్పింది.

గత డిసెంబరు 13 న అలహాబాదు విశ్వవిద్యాలయం మూసివేసిన సందర్భంలో 8 మంది విద్యార్థులతోపాటు శ్రీ చంగేజీకూడా అరెస్టు అయ్యాడు.

ఇండియన్ క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 117 వ సెక్షను 3 వ క్లాజు, 113, 114 సెక్షనుల ప్రకారంగా యీ కేసుపై దర్యాప్తు జరగలేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

"జైలు వారంటుపై అతడు సంతకం చేసినపుడు, పై సెక్షనుల ప్రకారంగా దర్యాప్తు జరిగిందనీ, తాను నేరస్థుడనేమోననీ సంతకం చేశాడు. అతను అలా చేసివుండనక్కరలేదు."

1959 డిసెంబరు 15 వ తేదీతోవున్న ఒకవారంటును వ్యతిరేక పక్షంవారు కోర్టు ముందు వుంచారు. దీన్ని నగర మేజిస్ట్రేటు జారీచేశాడు. ముద్దాయిని డిసెంబరు 28 వరకు నిర్బంధంలో వుంచాలని అందులోవుంది. ఇంకా ఎక్కువకాలం పొడిగించాలని మేజిస్ట్రేటు వుత్తరువు వున్నా అది న్యాయసమ్మతం కాదని త్రోసివేశారు.

ఇండియాలో సోవియట్ అధ్యక్షుని కార్యక్రమం

ఢిల్లీ, జనవరి 5:—

సోవియట్ అధ్యక్షుడు మార్షల్ ఒరొషిలోవ్ జనవరి 20న ఇండియాకు వస్తారు. భారత దేశంలో ఆయన కార్యక్రమం శ్రీ కృష్ణమీనన్ ఇక్కడికి తిరిగి రాగానే నిర్ణయమౌతుంది.

ఐక్ "శాంతికై ఆహారం" సందేశం

వివిధదేశాలలో కార్యక్రమాలు

ఢిల్లీ, జనవరి 5:—

'శాంతి కొరకు ఆహారం' అన్న శ్రీ ఐసెన్‌హోవరు సందేశాన్ని అనుసరించి ప్రధాన గోధుమ ఎగుమతి దేశాలు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, ఫ్రాంసులు ఐదూ గోధుమ వాడకం సంఘం అనే పేరిట ఒక స్థాయీ సంఘాన్ని నియమించాయి. ఈ ఐదు దేశాల ప్రతినిధులూ క్రితం సంవత్సరం వాషింగ్టన్‌లో కలుసుకున్నారు. మిత్ర రాజ్యసమితి ఆహార వ్యవసాయ సమితి ప్రతినిధితోసహా మొత్తం ఆరుగురు సభ్యులు గల యీ సంఘం త్వరలో జపాను, ఇండోనీషియా, భారత దేశం సందర్శిస్తారు. ఈ దేశాలలో గోధుమ వాడకాన్ని, ఆర్థికాభివృద్ధి ప్రణాళికల దృష్ట్యా ఆయా దేశాలలో గోధుమ వాడకాన్ని ఏరీతిగా అభివృద్ధి పరచవచ్చునో ప్రజలలో బలవర్ధక ప్రమాణాలను పెంచేందుకు గోధుమ వాడకపు అవకాశాలను యీ సంఘం పరిశీలిస్తుంది. భారత ప్రభుత్వ ప్రణాళికాసంఘానికీ, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. సేన్ యీ సంఘం సభ్యునిగా మిత్ర రాజ్య సమితి ఆహార వ్యవసాయ సమితిచే నియమిత మయ్యారు. ఈ నెల మూడవ వారంలో యీ సంఘం సభ్యులంతా వాషింగ్టన్‌లో సమావేశమవుతారు. ఫిబ్రవరి లో జపాను, ఇండోనీషియాలను, మార్చిలో భారత దేశాన్ని సందర్శిస్తారు. సమితి ఆహార వ్యవసాయ సమితిలో సామగ్రి సమస్యల సంఘానికి 1956 లో శ్రీ సేన్ అధ్యక్షుడు క్రిందటి సంవత్సరం బరోడాలో జరిగిన అఖిల భారత వ్యవసాయ ఆర్థిక సభకు అధ్యక్షుడు.

రష్యా పండిత ప్రాతినిధ్యం

భారత విద్యాప్రమాణాల మెచ్చుకోలు

న్యూఢిల్లీ, జనవరి 5:—

భారత ప్రభుత్వ ఆహ్వానంపై భారతదేశంలో మూడు వారాలపాటు పర్యటించవచ్చిన రష్యా పండితులు ఆరుగురి బృందం కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలిని కలుసుకొన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద దేశంలో విద్యాభివృద్ధికై జరిపిన ప్రయత్నాలను శ్రీమాలి వారికి వివరించారు.

రష్యాలో విద్యాభ్యుదయంఎల్లావున్నదీ శ్రీమాలి వారిని వివరంగా అడిగి తెలుసుకొన్నారు.

ప్రతినిధులు అంతకుముందు ఢిల్లీ పాఠశాలలను సందర్శించారు. అక్కడి ఉన్నత విద్యాప్రమాణాలను శ్రీమాలివద్ద అభినందించారు.

ప్రాతినిధ్య నాయకుడు శ్రీ ఆర్సిన్యేవ్ తమకు భారతీయ సందర్శనంలో కలిగించిన సౌకర్యాలకు కృతజ్ఞత వెల్లడించారు. ప్రాతినిధ్యం తరఫున, మాస్కోనగరం నగర పరిసరాల ఛాయా చిత్రాల ఆల్బమ్‌ను శ్రీమాలికి బహూకరించారు.

గురుగోవింద జయంతి

న్యూఢిల్లీ, జనవరి 5:—

సిక్కుల పదవ గురువు "ఖాల్సాపంథ్" స్థాపకుడు శ్రీ గురుగోవింద్ సింగు జయంతి సందర్భాన నేడు వేలకొద్ది సిక్కు యాత్రికులు ఇక్కడి గురుద్వారంలో సమావేశమయ్యారు. స్వదేశ రక్షణకై పంథ్ సంస్థ ఏర్పడిందని చైనా గాని మరే విదేశాలుగాని దాడి చేస్తే మాతృదేశ రక్షణకు, సిక్కులు సర్వదా సంసిద్ధులనీ అకాలీ నాయకుడు మాస్టరు తారాసింగు రకాబ్‌గంజ్ గురుద్వార్‌లో ఉపన్యసిస్తూ అన్నారు.

ఇరాక్ మంత్రి రాజీనామా

పార్టీని నిర్మించేందుకుగాను ప్రభుత్వానికి దరఖాస్తు

బాగ్దాద్, జనవరి 5:—

ఇరాక్ వ్యవసాయ మంత్రి శ్రీ హదీబ్ హెమూద్, వ్యక్తిగతమైన కారణాలవల్లనూ, రేపటినుంచీ ప్రారంభమయ్యే రాజకీయ పక్ష కార్యకలాపాల పునరుద్ధరణ కారణంగానూ రాజీనామా యిచ్చారు అని అధికార ప్రకటన చేయబడింది. ఆయన నేషనల్ డెమోక్రాటిక్ పార్టీలో సభ్యుడు. రేపటినుంచీ పార్టీ కార్యకలాపాలపై నిషేధం తొలగించగానే డెమోక్రాటిక్ పార్టీని పునర్నిర్మించాలని దరఖాస్తు పెట్టినవారిలో ఆయన ఒకరు.

బాగ్దాదు రేడియో ప్రసారం చేసిన డిక్రీలో రాజీనామా కారణాలు పేర్కొన్నారు.

సాంఘిక వ్యవహారాల మంత్రి బ్రిగేడియర్ అబ్దుల్ వహాబ్ రేపట్నుంచీ తాత్కాలిక వ్యవ మంత్రిగా వ్యవహరిస్తారు.

శాంతి ప్రయోజనాలకు రోదసి వినియోగం

—:x:—

అమెరికాతోసంయుక్తకృషికి రష్యా సుముఖం

వాషింగ్టన్, జనవరి 5:—

రోదసి అన్వేషణ కార్యక్రమాలను సంయుక్తంగా నిర్వహించడం కోసం సోవియట్-అమెరికా ఒప్పందం జరగడానికి తాను సుముఖుడనని శ్రీ నికితా కృష్చేవ్ ప్రకటించినట్లు సోవియట్ రాయబార కార్యాలయం నేడు వెల్లడించింది.

న్యూయార్కునుంచి డెమోక్రాటిక్ పార్టీ తరఫున అమెరికా కాంగ్రెసుకు ఎన్నికైన శ్రీ విక్టర్ అన్ఫూసోకు వ్రాసిన ఒక లేఖలో సోవియట్ ఈవిధంగా తెలియజేసినట్లు ఈరాయబార కార్యాలయం ప్రకటించింది. ఇటువంటి సంయుక్త కార్యక్రమాల ఏర్పాటు జరగాలని శ్రీ అన్ఫూసో శ్రీ కృశ్చేవ్, అధ్యక్షుడు ఐసెన్‌హోవరులకు ఇంతకు పూర్వం డిసెంబరు 15 న లేఖలు వ్రాశారు.

వాషింగ్టన్‌లోని సోవియట్ రాయబార కార్యాలయ ప్రతినిధి శ్రీ ఎస్. ఎస్. స్మిర్నోవ్‌స్కీ సంతకంతో వచ్చిన సమాధానంలో ఇలావుంది: "మన ఉభయ దేశాలమధ్య సహకారాన్ని ఇంకా పెంపొందించడానికి మీరు జరుపుతున్న కృషిని సోవియట్ ప్రభుత్వమూ, దాని అధినేత శ్రీ ఎన్. ఎస్. కృశ్చేవ్ హర్షిస్తున్నారు.

"రోదసిని శాంతియుతోపయోగాలకు వినియోగించే విషయంలో ఉభయతారకమైన ఒడంబడికను చేసుకొనాలనే భావంపట్ల సోవియట్ ప్రభుత్వం అనుకూల వైఖరి కలిగివుంది.

"ఈ విషయమై సంప్రదింపులు ప్రారంభించడానికిగాను నిర్దిష్ట ప్రతిపాదనలు సోవియట్ యూనియన్‌కు చేరితే, వాటిపట్ల మా వైఖరిని ప్రకటించడానికి మేము సిద్ధపడతాము."

టర్కీ పత్రికా సంపాదకునికి జెయిలు ప్రాప్తి

అమెరికన్ పత్రికలో ఒక వ్యాసం పునర్ముద్రించినందుకు

ఇస్తాంబుల్, జనవరి 5:—

'కిప్'అనే రాజకీయ వారపత్రిక సంపాదకుడు గ్రీ సహాబ్ బాల్కియోగ్లూ 16 మాసాలపాటు శిక్షననుభవించడానికిగాను నేడు కృష్ణజన్మస్థానం చేరారు.

'ఇండియానా పోలిస్ స్టార్'అనే పత్రికలో వెలువడిన ఒక వ్యాసాన్ని తన పత్రికలో పునర్ముద్రించినందుకుగాను ఈయనకు ఈ శిక్ష విధించారు. టర్కీ ప్రధానమంత్రి అండ్నాస్ మెండెరిస్‌ను ఈ వ్యాసం న్యూనపరుస్తున్నదని న్యాయస్థానంవారు నిర్ణయించారు:

న్యాయస్థానం ఉత్తర్వు ననుసరించి గత వారాన్నుంచి ఒక మాసంపాటు 'కిప్'పత్రికను మూసివేశారు.

దేశీయ వ్యవహారాల శాఖ కార్యక్రమాలు

—:x:—

కొన్నింటిని విద్యామంత్రిత్వ శాఖకు బదిలీచేస్తూ రాష్ట్రపతి ఉత్తరువు

న్యూఢిల్లీ, జనవరి 5:—

ప్రస్తుతం భారత ప్రభుత్వం దేశీయ వ్యవహారాలశాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో కొన్నింటిని విద్యా మంత్రిత్వశాఖకు బదిలీచేస్తూ రాష్ట్రపతి నేడు ఒక ఉత్తరువును జారీచేశారు.

నేడు కేంద్ర మంత్రివర్గం కార్యాలయంవారు దిగువ ప్రకటన చేశారు:

"భారత రాజ్యాంగంలోని 77 వ సూత్రం ప్రకారం 1960 జనవరి 4 వ తేదీనుంచి అమలులో వుండగల ఈ దిగువ ఉత్తరువును రాష్ట్రపతి జారీచేశారు.

"దేశీయ వ్యవహారాల శాఖవారు ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో దిగువ పేర్కొనబడిన కార్యక్రమాలు విద్యా మంత్రిత్వ శాఖవారికి అప్పగింప బడగలవు. (ఏ) అనాథ శరణాలయాలు: (నిర్వహణకు సంబంధించిన వ్యవహారాలు మాత్రమే) (బి) నైతికంగా పతనంకాగల స్థితిలోనున్న స్త్రీలకు సంబంధించినంతవరకు సాంఘిక నైతిక పునరుద్ధరణ కార్యక్రమాలు అంటే స్త్రీ శరణాలయాలు మొదలైనవాటి నిర్వహణ. ఈ కార్యక్రమాలనుంచి (1) స్త్రీలలో వ్యభిచార నిర్మూలన శాసనం నిర్వహణకు (2) రక్షణ గృహాల నిర్వహణకు సంబంధించినవి మినహాయింపబడినవి.

"(సి) సాంఘిక సంక్షేమ పునరావాసశాఖ నిర్వహణ సమేతంగా పునరావాస మంత్రిత్వ నుంచి దేశీయ వ్యవహారాల శాఖకు బదిలీచేసిన సాంఘిక సంక్షేమ పథకాలు."

టెండరు నోటీసు

ఫిబ్రవరి 1960 లో జరుగబోవు పి. సి. సి. క్యాంపునకు యీ దిగువ సుదహరించిన సామాగ్రి కంట్రాక్టు పద్ధతిని సరఫరా చేయుటకు క్యాంపు కమాండెంటు వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు జనవరి 24 వ తేది పుదయము 10 గంటల లోపుగాని అంతకు ముందుగాని 13 ఆంధ్ర ఇంజనీరింగు ప్లాటూన్ యన్. సి. సి. కమాండింగుఆఫీసరు కేరాఫ్ ఇంజనీరింగు కాలేజి, కాకినాడ, వారికి అందజేయవలెను.

500 మంది క్యాడెట్లకు 10 దినములకు భోజనమునకు సరిపడు యీ క్రింది పదార్థములు, కొత్తపేటతాలూకా, వరేంద్రపురము, బోర్డు హైస్కూల్‌లో జరుగు క్యాంపువద్ద డెలివరీ చేయవలసి యున్నది.

క్యాంపు తేదీలు:

8—2—1960 నుండి 17—2—1960 వరకు.

స్థలము:

బోర్డు హైస్కూల్, వరేంద్రపురము, కొత్తపేట తాలూకా, తూర్పుగోదావరిజిల్లా.

సామాగ్రి:

బియ్యము, పప్పుదినుసులు, తండ్లు, పాలు, కూరగాయలు, మాంసము, కిరోసిన్‌నూనె, కట్టె పుల్లలు వగైరాలు.

పూర్తి వివరములు, నిబంధనలు జనవరి 20 వ తేదీలోపుగా 4 ఆంధ్ర బెటాలియన్ యన్. సి. సి. ఆఫీస్‌యేటింగు కమాండింగు ఆఫీసరు వారిని కలిసికొని తెలిసికోవచ్చును. ఇందుకు గాను రెండు రూపాయలు చెల్లించవలెను. సదరు రెండు రూపాయలు తిరిగి వాపసు చెల్లించబడదు.

(సం.) యన్. సి. శ్రీవత్సవ,
మేజరు, క్యాంపు కమేండెంటు,
పి. సి. సి. లేబర్ అండ్ సోషల్ సర్వీసు,
క్యాంపు, వరేంద్రపురము, కాకినాడ.

మలయాతో చైనా వ్యాపారం

కాలాలంపూరు, జనవరి 5:—

చైనాతో మలయా వ్యాపారం 1959 మొదటి పదిమాసాలలోనూ బాగా పడిపోయినట్లు నేడిక్కడ విడుదలచేసిన అధికార సంఖ్యా వివరాలవల్ల తెలుస్తున్నది.

దిగుమతులు 2 కోట్ల 86 లక్షల మలయా డాలర్లు (33 లక్షల 37 వేల పౌండ్లు), ఎగుమతులు, ముఖ్యంగా రబ్బరు ఎగుమతులు, 4 కోట్ల 80 లక్షలు (సుమారు 56 లక్షల పౌండ్లు) దాకా పడిపోయినాయి.

1959 జనవరినుంచి నవంబరు వరకు కమ్యూనిస్టు చైనా మలయానుంచి 39 వేల టన్నుల రబ్బరుకొనగా 1959 లో ఆదేకాలంలో 64 వేల టన్నుల రబ్బరు కొన్నది.

అయితే, రష్యా ఎక్కువ రబ్బరు కొన్నట్టు సంఖ్యా వివరాలు వెల్లడిస్తున్నాయి. ఈ సంవత్సరంలో ఒకలక్ష 62 వేల టన్నుల రబ్బరు కొనగా గత సంవత్సరంలో 80 వేల టన్నులు రబ్బరు మాత్రమే కొన్నది.



పూవు మీ అదృష్టం చెప్పగలదు



నీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యలు గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పువ్వుపేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య సిద్ధాంతము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహాము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు పూర్తిగా పైన పంపబడును. మేము పంపిన ఫోర్‌కాస్టు మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothi (AM13,) Jullundur City

చేనేత పరిశ్రమలను ఎదుర్కొనే సమస్యలు

పెట్టుబడులకు రిజర్వు బ్యాంకు ఋణాలు: మంత్రి శ్రీ భగవంతరావు వివరణ

హైదరాబాదు, జనవరి 6:— పారిశ్రామిక మంత్రి శ్రీ ఎ. భగవంతరావు ప్రసంగిస్తూ భారత రిజర్వు బ్యాంకు చేనేత సంఘాల పెట్టుబడులకు ఋణాల నివ్వడానికి యిటీవలే నిర్ణయించినదని అన్నారు. ఈ నిర్ణయంతో చేనేత సంఘాల పెట్టుబడి సమస్య పరిష్కారమౌతుందని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ భగవంతరావు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ చేనేత పరిశ్రమ యిప్పటికి చాలా అభివృద్ధి చెందినదని అన్నారు. సంవత్సరానికి చేనేత ప్రణాళిక క్రింద కావలసిన ఖర్చు మునుపటి అంచనాల దృష్ట్యా 67 లక్షల రూపాయలు ఉంటుంది. ఇప్పటికి 30 లక్షలపైగా ఖర్చు అయింది.

ప్రస్తుతం చేనేతపరిశ్రమ నాలుగు ముఖ్య సమస్యలను ఎదుర్కొంటుంది: (1) రంగులు, రసాయనిక ద్రవ్యాల సరఫరా (2) నూలుధర (3) ఎమ్ముపులనిలవ (4) పెట్టుబడిమొత్తం. రాష్ట్రాలకు కావలసిన బట్టను సరఫరాచేసే పద్ధతి పై రంగులు, ద్రవ్యాలసమస్యను తీర్చడానికి అఖిలభారతచేనేతసంఘం అంగీకరించింది. చేనేత పరిశ్రమల డైరక్టరు నిర్ణయంప్రకారం యీ చేనేత సరకులను కేటాయిస్తారు.

నూలుధరల పెరుగుదల విషయమై ప్రశ్నించినప్పుడు, శ్రీ భగవంతరావు జవాబిస్తూ సాధారణంగా నూలుధర ప్రత్తిఉత్పత్తిమీద ఆధారపడి ఉంటుంది అన్నారు. గత కొద్దిమాసాల ధరలకంటె ప్రస్తుతం పత్తిధరలు పెరిగినట్లు తెలుస్తోంది.

పంట కోతకాలం సమీపించగానే చేనేత బట్టల నిలవ పరిమాణం పెరుగుతుంది. ప్రైమరీ సొసైటీలనుంచి కొనుక్కునేందుకు ప్రభుత్వం క్రితంసంవత్సరం 10 లక్షలు, యీ సంవత్సరం 7 లక్షలు తెలంగాణాకు మంజూరు చేసింది. క్రమేణ యింకా పరిస్థితులు బాగుపడగలవని మంత్రి ఆశాభావం వెలిబుచ్చారు.

ఈ యేడు 7 కొత్త లఘుపరిశ్రమ ప్రణాళికలకు 19.35 లక్షలు మంజూరు చేశారు. వీటితో కలిపి మొత్తం 44 ప్రణాళికలు అమలులో ఉంటాయి అన్నారు శ్రీ భగవంతరావు.

ఒంగోలులో లారీ ప్రమాదం

ఒంగోలు, జనవరి 5:— నిన్న సాయంకాలం లారీక్రింద ఒక బాలిక (6) పడింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి గొనిపోవుచుండగా దారిలో మరణించింది. శ్రీ కె. నాగభూషణం, పట్నం పోలీసు సబ్ ఇన్స్పెక్టరు దర్యాప్తు గావిస్తున్నారు. (మ. వి.)

దగానేరానికి శిక్ష

ఒంగోలు, జనవరి 5:— బట్టల షాపులో బేరంచేస్తూ బట్టలు తీసుకొని, ఖరీదుయివ్వకుండా పరుగెత్తిన నేరానికి మీర్జాహైదిఖాన్ (పాతనేరస్థుడు) కు 4 నెలలు కఠిన శిక్ష, షేక్ గానుకు ఒకనెల కఠిన శిక్ష విధిస్తూ శ్రీ సి. వి. కామేశన్, జ్యుడిషియల్ రెండవతరగతి మేజిస్ట్రేటు తీర్పు చెప్పారు.

హైదరాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 6:—

సన్న బియ్యం (పాతవి)	74.00	నుండి	88.00
,, (కొత్తవి)	63.00	నుండి	67.00
ముతకబియ్యం	56.00	నుండి	58.00
ఉప్పుడు బియ్యం	67.00	నుండి	68.00
కొత్తవి	57.50	నుండి	59.00
19 నెం. బియ్యం	58.75	నుండి	60.25
24 నెంబరు	75.00	నుండి	78.00
ఎస్. కె. శ	72.00	నుండి	75.00
డి. బి.	71.00	నుండి	72.00
గోధుమ (బన్సీ)	70.00	నుండి	95.00
జవార్ (గుండు)	52.00	నుండి	56.00
జవార్ (బద్ద)	41.00	నుండి	43.00
జవార్ (పసుపు)	42.00	నుండి	43.00
పెసలు	48.00	నుండి	49.00
పెసరపప్పు	68.00	నుండి	70.00
కందిపప్పు (చిన్నది)	58.00	నుండి	66.00
కందిపప్పు (పెద్దది)	65.00	నుండి	73.00
మినుములు	48.50	నుండి	53.25
మినపప్పు	70.00	నుండి	71.00
సెనగలు	48.25	నుండి	49.00
బెల్లం	56.00	నుండి	64.00
సెనగపప్పు	49.00	నుండి	54.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 6:—

వెండి	
ఓపెనింగ్	209—8—0
క్లోజింగ్	210—4—0
బంగారం	
ఓపెనింగ్	126—4—0
క్లోజింగ్	126—10—0

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, జనవరి 6:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	17.73
క్లోజింగ్	17.80
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	69.00
ఆముదాలనూనె రెడీ	15.88
వేరుసెనగ రెడీ (బొల్డు)	60.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	65.00
వేరుసెనగరెడీ మద్రాసు	62.00
వేరుసెనగ నూనె రెడీ	17.19
వేరుసెనగ పిట్టు	23.50
పసుపు పిత్తనాలు	53.00
ప్రత్తి పిత్తనాలు	45.00
,, (లిట్టు)	39.00

రెండురోజులకొక రైలు ఇంజన్

చిత్తరంజన్ కర్మాగారం కృషి

న్యూఢిల్లీ, జనవరి 6:— చిత్తరంజన్ కర్మాగారంలో ప్రతి రెండు రోజులకు ఒక రైలు ఇంజన్ తయారవుతుంది. ఉత్పత్తిలో ఇలాగే అభివృద్ధి కొనసాగితే ఇతర దేశాలకు రైలుఇంజన్లు ఎగుమతిచేసే స్థితికి ఈ దేశం రావచ్చు.

గత పదిసంవత్సరాలకు ఈ కర్మాగారంలో మొత్తం 950 ఇంజన్లు తయారుచేశారు.

ఈ సంవత్సరం నవంబరునెలలో మొట్ట మొదటిసారిగా విద్యుచ్ఛక్తిలో నడిచే రైలు ఇంజన్లు తయారుకావడం ప్రారంభమైంది.

రెండవ ప్రణాళికలో ఏర్పరచిన లక్ష్యాన్ని చిత్తరంజన్ కర్మాగారం అందుకోగలిగింది. ప్రస్తుతం దేశానికి కావలసిన రైలు ఇంజన్లను పూర్తిగా చిత్తరంజన్ కర్మాగారంలోనే తయారు చేస్తున్నారు.

చారిత్రక పత్రాల రక్షణ సమస్య

భోపాల్ లో తారాచంద్ కమిటీ చర్చల సమాప్తి

భోపాల్, జనవరి 6:— జాతీయ చారిత్రక పత్రాల రక్షణకు సంబంధించిన శాసన సమస్యలను పరిశీలించడానికి పార్లమెంటు సభ్యుడు డాక్టర్ తారాచంద్ నాయకత్వం క్రింద నియమితమైన కమిటీ ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతోను, కొందరు అనధికార ప్రముఖులతోను చర్చలు జరిపిన పిదప నిన్నరాత్రి ఇక్కడనుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళింది.

చారిత్రక పత్రాలను భద్రపరచడానికి సంబంధించిన శాసనాన్ని కేంద్రం స్థాయిలో చెయ్యాలా, రాష్ట్రాల స్థాయిలో చెయ్యాలా అనే విషయాన్ని గురించి ఈ కమిటీ సభ్యులు ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ కమిటీ సభ్యులు బీహారు రాష్ట్రానికి కూడా వెళ్ళి చర్చలు జరిపిన పిమ్మట జనవరి 17, 18 తేదీలలో ఢిల్లీలో సమావేశమై తమ నివేదికను పూర్తిచేసి ఇండియా ప్రభుత్వానికి అందజేయగలరని తెలుస్తున్నది.

కమిటీలో డాక్టర్ తారాచంద్, డాక్టర్ మొహిబుల్ హాసన్ (అలీఘర్ విశ్వవిద్యాలయం), పార్లమెంటు సభ్యుడు డాక్టర్ రఘువీర్‌సింగు, ఇండియా విద్యాశాఖ ఉపకార్యదర్శి శ్రీ రామచంద్రన్, చారిత్రక పత్రాల శాఖ డైరెక్టర్ శ్రీ కె. డి. భార్గవ సభ్యులుగా వున్నారు.

మదనపల్లె లారీ, బస్సు కార్మికుల సంఘం

మదనపల్లె, జనవరి 4:— మదనపల్లె లారీ బస్సు కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య అధ్యక్షత క్రింద జరిగింది. శ్రీ రాధాకృష్ణయ్య కార్మికులకు, యజమానులకుగల బాధ్యతలను ఇది వరకు, సామరస్యంతోను సంప్రదింపుల ద్వారా కార్మికులకు గల్గిన సౌకర్యాలను వివరించారు. యజమానులు కార్మికుల కున్న హక్కుల నన్నిటిని పాటించాలని ప్రభుత్వం అట్లు పాటించని యజమానులపై ఎక్కువ చర్య తీసుకోవాలని కోరారు. నూతన సంవత్సరానికి శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య అధ్యక్షుడు గాను, శ్రీ. నారప్ప, ఉపాధ్యక్షుడు గాను, శామ్యూల్ కార్యదర్శి గాను, శ్రీయుతులు, వెంకటరమణ, ఎస్. మస్తాన్ సాహెబ్, ఎస్. మహబూబ్‌సాబ్, కె. రాంజీరావు, మొహదీన్, సి. రామయ్య, బ్రహ్మయ్య, సయ్యద్, అమీర్ బి. రామయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

రష్యా న్యాయవాదుల ప్రతినిధివర్గం

ఢిల్లీ ఆగమనం

ఢిల్లీ, జనవరి 6:— 7 గురు న్యాయవాదులూ, న్యాయమూర్తులూగల ప్రతినిధివర్గం రష్యానుంచి నేటిఉదయం చేరింది. కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్, న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. యం. హజర్ నవీస్, న్యాయశాఖ కార్యదర్శులు యిద్దరూ, సుప్రీంకోర్టు రిజిస్ట్రారూ విమానాశ్రయంలో వారిని కలుసుకున్నారు.

పత్రికా విలేఖరులతో జరిగిన గోష్ఠిలో ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎస్. గోర్కిన్, స్నేహపాత్రమూ అద్భుతమూ అయిన దేశాన్ని సందర్శించటం తమకు చాలా సంతోషంగా వుందన్నారు. ఈ దేశంలో తాముండే 15 రోజులలోనూ యీదేశ సాంస్కృతిక జీవనంతోనూ, రాజకీయ న్యాయ సంస్థలతోనూ పరిచయంచేసుకుంటామని వారు చెప్పారు.

భారతప్రజల ఆర్థిక సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధికి రష్యాప్రజలు పంపిన శుభాకాంక్షలు తాము అందచేస్తున్నామని కూడా శ్రీ గోర్కిన్ అన్నాడు.

ప్రతినిధివర్గ సభ్యులు: రష్యా సుప్రీంకోర్టు అధ్యక్షుడు శ్రీ ఎ. ఎఫ్. గోర్కిన్, రష్యాప్రభుత్వ న్యాయవాది శ్రీ పి. వి. కులికోవ్, యుక్రైన్ న్యాయశాఖామంత్రి శ్రీ ఇ. ఐ. గురుస్క్యియా, ఖిర్‌గిజ్ సుప్రీంకోర్టు అధ్యక్షుడు శ్రీ ఎ. ఐ. ఒర్లోవ్‌బేవ్, లెనిన్‌గ్రాడ్ నగర న్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ టి. పి. సెకోలోవ్, న్యాయశాస్త్ర కేంద్రసంస్థ క్రిమినల్ చట్టం శాఖాధిపతి శ్రీ బి. ఎస్. నికిఫొరేవ్, న్యాయశాఖ సాధారణ కార్యదర్శి.

అమెరికా ఉక్కుపనివారి సమ్మె విరమణ

వాషింగ్టన్, జనవరి 5:— ఉక్కుపనివారి నాయకుడు, ఉక్కు పారిశ్రామికుల తరఫున సంప్రదింపులు జరిపే ముఖ్యప్రతినిధి దీర్ఘకాలంగావున్న వివాదాన్ని తుదముట్టిస్తూ, ఒప్పందంపై సంతకాలు చేసి, కర్మాగారాలను కూడా చేసి, గరిష్ఠ ఉత్పత్తి జరిగేటట్లు చూస్తామని హామీ నిచ్చారు.

ఎనిమిది ఉక్కు సంస్థల తరఫున శ్రీ ఆర్. కానాడ్‌కూంరే, కార్మికులతరఫున ఉక్కు కార్మికుల సంఘాధ్యక్షుడు శ్రీ డేవిడ్ మాక్డొనాల్డ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

కొత్త ఒప్పందం 1962 జూలై మొదటి తేదీవరకు అమలులో వుంటుంది. ఈ కొత్త ఒప్పందంప్రకారం కూలి, తదితరసదుపాయాలు గంటకు సుమారు 40 సెంట్లు (సుమారు రెండు షిల్లింగులు—పది పెన్నులు) చొప్పున పెరిగినట్లు అంచనా వేశారు. ప్రస్తుతం ఉక్కు పనివారి బేసిక్ వేతనం గంటకు మూడు షిల్లింగుల 11 సెంట్లు (సుమారు ఒక పౌండు రెండు షిల్లింగుల రెండు పెన్నీలు.)

తెనాలి తాలూకాలో ఎయిడెడ్ పాఠశాలలు

1959 ఆఖరుకు నూటికి తొంభై వరకూ ప్రభుత్వ స్వాధీనం?

తెనాలి, జనవరి 5:— ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకొను సందర్భంగా తెనాలి తాలూకా, తూర్పు పశ్చిమ రేంజిలలో నూటికి 90 వంతుల పాఠశాలలను సంవత్సరాంతంలోగా స్వాధీన పరచుకొన్నది. ఈ తాలూకాలో డిప్యూటీ యిన్స్పెక్టర్లు చురుకుగా తమ పనిని పూర్తి చేసినట్లు తెలియుచున్నది. అందరు ఎయిడెడ్ మేనేజర్లు పూర్తి అంగీకారంతో స్వాధీనం చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఉపాధ్యాయులుకూడా జిల్లాపరిషత్ యాజమాన్యంలోనికి పోవుటకు సంతోషంగా ఉన్నారు.

ఈ ఏడాదిలోగా కడపలో పారిశ్రామిక ఎస్టేటు

ఏర్పరచదలచినట్లు భగవంతరావు వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాదు, జనవరి 6:— ఈ ఆర్థిక సంవత్సరంలోగా కడపలో కొత్తగా ఒక పారిశ్రామిక ఎస్టేటును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తలపెట్టిందని పరిశ్రమలమంత్రి భగవంతరావుగారు నేడన్నారు.

పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ద్వితీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్ని మించి, పారిశ్రామిక ఎస్టేట్ల నిమిత్తం గత నవంబరు నాటికే ఎక్కువ ఖర్చు చేశామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలకు ఈ మొత్తాన్ని పెంచాలని అర్థించామని, అలా పెంచడము జరుగకపోతే పారిశ్రామికఎస్టేట్లను కొత్తగా స్థాపించడం, విస్తృత పరచడం సాధ్యం కాదని శ్రీ భగవంతరావుగా రన్నారు.

రెండవ ప్రణాళికలో పారిశ్రామిక ఎస్టేట్ల నిమిత్తం 73 లక్షల రూపాయలు కేటాయించి ఉండగా, నవంబరునాటికే మొత్తం 75 లక్షల రూపాయలు ఖర్చు చేశామని శ్రీ భగవంతరావుగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

రాష్ట్రంలో పారిశ్రామిక ఎస్టేట్లపట్ల ఆసక్తి ఎక్కువగా చూపిస్తున్నారనీ, కాబట్టి ఈ మొత్తాన్ని ఒక్క కోటివరకు పెంచ వలసిందని కేంద్రాన్ని కోరామని ఆయన అన్నారు. ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిర్ణయాన్ని తెలియజేయలేదని, అయినా ఈ మొత్తాన్ని ఒక కోటివరకు పెంచడానికి కేంద్రం సమ్మతించగలదనే నమ్మకంతోనే రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక ఎస్టేట్లను విస్తృత పరచడానికి పూనుకొంటుందని మంత్రి భగవంతరావుగారు తెలియజేశారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో కడపలో కొత్తగా ఒక పారిశ్రామిక ఎస్టేటును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న దన్నారు. రాష్ట్రంలో అప్పుడే హైదరాబాదు, విశాఖపట్నం, సామర్లకోట, విజయవాడ, నంద్యాల, వరంగల్ నగరాలలో ఆరు పారిశ్రామిక ఎస్టేట్లు ఏర్పాటు చేయబడి ఉన్నాయన్నారు. ఈ ఆరు ఎస్టేట్లను విస్తృత పరచడానికి 54.5 లక్షలను ప్రభుత్వం కేటాయించిందని మంత్రి భగవంతరావుగారు వెల్లడి చేశారు. ఈ మొత్తాన్ని ఈ ఆర్థికసంవత్సరంలో ఖర్చు చేస్తారు.

రాష్ట్రంలో ఇంతవరకు ఏర్పాటుచేసిన ఎస్టేట్లలో స్థలం తక్కువగా ఉన్నదని, కాని ఈ ఎస్టేట్లకు చాలా గిరాకీ ఉన్నదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎక్కువమొత్తాన్ని కేటాయించడానికి అంగీకరించని పక్షంలో ఎస్టేట్లను విస్తృతపరచడం సాధ్యం కాదన్నారు.

లఘు పరిశ్రమలు

రాష్ట్రంలోని లఘు పరిశ్రమలు, చేనేత, ఖాదీ పరిశ్రమల నిర్వహణ గురించి పరిశీలించుటకు ఆయా పరిపాలనా శాఖలద్వారా కొన్ని పరిశీలన సంస్థలు ఏర్పాటుచేశామని శ్రీ భగవంతరావుగారన్నారు.

ప్రతి ఒకటి రెండు నెలలకు కనీసం ఒకసారి ఈ కమిటీలు సమావేశమై ఈ పరిశ్రమల నిర్వహణ గురించి పరిశీలిస్తా రన్నారు.

రాష్ట్రంలో నాలుగు గ్రామీణ పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఖాదీబోర్డు నిశ్చయించిందని శ్రీ భగవంతరావుగారు వెల్లడి చేశారు. గ్రామాలలో లఘు పరిశ్రమలను ఈ పారిశ్రామిక కేంద్రాలు ప్రోత్సహించ గలవని ఆయన అన్నారు. ప్రతి కేంద్రం కనీసం 200 ఎకరాల విస్తీర్ణం గలిగి ఉంటుందన్నారు. కాని, ఇంతవరకు ఏ ప్రాంతాలలో ఈ పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేయాలో నిశ్చయించవలె దన్నారు.

మూడవ టెస్టు డ్రాతో అంతం

బేగ్, కెన్నీల బ్యాటింగ్ ఫలితం

బొంబాయి, జనవరి 6:— ఇండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న మూడవ టెస్టు పోటీ నేడు డ్రాతో అంతమయింది.

భారత జట్టు ఆట పూర్తి కావడానికి 25 నిముషాలు ఉండగా అయిదు వికెట్లకు 226 పరుగులుచేసి రెండవ ఇన్నింగ్సు పూర్తి చేసింది.

ఆతరువాత ఆస్ట్రేలియా జట్టు బ్యాటింగు ప్రారంభించి ఒక వికెట్టు నష్టంతో 34 పరుగులు చేసింది.

నేడు భారతీయ ఆటగాండ్రు బ్యాటింగు ప్రారంభించిన తరువాత భోజన సమయం వరకు పరిస్థితి అనుకూలంగా లేకపోయింది. భోజనాల సమయానికి 130 పరుగులు మాత్రమే చేయగలిగారు. 75 నిముషాల పాటు జరిగిన ఆటలో వరుసగా భారత జట్టు నాలుగు వికెట్లు కోల్పోయింది.

భోజనాల సమయం తరువాత పరిస్థితి కొంత అనుకూలంగా మారింది. బేగ్ 58 పరుగులు చేశాడు. కెన్నీ 55 పరుగులు చేశాడు. బేగు ఔట్ అయినా కెన్నీ ఔట్ కాలేదు. అయిదు వికెట్లకే 226 పరుగులుచేసి ఇన్నింగ్సు పూర్తి చేయడం ప్రశంసించదగింది.

ఆస్ట్రేలియా జట్టు చివరిసమయంలో అతివేగంగా పరుగులుచేయగలిగారు. చివరి 25 నిముషాలలో 34 పరుగులు చేశారు. నిముషానికి పరుగు మించి చేయడం ఆస్ట్రేలియా బ్యాటింగు నైపుణం తెలుపుతుంది. కాని అప్పటికే పరిస్థితి చేయిజారిపోయింది. భారతజట్టు ఇన్నింగ్సుపూర్తి చేసేసరికి ఆస్ట్రేలియా కంటె 128 పరుగులు ఆధిక్యం గలిగి ఉంది. ఉన్న కొద్దిపాటి సమయంలోనే 128 పరుగులు పూర్తి చేయడం అసాధ్యం.

అయినా చివరి సమయంలో ఆస్ట్రేలియా బ్యాటింగు నైపుణ్యం విస్మరించరానిది.

నేడు ఆట ప్రారంభమైనప్పుడు అబ్బాస్ ఆలీబేగ్ నేడు ఆట డ్రాకావడానికి అబ్బాస్ ఆలీబేగు, రామనాథ్ కెన్నీ, బ్యాటింగు నైపుణ్యమే ప్రధాన కారణం. ఇరువురూ కలసి సెంచరీ కొట్టారు. మధ్యాహ్నం భోజనాల సమయం వరకు ఆటపరిస్థితి చూస్తే భారతీయులు ఓడిపోతారా అని అనిపించింది.

ఆట ప్రారంభమయిన తరువాత 75 నిముషాలలోనే వరుసగా ఇండియా నాలుగు వికెట్లు కోల్పోయింది. వీనిలో మూడింటిని మేకఫ్ పుచ్చుకొన్నాడు. భోజన సమయానికి ముందు 17 పరుగులకే ఇండియా ఈ నాలుగు వికెట్లు పోగొట్టుకొంది. దీనితో ఆస్ట్రేలియాకు విజయావకాశాలు హెచ్చాయి.

భోజనసమయానికల్లా భారత జట్టు 130 పరుగులు చేసింది.

రాయ్ 57 పరుగులకు, కంట్రాక్టర్ 43 పరుగులకు, కుందేరాన్ రెండు పరుగులకు ఔట్ అయ్యారు. అబ్బాస్ ఆలీ భోజన సమయానికి 15 పరుగులు చేశారు. బోర్డే ఒక పరుగుకే విరమించాల్సి వచ్చింది. ఒకటి తరువాత ఒకటి వికెట్లు నష్టపోవడంతో ఇండియా ఓటమి పొందే సూచనలు కనిపించాయి.

భోజన సమయంలో ఉమ్రిగర్ అవసరమయితే బ్యాట్ చేస్తాడని తెలిసింది.

నేటి ఆటలో ప్రధానంగా చెప్పుకోవలసింది మేకఫ్ బౌలింగు. మూడు పరుగులకే మేకఫ్ రెండు వికెట్లు పుచ్చుకొన్నాడు.

నిన్న సాయంత్రం భారత జట్టు బ్యాటింగు చాలా బాగుంది. అతి సునాయాసంగా పంకజ్ రాయ్, కంట్రాక్టర్ 92 పరుగులు చేయగలిగారు. పరుగుల వేగంకూడ ఎక్కువ. నిముషానికి ఒక పరుగుకు తక్కువగా సాధించగలిగారు.

టీ సమయానికి ఇండియా నాలుగు వికెట్లకు 191 పరుగులు చేయగలిగింది. బేగు 58 పరుగులు, కెన్నీ 55 పరుగులు చేశారు.

25 నిముషాలముందు ఇన్నింగ్సు పూర్తి చేసినట్లు ప్రకటించారు.

స్కోరు వివరాలు:

ఇండియా (మొదటి ఇన్నింగ్సు) 289 పరుగులు.

ఆస్ట్రేలియా (మొదటి ఇన్నింగ్సు) 387 పరుగులు.

ఇండియా (రెండవ ఇన్నింగ్సు)

రాయ్ (మేకఫ్)	57
కంట్రాక్టర్ (లిండ్వాల్)	43
కుందేరాన్ (మేకఫ్)	2
బేగ్ (లిండ్వాల్)	58
బోర్డే (మేకఫ్)	1
కెన్నీ (నాట్ ఔట్)	55
నడకర్ణి (నాట్ ఔట్)	1
ఎక్స్ట్రాలు	9
మొత్తం	226

వికెట్లు పడిపోయిన వరుస 1—95, 2—99, 3—111, 4—112, 5—221

బౌలింగు వివరాలు:

డేవిడ్సన్	25—0
మేకఫ్	67—3
బినాడ్	36—0
లిండ్వాల్	56—2
నోనీల్	16—0
హార్వే	11—0
మాకే	6—0

జిల్లా కేంద్రాలలో రాజస్థాన్ మంత్రివర్గం సమావేశాలు

ఆయా ప్రాంతాల సమస్యలపై చర్చ జరిపి అప్పటికప్పుడే నిర్ణయాలు చేస్తుందట

జైపూరు, జనవరి 5:— అభివృద్ధి ప్రణాళికల సరళిని గురించి, ఆయా ప్రాంతాల యితర సమస్యలనుగురించి స్థానిక నాయకులతో చర్చించినమీదట వీలైనంతవరకు అక్కడికక్కడే నిర్ణయాలుచేసే అభిప్రాయంతో రాజస్థాన్ మంత్రివర్గం ఈవారంలో పెక్కు జిల్లా కేంద్రాలలో సమావేశాలు జరపనుంది.

మంత్రివర్గం సభ్యులు తమ సమావేశాలు ముందు ఆయాప్రాంతాలలోని రాష్ట్ర శాసనసభ సభ్యులతోను, పంచాయితీ సమితుల ప్రధానులతోను, జిల్లా పరిషత్తు ప్రముఖులతోను అభివృద్ధి ప్రణాళికల సరళినిగురించి ఆయా ప్రాంతాల సమస్యలను గురించి, చర్చించినమీదట సాధ్యమైనంతవరకు అప్పటికప్పుడే నిర్ణయాలు చేస్తారు.

తొలి సమావేశం నిన్న అజ్మీర్‌లో జరిగింది. ఆప్రాంతంలోని వివిధ అభివృద్ధి ప్రణాళికల సమీక్ష జరిగింది.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిరంగాలకు తప్పితే ప్రణాళిక మొత్తం పూర్తిగా ప్రణాళికాకాలం ముగిసేలోపుగా వినియోగించడం జరగగలదని అనుకొంటున్నారు. ఇరిగేషన్ పద్దు ఖర్చు బలియా గ్రామం వద్ద ఆనకట్ట నిర్మాణం సరళిపై ఆధారపడి వుంటుంది. కొన్ని పంచాయితీ సమితుల ద్రవ్యాన్ని మైనర్ ఇరిగేషన్ పనులకు ఉపయోగించవచ్చునని మంత్రివర్గం నిర్ణయించింది.

పోలీసులైన్లవద్ద తయారవుతున్న న్యూ కాలనీకి తక్షణమే నీరు, విద్యుచ్ఛక్తి సరఫరాలకు అవసరమైన చర్యలను తీసుకోవాలనికూడా మంత్రివర్గం నిశ్చయించినట్లు తెలియవస్తున్నది.

రాజస్థాన్ మంత్రివర్గం నేడు భిల్వారాలోను, తదుపరి చిత్తూర్, ఉదయపూర్, బన్స్వారాలోను సమావేశాలు జరపగలదని తెలుస్తున్నది.

ఎలక్ట్రిసిటీ పనివారి కోర్కెలు

శ్రీ కె. యల్. నరసింహం ప్రకటన

విజయవాడ, జనవరి 6— ఆంధ్ర ఎలక్ట్రిసిటీ పనివారలకు ప్రభుత్వం నిర్ణయించిన క్రొత్తస్కేళ్లను గురించి పరిశీలించి, ముందు కార్యక్రమం ఏర్పాటుచేసుకొనేందుకు జనవరి 17వ తేదీన ఎలక్ట్రిసిటీ పనివారల యూనియన్ కార్యనిర్వాహకవర్గం సమావేశం జరుగుతుందని యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహంగారు ఒక ప్రకటన చేశారు.

భారత కాపీరైటు చట్టం

జకోస్లోవేకియా రచనలచేరు

న్యూఢిల్లీ, జనవరి 6:— 1957 వ సంవత్సరంలో చేసిన కాపీరైట్ల చట్టం జకోస్లోవేకియా దేశరచనలకు కూడ వర్తిస్తుందని భారతప్రభుత్వం ఈ మధ్య ప్రకటించిన అసాధారణ గజెట్‌లో తెలియజేసింది.

మధ్యప్రదేశ్‌లో విస్తృత ప్రాంతం సాగుబడికి ప్రెసిడెంట్ పథకం

30 వేల చదరపు మైళ్లలో 50 వేల కుటుంబాలకు స్థిరనివాసం

మన ప్రత్యేక ప్రతినిధి న్యూఢిల్లీ, జనవరి 5:— బందిపోటు దొంగలతో నిండిపోయిన మధ్యప్రదేశ్‌లో 30,000 చతురపుమైళ్ళ పర్వతారణ్య ప్రాంతాన్ని సాగుబడికి లాయకీ చెయ్యడానికి వీలుగా గ్రాంబుల్‌డోజర్లతో మిట్టపల్లాలను సమతలం చెయ్యడానికి నిర్దేశితమైన ఒక పథకం ఈ సంవత్సరం మధ్యభాగంలో అమలు జరగవచ్చునని తెలుస్తున్నది.

ఈ పథకంవల్ల అధిక ఆహారోత్పత్తికి అవకాశం కలగడం, బందిపోటు దొంగలపీడనాశనం కావడం, సుమారు 50,000 కుటుంబాలను ఆప్రాంతంలో స్థిరపరచడం జరగ గలదని అనుకొంటున్నారు.

ఈ పథకాన్ని 16 నెలల క్రితం ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆలోచించారట. నేటి సాయంకాలం ఆయన దానిని గురించి కేంద్ర ప్రభుత్వ ఆహార, వ్యవసాయ మంత్రితో చర్చించినట్లు విదిత మౌతూవుంది.

ఈ పథకానికి సంబంధించిన ఆర్థిక, సాంకేతిక సాధక బాధకాలు పూర్తిగా నిర్ణయమైనవని, దీనికి ప్రారంభంలో అవసరమైన నాలుగు కోట్ల రూపాయల పెట్టుబడిని కేంద్ర ప్రభుత్వం భరించ గలదని, సాగుబడి చేసిన భూమి నుంచి మూడు సంవత్సరాలలో వరి, గోధుమల పంటద్వారా ఈ మొత్తాన్ని తిరిగి రాబట్టవచ్చునని విదితమౌతూవుంది.

మధ్య ప్రదేశ్ గోధుమవసరాలు పూర్తిగా దీనితో తీరగల వను కొంటున్నారు.

రాజస్థాన్‌లోని కోటనుంచి ఉత్తర ప్రదేశ్‌లోని ఎటావావరకు, ఆగ్రానుంచి, గ్వాలియర్ వరకు పెద్ద పెద్ద మైదానాలు, అడవులు వున్న సంగతి గమనించిన మీదటనే రాష్ట్రపతి యీకొత్త భూమిలో గోధుమ, వరి పుష్కలంగా పండించవచ్చు నని ఆలోచించినట్లు తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రితో సంప్రదించగా ఆయన ఈపథకం పట్ల సుముఖత్వం వెలిబుచ్చి, గత సెప్టెంబర్‌లోనే కార్మిక మంత్రిని పథకాన్ని కార్య రూపంలో పెట్ట వలసినదిగా నియోగించారని తేటపడుతూ వుంది.

అప్పట్లో ఆహార మంత్రిగా వున్న శ్రీ అజిత్ ప్రసాద్‌జైన్, ఆతర్వాత ఆహార మంత్రిగా వచ్చిన శ్రీ పాటిల్ ఉత్సాహంతో యిందుకు అంగీకరించారని, సాగుబడి పనులు జరిపించడానికి కేంద్ర ట్రాక్టర్ సంస్థ నియుక్తం కావచ్చునని వ్యక్తమౌతూవుంది.

మరోవ్యవస్థ లేక దొంగతనానికి పాల్పడ్డ బంది పోటు దొంగలను యితరులను కూడా మొత్తం 50,000 కుటుంబాలను అక్కడ స్థిర పరచ వచ్చునను కొంటున్నారు, పథకం దారిలో పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వం దాని మధ్య ప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగిస్తుంది.

కోయంబత్తూరు

కోయంబత్తూరు, జనవరి 6:— కేరళలో జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెసుకు జయంతథ్యమని రక్షణశాఖ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ చెప్పారు. ఆమె పాల్ఘాటు జిల్లాలోని వివిధనియోజకవర్గాలలో కాంగ్రెసు పార్టీ తరఫున ప్రచారానికి ప్రారంభోత్సవంచేసి ఇక్కడకు తిరిగివచ్చి, పైవిధంగా చెప్పియున్నారు.

13 వ శతాబ్దినాటి పథకం పునర్నిర్మాణ సూచనలు

హోంశాఖామంత్రికి విజ్ఞప్తి

ఆంధ్రప్రభ ప్రతినిధి మహబూబాబాదు, జనవరి 6:— హోం మంత్రి శ్రీ ఎమ్. నరసింగరావు గోరారాంలోని గ్రంధస్ గ్రామాన్ని దర్శించినప్పుడు యెల్లమందు తాలూకాలోని 13 వ శతాబ్దినాటి తులారాం పథక పునర్నిర్మాణానికి పూనుకోమని విజ్ఞప్తి చేశారు.

కాకతీయ సేనాని నిర్మించిన ఆ పథకం ఆతని పేరులోనే నిలిచి ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. పునర్నిర్మాణం జరిగినట్లయితే కొన్ని వేల ఎకరాలకు నీటిసరఫరా జరుగగలదని యీ విజ్ఞప్తిలో వుంది.

గోరారాంకు మూడు మైళ్లలో ఉన్న ఈ స్థలాన్ని మంత్రి దర్శించారు.

మహబూబాబాద్‌లోని ఒకభాగంగా ఉంటున్న గోరారాం ఇటీవల యెల్లమందు తాలూకాలో చేర్చారనీ, కాని మహబూబాబాదుకే సామీప్యంలో ఉండడంవలన దీనికి చెందేట్లు చేయుమని ఆ విజ్ఞప్తిలో ఉన్నది.

సర్వోదయ, భూదాన్ నాయకులు సాధు సుబ్రమణ్యం, ఉమేంతుల కేశవరావుగారలు గ్రామస్థులకు సహకార ఉద్యమం, పంచాయితీ సంస్కరణలవల్ల లాభాలను వివరించారు.

33 గడప, 145 మంది గ్రామీణులు, 2476 ఎకరాల భూమిగల యీ గోరారాంగ్రామాన్ని శ్రీ జన్నారెడ్డి జనార్దనరావు విరాళంగా యిచ్చారు. 237 ఎకరాలు సాగుకు పనికివచ్చే భూమితోసహా 150 ఎకరాలను భూదాన ఉద్యమానికి విరాళంగా శ్రీ జన్నారెడ్డి లక్ష్మీనరసింహరెడ్డి యిచ్చారు.

అలబామాలో జాతి విచక్షణ

ఒప్పెలీ (అలబామా), జనవరి 5:— తెల్లవారికి, నీగ్రోలకు వేర్వేరుగా ఏర్పాటులు చేసే సినిమాహాలు ఒకటి వచ్చే శనివారంనాడు ప్రదర్శనలు ప్రారంభిస్తుంది.

ఈ హాలులో తెల్లవారికి, నీగ్రోలకు ఏర్పాటు చేసే సదుపాయాలు మాత్రం ఒకేవిధంగా వుంటాయి. కాని, హాలులో వారు, వీరు ప్రవేశించే ద్వారాలు వేర్వేరుగావుంటాయి. టిక్కెట్లు అమ్మేచోట్లు కూడా వేర్వేరుగా వుంటాయి. హాలులో వారిని వీరిని వేరుచేస్తూ ఏర్పాటు లుంటాయి.

1957 లో తెల్ల వ్యాపారుల ఆంక్షల్లో కొన్నాన్ని నీగ్రోలు బహిష్కరించిన కొద్దికాలం తరువాతనుంచీ ఈ సినిమా మూతపడింది. ఇందులో తెల్లవారికోసం, నీగ్రోలకోసం సిబ్బందికూడా వేర్వేరుగా వుంటారు. ఈ హాలులో 336 మంది నీగ్రోలు, 324 మంది తెల్లవారూ కూర్చునేటందుకు ఏర్పాటువుంది.

విజయవాడ ఆకాశవాణిలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు

విజయవాడ, జనవరి 6:— విజయవాడ, హైదరాబాదు కేంద్రాల సలహా సంఘ సమావేశం సందర్భంలో విచ్చేసిన ఆకాశవాణి డైరెక్టర్ - జనరల్ శ్రీ జె. సి. మాథూర్ గౌరవార్థం విజయవాడ ఆకాశవాణి అసిస్టెంట్ స్టేషను డైరెక్టరు శ్రీ టి. శంకరన్ కూచిపూడి యక్షగానాలనుండి కొన్ని రంగాలను 4 వ తేదీన ఏర్పాటు చేశారు.

శ్రీ మాథూర్ అధికారులతో స్థానిక ఆకాశవాణి కేంద్రపు కార్యకలాపాలను గురించి, సమస్యలనుగురించి చర్చించారు.

సాయంకాలం శ్రీ మాథూర్ అనాదిగా వస్తూన్న వివిధ సంగీత వాయిద్యాల చిత్రాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శనను దర్శించారు. 150 చిత్రాల యీ ప్రదర్శన విజయవాడ ఆకాశవాణికి చెందిన శ్రీ ఎస్. కృష్ణస్వామి సేకరణ ఫలితం. 3 వ శతాబ్దిలోని వాయిద్యాలు వాటికి సరిపోయే అధునాతన రూపాలూ అన్నీ వరుసగా ప్రదర్శితాలయ్యాయి. ఈ ప్రదర్శన ఆకాశవాణి ఆవరణలోనే ఏర్పాటయింది.

ప్రకృతి దృశ్యాలూ, గ్రామీణ జీవిత దృశ్యాలూ ఆకాశవాణి ఉద్యోగి శ్రీ మంచిరాజు సూర్యనారాయణమూర్తి చిత్రించినవి ప్రదర్శించారు.

కూచిపూడి సాంప్రదాయానికి చెందిన నాట్య ప్రదర్శనకు పట్టణ ప్రముఖులంతా విచ్చేశారు. శ్రీ టి. శంకరన్, శ్రీ పుల్లెల వెంకటేశ్వరులు, శ్రీ బాల గురుమూర్తి, శ్రీ మాథూర్‌ను, విగతా అతిథులను ఆహ్వానించారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎనిమిదేళ్ల కుర్రవాడు తంగిరాల సీతారామాంజనేయశర్మ తెలుగుమాటల్ని సంస్కృతంలో చెప్పడం ఒకటి.

ఆకాశవాణి ఉద్యోగి శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి "గాంధి చరిత్ర"ను హరికథా కాలక్షేపం చేశారు.

కూచిపూడి యక్షగానాలలోని భాగాలు— ఉషాపరిణయం, ప్రహ్లాద, భామకలాపం ఆ సంప్రదాయాన్ని అనుసరిస్తూ నాట్యప్రదర్శనంయిచ్చారు భరతనాట్యశాస్త్రంలోని కూచిపూడి సంప్రదాయాలను శ్రీ పింగళి లక్ష్మీకాంతం శ్రీ మాథూర్‌కు వివరించారు. ఉష, సత్యభామ పాత్రలలో శ్రీ వేదాంతం సత్యనారాయణ అద్భుతంగా సహజనటనాప్రతిభ చూపారు. హిరణ్య కశిపుడుగా శ్రీ మహంకాళి సత్యనారాయణ, సూత్రధారుడు (సూత్రధారుడు) గా చింతా కృష్ణమూర్తి ప్రతిభావంతంగా నిర్వహించారు. శ్రీ వి. కుమారస్వామి వ్యాఖ్యమైన సంగీతం కూర్చారు.

నిన్న ఉదయం శ్రీ మాథూర్ నంబూరు దగ్గర ఆకాశవాణి ప్రసారకేంద్రాన్ని దర్శించారు.

హైదరాబాదు స్టేషను డైరక్టరు శ్రీ జి. వి. యస్. నాయర్‌తో కలిసి శ్రీ మాథుర్ నాగార్జున సాగర్‌ను దర్శించి హైదరాబాదు బయల్దేరారు.

సింహళంలో 5 గురు మంత్రుల తొలగింపు

కొలంబో, జనవరి 5:— శ్రీ విజయానంద దహనాయకే ప్రధానిగాగల సింహళం ఆపద్ధర్మ ప్రభుత్వం లోని శ్రీలంక ఫ్రీడమ్ పార్టీకి చెందిన 5 గురు మంత్రులను నేడు తొలగించారు.

ఆహార వాణిజ్య మంత్రి శ్రీ ఆర్.జి. సేనానాయకే, పరిశ్రమల మంత్రి శ్రీ మూనాసిన్హా, బ్రాడ్ కాస్టింగ్ మంత్రి శ్రీ మరిక్కార్, వర్క్సు మంత్రి శ్రీ హెన్రీ ఏబీ విక్రమ్, స్థానిక పరిపాలన మంత్రి శ్రీ మెడివాకే అను నేడు మంత్రి వర్గం నుంచి డిస్మిస్ చేశారు.

ఈ అయిదు స్థానాలకు వెంటనే మరొక 5గురికి ఇచ్చారు. ఈ కొత్తవారు 5గురు ప్రధాన మంత్రి ఇటీవల కొత్తగా ఏర్పరచిన లంక ప్రజా తంత్రవాది పక్షం తరపున త్వరలో జరగనున్న ఎన్నికలకు అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.

మంత్రి వర్గంలోని ఈ మార్పులకు అధికార రీత్యా కారణాలేమీ వివరింప లేదు. అయితే ఇది ఏవరు అను కొని మార్పు మాత్రం కాదు. ప్రస్తుతం తొలగింప బడిన 5 గురు మంత్రులు రానున్న ఎన్నికలలో ప్రధాన మంత్రి స్థాపించిన కొత్తపార్టీ తరపునకాక మాజీప్రధాని బండారనాయకే పార్టీ తరపునే పోటీచేస్తారని తెలిసినప్పటినుంచి ఈ మార్పు జరగవచ్చునని ఇక్కడ రాజకీయ వర్గాలవారు భావిస్తూనే ఉన్నారు.

ఒంగోలులో భూకంపన

పరిశోధన అవసరమని ప్రజలభావన

ఒంగోలు, జనవరి 5:— ఒంగోలులో యీరోజు ఉదయం 6—30 గంటలకు మరల చాల స్వల్పంగా భూమి కంపించింది. ఇది రెండు సెకండులపాటు వుంది.

తరచుగా యీ సంవత్సరం యీ విధంగా భూమి కంపించుటంవల్ల ప్రజలలో ఆందోళన ఎక్కువగుచున్నది.

ప్రభుత్వం విజయనగరంలో మాదిరి పరిశోధనలు జరిపించాలని ఆశిస్తున్నారు.

ప్రతిరాష్ట్రంలోనూ స్వచ్ఛందసేవాదళాలు

వివిధరాష్ట్రాలలో నిర్మించేకృషి

న్యూఢిల్లీ, జనవరి 6:— వరదలు, అంటువ్యాధులు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు మొదలైనవి తటస్థించినప్పుడు ప్రజాసేవ చేయడానికై స్వచ్ఛంద సేనకదళాలు నిర్మించే ప్రయత్నం పెక్కు రాష్ట్రాలలో జరుగుతున్నట్లు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలనుండి వచ్చిన ఉత్తరాలను బట్టి తెలుస్తున్నది.

1947 పంజాబు స్వచ్ఛందసేవాదళచట్టాన్ననుసరించి ఒక స్వచ్ఛంద సేవాదళం పంజాబులో నిర్మాణమై సుమారు రెండు నెలలలోగా పని ప్రారంభించబోతోంది.

రాజస్థాన్ ఇందునిమిత్తమై ఇటీవలనే ఒక చిత్తు చట్టం రూపొందించింది. ఒరిస్సాకూడా ఒక సమగ్రమైన ప్రణాళికను సిద్ధంచేసుకొని ఉంది. స్వచ్ఛంద సేవాదళ నిర్మాణాన్ని గూర్చిన ప్రయత్నమేమీ ఇంకా ప్రారంభించకపోయినా దాని ఆవశ్యకతను తాను గుర్తించినట్లు తెలియజేసింది కాశ్మీరు ప్రభుత్వం.

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల్లో ఒకొక పేరుతో వైనప్పటికీ, దీనికి సంబంధించిన ప్రాతిపదిక ఇదివరకే ఏర్పడ్డట్లు తెలుస్తోంది. ఉత్తర ప్రదేశ్‌లో 'రక్షాదళ్' అనే పేరుతో ఒక సంస్థ ఏర్పడ్డది. అలాగే బొంబాయిలోనూ ఢిల్లీలోనూ కూడా ఇలాంటి సంస్థలు కలవు.

ప్రతి రాష్ట్రంలోనూ ఇలాంటి సంస్థలు ఏర్పడాలనీ, ప్రజల ప్రాణ రక్షణ, ఆస్తి పాస్తుల రక్షణ విషయమై తను కల్పించబడ్డ బాధ్యతలు నిర్వహించాలనీ భారతప్రభుత్వం కోరుతోంది.

కోయంబత్తూరు

కోయంబత్తూరు, జనవరి 6:— ఇక్కడ రామకృష్ణ మిషన్ విద్యాలయ ఉపాధ్యాయుల ట్రెయినింగు కళాశాలలో క్రొత్తగా ప్రారంభించిన పరిశోధనవిభాగానికి విదేశవ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీ మీనన్ ప్రారంభోత్సవం చేశారు.

జనవరి 7 నిరసనదినం

హైదరాబాదు, జనవరి 6:— అఖిల భారత తంతిశాఖ హైదరాబాదు మండలంలోని మూడవతరగతిఇంజనీరింగుఉద్యోగుల సంఘం రతాబాదు ఉపశాఖసంప్రారంభోత్సవం చేస్తూ, శ్రీ వై. పి. ఇ. జైపాల్ కేంద్ర వేతన సంఘం సిఫారసులు తమకు అనుకూలంగా లేనందున వివారం వెల్లడించారు. జనవరి 7ను నిరసనదినంగా పరిగణించాలని అన్నారు శ్రీ పి. వి. సీతారాం అధ్యక్షుడుగను, శ్రీ యస్.ఆర్. రంగనాథరావు కార్యదర్శిగాను ఎన్నుకో బడ్డారు.

రేడియో

జనవరి 8 శుక్రవారం

విజయవాడ 357.1 మీ.

ఉ. 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 7-00 తె. వా. 7-15 హైదరాబాద్ ఎ వలె 7-40 గాంధి చర్చ (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 ఆం.వా. 8-15 హిం. వా. మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఈవెర నాగరాజు 1-30 శాస్త్రీయ సంగీతం, బడే గులామ్ అలీఖా 1-50 తె. వా. 3-45 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన సాయంత్రము 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మద్రాస్ ఎ వలె 9-00 ఆం. వా. 9-15 వీణపై రాగప్రస్తారం, వాద్య బృందము సహా 9-30 కవితా విక్రయం, నాటిక రచన: ఆదిపూడి వెంకటరావు 9-45 ఈవెర నాగరాజు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉ. 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె. వా. 7-15 వి. సరస్వతి వీణ 7-40 గాంధి చర్చ 8-00 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 జి. ఎన్. జనార్దనరావు: భజన్ మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీ సంసార్ (హిందీ) 1-30 జి. ఎన్. జనార్దనరావు: భజన్, గీత్ 1-50 తె. వా. 2-00 వీణ: విజయ విద్యాంసుడు 2-10 ఉ. వా. 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన 3-45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండి రిలే) సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నాటిక 6-45 ప్రసార్‌గీత్ 7-00 తె. వా. 7-15 గాంధిచర్చ (హిందీ) 7-30 మద్రాస్ ఎ వలె 9-00 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 కవితా విక్రయం, నాటిక, (విజయవాడనుండి రిలే) 9-45 ఆర్. జి. హెునా ఎర్: హిందూస్థానీ గాత్రసంగీతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉ. 6-30 హైదరాబాద్ ఎ వలె మధ్యాహ్నము 12-30 హైదరాబాద్ ఎ వలె. 1-0 వి. సరస్వతి: వీణ 1-30 హైదరాబాద్ ఎ వలె 2-10 సాకాల పవిత్రీదేవి, మారెళ్ల కేశవరావు: వయొలిన్, పి. సుబ్బారావు: మృదంగం 2-50 వాతావరణ సూచన 3-45 హైదరాబాద్ ఎ వలె సా. 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆం. వా. 9-15 భక్తి మకరంద్ 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉ. 6-55 మంగళగానం 7-15 తె. వా. 7-30 తిరుప్పవలె 8-00 మధురగీతం మ: 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 త. వా. 2-10 వాతావరణ సూచన సా. 5-30 ముఖవీణ: విళ్లయుప్పిళ్యాంసుడు 6-00 భజన్ 7-15 త. వా. 7-30 తంజావూర్ ఎస్. త్యాగరాజన్, అన్నవరపు రామస్వామి: వయొలిన్, తంజావూర్ టి. కె. మూర్తి: మృదంగం 9-00 కదంబం 9-15 వాద్యగోష్ఠి 9-30 'పుదుమలర్': లలితసంగీతం 9-45 సంగీతామృతం, ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్, ఈమని శంకరశాస్త్రి: వీణ 10-30 ప్రసారసమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉ. 6-55 మద్రాస్ ఎ వలె 7-00 తె.వా. 7-15 సంగీతమంజరి 7-30 మద్రాస్ ఎ వలె 8-00 ఆం. వా. మ. 1-00 కదంబం 1-30 ఆం.వా. 1-40 గానమంజరి 1-50 తె. వా. 2-00 మధురగీతం సా. 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము) 6-00 ఆం. వా. 6-05 మద్రాస్ ఎ వలె 6-15 కె. శంకరి అమ్మాల్ 7-00 తె. వా. 7-15 సంగీతమాల 7-30 మద్రాస్ ఎ వలె 9-00 ఆం. వా. 9-25 వాద్యసంగీతం 9-30 పాశ్చాత్యసంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మధిర వైశ్యవిద్యార్థి వసతిగృహంపై పన్ను

విధింపు అక్రమమని తీర్పు

మధిర, జనవరి 4—

మధిర పట్టణంలోగల "శ్రీ వాసవి ఆర్య వైశ్య విద్యార్థి వసతి గృహం"కు మధిర మునిసిపల్ కమిటీ అధ్యక్షులు పన్ను విధించినందుకు మధిర ఆర్యవైశ్య సంఘం పన్ను విధింపు అక్రమమని ఖమ్మం జిల్లా సెషన్సు కోర్టులో అప్పీలుచేయగా ఇటీవల ఖమ్మం జిల్లా సెషన్సు జడ్జి చట్టాన్ననుసరించి ఇట్టి వసతి గృహంమీద పన్ను విధించుట అక్రమమని తీర్పు చెప్పారు. (మ. వి.)

మంగళగిరిలో స్టేట్‌బ్యాంకు శాఖ అవసరం

మంగళగిరి, జనవరి 4:—

వర్తకులు నిన్న శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రంలో అధ్యక్షుడు శ్రీ శరణం సత్యనారాయణ అధ్యక్షతను సమావేశమై యీ దిగువ తీర్మానం చేశారు. మంగళగిరి ప్రాంతంలో సుమారు 60 వేల జనాభా గలిగి గొప్ప వర్తక కేంద్రంగా వుండి, విజయవాడ గుంటూరు మధ్య ట్రంకురోడ్డున భారతదేశ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా వుండి వున్నది. స్టేటు బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, యిక్కడ ప్రజా సౌకర్యర్ధమై ఒక బ్యాంకు శాఖను ఏర్పాటుచేసి వర్తకులకు ప్రజలకు సౌకర్యాలు గలుగజేయాలి.'

చేనేత వస్త్రాల ఎగుమతుల అభివృద్ధి

సుంకాన్ని తగ్గించే విషయమై కేంద్ర ప్రభుత్వం సూచన

కోయంబత్తూరు, జనవరి 5:—

చేనేత వస్త్రాల ఎగుమతులను ప్రోత్సహించడంకోసం వాటిపై ఎగుమతి సుంకాన్ని తగ్గించే ప్రతిపాదనగురించి కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు ఇక్కడ వెల్లడించారు.

స్థానిక చేనేత వర్తకసంఘంవారు చేసిన సన్మానానికి ఉపమంత్రి శ్రీ రామస్వామి సమాధానమిస్తూ రంగులు, రసాయనిక వస్తువులు నగ్గెరాలను సప్లయి చేసుకొనడంలో ప్రస్తుతం చేనేత పరిశ్రమ కొన్ని చిక్కులను ఎదుర్కొంటున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని, విదేశ ద్రవ్య మారకం కొరతవలనే ఆ ఇబ్బందులు కలుగుతున్నవని పేర్కొన్నారు.

చర్మకార సంఘాలకు సహాయం అవసరం

రాజమండ్రి, జనవరి 4—

చర్చిపేటలో రాజమండ్రి తాలూకా చర్మకార మహాసభ జరిగింది. సభకు రాచర్ల బాబూరావు గారు అధ్యక్షత వహించారు. యార్లగడ్డ జనార్దనరావు గారు సభను ప్రారంభిస్తూ ప్రథమంలో డాక్టరు పట్టాభిగారి మరణానికి సానుభూతి తెలియబరచారు. ప్రభుత్వం హరిజనాభ్యుదయానికై చేయు సహాయాన్ని వివరిస్తూ చర్మకారులు సహకార సంఘాలను స్థాపించుకొని తద్వారా ప్రభుత్వ సహాయాన్ని పొంది ఆర్థికంగా బాగుపడాలని హెచ్చరించారు.

ములపర్తి శ్రీనివాసరావు, దొండపాటి మోహను, నేకూరి సుందరరావు, యార్లగడ్డ రాజరత్నం (కొత్తపేట తాలూకా), చంద్రదమళ్ల రాజు (రామచంద్రపురం తాలూకా), డి. ఆశీర్వాదం, శ్రీమంతుల హరోన్, వేకల గమానియేలు, చాసల దేవదాసు, (కాటవరం), బి. అబ్రహాం గార్లు చర్మకార పరిశ్రమను అభివృద్ధి పరచుటకుగాను వారంతా సంఘాలు స్థాపించుకొని ప్రభుత్వం చేసే సహాయాన్ని సద్వినియోగ పరచుకోవాలని చెప్పారు. డి. ఆశీర్వాదం గారు చర్మకారులంతా కాంగ్రెసులో చేరి ప్రభుత్వ సహాయం పొందాలని కాంగ్రెసును బలపరచాలని చెప్పారు.

ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు. ప్రభుత్వం నడుపుతున్న అనేక హరిజనాభ్యుదయ కార్యక్రమాలలోను, సమితులు, పరిషత్తులు శాసన సభలలోనూ హరిజనులకు కేటాయించు స్థానాలలో హరిజనులగు, చర్మకారులకు కూడా తగు ప్రాతినిధ్యం ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ రాష్ట్రంలోవున్న ప్రాథమిక చర్మకార సహకార సంఘాలకు విరివిగా ధన సహాయం చేయాలని ఆ సహాయాన్ని త్వరలో ఇప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

రాచర్ల బాబూరావు గారితో గూడిన 9 మంది గల సంఘాన్ని రాజమండ్రి పట్టణ చర్మకార సంఘంగా ఎన్నుకొన్నారు. ఎం. శ్రీనివాసరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ సిబ్బంది సంఘం

రాజమండ్రి, జనవరి 4—

ఐ. ఎల్. టి. డి. కంపెనీ సర్వసభ్య సమావేశం ఇటీవల అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మల్లిఖార్జునరావు అధ్యక్షతను జరిగినప్పుడు యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు:

చైనా దురాక్రమణ పట్ల తీవ్రమైన అసంతృప్తి సూచిస్తూ, ఆహార పదార్థాల ధరలను తగ్గించడానికి ప్రతిచోటా చౌక డిపోలను తెరువవలసిందిగానూ, ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ, ఐ. ఎల్. టి. డి. కంపెనీ జమా ఖర్చులను బహిర్గతం చేయవలసిందిగా కంపెనీపై ఒత్తిడి చేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ ఫ్యాక్టరీ చట్టంలో డ్రైవర్లకు కూడా ఆ చట్టంలో రక్షణ ఉండేటట్లు చట్టాన్ని సవరణ చేయవలసిందిగా బీహారులోని చక్కెర పరిశ్రమలోవలెనే సీజనల్ స్టాఫుకు నిరుద్యోగ భృతి యివ్వవలసిందిగా కంపెనీని కోరుతూ తీర్మానించారు.

నూతన సంవత్సరానికి యీ క్రింది కార్యనిర్వాహక వర్గాన్ని యెన్నుకున్నారు. అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు అవసరాల రామారావు, ఎం. ఆదిశేషయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. తిరుమలరావు, కోశాధికారి శ్రీ పూటుకూరి సుబ్బయ్య సంయుక్త కారదర్శులు శ్రీయుతులు ఆర్. ఎల్. నరసింహరావు, కె. సుబ్బారావు, ఎస్. స్వామినాయుడు, ఇ. వెంకన్న, కె. ఎస్. పూర్ణనందం, జి. అప్పలస్వామి గారలు.

గుంటూరు రోటరీక్లబ్ సమావేశం

గుంటూరు, జనవరి 4—

రెవరెండ్ డాక్టరు సి. హెచ్. స్వీవ్‌లీగాలు రోటరీ క్లబ్‌లో మాట్లాడుతూ వీను ప్రభువు ప్రజలకు సాధ్యమైన పనే జేయుచున్నాడని జెప్పారు డా. డి. జగన్నాథరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పి. మృత్యుంజయరావు వందనసమర్పణ జేశారు.

క్లబ్‌లో పురాతన సభ్యులైన శ్రీయుతులు మద్ది సుదర్శనం, వల్లభరాజు విటలరావు, తెల్లాకుల బాలయ్య, డి. ఎస్. మూర్తిగార్లను చార్టర్డు సభ్యులుగా జేశారు.

మెడికల్ కాలేజి విద్యార్థినికి నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రు. 50 లుమెడికల్ కాలేజి విద్యార్థి చదువుకోసం రూ. 125 లు మంజూరు చేశారు

ఒంగోలుకు నీటి సప్లయి

న్యాయవాదుల సూచన

ఒంగోలు, జనవరి 5:—

ఈ పట్టణానికి చెందిన మున్ఫైతొమ్మిది మంది న్యాయవాదులు ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు నీటి ఎద్దడిని గురించి ఒక విజ్ఞప్తిని పంపుతూ ఇలా పేర్కొన్నారు: "పట్టణంలో 40,000 జనాభా ఉంది. ఆంధ్ర ప్రాంతంలో అతి పురాతన పురపాలక సంఘాలలో ఒకటి. ఇక్కడ ఇంతవరకూ నీటిసరఫరా వ్యవస్థ అనేది లేదు. రంగరాయుడు మంచినీటి చెరువుమీద ప్రధానంగానూ, తర్వాత ఇతర నూతులమీద ఆధారపడి ఉన్నారు. వర్షాభావం కలిగినప్పుడల్లా నీటికొరత తలెత్తుతూంది. గుండ్లకమ్మ నీటి సరఫరా పథకం 1890 నుండి పరిశీలనలో ఉన్నా, ఇంతవరకూ అమలులోకి రాలేదు.

గత మూడేళ్లుగా వర్షాలు సరిగా లేనందున రంగరాయుడు చెరువు, ఇతర నూతులు ఎండి పోయాయి. నీటి ఎద్దడి తలెత్తింది. వేసవికాలం వస్తే, పరిస్థితి మరింత విషమించవచ్చు. అందువల్ల, ఈ విపత్కరపరిస్థితిని ఎదుర్కోటానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రిందివర్యలు వెంటనే తీసుకోవలసి ఉంటుంది:

(1) ఒంగోలు పట్టణాన్ని "నీటికొరత" ప్రాంతంగా ప్రకటించాలి. (2) గుండ్లకమ్మ నీటి సరఫరా పథకం ప్రారంభించాలి. (3) గుండ్లకమ్మ నుండి ఒక పైలెట్ పథకం అమలుపర్చటానికి అత్యవసర చర్యలు తీసుకోవాలి. (4) ఈలోగా మంచినీటిని తాత్కాలికంగా లారీలద్వారాగానీ, ఇతర వాహనాలద్వారాగానీ సరసరా చేయాలి."

ఒంగోలు సోషలిస్టులు

కాంగ్రెసులో చేరిక

ఒంగోలు, జనవరి 5:—

జిల్లా సోషలిస్టుపార్టీ తీర్మానాన్ననుసరించి ఒంగోలు తాలూకాలో 25 మంది సోషలిస్టులు కార్యకర్త సభ్యులుగాను, సుమారు 80 మంది ప్రాథమిక సభ్యులుగాను కాంగ్రెసులో చేరారు.

విజయవాడ హోటళ్లు:

కాఫీ, ఫలహారాల ధరల పెంపుదల

అవసర వస్తువుల ధరల పెరుగుదల, పన్నులవత్తిడికారణమని నిర్వాహకుల వాదన

విజయవాడ, జనవరి 5:—

పట్టణంలో చాలా హోటళ్లలో కాఫీ, ఇతర ఫలహారాల ధరలను 25 నుంచి 30 శాతమువరకూ పెంచారు.

పప్పు ధాన్యాలు, ఇతర వస్తువుల ధరలు మరీ పెచ్చు పెరగడం వల్లనూ, రాబడిపన్నుల వత్తిడి తమని నష్టానికి గురి చేయడం వల్లనూ ఈ పని చేయవలసివచ్చిందని ఒక కాఫీ హోటలు నిర్వాహకుడు తెలియజేశాడు.

రెండు సంవత్సరాల క్రితం, దశాంశ పద్ధతి నాణాలు విడుదల చేసినకాలంలో హోటళ్ల నిర్వాహకు లందరూ ఒక సంఘంగా చేరి ధరలను పెంచారు. కాని, అధికారుల వత్తిడి, ధరలు పెంచేందుకు సంఘంలో లేని హోటళ్ళు నిరాకరించటంవల్ల ధరలను మళ్ళీ యథాస్థితికితెచ్చారు.

ఇప్పుడు ఒక కప్పుకాఫీ ఖరీదు 2న్నర అణాలు, ఇడ్లీ ఖరీదు 8 నయా పైసలు. అంటే కాఫీ ఖరీదు 25 శాతమూ, ఇడ్లీ ఖరీదు 30 శాతము పెంచారు. కారప్పుదార్థాలు, పెసరట్లు మినపట్లు ఖరీదులుకూడా పెరిగాయి. ఒక్కతీపిపదార్థాలు టీ ధరలు మాత్రం అలాగే వున్నాయి.

విజయవాడలో లైసెన్సులేని హోటళ్ళను మినహాయిస్తే మొత్తం 350 హోటళ్ళు న్నాయి.

ఇక భోజనపు ధరలు ఇప్పట్లో పెంచడం జరగదనీ, క్రిందటి సంవత్సరంచే వాటిని పెంచారనీ ఒక హోటలు మేనేజరు చెప్పాడు.

అయితే, యీ ధరల పెరుగుదల ముఖ్యంగా కార్మికులకు చాలాబాధ కలిగిస్తూంది. మధ్యాహ్నపు ఫలహారాలకు వారు చాలా వెచ్చించాల్సి ఉంటుంది.

కాని, హోటళ్ళ కార్మికులు మాత్రం యీ పెరుగుదలను హర్షిస్తున్నట్లుకన్పిస్తోంది. ఇప్పుడిక వారు జీతాల పెరుగుదల కోసం, సౌకర్యాల కోసం పోరాడవచ్చునని ఆశిస్తున్నారు.

శ్రీ భావనారాయణ కృతజ్ఞత

విజయవాడ, జనవరి 5 :—

తమను సన్మానించిన వారికి కృతజ్ఞత వెలిబుచ్చేందుకు శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠి స్థానిక వర్తక ప్రముఖులకు, యితరులకు ఆదివారం సాయంత్రం ఒక అల్పాహారవిందు నేర్పాటు చేశారు. శ్రీ చుండూరు వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పేట బాపయ్య, శ్రీ వేమూరి కష్ణమూర్తి, డాక్టరు టి. వి. యస్. చలపతిరావు, శ్రీ సుంకర కనకారావు, ఉపన్యసించిన పిమ్మట శ్రీ భావనారాయణ కృతజ్ఞతను వ్యక్తీకరిస్తూ ఉపన్యసించారు. శ్రీ కూనల పూర్ణచంద్రరావు అభివందనలర్పించారు.

మార్టేరు పంచాయితీ ఉప ఎన్నిక

మార్టేరు, జనవరి 4:—

స్థానిక పంచాయితీ రెండవ వార్డుకు ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో శ్రీ చిర్ల జగ్గిరెడ్డి, కమ్యూనిస్టు అభ్యర్థిపై 110 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

జిల్లా, తాలూకా కమ్యూనిస్టు నాయకులు యిచ్చటికి వచ్చి పై ఎన్నిక కార్యకలాపాన్ని కొనసాగించినప్పటికి విజయాన్ని సాధించలేకపోయారు.

ఆంధ్రరాష్ట్ర బాస్కెట్ బాల్‌పోటీలు

విజయవాడ, జనవరి 5 :—

ఆరవ ఆంధ్రరాష్ట్ర బాస్కెట్‌బాల్ పోటీలు గుంటూరులో జనవరి 15, 16, 17 తేదీలలో పురుషులకు, మహిళలకు, జూనియర్లకు జరుగును. దరఖాస్తులు, వివరాలు శ్రీ పి. వేణుగోపాల్, కార్యదర్శి, మహారాజాస్ కాలేజి, విజయనగరంకు వ్రాసి తెలుసుకోవచ్చును.

పశ్చిమ గోదావరిలో ఎరువుల పంపిణీ

మార్కెటింగ్ సొసైటీ పాలకవర్గ జిల్లా పరిషత్తు సభ్యుల సంయుక్త సమావేశ పథకం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఏలూరు, జనవరి 5:—

మార్కెటింగ్ సొసైటీలు తమతమ ప్రాంతాలలో ఉన్న పంచాయతీ సమితుల అధ్యక్షులను సమావేశపరచి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎకరాల విస్తీర్ణంమేరకు నిర్ణయించే ఎరువుల కోటాలను ఆయా సమితులు ఎన్నుకొన్న సంఘాలకు కేటాయించాలనీ, ఇలా ఎన్నుకునే సంఘాలు కనీసం ఒక గ్రామ సేవకుని అధీనంక్రింద ఉన్న గ్రామాలకు ఒక సంఘంవంతున ఉండాలని, పశ్చిమ గోదావరిజిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ పాలకవర్గం, జిల్లా పరిషత్తు సభ్యుల సంయుక్త సమావేశం తీర్మానించింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో రసాయనిక ఎరువుల పంపిణీని గురించి చర్చించడానికిగాను ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా మార్కెటింగు ఫెడరేషన్ పాలకవర్గం, పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్ సభ్యుల సంయుక్త సమావేశం జరిగింది.

సమావేశకర్త, ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమావేశానికి హాజరయిన వారిలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు, పరిషత్ కార్యదర్శి శ్రీ పి. ఆదినారాయణ రెడ్డి, సహకార సంఘాల డిప్యూటీ—రిజిస్ట్రారు శ్రీ జే.వి. సుబ్బారావు, జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ పి. వి. లక్ష్మణరావు, ఫెడరేషన్ మేనేజరు శ్రీ కే. వెంకయ్యచౌదరి ఉన్నారు.

సమావేశ ప్రారంభంలో అధ్యక్షుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో ఆహార ధాన్యాల క్రింద 8,53,115 ఎకరాలు, వ్యాపారపంటల క్రింద 63,275 ఎకరాలు, తోట పంటల క్రింద 14,775 ఎకరాలు ఉన్నాయి. వీస్తీర్ణాని కంతా మొత్తం మీద 66,306 టన్నుల రసాయనిక ఎరువులు కావలసి యుండి. దీనికిగాను ఆంధ్ర ప్రభుత్వం ఒక అభివృద్ధి ప్రణాళికననుసరించి జిల్లాకు 1959—60 సంవత్సరానికి 18,400 టన్నులను కోటా క్రింద కేటాయించింది. అయితే 1959 అక్టోబరు నెలాఖరు నాటికి కేటాయించిన కోటా 9227 టన్నులలో 8308 టన్నులను మాత్రమే ఇచ్చారు. ఇటీవల ప్రభుత్వం యీరాసాయనిక ఎరువుల అమ్మకం వాటిని ఉపయోగించే ప్రదేశంలో గ్రామసేవిక స్థాయిలో ప్రతిచోట కనీసం ఒక డిపోను ఏర్పాటు చేయాలని ఆ డిపోలను నడపడానికి సహకార సంఘాలను నియమించి, వాటికి అప్పగించాలని ఆదేశిస్తూ ఉత్తర్వు జారీ చేసింది. అందుచేత మీరంతా యీ విషయాలను గుర్తుంచుకొని యీ ఎరువుల అమ్మకం సరసరాలను నిర్ణయించవలసి ఉంటుందని తెలియ జేశారు.

కొంత చర్చ జరిగిన తరువాత యీ క్రింది తీర్మానాలను కూడా అంగీకరించారు.

నాన్ బ్లాకు ప్రాంతాలలో ఒక్కొక్కప్రాంతానికి ఒక్కొక్క సంఘం వంతున ఏర్పాటు చేసి ఆయా సంఘాలకు సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారుతో సంప్రదించి కోటాలను కేటాయించాలని, సంఘంలో ఆ ప్రాంతంలో ఎన్నికైన జిల్లా పరిషత్ సభ్యులు, మార్కెటింగు సొసైటి అధ్యక్షుడు, వ్యవసాయక డిమాన్‌స్ట్రేటరు, సహకార సంఘాల సబ్ రిజిస్ట్రారు, తాసిల్దారు లేక అతను నిర్ణయించిన మరియొకరు గాని సభ్యులుగా నుండాలని ఈ సంఘాలే ఎరువులను సరఫరాలను చేసే సంఘాలుగా కూడా పని చేయాలని తీర్మానించారు.

సహకార మార్కెటింగు సంఘాలు లేని ప్రదేశాలల్లో ప్రతి సమితి ప్రాంతానికిఒకొక్క సంఘం చొప్పున ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించారు.

ప్రొఫెసర్ పి. పరిజాను బార్బల్ సహానా పతకం

బొంబాయి, జనవరి 5:—

వృక్షశాస్త్రంలో ఉత్తమకృషి జరిపినందుకు 1960 సంవత్సరపు బార్బల్ సహానా పతకాన్ని భారత వైజ్ఞానిక శాస్త్రసభ అధ్యక్షుడు ప్రొఫెసర్ పి. సంజాకు నేడు బహూకరించారు.

ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న సైన్స్ కాంగ్రెస్ సందర్భంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఉత్సవంలో ఈ పతకాన్ని కేంద్రప్రభుత్వం వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ ఎం. ఎస్. ఠాకర్ బహూకరించారు.

మద్రాసు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ టి. ఎస్. సదాశివన్ యిచ్చిన విరాళంనుంచి 1958 లో భారత వృక్షశాస్త్ర సంఘంవారు ఈ పతకాన్ని ఏర్పాటుచేశారు.

కృష్ణకవితా రజతోత్సవం

సికింద్రాబాద్, జనవరి 4 —

శ్రీకృష్ణ కవితా రజతోత్సవం శ్రీ మూర్తు మహదేవ్ హాలులో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షతను నిన్న జరిగింది.

శ్రీ సి. నారాయణరెడ్డి శ్రీకృష్ణకవి రచించిన బాల భాగవతాన్ని గురించి ప్రశంసిస్తూ, అది మధురాతి మధురమైన కావ్యమని భక్తిరస ప్రధానమైనదని, "బాలభక్తవరుల వాంఛితార్థం దీర్చ గతిజరింతు, ప్రథమ కృతి రచింతు" అని కవి శపథం చేసినా ఆ కావ్యములో అనివార్యంగా కొన్ని ప్రౌఢభావాలు హార్లక తప్పిందికాదని మొత్తంమీద శ్రీకృష్ణకవిది మధుర కవిత అని అన్నారు. ఆ కావ్యంలోని కొన్ని రసవత్తర ఘట్టాలను అందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.

శ్రీ వేదాంతకవి, కృష్ణకవి కవితా నైదుష్యాన్ని ప్రస్తుతించారు. ఆఖువుగా కొన్ని పద్యాలలో కవిని ఆశీర్వదించారు.

శ్రీ కృష్ణకవి రచించిన ఝాన్సీరాణి అనే నాటకంమీద శ్రీ బోయి భీమన్న ప్రసంగించారు. ఝాన్సీరాణి పాత్రను కవి అద్భుతంగా చిత్రించారని తెలుగు భాషలో ఆటువంటి నాటకాలు అరుదుగా మాత్రమే కనిపిస్తాయని, అన్నారు. ఝాన్సీరాణి నాటక రచన పదిహేను సంవత్సరాల క్రితమే జరగటంవల్లనది ప్రసిద్ధమైన నాటకం కావటంవల్లా కృష్ణకవి ఆనాటికే సిద్ధహస్తులనిపించుకున్నారని కూడా శ్రీ భీమన్న తెలిపారు.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి కృష్ణకవిగారూ తావూ చలన చిత్రరంగంలో కొంతకాలంకలిసి పనిచెయ్యటం జరిగిందని, ఆయన రచనలోని మాధుర్యానికి అనాడే తాము ముగ్దులు కావటం జరిగిందని అన్నారు. కృష్ణకవి రచించిన "వెన్న ముద్దలు" ఒక ఉత్తమ కృతి అని దానితో ఆయన తమ కీర్తిని సుప్రతిష్ఠం, చేసుకున్నారని అన్నారు.

రజతోత్సవ సంఘం పక్షాన శ్రీయుతులు ఘాలారి వీరేశలింగం గుప్తా కృష్ణకవి దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించారు.

కేరళ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావు శ్రీయుతులు కాటూరు వెంకటేశ్వరరావు పింగళి నాగేంద్రరావు మల్లాది రామకృష్ణశాస్త్రి కాకాని నరసింహారావు అద్దేపల్లి నాగగోపాలరావు బసవరాజు సుబ్బారావు గార్లు పంపిన శుభాకాంక్షలు చదివారు.

శ్రీకృష్ణకవి తమకు జరిగిన గౌరవానికి ఉచితరీతిని సమాధానం చెప్పారు. శేషించిన తను జీవితాన్ని శ్రీకృష్ణుని కీర్తిగానంలో గడపటానికే నిశ్చయించుకోవటమైనదని అందుకు తగిన శాంతిని "చదువులమ్మ" తనకు ప్రసాదించగలదన్న విశ్వాసం తమకు కలదని, కృష్ణ కవి అన్నారు.

కార్యవర్గ సభ్యులైన శ్రీ నూకల సత్యనారాయణ వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

నరసింగపల్లిలో అగ్ని ప్రమాదం

రు 35 వేల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా

యలమంచిలి, జనవరి 5:—

ఇక్కడకు ఐదు మైళ్ల దూరానగల నరసింగపల్లి గ్రామంలో నిన్న ఉదయం సుమారు 11 గంటలకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని, సుమారు 175 ఇండ్లు కాలిపోయినవి. పెక్కు ఇండ్లు బీదలకు చెందినవగుటచేత, ఇండ్లకు మిద్దెలు లేని కారణాన ఆహారపదార్థాలు చాలవరకు కాలిపోయినవి. ప్రాణనష్టం లేదు. కాని, ఆస్తినష్టం ముప్పయిఅయిదువేల రూపాయలదాకా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

తెలుగునాడు

కాకినాడ

శ్రీ బాలా త్రిపురసుందరి దేవాలయంలో నెలదినములు విజయనగర వాస్తవ్యులు శ్రీ ఓరుగంటి సీతారామాంజనేయులు భాగవతార్ సంపూర్ణ రామాయణం హరికథాగానం చేశారు. రావూరు నాగభూషణరావు సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా జరిపారు. శ్రీ భాగవతార్‌ను నూతన వస్త్రాలతో సత్కరించి సువర్ణ పతకాన్ని బహూకరించారు. అన్నదానం చేశారు. మహిళలందరూ కలిసి రు. 116 ఇచ్చి దానును సన్మానించారు. పెక్కుమంది కట్నకానుకలు సమర్పించారు. శ్రీ భాగవతార్ ప్రత్యేకతను గూర్చి హరికథా సమ్రాట్ శ్రీ మరువాడ రామమూర్తి భాగవతార్ ప్రసంగించారు. శ్రీ సీతారామాంజనేయులు భాగవతార్ తమ కృతజ్ఞతను తెలుపుతూ వందనాలర్పించారు.

* * *

మంత్రిప్రగడవారివీధిలో శ్రీ వీరవెంకట సత్యనారాయణమూర్తి క్లబ్‌నకు డాక్టర్ ఐ. జోగారావు ప్రారంభోత్సవం జరిపారు. ఈ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ దంతులూరి వెంకట సూర్యనారాయణరాజు, సెక్రటరీ శ్రీ దువ్వూరి సూర్యనారాయణ ఆహ్వానితులకు అల్పాహారవిందు చేశారు.

విజయవాడ

విజ్ఞాయువ్వాడ విద్యాధరపురం అబుల్ కలాం ఆజాద్ యువజన కాంగ్రెసు సర్వసభ్య సమావేశం ఎస్. పకీర్ అహమ్మద్‌గారి అధ్యక్షతను జరిగింది. పట్టణ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బుద్దా రాములు అకాలమరణానికి గాఢసంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు. ప్రెసిడెంట్ సత్తార్, కార్యదర్శి మహబూబ్ షరీఫ్, షేక్‌బాబు షేక్ దస్తగిరి మున్నగువారు రాములుగారి ప్రజాసేవను ఉగ్గడిస్తూ తమ సంతాపాన్ని ప్రకటించారు.

తణుకు

దేవాలయోపన్యాసకుడు శ్రీ మద్దూరి గంగాధరశాస్త్రి గారు తణుకులో తమస్వగృహంలో 68వ ఏట సతీమణి, కూతురును విడిచి 28-12-59 స్వర్గస్థులైనారు. వారి సంతాపమునకు తణుకు సన్యాయ పీఠం, బోర్డు గరల్సు హైస్కూలు తరపున గరల్సు హైస్కూలులో డాక్టర్ డి. గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతను సభ జరిగినది. సభలో శాస్త్రిగారి మరణానికి సానుభూతి తెలుపుతూ, శ్రీ పోతాప్రగడ శ్రీరామారావు, పి.ఆర్. జి. రామారావు, వేదుల సూర్యనారాయణ శర్మ, గోనెళ్ల రామమూర్తిశాస్త్రి, పి. వి. రమణ, ఎర్రమిల్లి భానుమతి, డాక్టర్ మలపాక రామమూర్తి గార్లు ప్రసంగించారు.

* * *

తణుకు రామకృష్ణ సేవాసమితి యాజమాన్యాన సమితి భవనంలో శారదాదేవి 107వ జన్మదినోత్సవం జరిగినది. సేవా సమితి అధ్యక్షుడు శ్రీ పోతాప్రగడ శ్రీరామారావుగారి అగ్రాసనాధిపత్యమున సర్వసభ్య సమావేశం జరిగినది. కుమారి ముదిగంటి సావిత్రి గానకచ్చేరి చేసింది. శ్రీమతులు బి. హెచ్. సుబ్బలక్ష్మి, బి.ఎ. బి.ఇడి., ఎర్రమిల్లి భానుమతి, బి.ఎ. ఎల్.ఎల్.బి., శ్రీ తేతలి రామచంద్రరావు, కొవ్వలి వెంకటరమణయ్య, తమిరిశ శ్రీరామ అప్పారావు, మలపాక రామమూర్తిగారు శారదా మాత గురుత్వ హితోపదేశాలను సంస్మరించారు. ఇరగవరపు బ్రహ్మానందరావుగారు ధన్యవాదములు సమర్పించారు.

* * *

తణుకు యునైటెడ్ ఆటోకార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం ఇటీవల పడాల సోమేశ్వరరావుగారి ఆధ్యక్షతను జరిగినప్పుడు వచ్చే ఏప్రిల్‌నుండి పశ్చిమ గోదావరి జిల్లాలో బస్సులను జాతీయం చేస్తున్నందులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ప్రకటన ప్రకారం తణుకుకు అనేకవిధాల కూడా కూడలి కేంద్రం కనక తణుకునుండి యథాప్రకారం బస్సులు బయలుదేరునట్లుఏర్పాటుచేయవలసినదిగాతీర్మానించారు. తణుకు బస్‌స్టాండులో ప్రయాణికుల నిమిత్తం యింతవరకు మరుగుదొడ్డి లేని కారణంచేత ప్రత్యేకంగా స్త్రీ ప్రయాణీకులు యిబ్బందిపడుటను చూచి సంఘం తరపున తాత్కాలిక మరుగుదొడ్డిని కట్టించినందుకు అభినందిస్తూ, వెంటనే శాశ్వత మరుగుదొడ్లను కట్టించవలసినదిగా పంచాయతీ బోర్డును కోరారు. బస్సులను జాతీయంచేయక ముందే కార్మికులపైగల కేసులను పరిష్కరించవలసిందిగా ఆర్. టి. ఒ. ని, పోలీసులను కోరారు. రాధాకృష్ణమూర్తిగారి అభినందనాలతో సభ ముగిసింది.

నెమలి

నెమలి గ్రామంలో శ్రీ వేమురి గురునయ్య అధ్యక్షతన సమావేశం జరిపి నూతనంగా "వర్తక సంఘం, నెమలి" సంఘం స్థాపించారు. అధ్యక్షుడు: శ్రీ నూకల గోపయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ వనమా కృష్ణమూర్తి, కార్యదర్శి, కోశాధిపతి: శ్రీ వనమా రాజయ్య. వర్తక చట్ట సమ్మతంగానూ, క్రమశిక్షణాబద్ధంగానూ చేయుటకుఅన్యోన్య సహకార, సంఘీభావం పెంపొందించుటకు తీర్మానించారు.

భీమవరం

భీమవరం తాలూకా కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు శ్రీ దంతులూరి రామరాజు అధ్యక్షతను కాంగ్రెసు ఆఫీసులో జరిగింది. డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి మరణానికి తను సానుభూతి సంతాపాలను తెలియపరుస్తూ తీర్మానించారు. తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ దివి వెంకటరెడ్డి, తదితరులు మాట్లాడారు.

* * *

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భీమవరం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. వెంకట్రామయ్యగారు తమ సిబ్బందికి అల్పాహారవిందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంలో శ్రీ పోడూరి జోగయ్య పంతులు, శ్రీ ఆర్. సత్యనారాయణ, శ్రీ ఎం. వి. సుబ్బరాజు ఉపన్యసించారు. పాటలు, వినోదకార్యక్రమాలతో సమావేశం ముగిసింది.

బెల్లం అమ్మకం పన్ను రద్దుపట్ల హర్షం

తణుకు జనవరి 4:—

పశ్చిమ గోదావరిజిల్లా బెల్లం ఉత్పత్తిదార్ల సంఘ కార్యవర్గ సమావేశం తణుకులో శ్రీ భూపతిరాజు నారాయణరాజు అధ్యక్షతను 1 న జరిగింది. బెల్లం రైతులపై విధించిన అమ్మకపు పన్నును రద్దుచేయించుటకు గట్టిగా కృషిచేసిన శ్రీ పి. వి. యస్. శర్మ నాయకత్వాన ఒక రాయబారవర్గం సేల్సుటాక్సు కమీషనరు శ్రీ వి. సుబ్రహ్మణ్యం వ్యవసాయ ఆర్థికశాఖామంత్రులు శ్రీ తిమ్మారెడ్డి బ్రహ్మానందరెడ్డి గారలను కలుసుకొని శాసనసభ్యుల సహకారంతో పన్ను రద్దుచేయించారు. గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ కూడ కలిసి ఈ పన్నునుగూర్చి వివరించి వారి సానుభూతినికూడ సంపాదించిన మీదట మంత్రులు బెల్లం రైతులపై జరిగిన సంవత్సరాల పన్ను వసూలుచేయవుని హామీ యిస్తూ—ప్రస్తుత అమ్మకపు పన్నును తొలగించి పన్నుగా షూర్బుతూ అసెంబ్లీలో తీర్మానంచేయించారు. అందును గూర్చి ప్రభుత్వాన్ని మంత్రులను ఈ సమస్యపై సహకరించిన శాసనసభ్యులు శ్రీయుతులు చింతంపాటి మూర్తిరాజు అల్లూరి బాపినీడు ములస్వామి రంగయ్య అమ్మన్నరాజా జి. జగన్నాథరాజు, రుద్రరాజు రామలింగరాజు, మల్లిపూడి పల్లంరాజు, ఉర్దరాజు రాముగార్లను అభినందిస్తూ తీర్మానించారు. బెల్లం పండే రైతులందరు సంఘంలో చేరవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు. వి. వి. ఎస్. శర్మగారి అభివందనాలతో సభ ముగిసింది.

గ్రామసహాయకుల శిక్షణ శిబిరం

కాళహస్తి, జనవరి 4:—

కాళహస్తి పంచాయితీ సమితి ఆధ్వర్యాన గ్రామసహాయకుల శిక్షణ శిబిరం ప్రారంభించారు. శ్రీ కె. చిన్నరామిరెడ్డి ప్రారంభ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఏ. బలరాంరెడ్డి శిబిర ప్రారంభోత్సవం చేశారు.

ఈ పీర్కా రైతులు ఐక్య అభిప్రాయమునకు వచ్చి స్వర్ణముఖీ నదికి గ్రామసేవక శిక్షణ కేంద్ర విద్యార్థులు బుర్రకథ, నాటికలు ప్రదర్శించారు. ప్రధానాధ్యాపకులు శ్రీ డి. హనుమంతరావు మాట్లాడుచు, రైతులు స్వాభావిక యెరువులు వాడకాన్ని అభివృద్ధి చేయాలన్నారు.

గ్రామస్థులు అధికారులు సహకారముతో చిన్న కలవకూరునుండి పెద్ద కలవకూరుకు శ్రమదానముతో రోడ్డు నిర్మించారు. కడపటిరోజున శ్రీ కె. నరసింహమూర్తి వందనం సమర్పించారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ మహాసభలు

పామర్రు, జనవరి 4:—

కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గ స్వతంత్రపార్టీ సమావేశం శ్రీ చెరుకూరి హరినారాయణ అధ్యక్షతన జరిగినది. సమావేశానికి డాక్టర్ జి. గోపాలకృష్ణమూర్తిగారు (కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ కన్వీనర్) హాజరైనారు. ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. జాతీయనాయకులు డాక్టర్ పట్టాభి మరణానికి సంతాపం తెలిపారు. కాంగ్రెసు సహకార వ్యవసాయ విధానాన్ని వ్యతిరేకించారు. ఈ నియోజకవర్గంలో రెండువేలకుపైగా సభ్యత్వాన్ని చేర్పించుటకు దీక్షబూనారు. రాష్ట్ర పార్టీ మహాసభలను గుడివాడలో జరిపించవలసిందిగా రాష్ట్ర, జిల్లా పార్టీలను కోరారు.

అమ్మకంపన్ను చట్టానికి సవరణపట్ల నిరసన

తెనాలి, జనవరి 4:—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమ్మకంపన్ను చట్టానికి చేయ సంకల్పించిన సవరణలకు తెనాలి బట్టల వర్తకుల సంఘం నిరసన తెలియజేస్తూ తీర్మానంచేసి ప్రభుత్వంకు పంపారు.

హైదరాబాద్, ఏలూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు నెల్లూరు, కడప, చిత్తూరు, బెంగుళూరు మద్రాసు పిలుపు.

మిత్రాధులకు

కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ. వైద్యవాచస్పతిని దిగువచోట్ల సంప్రదించండి.

1. హైదరాబాద్ : ప్రతి నెల 9 వ తేదీ (సా. 3 గం. నుండి రా. 7-30 గం వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోఠి రోడ్డు, ఫోన్: 5591.
2. ఏలూరు: ప్రతి నెల 10 వ తేదీ (ఉ. 9-00 గం. నుండి 1-0 గం. వరకు) వసంత్‌మహల్ లాడ్జి, ఫోన్: 90 ఏ
3. శ్రీకాకుళం: ప్రతినెల 11 వ తేది (ఉ. 9-00 గం. నుండి మ. 1-00 గం వరకు) ఉడిపి రెస్టారెంటు, బస్‌స్టాండ్‌వద్ద
4. విశాఖపట్నం ప్రతినెల 11 వ తేదీ (మ. 3-00 గం. నుండి సా. 6-30 గం వరకు) హోటల్ ఊటీ, డాబాగార్డెన్స్ ఫోన్: 493.
5. రాజమండ్రి : ప్రతి నెల 12 వ తేదీ (ఉ.7-30గం. నుండి సా. 4-00గం వరకు) శాంతినివాస్, ఫోన్: 22 ఏ.
6. బెజవాడ : ప్రతి నెల 13 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి సా. 3 గం వరకు) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్ గాంధినగర్, ఫోన్ : 286.
7. గుంటూరు : ప్రతి నెల 13 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7-30 గం వరకు) ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్ : 181.
8. నెల్లూరు : ప్రతి నెల 14 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 1 గం వరకు) అజంతా హోటల్, ట్రంక్‌రోడ్డు ఫోన్ : 100.
9. కడప : ప్రతి నెల 14 వ తేదీ (సా. 5 గం.నుండి రా. 7-30 గం.వరకు) 15వ తేదీ (ఉ. 7-30గం. నుండి మ. 12 గం. వరకు) ట్రావెలర్సు బంగళా, రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్ : 72.
10. చిత్తూరు : ప్రతి నెల 15 వ తేదీ (సా. 4 గం. నుండి సా. 6-30 గం. వరకు) హోరియంటల్ లాడ్జి, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, బస్ స్టాండ్ ఎదురుగా.
11. బెంగుళూరు : ప్రతి నెల 16 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు) మరియు 27 వ తేదీ (మ. 3 గం. నుండి రా. 7-30 గం. వరకు) 28 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి టాంకు రోడ్డు, ఫోన్ : 2161.
12. మద్రాసు : ప్రతి నెల 28 వ తేదీ (సా. 5 గం. నుండి రా. 7-30 గం. వరకు) 29 వ తేదీ (ఉ. 7-30 గం. నుండి మ. 12-30 గం. వరకు, సా. 4 గం. నుండి రా. 7-30 గం. వరకు) వుడ్‌లాండ్సు హోటల్, ఎడ్వర్డ్స్ ఎలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోన్: 86461.

పీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి.

గుండె జబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అశ్మమూత్ర వ్యాధి, ఉబ్బసము, హిస్టీరియా, బొల్లి, సైనస్, బోదవ్యాధి, పిప్పిలా, మూల వ్యాధి, రక్తం విషమెక్కుట.

NAVARATNA KALPA PHARMACY, Jullundur City (India). 107

పదవ టిబి సీల్ విక్రయ ప్రచారం

(అక్టోబరు 2 నుంచి జనవరి 26 వరకు న్యూ ఢిల్లీ, టి. బి. అసోసియేషన్ ఆఫ్ ఇండియావారిచే ఏర్పాటు చేయబడింది).



మీ ఉత్తరాలు, గ్రీటింగు కార్డులు, బహుమతి ప్యాకెట్లమీద ట్రిబి సీల్సు అంటించండి. ఒక్క సీలు ఖరీదు 10 న. పై. దేశంలో ట్రిబి నిర్మూలనకు ఇది మీ ఉత్తమ సహాయం. సీల్సు మీ స్టేట్ ట్రిబి అసోసియేషన్‌లోను, దాని వివిధ ఏజన్సీలవద్దను దొరకును.

డిజైనులు కావలెను. పదకొండవ ట్రిబి సీల్ విక్రయ ప్రచారానికి అందమైన సామాన్య డిజైనులు కావలెను. శ్రేష్ఠమైన సీలు డిజైనుకు రు 500— లు బహుమతి. వివరములు గల స్పెసిఫికేషన్ ఫారముకు న్యూఢిల్లీ 2 నం. 3 రెడ్‌క్రాస్ రోడ్, టి. బి. అసోసియేషన్ ఆఫ్ ఇండియా, సెక్రటరీకి వ్రాయండి.

స్థలదాత : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, హైదరాబాద్.

ప్రకటన

నూజివీడు పంచాయితీ సమితి ఆఫీసుకు 1959—60 కు కావలసిన స్టేషనరీ, తెల్ల కాగితముల నిమిత్తం ది 20—1—60 సా. 3 గంటలలోగా నూజివీడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే టెండర్లు స్వీకరించబడును. వివరములు సమితి ఆఫీసునుండి పొందవచ్చును.

(సం.) డి. టి. ప్రభాకరరావు, బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసర్, నూజివీడు.

నేడే
చూడండి!
మ్యాటినీతో ప్రారంభం
శంభూ ఫిలింస్ వారి
నమ్మిన బంటు
సావిత్రి..నాగేశ్వరరావు
రంగారావు..రేలంగి..గిరిజ..గుమ్మడి..చదలవాడ..హేమలత..లంక సత్యం మరియు రాముడు..లక్ష్మణుడు (ఎద్దులు)
సినేరియో-దర్శకత్వం ఆదుర్తి
కథ...సుంకర...మాటలు...సుంకర, తాపీ...పాటలు...కొసరాజు
సంగీతం.. వేణు, రాజేశ్వరరావు... కెమెరా... జాగీర్దార్...
ఆర్టు...కృష్ణారావు, సుబ్బారావు... ఎడిటింగ్...సంజీవి..
అసోసియేట్ డైరెక్టర్...కృష్ణ... నిర్వహణ...కుర్రా వెంకటసుబ్బారావు
స్టూడియో..విజయ..వాహిని
నిర్మాత.... యార్లగడ్డ వెంకన్న చౌదరి
SF
SAMBHU FILMS
నవయుగ
N.V.K.R.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 8
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: శుక్రవారం
8-1-1960

801559

నయా పైసా 'చా'

న్యూఢిల్లీ, జనవరి 6:—

కేవలం భారతదేశంలో మాత్రమే లభించే మూలికలు 30 దినుసులను చేర్చి ఢిల్లీ ఆయుర్వేద కౌన్సిల్ వారు నవీన తరహా 'టీ'ని రూపొందించింది. ఈ మూలికలు ఏ వీటినీ తయారుచేసుకోవచ్చును, రుచిలో, రంగులో, పరిమళంలో మామూలు టీ లాగే వుండే ఈ 'టీ'ని తయారుచేయడానికి కప్పుకు ఒక నయాపైసా మాత్రమే ఖర్చు అవుతుందని, పైగా అజీర్ణం, దగ్గు, తలనొప్పి, ఉబ్బసం మొదలైన వాటికి ఉపశమనంగా కూడా పని చేస్తుందని ఆయుర్వేద కౌన్సిల్ వివరిస్తున్నది.

వివిధ రంగాలలో ఆంధ్ర ప్రభుత్వం సాధించిన విజయాలు

మంత్రులు, ఉద్యోగులు చేసిన సహకారానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రశంస

—:x:—

కొత్త ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు కూడా ఇదేవిధంగా తోడ్పాటు నివ్వగలరని విశ్వాసం

హైదరాబాదు, జనవరి 7:—

ఆంధ్ర ముఖ్యమంత్రిగా పనిచేసి, కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరించబోతున్న శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు మంత్రివర్గం సమావేశానికి అధ్యక్షత వహించినపుడు తన నాయకత్వంలో యింతవరకు జరిగిన కృషిని సమీక్షిస్తూ, మంత్రివర్గంలోని తన సహచరులనుంచి లభించిన మనఃపూర్వకమైన సహకారాన్ని గురించి పేర్కొన్నారు.

గత మూడు సంవత్సరాలలోను మంత్రివర్గం కలిసిమెలిసి పనిచేసిందని, ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతికి సంబంధించిన అన్ని విషయాలలోను మంత్రులు హృదయపూర్వకంగా తోడ్పడ్డారని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వ పరిపాలనలో నేడు అత్యంత విశ్వాసం సంపాదించుకొని వున్నదని, అన్ని సమస్యలు వాటిగుణ దోషాల దృష్ట్యానే పరిశీలించడం జరుగుతున్నదని, తన మంత్రివర్గ నిర్ధించిన విధానాన్ని, కార్యక్రమాన్ని అమలుజరపడంలో ఉద్యోగులు కూడా అతి విశ్వాసంగా వ్యవహరించారని శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు.

ఆంధ్ర ప్రభుత్వం అతి సమర్థంగా వ్యవహరించి భారత ప్రభుత్వం మన్నన అందుకొన్నదని పంచవర్ష ప్రణాళికలు ఒక్కొక్క సమయంలో అమలు జరపడం సాధ్యంకాదని సిందించినా కూడా బహు సులభంగా నిర్వహించడం జరిగిందని దీనికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టుదల, నిష్పాక్షిక వాదాలు కారణమని శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు.

పరిపాలనలో తన మంత్రివర్గం సాధించిన అత్యున్నత స్థాయి యిటుపైన కూడా ఇదేవిధమైన సహకారంతో కొనసాగగలదనే తాను విశ్వసిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

మంత్రివర్గం మనుగడకు ప్రధానమైనది చిత్తశుద్ధి అని, దీనికి తన సహచరులు నిలబడ్డారని ఆయన వక్కాణించారు. ట్రాన్స్ఫర్లు, ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల విషయంలో అనధికారుల జోక్యాన్ని ఆయన నిరసించారు. ఈ అనధికార జోక్యానికి స్వస్తి చెప్పేటంతవరకు మంత్రులు ఎంతో చిత్తశుద్ధితోను, సమర్థతతోను వర్తించినప్పటికీ, ఆ ప్రభుత్వం విజయం పొందజాలదన్నారు.

సమర్థత, న్యాయం, నిష్పక్షతల దృష్ట్యా తప్ప ఇతర ఆలోచనలకు తాను ఎన్నడు ఎడమీయలేదని, అనుమానమైన ఈ సూత్రానికి కట్టుబడి వున్నంతవరకు ఆంధ్రప్రదేశ్ యిప్పుడు పొందివున్న గౌరవప్రతిష్ఠలను నిలుపుకొనగలదని శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

రాష్ట్రంలో రాజకీయ సుస్థిరతను సాధించామని, ఉభయ శాసనసభలలోను పార్టీ మెజారిటీ సంపాదించిందని, తన మంత్రివర్గం నిర్ణయించుకొన్న విధానాన్ని, కార్యక్రమాన్ని మొత్తంమీద ప్రజలు హర్షించారని ముఖ్యమంత్రి అన్నారు.

పెద్ద జాతీయ నిర్మాణ కార్యక్రమాలకు తగిన ప్రోత్సాహం లభించిందని, నాగార్జునసాగర్ ప్రాజెక్టును దర్శించిన వారందరు దానిని ప్రశంసించారని, పోచంపాడు ప్రాజెక్టునుకూడా పెద్ద మధ్యతరగతి ప్రాజెక్టులను ద్వితీయ ప్రణాళికలో చేర్చడం జరుగుతున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు: "క్షామపీడిత ప్రాంతాన్ని సస్యశ్యామలం చెయ్యగలది శ్రీశైలం ప్రాజెక్టు మరొకటి. ఆహారోత్పత్తి విషయంలో ఆంధ్రప్రదేశ్ తన అగ్రగామి పరిస్థితిని నిలుపుకొంటున్నది. ఎరువుల ఫ్యాక్టరీ విషయంలో కన్నకలలు కూడా నిజం చెయ్యగలగడం నాకు ఎంతో సంతోషం కలిగిస్తున్నది" అని ఆయన అన్నారు.

తన స్థానే ముఖ్యమంత్రిగా శ్రీ డి. సంజీవయ్యను పేర్కొంటూ అన్నివర్గాల సభ్యులు ఆయనకు సంపూర్ణ సహకార మివ్వగలరనే తాను విశ్వసిస్తున్నానని, తనకు మిత్రులందరరు విడిచివెళ్లడం కష్టంగానే వున్నదని, తాను ఎప్పటివున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అత్యంత శ్రద్ధాసక్తులతో గమనిస్తూనే వుండగలనని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

పదవిలో వున్నసమయంలోను, లేని సమయంలోనుకూడా తన సహచరులందరూ ప్రజాసేవ చెయ్యవలెననే తాను కోరుతున్నానని, అందరు సహృదయంతో కలిసిమెలిసి వ్యవహరించగలరనే తాను విశ్వసిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

సంజీవరెడ్డి మంత్రివర్గం 10 వ తేదీని రాజీనామా

—:x:—

సంజీవయ్య నాయకత్వంపట్ల అందరు నాయకుల హర్షం

హైదరాబాద్, జనవరి 9—

తన మంత్రివర్గ రాజీనామాను ఈ నెల 10 వ తేదీని దాఖలు చేస్తానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పత్రికా విలేఖరులతో చెప్పారు. శ్రీ డి. సంజీవయ్యను నాయకునిగా ఎన్నుకునే నిర్ణయంపట్ల అందరూ హర్షాన్ని వెలిబుచ్చారు.

శ్రీ యన్. సంజీవరెడ్డి తరువాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఉండాలనే నిర్ణయానికి అందరూ సంతోషాన్ని వెలిబుచ్చారు.

నేటి ఉదయం సెక్రెటేరియట్ భవనంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి ఈనిర్ణయానికి తాను సంతోషించానన్నారు. శ్రీ సంజీవయ్య యువకుడని, సమర్థుడని, 1953 నుంచీ తన సహచరుడని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"రాష్ట్ర నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని నేను మొదటినుంచీ అభిప్రాయపడుతున్నాను. నేను కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరింప బోతూండగా నా రాష్ట్రంలో విభేదాలు ఏర్పడటం నేను చూడలేను. ఆఖరికి ఏకాభిప్రాయానికి వచ్చినందుకు నాకు సంతోషం కలిగింది" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఏకగ్రీవ నిర్ణయం జరిగిన పరిస్థితిని గూర్చి వివరించమని ఒక విలేఖరి ప్రశ్నించగా స్థితిగతులు తప్పుడు మార్గాన పడ్డాయని, ఒక దశ నుంచి కొంత క్లిష్టంగా ఉందని, ఆఖరికి ఏకగ్రీవ నిర్ణయం జరిగినందుకు సంతోషిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి సమాధానం ఇచ్చారు. ఇకముందు జరిగితే అంతా సవ్యంగా ఉన్నట్లేనని చెప్పారు.

జనవరి 10వ తేదీని ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చినప్పటికీ నూతన మంత్రివర్గం పదవిని ఎప్పుడు స్వీకరించేదీ నూతన ముఖ్యమంత్రే నిర్ణయిస్తారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెస్ శాసన సభ్యుల పార్టీ నాయకుడుగాను రాష్ట్ర ముఖ్యమంత్రిగాను, శ్రీ డి. సంజీవయ్య ఉండాలని కాంగ్రెస్ మిత్రులందరితోను సంప్రదించిన పిమ్మట మేమందరం అంగీకరించామని ఏకగ్రీవంగా వారిని ఎన్నుకోవాలని శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణ రాజు, కె. వి. రంగారెడ్డి, కె. బ్రహ్మానందరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడి చేశారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఈ క్రింద నుదహరించిన ప్రకటనచేశారు:—

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభ్యులలోని ప్రముఖు లందరితోను సంప్రదించి రాష్ట్ర నాయకత్వం శ్రీ డి. సంజీవయ్య వహించటానికి అంగీకరిస్తూ నేను అమితమైన సంతోషాన్ని పొందాను. శ్రీ సంజీవయ్య హరిజనుడు. వీరు గత పదిసంవత్సరాలనుంచీ రాజకీయాల్లో పాల్గొంటున్నారు. చిత్తశుద్ధికి, శీల సంపదకు, శక్తి సామర్థ్యాలకు వీరు పేరు పొందారు.

1952 లోనే రాజాజీ వీరిని తమ మంత్రివర్గ సభ్యునిగా చేర్చుకున్నారు. తరువాత శ్రీ టి. ప్రకాశం, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ యన్. సంజీవరెడ్డి మంత్రివర్గాలలో సభ్యుడుగా ఉన్నారు. కాంగ్రెసు వారులలో వీరికి పలుకుబడి,

(మిగతా 2 వ పేజీలో)

ఇండియా - పాకిస్తాన్ల సరిహద్దుల పరిష్కారం

—:x:—

సరసంగా కొనసాగుతున్నట్టు ప్రతినిధి వర్గాల సంతృప్తి

షిల్లాంగ్, జనవరి 6:—

గత సెప్టెంబరులో భారత — పాకిస్తాన్ మంత్రులు ఇరుదేశాల మధ్య సరిహద్దుల విషయమై తీసుకున్న నిర్ణయాల ననుసరించి సరిహద్దుల నిబంధనలను అమలు జరుపుటలో సాధించిన అభివృద్ధిని సమీక్షించేందుకు గత రెండు రోజులుగా ఇక్కడ సమావేశమవుతున్న భారత, తూర్పు పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు ఇవ్వాళ తమ సంభాషణలను ముగించాయి.

ఈ సరిహద్దు రేఖ ప్రజలు నివసించే ప్రాంతాలగుండా వెళ్లే సందర్భంలో బదిలీజరగని విషయాలలో ఆ యా ప్రాంతాల పరిపాలన విషయంలో యథాస్థితి కొనసాగాలనీ, అవలి ప్రక్క వుండే కాపలా దళాలు ఆ ప్రాంతాలలోకి వెళ్లకూడదనీ ఈ సమావేశంలో నిర్ణయించినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

భారత ప్రతినిధి వర్గంలో బ్రిగేడియర్ శ్రీ ఘోసిరాం, సరిహద్దు పోలీసు దళం ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ జె. కే. డేలు, తూర్పు పాకిస్తాన్ ప్రతినిధి వర్గంలో బ్రిగేడియర్ సాహబ్దాద్, లెఫ్టినెంట్ కల్నల్ సర్దార్ఖాన్ వున్నారు.

ఇరు ప్రతినిధివర్గాలకు వారి వారి దేశాల రక్షణ దళాల అధికారులు సంభాషణలలో తోడ్పడ్డారు.

అధికార వర్గాలవారు ఇలా తెలియజేస్తున్నారు: ఈ సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగింది. చర్చింపబడిన విషయాల్నింటిలోను ఒప్పందం కుదిరింది. సరిహద్దు నిబంధనలను అమలు జరుపటంలో ఇంతవరకు సాధించిన అభివృద్ధి సంతృప్తికరంగా వున్నది.

ఖాసి, జైంతియా కొండ ప్రాంతాల, సిల్హెట్ సరిహద్దులలో ఆచరణీయమైన సైనిక సరిహద్దు కూడా ఆమోదింపబడింది.

అనుభవం దృష్ట్యా, సంబంధాలలో అభివృద్ధికి, సరిహద్దుల అమలుకు అవసరమైన విషయాలలో ఇరు దేశాల సైనిక దళాలకు అందజేయబడతాయి.

గోల్పారాగారో కొండల్లోను, మైమెన్సింగ్ సరిహద్దువద్దను ఇరుప్రక్కల వారిమధ్య సంబంధాలు ఇంకా అభివృద్ధి చెందాలనీ, ఈ విషయమై తగు చర్యలు తీసుకోబడాలనీ ఈ సమావేశం నిర్ణయించింది.

అన్ని ప్రాంతాలలోను సరిహద్దులను నిర్ణయించేందుకు త్వరితగతిని చర్యలు తీసుకోవలసిందని ఇరు ప్రభుత్వాలను ఈ సమావేశం సిఫార్సు చేస్తూ, సరిహద్దులకు ఇరుప్రక్కల వెలిసోను సౌకర్యాలను పెంపొందించేందుకు చేయబడిన సిఫార్సులు అమలు జరపాలని కోరింది.

పాకిస్తాన్ ప్రతినిధి వర్గం ఇవ్వాళ ఢాకాకు తిరిగి వెళ్ళింది.

టాస్మేనియా సంస్థకు ఇండియా బాక్సయిట్

హోబార్ట్, జనవరి 6:—

టాస్మేనియాలోని బెల్ బే అల్యూమినియం కంపెనీ వారు భారతదేశంనుంచి బాక్సయిట్ సరఫరా జరుగుతూ వుండేటందుకు రాయబారాలు సాగిస్తున్నట్లు కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ వి. ఎల్. ఎల్లిస్ ప్రకటించారు. మున్ముందు తొమ్మిదినెలల టన్నుల భారతదేశపు బాక్సయిట్ను తెప్పించి వాడికూడా ఇది "పూర్తి సంతృప్తికరంగా" వున్నట్లు తేలింది.

ఇండొనీసియా, ఫిలిప్పీన్సుల నుంచి కూడా లలో సరఫరా జరుగుతున్నదానికి తోడు ఇంకా సరఫరాకై సంప్రదింపులు జరుపడానికిగాను ఈ సంస్థ ప్రతినిధి ఒకరు భారతదేశానికివచ్చేయిలుదేరి వస్తున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

భారత్ ఇరాన్లమధ్య వాణిజ్యాభివృద్ధికి చర్చలు

న్యూఢిల్లీ జనవరి 7:—

ఇరాన్, భారత వాణిజ్య ఉద్యోగుల మధ్య వర్తకాభివృద్ధి విషయమై జరిగిన చర్చలు నిన్నటికి ముగింపుకు వచ్చాయి.

ప్రస్తుత పరిస్థితుల్లో ఇరుదేశాల మధ్య వర్తకాన్ని అభివృద్ధిచేసే అవకాశాలు ఉన్నవని ఉద్యోగులు భావిస్తున్నట్లు అధికారవార్త తెలియవచ్చింది.

ఈ రెండుదేశాలమధ్య ఇంకా ఈ క్రింది వాటిలో వర్తకాన్ని అభివృద్ధిచేసుకొనవచ్చు; గంధకము, తుత్తునాగము, సీసము, రాగి, మొదలైనవిఇరాన్నుంచి, తేలిక ఇంజినీరింగు పరికరాలు, డీసిల్ ఇంజన్లు, సైకిళ్లు, మందులు, ద్రావకాలు, రసాయనిక ద్రవ్యాలు మొదలైనవి భారతదేశం నుంచి దిగుమతి చేసుకొనవచ్చు. భారత ఇరాన్ ప్రభుత్వాలమధ్య జరగవలసిన ఒడంబడిక గురించి చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

శ్రీ ఆగా అలీ అస్గర్ హిక్మత్ నాయకత్వాన్ని అయిదుగురు సభ్యుల ఇరానియన్ సంఘం భారతదేశానికి వచ్చింది. భారత వాణిజ్య సంఘానికి వాణిజ్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ కె. ఆర్. ఫిలాసీ నాయకత్వం వహించారు.



ఇటీవల గుంటూరులో పౌరసన్మానం జరిగినప్పుడు కీ. శే. డి. వి. సుబ్బారావుగారు పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ డి.వి. సుబ్బారావుగారి వద్దనుంచి సన్మానపత్రం అందుకొంటున్నప్పటి చిత్రం

శ్రీ డి. వి. సుబ్బారావు అస్తమయం

(మన విలేఖరి) మచిలీపట్నం, జనవరి 7:—

సుప్రసిద్ధ ఆంధ్ర నటకుడు, నటరాజ శేఖర శ్రీ డి. వి. సుబ్బారావు ఈ ఉదయం హృద్రోగంవల్ల మరణించారని తెలుపుటకు విచారిస్తున్నాము. వీరి వయస్సు 66 సంవత్సరాలు.

ఈ ఉదయంవరకూ కులాసాగానే తిరుగుతున్నారు. వీరికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

బెంగుళూరు కాంగ్రెసులో ప్రధాన చర్చనీయాంశాలు

న్యూఢిల్లీ, జనవరి 7:—

జనవరి 14 వ తేదీనుంచి బెంగుళూరులో జరుగనున్న కాంగ్రెసు సమావేశం చర్చనీయాంశాలలో దేశ ఆర్థికాభివృద్ధి, భారత చైనాల సరిహద్దుసమస్య, విదేశ వ్యవహారాలకు సంబంధించిన మూడు అధికార తీర్మానాలు ప్రధానస్థానం ఆక్రమించ నున్నవి.

జనవరి 14న పార్టీ నిబంధనావళికి సవరణలు చేయవలసివచ్చినప్పటికీపెనుకంజ వేయకుండాపార్టీ నిర్మాణ వ్యవహారాలలో సమూలమైన మార్పులు రావాలని కొందరు పట్టుపట్టనుండటంచేత పార్టీ నిర్మాణ వ్యవహారాలపై తీవ్రంగా, సజీవమైన చర్చలు జరుగగలవని భావిస్తున్నారు.

పార్టీని కట్టుదిట్టంతో బలవత్తరం చేయటంకోసం ఇటీవల కాంగ్రెసు కార్యవర్గం నియమించిన 5 గురు సభ్యుల వడపోత సంఘం ఈలోగా తన నివేదికను పూర్తి చేసింది. ఈ నివేదిక ప్రస్తుతం కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి పరిశీలనలో ఉన్నది.

అధికారంలోఉన్న కాంగ్రెసు సభ్యులపై వచ్చే అవినీతి ఆరోపణలను విచారించటానికి శాశ్వత విచారణ సంఘాన్ని నియమించాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ చేసిన సూచన ఈ వడపోత సంఘానికి నచ్చలేదని తెలుస్తున్నది. అలా శాశ్వత విచారణ సంఘాన్ని నెలకొల్పకుండా దానికి బదులు ప్రత్యేకమైన ఆరోపణలను విచారించటానికి తాత్కాలికంగా ప్రత్యేక సంఘాలను నియమించాలని ఈ వడపోత సంఘం సూచించింది.

వడపోత సంఘం సిఫారసులను, పార్టీ నిబంధనావళికి హనుమంతయ్య సంఘం సమర్పించిన నివేదికను మనసులో పెట్టుకొని బెంగుళూరు సమావేశంలో పార్టీ నిర్మాణ వ్యవహారాలమీద కాంగ్రెసు కార్యవర్గమే ఒక అధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టగల అవకాశం కానవస్తున్నది.

హిమాలయ సరిహద్దు సమస్య దృష్ట్యా దేశ ఆర్థికాభివృద్ధిని గురించి బెంగుళూరు సమావేశం ముఖ్యంగా పరిశీలించగలదని కాంగ్రెసు హైకమాండ్ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారత—చైనా సరిహద్దు వివాదం గురించి ఆ వివాదాన్ని శాంతియుత మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలనీ, అయితే దురాక్రమణను మాత్రం ఎదుర్కోవాలనీ కాంగ్రెసు సంఘంలోగడ తీసికొన్న వైఖరినే బెంగుళూరు సమావేశం పునరుద్ఘాటించగలదని భావిస్తున్నారు.

విదేశ వ్యవహారాల చర్చ సందర్భంలో పారిస్లో తూర్పు పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం జరగనున్న ప్రతిపాదనను బెంగుళూరు సమావేశం ఆహ్వానించి సమర్థించగలదని తెలుస్తున్నది.

అధికార తీర్మానాలకు తుదిరూపం ఇవ్వటంకోసం కాంగ్రెసు కార్యవర్గం జనవరి 12, 13 తేదులలో బెంగుళూరులో సమావేశం అవుతుంది.

సుమారు 20 అనధికార తీర్మానాలు ఈ సమావేశంలో చర్చకు రాగలవని తెలుస్తున్నది.

హంచినాల్లో పన్నుల నిరాకరణ

—

మైసూరుగ్రామంలోని పరిస్థితి

బెల్గాం, జనవరి 7—

మహానీ సమీపంలోగల హంచినాల్ గ్రామస్థులపై వ్యాకవారంనాడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించటం మూలంగా ఉద్రిక్తత ఏర్పడినట్లు వార్త రాగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నాయకత్వాన ఇక్కడినుంచి ఒక సాయుధ పోలీసు బలం ఆ గ్రామానికి తరలి వెళ్లింది.

పోలీసు చర్యకు నిరసనగా నిన్న నిపానిలోని పాఠశాలలు, మార్కెట్లు, వ్యాపార సంస్థలు పూర్తి హర్తాళ్ చేసినవి.

నిపాని బొంబాయి మైసూరు సరిహద్దులో ఉన్నది. ప్రస్తుతం మైసూరులో ఉన్న దానిని బొంబాయిలోకి మార్చాలని మహారాష్ట్ర ఏకీకరణ సమితి ఆందోళన చేస్తున్నది. హంచినాల్ గ్రామంలో పన్నుల చెల్లింపు నిరాకరణ ఉద్యమాన్ని కూడ ప్రారంభించింది.

నెహ్రూకు ఐక్ లేఖలు

మన ప్రత్యేక ప్రతినిధి
న్యూఢిల్లీ, జనవరి 7—

ప్రెసిడెంట్ ఐసెన్హోవర్ వాషింగ్టన్కు తిరిగివెళ్లిన పిమ్మట ప్రధాని నెహ్రూకు రెండు ముఖ్యమైన లేఖలు వ్రాసినట్లు తెలుస్తున్నది. ఇవికాక ఇంతకుమునుపు శ్రీ ఐసెన్హోవర్ ఇటీవలి తన ఇండియాలో అయిదు రోజులపాటు పర్యటించినపుడు తనపట్ల అతిథి ఆదర గౌరవాలను ప్రదర్శించినందుకు భారత ప్రభుత్వానికి, ప్రజలకు తన కృతజ్ఞతను తెలుపుతూ శ్రీ నెహ్రూకు ఒక లేఖను వ్రాసిన సంగతి చదువరులకు విదితమే.

అమెరికా ప్రెసిడెంట్ భారత ప్రధానికి కొత్తగా వ్రాసిన లేఖలోని వివరాలను గురించి చర్చించడానికి ప్రభుత్వ వర్గాలవారు సమ్మతించడం లేదు.

బాబూజీ:

"ఇండియా 'బైసికిల్ యుగం'లో ప్రవేశించిందంటూ పండిట్ నెహ్రూ ప్రకటించడంతో ఈ పరిశయం పుట్టింది."

న్యాయసమ్మతమైన శాంతి సాధనకు చర్చలు

—:x:—

రష్యాతో కలిసి పాల్గొనడానికి అమెరికా సర్వదా సిద్ధమని ఐక్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 7—

న్యాయ సమ్మతమైన శాంతిస్థాపనకు దారితీయగల చిత్తశుద్ధితో కూడిన ఏట్టిచర్చలలోనైనా సోవియట్ యూనియన్తో కలిసి పాల్గొనడానికి అమెరికా సర్వదా సంసిద్ధంగా వున్నదని నేడు కాంగ్రెసుకు సంప్రదాయంప్రకారం పంపిన వార్షిక సందేశంలో ప్రెసిడెంట్ ఐసెన్హోవర్ వక్కాణించారు.

ఇకముందు నిర్వహించవలసివున్న కార్యభారాన్ని నిర్వహించే నిమిత్తం తాను పదవిలో వుండే ఈ కడపటి సంవత్సరంలో తన యావచ్ఛక్తిని వినియోగించి కృషి చేయడానికి సంసిద్ధంగావున్నానని, ఈ సందర్భంలో ప్రపంచ దేశాలమధ్య సామరస్య సాధనకుగాని, అంతర్జాతీయ విభేదాల తొలగింపుకైనా సంప్రతింపులు జరపడానికిగాని అవసరమైతే ఎంత దూరమైనా శ్రమ అనిక ప్రయాణం చేసి రాగలనని, దేశీయ, విదేశాంగవ్యవహారాలసమస్యలపై కాంగ్రెస్తోనూ, ప్రజలతోనువిడతెగకుండా చర్చలు జరపగలనని శ్రీ ఐసెన్హోవర్ విశదంచేశారు.

పశ్చిమ సరిహద్దు వివాదంపై భారత, పాకిస్తాన్ల చర్చ

—:x:—

జయప్రదంగా ముగియగలదనే పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుని ఆశాభావం

న్యూఢిల్లీ, జనవరి 7:—

పశ్చిమ సరిహద్దు వివాదం విషయంలో ఇండియా, పాకిస్తాన్లమధ్య జరుగుతున్న సంభాషణలు జయప్రదంగా ముగియగలవనే విశ్వాసాన్ని పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ కె. ఎం. షేక్ వెలిబుచ్చారు.

భారత—పాకిస్తాన్ల మధ్య సరిహద్దు వివాదాలపై సంభాషణలు సాగిస్తున్న సందర్భంలో పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న జనరల్ షేక్ నేడు లాహోరునుంచి యిక్కడకు భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్సింగుతో కలిసి వచ్చారు.

భారత పాకిస్తాను ప్రతినిధి వర్గాలు గత నాలుగురోజులుగా రావల్పిండిలో పశ్చిమ సరిహద్దు వివాదాలను గురించి చర్చించారు.

జనరల్ షేక్ పాలం విమానాశ్రయం వద్ద పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ "ఇప్పుడు మా సంభాషణలు ద్వితీయ ఘట్టం ప్రారంభం కాబోతూవుంది. ఇవి జయప్రదంగా ముగియగలవనే నేను ఆశిస్తున్నాను" అన్నారు.

ఉభయ ప్రతినిధివర్గాలమధ్య సంభాషణలు నేడు యిక్కడ ప్రారంభం కాగలవు.

లోగడ జరిగిన చర్చల ఫలితంగా భారత పాకిస్తాన్ల తూర్పు సరిహద్దు వివాదాలు పరిష్కారం కావడంలో ప్రముఖపాత్ర నిర్వహించిన సర్దార్ స్వరణ్సింగును జనరల్ షేక్ ప్రశంసించారు. ఉభయ దేశాలమధ్య ఉద్రిక్తత తగ్గడానికి దోహదమిచ్చిన ఈ ఫలితాన్ని సాధించడానికి ముఖ్యంగా "సర్దార్ స్వరణ్సింగుకృషే కారణం" అని కూడా పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు అన్నారు.

జనరల్ షేక్ ప్రస్తుతం నిజాముద్దీన్ సర్దార్ స్వరణ్సింగు "సరిహద్దు వివాద పరిష్కారంలో విషయంలో జనరల్ షేక్ను గురించి నేను చెప్పవలసింది" ఆయన చెప్పారని పేర్కొన్నారు.

తన ప్రతినిధివర్గంతోకూడా వచ్చిన జనరల్ షేక్

ఇండియా ఆహ్వానానికి కృశ్చేవ్ సుముఖత

మాస్కో, జనవరి 6:—

ఫిబ్రవరిలో ఇండొనేసియాకు వెళ్ళేటప్పుడు భారత దేశంలో ఆగవలసిందిగా నేడు అందిన ఆహ్వానాన్ని తాను వినియోగించుకోగలనను కుంటున్నట్లు శ్రీ నికితా కృశ్చేవ్ తెలియజేశారు.

మాస్కోలో భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ అందించిన ఆహ్వానానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతను ప్రకటించారు.

ఈవిధంగా అన్నారు:

"ఢిల్లీకి రావడం, మిత్రులను కలుసుకోవడం నాకు సంతోషంగా వుంది. ఇండియాకు మాదేశ ప్రజల శుభాకాంక్షలను గొనివచ్చారు."

జనరల్ షేక్, సర్దార్ స్వరణ్సింగులను విమానాశ్రయంవద్ద గనులు, పెట్రోలు శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ, ప్రోటోకోల్ శాఖాధికారి శ్రీ హెచ్. ఆర్. వి. వెంగు, పాకిస్తాన్ డిప్యూటీ హై కమిషనర్ ఉమర్హయాత్ మాలిక్, భారత, పాకిస్తాన్ ఉద్యోగులు కలుసుకొన్నారు.

జనరల్ షేక్ రాష్ట్రపతి భవనంలో వుంటారు. ఉభయదేశాల ప్రతినిధివర్గాలమధ్య సంభాషణలు మూడురోజులు జరుగుతాయి.

జనవరి 9 వ తేదీని జనరల్ షేక్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ను కలుసుకొంటారు. ప్రెసిడెంట్ ప్రసాద్ ఈయన గౌరవార్థం విందు చేస్తారు. జనవరి 11 వ తేదీని పాకిస్తాన్ ప్రతినిధులు తిరిగి లాహోర్కు బయలుదేరివెళతారు.

అమెరికా చే రాకెట్ ప్రయోగం

కేప్కెనావెరల్, జనవరి 7:—

కేప్ కానవెరల్ రాకెట్ స్థావరాన్నుంచి ఒక అట్లాస్ ఖండాంతరవు రాకెట్ ప్రయోగం గత రాత్రి విజయవంతంగా జరిగినట్లు అమెరికా విమానబలంవారు ప్రకటించారు.

ఇది వరుసగా విజయవంత మవుతున్న అట్లాస్ రాకెట్ ప్రయోగాలలో పదిహేనవది. అయితే ఇది తన 5,500 మైళ్ల ప్రయాణంలో ఎంత దూరం వెళ్ళిందో వీరు ప్రకటించలేదు.

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు

బొంబాయి, జనవరి 7—

ఆస్ట్రేలియా క్రికెట్టు జట్టువారు ఈ ఉదయం విమానంలో బయలుదేరి బెంగుళూర్కు వెళ్ళారు. అక్కడ వారు మూడురోజులపాటు క్రికెట్టు ఆడుతారు.

ఆంధ్రప్రదేశ్ అఖిల వర్తక మహాసభ

విజయవాడలో తే 10-1-60 ది సా॥ గం॥ 4 లకు జరుగును

స్థలము: హిందూహైస్కూలు, కొత్తపేట.

చర్చనీయాంశము: అమ్మకపుపన్ను చట్టం సవరణబిల్లు గూర్చి

అధ్యక్షులు: శ్రీ మద్ది సుదర్శనం

ప్రారంభకులు: శ్రీ జె. వి. సోమయాజులు

దీనినే ఆహ్వానంగా భావించి వర్తకులందరూ సభలో పాల్గొని జయప్రదముచేయ ప్రార్థన

బచ్చు వెంకటేశ్వర్లు, ఆహ్వానసంఘాధ్యక్షులు.

"ఆంధ్రప్రభ"
చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను		పోస్టుద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

కారు అమ్మకం

స్టుడిబేకర్—ఛీగల్ 1955 మోడల్, కొద్దిగా వాడబడింది—మంచి స్థితిలో ఉన్నది—వివరములకు : మద్ది రంగనాథ్ రాయ్, గుంటూరు.

కావలెను

దిగువచోట్ల ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వారపత్రిక, స్క్రీన్ తమ స్వంత బాధ్యతమీద అమ్మడానికి ఏజంట్లు కావలెను.
1. అనంతపురం.
2. గుత్తి.
3. గుంతకల్.

సర్క్యులేషన్ మేనేజరు, విజయవాడ.

వేలం ప్రకటన

"శ్రీ ముక్త్యాల రాజాగారి తాలూకు — బావులు, కోడెలు — ది. 10—1—60 వ సాయంకాలము 2 గంటలకు ముక్త్యాలలో వేలం వేయబడును. పాటపాడువారు రు. 20/- ధరావతు చెల్లించవలెను. సరియైన ధర రాని యెడల పాట నిలిపివేయబడును.

పాలం మేనేజరు.

టెండరు నోటీసు

ఏలూరు (పశ్చిమ గోదావరి) డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరు ఆఫీసుకు చేర్చబడిన మోడల్ లైబ్రరికి సుమారు రు. 1000— ఖరీదు చేసే తెలుగు పుస్తకాలు సప్లయిచేయడానికి సీల్డు కవర్లలో కొటేషనులు 12—1—60 మధ్యాహ్నం 1 గంటవరకు దిగువ సంతకందారు ఆఫీసులో తీసుకొనబడును. సప్లయి షరతులు స్వయముగా ఆఫీసులో తెలిసికొనవచ్చును. సీల్డు కొటేషనులు అదేరోజు సాయంత్రం 4 గంటలకు తెరవబడును.

(సం.) పి.హెచ్. లక్ష్మీకాంతం, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, ఏలూరు.

అమ్మకము

చెవ్రలెట్ 1951 మోడల్, 199 కే. బి. డబ్ల్యు — పెర్కిన్స్ డీసెల్ ఇంజన్ అమర్చబడినది — మంచి స్థితిలో ఉన్నది అమ్మబడును. ఏ. పి. 29—2—60 వరకు చెల్లును. తాఖీదు ఇంగ్లీషులో వ్రాయండి.

P. THIYAGARAJAN B. Sc., Door No. 6-4-22, S. S. P. Street Aruppukottai. (R.D.)

నోటీసు

విశాఖపట్టణం డి. జడ్జి కోర్టులో
ఓ. పి. నం. 78 ఆఫ్ 1959

శేషు పుష్పాల గోపాలరావు అప్పుల విషయంలో పిటీషనరు : శ్రీమతి పుష్పాల వెంకటరత్నమ్మ

చనిపోయిన తన భర్తకు రావలసిన బాకీల వసూలు చేసుకునే నిమిత్తం సక్సెషన్ సర్టిఫికెట్టు జారీ చేయవలసిందిగా కోరుతూ పై పిటీషనరు దాఖలు చేసిన పిటీషను 29—1—60 తేదీకి వాయిదా వేయబడినదనియూ, అందుకు ఎవరైన ఆక్షేపణ తెలియపరచదలచినచో ఆరోజు వారు కోర్టుకు హాజరు కావలసిన దనియూ లేని యెడల ఎక్సుపార్టీగా పిటీషను తీర్మానించబడుననియూ ఇందు మూలముగ తెలియపరచడమైనది.

(సం.) పి. సూర్యారావు, పిటీషనరు తరపు అడ్వకేటు.

నెహ్రూ - అయూబ్‌ల సమావేశానికి అవరోధంలేదు

సర్దార్ స్వరణ్‌సింగ్ ఉద్ఘాటన

లాహోరు, జనవరి 6:— పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, భారత ప్రధాన మంత్రి నెహ్రూల సమావేశానికి ఎలాంటి అవరోధం లేదని భారత పశ్చిమ పాకిస్తాన్ పరిహద్దు సంభాషణలకు హాజరవుతున్న భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వర్ణసింగు ఇవాళ ఇక్కడ అన్నారు.

అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో రావల్పిండిలో విందారగించిన తరువాత లాహోరు వెడుతూ విమానాశ్రయంవద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సర్దార్ స్వరణసింగు పైరీతిగా అన్నారు. ఈ ఇరువురు నాయకుల మధ్య జరిగే ఏ సమావేశమైనా, నిలిచివున్న సమస్యలు పరిష్కార మయేందుకు ప్రయోజన కరమైన ఫలితాలను ఇస్తాయి అని ఆయన అన్నారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో తాను ఇరుదేశాలకు సంబంధించిన వివిధ విషయాలను పూర్తిగా చర్చించామన్నారు.

వికారినామ సంవత్సరం
పుష్య శుద్ధ దశమి
1960 జనవరి 8 శుక్రవారం
శుద్ధ దశమి సా. 6—26 గం. వరకు
భరణి రా. 11—57 గం. వరకు
వర్జ్యం: ఉ. 8—23 ను. 10—7. వ.

ఆంధ్రప్రభ

1960 జనవరి 8, శుక్రవారం

తగుచర్యలు అవసరం

మునిసిపాలిటీలుగల పట్టణాలే నీటికరువుకు లోనుకావడం కడు శోచనీయం. అట్టి పట్టణాలు ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి కాదు, రెండు కాదు, బహుళంగా వుండడం కడు విచారకరం.

ఒంగోలు మునిసిపాలిటీ పుట్టుక నిన్నా నేడూ జరగలేదు. 1876 లోనే ఒంగోలు మునిసిపల్ పరిపాలనకు అర్హతను పొందింది, ప్రస్తుతం రెండవతరగతి పురపాలకసంఘంగా పరిగణించబడుతున్నది. పట్టణ జనాభా నలభై వేలకు పైమాట. తాలూకా ప్రధానకేంద్రం కావడమేకాక, వర్తక వ్యాపారాలకు ముఖ్యస్థానమై, ఒకవిధంగా ఇటు సర్కారులకూ, అటు మద్రాసుప్రాంతానికీ కొలికిపూసగా రాణిస్తున్న పట్టణ మిది. అంతేకాదు; మరి కొన్ని పరిసర ప్రాంతాలను కలుపుకుని ప్రత్యేక జిల్లా కేంద్రంగా రూపొందదగినప్రదేశం కూడా.

అలాంటి ఒంగోలు తీవ్రమైన నీటిఎద్దడికి గురికావడం అసాధారణం. ఇతర ప్రయోజనాలమాట అటుంచండి; కేవలం త్రాగడానికే చాలినంత మంచినీరు లభించడం లేదంటే, ఆ పట్టణవాసులు పడే బాధలను ఊహించుకొనవచ్చు.

ఏ గ్రీష్మ రుతువులోనో ఎండలు ముదిరినప్పుడు నీటికరువు రావడం, రెండు మూడు నెలలు ప్రజలు అసౌకర్యానికి లోనుకావడం కొంతవరకు సహజమే. కాని, జనవరి పుట్టకముందే, నవంబరు, డిసెంబరు మాసాలలోనే నీటికోసం ప్రజలు అగచాట్లు పడడం నిజంగా అసాధారణమే.

పత్రికా విలేఖరులు, బాధ్యతగల పురజనులు అంపుతున్న వార్తలలో, పుష్కలంగా నీరు లభ్యం కాకపోవడంవల్ల పురవీధులలో దుర్గంధం వ్యాపిస్తున్నదనీ, పురజనులు అడుగంటిన బురద నీరు త్రాగడంచేత అంటువ్యాధులు ప్రబలి, ప్రజారోగ్యం దెబ్బ తినవచ్చుననీ ఆందోళన వ్యక్తమౌతున్నది.

ఇప్పటికి సుమారు రెండు నెలలుగా నీటికరువును గురించి ఒంగోలుపౌరులు ఆందోళన చెందుతున్నారు. అధికారులకు విజ్ఞప్తులు అందజేసుకొన్నారు. మంత్రులకు తమకష్టనిష్టురాలను విన్నవించుకున్నారు. రాజధానికి రాయబారాలను అంపుకున్నారు. అయినా, ఇంతవరకు ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించినట్టు కాని, బాధానివారణకు తగిన చర్యలను పుచ్చుకున్నట్టు కాని కన్పించదు.

గత మాసం రైలులో ప్రయాణంచేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రులు ఒంగోలు పురజనులకు చెప్పిన సమాధానంలో ఒంగోలు నీటిపథకం మూడవ పంచవర్ష ప్రణాళికలో చేరివున్నదనీ తగుచర్యలను జరపడానికై హైద్రాబాద్‌కు ఒక రాయబార వర్గం రావలసిందని చెప్పినమాట వాస్తవమే.

అయితే, తృతీయ ప్రణాళికలో ఒంగోలు నీటిపథకానికి ఎంతటి ప్రాధాన్యమిచ్చినా, అంతవరకు నీటికై ప్రజలు అలమటించక తప్పదని ప్రభుత్వం అసహాయతను వెల్లడించడం సహేతుకం కాదు. తృతీయ ప్రణాళిక ఆరంభంవరకు ఆగవలసిన అవసరంలేకుండా నీటి సరఫరా పథకాన్ని అమలుపరచడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలను పుచ్చుకోవాలి.

మొత్తం ఒంగోలు పురజనులంతా మంచినీటికై ఒక 'రంగారాయుడు చెరువు' పై, వాడుక నీటికి ఇతర బావులపై ఆధారపడవలసి రావడంచేత, పట్టణానికి సమీపంలోగల గుండ్లకమ్మ ఏటినుంచి పంపులద్వారా నీటిని సరఫరాచేయడ మొక్కటే ఒంగోలు నీటి ఎద్దడికి శాశ్వతమైన పరిష్కార మార్గం. అందుకు ఎంతధనం ఖర్చుపెట్టవలసివచ్చినా ప్రభుత్వం వెనుదియ్యరాదు.

ఆంతలోపల, ప్రస్తుత మేర్పడిన క్లిష్టపరిస్థితి నెదుర్కోడానికిగాను, ఇటీవల ఒంగోలు న్యాయవాదులబృందం మంత్రివర్గానికి పంపిన విజ్ఞప్తిలో సూచించినవిధంగా పట్టణంలో అక్కడక్కడ పెద్ద నీటితొట్లను ఏర్పాటుచేసి, లారీలద్వారా నదినుంచి నీటిని సరఫరాచెయ్యడానికి అవసరమైన ఏర్పాట్లను అమలుజరపాలి.

ఏ సందర్భంలోనైనా ప్రభుత్వం తూష్ణీంభావాన్ని సహించవచ్చుగాని, నీటిఎద్దడి విషయంలో అట్టి ఉపేక్ష క్షంతవ్యం కాజాలదు.

పాలకొల్లు ప్రాంతంలో విద్యుచ్ఛక్తిలోపాలు

:x:

సర్దుబాటుకు అధికారుల ప్రత్యేక శ్రద్ధ

పాలకొల్లు, జనవరి 6:— విద్యుచ్ఛక్తి శాఖ సూపరింటెండింగు ఇంజనీర్ శ్రీ సి. యస్. అవధాని, కనస్ట్రక్షన్ సూపరింటెండింగు ఇంజనీర్ శ్రీ ఆర్. శీతారామరాజు, డివిజనల్ ఇంజనీర్ శ్రీ బి. ఎ. దీక్షిత్, గార్లు పాలకొల్లు విద్యుచ్ఛక్తిలోపాలను పరిశీలించటానికి విచ్చేశారు.

పాలకొల్లు శాసనసభ్యులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, దాసరి పెరుమాళ్ళు, మునిసపల్ చైర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావు, వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ బొండా వెంకటరాజుగుప్త, మున్సిపల్ కమీషనర్ శ్రీ ఆర్. రామానుజులనాయుడు, పై అధికారులు సమావేశమై యీ క్రింది విషయాలపై చర్చలు జరిపారు. ప్రస్తుతమున్న ఓల్టేజిని పెంచి అన్ని గృహాలలోను, పంకాలుతిరుగుట, రేడియోలు పలుకుట, ట్యూబులైట్లు వెలుగుట, కొత్త కనెక్షన్లు తొందరగా మంజూరు చేయుట, పట్టణంలో కాతిపంతమైన లైట్లు ఏర్పాటు మునిసపల్ ప్రాంతంలో లైట్లులేనివీధులలోవెంటనే లైట్లు అమర్చుటను గురించి, పతినిత్యం ఒకటి రెండుసార్లు విద్యుచ్ఛక్తి ఆగినందున ప్రజలకు కలుగుచున్న ఇబ్బందులను చర్చించారు. సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ సి. యస్. అవధాని పై విషయాలను గురించి తన సిబ్బందితో చర్చించి వెంటనే తీసుకొనవలసిన చర్యలకుగాను, అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ నారాయణరెడ్డి, డివిజనల్ ఇంజనీర్ శ్రీ దీక్షిత్ గార్లను నియమించారు.

ఈ అధికారులు ప్రత్యేకసిబ్బందితో గత రెండురోజులలోను కొన్ని పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పూర్వంకంటె కొంతమార్పు కన్పించింది.

దేశంలో నేరాల నిర్మూలన

హైదరాబాద్, జనవరి 6— ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ కార్యక్రమాలను గురించి ప్రభుత్వం వెల్లడించిన నివేదిక ప్రకారం 1958వ సంవత్సరంలో పోలీసు సిబ్బంది పట్టుకున్న నేరాలనుబట్టి చూడగా ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖకు భారతదేశంలో ద్వితీయ స్థానం లభించింది.

1957వ సంవత్సరంతో పోల్చి చూస్తే 1958 లో పోలీసుశాఖ తన కర్తవ్యపాలనలో పురోభివృద్ధి సాధించింది. 1957 లో నేరాల సంఖ్య 35,551 వుండగా, 1958 లో నేరాల సంఖ్య 32,366 మాత్రమే. 1957 లో పెద్ద నేరాల సంఖ్య 22,696, కాని 1958 లో 20,488కి తగ్గింది. అంటే 9.7 శాతం పెద్ద నేరాల సంఖ్య తగ్గింది. 1957 లో ప్రభుత్వ వ్యతిరేకమైన, శాంతి, న్యాయ, రక్షణలకు భంగకరమైన నేరాల సంఖ్య 2,111 కాగా ఆ సంఖ్య 1,703 కు తగ్గింది.

కృష్ణా జిల్లాలో 200 దొంగనాణెములతయారీ, 10 దొంగనోట్ల ముద్రణ కేసులు పట్టుబడ్డాయి. నేరాలలో 4.7 శాతం పెద్ద నేరాలలో 5.3 శాతం క్రిందటేడుకంటె ఎక్కువగా పోలీసులు పట్టుకోగలిగారు.

మొత్తం పోగొట్టుకున్న ఆస్తుల విలువ రు. 41,47,749, అందులో పోలీసులచే స్వాధీనపరచుకొని తిరిగి ఇవ్వబడినవి 14,31,05 రూపాయలు. 34.5 శాతం పోగొట్టుకొన్న ఆస్తులు తిరిగి వచ్చాయి.

మద్యనిషేధం ఆంధ్ర అంతటా అమలు పరిచారు. దీనికి సంబంధించిన కేసుల సంఖ్య 1,96,865.

పోలీసుశాఖ క్రమశిక్షణ చాలా బాగుంది. 23 మంది ఆఫీసర్లు, 268 మంది క్రింది ఉద్యోగులూ ఉద్యోగంనుండి తొలగించబడ్డారు. ఇతర శిక్షలకు 1,071 మంది ఆఫీసర్లూ, 4,234 మంది క్రింది ఉద్యోగులూ గురిఅయ్యారు. 1957 లో నేరవిచారణలు అయి శిక్షితులయిన వారి సంఖ్య 26. 1958 లో 16మంది మాత్రమే శిక్షింపబడ్డారు. అందులో ముగ్గురు అధికారరీత్యా చేసిన నేరాలకు, మిగిలినవారు వ్యక్తిగతంగానూ చేసిన నేరాలకు శిక్ష పొందారు.

33,357 రూపాయల బహుమానాలను 8,298 మంది పోలీసు ఉద్యోగులు పొందారు. ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌కూ, ఒక ఇన్‌స్పెక్టరుకూ, ఒక సబిన్‌స్పెక్టరుకూ పోలీసు పతాకాలు బహూకరించబడ్డాయి.

ఘనా ప్రధానితో బ్రిటిష్ ప్రధాని చర్చ

అక్రా, జనవరి 6:— బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఘనా ప్రధాన మంత్రి డాక్టర్ క్వామేన్క్రుమాతో నేటి రాత్రి సంప్రదింపులు జరిపారు. బ్రిటిష్ ప్రధాని దక్షిణ ఆఫ్రికా దేశాలలో నెల రోజులపాటు జరుపుతున్న పర్యటన తొలిఘట్టంలో జరుగుతున్న సంప్రదింపులివి.

ప్రధాన మంత్రు లిద్దరూ ఏయే విషయాలు చర్చించారో అధికార పూర్వకంగా ప్రకటించడం జరగలేదు. కాని, స్థూలంగా ప్రపంచ వ్యవహారాలపైన ఈ చర్చలు జరుగుతాయని ఘనా విద్య, సమాచార మంత్రి శ్రీ కోఫీబాకో పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఘనాను రిపబ్లిక్‌గా తయారుచేయడానికి రాజ్యాంగరీత్యా జరుగవలసిన ఏర్పాటులను గురించి, ఎనిమిది, పదికోట్ల పౌండ్ల వ్యయంతో జరిగే వోల్టానది ఆనకట్ట, అల్యూమినం శుద్ధి కర్మాగారాల నిర్మాణ పథకాలను గురించి కూడా చర్చ జరిగినట్లు భావిస్తున్నారు.

"సహారాలో ఫ్రాన్సు జరుపనున్న అణ్వస్త్ర పరీక్ష పట్ల ఇతర చోట్ల లాగానే ఘనా కూడా పడుతున్న ఆందోళన శ్రీ మాక్మిలన్ దృష్టిని ఆకర్షించకుండా వుండడం సాధ్యంకాదు.

వివిధ దేశాలతో కామన్వెల్త్ నిర్మాణానికి అత్యుత్తమమార్గం అన్నిదేశాలక స్వాతంత్ర్య ప్రదానం చేసి, "ఈ కామన్వెల్త్ సభ్యాళ్ళలో తాము సరి సమాన ప్రతిపత్తి గల సభ్యులమని వారు భావించేటట్లు చేయుడ" మని కూడా శ్రీ బాకూ అన్నారు.

ఆయన తన అభిప్రాయాన్ని ఇంకా ఇలా వెలిబుచ్చారు. "ఆఫ్రికాలో సామ్రాజ్య వాదులు ఇంకా ఇప్పటికీ వున్నారు. ఇంతకు పూర్వంకంటె బహుశా ఇప్పుడు వారు సన్నగిలి వుండవచ్చు. అయినప్పటికీ వారు వుండనే వున్నారు."

వ్యవసాయ విశ్వవిద్యాలయం: భారత ప్రభుత్వంచే 1.90 కోట్లు

:x:

సంవత్సరానికి 325 మంది శిక్షణ పొందగలరని అంచనా

ఢిల్లీ, జనవరి 7:— ఉత్తర ప్రదేశ్‌లో రుద్రపూర్‌వద్ద వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించడానికిగాను 1.90 కోట్ల రూపాయలు భారత ప్రభుత్వం మంజూరు చేయడానికి అంగీకరించింది.

అమెరికా కళాశాలల తరహాలో నెలకొల్పదలచిన ఈ విశ్వవిద్యాలయం ద్వారా ప్రాంతీయ దురభిమానాలు పొగొట్టి సమిష్టి బాధ్యతలు గుర్తించేట్లు చేయడం లక్ష్యం. 16,000 ఎకరాల తరాయి భూమి ప్రయోగాత్మక పరిశోధనలకూ సేద్యానికీ వినియోగిస్తారు.

దేశంలో నిర్మితం కాబోతున్న మొట్టమొదటి వ్యవసాయ విశ్వ విద్యాలయానికి మూడు అనుబంధ కళాశాల లుంటాయి. (1) వ్యవసాయకళాశాల (2) పశుపోషక, వైద్య కళాశాల (3) వ్యవసాయక ఇంజనీరింగు, టెక్నాలజీ కళాశాల ఇవికాక ఒక శాస్త్ర విభాగం కూడ ఉంటుంది. సమర్థమైన విద్యాబోధన పద్ధతులలో వ్యవసాయ, ఇతర విషయాలపై సమగ్రమైన విద్య గరుపబడుతుంది.

సంవత్సరానికి ఈ విశ్వవిద్యాలయం 325 మందిని తయారు చేయగలదు. అందులో 25 శాతం పైరాష్ట్రంవారికి అవకాశం యిస్తారు.

1948 లో డా: రాధాకృష్ణన్ అధ్యక్షతన నియమించబడిన యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషను యీ తరహా విశ్వవిద్యాలయ స్థాపనకు సూచించింది.

అమెరికా అణ్వస్త్ర బల విశేషాలు

ఆదేశమందిన 24 గంటల్లో బాంబుతో రాకెట్ ప్రయాణం

న్యూయార్క్, జనవరి 7:— ఆదేశమందిన 24 గంటలలోపుగా ఉదజని బాంబును ముక్కున తగిలించుకొని ప్రయాణం చేయగల ఖండాంతరపు అట్లాస్ రాకెట్లు కేలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ విమానస్థావరంలో అమెరికాకు ఉన్నాయని గతరాత్రి వెల్లడించారు.

"రోదసీయాత్రలో లోటుపాటు: ప్రజాస్వామ్యం పోటీ చేయగలదా?" అనే శీర్షికను దేశవ్యాప్తంగా ప్రసారం జరిగిన ఒక టెలివిజన్ కార్యక్రమంలో వ్యాఖ్యాత ఈ వివరాలు తెలియజేశాడు.

అధ్యక్షుడు ఐసెన్‌హోవరు ఉత్తర్వు లిచ్చిన 19 నిమిషాల అనంతరం అట్లాస్ రాకెట్టును ప్రయోగించడానికి వీలు అవుతుందని ఈ కార్యక్రమంలో తెలియజేసిన ఇతర వివరాలు సూచిస్తున్నాయి.

ఆరు రాకెట్ ప్రయోగ స్థావరాల నిర్మాణం కొత్తగా జరుగుతున్నదని కూడా ఆ వ్యాఖ్యాత వెల్లడించారు.

జాతీయ ఆకాశ మహాకాశ యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ టి. కీత్ గ్లెన్నన్ మాట్లాడుతూ, రోదసీయాత్ర విషయంలో రష్యావారు చేయగలిగిన దంతా అమెరికా మరి 18 మాసాలలో చేయగలదని తెలియజేశారు.

రాకెట్ల విషయంలో—"ఇప్పటినుంచి మరి నాలుగు సంవత్సరాలలో రాకెట్ల విషయంలో అమెరికా తను చేయదల్చుకున్న దేనినైనా చేయగల స్థితిలో వుంటుంద"ని కూడా ఆయన అన్నారు.

అమెరికాలో రష్యారాయబారి

వాషింగ్టన్, జనవరి 7:— అమెరికాలో సోవియట్ రాయబారి శ్రీ మిఖాయిల్ మెన్షికోవ్, రెండు నెలలు రష్యాలో గడిపిన తరువాత మరల వచ్చి తను పదవి స్వీకరించారు.

భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు

:x:

గర్భాలయానికి చలవరాతితో అలంకరణ

ఆంధ్రప్రభ ప్రతినిధి

భద్రాచలం, జనవరి 6:— శ్రీ రామాలయం పునరుద్ధరణ కార్యక్రమాలు చాలా చురుకుగా జరుగుతున్నవి.

వైకుంఠ ద్వారానికి వెళ్ళు మార్గంలో గల సోపానాలు, తూర్పు ప్రాకారాన్ని ఆనుకున్న సోపానాలు, ముఖద్వారంనుండి గాలి గోపురం వరకు గల సోపానాలు అతి సుందరం గాను, బాలలు వృద్ధులు అతి సునాయాసంగా ఎక్కుటకు వీలుగా తయారు చేశారు.

శ్రీరాముని గర్భగుడికి నలువైపుల గల గోపురాలు తెల్ల సిమెంటుతో అతి వైభవంగా తయారు చేస్తున్నారు. ప్రతి చుట్టు గోపురానికి సుమారు వెయ్యి రూపాయలు ఖర్చుగుతున్నట్లు దేవస్థాన ధర్మకర్త శ్రీ ఎమ్. మాధవరావు తెలియ జేశారు.

గర్భాలయం, శయనగది, దంతధావన గది, చలువ రాతితో అలంకరించారు.

లక్ష్మీ అమ్మవారి దేవళం అతి సుందరంగా సుమారు 10 వేల రూపాయలు విలువ గల నగకట్టుతో అలంకరించారు.

సత్రంలో యింకా 9 గదులు నిర్మిస్తున్నారు.

సుమారు లక్ష రూపాయల వరకు పునరుద్ధరణ కార్యక్రమాలకు ఖర్చగుచున్నట్లు తెలియ జేస్తున్నారు.

గున్నేపల్లిలో పశువులకు వ్యాధి

మహబూబాబాదు, జనవరి 6:— గున్నేపల్లి గ్రామంలో పశువులకు అంటువ్యాధి తగిలింది. ఈ గ్రామం ఇక్కడికి 35 మైళ్ళదూరంలో ఉంటుంది. చిన్న వయసు గల పశువులలో ఇది ఎక్కువగా వ్యాపిస్తుందంటున్నారు. ఈ వ్యాధి సోకటంతోనే భుజాలు, నడుం వెంటనే వాస్తాయి. వెంటనే చికిత్స చేయనిచో ప్రమాదస్థితికి రావచ్చు.

గున్నేపల్లి గ్రామంలో ఈ వ్యాధి సోకిన పది పశువులు మరణించాయి. మహబూబాబాదులో నున్న అసిస్టెంటు (పశువుల) డా. వి. ఆర్. ముదలియార్ ఈ గ్రామానికి వెళ్ళి 800 పశువులకు టీకాలువేశారు. సకాలంలో వీరీ చర్య తీసుకోబట్టే అంటువ్యాధి అదుపులోకి వచ్చింది. వ్యాధి తగిలిన రెండు పశువులకు చికిత్సచేసి డాక్టర్ ముదలియార్ వాటిని రక్షించగలిగారు.

"భావేతో నాకు విభేదాలు లేవు"

శ్రీ జయప్రకాశనారాయణ్ విస్పష్ట ప్రకటన

వారణాసి, జనవరి 6: ఆచార్య వినోబాభావేకు, తనకు మధ్య సిద్ధాంతరీత్యా కొన్ని విభేదాలు కలవని పేర్కొంటూ కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశనారాయణ్ నేడు ఖండించారు.

ఐక్ దూరప్రాచ్య పర్యటన

న్యూయార్కు, జనవరి 7— అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవరు వచ్చే జూన్‌లో మాస్కో సందర్శించి తిరిగి స్వదేశానికి వెళ్లేటప్పుడు జపాన్, కొరియా, ఫార్మోసా ఫిలిప్పైన్సు సందర్శించాలనుకుంటున్నాట.

దూరప్రాచ్యాన్ని ఐక్ సందర్శించే కార్యక్రమం ఇంకా సంభాషణల స్థాయిలోనే వున్నదనీ, ఖచ్చితంగా ఇంకా నిర్ణయమేమీ జరుగలేదనీ ఈవారం ప్రకటించిన "న్యూయార్కు టైమ్సు" పత్రిక పేర్కొన్నది.

ద్వారం వారి వయొలిన్ వాద్యం

మద్రాసు, జనవరి 4:— జనవరి 2న శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు గారి వయొలిన్ కచేరీ మ్యూజిక్ ఏకాడమీలో జరిగింది. వారికుమారులు సత్యనారాయణ వయొలిన్, పుదుర కృష్ణ అయ్యంగారు మృదంగము, కృష్ణమూర్తిరావు ఘటము.

పాశ్చాత్య దేశపు వాద్యములలో ముఖ్యమైన వయొలిన్ దక్షిణాదిన పక్కవాద్యముగానే ప్రచారములోకి రాగలిగింది. స్వతంత్రవాద్యముగా వయొలిన్‌తో కచేరీచేసి రక్తి కట్టించుట బహు దుర్లభము. ఈ కార్యము సాధించుటకు సహజసిద్ధమైన స్వతంత్రత, అసామాన్య దీక్ష, సాహసము అవసరము. నాయుడుగారి తపః ఫలితము వల్లే వయొలిన్ దక్షిణాదిన వీణ, ఫ్లూటు, నాదస్వరముల వలె స్వతంత్ర వాద్యముగా శోభిస్తోంది. ఇది ఎంతో గర్వించ వలసిన విషయము.

నాదస్వరమును శ్రీ రాజరత్నంపిళ్లె, ఫ్లూటును శ్రీ మహాలింగం, నాయుడుగారు వయొలినును వాయించుటయందు వీరలు చూపిన ప్రజ్ఞ అసాధారణమైనది. వీరల ప్రభావము ఆ యా వాద్యములవిూద యింకా కొన్నితరములవరకు కనిపిస్తుంది.

నాయుడుగారు వయొలినువాయించే విధానములోనూ, సంగీత సాంప్రదాయపద్ధతిలోనూ కూడ కొత్త కొత్త పోకడలు అశేషంగా కనిపిస్తాయి. వాద్యకచేరీపద్ధతికి వీరు మెరుగులు దిద్దారు. విలక్షణమైన స్వంతబాణీలో అద్భుత ప్రాయంగా ఉంటుంది వీరికచేరి. సౌఖ్యము, సొగసు, రవ్యుత, రంజకత, లాలిత్యము, అందముతో నిండిన తన సొంత శైలిలో నిరాడంబరులు, నిగర్వి, కళాతపస్వి అయిన నాయుడుగారి కచేరీ వింటున్నంతసేపూ ఏకాంతముగా సెలయేటి ఒడ్డున ఒక మధుర స్మృతిలో ఉన్నట్లుంటుంది.

స్ఫుటముగా, గమక శుద్ధముతో వీరితానము వీణావాద్యమును స్ఫురింపజేస్తుంది. నాట కురంజి, తోడి, కళ్యాణి లాంటి ఘనరాగములను వసంత, హిందోళం, రంజనిలాంటి నయరాగములను బహుసొగసుగ ముద్దుగా వాయిస్తారు. కాఫీ, దర్బారీకానడ, బేహాగు, జంజూటి యీ రాగములను ఎంతో నేర్పుతో, మాధుర్యంతో అబ్బుగా వాయిస్తారు. శృతి, లయ వీరిసొమ్ము.

కార్యక్రమము బిలహరి వర్ణము ప్రారంభించారు. శుద్ధ బంగాళారాగములో "రామ భక్తి సామ్రాజ్యం" — కాంభోజి రాగములో "ఎవరిమాట విన్నావో" కీర్తనలు, రాగము అత్యుత్తమంగా ఉన్నాయి. రాత్రివేళ ఆ విశృబ్ద వాతావరణంలో యీ కచేరీ జరుగుతున్నంత సేపూ మనస్సు వాద్యముతో లయించి శ్రోతలు మైమరచారంటే అతిశయోక్తి కాదేమో!

మొక్కపాటి నాగేశ్వరరావు.

సంజీవరెడ్డిమంత్రివర్గం 10 న రాజీనామా

(1వ పేజీ తరువాయి)

పేరు ఉన్నాయి. వీరి మర్యాద లక్షణాలను గూర్చి ప్రజలు చెప్పుకుంటున్నారు. "జనవరి 10 వ తేదీని నాయకుని ఎన్నుకోటానికి పార్టీ సమావేశ మయినప్పుడు కాంగ్రెసు శాసనసభులందరూ శ్రీ డి. సంజీవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకుంటారని నా పూర్తి విశ్వాసం. వారికి జయము కలుగుగాక! హరిజన యువకుని రాష్ట్ర నాయకుని చేయుటానికి మేము చేసిన నిర్ణయం అటు ప్రభుత్వం, ఇటు ప్రజలు సంతోషిస్తారని నా నమ్మకం. కాంగ్రెస్ వాదులు, ప్రజలు శ్రీ సంజీవయ్యకు అండగా నిలబడి హృదయపూర్వకంగా సహకరించాలని విజ్ఞాపన చేస్తున్నాను."

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి ఈ క్రింది ప్రకటన చేశారు :

"శాసనసభ కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించటానికి శ్రీ డి. సంజీవయ్యను నిర్ణయించి నందుకు నాకు అఖండమైన ఆనందం కలిగింది.

ఇంతకు మించిన సరైన నిర్ణయం మరొకటి ఉండదు.

"శ్రీ రాజ గోపాలా చారి, శ్రీ టి. ప్రకాశం, శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీ యన్. సంజీవరెడ్డి ఈ నాలుగు మంత్రివర్గాలలోను 1952 నించీ శ్రీ సంజీవయ్య విడవకుండా సభ్యుడుగా ఉంటూ వచ్చారు. కార్య నిర్వహణలో గట్టివాడనే పేరు సంపాదించారు. మంత్రిగా ఇంతకాలం వీరికి అనుభవం ఉంది. ఈఅనుభవానికి తోడు మంచితనం, పెద్దమనిషి తరహా ఉంది. రాష్ట్రంలో నేడు ఉండే పరిస్థితి దృష్ట్యా శ్రీ డి. సంజీవయ్య నాయకుడుగా ఉండాలనే నిర్ణయం ఉత్తమోత్తమమైన నిర్ణయం.

"ఎవరు నాయకుడుగా ఉండాలనే విషయంలో, తగాదా ప్రస్తుత సందర్భంలకి ఉన్నప్పుడు, అఖిల భారత కాంగ్రెస్ సంఘాధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ సంజీవరెడ్డి, అఖిలభారత కాంగ్రెసుసంఘ కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణరాజు శ్రీ డి. సంజీవయ్య నాయకుడుగా ఉండాలని సూచించటం న్యాయంగానూ, సరైనదిగాను ఉంది. వీ రిరువురు మనలను మరొకసారి మంచిమార్గంలో పెట్టారు.

"ఉభయనాయకులను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈనిర్ణయం చేయుటంలో సహకరించిన తదితర స్నేహితులకు కృతజ్ఞతలను తెలుపు చున్నాను.

"గత పక్షం రోజుల నుంచి నాయకుని ఎన్నుకునే సమస్యను పరిష్కరించటంలో పొడచూపిన తగాదాలకు సంబంధించిన చరిత్రను మరచి పొమ్మని కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులకు, తదితర కాంగ్రెస్ వాదులకు విజ్ఞాపన చేస్తున్నాను.

ఏకగ్రీవంగా శ్రీ డి. సంజీవయ్యను నాయకునిగా ఎన్నుకోటంలోనే గాక ముందువారు నిర్వహించ వలసిన ప్రముఖకార్యకలాపాలలో సహకరించ మని మనవి చేస్తున్నాను. రాష్ట్ర నాయకునిగా ఒక హరిజనయువకుని ఎన్నుకుని మన రాష్ట్రమే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ప్రవర్తిస్తోంది. దీనికి కాంగ్రెస్ వాదులు, ప్రజలు గర్వపడతారని విశ్వసిస్తున్నాను".

మంత్రి వర్గ ఆఖరి సమావేశం నేటి ఉదయం శక్రటేరియట్ భవనంలో జరిగింది. కాని ఈ సమావేశం దేనిని గూర్చి చర్చించ లేదు సమావేశం వాయిదా పడిందని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి సంయుక్తంగా జారీ చేసిన ప్రకటనను శ్రీ సంజీవ రెడ్డి విడుదల చేశారు.

సమితికి అమెరికా విరాళం

బడుగుదేశాల అభివృద్ధికి 1కోటి 50 లక్షల డాలర్ల చెల్లింపు

సమితి, జనవరి 6:— పారిశ్రామికాభివృద్ధి లోపించిన దేశాలకు సహాయపడడానికిగాను సమితి ఏర్పాటుచేసిననిధికి యునైటెడ్‌స్టేట్స్ నేడు ఒక కోటి 50, లక్షల డాలర్లు నిచ్చింది.

ఇందులో కోటి డాలర్లు విస్తృతీకరణ జరిగిన సాంకేతిక సహాయ కార్యక్రమానికి యిచ్చినట్టిది. మిగిలినది ఆర్థిక ప్రణాళికల విషయంలో సమితి ప్రత్యేక నిధియొక్క 1960 కార్యక్రమానికి అమెరికా తొలిచందా.

మరణించిన మనుమని బ్రతికించుకోడానికి తాత దీక్ష

—మేజస్ట్రేటు కోర్టులో విచారణ వాయిదా

మదురై, జనవరి 6:— ఇక్కడకు 12 మైళ్ళదూరంలో వున్న తిరుమంగళం సబ్ మేజస్ట్రేట్ కోర్టులో, 39 రోజుల క్రిందట 1959 నవంబర్ 29వ తేదీని మరణించిన ఒక బాలుని మృతదేహానికి ఇంతవరకు సంస్కారం చేయుబడనందున బయలుదేరిన కేసు సందర్భంగా న్యాయశాస్త్ర సమస్యలపై వాదప్రతివాదాలు సాగుతున్నవి.

ఇక్కడకు సుమారు 25 మైళ్ల దూరంలో వున్న సిలహాలైపట్టి గ్రామానికి చెందిన వృద్ధ రైతు (వయస్సు 73 ఏళ్ళు) సీనియప్ప నాడార్ పై ప్రజలకు ఇబ్బంది, చికాకు కలిగించే పని చేస్తున్నట్టు ఆరోపించబడిన నేరంపై ఇప్పుడిక్కడ విచారణ జరుగుతున్నది. నాలుగున్నర ఏళ్ల వయసుగల తన మనుమడు చనిపోగా, అతని మృతదేహానికి సంస్కారం చేయించడానికి ఈ రైతు నిరాకరించినందున జిల్లా ఆరోగ్య శాఖాధికారులు మేజస్ట్రేటుకు చేసిన ఫిర్యాదుపై విచారణ ప్రారంభమైంది. ఈ రైతు ఆ బాలుడు మరణించిన నలభైఎనిమిది రోజులకు తిరిగి సజీవుడు కాగలడని దృఢవిశ్వాసంతో వాని మృతదేహాన్ని ఒక కొయ్యపెట్టెలో ఏవో తైలాలలో వుంచి శ్రద్ధ వరుస్తున్నాడట.

మొదటి రెండు రోజుల విచారణలోను వృద్ధ రైతు న్యాయవాదిని పెట్టుకొనకుండా తానేవాదించాడు. 35 సంవత్సరాల క్రిందటే దేవుడు తనకు స్వప్నంలో దర్శనమిచ్చి చేసిన ఆదేశాన్ని పురస్కరించుకొని తాను ఈ పని చేస్తున్నాననీ, తానై ఆ బాలుని దేహానికి ఖననసంస్కారం చేయించబోననీ, కోర్టువారు ఆ పనిని చేయడానికి పూనుకొంటే మాత్రం తాను అభ్యంతరం పెట్టబోననీ సీనియప్ప వక్కాణించాడు. పిల్లవాడు మరణించిన రోజునుంచి 22 రోజులు ఇతడు నిరాహారదీక్ష పాటించిన సంగతి చదువరులకు విదితమే.

నేటి విచారణకు మాత్రం సీనియప్ప తరపున ఒక న్యాయవాది హాజరైనాడు.

గ్రామానికి వెలుపల వున్న ఒక గుడిసెలో వుంచబడిన ఆ బాలుని మృతదేహం పాడైపోవడం ప్రారంభమైనందున ఈ విషయంలో తగు ఉత్తరువులీయవలసిందిగా ఆరోగ్యశాఖాధికారులు మేజస్ట్రేటుకు విజ్ఞప్తిచేశారు.

ఆ బాలుడు చనిపోయిన 56 రోజులకు తిరిగి సజీవుడు కాగలడని దేవుడు తనకు స్వప్నంలో చెప్పినట్టు రైతు తెలియజేశాడు.

మేజస్ట్రేటు విచారణను జనవరి మూడవవారానికి వాయిదావేశాడు.

లేఖలు

పెరుగుతున్న ధాన్యం ధరలు

ఆర్యా,

ప్రస్తుతం ధాన్యం ధరలు పెరిగినవి. నిరుడు పంటకళ్లంలో 166 పానులు గల బస్తా రు. 20 నుంచి రు. 22 వుండెడి. ఈ సంవత్సరం ధరలు కుప్పనూర్పిళ్లలో రు. 23 నుంచి రు. 25 వరకు రకాలవారీగా ధరలు పెరిగినవి.

విచారించగా మదరాసు, మలబారు రాష్ట్రాలకు బియ్యం, ధాన్యం ఎగుమతులు జాస్తిఅయినవని చెబుతున్నారు. నిరుడు పంటల కాలంలో బియ్యం 164 పానులు బస్తా రు. 34, 35 ఉన్నది. ఈ సంవత్సరం పంటల కాలంలో గతంతో సహా 164 పా. బస్తా రు. 37— అయినది. పంటల కాలంలో పెద్ద రైతులు, చిన్న రైతుల వద్ద చౌక ధరలకు కొని నిల్వలు పోసి బ్యాంకిలలో డబ్బుతెచ్చి రైతులకు ఇస్తూ ధాన్యం మార్కెట్టులోకి రాకుండా నిలవ బెట్టుతూ ఉన్నందున ధరలు రాను, రాను హెచ్చుతూ దాదాపు బస్తా రు. 30 వరకు వచ్చిందంటున్నారు. బాగా డబ్బు గలిగివున్న మిల్లర్లు గూడా యిలాగే చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రజా సామాన్యం యీ అధిక ధరల వల్ల కుటుంబపోషణకు పలుకష్టాలు పడుచున్నారు. బీద, మధ్య తరగతి వార్లకు యీ అధిక ధరలకు తట్టుకోగలిగినంత ఆర్థిక రాబడి లేదు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు అంతా చేసి, సరియైన ధరలకు మిల్లులకు సరఫరా చేసి మిల్లులచే సరియైన ధరలకు సప్లయి చేయించి ప్రజల ఇబ్బందులు తొలగించాలి. ప్రభుత్వం ధాన్యం, బియ్యం ధరలు నిర్ణయించినారుగాని, ఆ ధరలకు ప్రజలకు బియ్యం లభించుటలేదు. ప్రభుత్వం వారికి కావలసినపుడు వారు నిర్ణయించిన ధరలకు బియ్యం మిల్లర్లనుంచి స్వాధీనపర్చుకొనుచున్నారు. కాని ప్రజలకు వారు నిర్ణయించిన ధరలకు బియ్యం లభించుటకు యెట్టిపర్య తీసుకొనకపోవుట వల్ల ప్రజలలో అసంతృప్తి కనిపిస్తున్నది. కాన ప్రభుత్వం రైతులకు, మిల్లర్లకు, ప్రజలకు ఎవరికీ నష్టంలేని విధంగా ఏర్పాటుచేసి, ప్రజాభిమానం పొందుటకు కృషిచేసి, కాంగ్రెసు ఆదర్శాలను నెరవేర్చాలని కోరుచున్నాను.

ఇట్లు,
దగ్గుపాటి సీతారామయ్య, మంగళగిరి.

"జీడిపేట కొత్తచెర్వు" మరమ్మతు అవసరం

ఆర్యా,

టెక్కలికి సుమారు ఎనిమిది మైళ్లలో, గల "జీడిపేట కొత్త చెరువు" అను నీటి వనరు గత నాలుగు దశాబ్దాల జమీందారీ హయాంలో నిర్లక్ష్యంగా వదలివేశారు. రికార్డులలో నామరూపాలు పోయి, కొన ఊపిరితో అవసాన స్థితిలో ఉన్నది.

రెండు మెట్టల నడుమగల యీ అటూరాం సహజ ఊట్లు, కొండ జక్కర్లలు నేటికివి కలిగి యున్నది. లోతు పూడుటచే చుట్టే పైతుప్పు, డొంక పుట్టే గట్లు కోతపడి వర్షపు నీర్లు నిలువ జేసుకొను అవకాశం లేనందున నిరర్థక మగుచున్నవి. నీటివనరు మరమ్మతు లక్షి గిరిజనులు, రైతులు ప్రభుత్వం వంక ఎదురు చూచారు. బంజరు భూమిని సాగులోనికి తెచ్చుకొనుటకు ఉన్న ఆయకట్టు విస్తరణ ప్రయత్నానికి ఉపకరించు యీ చిన్న నీటి వనరు ధనాభావ కారణంగా గానీ, పెట్టుబడి గిట్టుబాటు దృష్ట్యాగానీ త్రోసిపుచ్చుట న్యాయం కాదు. ఆహారోత్పత్తి అధికమయి, సాగుకు లాయికీ కాని భూములు సహా సాగులోనికి రాగల అవకాశముండును.

ఇట్లు,
బగాది రఘురాం చౌదరి,
పాతపట్నం తాలూకా కాంగ్రెసు కార్యదర్శి, టెక్కలి.

షాపు గుమాస్తాల చట్టం

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిపూర్తిగా మూడు సంవత్సరాలు గడచినా ఆంధ్రప్రదేశ్‌లోని వర్తక గుమాస్తాలకు రక్షణను కల్పించేటందుకు ప్రభుత్వం ఒక నూతన చట్టాన్ని ప్రవేశపెట్టకపోవటం శోచనీయం. ఒక రాష్ట్రంలోని రెండు ప్రాంతాలలో విభిన్న దృక్పథాలతో కూడిన రెండు చట్టాలు సమన్వయం చేయకపోవడం విచారకరం. ఈ విషయంలో శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య 1958 జులై 2వ తేదీన అసెంబ్లీలో ఒక చిత్తు బిల్లును ప్రవేశపెట్టుటకు ఉపక్రమించగా, ఆ బిల్లు ప్రతిపాదనకు అనుమతి నిరాకరించ బడడమూ జరిగింది.

1958 జులైనాటికే ప్రభుత్వ పరిశీలనలో వున్న చిత్తు బిల్లు 1959 డిసెంబరులో కూడా ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టలేకపోవటం జరిగింది. ఈ చట్టం వల్ల వర్తకులకు యిబ్బందులను కలుగజేయాలని గుమాస్తాల ఉద్దేశ్యంకాదు. అయితే తమ హక్కులకు రక్షణ వుండాలని మాత్రమే. ప్రభుత్వానికి ఈ బిల్లువల్ల కలిగే ఆదాయమూలేదు. కావున ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం జాప్యం చేయవలసిన అవసరం ఏమాత్రం కనవడుటలేదు.

ఇట్లు,
వల్లూరి ఆంజనేయులు, విజయవాడ.

తాడిపత్రి క్రికెట్ మ్యాచ్

తాడిపత్రి, జనవరి 3: — ఆదోనిజిల్లా వ్యాయామ విద్యాసంస్థ తరపున తాడిపత్రి పురపాలకోన్నత పాఠశాలావరణము నందు గుత్తి జట్టుకు తాడిపత్రి జట్టుతో పోటీ జరిగింది.

గుత్తి జట్టులో వీరు తొలిసారి 37 పరుగులు రెండవదఫా 46 పరుగులు చేసి అందరు ఔటు అయినారు. తాడిపత్రి జట్టువారు మొదటిసారి 78 పరుగులు చేసి, రెండవదఫా గెలుచుటంతలో ముగ్గురు ఆటగాళ్ళు ఔటు అయినారు. తాడిపత్రి టీములో సి. గోవిందరెడ్డి విశేషప్రతిభ చూపారు. అతడు 30 పరుగులు చేశారు. అందు 5 బౌండరీలు. ఎక్కువ వికెట్లు సంపాదించినఘనత డి. అనంతకృష్ణన్‌కుదక్కింది. గుత్తిజట్టులో పద్మనాభన్ 33 పరుగులకు 4 తాడిపత్రి వికెట్లు సంపాదించారు. తాడిపత్రి ప్రతాప్, గుత్తి అబ్దుల్ సత్తార్ ఏకెట్ కీపర్లుగా ఉన్నారు.

కలకత్తాలో చైనీయులు

ఇప్పటికి రిజిస్టర్ అయినవారు 8 వేలమంది

కలకత్తా, జనవరి 6:

తొమ్మిదేండ్ల వయస్సులోపలి వారిని మినహాయించి కలకత్తాలో ఇంతవరకు 8 వేలమంది చైనీయులు తమ పేర్లను రిజిస్టర్ చేయించుకొన్నారని నేడిక్కడ అధికార వర్గాలవారు చెప్పారు.

వీరి కందరకు మూడు నెలలవరకు నివాసానుమతి పత్రాలు ఇచ్చినట్లు కూడ వీరు చెప్పారు.

భారతదేశంలోని చైనా జాతీయులు ఫిబ్రవరి 8 వ తేదీలోగా స్థానికాధికారుల వద్ద తమ పేర్లు రిజిష్టర్ చేయించుకొని నివాసానుమతి పత్రాలు తీసికోవాలని ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది.

కలకత్తాలోని చైనీయులలో అధికసంఖ్యాకులకు భారత ప్రభుత్వం గుర్తించని ఫార్మోజా కోమిం టాంగ్ ప్రభుత్వం ఇచ్చిన ప్యాస్‌పోర్టులు మాత్రమే ఉన్నాయని ప్రస్తుతం సాగుతున్న పోలీసుల పరిశీలనలో వెల్లడైంది.

ఇలా ఫార్మోజా పాస్‌పోర్టులు ఉన్నవారిని దేశంలేని ప్రజలుగా ప్రకటించటం జరిగిందనీ, వీరికికూడ మూడు నెలలవరకు నివాసానుమతి పత్రాలు ఇచ్చారనీ, అయితే ఈ మూడు మాసాల అనంతరం వీరి విషయం పునః పరిశీలనకు వస్తుందనీ వారు చెప్పారు.

చాలమంది చైనీయులు భారతీయ పౌరసత్వాలకోసం దరఖాస్తులు పెట్టుకొన్నారనీ, వ్యాపారాలలో స్థిరపడినవారు ఎక్కువమంది ఇలాంటి దరఖాస్తులు చేశారనీ ఈ వర్గాలవారు వెల్లడించారు.

ఉత్తర బెంగాల్‌లో చైనీయుల పేర్ల రిజిస్ట్రేషన్ ఎలా జరుగుతున్నదో పరిశీలించటం కోసం పశ్చిమ బెంగాల్ పోలీసుశాఖా మంత్రి శ్రీ కాళీపదముఖర్జీ రేపు కాలింపాంగ్ బయులు దేరుతున్నారు.

గత కొద్దిసంవత్సరాలలోను కాలింపాంగులో వ్యాపారాదులలో స్థిరపడిన చైనీయులు అనేకులు ఉన్నారు.

చైనా, ఇండియాల సరిహద్దు సమస్య ఉత్పన్నమైన అనంతరం రక్షణ చర్యలు కొంత కట్టుదిట్టం చేయటంచేత కాలింపాంగ్‌మీదుగా ఇండియాకు వచ్చే చైనీయుల సంఖ్య చాలవరకు తగ్గిపోయినదని వీరు చెప్పారు.

ప్రస్తుతం డార్జిలింగ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్‌తోకూడ శ్రీ ముఖర్జీ చర్చలు జరుపుతారు.

ఊరేగింపులపై కంట్రోలు

పశ్చిమ-బెంగాల్ బిలుపై ప్రతిపక్ష నాయకుని ఆందోళన

కలకత్తా, జనవరి 5:—

పశ్చిమ బెంగాలులో ఊరేగింపులమీద, సభలమీద కంట్రోలువిధిస్తూ ప్రభుత్వం వచ్చే శాసనసభలో ప్రవేశపెట్టనున్న బిల్లుపట్ల ప్రతిపక్ష నాయకుడు, కమ్యూనిస్టుపార్టీ పశ్చిమ బెంగాల్ కవున్సిల్ కార్యదర్శి అయిన శ్రీ జ్యోతిబాసు ఆందోళన ప్రకటించారు.

ఈ బిల్లు స్వేచ్ఛగా సమావేశాలు జరుపుకొనగల ప్రజాస్వామిక హక్కుకి ఆఘాతం అనీ, శ్రామిక ప్రజల అభ్యుదయ ఉద్యమాలకు అంతరాయం కలిగించటానికే ఆ బిల్లు తయారుచేశారనీ ఆయన అన్నారు.

భారతదేశ విదేశవిధానాన్ని మార్చాలని ప్రచారం చేస్తూ యుద్ధమనస్తత్వాన్ని సృష్టించ యత్నిస్తున్నవారు జరుపుతున్న సభలు, ఊరేగింపుల కంటె సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలనీ, భారత, చైనాల ప్రధానుల సమావేశం కావాలని కోరుతున్నవారు జరుపుతున్న సభలు, ఊరేగింపులు ఇటీవల అధికంగా వుంటున్నాయని ఆయన అన్నారు.

కలకత్తాలోను, మరికొన్ని ఇతరప్రదేశాలలోను జరుపుతున్న ఊరేగింపులు, రాకపోకలకు అడ్డువస్తూ మామూలు పౌరజీవితానికి అంతరాయం కలిగిస్తున్నాయని ఈ చిత్తుబిల్లు ఆశయాలలో వివరించారు.

గడియారాల దిగుమతికి అనుమతి

కిమ్మతు రు. 150 లకు పరిమితి

ఢిల్లీ, జనవరి 7:

ఈసంవత్సరం చేతిగడియారాల దిగుమతికి ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేయడానికి నిశ్చయించింది.

150 రూపాయల కిమ్మత్తు దాటిన బంగారు గడియారాల్ను, సి. ఐ. ఎఫ్. గడియారాలు దిగుమతికి అనుమతి ఇవ్వరు. అక్టోబరు 1959 మార్చి 1960 మధ్యకాలంలో గడియారాల దిగుమతిని నిర్ణయించే వాణిజ్య నిర్వహణ శాఖ ప్రకటనలో పై విషయం తెలియ జేయబడింది.

విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు ఉండాలి

బీహారు గవర్నరు ఉద్బోధ

బీహారు, జనవరి 7:—

సత్యపక్షం రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ యువకుల సమావేశాన్ని ముగిస్తూ బీహార్ గవర్నరు శ్రీ జకీర్ హుస్సేన్ యిలా అన్నారు.

"యువకులు తమ సమస్యలను తామే దర్శించుకుని నిర్ణయాలకు వచ్చేకాలంయింది. విజయం ఒక్కటే లక్ష్యం కాకూడదు. ఉన్నతమైనలక్ష్య సాధనా ప్రయత్నంలో అపజయం లభించినా విజయం సాధించి వచ్చే అవుతుంది.

తృతీయ ప్రణాళికకు యుగోస్లావియా సహాయం

—:x:—

రు. 20 కోట్లు లభించవచ్చునని వాణిజ్య ప్రతినిధి వర్గం సూచన

"మన ప్రత్యేక విలేఖరి" న్యూఢిల్లీ, జనవరి 6:—

తృతీయ ప్రణాళికకాలంలో భారత దేశానికి యుగోస్లావియా 15 కోట్ల రూపాయలు మొదలుకొని 20 కోట్ల రూపాయల వరకు ఋణ సహాయం చేయగలదని తెలుస్తున్నది.

ఇండియా యుగోస్లావియాల మధ్య గల వ్యాపారం, చెల్లింపుల ఒడంబడికను పొడిగించే విషయమై ప్రస్తుతం ఇక్కడ సమాలోచనలు జరుపుతున్న యుగోస్లావియా వాణిజ్య ప్రతినిధి వర్గం వారు తృతీయ ప్రణాళికకు యుగోస్లావియా చెయ్యగల ఋణ సహాయం గురించి పైవిధంగా సూచించినట్లు తెలుస్తున్నది.

ఈ మొత్తాన్ని ఏ పరిశ్రమకు వినియోగించవలెనన్న విషయమై ఇంకా చర్చలు జరగవలసివున్నది.

తృతీయ ప్రణాళిక కాలంలో భారతదేశంలో పరిశ్రమలను అభివృద్ధి పరచడంలో ఏ రంగంలో యుగోస్లావియా ఇండియాకు సమర్థంగా సహాయము చెయ్యగలదన్న విషయాన్ని గురించి పరిశీలించే నిమిత్తం భారత అధికారబృందం వారు యుగోస్లావియాను సందర్శించగలరట.

జెకోస్లోవేకియా వలె యుగోస్లావియాకూడ పరిశ్రమలపుడివస్తువులరూపంలో చెల్లింపులు జరిపే పద్ధతికి అంగీకరించగలదని భావింపబడుతున్నది. యుగోస్లావియా—ఇండియా దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధికి ఈ కొత్త ఒడంబడిక తోడ్పడగలదని విశ్వసిస్తున్నారు.

ప్రస్తుతం ప్రధానంగా మూడు అంశాలను గురించి చర్చలు జరుగుతున్నవి. వస్తువుల ఎగుమతులు, దిగుమతుల అభివృద్ధి, రూపాలలో చెల్లింపులు జరిపే పద్ధతిని రూపొందించడం వైజ్ఞానిక, సాంకేతిక సహాయ సహకారాలకు గల అవకాశాలు. ఈ అంశాలపై ఒకే ఒడంబడికను కుదుర్చుకొనడమా, లేక విడివిడిగా ఒడంబడికలను ఆమోదించడమా అన్నవిషయం ఇంకా నిర్ణయం కాలేదని తెలుస్తున్నది.

బొంబాయి ప్రాంతంలో ఓడమునక

పూర్తిరక్షణ చేసినట్లు వార్త

బొంబాయి, జనవరి 7:—

బొంబాయి నౌకాశ్రయానికి చెందిన కసారా ప్రాంతంలో చిల్లుపడి మునుగనున్న వాణిజ్య ఓడను బొంబాయి నావికా సహాయదళం రక్షించినట్లు వార్తలు అందాయి.

'విజయలక్ష్మి', అనే పేరుగల ఈ ఓడ పోర్బందరుకు 7,000 టన్నుల కిరసనాయిలును తీసుకుపోతూ దారిలో కసారా బందరు దగ్గర చిలుపడడంతో అపాయానికి గురైంది. వెంటనే నౌకా సహాయదళం బొంబాయి నౌకాశ్రయం నుంచి బయల్దేరి ఓడలోకి చేరుతున్న నీటిని తోడివేసే ప్రయత్నాలు సాగించారు.

ఒక సమయంలో ఓడలో నీటిమట్టం పది అడుగులవరకూ పెరిగిందట.

నిన్నటి అర్ధరాత్రికే ఓడలోని సరకులన్నీ తొలగించినట్టు, పూర్తి రక్షణ లభించినట్టు వార్తలు అందాయి.

పాటియాలా విద్యార్థుల ప్రత్యేకత

ప్రిన్సిపాలు బొమ్మను కాల్చినవైనం

పాటియాలా, జనవరి 7:—

స్థానిక మహేంద్ర కళాశాలకు చెందిన అయిదుగురు విద్యార్థులను సెక్షను 107/151, 147 లక్రింద పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షుడు, కార్యదర్శి కూడా ఉన్నారు.

గత కొద్దిరోజులుగా విద్యార్థులు కళాశాల ఫలహారశాల, ప్రయోగశాల అభివృద్ధిని కోరుతూ ఆలజడి చేస్తున్నారు. నిన్న ఉదయం కళాశాల గేట్లవద్ద పికెటింగు ప్రారంభించారు.

కళాశాల అధికారులు, విద్యార్థుల మధ్య రాజీ కుదర్చడానికి పట్టణ ప్రముఖులు కలుగజేసుకొన్నారు.

కళాశాలనుంచి ప్రిన్సిపాలుచే బహిష్కరింపబడిన విద్యార్థులు క్షమాపణ చెప్పడానికి వప్పుకున్నారు. డిప్యూటీ కమీషనరు విద్యార్థులసభలో ప్రసంగిస్తూ తమ స్నేహితులు క్షమాపణ చెప్పుకున్న విషయాన్ని తెల్పినప్పుడు విద్యార్థులంతా ఉద్రిక్తులై అసంతృప్తిని సూచిస్తూ నినాదాలు చేశారు. పోలీసులు విద్యార్థులగుంపును అక్కడనుండి చెదరగొట్టారు. తర్వాత విద్యార్థులు ఊరేగింపు సాగించి జిల్లా మేజిస్ట్రేటు కోర్టుకు ఎదురుగా కాలేజి ప్రిన్సిపాలు బొమ్మను తగుల బెట్టారు.

శ్రీ బి. ఎస్. మూర్తి పర్యటన కార్యక్రమం

భువనేశ్వర్, జనవరి 7:—

కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉప మంత్రి శ్రీ బి.ఎస్.మూర్తి కటక్‌నుండి 9న బయులుదేరి 10న ఉదయం 7—33కు శ్రీకాకుళం రోడ్‌కు మెయిల్‌లో చేరుతారు. 11 శ్రీకాకుళం రోడ్‌లో బయులుదేరి మెయిల్‌లో ఉదయం 10—35కు వాల్తేరుకు వస్తారు. అక్కడ 12న ఉండి 13న 4—40కు మెయిల్‌లో బయులు దేరి హౌరాకు 14న మధ్యాహ్నం 12 గంటలకు చేరుతారు.

మైసూరు ప్రభుత్వ కార్యదర్శి

బెంగుళూరు, జనవరి 7:—

బెంగుళూరు డివిజనల్ కమీషనర్ శ్రీ ఎస్. ఎస్. హిరియణ్ణయ్య మైసూరు ప్రభుత్వపు ప్రధానకార్యదర్శిగా నియమితులైనారు. ఇదివరకు అపదవిలో ఉన్న శ్రీ పి. ఐ. ఆర్. రావు ప్రస్తుతం కేరళ గవర్నరు సలహా దారులుగా ఉంటున్నారు.

దేశరక్షణ: మూడవ ప్రణాళిక

స్థూలదృక్పథంపై మంత్రివర్గం చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 5:—

చైనా—ఇండియాల సరిహద్దు వివాదం దృష్ట్యా దేశరక్షణ అవసరాలను గమనంలోకి తీసికొంటూ మూడవ ప్రణాళికను గురించిన స్థూల దృక్పథంలో ఉన్నత స్థాయి చర్చలు నేడు కూడా కొనసాగినవి.

రక్షణ సమస్యను దీర్ఘకాలిక దృష్టితో ఆలోచిస్తూండటం చేత మొత్తం మూడవ ప్రణాళికలో దానిని ఇముడ్చవలసి ఉంటుంది. అందుచేత సాధ్యమైనంత అధికంగా స్వయం సమృద్ధిని సాధించటం కోసం భారీపరిశ్రమలను సత్వరమే అభివృద్ధి చేయుటానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని నేటి చర్చలలో నొక్కి చెప్పారు.

ఆహారోత్పత్తిని అధికం చేయుటానికి దేశంలో తీవ్ర కృషిని చేస్తూనే ధరలను మామూలు స్థాయిలో నిలపటానికి ధాన్యం నిల్వలను కూడా సమకూర్చాలని ఒక ప్రతిపాదన వచ్చింది. ఇలా చేసినప్పుడే పారిశ్రామికీకరణ, కార్యక్రమాలు విజయవంతం కాగలవనికూడా అన్నారు.

ఈమంత్రివర్గ చర్చలు అతిరహస్యంగా సాగాయి. ఈ చర్చలు రేపు, ఎల్లుండికూడా కొనసాగుతాయి.

దేశరక్షణలో కాశ్మీరీయుల ఐక్యత

సిక్కు సమావేశం తీర్మానం

శ్రీనగర్, జనవరి 5:—

కాశ్మీరు ప్రజల మత విశ్వాసాలు ఏవి అయినప్పటికీ దేశ స్వాతంత్ర్యాన్ని ఐక్యతకు రక్షించటానికి వారందరు ఏకతాటిపై నిలబడగలరని గురు గోవిందసింగు జయంత్యుత్సవ సందర్భంగా నేడిక్కడ జరిగిన సిక్ 'దివాన్' ఒక తీర్మానం చేసింది.

ఈ తీర్మానం లడక్‌లో చైనా దురాక్రమణను తీవ్రంగా ఖండించింది. దురాక్రమణలను ప్రతిఘటించి దేశం రక్షణకు నడుం కట్టటంలో ఇతర ప్రజలతోపాటు కాశ్మీరు ప్రజలు కూడా ముందుకురాగలరని ఈ తీర్మానంలో అన్నారు.

చైనావారి చేతులలో మరణించిన తొమ్మిది మంది భారతీయ పోలీసులకు యీ సమావేశం జోహారు అర్పించింది.

కాన్పూరులో బాంబు ప్రేలుడు

ఇద్దరుపిల్లల మరణం

కాన్పూరు, జనవరి 7:—

కాన్పూరులో నేడు ఘోరమైన బాంబు ప్రేలుడు ప్రమాదం జరిగింది. ఈ ప్రేలుడు ఫలితంగా ఇద్దరు పసిబాలుర శరీరాలు తునాతునకలైపోయాయి. ఒక కార్మికునికి తీవ్రమైన గాయాలు తగిలాయి. అతడు ప్రాణాపాయస్థితిలోవున్నాడు.

షుమ్మిమహల్ ప్రాంతంలో ఇనుముతుక్కులో ఈ నాటుబాంబు ప్రేలింది. దగ్గర్లో ఆడుకొంటున్న పిల్లల శరీరాలు ఈ కాల్పుల ఫలితంగా తునాతునకలైపోయాయి.

టిటోతో భారత రాయబారి సమావేశం

బెల్‌గ్రేడ్, జనవరి 6:—

భారత రాయబారి శ్రీ అలీ యావర్‌జంగ్ నేడిక్కడ యుగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటోను కలుసుకున్నారు.

శ్రీ ఆలీ యావర్‌జంగ్ కోరికపై ఈ సమావేశం ఏర్పాటుచేయబడినట్టు యుగోస్లావ్ అధికార వార్తాసంస్థ "టాన్‌యుగ్" ప్రకటించింది. ఈ ప్రకటనలో ఇంతకు మించి వేరేట్టి వివరాలు లేవు.

దండకారణ్యంలో నిర్వాసితులు

పథకంపై వివరణ

కలకత్తా, జనవరి 6:—

ఇంతవరకు తూర్పు బెంగాల్ నిర్వాసితులు 3 వేల మంది దండుకారణ్యానికి చేరారని పునరావాస మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ప్రేంకిషన్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

నిర్వాసితులు ఇకముందు మరింతగా దండకారణ్యానికి తరలగలరని తాను ఆశిస్తున్నట్లు కూడ ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లోని నిర్వాసితుల కేంద్రాలు నిరవధికంగ కొనసాగించే వీలులేదనీ, దండకారణ్యానికి వెళ్ల నిరాకరించే కాందిశీకులపట్ల ప్రభుత్వ బాధ్యత తీరిపోతుందనీ ఆయన చెప్పారు.

కాందిశీకులను దండకారణ్యానికి తీసికొనిపోయేముందే అక్కడ వసతులన్నీ పూర్తి చేయాలన్న వాదనను గురించి ప్రస్తావించి ఆ ప్రాంతంలోని నిర్వాసితులే తమ నివాసాలకు తగిన అవకాశాలు సృష్టించుకోవాలనేది ఈ పథకం ఉద్దేశమని, అయితే దండకారణ్యంలో వారు చేసే పనికి పూర్తివేతనాలు చెల్లించబడతాయనీ, వారి భూములను నివాసాలను వారే బాగుచేసి కొని ఏర్పాట్లు చేసికోవాలనీ శ్రీ ప్రేంకిషన్ చెప్పారు.

మియామీ, జనవరి 6:

ఉత్తర కెరోలినా లోని బోలివియా అనే ఒక చిన్న పట్టణానికి సమీపాన అడవులలో ఇవాళ తెల్లవారు జామున ఒక విమానం కూలిపోగా 34మంది — 29 మంది ప్రయాణికులు ఐదుగురు విమానపు సిబ్బంది మరణించినట్లు భావిస్తున్నారు.

జ్వాలాముఖి, కాంబేలలో చమురు ఉత్పత్తి

—:x:—

అయిదు సంవత్సరాలకు తేలగలదని శ్రీ ఇ. చంద్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 6:—

జ్వాలాముఖి, కాంబేలలోని చమురు సహజ గ్యాసులను వ్యాపార సరళిలో ఉపయోగించటానికి వీలు ఉంటుందో లేదో తెలుసుకునేందుకు అయిదు లేక ఆరు సంవత్సరాలు పట్టవచ్చు. పారిశ్రామిక ప్రదర్శనలో నూనె, సహజసంపత్తిసంఘ ఏర్పాటు చేసిన మంటపంలోని వస్తువులను ఈ సంఘ కార్యదర్శి శ్రీ ఇ. చంద్ పత్రికా విలేఖరులకు చూపెడుతూ ఈ విషయాన్ని చెప్పారు.

ఈ విషయాన్ని నిర్ణయించటానికి ఇంత కాలం పట్టవచ్చునని భూగర్భ శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

కార్యక్రమాన్ని వివిధ దశలలో చూపించే రకరకాల ఫొటో గ్రాపులు, వివిధ నమూనాలు, ప్రత్యేకించి నూతులుత్రవ్వే రష్యా యంత్రాలు, ఈ మంటపంలోని ఆకర్షణీయ వస్తువులు.

ఎక్కువగా నూనె సముపార్జించాలనేదే ఇప్పుడు దేశాభ్యుదయానికి సాగించే నినాదం. దేశ రక్షణకే నూనె అవసరం కాదు, స్వయం సమృద్ధి దృష్ట్యా చూసినా నూనెను ఎక్కువగా సముపార్జించటం అవసరం.

భారత శాస్త్రవేత్తలు ఏమేమి చేయుచున్నారో ప్రజలకు విశదపరచటానికి ఈ ప్రదర్శనను ఏర్పాటుచేశారు. సహజ సంపదను వినియోగించుకోటానికి శాస్త్రజ్ఞులు అవిరళ కృషి చేస్తున్నారని ఈ మంటపంలోని వస్తువులు రుజువు చేస్తాయి.

ప్రస్తుతం దేశానికి డెబ్బది లక్షల టన్నుల నూనె అవసరం. దీనిలో నాలుగోవంతు మాత్రం దేశంలో దొరుకుతూంది. కొత్తనూనె గనులు దేశానికి ఎక్కువ లాభం కలుగజేస్తాయి. విదేశ మారకం ఎక్కువ కలిసి వస్తుంది.

అయితే శ్రమకు తగిన ఫలితం రావాలంటే సాంకేతిక జ్ఞానం అవసరం. సాహసించి కార్యక్రమాలను నిర్వహించాలి.

మూడు సంవత్సరాలనుంచీ ఈ సంఘం పనిచేస్తూంది కాని ఈ సంవత్సరమే దీనికి చట్ట సమ్మతమైన ఉనికి ఏర్పడింది. ఈ కొద్ది కాలంలోనే జ్వాలాముఖిలోను, కాంబేలోను నూనె గనుల కనిపెట్టటం చాలా అదృష్టమనే చెప్పాలి. నూనె ప్రదేశాన్ని కనుగొన్న, అది పనికివస్తుందో రాదో తెలుసుకోటానికి పెద్ద పెద్ద కంపెనీలకే అయిదు సంవత్సరాలనుంచి పదిహేను సంవత్సరాల వరకూ పడుతుంది.

ఒక కంపెనీ ఒక గనిని పనికిరాదని వదిలిపెటటం, మరో కంపెనీ అదే స్థలాన్ని పరిశోధించి సఫలీకృతమవటం, ఇదివరలో అనేకసార్లు జరిగింది.

నూనెలను, సహజ గ్యాసులను కనుగొనేందుకు ద్వితీయప్రణాళికలో 30 కోట్ల రూపాయలను మాత్రం కేటాయించారు. తృతీయ ప్రణాళికలో దీనికి గాను 200 కోట్ల రూపాయలను కేటాయిందారు. ఈ కేటాయింపునుబట్టి ప్రభుత్వం తీసుకుంటున్న శ్రద్ధ విశదమవుతుంది.

ఈ సంఘానికి ఎనిమిది నూతుల త్రవ్వే యంత్రాలున్నాయి. ఒకొక యంత్రం ఖరీదు ఇప్పుడు 50—60 లక్షల రూపాయలుంటుంది. ఈ యంత్రాలను ఉపయోగించటానికి 30 40 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. భారతీయులు, తదితరులు వీటిని ఉపయోగించటంలో విదేశాలలో తరిఫీదు పొంది చాలామంది వచ్చారు. సాంకేతిక నిపుణులు యంత్ర సామాగ్రి లేకపోవటం ఈ రంగంలో అభివృద్ధి కనుపించకపోవటానికి ముఖ్యకారణాలు.

ఆ యా క్షేత్రాలను ప్రయివేటు వ్యక్తులకు కవులుకు ఇవ్వటానికి ప్రభుత్వం నిశ్చయించిందని శ్రీ చంద్ తెలియపరిచారు.

ఆంధ్రప్రదేశ్ సమాచార ప్రజా సంబంధ శాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర లోథర్ కార్యదర్శి వెంట ఉన్నారు. ప్రదర్శన సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ పురసాల ప్రచారోద్యోగి శ్రీ నరసింగరావు తదితరులు కూడా వీరి వెంట ఉన్నారు.

ఇండియా-అమెరికా వాణిజ్యాభివృద్ధి

—:x:—

మునుపటికంటే ఇప్పుడు అవకాశాలు మరింత పెరిగినవని శ్రీ మాక్‌నాలీ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 6:—

భారత ఆర్థిక వ్యవస్థలో అంతర్గతంగా నున్న శిస్తుల ప్రాధాన్యాన్ని భారతీయవర్తకుల కంటె అమెరికన్ వర్తకులు ఎక్కువగా గుర్తించినారని పశ్చిమ భారతాన్ని సందర్శిస్తున్న అమెరికా వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ జేమ్సు డబ్ల్యు. మాక్‌నాలీ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

ఈ ప్రతినిధివర్గంలో మొత్తం ఆరుగురు సభ్యులు వున్నారు. వారు పశ్చిమ భారతంలో ఆరువారాలపాటు పర్యటించడానికి ఇక్కడినుంచి బొంబాయివెళ్లబోయే ముందు పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

భారతదేశంపట్ల అమెరికా చూపిన అమిత శ్రద్ధాసక్తులతోపాటు క్రిందటి సంవత్సరంలో భారత ప్రభుత్వం తీసికొన్న కొన్ని చర్యల ఫలితం ఉభయదేశాల మధ్య వ్యాపారాభివృద్ధికి చాల చక్కనివాతావరణం ఏర్పడిందని శ్రీ మాక్‌నాలీ తెలిపారు.

గత పదునాలు మాసాలలోపల ఇండియాకు అమెరికా ప్రభుత్వం వాణిజ్య శాఖవారు వరుసగా పంపిన నాలుగు ప్రతినిధివర్గాల్లోనిది చివరిది. ఇంతకు పూర్వం వచ్చిన ప్రతినిధివర్గాలు ఈశాన్య, దక్షిణ భారత ప్రాంతాలను సందర్శించాయి.

అమెరికన్ కంపెనీల నుంచి తాము పెక్కు స్పష్టమైన ప్రతిపాదనలను తీసికొని వచ్చినామని, అవి భారతీయ వర్తకులలో శ్రద్ధాసక్తులను కలిగించగలవని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

"అమెరికానుంచి పబ్లిక్ రంగంలో, ప్రయివేట్ రంగంలో లభించగల పూర్తి సహాయాన్ని ఉత్తమంగా వినియోగించుకొనడానికి భారతీయ వర్తకులు ఎట్టి మార్గాలను అనుసరించగలరన్న విషయాన్ని తెలుసుకునేందుకు మేము ఇక్కడికి వచ్చాము" అని శ్రీ మాక్‌నాలీ వెల్లడించారు.

ఇండియాలో ఉన్నత ప్రమాణాలలో నాణ్యమైన చేనేత వస్త్రాలనుఉత్పత్తి చేసినపక్షంలో వాటికి అమెరికాలో పెద్ద గిరాకీ వుండగలదని ప్రతినిధివర్గంలో సభ్యుడు శ్రీ బెర్నార్డ్ పీన్ కస్ ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఈ ప్రతినిధివర్గంలో సభ్యుడు, బ్యాంకర్ అయిన శ్రీ పెస్కాట్ (క్రాఫ్ట్) మాట్లాడుతూ అమెరికన్ పెట్టుబడిదారులు ఇండియా పట్ల మార్పులకు అనువైన సరళ విధానాన్ని అనుసరిస్తున్నారని, తమ పెట్టుబడులపై వెంటనే రాగల లాభాలకంటె వచ్చేఐదు, పది, పదిహేను సంవత్సరాలలోపొందగలలాభాలపై శ్రద్ధాసక్తులు వహిస్తున్నారని తెలిపారు.

మార్కోపోలో మానుకోట సందర్శనం

రుద్రమదేవి ఓరుగల్లును పాలించేకాలంలో

మహబూబాబాదు, జనవరి 4:

పదమూడవ శతాబ్దంలో ప్రముఖ ఇటలీ యాత్రికుడు, మార్కోపోలో తెలంగాణాలోని మానుకోటను సందర్శించాడనే విషయం అందరికీ తెలియకపోవచ్చు. మానుకోటను ఇప్పుడు మహబూబాబాదుగా పిలుస్తున్నారు. రుద్రమదేవి వోరుగల్లును పరిపాలించే కాలంలో, క్రీస్తుశకం 1292 లో మార్కోపోలో మానుకోటను సందర్శించాడు.

రాష్ట్ర హోంమంత్రి శ్రీ యం. నరసింగరావుకు, మహబూబాబాదు అంతర్జాతీయ యాత్రికుల సంఘాధ్యక్షుడు శ్రీ కె. గోపాలరావు సమర్పించిన సన్మానపత్రంలో ఈ విషయం పేర్కొన్నారు. రాష్ట్రంలో యాత్రికుల సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సన్మానపత్రంలో శ్రీ గోపాలరావు సూచించారు.

యాత్రికుల ప్రచారపత్రాల ప్రదర్శనను శ్రీ నరసింగరావు ప్రారంభించారు. ఈ ప్రదర్శనను మహబూబాబాదు సంఘం ఏర్పాటు చేసింది. విదేశ యాత్రికులకు, దేశీయ యాత్రికులకు ఇటువంటి సంఘాలను స్థాపించటం అవసరమని మంత్రి వక్కాణించారు. స్థానికసంఘ వ్యవస్థాపకులైన శ్రీ బి. యస్. గుప్తాను మంత్రి ప్రశంసించారు.

మార్చి మాసాంతంలో నాసర్ ఇండియా పర్యటన

అధికార వర్గాల సూచన

కైరో, జనవరి 6:—

యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ఈ సంవత్సరం మార్చి మాసాంతాన—రంజాన్ ఉపవాసం ముగిసిన వెంటనే భారత దేశం రావచ్చునని ఇక్కడి అధికార వర్గాలవారు సూచించారు.

ఇక్కడి భారత రాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ అధ్యక్ష వ్యవహారాల మంత్రి శ్రీ ఆలీ సబ్రీని నిన్న కలుసుకున్నారు. అధ్యక్షుని రాక వివరాలను ఆయన చర్చించినట్లు విశ్వసిస్తున్నారు.

అధ్యక్షుడు నాసర్ గత డిసెంబరులో భారత దేశం వచ్చి వుండవలసింది. కాని అది వాయిదా పడింది.

పుట్టకురుపు చికిత్స

సోవియట్ వైద్యులచే కొత్తమందు తయారు

మాస్కో, జనవరి 6:—

పుట్టకురుపు (కేన్సర్) ను నయంచేసే గుణం విశేషంగాకల స్ఫటిక పదార్థాన్ని ఒకదానిని 'హిప్పోహే' చెట్టు బెరడునుంచి రాబట్టే విషయంలో సోవియట్ శాస్త్రజ్ఞులు విజయం సాధించినట్లు సోవియట్‌వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ పదార్థాన్ని జంతువులకు వాడి, దాని గుణవిశేషాలను కూలంకషంగా పరీక్షించడం జరిగిందనీ, ఇప్పుడు దీనిని మనుష్యులకు వాడి చూడడం ప్రారంభంకాబోతున్నదనీ సోవియట్ వైద్యవిద్యా పరిషత్తు సభ్యుడు ప్రొఫెసర్ లియాన్‌షాబాద్ అన్నట్లు ఈ వార్తాసంస్థ తెలియజేసింది.

పుట్టకురుపును నయంచేయడానికిగాను శస్త్ర, కిరణ చికిత్సలు వేర్వేరుగా చేయడం, రెంటినీ కలిపిచేయడం, ఔషధాలను వాడడంతో సహా అనేకపద్ధతులను సోవియట్ శాస్త్రజ్ఞులు రూపొందించారని ప్రొఫెసర్ షాబాద్ తెలియజేశారు. చాలా సందర్భాలలో పుట్టకురుపును నిస్సందేహంగా నయంచేయవచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

జాతివైషమ్యాల ప్రోత్సాహకులు

శిక్షించేందుకు పశ్చిమ జర్మనీ ప్రభుత్వ నిర్ణయం

బాన్, జనవరి 6:—

జాతీయత, జాతి మత వైషమ్యాలను రెచ్చగొట్టే వారికి వ్యతిరేకంగా ఒక బిల్లును సాధ్యమైనంత త్వరగా ఆమోదించ వలసిందని బండ్‌స్టాగు (దిగువసభ) ను కోరడానికి పశ్చిమ జర్మనీ మంత్రివర్గం ఇవాళ నిర్ణయించింది.

ఈబిల్లుల ముసాయిదా గత మార్చినుంచి పార్లమెంటు నిర్ణయానికి వేచిఉన్నది.

గాజాలో ఇద్దరు భారత సైనికుల మృతి

మోటారుప్రమాద కారణంగా

గాజా, జనవరి 6:

భారత సైనికుల మోటారు ఒకటి, ఒక గూడ్సులారీ గతరాత్రి ఢీకొనగా సమితి అత్యవసర బలానికిచెందిన ఇద్దరు భారత సైనికులు మరణించారు. తొమ్మిదిమంది గాయపడ్డారు. ఈ సంఘటన క్యాన్, దీరేస్ ఎల్లాలా మధ్య జరిగిందని సమితి అత్యవసర బలంవారు ప్రకటించారు.

హరిజనులకు ప్రయోజన విద్యా కేంద్రం

హైదరాబాదు, జనవరి 7:—

శ్రీ ఏ. యల్. రావు అధ్యక్షతన 5 వ తేదీ రాత్రి జరిగిన సభలో స్థానిక "అరుంధతి మహాసభ" వారు హరిజనుల ప్రయోజనానికి ఒక సమ్యోజన విద్యాకేంద్రాన్ని స్థాపించడానికి నిశ్చయించారు.

19 సార్లు భూప్రదక్షిణ

శ్రీ బిక్కూచమన్ లాల్ హైదరాబాదు కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 7:—

ఇటీవలే 19 వ సారి భూ ప్రదక్షిణం చేసి వచ్చిన శ్రీ బిక్కూ చమన్‌లాల్ అనే ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాల్లోను ఉపన్యాసాలు యిస్తున్నారు. అమెరికా, జపాన్, ఇండోనేషియా, ఇతర దేశాలపై భారతదేశ ప్రభావాన్ని చూపే 400 ఫొటోలు ఆయన దగ్గర ఉన్నాయి. చాలా చలనచిత్రాలు కూడా ఉన్నాయి.

"భారతదేశం వివిధ సంస్కృతుల కన్నతల్లి" అన్న విషయంపై ఆయన 8 వ తేదీన ఉదయం 10—30 గంటలకు హైదరాబాద్ వుమెన్స్ కాలేజీలో ప్రసంగిస్తారు.

9 వ తేదీన అదేస్థలంలో 'స్త్రీలయుగం' గురించి ప్రసంగిస్తూ వివిధ దేశాల కార్యకలాపాలలో స్త్రీలపాత్ర, ఇత్యాది విషయాలుచెప్తారు. 10 వ తేదీనసాయంత్రం 4—30గంటలకు "రాజభవన్"లో జరిగే పార్టీ సందర్భంలో ఫోటోల ప్రదర్శన జరుగుతుంది.

11 వ తేదీనుంచి శ్రీ బిక్కు చమన్‌లాల్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉపన్యాసాలు యిస్తారు.

మాజీకాంగ్రెస్‌వాదులు

తిరిగి మాతృసంస్థలో ప్రవేశం

కపూర్తలా, జనవరి 7:—

స్థానిక ప్రఖ్యాత హరిజన నాయకులు శ్రీ మహంత్ శారదారాం, ఇంకా చాలామంది హరిజనులు వెనుక బడిన జాతుల సమాఖ్యనుంచి విడిపోయి కాంగ్రెసులో చేరారు.

5వ తేదీన పంజాబు అభివృద్ధి ప్రణాళిక మంత్రి శ్రీ గుర్బంతసింగు అధ్యక్షతన దకాకియంలో జరిగిన హరిజనసమావేశం సందర్భంలో ఈ విషయం ప్రకటించారు.

'రష్యా విజయాలకు కలత కూడదు'

అమెరికావారికి అధ్యక్షుని హితవు

వాషింగ్టన్, జనవరి 6:—

నాస్తిక కమ్యూనిజం సాధించిన శాస్త్రవిజ్ఞాన విజయాలకు అమెరికావారు అప్పుడప్పుడు "కలత" చెందుతూ వుంటారని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఇవాళ అన్నారు. కమ్యూనిస్టు రోదసీయాత్ర విషయం తాము సాధించిన విజయాలను సద్వినియోగం చేసుకుంటూన్నట్లు గానే అమెరికావారు కూడా తమ ఆధ్యాత్మిక, మత విజయాలను సద్వినియోగం చేసుకొనవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు కాంగ్రెసు సమావేశం ప్రారంభం కావడానికి కొద్ది గంటలు పూర్వం చర్చిలో ప్రార్థనలకు హాజరై వచ్చిన అనంతరం అధ్యక్షుడు ఈవిధంగా అన్నారు.

కాంగ్రెసు నూతన సమావేశ విజయానికి ప్రార్థనజరిపిన అనంతరం వాషింగ్టన్‌లో కొత్తగా ఒక ప్రెసిబిటేరియన్ చర్చి నిర్మాణానికి జరుగుతున్న ఏర్పాట్లను ఆయనకు చూపించారు.

అక్కడ వున్న ఉద్యోగులతోను కాంగ్రెసు సభ్యులతోను శ్రీ ఐసెన్‌హోవర్ ఇలా అన్నారు: "నాస్తిక కమ్యూనిజం సాధించిన విజయాలను గురించి చాలా చెప్పుకొనడం జరుగుతున్నది. అయితే మనకు వున్న దానిని గురించి మనం విశ్వసిస్తున్న దానిని గురించి మనం చెప్పుకొనలేక పోతున్నాం.—

"రష్యావారు చంద్రుని అందు కోగలిగారనీ సూర్యునిచుట్టూ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టగలిగారనీ ప్రజలు ఆందోళన పడుతున్నారు. ఇవి నిజానికి చాలఅద్భుత విజయాలే. కాని, మనం మన తత్వవిజ్ఞానాన్ని, మనం విశ్వసిస్తున్న దానిని, మన లక్ష్యాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి".

ఫ్రాన్సునుంచి అమెరికా జెట్ బాంబర్ల తరలింపు

చామోన్ట్, జనవరి 6 :—

శబ్దవేగంతో ప్రయాణం చేసే అమెరికా జెట్ఫైటర్ వైమానికదళం కేకెన్‌హెక్ ఇంగ్లాండు) లోని తన నూతన స్థావరానికి) ఇవాళ తరలి వెళ్ళింది.

మిగిలిన రెండు విమాన దళాలు శుక్రవారం నాడు, ఆదివారంనాడు బయలు దేరి వెళ్ళవలసివుంది.

ఈఉపసంహరణ ప్రకారం సుమారు వెయ్యిమంది కూడా తరలి వెళ్ళడం జరుగుతుంది. అణ్వస్త్రనిల్వల వినియోగాధిపత్యంలో తనకు కూడా పాలు లేకపోతే వీటిని వుంచడానికి అనుమతిని ఫ్రాన్సు నిరాకరించగా అమెరికా చేసుకున్న నిర్ణయం ప్రకారం ఈ ఉపసంహరణ జరుగుతున్నది.

దక్షిణ ఆఫ్రికా వస్తు బహిష్కరణోద్యమం

లివర్పూల్ పురపాలక సంఘంచేరిక

లివర్పూల్, జనవరి 6:—

దక్షిణ ఆఫ్రికా అనుసరిస్తున్న జాతి విచక్షణ విధానానికి అసమ్మతిని తెలియజేస్తూ కొనసాగుతున్న బహిష్కరణోద్యమంలో లేబర్ పార్టీ ఆధిపత్యమున్న యీ పురపాలకసంఘంకూడా నేటరాత్రి పాల్గొనడం ప్రారంభించింది.

కేంద్ర కొనుగోలుసంఘం టోకుగా కొనుగోలు జరపడం ఈ పుర వ్యాపార లక్షణాలలో ఒకటి. దక్షిణ ఆఫ్రికా సరుకుల సరఫరాకుగాను టెండర్లను ఈ కేంద్ర కొనుగోలు సంఘం ఇకమీదట పరిశీలించదు.

దక్షిణ అమెరికాలో ఐక్ పర్యటన

ఫిబ్రవరి ఆఖరువారంలో జరుపుతారని ప్రకటన

వాషింగ్టన్, జనవరి 6 :—

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ శ్రీమతి ఐసెన్‌హోవర్‌తో కలిసి బ్రెజిల్, అర్జెంటీనా, చిలీ, ఉరుగ్వే దేశాలు ఫిబ్రవరి 23 నుంచి పర్యటిస్తారని వైట్‌హౌస్ నేడు ప్రకటించింది.

అల్జీరియా జాతీయ వాదుల వధ

అల్జీర్స్, జనవరి 7:—

గత రెండురోజులలోను అల్జీరియాలో ఫ్రెంచి సైన్యాలు 121 మంది జాతీయవాదులను చంపి, 40 మందిని వశపరచుకున్నట్లు ఇక్కడి ఫ్రెంచి సైనిక కార్యాలయానికి చేరిన వార్తవల్ల తెలుస్తున్నది.

మహబూబాబాదు, జనవరి 6:—

చిన్నమొత్తాల పొదుపు ఉద్యమ సందర్భంలో ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంలో రెవిన్యూ శాఖాధికార్లు గత నాలుగురోజులలో చాలా మొత్తాన్ని సేకరించారని తెలిసింది. తహసిల్‌దార్ శ్రీ టి. సీతారామదాసు ప్రజలసహకారంతో ముప్పది ఒక్కవేల రూపాయలను సేకరించారు. ఏమీ రాదనుకున్న కోర్వి గ్రామంలో గ్రామపెద్దలు ప్రజల సహకారంతో పదిహేడువందలు వసూలయ్యాయి.

డాక్టరు కండి
గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి ద్వారా పోస్టల్ ట్యూషన్‌లో హోమియోపతి నేర్పుతోంది డిప్లమో ఇవ్వబడును. ప్రాస్పెక్టస్ ఉచితం జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
BHARAT HOMEOPATHIC COLLEGE Gurgaon (Punjab)

అందమునకు - ఆకర్షణకు - సరియైన ధరకు
ప్రఖ్యాతి గాంచిన 'శాంసను' దుస్తులనే అడగండి.
రిజిష్టర్డు SAMSONS DRESSES ట్రేడ్‌మార్కు
సంక్రాంతికి అన్ని క్రొత్తరకములే దగ్గరలోని డీలరువద్ద చూడండి
వ్యాపార షరతులకు: గొల్లపూడి బ్రదర్సు
సత్యనారాయణపురం, విజయవాడ 2.

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్
— సంపూర్ణ దక్షిణదేశ యాత్ర —
26-1-60 తేదీన తిరుపతినుండి యాత్ర ప్రారంభించబడును. 4-2-60 రథసప్తమి పర్వదినమందు, రామేశ్వరంలో బంగారు పల్లకి, వెండి వృషభవాహన మహోత్సవము చూచి తరించుట కొరకై ఈ యాత్ర ఏర్పాటు చేయబడినది.
50 క్షేత్రములు రు. 125/— లు అన్నిఖర్చులతోసహా.
వివరములకు: కె. యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి — చిత్తూరుజిల్లా.

మంచిబేరము!
రు. 285/- మాత్రమే
welwyn RADIO



వెల్విన్ రేడియో మ్యాజిక్ ఐ, టోన్ కంట్రోలుతో మోడల్: ఎస్-క్యూ 1
6 వాల్వులు; 3 బ్యాండ్స్
ఎస్. జే. ట్రేడింగ్ కంపెనీ
136, మసీద్ బందర్‌రోడ్,
బొంబాయి—3.

కాఫీ పొడర్ అమ్మకందార్లకు

ఆంధ్రప్రదేశ్ అంతటా
పేరుపొందింది అత్యధికంగా
అమ్ముడుపోతున్న
చికోరి మా
సన్ బ్రాండ్ చికోరి
మాత్రమే మీ అవసరములకు
ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:
RATNAM FOODSTUFF SUPPLY COMPANY.
Post Box No. 103, Tuticorin.

రోడ్డు రవాణా పాలన

మసానీ సంఘం సూచనలపై ఫిబ్రవరిలోగా ప్రభుత్వ నిర్ణయాలు

న్యూఢిల్లీ, జనవరి 6:—

రోడ్డు రవాణా పరిపాలన పునర్నిర్మాణం పై మసానీ సంఘం చేసిన సిఫారసులమీద ఫిబ్రవరిలో ఢిల్లీలో రవాణా అభివృద్ధి మండల సమావేశం జరిగిన అనంతరం తుది నిర్ణయాలు తీసికోవటం జరుగుతుందని రవాణా శాఖలోని మంత్రి శ్రీ రాజబహదూర్ ప్రకటించారు.

రోడ్డు రవాణా సలహా సంఘ సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విషయం వెల్లడించారు.

రైలు — రోడ్డు రవాణాల సమస్యయాన్ని గురించి మసానీ సంఘం కొన్ని సూచనలు చేసిందని ప్రస్తావించి త్వరలోనే నియోగ సంఘం నివేదిక కూడ లభ్యం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ రాజ బహదూర్ వెల్లడించారు. సాధారణ రవాణా విధానాలకు సంబంధించిన స్థూల స్వరూపాన్ని సూచించటానికి నియోగ సంఘం ఏర్పాటు చేశారు.

రవాణా పరిపాలన విధానంపై మసానీ సంఘం చేసిన సిఫారసులను ఇంచుమించు మొత్తంగా ఆచరణలో పెట్టటానికి రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖంగా ఉన్నట్లు రాష్ట్రాల నుంచి ఇప్పటికి వచ్చిన నివేదికల మూలంగా తెలుస్తున్నదని ఆయన చెప్పారు. ప్రతి రాష్ట్రానికి కొన్ని ప్రత్యేక సమస్యలున్నాయనీ, అందుచేతనే "ఇంచుమించు మొత్తంగా" అని అనవలసి వస్తున్నదనీ, అయితే మసానీ సంఘం సూచించిన పద్ధతిలో మాత్రం పెద్ద మార్పులు ఉండవనే తాను భావిస్తున్నాననీ ఆయన చెప్పారు. మసానీ సంఘం సిఫారసులను, పై సలహా సంఘం అభిప్రాయాలతో సహా రవాణా అభివృద్ధి మండలి యూరు ఉంచుతామని శ్రీ రాజబహదూర్ చెప్పారు.

ఒకసారి నిర్ణయం తీసికొన్న తరువాత దీనిని వెంటనే అమలు చేయటంకూడ చాల అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

మోటారు బండ్లపై పన్నులను గురించి ప్రస్తావించి మోటారు బండ్లపై రెండు మూడు పన్నులు లేకుండా ఒకే పన్ను ఉండేటట్లు చేయటానికి కేంద్ర ప్రభుత్వం చాల శ్రద్ధగా ఉన్నదని ఆయన చెప్పారు. మోటారు బండ్లపై విధించే పన్నుకి ఒక గరిష్ఠ పరిమితిని విధించాలని కూడ ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, అనేక రూపాలుగా విధించబడుతున్న పన్నుల మొత్తాన్ని ఒక పరిమితి దాటనీయకుండా ఉంచటానికి ఇది ప్రయోజనకారి కాగలదనీ ఆయన వివరించారు.

బహురూపాలలో ఉన్న పన్నులను సంఘటితం చేసి ఏకరూపం చేయాలని ప్రభుత్వం సూత్రరీత్యా అంగీకరించటం కొంత సంతృప్తిని ఇచ్చినా ఈ సూత్రాన్ని ఆచరణలో పెట్టటంలో పెద్ద అభివృద్ధి ఏమీ జరగలేదని ఆయన చెప్పారు.

ఈ సూత్రాన్ని ఆచరణలో పెట్టటానికి కొంత వ్యవధి అవసరమే అయినా ఇందుకోసం ప్రయత్నాలు జరపటానికి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్ట చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

మోటారుబండ్ల పన్నులకు గరిష్ఠ పరిమితి విధించాలన్న సూత్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానాలు ఒకవిధంగా లేకపోవటం, అలాఉంటే ఏమంత సంతృప్తికరంగా లేవని ఆయన అన్నారు. అఖిలభారత స్థాయిలో పరస్పర సంభాషణలలో చేసికొన్న నిర్ణయాలనుకూడ కొన్ని రాష్ట్రాలు తమంత తామే మార్చడంపట్ల శ్రీరాజబహదూర్ తన విచారం ప్రకటించారు. ఇలాంటి ధోరణి తగదనీ, కొన్ని రాష్ట్రాలు కలసి పరస్పర సంభాషణలలో తీసికొన్న నిర్ణయాలు తిరిగి పరస్పర సంభాషణలలో మార్చేటంతవరకు అనుసరింపబడాలనీ ఆయన అన్నారు.

బండ్లపై పన్నులను పెంచాలని అంగీకరించినప్పటికీ ఈ పన్నులకు ఒక గరిష్ఠ పరిమితిని విధించటానికి అంగీకరించటం మంచిదని ఆయన సూచించారు.

మోటారు బండ్లపన్నులను గురించి కొన్ని విధానాలు రూపొందించటానికి రాజ్యాంగం ప్రకారం కేంద్రానికి అధికారం ఉన్నదనీ, కొన్ని సూత్రాలు ఇప్పటికే రూపొందింపబడినవనీ, ఈ విషయానికి సంబంధించిన వివిధ సంస్థల సహాయ సలహాలలో వాటికి తుదిరూపం ఇచ్చి ఒక కేంద్ర శాసనంలో పొందుపరచాలని భావిస్తున్నామనీ ఆయన చెప్పారు.

అంతర్—రాష్ట్రీయ మార్గాలమీద రెండుసార్లు పన్నుల విధించే పద్ధతుతిని ఎత్తివేయటానికి చాల రాష్ట్రాలు అంగీకరించినా రెండు మూడు రాష్ట్రాలు మాత్రం ఇంక అంగీకరించటం లేదని రవాణా అభివృద్ధి మండలి ఈసారి సమావేశం జరిపేలోపుగానే ఈ రెండుసార్లు పన్నులు విధించే సమస్య పరిష్కారం కాగలదని ఆశిస్తున్నానని శ్రీ రాజబహదూర్ చెప్పారు.

నేపాల్‌లో సోవియెట్ ప్రెసిడెంట్ వొరోషిలోవ్ పర్యటన

ఫిబ్రవరి 3న ప్రారంభం కాగలదట

ఖాట్మండూ, జనవరి 7 :—

సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ వొరోషిలోవ్ ఫిబ్రవరి 3 వ తేదీని ఇక్కడకువచ్చి నేపాల్‌లో నాలుగు రోజులపాటు గడపగలరని నేడిక్కడ అధికారరీత్యా తెలుస్తున్నది.

ఇక్కడకు సోవియట్ ప్రెసిడెంట్ రాక కారణంగా నేపాల్ ప్రధాని శ్రీ కొయిరాలా ఇండియా వెళ్లడానికి ఆదిలో జనవరి 24 వ తేదీకి పెట్టుకున్న ప్రయాణాన్ని ఒకవారం ముందుకు మార్చుకొన్నారు. శ్రీ కొయిరాలా, సోవియట్ అగ్రనాయకునికి స్వాగతమిచ్చేనిమిత్తం సమయానికి రాజధానిలో అందుపుగా జనవరి 16 తేదీనో, జనవరి 17 వ తేదీనో బయలుదేరి ఇండియాకు వెళ్లి తిరిగి వస్తారు.

నేపాల్‌లో ప్రెసిడెంట్ వొరోషిలోవ్ కార్యక్రమం ఇంకా నిర్ణయం కావలసివున్నది. ఆయన ఫిబ్రవరి 6 వ తేదీని నేపాల్‌నుంచి తిరిగి వెళతారు.

ఆంధ్రలో అస్పృశ్యత నివారణ ఉద్యమం

ఆచార్య భన్సాలీ సంతృప్తి

తెనాలి, జనవరి 5:—

ఆంధ్రప్రదేశ్ హరిజన సేవా సంఘం ఏర్పాటు చేసిన అస్పృశ్యతా నివారణ యాత్ర సందర్భంలో ఆచార్య భన్సాలీ శ్రీ పూటుకూరు నరసింహారావు (హరిజన సేవక సంఘ కార్యదర్శి), శ్రీ చెరుకువాడ నరసింహం, శ్రీ ప్రతాపరెడ్డి (మదిర), గార్లు తెనాలికి వినయాశ్రమంనుండి వచ్చేసి డాక్టర్ వెంకటసూర్యనారాయణగారిఅతిథులుగావున్నారు. హిందీ ప్రేమీ మండలి దర్శించారు. అచట శ్రీ బోటుపాటి నాగేశ్వరరావుగారు యేర్పాటుచేసిన సభలో శ్రీ భన్సాలీ, చెరుకువాడ నరసింహంగార్లు ఉపన్యసించారు. సర్వోదయ సంఘ అధ్వర్యాన యేర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో శ్రీ భన్సాలీ, నరసింహంగార్లు సభికులు అడిగిన వివిధ విషయాలపై జవాబులు చెప్పారు. శ్రీ భన్సాలీ ఆంధ్రదేశంలో అస్పృశ్యతా నివారణ ఉద్యమం జయప్రదంగా కొనసాగింపబడుతున్నందులకు తమ సంతృప్తిని ప్రకటించారు.

గంగాధర నెల్లూరులో గ్రామనాయకుల శిబిరాలు

చిత్తూరు, జనవరి 4:—

"ఒకప్రక్కను సంపదలు, మరియొకపై పున దారిద్ర్యం ప్రస్తుత ప్రజలను పీడించుచుండుటకు కారణమేమి ? సోమరితనంవలన దుఃఖం కలుగుచున్నది. అందరును శరీరశ్రమ చేయుటకు నిశ్చయించి సంఘీభావంతో పనిచేసినచో అన్ని దుఃఖాలు తొలగి సుఖాలు పొందవచ్చు" నని, గంగాధర నెల్లూరు సమితి అధ్వర్యాన నడిపే గ్రామ సహాయక శిక్షణ శిబిరంలో తర్ఫీదు పొందుచున్న గ్రామీణ ప్రజల నద్దేశించి చిత్తూరు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ కె. కుప్పిరెడ్డి అన్నారు.

శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న దాదాపు 300 గ్రామీణ ప్రజలు ప్రతిఫలం కోరని శ్రమదానంవల్లను, బ్లాకు ఆఫీసర్లు సమితి సభ్యులు చూపిన సహకారంవల్లను పచ్చనిపల్లి గ్రామం నుండిచిత్తూరు తిరుత్తణి రోడ్డును కలుపుటకు నిర్మించిన రెఫర్లాంగుల గ్రామరోడ్డును చిత్తూరు సమితి అధ్యక్షుడు శ్రీ కె. కుప్పిరెడ్డి తెరచారు.

గంగాధర నెల్లూరులో తొలినాటి కార్యక్రమానికి అగ్రాసనాధిపత్యం వహించిన సమితి అధ్యక్షుడు శ్రీ పట్టాభి మాట్లాడుతూ, సమితి పనులు జయప్రదంగా కొనసాగాలంటే పంచాయతీ సమితి సభ్యులందరును పూర్తిసహకారదృష్టితో ఒకరితో నొకరు కలిసి పనిచేయాలనీ అన్నారు. సమితి సభ్యులలో ఒకరగు శ్రీ కృష్ణమనాయుడు సభను ప్రారంభించారు. బి. డి. ఓ. శ్రీ సుబ్రహ్మణ్యం, సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసరు శ్రీ రఘునాథరెడ్డి, కడపటిరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ప్రవారక శాఖోద్యోగి శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి స్నాతకోపన్యాసం చేశారు.

శ్రీ వెంకటకృష్ణయ్యనాయుడు గిరిజనులకు నూతన వస్త్రాలు బహూకరించారు. ప్రతిరోజు సాహిత్య నృత్య నాటిక ప్రదర్శనలు యేర్పాటు చేశారు.

అణ్వస్త్ర యుద్ధాన్ని వ్యతిరేకించే ప్రత్యక్ష కార్యాచరణసంఘం సభ్యులు ఇటీవల హారింగ్టన్ (బ్రిటన్)లోని రాకెట్ స్థావరం సమీపంలో గుడారాలనువేసుకొని నిరసనప్రదర్శనం జరపడానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు వారిని చెదరగొటారు. పై చిత్రంలో ఒక పోలీసు ప్రదర్శకులు వేసిన గుడారం కట్టురాటను ఊడబెరుకుతున్నాడు.

బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ సి. జె. ఎమ్, ఆల్‌పోర్ట్ ఢిల్లీకి వచ్చినప్పుడు జనవరి 3 వ తేదీని పామూన్‌పూర్ గ్రామాన్ని సందర్శించినప్పటి చిత్రం: గ్రామస్థులు శ్రీ ఆల్‌పోర్ట్‌కు స్వాగతమిస్తున్నారు.

ఖమ్మంమెట్టులో పూర్తి హర్తాల్

ఖమ్మంమెట్టు, జనవరి 7—

అమ్మకం పన్ను సవరణ బిల్లుకి నిరసనగా నేడు ఇక్కడ పూర్తి హర్తాల్ చేశారు. దుకాణాలేకాక ప్రత్తి, వేరుసెనగ మార్కెట్లు కూడ ఈ హర్తాల్‌లో పాల్గొన్నవి.

కాఫీహోటళ్లు మూసివేయటంచేత కప్పు టీ నాలుగుఅణాలకు అమ్మారు.

వర్తకులసంఘం శ్రీ కుంచపర్తి లక్ష్మీనారాయణ అధ్యక్షతను సమావేశమై అమ్మకం పన్ను విధింపుకి నిరసన తెలుపుతూ తీర్మానం చేసింది.

బ్రిటన్ ఇండియాల మధ్య సన్నిహిత సహకారం

ఆర్థిక పారిశ్రామిక రంగాలలో పెక్కు అవకాశాలు కలవని బ్రిటిష్ మంత్రి వివరణ

హైదరాబాదు, జనవరి 7:—

ఇండియా బ్రిటన్‌ల మధ్య ముఖ్యంగా ఆర్థిక పారిశ్రామిక రంగాలలో ఇప్పటికంటె ఎక్కువ సహకారానికి అవకాశాలు ఉన్నాయని బ్రిటిష్ కామన్‌వెల్త్ సంబంధాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ సి. జె. ఎం. ఆల్పోర్ట్ నేడిక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలి సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియా బ్రిటన్‌లమధ్య ఇప్పటికంటె ఇంకా సన్నిహిత సహకార సంబంధాలు ఏర్పడి, రెండు దేశాల సిరిసంపదలు పెంపొంది రెండుదేశాలలోని ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందాలని తమదేశం ఎదురుచూస్తున్నదని శ్రీ ఆల్పోర్ట్ చెప్పారు.

రెండు దేశాలకు కూడ చాల ముఖ్యమైన సాధారణవ్యాపార ఏగుమతుల సంబంధాలను కొనసాగించాలనే తమ దేశం ఉత్సాహపడుతున్నదనీ, పారిశ్రామిక రంగంలోకూడ తమదేశం ఇండియాతో సన్నిహిత సహకారానికి దిగి తద్వారా కొంత పెట్టుబడిని, ముఖ్యంగా సాంకేతిక ప్రావీణ్యాన్ని, ప్రవీణులను భారత దేశానికి అందించాలని కూడ తమ దేశం ఆత్రపడుతున్నదని ఆయన చెప్పారు. దీనిమూలంగా దేశ ఆర్థిక బలం పెంపొంది రెండుదేశాల ఏగుమతి వాణిజ్యానికి తోడ్పడగలదని ఆయన వివరించారు.

భారతదేశం తన పారిశ్రామిక సాధన సంపదలను అభివృద్ధి చేసికొంటున్న ఈ సమయంలో బ్రిటన్ ఇండియాలమధ్య పారిశ్రామిక సహకారానికి అనేక అవకాశాలు కలవని ఆయన చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలలో అవసరాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యాపార పద్ధతులు మారి వస్తూటికే మామూలు వ్యాపార విధానాలపై బ్రిటన్, శ్రద్ధ తీసికొంటూనే ఉంటుందని ఆయన అన్నారు.

ఆర్థిక రాజకీయ రంగాలు రెంటిలో ఎంత విశ్వాసంతో తాము కొత్తదశాబ్దంలో కాలిడుతున్నామని శ్రీ ఆల్పోర్ట్ చెప్పారు.

యుద్ధం చాల ప్రమాద భరితమైనదని తమ విశ్వాసమనీ, అయితే యుద్ధావకాశాలు క్రమంగా తగ్గిపోతున్నందుకు చాల సంతోషిస్తున్నామనీ ఆయన అన్నారు. గత సంవత్సరంలో ప్రపంచాన్ని కలవరపరచిన ఉద్రిక్తత క్రమంగా తగ్గిపోతున్నదనీ, నేటి ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించటంలో శిఖరాగ్ర సమావేశం అమూల్యమైన సేవ చేయగలదని ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

ఆర్థికరంగ ఫలితవ్యాప్తి గురించి మాట్లాడుతూ ముందుముందు చాల అభ్యుదయపూరితమైన భవిష్యత్తు ఉన్నదనీ, తన జీవితంలో ఎప్పుడు ఆశించ వీలులేక పోయినటంత విశిష్టమైన భవితవ్యం కానవస్తున్నదని ఆయన అన్నారు. భవిష్యత్తులో శాంతి నెలకొనగల అవకాశం ఉండటం చేత ఆర్థిక పారిశ్రామిక రంగాల అభ్యుదయానికి వెనుకటికంటె చాల ఎక్కువ కృషి చేయుగలమన్న విశ్వాసం తమకున్నదని శ్రీ ఆల్పోర్ట్ చెప్పారు. అయితే ఈ అభివృద్ధికి తమకుగల అవకాశాలను ఇతర కామన్‌వెల్త్ దేశాల కన్నింటికికూడ అందించాలని తమ ఆశయమనీ, భవిష్యత్తు చాల అభ్యుదయదాయకంగా, శక్తిమంతంగా ఉంటుందని తన విశ్వాసమనీ ఆయన చెప్పారు.

మూడు సంవత్సరాల క్రితం తాను భారతదేశాన్ని సందర్శించిన విషయం ప్రస్తావించి భారతదేశం ఎన్నో చిక్కులను ఎదుర్కొంటున్నదనీ, ఏమైనా ఈ రెండేళ్లలోను సాధించిన అభివృద్ధినిబట్టి భారతదేశం తన భవిష్యత్తుని గురించి ఎంతో విశ్వాసంతో ఉండవచ్చునని ఆయన చెప్పారు.

భారత దేశంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో కొనసాగుతున్న అన్నిరకాల అభివృద్ధి కార్యక్రమాలను గురించి తనకు వివరించారనీ, బ్రిటన్ తనకు సాధ్యమైనప్పుడల్లా భారత దేశానికి సహాయం చేయటానికి చాల సంతసించగలదనీ, ఈ సహాయం పరస్పర ప్రయోజనార్థమేకాక, నవభారత నిర్మాణంలో తానూ కొంత సేవ చేయగలిగినానన్న సంతృప్తికోసం కూడ బ్రిటన్ ఈ సహాయం చేయటానికి ఆనందించగలదని శ్రీ ఆల్పోర్ట్ అన్నారు.

సాంఘికదృక్పధాన్ని మార్చగల కొత్త విద్యా విధానం అవశ్యకత

విద్యావేత్తలకు రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ అభిభాషణ

ఢిల్లీ, జనవరి 6:—

మానవుని వ్యక్తిత్వానికి సర్వతోముఖమైన తోడ్పాటు యివ్వగల విద్యా విధానం ఎలా ఉత్పన్నమౌతుంది? అని రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ విద్యావేత్తలందరికి నేడిక్కడ ఒక ప్రశ్న వేశారు.

నవీన ప్రపంచ నూతన విద్యాధికుల సమావేశంలో ప్రసంగిస్తూ "ప్రస్తుతపు దిగువు పరిస్థితులూ, దురాక్రమణలూ మొదలైన ఆలోచనలు తదితరములు ఈ ప్రశ్నకు మరింత బలం చేకూరుస్తున్నాయి" అన్నారు.

అయిదు ఖండల పైగా అన్ని దేశాలనుంచి వచ్చిన విద్యాధికుల సమావేశానికి చివరిఉపన్యాసం యిస్తూ " సర్వ విధాలా ఉత్సాహకరమైన, సంతృప్తికరమైన జీవిత పద్ధతుల్ని ఏర్పరచు కోగలిగితే పోటీలనుంచి పరస్పర సహకారానికి, వ్యక్తిగత స్వార్థపరతనుంచి వ్యక్తిత్వ స్థాపనకు ప్రజలు ప్రయత్నించ గలరు" అన్నారు.

ఇంత పెద్ద మార్పు ప్రజలలో కల్గడానికి ఒక్కటే మార్గం—సరియైన విద్యావిధానం. "పిల్లలకే కాకుండా, పెద్ద వారికి కూడా విద్య గరపడం అవసరం. సరియైన పద్ధతులలో పెరిగే జ్ఞానం చిన్నవారికీ, పెంచగల శక్తి పెద్ద వారికీ కలుగుతుంది. సమిష్టి బాధ్యతలు పెరుగుతాయి.

ఇంద్ర మూలంగా సఖ్యత, సహకారాలను పెంచుకొని ఆనందాన్ని పొందగలుగుతారు.

శాస్త్ర పరిశోధనలు నిరవధికంగా ముందుకు పోతున్న యీ యుగంలో కాలం దూర పరిమితులు అడ్డులేకరావు. వ్యక్తికీ వ్యక్తికీల సంబంధాలనే కాక దేశానికీ, దేశానికి గల సంబంధాలను పర్యించుకునే కాలం ఇది,

అంతరిక్షానికి ఎగురబోయే మానవుడిలో సౌహార్ద్రం, సౌమ్యమార్గం నెలకొల్పవలసిన బాధ్యత ఎంతయినావుంది"

వ్యక్తులు, దేశాలమధ్య దృక్పథాల్ని మార్చడానికి విద్యావేత్తలు ఒక్కటి దృష్టిలో ఉంచుకోవాలి. మానసిక తాత్విక దృష్టితో ఆలోచించి పోటీలతో, వివాదాలతో నడిచేసంస్థకూ, ప్రేమ, దయలలో మెలగే సంస్థకూ గలభేదాన్ని అర్థం చేసుకొనిమరీ నిర్ణయాలు చేయాలి. అందువల్ల సామాన్య వ్యక్తికి సాధారణ విద్యమాత్రమే కాకుండాజీవితపుపోరాటాన్ని పోటీలను ఎదుర్కొనే తాహతునూ, సంతృప్తిగ బ్రతకగలిగే స్థిమితాన్ని ఇచ్చే విద్యావిధానాన్ని గరపాలి" అన్నారు.

డిసెంబరు 28 వ ఈ సమావేశానికి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవంచేస్తూ "ఉపాధ్యాయుడు అతని కర్తవ్యం—పాశ్చాత్య దృక్పథాలు" వీటి విషయమై ప్రసంగించారు. భారత విద్యా శాఖ కార్యదర్శి శ్రీ కె. సాయుద్దీన్ ప్రస్తుత నూతన విద్యాధికుల సమావేశం అధ్యక్షులు.

మానవ వ్యక్తిత్వం, మానవమేధ అభివృద్ధిలో స్థిరత్వం—మానవ జీవితానికి కావల్సిన ప్రాథమిక సూత్రాలను చర్చించు కునేందుకు పూర్తి అవకాశాలివ్వగలరు. అన్ని సమస్యలకు జవాబు విద్యావేత్తలు యివ్వవలసివుంది. నూతన విద్యా పద్ధతుల వలననే ఈ సమస్యలను సాధించగలం" అన్నారు శ్రీ రాజేంద్రప్రసాద్.

ఖమ్మంమెట్టులో గవర్నర్ కార్యక్రమం వాయిదా

ఖమ్మంమెట్టు, జనవరి 7—

ఖమ్మంమెట్టులో గవర్నర్ కార్యక్రమం జనవరి 17 వ తేదీనుంచి ఫిబ్రవరికి వాయిదా పడిందని జిల్లా కలెక్టర్ సయ్యద్ హాషిం ఆలీ తెలియ చేశారు. (మ. శి.)

"అహింసద్వారా చైనీస్ దురాక్రమణ నెదుర్కోవాలి"

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వివరణ

వారణాసి, జనవరి 6:—

చైనాతో పెద్దఎత్తున యుద్ధం జరగడంగాని, ప్రపంచయుద్ధం చెలరేగే ప్రమాదంగాని వుండదని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటిసాయంకాలం ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ అభిభాషించారు.

ప్రపంచంలో ఎంత పెద్ద దేశమైనా యుద్ధాన్ని కోరగలదని తాను భావించడంలేదనీ, అందుకు గల కారణాలు జగద్విదితమైనవనీ, అణ్వస్త్ర యుగంలో ప్రపంచయుద్ధం అంటే మానవ కోటి సర్వనాశనం కావడమేననీ ఆయన పేర్కొన్నారు.

సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తనప్రసంగంలో ఇంకా యిలాఅన్నారు.

"ప్రపంచయుద్ధం చెలరేగకపోవడానికి రెండవ కారణంకూడ కలదు. ప్రపంచంలో ఏ భాగంలో నైనా యుద్ధం చెలరేగితే రష్యా, అమెరికాలు జోక్యం కలిగించుకోక తప్పదు. అప్పుడు అది ప్రపంచయుద్ధంగా పరిణమించడం తథ్యం. ఉభయదేశాలు శాంతే తమ లక్ష్యమని ప్రకటించాయి. కావున ప్రపంచయుద్ధ ప్రమాదం తొలగిపోయినది.

"దేశ రక్షణకు ఏనాడు అవసరమైతే ఆనాడు సంపూర్ణత్యాగం చెయ్యడానికి మనము సంసిద్ధులై యుండాలి. నలభై కోట్ల భారతీయులు సమైక్యంగా ఎట్టి దురాక్రమణనైనా ఎదుర్కొని తమ భూభాగాన్ని రక్షించుకోడానికి చివరివరకు పోరాడగలరన్న విషయం చైనాకు తెలిస్తే, అది ఎన్నటికీ మరొక అడుగు ముందుకు వెయ్యజాలదని నా విశ్వాసం. హింసాపద్ధతుల ద్వారానైనా చైనీస్ దురాక్రమణను ఎదుర్కొనడానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం అత్యవసరం.

"కొన్ని శతాబ్దాలుగా ఇండియాతోమైత్రిని నెరపుతున్న చైనా ఇండియాపైనే దురాక్రమణ జరుపగలదని మన మెన్నడూ భావించలేదు. దురదృష్టవశాత్తు చైనా మన భూభాగంలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించింది. చైనా ఇకముందుకు సాగకుండా అరికట్టడానికి మనము సంసిద్ధం కావాలి. చైనా ఆక్రమించిన మన భూభాగాన్ని తిరిగి వశంచేసుకోడానికి కూడా మనము సంసిద్ధం కావాలి.

"అహింస ద్వారా ఎట్టి దురాక్రమణనైనా మనము ఎదుర్కోవగలమా అన్నదే నేడు మన ముందున్న సమస్య. ఏ దేశమైనా దురాక్రమణదారుపై హింసాప్రమాదం ద్వారా తనను కాపాడుకొనడం సందేహాస్పదం. కాని అహింస ఉత్తమోత్తమ సాధనమని నేను విశ్వసిస్తున్నాను. భారత దేశం అహింస ద్వారా తన, భూభాగాన్ని పరిరక్షించుకో గలదని నా దృఢ విశ్వాసం.

"దేశసమగ్రతను పరిరక్షించడానికి భారత ప్రభుత్వం తగిన చర్యలను తీసికొనడం ముదావహం. చైనా దురాక్రమణలను అరికట్టడానికి సరిహద్దులలో మిలిటరీ ఏర్పాట్లు కూడా జరిగినవి.

"దేశరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. చైనీస్ దురాక్రమణలను ఎదుర్కొనడానికి ప్రతివ్యక్తీ స్వచ్ఛందంగా ముందుకు రావాలి."

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య నిర్యుద్ధ ప్రకటన జరగాలన్న శ్రీ నెహ్రూ ప్రతిపాదన పట్ల హర్షం తెల్పుతూ సర్వోదయ నాయకుడు శ్రీ నారాయణ్ ఇలా అన్నారు:

"ఈ రెండు స్వతంత్రజాతుల మధ్య ఒక సమావేశ ఏర్పాటుచేయాలి. ఉభయదేశాలమధ్యగల సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి ఉమ్మడి రక్షణవ్యవస్థనుకూడ నెలకొల్పాలి.

"ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో నేను ఇటీవల జరిపిన సంభాషణలనుబటి రెండు జాతులమధ్య సన్నిహితసంబంధాలు పెంపొందినట్టు అర్థమవుతున్నది. ఉభయదేశాలు తమ మధ్యగల సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకొనడానికి అతృత వహిస్తున్నవి.

"పాకిస్తాన్‌లో పార్టీరహిత ప్రభుత్వాన్ని స్థాపించడానికి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఆలోచిస్తున్నాడు. ప్రజల కష్టాలను తొలగించడానికి ఇదొక్కటే మార్గం."

బ్రిటన్‌లో అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు

పోలీసులనులకు అవరోధం కల్గించినట్లు కోర్టులో ఒప్పుకోలు

నార్తాంప్టన్, జనవరి 6 :—

అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శకులు 82 మంది ఇక్కడి ఒక న్యాయస్థానంలో గుంపుగా నిలబడి ఇక్కడికి సమీపానవున్న థోర్‌రాకెట్ స్థావరం వద్ద పోలీసులకు అవరోధం కల్పించామని ఒప్పుకున్నారు. కొన్నిషరతులపైన వారివిడుదల జరిగింది.

ఈ ప్రదర్శకులలో 18సంవత్సరాల మొదలు 70 సంవత్సరాల వయసువారివరకు వున్నారు. ఒక పోలీసు ఉద్యోగి తన విధిని నిర్వర్తించకుండా అవరోధాలు కల్పించారని వీరిపైన ఆరోపణ జరిగింది.

ఈ ప్రదర్శకులలో విద్యార్థి, వ్యాపారి, రచయిత, గృహిణి, కార్యదర్శి, ఉపాధ్యాయుడు, లారీ డ్రైవరు, పన్ను ఉద్యోగి, పోస్ట్‌మాన్, ఎలక్ట్రీషియన్ మొదలైనవారున్నారు.

కైకలూరు పంపుల స్కీము

కైకలూరు, జనవరి 5:—

పంచాయతీ పంపుల స్కీముసకు ప్రారంభోత్సవము ఈ రోజున జరిగింది. ప్రముఖ అధికారులు, అనధికార సభ్యులు పంచాయతి ఆఫీసులో కైకలూరు సమితి డెవలప్‌మెంట్ ఆఫీసరు అధ్యక్షతను సమావేశమైనారు.

తృతీయ ప్రణాళికలో కార్మిక కార్యక్రమాలు

కార్మిక స్థాయీ సంఘం ప్రాథమిక చర్చలు పూర్తి

న్యూఢిల్లీ, జనవరి 6—

తృతీయ పంచవర్ష ప్రణాళికలో పొందుపరచవలసిన కార్మిక విధానానికి, కార్యక్రమానికి సంబంధించిన సూచనలపై ప్రాథమిక చర్చ జరిపిన పిమ్మట కార్మిక స్థాయీ సంఘం నేడిక్కడ తన రెండురోజుల సమావేశాన్ని పూర్తిచేసింది. సమావేశానికి కేంద్ర కార్మికమంత్రి శ్రీ జి. ఎల్. నందా అధ్యక్షత వహించారు.

ఈ సంఘం పారిశ్రామిక సంబంధాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమం, పరిశ్రమల నిర్వహణలో కార్మికులు పాల్గొనడానికి అవకాశాలు, ప్రయివేటు, ప్రభుత్వ రంగాలకు కార్మిక శాసనాలను సమానంగా అనువర్తింపజేయడం, కార్మిక వేతనాలు మున్నగు సమస్యలను గురించి కూలంకషంగా చర్చించినట్లు ఈ సమావేశ ఫలితాలపై పత్రికా ముఖాన జరిగిన ప్రకటన వివరిస్తున్నది.

ప్రభుత్వపు కార్మిక విధానానికి, కార్యక్రమాలను సంబంధించి నిర్దిష్టమైన ప్రతిపాదనలను రూపొందించే నిమిత్తం ఈ సంఘం తిరిగి ఫిబ్రవరి రెండవ వారంలో సమావేశమవుతుంది.

వేతన నిర్ణాయక సంఘాలను శాసనబద్ధం చేయాలనే ప్రతిపాదన వాయిదావేయబడాలని కార్మిక స్థాయీసంఘం సిఫారసుచేసింది. వేతన నిర్ణాయక సంఘాలు ఏకగ్రీవంగా చేసే నిర్ణయాలను పార్టీలు తప్పక అమలుపరచాలనీ, ఒకవేళ ఏకగ్రీవ నిర్ణయాలను అమలు జరపడంలో కాలయాపన జరగగల పక్షంలో, ఆ నిర్ణయాలను చట్టరీత్యా అమలు జరిపించడానికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని స్థాయీ సంఘం సిఫారసు చేసింది కూడా.

స్వతంత్రపార్టీలో సోషలిస్టుల చేరిక

శ్రీకాకుళంజిల్లా పార్టీ కార్యకర్తల సమావేశ వివరాలు

శ్రీకాకుళం, జనవరి 7—

శ్రీకాకుళంజిల్లా స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశం శ్రీ వి. సూర్యారావు పంతులు అధ్యక్షతన నిన్న ఇక్కడ జరిగింది. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న సమావేశానికి హాజరైన 500 కార్యకర్తలకు స్వాగతం చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి కార్యకర్తలు హాజరయ్యారు.

శ్రీ లచ్చన్న మాట్లాడుతూ కాంగ్రెసు సంస్థనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనూ తీవ్రంగా విమర్శించారు. గాంధీజీ మరణానంతరం బాగుచేయటానికికూడ వీలులేనంతగా కాంగ్రెసు పార్టీ చెడిపోయినదనీ, అందుచేతనే శ్రీ రాజగోపాలాచారిలాంటి నాయకులు కలసి సామాన్య మానవుని శ్రేయస్సుకి పాటుపడగల 'స్వతంత్ర పార్టీ'ని స్థాపించటం అవసరమని, ఉచితమని భావించారని శ్రీ లచ్చన్న అన్నారు.

సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ పి. పుండరీకాక్షాచారి శ్రీ డి. ఎస్. రెడ్డి తాము స్వతంత్ర పార్టీలో చేరటానికి నిర్ణయించుకొన్నామని ప్రకటించారు.

శాసన సభ్యులు శ్రీయుతులు కె. పున్నయ్య, ఎస్. జగన్నాధం, ఎన్. రాములు, కౌన్సిల్ సభ్యులు శ్రీయుతులు టి. రాముదాసు, చీకటి పరశురామనాయుడు కూడ ప్రసంగించారు.

శ్రీ లచ్చన్న అధ్యక్షుడుగా, శ్రీ పి. పుండరీకాక్షాచారి, శ్రీ కె. హరికృష్ణ కార్యదర్శులుగ జిల్లా స్వతంత్రపార్టీ అడహాక్ సంఘాన్ని ఎన్నుకొన్నారు.

వంశధార ప్రాజెక్టుని త్వరగా నిర్మించాలనీ, శ్రీకాకుళంలో పరిశ్రమలు స్థాపించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ సభలో తీర్మానాలు చేశారు. పంటలు పాడైపోయినవారికి శిస్తు రెమిషన్ ఇయ్యాలని కోరుతూ మరొక తీర్మానం కూడ చేశారు.

ఇండో-పాక్ సరిహద్దు చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 6—

జనవరి 4వ తేదీని లాహోర్‌లో ప్రారంభమైన ఇండో—పాక్ సరిహద్దు సంభాషణలు రేపటినుంచి ఇక్కడ కొనసాగించబడగలవు.

ఈ సంభాషణలలో పాల్గొంటున్న పాక్ ప్రతినిధులు రెండు జట్లులుగా ఇవాళ, రేపు ఇక్కడకు వస్తున్నారు. వీటిలో ముఖ్యమైన జట్టు పాక్ దేశీయ వ్యవహారాల శాఖామంత్రి లెఫ్టినెంట్ — జనరల్ కె. ఎమ్. షేక్ రేపు మధ్యాహ్నానికి ఒక ప్రత్యేక విమానంలో ఇక్కడకు వస్తున్నది. భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరన్ సింగు కూడా ఈ విమానంలోనే వస్తున్నారు. తక్కిన పాక్ ప్రతినిధులు మోటారుకారులో వస్తున్నారు.

సరిహద్దు సమస్యపై సంభాషణలు ఎల్లుండి ప్రారంభమవుతాయి.

దక్షిణభారతంలో అమెరికా విద్యార్థి పర్యటన

మద్రాసు, జనవరి 7—

అమెరికాలోని మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో భారతీయ తత్వశాస్త్రం అధ్యయనం చేస్తున్న 'రిచర్డ్ బ్రూక్స్' అనే విద్యార్థి దక్షిణ భారతంలోని ప్రధాన విద్యాలయాలలోని విద్యార్థులతో కలిసి జనవరి 14 వ తేదీ నుంచి మూడు వారాలపాటు దక్షిణభారత దేశంలో పర్యటిస్తాడు.

అమెరికా విదేశాంగశాఖ ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విద్యా సంబంధాల క్రింద పర్యటిస్తున్న ఇతనికి సంస్కృత విద్యార్థిగా భారత దేశంలో ఒకనెల పర్యటించటానికి భారత ప్రభుత్వం ఇస్తున్న బహుమతులు కూడ లభించాయి.

శ్రీ బ్రూక్స్ జనవరి 14 వ తేదీని హైదరాబాద్‌లో దిగి విద్యార్థుల గోష్ఠిలో ప్రధాన వక్తగా పాల్గొంటారు. జనవరి 16, 17 తేదీలలో జరగగల ఈ గోష్ఠిలో స్థానిక కళాశాలల విద్యార్థులు కూడ పాల్గొంటారు.

జనవరి 19 వ తేదీని ఆయన మద్రాసు చేరతారు. మద్రాసులో ఉండగా శ్రీ బ్రూక్స్ మద్రాసు కళాశాల విద్యార్థి మండలి ప్రతినిధులను కలుసుకొంటారు. నగరంలోని కళాశాలలు, హాస్టళ్లు చూస్తారు.

జనవరి 21 వ తేదీని అమెరికా సమాచార గ్రంథాలయంలో "పాశ్చాత్య జీవితంపై ప్రాచ్య సంస్కృతి ప్రభావం" అనే విషయం గురించి ఉపన్యసిస్తారు.

జనవరి 28 వ తేదీని అన్నామలై విశ్వవిద్యాలయం సందర్శించి ఫిబ్రవరి 2 వ తేదీని తిరుచిరాపల్లి వెళతారు.

ఫిబ్రవరి 3 వ తేదీ నుంచి 3 రోజులు బెంగుళూరులో ఉండి, 6 వ తేదీని కలకత్తా బయలుదేరి పోతారు.

ఆసియాదేశాలలో జనాభా సమస్య

లండన్, జనవరి 7—

దక్షిణ, ఆగ్నేయ ఆసియాల దేశాలలో జనాభా పెరుగుదల చాల ముఖ్య సమస్యగా ఉన్నట్లు ఇప్పుడిప్పుడు గుర్తిస్తున్నారని నేడిక్కడ వెలువడిన అధికార ప్రకటనలో వివరించారు.

దక్షిణ, ఆగ్నేయ ఆసియాల ఆర్థికాభివృద్ధికి ఏర్పడిన కొలంబో ప్రణాళిక మంత్రివర్గ సలహా సంఘం ఈ ప్రకటన చేసింది.

ఈ ప్రకటనలో ఇలా ఉన్నది: "పెరిగిపోతున్న జనాభాతోపాటు జాతీయోత్పత్తుల పెంపుదలను కూడ నిర్వహించుకొనవలసి ఉండటంచేత, చాల దేశాలలో ఉద్యోగావకాశాలకోసం ఎదురు చూసున్న వారికి తగినన్ని ఉద్యోగాలు లేకపోవటంచేత చిక్కులు వస్తున్నాయి.

"చాల సందర్భాలలో ఈ సమస్య ప్రతి సంవత్సరం మరింత తీవ్రం అవుతున్నది. చాల దేశాలలో జనాభా పరిశోధక కేంద్రాలు నెలకొల్పబడ్డాయి."

జనన సంఖ్య చాల ఎక్కువగానే ఉంటున్నదనీ, దీనిని గుర్తించి చాల జాగ్రత్తగా ఆలోచించవలసి ఉన్నదనీ ఈ నివేదికలో వివరించారు.

జనాభా పరిశోధక కేంద్రాలు కొంత కృషి చేసినవనీ, కుటుంబ నియంత్రణ ప్రయోజనాలను గురించి, జనాభా పెరగటంవలన జీవన ప్రమాణాలలో రాగల పతనం గురించి ఈ కేంద్రాలు ప్రజలలో ప్రచారం చేస్తున్నప్పటికీ ఫలితాలు మాత్రం ఇదివరకు ఏమంత ఉత్సాహకరంగా లేవని ఈ ప్రకటన వివరిస్తున్నది.

హైదరాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 7:—

సన్న బియ్యం(పాతవి)	74.00	నుండి	88.00
,, (కొత్తవి)	62.50	నుండి	68.00
ముతకబియ్యం	56.00	నుండి	57.50
అక్కుళ్ళ బియ్యం	57.50	నుండి	69.00
కొత్తవి	57.50	నుండి	59.00
19 నెం. బియ్యం	58.50	నుండి	59.50
24 నెంబరు	75.00	నుండి	78.00
ఎస్. కె. కె'	72.00	నుండి	75.00
డి. బి.	71.00	నుండి	72.00
గోధుమ (బన్సీ)	72.00	నుండి	95.00
జవార్ (గుండు)	52.00	నుండి	56.00
జవార్ (బద్ద)	42.00	నుండి	46.00
జవార్ (పసుపు)	42.00	నుండి	44.00
పెసలు	47.50	నుండి	48.50
పెసరపప్పు	68.00	నుండి	70.00
కందిపప్పు (చిన్నది)	52.00	నుండి	56.00
కందిపప్పు (పెద్దది)	68.00	నుండి	70.00
మినుములు	490.0	నుండి	53.62
మినపప్పు	70.00	నుండి	71.00
సెనగలు	48.25	నుండి	49.00
బెల్లం	56.00	నుండి	65.00
సెనగపప్పు	49.00	నుండి	54.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 7:—

వెండి	
ఓపెనింగ్	209—0—0
క్లోజింగ్	210—0—0
బంగారం	
ఓపెనింగ్	127—2—0
క్లోజింగ్	127—10—0

హైదరాబాద్ పార్వర్డు మార్కెట్

హైదరాబాద్, జనవరి 7:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	17.85
క్లోజింగ్	17.90
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	69.00
ఆముదాలనూనె రెడీ	16.00
వేరుసెనగ రెడీ (బోల్డు)	60.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	65.00
వేరుసెనగరెడీ మద్రాసు	62.00
వేరుసెనగ నూనె రెడీ	17.32
వేరుసెనగ పిట్టు	23.50
అవిసి విత్తనాలు	53.00
ప్రత్తి విత్తనాలు	45.00
,, (లక్ష్మి)	41.00

రేడియో

జనవరి 9 శనివారం

విజయవాడ 357.1 మీ.

ఉ. 6—30 శుభోదయం, ప్రసార విశేషాలు 6—35 వాద్య సంగీతం 6—40 భక్తిరంజని 7—00 తె. వా. 7—15 సి. మునిరత్నమ్మ 7—45 సంగీతశిక్షణ 8—00 ఆం. వా. 8—15 హిందీలో వార్తలు మ. 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1—00 వనితావాణి 1—30 ఆకాశవాణి రికార్డులు 1—50 తె. వా. 2—00 పిల్లలకు సంగీత శిక్షణ 2—20 బొమ్మరిల్లు 3—00 వాతావరణసూచన, సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 సంస్కృతిరంగంలో నా అనుభవాలు, ప్రసంగం, ఆర్. బి. రామకృష్ణంరాజు, అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ 7—40 ఫిల్మ్ సంగీతం 8—00 సి. మునిరత్నమ్మ 8—40 యుగళ్ సంగీత్ 9—00 ఆం. వా. 9—15 హాస్యవల్లరి (హైదరాబాద్‌నుండి రిలే) 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, శరన్‌రాణి: సరోద్, రామ్‌మరాటే: గాత్రసంగీతం (ఢిల్లీనుండి రిలే) 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 బాలానందం, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1—30 లలిత సంగీత్, 1—50 తె. వా., 2—00 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2—10 ఉ. వా. 2—20 'బొమ్మరిల్లు' (విజయవాడ నుండి రిలే) 3—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 'ప్రభాతి' 7—00 తె. వా. 7—15 ఘజల్ 7—30 సంస్కృతి రంగంలో నా అనుభవాలు ప్రసంగం (విజయవాడ నుండి రిలే), 7—40 హిందీ కవితానే హాస్య ప్రసంగం (హిందీ) కాంతావాడ్ పాటిల్, 7—50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—15 కైజర్-జహాన్: ఘజల్, 8—40 వివిధ సంగీతం, 8—45 'జాతీయ ప్రసంగ కార్యక్రమము', 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము శరణ్‌రాణి: సరోద్ రావ్ మరాఠే: గాత్ర సంగీతం (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—20 హైదరాబాద్ ఎ వలె, 3—00 వాతావరణ సూచన. సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 7—40 లలిత్ సంగీత్, 7—50 హైదరాబాద్ ఎ వలె, 9—15 శ్మశాన వైరాగ్యం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉ. 6—55 మంగళగానం 7—15 ఉ. వా. 7—30 చిత్తూర్ కె. ఎల్. రంగనాయకి, 8—00 మధురగీతం మ. 1—30 గానమంజరి 1—40హిం.వా. 1—50గీతమంజరి, ఆలమేలు మేలు మంగళ్, టి. ఎమ్. సౌందరరాజన్ 2—00 ఉ.వా. 2—10 వయొలిన్ యుగళం: నిలయవిద్వాంసులు 2—30 పి. ఎస్. కోకిలం 3—00 వాతావరణ సూచన, సా. 5—30 తిరువనంతపురం ఎన్. ఎస్. మణి భాగవతర్ 7—15 ఉ. వా. 7—30 ఎస్. ఉష 8—00 టి. ఎనే. రామస్వామిశాస్త్రి: వీణ 8—40వాద్య సంగీతం 8—45 వేణువు: నిలయవిద్వాంసుడు 9—00 సంగీతామృతం 9—15 మధురగీతం 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, శరన్‌రాణి: సరోద్, రామమరాటే: గాత్రసంగీతం (ఢిల్లీనుండి రిలే) 11—00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉ. 6—55 మద్రాస్ ఎ వలె 7—00 తె.వా. 7—15 సుప్రభాతం' సంస్కృత కార్యక్రమము 7—30 మద్రాస్ ఎ వలె 7—45 మద్రాస్ ఎ వలె 8—00 ఆం. వా. మ. 1—00 కదంబం 1—30 ఆం. వా. 1—40 గీతమంజరి, టి. ఎమ్. తంగప్ప, వి. ఆర్. ధనం, జావళీకారాయ్ 1—50 తె. వా. 2—00 మధురగీతం 2—10 ముత్తుక్కువియల్, పిల్లల కార్యక్రమము (తమిళము) సా. 5—30 పాశ్చాత్య సంగీతము5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము) 6—00 ఆం. వా. 6—05 మద్రాస్ ఎ వలె 6—15 సి. లక్ష్మీనారాయణ్: వయొలిన్7—00 తె. వా. 7—15 సంగీతమాల, డి. కె. పట్టమ్మాళ్, పి. ఎ. పెరియనాయకి 7—30 తిరుచ్చి వలె 8—00 మద్రాస్ ఎ వలె 8—30 హెచ్. శంకరభాగవతర్ 9—00 ఆం. వా. 9—25 వాద్య సంగీతం 9—30 పాశ్చాత్య సంగీతం 10—30 ప్రసారసమాప్తి.

కాళహస్తికి మైసూరు గవర్నర్ ఆగమనం

కాళహస్తి, జనవరి 4—

మైసూరు రాష్ట్ర గవర్నరు సకుటుంబ సమేతంగా తిరుమలనుండి శ్రీకాళహస్తీశ్వర జ్ఞాన ప్రసూనాంబదేవిని సేవించటానికి విచ్చేశారు.

ఆలయంపద్ద కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. బలరాంరెడ్డి గురుకుల ఆలయమర్యాదలతో స్వాగత మిచ్చారు. అర్చనలు జరిపించిన పిమ్మట తిరుమలకు వెళ్లారు.

కనిగిరితాలూకా కొండ ప్రాంతంలో అనావృష్టి

నీటి ఎద్దడివల్ల అవస్థలు పడుతున్నట్లు వార్త

నెల్లూరు, జనవరి 6:—

కనిగిరితాలూకా కొండప్రాంతంలో అనావృష్టివల్ల త్రాగుటకు మంచి నీరు, పశువులకు మేత లభించక అక్కడి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని యిక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

జిల్లాకాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. సోమయాజులు ఆ ప్రాంతంలో పర్యటించినమీదట, అక్కడి పరిస్థితులనుగూర్చి తెలియచేస్తూ, దర్శిగోరట్ల, చంద్రశేఖరాపురం, మొగల్లూరు వగైరా ప్రాంతాలలో యీ సంవత్సరం చాలా స్వల్పమైన వర్షం పడినదని, అందువల్ల చెరువులు, బావులక్రింద వేసిన ఆరుక, కందిపైర్లు ఎండిపోయినట్లు వ్రాస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో నీరులేక జొన్న, ఉలవ, రాగిపైర్లు సాగుబడి కాలేదని, కొండప్రాంతంలో పశువులకు మేత, త్రాగుటకు నీరులేక ప్రజలు నానాబాధలుపడుతున్నారని తెలియజేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం యీ ప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించి, తగు సహాయం చేయాలని శ్రీ సోమయాజులు కోరుతున్నారు.

తిరుపతి పురపాలక సంఘం ఎన్నికలు

ప్రభుత్వ ఉత్తర్వు

తిరుపతి, జనవరి 6:—

పురపాలక సంఘం రద్దు పరచి ఒక్క సంవత్సరం కాగానే, సంఘ ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వ ఉత్తర్వు జారీ చేసింది.

ఎన్నికల కార్య క్రమం క్రింది విధంగాఉంది. ఎన్నికల నోటీసు ప్రకటన జనవరి 20., నామినేషన్ పత్రాలు దాఖలు చేయుట జనవరి28, 29, 30, నామినేషన్ పత్రాల పరిశీలన ఫిబ్రవరి ఒకటి ధరావత్తు కోల్పోక నామినేషన్ పత్రాల వాపస్ చేసుకొను తేది: ఫిబ్రవరి మూడు, డిపాజిట్ కోల్పోయి నామినేషన్ పత్రాల వాపస్ చేసుకొను తేది ఫిబ్రవరి 11

ఎన్నిక జరుగు తేది ఫిబ్రవరి 22. ఓట్ల లెక్కింపు తేది. ఫిబ్రవరి 23. (మ. ఎ)

చక్కెర పరిస్థితి

కాళహస్తి, జనవరి 4—

క్రిందటి నెలనుంచి కాళహస్తి తాలూకాలో చక్కెర పరిస్థితి బాగుపడింది. పట్టణానికి 80 బస్తాలు, గ్రామాలకు 60 బస్తాలు యిచ్చారు. ఇచ్చిన రేషన్ కార్డులన్నీ షాపులో రిజిస్టరు అంటు నట్లు తెలిసింది. సంక్రాంతికి రెట్టింపు రేషన్ యిస్తారని డిప్యూటీ తహశీల్‌దారు తెలియజేశారు.

శ్రీ అద్దేపల్లి షష్టిపూర్తి ఉత్సవం

పలువురి ప్రముఖుల ప్రశంస

పాలకొల్లు, జనవరి 6:—

పాలకొల్లు ప్రముఖుడు, దేశ స్వాతంత్ర్య యోధుడు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి షష్టి పూర్తి ఉత్సవం నిరాడంబరంగా మిత్ర బృందం జరిపారు.

శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు, అభిషేకాలు చేశారు.

శ్రీ అద్దేపల్లి గంగరాజు సత్రంలో శ్రీ పోడూరు పేర్రాజు పంతులు అధ్యక్షతను ఉత్సవం జరిగింది.

శ్రీ అద్దేపల్లి చిత్ర పటాన్ని శ్రీ అడంట ద గోపాలం ఆవిష్కరించి, వారి దేశ సేవను, వారు కాంగ్రెసు సంస్థ పట్ల చూపునున్న శ్రద్ధను, వారి గుణ గణాలను వివరించి, వారు చిరాయువుగా చేయాలని భగవంతుని ప్రార్థించారు.. శ్రీ కంగ శంభు ప్రసాద్ మిత్ర బృందం తరఫున సన్మాన పత్రం సమర్పించారు.

"శ్రీ బంగారు విశ్వనాథం నూతన వస్త్రాలను యిచ్చి శ్రీ అద్దేపల్లి చిన్న వయస్సు నుండి రాజకీయాలలో పాల్గొని ఎన్ని కష్టాల నైనా ఓర్చిన ధీరుడన్నారు.

శ్రీ చేబ్రోలు వెంకట సుబ్బారావు అద్దేపల్లి సహకార నిరాకరణోద్యమాలలో పాల్గొన్న అనేక మంది కాంగ్రెసు సేవకుల, కుటుంబాలను కాపాడి రన్నారు. కాంగ్రెసు సంస్థకు యిప్పటికిని పది లక్షల రూపాయలయినా వినియోగించి ఉంటారని, వారిఆదరణ సేవకులు మరువజాల రన్నారు.

శ్రీ దాసరి పెరుమాళ్ళు, శ్రీ సత్యనారాయణమూర్తి పట్టుదలను, సేవా నిరతిని, ప్రజా కార్యాలు సాధించుటలో వారు చూపు తున్న శ్రద్ధను వివరించి, అన్ని భోగాలు అనుభవించుటకు అవకాశ మున్నప్పటికి దేశ సేవకై కారాగారవాసమేగిన ధీశాలి అన్నారు.

శ్రీ పరకాళ శేషావతారం శ్రీ అద్దేపల్లి కాంగ్రెసు తత్వాన్ని జీర్ణించు కొన్న వ్యక్తి అన్నారు. శ్రీ బొండాడ వెంకట రాజగుప్త శ్రీ అద్దేపల్లి పట్టు దల వలననే (పంచదార ఫ్యాక్టరి) ఏర్పడు చున్నదని, ఆదివారి సేనకు తార్కాణ మన్నారు. శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి తనకు మిత్రులు చేసిన సన్మానానికి కృతజ్ఞత వెల్లడిస్తూ తాను సాధి చానన్న కార్యాలని భగవంతుని దయవల్ల జరిగినవి కానీ తమ ప్రజ్ఞ కాదన్నారు.

శ్రీ కాళూరి వ్యాసమూర్తి మంగళా చరణం గావించారు. అల్పాహార విందు జరిగింది.

5000 మంది బీదలకు అన్నదానంచేశారు.

గూడూరులో పెరిగే ధరలు

గూడూరు, జనవరి6:—

క్రిందటి సంవత్సరం ప్రజల ఆందోళన ఫలితంగా దాతల విరాళాలతో చౌక డిపోలు నిర్వహించారు.నిరుటి కంటే యీ సంవత్సరం ఆహార ధాన్యాల ధరలు తగ్గక పోగా ఏం పెరుకులు అయినట్టి మిరపకాయలు వీశ రూ5 చింతపండు వీశ రూ 3 బెల్లం రూ 1..2. బియ్యం శేరు 0—12—6 పెరకూకావడం వలన, చక్కెర విపరీత ధరకు కూడా చిక్కక పోవడం వలన జీవితం దుర్భరంగా వున్నది. మధ్యతరగతి, సామాన్య జనులలో సంక్రాంతి ఉత్సాహం ఏ మాత్రం లేకుండా పోగా,తరచు గావీటిని గురించే ప్రతిచోటా చర్చిస్తున్నారు. ఎన్నడూ యింత పెరుగుదల లేదని వయోవృద్ధులు తమ అనుభవాలను చెబుతున్నారు. పట్టణంలో సాధారణ ప్రజల దుస్థితి నివారణకై అన్ని రాజకీయ పార్టీల సమ్మేళన ఒకటి ఏర్పడి, ప్రభుత్వంలో రాయబారం జరిపి యీ ధరలను అదుపులోనికి తేవటం ఎంతో సముచితంగా ఉంటుంది.

గూడూరులో స్వతంత్రపార్టీ సమావేశం

గూడూరు, జనవరి 5 :—

గూడూరు డివిజన్ లోని గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి,రాపూరు ,తాలూకాలలోని స్వతంత్రపార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు సమావేశం యీనెల 10న మధ్యాహ్నం 3 గంటలకు గూడూరు శ్రీ జయా మ్యాన్షన్సులో అఖిలభారత స్వతంత్రపార్టీ కార్య నిర్వాహక సభ్యుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. ఈ కార్య కర్తల సమావేశంలో శ్రీ దిలి కొండయ్య, శ్రీ విజయరాజ కుమార్, శ్రీ పెల్నేటి వెంకట కృష్ణారెడ్డి, పాల్గొంటారు.. తాలూకాల, పట్టణ సంఘాలను కూడా నియమిస్తారని జిల్లాపార్టీ అధ్యక్షుడు శ్రీ పెల్నేటి వెంకట కృష్ణా రెడ్డి తెలియ జేస్తున్నారు. శ్రీయుతులు పి. ఐ.కృష్ణారెడ్డి, పాశెపు దశరథరావురెడ్డి, కె. రాజారావురెడ్డి, ఇస్కా రామయ్య నాయుడు గార్లు గూడూరు డివిజన్‌లోని అన్ని తాలూకాలు,పట్టణాలలో పర్యటన చేస్తున్నారు.

ప్రొద్దుటూరు కౌన్సిల్ కు రావలసిన బకాయిలు

వసూలుకు తీవ్రకృషి చేయాలని కలెక్టరు సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ప్రొద్దుటూరు, జనవరి 6:—

పట్టణాభివృద్ధి విషయంలో ఎక్కువ శ్రద్ధాసక్తులు చూపటం ఎంతైనా అవసరమని జిల్లాకలెక్టర్ ఈ పురపాలకసంఘ పరిపాలన మీద తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు.

పురపాలక సంఘానికి రావలసిన బాకీ రు 2,23,302 వసూలు చేయటానికి తీవ్ర కృషిచేయాలని సూచించారు.

1958—59 సంవత్సరపు పురపాలక సంఘ పరిపాలనపై కడప జిల్లా కలెక్టరు శ్రీ పి. యల్. శివరాం తమ అభిప్రాయాన్ని ఇలా వ్యక్తీకరించారు.

"ఈ పురపాలక సంఘ పాలనపై, లోగడ చేసిన రిమార్కులను బట్టి చూస్తే,బొత్తిగా యేమాత్రం అభివృద్ధి గాంచనట్లు తెలుస్తున్నది. రోడ్లఅభివృద్ధి విషయంలో నైతేనేమి, పట్టణంలోని పారిశుధ్య విషయంలో నైతేనేమి, పట్టణంలోని పాఠశాలలో నిర్మిస్తున్న భవనాల విషయంలో నైతేనేమి, అన్ని యథాతథంగానున్నవి.అభివృద్ధి విషయంలో యెక్కువ శ్రద్ధా సక్తులు యెంతైనా అవసరం.''

పరిపాలనలోని వివిధ అంశాలపై తమ సలహాలను ఇస్తూ జిల్లాకలెక్టరు పురపాలక సంఘానికి రావలసిన బాకీ రు. 2,23,302 వసూలు చేయుటకు తీవ్రకృషి చేయాలని కూడా తెలియజేశారు. పట్టణంలోని ఆక్రమణలను తొలగించడానికై యుక్తోధిక శ్రద్ధాసక్తులు చూపెట్టాలని కమీషనరుకు ఆదేశించారు. ప్రతి యింటికిని పాయిఖానా వుండులాగున ఆరోగ్యశాఖ కఠిన చర్యతీసుకోవటన్ని కూడా సూచించారు.

గూడూరు రోడ్ల అభివృద్ధి పనులు

పురపాలక సంఘ నిర్ణయం

గూడూరు, జనవరి 4 :—

గూడూరు పురపాలక సంఘ సాధారణ సమావేశం ఛైర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది. సమావేశ ప్రారంభంలో డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి మరణానికి సంతాపసూచకంగా సభ్యులందరూ లేచి కొద్ది నిమిషాలు మౌనం వహించారు.

మాలవ్యా నగరంలోని మున్సిపల్ మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా 1960 —61 సం. లో మార్చుటకు విద్యాశాఖాధికారి అనుమతి పొందుటకు, వంకినగుంటలో ఐదు ఎకరాల భూమిని స్కూలుకుగా ప్రభుత్వంనుంచి తీసుకొనాలనీ, వివిధ సందు గొందులలో సిమెంటు రోడ్లు వేయాలనీ, సదరన్ రైల్వే ఆధిపత్యం క్రింద వున్న మూడు ప్రాథమిక పాఠశాలలను కవున్సిలు క్రింద తీసికొనుటకు, బంగీ సాహెబు పేటను సిటీసరఫరా స్కీములో చేర్చుటకున్నూ, పట్టణంలోని సందుపేటులకు అవసరమైనచోట్ల గులకరాళ్ళు వేయుటకు మంజూరు చేశారు.

తర్పు గూడూరు తంబిసెట్టిగుంటలో వున్న బావికి మరామత్తులు చేయాలని బావికి రాత్రి కాలంలో ఇనుపవల లేక రేకులతో మూయాలని, గుంటగట్టునాలుగు వైపుల ప్రకాశమానమైన విద్యుద్దీపాలు పెట్టాలనీ, మున్సిపల్ కవున్సిలర్లు శ్రీమతి యస్. శారదాంబ తెచ్చిన తీర్మానం కూడా ఆమోదించారు. ఆబావిలోనే ఆత్మహత్యలుచాలా జరుగుతూ వుండడం, గత నెలలో కూడా ఆదేబావిలో ఒక యువతి తన ఇద్దరి బిడ్డలతో కలిసి ఆత్మహత్యచేసుకొన్న విషయం 'ఆంధ్రప్రభ' పాఠకులకు సువిదితమే.

హైదరాబాద్‌లో భారత ఉపమంత్రి అహ్మద్ మొహియుద్దీన్

హైదరాబాదు, జనవరి 7:—

ఇక్కడ జరుగుతున్న పారిశ్రామిక ప్రదర్శనలోని చమురు, సహజవాయువు కమిషన్‌ను పౌర వైమానికశాఖ ఉపమంత్రి అహమ్మద్ మొహియుద్దీన్ శ్రీ ఎస్. ఎన్. రెడ్డితోకలిసి దర్శించారు. కమిషన్ కార్యదర్శి ఇక్బాల్‌చంద్ వారికి ప్రదర్శనను చూపారు.

జీతాలు తీసుకోని సమ్మె

విజయవాడ, జనవరి 5:—

రవాణామెషినరీ వర్కుషాప్ డివిజన్‌కు సంబంధించిన కృష్ణా డివిజన్‌శాఖ తాలూకు చాలామంది ఈ రోజున ఆంధ్ర ప్రదేశ్ హైవేస్ సిబ్బంది యూనియన్ పిలుపు ప్రకారం జీతాలు తీసుకోని సమ్మె జరిపారు.

ఇళ్ళ అద్దెల అలవెన్సు ఉపసంహరణ వంటి వాటివల్ల నిరసనసూచకంగా యూనియన్ ఇలా ఆదేశించింది.

పత్రికా విలేఖరి మృతికి సంతాపం

ప్రొద్దుటూరు,జనవరి 6:—

పత్రికా విలేఖరులు శ్రీ వి. యస్.నారాయణ అధ్యక్షతన సమావేశమై తమసహచరులైన స్థానిక పత్రికా రచయిత శ్రీ సి. హెచ్. పద్మనాభ శాస్త్రి మరణంపట్ల విచారాన్ని తెలియచేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియ జేస్తూ తీర్మానించారు.

మంగళగిరి, జనవరి 7:—

మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ముక్కోటి ఏకాదశికి ద్వార దర్శనం 9న తెల్లవారుజామున 3గంటలకు ఉత్తరద్వారాన బంగారు గరుడ వాహనంమీద వేంచేసిన దర్శన ఏర్పాట్లు చేయుబడినది. గాన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. 9నుంచి అయిదు రోజులు అధ్యయన పుత్సవాలు జరుగుపు.

భద్రాద్రిలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

భద్రాచలం, జనవరి 6: భద్రాచలంలో గత వారంరోజులుగా జరుగుతున్న అవతారాలు సందర్శించుటకు దూరప్రదేశాలనుండి వేలాది ప్రజలు విచ్చేశారు. భద్రాచలం పట్టణం అతి వైభవంగా అలంకరించారు.

శ్రీ సీతారాముల దేవస్థానముందు హిందూ దేవాదాయశాఖ ప్రత్యేకాకర్షణ చేసింది. వస్తున్న యాత్రికులకు వసతి ఏర్పాట్లు జరుపుతున్నారు.

భద్రాచలం ఏజెన్సీప్రాంత జిల్లాస్కౌట్సు, గైడ్సు యాత్రికులకు దేవదర్శనం చక్కగా జరుపుకొనుటకు శిబిరం నడుపుతున్నారు. వరుస క్రమంలో దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు.

భద్రాద్రి రామునికి కృతి సమర్పణ

భద్రాచలం, జనవరి6:—

"సీతా రామాయణం" అను రామాయణాన్ని కృతికర్తయిన్ను శ్రీ లంకా సీతారామశాస్త్రి (నర్సరావు పేట సంస్కృత పండితుడు),శ్రీ భద్రాచల శ్రీరామచంద్రునికి అంకితం చేశారు.

ఎర్నాకులం, జనవరి 6 :—

బొంబాయి ముస్లింలీగ్ నాయకుడు శ్రీ హాజీనూర్ మహమద్ అహమద్ ఒకనాటం రోజులపాటు ఎన్నికల ప్రచారంచేసేందుకు నేడు ఇక్కడికి వచ్చారు. కొచ్చిన్ ముస్లింలీగ్, కాంగ్రెసు పార్టీల నాయకులు వారికి విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

జనగాంలో అగ్ని ప్రమాదం

ఉయ్యాలలో శిశువు మరణం

హైదరాబాద్, జనవరి 7 :—

జనగాంలోని మిలారాంలో జరిగిన అగ్నిప్రమాద ఫలితంగా ఒకటిన్నర ఏళ్ల పసిపాప కాలిపోయింది. 2 వ తేదీ రాత్రి మిలారాంలోని లంబాడీ కాలనీకి నిప్పు అంటుకొని 25 గుడిసెలు కాలిపోయాయి. ఉయ్యాలలో ప్రశాంతంగా నిద్రపోతున్న పసిపాప కాలి వెంటనే మరణించింది. సుమారు 12,579 రూపాయల ద్రవ్యం నష్టమయిందని తెలుస్తోంది.

నల్లగొండ జిల్లా పంచాయతీ అధ్యక్షుల సభ

("ఆంధ్రప్రభ" విలేఖరి)

హైదరాబాద్, జనవరి 6—

నల్లగొండ జిల్లా కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాథమిక విస్తరణ కేంద్రాలలోని పంచాయతీల అధ్యక్షుల సమావేశం నిన్న తిప్పర్తి గ్రామంలో జరిగింది. నల్లగొండ జిల్లా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలవల్ల కలిగే సమస్యలు గురించి చర్చించడానికి ఈ సమావేశం జరిగింది. ప్రాథమిక విస్తరణ కేంద్రాలకు మొదటి దశ బ్లాకులుగా ఏయే పరిస్థితులలో మార్చవలెనో కూడ ఈ సమావేశంలో చర్చించారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలనుగురించి జిల్లా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సమావేశంలో వివరించారు.

కీర్తిశేషులు బారిష్టర్ శ్రీ కిషెన్

హైదరాబాదు, జనవరి 5:—

బారిష్టర్ శ్రీ కిషెన్‌గారి మృతికి సంతాపసూచకంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆవరణలో ఒక సభ జరిగింది. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ కె. వి. యల్. నరసింహం తదితర ప్రముఖులు హాజరయారు.

అడ్వొకేటుజనరల్ శ్రీ డి.నరసరాజుమాట్లాడుతూ శ్రీ కిషెన్‌గారి న్యాయవాది జీవితాన్ని గురించి,శ్రీయుతులు వీర్‌సార్వార్కర్,బిపిన్‌చంద్రపాల్ వంటి జాతీయ నాయకులతో వారి పరిచయాన్ని గురించి తెలుపుతూ వారి మరణం ఆంధ్ర ప్రదేశ్ న్యాయస్థానానికి పెద్ద లోటు అని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి అడ్వకేట్ జనరల్ చెప్పిన దానితో పూర్తిగా ఏకీభవిస్తూ శ్రీ కిషెన్ కుటుంబానికి తమ సానుభూతి తెలుపవలసిందిగా అడ్వకేట్ జనరల్‌ను కోరారు.

నాయనిపల్లిలో హత్య

మన విలేకరి

హైదరాబాద్, జనవరి6—

కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా లోని నాయనిపల్లి కిచెందిన బోయ అంకన్నను ఆరుగురు కలిసిగొడ్డలితోనూ, కర్రలతోనూ [illegible] చనిపోయినట్టు నేటి [illegible] చేరిన వార్త తెలుపుతున్నది.

బోయ అంకన్న జనవరి 3వ తేదీన ఉదయం తన గ్రామంలో ఒక కొండమై పువెడుతుండగా ఒక మిరపతోటవద్ద అతనిపై ఆ గ్రామానికి చెందిన నిందితులు దాడిజరిపి గొడలి తోనూ, కర్రలతోనూ కొట్టి [illegible] గాయపరచినట్లు తెలుస్తున్నది. బోయ అంకన్న ఆస్పత్రికి తీసుకొని వెడుతూఉండగా దారిలో మరణించాడు. దర్యాప్తు జరుగుతున్నది

సహకార ప్రచార నాటిక కృతి సమర్పణ

భీమవరం, జనవరి 4—

సహకార ఆదర్శాల ప్రచార నాటకం "నవోదయం" నిన్నటిరోజున సహకారవేత్త శ్రీ వేగేశ్న సత్యనారాయణరాజుగారికి కృతి సమర్పించారు.

నాటక రచయిత కో—ఆపరేటివ్ జూనియర్ ఇన్స్‌పెక్టర్ శ్రీ పాపోలు పెదఅరవాలు కృతిని శ్రీ రాజుగారికి అందజేశారు. కృష్ణా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ పోలవరపు నాగేశ్వరరావు కృతిని ఆవిష్కరించారు.

కృతికర్తను ఆశీర్వదిస్తూ, కృతిభర్తను అభినందిస్తూ నాట్యాచార్య శ్రీ బి. వి. నరసింహారావు సందేశంపంపించారు. శ్రీ పూడిమూడిరమణరాజు పద్యాలు చదివారు.

కృతికర్త శ్రీ అరవాలు మాట్లాడుతూ, తమ సహకారిగా కృషిచేయుటకు ప్రోత్సాహకులైన కే. శే. కొల్లిపర రమణయ్యనాయుడుగారికి జోహారు లర్పిస్తూ, కె. సి. సి. బ్యాంకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కాకర్లమూడి వెంకటేశ్వరరావు,ఇంకా ఇతరులకు తన ధన్యవాదాలు తెలియపరచారు.

కృతిభర్త శ్రీ సత్యనారాయణరాజు మాట్లాడుతూ, యీ పుస్తకమును అచ్చువేయించి సహకార ఉద్యమ అభివృద్ధికి యింకా కృషిచేయగలనని వివరించారు.

చిత్తూరు జిల్లాపరిషత్తు స్థాయీ సంఘాలు

చిత్తూరు, జనవరి 5:—

చిత్తూరు జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీ ఎ. బలరామరెడ్డి అధ్యక్షతన నిన్న యీక్రిందిసభ్యులు యేకగ్రీవంగా స్థాయీసంఘాలకు ఎన్నికైనారు.

ప్లానింగ్ వగైరా: శ్రీ రా. టో. రామకృష్ణరాజు, శ్రీ డి. రామబ్రహ్మం, శ్రీ వి. రాజారెడ్డి, శ్రీ యం. పట్టాభి రామిరెడ్డి, శ్రీ కె. శ్రీరాములురెడ్డి, శ్రీ టి. యస్. తిరుమలపిళ్ళ, శ్రీ ఎన్. పి. వీరరాఘవులు.

ఆహారం, వ్యవసాయం, నీటిపారుదల: శ్రీ పి. గోపాలరెడ్డి, శ్రీ పి. చిన్నమరెడ్డి, శ్రీ. వై. పాపిరెడ్డి, శ్రీ జి. వెంకటరాజు, శ్రీ జి. భక్తవత్సలు నాయుడు, శ్రీ యం. గోవింద రెడ్డి, శ్రీ వి. కే. శ్రీనివాసులు.

పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు: శ్రీ కె. ఆదికేశవులు నాయుడు, శ్రీ రత్నం, శ్రీ సి. వి. చంద్రశేఖర రెడ్డి, శ్రీ పి. రామచంద్రరెడ్డి, శ్రీ బి. మునిరెడ్డి, శ్రీచిరంజీవులునాయుడు శ్రీ ఆర్. గురప్ప నాయుడు.

విద్య, ఆరోగ్యం, వైద్యం : శ్రీ యస్. యం. విలియం, శ్రీ యస్. రంగనాథ మొదలియారు, శ్రీ నరసింహారెడ్డి, శ్రీ శ్రీనివాసరెడ్డి, శ్రీ ఆర్. వి. మునుస్వామిచెట్టి, శ్రీ బి. రామగౌడు, శ్రీ కట్టమంచి సరోజినీ రామస్వామి రెడ్డి, శ్రీ హెచ్. పి. మునుస్వామి.

పన్నులు, ద్రవ్యం వగయిరా: శ్రీ వారద్కాశి రామస్వామి రెడ్డి, శ్రీ పల్లగాంపల్లి పి. చెంగల్రాయ నాయుడు, శ్రీ ఆర్. నాదమునిరెడ్డి, శ్రీ జి. హనుమంత నాయుడు, శ్రీ ఎ. నరసింగరావు, శ్రీ పి. వి. సుందర వరదులు, శ్రీ టి. యం. కృష్ణారెడ్డి.

'సంగీతోచ్చారణ' 'తానపద్ధతి'

రతన్‌జంకర్, వెంకట్రామయ్యరుల ప్రసంగాలు

(శ్రీ మొక్కపాటి నాగేశ్వరరావు)

మద్రాసు, జనవరి 5:—

ఇటీవల సంగీత విద్వాంసుల సమావేశాలలో ఉత్తరాది సంగీతములోని ఉచ్చారణ, గమకములను గూర్చి పండిత రతన్ జంకర్, దక్షిణాది సంగీతములోని తాన పద్ధతి విశేషమును గూర్చి శ్రీ ముదికొండాన్ వెంకట్రామయ్యర్ చేసిన ప్రసంగాలను పురస్కరించుకొని మనం చెప్పుకోవలసిన విశేషాలు కొన్ని ఉన్నాయి.

పండిత రతన్ జంకర్ సుప్రసిద్ధ ఉత్తరాది సంగీత విద్వాంసులు, లక్నో కళాశాల ప్రిన్సిపాల్. ఉచ్చారణ విషయంలో వీరు చెప్పిన విశేషాలపట్ల మన గాయకులు శ్రద్ధ వహించడం ఎంతైనా అవసరం.

పాశ్చాత్య దేశాలలో గాయకులు, వాద్యగాండ్రు అభ్యాసము చేయు పద్ధతి శాస్త్రబద్ధముగా ఉంటుంది. ఉచ్చారణ యందు వాద్యములో పలుకు సాధించుటకు వారు తీసుకొను శ్రద్ధ చాల ప్రశంసనీయమైనది. వారిది ఎక్కువగ కల్పిత సంగీతము. కళాకారునికి స్వంత కల్పనకు ఆవకాశమే లేదని చెప్పాలి. ఒక్క జాజ్ సంగీతములో తప్ప. అందుచేత అచటి గాయకులు తాము ఎంత చక్కగా, ఆయా కాలాలకు తగినట్లుగా సంగీతమును ప్రదర్శించ గలిగితే అంతగొప్పవారు అవుతారు.ఆయాకాలాలలోని కృతికర్తల రచనల్లోని ఉద్దేశ్యము భావము అర్థంచేసుకుని దానిని బాగా పలికించగలగుటమే గొప్ప గాయకునిగ చేయగల అంశమని చెప్పాలి. దానినే ఇంగ్లీషులో ఇంటర్‌ప్రటేషను, ప్రజంటేషను అంటారు.

మన సంగీతము అల్లాకాదు—మనోధర్మము, కల్పన, వూహ—ఇవి కళాకారునకు ఆవశ్యకములు. ప్రతిభ, వ్యుత్పత్తి ఆతని ఉచ్ఛ్వాస, నిశ్వాసములు, కల్పిత సంగీతము ఒక వంతు, కల్పన సంగీతము మూడు వంతులు, ఉంటుంది కచేరీలో. అందుచేత కళాకారుని దృష్టి కల్పనమీద ఉన్నంత, పాడే తీరుమీద ఉండక పోవటం జరుగుతోంది. అది ఒక పెద్ద లోటు. అపరాధమనే చెప్పాలి.

కాని, ఈ విషయంలో మన దక్షిణాది గాయకుల కంటే, ఉత్తరాది విద్వాంసులు కొంత నయము. మన కి అవకాశాలు తక్కువ. సంగీతము ఎంత అధ్వాన్నముగా ఉన్నా, ఎంత కర్కశ గాత్రమైనా పాటలో సంప్రదాయము, రాగ స్వరూపము, కచేరీ ధర్మము, కల్పనా శక్తిఉంటే బెస్ట్ అంటారు. కాని, ఉచ్చారణ విషయంలో [illegible] చూపవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. రతన్ జంకర్ పాడిన విధానము చాల మెచ్చతగ్గది. అయితే ఒక చిక్కు— మన దక్షిణాది బాణి వేరు, ఇందు ఉపయోగించు గమకములు వేరు గాకపోయినా పాడే తీరు వేరు.తగు శ్రద్ధ చూపుతే, శాస్త్రీయ సంగీతమును ఎంతో జనరంజకంగా చెయ్య వచ్చు. ఈ విషయమును మన గాయకులు ఎంత గమనిస్తే అంత మంచిది.

'తాన' ప్రశస్తి

శ్రీ ముదికొండాన్ వెంకట్రామయ్యరు మ్యూజిక్ ఏకాడమీకి చెందిన సంగీత కళాశాల ప్రిన్సిపాల్. గొప్పపండితులు. పల్లవి వివిధ రీతులలో పాడగల సమర్థులు.లయవిన్యాసమునందు వీరికి గల ప్రజ్ఞ గొప్పది. కాని, కఠ్ఠుస్వరందసులు. తానము "భైరవి"రాగములో పాడి వినిపించారు. "తానము" అనే మాట లేదని, "అనంతం" అనేది తగిన పదమని వీరు చెప్పారు. ఈ తానమునే మన పెద్దలు"మధ్యమకాలము" అనేవారని చెప్పారు. రాగము మొదట "చౌక కాలములో"పాడి తరువాత మధ్యమకాలము, ఆతరువాత దురితకాలము పాడటము సంప్రదాయము. రాగము పాడటానికి ఒక తాళ పరిమితి లేదు గనుక 'అనంతం' అనే పేరు వచ్చిందన్నారు.

మన దక్షిణాది సంగీతములో "రాగము" "తానము""పదవిన్యాసము""స్వరప్రస్తారము" అనే నాల్గు విభాగాలుగా మన సంగీతాన్ని పాడుతారు. ఉత్తరాది సంగీతములో ఇంతగా విభజించకుండా మొదట విలంబకాలములో (చౌక కాలములో) పాడి, తరువాత మధ్యమ కాలము, ఆ తరువాత "దురిత కాలములో" సంచారము చేస్తారు. ఎక్కడి కక్కడే "రాగము" "సాహిత్య ప్రస్తారము" (ఆరవములో"నెరవల్,) "స్వర ప్రస్తారము" "తానము" పాడుతూ వుంటారు. మన సంగీతములో వేటి కవి విడిగా పాడటమే ఆచారంగా వస్తోంది. రాగము విన్యాసము చేయునపుడు ఒక చిత్రమైన కాల ప్రమాణము (లయ) ఉంటుంది.అంతే. తానము పాడు నపుడు ఒక నిర్ణీత కాల ప్రమాణముతో రెండు రెండు, మూడు మూడు, మూడు రెండు—ఇంకా రకరకాల స్వరముల కలయికలతో గుంపులు గుంపులుగా చక్కటి కదలికలతో, సంచారం చెయ్యడం జరుగుతుంది. తాళము ఉండదుకాని, తాళమునకు ఉండు అంశములన్నీ ఉంటాయి. మాత్రాకాలము స్వర ప్రస్తారము మాదిరి చక్కటి స్వరముల కూర్పు ఉంటుంది.

తానము వీణలో వాయించినంత సందుగా వేరే ఏ వాద్యములోను అంతగా రాణించదు. వీణ వాయించునపుడు ఉపయోగించుమీటు పద్ధతి మీటుకి, మీటుకి మధ్య విశ్రాంతి, వీటితో మేళవించి తాళతంత్రులు మీటుట ఎంతో రమ్యంగా ఉంటుంది. రాగముకు ఎంత విశిష్ట స్థానము మన సంగీత సంప్రదాయమందు కలదో "తానము"కు కూడ అంత స్థానము ఉంది. శ్రీ ఘనం శీనయ్య లాంటి వా రెందరో దిగ్గజాల్లాంటి వారు వుండేవారు మునుపు. ఇప్పుడు తానము పాడటములో అంతటి ప్రతిభావంతులు కనిపించరు. వీణలో తానము వాయిస్తూంటే మహేశ్వరుడునాట్యము చేస్తున్నట్లుంటుంది. నడలతో, నడుగులతో గంభీరంగా వుండే ప్రణవనాదమే తానము.

హరిజన దినోత్సవం

కాళహస్తి, జనవరి 4—

కాళహస్తి డిప్యూటీ తహశీల్‌దారు శ్రీ ఎన్. గోపాలకృష్ణయ్య పెళ్లకూరు హరిజనవాడలో హరిజన దినోత్సవం జరిపారు. వాడ అంతా శుభ్రంగా వుంచారు. తోరణాలు కట్టారు. బహిరంగ సమావేశం జరిగింది.

తెలుగునాడు

తెనాలి

తెనాలి మున్సిపల్ హైస్కూలు పేరెంట్సు అసోసియేషన్‌కు హైస్కూలు ఆవరణలో శ్రీ సి. గోపీనాథరావు, గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ ఎల్. ముక్తేశ్వరరావు ప్రభుత్వం యీ అసోసియేషన్ ఏర్పాటు చేయుటలో సూచించిన నిబంధనలను చెప్పి తల్లిదండ్రులు సహకరించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. శ్రీ జి. రామస్వామి, టి. నరసింహం, పి. నరసింహారావుగార్లను కార్యవర్గానికి యెన్నుకున్నారు.

* * *

తెనాలిలోని వివిధ వ్యాపార సంస్థలు శ్రీ టి. కోటేశ్వరరావు అధ్యక్షతను సమావేశమై ప్రభుత్వం పన్ను విధింపును కోర్టులో విచారించుటకు వీలులేకుండా చేయుదలచినందులకు అసమ్మతి తెలుపుతూ, త్వరలో గుంటూరు జిల్లా వర్తకుల మహాసభను యీ విషయాలు చర్చించుటకై తెనాలిలో జరుపుటకు నిర్ణయించారు. ఆహ్వాన సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ జె. శివారెడ్డి (ఉపాధ్యక్షుడు), మద్ది కోటేశ్వరరావు (కార్యదర్శి), శ్రీ నటుకుల గురవయ్య (కోశాధికారి) లను యెన్నుకున్నారు.

శ్రీ కాకుళం

శ్రీకాకుళంలో బాటాషాపు పెద్దది చేయాలన్న తలంపుతో— ఒక కొత్త భవనంలోకి మార్చే సందర్భంలో బాటావారు పెద్ద ఉత్సవం జరిపారు. బాటా మేనేజరు శ్రీ ఏ. బి. రావు వచ్చిన అతిథులను సత్కరించారు.

శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం అధ్యక్షతను బహిరంగసభను ఏర్పాటు చేశారు. శ్రీ పి. సూర్యనారాయణ కొత్త బాటా షాపుకు ప్రారంభోత్సవం చేశారు. విశాఖపట్టణం బాటా ప్రతినిధి శ్రీ ఎన్. ఎస్. మణి సదస్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ తిమ్మరాజు వెంకటశివరావు ఆశీస్సు అందించారు. కలకత్తా బాటా డిస్ట్రిక్టు కంట్రోలర్ వందన సమర్పణచేశారు.

బాటా షాపు ప్రారంభోత్సవంలో శ్రీ టి. వి. శివరావు రచించిన "బాటా" అన్న పాటను స్టేట్‌బ్యాంకు ఉద్యోగి శ్రీ సి. ఎం. లక్ష్మణరావు పాడారు. శ్రీ బండారు చిట్టిబాబు ఆర్కెస్ట్రా నిర్వహించారు.

మంగళగిరి

ఇచ్చట సుమారు 25 సంవత్సరాలనుంచి ఉన్న ఐ. ఎల్. టి. డి. వారి బ్రాంచి వారు యీ సంవత్సరం పొగాకు కొనుగోలు చేయుట ఆపినట్లును, పనివారలచేత గ్రేడింగ్ పని మానివేసినట్లును చెప్పుచున్నారు. యిందువల్ల సుమారు 10 వందల మందికి జీవనోపాధి పోయి నిరుద్యోగులు అవుతున్నారు. యిందునుగూర్చి వివరించగా యీ ప్రాంత భూములు నిస్సారమైనందున పొగాకు స్టాండర్డు నిలబడుట లేదనియు, ఒకటు వరకు పొగాకు 4, 5 నెలలు నిలవవుంటే సరుకు రంగుమారిపోయి కంపెనీకినష్టం కలుగుచున్నట్లును, మనిసీతోష్ణ స్థితికి పనికిరాని రసాయనిక ఎరువులు వేయుటవల్ల రాను రాను భూములు నిస్సారమైనవని రైతులు చెప్పారు.

బుచ్చిరెడ్డిపాలెం

నెల్లూరు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గౌరవార్థం శ్రీ బెజవాడ పాపిరెడ్డి ఇటీవల గొప్ప విందు చేశారు. శ్రీ మోర్ల యానాదయ్య అధ్యక్షత క్రింద సన్మానసభ జరిగినది. బుచ్చిరెడ్డిపాలెం పౌరులతరపున శ్రీ చంద్రశేఖరరెడ్డికి సన్మానపత్రం సమర్పించారు. అధ్యక్షుడు శ్రీ యానాదయ్య మాట్లాడుతూ, పరిషత్ పరిపాలనలో పార్టీభేదాలు పాటించక అన్ని వర్గాలవారికి న్యాయం చేకూరునట్లు చూడాలని కోరారు. శ్రీ చంద్రశేఖరరెడ్డి సన్మానానికి కృతజ్ఞత ప్రకటించారు. రాత్రి శ్రీ అత్తిపల్లి అప్పారెడ్డి అతిథులకు గొప్ప విందుచేశారు.

ప్రొద్దుటూరు కౌన్సిల్ పరిపాలనా నివేదిక

కొద్దిపాటి సవరణలతో ఆమోదం

ప్రొద్దుటూరు, జనవరి 6:—

పురపాలక సంఘ అత్యవసర సమావేశం ఛైర్మన్ శ్రీ సోమిశెట్టి చిన్న సుబ్బారాయుడు అధ్యక్షతన 4న జరిగింది.

1958—59 సంవత్సరపు పరిపాలనా నివేదికకు కొద్దిపాటి సవరణంతో ఆమోదించారు.

శ్రీ మంచాల కృష్ణయ్య బుడ్డాయపల్లి రోడ్డును విస్తృతం చేయాలిని, కొర్రపాటి రోడ్డును త్వరగా పూర్తి చేయాలిని, సుందరాచార్ల వీధి యందు ప్రాథమిక పాఠశాల భవన నిమిత్తం స్థలాన్ని సేకరించుటకు త్వరగా కృషి చేయాలని, సవరణలను సూచించారు. శ్రీ జూటూరు వేమయ్య నూటికి రెండు రూపాయలు దీపపు పన్నును చాలా కాలం నుండి వసూలు చేస్తున్నప్పటికి, పట్టణంలో దీపాలు వేయక పోవుటచే ప్రజలు యెక్కువ యిబ్బంది పడు తున్నారని, ప్రభుత్వం అదనంగా వేయు విద్యుద్దీపాలను త్వరగా వేయించాలని మరియొక సవరణను సూచించారు. సవరణలతోటి నివేదిక ఆమోదించారు.

పురపాలక సంఘ ఆమోదం పొందకనే పరిపాలనా నివేదిక కలెక్టరుకు పంపుట సమంజసమా యని శ్రీ నరాల సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు అధికారుల నుండి వెంటనే పంపాలనే లేఖలు రావడంవల్ల కలెక్టరుకి నివేదిక నేరుగా పంపటం జరిగిందని, కమీషనరు శ్రీ డి. బి. వెంకటరావు సమాధానం చెప్పారు.

సాక్ష్యానికి వాడండి
ఛాంపియన్ బనియన్‌లు

స్టేపిల్ శాలువ
రు. 6/—
మీకు ఇష్టమైన రంగులో 100"×50" సైజు స్టేపిల్ శాలువ రు. 6/—లకే తెప్పించుకొనండి. పోస్టేజి,ప్యాకింగు రు. 1—50 అదనము. 2 శాలువలు ఒకేసారి కొంటె పోస్టేజి ఉచితం.
HIND SHAWL HOUSE, 4093, Urdu Bazar, Delhi.

దగ్గు నివారించబడును
నా దగ్గు కలిగించు శ్రమంత ఎక్కువైంది నేను పరిశ్రమ చేశాను. గొంతు మరియు గుండె వ్యాధుల పెప్స్ పిల్స్ కోసం వరాని నా మందుల వ్యాపారి వద్దకు వెళ్లాను. ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించుచుండగా, నా దగ్గు మాయమైంది.
అందరి శమనకర ఆవిరుల క్రిములను నిర్మూలించినవి. ఇప్పుడు నేను గొంతు మరియు గుండె వ్యాధుల పెప్సును ఎల్లప్పుడూ దగ్గర వుంచుకొంటున్నాను.
పెప్స్
గొంతు మరియు గుండె వ్యాధుల దగ్గు, రొమ్ము పడిశెము, గొంతు నొప్పి, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.
ఎ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

35 సం. పైబడిన
స్త్రీపురుషులకు నూతనోత్సాహము
మీరు యవ్వన జీవితపు సౌఖ్యమును అనుభవింపలేక నిస్సత్తువతో, అలయుట, నిద్ర కృశించుట వంటి బాధలు, వృద్ధాప్య లక్షణములను కలిగియున్నారా? నేడే మీ కెమిస్టు వద్దకు వెళ్ళి వై-టాబ్స్ (VI-TABS) కొనండి. ఆధునిక విధానములతో తయారైన యీ బిళ్లలను వాడినచో దినదిన యవ్వనోత్సాహముతో జీవము గలిగి యుండగలరు. అకాల వృద్ధాప్యమునకు మీరు నిరుత్సాహపడవలసినపనిలేదు. మీ కెమిస్టు వద్ద నేడే వై-టాబ్స్ (VI-TABS) కొనండి.

క్రీడాలోకం

రూర్కే స్వదేశ ప్రయాణం

ఆస్ట్రేలియా క్రికెట్ ఆటగాడు

బొంబాయి, జనవరి 6:—

ఇండియా—ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న టెస్టుపోటీలలో ఆస్ట్రేలియా జట్టులో సభ్యుడయిన రూర్కే నేడు స్వదేశానికి విమానంలో వెళ్లిపోయారు.

20 సంవత్సరాల వయస్సున్న రూర్కేకు కాన్పూరు టెస్టు పోటీ సందర్భంలో విషప్రయోగం జరిగింది. అప్పటినుండిఅస్వస్థతగా ఉన్నందున టెస్టుపోటీలలో పాల్గొనడంలేదు.

మదనపల్లి హాకీ పోటీలు

ఫైనల్సుకు అంబత్తూరు జట్టు రాక

మదనపల్లి, జనవరి 6:—

ఇక్కడ జరుగుతున్న త్రిలోకేకర్ గోల్డుకప్ హాకీ టూర్నమెంటులో ఫైనల్సుకు అంబత్తూర్ టి. ఐ. సైకిల్సు కంపెనీజట్టు చేరుకొంది. చిత్తూర్ డెల్ అథెల్‌టిక్ అసోసియేషన్ జట్టును 2—1 గోలుతో అంబత్తూర్ జట్టు ఓడించింది. గుంటూరు హాకీక్లబ్బును 1—0 తో ఓడించి హైదరాబాదు ప్రాగా హాకీక్లబ్బు సెమీఫైనల్సుకు చేరుకొంది. మరికొన్ని పోటీ ఫలితాలివి.

బెసెంటు కాలేజిపై చిత్తూరు హాకీక్లబ్ విజయం. స్కోరు 2—0. థియోసాఫికల్ న్యూలుజట్టుపై గుంటూరు హాకీక్లబ్ విజయం 7—0. చిత్తూరు మోటారుక్లబ్బుపై డ్రేగన్ హాకీక్లబ్బు విజయం. 1—0. హైదరాబాదు ప్రాగా హాకీక్లబ్, అనంతపురం ఆర్ట్సుఅలీతర్స్ జట్టులమధ్య జరిగిన పోటీ డ్రాతో ముగిసింది.

మదనపల్లె హాకీ ఆటల పోటీలు

మదనపల్లె, జనవరి 4:—

ఇక్కడ ఒకటి నుండి ప్రారంభమైన శ్రీ త్రిలోకేకర్ గోల్డుకప్ హాకీ పోటీ పందాలలో టి.ఐ. సైకిల్సు అంబత్తూరు రైల్వే ఇన్స్టిట్యూట్ మైసూరును 4—0 గోల్సుతో ఓడించి మొదటిరవుండులో సెమీఫైనల్సుకు వచ్చారు. చిత్తూరు టౌన్ అథెలెటిక్ అసోసియేషన్ కూడా మొదటి రవుండులో కర్నూలు పోర్టు హాకీక్లబ్బును 1—0 గోల్సుతో ఓడించి సెమీ ఫైనల్సుకు వచ్చారు. ఇంతకు క్రితం, ప్రాగా హాకీ క్లబ్ హైదరాబాదు మదనపల్లె అథెలెటిక్ అసోసియేషన్ 2—0 గోల్సుతో ఓడించారు.

రైల్వే ఇన్స్టిట్యూట్ మైసూరు, మదనపల్లె అథెలెటిక్ అసోసియేషన్‌ని 2—0 తోను, వింగ్ ఫ్రెండ్సుక్లబ్ నెల్లూరును 2—0గోల్సు తోను ఓడించారు.

టి.ఐ. సైకిల్సు అంబత్తూరు అనంతపురం పోలీసు ట్రైనింగ్ కాలేజిని ఒకే గోలు చేసి ఓడించారు.

పిలాలా హాకీక్లబ్ చిత్తూరుకును, మదనపల్లె కళాశాల 'బి'కి జరిగిన పోటీ డ్రాతో ముగిసింది. ఎవరు స్కోరు చేయ లేదు.

హైదరాబాదులో బాస్కెట్‌బాల్ పోటీలు

హైదరాబాదు, జనవరి 4:—

అఖిలభారత ఆంధ్రకేసరి మెమోరియల్ బాస్కెట్‌బాల్ టూర్నమెంటు మూడవ తేదీన ప్రారంభ మయింది. ఈ టూర్నమెంటులో మొత్తం 13 జట్లు పాల్గొంటున్నాయి. వీనిలో మద్రాసు, బెంగుళూరు నుండి వచ్చిన జట్లు కూడా వున్నాయి. నాలుగు స్త్రీలజట్లు పాల్గొనడం ఒక విశేషం.

విక్టరీ మైదానంలో ఈ పోటీలు జరుగుతున్నాయి.

మొదట జరిగిన పోటీలలో ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ రిక్రియేషన్ క్లబ్బుజట్టును విక్టరీ ప్లేగ్రౌండుజట్టు 41—37 పాయింట్లతో ఓడించింది హైదరాబాదు వై. యమ్. సి. ఎ. జట్టు లాల్‌గూడ ఇన్‌స్టిట్యూట్‌ను 63—14స్కోరుతో ఓడించింది.

శ్రీ రాజేంద్ర సంస్కృత విద్యాలయ ఉత్సవం

హోంమంత్రి అధ్యక్షతను

మహబూబ్‌నగరు, జనవరి 4:—

హోం మంత్రి శ్రీ యం. నరసింగరావు శ్రీ రాజేంద్ర భారతీయ సంస్కృత విద్యాలయ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించారు. ఈ ఉత్సవం క్రిందటి సాయంకాలం జరిగింది. స్థానిక పాఠశాల సహోపాధ్యాయుడు శ్రీ వి. కృష్ణమూర్తి మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. పాఠశాల వ్యవస్థాపకులైన శ్రీ టి.యస్. గుప్తా పాఠశాల నిర్మితను వివరించారు. శ్రీయుతులు వాయుగ్రీవాచారి, జె. రఘునాథరెడ్డి, సాధు సుబ్రహ్మణ్యం, వి. కేశవరావు ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి పాఠశాల విషయాలను గూర్చి చెప్పారు. కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ నరసింహాచార్యులు వార్షిక నివేదికను చదివారు. మంత్రి సర్టిఫికెట్లను విద్యార్థులకు పంచిపెట్టారు. శ్రీ కె. గోపాలరావు సభికులకు వందనాలర్పించారు.

• • •

స్థానిక జాబిలి సినిమా హాలులో నిర్మాణ కార్యకర్తల సమావేశానికి మంత్రి నరసింగరావుగారు హాజరయ్యారు. సమావేశానికి సాధు సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. శ్రీ జె. యం. రెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ పురుషోత్తం స్వాగత పత్రాన్ని సమర్పించారు.

• • •

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిసెంబరునెలతో అంతమైన ఆర్థిక సంవత్సరంలో మిత్రరాజ్య సమితి నుంచి పదిహేనువేల రూపాయల వరకూ సహాయం లభించినటుల తెలిసింది. ఈ సహాయం బండ్లు, మందులు, తదితర సామాగ్రి రూపంలో అందింది. ఒక సైకిలు, ఒక కుట్టు యంత్రం ఇచ్చారు.

పోస్టు బంట్రోతు నిరశనదీక్ష విరమణ

విజయవాడ, జనవరి 6:—

తంతి—తపాలా శాఖలో బర్తరఫ్ అయిన శ్రీ యల్. దుర్గారావు జనవరి 4 వ తేదీని నిరాహార దీక్షను విరమించారు. జనవరి 2 న కర్నూలులో ఏ దీక్షపూనారు.

శ్రీ దుర్గారావు విజయనగరం డివిజన్‌లో పనిచేస్తూండగా బర్తరఫు అయ్యారు. తనపట్ల అధికారులు తీసుకున్న చర్యకు నిరసన తెలుపుతూ దీక్ష ప్రారంభించారు.

చట్ట ప్రకారం నడ్చుకోవలసిందని డివిజనల్ డైరెక్టరు వీరికి సలహా యిచ్చారు. అంటే తంతి—తపాలా శాఖ డైరెక్టర్—జనరల్‌కు అప్పీలు చేసుకోవలసిందని చెప్పారు. ఈ సలహాను శ్రీ దుర్గారావు అంగీకరించి దీక్షను విరమించారు.

శ్రీకాకుళంలో కబాడీ ఆటల పోటీలు

శ్రీకాకుళం, జనవరి 5:—

శ్రీకాకుళంలో జనవరి 1వ తేదీనాడు ప్రారంభించిన కబాడీ టోర్నమెంటు నిన్నటి దినమున ముగిసినవి. ఆఖరు రోజున జిల్లా జడ్జి శ్రీ తారాచంద్ గుప్తాగారి అధ్యక్షతను బహిరంగసభ జరుప బడినది—జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ టి.దయానంద సరస్వతి గారు బహుమతులు పంచి పెట్టారు.

డాక్టరు ఈశ్వర్ ధన్వంతరీ టోర్నమెంట్ కమిటీ అధ్యక్షులు రిపోర్టు చదివారు—

శ్రీ రొక్కం లక్ష్మీ నరసింహం—శ్రీ కె. వెంకట రమణ గార్లు మాట్లాడారు.

కబాడీలో ఈ దిగువవారు బహుమతులు పొందారు.

మొదటి బహుమానం: సిక్సు హంటర్స్ (పలాస) జా. ఎన్.ఎస్. బెనర్జీ, బి. సత్యనారాయణరావు, సి. హెచ్. వెంక.టేశ్వరరావు, బి. చినబాబు., ఎ. రమణారావు కె. లక్ష్మణరావు. రెండవ బహుమతి. పట్టాభి మెమోరియల్ టీమ్ (మురపాక వి. రాధాకృష్ణ, జి.వి. రెడ్డి, వై. భగవాన్‌దాస్ యస్. ధర్మారావు, పి. కోటీశ్వరనాధరావు, కృష్ణ, మూర్తిరాజు.

ఆంధ్ర పరిశ్రమల వాణిజ్యమండలుల ఫెడరేషన్ ఈమధ్య హైదరాబాదులో వీడ్కోలు సన్మానం జరిపిన సందర్భంలో ఉపన్యసిస్తున్న ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి; ఆయనకు ఎడమప్రక్కను ఫెడరేషను అధ్యక్షుడు శ్రీ త్యాజీ ఉన్నారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హైదరాబాదులో అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యం

నైరోబీలో ఆసియా, ఆఫ్రికావారి కొట్లాటలు

—:x:—

తిరిగి ప్రారంభమైనట్లు ప్రకటన

నైరోబీ, జనవరి 6:—

గతమాసంలో బజారులో జరిగిన కొట్లాటలో ఒక ఆసియావాసి మరణించిన అనంతరం ఆఫ్రికావారు, ఆసియావారు నైరోబీలో దాడులు జరిపిన సందర్భాలు రెండు వున్నట్లు పోలీసులు ఇవాళ ప్రకటించారు.

ఒక ఆసియావ్యక్తి కారు ఒక ఆసియాజాతియుని పిల్లమీదిగా పోగా, ఒక ఆఫ్రికాజాతీయుల గుంపు ఆ ఆసియాజాతీయుని స్పృహతప్పేటట్లు కొట్టినట్లు నేటి ప్రకటన తెలియజేస్తున్నది.

ఒక రొట్టెల దుకాణంలో పనిచేస్తున్న ఆసియాజాతీయుడైన ఒక పురుషునిపైకి, ఒక స్త్రీపైకి ఒక ఆఫ్రికాజాతీయుడు దాడిచేసి, ఇద్దరిని గాయపరిచాడు. దొంగతనం ఈ చర్యలో ఉద్దేశమని భావిస్తున్నారు.

శాసన మండలిలో, ఆసియా సభ్యుడైన శ్రీ నారాయణ్‌సింగు మంగత్ మాట్లాడుతూ, ఆసియాజాతీయులను కాపాడే సామర్థ్యం కెన్యా పోలీసులకు లేకుండా పుందని అన్నారు.

ఆయుధాలబిల్లు చర్చ సందర్భాన మాట్లాడుతూ, మారుమూలప్రాంతంలో వున్న ఆసియా అంగడీవానికి ఆత్మరక్షణకుగాను తుపాకీ వుండాలనీ, గలభాఏర్పడినసమయంలో ఉపయోగించడానికిగాను నలుగురు, ఐదుగురిని ఎన్నికచేసి, వారికి ఆయుధాలనివ్వాలనీ ఆయన తెలియజేశారు.

ఈబిల్లు ఆయుధాలను కొనడాన్నీ, భద్రపరచడాన్నీ ఖాయిదాచేస్తున్నది.

ఆంతరిక భద్రతమంత్రి శ్రీ ఆంథోని శ్వాన్ మాట్లాడుతూ, ఆయుధంకోసమని ఆయుధాన్ని కలిగివున్నవానిపైనే దాడిచేసిన సందర్భాలు అనేకం వున్నాయని హెచ్చరించారు.

మెయిలుకు అదనంగా తగిలించే పెట్టె

గూడూరునుండి వుండాలని

రైల్వే వినియోగదార్ల సూచన

నెల్లూరు, జనవరి 6:—

నెల్లూరుజిల్లా రైల్వే వినియోగదారుల సంఘ కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ శ్రీ సి. రామకృష్ణ అధ్యక్షతన జరిగినప్పుడు డివిజనల్ సలహా సంఘానికి తమ ప్రతినిధిగా కార్యదర్శి శ్రీ సి. వి. సుబ్బారావు యెన్నికైనారు.

నెల్లూరు స్టేషన్ సలహాసంఘంలో శ్రీసుబ్బారావు స్థానానికి శ్రీరామకృష్ణను యెన్నుకున్నారు.

మద్రాసు—హౌరా మెయిలుకు అదనంగా తగిలించే మూడవ తరగతి బోగీని బిట్రగుంట నుండి బదులు గూడూరు నుండి తగిలించాలని దక్షిణ రైల్వే అధికారులను కోరుతూ తీర్మానించారు. రాదర్లపాడు స్టేషన్‌లో ప్రయాణీకుల రాక పోకలకు బుకింగ్ సౌకర్యాలు యేర్పాటు చేయాలని, బిట్రగుంట స్టేషన్‌లో ప్రయాణీకులు స్నానం చేయుటకు సౌకర్యాలు యేర్పాటు చేయాలని కూడా అధికారులను కోరుతూ తీర్మానించారు.

సమావేశం ప్రారంభంలో సభ్యుడు శ్రీ యం. వెంకట్రావు (గూడూరు) అకాల మరణానికి సంతాపం ప్రకటించారు.

ఏపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 7:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	152.75
ఇండియన్ ఇనుము	రు.	22.70
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	761.00
బంగారం (మాఘం)	రు.	128.67
వెండి (మాఘం)	రు.	214.00
ఆముదాలు (మే)	రు.	168.37
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	197.00
లిన్‌సీడ్ (మే)	రు.	34.44
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	211.58
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		41.28

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 7:—

	రూ. న.పై.
బంగారం మూసా	128.00
సావరిన్	83.25
వెండి 100 తు.	214.00
వెండి 1 తు.	2.12

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 7:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	180.00
పీనట్	176.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడీ	347.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరుపత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	325—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్వీలన్ ఎం. ఎస్.	42—50
రాజా బ్రాండ్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	25—75

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 7:—

సావరిన్ (చిల్లర ధర)	84-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	129-8-0
మూసా బంగారంరెడీ (తులం)	126-12-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	215-8-0
,, (చిల్లరధర 1 (తులం)	2-3-0

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 7:—

బంగారం రెడీ	రు 128—5—0
,, ఫార్వర్డు	128—15—0
వెండి రెడీ	212—14—0
,, ఫార్వర్డు	214—8—0
సావరిన్	81—10—0

మైసూరు, జనవరి 7:—

అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాల సందర్భంలో కళాశాలలకు రెండు వారాలపాటు శెలవులు యివ్వడంవల్ల విశ్వ విద్యాలయ పరీక్షలను ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి 18వ తేదీకి మైసూరు విశ్వవిద్యాలయం సిండికేటు మార్చు చేసినట్టు ప్రకటించారు.

5వ తేదీన జరిగిన సిండికేటు సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది.

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

తుని సమీపంలో అగ్ని ప్రమాదం

134 గుడిసెలు ఆహుతి

హైదరాబాద్, జనవరి 7:—

బయ్యపురెడ్డి (తుని) గ్రామంలో 4 వ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదంలో 134 గుడిసెలు, ఒక ఆవు దూడతోపాటు కాలిపోయాయి.

సుమారు 32,000 రూపాయల విలువగల ఆస్తి యిందుమూలంగా నష్టమైందని తెలుస్తోంది.

గయా కాంగ్రెసు సభ్యులకొట్లాట

12 మందికి గాయాలు

గయా జనవరి 7:—

జిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకొనడానికి రాజేంద్ర ఆశ్రమంలో గయ కాంగ్రెసు సంఘం సమావేశమయిన సందర్భంలో వివాదం రేగడంలో జరిగిన పోట్లాటలో 12మంది కాంగ్రెసు సభ్యులకు గాయాలు తగిలాయి. వెంటనే పోలీసులువచ్చి ప్రశాంతత చేకూర్చారు. వచ్చి ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు పోలీసు సిబ్బంది ఏర్పాటయింది. కార్యవర్గ సభ్యుల ఎన్నిక నిరవధికంగా వాయిదా వేయబడింది.

శ్రీ కుమార్ గంగాప్రసాద్ సింగు ఎన్నికల నిర్వహణలో తనని అధికారిగా ప్రకటించు కొన్నప్పుడు కొందరు కాంగ్రెసుసభ్యులు సవాలు చేయడంతో కొట్లాట ప్రారంభమయింది. శ్రీ సింగుకు వ్యతిరేకులు కొందరు ప్రత్యర్థులుగా తయారయ్యారు. వివాదాలతో ప్రారంభమైన సంభాషణలు కొట్లాటక్రిందికి మారాయి.

ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నట్టు తెలుస్తోంది.

చైనా - ఇండోనీషియా సంప్రదింపులు

జకార్తా, జనవరి 6:—

విదేశ వ్యాపారులను ముఖ్యంగా చైనా వారిని—ఇండోనీసియా పంపుస్తున్న తీరు విషయమై ఇండోనీసియా, చైనాల మధ్య జరుగుతున్న సంభాషణలలో "హెచ్చా అభివృద్ధి" సాధన జరిగినట్టు వేదిక్కడ ప్రకటించారు.

రమ్యమైన 5 వ వారం

శీలామహల్ - విశాఖపట్నం

నేటినుండి విడుదల

శేషమహల్ - గుంటూరు

అత్యంత ప్రజాదరణపొందిన

దిల్ దేకే దేఖో

ఫిల్మాలయావారి హిందీ చిత్రం

అతి త్వరలో

విజయమహల్ - నెల్లూరు

సత్యగారి - కాకినాడ

డాక్టరుగా వుండండి !

ఇంటివద్ద వున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజినుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

టెండరు నోటీసు

ఫిబ్రవరి 1960 లో జరుగబోవు ఏ. సి. సి. క్యాంపునకు యీ దిగువ నుదహరించిన సామాగ్రి కంట్రాక్టు పద్ధతిని సరఫరా చేయుటకు క్యాంపు కమాండెంటు వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు జనవరి 24 వ తేది పుదయము 10 గంటల లోపుగాని అంతకు ముందుగాని 13 ఆంధ్ర ఇంజనీరింగు ప్లాటూన్ యన్. సి. సి. కమాండింగుఆఫీసరు కేరాఫ్ ఇంజనీరింగు కాలేజి, కాకినాడ, వారికి అందజేయవలెను.

500 మంది క్యాడెట్లకు 10 దినములకు భోజనమునకు సరిపడు యీ క్రింది పదార్థములు, కొత్తపేటతాలూకా, నరేంద్రపురము, బోర్డు హైస్కూల్‌లో జరుగు క్యాంపువద్ద డెలివరీ చేయవలసి యున్నది.

క్యాంపు తేదీలు:

8—2—1960 నుండి 17—2—1960 వరకు.

స్థలము :

బోర్డు హైస్కూల్, నరేంద్రపురము, కొత్తపేట తాలూకా, తూర్పుగోదావరిజిల్లా.

సామాగ్రి :

బియ్యము, పప్పుదినుసులు, పండ్లు, పాలు, కూరగాయలు, మాంసము, కిరోసిన్‌నూనె, కట్టెపుల్లలు వగైరాలు.

పూర్తి వివరములు, నిబంధనలు జనవరి 20 వ తేదీలోపుగా 4 ఆంధ్ర బెటాలియన్ యన్. సి. సి. ఆఫీస్‌యేటింగు కమాండింగు ఆఫీసరు వారిని కలసికొని తెలిసికోవచ్చును. ఇందుకుగాను రెండు రూపాయలు చెల్లించవలెను. సదరు రెండు రూపాయలు తిరిగి వాపసు చెల్లించబడదు.

(సం.) యస్. సి. శ్రీవత్సవ.

మేజరు, క్యాంపు కమేండెంటు,

ఏ. సి. సి. లేబర్ అండ్ సోషల్ సర్వీసు.

క్యాంపు, నరేంద్రపురము, కాకినాడ.

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

80 పేజీలు 25 న. పై.

13-1-60 సంక్రాంతి సంచికలో

పండుగపూజ - త్రివర్ణముఖచిత్రం

కవిత :

పండుగపిలుపు .... తంగిరాల

పండుగ .... శిల్పశ్రీ

స్వాగతం .... తిప్పావఝుల వెంకట్రామయ్య

ప్రేమపిలుపు .... జి. చూడామణి

రైతుపాట .... మొక్కపాటి కృష్ణమూర్తి

నాటికలు

కర్పూర వసంతరాయలు .... సి నారాయణరెడ్డి

పంకజాక్షి .... సోమర్‌సెట్ మామ్

రవళి

సహృదయులు .... శీలా వీర్రాజు

కథలు

అనుకోని సంఘటన .... కొమ్మూరి పద్మావతీదేవి

సీతన్న సాక్ష్యం .... మునిమాణిక్యం నరసింహారావు

అంతర్లాపి .... కాళ్లూరి నాగేశ్వరరావు

వస్త్రాపహరణం .... భానుమతీ రామకృష్ణ

త్రివేణి .... అమరేంద్ర

మధుపర్కాలు .... రాపూరు వెంకటసత్యనారాయణరావు

షచ్చినా చావని చందు .... మొక్కపాటి నరసింహశాస్త్రి

వెన్నెలమెట్లు .... 'రాఘవ'

వివిధరచనలు

మల్లినాథ పురాణం

కళానిర్మాతలు .... కాశ్యపి

కళాపూర్ణోదయం .... ధూర్జటి

తిరుపతి సిదర్శనాలు .... వసంత

పట్టాభిగారి ప్రజ్ఞా పాండితి.... ఉప్పులూరి సుబ్బారావు

ప్రమదావనం

సంక్రాంతి సంచిక .... మాలతీచందూర్

పండుగ - పడుచులు .... చిట్టిపోలు లక్ష్మి

ముగ్గులు .... కె. సుందరి

అగ్గిపెట్టెలతో చర్చి .... తంగిరాల జానకి

ఉలెన్‌హ్యాండ్‌బాగ్ .... జి. యస్. వాణి

జవాబులు ....

వంటలు వార్పులు

జి సీతాదేవి, ఎం అమృతవల్లి రామారావు, వి సుభద్రాదేవి, బి పద్మావతి, మిసెస్ మూర్తి, బి కమల, వై సావిత్రి, డి. సుగంధం, కె. రాజ్యలక్ష్మీజనార్దనం, డి. సీతారత్నం.

ముగ్గులు - డిజైనులు

ఎ. లక్ష్మీకాంతం. వై. ఎ. సుశీల, గొట్టిపాటి లీలావతి, జి యస్. ఆర్యాణి, ఎ రేఖాసుందరి, తంగిరాల జానకి.

చిత్రప్రభ

మన మహానటుడు - బి యస్. రామారావు, అంజలీదేవి, ఆదినారాయణరావుగార్లతో పాలగుమ్మి పద్మరాజుగారి ఇంటర్వ్యూ 'కాళిదాసు', 'శాంతినివాసం', 'నమ్మినబంటు' చిత్రాలఫొటోలు.

ఫొటోలు - చిత్రాలు ;

కోనేటి అప్పలస్వామి, కుమారి డి. వీణ, ఏ. యల. కాంతారావు వెనిగళ్ల సుబ్బారావు, ఎ. వి. వి. నరసింగరావు, ఎ. వి. యస్. యన్ శాస్త్రి, వెల్లటూరి పూర్ణానందశర్మ.



THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి: 23 — సంచిక: 9
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: శనివారం
9-1-1960

'సంస్కృతి పరుడు'

బెంగుళూరు, జనవరి 7—
సుస్థిరమైన ఉదాత్త జీవిత విలువలను సోదరమానవుల ముందుంచి, ప్రచారించేసి, తద్వారా ఇతర మానవ సంఘాల సంస్కృతివికాసానికి తోడ్పడేవారే సంస్కృతిపరు లని విశ్వ విద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్ ముఖ్ నేడిక్కడ నిర్వచించారు.

"చైనా ప్రధానితో సమావేశం ప్రస్తుతం సంభవం కాదు"

అయితే, అలాంటి ప్రతిపాదనను అసలే త్రోసిపుచ్చనని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

ఇండియా, చైనాల దృక్పథాలలో సమాధాన వైఖరి కానరావడం లేదని ఒప్పుకోలు

న్యూఢిల్లీ, జనవరి 8:—

చైనా ప్రధాని చౌ ఎన్-లై తో సమావేశాన్ని తాను త్రోసిపుచ్చక పోయినప్పటికీ, ప్రస్తుతంలో అలాంటిఆలోచన ఏమీలేదని ప్రధాన మంత్రి నెహ్రూ ఇవ్వాళ తన మాసవారీ పత్రికా సమావేశంలో తెలియజేశారు.

చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ తాజాగా పంపిన పత్రం పరిశీలింప బడుతున్నదని, దానిని గురించి ఇప్పుడు తానేమీ చెప్పనని ప్రధాని నెహ్రూ అన్నారు.

"భారతదేశం, చైనాల మధ్య ఖరులపంథ్య చైనా పత్రం "తీవ్ర వ్యత్యాసాన్ని" సూచిస్తున్నదని, "సమాధాన వైఖరి కన్పించటం లేదని" నెహ్రూ అంగీకరించారు. అయినప్పటికీ, ప్రస్తుతం, ప్రభుత్వం సమాధానాన్ని పంపిస్తున్నది.

నెహ్రూ, చౌ ఎన్-లైల సమావేశానికి అవసరమైన పరిస్థితులుగా ఏవైనా షరతులు భారతప్రభుత్వం నిర్దేశిస్తుందా అని వేసిన ప్రశ్నకు ప్రధానమంత్రి నెహ్రూ, ఈవిషయమై భారత ప్రభుత్వం ఇదివరలో పంపిన లేఖను దృష్టికి తీసుకొనివచ్చి, "అలాంటి షరతులు ఏవైనా విధించటం సమంజసమని నేను అనుకోను" అనిఅన్నారు.

లడక్ ప్రాంతంలో చైనీయులు ఇంకా చొచ్చుకొని వచ్చినట్లు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలపట్ల ప్రధాని నెహ్రూ తన సందేహాన్ని వెల్లడించారు. అయితే చైనీయులు వారాక్రమించుకున్న ప్రస్తుత ఆక్రమణలో స్థిరపడ్డారని చెప్పజాలము అని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు:

"నేను ప్రస్తుతం ఏలాంటి సమావేశాన్ని సూచించటంలేదు, అయితే అలాంటి సమావేశాన్ని త్రోసిపుచ్చటంలేదు. అది పరిస్థితులపై ఆధారపడి వుంటుంది. మేము, మాకు సహాయభూతంగా ఏలాంటి అవకాశాలనైనా వినియోగించుకోకుండా వుండమని నేను ఆశిస్తున్నాను. అలాంటి దానిని (సమావేశాన్ని) నేను త్రోసిపుచ్చను. అయితే ప్రస్తుతం అలాంటిదేదీ ఆలోచనలో లేదు. అలాంటి సమావేశం ఎప్పుడు ఎక్కడ, ఏ పరిస్థితులలో జరుగుతుందో ఖచ్చితంగా చెప్పటం కష్టం"

సరిహద్దు వివాదంపై చైనా పంపిన తాజా పత్రం వాదయుక్తంగా యున్నదని, అది ఇప్పుడు పరిశీలింపబడుతున్నదని, దానికి త్వరలోనే సమాధానం పంపబడుతుందని నెహ్రూ అన్నారు. "ఈ విషయమై నేను చెప్పదలిచిందేమీ లేదు. మా వాదనకు సంబంధించి, మా అభిప్రాయాలు మీకందరకూ విశదమే.

(ప్రశ్న: ఇదివరలో మాదిరిగానే, ప్రస్తుత తాజాపత్రం సమాధానమార్గం కన్పించకుండా పోవటంగాని లేక అవకాశం తగ్గటంగాని జరిగింది. క్రిందిస్థాయిలో అధికారుల సంప్రదింపులు జరిపేందుకు ఇదివరకు లేనందున, ఉన్నత

(మిగతా 3 వ పేజీలో)

భాక్రాడాం ప్రమాదంపై దర్యాప్తు

ఐదుగురు ఇంజనీర్లతో సంఘం నియామకం

చండీఘర్, జనవరి 7:—
గత ఆగస్టులో భాక్రాడామ్ ఛేంబరు పగులు చూపటానికి కారణాలను దర్యాప్తు చేసే నిమిత్తం, పంజాబు గవర్నరు, భాక్రా కంట్రోలు బోర్డు అధ్యక్షుడూ అయిన శ్రీ ఎన్. వి. గాడ్గిల్ 5 గురు ఇంజనీర్లు గల ఒక సంఘాన్ని నియమించారు. ప్రణాళికా సంఘం సభ్యుడు డాక్టర్ ఏ. ఎన్. ఖోస్లా ఈ సంఘానికి అధ్యక్షుడుగా వుంటారు. 3 నెలలలోగా ఈ సంఘం నివేదికను సమర్పిస్తుంది. ప్రధానకార్యాలయం చండీఘర్‌లో వుంటుంది. ఈ సంఘం సభ్యులు రాజస్థాన్ కాల్వల ప్రణాళిక అడ్మినిస్ట్రేటరు శ్రీ కున్వర్ జైన్, హిరాకుడ్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎం. ఎస్. తిరుమలై అయ్యంగార్, రిహండ్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ పి. సి. మిత్రా, కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం సభ్యుడు శ్రీ కె. ఎల్. రావు.

హెయిస్టు ఛేంబరు దెబ్బతిని ఎడమవైపు నదరు హౌసెను వరద ముంచెత్తటం, నష్టం జరిగిన తర్వాత, జరగక మునుపటి సంఘటనలను గురించి వీరుదర్యాప్తు చేస్తారు. ప్రస్తుతకర్తవ్యాలగురించికూడా వీరుసలహాలిస్తారు.

భీమునిపట్నం ఉపఎన్నిక

హైదరాబాద్, జనవరి 8:—
విశాఖపట్నం జిల్లా భీముని పట్నం నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరుగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. విజయరామరాజుకు పోటీగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నిలబడుతున్నారు.

నామినేషన్లు వేసిన ఏడుగురిలో నలుగురు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకున్నారు. సోషలిస్టు సభ్యుడు శ్రీ జి. జగన్నాథరాజు మరణంవల్ల యీఖాళీ ఏర్పడింది.

ఇపుడు పోటీ చేస్తున్న అభ్యర్థులు శ్రీ పి. వి. విజయరామరాజు (కాం), శ్రీ పి. నరసింగరావు, శ్రీ ఆర్. మజుందార్, శ్రీ టి. వి. స్వామి (స్వతంత్రులు). జనవరి 28 న ఎన్నికల పోలింగు జరుగుతుంది.

పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి

బాన్, జనవరి 7:—
పశ్చిమ జర్మనీ విదేశ మంత్రి డాక్టర్ హెన్రిచ్‌వాన్ బ్రెంటానో ఈ వసంతకాలంలో భారత, పాకిస్తాన్ దేశా సందర్శించాలనుకుంటున్నట్లు పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖోద్యోగులు తెలియజేశారు.

డాక్టర్ వాన్ బ్రెంటానో భారతదేశపు ఆహ్వానాన్ని కూడా స్వీకరించారని అయన తెలియజేశారు.

అయితే ఆయన ఏతేదీన బయలుదేరుతారో నిర్ధారణ కాలేదని కూడా వీరుఅన్నారు.

మధ్యపసిఫిక్ లో రష్యా రాకెట్ ప్రయోగాలు

కొద్దిరోజులలోనే ప్రారంభం కాబోతున్నట్లు ప్రకటన

మాస్కో, జనవరి 7:—
సౌర మండల గ్రహయాత్రలకు పూనుకొనడానికి నిర్మించిన శక్తివంతమైన కొత్త రాకెట్ ఒకదానితో మధ్యపసిఫిక్ ప్రాంతంలో కొద్దిరోజులలో పరీక్షలు జరపడానికి రష్యా ఏర్పాటులు చేసుకుంటున్నది. అంచెలవారీగా ప్రయాణంచేసే రాకెట్ ఇది.

పరీక్షలు జనవరి 15 ఫిబ్రవరి 15 మధ్యకాలంలో జరుగుతాయనిసోవియట్ వార్తా సంస్థ ప్రకటించింది.

హవాయి, ఫిజీ ద్వీప సముదాయాల మధ్య ఈ పరీక్షలు జరపాలని స్థల నిర్దేశం జరిగిందనీ, ఇతర దేశాల ఓడలు, విమానాలు ఆప్రాంతానికి దూరంగా వుండవలసిందని ఈప్రకటనలో తెలియజేశారు.

భూగోళాన్నుంచి బరువైన ఉపగ్రహాలను పంపించడం, సౌర మండల గ్రహ యాత్రలు ప్రారంభించడం కోసం మరింత శక్తివంతమైన రాకెట్టును నిర్మించటం చేయడానికి సోవియట్ నిపుణులు ప్రస్తుతం పూనుకున్నారు.

సోవియట్ వార్తా సంస్థ ఇలా ప్రకటించింది: "అత్యంత లక్ష్య శుద్ధితో ప్రయాణం చేయగల రాకెట్‌ను నిర్మించే ఉద్దేశంతో ప్రయోగాలు 1960 తొలి మాసాలలో జరగ బోతున్నాయి. రాకెట్ ప్రయాణం తుది.

పసిఫిక్ మహా సముద్రపు మధ్య ప్రాంతంలో ఓడలువిమానాలరద్దీ గాని, చేపలుపట్టే వారిరద్దీ గాని వుండే ప్రాంతాలకుపెద్దగా ఈప్రయోగాలు జరుగుతాయి" రాకెట్‌లో కడపటి విభాగం ఎక్కడ పడుతుందను కుంటున్నారో ఆప్రదేశపు అక్షాంశ రేఖ, రేఖాంశరేఖా వివరాలను తెలియ జేసిన మీదట ఆ ప్రకటనలోఇంకా ఇలా వుంది:

"అవసరమైన నౌకాంతలు నోడరించడం కోసం సోవియట్ నౌకాదళపు ప్రత్యేక నౌకలను ఈప్రాంతానికి పంపించడం జరుగుతుంది.

"మొదటి ప్రయోగాలు జనవరి 15 ఫిబ్రవరి 15 మధ్య కాలంలో జరుగుతాయి.

నడకపోటీలో కొత్త రికార్డు

లండన్, జనవరి 6:—
ఎడింబర్గునుండి లండన్ మధ్యగల 373 మైళ్ల దూరం ఆరురోజులు, ఒక గంట, ఒక నిముషంలో నడచి బర్మింగుహాముకు చెందిన 22 సంవత్సరాల బ్రిటిష్ యువకుడు టెర్రీ హేవుడ్ కొత్తరికార్డును స్థాపించాడు.

అమెరికా విస్మయం

వాషింగ్టన్, జనవరి 7:—
మధ్య పసిఫిక్‌లో ఒక కొత్త రాకెట్‌ను ప్రయోగించాలని అనుకుంటున్నట్లు సోవియట్ యూనియన్ చేసిన ప్రకటన అమెరికాధికారులు విస్మితులయారు.

రష్యావారికి ఆరులక్షలు, యేడు లక్షల పౌండ్ల తోదన శక్తిగల రాకెట్లు వున్నాయని ఇంతకు పూర్వం అనుకొనడం జరిగిందనీ, కాని ఇంతకంటే ఇంకా ఎంతోఎక్కువశక్తిమంతమైనవే వారికున్నాయని దీని అర్థమనీ రాకెట్‌నిపుణులు అన్నారు.

"తమ కొత్త రాకెట్ సవ్యంగా పనిచేస్తుందని తెలియకపోతే రష్యావారీ ప్రకటనచేసేవారు కారని మనం ఖాయంగా నమ్మవచ్చు"నని జాతీయ ఆకాశ మహాకాశయాన నిర్వహణ సంస్థ ఉద్యోగి ఒకాయన అన్నారు.

"ఈ రాకెట్ ప్రయోగాన్ని ఎక్కడినుంచి జరుపుతారో తెలుసుకునేమార్గం లేదు. కాని, ఆ రాకెట్ ఎక్కడ పడాలో దానికి ఎంతో దూరాన్నుంచి ఈ ప్రయోగం జరుగుతుందని ఈస్పష్టమవుతున్నది.

అమెరికాలో చేనేత వస్త్రాలకు నకిలీ

భారత కాన్సల్ జనరల్ శ్రీ గోపాల మీనన్ విమర్శ

న్యూయార్క్, జనవరి 7:—
అమెరికాలో వస్త్రాల ఉత్పత్తిదారులు, వర్తకులు భారతదేశంలో తయారుకాని వస్త్రాలను "ఇండియాలోని మద్రాసులో తయారైనవి", "ఇండియాలో రంగు వేయబడినవి." అంటూ అమ్ముతున్నట్లు అఖిలభారత చేనేతబోర్డు అమెరికా ఫెడరల్ ట్రేడ్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిందని న్యూయార్క్‌లోని భారత కాన్సల్ జనరల్ శ్రీ గోపాలమీనన్ నేడు పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నాడు.

బోర్డు ఫిర్యాదుపట్ల అమెరికన్ ట్రేడ్ కమిషన్ సానుభూతిభావం వెలిబుచ్చిందని, భారతదేశపు చేనేతవస్త్రాల ఎగుమతులను అమెరికన్ ప్రభుత్వం యితర ప్రయివేటు సంస్థలు కూడా ప్రోత్సహించినవని, అమెరికన్ ట్రేడ్ కమిషన్ త్వరలో తగు చర్యలు తీసుకొనక పోయినట్లయితే భారతదేశం అమెరికన్ మార్కెట్టును నష్టపడవలసి వుంటుందని, చాలగు పెద్ద అమెరికన్ వాణిజ్య సంస్థలు మిల్లుగుడ్డను అసలు భారతీయ వస్త్రాలకంటె గజానికి 50 సెంట్లు తక్కువకు అమ్ముతున్నారని కూడా ఆయన అన్నాడు.

అమెరికా బడ్జెటు

420 కోట్ల డాలర్లు మిగులు వుండవచ్చునని ఐక్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 7:—
ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇవాళ కాంగ్రెసులో మాట్లాడుతూ, జులై మొదటి తేదీనుంచి ప్రారంభమయే ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర బడ్జెటు మొత్తం అంతా కలిసి 7,980 కోట్ల డాలర్లు వుంటుందని తెలియజేశారు. వ్యయాన్ని మించి ఆదాయం 420 కోట్ల డాలర్లు వుంటుందని ఆయన జోస్యం చెప్పారు.

ఆదనపు ఆదాయం వుంటుందని అంచనా జరిగినట్లు ఆయన తెలియజేయగా సభ్యులు బిగ్గరగా హర్షధ్వానాలు చేశారు.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లు గల ప్రదేశాలలోను	పోస్టుద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలకు	7 00	7 90
6 నెలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద జూట్ మిల్లులకు స్పిన్నింగు అండ్ వీవింగు సూపర్‌వైజర్లు కావలెను. అభ్యర్థులు తెలుగు మాట్లాడగలిగి ఉండవలెను. అర్హతలు, అనుభవమునుబట్టే జీతం ఇవ్వబడును. వయసు మొదలైన వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపవలెను. బాక్సు నం. 18 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద జూట్ మిల్లులో అసిస్టెంటు లేబర్ వెల్‌ఫేర్ ఆఫీసరు ఉద్యోగానికి ఆంధ్రప్రదేశ్ వెల్‌ఫేర్ ఆఫీసర్ల రూల్సు ప్రకారము అర్హతలు కలిగివున్నవారినుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. అభ్యర్థులు తెలుగు తెలిసి ఉండవలెను. ప్రారంభవేతనం నెలకు రు 250 — పూర్తి వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపవలెను. బాక్సు నం. 17 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

పిఠాపురం మునిసిపాలిటీ

మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల చట్టము క్రింది స్టాట్యుటరీ రూల్సు ప్రకారం వివరింపబడిన అర్హతలుగల అభ్యర్థుల నుండి పబ్లిక్ వర్క్సు మేస్త్రీ ఉద్యోగమునకు దరఖాస్తులు తే 25—1—60 తేదీ సా. 4 గంటలవరకు దాఖలు చేసికొనబడును. దరఖాస్తు వెంట ఫీజు క్రింద రు 1 లు స్టాంపులు అర్జీదారుడు పిఠాపురం మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరు అండు కమిషనరుగారి పేరున పంపవలెను.

(సం) సి. శీతారామయ్య,
స్పెషల్ ఆఫీసరు అండ్ కమీషనరు.

ప్రకటన

కంబూరు పంచాయితీ

కంబూరు పంచాయతీ ప్రసూతి కేంద్రములో మంత్రసానిగా నెలకి 1కి అలవెన్సులుతో రూ 40— లు. జీతముపై పనిచేయుటకు అర్హతగలవారు తే. 16—1—60 వ తేదీ లోపుగా ఈ దిగువ సంతకము చేసినవారికి దరఖాస్తులు పంపుకోవచ్చును. ప్రస్తుతము ఈ పోస్టు తాత్కాలికము. ఇవాను పర్మినెంటు కావచ్చును. స్వంత ఖర్చుపై ఇంటర్వ్యూకు రావలసి యుండును.

(సం.) కె. వెంకటసుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

వస్త్రములు

ఆధునిక దుస్తులకు ప్రసిద్ధిచెందిన చోటు మావద్ద 100, 80, 60, 40 నంబర్లలో [illegible] గ్యారంటి, గట్టి జారు, అందమైన డిజైన్లు, కండ్లకు మెరుపు మిట్టుగొల్పే బార్డర్లు గల చీరల రకాలు, 20 నంబరులో 4మూరలు 4½మూరలు దోవతుల రకాలు తగుమిస్తే ధరలకు అమ్ముచున్నాము — కావలసిన వారికి వెంటనే వ్రాయండి. కవకావ్ పాళయం ఎస్. ఆర్. పి. చేనేత సహకార ఉత్పత్తి అండ్ విక్రయసంఘం లిమిటెడ్ నం. కె.1178 (పోస్టు) కవకావ్ పాళయం,(వయా)తిరుప్పూరు కోయంబత్తూరు జిల్లా, ద. ఇండియా.

టెండరు నోటీసు

ఈ దిగువ ఉదహరించిన పన్నులు వసూలు చేయుటకు తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా [illegible] పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తే 20—1—60 తేదీ సాయంత్రం గం 3 లవరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. తర్వాత వచ్చిన టెండర్లు అంగీకరించబడవు. [illegible] పైకం వసూలు చేయుటకు (31—3—60 వర్కు) కట్టవలసిన డిపాజిట్టు రూ 25 లు. ఇతర విషయములు పంచాయితీ ఆఫీసులో పనివేళలలో తెలిసికొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నోటీసు

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా [illegible] పంచాయితీకి ఈ దిగువ [illegible] పన్నులు వేయుటకు [illegible] 22—1—60 తేదీ సాయంత్రం గం. 3—00ల వరకు [illegible]

"[illegible] కేట్ విత్ యాక్సెప్టెన్స్".

(సం) [illegible] ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఇల్లు అద్దెకు

[illegible] పెద్ద [illegible] ఇల్లు అద్దెకు [illegible]. వివరములకు: [illegible] విజయవాడ — 2.

తిరుపతి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

తిరుపతి, జనవరి 7:— తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ స్నాతకోత్సవం ఫిబ్రవరి 6 వ సాయంకాలం జరుగుతుంది. ఉత్కళ్ విశ్వ విద్యాలయ ఉపకులపతి శ్రీ [illegible] స్నాతకోపన్యాసం [illegible]

వికారినామ సంవత్సరం
పుష్య శుద్ధ ఏకాదశి
1960 జనవరి 9 శనివారం
శుద్ధ ఏకాదశి రా. 8—13 గం. వరకు
కృత్తిక రా. 2—27 గం. వరకు
వర్జ్యం: ఉ. 1—6 ను. 2—51. ఉ.

ఆంధ్రప్రభ
1960 జనవరి 9, శనివారం

మెత్తని మాటల కొత్తదనం

"సరిహద్దు సమస్యల విషయంలో ఇండియా, చైనా దృక్పథాలకు అంతరం అత్యధికం. రెంటికి పొంతన కుదిరే అవకాశం కానరాదు. అందుచేత చైనీస్ ప్రధాని చేసిన సమావేశసూచనకు అంగీకరించే అవకాశం ప్రస్తుతం లేదు" అని ప్రధాని నెహ్రూ నేడు న్యూఢిల్లీ పత్రికావిలేఖరుల గోష్ఠిలో స్పష్టపరచడం సముచితమే.

చైనా ఇటీవల ఇండియాకు పంపిన లేఖనుబట్టి ఇంతకంటె భిన్నమైన నిర్ణయానికి రావడం సాధ్యంకాదు. చైనీస్ ప్రభుత్వం పంపిన సుదీర్ఘమైన కొత్త ఉత్తరంలో కొత్త అంశాలు నిజంగా ఏమాత్రం లేవు. సరిహద్దులను గురించి చైనీస్ ప్రధాని చౌ ఎన్-లై ఇదివరకనేకమారులు వల్లించిన విషయాలనే చైనాప్రభుత్వం తిరిగి ఏకరువుపెట్టింది. పాడిన దే పాటగా చైనా తన హక్కులను గురించి, తన శాంతికాముకతను గురించి మరింత వచోవైపుణ్యంతో వాదనలకు దిగింది. అంతకుమించి ఇండియా, చైనాలమధ్య వివాదాస్పదమైన సరిహద్దు సమస్యల విషయమై చైనా కొత్తగా చెప్పగలిగిందికాని, ఇండియా తెలుసుకోవలసింది కాని లనలదు. మెత్తని మాటలొక్కటే చైనా లేఖలోని కొత్తదనం.

చైనా, భారతదేశాల మధ్య ఏదిక్కునకూడా సరిహద్దులు ఏనాడూ నిర్ణయించబడలేదన్నదే ఇప్పటికీ చైనావాదం. వివాదగ్రస్తమైన సరిహద్దు ప్రాంతంనుంచి చైనా, భారత సైన్యాలురెండూ ఇరువైపులా 20 కిలోమీటర్లవరకు ఉపసంహరించాలన్నదే చైనా సూచన.

కాగా, స్వల్పమైన మార్పులకు అవకాశమున్నా, ఉభయ దేశాలమధ్య సరిహద్దులు చిరకాలంనుంచి స్పష్టంగా నిర్ణీతమైనవేనని ఇండియావాదం. ఇండియాకు చెందినట్టు సందేహానికి ఏమాత్రం ఆస్పదంలేని ప్రదేశాలనుంచి తన సైన్యాలను ఉపసంహరించవలసిన అవసరం లేదని ఇండియా అభిమతం.

మెక్‌మాహన్‌రేఖ ప్రాతిపదికగా సరిహద్దువివాదం పరిష్కారంకావాలని భారతదేశం కోరుతున్నది. మెక్‌మాహన్ రేఖ న్యాయశాస్త్రవిరుద్ధమనీ, ఎంతమాత్రం దానిని తాము ప్రమాణంగా పాటించబోమనీ చైనా పట్టుదలచూపుతున్నది.

ఎంత మెత్తగా చెప్పినా చైనావాదన సారాంశమిది: భారతదేశానికి చెందిన 42,000 చదరపుమైళ్ళ భూభాగాన్ని, ధూప దీప నైవేద్య పురస్సరంగా చైనాకు ఇండియా సమర్పించుకోవాలి. లడక్ మొదలైన ప్రాంతాలలో తన ఆక్రమణక్రిందగల భారత భూభాగాలనుంచి చైనా ఉపసంహరించుకొనడానికి సిద్ధంగా లేదు.

ఇరుదేశాల వైఖరులలో ఇంతటి తేడా కన్పిస్తున్నప్పుడు, రెంటి సమన్వయానికి కొంతవరకైనా మార్గం కానరానప్పుడు ఉభయరాజ్యాల ప్రధానులు సమావేశమై సంప్రదింపులు కొనసాగించడంవల్ల కలిగే లాభ మెంత?

పరస్పర సంప్రదింపులద్వారా వివాదాన్ని పరిష్కారం చేసుకోడానికి ప్రస్తుతం చైనా కాంక్షించడం సంతోషించదగిందే. ఉత్తరప్రత్యుత్తరాలలో, పత్రికాప్రచారంలో దానిధోరణి కొంత మార్పు చెందడంకూడా ముదావహమే. కాని, అది చాలదు. పరిష్కారసాధనకు తోడ్పడగల ప్రధాన సూత్రాలపై ఉభయరాజ్యాలకు ముందుగా సమాధానం కుదరాలి.

ఆటుతరువాతనే సంప్రదింపులు సఫలం కావడానికి అవకాశ మేర్పడగలదు. అందుచేతనే, పరిస్థితులు అనుకూలంగా కన్పించినప్పుడు, పరిష్కారావకాశం ఏర్పడినప్పుడు చైనీస్ ప్రధానితో సంభాషణలకు తాను సర్వసిద్ధమని భారతప్రధాని పునరుద్ఘాటించారు.

నెహ్రూ వెల్లడించిన పైరెండు వైఖరులకు వైరుధ్యం లేదు. సంప్రదింపులకు అనుకూల వాతావరణాన్ని కలిగించవలసిన బాధ్యత చైనాపైననే వున్నది. దానిని గుర్తించినప్పుడే మెత్తని మాటలలోగల చైనా చిత్తశుద్ధిని ఇండియా అంగీకరించడానికి సాధ్యం కాగలదు.

రివిన్యూశాఖలో జీతాల బకాయిలు

రివిన్యూ మంత్రివద్దకు తెలంగాణా గ్రామాధికారుల సంఘరాయబారం

హైదరాబాద్, జనవరి 8 — తెలంగాణా గ్రామాధికారుల సంఘం సాధారణ కార్యదర్శి జనవరి 3వ తేదీన రెవిన్యూ మంత్రి వద్దకు రాయబారం వెళ్ళి 'కాగజు జాబ్' వేతనాలను [illegible] మాచ్ కూలీలకూ సేట్ సింధీలకూ ఇవ్వవలసిన బాకీలు తీర్చివేయాలని కోరారు.

ముద్రితమైన ఫారాలూ, ఇతర కాగితాలూ సరఫరా చేస్తూన్నప్పుడు ఈ వేతనాన్ని తీసి వేయవచ్చును గానీ, ఒక్క [illegible] కాగితాలు మాత్రం ఇస్తున్నంత మాత్రాన ఈ వేతనాన్ని ఆపి వేయకూడదని, కార్యదర్శి రెవిన్యూమంత్రికి సూచించారు.

మాచ్ కూలీలకు, సేట్ సింధీలకూ చాలా మందికి జీతాలు చాలాకాలంగా బకాయి పడివున్నాయని కూడా ఆయన చెప్పాడు. ఈ బకాయిలను తీర్చటానికి చర్యలు తీసుకోకున్న వారినుంచి ప్రభుత్వాధికారులు భూమిసిస్తు ఖచ్చితంగా వసూలు చేస్తున్నారని అలా— కాకుండా వారికివ్వవలసిన జీతాలలో వారి శిస్తులను మినహాయించే ఏర్పాటు చేస్తే, బాగుంటుందని కూడా ఆయన సూచించాడు.

భీమవరం, జనవరి 7:— భీమవరం తాలూకా శుంగవృక్షంలో గ్రామంలో శ్రీ సాయి బాలవెంకట పాండురంగ సమాజం ఆధ్వర్యాన శ్రీరామ నామ సప్తాహ మహోత్సవం ఈనెల 9వగాయుతు 16తేదీవరకు అతి వైభవంగా జరుగుతుంది.

నూతన మంత్రివర్గంలో నలుగురు కొత్తవారు?

శ్రీ పి.వి.జి.రాజు, పి.రంగారెడ్డి, ఎన్.రామచంద్రారెడ్డి, పి. వి. నరసింహారావులు చేరే సూచన

"ఆంధ్రప్రభ విలేఖరి" హైదరాబాద్, జనవరి 7:—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ్యుల పక్షానికి నాయకుడుగాను, ముఖ్యమంత్రిగాను శ్రీ డి. సంజీవయ్య ఉండాలని అందరి అంగీకారంకుదరటంతో నూతన మంత్రివర్గసభ్యులెవరనే విషయంపై ఊహాగానం ప్రారంభమైంది.

శ్రీ డి. సంజీవయ్యను బలపరిచిన వారందరూ అనేక రకాల వూహాగానాలు చేస్తున్నారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ సంజీవయ్య పేరును సూచించారు గనుక మంత్రివర్గసభ్యుల ఏర్పాటు శ్రీ రాజు సలహాతో జరుగుతుందని అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ సంజీవయ్యను అందరూ బలపరిచారు గనుక వర్గ పరిమితులను వారు అధిగమించాలని మరి కొందరు అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవిని వీడటంతో సాధారణంగా వారి మంత్రివర్గం యావత్తూ దానంతట అది అంత మవుతుంది. నూతన మంత్రి వర్గం అధికారంలోకి వస్తుంది. ఇప్పటి మంత్రులలో కొత్త మంత్రి వర్గం సభ్యులుగా ఎంతమంది ఉంటారు? ఉండేవారు ఇప్పుడు వారు నిర్వహిస్తున్న శాఖలనే నిర్వహిస్తారా? కొత్త సభ్యులుండే పక్షంలో వారెవరు? ఆంధ్రా, తెలంగాణా మంత్రులు ఏ నిష్పత్తిలో ఉంటారు? ఇప్పుడు చర్చిస్తున్న ప్రశ్నలలో ఇవి కొన్ని.

శ్రీ పి. వి.జి. రాజు, శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ యన్. రామచంద్రా రెడ్డి, శ్రీ పి.వి. నరసింహారావుల పేర్లు ఈ సందర్భంలో వినిపిస్తున్నాయి.

శ్రీ సంజీవ రెడ్డి తమ మంత్రి వర్గాన్ని కనిపసభ్యులతో నడప గలిగారు; మంత్రి కావాలను కున్న వారిని ఎందరినో ఆట్లా ఆపగలిగారు. డిప్యూటీ మంత్రులను నియమించాలనే సూచనను త్రోసి పుచ్చారు. శ్రీ సంజీవరెడ్డి రంగం నుంచి తప్పుకోటంతో తిరిగి ఈ వాతావరణం ప్రారంభం కావచ్చు.

తెలంగాణా—ఆంధ్రుల మధ్య నిష్పత్తి 1:2 ఉండాలనే మొదటి నిర్ణయం ఆచరణలో పెట్టాలని కోరవచ్చు. ముఖ్య మంత్రి పదవి ఆంధ్రులకు ఇస్తే, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి తెలంగాణాకు రావాలని పట్టు పట్టవచ్చు.

తమ తరవాత వచ్చే ముఖ్య మంత్రికి ఈ సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి ఎట్టి సూచనా చేయతలేదని తెలుస్తూంది.

శ్రీ సంజీవయ్య ఈ విషయంలో రాజకీయ ఎత్తులకు లొంగక సదాచారాన్ని పాటిస్తారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఎన్. జి. వోల దృక్పథం మారాలి

శ్రీ సంజీవరెడ్డి హితవు

హైదరాబాద్, జనవరి 7— నాన్‌గెజిటెడ్ వుద్యోగుల సంఘం వర్తమాన దృక్పథం మారితేగానీ వారి పరిగణన పట్ల ప్రభుత్వ నిర్ణయ పునరాలోచన ప్రసక్తి లేదని ముఖ్యమంత్రి శ్రీనీలంసంజీవరెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి పదవీ విరమణ సందర్భంగా జరిగిన వీడ్కోలు సభలో, ఈ విషయంపై ప్రభుత్వం వుత్తర్వును మార్పవలసిందిగా రాష్ట్ర సెక్రటేరియట్ అధ్యక్షుడు కోరిన కోరికను ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఈ సంఘం చర్యలు తనకు చాలా బాధాకరంగా వున్నాయన్నారు. ప్రభుత్వవుద్యోగులుగా చేరిం తర్వాత, రాజకీయ నాయకుల్లా ప్రవర్తించకూడ దన్నారు. ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్న రాజకీయవేత్తలే ఈ ఆందోళనలను లేవదీస్తున్నారనే సంగతి తనకు తెలుసుననీ, ప్రభుత్వం వారికి సమాధానం చెప్పగలదు కానీ, విధివిధుల సభలుచేసి ప్రభుత్వాన్ని నిరసించే నాన్‌గెజిటెడ్ వుద్యోగులను సహించబోదనీ ఆయన చెప్పారు. ప్రభుత్వోద్యోగుల ప్రతిచర్యనీ ప్రజలు పరికిస్తుంటారనీ, అందుకే వారు చాలా జాగ్రత్తగా వుండాలనికూడా ఆయన చెప్పారు.

అయితే వారు వారిధోరణిని మార్చుకునేపట్ల ఈ విషయాన్ని గురించి సానుభూతి పూర్వకంగా ఆలోచించవచ్చు ననీ, ప్రభుత్వ గౌరవం, ఏ ఒక్క వ్యక్తిమీద ఆధారపడి వుండదనీ, అధికారి వుద్యోగులుగా కూడా ప్రభుత్వంలోని భాగస్థులేనని ఆయన చెప్పారు.

ప్రభుత్వ వుద్యోగులమీద తనకు ఎప్పుడూ గౌరవం వుందనీ వారిని గురించి శ్రద్ధ తీసుకొన్నాననీ ఆయన చెప్పారు.

'నిజాం సుగర్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపుదల

యంత్రసామగ్రి దెబ్బతిన్నందున

హైదరాబాదు, జనవరి 8 బోధన్ 'నిజాం పంచదార మిల్లు'లోని, మొదటి విభాగం ఈ నెల 6వ తేదీనుంచి పోయిందని 'నిజాం షుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ' అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి తెలిపారు. ఈ విభాగం ఉత్పాదన శక్తి రోజుకు 2,500 టన్నులు. ఈ నష్టాన్ని గురించి ప్రభుత్వం దర్యాప్తు చేయవలసిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

ఇంకా రెండు నెలలవరకూ ఫ్యాక్టరీలో పంచదారఉత్పత్తి ఆగిపోతుందనీ,అసలేపంచదారకు కరువుగా వున్న ఋతారుణంలో ఇది చాలా కష్టపరిస్థితి అని ఆయన చెప్పారు. ఉత్పత్తి నష్టమే గాక, దీనివల్ల చెరుకుపంట పండించే రైతులకు కర్మాగారం పనివారికి కూడానష్టం ఉందని శ్రీ ఎస్. బి. గిరి చెప్పారు.

నగరిలో మురుగు పారుదల పథకం

నగరి, జనవరి 7:— నగరి పంచాయతీ మురుగు పారుదల కాల్వల పథకానికి తొలి సారిగా శ్రీరామచంద్రుడు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ప్రారంభోత్సవంలో అధ్యక్షుడు శ్రీ ఎ. కె. వెంకటరమణ భారత్ సేవక్ సమాజ్ కన్వీనర్ శ్రీ టి. సుబ్రహ్మణ్యం గార్లు పాల్గొన్నారు.

రాజమండ్రిలో పాఠశాల శంకుస్థాపన

రాజమండ్రి, జనవరి 8:— ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ శ్రీ యం. పురుషోత్తమ పాయ్, వారి సతీమణితో ఈ పట్టణానికి ఇటీవల విచ్చేసి ఇన్నీసుపేట 19 వ వార్డులో పురపాలక ప్రాథమిక పాఠశాలావరణలో పాఠశాలనిమిత్తం కట్టబోయే భవనం నిర్మాణమునకు వేదోక్తంగా శంకుస్థాపన చేశారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. పురపాలక సంఘ కార్య నిర్వహణాధికారి శ్రీ కె. రామకృష్ణయ్య చౌదరి పాఠశాల నివేదికను చదివి వినిపించారు. పిమ్మట చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ నేటి విద్యావిధానాన్ని, బాలుర క్రమశిక్షణ, పౌరుల, ఉపాధ్యాయుల బాధ్యతల గురించి అమూల్యమయిన సలహాలనొసంగి, తమకు భవన శంకుస్థాపన జేయుభాగ్యమొసగినందులకు పురపాలకసంఘాన్ని అభినందించారు.

పిమ్మట అధ్యక్షుడు కలెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి ప్రసంగించిన తరువాత పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ జి. యన్. బాలాజీదాస్ వందన సమర్పణంతో సభముగిసింది.

"నటశేఖరుని నిష్క్రమణ"

నటశేఖర శ్రీ దేవరకొండ సుబ్బారావుగారు పరమపదించారనే వార్త అశనిపాతంలాగా వినిపించిం దీ రోజు.

శ్రీ సుబ్బారావు గారు అద్వితీయ ప్రతిభాసంపన్నులైన నటులు. ఆదర్శ పద్ధతులలో ఒక నాటక సంఘాన్ని స్థాపించి, సాంప్రదాయసిద్ధంగా నాటకాలను నడిపిన ప్రజ్ఞాశాలి.

బందరులో శ్రీ సుబ్బారావుగారు స్థాపించిన ఇండియన్ డ్రమెటిక్ కంపెనీ ఆంధ్రదేశానికి ఆదర్శప్రాయంగా చాలాకాలం నిలిచింది. తమ సంస్థ నొక పవిత్ర దేవాలయంగా నాటక కళను పూజించా రాయన. అటు వృత్తిపరం నాటక సమాజంలో మాత్రమే, నటులకు వేతనాలు కల్పించి కట్టుదిట్టమైన పద్ధతులలో సంఘాన్ని నడుపుతూ ఉండేవారు. దానికి పోషకులు జమీందారులు. ఇటు శ్రీ సుబ్బారావుగా రొక్కరే అలాటి సంస్థను నెలకొల్పగలిగారు. సమాజంలో వారందరికీ జీతాలిచ్చేవారు. ప్రతిరోజు సాయంత్రం పిల్లలు బడికి వచ్చినట్లుగా అంతా రిహార్సల్సు రూముకు వచ్చి తీరవలసిందే. ప్రతిరోజూ ఎక్కడ అడిగినిచ్చి అక్కడ పోర్షన్లు అప్పగించవలసిందే. అలాటి జాగ్రత్తతోఉండేవా రాయన. ప్రాంప్టరులేకుండా సమాజం నడిపిన ఖ్యాతి ఆయనకే దక్కింది. ఒక్క చిన్న నటుడు రాకపోతే సుబ్బారావుగారు నాటకం డేటు మార్చుకొని వారినద్ద వుచ్చుకున్న ఎడ్వాన్సు తిరిగి పంపిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

సుబ్బారావుగారిలో ప్రత్యేకత ప్రకటించిన సమయానికి తెర ఎత్తి నటుడు ప్రవేశించడం.. ఏ నటుల పేర్లు ప్రకటించారో, ఆ నటులందరూ ఒకరోజుముందుగా ఆ వూరు చేరడం.. అలా చేరారని టెలిగ్రాం అందితేగాని సుబ్బారావుగా రా వూరు చేరేవారు కారు.

సుబ్బారావుగారుహరిశ్చంద్రనాటకానికి పెట్టింది పేరు. వారంరోజులు ముందుగానే టిక్కెట్లు అమ్ముడు పోయేవి. ఆయన ఆ పాత్ర నటించడం వల్ల హరిశ్చంద్రుడు తిరిగి స్టేజి మీద జీవించాడని చెప్పుకునేవారు. ప్రతి నాటకానికి కన్నీటి వర్షం కురిసేది హాలులో. 'హరిశ్చంద్ర వ్రాసినందుకు ధన్యుణ్ణయ్యాను, శ్రీ సుబ్బారావు నటన చూచి' అని గ్రంథకర్త బలిజేపల్లి లక్ష్మీకాంతంగారు ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చి, ఆయన నాలింగనంచేసుకున్న సమయా లెన్నోవున్నాయట.

సుబ్బారావుగారిలో ఉన్న మరో ప్రత్యేకత— ఎవ రెంత డబ్బిస్తామని ఆశ పెట్టినా ఆయన తన బృందాన్ని విడిచి మరో జట్టుతో నాటకం వేసి ఎరుగరు. "సుబ్బారావు గారితో కలిసి నాటకం ఒక్కసారి వేస్తే" అనే అభిలాష తోటి నటులలో ఎంతమందికో ఉండేది. ప్రఖ్యాత నటులు శ్రీ స్థానం నరసింహారావుగారిచేత, చంద్రమతి వేయించి సుబ్బారావుగారిచేత హరిశ్చంద్ర భూమికను నిర్వహింపచేసి నాటకం చూడాలనే ఆకాంక్ష కలిగింది కొందరు పెద్దలకు. వారిని కలుసుకున్నారు. కాని, సుబ్బారావుగారు అందు కంగీకరించలేదు. 'నరసింహరావుగారు గొప్ప నటులు.వారి నటనాసామర్థ్యానికి నేనెప్పుడూ నమోవాకా లర్పిస్తూ ఉంటాను. కాని, మా కంపెనీ విడిచి నటించలేనా' అన్నారు శ్రీ సుబ్బారావుగారు. మీకు మరింత సొమ్మిస్తా మన్నారు. 'సొమ్ము అవసరమే గాని, ఆవిధంగా మాత్రం నాకు వద్దు' అన్నా రాయన.

సుబ్బారావు గారు హరిశ్చంద్ర, చంద్రహాస పాండవ ఉద్యోగ విజయాలు ఎక్కువగా ప్రదర్శిస్తూ ఉండేవారు. ఆంధ్రదేశం, నాలుగు చెరగుల నుంచి ప్రతినెలా కాంట్రాక్టులు వచ్చి పడుతూ వుండేవి. ఎక్కడికి వెళ్ళినా 'ఇండియన్ డ్రమెటిక్ కంపెనీ' అంటే మర్యాద, గౌరవం పుష్కలంగా లభించేవి.

ఆ తర్వాత ప్రస్తుతం ఫిలిం రచయితగా ఉన్న శ్రీ పింగళి నాగేంద్రరావుగారు 'ఇండియన్ డ్రమెటిక్ కంపెనీ' ఆస్థాన కవిగా వచ్చారు. నాగేంద్రరావు గారి రాకతో ఆ సమాజానికి నవోదయమైంది. సుబ్బారావు గారి ఆశయాలకు, అనుభూతులకు తగినట్లుగా వారు నాటకాలు రచించారు. నాగేంద్రరావుగారు రచించిన నాటకాలలో, 'వింధ్యరాణి' 'నారాజు' 'మరో ప్రపంచం' ముఖ్యమైనవి. అంతవరకు నాయికపాత్రను ధరిస్తున్న శ్రీ బండారు వెంకటేశ్వరరావుగారు సమాజంలోనుంచి వెళ్ళిపోవడంవల్ల శ్రీ తోట వెంకటేశ్వరరావుగారిని నాయికపాత్రధారణకు తర్ఫీదు ఇచ్చారు. వింధ్యరాణి ఆంధ్రదేశమంతటా విజయ విహారం చేసింది. నారాజులో నాగేంద్రరావు గారు నాటక రచనకే ఒక కొత్తబాట దిద్దారు. వారు సృష్టించిన అమూల్యమైన పాత్రలను డ్రమెటిక్ బృందం అద్భుతదానం చేసింది. నారాజు నాటకంలో 'తెలుగువారము మేము, తెలుగు దేశము మాది'—అన్న గీతం ఎంతో ప్రజాదరణ పొందింది. స్వాతంత్ర్యమైన గల ఆకాంక్ష, తెలుగుతనంమీదగల తీపి— రెండూ పెనవేసుకొని నాగేంద్రరావు గారి కలం సాగింది. ఆ పాత్రలకు ఉదాత్తమైన స్థితి కల్పించి శ్రీ సుబ్బారావు గారు ఒక్క పౌరాణిక నాటకాలలోనే కాదు సాంఘిక నాటకాలలో కూడా తగిన వైదుష్యం చూపగలమని తెలియజేశారు. ఈ రెండు నాటకాల తరువాత'మరో ప్రపంచం' అనే పక్తు సాంఘిక నాటకం ఒకటి నాగేంద్రరావు గారే రచించారు. అది కొద్ది ప్రదర్శనాలనే అందుకొంది. సుబ్బారావుగారు "ఉస్సార్" అనే హిందీ నాటకంలో కూడా నటించారు.

శ్రీ హరిప్రసాదరాయలుగారి అడుగుజాడలల్లో శ్రీ సుబ్బారావు తమ నాటక జీవితాన్ని సరిదిద్దుకొంటూ వచ్చారు. "ఆయన ఆదర్శజీవి" అని సుబ్బారావుగారు ఎన్నిసార్లో కృతజ్ఞతా సూచకంగా హస్తాలు తలకుతాకిస్తూ వుండేవారు. శ్రీ నాట్యకళాప్రపూర్ణ శ్రీ బళ్ళారి రాఘవాచార్యులుగారి నాయన ఉపాసనా దైవంగా భావించేవారు. వీ రిద్దరినీ ఒకేసారి స్టేజిమీద చూడాలని ప్రజలు పడిన ఉబలాటం కూడా ఫలించలేదు. చాలాకాలం క్రిందట బందరులో శ్రీ సుబ్బారావుగారికి గొప్ప సన్మానం జరిగింది. ఆనాడు గజారోహణోత్సవ సందర్భంలో, ఆ సభకు అధ్యక్షత వహించడానికి వచ్చిన రాఘవాచార్యులుగారి పాదాలకు ముందుగా శ్రీ సుబ్బారావుగారు నమస్కరించడం, ఆయన లేవదీసి కౌగలించడం మరువరాని విషయం. ఆనాటి సభకు అధ్యక్షపీఠ మలంకరించగానే శ్రీ రాఘవాచార్యులుగారు "సుబ్బారావుగారితో కలసి నాటకాలు వేయక పోయినా, ఈనాడు ఈవిధంగా ఇద్దరం ఈ స్టేజిమీద నిలబడటం ఎంతో ఆనందంగా వుంది. సుబ్బారావుగారిని ఏమని ఎక్కిన్నున్నారంటే నాటక కళాలక్ష్మి ఏమని ఎక్కిన్నున్నా రన్నంత సంతోషంకలిగి నే వచ్చాను. సుబ్బారావుగారు ఆదర్శ నటుడు. ఆదర్శ నాటక సమాజం నడిపిన ఘనత ఆయనకే దక్కింది." అని చెప్పి నటరాజశేఖర బిరుదు సమర్పించారు.

ఆనాటి మహోత్సవానికి ఆహ్వానసంఘ కార్యదర్శిగా వుండి—ఆ ఇద్దరు మేటినటుల సమావేశం చూచి పొందిన అనుభూతి మరువరానిదిగా నాలో నిలిచిపోయింది.

నాటక రంగాన్ని విడిచి ఫిలిం ప్రపంచంలో అడుగుపెట్టకూడ దనుకొన్న వారిని సైతం ఫిలింరంగం ఆశపెట్టి తీసుకు పోతుంది. అలాగే శ్రీ సుబ్బారావుగారుకూడా 'వింధ్యరాణి'లో నటించడానికి వెళ్ళారు. ఆ చిత్రం అంతగా దిగ్విజయంకాలేదు. అది సుబ్బారావుగారిని ఫిలింలోకానికి కానుక ఇవ్వకుండా తిప్పితీసుకొని వచ్చేసింది. శ్రీ నాగేంద్రరావుగారు మాత్రం ఫిలింరంగంలోనే నిలిచిపోయారు. సుబ్బారావు తిరిగి డ్రమెటిక్ కంపెనీని నడిపించలేక పోయారు. వృద్ధాప్యంకూడా ఒక కారణం. దానివల్ల ఆ కంపెనీ జీవితం చాలావరకు ముగిసింది.

శ్రీ సుబ్బారావు మద్రాసులో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. ఆ మరుసటి సంవత్సరం వారి ప్రోద్బలంతో పరిషత్తును బందరుకు ఆహ్వానించాం. ఆ సంవత్సరం అధ్యక్షత వహించడానికి శ్రీ పుయ్యూరు కుమారరాజా వారిని ఆహ్వానించడానికి నేను, శ్రీయుతులు సుబ్బారావుగారు, నాగేంద్రరావుగారు వెళ్ళాం. "పరిషత్తును మీ చేతుల్లో పెడుతున్నాం" అన్నారు సుబ్బారావుగారు. ఇప్పటివరకు శ్రీ పుయ్యూరు కుమారరాజా గారే పరిషత్తుకు అధ్యక్షులు. సుబ్బారావుగారు ఆ సంస్థకు ఇప్పటివరకూ కార్యవర్గంలో వుంటున్నారు. నాటక పరిషత్తు ఉత్సవాల్లో పౌరాణిక నాటకాలక్కూడా పోటీలు ప్రత్యేకించి ఇటీవల ఏర్పాటు చేయబడ్డాయి. ఈ పోటీలను పరిశీలించి నిర్ణయించే పనితో సుబ్బారావుగారు నిమగ్నులై ఉన్నట్లు నిన్న మొన్న వార్తలందినాయి. ఇంతలో వారిని మృత్యువు హృద్రోగరూపంలో వచ్చి ఎత్తుకుపోయింది. వీరి మరణంవల్ల ఒక ప్రతిభావంతుడు, ఆదర్శమూర్తి, కళోపాసకుడు అస్తమించాడు. నాటక కళకు నటన పేరిట జీవితాన్నే నీరాజనం అర్పించగల మహనీయులు అరుదు. వా రసలు కారణజన్ములుగా జన్మిస్తారు. అలాటి నటులలో ఒకరైన సుబ్బారావుగారు ఆంధ్ర నాటక రంగానికి కొంత చీకటి కల్పించి నిష్క్రమించారు. వీరు నాటకరంగంమీద అవతరించడానికి కారణభూతులైన స్వర్గీయ బ్రహ్మానందం గారిని స్మరించక తప్పదు. సుబ్బారావుగారి ఆత్మకు శాంతిని కల్పించమని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని అందజేస్తున్నాను.

—రావూరి

గుంటూరులో యువజనోత్సవాలు

గుంటూరు, జనవరి 6:— ప్రథమ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి, యువజనోత్సవాలు ఫిబ్రవరి రెండవ వారంలో గుంటూరులో ఐదురోజులపాటు జరుగుతాయి. ఈ ఉత్సవాల సందర్భంలో కథ, వ్యాస, గేయ రచనలలో, చిత్రలేఖనంలో పోటీలు నిర్వహిస్తారు.

కూచిపూడి వీధిభాగవతం, డప్పులవాయిద్యం, నాదస్వరం,మ్యాజిక్, బుర్రకథ, కీలుబొమ్మలాట, హరికథ, జముకులకథ, ఏకపాత్రాభినయం, నగమ సంగీతం, జానపదగీతాలాపన, నృత్యాలు, భరతనాట్యం, భజన, కోలాటం, తెలంగాణా ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన బతకమ్మ నృత్యం, సుగాలీ నృత్యం, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల భాగవత రూపాలు, నాటకం, నాటికలలో ఆయా కాళా రూపాలలో పేరెన్నిక గాంచిన దళాలు ప్రదర్శనాలిస్తవి.

ఐరువులెత్తుట, కుస్తీ ప్రదర్శనలు జరుగుతవి. చెడుగుడు, బాడ్మింటన్, వాలీబాల్, చెస్ ఆటలలో, లాంగజంప్, హైజంప్, అరమైలు పరుగు, వందగజాల పరుగు, స్లో సైకిల్ రేసు, టగ్—ఆఫ్—వార్‌లలో పోటీలు నిర్వహిస్తారు.

యువకులకు ప్రత్యేకంగా రింగ్ టెన్నిస్, క్యారమ్సు, మ్యూజికల్ చైర్స్, పొటాటో రేస్‌లలో పోటీలు జరుగుతాయి. ఆల్లిక, కుట్టుపని ప్రదర్శనాలు ఉంటవి. ఉత్తమపనివారికి బహుమతులిస్తారు.

కీ. శే. డి. వి. సుబ్బారావుకు

శ్రీ బసవరాజు సుబ్బారావు అశ్రుతర్పణం

విజయవాడ, జనవరి 7:— ఆంధ్ర నాటక రంగానికి ఆదర్శప్రాయుడైన యింకొక మహానటుడు డి. వి. సుబ్బారావుగారు మరణించుట నాటక కళామతల్లికి కూడరాని పుత్రశోకాన్ని కలుగజేసినది. మిత్రుడుగా, పెద్దవాడుగా, ప్రస్తుతం ఉపాధ్యక్షుడుగా శ్రీ సుబ్బారావుగారు నాకు సర్వదా పూజనీయుడు. 5—1—60 న నాటక కళాపరిషత్ కార్యవర్గ సమావేశానికి తణుకు వెళ్లి అందరం ఇళ్ళకు చేరినాము.ఇంతలో యింత ఘోరమరణం శ్రీ సుబ్బారావుగారిక్కి సంభవించినది.

"సంసారముల్ జీవనంబుల్ క్షణభంగురంబుల్ కదా"యని వేదాంతంతో యెంత తృప్తి పరుచుకున్నా పైపేర్కొనబడిన కార్యవర్గ సమావేశంలో మేమందరము గడిపిన మధుర క్షణములు జ్ఞప్తికివచ్చి, అట్టే వూరట కలుగజేయుట లేదు. తణుకు నుంచి రాత్రి తాడేపల్లిగూడెం వస్తూ, కారులో ఆ మహానుభావుడు తన అభిమాన పద్యరత్నములను మొక్కవోని కంచు కంఠంతో పాడుతూనే వున్నాడు. శ్రీ వనేల సూర్యచంద్రరావు యింట్లో కూర్చుని మళ్లీ మన పాటకచ్చేరి రాత్రి 1 గంట వరకు సాగించాము. ఒకవిధంగా ఆయన అభిమాన పాత్రల అన్నిటిని నటించినట్లుగానే వాటికి సంబంధించిన పద్యరత్నములు ముద్దులొలుకులాగున పాడి మమ్ముల నెల్లరను ఆనందపరచి, తుది నాటక మాడినాడు. తణుకు నాటక కళాపరిషత్ నిర్వహణ విషయములో తన అనుభవ పూర్వక మైన సలహాలను ఇచ్చినాడు. తన పరిపక్వమైన అనుభవాలన్నీ యువ నటులకు విశదీకరించి ఇష్టాగోష్ఠి జరిపినాడు 'చిన్న చిన్న ఛలోక్తులతో చమత్కరించి నాడు. అట్టి మధురంపు ఘడియల అమూల్య అనుభవము మాకెల్లరకు నొసగి మమ్ముల నెల్లరను గికురించెజేసి స్వర్గస్థుడైనాడు నటరాజ శేఖరుడు డి. వి. సుబ్బారావుగారు. వారి ఆత్మకు శాంతి కలుగుగాక. స్వర్గ సీమలో ఆయన నట నక్షత్రమై వెలుగుచు యువ నటులకు వెలుగుబాట చూపు గాక. నా శ్రద్ధాంజలి వారికి ఘటింపి వారి కుటుంబమునకు సర్వ శుభములు భగవంతుడు ప్రసాదించు గాక యని ప్రార్థించుచున్నాను. రాబోవు తణుకు నాటకకళా పరిషత్తులోనే వారిస్మృతి చిహ్నంగా చేయవలసిన వారి చిత్రపటావిష్కరణ వంటి మర్యాదలు వారి నాటక కళా ప్రశస్తికి కలుగగలవని ఆశించుచున్నాను. తణుకు హరిశ్చంద్రుడైన హరిశ్చంద్ర ప్రసాదుగారు నాటక కళా హారిశ్చంద్రుడైన డి. వి. సుబ్బారావుగారికి చక్కటి స్మృతి చిహ్నం ఏర్పాటుచేసి సత్యమైన, నిత్యమైన నాటక కళకు జీవము పోయుదురుగాక! ప్రస్తుత నటులు అందరు సత్య హరిశ్చంద్రునంతటి సత్యదీక్షతో నాటక కళా [illegible] పణకు పూనుకుందురు గాక. డి. వి. సుబ్బారావుగారి ఆదర్శములు వారి నిత్య నాటక కళాభ్యాసములో వర్ధిల్ల చేయుదురుగాక.

విజయవాడలో

విజయవాడ, జనవరి 8:— ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యుడు కీర్తిశేషులైన శ్రీ డి. వి. సుబ్బారావుకు జోహార్లు. సుప్రసిద్ధ ఆంధ్రనటుడు నటరాజ శేఖరుడు, శ్రీ డి. వి. సుబ్బారావు మృతి ఆంధ్ర దేశానికి నాటకరంగానికి తీవ్ర నష్టాన్ని కలుగజేసింది. మహానటుని కోల్పోయాం. వారు నటనకు ప్రమాణ పురుషులు. శ్రీ సుబ్బారావును ఆఖరిసారి తణుకులో 5వ జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గంలో కలుసుకోవటం జరిగింది. వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపు తున్నానని శ్రీ సుంకర కనకారావు వ్రాస్తున్నారు.

ఖమ్మంమెట్టు

ఇటీవల శ్రీ తోటకూర వెంకటప్పయ్య అఖిల భారత పొగాకు సంఘ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైనందున వారిని అభినందిస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో తేనేటి విందు ఇచ్చారు.

శ్రీ తోటకూర వెంకటప్పయ్య ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ సభ్యులుగ కూడ ఇటీవలనే ఎన్నికైనారు. జిల్లా కాంగ్రెస్ కార్యవిభాగంలో వివిధ రకాలుగా పాల్గొంటూవున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగ వున్నారు. ప్రస్తుతం జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగ పనిచేస్తున్నారు.

గోవా. కాశ్మీరులపై ఐక్‌తో నెహ్రూ చర్చలు

తమసంభాషణలలోవచ్చినట్లు శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ జనవరి 8:— గత మాసంలో అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్ భారత దేశాన్ని సందర్శించిన సమయంలోతమ చర్చలలో గోవా కాశ్మీరుల విషయాలు కూడా మామూలు దోరణిలో చర్చించామని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు చెప్పారు.

ఈ విషయాలను గురించి ఐసెన్ హోవర్ తో జరిపిన సంభాషణలలోచర్చించారా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా సమాధాన మిచ్చారు.

"ఈ విషయాల ప్రస్తావన వచ్చిందికాని ప్రత్యేకంగా మాత్రం రాలేదు. అనేక విషయాలపై సాగిన చర్చలలో గోవా కాశ్మీరులు కూడ ప్రస్తావనకొచ్చాయి."

అధికారంలో వున్న వారిపై ఫిర్యాదులు

ట్రిబ్యునల్ ఏర్పాటుకు ప్రభుత్వం, కాంగ్రెసు కార్యవర్గం ప్రతికూలమని నెహ్రూ ప్రకటన

న్యూ ఢిల్లీ, జనవరి 8:— ప్రభుత్వము, కాంగ్రెసు కార్యవర్గము రెండూకూడా అధికారంలో వున్న వ్యక్తులపై ఫిర్యాదులు ఆహ్వానించి, ఆరోపణలను విచారించేందుకు ఉన్నతాధికారులతో ట్రిబ్యునల్ ను నియమించేందుకు ప్రతికూలంగా వున్నారని భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

శ్రీ నెహ్రూ పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, ప్రభుత్వము, కాంగ్రెసు కార్యవర్గము రెండూకూడా ఈ విషయాన్ని పరిశీలించి, చివరకు ఆ ప్రతిపాదనను ఆచరణయోగ్యం కాని దానినిగా తుది నిర్ణయానికి వచ్చారు. అవినీతి నిర్మూలించేందుకు అప్రమత్తతలో వుండాలని అంగీకరిస్తూ, ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు:

అలాంటి ట్రిబ్యునల్ నియామకం, ఏ ప్రభుత్వానికైనా పరిపాలనా నిర్వహణ అసాధ్యం చేస్తుంది. అలాంటి ట్రిబ్యునల్ నియమించబడేటంతల ఆరోపణలు, ప్రత్యారోపణలు [illegible] అధిక [illegible] గిటులం కనుక అలాంటి పరిస్థితిసుంచి అధికారంలోవున్న మంత్రిగాని, ఏ ఒక్క ఉన్నతోద్యోగిగాని తప్పించుకోగలుగుతాడని నేననుకోను"

ప్రధాన మంత్రి ఇలా అన్నారు: "ఇలాంటి ఫిర్యాదులు, ఆరోపణల విషయంలో అనేక ఇతర దేశాలలో కంటె భారతదేశంలోనే సక్రమంగా వ్యవహరిస్తున్నారని నేననుకుంటాను."

భారతదేశం, పాకిస్తాన్‌తో మైత్రి నెరపుతున్నప్పటికీ మన ఆలోచన, కార్యవిధానము, రాజకీయ సాంఘిక ఆర్థిక రీతుల్లో భిన్నమైనందున ఈ సందర్భంలో భారతదేశం, పాకిస్తాన్‌ను అనుసరించాలని నేను భావించను"

ఇండియన్ ఎయిర్ లైన్స్ పైలట్ల సమ్మె

యూనియన సభ్యుడు కాని వ్యక్తిని శిక్షణకు పంపనున్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసన

బొంబాయి, జనవరి 8:— తమ యూనియన్ సభ్యుడు గాని కెప్టెన్ ఇ. ఆర్. గిల్డర్‌ని బోయింగ్ శిక్షణకోసం అమెరికా పంపాలని ఎయిర్‌లైన్స్ మేనేజిమెంటు చేసిన నిర్ణయానికి ఆక్షేపణగా ప్రభుత్వ యాజమాన్యంలోగల ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ పైలట్లు శుక్రవారం మధ్యాహ్నంనుంచి సమ్మె ప్రారంభించారు.

పనిని ఆపి వేయవలసిందిగా 87 మంది పైలట్లకు పిలుపు ఇచ్చి సమ్మెను ప్రకటిస్తూ ఇప్పటివరకూ కనీసం మూడు సంవత్సరాలవరకు శ్రీ గిల్డర్ యూనియన్ సభ్యుడు అంగీకరించ బడని ఇండియన్ పైలట్ 'గిల్డ్' చెప్పింది.

శుక్రవారం మధ్యాహ్నం ప్రయాణంలో అనంతరం ఆ పైలట్లు సమ్మె ప్రారంభిస్తారని గిల్డ్ ప్రకటించింది.

శుక్రవారం మధ్యాహ్నం బొంబాయినుంచి టోకియో, నైరోబీ లండన్ బయలు దేరవలసిన మూడు విమానాలు ఈసమ్మెమూలంగా నిలిచి పోయాయి.

శుక్రవారంరాత్రి విమానంలో లండన్ బయలుదేర వలసిఉన్న భారత ఉపాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ ప్రయాణం ఈ సమ్మె మూలంగా ఆగవచ్చు.

చైనా ప్రధానితో సమావేశం.........

(1వ పేజీ తరువాయి)

స్థాయిలో ఈ విషయం పరిశీలింపబడాలని చైనా ప్రధానమంత్రి ఈ సూచన చేసినట్లుగా భావించవలసి వుంటుందా?

శ్రీ నెహ్రూ: అవును. భారతదేశం, చైనాలు అవలంబించిన వైఖరులలో తీవ్ర వ్యత్యాసమున్నది. సమాధానమార్గమేమీ కన్పించటం లేదు. ప్రస్తుతానికి, సహజంగా మేము చైనా పత్రానికి సమాధానం పంపుతాము. భవిష్యత్తులో రాగల పరిణామాలనుబట్టి ఆ తరువాత మనం నిర్ణయించుకోవలసి వుంటుంది. భవిష్యత్తు విషయంలో నవివరంగా ఒక పథకాన్ని నిర్దేశించజాలము. అది ముందు రాగల పరిణామాలపై ఆధారపడివుంటుంది. అధికార పత్రాల స్వభావాన్నిబట్టి ఒక దేశంయొక్క వాదన ఉన్నతస్థాయిలో వున్నట్లు వ్యక్తమౌతుంచన్న విషయం యథార్థమే.

ప్రశ్న: ఇదివరలో పార్లమెంటులోను, ఇతరత్రాను రెండు సందర్భాలలోను దేశంయొక్క సరిహద్దుల విషయంలో వదులుకోవటమంటూ వుండదని పేర్కొన్నారు. ఇప్పటికీ మనవాదన అదేనా?

నెహ్రూ: మనవాదన అదే. అంతేగాక వదులుకోవలసిందికూడా ఏమీలేదు. అది విరుద్ధంగా కన్పిస్తుంది. ఈవిషయాలనుగూర్చి బేరాలాడేందుకు సంప్రదింపులు జరపటమనే ప్రశ్నలేదు. అయితే వారిలో సంప్రదింపులద్వారానూ, ఉత్తరాలద్వారానూ వ్యవహరించటమన్న విషయం వేరు. ఒకదేశం మరొకదేశంతో సంప్రదించటాన్ని నిరాకరించజాలదు.

సరిహద్దు వివాదంలో భారత — చైనాల మధ్య జరుగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలను బట్టి చైనావాదన సహేతుకమని ఎవరైనా భావించవచ్చునని ఒక పత్రికావిలేఖరి అన్నాడు. ఎవరైనా ఒక వ్యక్తి, తనకు మరొకనివద్దనుంచి రావలసిన బకాయి ఏమీ లేకపోయినప్పటికీ, తనకు అతడు బాకీ ఉన్నాడనే వాదన కల్పించిన రీతిగా (భూభాగంపై) చైనా తనహక్కును ధ్రువపరుచుకోదలచినట్లున్నదని ఆ పత్రికావిలేఖరి పోల్చారు.

నెహ్రూ: ఉత్తర ప్రత్యుత్తరాల విషయంలో ఏమీ పెద్దగా లేదు. కాని, సంఘటిల్లిన కొన్ని పరిణామాల విషయమయ్యే ప్రశ్న. దేశాలతో గాని, ప్రభుత్వాలతోగాని వ్యవహరించే టప్పుడు ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకోటంగాని, పత్రాలు పంపుకోటంగాని ఎవరూ మానుకోరు.

టిబెట్ స్వాతంత్ర్యానికి భంగకరంగా 1954 లో చైనాతో చేసుకోబడిన ఒప్పందం విషయమై అడుగగా ప్రధాని నెహ్రూ, ఇలా సమాధానం చెప్పారు: "ఆ ఒప్పందం స్థూలంగా నిలిచియేయున్నది. ఆ ఒప్పందా న్ననుసరించే మనం టిబెట్టులో వున్నాము. ఇదివరలో అలా చెప్పివుండి, అది మనం ఇంక ఏమాత్రం అంగీకరించమని చెప్పేటందుకు అనేకమార్గాలు దానివెంట రావలసి వుంటాయి. ఇరువక్షాలలో ఎదురుపక్షంవారిచేత ఈ ఒప్పందం కొన్నిసందర్భాలలో పూర్తిగా అమలుజరపనిమాట వాస్తవమే."

చైనా ప్రధాన మంత్రితో సమావేశానికి మీ షరతేమిటని వేయబడిన ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"చైనా ప్రభుత్వానికి మేము పంపిన ఆఖరు పత్రాన్ని మీరంతా చూచేవుంటారు. ఇంతవరకు అదే వైఖరి. కాని, దానికి కొన్ని షరతులు విధించటం నాకు భావ్యంకాదు. షరతులను విధించడంద్వారారెండు ప్రభుత్వాలు కటిన వైఖరిని ప్రదర్శించేయెడల విషయమేదైనా పరిశీలించటం క్లిష్టమవుతుంది. అన్నివిధాల విషయాలుఉత్పన్నమవుతాయి. మిగతావిషయాలుగాక జాతీయ ప్రతిష్ఠ కు భంగం కలుగుతుంది. నాకు సంబంధించినంతవరకు ఈ విశాల ప్రపంచంలో ఎవరిని కలుసుకునేందుకైనా నేను సంసిద్ధమే. నేను కలుసుకునేందుకు సంసిద్ధపడకుండా వుండే వ్యక్తి ఎవరూ లేరు.

మంచి ఫలితా లిస్తాయని భావించినప్పుడే ఒకరినొకరు కలుసుకోవాలని కోరతారు. ఒంతేగాని దుష్ఫలితా లిచ్చే సందర్భంలో కాదు. పరిశీలించవలసినవి రెండు ప్రధాన విషయాలున్నాయి. ఒక సమావేశాన్నిగూర్చి అనుకుంటున్నారు కనుక అలాంటి సమావేశానికి వేగిరపడి వెళ్ళకూడదు. సమావేశానికది సమయం కాకపోవచ్చును. దానిని గూర్చి దురభిప్రాయం వుండవచ్చును. అలాంటప్పుడు ఆ సమావేశం దుష్ఫలితాల నిస్తుంది. మరో విషయం, సత్ఫలితాలనిచ్చగల అవకాశంచే, అలాంటి సమావేశానికి అంగీకరించాలి. ఎప్పుడు, ఎక్కడ, ఏపరిస్థితులలో సమావేశం జరుగుతుందన్న విషయాన్ని గూర్చి ఖచ్చితంగా చెప్పటం సులభం కాదు. అయితే దానిని నేను త్రోసి పుచ్చజాలను. అది జరుగవచ్చును. కాని దానినిగూర్చి ఇప్పుడు ప్రసక్తి లేదు. ఆ మేరకు ప్రతిపాదనా లేదు.

శీతాకాలంలో కూడా చైనీయులు అక్సాయ్—చిన్ ప్రాంతంలోకి ఇంకా చొచ్చుకొనివచ్చి కట్టుదిట్టం చేసుకుంటున్నారని ప్రభుత్వాని కేమైనా సమాచారం చేరిందా అని వేయబడిన ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ నెహ్రూ "ఇంకా లోపలికి చొచ్చుకువస్తున్నారనే విషయమై నేను సందేహించవలసియున్నది. వారు ఆక్రమించుకున్న ప్రాంతాలలో కట్టుదిట్టంచేసుకుంటున్నారని మీరు చెపుతున్న విషయాన్నిగూర్చి నేను కాదనలేను. అలాగే వుండియుండవచ్చు. దానిని అంచనావేయుటం కష్టం."

ఇరాక్ ప్రధాని హత్యకు కొత్త ప్రయత్నం

కయిరో, జనవరి 7:— ఇరాన్ ప్రధాని జనరల్ కరింఖాసింను హత్య చెయ్యడానికి ప్రయత్నించారనే ఆరోపణపై ఇరానీ పోలీసులు ముగ్గురు ఇరానీయులను అరెస్టు చేశారని కయిరో పత్రిక 'అల్ అక్బర్' నేడు ప్రకటించింది.

'సైనిక' దినోత్సవం జరిగిన సందర్భంలో ఇరాన్ ప్రధాని జనరల్ కాసిం సిస్టు దక్షిణ మంత్రిత్వశాఖా కార్యాలయం ఎదుట కనిపించగా ప్రజలు హర్షధ్వానాలు చేశారని తెలుస్తున్నది.

బాగ్దాద్ ప్రజాన్యాయస్థానం గత అక్టోబర్లో జనరల్ కాసిమ్ హత్యను జరిగిన విఫల ప్రయత్నంలో పాల్గొన్నారనే ఆరోపణపై విచారణ జరుగుతోవుంది.

ఏప్రిల్ నాటికి తృతీయ ప్రణాళిక ముసాయిదా

ద్వితీయ ప్రణాళిక సంతృప్తికరంగా అమలు జరిగినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 7:— తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా ఏప్రిల్ నెల మధ్యంలో ప్రకటింపబడుతుందని ఇవ్వాళ ఇక్కడ తెలియవచ్చింది. ప్రస్తుతం రూపొందించబడుతున్న ఈ ప్రణాళిక రచన ఆఖరుదశకు చేరింది. అయితే, ప్రణాళికా సంఘానికి సన్నిహిత వర్గాల వారు ఆ ప్రణాళిక విలువను వెల్లడించటం లేదు. రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ సభ్యులుగా గల జాతీయ అభివృద్ధి మండలి మార్చిలో సమావేశమైనప్పుడు ప్రణాళిక అంచనాలకు తుదిరూపం ఇవ్వబడుతుందని ఈ వర్గాలవారు తెలియజేస్తున్నారు. అయితే, ప్రణాళిక అంచనాల మొత్తం తొమ్మిదిలేక పదివేల కోట్ల రూపాయల వరకు వుండవచ్చునని వీ రంటున్నారు.

ఈ ప్రణాళికను తయారుచేసే సందర్భంలో ప్రణాళికా సంఘం భారత సరిహద్దులపై చైనా జరుపుతున్న దాడుల దృష్ట్యా కీలక భారీ పరిశ్రమల విషయానికి ప్రాధాన్యమిచ్చినట్లు తెలుస్తోంది.

తృతీయ ప్రణాళికలో వ్యవసాయానికిగూడా ఎక్కువ ప్రాధాన్యత ఈయబడింది.

భారతదేశం అత్యవసర ఆహార పదార్థాల విషయంలో ఆందోళన చెందకుండా, ధరల స్థిరత్వాన్ని కాపాడేందుకు కాఫీ, పత్తి, మానె గింజలు తదితర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిని కొనసాగించేందుకు తృతీయ ప్రణాళికాంతానికి భారతదేశం పదకొండు కోట్ల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను సాధించాలని ప్రణాళికా సంఘం అభిప్రాయపడుతోంది.

ఇది ఇలా వుండగా ప్రణాళికా సంఘం వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలతోను, రాష్ట్రాల మంత్రిత్వ శాఖలతోను ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరు సంవత్సరమైన వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రణాళిక తయారుచేసే విషయమై చర్చిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిక మొత్తం ఖర్చు రు. 1,150 కోట్లు లేక రు 1,200 కోట్ల వరకు వుండవచ్చునని భావింపబడుతోంది. ఈ ధనంలో అధికభాగం ఋణాలద్వారాను, చిన్నమొత్తాల పొదుపుద్వారాను, వచ్చే బడ్జెటులో కొందిగా పన్నుల పెంపుద్వారాను ఈ ఆర్థిక సంవత్సర ప్రణాళిక రూపొందింపబడుతుందని తెలుస్తోంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మొదటి సంవత్సరం రు. 641 కోట్లు ఖర్చు పెట్టబడింది. మరుసటి సంవత్సరం ప్రణాళిక ఖర్చు రు. 863 కోట్లకు పెరిగింది. సవరింపబడిన అంచనాల ననుసరించి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మూడవ సంవత్సరంలో ఖర్చు రు. 1,064 కోట్లకు పెరిగింది. ఇక నాల్గవ సంవత్సరమైన ప్రస్తుత సంవత్సరం ప్రణాళిక అంచనాల మొత్తం విదేశ మారకం లభించటంలో కలిగిన ఇబ్బందులు, ఇంకా ఇతరమైన అవరోధాలు వున్నప్పటికీ ప్రణాళిక ఖర్చు రు. 1,092 కోట్లకు పెరిగింది. ప్రణాళికా సంఘం, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సవరింపబడిన దృష్ట్యాకూడా ప్రభుత్వరంగంలో ఖర్చు రు. 4,500 కోట్లవరకు వుండటం గాని లేదా, ఇంకా కొందిగా పెరగటం గాని కూడా జరుగగలదని ప్రణాళికా సంఘం వారు ఆశిస్తున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని పథకాలన్నీ కూడా దాని కాలపరిమితిలోనే పూర్తి కాగలవని విశ్వసిస్తున్నారు.

ఆస్తి తాకట్టుపై ఋణాలు

జీవిత భీమా కార్పొరేషన్ పథకం

బొంబాయి, జనవరి 7:— ఇంతకు పూర్వం భీమా సంస్థలు, ఆస్తి తాకట్టుపై ఋణాలు మంజూరు చేసే ఆచారాన్ని, జీవిత భీమా కార్పొరేషను నేడు పునరుద్ధరించింది. అయితే, యీ క్రొత్త పథకం బొంబాయి, మద్రాసు, కలకత్తా నగరాలకు మాత్రమే పరిమితమై వుంటుంది.

యోగ్యత గలవారికి యోగ్యత కల ఆస్తుల పైన మాత్రమే, యీ పథకం క్రింద అప్పు లిస్తారు. అత్యధిక కాలపరిమితి 15 సంవత్సరాలు. 5 సంవత్సరాలకు మించని కాలపరిమితి అయిన సందర్భంలో గడువులోగా, అప్పులు తీర్చటానికి వీలుండదు. 5 సంవత్సరాలకు మించిన కాలపరిమితి అయితే ఏడాదికి ఒకసారి గానీ, యింకా తరుచుగాగానీ బాకీలు తీసుకుని అప్పులు చెల్లిస్తారు. 30 సంవత్సరాలలోపు కాలానికి కౌలుకు తీసుకున్న ఆస్తిపై ఋణాలు మంజూరుచేయరు.

ఆస్తి విలువలో సగానికి మించి ఋణం యివ్వరు. ఋణాల కనీస మొత్తం 25 వేలు. అత్యధిక పరిమితి 5 లక్షలు. వడ్డీ నూటికి 7 రూపాయలు. సకాలంలో చెల్లించే పట్ల 6—8—0 కు తగ్గింపు యిస్తారు.

జీవిత భీమా కార్పొరేషను స్థాపితమైన ప్రారంభంలో యింతకు పూర్వపు భీమా సంస్థలను అనుసరించరాదని నిశ్చయించుకుంది. యితర సంస్థల నుంచి వచ్చిన తాకట్టు అప్పులన్నీ అసంతృప్తికరంగా వుండటమే దీనికి కారణం. కొత్తగా ఋణాలు యిచ్చేటప్పుడు, సంతృప్తికరమైన తాకట్టులు వుంచేనే యివ్వాలని కూడా ప్రతిపాదన జరిగింది. అది యిప్పుడు అమలులోకి వచ్చింది.

సహకార సంఘాలకూ, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలకూ, పట్టాదారులకూ, గృహ నిర్మాణాలకూ ఆర్థిక సహాయం చేసే పథకాన్ని కూడా జీవిత భీమా కార్పొరేషను యీవారం ప్రారంభంలో ప్రకటించింది. దీనికి అనుబంధంగానే కొత్త పథకం వుద్దేశింపబడిందని నేటి పత్రికా ప్రకటనలో వుంది.

నేపాలులో టిబెట్ శరణార్థుల నమోదు

అధికారులచే విచారణ

ఖాట్మండూ, జనవరి 7:— నిజమైన శరణార్థులను నమోదు చేయడానికిగాను, టిబెట్ శరణార్థులమనిచెప్పుకుంటున్నవారి సంగతి సందర్భాలను గురించిఖాట్మండూ ఉద్యోగులు ప్రశ్నవేసి తెలుసుకుంటున్నారు.

నేపాలు విదేశ కార్యాలయ ప్రతినిధివర్గంవారు ఇద్దరున్న ఖాట్మండూ విచారణ కర్తలుఇలాచెప్పుకుంటున్నవారినిప్రశ్నలడగడం ప్రారంభించారు.

ఉత్తర నేపాలునుంచి గాని, బౌద్ధ నాథ్ సరిహద్దు అవతలినుంచికాని వచ్చిన చాలామంది ఇక్కడ గుమికూడి వున్నారు. ఈ బౌద్ధనాథ్ను నేపాలుదేశపు చిన్న టిబెట్ అంటూ వుంటారు. ఇక్కడ ఒక్క పెద్ద బౌద్ధ దేవాలయం, టిబెట్టు పద్ధతి బౌద్ధ మతానికి చెందిన రెండు మఠాలు వున్నాయి.

బౌద్ధనాథ్ వద్ద మకాము ఏర్పాటు చేసుకుని వున్నవారు గాని, ఖాట్మండులో ఇతరచోట్ల వున్నవారు కాని అందరూ టిబెట్నుంచి వచ్చిన శరణార్థు లనడం సరికాదని ప్రభుత్వవర్గాలవారు వాదిస్తున్నారు.

వీరి సంఖ్య అధికార పూర్వకంగా తెలియదు. అయితే వీరు కొద్దివేలమంది మాత్రమే వున్నారని అంచనావేశారు. వీరిలో అధికసంఖ్యాకులు టిబెట్వారితో బాగా ప్రాంతీయసాన్నిహిత్యమున్న నేపాలు ఉత్తరప్రాంతాలనుంచి వచ్చినవారు.

వీరు కొద్దివందలమంది నేపాలులో ప్రవేశించారని ప్రభుత్వప్రకటన తెలియజేస్తున్నది.

పాక్పశ్చిమ సరిహద్దు సంభాషణలు

ఇరువర్గాల సంతృప్తి

లాహోరు జనవరి 7:— పశ్చిమ సరిహద్దు సంభాషణల సందర్భాన భారత ప్రతినిధి వర్గ నాయకుడైన సర్దార్ స్వరణ్ సింగు ఒక పత్రికా ప్రతినిధుల సమావేశములో మాట్లాడుతూ భారత పాకిస్తాన్ల మధ్య ఉద్రిక్తతను తగ్గించి స్నేహ వాతావరణాన్ని సృష్టించే ప్రతిపాదన అయినా భారత దేశానికి అత్యంతహర్షదాయకమని తెలియజేశారు.

సరిహద్దు సంభాషణలను ఇంకా కొనసాగించడానికిగాను, భారత, పాకిస్తాను ప్రతినిధి వర్గాలు న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళబోయే ముందు ఆయన ఈవిధంగా తెలియజేశారు.

పాకిస్తాన్ ప్రతినిధి వర్గ నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ షేక్ మాట్లాడుతూ ఏదో ఒక వైఖరికి తన ప్రతినిధివర్గం అంటిపెట్టుకు కూర్చోదని, ఒక ప్రతినిధివర్గం మరొక ప్రతినిధి వర్గపు సూచనలకు ఎంతవరకు తావివ్వగలదో న్యూఢిల్లీలో జరిగే సంప్రదింపులు వెల్లడిస్తాయని తెలియజేశారు.

సర్దార్ స్వరణ్సింగు నిష్కపట వైఖరిని ఆయన ప్రశంసించారు. సంభాషణలు విజయవంతమవుతాయనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

భారత ప్రతినిధివర్గపు రాకకు సంబంధించిన నిర్దిష్ట విషయాలమాట అటుంచి ఈ సందర్భాన ఇరు దేశాల సంబంధాలు కొన్నిటిని తాను పునరుద్ధరించుకోగలిగాననీ కొత్త వాటిని ఏర్పరచుకోగలిగాననీ సర్దార్ స్వరణ్సింగు అన్నారు.

"నిన్న రావల్పిండిలో ప్రెసిడెంట్ ఆయూబ్ ఖానుతో ప్రయోజనకర సంభాషణలు జరిపారు. చాలా విషయాలపైన నా అభిప్రాయాలను ఆర్థికమంత్రి షోయాబ్ విదేశమంత్రి షేక్ తెలియజేసి వారి అభిప్రాయాలను నేను తెలుసుకున్నాను. ఎందువల్లనంటే ఈ విషయాలు ఇంకా వుంటూ వుండే స్వభావం కలవి."

అయితే రావల్పిండిలో సంభాషణల సందర్భాన ఏయే విషయాలు చర్చకు వచ్చాయో వివరించడానికి ఆయన నిరాకరించారు.

దేశప్రవేశానుమతి పత్రాలను మంజూరు చేసే విషయంలో నిబంధనలను సడలించే విషయమై ప్రశ్నించగా ఈ సమావేశంలో చర్చించతగ్గ విషయం కాదిది అని ఆయన సమాధానం చెప్పారు. సంప్రదాయశుద్ధి కాని సమస్యలు ప్రస్తుత సంభాషణలతో కలగా పులగం చేయడం మంచిదికాదు. మొత్తంమీద ఉభయ దేశాలకు పరస్పరం ప్రయోజనకరంగా వుండే ఆర్థిక విషయాలను గురించి రైళ్ల ద్వారాను, నదీ మార్గాల ద్వారానుకూడా ప్రయాణాలు ఇంకా తేలికఅయే పద్ధతినిగురించి ఆయన చర్చించారు.

బయలుదేరి రావడానికి పూర్వం పాకిస్తాన్ సైనిక వందనాన్ని సర్దార్ స్వరణ్సింగు స్వీకరించారు.

దక్షిణవియత్నాంలో కుస్తీపోటీలపై నిషేధం

సైగాన్, జనవరి 6:— కుస్తీ పోటీలను నిషేధిస్తూ దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం నే డొక ఉత్తరువు జారీ చేసింది.

అంతర్జాతీయనిబంధనల ననుసరించి పోటీలు నిర్వహించలేదని, కేవలం డబ్బుకోసమే ఈపోటీలు నిర్వహిస్తున్నారని, అందుచేత తా మీ పోటీలను నిషేధిస్తున్నామని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. కొత్తపోటీలలో పాల్గొనే వస్తాదులకు అన్యాయం జరుగకుండా పోటీలు నిర్వహించినప్పుడు ఈ నిషేధాన్ని తొలగిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

చలనచిత్రాలఎగుమతి

భారతదేశానికి ఆదాయం

న్యూఢిల్లీ, జనవరి 7:— చలన చిత్రాలవలన భారత దేశానికి ఇప్పుడు విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నది.

1955 లో మొదటి 9 మాసాలలోను ఎగుమతిచేసిన భారతీయ చిత్రాల మూలంగా ఒక్క కోటి రూపాయలపైగా ఆదాయం వచ్చినదని ఒక అధికార ప్రకటననుబట్టి తెలుస్తున్నది. అదే కాలంలో దిగుమతి చేసికొన్న చిత్రాలకు రు. 80 లక్షలు చెల్లించారు. 1958 లో కూడ చలనచిత్రాల దిగుమతికి చెల్లించిన మొత్తంకంటె ఎగుమతుల మూలంగా లభించిన ఆదాయమే ఎక్కువ ఉన్నది.

దిగుమతి అయిన చిత్రాలు చాలవరకు అద్దెకు తీసికొని వచ్చినవేకాని ఎగుమతి చేసిన వాటిలో పూర్తి హక్కులతో అమ్మినవి, అద్దెకిచ్చినవికూడ ఉన్నాయి.

భారతీయ చిత్రాలు ఇప్పుడు 60 దేశాలకు ఎగుమతి అవుతున్నవి. బ్రిటన్, రష్యా, అమెరికా, ఫ్రాన్సు, కెనడాలు కూడ ఇప్పుడు భారతీయ చిత్రాలను దిగుమతి చేసికొంటున్నవి.

శ్రీ సంజీవయ్య నిర్ణయం పట్ల హర్షం

విజయవాడ, జనవరి 8:— శ్రీ డి. సంజీవయ్య శాసన సభ కాంగ్రెసు పక్ష నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోటానికి రాష్ట్రనాయకులు నిర్ణయించినందుకు పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకటాచార్యు తమ హర్షాన్ని ప్రకటించారు.

చిన్న వయస్సులో రాష్ట్ర నాయకత్వాన్ని నిర్వహించ వలసిన అవకాశం లభించినందుకు అభినందనలు సమర్పించారు.

అవినీతిని తొలగించి ఆదర్శానికి కట్టుబడాలి

ప్రభుత్వోద్యోగులకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హితవు

హైదరాబాదు, జనవరి 7:— ప్రభుత్వ కార్యనిర్వహణ శాఖలలో అవినీతిని పూర్తిగా తొలగించి, దేశంలో పేరు ప్రఖ్యాతి గడించటమేగాక ఇతర రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శప్రాయంగా తీసుకునేటటుల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులకు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞాపనచేశారు.

ఆంధ్ర ప్రదేశ్ శక్రటేరియట్ సంఘం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి వీడ్కోలు పత్రాన్ని శక్రటేరియట్ ఆవరణలో నేటి సాయంకాలం సమర్పించింది.

ఈ పత్రానికి సమాధానమిస్తూ శ్రీ సంజీవ రెడ్డి మూడు సంవత్సరాల పాటు సన్నిహిత సంబంధం ఏర్పడిన పిమ్మట "శక్రటేరియట్ కుటుంబాన్ని" విడిచి పెట్టి వెళ్ళ వలసి వచ్చినందుకు చింతిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వోద్యోగులు, ప్రజలు తమతో ఎక్కువగా సహకరించా రన్నారు. ఈ సహకారంవలన కొంత కార్య క్రమాన్ని సాధించ గలిగా నన్నారు.

"ఆంధ్ర రాష్ట్రం మద్రాసు నుంచి 1953లో ఏర్పడింది. కొత్త రాజధానిని కర్నూలులో ఏర్పరచ వలసి వచ్చింది. గుడారాలలో నివసిస్తూ పని చేయ వలసి వచ్చింది. ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాము. వీటిలో కొన్నిటిని ధైర్యంతో సాధించగలిగాము. స్వర్గీయ ప్రకాశం పంతులుగారికి మన మెంతో కృతజ్ఞులం. సమర్థతతో కూడిన వారి పరి పాలన దీనికి కారణం. అక్కడ స్థిర పడ్డామో లేదో ఇంతలోనే రాష్ట్రాల పునర్వ్యవస్థీ కరణ జరిగింది. హైదరాబాదుకు మారవలసి వచ్చింది. చాలా మందికి హైదరాబాదన్నా అక్కడి ప్రజలన్నా అప్పట్లో తెలియదు. అనుమానాలు, భయాలు అందరిలో బయలు దేరాయి. కాని మూడు సంవత్సరాలలో అనుమానాలు తీరి అన్ని సమస్యలను సాధించ గలిగాము. ప్రాంతీయ భావాలకు తావీయ లేదు. నేడు అందరూ కలిసి ఏకంగా పనిచేయ గలుగు చున్నాము" అని శ్రీ సంజీవ రెడ్డి చెప్పారు. కొత్తగా కార్య నిర్వహణ శాఖను ఏర్పాటు చేసి సమర్థతతో కార్యకలాపాలను సాగించటం మరీ కష్టమైన పని అని శ్రీ సంజీవ రెడ్డి చెప్పారు.

"సంఘాధ్యక్షుడు చెప్పినటుల 'నేనురైతును,' నేను రైతునని సగర్వంగా చెప్పు కుంటాను. ఉన్నత సంఘాలలో నేను తిరగలేదు. ఏక్లబ్బుకీ హాజరవలేదు. నాది ఇతర భారతపౌరుని వలె నిరాడంబరజీవితం. నేను మంత్రి నయినా రైతుగానే ఉంటున్నాను. కనీసం రెండు నెలల కొకసారి అయినా నేను నా గ్రామానికి వెడుతున్నాను. అదృష్టవశాత్తూ కొంతమందికి ఉన్నత పదవి రావచ్చు.కాని పిత్రార్జితం ముందుతరం వారికి ఎప్పుడూ రక్షగా ఉంటుంది. రాజకీయ ఆలోచనల వల్ల జీవితాలలో మార్పు వచ్చే వారికి ఈ రక్షణ మరీ అవసరం" అని శ్రీ సంజీవరెడ్డి వీడ్కోలు పత్రానికి సమాధాన మిస్తూ చెప్పారు.

అన్నిరంగాలలో దేశాన్ని అభివృద్ధి పొందేటటులచేయుటానికి ఇప్పుడు కృషిచేస్తున్నారు. గనుక ఈ కార్యక్రమాలలో పాల్గొనటం అతి పవిత్రమైనదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"మీ అందరి సహకారంతో నేను ఏదో కొంత సాధించ గలిగాను. సాధించింది చాలా స్వల్పం.ఆవగింజలో అరభాగమైనా కాలేదు. నేను ఎప్పుడు గ్రామాలకు వెళ్ళినా ప్రజల జీవితపరిస్థితి చూస్తే నాకు దుఃఖంవస్తుంది. వారి పరిస్థితిని మెరుగుపరిచేందుకు మనకు పరిమిత మైన ఆధారాలే ఉన్నాయి. వీటితో మనం ఎక్కువ సాధించలేము. కష్టపడి పని చేస్తే ఇంకా ఎక్కువగా ప్రజలకు సహాయ పడగలం" అని తాము నిర్వహించిన పనులను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డిచెప్పారు.

ప్రభుత్వోద్యోగు లకు తమకు ఉన్న సంబంధాలను గూర్చి శ్రీ సంజీవరెడ్డి ఇలా చెప్పారు.

"గత పది సంవత్సరాలనుంచీ ప్రభుత్వోద్యోగులతో నాకు సంబంధం ఉంది.మద్రాసు మంత్రి వర్గంలో సభ్యునిగా చేరటంతో నాకు ఈ సంబంధం ఏర్పడింది. ప్రభుత్వోద్యోగుల లోటుపాట్లు నాకు తెలుసు. వీరందరూ మంచివారు. సమర్థులు. ప్రతిసంఘంలోను కొద్దిమంది చెడ్డవారూ ఉంటారు. వీరే అధికసంఖ్యాకుల పేరు చెడ గొడతారు.ప్రభుత్వోద్యోగులు ఎంత కష్టపడి పనిచేస్తున్నారో నాకు తెలుసు. నాస్వీయ సిబ్బంది నాతోపాటు ఉండేవారు. రాత్రి పొద్దుపోయేవరకూ పనిచేసినా ఏమీ అనుకునేవారు కాదు.

వీరందరికీ ఎలా కృతజ్ఞత తెలపాలో నాకు గోచరించటం లేదు. పుచ్చుకునే జీతాలకు ఈపని చేస్తున్నారని అనుకోకూడదు. నిజానికి వారు చేసేపనికి చాలినజీతం కాదు. దేశసేవ ప్రధానంగాని, డబ్బు ప్రధానం కాదు.మీరు మరికొంత శ్రమపడితే ఈ తరంవారికి గాకపోయినా ముందుతరాలవారికి మేలు చేసిన వారవుతారు. అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించి రాష్ట్ర ఆదాయం పెరిగితే మీజీతభత్యాలను ప్రభుత్వం తప్పక పెంచగలదు. అప్పటివరకూ మీరు దేశ అభివృద్ధినిమాత్రం దృష్టిలో పెట్టుకోవాలి. కష్టపడి పని చేయాలి."

రెండవ ప్రణాళికా కాలంలో చాలా ప్రాజెక్టులను అమలులో పెడుతున్నారనీ, వీటినన్నిటినీ జయప్రదంగా నిర్వహించటానికి పెద్ద మొత్తాలలో డబ్బుకావాలనీ, ఈ పరిస్థితిలో జీతాలను పెంచాలని ప్రభుత్వోద్యోగులు అనుకోకూడదని ఓపిక పట్టి ఉంటే తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరాలలో కొంత వరకు మేలు జరుగవచ్చుననీ శ్రీ సంజీవరెడ్డిచెప్పారు.

ముఖ్యమంత్రి పదవిని విడిచిపెట్టే విషయాన్నిగూర్చి మాట్లాడుతూ శ్రీ సంజీవ రెడ్డి యిలా చెప్పారు:

"కొద్ది రోజులలో నేను కాంగ్రెస్ అధ్యక్ష పదవిని స్వీకరింపబోతున్నాను. కాంగ్రెస్ అధ్యక్షపదవి, ఎక్కువ బాధ్యతతో కూడిన పదవి. నేటిపరిస్థితిని బట్టిచూస్తే ఈపదవిని నిర్వహించటానికి ఎవరూ ఇష్టపడరు. అదిన్నీగాక ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఎవరూ ఈ పదవిని ఆసించరు. కాంగ్రెస్ వాదిగా నాకు కొంత బాధ్యత ఉంది. కొన్ని విధులను నిర్వహించాలి.

వాటిలో ఇది ఒకటి. నాశక్తికొలదీ పాటుపడతాను. ఏదైనా గడ్డు సమస్యను సాధించవలసివస్తే ఆంధ్రప్రజల ఆశీర్వాదాలతో దానిని సాధించగలనని విశ్వసిస్తున్నాను."

నవ-నాజీ సంస్థల నిషేధయత్నం

పశ్చిమ బెర్లిన్ నగర పార్లమెంటు ఏకగ్రీవామోదం

బెర్లిన్, జనవరి 7:— నవ—నాజీ సంస్థలను నిషేధించాలంటూ క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీవారు సోషలిస్టులు సంయుక్తంగా ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని పశ్చిమబెర్లిన్ నగర పురపాలక సంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

స్వస్తిక్ పతాకంతో గత శనివారంనాడు కాగడాల పూరేగింపు జరిపారనే ఆరోపణపైన విచారణ జరపడానికై మిత్రరాజ్యాల కంట్రోల్ మండలి నాజీ వ్యతిరేక శాసనాన్ని వినియోగించడానికి అమెరికా అధికారులు అనుమతినిచ్చారు.

భీమవరంలో ఆరాధనోత్సవాలు

భీమవరం, జనవరి 6:— శ్రీ త్యాగరాజ, శ్రీ నారాయణదాస, శ్రీ బాపూజీ ఆరాధనోత్సవాలు త్యాగరాజ భవనంలో ఈ నెల 18 లగాయతు 24 వరకు జరుపుటకు సన్నాహాలు చురుకుగా జరుగుచున్నవి. ఈ ఉత్సవాలలో కుమారి పి. లీల బృందం శ్రీయుతులు మామిళ్లపల్లి బాలసుబ్రహ్మణ్య శర్మ, మరువాడ రామమూర్తి భాగవతార్, ద్వారం నరసింగరావు నాయుడు, బళ్ల బసవలింగ భాగవతార్, టి. ఆర్. సుబ్రహ్మణ్యం, పాతూరి మధుసూదనరావు, మంగళంపల్లి బాల మురళీ కృష్ణ, పండితారాధ్యుల సాంబమూర్తి, రాజ శేఖరుని లక్ష్మీపతిరావు భాగవతార్, మాడభూషి గోపాలాచారి, ముదపాక మల్లేశ్వరరావు, కుమారి కరటం సత్యవతి, రాధా, జయలక్ష్మి మొదలగువారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు యితోధికంగా పాల్గొని సభలు జయప్రదం కావించవలసిందిగా కార్యదర్శి శ్రీ కారుమూరి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

షిల్లాంగు సమీపంలో బస్సు ప్రమాదం

ఇద్దరు విలేఖరులతో సహా ఆరుగురి మరణం

గౌహతి, జనవరి 8:— షిల్లాంగ్—చిరపుంజి మార్గంలో నిన్న సాయంత్రం బస్సు ప్రమాదం జరిగి ఆరుగురు మృతిచెందారు. వారిలో ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి శ్రీ బి. ఎస్. తుంగా, హిందూస్థాన్ స్టాండర్డ్ విలేఖరి శ్రీ హేమంతగుప్త కూడా వున్నారు. మిగతా నలుగురిలో ఒకరు నేపాలీ, ముగ్గురు ఖాసియాలు.

చిరపుంజి నియోజకవర్గంలో, అస్సాం శాసనసభకుజరుగుతున్న ఉపఎన్నికల పోలింగును చూసి ఈ విలేఖరులు షిల్లాంగ్కు తిరిగి వస్తున్నారు.

గత సాయంత్రం షిల్లాంగ్ — చిరపుంజి రోడ్డుపై, ప్రయాణిస్తున్న ఒక బస్సు రోడ్డు నుంచి ఐదువందల అడుగుల లోతున దూకి పడగా ఆరుగురు మరణించారు.

బస్సు డ్రైవరు, కండక్టరుతో సహా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు.

షిల్లాంగు నుంచి గతరాత్రి పంపబడిన ఒక దళం, ఆ ప్రాంతంలో సోదా జరుపుతోంది. ఆ బస్సులో ఎంతమంది ప్రయాణీకులున్నదీ తెలియలేదు.

ఈ ప్రమాదం కొండప్రాంతంలో మిక్కిలి లోతైన ప్రదేశం గల భాగంలో షిల్లాంగునుండి 22 మైళ్ళ దూరాన సంభవించింది.

మరణించిన ఆరుగురి శవాలు ఇంతవరకు షిల్లాంగ్ ఆసుపత్రికి చేర్చబడ్డాయి.

కొత్త నాజీచర్యల నిషేధం

బెర్లిన్, జనవరి 7:— కొత్త నాజీ సంస్థలను నిషేధించాలని, నాజీలకు వ్యతిరేకంగా తీవ్రమైన చర్యలు తీసుకోవాలని పశ్చిమజెర్మనీ పార్లమెంటు నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది.

"ఈ సిగ్గుమాలిన సంఘటనలు నగరం పేరు ప్రఖ్యాతులను పాడుచేస్తున్నవి." అని పార్లమెంటు అన్నది.

రెండు ప్రధాన రాజకీయపక్షాలు — క్రిస్టియన్ డెమొక్రాట్లు, సోషల్ డెమొక్రాట్లు కూడా తీర్మానాన్ని ప్రతిపాదించారు.



అన్ని సమయాలకూ తగిన విలువైన బహుమానం

విల్సన్ కమాండర్

మెరిసే బంగారపు మూతగలది అపూర్వ గుణము అమర్చబడినది

పిస్టను నొక్కితే సిరాతో నిండే పద్ధతి

ఒస్మి ఇరిడియమ్ మొనతోనున్న పాళీగలది

అనేక ఇతర ఆకర్షణీయమైన విల్సన్ కలములు, రు. 3/75 న.పై. మొదలు కొని రు. 25/- వరకు వివిధ ధరలలో లభించుచున్నవి

క్షణంలో నిండుతుంది!



నిర్మాతలు ధీరజ్ పెన్ మేన్యుఫేక్చరింగ్ కొ., ప్రైవేట్ లి. అంధేరి, బొంబాయి

భారతదేశానికి సోల్ డిస్ట్రిబ్యూటర్లు కిరణ్ అండ్ కొ. బొంబాయి - కలకత్తా - మద్రాస్ - ఢిల్లీ - లక్నో - అహమదాబాద్

Wilson

అన్ని శుభకార్యములందును: పండుగ వేడుకలందును ఇచ్చే బహుమానం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ యొక్క

3-సంవత్సరాల రొక్కపు సర్టిఫికేట్లు మరియు 5-సంవత్సరాల రొక్కపు సర్టిఫికేట్లు

SBH

అన్ని బ్రాంచీలలోను విక్రయించబడును

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

హెడ్ ఆఫీసు, హైదరాబాద్, దక్కన్ (ఆంధ్ర ప్రదేశ్)

SISTA'S-SBH-4-TEL

ఖటావ్ వాయిల్సులో మీరు అందంగా ఉంటారు

ఖటావ్ మెకంజీ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్.

మిల్సు: బైకుల్లా, బొంబాయి. ఆఫీసు: లక్ష్మీబిల్డింగ్, బలార్డ్ ఎస్టేటు, బొంబాయి.

వ్యక్తిగత పరిశ్రమల జాతీయకరణ మరి 30 ఏళ్లవరకూ సాధ్యపడదు

:x:

తణుకులో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) తణుకు, జనవరి 7:—

"వ్యక్తిగత యాజమాన్యాన గల పరిశ్రమలను జాతీయం చేయటం మరొక ముప్పై సంవత్సరాలవరకు భారతదేశంలో సాధ్యపడదు. అందుచేత ప్రయివేటు, ప్రభుత్వ రంగాలకు పోటీ ఏమీలేదు. మనదేశం పారిశ్రామికంగా అభివృద్ధిచెందితేనేగాని పేద ప్రజలకు పంచేందుకు ఏమీ ఉండదు; సామ్యవాదం లేదు" అని ముఖ్యమంత్రి డాక్టర్ నీలం సంజీవరెడ్డిగారు స్పష్టీకరించారు.

తణుకులోని ఆంధ్ర సుగర్ లిమిటెడ్ వారి కార్యనిర్వాహక నూతన భవన ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన పందిరిలో ఉపన్యసించారు. సుమారు పదివేలమందివరకు హాజరయ్యారు. తణుకు ప్రాంతంలోని పౌర ప్రముఖులు, చెరకు వుత్పత్తిదార్లు, జిల్లాలోని శాసన సభ్యులు—అన్నిరకాల పెద్ద చిన్నవుద్యోగులు ఆంధ్రసుగరు అక్కహాంబా టెక్స్‌టయిలు–జయలక్ష్మీ ఫెర్టిలైజరు వుద్యోగులు వందలాది కాంగ్రెస్ సేవకులు ప్రక్కగ్రామాలలోని ముఖ్యులు స్త్రీలు హాజరయ్యారు. మరొక 3, 4 వేలమంది ఆవరణస్థలం దొరకక రోడ్డుమీద నుంచునివున్నారు. జిల్లాలోని ప్రముఖులతో సభ కడుశోభాయమానంగా వున్నది. ప్రారంభంలో ఆంధ్ర సుగర్ మేనేజింగు డైరెక్టరు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్, శ్రీయుతులు, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి, జె. వి. నరసింగరావు, అల్లూరి సత్యనారాయణరాజుగార్లను వేదిక నలంకరింపవలసిందిగా కోరారు. డైరెక్టర్లబోర్డుసభ్యులు శ్రీ వేగేశ్న కనకరాజు, ముళ్ళపూడి తిమ్మరాజు, జిల్లా కలెక్టరు దిలీప్‌ముఖరావ్, జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీనివాసన్, నిడదవోలు సురేంద్రనాథ్, బి. బి. రామయ్య, ఎస్. ఏ. కృష్ణమాచారిగార్లు వేదికనలంకరించారు. ఆంధ్రసుగర్ లిమిటెడ్ యాజమాన్యాన ఎరువుల ఉత్పత్తికి ముడి పదార్థమయిన ఇండస్ట్రియల్ అల్కహాల్ ఆసిటిక్, ఆసిడ్ ఆసిటిక్ యాన్‌హైడ్రేట్‌ను చెరకులోని మొలాసెస్‌నుండి వుత్పత్తి చేయు నిమిత్తం నూతన ఫ్యాక్టరీకి శంకుస్థాపనను డా. నీలం సంజీవరెడ్డి గావించారు. శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు. నూతన భవనానికి ప్రవేశోత్సవం శ్రీ సంజీవరెడ్డి జరిపారు. ఈసభకు అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖామంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి కూడా ఉపన్యసించారు.

శ్రీ జె. వి. నరసింగరావు ప్రసంగం

అధ్యక్షత వహించిన జె. వి. నరసింగరావుగారు వుపన్యసిస్తూ మనముఖ్యమంత్రిగారి అధికార పర్యటన ఈరోజుతో ఆఖరు అని యిప్పుడే 94 లక్షల ఖర్చుతో మూడు సంవత్సరాలలో పూర్తిఅయేటట్లు వశిష్ఠగోదావరిపై వంతెనకు ప్రారంభోత్సవం గావించారనీ, యిప్పుడే ఆసిటిక్ ఆసిడ్ ఫ్యాక్టరీని ఒకటిన్నరకోట్ల ఖర్చుతో నిర్మాణం కాబోతున్నదనీ వార్తను వెలిబుచ్చారు. మనరాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ఆదిలో కేంద్రప్రభుత్వం కూడ తగినంత ప్రోత్సాహమిచ్చేదికాదు. కాని, మనముఖ్యమంత్రి పట్టుదలతో కేంద్రప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి మనకు అనేక పరిశ్రమలను సాధించారు. కొద్ది రోజులలోనే ఎరువుల ఫ్యాక్టరీ రాబోతోంది. విమానాలు సిద్ధంచేసే కార్ఖానా హైద్రాబాదులో నిర్మించబోతున్నారు. ప్రైవేటు రంగానికి తగినంత ప్రోత్సాహం లేదని మొదట్లో విమర్శ వుండేది. మొదటి ప్రణాళికలో 5 శాతము మొత్తమే ప్రైవేటు పరిశ్రమలకు కేటాయించింది. రెండవప్రణాళికలో 10 శాతము అగుటతో రెట్టింపు అయినది. మనది ప్రస్తుతం సామ్యవాద ఆర్థికపరిస్థితి కాదు. కార్మికులకు పరిశ్రమలలో భాగస్వాములుగాను, కోటీశ్వరులు తమ పరిశ్రమలకు ధనములకు ధర్మ కర్తలుగా భావించి అవి దేశంలోని బీద ప్రజలకు సహకరించేలా గాంధీసూత్రాలను అమలు జరుపాలని, హరిశ్చంద్ర ప్రసాద్‌గారు ఆ రకంగా నెరవేర్చుతారనీ భావిస్తున్నాను. అందులో కార్మికులకు సదుపాయములు కలుగ జేస్తూ ఇప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వం హెచ్చు సహాయం చేయగలదని హామీ యిస్తున్నానన్నారు.

శ్రీ అల్లూరి ప్రసంగం

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు వుపన్యసిస్తూ ఈ ప్రాంతంలో పూర్వం గుడిశలు, దరిద్రం, అపరిశుభ్రతతో నిండియుండేది. ఇప్పుడీ ప్రాంతం ఆంధ్ర సుగర్ వారి పారిశ్రామిక అభివృద్ధితో చాలాముందుకు పోయినది. నేను ఈ మధ్య పార్లమెంటరీ ప్రతినిధి వర్గంతో యూరప్ దేశాలు పర్యటించాను. ప్రపంచంలో యూరప్‌దేశాలలో పారిశ్రామికాభివృద్ధి ఎన్నో రెట్లు గలదు. వారితో పోల్చి చూచుకొంటే 100 సంవత్సరాలు మనం పరుగెత్తినా వారి నేటిస్థితిని అందుకోలేము. కాని ఆదేశాలలో మనముంటే మంచి శక్తిప్రవత్తులు గలవు. ఆ దేశాలచిన్నాలు మన దేశంలో బొంబాయి, అహమ్మదాబాదు, కలకత్తా నగరాలలో వున్నప్పటికీ చెదురుగా మాత్రమే గలవు. మన ఆంధ్ర రాష్ట్రంలో అనేక పరిశ్రమలు తక్కువ. పరిశ్రమల అభివృద్ధి చెందితేనేగాని మన దేశ అభివృద్ధి కాదని నేడు ప్రపంచాధినేతగా మనవలు పొందుతున్న నెహ్రూగారు చాలాకాలంగా కృషి చేస్తున్నారు. ముళ్ళపూడివారు డబ్బును సంపాదించి వాటితో పరిశ్రమలను స్థాపించి ఉదారంగా కళాశాల విరాళాలు యిస్తున్న సంగతి మీకందరకు తెలుసు. దాలా ప్రశంశా పాత్రంగా పారిశ్రామిక అభివృద్ధి చేస్తున్నందుకు ఆంధ్రా ఎంతో గర్విస్తోంది. ప్రసాద్‌గారు విదేశాలు పోయిచో అక్కడ అనేక కొత్తవి చూచి వాటిని ఈ ప్రాంతంలో నెలకొల్పుతున్నారు. కోటీశ్వరులకు పరిశ్రమలను అభివృద్ధిచేసి లాభమేమిటి వాటిని అనుభవించ నీయకుండా ప్రభుత్వం జాతీయం చేస్తోందని వాదిస్తున్నారు. ఇదినిజం కాదు. జాతీయం ప్రస్తుతంలో జరగనేలేదు.

దేశం అనేకరెట్లు అభివృద్ధి చెందిన తరువాత ఆలోచించ వలసిన విషయం. వ్యక్తి యాజమాన్యానికి మనదేశ అభివృద్ధికి వైరుధ్యంలేదు. భాగ్యవంతులు సంపాదించిన డబ్బును పరిశ్రమాభివృద్ధికి ఉపకరించాలి. ఈతణుకు ప్రాంతంలో జొన్నలు మాత్రమే పండి యు 1కి రు 50 లు మాత్రమే ఆదాయం వచ్చేరోజులు నేనెరుగుదును. అట్టి ప్రాంతంలో పరిశ్రమాభివృద్ధి పెరుగుతున్న కొలది అన్ని ఖర్చులు పోను నికర ఆదాయం యకరాకు రు 600 — 700 లు ఎకరు యకరాధర రూ 20 లు నుండి రూ. 7 లేక 8 వేల రూపాయలకు పెరిగినది. వ్యవసాయానికి పరిశ్రమలకు సంబంధం గలదు. వ్యవసాయోత్పత్తి అధ్వటనె పరిశ్రమలకు యోగ్యపడితే హెచ్చు లాభం పరు కూరగలదు. వ్యవసాయంలో పద్ధతులనుకూడ మార్చాలి. అందుకు సాంఘిక విప్లవం కావాలి. ప్రజల దృక్పథంలో మార్పువచ్చి పరిశ్రమాభివృద్ధిలో సామాజిక విప్లవంనుసాధించాలి.

ఆర్థికశాఖామంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డిగారుపన్యసిస్తూ "ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి ఆధ్వర్యంలో ప్రభుత్వ యాజమాన్యాన నడిచే రోజుకు 300 టన్నుల చెరకును పాడే శక్తి గల నైజాం సుగర్ ఫ్యాక్టరీకి రూ. 30 లక్షల లాభముమండి జరిగిన సంవత్సరం 90 లక్షలు ఆదాయం వచ్చేలా చేశారు. ఇది ఆసియాలోకల్లా పెద్దది. మన రాష్ట్రంలో 2 సహకార పంచదార ఫ్యాక్టరీలు వచ్చే సంవత్సరంలో మరిరెండు పంచదార ఫ్యాక్టరీలు ప్రారంభం కానున్నవి. పారిశ్రామికాభివృద్ధిలో మధ్యరకం పరిశ్రమలకు తగినంత ప్రోత్సాహ మిచ్చేందుకు ప్రభుత్వం తరుపున మేముసిద్ధంగా వున్నాము. మన రాష్ట్రమునకు కేంద్రప్రభుత్వము తరుపున 30 కోట్లు పెట్టుబడితో ఎరువుల ఫ్యాక్టరీని సంపాదించాము. అమెరికా జర్మనీ జపాన్ దేశాలు ఈముఖ్య మన దేశంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు పోటీపడుతున్నాయి. ఆ పరిశ్రమలను పబ్లికు రంగంలో పెట్టకో జరుతాయి. వ్యక్తి యాజమాన్యాన మన ప్రభుత్వం అడ్డు తగులుటు లేదని నేను మనవి చేస్తున్నాను. మనరాష్ట్రంలో మధ్యతరగతి ప్రజానీకం హెచ్చు నామెట్టుబడి పెట్టగలిగిన వారు వున్నారు. దీనికి పారిశ్రామిక పెట్టుబడి కార్పరేషన్‌ను నిర్మాణం చేయు ఆలోచిస్తున్నాము. మన ఒత్తిడి వలన కేంద్రప్రభుత్వం మనకు 15కోట్లు పెట్టుబడితో సింథటిక్ రబ్బరు ఫ్యాక్టరీని విజయవాడలో పేపరు మిల్లులాంటి 4 5 భారీ పరిశ్రమలు వస్తున్నాయి. మూడవ ప్రణాళికలో భారీ పరిశ్రమల నిర్మాణంతో లోగడ మనకు జరిగిన లోటును పూడ్చుకొని ముందుకు పోగలము. ఇక్కడ ఒక సిగరెట్టు ఫ్యాక్టరీ కూడా అత్యవసరముయివున్నది. మన రైతులు పండించిన పొగాకును తక్కువ ధరకు విదేశ కంపెనీలు కొనుక్కొని విదేశంనుండి సిగరెట్లు ధరలకు సిగరెట్లుగా తయారయి వస్తున్నాయి. మనకు గుంటూరు జిల్లాలో సిగరెట్టు ఫ్యాక్టరీలు కావాలి. కేంద్రంలో పోట్లాడి 70 లక్షల పొగాకు కొనే ఏర్పాటు చేస్తున్నాను. సిగరెట్టు ఫ్యాక్టరీకూడ మీరు నిర్మిస్తేస్తుండుకు చాల సంతోషం".

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి గారుపన్యసిస్తూ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ పారిశ్రామిక రంగంలో పైకి వస్తున్న నక్షత్రం. వారు ఎప్పుడూ పరిశ్రమలను గురించే మాట్లాడుతారు. కొత్త పరిశ్రమలను పెట్టి డబ్బును సంపాదించి దానిని పూర్వజన్మ సుకృతం కలిగిన దాతృత్వంతో ప్రజలుపయోగిస్తున్నందులకు ఆయన మీద నాకు హెచ్చు గౌరవం. మొన్న హైద్రాబాదు వర్తక సంఘం నాకు వీడ్కోలు విందు నిస్తున్నప్పుడు పబ్లికు ప్రైవేటు రంగములకు వైరుధ్యం ఏమీలేదని పబ్లిక్ రంగంలో భారీ పరిశ్రమల నిర్మాణం చేయగమని, మధ్యతరహా పరిశ్రమల నన్నిటినీ ప్రైవేటు రంగంలో నిర్మించ తగునని వాటిని జాతీయం చేసే సమస్య చాలాకాలంవరకు లేదని అట్టి పరిశ్రమలు నిర్మించేవారిని తిన్నగా సహాయం విరాళాలు ప్రోత్సాహం యివ్వగలమన్నారు. లోగడ అనేక పర్యాయాలు ఎరువుల ఫ్యాక్టరీనిమిత్తం గోపాలరెడ్డి బూర్గులగార్లు కృషి చేశారు. కాని యిప్పుడు మనకు వచ్చినది. ఇందు మన రైతాంగం షేర్లుకొని కట్టాలి. తెలంగాణాలో 11 కోట్లు రిజర్వు గలదు. అందుచే 3కోట్లు షేర్ల ధనంతో మనకు 30కోట్లు విలువగల ఎరువుల ఫ్యాక్టరీ వస్తోంది. ఇది మన అదృష్టం. లోగడ నైజాం సుగర్స్‌నుండి చెరకు పిప్పితో న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ యిచ్చేందుకు ఒప్పందం జరిగినది. 3 ఏండ్లు గడించినా అందరు అంగీకరించినా ఏదోఒక అడ్డంకి వస్తూ ఫ్యాక్టరీ ఏర్పాట్లు కానేలేదు. మొన్ననే మాకు న్యూస్‌ప్రింటు-వద్దు పేపరుమిల్లు యిస్తాం అని అడిగాను. 2 కోట్లతో పేపరుమిల్లు రాగలదు. మన ప్రభుత్వం అందుకు కృషిచేయాల్సి వున్నది. మన బొగ్గు గనులలో మన ప్రభుత్వానికి 88 వంతుల వాటాలుగలవు. కేంద్రప్రభుత్వం కావాలన్నారు. అలా యివ్వకూడదని ప్రతిపక్ష శాసనసభ్యులు ప్రశ్నించారు. నేను యొదించి కేంద్రాన్ని అప్పు అడిగాము. వారు అందుకు పిలువడదంటే మెడ్రాస్ బ్యాంకునుండిఅప్పుతెచ్చింతోఅభివృద్ధి చేశాం. ఈయేడు 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. వచ్చేయేడు 30 లక్షల టన్నుల బొగ్గు వుత్పత్తి అవుతుంది. రోజుకు 3,600 టన్నుల చెరకునువాడే నైజాం సుగర్సుకు జరిగిన సంవత్సరం 80 లక్షల లాభం వచ్చినది. ఈయేడు ఒక కోటి రూపాయలు ఆదాయం రాగలదు. అప్పుడు హెచ్చుగా కాలేజీలు, వైద్యశాలలు మనం ఆలాభాలతో నిర్మించుకోవచ్చును. శ్రీ హరిశ్చంద్రప్రసాద్‌లాంటివాళ్లు కొన్నిడజన్లమంది వుంటే మన రాష్ట్రం యూరప్ దేశాలకు వలెనే అభివృద్ధి చెందుతుంది. చాకలిని అక్కడ గుర్తించలేము. కారు డ్రైవరుకూడ, యజమాని యింటికి తన స్వంత కారులో వచ్చి తన కారును యజమాని ఆవరణలో అట్టిపెట్టుకొని, యజమాని కారును తీసి డ్రైవుచేసి యజమానికారు యజమాని యింట్లోవుంచి తన స్వంతకారులో స్వంతయింటికి చేరుకొంటాడు. ఇట్టి యూరప్ దేశాల పరిస్థితిని మనం సాధించినప్పుడే సామ్యవాదం సాధ్యపడగలదు. మన పరిశ్రమలలో తలసరి ఆదాయం పెరిగిందని వాదిస్తున్నారు. తలసరి ఆదాయం పెరుగుటకాదు. కనీస ఆదాయం పెరగాలి. కనీస ఆదాయం పెరిగినప్పుడే మన పరిశ్రమలు అభివృద్ధి అయి, అందరి సరుకులను మరి బీదవాడు కొనుక్కొనే అందుబాటులో వుండాలి. అందుచే కనీస ఆదాయం పెరగాలి అనే నినాదాన్ని చేపట్టి కార్మికుల, బీదలస్థితి మెరుగుయేందుకు ధనికులు కృషిచేయాలి. మనకు ప్రస్తుతం సంపద, సెమ్మెంటు విషయాలలో మిగులును సాధించాము. అలాగే అన్నిటిలోను సాధించాలి. చక్కెరను మెడ్రాస్, కేరళ, మైసూరులకు ఎగుమతి చేస్తున్నాము. హైద్రాబాదులో రష్యావారిచే సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ నిర్మాణం కాబోతోంది. సహకార పద్ధతులను కూడ మనవారు కొంతమంది విమర్శిస్తున్నారు. సహకారం అనేది అనాదిసిద్ధంముగా మన వ్యవసాయంలో గలదు. ఇప్పుడు సహకార మనేసరికి ప్రతివారు విమర్శ ప్రారంభించారు. పెనుభూతంలా చిత్రిస్తున్నారు. ఇది అన్యాయం. గడచిన ఆరుఏండ్లుగా మన రాష్ట్రంలో అశాంతి, సమ్మెలు లేవు. అట్టి ప్రశాంత పరిస్థితి ముందు కూడ కొనసాగాలి. పోచంపాడు ప్రాజెక్టును, సీలేరు ప్రాజెక్టును నెహ్రూగారిచే శంకుస్థాపన చేయించాలి. శ్రీశైలం ప్రాజెక్టు రాజేంద్ర ప్రసాద్‌గారిచే చేయించాలి. నేను ఎల్లప్పుడు ఆంధ్రుడనే. నా అనంతరంకూడా యీ రాష్ట్రములో యిప్పటి ప్రశాంత పరిస్థితి కొనసాగేలా చేస్తాను. ఇంకా హెచ్చు ఫ్యాక్టరీలు ప్రసాద్‌గారు నెలకొల్పి వాటికిన్నే అప్పాసించాలని కోరుకొంటున్నాను."

ఈలపాట రఘురామయ్యగారు మంత్రులకు పూలదండలు వేశారు. ఆంధ్రసుగర్సు డైరెక్టర్లబోర్డు శ్రీ బి. బి. రామయ్య అభివందనా అర్పించారు. అనంతరం ఆంధ్రసుగర్సు ఫలహార విందును చేశారు. నాట్య ప్రదర్శనంకూడ జరిగింది.

ఉదయం మంత్రులు రాగానే తణుకు పంచాయితీబోర్డు సన్మానం పంచాయితీబోర్డుఆఫీసులో యిచ్చారు. పంచాయితీ అధ్యక్షుడు ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌గారు సన్మానపత్రం సమర్పించారు. సంజీవరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు, జె. వి. నరసింగరావు, కాసు బ్రహ్మానందరెడ్డిగారలను సన్మానించారు. అల్లూరిని సన్మానిస్తూ ఆంధ్రదేశాన్ని కడు సమర్ధవంతంగా అభివృద్ధి చేయువలసినదిగా కోరారు. సన్మానాంకు డా. సంజీవరెడ్డిగారు సమాధాన మిస్తూ తణుకు పంచాయితీ ప్రభుత్వాన్ని ఏ సహాయం కోరనందులకు అభినందిస్తూ గత 6 సంవత్సరాలుగా ఆంధ్రరాష్ట్రంలో ఐక్యతను సాధించిన మార్గంలోనే ముందుకూడ చేయుగల నన్నారు.

అనంతరం వెంకటేశ్వర టాకీస్‌లో జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. సుమారు 2000 మంది కార్యకర్తలు జిల్లాలోని పలుతావులనుండి విచ్చేశారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కలిదిండి విజయ నరసింహరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చేకూరి వెంకట్రామరాజు తాలూకా కాంగ్రెసు తరపున శ్రీ తోట సుబ్బారావు మండల కాంగ్రెసు తరపున సన్మానములు సమర్పించారు. సభలో అల్లూరి బాపినీడు, డా. సంజీవరెడ్డి, అల్లూరి సత్యనారాయణరాజు, జె. వి. నరసింగరావు, కాసు బ్రహ్మానందరెడ్డిగార్లు పన్యసించారు. సోషలిస్టు నాయకుడు శ్రీ పి. పి. జి. రాజుగారిని కాంగ్రెసు కార్యకర్తల సభలో ఎరుకపరచారు. సంజీవరెడ్డిగారుపన్యసిస్తూ రాష్ట్రప్రభుత్వ నాయకుని ఎన్నిక సందర్భంలో వివాదాలు ఏమీ నిలవవని, ఆరేండ్లుగా కొనసాగిన ఐక్యత ముందుకూడ కొనసాగగలదని, పోటీలుఏమీ వుండవని, తన నాయకత్వంలోనే యిక్కడ ప్రభుత్వ నాయకుడుకూడ వుండగలరని హామీ యిచ్చారు. మంత్రులు దారిలో స్త్రీ సమాజాన్ని దర్శించారు. దేవులపల్లి సత్యవతమ్మగారు ఆహ్వానించారు. మధ్యాహ్నం జిల్లా పరిషత్ సమావేశం తణుకు క్లబ్‌లోకూడ జరిగినది.

పాక్ అధ్యక్షపదవికి ఆయూబ్ "సమ్మతి"

రావల్పిండి, జనవరి 7—

ప్రాథమిక ప్రజాస్వామ్యాలకు ఎన్నికయిన సభ్యులను పాకిస్తాన్ ప్రస్తుత అధ్యక్షుని విశ్వాసాన్ని ప్రకటించవలసిందంటూ తన మంత్రులు చేసిన ప్రతిపాదనకు పాకిస్తాన్ అధ్యక్షుడు "సమ్మతించారు."

ఎక్కువ వోట్లు అనుకూలంగా వుంటే, త్వరలో ఏర్పాటు జరుగనున్న రాజ్యాంగం క్రింద మొదటి దఫాగా పాకిస్తాను అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ప్రస్తుత అధ్యక్షుని పరిగణించాలనికూడా అధ్యక్షుని మంత్రివర్గంవారు ఆయనకు విజ్ఞప్తి చేశారు.

పాకిస్తానుకు రాజ్యాంగ వ్యవస్థను ఏర్పాటు చేసేటందుకు అవసరమ చర్యలు తీసుకొనడానికి వోట్లు సంఖ్యాధిక్యతను ఒక ఆదేశంగా పరిగణించాలని కూడా అధ్యక్షునికి వారు విజ్ఞప్తి చేశారు.

చివరి ప్రతిపాదనకు ప్రతిపాదనను కూడా అధ్యక్షుడు ఆమోదించారని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

తాడేపల్లిగూడెం కుట్టుపని శిక్షణకేంద్రంలో కేంద్ర ప్లానింగ్‌శాఖ డిప్యూటి మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తిగారు కుట్టుమిషనులను ఉచితంగా బహూకరించినప్పటి ఫోటో. దీనిలో పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్తుఅధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడుగారిని, అసిస్టెంట్‌డైరెక్టర్ షాజహాన్‌గారినికూడా చూడవచ్చు

ఇటీవల భీమవరంలో జరిగిన జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన జట్టులవారికి మంత్రి సంజీవయ్యగారు బహుమతులను అందజేస్తున్నప్పటి చిత్రం

వ్యవసాయానికి ఉజ్జ్వల భవిష్యత్తు

:x:

ప్రధాని శ్రీ నెహ్రూ విశ్వాసం

న్యూఢిల్లీ, జనవరి 8:—

వ్యవసాయోత్పత్తిని అధికంచేసే ప్రయత్నాలలో భారతదేశం మంచి అభివృద్ధిని సాధిస్తున్నదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నారు.

'న్యూ స్టేట్స్‌మన్' పత్రికలో భారతీయ వ్యవసాయం గురించి వ్యాసం వ్రాసిన ప్రొఫెసర్ డ్యూ మాంట్ భారతదేశంలోని పరిస్థితినిగురించి అనవసరంగా నిరాశాపూరితదృక్పథం తీసికొన్నాడని శ్రీ నెహ్రూ చెప్పారు.

"ఎన్ని చెప్పినా, ఎన్నిచేసినా చివరకు గణనలోకి వచ్చేది వైయక్తిక రైతు మాత్రమే. రైతులు, వ్యవసాయకులు మారుతున్నారనే నేను అనుకొంటున్నాను. ప్రస్తుతం జరుగుతున్న మార్పులలో ఇదివాల పెద్ద మార్పు" అని ఆయన అన్నారు.

ప్రభుత్వ వ్యవసాయ విధానానికి ఉత్పత్తిని అధికంచేయుటయే ఆశయమనీ, ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయంలో యంత్రాలను ప్రవేశపెట్టటం మంచిదికాదని తన అభిప్రాయమనీ, భూమిమీద ఆధారపడి జీవిస్తున్న అధిక సంఖ్యాకులకు పరిశ్రమలలో పనులు చూపించలేనిదే పెద్ద ఎత్తున ట్రాక్టర్లను ప్రవేశపెట్టటం సాధ్యంకాదనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

రైతులకు మంచిమంచి నాగళ్లు సరఫరా చేయాలనీ, ప్రస్తుతం వాడుకలోవున్న నాగళ్లు కొన్ని శతాబ్దాలనాటివనీ, వాటిస్థానంలో కొత్త పరికరాలను సమకూర్చుకోవటానికి రైతులకు సౌకర్యాలు కలిగించాలని శ్రీ నెహ్రూ చెప్పారు. మంచి నాగలి అంతపెద్ద ఖరీదేమీ కాదని, ఒక్కొక్కదాని వెల 30—70 రూపాయలమధ్య వుండవచ్చునని, రైతులు వాటిని బాడుగకు కొనుక్కొనే అవకాశం కల్పించాలనీ, లేదా పంట వచ్చినతర్వాత చెల్లించే పద్ధతిపై రైతులకు ఈ పరికరాలు అందించాలనీ, సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వాహకులు, పంచాయతులు రైతులకు అవసరమైన సౌకర్యాలు కలిగించాలని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఉత్పత్తిని అధికంచేయటానికి కష్టించి శ్రమించటం, పొలంమీద చక్కని నిర్వహణ చాల అవసరమనీ, భారతదేశపరిస్థితులలో వీనిని సాధించగల అవకాశం,—ముఖ్యంగాసహకారపద్ధతులలో సాధించగల అవకాశం—ఎంతోవున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు.

భూవసతులకు గరిష్ఠ పరిమితులు విధించగా మిగిలిన భూమిని లాభదాయకంగాలేని చిన్నచిన్న కమతాలను స్థిరీకరించటానికి వినియోగించాలనీ, కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ చెప్పినమాట మిగులుభూములను సహకార వ్యవసాయ సంఘాలద్వారా సాగుచేయాలన్న నాగపూరు కాంగ్రెసు తీర్మానానికి వ్యతిరేకం కాదా అని విలేఖరులు ప్రశ్నించారు.

మిగులు భూములను అనేకవిధాలుగా ఉపయోగించవచ్చుననీ, లాభదాయకంగాలేని చిన్నచిన్న భూకమతాల స్థిరీకరణకు వినియోగించటం ఒక మార్గమనీ,భూములులేనివారికి ఇయ్యటం మరొక మార్గమనీ, సహకార వ్యవసాయంద్వారా సాగుచేయటం మూడవ మార్గమనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు: "డాక్టర్ దేశ్‌ముఖ్ నాగపూర్ తీర్మానానికి వ్యతిరేకంగా ఏమీ చెప్పాడని నేననుకోను. ఒకవేళ అలాంటి దేదైనా వుంటే అది నా దృష్టికిమాత్రం రాలేదు. ఆయన మరికొన్ని ఇతరఅంశాలనుగురించి నొక్కిచెప్పారని మాత్రమే నేను అనుకొంటున్నాను.''

గత రెండు మాసాలలోను రైతులు తమన్ను చూడనిరోజే ఇంచుమించులేదని, ప్రతిఉదయం తనఇంటినిండా రైతులు విచ్చేస్తున్నారని శ్రీ నెహ్రూ మరొకప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తాను వారితో రోజూ సంభాషిస్తున్నాననీ, మానవ దృక్పథంలో కొంతమార్పు తనకు గోచరమైనదనీ, వ్యవసాయానికి మంచి భవిష్యత్తు వున్నదని తన దృఢవిశ్వాసమనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

నాగ సమావేశ తీర్మానాలు

అధికారరీత్యా ప్రభుత్వానికి అందలేదని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 8:—

ఇటీవల 'మోకోఖాంగు'లో జరిగిన నాగ ప్రజల సమావేశ తీర్మానాలు అధికారరీత్యా ఇంకా కేంద్రప్రభుత్వానికి అందలేదని, అయితే అవసరమనుకొన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆ సమావేశ ప్రతినిధులను కలిసికొనగలదనీ శ్రీ నెహ్రూ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

మోకోఖాంగు సమావేశం తరువాత నాగప్రజల సమస్య విషయంలో జరిగిన అభివృద్ధి వివరించవలసిందిగా విలేఖరులు శ్రీ నెహ్రూని అడిగారు.

ఇండియన్ యూనియన్‌లో నాగ ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం విభజించి ఇయ్యాలన్న ఆ సమావేశ తీర్మానాలు అనధికారరీత్యా ప్రభుత్వానికి పంపబడినా అధికారరీత్యా అవి ఇంకా అందలేదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఈ విషయంగురించి ప్రభుత్వంవద్దకు రావటానికి నాగప్రజలు సిద్ధంగాలేకపోవచ్చుననీ, స్థానిక ప్రభుత్వయంత్రాంగంలోనే వారు వ్యవహరిస్తున్నారనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

"అయితే, వారు ఎప్పుడు దగ్గరకు రాదలచినావారిని చూడటానికి మాకు సంతోషమే" అని శ్రీ నెహ్రూ అన్నారు.

తన పర్యటనలో షిల్లాంగులో తాను వారిని కలసికొనగలనని అనుకోవటంలేదని ప్రధాన మంత్రి చెప్పారు.

ఆగ్రా పోలీసులచే మరొక బందిపోటు దొంగ వధ

ఆగ్రా, జనవరి 8 —

పేరుపొందిన బందిపోటు దొంగ లక్ష్మణసింగు సన్నిహిత సహచరుడైన దఫేదార్ సింగు నిన్న ఈ ప్రాంతంలో తన సంకేతస్థలంలో వుండగా ఆగ్రా పోలీసులు తుపాకులతో కాల్చి చంపివేసినట్లు ఇక్కడ అధికారరీత్యా అందిన సమాచారం తెల్పుతున్నది...

మధ్యప్రదేశ్‌లోని నగర గ్రామానికి చెందిన ఆ దఫేదార్ సింగు అనుచరులు కొందరు అతని శవాన్ని ఒక రైఫిలును 50— తూటాలను ఆ సంకేత స్థలంలో విడిచిపెట్టి పారిపోయినట్లు పోలీసులు తెలియజేశారు.

"సౌకర్యాల కల్పనకు కులాలు ప్రాతిపదిక కాకూడదు"

శ్రీ సంజీవరెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 8—

విద్యారంగంలోగాని, మరే రంగంలోగాని ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఆర్థిక కారణాలే గాని, కులాలను, ప్రాంతాలను ప్రాతిపదికగా తీసుకొనరాదని కాంగ్రెసు అధ్యక్షుడుగాఎన్నిక అయిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేటి సాయంకాలం ఇక్కడ ఒక బహిరంగసభలో వక్కాణించారు.

ఈ సభలో క్రైస్తవులు తనకు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ, పేదతనం ఏదో ఒకవర్గానికి మాత్రమే చెందినదికాదనీ, అది అన్నికులాలలోను, వర్గాలలోను కూడా సమానంగా కలదనీ ఆయన అన్నారు. ము. వి.

"అధికారులందరు మచ్చలేనివారుకారు"

ప్రధాని శ్రీ నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, జనవరి 8 —

అధికారంలో వున్నవారు మచ్చలేని శీలవంతులని నమ్మేటంత అవివేకిని కానని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ప్రధానమంత్రి దయార్ద్ర హృదయుడు సచ్ఛీలుడు కావటంచేత ఇతరులు కూడా తనవంటి వారేనని భావిస్తుండటం చేత అధికారంలో వున్నవారిపై వస్తున్న అవినీతి ఆరోపణలను రుజువు చేయటం చాల కష్టం కాగలదని ఒక విలేఖరి అన్నాడు.

వెంటనే శ్రీ నెహ్రూ ఇలా అన్నారు. "నా గుణగణాలకు నేనే తీర్పరిని కావాలా?'' కొద్దిసేపు ఆగి ఆయన ఇంకా ఇలా అన్నారు.— నన్ను గురించి చెప్పిన యీమాటను చాలా, కొద్దిగా మాత్రమే నేను అంగీకరిస్తాను. ప్రతి వ్యక్తి చెడ్డవాడన్న భావంతో మాత్రం నేను ప్రారంభం కాను. అయితే అధికారంలోని, వ్యక్తులు మచ్చలేని వారని విశ్వసించేటంతటి అవివేకిని మాత్రం కాదు''

అవినీతిని అరికట్టడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు చేయాలని శ్రీ నెహ్రూచెప్పారు

గౌహతివద్దబ్రహ్మపుత్రపై తొలి వంతెన

జనవరి 10 వ తేదీని నెహ్రూ శంకుస్థాపన చేయగలరట

గౌహతి, జనవరి 8 —

ప్రధాని నెహ్రూ రేపు ఇక్కడకు వచ్చి, మూడు రోజులు గడుపుతారు. ఆయనక్కడ జనవరి 10వతేదీన బ్రహ్మపుత్ర నదిపై వంతెనకు శంకుస్థాపనోత్సవం జరుపుతారు. యీ నదిపై వంతెన నిర్మాణం యిదే ప్రథమం. తరువాత ఒకబహిరంగ సభలో ఉపన్యసిస్తారు. యీ ఉత్సవానికి, సభకు సుమారు 2 లక్షల మంది హాజరు కాగలరు అని ప్రభుత్వాధికారులు అంచనా వేసి, అందుకు తగు ఏర్పాట్లు అన్నీ పూర్తి చేశారు.

రాజ్యసభ సభ్యత్వానికి టాండన్ రాజీనామా

న్యూఢిల్లీ, జనవరి 8—

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ రాజ్యసభలో తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ రాజీనామా జనవరి 1వ తేదీనుంచి అమలులోనికి వచ్చింది.

శ్రీ టాండన్ రాజ్యసభకు ఉత్తరప్రదేశ్‌నుంచి కాంగ్రెస్ తరపున ఎన్నికైన సభ్యులు.

'రక్షణ అవసరాలకు భారీ పరిశ్రమలు ముఖ్యం'

:x:

మంత్రివర్గ చర్చలలో నిర్ణయమైనదని ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 8:—

రక్షణ అవసరాలకోసం భారీ పరిశ్రమలకు మూడవ ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యం ఇయ్యటం అవసరమని గత 8 రోజులనుంచి మంత్రివర్గం సాగించిన ఆలోచన ఫలితంగా నిర్ణయమైనదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు వెల్లడించారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ నిర్ణయానికి ముందే తాము భారీ పరిశ్రమలను గురించి నొక్కి చెపుతున్నామని ఆయన అన్నారు. రక్షణావసరాలకోసం భారీ పరిశ్రమలకు ప్రాధాన్యము ఇయ్యాలని మంత్రివర్గం చర్చలలో తెలిపినదనీ, ద్విగుణీకృత శక్తితో దానిని సాధించటానికి ప్రయత్నిస్తామనీ శ్రీ నెహ్రూచెప్పారు.

ప్రశ్న: 'అయితే, ప్రణాళికలో ఏ భాగం చిన్నదిగా ఉంటుంది?''

శ్రీ నెహ్రూ: "ప్రతిభాగం పెద్దదిగానే ఉంటుందని మేము ఆశిస్తున్నాము.''

ప్రస్తుత ఆలోచనకు మూలమైన మూడవ ప్రణాళిక మొత్తం వ్యయాన్ని గురించి ప్రశ్నించగా ఇంకా అంకెలు సిద్ధంచేయులేదని దీనిని గురించి చర్చించటానికి శ్రీ నెహ్రూ నిరాకరించారు. "ప్రణాళిక వ్యయానికి సంబంధించిన అంకెలను గుర్తించి జాగ్రత్త అవసరమని ఒకప్పుడు ప్రచారం చేసినవారి కందరకు నేడు తమ వాదనలకు ఆధారం లేకుండా పోయినదని నేను అనుకొంటున్నాను. వారంత ఇంచుమించు దాక్కొంటున్నారు. అనేక దృక్పథాలతో ఆలోచించి ప్రతివారు ఈనాడు ప్రణాళిక పెద్దదిగా ఉండాలనే భావిస్తున్నారు.'' అని ఆయన అన్నారు.

మూడవ ప్రణాళిక స్థూల స్వరూపాన్ని దృక్పథాన్ని గురించి, నూతన పరిణామాలదృష్ట్యా, రక్షణావసరాల దృష్ట్యా, ప్రణాళికను సవరించటం గురించి మంత్రివర్గం ఆలోచిస్తున్నదని అంతకు ముందు శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ మార్గంలో ఆలోచిస్తూ ప్రజలకు తమ అభివృద్ధిని గురించి వివరించటానికి ఒక పద్ధతిని రూపొందించటం గురించి తాను ఆలోచిస్తున్నానని శ్రీ నెహ్రూ చెప్పారు. ఉన్నట్టుండి ఆకస్మికంగా ఒక గ్రంథాన్ని ప్రచురించి ఇది మా మూడవ ప్రణాళిక అని చెప్పటం ప్రజలకు గానీ, లేక మరెవరికిగానీ సమంజసం కాదనీ, ఉదాహరణకు కొన్నిపత్రికలలో వస్తున్నవిమర్శలు ప్రభుత్వ ఆలోచనలో లేని విషయాలపై ఆధారపడి ఉంటున్నాయని ఆయన చెప్పారు.

అయితే ప్రణాళికా సంఘం కోసం తయారుచేసిన ప్రతి పత్రాన్ని ప్రకటించటంచేత ప్రజలలో గందరగోళం కలగవచ్చుననీ, ప్రతి విషయం మీద భిన్నాభిప్రాయాలు తప్పకుండ ఉంటాయనీ, అందుచేత కొంత జాగ్రత్త అవసరమని ఆయన అన్నారు.

క్రమ క్రమంగా ప్లానింగు నభ్యులకు తెలుస్తున్నదనీ భిన్న భిన్న సిద్ధాంతాలకు చెందిన రష్యా, అమెరికాల ప్రవీణులు వారి సిద్ధాంతాలను ఆవల ఉంచి భారతదేశ పరిస్థితులను చూచి ఇక్కడ ఏమిచేయాలి అని ఆలోచించినప్పుడు ఇరువురు ఇంచుమించు ఒకే నిర్ణయానికి రావటం గమనార్హమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియచేస్తుండవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెపుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలను ఎంతవరకు తమతో తీసికొనిపోవాలో నిర్ణయించుకోవటమే చాల కష్టమని శ్రీ నెహ్రూ అన్నారు. చివరకు, ప్రణాళికా కారుల నిర్ణయాలుకాక ప్రజల కృషి మూలంగానే ఫలితాలు రాగలవని, అందుచేత ప్రజలలో ప్రణాళికపట్ల ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని సృష్టించాలనీ ఆయన చెప్పారు.

"పెట్టుబడులను గురించి, పొదుపరితనం గురించి ప్రతివారు మాట్లాడుతున్నారు. చాల తక్కువ జీవన ప్రమాణంలో జీవిస్తున్న వారు మనదేశంలో అధిక సంఖ్యాకులున్నారు. ఇలాంటి వారిని ఎంతవరకు కూడబెట్టమని అడగగలనో ఆలోచించాలి. అందుచేత పొదుపుగా జీవించి కూడబెట్టాలి అంటే వృథా వ్యయాన్ని పరిశీలించుకోవాలని మాత్రమే దీని అర్థంగా గ్రహించాలి. ఇలాంటి వృథా వ్యయం ఢిల్లీలో బోలెడంత ఉన్నది. కూడబెట్టగల అవకాశం ఉన్నవారుకూడ సొమ్ము కూడబెట్టాలి. అయితే, యుగాల తరబడి కనీసపు వసతులతో జీవిస్తున్న ప్రజలకు పొదుపును గురించి ప్రబోధించటం హాస్యాస్పదంగా ఉంటుంది. ప్రణాళికలలో పరిస్థితులు అభివృద్ధి చెందాలి'' అని ఆయన అన్నారు.

కృశ్చేవ్‌రాక ఇంకా నిర్ణయం కాలేదు

ప్రధాని నెహ్రూ సమాధానం

న్యూఢిల్లీ, జనవరి 8—

రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఇండొనీషియా వెళుతూ ఇండియాలో ఆగటం ఇంకా నిశ్చయం కాలేదని, ఇండియాలో ఆగటం ఆయనకు సాధ్యం కావచ్చునని ఒక సూచనమాత్రం వచ్చినదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు చెప్పారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాటాడుతూ భారతదేశం సందర్శించాలని శ్రీ కృశ్చేవ్‌కి తాను పంపిన ఆహ్వానానికి తుది సమాధానం ఇంకా రాలేదని, శ్రీకృశ్చేవ్ ఇండియాలో ఆగటం సాధ్యం కావచ్చునని మాత్రం ఒక సమాధానంలో సూచించారనీ, తనకు మాత్రం ఇంకా నిశ్చయం కలగలేదనీ, ఏమైనా ఇది నిర్ణయించుకోవలసింది వారేననీ, ఆయన భారతదేశంలో ఆగ గలరని తాను ఆశిస్తున్నానని శ్రీ నెహ్రూ చెప్పారు.

హైద్రాబాద్, జనవరి 8:—

త్వరలో ఇక్కడ జరుగబోతున్న అఖిలభారత తెలుగు రచయితల మహాసభ సందర్భంగా, పుస్తకాలు, చిత్రలేఖనాల ప్రదర్శన ఒకటి ఏర్పాటు చేశారు.

భారత దేశానికి కృశ్చేవ్‌రాక

పెకింగ్ పత్రికలలో ప్రకటన

పెకింగు, జనవరి 8—

రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఇండియా రానున్నారన్న విషయం పెకింగు వార్తాపత్రికలు రెండు మూడు వాక్యాలతో లోపలి పుటలలో ప్రకటించాయి.

"భారతదేశ పర్యటనకు శ్రీ కృశ్చేవ్‌కి శ్రీ నెహ్రూ ఆహ్వానం'' అన్న శీర్షికక్రింద మాస్కో నుంచి టాస్ పంపిన వార్తను పెకింగుపత్రికలు ప్రకటించాయిగాని ఎలాంటివ్యాఖ్య చేయలేదు.

చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'పీపుల్స్‌డైలీ' మాత్రం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ దక్షిణ అమెరికా పర్యటనను ప్రస్తావించి వ్యాఖ్యానించింది. ల్యాటిన్ అమెరికా దేశాలలో అమెరికా వ్యతిరేక భావం ప్రబలుతున్న తరుణంలో ఈ పర్యటన ఏర్పాటైనదని ఆ పత్రిక వ్రాసింది.

ల్యాటిన్ అమెరికాలోని అనిశ్చిత పరిస్థితికి అమెరికా పరిపాలకవర్గాలవారు చాల ఆందోళనచెందుతున్నారనీ, ఆ దేశాలతో అమెరికా సంబంధాలను గురించి అధికారవర్గాలవారు సమగ్ర పరిశీలన చేస్తున్నారనీ కూడ ఈ పత్రిక వ్రాసింది.

యూరప్పు, అమెరికా ఆఫ్రికాలలో నాజీ చిహ్నాలు

బాన్, జనవరి 7—

యూరప్ ప్రపంచంలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయాల ఉద్యోగులు, ఆయా ప్రాంతాలలో యూదుదేవాలయాలు వేటపైన స్వస్తిక చిహ్నాలు ముద్రించడం, యూదు వ్యతిరేక నినాదాలు వ్రాయడం జరిగిందో వాటిలో ప్రార్థనలకు హాజరవుతారు.

స్థానిక యూదు సమాజాలపట్ల సానుభూతి సూచకంగా ఇలాచేయడం జరుగుతుంది.

ఇది ఇలా వుండగా యూరపులోను, ఉత్తర దక్షిణ అమెరికాలలోను, దక్షిణ ఆఫ్రికాలోను, ఇంకా అనేకసంఘటనలు జరిగిన వార్తలువచ్చాయి.

దక్షిణ ఆఫ్రికా కేప్‌టౌన్, ప్రిటోరియా నగరాలలోను, యూరపులో లిని, డేవ్, మౌంట్ పిల్లర్, బెజియర్స్, పారిస్‌వంటి ఫ్రెంచి నగరాలోను, ఆస్ట్రియా, ఇటలీ, బెల్జియం దేశాలోని వివిధ ప్రాంతాలలోను స్వస్తిక చిహ్నాలు చిత్రించడం జరిగింది.

హైద్రాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 8:—

సన్న బియ్యం(పాతవి)	74.00	నుండి	88.00
,, (కొత్తవి)	62.50	నుండి	67.00
ముతకబియ్యం	52.00	నుండి	57.00
అక్కుళ్ళ బియ్యం	69.00	నుండి	71.00
కొత్తవి	57.50	నుండి	59.00
19 నెం. బియ్యం	59.00	నుండి	60.00
24 నెంబరు	75.00	నుండి	78.00
ఎస్. కె. కె	72.00	నుండి	75.00
డి. బి.	71.00	నుండి	72.00
గోధుమ (బన్సీ)	75.00	నుండి	95.00
జవార్ (గుండు)	52.00	నుండి	57.00
జవార్ (బద్ద)	42.00	నుండి	43.25
జవార్ (పసుపు)	42.00	నుండి	44.00
పెసలు	47.00	నుండి	48.00
పెసరపప్పు	68.00	నుండి	70.00
కందిపప్పు (చిన్నది)	58.00	నుండి	66.00
కందిపప్పు (పెద్దది)	65.00	నుండి	73.00
మినుములు	49.00	నుండి	53.00
మినపప్పు	70.00	నుండి	71.00
సెనగలు	49.00	నుండి	50.00
బెల్లం	55.00	నుండి	65.00
సెనగపప్పు	49.00	నుండి	54.00

హైద్రాబాద్ బులియన్ మార్కెట్

హైద్రాబాద్, జనవరి 8:—

వెండి	
ఓపెనింగ్	209—10—0
క్లోజింగ్	211—0—0
బంగారం	
ఓపెనింగ్	127—6—0
క్లోజింగ్	127—14—0

హైద్రాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైద్రాబాద్, జనవరి 8:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	17.82
క్లోజింగ్	17.99
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	68.00
ఆముదాలనూనె రెడీ	15.75
వేరుసెనగ రెడీ (బొల్డు)	61.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	66.00
వేరుసెనగరెడీ మద్రాసు	63.00
వేరుసెనగ నూనె రెడీ	17.50
వేరుసెనగ పిట్టు	23.50
అవిసె విత్తనాలు	53.00
ప్రత్తి విత్తనాలు	46.00
,, ([illegible])	42.00

గుంటూరు పరిసరాల్లో పారిశ్రామిక ఎస్టేట్లు

ఫిబ్రవరి మొదటి వారంలో శంకుస్థాపన: జాయింటు డైరెక్టర్ వివరణ

గుంటూరు, జనవరి 7:—

గుంటూరు పట్టణ ప్రాంతంలో పదిహేను లక్షల రూపాయల ఖర్చుతో పారిశ్రామిక ఎస్టేట్లను నెలకొల్పటానికి ప్రభుత్వం నిర్ణయించింది.

గుంటూరు—విజయవాడ రహదారి ప్రక్కను పొగాకు కంపెనీలు ఫ్యాక్టరీలను నిర్మించినచోట పారిశ్రామిక ఎస్టేట్లను ఏర్పాటుచేయాలని స్థలాన్ని నిర్ణయించటం జరిగింది.

కేంద్ర పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ మనూభాయ్‌షా ఫిబ్రవరి మొదటి వారంలో పారిశ్రామిక ఎస్టేటుకు శంకుస్థాపన మహోత్సవం జరుపుతారు.

కడప జిల్లాలో మరొకపారిశ్రామిక ఎస్టేటును ఏర్పాటు చేస్తారు.

భారత వాణిజ్యమండలి సభ్యుల సమావేశంలో పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు శ్రీ కె. శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఈ సమాచారాన్ని బయటపెట్టారు. ఈసమావేశానికి శ్రీమద్ది సుదర్శనం అధ్యక్షత వహించారు. ఈ అవకాశాన్ని వ్యాపారవర్గాలు సద్వినియోగం చేసుకుని చిన్నచిన్న పరిశ్రమలను నెలకొల్పాలని అధ్యక్షుడు శ్రీ సుదర్శనం విజ్ఞాపన చేశారు.

లఘు పరిశ్రమల పథకాన్ని గూర్చిన వివరాలను సహాయ పరిశ్రమల ఉద్యోగి శ్రీ నరసింహారావు సభికులకు తెలియబరిచారు.

నూతన పరిశ్రమలను నెలకొల్పటానికి అవసరమైన అన్ని సౌకర్యాలను పారిశ్రామిక ఎస్టేట్లు కలుగజేస్తాయని శ్రీ శ్రీరామమూర్తి పారిశ్రామిక వేత్తలకు చెప్పారు.

ముప్పది ఎకరాల విస్తీర్ణంగల స్థలాన్ని పారిశ్రామిక ఎస్టేట్ల కొరకు నిర్ణయించారనీ, లఘు పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను పోగుజేసి పెట్టుకోవద్దనీ వర్తకులకు చెప్పారు. ఇనుము, ఉక్కులతోసహా పరిశ్రమలకు వలయు ముడి పదార్థాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని జాయింటు డైరెక్టరు హామీ యిచ్చారు.

కాంగ్రెసు వాదులపై క్రమశిక్షణా చర్య

ఖమ్మంజిల్లా కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయం

ఖమ్మం, జనవరి 6:—

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ తాలికార్యవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది.

జిల్లా కాంగ్రెస్ వ్యవస్థ, ప్రచారాది విషయాలు, మండల కాంగ్రెస్ సంఘాల కార్య విధాన సమీక్ష, క్రమశిక్షణకు విరుద్ధంగా ఇటీవల పంచాయతీ ఎన్నికలలో కార్యకర్తలు కొందరు అవలంబించిన విధానాలపై చర్చలు మున్నగు వివిధాంశాలపై సమగ్ర చర్చ జరిగింది. ఏకగ్రీవంగా ఈ దిగువ తీర్మానాలను చేశారు.

కాంగ్రెస్ క్రమశిక్షణనుల్లంఘించి, కాంగ్రెస్ శ్రీ చెరుకుమల్లి హనుమయ్యని కాంగ్రెస్ సంస్థ నుండి మూడు సంవత్సరాలు తొలగించారు. ఈ దిగువ పేర్కొనగలవారికి కూడా పైవిధంగా కాంగ్రెస్‌సంస్థనుండి మూడు సంవత్సరాల వరకు స్థానం కల్పించరాదన్నారు. శ్రీ అయిత రాజ రామారావు, శ్రీ దామెరవు ముకుంద రావు, కందిబండ రంగారావు మల్లవరపు వెంకటేశ్వరరావు గారలు.

జిల్లాకాంగ్రెస్ కార్యాలయం పక్షంగా 'మా భూమి' పేరుతో తెలుగు జాతీయవారపత్రికను వెలువర్చుటకు నిర్ణయించారు. ఈ ప్రచారానికి సభ్యుల సంపూర్ణ సహకారాన్ని కోరుతూ తీర్మానించారు.

భద్రాచలం, మాగూరు తాలూకాల కాంగ్రెస్‌సంఘాలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సంఘంలో కలప డానికి ఆమోదించారు. భారత జాతీయ నాయక శిఖామణులలో అగ్రస్థానం వహించి జాతీయ కాంగ్రెస్ సాగించిన స్వాతంత్ర్య పోరాటాలకు స్వయంగా సారథ్యం వహించి ఉత్తమ దేశభక్తుడుగా ఖ్యాతిగ వన్నెకెక్కిన ఆంధ్ర పుత్రుడు శ్రీ భోగరాజ పట్టాభి సీతారామయ్య అస్తమయానికి చింతిల్లుతూ వారికుటుంబానికి సానుభూతిని అందజేయుటకు తీర్మానించారు. సభ్యులు శ్రీ పట్టాభి ఆత్మశాంతికి మూడు నిముషాలు మౌన ప్రార్థన జరిపారు.

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా కృతజ్ఞతలు తెలిపారు.

గనుల ఇన్‌స్పెక్టర్‌కు గూడూరులో వీడ్కోలు

గూడూరు, జనవరి 4:—

హైదరాబాదుకు బదిలీ అయిన గనుల రీజినల్ ఇన్‌స్పెక్టరు శ్రీ శంకరన్‌వారి స్థానే విచ్చేసిన శ్రీ గంగూలీగార్ల గౌరవార్థం శ్రీ కృష్ణా మైనింగు కంపెనీ, సి. వి. సి. మైనింగు కంపెనీ, మైకాన మేనేజర్ల అసోసియేషన్ తరపున గొప్ప సన్మానసభ మైనింగు ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో నిన్న సాయంకాలం జరిపారు.

ఆహ్వాన సంఘం తరపున శ్రీ సి. వి. కృష్ణయ్య స్వాగతమిచ్చారు. శ్రీ సి. ఆర్. రావు సభాధ్యక్షత వహించారు. ప్రముఖ మైకాగని యజమానులు, ఎగుమతిదార్లు పురప్రముఖులు చాలామంది విచ్చేశారు.

అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. రావు తమ ప్రారంభోపన్యాసంలో రీజినల్ ఇన్‌స్పెక్టరు శ్రీ శంకరన్ గుణ గణాలను ప్రశంసించారు.

కృష్ణా మైనింగు కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ ఇ. సురేంద్ర నాథ్, కె. యం. సి., సి. వి. సి. మైనింగు కంపెనీల తరపున వీడ్కోలు పత్రాలను ఇద్దరి రీజినల్ ఇన్‌స్పెక్టర్లకు అందజేశారు.

శ్రీ శంకరన్ తన కిచ్చిన సన్మానానికి ఉచిత రీతిని సమాధాన మిచ్చారు. సభాధ్యక్షుడు శ్రీ సి. ఆర్. రావు తమ తుది పలుకులలో, "గని పరిశ్రమ సిబ్బందికి వెన్నెముక" అని వివరిస్తూ, గనులయొద్దనుండు మేనేజర్లు ఎక్కువమంది గొప్ప చదువు గల్గినవారు లేనప్పటికీ, అనుభవరీత్యా గనుల పనులను కడు దక్షతతో నిర్వహించు శక్తి గలవారని ప్రశంసించారు. రీజినల్ ఇన్‌స్పెక్టర్లు అప్పుడప్పుడూ గని మేనేజర్లకు సిబ్బందికి తర్ఫీదు నిచ్చే తరగతులు జరుపుట ఎంతో అవసరమని వాక్రుచ్చారు. పెద్ద తేనేటివిందును ఆహ్వానసంఘం ఏర్పాటు చేశారు.

శ్రీ సి. వి. కృష్ణయ్య వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

(మ. ఏ.)

ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ బాడ్మింటన్ పోటీలు

ఆళ్లగడ్డ, జనవరి 6:—

ఆంధ్రప్రదేశ్ వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు ఆళ్లగడ్డలో జనవరి 29 నుంచి ప్రారంభమగును. పోటీలలో పాల్గొనగోరు వారలు జనవరి 20వ తేదీ లోపుగా దరఖాస్తులు పంపవలసి యున్నది. పూర్తివివరాలకు శ్రీ బి. నరసింహారెడ్డి కార్యదర్శి, శ్రీ అహోబిల నరసింహస్వామి టోర్నమెంటుకమిటీ ఆళ్లగడ్డ కర్నూలు జిల్లా: అను చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చు.

రాజాపేట మండల కాంగ్రెస్ కార్యవర్గం

చిలకలూరిపేట, జనవరి 6:—

నరసరావుపేట తాలూకా రాజాపేట మండల కాంగ్రెస్ సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 5 న బొప్పూడి గ్రామంలోని శ్రీరామభక్త బాపూజీ గ్రంథాలయ భవనంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మక్కెన బాబయ్య అధ్యక్షతను జరిగినది. సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా "గ్రామరాజ్యం" ఎడిటరు శ్రీ కనుపర్తి వెంకటేశ్వరశర్మ, ఎ. ఐ. సి. సి. కోఆపరేటివు ఆర్గనైజర్ శ్రీ అల్లూరి రామచంద్రరాజుగార్లు హాజరైనారు.

మండల కాంగ్రెస్ కార్యవర్గం కీ. శే. పట్టాభి సీతారామయ్య కుటుంబానికి సానుభూతితెలిపారు. నరసరావుపేట తాలూకాలో రాజకీయ చైతన్యం క్రమపద్ధతిలో నడుపుకొనుటకు తాలూకా ప్రథమ రాజకీయ మహాసభలను, దానితోపాటు తాలూకా సహకార, పంచాయతీల మహాసభలను జరుపుటకు, తాలూకా, సభల ఆహ్వానసంఘంలో శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, చిట్టెపోతుల శేషయ్య, అల్లూరి రంగరాజు, మక్కెన బాబయ్య గార్లతో గల ఉపసంఘం కలసి కృషిచేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు. రాజాపేటమండలంలోని, ఉప్పుమాగులూరు, రాజాపేట, బొప్పూడి గ్రామాలలో అంబర్‌చర్కా శిక్షణ కేంద్రాలను ప్రారంభించుటకు ఖాదీ, గ్రామపరిశ్రమల బోర్డును కోరుతూ, వెంటనే సర్వీస్ సహకార సంఘాలను ఏర్పాటు చేయుటకు, సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించుటకు తగు ఏర్పాట్లు చేయుటకు సహకార శాఖను కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ రచనల పోటీలు

గుంటూరు, జనవరి 6:—

ప్రథమ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి — యువజనోత్సవాలు ఫిబ్రవరి రెండవవారంలో గుంటూరులో జరుగుతవి. ఆ ఉత్సవాలలో రచనల వక్తృత్వం పోటీలు జరుగుతాయి.

పోటీలలో పాల్గొనువారు ఫిబ్రవరి ఒకటి తేదీలోపుగా దరఖాస్తులు ప్రవేశ రుసుంతో "కార్యదర్శి, ప్రదేశ్ యువజనోత్సవ సన్నాహక సంఘం, గుంటూరు—2" చిరునామాకు పంపాలి. రచనలు కూడా ఆ తేదీకి అందునట్లు పంపాలి.

నూలు ధరలు

శ్రీ సందా నారాయణప్ప ప్రకటన

ఉరవకొండ, జనవరి 6:—

శాసన సభ్యుడు శ్రీ సందా నారాయణప్ప ఆంధ్ర చేనేత సహకార సంఘ సభ్యుడు యీ క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"చేనేతవారు తయారుచేయు వస్త్రాల ధరలు పెరగలేదు. అయితే 20, 26, 30, 40, 60 నెంబర్ల నూలు ధరలు మునుపటికంటె పెట్టెకు రు 5 లు లేక రు 6 లు వరకు పెరిగినది. ఇదిగాక రంగుల ధరలు విపరీతం. ధరలు, ఒకటికి మూడింతలు, నాలుగింతలు, ఒక్కొక్క రంగు ధర విపరీతమైన ధరలు పెరిగినవి.

దాదాపు ఆంధ్రప్రదేశ్‌లో 5 లక్షల చేతి మగ్గాలపైబడి ఆధారపడి జీవనం చేయు చేనేత కుటుంబాలవారు తాము తయారుచేసిన వస్త్రాల ధరలు మార్కెట్టునందు గాక, నూలు, రంగు ధరలకు సరిపడు రేటు గిట్టుబాటుగాక నానా బాధలు పడుతున్నారు. ఈవిధమైన విపరీత పరిస్థితులు దాదాపు 6 7 మాసాలనుండి కలిగినది.

ఇందుకుతోడు ఆహార పదార్థాలు, జీవనానికి కావలసిన వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ఆదాయానికి, జీవనానికి సంబంధంలేని పరిస్థితులు కలిగి, కాయకష్టంపై ఆధారపడి జీవనం చేయువారి బ్రతుకు దుర్లభమైనది.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధవహించి, నంబరు నూలు ధరలు తగ్గింపుకు కృషిచేసి, యీ కష్టాలనుండి చేనేత కుటుంబీకులను రక్షించుటకు బలమైన ఒత్తిడి కేంద్ర ప్రభుత్వంపై తెచ్చి, తగిన చర్యలు అమలు జరిపించాలి. అవసరమయితే దక్షిణ భారత ప్రభుత్వాల పరిశ్రమల మంత్రుల ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి, యీ విపత్కర పరిస్థితులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి, దేశంలో చేనేత కార్మికులలో ఏర్పడిన యీ ఆందోళన తగ్గించాలని కోరుతున్నాను.

రాష్ట్ర ప్రభుత్వాలు యీ సందర్భంలో చురుకుగా కృషిచేసి, యీ అవ్యవస్థను తొలగించి, మామూలు పరిస్థితికి యీ ధరలు తగ్గుటకు అవసరమయిన చర్యలు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

రాజమండ్రిలో కవి సన్మానం

రాజమండ్రి, జనవరి 6:—

సుప్రసిద్ధ తెలుగు పండితుడు శ్రీ చేబోలు చిన్మయ్య బ్రహ్మాంని స్థానిక విశ్వ బ్రాహ్మణ సంఘం ఇటీవల కాకి బ్రహ్మానంద భవనంలో ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా జరిగిన సభకు శ్రీ చల్లా గోపాలకృష్ణమూర్తిశాస్త్రి అధ్యక్షత వహించారు. రామకృష్ణ మఠాధ్యక్షులు స్వామి నిర్వికల్పానంద తమ శుభాశీస్సు లిచ్చారు. శ్రీయుతులు ఆవసరాల కామరాజు, రామేశ ఆదినారాయణ, బుగ్గా పాపయ్యశాస్త్రి, గొర్తి వెంకటాచారి, మద్దాలి అప్పలరాజు, ధవళేశ్వరం వీరభద్రాచార్యులుగార్లు చిన్మయ బ్రహ్మంగారి మధుర కవిత్వాన్ని, సరళ స్వభావాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు. శ్రీ మెట్ల సూర్యం స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం తరపున మకర కుండలాలు, దుశ్శాలువలను యిచ్చి కవిని సత్కరించారు. తమకు జరిగిన సన్మానానికి కవి సముచితంగా జవాబిచ్చారు.

బుగ్గా పాపయ్యశాస్త్రిగారు వందన సమర్పణ గావించారు.

శ్రీకాకుళం బ్యాంకు సూపర్‌వైజర్ల సభ

శ్రీకాకుళం, జనవరి 6 :—

శ్రీకాకుళం కో—ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు సూపర్‌వైజర్ల అర్ధ సంవత్సర సమావేశానికి శ్రీ ఎల్. ఎల్. దాసు 4 న బ్యాంకు భవనంలో ప్రారంభోత్సవం జరిపారు. బ్యాంకు స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎం. గోపీనాథరావు సదస్యులకు స్వాగతంచెప్పి, బ్యాంకు సాధించిన విజయాలన్ని గురించి నివేదిక చదివారు. శ్రీ దాసు మాట్లాడుతూ, కాబూలు వడ్డీలతో వ్యాపారంచేస్తున్న ధనికుల స్వార్థపరత్వాన్ని అరికట్టాలని, బీద ప్రజానీకానికి సెంట్రల్‌బ్యాంకు తోడ్పడేలాగు వ్యవహరించాలని చెప్పారు. డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఆలీముద్దీన్ మాట్లాడారు.

బ్యాంకు కార్యదర్శి శ్రీ అబ్దుల్ జలీల్ వందన సమర్పణ చెప్పారు.

రాష్ట్ర ముద్రాపకుల మహాసభ

విజయవాడ, జనవరి 7:—

విజయవాడ మాస్టర్ ప్రింటర్సు అసోసియేషన్ లోగడ హైదరాబాదులో జరిగిన ప్రథమ ఆంధ్రరాష్ట్ర ముద్రాపకుల మహాసభలో రాష్ట్ర సంఘ స్థాపనకుగాను ఎన్నుకొనిన నిబంధనల రచనాసంఘం చిత్తుప్రతిని ఆమోదించి, సంఘాన్ని స్థాపించుటకు, 1960 మార్చి ఆఖరు వారంలో విజయవాడలో రాష్ట్ర మహాసభ నేర్పరచుటకు రాష్ట్రంలోని ప్రెస్ యజమానుల సహకారం కోరుతూ తీర్మానించారు.



కనుపూరు కాలువ

ఫిబ్రవరి 2వ తేదీన శంకుస్థాపన

నెల్లూరు, జనవరి 7:—

గత ముప్ఫై ఏళ్ళుగా యెదురు చూస్తూన్న కనుపూరు కాల్వ పథకానికి ఫిబ్రవరి 2వ తేదీన శంకుస్థాపన జరిపించాలని కనుపూరు కాలువ రైతుల మహాసభలో నిర్ణయించారు. దాదాపు రు. 70 లక్షలు ఖర్చుతో అమలుజరిపే యీ పథకం 70 000 ఎకరాలు భూమికి నీటి వసతిని కలుగ జేస్తుంది. ఈకాలువ సంగం ఆనకట్టవద్ద ప్రారంభమై 24 మైళ్ళ దూరం ప్రవహించి కాడ్లరు నదిలో కలుస్తుంది.

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ వంగల్లు కోదండ రామిరెడ్డి యీ కాలువను సాధించుట కొరకు జరిపిన ఆందోళన ప్రయత్నాలను సమీక్ష చేశారు. ద్రవ్యాభావంవల్ల కావలి కనుపూరు కాలువలు రెండూ ఒకేదఫా ప్రారంభించుటకు వీలులేక పోయినదని అందువల్ల నేడు కనుపూరు కాలువ పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు వివరిస్తూ త్వరలో కావలి కాలువ పథకం కూడ అమలు పరచగలదనే ఆశాభావం వెల్లడించారు.

ప్రారంభోత్సవానికి యూనియన్ యిరిగేషన్ డిప్యూటీ మంత్రి శ్రీ జైశుకలాల్ హాథీ కేంద్రమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి రాష్ట్ర నీటిపారుదల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు శ్రీ నీలం సంజీవరెడ్డి గార్లను ఆహ్వానించుటకు సభలో నిర్ణయించారు.

ప్రారంభోత్సవాన్ని భారీ ఎత్తున జయప్రదంగా నిర్వహించుటకుగాను శ్రీయుతులు పెద్దినేని రంగయ్య నాయుడు, మోపూరు రామిరెడ్డి, మరుపూరు దశరథ రామిరెడ్డి, మన్నెమల చెంచుపాపిరెడ్డి, మరదపాటి పట్టాభిరామిరెడ్డి, ఇకునూరి సుబ్బారావు నాయుడు, అల్లూరి శంకరరెడ్డి. రామిరెడ్డి దశరథ రామిరెడ్డి, సర్వేపల్లి సుబ్బరామయ్య, తిరువీధుల రామకృష్ణయ్య చల్లా రామ సుబ్బారెడ్డి గార్లతో ఒక ఆహ్వాన సంఘం నియమించారు.

చేనేత సిబ్బందికి జీతాల స్కేళ్ళు

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఉండాలని విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 7:—

శ్రీ కాసిన బసవరాజు ఆంధ్ర చేనేత సహకార సంఘానికి నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్ర చేనేత సహకార సంఘం సిబ్బంది సన్మానం చేసింది. విందుకు శ్రీ దామర్ల రమాకాంతరావు ప్రభృతులు విచ్చేశారు. అల్పాహార విందు జరిగిన తర్వాత శ్రీ బసవరాజుకు సన్మానపత్రం సమర్పించారు. సమావేశానికి ఇ. బలరాంగారు అధ్యక్షత వహించారు.

సన్మాన పత్రంలో ఉద్యోగులు చాలాకాలం నుంచీ కోరుతున్న కోరికలను ప్రస్తుత కాలమాన పరిస్థితుల దృష్ట్యా సానుభూతితో పరిశీలించాలని, ఆంధ్రప్రభుత్వం, తదితర స్థానిక సంస్థలూ ఇటీవల, వేతన నిర్ణాయక సంఘం సిఫార్సుల దృష్ట్యా అమలుపరచిన జీతాల స్కేళ్లు తమకు కూడా అమలుపర్చాలనివిన్నవించు కున్నారు.

సన్మాన పత్రానికి సమాధానంగా శ్రీ బసవరాజు సిబ్బంది కోర్కెలపట్ల తమకు ఎప్పుడూ సానుభూతి వుందనీ, సిబ్బంది కోర్కెలు ఏమంత పెద్దవి కావనీ, అవి న్యాయమైనవేననీ, త్వరలోనే సంస్థ ఆర్థిక స్తోమతు దృష్టిలో పెట్టుకొని వీలయినంత వరకూ సహాయం చేసేవిషయం ఆలోచిస్తామని అన్నారు.

శ్రీ దామర్ల రమాకాంతరావు చేనేత సహకార సంఘం లక్షలాది పేద కుటుంబాలకు చెందిన పేద సంస్థ అన్న విషయం దృష్టిలో వుంచుకొని సంస్థ అభివృద్ధికి ఎల్లరూ సహకరించాలని అభ్యర్థించారు. ఉద్యోగులపట్ల తనకు సానుభూతి వుందనీ, వారి కోరికలు త్వరలోనే పరిష్కారం కాగలవనీ ఆశాభావం వెలిబుచ్చారు.

బిజినెస్ మానేజరు శ్రీ గజపతినాయుడు సిబ్బందికి కొన్ని సలహాలను ఇచ్చారు. ఆంధ్ర చేనేత సహకార సంఘ సిబ్బంది తరపున శ్రీ కె. ఎల్. ఎస్. శర్మ వందన సమర్పణ చేసారు.

రాజమండ్రికి శ్రీ ఎమ్. పి. పాయ్ రాక

రాజమండ్రి, జనవరి 6:—

ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డెవలప్‌మెంటు కమిషనరు శ్రీ యం. పి. పాయ్, వారి సతీమణి శ్రీమతి చంద్రకళా పాయ్‌గారలు ఇటీవల కంబాలపేట పురపాలకసంఘ మాతా శిశు సంరక్షణాలయాన్ని సందర్శించుటకు రాగా పురపాలక సంఘ స్పెషల్‌గ్రేడ్ కమిషనరు శ్రీ కె. రామకృష్ణయ్య చౌదరి, డాక్టరు ఐ. వి. గోపాలరావు మ్యునిసిపల్ హెల్తాఫీసరు, డాక్టర్ బిల్‌కుష్ జహాన్, వుమన్ మెడికల్ ఆఫీసరు, శ్రీ యస్. ఎ. షరీఫ్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసరుగార్లు స్వాగతమిచ్చారు. తరువాత వారు అందుగల పార్కును సందర్శించారు. శ్రీమతి చంద్రకళాపాయ్ సదరు పార్కునందు కొన్ని మొక్కలునాటి దానికి ప్రారంభోత్సవంచేశారు.

తిరుపతి శ్రీ లలితకళా సమితి

తిరుపతి, జనవరి 7:—

తిరుపతి శ్రీ లలితకళా సమితికి ఈ క్రింది వారిని కార్య నిర్వాహకులుగా యెన్నుకున్నారు: అధ్యక్షుడు: శ్రీ డి. వీరయ్య ఉపాధ్యక్షుడు శ్రీ యస్. శ్రీరాములు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ అల్లాడి రామకృష్ణయ్య, శ్రీ సి. సుబ్బరాజు, శ్రీయుతులు పి. నాగేశం, యస్. పవిత్రానందం, సి. కె. ఆర్. జయరామ కృష్ణన్, బి. ఆర్. సుందరం. దర్శకులు: శ్రీయుతులు యస్. గోవిందయ్య నాయుడు పి. బాలకృష్ణమూర్తి, ఆర్. వి. రాజీవలోచన్ గారలు.

విజయవాడలో రు. 40 లక్షల పన్నుల బకాయిలు

పురపాలకసంఘం ప్రత్యేకోద్యోగి వెల్లడి

విజయవాడ, జనవరి 7:—

విజయవాడ పట్టణానికి మంచినీటి సరఫరాను అభివృద్ధిచేసే మార్గాలను అన్వేషించేందుకు ఒక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వానికి తాను వ్రాసిన లేఖలో సూచించానని విజయవాడ పురపాలక సంఘ ప్రత్యేకాధికారి శ్రీ అజిత్ సింగ్ ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియపరిచారు.

ప్రస్తుతం మూడు జలాశయాలున్నాయి. ఒకొక జలాశయంలో నాలుగులక్షల గ్యాలన్ల నీరు పడుతుంది. ఒకొకటి అయిదులక్షల గ్యాలన్లు పట్టే మరో రెండు జలాశయాలను ఏర్పాటు చేయబోతున్నారు. కృష్ణలంకలో ఒక గొట్టాం నూతిని (ట్యూబ్‌వెల్) అయిదున్నర లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించారు. ఈ నూతినుంచి రోజుకు మూడులక్షల గ్యాలన్ల నీరు సరఫరా అవుతుంది. నగర నీటిఎద్దడి పెరుగుతూంది. దీనిని తీర్చటానికి కృష్ణలంకలో మరో గొట్టాం నూతిని పురపాలకసంఘం నిర్మించా లనుకుంటూంది. రెండు జలాశయాల నిర్మాణానికి రు 17.27 లక్షలు ఖర్చవుతాయి.

గాంధీనగరంలో రామాటాకీస్ ప్రక్కను మరో జలాశయాన్ని నిర్మిస్తారు. దీంట్లో మూడున్నర లక్షల గ్యాలన్ల నీరు పడుతుంది. స్థలాన్ని వప్పగించిన వెంటనే పని ప్రారంభిస్తారు. ప్రధాన గొట్టాలను మార్చాలనే సూచనను పరిశీలిస్తున్నారు. ఈ విషయాలను శ్రీ అజిత్‌సింగు వెల్లడించారు.

ఇంటిపన్ను, వృత్తిపన్ను, విద్యుచ్ఛక్తి బిల్లులు వీటిక్రింద నలభైలక్షలరూపాయలకు పైగా బకాయి పడిందనీ, డిసెంబరు నెలాఖరివరకు పదమూడు లక్షల రూపాయలు మాత్రం ఈ పద్దుల క్రింద వసూలు చేశారనీ నలభైలక్షల బకాయిలో ఏడులక్షలు వాయిదా తప్పిపోయాయనీ తెలిసిందనీ మరికొంత మొత్తాన్ని పారుబాకీ క్రింద తీసివేయవలసి వస్తుందనీ శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు. 1960—61 బడ్జెట్ అంచనాలు ఇంతవరకు సమర్పించలేదనీ సంవత్సరంనుంచి లెక్కలు తయారు చేయగలని వచ్చినందున అంచనాలు సమర్పించలేదనీ శ్రీ అజిత్‌సింగు చెప్పారు. పురపాలకసంఘ కార్యాలయభవన నిర్మాణానికి సంబంధించిన పథకాన్ని అనుమతికొరకు ప్రభుత్వానికి పంపించామనీ, రెండు వాయిదాలలో లక్ష పదివేల రూపాయలను అప్పుగా ఇవ్వటానికి ప్రభుత్వము అంగీకరించిందనీ శ్రీ సింగు వివరించారు.

ఒంగోలు శానిటరీ పనివారల సమ్మె

ఒంగోలు జనవరి 7:—

సుమారు 150 మంది మునిసిపల్ శానిటరీ పనివారలు మొన్న సాయంకాలం నుండి సమ్మె చేస్తున్నారు. ఇంతవరకు సమ్మె జరుగుతున్నది. పట్టణం వీధులు చిమ్మనందున అశుభ్రంగా వున్నవి. కమీషనర్ జనాబ్ సయ్యద్ అహమ్మద్ గారు యీ రోజున 5 వ తేదీ సాయంకాలంనుండి శానిటరీ పనివారు పనికి రావటం లేదని, సమ్మెనోటీసు యివ్వటం గాని, వారి కనీస కోర్కెలు అధికారులకు తెలుపుటగాని జరుగ లేదని, యీ పరిస్థితులు ప్రభుత్వానికి, పోలీసులకు తెలియపరచామని తెలిపారు.

శానిటరీ పనివారు దీపావళి పండుగకు అడ్వాన్సుగా తీసుకొన్న రు. 30 లలో ఋణ నెలకు మినహాయించుకొనవలసినది రు. 7—8—0 లు పండుగలు వచ్చుచున్నందున మినహాయించు కొనవలదని' యీ మొత్తం ఏప్రిల్‌లో మినహాయించుకొనాలని శానిటరీ పనివారం కోరికపై కౌన్సిల్ ప్రభుత్వ మంజూరుకు లోబడి తీర్మానించింది. ఈ విషయం కమిషనరు ప్రభుత్వానికి వ్రాశారట, కాని ప్రభుత్వంనుండి యింకా ఉత్తర్వు రాలేదని తెలుస్తున్నది. శానిటరీ పనివారు యీ నెలలో మినహాయింపు లేకుండా జీతాలు యివ్వవలసినదిగా పట్టుబట్టి యింతవరకు తమ జీతాలు తీసుకొనలేదు.

ఇంతవరకు ఎటువంటి పరిష్కారం జరుగ లేదు.

రేపు వుదయంనుండి పట్టణ ఆరోగ్యం కాపాడుటకు తోడ్పడవలసినదిగా, మునిసిపల్ కమిషనరు, హైస్కూలు సిబ్బందిని, ఆఫీసు సిబ్బందిని, మునిసిపల్ సభ్యులను కోరారు. హెల్తు ఆఫీసరు శ్రీ యస్. కె. బి. జాయి చౌదరి యీ రోజున ఒకకరపత్రం ప్రకటిస్తూ, మామూలు పరిస్థితి నెలకొనువరకు, ప్రజారోగ్య కాపాడుటలో తోడ్పడవలసిందిగా ప్రజలకు కొన్ని సూచనలు చేశారు.

ఆదిలాబాద్‌జిల్లాలో గవర్నర్ పర్యటన

హైదరాబాద్, జనవరి 7—

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఆదిలాబాద్ జిల్లా తూర్పు మండలంలో పర్యటించటంకోసం నిన్న మంచిర్యాలలో దిగారు. జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ షఫీయుల్లాఖాన్ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ లక్ష్మీకాంతం, ఎ. సి. సి. జనరల్ మేనేజరు శ్రీ రిత్, శాసన సభ్యుడు శ్రీ పీతాంబరరావు ఇతర జిల్లా అధికారులు గవర్నర్‌కి స్వాగతమిచ్చారు.

మంచిర్యాల పురపాలక సంఘ కార్యాలయం వద్ద మాట్లాడుతూ మంచిర్యాల పట్టణం చాల త్వరలో ఇంత అభివృద్ధి చెందినందుకు గవర్నర్ తన ఆశ్చర్యం వెలిబుచ్చారు. జిల్లా కలెక్టరు, ఇతర అభివృద్ధి శాఖల ఉద్యోగుల ఆధ్వర్యాన ప్రజలు సహకారభావంతో సంయుక్తంగా కృషిచేసి ప్రజాసౌకర్యాలు పెంపొందించుకోవాలనీ, అలాచేసికొంటే మునిసిపల్ పరిపాలన చక్కని వాతావరణాన్ని సృష్టించగలదని గవర్నర్ ఉద్బోధించారు.

మునిసిపల్ ఉత్సవానికి అధికారులు, అనధికారులు చాలమంది హాజరయ్యారు.

గవర్నర్‌కి చాల చక్కని స్వాగతం ఇచ్చారు.

యాపూరు సమితి ప్రారంభోత్సవం

యాపూరు, జనవరి 6—

యాపూరు పంచాయతీ సమితి బ్లాకును శ్రీ మేడూరి నాగేశ్వరరావు ఇటీవలం ప్రారంభించారు. శ్రీయుతులు కాసు వెంగళరెడ్డి సమితి కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం చేశారు. శ్రీ మేడూరి నాగేశ్వరరావు, శ్రీ వెంగళరెడ్డి గార్లను యాపూరు పంచాయతీ బోర్డు ఆహ్వానించి సత్కరించింది. జెండా ప్రతిష్ఠ అనంతరం వారిని వూరేగింపుతో బ్లాకు ఆఫీసుకు తీసుకొని వచ్చారు.

బ్లాకు ఆఫీసు భవనంవద్ద సమితి అధ్యక్షుడు శ్రీ వజ్జాల వెంకటరెడ్డి, తదితర పంచాయతీ సభ్యులు, బి. డి. ఓ., తదితర బ్లాకు ఆఫీసర్లు, నాగేశ్వరరావు, వెంగళరెడ్డి గార్లను ఆహ్వానించారు. శ్రీ వెంగళరెడ్డి జెండా ప్రతిష్ఠాపన, బ్లాకు ఆఫీసు ప్రారంభోత్సవం జరిపారు. బ్లాకు ఆఫీసులో ఉద్యోగులైన శ్రీ గడుపూడి వెంకటేశ్వర్లు, నారాయణమూర్తి గారలు వీనులవిందుగొల్పే ప్రార్థన గీతాలు పాడారు. తదనంతరం శ్రీ మేడూరి నాగేశ్వరరావు యాపూరు పంచాయతీ సమితికి ప్రారంభోత్సవంచేసి జ్యోతిని వెలిగించారు.

సాయంత్రం అల్పాహారవిందుతో సభ ముగింపబడినది. బ్లాకు ఆవరణలో యేర్పరచిన రంగస్థలంపై నీడ రాత్రి 8 గంటలకు సంగీత కచేరీ జరుపబడినది, బ్లాకు ఉద్యోగులు శ్రీ గడుపూడివెంకటేశ్వర్లుగారు, పొట్లూరు మునలయ్యగారు, రత్నాకరం శ్రీరాములు తదితర బ్లాకు ఉద్యోగులు వచ్చారు. శ్రీరాములుగారు సంగీతకచేరీచేసి ప్రజలనుఆనందింపజేశారు. తదనంతరం శ్రీ సీతారామాంజనేయ నాట్యమండలి, ఆయ్యన్నపాలెం వారిచే "బొబ్బిలి" నాటకం ప్రదర్శింపబడినది.

మధిర ఎస్. డి. పి. కార్యకర్త కాంగ్రెసులో చేరుటకు నిర్ణయం

ఖమ్మంమెట్టు, జనవరి 7:—

మధిర తాలూకా మధిర పట్టణ వాస్తవ్యుడు ప్రముఖ కార్యకర్త శ్రీ వంకాయలపాటి శ్రీనివాసరావు ఇటీవల యస్. డి. పి. లోని తమ సభ్యత్వానికి రాజీనామా విస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికి తనకు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ మిప్పించ వలసినదిగా లేఖ వ్రాశారు, ఎస్. డి. పి. సంబంధించిన తమ పూర్తి సంబంధాలను వదులుకుంటూ, ఆ పార్టీ అధ్యక్షునికి కూడా లేఖ వ్రాశారు.

ఐ. ఎల్. టి. డి సిబ్బంది సంఘం

విజయవాడ, జనవరి 7:—

ఐ. యల్. టి. డి. కంపెనీ గుమాస్తాల సంఘం విజయవాడ శాఖ సర్వసభ్య సమావేశం శ్రీ కె. సత్యనారాయణరావు అధ్యక్షతను జరిగింది. 1960 వ సంవత్సరానికి శ్రీ టి. బాపేశ్వరశర్మ ఉపాధ్యక్షుడుగను, శ్రీ వి. తాండవ కృష్ణమూర్తి కార్యదర్శిగాను, సి. ఇ. సి. సభ్యునిగానూ, శ్రీ కె. రాజరత్నరావు, శ్రీ యస్. శ్రీరామమూర్తి, శ్రీ కె. వి. వి. ప్రసాదరావు, శ్రీ టి. శామ్యూల్, శ్రీ కె. గోపాలరావుగార్లు కార్యవర్గ సభ్యులునూ, శ్రీ జి. శేషగిరిరావు, శ్రీ యస్. శ్రీరామమూర్తిగార్లు బ్రాంచి ఆడిటర్లుగానూ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

విజయవాడలో గీతా జయంతి

ఈ నెల 9 న సూర్యారావుపేటలోని 'విద్యానికేతనంలో' గీతాజయంతి జరుగుతుంది. ఆనాడు మధ్యాహ్నం గం 2 నుండి గం. 5 ల వరకు 'గీతా సందేశం' అను అంశంపై శ్రీ రామానందస్వామి ఉపన్యసిస్తారు. గం. 5—30 లకు ఆంధ్రప్రదేశ్ విద్యావరిషత్తు ఆధ్వర్యాన మహాసభ జరుగుతుంది. 'వైద్యవల్లభ' శ్రీ రాణి వెంకటాచలపతి ప్రసాదదయనులు అధ్యక్షతవహిస్తారు. శ్రీ మల్లాది సుబ్రహ్మణ్యశాస్త్రి: గీత—ప్రథమ షట్కం, శ్రీ విపులుల సుబ్బరామయ్య: గీత—ద్వితీయషట్కం, శ్రీ కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి : గీత—తృతీయ షట్కం అను అంశాలపై ఉపన్యసిస్తారు.

నాటక సమాజ స్థాపన

నిడదవోలు, జనవరి 4:—

ఇటీవల నిడదవోలులో 15 మంది సభ్యులతో "రాఘవ కళాసాధం" అనే పేరుతో నాటక సమాజం స్థాపించారు.

శ్రీయుతులు మహమ్మద్ షాజహాన్‌ను అధ్యక్షునిగా, ఖుకువల్లి సత్యనారాయణరాజు కోశాధిపతిగా, జివ్వాది రామారావును కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

జనవరి 26 రిపబ్లిక్‌డే సందర్భంలో యువకులంతా ఉత్సాహంగా పాల్గొని "ఉద్ధరింపు" అనే నాటకము ప్రదర్శించటానికి తీర్మానించారు.

శ్రీకాకుళం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం

శ్రీకాకుళం, జనవరి 7:—

శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాలపూర్వ విద్యార్థి సంఘం శ్రీ పుట్టా రామారావు అధ్యక్షతను సమావేశమై పూర్వ విద్యార్థి శ్రీ బలిజేపల్లి శివరామశాస్త్రి అకాలమరణానికి సంతాపం తెలుపుతూ, అతని ఆత్మశాంతికి రెండు నిముషాలు మౌనం వహించారు.

స్వర్గీయ శివరామశాస్త్రి వయసు 28 సంవత్సరాలు. మంచి స్పోర్ట్సుమన్. ఖానికి ఇద్దరు కుమార్తెలు.

రేడియో

జనవరి 10 ఆదివారం

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం: ప్రసార విశేషాలు, 6—35 వాద్య సంగీతం, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 'అమరవాణి', 7—30 అపురూప రాగములు, కీర్తనలు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 పాలవెల్లి : చిన్న పిల్లల కార్యక్రమము మధ్యాహ్నం : 12—30 కర్రా ఉమామహేశ్వరరావు, 1—00 వాద్య సంగీతం, 1—30 విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొనే కార్యక్రమం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 ఉభయకుశలోపరి: శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 7—40 లలిత సంగీతం: పి. వి. సుబ్బలక్ష్మి, 8—00 కర్రా ఉమామహేశ్వర రావు, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—00 గాత్ర సంగీతం, 9—00 ఆం. వా., 9—15 లలిత సంగీతం: పి. వి. సుబ్బలక్ష్మి, 9—30 ఆంధ్రదేశపు జానపదగేయాలు, వయొలిన్, యుగళం: నిలయ విద్వాంసులు, 10—00 భక్తిరంజని: రామదాసు కీర్తనలు 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా. 7—15 సంస్కృత కార్యక్రమము, 7—30 రాగలక్షణం—కర్ణాటక, హిందూస్థానీ సంగీతములలో సమాన రాగములు: చక్రవాకం, ఆహీర్ భైరవ్ వివరణ—వింజమూరి వరదరాజ అయ్యంగార్, ఎమ్. జె. రావు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 కయూమ్ హుస్సేన్: సారంగి, 8—45 పిల్లలకు కొత్త ఉర్దూ పాటలు, 9—00 'బచ్చోంకేలియే' పిల్లలకు. మధ్యాహ్నం: 12—30 చిత్ర జగత్, 1—00 రంగవల్లి: స్త్రీల కార్యక్రమము, 1—30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడ నుండి రిలే), 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం, 3—00 విశ్వ విద్యాలయ విద్యార్థులకు వినోద కార్యక్రమము, 4—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నగరవాణి: లేడీస్ కంపార్ట్‌మెంట్—నాటిక: రచన—వి. ఎస్. రమాదేవి, 7—00 తె. వా., 7—15 కన్నడ శ్రోతలకు లలిత్ సంగీత్, 7—30 మేఘదూత్: నాటిక (హిందీ)—రచన: హంస్ కుమార్ తివారీ, 8—00 చిత్రసీమ, 8—45 మంగళా పోత్‌దార్: గీత్ భజన్, 9—00 ఆం. వా. 9—15 ఉ. వా., 9—50 మంగళా పోత్‌దార్: గీత్, భజన్ 10—00 భక్తిరంజని, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 వి. ఆర్. ధనం, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 టి. ఎస్. రాఘవన్: లలిత్ సంగీత్, 2—20 హైదరాబాద్ ఎ వలె, 4—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 వి. ఆర్. ధనం, 8—00 హైదరాబాద్ ఎ వలె, 9—15 టి. ఎస్. రాఘవన్: లలిత్ సంగీత్, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళవాద్యం, 7—15 త. వా. 7—30 డి. కిట్టప్ప: గోటువాద్యం, 8—00 మధుర గీతం, 8—15 సి. ఎస్. జయరామన్ వి. గోవిందస్వామి నాయకర్ : వయొలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి మృదంగం. మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల 1—00 వల్లుణీ మిత్ర: హిందూస్థానీ సంగీతం, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—10 వీణ, వేణువు: నిలయ విద్వాంసులు, 2—30 జయలక్ష్మి రామస్వామి, 3—00 వి. రాజం అయ్యర్, చిత్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, మద్రాస్ ఎ. కణ్ణన్: మృదంగం, 4—00 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 హెచ్. వై. నారాయణన్ 7—15 త. వా., 7—30 కమలా అశ్వత్థామ: వీణ, 8—00 ఇందిరా పార్థసారథి, 8—50 సంగీతమాల, 9—00 ఎ. వి. బాలసుబ్రహ్మణ్యం, 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, (విజయవాడ నుండి రిలే) 9—50 మధుర సంగీతం, 10—00 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.8 మీ.

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె 8—00 ఆం. వా. 8—15 మద్రాస్ ఎ వలె, 10—45 ఆట విడుపు నిర్వహణ: జి. రామకృష్ణరావు, 1—00 వాద్యగోష్ఠి, 1—30 ఆం. వా., 1—40 తిరుగువృక్ 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 3—00 మద్రాస్ ఎ వలె, 4—00 ప్రసార సమాప్తి. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆం. వా. 6—05 మద్రాస్ ఎ వలె, 6—15 కలరంజని, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 8—30 టి. వి. చిదంబరనాథన్: వయొలిన్, 9—00 ఆం. వా., 9—15 మద్రాస్ ఎ వలె, 9—30 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

క్యాస్ట్రోఫిసి

హైదరాబాద్, ఏలూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, చిత్తూరు, బెంగుళూరు మద్రాసు పేటల్లు.

మిస్సాధులకు

కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ.

వైద్యవాచస్పతిని దిగువచోట్ల సంప్రదించండి.

1. హైదరాబాద్: ప్రతి నెల 9 వ తేదీ (సా. 3 గం. నుండి రా. 7—30 గం. వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్డు, ఫోన్: 5591.
2. ఏలూరు: ప్రతి నెల 10 వ తేదీ (ఉ. 9—00 గం. నుండి 1—0 గం. వరకు) వసంత్‌మహల్ లాడ్జి, ఫోన్: 90 ఎ.
3. శ్రీకాకుళం: ప్రతినెల 11 వ తేదీ (ఉ. 9—00 గం. నుండి మ. 1—00 గం. వరకు) ఉడిపి రెస్టారెంటు, బస్‌స్టాండ్‌వద్ద.
4. విశాఖపట్నం ప్రతినెల 11 వ తేదీ (మ. 3—00 గం. నుండి సా. 6—30 గం. వరకు) హోటల్ ఊటీ, డాబాగార్డెన్స్ ఫోన్: 493.
5. రాజమండ్రి : ప్రతి నెల 12 వ తేదీ (ఉ.7—30గం. నుండి సా. 4—00గం. వరకు) శాంతినివాస్, ఫోన్: 22 ఎ.
6. బెజవాడ : ప్రతి నెల 13 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి సా. 3 గం. వరకు) వెల్‌కంహోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్: 286.
7. గుంటూరు : ప్రతి నెల 13 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—30 గం. వరకు) ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్: 181.
8. నెల్లూరు : ప్రతి నెల 14 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 1 గం. వరకు) అజంతా హోటల్, ట్రంక్‌రోడ్డు, ఫోన్ : 100.
9. కడప : ప్రతి నెల 14 వ తేదీ (సా. 5 గం.నుండి రా. 7-30 గం.వరకు) 15వ తేదీ(ఉ. 7—30గం. నుండి మ. 12 గం. వరకు) ట్రావెలర్సు బంగళా, రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్: 72.
10. చిత్తూరు: ప్రతి నెల 15 వ తేదీ (సా. 4 గం. నుండి సా. 6—30 గం. వరకు) హారిజంటల్ లాడ్జి, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, బస్ స్టాండ్ ఎదురుగా.
11. బెంగుళూరు : ప్రతి నెల 16 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు) మరియు 27 వ తేదీ (మ. 3 గం. నుండి రా. 7—30 గం. వరకు) 28 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్స్ హోటల్, 5, వరసంగి టాంకు రోడ్డు, ఫోన్: 2161.
12. మద్రాసు : ప్రతి నెల 28 వ తేదీ (సా. 5 గం. నుండి రా. 7—30 గం. వరకు) 29 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు, మరియు సా. 4 గం. నుండి రా. 7—30 గం. వరకు) వుడ్‌లాండ్సు హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోన్: 86461.

వీరు వేళకు సరిగా హాజరయుందుకు ఋణ్ణానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి.

గుండె జబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్ర వ్యాధి, ఉబ్బసము, హిస్టీరియా, బొల్లి, సైనస్, బోదవ్యాధి, పిత్తులా, మూల వ్యాధి, రక్తం విషమెక్కుట.

NAVARATNA KALPA PHARMACY,
Jullundur City (India)

10

టెండరు నోటీసు

ఫిబ్రవరి 1960 లో జరుగబోవు పి. సి. సి. క్యాంపునకు యీ దిగువ నుదహరించిన సామగ్రి కంట్రాక్టు పద్ధతిని సరఫరా చేయుటకు క్యాంపు కమాండెంటు వారిచే సీల్డు టెండర్లు కోరబడు చున్నవి.

టెండర్లు జనవరి 24 వ తేదీ వుదయము 10 గంటల లోపుగాగాని అంతకు ముందుగాని 13 ఆంధ్ర ఇంజనీరింగు ప్లాటూన్ యన్. సి. సి. కమాండింగుఆఫీసరు గవర్నమెంట్ ఇంజనీరింగు కాలేజి, కాకినాడ, వారికి అందజేయవలెను.

500 మంది క్యాడెట్లకు 10 దినములకు భోజనమునకు సరిపడు యీ క్రింది పదార్థములు, కొత్తపేటతాలూకా, నరేంద్రపురము, బొర్ర హైస్కూల్‌లో జరుగు క్యాంపువద్ద డెలివరీ చేయవలసి యున్నది.

క్యాంపు తేదీలు:

8—2—1960 నుండి 17—2—1960 వరకు.

స్థలము :

బొర్ర హైస్కూల్, నరేంద్రపురము, కొత్తపేట తాలూకా, తూర్పుగోదావరిజిల్లా.

సామగ్రి :

బియ్యము, పప్పుదినుసులు, కందిపప్పు, పాలు, కూరగాయలు, మాంసము, కిరోసిన్‌నూనె, కట్టె పుల్లలు వగైరాలు.

పూర్తి వివరములు, నిబంధనలు జనవరి 20 వ తేదీలోపుగా 4 ఆంధ్ర బెటాలియన్ యన్. సి. సి. ఆఫీసియేటింగు కమాండింగు ఆఫీసరు వారిని కలిసికొని తెలిసికోవచ్చును. ఇందుకుగాను రెండు రూపాయలు చెల్లించవలెను. సదరు రెండు రూపాయలు తిరిగి వాపసు చెల్లించబడదు.

(సం.) యన్. సి. శ్రీవత్సవ్.
మేజరు, క్యాంపు కమేండెంటు.
పి. సి. సి. లేబర్ అండ్ సోషల్ సర్వీస్,
క్యాంపు, నరేంద్రపురము, కాకినాడ.

క్రీడాలోకం

బెంగుళూరులో క్రికెట్ టెస్టు

జనవరి 9 నుండి ప్రారంభం

బెంగుళూరు, జనవరి 7:— జనవరి 9వ తేదీనుండి విశ్వవిద్యాలయాలజట్టు, ఆస్ట్రేలియా జట్టుల మధ్య మూడురోజులపాటు బెంగుళూరులో క్రికెట్ పోటీ జరుగుతుంది. భారత విశ్వవిద్యాలయాల జట్టుకు షమీమహమ్మద్ (పూనా) కెప్టెన్‌గా ఉంటారు. బెంగుళూరులో జరిగే పోటీలో పాల్గొనే భారతీయ ఆటగాళ్లను ఈ క్రింది 16 గురు నుండి ఎన్నుకొంటారు. దీపక్‌దాస్‌గుప్త (వైస్ కెప్టెన్), జయసింహ, కుందేరాన్, అధికారి, మిల్కాసింగ్, కృష్ణమూర్తి, మన్‌మోహన్‌సూద్, రాజేంద్రపాల్, బి. పి. గుప్తే, సిధియా, అశోకానంద్, వాదేకర్, దులీప్‌సర్దేశాయ్, గుల్షన్‌రాయ్, సుశీల్ కపూర్, ఏ. కె. చెల్లయ్యప్ప.

130 గంటలపాటు ఒకేతూరి సైకిలుస్వారీ

శ్రీ టి. కె. సుబ్రహ్మణ్యం ప్రతిభ

తిరుపతి, జనవరి 7:— తిరుపత్తూరు నివాసి శ్రీ టి. కె. సుబ్రహ్మణ్యం అను యువకుడు తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆటస్థలమందు డిశంబరు 31 వతేదీ ఉదయం 8 ఘంటల నుండి జనవరి 5వతేదీ సాయంత్రం వరకు మొత్తం 130 ఘంటలపాటు ఒకేసారి సైకిల్ తొక్కారు. ఈ ప్రతిభా విశేషన్ని చూచుటకు పురములోని అందరు ఆటస్థలానికి వచ్చారు. శ్రీ సుబ్రహ్మణ్యం గారికి ఆయన అభిమానులు ఎన్నో బహుమతు లిచ్చారు. కడపటిదినం సాయంత్రం ఆయన్ని పురవీధులలో ఊరేగించారు.

కేరళపై న్యాయవాదుల పరిశీలన సంఘం నివేదిక

అటార్నీ–జనరల్‌కు సమర్పణ

బొంబాయి, జనవరి 7: కమ్యూనిస్టు ప్రభుత్వం క్రింద కేరళలో ఏర్పడిన అశాంతి పరిస్థితుల గురించి పరిశీలించడానికి, భారత న్యాయవాదుల సంఘం నియమించినకమిటీ తన నివేదికను అటార్నీ, జనరల్‌కు సమర్పించింది. భారత న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీ సెటల్వాడ్, ఆయనే ఆటార్నీజనరల్ కూడా. మద్రాసుకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ భగవతి, బొంబాయి మాజీ అడ్వకేట్ — జనరల్ శ్రీ యమ్. ఏ. అమీన్ ఈ సంఘంలో ఉన్నారు.

గాజాలో మందుగని ప్రేలుడు

ఇద్దరు సైనికులకు గాయాలు

యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్, జనవరి 7:— గాజాలో ఐక్యరాజ్య సమితి పోలీసుదళానికి చెందిన ఇద్దరు డేనిష్ సైనికులు ఒక పాత మందుగనిలో ప్రవేశించటంతో అక్కడవున్న గని ప్రేలి వారు గాయపడ్డారని ఆ దళానికి చెందిన ఒక ప్రతినిధి నేడు అన్నారు.

ఒక సైనికుని కుడిచేతికి దెబ్బ తగిలింది. ఒకనికి వీపుపైన గాయమైంది.

కేంద్ర వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులు

తంతి, తపాలాశాఖ ఉద్యోగుల తీవ్ర అసంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 7— కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులు తంతి — తపాలా ఉద్యోగుల జాతీయ ఫెడరేషన్ ఉద్యోగులకు ఆమోదకరంగా లేవని ఈ సంస్థ సెక్రటరీ జనరల్ శ్రీ బి. యన్ ఘోష్ ఇవ్వాళ ఇక్కడ తెలియజేశారు.

వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులకు అసమ్మతి తెలియజేసేందుకుగాను ఏర్పాట్లు చేయబడిన విన్యాసాల సందర్భంలో మాట్లాడుతూ శ్రీ ఘోష్ ఇలా అన్నారు:

"కేంద్ర ప్రభుత్వోద్యోగులకు, ముఖ్యంగా తంతి, తపాలా శాఖ ఉద్యోగులకు వేతన నిర్ణాయక సంఘ నివేదిక ఎలాంటి న్యాయాన్ని కలుగజేయనందున అందలి సిఫార్సులు వారికి ఆమోదకరంగా లేవు.

"వేతన నిర్ణాయక సంఘం, ప్రభుత్వం మాకు ఏమీ చెల్లించకుండా పనిచేసే రోజులను పెంచింది, తక్కువ వేతనాలు పొందుతున్నవారికి దీనివలన బాగా దెబ్బతగిలింది."

కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్ల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. రాజన్ మాట్లాడుతూ, 28 నెలలు గడిచిన తరువాతకూడా వేతన సంఘ నిర్ణయాలు తమను యధాస్థితిలోనే విడిచాయన్నారు.

పరిస్థితిని, జాతీయ ఫెడరేషను ప్రతినిధులతో సమాలోచించి సిఫార్సులను ఆమోదకరంగా వుండేట్లు రూపొందించి, వాటివలన విష ఫలితాలు కలగకుండా ఉద్యోగులకు సాంఘిక, ఆర్థికన్యాయం కలుగజేయాలని కోరుతూ ఈ మహాసభ ఒక తీర్మానం చేసింది.

తమ కనీస కోర్కెలను సిద్ధింపజేసుకొనేందుకు అవసరమైతే పోరాటానికి సిద్ధం కావలసిందిగా, తంతి — తపాలా శాఖ ఉద్యోగులను ఈ తీర్మానంలో ఆదేశించింది.

ఈ సిఫార్సులు, ఉద్యోగులకు ఆశాభంగం కలిగించి, అశాంతిని, విస్పృహను కలుగజేశాయని కూడా తీర్మానంలో పేర్కొనబడింది.

సోవియట్ అధ్యక్షుని నేపాల్ పర్యటన

ఫిబ్రవరి 3న ప్రారంభమయ్యే సూచన

ఖాట్మండూ, జనవరి 7:— సోవియట్ ప్రెసిడెంటు వొరోషిలోవ్ ఫిబ్రవరి మాసంలో నేపాల్‌రావడం ఖాయమైనదని, నాలుగురోజులపాటు వుండడానికిగాను ఖాట్మండూకు ఆయన బహుశా ఫిబ్రవరి మూడున వస్తారని ప్రధానమంత్రి కొయిరాలా తెలియజేశారు.

సోవియట్ ప్రెసిడెంట్ వస్తూ వుండడం వల్ల, భారతదేశంలో తన అధికార పర్యటన అనుకున్న దానికంటె ముందు జరుగుతుందని కూడా ఆయన తెలియజేశారు.

నూతన కార్యక్రమం ప్రకారం శ్రీ కొయిరాలా భారత పర్యటన జనవరి 17 వ కాని, 16 వ కాని ప్రారంభమవుతుంది. ఆయన కార్యక్రమం ఢిల్లీ నుంచి కాక కలకత్తానుంచి ప్రారంభం కావచ్చు. మిగతా పర్యటన నరతమూ పూర్తిచేసుకుని ఆయన అక్కడకు వెడతారు.

ఏమైనప్పటికీ శ్రీ కొయిరాలా జనవరి 24 నాటికి ఢిల్లీలో వుండి, రిపబ్లిక్ దినోత్సవాలకు హాజరవుతారు.

శ్రీ వొరోషిలోవ్ పర్యటన వివరాలకు తుదిరూపు నివ్వడానికిగాను శ్రీ కొయిరాలా జనవరి 30 నాటికి ఖాట్మండూ వస్తారు.

ప్రయాణాలుచాలాకష్టమైన పశ్చిమజిల్లాలో ప్రస్తుతం పర్యటిస్తున్న నేపాలురాజా మహేంద్ర కూడా తన కార్యక్రమాన్ని ఆపుచేసుకుని రష్యా ప్రెసిడెంటుకు స్వాగతమీయడంకోసం రాజధానికి తిరిగి వస్తున్నారు.

కిర్కీ దగ్గర టాంకు ప్రమాదం

ఇద్దరి మరణం

పూనా, జనవరి 7:— కిర్కీదగ్గర ఉన్న సైనిక కేంద్రంలో టాంకు ప్రమాదంలో ఇద్దరు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

మరమ్మత్తు చేయుడానికి కొనిరాబడ్డ ఒక టాంకు మరమ్మత్తులు చేస్తున్న టాంకుల వరుసను గుద్దుకోవడంతో నేటి ఉదయమే ఈ ప్రమాదం జరిగింది.

మలయా రబ్బరు ఎగుమతులు

సింగపూర్, జనవరి 7:— ప్రపంచం అంతటిలోను రబ్బరు ఎక్కువగా ఎగుమతి చేసిన దేశం మలయా అని నేడు అధికార పూర్వకంగా విడుదలచేసిన ప్రకటన తెలియజేస్తున్నది.

మలయానుంచి 1959 లో మొత్తం 1,201,796 టన్నుల రబ్బరు ఇతర దేశాలకు ఎగుమతి చెయ్యబడినదట.

ప్రఖ్యాత జర్మన్ పారిశ్రామికవేత్త శ్రీ ఆల్‌ఫ్రీడ్‌క్రప్ ఢిల్లీలో జనవరి 3 వ తేదీని ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో ఒక స్టాల్‌ను సందర్శించినప్పటి ఫోటో.

చైనా-ఇండియాల మధ్య రాజీకి కృశ్చేవ్ యత్నించగలడా?

సోవియట్‌ప్రధాని ఢిల్లీకిరావడంపట్ల అమెరికన్‌రాజకీయవర్గాలఆసక్తి

న్యూయార్క్, జనవరి 7:— సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ వచ్చేనెలలో ఇండొనీసియాకు వెడుతూ భారతదేశాన్ని సందర్శించవచ్చునన్న వార్త యిక్కడి అమెరికాలోని రాజకీయవర్గాలలో శ్రద్ధాసక్తులు కలిగించిందని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

సోవియట్ రష్యా అధ్యక్షుడు శ్రీ క్లమెంట్ వొరోషిలోవ్, ఇతర సోవియట్ నాయకులు భారత రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనే నిమిత్తం శ్రీ కృశ్చేవ్ కంటె ముందుగ వస్తున్నారన్నసంగతి ఈ వర్గాలవారు గమనించారు.

భారత రాజధానిలో ఆగినప్పుడు శ్రీ కృశ్చేవ్ ఇండియా, చైనాల మధ్య సామరస్యం కుదర్చడానికి ప్రయత్నించగలడా అనే విషయంలో ఇక్కడ వూహాగానం జరుగుతూవుంది. శ్రీ కృశ్చేవ్ సందర్శనను చైనాకు మందలింపుగా పేర్కొనవచ్చునని కొన్ని వర్గాలవారు భావిస్తున్నారు.

అయితే, భారతీయ పరిశీలకులకు బాగా స్పష్టమైన సంగతి ఒకటే. అది సోవియట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్‌తో కలిసి శ్రీ కృశ్చేవ్ వచ్చినపుడు అమెరికా వైఖరిలో తోచిన అనుమానం ఇప్పుడు వ్యర్థం కావడం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇండియాను దర్శించినపుడు ఘనతర స్వాగతం లభించడాన్ని బట్టి సోవియట్ యూనియన్‌తో భారతదేశం స్నేహపూర్వక సంబంధాలకు పాశ్చాత్య రాజ్యాలపట్ల కల ప్రతి కూల్యాభిప్రాయం కారణం కాదనే సంగతి తేలిపోయింది.

సమైక్య ఆఫ్రికాకోసం ఘనా దీక్ష

స్వతంత్ర ప్రతిపత్తిని వదలుకో గలమని శ్రీ ఎన్క్రుమా ప్రకటన

అక్రా, జనవరి 7:— సమైక్య ఆఫ్రికా ఏర్పడే పక్షంలో ఘనా తన సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిపత్తిని వదలుకోడానికి సిద్ధంగా ఉన్నదని ఘనా ప్రధాని ఎన్క్రుమా స్పష్టం చేశారు.

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ వెంటవచ్చిన పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. కొత్తగా విముక్తి పొందిన ఆఫ్రికాదేశాలు సమైక్య ఆఫ్రికా అవతరణకు వీలుగా ఎంతవరకు తమ స్వాతంత్ర్య ప్రతిపత్తిని వదలుకోగలవని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఘనా ప్రధాని పై ప్రకటన చేశారు.

బొంబాయి, జనవరి 7— భారత జైన్ మహామండల్ వజ్రోత్సవాలకు: జనవరి 31 వ తేదీన బొంబాయి గవర్నర్ శ్రీ ప్రకాశ ప్రారంభోత్సవం జరుపుతారు. దేశం నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

లఘు పరిశ్రమలపై అమ్మకం పన్ను

మినహాయించడానికి రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం

జైపూర్, జనవరి 7:— రాజస్థాన్‌లోని లఘుపరిశ్రమలు, సైకిల్ పరిశ్రమలలో తయారయ్యే వస్తువులమీద అమ్మకం పన్ను జనవరినుండి తొలగించడానికి రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రంలో బట్టల మిల్లులు, పింగాణి, సిమెంటు, పంచదార, ఇంజనీరింగు పరిశ్రమలు ఏర్పాటు చేయుడానికి కావలసిన యంత్ర సామగ్రి అమ్మకంపైన కూడ పన్నును మినహాయించడానికి రాజస్థాన్ ప్రభుత్వం నిశ్చయించింది.

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 8:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	180 నుండి 181
పీనట్	174 నుండి 175
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడీ	347.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరుపత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్వీలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	25—88

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 8:—

సావరన్ (చిల్లర ధర)	84-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	130-0-0
మూసా బంగారంరెడీ (తులం)	127-0-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	216-8-0
,, (చిల్లర ధర 1 (తులం)	2-3-0

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 8:—

బంగారం రెడీ	రు 128—6—0
,, ఫార్వర్డు	128—14—0
వెండి రెడీ	213—6—0
,, ఫార్వర్డు	214—14—0
సావరిన్	81—10—0

నగరి ధాన్యాల ధరలు

నగరి, జనవరి 7:— ఇక్కడ ఆహారధాన్యాల ధరల వివరాలు: రాజా సంబాపు వడ్లు 64 శేర్ల బస్తా రు. 27— లు, చిన్న బైకొండ బస్తా రు. 25— లు, పెద్ద బైకొండ బస్తా . 23— లు.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 8:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	151.25
ఇండియన్ ఇనుము	రు.	22.60
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	762.75
బంగారం (మాఘం)	రు.	128.75
వెండి (మాఘం)	రు.	214.75
ఆముదాలు (మే)	రు.	162.05
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	198.25
లిన్‌సీడ్ (మే)	రు.	34.62
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	151.00
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 8:—

	రూ. నయా.
బంగారం మూసా	127.25
సావరిన్	83.25
వెండి 100 తు.	214.00
వెండి 1 తు.	2.12

క్యాస్ప్రోఫిన్
క్యాస్టర్ ఆయిల్ యుక్త చాక్‌లెట్
స్వాదిష్టమైన చాక్‌లెట్ బేధిమందు

డాక్టరుగా వుండండి!
ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.
INDIAN HOMEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

ఉదయపు ప్రదర్శనంతో ప్రారంభం

Printed and Published by S. V.Swami, B.A., at The Andhra PrabhaPress, Gandhinagar, VIJAYAWADA-2. Editor: NeelamrajuVenkata Seshaiah.

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 10
10 పేజీలు వెల: 13 నయాపైసలు
విజయవాడ: ఆదివారం
10-1-1960

THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

30/561

చక్కని ఉపాయం

వారణాసి, జనవరి 8:– బాలియా జిల్లాలో న్యాం ఆనే గ్రామం వద్ద కాలువకు గండిపడి పైరులకు నష్టంకాగా, ప్రస్తు సమయంలో, గండిని వెంటనే పూడ్చడం కుదరక స్త్రీమాధి కారులు తికమకపడి, తుదకు మడవుకేనుగును తెచ్చి గండి కడ్డంగా నిలబెట్టి ఆ అవకాశంలో గండిని పూడ్చుకోగలిగారు.

సంజీవరెడ్డి ప్రభుత్వం రాజీనామా నేడే

—: x :—

సంజీవయ్యగారి కొత్త మంత్రి వర్గంలో పాత మంత్రులు ముగ్గురు ఉండడం ఖాయమట

—: x :—

పళ్ళంరాజుగారు మంత్రికాగల సూచన

("ఆంధ్రప్రభ" ప్రత్యేక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 9:—

రేవు శ్రీ డి. సంజీవయ్యగారు లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ నాయకుడుగా ఎన్నికకావడంతోనే ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తన మంత్రివర్గసభ్యులతో సహా గవర్నరుకు రాజీనామాను సమర్పిస్తారు.

అయితే, శ్రీ సంజీవయ్యగారు రేపే రాజభవన్‌లో కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారంచేసేదీ, లేనిదీ ఇంకా ఇదమిత్థంగా తెలియరాలేదు.

శ్రీ సంజీవయ్యగారు తన నూతన మంత్రివర్గంలో సభ్యులుగావుండేవారి పేర్లను రేపు ప్రకటించబోరని, జనవరి 11 వ తేదీనిగాని, 12 వ తేదీనిగాని ప్రకటించవచ్చునని ఒక వార్త తెల్పుతున్నది.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు, శ్రీ పి. రంగారెడ్డిగారు నేడిక్కడనుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. వీరు జనవరి 11 వ తేదీకి తిరిగి రాగలరని తెలుస్తున్నది.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు, శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుగారు, శ్రీ కె. వి. రంగారెడ్డిగారు క్రొత్త మంత్రివర్గంలో కూడ మంత్రులుగా వుండడం అత్యంత సంభవమని ఇచ్చటి రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

శ్రీ మల్లిపూడి పళ్ళంరాజుగారుకూడా మంత్రిగా నియమితులు కావచ్చునని పరిశీలకవర్గాలవారు సూచిస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు జనవరి 11 వ తేదీన ఇక్కడనుంచి కాంగ్రెస్ మహాసభకు సకుటుంబంగా ఒక ప్రత్యేక విమానంలో బెంగుళూరుకు బయలుదేరి వెడతారు.

శ్రీ సంజీవయ్యగారు జనవరి 13 వ తేదీన బెంగుళూరుకు వెళ్లగలరని తెలుస్తున్నది.

ముఠా కార్మికుల తగాదా

10 మంది కార్మికుల అరెస్టు

విజయవాడ, జనవరి 9:—

మిల్లు యజమానులు కార్మికుల పక్షం జరిగిన పెద్దమనుష్యుల ఒడంబడిక భగ్నమైన కారణంగా లారీ ముఠా కార్మికులకు, మిల్లు ముఠా కార్మికులకు మధ్య కలిగిన తగాదావల్ల శాంతికి భంగకరమైన వాతావరణం ఏర్పడిన 15 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టు అయిన వారిలో శ్రీ ఉప్పలపాటి రామచంద్ర రాజు, శ్రీ పల్లా కనకయ్య ఉన్నారు.

వీరిపై క్రిమినల్ ప్రొసిజరు కోడ్ 107, 150 సెక్షన్ల క్రింద నేరమారోపించారు. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ వెంకట రమణారెడ్డి దర్యాప్తు జరుపుతున్నారు.

ఇటీవల చెకోస్లోవాకియా పార్లమెంటరీ ప్రతినిధివర్గం న్యూఢిల్లీకి వచ్చినప్పుడు వారికి లోక్‌సభ స్పీకరు, డిప్యూటీ స్పీకరు, రాజ్యసభ ఉపాధ్యక్షుడు, పార్లమెంటుసభ్యులు, స్వాగతమిచ్చినప్పటి ఫొటో. ఈ చిత్రంలో మధ్య చెక్ ప్రతినిధివర్గనాయకుడు ఫైర్లింగర్ ను (పుష్పగుచ్ఛం పట్టుకున్నవారు). స్పీకరు అనంతశయనం అయ్యంగారిని (మొదటవరసలో ఎడమనుంచి నాలుగవవారు) చూడవచ్చు.

అంగారకగ్రహ యానానికి అంతరిక్ష మార్గం

రష్యన్ శాస్త్రజ్ఞులు నిర్ణయించారట

లండన్, జనవరి 9:—

అంగారకగ్రహానికి రాకెట్‌ను పంపడానికి సోవియట్ అధికారులు రోదసిలో తగుమార్గాన్ని అప్పుడే నిర్ణయించినట్టు మాస్కోలోని స్టెర్న్ బర్గ్ ఖగోళ శాస్త్ర పరిశోధనసంస్థ డైరెక్టరు ప్రొఫెసర్ డిమిట్రీ మార్టినోవ్ నిన్న రాత్రి మాస్కో రేడియోలో ప్రసంగిస్తూ వెల్లడించారు.

ఆయన ఇంకా ఇలా వివరించారు :

"అంగారకగ్రహంపై చేరిన పిమ్మట రోదసీ యాత్రికుడు తట్టుకోవలసిన పరిస్థితులను గురించి, అక్కడ శీతోష్ణస్థితి — పగలు 68 ఫారెన్ హీట్ డిగ్రీలు, రాత్రి మంచు కరిగే ఉష్ణోగ్రత కంటె 30 ఫారెన్ హీట్ డిగ్రీలు తక్కువగాను వుంటుందని అంచనా వేశారు.

"అంగారక లోకంలో నాచు, చెట్టుచేమలు, బహుశా సూక్ష్మజీవులు కూడా వుండడం సంభవం. అక్కడ వాతావరణంలో బొగ్గుపులుసు వాయువు, ప్రాణవాయువు, కొంత నీటిఆవిరి వున్నవి. సూర్య కుటుంబంలో భూమివలె జీవరాసులు వుండడానికి అనువైన పరిస్థితులు గల గ్రహం నిజానికి అంగారక గ్రహం ఒక్కటే.

ఫిన్లెండ్ ప్రధాని

హెల్సింకి, జనవరి 9.—

ఫిన్లెండ్ ప్రధాని శ్రీ వియెనో సుక్సెలైనెన్ ఫిబ్రవరి నెలలో రెండు వారాలపాటు పర్యటనకై ఇండియాకు బయలుదేరి వెళ్లగలరని నేడిక్కడ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

గౌహతికి నెహ్రూ, కృష్ణమీనన్‌ల రాక

—: x :—

అస్సాం గవర్నరు శ్రీ నగేశ్, ముఖ్యమంత్రి చాలిహా, వేలాది ప్రజానీకంచే ఘనస్వాగతం

గౌహతి, జనవరి 9 :—

ప్రధాని నెహ్రూ, భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌తో ఇవ్వాళ ఇక్కడకు విమానంలో వచ్చారు. ఆయనకు అస్సాం గవర్నరు జనరల్ శ్రీ నగేష్, ముఖ్యమంత్రి చాలిహా, అసంఖ్యాక ప్రజానీకం ఘన స్వాగత మిచ్చారు.

రెండురోజులపాటు అస్సాంలో పర్యటించేందుకు గాను భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇవ్వాళ మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

ఆయన వెంట భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ కూడా వచ్చారు.

భారత ప్రధాన మంత్రి నెహ్రూ ఢిల్లీ నుండి ఇండియన్ ఎయిర్ లైన్స్ పైలెట్లు విమానంలో తేజపూరు వరకు వచ్చి అక్కడ నుండి గౌహతికి ఎయిర్ లైన్స్ డకోటాలో ప్రయాణం కొనసాగించారు.

బోర్ఝార్ విమానాశ్రయంవద్ద ప్రధాని నెహ్రూకు స్వాగతం చెప్పేందుకు అసంఖ్యాకంగా ప్రజానీకం చేరారు. వారు ఆయనకు ఘనస్వాగతం సమర్పించారు.

పలువురు ఆయనను పుష్పమాలాలంకృతులను చేసి, పుష్పగుచ్ఛములను సమర్పించారు. బాలబాలికలు కూడా ఆయనకు పుష్పగుచ్ఛములను సమర్పించారు.

ప్రధానమంత్రి నెహ్రూకు అస్సాం గవర్నరు జనరల్ శ్రీ నగేష్, ముఖ్యమంత్రి శ్రీ బి. పి. ఛాలిహా, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీసిద్ధార్థ శర్మ స్వాగతం చెప్పారు.

ఆతరువాత అస్సాం ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. పి. సిన్హా, హైకోర్టు ఇతర న్యాయమూర్తులు, ప్రభుత్వఉన్నతోద్యోగులు, అనధికారప్రముఖులు ప్రధాని నెహ్రూకు పరిచయం చేయబడ్డారు.

ప్రధానమంత్రి నెహ్రూ, రాష్ట్ర గవర్నరు, ముఖ్యమంత్రి, భారత రక్షణ మంత్రులతోసహా పట్టణానికి 16 మైళ్ల ఎగువను వున్న బుర్నీ హాట్‌కు కారులో వెళ్లారు.

నెహ్రూ బుర్నిహాట్‌లో ఫలహారానంతరం బయలుదేరి బారాపానీకి వెళ్లి అక్కడ రు. 750 లక్షల ఉమియున్‌హైడెల్ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం జరుపుతారు. ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం జరిపిన తరువాత, ఆయన షిల్లాంగు వెడతారు.

విజయవాడ, సికింద్రాబాదులనుండి ప్రత్యేక రైళ్ళు

బెంగుళూరు కాంగ్రెసు మహాసభ సందర్భంలో

హైదరాబాదు, జనవరి 9:—

తగినంత మంది ప్రయాణీకులు వుండే యెడల కాంగ్రెసు మహా సభ సందర్భంలో బెంగుళూరు వెళ్ళేందుకు ఒక ప్రత్యేక రైలు సికిందరాబాదు నుండి, మరొకటి విజయవాడ నుండి జనవరి 13వ తేదీన నడుప బడతాయి. సికిందరాబాదు నుండి జనవరి 13వ తేదీ ఉదయం గం.11—40 లకు విజయవాడ నుండి అదే రోజున ఉదయం గం.7—15లకు బయలు దేరు తాయి.

మంచి కొబ్బరిచెట్లు పెంచే రైతులకు బహుమతులు

—: x :—

కేంద్ర కొబ్బరి పరిశోధన సంఘం అధ్యక్షుడు రాఘవా వివరణ

కోయంబత్తూరు, జనవరి 9:—

కొబ్బరికాపుని పెంపొందించటంకోసం ఒకొక జిల్లాలో, బాటలో మంచికాపుకాసే తల్లిచెట్లను ఎగువపెంచే రైతుకి రు. 500 బహుమానం ఇచ్చే ఒకపథకాన్ని కేంద్ర కొబ్బరి పరిశోధన సంఘం సిద్ధంచేసినదని ఆ సంఘం అధ్యక్షుడు డా. రాఘవా నేడిక్కడచెప్పారు.

భారతీయ కేంద్ర కొబ్బరి పరిశోధన సంఘం 27వ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం. ఎస్. రాఘవా కేంద్ర ప్రభుత్వం వారు తాత్కాలికపు ఏర్పాటు గామూడవ ప్రణాళికలో కొబ్బరి పరిశోధనకు రు. 50.13 లక్షలు, కొబ్బరి సాగు అభివృద్ధికి రు. 264 లక్షలు కేటాయించారని చెప్పారు.

పరిశోధక పథకాలకు సంబంధించినంతవరకు ఈ సంఘానికి కావలసిన ధనాన్ని కేంద్రప్రభుత్వం నేరుగా ఇస్తుండాలనీ, అభివృద్ధి పథకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తన వాటాను రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తూ ఆ పథకాల అభివృద్ధి, సాంకేతిక పర్యవేక్షణ బాధ్యత మాత్రం ఈ సంఘానికి అప్పగించాలని ఆయన సూచించారు.

రెండవ ప్రణాళిక పథకాలను గురించి మాట్లాడుతూ కొబ్బరిచెట్లుగల విస్తీర్ణం గురించి, కాపుని గురించి, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌లలో తప్ప కొబ్బరి పండించే మిగిలిన అన్ని రాష్ట్రాలలో నమూనా పరిశీలన సాగుతున్నదనీ, కొబ్బరి నూనె, కొబ్బరి పెంకులను ఎలాఉపయోగించుకొనవచ్చునో హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధక కేంద్రం పరిశీలిస్తున్నదని శ్రీ రాఘవా వివరించారు.

తల్లి చెట్లను ఎన్నుకొనటానికి తమ సంఘం దక్కని పథకం రూపొందించినదనీ, ఈ పథకం క్రింద కనీసం 100 కాయలు కాచే ఒక్కొక్క తల్లిచెట్టుకి రెండు రూపాయలు బహుమతి ఇస్తారనీ, అయన చెప్పారు. బాగా కాపుకాచే చెట్లను ఎన్నుకొని, ఆ కాయలను మొక్కల పెంపకం కేంద్రాలలో వాడుకోవటమే ఈ పథకం ఉద్దేశమనీ, ఇలా ఎన్నుకొన్న తల్లిచెట్ల కాయలు విత్తనపు కాయలుగా వాడుకోవచ్చుననీ ఆయన చెప్పారు. ప్రతి జిల్లాలోను, బ్లాకులోను ఎక్కువ తల్లిచెట్లు పెంచే రైతుకి ఒక్కొక్కరికి 500 రూపాయలు బహుమతి ఇస్తారు.

నంద ప్రయాగలో భూకంపం

నందప్రయాగ, జనవరి 9 :—

నేటి ఉదయం 7—35 గం.లకు ఐదు సెకండ్లపాటు ఇక్కడ కొద్దిగ భూమి కంపించింది. అయితే నష్టమేమీ జరిగినట్లు వార్తలు లేవు.

ఐవాన్ బార్డిన్ అస్తమయం

స్పుత్నిక్ ప్రయోగశాల సమన్వయకర్త

మాస్కో, జనవరి 8:—

స్పుత్నిక్ ప్రయోగాల సమన్వయకర్తగా పనిచేస్తున్న సోవియట్ శాస్త్రజ్ఞుడు శ్రీ ఐవాన్ బార్డిన్ మరణించారు. ఆయన వయస్సు 77 సంవత్సరాలు.

శ్రీ బార్డిన్ లోహ శాస్త్రజ్ఞుడు. సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు ఉపాధ్యక్షుడు. సోవియట్ అంతర్జాతీయ భౌతిక భూగోళ సంవత్సర సంఘాధ్యక్షుడు.

తన కృషికిగాను ఆర్డర్ ఆఫ్ లెనిన్ బహుమానాలు ఆరింటిని పొందిన వ్యక్తి. సోవియట్ గనులు సంబంధమైన లోహ పరిశ్రమ అభివృద్ధి విషయంలో ఆయన విశేష కృషిచేశారు.

క్రికెట్ టెస్టు

బెంగుళూరు, జనవరి 9:—

ఇవ్వాళ ఆట అంత మయ్యే సమయానికి తమ మొదటి ఇన్నింగ్సులో ఆస్ట్రేలియా జట్టు ఆరు వికెట్ల నష్టానికి 413 పరుగులు చేసింది.

రూర్కెలా ఉక్కు కర్మాగారం

కలకత్తా, జనవరి 9 :—

రూర్కెలా ఉక్కు కర్మాగారంలోని అనేక విభాగాలకు జనవరి 11, 12 తేదీలలో భారత మంత్రి సర్దార్ స్వరణ్ సింగు ప్రారంభోత్సవం జరుపుతారు.

పసిఫిక్‌లో సోవియెట్ రాకెట్ ప్రయోగాలు

—: x :—

చంద్రునిలో టెలివిజన్‌కు నాంది కాగలవని శాస్త్రజ్ఞుల వివరణ

వియన్నా, జనవరి 9 :—

మధ్య పసిఫిక్ లో రష్యా త్వరలో జరుపనున్న రాకెట్ ప్రయోగాలు చంద్రమండలంలో టెలివిజన్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి మానవుని రోదసీ యాత్రకు, అంగారక, శుక్రగ్రహ యాత్రకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరిస్తుందని ప్రముఖ శాస్త్రజ్ఞులు వెల్లడిస్తున్నారు.

ఇక కొద్దివారాలలో పసిఫిక్‌లో రష్యా జరుపనున్న రాకెట్ పరీక్షలు, భూమిపైకి టెలివిజన్ చిత్రాలను భూగోళానికి పంపే ట్రాక్టర్ పరిశోధనాలయాన్ని చంద్రగోళంలో ఎలాదింపడమనే సమస్యను పరిష్కరిస్తాయని హంగరీ వార్తాసంస్థ ప్రకటించింది. రాకెట్‌లో ఏదైనా జంతువుకాని మనిషికాని వుంటారో లేదో తెలియదు.

చంద్రగోళంతో కుదుపులేకుండా నెమ్మదిగా దిగడానికి ఈ రాకెట్ ప్రయత్నిస్తుందని కూడా ఈవార్తాసంస్థ తెలియజేసింది.

రేడియో కంట్రోలుతో భూగోళాన్నుంచి పనిచేయించతగ్గ కేటర్ పిల్లర్ (ట్రాక్టర్ — పరిశోధనాలయాన్ని చంద్రమండలంలో ఈ రాకెట్‌దింపుతుంది. ఈ ట్రాక్టర్ 300 కిలోమీటర్లవరకు ప్రయాణం చేయగలదు. టెలివిజన్ చిత్రాలు తీసి, వాటిని భూగోళానికి ప్రసారం చేయడానికి కావలసిన అన్ని పరికరాలూ ఇందులో వుంటాయి. ఏవిధమైన కుదుపు లేకుండా చంద్రమండలంపై రాకెట్ దిగడం మీద ఈ ప్రయోగవిజయం ఆధారపడివుంది.

సోవియట్ యూనియన్ మధ్య పసిఫిక్‌లో త్వరలో జరుపనున్న పరీక్షలవల్ల మరి రెండు ప్రధాన సమస్యలు పరిష్కారమవుతాయని హంగరీ ఖగోళ శాస్త్రజ్ఞుడు గ్యోర్గీ కూలిన్ తెలియజేశారు.

ఒకటి భూమి మీదికి తిరిగివచ్చే సమస్య. రెండవది అంగారక, శుక్రగ్రహాలను చేరే సమస్య.

చంద్రగోళంపై దిగేయత్నం జరిగినప్పుడు, రాకెట్‌లో తుది ఘట్ట ప్రయాణ విభాగం ఒక కేటర్ పిల్లర్ ట్రాక్టర్ పరిశోధనాలయాన్ని వదులుతుంది. ఇందులో సకల యంత్ర పరికరాలు వుంటాయి.

విశేష ప్రాధాన్యంకలవని ప్రముఖ రష్యాశాస్త్రజ్ఞుని వివరణ

లండన్, జనవరి 8:—

పసిఫిక్‌లో రష్యా జరుపనున్న రాకెట్ పరీక్షలు "ఇతర గ్రహాలను గురించిన సమాచారాన్ని తెలుసుకొనడానికి ఎంతో వినియోగ పడేటటువంటి" వని సోవియట్ ప్రముఖ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ డా. బాన్‌లోవ్ తెలియజేశారు.

ఈపరీక్షలు "కేవలం శాస్త్ర విజ్ఞాన రోదసీ యాత్ర ప్రయోజనాల దృష్ట్యా జరుగుతున్నటువంటివని కూడా ఆయన తెలియ జేశారు. "మేము ఇతర గ్రహాలను చేరడానికి " ఆ కాలం పట్టదు" అని ఆయన అన్నారు.

ఆఫ్రికావారికి హోటలు ప్రవేశానుమతి

శాలిస్బరీ, జనవరి 8:—

ఈ మాసాంతాన బ్రిటన్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ మకాము చేసే విక్టోరియా ఫాల్స్‌హోటల్‌లో ఆఫ్రికా వాసులుకు ప్రవేశించవచ్చునని దాని నిర్వాహకులైన రోడేషియా రేల్వే వారు అధికారపూర్వకంగా ప్రకటించారు.

డాక్టరు రాధాకృష్ణన్ ఐరోపా ప్రయాణం

నార్వే, స్వీడన్ దేశాలకు వెడతారట

న్యూ ఢిల్లీ, జనవరి 8:

ఐరోపా పర్యటన నిమిత్తంగా ఉప రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ ఈ రోజున లండనుకు బయలుదేరి వెళ్ళారు.

పాలం విమానాశ్రయంలో వారికి వీడ్కోలు చెప్పారు.

న్యూఢిల్లీ మూర్చి నాలుగురోజుల పాటిక్కడ ఉండిన ఫీల్డు మార్షల్ మాంట్‌గోమెరీ కూడా డాక్టరు రాధాకృష్ణన్ బయలుదేరి వెడుతున్న విమానంలోనే వెడుతున్నారు.

నార్వే, స్వీడనులు దర్శించి ఫిబ్రవరి మొదటి వారంలో తాను తిరిగిరాగలనని డాక్టరు రాధాకృష్ణన్ అన్నారు.

ఎందునిమిత్తమై తాను వెడుతున్నదీ వారేమీ చెప్పలేదు. చాల స్వల్ప వ్యవధిలో ఈ ప్రయాణ నిశ్చయం జరిగింది.

బయలుదేరడానికి ముందు ప్రధాని ఉప రాష్ట్రపతితో కొంతసేపు మాట్లాడుతూ ఉండగా ఫీల్డు మార్షల్ మాంట్‌గోమెరీ వచ్చి కలుసుకున్నారు. 'ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్' సంస్థ వైమానికులు సమ్మెచేస్తున్న కారణాన డాక్టరు రాధాకృష్ణన్, మాంట్‌గోమెరీ లండన్‌కు తిరిగి వెళ్ళి బీవోయేసీ విమానంలో బయలుదేరి వెళ్ళారు.

యూనియన్ మంత్రులు సర్దార్ స్వర్ణ సింగ్, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తిరావు, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యస్. దత్ ప్రభృతులు విమానాశ్రయంలో వీడ్కోలు సందర్భాన ఉన్నారు.

తెలంగాణా ఉపాధ్యాయులకు క్రొత్త స్కేళ్ళ వర్తింపు

—: x :—

వేతనసంఘ నివేదిక నిబంధనలు సడలింపు: ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 9 :—

అయిదు సంవత్సరాలకు తక్కువకాని సర్వీసుకల గవర్నమెంటు ఉపాధ్యాయులు, ట్రెయినింగు పొందకపోయినా, వేతనసంఘం శిఫారసుచేసిన క్రొత్తస్కేళ్ళు వరించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. అయిదు సంవత్సరాలకు తక్కువ సర్వీసు గలవారుకూడా క్రొత్తస్కేళ్లు వరించవచ్చుగాని, 1962 ఆఖరులోగా వారు ట్రెయినింగు పొందనియెడల, వారికిక ఆ తర్వాత వేతనాలవృద్ధి ఉండనేరదు.

ఈ నిర్ణయం ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడిచేస్తూ, ఉపాధ్యాయుల ముఖ్యమైన కోరికలు దీనివలన తీరినవన్నారు.

తెలంగాణా ప్రాంతంలోని ఉపాధ్యాయులలో రెండు విభాగములున్నవని చెప్పారు. శ్రీ రెడ్డిగారు. ట్రెయినింగు పొందని మాధ్యమికోపాధ్యాయులు ఒక విభాగం. వీరి సంఖ్య సుమారుగా 8,600 ఉంటుంది. రు.42— నుంచి రు. 54 వరకూ ఉన్నది వీళ్ళ గ్రేడు. ఇకపోతే, ట్రెయినింగు పొందిన మాధ్యమికోపాధ్యాయులు, ట్రెయినింగు పొందని మెట్రిక్యులేట్లు, ఇంటర్మీడియేట్లు మరొక విభాగం. వీళ్ళు సుమారు 7,000వరకూ ఉంటారు. రు 54 మొదలుకొని రు. 92½ వరకూ ఉన్నది వీళ్ళ స్కేలు.

ఈ రెండు విభాగాల్లోనూ మొదటి విభాగం వారిని రు. 30 నుండి రు. 60 వరకూ గల స్కేలుకు జతచేసి, ఈ క్రొత్త స్కేలు వర్తించడానికి ముందు వాళ్ళు ట్రెయినింగు పొందాలని షరతు పెట్టారు. రెండవ విభాగం వారిని రు. 45 నుండి, రు. 120 వరకూ గల స్కేలుకు జతచేస్తూ వీళ్ళకుకూడా ఈ క్రొత్త స్కేలు వర్తింపచడానికి ముందు ట్రెయినింగు పొందవలసి ఉంటుందన్నారు.

తెలంగాణా ఉపాధ్యాయులు ఈ సిఫారసులకు అసంతృప్తి చెంది ఆందోళన చెయ్యగా, 1959 డిసెంబరు నాటికి అయిదేండ్ల కంటె తక్కువ కాని సర్వీసుగలవారు ట్రెయినింగు షరతు లేకయే క్రొత్త స్కేళ్ళు పొందవచ్చుననీ, అంతకంటె తక్కువ సర్వీసుగలవారు క్రొత్త స్కేళ్ళు పొందవచ్చునుగాని, 1962 ఆఖరులోగా ట్రెయినింగు పొందాలనే షరతు ఉంటుందనీ, అలా ట్రెయినింగు పొందలేకపోయేపక్షంలో ఆపైన వేతనాభివృద్ధి ఉండదనీ ప్రభుత్వం నిర్ణయించింది.

ఉపాధ్యాయులు కోరిన చిల్లర కోర్కెలు మరికొన్నిటిని గూర్చి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, త్వరలోనే నిర్ణయం జరగగలదనీ, అన్నారు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు.

ఎక్కడ ఉన్నా రాష్ట్రశ్రేయస్సుని శ్రద్ధతో చూస్తుంటాను

రాష్ట్ర ప్రజలకు సంజీవరెడ్డి వీడ్కోలు

హైదరాబాద్, జనవరి 9—

తాను ఎక్కడఉన్నా ఆంధ్రప్రదేశ్ అభ్యుదయాన్ని, రాష్ట్రంలోని సంఘసేవా కార్యక్రమాలను శ్రద్ధతో, ఆసక్తితో పరిశీలిస్తూనే ఉంటానని శ్రీ సంజీవరెడ్డి నేటి సాయంత్రం ఇక్కడ సరోజినీనాయుడుహాల్‌లో మహిళా నవజీవన మండలి ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి రేపు తమ మంత్రివర్గం రాజీనామాను సమర్పించనున్నారు. ముఖ్యమంత్రిగా పాల్గొన్న ఈ తుది సమావేశంలో శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర ప్రజలకు వీడ్కోలు చెప్పారు.

మహారాష్ట్ర ప్రాంతానికి వడగళ్ళ వాన దెబ్బ

—: x :—

ముగ్గురి మృతి; రు 40 లక్షలదాకా పైర్ల నష్టం

బొంబాయి, జనవరి 8—

మహారాష్ట్ర ప్రాంతంలోని తూర్పు ఖండేశ్ జిల్లాలో కొన్ని ప్రాంతాలకు గత కొన్ని రోజులలోపల తగిలిన వడగళ్లవాన దెబ్బల మూలంగా ముగ్గురు వ్యక్తులు మరణించినారనీ, దాదాపు 40 లక్షల రూపాయల విలువగల రాబీ పైరులు నాశనమైనవనీ, ఇక్కడ ప్రభుత్వానికి చేరిన తొలి వార్తలు తెల్పుతున్నవి.

పైరులకు కలిగిన నష్టాల గురించి జిల్లా రెవిన్యూ శాఖాధికారులు అంచనాలు వేస్తున్నారు. ఎరండాల్ తాలూకాలోని 37 గ్రామాలు, అమలనేరు తాలూకాలోని 48 గ్రామాలు దెబ్బతిన్నవి. ఈ గ్రామాలలో 12,000 ఎకరాలలోని పైరులు పూర్తిగా నాశనమైనవట. రావేరు తాలూకాలో కూడ ఆరు గ్రామాలు దెబ్బతిన్నవి. గోధుమ, జొన్న, మిర్చి, రాయి ధాన్యాలు, అరటితోటలు, పత్తి పంటలు నష్టమైనవి.

ఈ జిల్లాలో జనవరి 2, 6 తేదీలలో రెండు సార్లు వడగళ్ళ వాన కురిసింది.

గత సెప్టెంబరులో వరదలు వచ్చి ఈ జిల్లా విశేషంగా నష్టపడింది. ఈ నష్టాలనుండి కోలుకొంటున్నసమయంలో తిరిగి వడగళ్ళవాన దెబ్బ తగిలింది.

ఈ విపత్తు సంభవించినప్పుడు ఆ జిల్లాలోనే పర్యటిస్తున్న బొంబాయి ప్రభుత్వం ఇరిగేషన్‌శాఖ ఉపమంత్రి శ్రీ ఎం. డి. చౌదరి వడగళ్ళ వాన దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి సహాయం చెయ్యగలదని వ్యవసాయదారులకు ఆయన హామీ ఇచ్చారు.

అఖిల భారత సేవా సంఘం 12వ వార్షిక సమావేశం వచ్చే మార్చి 22, 23, 24 తేదీలలో సేవాగ్రాం (వర్ధా) లో జరుగుతుంది.

మోటారు బండ్లపై పన్నులు వసూలు

—: x :—

అన్నిటినీ కలిపి ఒక సంస్థద్వారా వసూలు చేయాలని రవాణా సలహాసంఘం సిఫార్సులు

న్యూ ఢిల్లీ, జనవరి 8:—

మోటారు బండ్లపై విధించబడే అన్ని పన్నులనూ ఒకేమొత్తంగా కలపాలని, దేశంలోని రోడ్లు, నీటి మార్గాల రవాణా సలహా సంఘం సిఫారసు చేసింది. పన్నుల వసూలుకూడా ఒకే సంస్థద్వారా జరగాలని వారి సూచన.

భారత ప్రభుత్వపు రవాణా మంత్రిత్వశాఖకు చెందిన శ్రీ రాజబహదూర్ అధ్యక్షతను ఈ సంఘం ఇటీవల సమావేశమైంది. రోడ్డు రవాణా అభివృద్ధికి అవరోధక మవుతుంది గనుక, పన్నులను అత్యధికంగా పెంచడం తగదని రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇవ్వాలని కూడా సంఘంవారు సిఫారసు చేశారు.

పన్నుల విధింపు ఏదో ఒక దశలో ఒకే తడవ విధించాలన్న సూత్రాన్ని పునరుద్ఘాటిస్తూ, రెండు తడవలు పన్ను విధించే పద్ధతికి త్వరలో స్వస్తి చెప్పించాలన్నారు.

రాష్ట్ర రవాణా కమీషనర్ల, కంట్రోలర్ల మహాసభ చేసిన సవరణల ప్రకారంగా మహాసభ కమిటీ సిఫారసులను సలహా సంఘం ఆమోదించింది. వచ్చే ఫిబ్రవరిలో సమావేశం కానున్న రవాణా అభివృద్ధి సంఘం ఈ మహాసభ కమిటీ నివేదికను పర్యాలోచిస్తుంది. ఆపైన భారతప్రభుత్వం తుది నిర్ణయాలు ప్రకటిస్తుంది.

మూడవ పంచవర్ష ప్రణాళికలో రవాణా అభివృద్ధికి ప్రస్తుతం ఇచ్చినదానికంటె అధిక తర ప్రాముఖ్యం ఇవ్వాలని సలహా సంఘం కోరుతోంది. మోటారు బండ్లు, విడిభాగాలు, వంతెనలు నిర్మాణానికి కవసరమైన మేలిరకం ఉక్కు దిగుమతి నిమిత్తం విదేశీ మారకద్రవ్యపు కేటాయింపులు తగినంతగా జరగాలన్నారు.

న్యూఢిల్లీలో ఆధునిక పద్ధతిలో బస్సు — ట్రక్కు టర్మినల్ ఒకటి నిర్మించడం అవసరమనేది వారు చేసిన మరొక సూచన.

యాంత్రికుల కొరకు విశేష సదుపాయాలతో ప్రత్యేకమైన, మేలిరకం కార్లూ కోచీలూ ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికంటె ఇంకా ఎక్కువగా ఏడపాలని కూడా వారు సిఫారసు చేశారు.

అమెరికా ఋణనిధి అధికారి

నెహ్రూ, మొరార్జీలతో సమావేశం

న్యూ ఢిల్లీ, జనవరి 8:—

ఇక్కడకు వచ్చిన అమెరికా అభివృద్ధి ఋణాల నిధి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వాన్స్ బ్రాండ్ ఇవ్వాళ భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకున్నారు. పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షాతో కూడా ఆయన ఒక గంటసేపు చర్చించారు. ఆర్థిక మంత్రిత్వశాఖ సీనియర్ ఉద్యోగులతో రెండున్నర గంటలపాటు చర్చలు జరిపినతరువాత ఆయన ఉక్కు ఇనుము శాఖ కార్యదర్శి శ్రీ భూతలింగంతో కూడా సమావేశం జరిపారు.

"ఆంధ్రప్రభ"

చందా రేట్లు

ఇతరవిధి నియామకు ఏజెంట్ల గల ప్రదేశాలలోను	ఏజెంట్లు ద్వారా	పోస్టు ద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

టెండరు

విజయవాడ మునిసిపాలిటీ

దిగువ పనులకు నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కమీషనరుగారికి 27—1—60 సా. 3 గం. లోగా చేరునట్లు, కోరబడుతున్నవి. పదరు టెండర్లు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు గారిచే ఆదేరోజు సా. 4—30 గం.కు మునిసిపల్ ఆఫీసులో తెరవబడును. టెండరు అంగీకరించడానికి ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరునుగాని అన్ని టెండర్లనుగాని నిరాకరించడానికి కమీషనరుకు అధికారము కలదు. టెండరు ఫారములు 25—1—60 సా. 3 గం. వరకు సదరు ఖరీదు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. టెండరు నోటీసు, టెండరు షెడ్యూళ్ళు, ఇతర వివరములు దరఖాస్తు మీద విజయవాడ మునిసిపల్ ఇంజనీరు నుండి పొందవచ్చును.

1. నాలుగు రోడ్లు పనులు ఖరీదు రు. 45,000 లు.
2. కి. రోడ్లమీద కాలిబాటలు ఎత్తు చేయుట ఖరీదు రు 86,500 లు.
3. ఆరుచోట్ల ఆరు పెట్రోల్ డిపోలు ఏర్పాటు చేయుట. ఖరీదు రు 10,500 లు.
4. మునిసిపల్ టి. బి. కి మరమ్మతులు ఖరీదు రు. 2000 లు.

(సం) అజిత్‌సింగు,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

టెండరు నోటీసులు

చీరాల మునిసిపాలిటి

ఈ దిగువ సుదహరించిన స్టీలు పర్చిపరు కురియు లేకు దస్తు డిన్నలు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది 19—1—1960 తేది సాయంత్రము 4—30 గంటలవరకు శ్రీ కమీషనరుగారిచేత తీసుకొనబడి అవి ఆ తేదిన వెంటనే తెరవబడును. టెండరుదారుడు సప్లయి టకటికి రేటు ఎస్. టి. ఆర్. చీరాలకు సప్లయి చేయుటకు యివ్వవలెను. ఇందుకుగాను ఐటము 1 నుండి 4 వరకుగల వానికి రు 50 లు ఐటము 5 వ దానికి రు 50 లు దరావతులు మునిసిపల్ ఆఫీసులో కట్టవలెను. డిపాజిటులేని టెండర్లు అమోదింపబడవు.

1) ట్యూబులర్ ఉనుప కుర్చీ చేతులు లేనివి. టేక్ కలిగి [illegible]
2) 54"×30"×30"(హెచ్) కొలతలతో ఒకవైపు మూడు(డాయర్లు) రెండవవైపు షెల్ఫ్ గల కప్బోర్డు కలిగి తాళముతో ట్యూబులర్ ఇనుప కైటెంగు టేబుల్సు గలవి.
3) 48"×24"×30"(హెచ్) కొలతలతో ఒకవైపు మాత్రము మూడు డ్రాయర్లు కలిగి తాళములతో [illegible] ఇనుప కైటెంగు టేబుల్సు [illegible] మూడు.
4) (హెచ్)78"×36"×18" కొలతలతో నాలుగు షెల్ఫులుగల ఇనుప బీరువాలు: మూడు.
5) 24 (జ) గం కార్‌గేటెడ్ జింక్ రేకులతో 3' ఎత్తు 2'—6" వెడల్పుగల రెండు వైపుల తెరవబడిన డస్టు బిన్నులు (ఎంగిల్ ఐరన్ కడియములు క్రింద పైన బిగింపవలెను): ఇరువది ఐదు.

నోటు:— కేటలాగు జతపరచవలెను.

(సం) సయ్యద్ హుస్సేన్, కమీషనరు.

ప్రకటన

గుంటూరులో ది 16—1—60 శనివారం రాత్రి హజరత్‌ఖాజే షహీన్ షావలియాగారి చందల్ ఉరుసు ఉత్సవములు జరుపబడును.

కావలెను

శిక్షణకు ఏర్పరు కావలెను. పనితనాన్ని బట్టి తగినజీతం ఇవ్వబడును. వివరములకు:

మోహన్ స్టూడియో,
శీలంవారి పేట, గుంటూరు—1.

పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రాఫిస్టులుగాను, వైయర్‌లెస్ ఆపరేటర్లుగాను, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగాను, టెలిఫోన్ ఆపరేటర్లుగాను శిక్షణనిచ్చి ఉద్యోగాలు ఇప్పించబడును. ఎస్.ఎస్.ఎల్.సి. లేదా మెట్రిక్ పాసైన యువకులు కావలెను.

తిలక్ రైల్వే స్టేషన్ మాస్టర్లు ద్వారా శిక్షణ యివ్వబడును.

30 వ. స్టాంపులతో దరఖాస్తు చేయండి.

Principal, Bharat Technical Training Institute, Tilak Road, Hyderabad.

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6 లు, ఎలక్ట్రికల్ భాగము రు. 6 లు, స్టీం ఇంజను [illegible] రు. 6లు, ఆయిల్ ఇంజన్ [illegible] రు. 6 లు, మెకానిక్సు గైడ్ రు. 5 లు. [illegible] పుస్తకములు. కొటయ్యా [illegible], చింతగుంటపాలెం, బందరుపోస్టు (కృష్ణా జిల్లా).

కారు అమ్మకం

స్టుడిబేకర్—ఛాంపియన్ 1950 మోడల్, కొత్తగా పెయింటు చేయబడింది—మంచి స్థితిలో ఉన్నది—వివరములకు: మద్దిరంగనాథ్ రావ్, గుంటూరు.

వికారినామ సంవత్సరం

పుష్య శుద్ధ ద్వాదశి

1960 జనవరి 10 ఆదివారం

శుద్ధ ద్వాదశి రా. 10—17 గం. వరకు
రోహిణి తె. 4—48 గం. వరకు
వర్జ్యం: రా. 7—58 ను. 9—44. వ.

ఆంధ్రప్రభ

1960 జనవరి 10, ఆదివారం

ఉత్తమ మార్గం

విద్యావిషయకంగా నేమి, ఇతర విధంగా నేమి ప్రభుత్వం సమకూర్చే సౌకర్యాలకు కుల, మత, ప్రాంతీయతలు కాక, ప్రజల ఆర్థిక స్థితిగతులే ప్రాతిపదిక కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న హైదరాబాద్‌లో చెప్పిన మాట అక్షరలక్ష చేస్తుంది.

క్రైస్తవ మతస్థులు సమర్పించిన వీడ్కోలు పత్రానికి సమాధానం చెబుతూ శ్రీ సంజీవరెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు: "పేదరికం ఒక ప్రత్యేక తెగకు సంబంధించింది కాదు. ఒకానొక సంఘంలో, లేదా కులంలో జన్మించిన హేతువునుబట్టి ఏ వ్యక్తికిగాని సహాయాన్ని నిరాకరించడం సహేతుకం కాదు. జాతి, మత వివక్షతలు పాటించకుండా సహాయం పొందదగిన పేదవారందరికి ప్రభుత్వం తోడ్పడవలసిందే.

ప్రభుత్వాలకుగాని, ప్రైవేటు సంస్థలకుగాని, విశేషించి ప్రభుత్వాలకు ఇంతకంటె అనుసరణీయమైన, ఆదర్శప్రాయమైన విధానం వేరొకటిలేదు. ఉన్నతోన్నత పదవుల నాక్రమించగల యోగ్యత లుండికూడా పేదరికంచే పైకిరాలేక అడుగున పడివుండే అభాగ్యు లెందరులేరు? సంఘంలో అట్టివారికి సముచిత స్థానం లభించడానికి సామర్థ్యాలు రాణించడానికి, కుల, మత విచక్షణలను భారత రాజ్యాంగం అంగీకరించనందున ప్రస్తుతం దారిద్ర్య మొక్కటే అడ్డు తగులుతున్నది.

జాతి, మత, ప్రాంతీయాది విభేదాలను పరిగణించకుండా ఏ సంఘంలో జన్మించిన వ్యక్తికైనా ఆర్థిక స్థితినిబట్టే ప్రభుత్వం సహాయం అందజేసిన పక్షంలో ప్రభుత్వానికి, లేదా ప్రజాసంస్థలకు పక్షపాతబుద్ధిని అంటగట్టడానికి వీలుండదు. అంతేకాదు, ప్రభుత్వరంగంలో, ప్రజా జీవితంలో కుల, మత వివక్షతలను రూపుమాపడానికి సయితం ఇంతకంటె ఉత్తమ మార్గం ఉండదు. సెక్యులర్ ప్రభుత్వానికి, సామ్యవాద సిద్ధాంతాన్ని ఆమోదించిన ప్రజలకూ ఇదే అవలంబనీయం.

ఏ జాతికి చెందినవారైనా బుద్ధికుశలత, ఇతర యోగ్యతలుగల యువకుల విద్యాభివృద్ధికై ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటుచేయవచ్చునని సూచిస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు తిరుపతిలో ఒక బీద విద్యార్థిని గురించి తాను విన్న ఈ క్రింది విషయాలను సభ్యులకు తెలియచేశారు.

నిరుపేద కుటుంబంలో పుట్టిన ఒక బాలుడు భాగ్యవంతుడైన తన బంధువు నాశ్రయించి విద్యావంతుడై, ఇంజనీర్ ఉద్యోగాన్ని చేపట్టాడట. తనకు చేసిన సహాయం ప్రతిఫలాపేక్ష విరహితమే అయినా, బంధువు ఇచ్చిన ద్రవ్యాన్ని అప్పుగా పరిగణించి ఇంజనీరు తిరిగి ఆ డబ్బును తన బంధువుకు చెల్లించాడట. అంతే కాదు; తానిచ్చిన డబ్బును మరొక బీద విద్యార్థి చదువుకు వినియోగించవలసినదిగా ఆయన సూచించాడట!

చట్టం ప్రకారం తన తండ్రి చేసిన అప్పును తీర్చవలసిన బాధ్యత తనకు లేకున్నా అసలు ఫాయిదాలతో తండ్రి చేసిన ఋణాలను చెల్లించిన స్వర్గీయ దేశబంధు చిత్తరంజనదాసు ధర్మబుద్ధిని, ఋజువర్తనను పై ఉపంతం జ్ఞప్తికి తెస్తున్నది.

అది అలా వుండగా, ఒక సామాన్యవ్యక్తి చేయజాలిన ఇట్టి ఘనకార్యాన్ని ప్రభుత్వాలెందుకు తలపెట్టరాదని శ్రీ సంజీవరెడ్డిగారు పై సభలో సూచించారు. నిజమే. ప్రజాశ్రేయస్సునే ప్రధానంగా పాటించిన పక్షంలో శ్రీ సంజీవరెడ్డిగారి సూచన ఏ ప్రభుత్వానికైనా శిరోధార్యం కాక తప్పదు. ముఖ్యమంత్రి సూచించిన విధానం ఆలోకు ప్రధాన సూత్రాన్ని అంగీకరించిన పక్షంలో నిధినిర్మాణంలోగల సాధక బాధకాలను ప్రత్యేకంగా చర్చించుకోవచ్చు.

మరికొంతకాలం తాము ముఖ్యమంత్రి పదవిలో ఉండి నట్లయితే తామే ఈ విధానాన్ని అనుసరింపజేసి ఉండగలిగేవారమని శ్రీ సంజీవరెడ్డిగా రన్నారు. శ్రీ రెడ్డిగారు త్వరలో ముఖ్యమంత్రి పదవిని విరమించనున్నా, అఖిలభారత రంగంలో అంతకంటె ఉన్నత పదవిని అలంకరించబోతున్నారు. కాబట్టి, ఈ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నిటిచేత ఆమోదింపజెయ్యడానికి వారు గట్టి కృషి చేయగలరని ఆశిస్తున్నాము.

"అయ్యో వచ్చేదాకా...."

హిమాలయ సరిహద్దులోని భారత భూభాగంలో చాలా ప్రాంతం తనదేనంటూ చైనీస్ రిపబ్లిక్ పంపిన లేఖకు తగిన సమాధానం పంపడానికి ఇండియా విదేశాంగ కార్యాలయం చారిత్రకాది ప్రాత పత్రాలను పరిశోధిస్తున్నట్టు న్యూఢిల్లీ వార్త.

సహకార సంస్థల జయప్రద నిర్వహణకు సమాజంలో సేవాతత్పరత అనివార్యం

—: x :—

రిజర్వు బ్యాంక్ డిప్యూటీ గవర్నరు శ్రీ బుర్రా వెంకటప్పయ్య అభిభాషణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కాకినాడ, జనవరి 7:—

సేవా సహకార సంఘాలు, సహకార పరపతి సంఘాలు, దేశ సాధారణ ఆర్థిక వ్యవస్థలో విడదీయరానిభాగంగా ఏర్పడాలంటే వ్యవస్థాధర్మాన్ని పాటించాలనీ, వేదాంతంలో వ్యక్తిగత ధర్మానికి ఎంత ప్రాముఖ్యం ఉంటుందో దీనికీ అంత ప్రాముఖ్యం ఉండాలనీ రిజర్వు బ్యాంకి డిప్యూటీ గవర్నరు శ్రీ బుర్రా వెంకటప్పయ్య వక్కాణించారు.

మిత్ర బృందంవారు ఏర్పాటు చేసిన సభావేశంలో శ్రీ వెంకటప్పయ్య మాట్లాడుతూ సహకార ఉద్యమానికి వ్యతిరేకమైన భావాలు పొడచూపితే అసలు ఉద్యమమే గిజ గిజ కొట్టుకుంటుం దన్నారు.

"వ్యవసాయం పునాది వంటింది. దీనిపైన పారిశ్రామిక సౌధంగాని, మరో సౌధంగాని నిలబడాలి. నిజానికి రైతు మన అందరి కంటె తెలివిగలవాడు. రైతుకు సహాయపడే కొన్ని సంస్థలను మాత్రం ఏర్పాటు చేయాలి. గ్రామ [illegible] క్రిందట పరిశీలన [illegible] వంతులు మాత్రం సహకార సంఘాలు పరపతి కలుగజేస్తున్నాయని ఈ పరిశీలనలో బయట పడింది. సహకార ఉద్యమంలో నిర్వహణ మించి పోయిందనీ, నిధులు తగ్గి పోయాయనీ ఈ పరిశీలన సంఘం పేర్కొంది. పెట్టుబడిదారుని పోటీలో సహకార సంఘాలు వెనకబడుతున్నాయి. వ్యాపారస్థుల పోటీలోనూ సహకార సంఘాలు నిలబడలేక పోతున్నాయి. రైతులకు యదార్థానికి వీరే ఆధారభూతు లౌతున్నారు" అని శ్రీ వెంకటప్పయ్య వివరించారు.

ఆర్థిక సమస్య ప్రముఖ సమస్య అనీ, ఈ సమస్యను ఆర్థిక పుస్తకాలను క్రోడీకరించి పరిష్కరించటానికి వీలులేదనీ, జీవన పరిస్థితి విచారించి ఈ సమస్యలను సాధించాలనీ, కొన్ని దేశాలలో ప్రణాళికలు తీవ్ర రూపం దాలుస్తాయనీ, అభివృద్ధి పొందిన కమ్యూనిస్టు దేశాలలో జనాభాలో ఒక భాగాన్ని బలవంతగానో, మరో రీతినో తొలగించారనే విషయం రహస్యవిషయం కాదనీ, బలాత్కార పద్ధతి భారత దేశ అభివృద్ధి పథకాలలో లేదు గనుక కార్యక్రమాలను అవలు పరచటం మరీ కష్టమనీ, అందువలన మన విధానాలు, కృషి పరస్పర విరుద్ధంగా ఒకొక్కప్పుడు ఉండటం తటస్థించవచ్చునని శ్రీ వెంకటప్పయ్య చెప్పారు. లక్ష్యాలను సాధి మురిగి పోక సాధించిన వాటిని గూర్చి ఆలోచించటం మంచి దన్నారు. అదేపనిగా లక్ష్యాలను గూర్చి ఆలోచిస్తే ఆవేశానికి లోనుకావచ్చు నన్నారు. లక్ష్యం వాస్తవికం కాలేదు గనుక ఆవేశ రూపం పొందే ప్రమాదం గల దన్నారు. వాస్తవికాన్ని దృష్టిలో పెట్టుకొని ఆర్థిక సమస్యలను సాధించాలని వక్కాణించారు.

ప్రణాళికలకు సంబంధించిన కార్య నిర్వహణను గూర్చి శ్రీ వెంకటప్పయ్య ఇలా ప్రస్తావించారు:

"భారత దేశంలో ప్రతిచోటా ఉద్యోగులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒక్కొక్కసారి ఈ విమర్శ సకారణంగా ఉంటుంది. మరొక సారి [illegible] కు కారణమే ఉండకపోవచ్చు. అనధికారులు కొన్నిచోట్ల ఎంత దారుణంగా భావిస్తారో గోచరమవుతుంది. అధికార, అనధికార వర్గాలలో అభివృద్ధి కావాలనే ఉత్సాహం లేనప్పుడు అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? ఎట్టి విభేదాలు లేకుండా ప్రణాళికల పట్ల ఉత్సాహం ఉంటేనే ప్రణాళికలను సక్రమంగా ఆచరణలో పెట్టగలం. కార్య నిర్వహణలో సమర్థత ఉండాలి. తెలివితక్కువ అధికారుల జులుం పనిచేయదు. ఆదిన్నిగాక పూసుపోకు చేసే విమర్శ పనికిరాదు. నిర్మాణాత్మక విమర్శ అవసరం. ఈసమస్య తుదకు మానవ సమస్యగా తేలుతుంది. వ్యవస్థా ధర్మ నిర్వహణగా మారాలి—"

అంతకుముందు శ్రీ యం. వి. శాస్త్రి ఉపన్యాసకుని సభ్యులకు ఎరుకపరుస్తూ మాట్లాడారు. ఖ్యాతి గడించిన సర్. యస్. వి. రామమూర్తి, శ్రీ వెంకటప్పయ్య వంటి మహా వ్యక్తులను చూచి ఆంధ్రులు గర్వపడాలన్నారు. శ్రీ పి. సుబ్బారావు సభికులకు కృతజ్ఞతను తెలియపరిచారు.

సూర్యకళా మందిరంలో అంతకుముందు శ్రీ వెంకటప్పయ్య గౌరవార్థం ఒక సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు న్యాయవాదులు, పురప్రముఖులు హాజరయ్యారు. డాక్టరు లక్ష్మరాజు సుబ్బారావు, శ్రీ సి. యస్. శ్రీనివాసరావు శ్రీ వెంకటప్పయ్య గారికి వివిధ సంస్థలను పూపించారు.

సోవియట్ విద్యావేత్తల ప్రతినిధి వర్గం

న్యూ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 8:—

భారత ప్రభుత్వపు ఆహ్వానం, మూడు వారాలు భారతదేశంలో పర్యటించవచ్చిన సోవియట్ రష్యా విద్యావేత్తల ప్రతినిధివర్గం ఈ రోజున శ్రీ నెహ్రూను సందర్శించింది.

ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఆర్సెనీవ్, రష్యన్ విద్యార్థుల అభివాదాలు శ్రీ నెహ్రూకు అందజేశారు. భారతదేశంలోని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సోవియట్ రష్యాపట్ల విశేషమైన సౌహార్ద భావం గోచరమయిందన్నా రాయన శ్రీ నెహ్రూతో.

ఇంతకుముందు ఈ ప్రతినిధి వర్గం ఢిల్లీలోని పాఠశాలలు కొన్ని సందర్శించింది. అక్కడ విద్యావిధానం ఉన్నత ప్రమాణాన్ని, ఉపాధ్యాయుల భక్తి శ్రద్ధలనూ వారు మెచ్చుకొన్నారు.

వెనుక నెహ్రూ ప్రధాని రష్యా వెళ్ళినప్పుడు కజాన్ అనేచోట ఆయనతో సంభాషించిన చిన్నిబాలిక శ్రీ నెహ్రూకు శుభాశంసన పూర్వకంగా పంపిన లేఖ యొకటి శ్రీ యం. జె. మఖ్‌ముదోవ్ అందజేశారు. దానికి సంతోషించి శ్రీ నెహ్రూ, ఒక సావనీరును ఆమెకు అందజేసే నిమిత్తమై బహూకరించారు.

సోవియట్ రష్యాలో హిందీ ఉర్దూ పాఠ్య పుస్తకం రచయిత్రి మిస్ ఆర్. కయుమోవా, కొన్ని పాఠ్య పుస్తకాల ప్రతులను శ్రీ నెహ్రూకు బహూకరించారు.

జాతి విచక్షణ పరుల పిల్లలకు పాఠశాలలు

అమెరికాలో కు—క్లక్స్—క్లాన్ నిర్మిస్తుందట

మకాన్, జనవరి 8:—

నీగ్రోలను వెలివేయడానికి అనుకూలంగావున్న తెల్లవారెవరైనా తమపిల్లలను పంపదగ్గ ఒక పాఠశాలను కు—క్లక్స్—క్లాన్ ఆధ్వర్యాన అట్లాంటాలో నిర్మాణం కాబోతున్నట్లు జార్జియాలో ఆ సంస్థ పెద్ద అయిన శ్రీ డేవిడ్‌సన్ ప్రకటించారు.

మకాన్, సవన్నా, కొలంబస్, మపుల్‌ట్రి, జార్జియాలో కూడా పాఠశాలలు నిర్మించాలని ఈ కు—క్లక్స్—క్లాన్ ఆలోచిస్తున్నదని ఆయన తెలియజేశారు.

ఈ సంస్థ తెల్లవారు అధికులని ప్రచారం చేసే సంస్థ.

ఇది ఇలా వుండగా, టింబల్‌లాక్ సెంట్రల్ హైస్కూలులో నీగ్రో విద్యార్థులను తిట్టడం, కొట్టడం జరుగుతున్నదని లిటిల్‌రాక్ నీగ్రో పౌరుల సంఘం ప్రకటించింది.

పరిస్థితులు "1957 నాటికంటె విషమించాయి. అంతమాత్రమే కాదు, ఎంతో బాధపడవలసిన అక్రమ ప్రవర్తన ఇప్పటికీ వున్నది," అని ఈ సంఘం నివేదిక తెలియచేస్తున్నది.

సెంట్రల్ హైస్కూలుకు ఐదుగురు నీగ్రో పిల్లలు హాజరవుతున్నారు.

సహకార సంఘాల ద్వారా అవసరమైనవారికి సహాయం

—: x :—

రాష్ట్రమంత్రి శ్రీ మెహిదీ నవాజ్‌జంగ్ సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) అనంతపురం, జనవరి 8:—

స్త్రీలలో, పిల్లల్లో పొదుపు ఉద్యమాన్ని విస్తారంగా ప్రచారం చేయండి. సహకార సంఘాలు నిజంగా అవసరమైనవారికే సహాయం చేసేటట్లు చూడండి. నేడు మనకు సహకార మంత్రాక్షరం తప్ప వేరే యేమీ గత్యంతరం లేదు" అని ఉరవకొండపట్టణ సహకారసంఘ రజతోత్సవాలను ప్రారంభిస్తూ సహకారశాఖామంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ ఉద్ఘాటించారు.

సభకు జిల్లా కో—ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు శ్రీ నందా నారాయణప్ప, సమితి అధ్యక్షుడు శ్రీ బి. సి. వెంకప్ప సహకార సంఘాల వలన లాభాలను గురించి ఉపన్యసించారు. బ్యాంకు కార్యదర్శి శ్రీ పి. నారాయణప్ప నివేదికను చదువుతూ, ప్రస్తుతం బ్యాంకుకు మూడు లక్షల మూలధనం వున్నదని చెప్పారు. శ్రీ బుచ్చప్ప వందన సమర్పణ చేశారు. తరువాత మంత్రి బ్యాంకు సమితి కార్యాలయాన్ని దర్శించి వారు చేస్తున్న పనిని చూసి తమ సంతృప్తిని వెల్లడించారు.

ఎత్తి ఉత్పత్తిదార్ల సహకార సంఘంయొక్క అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులు మంత్రికి స్వాగత పత్రం సమర్పిస్తూ, టెక్స్‌టైల్ కమిషనరుకు పంపవలసిన 'ప్రొఫార్మా'ను త్వరగా యివ్వాలని, సహకార సంస్థలన్నిటికీ సభ్యత్వం యిచ్చేటట్లు ప్రతిపాదన అంగీకరించాలని కోరారు. ఈ మిల్లుకు కావలసిన 50 లక్షల్లో 10 లక్షలు ప్రైవేటు వాటాలుగా సేకరించవలసివుంటుంది. ప్రభుత్వంతో పని చేసి ఈ మిల్లును విజయవంతంచేయాలని, ప్రభుత్వం తమకు తోచిన సహాయంచేస్తుందని మంత్రి హామీ యిచ్చారు. తరువాత సంచాయితీ బోర్డు అధ్యక్షుడు మంత్రికి స్వాగతం చెబుతూ, ఆయుర్వేదవైద్యాలయాలకు గ్రాంటును యివ్వాలని, ఉరవకొండకు నీటిసప్లయి పథకాన్ని మంజూరు చేయించాలని అభ్యర్థించారు. శాసనసభ్యుడు శ్రీ నందా నారాయణప్ప అధ్యక్షత వహించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

త్వరలో భవనాల అప్పగింత జరుగుతుందని శ్రీసంజీవరెడ్డిప్రకటన

హైదరాబాదు, జనవరి 8:—

పండ్రెండు లక్షల రూపాయలతో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న సాంకేతిక శాస్త్ర విజ్ఞాన (టెక్నాలజీ) కళాశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయావరణలోని భవనాల నన్నింటినీ (వీటివిలువ 2 కోట్ల రూపాయలని అంచనా వేశారు) ప్రభుత్వం త్వరలో విశ్వవిద్యాలయ అధికారులకు అందచేస్తుందని తెలిపారు. హిందూ, ముస్లిం శిల్పసాంప్రదాయానుగుణంగా నిర్మితమైన యీ బ్రహ్మాండమైన భవనం ప్రపంచ దృష్టి నంతటినీ ఆకర్షిస్తున్నది. ఈ భవనం అనేక కళాశాలలకు నిలయం.

ఈ భవనాలను యిచ్చి వేయాలనేది తన మంత్రి వర్గం చేసిన తుది నిర్ణయాలలో ఒకటి అని కూడ ఆయన చెప్పారు. గ్రామీణ విశ్వవిద్యాలయంలో భాగంగా ప్రతిపాదించబడిన వ్యవసాయ, పశువైద్యకళాశాలలను మినహా మిగతాభవనాలన్నింటినీ ప్రభుత్వం అప్పగిస్తుంది.

విశ్వ విద్యాలయం 1918 లో ప్రారంభమైంది. ప్రస్తుతం ఆవరణలోకి 1934 లో మార్చారు. బ్రహ్మాండమైన ఆర్ట్సు కళాశాల భవనం 1939లో ప్రారంభమైంది. ఈ భవనం ఖరీదు 30 లక్షల రూపాయలు. విశ్వ విద్యాలయనిర్వాహక కార్యాలయాలు కూడా యీ భవనంలోనే వున్నాయి. రసాయన శాస్త్రం, భౌతికశాస్త్రం, జంతుశాస్త్రాల ప్రత్యేక భవనాలూ, ఉద్యోగుల నివాసాలూ కూడా ఈ ఆవరణలో వున్నాయి.

తమ క్రొత్త పదవిలో తాను ఆంధ్రప్రదేశ్ కోసం ఏమీ కృషి చేయలేనని ఆయన చెప్పారు.

"నేనువెళ్ళిపోతున్నందుకు చాలా విచారంగా వుంది. నాపదవిత్యాగానికి నేను సంతోషించటం లేదు. మీతోనేకృషిచేస్తూ వుంటే బాగుండేది. నాకుండే కష్టాలు నాకుంటాయి. త్వరలో ఎన్నికలు జరుగనున్న యీ తరుణంలో, యీ క్రొత్త పదవి బాధ్యతలు నేను నిర్వహించగలనో లేదో తెలియదు. కానీ యీ కాంగ్రెసు అధ్యక్ష పదవి ఎవరో ఒకరు స్వీకరించక తప్పదు. ఏకగ్రీవంగా పదవికి ఆహ్వానించ బడినప్పుడు తిరస్కరించటం మంచిది కాదని అంగీకరించి శక్తివంచన లేకుండా పాటుపడటమే మంచిదను కున్నాను,'' అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

ముఖ్యమంత్రికి చాలా ఉన్నత పదవి వచ్చిందని నిన్న ఎన్.జి.వోల సభలో ప్రధాన కార్యదర్శి అన్నదానితో తాను అంగీకరించటం లేదన్నారు శ్రీ సంజీవరెడ్డి. వెంటనే ఎన్.జి.వోల అధ్యక్షుడు, శ్రీ సంజీవ రెడ్డి తర్వాదు కాలాన్ని పూర్తి చేసేశారని జ్ఞాపకం చేశాడు.

విశ్వవిద్యాలయంతో తనకు గల సంబంధాన్నిగురించి ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గాకూడా వుండటం కొంచెంవిభ్రాంతిగా తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు. అందుకే యీ పదవినుంచి విముక్తి పొందటానికి ఆత్రుతగా వుందనీ, క్రొత్త విశ్వవిద్యాలయాలచట్టం రీత్యా రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకూ గవర్నరే ఛాన్సలరుగా వుండాలనీ ఆయన చెప్పారు.

భారతీయ పత్రికా రచనా స్థాయి

శ్రీ నార్ల ప్రస్తుతి

విజయవాడ, జనవరి 9:—

భారతీయ పత్రికా రచన స్వభావ స్వరూపాలను గురించి శ్రీ వి. ఆర్. నార్ల ఇక్కడ మొన్న రోటరీ క్లబ్‌లో మాట్లాడారు. రోటేరియన్ అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. రాఘవరావు అధ్యక్షత వహించారు. పత్రికా స్వాతంత్ర్యానికి సంబంధించినంతవరకూ, ప్రపంచంలోని ఏ దేశానికైనా భారతదేశం సమాన స్థాయిన ఉన్నదన్నారు.

శ్రీ ఎమ్. ఎస్. దానప్ప వందన సమర్పణ చేశారు. ప్రారంభంలో ముగ్గురు కొత్త సభ్యులను చేర్చుకున్నారు.

అలహాబాదువద్ద బస్సు ప్రమాదం

పదకొండుమంది మహిళలకు గాయాలు

అలహాబాద్, జనవరి 9:—

ఇక్కడ సాంఘిక విద్యాశిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న పదకొండుమంది మహిళలు నిన్న బందా—అలహాబాద్ రోడ్డుపై సంభవించిన బస్సు ప్రమాదంలో గాయపడ్డారు. వారిలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గత రాత్రి వారిని మోతిలాల్ ఆసుపత్రికి గొనివచ్చారు. శిక్షణ శిబిరానికి హాజరు అయిన తరువాత వారు చిత్రకూటానికి తీసుకొనిపోబడుతూండగా ఈ ప్రమాదం సంభవించింది.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జనవరి 9:—

కృష్ణానది ఆనకట్టవిూద ఈఉదయం 6 గంటలకు 3 అడుగుల 9 అంగుళాల నీరు ప్రవహిస్తున్నది.

విజయవాడలో 50 వేల ప్రేక్షకులు కూర్చునే స్టేడియం

—: x :—

బందరు రోడ్డుప్రక్క స్థలనిర్ణయం

విజయవాడ, జనవరి 8:—

ఏబదివేల ప్రేక్షకులుపట్టే ఒక స్టేడియంను విజయవాడలో ఏర్పాటు చేస్తారు. దీనికి సంబంధించిన పథకాలను ప్రభుత్వానికి పంపారు. పశువుల ఆసుపత్రికి ఎదురుగా బందరు రోడ్డుప్రక్క ఒక స్థలాన్ని స్టేడియంకొరకు నిర్ణయించారు.

500 పంచాలున్న ఆసుపత్రిని నిర్మించటానికి మొదట ఈ స్థలాన్ని నిర్ణయించారు. అయితేఇప్పుడాకార్యక్రమాన్ని విరమించుకున్నారు.

విజయవాడ పురపాలక సంఘం మంజూరుచేసిన మొత్తానికి సరిపోయేటటుల, ప్రభుత్వం ఈ పథకాలను అంగీకరించిన పిమ్మట, డెబ్బది అయిదువేల రూపాయలను మంజూరు చేయవలసి ఉంటుందని పురపాలక సంఘ ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగు ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియపరిచారు.

ఈ పథకాన్ని పూర్తిగా అమలు పరచటానికి ప్రజలనుంచి నిధిని వసూలు చేయటం అవసరమని కూడా శ్రీ అజిత్ సింగు చెప్పారు.

ఆంధ్రా ఒలింపిక్ సంఘాధ్యక్షుడు శ్రీ శివకుమార్‌లాల్, కబాడి, ఖో — ఖో వ్యవస్థాపక సంఘాధ్యక్షుడు శ్రీ జి. యస్. రాజులతో కలిసి ఈ స్థలాన్ని పరిశీలించారు. కబాడి — ఖో — ఖో ఆటల పోటీల ప్రారంభోత్సవాన్ని జరపటానికి వచ్చినప్పుడు శ్రీ లాల్ ఈ స్థల పరిశీలనచేశారు.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం

న్యూఢిల్లీ, జనవరి 8—

(ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం మరొక 15 రోజులపాటు, అనగా ఫిబ్రవరి 29వ తేదీవరకు పొడిగించబడవచ్చు నని ఇండియా వ్యవసాయ శాఖామంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ నేడిక్కడ పత్రికావిలేఖరులు గోష్ఠితో వివరించారు.

ఏప్రిల్ 15వ తేదీవరకు కూడా ఈ ప్రదర్శనాన్ని కొనసాగించవలసిందిగా అనేకచోట్లనుంచి విజ్ఞప్తులు వస్తున్నవని ఆయన వివరించారు.

లావోస్ పరిస్థితి

గందరగోళంగా ఉన్నదని నెహ్రూ భావం

న్యూఢిల్లీ, జనవరి 8 —

లావోస్‌లోని పరిస్థితిని గురించి వ్యాఖ్యానించమని నేటి ఉదయం పత్రికా ప్రతినిధుల సమావేశంలో విలేఖరులు శ్రీ నెహ్రూను అడిగారు. శ్రీ నెహ్రూ లావోస్‌ను గురించి నేను చెప్పేదేమీలేదు. అక్కడ చాలామార్పులు వస్తాయి. పరిస్థితి గందరగోళంగా ఉన్నట్లున్నది.

(8 వ కాలం తరువాయి)

అయితే పిరు తీసేసుకుంటుల ధర హెచ్చించలేదు. ఇంతకాలం తీపి, కారాన్ని జరుపుతూ వస్తోంది. ఇప్పుడు 'కారం' తీసిన తలదన్నింది. అంటువల్లనే ఏటికి రోలేదు ప్రచారం వచ్చింది. ప్రస్తుతయిది 'కారపుయుగం'. మధురమును మసకింతతో అంటుతుంటాడో, లేదో!...తీసేసిన వాసే, కారంలో మసకారం పూసుకుని [illegible].

చిరునవ్వులు

ప్రేయసి తండ్రితో ప్రియుడు: గోపాలంగారూ, మీ అమ్మాయి నేను గత పదిహేను సంవత్సరాలనుంచి ప్రేమిస్తున్నాను.

గోపాలం: అయితే, నీకేం కావాలంటావు?

ప్రియుడు: వివాహం!

గోపాలం: కొంపమునిగిందా? ఫించను లేక అమ్మాదిరిదేనో అనుకుంటానుకొన్నాను.

టీకా—టిప్పణం

'దుష్టాంగంబు'

అవినీతిని తొలగించి, ఆదర్శానికి కట్టుబడాలి' అని ప్రభుత్వోద్యోగులకు నీతులు చెప్పుతుంటే శ్రీ సంజీవరెడ్డిగారు బోధించారు. ఆదర్శానికి కట్టుబడితే అవినీతే వుండదు. అవినీతులను ఆకాశంలో యెగరవేసే మబ్బుపింఛంలో పెట్టి మరో పంపడానికి ఏవో యోజనలు ప్రారంభమైందంది. ముందు వీటిని క్రిందకు తీసుకొని రావడం అవసరం. ఆ తర్వాత వాటిని అరికట్టిన, చెరబెట్టినా ?

అవినీతి అనేది అప్పరసలాగా ముసిరిపంచి, వైపురపిస్తుంటే — ఉద్యోగుల తమపు అప్పుడప్పుడు — అక్కడక్కడ భగ్నంకావడం కద్దు. అందువల్ల ఈ నేరం అందరికీ కుట్టేదికాదు — అలా అని వదిలిపెట్టేదీ కాదు.

మొన్న నెహ్రూజీతో పత్రికల విలేఖరులు మాట్లాడుతూ "మీరు తప్పుచేసిన వుద్యోగుల పట్ల దయ తలుస్తారు అని అంటే—ఆయన "అవును, నిజమే. కొంతవరకు నాకా అలవాటుంది.... కాని అంతమాత్రంతో నేను. అవినీతిని కనిపెట్టలేను మాత్రం అనుకోవద్దు" అన్నారు.

ఏది ఏమైనా అవినీతిని, దుష్టాంగంలాగా ఖండించి, శేషాంగాలకి రక్ష చేయడమే ప్రభుత్వవిధి.

కొంచెం ఊగాలి

ఆల్ ఇండియా రేడియో శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ మధుర్ ఇటీవల ప్రసంగిస్తూ — "ప్రజలను కొంచెం ఉత్సాహపరిచే పాటలుకూడా కావాలి. అంటే స్టేజిమీద నాట్యం చేసినంతగా ఊగక్కరలేదు.. కొంచం వూగితే చాలు'అన్నారు. బహుశః ముందు ముందు రేడియో పాటలు వినేవారు ముస్సయి, వంబైయిదు డిగ్రీల మధ్య వూగవలసిన అవసరం రావచ్చు. కనుక రేడియో వున్నచోట కొంచెం ఖాళీ అట్టిపెట్టుకొంటే మంచిదేమో.

కలిసివచ్చిన పేరు

మన రాష్ట్ర ప్రధాని సంజీవరెడ్డిగారు కాంగ్రెసు అధ్యక్షులుగా వెళ్లడంవల్ల మరో ప్రధాని కోసం వదరంగంలో చాలా ఎత్తులుపడ 'నోకరు 'షహా'లు పెట్టుకొంటూ రకి, ఆట మొండిఆటగా మారి యింలో రాజికి వచ్చి 'సంజీవయ్య' కొన్నారు.

ఒకందుకు సంతోషం వుంది మనకు. కాకపోతే వచ్చి చేరింది. సంజీవ నామం చాలా కలిసివచ్చిన పేరు. కొ పేరుగల వ్యక్తే తిరిగి ప్రధాని రింపడంవల్ల — పరిపాలన కూడా ఆస్థి వుండదని

ఎవరా

మంత్రివర్గంలో స్వీకరించదలచారని, ఆ మహి కూడా చాలా చిక్కుగా వున్నదని వార్త. ప్రకటన చారు. పురుషుల సెలక్షనే ఇంత ఇదిగా వున్నప్పుడు మహిళను — అందులో ఒక్క ఆమెను—ఎన్నుకోవడంకన్న కష్ట తరమ్మేమని మరొకటి ఏముంటుంది ? ప్రధానమంత్రిగా ప్రథమంగా సంజీవయ్యగారు ఎదుర్కోవలసివచ్చే ప్రధాన సమస్య ఇదే అవుతుంది బహుశః. ఏమైనా మహిళ మంత్రిగా రావడం మంగళప్రదం.

కట్టండొకఇల్లు

ఎవరైనా కొత్తగా ఇల్లు కట్టదలుచుకొంటే వారు వచ్చి విజయవాడలో కట్టడం చాలా మంచిది. ఇక్కడ అనేక సౌకర్యాలున్నాయి. ఒకటి వ్యాపార రీత్యా గొప్ప కేంద్రం. రెండు పవిత్ర కృష్ణానదీ తీరం, మూడు దుర్గామాత సమక్షం, నాలుగు అనేక దినపత్రికలు వెలువడబోయే దివ్యమైన నగరం. ఐదు అదృష్టం వుంటే ఇంటిపన్ను కట్టవలసిన అవసరం వుండదు.

ఎందువల్లనంటారా! ఈ మునిసిపాలిటీకి రావలసిన పన్నుల బాకీ 40 లక్షలవరకు వుందిట. అందులో 7 లక్షలకు వాయిదా తప్పిపోయి, ఎగరనీరాకో గీతపెట్టవలసివస్తుందిట. కనుక ఇంటిపన్ను వారు బాకీక్రింద పోయే ఛాన్సు ఎక్కువ వుంది మునిసిపాలిటీలో. వీరి కొవార్యాన్ని ఎవరు వర్ణించగలరు. ఒక ఇల్లు కట్టి చూడవలసిందే.

ఇడ్లీల అదృష్టం

విజయవాడ ఇడ్లీలు చాలా అదృష్టం చేసుకొన్నాయి. ఇటీవల అవి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ హెడ్డులైనులో ఎక్కి కూర్చున్నాయి. ప్రపంచ రాజకీయవేత్తలు, భారతదేశ నాయకులు, విజ్ఞానవేత్తలు మాత్రమే అలంకరిస్తూవచ్చిన స్టీమర్ హెడ్డులైనులో ఇడ్లీ కాఫీలక్కూడా సీటు దొరికింది.

వాటి ఖరీదు పెరిగింది విజయవాడలో. వాని 'సన్నుల భారం' ఎక్కువవావున్నది గనుక వాన్నుల పని కొంత తగ్గించాలని హోటలు యజమానులు హెచ్చరించినట్లుంది ధరల పెంపకం. హోటల్ టిఫిన్ తినాలంటే భోజనం ఖరీదుతో సమానమవుతోంది.

(మిగతా 7 వ కాలంలో)

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిషం

మీ ప్రశ్నలు వ్రాసి కవరులోవేసి మీరు సీలు వేసి పంపిన కవరు విప్పకనే సరియైన ఫలిత ములు వ్రాసి వీ కవరులోనే చేర్చి వి. పి. చేయుటకు రు. 2/—

శ్రీ దేవి ప్రెస్సు, బెంగుళూరు—2.

కుటీర పరిశ్రమలు

కొత్త కాటేజి ఇండస్ట్రీయల్‌లో ముద్రించుకుని సొంత సంపత్తి, మెషినరీలు నహా వివిధ లాభసాటి పరిశ్రమల వివరములు కలవు. ధర రు. 6. పోస్టేజి రు. 1.

COTTAGE INDUSTRY (A.P.V. 18)
P. B. No. 1262, Delhi-6.

ఆంధ్రపత్రిక వివిధవ్యాసానుబంధం

వేంకటపార్వతీశ్వరకవులు: వారి సాహిత్య సేవ

శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు

ఏనాడూ ఏ పరిషత్తులోనూ ప్రమేయంలేదు — స్వయం ప్రచార పర్యటనలూ సాగించలేదు — సాహిత్యక్షీరాబ్ధిపై నోలలాడు కవిరాజహంసలు ఇద్దరూ ఒకరై సరస్వతికి ఏకాంత సేవచేసి, ఆమెకు గీతావళుల నివాళుల నిచ్చిన జంట కవుల ముచ్చట ఇది. సాహిత్య సరస్వతి తన ఈ బిడ్డల ప్రతిభకు బిడియం ఆచ్ఛాదనగా ప్రసాదించింది కాబోలు. ప్రస్తుతం వీరిలో ఒకరు లేరు. శేషించినవారు కీర్తిశేషుని ప్రతిభకు ప్రతినిధి: ఆర్భాటాల తెరవెనుక సుదూరంలో ఉండి సంతుష్టులుగా గడుపుతున్న శ్రీ బాలాంత్రపు వెంకటరావుగారు. వీరు 79 ఏళ్లు గడిపి ఇటీవలే 80 వ ఏట ప్రవేశించారు. వీరి కుమారుడు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు ఈ జంటకవుల సాహిత్య సేవనుగురించి రచించిన వ్యాస మిది.

నేను పదిహేనవత్సరాలలోపు బాలకుడిగా తప్పటడుగులు వేస్తుండే రోజులలో నన్ను ఎవరైనా నువ్వు పెద్దవాడవయాక ఏం చేస్తావని అడిగితే, కవిత్వం వ్రాసి, రాజాగారి ఆస్థానంలో పాటలు పాడి సన్మానం పొందుతానని చెప్పేవాడిని. అప్పటి కింకా జమీందారులు, రాజాలు, మహారాజాలు, ఉండేవారు మన దేశంలో. సాహిత్య సభలలోను, రాజాస్థానాలలోను కవులకూ, పండితులకూ, గాయకులకూ గౌరవ సన్మానాలు జరుగు తూండేవి.

పిఠాపురంలో సరస్వతీ నిలయం

ఆనాడు పిఠాపురంలో ఏవీధి చూసినా కవి పండిత ప్రకాండులలో దిన్నంతు లనిపించు కొన్నవారే కాపురం వుండేవారు. వారిలో చాలా మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో పిఠాపురం మహారాజా వారి ఆస్థానంతో సంబంధం కలవారే. పరోక్ష సంబంధం కలవారిలో ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల స్థాపకులై, దానిని నిర్వహించడానికై మహారాజావారివల్ల సహాయసంపత్తిని పొందిన వేంకటపార్వతీశ్వర కవులు ముఖ్యులు. వారు బాలాంత్రపు వేంకటరావుగారూ, ఓలేటి పార్వతీశంగారూ. వేంకటరావు గారు మానాన్న గారు, పార్వతీశంగారు మా మామయ్య గారూను. వీరి సాహిత్య వ్యాసంగములో గురుతుల్యులై చేదోడు వాదోడుగా విమర్శాపరులక పదకుడుటి పీరరాజా పంతులుగారు ఉండేవారు. వీరియిళ్ళు ఒక్కొక్కటే ఒక్కొక్క సరస్వతీ నిలయంగా ఉండేదంటే అందులో అతిశయోక్తి గాని, ఆత్మస్తుతి గాని ఉందనుకో నక్కరలేదు.

నాకంటె తొమ్మిదేళ్ళ ముందుగా 1911లో తణుకులో జన్మించిన ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల నిడదవోలు, రాజమండ్రి, కాకినాడ మజిలీలు గడిపి, అప్పటికి పిఠాపురం చేరుకొని మాయింట్లోనే ఉండేది. నెలనెలా ఒక కొత్త పుస్తకం తయారు కావడం అచ్చు, బైండింగు, అవి చందాదారులకు, విక్రేతలకు బంగీలుగా రవాణా హడావిడిలో మాయింటి క్రిందిభాగం కిటకిట లాడుతూ వుండేది. ఆంధ్ర, మద్రాసు ప్రాంతాల్నే కాకుండా, దేశంలోని అనేక రాష్ట్రేతర ప్రాంతాలూ, బర్మా, దక్షిణాఫ్రికా మొదలైన చోట్లకూడా చందాదారులూ, విక్రేతలూ ఉండేవారు. మేడమీద నిత్యమూ సాహిత్య గోష్ఠులే. కవ్యుభయభట్టారకుని ఉభయ వాక్ప్రౌఢి, ఎర్రన సూక్తి వైచిత్రి, తిక్కన రసాభ్యుచిత బంధము, కవిరాజ శిఖామణి నన్నెచోడుని కావ్యమార్గములు, నాచన సోమనాథుని నవీనగుణ సనాథతా, శ్రీనాథుని అయ్యన్విత శబ్ద మాధురీ — ఇత్యాది సాహిత్య నిబంధన సూత్రాలను గురించి నిత్యమూ చర్చలు సాగుతుండేవి — మామేడమీద. ఆ చర్చా వేదికలో డాక్టర్ జాన్సన్ నడకుడుటి పీరరాజ పంతులు గారే! — ఓరుమళ్ళ రాజగోపాలరావుగారు, చిలుకూరి నారాయణరావు గారు, తెలికిచర్ల సుబ్బారావుగారు, వంగూరి సుబ్బారావుగారు, శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రి గారు, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రిగారు వంటి సాహితీపరులైన పెద్ద లెందరో రాకపోకలు సలుపు తూండే వారా మేడమ్మీదికి. దసరాలకు, ఇంకా ఇతర ఉత్సవదినాలలోను, మానాన్న, మామయ్యా, పట్టు తలపాగలూ, అర్చాకోటులూ వేసుకొని, మహారాజావారి కోటలో సాహిత్యసభలకు వెళ్ళి వచ్చేవారు. భారతి, కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక, రెడ్డిరాణి, వంటి ఆనాటి ఉత్తమ సాహిత్య పత్రికలలో తొలిపుటలలోనే వేంకట పార్వతీశ్వర కవుల పద్యాలు పడుతూ ఉండేవి. మాకళ్ళముందు మా వినికిడిలో రూపుతాల్చి మారుమోగు తూండే ఆ పద్యాలను అచ్చయిన పత్రికలో చూడడానికి నేను ముందు నేను ముందని మా అన్నదమ్ములము పోటీపడేవారము. ఆనాడు బయట ఎందరో యువకవుల లాగానే మాయింట్లో 'శంకర నారాయణ కవులు' పేరుతో మా పెద్దనాన్నగారి కుమారుడూ, వాగంటి శేషయ్య గారి కుమారుడు, మాజాన 'నాగరాజావిజయాభ్యుదయా' మా అన్న నళినీ కాంతరావూ, అప్పటికప్పుడే భావాలు శబ్దాలూ చేసినదేరి పద్యాలు వ్రాయడం ప్రారంభించారు. అవికూడా ఒకటి రెండు పర్యాయాలు భారతిలో నూ కృష్ణా పత్రికలోనూ వచ్చాయి. ఆ రోజులలోనే మా పూర్వ మామయ్యగారు కీ. శే. దుగ్గిరాల పల్లంరాజుగారూ, శంకరనారాయణ కవులూ, పానుగంటి లక్ష్మీ నరసింహారావుగారి కుమారులు చిరంజీవిరావు, రాఘవరావు, రమణారావు గార్లు, పింగళి సూరి శివరామారావు, వెంపరాల సుబ్బరాయ శాస్త్రి గార్లు ముస్సునువారు పూర్వపు మిత్రమండలి అని పిలిచేవారు. వేంకట పార్వతీశ్వర కవులూ, పానుగంటి, దేవులపల్లి కృష్ణశాస్త్రి గార్ల ప్రభావం ఈ మిత్రమండలి రచనలలో కనబడేది.

అంతేక ఆరోజుల్లో — బాల్య దశలో — బాలశయం కవి నవుదామని, ఏదో రాజాగారి కొలువులో సన్మానం పొందుదామని అనుకోవడం సహజమే అనుకుంటాను. ఈ నా ఆశయాంకురం తలసూపిన ఆరోజుల్లో పరిస్థితుల్లో ఆయితేనేమి, సాహిత్య విమర్శకులలో ఆయితేనేమి ఆది వేంకటపార్వతీశ్వర కవుల యుగమే అనుకోవాలి. 1881, 82 సంవత్సరాలలో జన్మించి, సుమారు 1900 నుండి 1910 లోపునే, ధనాభిరామమూ (1906) పతిసంయుక్తా, సుకన్యవిహారం, యాదవాభ్యేంద్ర విజయమూ (1908) అనే నాటకాలూ, చిత్ర కథా సుధాలహరి అనే అధునిక సాంఘీకేతి వృత్తంతో పద్య ఖండకావ్యమూ వ్రాసిన వీరు, 1891లో జన్మించి 1909 లో పద్యసుపోత దాసిని అనుసరించి లలిత అనే అధునిక ఖండకావ్యమును, 1912 లో ప్రచురించిన తృణకంకణమును రచించిన రాయప్రోలు సుబ్బారావుగారి వలెనే వ్యాకరణ యుక్తమైన శిష్ట భాషలోనే తమ కవిత్వం వ్రాశారు. అయితే వేంకట పార్వతీశ్వర కవులు శాంతినికేతనం వెళ్ళలేదు.

వంగ సాహిత్య ప్రభావం

వంగదేశంలో గొప్ప విద్యావేత్త, తత్వవేత్తా, మంత్రయోగశాస్త్ర దక్షుడూ అయిన నళినీకాంత సాంఖ్య తీర్థ అనే మహాపురుషుని ప్రభావానికి లోనయిన బాలాంత్రపు సూర్యనారాయణరావు

శ్రీ బాలాంత్రపు వేంకటరావుగారు

(మాపినతండ్రి) గారిద్వారా వంగ సాహిత్యముతో, బంకించంద్రుడు, రవీంద్రుడు, మొదలైనవారి రచనలు వారి కవితా రీతులు వేంకట పార్వతీశ్వరులకు పరిచితములైనాయి. (మా అన్నదమ్ములకు నళినీ, రజని అనే పేర్లు పెట్టడానికి కూడా ఆగురువుగారే కారణం.) అసలు వేంకట పార్వతీశ్వరుల కవితాయుగాన్ని గురించి కృష్ణశాస్త్రిగారు కావ్యకుసుమావళి రెండవ కూర్పు పీఠికలో 1943లో ఏం వ్రాశారో చూద్దాము:

'అసలు మనకు వేంకట పార్వతీశ్వర యుగమని ఒకటి ఉన్నది. దాదాపు పాతికేళ్ళకు పూర్వం వేంకటపార్వతీశ్వరుల ప్రభావం ఎంత అధికంగా ఉండేదో ఇప్పుడు గ్రహించడం కష్టం. ప్రభాత ప్రాంగణం వైపు దృష్టులు సారిస్తూ, నూతన యుగానికి స్వాగతం ఇచ్చే ప్రతికవికీ వీరికావ్య జగత్తులో నుంచి బంగారు పూతలూ, పక్షుల కూతలూ ముందుగా ఎదురయ్యేవి. అప్పుడు ఎందరో నవకవులమీద వీరిముద్రపడి ప్రసరించింది. నాస్వహంలోనూ ఒక గవాక్షం వీరు తెరిచారు. దానితో నుంచి పచ్చని తోటలూ, పైరు పేలూ, దూర గగన ఖండాలు అప్పుడు ఆశ్చర్య చకితుణ్ణి అయి చూశాను.' ఆతర్వాత ఇంకా ఇలా వ్రాశారు:

'ఆంధ్ర సాహిత్య చరిత్రలో ఒక నిద్రావస్థ పోగానే ఒక మేలుకొలుపు పాడిన శ్రీ గురజాడ అప్పారావుగారూ, వేంకట పార్వతీశ్వర కవులు ప్రసిద్ధిసారు.

'వీరి కావ్యవిషయాల్లో చాలా వైవిధ్యం ఉంది. ప్రకృతి ప్రబంధకర్త మొదలుకొని పంజర కీరంవరకు, అష్టరగీతము మొదలుకొని మట్టికం వరకూ, నక్షత్రములుమొదలుకొని నక్కదోసవరకూ వీరికి కావ్యవస్తువులే. వీరికల్పనా జగత్తు సువిశాలమైనది' (కావ్య కుసుమావళిపీఠిక)

నవ్యాంధ్రసాహిత్య వీథులలో శ్రీకృష్ణగంటివారు అధునిక కవితారీతుల ప్రారంభమును ఏదరిస్తూ అవి రెండు మార్గములలో పయనిందేవాయని మొదటి దానికి రాయప్రోలువారు (1891) నేతలనీ, రెండవ మార్గానికి గురజాడవారు (1861) నాయకులనీ వివరంగా నిరూపించి ఆ తరువాత వేంకట పార్వతీశ్వరులను (1881) గురించి వ్రాస్తూ, పైమార్గాలు రెండింటిలోనూ దేనిని స్పృశించక వీరు ప్రత్యేకమైన త్రోవ తొక్కినవారని అయినా వీరిని రాయప్రోలువారి అనుయాయులలోనే స్మరింపవలసి ఉంటుందని వ్రాశారు. అది సాహిత్య చరిత్ర కారుల రాద్ధాంతం, అంతవరకే వదిలేస్తాను.

'ఏకాంత సేవ' కవితా మాధురి

'లేదురా నిద్దురలో లేదురా గురితి
చూడదా కనువిచ్చి చూడరా జగతి
మంచు పెందెరలపై మంట రేగినది
కంచు మేడలలోన గంట మ్రోగినది
పంచమధ్వని మింట పర్వసాగినది
మించిపోయె నికైన మేలుకోవేర!'
(ఉదయగానము...కావ్యకుసుమావళి...సం. 1.భా.3)

'శాంతరూపానంత జలరాశిని వు
నవనవైకానంద నౌకను నేను,
సంశుద్ధమానస సరసిని నేను,
ఆనందమయ రాజ హంసవు నీవు'
(ఏకాంతసేవ 15)

ఈలాంటి గేయా లెన్నో నేను కన్నుతెరచిన నాటినుంచే మానాన్నా, మామయ్యల పాత్రల్లో విన్న పాటలు. నాకు కాస్త జ్ఞానం వచ్చే నాటికి పిఠాపురంలోను, కాకినాడలోను బ్రహ్మసమాజ ప్రార్థనామందిరాలలో ఎవరెవరో గానంచేస్తూంటే రఘుపతి వెంకటరత్నం నాయుడు గారివంటి రసజ్ఞులూ సాహిత్యవేత్తలూ సహృదయతతో, భక్తి తన్మయులై ఆనంద బాష్పాలు తుడుచుకోవడం స్వయంగా చూశాను. అదివుడి సోమనాథరావుగారి గేయాలూ, దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి గేయాలూకూడా పాడుతూండేవారు ఆ ప్రార్థనల్లో. రఘుపతి వెంకటరత్నంనాయుడుగారికి 'ఏకాంతసేవ' అంటే పరమభక్తి, గౌరవం ఉండేవిట. 'వంగభాషకు రవీంద్రుని గీతాంజలి యెట్టిదో, మన యాంధ్రమున కీ మహాకవుల, భక్తుల యేకాంతసేవ యట్టిదని నా యభిప్రాయము' అని కృష్ణశాస్త్రిగారు ఏకాంతసేవ తొలికూర్పు పీఠికలో ఇచ్చిన అభిప్రాయము ఆధారముగా రవీంద్రుని గీతాంజలిలో దీనికి ఏ సంబంధమో ఉందని అనుకొనేవారు కొందరు విమర్శకులు. అయితే, ఆ అభిప్రాయానికి అర్థం అది కాదు. కవి భక్తురాలైన నాయికగా పరమేశ్వరుడు హృదయేశ్వరుడైన నాయకుడుగా భావించి, ఆ నాయిక నాయకుని సందర్శన సాయుజ్యములకై వాంఛించడమూ, పరితపించడమూ, ప్రకృతిలోని తుమ్మెదలు, కోకిలలు, పుష్పములు, మేఘులు, రథములు మొదలైనవి సాహచర్యములుగాకల్పించుకొని, ప్రియునికి సందేశం పంపడమూ, ఎట్టకేలకు హృదయేశ్వరుని దర్శనము, ఇరువురి అనంతైక్యానుసంధానమూ—ఇదే ఏకాంతసేవలోని ఇతివృత్తం. ఇది భాగవతంలోని రాధాకృష్ణ ప్రేమతత్త్వములోను, దక్షిణాది వైష్ణవభక్తుల పాశురములలోను అనాదిగా వస్తున్న జీవాత్మ పరమాత్మ తత్త్వమే.

కవిద్వయ సంప్రదాయం

కొందరు తెలియక జంటకవులలో ఒకరే పద్యాలు వ్రాసి ఇద్దరి పేరులూ పెట్టుకొంటారనీ, లేకపోతే ఎవరో ఒకరే అన్నీ వ్రాసి ఇద్దరిపేరులూ పెట్టుకుంటారని అనుకునేవారు—అనుకొంటూంటారు.

'అనవరత సాహచర్యంవల్ల ఈ కవులలో క్రమక్రమంగా ఒకరి ప్రకృతి ఒకరిని ఆవహించి, ఒకరిలోకి ఒకరు ప్రవేశించి, ఏవ చెట్టుపంటివారో పరమాప్తుల పరిశీలనం కూడా పసిగట్ట లేనట్టుగా ఇద్దరూ సమగ్రంగా వికసించి, పరిణతి ఒక్కరే, ఒక్క మహాకవే అయి ఊరుకొన్నారు! ఊరుకొన్నారా! ఆంధ్ర సాహిత్యాకాశాన్ని రమారమి ఒక తరం అవ్యక్త మధురగానంతో నింపివేశారు' అన్నారు కృష్ణశాస్త్రిగారు.

''గాన మాతనిది, చొక్కంపైన శ్రుతి నాది
నరస మోహన కంఠస్వనము నాది....
చోద్యముగ పాడు బాతండు చూపులోనె
వచ్చియాడె దనే కనుపాపలోన'' అని కావ్యకుసుమావళిలో వేంకట పార్వతీశ్వరకవులు పైసందేహాన్ని నివృత్తిచేశారు.

కావ్యకుసుమావళి రెండు సంపుటాలలో దాదాపు 200 ఖండకావ్యాలు, చిన్నకావ్యాలూ ఉన్నాయి. చిన్నలకూడా బోధపడే తేలిక భాషలో కవితాగౌరవం ఏ మాత్రమూ కుంటుపడకుండా వ్యాకరణయుక్తంగా పద్యాలు, పద్యపదాలు వ్రాసి, బాలగేయాలతోపాటు బాలగీతావళి అని అయిదుభాగాలుగా రచించారు.

'తెంగన దిరగుట ఎరుగుదు నా బొమ్మలను
ఏమియు మ్రాయుచున్న తీ యుసుకరోను,
ఒడికి పోలేము, పొత్తూచు పట్టలేదు,
ఎట్టు వచ్చెనో దీని కింత చదువు'
(బాలగీతావళి)

బాలవాఙ్మయం గురించి బహుళప్రచారం జరుగుతున్న ఈ రోజుల్లో ఆధునిక వాఙ్మయ సీమల్లో అనేకమైన ఇతరకేతులతోపాటు బాల వాఙ్మయానికి కూడా పరిపుష్టిగూర్చిన వేంకట పార్వతీశ్వరులను దాదాపు మందిలేరనాలనే చెప్పవచ్చు.

ఏకాంతసేవతో తనివితీరని వీరి ప్రేమరసాత్మక హృదయం బ్రహ్మవైవర్త పురాణంలోని బృందా కృష్ణుల ప్రణయగాథనుకూడా వేరే పద్యకావ్యముగా ఆంధ్రలోకానికి అందజేసింది.

కవిరాజ హంసలు

నరసరావుపేటలోని ఆంధ్రసారస్వత పరిషత్తు వారు వీరిని కవిరాజహంస అనే బిరుదంతో గౌరవించారు. 1943 లో షష్టిపూర్తి సన్మానము జరిగినపుడు రాజమండ్రిలో జరిగిన మహాసభలో ఆంధ్రమహాజనులు వీరికి కవికులాలంకార బిరుదమిచ్చి సత్కరించారు.

భావ సంకీర్తనము 300 కు పైగా సీస పద్యాలలో వ్రాసిన ప్రశాంతకము. వాల్మీకి రామాయణమును మధురశైలిలో 6 కాండముల వరకు తెనిగించారు.

ఆంధ్రప్రచారిణీ గ్రంథమాలను స్థాపించి ప్రకటించిన 200 కు పైగా నవలలు, పురాణములు, ఒకనాడు ఆంధ్రదేశమంతటా ప్రతినెలా కొత్త పుస్తకం ఎప్పుడు వస్తుందని ఉర్రూతలూగించేవి. హరిశ్చంద్రీయ మాతృమందిరము, ప్రమదావనము, బసవంతీవసంతము, శ్యామల, తెలుగుడుపెండ్లి స్వతంత్రమైన ఇతివృత్తము కలవి. దేశభక్తి ప్రబోధాత్మకమైన సాంఘికేతి వృత్తంతో మాతృమందిరం రచించారు. దీనికి బంకించంద్రుని ఆనందమఠంతో కొన్ని సంభ విషయాలలో పోలికమాత్రం కనిపిస్తుంది. కృష్ణదేవ రాయల కళింగదిగ్విజయం కొంత అనాటి సాంఘిక కథ కలిపి ప్రమదావనంగా రచించారు. వీరి కావ్యోచితమైన శైలివల్ల నవలకు గద్యసాహిత్యములో ఒక ఉన్నతస్థానం లభించిం దంటారు సాహిత్యవిమర్శకులు.

దేశంలోని పరిషత్తులు, సాహిత్యసమితులూ మొదలైనవాటితో ఈ జంటకవు లెన్నడూ ఏ సంబంధమూ పెట్టుకోలేదు. ఎందరో ఏకలవ్య శిష్యులకు ఆధారభూతులైనారుగాని, ప్రత్యక్షముగా శిష్యులను తయారుచేసి వారి ద్వారాకాని, తమకు తామైకాని, సాహిత్య సభలకై దేశసంచారముచేసి, ప్రచారంచేసికొన్నవారు కారు. అందుచేత ఈనాడు దేశంలో స్థిరపడి సాహిత్య చరిత్రలను, విమర్శాభిప్రాయాలను ప్రచారం చేసే ఏ సాహిత్యకూటంవారూ వీరినిగాని, వీరి సాహిత్య సేవనుగాని సంస్మరింప మానుకొన్నారు.

అందువల్ల ఏమాత్రమూ నిరుత్సాహపడక, పరిశుద్ధ పరిపక్వ హృదయంతో వ్రాసిన తమ కైతలను పరమేశ్వరుడు మెచ్చుకొంటే చాలుననే సంతుష్టితో కూడిన మనో నిశ్చయము వీరి భావ సంకీర్తనంలోని ఈ పద్యంలో ద్యోతక మవుతుంది.

లోడి కవులు తలలాడింపగానేల
సాభానములు నీకు వచ్చుగాక,
తోయంపు గాయకులో హాయనగానేల
నా రాగములు నీకు నచ్చుగాక,
ప్రక్క నెచ్చెలులు చప్పట్లు గొట్టగనేల
నాన్నృత్తములు నీకు నచ్చుగాక,
కన్న పెద్దలు కన్ను సన్నచేయుగనేల
నా వృత్తములు నీకు వచ్చుగాక,
ఒరులు నా భరతము పట్టి మురియనేల?
నా కలాకలాపము నీకు వచ్చుగాక!
ఎవరి మెప్పునకై నటియింతునోయి?
భర్త నీవు మెచ్చిన జాలు ప్రకెద ప్రభు!

ఐదేళ్ళనాడు పార్వతీశంగారు పరలోకగతులయ్యాక, వెంకటరావుగారు నిరుత్సాహంతో ఇంచుమించు అస్త్ర (లేఖినీ) సన్యాసంచేశారు. ఈ జనవరి 2 వ తేదీకి మానాన్నగారికి (వేంకటరావుగారికి) 79 సంవత్సరాలు నిండి 80 వ ఏడువచ్చింది. ఇతరు లెవరూ పూనుకోని వారి సాహిత్యసేవా పరిచయ భారమును నేనే వహించి ఈ వ్యాసం వ్రాయవలసివచ్చింది. ఈ క్రొత్త సంవత్సరం తెచ్చే కొత్త ఆశలలో కొత్త ఆశయాలు మొసులెత్తి వారికలం తిరిగి క్రొంగొత్త కవితలను వెలయించి, మాబోటి యువకవులకు ఇతోధిక కావ్యోత్సాహం కలిగిస్తుందని ఆశిస్తాను.

భావసంకీర్తనము

''కవిరాజహంస'' ''కవికులాలంకార''

శ్రీ బాలాంత్రపు వేంకటరావుగారు

ఈ మాట నా మాటనే చెప్పితివిగాని
నీమాట యిచ్చి మన్నింపవైతి —
ఈ పాట నా పాటనే మప్పితివిగాని
నీపాటవరుసైన నేర్పవైతి —
ఈ గాథ నా గాథనే విప్పితివిగాని
నీగాథ యింత విన్పింపవైతి —
ఈ వాద నా వాదనే తిప్పితివిగాని
నీవాదఁ దరిఁజేర్చి ప్రోవవైతి —
నీవి నీ పుంచుకొనుటలే యీవులైన
మావి మా కిచ్చుటలు మడిమాన్యము లని
అగపడినయప్పుడైన ని న్నడుగఁబోని
యొఱుకమాలినవాఁడనే యింకను, ప్రభు!

* *

మన వివాదంబున వినువారలును లేరు,
చూచి వచించు సాక్షులును లేరు —
పిలుపంపువారును, పిలుచువారును లేరు,
తెలిసిన న్యాయవాదులును లేరు —
రచ్చపట్టులు లేవు, వచ్చువారును లేరు,
ప్రతివాది లేఁడు, తీర్పరియు లేఁడు —
వాది నుంటిని, ప్రతివాది లేఁడని నేనె,
తీర్పు చెప్పితిని సందియము మాని —
నా మనోబుద్ధి చిత్తనంతాన మెల్ల
నన్ను విడనాడి శరణు నీ కన్నదేమొ!
మన వివాదాన నీ పున్నమాట నిలిపి
యేదొ పై తీర్పు నిమ్ము నేఁ గాదన — ప్రభు! —

* *

ముగురి పెద్దలఁజేసి ముఖపత్రిమును వ్రాసి
నాఋణధన మిచ్చినావు కావు —
పంచాయతిని బెట్టి బాముల నొడిగట్టి
నాజీవధన మిచ్చినావు కావు —
పగహారిఁ దగిలించి బానలు మిగిలించి
నాకాంతి ధనమిచ్చినావు కావు —
కర్మకాండలఁ గట్టి కచ్చేరులనుబెట్టి
నాయాత్మధన మిచ్చినావు కావు —
సిరులుగలవాఁడ వేమి చేసినను చెల్లు,
ఒద్దిక లటందురి నీవనుల్ పెద్దలెల్ల,
ధర్మ మున్నది నీతోఁడ దగవు లేల?
అన్నిటికి మోక్ష మనుము, ని న్నడుగను, ప్రభు!

* *

ఒక రూపమైన నీ కున్నదే యంటినా
ఆదివిరాణ్మూర్తి వంటిగాని.
ఒక పెత్తనము గల్గియుంటివే యంటినా
అఖిలేశ్వరుండ వీ వంటిగాని.
ఒక పట్టుబడియు నీ కున్నదే యంటినా
అన్నమాటలె తుపితు లంటిగాని.
ఒక యింటివాడవై యుంటివే యంటినా
అఖిలలోకకుటుంబి వంటిగాని.
మింటి వంటినా నా కంద వంటిగాని.
కుంటి వంటినా పద మాప వంటిగాని.
కొంపె వంటినా నను బ్రోవ వంటిగాని.
ఒంటి వంటినా జంట నే నంటిని. ప్రభు!

సాగుతున్న యాత్ర

రచన: శ్రీ ఆచంట జానకిరామ్

శ్రీరంగము. 'రాత్రి వసంతోత్సవము చేస్తున్నాము, మీరు తప్పకరావాలి!' అని స్థానికులు పార్థసారథి అయ్యంగార్ కబురు చేశారు. ఆ సాయంత్రము రేడియోలో పాటకచ్చేరి, నేను ఉండవలసినపనిలేదు. దీపాలవేళకు శ్రీరంగము చేరాను. శ్రీరంగనాథుని సేవించి, ఆవులాల మరి ఇతర పుణ్యస్థలాలనూ తిలకిస్తూ, వసంత మంటపము చేరాను.

అబ్బ! ఆ దృశ్యము చూడాలేగాని, వర్ణింపలేము. అన్ని పువ్వులే! ఎక్కడనుంచి వచ్చాయో ఈ లక్ష సన్నని జాజిమాలలు! ఏమి అలంకారము! ఏమి అలంకారము!! సన్నజాజీ, ఎర్ర గన్నేరూ కలిపికట్టిన మాలలు నిలువునా వ్రేలాడుతున్నవి మంటపము పైభాగమునుంచి క్రిందివరకూను, బెత్తెడు బెత్తెడు దూరంగా. దట్టమైన ఈ పూలమాలికల తెరలోంచి కనిపిస్తోంది కల్యాణవేదిక. ఇటు గులాబీపూల రాసి — అటు ఎర్ర తామరల ప్రోవులు. మధ్యను రంగనాథుడూ—రంగనాయకీ ఉత్సవ విగ్రహాలు. అర్చకులు ప్రతిమలను ఇంకా అలంకరిస్తున్నారు. నేల అంతా ముగ్గులే! రకరకాల ముగ్గులు — తెలుపూ, పసుపూ, ఎరుపూ రంగులతో. మంచిగంధపు సువాసనా, కస్తూరి జవ్వాది వాసనలూ, పువ్వుల సౌరభమూ కలసి ఏదో అనిర్వచనీయమైన అలౌకికపు వాతావరణము కలుగజేస్తున్నవి. నేను ఈలోకంలో లేను. విభ్రాంతుడనైన నన్ను చూచి పార్థసారథి అన్నారు: ''నాకు తెలుసు, మీరిలా తన్మయులైపోతారని, అందుకే మిమ్మల్ని రమ్మన్నాను. అలంకరణ ఇంకా ఒక అరగడియసేపు కావచ్చును. ఇంతట్లోకి రంగనాయకి మూల విగ్రహమును చూచివద్దాము రండి,'' అని తీసుకువెళ్ళారు నన్ను, పార్థసారథి. విశాలమైన ద్వారములలోంచి ప్రవేశిస్తాము మనము రంగనాయక దేవాలయ ప్రాంగణము లోకి. ఎదుట ఎన్నో ఎన్నో అందమైన శిల్పాలు, రాయలనాటివి అన్నారు, పార్థసారథి. ప్రదక్షిణముచేసి వచ్చాక, కోవెలమంటపాలు చూస్తూ ఉంటే, మంటపము పైకప్పు లోపలి భాగమంతా గోడంపైనా, కృష్ణ లీలలూ, భాగవత పురాణ గాథలూ చిత్రించి ఉన్నవి, మన బందరు కలంకారీ బొమ్మల తీరున. ఒక్కొక్క గాథనూ తెలియజెప్పుతూ తెలుగులో రచన! ఉత్సాహంతో కేక వేశాను నేను: ''ఇదంతా తెలుగే!!'' అని. స్థానికులు పార్థసారథి అన్నారు: ''అవును, ఇప్పటి దేవాలయ అలంకరణ అంతా తెలుగువారే చేస్తూ వచ్చారు. విజయనగర రాజుల పోషణలో ఉండేదికాదా, మరి, ఈ ఆలయాలు!'' అని. నేను చాలాచాలా గర్వించాను తెలుగు నాటికి ఇంతదూరాన, అక్కడాది నానాదేశ ప్రజలూ దర్శించి తరించే ఈ పుణ్యస్థలాన, పురాణగాథలను ఇలా తెలుగు భాషలో వర్ణించి చెపుతూ, ఇలా తెలుగు శిల్పాలు చిత్రించి ఉన్నందుకు!

రంగనాయకి విగ్రహమును చూచి నేను ఆశ్చర్య చకితుడనైపోయాను — ముందు అడుగు వెయ్యడానికి కాలు కదులలేదు. ఆకన్నులలోని చల్లని చూపులు నన్ను కట్టివేశాయి. తీర్చి దిద్దిన ఆ నాసికను అలంకరించిన నత్తూ, అడ్డబాసా నన్ను విస్మితునిచేసి, ఆకనకాంబరపు చీర వాలో ఏవో ఏవో అనిర్వచనీయమైన ప్రేమతో కూడిన భక్తిభావాన్ని రేకెత్తించినది. సన్నని ఆ నడుముచుట్టూ వెడల్పైన బంగారపు వడ్డాణము. మువ్వల వడ్డాణము, దీపపు కాంతిలో ధగధగ మెరిసిపోతోంది. అప్పుడు నాకు ఒక వెర్రి ఆవేశం కలిగింది. దేవికి కుడివైపునఉన్న పళ్ళెంలోని గులాబీ పువ్వులను తీసి కొని ఒక్కొక్క పువ్వూ ఆ వడ్డాణము చుట్టూ అలంకరించాలని! వెర్రి వూహ!.... అర్చకుని అష్టోత్తర పఠనము నన్ను మేలుకొలిపింది. ఆతర్వాత హారతి, ఇత్యాదులు. చిన్న వెండి గిన్నెలో శ్రీచందనమూ, కస్తూరి, పచ్చకర్పూరమూ రంగరించి మనకు ఇస్తారు, అంటే, అతిముఖ్యులైన భక్తులకు. అది ఒక గౌరవము. నవ నాగరికులు ఈ చందనాన్ని కొనవ్రేలుతో తాకి నుదుట నుంచుకుంటారు. నేనుమాత్రము దోసిలిలో తీసుకుని చెంపలకూ, కంఠానికీ రాచుకున్నాను. మల్లె పువ్వులాంటి మల్లుచొక్కాకు గంధమవుతుంది అని సందేహించక. చొక్కా బొత్తాములతీసి ఒంటికే రాచుకున్నానుకూడా ఘుమఘుమలాడే ఈ పవిత్రమైన శ్రీచందనాన్ని.

ఆచోటు విడువలేక, విడువలేక, విడిచి వచ్చాను — రంగనాయకి సమక్షము నుంచి, బయటకు. కాని, ప్రాకారము మలుపు తిరిగానో లేదో, చిత్రము, నాకండ్ల ఎదుట ప్రత్యక్షమైనది ఒక దివ్యమంగళ విగ్రహము — అదేమి మాయయో, అచ్చంగా దేవి ధరించినటువంటి కనకాంబరపు పట్టు చీరే, ఆకంఠమాలలే, తీర్చి దిద్దిన నాసికకు అటువంటి అడ్డబాసే, అన్నిటికంటె మరీ చోద్యము: అటువంటి వెడల్పైన మువ్వల వడ్డాణమే — ఎవరో యాత్రికురాలు! ఆమె దేవి సమక్షమునకు వస్తున్నారు, నేను ఆరాధించి వెళుతున్నాను. నసుచూసి, పరమ సాత్వికభావ ముప్పతిల్లే చిరునవ్వు నవ్వి, ఆమె గుడిలోకి వెళ్ళిపోయారు. ఎందుకో, ఆమెకు ''మంగళము'' అనే పేరు పెట్టుకున్నాను, నేను, నా మనస్సులో. తరువాత, కొన్ని ఏండ్ల తర్వాత నేను రచించిన ''వడ్డాణము'' అనే కథలో ఈ ''మంగళము'' ప్రధానపాత్ర వహిస్తుంది.

ఇది ఒక విచిత్రమైన అనుభవమే! మనము చూచిన ఒక క్షణిక దృశ్యము అలా మనోవీధిని, మన అంతరంగంలో, శాశ్వతంగా నిలచిపోయి ఎంతోకాలం తరువాత, కావ్య వస్తువుగా అతి తీవ్రముగా తాండవిస్తుంది. నా ''వడ్డాణము'' కథ నిజంగా ఒక వడ్డాణమును గురించే! ''సుకుమార్'' అతి సుకుమారవంతుడు. వెన్నవంటి మనస్సు గలవాడు. ప్రేమ మధువు అతని జీవితము. అందువల్లనే, అతను చాలా బాధ పడతాడు. అతను ప్రేమించి, సర్వమునూ ధారపోసిన ''కనకము'' అతని అపూర్వమైన ప్రేమ అంతస్సును అందుకోలేకపోతుంది — అందుకో ప్రయత్నించడముకూడ, అమె నైజము లేదు కాబట్టి. తన మనుగడకే కారణము స్నేహము అత్యవసరముగా పరిగణిస్తూ వచ్చిన సుకుమార్‌ను ఆమె ఉదాసీనత చాలా గాయపరుస్తుంది. తీవ్రమైన మనోబాధతో పరితపిస్తున్న సుకుమార్ తండ్రి ఆదేశము ప్రకారము తన ప్రాణస్నేహితుడైన 'సంపత్'ను చూడడానికి శ్రీరంగము వస్తాడు. లోకోత్తర స్నేహము సుకుమార్, సంపత్‌ల స్నేహము. దేహములు వేరైనా వారిద్దరి ఆత్మలూ ఒక్కటే! ఆ సంపత్ భార్యే మంగళము. స్త్రీకి ఉండవలసిన లావణ్యమూ, సుగుణ సంపత్తీ, సౌశీల్యమూ, అపరిమిత సానుభూతి రాశిగా అవతారము దాల్చాయి నా మంగళములో. సుకుమార్ శ్రీరంగము వచ్చేసరికి సంపత్ వూళ్ళో ఉండడు. సుకుమార్ మొదట రంగనాయకిని దర్శించి, తర్వాతనే వస్తాడు, సంపత్‌ని చూడడానికి. రంగనాయకిని సేవిస్తున్నప్పుడే సుకుమార్, దేవి సమక్షానవే, మంగళాన్ని మొదట చూస్తాడు. అత డామెను చూచి ఉండలేదు ఇదివరకు, సంపత్ ద్వారా ఆమెను గురించి విని ఉన్నా. దేవి సమక్షాన ఉండగా, రంగనాయకి ధరించిన అలంకరణే, మంగళాన్ని అలంకరించి ఉండడమూ, ఆ వడ్డాణమే ఈ భక్తురాలూ ధరించడమూ సుకుమార్‌ను ఆశ్చర్య నిమగ్నుని చేస్తుంది. విభ్రాంతుడై అపరిచితవైపు అలా చూస్తూ ఉండిపోయిన అతని గురించి ఆమె కినుక వహించదు. అతని చూపులలోని పవిత్ర భావాన్ని ఆమె అర్థము చేసుకుని అతి సాత్వికమైన చిరునవ్వు ప్రసరిస్తుంది, అతనిపైన. ఆ చిరునవ్వును అతను తన హృదయాంతర హృదయంలో పదిలపరచుకోడానికి కళ్ళు రెండూ గట్టిగా మూసుకున్న నిమిషంలో ఆమె ఆ ప్రదేశం నుంచి వచ్చివేస్తుంది. మరునాడు ఉదయము సంపత్ ఇంటికి వచ్చిన సుకుమార్‌కు వారింటి మధ్య హాలులో ప్రత్యక్షమవుతుంది మంగళము — సుకుమార్ ప్రాణస్నేహితుడైన సంపత్ భార్యగా! తలంటుకోబోతున్న ఆమె తన వడ్డాణాన్ని మెళ్లో వేసుకుని ఉన్నది. తనూ, చిన్నప్పుడు వాళ్ళ అమ్మ వడ్డాణాన్ని తన మెళ్లో వేసుకునేవాడు. తన తల్లి చనిపోయేముందు, వణికే చేతులతో, అతని మెళ్ళో అమర్చింది ఆమె వడ్డాణాన్ని. ఇది ఎప్పటికీ మరచిపోలేదు సుకుమార్. భర్త వూళ్ళో లేకపోయినా, సుకుమార్‌కూ, తన భర్తకూ ఉన్న అవినాభావ సంబంధమైన అపురూప స్నేహభావాన్ని గురించి తెలిసిఉన్న మంగళము సుకుమార్‌ని ఆదరించి అతిథి సత్కారము చేస్తుంది, అతనిని వారింటనే ఉండమని పట్టుబట్టి. మిక్కిలి సంస్కారవంతురాలైన మంగళము, మాటల సందర్భాన, సుకుమార్ జీవిత ఉదంతము తెలుసుకుని అతనియెడ అపరిమితమైన సానుభూతిని ప్రకటిస్తుంది. ఈ సానుభూతివల్ల ఆమె సుకుమార్‌కు మరింత సన్నిహితమవుతుంది, వారిద్దరి మధ్య ఒక గొప్ప స్నేహము అవతరిస్తుంది. ఒక విచిత్ర సన్నివేశంలో మంగళము సుకుమార్ పీడిత హృదయానికి కొంత శాంతి నిచ్చే ఉద్దేశ్యంతో, అతని తల్లి స్థానాన్ని అందుకో యత్నిస్తుంది! సుకుమార్ ఆమె యెదుట మోకరిల్లి, తన కన్నీటితో ఆమె వడ్డాణానికి అభిషేకము చేస్తాడు. ఆ సమయానికి సంపత్ అక్కడకు రాగా, మానసికంగా ఇంకా పూర్తిగా పరిణతికి చెందని సుకుమార్ తాను ఏదో తప్పు చేశాను అనే భావంతో సంపత్తూ, మంగళమూ అతనిని మిక్కిలి ప్రేమతో పిలుస్తున్నా, వినిపించుకోక అక్కడనుంచి పారిపోతాడు...... తరువాత తరువాతగాని తెలియదు అతనికి సంపత్తూ, తానూ, మంగళమూ ఒకే ఆత్మ యొక్క భిన్న స్వరూపములని.

ఈ కథలో పురుషునికీ పురుషునికీ మధ్య గాఢమైన స్నేహము ఎంత గొప్పగా వర్ధిల్ల గలదో పురుషునికీ స్త్రీకీ మధ్యకూడా అంతటి గాఢమైన స్నేహమూ వర్ధిల్లడానికి అవకాశం ఉన్నదని నిరూపింప యత్నించాను, నేను. కాని, ఒక పురుషునికీ, ఒక స్త్రీకీ మధ్య ఇలాంటి స్నేహము ఉండాలి అనే ఆశయము నేను క్రొత్తగా కనిపెట్టినది కాదు. ఈమధ్య భవభూతి ఉత్తర రామచరిత్ర చదువుతుంటే చూచాను: జనక మహారాజా కౌసల్యను గురించి అంటాడు: ''నా ప్రియసఖి కౌసల్య'' అని. ఆ మహారాజా దశరథుని దేవేరిని ''నా స్నేహితురాలు, కౌసల్య'' అనడము నన్ను చాలా చాలా ఆనందింపజేసింది!

o o o o

దేవాలయాధికారుల వద్ద సెలవుతీసికొని చాలా రాత్రి వేళ నేను కావేరినది ఒడ్డుకు వచ్చాను. ఒక్కడనే పుచ్చపువ్వులా విరుస్తున్న వెన్నెలలో. మాఘ పౌర్ణమి. నిండు చంద్రబింబము నూటిగా నావైపే చూస్తున్నట్టు భ్రమ. అంతేగాక మా తల్లిగారు పరమపదించినది మాఘ పౌర్ణమి. అందుచేత ఆ మాఘపౌర్ణమి చంద్రబింబాన్ని చూచినపుడల్లా చంద్రబింబములోంచి మా అమ్మ నన్ను పలకరిస్తున్నట్టు అనిపిస్తుంది నాకు...

ఒక పదిహేను ఏండ్లక్రితము ఈ చంద్రబింబాన్నే చూచాను నేను హరద్వారములో గంగానదిలో, ఇప్పుడు మళ్ళా చూస్తున్నాను కావేరీ పావన పరిసరములో. ఆ గంగానదే ఈ కావేరి. ఆ చంద్రుడే ఈ చంద్రుడు. ఆ 'నేనే' ఈ 'నేను'. కాని, అప్పటికింకా నా జీవితప్రాంగణములో నా ఆరాధ్య దేవత, నా సుగుణాలరాశి జన్మతరియింపజేసే నా మొదటి ప్రేమరాణి. నా ''అప్రాప్తమనోహరిణి'' ఇంకా అడుగుపెట్టి ఉండలేదు. హరద్వారములో గంగానదిలో పూర్ణచంద్రుని చూచినప్పుడు ఒక్క మా అమ్మ ముఖమే కనిపించినది ఆ బింబములో, ఇప్పుడు కావేరి జలములో చిందులాడే పూర్ణచంద్రునిలో అమ్మబొమ్మప్రక్కనే అంత ప్రకాశవంతంగా, అంత లావణ్యవంతంగా ఆ అందాల రాశి బొమ్మ. హరద్వారములో నా హృదయములో అమ్మలేని బెంగ వున్నా అది హృదయాన్ని డొల్లుకుపోయే బాధ కాదు. ఇప్పుడు ఈ కావేరి ఒడ్డున చంద్రబింబాన్ని చూస్తూంటే భరించరాని ఒంటరితనముతో నా లోలోపలి శోకాలు కలియబెట్టి, ఏకధారగా కన్నీరు స్రవిస్తుంది నా కన్నుల ముందు నిలచిన ''ఆమె'' ఆకారాన్ని చెరిరింపజేస్తూ.

ఈ బాధ ఎప్పటికీ ఇలా వుండవలసిందే! ప్రేమికులు చెల్లించే విధాయకమైన పన్ను ఇది. ఎటువంటి ఈ కన్నీటిని ఎవరూ ఏమీ చెయ్యలేరు, అంతే!

o o o o

తిరుచ్చినాపల్లి రేడియో కేంద్రములో తొలి రోజులలోనే ప్రసారమైనది నేను రచించిన 'కర్ణ, కుంతి' అనే తమిళ రూపకము. ఈ నాటకము, రవీంద్రుని రచనను అనుసరిస్తూ ''తమిళభాషకు నూతన అలంకారముగా రాణింపబడినది. ఇదివరకు తమిళములో ఇటువంటి నాటికలు లేవు'' అని తెలుగు వారా నాకు సాయముచేస్తున్న పండితుడు అయ్యంగారు పెరుమాళ్ కోనార్ అన్నారు. కాని నా రచనలో తమిళమున విల్లిపుత్తూర్ మహాకవి రచించిన భారత భాగాలనూ ఉపయోగించాను. కథాప్రారంభమునా కుంతీదేవి సంభాషణలోనూ, కర్ణుని ప్రత్యుత్తరములోనూ మిక్కిలి రసవంతమైన విల్లిపుత్తూర్ భారత పద్యములు కొన్ని ఉంచాను. ఈ పద్యములు చాలా అందంగా వుంటాయి. పదకతో ఒక చక్కని ఉద్వేగముంటుంది. మనము సాధారణముగా వింటూన్న వాడుకభాష, తమిళానికీ, గ్రంథస్థమైన ఈ తమిళభాషకీ చాలా తేడా వుంటుంది. విశేష పరిశ్రమవలన నాకు ఈ గ్రంథస్థ తమిళభాషతో బాగా పరిచయమై నాకు ఆ భాష అంటే ఎంతో ప్రీతి కలిగినది. క్రమక్రమంగా తమిళులకు ఆశ్చర్యజనకంగా కనిపించే ఎన్నో ఎన్నో నూతన భావాలను నేను వారి ఈ గ్రంథస్థ తమిళభాషలో వ్రాయసాగాను నాటికలలో.

రేడియో స్టేషన్ తొలి రోజులు కాబట్టి నా నాటికకు తగిన పాత్రధారులను నేనే వెతుకవలసి వచ్చింది. మా డైరెక్టర్ గోపాలన్ సలహా ప్రకారము శ్రీరంగపు హెడ్‌మాస్టర్ కుటుంబానికి చెందిన మంచి సంస్కారవంతురాలైన ఒక అమ్మాయిని 'కుంతి' పాత్రకు నిర్ణయించాము. కాని తీరా ఆమె తన పోర్షన్‌ను చదివి ముగించేసరికి నాకు తోచింది, ఆమె ఎంత చదువుకున్నదైనా ఈ పాత్రను నిర్వహింపగల శక్తి ఆమెకు లేదని. అందువలన నాటకమునకు ఉపోద్ఘాతముగా చెప్పవలసిన మాటలు చెప్పడానికిఆమెనునియమించి'కుంతి'కై

(మిగతా 6 వ పేజీలో)



భారత రాజకీయాలు —4

ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజల పాత్ర నిర్వహణ

ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య

(గత ఆదివారం సంచిక తరువాయి)

మన రాజ్యాంగమందు ప్రజలు వహించవలసిన పాత్రను సక్రమముగ వహించుచున్నారా అన్న విషయమును పరిశీలించవలసియున్నది.

దేశములో జరుగుచుండు రాజకీయవ్యవహారములను ఉత్సాహముతో పరికించుట, వాటి అర్థమును అవగాహనచేసుకొనుట, వివిధ రాజకీయపక్ష కార్యక్రమములను విమర్శించుట, ప్రజాస్వామ్య మూలసూత్రములను గౌరవించుట, వాటికి విరుద్ధముగ ప్రవర్తించువారిచర్యలను తీవ్రముగ నిరసించుట — ఇవి ప్రజలు చేయవలసిన ముఖ్యమైన పనులు.

మనకు ప్రజాస్వామ్యము లభించి ఇప్పటికి ఎనిమిది సంవత్సరములైనది. ఈ మధ్య కాలములో ప్రజలు వారు చేయతగ్గపనులను ఏ విధముగ చేసిరో పూర్తిగా వివరించుట కిచ్చట అవకాశము లేకపోయినను కొన్ని ప్రధాన విషయములనుగురించి చెప్పుట అవసరము.

ప్రజాస్వామ్యముపట్ల ఉత్సాహము

ప్రజాస్వామ్యము మన దేశమునకు క్రొత్త విధాన మనియు, యుగ యుగములుగ నిరంకుశ ప్రభుత్వమునకు అలవాటుపడ్డ మనప్రజలు ఉన్నట్లుండి ప్రజాస్వామ్యరంగమందు ధరించవలసిన పాత్రను ధరించగలశక్తిగలవారు కాజాలరనియు అనేకులు చేసినట్టియు చేయుచుండు శుష్కయు విమర్శ నిరాధారమైనదని ఈ ఏడెనిమిది సంవత్సరముల మనదేశచరిత్ర స్పష్టపరచుచున్నది. ఈ మధ్య కాలమున రెండు సాధారణ ఎన్నికలు అనేకములైన ఉపఎన్నికలు జరిగినవి. ప్రజలు రాజకీయరంగమందు ఉత్సాహము కలవారా, లేదా, వాటిని విచక్షణతో పరికించు శక్తిగలవారా లేదా అన్నదానికి ఎన్నికల విషయములో వారి ప్రవర్తనము ఒక దాఖలాగా వున్నది. ఎన్నికల అన్నిటియందును మన ప్రజలు అమితోత్సాహముతో పాల్గొనిరి. మొత్తముమీద కక్షల మత తత్త్వములను ప్రతిపాదించు అభ్యర్థులను సమర్థించక రాజకీయదృష్ట్యా పనిచేయగలరన్న నమ్మకమువున్నవారిని శాసనసభలకు ఎన్నుకొనిరి. ఎన్నికలకాలమందును, తత్పూర్వము జరిగిన సమావేశాదులందును వారు శాంతికి భంగకరముగాక ప్రవర్తించిరి. నాలుగైదు శతాబ్దములుగ ప్రజాస్వామ్యమునకు అలవాటుపడిన దేశములలోని ప్రజలు చూపుచుండు ప్రాజ్ఞతకంటె మనవారు చూపిన ప్రాజ్ఞత ఏ అంశమునకూడ తగ్గియుండలేదు. దీనినిబట్టి ప్రజాస్వామ్యయంత్రమునునడుప ప్రజలు నడపలేరన్న అవాదము కొంతవరకు నిరాధారమని స్పష్టమగుచున్నది.

ఇదిగాక ఈ సందర్భములో మరికొన్ని విషయములను గుర్తించుటకూడ అవసరము. ప్రపంచములో గత రెండువందలసంవత్సరములవరకు అన్నిదేశములందును నిరంకుశప్రభుత్వ మొక్కటే ప్రబలియుండెను. అందుచేత మనదేశమువలె ఇతరదేశములందుకూడ ప్రజాస్వామ్య మనునది ప్రజలకు క్రొత్తగా వుండెను. ఈ క్రొత్తదనము మనదేశమునకు మాత్రమే ఎదుర్కొన్నసమస్య గాదు. ఆదేశములోనివారు క్రమక్రమముగా ఈ విధానము నుపయోగించుటకు సమర్థులైనట్లే మనముకూడ సమర్థులము కాగలము. ఇంతేగాక మనదేశములో కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వములు ప్రాచీన మధ్య యుగములందు నిరంకుశరూపము ధరించియుండినను, గ్రామపరిపాలనము ప్రజాస్వామ్య సిద్ధాంతము ననుసరించియుండుటయేగాక అనేకవ్యవహారములను ప్రజలు ప్రభుత్వముతో నిమిత్తము లేక స్వయముగ నిర్వహించుకొనుచుండిరి. ప్రభుత్వములు చేయు శాసనములకన్న కులాచారములకే ఎక్కువప్రాధాన్య ముండెను. కులపెద్దలద్వారా వివాదములను పరిష్కరించుకొనుట వారనుసరించుచుండిన మామూలుపద్ధతి. వారివారి వ్యవహారములను వారే పరిష్కరించుకొనుట ప్రజాస్వామ్యమున కొక ప్రధానలక్షణము. దీని కంతకును అలవాటుపడిన మన ప్రజలు ప్రజాస్వామ్యమునకు పూర్తిగ క్రొత్తవారనుట సమర్థింప దగిన విషయము కాదు.

ఒక ఆక్షేపణకు సమాధానము

దీనితోపాటు మనవారి పాత్ర నిర్వహణమును గురించి మరియొక ఆక్షేపణగూడ పలుమారు వినబడుచున్నది. మనలో వర్ణమును బట్టియు, జాతినిబట్టియు, కులమునుబట్టియు తరతమ భేదములేర్పడి యున్నవనియు, జాతి మత వర్ణకుల భేదముల బట్టి మానవుల అర్హతానర్హతలను మనము నిర్ణయించువార మనియు, మానవుల సమత్వమే మూలసూత్రముగనుండు ప్రజాస్వామ్య విధానమును మన మనుసరింపగలుగుట మన సాంప్రదాయమున కంతకు విరుద్ధ మనియు, పైకి ప్రజాస్వామ్యవిధానము ననుసరించువారివలె మన మగుపడినను వాస్తవములో మన ఎన్నికలు ఉద్యోగములు రాజకీయ ప్రయోజనముల పరికరములు మొదలైనవి జాతిభేదమునుబట్టియే జరుగుట తప్పదని ఆక్షేపించుచూ అనేకు లున్నారు. ఇదికూడ సమంజసమైన ఆక్షేపణ కాదు. ఇందు రెండు మూడు లోపము లున్నవి. జాతి భేదములు ఇప్పటివి కావు. ఇవి అనాదిగ మనదేశమందున్నవి. ఇవి అంతరించినగాని ప్రజాస్వామ్యము దుస్సాధ్య మన్న వాదమే నెగ్గినయెడల ఎన్నటికిని ప్రజాస్వామ్యము సాధ్యముకాదనియే చెప్పవలసివచ్చును. ఇదికాక ఈ భేదములను పోగొట్టుటకు ప్రజాస్వామ్యమే ప్రధాన సాధనము. ఇదివరలో దీనిని మన ముపయోగింపలేని కారణమున ఈ భేదములు దేశమందు మరింత లోతుగ పాతుకొని పోవుట జరిగెను. ప్రజలందరు సమానహక్కులు గలవారనియు, అందరికి ఎన్నికలలో పాల్గొనుటకు అవకాశ మున్నదనియు, అన్ని ఉద్యోగములకు గౌరవస్థానములకు అందరు అర్హులనియు రాజ్యాంగవిధానము ప్రతిపాదించుట మూలమున వెంటనే గాకపోయినను కొద్దికాలములో ఈ భేదములు ఎంతవరకు అంతరించుటకు సాధ్యమో అంతవరకు అంతరించగలవు. ఇప్పటికే జాతినిబట్టి అర్హతానర్హతలను నిర్ణయించుట తగ్గుముఖములోనికి వచ్చినది. స్వార్థపరత్వము పూర్తిగ లోపించి సమాజశ్రేయస్సుకొరకే పనిచేయు మనోభావము పూర్తిగ ప్రజలలో వ్యాపించినగాని, ప్రజాస్వామ్యము ఆచరణయోగ్యము కాదను వాదములోను, ధనికులు దరిద్రులు అను వర్గభేద మంతరించిన గాని ప్రజాస్వామ్యమునకు అవకాశము లేదను కమ్యూనిస్టువాదములోను ఎట్టి సత్యము లేదో ఈ వాదములోకూడ అట్టిసత్యమే లేదు. ఈ వాదములన్నియు నిరంకుశత్వమును, అల్పసంఖ్యాకుల ప్రభుత్వమును సమర్థించుటకు చేయబడునట్టివి. ప్రజలందరికి రాజకీయములలో పాల్గొనె హక్కు ఉన్నప్పుడే దానిని వారు వినియోగించుకొని కృత్రిమకల్పితములగు భేదములను నిర్మూలించుకొనుచు తరుగుదురు.

ప్రజల పరిజ్ఞానము

మరొక దురభిప్రాయమునుకూడ ఈ సందర్భములో తొలగించవలసిన అవసర మున్నది. వివిధ రాజకీయ పక్షములు ప్రతిపాదించు తత్వములలోని లోటు పాటులను వారు సమర్థించు కార్యక్రమములలోని క్లిష్టసమస్యల గుణదోషముల గ్రహించుటకు కావలసిన పరిజ్ఞానము అక్షరాస్యులుకాని మన సామాన్యప్రజలకు లేదనియు, అందుచేత వారు రాజకీయములను అర్థముచేసుకొనక గ్రుడ్డిగ్రుడ్డిగా ప్రవర్తించవలసినవారే గాని, రాజ్యాంగమందు ఎట్టిపాత్రము వహించుటకు సమర్థులు కారనియు అనేకులు చెప్పుచుందురు. ఇదికూడ ఆధారసహితమైన ఆక్షేపణ కాజాలదు. అక్షరాస్యతకును, రాజకీయవ్యవహారముల నవగాహనము చేసుకొనగల శక్తికిని దగ్గరసంబంధము లేదు. ప్రపంచానుభవమువలననే ఈ శక్తి ఎక్కువగ లభించుచున్నది. ఇదిగాక ప్రజలందరు అన్నిరాజకీయ వ్యవహారములను, వాటిలోని లోటుపాటుల నన్నిటిని పూర్తిగ అవగాహనము చేసుకొనవలసిన అవసరములేదు. ప్రజలలో ఒక్కొక్కవృత్తిని అనుసరించువారికి ఒక్కొక్కవిధమైన వ్యవహార పరిజ్ఞాన ముండుట చాలును. రైతులకు వ్యవసాయమునకు సంబంధించి పరిపాలకులుచేయు శాసనములు ఏలాటివో తెలుసుకొనుట అవసరము. ఎగుమతులు దిగుమతులు గురించిన శాసనముల వాటి పరిపాలనా విధానము తెలిసికొనుట విదేశ వ్యాపారముచేయు వర్తకులకు అవసరము. తక్కినవారి కంతటి అవసరము లేదు. వీటిని తెలుసుకొనుటకు కావలసినది అక్షరజ్ఞానము కాదు. ఆయా వృత్తులలో అనుభవముండిన చాలును. అట్టి అనుభవమును సహాయముచేసుకొని శాసనముల గుణదోషములను పరిశీలించి, తమ ఇబ్బందులను అధికారులకు తెలియజేయగలిగినయెడల ప్రజలు నిర్వహించవలసినపాత్రము చక్కగ నిర్వహించుచున్నారని చెప్పవచ్చును. దీనికి ప్రత్యేకపాండిత్య మక్కరలేదు. నేర్పుతో వంటచేయువానికి పాకశాస్త్రజ్ఞానము అవసరము. చేసిన వంటకములు రుచిగ నున్నవో లేవో నిర్ణయించుటకును, ఆ నిర్ణయమునుబట్టి ఎవడు చక్కగ వంటచేయుచున్నాడో ఎవడు చేయుటలేదో విమర్శించుటకును శాస్త్రజ్ఞాన మక్కరలేదు. భోజనముచేయువారందరు దీనికి సమర్థులు. పాడిన సంగీతము శ్రావ్యముగ నున్నదీ లేనిదీ చెప్పుటకు సంగీతశాస్త్రజ్ఞాన మవసరము లేదు. విన్నవారందరూ దీనిని చెప్పుట కర్హులు. రాజకీయముల విమర్శించుట యనిన ఇట్టి దనియే గ్రహించవలసి యున్నది. పరిపాలకులు చేయు పనులను చక్కగ చేయుటకు అనేక శాస్త్రముల జ్ఞానము, అర్థికశాస్త్రము, రాజ్యాంగశాస్త్రము, ఆరోగ్యశాస్త్రము, మొదలైన నవాటియొక్క జ్ఞానము అవసరమే. కాని వారుచేసినపనులు లాభకరములుగ నున్నవా లేదా అను ప్రశ్నకు సమాధానము చెప్పుటకు ఎట్టి శాస్త్రజ్ఞాన మవసరము లేదు. అనుభవమునుబట్టి ప్రజలందరు దీనికి సమాధానము చెప్పగల స్థితిలో ఉన్నారు. ఇంతేగాక పరిపాలకులకంటె దీనికి జవాబుచెప్పుటకు వారికి ఎక్కువ సామర్థ్య మున్నది.

తమతమ వృత్తులకు సంబంధించిన వ్యవహారములను అర్థము చేసుకొని, ప్రభుత్వమునుండి తాము అపేక్షించు సంస్కరణము లెట్టివో అధికారులకు తెలుపుటకుగాను దేశములో అనేకసంఘములు, వర్తకసంఘములు, కార్మికసంఘములు రైతుసంఘములు స్థాపింపబడి యున్నవి. ఇవి అన్నియు ప్రజల రాజకీయచైతన్యమునకు చిహ్నములు. కొన్నివర్గములవారు, కొన్ని వృత్తులను అనుసరించువారు ఈ విషయములో వెనుకబడియుండవచ్చునుగాని వారుకూడ ఇతరులు చేయు కృషినిచూసి, గుణపాఠముల నేర్చుకొని, సంఘములుగ ఏర్పడి, రాజకీయవ్యవహారములందు పాల్గొనువారు కాగలరు.

ప్రజాస్వామ్య మనునది ఒక ఉద్యమము. అది పరిపక్వమైన ఫలము కాదు. పరిపక్వములైన ఫలములను సంపాదించుట కది ప్రధానసాధనము. దానిమూలమునమన ముద్దేశించినఫలములన్నియు మనకు సత్వరముగ లభించలేదన్న కారణమున దానిని త్యజించి సాధనాంతరమునకై వెదకుట ప్రాజ్ఞత కాదు.

కనుక మొత్తముమీద మన దేశములోని ప్రజలు రాజకీయ రంగమందు వారు నిర్వహించవలసిన పాత్రను ఇప్పటివరకు తృప్తికరముగనే నిర్వహించిరనియు, ప్రాచీన సాంప్రదాయములు, కులభేదములు, అక్షరజ్ఞాన లోపము మొదలైనవి వారి పాత్రనిర్వహణములో గొప్ప ప్రతిబంధకములు కావనియు ఈ వివరణవలన స్పష్టమగుచున్నది.

కాని, ఇంతమాత్రముచేత దేశప్రజల పాత్రనిర్వహణములో ఏలాటిలోపములు లేవా? అని ప్రశ్నవేయువారు అనేకులుందురు. వారి ప్రశ్నకు కూడ సమాధానము చెప్పవలసి యున్నది.

మన రాజకీయ రంగమును పరిశీలించినయెడల ప్రజలపాత్ర నిర్వహణలో రెండు ప్రధానమైన లోపములు కనిపించుచున్నవని చెప్పవచ్చును.

ప్రధానములైన లోపములు

మొదటి లోపము ఒక విధమైన తొందరపాటు. ఇది ప్రపంచచరిత్రకు సంబంధించిన జ్ఞానము వారికి లేనందువలనే కలుగుచున్నది. ఏ విప్లవకరమైన పరిణామములకు దారితీయునది యుగయుగాలే గానిసినిగురించి ఇచట ప్రస్తావించవలసి యున్నది.

మనము దీర్ఘకాలము నిద్రించియుండి హఠాత్తుగ మేలుకొనినవారిస్థితిలో మున్నాము. మనము నిద్రించుచుండినకాలములో కొన్నిదేశములందు విప్లవాత్మకమైన మార్పులు జరిగి, వాటిలోని ప్రజలు వారి సిరిసంపదలను సౌభాగ్యములను ఎన్నోరెట్లు ఎక్కువ చేసుకొన్నవారైరి. హఠాత్తుగ నిద్రనుంచి లేచినానే వారి సిరిసంపదలను, వారనుభవించు సౌఖ్యములలోను కలిగిన విప్లవాత్మకమైన మార్పు మనకండ్లకు గోచరించినది. దీనినంతను చూచి మనమేల వారికి ఇట్టిస్థితికి ఎందుకు రాకూడదు? వారు సాధించినదంతను మనము మాత్రము సాధించలేమా? మనము నిద్రించుటకు పూర్వం వారుకూడ మనవలెనే వెనుకబడి దారిద్ర్యబాధను, ఇతరబాధలను అనుభవించు చుండిన వారేగదా? మనము నిద్రించుచుండినకాలములో వా రెంత గొప్పసమార్పులను చేసుకొనిరి? అన్న భావము మనప్రజలలో వ్యాపించియున్నది. ఇంగ్లీషువారు, అమెరికన్లు, తక్కిన పాశ్చాత్యులు, జపానువారు ఈ సందర్భమున మన దృష్టిని ఆకర్షించుచున్నారు. ఈ విధముగ ఆకర్షింపబడుటలో ఏలాటిలోపమును లేదు. ఇది శుభసూచకమే. కాని దీని ఫలితముగ ఒక ప్రమాదకరమైన మనస్తత్త్వముకూడ బయలు దేరుచున్నది. ఇతరదేశములవలె సమస్తభోగభాగ్యములు సంపాదించి అనుభవించుట యను పని వేగేవముగ జరుగతగినదనియు, తగిన ప్రయత్నముచేసినయెడల వెంటనే మనము దీనిని సాధించగలమనియు ఒక విధమైన ఆవేశము ప్రజలలో వ్యాపించియున్నది. కొన్ని రాజకీయపక్షములవారు ఆ ప్రాబల్యమునకు దోహదము కల్పించుచున్నారు. అతిస్వల్పకాలమున మనము భూలోక స్వర్గమును సృష్టించుకొనగలమను భావము ప్రజలలో వ్యాపించియుండుట మన రాజకీయరంగములోని ఆందోళనకరమగు అంశములలో ఒకటిగ నున్నది.

పాశ్చాత్యదేశములలో ఆర్థికాభివృద్ధి ఒకటి రెండు దశాబ్దములలో జరిగినది కాదు. అది రెండు శతాబ్దముల నిరంతర కృషి ఫలితము. అట్టి దానిని మనము స్వల్పకాలములో సాధించగలమని యనుకొనుట రాజకీయముగ ఒక ప్రమాదమునకు దారితీయుచున్నది. "స్వరాజ్యం లభించి పండ్రెండు సంవత్సరము లైనది. కాని, ఇప్పటికికూడ మనకు దారిద్ర్యవిమోచన కాలేదు. మనకష్టములు తీరలేదు. దీనికంతకు మన పరిపాలనా విధానము, ఈ పండ్రెండు సంవత్సరములుగ పరిపాలనాధికారమును వహించినవారు కారణము. ఈ విధానములో ఏ సంస్కరణములు కూడ వెంటవెంటనే జరుగుట సాధ్యము కాదు. మార్పు లన్నియు కాలయాపనతో కూడుకొన్నవి. ప్రజలలో అధికసంఖ్యాకుల ఆమోదము లభించినగాని ఏలాటిమార్పులు జరుగుటకు వీలులేదు. ప్రజాస్వామ్యవిధానమును రద్దుచేసి నియంతృత్వ విధానమును అనుసరించినప్పుడే మనము వాంఛించిన స్వర్గము లభించగలదు. పాశ్చాత్యదేశములకంటె ఎంతో వెనుకబడియుండిన సోవియట్ రష్యాదేశము నియంతృత్వ విధానము ననుసరించియేకదా విపరీతమైన ఆర్థికాభివృద్ధిని సాధింపగలిగినది" అన్న నినాద మొకటి ప్రజలో అనేకులను ఆకర్షించుచుండుట ప్రజల పాత్రనిర్వహణమందు గమనింపదగ్గ లోపములలో ఒకటి.

యుగయుగములుగ మనల నావరించియుండు కష్టములన్నిటిని త్రుటికాలములో మనము తొలగించుకొనగలమని యనుకొనుటయే ఈ లోపమునకు మూలకారణము. ఇది సాధ్యము కానిపని. ఏదేశమందుకూడ ఇది జరుగలేదు. సోవియట్ రష్యాలో ఇది జరిగెనని చెప్పుటయు, చైనాలో ఈలాగు జరుగుచున్నదని చెప్పుటయు సత్యదూరములు. పాశ్చాత్యదేశములచరిత్రయు సోవియట్ రష్యాలో విప్లవము ప్రారంభముకాక పూర్వపు జార్లప్రభుత్వకాలమున జరిగిన పరిశ్రమాభివృద్ధిని సత్వరముగ సాధించు ప్రయత్నములో ప్రభుత్వమువారనుసరించిన కఠిన మార్గములు, వాటిమూలమున ప్రాణములకు స్వేచ్ఛకు కలిగిన అపారనష్టము — వీటికి సంబంధించిన చరిత్రయు ప్రజలకు తెలియని కారణమున వారికొందరతోకూడిన మనోభావమునకు గురియగుచున్నారు. ఈభావములో మార్పు రాని పక్షమున మనరాజకీయరంగములో ప్రజాస్వామ్యమునకు సంబంధించిన మూలసూత్రముల గురించి తీవ్రమైన వాదప్రతివాదములు బయలుదేరి విపరీతస్థితులకు దారి తీయగలవు.

ప్రజల పాత్ర నిర్వహణలో ఇంకొక లోపముకూడ ప్రవేశించియున్నది. దీని స్వభావమును తెలుసుకొనుటలో ఒక సాధారణ విషయము గుర్తింప దగియున్నది.

శాసనోల్లంఘన చర్యలు

అన్నికాలములందు, అన్నిదేశములందు సంఘములో అనేకలోపములు వుండుట తప్పదు. లోపరహితమైన సమాజమును కల్పించుట మానవుని శక్తికి మించిన కార్యము. మానవుడు అపరిపక్వుడును, అసంపూర్ణుడును అగుటచేత అతడు నిర్మాణముచేయు సమాజములు సంస్థలు అపరిపక్వములుగనే యుండును. ఒకలోపమును సవరించగనే మనకు అదివరకు గోచరించని ఇంకొక లోపము వ్యక్తమగును. గనుక మనము చేయతగ్గది మనకు కనుపించు లోపములను సరిదిద్దుకొనుచూ వెళ్ళుట.

ఈ సరిదిద్దుకొనుటలో, అనుసరించ తగిన విధానము ప్రజాస్వామ్య విధానమని స్వరాజ్యము లభించినతర్వాత రాజ్యాంగసభలో సమావేశమైన మననాయకులు నిర్ణయించి తదనుసారముగ మనరాజ్యాంగమును నిర్మాణముగావించిరి. ప్రజాస్వామ్యములో ఒక విశేషమేమన సమాజములో నుండు లోపము లేవైనను మనము తొలగించుటకు ప్రయత్నించునప్పుడు, అట్టి సంస్కరణముల యొక్క అవశ్యకతను, దానిమూలమున కలుగు ప్రయోజనములను ప్రజలందరికి విశదపరచి, వారి ఆమోదము లభించిన తర్వాత మనము వాంఛించిన సంస్కరణలను గావించుట. దేశములో మనము కోరుచుండిన సంస్కరణములు అంగీకారము వాటికి అవ్వరులు వారెందరో వుందురు. వారిని నిర్బంధించి వారి ఇష్టముల యాగీకరము తొలగించుటకు మారుగా వారితో చర్చలుగావించి, వారి వాదనలోని లోపములను వారు గ్రహించునట్లు చేసి వారిని సంస్కరణ పక్షమునకై పురికొల్పుకొనుటయే ఉత్తమమగు మార్గము. ఇది కొంత కాలయాపనతో కూడుకొన్నపని కావచ్చును. కాని ఇది శాశ్వతఫలము నిచ్చునది. తక్కువ బాధను కష్టనష్టములను కలిగించునది. ఇది జరిగినప్పుడు ప్రజలలో అత్యధిక భాగము సంస్కరణములవల్ల సుముఖులగుటయు, ఎన్నికలలో సంస్కరణాభిలాషులను అధికముగ నెన్నుకొనుటయు, అట్టివారు అధికారములోకి వచ్చి సంస్కరణములకు శాసనరూపం కల్పించి ఆచరణలో పెట్టుటయు సంభవించును. ప్రజాస్వామికములో సమాజమందుండు లోపములను సవరించుటయందు అనుసరింపదగిన మార్గమిదియే. ఇది శాంతి మార్గము. ప్రజలు ఇట్టి మార్గము నందు దృఢ విశ్వాసము గలవారై దీనిమూలముననే తమకు కావలసిన సంస్కరణము లన్నిటిని చేసుకొనుటకు సిద్ధపడినపుడు ప్రజాస్వామ్య విధానమందువారు నిర్వహింపవలసిన పాత్రను చక్కగా నిర్వహించుచున్నారని చెప్పుట తగియుండును.

కాని, ప్రస్తుతము మన దేశములో దీని కన్యథా అనేకులు ప్రవర్తించుచున్నారు. దేశమందు అల్లరులను లేవదీసి, శాంతి భద్రతలకు భంగము కలిగించి, ప్రజలను భయపెట్టి, ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చిపెట్టి తమ ఆశయములను సాధించుకొన ప్రయత్నించు చున్నారు. ఈ దౌర్జన్యము అనేక రూపముల ధరించు చున్నది. కార్మికుల వేతనములను వారికి కావలసిన ఇతర వసతులను వృద్ధిచేయు ఉద్దేశ్యముతోగాక, రాజకీయ ప్రయోజనముల సాధించుటకు వారిచేత సమ్మెలు చేయించుట, సర్వసాధారణమగుచున్నది. ఇప్పుడుండు ప్రభుత్వమును తొలగ ద్రోసి దాని స్థానమున అధికారములోనికి వచ్చు ఉద్దేశము ఈలాటి సమ్మెలు లేవదీయు నాయకులకున్నది. ప్రస్తుత మధికారమందుండువారు ప్రజలు ఎన్నుకొన్న వారనియు, వారి ప్రభుత్వము మన ప్రభుత్వమే అనియు, తిరిగి ఎన్నికలు జరిగి క్రొత్త ప్రభుత్వ మేదైన ఏర్పడు వరకు వారి ఆజ్ఞలను ఉల్లంఘించుట ప్రజాస్వామ్య సంప్రదాయములకు విరుద్ధమన్న మాట వీరు విస్మరించుచున్నారు. అధికారుల చర్యలనేకములు ప్రజలలో కొందరికి నచ్చనప్పుడు వారు వాటిని ఖండించి, అధికారులను శాంతి యుతముగ విమర్శించుట వారిహక్కు. విమర్శలను సాగించి ప్రజల అభిప్రాయములను తమవైపునకు త్రిప్పుకొని ఎన్నికలు వచ్చునాటికి తమ కనుకూలురైన అభ్యర్థులను ప్రజలెన్ను కొనునట్లు వారిని ప్రోత్సహించుట వారు చేయతగినట్టియు, చేయవలసినట్టియు పని. కాని, ఈ మార్గము ననుసరింపక ప్రాణ నష్టమును, ఆస్తినష్టమును కలిగించు దౌర్జన్య చర్యలకు దిగి ప్రభుత్వమునే స్తంభింప జేయుట సహింప తగని మార్గము.

శాసనోల్లంఘన రూపమున సమష్టి సత్యాగ్రహ సాధనము నుపయోగించి తమ వాంఛలను సఫలము చేసుకొను ప్రయత్నములోకూడ కొందరు ప్రజలున్నారు. ప్రజలకు నష్టకరము లగు శాసనములను రద్దుచేయుటకును, లాభకరములుగ నుండువాటిని చేయుటకును ప్రజాస్వామ్యములో శాంతియుతమార్గ మొకటియున్నప్పుడు దాని ననుసరింపక సత్యాగ్రహసాధనము ననుసరించుట దౌర్జన్యములోనికి దిగుటయే. ఇట్టిచర్యలు కొందరు గావించుటయు, వాటిని మరికొందరు ఆమోదించుటయు, తక్కినవారు వాటిని నిరసించుటకు బదులు ఎట్టి అభిప్రాయమును వ్యక్తపరచక తమ కెట్టి సంబంధమును లేనివారివలె ఉదాసీనులై ఉండుటయు, అశాంతికి, అరాజకమునకు, నియంతృత్వమునకు దారితీయును. ఇట్టిపరిస్థితులు దేశమందు తలయెత్తుట శోచనీయమగు విషయములలో ఒకటి. మన మనుసరింపతగ్గది ప్రజాస్వామ్యమా నియంతృత్వమా అన్నమూల విషయములో అభిప్రాయభేదము రాజకీయరంగమున ప్రవేశించియుండుట ఆందోళనకు కారణ మగుచున్నది.

మూలసూత్రమును గురించిన ఈభేదము ఇంకొకవిషయమునకూడ తలయెత్తియున్నది. మనదేశమంతయు ఒకే ప్రభుత్వము క్రింద వుండతగ్గదా లేక పాకిస్థాన్ విడిపోయినట్లు కొన్నిప్రాంతములు విడిపోవుటయా అన్న వివాదమును లేవదీయుచుండువారు అప్పటప్పట కనుపించుచున్నారు. ద్రావిడస్థానము కావలెనను వారు, సిక్కుస్థానమును అభిలషించువారు ఇట్టివారు. ఈయుద్యమములు ప్రస్తుతము బీజరూపమున ఉన్నవి. ఇవి అంకురించి వృద్ధిగాంచకుండునట్లు మన రాజకీయరంగము సరిదిద్దదగి యున్నది.

ఈ వివరణము యొక్క ప్రధానోద్దేశ్యము ప్రస్తుతము మనరాజకీయరంగమున పాత్ర వహించుచుండు అధికారవర్గమును, ప్రజలు వారివారి పాత్రను తృప్తికరముగ నిర్వహించు చున్నారాలేదా అని పరిశీలించుటయే. వారి నిర్వహణములో తృప్తికరములుగ నుండునాటికి దోహదపడునట్టియు, తృప్తికరములు కానివాటిని సంస్కరించుటయు మన కర్తవ్యము. కొన్ని అంశములలో వారి పాత్రనిర్వహణము తృప్తికరముగ లేదన్న కారణమున ప్రజాస్వామ్య విధానమును రద్దుచేసి, దానిస్థానే నియంతృత్వ విధానమును సృష్టించుటకు కోపదలచుట అంగీకార్యము కాదు.

జిజ్ఞాస సమితి ఆధ్వర్యంలో భారత రాజకీయ రంగ అవగాహనముకై జరిగిన అధ్యయన గోష్ఠిలో మొదటిరోజున చేయబడిన భారత రాజకీయ రంగ పరిశీలన అను ప్రసంగపు పూర్తి పాఠం.

ఆలిండియా రేడియో డైరెక్టర్ జనరల్ శ్రీ మాధుర్ అధ్యక్షతన జరిగిన మద్రాసు సంగీత అకాడమీ సదస్సులో శ్రీ మధుర మణిఅయ్యర్‌కు "సంగీత కళానిధి" బిరుదు ప్రదానం జరిగినప్పటి చిత్రం

ఉత్తరాంధ్రుల ఉద్యానవనం

రచన: అయ్యగారి విశ్వేశ్వరరావు

శ్రీకాకుళం జిల్లా సోంపేట, టెక్కలి తాలూకాల సముద్రతీర భాగాన్ని యిప్పటికీ ఉద్దానం అని పిలుస్తారు. ఉద్యానవనం అనే పదానికి వ్యావహారికంగా ఉద్దానం అని పిలవడం పరిపాటి. ఈ జిల్లా ఒరిస్సాకు సరిహద్దు. ఆంధ్ర ప్రదేశానికి ఆఖరిజిల్లా. ఇక్కడి ఆంధ్రుల్ని ఉత్తరాంధ్రు లంటారు. శ్రీకాకుళంనుంచి 'ఉత్తరాంధ్ర' అనే పేరుగల పత్రిక కూడా వెలువడుతుంది. పర్లాకిమిడి — బరంపురం కూడాపూర్వం ఉత్తరాంధ్ర దేశానికి చెందినవే. గిడుగు పిడుగు పర్లాకిమిడిని ఒరిస్సాలో చేర్చగానే ఒక్క క్షణం కూడా వుండకుండా తరలి, తెలుగు దేశానికి వచ్చే దాకా శాంతించలేదు. ఒరిస్సాకు సరిహద్దు కావడంవల్ల ఆంధ్రప్రదేశానికి చివరిజిల్లా అయిన యీ శ్రీకాకుళంలో ఓఢ్రులు — ఆంధ్రులు కూడా వుంటున్నారు.

ఈ సముద్రతీరాన్ని — తీర ప్రాంతాన్ని ఉద్యానవనం అనడంలో వుండే విశిష్టత యేదో గమనించాలి. ముఖ్యంగా చూడ ముచ్చటయిన సుందర సముద్రతీరం. మలబారు అందాల్ని చిందుతుంది. ఎత్తయిన కొబ్బరి గుబురులు — నయనానందకరంగా వుంటవి. ఎంత చూసినా వింతగా వుంటూ యింకా చూడాలనిపిస్తుంది. ఎంత మండు వేసవిలోనైనా సరే చల్లగా — ప్రశాంతంగా హాయిగా వుండే యీ ప్రాంతం ముందు నీలగిరి — ఊటీలు ఎందుకు? రకరకాల పూలమొక్కలు మొలుస్తాయి. కమ్మని సువాసనల్ని వెదజల్లే యీ ప్రాంతాన్ని తేలికగా వదలలేం. మంచిమంచి ఫలవృక్షజాతులు యీ నేలలో ఎదుగుతూంటవి. అదీకాక రసికులయిన జమీందారుల సంస్థానాలు యీ తీర ప్రాంతాలలో ఒకనాడు వర్ధిల్లి యీనాడు జమీందారీ రద్దుచట్టంవల్ల అస్తమించాయి. సోంపేట, బుడారిసింగి, తర్లకోట, మందసా వంటివి ఆ సంస్థానాలు. ఈ జమీందారుల విహారస్థలమైనదీ తీరం. ఉద్యానవనం అని ప్రసిద్ధి పొందిందని అనవచ్చు.

ఈప్రాంతాలలో చాలా కుగ్రామాలు వున్నాయి, పల్లెల్లా వున్నాయి. ఇచ్చట నివసించేవారు నిరాడంబర శ్రామికులు. కాయకష్టము, కర్షక జీవనము ప్రధానమని భావించిన పుణ్యశీలురు. కొన్ని ప్రాంతాలలో వుండే స్త్రీలను చూస్తే ఒకనాటి మునికన్యల పాలకం స్ఫురిస్తుంది. కట్టులో, బొట్టులో, పెట్టులో ఇంకా అధునాతన స్థితి వారిలో ప్రతిబింబించదు. చాలమంది నిరక్షరాస్యులు. ఇటీవల కొంత నయం.

ఎటు చూచినా జీడిమామిడి తోటలు,—పసందయిన పనస తోటలు—అందా లూరించే అరటి తోటలు — మధుర దృశ్యాల నింపే మామిళ్ళు, కులికించే కొబ్బరి గుబుర్లు, కోకిలమ్మల పాటలు, గోరువంకల కూతలు, పచ్చల చిన్నెల పిట్టల సన్నాయి రాగాలు. వారెవా! ఉద్యానవనం కాదామరి? నావ అందర్నీ దాటిస్తుంది కాని అది దాటదు. అలాగే కర్షకుడు అందరికీ ఆహారంతో ఆనందం యిస్తాడు — తన సంతోషాన్ని సర్వత్యాగం చేసికూడా. ఇంత సుందర ప్రకృతిలో లీనమైన హాలికులు — నాగరక ప్రపంచానికి దూరమై తేనేం. ఆనందం వారి సొంత సొమ్ము. ఆరోగ్యం వారికి అందుబాటులో వుంటుంది. మొత్తంమీద మనస్సు— మంచికీ, మర్యాదకీ ప్రాకులాడే జీవన భావన. మూఢ భక్తితో ముప్పు తెలుసుకోని మోటుజీవనం. నిజంగా హాయి, కపట రాజకీయాలకు దూరం కావచ్చు — మనసులో ఒకటీరు మాట మరోటీరు లేకపోవచ్చు — ఎంతటివారినైనా బుట్టలో పెట్టి ఖుషామత్‌చేసే టక్కరి మర్యాద తెలియకపోవచ్చు. విద్యావికాసంతో, వైద్య సౌకర్యాలతో, రవాణా పద్ధతులతో వెనుకబడి వుండవచ్చు, కాని, వారే ఆనందోపాసకులు. ఒకనాడు వెనుకబడినవారైనా, యీనాడు విశాలాంధ్ర వచ్చాక పురోగతి సాగిస్తున్న తెలుగు బిడ్డలు.

ఈ ప్రాంతీయుల్ని భయపెట్టేవి భల్లూకాలు! ఇవి బిగులు తిరుగును. చీకటి పడుతుండగానే కొండలలోంచి దుముకుతూ బయటపడతాయి. చీకట్లను చింపుకొని యిలా వచ్చే యీ భల్లూకాలు విచ్చలవిడిగా సంచరిస్తాయి. పిటికి జీడిమామిడి తోటలంటే మహాయిష్టం. అంతేకాదు, చెదపురుగులుండే పుట్టలన్నా మహా సరదా. మానవుడు యీ భల్లూకాలకు విరోధి. ఎదురయ్యాడా? యమలోకం.

వాడిగల గోళ్లతో ఒళ్లంతా చీల్చి పారేస్తాయి. మాంస కండల్ని పీకి పారేస్తాయి. చాలా బాధ పెడతాయి. వెంటనే చావలేడు. వెంటనే బ్రతకలేడు. భల్లూక బాధ అలాంటిది. కాగడాలకు, డప్పులకు బెదురుతాయి యీ భల్లూకాలు. ఉపాయంతో అపాయం లోంచి తప్పించుకొనడం చాలా మందికి తెలుసు. భల్లూకాలను వేటాడవచ్చు. భల్లూక వంశనాశనం చేయవచ్చు. కాని ధర్మచింత—పాపభీతి—దైవభీతిగల యీ ప్రాంతీయులైన ఆస్తికులు యీ జీవహింసను ప్రోత్సాహపరచరు. కొంతకాలం క్రితం కంచిలి ప్రాంతంలో ఒక భల్లూకాన్ని ఒకడు తుపాకితో కాల్చివేశాడట. ఆ భల్లూకం ప్రాణప్రయాణ సమయంలో దీనంగా ఒక ధ్వని చేసిందట. వెంటనే పేల్చిన వానిలో మార్పు, కొంతకాలానికి విపరీత మరణం. మరి కొంతకాలానికి అతని వంశ నాశనం! అంటారుమరి! నాటినుంచి యీనాటి వరకూ భల్లూకాలను బెదరిస్తారు. అంతేకాని వధించరు.

తమాషాగా యీ ప్రాంతాలలో ఒక చిన్న షికారు సాగించి చూడండి. సిటికాయలు అనబడే కొబ్బరి బొండాలు చౌకగా దాహశాంతి చేకూరుస్తాయి. రకరకాల అరటిపళ్లు ఇక్కడే దొరుకుతాయి. పెద్ద పెద్ద తొనలుగల పనసలు కావాలంటే యిక్కడే తీసుకోవాలి. కమ్మని వాసనలతో గుబాళించే జీడి పప్పులోని రుచి యీ ప్రాంతంలోనే అమ్ముడయింది. అవీయివి కాకుండా మంచి పుట్టతేనె లభిస్తుంది. ఈ తోటల సాగులేకాకుండా వరిపంట కూడా పండిస్తారు కొన్ని మెట్ట పైరులతో పాటు.

మామిడి పళ్ళ రోజులలో కంచిలి రైల్వే స్టేషను దగ్గర ఉదయమే నుంచోండి! కళ్ళు చెదిరి పోతాయి. రకరకాల మామిళ్ళు బళ్ళమీద గంపలతో దిగుమతి అవుతాయి. యీ పళ్ళు రైల్వే వేగనుల ద్వారా నాగరక ప్రపంచానికి సరఫరా అవుతూంటాయి. కొబ్బరిపీచు — కొబ్బరి యీనెలు — కొబ్బరికాయ కూడా ఎక్కువగా ఎగుమతి అవుతూంటాయి. జీడిపప్పు ఫ్యాక్టరీలు పలాసాలో — నౌపడాలో — తర్లకోట రోడ్డులో ఎక్కువగా వున్నాయి. ఇక్కడి జీడిపప్పును విదేశాలలో కూడా ఎన్నిక చేస్తారు.

ఈ ప్రాంతంలో విహరించడం మనోరంజకంగా వుంటుంది. ప్రకృతి రామణీయకతగల యీ సుందర ప్రదేశంలో పెరిగే ఫల వృక్షాలు ఎరువులు ఎరుగవు. అలాగే యీ ప్రాంతీయులు తరుచు అనారోగ్య పీడను ఎరగరు. టానిక్కుల మీద ఆధారపడి శరీరానికి బలం పోసుకోవాలనే బెంగ లేనివారు. వీరికీ దైవభక్తి జాస్తి. కొంతమంది మఠాధిపతులున్నారు. నౌపడలో లక్ష్మీనారాయణ మఠంవుంది. కంచిలో జగన్నాథ మఠం వుంది. ఇలాగే చాలా వున్నాయి. వీరి శిష్య ప్రశిష్య కోటితో యీ మఠాలు వర్ధమానంగా వున్నాయి. అటు జోరివంక — కుసుంపురం — బెజ్జిపుట్టి — కవిటి ప్రాంతాలలో విహరించినా యిదేవాతావరణం. ఇక్కడి గ్రామాలు మామిడి గుబురులలోంచి కొబ్బరి తోటలలోంచి దోబూచు లాడుతూంటాయి. ఈప్రాంతాలలో నివసించేవారు ప్రత్యేకంగా — కాళింగు లనబడేవారు. కళింగ దేశీయులు. వీరు ఆచార పరాయణులు. వైష్ణవులు. కుసుంపురంలోవుండే శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయము బెజ్జిపుట్టిలోవుండే శ్రీ చక్రపెరుమాళ్ స్వామి వారి ఆలయము చెప్పుకో దగినవి. మంచి ఉత్సవాలు వైభవోపేతంగా సాగుతాయి. ఈ ప్రాంతంలో వుప్పు ఓఢ్రులు కూడా ఉత్తరాంధ్రులతో కలిసిమెలిసి కాలక్షేపంచేస్తారు. తెలుగువారు ఒరియా భాష — ఒరియా వారు తెలుగు భాషను మాట్లాడు కుంటారు. చాలా పురాతనమైన స్మార్త బ్రాహ్మణులే అగ్రములుగా యీ ఉద్యానవనంలో కనిపిస్తారు. అనేక రకాలుగా యీ ఉద్దానం గ్రామాలు యింకా అభివృద్ధిలోకి రావలసిన అవసరం ఎంతయినా వుంది.

త్వరలో యీ ఉద్యానవనం పాత పెట్టేలు పడి అధునాతన నాగరక శిల్పానికి ఆటపట్టు కావడానికి అవకాశాలున్నాయి. తెలుగుబిడ్డ కిప్పుడిది వందనవనం!

వ్యాసపీఠం

సహకార వ్యవసాయం

రచన: ఆచార్య రంగా. పరుచూరి అనువాదం, జాస్తి జగన్నాథం.

నాగపూర్ కాంగ్రెసు తీర్మానాల అనంతరం సహకార వ్యవసాయ విధానంపై దేశంలో తీవ్ర వాదోపవాదాలు ప్రబలాయి. ప్రారంభంలో భూకమతాలపై గరిష్ఠ పరిమితినివిధించగా మిగిలినభూమిని పంచాయితీల పరంచేసి సహకార పద్ధతులపై వ్యవసాయం సాగించాలనికాంగ్రెస్ నిర్ణయించింది. ఈ నిర్ణయం బాగోగులటుంచి అసలు సహకార వ్యవసాయవిధానమే రైతులకు అన్నివిధాలా అరిష్టదాయకమనే వాదనలు కొందరు లేవదీస్తున్నారు.

సహకార వ్యవసాయం గురించి నాగపూర్ కాంగ్రెసు చేసిన తీర్మానంలోని ప్రధాన వివరాలివి.

గరిష్ఠ పరిమితికి పైబడి ఉన్న భూమిని పంచాయతీల పరంచేసి, సహకార వ్యవసాయం ప్రారంభించాలి. దీనికిగాను ప్రతి గ్రామంలో సహకార సంఘాలను ఏర్పరచాలి. ఈ సంఘాలలో భూమిలేని వ్యవసాయం కూలీలకుమాత్రమే సభ్యత్వం పరిమితంచేయబడుతుంది. ఇకమిగిలినభూములలో సహకార వ్యవసాయం ప్రవేశపెట్టేముందు దేశం అంతటా సేవాసహకార సంఘాలు ప్రవేశపెట్టాలి. రైతులకు కావలసిన విత్తనాలు, పనిముట్లు, ఎరువులు, మాత్రము ఈ సేవా సహకార సంఘాల ద్వారా అందుతాయి. మొత్తం ఈ కార్యక్రమాన్ని అంతా మూడేళ్లలో పూర్తిచేయాలి. భవిష్యత్తులో వ్యవసాయం సహకార విధానాలననుసరించి నిర్వహింపబడుతుంది. ఈ సహకార సంఘాలలో ఉన్న రైతులకు, ఇతరులకు సమాన హక్కులుంటాయి.

ఇవి నాగపూర్ కాంగ్రెసు తీర్మానంలోని ప్రధానాంశాలు.

1958 లో నాగపూర్‌లో కాంగ్రెసుపార్టీ పై నిర్ణయాన్ని తీసికొంది. కాని ఇంతవరకు భూకమతాలపై గరిష్ఠ పరిమితి చాల రాష్ట్రాలలో నిర్ణయించబడలేదు. ఈ పరిమితి ఎంత వరకు ఉండాలా అన్న విషయంపై వాదోపవాదాలు ఇంకా ఉంటూనే ఉన్నాయి.

సహకార వ్యవసాయ విధానం రైతులకేమాత్రం ప్రయోజనకరం గాదని ప్రతిఘటించేవారిలో రంగాగారు ప్రముఖులు.

సహకార విధానం రైతాంగానికేవిధంగాను ఉపయుక్తంగాదని, పైగా వారి స్వేచ్ఛను హరించివేస్తాయని, వారి కున్న స్వయం కల్పిత వృత్తిని నిర్మూలిస్తుందని రంగాగారు ఈ గ్రంథంలో వివరించారు.

సహకార విధానం వ్యవసాయరంగంలో పనికిరాదని ఆచార్య రంగాగారు స్థూలంగా ఈ క్రింది కారణాలు చూపించారు.

(1) సహకార వ్యవసాయ విధానం ప్రవేశపెట్టితే రైతుల స్వేచ్ఛ, హోదా నశిస్తుంది.

(2) భారతీయ రైతాంగ వ్యవస్థ దోపిడీ రహితమైంది. వారికున్న చిన్న కమతాలు వారి మనుగడకే అవసరం వీరు తమ మనుగడకే శాక స్వంత వ్యవసాయం చేసుకుంటూ ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్ర జీవన వృత్తిని చేసుకొంటున్నారు. కాబట్టి సహకార వ్యవసాయ విధానం ప్రవేశపెట్టితే రైతులు తమ స్వయం కల్పిత వృత్తిని పోగొట్టుకుని మామూలు కూలీలవుతారు.

(3) రైతులకు శ్రద్ధా సక్తులు, హోదా నశించటంవల్ల ఉత్పత్తి దెబ్బతింటుంది.

(4) భారీ వ్యవసాయం కంటె చిన్న కమతాల వ్యవసాయం లాభదాయకమైంది. సమర్థవంతమైంది. ఉత్పత్తిదాయకమైంది. భారీ వ్యవసాయంలో అధికార కేంద్రీకరణతో రైతులు స్వేచ్ఛను గోల్పోతారు. అధికారుల అవినీతి ప్రబలుతుంది.

(5) సహకార విధానం, భారీ వ్యవసాయ పద్ధతులవల్ల నిరుద్యోగం ప్రబలుతుంది.

సహకార వ్యవసాయానికి వ్యతిరేకంగా రంగాగారి వాదనల ప్రధాన సారాంశ మిది.

సహకార వ్యవసాయానికి బదులు రైతులకు మేలురకం విత్తనాలు, ఎరువులు, పనిముట్లు యంత్రాలు, విద్యుచ్ఛక్తి, ఋణాలు అందించేందుకు సేవా సహకార కేంద్రాలు ఏర్పాటు చేయడంఅవసరమేనని రంగాగారు ఒప్పుకొన్నారు. రైతుల వ్యవసాయ పద్ధతుల్లో జోక్యం గలుగజేసుకోకుండా ఉన్నంతవరకు ప్రభుత్వం ఏవిధంగా సహాయం చేసినా తప్పులేదని ఆయన వాదం. కాని రైతుల 'స్వయం కల్పిత వృత్తి'కి భంగం కలిగించేరీతిగా ప్రభుత్వ యాజమాన్యం క్రింద రైతులను నిర్బంధించి సమీకరించే విధానానికి ఆచార్య రంగాగారు తీవ్ర వ్యతిరేకులు.

కాని ఒక విషయం. నిర్బంధంగా సహకార వ్యవసాయ విధానం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం కాని అటు కాంగ్రెసు కాని చెప్పలేదు. కేవలం గరిష్ఠ పరిమితికి మించిన భూమిలోనే ప్రారంభంలో సహకార వ్యవసాయ విధానం ప్రవేశపెట్టాలని కాంగ్రెసు సూచించింది. మిగిలిన భూమిలో ఐచ్ఛికంగా సహకార విధానాన్ని ప్రవేశపెట్టాలనే కాంగ్రెసు తీర్మానించింది. సహకార సంఘాలలో అసలు నిర్బంధానికే తావులేదు. వ్యవసాయ రంగంలో సహకార సంఘాలు ప్రవేశపెట్టినా అంతే.

సహకార వ్యవసాయంపై ఈ గ్రంథంలో పేర్కొన్న అభిప్రాయాలన్నీ అంతకు ముందు రంగాగారు తమ ఉపన్యాసాలలోను, వ్యాసంలోను వెల్లడించినవే.

రంగాగారి వాదనలన్నింటిలోను రైతులు 'స్వయం కల్పిత వృత్తి' దారులని, భారతదేశంలోని వ్యవసాయదారులు తమ చిన్న కమతాలను తమ జీవనాధారాలుగా భావించి కృషిచేస్తున్నారని, సహకార వ్యవసాయం ప్రవేశపెట్టితే వీరిపుడు అనుభవిస్తున్న 'స్వేచ్ఛ', వారికున్న హోదా, శ్రద్ధాసక్తులు నశిస్తాయన్న వాదన చాలా ముఖ్యమైంది. భారీ వ్యవసాయం కంటె చిన్న కమతాల వ్యవసాయం లాభదాయకమైందని గ్రంథంలోని నిరూపించడానికి కొంతవరకు ప్రయత్నించారు.

కాని ప్రతి ఏటా ఋణ భారంలో కృంగిపోతూ, ఉన్నకొద్దిపాటి భూమును పోగొట్టుకొంటున్న కోట్లాది రైతుల కెంతవరకు ఆర్థిక స్వాతంత్ర్యముంది! సంవత్సరంపొడుగునాకుటుంబమంతా కష్టించినా తమ తిండికి, బట్టకు సరిపడని ఆదాయం పొందని రైతు 'ఆర్థికేతర ప్రయోజనాలను' కోరి భూమిని అంటిపెట్టుకొన్నాడా! లేక ఇతర విధాలా పనిపాటలు లేక భూమిపైనే ఆధారపడుతున్నాడా!

ఇలాగే చిన్న కమతాల వ్యవసాయం నిజంగా లాభదాయకమైనదేనా! సంవత్సరం పొడుగునా కుటుంబంలోని వారంతా వెచ్చించిన శ్రమకు తగిన ఫలితం రైతు పొందుతున్నాడా! శ్రమకు తగిన ఫలితం లేని వ్యవసాయం లాభసాటి వ్యవసాయం కాదు. భారతదేశంలోని చిన్న కమతాలలో చాలభాగం లాభసాటి కానివేనని రంగాగారు అంగీకరించారు. (పేజీ. 7) కుటుంబంలోని వారంతా చిన్న కమతాలపై వెచ్చించే శ్రమను పరిగణలోకి తీసికొని పంట విలువ అందు కనుగుణంగా ఉందా లేదా అని పరిశీలించాలి. చిన్న కమతాలపై కేంద్రీకరించి పనిచేసినంత మాత్రాన పంట హెచ్చినా శ్రమకు తగిన ప్రతిఫలం దక్కనప్పుడు అది లాభసాటి వ్యవసాయం అనిపించుకోదు. చిన్న కమతాల వ్యవసాయం లాభసాటి కానందునే రైతు కుటుంబాల ఆదాయాలు పెరగడంలేదు. పైగా ఋణబాధల్లు పెరుగుతున్నాయి. 1951 నాటికి వ్యవసాయదారులపై 900 కోట్ల రూపాయల అప్పులున్నాయి. ఆతరువాత 1956నాటికి 750కోట్లు ఋణాలు పెరిగాయి. దీనితో రైతులు తమకున్న కొద్దిపాటి భూములను పోగొట్టుకొంటున్నారు.

కాబట్టి రైతులకు నేడున్న స్వేచ్ఛ, ఇతర వర్గాలతో పోల్చినప్పుడు 'అపరిమితమైందేమీ' కాదు. అట్లే చిన్న కమతాల వ్యవసాయం లాభసాటి అని చెప్పడానికి కూడ వీలుకాదు. చిన్న కమతాల వ్యవసాయంపై రైతుల కుటుంబం వెచ్చించే అధిక శ్రమకు విలువకట్టకుండా, ఆ వ్యవసాయం బాగోగులు నిర్ణయించడం శాస్త్రీయం కాదు.

నేడు దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో ప్రధానమైంది. రైతుల జీవన ప్రమాణాలను పెంచడం. ఇది ఎలా సాధ్యం? సాంప్రదాయాలకు కట్టుబడి, మార్పులేని నేటి పద్ధతులు కొనసాగాలా! "సమాజంలోని ఉత్పత్తి సాధనాలలో మార్పులు తెచ్చి, తద్వారా సామాన్య ప్రజలలో నిద్రాణమైన సృజనాత్మక శక్తులను వినియోగించుకొని నూతన సమాజ నిర్మాణానికి కృషిచేయడం ప్రధానమా! ఏది మంచిదో, ఏది చెడ్డదో భవిష్యత్తు తేల్చుతుంది.

అనువాదం చాలా బాగుంది. అందరూ చదవాల్సిన గ్రంథమిది.

(ప్రాప్తిస్థానం: కిసాన్ బుక్ హౌస్, తెనాలి మూల్యం: సాదా ప్రతి రు. 3.50 మేలు ప్రతి. రు. 5.00 లు.

చరిత్ర పరిశోధకులు

రచన: కొన వెంకటరాయశర్మ.

ఈ గ్రంథంలో 'పాహియాన్', 'ఆర్యభట్టు', 'అల్‌బిరూని', 'కల్హణుడు', 'కల్నల్ మెకంజీ', 'కావలి వెంకట బొర్రయ్య', 'వెంకట లక్ష్మయ్య', 'వెంకట రామస్వామి', 'బ్రౌన్', 'కొమర్రాజు లక్ష్మణరావు', 'చిలుకూరి వీరభద్రరావుపంతులు', 'రిచర్డు పిషెల్', 'కందుకూరి వీరేశలింగం గార్ల జీవిత గాథలు సంగ్రహంగా వివరించడం జరిగింది. వీనిలో కావలి సోదరులగురించి వ్యాసాలు బాగున్నాయి. పాహియాన్ మొదలుకొని వీరేశలింగం వరకూ అందరూ చరిత్ర పరిశోధకులే. అందరూ నూతన విషయాలను తెలుసుకొనేందుకు పరిశ్రమించినవారే. ఇలాంటి మహనీయుల గాథలను ఎందరు రచించినా ఆదరించ దగినవే.

(ప్రాప్తిస్థానం: లలితా నివాస్. నాగేశ్వరపురం, బాపట్ల. మూల్యం తెలియదు పేజీలు 164.

—పొత్తూరు పుల్లయ్య

సభలు-సమావేశాలు

జమాతె — ఇస్లామీ-హింద్, ఆంధ్ర శాఖ, వార్షిక సమావేశం నెల్లూరులో వి. ఆర్. కాలేజి ఆవరణలో యీనెల 13, 14 తేదీల్లో జరుగుతుంది. అఖిల భారత జమాతే ప్రధాన కార్యదర్శి మౌలానా మహమ్మద్ యూసుఫ్ సాహెబ్, తదితర ప్రముఖులు యిందులో పాల్గొనగలరని ప్రకటించారు.

అందమునకు - ఆకర్షణకు - సరియైన ధరకు
ప్రఖ్యాతి గాంచిన 'శాంసన్సు' దుస్తులనే అడగండి.
రిజిష్టర్డు SAMSONS DRESSES ట్రేడ్‌మార్కు
సంక్రాంతికి అన్ని క్రొత్తరకములూ దగ్గరలోని డీలరువద్ద చూడండి
వ్యాపారవరులకు: గొల్లపూడి బ్రదర్సు
సత్యనారాయణపురం, విజయవాడ 2.

ఎందరో మహానుభావులు:

దివ్యోన్మాది మహమ్మద్ (తుకారాం చవన్)

దివ్యోన్మాదుల (మస్తులు) నందరినీ ఒకచోట (ఆశ్రమంలో) చేర్చి శ్రీ మెహెర్ బాబా వారిని మాతృప్రేమతో మన్నించారు. వారిలోని ఉన్మాదమే సామాన్య మానవులకు కానవస్తుంది— దివ్యత్వమే బాబాకు కానవచ్చింది. అటువంటి దివ్యోన్మాది మహమ్మద్. శ్రీ మెహెర్ బాబా ధామమైన మెహెరాబాదులో ఉంటూఉంటాడు ఈ మస్తు శ్రీ మహమ్మద్ (తుకారాం చవన్)

దివ్య జీవన పథంలో మహమ్మద్‌కు ఏవేవి అడ్డంకులు వచ్చాయో, తెలియదు. అతడు చెప్పడు. శ్రీ మెహెర్ బాబా ఆయనకు అసరా వచ్చారు సమయానికి. మహమ్మద్ తరహా మాత్రం మానసికంగా ఎదగని బాలుని పరిస్థితిలాగా రూపొందిన సమయంలో, శ్రీ బాబా అతనిని మానసిక తత్వవేత్తవలె ఆదుకున్నారు.

మహమ్మద్ ఒక విలక్షణమైన మస్తు— దివ్యోన్మాది. అతని ఆధ్యాత్మిక సరళి ఎటువంటిదో తెలుసుకొనాలంటే బాబాద్వారానే తెలుసుకోవాలి. ఇతర మస్తుల మానసిక స్థితికంటే మహమ్మద్ పరిస్థితి చాలా భిన్నమైనది అని శ్రీ బాబా చెప్పారు. యోగులు, వలీలు, ఆధ్యాత్మికయాత్ర నారంభించినవారు, ఆయాత్రలో బాగా సాగివెళ్ళినవారు, సిద్ధులు, మొదలయిన వారు మస్తులు కాకుండగానే ఒక దశనుంచి ఇంకొకదశకు, ఒక మానసిక స్థితినుంచి ఇంకొక స్థితిలోకి దాటివెళ్తూ ఉంటారు. ఇటువంటివి ఏడుదశ లున్నాయి. ఆ ఏడవ దశకు చేరుకుంటాడవగా, అంటే భగవంతునిలో ఐక్యం అయిపోవడం సిద్ధించేముందు ఆరవదశకూ ఏడవ దశకూ మధ్య కొంతకాలం గడపడం సంభవం.

మహమ్మద్ మానసిక స్థితిమాత్రం ఇందుకు భిన్నం అని ముందే సూచించాను. 1936 లో రాహూరీ ఆశ్రమంలో చేర్చినప్పుడే అతడు దివ్యోన్మాదిగా మూడవ దశకూ నాలుగవదశకూ మధ్య గడుపుతున్నాడు. సాధారణంగా యోగులూ, ఆధ్యాత్మికయాత్రలో బాగా సాగి వెళ్ళినవారూ ఈవిధంగా తృతీయ చతుర్థ దశలమధ్య చిక్కుపడి విభ్రమాకులురవుతూ ఉంటారు.

ఈ స్థితిని గురించి చెప్తూ హాఫీజుకవి వ్రాసిన ఈ క్రింది వాక్యాన్ని బాబా ఉదహరించారు:—

ఆమార్గంలో కేశవుఁ కలంటే సున్నితమైన కంటక జాలం అనంతంగా ఉంది.

శ్రీ బాబా సహాయంతో మహమ్మద్ మూడవ దశనుంచి ఐదవ దశకు చేరుకున్నారు.

సరే—ఇది ఆధ్యాత్మిక సమాచారం. మహమ్మద్ యొక్క ఆంతరంగిక జీవనస్థితిని సూచించేది. బాహ్యజీవితం ఎలా ఉందో తెలుసుకుందాం.

ఎక్కువ సాన్నిహిత్యం

శ్రీ మెహెర్‌బాబాతో ఎక్కువ కాలం సాన్నిహిత్యంకల వ్యక్తి మహమ్మద్. బాబా చాలామంది మస్తులను చేరదీసి ఆదరించారు. కానీ మహమ్మద్‌లాగా మారాంచేసి తీర్చుకున్న మస్తు మరొకరులేరు. మస్తులకు కలిగిన కోర్కెలను తక్షణం తీర్చడం అత్యవసరమని, ఆధ్యాత్మిక అనుభూతి పారమెరిగిన శ్రీ బాబా భావం. ఇక మహమ్మద్ చూపిన భ్రమలు, మారాములు అతని పరిచర్యకు నియమితులైన వారికీ బాబాకూ [illegible] తెచ్చాయి.

ఇతని పేరు తుకారాం చవన్. అతనిది రత్నగిరి. కుండలు చేస్తూ సంసారం గడిపేవాడు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంసారాన్ని త్యజించి పూరువదలివేసి బొంబాయి చేరాడు. అక్కడ ముస్లిముల ప్రాంతాలలో ఎక్కువగా తిరుగుతూ ఉండేవాడు. వార్లు అతనిని మహమ్మద్ అని పిలిచేవారు. జూదాలు, సట్టాలా ఆడేవారు అతడిచుట్టూ తిరిగేవారు. అతడు అదృష్ట సంఖ్య చెప్తాడని వారి నమ్మిక. ఆధ్యాత్మికోన్న జీవన్ములకు ఇటువంటివారి బెడద అనంతం, సర్వసాధారణమే కూడాను. అతడు అనే ప్రతి మాటా, చేసే ప్రతిసైగా, వారికి అదృష్ట ఫలసూచి! ఇప్పటికీ మహమ్మద్‌కు మధ్య మధ్య ఆ జీవితం జ్ఞప్తికి వచ్చి, ఆ విషయాలను గురించి మాట్లాడుతూ, వాళ్ళు టీ ఇచ్చి చిరుతిండి పెట్టి ఎలా వేధించుకు తినేవారో చెప్తూ ఉంటాడు.

బొంబాయిలో 1936 లో మహమ్మద్‌ను ప్లీడరు అనే బాబా భక్తుడు చూసి, రాహూరి ఆశ్రమానికి తీసుకుని వచ్చాడు. అక్కడకుచేరిన మస్తులందరికీ బాబాయే స్వయంగా, గడ్డాలూ మీసాలూ సరిదిద్దడం, క్షురకర్మ చేయడం, తిండి పెట్టడం, కాలకృత్యాలు చేయడం, సాగిస్తుండేవారు. మహమ్మద్‌కు మొదటి నాటి నుంచీ ప్రత్యేక మన్నన లభించసాగింది. ఆశ్రమ వాసులకు ఏది కావాలంటే అది ఇయ్యాలని బాబా ఆదేశం. మహమ్మద్ ఇక తనకు కావలసినవన్నీ తీర్చుకోసాగాడు. ఒక డజను అరటి పళ్ళు, నాలుగు పౌనుల ఉడకబెట్టిన బీట్ దుంపలు, నాలుగు ఔన్సుల పిస్తావప్పు, రెండు పళ్ళాలనిండా అన్నమూ పప్పూ, ఆరు ఉల్లి గడ్డలూ, పన్నెండు చపాతీలు, పన్నెండుప్లేట్ల కూరలూ, ఉదయం ఆరుకప్పుల టీ, సాయంత్రం ఆరు కప్పుల టీ, అతడి దైనికావసరాలు!

పైగా ఆశ్రమ ముఖద్వారం దగ్గర తిష్ఠ వేసుకుని దగ్గరకు వచ్చిన వారందరినీ తిట్టుతూ ఉండేవాడు మహమ్మద్. ఇక రాత్రిపడేసరికి చక్కగా దుప్పటి కప్పుకుని పడుకుని, తనకు ఒక దుప్పటిని తెచ్చిపెట్టమని బైదూల్ (బాబా భక్తుడు) ను కేకలు పెడ్తూ ఉండేవాడు. మరో దుప్పటి అనవసరం. అయినా కేకలు పెడ్తూ ఉండే వాడు. ఈ చేష లన్నీ రాహూరి నుంచి మెహెరాబాదుకు ఆశ్రమాన్ని మార్చే దాకా సాగాయి.

మెహెరాబాదులో

మెహెరాబాదులో నేలనంతా మాపుడు గ్రేలితో తన్నివేస్తూ ఉండేవాడు—మధ్య మధ్య బైదూల్‌ను కేకవేసి పిలిచి, ఈ ఆశ్రమాన్ని పీకిపారేయ్, అని ఆజ్ఞాపిస్తూ ఉండేవాడు. పీకిపారేయడం సాధ్యంకాదని చెప్పగానే, మహమ్మద్‌కు కళ్ళెరు మున్నిరయ్యేది.

తెల్లవారు జామున నాలుగు గంటలకు బాబా భక్తులు లేచి నీళ్ళు కాచడానికి పొయిరాజేసుకుంటూఉన్న సమయంలో, మహమ్మద్ లేచి, తనకు స్నానం చేయడానికి అన్నీ ఆయత్తం చేయండి అని కేకలు అంకించుకునేవాడు. ఉదయం ఆరు గంటల వరకూ [illegible]

దంత ధావనం చేస్తూ ఉండేవాడు. మధ్య మధ్య ఒక బక్కెట్టు నీళ్లు తీసుకు రాండ్రా అని ఆజ్ఞాపిస్తూ ఉండేవాడు. తీరా తీసుకుని వస్తే, తీసుకుపొండి అని ఆజ్ఞాపించేవాడు. మళ్ళీ తెమ్మనడం తీసుకు పొమ్మనడం, ఇలా కొంతకాలం సాగడం అలవాటు. ఆపైన స్నానం చెయ్యడానికి రమ్మని శ్రీ బాబా పిల్చేవారు. స్నానానికి తీసుకుని వెళ్లడానికి ముగ్గురు మనుష్యులకు కొంతసేపు కాలక్షేపం.

అయితే, తర్వాత తర్వాత మహమ్మద్ ప్రవర్తన ఎంతగానో మారిపోయింది. ఉప్పుకీ కప్పురానికీ ఉన్నంత భేదం కానవస్తుంది. పాలోచవగా కూర్చుని కిందికి చూస్తూ ఏవో తనకు కావలసిన వాటిని ఏరుతూ ఉంటాడు. ఇలా కొన్ని గంటలసేపు చేస్తూ ఉంటాడు. "ఏమిటి

శ్రీ విలియం డోంకిన్

బాబా! ఏరుతున్నావు?'' అని అడుగుతే "దీస్''ను (దృష్టి పాతాలను) ఏరుతున్నానని చెప్తాడు.

శ్రీ మెహెర్‌బాబాను, మహమ్మద్ "దాదా" అని పిలుస్తూ ఉంటాడు. దృష్టి పతనాలకోసం వెతికే మొదటి రోజులలో చాలా నిరుత్సాహపడేవాడు. "దాదా నన్ను ఇలా చేసేశాడు. ఏం చేయను?'' అని విచారపడేవాడు. మరికొన్ని సమయాలలో, తాను ఈ దృష్టి పాతాలకోసం తనంత తానే వెతుకులాడడం లేదనీ, ఏదో దివ్యశక్తి తనను ఇలా ప్రేరేపిస్తున్నదనీ చెప్పేవాడు. ఇలా "దీస్'' ల కోసం వెతుకడం, నేలతో నేలకే తవ్వడంమూలాన, అతడి వేళ్ళ కాయలు గాచి, పగిలి, గోళ్ళ చిగుళ్ళంటిపోయి ఉంటాయి.

ఫ్రాన్సుకు యాత్ర

శ్రీ మెహెర్‌బాబా 1937 లో కేన్స్ (ఫ్రాన్స్) కు వెళ్లారు. అక్కడ తమ పాశ్చాత్య శిష్యులనేకులతో నాలనెలలు ఉన్నారు. కేన్స్‌కు వెళ్లిన కొంత కాలానికి మహమ్మద్‌ను అక్కడికి తీసుకురమ్మని కబురు పంపించారు. మహమ్మద్‌లాంటి వ్యక్తిని విదేశాలకు తీసుకుని వెళ్లడం ఎంత అసాధ్యం! అసలు ప్యాస్‌పోర్ట్ ఎలా లభిస్తుంది? ప్యాస్‌పోర్టు కార్యాలయానికి మహమ్మద్‌ను తీసుకుని వెళ్తే, అతడు వారిని తిట్టి, వారిపైన ఉమ్మేస్తే ఎలా? కానీ "దాదా''ను చూడవెళ్తున్నాము కాబట్టి కాస్త ప్రశాంతంగా ఉండాలని నచ్చచెప్పినమీదట, మహమ్మద్ సవ్యంగానే ప్రవర్తించాడు. లాంఛనాలు పూర్తి అయ్యాయి.

మహమ్మద్‌కు సీమజామా తొడిగి, ఓడలోకి తీసుకెళ్లాడు బైదూల్. ప్రత్యేకమైన గదిలో ప్రవేశపెట్టారు. తీరా ఎలా పొక్కిందో ఆ పుకారు! మహమ్మద్ పిచ్చివాడని పొక్కింది! ఓడ అధికారులు అతడిని ఓడలోని ఆసుపత్రిలో చేర్చాలన్నారు. ఓడ డాక్టరును ప్రాధేయపడి, శ్రీ ఆదిఇరాని (బాబా భక్తుడు) అతడిని తమ గదిలోనే ఉంచుకునేందుకు ఒప్పించారు. ఇక బైదూల్‌కు ఆగదిలోనే 24 గంటలూ జాగరణ చేయక తప్పిందికాదు. భోజనం తీసుకు వస్తే, దాన్ని తీసుకుని వెళ్లమని మహమ్మద్ ఆజ్ఞాపించి వేస్తాడు! మరికాస్సేపు అయిన తర్వాత బైదూల్‌కోసం భోజనంతెస్తే, దాన్ని తనముందు పెట్టమని ఆజ్ఞాపిస్తాడు. అందువలన బైదూల్‌కు భోజనం లభించకుండాపోతుంది. ఓడమీదకు వాహ్యాళికి తీసుకెళ్తే, దృష్టిపాతాలకోసం వెతుకులాడ్తాడు. ఆ వెతుకులాటలో సిగరెట్టు ముక్కలను, అగ్గిపుల్లలనూ కూడా ఏరి, అందరూ వింతపడేటట్లు చేస్తాడు. వద్దంటే వినడు. లాగుకుని వెళ్దామంటే ఓపట్టాన రాడు. తిడ్తాడు.

మార్సెల్స్‌లో ప్రయాణికులందరూ దిగి రేవు అధికారుల పరీక్ష నిమిత్తం వరసలో నిలబడిఉండగా, మహమ్మద్ అమాంతం దృష్టిపాతాలకోసం వెతుకులాట ప్రారంభించాడు. ఆ వెతుకులాటలో చిత్తుకాగితాలు, సిగరెట్టు పీకెలు, అగ్గిపుల్లలు ఏరుతుంటే, బైదూల్ అతడిని వారించ పూనుకోగా, అతడు కస్సుణ్ణంగా తిట్లుతిట్టి, ఆ చెత్తనంతా ఒక ప్రయాణికుని ముఖంపైన కొట్టాడు.

కేన్సుకు చేరారు మొత్తానికి. శ్రీ బాబాయే స్వయంగా అతడికి నీళ్ళుపోయడం తిండి పెట్టడం చేసేవారు. ఇక నీళ్ళు పోసుకున్నతర్వాత దుస్తులు ఎలా వేసుకోవాలో తేల్చుకోవడానికి కొంతసేపు వగ్గంగా నిలబడి పోతాడు మహమ్మద్. తీరా దుస్తులలో ఒకదానిని తెచ్చి బాబా 'దీన్ని నీకు వేస్తాను' అని తయారుగా నిలబడి వచ్చుడు, 'అది నాకువద్దు' అనేస్తాడు. కొంతసేపటికి దోవకువచ్చి దుస్తులు వేయించుకుని, మళ్లీ వాటిన్నింటినీ తీసివేయమని మారాం పడ్తాడు. రోజూ ఇంతే. అతడికి దుస్తులు వేయడం ఒక గంటపని. తీరా ధరించే దుస్తులు చాలా తక్కువ. పెద్ద రాజదుస్తులు కావు. ఇక పాదరక్షలు వేయడం మరో గడ్డుపని. వేయడం, కట్టడం, తీయడం, కొంతసేపు సాగుతుంది. బాబామాత్రం విసుక్కునేవారు కారు. విసుక్కోరాదని వారి మతం. వారికి ఎంతో ఓర్పు. కానీ బాబా భక్తులకు మాత్రం కేన్సులో మహమ్మద్ మూలాన ఓర్పు కడబట్టింది.

మొత్తం 1937 లో తిరిగి భారతదేశానికి వచ్చారు శ్రీ బాబా. 1940 దాకా శ్రీ బాబా ఎక్కడికివెళ్లితే అక్కడికల్లా వెళ్లాడు మహమ్మద్.

ఎంతో మారిపోయాడు

మహమ్మద్ పెట్టిన అవస్థలు చెప్పడం మూలాన అతడిపట్ల అసక్తి క్షీణించినదను కోరాదు. ఉన్నసంగతి అది. తర్వాత తర్వాత మహమ్మద్ ఎంతగానో మారిపోయాడు. ఎంత స్నేహపాత్రుడు! ఎంత మంచివాడు! 1940 అక్టోబరులో కొన్నాళ్ళు బొంబాయిలో అలి అక్బర్ అనే మిత్రుని ఇంట్లో దిగబడివారు. తర్వాత కొన్నాళ్ళు రత్నగిరికివెళ్లి 1942 నుంచీ మెహెరాబాదులోనే ఉంటున్నాడు.

ఈనాటికీ మహమ్మద్ ప్రవర్తన సామాన్య మానవుల ప్రవర్తనలాగా ఉండదు. వెనకటి రోజులలో అతడు అమాంతం కోపోద్రేకుడు కావడం, కేకలు వేయడం చూస్తే, అతడు ఏదో అంతరంగిక సమస్య పరిష్కారంకాక బాధపడుతున్నట్లు తోచేది. అతడి కాలక్షేపాలను సాగనియకపోతే ఎంతో గందరగోళం పడేవాడు. సరిగా చూస్తే, అతనికి బాబాపట్లగల ప్రేమ మూలాన ఆ ఉద్రేకాలు ఎంతగానో అదుపులోకి వచ్చాయి. మిగతావారిపట్ల అతడు ఎలా వ్యవహరించినా, బాబా సాన్నిహిత్యం సందర్భంగా అతనికి ఎంతో ఊరట, శాంతి కలిగించేవి. బాబా సమీపించి నప్పుడల్లా, మహమ్మద్ హృదయంలో ఏదో కళిక వెలిగి ప్రకాశించి, అతడికి దోవ కనుపింపజేసినట్లుండేది. ఇలా జ్యోతి ప్రసాదం అతనికి అనేక పర్యాయాలు సంప్రాప్తించి అతడిని స్థిమితపరిచింది. నేడు అతడు ఎంతో ప్రసన్నుడు.

దాదా దేవుడు, దాదాయే సద్గురువు, అంతా దాదా ఆజ్ఞానువర్తియే, దాదా ఉన్నాడుకాబట్టే ప్రపంచం ఉంది. దాదా దయా సముద్రుడు, అని మహమ్మద్ అంటూ ఉంటాడు.

ఈనాటికీ అతడికి దేహానికి సంబంధించిన పట్టింపులేవీ ఉన్నట్లు కనపడదు. వంగి, పూగుతూ, కాలివేళ్ళ ముడుచుకుని, తూలి పడ్డాడు కాబోలు అనుకునేటట్లు పసివానిలాగా నడుస్తూ ఉంటాడు. తన పాదాలనుంచి పూడిపడిన "దీస్'' ల కోసం చూస్తూ ఉంటాడు కాబోలు. చేతుల వేళ్ళు మొద్దుబారి ఉంటాయి. మామూలే.

తప్పుగాడిన పడిన గ్రామఫోను రికార్డు అన్న మాటే అన్నట్లు, మహమ్మద్ కూడా ఒకే మాటను పలుసార్లు అంటూ ఉంటాడు. అదేదో తెలివిగల మాట అనుకుని, అతడే మురిసిపోయి, రాగవరసన అదేమాట డజనుసార్లు అయినా అంటాడు. హల్లుల ఉచ్చారణలో, పసివానిలాగా తేల్చివేస్తూ ఉంటాడు. శీతాకాలపు ఉషస్సులో చలాకీ కలగడానికి ఇటూ అటూ తిరిగినట్లు మాటలను కూడా చలాకీగా ఉచ్చరించడానికి ప్రయత్నిస్తున్నట్లుంటుంది. మొదటి శబ్దాన్ని బలవంతాన బయటకు తోసి, మిగతా వాటిని వరసన ఉచ్చరిస్తాడు. "దాదా దేవ్ ఆయ్'' అనడానికి "దాదాదాదాదాదా దేవ్ ఆయ్'' అంటాడు! దాన్నే పునశ్చరణ చేస్తాడు.

ఉదయం కాస్సేపు ముఖం ముడుచుకుని ఉంటుంది. మనలో చాలామంది కింతేకదా! ఎవరైనా పలకరిస్తే, సమాధానమైనా చెప్పడు లేక— నోరుమూసుకుని పొమ్మంటాడు. కాని పూర్వపు జబర్దస్తీ కానరాదు.

అప్పుడప్పుడూ ఒక దుప్పటి కప్పుకుని బాగా వంగి నిలబడ్తాడు, రెండు మూడు గంటలసేపు. మరికొన్ని సమయాలలో దుప్పటి కప్పుకునే మోకాళ్లను నేలకానించి వంగి చేతులుకూడా నేల కానించి, ఆచేతుల మధ్య తల పెడ్తాడు. (దుప్పటిలోపల జరిగే తంతు అంతే ననుకోవాలి) అప్పుడు చూస్తే ఆ దుప్పటికింద మనిషి ఉన్నట్లు తట్టదు. అంత నిశ్చలంగా గడుపుతాడు. ఆదుప్పటి కింద ఏదో పరికరం ఉందనుకోవాలి. అలాటి సమయాలలో "ఏమి చేస్తున్నావు ?'' అని అడుగుతే, తిట్టనైనా తిట్తాడు, లేక "నీకు అర్థం కాదులే'' అనైనా చెప్తాడు.

మెహెరాబాదులో, వెనకవైపున కూర్చుని దృష్టి పాతాలను చూస్తూ ఉంటాడు. లేక అన్నీ గమనిస్తూ ఉంటాడు. గమనించేస్థితిలో ఉన్నప్పుడు సామాన్య మానవుడు గమనించి జాగ్రత్త పడినట్లుగానే హెచ్చరిక చేసినట్లుగానే ప్రవర్తిస్తాడు.

నిర్ణయం లేదు

గమనించే శక్తి ఉన్నా, తగు నిర్ణయం ఈనాటికీ తీసుకోడు. 1937 లో ఫ్రాన్సుకు వెళ్లాడు కదా. రెండు మూడేళ్లదాకా మళ్లీ ఫ్రాన్సు వెళ్లాలనే అంటూ ఉండేవాడు. తనను ఫ్రాన్సుకు తీసుకెళ్లమని బాబాను ప్రాధేయ పడేవాడు. తన కోసం బాబా డెబ్బది ఒక్క లక్షల రూపాయలను ఒక ఓడను తయారుగా ఉంచారనీ, తాను ఇక ఫ్రాన్సుకు వెళ్ళవచ్చుననీ అతడికి కొంతకాలం పాటు ఉన్న విశ్వాసం. డిస్సెమ్మ (డిసెంబరు)లో ఫ్రాన్సుకు పోతున్నావనే చెప్పుకునేవాడు. అయితే ఫ్రాన్సులో అన్నం దొరకదని అతడి బెంగ. "భరవాలేదు — యుద్ధ పరిస్థితివారి, మనం ఫ్రాన్సుకు పోయే వీలవుతుంది'' అని పూరడించుకునేవాడు. రానురాను ఈ ఆకాంక్ష సన్నగిలింది. ఈమధ్య పెళ్లి చేసుకోవాలన్నాడు కూడాను! ఇవేవీ సాధ్యపడవు అంటే అతనికి విచారం. ఏవో కలలు వస్తూ ఉంటాయి కాబోలు!

తాకికమైన మేధశ్శక్తి కోసం చూస్తే మహమ్మద్‌లో అదేదీ మన దృష్టికి తగలకపోవచ్చు. కానీ అతడి ఆత్మనికాసం దొడ్డది. ఆకర్షించేదే. వికార చేష్టలలాంటివే దివ్యోన్మాదులలోని దివ్యత్వాన్ని మన దృష్టిన పడనీయక దాస్తూ ఉంటాయి!

(శ్రీ మెహెర్ బాబా సాహిత్యంపైన పర్వస్వామ్యాలూ గల శ్రీ ఆది.కె. ఇరానీ సౌజన్యంతో)

మద్రాసు సంగీత అకాడమీ సదస్సులో ఈక్రింది విద్వాంసులకు సన్మానం జరిగింది. (1) పాలఘాట్ సుబ్బయ్యర్ (మృదంగం) (2) ఆచార్య శ్రీనివాసన్ (హరికథ) (3) శర్మాదేవి సుబ్రహ్మణ్యశాస్త్రి (వీణ) (4) పండిత రతంజంకర్ (హిందూస్తానీ సంగీత విద్వాంసుడు)

భారత రచనలో వెల్లివిరిసిన నన్నయ కవితా ప్రాభవం

వాఙ్మయ మహోద్యమ

వడ్లమూడి గోపాలకృష్ణయ్య

మనకు లభ్యమైన ప్రాచీన గ్రంథాలలో తొట్టతొలి రచన నన్నయభారతమేనని చాలామంది విశ్వసిస్తారు. ఈ అభిప్రాయంతో మాత్రం నేను ఏకీభవించలేను. అయితే, ఆంధ్ర మహాభారతం తొలిరచన కా దన్నంత మాత్రంచేత నన్నయకవితాశక్తికి లోపం ఏమీరాదు. ఆంధ్ర మహాభారతానికి వచ్చే అగౌరవంకూడా యేమీ లేదు. నన్నయరచన వెలసిన కాలం అతిక్లిష్టమైనది. రాజరాజుకిపూర్వం శైవం, జైనం ఈ రెండూ ఆంధ్రదేశంలో యొక్కువగా విజృంభించాయి. సూర్యవంశపు రాజులంతా శైవులుగానే ఉంటూ వచ్చారు. చంద్రవంశపురాజులుకూడా మొదట శైవులే అయినా విమలాదిత్యుని తండ్రిదగ్గరనుండి వైదికమతాభిమానం చూపుతూ వచ్చారు. రాజరాజు అప్పంగా వైదికమతాభిమానే అయినా "శివపాదాబ్జధ్యానరతు''ణ్ణి తాను చెప్పినట్లు భారతంవల్ల తెలుస్తున్నది. నన్నయకు పూర్వం కాలంలో చాలా కావ్యా లుండేవి. అవి యొక్కువగా జైనమతప్రబోధకాలు కావడంచేత ఒక వంక శైవమతవిజృంభణం, మరోవంక వైదిక మత విజృంభణం జరగడంతో ఆ గ్రంథాలు పూరూ పేరూ లేకుండా నశించిపోయాయి. నన్నయ భారతం శైవంమీద దెబ్బతీసి వైదిక మత ప్రస్తాపకంగా వెలసింది. నన్నయుకంటే 20 లేదా 25 సంవత్సరాలు పూర్వమే నన్నెచోడుని కుమారసంభవం అవతరించిందని ఆ గ్రంథంవల్లనే తెలుస్తున్నది. నన్నెచోడుని కుమారసంభవం గూఢవస్తుమయంగా కనిపిస్తున్నది. శ్రీ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు "ద్వాదశార్థార్థనయన'' మొదలైన శబ్దాలలో గూఢంగా నన్నెచోడుడు తన కాలాన్ని నిర్దేశించినాడని చెప్తున్నారు. ఏ ఒకటి రెండు చిన్న చిన్న విషయాలలో గూఢంగా చెప్పినంతమాత్రంచేత అది గూఢవస్తుమయం కాబోదు. వస్తువంటే కథ. వస్తుమయ కవిత అంటే కథాయుతమైన కవిత అని అర్థం. అయినప్పుడు "గూఢవస్తుమయ కావ్యం'' అన్నప్పుడు అసలు కుమారసంభవ రచనలోఉన్న కథే గూఢమైనదిగా తోస్తుంది. ఇది ఆ కావ్యంలో ఉన్న ఇతర విషయాలను బట్టి కూడా బలపడుతున్నది. నన్నెచోడుని కుమారసంభవం ఆనాటి మత, సాంఘిక, రాజకీయ పరిస్థితులకు ప్రతిబింబంగా వెలసిందే కాని వేరుకాదు. కుమార సంభవంలో ఉన్న కుమారస్వామి తారకాసురుల యుద్ధం నిజంగా ఆ యుద్ధం కాదు. అది ఆ నాడు శైవ వైదిక మతవాదులకు జరిగిన యుద్ధ విషయమే. ఈ మతయుద్ధంలో అనేకమంది రాజులు పాల్గొన్నారు. ఏయే రాజులు పాల్గొన్నారో నన్నెచోడుడు తన కావ్యంలో స్పష్టంగా పేరెత్తి మరీ చెప్పాడు. నన్నెచోడుని ఈ కాలనిర్ణయం విషయంలో ప్రయత్నించినవారంతా కుమార సంభవాన్ని క్షుణ్ణంగా ఆమూలాగ్రం చదివి నారని నేను గట్టిగా చెప్పలేను. అంటే వారి శక్తిని నేను శంకిస్తున్నానని యెవ్వరూ భావించవద్దు. శైవులైన చంద్రవంశపురాజులు వైదికమతాభిమానులుగా మారడం నన్నెచోడుడికి యిష్టమున్నట్లు కనిపించదు. అలా వారు మారినందుకు చంద్రవంశపురాజులపై అతనికి కష్టం కలిగింది. అందువల్ల చంద్రవంశపు రాజుల్ని అవకాశం చిక్కినప్పుడల్లా కుమార సంభవంలో తిట్టినాడు. చంద్రవంశపురాజులు సరైనరాజులు కారనికూడా అతను దూషించినట్లు కనిపిస్తుంది. చంద్రుడికి తారకు జనించిన బుధుడు దగ్గరనుంచే చంద్రవంశం ప్రారంభం. తార బృహస్పతికి భార్యకావడం, చంద్రుడు వల్ల బుధుడు కల్గడం కారణంగా ఈ కళంకం యేర్పడింది. మరి యెలా వచ్చిందో చెప్పలేం కాని, చంద్రవంశపురాజులవంశం సద్వంశం కాదని ప్రాచీనకాలంనుండి ఉన్న అభిప్రాయమే. పాండవ కౌరవ జననాలు కూడా సవ్యమైనవి కాదుగదా!

విమలాదిత్యుని అన్న రాజ్యం చేస్తున్న కాలంలో అది శత్రురాజుల పరమైనది. విమలాదిత్యుడు యువకుడుగా ఉన్నప్పుడు. ఈ విమలాదిత్యుడు వెళ్లి సూర్యవంశపు చోళరాజైన రాజరాజును ఆశ్రయించాడు. తన్ను ఆశ్రయించిన విమలాదిత్యుణ్ని సూర్యవంశపు రాజరాజు దగ్గరకు చేరదీసి వేగిదేశాన్ని ఆక్రమించిన శత్రురాజులను తరిమి ఆ రాజ్యాన్ని విమలాదిత్యునికి పట్టంకట్టి తన కుమార్తెను అతని కిచ్చి వివాహంచేశాడు. ఇక్కడే సూర్య వంశపు రాజులు చంద్రవంశపు రాజులు సంబంధాలు ఏర్పరచుకొనడం జరిగింది. విమలాదిత్యునికొడుకే భారతరచనకు మూలపురుషుడైన రాజరాజు. ఈ రాజరాజు ఈయన స్వంత నామం కాదు. తల్లి తండ్రి అయిన తాతగారి పేరు. విమలాదిత్యుడు తన మామగారి పేరే తన కొడుకుకు పెట్టుకొన్నాడు. ఆనాడు జరిగిన మతయుద్ధంలో సూర్యవంశపు చోళ రాజరాజు కూడా పాల్గొన్నట్లు నన్నెచోడుడు స్పష్టంగా పేర్కొన్నాడు. సూర్యవంశపు రాజరాజు అంటే విమలాదిత్యుని మామగారే గాని, వేరుకాదు. విమలాదిత్యుడు ఒక రాజును (సూర్యవంశపు రాజరాజును)ఆశ్రయించి రాజ్యాన్ని సంపాదించాడేగాని తాను స్వతంత్రంగా యుద్ధంచేసి శత్రువులను జయించి సంపాదించలేదు. ఈ విషయంకూడా నన్నెచోడుడు తనకావ్యంలో విమలాదిత్యుణ్ణి అప్పనంగా రాజ్యం సంపాదించినవా డని యెత్తిపొడవడంద్వారా పేర్కొన్నాడు. యుద్ధం చెయ్యకుండా రాజ్యాన్ని సంపాదించడం చాలా తేలికతనంగా నన్నెచోడుడు పేర్కొన్నాడు. శైవమతావలంబకులైన చంద్రవంశపురాజులు వైదికమతావలంబకులు కావడం నన్నెచోడుని కిష్టంలేక అనేక విధాల వారిని నిందించాడు. నన్నెచోడుడు విమలాదిత్యాదుల్ని, చంద్రవంశపురాజుల్ని దూషిస్తూ వ్రాసిన కుమారసంభవానికి కేవలం సమాధానంగానే నన్నయ భారతం తెలుగులో అవతరించింది. తారకవి మొదట శైవుడుగా బ్రహ్మచారిగా ఉండి తన బ్రహ్మచర్యం నుంచి భ్రష్టత్వాన్ని పొందడంవల్ల శైవ సంఘం నుండి వెలివెయ్యబడడంతో అతడు సూర్యవంశపు రాజును (నన్నెచోడుణ్ని, విడిచి చంద్రవంశపు రాజు (విమలాదిత్యుడి) దగ్గరకు వెళ్ళినట్లు కనిపిస్తున్నది. తారకవిని నన్నెచోడుడు రెండుచోట్ల దూషించాడు. ఈ తారకవి విమలాదిత్య రాజారాజులకాలంలో ఉన్న కవి పండితుడు. చంద్రవంశపు రాజులను తారకవి వర్ణాన్ని యెక్కడెక్కడ ఆక్షేపించాడో ఆ ఆక్షేపాలన్నిటికి తన భారతంలో నన్నయ యెలా సమాధానా లిచ్చాడో వివరిస్తూ, యితర విషయాలతోపాటు అయిదువందల పేజీలుగల పీఠికతో కుమార సంభవాన్ని నేను ఎడిట్ చేసినాను. రాజమండ్రి సరస్వతి పవర్ ప్రెస్‌వారు ప్రకటిస్తున్నారు. నన్నెచోడుడుని కుమారసంభవంలో, పేర్కొన్న రాజులు పేరులు చూస్తేనే అతడు నన్నయకు పూర్వుడని తెలిసిపోతుంది. పైగా నాటి మతయుద్ధంలో తాను స్వయంగా పాల్గొన్నట్లుకూడా నన్నెచోడుడు ఒకచోట పేర్కొన్నాడు. అందువల్ల నిస్సందేహంగా నన్నెచోడుడే నన్నయకంటే పూర్వుడనడం జరుగుతున్నది.

ఏకాడమీ బహుమానం పొందిన వేదం వెంకటరాయశాస్త్రిగారి కుమార సంభవ విమర్శలో నన్నెచోడుడు తిక్కనకు సైతం తర్వాత వాడని కేవలం షష్ఠ్యంతాల మీదనే ఆధారపడి వ్రాయడం జరిగింది. ఇది కేవలం షష్ఠ్యంతాల చరిత్రను గమనించక పోవడంవల్లనే జరిగిందనుకుంటాను. కేశవాయ నమః, నారాయణ మః, మాధవాయన మః ఇత్యాదిగా ఉన్న కేశవ నామాలను ఆధారం చేసుకునే తెలుగులో షష్ఠ్యంతాలు వెలశాయి. సంస్కృతంలో చతుర్థీ విభక్త్యంతాలుగా ఉన్న పదాలు తెలుగులో షష్ఠీ విభక్తికు వర్ణాంతాలుగా ఉంటాయి. తెలుగులో రామునికొరకు సీతనిచ్చెను అనడం అస్వాభావికం. రామునికి సీతనిచ్చె ననడమే స్వాభావికంగా ఉంటుంది. అందువల్ల కేశవనామాల్లో ఉన్న చతుర్థీ విభక్త్యంతాలను అనుసరించి తెలుగుకి స్వాభావికమైన షష్ఠీ విభక్తికు ప్రత్యయప్రయోగంతో షష్ఠ్యంతాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఈ షష్ఠ్యంతాలు కేశవ నామాలవలెనే మొదట దైవపరంగా అంటే కావ్యాన్ని దేవునికి అంకితమిచ్చినప్పుడే యీ షష్ఠ్యంతాలు ఉపయోగింపబడేవి అనిపిస్తుంది. దైవపరంగా ఉపయోగింపబడే ఈ షష్ఠ్యంతాలను మానవ పరంగా వేసిన మొదటి కవి నన్నెచోడుడే. నన్నెచోడుడు తన గురువైన మల్లికార్జునుడిని దేవుడుగా భావించాడు. శివుడికి మల్లికార్జునుడికి అభేదం చేసి తన కావ్యాన్ని గురువుకే అంకిత మిచ్చి దేవునికిచ్చినట్లే సంతృప్తి చెందాడు. దేవుడికి తన గురువుకి అభేదం చేసినందువల్ల దైవ పరంగా వాడబడుతున్న షష్ఠ్యంతాలను తన గురుపరంగా కూడా వాడినాడు. ఇలా మానవ పరంగా వాడబడిన కుమార సంభవలలోని షష్ఠ్యంతాలు చూచే తిక్కన ఉత్తర రామ చరిత్రలో మనుమసిద్ధికి షష్ఠ్యంతాలు వేశాడు. నన్నయ భారతాన్ని రాజరాజుకి వినిపించినట్లు వ్రాసినాడే కాని అంకితం యివ్వలేదు. అసలు నన్నయ్య తన భారతాన్ని యెవ్వరికీ అంకిత మివ్వలేదు. అందువల్ల భారతంలో షష్ఠ్యంతాలు వేయవలసిన అవసరం కనిపించలేదు.

నన్నయ్య భారతం రచన ఆగిపోయిన తర్వాత మనకు తెలిసినంతలో దాన్ని పూర్తి చెయ్యడానికి మొదలు ప్రయత్నించినవాడు అధర్వణాచార్యుడు. అధర్వుడు తిక్కనకు సమకాలికుడో కొద్దిగా పూర్వుడో అయి వుండాలి. ఈ విషయం అనేకమంది చరిత్ర కారులు ఆమోదించారు. అధర్వణుడు తన ఛందంలో మగణంతర్వాత. రగణ ప్రయోగాన్ని నిషేధిస్తూ

మగణమ్ము గదియ రగణము
వగవక కృతి మొదట నిలుపువానికి మరణం
బగు నిక్కముండ్రు మడియడే
యుగునని యిడి తొల్లింటెంకణాదిత్యుడనిన్.

అని పేర్కొన్నాడు. నన్నెచోడుడు తన కావ్యంలో మొట్ట మొదటి పద్యంగా మగణం తర్వాత రగణం ఉన్నదాన్నే స్వీకరించడం అతనికే టెంకణాదిత్యుడనే బిరుదు వుండడంవల్ల ఈపద్యం నన్నెచోడుని ఉదాహరణగా పేర్కొంటూ వ్రాసిందేననడం నిస్సందేహమైన విషయం. ఈపద్యంలో అధర్వణుడు "తొల్లి" అనేపదాన్ని ప్రయోగించడంచూస్తే అతనికి అందు బాటులో లేని మొన్నటి వాడు, మొన్న మొన్నటి వాడు (ఇంకా ఇటీవలివాడు) అనడానికి వీలులేని పూర్వుడు గానే తోస్తున్నాడు. అందువల్ల నన్నెచోడుడు తిక్కన నాటి వాడనడం గాని తిక్కనకు తర్వాత వాడనడం గాని సమంజసం కాదు.

అయితే నన్నెచోడుడు నన్నయ కంటే పూర్వు డన్న మాత్రం చేత నన్నయకు గాని భారత రచనకు గాని వచ్చే లోపం యేమీ లేదని మొదటనే చెప్పాను. నన్నయ భారతం మీద నేను ఉపన్యాసం చెప్తే నంటే యెన్ని విధాలుగా నన్నయ్యను విమర్శిస్తానో! అని యిక్కడి పెద్దలు (కర్నూలు) భావించారని విన్నాను. ఈనాడు నన్నయ వర్ధంతి మీరు జరుపు కుంటున్నారు. ఈ వర్ధంతిలో నన్ను మాట్లాడవలసిందని పిల్చారు. ఈ వర్ధంతి సందర్భంగా నేను నన్నయ భట్టు రచనను దూషించ డానికే యిక్కడికి రాలేదు. ఆయన రచనను విమర్శిస్తూ మాట్లాడతానను కొన్నవారికి ఆశాభంగం కలిగిస్తున్నానని మనవి చేస్తున్నాను. ప్రాచీన కవులు మహర్షుల వంటి వారు. ఎంత గొప్ప వారినైనా ఎందుకూ పనికిరాని వారనడం చాలా తేలిక. అందుకు తగిన కారణాలు చూపించి అనడం కష్టమైన పని. కారణాలతో పని పెట్టు కోకుండా "ఎందుకూ పనికి రాని వెధవ'' అనడం అతి తేలికైన పని. ఒక రచనను గొప్పదిగా చిత్రించి ప్రశంసించాలన్నా గొప్పది కాదని నిరసించాలన్నా ఆ రచనను క్షుణ్ణంగా ఒకసారికి రెండు సార్లు చదవాలి. మన దేశంలో ప్రస్తుత స్థితి దానికి విరుద్ధంగానే ఉన్నది. ఎవరో ఒకరు గొప్పవారు అంటే పది మంది చేరి అవునుగొప్ప వారని తల వూపడం భజన చెయ్యడం తప్ప మరేమీ లేదు. ఎందుకిలా మనం అంటున్నాము? ఏమి చూచి ఏమి చదివి అంటున్నా మనేది యీ కాకా రాయుళ్ళు ఆలోచించు కోలేరు.

నన్నయ రచనలో నేను తెల్సుకొన్న, నాకు తోచిన గొప్పదనాన్ని గురించే యివ్వాళ ముచ్చటిస్తాను. అదే భావ్యమని కూడా అనుకుంటాను. నన్నయభట్టు భారత రచన రెండున్నర పర్వాలతోనే ఆగిపోవడం ఒకరకంగా దురదృష్టం అనిపించినా మరోవిధంగా అదృష్టమని కూడా నా మనస్సుకు తోస్తుంది. నన్నయ యొక్కువగా తత్త్వ

(మిగతా 6 వ పేజీలో)

పట్టపగలు దొంగతనం

ఒంగోలు, జనవరి 8:— కొత్తపట్నం పోలీసులు కరువది గ్రామానికిచెందిన రాయపాటి యేసోబ్‌ను అరెస్టు చేశారు. ఇతను కరువదినుండి చేకూరపాడు పోవుచున్న ఒక స్త్రీ మెడలోని బంగారు నగను, పట్టపగలు దొంగిలించాడని నేరారోపణమీద అరెస్టు జరిగిందని చెబుతున్నారు. పోలీసులు నగను స్వాధీన పరచుకున్నారు. (మ. వి.)

పేరుమోగిన దొంగకు నాల్గునెలల కఠిన శిక్ష

ఒంగోలు, జనవరి 8:— పేరుమోగిన దొంగ సి. హెచ్. కోటయ్యకు నగలుదొంగిలించిన నేరానికి ఒంగోలు అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ వి. దశరథ రామిరెడ్డి 4నెలలు కఠినశిక్ష విధించారు. శ్రీ జి. భాస్కర్ (సబ్‌యిన్స్‌పెక్టరు) చార్జిషీటు దాఖలు చేశారు.

టెండరు నోటీసు

(టెండరు పుచ్చుకొను తారీఖు పొడిగించుట గురించి)

పనిపేరు:— కాకినాడలో రక్షక భట దళమునకు గృహములు కట్టుటకు

ఈ క్రింద సుదహరించిన పనులకు టెండర్లు తీసుకొనుకాలము 19—1—60వ తారీకు సాయంత్రము 3—0 గం.ల వరకు పొడిగించబడినది.

నెంబరు	పని పేరు	ధరావత్తు సొమ్ము రూపాయలు	టెండరు ఫారము ఖరీదు అమ్మకపు పన్నుతోసహా రూ. న. పై.	టెండరు ఫారములు ఏతారీకు నుంచి అమ్మబడేది	కాంట్రాక్టు ఫారము
1.	[illegible] మంది రక్షక భటులకు ఐది బ్లాకులలో గృహములుకట్టుటకు (చూపించిన బ్లాకు నెంబర్లు 1, 2, 3, 5, 6, 9 మరియు 10).	(ఒక్కొక్క బ్లాకుకు) 6035	10—20	11—1—60 నుండి 18—1—60	క2
2.	ఐదుగురు [illegible] దార్లకు గృహములు కట్టుటకు	1600	10—20	డిటో	క2
3.	పదునైదుగురు జమేదార్లకు గృహములు కట్టుటకు	3640	10—20	డిటో	క2

లోగడ ఆంధ్రపత్రిక, తా. 16—12—59 ఆంధ్రప్రభ తా. 15—12—59, విశాలాంధ్ర తా. 15—12—59 ప్రకటించిన షరతులలో యే మార్పు లేదు.

(సం.) సూపరింటెండింగు యింజనీయరు,
ధవళేశ్వరం సర్కిలు.

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి
రోజంతా
నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!

ఎందు చేతనగా: ఒకసారి తోముకుంటే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి దుర్వాసన పోగొడుతుంది.

కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే,
✔ దంతక్షయం కాదు
✔ దుర్వాసన ఉండదు
✔ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి



తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం....ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్ నే హెచ్చుమంది కొంటారు.

DCG-30QT T

శ్రేష్ఠతకు చిహ్నము

Electrical Accessories
Phone: 34278 Grams: ELLORART
ELLORA ART INDUSTRIES
Lohar Chawl. Bombay-2

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చుదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, దురద, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్దషాపు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:—
ఎస్. వి. ప్రొడక్టు ఇరింజలకాడ—కేరళస్టేట్.

తారాబలం-చంద్రబలం

10-1-1960 మొదలు 16-1-1960 వరకు

గ్రహస్థితి

కన్యలో రాహువు, వృశ్చికంలో గురు, శుక్రులు ధనుస్సులో కుజ, బుధ, శనులు, సూర్యుడు 14వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు ధనుస్సులో, తరువాత మకరంలో, మీనంలో కేతువు, చంద్రుడువృషభ, మిథున,కర్కాటక, సింహాలలో.

బంగారు ధర 14వ తేదీ తరువాత తేజీగా నిలకడగా వుంటుంది.

వేరుశనగ పప్పు, నూనె ధరలు 14వ తేదీన ప్రోత్సాహకరంగా వుంటవి.

మేషం

అశ్విని నాలుగు పాదములు, భరణి నాలుగు పాదములు, కృత్తిక మొదటి పాదము.

శుభయోగకాల మీద, ఈ వారం మీ చేతి గుండా చాలా డబ్బు, శుభ, పుణ్యకార్యాల నిమిత్తం ఖర్చు అవుతుంది. బంధుమిత్రుల సమావేశాలతో కాలం సంతోషంగా గడిచిపోతుంది. మీరు చాలా కాలంనుంచి పరిష్కారంచెయ్యలేకుండావున్న పెద్ద చిక్కుసమస్యలు కొన్ని ఈ వారం పరిష్కారం అవుతవి. దూరదేశ ప్రయాణాలు సాగుతవి. స్థిరాస్తిని లాభకరంగా అమ్మటం, కొనటం చెయ్యగలుగుతారు. కోర్టు వ్యవహారాలు అనుకూలింగా తీర్మానం అవుతవి. ఉన్నతస్థితిలో వున్న అధికారులవల్ల తగినంత సహాయం ఏర్పడుతుంది. వారం మొదటి సగంకన్నా రెండవ సగమే ఎక్కువ ప్రోత్సాహదాయకంగా ఉంటుంది. 13, 14 తేదీలలో శుభవార్తలు, వస్త్ర వాహనాది సౌఖ్యం.

వృషభం

కృత్తిక 2,3,4 పాదములు, రోహిణి నాలుగు పాదములు, మృగశిర 1,2 పాదములు.

ఈ వారం మీ ముఖ్య కార్యక్రమాలు కొన్ని [illegible]కందు లవుతవి. మీరు ఎవరిని నమ్ముకొని వున్నారో వారు మీకు సహాయం చెయ్యరు. ఈ వారం మీ ఆరోగ్యం కూడా కొంత చికాకుపెట్టుతుంది. దీనికి తగినట్లు లౌకికవ్యవహారాలలో మీరుఉల్టాసీదా అయ్యే సూచనలు కనబడుతవి. అయితే, దేవుని దయవల్ల ప్రబలమయిన ఉపద్రవాలు ఏవీ ఏర్పడవు. కాని, డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. పిల్లల శుభ సంతోషకార్యాల సందర్భంలో బంధువర్గంతో విరోధపరిస్థితులు ఏర్పడుతవి. వృత్తి, ఉద్యోగాలలో యీ వారం తృప్తికరమయిన పరిస్థితులు కొన్ని ఏర్పడుతవి. స్థిరాస్తి సంబంధమయిన అశాంతి తలయెత్తుతుంది. సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయ పారాయణ చేసుకొనటం అవసరం. 12, 13 తేదీలలో అప్పువల్ల అసౌఖ్యం, డబ్బు చిక్కు.

మిథునం

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర నాల్గు పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములు.

[illegible] మీరు—చాలాజాగ్రత్తతో, నేర్పుతో వుంటుంది. వ్యవహారాలు వ్యతిరేక వాతావరణంలో పడుతవి. మీ శత్రువుల దగ్గరకు వెళ్లవలసిన అవసరాలు వస్తవి. ఈ పరిస్థితులలో ఉద్రేకపడకుండా సౌమ్యంగా కార్యం నెరవేర్చుకొనటం అవసరం. ఈ వారం గాలా గడ్డుగా కనబడుతుంది. శుభకార్యాల విషయంలో అనుకూల వార్త వింటారు. స్థిరాస్తిని పెంపుచేసుకొనేటందుకు వీలుపడుతుంది. తూర్పు, దక్షిణ దిశలలో యీ వారం అనుకూలత తక్కువ. కోర్టు వ్యవహారాలలో రాజీమార్గాన్న పోవటం అవసరం. వృత్తిలో ప్రోత్సాహకరంగా వుంటుంది. 10, 11 తేదీలలో గాయాలు, త్రిప్పట, అధికారులతో వివాదాలు.

కర్కాటకం

పునర్వసు 4 వ పాదం, పుష్యమి నాలుగు పాదములు, ఆశ్లేష నాలుగు పాదములు.

మీరు యీవారం అనేక విజయాలు సాధించగలుగుతారు. గ్రహబలం బాగా అనుకూలంగా వుంటుంది. మీకుసహాయంచేసే మనుష్యులకోసం మీరు వెదకికొంటూ పోవలసిన అవసరంవుండదు. వారే మిమ్ములను వెదకికొంటూ వస్తారు. ఈ వారం డబ్బురాబడి విషయంలో బాగా ప్రోత్సాహకరంగా వుంటుంది. మీరు నిరుత్సాహంతో ఆశ వదలుకొని వూరుకొన్న డబ్బు, ఆస్తి మొదలైనవి మీ చేతిలోకి వస్తవి. ఈ వారం మనస్సుకూ, దేహానికీ విశ్రాంతితక్కువ కావటంవల్లఅనారోగ్యం చేస్తుందేమోననే సందేహం తలయెత్తుతుంది. కాని, దేవుని దయవల్ల యీ వారం పెద్ద అనారోగ్య మేమీ చెయ్యదు. వృత్తి, ఉద్యోగాలలో అనుకూలత వుంటుంది. 15, 16 తేదీలలో వివాదు విజయం, విందులు,నూతనపురుషులతోమైత్రి.

సింహం

మఖ నాలుగు పాదములు, పుబ్బ నాలుగు పాదములు ఉత్తర మొదటి పాదము.

డబ్బు, ఆస్తి విషయాలలో యీ వారం ఎక్కువ అనుకూలంగా వుంటుంది. మీ మనస్సులోని ఆలోచనలు శ్రమపడకుండా కార్యరూపం పొందుతవి. ఇది ఒక్కటే కాదు. ఈవారం మీ మాటవిలువ ఎక్కువ అవుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతవి. బంధుమిత్రుల సహాయసంపత్తి మామూలుకన్నా ఎక్కువగా అమరుతుంది. విలువగల వాహనాలు, వస్త్రాలు మొదలగునవి సంపాదించుకొనగలుగుతారు. ఇళ్లు, భూములు, మొదలయినస్థిరాస్తిని వృద్ధిచేసుకొనగలుగుతారు. ఈ వారం మధ్యకాలంలో మీరు చేసే ప్రయాణాల విషయంలో మీరు చాలా జాగ్రత్తగా వుండాలి. దేహరక్షణ విషయమై శ్రద్ధ అవసరం. 11, 12, 13 తేదీలలో అనారోగ్యం, ధననష్టం, ప్రయోజనం లేని త్రిప్పట.

కన్య

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త నాల్గవ పాదములు, చిత్త 1, 2 పాదములు.

ఈ వారం తీరిక తక్కువ, శ్రమ యెక్కువ మనశ్శాంతి వుండదు. ఎంతసేపూ యితరుల యోగక్షేమాలను గురించీ, కష్టసుఖాలనుగురించీ తాపత్రయపడటంతోనే సరిపోతుంది. పైకి మీర్ను భోగయోగాలలో మునిగి తేలుతూ వున్నట్లు కనబడుతూ వుంటుంది. కాని, అనుభవం అందుకు విరుద్ధంగా వుంటుంది. భూములు మొదలయిన స్థిరాస్తి, వాహనాలు ధననష్టంరాగల సూచనలు బాగా వున్నవి కాబట్టి జాగ్రత్తగా వుండండి. చిన్న వివాదాలు పెద్ద పరిణామాలకు దారితీయకుండా వుండేటట్లు జాగ్రత్తపడాలి.- అప్పుల వలె కనబడేవారే చిక్కులు తెచ్చేటట్లు కనబడుతుంది. వృత్తిలో సుఖం తక్కువ. 10, 11 తేదీలలో శుభవార్తలు, అధికారులవల్ల కార్యానుకూలత త్రిప్పట.

తుల

చిత్త 3, 4 పాదములు, స్వాతి నాలుగు పాదములు, విశాఖ 1, 2, 3 పాదములు.

చిక్కులలోనుంచి బయట పడుతారు. గడిచినకాలంకన్నా గడవవలసిన కాలము బాగా ఉండగల సూచనలు కొన్ని కనబడుతవి. మీరో అన్నికార్య కలాపాల విషయంలోను శ్రమ, పట్టుదల యెక్కువ అవుతవి. ఆరోగ్యం విషయమై కొద్దిరోజులపాటు జాగ్రత్తగా ఉండటం అవసరం. డబ్బు అప్పు యిచ్చిన, తెచ్చిన సందర్భాలలో, కొన్ని వాదవివాదాలు వచ్చేటట్లు కనబడుతున్నది. కాని, తగాదాలు పెరగకుండా సౌమ్యంగా సర్దుబాటు చేసుకొనటం అవసరం. కోర్టు కచేరీ వ్యవహారాలు అనుకూలం అవుతవి. సంఘంలో హోదా, గౌరవం పెరుగుతవి. పుణ్యకార్యాలు చేస్తారు. వృత్తి, ఉద్యోగాలలో ఈ వారం రెండవ భాగం అనుకూలంగా ఉంటుంది. 15, 16 తేదీలలో పుణ్య ప్రదేశాలకు ప్రయాణాలు: డబ్బు రాబడీ, విజయం.

వృశ్చికం

విశాఖ నాలుగవ పాదము, అనూరాధ నాలుగు పాదములు, జ్యేష్ఠ నాలుగు పాదములు.

గ్రహబలం గతవారంకన్నా యీ వారం చాలా ప్రోత్సాహకరంగా కనబడుతుంది. చాలా కాలంనుంచి ఏమాత్రమూ విశ్రాంతి, సుఖమూ కనబడకుండా, వెళ్లుతూ ఉన్న జీవితంలో యీ వారంనుంచీ క్రమంగా బాగా స్థిమితం ఏర్పడటం ప్రారంభం అవుతుంది. మనస్సుకు శాంతి, దేహానికి విశ్రాంతి సౌఖ్యాలు అమరుతవి. డబ్బు చిక్కులు తగ్గుతూవస్తవి. ప్రారంభించిన ప్రయత్నాలలో విజయం లభిస్తుంది. ఒక రోజుకన్నా మరొకరోజు ధైర్యం పెరుగుతుంది. ఈ సమయంలో పుత్ర బాధ్యత, భారం హెచ్చైన పడుతుంది, అయినా అది అంతశ్రమగా తోచదు. వృత్తిలో హోదాపెరుగుతుంది. 11, 12, 13 తేదీలలో త్రిప్పట, కుటుంబంలో వివాదాలు, అనారోగ్య భయం.

ధనుస్సు

మూల నాలుగు పాదములు, పూర్వాషాఢ నాలుగు పాదములు, ఉత్తరాషాఢ మొదటి పాదము.

ఈ వారం ముఖ్యముగా శరీరారోగ్యం విషయమై యెక్కువ శ్రద్ధచూపవలసి ఉంటుంది. ఈ వారం తీరిక తక్కువ. ఖర్చులు యెక్కువ. శుభ, పుణ్యకార్యాల విషయమై యీ వారం మీ ఆలోచనలు తృప్తికరమయిన నిర్ణయాలు జరుగుతవి. స్థిరాస్తికి సంబంధించిన పేచీవ్యవహారాలు యీ వారం పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నవి. అయితే, యీ సంబంధంలో అవసరంగా కొంతడబ్బు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. [illegible] సంఘంలో కీర్తి గౌరవాలు వృద్ధి, అపుతవి. బంధువుల విషయంలో తృప్తి, ఉత్సాహం కల్గుతవి. వృత్తి, వ్యాపారాలు లోగడకన్నా ప్రోత్సాహవంతంగా నడుస్తవి. 12, 13 తేదీలలో, చేతిలోని డబ్బు ఉపయోగపడటం, కార్యభంగం.

మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం నాలుగు పాదములు, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఉన్నవారిప్రోత్సాహం, సహాయంలభించేటట్లు కనబడుతూ ఉంటుంది. కాని, అవసరమయిన సమయంలో ధనసహాయంగాని, చివరకు మాట సహాయంగాని దొరకదు. మీ శ్రమ మీకు తప్పదు. దాదాపు యీ వారం అంతా యిట్లాగే ఉంటుంది. బంధువులు, స్నేహితులు యీ సమయంలో,మీకు ఏమీ సహాయం చెయ్యలేరు. వారం రెండవభాగంలో పుణ్యకార్యాలను గురించి రెండు మూడు ప్రయాణాలు చేస్తారు. స్థిరాస్తి విషయంలో యింతకు ముందు తలయెత్తిఉన్న చిక్కులు తీరిపోతవి. కోర్టు వ్యవహారాలలోని అశాంతికూడా తగ్గుముఖం పెట్టుతుంది. వృత్తి, వ్యాపారాలలో కొద్దిగా వృద్ధి కనబడుతుంది. 15, 16 తేదీలలో గౌరవం, వివాదాలలో గెలుపు, అధికారులవల్ల కార్యానుకూలత.

కుంభం

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం నాలుగు పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈ వారం మొదటి సగంలోకన్నా రెండవ సగంలో మీకు యెక్కువ ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఇంతకుముందు ఉన్న చీకటి లక్షణాలు, జీవితమార్గంలో నుంచి తొలగిపోతవి. క్రొత్త ఉత్సాహం వస్తుంది. అధికారుల సహాయం, అప్పుల ప్రోత్సాహం విశేషంగా లభిస్తవి. మీ బాధ్యతలను పైనవేసుకొని వ్యవహరించి సహాయం చేసేవారు దొరుకుతారు. సంఘంలో దృఢమయిన ప్రతిష్ఠ, మర్యాద అమరుతవి. మాట చలామణీ సాధికారంగా సాగుతుంది. కొన్ని చిన్న వ్యవహారవిషయాలలో పట్టువిడుపుల నేర్పుతో మెలగటం అవసరం. ప్రయాణాలు యెక్కువ కావటంవల్ల శరీరం నలకటపడుతుంది. శుభ, పుణ్యకార్యాల విషయంలో అనుకూలత కనబడుతుంది. 14, 15, 16 తేదీలలో శుభవార్తలు, ధనాదాయం, ప్రయాణాలు.

మీనం

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర నాలుగు పాదములు, రేవతి నాలుగు పాదములు.

గ్రహబలం యీ వారం చాలా అనుకూలంగా ఉంది. మీరు ఉత్సాహంతో ముందుకు అడుగు వెయ్యటం అవసరం. అపజయం ఉండదు. కోర్టు వ్యవహారాల విషయంలో స్పష్టమయిన నిశ్చయానికి రావటం అవసరం. ఎప్పటివలె, కాలయాపన చెయ్యటానికి ప్రయత్నించరాదు. ఈ వారం డబ్బు రాబడి గత రెండు మూడు వారాలకన్నా యెక్కువ ప్రోత్సాహకరంగా ఉంటుంది. స్థిరాస్తిని వృద్ధిచేసుకొన గలుగుతారు. కొత్త ప్రయత్నాలలో దిగి సాధించటానికి అనుకూలమయిన గ్రహబలం అమరి ఉంది. వృత్తిలో హోదా, అధికారం, సుఖం యెక్కువ అవుతవి. బంధు, మిత్రులు యెక్కువ అవుతారు. 14, 15, 16 తేదీలలో ధనాదాయం, వినోదప్రయాణాలు, పుణ్యకార్యాలు.

శ్రీ పాతూరి సుబ్బరాయ శాస్త్రి
147—11 డి, బాలాజీనగర్, మద్రాసు—14

సాగుతున్న యాత్ర

(3 వ పేజీ తరువాయి)

మళ్లా వేట సాగించాను, వ్యవధి అంత లేకున్నా. ఆ ప్రాంతాలలో స్టేజి నాటకములలో కొంత పేరు గడించిన 'విజయకుమారి'ని తీసుకువచ్చారు. నాకు స్టేజి నటకులంటే భయం. స్టేజి నాటకానికీ, రేడియో నాటకానికీ నల్లకుక్కకూ,తెల్లకుక్కకూ వున్నంత తేడా వున్నది. కాకికీ కోయిలకూవున్నంత తేడా వున్నది. అందువల్ల కాస్త సందేహిస్తూనే ఆమెచేత పోర్షన్ చదివించాను. కాని చిత్రము! చిరకాలస్టేజి అనుభవంవల్ల అమె ఉచ్చారణలో ఎంతో ఆతిశయోక్తి వున్నా విజయకుమారిలో విపరీతమైన భావనాబలము కనిపించింది నాకు. పైగా నా రచనలోని నూతనత్వాన్ని ఆమె చాలా హర్షిస్తూ, ప్రాణమిస్తూ చదివింది. అందువల్ల ఆమెనే ఆ పాత్రకు నిర్ణయిస్తూ రెండుమూడు రోజులు చాలా శ్రమపడి ఆమె ఉచ్చారణను మార్చగలిగాను. ఆమె కంఠస్వరములోనూ ఇదివరకు ఎప్పుడూలేని మార్దవమూ, సానుభూతిని ప్రకటిస్తూ సానుభూతిని కోరుతూవున్న ఒక రీతి ఆప్యాయతనూ కల్పింపగలిగాను. ఆమెకూడా పూర్తిగా నా ఆశయాన్ని అర్థముచేసుకుని నా శిక్షణను సఫలవంతము చేసింది.

డైరెక్టర్ గోపాలన్ నిర్దేశించిన వ్యక్తిని మాత్రము ఈ పాత్రనుండి తొలగించినందులకు నేను బాధపడ్డాను. కాని అప్పటి పరిస్థితులలో తిన్నగా ఆయనవద్దకు వెళ్లి "ఇలా ఇలా ఈ కారణాలవల్ల మీరు చెప్పిన ఆమె ఈ పాత్రకు పనికిరానందున నేనుమరిఒకరిని నియమిస్తున్నాను" అని. డానికిసాహసంలేకపోయిందినాకు. అందుచేత, వారి పేర ఉత్తరం వ్రాసి, ఈ విషయాలన్నీ వివరిస్తూ నా చర్యను గురించి ఏమీ అనుకోవద్దు అని ప్రార్థించాను వారిని. నా ఉత్తరమును చూచి ఆయన ఏమనుకున్నారోగాని, రేడియోలో ప్రసారమైన నాటకమును విన్నాక మాత్రము, ఆయన నన్ను టెలిఫోన్‌లో పిలిచి అన్నారు: "నాటకము విన్నాను, చాలా బాగుంది—మనము పడిన శ్రమ ఫలించినదనే అనుకుంటున్నాను, నేను" అన్నారు.

వారి ఈ "మనము" అనే మాటలో ఎంతటి సహృదయత్వము ఇమిడి ఉన్నది! ఇటువంటి పై అధికారులతో కలసి పనిచెయ్యడము ఒక గొప్ప అదృష్టము!!

ఆధునిక తమిళ నాటక రచయితలలో పేరు పొందినవారు కే. సి. రాజగోపాలన్. వారు రచించిన "అభిమన్యన్" నాటకమున్నది. [illegible] రేడియో తొలిరోజులలో ప్రసారము చేశాను, నేను. ఈ నాటకలో ఉత్తరగా విజయకుమారినే నియమించాను. కాని, ఎంత వెతికినా నాకు కావలసిన "అభిమన్యుడు" దొరకలేదు. ఈ అన్వేషణలో విసిగి చివరకు, ఆపాత్రను నేనే నిర్వహించడానికి నిశ్చయించాను. ఇది సాహసమే. ఆ భావము నాకు పూర్తిగా అవగాహము. అటువంటి తీవ్రమైన, అతి గాఢమైన అనుభవమూ కలిగినది నాకు, నా జీవితములో. కాని, తమిళభాష నేను ధారాళంగా చదువలేను. ఆ లిపి నాకు అంత అలవాటు లేదు. అందుచేత, నా పోర్షన్ అంతా తమిళ సంభాషణను, తెలుగు లిపిలో వ్రాసికొని, పదిసార్లు, ఇరవైసార్లు రిహార్స్ చేసుకున్నాను, పండితుడు అయ్యంపెరుమాళ్ కోనార్ ఎదుట. స్టూడియోలో, విజయకుమారిని చాలా చాలా శ్రద్ధతో రిహార్స్ చేశాను. ఆమెకున్నూ ఇటువంటి పాత్రలు క్రొత్త. రవీంద్ర రచనను అనుసరించిన ఈ నాటకలో ఉత్తరలో ఎంతో ఆర్ద్రత కనిపించాలి. స్టేజి నాటకములో వివరీతపు శోకరసాన్ని అతి ఇదిగా ప్రకటించేవారు, ఇటువంటి మిక్కిలి సున్నితమైన పాత్రను నిర్వహించడము కష్టము. కొన్నాళ్ళకు ముందు ప్రసారమైన 'కర్ణ — కుంతి' నాటికలో ఎంతో కొంత అనుభవమున్నా విజయకుమారి ఈ ఉత్తరను ఎలా సాధిస్తుందో అనే బెంగ నాలో లేకపోలేదు. అంతకంటే ఎక్కువగా, మరో బెంగ: అభిమన్యునిగా నేను ఎలా నిర్వహిస్తానో అని. స్టూడియోలో ఎర్రదీపము వెలిగేవరకున్నూ కూడా, నేను చదువుతూనే ఉన్నాను విజయకుమారి ఎదుట, నా మాటలను. ఆమెకూ తెలుసు, నేను తెలుగు లిపిలో వ్రాసుకున్న మాటలు చదువుతున్నానని. నా విపరీతపు వ్యాకులత చూచి ఆమె కన్నులు నవ్వుతున్నట్లు, నేను గ్రహించాను.

పదినిమిషాల "అభిమన్యన్" రేడియో రూపకము, ఒక్కనిమిషములోనేఅయిపోయినట్లు అనిపించింది. ప్రాణప్రదమైన ఉత్తరను విడిచి అనురాగ హృదయుడు అభిమన్యు వీరుడిగా యుద్ధభూమికి వెళ్ళిపోయాడు. ఉత్తర మూర్ఛిల్లి క్రిందపడిపోయింది. స్టూడియో ఎర్రదీపం ఆరిపోయింది. ఉత్తరగా నేను అనుకున్నదానికి పదిరెట్లు అద్భుతముగా నటించినది విజయకుమారి. అభిమన్యుడు దగ్గరకువెళ్లి "అమ్మాయీ! చాలా బాగా నటించావు!!" అని నేను అనేటప్పటికి, [illegible] ఎలా ఒప్పించగలిగారో, అపరిచితమైన భాషలో — ఇదే నాకు ఆశ్చర్యంగా ఉన్నది!! ఎంత బాగా నటించారు!!" అంటూ, సంప్రదాయానికి కొంత విరుద్ధమైనా, నా రెండు చేతులూ తన చేతులలోకి తీసుకుని, నన్ను మనస్ఫూర్తిగా ప్రశంసించినది, విజయకుమారి!! [illegible] ఒక సమస్యయ్యి.

భారత రచనలో వెల్లివిరిసిన నన్నయ కవితా ప్రాభవం

(5 వ పేజీ తరువాయి)

భాషనే ప్రయోగించాడు. లలితమైన ఆ పదాలనూ ఆయన కవితలో ఉన్న ఔత్కృష్ట్యం శబ్దార్థాలలో ఉన్న ఔచిత్యం పదప్రయోగశక్తి చూచినప్పుడు భారతం మొత్తం నన్నయ చేతిమీదుగానే వెలువడి ఉంటే యెంత బాగుండేదీ, అనిపిస్తుంది. నన్నయ రచనతో తెలుగుకి సంస్కృత ప్రభావం గట్టిగానే తగిలింది. ఆ ప్రభావంతో తెలుగు తనానికి బాగా దెబ్బతగిలింది. ఈ దెబ్బ యెంతవరకూ తగిలిందంటే మనం తెలుగును మరచిపోయి తెలుగంటేనే యెద్దేవ చేసుకొనే పరిస్థితికి వచ్చేంత వరకూ తగిలింది. ఈనాడు కూడా, బువ్వ అంటే మనకు అనాగరికంగా తోస్తుంది. అన్నం అంటేనే నాగరకం. అసలైన తెలుగు ఇంకా కొంత రాయలసీమలోను, తెలంగాణాలోను నిలచి ఉంది. నన్నయ కాలంలో ఆయన రచన తెలుగు ప్రజలకు మామూలుగా అర్థమయ్యేది కాదు. అప్పుడు తెలుగులో సంస్కృతం యెక్కువగా ప్రవేశించలేదు. నాటి ప్రజలకు సంస్కృత పదాలు కొత్తవి. అందుకే నన్నయ భారతం ప్రజాభిమానాన్ని ఆకాలంలో చూరగొనలేదు. అందువల్ల నన్నయ ఏఉద్దేశ్యంతో భారత రచన ప్రారంభించాడో ఆ ఉద్దేశ్యం నెరవేరలేదు. శైవమతస్థులపై దెబ్బతీసి వైదిక మతాన్ని స్థాపించాలనే ఉద్దేశంతోనే నన్నయ భారత రచన కొనసాగించాడు. తన రచన తెలుగుతనం ప్రతిబింబించక పండితుల మెప్పుదలకై సంస్కృత పదప్రయోగాలు చెయ్యడంతో అది ప్రజల కందుబాటులోకి రాలేకపోయింది. దానితో వైదిక మతం దెబ్బతిని శైవమతం విజృంభించడానికి మంచి అవకాశం చిక్కింది. ధర్మాధర్మజ్ఞానాన్ని తెల్పుకొనడానికి భాష గొప్ప ఆయుధం. ఒక ధర్మబోధకు భాషే అడ్డయితే ఆ ధర్మబోధ యెక్కువ వ్యాప్తి చెందదు. సరిగ్గా బుద్ధుడు కాలంలో యిందే జరిగింది. బుద్ధునికి పూర్వం వెలసిన శాస్త్రాలన్నీ సంస్కృత సూత్రమయాలు. అందువల్లనే వాటిల్లో ఉన్న ధర్మాలు ప్రజల కందుబాటులో లేకుండా పోయాయి. ప్రజలు ఏది ధర్మమో ఏది అధర్మమో స్వయంగా తెల్సుకొనే అవకాశం లేకుండా పోయింది. ఈ స్థితిని గమనించిన బుద్ధుడు నాటి ప్రజాభాష అయిన పాళీభాషలో తన ధర్మాన్ని బోధించాడు. ఎవరో ఒక పండితుడు వచ్చి అర్థంచెప్పి బోధించవలసిన అవసరం లేకుండానే బుద్ధుని ధర్మాలు ప్రజల కర్థమయ్యాయి. అందువల్ల బౌద్ధం అత్యధిక వ్యాప్తి చెందడానికి అవకాశం చిక్కింది. అదే విధంగా సంస్కృత పద సంపదతో ఉన్న నన్నయ భారతం నాటి ప్రజల కర్థం కాలేదు. అది అవకాశంగా తీసుకొని శివకవులు జానుతెనుగనే నినాదంతో రచన సాగించారు. సంస్కృత భూయిష్ఠమైన రచనను దూషించారు. సర్వజన సామాన్యమైన జానుతెనుగులోనే రచన చేస్తామని పాల్కురికి సోమన ప్రభృతులు అనేక రచనలు సాగించారు. దానితో వైదికమతం పూర్తిగా దెబ్బతిని శైవం పూర్తిగా విజృంభించింది. ఆ విజృంభణం కారణంగానే మళ్లీ రెండువందల సంవత్సరాల వరకూ భారతరచన పూర్తి చెయ్యాలనే కోరిక యెవ్వరికీ కలుగలేదు. జానుతెనుగు పేరుతో శివకవులు ప్రజల్లో చొచ్చుకొనిపోయి తమ రచనలకు, మతానికి విస్తృత వ్యాప్తిని కలిగించడాన్ని అర్థం చేసుకొన్నవాడు తిక్కన. అసలు భాషావిషయకమైన కిటుకును గుర్తించాడు. ఆనాడు శైవ, వైష్ణవ మతాలు అతిగా మితిమీరి విజృంభించి దేశాన్ని అల్లకల్లోల పరిస్థితుల్లో పడవేయడాన్ని చూచి, హరిహరాభేదాన్ని ప్రవేశపెట్టి తిరిగి తెలుగుభాషతో నిండిన కవిత్వాన్ని సృష్టించడం రూపంగానే భారత రచన పూర్తిచేసి, ప్రజలను తనవైపు త్రిప్పుకొని దేశాన్ని రక్షించాడు. తిక్కనకు తర్వాత అనేకమంది కవులు నన్నయమార్గాన్ని అనుసరించడంతో సంస్కృతప్రభావం మరింతగా అధికమై సంస్కృతమే సర్వసామాన్యంగా రూపొందింది. తిక్కన భారతంచూస్తున్నప్పుడు నన్నయ్యభట్టేపూర్తిగా భారతాన్ని రచించివుంటే, తిక్కన మనకు భారత రచనలో యిచ్చిన లక్షలాది తెలుగుపదాలు మన కెలా దక్కేవి అనిపిస్తుంది. తిక్కన తెలుగును చూడుకొన్నప్పుడు నన్నయ రచన అంతటితో ఆగిపోవడం మన అదృష్టమనే అనిపిస్తుంది. నన్నయ సంస్కృతపదలాలిత్యాన్ని,సౌకుమార్యాన్ని, అర్థగాంభీర్యాన్ని చూస్తే ఆయనే పూర్తిచేసి ఉంటే మరెన్ని మధురభావాలు మన గుండెల్ని కదిలించేవో అనిపిస్తుంది.

సంస్కృతంవల్ల తెలుగుకు అనంతమైనలాభం కలిగింది. అమూల్యమైన సౌందర్యం లభించింది నిజమే. దాన్ని ఎవరూ కాదనలేరు. కాని, అసలు తెలుగు స్వరూపం నాశనంకూడా అవడంతో అమితమైన నష్టంకూడా కలిగింది. తెలుగుకి వ్యక్తిత్వమే లేదా అన్నంతగా దెబ్బతిన్నది తెనుగు. మనం నాల్గు బొంగరాలు చేసుకుంటాము. ఎవరో యెనిమిది బొంగరాలు చేసి మనకిచ్చి మనం స్వయంగా చేసుకొన్నవాటిల్లో మూడుబొంగరాలు పాడుచేస్తారు. మనం మొదటచేసుకొన్నదినాలుగే. యితరులు యిచ్చినప్పుడు మొత్తం తొమ్మిది మన కున్నాయి. మనం చేసుకొన్న వాటికంటే ఎక్కువే ఉన్నాయి. కాని మనం స్వంతంగా చేసుకొన్నవి మూడు నశించి ఒక్కటే మిగిలింది. మన వ్యక్తిత్వం మూడువంతులు నశించిం దన్నమాట. ఇది చాలా విచారించవలసిన స్థితిగదా! సంస్కృత ప్రభావంతో తెలుగుకి అందచందాలు పదజాలం పెంపొదినమాట వాస్తవమే అయినా,సహజమైన తెలుగు సంపద నశించిందనడంకూడా వాస్తవం. ఈనాడు నన్నయ భారతభాగం అర్థమైనంత తేలికగా తిక్కన భారతం అర్థంకాదు. అంతగా మన తెలుగు మనలోనుండి జారిపోయింది.

కర్నూలు ఉస్మానియా కళాశాలలో జరిగిన నన్నయ వర్ధంతి సందర్భంగాను, హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయం కళాశాలల అధ్వర్యాన జరిగిన దశమాంధ్ర అభ్యుదయ వారోత్సవాల సందర్భంగాను, నన్నయ భారతరచనపై యిచ్చిన ఉపన్యాసం సారాంశం. (సశేషం)

"ఏషియన్ క్లబ్" అధ్యక్షస్థానంవహించిన డాక్టర్ రోమిలా థాపర్

వరకట్న నిషేధానికి యువకులే నడుం కట్టాలి

ఈనాడు స్త్రీ జాతికి ఒక పెనుభూతంగాను, సంఘానికి కళంకంగాను పరిణమించిన వరకట్న దురాచారాన్ని పారద్రోడానికి చట్టం రావడం హర్షింపదగింది. కాని, యీ చట్టం జయప్రదం కావటానికి ఎంతవరకు అవకాశా లున్నవి? ఈ దురాచారం ప్రబలడానికి హేతు వేమిటి? దీన్ని ఎలా నిర్మూలించాలి? అన్న విషయాలను గూర్చి మనం పర్యాలోకన చెయ్యవలసియున్నది.

మహాకవి కీ. శే. కాళ్లకూరి నారాయణరావు గారు చెప్పినట్లుగా అల్లుళ్లకు కట్నాలు ఇవ్వవలసిన బాధ తప్పించుకోడానికి "హరివారు లంతవారు ఆడపిల్లలను కనడం మానివేశా"రన్నది అత్యుక్తి కాదు. అయితే, అలా మానటానికి మానవులకు సాధ్యం కావటంలేదు. [illegible]ధానికి సులభోపాయాలను కల్పిస్తూ ప్రభుత్వం యత్నిస్తున్నట్లుగనే [illegible] కనకుండా ఉండడానికి ఏ ప్రక్రియ[illegible] ప్రకటిస్తే ఆడపిల్లలవల్ల బాధపడే తల్లిదండ్రులు చాలా సంతోషిస్తారు.

చాలమంది తల్లిదండ్రులు తమ కూతుళ్లకు తీవ్రంగా వరాన్వేషణచేయుటం చూస్తే దేశంలో ఆడపిల్లలజాబా ఎక్కువైనదని,

రచన:
అక్కల కోటయ్య

బహుశా బహుభార్యాత్వం మరల అంగీకరించవలసివస్తుందని అమాయకులు కొంద రనుకుంటున్నారు. కాని, దేశంమొత్తంపైగాని, చివరకు ఏ ఒక రాష్ట్రంలోగాని స్త్రీ, పురుషజనసంఖ్యలో అట్టే వ్యత్యాసమున్నట్లు కనిపించటం లేదు. ఒకరోజు మావీధిలో పెండ్లికాని ఆడ, మగ పిల్లల సంఖ్య లెక్కవేస్తే చివరకు ఒక రిద్దరు మగపిల్లలే ఎక్కువ వున్నట్లు కనపడ్డది. మరి యీ చిక్కంతా ఎందుకు వస్తున్నట్లు?

పూర్వం ఏ కులంలోనూ, ఆడపిల్ల పెండ్లిని గూర్చి ఇంత ఆరాటంలేదు. పైగా కన్యాశుల్కమే అక్కడక్కడ ఉండేది. మన శాస్త్రాలు, పురాణాలు కూడా యీ విషయమే ధృవపరుస్తున్నవి. ప్రతి గృహస్థు మేనరికాన్ని ఇవ్వటం ఆచారంగా వుండేది. మేనరికం తప్పితే అదో పెద్ద నేరం. దూరప్రయాణాలకు అవకాశం లేదుకాబట్టి ఉన్నవూళ్లోనే సాధ్యమైనంతవరకు అన్ని హంగులు చూచి చివరకు ఏ కులమింటికోతి అయినా సరేనన్నట్లు సంబంధాన్ని చూచి సరిపెట్టుకునేవారు.

నాడు సంఘంలో వ్యత్యాసా రిలా లేవు. ఎవరి వృత్తి వారు చేసుకుని జీవిస్తూఉండేవారు. అందుచేత అల్లుళ్లగా ఎన్నుకునేవారికి ప్రత్యేకార్హత లంటూ ఉండవు. అత్తవారు కలిగినవారైతే అల్లుని వృద్ధికి తేవటానికి యే వ్యాపారంలోనో భాగంపెట్టేవారు. ఆడపిల్లకు పసుపుకుంకుమలకింద భూమి, బుట్ర, పాడి, పశువులు వగయిరా యిస్తూ ఉండేవారు. ఇది శక్తినిబట్టిగాని, వత్తిడినిబట్టి కాదు.

ప్రస్తుతం అందరికీ లేని యోగ్యతలు కొందరికి మాత్రమే ఉన్నట్లు కనుపిస్తున్నది. ఈ ఆంగ్ల చదువులు విజ్ఞానం కోసమే అయినా అంత ఇబ్బంది ఉండేది కాదు. చివరకు స్కూలుపైనలో, థర్డుఫారమో చదివినవాడికికూడా ఏ చిన్నఉద్యోగమైనా రాకపోతుందా? అమ్మాయి సుఖపడకపోతుందా? అన్న అపేక్ష ఒక వంక, ఆంగ్లం చదివిన వారికే నేటి నవనాగరికత ఉంటుం దనే మరియొక ప్రక్క భావించటంచేత అలాంటివారికి కట్నాల బేరం మొదలవుతుంది. కాస్తో కూస్తో చదువుకున్నవాళ్లకే గాని, బాగా చదువుకున్నవారికి యీ అభిప్రాయం లేదంటామా? డిగ్రీలతోపాటు కట్నాలడిగ్రీకూడా పెరుగుతున్నది కదా! ఎంతవిజ్ఞత కలవారైనా కట్నాలదగ్గర ఖచ్చితంగా బేరంపెడుతూనే యున్నారు.

ధనాశ ఎన్నిటికంటె పెద్దదికావటంవల్ల కట్నం పుచ్చుకోవటం గౌరవంగా భావించటంవల్ల, వరుని తల్లిదండ్రులు కూడా దయాదాక్షిణ్యాలతో నిమిత్తంలేకుండా కట్నాన్ని గుంజడానికి యత్నిస్తున్నారు. కట్నాలు మొదట [illegible] భూస్వాములలో ప్రారంభమైనది. రాను రాను మధ్యతరగతుల ప్రజలతో బాగా ప్రబలినది. అదియొక 'ఫ్యాషన్' అయిపోయింది [illegible] అంతో ఇంతో కట్నం ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడినది. పూర్వం సాంఘికదురాచారాలను నిర్మూలించడానికి ప్రభుత్వం అనేకచట్టాలు చేసినది. కాని వాటికి నేటి వరకట్ననిషేధ చట్టానికి ఎంతోతేడా వున్నది.

సాంఘిక దురాచార నిర్మూలనకు మొదట ప్రవేశపెట్టినది సహగమననిరోధచట్టం. సహగమనం బహు క్రూరమైన ఆచారం బనీ మూఢనమ్మకాలకు లోనైన ప్రజలు మొదట ఆ ఆచారాన్ని హర్షిస్తూ వచ్చారు. కాలగతితో వచ్చిన మార్పులవల్ల విజ్ఞానం పెరిగి సహగమనం మూఢ నమ్మకమనియు, క్రూరమైనదని ప్రజలు తెలుసుకున్నారు. అందువల్లనే చట్టం విజయవంతమైనది. ఆ తరువాత వచ్చిన సాంఘిక శాసనాల్లో శారదాచట్టం ముఖ్యమైనది. బాల్య వివాహాలకు కూడా కొన్ని మూఢనమ్మకాలే కారణం. ఆడపిల్లలకు బాల్యంలో పెండ్లిచేయనిచో తమకు, తమ పితరులకు దుర్గతులు కలుగు తాయనే నమ్మకాలతో పసిగందులకుకూడా పెండ్లిండ్లు చేస్తూఉండేవారు. యీ నమ్మకం సరియైనది కాదనీ, శాస్త్రీయం కాదనీ ప్రబోధం జరిగినది. క్రమంగా ప్రజలు విద్యావంతులు కావడం హేతుబద్ధంకాని నమ్మకాలపై ఆధారపడిన ఆచారాలు కావటంవల్ల అవి రూపుమాసి, పై శాసనాలు రెండూ సార్థకమైనవి. ప్రజలు తోడ్పాటు లభించినది. ముఖ్యంగా పై శాసనాలకు తోడ్పడి మూఢాచారాలను నిర్మూలించడంలో విద్యాధికులు—కాదు— ఆంగ్ల విద్యాధికులైన యువకులే ఎక్కువగా కృషి చేసి తోడ్పడినారని చెప్పక తప్పదు. కాని నేటి వరకట్న నిషేధ చట్టం అలాంటిది కాదు. వరకట్నం ఏ విధమైన నమ్మకంపైన ఆధారపడినది కాదు. "కంచెయే చేనుమేసినట్లు" పూర్వం సాంఘిక దురాచారాలను ఎదిరించి పోరాడిన విద్యావంతులే యీనాడు యీ వరకట్న దురాచార విషవృక్షానికి నీళ్ళుపోసి పెంచుతున్నారు. అందుచేతనే వరకట్నం రూపుమాపటంలో అనేక చిక్కులున్నవని భావించవలసి వస్తున్నది. ఇది బహిరంగంగానే ఇవ్వనక్కర లేదు. నిర్ణయించుకున్న కట్నం పెండ్లికి ముందరే తీసుకోవచ్చు. అప్పుడే కొందరు యీపద్ధతి ప్రారంభించారు కూడా. తమబిడ్డ సుఖపడా లని శక్తివున్నా, లేకున్నా తల తాకట్టుపెట్టి కట్నం యిస్తున్నపుడు కట్నం యిచ్చామని బహిరంగపరచి కోర్టులకు ఎవ రెక్కుతారు? తమపిల్ల కాపురంలో చిచ్చుపెట్టి ఉభయులు కష్టనష్టాలకు పాల్పడవలసి వస్తుందనే విషయం వారికి తెలియదా? అందువల్ల కంట్రోలురోజులలో చీకటి వ్యాపారం సాగినట్లు చట్టం వచ్చిన తరువాత కట్నాల వ్యాపారం గుంభనగా సాగడానికి అవకాశం ఉన్నది.

కట్నాలకు మూలమైనది ధనాశ. నేటి కాలమాన పరిస్థితులు కూడా దీనికి తోడుగా వున్నవి. అలాంటప్పుడు యీ దురాశ పోవాలంటే ప్రజలలో మార్పురావాలి.ముఖ్యంగా యువకులలో, విద్యార్థులలో మార్పురావాలి. అనేక రంగాలలో స్వేచ్ఛను హక్కులను గౌరవాన్ని కాంక్షించే విద్యాధికులు కట్నాలు కోరడంవల్ల స్త్రీజాతిని అవమానిస్తున్నామని, ఆడపిల్లలుగల కుటుంబాలను నాశనంచేస్తున్నామని గ్రహించి ధైర్యంగా తమ తల్లిదండ్రులనైనా ఎదిరించగలగాలి. నేటి మన మహిళా సంఘాలు కూడా గ్రామగ్రామాల్లో తీవ్రమైన ప్రచారం సాగించి, స్త్రీజాతికి వరకట్న దురాచారం ఒక అవమానం అని తోటి సోదరీమణులలో ప్రబోధంకల్గించాలి. అంతమాత్రంచేత మిగతావారికి బాధ్యతలేదని కాదు. దేశక్షేమంకోరేవారెల్లరూ వరకట్న నిషేధానికి తోడ్పడాలి.

ప్రేమ వివాహాలు వరకట్న నిషేధానికి [illegible] కొందరు వాదిస్తున్నారు. ఇది కొంతవరకు యథార్థమే అయినా — ప్రస్తుత పరిస్థితులు యిందుకు అంత అనుగుణంగా లేవు. పైగా ఇందులో కూడా ఎన్నో సాధకబాధకాలు ఉన్నవి. కనుక విజ్ఞులగువారెల్లరూ చీడపురుగువలె సంఘాన్ని పీల్చి పిప్పి చేస్తున్న వరకట్ననిషేధాన్నిగూర్చి ఆలోచించి తోడ్పడాలి, అపుడే రానున్న చట్టంవల్ల ప్రయోజనం ఉంటుంది.

జంట నగరాలలో సినిమాలు

ప్రభాత్, అలంకార్	: బర్మా
రాయల్, ప్యారడైజ్	: కంగన్
స్టేట్, శేష్‌మహల్	: త్రికంబాక్
అజంతా	: చెవిలో రహస్యం
దిల్షాద్	: జాండ్
యాకుత్, మినర్వా	: డాక్టర్ జడ్
లిబర్టీ	: సట్టా బజార్
కమల్, చిత్ర	: భక్త అంబరీష
రాజేశ్వర్	: రాజ నందిని
ప్యాలెస్, శ్రీసాయి	: దిల్ దేకే దేఖో
రీగల్, రమేశ్వర్	: హనుమాన్ పాతాళ విజయం
అశోక్, మనోహర్	: గెస్ట్ హౌస్
దీపక్ మహల్	: ది టెన్ కమాండ్ మెంట్స్
టివోలి	: ఫర్ ది ఫస్ట్ టైమ్
ప్లాజా	: విట్‌నెస్ ఫర్ ప్రాసెక్యూషన్
డ్రీంలాండ్	: మెగస్ యాజ్ క్విక్

విజయవాడలో సినిమాలు

అలంకార్	: నమ్మినబంటు
లక్ష్మీటాకీస్	: హనుమాన్ పాతాళవిజయం
జైహింద్	: చెవిలో రహస్యం
శ్రీనివాస్	: చక్రపాణి
శేష్‌మహల్	: జాగీర్
లీలామహల్	: [illegible]
మారుతి	: స్త్రీ శపథం
రాజకుమారి	: చాంద్
వినోదా	: భక్త అంబరీష
సరస్వతి	: మహాలక్ష్మి మహిమ
విజయ	: సువర్ణసుందరి
ఈశ్వర్	: పెళ్లిమీదపెళ్లి
దుర్గాకళామందిరం	: వెంకటేశ్వరమహాత్మ్యం
శ్రీరామా	: శభాష్ రాముడు

రోజుకు 3 ఆటలు: ఆదివారాల్లోనూ పండుగరోజులలోనూ 4 ఆటలు.



ఎన్నికకు మన్నికకు తగిన కలములు...
మిన్క్స్ కలములు
కింగ్సైజ్. 3.75
కారనేషన్. 5.25
సెట్. 9.50
ఎంబ్లమ్. 12.00
పెన్స్ అండ్ ప్రొడక్ట్స్
43, సుబ్రహ్మణ్య మొదలి వీధి, మద్రాసు-1
▸ చక్కని నమూనా ▸ పేరొందిన పనితనం ▸ పరిపూర్ణమైన నిర్మాణం
▸ పట్టువదలని బహూకరణ పెట్టెతో ▸ పూర్తిగా ఒక సంవత్సరము పూచీ
టోకువారికి అమ్మకం, సర్వీసు, పూచీ
జెం అండ్ కంపెనీ, మద్రాసు 1.
పెన్స్ వార్నర్స్ మద్రాసు 1.
వి. పెరుమాళ్ చెట్టి & సన్స్, హైదరాబాద్
స్పెన్సర్ అండు కో లిమిటెడ్.
మద్రాసు అందు అన్ని బ్రాంచీలు

బిన్నీవారి లస్టలిన్
ఎన్నిసారు ఉతికినా దాని కొత్తదనం నిలిచి ఉంటుంది



నా షర్టులు అందంగా కనపడడంమాత్రమే చాలదు. ఎన్నిసార్లు ఉతికినా వాటి కొత్తదనం నిలిచి ఉండాలి. బిన్నీ వారి లస్టలిన్ కొత్తదనం నిలిచిఉండి చాకలివాని తాకిడికి తట్టుకొనగలుగుతుంది.
BINNY'S lustalin
బిన్నీవారి లస్టలిన్
'సాన్‌ఫొరైజ్డ్'
క్లూయెట్, పీబాడి & కో, ఇంక్, యు. యస్. ఏ.
వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.
బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్.
మేనేజింగ్ ఏజంట్లు: బిన్నీ & కో (మద్రాసు) లిమిటెడ్.
BY 403-A

రేడియో

జనవరి 11 సోమవారం

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం ప్రసార విశేషాలు, 6—35 వాద్య సంగీతం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం.వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 పెనుగంచిప్రోలు పెదమస్తాన్ సాహెబ్: క్లారినెట్, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా. 2—30 శ్రోతలు కోరిన పాటలు, 4—15 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రిలే), 7—45 'సువర్ణ సుందరి' రేడియో సంక్షిప్త చిత్రం, 8—45 వీణ: నిలయ విద్వాంసుడు, 9—00 ఆం. వా., 9—30 శశిరేఖా పరిణయమునుండి పాటలు, 9—45 కుసుమం (మద్రాస్ నుండి రిలే), 10—00 పెనుగంచిప్రోలు పెదమస్తాన్ సాహెబ్: క్లారినెట్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 బాపూరావు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీతపాఠం. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 కె. సీతారామయ్య, 1—30 డి. శంకరబాయ్: హిందుస్థానీ గాత్ర సంగీతం, 1—50 తె. వా., 2—00 వేణువు, నిలయవిద్వాంసుడు, 2—10 ఉర్దూ వార్తలు: 2—50 వాతావరణ సూచన. సాయంత్రము: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో వినోద కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 కులీకుతుబ్‌షా: రేడియో నివేదిక, 7—45 సువర్ణ సుందరి: రేడియో సంక్షిప్త చిత్రం, 8—45 సుగమ్ సంగీత్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 డి. శంకరబాయ్: ఠుమ్రీ, 9—45 రసమయి (మద్రాస్ నుండి రిలే), 10—00 బాపూరావు, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వేణువు: నిలయ విద్వాంసుడు, 2—20 కె. సీతారామయ్య, 2—50 వాతావరణసూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 ఎక్స్. పెరిందేవి: ... 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళవాద్యం, 7—15 త. వా., 7—30 మయూరం బి. సరస్వతి, 8—00 మధుర గీతం. మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి: ఎస్. పి. వసంతకోకిలం, పి. వి. శఠకోపన్, 2—00 త. వా., 2—10 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 వి. స్వర్ణం: వీణ, 7—15 త. వా., 7—30 మద్రాస్ బి వలె, 7—50 వాద్య సంగీతం, 8—00 టి. కె. రామస్వామి, 8—30 పి.ఎల్. సరస్వతీ రావ్, 9—00 బృందగానం, 9—30 ఎన్. రమణి: వేణువు, వి. సేతురామయ్య: వయొలిన్, కల్పాతి ఎ. రామనాథన్: మృదంగం. 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె. 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా.. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—30 కె. ఎస్. రాజం అయ్యంగార్, 7—00 తె.వా. 7—15 సంగీతమాల, 7—30 వేదనాయకం పిళ్ళై కృతులు: సి. ఎస్. రాజం, 7—50 'పసుదు తపాల్ పెట్టి' 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—15 దొంగను తెలుసుకున్నది: నాటిక—రచన: 'జలసూత్రం'—నిర్వహణ: ఎస్. వి. రమణమ్మ, 9—30 విజయవాడ వలె, 9—45 రసమయి, 10—00 మద్రాస్ ఎ వలె, 10—30 ప్రసార సమాప్తి.

తాటి పరిశ్రమలు

సంపాదకుడు: శ్రీ గోపరాజు వెంకటానందం. ప్రకాశకులు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాటి బెల్లం సహకార పరిషత్తు లిమిటెడ్, నిడదవోలు.

ఆంధ్ర ప్రదేశ్‌లో పరిశ్రమలకు సంబంధించిన పుస్తకాలు, పత్రికలు బహు కొద్ది. నిజానికి లేవనే చెప్పవచ్చు. వాటి ఆవశ్యకత ఎంతయినా ఉంది.

శ్రీ గోపరాజు వెంకటానందం సంపాదకత్వాన వెలువడుతున్న యీ మాసపత్రిక తొలి సంచిక ముచ్చటగా వుంది. అనేక ప్రముఖుల సందేశాలను పుచ్చుకొని, గాంధీగారి సుభాషితాలతో మొదటి ప్రచురణ వెలువడింది.

గీత పారిశ్రామికులు, 'నీరా' గురించిన విషయాలు, తాటిబెల్లం పరిశ్రమ — మొదలైన వాటినిగురించి ప్రముఖుల రచనలున్నాయి. 30 పేజీల యీ చిన్న పుస్తకం వెల 25 నయాపైసలు.

—మారుతీరావు

భారతీయ సాహిత్య పరిషత్తు: సింహావలోకనం

శ్రీ దేవగుప్తాపు విశ్వేశ్వరరావు

నేడు భారత దేశమంతటా కేంద్ర సాహిత్యపరిషత్తు, దాని కార్యకలాపాలగూర్చి అన్నిభాషా ప్రాంతాలలోని సాహిత్యప్రియులకూ, బాగా తెలియవస్తున్నది. కారణం, భారత ప్రభుత్వ విద్యాశాఖవారు 12—3—1954 వ తేదీన యీ పరిషత్తును ("సాహిత్య అకాడమీ"), స్థాపించి ప్రారంభోత్సవం చేసి ఇతోధికంగా కార్యకలాపాలు నడుపుతున్నారు. కానీ, ఇట్టి జాతీయ సాహిత్య పరిషత్తు భారతదేశానికి అవసరమని గ్రహించి అందుకోసమై లోగడనే కృషి ప్రారంభించి కష్టించినవారెవరో, ఎన్ని విధాలుగా యీ కృషి నడచి ఇతఃపూర్వమే ఏయేప్రాంతాల సాహితీపరుల సహకార సానుభూతులను సంపాదించిందో—స్వతంత్రభారత ప్రభుత్వం ఇట్టి సంస్థ నొకదానిని పెట్టబోయే ఆలోచనకు పూర్వమే ఎందరెందరు ఉత్తమ సాహిత్య సేవకులు, ఆదర్శ వాదులు దూరదృష్టితో యీ రంగంలో కృషి చేసి దేశంలోని మేధావంతుల మనఃపూర్వక సహకారానికి ఎలాగు రంగాన్ని తయారు చేశారో తెలుసుకోవడం యీనాడు చాలా అవసరంకదా! ముఖ్యంగా యీ కృషిలో చాలాభాగం ఆంధ్రుల వలన ప్రోదిచేయబడి పూర్తి అవుతున్నది. ఈ విషయం ఆంధ్రప్రాంతంలోని సాహితీపరులకు చాలా కుతూహలాన్ని, ఉత్సాహాన్ని రేకే వాస్తవ విషయం. భారతదేశంలోని 14 భాషా ప్రాంతాలలో చాలా భాగంలో అఖిలభారత—సాహిత్య పరిషత్తునుగూర్చిన ప్రచారము, ప్రబోధమూ ఆంధ్రప్రాంతమునుంచే పరిమితంగానైనా జరిగినదనే విషయం మనవారికి చాలా సంతృప్తి కలిగించగలదు కదా! ఐతే, ఇది అంతో సోదాహరణంగా వివరణ కావలసియున్నది. అందువేత 1923 లో ప్రారంభమైన యీ ఆలోచన ఎవరెవరిద్వారా సార్థకకృషిగా పరిణమించి నేడు ఏవిధంగా రూపిస్తున్నదో మరి వివరిస్తాను:

1. కీ. శే. డా. జె. హెచ్. కజిన్సు మహాశయుడు:—యీయనే ఓం ప్రథమంగా భారతీయ సాహిత్య పరిషత్తు కావాలనే ప్రతిపాదన చేసి 1—9—1923 తేదీన అడయారు బ్రహ్మవిద్యాశ్రమంనుంచి వివిధ ప్రాంతాలలోని కవి—కళావేత్తలకు తన ప్రణాళిక, ప్రశ్నావళిని పంపారు. తగిన ప్రోత్సాహం రాకనూ, జన్మతః తాను భారతీయుడు కాకపోవడంవలననూ మిగతా కృషి భారతీయులు చేస్తేనే బాగుంటుందని అప్పటికి ఆ ప్రయత్నం చాలించారు. 1916 లో ఆయన ఇండియా వచ్చినది మొదలుకొని దఫ దఫాలు యావద్భారతసంచారం చేసి వివిధరాష్ట్రాలలోని కళా సాహిత్య రంగాలలోని నవోదయధోరణులను సమాకలించుకున్న పిమ్మటనే యీ ప్రతిపాదన చేశారు. కాశ్మీరు, సింధు ప్రాంతాలలో సంచారంలో ఉపన్యసిస్తూ ప్రఖ్యాత ఉర్దూరచయిత కీ. శే. బి. ఎం. దత్తాత్రేయ (కాశ్మీరు మంత్రి), శ్రీ సాధువాస్వాని (కరాచీ) అధ్యక్షతలలో యీ అకాడమీభావనను వెలిబుచ్చగా ఆ యిద్దరు విజ్ఞులు ఆమోదించి ప్రోత్సహించి కజిన్సు పండితునిముందుకు సాగనంపారు. ఈ సైనమంతా ఆయన తమ ఉభయదంపతుల సంయుక్త స్వీయ చరిత్ర. ("ఉయ్ టూ గేదర్" 1950) లోని 36 వ అధ్యాయం ఎనిమిది పేజీల "విజనలైజింగ్ యాన్ ఇండియన్ ఎకాడమీ" అనే రచనలో విస్తరిస్తూ 1939—50 సం. మధ్య తన పూర్వోద్యమకృషిని చావకుండా పునరుద్ధరించడానికి ఆంధ్రదేశంనుంచి మా బోంట్ల కొంతమంది వివిధరాష్ట్ర స్నేహితులతో కలిసి ఏవిధంగానైతే యీ పరిషత్తు విషయంలో శ్రమించి దేశమందు ఒక ముఖ్య విషయంగా పెంపొందించి స్వతంత్ర భారత ప్రభుత్వం యీ ప్రణాళికను చేపట్టేవరకూ అవిరళప్రచారమూ, ప్రబోధమూ, సాగించామో పేర్కొన్నారు. అయితే వెంటనే ఆయన కార్యక్రమాన్ని ఏదో రూపంలో చేపట్టిన గౌరవం 1928 లో "త్రివేణి" ఆంగ్ల పత్రికను ప్రారంభించి నేటికి నడుపుతూన్న తోటి ఆంధ్రుడు, ఉత్తమ సాహిత్యారాధకుడు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుకే దక్కుతుంది.

2. "త్రివేణి" పత్రిక ద్వారా జరిగినకృషి:—యీపత్రిక 1928 లో ప్రారంభించడం ముఖ్యంగా అంతరాష్ట్రీయ సాహిత్య పరస్పర పరిచయాదులు వివిధ ప్రాంతాలలోని నవ్యధోరణుల ప్రచురణ, అనువాదాలు ప్రచురించడం కోసరమే. వాస్తవానికి అప్పటికే కావలసిన కార్యం సరిగా అంతే. పత్రికకు వచ్చిన ప్రోత్సాహం తక్కువై సంపాదకుని త్యాగం ఎక్కువ కావడంతో అనుకున్నంత కృషి జరగక పత్రికా నిర్వహణమే అపురూపం కాజొచ్చింది. అయినా చాలా రాష్ట్రాల సాహిత్యధోరణులను గూర్చిన నివేదికలు, అనువాదాలు వరుసగా ప్రచురణఅగుటు దేశంలో యీ రంగంలో చాలా పరిజ్ఞానం కలిగింది. ఇందుకు ఆయన పడిన శ్రమ చాలా శ్లాఘనీయం. కాని భారతీయ సాహిత్య పరిషత్తును గూర్చి ప్రత్యక్షంగా యీయనేమీ పత్రిక ద్వారా కృషిచేయలేకపోయారు. పత్రిక ధోరణి మొదటి పుష్కరం దాటిన పిమ్మట వారి మూహాలధోరణిలో నడిచినదనవచ్చును. 'ఇండియన్ పి. ఇ. ఎన్.' 'హంస' పత్రికలు పుట్టకముందే దూరదృష్టితో, త్యాగబుద్ధితో 'త్రివేణి'ని ప్రారంభించి నడిపిన కృషిని భావితరాలవారంతా స్మరించి గౌరవించవలసి ఉన్నది.

3. శ్రీమతి సోఫియా వాడియా, పి. ఇ.ఎన్. సంస్థ:—ఈమె జన్మతః విదేశస్తురాలైనా ఇండియాలో స్థిరనివాసియై ప్రాక్పశ్చిమాలలో తనకున్న అపారమైన పలుకుబడిని, స్వీయధనాన్ని వినియోగించి 1934 లగాయితు అంతర్జాతీయ పి. ఇ. ఎన్. రచయితల సంస్థకు భారత శాఖను బొంబాయిలో స్థాపించి ఆ పేరిట ఒక మాస పత్రికను నిర్వహిస్తూ వివిధ ప్రాంతాలలోని రచయితలను కూడగట్టి చాలా మంచి కృషి నేటివరకూ చేస్తున్నది. కాని మొదటినుంచీ భారతీయ పరిషత్తు స్థాపనకు అనుకూలంగా ఉంటున్నా యీమె పూర్తిగా ఆంతర్యం తెలిసి, పిమ్మట మాత్రం 1941—43 లలో భారతీయ సాహిత్య పరిషత్తు అంటూ వేరే సంస్థ అవసరం లేదని, తన పి. ఇ. ఎన్. భారతశాఖ ఆ సంస్థ కార్యకలాపాలు చేయగలదని ఒక పెడవాదనను లేవదీసి, ... వ్రాసి చాలా ఆర్భాటం చేసింది. 1943 మే నెల ... రెవ్యూ సంచికలో శ్రీ జె. ఎచ్. కజిన్సు పండితులు ... శ్రీమతి వాడియాకు చాలా ఘాటైన సమయోచితమైన సమాధానమిచ్చి ఆమెను నిరుత్తరురాలుగా చేశారు.

4. శ్రీయుతులు మున్షీ, కే. శ్రీ. ప్రేమ్‌చంద్‌ల కృషి:—'హంస' పత్రిక: 'హంస' హిందీ మాసపత్రికను (1934—36) ప్రారంభించి భారతీయ సాహిత్య పరిషత్తు నొకదానిని హిందీ ప్రాతిపదిక మీదుగా, నిర్మించి చాలా పలుకుబడిగా కృషిచేశారు. ఈ సంస్థకు గాంధీజీ ప్రోద్బలంకూడా లభించింది. 'హంస' పత్రిక హిందీలో వివిధభాషలలోనుంచి అనువాదాలూ, నివేదికలూ ప్రచురించినది. ఇందుకు అవసరమైన పూర్తి కార్యక్రమానికి సన్నాహాలు సంస్థ ద్వారా ప్రారంభమైనాయి. జాతీయ రాజకీయ కార్యకర్తలు, హిందీ అభిమానులూ, ఆరోజులలో యీ సంస్థకు ముఖ్యంగా అండగా ఉండేవారు. అందువలన గొప్ప ప్రచురణ, ప్రచారమూ వచ్చినాయి. కాని ఇంతలో ప్రేమ్‌చంద్‌జీ అకాలమరణం సంభవించిన 1936 పిమ్మట యీ సంస్థ నిర్వహణం సన్నగిల్లినది. 'హంస' మాత్రం ప్రేమ్‌చంద్ కుమారుడు నడుపుతున్నారు కాని అప్పటి కార్యక్రమంకోసం మాత్రం కాదు.

5. ఇహ మన ప్రాంతంనుంచి ప్రత్యేకంగా భారతీయపరిషత్తును గూర్చి జరిగిన కృషి :—ఈ రంగంలో మొత్తంమీద జరగవలసిన కృషిలో అంతిమ అధ్యాయం ఇది. ఈ విధంగా యీ కృషిని ముగిస్తున్న మాటదక్కిన మహాయోగం తిరిగి ఆంధ్రులకే దక్కుతున్నది. 1939 లో యుద్ధారంభంతో సమంగా ఏదో కొద్దిగా భారతిలో వ్యాసరచన, చర్చలతో ప్రారంభమైన మా యీ కృషి నేటివరకు, ఏదో ఒక రూపంలో స్థాయిలో నడుస్తూనే ఉన్నది. మధ్యమధ్య విరామం ఉన్నా మొత్తం మీద యీ రెండు దశాబ్దాలలోనూ ప్రచారమూ, ప్రబోధమూ కొన్ని రాష్ట్రాల సంచారాదులతో సహా జరిగినాయి. ఇందుకైన వ్యయం వెనుక వేలు, చాలామట్టుకు స్వకీయం గాక మిత్రులు, కమిటీలు భరించినాయి. కీ. శే. డా. జె. హెచ్. కజిన్సు మహాశయుని సువర్ణస్వప్నం నేటికి మా ఉత్సాహకృషివలననే గాక, ముఖ్యంగా నేడు కేంద్రప్రభుత్వం నడుపుతూన్న — 'సాహిత్య అకాడమీ' ద్వారాకూడా కార్యరూపం దాలుస్తున్నదని చెప్పవచ్చు.

మొట్టమొదట మాకృషినిగూర్చి 1940లో 'త్రివేణి' సంపాదకులు వ్యతిరేకిస్తూ వ్రాసి, శ్రీమతి వాడియాగారి పి. ఇ. ఎన్. సంస్థకు, అండదండలు చేకూరిస్తే చాలునని అభ్యర్థించారు! పిమ్మట ఆయన జైలుకు పోగా, ఆయన స్థానే సంపాదకత్వం వహించిన శ్రీ కె. సంపత్ గిరిరావు (బెంగుళూరు) గారు 2 చక్కని సంపాదకీయాల (1942—43) లో మా కృషిని ఆదరిస్తూ, చక్కని నిర్మాణాత్మకసూచనలు కూడా చేశారు. అప్పటినుంచీ వివిధ రాష్ట్రాల నుంచి మాకు ఎంతమందో సాహిత్యసేవకులూ, ఉత్సాహులూ, సహకార మందిస్తూ ఒక సన్నాహ సంఘం ద్వారా నేటివరకు సానుభూతి స్నేహాలతో సహాయం అందిస్తున్నారు. ఇట్టివారిలో ముఖ్యులు కీ. శే. మహేంద్ర చంద్ర సమద్దార్ (పాట్నా), మేడూరి శ్రీరామమూర్తి గార్లు గారు శ్రీయుతులు కె. యస్. రామస్వామి శాస్త్రి, డా. సి. కున్హన్ రాజా, శ్రీ టి. పి. మీనాక్షి సుందరంపిళ్ళె, (మద్రాసు), పులవాటి శ్యామరావు (బళ్ళారి), ఆర్. యస్. ముగళి, అ. న. కృష్ణారావు (బెంగుళూరు, కర్ణాటక), శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావు, మాడభూషి రంగాచారి, తు. సత్యనారాయణమూర్తి, మానూరి వెంకటరమణారావు, గుర్రం మల్లయ్య (ఆంధ్ర), అనంత ప్రసాదపండా, నిత్యానంద మహాపాత్రో (ఒరిస్సా), శ్రీ కాళీపాద ముఖర్జీ, బసుధ చక్రవర్తి, సుధీర చంద్ర బంధోపాధ్యాయ (బెంగాల్), ప్రఫుల్లదత్త గోస్వామి (అస్సాం) బిం. యస్. మధూర్ కె. యస్. వాస్వానీ, (ఉ. ప్ర. ఢిల్లీ) ప్రభృతులు. ఇంకా యువఉత్సాహులలో బి. వి. సింగరాచార్య, కామర్షి సత్యనారాయణవర్మ, సంజీవదేవ్, ముద్దసాని రామిరెడ్డి, సోరింద్ర కుమార్‌ఖాన్, డి. వి. సుబ్బశాస్త్రి, కె. కె. కౌల్ ప్రభృతులెందరో ఉన్నారు. సుమారు 9 భాషలలోని పత్రికలు 50 వరకు ఇంతవరకూ మాకృషికి సంబంధించిన వ్యాసాలూ, సంపాదకీయాలూ, లేఖలూ, చర్చలూ కొన్నివందలవరకూ ప్రచురించినాయి. బీహార్ హెరాల్డ్ (వారపత్రిక పాట్నా), డాన్ ఆఫ్ ఇండియా (మాస పత్రిక: కలకత్తా) చాలాకాలం మాకృషికి తమ పత్రికలో పూర్తి ప్రచురణబలమూ అందించినాయి. మైసూర్ మద్రాసు, కలకత్తా, కటక్, విజయవాడ రేడియో కేంద్రాలలో తెలుగు, ఆంగ్ల, కన్నడ భాషల్లో ప్రసంగాలు జరిగినాయి. (1947—48) 1952 లో 'ఇండియన్ రిపబ్లిక్' మద్రాసు దినపత్రిక మూడక్షిణ భారతపరిషద్విషయమై చాలా సంపాదకీయాలద్వారా సహకరించినది. పెద్దలలో శ్రీ మాస్తి వెంకటేశఅయ్యంగారూ, సర్దార్ పణిక్కరుగారూ, శ్రీ పంచాపకేశ అయ్యర్ గారూ చాలా బలంచేకూర్చినారు కూడా. ఇంకా, డా. బి. యస్. మహాజని, ఖగేంద్రనాథ్ మిత్రా, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగార్లు కొన్ని సందర్భాలలో చాలా సానుభూతి చూపారు. డా. కజిన్సుగారు 1942—47 ల మధ్య చాలా వ్యాసాలు మాకుబలంగా వ్రాసి ప్రచురించారు. తమ ఉభయుల సమిష్టి స్వీయచరిత్ర ఉద్గ్రంథంలో ఒక అధ్యాయమే వినియోగించారు. మరి లేదే, దేశంలో ఎక్కడకా మారుతున్న పరిస్థితుల వలననూ, అన్నిప్రాంతాల భాషాసేవకులనుండీ అవసరమైన సహకార సానుభూతులు రాదనూ, ఫలితాలు వెనువెంటనే కనపడక ముఖ్యసభ్యులు వాయిదా పడుతున్నారు. అంతేగాని కొంత పరిపక్వమైతే ఈ ఆశయాలు ఫలించి కేంద్ర అకాడమీకి అండదండలుగా ఉండే ప్రాంతీయ పరిషత్తులు దక్షిణాదిలో ప్రత్యేకంగా ఏర్పడి అనంత నిర్వహణాన్ని సార్థకపరచగలవు. అసలు ప్రాంతీయపరిషత్తులు ముఖ్యావసరమనే నినాదం లేవదీసినది దేశం మొత్తంమీద ఆంధ్రమునుంచి మేమే. అదనుగుణంగా కేంద్ర పరిషత్తుకు ఆంధ్రశాఖ, అనగా ఆంధ్రప్రాంతీయ పరిషత్తు కావాలనే తీర్మానం చోడవరం (విశాఖ) సాహిత్యసభలలో 1948 శివరాత్రి రోజున ప్రాయచేయుంగాం. ఆ పిమ్మట, ఇటీవల అటు కాశ్మీరం ఇటు కేరళలోనూ ప్రాంతీయ భాషా పరిషత్తులు ఏర్పడినవి అనే సంతృప్తి, ఉత్సాహమూ మా పూర్వ అభిమానకృషికి ప్రతిధ్వనిగా మాకు తోపిస్తున్నది. పోతే, 1957 మేనెల 3 వ వారంలో ఏర్నాకులంలోని కేరళ సాహిత్య పరిషత్సభల సందర్భంలో ఒక భారతీయ సాహిత్య పరిషత్తును త్వరలో స్థాపించే తీర్మానం ఒకటి జరిగి కొంత ప్రాతినిధ్యంగల అఖిల భారత కమిటీకూడా ఏర్పడినది. మళయాళకవి జి. శంకరకురుప్ ప్రోత్సాహంతో యస్. వి. కృష్ణవారియర్, ప్రభాకర మాచ్వే కేంద్రఅకాడమీ సహాయ కార్యదర్శిగార్లూ సమావేశకర్తలూగా ఈ సంఘం ఏర్పడినది. మిగతా సభ్యులు శ్రీ కుబేర్ కేర్ (గుజరాత్), గౌర్‌కుమార్ బ్రహ్మ (ఒరిస్సా), బుద్ధదేవబోస్ (వంగ) శ్రీమతి అమృత ప్రీతం (పంజాబ్) గార్లు, ఈ కమిటీ క్రమేణా తగు చర్యలుతీసుకుని సభలుచేసి 'కేంద్ర సాహిత్య అకాడమీ' సహాయకారిగా ఉండే పద్ధతిలో జనరంజకమైన ఒక అఖిల భారత పరిషత్తును స్థాపించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, సాహిత్యాభిమానుల ధనసహాయంతో నడపాలని ఆశయం. ఈ ప్రయత్నం చాలా ప్రాముఖ్యమైన భవిష్యత్ప్రయోజనంతో కూడి ఉన్నది. దేశంలోని మహా సాహిత్యవేత్తలూ, భాషాభిమానులూ, ఉత్సాహులూ ఈ అనధికార పరిషత్తు లేని లోటును గ్రహించి తీసుకొనదగిన చర్యను సకాలంలో తీసుకొనగలరని అప్పుడు ఆశించారు. కాని ఇంతవరకూ చెప్పుకోదగిన ఏట్టి ఫలితమూ కనిపించలేదు. ఇట్టి క్రొత్త పరిషత్తు నొకటి స్థాపించి నిర్వహించడం ఎంతపెద్ద బాధ్యతయినా నేటి కేంద్రపరిషత్తును ప్రభుత్వం నిర్వహించడంలో ఉన్న పరిమితప్రయోజనలోపాలు గుర్తించి, స్వేచ్ఛా సహకార దృష్టితోనే మరొక సంస్థను స్థాపించడంవలన గొప్ప ప్రయోజనాలు సాధింపబడగలవు. ఈ రెండు సంస్థల పరస్పర సహకారం వలన దేశంలోని అన్ని భాషాప్రాంతాలలోని సాహిత్యప్రేమికులు పూర్తిగా సంతృప్తి పడగలరు కూడాను.

ఇటీవల మద్రాసులో జరిగిన ద్వితీయ అఖిల భారత రచయితల మహాసభలో అధ్యక్షులైన ప్రసిద్ధ వంగ సాహిత్యవేత్త శ్రీ తారాశంకర బెనర్జీ మహాశయులు తమ ప్రసంగంలో మూడవ సంస్థ అవసరంను ఇంత త్వరలో తేల్చలేమని చెప్పారు. ప్రథమ సంస్థ భారతీయ పి. ఇ. యన్. సంస్థ చూడడంలోనే ఉన్నది వీరి దృష్టిలోపం. రచయితల సంఘంవేరు, సాహిత్య పరిషత్తు వేరు. రెండింటికీ చాలా భేద మున్నదికదా! గణనలోనికి రాదగినది ప్రభుత్వ నిర్వహిత కేంద్రఅకాడమీయే గాని, పి. ఇ. యన్. వంటి సంస్థలు ఎంతటి కృషి ఇతఃపూర్వం చేసినా అవి రావుకదా! పరస్పర సహకారం, ఒకరు స్వతస్సిద్ధంగా నిర్వహించడానికి వీలులేని కార్యకలాపాలు, మరొకరు చేయడానికి దేశంలో మరొక సాహిత్యపరిషత్తు ఎంతైనా అవసరమే. ఈ విషయమయ్యే తన అభిప్రాయం వ్యక్తీకరిస్తూ శ్రీ కాకాసాహెబ్ కలేల్కర్ అహమదాబాదులో మొన్న 23 అక్టోబరు తేదీన ఉద్ఘాటించారు. ఈ భావాన్ని బలపరుస్తూ శ్రీ మున్షీజీ మొన్న నవంబరు 5వ తేదీని బొంబాయినుంచి మాకు వ్రాశారు. ఎంతో కావలసిన ఉత్తమ సాధన ఐన ఈ భారతీయ పరిషత్ కృషి ఇకనైనా ఫలించి ఆశించిన సత్ఫలితాల కోసమై సహృదయులాకాంక్షించినవిధంగాస్థాపించబడి నడపబడేకాలంకోసం ఎదురుచూస్తున్న దేశంలోని సాహిత్యోత్సాహుల ఆశయాలు ఎప్పుడు నెరవేరుతాయో కాలమే చెప్పాలి. ఈ లోగా ఈ సత్కృషిని ప్రారంభించి, దేశాన్ని కొంత యినా కదిపిన ఆంధ్రప్రాంతంలోని మాబోంట్లు జరిపిన ఈమాత్రం కృషికి కొంత ధన్యత ఆపాదించు కోవడం సహజమే అనుకొంటాం.

పహల్ గామ్ యొక్క ఒక దృశ్యం



శ్రీనగర్ డాల్ సరస్సు

కాశ్మీర్ సౌందర్యం

రచన:

పి. రాధాకృష్ణమూర్తి

ఎటుచూచినా ధవళకాంతులతో మెరిసే ఎత్తయిన కొండలు వాటిపై మరకత మాణిక్యాలు తాపడం చేసిన సాంద్రమైన నీలితెర, దానిపై అమృత బిందువులను చిందిస్తూ మనోల్లాసాన్ని కలిగిస్తూ, తన్మయత జెందించే శశాంకుడు, ఆ శశాంకుని చల్లనివేడికి మెరిసే వెండి కొండలు కరగి సెలయేరులై జలజల గలగల ధ్వనిస్తూ శ్రావ్యమైన గీతం వినిపిస్తూంటే యీ ప్రకృతిని చూసిన ఎవరి హృదయం ఆనందంతో పరవళ్ళు త్రొక్కకుండా ఉంటుంది.

తొమ్మిది రాత్రులపాటు నేనూ, మా బృందం యిలాంటి దృశ్యాలెన్నో తిలకించి ఆనందించాం సౌందర్యానికి పుట్టినిల్లయిన కాశ్మీరులో.

మా మిత్రులు కొందరు చెప్పగా విని కాశ్మీర్ చూసిరావాలని ఉత్సుకత కలిగింది మాకు. ఆంధ్రప్రదేశ్ హోం డిపార్టుమెంటు నుండి అనుమతి పొంది కాశ్మీరు చూడాలని బయలుదేరాం మా బృంద మంతా.

పఠాన్‌కోట వరకు రైలు ప్రయాణం చేయవచ్చు. అక్కడనుంచి బస్సుమీద గాని, కారులోగాని, విమానంలోగాని వెళ్లాల్సి వుంటుంది. మేము మాత్రం ప్రభుత్వ బస్సులోనే ప్రయాణం చేశాం. పఠాన్‌కోటనుండి జమ్ము వరకు విశాలమైన బాట వుంది. జమ్మునుండి సన్నని పర్వతబాట ఉంది. అలా కుడ్ అనే ప్రదేశం వరకు ప్రయాణించేసరికి చీకటిపడింది. కుడ్‌లో విశ్రాంతి మందిరం ఉంది. మేమంతా అక్కడే బసచేసి మాతో తెచ్చిన తినుబండారాలతో కాలక్షేపం చేశాం. అక్కడ వంట చేసుకుంటానికి సదుపాయాలున్నాయి కానీ, మాకు మాత్రం ప్రయాణం ఉత్సాహం వల్లనో, శీతోష్ణస్థితి మార్పువల్లనో భోజనం చెయ్యాలన్నంత ఆకలి వెయ్యలేదు. అందువల్ల ఆ బాదర బందీ పెట్టుకోలేదు.

మరునాటి ఉదయం కుడ్‌నుండి బటోటే అనే ప్రదేశం వచ్చేటప్పటికి అక్కడ మేమంతా నాలుగు గంటలు ఆగిపోవాల్సి వచ్చింది. ఎందుచేతనంటే బటోటే నుండి పర్వత బాట విశాలమైంది కాదు కాబట్టి, ఏదో ఒక వైపు నుండి మాత్రమే ప్రయాణం సాగుతుంది. బటోటే అవతలి స్టేషను ఖాజీగుండ్ నుండి బస్సులు, బయలుదేరినై అన్నమాట. అవి బటోటే, వచ్చేగాని మేము బయలుదేరటానికి వీలులేదు. అందువలన మేము నాలుగు గంటలు వేచి ఉండాల్సి వచ్చింది. బయలుదేర బోయే సమయానికి చాలా బస్సులు, ట్రక్కులు, టాక్సీలు వచ్చి మాతో చేరాయి. అక్కడనుంచి వరుస క్రమంలో అన్ని కార్లూ బయలుదేరినై. ఒక వైపు మంచుతో కప్పబడి తెల్లని వస్త్రాలు ధరించినట్లున్న ఎత్తయిన పర్వతాలూ ఒక వైపు అగాధమైన లోయలూ, ముందూ, వెనుకా వరుస క్రమంలో నడుస్తున్న వివిధ రంగుల బస్సులు ఇవన్నీ చూస్తూంటే మనసు ఆనందంతో పరవళ్ళు త్రొక్కింది.

వెళ్లే త్రోవలో బనిహాల్ అనే రెండున్నర మైళ్ళ పొడవుగల పర్వత సొరంగం ద్వారా ప్రయాణం చేశాం. ఈ బనిహాల్ టనెల్ స్వల్పకాలం క్రితమే ఏర్పాటు చేయబడిందట. దీనివలన 30 మైళ్ళ అదనపు ప్రయాణం తగ్గిపోయిందట. ఖాజీగుండ్‌లో కొంతసేపు విశ్రాంతిని తీసుకుని, పాల్‌గావ్‌కు బయలుదేరాం. ఇక్కడ ఒక విషయం చెప్పాల్సివుంది. కొందరు ఖాజీగుండ్ నుండి శ్రీనగర్‌కు వెళ్తారు. కొందరు పాల్‌గావ్‌కు వెళ్తారు. ఎటువెళ్ళినా రెండు ప్రదేశాలు చూడకుండా ఎవరూ తిరిగిరారు. మేం పాల్‌గావ్‌కు వెళ్లాం. పాల్‌గావ్ సముద్ర మట్టానికి 7,200 అడుగుల ఎత్తున ఉంది. ఇది మంచి ఆరోగ్య ప్రదేశమంటారు. అక్కడ మేము ఒక హోటలులో బస చేశాం. ఈ ప్రదేశం చుట్టూ ఎటుచూచినా రమణీయమైన ప్రకృతి దృశ్యాలు నేత్రానందం కలిగిస్తూంటాయి. పాల్‌ఘాం ఒక లోయలో నిర్మితం అయింది. ఇక్కడే 'రైల్వే హాలిడే హోం' ఉంది. ఇక్కడ గృహాలు చాలావరకూ చెక్కతో తయారైనవి. ఇక్కడ కాశ్మీరు ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ గార్కి ఒక స్వగృహం ఉన్నదట. అదృష్టవశాత్తు మేము వారిని ఇక్కడ కలిసికొనటం జరిగింది. చంద్రుని కోమాలు పొగుస్తున్నట్లు వారికి ఒక తేనేటివిందు ఏర్పాటు చేశాం. మేం శ్రీనగర్ చూడడానికి వెళ్లినప్పుడు వారు—మాకు టీ తేనేటివిందు ఏర్పాటుచేశారు. కాని, ఎందువల్లనో వారుమాత్రం హాజరుకాలేక పోయారు.



శ్రీనగర్ శంకరాచార్య దేవాలయం

మరునాటిఉదయం పాల్‌ఘాంనుండి గుర్రాల మీద బయలుదేరి బైసారన్ లోయ, చందన్‌వారి, షికార్గ, ఆరూ ప్రదేశాలు చూచివచ్చాం. చందన్‌వారి దగ్గర శేష్‌నాగ్ అనేపేరుతో వో సెలయేరు ప్రవహిస్తుంది. దాని అవతలి ఒడ్డున పెద్ద మంచుగడ్డ గట్టులాగా ఏర్పడి ఉంది. మాలో కొందరు చెక్కవంతెన మీద నుండి మైఐస్ ముక్కలు తినివచ్చారు.

మరునాటి ఉదయం శ్రీనగర్‌కు బయలుదేరాం. పాల్‌ఘాంకు, శ్రీనగర్ 60 మైళ్ల దూరం. దారిపొడుగునా ప్రకృతి దృశ్యాలు చూచి తీరవలసినవి. శ్రీనగర్‌లో విహార కేంద్రం అని ప్రభుత్వ సంస్థ ఉన్నది. అక్కడ ఎవరైనా సరే ప్రయాణీకుల పేర్లు రిజిస్టరు చేయించుకుంటే రేషన్‌కార్డులు ఇస్తారు. వాటి ద్వారా బియ్యం, పంచదార, మొదలైనవి సరఫరా అవుతై. అందువల్ల భోజన విషయాల్లో ఏమీ ఇబ్బంది కలుగదు.

మూడవరోజు ఉదయం శ్రీనగర్ నగరం చూచివద్దామని బయలుదేరాం. వీధులు విశాలంగా ఉండి రాకపోకల వసతులు బాగానున్నాయి మాతో కొందరు ఉన్ని దుస్తులు, ఎంబ్రాయిడరీ చేసిన వస్త్రాలూ, లతలు, పూలు చెక్కిన చెక్క వస్తువులు కొన్నారు. అక్కడ ఉన్ని, సిల్కు చేతిపనులు ప్రధానమయినవని మనందరకు తెలుసు. ద్రాక్ష, ఆపిల్, అక్రూట్ ఫలాలు విరివిగా చౌకగా లభ్యమవుతవి. అందువల్ల మేం ఖరీదు చేసి కొన్ని చెక్కపెట్టెలలో భద్రపరచి తెచ్చాం. కాశ్మీరు ప్రజలు ఉర్దూ భాషను మాట్లాడుతారు.

శ్రీనగర్‌లోనే 1,000 అడుగుల ఎత్తున ఒక శిఖరంమీద శ్రీ శంకరాచార్యుల దేవాలయం ఉన్నది. దీన్ని క్రీ. శ. 4 వ శతాబ్దంలో నిర్మించారని చెబుతారు. మేము అక్కడకు వెళ్లి స్వామిని సేవించుకున్నాం. తరువాత మొగలాయి నవాబులు నిర్మించిన చష్మషాహి, నిషాట్‌బాగ్, షాలిమార్ ఉద్యాన వనాలు చూచాం. ఇందులో షాలిమార్ ఉద్యానవనానికి వేసంగిలో షాజహాన్ తన బేగంతో విశ్రాంతికొరకై వచ్చేవారట.

శ్రీనగర్‌లో డాల్ సరస్సు సుప్రసిద్ధమైంది. యీ సరస్సులోనూ, జీలంనది లోనూ నౌకాగృహాలు బోట్‌హౌస్‌లు ఉంటాయి. అవి బాడుగకు ఇవ్వబడుతాయి. కానీ, బాడుగ హెచ్చు. ఆ గృహాల్లో ఆధునికవస్తుసంపద అంతా ఉంది.

సుందర కాశ్మీరులో రమణీయ దృశ్యాలు ఫోటో తీశారు మాలో కొందరు. తిరుగు ప్రయాణంలో శ్రీనగర్‌నుండి బస్సులో బయలుదేరి పఠాన్‌కోట రాత్రి 8 గంటలకు చేరాం. అంతే వెళ్లేప్పుడుకంటే వచ్చేటప్పుడు ఒక రోజు తేడాతో వచ్చేశాం.

తిరిగి వచ్చేప్పుడు అమృతసర్ మీదనుండి వచ్చాం. అమృతసర్, ఢిల్లీ, ఆగ్రాలలో దినింతలు, విశేషాలు చూచివచ్చాం.

తిరిగివచ్చాకే కాని కాశ్మీర రమణీయ దృశ్యాలు, మరకత మాణిక్యాలు తాపడంచేసిన నీలితెర, అమృతం చిందించే శశాంకుడు ధవళకాంతులతో మెరిసే వెండికొండలు, జల జల గలగలమంటూ శ్రావ్యగానం చేస్తూ పారతే సెలయేళ్ళూ, మెత్తని పట్టు పరుపులాంటి పచ్చిక, ఆ రమణీయ ప్రకృతి శోభ మామనో ఫలకంమీద నిలిచిపోయాయి.

పీషాంగ్ ప్రవాహం (పహల్ గామ్)

చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల సమావేశం

మద్రాసు ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రారంభం

చలనచిత్ర పరిశ్రమలోని వివిధ శాఖలకు చెందిన ప్రతినిధుల సభ ఈనెల 8 వ తేదీన రాజాజీ హాల్లో జరిగింది. మద్రాసు విద్య, ఆర్థిక, సమాచారశాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది.

పరిశ్రమలోని కష్టనష్టాలూ, సమస్యలూ, సుస్థిరత, భద్రత నెలకొనేందుకు మార్గాలూ చర్చిస్తారు. మూడురోజులపాటు జరుగుతుంది ఈ సభ. పరిశ్రమలోని అన్నిశాఖలనుంచి సుమారు 50 మంది ప్రతినిధులు చర్చలలో పాల్గొన్నారు.

శ్రీయుతులు నాగిరెడ్డి, వాసన్, కృష్ణస్వామి, నిమాయ్‌ఘోష్, డి. వి. నారాయణస్వామిలతో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రాథమిక చర్చలు జరిపారు.

సినిమా పరిశ్రమలోని కష్టనష్టాలను చర్చించి పరిష్కరించుకునేందుకు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావటం నిజంగా అపూర్వమైన విషయం అని పలువురు ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సినిమాలను కేవలం ఆదాయానికి మాత్రం వినియోగించుకుంటూ, నాటి ప్రమాణాలను గురించి తీవ్రంగా విమర్శిస్తున్నాయి. అవినీతిని బోధిస్తున్నాయని నిరసిస్తున్నాయి. అంతేగాని, వాటి సమస్యలను సానుభూతితో అర్థంచేసుకుని, సహాయంచేయటానికి ఎన్నడూ శ్రద్ధతీసుకోలేదు. ఈ విషయంలో మద్రాసు రాష్ట్రం మిగతా అన్ని ప్రభుత్వాలకూ మార్గదర్శకమైంది.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం సభలో ప్రసంగిస్తూ, చిత్రాల సంఖ్య యిలాగే పెరిగిపోతుంటే, నటీనటులకు యీ చిత్రహింస తప్పదని; దీన్ని అరికట్టేందుకు ఒక సంఘాన్ని స్థాపించాలని అన్నారు. "నటులు నేడుఏకకాలంలో అనేకచిత్రాలలోనటించవలసివుండటంచేత, వారికి శారీరకశ్రమ మాత్రమే కాక, చిత్రాల ప్రమాణాలు కూడా తగ్గిపోతున్నాయి, పెద్ద తారలంతా, తాము నటించే చిత్రాలకు ఒక పరిమితి వుంచుకోవాలి. ఆదాయం తగ్గితే తగ్గుతుంది. డబ్బు ఒక్కటే సర్వస్వం కాదు. చిత్రాల ప్రమాణం, నటనా ప్రమాణం ముఖ్యం" అని కూడా ఆయన చెప్పారు.

ఈ క్రిందివారు వివిధ శాఖలలోని కొందరు ప్రతినిధులు :

సౌత్ ఇండియన్ ఫిలిం చేంబర్ ఆఫ్ కామర్స్ నుంచి శ్రీయుతులు ముత్తుకుమారస్వామిరెడ్డియార్, వి. సి. సుబ్బరామన్, సి. ఎస్. రామానుజం, సుందర్‌లాల్ నహతా, ఎ. రామయ్య, కె. వెంకటరామన్.

దక్షిణ భారత చలనచిత్ర స్టూడియో సంఘం నుంచి శ్రీయుతులు బి. నాగిరెడ్డి, ఎ. ఎల్. శ్రీనివాసన్.

దక్షిణ భారత నటీనటుల సంఘంనుంచి శ్రీయుతులు ఎం. జి. రామచంద్రన్, పేకేటి శివరాం, ఎన్. టి. రామారావు, ఓ. వి. స్వామి.

సాంకేతిక నిపుణుల సంఘంనుంచి శ్రీయుతులు ఎస్. కృష్ణస్వామి, ఎ. కృష్ణన్.

సాంకేతిక నిపుణుల గిల్డ్‌నుంచి శ్రీయుతులు నిమాయ్‌ఘోష్, కె. ఎస్. గోపాలకృష్ణన్, ఎం. నటరాజన్.

మద్రాసు ఫిలిం సంఘంనుంచి శ్రీమతి రాజమ్మాళ్ అనంతరామన్.

సంగీత దర్శకుల సంఘంనుంచి శ్రీయుతులు వి. నాగయ్య, సి. ఎస్. జయరామన్.

నృత్యోదయ కళాకేంద్రంనుంచి శ్రీ కె. సుబ్రహ్మణ్యం.

కాంగ్రెసు సోషలిస్టు ఫోరం

న్యూఢిల్లీ, జనవరి 8 —

కాంగ్రెసు, పి. ఎస్. పి. సర్వోదయకార్యకర్తల కూడిన సంయుక్త ప్రభుత్వం కావాలని కాంగ్రెసులో సోషలిస్టు ఫోరం ప్రకటించిన పత్రాన్ని తాను చదవలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

ఆ పత్రాన్ని గురించి మీ అభిప్రాయం ఏమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా 'నేనది చదవలేదు' శ్రీ నెహ్రూ చెప్పారు.



ఈరోడ్ హ్యాండ్‌లూం వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (నెం. 1216) ఈరోడ్డు. శ్రీ ఎస్. జగన్నాథన్, ప్రెసిడెంట్

గడ్డపాలు
పేరొందిన మా శక్తి బ్రాండ్ గడ్డ పాలకు ఏజంట్లు కావలెను.
వివరములకు:
SHAKTI MILK PRODUCTS, Fatehpuri, Delhi.

ఆహ్వానము

శ్రీ గుంటూరు హిందూకాలేజి హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘము (రిజిష్టర్డు) దశమ వార్షికోత్సవ సమావేశము ఆదివారము 17-1-1960

పూర్వ విద్యార్థులెల్లరు సభ్యులుగా చేరి, ఆరోజు కార్యక్రమములో పాల్గొన ప్రార్థితులు. ఉత్తర ప్రత్యుత్తరములు, విరాళములు సంఘకార్యదర్శియగు పి.ఆర్.ఏ.హా. హిందూకాలేజి హైస్కూల్, గుంటూరుకు పంపవలెను.

వేలం నోటీసు

నంద్యాల డివిజన్ ఫారెస్టు ఆఫీసరు గారిచే 20—1—60 తేది ఉదయం 9 గంటలకు, కర్నూలు జిల్లా ఆత్మకూరులో, సుమారు 10,000 ఘ.అ. నల్లమద్దె, టేకు—అస్నా, యేగి వగైరా కలప, 150 ఘ. అ. రెండవరకం 300ఘ. వరకు లాట్లుగా వేలం వేయబడును. ఇందుకు ధరావత్తు లాటుకు 300 మాత్రం. తక్కిన వివరములకు సీతాపూర్‌లో గవర్నమెంటు టింబరు డిపో రేంజ్ తెలుసుకొనవచ్చును.

ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, నంద్యాల డివిజన్.

నోటీసు

ఎనిమిది (8) ఇన్‌స్ట్రక్టర్ కుంపటర స్థానములకు దరఖాస్తులు (కన్సల్టేటివ్ ఫ్యాకల్టీతో సహా) కోరబడుచున్నవి. నెలసరి జీతము రూ. 150—200 ల గ్రేడ్‌లో రూ. 180లు ఇవ్వబడును. దరఖాస్తు దారులు ఫస్టుక్లాసు యుండ వలయును. మరియు బి.వి.యస్‌సి. లేక బి.వి.యస్. సి. అండ్ ఎ. హెచ్. పట్టము కలిగి యుండవలయును.

దరఖాస్తు ఫారంలు, డైరెక్టర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రెస్, అడిక్‌మెట్, హైదరాబాద్ 7. ఆ. ప్ర.వారి దగ్గర నుండి ఒక్క రూపాయి చెల్లించి పొందవచ్చును.

దరఖాస్తులు 2 రూపాయల రసీదుతో (2 రూ. లు. అక్కౌంట్ సెక్షన్, ఉస్మానియా యూనివర్సిటీ ఆఫీసులో కట్టి పొందబడిన రసీదు), 1960 సంవత్సరం జనవరి నెల 22వ తేదీగాని లేక అంతకుముందుగాని, పశువైద్య కళాశాల, ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ 7. ఆ. ప్ర. ప్రిన్సిపాలుగారికి చేరవలయును. ఇంటర్వ్యూకు పిలువబడిన దరఖాస్తుదారులు వారి స్వంత ఖర్చులపై హాజరు గావలయును, ఇంటర్వ్యూ తేదీ, కాలము, దరఖాస్తుదారులకు తర్వాత తెలుపబడును.

షరా :— తే. 20—11—59 దీన అడ్వర్‌టైజు గావించిన స్థానములకు, దరఖాస్తులు పంపినవారు ఇపుడు పంపనవసరం లేదు.

ప్రిన్సిపాల్, పశువైద్యకళాశాల, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ — 7. ఆం. ప్ర.

విద్వాన్ బులుసు వేంకటేశ్వర్లు ఎం. ఏ. గారి
1. మహర్షుల చరిత్రలు.
70 మంది మహర్షులు 6 భాగాలు రు. 15—
(పూర్తి క్యాలికో బైండు త్రివర్ణ చిత్రములు)
2. నాటక రామాయణము ,, రు. 5—
3. అహల్య, అరుంధతి కావ్యాలు ,, రు. 2—
బి. వి. అండ్ సన్స్, రామారావు పేట, కాకినాడ.

బెంగుళూరు, జనవరి 8 :—

కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి, ప్రధాని నెహ్రూ జనవరి 15 వ తేదీని ఇక్కడ జరుగనున్న బహిరంగసభలో ఉపన్యసిస్తారు.

ఈ సభను మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మహిళాశాఖవారు ఏర్పాటుచేశారు.

దశమస్కంధము

[ఉత్తరభాగము]

(గత ఆదివారం సంచిక తరువాయి)

రాజా! ఆయన ఇక్ష్వాకు వంశీయుడు. మాంధాత కొడుకు. పేరు ముచుకుందుడు. దేవతలకు రాక్షసులవల్ల ఏలాటి బాధలు కానీక రక్షకుడై వుండేవా డాయన. ఆవిధంగా దేవలోకాన్ని రక్షించిన రాజులలో ముచుకుందుడు అగ్రగణ్యుడు. దేవతలు చాలా మెచ్చుకున్నారు. తృప్తిపడి ఆతనిదగ్గరకు వచ్చి—

'రాజసింహా! రాజ్యం విడిచిపెట్టి మమ్మల్ని చాలాకాలం నీవు రక్షించిన పద్ధతి బహుధా [illegible]. ఈ లోగా నీ భార్యలు, నీ [illegible] చుట్టపక్కాలు అందరూ మరణించారు. నీవు దేనికీ విచారించక యీ సంరక్షణ ఏమరక సురలోకరక్షాబద్ధకంకణుడవై ఉన్నావు. కాలమహాత్మ్యం నిన్ను [illegible] చేసింది. కాలాత్ముడైన ఈశ్వరుని ఆజ్ఞను ఎదిరించే ప్రాణి లేదు. అది అలా ఉండనీ. నీ సత్ప్రవృత్తికీ సత్కార్యవ్యగ్రతకూ సంతృప్తి పొందిన మేము నీకు వరమీయ దల్చుకున్నాం. మోక్షం తప్ప ఏమి కోరినా ఇస్తాము. మోక్షమిచ్చే ప్రభువు, ఈశ్వరుడు —హరి ఒక్కడే. ఇక కోరుకో" అని అన్నారు.

ముచుకుందుడు దేవతలకు నమస్కరించి నిద్రను కోరుకున్నాడు. 'సరే అలాగే కానీ' అని దేవతలు వెళ్లిపోయారు. దేవదత్తమైన నిద్రను ముచుకుందుడు యీ కొండగుహలో అనుభవిస్తున్నాడు. అది సామాన్యులభావనలో నిద్ర, ముచుకుందునకు యోగనిద్ర. ఈశ్వరసందర్శనం దానికి లక్ష్యం. కాలయవనుడు దగ్ధమైన మరుక్షణంలో కృష్ణుడు, ముచుకుందుని ఎదుట నిలిచాడు. బ్రహ్మాండనాయకుడైన కృష్ణుడు భువనమోహనాకారుడై దర్శనమిచ్చాడు.

తెల్లతామరలవంటి కనుదోయి, వనమాలా సురభితమైన వక్షస్థలం, రాకేందు బింబ సుందరమైన నెమ్మోము, మకరకుండల మండితమైన గండభాగం, నీలమేఘాన్ని పోలిన దేహచ్ఛాయ, శ్రీవత్సంతో చెలిమిచేసిన కౌస్తుభరత్నం, పిడికిటిలో అడగే నడుము, శంఖచక్రగదా ఖడ్గాభరణమూర్తి చతుర్భుజాలూ, నడుము కట్టిన పచ్చని పట్టుపంచ, మందహాసం, సుందరయానం, ప్రసాదమధురం అయిన గాంభీర్యం, సౌందర్యం సంగళంపుగా మూర్తీభవించిన పురుషోత్తముని చూసి ముచుకుందుడు ఆశ్చర్యపడి, ఆనందం పట్టలేకపోయాడు. ఆ వెలుగు చూడలేక చకితు డయాడు. నోట మాటరాక, కొంతసేపు కంటిరెప్పలేక బొమ్మవలె ఉండిపోయాడు. ఎట్టకేలకు ముచుకుందుడు కార్యస్మృతి పొంది పొందికగా చేతులు జోడించి

ఎవరు నువ్వు? నే నూహించినంత సూర్యుడవా, చంద్రుడవా కావు. [illegible] తేజ స్సహింపరాకుండా ఉంది. ఒంటరిగా [illegible] ఏలాగు వచ్చావు? [illegible] ఇక్కడ వుంటున్నావా? పద్మ[illegible] పోలిన నీపాదచరణాలు ఈ కంటకమ్ముడాలలో ఎంత బాధపడ్డాయో? నాకోసం వచ్చావా? తండ్రీ! నీ కులగోత్రాలు చెప్పు. అర్హుణ్ణయితే నీసేవ చేసుకుంటాను. నేను ఇక్ష్వాకువంశానికి చెందినవాడను. మా తండ్రి మాంధాత. నన్ను ముచుకుందు డంటారు. దేవతల మేలుకోసం నిద్రాహారాలు లక్ష్యం చేయక పాటుపడ్డాను. అలసిపోయాను. ఇంద్రియవ్యాపారం మరచి నిద్రపోతున్నాను. ఇప్పుడే ఎవడో ఒకడు వచ్చి, వెదుకవిచేసి, తన పాపపు పనికి ఫలితంగా బుగ్గి అయిపోయాడు. వెంటనే సర్వమంగళాకారుడవై నువ్వు దర్శనమిచ్చావు. నీ తేజస్సు చూడలేకున్నాను. దయచేసి నన్ను అనుగ్రహించు, అని వేడుకొంటూన్న ముచుకుందుణ్ణి అనుగ్రహిస్తున్నట్టు చేయెత్తి మేఘగర్జన సదృశమైన కంఠధ్వనితో కృష్ణుడు ఈలాగన్నాడు.

'రాజా!

పృథివీరేణువులనైనా లెక్కపెట్టవచ్చు గాని నా గుణాలనూ, జన్మలనూ, కర్మలనూ, పేర్లనూ లెక్కించడం ఎవ్వరికీ సాధ్యంకాని పని. చేయాలంటే అది నాకే వీలుపడదు.

భూభారభూతులైన రాక్షసజాతులను కుట్టిపెట్టి ధర్మోద్ధరణచేయవలసిం దని బ్రహ్మ వేడుకోగా వసుదేవునికొడుకనై వాసుదేవు డనే పేరుతో అవతరించాను. కంసు డనే పేరుతో పుట్టిన కాలనేమిని సంహరించడం అయింది. ఇంకా మరికొందరు దుష్టులను శిక్షించడం జరిగింది. జరుగుతుంది. నీకంటి మంటలకు ఆహుతి అయినవాడు కాలయవనుడు. నీవు నన్ను సేవించే భక్తుడవు కనుక నిన్ను అనుగ్రహించాలని యీ కొండగుహకు వచ్చాను. దీనివల్ల రెండుపనులు నెరవేర్చినట్టు. కాలయవనవధ, నీకోరిక తీర్చడం. కోరుకో వరం ఇస్తున్నాను. నాభక్తులకు మళ్లీ బంధనం లేకుండా చేయడమే నా వ్యాపారం. ఇష్టంవచ్చిన వరం కోరుకో' — అని అన్నాడు.

ముచుకుందుడు తన భాగ్యం పండిందని మురిసిపోయాడు. ఇరవై యెనిమిదవ మహాయుగంలో నారాయణుడు అవతరిస్తాడని గర్గుడు తన కెప్పుడో చెప్పినమాట ఆయనకు జ్ఞాపకం వచ్చింది. నారాయణుడు అవతరించి వచ్చాడని విశ్వసించుకొని స్తోత్రం చేశాడు:

'ఈశ్వరా! స్త్రీలూ పురుషులూ నీమాయకు లొంగి నిన్ను సేవించడం మానుకొంటారు. ధనమ్మూ ఇళ్ళూ సుఖమ్మూ అజ్ఞానము

ముచికుందుడు

కామము — అనేవి వారిని పట్టుకొని దీపు కట్టినట్టు బంధిస్తాయి.

ప్రాణి అనేక జన్మలెత్తి యెత్తి, చివర దాన్న చేసుకొన్న పుణ్యకర్మఫలంగా విందుచైతన్యంతో మనుష్యుడై పుట్టినా కామానికి కింకరుడై సంసారబంధంతో మేల మేలకపోయి నూతిలో పడినట్టు పడిపోతాడు. నీ పాదాలు నమ్ముకొన్న భక్తుడొక్కడే బయటికి రాగలడు.

సర్వేశా! కాంతా కనకాలూ, పుత్త్ర మిత్త్ర బాంధవులూ, రాజభోగాలూ మరిగి, వానినే నమ్ముకొని మానవుడనే అయినా ఎంతోకాలం ఎరుకలేక వృథాగా వెళ్లించాను.

మంటపూతతో ఉన్న యీ శరీరంలో ప్రవేశించి మతిమాలినవాడనై దీనినే మహాసాధంగా నమ్ముకొని నేను మహారాజనని విర్రవీగి తిరిగాను, తండ్రీ! పురుషోత్తముణ్ణి నిన్ను తెలుసుకొనే తెలివిలేక నిరర్థకజీవితం వెళ్లించాను.

నీచములైన విషయసుఖాలకు వశుడై మదించి తిరిగేవాడిని సమయంచూసి పాము ఎలుకను ఒడిసిపట్టినట్టు కుదముట్టించుతావు. అది తెలుసుకొనేవాడే తెలివైనవాడు.

జగన్నివాసా! మానవుల చరిత్రలు ఆశ్చర్యంగా ఉంటాయి. మనస్సును ఇంద్రియసుఖాలనుండి మళ్లించి, ఘోరతపస్సుచేసి చివరకు ఏ దేవత్వమో, ఇంద్రత్వమో, కోరుకుంటాడు గాని అమృతపదం—మోక్షం—కోరడుకదా! ఎంత వింత!!

దేవదేవా!

నీ అనుగ్రహం కలిగిన వెంటనే మానవుడికి సంసారబంధం తెగిపోతుంది. బంధమోక్షణ కాగానే సత్సంగం ఏర్పడుతుంది. సత్సంగంవల్ల నీభక్తి సిద్ధిస్తుంది. నీ భక్తివల్ల ముక్తి లభిస్తుంది. నాకు సత్సంగం ఏర్పడకముందే రాజ్యబంధం తెగిపోయింది. ఇది నీ అనుగ్రహం వల్లనే కాదా?

కృష్ణా! ఇక నిన్ను సేవించడమే నా కోరిక. మరేమీ వద్దు. మోక్షప్రదాతవు, నీకాళ్ల పట్టుకోడంకంటె బుద్ధిమంతుడైతే కోరుకొనే దేముంది?

కనుక పరమపురుషుడవైన నిన్ను ఆశ్రయిస్తున్నాను. కర్మఫలం అనుభవించడం అయిపోయిందని అనుకొంటున్నాను. మరేబంధమూ నకూ చిక్కనివిధంగా నన్ను చేపట్టు' — అని ప్రార్థించాడు.

ముచుకుందుని ప్రార్థన విని కృష్ణుడు సంతోషించి—

'రాజా! నువ్వు మంచివాడవు. పరోపకారం చేసిన బుద్ధిమంతుడవు. నీకు ఇంద్రియాల్లు లొంగిపోయాయి గాని, నువ్వు వాటికి లొంగలేదు. నాకు తెలుసు. అయినా ఒక్క రహస్యం చెబుతున్నాను విను.

నువ్వు మునుపు రాజధర్మాన్ని అనుసరించి వేటతమకంతో జంతుహింస చేసినవాడవు. కనుక తపస్సుచేసి ముందు అపాపన్ని పోగొట్టుకో. తరువాత బ్రాహ్మణుడవై పుట్టుతావు. ఆ జన్మలో జీవకారుణ్యబుద్ధికలవాడవై పెక్కు [illegible]ర్మలుచేసి చివరకు నన్ను చేరుకుంటావు, అని సెలవిచ్చాడు. వెంటనే ముచుకుందుడు కృష్ణునకు ప్రదక్షిణనమస్కారాలు చేసి గుహనుంచి వెలుపలకు వచ్చాడు. మనుష్యులు, పశువులు, చెట్లు, తీగలు వానికి [illegible] ప్రమాణ రూపాలతో కనుపించాయి. కలియుగం సమీపించిందని అనుకున్నాడు. ఉత్తరపు దిక్కుగా పోయి తపోనియమంతో సర్వకాంక్షలూ పరిహరించుకొన్నాడు. కొంతకాలం గంధమాదన పర్వతంమీద నివసించి విష్ణుధ్యానంతో కాలం గడిపి, ఆపైన నరనారాయణుల నివాసభూమి బదరికావనానికి చేరుకున్నాడు. అక్కడ శాంతమనస్కుడై హరిధ్యానమగ్నుడై ఉన్నాడు.

ఇక్కడ కృష్ణుడు ముచుకుందుని పంపివేసి మధురానగరానికి వచ్చాడు. చుట్టూ విడిసి ఉన్న మ్లేచ్ఛ సైన్యాన్ని నిర్వక్రపరాక్రమంతో చీర్చి చెండాడి మధురలో ప్రవేశించాడు. మిగిలిన ధనరాసులను సేవకులకు అప్పగించి ద్వారకకు పొమ్మన్నాడు. వారు ధనరాసులను మోసుకొని పోతున్నారు. వారి వెనుకనే రామకృష్ణులు ప్రయాణానన్నద్ధులైనారు.

అంతలో మహాసంరంభంతో జరాసంధుడు యుద్ధానికి వచ్చాడు. వాని సైనిక బలార్భటి వర్షాకాలభ్రాంతిని కలిగించింది. గుర్రాల డెక్కలదాపిడికి లేచిన ధూళి మేఘాలు కమ్మినట్టయింది. గంధ సింధురాల మదజల ధారలు జడివాన కురుస్తున్నాయి. రథచక్ర భ్రమణ ధ్వనులు ఉరుముతూన్న ట్టున్నాయి. శస్త్రాస్త్ర కాంతులు మెరుపుల ఒరపులు చూపుతున్నాయి. మొత్తం జరాసంధుని సైన్యం ఇరవైమూడు అక్షౌహిణులు.

రామకృష్ణులు చూచారు. కూడపలుక్కున్నారు. ధనరాసులను అక్కడే విడిచిపెట్టారు. భయపడినట్టు అడవితోవపట్టి పరుగుతీశారు.

పరువెత్తిపోతూన్న రామకృష్ణులను చూచి జరాసంధుడు పక్కున నవ్వి వారి శక్తియుక్తు తెలుసుకోలేక మూర్ఖంగా అట్టహాసం చేసి—

ఓ పిరికిసేనలారా! ఏందు కలాగు పారిపోతున్నారు రా! ఆగండి, ఆగండి! అంతతో విడిచిపెడతా [illegible]. భూమిలో దూరినా, ఆకాశాని కెగిరినా, సముద్రంలో దాగినా, మిమ్మల్ని వెంటపడి చీల్చేస్తాను. [illegible] —' అంటూ సైన్యంతో వెంటపడ్డాడు.

రామకృష్ణులు మారు మాట లేకుండా అలా పోయి పోయి కొన్ని యోజనాల మేరకు పరువెత్తి ఒకచోట ఆగారు. అది ఒక పెద్దకొండ. పదునొకండు యోజనాల పొడవు, అంత వెడల్పు ఉన్నది. దానిమీద ఎడతెగకుండా వర్షం కురుస్తూ ఉంటుంది. అందువల్ల దానికి ప్రవర్షణపర్వతం అని పేరు. తమకు దాగుండికి ఇది అనువుగా ఉందని ఆ అన్నదమ్ములు ఆకొండ ఎక్కారు. వెంట వస్తూన్న జరాసంధుడు సైన్యంతో ఆకొండ చుట్టివేశాడు. కొండ ఎక్కి వెతికాడు. రామకృష్ణులు అగపడలేదు. వాడికి కోపంతో ఒళ్లు భగ్గుమంది. పిల్లవని పట్టిస్తానని అనుకొన్నాడు. సేవకులను పిలిచి, కట్టెలు పేర్చి ఈ కొండ తగలపెట్టండిరా అని ఆజ్ఞాపించాడు.



వాళ్లు రాజాజ్ఞను పట్టి కొండ నాలుగుపక్కలా ముట్టించారు. భీభత్సంగా కొండ కాలుతూంది. హాలాహలాన్ని మించిన పొగలతో, మంటలతో కొండ దగ్ధమవుతూంది. ఆ కొండనంటిపెట్టుకొనిఉన్న చెట్లు, చేమలు, క్రూరకంప, పక్షులు, మృగాలు అన్నీ బూడిదపెంట అయిపోయాయి. భూమికీ ఆకాశానికి ఒకటే అఖండదీపంలాగు తీవ్రజ్వాలగా అగ్ని ప్రజ్వరిల్లుతూంది. ఏమూలనుంచో రామకృష్ణులు శత్రువుల కళ్లల్లో దుమ్ముకొట్టి కొండనుండి కిందికి దూకి ద్వారక ప్రవేశించారు. మంటలు ఇంకా మండుతూనే ఉన్నాయి. ఈ అగ్నిప్రళయంలో వాళ్లు దగ్ధమయిపోయారని జరాసంధుడు నిశ్చయించుకొని విజయగర్వంతో జబ్బ చరచుకొని మీసం దువ్వుతూ ససైన్యుడై మగధదేశానికి మరలిపోయాడు.

రుక్మిణీ కల్యాణ కథ ప్రారంభము

రాజా! బ్రహ్మ చెప్పిన [illegible] రైవతు డనే పేరుగలరాజు తన కుమార్తెను రేవతిని బలరామున కిచ్చి పెండ్లిచేసిన కథ చెప్పి ఉన్నాను. తరువాత ---

గరుత్మంతుడు ఇంద్రుణ్ణి గెలిచి అమృతం తీసుకున్నట్టు శ్రీకృష్ణుడు శిశుపాలుని పక్షంవారైన సాల్వుడు మొదలైన రాజులను నిర్జించి మహాలక్ష్మి అంశతో [illegible] జన్మించిన రుక్మిణిని తెచ్చి వివాహం చేసుకున్నాడు అని శ్రీశుకులు చెప్పగా పరీక్షిత్తు మహాత్మా! శ్రీకృష్ణుడు రాక్షస వివాహవిధానంగా రుక్మిణీదేవిని తీసుకొనిపోయి చేపట్టినట్టు ఇంతకుముందు మీరు సెలవిచ్చారు. స్వయంవరానికి వచ్చిన సాల్వుడువంటి మహాయోధులను శ్రీకృష్ణుడు ఒక్కడే ఎదిరించి జయించి రుక్మిణీదేవిని నిరాటంకంగా తెచ్చుకొని వివాహమాడిన వృత్తాంతం అంతా వినవలెనని నాకు కుతూహలంగా ఉంది. అంతే కాదు—

యోగీంద్రా! మంగళప్రదములయిన మహావిష్ణువు కథలు వింటూన్నకొలదీ ఆనందములై ఆమంగళహరములై మనోహరములై ఉంటాయి. ఇక చాలును అనే అవివేకి ఉండడు. ఆగోవిందుని గుణభాషణములు వీనుల విందులై అమృతవుసోనలపొందులై, బ్రహ్మానందం పొందించే పలుకుల అందం కలిగి ఉంటాయి. అంతేకాక ఎంత వింటూఉంటే అంత కొత్తవై ఉంటాయి. కనుక రుక్మిణీకల్యాణ కథను సవిస్తరంగా సెలవీయవలసిందని కోరుతున్నాను. అని అడుగగా శుకమహర్షి హర్షబాష్పలోచనుడై యీలాగు చెబుతున్నాడు.

రాజా! విదర్భదేశాన్ని కుండినపట్టణం రాజధానిగాఏలుతూ భీష్మకుడనే రాజుఉన్నాడు. ఆయన చాలా దొడ్డవాడు. అతనికి రుక్మి, రుక్మరథుడు, రుక్మబాహువు, రుక్మకేశుడు, రుక్మమాలి అను పేర్లతో అయిదుగురు కొడుకులూ, వారికి కడగొట్టు చెల్లెలుగా రుక్మిణి అని ఒక బాల పుట్టారు.

రుక్మిణి పుట్టిన నాటినుంచి భీష్మకుని ఇల్లు సిరిసంపదలతో పాలసముద్రంలాగు పొంగులువారింది. విదర్భదేశం యావత్తూ ఈతిబాధలులేక కలకలేరింది. భూమి పాడిపంటలతో పలకబారింది. రుక్మిణిగా మారురూపుపొందిన మహాలక్ష్మి లేతవయసులో చిన్నారి బాలికలతో కూడి యీడుజోడు నరి బొమ్మల పెండ్లిండ్లుచేస్తూ తానువియ్యరాలై ఒయ్యారపునందుతో మిసమిస లాడేది. గుజ్జెన గూళ్లు వండించి చెలులను బారులు తీరి కూర్చోబెట్టి విందులు పెట్టించి యజమానురాలుగా బంతులలో నడుస్తూ మొగమాటం వద్దు, కావలసేవి అడగండి, అని ముసిముసినవ్వులతో తానూ వడ్డిస్తూ ఉండేది. రాచనగరు ముంగిళ్లలో ప్రమదావనంలో రకరకాల పూదీగెలకు పాదులుచేసి, పూతక్రతలు నాటి ప్రాకించేది. రతనాలుతాపిన రంగారు మేడలలో బంగారు తూగుటుయ్యాల లూగుతూ కృష్ణలీలాతరంగిణిలాగు పొంగేది. వంతులాడి బాలికలతో బంతులాటలు, చిలుకలకు చదువు చెప్పడం ఆ ముద్దుల రుక్మిణికి ముచ్చట. ఆ చిన్నారి రుక్మిణి నెమిళ్లకు నాట్యంనేర్పుతూ ఉంటే, చెలికత్తెల చూపులు పులకరించేవి. ఆ ఒయ్యారిబాల రుక్మిణి నడకలు రాయంచలతో పయ్యాటలాడుతూండేవి.

ఆదేవి చిన్నారివయసులేత చిగురించినట్టు యౌవనం అల్లుకొని అందాలభరిణను చేసింది. ఆమె సంకల్పానికి తగినట్టు ఇంటికి వచ్చిన అతిథులందరూ శ్రీకృష్ణుని రూపం, తేజస్సు, గుణం, శీలం పొగడుతూ ఉండేవారు. ఆ మాటలు చాటునుండి వింటూ 'కృష్ణుడు మగడయితే ఇంక నా అదృష్టం పండినట్టే' అని అనుకొని 'కృష్ణా' అని పిలిచేది. ప్రక్కనుండి పోతూన్న ఏ చెలికత్తె అయినా వచ్చి 'ఏమిటమ్మా' అంటే 'ఏమీ లేదే, ఈ చిలక అదేపనిగా అరుస్తూంది ఎందుకా? అని వచ్చి చూస్తున్నా'ననేది. వారు కిలకిలమని నవ్వుకొని వెళ్లిపోయేవారు.

అక్కడ కృష్ణుడుకూడా బుద్ధి, అందచందాలు, శీలం, లక్షణం, గుణాలు గుర్తించి రుక్మిణిని తనకు తగిన యిల్లాలుగా పరిగ్రహించాలని అనుకొనేవాడు.

ఇక్కడ బంధువు లందరూ రుక్మిణిని కృష్ణున కిచ్చి పెండ్లి చేయవలసిందే అని ఒక నిర్ణయానికి వచ్చారు. పెద్దకొడుకు రుక్మికి కృష్ణు డంటే అరికాలుమంట నెత్తికెక్కేది. అందరినీ తలాయించి మీనిర్ణయంప్రకారం చేయడానికి వీల్లేదు. రుక్మిణిని శిశుపాలున కిచ్చి పెండ్లి నేను చేస్తాను అని పట్టుపట్టాడు. రుక్మి గండ మూర్ఖుడు. రాతిబండకేనా చెప్పవచ్చుగాని వానికి చెప్పిప్రయోజనం లేదు. కిమ్మనకుండా వానిమాటలు విని అందరూ వూరకున్నారు. అన్న తలంపు అన్నులమిన్న రుక్మిణికి తెలిసింది. ముత్యాలకోవలాగు ఆ తీవబోడి కన్నీరు ధారకట్టింది. మనసుపట్టలేక ఏకాంతంగా ఏడిచింది. ఆప్తుడైన ఒక ముసలి బ్రాహ్మణుణ్ణి రావించి 'అయ్యా! నీవు నాకు అయ్యవంటివాడవు. నామనవి విను. గర్వాంధుడైన మా పెద్దన్న నన్ను శిశుపాలున కిచ్చి పెండ్లి చేస్తానని పట్టు పట్టాడు. వాని మూర్ఖత మళ్లించలేక మానాయన ఏమీ చెప్పలేక పోయాడు. కనక నీవు నాకోసం ద్వారకకు వెళ్ళు. దానబంధువైన గోవిందుని దర్శించు. నామాటలుగా ఆదేవదేవునకు చెప్పి తోడ్కొని రా' అని కొన్ని మాటలు చెప్పి పంపింది.

అగ్నిద్యోతను డనే పేరుగల ఆ వృద్ధ బ్రాహ్మణుడు కఠినయప్రయాణాలు చేసి ద్వారకానగరం చేరుకున్నాడు. ద్వారపాలకులద్వారా తన రాక శ్రీకృష్ణునకు తెలియచేశాడు. వెంటనే కృష్ణుడు ఎదురువచ్చి నమస్కరించి సాదరంగా చేయి పట్టుకొని తననగరికి తీసుకువెళ్లాడు. బంగరుగద్దెమీద కూర్చుండపెట్టి అతిథి మర్యాదలు స్వయంగా చేశాడు. కృష్ణుడు చూపిన ఆదరానికి అగ్నిద్యోతనుడు ఉప్పొంగి శీఘ్రమే పెండ్లికొడుకవు కావలసిందని చేయెత్తి దీవించాడు. ఆ దీవనతో కృష్ణుడు ముసిముసి నవ్వులు నవ్వుతూ ఆ వృద్ధబ్రాహ్మణుని పాదాలు మెల్లగా నిమురుతూ ఇలా అన్నాడు:

'బ్రాహ్మణోత్తమా! నీవు సంతోషించడం నాకు కావలసినది. సంతుష్టులైన బ్రాహ్మణులున్న దేశం సుభిక్షంగా ఉంటుంది. గోబ్రాహ్మణుల తుష్టికీ, పుష్టికీ తగినట్టు పరిపాలన సుష్ఠుగాచేసే రాజుకి నేను నమస్కరించుతాను.

నీవంటి ఉత్తమచరిత్రులు నివసిస్తున్న పవిత్ర దేశం ఏది? మీదేశానికి వన్నెతెచ్చిన రాజెవరు? నీవు దుర్గమమైన యీ ద్వారకకు ఇంత శ్రమపడి వచ్చిన కారణం ఏమి? నీకోరిక తెలియచెప్పితే అది ఎంత అసాధ్యమైనా నెరవేరుస్తాను. సెలవీయవలసింది' అని శ్రీకృష్ణుడు అనగా అగ్నిద్యోతనుడు సవినయంగా ప్రత్యుత్తర మిచ్చాడు:

"దేవా! విదర్భదేశాధిపతి భీష్మకు డనే రాజు ఉన్నాడు. ఆరాజుకి ఒకే ఒకకూతురు. ఆ రాజబింబానన పేరు రుక్మిణి. ఆ బాలామణి నీసేవ చేయగోరుతూ నా ముఖతః సందేశం విన్నవించు కొంటూంది. అవధరించు గిరిధరా!

'సింహానికి చెందవలసిన సొత్తును నక్క కోరుకొంటూన్నవిధంగా మదాంధుడు శిశుపాలుడు నీపాదదాసిని నన్ను చేపట్టడానికి నడుం కట్టాడు. వానికి మా అన్న రుక్మి పూతకర్త. జరాసంధాదులు ఆ నీచునికి అంగరక్షకులు. కాని నీకు అసాధ్యం ఏదీ లేదు.

ప్రాణేశ్వరా! నా ఆటంకంలేదు. చతురంగ బలాలతోవచ్చి వారిదుర్మదం హరించి, నీ శౌర్యమే శుంకముచేసి, రాక్షస వివాహం చేసుకో. అడుగుజాడ ననుసరించే కన్యను నేను.

అంతఃపురంలో కావలి వారల కట్టుదిట్టాలతో ఉన్న నన్ను నేను ఏలాగు తెచ్చేది? ఎందరు బంధువులను చంపవలసివస్తుందో? ఎందుకీ రభస? అని నీవు అనుమానించవద్దు, దానికి ఒక ఉపాయం చెబుతున్నాను చిత్తగించు.

మా కులాచారంప్రకారం పూరివెలుపల నున్న దుర్గాదేవిని పూజించడానికి పెండ్లి కూతురును మావారు పంపుతారు. నేను ఆలయంలో దేవిని పూజించి వచ్చే సమయంలో నీవు నన్ను తీసుకొనిపోవచ్చు. దీనికి నీవు అంగీకరించకపోతే నేను ఇంకే మార్గమో చూసుకొని ఉసురు పోగొట్టుకోవలసివస్తుంది.

కృష్ణా! ఇది రుక్మిణి సందేశం. ఇక ఆ చిన్నారి రుక్మిణి రూపరేఖావిలాసాలు నీవు వినే ఉంటావు. మాపిల్లకదా అని పొగడుతున్నా ననుకోకు.

చిగురాకులమొంగాలు చిక్కే అడుగుల ఒడుపు, పూదీగల సొయగానికి బారలుచాచే చేతులు, శంఖానికి వంకలుదిద్దే కంఠం, సింహ మధ్యమును చిచ్చికొట్టే నడుము, చంద్రరేఖ నవహసించే కుదురైన నుదురు, దొండపండుకు తెరవేసే వాతెర, వెన్నెలపై పువ్వులు రువ్వే నవ్వు, ముత్యాలపోలు పలుచాలు, వరాలువిళ్కే పల్కులు, నీలపుటుంగరాలనుపోలే ముంగురుల్కల ఆ పసిముద్దరాలు నేలపై అవతరించిన కలుములజవరాలు.

ఆ ముద్దుగుమ్మ కనుబొమ్మలు కుసుమశరుని విలుకొమ్మలు. ఆ బోటిమాటలు తేనెలతేటలు, నందకుమారా! ఇంకొక్క మాట విను, ఆ పుత్తడిబొమ్మకు నీపైగల భక్తి అప్రమేయం.

నిన్నే పాడుతూ ఉన్న సమయంలో కన్నులలో ముత్యాలు మెరుస్తాయి. నీ ధ్యానంలో రుక్మిణి పరమయోగులకు బోధచేసే రూపు ధరిస్తుంది. కన్నులు తెరవడం నిన్ను చూడడానికీ, మూయడం నిన్ను ఆత్మలో దర్శించడానికి అని ఆమె విశ్వాసం.

నా ఉద్దేశంలో ఆమె ప్రకృతి, నీవు పురుషుడవు అని. ఈడూ జోడూ సరిపడిన వధూవరులు మీరు. మీకు తప్పక కళ్యాణం అవుతుంది. మా గురువుతోడుగా చెబుతున్నాను. కృష్ణా! ఆచిన్నదాని నింకా బాధపెట్టకు. ఇక జాగ్గుచేయకు. ఆ పడుచును తెచ్చుకో. అద్దువచ్చిన దుష్టులను నిర్జించు. నీకు అడ్డేమి? మహానుభావా! లే—" అని చెప్పవలసినదంతా చెప్పాడు.

కృష్ణుడు భూసురుని భాషణములను విని భాసురాననుడై మందహాసంచేసి, ఆ బ్రాహ్మణునిచేతిని తనచేతితో పట్టుకొని ఇట్లన్నాడు.

విప్రబంధూ! ఆ యిందువదనకు నా యందున్న భావం ఎన్నడో గ్రహించాను. అది తలుచుకుంటే నాకుకూడా రాత్రి నిద్రపట్టదు. ఆ కుందరదనకు నాతో కూర్చి పెండ్లిచేయడానికి రుక్మి ఇష్టపడడని ఏనాడో నాకు తెలుసును. సందేహ మెందుకూ! విను చెబుతున్నాను. కట్టెను తరిచి అగ్నిశిఖను తెచ్చినట్టు శత్రువులను మర్దించి రుక్మిణిని తెచ్చుకుంటాను' అని రుక్మిణీదేవి పెండ్లి నక్షత్రం బ్రాహ్మణునివల్ల తెలుసుకొని, సారథిని రథమాయత్తపరచుమని కబురుపంపాడు.

క్షణంలో దారుకుడు శైబ్యసుగ్రీవ మేఘపుష్ప వలాహకములనే పేరులుగలఉత్తమాశ్వాలను పూన్చిన రథం ఆయత్తంచేసి తోలుకొని వచ్చాడు కృష్ణుడు, అగ్నిద్యోతనుడు రథమెక్కారు. తన రాయబారం ఫలించినందుకు అగ్నిద్యోతనుని ముఖం పున్నమచందమామలాగు నవ్వు వెన్నెలతో విప్పారింది. కృష్ణుని మనోరథంతో సమంగా రథం శీఘ్రగమనంతో ఒక్క రాత్రి విదర్భదేశం చేరుకున్నాది.

అక్కడ కుండిన భర్త భీష్మకుడు పెద్దకొడుకు మాటలకు లొంగిపోయి కూతురు శిశుపాలున కీయదలచే విధిగా పెండ్లిప్రయత్నాలు చేయిస్తున్నాడు.

రాజాజ్ఞ ననుసరించి నౌకరులు రాచబాటలు, అంగళ్ళు, సందుగొందులు సరిచేసి, బాగుచేశారు. మంచి గంధపు నీటితో కళ్లాపు జల్లారు, గుమ్మాలకు మామిడాకుల తోరణాలు కట్టారు. ముంగిళ్ల తీర్చిన ముత్యాల ముగ్గులతో, గమగమలాడే అగురుధూపాలతో, ఇళ్లిళ్లూ పెండ్లివేడుకలతో శోభాయమానంగా ఉంది. ఆబాల గోపాలమూ వింతవగలతో, కొత్తబట్టలతో కలకలలాడుతున్నారు. భూనభోంతరాళాలు ప్రతిధ్వనించేట్టు మంగళవాద్యాలు ధ్వనిస్తున్నాయి.

భీష్మకుడు ముందుగా యథావిధిగా పితృదేవతలను అర్చించాడు. తృప్తిగా భూదేవతలకు సమారాధనా సంతర్పణా చేశాడు. ఉచితరీతిని సమ్మానాలందుకొన్న బ్రాహ్మణులు తుష్టిగా రాజదంపతులను దీవించారు. తరువాత రాజ తనముద్దులకూతురు రుక్మిణికి మంగళస్నానం చేయించాడు. ముత్తయిదువలు లాంఛనాలు తీర్చి దువ్వలువలు కట్టించి, తొడవులు పెట్టి, నుదుట కళ్యాణపు బొట్టు దిద్ది ముచ్చటగా దీవించారు. ఋగ్యజుస్సామాథర్వణ మంత్రాలు అనుక్రమణికగా ఉచ్చరిస్తూ వృద్ధబ్రాహ్మణులు సపత్నీకులు మంగళాచారాలుచేసి రక్షాబంధనం కట్టారు. వేదోక్తవిధానంగా పురోహితుడు నవగ్రహశాంతికై హోమాలు చేయించాడు. కన్యాదానం చేసే ఆ తల్లిదండ్రులకు మేలుకలగాలని తిలధేను రజతస్వర్ణవస్త్రాభరణాదిదానాలు పాత్రులైన బ్రాహ్మణులకు ఇప్పించాడు.

ఆ సమయంలో అందరికన్న ముందుగా శిశుపాలుడు కుండినగరం వచ్చాడు. వానివెంట ఉన్న చతురంగబలాలు భూమిని దద్దరిల్లచేస్తున్నాయి. ఎక్కడ చూచినా శిశుపాలుని స్నేహితులూ, బంధువులున్నూ, ఇంకేముంది? ఇదుగో, రుక్మిణిని స్వయంవరంలో చేపట్టే మగవాడను నేనే అన్నంత మదోద్ధతుడై శిశుపాలుడు మహాసంరంభంగా పట్టణంలో కాలుపెట్టాడు. వానికి ప్రక్క తాళంవేసేవారిలో జరాసంధుడు, దంతవక్త్రుడు, సాల్వుడు, విదూరథుడు, పౌండ్రకుడు అపారమైన సైన్యసంభారంతో వచ్చారు.

'కృష్ణబలరాములను బంధువులతోపాటు చించి చెండాడి, రుక్మిణిని మా శిశుపాలునకు చెందేట్టు చేస్తాము' అని వారు కొట్టే ప్రగల్భాలు వినేవారి చెవులకు చిల్లులు పడేట్టు చేస్తున్నాయి. వారితోపాటు నానాదేశాలరాజులు వచ్చారు. కాని వారు ఇదంతా వహవాగా చూడడానికి బంధుమర్యాదకు పాటించి వచ్చినవారు.

శిశుపాలునిరాక విని భీష్మకుడు రాజలాంఛనాలతో ఎదురేగి వానికి నిర్ణయించిన విడిదిలో ప్రవేశపెట్టి యథోచితంగా మర్యాదలు జరిపాడు. ఇది యీలాగుండగా ద్వారకలో బలరాముడు రుక్మిణి పెండ్లివార్త, కృష్ణుని ప్రయాణం విని. 'కృష్ణు డొక్కడే కుండిననగరానికి వెళ్లాడు. జరాసంధాదులు శిశుపాలునికి కావలసినవారు చాలమంది వచ్చిఉంటారు. అక్కడ రుక్మిణిని తెచ్చే సందర్భంలో కృష్ణునకూ వారికీ భీషణసంగ్రామం జరుగుతుంది. ఆ సమయంలో కృష్ణునికి తోడుపడడం అవసరం' అని, తనసైన్యాన్ని త్రుటిలో సమకూర్చుకొని హుటాహుటిగా విదర్భకు దారితీశాడు.

ఇంతలో మంగళస్నానంతో విశుద్ధాంగియై సర్వమంగళను పోలియున్న రుక్మిణి ఏకాంతంగా కూర్చుండి కృష్ణాగమనంగూర్చి చింతిస్తూంది. కృష్ణు డెందుకు రాలేదా? అని దిగులుపడుతూంది. ఏవేవో శంకలు ఆ బాల హృదయాంబరంమీద కారుమబ్బులలాగు చెలరేగుతున్నాయి.

'రేపే లగ్నం. వివాహం సమీపించింది. పుండరీకాక్షు డెందుకు రాడు! అగ్నిద్యోతను డెందుకు ముందుగా రాలేదు? ఆముసలి బ్రాహ్మణుడింతకూ ద్వారకకు వెళ్లగలిగాడో లేదో? వెళ్లే ఉంటాడు. నామాటలన్నీ చెప్పేఉంటాడు. కృష్ణుడు విన్నాడు. ఈ రాయబారం కన్యకలతగదని తప్పు పట్టాడేమో! అయ్యో! నా నొసటివ్రాత ఏలా ఉన్నాదో! ఈశ్వరా! నా ప్రయత్నానికి అనుకూలించవా, తండ్రీ! ఆర్యా మహాదేవి! నిన్ను నమ్మిన నాపై కనికరంలేదా తల్లీ! నా భాగ్యం ఏలా గున్నాదో కదా!

. . . అంతే! ఆ వృద్ధ బ్రాహ్మణుడు ద్వారకకు వెళ్లలేక దారిలో ఏదో అయిపోయి ఉంటాడు. ఇక కృష్ణుడు ఏలాగు వస్తాడు? అగ్నిద్యోతనునికంటె ఆప్తుడైన బంధు విక ఎవ్వరూ లేరు, కృష్ణునివద్దకు పంపదగినవారు. మాఅన్న భల్లూకపు పట్టుతో ఉన్నాడు. అన్న! ఏమి అన్న! చెల్లెలినను తెలిసికూడా దాని మనసును కరకుకోతగా రంపంతో కోయడానికి సిద్ధపడిన వాడు అన్నా? ఇంతకీ ఒకరిని అని ఏమి లాభం? ఈశ్వరి సర్వమంగళ గౌరీదేవికి నామీద దయలేదు. అని రుక్మిణి ఏవేవో అనుకొంటూ కలతపడుతూ భరింపరాని దుఃఖంతో దిగజారిపోయింది.

కృష్ణుణ్ణే స్మరిస్తూన్న కొద్దీ ఆమెకు విచారం అపారం అవుతూంది. పువ్వులసెజ్జపై మేను వాల్చింది. ఒడలు భగ్గుమన్నట్టయింది. ఆ ముద్దరాలికి వెన్నెల వేడిగా ఉందని వెర్రెత్తినట్టు తటాలున లేచి పూదోటలో ఉన్న కొలనుతో ఉరుకబోయింది. మనస్సుకి పైకప్పు తెర తొలగి తెలివి వచ్చినట్టు ఏదో వెలుగు!! అది కారుమబ్బుగా మారింది. దానికి ఒకరూపం ఏర్పడింది. అది పురుషవిగ్రహం. తలపై నెమలిఈకలు, ముఖాన కస్తూరితిలకం, చెవులకు మకరకుండలాలు, కరుణారసం కురిపించే పుండరీకనయనాలు, భుజకీర్తులు, పీతాంబరం, పాదాలకు పసిడిగజ్జెలు, నడుమునకు కమలపటా మొలత్రాడు, చేతిలో పిల్లనగ్రోవి, 'ఎందు కా తొందర?' అని ఒక మాట సానునయంగా వినిపించింది రుక్మిణికి. అరమోడ్చిన కనుదోయి విప్పారింది. ఆ దివ్యమోహన విగ్రహాన్ని చూచి రుక్మిణి చేతులు ఏదో యాచిస్తూన్నట్టు దోసిలిపట్టాయి. రుక్మిణి పెదవులు కొంచెం కంపించి మౌనముద్ర విడిపోయింది. ఆ కంబుకంఠి కంఠంనుండి కాకలీ ధ్వనితో వర్ణమాల వెలువడింది.

'వనమాలీ! నామీద దయమాలి ఇంతకాలం ఏలా ఉన్నావు? నాథా! ఇప్పటికేనా నన్ను చూడాలని దయపుట్టి దర్శన మిచ్చావా? సాధురక్షకా! లీలామానుషదేహా! నామీద, నీచరణకింకరినైన నామీద ఇంత విరసభావం ఎందుకు కలిగింది? నేను చేసిన అపరాధం ఏమిటి?

భువనమోహనా! నిన్ను చూడని నా కన్ను లుండి యేమి ఫలం? లేక ఏమి నష్టం? మురళీధరా! నీ అధరామృతం త్రావని నా నాలుక యెందుకూ? నీపాదసేవ చేయని యీ చేతులేలా? సర్వాత్మనా 'యీ రుక్మిణి నీది' — అని నేను ఏనాడో నన్ను నీకు సమర్పించుకున్నాను. ఈ రహస్యం నీకు తెలియదా?

నేను నిన్ను కోరి సందేశం పంపినందుకు సందేహిస్తున్నావా? నీ దివ్యమంగళమూర్తిని, నీ లోకకళ్యాణగుణసంపదను, నీ ఆశ్రితవాత్సల్యాన్ని తెలిసిన యే కన్యక నిన్ను కోరదు? ఏ లోకంలోనూ నీకన్న మిన్నలేకపోబట్టి కాదా ముగ్ధ బాలామణి ఆ లక్ష్మి నిన్ను వలచింది. ఇక నేను కోరి కలవరంపడం దోషమా?' అని నమస్కరించింది. ఎదురుగాఉన్న నీలవర్ణవిగ్రహం కిలకిల నవ్వి 'శుభమస్తు' అని దీవించినట్టు అనిపించింది. వినిపించిందేమో కూడా. కన్నులు తెరచి చూచింది రుక్మిణి. ఇదంతా తన భావనవల్ల కలిగిన ఫలం అనుకొన్నది. మలయమారుతం వీస్తూంది. మళ్లీ రుక్మిణి అవస్థ మొదటికి వచ్చింది. రాత్రి పూచిన పువ్వులు ఆ చిరుగాలికి తొడిమలనుండి జారి, రుక్మిణి చేతులమీద, కొప్పుపైనా పడ్డాయి. ఆ తాకిడికి రుక్మిణి మేను పులకరించింది.

మన్మథుడు నారిసారిస్తున్నట్టు అక్కడక్కడ ఝంకరిస్తూ గండుతుమ్మెదలు క్రమంగా రుక్మిణీముఖకమలం చుట్టూ చేరి పరిభ్రమిస్తూ వెదరిస్తున్నాయి. మామిడికొమ్మపై మేల్కొని సన్నసన్నగా కూస్తున్న కోయిల కూత 'ఇక అంతఃపురానికి వెళ్లు' అని అదలిస్తూన్నట్టుంది. ఆ కోయిలకూతల చేయూతతో సంచారంసాగిస్తున్న శీతల వాత పోతాం కొంటెచేష్టలకు లతాంతాలతోపాటు రుక్మిణి హృదయం కూడా పూగిపోతూంది. ఇక అక్కడ క్షణం ఉండలేక తనమేడ చేరుకున్నది. పాన్పుపై మేనువాల్చింది. అనుకోకుండా అక్కడకు వచ్చిన తల్లి రుక్మిణీఅవస్థను పోల్చింది. ఏమేమో అడిగింది. కాని ఆ బాలామణి రుక్మిణి ఏమీ చెప్పలేకపోయింది. విసిగి వెళ్లిపోయింది తల్లి.

తెల్లవారుతూంది. ఏమవుతుందో తనగతి అని రుక్మిణి తల్లడిల్లుతూంది. చెలికత్తెలు ఒక్కొక్కరే వచ్చి అలంకరించా లన్నారు. జాజులతో జడఅల్లుతా నని ఒకతె, సజ్జాతో నన్నజాజులు తెచ్చి ముందుంచింది. 'ఈ పెండ్లికి జాజులజడ ఒక్కటే లోటు. నాకు అక్కరలేదు పో' అని చిరాకుగా తోసివేసింది రుక్మిణి. 'అంత చిరా కెందుకమ్మా! శిశుపాల మహారాజు గారే స్వయంగా జడ అల్లాలా?' అని సాక్షేపంగా అన్నా దొకచెలి. 'ఏమిటామాటలు? నోరు కట్టుకో' అని అరచబోట్టి విసురుగా లేచి పోయి, శయ్యపై పడి, కొయ్యబొమ్మలాగయి సఖీజనం ముఖాముఖిగా అనలేక, ఈ అవస్థ యేమిటా అని దిగాలుపడిన మొగాలతో ఒకొక్కరే తొలగిపోయారు.

(సశేషం)

భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తు

ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ మాంట్‌గోమరీ అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 8:—

ఫీల్డ్ మార్షల్—వైకౌంట్ మాంట్ గోమరీ నేటి రాత్రి ఇక్కడనుంచి బయలుదేరి లండన్ వెళ్లబోయేముందు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ తాను ప్రధాని నెహ్రూతో భారత - చైనా సంబంధాల సమేతంగా ప్రపంచ పరిస్థితులగురించి సుదీర్ఘమైన సంభాషణలు జరిపినట్టు వెల్లడించారు.

ఫీల్డ్ మార్షల్ మాంట్‌గోమరీ ఇక్కడ ప్రధాని శ్రీ నెహ్రూ అతిథిగా నాలుగురోజులు గడిపారు.

ప్రపంచ వ్యవహారాలలో అత్యంత ప్రముఖ వ్యక్తులు ఎవరున్నప్పటికీ వారితో తనుకూడా ఒకర్ని అనీ, ప్రపంచమంతటా పర్యటించి వివిధ జాతుల నాయకులతో సంభాషణలు జరుపుతున్నానని ఆయన తెలిపారు. ప్రపంచ శాంతి సాధనకై ఒక పథకాన్ని అనుసరించి తను వ్యవహరించడం లేదని ఆయన అన్నారు.

తాను జరుపనున్న చైనా పర్యటన గురించి ప్రశ్నించగా ఫీల్డ్ మార్షల్ మాంట్‌గోమరీ ఇలా బదులు చెప్పారు:

"పెకింగును సందర్శించాలని నేను చాలా కుతూహలపడుతున్నాను. ప్రపంచంలో చైనా పెద్ద దేశం. జనాభా 60 కోట్లు. మిత్రరాజ్య సమితిలో చైనాకు స్థానం ఇవ్వకుండా ప్రపంచ సమస్యలను పరిష్కరించుకోగలమని నేను భావించడం లేదు. ప్రపంచ సమస్యల గురించి, ప్రపంచ శాంతి గురించి సమాలోచనలు జరిపేటప్పుడు చైనాను మనము నిర్లక్ష్యం చెయ్యజాలము.

నిజమైన చైనా ప్రభుత్వం ఫార్మోజాలో పూర్తిగా తప్పు విరుద్ధమని నేను పెకింగులోనే నిజమైన చైనా సహజంగానే నేను త్వరలో నాయకులతో సంభాషణలు

ఫీల్డ్ మార్షల్ మాంట్ ... యాలను ప్రకటిస్తూ ... కూటములు ... కృశించడంతో శాంతి ... నేను భావిస్తు ... శాంతి యుగపథంలో ... జీవన ప్రమాణాని ... వినియోగించుకో

... దానినిబట్టి, శ్రీ నెహ్రూతో, దానిని ఇతర ప్రభుత్వ నాయకులతో జరిపిన సంభాషణలను బట్టి భారతదేశానికి "గొప్ప భవిష్యత్తు" కలదని భావిస్తున్నానని పేర్కొన్నారు.

"భారతదేశం తన సమస్యలను పరిష్కరించుకొనడానికి విదేశాలనుంచి ఆర్థిక సహాయాన్ని విశేషంగా పొందడం అత్యవసరం. అట్టి సహాయం లభించగలదని నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన తెలిపారు.

"శ్రీ నెహ్రూతో సంభాషించి వేడదామని నేను ప్రధానంగా ఇక్కడికి వచ్చాను. శ్రీ నెహ్రూ అభిమానులలో నేను ఒకణ్ణి" అని ఫీల్డ్ మార్షల్ మాంట్‌గోమరీ పేర్కొన్నారు.

సోవియట్ ప్రెసిడెంటు నేపాల్ పర్యటన

మాస్కో, జనవరి 8:—

సోవియట్ అధ్యక్షుడు క్లిమెంటీ వొరోషిలోవ్ నేపాల్ పర్యటన సందర్భాన ఆయనతో పాటు సోవియట్ ప్రథమ ఉప ప్రధాని శ్రీ ఫ్రోల్ కోజ్లోవ్, ప్రెసీడియం సభ్యురాలు మదాం ఎకాటెరీనా ఫుర్త్సేవా కూడా వస్తారని సోవియట్ వార్తాసంస్థ ప్రకటించింది.

నేపాల్ రాజు మహేంద్ర, నేపాల్ ప్రభుత్వమూ పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఈ పర్యటన జరుగుతున్నది. నేపాల్ రాజుకు, రాణికి 1958 లో సోవియట్ యూనియన్ అందజేసిన ఆహ్వానానికి బదులుగా ఈ ఆహ్వానం పంపడం జరిగింది.

నాలుగు ప్రాణాలనష్టం

హైదరాబాద్ జనవరి 8:—

హైదరాబాదు - జిల్లా మహబూబ్‌నగర్ తాలూకాలో గల తెన్నూరు గ్రామంలో ఒక బాంబు ప్రేలుడు వలన ముగ్గురు వ్యక్తులు ఒక స్త్రీయు మరణించినట్లు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి. ఈ సంఘటన గత బుధవారం జరిగింది. మరొక ఇద్దరు ఒక పశు కాపరికి తీవ్ర గాయాలు తగిలాయి.

ఇక్కడకు చేరిన వార్తలను బట్టి కొందరు వ్యక్తులు ఆ బాంబును పట్టుకొని దానినుండి ... తీయడం ... తెలుస్తోంది.

జర్మన్ రాష్‌పార్టీ సభల నిషేధం

బాన్, జనవరి 8:—

రైన్‌లాండ్ — పెలాటినేట్ అంతరిక ... శాఖ, ఈవారాంతాన కైజర్స్‌లాటర్న్‌లో రాష్‌పార్టీ ఏర్పాటు చేయాలనుకున్న బహిరంగ సభలన్నిటినీ నిషేధించింది.

ఇటీవల జరుగుతున్న యూదు వ్యతిరేక చర్యలలోను, ... రాష్ పార్టీ సభ్యులు పాల్గొన్నారని, ఈ చర్యలను రాష్‌పార్టీ ముఖ్య సభ్యులు ఆమోదించారని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

అస్వాన్‌డామ్

వచ్చేవారం నాసర్ చే ప్రారంభోత్సవం

కైరో, జనవరి, 8:—

ప్రెసిడెంట్ నాసర్ 36 కోట్ల, 70 లక్షల (ఈజిప్టు) పౌండ్ల వ్యయంతో నిర్మాణం కానున్న అస్వాన్ హైడామ్ నిర్మాణానికి శేపు ప్రారంభోత్సవం జరుపుతారు. అయిన ఆ సందర్భాన ... కొన్ని లక్షల ... నిల్వరాయి, మట్టి పాలిపోతుంది.

"ప్రపంచ దేశపు అధినేత పిరమిడ్'లను ప్రెసిడెంట్ నాసర్ ప్రశ్నించిన ఈ డాము, ఫలాలు పొందడానికి ... పెద్దది. 13 పంపుల కోట్ల ... [illegible] ... పెద్దది కాగలదు.

విపరీతంగా పెరిగిపోతున్న ఈజిప్టు జనాభా నిమిత్తం ఇది పరిష్కారమార్గమని భావిస్తున్నారు. ఈ జనాభా ఇరవై సంవత్సరాలలో రెట్టింపు అవుతుందని అనుకుంటున్నారు. సాగుకు పనికిరాని కొన్ని వేల భూములే అనేకమంది కొద్ది కొద్దిగా పంచుకు సేద్యం చేసుకునే పరిస్థితి ఈ డాము వల్ల తప్పిపోతుందనీ, దేశపు ఆర్థిక జీవనంలో విప్లవాత్మకమైన మార్పు వస్తుందని పరిపాలకులు విశ్వసిస్తున్నారు.

పది సంవత్సరాలపాటు జరుగనున్న ఈ డాము నిర్మాణంలో తొలి ఘట్టం నాలుగు సంవత్సరాలలో పూర్తి అవుతుందనుకుంటున్నారు. ఇందుకుగాను సోవియట్ యూనియన్ అధ్వర్యం వహిస్తున్నది. ఆర్థిక సహాయం చేస్తున్నది. ఈవిధంగా 40 కోట్ల రూబుల్స్ అప్పు ఋణం ఇచ్చింది.

డాము నిర్మాణంలో ద్వితీయ ఘట్టాన్ని కొనసాగించడానికి గాను చాలా పశ్చిమదేశాలతో ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతున్నాయి. యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ కావాలనుకునే ట్లయితే ద్వితీయ ఘట్ట నిర్మాణాన్ని కూడా తాను కొనసాగిస్తానని సోవియట్ యూనియన్ మాట ఇచ్చింది.

పిరమిడ్ ఆకారంలో వుండే ఈ డాము యొక్క నిర్మాణపు తొలి ఘట్టంలో ముందు, నైలు నదీజలాలను మళ్లించడానికి గాను రెండు కిలో మీటర్ల పొడవు కాలువ నిర్మాణం జరుగుతుంది. తొలిఘట్టంలో, డాములో ఐదు కిలోమీటర్ల పొడవు, 1.7 కిలోమీటర్ల వెడల్పున నిర్మాణం జరుగుతుంది. డాము యొక్క 110 మీటర్ల ఎత్తు గోడలతో నది ఉపరితలంవరకు ... నిర్మిస్తారు. డాము ఉపరిభాగం, నీటి మట్టానికి పైన యాభై మీటర్ల ఎత్తు ద్వితీయ ఘట్టంలో నిర్మాణం జరుగుతుంది. విద్యుచ్ఛక్తి సారంగాలతో సహా మిగతా ప్రాజెక్టు నిర్మాణ మంతా ద్వితీయ ఘట్టంలో జరిగే కృషి.

కొచ్చిన్‌లో 'పంచాయతి రాజ్'

జనవరి 18వ తేదీని నెహ్రూచే ప్రారంభోత్సవం

ఎర్నాకుళం, జనవరి 8:—

... సమావేశంలో పాల్గొనుటకు జనవరి 18వతేదీన ఇక్కడకు వచ్చినపుడు ప్రధాని నెహ్రూ, "పంచాయతి రాజ్"కు ప్రారంభోత్సవంజరుపుతారని నేడు అధికార రీత్యా ప్రకటించారు.

కేరళలో పంచాయతుల పరిపాలన పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన కొత్త సంస్కరణల క్రింద పంచాయతులను సమగ్రమైన పరిపాలన 'యూనిట్'లుగా రూపొందించే నిమిత్తం వాటికి ఇతోధికంగా అధికారాలను సంతరించడమే "పంచాయతి రాజ్" ఆశయం.

ప్రధాని నెహ్రూ జనవరి 18వ తేదీ, సంధ్యాసమయానికి ఒక ప్రత్యేక విమానంలో కొచ్చిన్ కు వస్తారు. ఆనాటి సాయంకాలం ఇక్కడ నుంచి బయలు దేరి వెళ్ళిపోవడానికి ముందు ఆయన ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తారు కూడా.

నాజీ సలాము పెట్టినందుకు శిక్ష

బెర్లిన్, జనవరి 8:—

ఆల్‌ఫ్రెడ్ ఫ్రాంట్స్ (49) అనే వ్యక్తి ఒక హోటలులో నాజీ సలాం పెట్టినందుకు పశ్చిమ బెర్లిన్ న్యాయస్థానం వారు 17 మాసాల శిక్ష విధించారు.

భారతదేశంలో బ్రిటన్ పెట్టుబడులు

విధానంలో మార్పు అనివార్యమని బ్రిటిష్ మంత్రి ఆల్పోర్ట్ వివరణ

మద్రాసు జనవరి 8:—

భారతదేశ అభివృద్ధికృషిలో ప్రముఖపాత్ర వహిస్తూనే ఇండియాలో బ్రిటిష్ పెట్టుబడుల విధానంలో ఇకముందు కొన్ని మార్పులురావటం అనివార్యమని బ్రిటిష్ కామన్వెల్త్ సంబంధాల స్టేట్ మంత్రి శ్రీ సి. జె. ఎం. ఆల్పోర్ట్ నేడిక్కడ చెప్పారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, ప్రధానమైన అభివృద్ధి పెట్టుబడులలో వుంటుందని, భారతదేశంలో తమ దేశీయులు ఇంతవరకు పెట్టుబడులు పెడుతున్న రంగాలలో నేకాక తమకు తగినంతగా సాధన సంపదలున్న సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో ఇకముందు ఇండియాలో ఎక్కువ పెట్టుబడులు పెట్టగలమని శ్రీ ఆల్పోర్ట్ చెప్పారు.

భారతదేశ ఉత్తరసరిహద్దు పరిస్థితి మూలంగా తమ దేశానికి చెందిన ప్రయివేటు పెట్టుబడిదార్లు భారతదేశంలో పెట్టగల పెట్టుబడులు ఏవిధంగానూ తగ్గవని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

భారతదేశంలోగల విదేశీ పెట్టుబడులలో అధిక భాగంతమదేశాల్లదేనని, భారతదేశ ఆర్థికాభివృద్ధి కృషిలో బ్రిటిష్ పెట్టుబడులు ప్రముఖ పాత్ర వహించగలవని తమ దేశంలో వున్న విశ్వాసం తన ప్రస్తుతపర్యటనలో రూఢీఅయిందని శ్రీఆల్పోర్ట్ అన్నారు.

అమెరికావలె బ్రిటన్‌కూడ తాను ఇచ్చే ఋణాల తమ దేశంలోనే ఖర్చుపెట్టాలని నియమం పెట్టగలదా అని విలేఖరులు ఆయనను ప్రశ్నించారు.

అప్పు తీసికోనేవారు తమ తమ అవసరాలను, పరిస్థితులను బట్టి ఎక్కడైనా ఆ ధనాన్ని వినియోగించుకోవచ్చుననేది సాధారణంగా తమ విధానమని, ఋణాన్ని స్వీకరించేవారి ప్రయోజనాల దృష్ట్యా వ్యాపారస్వేచ్ఛదృష్ట్యా ఈ విధానం ఉపయోగకారి అని తమ విశ్వాసమని శ్రీ ఆల్పోర్ట్ సమాధానం చెప్పారు.

మక్‌మోహన్ రేఖను చైనావారు గుర్తించచేయటంలో, ఆరక్ సరిహద్దుని నిస్సంశయంగా నిర్ధారించటంలో అప్పట్లో 'ఇండియాను పాలిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వం ఎందువల్ల ఆలసతను ప్రదర్శించిందో వివరించగలరా ?' అని విలేఖరి ఆయనను అడిగారు.

"నేను మక్‌మోహన్ రేఖ చరిత్రను వివరించాలని యీరోజు భావించటంలేదనుకొంటాను" అని అంటూ భారతదేశంపట్ల తమకు పూర్తి సానుభూతికలదని చెప్పారు.

శ్రీ ఆల్పోర్ట్ ఇంకా ఇలా అన్నారు: "ఉత్తర సరిహద్దు సమస్య ప్రత్యేకంగా చైనా ఇండియాల సమస్య కావటంచేత భారత ప్రభుత్వం ఈ విషయాన్ని శాంతి ప్రవర్తకంగా పరిష్కరించుకోగలదని భావిస్తున్నట్లు మేము విశ్వసిస్తున్నాం.

ఇటీవల బ్రిటన్‌లో జరిగిన ఎన్నికల్లో ... తమ దేశం ... ఆ ఎన్నికలు ఋజువు చేసినవి అని ఆయన చెప్పారు.

శ్రీ ఆల్పోర్ట్ ఇంకా ఇలా చెప్పారు: "ప్రజల పరిస్థితులను అభివృద్ధిచేసే సంఘ సంస్కరణలను మాత్రం మా దేశంలోని అన్ని పార్టీలు అంగీకరిస్తూనే వుంటాయి. సంక్షేమరాజ్య స్థాపన విధానాలను అంగీకరిస్తూనే ప్రయివేటు కృషిని స్థాపించగల విధానం కావాలని ఇటీవలి ఎన్నికలు సూచించినవి."

అభ్యుదయాన్ని త్వరగా స్థాపించటంపై భేదాభిప్రాయాలున్నప్పటికీ పై సంఘ సంస్కరణాల యెడల మాత్రం అన్ని పార్టీలకు అంగీకారమున్నదని ఆయన చెప్పారు.

దేశ ఆర్థికవిధానాన్ని మాటిమాటికి మార్చటం మంచిదిగాదనీ, అందుచేతనేగడ లేబర్ ప్రభుత్వం నెలకొల్పిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి ఇయ్యాలన్న తలంపులేదనీ, అదీకాక ప్రభుత్వ యాజమాన్యంలోని పరిశ్రమలను తీసికోవటానికి ప్రయివేటు రంగం సిద్ధంగాలేదనీ ఆయనచెప్పారు.

ఇటీవల బ్రిటన్ ఎన్నికలలో పొడసూపిన ధోరణి పశ్చిమ యూరోపియన్ దేశాలన్నింటిలోనూ వున్నదా అని ప్రశ్నించగా యుద్ధానంతరం సోషలిస్టు సిద్ధాంతాలు అనేక దేశాలలో పరీక్షకు గురి అయినవని, తత్ఫలితంగా వాటిలోని కొన్ని బలహీనతలు బహిర్గతమైనవని శ్రీ ఆల్పోర్ట్ చెప్పారు. సోషలిజంపట్ల ప్రజల వైఖరిలో కొంత మార్పు వచ్చినదని చెప్పటం సమంజసమేనని కూడ ఆయన అన్నారు.

తమ దేశ పరిస్థితులకు అనుకూలించగల ఉత్తమ జాతీయ విధానాన్ని తమ ప్రభుత్వం అనుసరిస్తున్నదని, అయితే ఇతర కామన్వెల్త్ దేశాలు కూడా ఆ విధానాన్ని అనుసరించాలని మాత్రం తాను ఏనాడూ చెప్పలేదని ఆయన అన్నారు. లేబర్ ప్రభుత్వం అధికారంలో వున్న న్యూజీలాండ్‌తో సన్నిహిత సహకారంతో తమ దేశం పనిచేస్తున్నదని కూడ ఆయన చెప్పారు.

సమితిలో సభ్యత్వంగల దేశాల అంతరంగికవిషయాలలో సమితి జోక్యం కలిగించుకోరాదన్న పక్షానికి కట్టుబడి వుండటంకోసమే దక్షిణాఫ్రికాలో భారతీయుల సమస్యపై సమితిలో వోటింగు జరిగినప్పుడు తమ దేశం పాల్గొనలేదని ఆయన వివరించారు.

ఇండియా, పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లతో బ్రిటన్‌కి ఇకమీదట వుండగల సంబంధాల దృష్ట్యా ఇటీవలి బ్రిటిష్ ప్రధాని ఈదేశాలలో చేసిన పర్యటనకు చాల ప్రాధాన్యంగలదని, అలాగే ఆఫ్రికా దేశాలతో బ్రిటన్‌కు వుండగల సంబంధాల దృష్ట్యా ఆ దేశాలలో బ్రిటిష్ ప్రధాని పర్యటనకు కూడా చాల ప్రాముఖ్యం వున్నదని శ్రీ ఆల్పోర్ట్ అన్నారు.

నూతన మంత్రివర్గంలో శ్రీ అల్లూరి చేరతారా?

శ్రీయుతులు ఏ. సి. సుబ్బారెడ్డి, కల్లూరి చంద్రమౌళి, కొండా లక్ష్మణ్‌లు కూడా చేరగలరని భావన

హైదరాబాదు జనవరి 8:—

శ్రీయుతులు ఏ. సి. సుబ్బారెడ్డి, కల్లూరి చంద్రమౌళి, (ఆంధ్ర) డిప్యూటీ స్పీకరు కొండా లక్ష్మణ్ (తెలంగాణా) వీరి ముగ్గురు పేర్లూ నూతన మంత్రివర్గంలో చేరగల సభ్యులుగా ఉన్నతస్థాయికి చెందిన వర్గాలలో వినవస్తున్నాయి.

శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కూడా చేరవచ్చుననేవార్త బయలుదేరింది. వీరు నూతన మంత్రివర్గ సభ్యులుగా ఉంటే మంత్రివర్గానికి బలం చేకూరుతుంది.

అయితే క్రిందటి సంవత్సరమే శ్రీ సంజీవరెడ్డి వీరిని తమ మంత్రివర్గంలో చేరి ప్రధాన శాఖను నిర్వహించమనీ, శాసనమండలి నాయకత్వాన్ని వహించమనీ, అడిగినవిషయం ఈ సందర్భంలో గుర్తుకు వస్తుంది. అయితే ఇప్పటి పరిస్థితిని బట్టి తమ అనుచరుల వత్తిడికి లొంగి శ్రీ రాజుగారు తమ అభిప్రాయాన్ని మార్చుకుంటే మార్చుకోవచ్చుననుకుంటున్నారు.

ఆంధ్రా — తెలంగాణా ... వివిధ శాఖల పునర్విభజనలో కొన్ని ... మారవచ్చు.

శ్రీ సంజీవయ్య ... సాధించవలసి ఉంది. ... కొంతమందిని నిరుత్సాహపరచవలసివస్తుంది.

ఒక స్త్రీని మంత్రిగా తీసుకొనే ప్రసంగం మంత్రివర్గంలో సాగుతున్నది. ఈ సందర్భంలో ఒక జాబితా నుండి ఒక స్త్రీని నిర్ణయించవలసి ఉంటుంది. శ్రీ సంజీవయ్య ఈ చిక్కు సమస్యను పరిష్కరించవలసి వస్తుంది.

కేరళ ఎన్నికలు

పోటీచేస్తున్న నికరం అభ్యర్థులు

త్రివేండ్రం, జనవరి 8:—

వివిధ రాజకీయ పక్షాలకు చెందిన వారు, ... కలసి 312 మంది అభ్యర్థులు ... జరుగనున్న ఎన్నికలలో ... [illegible]

ఈ 312 మందిలో 80 కాంగ్రెసు, 33 ప్రజా—సోషలిస్టు, 12 ముస్లింలీగ్, 125 కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులు బలపరుస్తున్న స్వతంత్రులు, 18 రివల్యూషనరీ సోషలిస్టులు, 12 కేరళ సోషలిస్టు పార్టీ, 4 లోహియా పక్షానికి చెందిన సోషలిస్టులు, 3 జనసంఘం, 2 కర్నాటక సమితి, 23 ఏ పార్టీతోనూ సంబంధములేని స్వతంత్రులు.

రద్దు చేయబడిన శాసనసభలో కాంగ్రెసు సభ్యులుగా వున్న శ్రీ యం. కుంజు కృష్ణనాడారు, శ్రీ యన్. గణపతి ఈ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్నారు. వీరు ఇప్పుడు కాంగ్రెసు, కమ్యూనిస్టు రెండు పక్షాల అభ్యర్థులను పోటీచేస్తున్నారు.

జనసంఘం అభ్యర్థి శ్రీ మాధవనివాసన్ ఉపసంహరించుకున్న కారణంగా ఇప్పుడు పట్టాంబి నియోజకవర్గంలో మాజీ కమ్యూనిస్టు ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్‌కు, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. రామునాయరుకు మధ్య సరాసరి పోటీ జరుగుతుంది.

నెల్లూరులో కొన్ని క్లబ్బులపై దాడి

జూద నిషేధ చట్టంక్రింద కేసులు

నెల్లూరు, జనవరి 8—

నెల్లూరు పట్టణంలోని కొన్ని క్లబ్బులపై ఇటీవల పట్టణ పోలీసులు దాడి జరిపి, జూద నిషేధ చట్టంక్రింద 17 గురు వ్యక్తులను అరెస్టు చేశారు. తర్వాత వీరిని స్థానిక సెకెండ్ క్లాసు మెజిస్ట్రేటువద్ద హాజరు పెట్టగా, జామీనుపై విడుదల చేశారు. వీరిపై జూద నిషేధ చట్టంక్రింద కేసు రిజిష్టరు చేశారు.

పట్టణ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ టి. యస్. శ్రీనివాసులు సబ్‌ఇన్‌స్పెక్టర్లు ఆర్. పి. నరసింహం, పి. వి. సుబ్బారావు, కె. యస్. ప్రసాద్ గారలు దాడిచేశారు.

(సం. వి.)

రాజమండ్రిలో త్యాగరాజ ఉత్సవాలు

రాజమండ్రి, జనవరి 8:—

శ్రీ లక్ష్మీ గణపతి త్యాగరాజ మహోత్సవాలు శ్రీ శాకి ... భవనంలో యీనెల 18 నుండి 24 వరకు జరుగుతాయి. పలువురు ప్రసిద్ధ గాయకులు కచేరీలు జరుపుటయే గాక ప్రతి రోజు త్యాగరాజ భక్తి వైరాగ్యం పైన వారి రచనల పైన, పలువురు విద్యాంసులు ప్రసంగిస్తారు.

చీరాల కౌన్సిలు సమావేశం

ఒకసభ్యునిచర్య గర్హిస్తూ తీర్మానం

చీరాల, జనవరి 6 —

చీరాల మునిసిపల్ కౌన్సిలు అత్యవసర సమావేశం నిన్న సాయంకాలం జరిగినది. ఛైర్మన్ శ్రీ వడ్డె నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ప్రప్రథమమున యీ సమావేశంలో ఆమోదించవలసిన తీర్మానములు సక్రమం కావు కాబట్టి సమావేశం వాయిదా వేయవలసిందిగా సభ్యుడు శ్రీ పులకంరాజు కోటారెడ్డి ఆక్షేపణ తెలిపారు. అత్యవసర సమావేశంలో ఒక ప్రత్యేక పరిస్థితి ఏర్పడినపుడు ఆ సమస్య చర్చించి, తీర్మానించవలసినదే గాని, అనేక సమస్యలను అవసరం కాని విషయాలను ఎజెండాలోచేర్చి, చర్చించుటకు మునిసిపాలిటీల చట్టం ఒప్పదని వాదించి, సమావేశం వాయిదా వేయమని, కోరారు. ఛైర్మన్ ఆక్షేపణను త్రోసిపుచ్చారు. అందుకు తమ అసమ్మతి ప్రకటించుటకు సభ్యులు శ్రీయుతులు పులకంరాజ కోటారెడ్డి, సిద్దా రామారావు, సంకా రామారావు గార్లు సమావేశ హాలునుండి బయటకు వెడలిపోయారు.

తరువాత ప్రాథమిక విద్యానిధుల తాలూకు 1959—60 సంవత్సరపు సవరణ బడ్జెట్టు, 1960—61 సంవత్సరపు బడ్జెట్టు అంచనాలు మంజూరు చేశారు.

దాతల పేర్లు తప్ప మునిసిపల్ బిల్డింగులు, అన్నింటిపై వ్యక్తిగతమైన పేర్లు తొలగించి, జాతీయ నాయకుల పేర్లు పెట్టుటకు లోగడ కౌన్సిలు నిర్ణయించిన తీర్మానాన్ని పునస్సమీక్షించుకొని బోడిపాలెం పార్కు, రేడియో రూములకు "పులకంరాజు కోటారెడ్డి మునిసిపల్ పార్కు, తోట నారాయణ రేడియో రూములని పేరుపెట్టిన తీర్మానాన్ని కౌన్సిలు రద్దు చేశారు. ఈ సందర్భంలో శ్రీ పులకంరాజ కోటారెడ్డి, శ్రీ ధారా వెంకటకృష్ణమూర్తి గారి ద్వారా యిచ్చిన నోటీసు సభలో చర్చించారు. ... కు న్యాయవాది శ్రీ జగన్నాథరావు ద్వారా ... తీర్మానించారు. రాజ కోటారెడ్డిగారు న్యాయవాది ద్వారా యిప్పించిన నోటీసులో అభ్యంతరమైన భాషను ఉపయోగించి యథార్థ విషయాన్ని మరుగుపెట్టి గౌరవమునకు భంగకరంగా ప్రజాప్రతినిధులైన గౌరవ సభ్యులను అవమాన పరుస్తూ ప్రవర్తించారని ఆరోపిస్తూ, అందుకు సభ్యుని చర్యను గర్హిస్తూ తీర్మానించారు.

మునిసిపల్ భవనాలు, అన్నిట యందున్న వ్యక్తిగతమైన పేర్లను తొలగించి యీ క్రింది విధంగా జాతీయ నాయకుల పేర్లు పెట్టుటకు కౌన్సిలు తీర్మానించింది.

మునిసిపల్ ఆఫీసు — పటేలు బిల్డింగ్సు, ఓపెన్ ఎయిర్ థియేటర్ — ఠాగూర్ ఓపెన్ ఎయిర్ థియేటర్, గరల్సు హైస్కూలు — కస్తూరిబా గాంధి గరల్సు హైస్కూలు, వీరాల మార్కెట్— నెహ్రూజీ మార్కెట్, పేరాల మార్కెట్— రాజేంద్రప్రసాద్ మార్కెట్, టావెర్సు బంగళా—తిలక్ టి. బి., మునిసిపల్ లైబ్రరీ — వివేకానంద లైబ్రరీ, మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలు — ఇందిరా గాంధి గరల్సు ఎలిమెంటరీ స్కూలు, మునిసిపల్ పార్కు — పొట్టి శ్రీరాములు, గంజిపాలెం పార్కు — ఆజాద్ పార్కు, బోడిపాలెం పార్కు, అండ్ రేడియో రూమ్ — బోస్‌పార్కు అండ్ రేడియో రూమ్, క్లాక్ టవర్ — ఆంధ్ర కేసరి క్లాక్ టవర్, మెటర్నిటీ సెంటర్ వీరాల — కమలా నెహ్రూ, మెటర్నిటీ సెంటర్ పేరాల — సరోజినీ నాయుడు, రెడ్డిపాలెం స్కూలు — సంజీవ రెడ్డి స్కూలు, జయంతిపేట స్కూలు — డాక్టరు అంబేద్కర్, వీరరాఘవపేట ఎలిమెంటరీ స్కూలు — సర్వేపల్లి రాధాకృష్ణ, ముస్లిం ఎలిమెంటరీ స్కూలు ... ముస్లిం ఎలిమెంటరీ స్కూలు— ... — అన్సారీ — ... బిరుదులు జరుపుటకు కమిషనరుని కోరారు.

పెండ్యాలలో తాటిపరిశ్రమ ఫిలిం ప్రదర్శనం

నిడదవోలు, జనవరి 8:—

నిడదవోలు సమీప గ్రామం పెండ్యాలలో ఇటీవల తాటి పరిశ్రమ ఫిల్ము ప్రదర్శించారు. ఆంధ్ర ప్రదేశరాష్ట్రం తాటిపరిశ్రమ సహకార సమాఖ్య కార్యదర్శి శ్రీ డి. రామయ్య తాటి బెల్లం ప్లాంట్ కేంద్ర సూపరింటెండెంటు శ్రీ జి. ఏ. ... తాటి పరిశ్రమ పత్రికా సంపాదకుడు శ్రీ గోపరాజు వెంకటానందం, సొసైటీ ఎడ్యుకేషను ఆఫీసరు శ్రీ ముదిసాటి సూర్యనారాయణ ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. పెండ్యాల పంచాయతి అధ్యక్షుడు శ్రీ చేకూరి వెంకటపతిరాజు వందనాలతో సభ ముగిసింది. శ్రీ డి. రామయ్య పెండ్యాలలోని ... పాలశాలను కూడా సందర్శించారు.

ఖమ్మంమెట్టు, జనవరి 9:—

ఖమ్మం జిల్లా భారత రివల్యూషనరీ దినోత్సవ సందర్భంగా జరుగనున్న "ఆల్ ఇండియా టోర్నమెంటు" లో పాల్గొనుటకు బెంగుళూరు, తిరుచునాపల్లి, మద్రాసు, హైదరాబాదుల నుండి ఫుట్‌బాల్ టీములు దరఖాస్తులు వచ్చినట్లు టోర్నమెంట్సు సెక్రటరీ శ్రీ పి. నరసింహారావు తెలుపుచున్నారు.

గ్రామ లెక్కలు వ్రాసే ఫారాలు

ఇంకా సరఫరా కాలేదట
గ్రామోద్యోగుల సభ వెల్లడి

రాజమండ్రి, జనవరి 8:—

రాజమండ్రి తాలూకా గ్రామోద్యోగుల సంఘ కార్య నిర్వాహక వర్గ సమావేశం శ్రీ నాళంవారి స్వగృహంలో శ్రీవేలూరి గంగిరాజు అధ్యక్షతను ఇటీవల జరిగింది. గ్రామోద్యోగుల యెదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి పూర్తి చర్చలు జరిగిన తర్వాత యీ క్రింది తీర్మానాలు ఆమోదించారు.

గ్రామ లెక్కలు కొత్త పద్ధతిలో వ్రాయుటకు గ్రామోద్యోగులు అంగీకరించినా జమాబందీ సమీపిస్తున్నా యింకా ఫారాలు సరఫరా చేయక పోవటం పట్ల తమ అసమ్మతిని తెలియపరుస్తూ, యిప్పటికైనా వెంటనే ఫారాలు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పన్నులు వసూళ్లు ముమ్మరమైనందున ... అనేక రకాలుగా పెరిగింది గనుక ... నిర్ణయించ వలసిందిగా కోరారు.

గత సంవత్సరం జమాబందీ అలవెన్సులు ప్రయాణ ఖర్చులు యింత వరకు యివ్వ కపోయినందుకు వెంటనే బిల్లు చేసి యిప్పించ వలసిందిగా తాసిల్దారిని కోరారు.

డాక్టర్ పట్టాభిగారి మృతిపట్ల సంతాపం

బందరు పట్టణానికి తీరనిలోటు దాపరించింది

బందరు, జనవరి 8—

"రాజకీయాల్లో డా. పట్టాభి, నటనలో శ్రీ డి. వి. సుబ్బారావు గార్లవలన బందరు పట్టణానికి అసమాన కీర్తి వచ్చినది. బందరు చరిత్రలో విఖ్యాతి గాంచిన పై యిద్దరు మరణించారు. బందరు పట్టణానికి తీరని లోటు దాపురించింది." అని నవ్యకళావని కార్యదర్శి శ్రీ విడియాల చంద్రశేఖరరావు ప్రకటించారు.

"తెలుగు నాటక రంగంపై 60 సంవత్సరాలుగా కృషిచేసి నవరసాలతో కూడిన వివిధ ప్రధాన పాత్రలను నటించి, ఆంధ్రుల హృదయ ఫలకంపై ముద్రితమైన "హరిశ్చంద్ర" పాత్రను మధురమైన మహోజ్జ్వలంగా చేసి, కళాభిజ్ఞుల హస్తధ్వానాల నందుకొని, నాటక రంగంనిండా దేదీప్యమానంగా ప్రకాశించి, సంగీతంలో, నటనలో అద్వితీయ ప్రతిభను, అసమాన కళా పిపాసను, మహత్తర కళాశక్తిని సంపాయించుకొని పండితుడైన కళామతల్లి ముద్దు బిడ్డ శ్రీ డి. వి. సుబ్బారావు మరణించారనే వార్త తెలియగానే ఆంధ్ర నటకులే గాక ఆంధ్రులందరూ క్లేశపడ్డారు. తారామండలంలో ధృవతారగా ప్రకాశించి, వింత వింత కాంతులను విరజిమ్మిన ఒకతార రాలిపోయింది.

"సంగీత నాటక అకాడమీలో సభ్యుడుగా, ఆంధ్ర నాటక కళాపరిషత్తుకు ఉపాధ్యక్షుడుగా, వీరుచేసిన సేవ పెట్టని కోట. ఆంధ్రదేశంలో జరిగే నాటక కళాపరిషత్తులకు న్యాయమూర్తియై వారు నాటక కళకు న్యాయం చేకూర్చారు. సన్మానాలూ, సత్కారాలు చేయించుకొని సంతసంతో బందరు తిరిగి వచ్చారు. కళామ తల్లి వడిలో ఉన్న సుబ్బారావు గారిని మృత్యు దేవత తనవడిలోనికి లాక్కున్నది. అలాటి పాండితి గడించిన ... నాటక కళామతల్లి మెడలో మౌక్తిక హారాలు వేసిన కళా తపస్వి, యిక మనకు లేడు. తిరిగిరాడు. పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించుగాక. వారి కుటుంబానికి యిదే నా సానుభూతి !!!

ఆదర్శ జీవితాన్ని గడపిన ధన్యజీవి

విజయవాడ, జనవరి 9:—

శ్రీ గోవిందరాజుల రామకృష్ణశర్మ ఇలా వ్రాస్తున్నారు. "నటరాజశేఖర" డి. వి. సుబ్బారావుగారి మరణవార్తను చూచి చాలా విచారపడినాను. ఉత్తమసంస్కారాన్ని ఆంధ్ర మాత కోల్పోయిన దనుట నిర్వివాదాంశం. వికారి నామ సంవత్సరంలో భాద్రపద బ: పంచమిని "వాగ్గేయకారరత్న" హరి నాగభూషణంగారిని మార్గ శీర్ష బ|| విదియనాటి "రాష్ట్రపతి" భో. రాజు పట్టాభిసీతారామయ్య గారిని పుష్యశు: నవమినాడు "నటరాజశేఖర" డి. వి. సుబ్బారావు గారిని ముగ్గురు ముద్దు బిడ్డలను ఆంధ్రమాత కోల్పోయినది. ఈ సంవత్సర ఫలితం చాలా విచారంగా వున్నది. ... వారి సత్యహరిశ్చంద్ర పాత్రను గూర్చి ప్రశంసించటానికి ... హరిశ్చంద్ర పాత్రను నిర్వహించుటలో వారికి వారే సాటి. వారు చిత్ర నళీయంలో బాహుకుడుగను పాండవ ... విజయాలలో కృష్ణుడుగను నటించి నాటక లోకానికి ఆదర్శమైన జీవితాన్ని గడిపిన ధన్య జీవి.

ఇవియే నా అశ్రు తర్పణాలు. వారి కుటుంబానికి నా సానుభూతి తెలియ చేస్తున్నాను."

కేంద్ర వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులపట్ల అసంతృప్తి

శ్రీకాకుళం, జనవరి 7:—

అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం 3వ తరగతి అఖిలభారత తపాలా ఉద్యోగుల పోస్టుమెన్ అండ్ నాలుగవతరగతి శ్రీకాకుళం అనుబంధ సంఘాలు సమ్మేళన సర్వ సభ్య సమావేశం నేడు పోస్టాఫీసు ఆవరణలో జరిగినది. శ్రీకాకుళం పోస్టుమాస్టరు శ్రీ ఎం. జగన్నాథం అధ్యక్షత వహించారు.

ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. కేంద్ర వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులు చాలా అసంతృప్తి కలిగించినవి. కాబట్టి ప్రభుత్వ పనినిబట్టి వేతనం నిర్ణయించుటకుగాను, వివిధశాఖలకు సంబంధించిన ఉద్యోగముల పరిశీలన చేయాలని ... ఇ. డి. ఏజెంట్ల కమిటీ సిఫార్సులు ప్రకటించాలని కోరారు.

పొరపాటు

3—1—60వ తేదీ ఆంధ్ర ప్రభ దిన పత్రికలో "నేరము—శిక్ష" అనే కథానిక ప్రచురింప బడినది. దానిలో పొరపాటున కులానికు సంబంధించిన కొంత ... ఒక మాట దొర్లినది. అలాటి పొరపాటు జరిగినందుకు మిక్కిలి విచారిస్తున్నాం. — ఎడిటరు

ప్రదర్శన యోగ్యమైన నాటికా నాటకాలు

ఆంధ్ర నాటక కళాపరిషత్తు నిర్ణయం

తణుకు, జనవరి 7:—

ఆంధ్ర నాటక కళాపరిషత్తు కార్య నిర్వాహక వర్గ సమావేశం ఇక్కడ ... సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ విజయరాఘవ మృత్యుంజయరావు భవనంలో శ్రీ కాజ వెంకట్రామయ్య అధ్యక్షతను జరిగినది. శ్రీ వనం సూర్యచంద్రరావు, కాజ వెంకట్రామయ్య, డి. వి. సుబ్బారావు, శ్రీమతి పున్నమ్మ, రామచంద్ర రాఘవ రావు ఆదినారాయణ, కోవెలపల్లి వెంకట సుబ్బారావు, యర్రోజు మాధవాచార్యులు, వల్లూరి శ్రీరామమూర్తి, పొలవరపు ప్రకాశరావు, ఆహ్వాన సంఘ సభ్యులుహాజరయ్యారు. నాటికా నాటక ప్రదర్శనాల పోటీలు ప్రాథమికపరీక్షకు 80 సమాజాలు 52 నాటకాలతో 49 నాటికలు పాల్గొన్నవి. వాటిపరిశీలనానంతరం ఈ దిగువ వాటిని ప్రదర్శనార్హాలుగా నిర్ణయించారు. నాటకాలలో 1. ఆంధ్ర ఎమెచ్యూర్స్ సామర్ల కోట—ఎవరు దోషి 2. ప్రజా జ్ఞాన ప్రచార నాట్య మండలి జిన్నూరు—వెల్లిరి కొట్టు విచిత్రమ్మ, 3. రైల్వేయునిట్యూట్ డ్రమెటిక్ క్లబ్ విజయవాడ—ధర్మ చక్రం, 4. డ్రమెటిక్ స్టూడెంట్సు ఎసోసియేషను విజయవాడ — కీర్తిశేషులు. 5. నాటక సమితి సికింద్రాబాదు — కాలచక్రం, 6. కళాప్రపూర్ణ రాఘవ కళాసమితి కాకినాడ యువజ్వాల. 7. నవ్యకళామండలి విజయవాడ—మనిషిలో మనిషి అను 7నాటకములను నాటికలలో 1. నటరాజకళాసమితి శ్రీకాకుళము — కుక్కపిల్లదొరికింది. 2. ... అన్నది— ... 3. నాం ప్రసాద్ ఆర్ట్ థియేటర్సు ఏలూరు: అల్లూరి సీతారామరాజు. 4. ఎ.వి.ఆర్ ఆర్ట్సు థియేటరు పాలకొల్లు —నాబంధువు 5. వి. ఎ. డి. ఎసోసియేషను విజయవాడ—నరకపుకోసం 6. ర. స. వ. సమాఖ్య విజయవాడ— దెయ్యం 7. రైల్వే యునిస్టిట్యూట్ డ్రమెటిక్ క్లబ్ విజయవాడ—సిఫారసు అను నాటికలనునిర్ణయించారు ప్రత్యేక ప్రదర్శనాలుగా ఎ. సూరిబాబు బృందంవారి "రాధా కృష్ణ" నాటకం. కమలా లక్ష్మణాల నృత్య ప్రదర్శనం, మద్రాసు కళాక్షేత్రం ... నృత్య నాటిక (తెలుగు) కూచిపూడి చింతా కృష్ణమూర్తిగారి భరత నాట్య ప్రదర్శనాలు నిర్ణయించారు. ఏకపాత్రాభినయాలలో రాధ పాత్రను ప్రదర్శించుటకు 1. వి.కుమారి గుడివాడ 2. తాడి రత్నావతి సామర్లకోట చి. రాజేశ్వరి అనకాపల్లి గార్లను నిర్ణయించారు.

ప్రారంభంలో డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య, డాక్టరు గోవిందరాజుల సుబ్బారావు గార్ల మరణానికి సానుభూతి తీర్మానం గావించారు. మరొకతీర్మానంలో పరిషత్ కార్యదర్శి శ్రీ వనం సూర్యచంద్రరావుగారిని సంగీత నాటకఅకాడమి సభ్యులుగా నియమించినందుకు అభినందిస్తూ తీర్మానించారు. ఆహ్వాన సంఘ అధ్యక్షుడు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఆహ్వానసంఘం తరఫున యింతవరకు సుమారు రూ 10,000 లు విరాళాలు అయినాయని, కావలసిన వసతులు చురుకుగా సాగుతున్నాయని ప్రకటించారు.

గుండ్లకమ్మ నీటి సరఫరా పథకం

వెంటనే మంజూరు చేయాలని ఒంగోలు కౌన్సిల్ విజ్ఞప్తి

తాత్కాలిక నీటిసరఫరా ఏర్పాటుకు కమీషనర్‌కు అధికారం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఒంగోలు, జనవరి 8 :—

పురపాలకసంఘ అత్యవసర సమావేశం నిన్న సాయంకాలం ఛైర్మన్ శ్రీ వరదా నారాయణరావు అధ్యక్షతన జరిగింది.

పురపాలకసంఘ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, యిప్పటికే పన్ను చెల్లింపేవారిపై పడిన అధిక భారాన్ని గమనించి, గుండ్లకమ్మ నీటిసరఫరా పథకానికి అంచనావేసిన 31.39 లక్షల రూపాయలలో సగం అప్పుగాను, సగం విరాళంగాను మంజూరుచేస్తూ యీ నీటిసరఫరా పథకాన్ని వెంటనే మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

రైల్వే క్వారీ బావిని వుపయోగించుకొనుటకు, రైల్వే అధికారులకు అగ్రిమెంటు వ్రాసి యిచ్చుటకు కమీషనరుకి అధికారమిచ్చారు.

అత్యవసరమైన కేంద్రాలలో ఆరు నీటి తొట్లను నిర్మించుటకు, రైల్వే క్వారీ బావిలోనూ, ఏనుగుల బావిలోను నీరును తోడివేయుటకు రు. 2,000 లు మంజూరు చేశారు.

కమిషనరు యిటీవల మంత్రులతోను అధికారులతోను నీటి సరఫరాను గురించి జరిపిన చర్చలు నమోదు చేశారు.

బోధన్ పంచదార ఫ్యాక్టరీలో చెడిన యంత్రం

కొత్తది తెప్పించాలని నిర్ణయం

హైదరాబాదు, జనవరి 8—

బోధన్‌లోని నిజాం పంచదార ఫ్యాక్టరీలో ఒకయంత్రం చెడిపోవటానికి కారణం ... ఆరోపించినట్లు మేనేజిమెంటు నిర్లక్ష్యం కాదని గత రెండు సంవత్సరాలనుండి పనిచేస్తున్నందున అరుగుదలచేత యంత్రం చెడిపోయిందని, ఫ్యాక్టరీ ఆపరేటింగ్ డైరెక్టరు శ్రీ కె. ఎ. విద్యాసాగర్ చెప్పారు.

నిజాం పంచదార మిల్సు డైరెక్టర్ల సంఘ అత్యవసర సమావేశం నేడిక్కడ జరిగింది. ఈ ఫ్యాక్టరీలో ఒక యంత్రం జనవరి ఆరవ తేదీన పాడయి పోయింది. స్థానికంగా యంత్ర సామగ్రి దొరకనందున బ్రిటన్‌లో ఉత్పత్తిదార్లవద్దనుంచి ఈయంత్ర సామాగ్రి తెప్పించాలని సమావేశంలో నిర్ణయించారు.

మేనేజిమెంటులోటునే ... సమాధానమిస్తూ శ్రీ విద్యాసాగర్ ఇలా చెప్పారు:

"ఫ్యాక్టరీలో మూడు రోలర్లకు సంబంధించిన ఒక పెద్ద విరిగి పోయింది. తరవాత సిలిండర్ పోయింది. ఒకొక్క యూనిట్‌లో మూడు రోలర్లున్న ఐదు యూనిట్లు ఫ్యాక్టరీలో ఉన్నాయి. మిగతా యూనిట్లను నడపటానికి ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు. కొత్త రోలర్ తెప్పించటానికి ప్రయత్నిస్తున్నాము. దీని ఖరీదు సుమారు వేల రూపాయలు. ఉత్తరప్రదేశ్‌లో దీనికి సంబంధించిన సామాగ్రి దొరకవచ్చు. అక్కడ దొరక్కపోతే బ్రిటన్‌లోని అసలు ఉత్పత్తిదార్ల వద్దనుంచే యంత్రసామాగ్రి తెప్పించాలని నిర్ణయించాము".

మనేజిమెంటువాళ్ళు పని చేస్తే రోజుకి వెయ్యి బస్తాల పంచదారఉత్పత్తి అవుతుందని, ఇంకో నూతన యంత్రం ఇప్పుడు పని చేస్తూనే ఉందని, దీనిలో రోజుకి రెండువేల బస్తాల పంచదారఉత్పత్తి అవుతుందని, శ్రీ విద్యాసాగర్ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ ప్రతాపూర్‌లోనే కావలసిన సామగ్రి దొరికితే ఒకవారం రోజులలో యంత్రం తిరిగి పని చేయగలదనీ, లేక బ్రిటన్‌నుంచి రావలసి వస్తే మూడు వారాలు పట్టవచ్చునని శ్రీ విద్యాసాగర్ చెప్పారు.

యంత్రం చెడినందున పంచదారఫ్యాక్టరీలో ... ఏమైనా మార్పు వస్తుందా ... మార్పు ఏదీ రాదన్నారు. లక్ష ఇరవై వేలబస్తాల పంచదార ఇప్పుడు ఫ్యాక్టరీలో నిలవ ఉందనీ, ఈ సరుకు పూర్తి ఆంధ్రప్రదేశ్‌కు రెండు నెలల వరకుసరిపోతుందనీ, అదిగాక పెద్ద యంత్రం పని చేస్తూంటనీ రోజుకి రెండువేలబస్తాల పంచదార ఉత్పత్తి అవుతుందనీ శ్రీ విద్యాసాగర్ చెప్పారు.

నర్సారావుపేట కౌన్సిల్ సమావేశం

నర్సారావుపేట, జనవరి 6:—

నర్సారావుపేట పురపాలక సంఘ వుపాధ్యక్షుడు శ్రీ తుమ్మల రామకోటయ్య అధ్యక్షతన సమావేశమై 1959—60 రివైజ్ చేయబడిన బడ్జెటును 1960—61 బడ్జెటు అంచనాలను ఆమోదించారు.

ముఖ్య మయిన రహదారులను సిమెంటు రోడ్లుగావార్చుటకు రు.43,500లు ఇన్‌ఫెక్షన్ హాస్పిటలు నిర్మాణమునకు రు. 10,000 లు మంజూరు చేశారు.

హైస్కూలు భవనాల కొరకు యీ సంవత్సరం రు. 10,000 లు వచ్చే బడ్జెటులో రు. 40,000 మంజూరు చేశారు.

మునిసిపాలిటీ తరఫున వుద్యోగుల గృహ నిర్మాణమునకు రు 33,600, ప్రస్తుతం పట్టణంలో వున్న 40 మందికిని సంపులకు తోడు యింకా 20 సంపులు వేయుటకు 20,000లు హైపుడెక్స్ ... మెంటుకొట్లు కట్టుటకు రు. 25,000 లు ఒక రోడ్డురోలరు కొనుటకు రు.10,000లు ఆఫీసు భవనాల అభివృద్ధికి రు. 10,000 కేటాయించారు.

వదలి రాజకీయబాధితుని నిరాహార దీక్ష

తణుకు, జనవరి 6:—

ప్రముఖ సత్యాగ్రహి గత 30 సంవత్సరాలుగా కాంగ్రెసు ఉద్యమంలో వుండి అనేక సత్యాగ్రహాలు సత్యాగ్రహిగా జైలుకు వెళ్ళిన వదలి కాంగ్రెసువాది శ్రీ పుప్పాలపాటి వెంకట నారాయణ 4 మధ్యాహ్నం గం. 4 లనుండి వదలి పంచాయతి బోర్డు ఆఫీసు ఆవరణలో నిరాహార దీక్ష పూనారు. తనకు రాజకీయబాధితుడుగా యిచ్చిన భూమి గత ఏడేండ్లుగా మంజూరు కాకుండా ఉందనీ ఏవిధమైన చర్య తీసుకోకుండుటకు నిరసనగా తాను ఆమరణ నిరాహార దీక్ష పూను తున్నానని తెలియ పరచి దీక్షకు పూనుకొన్నారు. పలువురు గ్రామస్థులు వారిని సంప్రదిస్తున్నారు. ఆయన దీక్ష ... గ్రామస్థులు చాలా భయ పడు తున్నారు. పంచాయతీ బోర్డు సభ్యులు ప్రభుత్వం వెంటనే కలుగ జేసుకొని వారి కోర్కెలను సానుభూతితో పరిశీలించ వలసిందిగా తెలియ పరిచారు.

క్రీడాలోకం

బెంగుళూరు టెస్ట్

ఆస్ట్రేలియాచే 3 వికెట్లకు 273 పరుగులు

బెంగుళూరు, జనవరి 9— **తేనీరు సేవించే** వేళకు ఆస్ట్రేలియా జట్టు తమ మొదటి ఇన్నింగ్సులో మూడు వికెట్ల నష్టానికి 273 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు:

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు

బ్రూన్ (ఔటు కాలేదు)	127
ఫావెల్	95
లాన్స్టన్ (ఔటు కాలేదు)	6
ఎక్స్ట్రా	7
మొత్తం మూడు వికెట్లకు	273

రాజమండ్రిలో క్రికెట్ పోటీ

రాజమండ్రి, జనవరి 6:— నేడు ఇక్కడ జరిగిన గజవల్లి నరసింగరావు స్మారక క్రికెట్ పోటీలో ఇన్నీసుపేట జట్టు 51 పరుగులు చేసి అంతా అవుటయ్యారు. హరగోపాల్ నాలుగు పరుగులకు 2 వికెట్లు, శేషాచారి 4 పరుగులకు 1 వికెట్టు, అన్వయితం 12 పరుగులకు 3 వికెట్లు, లక్ష్మణ్ 17 పరుగులకు 2 వికెట్లు తీసికొన్నారు.

ఆర్. సి. సి. "ఎ" జట్టు మూడు వికెట్ల నష్టమునకు 57 పరుగులు చేసి డిక్లేరు చేసినారు. పి. రామారావు 26 పరుగులు చేసి అవుటు కాలేదు. ఎల్. భీమశేఖరరెడ్డి 24 పరుగులుచేసి అవుటు కాలేదు. సి. హెచ్. శ. గౌర్ 17 పరుగులు యిచ్చి 2 వికెట్లు తీసికొన్నారు.

కసుకుర్రు పంచాయతీ అధ్యక్షుని ఎన్నిక

నిడుబ్రోలు, జనవరి 7:— ఇటీవల జరిగిన కసుకుర్రు గ్రామ పంచాయతీ అధ్యక్ష ఎన్నికలో శ్రీ నాగిశెట్టి నాగభూషణం యేకగ్రీవంగా అధ్యక్షుడుగా యెన్నికైనారు. అంతకుముందు శ్రీమతి బొప్పన శేషమ్మ గారిని స్త్రీ సభ్యురాలుగా కోఆప్ట్ చేసుకున్నారు.

కాకుమాను ఎక్జిక్యూటివ్ ఆఫీసరు యీ ఎన్నికలు జరిపించారు. ఏ. వి.

ఒంగోలు శానిటరీ పనివారల సమ్మె విరమణ

ఒంగోలు, జనవరి 8:— పనిమానుకొని సమ్మెకొన సాగిస్తున్న మునిసిపల్ శానిటరీ పనివారు, శేషరతుగా యీ వుదయం పనిలో చేరారు.

కస్తూరిబా జాతీయ స్మారక సంస్థ సభలు

సీతానగర ఆశ్రమంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధుల చర్చలు

"ఆంధ్రప్రభ ప్రతినిధి" రాజమండ్రి, జనవరి 7:—

కస్తూరిబాగాంధి జాతీయ స్మారక సంస్థ వివిధ రాష్ట్రాల ప్రతినిధుల, కార్యవర్గసభ్యుల వార్షిక సమావేశం శ్రీమతి ప్రేమలీలాథేకర్సే అధ్యక్షతను ఇటీవల సీతానగరం ఆశ్రమంలో జరిగింది.

రాజమండ్రికి ఉత్తరాన 15 మైళ్ళ దూరాన అఖండ గోదావరి గట్టున వున్న చిన్న గ్రామం సీతానగరం. పరిశ్రమైన రవాణా సౌకర్యాలులేక, పల్లెటూళ్ళమధ్య గ్రామీణ సాంప్రదాయాలు, వాతావరణంతో కూడుకొనివున్న, ఈ గ్రామం భారతస్వాతంత్ర్య సమరచరిత్రలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకొన్నది. గాంధీజీనుపద్ధతుల ప్రకారం సత్యాగ్రహులను తయారుచేయుట, నిర్మాణ కార్య క్రమాన్ని కొనసాగించుట, ప్రజలలో రాజకీయ, నైతిక, సాంఘిక చైతన్యాలను కలిగించుట, ముఖ్య కార్యక్రమాలుగా పెట్టుకొని ఈ ఆశ్రమం 1925 సంవత్సరంలో కీర్తిశేషులైన డాక్టర్ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారు స్థాపించారు. ప్రకృతిరమణీయమైన దృశ్యాలతో నిర్మల శాంతియుత వాతావరణంతో కూడియున్న ఈ ఆశ్రమం అనేకవడిదుడుకులకు లోనై బ్రిటిషుసామ్రాజ్య ప్రభుత్వపు చేతులలో కొన్ని సంవత్సరాలునలిగివరకు 1946లోశ్రీ కస్తూరిబా గాంధి జాతీయ స్మారక ట్రస్టు ఆంధ్రశాఖ యొక్క ప్రధాన కార్యస్థానమయింది. ప్రస్తుతం ఇప్పట ఈ ప్రాంతీయ కార్యాలయమేగాక నిరాధారులైన స్త్రీలకు సేవాశ్రమాన్ని మాతా శిశు ఆరోగ్యకేంద్రాన్ని అనుబంధించి కస్తూరిబా ట్రస్టు నడుపుతున్నది.

మనదేశంలోని అన్నిప్రాంతాలనుండి — ఉత్తరపు కొనలైన హిమాచల ప్రదేశ్, అస్సాములు మొదలు దక్షిణకొసలైన కేరళ వరకు — ట్రస్టు రాష్ట్ర ప్రతినిధులు వారికార్యవర్గంతో కూడి సమాలోచనలు జరుపుటకు సమావేశమైనారు. ట్రస్టు వివిధకార్యక్రమాలు, తత్సంబంధమైన ఏర్పాట్లు, వాదనలలో వాను ఎదుర్కో వలసి వచ్చిన సమస్యలు, మొదలగాగల అన్ని విషయాలగురించి చర్చించుకున్నారు. గడచిన 1959 లో జరిగిన కార్యకలాపాలసమీక్ష జరిపి, భావిలో ట్రస్టుచేయవలసినపని కవసరమగు పథకాలకు రూపురేఖ లిద్దారు. ముఖ్యంగా రాబోవు 1960 ట్రస్టు నడపవలసిన పనులను వాటి విధానాన్ని అనుసరించవలసిన పద్ధతులను వాటికవసరమగు అర్థిక కేటాయింపులను నిర్ణయించారు.

మహిళామండలి సభ్యులతో పరిచయం చేసుకొనిన పిమ్మట, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చిన వేలాది స్త్రీ పురుషుల సభలో శ్రీమతి ప్రేమలీలదేకర్, మణిబెన్ పటేల్, సుశీలపాయి మొదలైన వారు కస్తూరిబా ట్రస్టు పనిని గురించి గ్రామస్థులు దాని యెడల చూపుతున్న ఆదరాభిమానాలను గురించి ప్రసంసించారు. సభలో వివిధప్రాంతాలనుండి వచ్చిన ప్రతినిధులను, కార్యవర్గ సభ్యులను శ్రీమతి సుశీలపాయి గారు సభికులకు పరిచయంచేశారు.

నిర్మాణ కార్యకర్తలు, సాంఘిక సేవాపరులు అయిన నాయకులు దేశపు నాలుగు మూలల నుండి ఇక్కడకు విచ్చేసిన ఈ సదవకాశాన్ని పురస్కరించుకొని ఆంధ్ర రాష్ట్రంలోకస్తూరిబా ట్రస్టు ఆధ్వర్యాన వివిధ జిల్లాలలో పని చేస్తూన్న సేవికలుకూడ ఇక్కడ సమావేశమైనారు.

వివిధ గ్రామాలలో ట్రస్టు నడుపుతున్న గ్రామ సేవికా శిక్షణ కేంద్రాలకు సలహాదారు, సమీక్షకుడు అయిన సంచాలక్ శ్రీ బన్వరిలాల్ చౌదరిప్రాంతీయ పతినిధులతో గ్రామ సేవికా శిక్షణ మూలసూత్రాలనుగురించి మనం ప్రాధాన్యం ఈయవలసిన విషయాలను గురించి చర్చించారు.

అఖిలభారతఖాదీ గ్రామోద్యోగ కమీషన్కి నారికి తాటిబెల్లం, తత్సంబంధమైనయితరపరిశ్రమల విషయాలలో సలహాదారుడైన శ్రీ గజానన నాయక్కూడఇక్కడకూడిన వివిధ ప్రాంతీయ ప్రతినిధులకు తాటిబెల్లం పరిశ్రమను గురించి, తత్సంబంధమైన గృహ పరిశ్రమలు చేతిపనులు గురించి, విపులంగా చెప్పారు. కస్తూరిబాట్రస్టు కార్యకర్తలు ఈ విషయంలో చేయ గల్గిన పనిని గురించి చర్చించారు.

అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమలీలా దేకర్ తోపాటు శ్రీమతి మణిబెన్పటేల్, శ్రీ శాంతి కుమార్ మురార్జి, శ్రీమతులు అనసూయ జెసి సారాబాయ్ అమల ప్రభదాసు, పరిషత్ నాయరు, సుశీలపాయి, కార్యదర్శిని వి. రాజ్యలక్ష్మీగారు మొదలైన ప్రముఖ నాయకులు హిమాచలప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బెంగాల్, అస్సాం, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, విదర్భ, మహారాష్ట్ర, ఆంధ్ర, కర్నాటక, తమిళ, కేరళ మొదలుగాగల రాష్ట్రాల నుండి సమావేశానికి వచ్చారు.

బొంబాయిలో ఎయిర్ ఇండియా వైమానికుల సమ్మె

టోకియో-లండన్లకు విమానాల సర్వీసుల స్తంభన

బొంబాయి, జనవరి 8:— ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ కార్పొరేషన్ వైమానికులు నేటి మధ్యాహ్నం 12 గంటల నుంచి సమ్మె ప్రారంభించారు.

తమ గిల్డుకు చెందని వైమానికు నొకనిని బోయింగు 707 విమానాలను నడపడంలో శిక్షణ నిప్పించేనిమిత్తం అమెరికాకు పంపించడానికి కార్పొరేషన్ నిర్ణయించినందుకు నిరసన తెల్పవలసిందిగా ఇండియన్ పైలెట్స్ గిల్డ్ (వైమానికుల సంఘం) చేసిన ఆదేశంప్రకారం ఈ వైమానికులు సమ్మె జరుపుతున్నారు.

తమ గిల్డుకు చెందని ఆ వైమానికుని శిక్షణకై కార్పొరేషన్ అమెరికాకు పంపడం మానుకొనేవరకు సమ్మె సాగిస్తామని గిల్డ్ అధ్యక్షుడు పత్రికావిలేఖరులకు తెలియజేశాడు. తమ గిల్డు సభ్యులలో విదేశాలలో వున్నవారికి కూడా సమ్మె చేయవలసిందిగా తాను కేబుల్స్ పంపినట్టు ఈయన విశదం చేశాడు.

ప్రయాణీకులకు ఇబ్బందిలేకుండా, తాము చేస్తున్న ప్రయాణాన్ని పూర్తిచేసి మరీ సమ్మె ప్రారంభించవలసిందిగా వైమానికులు ఆదేశించబడ్డారట.

ఈ సమ్మె ఫలితంగా నేటి సాయంకాలం నాలుగు గంటలకు బొంబాయినుంచి టోకియోకు బయలుదేరవలసిన విమానం, రాత్రి 11 గంటలకు లండన్కు బయలుదేరవలసిన విమానం, 11—30 గంటలకు నైరోబీకి బయలుదేరవలసిన విమానం నిలిచిపోయాయి.

ఖమ్మంజిల్లా కవులకు ఇతోధిక ప్రోత్సాహం

ఇవ్వడానికి శ్రీ జలగం వెంగళరావు ముందంజ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఖమ్మంమెట్టు, జనవరి 7:—

ఈ జిల్లాలో యావదాంధ్రప్రదేశానికీ మెరుగులు పెట్టగల యువ రచయితలు, కవులు, కళాకారులు అనేకమంది జన్మించారనీ, జాతీయోద్యమంలో అందరికంటే ముందడుగువేసి ఉత్సాహోద్వేగ పూరిత మహత్తర రచనలుచేసిన శ్రీయుతులు దాశరథి, ఊటుకూరు రంగారావు, హీరాలాల్ మోరియా ఇత్యాది రచయితలు ఈ జిల్లాలో వారనీ, రచయితలకు ఇంతవరకు మేము ఎలాంటి సహకారం ఇవ్వలేకపోయామనీ, జిల్లా పరిషత్ అధ్యక్షహోదాలో వారికి యథోచిత ప్రోత్సాహ సహకారాలు అందజేయ ప్రయత్నిస్తామనీ శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

ఇటీవల మధిర తాలూకా బయ్యన్నగూడెం, టేకులపల్లి ప్రాంత ప్రజలు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శీలం సిద్దారెడ్డిగారలకు స్వాగతం ఇచ్చారు. వేలాది ప్రజల జయజయధ్వానాలతో నాయకులను వూరేగించారు. నాయకద్వయంతో పాటు శ్రీయుతులు జె. కొండలరావు, లక్కినేని నరసయ్య, కల్లూరు సమితి అధ్యక్షులు శ్రీ బుర్రా వెంకటప్పయ్య, చంద్రుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వున్నారు.

ఈ వూరేగింపులో చుట్టుప్రక్కల గ్రామాల వారు సుమారు పదివేలమందిరైతులు, కూలీజనం, ఇంకా వివిధ వృత్తులకు చెందినవారు సమధికోత్సాహంతో పాల్గొన్నారు. తమలో మెలిగి, నేడు జిల్లా మొత్తానికే కాకుండా రాష్ట్రవిఖ్యాతిని గడించిన ప్రియతమ సోదరుణ్ణి గౌరవించడానికి, వారి ఆనందోత్సాహాలు ఎంతో సమాకర్షకంగావున్నాయి.

రాత్రి ఎనిమిదిగంటలకు సువిశాలమైన మైదానంలో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ లక్కినేని నర్సయ్య అధ్యక్షత వహించారు. మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బుర్రా వెంకటప్పయ్య నాయకులను సభకు పరిచయం చేశారు.

శ్రీ కొండలరావు సభాప్రారంభం జరపుతూ ప్రస్తుతం ఈ ప్రాంతీయ ప్రజల ఆత్మీయమైన ఆదరాభిమానాల నందుకొంటున్న శ్రీ వెంగళరావు ఈరీతిగ తన ప్రాంతంలో గౌరవాస్పందుకోవడం విశేషం అన్నారు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని కాంగ్రెస్ వాణిని నేడు జిల్లా మారుమూలాలా వ్యాపింపజేసుకున్నాం. అంతే గాకుండా సంస్థపరంగా మనం ఎంతో ఐక్యాన్ని సాధించి, అనేక కార్యక్రమాలను జరుపుకొన్నాం. ప్రస్తుతం అధికారం మన ప్రజలకు సంక్రమించింది. ఇందువల్ల కార్యకర్తలమీద మునుపటికంటే హెచ్చు బాధ్యతలు ఏర్పడినాయి. శ్రీ సిద్దారెడ్డి మధ్యతరగతి కుటుంబంలో జన్మించి, ఉత్తమ కార్యకర్తగ విశేష ఖ్యాతి నార్జించుకొని, నేడు జిల్లా కాంగ్రెసు సంస్థకు అధ్యక్షులుగ ఎన్నికకావడం అభినందనీయమైనది. వారి సేవలు హెచ్చుగా లభించగలవనిసంపూర్ణంగా విశ్వసిస్తున్నామన్నారు.

జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా మాట్లాడుతూ, "సుమారు పది, పదకొండువేలకుపైగాపాల్గొన్నఈమహాసభను దర్శిస్తుంటే శ్రీ వెంగళరావు ప్రజలకు ఎంత ప్రీతిపాత్రులో అర్థం అవుతోంది. పదిహేను సంవత్సరాల సాహచర్యం శ్రీ వెంగళరావుగారితో నాకు వున్నది. వారు సమస్యలపట్ల ఎంతసూక్ష్మంతో నిర్లక్ష్యంగా ప్రవర్తించరు. నింపాదిగా ప్రతివిషయ [illegible] వాటి సహజ స్వరూపాన్ని అతి నిశితంగా అర్థంచేసుకుని సముచితమైన నిర్ణయం చేస్తారు. 'ఎదుటివారిచేత పని చేయించడం, తాను ఆదేశిస్తుండడం' అనేతత్వానికి బద్ధశత్రువు. అందుకే ఆతని నిర్మాణ శీలం, పురోగమనతత్వం జిల్లాలో వేలాది ఉత్తమ కార్యకర్తల్ని, క్రమశిక్షణగలిగిన వ్యక్తుల్నిగా తయారుచేసింది."

శ్రీ మోరియా ఇంకా ఇలాఅన్నారు: "శ్రీ సిద్దారెడ్డి వయస్సులో పిన్నలైనా అసాధారణ వ్యక్తిత్వం పుణికి పుచ్చుకొన్న నిర్మాణశీలి" అన్నారు. వారు ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్సంస్థద్వారా సల్పిన కృషి, అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు.

శ్రీ వెంగళరావు మాట్లాడుతూ, ఇంతగా తమను అభిమానించి, ఘనమైన సన్మానం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇది కాంగ్రెసు మహాసంస్థ ఘనత మాత్రమేననీ, ఆ సంస్థకుసేవ చేసే అవకాశం, భాగ్యం లభించిన తాను అదృష్టవంతుణ్ణనీ అన్నారు. ఈ సందర్భంలో [illegible] 'వాగ్దానం' నాటకం అంకితంచేసిన పండిత శిఖామణులు, పూజ్యులు శ్రీ నరసింహాచార్యులకు హృదయపూర్వక ధన్యవాదాలర్పించారు.

శ్రీయుతులు కోట పున్నయ్య (జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజరు), కొల్లిపావన వీరరాఘవరావు, పానుగంటి పిచ్చయ్య తదితరులు ప్రసంగించారు.

భారత పైలట్ల గిల్డు సమ్మె

శ్రీ గిల్డర్ పర్యాణందృష్ట్యా తీవ్రరూపం దాల్చిన సూచన

బొంబాయి, జనవరి 8— ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ (భారత విమాన ప్రయాణ సంస్థ) పైలట్లు నిన్న మధ్యాహ్నంనుంచీ సమ్మెచేయుటం ప్రారంభించిన కారణంగా 125 మంది ప్రయాణీకులను ఇతర విమాన సర్వీసులద్వారా వారు చేరవలసిన స్థలాలకు పంపుతున్నారు.

లండన్, టోకియో, నైరోబీలకు బయలుదేరవలసిన విమానాలు నిలిపివేయుజేసిన ఈ సమ్మె ఎప్పుడు ముగిసేదీ వెంటనే మొదటిరోజు అర్ధరాత్రివరకు తెలియరావటంలేదు.

ఇవ్వాళ మధ్యాహ్నం లండన్నుంచి, బొంబాయి శాంతాక్రుజ్ విమానాశ్రయానికి చేరిన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానం మాత్రమే ఇవ్వాళ ఈ విమానాశ్రయంలో వాలిన విమానం. శుక్రవారంనాడు ఇక్కడనుండి అసలు ఈ సంస్థకు చెందిన ఏ విమానమూ బయలుదేరలేదు.

లండన్నుంచి బయలుదేరిన విమానం ప్రయాణంలో వున్నందున దానిని గమ్యస్థానానికి చేర్చేందుకు ఆ విమానచోదకుడు తీసుకున్న నిర్ణయాన్ననుసరించి, అది బొంబాయి చేరటం సంభవించింది.

సమ్మెవలన ప్రయోజనం వుండదనీ, ఇప్పటికైనా సమ్మె విరమించి పనిలో ప్రవేశించవలసిందనీ పైలట్ల గిల్డుకు ఈ సంస్థ జనరల్ మేనేజరు శ్రీ బి. ఆర్. పటేల్ ఒక సందేశాన్ని పంపించారు.

గిల్డు సభ్యుడుకాని శ్రీ ఇ. ఆర్. గిల్డర్ను అమెరికాకు బోయింగు జెట్ విమానచోదకత్వంలో శిక్షణ పొందేందుకు పంపుటకు ఎయిర్ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ నిర్ణయించినందువలన ఈ సమ్మె విషయం పునరాలోచించుకునేందుకు ఆ సందేశంలో ఎలాంటి క్రొత్త ప్రతిపాదన చేయబడలేదు.

ఈ వివాదం విషయమై వివరిస్తూ విమాన సంస్థ జనరల్ మేనేజరు, భారత పైలట్ల గిల్డు పత్రికాప్రకటనలు చేశారు.

ఇంతలో కెప్టెన్ గిల్డర్ శిక్షణ పొందేందుకు అమెరికా వెడుతూ శుక్రవారం అర్ధరాత్రివేళ బి. ఓ. ఏ. సి. విమానంలో బయలుదేరి కలకత్తా వెళ్లటం వల్లన, పైలట్ల వైఖరి ననుసరించి పరిస్థితి మరింత తీవ్రరూపం ధరించింది.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 9:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	150.75
ఇండియన్ ఇనుము	రు.	22.32
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	764.50
బంగారం (మాఖం)	రు.	129.12
వెండి (మాఖం)	రు.	214.88
ఆముదాలు (మే)	రు.	170.37
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	200.25
లిన్సీడ్ (మే)	రు.	34.69
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	151.50
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 9:—

	రూ. న్యా.
బంగారం మూసా	127.00
సావరిన్	83.25
వెండి 100 తు.	214.00
వెండి 1 తు.	2.12

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 9:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	181
పీనట్	175
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడీ	348.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్విలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆలెప్	41—00
వేరుసెనగపిట్టు (160 పౌనుల బస్తా)	26—?

మద్రాసు బులియన్ మా

మద్రాసు.

సావరిన్ (చిల్లర ధర)

ఎస్.ఎం.బంగారం రెడీ(తు

మూసా బంగారంరెడీ (తు

వెండికడ్డీ రెడీ (100

" (చిల్లర ధర

బొంబాయి బు

బంగారం రెడీ

" ఫార్వర్డు

వెండి రెడీ

" ఫార్వర్డు

సావరిన్

ఎన్నిక

నిడదవోలు, జనవరి 8:— నిడదవోలు పంచాయతీ సభ్యుల సమావేశంలో శ్రీ భూపతి వెంకట్రాజు అధ్యక్షుడుగా 6వ తేదీన ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కడపజిల్లాలో క్షామ పరిస్థితుల సమీక్ష

ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తున్నామని జిల్లాపరిషత్తు సభలో కలెక్టర్ వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కడప, జనవరి 8:—

కడప జిల్లాలో క్షామపరిస్థితుల దృష్ట్యా రైతుల తక్కావీ ఋణాల వసూలు నిలుపుదలచేయాలని, శిస్తు రిమిషన్ యివ్వాలని, క్షామ నివారణ పనులు సాగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీయుతులు పి. పార్థసారథి, ఆర్. సీతారామయ్యలు ఒక తీర్మానాన్ని జిల్లా పరిషత్తులో చేయాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఒక నివేదికను తాము సమర్పిస్తున్నామని కలెక్టర్ తెలియజేయుటంతో ఆ నివేదిక అందినమీదట ఒక తీర్మానం చేయవచ్చుని పరిషత్తు అధ్యక్షుడు సూచించారు.

కడప జిల్లా పరిషత్తు సమావేశం ఇటీవల జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్తు భవనంలో జరిగింది. సభా ప్రారంభంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అకాలమరణానికి సంతాపం వెలిబుచ్చు ఒక తీర్మానం గావించారు.

జిల్లాపరిషత్తు యీ క్రింది స్థాయి సంఘాలను ఆయా సభ్యులతో ఏర్పాటుచేశారు. శ్రీ పి. పార్థసారథి ప్రతిపాదించగా, శ్రీ మహమ్మద్ రహమతుల్లా సాహెబ్ గారు బలపరచారు. అన్ని సంఘాలు ఏకగ్రీవంగా ఏర్పాటుచేశారు:

ప్లానింగు, కమ్యూనిటీ డెవలప్మెంటు, రహదారిలు: శ్రీయుతులు ఎస్. పి. నాగిరెడ్డి, యం. పీరారెడ్డి, కె. కోటిరెడ్డి, నాగా పెద్దిరెడ్డి, పి. చెన్నారెడ్డి, ఆర్. సి. హొబళరెడ్డి (జిల్లా పరిషత్తు సభ్యులు), ఎస్. సి. సుబ్బరాయుడు (ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిలు ఛైర్మెన్, పరిషత్ సభ్యులు గానివారు.

వ్యవసాయం, సహకారం, పశుసంపద, అడవులు, మైనర్ ఇరిగేషన్ కమిటీ: శ్రీయుతులు పి.రమణారెడ్డి, పి.బాలిరెడ్డి, కె.సూర్యనారాయణరెడ్డి, బి. రామారెడ్డి, జి. రామిరెడ్డి, బి. సీతారామరెడ్డి (పరిషత్తు సభ్యులు), శ్రీ ఎ. బి. నరసారెడ్డిగారు, సభ్యుడు కానివారు.

పరిశ్రమలు, కుటీరపరిశ్రమలు, చిన్న చిన్న పరిశ్రమలు: శ్రీయుతులు మహమ్మద్ రహంతుల్లా, ఆర్. వెంకటసుబ్బారెడ్డి, డి. నారాయణరెడ్డి, ఎస్. శంభురెడ్డి, కుందా రామయ్య, పి. వెంకటరెడ్డి—పరిషత్తుసభ్యులు, శ్రీ వి. కొండారెడ్డిగారు పరిషత్తు సభ్యులు కానివారు.

విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, సాంఘికం: శ్రీయుతులు డాక్టర్ డి. నరసింహారెడ్డి, శ్రీమతి కె. రామసుబ్బమ్మ, పి. వెంకటసుబ్బయ్య, ఎం. నరసరామయ్య, పి. చిన్నవాగిరెడ్డి, ఆర్. సీతారామయ్య (పరిషత్తు సభ్యులు), శ్రీమతి సి. వెంకటమ్మ (స్త్రీసభ్యురాలు), శ్రీ స్వర్ణ సుబ్బయ్య (హరిజన), పరిషత్తు సభ్యులు కానివారు.

పన్నులు (ఆర్థిక) రాబడి: శ్రీయుతులు ఎస్. నాగిరెడ్డి, సి.జె. రామకృష్ణారెడ్డి, వై. ఈశ్వరరెడ్డి (పరిషత్తు సభ్యులు), డి. వి. నారప్పరెడ్డి, పరిషత్తు సభ్యులు కానివారు.

ప్రతి స్థాయి సంఘంలోను పరిషత్తు అధ్యక్షుడు, జిల్లాకలెక్టరు, ఎక్స్—అఫీషియో సభ్యులుగా వుంటారు.

జిల్లా ప్రీ—ఎక్స్టెన్షన్ బ్లాకులు మూడింటిని వరుసక్రమంగా ఏర్పాటుచేయుటకుగాను పరిషత్తు అధ్యక్షునికి అధికారం ఇచ్చారు.

కమ్యూనిటీ డెవలప్మెంటు, పరిశోధనలలో శిక్షణ పొందుటకు ఇద్దరు పరిషత్తు సభ్యులను పంపే విషయంలో కూడా ఎవరిని పంపుటా అని నిర్ణయించుటలో కూడా జిల్లా పరిషత్తు అధ్యక్షునకు అధికారంయిస్తూ ఇంకొక తీర్మానం చేశారు.

పంచాయతీ సమితి సభ్యులకు శిక్షణ యిచ్చే కార్యక్రమాలలో శిక్షణ పొందుటకుగాను నెలకి 1కి రు. 100 వేతనంపైన ముగ్గురు పరిషత్తు సభ్యులను నిర్ణయించే విషయంలో కూడా జిల్లా పరిషత్తు అధ్యక్షునకు అధికారం ఇచ్చింది. ప్రొద్దుటూరు తాలూకా తొండలదిన్నె వీవర్సు వారి ఎలిమెంటరీ స్కూలు భవనాన్ని జిల్లా పరిషత్తుకు యిచ్చిన దానాన్ని అంగీకరించారు.

కడప శ్రీ రామకృష్ణ హైయ్యర్ సెకండరీ స్కూలు ఉపాధ్యాయుడు శ్రీ రాజా మల్లికార్జునతమయొక్క రాజా చలమయ్య సత్రం అనే భవనాన్ని కడప తాలూకా చెన్నూరులో వుండే జిల్లా బోర్డు హైస్కూలు ఉపయోగార్థం యిచ్చిన దానాన్ని అంగీకరించారు. అందులో కొన్ని వివాదాలు, చిక్కులు వున్నవని పరిషత్తు సభ్యురాలు శ్రీమతి రాజం కృష్ణస్వామిగారు చెప్పినమీదట న్యాయవాదుల సలహా తీసుకొనునట్లు తీర్మానం గావించారు.

జిల్లా పరిషత్తు రాష్ట్ర శాసనసభ మాదిరిగా వుంటుందని, ఆవిధంగా నడచుకొంటూ సభ్యుల పరిషత్తుయొక్క అధికార గౌరవమర్యాదలు ఏర్పడే రీతిగా సభ్యులు ప్రవర్తించాలని పరిషత్తు అధ్యక్షుడు తెలిపారు. (మ. వి.)

శ్రీ ద్వారం నరసింహారావు ఫిడేలు కచేరీ

తాడేపల్లిగూడెం, జనవరి 7:— లలిత కళ సమితి కోరికపై ఆకాశవాణి విజయవాడ కేంద్రం యిటీవల శ్రీ ద్వారంనరసింహారావు నాయుడు ఫిడేలు కచ్చేరీ ఏర్పాటుచేసి రికార్డు చేశారు.

ముందుగా కార్యదర్శి యర్నపూడి సూర్యనారాయణమూర్తిగారు స్వాగతంచెప్పి, ఈ కార్యక్రమాన్ని ఆకాశవాణి తరపున ప్రోగ్రాము ఎక్జిక్యూటివ్ శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుని నిర్వహించవలసిందని కోరి, పూలమాల వేశారు.

శ్రీ రజనీకాంతరావు నాటి కార్యక్రమంలో పాల్గొంటున్న ముఖ్యకళాకారులయిన శ్రీ ద్వారం నరసింహారావు, దుర్గాప్రసాద్, కోలంక వెంకటాజగార్లను సభ్యులకు పరిచయం చేస్తూండగా కళాసమితి అధ్యక్షుడు శ్రీ బొమ్మిరెడ్డిపల్లి రామలింగేశ్వరరావు, శ్రీ మంతెన త్యాగరాజుగార్లు పూలమాలలు వేశారు. సుమారు 4 గంటలసేపు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆహూతులను ముగ్ధులను చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ చివుకుల లక్ష్మీకాంతం సమితి కృషిని శ్లాఘిస్తూ, తప్పక పూర్తి సహాయంచేసేటట్లు ప్రయత్నిస్తానని చెబుతూ ప్రభుత్వం రు. 200 మంజూరుచేసిందని తెలియజెప్పారు. సమితి తరపున కళాకారులకు ముగ్గురకు మూడు రజిత సరస్వతి విగ్రహాలు బహూకరించి, సన్మానించారు.

శ్రీ రజనీకాంతరావు యిటువంటి కార్యక్రమాలు ఏర్పాటు ఉద్దేశ్యాలను వివరించి, ఇక్కడ పూర్తి సహకారం అందించిన సమితి కార్యనిర్వాహక వర్గానికి కృతజ్ఞత తెలియజేశారు.

అమ్మకంపన్ను సవరణచట్టంపట్ల నిరసన

తాడేపల్లిగూడెం, జనవరి 7:— ప్రభుత్వం తలపెట్టిన అమ్మకంపన్ను బిల్లుపట్ల తీవ్ర ఆక్షేపణ తెలియజేసే నిమిత్తం ఈ రోజుఇక్కడవర్తకులంతా హర్తాల్ చేశారు. స్థానిక వర్తక సంఘం, అత్తిలి వర్తక సంఘం ఆధ్వర్యం వహించాయి.

సాయంకాలం వర్తక సంఘం భవనంలో సంఘాధ్యక్షుడు శ్రీ ముద్దం సత్యనారాయణ అధ్యక్షతను సమావేశమై, తమ అసమ్మతి తెలియజేస్తూ, సవరణల ప్రతిపాదనను ఉపసంహరించుకోవలసిందని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించారు.

శ్రీయుతులు ముద్దం సత్యనారాయణ, ఈ.పి. అంజనేయులు, జి. బ్రహ్మన్నగార్లను 10వ తేదీ విజయవాడలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ అఖిల వర్తక సమావేశానికి ప్రతినిధులుగా పంపుటకు నిర్ణయించారు.

శ్రీ బ్రహ్మన్న వందనసమర్పణతో సమావేశం ముగిసింది.

ప్రవేశపెట్టుచున్నాము

కొత్తది - ఉత్తమోత్తమైనది....

బౌర్బోన్
మంచి చాకొలెట్ శాండ్ విచ్ పంచదార చల్లినది

జింజర్ నట్స్
శ్రేయుని పదార్థం
ఇష్టమైన జింజర్ బిస్కట్

నేడు వాడిచూచి ప్రతిరోజు అనుభవించండి

J. B. MANGHARAM & CO.
GWALIOR • HYDERABAD (INDIA)

జే. బి. మంగారామ్ అండ్ కో. గ్వాలియర్

తెనుగు గ్రామ జీవితాన్ని దిగ్భ్రాంతి, విభ్రాంతి కొలిపేట్టు అద్భుతంగా చూపిన చిత్రం



శరీరమంతటిని పరిమళముతో తాజాగా ఉంచును

ఎంతో మెత్తనైన క్యూటికూరా టాల్కం పౌడరును రాసుకొంటే దేహమునకు అంటి ఉండి మిమ్మల్ని రోజంతా తాజాగా మరియు హాయిగా ఉండేలా ఉంచుతుంది. ఉపశమనము, నవోత్సాహము మరియు చల్లదనము చేకూర్చె క్యూటికూరా ఎంతో మెత్తగా ఉండి చెమటను పీలుస్తుంది. ఇది ఉండలు కట్టి రాలిపోదు మరియు ఎట్టి అసౌఖ్యమును కలిగించదు. చర్మ రక్షక ఔషధములు చేర్చబడి, తేలికైన సువాసనగల యీ పౌడరు చెమట వాసన లేకుండా చేస్తుంది. క్యూటికూరా టాల్కం పౌడరును నేడే మీ షాపులో కొనండి.

డబ్బా ధర రు.1.75 నయా పైసలు

క్యూటికూరా

కుటుంబములో అందరూ వాడదగిన నపోషయుక్తమైన టాల్కం పౌడరు

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 11
10 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: సోమవారం
11-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

అమెరికా పరిశోధక నౌకాభంగం

వాషింగ్టన్, జనవరి 9 :—

ఉత్తరధృవసంపర్క పరిశోధన స్థావరంగా వినియోగపడడానికి పంపిన "ఐస్ ఫ్లో చార్లీ" అనే నౌక విచ్ఛిపోవడం ప్రారంభించినట్లు నౌకాశాఖ నేడు ప్రకటించింది. ఇందులో 27 మంది శాస్త్రజ్ఞులు, వైమానికులు వున్నారు.

ఈ ఆ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయనీ, అత్యవసర పరిస్థితి ఏమీ ఏర్పడలేదనీ నౌకాశాఖ ప్రతినిధి ఒకాయన అన్నారు. అందులో వారిని వచ్చే బుధవారంనాటికి అక్కడినుంచి చేరవేయడం పూర్తి అవుతుంది.

పార్టీ నాయకునిగ ఏకగ్రీవంగా శ్రీ సంజీవయ్య ఎన్నిక

క్రొత్త నాయకునకు గవర్నర్ ఆహ్వానం; సోమవారంనాడు నూతన మంత్రివర్గం

మంత్రివర్గంలో తన సహచరుల విషయమై చర్చలకు శ్రీ సంజీవయ్య ఢిల్లీ పయనం

హైదరాబాదు, జనవరి 10 :—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుడుగా శ్రీ నీలం సంజీవరెడ్డి స్థానే ముఖ్యమంత్రి పదవికి ప్రస్తుత కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవ్వాళ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

నూతన నాయకుని ఎన్నిక జరిగిన వెంటనే పదవినుండి విరమించనున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, సరాసరి రాజభవనానికి వెళ్ళి గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ కు తన రాజీనామాను, తన మంత్రివర్గం రాజీనామాను సమర్పించారు.

గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్, శ్రీ సంజీవరెడ్డి ఆయన మంత్రివర్గం సమర్పించిన రాజీనామాలను ఆమోదించి నూతన మంత్రివర్గ నిర్మాణం జరిగేవరకు అధికారంలో వుండవలసిందిగా కోరారు.

ఆ తరువాత నూతన నాయకుడుగా ఎన్నుకోబడిన శ్రీ దామోదరం సంజీవయ్యకు స్వాగతంచెప్పి, నూతన మంత్రివర్గ నిర్మాణంలో తనకో సహకరించ వలసిందిగా ఆహ్వానించారు. శ్రీ సంజీవయ్య, గవర్నరు ఆహ్వానాన్ని అంగీకరించారు.

శ్రీ సంజీవయ్య ఇవ్వాళ మధ్యాహ్నం ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఆయన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుతో తన మంత్రివర్గ సభ్యుల విషయమై సమాలోచించి రేపు విమానంలో తిరిగి వస్తారు.

శ్రీ సంజీవయ్యగారి నాయకత్వాన నూతన మంత్రివర్గం రేపు సాయంత్రం పదవీ స్వీకారం చేస్తుంది.

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్ష పదవి స్వీకరించేందుకు రేపు మధ్యాహ్నం 12 గంటలకు ఇక్కడనుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి బెంగుళూరు వెళతారు.

రాజభవన్ నుంచి వెలువడిన ప్రకటనలో ఇలా వుంది:

"ఆంధ్ర ముఖ్యమంత్రి డా. యన్. సంజీవరెడ్డి, ఆయన రాజీనామాను, ఆయన మంత్రివర్గం రాజీనామాను ఇవ్వాళ ఉదయం గవర్నరుకు సమర్పించారు.

"గవర్నరు — డా. సంజీవరెడ్డిని, ఆయన మంత్రివర్గ సభ్యులను నూతన మంత్రివర్గ నిర్మాణం జరిగేవరకూ అధికారంలో వుండవలసిందిగా కోరారు.

డా. సంజీవరెడ్డి అంగీకరించారు.

"శాసన సభ్యుడు శ్రీ డి. సంజీవయ్యకు గవర్నరు స్వాగతం చెప్పి, ఆయనను నూతన మంత్రివర్గాన్ని నిర్మించటంలో తనతో సహకరించవలసిందిగా ఆహ్వానించారు. శ్రీ సంజీవయ్య ఈ ఆహ్వానాన్ని ఆమోదించారు."

క్రొత్త మంత్రివర్గ స్వరూపం

రాజకీయవర్గాల ఊహ

(మన విలేకరి)

హైదరాబాద్, జనవరి 10 :—

శ్రీ సంజీవయ్యగారి మంత్రివర్గంలో ఈ క్రింది సభ్యులు వుంటారని ఇచ్చట రాజకీయవర్గాలవారు విశ్వసిస్తున్నారు:

శ్రీ డి. సంజీవయ్య (ముఖ్యమంత్రి), శ్రీ ఆలూరి సత్యనారాయణ రాజు, శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ ఎమ్. పళ్లంరాజు, శ్రీ పి. వి. జి రాజు.

శ్రీ కె వి రంగారెడ్డి, శ్రీ యం. నరసింగరావు, శ్రీమతి మసూమా బేగం, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ జె. వి. నరసింగరావు.

టోక్యో, జనవరి 10 :

చేపలను పట్టటానికి, విహరిస్తున్న నౌకాయాత్ర చేస్తున్న ఒడలను ఏ ప్రభుత్వమైనా నిరోధించటం సమర్థనీయమైన చర్య కాజాలదని జపాన్ ప్రధాన మంత్రి శ్రీ నోబుసుకేకిషి నేడు పత్రికా విలేఖరులతో అన్నారు.



వసిష్టనదిపై వంతెనకు ఈమధ్య ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేసిన దృశ్యం.

ఇరాక్ సరిహద్దున మందు గనులు నాటుతున్న నౌకా విధ్వంసం

కమ్యూనిస్టు వ్యతిరేకుల చర్యలో అనేకమంది సోవియట్, ఇరాక్ ఉద్యోగుల మరణం

టెహరాన్, జనవరి 9—

అమరా సమీపాన, ఇరాక్ సరిహద్దు వెంట, ఒక నదిలో మందు గనులను నాటుతున్న ఒక పడవపైన ఇరాక్ కమ్యూనిస్టు వ్యతిరేకులు చేతి బాంబులు విసిరి, దానిని ప్రేల్చివేయగా ఇరాకీ ఉద్యోగులు, సైనికులతోపాటు చాలా మంది రష్యా ఉద్యోగులు మరణించినట్లు ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అబదాన్‌కు ఇరాక్ దేశస్థులు చేరవేస్తున్న వార్తల ప్రకారం, ఈ పడవకోసం కమ్యూనిస్టు వ్యతిరేకులు చెట్లమాటున పొంచివున్నట్లు తెలుస్తున్నది.

ఈ నేరంతో సంబంధమున్నదనే ఆరోపణం పైన స్థానిక వ్యక్తులు చాలామందిని అరెస్టు చేసి, బాస్రాకు పంపారని వినబడుతున్నారు.

ఈ అమరా అనే ప్రదేశం షత్—అల్—అరబ్ నదికి బాగా ఉత్తరాన, ఇరాన్‌దేశపు అబదాన్ పెట్రోలు కేంద్రానికి సమీపాన వున్నది. ఇక్కడ మూడుమైళ్ల ప్రదేశం తనకు రావాలని ఇరాక్ వాదిస్తున్నది.

షత్—అల్—అరబ్ నదిగుండా ఒక సోవియట్ నౌకలో జీపులు, సైన్యపు మోటార్లు, శతఘ్నులు అబాదాన్ నుంచి పంపబడినట్లు ఇరాన్ వార్తాపత్రిక ఎత్తెలాత్ ప్రకటించింది.

బాస్రాలో రష్యా నౌకనుంచి సామగ్రిని మామూలు రేపు కార్మికులుగాక ఇరాక్ సైనికులు దింపినట్లు బాస్రానుంచి వచ్చిన ప్రయాణీకులు చెప్పినట్లు ఈ వార్తాపత్రిక తెలియజేసింది.

బాస్రాలో సైనిక శాసన ప్రకటన జరిగింది. విస్ఫులన యత్నాలేమీ జరగకుండా చూడాలనే ముందు జాగ్రత్తతో రష్యా నౌక ఆగిన చోటుకు ఎవ్వరూ వెళ్లకుండా ఏర్పాటులు జరిగాయి.

ఫ్రాన్సు ప్రథమ అణ్వస్త్ర పరీక్ష

పారిస్, జనవరి 9—

సహారాలోని రెగ్గన్‌వద్ద అణ్వాస్త్ర పరీక్షా కేంద్రం చుట్టూగల ప్రమాదకర మండలాలమీదుగా విదేశ విమాన కంట్రోలు కేంద్రాలకు, విమాన సంస్థలకు ఫ్రాన్సు తెలియజేసిందనీ, పన్నెండు గంటల ముందుగా విమానాలకు హెచ్చరికనివ్వడం జరుగుతుందనీ అధికారవర్గాలవారు ఇవాళఅన్నారు.

ఈ భద్రతామండలాలు సుమారుఅరులక్షల చదరపుమైళ్ళ మేరవరకు వున్నాయి. ఇదంతా ఫ్రాన్సు భూభాగమే. సహారా ఎడారిలో చాలాభాగం దీనిక్రిందికి వస్తుంది.

ఫ్రాన్సు తన మొదటి అణ్వస్త్రాన్ని రెగ్గన్‌కి నైరుతిగా ఎడారిలో ఇకను ఎప్పుడైనా పరీక్షించవచ్చు. ఫిబ్రవరి మధ్యకాలంలో, అనగా సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ ఫ్రాన్సు రావడానికి ఒక మాసంరోజులు ముందుగా ఈ అణ్వాస్త్ర పరీక్ష జరుగవచ్చని అంతా అనుకొంటున్నారు.

ప్రభుత్వాధ్వర్యాన ఎగుమతిదిగుమతులు

ఇండోనేషియా అధ్యక్షుని శ్రీ సుకర్నో నిర్ణయం

జకార్తా, జనవరి 9 :—

ఇండొనేషియాలో ఎగుమతి దిగుమతులన్నీ ప్రభుత్వమే నిర్వహించాలని ప్రెసిడెంటు సుకర్నో బాండుంగ్‌నుంచి సమావేశమైన నేషనల్ ప్లానింగు బోర్డులో ఉపన్యసిస్తూ అన్నారు. యితే, ఇండోనేషియన్ సోషలిజం పైనేటు ఆస్తిని గుర్తిస్తుందని అన్నారాయన.

గౌహతి సమీపంలో బ్రహ్మపుత్రపై రైలు-రోడ్డువంతెన

ప్రధాని నెహ్రూచే శంకుస్థాపనోత్సవం

గౌహతి, జనవరి 11 :—

ప్రధానినెహ్రూ నిన్న ఇక్కడకు ఐదుమైళ్ళదూరంలోవున్న పాండూ వద్ద బ్రహ్మపుత్రానదిపై రైలు-రోడ్డు వంతెనకు శంకుస్థాపనోత్సవం జరిపారు.

ఈ వంతెన నిర్మాణం ఒక చరిత్రాత్మకమైన సంఘటన అని ఆయన పేర్కొన్నారు.

రైల్వేశాఖ తలపెట్టిన పెద్ద బ్రిడ్జిలలో ఒకటైన ఈ వంతెన నిర్మాణానికి పదికోట్ల రూపాయలు వ్యయమవుతుంది.

శ్రీ నెహ్రూ ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారు:

"ఈ శంకుస్థాపన చరిత్రాత్మకమైనట్టిది. ఈ వంతెన ఉత్తర, దక్షిణ అస్సాంను మొత్తం భారతదేశంతో కలుపుతుంది.

"ఇంతటి మహానదిపై వంతెనను నిర్మించడం చాలా కష్టమైన పని అని నేను వేరే చెప్పనక్కరలేదు. అంత కష్టమే కాకపోతే ఇది ఏనాడో నిర్మించబడి వుండేది.

"ఈ వంతెన నిర్మాణం పూర్తికావడంతో అస్సాంలో రాకపోకలు, రవాణా విషయంలో ఇంతవరకు వుంటూ వచ్చిన ఇబ్బంది తీరిపోయి, రాష్ట్రం ఆర్థిక సౌభాగ్యం ఇతోధికంగా పెంపొందగలదు.

"అస్సాం సకల సంపదలతో తులతూగుతున్న రాష్ట్రం. ఇక్కడ పెట్రోలు ఉత్పత్తి అవుతున్నది. తేయాకు ముఖ్యంగా ఇంకా అనేకం ఉత్పత్తి అవుతున్నవి. అయితే, ఏ రాష్ట్రం అభ్యుదయమైనా దాని ప్రజలు కష్టించి చేసే కృషిపై ఆధారపడి వుంటుంది.

"భారతదేశ చరిత్రలో నదులు మహత్తర పాత్రను నిర్వహిస్తూ వుండేవి. అవి ప్రజలకు సౌఖ్య సౌభాగ్యాలను సంతరించేవి. అయితే, ఒక్కొక్కప్పుడు దేశానికి వరదల రూపంలో విపరీత అనర్థాన్ని తెచ్చిపెట్టేవి కూడా. లోగడ ఈ బ్రహ్మపుత్రానది వల్లనే డిబ్రూగర్ వద్ద విశేష నష్టం సంభవించింది. కాని, తుదకు ఆ పట్టణం మాత్రం రక్షించబడింది. దాని రక్షణ మంత్ర తంత్రాలవల్ల జరిగినట్టిదికాదు. కేవలం శ్రమతో కూడిన దేశ ప్రజల కృషి ఫలితంగానే రక్షించబడింది. కనుక, మనం కష్టించి చేయగల కృషే మన సమస్యలను పరిష్కరించి, మేలును చేకూర్చగలదని ప్రజలకు మరోసారి స్పష్టం చేయగోరుతున్నాను."

ఈ శంకుస్థాపనోత్సవానికి సుమారు ఒక లక్షమంది ప్రజలు హాజరైనారు.

వచ్చిన ప్రముఖులలో యూనియన్ రైల్వేశాఖామంత్రి శ్రీ జగజీవన్‌రావ్, అస్సాం గవర్నర్ జనరల్ శ్రీ నగేష్, ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ప్రభృతులు వున్నారు.

బెంగుళూరులో శ్రీ సంజీవరెడ్డికి స్వాగత సన్నాహాలు

సదాశివనగర్, జనవరి 10:—

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డి రేపు బెంగుళూరులో దిగి, పదిమైళ్ళ దూరానగల సదాశివనగర్‌కు పూరేగుతూ వెళ్లే సందర్భంలో, అపూర్వ రీతిని వారికి స్వాగతం చెప్పే సన్నాహాలు జరుగుతున్నాయి.

75 సంవత్సరాల క్రిందట పుట్టిన కాంగ్రెసు మహాసంస్థ 65 వ మహాసభ యిప్పుడు సదాశివ నగర్‌లో జరగబోతోంది.

శ్రీ సంజీవరెడ్డిగారు రేపు సాయంకాలం సదాశివనగర్ ప్రవేశం చేసే సమయంలోనే ప్రధాని నెహ్రూ హిందూస్థాన్ విమానాశ్రయంలో విమానంలో దిగుతారు.

కాంగ్రెసు మహాసభ జరిగే విశాల ప్రాంతాన్ని పూర్వం రాజావారి తోట అనేవారు. భారత స్వాతంత్ర్య యుద్ధంలో పోరాడిన కర్ణాటక యోధాగ్రేసరుడు కె. శ. సదాశివరావుగారి పేరిట ఇప్పుడది చిరస్థాయిమైన నూత్న నామం ధరించింది.

ఇరవైవేలమంది పనివాండ్రు అహర్నిశలూ పనిచేసి నేటి యీ సదాశివనగర్‌ను రూపొందించారు. మైసూరు రాష్ట్ర కాంగ్రెసు నాయకుల ఆధ్వర్యాన, ముఖ్యంగా శ్రీ పి. భీమప్పనాయక్ నాయకత్వాన ఏర్పడ్డ కార్యవర్గం ఆధ్వర్యాన ఈ నిర్మాణం జరిగింది.

దేశం నాలుగుమూలల నుంచీ వచ్చే 4,000 ప్రతినిధులకు, 2,900 వాలంటీర్లకు, 3,000 వర్కర్లకు ఇచట తగిన వసతులు కల్పించబడ్డాయి.

ముందుగ కళవచ్చి, ఈ 300 ఎకరాల ప్రదేశమూ ఇప్పుడు నవచైతన్యంతో తొణికిసలాడుతూ చూడముచ్చట గొలుపుతోంది.

'ఉద్యానవనాల నగరం'గా భారతదేశాన ప్రసిద్ధికెక్కిన బెంగుళూరు కూడా శ్రీ సంజీవరెడ్డికి రేపు ఘనస్వాగతం ఇవ్వబోతోంది.

వీధుల్లో రద్దీ బాగా ఎక్కువయింది. సదాశివనగర్ వైపునకు ప్రయాణాలు ముమ్మరమైనాయి. త్రొక్కిసలాటను అదుపులో పెట్టడానికి పోలీసువారు కొన్ని కట్టడులు చేశారు.

40 మంది సిబ్బందితో అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం పని ప్రారంభించింది.

సదాశివనగర్‌లో ఏర్పాట్లు

65 వ కాంగ్రెస్ మహాసభ జరిగే సదాశివనగర్‌కు, నాల్గురోజులకు ముందుగానే కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో వస్తూండటంవలన అక్కడ అత్యంత కోలాహలంగా వుంది.

ఆలిండియా కాంగ్రెసు కమిటీ కార్యాలయ సిబ్బంది సభ్యులు 40 మంది వచ్చారు. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ రేపు మధ్యాహ్నానికి ఇచటకు వస్తారు. జనవరి 12 న జరిగే కార్యవర్గ సమావేశానికి ముందేకాంగ్రెసు వా కార్యవర్గ సభ్యులు రాగలరని భావించబడుతోంది.

సమావేశానికి హాజరయ్యేవారి కందరికీ సౌకర్యాల నేర్పాటు చేయటం పూర్తయిందని మహాసభ ఏర్పాట్ల సంఘం అధ్యక్షుడు తెలియజేశారు.

కాంగ్రెసు అధ్యక్షునకూ, కార్యవర్గం సభ్యులకూ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయబడిన "నేతా నివాస్", మహాసభ జరిగే 220 ఎకరాల ప్రాంతంకోసూ కన్నులపండువు కొల్పుతున్నది.

సుందరోద్యానవనానికి అభిముఖంగా నిర్మించ

(మిగతా 4 వ పేజీలో)

మరొక దశాబ్దంవరకు ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ తల ఎత్తలేదు

ఏకగ్రీవంగా నాయకుని ఎన్నుకున్నందుకు శ్రీ సంజీవరెడ్డిగారి సంతృప్తి

సమైక్యతను కాపాడుతూ క్రొత్త నాయకునితో సహకరించవలసిందని పార్టీసభ్యులకువిజ్ఞప్తి

శ్రీ సంజీవరెడ్డిగారిస్థానే ఆంధ్ర ముఖ్యమంత్రి పదవికి శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభా పార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ దామోదరం సంజీవయ్య, భారత రిపబ్లిక్‌లో ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి పదవికి ఎన్నుకోబడిన ముప్పది ఎనిమిది సంవత్సరాల వయస్సుగల పిన్నవయస్కుడైన ప్రథమ హరిజనుడు.

నూతన నాయకుని ఎన్నుకునేందుకు జరిగిన పార్టీ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నుకోబడినందున పార్టీ నాయకత్వాన్ని విరమిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

పార్టీ నాయకత్వానికి శ్రీ సంజీవయ్యగారి పేరును, రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించగా, పార్టీ కార్యదర్శి డా. యన్. లక్ష్మీనరసయ్య బలపరిచారు.

అంతకుముందు పార్టీ నాయకత్వానికి శ్రీ సంజీవరెడ్డి రాజీనామాను పార్టీ సమావేశం ఆమోదించింది.

ఏకగ్రీవంగా శ్రీ సంజీవయ్య నాయకత్వానికి ఎన్నుకోబడినారని ప్రకటించగా సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

నాయకత్వం విరమిస్తున్న శ్రీ సంజీవరెడ్డిని, నాయకత్వం స్వీకరిస్తున్న శ్రీ సంజీవయ్యను పుష్పమాలాలంకృతులను జేశారు.

శ్రీ సంజీవరెడ్డి, కాంగ్రెసు శాసన సభ్యులు, తదితరులు, ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు శ్రీ సంజీవయ్యను అభినందించారు.

పదవివిరమణ చేస్తున్న శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన రాష్ట్రం సర్వత్రా సాధించిన అభివృద్ధికి, వారిని శ్లాఘిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

శ్రీ సంజీవయ్య ఎన్నికైనందుకు అభినందిస్తూ, ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలనే తన కోరిక నెరవేరినందుకు, శ్రీ సంజీవరెడ్డి తన హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ విజయాన్ని సాధించగలిగినందుకు శాసనసభా పార్టీ, ఆంధ్రప్రదేశ్ ప్రజానీక మందరూను గర్వించగలరని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నూతన నాయకుని ఎన్నుకునే సందర్భంలో ప్రదర్శించిన సమైక్యత అది ప్రయోజనకరంగా ఫలించేందుకు అదే సమైక్యతను ఇకముందుకూడా కొనసాగించుకొవగలరని ఆయన ఆశించారు.

రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీ అపూర్వ అవకాశాన్ని పొందిందని ఆయన అన్నారు. కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రంలో అధమం మరొక పది సంవత్సరాలవరకూ నైనా తనకు భవిష్యత్తు కలదని ఆశించజాలదు. గత కొన్ని నెలంగా రాష్ట్రంలో, ఆపార్టీ ఒక బహిరంగ సభనైనా ఏర్పాటు చేసుకోలేక పోయింది.

అది ప్రజలపై తనకుగల పలుకుబడిని కోల్పోయింది. అందుచేత దానిని లెక్కించే కి తీసుకోవలసిన పనిలేదు.

నూతనంగా ఆవిర్భవించిన స్వతంత్ర పార్టీ ఇంకా శైశవదశలోనే వుంది. అది యింకా బాలారిష్టాల ప్రమాదదశను గడవలేదు. ఈ పారీ ప్రయోజనరహితం కాకపోవటంమాత్రమేగాక, ప్రజాసానుభూతిపొందజాలకపోయింది. అది దీర్ఘ కాలం వరకు ప్రజా సానుభూతిని పొందగలనని ఆశించజాలదు.

కాంగ్రెసుపార్టీ తన సభ్యుల మధ్య అంతరంగిక తగాదాలకు, చిల్లర కజ్జాలకు తావు లేకుండా వుండేట్లు జాగ్రత్త వహించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. అప్పుడే, రానున్న సాధారణ ఎన్నికలలో సంపూర్ణ విజయాన్ని సాధించగలుగుతాము అని ఆయన అన్నారు.

నూతన నాయకుని ఎన్నిక ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా వుండాలని తాను మిక్కిలి ఆతురత చెందియున్నానని ఆయన అన్నారు. అలా చేయగలిగితే కాంగ్రెసు అధ్యక్షుడుగా తనకు బలం చేకూరగలదని ఆయన అన్నారు.

ఆవిషయంలో తన కోరిక నెరవేరినందుకు ఆయన హర్షాన్ని వెలిబుచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షపదవినుండి విరమించిన తరువాత మరల రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించదలచటంలేదని ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని తాను ఇప్పుడు తీసుకోలేదనీ, సంవత్సరం క్రితమే ఇలా నిర్ణయించుకొన్నానని ఆయన అన్నారు. నిజానికి, ముఖ్యమంత్రి పదవీ కాలపరిమితి పూర్తి అయిన తరువాత తాను రాష్ట్ర రాజకీయాలనుండి

(మిగతా 2 వ పేజీలో)



బాబూజీ:

"నేను ఎక్కడ వున్నానని ఎవరైనా అడిగితే, ఏదో ఈ డిపార్టుమెంటులోనో, ఆ డిపార్టుమెంటులోనో పనిమీద వున్నానని చెప్పు"

భారతీయ ఫిలింలవల్ల ఇతోధికంగా విదేశీ మారక ద్రవ్య సంపాదన

ఫిలిం ఎగుమతుల అభివృద్ధి సంఘ సమావేశంలో సమాచారమంత్రి డా. కేస్కర్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 9:—

భారతీయ ఫిలిముల మూలంగా భారతదేశంలో 1958 లో సంపాదించిన విదేశీ మారకపు ద్రవ్యం 1,13,09,000 కాగా, 1959 మొదటి తొమ్మిదినెలలలోనూ సంపాదించినది రు 1,23,17,000, భారతప్రభుత్వ సమాచార శాఖామంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్, తా నధ్యక్షతవహించిన ఎగుమతుల అభివృద్ధి సంఘ సమావేశంలో వెల్లడించారు.

అంకారా (టర్కీ), జకార్తా (ఇండోనేసియా), సింగపూరులలో భారతీయ ఫిలిం ఉత్సవాలను నిర్వహించాలన్న ప్రతిపాదనను పై సంఘం ఆమోదించింది.

అంకారా ఉత్సవం పై నెల మొదట్లో జరుపనిశ్చయించారు. తరువాత ఫిబ్రవరిలోనే జకార్తా ఉత్సవం, ఆపిమ్మట సింగపూరు ఉత్సవం నిర్వహిస్తారు. ప్రత్యేకంగా నియుక్తమైన భారతీయ ప్రతినిధివర్గాలీ ఉత్సవాల్లో పాల్గొంటవి.

కైరోలో జరగబోయే ఆఫ్రికా, ఆసియా దేశాల ఫిలిం ఉత్సవంలో కూడా భారతదేశం పాల్గొంటుంది.

ఫిలిప్పీన్సు, సింగపూరు, మధ్యప్రాచ్యం ఆఫ్రికాను, ఈదేశాల్లో భారతీయ ఫిల్ములు చూడ డానికి ప్రజలు వేడుకపడుతున్నారని ఇక్కడికి చేరిన విషయ సమీక్షలవల్ల తెలుస్తోంది. ఇట్లే ఇతర దేశాలకు కూడా భారతీయ ఫిల్ములు ఎగుమతిచేసే ప్రయత్నాలు ఆలోచనకు రానున్నాయి.

కర్నాల్ హత్యాభియోగం

పంజాబ్ ప్రభుత్వంచే అప్పీల్ దాఖలు

న్యూఢిల్లీ, జనవరి 9—

కర్నాల్ హత్యాభియోగంలో డి. ఎస్. గ్రేవా కన్ను మరి తొమ్మిది మంది పోలీస్ అధికారులను విడుదలచేస్తూ స్పెషల్ సెషన్స్ జడ్జి శ్రీ ఎస్. డి. సింగు జారీచేసిన ఉత్తరువుపై పంజాబ్ హైకోర్టులో నేడు పంజాబ్ ప్రభుత్వం అప్పీలును దాఖలు చేసింది.

ఈ జడ్జి తన తీర్పులో రాష్ట్ర పరిపాలనపై కొన్ని విమర్శలు చేశారు.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను	పోస్టుద్వారా
	రూ. నప్రై.	రూ. నప్రై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

వ్యానెలెట్ 1951 మోడల్, 199 కే. బి. బస్సు — పెర్కిన్స్ డీసెల్ ఇంజన్ అమర్చబడి వది — మంచి స్థితిలో ఉన్నది అమ్మబడును. ఎఫ్. వి. 29—2—60 వరకు చెల్లును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

P. THIYAGARAJAN B. Sc.,
Door No. 6-4-22, S. S. P. Street,
Aruppukottai. (R.D.)

అడ్రసు మార్పు

శ్రీ మృత్యుంజయ ఫార్మసీ సన్యాసిరాజా వీధి, గాంధీనగరం, విజయవాడకు మార్చబడినది. అని అందరకు తెలుపడమైనది. ప్రొప్రయిటర్. డాక్టర్ గూడూరి నమశ్శివాయ.

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద జూట్ మిల్లుకు స్పిన్నింగు అండ్ వీవింగు సూపర్‌వైజర్లు కావలెను. అభ్యర్థులు తెలుగు మాట్లాడగలిగి ఉండవలెను. అర్హతలు, అనుభవమునుబట్టి జీతం యివ్వబడును. వయసు మొదలైన వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రసుకు పంపవలెను. బాక్సు నం. 18 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక పెద్ద జూట్ మిల్లులో అసిస్టెంటు లేబర్ వెల్ఫేర్ ఆఫీసరు ఉద్యోగానికి ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ ఆఫీసర్సు రూల్సు ప్రకారము అర్హతలు కలిగియున్నవారినుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు తెలుగు తెలిసి ఉండవలెను. ప్రారంభవేతనం నెలకు రు 250 — పూర్తి వివరములతో దరఖాస్తులు దిగువ అడ్రసుకు పంపవలెను. బాక్సు నం. 17 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

ఒక వర్టికల్ క్రాస్ ట్యూబ్ బాయిలరు లేదా లోకోమోటివు — ఏ యుతర మంచి తయారీలో అయినా — కొత్తదిగాని — బాగా పనిచేస్తున్నదిగాని ఇటీవలి సర్టిఫికెట్టుతో 50 నుంచి 100 వరకు పౌ. ల వర్కింగు ప్రెజరు కలదికావలెను. ఆక్సెసరీస్ వివరములతో బాక్సు నం. 19 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడకు వ్రాయండి.

సబ్ ఏజంట్లు కావలెను

యుటిలిటీ స్టీల్ పర్నిచర్ నకవా ఉత్పా పోల్డింగు కుర్చీలు, టేబిల్సుకున్నూ తుని, పిఠాపురము, కాకినాడ, పెద్దాపురము, రామచంద్రపురము, మండపేట, అమలాపురము, టవున్‌లలో షోరూముకలిగి పర్నిచర్‌కు రు. 500/—డిపాజిట్టు కట్టగలిగినవారే కావలెను.

మాదేటి నాగేశ్వరరావు అండ్ సన్స్, టెరిటోరియల్ ఏజంట్సు, రాజమండ్రి.

ప్రకటన

గుంటూరులో ది 16—1—60 శనివారం రాత్రి హజరత్‌కాలే మస్తాన్ షావలియాగారి చందల్ ఉరుసు ఉత్సవములు జరుపబడును.

కారంచేడు పంచాయితీ రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించుటకు సదరు పంచాయితీలో కంట్రాక్టర్లు రిజిష్టరు చేయించుకొనే నిమిత్తం అప్లికేషన్లు ది 19—1—60 లోగా కోరబడుచున్నవి. అప్లికేషను రుసుము రు 20. చెల్లించి దాఖలు చేయవలెను. మిగతా వివరములు ఆఫీసు పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును.

పి. పిచ్చయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

బెడ్డింగు పోయినది

3 వ తేదీన పూరీ బండిలో విజయవాడలో రైలు అప్పుడు బెడ్డింగు పోయింది. పొరికినవారు తెలుపుడు రామయ్య, కొవ్వూరు, ప. గో. జిల్లాకు తెలుప ప్రార్థన.

అవసరాలకు మించి రైలు ఇంజన్‌ల తయారీ

—:x:—

త్వరలోనే ఎగుమతులు జరిపే స్థితిలోకి రాగలమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

గౌహతి, జనవరి 9:—

రైలు ఇంజన్‌ల తయారీలో భారతదేశం స్వయం సమృద్ధిని పొందడమే కాక త్వరలోనే వాటిని ఎగుమతి చెయ్యగల స్థితిలోకి రాగలదని కేంద్రప్రభుత్వం రైల్వేల మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

భారతదేశంలో ఉన్నత ప్రమాణాలలో రైలు ఇంజన్‌లు తయారుచేస్తున్నారనీ, ప్రపంచం మార్కెట్టులో ఏ దేశంతోనైనా మనదేశం పోటీ చేయగలదని ఆయన తెలిపారు.

నేటి సాయంకాలం ఇక్కడికి వచ్చిన మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

గత గురువారంనాటి రాత్రి షిల్లాంగు—చిర్రపుంజీ రోడ్డుమీద జరిగిన బస్సు ప్రమాదంలో మరణించినకలకత్తాలోని "హిందుస్తాన్ స్టాండర్డ్" కు చెందిన శ్రీ హేమంత గుప్త, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు చెందిన శ్రీ బి. ఎస్. తాంగాలను ఇద్దరు జర్నలిస్టులకు రైల్వేల మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రారంభంలో జోహారులర్పించారు.

చిత్తరంజన్ కర్మాగారంలో ఎలక్ట్రిక్ రైలు ఇంజన్‌లను తయారుచేయాలన్న ప్రతిపాదన కలదనీ, వాటికి కావలసిన విడి భాగాలు భోపాల్‌లో ఉత్పత్తి కాగలవనీ ఆయన వెల్లడించారు.

ప్రస్తుతం నిర్మాణంలోనున్న బ్రహ్మపుత్ర వంతెన రాష్ట్రాభివృద్ధికే కాక మొత్తం దేశం పురోభివృద్ధికి తోడ్పడగలదని ఆయన అభిభాషించారు.

రైల్వే బోర్డు సభ్యుడు శ్రీ కర్నల్ సింగు పత్రికావిలేఖరులతోముచ్చటిస్తూ బ్రహ్మపుత్రపై వంతెననిర్మాణం ఇంజనీరుల అత్యంత సాహసోపేతమైన కృషికి నిదర్శనం కాగలదన్నారు. విదేశాల ఇంజనీర్లు కుతూహలంతో వచ్చి ఈ వంతెన నిర్మాణాన్ని పరిశీలిస్తున్నారనీ, కొందరు ఇంజనీర్లు యీ వంతెన నిర్మాణ కృషిని శ్రద్ధతో తెలుసుకొంటున్నారని ఆయన అన్నారు.

మొత్తం 10 కోట్ల రూపాయల వ్యయం కాగల ఈవంతెన నిర్మాణాన్ని నేటి ఉదయం రైల్వే అధికారులు పత్రికావిలేఖరుల బృందానికి చూపించారు. రేపు ప్రధాని శ్రీ నెహ్రూ ఈ వంతెనకు శంకుస్థాపనోత్సవం చేస్తారు.

ఈ వంతెనను భారతీయ ఇంజనీర్లు పూర్తిగా నిర్మిస్తారు. అది 1962 నాటికి పూర్తి అవుతుంది. 1958 నవంబర్‌లోనే ఈ వంతెన పనులు ప్రారంభమైనవి. ఈశాన్య సరిహద్దు రైల్వేల ఆధ్వర్యాన యీ సమస్త కృషి జరుగుతున్నది.

ఈ క్రొత్త వంతెనకు ఉత్తరంగా మూడు మైళ్ల పొడవున రైలుమార్గం నిర్మాణ పనేతంగా మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అమిన్‌గాయ్‌లోని ఇప్పటి రైలు టెర్మినస్‌కు చాంగుసారి స్టేషన్‌కు మధ్య క్రొత్తగా అమిన్‌గాము స్టేషన్ నిర్మిస్తారు. ఈ స్టేషన్ నుంచి కొత్త జంటమార్గం వుంటుంది. దక్షిణపు వైపున జంటమార్గం కొత్త వంతెనకు పడమరగా మాల్‌గామువరకు రెండున్నరమైళ్ళ పొడవున విస్తరింపజేస్తారు. అక్కడ కొత్త పంపూ స్టేషన్ కడతారు.

గౌహతినుంచి సరంగి స్టేషన్‌వరకు కొత్త రైలుమార్గం నిర్మిస్తారు. ఈ స్టేషన్ పెట్రోలు శుద్ధి కర్మాగారానికి సమీపాన కలదు.

రాజ్యవ్యవస్థకు పునాదులు

శ్రీ వి. వి. గిరి వివరణ

భువనేశ్వరం, జనవరి 8:—

క్రమశిక్షణ, సమ్యగ్వ్యవస్థ, దేశభక్తి, నైతికనిష్ఠ, ఇక ఏరాజ్యానికైనా పునాది కావ్యవని ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి, నేడిచట ప్రజాపరిపాలన విద్యాసంస్థ ఒరిస్సా శాఖయందుమపన్యసిస్తూ అన్నారు.

అన్నిరకాల అవినీతిని నిర్మూలించి వెయ్యాలని, ప్రతిరాష్ట్రంలోనూగల అల్ప సంఖ్యాక వర్గాలవారి ప్రయోజనాలు కేవలంగానూ భంగం కలగనివ్వరాదని, వారి అభివృద్ధికి మరుగైన సదుపాయాలు కల్పించాలని చెపుతూ, ఆయన అధిక సంఖ్యాక వర్గం అల్ప సంఖ్యాకవర్గాలపట్ల ధర్మకర్తలుగా వ్యవహరించడం నేర్చుకోవాలని అన్నారు. లేనియెడల, భాషా రాష్ట్రాల విభజనం విఫలత నొంది అసంతృప్తి,అవిశ్వాసం,అసహ్యం మొదలైనవి విజృంభింప గలవనిఆయన హెచ్చరిక.

దక్షిణ ఆఫ్రికా వస్తు బహిష్కరణ

కౌలాలంపూర్, జనవరి 9:—

దక్షిణాఫ్రికా వస్తువుల బహిష్కారం "శాంతియుతంగా, చట్టబద్ధంగా" కొనసాగించవలెను. దానిని నిర్వహిస్తున్న సంస్థలపట్ల ప్రభుత్వానికి కేమీ అభ్యంతరం లేదని మలయా ప్రభుత్వ ప్రతినిధి ఒకాయన తెలియజేశారు.

దక్షిణాఫ్రికా జాతి వివక్షణ విధానాన్ని, తాము వ్యతిరేకిస్తున్నప్పటికీ, దక్షిణాఫ్రికా వస్తువులను బహిష్కరించాలని మలయా ప్రభుత్వం అనుకొనడం లేదని యీ ప్రతినిధిఅన్నారు.

దక్షిణాఫ్రికా వస్తువులను బహిష్కరించడానికి గురించిన ప్రతిపాదనను పరిశీలించడం కోసం కార్యవర్గం జనవరి 11వ తేదీన సమావేశమవుతుందని మలయా ట్రేడ్ కాంగ్రెసు ప్రకటించింది.

దక్షిణాఫ్రికానుంచి మలయా 1959 మొదటి ఆరుమాసాల కాలంలోనూ ఒక కోటి పదమూడు లక్షల మలయా డాలర్ల విలువకల వస్తువులను దిగుమతి చేసుకున్నట్లు అధికార సంఖ్యా వివరాలు సూచిస్తున్నాయి.

నీళ్లు కలిపిన పాలు అమ్మరాదని దీక్ష

—:x:—

రాజమండ్రి పాలవర్తకుల నిర్ణయం

రాజమండ్రి, జనవరి 8:—

రాజమండ్రి పాలు, పెరుగు వర్తకులసంఘం అధ్యక్షుడు శ్రీ బయ్యా సత్యం యీవిధంగా తెలియజేస్తున్నారు:

"ప్రజలకు నీళ్లు కలపకుండా మంచిరకం పాలు అందజేయాలనే సంకల్పంతో 1946 లో యీ సంఘం స్థాపించటం జరిగింది. నీళ్ల కలిపి అమ్మే పాలవర్తకులను మేము, మా సంఘం పట్టుకొని ఆనీళ్ల కలిపిన పాలను మేము వశపరచుకొని జీవకారుణ్య సంఘానికి ధర్మంగా యిచ్చివేస్తున్నాం. నీళ్లుకలిసిన పాలు ప్రజలకు అమ్మరాదని పాలువర్తకులకు హెచ్చరికచేయడం అయినది. నీళ్ల కలిసిన పాలు కొనకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము."

ఖమ్మంజిల్లాలో బకాయిలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఖమ్మంమెట్టు, జనవరి 10:—

ఖమ్మం జిల్లాలో తక్కావి అప్పులు, భూమి శిస్తు బకాయిలు జిల్లామొత్తంలో దాదాపు 26 లక్షల రూపాయలు వసూలు కావలసి యున్నదని, యిందులో కేవలం ఒక్క మధిర తాలూకాలోనే 14 లక్షలు వసూలు కావలసి యున్నదని అధికార పూర్వకంగా తెలియవచ్చినది. రివెన్యూ ఇన్‌స్పెక్టర్లు క్షణం తీరుబడిలేకుండా వసూలు విషయంలో నిమగ్నులై యున్నారని జిల్లా కలెక్టరు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో చెరుకుపంట

హైదరాబాద్, జనవరి 10:—

1959 నవంబరు అంతంవరకూ ఆంధ్రప్రదేశ్‌లో చెరుకు పంట, ఏవో కొద్ది ప్రాంతాలలో తప్ప, సంతృప్తికరంగానే ఉందని తెలుస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో చీపురుపల్లి, శ్రీకాకుళం, నరసన్నపేట తాలూకాలలోనూ విశాఖపట్నం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోనూ వర్షాలు తగినంతగా పడలేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో వర్షపాతం ఎక్కువైంది. వర్షాలు లేకపోవటంవల్ల విశాఖ జిల్లాలో నాట్లు ఆలస్యమైనాయి. నిజామాబాద్ జిల్లాలో నీరు నిలవటంవల్ల పంట దెబ్బతింది. విశాఖపట్నం, గోదావరి, మెదక్, నిజామాబాద్ జిల్లాలలో కోతలు సాగుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో యింకా ప్రారంభం కాలేదు.

హైదరాబాద్ కార్పొరేషన్:

బడ్జెటులో పన్నుల హెచ్చింపు

—:x:—

స్థాయీ సంఘం సిఫార్సులు

హైదరాబాదు, జనవరి 9—

సాలీనా రెండువేల రూపాయల రేటు విలువకు మించిఉండే ఇండ్లపై పన్నును నూటికి రెండుపంతులు పెంచాలనీ, మురుగు నీటి పారుదల వసతిఉన్న భవనాలకు సాలీనా రేటు విలువపై నూటికి ఒకపంతు చొప్పున పన్ను పెంచాలనీ, మోటారు, మోటారుసైకిల్ పన్ను కొద్దిగా పెంచాలనీ, కబేళాలో చంపబోయే గొర్రెలను, మేకలను పరీక్షచేసినందుకు పన్ను విధించాలనీ, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఆదాయ-వ్యయ అంచనాలకు సంబంధించిన స్థాయీసంఘం, ఈ నూతన పన్నులను విధించాలని సలహాయిచ్చింది.

ఈ స్థాయీసంఘ అధ్యక్షుడు శ్రీ కె. గోపాలరావు నేడు నామమాత్రపు మిగులు బడ్జెట్‌ను కార్పొరేషన్‌కు సమర్పించారు.

కమిషనర్ మొట్టమొదట బడ్జెట్ ప్రతిపాదనను తయారు చేశారు. కాని, దీనిప్రకారం ఆరులక్షల రూపాయలు లోటువస్తుంది. అయితే స్థాయీసంఘం ఆమోదించిన ప్రకారం రు 32388 ల నామమాత్రపు మిగులు కనిపిస్తుంది. స్థాయీసంఘం రూపొందించిన అంచనాల ప్రకారం, ప్రభుత్వగ్రాంటులు పోను, కార్పొరేషన్‌కు రు 1, 16, 19, 696 మొత్తపు ఆదాయం వస్తుంది. దీంట్లో రు 1, 15, 87, 358 వ్యయం.

ఆస్తిపన్ను హెచ్చించినందువల్ల రు 2.259 లక్షలు, మురుగునీటిపన్ను పెంచినందున రు 75,000 కార్పొరేషన్‌కు అదనపు ఆదాయం వస్తుంది.

సంవత్సరపు బడ్జెట్ రు 8. 59 లక్షల జమతో ప్రారంభ మవుతుంది. క్రిందటి సంవత్సరంతో పోల్చినాస్తే, ఆదాయం అయిదు లక్షలు తగ్గింది. రు 10. 28 లక్షల సాధారణ ప్రయోజనాలకు యివ్వే గ్రాంటు, మురుగునీటి పారుదల పనులక్రింద వచ్చే మిగాను లక్షల సాహాయ్యగ్రాంటు ప్రభుత్వం కోసివేయటానికి నిర్ణయించింది. కార్పొరేషన్ బడ్జెట్‌లో ఈ సంవత్సరం కలిగిన లోటుకు ఈ విషయాన్ని కారణంగా చూపెట్టారు.

కార్పొరేషన్ కమిషనర్, ఆదాయంలో కలిగిన లోటుకు వివిధ కారణాలు వివరించారు. పన్నులరేటు పెంచకుండానే ఆదాయం హెచ్చుకొనవచ్చునని పేర్కొన్నారు.

సికింద్రాబాదు, తదితర చోట్ల మార్కెట్లను కార్పొరేషను హైదరాబాదులో పన్నులను అనుకూలంగా ఉంచవలెనని కమిషనర్ పేర్కొన్నారు.

మార్గాలు పద్ధతులు

"1954 లో మురుగునీటి పారుదల విభాగాన్ని కార్పొరేషన్‌కు అప్పగించారు. దీని నిర్వహణకు సాలీనా దాదాపు అయిదు లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరు చేయటానికి ప్రభుత్వం అంగీకరించింది. అయితే సంవత్సరానికి ఈ గ్రాంటులో ఒక రూపాయలు తగ్గుతూ ఉంటుంది. ఇప్పుడు దీని నిర్వహణ బాధ్యత పూర్తిగా కార్పొరేషన్‌పైన పడింది. ఈ శాఖ నిర్వహణకు అదనపు పన్నులు వేసే మార్గాలను అన్వేషించవలసి వచ్చింది. అదనపు పన్నులను వేయనిచో ఇతర అత్యవసర కార్యక్రమాలకు ఖర్చుపెట్టే మొత్తాన్ని దీనికి వినియోగించవలసి వస్తుంది. మురుగునీటిని సాగుకు సరఫరాచేసే నందున వచ్చే ఆదాయంలో కొంత కార్పొరేషనుకు యివ్వవలసిందని ప్రభుత్వంతో ఆలోచనలు సాగుచున్నాయి. అది అలాఉంచి ముందుగా మురుగునీటి పారుదల పన్నును నూటికి ఒక వంతు పెంచవలసివచ్చింది.

"వృత్తిపన్ను పథకం క్రింద శాశ్వత సిబ్బందిని పెంచవలసి వచ్చింది. పార్కులకు, ఆటస్థలాలకు, అదనపు ప్రసూతి కేంద్రాలకు, పిల్లల సంక్షేమ కేంద్రాలకు, తలిపంద్రులు సమాచార పథకానికి, ప్రసారపద్ధతిని విస్తృతం చేసేందుకు నూతన యంత్రాన్ని కొనవలసి వచ్చినందుకు, ఇండ్లకు తిరిగి నంబర్లు వేసినందుకు అదనపుఖర్చు, అదనపు సిబ్బంది కావలసి వచ్చింది," అని బడ్జెట్ ప్రతిపాదనలను వివరిస్తూ కమిషనర్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటంతో నగరం అన్నివిధాల త్వరితగతిలో పెరుగుతూఉందన్నారు. పౌరనిర్వహణ ఖర్చులు పెరిగిపోతున్నాయ న్నారు.

నూతనపథకాలు

మూడవ ప్రణాళికలో అమలుపరచటానికి పదమూడుకోట్ల రూపాయల మేరకు పథకాలను కార్పొరేషన్ ఆమోదించింది. మురికిపేటలను బాగుచేయటానికి, (2. 91 కోట్లు) దుమ్ము లేని రోడ్ల నిర్మాణానికి (40 లక్షలు) నది అభివృద్ధి పథకానికి (70 లక్షలు) నగరంలోని వివిధ నాళాల అభివృద్ధికి (20 లక్షలు) తదితర అభివృద్ధి పథకాలకు పదమూడు కోట్ల రూపాయలను ఖర్చు పెట్టటానికి కార్పొరేషన్ ఆమోదించింది. నగరవాసుల జీవన ప్రమాణాన్ని ఎంతగానో అభివృద్ధి చేయుటానికి ఈ పథకాలను తయారు చేశారని కమిషనర్ బడ్జెట్ ప్రతిపాదనలో తెలియబరిచారు. ఈ ప్రతిపాదనల ప్రకారం కలిగే దాదాపు ఆరు లక్షల రూపాయల లోటును భర్తీచేయటానికి ప్రభుత్వంనుండి అప్పుతీసుకోవాలని కమిషనర్ సూచించారు.

ప్రభుత్వగ్రాంటులు

హైదరాబాదు నగరం ప్రధానంగా పారిశ్రామిక ప్రాంతంకాదని, చాలామంది నగరవాసులు ప్రభుత్వోద్యోగులో, లేకచిన్న వర్తకులో అని స్థాయీసంఘ అధ్యక్షుడు శ్రీ కె. గోపాలరావు చెప్పారు. కాబట్టి పన్నులవల్ల వచ్చేఆదాయం మితంగా ఉంటుందన్నారు. అందువల్ల పెరిగి పోతున్న ఖర్చును భరించటానికి ప్రభుత్వం విరివిగా గ్రాంటులను మంజూరు చేయాలన్నారు.

వచ్చే సంవత్సరంనుంచి పదిహేనున్నర లక్షల రూపాయల మేరకు ప్రభుత్వ గ్రాంటులను తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించినందుకు విచారాన్ని వెలిబుచ్చారు. పన్నులవల్లగాక ఇతర రకాల వచ్చే ఆదాయాన్ని కార్పొరేషన్‌కు కేటాయించడానికి కూడా ప్రభుత్వం నిరాకరించిందన్నారు. యీ నిరాకరణ పన్నుల విచారణ సంఘ సిఫార్సులకు వ్యతిరేక మన్నారు. మోటారు కార్లపై పన్ను సర్‌చార్జిలో కొంత భాగాన్ని కేటాయించవలసి ప్రభుత్వాన్ని కోరాలనుకుంటున్నామని శ్రీ గోపాలరావు చెప్పారు.

కార్పొరేషన్‌కు చెందిన వివిధ కబేళాలలో చంపే మేక లేక గొర్రె ఒకటికి ఆరు నయాపైసల చొప్పున పన్ను విధించాలని స్థాయీ సంఘం సూచించింది. దీనివలన కార్పొరేషనుకు సాలీనా ఇరవైఅయిదు వేల రూపాయలు అదనపు ఆదాయం వస్తుంది.

నగర పరిహద్దులలోని బస్సు సర్వీసులను, విద్యుచ్ఛక్తి శాఖను, నీటి సరఫరా మొదలగువాటిని కార్పొరేషన్‌కు అప్పగించవలసిందని కోరగా ప్రభుత్వం అంగీకరించలేదని అధ్యక్షుడు చెప్పాడు.

ఈ శాఖలన్నిటినీ వ్యాపార సరళిలో నడపటానికి కార్పొరేషన్ సిద్ధంగా ఉందని శ్రీ గోపాలరావు చెప్పారు. బొంబాయివంటి నగరాలలో వీటిని కార్పొరేషన్ నడుపుతుందన్నారు.

బడ్జెట్టులో సూచించిన అంచనాం ప్రకారం, రు. 6,51,600 లు అదనపు ఆదాయం కార్పొరేషన్‌కు రాగలవన్నారు. కార్పొరేషన్ కట్టిన దుకాణాలు నగరంలో చాలా ఖాళీగా ఉన్నాయని దీనికి కారణాలను జాగ్రత్తగా తెలుసుకోవాలని ఇది ఇలా ఉండగా కొత్త మార్కెట్ల నిర్మాణానికి కొంత మొత్తాన్ని, కేటాయించారు గనుక వీటిలో దుకాణాలు ఖాళీగా ఉండకుండా ఉండేటట్లు నిర్మాణం జరగాలన్నారు. కార్పొరేషన్ ఆదాయాన్నిపెంచే ఇతర మార్గాలను గూర్చి, నగరవాసుల సౌకర్యాలను పెంపొందించే పద్ధతులను గూర్చి అధ్యక్షుడు బడ్జెట్ ప్రతిపాదనలో సూచించారు.

పాలసరఫరా

నగరవాసులకు, పాలను సరఫరాచేసే పథకం ఇప్పుడు విచారణలో ఉందని శ్రీ గోపాలరావు చెప్పారు. యీ పథకాన్ని రెండు ఘట్టాలలో అమలు పరచాలనుకుంటున్నారు. ముందుగా పాలకేంద్రాలను ఏర్పాటు చేసి ఇచట పాలను అమ్ముకునే వారికి లైసెన్సులు ఇస్తారని లేక పాలఉత్పత్తి కేంద్రాన్ని కార్పొరేషన్ నడుపుతుందని శ్రీ గోపాలరావు చెప్పారు. దీనికిగాను లాంఛనప్రాయంగా నూరు రూపాయలను మాత్రం బడ్జెట్‌లో కేటాయించారని, యీ పథకానికి తుదిమెరుగులు దిద్దువారని,ఆదరణలో పెట్టబోయేముందు అవసరమైన చర్యలు తీసుకుంటారని అధ్యక్షుడు చెప్పారు.

'కార్యదీక్ష, నిర్భయత్వం, ధర్మనిష్ఠ ప్రజలు అలవరచుకోవాలి'

—:x:—

సరిహద్దు ప్రమాద పరిస్థితుల దృష్ట్యా అస్సాం ప్రజలకు ప్రధాని హెచ్చరిక

—:x:—

ఉమియాన్ నదిపై జలవిద్యుత్పథక నిర్మాణానికి శంకుస్థాపన

గౌహతి, జనవరి 9:—

ప్రధాని నెహ్రూ షిల్లాంగుదగ్గర బారాపానిలో ఈరోజున మాట్లాడుతూ, ఇటీవల చాల క్లిష్టదశలో ఉంటూవచ్చిన అస్సాం - పాకిస్తాన్ సరిహద్దు పరిస్థితులిప్పుడు ప్రశాంతంగా ఉన్నాయనీ. అలాగే చీనా టిబెట్టులతో అస్సాముకుగల సరిహద్దు పరిస్థితులు కూడా కుదుటపడగలవని తా నాశిస్తున్నాననీ అన్నారు.

అస్సాం రాజధానికి పదిమైళ్ళ దూరాన ఉమియాన్ నదిపై జలవిద్యుత్పథకానికి ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో శ్రీ నెహ్రూ పైమాట అన్నారు. రు. 7.5 లక్షలు ఖర్చయ్యే ఈ పథకం 1960 లో పూర్తి కాగలదని అంచనా.

రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణ మీనన్‌తో సహా శ్రీ నెహ్రూ ఈరోజు అపరాహ్ణం ఇక్కడికి వచ్చారు.

అస్సాములో మూడురోజులున్నారు. అవిగాక, అది దేశానికి సరిహద్దురాష్ట్రం. అస్సాము ప్రాముఖ్యం ఈ రెండింటినిబట్టే ఏర్పడుతున్నది అన్నారు శ్రీ నెహ్రూ.

ఈ ప్రాంతంలో తలయెత్తిన ఇప్పటి ఉపద్రవ పరిస్థితులను గూర్చి ప్రస్తావిస్తూ, ఈ సందర్భంలో ప్రజలు మంచి కట్టుబాటుతో చాల నిబ్బరంగా కష్టించి పనిచేయవలసివుంటుందనీ, తమలో తాము తగవులాడుకోడం మానాలనీ అన్నారు. కార్యదీక్ష, నిర్భయత్వం, ధర్మనిష్ఠ ఈ మూడులక్షణాలూ ప్రతివారికీ అలవడాలన్నారు.

ఈ ప్రాంతంలో రహదారులు నిర్మించి వార్తా సౌకర్యాలు వృద్ధిపొందవలసిన ఆవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు.

మిత్రదేశాలవారు మనకు ఋణసౌకర్యాలు వగైరా కల్పించి తోడ్పడే అవకాశాలున్నమాట నిజమేనని, అభివృద్ధిని కాంక్షించే జాతి ఎప్పుడూ పరసహాయంమీదనే ఆధారపడగూడదు అనిఆయన హెచ్చరిక.

"భారతదేశం శాంతి విధానానికి కట్టుబడివున్నమాట నిజమే. కాని, దానినిబట్టి, ప్రమాదపరిస్థితి ముందు మనం పారిపోతామని అర్థంచేసుకోరాదు. ఎట్టిత్యాగానికైనా సిద్ధమై ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనితీరుతామనిపై నిదర్శనాలు రక్షణ బాధ్యత వహించేమాటనిజమే. కాని, ప్రజలే ముఖ్యంగా జాతి ధైర్యస్థైర్యాలను కాపాడుకుంటూ రావలసినవారు" అన్నారు శ్రీ నెహ్రూ. ప్రాంతీయ సైన్యంలో ప్రజలు విరివిగా చేరి, శిక్షణ పొందుతూ, క్షాత్రగుణం సంపాదించడానికి కృషి చెయ్యాలన్నారు.

శ్రీ నెహ్రూ జలవిద్యుత్పథక నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం చూడడానికై, వడవడ వణకించే చలిని సైతం లక్ష్యపెట్టక, జనులు తండోపతండాలుగా విచ్చేశారు. విషమపరిస్థితినైనా ఎదుర్కోడానికి అస్సాం ప్రజలు సిద్ధపడివున్నారని శ్రీ నెహ్రూకు హామీ యిచ్చారు. అస్సాం ముఖ్యమంత్రి శ్రీ విమలప్రసాద్ ఛాలిహా. పరిశ్రమల స్థాపనద్వారా అస్సాం సర్వతోముఖాభివృద్ధికి ఇప్పటి జలవిద్యుత్పథకం ఎంతో తోడ్పడగలదని అన్నారాయన.

న్యూఢిల్లీనుంచి శ్రీ నెహ్రూమొదట వైకౌంట్లు విమానంలో తేజపూరు విమానాశ్రయానికి వచ్చి, అక్కడనుంచి డకోటా విమానంలో బోర్జా విమానాశ్రయానికి వచ్చారు. బోర్జా విమానాశ్రయంలో "వైకౌంట్లు దిగడానికి సౌకర్యాలు లేనందున ఇలా చేయవలసివచ్చింది. విమానం దిగుతూవుంటే గవర్నరు జనరల్ శ్రీ నగేష్, ముఖ్యమంత్రి శ్రీ ఆర్. పి. ఛాలిహా, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శివనాథశర్మ వారికి స్వాగతం చెప్పారు.

అనంతరం అస్సాం హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ సి. పి. సిన్హా ప్రభృతులు శ్రీ నెహ్రూకు పరిచయం చేయబడ్డారు.

బారాపానిలో జరిగిన శంకుస్థాపనోత్సవానంతరం శ్రీ నెహ్రూ సాయంకాలం 7 గంటలకు తిరిగి షిల్లాంగు చేరుకొని, సివిల్, మిలిటరీ అధికారులు పెక్కుండతో సంప్రదింపులు జరిపారు. అస్సాం సరిహద్దు పరిస్థితి ముఖ్యంగా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ కూడా ఈ చర్చలో పాల్గొన్నారు.

పార్టీ నాయకత్వానికి శ్రీ సంజీవయ్య ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

నిరసిస్తాననీ, శాసనసభ నియోజక వర్గానికి మరొక అభ్యర్థిని ఎన్నుకోవలసి వుంటుందని తాను కొందరు మిత్రులకు గత సంవత్సరమే చెప్పినట్లు శ్రీ సంజీవరెడ్డిగారు తెలియజేశారు. తలవని తలంపుగా తానిప్పుడు, కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నుకోబడటం జరిగిందన్నారు. రాష్ట్ర రాజకీయాలలో తాను తిరిగి ప్రవేశించవలదంటంలేదని మరొకసారి స్పష్టీకరించదలచానని ఆయన అన్నారు.

పార్టీ నాయకత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి అవసరమైన లక్షణాలన్నీ శ్రీ సంజీవయ్యలో వున్నాయని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఆయన పరిపాలన స్వీకరించిన తరువాత, ఎనిమిది సంవత్సరాలు మంత్రిపదవి వహిస్తించి యున్నందున కలిగిన అనుభవం, ఆయనకు మిక్కిలి ప్రయోజనకరం కాగలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శాసనసభ పార్టీ సభ్యుల సహకారంమాత్రమే గాక, యావత్తు రాష్ట్ర ప్రజల సహకారం లేకుండా ఏ నాయకుడు తన బాధ్యతలను తృప్తికరంగా నిర్వర్తించలేడు అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఆయన నూతన బాధ్యతలో పార్టీ సభ్యులందరూ సహకరించగలరని శ్రీ రెడ్డిగారు ఆశించారు.

గత కొద్ది సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని శ్రీ రెడ్డిగారు పేర్కొని, ఇంతవరకు తలపెట్టబడిన శ్రీశైలం ప్రాజెక్టు, పోచంపాడు నీటిపారుదల పథకం, ఎరువుల ఫ్యాక్టరీ, ఔషధాల ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభింపబడి పూర్తికాగలవని అన్నారు.

శ్రీ సంజీవయ్య, అభినందనలకు కృతజ్ఞత తెలియజేస్తూ, ఈ ఎన్నికను ఏకగ్రీవంగా, అపూర్వ విషయంజేసిన సౌహార్ద్ర వాతావరణంతో సాధించగలిగినందుకు బాధ్యత అంతా శ్రీ సంజీవరెడ్డిదే నన్నారు.

శ్రీసంజీవయ్య మిక్కిలి ఆవేశంతో మాట్లాడుతూ, తాను పిన్నవయస్కుడననీ, తన బాధ్యతను తృప్తికరంగా నిర్వర్తించేందుకు అందరి సహకారం, ఆశీర్వచనాలు అవసరమనీ అన్నారు. అందరు అటువంటి సహకారాన్ని సమృద్ధిగా అందజేయగలరని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

పరిపాలనలో శ్రీ సంజీవరెడ్డి నెలకొల్పిన ఉన్నత సంప్రదాయాలను కాపాడేందుకు తాను నిర్విరామకృషి చేస్తానని కూడా ఆయన అన్నారు. తాను ఏమి చేయదలచినా, దేశ ప్రజానీకం శ్రేయస్సు దృష్ట్యానే చేస్తానని అన్నారు.

అంతకుముందు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ మేనుల కూర్మయ్య, శ్రీమతి అమ్మన్న రాజాలు శ్రీ సంజీవయ్యను ప్రశంసిస్తూ అభినందించారు.

శ్రీ సంజీవయ్య మంత్రిగా తమకున్న బుద్ధికుశలతలతోను ఎనిమిది సంవత్సరాల అనుభవంతోను శ్రీ సంజీవరెడ్డి నిరసిస్తున్న పదవిని అధిష్ఠించేందుకు అర్హతను గలిగియున్నారని సభ్యులు భావించారు.

శ్రీ సంజీవయ్య సమావేశం ప్రాంగణం నుండి బయటకు రాగానే అక్కడ వేచియున్న అసంఖ్యాక ప్రజానీకంచే చుట్టు ముట్టబడింది హర్షధ్వానాలు చేశారు. వివిధ సంస్థల తరఫున, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధించబడిన వివిధ ట్రేడ్‌యూనియన్ల తరఫున ఆయనను పుష్పమాలాలంకృతులను జేసి, ఆనందోత్సాహాలను వెల్లడించారు.

ఆతరువాత శ్రీ సంజీవయ్య రాజభవన్‌కు వెళ్ళి గవర్నరు శ్రీ భీమసేన్ సచార్‌ను కలుసుకున్నారు.

మధిరలో హర్తాళ్

మధిర, జనవరి 10 :—

కేంద్ర వర్తక సంఘం ఆదేశాను సారం నిన్న మధిరలో పూర్తి హర్తాళ్ జరిగింది. వ్యాపారమంతా స్తంభించి పోయింది. సాయంత్రం వ్యాపారస్థులు శ్రీ పున్నఖండం పురుషోత్తమగుప్తగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో అమ్మకంపన్ను వ్యాపారాభివృద్ధికి ఆటంకమైనందున నిబంధనలను సడలింప వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

భీమునిపట్నం పోలింగు తేది

హైదరాబాదు, జనవరి 9 :—

భీమునిపట్నం నియోజకవర్గంలో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉప ఎన్నికల పోలింగు జనవరి 28 గురువారంనాడు జరుగుతుంది.

జంటనగరాల వార్తలు

హైదరాబాదు, జనవరి 9 :—

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, ఆదిలాబాదు జిల్లా కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారి (ఐ. ఏ. ఎస్.) తో కలసి గురువారం నాడు లక్సెట్టిపేటను సందర్శించారు. తాము ప్రజాస్వామిక వికేంద్రీకరణ ప్రథమదశలో వుండగా గవర్నరు సందర్శించటం ప్రోత్సాహకరంగా వుందని లక్సెట్టిపేట పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. కృష్ణారావు తన స్వాగతోపన్యాసంలో అన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి సహాయంతో సమితి సాధించిన అభివృద్ధినికూడా ఆయన పేర్కొన్నారు. శ్రీ సచార్ ప్రసంగిస్తూ సమితి కృషిని ప్రశంసించారు. ప్రజాస్వామిక వికేంద్రీకరణ ఆవశ్యకతను ఉద్ఘాటించారు.

శ్రీయుతులు అరిఫ్‌ఖాన్, ఎం. ఎల్. సి. పీతాంబరరావు ఎం. ఎల్. ఏ. ఖానాపూర్ పంచాయితీ సమితి అధ్యక్షుడు నాగేశ్‌రెడ్డి యితర ఉద్యోగులు, ఉద్యోగేతరులు సభకు హాజరయ్యారు.

సహకార విద్యాబోధకుల సమావేశం

తెలంగాణ సహకార విద్యా బోధకుల ప్రథమ సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంలో హైదరాబాదు కేంద్ర సహకార సంఘ అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్నారీ, సహకార సంఘ సభ్యులకూ పంచాయితీ దార్లకు యితరులకూ శిక్షణ, విద్యగరపే సమయంలో ఎంతో శ్రద్ధ,ఉత్సాహం ప్రదర్శించాలని ఉద్బోధించారు. సహకార ఉద్యమభావాలను ప్రజలలో పెంపొందించాలనీ, బోధకులకు వుండే కష్టనష్టాలను సాధ్యమైనంత వరకు సంఘం పరిష్కరించగలదని హామీయిచ్చారు.

హైదరాబాదు కేంద్ర సహకార సంఘం ఆవరణలో జరిగిన యీ సమావేశానికి తెలంగాణా ప్రాంతానికి చెందిన సహకార విద్యాబోధకులందరూ హాజరయ్యారు.

పంచాయితీదార్ల శిక్షణ పథకంలో కొత్త విధానాన్ని ఎలాప్రవేశపెట్టాలీ అన్నవిషయాన్ని కూడా చర్చించారు. డిప్యూటీ రిజిష్ట్రారు శ్రీ కె. వి. బసవరామ చౌదరి వందన సమర్పణం చేశారు.

సిలార్ మియగూడ పాఠశాల భవనం శంకుస్థాపన

గత బుధవారం 6 వ తేదీన, నల్గొండ జిల్లాకుచెందిన సిలార్‌మియగూడ గ్రామంలో పాఠశాల భవనానికి నల్గొండజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. విద్యావశ్యకతను గురించి ఆయన ప్రస్తావించారు. ఈ గ్రామం ఆ బ్లాకు అంతటికీ ఆదర్శప్రాయం కావాలన్నారు.

పంచాయితీ సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనరసింహారావు వందన సమర్పణం చేశారు.

ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

జిల్లా పరిపాలనా వ్యవహారాల సమన్వయ సంఘ సమావేశానికి నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణ్‌కుమార్, ఐ. ఏ. ఎస్. 6వ తేదీ బుధవారం అధ్యక్షత వహించారు.

ఇంతవరకూ విస్తమొత్తాల పొదుపుపథకం క్రింద 7 లక్షల 30 వేల రూపాయలు సేకరింపబడిందని ఆయన తెలియ జేశారు.

నల్గొండ పోలీసు సూపరింటెండెంటు శ్రీ డబ్ల్యు. సుబ్బారావు రైఫిల్ క్లబ్బు వివరాలను వివరించి అందరూ సభ్యులుగా చేరవలసిందని కోరారు.

జనవరి 20 నుంచి ఫిబ్రవరి 20 వరకూ జిల్లాకేంద్రంలో నేత్రచికిత్సా శిబిరాన్ని తెరుస్తున్నారని, సరోజినీదేవి ఆస్పత్రినుంచి ఒక శస్త్రవైద్యుడూ, కొంతసహాయక బృందం వస్తారనీ, ఉచిత నేత్రశస్త్రచికిత్స చేస్తారనీ, జిల్లావైద్య అధికారి శ్రీ కృష్ణమూర్తి చెప్పారు. ఈ పథకాన్ని గురించి ప్రచారం చెయ్యాలనీ, ఫలితంగా చాలామంది ఉచిత నేత్ర చికిత్సలు పొందటానికి అవకాశం వుంటుందని కలెక్టరు ఉద్యోగులకు చెప్పారు.

నగరం సరిహద్దులోని శాసనసభ నియోజక వర్గాల ఓటర్ల పట్టికను, 1960 సంవత్సరానికి గానూ, హైదరాబాద్ పురపాలక సంఘం పునఃపరిశీలిస్తుంది.

* * *

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలోని అంగళ్లను, హైదరాబాద్ అంగళ్ళ చట్టంలోని కొన్ని నిబంధనల నుంచి, వారపు శెలవు చట్టం నుంచి కొన్ని షరతులపై రాష్ట్ర ప్రభుత్వం మినహాయించింది.

* * *

విదురదేశాల ఖయిదీల సహాయ సంఘనిర్వాహక సాధారణ కార్యదర్శి శ్రీ సి. వి. రజిపాయా, అమెరికాలోని అంతర్జాతీయ ఖయిదీల సహాయ సంఘం డైరెక్టరుగా ఎన్నికయ్యారు. పదవీకాలం 2 సంవత్సరాలు.

* * *

భారత ప్రభుత్వ రక్షణ శాఖ జాతీయ విద్యార్థి సైనిక దళం డైరెక్టరేట్ ఆధ్వర్యాన రెండు సహాయ కార్మిక, సాంఘిక సేవా శిబిరాలు విశాఖపట్టణం జిల్లా మర్రిపాలెంలోనూ

ఆసియా దూరప్రాచ్య ఆర్థికాభివృద్ధి సంఘం

కరాచీ సమావేశం ఫిబ్రవరి 17 న ప్రారంభం

కరాచీ, జనవరి 8:—

ఆసియా, దూరప్రాచ్య ఆర్థికాభివృద్ధి సంఘ సమావేశానికి గాను ఇక్కడ ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. కరాచీలో ఇంత వరకు అంతర్జాతీయ సమావేశాలలో కెల్లా ఇది పెద్దది కాగలదు.

అమెరికా, బ్రిటన్ సోవియట్ యూనియన్, చైనాలతో సహా 26 దేశాల ప్రతినిధులు రెండువందల యాభైమంది ఈసమావేశానికి హాజరవుతారు.

ఫిబ్రవరి 17 న ప్రారంభమయ్యే ఈ సమావేశంలో ఆసియా, దూరప్రాచ్యం పరిస్థితిపైన చర్చ జరుగుతుంది. ఈ సమావేశపు తాత్కాలిక కార్యక్రమావళి ఇప్పటికే చేరింది.

రవాణా, పరిశ్రమలు, సహజ సంపదలతో సహా వివిధ విషయాల పరిశీలనకుగాను అది ఏర్పాటుచేసిన ఉపసంఘాల నివేదికలను కూడా ఈ సమావేశంవారు చర్చిస్తారు.

ఆసియా, దూరప్రాచ్య ఆర్థికాభివృద్ధి సంఘపు గత సమావేశం 1959 మార్చి మాసంలో బ్రాడ్ బీచ్ (ఆస్ట్రేలియా)లో జరిగింది.

అంగారక, శుక్రగ్రహాలకు త్వరలోరష్యా రాకెట్లు

మాస్కో, జనవరి 8—

అంగారక, శుక్ర గ్రహాలకు కొత్త రష్యా రాకెట్ ప్రయోగాలు జరుగుతాయని మాస్కో వేధశాల డైరెక్టర్ డాక్టర్ విక్టర్ బాజికిన్ తెలియజేశారు. అయితే, చంద్రుని అర్ధరిని ఫోటోలు తీసిన మాదిరి శక్తిమంతమైన రాకెట్ అంగారకుని చేరడానికి 282 రోజులదాకా పడుతుంది. అందువల్ల, అటువంటి మహోద్దేశ శక్తి కలిగివుండే మాదిరి రాకెట్ తయారు చేయవలసివుంది.

బలమైన స్పుట్నిక్‌లు రోదసిలోనికి మానవుని తీసుకుపోవాలంటే, అవి గట్టి కవచంకల్గిన గోళాలుగావుండితీరవలసిన పనిలేదని డాక్టర్ బాజికిన్ అన్నారు. ఇటువంటి గోళాలను తీసుకుపోయేరాకెట్ల పరీక్ష త్వరలోపసిఫిక్‌లో జరగబోతున్నది.

పసిఫిక్ పరీక్షలకు, మానవుని రోదసీ యాత్రకుగల సంబంధాన్ని గురించి మాట్లాడడానికి ఇతర సోవియట్ శాస్త్రజ్ఞులు నిరాకరించారు.

గజ్వేలులో గజదొంగ

హైదరాబాద్, జనవరి 9:—

గత 5వ తేదీ రాత్రి మెదక్ జిల్లా గజ్వేల్లులో ఒక వర్తకుని ఇంట ఆచోకి తెలియనివాడుగుడు ప్రవేశించి 1600 రూపాయలు దొంగిలించుకుపోయాడు. కిటికీచువ్వలు పీకేసి ఇంటిలో దొరబడ్డాడు. 380వ సెక్షను క్రింద కేసును నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తులు ప్రారంభించారు.

సింగనూరులో దొంగతనం

హైదరాబాద్, జనవరి 9:—

విశాఖపట్టణం జిల్లా సింగనూరులో శ్రీ అక్కారుతి వెంకటరత్నం యింటిలో జనవరి 1 వ తేదీన కొంతమంది దుండగులు ప్రవేశించి 4,225 రూపాయలు దొంగిలించుకపోయారు. యీ విషయాన్ని గురించి దర్యాప్తు చేస్తున్న పోలీసులు, శ్రీ వెంకటరత్నం కుమారుడు నారాయణరావునీ, యింకొక వ్యక్తినీ, అనుమానిస్తున్నారు. 380, 454 సెక్షనుల క్రింద యీ కేసు నమోదు చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ భూమి తనఖా బ్యాంకు బిల్లు

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం జనవరి 3 బుధవారంనాడు శ్రీ కె. అచ్యుతరెడ్డి అధ్యక్షతన సమావేశ మయింది. 1959 ఆంధ్ర సహకార కేంద్ర భూమితనఖా బ్యాంకు (పునర్వ్యవస్థీకరణ) బిల్లును, శాసనసభ ప్రాంతీయ సంఘానికి అంపకేసింది. దీని విషయమై ఆలోచించి, నివేదికను సిద్ధంచేయ వలసిందిగా ప్రాంతీయసంఘం, ఉపసంఘానికి అప్ప చెప్పింది. తదుపరి సమావేశం నిరవధికంగా వాయిదా పడింది.

నరసాపురం జిల్లాలోని ఎస్పుకునాకురులోనూ 12, 30 తారీఖులలో స్థాపితమవుతాయి. శిక్షణ పొందుతున్న విద్యార్థులు రోడ్ల నిర్మాణంలో పాల్గొంటారు.

మిత్రద్రోహం

సికింద్రాబాద్ వర్తకుడు శ్రీ మహాదేవరావు దుకాణంలో 13,550 రూపాయలు కాజేసిన గోపాలదాసు కోసం నగరంలోని పోలీసులు గాలిస్తున్నారు. గోపాలదాసు మహాదేవదాసు దుకాణంలో భాగస్వామిగా పనిచేస్తున్నాడు. బ్యాంకులో జమకట్టడానికని యిచ్చిన 13,550 రూపాయల మొత్తం తీసుకొని పరారీ అయాడు. 408 సెక్షను క్రింద మహంకాళిపోలీసు స్టేషనులో యీ కేసు నమోదు అయింది. దర్యాప్తు జరుగుతోంది.

గృహనిర్మాణమంత్రికి రాయబారం

కేంద్ర సహకార సంఘం ఆధ్వర్యాన యీ మధ్య జరిగిన గృహ నిర్మాణ సహకార సంఘాల మహాసభలో సూచించబడిన అంశాలను తప్పక ఆలోచిస్తామని, నగరంలోని గృహ నిర్మాణ సంఘాల తరఫున యీ వుదయం జరిగిన రాయబారంతో, సహకార, గృహనిర్మాణ శాఖల మంత్రి శ్రీ మెహదీ నవాజ్‌జంగ్ హామీయిచ్చారు.

హైదరాబాదు కేంద్ర సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ మహదేవరావు అన్వారీ, సుల్తాన్ బజార్ సహకార గృహనిర్మాణ సంఘ అధ్యక్షుడు ఎం. ఎల్. ఏ అయిన శ్రీ వాసుదేవనాయక్, శ్రీయుతులు హెచ్. హనుమంతరావు కే. రామారావు మున్నగువారితో యీ రాయబారం నడిచింది.

భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఉత్పత్తి

భోపాల్ ఫ్యాక్టరీలో జులైలో ప్రారంభం

భోపాల్, జనవరి 9 :—

భోపాల్ సమీపాన నిర్మిస్తున్న భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో-భారతదేశంలో యీ మాదిరి యంత్రాగారం ఇదే మొదటిది- ఈ సంవత్సరం జులైలో ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

ఈ విషయాన్ని నేడు యిక్కడ ఫ్యాక్టరీ మేనేజింగు డైరెక్టర్ శ్రీ ఎస్. సారంగపాణి పత్రికా విలేఖరుల సమావేశంలో వెల్లడిస్తూ, ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి దాదాపు 20కోట్ల రూపాయల సొమ్ము ఖర్చుకాగలదని తొలి అంచనాలువేయగా ఇప్పుడు ఖర్చు 48 కోట్ల రూపాయలవరకు పెరగగలదని అంచనాలు వేస్తున్నారని తెలియజేశారు.

ఈ యంత్రాగారం ఉత్పత్తి ప్రమాణాన్ని సాలుకు 25 కోట్ల రూపాయలవరకు పెంచడానికి భారత ప్రభుత్వం సమ్మతించిందనీ, ఆదిలో 6.25 కోట్ల రూపాయల విలువగల పరికరాలను మాత్రమే ఉత్పత్తి చేయడానికి వీలుగా కార్యక్రమాలు సిద్ధంచేసినారని ఆయన వెల్లడించారు.

దేశ సత్వర పారిశ్రామికీకరణ ఫలితంగా భారీ విద్యుత్పరికరాలకు నానాటికీ గిరాకీ హెచ్చుతున్నందున ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆదిలో అనుకున్నట్టు మూడు దశలలో జరపడానికి బదులు ఒకేసారి నిర్మించడానికి నిశ్చయించినామని శ్రీ సారంగపాణి తెలిపారు.

ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రమాణాన్ని క్రమంగా సాలుకు 50 కోట్ల రూపాయలవరకు హెచ్చించవచ్చుననీ, అప్పుడు ఫ్యాక్టరీలో దాదాపు 33 వేల మంది కార్మికులు పనిచేయగలరనీ ఆయన తెలియజేశారు.

1958 లో 26 కోట్ల రూపాయల విలువగల భారీ విద్యుత్పరికరాలు దిగుమతి చేసుకున్నట్టు అంచనాలువేసినారనీ, తృతీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి అవి 80 కోట్ల రూపాయలవరకు పెరగగలవని భావిస్తున్నారనీ, ఈ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని భోపాల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రమాణాన్ని హెచ్చించడానికి నిశ్చయించినామనీ, ఇట్టి ఫ్యాక్టరీలు ఒకటిరెండుకూడ దేశంలో త్వరలోనే స్థాపించే ఉద్దేశంకలదనీ శ్రీ సారంగపాణి వెల్లడించారు.

1954 లో సిద్ధంచేసిన అంచనాల ప్రాతిపదికపై భోపాల్ ప్రాజెక్టును మంజూరుచేసినారనీ, అయితే దేశ సత్వర పారిశ్రామికీకరణ దృష్ట్యా తృతీయ ప్రణాళిక అవసరాలను నెరవేర్చడానికి ఈ ఫ్యాక్టరీ అంచనాలను తిరిగి సవరించడం జరిగిందనీ ఆయన వివరించారు.

వచ్చే జులైలో ప్రథమంగా ట్రాన్సుఫార్మర్లు, స్విచ్‌గేర్ల ఉత్పత్తి ప్రారంభం కాగలదనీ, 1964 నాటికో, 1965 నాటికో భక్రానంగల్‌కు వాటర్ వర్‌పై మిలను సప్లయిచేయడం సాధ్యంకాగలదనీ, రైల్వేలకు కావలసిన ఎలెక్ట్రికల్ ట్రాక్షన్ మోటార్ల సప్లయిలు కూడ వీలైనంత త్వరలోనే ప్రారంభించవచ్చుననీ, తృతీయ పంచవర్ష ప్రణాళికపూర్తి అయ్యేనాటికి ఈ ఫ్యాక్టరీలో దాదాపు అన్ని పరికరాల ఉత్పత్తి ప్రారంభం కాగలదనీ శ్రీ సారంగపాణి పేర్కొన్నారు.

బ్రిటన్‌లో 80 మంది ఇంజనీర్లు, 70మంది జూనియర్ సూపర్‌వైజర్లు శిక్షణ పొందుతున్నారనీ, త్వరలోనే 80 మంది ఇంజనీరు పైగా జూనియర్ సూపర్‌వైజర్లు శిక్షణ పొందడానికి వెళ్లనున్నారనీ, ఈ ఫ్యాక్టరీవద్ద స్థాపించిన వర్క్‌షాప్‌లో 2,700 మందికి పైగా వివిధ రకాల శిల్పులు శిక్షణ పొందుతున్నారనీ శ్రీ సారంగపాణి తెలియజేశారు.

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తణుకులో ఈమధ్య మందుల ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసిన దృశ్యం.

పశ్చిమదేశాలలో స్వస్తిక చిహ్నాలు

ఇజ్వెస్తియా వ్యాఖ్య

మాస్కో, జనవరి 9:—

పశ్చిమ దేశాలలో నేడు స్వస్తిక చిహ్నాలు చిత్రిస్తున్న "ఎస్. ఎస్. ఠగ్గులు, వారివలె ఆలోచించేవారే" రేపు అణ్వస్త్రంతో కూడిన రాకెట్లతో "ఆ స్వస్తికకు యీరూపును వాడిగా చేయాలని ప్రయత్నిస్తారు" అని సోవియట్ ప్రభుత్వవార్తా పత్రిక "ఇజ్వెస్తియా" వ్రాసింది.

"రాజకీయ తప్పిదాలను గురించి అప్పుడు మాట్లాడడానికి సమయం మించిపోతుంది. ఒకే ఒక పర్యాయం—తూర్పుదిశను—మాత్రమే నాజీలు పురోగమించగలవని ఆత్మసంతృప్తి పొందబోవడం అప్పుడు వెర్రిపని కూడా అవుతుంది" అని ఆ వార్తాపత్రిక వ్యాఖ్యానించింది.

యుద్ధంనాటినుంచీ పశ్చిమ దేశాలు అవలంబిస్తున్న "బుద్ధిహీనమైన, ప్రమాదకర విధానాల" ఫలితమని,దూరదృష్టి లోపించి ఫాసిస్టు అవశేషాలను తుడిచిపెట్టడానికి నిరాకరించిన ఫలితమనీ ఈ పత్రిక వ్రాసింది.

యూదు వ్యతిరేక చర్యలు

ఇజ్రాయేల్ కలవరపాటు

లండన్, జనవరి 9:—

ఇటీవల ప్రబలుతున్న యూదు వ్యతిరేకోద్యమాలపట్ల ఆందోళనను వెలిబుచ్చుతూ ఇజ్రాయేల్ ఇటీవల పంపిన పత్రాన్ని బ్రిటిష్ విదేశ కార్యాలయం పరిశీలిస్తున్నట్లు ఇక్కడి అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

[illegible] (యూదు వ్యతిరేక) చర్యల ఫలితంగా ఇజ్రాయేల్‌లోని ప్రజలు విపరీతంగా కలతచెంది వున్నట్లు [illegible]'' పత్రాల నందజేయవలసిందని [illegible] సంఘటనలు జరిగిన దేశాలలోని ఇజ్రాయేలు [illegible] రాయబారులకు ఆదేశాలు పంపినట్లు విదేశ [illegible] ప్రకటించింది.

పాకిస్తానులో ప్రాథమిక విద్య

విద్యాసంఘసూచనలకు ప్రభుత్వామోదం

రావల్పిండి, జనవరి 9:—

దేశమంతటా నిర్బంధ ప్రాథమిక విద్యాబోధన ఇతులు జరగాలంటూ చేసిన విద్యాసంఘ సిఫారసులను తాను ఆమోదించినట్లు పాకిస్తాను ప్రభుత్వం నేడు ప్రకటించింది.

పదిహేను సంవత్సరాలపాటు అమలుజరిగే కార్యక్రమమిది. మొదటిపది సంవత్సరాల్లోపుట్టం [illegible] ఐదు సంవత్సరాల ప్రాథమిక విద్యా బోధను ప్రవేశపెట్టాలనీ, తుది ఐదు సంవత్సరాల ఘట్టంలోను యీ కాలాన్ని ఎనిమిది సంవత్సరాలకు పొడిగించాలని యీ కార్యక్రమం సూచిస్తున్నది.

సెకండరీ విద్యను ఒక ప్రత్యేక సమగ్ర విభాగంగా భావించాలని యీ సంఘం నొక్కిచెప్పింది.

ఆర్ట్సు, సైన్సు బాచ్‌లర్ డిగ్రీల చదువులను రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాలకు పొడిగించాలి.

ఇప్పటినుండే విద్యార్థులు వారివారి అభిరుచులను బట్టి ప్రత్యేక ఉన్నత విద్యల నభ్యసించడం ప్రారంభం కావాలి.

విద్యార్థి సైనిక దళాలనే ఏర్పాటు చేయాలని కూడా యీ సంఘం సిఫారసు చేసింది.

జాతీయ భాషలు పశ్చిమ పాకిస్తానులో ఉర్దూ తూర్పు పాకిస్తానులో ఉర్దూ, విశ్వకళా పరిషత్‌లలో ఒక పదిహేను సంవత్సరాలలో ఇంగ్లీషుకు బదులు బోధనా భాషకావాలి.

మతవిద్యాబోధనను గురించి యీ సంఘం ఇలా సిఫారసు చేసింది. "మన దేశంలో చాలా మతాలవారు ఉన్నారు. ఏమతాన్ని గురించిన బోధన ఆమతం వారికే పరిమితమై ఉండాలి.

"దేశపు సాంఘిక, రాజకీయ సమైక్యతకు ముప్పువాటిల్లే చేసేటట్లు మత విద్యా బోధన ఏ విధంగానూ జరుగరాదు."

ఖమ్మంజిల్లా నాయకుల సన్మానం

ఖమ్మంమెట్టు, జనవరి 10:—

ప్రతిరోజూ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కార్యదర్శులకు ఏదో ఒక గ్రామంలో సన్మానాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 21 గ్రామాలలో పైనాయకులను సన్మానించి తమ గాఢమైన సంతోషాన్ని వెల్లడించారు. కాంగ్రెసు సంస్థకు కొంత ద్రవ్యాన్ని సమర్పిస్తున్నారని తెలుస్తున్నది. మొన్ననే మధ్య నాచారం గ్రామములో మోరంపూడి రామయ్య గారు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వెంగళరావుకు హరిజనాభ్యుదయానికి రెండువేల రూపాయల విరాళమొసంగినట్లు జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా తెలియజేస్తున్నారు. అనేక గ్రామాలవారు వారివారి గ్రామాలలో పై నాయకులను సన్మానించుట కొరకు పోటీ పడుతున్నారు.

హైదరాబాదులో చవక దుకాణాల స్థితి

కార్పొరేషన్ సభలో చర్చ

హైదరాబాద్, జనవరి 8—

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నడుపుతున్న చౌకధరల దుకాణాలను గూర్చి నేటి సాయంకాలం ఇచట జరిగిన కార్పొరేషన్ సమావేశంలో తీవ్రమైన చర్చ జరిగింది.

దుకాణాలకు కావలసిన మొత్తాన్ని సకాలంలో పౌరసరఫరా శాఖ అందజేయనందుకు సభ్యులు విమర్శించారు.

కాంగ్రెసు సభ్యులలో ఒకరైన శ్రీ ఆజామొద్దీన్ యీ దుకాణాలను మూసివేసే కార్పొరేషన్‌కు ఉన్నపేరును నిలబెట్టమని సూచించారు. ప్రభుత్వ గిడ్డంగులనుండి సంతృప్తికరంగా సరఫరా రానిచో యీ దుకాణాలను మూసివేయుటమే మంచిదన్నారు.

వ్యవసాయ మంత్రిని కార్పొరేషన్ ఉద్యోగులు కలుసుకున్నారు. చౌకధరల దుకాణాల కోటాను పెంచారనీ రోజుకి ఒక దుకాణానికి రెండు బస్తాల చక్కెర సరఫరా చేయాలనే నిర్ణయం జరిగిందనీ తెలిసింది. వారానికి రెండు టన్నుల గోధుమలను కార్పొరేషన్‌కు సరఫరా చేస్తారు. పెరిగిపోతున్న ధరల దృష్ట్యా తక్కువ ఆదాయం వచ్చేవారికి చౌకధరకు బియ్యాన్ని సరఫరా చేసేందుకు యీ దుకాణాలను ఏర్పాటు చేశారు. అటుపిమ్మట నగరంలో గోధుమ, పంచదార కొరత ఏర్పడింది. అందుచేత వీటిని గూడా చౌకధరల దుకాణాలద్వారా సరఫరా చేయాలని నిర్ణయించారు.

బియ్యపు పరిస్థితి కొంత మెరుగుగా ఉంది. గూడ్సు పెట్టెలు చప్పున దొరకనందున సర్కారు జిల్లాలనుంచి బియ్యం నగరానికి రావటానికి ఆలస్యం అవుతోందని కార్పొరేషన్ అధికార్లవల్ల తెలిసింది.

లండన్‌లో డాక్టర్ రాధాకృష్ణన్

లండన్, జనవరి 9:—

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్వంత పనిమీద నేడిక్కడికి వచ్చారు. "ఆయన ఇక్కడకు ఆరోగ్య కారణాలవల్ల వచ్చారని మాతో అన్నారు." అని విమానాశ్రయోద్యోగులు అన్నారు.

తన రాకను గురించి ప్రచారమేమీ చేయవద్దని ఆయన కోరారు.

పసిఫిక్‌లో రష్యా రాకెట్ పడేచోటు

ప్రమాద భరితంకాదని ప్రకటన

మాస్కో, జనవరి 9 :—

మధ్యపసిఫిక్‌లో సోవియట్ యూనియన్ జరుపనున్న రాకెట్ పరీక్షల సందర్భాన రాకెట్ పడుతుందనుకుంటున్న చోటు సామాన్యంగా నౌకలు ప్రయాణంచేస్తూ వుండే మార్గానికి, ద్వీపాలకు చాలాదూరాన వుందని సోవియట్ వ్యాపార నౌకా మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకాయన తెలియజేశారు.

ఈ ప్రాంతం సరిగా 43 వేల చదరపు మైళ్లు అనికూడా ఆయన తెలియజేశారు. రాకెట్ పడనున్న చోటుకు అటోల్‌ద్వీప సముదాయంలోని పాల్మయిరా 250 మైళ్ల దూరంలో వుంది. ఇదే అతిసన్నిహితంగావున్న ద్వీపం. జాన్‌స్టన్ అనే మరొక ద్వీపం నాలుగు వందలమైళ్ల దూరంలోవుంది.

భూమధ్యరేఖకు కొద్ది డిగ్రీలు ఉత్తరంలో హవాయి, ఫిజీద్వీపాలమధ్య ఈ రాకెట్ పడుతుంది.

ఈ రోజు మాస్కో వార్తాపత్రికలు పసిఫిక్ మహాసముద్రపు మ్యాపును ప్రచురించి, రాకెట్ ఎక్కడ పడుతుందనుకుంటున్నారో ఆ ప్రదేశాన్ని గుర్తించాయి.

సూర్యమండల గ్రహాల యానానికై రూపొందించిన ఈ రాకెట్ పరీక్షలు జరగబోతున్నాయి. అంచెలవారిగా పోయే రాకెట్ చివరి అంచెలో పోయే విభాగం మినహా రాకెట్‌లోని మిగతా విభాగాల ప్రయోగం జరగబోతున్నది.

స్వాతంత్ర్యానికి హానికలిగితే కమ్యూనిజాన్ని ఆహ్వానిస్తాం

దక్షిణ వియత్నాం, థాయ్‌లెండ్‌లకు కంబోడియా ప్రధాని హెచ్చరిక

పారిస్, జనవరి :9—

కాంబోడియా ప్రధాన మంత్రి నరోదోంసిహనౌక్ రాకుమారుడు ఒక ఇంటర్వ్యూ సందర్భాన మాట్లాడుతూ, కాంబోడియా తాటస్థ్యాన్ని థాయ్‌లెండ్, దక్షిణ వియత్నాములు గుర్తించి, దాని స్వాతంత్ర్యానికి ముప్పు తెప్పిస్తామని బెదిరించడం మానకపోతే, "మమ్మల్ని కమ్యూనిస్టులుగా చేయమని కమ్యూనిస్టు దేశాలను మేము ఆహ్వానిస్తాం."అని అన్నారు.

నరోదోం రాకుమారుడు యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా, భారతదేశాలు తిరిగి ఇప్పుడే వచ్చారు. లిమోండీ డిప్లొమాటిక్ అనే ఫ్రెంచి వార్తాపత్రికతో జరిపిన ఒకఇంటర్వ్యూలో మాట్లాడుతూ, పొరుగుదేశాలతో కంబోడియా సంబంధం "ప్రమాదకరం"గా వున్నాయని వర్ణించారు.

ఆయన ఇలా అన్నారు: "మా తాటస్థ్యాన్ని అంగీకరించకుండా, మా స్వాతంత్ర్యానికి, సరిహద్దుల రక్షణకుముప్పుకలిగిస్తామని అదే పనిగా బెదిరిస్తూవుంటే, మమ్మల్ని కమ్యూనిస్టుగా మార్చవలసిందని కమ్యూనిస్టులను మేము ఆహ్వానిస్తామని థాయ్‌లెండు, దక్షిణ వియత్నాం గ్రహించేటట్లు వాటి మిత్రులైన పశ్చిమ దేశాలవారు చేయాలని కోరుకుంటున్నాను.

"కమ్యూనిజం అంటే నచ్చకపోయినప్పటికీ జర్మనీనుంచి ఆత్మరక్షణకోసమని దానిని అవలంబించినవారిని ప్రాగు, వార్సాలలో నేను కలుసుకున్నాను. కంబోడియా కూడా అలాగే చేస్తుంది"

తేజపూరు ప్రాంతం తనదనే చైనా వాదం అర్థరహితం

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ వ్యాఖ్య

తేజపూరు, జనవరి 10:—

భారతదేశంలోని తేజపూరు ప్రాంతం తనదని చీనాచేసే వాదానికి అర్థం లేదనీ, దానికి ఏనాటి విలువా ఇవ్వననీ, భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

'ఏ ప్రదేశమైనా చీనా తనదని వాదించగలదు. ఇందు వింత ఏమీలేదు' అన్నారాయన. తేజపూరు విమానాశ్రయంలో పత్రికావిలేఖరులు అడిగినదానికి సమాధానంగా ఆయన అన్న మాటలివి.

శ్రీ మీనన్ ఈ రోజున ఉదయం విమానం మీద ఈశాన్య సరిహద్దు ప్రాంతానికి పయనమై వెళ్లారు. వెంట అస్సాం అసెంబ్లీ మాజీ స్పీకరు శ్రీ దేవకాంత బారువా వున్నారు. శ్రీ మీనన్ సాయంకాలానికి ఇచటికి తిరిగివచ్చి ఇచట బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

భారత విమానదళపు వైస్ మార్షల్ శ్రీ సాంధి కూడా ఈశాన్యసరిహద్దు ప్రాంతం చూడడానికి వెళ్లారు.

ఖమ్మంజిల్లా పంచాయతీల పన్నుల బాకీలు

మూడులక్షల రూపాయలకుపైగా వసూలుకాలేదట

ఖమ్మంమెట్టు, జనవరి 10:—

ఖమ్మం జిల్లాలో 1950 సంవత్సరంనుండి ఏర్పడిన పాత పంచాయతీలు 72 కలవు. ఈ పంచాయతీల పదవీకాలంకూడా ముగిసి చాలాకాలమైనప్పటికి తిరిగి ఎన్నికలు ఎప్పుడు జరిగేదీ ప్రభుత్వం యింకా నిర్ణయించలేదు. యీ పాత పంచాయతీలలో ఇళ్ల పన్నులు,వృత్తి పన్నులు క్రింద మూడు లక్షలకు పైగాబాకీలు వసూలు కావలసియున్నది. పంచాయతీ సభ్యులు, అధ్యక్షులు మొదలగు వారు కూడా వసూలుకు తగిన శ్రద్ధ చూపుటలేదని, వారు గట్టిగ వసూలు చేయుటకు నిర్ణయించిన తమ పలుకుబడి పోవునేమోయనెడి భీతిచే ఉన్నారని బాధ్యతగల ఉద్యోగి తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ సమితులలో జిల్లా పరిషత్ జోక్యం కలిగించుకొని వసూలు చేసినచో గ్రామాలలో ప్రజాహిత కార్యాలు చేయుటకు వీలు కల్గున్నారు. యీ పంచాయతీలలో కొంతమంది దాదాపు తొమ్మిది సంవత్సరాల నుండి ఇళ్లటిపన్నులు చెల్లించియుండలేదట. యిన్ని సంవత్సరాల నుండి కట్టనివారి నుండి ఇప్పుడు వసూలు చేయుటకు చట్టం అనుమతించదని కొందరు భావిస్తున్నారు. (మ. వి.)

ఖమ్మంజిల్లాలో గవర్నరు పర్యటన వాయిదా

వరంగల్, జనవరి 6:—

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేనసచార్ వరంగల్, ఖమ్మం జిల్లాలలో జనవరి 12 నుంచి 18 వరకు ఇంతక్రితం నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం పర్యటించ వలసి ఉందనీ, అయితే సంక్రాంతి పండుగ కారణంగా ఈ పర్యటనను వాయిదా వేయవలసి వచ్చిందనీ, పత్రికా విలేఖరులకు జిల్లా కలెక్టరు శ్రీ యం. బి. షబ్బీర్ తెలియబరిచారు.

వరంగల్ జిల్లాలో బకాయి వసూళ్ళు

వరంగల్, జనవరి 6:—

ప్రత్యేక శ్రద్ధతో భూమిశిస్తు వసూలు క్రిందటి సెప్టెంబరు నెలలో జిల్లాలో ప్రారంభమైనప్పటినుంచీ ఇప్పటికి 2. 99 లక్షల రూపాయలు వసూలు అయినటుల అధికార వర్గాలు నేడు ఇక్కడ ప్రకటించాయి. దాదాపు రు 2. 99 లక్షలు తక్కావి బకాయి, 39 వేల రూపాయలు భూమిశిస్తు బకాయి 53 వేల రూపాయలు భూమిశిస్తు ఇంకా వసూలుకావలసి ఉంది. బకాయీలు చాలాపాతవనీ, 40 సంవత్సరాలనుంచీ విలబడి ఉన్నాయనీ తెలిసింది.

వరంగల్ జిల్లా ఆహార పరిస్థితి

వరంగల్, జనవరి 6:—

జిల్లా ఆహార పరిస్థితి తృప్తికరంగా ఉందని జిల్లా కలెక్టరు శ్రీ యం. బి. షబ్బీర్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలిపారు.

రాబి మొదలగు పంటలకు కాలం అనుకూలంగా ఉందనీ, అధిక వర్షాల వల్ల పునాస పంట దెబ్బతిందనీ కలెక్టరు చెప్పారు. అయితే రెండు పంటలు అధిక వర్షాలవల్లా, వరదలవల్లా, నష్టపడ్డాయని రైతులు చెపుతున్నారు.

కేరళ ఎన్నికలు

ఆంధ్రలో కమ్యూనిస్టు పరాజయాన్ని గుర్తుకుతెస్తాయని శ్రీ గోపాలరెడ్డి

తిరువేంద్రం, జనవరి 10:—

కేరళలో జరుగుతున్న మధ్యంతరపు ఎన్నికలు ప్రపంచం దృష్టిని ఆకర్షించినవని, ఫిబ్రవరి 1 వ తేదీన ఓటర్లు పోలింగులో పాల్గొనడం ద్వారా యివ్వగల తీర్పును తెలుసుకోడానికి యావత్తు ప్రపంచం ఎదురు చూస్తున్నదని కేంద్ర ప్రభుత్వం రెవిన్యూ, పౌర వ్యవహారాల శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు నేటి ఉదయం ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు.

గత నవంబరులో తను ఇండోనేసియాను సందర్శించినప్పుడు ఇండోనేసియా అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో వంటి వ్యక్తికూడ కేరళ ఎన్నికల గురించి, వాటి ధోరణి గురించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారని, సింగపూరు, మలయా, ఇండోనేసియాల నుంచి మంత్రులు కూడ ఈ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల గురించి అడిగి తెలుసుకుంటున్నారని, ఆదేశాలు కేరళపై బాగా శ్రద్ధాసక్తులు వహిస్తున్నట్టు కనిపిస్తున్నవనీ, పత్రికలు రెండు విషయాలను ప్రధానంగా ప్రచురిస్తున్నవనీ, మొదటిది చైనీస్ సమస్య అనీ, రెండవది కేరళ సమస్య అనీ శ్రీ గోపాలరెడ్డిగారు తెలిపారు.

క్విలన్, తిరువేంద్రం జిల్లాలలోని కొన్ని ప్రాంతాలను సందర్శించిన శ్రీ గోపాలరెడ్డిగారు తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఆంధ్రలో 1955 జనవరి, ఫిబ్రవరి మాసాలలో మధ్యంతరపు ఎన్నికలు జరిగి కమ్యూనిస్టులు ఓడిపోయినప్పుడు ఏవిధమైన దృశ్యాలు కనిపించినవో అట్టి దృశ్యాలే ఇప్పుడు కేరళ ఎన్నికలలో కనిపిస్తున్నవని పేర్కొన్నారు.

స్థానిక తంతితపాలా సిబ్బంది సమావేశం

విజయవాడ, జనవరి 8 :—

వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులపట్ల నిరసన తెలియబరచటానికి స్థానిక తంతి తపాల శాఖల సిబ్బంది సంయుక్త సమావేశం నిన్న సాయంకాలం జరిపారు. శ్రీ డి. అంజయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. టి సింగ్, కె. బంగారుబాబు, ఎ కొండారెడ్డి, వి ప్రభాకరరావు, వి. కోటయ్య, వి. వామనదాస్లు యల్. పద్మనాభం మాట్లాడారు. భారత కార్మిక 15 వ సమావేశం చేసిన సిఫార్సులను ప్రభుత్వం పాటించాలని శ్రీ సి. సూర్యనారాయణ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

మానేరు నదిపై వంతెన

హైదరాబాదు, జనవరి 9 :—

కరీంనగర్ జిల్లాలో వెంకటాపురం మహదేవపురం మార్గంలోని మానేరునదిపై ఎత్తు వంతెన నిర్మించేందుకుగానూ, మొదట నిర్ణయించిన 6 లక్షలకు బదులుగా 19 లక్షల 30 వేల రూపాయల మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పుడు అదనంగా మంజూరు చేసిన 13 లక్షల 30 వేల రూపాయలను తృతీయ ప్రణాళికాకాలంలో యిస్తారు.

హైదరాబాదు, జనవరి 9 :—

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 13 వ తేదీన విమానంలో బెంగుళూరు వెళ్తున్నారు. జాతర్‌పేట, కోయంబత్తూరు, మద్రాసులను సందర్శించి 22 నాటికి హైదరాబాదు తిరిగివస్తారు.

ఆసియాలో ఉచిత నిర్బంధ ప్రాథమికవిద్య

సమితి సాంస్కృతిక సంఘంచే 6,400 కోట్ల డాలర్ల పథకం తయారు

కరాచీ, జనవరి 9 :—

ఇక్కడ సమావేశమైన సమితి సాంస్కృతిక సంఘంవారు ఆసియా, ఆగ్నేయ ఆసియాలలో 6,400 కోట్ల డాలర్ల వ్యయంతో 20 సంవత్సరాలపాటు అమలుజరుగతగ్గ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా ప్రణాళిక నొకదానిని రూపొందించారు.

నిర్బంధ ప్రాథమిక విద్యను గురించినసమితి సాంస్కృతిక సంఘ సమావేశం నేడిక్కడముగిసింది. పదిహేడు దేశాల సభ్యులు పాల్గొన్న సమావేశమిది. దక్షిణ, ఆగ్నేయ ఆసియాలలో నిర్బంధ ప్రాథమిక ఉచిత విద్యాబోధనకు ఒక పథకాన్ని ప్రకటించడంతో యీ సమావేశం ముగిసింది.

ఆరువేల నాల్గువందల కోట్ల డాలర్లు వ్యయమయ్యే యీ ప్రణాళిక ఇరవై సంవత్సరాలపాటు అమలు జరుగుతుంది.

దాదాపు తెంపు లేకుండా పదమూడురోజులపాటు సంభాషణలు జరుపగా యీ పథకం రూపొందింది.

ఆహార ధాన్యాలు

59 లోకంటె పెరగగలవని కేంద్రమంత్రి వివరణ

కోయంబత్తూరు,జనవరి 9:—

ఈ సంవత్సరం పంచదార ఉత్పత్తిని ఇప్పటికే అంచనా వేయుగల అవకాశం కొంత పోయినా, 1959లో కంటె మాత్రం తప్పక ఎక్కువ చక్కెర ఉత్పత్తి కాగల అవకాశం ముమ్మరంగా నేడిక్కడికి వచ్చిన కేంద్ర ఆహారశాఖ ఉప మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ అన్నారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు పంచదార పంపకం బాధ్యతను స్వీకరించాయనీ, చౌకదుకాణాల ద్వారా ప్రజలకు చక్కెర అందుతున్నదనీ, ఆయన చెప్పారు.

దేశంలోని వివిధ చక్కెర ఫ్యాక్టరీల నుంచి ఇప్పటికి వచ్చిన రిపోర్టుల వల్ల ఈ సంవత్సరంలో చక్కెర ఉత్పత్తి పెరగగల అవకాశం కానవస్తున్నదని ఆయన చెప్పారు.

ఆహార ధాన్యాల విషయం ప్రస్తావించి అవికూడ గత సంవత్సరంలో కంటె ఈ సంవత్సరం పెరగగలవని శ్రీ థామస్ అన్నారు.

ధరల విషయంలో పంటల విషయంలో కూడ ఈ యేడుపరిస్థితి కొంత మెరుగు కాగలదనీ, ధాన్యం, బియ్యం ప్రొక్యూర్ చేయరాదని ఇటీవల మద్రాసు ప్రభుత్వం తీసికొన్న నిర్ణయం కేంద్రంతో ఆలోచించిన మీదటే తీసికొన్నారని కేరళలో కూడ ఆహార ధాన్యాల ధరలు తగ్గాయని ఆయన చెప్పారు. ఆహార ధాన్యాల గిడ్డంగుల నిర్మాణంలో దక్షిణాదిని మంచి అభివృద్ధి జరిగిందనీ, 4 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను నిల్వ చేయగల గిడ్డంగులు నిర్మించాలని కేంద్రం ఆలోచిస్తున్న దనీ, ఈ పథకం కొన్ని చోట్ల ఇప్పటికే పూర్తి అయినదనీ, మిగిలిన చోట్ల ఈ సంవత్సరం మధ్యకు పూర్తి కాగలదని శ్రీ థామస్‌చెప్పారు.

శ్రీ సంజీవయ్య నిర్ణయంపట్ల శ్రీ సిద్దారెడ్డిహర్షం

ఖమ్మంమెట్టు, జనవరి 9 :—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగ శ్రీ దామోదరం సంజీవయ్యని ఏకగ్రీవంగా నిర్ణయించినందుకు ఖమ్మంజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శీలం సిద్దారెడ్డి తమ హర్షామోదాలు తెలుపుతూ ప్రస్తుత సమయంలో సంజీవయ్యగారి సేవ రాష్ట్రానికి చాలా అవసరమని, కాంగ్రెసు కార్యకర్తగ, ఆదినేతగ, అనుభవజ్ఞులగుటయేకాక పరిపాలనా దక్షతగల సమర్థులని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ భారత దేశంలో ముందంజవేసి, గాంధీజీ కలలుగన్న హరిజనాభ్యుదయం కొరకై హరిజనుని ముఖ్యమంత్రిగానిర్ణయించుట ఎంతయు ముదావహం. ఎల్లప్పుడు ప్రజాస్వామ్యంలో ఒక బీదగృహంలో పుట్టినవ్యక్తి ముఖ్యమంత్రి యగుట ప్రశంసనీయం.

శాసనసభా కాంగ్రెసు నాయకుని ఎన్నికకు హర్షం

తాడేపల్లిగూడెం, జనవరి 7:—

లలిత కళా సమితి, రైల్వే ప్రయాణీకుల సంఘం, పత్రికావిలేఖరులసంఘం శ్రీయుతులు రామలింగేశ్వరరావు, జి. ఆర్. వర్మగార్ల అధ్యక్షతను సమావేశమై, కాంగ్రెసు పార్టీ నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు శ్రీ డి. సంజీవయ్యగారిని అభినందిస్తూ తీర్మానించారు.

దేశం మొత్తంమీద రాష్ట్రాలలో అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడుగా ఎన్నుకునే అదృష్టం ఆంధ్రరాష్ట్రానికి దక్కేలాగున రాజికి కృషిసల్పిన శ్రీ నీలం సంజీవరెడ్డిని అభినందిస్తూ మరో తీర్మానం చేశారు.

హైవేస్ పనివారల నిర్ణయం

విజయవాడ, జనవరి 9 :—

ఈ క్రింద తీర్మానాన్ని ఆంధ్రప్రదేశ్ హైవేస్ పనివారల యూనియన్ కృష్ణాజిల్లా శాఖ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. "జనవరి 11 నాటికి యిండ్ల అద్దెలు బకాయీలు ఇవ్వాలని ప్రభుత్వంవద్ద నుండి తగు ఉత్తర్వురాకపోతే 12 నుండి వరసగా కొందరు నిరాహారదీక్ష పూనాలని, ఇండ్ల అద్దెలు పునరుద్ధరించ బడేవరకు చేయాలని నిర్ణయించారు".

హైదరాబాద్, జనవరి 7:—

మహబూబ్ నగర్ జిల్లా పశువైద్య శాఖాధికారి షాద్‌నగర్ పంచాయితీ సమితికి, ఉచిత పంపిణీ పథకం క్రింద నాలుగు 'బళ్ళారి రామ' ఆబోతులను ఇచ్చారు. షాద్ నగర్‌లో కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాన్ని కూడా స్థాపించారు.

భీమునిపట్నం బై-ఎలెక్షన్

పి. వి. జి. రాజుతో సహా నలుగురు అభ్యర్థుల పోటీ

విశాఖపట్నం, జనవరి 9:—

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి భీమునిపట్నం నియోజక వర్గంనుంచిబై—ఎలెక్షనుకు ఇప్పుడు నలుగురు అభ్యర్థులు (వీరిలో ఒకరు కాంగ్రెసు, ముగ్గురు స్వతంత్రులు) పోటీ చేయబోతున్నారు. నామినేషన్‌లు దాఖలు చేసిన మొత్తం ఏడుగురు అభ్యర్థులలోను ముగ్గురు జనవరి 7 వ తేదీని తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకొన్నారు.

శ్రీ జి. జగన్నాథరాజుగారు (సోషలిస్టు) మరణించిన కారణంగా ఖాళీ అయిన స్థానానికి ఈ బై—ఎలెక్షన్ జరుగుతున్నది.

ఇప్పుడు పోటీ చేయబోతున్న నలుగురు అభ్యర్థులు వీరు :

శ్రీ పి. వి. జి. రాజుగారు (కాంగ్రెసు), శ్రీయుతులు ఆర్. మజుందార్, టి. ఎ. స్వామినాయుడు,పి. నరసింగరావుగార్లు (స్వతంత్రులు)

ఎన్నిక జనవరి 28 వ తేదీని జరుగుతుంది.

మూసీ ప్రాజెక్టు పథకం దర్యాప్తు ముగింపు

హైదరాబాదు, జనవరి 9:—

సహకార పద్ధతులపై మూసీ ప్రాజెక్టుక్రింద సాగుబడి అయ్యే భూమిని అభివృద్ధి చేయటానికై వుద్దేశించిన పథకాన్ని గురించి రిజర్వు బ్యాంకు వుద్యోగులు దర్యాప్తు ముగించారు.

ఈ పథకం గ్రామీణ సహకార సంఘాలద్వారా, నల్గొండ, సూర్యాపేట, మిర్యాలగూడ తాలూకాలలోని 62 గ్రామాల వ్యవసాయ అవసరాలకు ఋణాలిస్తుంది. దీనివల్ల 38 వేల ఎకరాలు సాగుఅవుతుంది. గ్రామాలన్నింటిలోనూ వ్యవసాయ ఉత్పత్తి ప్రణాళికకు ఋణసహాయం చేస్తుంది. ఈ పథకానికి కోటి రూపాయలు అంచనా వేశారు. రిజర్వు బ్యాంకు వుద్యోగులు ప్రభుత్వానికి తమ నివేదిక అందచేయగానే యీ పథకం అమలులోనికి వస్తుంది.

కాలింపాంగ్‌లో పుస్తకాల కొట్టుపై పోలీసుల దాడి

పెకింగ్‌నుంచి వెలువడే మాసపత్రిక ప్రతుల స్వాధీనం

కాలింపాంగు, జనవరి 9:—

ఇక్కడ ఒక పుస్తకాల కొట్టుపై పోలీసులు దాడి జరిపి, "చీనారికన్‌స్ట్రక్ట్స్" అని పెకింగు నుంచి వెలువడే మాసపత్రిక ప్రతులను వందలాది సంఖ్యలో స్వాధీన పర్చుకున్నారు. భారత దేశ సరిహద్దు 'లంక' విషయమై ప్రచురింపబడిన కరపత్రం ప్రతులను కూడాపోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

భారత దేశ వ్యతిరేక ప్రచారం వాటిల్లో వున్నదని పోలీసులు తెలియజేశారు.

కాలింపాంగులోని మహమ్మదీయులు "అంజుమాన్ ఇస్లామియా" ఆధ్వర్యం క్రింద సమావేశమై, భారత దేశ భూభాగాలలోకి చైనా చొచ్చుకు రావటాన్ని, గర్హిస్తూ తీర్మానాలు చేశారు.

భారతీయ వ్యతిరేక చర్యలను నిరోధించటానికి తమ సంపూర్ణ సహకారం భారత ప్రభుత్వానికి ఉండగలదని వారు తెలియజేశారు.

టిబెట్‌లో అష్ట కష్టాలకు గురి చేయబడిన మహమ్మదీయుల సత్వర పునరావాసానికి తగు ఏర్పాట్లు చేయవలసిందని ప్రభుత్వాన్ని వారు కోరారు.

శ్రీ నాగవరపు శేషగిరిరావు

రాజమండ్రి, జనవరి 9:—

రాజమండ్రి గౌతమీ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ నాగవరపుశేషగిరిరావును డివిజనల్ రైల్వే వినియోగ దార్ల సంప్రదింపుల సంఘ సభ్యుడుగా నియమించారు.

ఈ పదవి రెండు సంవత్సరాలు వుంటుంది. వీరు ప్రస్తుతం రాజమండ్రి స్టేషన్ సలహాదారుల సంఘ సభ్యుడుగా కూడా వున్నారు.

పశ్చిమజర్మని శరణార్థుల మంత్రి విచారణ

యూదుహత్యాకాండలో పాల్గొన్నాడనే ఆరోపణపై

హేగ, జనవరి 9:—

లాంబర్గ్ (పోలెండు) లో 1941 లో 2, 400 మంది పోలెండు యూదుల పూచకోతతో జోక్యమున్నదనే ఆరోపణలపైన పశ్చిమ జర్మనీ శరణార్థుల మంత్రి ప్రొఫెసర్ థియోడోర్ ఒబెర్లాండర్‌ను ఒక అంతర్జాతీయసంఘం వారు ప్రశ్నలు అడిగి వివిధ విషయాలు తెలుసుకుంటున్నారు.

ఈ విచారణ హేగ్ గ్రాండ్‌హోటల్ సెంట్రల్‌లో జరుగు తున్నది. విచారణానంతరం ఒబెర్లాండర్ పత్రిక విలేఖరులకు, ఫోటోగ్రాఫర్లకు కనపడకుండా వుండడానికిగాను ముఖానికి పత్రిక అడ్డంపెట్టుకొని తన కారువద్దకు పరుగిడి వెళ్లిపోయారు.

వరినారు క్షేత్రాలు

మహబూబాబాదు, జనవరి 8:-

మహబూబాబాదు సమితి గుండూరుగ్రామ పరిసరాలలోని 225 ఎకరాల అడవి భూమిని విస్తృ వ్యవసాయశాఖవారు, అటవీ శాఖనుంచి వప్పగించుకున్నారు. వరినారు పెంచటానికి ఈ భూమిని తీసుకున్నారని తెలిసింది. అటవీశాఖ తరఫున శ్రీ కె. ఆర్. కోటేశ్వరరావు వ్యవసాయశాఖ తరఫున శ్రీ యం. కృష్ణమూర్తికి భూమిని వప్పగించారు.

తాడేపల్లి గూడెంలో చక్కెర కొరత

తాడేపల్లిగూడెం, జనవరి 7—

రెండు రోజులనుంచి పంచదార దొరకుటలేదు. మనిషి ఒక్కింటికి పంపు చొప్పున యిస్తున్నారు. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం పంచదార ఫ్యాక్టరీలకు విడుదల ఉత్తర్వు యివ్వటం ఆలస్యం అయినదని తెలియవచ్చింది. ఈ ప్రాంతానికి ఆంధ్ర సుగర్సు పంచదార సరఫరా చేస్తున్నారు.

రష్యా యత్న వైఫల్యం

మంచుమనిషి అన్వేషణ జరిపిన కృషిలో

మాస్కో, జనవరి 10:—

'ప్రపంచం పడికప్పు' అని ప్రసిద్ధి చెందిన పామీరు పర్వత ప్రాంతాలలో 'మంచు మనిషి' జాడలు కనుగొనుటకై తొమ్మిదినెలల పాటు అన్వేషణ జరిపిన సోవియట్ వైజ్ఞానిక బృందంవారు విఫలమనోరథులై విస్తు ఇచటికి తిరిగి వచ్చారు.

1953 లో సర్ ఎడ్మండ్ హిల్లరీ, షెర్పా టెన్సింగులు ఎవరెస్టు శిఖరారోహణం చేసినప్పుడు సందర్భాన మంచు మనిషిని గూర్చిన ప్రచారం చాలా జరిగింది. ఆ విషయంలో ఛాయామాత్ర సమాచారం తెలుసుకునే నిమిత్తం ప్రొ. సర్ కెరిల్‌స్టానుకోవిచ్ నాయకత్వాన యీ బృందం బయలుదేరి వెళ్లింది.

ఎవరెస్టుకు వాయువ్యంగా 1000 మైళ్ల దూరాన ఉత్తర ఆఫ్ఘనిస్తానులో యీ పామీరు పర్వత పంక్తులున్నాయి. వీటి శిఖరాల ఎత్తు 20 వేల అడుగులు.

సరికొత్త రకం దూరదర్శిని యంత్రాల సాయంతో ప్రదేశాలను గాలిస్తూ, బృందం వలలు పన్ని మాటున పెట్టి, గొర్రెలను ఎరయిచ్చి, ఎన్ని తంటాలో పడ్డా యీ వింత మనిషిజాడ కనుక్కోవాలని ప్రయోజనం లేకపోయింది. పామీర్ తంలో ఇట్టి వింతమానిసి ఇక లేనే లేదని వచ్చునని వారి నిర్ణయం.

కసుకుర్రులో వరికుప్పకు అగ్నిప్రమాదం

నిడుబ్రోలు, జనవరి 7:-

గతరాత్రి యిక్కడకు ఒక మైలున్నరదూరాన యున్న కసుకుర్రు గ్రామంలో శ్రీ తుర్లపాటి సుబ్రహ్మణ్యం వరికుప్పకు నిప్పంటుకొని కొంత ధాన్యం కాలిపోయినట్లు తెలియవచ్చింది. గ్రామస్థులు వెంటనే జోక్యం కలుగచేసుకొని మంటలను చల్లార్చారు. (మ. వి.)

(1 వ పేజీ తరువాయి)

బడిన అధ్యకుని విడిదిలో అన్ని వసతులూ ఏర్పాటు చేయబడిన 12 గదులు కాక, నౌకరులు నివసించటానికి కూడా గదులు వున్నాయి.

కార్యవర్గం సమావేశం అయ్యేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు జరిగాయి.

కంటోన్‌మెంట్, సిటీ, యశ్వంత్‌పూర్‌లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన రైల్వేబుకింగు ఆఫీసులుగాక, సమావేశ ఆవరణలో ఒక ప్రత్యేక బుకింగు ఆఫీసు నెలకొల్పబడిందని, సదరన్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. కనీసం రోజుకు 30 వేలమంది ప్రయాణికులు వచ్చే ఈ సమావేశ కాలంలోని ప్రయాణికుల రద్దీని సమర్థంగా నిభాయించే ఏర్పాట్లన్నీ రైల్వే అధికారులు చేశారు.

ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి చరిత్ర

ఈ ఫిలిం వాణిజ్యమండలి 195[illegible] 26న ఏర్పడింది. పూర్ణా పిక్చర్స్ ప్రొ[illegible] చిత్రవిశాలెడ్ వ్యవస్థాపకులు శ్రీ వి. కె. [illegible] అప్పుడు జరిగినసభకు అధ్యక్షత వహించారు. ప్రసిద్ధ భారత నటుడు శ్రీ పృథ్వీరాజకపూర్ ప్రారంభోత్సవం జరిపారు. 1953 సెప్టెంబరులో సొసైటీల చట్టం క్రింద మండలిని రిజిష్టరు చేశారు. రాష్ట్రంలోని నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల సుఖాలకు యీ సంస్థ ఉద్దేశించబడింది. రాష్ట్రంలో ఏకైక ప్రాతినిధ్య సంస్థగా ప్రభుత్వం గుర్తించింది. భారత ఫిల్ము సమాఖ్యలో ఈ మండలి అనుబంధ సభ్యత్వం కలిగి ఉంది. మండలి ఒక పత్రికను నడుపుతున్నది. ఉచితంగా సభ్యులందరికీ పంపుతారు. ఫిల్ము పరిశ్రమ సమస్యల చర్చకు, పరిష్కారానికి ఎన్నో మహాసభలు జరిపింది. [illegible] గాంధీ నగరంలో 1956లో మండలి విలువైన స్థలం [illegible]దించింది. 1956 ఆగస్టులో అప్పటి [illegible]ష్ట్ర గవర్నరు శ్రీ సి. ఎం. త్రివేది భవన శంకుస్థాపన జరిపారు. అప్పటినుండి మండలి కార్యాలయం సభలు జరుపు కోటానికి సమావేశహాలు, వసతులతో భవన నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతూవున్నాయి. భవన నిర్మాణ నిధికి మద్రాసులోని ఆంధ్ర ఫిలిం నిర్మాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారు. వారి సహాయ సహకారాలతో, మండలి కార్యవర్గం భవన నిర్మాణానికి మరింత చురుకుగా ముందంజ వేయ గలిగింది. ఆరేళ్ల వ్యవధిలో మండలి ఆఫీసు గదుల నిర్మాణానికి సంబంధించి సంతవరకు తనలక్ష్యాలను సాధించ గలిగింది. యీ పరిశ్రమ లోని ఉదారులైనవారు తమ సహాయ సహకారాలు అందజేయటానికి ముందుకు వస్తున్నందున భవిష్యత్ లో భవనాలన్నీ పూర్తి చేయగలమనే విశ్వాసంతో మండలి కార్యవర్గం ఉంది.

అనేక సందర్భాలలో మండలి తమ పరిశ్రమ ఇబ్బందుల వివరించడానికి ప్రభుత్వాన్ని కలవటం జరిగింది. ప్రభుత్వ మండలి సంబంధాలు ఎప్పుడూ సామరస్యంగాను, సౌహార్ద్యంగానూ, ఉంటూనే ఉన్నాయి.

భారత చలన చిత్ర సమాఖ్య విజయవాడలో 11, 12 తేదీలలో జరుగుచున్నది. అనేకమంది ప్రముఖ వ్యక్తులు రానున్నారు. శ్రీయుతులు అజిత్‌బోస్, శ్రీనివాసన్, రూన్‌గ్టా, అగత్ నారాయన్, సిప్పీ, ఆస్కార్, వాడియా, బరూవా వాస్సా, అగర్వాలా, నాగిరెడ్డి, ఎ. ఎస్. శ్రీనివాసన్, సదానందరావు ప్రభృతులు రానున్నారు. యీ సమాఖ్య సమావేశం మండలి కొత్త భవనంలో 11 సాయంకాలం 4—30 గంటలకు ప్రారంభమై, మర్నాడు సాయంకాలం వరకూ జరుగుతుంది. సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అజిత్ బోస్ అధ్యక్షత వహిస్తారు. ప్రారంభోత్సవాన్ని శ్రీ నాగిరెడ్డి జరుపుతారు. శ్రీ నాగిరెడ్డి చిత్రపటాన్ని సాయంకాలం 4 గంటలకు శ్రీ బోస్ ఆవిష్కరిస్తారు. ఆరాత్రి జైహింద్ టాకీసులో శ్రీమతి కమలా లక్ష్మణ్ నాట్యం, ఏర్పాటు చేస్తున్నారు.

బొంబాయి జర్నలిస్టుల సంఘం ఉత్తమ సంగీత దర్శకునిగా ఎంచిన సందర్భంగా అంజలీ పిక్చర్సు శ్రీ పి. ఆదినారాయణరావుకు— సన్మానం జరుపుతారు. విడుదలైన 116కు పైగా తెనుగు చిత్రాలలో నటించిన శ్రీ రేలంగి వెంకట్రామయ్య గారికి కూడా సన్మానం చేస్తారు. యీ రెండు సన్మానాలు ఆంధ్ర ఫిల్ము వాణిజ్యమండలి ఆవరణలో 12నసాయంకాలం 4 గంటలకు జరుగుతాయి. ఇందుకుగాను పెద్ద పెట్టున ఏర్పాట్లు చేస్తున్నారు.

11న, 12న విజయవాడ నగరం ఫిల్ము తారలతోనూ, నిర్మాతలతోనూ, కనుల పండుగా ఉంటుంది. దేశంలోని అనేక ప్రాంతాల నుండి ఈ పరిశ్రమకు సంబంధించిన పలువురు ప్రముఖులు రాగలరని భావిస్తున్నారు.

ఈ ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని మండలి సర్వాంగ సుందరమైన ఒక ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నది.

(8 వ పేజీ తరువాయి)

[illegible]తోనే విస్తృతం కావాలని భగవంతుని [illegible]ర్థిస్తున్నాను.

ఆంధ్ర ప్రదేశ్ ఆవతరణతో ఆంధ్ర, తెలంగాణా, ప్రాంతాలలోని వివిధ ఫిలింవాణిజ్య సంఘాలను విలీనం చెయ్యవలసిన ఆవసరాన్ని ఆంధ్ర ఫిలిం ఛేంబరు గుర్తించింది. ఫిలిం పరిశ్రమకు ప్రతినిధిగా ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ ఒకే సంస్థను స్థాపించాలనే ఉద్దేశంతో ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాల ఫిలిం ఛేంబర్లను విలీనం చేసేందుకు కృషిజరిగింది. ఆంధ్ర ప్రదేశ్ అవతరించి మూడున్నర సంవత్సరాలు అవుతున్నా, సినిమా నిబంధనలు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో యిప్పటికీ వేరువేరుగానే ఉన్నాయి. విలీనీకరణ విషయం త్వరలో ముగించాలి. సినిమాలకు సంబంధించిన ప్రస్తుత నిబంధనలు పునఃపరిశీలించి ఒకటిగా రూపొందించేందుకు ఆంధ్ర ఫిలిం ఛేంబరు కృషిచెయ్యాలి. ఫిలిం పరిశ్రమ, ముఖ్యంగా ఫిలిం ప్రదర్శకులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరంగా పరిష్కరించాలి.

ఆంధ్ర ఫిలిం ఛేంబరు స్థాపనతో, సాధించిన అభివృద్ధితో నా కలలు కొంతవరకు ఫలించాయి. కాని ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ ఒకే ఫిలిం వాణిజ్య సంస్థ నెలకొని, పరిశ్రమకు చెందిన శాఖలన్నిటి సభ్యత్వంతో, నిర్మాతలూ, డిస్ట్రిబ్యూటర్లూ, ప్రదర్శకులమధ్య పరస్పర సమన్వయం సహకార భావం నెలకొనే వరకూ నా కలలు పూర్తిగా ఫలించవు.

ఫిలిం పబ్లిసిటీలో కొత్త పద్ధతి అవసరం

ప్రచార, పబ్లిసిటీ శాఖలో [illegible] పరిశ్రమలోని ప్రతి శాఖలోనూ [illegible] జరిగాయి.

కథారచన, సంగీతం, నటనలు, దర్శకత్వం అలో, డిస్ట్రిబ్యూషన్ పద్ధతులలో పరిశ్రమాభివృద్ధి దృష్ట్యా మార్పులు జరిగాయి. అంతేగాని ఈనాటి సినిమా పబ్లిసిటీ [illegible] నాడు, పదిహేనేళ్లనాడు ఎలాగుందో ఇప్పుడూ అదేవిధంగా వుంది!

ప్రతిసినిమాను బ్రహ్మాండమైన కళాఖండంగా, సంగీతంలో, నటనలో మేటిచిత్రంగా చిత్రించటం పరిపాటయింది!

దీనివల్ల పరిశ్రమకు చాలా దెబ్బ వుంది. ఈ పరిశ్రమలో ఇతర శాఖలు పెంపొందినంతగా, పబ్లిసిటీశాఖ అభివృద్ధికాలేదు. ఈ పరిశ్రమలో ప్రధాన సమస్యగా నేడు పరిణమించినది తారాగణం. అభిమాన తారలకు ఇచ్చే ఒకే రకమైన పబ్లిసిటీ ఫలితంగా, సినిమా ప్రేక్షకులలో పేరుపడ్డ తారాగణం మాత్రమేచాలా విలువైనదనే భావాన్నికలుగజేసి, సరికొత్తతారాగణంపట్ల వారికి ఆసక్తి కలుగజేయలేకపోవటం కనిపిస్తుంది.

ఈ పరిశ్రమలోని వివిధశాఖలు పురోగమిస్తున్నప్పుడు, ప్రచార, పబ్లిసిటీ ప్రవీణులు తమ సృజనాత్మక శక్తిసామర్థ్యాలను వినియోగించి, పరిశ్రమాభివృద్ధికి మంచి ఫోటోగ్రఫీ, లేదా మరింత ఆధునిక సంగీతంతోపాటు కొత్త తారాగణం, కొత్త శక్తులు ప్రాధాన్యాన్ని ప్రేక్షకులు గుర్తించేటట్లు చేయలేరా? తెలివైన ఆడ్వర్‌టైజింగు ప్రవీణులు చేస్తున్నప్పటికీ వారి శక్తిసామర్థ్యాలను నిర్మాతలు గుర్తించలేకుండా వుండటం జరుగుతున్నదా?

పరిశ్రమ ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆధునిక పబ్లిసిటీ పద్ధతులద్వారా చాలావరకు పరిష్కరించవచ్చని విశ్వసిస్తున్నాను.

ముడిఫిల్ము కోత (తగినంత మేరకు దాని పునరుద్ధరణ) చాలా విచిత్రమైన ఉదాహరణ. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మైసూర్, కేరళ రాష్ట్రాల ఫిల్ము నిర్మాతలు దక్షిణ భారతంలోని ప్రముఖ వార్తాపత్రికలో ఒక ఉదాత్తమైన విజ్ఞప్తిని చేసిన సంగతి గుర్తుకు తెచ్చుకోవలసి వుంది. దానివెంబడి, ప్రధాన దినపత్రికలలో ప్రధాన వ్యాసాలు వెలువడ్డాయి. సత్ఫలితాలు వచ్చాయి.

ఈ ఉదాహరణ చాలాకాలంనాటిదైనా, దీని ప్రభావం వ్యక్తపరుస్తుంది.

సినీ ప్రేక్షకులు లక్షలమీద వుంటారు. కొత్త విషయాలు ఎంత ఎక్కువగా వారిముందు పెడితే, అంత హెచ్చుగా విస్పష్టమైన ఫలితాలు వస్తవి. ప్రస్తుత ప్రేక్షకులే కాకుండా, సరికొత్త ప్రేక్షకులను కల్పించ వీలవుతుంది.

ఫిల్ము పబ్లిసిటీలో సరికొత్త ధోరణులను అనుసరించి, ప్రజాసంబంధాలు ఏర్పరచుకోవటం ద్వారా, ఈనాటికన్నా మరింత సత్ఫలితాలు సాధించ వీలుంది. ఎట్టి తీవ్ర మార్పుకైనా, సంశయంతో పూనుకోవటం జరిగినప్పటికీ, అది ఒక్కటే ప్రేక్ష[illegible]తో పరిశ్రమ అక్కిని ప్రోత్సహించాలి. మద్రాసు ఎస్ప్రిట్ ఆడ్వర్ టైజింగు సర్వీస్ ఇటీవల చేసిన ఫిల్ము ప్రచారం చాలా ఉత్తమోత్తమైనది. ప్రసాద్ ప్రొడక్షన్స్ "హోటల్ [illegible]" వార్తాపత్రిక, పోస్టర్ పబ్లిసిటీవిషయం ప్రస్తావిస్తున్నాను. ఆ పత్రికా ప్రకటనలు చాలా చిన్నవైనా, ఆ పేజీలోని ఇతర పెద్ద ప్రకటనలకన్నా స్పష్టంగా కొట్టవచ్చేట్లుండేవి.

రెండేళ్ళక్రితం బొంబాయిలో పేరుగల తారాగణంలేని "జాగృతి" అనే సినిమా ఒక పెద్ద బాక్సాఫీసు చిత్రమైంది. ఉదాత్తమైన, అపూర్వమైన ప్రకటనవల్లే అంతగా ఆర్జించింది. ఆ ప్రచారాన్ని నిర్వహించిన వ్యక్తిని అభినందించటానికి బొంబాయి ఫిల్ము జర్నలిస్టులు ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేస్తున్నారని జ్ఞాపకం.

తీవ్రమైన మార్పులు జరగాలని అనకపోయినా పాతపద్ధతి స్థానే కొత్తపద్ధతి రావాలని కోరుతున్నాను. తద్వారా ఇప్పుడున్న సినీ ప్రేక్షకులే కాకుండా, మరి లక్షలాది క్రొత్త ప్రేక్షకులను ఫిల్ము పరిశ్రమ సృష్టించుకోగలగాలి.

(4 వ పేజీ తరువాయి)

ఆఫ్రికా వగైరా తెలుగు ప్రజలుకూడా మనచిత్రాలను చూచుచున్నారు. ఇన్నిఏరియాలకు సరియైన పంపిణీదారులున్నచో తెలుగు చిత్రాలకు యింకా ఆదాయం పెరగగలదు. ఈ విధానం సక్రమంగా జరగాలంటే యిప్పుడు వున్న పెద్ద పెట్టుబడిదారులు నవయుగ, చమ్రియా, పూర్ణా, విజయా లాంటి సంస్థలు తెలుగు చిత్రాల నెగిటివ్ రైట్స్ నిర్మాతలవద్దనుంచి పొంది, తెలుగుదేశాన్ని చిన్న చిన్నఏరియాలుగావిభజించి, రాష్ట్రేతర ఏరియాలలో ప్రదర్శింపజేసినచో శీఘ్రకాలంలోనే ఎవరికి వారు వారివారిపెట్టుబడులు రాబట్టుకొనవచ్చును. పర్మనెంటు థియేటర్లులేనిగ్రామాలలో టూరింగు సినిమాలద్వారా ఆ గ్రామ ప్రజలవద్దకే చిత్రాన్ని తీసికొనివెళ్ళి, చూపించి ఆదాయం వృద్ధి జేసుకొనవచ్చును. ఆట్టి పరిస్థితులలో చిత్రనిర్మాత తనకు పెట్టుబడిని వెంటనే రాబట్టుకొని, తదుపరి చిత్రాన్ని ఆరంభించుటకు అవకాశం ఏర్పడును.

ఇప్పుడు జరుగుతున్న పంపిణీ ప్రకారం చిత్రనిర్మాత చిత్రం విడుదల అయిన ఆరు ఏడు మాసములవరకు చేతులు కట్టుకొని కూర్చునే పరిస్థితి ఏర్పడుతుంది. జిల్లాలవారీ డిస్ట్రిబ్యూషనువద్దతి అమలులోనికి వచ్చినరోజున నిర్మాత తన పెట్టుబడి వెంటనే రాబట్టుకొని వీలైతే లాభాలుకూడా పొంది మరల తన తదుపరి చిత్రాన్ని త్వరలో ఆరంభించగలుగును. నటీనటులు ఎంత బిజీగావున్నా నిర్మాత వారికి తగినంత సొమ్ము యిచ్చి తమ చిత్రాలలో నటింపజేసి యింకా ఉత్తమ చిత్రాలు తీయగలిగే స్తోమతను పొందగలడు. పై చెప్పబడిన పెద్ద పెట్టుబడిదారులు, ఆంధ్ర ఫిలిం ఛేంబరుసంప్రదించుకొని యీ విధానాన్ని అమలుపరిచేటట్లు చేస్తారని ఆశిస్తూ, తెలుగు పరిశ్రమను గూడా భారతదేశంలో హిందీ, తమిళ పరిశ్రమల స్థాయికి పెంచడానికి కృషిచేస్తారని నమ్ముచున్నాను.



ఫిలింపరిశ్రమ సమస్యలు: పరిష్కార సూచనలు

(3 వ పేజీ తరువాయి)

ఎలా? ప్రస్తుతం నిర్మాతలు తమకున్న ధనాన్ని, సృజనాత్మక శక్తియుక్తులను సర్వం వినియోగించి చిత్రాన్ని పూర్తిచేసికోవటానికి యమయాతనలు పడుతున్నారు. నిర్మాణవ్యయం పెరిగిపోవటంవలన నిర్మాతకు ఒరిగేదేమీ ఉండదు. అధికవ్యయం వలన నిర్మాతకు ఎప్పుడు నష్టమేతప్ప లాభం ఉండదు.

ప్రజా బాహుళ్యంలో ఉన్న నటీనటులు, సాంకేతిక నిపుణులు, ఏ చిత్రమైనా విజయవంతమైతే అది తమమూలంగానే అంటారు, అపజయం తమదే నంటారు. అందరిచేత ఈ నటీనటులు, సాంకేతికులు, చిత్ర నిర్మాణ సందర్భంలో సముంజసమైన మూల్యం మాత్రమే తీసికొని, నిర్మాతతో పాటు లాభంలో వాటా తీసికోవటం సబబు, సమంజసంగా ఉంటుంది. ఆ చిత్రాల విజయం తమమూలంగావే నని భావించే నటీనటులు ఈ విధానానికి సమ్మతించి బాధ్యత తీసికోవటంలో సిగ్గుపడవలసిన అవసరం ఏమీ లేదు. ప్రచారంలోఉన్న నటీనటులకు, టెక్నీషియన్లకు గ్రేడులవారీగా ధరలు నిర్ణయం కావాలి.

ఇలాంటి కొద్దిపాటి సహకార విధానంలో కూడ కష్టనష్టాల బాధ్యత ప్రధానంగా చిత్ర నిర్మాతమీదనే ఉంటుంది. కాని చిత్రం దెబ్బ తిన్నప్పుడు అతని కష్టనష్టాలు కొంత తగ్గుతాయి. చిత్రం విజయం సంపాదించినపో, లాభంలోని కొంత భాగాన్ని నటీనటులకు ఇయ్యటానికి అతడు చాల సంతోషిస్తాడు, అంగీకరిస్తాడు. చిత్రనిర్మాణం ఈవిధంగా సాగిన పక్షంలో చలనచిత్రరంగంలోని వారందరు ఒకే కుటుంబంలోని వారన్న భావం పెంపొందుతుంది. ప్రతివ్యక్తికి లాభంమీద దృష్టి ఉంటుంది. కనుక తన శక్తియంతా వినియోగించి చక్కగా కృషి చేస్తాడు. చిత్రం విజయానికి పాటుపడతాడు. ఏనాడన్నా 'ఎవరికి వారే' ధోరణి పోవాలి. నటీనటులు, టెక్నీషియనులు ఒక దఫా ఒక చిత్రంలో మాత్రమే పనిచేయాలనికానీ లేదా ఒక గరిష్ఠ సంఖ్య మించి ఒకేదఫా చిత్రాలలో పనిచేయరాదని ఒక నిబంధన ప్రవేశ పెట్టవచ్చు.

ముడిస్టాకుమీద కంట్రోలు తొలగించాలి

ముడిస్టాకుమీద కంట్రోలు విధించటం వలన చలనచిత్ర పరిశ్రమకు కలిగిన ప్రయోజనం ఏమీ లేకపోగా అనేక నష్టాలు వాటిల్లాయి. ఈ కంట్రోలు మూలంగా అనవసరంగా కృత్రిమమైన కొరత ఏర్పడింది, బ్లాక్ మార్కెట్ పెరిగింది, నిర్మాతకు తేలిపోని చిక్కులు వచ్చిపడ్డాయి. ఈ కంట్రోలువచ్చి చిత్రాల సంఖ్యను తగ్గించటానికి బదులు పైన చెప్పినట్లుగా చిత్రాల సంఖ్యను పెంచింది. ఈనాడు ఒక్క దక్షిణ భారత దేశంలోనే 263 చిత్రాలు నిర్మాణంలో ఉన్నాయి. ప్రస్తుతం దిగుమతి అవుతున్న ముడిస్టాకు చలన చిత్ర పరిశ్రమ అవసరాలకు సరిపోతుందని నా విశ్వాసం, ఇలాంటి కొరత ఉండదని, ఈ కంట్రోలు లేకుండానే సరిపెట్టుకొనవచ్చునని నిస్సందేహంగా చెప్పగలను. ఎంతో ఆలస్యమైనప్పటికీ ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కంట్రోలుని తొలగించాలని, సద్బుద్ధితో యోచించి ఈ నిర్ణయం తీసికోవాలని నేను ప్రార్థిస్తున్నాను, ఆశిస్తున్నాను. ఈ పనిచేసిన పక్షంలో ఫిలిం కంట్రోలు పరిపాలక వ్యవస్థమీద వృధా చేస్తున్న ప్రజాధనాన్ని కాపాడి సద్వినియోగం చేసినవారు అవుతారు. ముడిస్టాకు ఉత్పత్తి కర్మాగారం నెలకొల్పటం ఒక్కటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గమనటంలో సందేహం లేదు. పూటీలో అలాంటి కర్మాగారాన్ని నెలకొల్పటానికి భారత ప్రభుత్వం ఫ్రెంచి ఉత్పత్తిదారులతో కొన్ని ఏర్పాట్లు చేసికొన్నందుకు చాల సంతోషం. ఒక్క ముడిస్టాకు ఉత్పత్తికేకాక, చలనచిత్ర వాణిజ్యానికి కావలసిన కార్బన్లు, ప్రొజెక్టర్లు, ఆర్క్‌ల్యాంపులు మొదలైన ఇతర పరికరాల ఉత్పత్తి కర్మాగారాలు కూడ నిర్మాణం కావాలి. అప్పుడే చలనచిత్ర పరిశ్రమ స్వతంత్రంగా, స్వయం సమృద్ధంగా నిలసిల్లగలదు. ఈ విషయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసికొని పోయి, ఒప్పించటానికి ఛేంబర్లు కృషిచేయాలి.

అంతవరకు చలన చిత్ర పరిశ్రమకు అవసరమైన పరికరాలకు దిగుమతుల లైసెన్సులు సంపాదించటం తాత్కాలిక పరిష్కారమార్గం. ఇలా చేసినట్లయితే నిర్మాతలకు అవసరమైన పరికరాలు సమంజసమైన ధరలకు లభిస్తాయి. ఆర్క్‌ల్యాంపులు మొదలైన పరికరాలను ప్రస్తుతం షాపువాలు ధరకంటె నూటికి 200 పంతులు అధికంగా అమ్ముతున్నారు.

సాంకేతిక నిపుణుల శిక్షణ

ఇక సాంకేతికంగా చూస్తే, ఏవో కొన్ని విషయాలను వదలి, భారత దేశం ఇంకా రెండు దశాబ్దాలు వెనుకబడి ఉన్నది. చిత్రాల సంఖ్యను బట్టి చూచినప్పుడు ప్రపంచంలో మనది మూడవస్థానం. కాని చిత్రాల గుణగణాలను బట్టి చూస్తే మాత్రం మనం చాల వెనుకబడిఉన్నాం. సినిమా స్కోపు, 55 ఎం. ఎం., రంగులు మరికొన్ని విషయాలలో ఇతర దేశాలు ఎంతో ముందుకి పోయాయి. అంతర్జాతీయ సాంకేతిక స్థాయిని అందుకోవటానికి మనకు ఇంకా ఎన్నో ఏండ్లు పడుతుంది. ఇది ఇలా ఉంచి దురదృష్టవశాత్తు మనకు సుశిక్షితులైన సాంకేతికుల కొరత కూడ ఎంతో ఉన్నది. ఒక శిక్షణ కేంద్రాన్ని స్థాపించటానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అది ఇంకా ప్రయత్నాల దశలోనే ఉన్నది, పని ప్రారంభించవలసే ఉన్నది. కేంద్ర ప్రభుత్వం స్థాపించనున్న కేంద్రం ఒక్కటే చాలదు. అదికాక ఫిలిం ఛేంబర్లు మరికొన్ని శిక్షణ కేంద్రాలను ప్రారంభించాలి, యోగ్యులైన వారికి డిప్లొమోలు, సర్టిఫికెట్లు ఇచ్చే కేంద్రాలను నెలకొల్పాలి. చిత్రం నిర్మాణ రంగంలో పనిచేయటానికి ఈ డిప్లొమోలు, సర్టిఫికేట్లు పొందినవారిని మాత్రమే అనుమతించాలి. యోగ్యులైన టెక్నీషియన్లు విదేశాలకు పోయి ఉన్నత శిక్షణ పొంది రావటానికి ఛేంబర్లు స్కాలర్‌షిప్పులు ఇయ్యాలి. ఇతర దేశాల ప్రవీణులను మనదేశానికి ఆహ్వానించాలి, మన టెక్నీషియన్లను విదేశాలకు పంపాలి, పరస్పర అధ్యయన పర్యటనలు ఏర్పాటు చేయాలి. మన విశ్వవిద్యాలయాలలో సంగీతాది లలిత కళల శిక్షణకు అవకాశం కల్పించారు, చలనచిత్ర కళలకు కూడ ఆ అవకాశం కల్పించాలి.

నిర్మాణానికి లైసెన్సులు

కొత్తవారు ఎంతో మంది చిత్ర నిర్మాణంలోకి వస్తున్నారని పైనే వివరించాను. ఇలా వచ్చేవారిలో చాలమంది కేవలం ఉత్సాహంతో, వెనుక ముందులు తెలియకుండా, సాధన సంపదలు లేకుండ చిత్ర పరిశ్రమలో దిగుతున్నారు. దీన్ని నివారించటం ఎలా ? దీనికి ఒక్కటే సమాధానం ఉన్నది. కొత్తగా చిత్ర నిర్మాతలు కాదలచిన వారికి ఛేంబర్లు కొన్ని నియమ నిబంధనలు విధించాలి. ఇలాంటి కొత్త నిర్మాత కొంత కనీసపు పెట్టుబడి సొంతంగా ఉండాలని విధించాలి, ఏ చిత్రం నిర్మించటానికైనా ముందుగానే ఒక పెట్టుబడిదారునిగానీ లేక డిస్ట్రిబ్యూటర్నిగానీ అతడు చూపించాలని నియమం ప్రవేశపెట్టాలి. ప్రతి చిత్ర నిర్మాత ఛేంబర్ అనుమతికోసం దరఖాస్తు పెట్టాలి. ఆ దరఖాస్తుని పరిశీలించి, చిత్ర నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి ఇతర సాధన సంపదలు అతనికి ఉన్నాయని సంతృప్తి చెందిన తరువాతనే ఛేంబర్ అనుమతి ఇయ్యాలి. అలాంటి అనుమతి పొందిన నిర్మాతలను మాత్రమే ప్రభుత్వం అనుమతించాలి. ముడిస్టాకు కంట్రోలు కారణంగా ఈ విధానాన్ని కొన్ని ఛేంబర్లు ఇప్పటికే కొంతవరకు అనుసరిస్తున్నాయి. అది చాలదు, ఈ నియమ నిబంధనలను తు. చ. గట్టిగా అమలు చేయాలి.

పెట్టుబడి

చలన చిత్ర వ్యాపారానికి పెట్టుబడి ప్రధాన సమస్య, ముఖ్యమైన సమస్య. ఈ పరిశ్రమలో ధనం అంత విరివిగాలేదు. చలన చిత్ర నిర్మాతలు లెక్కలుచూపి కొంత, చూపక కొంత ఇస్తూఉన్న రాయల్టీలు, పన్నులు మొదలైనవి, ఈ పరిశ్రమలో ఉన్నంతగా మరే ఇతర పరిశ్రమలోను ఉండవు. వీటినుంచి తప్పించుకోవటం కూడ చాల కష్టం. దీనికి ప్రధాన కారణం ఒక్కటే ఉన్నది. ఈ పరిశ్రమలోని వ్యక్తులను ప్రజలు, ప్రభుత్వం విశ్వసించటంలేదు, గౌరవించటంలేదు. చలనచిత్ర విచారణ సంఘం ఏనాడో 1951 లోనే ఒక సూచన చేసింది, ప్రభుత్వ రంగంలోనే ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ నెలకొల్పాలని సూచించింది. కాని ఏం లాభం? ఆ పథకం ఇంకా కాగితాలలోనే ఉంటున్నది. ఈ విషయంగురించి ఛేంబర్ గట్టికృషి చేయాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గట్టిగా తెలియచెప్పాలి. ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్ అవసరం గురించి ప్రభుత్వాన్ని ఒప్పించి, కార్యాచరణకు దిగేటట్లు చూడాలి. ఈ పరిశ్రమనుంచి వసూలుచేస్తున్న పన్నులలో కొంతభాగాన్ని ఈ పరిశ్రమ ప్రయోజనాలకు ఎందుకు కేటాయించకూడదు ? ప్రభుత్వం అన్నింటికంటె ఈ పరిశ్రమను ఎక్కువగా నిర్లక్ష్యం చేస్తున్నది. ఏమాత్రం గుర్తించటంలేదు, సహాయం చేయుటంలేదు. ఈ పరిశ్రమలోని సభ్యులు ప్రైవేటు రంగంలో కూడ అలాంటి ఫైనాన్స్ కార్పొరేషన్‌ని ఏర్పాటు చేసికోవాలి. ఛేంబర్ల ఆధ్వర్యాన ఈపని చేసికోవచ్చు. అలా చేసికొంటె యోగ్యులైన నిర్మాతలకు సముంజసమైన రేట్లతో ఆర్థిక సదుపాయం లభిస్తుంది. అత్యంత ప్రాధాన్యమిచ్చి ఈ విషయం గురించి కృషి చేసికోవాలి.

ఈ సందర్భంలో నేను ఫిలిం ప్రొడక్షన్ కంబైన్లనుకూడ సూచిస్తున్నాను.

చిత్ర నిర్మాణంలో మొదటిది అమెరికా, రెండవది జపాన్, మూడవది మనదేశం. కాని, జపాన్ అమెరికాలలో మనదేశంలో ఉన్నట్లు వందలాది ప్రొడక్షన్ యూనిట్లు లేవు. జపాన్‌లో కేవలం ఆరు ప్రొడక్షన్ యూనిట్లు ఆరుమాసాలలో 278 చిత్రాలను నిర్మించాయని ఇటీవలనే చదివాను. అమెరికాలో కూడ చాల కొద్ది ప్రొడక్షన్ యూనిట్లు ఉన్నాయి, అవే అన్ని చిత్రాలను తయారు చేస్తున్నవి. ఎం. జి. ఎం. వంటి ప్రొడక్షన్ కంబైన్లను ఇండియాలోకూడ ఎందుకు ఏర్పాటు చేసికో కూడదు ? కొంతమంది నిర్మాతలు కలిసి తమ సాధన సంపదలను ఏకంచేసి, ప్రజాస్వామిక సూత్రబద్ధంగా ఉమ్మడి సంస్థను స్థాపించటానికి ముందుకి రావాలి. అలాంటి సంస్థలో కూడ తన చిత్రాన్ని తన ఇష్టం వచ్చినట్లు తయారుచేసికొనే స్వేచ్ఛ నిర్మాతకు ఉంటుంది. ఇలాంటి సంస్థకు సాధన సంపదలు సమృద్ధిగా ఉంటాయి కనుక కొంత మంది టెక్నీషియన్లను, దర్శకులను, స్టూడియోలను, లేబొరేటరీలను, కథా రచయితలను, కళాకారులను తన యాజమాన్యంలో ఉంచుకొని నిర్వహించగలుగుతుంది. ఈ పద్ధతిని అనుసరించటంచేత ఆత్మహత్యా సదృశమైన కుత్తుకలు తరుక్కుపోయే పోటీ తప్పిపోతుంది. పనులు క్రమబద్ధంగా జరుగుతాయి. పరిశ్రమ స్థిరపడుతుంది. శ్రీ బి. నాగిరెడ్డిగారు సూత్రాలపై పనిచేస్తున్నందుకు చాల సంతోషిస్తున్నాను. ఇలాంటి ప్రొడక్షన్ కంబైన్లను ఏర్పాటు చేయుటకుగాను పరిశ్రమలోని ఇతర ప్రముఖులుకూడ ఆయనతో కలవాలి.

ఛేంబర్ ఆధ్వర్యాన అలాంటి కంబైన్ ఏర్పాటు చేసికోవచ్చు. అందుకు అవకాశం ఉన్నది. ఛేంబర్ ప్రజాస్వామిక ఎన్నిక ద్వారా ఎన్నికైంది. పరిశ్రమకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. అందుచేత అదే ఈపనికి పూనుకోవచ్చునని సూచిస్తున్నాను. ఏక ప్రపంచ ప్రభుత్వం కావాలనీ, అంతర్జాతీయ న్యాయ పరిషత్ కావాలనీ కోరుతున్న ఈ రోజులలో ఇలాంటి సూచన అసమంజసమేమీకాదు. ఈపని చేయగలిగితే ఛేంబర్ ఏకైక చిత్ర నిర్మాణ సంస్థ అవుతుంది. చిత్ర నిర్మాణంలో నిర్మాత లందరు దీని ఆధ్వర్యాన ఏకం కావచ్చు. ఇలా చేసికోగలిగితే మొత్తం పరిశ్రమను క్రమబద్ధం చేయవచ్చు, మార్కెట్‌ని, ప్రేక్షకుల అభిరుచులను, పన్నులను, ఇంక ఇతర విషయాలను ఛేంబర్ పరిశీలించవచ్చు, ఆపరికీనలో ప్రతి సంవత్సరం ఏ భాషలో ఎన్ని చిత్రాలు రావచ్చునో ఎలాంటి చిత్రాలు, ఏ రకం చిత్రాలు తీయాలవచ్చునో ఛేంబర్లే నిర్ణయించవచ్చు.

జాతీయ అంతర్జాతీయ మార్కెట్ల అన్వేషణ

ప్రజలు కోరుకున్న దేమిటో చలన చిత్ర పరిశ్రమ కనుగొనాలి, గ్రహించాలి. ప్రస్తుత ప్రేక్షకుల అభిరుచులను మనస్తత్వాన్ని తెలుసుకోవాలి. తదనుగుణంగా చిత్ర నిర్మాణాన్ని రూపొందించుకోవాలి. వివిధ ఛేంబర్ల ఆధ్వర్యాన జాతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలను ఏర్పాటు చేయాలి, నిర్వహించాలి. విదేశాలకు వ్యాపార ప్రతినిధివర్గాలనుపంపటానికి ఏర్పాట్లు చేయాలి. ఇవి చేసుకో గలిగితే అలాంటి చలన చిత్రోత్సవాల ద్వారా, వ్యాపార ప్రతినిధి వర్గాలద్వారా మనం ఎంతో నేర్చుకోవచ్చు, ఎన్నో విషయాలు గ్రహించవచ్చు. రాష్ట్రాల మధ్య, దేశాలమధ్య సోదర భావం పెంపొందించుకోవచ్చు. వాటికన్నింటికి అవి తోడ్పడుతాయి. చలన చిత్ర పరిశ్రమలోని వైవిధ్యాన్ని గ్రహించడానికి భేదాభిప్రాయాలను తొలగించు కోవటానికికూడా అవి సహాయకారులవుతాయి.

చిత్రాల పొడవు

మన చిత్రాల పొడవు తగ్గాలి. ఏచిత్రమైనా 11, లేక 12 వేల అడుగుల పొడవుకు మించి ఉండకూడదు. చిత్రాల పొడవును యుక్తమగా తగ్గించుకోగలిగితే ఎన్నో సమస్యలు పరిష్కారమవుతాయి. ముడి ఫిలిం సమస్య, నిర్మాణ వ్యయం, తారలవ్యయం మొదలైన సమస్యలుచాలావరకుతేలిపోతవి. పైగా చిత్రనిర్మాణంలో ఎంతో కాలం కలిసివస్తుంది. త్వరగా చిత్రాన్ని పూర్తి చేసుకోవచ్చు.ఇదీ కాకమరికొన్నో సౌకర్యాలు కూడా సమకూడుతాయి. విదేశచిత్రాలలో వలె హాస్యచిత్రాలు, సంగీత చిత్రాలు, నాటక చిత్రాలూ, ఇలా అనేక విషయాలపై ఎన్నో చిత్రాలు నిర్మించుకునే వీలు కలుగుతుంది. ప్రస్తుతం ఇవన్నీ మనం ఒక్క చిత్రంలోనే కలిపేస్తున్నాం. కొద్దిపాటి పొడవుగల చిత్రాలలో భిన్నభిన్న సమస్యలను చక్కగా చిత్రించుకోవచ్చు. ఆయా ప్రత్యేక విషయాలపై, అంశాలపై దృష్టిని కేంద్రీకరించి సమగ్రత సాధించవచ్చు. దోషరహితంగా చిత్రాలు తీయవచ్చు, మన చిత్రాలకు అంతర్జాతీయ మార్కెట్ సంపాదించడంలో చిత్రాల నిడివి ముఖ్యంగా అడ్డుపడుతుంది. యుద్ధకాలంలో చిత్రనిడివి 11 వేల అడుగులు మాత్రమే ఉండాలని నిబంధన విధించారు. యీ కొద్దిపాటి పొడవుతో ఎన్నో చిత్రాలు బాక్సాఫీసుల జయం పొందాయి. విజయం పొందవచ్చునని రుజువు చేశాయి. చిన్న చిత్రాలు ఇప్పుడు కూడా ఆ విషయాన్నే ఎందుకు రుజువు చేయరాదు? ప్రతినిర్మాత 11 వేల అడుగుల లోనే చిత్రం నిర్మిస్తే ప్రేక్షకులు కూడా దీనిని అంగీకరిస్తారు.

స్వయంనిర్ణీతక్రమత్వం

ఇక చివరికి ఒక విషయం చెబుతాను.చెప్పటంలో చివరిదైనా, ప్రాధాన్యంలో మొదటిది యీ విషయం. చలనచిత్ర పరిశ్రమలో స్వయంగా మనంతట మనం విధించుకున్న క్రమత్వం ఎంతో అవసరమని ప్రతిసారీ ఎన్నోఉపన్యాసాలు జరుగుతున్నాయి. మాటలు, ఉపన్యాసాలే తప్ప యీ విషయంలో ఇంతవరకు జరిగింది మాత్రం ఏమీలేదు. సమిష్టి ప్రయోజనాలు అడుగునబడి స్వార్థ ప్రయోజనాలు మాత్రమే పైకి వస్తున్నాయి. ఈ లోపమే లేకుండా ఉంటే యీ పరిశ్రమ ఇప్పటికి ఎంతో అభివృద్ధి చెందివుండేది. ప్రజల ఆదరణ ప్రభుత్వ పోషణ సంపాదించ గలిగేది. దీనిని వెంటనే పరిష్కరించుకోవాలి. ఆలస్యం జరిగినకొలదికి విచక్షణ, విభేదం పెరిగిపోతూనే ఉంటాయి. చిత్రాల నిర్మాణం డిస్ట్రిబ్యూషన్ ఆచరణ అన్న మూడు ప్రధానాంగాలలోనూ యీ స్వయం నిర్ణీత క్రమత్వం ఎంతో అవసరం. యీ స్వయం నిర్ణీత క్రమత్వ సూత్రాలు రూపొందించి, అమలు చేయగల విధంగా ఛేంబర్ల బలం, శక్తి, పెరగాలి. ఛేంబర్ బలవత్తరం కావాలి. చలనచిత్ర వ్యాపారానికి సంబంధించిన వివాదాలన్నీ ఛేంబర్ మధ్యవర్తిత్వంద్వారా, ఆర్బిట్రేషన్‌ద్వారా పరిష్కారం కావాలి. ఈస్వయం నిర్ణీత క్రమత్వ సూత్రాలను ఎవరు ఉల్లంఘించరాదు. ఉల్లంఘించనీయరాదు. ఈస్వయంనిర్ణీత క్రమత్వం లేకపోవటంచేత మొత్తం పరిశ్రమ దెబ్బ తింటున్నది. భిన్నభిన్న ముఖాల పయనిస్తున్నది. చిత్రాలను విడుదలచేసే విషయంలో డిస్ట్రిబ్యూటర్లలో స్వయం నిర్ణీత క్రమత్వం లేదు. ఒకేదఫా మూడు నాలుగు చిత్రాలు విడుదలచేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్లందరు కలసి కూర్చుని చిత్రాల విడుదలకు సంబంధించిన ఒక ప్రణాళిక ఎందుకు తయారుచేసికోరు ?

బెంగాలీ చలనచిత్ర సంఘానికి, మరింకా ఒకటిరెండు సోదర సంఘాలకు ఈ స్వయంనిర్ణీత క్రమత్వం వున్నది. దీనికిసంబంధించిన సూత్రాలు వున్నాయి.మిగిలినసంఘాలుకూడనిజంగాచిత్ర పరిశ్రమకు సేవచేయదలిస్తే — ఈ మార్గాన్ని అనుసరించాలి. చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందటానికి అనువుగా పరిశ్రమలోని సభ్యులలో ఒక విధమైన క్రమశిక్షణభావం పెంపొందించాలి. అందుకోసం కృషిచేయాలి.

నాకు తోచిన కొన్ని సూచనలను నేనందించాను.



తెలుగు చిత్రాల పంపిణీ విధానం

—శ్రీమతి సావిత్రి గణేశన్

తెలుగు చిత్రాలకు మన దేశంలో ఆదాయం చాలా తక్కువవని చాలామంది అభిప్రాయము. దానికి కారణం మనరాష్ట్రం యితర రాష్ట్రాలకన్నా ఏరియాలో తక్కువ అనిగానీ, జనసంఖ్య తక్కువ అనిగానీ, చిత్రాలకు ప్రచారం లేకపోవుటచేతగానీ కాదు. తగినంత శీఘ్రకాలంలో మన చిత్రాలు పల్లె ప్రజలు చూడకపోవుటయే దీనికి తార్కాణం.

ఇందుకు మన రాష్ట్రంలో జిల్లాలవారీగా డిస్ట్రిబ్యూషన్ లేకపోవుటకూడా బలీయ కారణం. పల్లె ప్రజలు థియేటరులున్న గ్రామాలకు మైళ్లతరబడి నడిచివెళ్ల లేకపోవుచున్నారు. పగలంతా కష్టపడి సాయంకాలం కొన్నిమైళ్ళు నడచి థియేటరులున్న గ్రామాలకు పోవాలంటే వారికిచిత్రాలపై అభిమానమున్నా బద్ధకించుచున్నారు.మన పంపిణీదారులవద్ద తగినన్ని డేరా సినిమాలు కూడా వున్నచో ఒకేకాలములో చిన్నచిన్న గ్రామాలకు దగ్గరలో కూడా మన చిత్రాలను తీసుకువెళ్లి ప్రదర్శించినచో ఆ గ్రామ ప్రజలు సంతోషంగా చూడగలరు. తమిళదేశంలో ప్రతి పంపిణీదారునవద్ద కనీసం రెండుమూడు డేరాసినిమాలైనా యున్నవి. ఇవిగాక, ప్రత్యేకంగా ప్రతి జిల్లాలో టూరింగు టాకీసులు కూడా ఎక్కువగా వున్నవి. పంపిణీదార్లు తనవద్ద వున్న ప్రతి చిత్రానికి రెండు మూడు కాపీలు తీసుకొని వీటిద్వారా అనతికాలంలో థియేటర్లులేని గ్రామాలలో కూడా ప్రదర్శింపజేసి తన పెట్టుబడిని రాబట్టుకొనుటయేగాక యింకా లాభము కూడా పొందగలుగుచున్నారు. తెలుగు దేశంలో చాలా తక్కువ థియేటర్లు వుండుటవల్ల గ్రామ ప్రజలు చాలాకాలంవరకు కొన్ని చిత్రాలను చూడలేకపోవుచున్నారు.

అందుచేత ముఖ్యంగా నిర్మాతలు కొంత దెబ్బ తినుచున్నారు. తమిళ చిత్రపరిశ్రమ యింత అభివృద్ధికి రావడమునకు కారణం వారు ఏర్పరచుకొనిన జిల్లాలవారీ పంపిణీ విధానమే. చిన్న పెట్టుబడిదారులు గూడా ఒక్కొక్క జిల్లాగాని, రెండు మూడుజిల్లాలుగాని ఒక ఏరియాగా విభజించుకొని చిత్రాలను ఆ ఏరియాలకు కమీషను పద్ధతిగాని, లేక స్వంతముగా కొనుక్కొనుటగాని తీర్మా[illegible]

(మిగతా 7 వ పేజీలో)

చలనచిత్రపరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని గురించి పరిశ్రమలోని ప్రముఖులు భారత ఫిలిం ఫెడరేషన్ తీవ్రంగా ఆలోచించాలనీ, పరిష్కారమార్గాలు కనుగొనాలని కోరుతున్నాను. చలనచిత్రపరిశ్రమసర్వతోముఖంగావిలసిల్లటానికి దేశవిదేశాలలో దానికి మంచి మార్కెట్ లభించటానికి ఈ ప్రముఖులందరు ఆలోచించి మార్గం చూపాలని కోరుతున్నాను. చూపగలరని ఆశిస్తున్నాను.

ఆంధ్ర ఫిలిం ఛేంబరు కార్యవర్గాలు

అధ్యక్షుడు: శ్రీ సి. పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు : శ్రీ జి. కామరాజు, శ్రీ టి. అశ్వత్థ నారాయణ, గౌరవ కార్యదర్శులు : శ్రీ ఎస్. కె. ఎన్. అయ్యంగార్, శ్రీ టి. ఎస్. ఎస్. గుప్త (7—10—59 వరకు) శ్రీ బి. సత్యనారాయణ (7—11—53 నుండి), కోశాధికారి : శ్రీ సుందర్‌లాల్ నహతా, సభ్యులు : శ్రీయుతులు కె. సుబ్రహ్మణ్యం, కె. పి. గంగువాలా, కె. వి. కృష్ణారావు, డి. ఈశ్వర వెంకటేశ్వర్లు, పి. జి. బెనర్జీ, రాజా ఏ. మోహన్, బి. సత్యనారాయణ (7—10—53 వరకు), పి. ఎస్. సోమయాజులు, సి. వి. బాబూ పుగారలు.

1954-55

అధ్యక్షుడు : శ్రీ సుందర్‌లాల్ నహతా, ఉపాధ్యక్షులు : శ్రీ జి. కామరాజు, శ్రీ టి. అశ్వత్థ నారాయణ, గౌరవ కార్యదర్శులు : శ్రీ ఎస్. కె. ఎన్.అయ్యంగార్, శ్రీ సి. వి. బాబూరావు, కోశాధికారి : శ్రీ సి. పూర్ణచంద్రరావు, సభ్యులు : శ్రీయుతులు పి. చంద్రశేఖరరావు, రాజా ఏ. మోహన్, డి. కృష్ణమూర్తి, బి. సత్యనారాయణ పి. రామకృష్ణారావు, ఎస్. గోపాలరావు, పి. ఎస్. శ్రీనివాసరావుగారలు.

1955-56

అధ్యక్షుడు : శ్రీ సుందర్‌లాల్‌నహతా, ఉపాధ్యక్షులు : శ్రీ జి. కామరాజా, శ్రీ టి. అశ్వత్థ నారాయణ, గౌరవకార్యదర్శులు : శ్రీ ఎస్. కె. ఎన్. అయ్యంగార్,శ్రీ సి.వి. బాబూరావు, కోశాధికారి : శ్రీసి. పూర్ణచంద్రరావు, సభ్యులు : శ్రీయుతులు కె.సుబ్రహ్మణ్యం, రాజాఏ.మోహన్ బి. అక్కయలింగం, బి. సత్యనారాయణ, కె.సుబ్బారావు,ఎ.ఆర్. శృంగారం, సయ్యద్ ఖాదర్‌గారలు.

1956-57

అధ్యక్షుడు : శ్రీసుందర్‌లాల్‌నహతా, ఉపాధ్యక్షులు : శ్రీ జి. కామరాజు, శ్రీ టి. అశ్వత్థ నారాయణ, గౌరవకార్యదర్శులు : శ్రీ పి. చంద్రశేఖరరావు, శ్రీ ఎస్.కె.ఎన్. అయ్యంగార్, కోశాధికారి : శ్రీ సి. వి. బాబూరావు, సభ్యులు: శ్రీయుతులు పి. పూర్ణచంద్రరావు, కె. సుబ్రహ్మణ్యం, బి. అక్కయలింగం, బి. వెంకటేశ్వర్రావు, బి. సత్యనారాయణ, బి. జగన్మోహనరావు, పి. శ్రీనివాసరావు ఏ. రహింతుల్లాఖాన్‌గారలు.

1957-58

అధ్యక్షుడు : శ్రీ సుందర్‌లాల్‌నహతా, ఉపాధ్యక్షులు: శ్రీ జి.కామరాజు శ్రీ టి.అశ్వత్థనారాయణ గౌరవకార్యదర్శులు: శ్రీ పి. చంద్రశేఖరరావు శ్రీ ఎస్. కె. ఎన్. అయ్యంగార్ కోశాధికారి: శ్రీ సి. వి. బాబూరావు సభ్యులు: శ్రీయుతులు బి. ఎన్. రెడ్డి సి.పూర్ణచంద్రరావు, కె. సుబ్రహ్మణ్యం, జి. వెంకటేశ్వరరావు, బి. సత్యనారాయణ, పి. శ్రీనివాసరావు, ఏ. రహింతుల్లాఖాన్, బి. జగన్మోహనరావుగారలు.

1959-60

అధ్యక్షుడు : శ్రీ కె. సి. గంగువాలా, ఉపాధ్యక్షులు : శ్రీ కె. శ్రీనివాసరావు గౌరవ కార్యదర్శులు: శ్రీ కె. సుబ్రహ్మణ్యం శ్రీ బి. సత్యనారాయణ, కోశాధికారి: శ్రీ జి. కామరాజు, సభ్యులు : శ్రీయుతులు ఎం. ఎస్. రాజు, డి.ఎల్వీనారాయణ, ఎస్. రామచంద్రన్, సి. వి. బాబూరావు, ఏ. రామబ్రహ్మం, కె. కృష్ణ, ఎం. పొనురాజు, పి. జి. బెనర్జీ, వై. రామకృష్ణప్రసాద్ గారలు.

చలనచిత్ర వినోదమునకే నూతన పరిమళము
మైమరపించే మణిపురాని అద్భుత చిత్రం
మెరాక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సమర్పించు
కె. సుబ్రహ్మణ్యంగారి
కొత్తదారి
[తెలుగు]
సంభాషణలు, పాటలు : బైరాగి
సంగీతము : సి. ఎన్. పాండురంగం
ఎస్. వి. రమణన్
ఎడిటింగ్ : సి. పి. జంబులింగం
ఆడియోగ్రఫీ : కన్నన్ (రేవతి)
ఫోటోగ్రఫీ : టి.కె.వెంకట్ &యు.రాజగోపాల్
ఆర్టు : వి. రామారావు
స్టుడియో : నెప్ట్యూన్ & న్యూటోన్



ఆంధ్రా ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సు

MOULIS

ఆంధ్రప్రభ అనుబంధ సంచిక ★ సోమవారం 11-1-1960

విజయవాడలో ఆంధ్రా ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సు నూతన భవన ప్రారంభోత్సవం

ఫిలిం పరిశ్రమ సమస్యలు: పరిష్కార సూచనలు

ఇతర పరిశ్రమలలో కంటె చలన చిత్రపరిశ్రమలో మా బోటి వారికి దీర్ఘకాలం స్థానం ఉండదని నేను అనుకొన్న రోజులు కూడ కొన్ని వున్నాయి. రెండు దశాబ్దాల క్రితం ఎంతో గొప్పగా చెప్పుకోబడిన ప్రసిద్ధ చిత్ర నిర్మాతల పేర్లు ఈనాడు ఎక్కడ వినపడవు.గుర్తు కూడ లేవు. ఈ చలనచిత్ర పరిశ్రమలో వున్నట్టుండి ధనవంతులు కావటం, శిథిలం కావటం జరుగుతుంటుంది. ఇంత అనిశ్చిత పరిస్థితివున్నా, ఇన్ని సమస్యలను ఎదుర్కొంటున్నా చలనచిత్ర పరిశ్రమ ఏదో ఒకవిధంగా సాగటమేకాక అభివృద్ధి చెందుతుండటం చాలవిచిత్రం. సమస్యాపూరితమైన ఈ పరిశ్రమ స్వరూపాన్ని కొద్దిగా ప్రదర్శిస్తాను. ఈ పరిశ్రమలోని చాల క్లిష్టమైనవే కాక ఒకదానికొకటి ముడిపడి వుంటాయి: అందుచేత తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఒక్క సమస్యను గురించి ఆలోచన మొదలుపెడితే మరెన్నో సమస్యలు సాక్షాత్కరిస్తాయి.

ఉదాహరణకు నటీనటుల సమస్యను చూపుతాను. భారతదేశంలోని చలనచిత్ర పరిశ్రమకంతకు సంబంధించిన సమస్య ఇది. విశేషించి దక్షిణాదిని మరీ తీవ్రంగా వున్న సమస్య ఇది.

కొత్త నటీనటులు కావాలన్న మాట ఏనోట చూచినా వినపడుతూనే వున్నది. చలనచిత్రాలలో కొత్త ముఖాలు కానరావటంలేదని ప్రతివారు అంటున్నారు. కాని ఎంతమంది చిత్రనిర్మాతలు కొత్తవారిని నాయికానాయకులుగావుంచి చిత్రాలు తీయటానికి సాహసించగలిగారు ? ఇతరకేంద్రాల సంగతి ఎలావున్నా దక్షిణాది చలనచిత్రరంగాన్ని చూడండి. ఇటీవలి సంవత్సరాలలో వచ్చిన కొత్త నటీనటులు చాల అల్పం, అసలు లేరనే చెప్పవచ్చునేమో ! కొత్తగా వచ్చినవారిలో కూడ ఒక్కసారిగా తారాస్థాయినందుకొన్న సందర్భాలు దొరకటం కష్టం. ఒకవేళ ఏ చిత్రనిర్మాతఅన్నా ఇందుకోసం సాహసిస్తే ఆతడు రెండు సమస్యలు ఎదుర్కోవలసివస్తున్నది. కొత్త నటీనటులను సృష్టించుకోవటం ఒకటి, ధనార్జనమార్గం చూచుకోవటం ఒకటి. ఈ రెండూ జాగ్రత్తగా చూచుకోవాలి.

ఉత్తరాది నిర్మాతలకు సాహసంచేద్దామన్న ఉత్సాహం వున్నా దక్షిణాదివారిలో అది కొరవడింది. ఉత్తరాది చిత్రనిర్మాతలు తమ సంస్థలకు వున్న కీర్తిప్రతిష్ఠలను, సాధనసంపదలను వినియోగించుకొని కొత్త ముఖాలను ప్రోత్సహించటానికి సాహసించగలుగుతున్నారు. డిస్ట్రిబ్యూటర్లు పెట్టుబడిదారులు విధించే నియమనిబంధనలను ఉల్లంఘించి స్వతంత్రించగలుగుతున్నారు వారు. కొత్త నటీనటులతో చిత్రం నిర్మించినా ఇతర హంగులన్నీ సమకూర్చుకొని చిత్రాన్ని రక్తికట్టించి 'బాక్స్ ఆఫీస్' నింపుకోగలుగుతున్నారు. కొత్తకొత్త నటీనటులను సృష్టించగల శాంతారాం, ఎస్. ముఖర్జి సత్యజిత్‌రాయ్‌వంటి దర్శకులు దక్షిణాదిని ఎంతో అవసరం. దక్షిణాదిని కూడ కొత్త తారలను

శ్రీ కె. సి. గంగ్‌వాల్

[అధ్యక్షుడు: ఆంధ్ర ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సు]

ప్రవేశపెట్టి నిర్మించిన చిత్రాలున్నాయికాని అవన్నీ ఇంచుమించు విఫలమైన చిత్రాలనే చెప్పాలి. దీనికి కారణాలున్నాయి. అనుభవంలేనివారు ఆర్థికంగా తగిన స్తోమత లేనివారు కొత్త నటీనటులను ప్రవేశపెట్టాలన్న ఉత్సాహంకొద్దీ నటనానుభవం లేనివారిని ఎన్నుకోవటం, వారికి ఏపాత్ర ఇయ్యాలోతెలియకుండా వ్యవహరించటం మొదలైన కారణాలచేత ఈ చిత్రాలు దెబ్బతిన్నాయి.

దీనినే మరొకవిధంగా చెప్పాలంటే నిర్మాతలందరు కలసి నూతన నటీనటులను ప్రవేశపెట్టాలని నిర్ణయించుకొని, ప్రయత్నించేవరకు నేటి తారల విధానం ఇలాగే వుంటుంది. కొత్త తారలకు అవకాశం వుండదు. ఈ తారల సమస్య చాలా తీవ్రమైన సమస్య. ఇంచుమించు చిత్రపరిశ్రమలో విషమస్థితి ఏర్పడేటంత తీవ్రంగా తయారయింది. ఈ సమస్య ఇది ఇలా వుండగా, ముడిఫిలింమీద కంట్రోలు వచ్చినా కొత్తకొత్త చిత్రనిర్మాణ సంస్థలు వెలుస్తున్నాయి చిత్రాల సంఖ్య పెరుగుతున్నది. చిత్రనిర్మాణ సంస్థలు చాల పెరిగిపోతున్నవి. ముడిఫిలిం సంపాదించటం కోసం భాగస్థులు విడివిడిగా సంస్థలు స్థాపిస్తున్నారు. దర్శకులు, ఛాయాగ్రాహకులు, మేకప్ దర్శకులు ప్రతివారు చిత్రనిర్మాతలు అవుతున్నారు. తత్ఫలితంగా ఈనాడు దక్షిణాదిన ఇదివరకెన్నడూ తయారుకానన్ని చిత్రాలు వస్తున్నాయి ప్రతిభాషలోను. ప్రస్తుత దక్షిణాదిన ఫ్లోర్‌మీద వివిధ దశలలో మొత్తం 263 చిత్రాలు నిర్మాణంలో వున్నట్లు అంచనా, ఇది శుభపరిణామమే. పరిశ్రమలో కాలిడుతున్న వారికి మా స్వాగతం. కాని ఈ కొత్తవారు తగిన అనుభవంతో, ఆర్థిక స్తోమతతో దిగి పరిశ్రమను నిలబెట్టాలని మా ఆకాంక్ష. కాని ఈ కొత్త చిత్ర నిర్మాతలలో అధికసంఖ్యాకులు ఇతరులమీద ముఖ్యంగా పెట్టుబడి దారులమీద డిస్ట్రిబ్యూటర్ల మీద ఆధార పడుతున్నారని చెప్పవలసివచ్చినందుకు విచారిస్తున్నాను. ప్రారంభించిన చిత్రాలకు కావలసిన పెట్టుబడి సంపాదించుకోవటంకోసం వీరు ప్రచారంలో వున్న నటీనటులను మాత్రం తీసికొంటూ, వారికి ఎంత మూల్యమైనా చెల్లించటానికి సిద్ధపడుతున్నారు. అయితే ప్రచారంలో వున్న తారలను వేళ్లమీద లెక్కించవచ్చు. వారికోసం వందలమంది నిర్మాతలు చుట్టూ తిరగటం ప్రారంభిస్తే ఆ తారలు తమ ఇష్టంవచ్చినంత ధనం అడగటం సహజం. కొందరు కొందరు నిర్మాతలక్రింద నటించటం ఇష్టంలేక ఈ పెద్ద తారలు మితిలేనంత అడగటం కూడ కద్దు. ఏమైనాసరే ఆ తారలనే పెట్టాలని పిచ్చిపట్టుకున్న నిర్మాతలు అంతపెద్ద ధరలకు కూడ అంగీకరించిన సంతోషించటమూ కద్దు. అందుచేత ఈ కొత్త నిర్మాతలు పాతవారి పనిని కష్టం చేస్తున్నారు. మొత్తం 263 మంది నిర్మాతలలోను స్థిరపడ్డ పాత నిర్మాతలు 106 గురు కాగా ఇతరులు 157 మంది వున్నారు. చిత్రం నిర్మాణ వ్యయంలో నూటికి 50నుంచి60వంతుల వరకు ఒక్క నటీనటులకే అయిపోతున్నది. తెలుగు చిత్ర నిర్మాత ఈనాడు ఒక చిత్రం నిర్మించాలంటే రు. 4 లేక రు. 5 లక్షల లోపల నిర్మించగలనని అనుకోలేడు. అలాగే తమిళ చిత్ర నిర్మాణానికి కనీసం రు. 6 లేక 7 లక్షలైనా కావలసివస్తున్నది.

చిత్ర నిర్మాణ వ్యయం ఇంత అధికంగా పెరిగిపోతే దీనికి తగిన రాబడి ఏది? దీనిఫలితంగా 1959లో దక్షిణాది భాషలలో విడుదలైన చిత్రాలలో ఒక డజను చిత్రాలు మాత్రమే పెట్టుబడిని రాబట్టుకోగలిగినవి. సగటు చిత్రాల స్థాయిని మించిన చిత్ర నిర్మాతలు కూడ పెట్టుబడి రాబట్టుకోలేక పోయారు.

దీనికి కారణాలు అనేకం. చిత్రం నాణ్యంపై దృష్టిని కేంద్రీకరించటానికి నిర్మాతకు స్తోమత మిగలటంలేదు. నటీనటులు ఒకేదఫా అనేక చిత్రాలలో నటిస్తుండటంవలన వారికి తీరికే వుండటంలేదు. ఒక్కొక్కసారి నటీనటులు ఏ డజనో, అంతకంటె ఎక్కువ చిత్రాలలోనో నటిస్తుండటం కూడా కద్దు. అందుచేత తారలు అనుకొన్న కాలానికి షూటింగుకి రాలేకపోవటం, వచ్చినా కావలసినంత కాలాన్ని వినియోగించలేకపోవటం జరుగుతున్నాయి. తత్ఫలితంగా నిర్మాతలు అనుకొన్న కాలానికి చిత్రాన్ని పూర్తిచేసికోలేకపోతున్నారు. ఇలాంటి స్థితిలో నిర్మాతకు ఎటుచూసినా సమస్యలే. ఈ సమస్యలతోనే నిండి నిబిడీకృతమై సతమతమవుతుంటాడు నిర్మాత. ఇక ఆ పరిస్థితిలో చేయగలిగిందేమీలేక మొదట్లో ఎన్నో ఉద్దేశాలతో ఆశలతో నిర్మించుకొన్న కథను నటీనటుల రాకపోకలకు, ఇతర అవసరాలకు అనుగుణంగా వుండేటట్లు మార్చుకొంటుంటాడు. చిత్రంగుణగణాలనుగురించి, మంచిని గురించి మరిచిపోతాడు. ఆ నిరాశానిస్పృహలలో పడి గుణగణాలు వున్నా, పూడినా లెక్కచేయకుండా ఎలాగోలాగ చిత్రాన్ని పూర్తిచేసికొని ఒడ్డునిపడదామని అనుకొంటాడు. ఈలాంటి పరిస్థితులలో ఇంతకంటె మార్పు రావటం అసంభవం. అయితే చిత్ర జగత్తు అంతా ఇలాగే వున్నదని నా అభిప్రాయంకాదు. అక్కడక్కడ దానికి అపవాదులు వున్నాయి. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలోని సాధారణ ధోరణులను మాత్రమే మనస్సులో వుంచుకొని యిలా అన్నాను.

మనందరం తలలుకూడి, చర్చించుకొని, పరిశ్రమను ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించు కోవలసిన సమయం ఆసన్నమైంది.

కొత్తనటులకోసం అన్వేషణ

పైననే వివరించినట్లుగా చలన చిత్ర పరిశ్రమకు ఇది చాల ప్రధాన సమస్య, సత్వరం పరిష్కరించుకోవలసిన సమస్య. అయితే ఈ కొత్త నటీనటుల అన్వేషణను వ్యక్తిగతంగా సాగించటం కష్టం, వ్యక్తిగతంగా ఈ పని చేసికోవాలంటే తగినంత సాధన సంపదలు ఉండవు. అందుచేత ప్రాంతీయ మండలులు (ఛేంబర్లు) ప్రాంతీయ నియమం లేకుండా ఈ కొత్త నటీనటులకోసం అన్వేషణ సాగించాలని సూచిస్తున్నాను. ఈ ఛేంబర్లు ప్రజా సంస్థలు కావటంచేత ప్రవీణుల సలహాలను, అనుభవాన్ని స్వీకరించి ఉపయోగించుకోవచ్చు. ఈ ప్రాంతీయ మండలులు ప్రవీణులతో కూడిన సంఘాన్ని ఏర్పరచి, వారిని న్యాయమూర్తులుగా నిర్ణయించి నిగూఢంగా ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసికొని రావటంకోసం పోటీలు నిర్వహించవచ్చు. ఈ ప్రాంతీయ న్యాయమూర్తులు ముందు కొందరు వ్యక్తులను ఎన్నిక చేయాలి. ఆతరువాత ప్రాంతీయ ఛేంబర్లన్నీ కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన న్యాయమూర్తులు ఈ ఎన్నికైన వారినుంచి చివరకు కొందరిని ఎన్నిక చేయవచ్చు. ఇలాంటి బాధ్యతాయుతమైన కృషిద్వారా ఛేంబర్లు చలనచిత్రపరిశ్రమకు చక్కని సేవ చేయగల అవకాశం ఉన్నది. తెలుగు, తమిళ చిత్రనిర్మాతలకు ఈ నటీనటుల సమస్య మరీ తీవ్రంగా తయారైన కారణంచేత ఆంధ్ర చలనచిత్ర వాణిజ్యమండలి, ఎస్. ఐ. ఎఫ్. సి. సి. ఈ ఉత్తమ కృషిని స్వీకరించి ఇతరులకు మార్గం చూపాలని సూచిస్తున్నాను. ఛేంబర్లు ఎన్నిక చేసిన నూతన నటీనటులకు నాయికా నాయకుల పాత్రలను ఇయ్యటానికి సిద్ధంగా ఉన్న నిర్మాతలుకూడ ఉన్నారు.

నిర్మాణవ్యయం

మరొక సమస్య చిత్ర నిర్మాణ వ్యయం. తక్కువ ఖర్చుతో చిత్రాన్ని నిర్మించటం

(మిగతా 4 వ పేజీలో)

శుభాశీస్సులు

శ్రీ రాధాకృష్ణన్ సందేశం

ఉపరాష్ట్రపతి శ్రీ ఎస్. రాధాకృష్ణన్ ఇలా సందేశం పంపారు :

"ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమ విజయవంతం కావాలని శుభాశీస్సులు అందజేస్తున్నాను.

శ్రీ కేస్కార్ శుభాకాంక్షలు

కేంద్ర, సమాచార బ్రాడ్‌కాస్టింగు మంత్రి శ్రీ బి. వి. కేస్కార్ ఒక లేఖ వ్రాస్తూ, "మీ వాణిజ్య మండలి స్వంతభవనం విజయవాడలో నిర్మిస్తున్నందుకు సంతోషం. శక్తివంతంగా, జయప్రదంగా మీ మండలి పనిచేస్తున్నందుకు సంతోషం. నా శుభాకాంక్షలు పంపుతున్నాను."

నాగిరెడ్డి ఆశీస్సులు

శ్రీ బి. నాగిరెడ్డి ఇలా అన్నారు :

"ఆంధ్ర ఫిల్ము వాణిజ్య మండలి ఇప్పటికి స్వంత భవనం నిర్మించుకున్నదని తెలుసుకొని మిక్కిలి ఆనందించాను. పరిశ్రమ దినదినాభివృద్ధి పొందుతూ వస్తున్నప్పుడు, ఆ పరిశ్రమ ప్రతినిధులు చర్చలు జరుపుకోటానికి, ప్రయోజనకరమైన కార్యక్రమాల నిర్వహణకు వసతులుగల భవన అవసరం ఎంతైనా కనిపించటం సహజం.

సాధించినఈ ఘనకార్యం తలపుకువచ్చినప్పుడు, ఈ లక్ష్యసిద్ధికి అన్నివిధాలా దోహదంచేసిన మన లోనిసహకార, సమైక్యభావన ద్యోతకం కాకపోదు. ఈ పరిశ్రమకు సంబంధించిన నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, తదితరులలో సంక్షేమ



సమైక్యతాభావనాపరంపట్ల ఆసక్తి పెరుగుతున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. ఈనాటి పరిస్థితులలో, ప్రజాస్వామ్య పద్ధతుల జయప్రద నిర్వహణకు ఇట్టి ఆసక్తి పెరగటం నిజంగా శుభసూచకం. నూతన భవన ప్రవేశోత్సవ శుభ సమయంలో, మనలో సహకార భావాన్ని రేకెత్తించిన ఈపరిశ్రమ నాయకులనూ, భవన నిర్మాణంలో తోడ్పడిన అందరినీ కృతజ్ఞతాపూర్వకంగా స్మరించాలి.

మద్రాసులోలాగానే, ఆంధ్ర ఫిల్ము వాణిజ్య మండలి కొత్త భవనంలో మన జాతీయ సంస్థ అయిన భారత ఫిల్ము సమాఖ్య కమిటీ సమావేశం జరుగబోవటం మహదృష్టం. మండలి గర్వించదగ్గ సంఘటన ఇది. ఈ శుభసమయంలో హృదయపూర్వక అభివందనాలు అందజేస్తూ, ఆంధ్ర ఫిల్ము వాణిజ్య మండలి నిరంతరం సేవ చేయగలదని ఆశిస్తున్నాను."

శ్రీ బి. డి. బారుచా

భారత సినిమాటోగ్రాఫ్ ఎగ్జిబిటర్ల సంఘ అధ్యక్షుడు శ్రీ బి. డి. బారుచా ఇలా వ్రాస్తున్నారు : "మీమండలి స్వంతభవన ప్రవేశోత్సవం జరుపుకొంటోందని విని సంతోషించాను. స్వంత భవనఆవశ్యకతనుగుర్తించినందుకుఆనందమైంది. చలనచిత్ర పరిశ్రమకు సేవచేయటంలో మండలి జయప్రదంగా తన పాత్రను నిర్వర్తించాలని ఆశిస్తున్నాను."

దక్షిణభారత చలనచిత్ర స్టూడియో సంఘం

దక్షిణభారత చలనచిత్ర స్టూడియో సంఘం ఇలా వ్రాస్తున్నది : "విజయవాడలో మీ స్వంత కార్యాలయ భవన ప్రవేశోత్సవం జరుపుకొంటున్నందుకు సంతోషం. "నూతన భవనం" సంస్థకు సంవత్సరాల తరబడి బలం చేకూర్చగలదని ఆశిస్తున్నాము."

ఆంధ్రా ఫిలిం ఛేంబరు అవిరామ కృషి

—శ్రీ సుందర్‌లాల్ నహతా

శ్రీ సుందరలాల్ నహతా

తెలుగు సినిమా పరిశ్రమ అవసరాలను గుర్తించి, సమస్యలను చర్చించుకునేందుకు ఒక ప్రత్యేక సంఘం అవసరమని ఎన్నాళ్లనుంచో అనుకుంటున్నదే. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటంతో ఆ అవసరం ఇంకా ఎక్కువైంది. 1954 లో మొట్టమొదటిసారి పరిశ్రమలోని ప్రముఖులు కొందరు యిందుకు పూనుకుని విజయవాడలో ప్రథమ ఆంధ్ర ఫిలిం వాణిజ్య మహాసభను ఏర్పాటు శారు. యీ సభను శ్రీ పృథ్వీరాజకపూర్ ప్రారంభించారు. శ్రీ జి. కె. మంగరాజు అధ్యక్షత వహించారు. ఈ సంస్థస్థాపన విషయంలో ఆసక్తి చూపినవారంతా సభకు హాజరయ్యారు. శ్రీ సి. పూర్ణచంద్రరావు అధ్యక్షులుగా ప్రథమ కార్యనిర్వాహక వర్గం రూపొందింది. అప్పటివరకూ ఆంధ్ర ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి శాయశక్తులాకృషిచేస్తున్న దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి తీరుతెన్నుల లోనే నిబంధనావళిని రూపొందించారు. ఈ సంస్థ కార్యాలయాన్ని విజయవాడ గాంధి నగరంలోని అద్దె భవనంలో స్థాపించారు. సభ్యులను చేర్చుకునేందుకూ తెలుగు సినిమా పరిశ్రమలోని అనేక సమస్యలనూ, వాటి పరిష్కార మార్గాలను చర్చించేటందుకూ, అప్పటి నుంచీ కృషి జరుగుతూనే వుంది. చలన చిత్ర పరిశ్రమలోని మూడు వర్గాలూ —నిర్మాతలూ, డిస్ట్రిబ్యూటర్లూ, ప్రదర్శకులమధ్య పరస్పర సహకార సమన్వయాన్ని నెలకొల్పి, ఆంధ్ర చలన చిత్ర పరిశ్రమ భావిసౌభాగ్యానికి పునాది వేయటం ఆంధ్ర ఫిలిం ఛేంబరు లక్ష్యం. యీ సంస్థలోని సభ్యులలో ఎక్కువ భాగం ప్రదర్శకులే కావటం చేత, ప్రధమంగా ప్రదర్శకుల కష్టనష్టాలను పరిశీలించి వాటి పరిష్కార మార్గాలను అన్వేషిస్తూంది.

1955 లో ఆంధ్ర రాష్ట్రపు తాత్కాలిక రాజధాని కర్నూలులోఫిలిం వాణిజ్య మహాసభ శ్రీ బిజి మోహన్‌దాస్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని ఫిలిం ప్రదర్శకుల సమస్యల విషయమై, అప్పటి గవర్నరు శ్రీ సి. యం. త్రివేది ద్వారా ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రదర్శన శాలల లైసెన్సులు పొందటానికి అనేక చిక్కులు పడవలసి వస్తోందని, విద్యుచ్ఛక్తి, పి. డబ్ల్యు. డి. ఆరోగ్యం, రెవిన్యూ శాఖల అధికారుల చుట్టూ తిరగవలసి వస్తోందని కూడా యీ సంస్థ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సినిమా హాలుల లైసెన్సుల కొరకై ఒకే సంస్థను ప్రత్యేకంగా నెలకొల్పాలని కూడా కోరింది. కాని యీసమస్య యింతవరకూ పరిష్కారం కాకుండానే మిగిలిపోయింది.

ప్రతియేటా లైసెన్సులు పొందేముందు, ప్రవేశద్వారాలూ, మెట్లూ విశాలంగా కట్టాలనీ, సెప్టిక్ మరుగు దొడ్లు కట్టాలని మాటిమాటికీ ప్రభుత్వం సూచించే మార్పులు, ఫిలిం ప్రదర్శకులను చాలా యిబ్బంది పెడుతున్నాయి. శ్రీ త్రివేదీ కృషి ఫలితంగా రాష్ట్ర ఫిలిం ఛేంబర్ ప్రతినిధులూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులూ సమావేశమై, యీ సమస్యలను గురించి పూర్తిగా చర్చించారు. ఫలితంగా ప్రభుత్వం యీ పద్ధతిని తీసివేసింది.

ఫిలిం పరిశ్రమపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నుల భారంవల్ల పరిశ్రమ అభివృద్ధికి ఆటంకం కలుగుతోందని కూడా అనేక సందర్భాలలో యీ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేసింది. యీ సమస్య కూడా యింకా పరిష్కారం కాలేదు.

టూరింగు సినిమా హాలుల లైసెన్సుల కాలపరిమితి విషయమై అనేక నిర్బంధాలు పెట్టటంవల్ల, చాలామంది ప్రదర్శన శాలలను మూసివేసి కుంటున్నారనీ, ఫలితంగా ఫిలిం పరిశ్రమకూ ప్రభుత్వానికీ నష్టం వాటిల్లుతూందని కూడా ప్రభుత్వానికి ఎరుకపరచారు. ఇదీ అపరిష్కృతంగానే మిగిలిపోయింది. రాష్ట్రంలో మూడింట రెండు వంతుల జనాభా గ్రామీణులు. గ్రామాలలో సినిమాలు వృద్ధి చేస్తేనే సినిమా వారికీ ప్రభుత్వానికీ కూడా ఆదాయం అభివృద్ధి అవుతుంది. అటువంటి పరిస్థితుల్లో టూరింగు సినిమాలు మూసివేయటం వల్ల ఎంతోనష్టం ఉంది. అందుచేత ప్రభుత్వం యీ విషయాన్ని కూలంకషంగా పరిశీలించి, టూరింగు సినిమా హాలులను అధిక సంఖ్యలో అభివృద్ధి చేసేందుకు శ్రద్ధగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ప్రభుత్వం దృష్ట్యా, పరిశ్రమ దృష్ట్యా కూడా యిది అవసరం.

విద్యుచ్ఛక్తి లైసెన్సుల గడువు తీరిపోయిన తరువాత తిరిగి పొడిగించుకునే సమస్యకూడా, ప్రస్తుత క్లిష్ట విధానాన్ని తొలగించివేత పరిష్కారమవుతుంది. ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ ఒక్కే సినిమా పరిశ్రమ చట్టం రూపొందిన తరువాత, అవసరమైన మార్పులను అమలులోకి తెస్తుందని రాష్ట్ర ప్రభుత్వం హామీ యిచ్చింది. ప్రభుత్వం అనుమతించిన చిత్రాలను ప్రతి ప్రదర్శనశాలా తప్పని సరిగా ప్రదర్శించాలన్న సమస్య విషయమై చేసిన విజ్ఞప్తిని, కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా అంగీకరించింది. మిగతా అంశాలను ముందు కూలంకషముగా ఆలోచిస్తామని హామీ ఇచ్చింది. కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ బి.వి. కేస్కార్ ప్రథమ ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం ప్రదర్శకుల సభలో హామీ ఇవ్వటంవల్లనూ ఆంధ్ర ఫిలిం ఛేంబరుకి భారత ఫిలిం ఫెడరేషను సభ్యత్వం ఇవ్వటం వల్లనూ ప్రదర్శకులు హైకోర్టులోని రిట్ పిటిషనులను, ఉపసంహరించుకున్నారు.

ఆంధ్ర ఫిలిం ఛేంబరు ఆవరణలోనే సినిమా ఆపరేటర్లకు ప్రత్యేక సంఘాన్ని స్థాపించటం కూడా యీ సంస్థ సాధించిన ఘన కార్యాలలో ఒకటి. యీ సంఘం అంతకంతకు అభివృద్ధి చెంది నేడు సినిమా ఆపరేటర్లందరకూ సంతోషకరమైంది. గాఢతర సహకార సానుభూతులతో ప్రదర్శకుల సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారం కాగలవు.

ఈ సంస్థ కొరకు ప్రత్యేకంగా స్థలం కొనటం, భవనం కూడా నిర్మించడం చాలాసంతోషకరంగా ఉంది. అత్యంత సహకార భావంతో యీ సంస్థ నిధికి విరాళాలొసగినవారికీ, విజయవాడ సినిమా సంస్థల మధ్యలో చక్కని అనువైన ప్రదేశంలో స్థలం లభించేందుకు సహాయం చేసినవారికీ, నా హృదయపూర్వక కృతజ్ఞతలు. విజయవాడకు వచ్చే సభ్యులకు బసచేసేందుకు కూడా వీలుగా ఈ భవనం

(మిగతా 7 వ పేజీలో)

అభినందనలు

ఆంధ్ర ఫిలించేంబర్ ఆఫ్ కామర్సు వారికి

నూతన భవన ప్రవేశ సందర్భమున మా అభినందనలు అందజేస్తూ

ఆంధ్ర ఫిలిం పరిశ్రమకు సేవ చేయడంలో వారు అవిరళంగా యింకను జయం పొందగలుగుదురని ఆకాంక్షిస్తున్నాము.

విజయ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్.

విజయా అండ్ వాహినీ స్టూడియోస్ లెస్సీలు

మద్రాసు - 26.

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఆంధ్ర ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సు వారికి విజయవాడలో వారి నూతన గృహప్రవేశన మయమున మా హృదయపూర్వక శుభాకాంక్షలు

భాస్కర్ ప్రొడక్షన్స్

సతీ అరుంధతి

(తెలుగు అండ్ కన్నడం)

త్వరలో తయారవుచున్నది.

దర్శకత్వం: భాస్కరరావు

MOULIS

వ్యావసాయిక జనాభా వివరాలు

—: x :—

వచ్చే సంవత్సరం సేకరించటానికి కేంద్ర ప్రభుత్వ సన్నాహం

పూనా, జనవరి 8 :— గ్రామీణ ఆర్థికవ్యవస్థలోని ప్రధానవిషయాలను వివరించగల విధంగా వచ్చేసంవత్సరంలో వ్యావసాయికజనాభా వివరాలు సేకరించాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని భారతీయ వ్యావసాయిక గణాంక శాస్త్రసంఘం తృతీయ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవంజరుపుతూ బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడిక్కడ వెల్లడించాడు.

వ్యవసాయ ప్రణాళికలలో లెక్కల వివరాలకున్న ప్రాధాన్యాన్ని శ్రీ చవన్ నొక్కిచెప్పారు. బొంబాయిరాష్ట్ర వ్యవసాయశాఖ వచ్చే సంవత్సరంలో సుమారు 16 వేల క్షేత్రాలలో ప్రత్యక్ష పరిశీలన అంచనా జరపటానికి ప్రయత్నాలు చేస్తున్నదని శ్రీ చవన్ చెప్పారు.

వ్యవసాయపు ఖర్చులను అంచనా వేయటం చాల అవసరమనీ, ధరల స్థిరీకరణకు సంబంధించి, వివరాలు తీసికోవటానికైనా ఈ సమాచారం ముఖ్యమనీ, ఉత్పత్తిదారుల, వినియదారుల న్యాయసమ్మతమైన ప్రయోజనాలను గుర్తించి వ్యవహరించటానికి ఈ సమాచారం చాల అవసరమనీ శ్రీ చవన్ అన్నారు. చెరకుపంటకు సంబంధించిన సేద్యపు ఖర్చుల అంచనాకు సంబంధించిన నమూనా పరిశీలన పూర్తి అయినందుకు చాల సంతోషిస్తున్నాననీ, అలాగే ప్రత్తి మొదలైన పంటల ఖర్చుల గురించికూడ బొంబాయి రాష్ట్రంలో ప్రస్తుతం పరిశీలన కొనసాగుతున్నదని శ్రీ చవన్ తెలియజేశారు.

కేరళలో జనరల్ ఎన్నికలు

ఆల్ఇండియా రేడియోవారి ప్రత్యేకమైన ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జనవరి 8:— కేరళలో జరగనున్న జనరల్ ఎన్నికల సమాచారాన్నిపూర్తిగా ప్రసారంచేయడానికి ఆల్ఇండియా రేడియోవారు తగిన ఏర్పాట్లు జరుపుతున్నారు.

ఫిబ్రవరి 1వ తేదీన పోలింగు జరుగుతుంది. ఆరోజున మొత్తం పోలింగు పూర్తి అవుతుంది.

ఈ ఎన్నికలలో పోటీచేస్తున్న పార్టీల ఎన్నికల ప్రణాళికలు ఇంతవరకే కేంద్ర, ప్రాంతీయ వార్తలలో ప్రసారంచేశారు. కేరళ ప్రభుత్వం ప్రకటించిన సమగ్రమైన ఎన్నికల కార్యక్రమాన్ని కూడ ప్రసారంచేశారు.

ఎన్నికల కమిషన్‌వారు తుది నామినేషన్ల జాబితాను విడుదలచేసిన వెంటనే పార్టీలవారీగా నామినేషన్ల వివరాలతో అధికార ప్రకటన సారాంశాన్ని న్యూఢిల్లీనుంచి, తిరువేంద్రంనుంచి ప్రసారం చేస్తారు.

ఈ ఎన్నికలలో పోటీనుంచి ఉపసంహరించుకోవడానికిగల గడువుపూర్తి అయిన తర్వాత అభ్యర్థుల తుదిజాబితాసిద్ధంచేయగానే తిరువేంద్రంనుంచి ప్రాంతీయ వార్తల సర్వీసులో ఎన్నికలరంగంపూర్తి వివరాలను ప్రసారంచేయడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు జరుపుతారు. నియోజకవర్గాల పేర్లు, వాటినుంచి పోటీచేస్తున్న వివిధ పార్టీల అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారు.

తిరువేంద్రం, కోజికోడ్ కేంద్రాలనుంచి ఎన్నికల ఫలితాలను ప్రకటించడంకోసం మామూలు ప్రాంతీయ వార్తలను ప్రసారం చేయడంతోపాటు అదనంగా వార్తలను ప్రసారంచేయడానికి కూడ ఏర్పాట్లు జరుపుతారు.

ఫిబ్రవరి 1వ తేదీన పోలింగు వివరాలను ప్రకటించడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి 10 గంటలకు తాజావార్తలతోపాటుపూర్తి వివరాలుప్రసారంచేస్తారు. ఆ మరునాడు ఉదయం 8—45 గంటలకు, తిరిగి రాత్రి 10 గంటలకు తాజా ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు.

ఫిబ్రవరి 3వ తేదీ ఉదయంనుంచి 8—45 గంటలకు మిగిలిన ఎన్నికల ఫలితాలు, పార్టీల బలాబలాలు ప్రసారంచేస్తారు.

పైలట్ల సమ్మె రెండవరోజు

ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌వారి సానుభూతి

బొంబాయి జనవరి 9:— ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ పైలట్ల సమ్మె ఇవ్వాళ మధ్యాహ్నంతో రెండవ రోజు ప్రవేశించింది. ఇరుపక్షాలలోను ఎవరూ కూడా సమ్మె నివారించుకునే తీవ్ర కృషి చేస్తున్నట్లు కన్పించటం లేదు. అయినప్పటికీ ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. డి. టాటా రాకకోసం మేనేజిమెంటు పైలట్లు కూడా ఎదురుచూస్తున్నారు. ఆయన ఇవ్వాళ మధ్యాహ్నం ఇక్కడకు చేరవలసి యున్నది. వివాద పరిష్కారానికి ఆయన రాక తోడ్పడవచ్చునని భావింపబడుతోంది.

సమ్మె ప్రారంభించేందుకు ముందు మాస్కో విడిచిపెట్టిన విమానం ఒకటి ఇవ్వాళ కొంత కుజ విమానాశ్రయానికి చేరవలసి వున్నది. శనివారంనాడు నగరం నుండి ఈ సంస్థ తాలూకు విమానాలేవీ బయలుదేరవు, ప్రయాణికులను ఇతర సంస్థల విమానాలద్వారా వారి గమ్యస్థానాలను చేరే ఏర్పాటు చేస్తున్నారు.

ఇది ఇలావుండగా ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థపైలట్ల సమ్మెను బలపరుస్తూ ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ వారు తీర్మానించారు. అవసరమైన నైతిక ఆర్థిక సహాయాన్ని చేయబడుతుందని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ సమ్మె కారణంగా ఎయిర్ లైన్సు కార్పొరేషన్ అదనంగా ప్రయాణికులను అనగా సమ్మెలో వున్న సంస్థ తాలూకు ప్రయాణికులను ఎక్కించుకొని అదనంగా ప్రయాణం చేసే బాధ్యత తాము వహించబోమని తీర్మానించి ఈ విషయాన్ని తమ యజమానులకు తెలియజేశారు.

ఇండియా పాకిస్తాన్ సరిహద్దు చర్చలు

ఢిల్లీలో పునఃప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 9:— ఇండియా పశ్చిమ పాకిస్తాన్ల సరిహద్దు సంభాషణలు తిరిగి నేటి ఉదయం గం. 10.30 లకు ప్రారంభించి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిపారు.

రెండుదేశాల ప్రతినిధి వర్గాల నాయకులు ఇవ్వాళ ఇతర సభ్యులను కలిసికొని వారితో ముప్పావుగంట సేపు గడిపారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ కె. ఎం. షేక్ ఆతరువాత భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ని కలిసికొని తన బృందంలోని ఇతర సభ్యులతో కలిసి ప్రెసిడెంట్‌తో విందు ఆరగించారు.

పాకిస్తాన్ ప్రతినిధి వర్గం సభ్యులు విమానంలో ఆగ్రా బయలుదేరి పోతున్నారు, వీరు సాయంకాలానికి తిరిగి వస్తారు.

సరిహద్దు సంభాషణలను గురించి రేపు చండీఘర్‌లో ఒక రహస్య సమావేశం జరుగుతుంది. భారత ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వరణ్‌సింగు, పాకిస్తాన్‌లోని ఇండియా హైకమీషనర్ శ్రీ రాజేశ్వరదయాల్ ఈ సమావేశంలో పాల్గొంటారు.

పాకిస్తాన్ ప్రతినిధి వర్గం సభ్యులు రేపు ఉదయం విమానంలో చండీఘర్ వెళ్లి సాయంకాలానికి తిరిగి వస్తారు.

పారిస్‌లో శిఖరాగ్ర మహాసభ

భారత పార్లమెంటుసభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ జనవరి 9:— వచ్చేమాసంలో పారిస్‌లో జరగనున్న శిఖరాగ్ర మహాసభలో నిజమైన ఆమోదయోగ్యమైన ఒడంబడికలను కుదుర్చుకొనేటట్లు చూడడం కోసం అపూర్వమైన శ్రద్ధాసక్తులతో కృషిచేయగలరని ప్రపంచంలోని వివిధ దేశాల పార్లమెంటు సభ్యులకు నేడు 250 మంది భారతపార్లమెంటు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసిన విజ్ఞాపన పత్రాన్ని ప్రపంచంలోని వివిధ దేశాల పార్లమెంటు సభ్యులకు పంపారు. ఈ విజ్ఞాపన పత్రాన్ని నూతన సంవత్సరం సందర్భంలో భారత పార్లమెంటు సభ్యులతో కూడిన శాంతి సంఘం తరపున అందజేశారు.

ఈ విజ్ఞాపన పత్రంలో ఇంకా ఇలా పేర్కొన్నారు :

"వచ్చే మే మాసంలో పారిస్‌లో శిఖరాగ్ర మహాసభ జరగగల దన్న శుభవార్తతో 1960వ సంవత్సరం ప్రారంభమైంది. అది ప్రతిదేశంలోని ప్రజలకు వచ్చిన్న యుద్ధానికి త్వరలోనే స్వస్తి చెప్పబడగలదన్న ఆశలను కొత్తగా కలిగించింది. యుద్ధంకోసం తయారు చేసిన ఆయుధాలు కాని ప్రపంచాన్ని శీఘ్రగతిని అవతరింపజేయుగల ఒడంబడికలు కుదుర్చుకొనగలరని ప్రతి వ్యక్తీ ఆశిస్తున్నాడు.

"మానవకోటి దృష్టి వచ్చిన్న యుద్ధమార్గంనుంచి శాంతిమార్గానికి మళ్ళించిన సంవత్సరంగా 1960 వ సంవత్సరం ప్రపంచ చరిత్రలో ప్రధాన స్థానాన్ని పొందుగాక !

నిడదవోలు—భద్రాచలంరోడ్ రైలు మార్గావశ్యకత

నిడదవోలు, జనవరి 8:— కొవ్వూరు తాలూకా చిక్కాల గ్రామపంచాయతీ సభ్యులు శ్రీ రావిపాటి సత్యనారాయణమూర్తి ఆధ్యక్షతన సమావేశమై నిడదవోలు భద్రాచలం రోడ్డు రైలుమార్గ నిర్మాణాన్ని మూడవ ప్రణాళికలో చేర్చ వలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని, ప్లానింగు కమిషన్ కోరుతూ తీర్మానించారు.

ఆర్థికస్థితిని బట్టి విద్యార్థులకు సహాయం

—: x :—

కుల, మత, ప్రాంతీయతలు కారణం కారాదని శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, జనవరి 8 :— వైద్యం, ఇంజనీరింగ్‌వంటి ఉన్నత విద్యాభ్యాసానికి కుల, మత, వర్గ విభేదాలు చూడక వారి వారి విశేష యోగ్యతను బట్టి బీద విద్యార్థులకు ఆర్థిక సహాయం ప్రభుత్వం చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నిక అయిన శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం క్రైస్తవ సమాజంవారు ఏర్పాటు చేసిన మహా సభలో శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం యీ విధానాన్ని అమలు పరచవలని విద్యామంత్రికి సూచించానని చెప్పారు. ముఖ్యమంత్రిగా తామే మిగతా కాలమంతా ఉండినట్లయితే ఈ విధానాన్ని తామే అమలు పరచి యుండే వాడనన్నారు. తమ తరవాత ముఖ్య మంత్రిగా వచ్చే వారి విషయాన్ని అమలు పరుస్తారని విశ్వసిస్తున్నానని శ్రీ సంజీవ రెడ్డి చెప్పారు.

"బీదరికం ఒక భాగానికి మాత్రం చెందింది కాదు. ఒక ప్రత్యేక మతంతో గాని, కులంతో గాని ఒకడు జన్మించి నంత మాత్రంతో అతనికి ఆర్థిక సహాయం ఎందుకు చేయకూడదో నాకు అర్థం కావటం లేదు. బీదవారికి అందరికీ, సహాయం అవసరమైన వారికి ఆర్థికసహాయం చేయాలని ప్రభుత్వ ఆశయం," అని శ్రీ సంజీవ రెడ్డి మాట్లాడారు.

తెలివిగల విద్యార్థులు చదువు సాగించేందుకు ఒక నిధిని ఏర్పాటు చేయాలనీ, ఈ నిధి నుంచి వారికి అప్పును మంజూరు చేయాలనీ ముఖ్యమంత్రి సూచించారు.

"నా కీ సూచన తిరుపతిలో తట్టింది. ఒక బీద విద్యార్థి ఉన్నాడు. ఆ విద్యార్థి చదువుకు నా బంధువు డొకడు అప్పు పెట్టాడు. అప్పు తీసుకున్న డబ్బుతో ఆ విద్యార్థి ఇంజినీరు పరీక్ష ప్యాసయి ఉద్యోగం చేస్తున్నాడు. తీసుకున్న అప్పును చెల్లించి వేశాడు. ఈ డబ్బును తిరిగి యిస్తూ, దీనిని మరొక విద్యార్థి కిచ్చి సహాయం చేయుమని ఆ ఇంజినీరు కోరాడు. ఒక సామాన్య పౌరుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూండగా ప్రభుత్వం దీనిని ఎందుకు అమలు పరచ లేదనే అభిప్రాయం నాకు కలిగింది. ఈ పథకాన్ని అమలు పరచటానికి మొదట కొన్ని సంవత్సరాల వరకు కొలది లక్షల రూపాయలు కావలసి వస్తాయి," అని శ్రీ సంజీవరెడ్డి వివరించి చెప్పారు.

అంతకు ముందు శ్రీ జె. టి. ఫర్‌నాండెజ్ ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. తమ సంఘానికి శ్రీ సంజీవరెడ్డి చేసిన సేవను సంస్తుతించారు.

ఈ సభకు శ్రీ గైడాన్ అధ్యక్షత వహించారు. హరిజన క్రైస్తవులకు కూడా విద్యార్థి వేతనాలు యిస్తున్నందుకు శ్రీ సంజీవరెడ్డిని కొనియాడారు.

రివరెండ్ ఫాదర్ జె. టింటే, శ్రీ ఆందోసి రెడ్డి ఈ సభలో మాట్లాడారు. ఆంధ్ర క్రైస్తవ సంఘ కార్యదర్శి రివరెండ్ జె. జె. వెస్లీ నివేదికను చదివారు.

మెహదిపట్నం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానాధ్యాపకులు రివరెండ్ సి.హెచ్.ల్యాక్ సభికులకు కృతజ్ఞతను తెలియబరిచారు.

విద్యార్థుల ధర్మం

భారత దేశ స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన పెద్దల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ప్రవర్తించటం ధర్మమనీ, మన రాష్ట్రంలోని విద్యార్థులు క్రమశిక్షణకు లోబడి వ్యవహరిస్తున్నందుకు సంతసిస్తున్నాననీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ సాంకేతిక కళాశాల భవనానికి శంకుస్థాపన చేస్తూ చెప్పారు.

భీమవరం ఆస్పత్రిలో ఉత్సవం

భీమవరం, జనవరి 7 :— నూతన సంవత్సర ప్రవేశం పురస్కరించుకొని డాక్టర్ మేరీ మోసెస్, శ్రీయుతులు దంతులూరి బాపిరాజు (బాపన్న), పి. జయానందరావు ఆధ్వర్యాన నిన్న ఆసుపత్రి ఆవరణలో తేనీటి విందు ఏర్పాటుచేశారు. డాక్టర్ మేరీ మోసెస్ అతిథులకు స్వాగతం చెప్పారు. జరిగినసభకు శ్రీ బాపిరాజు అధ్యక్షత వహించారు. గడచిన సంవత్సరంలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ ప్రధాన సంఘటనలుసింహావలోకనంచేశారు. శ్రీ దంతులూరు బాపిరాజు తన హాస్యరసభాషణతో సభికులను కడుపుబ్బ నవ్వించారు. శ్రీ పి. జయానందరావు వందనసమర్పణతో సభముగిసింది.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ పరిస్థితి తత్వము గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ పరిపూర్ణ చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ ఆగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవితమార్గము, నీ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, సుఖము, సంతానము, విధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీ పైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా ఉండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothi (AM13,) Jullundur City

ప్రత్తి ఎగుమతి నిలిపివేయాలి

ప్రభుత్వానికి ప్రత్తి సలహా మండలి సిఫారసు

బొంబాయి, జనవరి 9 :— కో భారతీయ ప్రత్తి కొర్రలకులుగు ... చేసింది.

ప్రత్తి ఉత్పత్తిదారులు, ... వారు, ప్రత్తి వ్యాపారులు ... ఉన్నారు. ప్రత్తి సరఫరా పరిస్థితిని పునరాలోచించటానికి తిరిగి మార్చిలో సమావేశం కావటానికి మండలి నిర్ణయించింది.

న్యూఢిల్లీకి కె.పి.ఎస్. మీనన్ రాక

న్యూఢిల్లీ, జనవరి 9— 15 రోజులపాటు భారత దేశంలో పర్యటించటానికి ఈనెలలో ఇండియా వస్తున్న రష్యా అధ్యక్షుడు శ్రీ వోరొషిలోవ్ పర్యటన కార్యక్రమానికి తుది రూపం ఇవ్వటంకోసం రష్యాలోని భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ నేడిక్కడికి వచ్చారు.

జి. ఎం. ఖాన్ మృతి

పాకిస్తాన్ హైకమీషన్ రెండవ కార్యదర్శి

న్యూఢిల్లీ, జనవరి 9:— న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషన్ రెండవ కార్యదర్శి శ్రీ జి. ఎం. ఖాన్ హృద్రోగంవలన ఆజ్మీర్‌లో నిన్న మరణించారని పాకిస్తాన్ హైకమీషన్ ప్రకటించింది.

ఖ్వాజామొయినుద్దీన్ చిస్తీ ఉరుసుకి హాజరు కావటానికి శ్రీ ఖాన్ ఆజ్మీర్ పోయారు.

కీ॥ శే॥ దేవరకొండ వెంకటసుబ్బారావు

—: x :—

శ్రీ దా. పట్టాభిరామారావు

ఆంధ్ర నాటకరంగంలో 40 సంవత్సరాలపాటు అత్యున్నత స్థానమాక్రమించిన నటరాజశేఖర డి.వి. సుబ్బారావుగారు నిన్న ఉదయం సుమారు 11 గంటలకు బందరులోని స్వగృహములో పరమపదించారు. భార్య, కుమారులిద్దరు, కుమార్తె, ఇంపి డాక్టరు శ్రీ పోతరాజు శోభనాద్రిపతిరావు అవసానకాలంలో వారివద్ద వున్నారు. పెద్ద కుమారుడు మద్రాసులో నుండుటచే అతను వచ్చువరకూ వేచియుండి, ఈ ఉదయం శవాన్ని శ్మశానవాటికకు కదలించారు. మరణవార్త తెలిసినప్పటినుండీ అసంఖ్యాకులగు మిత్రులు, బంధువులూ వచ్చి పరామర్శ చేస్తూనే వున్నారు.

సుబ్బారావుగారు చివరివరకూ సంపూర్ణారోగ్యంతోనే వున్నారు. డిసెంబరు చివరివారంలో వారు ఆంధ్ర యూనివర్సిటీ సాంస్కృతికోత్సవాలలో పాల్గొని తమ అభిమాన పాత్రలు హరిశ్చంద్ర, బాహుకుడు, దుష్టబుద్ధి (చంద్రహాస)లో పాత్రలు అభినయించారు. ఆయా పాత్రల భాషణములు యూనివర్సిటీ టేప్ రికార్డు వేయించి ఆంధ్రులకు మహోపకారం చేసింది.

ఈ యాత్రనుండి తిరిగివచ్చినతరువాత ఈనెల మూడవవారంలో తణుకులో జరిగేఆంధ్రనాటకకళా పరిషత్ వార్షిక సభల తాలూకు కార్యక్రమ నిర్ణయానికి జరిగిన పరిషత్ కార్యవర్గ సభలో పాల్గొని మొన్ననే తిరిగి బందరు వచ్చారు. నిన్న ఉదయం కూడ పరిషత్ కాగితాలేవో వెదకుతూనే గుండె నొప్పి వచ్చిందంటూ మంచంపై ఒరిగారు. డాక్టరుకు కబురువెళ్లి, వారు వచ్చినతరువాత గంటలో అంతా ముగిసింది.

శ్రీ సుబ్బారావు చిరుప్రాయంనుండీ వేషధారణ చేస్తూనేన్నారు. మొదటుపిల్లల పాత్రలు, తరువాత స్త్రీపాత్రలు, అనంతరం ప్రఖ్యాతులైన హరిశ్చంద్రుడు, నల—బాహుకులు, దుష్టబుద్ధి, పఠాణీ మున్నగు పెక్కు పాత్రలు నిర్వహిస్తూ వచ్చారు. ప్రథమంలో భువనరంజనీ, నేషనల్ థియేటర్సులో వేషధారణ చేసిన సుబ్బారావుగారు స్వయంగా 'ఇండియన్ డ్రమెటిక్ కంపెనీ' స్థాపించి అందు కొందరు శాశ్వత సభ్యులను నియమించినాటకకళకు ఒక విశిష్టతను తెచ్చిపెట్టారు. కిరాయి నాటకాలంటే వారికి ఎంతో ఏవగింపు. వారి ఉద్యమంలో 'నల్లాని బ్రహ్మానందం' అనే మిత్రుడు చేదోడువాదోడుగా వుంటూవుండేవారు. మంత్రిగా శ్రీ పింగళి నాగేంద్రరావు, సహవేషధారులుగా శ్రీ బందారు వెంకటేశ్వరరావు, శ్రీ తోట వెంకటేశ్వరరావు, కీ. శే. శ్రీపతి పట్టాభిరామయ్య మున్నగువారెందరో వారి ఖ్యాతికి తమవంతుఅందిచ్చినవారు గలరు.

సుబ్బారావుగారి ప్రతిభ బందరులో దాదాపు 20 సంవత్సరాలనాడు గుర్తించారు. దానికి తార్కాణంగా 1943 మే 2న బందరులో వారిని ఏనుగుపై వూరేగించి, కీ. శే. బళ్లారి రాఘవాచార్యులుగారు అధ్యక్షత వహించిన మహాసభలో వారికి నటరాజశేఖర బిరుదప్రదానం జరిగింది. అదే సంవత్సరంలో మద్రాసులో జరిగిన ఆంధ్ర నాటక కళా పరిషత్తుకు అధ్యక్షత వహించారు. తదాదివారికీ, నాటక కళాపరిషత్తుకూ, దాని నిర్వాహకులకూ విడరాని సంబంధమేర్పడ్డది. ప్రస్తుతం ఆంధ్ర నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు. బందరు కార్యరంగంగా తమ తమ శాఖలలో దేశవ్యాప్తంగా కీర్తి ప్రతిష్ఠలనార్జించిన మహాపురుషులు నాగ్నే యుమార రామయ్య, నటరాజశేఖర దేవరకొండ వెంకటరత్నహరినాగభూషణం, భోగరాజు పట్టాభి సీతారామయ్యసుబ్బారావుగార్లు స్వల్పవ్యవధిలో గతించటం తీర్చరాని లోటుగదా!

అస్పృశ్యతా నిర్మూలన

తిప్పర్తిగ్రామంలో కార్యకర్తలకు శిక్షణ

హైదరాబాద్, జనవరి 9 :— అస్పృశ్యతా నిర్మూలన పథకాన్ని అనుసరించి సంఘ సేవకులకు, కార్యకర్తలకు శిక్షణ శిబిరాన్ని తిప్పర్తిలో ఏర్పాటుచేశారు. తిప్పర్తి గ్రామం నల్లగొండ ప్రీ—ఎక్స్‌టెన్షన్ బ్లాకులో వున్నది. షెడ్యూల్డుజాతుల, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి అనుసరణీయమైన పద్ధతులలో, నిర్మాణాత్మక కృషిలో శిక్షణ నివ్వడానికి జనవరి 6వ తేదీన ఈ శిబిరాన్ని నిర్వహించారు.

జనవరి 2వ తేదీన ఈ శిక్షణ శిబిరంలో తరగతులు ప్రారంభమయాయి. లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మెన్ శ్రీ ఎం. హనుమంతరావుగారు సంఘసేవను గురించి ప్రసంగించారు. గ్రామప్రాంతాలలో అస్పృశ్యతా నిర్మూలనకై ఉత్సాహంతో కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

న్యాయ మంత్రి శ్రీ గంధి వెంకటరెడ్డి నాయుడుగారు జనవరి 4వ తేదీన ఈ శిక్షణ శిబిరాన్ని సందర్శించి భారత రాజ్యాంగంలో హరిజనులకు, వెనుకబడిన తరగతులకు యిచ్చిన రక్షణల గురించి ప్రసంగించారు. అస్పృశ్యతను నిషేధిస్తూ ప్రభుత్వం శాసనాన్ని చేసినప్పటికీ దాని నిర్మూలన ఇంకా జరగలేదని, ఈ కార్యసాధనకై సంఘ సేవకులు నిర్మాణాత్మక కృషిని జరపాలని ఆయన తెలిపారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డిగారు ప్రసంగిస్తూ, అస్పృశ్యతా నిర్మూలనలో స్త్రీల కర్తవ్యాన్ని వివరించారు. శ్రీయుతులు కె. పెదవెంకటరామారావు, కె. రామకృష్ణారెడ్డి, ఎస్. వి. జగన్నాథం, బి. సూర్యనారాయణరావు, శంకరరావు ప్రభృతులు కూడ ప్రసంగాలు చేశారు.

ఈ శిబిరానికి జిల్లాలోని అన్ని పంచాయతీ సమితులనుంచి 26 మంది స్త్రీలు, 20 మంది పురుషులు అభ్యర్థులుగా హాజరైనారు. వారు ప్రతిరోజు కొన్ని గ్రామాలను సందర్శించి గ్రామస్థుల జీవన పరిస్థితుల గురించి స్వయంగా తెలుసుకున్నారు.

రాయదుర్గంకు సహకారమంత్రి రాక

రాయదుర్గం, జనవరి 7: రాయదుర్గం అరాబిక్ కాలేజిలో ఆంధ్ర ప్రదేశ్ సహకారశాఖామంత్రి జనాబ్ నవాబ్ మెహిదీనవాజ జంగ్‌కి ఘనస్వాగతం ఇచ్చారు. అరాబిక్ కాలేజిలోని అమూల్యమైన పుస్తకాలను మంత్రి వుస్మానియా విశ్వవిద్యాలయపు అరబ్ అధ్యాపకులైన కుతుబ్‌వుద్దీన్‌సాబుగారు పరిశీలించిన తరువాత స్థానిక యం. యల్. ఏ శ్రీ యస్. సి. శేషాద్రిశర్మ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిపారు.

అరాబిక్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ మువ్వుల్వి అబ్బాసుగారు నవాబుగారి విషయమై సభికులకు ఎరుక పరిచారు.

నిప్పాణిగారు, కాలేజి తరంగా వినతిపత్రాన్ని సమర్పిస్తూ హైదరాబాదు వఖాప్ బోర్డునుండి కాలేజి అర్హనేజికి సహాయాన్ని కోరారు.

శేషాద్రిగారు 12000 నిరుద్యోగులైన చేనేతవారి సహకార సంఘానికి ఆర్థిక సహాయం కావాలన్నారు.

నవాబ్‌గారు తగువిధంగా సమాధానమిచ్చారు. అబ్బాసుగారి అభివందనాలతో సభముగిసింది.





కెవెంటర్స్ వారి 'పాశ్చరైజ్డ్' వెన్న మార్కెటులో దొరుకు వాటిలోకెల్ల శ్రేష్ఠమైనది మీ ఆరోగ్యము కాపాడుకొనుటకు సదా కెవెంటర్స్ వారిచే తయారుచేయబడిన వెన్న, నెయ్యి, పాలు, మీగడ, ఐస్‌క్రీము, రొట్టె తునకలు వగైరా వాటినే కావాలని అడగండి.

వ్యాపారులకు:—
ఎల్. ఆర్. ఫౌజా, జనరల్ మానేజరు,
ఇడి. డబ్ల్యు. కెవెంటర్ (1) ప్రైవేట్ లిమిటెడ్.
కిచ్నరురోడ్డు న్యూఢిల్లీ.



అతి లోతైన ట్యూబ్ బావులనుండి ఎక్కువ శక్తివంతమైన యీ పంపులు నీళ్లను తోడగలవు!
అమెరికాలో క్రొత్తగా కనిపెట్టబడింది.

అతి లోతైన ట్యూబ్ బావులనుండిగాని, మామూలు బావులనుండిగాని ఎత్తుగాఉన్న బిల్డింగులమీదికి నీళ్లు తోడగలగడానికి మైయర్స్ లేదా వాస్ప్ ఆటోమెటిక్ పంపు దొరుకుతుంది. ఖచ్చితంగా తయారుచేయబడిన యీ గట్టి పంపులు ప్రతిరకం పంపులను తయారు చేయడంలో 80 సంవత్సరాలనుంచి అనుభవంగల నిపుణులచే డిజైను చేయబడ్డవి. వ్యవసాయానికి, పరిశ్రమకు, రైల్ రోడ్లకు గ్రామ నీటి సరఫరాస్కీములకు, మునిసిపాలిటీలకు, అగ్నిమాపకానికి, లేదా కేవలం ఇంటి ఉపయోగానికి మీకు పంపు దేనికి అవసరమైనా మీరు

Myers or Wasp
PUMPING SYSTEMS
మైయర్స్ లేదా వాస్ప్ పంపింగ్ సిస్టములుమీద ఆధారపడవచ్చును.
అమ్మకములు, విడిభాగములు, నిపుణుల సర్వీసు:
వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు ప్రైవేట్ లిమిటెడ్,
45, తంబుశెట్టి వీధి, మదరాసు 1.
80 సం. పైగా పంపుదార్లు.

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్
— సంపూర్ణ దక్షిణదేశ యాత్ర —

26-1-60 తేదీన తిరుపతినుండి యాత్ర ప్రారంభించబడును. 4-2-60 రథసప్తమి పర్వదినమందు, రామేశ్వరంలో బంగారు పల్లకి, వెండి వృషభవాహన మహోత్సవము చూచి తరించుటకొరకై ఈ యాత్ర ఏర్పాటు చేయబడినది.
50 క్షేత్రములు రు. 125/— లు అన్నిఖర్చులతోసహా
వివరములకు: కె. యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి — చిత్తూరుజిల్లా.

ప్రకటన
సిండికేట్ బ్యాంకు
క్రొత్త బ్రాంచి
రాజమండ్రిలో
(నం. 16/332, హాస్పిటల్ రోడ్డు, రాజమండ్రి)
1-2-60 తేదీ ప్రారంభింపబడును.
కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లి.
హెడ్డాఫీసు: ఉడిపి.

గౌరి కాఫీ బిళ్లలు


అవి ఇవిగో!
శ్రేష్ఠమైన రకం కాఫీ
తక్కువ ఖరీదు
ప్రతిచోట దొరకును
నార్థహాన్ టీ సప్లయింగ్ కంపెనీ, ట్యుటికొరిన్. S.I
VIVEKA RAJAN

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYA WADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

రేడియో

జనవరి 12 మంగళవారం

విజయవాడ 357.1 మీ.

విజయవాడ 357.1 మీటర్లు ఉ. 6—30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6—35 వాద్య సంగీతం, 6—40 భక్తిరంజని: తరంగాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 అల్లు సత్యవతి: వయొలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మ. 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1—00 పేరంటం, 1—30 మంచిరాజు సత్యనారాయణమూర్తి, 1—50 తెలుగులో వార్తలు, 3—30 వేణువు: నిలయ విద్వాంసుడు, 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే), 4—15 వాతావరణ సూచన, సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహిత్య నందిని (హైదరాబాద్ నుండి రిలే), 7—45 పిల్లల పాటలు, 8—00 అల్లు సత్యవతి: వయొలిన్, 8—30 శ్రోతలు కోరిన పాటలు, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 రామస్వామి దీక్షితర్ రాగతాళ మాలిక, 9—30 ఆకాశవాణి రికార్డులు, 10—00 మంచిరాజు సత్యనారాయణమూర్తి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

హైదరాబాద్—ఎ 405.4 మీ ఉ. 6 30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 విజయవాడ వశి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు: 8—15 హిందీలో వార్తలు, 8—30 హిందూస్థానీ సంగీత పాఠం, మ. 12—30 కార్మికుల కార్యక్రమము తెల్లవారింది రూపకము రచన: ఆర్ భరద్వాజ, 1—00 కమలాబాయ్ పోత్‌దార్: హిందూస్థానీ గాత్ర సంగీతం, 1—30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1—50 తెలుగులో వార్తలు, 2—00 వయొలిన్, నిలయ విద్వాంసుడు, 2—10 ఉర్దూలో వార్తలు 2—20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాలలకు, సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కన్నడ శ్రోతలకు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 మరాటీ శ్రోతలకు సుగమ్ సంగీత్, 7—30 సాహిత్య నందిని, 7—45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7—50 ప్రసంగం (ఉర్దూ) 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఎ. ఎమ్. మాణిక్యశర్మ: వీణ, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 సి. వి. కిట్టప్ప, 10—00 కమలాబాయ్ పోత్‌దార్: హిందూస్థానీ గాత్ర సంగీతం 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

హైదరాబాద్—బి ఉ. 42.02 మీ 6—30 హైదరాబాద్ ఎ వశి మ. 12—30 హైదరాబాద్ ఎ వశి, 2—10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—20 ఏ. మృణాళిని, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వశి, సా. 6—00 హైదరాబాద్ ఎ వశి, 6—15 గ్రామస్థుల కార్యక్రమము గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వశి, 7—45 ఎ. మృణాళిని, 8—00 హైదరాబాద్ ఎ వశి, 9—15 శాస్త్రీయ సంగీతము, 9—30 హైదరాబాద్ ఎ వశి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

మద్రాస్—ఎ ఉ. 319.1 మీ 6—55 మంగళగానం, 7—15 తమిళమున వార్తలు, 7—30 ఆర్. కె. శ్రీరాములు: వయొలిన్, 8—00 మధుర గీతం, మ. 1—00 తేవారం భక్తిగీతావళి, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి అనంతలక్ష్మి శఠకోపన్, టి. ఆర్. మహాలింగం, 2—00 తమిళమున వార్తలు, 2—10 వాతావరణ సూచన, సా. 5—30 బి. చక్రపాణి, 7—30 చిత్రగానం, 8—00 తంజావూర్ కె. పి. శివానందం: వీణ, సి. ఆర్. శారద: వీణ, ముత్యాలనాయుడు: మృదంగం, 9—00 సంగీతమాల, 9—15 హిందీ పాఠము (తెలుగులో) 9—30 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

మద్రాస్ బి ఉ. 211.3 మీ 6—55 మద్రాస్ ఎ వశి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీత మంజరి 7—30 మద్రాస్ ఎ వశి, 8—00 ఆంగ్లమున వార్తలు మ. 1—00 మద్రాస్ ఎ వశి 1—30 ఆంగ్లముతో వార్తలు, 1—40 గానమంజరి ఎస్. ఎస్. మారియప్ప, ఎ. ఎమ్. రాజా, లీలా చక్రవర్తి, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధుర గీతం, సా. 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎ వశి, 6—15 భూమా కృష్ణస్వామి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 వేణువు: నిలయ విద్వాంసుడు, 7—30 తిరుచ్చి వశి, 7—45 మద్రాస్ ఎ వశి, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 కాన్‌స్టేబిల్ కరుంబాయిరం (హాస్య నాటిక) తమిళము), 9—30 మద్రాస్ ఎ వశి, 10—30 ప్రసార సమాప్తి.

శాస్త్రి స్కౌట్ల శిబిరం

విశాఖపట్నం, జనవరి 8:— ఆంధ్రప్రదేశ్ భారత స్కౌట్లు, గైడ్ల రెండవ పెట్రోల్ లీడర్స్ జాంబోరీ వాల్తేరులో జనవరి 29 నుండి ఫిబ్రవరి 4 వరకూ జరుగుతుంది.

అస్వాన్ డాము నిర్మాణ ప్రారంభోత్సవం

:x:

ఇది ప్రజా విజయమని ప్రెసిడెంట్ నాసర్ ప్రకటన

కైరో, జనవరి 9:— అస్వాన్ హైడాము నిర్మాణపు తొలిదశలో జరుగవలసిన పనికి ప్రెసిడెంట్ నాసర్ ఇవాళ ప్రారంభోత్సవం జరిపారు. కొండ ప్రదేశాన్ని పిండికొట్టించడానికిగాను మొదటి మందుగుండు గనిని ఆయన ప్రేల్చడంతో ప్రారంభోత్సవం జరిగింది.

హర్షధ్వానాలు చేస్తున్న జనసమూహాన్ని ఉద్దేశించి, "అస్వాన్ హైడాముకై జరిగిన పోరాటంలో మీరు విజయాన్ని సాధించారు" అని ఆయన అన్నారు.

బాండు వాద్యాలు, ప్రజల హర్షధ్వానాల మధ్య బుల్‌డోజర్లు, మోటారు లారీలు వగైరా ఆ ప్రదేశాన ఉరకలు వేశాయి.

ప్రెసిడెంట్ నాసర్ ఉపన్యాసాన్ని, దావు ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఈజిప్టు రేడియో అప్పటికప్పుడు ప్రసారం చేసింది.

పాండిత్యంతో ఇంగిత జ్ఞానాన్ని మేళవించిన వ్యక్తి

ప్రధాని శ్రీ నెహ్రూను మాంట్‌గోమరి ప్రశంస

లండన్, జనవరి 9— భారత ప్రధాని శ్రీ నెహ్రూపట్ల తనకుగల అపార ఆదరాభిమానాలను వ్యక్తపరుస్తూ, ఆయన పాండిత్యాన్ని ఇంగితజ్ఞానంతో మేళవించిన మహా వ్యక్తి అని ఫీల్డ్ మార్షల్ వైకౌంట్ మాంట్ గోమరీ నేడు ఇక్కడ ప్రశంసించారు.

భారతదేశంలో నాలుగు రోజులు వుండి నేడు ఇక్కడికి తిరిగి వచ్చిన లార్డ్ మాంట్ గోమరీ లండన్ విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ, శ్రీ నెహ్రూపట్ల తనకు అమిత ఆదరాభిమానాలు కలవని, ఆయనను చూడడానికే తాను ఇండియాకు వెళ్లినానని పేర్కొన్నారు.

"శ్రీ నెహ్రూ ఒక మహాపురుషుడు" అని ఆయన ప్రస్తుతించారు.

ప్రపంచ సమస్యల గురించి సంభాషణలు జరపడానికి తాను భారతదేశానికి వెళ్లినానని చెబుతూ, శ్రీ నెహ్రూతో చర్చించిన విషయాల గురించి తెలియ జెయ్యడానికి ఆయన నిరాకరించారు.

వచ్చే మే మాసంలో తాను చైనాను సందర్శించగలనని ఆయన అన్నారు.

తాను న్యూ ఢిల్లీని చేరుకోగానే ప్రపంచ సమస్యల గురించి సంభాషణలు జపరడానికి చైనాను సందర్శించగోరుతున్నట్లు చైనీస్ ప్రభుత్వానికి సందేశం పంపినానని, తన్నుమాడడానికి అవకాశం కలుగుతున్నందుకు సంతోషిస్తున్నామని తెలియజేస్తూ గత గురువారం నాడు సమాధానం పంపారని ఆయన వెల్లడించారు.

"నిజమైన చైనా ప్రభుత్వం ఫార్మోజాలో వున్నదని పశ్చిమ దేశాలు భావించడంలో గొప్ప పొరపాటు చేస్తున్నవని నేను సర్వదా భావిస్తాను.

ఆది నిజమైన ప్రభుత్వం కాదు. నిజమైన చైనా ప్రభుత్వం పెకింగు లోనిదే. 60 కోట్ల మంది ప్రజలను పరిపాలిస్తున్న ప్రభుత్వం అదే."

బర్మా పౌరసత్వం

సుప్రీంకోర్టు నిర్వచనం

రంగూన్, జనవరి 9— ఒక వ్యక్తియొక్క పూర్వీకులు రెండుతరాల వారు బర్మాలో శాశ్వతంగా స్థిరనివాస మేర్పరచుకుని, అతడి తల్లితండ్రులు, అతడు బర్మాలో జన్మించివుంటే కేంద్ర పౌరసత్వ చట్టప్రకారం బర్మా "చట్టసమ్మతమైన పౌరు" డేనని బర్మా సుప్రీమ్ కోర్టు నేడు నిర్ణయించింది.

బర్మావారి పోలికలు లేకపోయినప్పటికీ, బర్మాభాష తెలియకపోయినప్పటికీ వీరు చట్టసమ్మతమైన పౌరులేనని కోర్టువారు తీర్పు నిచ్చారు.

ఈ తరగతికి చెందిన వారమని చెప్పుకుంటూ దరఖాస్తు పెట్టుకునేవారికి, కేంద్ర పౌరసత్వ చట్టం ప్రకారం తాము పౌరులమేనని రుజువు చేసుకునే అవకాశం కల్పించాలని కోర్టువారు నిర్ణయించారు.

"అటువంటి వారికి పౌరసత్వాన్ని లేకుండా చేయుడం వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే" నని కోర్టువారు అన్నారు.

రేపల్లె భూమి తనఖాబ్యాంకు భవనం ఏర్పాటు

రేపల్లె, జనవరి 7— రేపల్లె కోఆపరేటివ్ భూమి తనఖా బ్యాంకు డైరెక్టర్ల సమావేశం బ్యాంక్‌వసతి భవనంలో బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ ఉప్పల చింపయ్య అధ్యక్షతను నిన్న జరిగింది. బ్యాంకుకు స్వంత భవనం లేని లోటును నివారించవలసిన అవసరం కలిగినందున చాలా త్వరలో బ్యాంకి భవనం నిర్మించుటకు అందుకు రు. 20,000 అప్పు తీసుకొనుటకు తీర్మానించారు.

డా. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి మృతికి తమ సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేయుటకు తీర్మానించారు.

బ్రిటన్‌లో 16 మంది భారతీయులపై విచారణ

కొట్లాట కారణంగా

వాల్సాల్, (స్టాఫోర్డ్‌షైర్) జనవరి 8:— కొట్లాటకు దిగినందుకు గాను పదహారు మంది భారతీయుల పైన ఇక్కడి న్యాయస్థానంలో విచారణ జరుగు తున్నది. వీరిలో ఐదుగురితరపు న్యాయవాది, వీరిని "నిర్బంధ శిబిరాలలో మాదిరిగా" వుంచారని అన్నారు.

ఈ ఐదు మందికి బెయిలు నిరాకరణ జరిగింది. మొత్తం పదహారు మందినీ జనవరి 18 వరకూ రిమాండులో వుంచారు.

బెయిలుకు దరఖాస్తు పెడుతూ ఐదు మంది న్యాయవాది ఇలా అన్నారు. "కనపడ్డ వాడినల్లా పట్టుకుని నిర్దిష్ట కారణాలు లేకుండా ఖైదులో వుంచడంవల్ల మన నిర్బంధ శిబిరాల సిద్ధాంతాన్ని చేరు కుంటున్నాం.

"వారు మనలాగా తెల్ల వారు కాక పోవడంవల్ల పరిస్థితి మరింత ప్రమాదకరం. వారు ఈ దేశానికి క్రొత్తవారు, కామన్వెల్త్ పౌరులుగా న్యాయంవల్ల రక్షణను సదుపాయాలను పొందడానికి వారు హక్కు కలిగి వున్నారు.

రెండు ముఠాల మధ్య పోరాటం జరిగిందని, ఇందులో ఒకడు మరణించాడని పోలీసు సూపరింటెండెంటు అన్నారు. నిందితులలో కొందరిపైన ఇంకా తీవ్రమైన ఆరోపణలు జరుగవచ్చు.

పదహారు మందిలోను పదిహేనుమంది డిసెంబరు 22 నుంచీ పోలీసుల నిర్బంధంలో వున్నారు.

నెహ్రూకు కృశ్చేవ్ బహుమతి

న్యూ ఢిల్లీ, జనవరి 9:— 'పిశలస్' అనే ఒక సముద్ర జంతువు ఎముకతో తయారుచేసిన శాంతి పావురాన్ని రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ బహుమతిగా పంపగా భారత ప్రధాని శ్రీ నెహ్రూ స్వీకరించారు.

నిన్న శ్రీ నెహ్రూని సందర్శించిన రష్యా న్యాయమంత్రుల బృందంవారు ఈ బహుమతిని శ్రీ నెహ్రూకి అందజేశారు. బహుమతిని అందచేసినవారికి శ్రీ నెహ్రూ ధన్యవాదాలు చెప్పారు. తన అభినందనలను శ్రీ కృశ్చేవ్‌కి అందించవలసిందిగా కోరారు.

రష్యా బృందంతో శ్రీ నెహ్రూ గోష్ఠి జరిపినప్పుడు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ కూడ ఉన్నారు.

రష్యాలో ఇటీవల న్యాయ నిర్వహణ బాధ్యతను ప్రజలపరం చేస్తూ ప్రభుత్వం తీసికొన్న చర్యలపట్ల శ్రీ నెహ్రూ చాల ఆసక్తి కనబరచారు. దీనిని గురించిన వివరాలు తనకు పంపవలసిందిగా ఆయన రష్యా బృందంవారిని కోరారు.

అల్జీరియన్ తిరుగుబాటు దారులు

అల్జియర్స్, జనవరి 9:— గత 48 గంటలలోను 113 మంది అల్జీరియా తిరుగుబాటు దారులు చంపబడ్డారనీ, 42 మంది ఖయిదీలుగా పట్టుబడ్డారనీ ఫ్రెంచి సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలి

ఢిల్లీ, జనవరి 9:— స్వదేశమని చెప్పగానే పరదేశములయెడ భక్తి ప్రపత్తులు కలిగివుంటూ, దురాక్రమణదారులైన చైనావారియెడ బాహాటంగా సానుభూతి ప్రకటిస్తున్న భారత కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలని పంజాబు, హిమాచలప్రదేశ్ జనసంఘాధ్యక్షుడు శ్రీ కేశవచంద్ర హెచ్చరిక చేశారు.

పై జనసంఘం సప్తమ వార్షికోత్సవ సందర్భాన అధ్యక్షత వహిస్తూ వారు చేసిన హెచ్చరిక యిది.

అఖిల భారత జనసంఘ ప్రధాన కార దర్శి శ్రీ దీనదయాళు ఉపాధ్యాయ ఈ సభకు ప్రారంభోత్సవం చేశారు. సుమారు వేయిమంది ప్రతినిధులు సభకు హాజరయ్యారు.

చిట్ టెండరు నోటీసు

కృష్ణా హైవేస్ డివిజను, చిలకలపూడి

1) సీలువేసిన పర్సెంటేజి టెండర్లు నిర్దిష్ట యిన్న సఫారములలో గవర్నమెంటు, పేయింటివెన్స్ పనులకు తే. 29—1—1960 మధ్యాహ్నము 2—00 గంటలవరకు కృష్ణా డివిజనల్ యింజనీర్‌చే తీసుకొనబడి ఆరోజునే మధ్యాహ్నము రెండు గంటల పదిహేను నిమిషములకు టెండర్లు తెరువబడును.

2) ప్రతిపనికి టెండరు ఫారములు సెట్టు ఒక్కటింటికి సేల్సుటేక్సుతోసహా ప్రతి అయిటముకు ఎదురుగా లిస్టులో వేసిన ఖరీదు చెల్లించి ఆఫీసు పనిచేయు కాలములో 20—1—1960 నుండి 27—1—1960 వరకు టెండరు డాక్యుమెంట్సు డివిజనల్ యింజనీరువారి ఆఫీసునుండి దరఖాస్తుమీద పొందవచ్చును.

3) ప్రథమ ధరావత్తుసొమ్ము, పనులు పూర్తిచేయవలసిన కాలము మొదలగు వివరములు అన్ని పబ్లిక్కు ఆఫీసు నోటీసు బోర్డులో ప్రకటించిన పనుల జాబితాలో యివ్వబడినది.

సం॥ పి. నారాయణన్
డివిజనల్ యింజనీరు (హైవేసు) కృష్ణాజిల్లా.
చిలకలపూడి, 29—12—1959.

కాఫీబోర్డు
బెంగుళూరు
నోటీసు.

కాఫీ డీలర్లకు యిందుమూలముగ తెలియపరచునదేమనగా, దిగువ స్థలములలో ఒకేసారి 1960 మార్చినుంచి పూల్ అమ్మకములు జరపడానికి బోర్డు ఉద్దేశించింది.
1. కాలికట్
2. కోయంబత్తూరు
3. మెంగళూరు
4. మద్రాసు
5. విజయవాడ
6. ఢిల్లీ

2. 1960 మార్చి నుంచి లోకల్ సేల్సు ఉండవు. లోకల్ సేల్సుకు పర్మిట్లు ఉన్నవారు 1960 ఫిబ్రవరిలో లోకల్ సేల్సు జరిగిన తరువాత, తాము చెల్లించిన డిపాజిట్లు వాపసుకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. వారు యిష్టమున్నచో, పూల్ సేల్సులో పాల్గొనడానికి పర్మిట్లకోసం దరఖాస్తు చేయవచ్చును. పూల్ సేల్సులో పాల్గొనుటకు పర్మిట్లకోసం దరఖాస్తు ఫారములు దరఖాస్తుమీద పొందవచ్చును.

3. పూల్ సేల్సు తేదీలు, సదరు సేల్సు ఏర్పాట్లు పూర్తి అయిన తరువాత, ప్రత్యేకంగా తెలియచేయబడును.

జి. ఎస్. శ్రీనివాసన్ ఐ. ఏ. ఎస్.,
చీఫ్ కాఫీ మార్కెటింగు ఆఫీసరు.

ఓవల్ టైన్
ప్యాకింగుచేసిన 72 × 1 పౌ. టిన్నుల కేసు డజను రు 84/- వంతున ఎఫ్. ఓ. ఆర్. కలకత్తాకు లభించును.
SURAIYA BROTHERS
(PRIVATE) LTD
35, Ezra St., CALCUTTA.

చిట్ టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైవేసు డిపార్టుమెంటు

తే. 27—1—60 తేదీ బుధవారం సాయంకాలము 3—30 గం.ల వరకు సూపరిన్ టెండింగు యింజనీరు (హైవేస్) కాకినాడ వారి ఆఫీసులో ఈ దిగువ వ్రాయబడిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. ఆరోజు సాయంకాలముననే 3—45 గం. లకు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు 28—12—59 నుండి 25—1—60 వరకు ఈ క్రింద నుదహరింపబడిన టెండరు ఖరీదులు ఈ దిగువ వ్రాయబడిన 'డివిజనల్ యింజనీరు వారు పేరున III Other remittancesకు ట్రెజరీలో చలానాకట్టి దరఖాస్తు పెట్టినవారలకు యివ్వబడును.

ఈ సొమ్ము ఏపరిస్థితులలో వాపసు యివ్వబడదు. లమ్‌సమ్ పద్ధతిమీద కాంట్రాక్టు నిర్ణయించబడును.

నంబరు	పనిపేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము	డివిజనల్ యింజనీరు పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయు కాలము
1	మైలు 5/0 నుండి 7/6 వరకు భీమవరం అత్తిలిరోడ్డు మెటలువేయని భాగములకు మెటలు వేయుటకు.	2730/—	ఏలూరు	15—30	1. సం. రం
2	మైలు 0/0 నుండి 4/0 వరకు పసలపూడి చెళ్లూరురోడ్డు బ్లాకుటాపు చేయుటకు.	2500/—	కాకినాడ	15—30	1. సం. రం
3	మైలు 0/0 నుండి 16/4 వరకు రాజమండ్రి, అంకంపాలెం, పాటగట్ల పల్లి, గంటి, గన్నవరం, పాదలాడ, రోడ్డు మెటలు వేయని భాగములు మెటలువేసి రోడ్డు యింప్రూవు చేయుటకు	6170/—	రాజమండ్రి	15—30	1. సం. రం
4	మైలు 0/0 నుండి 2/0 వరకు వల్లూరునుండి అద్భుతాపురముమీదగా కోరంగరోడ్డు బ్లాకుటాపు చేయుటకు	1600/—	కాకినాడ	15—30	1. సం. రం

సం॥ హెచ్. ఆర్. సయోజీరావు
సూపరిన్‌టెండింగు యింజనీరు, హైవేసు, ప్రథమ సర్కిల్, కాకినాడ.

విశాఖపట్నం, రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, చిత్తూరు, బెంగుళూరు, మద్రాసు పిలుపు.

మీవ్యాధులకు
కవిరాజ్
పండిత్
దుర్గాదత్తశర్మ,
వైద్యవాచస్పతిని
దిగువచోట్ల సంప్రదించండి.



1. విశాఖపట్నం ప్రతినెల 11 వ తేదీ (మ. 3—00 గం. నుండి సా. 6—30 గం. వరకు) హోటల్ ఊటీ, డాబాగార్డెన్స్ ఫోన్: 493.
2. రాజమండ్రి: ప్రతి నెల 12 వ తేదీ (ఉ. 7—30గం. నుండి సా. 4—00గం. వరకు) కాంటినెంటల్, ఫోన్: 22 ఎ.
3. బెజవాడ: ప్రతి నెల 13 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి సా. 3 గం. వరకు) వెల్‌కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్: 286.
4. గుంటూరు: ప్రతి నెల 13 వ తేదీ (సా. 4 గం. నుండి రా. 7—30 గం. వరకు) ఉడిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు, ఫోన్: 181.
5. నెల్లూరు: ప్రతి నెల 14 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 1 గం. వరకు) అజంతా హోటల్, ట్రంకురోడ్డు, ఫోన్: 100.
6. కడప: ప్రతి నెల 14 వ తేదీ (సా. 5 గం.నుండి రా. 7—30 గం.వరకు) 15వ తేదీ (ఉ. 7—30గం. నుండి మ. 12 గం. వరకు) ట్రావెలర్సు బంగళా, రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్: 72.
7. చిత్తూరు: ప్రతి నెల 15 వ తేదీ (సా. 4 గం. నుండి సా. 6—30 గం. వరకు) ఓరియంటల్ లాడ్జి, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, బస్ స్టాండ్ ఎదురుగా.
8. బెంగుళూరు: ప్రతి నెల 16 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు) మరియు 27 వ తేదీ (మ. 3 గం. నుండి రా. 7—30 గం. వరకు) 28 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి టాంకు రోడ్డు, ఫోన్: 2161.
9. మద్రాసు: ప్రతి నెల 28 వ తేదీ (సా. 5 గం. నుండి రా. 7—30 గం. వరకు) 29 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు, మరియు సా. 4 గం. నుండి రా. 7—30 గం. వరకు) వుడ్‌లాండ్సు హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోన్: 86461.

వీరు తేదీల సరిగా హాజరయ్యేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి.

గుండె జబ్బు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, ఉన్మాదము, అతిమూత్ర వ్యాధి, ఉబ్బసము, హిస్టీరియా బొల్లి, సెనప, బోదవ్యాధి, పిస్సులా, మూత్ర వ్యాధి, రక్తం విషమెక్కుట.

NAVARATNA KALPA PHARMACY,
Jullundur City (India).
No. 11

సౌఖ్యానికి వాడండి
ఛాంపియన్
బనియన్లు

డాక్టరుగా వుండండి!
ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.
INDIAN HOMEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.



Meeting a nation-wide demand

...are INCA Rubber and P.V.C. Insulated Wires and Cables. Their dependable quality ensures matchless performance under the most rigorous conditions — in industry, in transport, in housing.

ఇండియన్ కేబిల్ అండ్ వైర్ ఇండస్ట్రీస్.

Inca
INDIAN CABLE & WIRE INDUSTRIES
Office: P. B. 1945, Madras.
ICWI CABLES
Works: Guindy, Madras 16
Member: Indian Standards Institution

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 12
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: మంగళవారం
12-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801563

రైలును ముందుగనితో ప్రేల్చగా 13మంది మృతి

బెంగళూరు, జనవరి 11:— [illegible] ... తిరుగు బాటుదారులు, ముందుగుండు ప్రేలుడు పదార్థాల్ని పెట్టి ఒక రైలును పడగొట్టగా పదమూడుగురు ప్రయాణీకులు మరణించారని ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి. మరి 16గురు గాయపడ్డారు.

ముందుగని ప్రేలగానే పెంటనే తిరుగుబాటుదారులు పడిపోయిన రైలు పెట్టెలోని ప్రయాణీకుల ఆస్తులను దోచుకునేందుకు చుట్టుముట్టారు. ప్రస్తుతం ఈ బాటపై రాకపోకలు నిలుపుదల చేయబడ్డాయి.

పదునలుగురితో శ్రీ సంజీవయ్య మంత్రివర్గం పదవీస్వీకారం

శ్రీ కొండా వెంకట రంగారెడ్డికి ఉప ముఖ్య మంత్రి పదవి

శ్రీయుతులు అల్లూరి, పి. వి. జి. రాజు, చంద్రమౌళి, కొండా లక్ష్మణ్, పి. రంగారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీమతి మసుమా బేగంలకు మంత్రివర్గంలో స్థానం

పూర్వ-మంత్రివర్గంలోని శ్రీ జె. వి. నరసింగరావు, భగవంతరావు, తిమ్మారెడ్డి, గంధి వెంకటరెడ్డి, మెహిదీనవాజ్‌జంగ్‌ల నిష్క్రమణ

హైదరాబాద్, జనవరి 11—

ఆంధ్రప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారి మంత్రివర్గం ఇవ్వాళ పదవీ స్వీకారం చేసింది. మొత్తం 14 మంది మంత్రులు. అయిదుగురు పాతవారు. తొమ్మండుగురు మంత్రులు కొత్తవారు.

తెలంగాణా నాయకుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు ఉపముఖ్యమంత్రిగా వుంటారు.

పదునాలుగుమంది సభ్యులతో కూడిన నూతన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ఇతర మంత్రుల పేర్లు ఇవి :

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు
శ్రీ పట్టాభి రామారావు
శ్రీ పి. రంగారెడ్డి
శ్రీ కె. చంద్రమౌళి
శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి
శ్రీ ఎం. నరసింగరావు
శ్రీ ఎం. పళ్ళంరాజు
శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి
శ్రీ పి. వి. జి. రాజు
శ్రీమతి మసూమాబేగం
శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి
శ్రీ కొండా లక్ష్మణ్

క్రొత్త మంత్రి వర్గంలో ఐదుగురు సభ్యులు — శ్రీ సంజీవయ్య, శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ పట్టాభి రామారావు, శ్రీ ఎం. నరసింగరావు, శ్రీ బ్రహ్మానందరెడ్డి గార్లు పాత మంత్రివర్గంలో సభ్యులు.

కొత్త మంత్రివర్గంలో చిక్కిన సభ్యులు పేరు : శ్రీ కళ్లూరి చంద్రమౌళిగారు. ఆయన ఆంధ్రలో బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా ఉన్నారు.

అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు.

శ్రీ పి. వి. జి. రాజు (ఎం.పి.) గారు ఆయన ఇటీవల కాంగ్రెసులో చేరారు. భీమునిపట్నం నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి జరుగుతున్న ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నారు.

శ్రీ పి. రంగారెడ్డిగారు ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డిగారు ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి.

శ్రీ కొండా లక్ష్మణ్‌గారు ఆయన అసెంబ్లీ డిప్యూటీ స్పీకరుగా ఉన్నారు.

మంత్రివర్గంచే ఇవ్వాళ సాయంత్రం గం. 5—15 లకు గవర్నర్ శ్రీ సాచార్ ప్రమాణస్వీకారం చేయించారు.

కొత్త మంత్రుల పోర్టుఫోలియోలను రేపు ప్రకటిస్తారు.

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకరణోత్సవానికి

(మిగతా 4 వ పేజీలో)

నెత్తుటి ఇంజెక్షన్లకు నూతనౌషధి

షికాగో, జనవరి 11:—

ఒకానొక సముద్రపు మొక్కవలన లభ్యమైన రసాయన ద్రవ్యం నీటిలో కలిపి అత్యవసర పరిస్థితుల్లో నెత్తుటికి బదులుగా శరీరంలోకి ఎక్కించవచ్చునని, డాక్టరు యం. టోమోడా, డాక్టరు కె. ఇనౌయి ఇద్దరు జపాన్ సర్జన్లు నేడు ప్రకటించారు. ఉప్పు కలిపిన నీరు, పంచదార కలిపిన నీటి కంటె ఇది బాగా పనిచేస్తోందట. 102 పేషెంటులు ఆపరేషన్లలో దీనిని ఉపయోగించి సంతృప్తి చెందారు. ఈ ద్రవ్యాన్ని పుష్కలంగా సంపాదించడానికిప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

బెంగుళూరుకు సతీసమేతంగా శ్రీ సంజీవరెడ్డి పయనం

హైదరాబాద్, జనవరి 11:—

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికై బెంగుళూరు కాంగ్రెసు మహాసభకు పోతున్న శ్రీ నీలం సంజీవరెడ్డికి నేడిక్కడ బేగంపేట విమానాశ్రయంలో బ్రహ్మాండమైన వీడ్కోలు ఇచ్చారు. శ్రీ సంజీవరెడ్డి సతీసమేతంగా విమానంలో బెంగుళూరు వెళ్ళారు.

శ్రీ సంజీవరెడ్డికి వీడ్కోలు ఈయటానికి వచ్చినవారిలో శ్రీ భీమ్‌సేన్‌సచార్, శ్రీమతి సచార్, మంత్రులు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్, జంటనగరాల మేయర్లు, స్వామీ రామానందతీర్థ, శాసనసభ్యులు, కౌన్సిల్ సభ్యులు, పలువురు ప్రముఖ అధికారులు, అనధికారులు ఉన్నారు.

విమానాశ్రయానికి వచ్చినవారు శ్రీ సంజీవరెడ్డిని పుష్పమాలలతో ముంచివేశారు.

అశేష ఆంధ్ర ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు

సంక్రాంతికి

కోఆప్టెక్స్

చేనేత వస్త్రాలనే ధరించండి

సంక్రాంతి మీరు కొత్త బట్టలను కొనవలసిన సమయం

అన్ని తరగతుల కుటుంబాలకు
అందుబాటులో నుండే ధరలకు
అందరి అభిరుచులకు తగిన
వివిధరకాలు చేనేత వస్త్రాలు లభ్యమవుతాయి

మీ సమీపంలోగల మా విక్రయశాలను సందర్శించండి.
మీరు కోరిన రకరకాల దుస్తులు దొరుకుతాయి.

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘము లిమిటెడ్
విజయవాడ-2.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య

శ్రీ సంజీవరెడ్డికి బెంగుళూరులో ఘన స్వాగతం

కార్పొరేషన్‌చే పౌరసన్మానం

బెంగుళూరు, జనవరి 11:—

భారతదేశంలో బలిష్ఠమైన ప్రజాస్వామ్య స్థాపనకు ప్రజలంతా చేయూత నివ్వాలని కాంగ్రెసు నూతనాధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, బెంగుళూరు పురపాలక సంఘం ఆయనకు స్వాగతంచెప్పిన సందర్భంలో విజ్ఞప్తిచేశారు.

"దేశం చాలా క్లిష్ట దశలో ఉంది. పట్టణాల్లోని వారు, పల్లెల్లోని వారూ అంతా ఐకమత్యంతో తమ తమ విధ్యుక్త ధర్మాలు నిర్వర్తించాలి." అన్నారాయన. ఐకమత్యవే ఇపుడు పునశ్చరణ చేసుకోవలసిన మంత్ర మన్నారు.

"దేశం నిలిస్తేనే రాష్ట్రాలు నిలుస్తా" యని చెపుతూ, మనమంతా ఐకమత్యంతో మన నాయకుడైన నెహ్రూ ప్రధానికి అండగా నిల్చి బలిష్ఠమైన ప్రజాస్వామ్య స్థాపనకు తోడ్పడాలని ఆయన హెచ్చరించినపుడు సభలో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

పురపాలక సంఘం వంటి ప్రజాస్వామిక సంస్థలు సుష్ఠుగా పనిచేసినపుడు ప్రజలకు ఎన్నో సౌకర్యాలు అమరుతాయి. అట్లే ప్రజల ఇచ్ఛచే స్థాపించబడ్డ ప్రజాస్వామిక ప్రభుత్వం సుష్ఠుగా పనిచెయ్యాలంటే ప్రజలే దానిని అన్నివిధాలా బలపరచడం అవశ్యకం— అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభంలో ఇలా అన్నారు:

"నేను బెంగుళూరుకు కొత్తవాణ్ని కాను. నా బాల్యంనుంచి చాలా తరచుగా యీ నగరాన్ని సందర్శిస్తూనే వున్నాను. నా జన్మస్థానం ఇక్కడికి చాల దగ్గర కావడమే దానికి కారణం. ఇక్కడినుంచి నా జన్మస్థానానికి మూడు గంటలలో చేరుకోవచ్చు. నేను విద్యార్థిజీవితం బెంగుళూరులో గడపాను. కావున ఈ నగరవాసులకు నేను సుపరిచితుడనే. కార్పొరేషన్‌వారు ఎన్నో గౌరవించడం విశేషమైన గౌరవంగా భావిస్తున్నాను.

"దేశంలో అతి సుందరమైన నగరాలలో బెంగు

(మిగతా 4 వ పేజీలో)

బాబూజీ :
"చూశారా, అతనికి మీరు సంవత్సరాది మామూలు ఇవ్వలేదు!"

నెహ్రూ, ఇందిరా గాంధీలు

బెంగుళూరుకు ఆగమనం

బెంగుళూరు, జనవరి 11:—

ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ మహాసభలో పాల్గొనడానికి నేటిరాత్రి న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి కూడా శ్రీ నెహ్రూవెంట వచ్చారు.

విమానాశ్రయంలో వీరికి గవర్నరు శ్రీ జయచామరాజ వడియార్, ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జట్టి ప్రభృతులు స్వాగత మిచ్చారు.

"మంత్రివర్గం మారినా ప్రభుత్వ విధానం మారబోదు"

కొత్త ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

హైదరాబాద్, జనవరి 11:—

ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన అనంతరం శ్రీ సంజీవయ్యగారు రాష్ట్రప్రజలకు రేడియోద్వారా సందేశమిస్తూ, హరిజనుడైన తనను ముఖ్యమంత్రిగా ఎన్నుకోనడం ద్వారా, "వెనుకబడివున్న లక్షలాది హరిజనులతో సహా" సర్వులకూ అభివృద్ధిపొందడానికి సమానావకాశాలు కల్పించబడాలనే విధానంలోనూ, రాజ్యాంగంలోనూ తమకున్న విశ్వాసాన్ని ఆంధ్రప్రజానీకం వ్యక్తపరిచిందని తెలియజేశారు.

ఆయన ఇంకా యిలాఅన్నారు.

"ఈరోజు నా హృదయంలో, జాతి పితయైన గాంధి మహాత్ముని యెడల భక్తిప్రపత్తులు ఉప్పొంగుతున్నాయి. గాంధిజీ నిర్విరామ కృషి వలననే లక్షలాది భారతీయ ప్రజలలో, సాంఘిక, ఆర్థిక, రాజకీయ,వైజ్ఞానిక రంగాలలో ఉత్థానం కలిగింది. నవ దేశ ఉనికిన్నాను నావాకాను ఉన్న గురుతరమైన బాధ్యతలను నిర్వర్తించటంలో ఆయన ఆశీస్సులు నాకు మార్గదర్శకమౌగాత అని ఆశిస్తున్నాను."

మంత్రివర్గం మారినా ప్రభుత్వ విధానాలలో మార్పు వుండదని శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

సామ్యవాద సరళి సమాజస్థాపన మన గమ్యం అని పునరుద్ఘాటిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో భూస్వామ్యంలో వున్న అసమానతలు తొలగించి, దున్నే వానికే భూమిమీద యాజమాన్యం ఏర్పడాలనే లక్ష్యంతోకల భూసంస్కరణల ప్రణాళికకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడుతుందని శ్రీ సంజీవయ్యగారు పేర్కొన్నారు.

విజయవాడలో ఫిలిం ఛేంబర్ భవనానికి ప్రారంభోత్సవం

పరిశ్రమలోని ఆంధ్రుల సమష్టికృషికి చిహ్నమని శ్రీ బి. నాగిరెడ్డి అభిభాషణ

విజయవాడ, జనవరి 11 :—

"ఈ భవనం సుసంఘటితమైన కృషి ఫలితం అంతేకాదు, ఫిల్ము పరిశ్రమలోని ఆంధ్రులు, సమిష్టి ప్రయోజనాభివృద్ధికై చేయగల్గిన కృషికి చిహ్నం" అని దక్షిణ భారత ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి, 1.5 లక్షల వ్యయంతో నిర్మింపబడిన ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన భవనానికి నేడిక్కడ ప్రారంభోత్సవంచేస్తూ, అన్నారు.

సుందరమైన భవనాన్ని నిర్మించుకొని ముందుకు సాగుతున్నందుకు ఫిలిం ఛాంబర్ ను శ్రీ నాగిరెడ్డి ప్రశంసించారు.

శ్రీ నాగిరెడ్డి ఇంకా ఇలా చెప్పారు:

"వ్యాపారంలో అంతర్గతమైన ఐక్యతకు చిహ్నమైన ఈ భవన ప్రారంభోత్సవం సందర్భంలో ఐక్యత అనేది ఒక్క నినాదం మాత్రమే కాదనీ, ఏసంస్థ నిర్వహణకైనా అది అత్యంతావశ్యకమైనదనీ, అందులోనూ ప్రమాదభూయిష్ఠమూ, క్లిష్టమూనైన ఫిలిం పరిశ్రమలో ఐక్యత విలువ గణనీయమైనదని స్పష్టపరుస్తున్నాను."

ఫిలింపరిశ్రమ నాయకులకు, అతిథులకు ఛాంబర్ అధ్యక్షుడు శ్రీ శ్రీ ఎం. సి. గాంగ్‌వాలా స్వాగతం చెప్పారు. ఈ ఛాంబర్ 6 సంవత్సరాల క్రితం స్థాపించబడినది. మాజీ అధ్యక్షులైన శ్రీ జి. కె. మంగరాజు, శ్రీ సుందర్‌లాల్ నహతా, శ్రీ పూర్ణచంద్రరావు, శ్రీ కామరాజు, ఛాంబర్ పురోభివృద్ధికి కృషిచేశారు.

ప్రారంభోత్సవ సభకు ముందు కుమారి శ్రీరంగం గోపాలరత్నం జాతీయగీతాన్ని ఆలపించారు.

అస్థిరతకు పేరుమోసిన ఫిలిం పరిశ్రమలో ఒక అనుబంధసంస్థ ఒక స్వంత భవనాన్ని నిర్మించుకొన్నందుకు, తమ హర్షాన్ని తెలియబరుస్తున్నామని, ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ అజిత్‌బోస్ అన్నారు.

తెలుగు మధురమైనదనీ, ఆవిషయం మంజులమైన తెలుగు సంగీతాన్ని వినటంద్వారా అవగాహన చేసుకొన్నాననీ,ఆంధ్రుల కళాత్మక శక్తులు ప్రశంసనీయమైనవని శ్రీ అజిత్‌బోస్ అన్నారు.

కరతాళ ధ్వనులమధ్య శ్రీ నాగిరెడ్డి సింహద్వారానికి ప్రారంభోత్సవం చేశారు.

భారత ప్రభుత్వ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. రాధాకృష్ణన్, కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు, ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు గార్ల వద్దనుంచి వచ్చిన సందేశాలను ఛేంబర్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ చదివారు.

శ్రీ నాగిరెడ్డి చిత్రపటాన్ని శ్రీ అజిత్‌బోస్ ఆవిష్కరించారు. శ్రీ నాగిరెడ్డియొక్క ఉదారమైన దృక్పథం, వినయం ఆయనను ఫిలిం పరిశ్రమలో గణనీయమైన నాయకునిగా చేశాయనీ, పరిశ్రమ పురోభివృద్ధికి కృషిచేయటానికిగాను ఆయనకు ఉజ్వల భవిష్యత్తును తాను ఆకాంక్షిస్తున్నానని శ్రీ అజిత్‌బోస్ అన్నారు.

ఫిలిం పరిశ్రమలో పనిచేసే వారి కళాత్మక దృష్టినీ, ఉత్సాహాన్నీ ప్రశంసిస్తూ, మాజీ అధ్యక్షుడైన శ్రీ సుందర్ లాల్ నహతా ప్రసంగించారు.

ఛేంబర్ సాధించిన విజయాన్ని కొనియాడుతూ, శ్రీ నాగిరెడ్డికి తమ శుభాకాంక్షలను అందజేస్తూ శ్రీ జె. బి. హోమి వాడియా, శ్రీ బి. డి. బరూచా మాట్లాడారు.

దక్షిణ భారత చలన చిత్ర స్టూడియోల సంఘం (మద్రాసు) అధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్, శ్రీ నాగిరెడ్డికి సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ, ముడిఫిలింపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను తొలగించటంలో శ్రీ నాగిరెడ్డి వివిధంగా ప్రతికూల శక్తులను ఎదుర్కొని విజయం సాధించినదీ వివరించారు.

తనకు జరిగిన స్వాగత సన్మానాలకు సమాధానమిస్తూ, ఛేంబర్‌కూ, వక్తలకూ తమ కృతజ్ఞతను శ్రీ నాగిరెడ్డి తెలియజేశారు.

కార్యదర్శి శ్రీ కాశీనాధుని సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు.

సహారాలో ఫ్రెంచి అణ్వాస్త్ర ప్రయోగం

మాక్మిలన్ వ్యాఖ్య

అక్రా, జనవరి 10 —

అణ్వస్త్ర పాటవ పరీక్షలను అంతరించ చేసేవిషయంపై జెనీవాలో మూడు అణ్వస్త్ర శక్తులైన అమెరికా, బ్రిటన్ సోవియట్లమధ్య చర్చలు జరుగుతున్నాయని ఈయన [illegible] ... ఒక అంగీకారానికి రావటానికి అవకాశం ఉందని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు ఇక్కడ విలేఖరులతో అన్నారు.

సహారాలో ఫ్రెంచి ప్రభుత్వం తలపెట్టిన అణ్వస్త్ర ప్రయోగం విషయంపై బ్రిటిష్ ప్రభుత్వం అభిప్రాయం ఏమిటని విలేఖరులు ప్రశ్నించిన సందర్భంలో శ్రీ మాక్మిలన్ పై విధంగా అన్నారు.

అయితే, ఫ్రెంచి ప్రభుత్వం ఈలోగా తన భూభాగంలో ఒక అణ్వస్త్రాన్ని ప్రయోగించి చూడటానికి నిశ్చయించుకున్నదని, ఆరోగ్యదృష్ట్యా చూస్తే దానివల్ల ప్రమాదం ఏమీ ఉండదని ఆయన అన్నారు. రష్యన్లు, అమెరికన్లు ఇంత కంటె చాలా భారీయెత్తున పరీక్షలు సాగించారని శ్రీ మాక్మిలన్ వివరించారు.

"వందే మాతరమ్"

జాతిని సుసంఘటిత పరిచే దివ్యశక్తి అని కృష్ణమీనన్ వివరణ

తేజపూర్, జనవరి10 —

హిమాలయాల నుండి కన్యాకుమారి అగ్రం వరకు వున్న భారత దేశాన్ని సంఘటిత పరచటంలో, బంకిం చంద్రుని 'వందే మాతరమ్'గేయం పరిత్రాత్మకమైన పాత్ర వహించిందని,రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ అన్నారు.

భాషల విషయమై దేశంలో చెలరేగుతున్న వివాదాలను గురించి ప్రస్తావించి, భారతీయుల నందరినీ ఒక బలవత్తరమైన జాతిగా సుసంఘటిత పర్చటానికి 'వందేమాతరమ్' పునకరించ గలదని శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్య సమరాన్ని ఉత్తేజపరచిన 'వందేమాతరం' గేయంలో బంకిం చంద్రుడు స్వేచ్ఛా పూరితమూ, బలవత్తరమూనైన భారత దేశాన్ని గరించి తలలు కన్నాడు అని రక్షణ మంత్రి వక్కాణించారు.

వెల్లింగ్‌టన్, జనవరి 11 —

ఇటీవల ఇక్కడ పొగమంచుకురుస్తుండగా ఎక్స్‌ప్రెస్ రైలు ఒకటి పట్టాలను తొలగినప్పుడు జరిగిన ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు మరణించారని, 40మంది ప్రయాణీకులు గాయపడ్డారని పోలీసులు నేడు ప్రకటించారు.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

పమిడిముక్కల పంచాయతీ

పమిడిముక్కల పంచాయతీ యేరియాలో ఈ యీదిగువ పనులకు ఈ యీదిగువ పంతతులకు చేసినవారిచే తే 20—1—1960 సాయంత్రము గ. 4—00 ల వరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. అదేరోజు గ. 4—30 గంటలకు సీల్డు టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగత విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసి కొనవచ్చును.

1) పమిడిముక్కల సుంకరవారి బజారుకు మెటలు వేయుట
ఎస్టిమేటు రు. 735 లు. టెండరు డిపాజిటు రు. 37 లు.

2) పమిడిముక్కల కందుకూరివారి బజారుకు మెటలు వేయుట.
ఎస్టిమేటు రు. 1000 లు. టెండరు డిపాజిటు రు. 50 లు.

3) పమిడిముక్కల దేవాలయము ముందు బజారుకు మెటలు వేయుట.
ఎస్టిమేటు రు. 920 లు. టెండరు డిపాజిటు రు. 46 లు.

ఎగ్జిక్యూటివు ఆఫీసరు
పంచాయతీ ఆఫీసు, పమిడిముక్కల.

పెద్దాపురం మునిసిపాలిటీ

ఈ దిగువ నుదహరించిన ఇట్టి సప్లయి చేయుటకు తే 18—1—60 తేదీ సాయంకాలం 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరు షరతులు మరి యితర వివరములు మున్సిపల్ ఆఫీసునుండి తెలిసికొనవచ్చును. టెండరు ఫారము ఖరీదు రూ 1. టెండరు డిపాజిట్టు రూ 80 లు.

1) విక్కరుకు పనికివచ్చు బిన్నీ కంపెనీ కాకీ డ్రిల్లు. 300 గజములు. 1
2) షర్టులకు పనికివచ్చు బిన్నీ కంపెనీ కాకీ కోటి 300 గజములు.
3) బుష్‌కోట్లకు పనికివచ్చు బిన్నీ కంపెనీ కాకీ డ్రిల్లు 90 గజములు.
4) పక్కారంగు చేనేత చీరలు 45 అం. వెడల్పు, 7 గ. పొడుగు, 40 నెంబరు 80 నెంబర్లు.
5) బిన్నీ కంపెనీ తెలుపు జాకెట్లకు 60 గజములు.
6) అర్దరు పంచలు 8¼×50 ఒక్కొక్కటి 4 నెంబర్లు.
7) అర్దరు షర్టింగు 7 గజములు.

కా. శేషయ్య, కమీషనరు,

కొవ్వూరు పంచాయతీ

ఈ యీ క్రింద వుదహరించిన పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు కొవ్వూరు పంచాయతీ కార్యనిర్వాహక అధికారివల్లగాని, తత్ సాది అధికారము పొందినవారి వల్లగాని తే. 20—1—1960 సం. తేదీ సాయంత్రము 3 గంటలవర్కు తీసుకొనబడును. అదేరోజున 3—30 గం. లకు దాఖలైన టెండర్లు తెరువబడును. వివరములు, షరతులు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

1) కొవ్వూరు పంచాయతీ పరిధిలో 20 లోడ్లకు క్వారీరబ్బీసు వేయుట
ఎస్టిమేటు రు 7440 లు.
డిపాజిట్టు రు 372 లు.

2) కొవ్వూరు పంచాయతీ ... లోడ్లకు ... వేయుట
ఎస్టిమేటు 5540 లు.
డిపాజిటు రు 277 లు.

3) సురుగుపేట ... (పి. డ. బి. డిపార్ట్‌మెంటుతో) 180 గేలను కెపాసిటీగల డస్టుబిన్ల సప్లయి చేయుట
డిపాజిటు రు 50 లు.

4) కల్వర్టు కట్టుట
ఎస్టిమేటు రు 400 లు.
డిపాజిటు రు 20 లు.

మురుగుకాలువ ... స్పెసిఫికేషన్లు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) యుహెచ్. వరసింహ్వారావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

వేలం నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీ

తే. 20—1—60 వ తేదీ ఉదయం గ11 గం. లకు 1960—61 సం.లకు యీ క్రింది అంశములపై ఫీజు వసూలు చేసికొను హక్కున్నూ, మాంసపు దుకాణములు, పార్కులోని ఆల్పాహార విక్రయశాల, పార్కు ప్రక్కగల ఖాళీస్థలము ఆక్రమణ హక్కు. మొద. గు పది తే. 1—4—60 నుండి 31—3—61 వరకు ఒక సంవత్సరము కాలము గుత్తకు ఇవ్వబడుటకున్నూ, 21—1—60 వ తేదీ ఉదయం 11 గం. లకు పట్టాభిమార్కెటు కొట్లు, బస్‌స్టాండులోని మ్యునిసిపల్ యితర కొట్లను 1—4—60 నుండి 31—3—63 వరకు మూడు సంవత్సరముల కాలము గుత్తకు ఇచ్చుటకు మ్యునిసిపల్ ఆఫీసులో కమీషనరుగారిచే గాని లేక వారిచే అధికారము పొందినవారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. వివరములకు మ్యునిసిపల్ ఆఫీసులో 0—25 న.పై. చెల్లించి అచ్చు వేలం నోటీసు పొందవచ్చును.

1. మ్యునిసిపల్ మార్కెట్లు. 2. కటిశాల, 3. బండ్లదొడ్లు, 4. బస్సుస్టాండు, 5. ఇతర అంశములు.

షరా:— ఆతేదీలలో వేలం పూర్తికాని యెడల అనంతరం ఎప్పటికప్పుడు నిర్ణయింపబడు తేదీలలో మిగతా అంశములు వేలం వేయబడును.

(సం) ఎస్. ఎస్. సుబ్బయ్య, కమీషనరు.

పి. విఠల్లు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (శ్రీ కె. నాగన్నారాధావు శలవునుంచి తిరిగిరాగానే, మునాసీ ప్రొజెక్ట్ అనకట్ట డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా విజయవాడ ...

వికారినామ సంవత్సరం

పుష్య శుద్ధ చతుర్థి
1960 జనవరి 12 మంగళవారం
శుద్ధ చతుర్థి రా. 2—38 గం. వరకు
మృగశిర ఉ. 4—29 గం. వరకు
వర్జ్యం: సా. 4—45 మొ. 6—31. వ.

ఆంధ్రపత్రిక
1960 జనవరి 12, మంగళవారం

నూతనాధ్యాయం

ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి వారి స్వంత భవనానికి విజయవాడలో నేడు జరుగుతున్న ప్రారంభోత్సవం ఆంధ్ర ఫిలిం పరిశ్రమచరిత్రలో నూతనాధ్యాయానికి ప్రబల చిహ్నం.

ఔను; ఎడతెగని పోటీలతో 'ఎవరికి వారే యమునాతీరే' అన్న పద్ధతితో వ్యాపార నిర్వాహణం జరిగే ఫిలిం పరిశ్రమలో వేర్వేరు శాఖలకు చెందిన ఫిలిం ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు మొదలైనవారంతా చేతులు కలిపి తమ వాణిజ్య మండలికి సొంత భవన నిర్మాణాన్ని సంకల్పించడం ఫిలిం చరిత్రలో నూతన శకోదయం కాదూ మరి?

అంతేకాదు; ఇంతవరకు మదరాసు నగరంలోనే కేంద్రీకృతమైన ఆంధ్ర ఫిలిం పరిశ్రమ స్వరాష్ట్రంలో ప్రవేశించి, స్థానబలాన్ని, ప్రజాదరణను కూడ గట్టుకుని విజయవాడలో సొంత భవన నిర్మాణానికి పూనుకోవడంకూడా సక్రమ పురోగమనాన్నే సూచిస్తుంది.

ఆంధ్ర ఫిలిం పారిశ్రామికులు నూతన భవన నిర్మాణ సందర్భంలో ప్రదర్శించిన ఈ పూనికను, సమైక్యతను, పురోగమన కాంక్షను ఇక ముందుకూడా కొనసాగించిన పక్షంలో నేడు ఫిలిం పరిశ్రమను ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలనేకం అతిసులభంగా పరిష్కారం కాగలవు.

ఇతర చిత్రాలతో పాటు తెలుగు చిత్రాలుకూడా ఆ ... ఎక్కువమంది ప్రేక్షకులు సాక్ష్యమిస్తున్నమాట నిజమే. ఉత్తమ తరగతికిచెందిన చిత్రాలు కొన్నిఆయినా వస్తున్నమాటకూడా వాస్తవమే. తెలుగు ఫిలింరంగంలో పనిచేసే దర్శకులలో నేమి, నటులలో నేమి, సాంకేతిక పరిజ్ఞాతలలో నేమి కొందరైనా అఖిల భారత రంగంలో విశిష్టతను గడించుకుంటున్న మాట కూడా నిస్సందేహమే.

పై నుదహరించిన అంశాలన్నీ ఆంధ్ర ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి సూచనలు కావచ్చు. అయితే, అంతమాత్రంచేతనే మొత్తం పరిశ్రమ తగినంతగా అభివృద్ధిచెందుతున్నదని చెప్పలేము. ఆర్థికంగావిజయంపొందిన ఏనాలుగైదు చిత్రాలనో చూచి మొత్తం పరిశ్రమ ముందుకు సాగుతున్నదనడానికి వీలులేదు. వ్రేళ్ళపై లెక్కించదగిన వ్యక్తులెవరో కొద్దిమంది తప్పితే, ఫిలిం పరిశ్రమలో పదికాలాల పాటు కాలు నిలవదొక్కుకోజాలిన నిర్మాతలు లేకపోవడమే ఇందుకు తార్కాణం.

తెలుగు చిత్రాలు ఆర్థికంగా విజయవంతం కాకపోవడానికి ముఖ్యకారణం ఫిలిం నిర్మాణం ఖర్చులు అపరిమితంగా పెరిగిపోవడమే. పై విధంగా ఖర్చులు పెరగటానికి ప్రధాన హేతువుగా ప్రతిప్రొడ్యూసరూ ప్రసిద్ధిపొందిన సినిమా తారలపై ఆధారపడడమేనని చెప్పవచ్చు.

ఈ విధంగా పెక్కు తారలు ఒకదానితో నొకటి పెనవేసుకుని ఫిలిం నిర్మాణ వ్యయాన్ని విపరీతంగా పెంచడానికి తోడ్పడినవి. ఎవరికి వారే ప్రొడ్యూసరులు పై సమస్యలను వ్యక్తిగతంగా పరిష్కరించలేరు. సమష్టిగా కార్య విధానాన్ని నిర్ణయించుకొన్నప్పుడే ఈ చిక్కులు సులభంగా పరిష్కారం కాగలవు.

సంఘీభావం లోపించడంచేత తక్కువ పెట్టుబడిగల ఫిలిం నిర్మాతలు ఒకటి రెండు చిత్రాలతోనే ఫిలిం పరిశ్రమనుంచి తొలగిపోవడం కద్దు. ఇందువల్ల వ్యక్తిగతంగా వారి కొక్కరికే కాక, మొత్తం ఫిలిం పరిశ్రమకే ముప్పు వాటిల్లక తప్పదు. అందుచేత, ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ కె.సి. గంగ్‌వాల్ సూచించినట్టు అమెరికా, జపాన్‌లలోవలె మన దేశంలో కూడా ఫిలిం నిర్మాతలు పదుగురేకమై సమష్టి సంస్థలద్వారా సహకార విధానంపై చిత్రాలను తయారుచేయవచ్చు.

పై విధానంవల్ల ఫిలిం నిర్మాణం ఖర్చులు తగ్గడమే కాక, ఉత్తమ తరగతి చిత్రాలను తయారు చెయ్యడాని కేమి, నూతన ప్రయోగాలను ప్రవేశపెట్టడాని కేమి సాధ్యంకాగలదు.

నేడు విజయవాడలో ప్రారంభమౌతున్న సొంత భవన నిర్మాణంతో ఆంధ్ర ఫిలిం పరిశ్రమ అభ్యుదయపథమందుకోగలదని ఆశిస్తున్నాము.

ప్రధాని నెహ్రూ

గౌహతి నుండి ఢిల్లీకి పయనం

గౌహతి, జనవరి 11:— ప్రధానమంత్రి నెహ్రూ అస్సాంలో తన రెండురోజుల పర్యటనను ముగించుకుని యివ్వాళ ఉదయం తేజపూర్ మీదుగా ఢిల్లీకి బయలుదేరివెళ్ళారు.

ప్రధానమంత్రికి విమానాశ్రయంవద్ద అస్సాం గవర్నరు శ్రీ నగేష్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సిద్ధినాథ్‌శర్మ, అస్సాంమంత్రివర్గ సభ్యులు వీడ్కోలు చెప్పారు.

ప్రధానమంత్రి నెహ్రూతో రైల్వేమంత్రి శ్రీ జగజీవనరాం అస్సాం ముఖ్యమంత్రి బిమల్ ప్రసాద్‌చాలిహాకూడా ప్రయాణం చేస్తున్నారు.

నేఫా ప్రాంతంలో ముఖ్యమైన ప్రాంతాల పర్యటనలోవున్న భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తేజపూర్‌వద్ద ప్రధాని నెహ్రూతో కలిసి ఢిల్లీ వెడతారు.

(8 వ కాలం తరువాయి)

కాలం "పోష్టుందిలు. అందుకని వర్తకులకు పెట్టుబడులు విషయాలు బాగా అర్థమయేట్లు చేయుడం మంచిది. అంతేగాని, పూర్వంవలె ప్రభుత్వ వ్యతిరేక ఉపన్యాసాలతో మన పనులు సాగవు. అధికార్లద్వారా పనులు సాగించుకుందామని ప్రభుత్వ మనుకున్నా సాధ్యంకాదు. ఈనాడు యీ బిల్లు ఉపసంహరించుకున్నా ఏదో రూపంగా యీ విషయాలు ప్రభుత్వం అమలుచేయక తప్పదు. కనుక వర్తకులంతా సంఘటితపడి, తమ సంఘాలద్వారా శాసనాలు సరిగా అమలుజరిగేట్లు చూసుకోవడమే వారి కర్తవ్యం కాగలదని సలహా యిచ్చారు.

జెండా పతిష్ఠించిన ఖమ్మం వస్త్ర వ్యాపార సంఘ కార్యదర్శి శ్రీ వీరవల్లి నరసింహారావు వర్తకులు సంఘటితపడాలని కోరారు.

రాజమండ్రి వర్తక సంఘాధ్యక్షులు శ్రీ దేవత రామమోహనరావు మహాసభ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వర్తకుల సాధక బాధకాలను ప్రభుత్వానికి తెలియజేసుకోవడమే మహాసభ ఉద్దేశ్యమన్నారు. వర్తకుల వద్దగల నగదు పరీక్షించే హక్కు అధికారులకు కూడా యిష్టంలేని షరతేనని తమ కందిన భోగట్టా అని చెప్పారు.

శ్రీయుతులు బొండాడ బంగార్రాజు, కె. రోశయ్య, ఏలేటి నారాయణమూర్తి, డి. లింగయ్య, పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, ఎం. ఎస్. ఆర్. శాస్త్రి, టి. జగన్మోహనరావు సుంకర కనకారావు, చింతా సర్వారావు, సంకా నరసింహారావు, సి. హెచ్. పురుషోత్తం, తాడువాయి గురుమూర్తి ప్రసంగించారు.

సభ శ్రీ యడ్లపూడి రామబ్రహ్మం వందన వాచకంతో సమాప్తి పొందింది. క్రింది వారిని స్టాండింగు కమిటీకి ఎన్నుకున్నారు. మిగతా సభ్యులను ఎన్నుకోడానికి కమిటీకి అధికారం ఇచ్చారు.

శ్రీయుతులు మద్ది సుదర్శనం (అధ్యక్షుడు), బచ్చు వెంకటేశ్వర్లు (కన్వీనరు), చెరుకూరి అంజయ్య, వేమూరి వెంకటరత్నం (కృష్ణా), దేవత రామమోహనరావు, గొల్లపూడి బ్రహ్మేశ్వరరావు (తూ. గో.), గొర్ల కేశవరావు, సుగ్గుల తిరుమలరావు (ఖమ్మం), కాచపూడి వెంకట సుబ్బారావు, కె. రోశయ్య(గుంటూరు), గుబ్బల విశ్వనాథం, కండె రామయ్య (మహబూబాబాద్), బి. బంగార్రాజు, రావుల అప్పారావు (ప. గో.జి), వి. సన్యాసయ్య శెట్టి, ఎస్. విశ్వనాథం (విశాఖ), తాటిచెట్టి నరసింహం, ఇడుకుళ్ల భంగయ్య (నల్లగొండ), యడ్లపల్లి వెంకటేశ్వర్లునాయ్డు, దశరథరామిరెడ్డి (నెల్లూరు) కొత్తూరు సీతయ్య గుప్త, దండుబాల నరసయ్య (హైదరాబాద్).

ఈ మహాసభలో ఆమోదింపబడిన తీర్మానం, వాణిజ్య పన్నులు వసూలు చేసే ఉద్యోగులు వర్తకులు వాణిజ్యంచేసే ఆవరణలో తమ వద్ద యున్న సొమ్మును లెక్కించేందుకు, వారు విధించే పన్నులను గూర్చి న్యాయస్థానాలకు వెళ్లే అవకాశంలేకుండా చేయటాన్ని నిరసించింది.

"సరిహద్దుల రక్షణలో ప్రాణాలు అర్పించడానికి సిద్ధంగా ఉండాలి"

అస్సాం సరిహద్దులలో పొడసూపిన ప్రమాదం దృష్ట్యా నిరంతర జాగరూకత అవసరమని ప్రజలకు ప్రధాని హెచ్చరిక

గౌహతి, జనవరి 10—

భారతదేశ సరిహద్దుల రక్షణకు ప్రాణాలర్పించటానికి సిద్ధంగా ఉండవలసిందిగా భారతప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ పాండూవద్ద బ్రహ్మపుత్రానదిపై రైలు-రోడ్డు వంతెనకు శంకుస్థాపనచేస్తూ అస్సాం ప్రజలకు హెచ్చరిక చేశారు.

అస్సాం సరిహద్దులలో నేడు ప్రమాదం పొడసూపుతున్నదని అయితే ఎలాంటి సంఘర్షణ సంభవించినా అత్యుత్తమ ఆధునిక పరికరాలతో ఎదుర్కొనటం నిస్సందేహమని, అలా ఎదుర్కొనకపోవటం దేశ ద్రోహం కాగలదని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

ప్రజలు నిరంతరం జాగరూకులై ఉంటూ ప్రాణాలర్పించడానికి సదా సిద్ధంగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడినదని శ్రీ నెహ్రూ అన్నారు.

బ్రహ్మపుత్రా నదిపై నిర్మించనున్న యీ వంతెనకు రు. 10 కోట్లు ఖర్చవుతుంది. ఆధునిక అస్సాం అభ్యుదయానికి యీ వంతెనచిహ్నమని శ్రీ నెహ్రూ వర్ణించారు.

చైనా సరిహద్దున గల అస్సాం రాష్ట్రపు ప్రజలు సరిహద్దు సమస్యపై శ్రీ నెహ్రూ ప్రసంగం వినటానికి వేలాదిగా వచ్చి హాజరయ్యారు.

"అవసరమైతే మేము మీతో కూడా పోరాడుతాం. మిమ్ములను చూచి ఏనాడూ భయపడం అని అకాశానికైనా దేవతలకైనా ఎదురు చెప్పాలి. సమాధానమియ్యాలి." అని శ్రీనెహ్రూ ప్రజలకు పిలుపు ఇచ్చారు.

బ్రిటిష్‌వారి హయాంలో పరిపాలకులు అస్సాంపట్ల అంత శ్రద్ధ చూపలేదని అప్పట్లో సరిహద్దులు ప్రశాంతంగా ఉండటం టిబెట్ ప్రశాంతంగా స్నేహంగా ఉండటం దానికి ఒక కారణమని శ్రీ నెహ్రూ చెప్పారు.

అయితే యీనాడు పరిస్థితులు మారిందని సరిహద్దులలో ప్రమాదం పొడసూపుతున్నదని శ్రీ నెహ్రూ చైనాపేరు ఎత్తకుండా చెప్పారు. సరిహద్దులవద్ద సంఘర్షణ తప్పని పక్షంలో లాటీలతో సాయుధులైన ప్రజలను పంపటం ద్వారాకాక ఆధునిక శాస్త్రీయసహాయం పూర్తిగా వినియోగించుకుని సంఘర్షణను ఎదుర్కొంటామని శ్రీ నెహ్రూచెప్పారు.

సరిహద్దుల రక్షణ ఆవసరాలను విస్మరించినవారు దేశద్రోహ నేరానికి గురి అవుతారని ఆలాంటి ప్రమాదపరిస్థితులను ఎదుర్కొనటానికి ప్రజలు సంసిద్ధులు కాని పక్షంలో జాతి మరణిస్తుందని శ్రీ నెహ్రూ హెచ్చరిక చేశారు.

సంఘర్షణ జరిగగల అవకాశం అంతగా లేకపోయినా ప్రమత్తత మాత్రం తగదని శ్రీ నెహ్రూ హెచ్చరిక చేశారు.

శత్రువుతో పోరాడడం ఒక్క సైన్యం బాధ్యత మాత్రమే కాదని సంఘర్షణ జరిగే రోజులలో ప్రతివ్యక్తి సైనికుడు కావాలని ఆయన అన్నారు.

ఆ ఉత్సవ ఒక 'పెరేడు'లో తాను చూచిన జాతీయ సైనిక శిక్షణ కేడెట్లను గురించి ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు. ఆ దృశ్యం నాకు చాలా సంతోషం కలిగించింది. ఆలాంటివారిని దేశంలో లక్షలు, కోట్లమందిని చూడాలని ఆకాంక్షించుతున్నాను."

ప్రజలు పర్వసంసిద్ధంగా ఉండాలి. అంటే ప్రతివ్యక్తి చేతిలో ఒక కత్తిపట్టుకొని తిరగాలని తన భావంకాదని, క్షేత్రాలలో, కర్మాగారాలలో కార్యాలయాలలో ప్రతివ్యక్తి తన బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని సమ్మెలు, లాకౌట్‌లు, జాతికి తీవ్ర ప్రమాదం కలిగించగలవని శ్రీ నెహ్రూ వివరించారు.

కాలింపాంగులోను మరికొన్ని చోట్ల ఉన్న ప్రజలు భయభ్రాంతులవుతున్నట్లు వస్తున్న వార్తలను ప్రస్తావించి ఆలాంటివారు దేశంలో ఏమూలా ఉండరాదని తాను ఆశిస్తున్నట్లు శ్రీ నెహ్రూ చెప్పారు. "భయపడుతున్నామన్న మాటే లేదు. ఎలాంటి ప్రమాదం వచ్చినాఎదుర్కొని తీరుతాం" అని శ్రీ నెహ్రూ ప్రకటిస్తుండగా వేలాది ప్రజలు 'జైహింద్' నినాదాలు మిన్నుముట్టాయి.

ప్రస్తుతం దేశంలోని 40 కోట్ల మంది ప్రజల జీవనప్రమాణాన్ని పెంపొందించవలసి యున్నదని దారిద్ర్య నిరక్షరాస్యతల నిర్మూలనకు పంచవర్ష ప్రణాళికలు మరింకా ఎన్నో పథకాలు రూపొందుతున్నాయని, దేశం సౌభాగ్య యుగంలో కాలుపెట్ట బోతున్నదని శ్రీ నెహ్రూ చెప్పారు. చిన్న చిన్న తగవులు ప్రాంతీయ దురభిమానాలు విస్మరించి ప్రజలు సహకార దృక్పథాన్ని అలవరచుకొనటం అవసరమని చెప్పూ అంతఃకలహాల మూలంగా పెద్ద పెద్ద దేశాలు కూడా విధ్వంసమైన సందర్భాలను ప్రస్తావించి హెచ్చరిక చేశారు శ్రీ నెహ్రూ.

కులతత్వం మరొక పెద్దదుర్గుణమని, అది దేశాభివృద్ధిని కుంటుపరచినదని చెపుతూ 'కాలా'ను దాటని వారు మతాన్ని కోల్పోతారని, విశ్వసించే మతాచార్యులను శ్రీ నెహ్రూ తీవ్రంగా విమర్శించారు. "ఇది శాస్త్ర యుగం, అణ్వస్త్రాల యుగం, ప్రజలు చంద్రమండలానికి పోవాలని కోరుతున్నారు ఇప్పుడు. ఈ పరిణామ యుగంలో పవిత్ర మత సూక్తులను వదిలి మూఢ మత విశ్వాసాలనే ప్రధానంగా ఎంచేవారు మతాన్నే అగౌరవంపాలు చేస్తారు, దేశాభివృద్ధికి ఆటంకం కలిగిస్తారు" అని శ్రీ నెహ్రూ విమర్శించారు.

ప్రపంచంలోని ఇతర దేశాలు యీనాడు భారతదేశం పంకకు చూస్తున్నాయని అంటూ ఆయన ఇలా చెప్పారు: మనం సాధించిన అభివృద్ధిని చూడడానికి వారు ఉత్సాహపడుతున్నారు. మన మాటలద్వారా కాక చేతలద్వారా మాత్రమే మన అభివృద్ధిని వారికి చూపగలం. పొలాలనుంచి, ఫ్యాక్టరీలనుండి అధికోత్పత్తిని సాధించడంద్వారానే ఇది సాధ్యమవుతుంది."

రష్యా, అమెరికాలు ఇతర పెద్ద దేశాలు పొలాలనుంచి, ఫ్యాక్టరీల నుండి అధికోత్పత్తిని సాధించటం వలననే సంపన్నంగా ఉన్నాయని, భారతదేశ ప్రజలు యీ విషయాన్ని గుర్తించాలని, దేశంలోని ప్రతి స్త్రీ, ప్రతి పురుషుడు యీ మహత్తర కార్యభారాన్ని గ్రహించి జీవిత పరిస్థితులను మెరుగుపరచి తద్వారా ప్రపంచంలో దేశప్రతిష్ఠను పెంచాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

దేశభద్రతను ప్రస్తావించి దేశరక్షణకు త్యాగం, ఐక్యత అవసరమని శ్రీ నెహ్రూ చెప్పారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా మాటాడుతూ బ్రహ్మపుత్రా నదిపై వంతెన నిర్మాణంలో అస్సాం ప్రజల చిరకాల వాంఛ యీడేరబోతున్నదనీ, యీ వంతెన నిర్మాణంతో రాష్ట్రంలో రవాణా సౌకర్యాలే కాక అభివృద్ధి కార్యక్రమాలు కూడా పెరగగలవని అన్నారు.

దేశ విభజనానంతరం బీహారుగుండా ఒక రైలు మార్గం ఏర్పడినప్పటికీ అది ఇంకా స్థిరపడలేదని, వర్ష ఋతువులో రోజుల తరబడి అస్సాంకు ఇతర భారతదేశంతో సంబంధాలు ఉండటంలేదనీ శ్రీ చాలిహా అన్నారు.

రైల్వేల మంత్రి శ్రీ జగజ్జీవనరామ్ ప్రసంగిస్తూ యీ వంతెన అస్సాంలోని రెండు ప్రాంతాల మధ్యనే కాక మొత్తం దేశ ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలను ఏర్పరచగలదని, రవాణా సౌకర్యాల కోసం అస్సాం రాష్ట్రం అనుభవిస్తున్న బాధలు తనకు తెలుసునని అన్నారు.

దిబ్రూఘర్‌లోని వర్క్‌షాపును విస్తరింపజేయడానికి సంబంధించిన ఒక పథకం గురించి రైల్వేశాఖ ఆలోచిస్తున్నదనీ, దీనికి రు. 25 లక్షలు ఖర్చుకాగలదనీ, బొంగైగాన్‌లో మరొక వర్కుషాపు కూడా స్థాపించాలని భావిస్తున్నామని ఆయన చెప్పారు.

రైల్వే బోర్డు (ఇంజనీరింగు) సభ్యుడు శ్రీ కర్నాల్‌సింగు మాటాడుతూ బ్రహ్మపుత్రపై నిర్మాణం కానున్న వంతెన వివరాలు, ఇంజనీరింగు విషయాలు విశదంగా చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా సాగటంలో ఆయన రైల్వేవారి పూర్తి సహకారం ఉంటుందని మాట ఇచ్చారు.

ఈ వంతెన పొడవు 4,258 అడుగులు. దీని నిర్మాణానికి 14 వేల టన్నుల ఉక్కు, 40 వేల టన్నుల సిమెంటు అవసరం అవుతుంది. మొత్తం వ్యయం రు. 10,65,16,891 కాగలదని అంచనా వేశారు. 1958 నవంబరులో పని ప్రారంభించారు. 1962 నాటికి పూర్తి చేయాలని అంచనా.

యీ వంతెన నిర్మాణం ఒక బ్రహ్మాండమైన ఇంజనీరింగు పని అనీ, విదేశాలలోని ఇంజనీర్లు కూడా దీని విషయమై ఎంతో ఆసక్తితో ఉన్నారనీ శ్రీ కర్నాల్‌సింగు చెప్పారు.

శంకుస్థాపన ఉత్సవానికి ముందు పత్రికా ప్రతినిధులు వెళ్లగా యీ వంతెన నిర్మాణం పూర్తిగా భారతీయ ఇంజనీర్ల ఆధిపత్యాననే జరుగుతున్నదని శ్రీ కర్నాల్‌సింగు తెలియజేశారు.

అమ్మకం పన్ను వసూలు పద్ధతి అనుచితం

రాష్ట్ర వాణిజ్య సంస్థల ప్రతినిధుల మహాసభ నిరసన

విజయవాడ, జనవరి 10:—

ప్రజాభిప్రాయ సేకరణకై ఈ మధ్య ప్రభుత్వం ప్రకటించినఅమ్మకం పన్ను చట్టసవరణబిల్లుపట్ల తమ తీవ్రనిరసనను తెలియజేస్తూ, ఇక్కడ ఇవ్వాళ శ్రీ మద్ది సుదర్శనం అధ్యక్షతను సమావేశమైన వివిధ వర్తక వాణిజ్య సంస్థల ప్రతినిధుల సమావేశంలో తీర్మానించారు.

ఈ బిల్లు ఉపసంహరించుకొనేట్లు చేసేందుకు ప్రజాభిప్రాయాన్ని సమీకరించేందుకుగాను ఆందోళన జరుపుటకు ప్రతి జిల్లానుండి ఇద్దరు ప్రతినిధులతో కూడిన ఒక స్థాయీసంఘాన్ని నియమించారు.

ఇవ్వాళ సాయంత్రం ఇక్కడ హిందూ హైస్కూలు ఆవరణలో జరిగిన యీ మహాసభకు ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ వర్తకవాణిజ్య సంస్థల ప్రతినిధులు మూడువందలమందికి పైగా హాజరయారు.

ఇవ్వాళ ఉదయం విషయ నిర్ణయ సభ సమావేశమై ముసాయిదా తీర్మానంపై చర్చించింది. పలువురు ప్రతినిధులు ప్రస్తుత అమ్మకంపన్నుచట్టా న్ననుసరించి ఉద్యోగులవలన కష్టాలను గూర్చి, తమ సాధకబాధకాలనుగూర్చి యీసందర్భంలో తెలియజేస్తూ ఉపన్యసించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ — అమ్మకపు పన్ను చట్ట సవరణ బిల్లు వ్యాపారస్తు లందరిని కలవరపరచింది. ఈ సవరణబిల్లు రాజ్యాంగ చట్టంలో పొందుపరచబడిన మానవస్వత్వాలకు వ్యతిరేకము అని అన్నారు. ప్రభుత్వం నడవడానికి అన్నివర్గాలతోపాటు వర్తకుల సహకారంకూడా అత్యవసరం కనుక మనమంతా ఏకకంఠంతో ప్రతిఘటిస్తే ప్రభుత్వం మన అభిప్రాయాలను పాటిస్తుం దనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. కాంగ్రెసును వర్తకులు ఎప్పుడూ బలపరుస్తున్నారు. మనం పన్నులు ఎన్నడూ హెచ్చు అనలేదు. మనం కోరేదల్లా అధికార్ల దౌర్జన్యాన్నుండి రక్షణ మాత్రమే. శాసనాలను అమలుచేయుటలో మనం సహకరించగలము. ఈ అధికారుల దౌర్జన్యంలేకుండా పన్నులను వసూలు చేసుకునే కార్యక్రమంలో వర్తకులు ఎప్పుడూ సహకరించగలరు. ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం మన్నించగలదని వర్తకుల ఆందోళన గుర్తించగలరు. లేకపోతే తమపట్ల సానుభూతి సహకారాలు గల వర్తకులను యీ సవరణబిల్లు అమోదంచేయుడంతో రాబోయే ఎన్నికలలో దూరంకాగలరని ప్రభుత్వంలో నున్నవారు గుర్తుంచుకోవాలి. కావలిస్తే పన్నులు పెంచుకోవచ్చును గాని, ప్రభుత్వోద్యోగుల జులుంకు వర్తకుల గురికానివ్వ ద్దన్నారు. వర్తకులంతా సమైక్యంగా ప్రభుత్వం యీ బిల్లును ఉపసంహరించుకునేట్లు కృషిచేయాలని కోరుతూ శ్రీ మద్ది సుదర్శనంను అధ్యక్షత వహించాలని కోరారు.

అధ్యక్షులు శ్రీ సుదర్శనం శ్రీ గోపాలరెడ్డి మద్రాసు రాష్ట్రంలో ఆర్థికామాత్యులుగా నున్నప్పుడు వర్తక సంఘాల సలహాలను పాటించినది తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో 3 లక్షలమంది వర్తకులు. ప్రభుత్వాదాయంలో నూటికి 85 వంతులు వర్తకులనుండే వసూలవుతోంది. మిగతా 15 వంతులు రైతులు మొదలైనవారు ఇస్తున్నారు. ఈ భాగాన్ని హెచ్చుచేయాలంటే వాళ్ళు పడతారు. అందుకోసమని నోరూవాయీలేని వర్తకులపైనే అన్ని పన్నులూ పడతాయి. అయితే అమ్మకంపన్నులు తప్పని సరి. అన్నిదేశాలలోనూ కూడా పన్నులు తప్పని సరి.

ఆంధ్రదేశంలో పరిశ్రమలు అభివృద్ధి కాకపోవడానికి కారణం ఇక్కడ పన్నులు విధింపులో గల లోపాలే నని శ్రీ సుదర్శనం అన్నారు. ఈనాడైనా వీటికి పునర్విచారణ జరగడం మంచిది. నేటి విధానంలో ఆఫీసర్లు ఏకారణంచేతనైనా — ఎందుకంటే, మన గుమాస్తా మాత్రం జీతమైనా శానివాళ్లు మనపై అధికార్లు అవడంచేత — శాసనం దుర్వినియోగం చేయవచ్చును. అందుచేత, ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోవచ్చును, అందరూ ఏకకంఠంతో ఆందోళనచేస్తే తప్పక బిల్లు ఉపసంహరించుకోవచ్చును.

"చెప్పట్లు కొట్టినంతమాత్రంచేత కాదు, ఏ త్యాగాలకైనా వెనుదీయకూడదు. బిల్లు ఉపసంహరించుకునే వరకు అవసరమైతే షాపులు కట్టేయుడానికి, పన్నులు ఎగగొట్టడానికికూడా నిర్ణయించుకోవాలి. ఏ బాధలు పడడానికైనా సిద్ధపడాలి. కాని ప్రభుత్వం బిల్లు ఉపసంహరించుకుంటుందనే నా విశ్వాసం. పన్నులు ఎగగొడితే ప్రభుత్వంకంటే ప్రజలే ఎక్కువబాధ పడేదనేదికూడా మనం మరచిపోకూడదు" అన్నారు.

వివిధ రాష్ట్రాలలో అమ్మకంపన్ను విధానంలో గల ద్వంద్వాలవల్ల దేశమంతటికీ ఒకే మార్గం అనుసరించడం శ్రేయోదాయకమని తమ అభిప్రాయ మన్నారు.

సభను ప్రారంభిస్తూ శ్రీ జె. వి. సోమయాజులు గారు భారత దేశంలో గత 20 సంవత్సరాలలో అమ్మకపు పన్ను చరిత్రను వివరించారు. పన్నుల వసూళ్లలో వర్తకులు కష్టనిష్ఠురాలకు గురి అవుతున్నారు. ప్రభుత్వానికి కూడా ఇబ్బందులున్నాయి. వీటికి పరిష్కారమార్గంగా సింగిల్ పాయింట్ టాక్సును సూచిస్తున్నారు. ఈ మార్గంవల్ల కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు బాధాదాయకం కాకపోవచ్చును. మన రాష్ట్ర ప్రభుత్వంకు ప్రత్యేకంగా హెచ్చు ప్రయోజనం కాకపోవచ్చును. అందుకని ప్రభుత్వం విధానంలో పన్నులు వసూళ్ల నిర్వహణలో మార్పురావాలి. నేటి యీ బిల్లులోని అంశాలు ఇదివరకటి చట్టాల్లో వున్నవి. ప్రభుత్వం బహుశా వాటిని స్పష్టపరచాలని అనుకొని ఉంటారు. వర్తకులు తమ సమస్యలు నిర్వివాదంగా చర్చించుకుంటుంటే సంఘం వరంగా ప్రభుత్వానికి నివేదించుకుంటే యీ కష్టాలన్నీ తొలగించుకో వచ్చును. మన రాష్ట్రంలో 42 కోట్లలో 24 కోట్లు ఆదాయం వస్తుంది. మిగతా రాష్ట్రాలతో సరిపోల్చి చూస్తే మనలో పన్నులు తక్కువ వసూలు కావడంలేదు అని, ఎగగొట్టడం లేదు అనేది రుజువు అవుతుంది. వర్తకులలో కూడా మార్పువచ్చింది. పూర్వం ఎగగొట్టడమనేది ఉన్నా, యీనాడు ఆ అభిప్రాయం లేదు. గౌరవప్రతిష్ఠల కోసం ప్రాకు

(మిగతా 8 వ కాలంలో)

లేఖలు:

విజయవాడలో సిటీ బస్సులు ప్రభుత్వం నడపడం అవసరం

ఆర్యా,

ఇతర పట్టణాలలో సిటీ బస్సులు పౌరులకు బస్సులకంటే ఎంతో బాగావుంటవి. చక్కని కుషన్‌సీట్లు, కూర్చుండుటకు, నిల్చుండుటకు మంచి ఏర్పాట్లు వుండటమే గాకుండా బస్సులు నడవడం ఎంతో నిశ్శబ్దంగా వుంటుంది. కాని, విజయవాడ సిటీ బస్సులు ఇందుకు కేవలం విరుద్ధంగా వున్నవి.

ప్రభుత్వం కృష్ణాజిల్లా అంతా బస్సులను జాతీయం చేసినా విజయవాడను మాత్రం మినహాయించడానికి కారణం? ప్రజల సౌకర్యార్థం వెంటనే సిటీబస్సులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిస్థానే మంచి బస్సులను నడపడం చాలా అవసరం. వెంటనే ప్రభుత్వం ఈ విషయం పరిశీలించి శ్రద్ధతీసుకొని ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నాను.

ఇట్లు,
పి. చిరంజీవి, విజయవాడ సిటిజనుల సంఘ కార్యదర్శి.

పొన్నూరు—గుంటూరు రోడ్డు దుస్థితి

ఆర్యా,

పొన్నూరు వాణిజ్య కేంద్రం. ఇక్కడనుండి గుంటూరుకు పోవలెనన్న రైలు సౌకర్యం కన్న బస్సు సౌకర్యమే ఎక్కువ. రైలుకు పోవలెనన్న ఇచ్చటనుండి తెనాలివరకూ వెళ్ళి అక్కడనుండి మరల బండి మారి గుంటూరుకు పోవలయును. పైగా రైళ్ళ విషయంలో కాలహరణం చాలా అగును. పైపెచ్చు చార్జీలోనూ భేదమంతగా లేదు. కాబట్టి ఇక్కడనుండి గుంటూరు వెళ్లదల్చిన వారు ఎక్కువగా బస్సుల్లో వెడతారు. ఇక్కడనుండి గుంటూరుకు పోవు బస్సులు ఎంతలేదన్నా 25 వరకూ ఉన్నాయి. ప్రతి ఇరవై నిమిషాల కొక బస్సు బైలుదేరును. ఇన్ని బస్సులున్నప్పటికీ, ఒక్కొక్క రోజున బస్సుస్టాండులో ఖాళీలేకపోవటం కూడా కద్దు. ఇవే గాకుండా చందోలునుండి గుంటూరుకు, మంతెనవారిపాలెం నుండి గుంటూరు, చీరాలనుండి గుంటూరుకు పోవు బస్సులు గూడా పొన్నూరు మీదుగానే పోవలసి యున్నవి. ఇక్కడనుండి గుంటూరుకు బస్సుమార్గాన 18 మైళ్ళు, ప్రస్తుతం ఇక్కడనుండి చేబ్రోలు వరకూ గల 9 మైళ్ళ రోడ్డు మరీ అధ్వాన్న స్థితిలో ఉన్నది. అడుగు, అడుగున్నర లోతుగల గుంటలతో రోడ్డంతా పోయి ప్రయాణీకులకు చాలా శరీర శ్రమను కల్గిస్తున్నది. ఇక్కడనుండి గుంటూరుకు పోవటానికి గల గంటన్నర కాలంలో గంట కాలం చేబ్రోలు పోవటానికే అవుతున్నది. పైపెచ్చు మార్గమధ్యంలో గల పచ్చలతాడిపర్రు, మునిపల్లె గ్రామాల దగ్గర రోడ్డు మరీ ఇరుకు. ఇక్కడ రెండు ఎదురు బస్సులు పోవలెనన్న ఒకటి గుంటల్లో ఆగి, మరొకటి వెళ్ళిన తర్వాత ముందుకు పోవాల్సిందే. ఇహ వానా కాలంలో సరేసరి. ఒక్క ముక్కలో చెప్పాలంటే గుంటూరుకు బస్సులో ప్రయాణం చేసేకంటే హాయిగా నడిచిపోవటం ఉత్తమం అనిపిస్తున్నది. కాబట్టి యదార్థాన్ని గమనించి ప్రయాణీకులకు సౌకర్యం కల్పించటంలో సత్వరం తగు చర్యలు అధికారులు తీసికొనవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఇట్లు,
పి. యస్. కె. శర్మ, పొన్నూరు.

నవభారత్‌లో తొలి హరిజన ముఖ్యమంత్రి

ఆర్యా,

హరిజనుడు ముఖ్యమంత్రి గావాలని మహాత్మాజీ కలలు గన్నాడు. పూజ్య బాపూజీ ఆశయం నేటికి నవ్యాంధ్రప్రదేశ్‌లో సఫలత గాంచింది.

అట్టడుగుననుండే వారికి నాయకత్వం సిద్ధించిననాడు సాంఘిక న్యాయం చేకూరుతుందనుటలో సందేహంలేదు. ఆంధ్ర శాసనసభ సభ్యులకు ముక్కోటి ఆంధ్ర ప్రజానీకానికి తికమక లేకుండా ఈ నిర్ణయం ఏనాడో జరిగి ఉండవలసినది. శ్రామికులు, కర్షకులు, రైతు కూలీలు ఈ నిర్ణయాన్ని అభినందిస్తారనటలో సందేహంలేదు. హరిజనుడు, యువకుడు, నిస్వార్థ ప్రజాసేవకుడు అయిన శ్రీ సంజీవయ్య ఆంధ్రులందరి అభిమానాన్ని చూరగొనగలరని ఆశిద్దాం. నాయకత్వంలో శ్రీ సంజీవయ్యకు విజయం సిద్ధించుగాక.

ఇట్లు
వెనిగళ్ల సుబ్బయ్య, రేపల్లె.

వైద్యులవేతనాలలో లోపాలు

ఆర్యా,

స్థానిక సంస్థల సిబ్బంది వేతనాల స్కేళ్లు మిక్కిలి అసంతృప్తిగా నున్నవి. వీటిలో కొన్ని పూర్వం తీసివేసిన భేదాలను మరల లేకల్పించు చున్నవి. మరికొన్ని స్కేళ్లు పూర్వపు స్కేళ్ల కన్న తగ్గించివేశారు.

1947 వ సంవత్సరంలో ఎల్. ఐ. ఎం. డాక్టర్లు, ఎల్. ఎమ్. పి. డాక్టర్ల సరిసమాన హోదా కలిగియున్నట్లు నిర్ణయించి వారికి రూ 80—5—150 లు స్కేలును ఇచ్చారు. ఆదేవిధంగా 1957 లో స్కేళ్లను మార్చినప్పుడు సబ్ అసిస్టెంట్ల రూ 120—10½కు 140—15½—200, స్కేలుపై నిర్ణయించి, ఎల్. ఐ. ఎమ్.లు కూడా సబ్ అసిస్టెంట్ల హోదాకు సమానంచేసి ఈ పై స్కేలునకు అర్హులుగా ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినది. కాని ఇప్పటి వేతన నిర్ణయ సంఘ రెండవ భాగంలో ఎల్. ఎం. పి. లకు, ఎల్. ఐ. ఎమ్. లకు తేడాలను సృష్టించి, వారికి రూ 180—7½—10—290—15—350, రూ 150—7½ 210—10—250 స్కేళ్లను వరుసగా నిర్ణయించారు. లేని తేడాలను కల్పించి, సరిసమాన హోదాలవారికి వేరువేరు స్కేళ్లను నిర్ణయించుట మిక్కిలి అన్యాయం.

జి. సి. ఐ. ఎమ్. లు, మెడికల్ గ్రాడ్యుయేట్లు కనుక 1957 లో నిర్ణయించిన వారి స్కేళ్లు మెడికల్ లైసెన్సియేట్లకు ఇవ్వ స్కేళ్లకు పై మెట్టులో అనగా రూ 120—10½—140—15½—200 స్కేలుగా రూ 140 నుండి మొదలుపెట్టారు. కాని ఇప్పుడు ఆగ్రాడ్యుయేట్ల స్కేలు, లైసెన్సుయేట్ (ఎల్. ఎం. పి.) ల స్కేలునకు సమానంగా నిర్ణయించారు.

'బి' తరగతి వైద్యులకు రూ 100—200 స్కేలును ఇచ్చియుండగా ఇప్పుడు ఆ స్కేలును తగ్గించి రూ 90—180 లకు మార్చారు.

పై కారణాలబట్టి చూడగా ఈ వేతన నిర్ణాయక సంఘం హోదాలకు తగినట్లుగా కాక వారి యిష్టప్రకారం హెచ్చు తగ్గులు చేసి వేతనాలను నిర్ణయించినట్లు కనబడుచున్నది.

ఈ పై లోపాలను తొలగించి పూర్వం కలిగిన హోదాలకు తగినట్లుగా ఆంధ్ర ప్రభుత్వం స్కేళ్లను తగురీతిగా సవరించగలందులకు కోరుచున్నాను.

ఇట్లు
పి. కొండలరావు, శ్రీరామపురం.

ఉపాధ్యాయులకు "సంక్రాంతి" అడ్వాన్సు ఆవశ్యకత

ఆర్యా

రాష్ట్ర ప్రభుత్వం గత అక్టోబరులో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్. జి. ఓ. ల కందరికి "దీపావళి" పండుగకు ఒక నెల జీతం అడ్వాన్సుగా ఇచ్చారు కాని గుంటూరు జిల్లా బోర్డు ఉపాధ్యాయులను అడ్వాన్సు బిల్లులు పంపమని అడ్వాన్సులను ప్రసాదించక పోవుటచే పై సౌకర్యం ఉపాధ్యాయులు పొందలేదు. ఉపాధ్యాయులు దేశానికి వెన్నెముక వంటి వారని అందరు అంగీకరిస్తారే గాని ఫలితం శూన్యం. క్రొత్తవేతనాలు అమలు పరచలేదు. జీవితావసర వస్తువుల ధరలు, నిలకడ లేక పోవుటచే పాతవేతనాలతో దుర్భర జీవితం గడుపవలసి వచ్చుచున్నది. హిందువుల పండుగలలో "సంక్రాంతి" గొప్పదేగాక ముఖ్య పండుగ. అందుచే యీ పండుగకు సైన్య ఉపాధ్యాయులకు ఒక నెల జీతం అడ్వాన్సుగా ఇప్పించగలందులకు ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను

బి. ఎస్. రావు, తాడికొండ

మంత్రివర్గంలో మహిళకు ప్రాతినిధ్యం

హైదరాబాదు, జనవరి 10:— హైదరాబాదు రాష్ట్రీయ మహిళాసమాజం అధ్యక్షురాలైన శాసనసభ్యురాలు శ్రీమతి శాంతాబాయి, యిప్పుడు నిర్మింపబడుతున్న మంత్రివర్గంలో ఒక స్త్రీ అభ్యర్థికి కూడా స్థానం యివ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఇదివరకు యిలాంటి విజ్ఞప్తి జరిగిందికాని-దాన్ని పరిశీలించలేదు. కాని యిప్పుడు పరిస్థితులు పరిణతి చెందటంచేత, స్త్రీ అభ్యర్థికి మంత్రివర్గంలో ప్రవేశం లభిస్తుందనే ఆశిస్తున్నారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

నంబూరు పంచాయతి

నంబూరు పంచాయతీ ప్రసూతి కేంద్రములో మంత్రసానిగా నెలకి 14 అలవెన్సులు కాక రూ 40— లు. జీతముపై పనిచేయుటకు అర్హతగలవారు తే. 16—1—60 వ తేదీ వరకు యీ దిగువ సంతకము చేసినవారికి దరఖాస్తులు పంపుకొనవచ్చును. ప్రస్తుతము నియామకము తాత్కాలికము. ఐనను పర్మినెంటు కావచ్చును. స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూకు రావలసి యుండును.

(సం.) కె. వెంకటచలం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

టెండరు నోటీసు

చల్లపల్లి పంచాయతి

కృష్ణాజిల్లా చల్లపల్లి పంచాయితీ ఏరియాలో యీదిగువ పనులు చేయుటకు, మరియు వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు తే 20—1—1960 వ తేదీ సాయంత్రం 4—0 గంటలవరకు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే దాఖలు చేసికొనబడును. అదే తేదీ సాయంత్రం 4—30 గంటలకు దాఖలు కాబడిన టెండర్లు, టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు, మిగతా వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. రు 6550—00 విలువగల 15 రోడ్ల పనులు చేయుట
ధరావతు రు 350—00.

2. రు 1310—00 విలువగల నూతన వరమ్మతు వంతెనలు వగైరా 7 పనులు చేయుట
ధరావతు రు 85—00.

3. రు 8000—00 విలువగల 4 గ్రౌండ్ చిమ్నీపు పాయిఖానాలు 4 ప్రదేశములలో నిర్మించుట
ధరావతు రు 400—00

4. ఈ దిగువ పరిమాణముగల సిమెంటు పైపులు, దస్టు బిన్నులు సప్లయి చేయుట

(1) సిమెంటు పైపులు
1. 6'—0" 0'—9" సంఖ్య 15
ధరావతు రు 20/—
2. 6'—0"×1'—0" సంఖ్య 15
ధరావతు రు 20/—

(2) దస్టు బిన్నులు
1. 2'—6"×3'—0" సంఖ్య 10
ధరావతు రు 20—00

(సం) టి. గోపాలరావు, బి. ఏ.,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

క్రొత్త బ్రిలియన్టైన్ · క్రొత్త టాల్కం పౌడర్

పరిమళ పరిపూర్ణతకు

సూర్యహౌస్

సెంట్స్ హెయిరాయిల్స్

తయారు...... సూర్యహౌస్ సెంట్స్ కంపెనీ, పిఠాపురం.



ఉషా ను కొని నిశ్చింతగా వుండండి

జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్.

ఏజంట్లు: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ (ప్) లిమిటెడ్, 120 ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

మంచి ఆరోగ్యమునందు శ్రద్ధగలవారు, ఎల్లప్పుడూ

లైఫ్‌బాయ్‌తో స్నానము చేయుదురు

గ్రామమందు నివసించియుండె వారందరూ-పిల్లలుగాని, పెద్దవారుగాని-మనోల్లాసంగా వుండునదే నిజంగా ఆనందయుతమైన గృహము. ఆరోగ్యవంతుల నుండియే మనోల్లాసము పెంపొందును. ఎటులైనా, మురికి ఆరోగ్యానికి విరుద్ధము. మనమెంత జాగ్రత్తగా నున్నప్పటికీ మురికినుండి తప్పించుకోలేము. మురికిలో వ్యాధికారక క్రిములుండును. లైఫ్‌బాయ్ సబ్బు మురికియందలి ఆక్రిములను కరిగివేసి మీ ఆరోగ్యమును కాపాడును.

ప్రతిరోజూ లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానముచేసి మురికిలోని క్రిముల బారినుండి మీ ఆరోగ్యమును కాపాడుకోండి. అది మీమ్ములను ఎంతో హాయిగా ఉంచును.

హిందూస్థాన్ లీవర్ లి., వారిచే తయారు చేయబడినది.

నైలునదీ జలంతో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

బ్రిటిష్ ఇంజనీర్ల కృషికి ప్రెసిడెంట్ నాసర్ ప్రశంస

అస్వాన్, జనవరి 10:—

విద్యుచ్ఛక్తి ఉత్పత్తికిగాను నైలునదీ జలాన్ని ఈజిప్టు వినియోగించడం మొట్టమొదటిసారిగా నేడు ప్రారంభమైంది.

బ్రిటన్‌వారు నిర్మించిన అస్వాన్ డాము విద్యుదుత్పత్తి కేంద్రపు టర్బయిన్ ఒకదాని మీటను ప్రెసిడెంట్ నాసర్ నొక్కడంతో ఈ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావడం ప్రారంభమయింది.

ఈ కేంద్రం పూర్తిగా పనిచేయడం జరిగినప్పుడు సాలీనా 186 కోట్ల కిలోవాట్‌గంటల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

ఈ కేంద్ర నిర్మాణానికి తోడ్పడిన విదేశీ ఇంజనీరులను ప్రెసిడెంట్ నాసర్ ప్రశంసించారు.

ఆగ్రాలో ఆంధ్ర విద్యార్థులకువీడ్కోలు

ఆగ్రా, జనవరి 8:—

కేంద్ర ప్రభుత్వ సహాయంతో హిందీ సాహిత్య శిక్షణ పొందిన విద్యార్థులు తమ తమ ప్రాంతాలకు వెళ్ళనున్న సందర్భంలో శ్రీ పి. విజయరాఘవరెడ్డి అధ్యక్షతనఅఖిల భారతీయ హిందీ మహావిద్యాలయ విశాల మైదానంలో ఇటీవల సభను ఏర్పాటు చేశారు. ఆగ్రాలోని వివిధ కళాశాలల ఆంధ్ర విద్యార్థులు,తదితర పారిశ్రామిక కేంద్రాలలో పని చేయు ఆంధ్రులు సభకు విచ్చేశారు. శ్రీ కనుమూరి కృష్ణంరాజు అతిథులకు స్వాగత మిచ్చారు.

శ్రీ పి. రాంబాబునభను ప్రారంభిస్తూ "ఆగ్రాలోని ఆంధ్రులంతా ఈ విధంగా సమావేశం కావడం మనభాగ్యమనే చెప్పుకోవాలి. తరచుగా ఈ పట్టణంలోనిఆంధ్రులంతా సమావేశ మగుతూ ఉండడం ఎంతేని అవసరమని అన్నారు. శ్రీ భాషామొహిద్దీన్ మాట్లాడుతూ హిందీ సాహిత్య సేవ మాతృభాషను మరువకుండా చేయా లన్నారు. శ్రీ సి. రామచంద్రరావు ఆంధ్రుల ప్రతిభను ఆంధ్రేతర ప్రాంతాలకుకూడ విస్తరింప చేయాలని విజ్ఞాపించారు. శ్రీ పురుషోత్తమశర్మ హిందీ రాజభాష అగు చున్నది. కాన ఆంధ్రు లందరు పట్టుదలతో హిందీని అభ్యసించాలని మనవి చేశారు. శ్రీ గోపాలకృష్ణ ప్రసంగిస్తూ "నేను కన్నడ ప్రాంతానికి చెందిన వాణ్ణి అయినప్పటికీ, తెలుగు భాషా మాధుర్యానికి ముగ్ధుణ్ణైనా. దానినభ్యసించి ఆంధ్రప్రదేశ్ లోనే స్థిరపడి పోయా" నని చెప్పారు.

శ్రీ సిరిజాల నాగమునిరెడ్డి తమ తమ ప్రాంతాలకు తరలి పోవుచున్న విద్యార్థుల నుద్దేశించి ఇలా అన్నారు. "ఇన్ని దినాలుగా మాతో కలిసిమెలసి ఏకకుటుంబం లోని వారివలె మెలగిన మీరు ఈరోజు ఇక్కడ నుండి వెళ్ళుతూ ఉంటే అనాడు శకుంతలను అత్త వారింటికి పంపుతున్న కణ్వమహర్షి స్థితి జ్ఞప్తికి వచ్చునన్న దన్నారు. పిమ్మట వారు స్వీయ కవితాగానం చేశారు. మనూరి ఋషోచనాదేవి మాట్లాడుతూ స్త్రీలు కూడ ముందుకు వచ్చి హిందీని అభ్యసించ వలసిన అవసరాన్ని గురించి వివరించారు. శ్రీరామూరావు మనూరి మంగళంలు సాంస్కృతిక ప్రదర్శన లిచ్చారు.

అధ్యకులు అంతమ పలుకులలో "ఆంధ్రులు బహుదూరం నుండి వచ్చి శ్రమకోర్చి హిందీని అభ్యసించి వెళ్ళుచున్నారు. వారు వారి ప్రాంతాలలో శక్తి వంచనలేకుండ రాష్ట్రభాషా ప్రచారాన్ని కొనసాగించా" లని అన్నారు. శ్రీ క. కృష్ణంరాజు గారు ధన్యవాద సమర్పణ చేశారు.

అమెరికా సాంకేతిక సహకార సంఘ ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 10:—

కాన్సాస్‌రాష్ట్ర విశ్వవిద్యాలయాధ్యక్షుడు డాక్టర్ జేమ్స్ మాకెయిన్, కాన్సాస్ దినపత్రిక 'ది సలీనా' సంపాదక అధ్యక్షుడు శ్రీ విట్లీ ఆస్టిన్ ఢిల్లీనుంచి నేడు యిక్కడకు వచ్చారు. "అమెరికా సాంకేతిక సహకార యాత్రాసంఘం ఆధ్వర్యం క్రింద వీరు భారతదేశంలో పర్యటిస్తున్నారు.

ఈ దేశంలో ఆ సంస్థ చేస్తున్న కృషిని పరిశీలించేందుకు ప్రతియేటా కొంతమంది ఎగ్జిక్యూటివ్‌ల పర్యటనకై జరిగిన ఒడంబడిక భారతీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల ఉన్నత విద్యకై అమెరికా పంపటానికికూడా అవకాశం కల్పిస్తోంది.

ప్రస్తుతం యిక్కడకు వచ్చిన ఇద్దరూ వ్యవసాయ కేంద్రాలను, విద్యా పరిశోధకసంస్థలనూ, వాటికిసంబంధించినఅధికారులనూ సందర్శిస్తారు.

వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధిని గమనించేందుకు గాను వీరు కొన్ని గ్రామాలలో కూడా పర్యటిస్తారు.

దక్షిణ కొరియా నౌకలపై చైనా దాడి

సియోల్, జనవరి 10 —

కొరియా పశ్చిమ తీరాన, ఇంచాన్‌కు పెడగా, దక్షిణ కొరియా తీర రక్షణ నౌకలపై కమ్యూనిస్టు చైనా సాయుధ నౌకలు నేడు ఉదయం దాడిచేశాయనీ, ఈ చైనా నౌకలు పదింటిపైగా వున్నాయనీ దక్షిణ కొరియా నౌకా వ్యవహారాల కార్యాలయంవారు ప్రకటించారు.

నౌకా సిబ్బందిలో ఒకరు మరణించారనీ, ఒక కెప్టెన్‌తోసహా మరి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారనీ ఈ కార్యాలయంవా రన్నారు. ఇంకా ఇద్దరికి స్వల్పగాయాలు కూడా తగిలాయి.

అల్జీరియాలో పోరాటం

అరుగురు ఫ్రెంచిసైనికుల కాల్చివేత

అల్జీర్స్, జనవరి 10:—

కాన్‌స్టాంటైన్‌కు వాయువ్యంగా సుమారు 25 మైళ్ళ దూరాన జరిగిన ఒక పోరాటంలో అల్జీరియా తిరుగుబాటుదారులు ఆరుమంది ఫ్రెంచి సైనికులను చంపివేశారనీ, ఇద్దరిని గాయపరిచారనీ ఇక్కడి ఫ్రెంచి సైనికవర్గాలవారు తెలియజేశారు.

తూర్పు అల్జీరియాలోని ఎల్ కాంతార్ వద్ద ఒక మందుగని ప్రేలగా ఒక గూడ్సు రైలు ఇంజను, రైలు పట్టా చేరవేస్తున్న ఎనిమిది పెట్టెలు ప్రేలిపోయాయనీ, వంద గజాలమేర రైలుమార్గం తుడిచిపెట్టుకు పోయిందనీ ఫ్రెంచి భద్రతా బలాలవారు వివరించారు.

ఫ్రెంచి భద్రతా బలాలవారు గత 48 గంటలలోనూ 127 మంది తిరుగుబాటుదారులను చంపివేశారనీ, 61 మందిని ఖయిదీలుగా పట్టుకున్నారనీ ఫ్రెంచి సైనిక ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

"రాష్ట్రంలో భాషావిషయిక తగాదా లేకపోవటం అదృష్టం"

స్వగృహాన్ని విడిచిపెడుతున్నట్లు ఉన్నదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, జనవరి 10:—

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాషావిషయిక తగాదాలు లేనందుకు అదృష్టమేనని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కులీకుతుబ్‌షా 348 వ స్మారకోత్సవానికి అధ్యక్షతవహిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఈ కుతుబ్‌షాయే హైదరాబాదు నగర నిర్మాత, శ్రీ సంజీవరెడ్డి వీరిమనతనుగూర్చి ప్రస్తుతించారు.

హైదరాబాదు ఎరానికి వచ్చిన పిమ్మట తాను హిందూస్థానీభాషను కొంతవరకు నేర్చుకున్నానని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. భాషాధారక విచక్షణలు ఉండవుకూడ దన్నారు.

"మతం విశ్వాసంతో కూడినది. అందుచేత ఎవరి మత విశ్వాసాలను వారివరకే వుంచుకోవాలి. చిత్తశుద్ధితో ప్రార్థనలుజరిపే ప్రజలు ఉన్నంత వరకూ ప్రార్థనలుచేస్తూనేవుంటారు. ప్రార్థనంవంక ప్రజలకు వినయవిధేయతలు అబ్బుతాయి. ప్రార్థన నిజాయితీవరులుగా ప్రవర్తించేటులు చేస్తుంది. అయితే యితరులపట్ల ఒర్పువహించాలి. ఆ మతం హెచ్చు, ఈ మతం తగ్గు అని ఆలోచించరాదు. ప్రజలు కష్టపడి పనిచేస్తే భగవానుడు దోవచూపుతాడు" అని శ్రీ సంజీవరెడ్డి మాట్లాడారు.

బొంబాయిరాష్ట్రాన్ని విభజించబోతున్నారు. గనుక భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మూడవ పెద్దరాష్ట్ర మవుతుందని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. పెద్దరాష్ట్రాలలో మనరాష్ట్రం మూడవస్థానాన్ని ఆక్రమించుకుందిగదా అని ప్రజలు సంతృప్తి పడరాదని హెచ్చరించారు. రాష్ట్ర సిరిసంపదలను వృద్ధిచేసి, భారతావనిలో ప్రసిద్ధి గాంచేటులు ప్రజలు పాటుపడాలని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞాపన చేశారు. రాష్ట్రంలో దారిద్ర్యం ఉన్నంతవరకూ మన రాష్ట్రానికి ఉన్నతస్థితి రా దన్నారు.

రాష్ట్ర శాంతిభద్రతలనుగూర్చి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఈ విషయంలో సాధించవలసిన సమస్యే లేదనీ, బహు ప్రశాంతంగా రాష్ట్ర వ్యవహారాలు నడిచిపోతున్నాయనీ చెప్పారు.

"అఖిల భారత కాంగ్రెస్ సంఘాధ్యక్ష పదవిని స్వీకరించి ఢిల్లీకి పోవటం నాకు ఇష్టం లేదు. అధ్యక్ష పదవికి అధికారాలు లేవుగాని, బాధ్యతలుమాత్రం ఎక్కువగా ఉన్నాయి. స్వగృహాన్ని విడిచిపెట్టి వెళుతున్నటుల అనిపిస్తుంది. ఒకపెద్ద ప్రముఖస్థానంలో పడవేశారనిపిస్తుంది", అని అధ్యక్ష పదవిని గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

కుతుబ్‌షా స్మారక ఉత్సవాల సందర్భంలో జరిపిన రచన, వక్తృత్వపోటీలలో గెలుపొందిన వారికి శ్రీ సంజీవరెడ్డి బహుమతులు పంచిపెట్టారు. ఇరరా—ఇ—ఉరుదు సంస్థవారు తరిఫీదు పొందిన ఇరవైమందికి సర్టిఫికేట్లు ఇచ్చారు.

ఈ సంస్థ కార్యదర్శి డాక్టర్ యం. క్యు. జోర్ ఈ సమావేశంలో మాట్లాడారు.

వైకౌంట్ మాంట్ గోమేరీ చైనా పర్యటన

మే నెలలలో జరుగవచ్చు

పెకింగు, జనవరి 10:—

వైకౌంట్ మాంట్ గోమేరీని చైనాకు రావలసిందని తమ ప్రభుత్వం ఆహ్వానించిందనీ, బహుశా ఆయన మే నెలలో ఇక్కడికి వస్తారనీ, చైనా విదేశశాఖ ప్రతినిధి ఒకరు ఇవాళ తెలియజేశారు.

రాయిటర్ విలేఖరి ప్రశ్నించగా ఇతర వివరాలనేమీ ఆయన తెలియజేయలేదు.

లార్డ్‌మాంట్ గోమేరీ చైనా కమ్యూనిస్టు నాయకుడు మావో సె—టుంగును కలుసుకుంటారా, ఈ మేడేనోత్సవాల సందర్శనార్థం ఆయన్ని ఆహ్వానించారా అని అడుగగా ఈ విషయమై తన కే సమాచారమూ తెలియదని ఆ ప్రతినిధి అన్నారు.

మే నెలలో చైనాకు లార్డ్‌మాంట్ గోమేరీ రాకను గురించి అధికారవార్త ఏమీ రాలేదని చైనా విదేశశాఖ సమాచార విభాగ ఉద్యోగి ఒకాయన ఈరోజున ఇంతకు పూర్వం తెలియజేశారు.

పెకింగుకు తాను మే మాసంలో వస్తున్నాననీ, మావోను కలుసుకుంటాననీ ఫీల్డ్ మార్షల్ మాంట్ గోమేరీ నిన్న లండన్‌లో అన్న మాటలపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈవిధంగా తెలియజేశారు.

లార్డ్ మాంట్ గోమేరీ ప్రకటన పెకింగు పత్రికలలో వెలువడలేదు.

తాను పెకింగుకు రాగోరుతున్నా నంటూ లార్డ్ మాంట్ గోమేరీ ఇంతకుపూర్వం గత నవంబరులో చేసిన ప్రకటన కూడా చైనా పత్రికలలో వెలువడలేదు.

విజయడ, జనవరి, 11:—

విజయవాడ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ అసోసియేషను సమావేశమై డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య వంతులమృతికి పట్టణ ప్రయవజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బి. రాములుగారి మరణానికి సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

'ప్రస్తుత వర్ణ వ్యవస్థను పూర్తిగా తుడిచివేయాలి'

భారతదేశ వెనుకబడిన తరగతుల పార్టీ ప్రథమ సమావేశం తీర్మానాలు

పాట్నా, జనవరి 10:—

కుల వ్యవస్థ దేశపతనానికి, అందునా ముఖ్యంగా వెనుకబడిన తరగతుల పతనానికి మూలకారణమని భావిస్తూ కులవ్యవస్థను సంపూర్ణంగా తుడిచిపెట్టాలని భారతదేశ వెనుకబడిన తరగతులపార్టీ ప్రథమ సమావేశం ఒకతీర్మానం చేసింది.

శ్రీ ఆర్. ఎల్. చందాపురి అధ్యక్షతను నేడిక్కడ సమావేశమై దేశంలోని అన్నిపార్టీ లుకూడ కుల, వర్గ రహిత సమాజ స్థాపనే తమ ఆశయంగా ప్రకటిస్తున్నప్పటికీ, ఆపార్టీ లన్నిటిపైనా వారి ఆధ్వర్యాన నడుస్తుండటంచేత కులవ్యవస్థ నిర్మూలన వీరి ప్రయోజనాలకు అనుకూలంగా లేదని వెనుకబడినతరగతులపార్టీ ప్రకటించింది. నమనంలో అట్టడుగునపడి కులవ్యవస్థకు బలిఅవుతున్నవారి ప్రయోజనార్థం వెనుకబడినతరగతులవారు తమంతతామే నాయకత్వంవహించి ఈ కుల వ్యవస్థను విచ్ఛిన్నంచేయాలనికూడా ఈ సమావేశం ఉద్బోధించింది.

వెనుకబడిన తరగతులవారు అణగిపోతున్న తరగతులవారు, షెడ్యూల్డుకులాల తరగతులవారు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు మొదలైన అల్పసంఖ్యాకులు ప్రస్తుత కులవ్యవస్థలో విశ్వాసంలేనివారు ఈ పార్టీలో సభ్యులుగా చేరవచ్చుననీ, వీ రందరికు ఆవకాశం ఇయ్యాలని ఈ సమావేశం తీర్మానించింది.

న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రతి జీవితరంగంలోనూ సజీవంగా లొంకికవాడేటట్లు చేయటం ఆర్థిక, సాంఘిక, రాజకీయాది సర్వరంగాలలోనూ దోపిడీని నిర్మూలించడం, కుల, వర్గ రహితమైన సమాజస్థాపనద్వారా సంపదను సమంగా పంచడం, పార్టీ ఆశయాలుగా ఈ సమావేశంఅంగీకరించింది.పనిచేసుకునేహక్కు, ఉచితంగా విద్య నేర్చుకునేహక్కు, జీవితావసరాల సన్నింటినీ సమంగా అనుభవించగల హక్కు ప్రతివ్యక్తికీ వుండాలనీ, స్వతంత్రమైన విదేశవిధానంతో ప్రజాస్వామ్య, మత, పక్ష రహితమైన ప్రభుత్వం కోసం పాటుపడాలనీ, ఈపార్టీ తన ఆశయాలలో పేర్కొన్నది. స్వార్థప్రయోజనాలకు పూయదత్ వ్యవస్థను అంతమొందించటం, ముఖ్యమైన పరిశ్రమలను జాతీయం చేయటం, ఆహారసమస్యా పరిష్కారానికి రైతులు తమంతతామే ఇచ్చికంగా సహకారవ్యవసాయాన్ని ప్రవేశపెట్టుకునేటట్లు చేయడం జరగాలని ఈపార్టీ తన ఆశయాలలో వివరించింది.

ప్రభుత్వవ్యాపారాన్ని, కంట్రోళ్ళ ప్రవేశపెట్టాన్ని ఈపార్టీ వ్యతిరేకించింది. కంట్రోళ్ళు, ప్రభుత్వ వ్యాపారులు వృధావ్యయానికీ అసమర్థతకీ, అవినీతికీ దారితీస్తున్నందున వాటిని వ్యతిరేకిస్తున్నట్లు ఈ సమావేశం చెప్పింది. రక్తంపిండి సిప్పచేసే పన్నులమీద,అంతులేని లోటుబడ్జెట్టు అమీద, మితిలేని విదేశరుణాలమీద, ఆధారపడిన జాతీయాభివృద్ధి కార్యక్రమాలను కూడా ఈ పార్టీ వ్యతిరేకిస్తున్నది.

కాయకష్టంపట్ల తనకు విశ్వాసమున్నదని ఈ సమావేశం ప్రకటించింది. కాయకష్టానికి సంబంధించినవివిధపనులకు ఇతస్తప్రతిఫలంలో ప్రస్తుతం చూపుతున్న వివక్షతను ఈ సమావేశం నిరసించింది.

వర్ణాల మన్నన లపొందిన ఉద్యోగికి వీడ్కోలు

నాగార్జునసాగర్, జనవరి 9:—

గత రెండు సంవత్సరాలకు పైగా ఇక్కడ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ఉండి ప్రజారక్షణలో తన బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చి ప్రజల మన్ననలను చూరిన శ్రీ ఆర్. జనార్దనసింగ్ ఇప్పటి నుండి భువనగిరి తాలూకాకు బదిలీ అయిన సందర్భంలో అనేకమంది వ్యక్తులు, సంస్థలు వారికి ఆల్పాహారవిందుచేసి గౌరవించి వీడ్కోలు ఇచ్చారు.

బ్రిటన్‌లో మాదిఅణురియాక్టర్లు

కాకు చాలా నిర్మిస్తున్నట్లు సోవియట్ శాస్త్రజ్ఞుని వెల్లడి

లండన్, జనవరి 10:—

బ్రిటిష్ జూస్కీ (స్కాట్లాండు) పట్ల శక్తి ఉత్పాదక రియాక్టర్ మహిని మరింత పొడవాటి రష్యా నిర్మాణానికి ఏర్పాటులు జరుపుతున్నది. బ్రిటన్లో ఉన్నవి. కేవలం పరిశోధనాత్మకమైనవి. మాస్కోలోని పదార్థ విజ్ఞానశాస్త్ర సంస్థల్లో ఒక డాక్టర్ క్రైగ్ కాక్—కోక్! ఈ విషయాన్ని వెల్లడించారు. డూన్‌రీ కార్యక్రమం మన్నిక్ష ఒక రష్యా ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ప్రతినిధివర్గం విమానంలో లండన్ చేరిన సమయాన ఆయన ఈవిధంగా తెలియజేశారు.

"ఈ శీఘ్రమాణురియాక్టర్లు చాలా నిర్మించి ఒక కార్యక్రమాన్ని అమలు జరపడానికి మేము ప్రారంభించుకుంటున్నాం.

"పరిశోధనాత్మకంగా పనిచేస్తున్నవి. ఇక ఇటికే మాకు మూడు వున్నాయి. యూరేనియం సంగాహాట్ల శక్తిని ఉత్పత్తిచేసే మరింత దానిని చేసేటు నిర్మిస్తున్నాం. రెండుకంపెనీల ధుగావాట్ల శక్తిని ఉత్పత్తి చేసే దాని నిర్మాణానికి ఏర్పాటు జరుపుకుంటున్నాం" కూడా ఆయన తెలియజేశారు.

ఇరుగు పొరుగుల చల్లదనం పల్లెపట్టుల పచ్చదనం

పొరపొచ్చాలు పోనాడి పల్లెసీమల్లో శాంతి సంపదలు నెలకొల్పాలని శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) కడప, జనవరి 10:—

"పల్లెల రైతుల కష్టార్జితాలు యావత్తు కక్షలకు, తగాదాలకు ఖర్చుపెట్టుకొంటూ, నానాబాధలువడటం విచారకరం. ఓర్పు, సహనం, సౌభ్రాతృత్వం లోపించిపోవటం, తమ తప్పిదాలను తాము తెలుసుకొనకపోవడం ప్రధానకారణా లనవచ్చు. గ్రామంలో ఒక రింటిప్రక్క మరొకరు నివసించుట తప్పదు. అటువంటప్పుడు, ఒకరి మేలు మరొకరు కోరటమే మేలు. అదే అభివృద్ధికి మార్గం. గ్రామాలు అభివృద్ధికీ, శాంతి సౌఖ్యాలను నెలకొల్పటానికి కక్షల నిర్మూలనమే ముఖ్యం. అందుకు సర్వులు పాటుపడాలి" అని కడప జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ బసిరెడ్డి హితవుగరిపారు.

కడపజిల్లా పరిషత్తుకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా సర్వజనామోదంగా ఎన్నికైనందుకు పరిషత్తు అధ్యక్షుడు శ్రీ సి. బసిరెడ్డికి పులివెందుల తాలూకా సింహాద్రిపురం గ్రామంలో ఇటీవల ఒకగొప్ప సన్మానసభ జరిగింది. సభకు శ్రీ డి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. సభకు సింహాద్రిపురం ఫిర్కా ప్రజలు సుమారు ఆరువేలమంది వచ్చారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. రామిరెడ్డి, శ్రీ పి. కోటిరెడ్డి, శ్రీ యస్. శివారెడ్డి, పి. రంగారెడ్డి, శ్రీ సి. బాలిరెడ్డిగార్లు ఉపన్యసించారు. సింహాద్రిపురం పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఏ. నారాయణరెడ్డి సభ కేతెంచిన పెద్దలు కందరికి కృతజ్ఞతాభివందనా లర్పించారు. సింహాద్రిపురం గ్రామ మేజస్ట్రేట్ శ్రీ జి. చక్కెరారెడ్డి పందుచేశారు.

సింహాద్రిపురం బోర్డు ఉన్నత పాఠశాలకు లోసగిన విజ్ఞప్తికి సమాధానమిస్తూ పాఠశాల హైయర్, సెకండరీ పాఠశాలగా అభివృద్ధి చేయుటకై తాను కృషిచేస్తాననీ, పాఠశాల భవనాలను జిల్లా పరిషత్తు పరిపాలన క్రింద తీసికొంటమని ప్రయత్నిస్తానని తెలిపారు.

శ్రీ సి. కోటిరెడ్డి మారిశాంధరు ప్రజానాయకునికి ప్రదర్శించిన గుణగణాలను గురించి ప్రసంగించారు. శ్రీ పి. రామిరెడ్డి కమ్యూనిస్టు పార్టీ విధానాలను, చైనావారు ఇండియ భూభాగంలో ప్రవేశించుటను విమర్శించారు.

శ్రీ సి. బసిరెడ్డి ప్రసంగిస్తూ, ప్రప్రథమంగా జిల్లా సమితులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించడం సంతోషకరమైన విషయమని, నిజమైన ప్రజాపరిపాలనయని దేశంలో పల్లెల, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యంగా పల్లెలలో ప్రజలు కక్షలు మానుకొని సౌభ్రాతృత్వంతో మెలగాలని, సాధ్యమైనంతవరకు సహనభావంతో ఒండొరులు సంప్రదించుకొని సహకార సద్భావంతో మెలగాలని కోరారు.

నిద్రలో మూత్ర విసర్జన
మూత్రాశయపు మంట

[illegible] పై జబిన స్త్రీ పురుషులు మూత్రాశయపు బాధలతో నిర్వీర్యులై బొర్రుల్లుకాలోనుందురు. ... మూత్రవిసర్జన, రాత్రి వేళ పగలు తరచుగా మూత్రము విడచుట. ... సింగాంరి రోగులు సిస్టెక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. వేరే సిస్టెక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. అది శీఘ్రముగా గుణము చూపును. తప్పక తృప్తినివ్వగలదు. పూర్తిగా వ్యక్తిగత వేదనలతో వైద్యుని సంప్రదించండి.

కళాసంస్కృతులు దేశాల మైత్రిని పెంపొందిస్తాయి

యుగొస్లావ్ కళాప్రదర్శనలో మంత్రి శ్రీ మందుముల ఉద్ఘాటన

హైదరాబాదు, జనవరి 10:—

అంతర్జాతీయరంగంలో కళను, సంస్కృతిని పరస్పరం తెలుసుకోటం వివిధదేశాల మధ్యనున్న మైత్రిని పెంపొందిస్తుందని హోంమంత్రి శ్రీ యం. నరసింగరావు ఉద్ఘాటించారు.

యుగొస్లావ్ సమకాలిక కళ, కొయ్య చెక్కడాల ప్రదర్శనకు శ్రీ నరసింగరావు ప్రారంభోత్సవం జరిపారు.

"భారత యుగొస్లావ్ దేశాలు ఎక్కువ మిత్రదేశాలు. అధ్యక్షుడు టిటో హైదరాబాదును ఇటీవల సందర్శించారు. అప్పుడు ప్రజలు హార్దికంగాను, ఆనితానందాన్ని వెలిబుచ్చారు. బ్రహ్మాండంగా వారికి స్వాగతం చెప్పారు. దీనినిబట్టి భారత ప్రజలకు అధ్యక్షుని టిటోపట్ల ఉండే అవారాభిమానాలు వెల్లడి అవుతాయి. సాధారణ రాయబార వర్గాల సంబంధాలేగాక కళ, సంస్కృతికి చెందిన విషయాలను తెలుసుకుంటూ ఉండాలి. కళాచేస్తే ప్రపంచంలోని శాంతి సౌమనస్యాలు వృద్ధి పొందుతాయి" అని శ్రీ నరసింగరావు చెప్పారు.

హైదరాబాదు కళాసమితి, భారత సాంస్కృతిక ప్రదర్శన వర్గం, సంయుక్తంగా యుగొస్లావ్ సమకాలిక కళాప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు. ముప్పదిమంది యుగొస్లావ్ కళాకారులు సృష్టించిన సలభై కొయ్యచెక్కడాలను, తదితర కళాఖండాలను ఈ ప్రదర్శనలో చూపిస్తున్నారు.

భారతదేశంలోని యుగొస్లావ్ కాన్‌సల్ జనరల్ శ్రీ కాంటిక్ ఇక్కడికి వచ్చి ప్రదర్శనకు హాజరయ్యారు. ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞత తెలిపారు. ఇటీవల కొన్ని సంవత్సరాలనుంచీ ఈ కళను యుగొస్లావియా ఎక్కువగా అభివృద్ధిచేసిం దన్నారు. ఈ కళను యుగొస్లావియా ప్రజలు బాగా అభిమానిస్తున్నారని శ్రీ కాంటిక్ చెప్పారు.

కళామంటపంలో ఈ ప్రదర్శన జనవరి 16 వరకూ ఉంటుంది.

హైదరాబాదు కళాసమితి అధ్యక్షుడు శ్రీ యల్. యన్. గుప్తా శ్రీ కాంటిక్‌కు, మంత్రికీ స్వాగతం చెప్పారు. భారత యుగొస్లావ్ దేశాలు పరస్పరం కళాసంస్కృతులను తెలుసుకుంటున్నాయన్నారు. యుగొస్లావియా రాయబారవర్గం ఈ ప్రదర్శనను భారతదేశంలో ఏర్పాటు చేస్తూందనీ, ఇప్పటికే చాలా నగరాలలో ఈ ప్రదర్శనను ఏర్పాటుచేశారనీ శ్రీ గుప్తా చెప్పారు. హైదరాబాదు కళాసమితి విద్యార్థులకు ముగ్గురికి విద్యార్థి వేతనాలు యిచ్చినందుకు యుగొస్లావ్ ప్రభుత్వాన్ని రాకపోకల ఖర్చుక్రింద సిస్ షా అనేవిద్యార్థికి రెండువేలు మంజూరుచేసినందుకు నిజాం ధర్మనిధి వారికి శ్రీ గుప్తా ధన్యవాదాలు అర్పించారు.

హైదరాబాదు కళాసమితి కార్యదర్శి శ్రీ జగదీశ్ విఠల్‌సంగ్రహానివేదికను సమర్పించారు. ప్రదర్శన సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ యం. నరసింగరావు సభికులకు ధన్యవాదా లర్పించారు.

గీతామండలి ఆధ్వర్యాన గీతామందిరంలో, నర్సారావుపేట "శంకరంమఠం ధర్మకర్త శ్రీ శంకరమంచి, రామకృష్ణ శాస్త్రి భగవద్గీతలో పన్యాసం గావించారు. గీతాగ్రంథాల కన్నింటికీ శ్లోకోక్తవిధులచే పూజాదికాలు జరిపారు.

జీతాలు రాక అగచాట్లుపడే ప్రాథమికోపాధ్యాయులు

రాజోలు, జనవరి 9:—

తూ. గో. జిల్లా రాజోలు తాలూకా ప్రాథమికోపాధ్యాయులు రెండు నెలలనుండి జీతాలులేక నానా అగచాట్లు పడుతున్నారు. పరిషత్తు ఏర్పడకపూర్వంనుండి యీ బకాయిలు పడుతూనే వుండడంవల్ల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు కష్టనష్టాలకు లోనుగావలసిన స్థితి యేర్పడివున్నది

శిఖరాగ్రచర్చలలో జర్మనీ ప్రతినిధులు

పాల్గొనడం అవసరమని తూర్పుజర్మనీ మంత్రి ఉద్ఘాటన

పెకింగ్, జనవరి 10:—

మేనెలలో జరుగనున్న ప్రాక్‌పశ్చిమ శిఖరాగ్ర సమావేశంలో జర్మనీసమస్య గురించిన చర్చలు జర్మనీప్రతినిధులు పాల్గొంటేనే సఫలం కాగలవని తూర్పుజర్మన్ ఉపప్రధానమంత్రి హెర్ హైనిచ్‌రాక్ అన్నారు.

నేటిరాత్రి చైనాప్రభుత్వం చేసిన ఒక విందు సందర్భంలో మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు: జర్మనీప్రజల కీలక ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలపై చర్చలు జరుగుతున్నప్పుడు జర్మన్ ప్రజల ప్రతినిధులకు అనుమతినివ్వకపోవడం స్వయంనిర్ణయహక్కులకు విరుద్ధం కాగలదు."

హెర్‌రాప్ తూర్పుజర్మనీ ప్రతినిధివర్గ నాయకుడుగా ఇక్కడకు వచ్చారు. చైనా ఉపప్రధాని ఛెన్‌యీ, హోలుంగులతో సహా చాలామంది చైనావారు జర్మనులున్న ఒక సమావేశంలో హెర్ రావ్ ఉపన్యసించారు.

ఆయుధాల తగ్గింపు జరుగాలి, రెండు జర్మనీదేశాలతోనూ శాంతిఒడంబడిక జరగాలి, పశ్చిమ బెర్లిన్ పద్ధతిని సర్వసాధారణంచేయాలి అంటూ పారిస్ శిఖరాగ్రసమావేశానికిగాను రూపొందించిన కార్యక్రమాలని తూర్పుజర్మనీప్రభుత్వం హర్షిస్తున్నదని ఆయన అన్నారు.

జోర్డాన్ భారతరాయబారి

అమ్మాన్, జనవరి 10:—

బాగ్దాద్‌లో ఇండియా రాయబారి శ్రీ హెండర్సన్ చోప్రా జోర్డానులో రాయబారిగా తన అధికారపత్రాలను హుస్సేన్ రాజుకు ఈ సాయంత్రం అందజేశారు.

వేలం నోటీసు

నంద్యాల డివిజన్ ఫారెస్టు ఆఫీసరు గారిచే 20—1—60 తేది ఉదయం 9 గంటలకు కర్నూలు జిల్లా ఆత్మకూరులో, సుమారు 10,000 ఘ.అ. నల్లమలై, టేకు, నల్లమద్ది యేగి వగైరా కలప, 150 అ. మొదలుకొని 300అ. వరకు లాట్లుగా వేలం వేయబడును. ఇందుకు ధరావత్తు లాటుకు 300 రూపాయలు మాత్రం. తక్కిన వివరములకు ఆత్మకూరు గవర్నమెంటు టింబరు డిపో వేంజరుగారినుండి తెలుసుకొనవచ్చును.

జి. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, నంద్యాల డివిజన్

తూర్పుగోదావరిజిల్లా పశుప్రదర్శనం కొత్తపేట.

23-1-1960, 24—1—1960 తేదీలలో

ఆంధ్రప్రదేశ్ పశు పోషణ శాఖవారి ఆధ్వర్యమున కోనసీమలో కొత్తపేట గ్రామమున తూర్పు గోదావరిజిల్లా పశు ప్రదర్శనము అత్యంత వైభవముగా జరుపబడును.

తూర్పు గోదావరిజిల్లా రైతు భాయిలందరు తమ మేలైన పశువులను, కోళ్లను, తదితర పెంపుడు జంతువులను తీసుకొనివచ్చి జిల్లా పశు ప్రదర్శనములో పాల్గొని బహుమతులు పొందగోరుచున్నాము.

డాక్టరు టి. రామమోహనరావు.
G.M.V.C
తూర్పు గోదావరి జిల్లా పశువైద్య శాఖాధికారి
కాకినాడ, 15—12—59.

ఇండో-పాక్ పశ్చిమ సరిహద్దుపై ఒప్పందం

రెండు దేశాల ప్రతినిధివర్గాల నాయకుల ప్రకటనలు

న్యూఢిల్లీ, జనవరి 11:—

పంజాబు పశ్చిమ, పాకిస్తాన్ల సరిహద్దుకు సంబంధించిన అన్ని ప్రధాన విషయాలమీద సంతోషదాయకమైన ఒప్పందం కుదిరినదని ఇండియా - పాకిస్తాన్ సరిహద్దుల సంభాషణలలో పాల్గొన్న పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ కె. ఎం. షేక్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ల సరిహద్దుకి సంబంధించిన ఒక్క విషయం మాత్రమే ఇక మిగిలివున్నదని, దీనికి సంబంధించిన వివరాలు ఇంకా అందవలసి వున్నాయని, ఆ వివరాలన్నీ అందిన పిమ్మట దానిని గురించికూడా ఆలోచించవచ్చునని శ్రీ షేక్ చెప్పారు.

సరిహద్దు సంభాషణలు ముగింపుకొని నేటి ఉదయం రావల్పిండి బయల్దేరేముందు శ్రీ షేక్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ పై విషయాలు తెలియజేశారు.

సులేమాంకి, హుస్సేన్‌వాలా ప్రాజెక్టుల పనులకు సంబంధించిన రెండు వివాదాలు సామరస్యంగా పరిష్కృతమైనవనీ, వాటిని గురించి ఒప్పందం కుదిరినదనీ, సరిహద్దు సంభాషణలలో పాల్గొన్న భారత ప్రతినిధి వర్గం నాయకుడు సర్దార్ స్వరణ్‌సింగ్ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఎంతోకాలంగా నిలబడున్న యీ వివాదాల పరిష్కారంతో ఇరుగుపొరుగులుగా ఉంటున్న మన రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు బలపడగలవని మేమి పూర్తిగా భావిస్తున్నాం. యీ ఘనత జనరల్ షేక్ కే చెందుతుంది"

సర్దార్ స్వరణ్‌సింగ్ గత వారంలో రావల్పిండిలో పాకిస్తాను అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్‌ను కలిసికొన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు: "ఇండియా, పాకిస్తాన్లమధ్య ఎంతో కాలంగా నిలిచివున్న వివాదాలన్నింటిని స్నేహంగా సామరస్యంతో పరిష్కరించుకోవడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఆత్రుతపడుతున్నదని శ్రీ అయూబ్‌ఖాన్‌తో నేను జరిపిన సంభాషణల అనంతరం నాకు నమ్మకం ఏర్పడింది."

పాకిస్తాన్ దేశీయాంగ మంత్రి కూడా ఇలాంటి భావాన్నే వ్యక్తం చేస్తూ ఇలా అన్నారు: "మా దేశ ప్రజలతో స్నేహ సామరస్య సంబంధాలు ఏర్పరచుకోవాలని భారత ప్రజలు వాంఛిస్తున్నారు. ఈ విశ్వాసం నాకు కుదిరింది. సంతోషంగా ఢిల్లీనుంచి వెళుతున్నాను. నాపట్ల, నా ప్రతినిధి వర్గంపట్ల ఎంతో సౌహార్దాన్ని చూపిన సర్దార్ స్వరణ్‌సింగ్‌కు, భారత ప్రభుత్వానికి నా ధన్యవాదాలు."

ఇండియా, పాకిస్తాన్ల పశ్చిమ సరిహద్దుకు సంబంధించిన వివాదాల పరిష్కారపు ఒప్పందంపై భారతదేశం తరఫున కామన్‌వెల్తు కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, పాకిస్తాన్ తరఫున పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రిత్వ కార్యదర్శి శ్రీ జె. జి. ఖరస్‌లు నేటి మధ్యాహ్నం సంతకాలు చేయగలరని భావిస్తున్నారు.

నేటి సాయంకాలం ఒక సంయుక్త ప్రకటన వెలువడుతుంది.

రావల్పిండికి బయలుదేరి పోతుండగా లెఫ్టినెంట్ జనరల్ షేక్‌కు విమానాశ్రయంలో సర్దార్ స్వరణ్‌సింగ్ కామన్‌వెల్తు కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్ ప్రోటోకోల్ చీఫ్ శ్రీ జగ్ పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయోద్యోగులు వీడ్కోలు ఇచ్చారు.

సరిహద్దు సంభాషణలలో పాల్గొన్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గంలో కొందరు సభ్యులు నేటి సాయంకాలం రైలులో లాహోరు బయలుదేరుతున్నారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతాలు

అస్సాంలో కలిపే ప్రశ్నే లేదని ప్రధాని నెహ్రూ సమాధానం

గౌహతి, జనవరి 11:—

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని ఈశాన్య భాగాన్ని, నాగ పర్వతాలను, త్రిపుర, మణిపూర్‌లను అస్సాంతో కలిపి ఒకే పరిపాలన కూడలిని చేయాలన్న ప్రశ్నే లేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

నేటి ఉదయం గౌహతి నుంచి బయలుదేరే ముందు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ యీ ప్రాంతాల కన్నింటికీ ప్రత్యేకమైన సమస్యలు ఉన్నాయని, వీటి నన్నింటినీ అస్సాంలో కలిపితే అన్నీ కలిసి అస్సాంను చాలా క్లిష్టమైన సమస్యలతో దిగలాగుతాయనీ నెహ్రూ చెప్పారు.

సర్వసాధన సంపద గల కేంద్ర ప్రభుత్వం మాత్రమే ఇండియా తూర్పు సరిహద్దువగల యీ వివిధ ప్రాంతాల సమస్యలను పరిష్కరించగలదని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని భారత ప్రజలు ఎంతకాలం వరకు వెళ్లకుండా వుండాలి? అని ఒక విలేఖరి ప్రశ్నించగా దేశరక్షణ యుద్ధ వ్యూహం దృష్ట్యా ఆ ప్రాంతం చాలా కీలక స్థానమని గ్రహించాలని దానిని గురించి తర్కించాలన్న ఆలోచనకే తావులేదని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు.

ఈ ప్రాంతాలను ఒకే పరిపాలన కూడలి క్రిందికి తీసుకొనిరావాలని వత్తిడిచేసిన కొందరికి ఆ ప్రాంతాలు అస్సాంకు దూరమవుతాయనీ, ఒకే పరిపాలన కూడలి క్రిందికి రావాలనీ, అస్సాంలో చేరాలని ఆ ప్రాంతాల ప్రజలే ముందుకు రావాలని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఇండియన్ యూనియన్‌లో నాగులకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని ఇటీవల నాగ సమావేశం చేసిన తీర్మానం గురించి ఏమనుకుంటున్నారు? అని ప్రశ్నించగా పత్రికలలోని వార్తలు మాత్రమే తాను చూశాననీ, ఆ సమావేశానికి సంబంధించిన వర్తమానం అధికారరీత్యా ఇంత వరకు అందలేదని శ్రీ నెహ్రూ చెప్పారు.

కుజ, శుక్ర పరిశోధనకు ఉపగ్రహాలు

సోవియట్ పండితుని ప్రసంగం

లండన్, జనవరి 11:

కుజుడు, శుక్రుడు, మొదలైన గ్రహాల పరిశోధనకు అనువగు శక్తిసామర్థ్యాలుగల భూగోళ కృత్రిమ ఉపగ్రహనిర్మాణం చేయవలసివుంటుందని ప్రొఫెసర్ వి. డ్రొబిస్కొవ్ అనే సోవియట్ శాస్త్రజ్ఞుడు ఒక రేడియో ప్రసంగంలో అన్నారు.

చంద్రమండలంలోకి పంపే రాకెట్ తనకు తానే నిర్ణయం చేసుకుని తన గమ్యానికి చేరవచ్చునని తనను తానే నిరోధించుకుంటూ నెమ్మదిగా చంద్రతలంమీద వ్రాలే రాకెట్లు నిర్మాణం జరుగగలుగుతున్నదని, అప్పుడే రాకెట్ నిరుపద్రవంగా చంద్రమండలానికి ప్రయాణం చేయగలుగుతుందని అన్నారాయన.

ఈ రాకెట్లు ప్రయోగాలు పూర్తిగా విజయవంతమై ప్రమాదరహితమై విశ్వసనీయంగా తేలిన పిమ్మటగాని రాకెట్లలో మానవుడు ప్రయాణం చెయ్యడమనే ప్రశ్న ఉదయించదు—అని ఆయన విస్పష్టం చేశారు.

ఆంధ్ర నాటకకళా పరిషత్తు

కార్యాలయం గుడివాడనుండి తణుకుకు మార్పు

తణుకు, జనవరి 11:—

ఆంధ్రనాటక పరిషత్తుసభలు తణుకులో జరుగు సందర్భంలో ఆంధ్రనాటక కళాపరిషత్ ఆఫీసు గుడివాడనుండి తణుకుకు మార్చబడినదనియు, నాటకసమాజకులు, ఇతరులు అందరు తణుకు అడ్రసుకే ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలసినదిగా పరిషత్ కార్యదర్శి తెలుపుచున్నారు.

పరిశ్రమలలో కార్మికుల భాగస్వామ్యం

గంగానగర్ చక్కెరమిలు విషయంలో వర్తింపజేయటానికి నిర్ణయం

జైపూర్, జనవరి 10:—

ప్రభుత్వంచే నడుపబడుతున్న గంగానగర్ చక్కెరమిల్లు నిర్వహణలో మిల్లు పాలకవర్గంతో పాటు కార్మికులు కూడా పాల్గొనే పథకాన్ని అమలుచేయాలని రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

కార్మికులు యజమానుల మధ్య సంబంధాలు, సాంకేతిక విషయాలకు సంబంధించిన అభివృద్ధులన్న సూచనలు చైర్మన్‌కు సలహాలివ్వడానికి, మిలు పాలకవర్గం ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులతో ఒక సలహా సంఘం ఏర్పాటు చెయ్యబడింది.

ఉత్తర అట్లాంటిక్ సంధి సంస్థ 'దౌర్బల్యం'

సాంకేతిక పరిణామాలు కారణమని అమెరికా కాంగ్రెసు సంఘపు అంచనా

వాషింగ్టన్, జనవరి 10:—

ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధిసంస్థ "బలహీనంగా వున్నది" అని తమ అభిప్రాయమని అమెరికా కాంగ్రెసు సభ్యులు ఆరుమంది కల ఒక పరిశీలక సంఘం నేడు తెలియజేసింది.

ఈ సంఘంలో నలుగురు డెమోక్రాటిక్ పార్టీవారు, ఇద్దరు రిపబ్లికన్ పార్టీవారు సభ్యులుగా వున్నారు. వీరు గత శరదృతువులో యూరపు సందర్శించి తమ నివేదికలో ఇలా ప్రకటించారు: "ఉమ్మడి రక్షణను గురించి ఇదివరలో వుండేటట్లు చెప్పే పెద్ద పెద్ద కబుర్లు ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధి సంస్థ బాగా లోతుగా బీటలు వారిందనే విషయాన్ని కప్పి పుచ్చలేదు. ఈ సంస్థ పరిస్థితి నిర్ధారణ కాకుండాను, ఎవరికీ పట్టనట్లుగానూ వుంది."

యూరపులో కమ్యూనిజంపట్ల వైఖరి సడలింపు జరిగిందని పరిశీలించి, ఇటువంటి వాతావరణంపట్ల వారు తమ "ఆందోళన"ను ప్రకటించారు.

"కమ్యూనిజం, దాని లక్ష్యాల నిజస్వభావాన్ని స్పష్టం చేసే కమ్యూనిస్టు వ్యతిరేక బోధన పునరుద్ధరింపచేయవలసిన అవసరం స్పష్టంగా కనుపిస్తున్నది" అనికూడా వారు అన్నారు.

అమెరికా బహుముఖ సహాయం ఏపాటి విజయవంతం చేస్తున్నదో అంచనా వేయడం ఈ సంఘ లక్ష్యం. ఉమ్మడి రక్షణ కృషి వ్యయంలో ఇంకా ఎక్కువ భాగాన్ని ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధిసంస్థలోని ఇతర భాగస్వాములు ఇంకా ఎక్కువ బాధ్యతలు వహించాలనేది ఈ సంఘ సూచనలలో ఒకటి.

వైఖరులు మారుతూండటంవల్ల ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధిసంస్థ రక్షణశక్తి బలహీనపడుతున్నదని ఈ ప్రకటన తెలియజేస్తున్నది. పశ్చిమ యూరపు రక్షణకు సంబంధించిన ఎత్తుగడలు యావత్తుకు ముప్పు తెస్తున్న సాంకేతిక పరిణామాల ఫలితంగా రక్షణసంధి నిస్సారమవుతూ వుండడమే ఇందుకు కారణమని కూడా ఈ సభ్యులు తమ నివేదికలో తెలియజేశారు.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం

చర్చకు వచ్చే ప్రధానాంశాలు

లండన్, జనవరి 10:—

మేనెల 3 వ తేదీనుంచి ఇక్కడ జరుగనున్న కామన్‌వెల్తు నాయకుల చర్చలలో శిఖరాగ్ర సమావేశానికి సంబంధించిన విషయాలు ప్రధానస్థానం వహించవచ్చునని దౌత్యవర్గాలవారు నేడు ఇక్కడ అన్నారు.

పారిస్‌లో మే 16 వ తేదీన క్రుశ్చెవ్, డిగాల్ మాక్మిలన్, ఐసెన్‌హోవర్‌ల మధ్య సంప్రదింపులు జరుగనున్నాయి. కామన్‌వెల్తు సమావేశంలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, కామన్‌వెల్తు రాజ్యాలకు సంబంధించిన ఆయన సహచరులు ఆ సంప్రదింపుల విషయంపై సమగ్రంగా చర్చ జరిపేటానికి అవకాశం ఉండగలదు.

కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం మొత్తం వారంరోజులపాటు జరుగుతుంది. చర్చనీయాంశాలకు సంబంధించి లాంఛనంగా గాని, నిర్దిష్టంగా గాని ఒక 'ఎజెండా' ఏదీ ఉండదని పై దౌత్యవర్గాలవారు అన్నారు.

అయితే ప్రాక్, పశ్చిమ సంబంధాలు ఐరోపా, మధ్యప్రాచ్య దేశాలు, దక్షిణ, ఆగ్నేయ ఆసియా దేశాలు, దూరప్రాచ్య దేశాలలో జరుగుతున్న ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను గూర్చి సమావేశంలో సమగ్ర పరిశీలన జరుగుతుందని భావించబడుతున్నది.

1957 జూన్‌లో జరిగిన గత కామనువెల్తు సమావేశం అనంతరం ఐరోపాలో విస్తృత స్వేచ్ఛా వాణిజ్యాన్ని పెంపొందింపజేయటానికి సంబంధించిన సంప్రదింపులు విఫలమైనాయి. దానికితోడు బ్రిటన్ గతనవంబర్‌లో ఏర్పడిన ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య సంఘంలో సభ్యదేశంగా చేరింది. ఏడు రాజ్యాలతో కలసి ఏర్పడిన పై సంఘానికి, 1959 జనవరిలో అవతరించిన ఐరోపా ఉమ్మడి వాణిజ్య సంఘానికి మధ్య (ఆరురాజ్యాలు) అనుబంధం ఏర్పరచటానికి ఇటీవల ప్రయత్నాలు జరిగాయి. ఆర్థిక విషయకమైన చర్చలలో 'కౌంటర్ పత్తి' కూడా సమీక్షించటం జరుగవచ్చు.

బ్రిటిష్ వలస దేశాలలో రాజ్యాంగ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా కామన్‌వెల్తు సమావేశంలో చర్చలు జరుగుతాయని పై వర్గాలవారు అన్నారు. ఈ సందర్భంలో కామన్‌వెల్తులో కొత్తరాజ్యాల సభ్యత్వం విషయాన్ని పరిశీలించటం జరుగవచ్చు. ఉదాహరణకు వచ్చే ఫిబ్రవరి 19 వ తేదీనాటికి సైప్రస్ స్వతంత్ర రిపబ్లిక్ దేశంగా అవతరిస్తుంది. నైగీరియా, వెస్టిండీస్ ఫెడరేషన్‌కూడా త్వరలో స్వాతంత్ర్యాన్ని పొందనున్నాయి.

బ్రిటిష్‌ప్రధాని మాక్మిలన్ ఇటీవల కామన్స్ సభలో సైప్రస్ స్వతంత్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాతగాని కామన్‌వెల్తు కూటమితో ఆదేశం ఎటువంటి సంబంధాలు పెట్టుకోవాలనుకునేదీ తెలియదని అన్నారు.

ఖూనీ కేసులో కఠిన శిక్ష

నాగార్జునసాగర్, జనవరి 9:

గరికిన వత్తయ్య అను నతడు తన అల్లుడు గంగయ్యను హత్యచేశాడన్న నేరారోపణ కేసును నల్లగొండ సెషన్సు కోర్టులో విచారించి 6 వ తేదీన ముద్దాయికి 20 సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు.

65 వ కాంగ్రెసు మహాసభ:

కార్యవర్గ సమావేశంలో చర్చనీయాంశాలు

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ వివరణ

బెంగుళూరు, జనవరి 11:—

కార్యవర్గ సమావేశంతో రేపు ఇక్కడ ప్రారంభంకానున్న భారత జాతీయ కాంగ్రెసు 65 వ మహాసభలో దేశపు ఆర్థిక పరిస్థితి, ప్రణాళికలను గురించి ప్రధానంగా చర్చలు జరుగుతాయని భావిస్తున్నారు.

ఈ ఉదయం యిక్కడకు వచ్చిన సాధారణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్‌ఆలీ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రణాళికలలోని వివిధాంశాలకు ఎంతెంత ప్రాధాన్య మిస్తున్నారో దానిలో ఏదైనా మార్పు దేశంలో యిప్పుడున్న పరిస్థితి దృష్ట్యా అవసరమయితే దానిని కార్యవర్గం సూచిస్తుందని అనుకుంటున్నట్లు తెలియజేశారు.

ఏ దృష్టితో చూచినా, ప్రణాళికాభివృద్ధి సత్వరం జరుగడం అత్యవసరమని ఆయనఅన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మిగిలినదానిని, తృతీయ ప్రణాళికను కూడా జరుపవలసివున్నదనే భావాన్ని కొత్తగా అందరిలోనూ కలిగించడం అవసరమయివుంది. తృతీయ ప్రణాళిక ఏపాటిదిగా వుండాలనేది ముఖ్యమైన విషయం. దానిని దేశం ఏవిధంగా అమలు జరుపాలనేది అంతకంటే ముఖ్యమయిన విషయం. దేశపు సమగ్రాభివృద్ధిలో ప్రజలు శక్తివంతంగా విస్తృతంగా పాల్గొనే కొన్ని మార్గాలు ఉండాలి. అందువల్ల మహాసభ ప్రధానతీర్మానం ప్రణాళిక దేశంలోని ఆర్థికపరిస్థితిని గురించినదిగా వుంటుంది.

అఖిలభారత కాంగ్రెసుసంఘ సమావేశంలోనూ, బహిరంగ సమావేశంలోనూకూడా జరిగే చర్చలలో భారత, చైనా ప్రసక్తివచ్చి తీరుతుందనికూడా ఆయన తెలియజేశారు. అంతర్జాతీయ పరిస్థితులను గురించిన వ్యవహారాలలో ఆశావహ పరిస్థితి ఏర్పడిందనీ, అగ్రదేశాలు పరస్పరం సన్నిహితం కావాలనీ, ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాన్ని అన్వేషించాలనీ వాంఛిస్తున్నాయని బహుశా వక్కాణించవచ్చు.

కాంగ్రెస్ నియమావళిలో మార్పులకు సంబంధించిన కొన్ని తీర్మానాలున్నాయి. కానీ నిబంధనావళిని సవరించగోరే తీర్మానాలవిషయమై అఖిలభారత కాంగ్రెస్‌సంఘం విచారణార్థం కనీసం ఒక మాసం రోజులు ముందుగా తెలియజేయవలసి వుండటంవల్ల వీటిని ఈ సమావేశంలో ప్రతిపాదించడం సాధ్యం కాదు.

సంస్థకు సంబంధించిన విషయాలు ఏదోఒక రూపంలో అఖిలభారత కాంగ్రెస్‌సంఘంలో చర్చకు రావచ్చునని శ్రీ సాదిక్‌ఆలీ అన్నారు. వాటి విషయమై శ్రీ యు. యన్. ఢేబర్ అధ్యక్షతను ఐదుమందితో కూడిన ఒక సంఘాన్ని కార్యవర్గం ఏర్పాటుచేసిందనీ, ఈ సంఘం తన నివేదికను ఇప్పటికే సిద్ధంచేసిందనీ, ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సంఘానికి సిఫారసులను, మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య సిఫారసులనుకూడా ఈ సంఘం దృష్టిలో ఉంచుకొని తన నివేదికను సిద్ధంచేసింది.

సహకార వ్యవసాయంపైన ఏమైనా తీర్మానం వుంటుందా? అని అడుగగా, దానిని తీవ్రంగా ఆచరణలో పెట్టవలసిందని తప్ప, నాగపూర్ తీర్మానాన్ని పునశ్చరణ చేయవలసిన అవసరం లేదని శ్రీ సాదిక్‌ఆలీ అన్నారు. అయితే, సహకారవ్యవసాయాన్ని గురించి కొన్ని అనధికార తీర్మానాలు అఖిలభారత కాంగ్రెసుసంఘానికి వచ్చాయి. ఇందులో ఒకటి నెమ్మదిగా అమలుజరిపే విధానాన్ని అవలంబించవలసిందని కోరుతున్నదనీ, అన్నారు.

మహాసభకు సదాశివ నగర్‌లో సన్నాహాలు

దేశ స్వాతంత్ర్యానికై పాటుపడ్డ కాంగ్రెసు సంస్థ 75 సంవత్సరాల వయస్సును గుర్తుకు తెస్తూ ఇచటి జెండా మైదానంలో, 'కెంపిగౌడ' గోపురంమీద, 75 చిన్నసైజు బెలూన్లు ఎగురవేయబోతున్నారు. నడుమ ఒక పెద్ద బెలూను, 184 అంగుళాల వ్యాసంగలది ఎగురవేయబడుతుంది. 45 అడుగుల యెత్తుగల ధ్వజస్తంభం ఇచట ప్రతిష్ఠితమై ఉన్నది.

నూతనాధ్యక్షులు జనవరి 14 వ తేదీ ఉదయం ఈ స్తంభంపై త్రివర్ణ పతాకం ఎగురవేస్తూ ప్రపంచ శాంతి నెలకొల్పే కాంగ్రెసు విధానానికి చిహ్నంగా 75 పావురాలను గూడ ఎగురవేస్తారు.

విద్యుద్దీపాలతో జెండామైదానం శోభాయమానంగా కనిపింపజేసే అలంకరణలన్నీ పూర్తి అయినాయి. భారతవనితల కళానైపుణిని వ్యక్తంచేసే రంగువల్లులను అంతటా చక్కగా తీర్చిదిద్దారు.

మహాసభకు తిరుగుడు ఉపన్యాస వేదిక అత్యాధునిక ప్రయత్నం నిర్మించబడ్డది. మామూలు వేదికకు ప్రక్కగా ఇప్పుడు ఒక్కటే ఉపన్యాసవేదిక ఉంటుంది. దూరశ్రవణం ఏర్పాట్లన్నీ చాల నిర్దుష్టంగా జరిగాయి.

వేదికకు వెనుకభాగాన, రాష్ట్ర విధానసౌధపు నమూనాతో పుష్పాలంకరణ ఉంటుంది. మైసూరు ప్రత్యేకత అయిన పూవులు, కళావిన్యాసాలతో సభామండపమంతా అలంకరింపబోతున్నారు.

విషయ నిర్ణయ సభామండపంకూడా చక్కని కళావైభవం వెలార్చుకోబోతున్నది. ప్రత్యేకంగా నిర్మిస్తున్న నాట్యశాలలో శ్రీమతి రుక్మిణీ అరండేల్ బృందంవారిచే నాట్యబృందాలు ప్రదర్శన లివ్వడానికి ఏర్పాట్లుచేస్తున్నారు.

10 వేల ట్యూబులైట్లు, 30 వేల మామూలు లైట్లు సదాశివనగరాన్ని రాత్రులంతా గంధర్వ నగరంగా మార్చివేయబోతున్నాయి. 2,800 కుళాయిలు, అనేక మరుగుదొడ్లు, జనుల సౌకర్యం నిమిత్తం ఏర్పాటైనాయి. అవసరాన్నిబట్టి ఉపయోగించుకోడానికి కొన్ని ప్రత్యేక ప్రాంతాలను కూడా కేటాయించి అట్టేపెట్టారు.

భారత వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప పంటల యేర్పాట్లు చూస్తున్నారు. విద్యుచ్ఛక్తితో పనిచేసే 15 పిండిమరలు ఏర్పాటైనాయి. ఉదయం ఫలహారాలకు కావలసిన 'ఇడ్లీ' రవ్వ అంతా ఇవి సిద్ధం చేస్తాయి.

ప్రతినిధులు ఎక్కువ రైల్వే ప్రయాణపు రిజర్వేషనులు ముందుగ వాటిని గూర్చిన భోగట్టా అందిస్తూ ఉండే నిమిత్తం రైల్వే ఆఫీసర్ దానికి మైసూరు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ హెచ్. కె. వీరన్నగౌడ్‌గారు నేడు ప్రారంభోత్సవం చేశారు. ఇలాంటిదే విమాన ప్రయాణ సౌకర్యాలకు గూడ త్వరలో ఏర్పాటు కాబోతోంది.

సిటీ స్టేషను, కంటోన్మెంటు స్టేషను, యశ్వంతపూరు స్టేషన్లలో ప్రయాణికులకొరకు రైల్వే అధికారులు ప్రత్యేకసౌకర్యాలు కల్పించారు. కాంగ్రెసు రైళ్ళు ఆగడానికి ప్రత్యేకంగా ప్లాటుఫారము లేర్పాటు చేశారు. ప్రయాణికులకు మార్గనిర్దేశకులుగా పనిచెయ్యడానికి రైల్వే అధికారులే వాలంటీర్లను ఏర్పాటు చేశారు. శ్రీయుతులు నిజలింగప్ప, వీరన్నగౌడ్, సాహ్ని నాగరాలు తామే మొదటి కొనుగోళ్ళు చెసి రైల్వే ఆఫీసుకు ప్రారంభోత్సవం చేశారు.

సదాశివనగర్ ప్రదర్శన విభాగంలో కాంగ్రెసు వాఙ్మయం అమ్మకాలకు శ్రీ నిజలింగప్పగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు ఏ. భీమప్పనాయక్, టి. వి. హోలికెరీ, రామకృష్ణ హెజ, వీరేంద్ర పటేల్, కె. యస్. కుమారన్, యశోధరాదాసప్ప, యస్. హెచ్. మస్తీగౌడ గార్లు అమ్మకం దార్లుగా పని చెయ్యగా, శ్రీయుతులు హెచ్. కె. వీరన్న గౌడ్, యస్. చెన్నయ్య, కె. హనుమంతయ్య, యస్. నాగూర్, కె. మల్లప్ప, టి. వైకుంఠబలిగా, టి. ఏ. పాయ్ గార్లు కొనుగోలు చేశారు.

కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, ఇతరప్రత్యేకాహ్వానితులు మంగళవారం ఉదయానికల్లా, బెంగుళూరు చేరుకుంటారు. 12, 13, తేదీల్లో కార్యవర్గ సమావేశం జరుగుతుంది. దేశీయ, విదేశీయ వ్యవహారాలు చర్చకు వస్తాయి. ముఖ్యంగా, చీనా ప్రధాని ఉత్తరాలకు నెహ్రూ ప్రధాని అవలంబించిన వైఖరిని గురించీ, కాంగ్రెసు సంస్థను వేర్వేరు అంతస్తుల్లో బలపరచడానికి చేయబడ్డ ప్రతిపాదనలు గురించీ చర్చలు జరుగుతాయి. కార్యవర్గం చేసిన తీర్మానాలు విషయనిర్ణయ సభలో చర్చకు వస్తాయి.

కాంగ్రెసు కార్యవర్గం ఈ రెండురోజుల్లోనూ 16 గంటలసేపు విషయచర్చ చేయగలదని తెలుస్తోంది.

జనవరి 14 వ తేదీ ఉదయం నూతనాధ్యక్షునిచే ధ్వజారోహణోత్సవంతో మహాసభ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 14, 15, 16 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి విషయ నిర్ణయ సభా సమావేశాలు జరుగుతాయి. మహాసభ 16 వ తేదీ పగలు 3 గంటలకు ప్రారంభమై, 17, 18 తేదీల్లో, పగలు 9 నుంచి 12—30 వరకూ, తరువాత 3 నుంచి 7—30 వరకూ జరుగుతాయి.

కాంగ్రెసుకు వచ్చిన పెద్దలు మైసూరు రాష్ట్రంలో చూడదగ్గ విశేషాలు చూడగలందుకు అక్కడ ఆహ్వాన సంఘపు ట్రాన్సుపోర్టు కమిటీ ప్రత్యేకమైన యేర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వపు రోడ్డు రవాణాసంస్థవారు రాష్ట్రంలోని ఆయా జిల్లా, తాలూకా ముఖ్యకేంద్రాలనుంచి ప్రత్యేకంగా బస్సులు నడిపించడానికి ఏర్పాట్లు చేశారు. ఇదేవిధంగా ప్రయివేటు బస్సులవారు కూడా చెయ్యగలరని అంటున్నారు. కాంగ్రెసు ప్రతినిధులు రైలు దిగగానే, సదాశివనగర్‌కు వారిని తేర్చేటందుకు బస్సులు ప్రత్యేకించి సిద్ధంగా ఉంటాయి.

2,900 మంది వాలంటీర్లు ఈ రోజున సదాశివనగర్‌లోని తమ శిబిరాలకు చేరుకున్నారు. వీరిలో 850 మంది స్త్రీలు. శాంతి సంరక్షకులుగనూ, మార్గదర్శకులుగనూ వీరు సదాశివనగర్‌లో తమ విధులు నిర్వర్తిస్తారు.

కే. కే. కర్నార్ సదాశివరావుగారి పేరిట ఈ నగరానికి నామకరణం చేశారు. శ్రీ కె. టి. భాష్యంగారి పేరిట భాష్యంగేటు కళాసౌందర్యం వెలిగిస్తున్నాతోంది. శ్రీ [illegible]

ప్రజాజీవనంలో ప్రశస్తిగన్న ఉద్దండులు.

సేవాదళ శ్రమశిబిరంవారు చేస్తున్న సేవ ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది. వారి సేవా విశేషం తిలకించిన నాయకులంతా వారి సేవ నెంతగానో ప్రశంసిస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డికి పౌర సన్మానం

(1 వ పేజీ తరువాయి)

ఊరు ఒకటి. ఈ విషయం నిర్వివాదం. ఈ కారణంకతనే మీరు హైదరాబాద్‌వంటి ఇతర నగరాలకంటె ఇక్కడ ఎక్కువగా కొన్ని ప్రయోజనాలను పొందుతున్నారు. (నవ్వు).

"బెంగుళూరు తీరుబడి వుండే ఉద్యోగులకు అందరికీ ప్రధాన కేంద్రం అయింది. ఉద్యోగం నుంచి విరమించిన ప్రతి వ్యక్తికీ, ప్రతి ధనికునికీ బెంగుళూరులో ఒక ఇల్లు వున్నది. నగర వృద్ధికి వారు తోడ్పడ్డారు. అది సహజమే. వారు బెంగుళూరును తమ నగరంగా భావించవచ్చు.

"భారతదేశంలో ప్రతినగరం వివిధ జాతులవారికి ఆవాసమైన నగరమే. ఈ ఉత్సవంలో మేయరు తెలుగులో ప్రార్థన ఏర్పాటు చేయడం సముచితంగా వున్నది. ఇట్టి వర్తనలు నాకు చాల ఆనందాన్ని కలిగిస్తాయి.

"నేను దురభిమానంగల భాషావాదిని కాను. నేను ఆంధ్రలో నివసించేవాణ్ణే అయినా మద్రాసు, మైసూరులు, దేశంలోని ఇతర రాష్ట్రాలు అంటే కూడ నాకు సమానమైన అభిమానమే.

"ప్రతిరాష్ట్రం దేహంలో అంగం వంటిది. అంగాలు బలంగా లేకపోతే దేహం బలంగా ఉండనట్టే రాష్ట్రాలు బలంగా లేకపోతే దేశం బలంగా వుండదు."

బెంగుళూరు ఆంధ్ర సరిహద్దుకు చేరువలో వున్నదనీ, బెంగుళూరులో లభించే మంచి విద్యావకాశాలను తక్కినవారితోపాటు ఆంధ్రులుకూడా పొంది ఆనందిస్తున్నారనీ శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

బెంగుళూరు నగరం త్వరితగతిని అభివృద్ధి పొందుతున్న సంగతిని ప్రస్తావించి, పెరిగిపోతున్న జనాభాకు తగు సౌకర్యాలు వన్నిటిని సమకూర్చడం బెంగుళూరు కార్పొరేషన్‌కు ఒక పెద్ద సమస్యే అనేమాట నిజమే అయినప్పటికీ, ప్రభుత్వం సహాయ సహకారాలతో కార్పొరేషన్ ఈ సమస్యను పరిష్కరించుకొనడంలో బాగానే కృతకృత్యమవుతున్నదని తెల్పి, అది తక్కిన సమస్యల నన్నింటిని కూడా జయప్రదంగా పరిష్కరించుకొనగలదని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ఇంకా యిలా వివరించారు: "బెంగుళూరులో కాంగ్రెస్ మహాసభ జరగడం ఇదే ప్రప్రథమం. అందుచేతనే, ఈరాష్ట్ర ప్రజలు దేశంలో ఇతరచోట్ల జరిగిన కాంగ్రెస్ మహాసభలకంటె దీనికి సహజంగా అధికతర ప్రాముఖ్య మిస్తున్నారు. ఇక్కడ మహాసభకు వచ్చే అతిథులు సుఖంగాగడపడానికి తగుఏర్పాట్లు నన్నింటినీ వారు పరస్పర సహకార భావంతో మిక్కిలి సంతృప్తికరంగా పూర్తిచేశారు.

"నేను మీ పొరుగు రాష్ట్రానికి చెందినవాడనే. మహోదాత్తమైన కాంగ్రెస్ మహాసభకు, విశేషించి బెంగుళూరులో జరగనున్న మహాసభకు నేను అధ్యక్షుడుగా ఎన్నిక అయినందుకు ఎంతగానో సమ్మానితుడనైనట్లు భావిస్తూ గర్విస్తున్నాను."

స్వాగతపత్రి సమర్పణ

ఇంతకుముందు బెంగుళూరు మేయరు శ్రీ ఎన్. నారాయణశెట్టి శ్రీ సంజీవరెడ్డికి స్వాగతం చెప్పి, బంగారుపూత పెట్టిన రజత పేటికలో వుంచి స్వాగత పత్రాన్ని ఆయనకు సమర్పించారు.

మైసూరు రాజధాని బెంగుళూరులో కాంగ్రెస్ మహాసభ జరగడం ఇదే ప్రథమమనీ, కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీలేకుండా ఎన్నిక అయిన శ్రీ రెడ్డిగారికి స్వాగత పత్రాన్ని సమర్పించే అవకాశం తమకు లభించడం బెంగుళూరు కార్పొరేషన్ ఒక పెద్ద గౌరవంగా భావిస్తున్నదనీ స్వాగతపత్రంలో పేర్కొనబడింది. నిరాడంబరత, చిత్తశుద్ధి, సరళస్వభావం — ఇవే శ్రీ సంజీవరెడ్డిగారు మహోన్నత పదవుల నందడానికి దోహద మిచ్చినవని స్వాగతపత్రంలో కొనియాడారు. "స్వాతంత్ర్యం మనకు సంతరించిన సత్ఫలితాలు కుంఠితంకాకుండా జాగ్రత్తవహిస్తూ వాటిని న్యాయ సమ్మతంగా, సముచిత రీతిని జాతీయాభ్యుదయ సాధనకై వినియోగించేటందుకు మీరు ఎన్నుకోబడ్డారు. ప్రజలు మీలో వుంచిన ఈ విశ్వాసం వృథా కాబోదని మేము ఘంటాపథంగా చెప్పగలము" అని అభిభాషించారు.

ఈ స్వాగతోత్సవం మేయోహాలు ముందు భాగంలో నిర్మితమైన సరమణీయమైన పెండాల్‌లో జరిగింది. మంత్రులు, శాసనసభ్యులు, పౌర ప్రముఖులతోసహా పెక్కుమంది హాజరైనారు.

రూర్కేలాలో ఉక్కు కడ్డీల తయారీ యంత్రం

ఒరిస్సా ముఖ్యమంత్రిచే ప్రారంభం

రూర్కేలా, జనవరి 11:

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ రూర్కేలా ఉక్కుకర్మాగారంలో కడ్డీలు తయారుచేసే యంత్రాన్ని నేడు ప్రారంభించారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ, దేశపారిశ్రామిక, సౌభాగ్యమంతా ఉక్కు ఉత్పత్తి ప్రమాణంపై ఆధారపడివుందనీ, భారతదేశం దృష్టిలోవున్న పారిశ్రామిక సౌధానికి రూర్కేలా, భిలాయ్, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలు మూడూ, మూడు స్తంభాలవంటివని ఆయన చెప్పారు. "మనకున్న పరిస్థితులను బట్టి భారతదేశం మిగతా దేశాలన్నింటికంటే, పారిశ్రామికంగా వెనుకబడివున్నదన్నసంగతిఒప్పుకోవలసిందే. ఉక్కు ఉత్పత్తిలో కొరతను మనం అతిత్వరలో తీర్చుకోవాలి." అన్నారు శ్రీ మెహతాబ్.

ఈ కర్మాగారాన్ని నిర్మించటంలో జర్మనీ సాంకేతిక విజ్ఞులు వహించిన పాత్రకు ఆయన జోహార్ అర్పించారు. తమకు తెలిసినంతవరకూ దేశంలో అన్నింటిలో రూర్కేలా కర్మాగారం అత్యంత ఆధునాతనమైన ఏర్పాట్లు కలదనీ, ఉత్పత్తి వ్యయంకూడా అక్కడ చాలా తక్కువనీ చెప్పారు.

మొదటిలో కొన్నియిబ్బందులు వచ్చాయనీ, అవియిపాటికి అంతమయే వుంటాయనీ, కాకపోయినా త్వరలో యిబ్బందు లన్నింటినీ అధిగమించ గలరనీ ఆయన ఆశాభావం వెల్లడించారు.

అయితే యీకర్మాగారం మారుమూల ప్రదేశంలో వుండటంచేత తప్పని సరిగా కొన్ని యిబ్బందు లుంటాయనీ, అందుకే సమాచార రవాణా సౌకర్యాలు బాగా అభివృద్ధి చేయాలనీ ఆయన చెప్పారు. ఈ ప్రదేశం బీహారు, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు మధ్యస్థమై వుండి ఖనిజ సంపదతోకూడి వుందనీ, ఎన్నోపరిశ్రమలకు యిక్కడ అవకాశంవుందనీ, ఈ ప్రదేశం భారతదేశం అంతటిలోనూ అత్యున్నత పారిశ్రామిక కేంద్రంగా రూపొందుతుందని తానుఆశిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ జి. సంజీవరెడ్డి వ్యవహారం

యూనియన్ సర్వసభ్య సమావేశంలో చర్చ

హైదరాబాద్, జనవరి 10:—

ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ జి. సంజీవరెడ్డి అరెస్టునుగురించి యింకా ఆలోచనలోనే ఉండటంవల్ల యిప్పట్లో ఏమీ ఆందోళన ప్రారంభించబోవడంలేదని భారత జాతీయ ట్రేడ్‌యూనియను కాంగ్రెస్ హైదరాబాద్‌శాఖ కార్యాచరణసంఘం అధ్యక్షుడు శ్రీ జె. బి. మంజీత్‌సింగ్ నేడు ప్రకటించారు.

తర్వాత ముషీరాబాద్ పారిశ్రామిక ప్రాంతపు కార్మికులు అనేకులు వూరేగింపు బయలుదేరారు. సిరిపూరులో జరిగిన అల్లరులలో అరెస్టయిన జి. సంజీవరెడ్డిని విడుదల చేయాలని కోరేందుకు సర్వసభ్యసమావేశం జరిగింది.

కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

(1 వ పేజీ తరువాయి)

అసెంబ్లీ స్పీకర్, కౌన్సిల్ ఛైర్మన్, హైకోర్టు న్యాయమూర్తులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు ఇతరఅధికార, అనధికార ప్రముఖులు హాజరైనారు.

శ్రీ సంజీవయ్యగారు, ఇతర మంత్రులు దర్బార్ హాలుకు రాగానే గవర్నర్ కార్యదర్శి, మిలిటరీ కార్యదర్శి స్వాగతం చెప్పి తమతమస్థానాలలో ఆసీనులను కావించారు.

సరిగా సాయంకాలం 5—15 గంటలకు ఏ. డి. సి. సమేతంగా గవర్నర్ దర్బార్ హాలు సింహద్వారం వద్దకు విచ్చేశారు. ఆయన కారునుంచి దిగగానే పోలీస్ బ్యాండ్ బృందంవారు జాతీయ గేయాన్ని వాయించారు. గవర్నర్‌ను ఆయన కార్యదర్శి, మిలిటరీ సెక్రటరీ స్వాగతం చెప్పారు. పిమ్మట మిలిటరీ సెక్రటరీ, ఏ. డి. సి. ముందు వుండి వారిని దర్బారు హాలులోకి గైకొని వెళ్లారు.

వేదికముందు గవర్నర్‌ను ప్రధాన కార్యదర్శి కలుసుకొని ముఖ్యమంత్రిగా నియమితులైన శ్రీ సంజీవయ్యగారిని పరిచయం చేశారు. పిమ్మట శ్రీ సంజీవయ్యగారు మంత్రులుగా నియమితులైన ఇతరసభ్యులను గవర్నర్‌కుపరిచయంచేశారు.

తర్వాత ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రితో ప్రారంభించి మంత్రుల పేర్లను వరుసగా చదవగా ఒక్కొక్కరే వేదికమీద గవర్నర్ ఎదుటనున్న బల్ల ముందుకు వెళ్లారు. ప్రతి మంత్రిచేత గవర్నర్ పదవీస్వీకారం చేయించారు.

తెలంగాణానుంచి మరొక మంత్రి నియామకం?

మంత్రివర్గ నిర్మాణం విషయమై పూర్వం జరిగిన పెద్దమనుష్యుల ఒడంబడిక ప్రకారం మంత్రివర్గంలో ఆంధ్రనుంచి తొమ్మిదిమంది మంత్రులు వుంటే తెలంగాణానుంచి ఆరుగురు మంత్రులను నియమించాలి. తెలంగాణానుంచి ఆరవ మంత్రి పేరును ఇంకా ప్రకటించాలి. ఇతర తెలంగాణా మంత్రులు వీరు: శ్రీ కె. వి. రంగారెడ్డి, (ఉపముఖ్య మంత్రి), శ్రీ యం. నరసింగరావు, శ్రీమతి మసూమాబేగం, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, శ్రీ కొండ లక్ష్మణ్‌గార్లు.

శ్రీ సంజీవయ్య

నిన్న ఉదయం పార్టీ సమావేశంలో నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ సంజీవయ్యగారు తన మంత్రివర్గం సభ్యుల విషయమై కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుతో సమాలోచనలు జరపడానికి ఢిల్లీ వెళ్లి నేటి సాయంకాలం విమానంలో రాష్ట్ర రాజధాని నగరానికి తిరిగి వచ్చారు. నేటి సాయంకాలం 5—15 గంటలకు రాజభవన్‌లోని దర్బారు హాలులో నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారణోత్సవం జరిగింది.

శ్రీ సంజీవయ్యగారి వయస్సు 38 యేళ్ళు. ఆయన వరుసగా నాలుగు మంత్రి వర్గాలలో శ్రీ రాజగోపాలాచారి, శ్రీ టి. ప్రకాశం, శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీ ఎన్. సంజీవరెడ్డి మంత్రివర్గాలలో సభ్యుడుగా వున్నారు. ఆయన 1952 నుంచి మంత్రిగా వున్నారు.

శ్రీ అల్లూరి

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు మంత్రివర్గంలో ప్రవేశించడం ఇదే ప్రథమం. ఆయన ఆదినుంచీ కాంగ్రెసులోని సోషలిస్టు వర్గంలో వున్నారు. భూస్వామ్య సంస్కరణలను సత్వరమే ప్రవేశపెట్టడానికిపాటుబడుతున్నవారిలో ఈయన ఒకరు. 27 సంవత్సరాలుగా అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులు.

శ్రీ పి. రంగారెడ్డి

శ్రీ పి. రంగారెడ్డిగారు రెండు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులుగా వున్నారు. రాష్ట్రంలో కాంగ్రెసును సమగ్రమైన ఒకే సంస్థగా లీనీకరణ సాధించిన కీర్తిని ఆర్జించారు.

శ్రీ పి. వి. జి. రాజుగారు

శ్రీ పి. వి. జి. రాజుగారు ఇటీవల వరకు సోషలిస్టుపార్టీలో ప్రముఖస్థానం వహించి సోషలిస్టు సమైక్యత సాధన సమస్యపై డాక్టర్ లోహియా వర్గంనుంచి విడిపోయారు. ఒక నెలరోజుల క్రితం కాంగ్రెసులో చేరారు. లోకసభ సభ్యుడు. భీమునిపట్నం నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి జరుగుతున్న ఉపఎన్నికలో పోటీచేస్తున్నారు. జనవరి 28 న పోలింగు జరుగుతుంది.

శ్రీ కొండా లక్ష్మణ్

శ్రీ కొండా లక్ష్మణ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకరుగా వున్నారు. కమ్యూనిస్టులకు బలమైన కేంద్రముగా చెప్పబడిన నల్లగొండ జిల్లానుంచి క్రిందటి ఎన్నికలలో ఘనవిజయాన్ని పొందారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శిగా వుండి సంజీవరెడ్డి మంత్రివర్గంలో స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి అయ్యారు. శ్రీ బి. గోపాలరెడ్డిగారు కేంద్ర ప్రభుత్వంలో చేరడానికి రాజీనామా చేసినప్పుడు ఆయన ఆర్థికశాఖను స్వీకరించారు.

శ్రీ పళ్లంరాజు, శ్రీ సుబ్బారెడ్డి

శ్రీ పళ్లంరాజు, శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగార్లు రాష్ట్రంలో ప్రముఖ కాంగ్రెసు నాయకులు. వీరు మంత్రివర్గంలో ప్రవేశించడం ఇదే ప్రథమం. శ్రీ సుబ్బారెడ్డిగారు 1936 నుంచి నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులు. ఆయన రాష్ట్ర పురపాలకసంఘాల అధ్యక్షమండలి చైర్మన్‌గా వున్నారు.

శ్రీమతి మసూమాబేగమ్

శ్రీమతి మసూమాబేగమ్ సాంఘిక సేవారంగంలో గొప్ప కృషి చేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిగారు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి.

బొంబాయి, జనవరి 11:—

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌కు చెందిన 90 మంది వైమానికులు చేస్తున్నసమ్మె నేడు కూడా కొనసాగుతోంది. ఇవాళనాలుగోరోజు. సీనియారిటీ ప్రకారం ఉచితమైన స్థానంలో కాప్టెన్ గిల్డర్‌ను నియమించేంత వరకూ సమ్మె జరుగుతూనే వుండగలదని భారతీయ వైమానికుల గిల్డు ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

భారత వ్యవసాయ గ్రామీణ సమస్యల పరిష్కారం

స్వీడన్ ప్రధాని శ్రీ ఎర్లాండర్ ప్రశంస

స్టాక్‌హోమ్, జనవరి 10—

భారత, పాకిస్తాన్, ఇరాన్ దేశాల రాజకీయనాయకులు, బృహత్తరమైన వివిధ సమస్యలను పరిష్కరించుకొనటంలో ఎంతో బాధ్యతతో వ్యవహరిస్తున్నందుకు స్వీడిష్ ప్రధాని టేజ్ ఎర్లాండర్ నేడు ప్రస్తుతించారు.

దాదాపు నెలరోజులపాటు పై దేశాలలో పర్యటనానంతరం శ్రీ ఎర్లాండర్ నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

పర్యటన చాలా ఆసక్తిదాయకంగా సాగిందనీ, అనేక విషయాలను తెలుసుకో గలిగాననీ ఆయన అన్నారు. ప్రత్యేకించి ప్రకృతి రామణీయకత, దారిపొడుగునా ఎదురైన సౌందర్య సన్నివేశాలు తనని ముగ్ధుడిని చేశాయని ఆయన అన్నారు. అంతేగాక ప్రజల జీవన ప్రమాణాన్ని ఉన్నతస్థాయికి తీసుకువెళ్లడంలో జరుగుతున్న కృషిని ఎంతో ఆసక్తితో గమనించానని ఆయన అన్నారు.

సమస్యలైతే చాలా పెద్దవి. వాటిని ఎంతో ధైర్యంతో పరిష్కరించడం జరుగుతున్నది" అని అన్నారు శ్రీ ఎర్లాండర్.

ఈ సందర్భంలో శ్రీ ఎర్లాండర్ ప్రత్యేకించి వ్యవసాయ, గ్రామీణ సంస్కరణల విషయంలో భారత దేశం సాగిస్తున్న కృషిని పదే పదే పేర్కొన్నారు. కాందిశీకుల సమస్యలను పరిష్కరించటంలో పాకిస్తాను అనుసరిస్తున్న విధానాలను మేలుగా శ్రీ ఎర్లాండర్ పేర్కొన్నారు.

ఇండియా, పాకిస్తాన్ దేశాలలో విదేశ సహాయ పథకాల విషయాన్ని ప్రస్తావించి, "ఉభయదేశాలవారు విదేశ సహాయాన్ని అభిలషిస్తున్నారని, అయితే దాని వ్యాపార ప్రాతిపదికపై వాణిజ్య సహకారం ద్వారా జరగాలని కోరుతున్నట్లు తనకే విదితమవుతున్నదని ఆయన అన్నారు. "సమస్యా పరిష్కారం తమ దేశ ప్రజలపై ఆధారపడి ఉన్నదనీ, దీనికి గాను తమ ప్రజలని సమీకరించటం అవసరమనీ వారు భావించటం సహజం" అని అన్నారు శ్రీ ఎర్లాండర్.

రాజకీయ సమస్యలకు సంబంధించి విలేఖరులు కొన్ని ప్రశ్నలు వేయగా శ్రీ ఎర్లాండర్ వాటిని గూర్చి చర్చించేందుకు నిరాకరించారు.

చైనా—ఇండియాల మధ్య సరిహద్దు వివాదాన్ని గూర్చి తనకొక నివేదిక అందిందని బదులు దానిమీద ఎటువంటి వ్యాఖ్యానం గాని చేయనని ఆయన అన్నారు.

స్వీడన్ అనుసరిస్తున్న స్వేచ్ఛా విధానాన్ని ఇండియా తటస్థ విధానాన్ని గూర్చి ప్రధాని నెహ్రూతో చర్చించారా అని ప్రశ్నించగా, ఆచరణలో రెండు విధానాలు దాదాపు ఒకటే అని వ్యత్యాసం ఏమీలేదని భావిస్తున్నానని ఆయన అన్నారు.

విదేశ సహాయం ఏయే పద్ధతులలో ఉండాలని మీరు భావిస్తున్నారని ప్రశ్నించగా సాధ్యమైనంతవరకు ఐక్యరాజ్యసమితి సంస్థల ద్వారా జరగటం మంచిదని అభిప్రాయ పడుతున్నానని ఆయన అన్నారు. అయితే సాంకేతిక శిక్షణ మొదలైన రంగాలలో చిన్న చిన్నదేశాలు పరస్పర ప్రాతిపదికపై వ్యక్తిగత సహాయానికి పూనుకోవచ్చునని ఆయన అన్నారు.

తాడేపల్లిగూడెం - కొత్తగూడెం కొత్త రైలుమార్గం ప్రతిపాదన

భారత ప్రభుత్వం ఆమోదించినట్లు వార్త

తాడేపల్లిగూడెం, జనవరి 9:—

తాడేపల్లిగూడెంనుండి మెరక ప్రాంతాలను కలుపుతూ, కొత్తగూడెం వరకు కొత్త రైలుమార్గం వేయాలని తాడేపల్లిగూడెం రైల్వే ప్రయాణీకులసంఘం చేసిన ప్రతిపాదనను భారతప్రభుత్వం ఆమోదించినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ, రాష్ట్రప్రభుత్వం తృతీయ పంచవర్ష ప్రణాళిక తయారుచేయునప్పుడు ఈ ప్రతిపాదనను అందులో చేర్చాలని రాష్ట్రప్రభుత్వాన్ని మండలి కాంగ్రెసుసంఘం కోరింది.

స్థానికంగావున్న ఎలక్ట్రిసిటీ అసిస్టెంటు ఇంజనీరు ఆఫీసు మార్పుచేయాలనే ప్రతిపాదనపట్ల ఆందోళన చెందుతూ, ప్రముఖ వ్యాపార, పారిశ్రామిక కేంద్రం, మునిసిపాలిటీ అయిన తాడేపల్లిగూడెంనుండి మార్పుచేయరాదని, అవసరమైతే తగిన అదనపు ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇక్కడ ఇటీవల సమావేశంలో మండలి కాంగ్రెసు సంఘం తీర్మానించింది.

సమావేశానికి శ్రీ కోటే అప్పారావు అధ్యక్షత వహించారు.

యూనియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రపత్రిక పత్రికలు విజయవాడనుండి ప్రచురిస్తున్నందుకు తమ తృప్తిని తెలియజేశారు.

రేడియో

జనవరి 13 బుధవారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమవివరణ, 6—40 భక్తి రంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 పి. కుప్పుస్వామి: వయొలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 హిందూస్థానీ సంగీత పాఠం, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, స్త్రీలకు, 1—30 లయ విన్యాసం: నిలయ విద్వాంసులు, 1—50 తెలుగులో వార్తలు, 2—00 శాస్త్రీయ సంగీత్, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు 6—15 ఉర్దూలో కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఆదాన్ ప్రదాన్ మకర్ సంక్రమణ్ కా మహత్వ్ ప్రసంగం (హిందీ) 7—30 రేడియో వార్తావాహిని, 7—40 విరామ సంగీతం, 7—45 సుగమ్ సంగీత్, 8—00 మాతృదేశ సందర్శనం: రాయలసీమ రూపకము (విజయవాడనుండి రిలే), 8—50 పి. చెల్లప్ప, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 సింజమూరి వరదరాజ అయ్యంగార్, మారెళ్ళ కేశవరావు: వయొలిన్, కొలంక వెంకటరాజు: మృదంగం, ఆలంగుడి రామచంద్రన్: ఘటం, (వరంగల్‌లో ఆహ్వానితులైన ప్రేక్షకుల సమక్షమున), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయము 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 నాదస్వరం, 2—20 పి. చెల్లప్ప, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎవలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 తరంగాలు (విజయవాడ నుండి రిలే), 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయము 6—30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6—35 వాద్య సంగీతము, 6—40 భక్తి రంజని (హైదరాబాద్‌నుండిరిలే), 7—00 తెలుగులో వార్తలు, 7—15 హైదరాబాద్ ఎ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లములో వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 ప్రసార సమాప్తి, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1—30 సుగమ్ సంగీత్, 1—50 తెలుగులో వార్తలు, 3—30 వీణ: నిలయ విద్వాంసులు, 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే), 4—15 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 'స్వీయ కవిత' (మద్రాస్ నుండి రిలే), 7—45 తరంగాలు: శొప్పుల శ్రీరామశాస్త్రి, 8—00 మాతృదేశ సందర్శనం: రాయలసీమ, రూపకము రచన: వింజమూరి శివరామరావు, 8—50 శాస్త్రీయ వాద్య సంగీతం, బిస్మిల్లాఖాన్: శహనాయ్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 తరంగాలు: శొప్పుల శ్రీరామశాస్త్రి, 9—30 చిన్నమౌలా సాహెబ్: నాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయము 6—55 మంగళగానం, 7—15 తమిళములో వార్తలు, 7—30 టి. కె. రంగాచారి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—00 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, డి. కె. పట్టమ్మాళ్, శీర్కాళి గోవిందరాజన్, 2—00 తమిళమున వార్తలు, 2—10 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 వి. ఎ. మంగళగౌరి: వీణ, 8—50 వాద్య సంగీతం, ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్, 9—00 తుడిప్పాడల్ గళ్: చిదంబరం కృష్ణమూర్తి, 9—30 దరిపాటి వాద్యస్వరం రూపకము, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయము 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 వాద్య గోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, 1—00 కదంబం, 1—30 ఆంగ్లమున వార్తలు, 1—40 గీతమంజరి, 1—50 తెలుగులో వార్తలు, 3—00 విరామ సంగీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమువార్తలు, మ. 6—05 మద్రాస్ ఎవలె, 6—25 కదంబం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 బృందగానం, 7—30 స్వీయకవిత: పద్యపఠనము పింగళి గణపతిశాస్త్రి, 7—45 సంగీతమాల, 8—00 మాతృదేశ సందర్శనం: రాయలసీమ రూపకము (విజయవాడనుండిరిలే), 8—30 పొంగలో పొంగల్ తమిళ జానపద గేయాలతో కూర్చిన సంగీత రూపకం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

ఆకివీడులో గ్రంథాలయం

ఆకివీడు, జనవరి 8:—

ఆకివీడు మెహరాలిపార్కు (పాట్టి శ్రీరాములు గారి విగ్రహం) వద్ద పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ పులవర్తి వెంకటసుబ్బారావు ఇటీవల ఆకివీడు పంచాయతీ గ్రంథాలయానికి శంకుస్థాపనకు ప్రారంభోత్సవం చేశారు.

నటరాజ శేఖరుడు నియమబద్ధజీవి

నటరాజ శేఖర్ డి. వి. సుబ్బారావు అస్తమయంతో ఆంధ్ర నాటక రంగస్థలానికి సంబంధించిన ఒక సాంప్రదాయం అంతమొందిందని అంటే అతిశయోక్తి కాదేమో!

ఆంధ్ర నాటక రంగానికి వన్నెతెచ్చిన వారిలోను, ఆంధ్ర నాటక రంగస్థలాన్నలంకరించిన వారిలోను, ప్రముఖ నటశేఖరు లున్నారు. మధురగాయకులున్నారు. స్వరబ్రహ్మలు ఉన్నారు ఇంకా ఇంకా ఎన్నో విధాల పేరు పొందినవారున్నారు. కాని అన్ని లక్షణాలు ఒక్కరిలో మేళవించి, ఒక వ్యక్తిగా రూపొంది, ఏ లక్షణం ఎంతవరకు అవసరమో అంతవరకే ఉన్నవారు బహుకొద్దిమంది! ఒక డి. వి. సుబ్బారావుగారిని మినహాయిస్తే ఇంకెవరు? — అని ప్రశ్నించుకుంటే చటుక్కున మరొకపేరు స్ఫురించదేమో! ....

అవునుమరి! ఆయన ప్రతిభ అటువంటిది. ఆయన వేషం వేసుకువస్తే బాగుండేది. నోరు విప్పి ఏమాట అన్నా అది అక్కడ హాజరైన ప్రేక్షకుల గుండెలలోకి తిన్నగా పాయేది. హృదయాలను స్పందింపజేసేది. ఇక పద్యం మాట చెప్పనే అక్కర్లేదు. బహు క్లిష్టమైన సమాసాలతో ఉన్నాసరే, అన్వయకాఠిన్యం ఉన్నాసరే ఆయన చదివారంటే అందరికీ, అర్థమయి తీరవలసిందే! పద్యంలోని భావాన్ని రాగం చంపెయ్యదు. భావం స్పష్టంగా అర్థమయేందుకు సహాయపడుతుంది రాగం. పద్యానికి, దానిలోని భావానికి ఆ రాగం ఒక అంగం, ఒక అలంకారం! అంతే తనకున్న సంగీత జ్ఞానాన్నంతటినీ ప్రదర్శించి అక్కడి ఔచిత్యాన్ని పాడుచేసి పద్యభావాన్ని ఖూనీ చెయ్యలేదాయన. దేనికదే మోతాదు. ఏ విషయమేనా అంతే! మోతాదు మించటం అంటే ఆయనకు చిరాకు. అందుకే అయనంటే ప్రజకి అంత అభిమానం. ఆదరమూను.

నటన ఒక కళ. దానిని కళగానే ఉపాసించారాయన. అందుచేతనే ఆయన ఏ పాత్ర నూ చేతబట్టినా దానికి కవి వూహించిన దానికంటె పరిపూర్ణమైన రూపకల్పన చెయ్యగలిగారాయన. 'దుష్టబుద్ధి' అయినా 'హరిశ్చంద్ర' అయినా, 'బాహుకుడు' అయినా, 'కృష్ణుడు' అయినా, ఏ బాపతు పాత్రయినా సరే ఆయన చేతిలో ఒక విశిష్టమైన ప్రత్యేకతను సంపాదించుకొనవలసినదే! దుష్టులు మహా దుష్టులు. సౌమ్యులు మరీ సౌమ్యులు. రాజుల ఠీవి, దుర్మార్గుల క్రౌర్యం, ఏదైనాసరే ఆయనకు కోరినవెంటనే రావలసినదే! ఒక భావంలోంచి మరొక భావంలోకి, ఒక రసంలోంచి మరొక రసంలోకి మారాలంటే ఆయనకు పెద్ద పనికాదు. క్షణంలో చెయ్యగలరు. ఏ భావాన్నయినా సునాయాసంగా ప్రకటించగలరు. అది సుస్థిరంగా స్త్రీ ముఖస్తులపై నాటుకుపోతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయన వేసే నాటకాన్ని చూస్తున్నంతసేపు అది ఒక నాటకమని, వారంతా వేషధారులని, ఆ పాత్రధారులని, ఆ హరిశ్చంద్రుడో, ఆ దుష్టబుద్ధో, ఆ పటానో డి. వి. సుబ్బారావుగారు ధరించిన పాత్ర అని ఎన్నడూ ఎవరికీ గుర్తు రాలేదు.

ఆయన పద్యం చదివినా, — (పద్యం చదివారా, పాడారా అంటే చెప్పటం కష్టమే!)— గద్యం చెప్పినా ప్రేక్షకులంతా అలా అలా ఆయనతోపాటు వెళ్ళిపోవలసిందే! పద్యం కూడా ఆయన నోటివెంట వింటూంటే చాలా సహజంగా ఉండేది. అంతేగాని పద్యంతో ఎవరేనా మాట్లాడతారా? ఇదేమిటి? అని ఎవరికీ అనిపించేది కాదు. వచనం ఎక్కడ అఖరయింది? పద్యం ఎక్కడ ప్రారంభమయింది? — ఎవరికీ తెలియదు. పద్యంలోంచే గద్యం. గద్యంలోంచే పద్యం. అలాగని సంగీతం లేదా అంటే, ఆమాట ఎవరూ అనలేరు. చక్కటి శాస్త్రీయ సంగీతం. కర్ణాటక రాగాలు. అవసరమైనంతవరకే ఆరాగాన్ని పాడిగి అనే పద్యానికి అందం తెగలరాయన. అంతశక్తి సామర్థ్యంతో విర్వహించా రాయన పాత్రల నన్నిటినీ.

వచనం ఏ శ్రుతిలో, ఏ స్థాయిలో ఆపితే దాని తరువాత వచ్చే పద్యం కూడా అదే శ్రుతిలో, అదే స్థాయిలో అందుకోవాలనేది ఆయన మతం. అలా అందుకోవటం ఆయన ప్రత్యేక లక్షణం. అందుకే ఆయన పద్యానికి అంత సొగసు అంత స్వాభావికత. అంత రమణీయత. వచనం ఒకలాగ అని, వెంటనే వచ్చే పద్యాన్ని మరి కట్టుకుని ఆ గొంతుకకు జోడిగా సరిపడని ఏ 4½ మీద 6½ మీద అనవలసి మనం ఆ నటుడుపడే శ్రమనిచూసి జాలిపడగలమేగాని ఆ సన్నివేశాన్ని చూసి ఆనందించలేం గదా? ... శ్రీ సుబ్బారావువల్ల అటువంటి అవస్థ ఎన్నడూ కలుగలేదెవరికీ. ఆయన ఏభావాన్ని ఎలా పలికించాలంటే ఆ భావాన్ని అలాగే పలికించగలిగే వారు — పద్యంలోనైనా, గద్యంలోనైనాసరే!

ఆయనకున్న ప్రతిభలో లక్షలకి లక్షలు ఆర్జించినవాడు నాయన. ఇంకా కీర్తి ప్రతిష్ఠలను గడించి ఉండును — ఒక్క విషయం వదిలిపెడితే ... అదే ఆయనకు సమష్టి కృషిమీదగల విశ్వాసం. నాటకం ఏ ఒక్కడో ఘనంగా నటించినంత మాత్రాన రక్తికట్టదని గ్రహించారాయన. కనుకనే స్వంతంగా ఒక నాటక సమాజాన్ని స్థాపించి, నటులని చేరదీసి, పాత్రలను కేటాయించి, వారిచేత అనుదినము కృషి చేయించి మరీ ప్రదర్శన లిచ్చేవారు. ఒక వూరునుంచి కృష్ణుడు. మరొక వూరు నుంచి దుర్యోధనుడు, ఇంకొక వూరునుంచి ధర్మరాజు.... ఇలాగ వచ్చే కిరాయి నాటకాలవాళాకు అసందర్భాలు, అవలక్షణాలు ఆయన నాటకాల కెన్నడూ పట్టలేదు. ఏ నాటకమాడినా తనకు తృప్తి కలిగేవరకూ తరిఫీదు నివ్వవలసిందే! ఎక్కడ నాటకం వేసినా తన సమాజం అంతా వెళ్ళి ఆడవలసిందే! అవసరార్థం అరువు తెచ్చుకున్న నటులతో నాటకం ఆయన వెయ్యలేదు. క్రమశిక్షణ, సమష్టి కృషి నాటక ప్రదర్శనకి ఎంత అవసరమో గ్రహించి, రూపొందించినవారు ఆయన. కనుకనే ఆయన నాటకాలలో చిన్న పాత్రయినా పెద్ద పాత్రయినా ఒకరకమైన సౌష్ఠవం చూపించగలిగేవారు! అందరి నటనకు, ప్రతి చిన్న విషయానికి ఆయన అజమాయిషి, ఆయన తరిఫీదు ఉండి ఉండాలి. అన్ని సంవత్సరాలు, అన్ని కట్టు దిట్టాలతో సమాజాన్ని నడిపించి నాటక ప్రదర్శన లిచ్చి నాటక ప్రదర్శనకి ఒక ఒరవడి పెట్టారాయన.

సమాజాన్ని విడిచిపెట్టి కిరాయికి వెడితే ఆయనకూడా ఇంకా గొప్పవారయేవారే! .... కాని ఆయన అలా చెయ్యలేదు. వ్యక్తిత్వాన్ని కూడా వదులుకుని కళకోసం కృషిచేసిన మహానటుడు ఆయనొక్కడే! అయినంతట తాముగా గొప్పనటు లన్నారేగాని, ఈ విధమైన ఘనత వారి కొక్కరికే దక్కింది. అందుకనే వారి అస్తమయంతో ఒక సాంప్రదాయం అంతరించిందన్నాను.

ఇదంతా వారి నాటకాలు చూసి, పెద్దలు చెప్పగా విని గ్రహించినదేగాని, వారితోటి పరిచయం ఉండి వ్రాసినది కాదు. వారి పరిచయ భాగ్యం కలవారింకా ఎక్కువగా చెప్పగలరు — వారిని గురించి.

గొప్ప నటుడు, గాయకుడు, నాటక రంగం మీద పద్యపఠనకు ఒరవడి పెట్టినవాడు, తనతో పాటు తన సమాజాన్ని, అందలి నటులని పైకి తెచ్చి అపూర్వమైన కళోపాసన చేసిన కళాజీవి, తనకు తానై ఏర్పరచుకొన్న నియమములను ఎన్నడూ దాటిఎరుగని నియమబద్ధజీవి, అయిన నటరాజశేఖరులు శ్రీయుత దేవరకొండ వెంకట సుబ్బారావుగారి అస్తమయం ఆంధ్ర నాటక రంగస్థలంమీదనుంచి ఒక ధ్రువతారను మరుగు పరచినది. "వారి ఆత్మకు శాంతి కలుగుగాక!" యని ప్రార్థించుటకన్న ఎవరు మాత్ర మేమి చేయగలరు? ....

శ్రీ మదిర భానుమూర్తి

కళాప్రియులకు పిడుగులాంటి వార్త

అంగలూరు, జనవరి 8—

గత రాత్రి నూజువీడుకు "చిట్లు మున్నవికాబోలు చితులలోన కాల్చబడెడు శవాల కంకాళమితి" అంటూ కూనిరాగం తీస్తూండగా ప్రక్కనేవున్న మిత్రుడు నన్నాపి "మీకో దుర్వార్త చెపుతున్నా" నన్నాడు. "ఏమది?" అని అడగ్గా, "డి. వి. సుబ్బారావుగారు పోయారట" అన్నాడు. నిజంగా యిది నాకేకాదు, కళాభిమానులకీ, ప్రేక్షకలోకానికి చాల బాధాకరమైన విషయం. సాధారణంగా కళాకారుల వ్యక్తిగత జీవితాల్లో కనిపించే అరాచక ధోరణి శ్రీ కులుసుబ్బారావు అతీతంగా జీవించారు. ఆంధ్రావనిలో సుస్థిరమైన నాట్యమండలిని అది మొదలు తుదివరకు నిర్వహించిన ఖ్యాతి ఆయనకే దక్కింది. నిజాయితీ, క్రమశిక్షణ, సతతసాధన ఆయనకు వెన్నతో పెట్టిన విద్యలు. "హరిశ్చంద్ర, బాహుకుడు, వింధ్యరాజు, విశ్వపతి, దుష్టబుద్ధి, శ్రీకృష్ణుడు"—ఒకటేమిటి ఆయన ఏ పాత్ర ధరించినా దానికి నవజీవం పోసేవారు. పద్యపఠనంలో ఆయనకొక ప్రత్యేకత వుండేది. ఇటీవల ఆకివీడులో "సత్యహరిశ్చంద్ర" నాటక ప్రదర్శన సందర్భంలో జరిగిన సన్మానానికి జవాబు చెబుతూ "నేను పద్యాలు అంటాను. పాడను." అన్నారు శ్రీ సుబ్బారావుగారు. కళారంగానికి ఆయన అమూల్యానుభవాలు ఎంతోఅవసరమైయుండగా ఆయన మరి లేకపోవటం దురదృష్టకరం. ఆయన పరివారానికి మా హృదయపూర్వకమగు సానుభూతిని అందజేస్తున్నామని కొడాలి ఉమామహేశ్వరరావు వ్రాస్తున్నారు.

గుట్టుగా, బెట్టుగా కాలంగడిపిన దిట్ట

తెనాలి, జనవరి 8:—

శ్రీ పులిపాటి వెంకటేశ్వర్లు ఇలా వ్రాస్తున్నారు: శ్రీ డి. వి. సుబ్బారావు స్థలం బందరు దగ్గర గూడూరు. కొలదిగా ఘోషాభాషలో ప్రవేశమున్నది. బాల్యంలో చిన్నవేషంవేసి, తరువాత స్త్రీవేషధారులు వేసి, ఆటుపిమ్మట రాజవేషాలు ధరించారు. బందరులోనే కాపురం, స్వగృహం సుమారు ముప్పదిసంవత్సరాలు పైగా ఇండియన్ డ్రమెటిక్ నాటక సంఘం దిగ్విజయంగా నడిపారు. పాండవవిజయంలో కృష్ణుడు, హరిశ్చంద్రుడు, బాహుకుడు, పటాన్, దుష్టబుద్ధి, వింధ్యరాణి, వారాజ నాటకాలలో గూడ నటించి, సాటిలేని మేటి కీర్తిగాంచారు. పూర్వం హరిశ్చంద్రుడు వేసి పోటిలో గెలుపొందారు. గుట్టుగా, బెట్టుగా, గౌరవంగా కాలం గడిపారు. అప్పటప్పట నటలోక సభలో, సమావేశాలలో పాల్గొన్నారు. అనేకమైన బహుమతులు పొందారు. ఇట్టి ప్రముఖ నటశేఖరుడు హఠాత్తుగా ఈ లోకం విడిచిరని వినగానే గుండె గుభేలుమన్నది. వీరి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆత్మకు శాంతి పరమేశ్వరుని ప్రార్థిస్తూ, తెనాలి నటబృందం కృతజ్ఞతను వెల్లడిచేస్తున్నది.

అమాదిరి హరిశ్చంద్రుని ఇకచూడలేం

విజయవాడ, జనవరి 8:—

సుప్రసిద్ధ రంగస్థల నట శేఖరుడు శ్రీ డి. వి. సుబ్బారావు కాలధర్మంచెందిరని విని ఎంతో విచారిస్తున్నాం. వీరు అకుంఠిత దీక్షతో ముప్పది సంవత్సరాలు నాటక కళాభిజ్ఞానాన్ని ఆంధ్రదేశం నలుమూలలా వెదజల్లారు. శ్రీ సుబ్బారావు హరిశ్చంద్ర, చిత్రనళీయం, నారాజ, వింధ్యరాణి మున్నగు నాటకములలో చూపిన నటన, పద్యాన్ని చదవడంలో గల ప్రజ్ఞ ఇప్పటివరకు ఎవరికీ సాధ్యపడలేదంటే అతిశయోక్తి కాజాలదు. మళ్లా అమాదిరి హరిశ్చంద్రుని, బాహుకుణ్ణి చూస్తామా అనిపిస్తుంది. వీరి ఆత్మకిదే మా శ్రద్ధాంజలి అని శ్రీ రవీంద్ర నాట్యమండలి ఆర్గనైజర్ శ్రీ జి. సంజీవరావు వ్రాస్తున్నారు.

మరపురాని నటుడు

విజయవాడ, జనవరి 9:—

ఆంధ్ర నాటక రంగంలో ప్రేళ్ళపై — లెక్కింపవలసిన నటశేఖరులలో 'నటరాజశేఖర' శ్రీయుత డి. వి. సుబ్బారావు గారు మరణించటం నాటక రంగానికి గల ప్రమాణయుతమైన శక్తి కొంత తగ్గినది అనటం అతిశయోక్తి గాదని శ్రీ ఉప్పులూరి రాజారావు వ్రాస్తున్నారు. వారు జీవితాంతం వరకు యితర సమాజాల జోలికిపోక వారి స్వంత సమాజం ద్వారా ఉత్తమ కళారాధన చేసి మంచి నటులను తయారు చేశారు. వారిని దేశం మరువజాలదు. వారిఆత్మకు పరమేశ్వరుడు శాంతి ప్రసాదించు గాక! మా నివాళులు ...

భారత కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా జనవరి 5న ఢిల్లీలో కార్మిక స్థాయీసంఘ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం.

తెలుగునాడు

తణుకు

తణుకు ఆదర్శ సేవాసమితి ఆధ్వర్యాన స్త్రీల కార్యక్రమ విభాగంగా ఒక రిక్రియేషన్ క్లబ్ స్త్రీలకు ప్రత్యేకించి నెలకొల్పారు. పాలకవర్గంలో కె. వాణీసుందరి అధ్యక్షురాలుగను, కె. మల్లికాంబ, డి. ఇందిరా దేవి, ఉపాధ్యక్షులుగను, డి. రాధ కార్యదర్శిగాను, ఎస్. రుక్మిణి, కె. జానకి, ఎస్. సరస్వతి లు సహాయ కార్యదర్శులుగను ఎన్నుకోబడ్డారు. స్త్రీలకు కుట్టు మిషను, హిందీ తరగతుల నడుపుటకును ప్రతి ఆదివారం సమావేశాలు జరిపి అనేక సాంఘిక, వైజ్ఞానిక విషయాలపై ఉపన్యాసాలు ఏర్పాటు చేయుటకు తీర్మానించారు. శ్రీమతి డి. రాధ అభివందనా లర్పించింది.

* * *

తణుకులోని పారిశ్రామిక ప్రాంతంలో, శ్రీ వెంకటేశ్వర కాండసారి ఫ్యాక్టరీకి ఇటీవల శ్రీ చిటూరి చంద్రయ్య ప్రారంభోత్సవంజేశారు. పిడప కృష్ణారావుగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు పై ఫ్యాక్టరీలో రోజుకి 50 నుండి 75 టన్నుల చెరకును వాడగలదని సుమారు రు ఒక లక్ష ఎనభై వేలు ఖర్చుతో నిర్మించారని చెప్పారు. తణుకు తాలూకాలో 6, 7 ప్రాంతాలలో కందసారి షుగర్ మిల్లుల నిర్మాణానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. అందులో ప్రథమంగా తణుకులో ప్రారంభమయింది. చిట్టూరి వెంకటేశ్వరరావుగారు, వాటాదార్ల తరపున వచ్చిన అతిథులకు అల్పాహారవిందు గావించారు.

ధవళేశ్వరం

ధవళేశ్వరం డ్రైడాక్కు వద్ద జాతీయ పి. డబ్ల్యు. డి. కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ కె. రామారావు అధ్యక్షతను జరిగింది. కీ. శే. శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి మృతికి సంతాపాన్ని తెలియజేశారు. సభా ప్రారంభంలో కార్మికులంతా, మౌనం పాటించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాలాటి అప్పారావు, శ్రీ రావిపాటి సూర్యనారాయణ, శ్రీ తలారి నారాయణ మున్నగు కార్మికులు ఉపన్యసించారు.

పి. డబ్ల్యు. డి. వర్కుషాపు కార్మికులకు ప్రభుత్వ రంగంలోని వివిధ డిపార్టుమెంటుల పరిశ్రమల కార్మికుల తరగతుల విభజన, వైయిటేజ్ నిర్ణయించుటలో రాష్ట్ర ప్రభుత్వం జరుపుతూన్న విలంబన పట్ల తీవ్ర అసమ్మతి ప్రకటించారు. ప్రభుత్వ రంగంలోని కార్మికులలో పెద్దు పెరుగుతూన్న అసంతృప్తి పరిణామాలకు దారి తీయకుండా కేటగిరైజేషన్ వైయిటేజిలను గూర్చి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పెదముత్తేవి

కృష్ణా జిల్లా పెదముత్తేవి గ్రామంలోని, శ్రీ లక్ష్మీపతిస్వామి దేవస్థానం ఆధ్వర్యాన మైసూరు రాష్ట్రంలోని శివగంగ పీఠాధిపతి శ్రీ పరమహంస సుబ్రహ్మణ్య భారతీస్వామి ఉపనిషత్తుల మీద వేదాంతోపన్యాసాల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు విజ్ఞాన పరిషత్తు అధ్యక్షతన శ్రీ ముక్తేవి శ్రీరంగాచార్యులు అధ్యక్షత వహించారు. దేవస్థానం ట్రస్టీ శ్రీ నర్రా వెంకటరత్నం అభివందనాలతో కార్యక్రమాలు ముగిసాయి.

పేటేరు

పంచాయతీ బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం జరిగినది. ఇందుకు ఆహ్వానించిన అధికార, అనధికార ప్రముఖులకు బోర్డు అధ్యక్షుడు శ్రీ గుద్దంటి యతిరాజులు అల్పాహార విందు గావించారు. అనంతరం మాజీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉన్నవ చింతయ్య పంచాయతీ పరిపాలనలో ఇప్పుడు గల అధికారాలను ప్రజల సహకారంతో ప్రజలకు వినియోగించుటకు గల మార్గాలను వివరించారు.

నెల్లూరు

శ్రీ మదన మోహన మాలవీయ సాహిత్య మండలి ఆధ్వర్యం క్రింద ఇటీవల యిక్కడ మాలవీయ జయంతి జరుపబడినది. సభకు శ్రీ యం. యస్. రాఘవన్ గారు అధ్యక్షత వహించారు. శ్రీ ఒట్టేటి విశ్వనాథరావుగారు మాలవీయ పండితేశమునుగూర్చి ఉపన్యసించారు. ఆస్థాన కవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు యీ సందర్భాన మండలి తృతీయవార్షిక సంచికను విడుదలచేస్తూ, సభ్యుల సాహిత్యకృషిని కొనియాడారు. ముందుముందు సాహిత్యరంగంలో యీ మండలి ఉత్తమసేవ చేయవలెనని ఆశీర్వదించారు. కార్యదర్శి శ్రీ పి. వి. రామనేంద్ర రావు వందనసమర్పణతో కార్యక్రమము ముగిసినది.

రాజమండ్రి

రామచంద్రపురం తాలూకా వెలగతోడు గ్రామంలో రాజమండ్రి శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం శ్రీ శివగిరి కృష్ణయ్యస్వామి అధ్యక్షతను బహిరంగ సభ జరిపారు. జీవకారుణ్యసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కనకం అప్పలస్వామి జీవకారుణ్య సంఘం చేస్తున్న బహుముఖ ప్రజాసేవను వివరించారు.

గోవధను వెంటనే నిషేధించాలని, జంతు పక్షి బలిని వెంటనే నిషేధించాలని శ్రీ కనకం అప్పల స్వామి ప్రవేశపెట్టిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

దొడ్డిపట్ల

నర్సాపురం బ్లాక్ ఆధ్వర్యాన దొడ్డిపట్ల గ్రామంలో నర్సాపురం బ్లాక్ పంచాయితీ అధ్యక్షుల సమావేశం — శ్రీ చేగొండి సత్యనారాయణ మూర్తి గారు పంచాయితీబోర్డు ఆఫీసులో ఏర్పాటుచేశారు. శ్రీ బి. వీరాస్వామి (బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు) సమావేశమైన పంచాయితీ అధ్యక్షులకు—గ్రామస్తులకు జాతీయ విస్తరణ సమాజ వికాస కార్యక్రమములను గురించి విపులముగా తెలియపర్చారు. శ్రీ యమ్. వి. సూర్యారావు (వ్యవసాయ శాఖవిస్తరణాధికారి) బ్లాక్‌లో జరుగవలసిన కార్యక్రమాన్ని గురించి చర్చించారు. శ్రీ చేగొండి సత్యనారాయణ మూర్తి సమావేశములో పాల్గొన్నవారందరికీ ధన్యవాదాలు చెప్పి తేనీటివిందు ఏర్పాటుచేశారు.

పై సమావేశానికి యలమంచిలి గ్రామ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ తాళ్ళూరి కుమారస్వామి అధ్యక్షత వహించారు.

భద్రాచలం

మన్య ప్రాంతమగు వెంకటాపురంసమీప ఆడవులనందు కిశోరవీరనాయకుల శిక్షణకేంద్రం నెలకొల్పి అందు 20 మంది ఉపాధ్యాయులకు, 5 గురు ఉపాధ్యాయినులకు శిక్షణనిచ్చారు.

ఈ కేంద్రమును శ్రీ సి. కె. సిద్ధాంతి, శ్రీ టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి నిర్వహించారు. జిల్లా కిశోరనాయకుడు శ్రీ కె. శ్రీనివాసరావు శిబిరమునునిర్వహించుటలో తోడ్పడ్డారు.

పామర్రు

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున అభినవ తిక్కన శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారి జన్మదినోత్సవము జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులుగారు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, వాగంటి శరభయ్య, తుర్లపాటి తిరుమలరావు గార్లు శ్రీ సీతారామమూర్తి చౌదరిగారు చేయుచున్న భాషాసేవనుగురించి ప్రసంగించారు.

ఆదోని

భారతీయ కుష్ఠు నివారణ సంఘపు స్థానిక సంస్థకు కుష్ఠ నివారణవారాన్ని టౌను హాలులో మునిసిపల్ ఇంజనీయర్ శ్రీ సుబ్బారావు అధ్యక్షతను జరిపారు.

సభలో డాక్టరు మహాలి ఈరన్న, మునిసిపల్ కమీషనరు శ్రీ నరసింహమూర్తి మాట్లాడారు. మునిసిపల్ మేనేజరు శ్రీ నరసింహారావు వందనసమర్పణలతో సభ ముగిసింది.

* * *

స్థానిక క్లాసు 4 పోస్టల్ పుద్యోగుల యూనియన్ ఇటీవల కేంద్రప్రభుత్వం నియమించిన పే కమిషన్ యొక్క సూచనలు సమంజసంగా లేవని తీర్మానించారు.

సభకు శ్రీ హెచ్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పే స్కేళ్ళు క్లాసు 4 ఉద్యోగులకు రు. 75— 2— 95—3—115 వుండాలని తీర్మానించారు.

వేటపాలెం

వేటపాలెం లలితకళాసమితి సర్వసభ్య సమావేశం శ్రీ నాసిక మల్లికార్జునరావు అధ్యక్షతన స్థానిక అఫీషియల్ క్లబ్ ఆవరణలో జరిగినది. ఈ క్రిందివారిని కార్యనిర్వాహకపు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు, కోశాధికారి: — శ్రీ నాసిక మల్లికార్జునరావు, ఉపాధ్యక్షుడు:— శ్రీ కొమ్మి సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి: శ్రీ లొల్లా శ్రీరామమూర్తి, సంయుక్త కార్యదర్శి శ్రీ పి. వి. రెడ్డి, కార్యవర్గ సభ్యులు :— విద్వాన్ నందుల శేషగిరిశర్మ, బండా వీరయ్య, బొడ్డు చెంచునాథం, చల్లా బసవయ్య, చిన్ని శంకరయ్య గార్లు.

విజయవాడ

శ్రీ పొట్టి శ్రీరాములు యువజన కాంగ్రెసు గ్రంథాలయ స్థాపకుడు శ్రీ బుద్ధా రాములుకు గ్రంథాలయ కమిటీ సభ్యులందరూ వారిమృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

కృష్ణారావుపాలెం

విన్నప్పపేట బ్లాకునందలి కృష్ణారావుపాలెం గ్రామమునందు గ్రామసహాయకుల శిబిరము నడుప బడినది. బ్లాకు పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ ఆర్. వి. ఎస్. కృష్ణారావు గారు జాతీయ పతాకమును ఎగురవేసిరి.

శ్రీ పి. వెంకటేశ్వరరావుగారు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, తదితర పుద్యోగులు వ్యవసాయము, పశుసంపద, సహకారము, సీటి పారుదలను గురించి మాట్లాడిరి.

కృష్ణారావుపాలెం ప్రెసిడెంటు శ్రీ పాలా పుల్లారెడ్డిగారు ఈ శిబిరము జయప్రదముగా జరుగుటల్లు అన్ని విధముల సహాయముచేసిరి. ఎన్.ఇ.ఎ. శ్రీ పి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేసిరి. జాతీయ గీతముతో శిబిరము ముగిసింది.

మదనపల్లె

మదనపల్లె లారీ బస్సు కార్మికుల యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య అధ్యక్షత క్రింద జరిగింది. సభలో మదనపల్లె మోటారు కార్మికుల యూనియన్ పేరును లారీ బస్సు కార్మికుల యూనియన్‌గా మార్పు చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు. 1960 సం:నకు ఈ క్రిందివారిని ఎన్నుకున్నారు. శ్రీ ఎస్. రాధాకృష్ణయ్య గారిని అధ్యక్షులు

గుంటూరు జిల్లా గ్రామోద్యోగులు

జిల్లాసంఘకార్యదర్శి సూచన

వినుకొండ, జనవరి 8 :—

గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరావు ఇలా వ్రాస్తున్నారు.

"చిన్న తరగతి ఉద్యోగులకు మొదట కల్పించిన రు 6 కరువుభత్యమైనా గ్రామోద్యోగులకు నౌకర్లకు కూడా వర్తింపజేయ వలసినదని ప్రభుత్వానికి ఎన్ని పర్యాయాలు తెలుపుకున్నా నిర్లక్ష్యంతో మా విన్నపాలు ఆలకించక జాప్యంచేసింది, పరిస్థితులలో ఆహారధాన్యాల ధరలు, అధికంగా పెరిగినవి. సర్కారు పనులు ఏతోజికాతోజ భారమై బాధ్యతలు పెరిగినవి. ప్రభుత్వం, యిస్తున్న ప్రస్తుత వేతనం ఒకపూట జీవనో పాధికిగూడాచాలదు. సరిగా విధులు నిర్వర్తించుట సాధ్యంకాదని యెంచి ప్రభుత్వం పనులు, ప్రజల పనులు కుంటు పడకుండా ఉండ గలందులకుగాను గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం 1—1—1960 తేదీలగాయతు 30—4—60 వరకు 4 మాసాలు మూకవుమ్మడి సెలవులు పెట్టాలని తీర్మానించింది. ఆ తీర్మానం మేరకు వివిధ తాలూకా సంఘ కార్యాలయాలకు 1246 సెలవు దరఖాస్తులు చేరినట్లు తెలియవచ్చింది. తాలూకా సంఘ కార్యదర్శులు ఫిర్కాలవారిగా విభజించి వివరాలు స్థానిక తాసిల్దార్లకు అందజేయాలి. 17—1—60 న గుంటూరులో జరుగు జిల్లా సర్వసభ్య సమావేశం వీగతా సెలవు దరఖాస్తులు సభ్యులెల్లరు ఆయాతాలూకా సంఘ కార్యాలయాలకు అందజేయ వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుకి గాంధీ స్మారకనిధి సహాయం

నటుమట, జనవరి 9—

గాంధీ స్మారక నిధి కేంద్ర అధ్యక్షుడు, శ్రీ ఆర్. ఆర్ దివాకరు ఆంధ్రశాఖ అధ్యక్షుడు డాక్టరు ఎం.వి. కృష్ణారావు గారికి జాబు వ్రాస్తూ ప్రముఖ దేశభక్తుడు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాధ్యక్షుడు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుకి వారి స్వంత ఖర్చుల నిమిత్తం రు. 100 — వంతున నెలవుటకు ఏర్పాటు చేసినట్లు తెలిపినట్లు శ్రీ కృష్ణారావు శ్రీ హరిసర్వోత్తమరావుకి జాబు వ్రాశారని శ్రీ పొత్తూరి నాగభూషణం తెలియ జేస్తున్నారు.

గారు శ్రీ నారప్ప గారిని ఉపాధ్యక్షులుగాను, శ్రీ డి.వై. శామ్యూల్ గారిని కార్యదర్శిగాను, శ్రీయుతులు ఎస్. మస్తాన్ సాహెబ్, ఎస్. మహబూబ్ సాహెబ్, ఫి. రామయ్య, బి. రామయ్య, వెంకట రమణ (మెకానిక్ బ్రహ్మం — సయ్యద్ అమీరు—కె. రాంజీరావు) మొహిదీన్ కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకున్నారు.

కమలాపురం

కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ తాలూకాలోని కమలాపురం హైస్కూలులో విద్యార్థి సమితి ఎన్నికలు జరిగినవి. అధ్యక్షుడుగా ఎస్. వెంకటనారాయణ 28 వోట్లతో గెలిచాడు. కార్యదర్శిగా వి. రాజమౌళి 16 వోట్లతో గెలిచారు. సహాయ కార్యదర్శిగా ఎస్. నర్సింగరావు ఎన్నికయ్యారు.

యండగండి

తూ. గో. జిల్లా రామచంద్రపురం తాలూకా, యండగండి గ్రామంలో కాకినాడ పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆచంట సూర్యారావు నూతనంగా బ్రాంచి పోస్టాఫీసును తెరిచారు. సదరు బ్రాంచిలో వాకతిప్ప గ్రామశివారు నాగులచెర్వు చేర్చారు.

వేజెండ్ల

విశ్వభారతి గ్రంథాలయ వార్షికోత్సవసందర్భంగా ఆవరణంలో పతాకావిష్కరణ శ్రీ చల్లా వీరారెడ్డి గారు (పంచాయితీ బోర్డు అధ్యక్షుడు) జరిపారు. సరస్వతీ పూజ జరిగింది. శ్రీ మువ్వానేని చిన రంగయ్యగారు అధ్యక్షత వహించారు.

అమరేంద్రగారు సభను ప్రారంభించారు. హిందీసాహిత్యరత్న శివరామ్‌గారు, వెంకటాచార్యులు గారు మాట్లాడారు.

కార్యదర్శి శ్రీ మునగా సత్యనారాయణ నివేదిక సమర్పించారు.

శ్రీసూర్యనారాయణ గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

గ్రంథాలయము సభ్యులు 'ఏకాభిప్రాయము' నాటిక 'దొంగవీరుడు'—నాటకము ప్రదర్శించారు.

తాడువాయి

గాంధిమహాత్ముని ముఖ్య అనుచరుడు జె. సి. కుమారప్పగారి 69వ జన్మదిన సందర్భంగా శ్రీ పెద్దాడ రామచంద్రరావు గారి సమక్షమందు గాంధీ గ్రామసేవా కేంద్రం తాడువాయి (ప. గో. జిల్లా) యందు ఆశ్రమవాసులు, యితరులు కలిసి వారి ఆరోగ్యానికి ప్రార్థనలు జరిపారు.

గన్నవరం

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా రజకజన సేవా సంఘం సమావేశమై యీదిగువవారిని కార్యనిర్వాహక సభ్యులుగా యెన్నుకున్నారు. పోలుకొండ రాఘవులుగారు ప్రెసిడెంటు, చిక్కావరపు వీరాస్వామిగారు వైస్ ప్రెసిడెంటు, మల్లంపల్లి సోమయ్యగారు జనరల్ సెక్రటరీ, పోతార్లంక నాగభూషణంగారు సెక్రటరీ, పల్లూరి రాఘవులుగారు కాషియర్.

శ్రీ సంజీవయ్య ఎన్నిక దూరదృష్టికినిదర్శనం

శ్రీ అమృతరావు ప్రస్తుతి

నర్సరావుపేట, జనవరి 9 :—

గాంధిమిషన్ కార్యకర్తల సమావేశం జరిగిన సందర్భంలో ఆంధ్రముఖ్యమంత్రి పదవిని శ్రీ సంజీవరెడ్డి, ఒక హరిజన ప్రముఖునికిచ్చి గౌరవించడం, మహాత్మగాంధి ఆశయాన్ని మాటలతోగాక చేతలతో చూపించారని, వారి దూరదృష్టి కొనియాడ దగినదని గాంధిమిషన్ అధ్యక్షుడు శ్రీ తమనంపల్లి అమృతరావు శ్రీ సంజీవరెడ్డిగారిని, కాంగ్రెసు శాసనసభ్యులను కొనియాడుతూ దేశంలో హరిజనులను కాంగ్రెసు ఏవిధంగా గౌరవిస్తున్నదో యిది ఒకగొప్ప నిదర్శన మన్నారు.

గాంధిమహాత్ముని ఆశయసిద్ధాంతాలను ప్రచారం చేయుటకు కార్యకర్తలను సేకరించు సందర్భంలో అమృతరావుగారు నర్సరావుపేట వచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి చేసిన నిర్ణయం యావదాంధ్రదేశ ప్రజలను ఆశ్చర్యచకితులనుగా జేసింది. శ్రీ సంజీవయ్యని తమ వారసులుగా ప్రకటిస్తారని యెవరుకూడా తలంచనైనా తలంచలేదు. ఆంధ్రప్రభ చూడగానే ఈ తొలివార్త ప్రతివారిని ఆశ్చర్యంలో ముంచెత్తివేసినది. కాంగ్రెసు అధినేతగా వెళ్లుతున్న శ్రీ సంజీవరెడ్డి ఈ నిర్ణయాన్ని యెంతో దూరదృష్టితో చేయడం, వారి ఆదేశాన్ని కాంగ్రెసు శాసనసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం, కాంగ్రెసు భవిష్యత్తుకు నాంది, అని అమృతరావు గారు అన్నారు.

గంటికొండ ప్రాజెక్టు అవసరం

విజయనగరం, జనవరి 8 :—

శాసన సభ్యుడు శ్రీ జి. సూర్యనారాయణ గారు ఇలా వ్రాస్తున్నారు :

"విశాఖ జిల్లా శృంగవరపుకోట తాలూకాలో గంటికొండ ప్రాజెక్టు కట్టినయెడల, శృంగవరపుకోట, కొండవరం, విజయనగరం, భీమునిపట్నం తాలూకాలకు నీరు సరఫరా అవుతుంది. దీనివలన కొన్నివేల ఎకరాలలో పంట పండి యీ జిల్లాలో ఆహార ధాన్యాలు పండి ప్రజలు కష్టాలు తొలగించుకొనుటకు, వీలుగా ఉంటుంది. ఈ ప్రాజెక్టు గురించి శాసన సభలోను, జిల్లా ప్లానింగ్ కమిటీలోను, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమైనది. ఇంతవరకు ఏవిధమైన, చర్యలు తీసుకోలేదు. ఈ ప్రాజెక్టు కట్టిన యెడల ప్రభుత్వంకి ఎక్కువ ఆదాయం వస్తుంది. వెంటనే ప్రభుత్వం శ్రద్ధతీసుకొని, పరిశీలించి మూడవ పంచవర్ష ప్రణాళికలో, యీ ప్రాజెక్టు కట్టి, విశాఖజిల్లాకు నీరుసరఫరా చేసి, జిల్లా ఆహార కొరతని తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

జనగామ హిందీ ప్రేమీమండలి

జనగామ, జనవరి 9 :—

జనగామ హిందీ ప్రేమీ మండలి సర్వసభ్య సమావేశం శ్రీ రాగి నర్సింహులు అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి నివేదిక, ఆడిట్ రిపోర్టు, 1959సం: ఆదాయ—వ్యయాలు, 1960సం: ఆదాయ—వ్యయ అంచనాలు నియమావళి సవరణలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ క్రింది సభ్యులతో నూతన కార్య నిర్వాహక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు:— శ్రీ రాగి నర్సింహులుగారు, ఉపాధ్యక్షులు:— శ్రీ హర్కారె వెంకట వాసరావుగారు, శ్రీ పెద్ది నారాయణగారు, శ్రీ వి. నరహరి స్వామి గారు. కార్యదర్శులు:— శ్రీ గౌరిపెద్ది రామకృష్ణారావుగారు, శ్రీ కాచం శివయ్య గారు, శ్రీ కె. కాశిరెడ్డిగారు. కోశాధిపతి:— శ్రీ చందా యాదగిరిగారు, సభ్యులు:— శ్రీ జె. సత్తయ్య, శ్రీ సి. హనుమంతరావు, శ్రీ కె. కుమారస్వామి, ఎమ్. లక్ష్మీనారాయణ, శ్రీ ఎం. నర్సింహులు, శ్రీ చిట్టిమళ్ల శంకరయ్య, శ్రీ సయ్యద్ అన్వారుల్లా, శ్రీ కె. నాగభూషణం, శ్రీ జి. సౌభాగ్యమ్మ, శ్రీ డా: ఎస్. ఎక్. రామారావు, శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ డి. ఎన్. రావు, శ్రీ పి. వి. రత్నం గారలు.

ఈ క్రింది సభ్యులు దక్షిణ భారతహిందీ ప్రచారసభకు ప్రతినిధులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ ఎమ్. లక్ష్మీనారాయణ, శ్రీ కె. కుమారస్వామి. శ్రీ వి. నరహరి స్వామి, శ్రీ పి. వెంకటరత్నం, శ్రీ కాచం శివయ్య, శ్రీ గౌరిపెద్ది రామకృష్ణారావు, శ్రీ డి. లక్ష్మీ నారాయణ, శ్రీ కె. నాగభూషణం, శ్రీ వి. లక్ష్మణాచారి, శ్రీ పస్నీరు సోమయ్య గారలు.

మండలి కార్యదర్శి రామకృష్ణారావు గారి కృతజ్ఞతాభివందనలతో సభముగిసింది.

ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజ స్వర్ణోత్సవాలు

శ్రీ ధర్మవరి కృష్ణమూర్తి

ప్రస్తుతం ప్రకాశించు క్రైస్తవ బరంపుర ఆంధ్రుల్లో సాంస్కృతిక పోషణ నాంత తగ్గలేదని యీటీవల జరిగిన ఆంధ్రభాషాభి వర్ధనీ సమాజ స్వర్ణోత్సవాలు చాటినవి. ఆంధ్రభాషాభి వర్ధనీ సమాజం ప్రాచీనసంస్థల్లో ఒకటి. భారతదేశ చరిత్రలో జరిగిన ప్రధాన ఘట్టాలలో దీనికి ప్రాముఖ్యంవుంది. అన్ని విధాలైన ఉద్యమాలకు ఆలవాలమై అభివృద్ధి అవుతున్న పెద్ద సంస్థయిది. రాజకీయ—సాంఘిక—సాహిత్య మహోద్యమాలతో యీ సంస్థ అత్యంత ప్రధానపాత్ర వహిస్తూ, యింతవరకు వస్తున్నది. ఆంధ్రదేశ మందేకాక, వంగదేశంవంటి యితర రాష్ట్రాలలో ఆవిర్భవించిన ప్రతి ఉద్యమానికి యీ సంస్థ స్వాగతమిచ్చి పోషించినదనుట కెట్టి సందేహంలేదు. అర్ధశతాబ్దం యెన్నోఆటంకాల నెదుర్కొని అందరి ఆదరాభిమానాలను చూరగొని యీనాడు మహాసంస్థగా వెలసిన యీ సంస్థ స్వర్ణోత్సవాలు బహుజనాకర్షణ పొందుటలో ఆశ్చర్యంలేదు.

యువకులు—వయోవృద్ధులు నముంకిట్టి రాత్రింబవళ్ళు యీ స్వర్ణోత్సవాలకు సన్నాహంచేయుట, యిచ్చటి ఆంధ్రుల ఐక్యతకు నిదర్శనం. మూడు మాసాలనుండి పురప్రముఖులెల్లరు కలిసి యీ వుత్సవాలను దిగ్విజయంగా జరుపుటకు పూనుకున్నారు. సాహిత్యవేత్తలు కళావేత్తలు—దాతలు—సంఘసేవకులు ఏన్నార్స త్యాగ బుద్ధితో శక్తివంచనలేక చేసిన సేవాఫలమే అత్యంత వైభవంగా జరుపుకొన్న స్వర్ణోత్సవాలు. ఈ వుత్సవాలు అందరి వుత్సవాలుగా భావించారు. ఎవరికి తోచినసేవ—సహకారం వారు తమంత తాము ముందుకొచ్చి అందించారు.

మొదటిరోజులు జరిగిన యీ స్వర్ణోత్సవాలు ప్రజలను మైమరపించినవంటే, యెంత గొప్పగ జరిగినవో వేరేచెప్ప నక్కర్లేదు. వేలాది స్త్రీలు—పురుషులు, బ్రహ్మాండంగా యీవుత్సవాల్లో అమితోత్సాహంతో పాల్గొన్నారు. ఎక్కడ చూచినా విద్యుద్దీపాల తోరణాలు—రంగు రంగుల జరీ సిలుకు స్తంభాలు—కన్నులు చెదిరిపోయేటట్టు అలంకరించిన సుందరమైన వేదిక యెందరినో ఆకర్షించాయి. చలి విపరీతంగా వున్నప్పటికి, రాత్రి రెండుగంటల వరకు స్త్రీ పురుషులు నైజ్ఞానిక ప్రదర్శనాలను తిలకిస్తూ కూర్చునేవారు.

తొలిరోజు శ్రీ ఖద్దు జగన్నాథదాసు అధ్యక్షతను స్వర్ణోత్సవం సభ ప్రారంభించారు. సుప్రసిద్ధ విమర్శకుడు శ్రీ శివాత్మ ప్రారంభోపన్యాస మిచ్చారు. వివిధ భాషలలో—వాటి వికాసాన్నిగూర్చి ప్రసంగిస్తూ పరస్పర సహకారంతో భాషలు—సంస్కృతి పెంపొంద గలదని, అందుకు అందరు పూనుకోవాలని చెప్పారు. ఒరిస్సా రవాణామంత్రి శ్రీ బృందావననాయకు శ్రీ హరేకృష్ణ మెహతాబు చి: తపటానిష్కరణ మహోత్సవం చేస్తూ, యిట్టి మహోత్సవాలు దేశాన్ని ముందుకు తీసికొని పోగలవనీ, ఆంధ్రభాషాభివర్ధనీ సమాజమంటే ప్రసిద్ధ సంస్థలు నర్తిల్లాలని తెలియ జేశారు. ఆ సందర్భంలో యువకళాకారుడు పర్తి ష్ణ జమ్ముకేదారి నాట్యంకు రవాణామంత్రి బహుమతినిచ్చి ప్రశంసించారు. ఆంధ్ర మహిళాసమాజం సన్మానపత్రాలను శ్రీ జగన్నాథదాసుకి, శ్రీ బృందావననాయకు సమర్పించారు. సన్మానానికి ప్రత్యుత్తరమిస్తూ శ్రీ బృందావననాయకు ఆంధ్రమహిళా సంఘానికి రూ 500 (ఐదువందలరూపాయలు) విరాళమిచ్చారు.

రెండవరోజు శ్రీ హరేకృష్ణ మెహతాబ్ (ఒరిస్సా ముఖ్యమంత్రి) అధ్యక్షులుగా ... శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి సాహిత్యోపన్యాస మిచ్చారు. శ్రీ మెహతాబ్, 'ఆంధ్రభాష కౌన్నత్యం విశిష్టభావం వికాసం' గూర్చి చెప్పారు. ఆంధ్రభాషాభివర్ధని వంటి ప్రాచీన సంస్థలు భారతదేశంలో చాలా తక్కువనీ, అట్టి సంస్థలను పోషించుట యెంతో అవశ్యకమని తెలియపరుస్తూ, తన సహకారం సర్వదా వుంటుందని హర్షధ్వానాల మధ్య అన్నారు.

మూడవరోజు శ్రీ భమిడిపాటి కామేశ్వరరావు యొక్క తెలుగు సాహిత్యాన్నిగూర్చి తన ప్రవచనాన్ని చదువుతూ ఉపన్యసించారు. మూడు రోజులు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు సాహిత్య గోష్ఠులు జరిగాయి. ఈ సాహిత్య సమ్మేళనంలో అనేకమంది ఉత్కళ ఆంధ్ర కవులు పాల్గొని ప్రజల నాకర్షించారు. ఉత్కళ ఆంధ్రసాహిత్య పరిషత్తు యేర్పడింది. ఇది ఒరియా—తెలుగు భాషల్లో వెలువడే గ్రంథాలను అనువదించి పరస్పర అనగాహనకు తోడ్పడ ముద్దేశించ బడింది.

శ్రీరంగం గోపాలరత్నం (ఆకాశవాణి— విజయవాడ) గాత్రకచేరీ, కుమారి అల్లా సత్యవతి ఫిడేలు, వి. రత్నమాల మృదంగ వాయిద్య సహకారంతో జరిగింది.

'మాతృశ్రీ' 'గద్యోపాఖ్యానం' బరంపురం కొల్లూరిగారిచే రచింపబడిన 'స్త్రీహక్కు' నాటకాలు ప్రదర్శించారు. మూడు నాటకాలు వేలాది ప్రజల్ని ముగ్ధులను చేసినవి. భరతనాట్య ప్రదర్శనలు బహురమ్యంగా ప్రదర్శించారు. సంప్రదాయ సిద్ధమైన భరతనాట్యాలను బాలికలు ప్రదర్శించి ప్రజాభిమానమును పొందారు.

ఈ సందర్భంలో యేర్పరచిన అఖిల భారత వార్తాపత్రికా ప్రదర్శనం బహుజనాకర్షణ పొందినది. ప్రపంచ నలుమూలలనుండి వార్తా పత్రికలు—సంచికలు ప్రదర్శించారు. మూడు రోజులు మహోన్నతంగా యీ స్వర్ణోత్సవాలు జరిగాయి.



టైగర్ ఓరియంటల్ బామ్

కీళ్లనొప్పులు, వాతనొప్పులు, బెణుకులు, తలనొప్పి, గుండె జలుబు, పంటినొప్పి, మున్నగువాటిని నివారించగలదు.

65 వ కాంగ్రెసు మహాసభ జరుగనున్న సదాశివనగర్



జనవరి 14 వ తేదీన కాంగ్రెసు అధ్యక్షుడు సంప్రదాయకంగా పతాకావిష్కరణ జరిపే జనదా మైదానంలోని కెంపెగౌడ గోపురము. జనవరి 15 వ తేదీన ఈ మైదానంనుంచి 187 అం. అ వ్యాసంగల కాంతులు విరజిమ్మే ఒక బెలూన్ ఎగరవేయబడుతుంది. కాంగ్రెసు నూతన అధ్యక్షుడు ఇక్కడనుంచే, కాంగ్రెసు 75 సంవత్సరాలుగా ప్రజలకు చేస్తున్న సేవాచిహ్నంగా శాంతిచిహ్నలైన 75 పావురములను విడిచిపెడతారు.



దక్షిణ భారతదేశంలో ఎన్నడూ జరిగియుండనంత పెద్దఎత్తున సదాశివనగర్‌లో ఏర్పాటుచేయబడిన ప్రదర్శన ప్రాంగణం.



ప్రదర్శనలో ఒక భాగం.



సదాశివనగర్‌లో పాకశాల. మహాసభ సందర్భంలో ప్రతిదినం ఇక్కడ తెంతులకం సాటి భోజనవసతి ఏర్పాటుచేయబడింది.



ప్రతినిధుల బసలు, శిబిరముల దృశ్యం. మిక్కిలి ఆహ్లాదకర ప్రాంతంగా చూపట్టే ఈ పరిసరాల చుట్టూ వృక్షాలున్నాయి.

సుప్రసిద్ధ కర్ణాటక దేశభక్తుడు శ్రీ సదాశివరావు. కాంగ్రెసు మహాసభాస్థలి సదాశివనగర్ వీరి స్మృతి చిహ్నంగానే నిర్మింపబడింది.



మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, 65 వ భారత జాతీయ కాంగ్రెసు మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ హెచ్. కె. వీరన్న గౌడ్.

ప్రఖ్యాత మైసూరు కాంగ్రెసు నాయకుడు కీ॥ శే॥ కె. టి. భాష్యం. సదాశివనగర్‌లో వీరి స్మృతి చిహ్నంగా, వృత్తాకారంలో ఒక శాశ్వత కళాఖండం నిర్మించబడింది.



కాంగ్రెసు మహాసభ ఏర్పాట్లకు పరోక్షంగా ప్రముఖపాత్ర వహిస్తున్న ఆహ్వానసంఘ ఆర్థిక ఉపసంఘ అధ్యక్షుడు శ్రీ యస్. నిజలింగప్ప.

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah

రాజమహేంద్రవరం క్రికెట్ పోటీ

రాజమహేంద్రవరం, జనవరి 9:—

నేడు ఆర్ట్సు కాలేజ్ మైదానంలో విశాఖపట్నం క్రికెట్టు క్లబ్‌కి, బిట్రగుంట రైల్వే ఇన్‌స్టిట్యూట్ క్లబ్‌కి జరిగిన గజవల్లి నరసింగరావు స్మారక క్రికెట్ పోటీ క్వార్టరు ఫైనల్సులో విశాఖపట్నం క్రికెట్ క్లబ్ 194 పరుగుల తేడాతో గెలిచింది.

స్కోరు వివరములు : విశాఖపట్నం క్రికెట్ క్లబ్ జట్టు 9 వికెట్లు నష్టానికి 254 పరుగులు చేసి విరమించింది.

శ్యామ్ 51, బ్రవున్ 76, ప్రతాప్ 21, గనిమోహన్ 24 పరుగులు చేసి ఔట్‌కాలేదు. ఎ. జె. టాలెంట్ 57 పరుగులకు 5 వికెట్లు, వరదరాజు 20 పరుగులకు 3 వికెట్లు తీసుకొన్నారు.

బిట్రగుంట రైల్వేఇన్‌స్టిట్యూట్ క్లబ్‌జట్టు 60 పరుగులకు అంతా ఔట్ అయ్యారు.

గోపి 20 పరుగులు, ప్రతాప్ 23 పరుగులకు 6 వికెట్లు, చలం 1 పరుగుకు 2 వికెట్లు తీసికొన్నారు.

* * *

జనవరి 7 వ తేదీన డి. సి. సి. "బి" జట్టుకి ఆర్. సి. సి. "బి" జట్టుకి జరిగిన గజవల్లి నరసింగరావు స్మారక క్రికెట్ క్వార్టర్ ఫైనల్సులో డి. సి. సి "బి" జట్టు, 119 పరుగుల తేడాతో ఆర్. సి. సి "బి" జట్టును ఓడించింది.

స్కోరు వివరములు డి. సి. సి "బి" జట్టు 161 పరుగులకు అంతా అవుటు అయ్యారు.

మోహనరావు 57 పరుగులుచేసి అవుటు కాలేదు. రాజా 25 పరుగులు చేసారు. షఫీక్ అహమ్మదు 56 పరుగులకు 4 వికెట్లు, జి. వి. రామకృష్ణారావు 29 పరుగులకు 3 వికెట్లు, ఎన్. సుబ్బారావు 35 పరుగులకు 3 వికెట్లు తీసికొన్నారు.

ఆర్. సి. సి. "బి" జట్టు 42 పరుగులకు అంతా అవుటు అయ్యారు.

రాధారమణ్ 14 పరుగులకు 4 వికెట్లు, మోహనరావు 8 పరుగులకు 3 వికెట్లు, చందూ 13 పరుగులకు 2 వికెట్లు, తీసికొన్నారు.

* * *

రాజమహేంద్రవరం, జనవరి 9:—

నేడు ఇక్కడ విశాఖపట్నం క్రికెట్‌క్లబ్బుకీ, రాజమండ్రి క్రికెట్‌క్లబ్బుకి జరిగినగజవల్లి నరసింగరావు స్మారక క్రికెట్‌పోటీ సెమీఫైనల్సులో విశాఖపట్నం క్రికెట్‌క్లబ్బు 133 పరుగుల తేడాతో గెలిచి, ఫైనల్సుకు వచ్చింది.

స్కోరు వివరములు :— విశాఖపట్నం క్రికెట్ క్లబ్‌జట్టు 167 పరుగులకు అంతా అవుట్ అయ్యారు.

ఏ. బ్రవును 66 పరుగులు, ప్రతాప్ 36 పరుగులు, లక్ష్మన్ 20 పరుగులు చేశారు.

హరగోపాల్ 41 పరుగులకు 3 వికెట్లు, శేషాచారి 45 పరుగులకు 3 వికెట్లు, డి. రామారావు 5 పరుగులకు 2 వికెట్లు, అచ్యుతం 41 పరుగులకు 2 వికెట్లు తీసుకున్నారు.

రాజమండ్రి క్రికెట్‌క్లబ్‌జట్టు 34 పరుగులకు అంతా అవుటయ్యారు.

శివశంకర్ 8 పరుగులకు 7 వికెట్లు, ప్రతాప్ 18 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నారు.

శ్రీ సంజీవరెడ్డికి గవర్నరు తేనీటివిందు

చెమన్‌లాల్ చిత్ర ప్రదర్శనం

హైదరాబాద్, జనవరి 10:—

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం తేనీటివిందు చేశారు. చాలామంది ప్రముఖులు హాజరయ్యారు.

రాజభవనం వెలుపలి పచ్చిక బయలుపై తేనీటివిందు ఏర్పాటు చేశారు. గవర్నరు దంపతులు, శ్రీ సంజీవరెడ్డి, శ్రీమతి సంజీవరెడ్డి రాజభవనం నుంచి వచ్చి విందుకు హాజరయిన వారి నందరినీ కలుసుకున్నారు.

దాదాపు అయిదు వందల సంవత్సరాలక్రితం పశ్చిమ దేశాలలో హిందూ మతానికీ, బౌద్ధమతానికీ ఎంతో పలుకుబడి గలదని తెలిపే ఫోటోగ్రాఫుల ప్రదర్శనాన్ని శ్రీ చెమన్‌లాల్ ఇక్కడ ఏర్పాటుచేశారు. ఈ ప్రదర్శన విందులుజరిపేచుందిరంతో ఏర్పాటుచేశారు. ఫోటోలను తేనీటివిందుకు హాజరైనవారం దరూ ఎంతో బాగున్నా యని ఆనందిస్తూ తిలకించారు.

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 11:—

బంగారం రెడీ	రు 128—5—0
,, ఫార్వర్డు	128—12—6
వెండి రెడీ	212—9—0
,, ఫార్వర్డు	214—1—0
సావరిన్	81—10—0

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 9:—

	రూ. నపై
బంగారం మూసా	128.00
సావరిన్	83.50
వెండి 100 తు.	214.00
వెండి 1 తు.	2.12

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 11:—

టాటా స్టీల్ ఆర్డినరి	రు. 149.00
ఇండియన్ ఇనుము	రు. 22.20
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు. 770.50
బంగారం (మాఘం)	రు. 128.88
వెండి (మాఘం)	రు. 214.37
ఆముదాలు (మే)	రు. 171.37
వేరుశనగ (ఫిబ్రవరి)	రు. 204.00
లిన్‌సీడ్ (మే)	రు. 34.87
ప్రత్తిగింజలు (ఫిబ్రవరి)	రు. 151.00
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)	

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 11:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	185.00
పీనట్	180.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎఫ్. ఎఫ్. ఏ. రెడీ	356.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరుపత్తూరు) ఆముదాలనూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్రేలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	26—00

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 11:—

సావరిన్ (చిల్లర ధర)	84-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	130-0-0
మూసా బంగారంరెడీ (తులం)	127-8-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	216-8-0
,, (చిల్లరధర 1 (తులం)	2-3-6

విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం

విజయవాడ, జనవరి 11:—

విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం నిన్న శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావు అధ్యక్షతన సమావేశమైనారు. శ్రీయుతులు కె. విష్ణువర్ధనరావు, జి. విశ్వనాథం, ఎల్. చిరంజీవిరావు, వి.నాగేశ్వర్ ప్రభృతులు హాజరైనారు.

ప్రముఖజాతీయ నాయకులు ప్రఖ్యాత పత్రికా రచయిత, ఆంధ్రోద్యమ సారధి డాక్టర్ పట్టాభి మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించబడింది.

కొత్త కార్యదివర్గం ఎన్నికలు జరిపించడానికి డాక్టర్ కె. విష్ణువర్ధనరావుగారిని కన్వీనరుగా నియమిస్తూ, వారికి సభ్యత్వరుసుం చెల్లించాలని సభ్యులను కోరుతూ తీర్మానించారు.

ప్రభుత్వ టెక్నికల్ పరీక్షలు

దరఖాస్తు ఫారాలకు ఫీజు

హైదరాబాద్, జనవరి 8:—

ప్రభుత్వ టెక్నికల్ పరీక్షలకు దరఖాస్తులు పెట్టుకునేవారు దరఖాస్తు ఫారం ఒకటికి 25 నయాపైసలు ఫీజు క్రింద చెల్లించి ఫారాలు తెప్పించుకోవాలనీ, ఇదివరకు ఉచితంగా ఫారాలు తెప్పించుకుని ఉంటే అవి చెల్లనేరవనీ,—"26 — విద్య — డి స్పెషల్ టెక్నికల్ పాఠశాలలు — ప్రభుత్వ టెక్నికల్ పరీక్షలు — దరఖాస్తు ఫారాలకు ఫీజు"— అనే శీర్షిక క్రింద 25 నయాపైసలను ప్రభుత్వ ట్రెజరీలోగాని, స్టేట్ బ్యాంక్‌లో గాని కట్టి చెలానాతో ఫారం పంపవలసిందిగా దరఖాస్తు పెట్టుకోవాలని, టెక్నికల్ పరీక్షల డైరెక్టరు ప్రకటిస్తున్నారు. ఈ ఫీజు విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఆనపర్తిలో త్యాగరాజ ఉత్సవాలు

రాజమండ్రి, జనవరి 9:—

10 నుండి 18 వరకు అనపర్తి సంక్రాంతి శ్రీ త్యాగరాజ ఆరాధన మహోత్సవాలు రేడియో భవనంవద్ద ప్రత్యేకంగా నిర్మించిన సభాస్థలిలో జరుగుతవి. శ్రీయుతులు ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, జటావల్లభుల పురుషోత్తం, పిడపర్తి కృష్ణమూర్తి శాస్త్రి వల్లా గోపాలకృష్ణమూర్తి శాస్త్రి వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రి, రంగనాయకాచార్, మొక్కపాటి నరసింహశాస్త్రి, శ్రీమతి కోడూరి లీలావతి దేవిగార్లు ఉపన్యసిస్తారు.

శ్రీమతులు చిత్రపు సత్యాదేవి, శ్రీరంగం గోపాలరత్నం, మాడభూషి మలక్ష్మిరంగనాధన్, బి. సీతామహాలక్ష్మి, ప్రయాగలక్ష్మి కాంతమ్మ, పి. వి. సుబ్బలక్ష్మి సి. కె. సరోజ గార్లు గాత్ర కచేరీలు చేస్తారు.

ఒంగోలుపట్టణ స్వతంత్రపార్టీ

ఒంగోలు, జనవరి 8:—

పట్టణ స్వతంత్రపార్టీ యాజమాన్యాన కొండవీద దేవాలయాలవద్ద ఖాదీనం బహిరంగసభ శ్రీ గుర్రం సత్యనారాయణస్వామి, పట్టణ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు, అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు పసుపులేటి కోటేశ్వరరావు (రాష్ట్రస్వతంత్రపార్టీ కార్యదర్శి) తేళ్ల కృష్ణమ్మ చౌదరి, జాగర్లమూడి చంద్రమౌళి, బావిన సుబ్బారావు, నాగినేని వెంకయ్య, ఆళ్ల వెంకటసుబ్బయ్య, డా. సి. ఎ. కె. ఆచార్య, యస్. విజయ రాజకుమార్ గారలు, స్వతంత్రపార్టీ ఆశయాలు, సహకార వ్యవసాయంవలన అధికాహారోత్పత్తికి కలుగు ఇబ్బందులు, వంటివి వివరించారు.

శ్రీ సిరివెల్ల వెంకటేశ్వర్లు (పట్టణ పార్టీ కార్యదర్శి) గారు వందన సమర్పణ గావించారు.

ఇంగ్లీషు, తెలుగు టైపు రైటింగు పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జనవరి 10:—

1959 అక్టోబరులో జరిగిన తెలుగు, ఇంగ్లీషు టైపురైటింగు పరీక్షలలో ఈ క్రిందినెంబర్ల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు: పీరందరూ ఓరల్, ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావలసి వుంది. ఆ పరీక్షలు 1960 ఫిబ్రవరి 3 నుండి 6 వరకూ జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ సి. సత్య ప్రకటిస్తున్నారు.

English Lower

BERHAMPUR: 9 14 only.
SRIKAKULAM: 21 24 30 53 only.
VISAKHAPATNAM: 71 75 76 78 79 81 91 95 98 107 14 46 51 58 61 63 70 76 77 79 82 84 85 87 91 92 94 220 36 37 48 50 54 59 60 61 62 80 316 21 25 27 28 33 34 36 37 38 41 44 45 48 53 58 401 02 09 10.
VIZIANAGARAM: 419 24 26 29 30 31 33 39 59 68 69 70 71 76 80 504.
KAKINADA: 520 21 26 28 60 87 98 600 03 16 28 44 45 46 59 60 61 64 68 69 72 73 85 88 93 714 18 33 35 39 71 86 94 98 802 07 14 24 32.
AMALAPURAM: 835 41 43 45 46 47 51 54 904.
RAJAHMUNDRY: 914 17 18 23 26 27 29 33 34 36 37 55 61 63 65 67 69 75 80 81 84 85 86 88 92 93 1022 23 28 31 36 37 38 49 58 60 65 67 89 91 92 93 1114 16 19 21.
ELURU: 1124 40 45 49 53 57 59 1201 02 25 27.
BHIMAVARAM: 1260 66 72 81 83 1314 17 18 19 21 29 53 78 79 82 97 98 1401 37 41 47 49 50 55 56 57 58 59 62 69 73 76 80.
MASULIPATAM: 1540 41 53 56 84 1604 06 11 16 23 24 25 26 27 44 47 48 49 53 59 77 79 94 1704 11 15 42 43 53 1802.
VIJAYAWADA: 1819 20 21 30 38 39 41 46 57 32 83 84 88 89 90 91 92 93 95 97 1927 33 46 53 76 78 79 81 82 86 87 90 92 2015 16 18 19 20 27 29 30 35 38 71 72 74 75 76 78 81 84 85 89 93 95 97 98 2146 48 50 51 52 53 62 78.
GUNTUR: 2179 83 84 88 95 96 97 2202 07 33 36 37 46 64 66 72 74 76 78 79 83 84 88 89 2305 07 22 23 24 33 35 52 56 69 72 85 87 94 95 99 2402 03 04 05 06 08 11 13 14 16 17 65 68 75 82 87 92.
TENALI: 2532 33 35 41 47 49 50 54 58 60 61 63 2616 21 24 30 52 53 64 75 76 85 2709 24 30 32 34 37 41 56 57 67 68 76.
BAPATLA: 2807 10 26 28 29 30 32 50 60 73 77 80 83 2901 08 11 19 22 23 31 33 34 36 41.
ONGOLE: 2974 87 88 92 94 96 3003 07 08.
NELLORE: 3020 21 22 23 29 30 59 60 61 65 67 68 69 70 73 75 81 82 87 90 94 3114 15 16 18 19 68 78 3209 11 13.
KURNOOL: 3235 49 54 60 61 62 68 79 81 3302 56 65 69 74 75 76 3405 08
ANANTAPUR: 3419 22 23 26 3444 51 52 53 59 72 73 74 75 77 94 3503 08 11 12 22 23 24 25 3526 38 39 40 41 44 45 48 53 54 55 56 57 59 61 63 76 78 82 83.
CUDDAPAH: 3692 95 98 3602 04 10 11 12 14 [illegible] 20 32 33 36 41 44 46 48 55 56 66 [illegible] 69 76 91 97 98.
CHITTOOR: 3700 08 09 14 15 17 18 44 48 50 [illegible] 61 62 64 65 94 99 3803 07.
TIRUPATI: 3816 17 18 19 20 25 26 28 30 3[illegible] 32 48 65 66 78 82 84 85 98 3901.
HYDERABAD: 4017 26 33 34 38 43 46 50 52 54.

English Higher

BERHAMPUR: 6.
SRIKAKULAM: 20 54.
VIZIANAGARAM: 488.
VISAKHAPATNAM: 86 88 111 29 32 36 54 57 59 66 213 15 79 362 70 99.
KAKINADA: 539 40 46 65 66 76 604 14 90 706 25 56.
AMALAPURAM: 837 38 63 65.
RAJAHMUNDRY: 941 58 99 1007 15 16 17 20 69 82 1106 11.
ELURU: 1172 78 80 83 91 1213 55.
BHIMAVARAM: 1290 96 99 1301 40 62 87 1486 93.
MASULIPATNAM: 1529 57 69 93 1639 84 1724 30 34 75 84 1813.
VIJAYAWADA: 1844 55 1902 06 08 55 56 58 60 62 63 65 2051 53 2109 10 12 14 16 18 20 25 27 28 64 65 70.
GUNTUR: 2215 17 19 21 22 56 90 93 94 95 2311 21 25 2422 26 32 33 35 37 38 41 53 2505 06 11.
TENALI: 2521 22 74 76 78 79 81 82 83 85 86 87 88 89 90 91 92 93 95 96 2600 02 06 08 37 38 39 42 47 48 67 69 72 82 83 2782 84 94.
BAPATLA: 2817 2946 47.
ONGOLE: 3014 15 16 18.
NELLORE: 3044 98 3103 04 05 06 08 09 24 57 84 88 95 3220 21.
KURNOOL: 3379 only.
ANANTAPUR: 3461, 3517 19 20 64 66.
CUDDAPAH: 3621 37.
CHITTOOR: 3729 67 69 72 74 75 76 77 78 79 81 83 84 86 87 3811.
TIRUPATI: 3853 57 58 59 61 3904.
HYDERABAD: 3976 4003 07 08.

Telugu Lower

KAKINADA: 648 62 70 754.
RAJAHMUNDRY: 894 953.
BHIMAVARAM: 1286 1307 17 36 40 43 85 86.
MASULIPATNAM: 1564 1636 85 1765 77.
VIJAYAWADA: 1915 66 2097 2107 21 22 29 32.

Telugu Higher

BHIMAVARAM 1308 37 44.
MASULIPATNAM: 1542 65 66.
VIJAYAWADA: 2057 2118 24 35.
HYDERABAD: 3936.



చీఫ్ స్టాకిస్టులు : శ్రీ దుర్గా డ్రగ్ స్టోర్సు, గాంధీనగరం, విజయవాడ-2. ఫోను నెం. 1063

THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

801564

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 సంచిక : 12
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: బుధవారం
13-1-1960

తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తి

రూర్కేలా, జనవరి 12 :—

రూర్కేలా, ఉక్కు ఫ్యాక్టరీలో ఉక్కును కరగించే విభాగానికి భారత ప్రభుత్వం ఉక్కు ఉత్పత్తి శాఖా మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు ప్రారంభోత్సవం చేశారు. తక్కువ పెట్టుబడితో, అధికోత్పత్తికి వీలైన "యల్. డి" కర్మాగారాన్ని ఆస్ట్రియన్‌లు స్థాపించారు. జపాన్‌లో మినహాగా తక్కిన ఆసియాలో కెల్లా ఇదే మొదటిది.

65 వ కాంగ్రెసు మహాసభకు సమర్పించే ముసాయిదా తీర్మానాలు

చైనాపట్ల ప్రభుత్వ విధానానికి వర్కింగ్ కమిటీ సమర్థన

అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మాన పాఠానికి ఆమోదం

ప్రణాళికా సమస్యలపై చర్చ

సదాశివనగర్, జనవరి 12 :—

కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్నుకోబడిన శ్రీ నీలం సంజీవరెడ్డి గారి అధ్యక్షతను కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు సమావేశమై 65 వ కాంగ్రెసు మహాసభకు సమర్పించే ముసాయిదా తీర్మానాలపై చర్చ జరిపింది.

చైనాపట్ల భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని సమర్థిస్తూ కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ తీర్మానించింది. ఆ విధానాన్ని అనుసరించడం అంటే దురాక్రమణకో లేక భారత దేశ సమగ్రతకు, గౌరవానికి భంగం కలిగించే విషయానికో లొంగిపోవడం కాజాలదని వర్కింగ్‌కమిటీ స్పష్టంచేసింది.

దేశరక్షణ వ్యవస్థను శీఘ్రగతిని పటిష్ఠం చేసుకోవడం అత్యవసరమనికూడ తీర్మానం సూచించింది.

దురాక్రమణ జరిగినదనీ, చైనీస్ సైనిక దళాలు భారత భూభాగంలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించినవనీ తీర్మానం స్పష్టం చేసింది.

సమైక్యతతో, హుందాతో, బలంతో ప్రతిసవాలును ఎదుర్కోవాలని దేశప్రజలకు తీర్మానం విజ్ఞప్తి చేసింది.

తూర్పు, పశ్చిమ సరిహద్దుల విషయమై ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన ఒడంబడికల పట్ల వర్కింగ్‌కమిటీ హర్షాన్ని ప్రకటించింది. ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య వాణిజ్యం, ఇతర సంబంధాలు పెంపొందగలవన్న విశ్వాసాన్ని తీర్మానం వ్యక్తపరచింది.

భారత సరిహద్దులపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మాన పాఠమిది:—

"తూర్పు, పశ్చిమ సరిహద్దుల విషయమై ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య జరిగిన ఒడంబడికల పట్ల కాంగ్రెసు హర్షం ప్రకటిస్తున్నది. గతంలో పరస్పరం సన్నిహిత సంబంధాలను కలిగివున్న ఉభయ దేశాల ప్రజలమధ్య సన్నిహిత సంబంధాలు పెంపొందడానికి ఇది శుభసూచకం. ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య వర్తక వాణిజ్యాలు, ఇతర సంబంధాలు పెంపొందగలవని కాంగ్రెసు విశ్వాసం.

"పాకిస్థాన్‌తో ఇండియాకు గల సరిహద్దులలో శాంతియుత పరిస్థితులు నెలకొనగా చైనాతో గల సరిహద్దులు ఇటీవల ప్రమాదకరమైన ప్రాంతాలుగా పరిణమించినవి. భారతదేశ సమగ్రతకు కూడ భంగం వాటిల్లినది. దురాక్రమణ జరిగింది. చైనీస్ సైనికదళాలు భారత భూభాగంలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించినవి. ఈ సందర్భంలో జరిగిన సంఘటనలలో భారతీయులు మరణించారు. అందువలన విషమ పరిస్థితి ఏర్పడింది. దానిని మన ప్రజలు తమ శక్తియుక్తులతో, వివేకంతో, దీక్షతో ఎదుర్కోవాలి.

"ప్రభుత్వం అనుసరిస్తున్న శాంతి విధానాన్ని, శాంతియుత పద్ధతులద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలన్న విధానాన్ని కాంగ్రెసు సమర్థిస్తున్నది. అట్టి విధానాన్ని అనుసరించడం అంటే దురాక్రమణకో, లేక భారతదేశ సమగ్రతకు, గౌరవానికి భంగం కలిగించగల ఏ విషయానికో లొంగిపోవడం కాజాలదు. ఈ సమస్యలను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోడానికి ప్రతిచర్యను తీసికొంటూ దేశరక్షణ వ్యవస్థను శీఘ్రగతిని పటిష్ఠం చేసుకోవడం అత్యవసరం. భారత ఆర్థికాభ్యున్నతికి సాగిస్తున్న కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహించాలి. సమైక్యతతో, హుందాతో, శక్తియుక్తులతో ప్రతిసవాలును దేశ ప్రజలు ఎదుర్కోవాలి."

అంతర్జాతీయ వ్యవహారాలపై తీర్మానం

"ప్రచ్ఛన్నయుద్ధం" అవరోధాలను అధిగమించటానికి ప్రయత్నిస్తున్నందులకు అగ్రరాజ్యాలను అభినందిస్తూ, నిరాయుధీకరణ విషయంలో సమర్థవంతమైన చర్యలను శిఖరాగ్ర సమావేశం తీసుకోగలదనే ఆశాభావాన్ని కాంగ్రెస్ కార్యవర్గం నేడు వెల్లడించింది.

అంతర్జాతీయ వ్యవహారాలమీద ఆమోదించబడిన తీర్మానంలో, ప్రపంచంలో ఉద్రిక్తతను సడలించేందుకు తీసుకొనబడుతున్న చర్యలను కార్యవర్గం ప్రశంసించింది. తటస్థ విధానం అవలంబించటం, ఏ సైనికకూటమిలోనూ చేరకపోవటం అనే భారత ప్రభుత్వ విదేశాంగ విధానంలో కాంగ్రెసుకున్న అచంచల విశ్వాసాన్ని కార్యవర్గం పునరుద్ఘాటించింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని ప్రాంతాలలో అవలంబిస్తున్న జాతివివక్షతా విధానాలను ఇండియా, [illegible] న్‌లు విదేశ పరిపాలన నుంచి విముక్తులు కావించ బడులారని పునరుద్ఘాటించింది.

అల్జీరియా సమస్యను ప్రస్తావించి, అల్జీరియన్‌ల వాంఛా పరిపూర్తి కానందులకు విచారాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరింపబడుతుందనే విశ్వాసాన్ని వెలిబుచ్చుతూ, అల్జీరియన్‌ల యెడల కాంగ్రెస్ సంపూర్ణ సానుభూతిని తీర్మానం పేర్కొంది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలు, ఉత్పత్తి, వినియోగం సంపూర్ణంగా నిషేధింప బడతాయనే ఆశాభావాన్ని తీర్మానం వెల్లడించింది.

తీర్మానంలో ఇంకా ఇలా వుంది: "అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించేందుకై

(మిగతా 4 వ పేజీలో)

పండిత గోవింద వల్లభ పంత్

కాంగ్రెసు మహాసభలకు హాజరుకారు

న్యూఢిల్లీ, జనవరి 11 :—

ఎక్కువగా శ్రమపడడం మంచిదికాదని డాక్టర్లు సలహా ఇచ్చినందువల్ల, భారత దేశీయాంగశాఖమంత్రి పండిత గోవింద వల్లభపంత్ కాంగ్రెసు మహాసభలకు బెంగుళూరు వెళ్ళడం లేదు.

అయితే, ఇచట వారు మామూలుగా తమ ఆఫీసుపనులు చూచుకుంటున్నారు.

సరిహద్దులలో అక్రమ ప్రవేశం

ఇద్దరు పాకిస్తానీయుల అరెస్టు

అమృతసర్, జనవరి 12—

భారత సరిహద్దుల్లోకి అక్రమంగా ప్రవేశించిన ఇద్దరు పాకిస్తాన్ జాతీయులను ఫిరోజ్‌పూర్ ప్రాంతంలో భారత పోలీసులు నిన్న ఉదయం అరెస్టు చేశారు. వారివద్ద అభ్యంతరకరమైన వస్తువులేవీ పట్టుబడలేదు.

పాకిస్తాన్‌లో ప్రవేశించటానికి ప్రయత్నించిన ఒక కాశ్మీర్‌నివాసి కూడా భారత పోలీసులు నేడు అరెస్టు చేశారు.



చంద్రమండలం ఉపరితలాన్ని మానవుడు నిరపాయంగా పరిశోధించడానికి అనువుగా రూపొందించబడిన బెలూన్ వంటి 'కాప్సూలు'ను పై చిత్రంలో చూడవచ్చు. విచిత్రంగావున్న బంతివంటి ఈ సాధనం భావి రోదసీయాత్రికులకు రక్షణను, సంచార శక్తినికూడా సంతరిస్తుంది. ఈ చిత్రంలో గోళాకారంగావున్న ఈ సంచిమధ్యకు కోయబడిన రూపంలో చూపబడింది. దీనిలో ఇద్దరు రోదసీ యాత్రికులు వుండవచ్చు

సదాశివనగర్‌కు నెమలివాహనంలో శ్రీ సంజీవరెడ్డి ఊరేగింపు

శ్రీ నెహ్రూతో సహా అశేష ప్రజానీకం హర్షధ్వానాలతో సదాశివనగర్‌కు రాక

సదాశివనగర్, జనవరి 11 :—

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ సంజీవరెడ్డిగారిని ఈరోజున నెమలివాహనం రూపంలో పూలతో అలంకరించిన జీపుకారులో, కంటోన్‌మెంట్ ప్రాంతంలోని మేయోహాలునుంచి పదిమైళ్ళ చుట్టు మార్గాన సదాశివనగర్‌కు ఊరేగిస్తూ తీసుకొని వచ్చారు.

ఊరేగింపు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎల్. ఎన్. వెంకటాజీరావు జీపులో శ్రీ రెడ్డిగారిప్రక్క కూర్చున్నారు. వచ్చిన పూలమాలలూ, గుత్తులూలోన వేయ్యడాని కొక లారీ వెంట బయలుదేరింది. త్రోవపొడుగునా వేలకొలది పౌరులు శ్రీ రెడ్డిగారికి ఈ పూలమాలలూ, గుత్తులూ సమర్పించారు. ఊరేగింపు సదాశివనగర్‌చేరడానికి ఆరు గంటలు పట్టింది.

ఊరేగింపుకు ముందు చక్కని కర్నాటక సంగీతం వాయిస్తూ, నాదస్వర వాద్యబృందం సాగింది. త్రోవపొడుగునా శ్రీ రెడ్డిగారికి శుభం కోరే వ్రాతలతో, పందలకొలది తోరణాలు కనుల పండువు చేశాయి. వేలకొలది జనం హర్షధ్వానాలతో శ్రీ రెడ్డిగారికి స్వాగతం చెప్పారు.

సదాశివనగర్ వద్ద నాదస్వర బృందం తప్పుకోగా కాంగ్రెసు సేవాదళబృందాలు శ్రీ రెడ్డిగారి జీపు కారుముందు నడిచాయి. వీటిలో ఒకటి స్త్రీ సేవాదళబృందం.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ హెచ్. కె. వీరన్న గౌన గరడ్ ప్రాంగణంలో శ్రీ రెడ్డిగారికి స్వాగతం చెప్పి, ముఖ్యనాయకుల బసనిమిత్తమై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'నేతా నివాస్'కు తీసుకొని పోయారు. కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలు రేపు ఇక్కడనే జరుగుతాయి.

అధ్యక్షుని ఊరేగింపు చూచిన వేలకొలది జనంలో ప్రధాని శ్రీ నెహ్రూకూడ వున్నారు.

శ్రీ నెహ్రూ ఇక్కడికి చేరుకొన్న కొలదిసేపటిలో కాంగ్రెసుశిబిరం చూచిరావడానికి బయలుదేరి అలా తిరిగివస్తూ, అధ్యక్షుని ఊరేగింపు చూడాలన్న కోర్కె వెల్లడించారు. అప్పటికి ఊరేగింపు సదాశివనగర్ ప్రవేశించిన దని తెలియగా, ప్రధానమంత్రికారును అచటికి పట్టించారు.

ఊరేగింపు తన ముందునుంచి అలా నడిచిపగానే, అందరితోపాటు శ్రీ నెహ్రూకూడ జయధ్వానం చేశారు.

ఇండోనీసియాలో రాజకీయ పక్షాలపై సంపూర్ణాధికారం

తాను హస్తగతం చేసుకున్నట్టు ప్రెసిడెంట్ సుకర్నో ప్రకటన

జకార్తా, జనవరి 12:—

అవసరమైన పక్షంలో రద్దుచేయటానికి వీలుగా, ఇండొనీషియాలోని అన్ని రాజకీయ పక్షాలమీద సంపూర్ణాధికారాన్ని ప్రెసిడెంట్ సుకర్నో నేడు హస్తగతం చేసుకున్నారు.

తన నాయకత్వంలో "నేషనల్ ఫ్రంట్" అనే రాజకీయ పార్టీని స్థాపించినట్టు శ్రీ సుకర్నో ప్రకటించారు.

"పీపుల్స్ కాంగ్రెస్". అనే అశేషాధికారాలు గల పరిపాలనా సంస్థను స్థాపించినట్టు కూడా సుకర్నో ప్రకటించారు.

"ఇండొనీషియా జాతీయ విప్లవపరిపూర్తికి, సౌభాగ్య విలసితమైన సమాజ నిర్మాణానికి, డచ్ న్యూగినీ ప్రాంతాన్ని ఇండొనీషియాలో విలీనం చేయుటానికి" ఇండొనీషియా ప్రజలందరూ 'నేషనల్ ఫ్రంట్'లో చేరాలని సుకర్నో, అధికారికంగా విడుదల చేయబడిన ప్రకటనలో, విజ్ఞప్తి చేశారు.

"నారీజనంకూడా పాల్గొంటేనే నవభారత నిర్మాణం సాధ్యం"

—ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

సదాశివనగర్, జనవరి 12:—

నవభారత నిర్మాణంలో భారత నారీజనం పూర్తిగా పాల్గొంటేతప్ప నవభారతమనేదే వుండబోదని ప్రధాని నెహ్రూ ఆల్ ఇండియ కాంగ్రెసు కమిటీ తరఫున ప్రచురితమయ్యే "విమెన్ ఆన్ ది మార్చ్" అనే మహిళా పత్రికకు యిచ్చిన సందేశంలో స్పష్టంచేశారు.

ఈ పత్రిక తాజా సంచికలో ప్రచురించబడిన ఈ సందేశంలో శ్రీ నెహ్రూ యింకా యిలా వివరించారు:

"మన నారీజనం అభివృద్ధి చెందుతూ ముందడుగు వేస్తూవుండటం భారతదేశ వర్తమాన చరిత్రలో అత్యంత ఆసక్తికరమైన విషయాలలో ఒకటి. ఏ దేశం సాధించిన అభివృద్ధి నిర్ణయించాలన్నా, తెలుసుకోవాలన్నా ఆ దేశ నారీజనం పొందిన ప్రతిపత్తి గీటురాయి కాగలదన్నదే ఆది నుంచి నాకిశ్చితాభిప్రాయం. మనస్వాతంత్ర్యోద్యమంలో మహిళలు అత్యంత ప్రముఖ పాత్రను నిర్వహించారు. ఇలాగే నవభారత నిర్మాణానికి మనం ప్రస్తుతం సాగిస్తున్న కృషిలో నయితం వారు ప్రముఖపాత్రను నిర్వహిస్తున్నారు. నిజానికి భారతనారీజనం పూర్తిగా పాల్గొంటే తప్ప నవభారతమనేదే వుండబోదు.

"ఆల్ఇండియా కాంగ్రెస్‌కమిటీ మహిళా శాఖ ఈ విషయానికి విశేష ప్రాముఖ్యమిచ్చి చదువ్రిత్తం ఒక పత్రికను నడుపుతూ వుండటం ఎంతో ముదావహం. అది అన్నివిధాలా జయప్రదం కావాలని కోరుతున్నాను."

ఇండియా వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్‌గారు ఈ పత్రికకు పంపిన సందేశంలో భారత స్వాతంత్ర్యోద్యమంలో స్త్రీలు నిర్వర్తించిన పాత్రను శ్లాఘించారు.

హోంశాఖామంత్రి పండిట్‌పంత్, రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌కూడా సందేశాలు పంపించారు.

శ్రీ సంజీవయ్య మంత్రివర్గం

మంత్రిత్వశాఖల విభజన

హైదరాబాద్, జనవరి 12—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తన మంత్రివర్గ సభ్యులకు ఈక్రిందివిధంగామంత్రిత్వ శాఖలు విభజించినట్లు నేడొక ప్రకటన చేశారు:—

శ్రీ డి. సంజీవయ్య (ముఖ్యమంత్రి): సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు.

శ్రీ కె. వి. రంగారెడ్డి (ఉపముఖ్యమంత్రి): రెవిన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపులు, భూసంస్కరణలు, జాగీర్ల పరిపాలన.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు: పబ్లిక్ వర్క్స్.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు: విద్య, రవాణా.

శ్రీ పిడతల రంగారెడ్డి: ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంటు, స్థానిక పరిపాలన, సమాచారశాఖలు.

శ్రీ కల్లూరి చంద్రమౌళి: మత, ధర్మాదాయాలు, సహకారం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఆర్థిక శాఖ, వ్యాపార పన్నులు, న్యాయస్థానాలు, జైళ్ళు.

శ్రీ యం. నరసింగరావు: హోం శాఖ.

శ్రీ యం. పల్లంరాజు: అడవులు, పశుపోషణ, మత్స్యశాఖ.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: పరిశ్రమలు, గృహనిర్మాణం, మున్సిపల్ పరిపాలన.

శ్రీ పి. వి. జి. రాజు: వైద్యం, ఆరోగ్యం.

శ్రీమతి మసూమాబేగం: సాంఘిక సంక్షేమం, సాలార్ జంగ్ ఎస్టేట్, ముస్లిం వాల్ఫ్స్.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి: వ్యవసాయం, ఆహారం, ఆహారోత్పత్తి, గ్రామీణ ఋణాలు, ఋణవిమోచన, మార్కెటింగ్, లేబర్ శాఖలు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ: లఘుపరిశ్రమలు, ఎక్సైజ్.

నూతన మంత్రివర్గ తొలి సమావేశం

హైదరాబాద్, జనవరి 12—

ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రివర్గ ప్రథమసమావేశం ఈ ఉదయం ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

ఈ సమావేశం జరిగిన కొద్దిసేపటికి శ్రీ సంజీవయ్య విమానంలో మద్రాసుకు బయలుదేరారు. అక్కడనుండి తిరుపతిమీదుగా బెంగుళూరుకు కాంగ్రెసు మహాసభలలో పాల్గొనటానికి వెడతారు. వీరివెంట పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికూడా వున్నారు.

లోకసభ సభ్యుడు, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో [illegible] గ్రంథం వ్రాసిన శ్రీ అల్లాడి కృష్ణస్వామి, [illegible] ఎన్నికైనారు.

బాబూజీ:

"మీ మేనగోడళ్ళు ఊరికి వెళ్ళిపోయారా, అమ్మగారూ! వారివి రెండు మంచి చీరలు ఉతికి తీసుకురావడం కావాలనే ఆలస్యం చేశాను; వాటిని వారు ఇక్కడ దిగవిడిచి వెళ్ళిపోతారుగదా అని."

"చైనా దురాక్రమణను ప్రతిఘటిస్తాము"

భారతదేశంలో చైనీయుల సంఘాధ్యక్షుని ప్రకటన

కలకత్తా, జనవరి 11 :—

భారతదేశంలోని కమ్యూనిస్టు వ్యతిరేక చైనీయుల సంఘాధ్యక్షుడు శ్రీ యస్. యస్. ఛుంగ్ ఇక్కడ నివసించే చైనీయులలో నూటికి ఎనభై అయిదుమంది ప్రస్తుత కమ్యూనిస్టు చైనా చర్యలను నిరసిస్తున్నారని, భారతదేశంపై చైనా దుశ్చర్యలు సమంజసంగా లేవని తెలియజేశారు.

ఈ సంఘాధ్యక్షుడు శ్రీ ఛుంగ్ ప్రసంగిస్తూ 'భారత—చైనా సరిహద్దు వివాదంలో మేము భారత ప్రభుత్వాన్ని, భారతీయుల్ని సమర్థిస్తున్నాము. భారతదేశమే మాకు మాతృభూమి. మేము భారతీయులంగానే భావిస్తున్నాం. కమ్యూనిస్టు చైనా అంటే మాకు అభిమానంగాని, దయాదాక్షిణ్యాలుగాని లేవు" అన్నారు.

శ్రీ ఛుంగ్ తన ప్రసంగంలో ఇలా అన్నారు: "దురాక్రమిత భారత భూభాగాన్ని చైనా తిరిగి అప్పగించకపోతే, ఇండియాలోని చైనీయులమైన మేము, భారత ప్రభుత్వపు పిలుపు అందగానే పోరాటంలో పాల్గొనడానికి సిద్ధంగావున్నాము. ఇండియాలోని మేమంతా ముందుగా యుద్ధానికి సన్నద్ధమై, మా శాయశక్తులా ఈ దురాక్రమణను ప్రతిఘటిస్తాము."

ఆయన యింకా యిలా అన్నారు: ప్రస్తుతం కమ్యూనిస్టు చైనాపాలకుల ఆశయాలతో మేము ఏకీభవించడం లేదు. ఇంటింటికీ తిరిగి కమ్యూనిస్టు చైనా పాలకుల దురాగతాన్ని ప్రచారంచేస్తాం."

"ఇండియాలోని చైనీయుల [illegible] చైనా ప్రభుత్వంనుండి ప్యాస్‌పోర్టులు పొందినవారు [illegible] నూటికి యాభైమంది ఇదారు సంవత్సరాల క్రితమే భారతపౌరసత్వహక్కులకోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. సరిహద్దు వివాదం వచ్చినతరువాత మిగిలినవారు యిప్పుడుప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుంటున్నారు.

శ్రీ ఛుంగ్ లెక్కప్రకారం ప్రస్తుతం ఇండియాలో పదిహేనువేలమంది చైనీయు లున్నారు.

కెన్యాలో ప్రశాంతస్థితి

గవర్నరు ప్రకటన

నైరోబీ, జనవరి 12—

గత ఏడు సంవత్సరాలనుంచీ కెన్యాలోవున్న అత్యవసర పరిస్థితులు తొలగిపోయాయని కెన్యాగవర్నరు సర్ పాట్రిక్ రెనిసన్ ఇవ్వాళ ప్రకటించారు.

మావ్—మావ్ ఉద్యమం తలెత్తినట్లో అంతో 1952 అక్టోబరు 20న కెన్యాలో అత్యవసర పరిస్థితులు ప్రకటించబడ్డాయి. ఈ ఉద్యమంలో 13,000 మంది ప్రజలు మరణించారు. వీరిలో 10,000 మంది మావ్—మావ్ ఉద్యమానికి చెందినవారు.

అత్యవసర పరిస్థితుల అంతాన్ని ప్రకటించే సందర్భంగా ప్రభుత్వ భవనంలో జరిగిన ఉత్సవ సందర్భంలో గవర్నరు ఇలా అన్నారు:

"దుఃఖదాయకమైన భూతకాలమునుండి తప్పించుకునేందుకు ఇప్పుడు ఒక నవకాశం లభించింది. ఇక మన ఆలోచనలు భవిష్యత్తు [illegible] సవాలును ఎదుర్కొనేందుకు మళ్లిద్దాము."

జెంషెడ్పూర్ ఉక్కు కర్మాగారంలో ప్రమాదం

జంషెడ్పూర్, జనవరి 12 :—

ఇక్కడి ఉక్కు కర్మాగారంలోని ఒక ప్లాన్ట్ కొలిమినుంచి నిన్న సాయంత్రం విషవాయువు బయలువెడలగా ఒక వ్యక్తి మరణించాడు. ఇతరులు పన్నెండుమందికి స్పృహతప్పింది.

బాయిలర్ గదిలో ఈ ప్రమాదం జరిగింది. దీని అసిస్టెంట్ జనరల్ ఫోర్మన్ శ్రీ ఎ.కె. బోసు (26) కార్బన్ ఏకామ్లజనిదం (కార్బన్ మోనాక్సయిడ్) అనేవాయువును ప్రమాదకరంగా పరిణమించతగ్గంత పీల్చడం జరిగింది. ఆసుపత్రికి తీసుకువెళ్ళేలోపలే ఆయన మరణించారు. పరీక్ష రంధ్రాలనుంచి ఈ వాయువు బయటికి రావడం ప్రారంభించింది.

ఇతరులు పన్నెండుమందికి తిరిగి స్పృహ వచ్చింది. వారిపుడు ప్రమాదం [illegible] అంటున్నారు.

గత యుద్ధకాలంలో ఇవ్వతేలిన ఋణం

రష్యా, అమెరికాల మధ్య తిరిగి సంప్రదింపులు

వాషింగ్టన్, జనవరి 11—

రెండవ ప్రపంచయుద్ధ సమయంలో అద్దె, అప్పుల ఏర్పాటు క్రింద అమెరికా అందజేసిన సరుకులుకుగాను రష్యా ఇవ్వతేలిన ఋణం విషయంపై ఉభయదేశాల మధ్య నేడు తిరిగి సంప్రదింపులు ప్రారంభమైనవి.

యుద్ధసమయంలో సోవియట్ యూనియన్‌కు అమెరికా 10,800 మిలియన్‌ల డాలర్ల విలువగల సరుకును అందజేసినప్పటికీ కేవలం సైనికేతర వస్తువుల విషయంలో మాత్రమే వసూలు కోరినది. వాటి విలువ దాదాపు 2,600 మిలియన్‌ల డాలర్లు.

ఈ వ్యవహారానికి సంబంధించిన సంప్రదింపులు 1952 లో విఫలమైనాయి. 800 మిలియన్‌ల డాలర్లు చెల్లిస్తే బాకీ చెల్లుపడతామని, అమెరికా అవకాశం ఇస్తే రష్యా అప్పుడు 300 మిలియన్‌ల డాలర్లు మాత్రమే చెల్లిస్తామని అన్నది. దానితో సంప్రదింపులు మధ్యలో ఆగిపోయాయి.

అమెరికన్ పౌరుల ఆస్తులు అక్రమ స్వాధీనం

క్యూబా ప్రభుత్వచర్యలపట్ల అమెరికా విదేశాంగశాఖ నిరసన

వాషింగ్టన్, జనవరి 11:—

క్యూబాలోని అమెరికన్ పౌరుల ఆస్తులను చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొన్నదన్న విషయంలో అమెరికా విదేశాంగశాఖ నేడు క్యూబాప్రభుత్వానికి నిరసన తెలియజేసింది.

హవానాలోని అమెరికా రాయబారి ఫిలిప్ బోన్సాల్ నిన్నటిదినం ఈ విషయంపై క్యూబా విదేశాంగమంత్రిత్వశాఖకు ఒకలేఖ అందజేశారు.

రష్యన్ న్యాయశాస్త్ర గ్రంథం

శ్రీ నెహ్రూకు పంపిస్తామని శ్రీ గోర్కిన్ వెల్లడి

మద్రాస్, జనవరి 12 :

ప్రస్తుతం రష్యా అంతటా అనుసరించబడుతున్న న్యాయసూత్రాల వివరాలు గల గ్రంథాన్ని తనకు పంపించవలసిందిగా ప్రధాని నెహ్రూ, భారతదేశాన్ని సందర్శిస్తున్న రష్యా న్యాయవాదుల, న్యాయమూర్తుల ప్రతినిధి వర్గాన్ని కోరారు.

సోవియట్ సుప్రీమ్ కోర్టు అధ్యక్షుడు, ప్రతినిధివర్గ నాయకుడూ అయిన శ్రీ ఏ. ఎఫ్. గోర్కిన్ భారత న్యాయవాదులతో మాట్లాడుతూ, విద్యాబోధనాద్వారా, సంస్కరణ విధానాల ద్వారా రష్యాలోనేరాల సంఖ్య ఏవిధంగా తగ్గించబడినదీ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు వివరించానని తెలియజేశారు.

"రష్యాలో అనుసరించబడుతున్న న్యాయసూత్రాల వివరాలను తెలియజరిచే గ్రంథం ప్రతిని తనకు ఇవ్వవలసి మా ప్రధాన మంత్రి కోరారు. మాదేశం చేరిన వెంటనే న్యాయసూత్రాలు క్రోడీకరించబడిన ఆ గ్రంథాన్ని పంపుతామని ఆయనకు వాగ్దానం చేశాం" అని శ్రీ గోర్కిన్ తెలియజేశారు.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోని రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఒక వర్టికల్ క్రాస్ ట్యూబ్ బాయిలరు లేదా లోకోమోటివ్ — ఏ యితర మంచి తయారీలో అయినా — క్రొత్తదిగాని — బాగా పనిచేస్తున్నదిగాని ఇటీవలి సర్టిఫికెట్లుతో 50 నుంచి 100 వరకు పౌ. ల వర్కింగు ప్రజరు కలది కావలెను. ఆక్సెసరీస్ వివరములతో బాక్సు నెం. 19 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడకు వ్రాయండి.

ప్రకటన

జనతా కాలేజి గుంటూరు-I.

ఉపసము ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్, ప్యాసు అయినవారు భారత రాష్ట్ర పతులచే రికగ్నైజు కాబడి, గొప్ప ఉద్యోగ అవకాశములుగల ఎ. సి. డబ్ల్యు. ఎ.(లండన్) ఎ. ఐ. సి. డబ్ల్యు. ఎ. (ఇండియా) తప్పినవారు డి. కాం (ఢిల్లీ, బొంబాయి) కోర్సులు చదువవచ్చును.

క్లాసులు ప్రారంభం: 15—1—1960. పూర్తి వివరములకు రు 1 లు ఎం. ఓ. పంపవలెను.

డా. జె. వి. యస్. రావ్ ప్రిన్సిపాల్.

"మహారథి కర్ణ" అన్న తెలుగు చిత్రము విడుదల నిలుపుదలచేస్తూ యిచ్చిన పశ్చిమ గోదావరి జిల్లా కోర్టువారి ఉత్తరవు ఆదే కోర్టువారు తీసివేసినారు. పృథ్వీరాజ్, దుర్గాఖోటే మొదలగు ప్రసిద్ధ తారాగణముతో యీ మహా తెలుగు చిత్రము ఆంధ్రప్రదేశములో త్వరలో విడుదల కానున్నదని ఆంధ్ర మహాజనులకు మనవి చేయుచున్నాము.

(1) ధనలక్ష్మీ (ప్రొడక్సన్స్) — మద్రాసు.
(2) శ్రీ గోపీకృష్ణ ఫిలింసు (మద్రాసు, విజయవాడ)
(3) పద్మాపిక్చర్సు — తాడిపత్రి.

వరుడు కావలెను

30 సంవత్సరముల వయస్సుగల బ్రాహ్మణ యువతి — యస్. యస్. యల్. సి. మ్యూజిక్ టీచర్‌గా పనిచేయుచున్నామెకు, బ్రాహ్మణ కులస్థుడైన వరుడు కావలెను. వివరాలకు: కాంగ్రెసు శ్యామల సుబ్బన్న, వర్ణాంతర పునర్వివాహ సేవాసమితి, అన్నవరం, భీమవరం ప. గో. జిల్లా.

వేలం నోటీసు

గుంటూరు గవర్నమెంటు ముస్లిం హైస్కూలు వందరి (విరిగిపోయినట్టిన్ని, వుపయోగించుటకు పనికిరానట్టిన్ని) స్కూలుఫర్నిచరు 24—1—60 వ తేదీన ఉదయం 10—30 గంటల నుండి స్కూలు ఆవరణమునందు బహిరంగముగా వేలం వేయబడును. వివరములకు సదరు స్కూలునందలి నోటీసు బోర్డునందు చూచుకొనవలసినది.

హెడ్మాస్టరు,
గవర్నమెంటు ముస్లిం హైస్కూలు, గుంటూరు.

టెండరు నోటీసు

ముంటపాల పంచాయతి (కృష్ణాజిల్లా)

ఈ దిగువ తెలిపిన రోడ్డు పనికి సీలు వేసిన టెండర్లు ది 18—1—60 వ తేది సాయంత్రం గం. 4—0 వరకు ఈ దిగువ చిరునామాగల వారిచే కోరబడుచున్నవి. ఆదే తేది సాయంత్రం 4—30 లకు హాజరుకాగల టెండరుదారుల సమక్షమున సదరు టెండర్లు తెరువబడును.

1. వైశ్యుల చెరువు వీధికి మెటలుచేయుట ఎస్టిమేటు మొత్తం రు. 8,500—00. టెండరు డిపాజిటు రు. 425—00.

ఎస్టిమేటు కాపీలు, టెండరు షరతులు టెండరు ఫారములు అయిటము 1 కి రు 1/—చొ. న ది 18—1—60 వ తేది ఉదయం గం. 8—0 లు నుండి పంచాయితీ ఆఫీసులో పొందవచ్చును.

సం) కె. శివరామప్రసాదరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఖమ్మం తాలూకాలో గ్రామ కాంగ్రెసు సంఘాలు

ఖమ్మం, జనవరి 8 :—

ఖమ్మం తాలూకాలో ఈ దిగువ గ్రామాలలో గ్రామ కాంగ్రెసు సంఘాలు ఏర్పాటు చేశారు.

ముజ్జుగూడెం: అధ్యక్షుడు శ్రీ పున్నం రామయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ చిర్రావూరి సీతారామయ్య, కార్యదర్శి శ్రీ కారుమంచి అనంతరాములు కోశాధికారి శ్రీ పున్నం భద్రయ్య గారలు.

బాణాపురం: అధ్యక్షుడు: శ్రీ శివసత్తి రామయ్య కార్యదర్శి: శ్రీ పాలువాయి నారాయణ.

నాచేపల్లి: అధ్యక్షుడు: శ్రీ ముత్తినేని వుల్లయ్య, కార్యదర్శి శ్రీ కారుమంచి అనంతరాములు.

తిరుమలాయపాలెం: అధ్యక్షుడు శ్రీ యడ్లపల్లి వెంకటనారాయణ, ఉపాధ్యక్షుడు: శ్రీ విప్పులనారాయణ, కార్యదర్శులు శ్రీయుతులు మద్దిన్ని వీరభద్రం, దాచేపల్లి జగ్గయ్య గారలు సభ్యులు: శ్రీయుతులు యడ్లపల్లి చిన నారాయణ, యస్. వెంకటేశ్వర్లు, యడ్లపల్లి పెదనారాయణ, యాలముడి వెంకయ్య, [illegible] వీరయ్య, ఆతిమామిళ్ల భద్రయ్య వార్లు [illegible] గారలు.

వికారినామ సంవత్సరం
పుష్య పూర్ణిమ
1960 జనవరి 13 బుధవారం
పూర్ణిమ తెల్లవారుఝాము 4—35గం. వరకు ఆర్ద్ర పగలు 10—00 గం. వరకు వర్జ్యం: రాత్రి 11—6 మొదలు 12—51 గం. వ.

ఆంధ్రప్రభ

1960 జనవరి 13, బుధవారం

శ్రీ సంజీవయ్యా మంత్రివర్గం

పదునల్గురు సభ్యులతో, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారి నూతన మంత్రివర్గం పదవీ స్వీకారం చేసింది. మంత్రివర్గంలో పదునైదుగురుసభ్యులుండగలరని మొదట అనుకున్నారు. ఆంధ్ర ప్రాంతీయులు మంత్రివర్గంలో తొమ్మండుగురుంటే తెలంగాణా వారు ఆరుగురుండాలన్న పూర్వపు ఒప్పందం ప్రకారం, తెలంగాణా ప్రాంతీయునొకనిని త్వరలోనే పదునైదవ మంత్రిగా ప్రకటిస్తారని కొందరంటున్నారు. కాని, శాఖల విభజనంకూడ త్వరితగతిని జరిగిపోయిన ప్రస్తుత సందర్భంలో, శ్రీ సంజీవయ్యగారికి అట్టి సంకల్పమున్నట్లు ఎక్కడా స్ఫురించడం లేదు.

శ్రీ సంజీవరెడ్డిగారి పూర్వ మంత్రివర్గంలోనివారైన శ్రీ కె. వి. నరసింగరావు, శ్రీ భగవంతరావు, శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ జి. వెంకటరెడ్డి, శ్రీ మెహదీ నవాజ్ జంగ్ గార్లకు ఈ నూతన మంత్రివర్గంలో స్థానం లేకపోయింది. శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ యం. నరసింగరావు— వీరిని మాత్రమే ప్రాత మంత్రివర్గంలోంచి తీసుకున్నారు. ఇక పోతే, క్రొత్తగా మంత్రివర్గంలో, స్థానం సంపాదించినవారు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ యం. పళ్ళంరాజు, శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి, శ్రీ పి. వి.జి. రాజు, శ్రీ యన్. రామచంద్రారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్, శ్రీమతి మసూమాబేగం గార్లు.

మొత్తంమీదచూస్తే, మంత్రివర్గం వెనుకటికంటె బలిష్ఠమైనదని చెప్పకతప్పదు. దాదాపుగా మంత్రులందరూ ఏదోఒక విధంగా గట్టివారే. మంత్రిత్వానికై ఎన్నాళ్ళనుంచో ఆశపెట్టుకొన్న వారేకాక సమర్థులిందు చేర పిలువబడడంతో, శాసనసభా పక్షంలోని వివిధ వర్గాలను కూడగట్టుకొని రావడంతో పాటు మంత్రివర్గం శక్తిసామర్థ్యాలను పెంచినట్లు కూడా అయింది. సంపూర్ణమైన ఐకమత్యంతో దీనిని నడిపించడమే ఇకమీదట శ్రీ సంజీవయ్యగారు నిర్వహించవలసివున్న బాధ్యత.

శ్రీ సంజీవరెడ్డిగారు వెనుక తమకు అన్నివిధాలా అనువర్తనులై ఉండగలవారినే తమ మంత్రివర్గంలోకి తీసుకున్నారు. స్వతంత్రించి ఎడాపెడా లాగుతారని తోచినవారిని 'ససేమిరా తీసుకోడాని కంగీకరించలేదు. మంత్రివర్గం ఒక్క త్రాటిమీద నడవడమే ఆయనకు ప్రధానం. ఇందువలన పార్టీలో కొన్ని లకలుకలు బయలుదేరితే ఆయన లక్ష్యపెట్టలేదు. రాజతంత్రంలో ఆరితేరిన వాడుగనుక ఆయన ఏమిచేసినా చెల్లిపోయింది. తన హయాములో ఆయన మరింత బలపడ్డారుగాని బలహీనులు కాలేదు. భారతజాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడుగ ఎన్నిక కావడమే కాక, తన స్థానే నూతన ముఖ్యమంత్రిని ఆంధ్రులు ఏకగ్రీవంగా ఎన్నిక చేయించికొట్టి ఆంధ్రదేశంలో తనకున్న పెద్దరికం మరింతగా ప్రకటించుకున్నారు. ఇది ఆయనకు కీర్తిపతాక.

ఇక సంజీవయ్యగారు తమ కీర్తిపతాకను ఎగురవేయించుకోవలసి ఉన్నది. ముఖ్యమంత్రి పదవికి తమతో తాము తెగని పోటీలుపడి, తుదకు శ్రీ సంజీవయ్యగారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో తమ పోటీని త్రెంచుకొన్న శ్రీ సత్యనారాయణరాజు, బ్రహ్మానందరెడ్డి, రంగారెడ్డిగార్లు సహచరులుగా మంత్రివర్గాన్ని ఏర్పరచగలడమే శ్రీ సంజీవయ్యగారికి కీర్తి ఘటింపజేస్తున్న తొలి సంఘటన. దీనికి తోడు, సంజీవరెడ్డిగారి హయాములో మంత్రివర్గానికి వెలియైన ఉద్దండులను వారు తమ మంత్రివర్గంలోనికి తెచ్చుకొని నూతన సాహసం ప్రదర్శించారు. ఈ సాహస పరిణామం వారి కెదురు తిరిగేదికాక, వారి హయామును మరింత శోభాయమానం చేసేది కావాలనే రాష్ట్ర హితైషులెల్లరూ వాంఛిస్తారు.

శ్రీ సంజీవయ్యగారు చాల మెత్తనివారనీ, ఘటకులైన తోటి మంత్రులను తన ఆయాను గుణంగా కూడగట్టుకొని రాలేక పోవచ్చుననీ కొందరనుమానిస్తున్నారు. ఈ అనుమానాలు కాలక్రమేణా తప్పక పటాపంచలై పోగలవనిమా విశ్వాసం.

హరిజనుడైన తనను ముఖ్యమంత్రిగా ఆంధ్రనాయకులెల్ల ఎన్నుకోడం శ్రీ సంజీవయ్యగారిని భక్తివినమ్రుని గావిస్తున్నది. ఆ వినమ్రతలో నుండియే, వారిలో ఇంతవరకూ కానరాకుండ దాగియున్న ప్రజ్ఞావిశేషాలెన్నో బయటపడవచ్చు. అది మహారోక పవిత్ర సాధనగాకూడ పరిగణిస్తారన డానికి సందేహంలేదు.

తెలంగాణా ప్రతినిధియైన శ్రీ కె. వి. రంగారెడ్డిగారిని ఉపముఖ్యమంత్రిగా ఏర్పాటు చేసుకోవడం బాగుంది. తెలంగాణా వారికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలన్న ఆందోళనను ఈవిధంగా సర్దుబాటు చేసుకున్నారు. తెలంగాణా సభ్యుడు ముఖ్యమంత్రి కావడంలో కంటె హరిజన సభ్యుడు ముఖ్యమంత్రి కావడంలోని విశేషం గొప్పదికదా.

మంత్రివర్గంలో ఈసారి ఒక స్త్రీ ఉండడం మరొక చెప్పుకోదగ్గ విశేషం. ఆమె తెలంగాణా నివాసినియైన ముస్లిం వనిత కావడంలో మరింత ప్రత్యేకత ఉంది. ఈ నియామకం మంత్రివర్గానికి కీర్తి తెచ్చునదై ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెసును మరింత పటిష్ఠమొనర్చ దోడ్పడుతుందని ఆశిస్తున్నాము.

మంత్రివర్గం అనుసరించే విధానంలో మార్పేమీ ఉండబోదనీ, భూసంస్కరణలు హుటాహుటిగా ప్రవేశపెట్టడం జరుగుతుందనీ అన్నారు శ్రీ సంజీవయ్యగారు. ఈ విషయంలో కాలయాపన జరిగినందువల్ల నష్టమేగాని లాభమేమీ లేదు. ఇంకా రెండేళ్ళకు జనరల్ ఎన్నికలు జరుగుతాయి. ఈ రెండేండ్ల కాలంలోనూ శ్రీ సంజీవయ్యగారిహయాము కాంగ్రెసు ప్రతిష్ఠను కూడగట్టుకొని వచ్చేదై, ప్రతిపక్షాలను నిర్వీర్యమొనర్చేదగుగాక యని ఆశిస్తున్నాము.

అహమ్మదాబాద్, జనవరి 12 — కైరా జిల్లాలోని హదియాద్ తాలూకాలో నిన్న ఉదయం తీవ్రమైన వడగళ్ళవాన కురవగా, పొగాకు,ఆముదం మొదలైన పంటలకు విపరీతమైన నష్టం కలిగిందని నేడిక్కడికి చేరిన వార్తల వలన తెలిసింది.

ఈ వడగళ్ళవానకు పందలాది పశువులు మరణించినవి. చాల పెద్ద వడగళ్ళు పక్షులను కూడా చంపినట్లు తెలుస్తున్నది.

శ్రీ సంజీవయ్యా మంత్రివర్గం

సభ్యుల జీవిత విశేషాలు

శ్రీ దామోదరం సంజీవయ్యా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14 వ తేదీని కర్నూలుజిల్లా పెద్దపాడులో జన్మించారు. అనంతపురంలో విద్య నభ్యసించారు. మద్రాసు లా కాలేజీలో న్యాయవాది పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. 1950 లో పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికయ్యారు. 1952 లో మద్రాసు రాష్ట్ర శాసనసభకు కర్నూలు ద్విసభ్యనియోజకవర్గంనుండి సభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీ సి. రాజగోపాలాచారి మంత్రివర్గంలో సహకార శాఖమంత్రి పదవిని నిర్వహించారు. 1953 అక్టోబరు నెలలో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు శ్రీ ప్రకాశం మంత్రివర్గంలో సభ్యులుగా వ్యవహరించారు. అప్పుడు వీరు ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. 1955 లో మధ్యంతర ఎన్నికలు జరిగినప్పుడు తిరిగి వీరు ఎన్నికయ్యారు. శ్రీ గోపాలరెడ్డి మంత్రివర్గంలో సహకార, వాణిజ్య పన్నుల శాఖను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన పిమ్మట శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో చేరారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి

ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి 1891 డిశంబరు 10 వ తేదీని హైదరాబాదు జిల్లా ధర్మసాగర్‌లో జన్మించారు. 1909 లో మహబూబాబాదు నగర్‌లో న్యాయవాద సంఘంలో చేరారు.

1922—23 లో ఆంధ్ర మహాసభను హైదరాబాదులో స్థాపించటానికి ఎక్కువగా కృషిచేశారు. రెండుసార్లు ఈ సభకు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1936 నుంచి 39 వరకు హైదరాబాదు శాసన మండలి సభ్యులు. 1947 లో స్వాతంత్ర్యోద్యమంలో ఖైదుశిక్ష అనుభవించారు. హైదరాబాదులో శ్రీరామకృష్ణారావు మంత్రివర్గంలో శ్రీ రంగారెడ్డి రెవిన్యూ మంత్రిగా వ్యవహరించారు. శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో హోంమంత్రిగా చేరారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పశ్చిమ గోదావరిజిల్లా వాండ్రంలో 1913 జనవరి 25 న జన్మించారు. 1931 ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. 9 నెలలపాటు కారాగార శిక్ష అనుభవించారు. విడుదల అయిన పిమ్మట ఖాదీఉద్యమంలోను, హరిజనోద్యమంలోను పాల్గొన్నారు. చట్ట విరుద్ధంగా "వీరభారతి" అనే వారపత్రికను నడిపారు. 1933 లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులుగాను, తరువాత అఖిలభారత కాంగ్రెస్ సంఘసభ్యులుగాను ఎన్నికయ్యారు. గత 27 సంవత్సరాల నుంచీ వీరి సంఘసభ్యులుగా ఉంటున్నారు. 1946 లో మద్రాసు శాసనసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. 1936 ఆంధ్రయువజన సంఘ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1940 ఫిబ్రవరిలో వీరిని అరెస్టు చేశారు. 1945 డిశంబరు వరకు జెయిలులో ఉన్నారు. 1946 లో శాసనసభ సభ్యులుగా ఎన్నిక అయినప్పుడు కమ్యూనిస్టు అభ్యర్థిని నలభైవేల మెజారిటీ వోట్లతో ఓడించారు. 1951 లో ఎ. పి. సి. సి కార్యదర్శిగా ఎన్నిక అయ్యారు. 1953 లో వీరిని పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్నారు. 1955 నుంచి ఎ. పి. సి. సి. అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు తీవ్రమైన కృషి జరిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘ అధ్యక్షులయ్యారు. ఆటుపిమ్మట ఏ. ఐ. సి. సి. కార్యదర్శి అయ్యారు.

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు

శ్రీ రామారావు 1911 డిశంబరు 10 వ తేదీని జన్మించారు. 1952 లో తూర్పు గోదావరిజిల్లా పామర్రు నియోజకవర్గంనుంచి ఆంధ్రశాసనసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిది తూర్పు గోదావరిజిల్లా. 1952 ఏప్రిల్ నుంచి 53 వరకు రాజాజీ మంత్రివర్గంలో వాణిజ్య పన్నులశాఖ మంత్రిగా పనిచేశారు. ప్రకాశం పంతులుగారి మంత్రివర్గంలో వీరు విద్యామంత్రిగా ఉన్నారు. శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలోను ఇదేశాఖను నిర్వహిస్తూ వచ్చారు.

శ్రీ పి. రంగారెడ్డి

శ్రీ పిడతల రంగారెడ్డికి 42 ఏళ్ళు ఇప్పుడే నిండాయి. 18 వ ఏటనే వీరు ప్రజాజీవితాన్ని ప్రారంభించారు. కర్నూలు జిల్లా గిద్దలూరు తాలూకా అనుములవీడు వీరిజన్మస్థానం.

1917 సెప్టెంబరు 10 న వీరు జన్మించారు.

శ్రీ రంగారెడ్డి చదువు చాలించి గుంటూరు జిల్లా కొత్తపట్నం వేసవి రాజకీయ పాఠశాలలో 1937 లో చేరారు. ఈ వేసవి పాఠశాలను ప్రభుత్వం నిషేధించింది. ఈ నిషేధాజ్ఞను ఉల్లంఘించి శ్రీ రంగారెడ్డి అరెస్టయ్యారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్‌లోచేరి కృషిచేశారు. తరువాత ఎ. పి. సి. సి.సభ్యుడుగా ఎన్నికయ్యారు. 1938 లో ఎ. ఐ. సి. సి. సభ్యులుగా ఎన్నికయ్యారు. అప్పటినుంచి వీరి సభ్యత్వాన్ని నిర్వహిస్తున్నారు. 1940 సత్యాగ్రహోద్యమంలో వీరికి కఠిన కైదుశిక్ష విధించారు. రు. 500 లు జరిమానా విధించారు. విడుదల ఆయిన పిమ్మట కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1942 ఉద్యమంలో పాల్గొన్నారు. అప్పుడు వీరిని నిర్బంధంలో ఉంచారు. 1945 లో వీరిని వెల్లూరు జెయిలునుంచి విడుదల చేశారు. మద్రాసు శాసనమండలినుంచి వీరిని 1950 లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకున్నారు. 1952 వరకు వీరు పార్లమెంటు సభ్యులుగా ఉన్నారు. కంబం నియోజకవర్గంనుంచి మద్రాసు శాసనసభ సభ్యులుగా ఎన్నిక అయ్యారు. రాజాజీ మంత్రివర్గంలో కాంగ్రెస్ శాసన సభ్యుల పార్టీ కార్యదర్శిగా సంఘంలో పనిచేశారు.

ఆటుపిమ్మట ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీ "చీఫ్‌విప్" గా శ్రీ రంగారెడ్డిని ఎన్నుకున్నారు. ఆ తరువాత ప్రభుత్వ "విప్" గా పనిచేశారు. 1955 లో తిరిగి వీరు శాసనసభ్యులుగా ఎన్నిక అయ్యారు. చీఫ్‌విప్‌గానే గోపాలరెడ్డి మంత్రివర్గంలో వ్యవహరిస్తూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడటంతో కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీ చీఫ్‌విప్‌గా సంజీవరెడ్డి మంత్రివర్గంలో పనిచేశారు. తరువాత ప్రభుత్వ చీఫ్‌విప్‌గా ఆయ్యారు. ఆ పదవిని ఇప్పటివరకు నిర్వహిస్తూ వచ్చారు.

విజయవాడలో ఎ. పి. సి. సి. అధ్యక్షునిగా శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును ఎన్నుకున్నప్పుడు శ్రీ రంగారెడ్డి సంయుక్త కార్యదర్శిగా వ్యవహరించారు.

1958 లో హైదరాబాదు, ఆంధ్ర కాంగ్రెస్ కమిటీలు లీనమయినప్పుడు శ్రీ రంగారెడ్డిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ లో అన్నివర్గాలను అధ్యకుడుగా వీరు ఏకం చేయగలిగారు.

సమాజాభివృద్ధి, సహకార ఉద్యమాలలో శ్రీ రంగారెడ్డి ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు.

శ్రీ కె. చంద్రమౌళి

శ్రీ కల్లూరి చంద్రమౌళి 1900 లో జన్మించారు. బాపట్ల ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించారు. అబర్డీన్‌లో వ్యవసాయంలో బి. యస్‌సి. డిగ్రీని పొందారు. దేశానికి తిరిగి రావటంతోనే వీరికి వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టరు ఉద్యోగాన్ని యిస్తామన్నారు. దీనిని వీరు నిరాకరించారు. స్వాతంత్ర్యోద్యమంలో చేరారు. 1934 లో గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. మూడుసార్లు జెయిలుకి వెళ్ళారు.

1936 లో మద్రాసు శాసనసభ సభ్యులుగా ఎన్నిక అయ్యారు. మరుసంవత్సరం ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటు సభ్యులుగా ఎన్నిక అయ్యారు. రామస్వామిరెడ్డియార్ మంత్రివర్గంలో వీరు సభ్యులయ్యారు. ఆటుపిమ్మట కుమారస్వామి రాజా మంత్రివర్గంలోను మంత్రిగా పనిచేశారు. 1953 లో ఏ. పి. సి. సి. కార్యదర్శిగా వీరిని ఎన్నుకున్నారు. 1955 లో గోపాలరెడ్డి మంత్రివర్గంలో వీరు దేవాదాయ మంత్రి.

శ్రీ చంద్రమౌళికి సాహిత్యంలోకూడా ప్రవేశం ఉంది. వీరి రామాయణ సుధాలహరి తెలుగులో ఒక ఉత్తమ గ్రంథం. భారతీయ సభ ఈగ్రంథాన్ని పాఠ్యగ్రంథంగా నిర్ణయించింది.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 1909 జులై 28న జన్మించారు. 1936 లో గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1946 నుంచి 1952 వరకూ మద్రాసు శాసనసభ సభ్యుడుగా వున్నారు. 1955 నుంచి ఆంధ్రప్రదేశ్ అవతరించి, శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో ప్రవేశించేవరకూ ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా వున్నారు.

శ్రీ యం. నరసింగరావు

శ్రీ యం. నరసింగరావు, 1896 మార్చి 17 వ తేదీన జన్మించారు. 1927లో ఆయన 'రయ్యత్' అనే ఉర్దూ పత్రికను స్థాపించారు. 1936 లోనూ 1945 లోను ఆయన ఆంధ్ర మహాసభాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1938 నుంచి 1942 వరకూ హైదరాబాదు శాసన మండలి సభ్యులుగా ఉన్నారు. 1941 లో హైదరాబాదు జర్నలిస్టుల సంఘానికి అధ్యక్షులయ్యారు. 1950 లో జర్నలిస్టుల మహాసభకు అధ్యక్షత వహించారు. భూసంస్కరణల సంఘం అధ్యక్షుడుగా, తర్వాత భారత సేవక్ సమాజ్ హైదరాబాదు రాష్ట్ర విభాగపు సమావేశకర్తగా కృషిచేశారు. తర్వాత శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గంలో చేరారు.

శ్రీ పల్లంరాజు

ఈయన 1899 ఏప్రిల్ 25 న జన్మించారు. 1922 లో మద్రాసు విశ్వవిద్యాలయంలో బి. యస్ సి. డిగ్రీ పొందారు. తూర్పు గోదావరి జిల్లాలోని తమ స్వగ్రామం [illegible] లో గ్రామమునసబుగా కొంతకాలం పనిచేసి రాజీనామాయిచ్చి కాంగ్రెసులో చేరారు. 1929 లో ఆయన తూర్పు గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. పిఠాపురం రాజాను ఓడించి 1937 లో ఉమ్మడి మద్రాసు శాసనసభకు ఎన్నికయ్యారు. తిరిగి 1946 లో ఎన్నికయ్యారు. 1951 సాధారణ ఎన్నికలలో కాంగ్రెసుకు ప్రతిపక్ష బలం ఎక్కువయిన సందర్భంలో ఓడిపోయినవారిలో వీరూ ఒకరు. 1955 ఎన్నికలలో వీరు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి

శ్రీ సుబ్బారెడ్డి 1907, మార్చి 1 న జన్మించారు. నెల్లూరు వి. ఆర్. కాలేజీలోనూ, మద్రాసు పచ్చయ్యప్ప కళాశాలలోనూ విద్యాభ్యాసం సాగించారు. 1937 లో నెల్లూరు పురపాలక సంఘం అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. అప్పటినుంచి యిప్పటివరకూ ఆ పదవిలోనే వుంటున్నారు. 1937 లో వారు కాంగ్రెసులో చేరి, నెల్లూరు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడుగా పలుమార్లు ఎన్నికయ్యారు. 1955 లో రాష్ట్ర శాసన సభకు ఎన్నికయ్యారు. రాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలికికూడా ఆయన అధ్యకుడు.

శ్రీ పి. వి. జి. రాజు

శ్రీ పూసపాటి విజయరామ గజపతిరాజు 1924 లో 1 న జన్మించారు. విజయనగరం [illegible] లోనూ, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలోనూ కొలంబియా విశ్వవిద్యాలయంలోనూ విద్యాభ్యాసం సాగించారు. 1947 లో కాంగ్రెసులో చేరారు. కాని కొద్ది నెలలలోనే కాంగ్రెసును వదలి సోషలిస్టు కాంగ్రెసులో చేరారు. 1951 లో మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయి, 1956 వరకు సభ్యుడుగా వున్నారు. 1956లో పార్లమెంటుకు ఎన్నికయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయన పెక్కుసార్లు ఇనాం రైతుల పక్షంగా ఆందోళనలు చేసి, కాంగ్రెసు ప్రభుత్వంచే జైలుకు పంపబడ్డారు. మూడు సంవత్సరాలు జైలులో వున్నారు.

శ్రీ రాజా మొన్నమొన్నటివరకూ సోషలిస్టు పార్టీలోని ముఖ్యుడుగావుంటూ సోషలిస్టు సమైక్యతావిషయంపై డాక్టర్ లోహియాతో అభిప్రాయభేదాలు రావటంవల్ల విడిపోయారు.

శ్రీమతి మసూమాబీగం

శ్రీమతి మసూమాబీగం 1902 అక్టోబరు 2న హైదరాబాదులో ప్రసిద్ధ టిల్‌గ్రామీ కుటుంబంలో పుట్టారు. అఖిల భారతమహిళామహాసభ ఉపాధ్యక్షులలో ఆమె ఒకరు. అనేక రాష్ట్ర అఖిల భారత మహిళా సంఘాలతో ఆమెకు సంబంధం వున్నది. ఉస్మానియా విశ్వవిద్యాలయం బోర్డు ఆఫ్ స్టడీస్ లో ఆమె సభ్యురాలు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి

శ్రీ నూకల రామచంద్రారెడ్డి 1919 జనవరి 11 న వరంగల్ జిల్లా, మహబూబాబాద్ తాలూకా, జమ్మలపల్లి గ్రామంలోని ఒక రైతు కుటుంబంలో జన్మించారు. నాగపూరు విశ్వవిద్యాలయంలో పట్టభద్రులయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా వున్నప్పటినుంచీ వందేమాతరం వుద్యమంలో ప్రముఖపాత్ర నిర్వహించేవారు. హైదరాబాదు సంస్థానాన్ని విచ్ఛిన్నంచేసి విగతాదేశంలో విలీనం చేసేందుకై మహాత్మాగాంధి ఉద్బోధం ననుసరించి వుద్యమంలో పాల్గొన్నారు. మహబూబాబాద్ తెలంగాణా కాంగ్రెసు కమిటీకి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. తర్వాత వరంగల్ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. సాంఘిక, రాజకీయ రంగాలలో శ్రీ రెడ్డిగారి కార్యకలాపాలను హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ గుర్తించింది. 1957 లో జరిగిన సాధారణ ఎన్నికలలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచారు. 1956 డిసెంబరులో హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సాధారణ కార్యదర్శిగా నియమించబడ్డారు. 1957లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షుడుగా ఎన్నికయినప్పుడు వీరు తిరిగి కార్యదర్శిగా నియమించబడ్డారు. శ్రీ రెడ్డి స్నేహపాత్రులు, ఉదార స్వభావులు, సమస్యలను ఎదుర్కొని సత్వరనిశ్చయానికి రాగల శక్తిగలవారు. విద్యార్థిదశలో ఆయన క్రీడారంగంలో మంచిప్రతిభ చూపేవారు.

శ్రీ కొండా లక్ష్మణ్

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫ్‌నగర్ తాలూకా, వాంకిడి గ్రామంలో జన్మించారు. 1940 లో న్యాయవాద డిప్లొమా పొందిన తర్వాత హైదరాబాదులో 1 వ తరగతి వకీలుగా ప్రాక్టీసు ప్రారంభించారు. వందేమాతరం వుద్యమంలో ప్రముఖపాత్ర వహించారు. జైలుకు వెళ్ళారు. నేతపనివారి సంక్షేమంపట్ల చాలా శ్రద్ధతీసుకుంటారు. హైదరాబాదు కేంద్ర నేత పనివారి సహకార సంఘానికి వీరు అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ అవతరణంతో, రాష్ట్రశాసనసభకు ఉపసభాపతిగా ఎన్నికయ్యారు.

ఇండో-పాక్ పశ్చిమ సరిహద్దుపై ఒప్పందం

—సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 11 :—

కచ్—సింధ్ సరిహద్దులోని ఛాద్ బెట్ ప్రాంతం విషయంలో తప్ప ఇండియా—పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దుకు సంబంధించిన అన్ని వివాదాలపై ఒప్పందం కుదిరినట్టు ఉభయదేశాల మధ్య మంత్రుల స్థాయిలో జరిగిన సమావేశానంతరం ఒక సంయుక్త ప్రకటనలో నేడు వెల్లడించబడినది.

ఐదురోజులపాటు జరిగిన సంభాషణలు నేటితో ముగిశాయి.

దీనిలో పేర్కొనబడుతున్న నాలుగు వివాదగ్రస్త ప్రాంతాలపై ఒప్పందం కుదిరినది : (1) ఛక్‌లదెకే (2) థెసార్జ్ మార్గ్, (3) హుస్సేనీవాలా (4) సులేమాన్ హెడ్‌వర్క్స్.

వివాదగ్రస్తమైన కచ్‌సింధ్ సరిహద్దుకు సంబంధించి ఇంకా ఇతర సమాచారాన్ని సేకరించటానికి ఉభయ దేశాలు అంగీకరించాయి.

రాడ్‌క్లిఫ్ ఎవార్డు నిర్వచనం విషయంలో ఉభయదేశాల మధ్య విభేదాలు ఉత్పన్నమైనటప్పుడు మొదట పేర్కొనబడిన నాలుగు ప్రాంతాలపై వివాదానికి కారణమైనది.

ప్రస్తుతం జరిగిన ఒప్పందం ప్రకారం, ఎవార్డు నిర్వచనంలో ఉభయులకీ అంగీకృతమైన అంశాలకు అనుగుణ్యంగా సరిహద్దు రేఖలో సర్దుబాట్లు జరుగుతాయి.

ఒప్పందంపై భారత ప్రభుత్వం తరఫున శ్రీ ఎమ్. జె. దేశాయి, పాకిస్తాన్ తరఫున శ్రీ జె. జి. ఖారాస్ రాష్ట్రపతి భవనంలో నేటి మధ్యాహ్నం సంతకాలు చేశారు.

ఈ ఒప్పందాన్ని అనుసరించి ఛక్‌లదెకే ప్రాంతంపై పాకిస్తాన్, థెసార్జ్ మార్గ్ ప్రాంతంలోని మూడు గ్రామాలపై భారతదేశం తమ తమ హక్కులను వదులుకుంటాయి.

హుస్సేనీవాలా హెడ్‌వర్క్స్ ప్రాంతం విషయంలో ఫిరోజ్‌పూర్, లాహోర్ జిల్లాల మధ్య సరిహద్దును అంతర్జాతీయ సరిహద్దుగా ఏర్పాటు చేసుకోవటానికి నిర్ణయం జరిగింది.

"సులేమాన్ హెడ్‌వర్క్స్ విషయంలో హెడ్ వర్క్స్ ప్రాంతం పాకిస్తాన్ ఆధీనంలో వుండటానికి వీలుగా జిల్లా సరిహద్దులో కొంత సర్దుబాటు జరుగుతుంది. రాడ్‌క్లిఫ్ ఎవార్డు ప్రకారం అడ్డుకట్టలో కొంతభాగం పాకిస్తాన్‌కు చెందాలి.

"ప్రధాన సమస్య రాడ్‌క్లిఫ్ ఎవార్డును నిర్వచించుకోవటమే. దాని ప్రకారం సరిహద్దు రేఖలో కొన్ని చిన్న చిన్న సర్దుబాట్లు చేయబడ్డాయి."

అంతకు తప్పించి ఒకరి భూభాగాన్ని మరొకరు తీసుకోవటంగాని, అప్పగించటంగాని ఏమీ లేదని ఢిల్లీ అధికార వర్గాలవారు ఈ ఒప్పందంపై వ్యాఖ్యానించారు.

సరిహద్దు దళాలకు సంబంధించిన సరిహద్దు నిబంధనల విషయంలో కూడా ఒప్పందం కుదిరినది.

సరిహద్దుల నిర్ణయ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలనీ, దాని ప్రకారం ఉభయ దేశాలలో విరుద్ధ ఆక్రమణలోఉన్న ప్రాంతాలను ఎవరివి వారికి అప్పగింపటం 1960 అక్టోబర్ 15 వ తేదీ నాటికి పూర్తికావాలనికూడా నిర్ణయించబడినది.

సర్దుబాట్లకు గురికాబోతున్న ప్రాంతం ఎక్కువభాగం నిర్జన ప్రాంతం కనుక జనాబా సమస్య ఏదీ ఉత్పన్నం కాలేదు. సంభాషణల్లో ఆ విషయం చర్చకు రాలేదనికూడా ఒక అధికార ప్రతినిధి అన్నారు.

సంయుక్తప్రకటన వివరాలు

ఢిల్లీ, రావల్పిండి నగరాల నుంచి ఒకేసారి విడుదలైన సంయుక్త ప్రకటనలో ఈవిధంగా పేర్కొనబడినది :

"1959 అక్టోబర్‌లో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మంత్రివర్గ స్థాయిలో జరిగిన సమావేశంలో కైకొనబడ్డ నిర్ణయాన్ని పురస్కరించుకుని ఇండియా, తూర్పు పాకిస్తాన్ సరిహద్దుకు సంబంధించిన అనేక సమస్యలు సౌమనస్యంగా పరిష్కరించబడ్డాయి. పోగా ఇక ఇండియా, పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దు సమస్యలను చర్చించటానికి గాను తిరిగి ఇప్పుడు మంత్రివర్గ స్థాయిలో 1960 జనవరి 4 వ తేదీ నుంచి జనవరి 11 వ తేదీవరకు లాహోర్, రావల్పిండి, ఢిల్లీ నగరాలలో సమావేశాలు జరిగాయి. పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి లెఫ్టినెంట్ జనరల్ కె. ఎమ్. షేక్ నాయకత్వం వహించారు. భారత ప్రతినిధివర్గానికి సర్దార్ స్వర్ణసింగ్ నాయకత్వం వహించారు.

"వివాదగ్రస్తంగా ఉన్న ప్రాంతాలు మొత్తం ఐదు : (1) ఛక్‌లదెకే (2) థెసార్జ్ మార్గ్ (3) హుస్సేనీవాలా, (4) సులేమాన్ హెడ్‌వర్క్స్, (5) కచ్-సింధ్ సరిహద్దు.

"వీటిలో మొదటి నాలుగు వివాదాలు రాడ్‌క్లిఫ్ ఎవార్డును నిర్వచించుకోవటంలో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య భేదాభిప్రాయాలు ఉత్పత్తి అయిన కారణంగా సంభవించాయి. పరస్పర సుహృద్భావంతో సౌమనస్యంగా అవి ఇప్పుడు పరిష్కరించబడ్డాయి.

"ఛక్‌లదెకే ప్రాంతంపై పాకిస్తాన్, థెసార్జ్ మార్గ్ ప్రాంతంలోని మూడు గ్రామాలపై రాగ్, హర్‌దిత్‌సింగ్, పటాన్‌కే (భారతదేశం తమ తమ హక్కులను వదులుకున్నాయి. హుస్సేనీవాలా హెడ్‌వర్క్స్ ప్రాంతం విషయంలో ఫిరోజ్‌పూర్, లాహోర్ జిల్లాల మధ్య సరిహద్దును అంతర్జాతీయ సరిహద్దుగా నిర్ణయించటం జరిగినది. సులేమాన్ హెడ్‌వర్క్స్ ప్రాంతం విషయంలో కూడా ఒక పరిష్కారం కుదిరి జిల్లా సరిహద్దును సర్దుబాటు చేయటానికి ఉభయ వర్గాలవారు అంగీకరించారు.

"కచ్—సింధ్ సరిహద్దుకు సంబంధించిన వివాదం విషయంలో ఇంకా ఇతర సమాచారాన్ని సేకరించటానికి ఉభయ దేశాలు అంగీకరించాయి. ఈ వివాదాన్ని కూడా పరిష్కరించుకోవటానికి ముందు ముందు చర్యలు జరుగుతాయి.

"పశ్చిమ పాకిస్తాన్, పంజాబ్ (ఇండియా) మధ్య సరిహద్దును నిర్ణయించుకోవటానికి సంబంధించి, ఆ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, 1960 ఏప్రిల్‌లోగా పూర్తి చేయాలని నిర్ణయించబడినది. ఉభయ దేశాలలో విరుద్ధ ఆక్రమణలో ఉన్న భూభాగాలను 1960 అక్టోబర్ 15 నాటికి ఎవరివి వారికి అప్పగించాలని కూడా నిర్ణయం జరిగినది.

"ఇటు ఇండియా— తూర్పు పాకిస్తాన్, ఇండియా—పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులకు సంబంధించి వివాదగ్రస్తమైన అనేక సమస్యలు సౌమనస్యంగా ఇలా పరిష్కరించుకోవటం ద్వారా స్నేహసంబంధాల అభివృద్ధికై సాగిస్తున్న కృషిలో ఉభయ ప్రభుత్వాలు మరొక అడుగు ముందుకు వేశాయి".

యూదు విద్వేష ప్రచారం

ఆందోళనను వ్యక్తపరుస్తూ మిత్రరాజ్య సమితికి ఇజ్రాయిల్ లేఖ

లండన్, జనవరి 11 :—

యూదులపట్ల విద్వేషం, దాన్ని రెచ్చకొట్టటానికి ఇటీవల ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న ప్రదర్శనలు అనేక విధాల ఆందోళనకలిగిస్తున్నాయని ఇజ్రాయిల్‌దేశం నేడు మిత్రరాజ్యసమితికి తెలియజేసినది.

మిత్రరాజ్య సమితిలోని ఇజ్రాయిల్ ప్రతినిధి వర్గంవారు ఒక లేఖద్వారా ఈ విషయాన్ని జాతి వివక్షతా నిరోధానికి సంబంధించిన సమితి ఉపసంఘానికి తెలియజేసి ఈ దారుణాన్ని అణచివేయటంలో ప్రపంచ రాజ్యాల వారంతా తోడ్పడతారన్న విశ్వాసాన్ని ప్రకటించారు.

జరిగిన సంఘటనలకు ఇజ్రాయిల్ ప్రభుత్వం, ప్రజలు దిగ్భ్రాంతి చెందటమేగాక తీవ్రమైన ఆవేదనకు గురుతున్నారని లేఖలో వారు పేర్కొన్నారు.

ఇది ఇలా ఉండగా ఫ్రాన్సు, రోమ్, ఆస్ట్రేలియా తదితర దేశాల స్వస్తిక్ చిహ్నాలు నేడు అనేకచోట్ల ప్రత్యక్షమైనాయి.

స్వస్తిక్ చిహ్నాలు తిరిగి ప్రత్యక్షం

ఫ్రాన్సులో ఫాన్‌టెన్‌బ్లూ అనేచోట అట్లాంటిక్ సంధి దళాలకు సంబంధించిన జర్మనీ సేనానాయకుడు జనరల్ హాన్స్ స్పిడెల్ ఇంటిమీద నేడు ఎవరో స్వస్తిక్ చిహ్నాలు చిత్రించారు.

వియన్నా

యూద్ వ్యతిరేక చర్యలలో పాల్గొన్నందుకుగాను వియన్నాలో నేడు ఆరుగురు అరెస్టు చేయబడ్డారు. వీరిలో ఇద్దరు 13, 15 సంవత్సరాల వయస్సుగల పిల్లలు.

బెర్లిన్

తప్పత్రాగి 'హిట్లర్ జిందాబాద్,' అని అరిచినందుకు 57 సంవత్సరాల వయస్సుగల యూదజాతీయుడు మాక్స్ జార్జ్ అనే వ్యక్తిని బెర్లిన్ పోలీసులు అరెస్టు చేశారు.

నాజీ గీతాలు పాడినందుకు, పౌరమందిరాలలో యూద్ వ్యతిరేక సంభాషణలు సాగించినందుకు మరో 180మంది అరెస్టు కాబడ్డారు.

రోమ్

ఈశాన్య ఇటలీలో కారు కిటికీలమీద స్వస్తిక్ చిహ్నాలు చిత్రించబడ్డాయి. ముందులో కప్పబడిన పేవ్‌మెంటుమీద యూద్ వ్యతిరేక నినాదాలు వ్రాయబడ్డాయి.

కాలిఫోర్నియా

ఉత్తర హాలీవుడ్ ప్రాంతంలో ఒక దేవాలయం గోడలమీద యూద్ వ్యతిరేక నినాదాలు వ్రాయబడ్డాయి. యూదుల గృహద్వారాల మీద ఎరుపు, నారింజరంగుల్లో (పెదవులకు వేసుకునే రంగులు) స్వస్తిక్ చిహ్నాలు చిత్రించబడ్డాయి.

ఫోవో—ఉటా అనే ప్రాంతాలలో వ్యాపార భవనాలమీద ఎరుపురంగులో స్వస్తిక్ చిహ్నాలు చిత్రించబడ్డాయి.

పెన్సిల్వేనియాలో కార్బొండేల్‌లోని యూద్ దేవాలయంమీద మూడు అడుగుల యెత్తున పెద్ద స్వస్తిక్ చిహ్నం చిత్రించబడినది. టూపెకా—కాన్సాస్, సెన్‌గినాట్, బోస్టన్, అగస్టా మొదలైనచోట్ల కూడా స్వస్తిక్ చిహ్నాలు ప్రత్యక్షమైనాయి.

ఒక యూద్‌దేవాలయంపై స్వస్తిక్ చిహ్నాలు చిత్రించినేరానికిగాను పెన్సిల్వేనియాలోని హారిస్‌బర్గ్ కోర్టులో కొందరు [illegible] నేడు విచారణ జరిగినది.

పైలట్ల సమ్మె

మధ్యవర్తి నియామక ప్రతిపాదనకు పైలట్ల తిరస్కృతి

బొంబాయి, జనవరి 11:—

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ పైలట్లు 90 మంది నాలుగురోజులుగా సాగిస్తున్న సమ్మెను పరిష్కరించటానికి ఆ సంస్థ చేసిన మధ్యవర్తి ప్రతిపాదనను పైలట్ల గిల్డ్ ప్రతినిధి ఒకరు గత రాత్రి ఇక్కడ తిరస్కరించారు. ఈ సమ్మె మూలంగా ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ కార్పొరేషన్ విదేశ రవాణా నిలిచిపోయింది.

కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. డి. టాటా నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఈ ప్రతిపాదనచేశారు. అయితే,ముందు పైలట్లు సమ్మెను విరమించాలనీ, అలాచేస్తే పైలట్లగిల్డ్ సభ్యుడుకాని కెప్టెన్ గిల్డర్‌ని 707 బోయింగు శిక్షణ నిమిత్తం అమెరికాకు పంపే సమస్యను మధ్యవర్తి తీర్పుకి పెట్టటానికి కార్పొరేషన్ సిద్ధంగా వున్నదని శ్రీ టాటా చెప్పారు.

కెప్టెన్ గిల్డర్‌ని అమెరికానుంచి పిలిపించి, పాకిస్తానంలో ఆయనను నియమించేటంతవరకు సమ్మెవిరమణ అన్నమాటే లేదని పైలట్లగిల్డు ప్రతినిధి చెప్పారు. మధ్యవర్తి పరిష్కారప్రతిపాదన చిత్తశుద్ధితో చేసివుంటే ముందు ఆ పని జరగాలని, అలాచేయకపోవటంచేత ఈ పరిష్కార ప్రతిపాదన కేవలం కంటితుడుపు తయారైనదని కూడా ఆయన అన్నారు.

జాగ్రత్తగా ఆలోచించి, తెలివిగా వ్యవహరించవలసిందిగా కోరుతూ సమ్మెలో పాల్గొంటున్న పైలట్లు కందరకూ శ్రీ టాటా నేడు ప్రత్యేకంగా ప్రతిఒక్కరికీ లేఖలు వ్రాశారు.

గిల్డ్ సర్వసభ్యసంఘం నేటిఉదయం సమావేశమై గిల్డు మేనేజింగు కమిటీ శ్రీ టాటాను మాటాడని నిర్ణయించింది. ఈ సమావేశం నేడు జరుగగలదని భావిస్తున్నారు.

సమ్మెను విరమించడం గురించి గిల్డు మేనేజింగు కమిటీ శ్రీ టాటాతో సంప్రదించబోవటంలేదనీ, ప్రస్తుత వివాదం గిల్డు దృష్టిలో శ్రీ టాటాకు కలిగిన కొన్ని పొరపాటు అభిప్రాయాలను సవరించడానికే మాత్రమే ఈ సమావేశం జరుగుతున్నదనీ గిల్డ్ ప్రతినిధి ఒకరు విలేఖరులతో చెప్పారు.

రేడియో

జనవరి 14 గురువారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడవలె, 7—45 సంగీతశిక్షణ, 8—00 ఉం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీతపాటం, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 (స్త్రీసంపాట్,(ఉర్దూ)1—30సుల్,కవ్వాలీ నాత్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—10 ఉం. వా., 2—20 హైదరాబాద్ ఎ వలె, 2—30 హైదరాబాద్ బి వలె, 4—15 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 మరాఠీ శ్లోకలు, 7—00 తె. వా., 7—15 రూపకము (ఉర్దూ), 7—30 కొందరంటారు, ఇది మీకు అర్థంకాదులెండి—ప్రసంగం 7—45 రాగం, తానం, పల్లవి, (మద్రాసునుండి రిలె) 8—40 విరామసంగీతం, 8—45 కృష్ణబాయి హరిదాస్ పలమేలరా—సూర్యహిందోళం (ఆది), 9—00 ఉం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిలభారత నాటక కార్యక్రమ 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 పల్లకిసేవాప్రబంధం: సంగీత నాటిక: నిర్వహణ: విజయనూరి వరదరాజ అయ్యంగార్, 1—50 హైదరాబాద్ ఎ వలె, 2—00 కృష్ణబాయీహరిదాస్, 2—30 విజయవాడ వలె, 4—15 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 1—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 ఎం. చిత్తరంజన్: లలిత సంగీత్, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, వాద్యసంగీతం, 6—40 భక్తిరంజని 'అంతా రామమయం' 7—00 తె. వా., 7—15 వల్లూరి విఠల్‌రావు: వేణువు, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలె) 1—00 శాస్త్రీయసంగీతం, జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం, మధురమణి అయ్యర్, డి. చెల్లం అయ్యంగార్, 1—30 వాద్యసంగీతం, 1—50 తె. వా., 2—00 ఆకాశవాణి రికార్డులు, 2—30 ద్వారం నరసింగరావు: వయొలిన్, ద్వారం దుర్గాప్రసాదరావు: వయొలిన్, కొంకె వెంకటరాజు మృదంగం (తాడేపల్లిగూడెంలో రికార్డు చేయబడింది), 3—45 పద్మసంక్రాంతి, 4—30 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 కొందరంటారు: ఇది మీకు అర్థంకాదులెండి, ప్రసంగము, (హైదరాబాద్‌నుండి రిలె), 7—45 ఎల్. నరసింహులు (మద్రాస్‌నుండి రిలె) 8—15 సంక్రాంతి జానపద గేయాలు (మద్రాసునుండి రిలె), 8—40 వల్లూరి విఠల్‌రావు: వేణువు 9—00 ఆం వా., 9—15 ఫిల్మీ గీతాలు, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమం ఏ కచ ప్యాలా—మరాటీ మూలము: కే.శే. రాంగణేశ్ గడ్కరీ, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా. 7—30 వేదారణ్యం జి. వేదమూర్తి: నాదస్వరం, (తిరుచ్చినుండి రిలె), 9—00 'కవిఅరంగం' (తిరుచ్చినుండి రిలె), మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 మహిళామండలి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—10 వాద్యగోష్ఠి 3—00 పి. శీల, టి. ఆర్. పాప: వయొలిన్, పాలఘాట్ కుంజుమణి: మృదంగం, టి. ఎస్. విల్వాద్రిఅయ్యర్: ఘటం, 4—00 వాతావరణ సూచన, సాయంత్రము: 5—30 పి. విశ్వనాథరావు: వేణువు, 7—15 త. వా., 7—40 వాద్యసంగీతం, 7—45 ఎన్. నరసింహులు 8—15 సంక్రాంతి జానపదగేయాలు, 8—40 వాద్యసంగీతం, 8—45 సంగీతమంజరి: కె. వి. సుందరాంబాల్, 9—00 జి. రుక్మిణి: వీణ, 9—30 అఖిలభారత నాటకకార్యక్రమము 10—30 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 మద్రాసు ఎ వలె, 7—0 త. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాసు ఎ వలె, 8—00 ఆం. వా., 8—15 మద్రాసు ఎ వలె, మధ్యాహ్నం: 12—30 తిరుచ్చి వలె, 1—00 చక్కెర్ పొంగల్, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 త. వా. 3—00 విరామసంగీతం, సాయంత్రము: 5—30 శాస్త్రీయ సంగీతము, 5—50 స్థానిక (ప్రకటనలు, వాణిజ్యవార్తలు,) ఆంగ్లవార్తలు, 6—00 ఆం. వా., 6—05 మద్రాసు ఎ వలె, 6—25 వై. భీమేశ్వరన్, 7—00 త. వా. 7—15 కదంబం, 7—30 'శిరాజు' హిందూ సామ్రాజ్యోత్సవ రంగస్థలనాటకములో (శిరాజుడు ఏకపాత్రాభినయం: కె. రఘురామయ్య, 7—45 మద్రాసు ఎ వలె, 8—15 తిరుచ్చివలె, 9—00 ఆం. వా., 9—25 వాద్యసంగీతం, 9—30 అఖిల భారత నాటకకార్యక్రమము, వికటప్యాలా (తెలుగు), 10—30 ప్రసార సమాప్తి.

పామర్రు, జనవరి 10:— దయోజన విద్యాలయంలో శ్రీ భారతీ సమితి ఆధ్వర్యాన నటరాజ శేఖర శ్రీ డి. వి. సుబ్బారావుగారి స్మారకసభ జరిగింది. సభకు శ్రీ టి. వీరాంజనేయులు గౌరవాధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, చాగంటి శరభయ్య, తుర్లపాటి తిరుమలరావు గార్లు శ్రీ సుబ్బారావుగారి ఆకస్మిక మరణమునకు తమ విచారమును వెల్లడించారు. వారివటనా కాశమును గోపి యిచ్చారు.

పిల్లలకు విద్యతోపాటు ఆరోగ్యం, క్రమశిక్షణ అవసరం

విజయవాడ, జనవరి 10:—

పిల్లలకు శాస్త్రీయమైన విద్యతోపాటు ఆరోగ్యం, క్రమశిక్షణ మానవ సమాజానికి ముఖ్యమని, వీటినిగూర్చి ప్రాథమిక ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధవహించాలని, ఆధునిక బోధనాపద్ధతులను అవలంబించాలని డాక్టరు కోనేరు మధుసూదనరావుగారు మైలవరం బ్లాకు సమితి ప్రాథమికోపాధ్యాయ సభలో ప్రారంభోపన్యాసం యిస్తూ సూచించారు.

సమాజంలో తమ కెంతటి పవిత్ర స్థానం కలదో ఉపాధ్యాయులు గ్రహించాలని, సమాజ ఔన్నత్యానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను త్రికరణ శుద్ధిగా నిర్వహించాలని, ఉపాధ్యాయుల ఆర్థిక, సాంఘిక ప్రమాణాలను పెంచటం ముఖ్యమని, ప్రభుత్వం, సమాజం ఈ విషయాన్ని ఎంతత్వరగా గుర్తించి పరిష్కరించగలిగితే అంతత్వరగా సమాజం ముందుకు వెళ్ళటానికి దోహదం కలుగుతుందని చెప్పారు.

ఈ సమావేశం 9న, గన్నవరం కొండూరు హైస్కూలు ఉన్నత పాఠశాల భవనంలో జరిగింది. ఈ సమావేశానికి మైలవరం బ్లాక్ సమితి ఆరోగ్య, విద్యాసంఘ చైర్మన్ డా. జి. రామచంద్రరావుగారు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయుల కష్టసుఖాలను సమితి సానుభూతితో పరిశీలన చెయ్యగలదని, బదిలీలు, తగ్గింపులు జరుగుతవని ఆందోళన పడవలసిన అవసరం లేదని, ఉపాధ్యాయులు వారి బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించుకుంటూ వుండవలసినదని చెప్పారు. అనేక ప్రాథమిక పాఠశాలలలో తగిన వసతి ఏర్పాట్లు చెయ్యటానికి ప్రయత్నిస్తున్నామని, పాఠశాల అవసరాలను సాధ్యమైనంత త్వరలో తీర్చుతామని చెప్పారు.

విజయవాడ నగర, తాలూకా ప్రాథమికోపాధ్యాయ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ శంకరకృష్ణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులను పిల్లలకు విద్య గరపటం బాధ్యత నుండి హరిశక్తి యుక్తులను యితర బాధ్యతల మీదికి మరలించటం వల్ల ప్రాథమిక విద్యకు ఎంతో నష్టదాయకమని, బడిఈడు బాలబాలికల సగటు హాజరు వృద్ధిచేయటానికి ప్రతి సమితిలోను ఒక సూపర్‌వైజరును నియమించటం అవసరమని, విద్యా వారోత్సవాలు, పేరెంట్సు అసోసియేషన్ల యెడ అధికారులు, ఉపాధ్యాయులు ప్రజలు శ్రద్ధ వహించాలని, గ్రామపార్టీ, కక్షలలో ఉపాధ్యాయులు నలిగిపోకుండా సమితులు చూడాలని, వాటి ఆధారంగా తరచు ఉపాధ్యాయుల బదిలీలను చేయరాదని, స్కూలునకు హాజరు కాకుండా వున్న బడి ఈడు పిల్లలందరు పాఠశాలలకు హాజరయ్యే చర్యలు తీసుకొనవలసిందిగా అధికారులను కోరారు. హైస్కూళ్లలో ప్రవేశపరీక్షలు అపుచెయ్యాలని, మొదటి తరగతినుండి 5వ తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలలో చదివిన విద్యార్థులను ఎట్టి యితర పరీక్షలు లేకుండానే హైస్కూళ్లలో చేర్చుకొని ప్రాథమిక ఉపాధ్యాయ వృత్తిని గౌరవించాలని, అప్పుడే ప్రాథమిక పాఠశాలలు అన్నివిధాలా అభివృద్ధి చెందగలవని వివరించారు.

శ్రీయుతులు దగ్గుమిల్లి మధుసూదనరావు, మంగేశ్వరరావు, నూతక్కి నాగేశ్వరరావు, వి. వి. ఆర్. శాస్త్రి గారలు కూడ మాట్లాడారు.

శ్రీ నూతక్కి నాగేశ్వరరావును అధ్యక్షుడుగా, శ్రీ కందుల గోపాలరావును కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శ్రీయుతులు వి. యల్. నరసింహారావు, డి. లక్ష్మీనారాయణ, సి.హెచ్. బాపయ్య, శీలం కృష్ణారెడ్డి, పి. స్వామి, పి. రామారావు, కె. వి. ఆర్. కృష్ణమూర్తి, శ్రీమతులు కె. సీతారామమ్మ, వి. కమలమ్మ, కె. సమాధానం గారలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. వీరు కాక మైలవరం సమితిలోని ఆరు సెంటరు క్లాసుల కార్యదర్శులు సభ్యులుగా వుంటారు.

విజయవాడ తాలూకా ప్రాథమికోపాధ్యాయ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ బి. జె. సుందరం అభినందనలు తెలుపటంతో సభ ముగిసింది.

తాడిపత్రి శివ వార్డు ఎన్నిక కార్యక్రమం

తాడిపత్రి, జనవరి 8:—

తాడిపత్రి 3వ వార్డులోని స్త్రీలకు ప్రత్యేకించిన స్థానానికి ఎన్నికల కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ శ్రీ ఎస్.వి. సుబ్బారావు ప్రకటిస్తున్నారు.

ఎన్నికల నిబంధన ననుసరించి నోటీసు ప్రచురణ 7—1—1960, నామినేషన్ల దాఖలు చేయుట మధ్యాహ్నము 2 గం. నుంచి 4 గంటల వరకు 20—1—1960, 21—1—1960 ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం 5 గం. వరకు: 22—1—1960, నామినేషనుల పరిశీలన: 28—1—1960 అభ్యర్థిత్వం ఉపసంహరించుట. డిపాజిట్టుతో 3 గం. లకు మించకుండ 30—1—1960, డిపాజిట్టు లేకుండ మధ్యాహ్నం 5 గం., లోపల 7—2—1960, నికర నామినేషన్ల ప్రచురణ—అప్పీలు తేదీతో 3—2—1960, అప్పీలు ఉండిన 8—2—1960, ఎన్నికలు పోలింగు తేది 23—2—1960. వోట్లు లెక్కించుట 23—2—1960.

పాలకొల్లులో పారిశ్రామిక ఎస్టేట్ ఆవశ్యకత

పాలకొల్లు, జనవరి 9:—

పాలకొల్లు వాణిజ్యమండలి కార్యవర్గం సమావేశం శ్రీ బండారు వెంకటరాజుగుప్త అధ్యక్షతను జరిగింది.

పాలకొల్లు లో పారిశ్రామిక ఎస్టేటు వెంటనే స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

పాలకొల్లు ప్రముఖ వర్తక కేంద్రం. మంచినీటి సౌకర్యంగల పట్టణం. రైలు బస్సు, నావికా సౌకర్యాలు గలవు. ముడిపదార్థాలు అందుబాటులో యున్నవి. ఖాళీ ప్రదేశాలు విశాలమైనవి దొరకును.

ధనికులు పరిశ్రమలు స్థాపించుటకు సుముఖంగా యున్నారు. తాద్వారా పట్టణం అభివృద్ధి చెందుతుంది.

నాగార్జునసాగర్ విశ్వకళా పరిషత్

గుంటూరు సభలో సూచన

గుంటూరు, జనవరి 10:—

గుంటూరులో చాలా కళాశాలలు, ఉన్నత పాఠశాలలు ఉన్నందున ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయాన్నియిక్కడస్థాపించవలెననీ, దానికి నాగార్జునసాగర్ విశ్వవిద్యాలయమని నామకరణం చేయాలని మొంబాయి పత్రిక న్యూస్ ఎడిటర్ శ్రీ వి. సి. వి. రాజన్ రెడ్‌క్రాస్ భవనంలో ఇటీవల వారి గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో మాట్లాడుతూ సూచించారు.

శ్రీ సర్వోత్తమరావు ఆరోగ్యస్థితి

పటుకుట, జనవరి 9—

ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాటూరి నాగభూషణం యిలా వ్రాస్తున్నారు. "పూజ్యులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఆరోగ్యం విషయమై పలువురు ఆతురతగా జాబులు వ్రాస్తున్నారు. గత నెల 24 లోపల పరిస్థితిని ఇంతకుముందు పత్రికా ప్రకటనద్వారా మనవి చేసియున్నాము.

మదరాసు రాయపేటలోని గవర్నమెంటు ఆసుపత్రి డాక్టర్ల కృషి ఫలించి వీరు తేరుకున్నారు. యీ నెల 3 న వీరిని గోపాలపురంలోని ఇంటికి తీసుకుని వెళ్లారు. ఇతరవ్యాధి దోషాలేమీ లేకున్నా, బలహీనంచేత వీరింకా మంచంలోనే కాలక్షేపం చేస్తున్నారు. స్వయముగా అటు నిటు పడుకొనుటకు గాని, కూర్చుండుటకు గాని శక్తి ఇంకా రాలేదు. యిప్పటికి గండం తప్పినది. కాని బలం చిక్కి మామూలు ఆరోగ్యం పొందుటకు వయసువలన కొంత కాలం పట్టవచ్చును. తెలుగుభాషా సమితి మేనేజరు శ్రీ ఓర్సుగంటి నరసింహమూర్తి వీరిని నిత్యమూ చూచి వస్తున్నారు. వీరి పరిస్థితి తెలుగానే ఉన్నట్లు శ్రీ నరసింహమూర్తి కూడా వ్రాశారు.

మిత్రులు, అభిమానుల ప్రార్థనలను వరించి దైవం వీరికి త్వరలో సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి, వీరికోరిక మేరకు మరి కొంతకాలం వీరి సేవలను ఆంధ్రావని అందుకొనునట్లు చేయుగల సుదినాలకై ఎదురు చూచుచున్నాము.

అసిఫాబాదుకు గవర్నర్ రాక

పురపాలక సంఘం సందర్శన

హైదరాబాద్, జనవరి 10:—

గవర్నరు భీమసేన్ సచార్, జిల్లా కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారితో కలిసి గత 8 వ తేదీ అసిఫాబాద్ పురపాలకసంఘాన్ని సందర్శించారు. ప్రజలకు సదుపాయాలను కల్పిస్తూ, వారిలో చిత్తశుద్ధిని, సహకారభావాన్ని పెంపొందింపచేయాలని, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధికి తేవాలని శ్రీ సచార్ ఉద్బోధించారు.

శ్రీ వి. శ్రీనివాసాచారి యువకుడు, శక్తిసంపన్నుడు, సానుభూతిపరుడు కలెక్టరుగా కలిగి వున్నందుకు ఆ ప్రాంతం ప్రజలు చాలా అదృష్టవంతులని కూడా గవర్నరు శ్రీ సచార్ అన్నారు. ఆ జిల్లా చేసిన కృషినీ, సాధించిన అభివృద్ధినీ ఆయన ప్రశంసించారు.

అసిఫాబాద్ పురపాలకసంఘం అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు శ్రీ సచార్‌కు స్వాగతం చెప్పుతూ, అసిఫాబాద్‌తాలూకా చాలా వెనుకబడి వున్నదనీ, దాని అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకునేటట్లు చూడాలనీ విజ్ఞప్తి చేశారు.

అసిఫాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉద్బోధిస్తూ, నిజాయితీ, చిత్తశుద్ధి, దేశభక్తి అలవరచుకోవా లన్నారు శ్రీ సచార్. బలిష్ఠమైన దేహాన్ని, పరిశుద్ధమైన మనస్సును హృదయాన్ని అభివృద్ధి చేసుకోవా లన్నారు.

"చైనాతో వివాదంపై హిమాలయా దేహదార్ఢ్యాన్ని, ఐకమత్యాన్ని సాధించడం చాలా అవసరం. భావి భారతపౌరులుగా ప్రమాదాన్ని ధైర్యంగా ఎదుర్కొగల ధీరులుగా బాలురను తయారు చేయవలసిన బాధ్యత తలిదండ్రులదని ఆయన అన్నారు.

పాయకరావుపేట సమితి

స్థాయీసంఘాలు

పాయకరావుపేట, జనవరి 7:—

పాయకరావుపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ చిక్కాల రామారావుగారి అధ్యక్షతను సమావేశము యీదిగువ వివరించిన స్థాయి సంఘాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

వ్యవసాయ, నీటిపారుదల సంఘం: రాపర్తి జగ్గారావు, పీలాపు గంగిరాజు, వేలగా కృష్ణారావు, పల్లేల కొండలరావు, తాడి అప్పారావు, అడపా నర్సయ్యగారలు.

సహకారం, కుటీర పరిశ్రమలు: యర్ర రామారావు, పీలాపు అప్పారావు, దెడ్డి నా తుమ్మల అప్పయ్య, వేగోటి కృష్ణంరాజు, కొల్లి వెంకట్రావు, పెంచిన రామమూర్తి గారలు.

విద్యా, స్త్రీ సంక్షేమం, ఆరోగ్యం: యినుగంటి రామతులసమ్మ, పులుగు సుబ్బయ్య, విదాడి నాగరాజు, దేవరపు బుల్లిదొర, యిస్సందెడ్డి జోగిరెడ్డి, వెలగాలప్పియ్య, పల్లికొర్నిప్పు, కట్లడాలు: నర్సా అప్పారావురెడ్డి, పెంచిన మూరాజు, కొడుకుల వెంకట పసున, తన్నరువెంద్రయ్య, ధనిశెట్టి అప్పారావు, దార్ల కృష్ణారావు గారలు.

ఆర్థికసమస్యలు: దాసరిబుల్లి వెంకట్రాజు, గొల్ల నారాయణ, శింబెపు పెదకొండలరావు, గెద్దం చలపతిరావు, రాపర్తి హనుమంతరావు, కోనే పాపయ్యగారలు.

జిల్లాపరిషత్తుల పాఠశాలలకు దాదాపు రు 2 కోట్లు

కర్నూలు, జనవరి 8:—

జిల్లా పరిషత్తులు తీసుకున్న సెకండరీ పాఠశాలలకు 198.78 లక్షల రూపాయల మొత్తాన్ని కేటాయించారు. దీంట్లో 62 99 లక్షలను వాటికి గ్రాంటులక్రింద మంజూరుచేశారు జిల్లా బోర్డుల నుంచి వప్పగించుకున్న పాఠశాలలకే ఈ మొత్తాన్ని కేటాయించారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడుపుతున్న పాఠశాల ఖర్చు దీంట్లో చేరలేదు. ఇప్పుడు అమలులోనున్న నిబంధనల ప్రకారం ఈ మొత్తాన్ని పంచుతారు.

జిల్లా పరిషత్తులు వప్పగించుకున్న పాఠశాలల్లో వివిధ ఫీజులలో కలుగజేసిన మినహాయిపుల క్రింద వచ్చే పరిహారపు నష్టానికి తగినంత రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుగా మంజూరు చేస్తుంది.

లలితకళాసమితి ఆహ్వానసంఘం

పామర్రు, జనవరి 9:—

జనవరిలో జరుగనున్న నాటక పోటీలకు జయప్రదంగా జరుపుటకు ఆహ్వానసంఘాన్ని ఎన్నుకునే నిమిత్తం బోర్డు హైస్కూలులో ఇటీవల శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు అధ్యక్షతను సభ జరిగింది.

ఆహ్వాన సంఘమునకు శ్రీ చింతపల్లి అప్పయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ తమ్మా అప్పిరెడ్డి, శ్రీ వీరపనేని బసవయ్యచౌదరి గార్లు ఉపాధ్యక్షులుగ, శ్రీ బొమ్మారెడ్డి సీతారెడ్డిగారు కార్యదర్శిగ, బొమ్మారెడ్డి అర్జునరెడ్డి, బి. అప్పిరెడ్డి, బి. బుచ్చిరెడ్డి, కనమత రెడ్డి సీతారెడ్డి, కాజ ప్రసాద్, రావెళ్లదాసు, నందమూరి లక్ష్మయ్య, చెరుకూరి సూర్యనారాయణ, మండపాక వెంకట కృష్ణయ్య, అగ్గయ్య వల్లభనేని వెంకటరత్నప్రసాద్, నూతక్కి భాస్కరరావు, కొడాలి కోటేశ్వరరావు, గుత్తికొండ వెంకటరత్నం, నందిపాటి పిచ్చిరెడ్డి, మున్నంగి కుటుంబరెడ్డి, కోగంటి దుర్గామల్లికార్జునరావు, చావలి వెంకటేశ్వర్లు, యిక్కుర్తినేని సుబ్బారావు, గడియారం సుబ్రహ్మణ్యం, పిన్నమనేని మాధవరావు, కొడాలి మల్లికార్జునరావు, గరిమెళ్ల కృష్ణారావుగార్లు సభ్యులుగా ఎన్నుకోబడిరి.

బద్వేలు, సిద్ధవటం తాలూకాలలో శాశ్వత క్షామ పరిస్థితులు

—: x :—

నివారణకు నీటివనరులు కల్పించాలని కడపజిల్లా కాంగ్రెసు కార్యదర్శి సూచన

కడప, జనవరి 10:—

కడప జిల్లాలో బద్వేలి, సిద్ధవటం తాలూకాలలో గత సంవత్సరం అనావృష్టి వల్ల పైర్లు ఎండిపోయి క్షామపరిస్థితులు యేర్పడినవి. ముఖ్యంగా యీ రెండు తాలూకాలలో సగిలేరు ప్రాజెక్టు ఆయకట్టు సిద్ధవటం ఫిర్కాలో పెన్నానది సమీపాన విద్యుచ్ఛక్తి సరఫరానిచ్చు ప్రాంతాలు తప్ప తక్కిన ప్రాంతాలు యావత్తు క్షామ ప్రాంతాలని చెప్పవచ్చు. ముఖ్యంగా బద్వేలి తాలూకాలో సగిలేటి పడమటి భాగాన రామాపురం మొదలు కొనసముద్రం వరకు, సిద్ధవటం తాలూకాలో తిప్పనపల్లె మొదలు చెండువాయి వరకు, శాశ్వత క్షామప్రాంతంగా వున్నది. ఈ శాశ్వత క్షామాన్ని నివారించుటకు ఎన్ని మేట్లు తయారైవున్న నీటివనరు ప్రాజెక్టులు: (1) సగిలేటి నీటిని నందిపల్లె వద్ద ఆనకట్టు నిర్మించిన పడమటి భాగాన తిప్పన పల్లె మొదలు చెండువాయివరకు 18 చెర్వులకు, వాటిద్వారా 3,041 ఎకరాలకు నీటిపారుదల అవకాశం లభిస్తుంది. (2) తోగూరు వాకవడ ప్రాజెక్టును మరమ్మత్తు చేయించాలి. (3) చెయ్యేటి నీటిని ఒంటిమిట్ట వగైరా చెర్వులకు అధికంగా నీరు వచ్చుటకు తోగురుపేట ప్రాజెక్టు ద్వారా కాల్వ త్రవ్వించుట (4) భాకరాపేట పుద్దిమడుగు చెర్వులను నిర్మించుట (5) జ్యోతి, వంతాడు గ్రామాలకు సంబంధించిన వక్కరం చెర్వునిర్మించుట (6) మడేరు ప్రాజెక్టు సత్వరమేనిర్మించి సదరుప్రాజెక్టు నీటిని పెద్ద రావపల్లె, బాలాయపల్లె, కొనసముద్రం చెరువులకు నీరు వచ్చునట్లు విస్తరింపజేయుట (7) తడుకువాగు ప్రాజెక్టును నిర్మించుట (8) వరికుంట చెరువు పునరుద్ధరించుట (9) సాలిశెట్టి పల్లెవద్ద లోతువాగు చెర్వునిర్మించుట (10) కమ్మవారిపల్లె చెర్వును కట్టించుట నీటిద్వారా బద్వేలి, సిద్ధవటం తాలూకాలలో శాశ్వత క్షామప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు వీలుకలుగుతుంది. ఈ పనులను వెంటనే అమలుజరిపింపవలసినదిగా ఆందోళనచేసిన ఫలితంగా ప్రభుత్వం ఎస్టిమేట్లు పై పనులకు తయారుచేసి వుంచారు. కాని పనులు మాత్రం ప్రారంభింపలేదు. ఇందునుగురించి అన్ని రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, పంచాయతీలు, సంచాయతీ సమితులు సర్వవిధాలా సహకరించాలని కోరుతున్నాను. ఆయా ప్రాంతాల ప్రజలు శాశ్వత క్షామనివారణ కొరకు తమ శక్తికొలది శ్రమదానంచేస్తూ ప్రభుత్వంతో సహకరించాలని కడపజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

"శిల్పుల ప్రతిభ"

భద్రాచలం, జనవరి 8:—

"ఖండ ఖండాంతరాల పేరొందిన తాజ్ మహల్ నిర్మించినది ఆంధ్ర శిల్పులు. కవికోకిల శ్రీ జాషువా ముంతాజ్ మహల్‌లో వారివర్ణన కలదు. మచిలీపట్నంవాస్తవ్యు అగు శిల్పుల ప్రతిభ యీ నాటికి చెక్కుచెదరక చెన్నొందు చున్నది. అజంతా, ఎల్లోరాలు శిల్పానికి మణికిరీటాలు. అట్టి అద్భుతశిల్పాన్ని యుగయుగాలకు ప్రసాదించిన శిల్పజాతికి ఏస్తూ, క్షోభిస్తూ, అల్లాడుతున్నది.

భద్రాద్రి దేవాలయం కట్టించినది శ్రీ రామదాసుగారైనా, కట్టినది శిల్పులే కదా! అట్టి మహనీయ కళారాధకుల సంతతి—ఈ నాడు వృత్తులు లేక, ఆర్థిక దుస్థితిలో పరితపిస్తున్నది. మీరంతా గృహపరిశ్రమలన్న చేపట్టాలి. ప్రతాపయోగాలగు భవితావనరవస్తు నిర్మాణానికి పూనుకోవాలి. సహకార సంఘాల ద్వారా ప్రజాప్రభుత్వంలో పాదాలుంచాలి." అంటూ శ్రీ నలజాటి భద్రాచలం విశ్వకర్మ ద్వారకసంఘాన్ని ప్రారంభిస్తూ ప్రసంగించారు.

సభకు శ్రీ మందరపు వీరరాజు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు విస్సాకోట విశ్వనాథం, శ్రీ తామరపల్లి చంద్రకాంతం, శ్రీ చిట్టిపొళ్ల ఆగయాచార్యులుగార్లు సంఘీభావం, సంఘ నిర్మాణావశ్యకత గురించి వువన్యసించారు.

శ్రీ మందరపు సూర్యనారాయణ వందన సమర్పణతో సభ ముగిసినది.

తెలుగునాడు

తణుకు

తణుకు బస్‌స్టాండులో స్త్రీప్రయాణీకులకు మరుగుదొడ్లి సౌకర్యంలేక అనేక యిబ్బందులు పడవలసి వస్తోంది. పంచాయతీ దృష్టికి ఎన్ని పర్యాయాలు తెచ్చినా నన్నువమూలు కంట్రాక్టరు తగునదుపాయం చేయకపోవుటతో తణుకు యునైటెడ్ కార్మికుల యూనియన్ రు 10 ఖర్చుచేసి ఒక తాటికల మరుగుదొడ్డిని స్వయంగా నిర్మించుటకు ప్రయాణీకులు మెచ్చుకొంటున్నారు.

* * *

తణుకు సన్మయపీఠ ఆధ్వర్యాన గీతాజయంతి ఉత్సవం శ్రీ వాడపల్లి వీర్రాఘవయ్య అధ్యక్షతను జరిగింది. స్వామి ఆత్మానంద గీతా ప్రవచనం చేశారు. పొవర్తి రమణమూర్తి, పోతాప్రగడ బాలాంబగార్లు ఉపన్యసించారు. గాది సోదరీ మణులు బుర్రకథగా భగవద్గీతను వినిపించారు.

* * *

తణుకులోని 7 వ వార్డులో సెంట్రల్ బ్యాంకు ఎదురుగా అదర్శ సేవాసమితి కార్యస్థానం ఇటీవల ప్రారంభించారు. తణుకు ఎక్స్‌టెన్షనల ఆఫీసరు శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి అధ్యక్షత వహించారు. రాష్ట్రసోషల్ వెల్‌ఫేర్‌బోర్డు ఉపాధ్యక్షురాలు శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి మహిళాశాఖకు జ్యోతివెలిగించి ప్రారంభోత్సవం చేశారు. బాలానందశాఖకు శ్రీ ముళ్లపూడి తిమ్మరాజు ప్రారంభోత్సవం చేశారు. ఆదర్శ సేవాసమితి అధ్యక్షుడు శ్రీ ముత్తిరావు సత్యనారాయణ సమితి ఆశయాలను ఉద్ఘాటించారు. స్థానిక పాలిటెక్నికల్ కాలేజి లెక్చరరు శ్రీ యస్. వెంకటేశ్వరరావు గ్రంథాలయాన్ని ప్రారంభించారు. శ్రీయుతులు టి. వెంకట్రావు, పోతాప్రగడ శ్రీరామారావు, ఓ. భగవంతరావుగారలు కూడా ఉపన్యసించారు.

* * *

డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అకాలమరణ సందర్భంగా తణుకు క్లబ్‌లో ఇటీవల శ్రీమదింటి జగ్గన్నశాస్త్రి గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ హరి కృష్ణప్రసాద్, కె. సుబ్బరావు, సూరికుచ్చి శ్రీరాములు, కె. యస్. రాజుగార్లు ప్రసంగించారు. పట్టాభిగారి మరణానికి సంతాపసూచకముగా వారి కుటుంబానికి సానుభూతి తెలియపరుస్తూ తీర్మానించారు.

జనగామ

పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. జగన్నాథరావు సెలవునుంచి తిరిగిరాగానే, మూసీ ప్రాజెక్టు లనకట్ట డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీరుగా నియామకం పొందుతారు.

తాడికొండ

తాడికొండ బ్లాక్ పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా, శ్రీ గోగినేని కనకయ్యగారిని, సన్మానించుటకు, శోభమూరు, హరిజన, క్రైస్తవ సంఘాల వారేర్పాటుచేసిన బహిరంగసభకు, పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ టి. గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి సభను ప్రారంభించారు. శ్రీ జి. ప్రకాశం సన్మానపత్రం సమర్పించారు.

సన్మాన పత్రానికి సమాధానం చెప్పుతూ, శ్రీ కనకయ్య సమితి గ్రామాల అభివృద్ధికి శక్తి వంచనలేక కృషిచేస్తుందని, గతాన్ని మరచి సభ్యులు, ప్రజలు సహకరించ వలసినదని కోరారు. హరిజన, క్రైస్తవ సంఘాభివృద్ధికి నిరంతరం పాటుపడతామని వాగ్దానం చేశారు. శ్రీ టి. రాయప్ప వందనసమర్పణ చేశారు.

ఒంగోలు

ఒంగోలు మునిసిపల్ హెల్తుశాఖ యీవాజ మాన్యాన స్థానిక సి. వి. ఆర్. యం. యస్. స్కూలులో ఇటీవల కుష్టురోగ నివారణ వారోత్సవం జరిగింది. సభకు డా. జె. రాఘవాచార్యగా రధ్యక్షత వహించారు.

శ్రీయుతులు డా. చెర్వురామశాస్త్రి (మునిసిపల్ వైస్ చైర్మన్). డి. రాఘవరావు కుష్టురోగం గురించి చెప్పారు. ఉపన్యాసకులు, ప్రభుత్వం ప్రజల సహకారంతో, యీవ్యాధి చికిత్సా కేంద్రాలు ఎక్కువగా స్థాపించి, వ్యాధి నిర్మూలనకు పూనుకొన వలసినదిగా కోరారు.

శ్రీ యస్. వి. బసూరాయచౌదరి (హెల్తు ఆఫీసరు) ప్రేక్షకులకు స్వాగతమిచ్చారు.

రాజాంపేట

గుంటూరు జిల్లా నరసరావుపేట తాలూకా చేతిపుత్తుల సంఘ ప్రథమ వార్షికోత్సవం జరిగింది. సరస్వతీపూజ శ్రీ కప్పగంతు సత్యనారాయణ గావించారు. రాజాంపేట పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ అవ్వారు రాములు జాతీయ పతాకావిష్కరణ జరిపారు. గోపాలం వెంకట సుబ్బారావుగారు బాపూజీ చిత్రపటావిష్కరణ జరిపారు. చేతివృత్తుల సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశమునందు ఈ క్రింది సుదహరించిన సభ్యులను బోర్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ మునగపాటి కోటివీరయ్య (ప్రెసిడెంటు) శ్రీ అవ్వారు పెద్దన్న (కోశాధికారి), శ్రీ పొత్తుగంటి నాగేశ్వరరావు (జాయింటు కార్యదర్శి), శ్రీ బూవాటి సుబ్రహ్మణ్యము, శ్రీ కావూరు బుచ్చయ్య, శ్రీ బిట్రా చంద్రరావు, శ్రీ పంగర రాఘవులు, శ్రీ బూడి కోటయ్య, శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ గాత్రం పానకాలు స్వాగతోపన్యాసం చెప్పారు. శ్రీ జాస్తి వెంకటనరసయ్య, సిద్ధయ్య భాగవతారు గారలు సంఘశ్రేయస్సును గూర్చి ప్రసంగించారు.

ఉద్యోగ వార్తలు

హైదరాబాదు, జనవరి 10:—

శ్రీ బి. అప్పారావు విశాఖపట్టణం జిల్లాలోని మూడవతరగతి మెజిస్ట్రేటుగా నియామకమయ్యారు. శ్రీ గోవిందరెడ్డి అనంతపురం జిల్లాలోని మూడవతరగతి మెజిస్ట్రేటుగా నియామకమయ్యారు.

కృష్ణాజిల్లా ప్రత్యేక విద్యాధికారి శ్రీ జి. గోపాలకృష్ణన్, శ్రీ ఎం. నాగేశ్వరరావు పదవి విరమణకు ముందు శెలవుపెట్టటంచేత వారి స్థానంలో గుంటూరు విద్యాశాఖ ప్రాంతీయ ఉపడైరెక్టరుగా తాత్కాలికంగా నియామకమయ్యారు.

గోదావరి పశ్చిమ డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ ఎస్. వి. ముత్యాలకృష్ణ చెట్టికి జనవరి 1 వ తేదీనుంచి 60 రోజులపాటు శెలవు మంజూరు అయింది.

శ్రీ ఎం. వై. అన్సారి, డిసెంబరు 22 హైదరాబాద్ గాంధీ మెడికల్‌కాలేజి ప్రిన్సిపాల్‌గా, డాక్టరు జి. సి. సుదర్శనం నాయుడు స్థానంలో నియామక మయ్యారు.

సస్పెన్షనులో వున్న ఆదిలాబాదు మునిసిపల్ కమీషనరు, మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా తాత్కాలికంగా నియామక మయ్యారు. ఈ స్థానంలో శ్రీ క్వామరుజ్జామన్‌ఖాన్ నియామకం పూర్తురుదును రద్దుచేశారు.

ఏలూరు ఆఫీషియేటింగ్ ప్రాంతీయ రవాణా అధికారిని కడపకు మార్చటంతో ఆ స్థానంలో అనంతపురం అఫీషియేటింగ్ ప్రాంతీయరవాణా అధికారి శ్రీ వి. భానుమూర్తిని నియమించారు. కడపలోని ప్రాంతీయ రవాణా అధికారి శ్రీ కె. కేశవాచారి అనంతపురానికి బదిలీచేయబడ్డారు.

శ్రీ భాస్కర్లగోపాల కృష్ణమూర్తికి సన్మానం

బందరు, జనవరి 8:

దేశసేవలా, కాంగ్రెసు రంగంలో పనిచేసి కారాగారాది క్లేశాలనుభవించినట్టి, ఆంధ్ర యున్నూరెన్ను స్థాపననుండి అందుపనిచేసి జాతీయమైన తరువాత బందరు డివిజనునుండి రిజిస్ట్రారు అయినట్టి, గత 40 ఏండ్లుగా స్వసర గోద్ధరణకు కంకణము కట్టుకుని 'కళావంతుల సంస్కరణ సంఘంద్వారా ఏదో ఒకహోదాలో నిర్విరామంగా కృషి చేస్తున్నట్టి, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కళావంతుల సంస్కరణ సంఘానికి కార్యదర్శి ప్రెజరరు అయిన శ్రీ భాస్కర్ల గోపాలకృష్ణమూర్తి బందరు విడిచి, వ్యవసాయం చేబట్టి పశ్చిమ గోదావరిజిల్లా గ్రామసీమల స్థిరనివాస మేర్పరచుకున్న సమయాన, బందరు పట్టణకళావంతుల సంస్కరణ సంఘం యిటీవల సన్మానం చేశారు.

శ్రీ బ్రహ్మయ్య హాలులో జరిగిన సన్మాన సభకు శ్రీ వీరపానగ గణపతిరావు అధ్యక్షత వహించారు. శ్రీ అమ్ముల విశ్వనాథం భాగవతార్ సదస్యులకు స్వాగతం చెప్పారు. పద్యాలు చదివారు. శ్రీ వై. శ్రీ వాత్సవ సత్యనారాయణ పద్యాలు చదివి అనంతరం ప్రసంగించారు. శ్రీ గోపాలకృష్ణమూర్తి గుణగణాలను, సేవాతత్పరతనూ ముఖ్యంగా కళావంతుల సంఘ సంస్కరణకు వారు చేసిన కృషిని ప్రశంసిస్తూ శ్రీయుతులు డాక్టరు రాళ్లపల్లి అచ్యుతరామయ్య, శ్రీ సన్నాల గోపాలరావు, కె. సి. మల్లికార్జునుడు, నాయుడు నాగేశ్వరరావు, గురుజాడ రాఘవశర్మ, అన్నవరపు వెంకటసుబ్బారావు గుప్త, విడియాల చంద్రశేఖరరావు గార్లు మాట్లాడారు. శ్రీ చిత్తజల్లు వెంకటా చలపతిరావు సన్మానపత్రం, నూతన వస్త్రాలు శ్రీ మూర్తికి సమర్పించారు. శ్రీ గోపాలకృష్ణమూర్తి సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ, చిన్ననాట శ్రీ వెంకటరత్నం నాయుడు, డాక్టర్ పట్టాభిగార్ల వంటి పుణ్య పురుషులసాంగత్యంవల్ల సేవాధర్మం అలవడిందనీ, తనవిధ్యుక్త ధర్మాన్ని దేశకవిడల, స్వసంఘం ఎడల నెరవేర్చాననీ, అందు యింత ప్రశంసకు తావులేదనీ అంటూ సంఘ సంస్కరణ కార్యక్రమాలలో యువకులు ముందుకు రావాలన్నారు. శ్రీ శతపతిరావు వందన మర్పించారు.

శ్రీకాకుళంలో బి. యస్. మూర్తి

ఏజెన్సీ ప్రాంతాల సందర్శనం

శ్రీకాకుళం, జనవరి 11:—

కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖ ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి నిన్న ఇక్కడికి భువనేశ్వర్‌నుంచి వచ్చారు. అక్కాకులగూడ, కుద్దాపల్లి, గాంధి ఏజెన్సీ ప్రాంతాలను సందర్శించారు. సీతంపేట సమితికి కూడా వెళ్లారు. వీరివెంట శ్రీయుతులు బి. నారాయణమూర్తి, బి. సత్యనారాయణ, కలెక్టరు, తదితరులు ఉన్నారు. కుద్దాపల్లివద్ద సాగింపుతున్న పనికి శ్రీ మూర్తి ఆనంతృప్తిని వెల్లడించారు. ఆమదాలవలసలో పంచాయతీ సమితి శ్రీ మూర్తికి హృదయపూర్వకంగా స్వాగతం యిచ్చింది. సమితి అధ్యక్షుడు స్వాగతపత్రం సమర్పించారు. మగనందివాడ ప్రాజెక్టును నిర్మించవలసి సన్మానపత్రంలో కోరారు. అప్పుడే సమితి భూములు పంటకు తిరుగుతూ యున్నారు.

శ్రీకాకుళం వెడుతూ శ్రీ మూర్తి బ్లాక్ సమితిని, పొందూరు (?) సంగం కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో చేస్తున్న పనులను అసిస్టెంటు డైరక్టరు శ్రీ యస్. సుదర్శనం కేంద్రమంత్రికి చూపించారు. సాయంకాలం శ్రీ మూర్తి ఉద్యోగుల నుద్దేశించి మాట్లాడారు. ఎట్టి విభేదాలు లేకుండా కలిసి పనిచేయాలని సలహా యిచ్చారు. శ్రీ మూర్తి అనాథ నిలయాన్ని సందర్శించారు. శ్రీ టి. వి. శివరావు మంత్రికి స్వాగతం చెప్పారు. నిశేషంగు ఎరుక పరిచారు. మంత్రి ఇచట చేస్తున్న సేవను ప్రస్తుతించారు. చేతనైన సహాయం చేస్తానని మంత్రి మాట యిచ్చారు.

సంజీవనిలయంలో కాంగ్రెస్ కార్యకర్తల నుద్దేశించి శ్రీ మూర్తి మాట్లాడారు. కార్యదర్శి ఉపమంత్రికి స్వాగతమిచ్చారు. నాలుగు కోట్ల ఆంధ్రుల యోగక్షేమాలను చూడటానికి శ్రీ సంజీవయ్యను నాయకునిగా ఎన్నుకోటంతో ఆంధ్రచరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమయిందని కార్యదర్శి చెప్పారు. విభేదాలను విస్మరించి జాతిక్షేమానికి కాంగ్రెస్ కార్యకర్తలు పాటుపడాలని శ్రీ మూర్తి సలహా యిచ్చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. యస్. ఆచార్య అభినందనలు తెలియబరిచారు.

గోఖేల్ పిల్లల గృహం

శ్రీ బి. యస్. మూర్తి నిన్న గోఖేల్ పిల్లల గృహాన్ని సందర్శించారు. స్థానికసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ గుప్త శ్రీ పి.స్వామిగుప్త మంత్రికి స్వాగతంచెప్పి, పుష్పమాలను సమర్పించారు. ఉపాధ్యక్షుడు శ్రీ గుప్త మంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఈ గృహంలో నున్న 11 మంది హరిజన అనాథ విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం బోర్డింగ్ గ్రాంటు రద్దుచేసిందని విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయాన్నిగూర్చి మాట్లాడుతానని మంత్రి హామీ యిచ్చారనీ, జిల్లా హరిజనసేవక్ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ గుప్త నరసన్నపేటనుంచి తెలియబరుస్తున్నారు.

ఖమ్మం జిల్లా పరిషత్ కాంగ్రెసు పార్టీ కార్యవర్గం

ఖమ్మంమెట్, జనవరి 8:—

మొన్న జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా పరిషత్ కాంగ్రెసు పార్టీ స్థాపించారు. దానికి అధ్యక్షుడుగా జలగం వెంగళరావుగారిని, కార్యదర్శిగ కోట పున్నయ్య గారిని ఎన్నుకొన్నారు.

హైదరాబాద్ లో గల రాజేంద్రనగరులో పంచాయతీ పరిపాలనా దక్షతకు గాను ప్రభుత్వం కార్యకర్తలకు శిక్షణ యిచ్చుచున్నందున ఆ శిక్షణ పొందుటకుగాను శ్రీ పోటియాల ధర్మరాజు, కోట పున్నయ్య, కొటా నాగభూషణం గార్లను పంపగలందులకు జిల్లా పరిషత్తు సమావేశంలో తీర్మానించారు.

శ్రీ గడియారం వెంకటశేష శాస్త్రి

కడప అభినందనసభలో పలువురు ప్రశంస

కడప, జనవరి 10:—

శ్రీ రామకృష్ణ సమాజ భవనంలో శ్రీ ఆర్. రంగనాథన్ అధ్యక్షతన శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి కౌసన మండలి సభ్యత్వం పొందిన సందర్భంగా ఒక అభినందన సభ ఇటీవల యేర్పాటు చేశారు.

శ్రీ ఆర్. రంగనాథన్ గడియారం వెంకటశేషశాస్త్రిగారు మహాకవులుగా యీవాదార్థలో సుపరిచితులు, సుప్రసిద్ధులు అయినారని అన్నారు. అట్టివారిని పెన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా నియమించినందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి ముఖ్యంగా మన ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి చంద్రునికు నూలుపోగన్న సామెతగా మన కృతజ్ఞత నెలవరించడం యీ సభవారి పుద్దేశ్యమన్నారు.

తరువాత కార్యమ్మూర్తి తిర్మల విద్వాన్ శ్రీ జనమంచి వెంకట సుబ్రహ్మణ్య శర్మ శ్రీ గడియారం వారు మహాకవులుగా యీవాదార్థనికి సుపరిచితులు, అట్టివారిని ప్రభుత్వం ఆదరించుటలో గొప్ప ఔచిత్యాన్ని ప్రదర్శించినందుకు సంతోషాన్ని వెలిబరిచారు.

విద్వాన్ షడ్దర్శనం సుబ్బరాము శర్మగారు, శ్రీ శాస్త్రులుగారు ఒం ప్రథమంలో నిర్మాటంగా శతావధానాలు చేయగా నేను చూచాను. వారిది అమేతుమైన ప్రతిభ. తదుపరి 30 సంవత్సరాలు ప్రొద్దుటూరులో పాధ్యాయుడుగా ప్రొద్దుటూరు హైస్కూలులో పని చేశారు. 1942వ సంవత్సరంలో శివభారతం తీర్చిదిద్ది జేజేలు అందుకున్నారు. నేడు మహాకవియో ఆక మహారాజకీయ చతురుడునా కానంటిని. నా విశ్వాసం. నేటి విద్యావిధానం సంస్కరణంలో శాస్త్రిగారు చేయ తగిన పని యెంతైనా యున్నది. ప్రభుత్వ పరిపాలన ప్రాంతీయ భాషలో జరుగడానికి ఎందుకో కుంటు పడుతున్నది. అడిక్కులు తొలగించడానికి శ్రీ శాస్త్రి ప్రతిభ ప్రయోగ పడుతుందని వారి ప్రతిభను ప్రభుత్వం వుపయోగించుకో గలదని ఆశిస్తున్నానన్నారు. శ్రీ నీలం సంజీవరెడ్డి ఔచిత్యం, సమయస్ఫూర్తి కొని యాడవలసి వున్నది. పిలుపునంత ప్రోత్సాహమిచ్చి శ్రీ శాస్త్రిగారి అనుభూతిని ప్రభుత్వం వుపయోగపెట్టుకొంటుందని ఆశిస్తున్నా నన్నారు.

విద్వాన్ శ్రీ కె. వెంకట సుబ్రహ్మణ్య శర్మ ప్రసంగిస్తూ నేను చూచిన నాటినుండి శ్రీ గడియారం వారిలో మూర్తీభవించిన పూర్వ జన్మ సంస్కారం కనుపడుతుంది. సరస సంభాషణలోనూ వారిదీర్ఘ దర్శిత్వం స్పష్టంఅవుతుంది. వారికి శాసనమండలి సభ్యత్వం లభించడం, పండిత జాతికే గిర్వనార్ణనం. సభ్యత్వాన్ని ఇవ్వడంలో ప్రభుత్వం ఔచిత్యం కనుపరిచిరి అందుకు సంతోషిస్తూ యున్నానన్నారు.

విద్వాన్ కోడూరు వెంప సుబ్బా శాస్త్రిగారు గడియారం వారి వైదుష్యాన్ని కొనియాడుతూ ప్రసంగించారు. విద్వాన్ వెల్లాల, సుబ్బాలయ్య గారు మరిపలువురు శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిగారి లలిత చమత్కృతిని పుగ్గడుస్తూ ప్రసంగించారు. (మ. వి.)

జుజ్జాల రావుపేటలో మంచినీటిబావి నిర్మాణం

ఖమ్మం, జనవరి 8.—

ఖమ్మం తాలూకా జుజ్జాలరావు పేటగ్రామంలో గ్రామస్థుల మంచినీటి బావినిమిత్తం శ్రీమతి పువ్వుల రంగనాయకమ్మ ఉపాధ్యాయిని రు. 216 విరాళం యిచ్చారు. ఇంకా గ్రామ పంచాయతీ కమిటీ రు. 250, సాలరు బ్లాకు రు. 500 యిచ్చారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నాగండి భద్రయ్య బావినిర్మాణానికి పూనుకొని పనిపూర్తి చేశారు. శ్రీ భద్రయ్య ఇట్టి సత్కార్యానికి విరాళాలిచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సుశాఖ కంట్రాక్టర్లవద్దనుండియు, మరియు ప్రసిద్ధమైన కంపెనీలనుండి ఈ క్రింద పేర్కొన్న పనికి సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం ఉజ్జాయింపు.	కంట్రాక్టు విధానం.	టెండరు దరఖాస్తు ఫారం (కాగితం, ఖరీదు. తపాలాఖర్చు)
	హైదరాబాద్ ఎర్రగడ్డలో మెంటల్ ఆస్పత్రిలో 150 మంచములకు సరిపోను, ఒక వార్డు కట్టుటకు (కొత్త మెంట్ పైన).	రు. 3,60,000/	ఎ—2.	రు. పై. రు. 16.32 9,000/-

1. 15—2—1960 తేదీ సాయంత్రం 3—30 గం. వరకు టెండర్లు, తీసుకొనబడును
2. 15—2—1960 తేదీ సాయంత్రం 4 గంటలకు ఈ దిగువ సంతకంచేసిన అధికారిచే టెండర్లు విప్పబడును.
3. టెండరు ఫారములు, షెడ్యూలు రేట్లు, స్పెసిఫికేషన్లతోపాటు ఆఫీసు పనిచేయుచున్న దినము లందు 4—2—1960 నుంచి 11—2—'60 వరకు అమ్మబడును.
4. అగ్రిమెంటు వ్రాయుటకై సంతకంచేసిన తేదీనుండి పై పనిని 12 నెలలలోగా పూర్తిచేయవలయును.
5. అవాయిదు పద్ధతి పనులకు క్లియరెన్సు సర్టిఫికేట్లు, పూర్తిగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పంపవలెను.
6. పై పని యం. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగగలదు.

టి. వీర్రాఘవరాయి

సూపరింటెండింగు ఇంజనీర్, హెడ్‌క్వార్టర్సు సర్కిల్ —హైదరాబాదు

శాసన సభ్యుడు శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణ మరణం

పిఠాపురం, జనవరి 11:—

శాసనసభ్యుడు శ్రీ వాడ్రేవు గోపాలకృష్ణ నేటి ఉదయం 10—45 నిముషాలకు పిఠాపురం లో కలుషించు ఆసుపత్రిలో గుండెపోటువల్ల స్వర్గస్థులైనారని తెలుపుటకు విచారిస్తున్నాము. వయస్సు సుమారు 45 సంవత్సరాలు. వీరికి భార్య, 4 గురు కుమార్తెలు కలరు. వీరు ప్రజాపార్టీ ప్రముఖనాయకులలో ఒకరు. వీరు హైదరాబాదునుంచి నేటి ఉదయమే ఎక్స్‌ప్రెస్సు రైలుకి 8 గంటలకు యిక్కడకు వచ్చారు. సమితి కమిటీ సభ్యులను ఎన్నుకొనే సందర్భంలో వారి పార్టీ సభ్యులను కలుసుకొని సంప్రదించుకొనుచుండగా గుండె జబ్బు వచ్చింది. కారులో ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. కారుదిగి ఆసుపత్రిలోనికి వెళ్ళి, అక్కడ పడిపోయి ఆకస్మికంగా మరణించారు.

బోనకల్లు మండల కాంగ్రెసు సమావేశం

ఖమ్మం, జనవరి 8:—

ఇటీవల మధిర తాలూకా బోనకల్లు మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం, బోనకల్లు మండల కాంగ్రెస్ కార్యాలయంలో జరిగింది. మధిర తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దుగ్గినేని వెంకయ్య పతాక వందనం జరిపారు.

మధుర కాంగ్రెస్ ప్రముఖులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ అవధానుల వీరాంజనేయ శాస్త్రి, కార్యకర్తలలో నేడు కేవలం రాజకీయ ధోరణి మాత్రమే కాకుండా నిర్మాణ కార్యక్రమాల పట్ల, అభివృద్ధి పనుల పట్ల యెక్కువ దృష్టిని కేంద్రీకరించాలని ప్రజల సమస్యలతో నిత్యసంబంధం, మరిచి పోరాదని. ప్రభుత్వం ప్రస్తుతం మన సత్వరాభివృద్ధికి అనేక విధాల అవకాశం యిచ్చిందని అన్నారు. మండలి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వట్టికొండ కోటయ్య, మండల ఆర్గనైజేషన్‌ను పటిష్ఠపరచడానికి కార్యకర్తలు మాత్రమే కాకుండా ఆర్గనైజర్లు చక్కగా పనిచేసేలా చూడాలని, వారికి సంపూర్ణ సహకారం మనం ఇవ్వాలని అన్నారు. శ్రీయుతులు శొఖమూరి నారాయణ, పగిడిపల్లి రాజయ్య, సాదినేని రాఘవయ్య, బోజేపుడి వెంకటప్పయ్య తదితరులు ప్రసంగించారు.

శ్రీయుతులు శొఖమూరి నారాయణ, మండలపల్లి అప్పారావు, మన్నా శంకరయ్య, యం. నారాయణ, కొమ్మినేని వరసయ్య, గుర్రం కిష్టయ్య, దేవిశెట్టి బసవయ్య, దేసర పుల్లారెడ్డి, బి. వెంకటప్పయ్య, చెరుకూరి నాగభూషణం, ఇంకా గోవిందాపురం, ఆలపాడు, తూటికుంట్ల గ్రామస్థులు సుమారు వేయి రూపాయలు విరాళాలు ప్రకటించారు.

హోసూరులో థియేటరు ప్రారంభోత్సవం

హోసూరు, జనవరి 10:—

ఈ నగరంలో కవేరి రోడ్డువందు క్రొత్తగా కట్టిన శ్రీ మంజునాథ థియేటరునకు మేజిస్ట్రేటు శ్రీ యస్. పి. శ్రీనివాసయ్య ప్రారంభోత్సవం గావించారు.

బెంగళూరు కమల కళా నాటక మండలి యజమాని శ్రీ టి. జి. యస్. ఆరాధ్య ఈ థియేటరులో నాటకాలు వేయిస్తారు. శ్రీ ఆరాధ్య మాట్లాడుతూ పుణ్యక్షేత్రమై ప్రఖ్యాతియని పేరు పొందిన ఈ నగరంలో పురాణ నాటకాలు ప్రదర్శించుటకు ఈ థియేటర్ అంకితం చేయుచున్నామని ఈ తాలూకా ప్రజలు నాటక మండలివారికి సహకరించాలని కోరారు.

అల్పాహార విందొసంగారు. కుమారి ఇందిరా రాణి నాట్యం జరిగిన తర్వాత జనరల్ మేనేజరు శ్రీ యం. మునివెంకప్ప వందన సమర్పణలతో సభ ముగిసింది. ఈ థియేటరులో ఇప్పుడు "మహాకవి కాళిదాసు" నాటకం ప్రదర్శిస్తున్నారు.

శాసనసభ్యుడు శ్రీ కే. అప్పావు పిళ్ళై నాటకాన్ని ప్రశంసించి, నాట్యతార కుమారి ఇందిరా రాణికి పారితోషికం క్రింద రూ 50 ఇచ్చారు.

ఉరవకొండ కో ఆపరేటివ్ పట్టణబ్యాంకు రజతోత్సవం

ఉరవకొండ, జనవరి 10:—

ఉరవకొండ కోఆపరేటివ్ టవున్ బ్యాంకు రజతోత్సవమునకు మంత్రి శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ వచ్చారు. వారు టవునుబ్యాంకు హాలులో రజతోత్సవ చిహ్నమైన లక్ష్మీ విగ్రహమును ఆవిష్కరించారు. స్థానిక హైస్కూలు ఆవరణలో బహిరంగ సభ జరిగింది. అందులో మంత్రి రజతోత్సవములను ప్రారంభిస్తూ ఉపన్యసించారు. ఆకార్యక్రమమునకు అనంతపురంజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. బ్యాంకుకార్యదర్శి శ్రీ పోసానారాయణప్ప రజతోత్సవ నివేదికను సమర్పించారు. సభలో పలువురు పురప్రముఖులు ఉపన్యసించారు. శ్రీ ఆర్. బసణ్ణగారి వందన సమర్పణ, సంగీత వినోద కార్యక్రమాలతో సభ ముగిసినది. సభకు సుమారు 5000 మంది హాజరైనారు.

ఖమ్మంజిల్లా ఉపాధ్యాయ సంఘం

ఖమ్మం, జనవరి 8:—

ఇటీవల ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు జరిగినవి. అధ్యక్షుడుగా శ్రీ ఎ. వి. రామిరెడ్డి బేసిక్ ట్రైనింగు స్కూల్ ఖమ్మం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఆర్. కృష్ణమూర్తి సెంట్రల్ ప్రైమరీ స్కూల్ కూసవల్లి, ఉపాధ్యక్షులుగా శ్రీ డి. సత్యనారాయణ (పాలేరు బ్లాకు), సహాయ కార్యదర్శులుగ శ్రీ యు. విద్యాసాగర్ ప్రధానోపాధ్యాయులు, కొత్త గూడెం, శ్రీ బలరామయ్య, బూర్గంపాడు, శ్రీయుతులు యం. కృష్ణమాచారి, నయాబజార్ ప్రధానోపాధ్యాయుల శ్రీమతి వి. ధనలక్ష్మి, బాలికాపాఠశాల ఖమ్మం సభ్యులుగా ఎన్నికైనారు.

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

పర్షియన్ శాఖలో ఉద్యోగాలనుంచి భారతీయుల తొలగింపు

అరబ్ జాతీయవాదుల వత్తిడిపై కువాయిత్ ప్రభుత్వం చర్య

బొంబాయి, జనవరి 11:—

పర్షియన్ గనిలో నూనెగనులతో సంబంధించిన శాఖలలో పనిచేస్తున్న భారతీయుల్ని కువాయిట్ ప్రభుత్వం క్రమక్రమంగా తొలగించివేస్తున్నది. ఆ కారణంగా అనేకమంది భారతీయులు నిరుద్యోగులై స్వదేశానికి మరలివస్తున్నారు.

అరబ్‌జాతీయతాప్రభావానికిలోనై యాభైఎనిమిదివేల చదరపుమైళ్ళ విస్తీర్ణంగల కువాయిట్ ప్రభుత్వం భూభాగంపై అటు ప్రభుత్వమూ, యిటు వాణిజ్యసంస్థలూ, భారతీయుల్ని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నవి. ఆ ఉద్యోగాలలో ఈజిప్టియన్లను నియమిస్తూంది. అరబ్ జాతీయతవాను, ప్రెసిడెంట్ నాసర్‌లోను విశ్వాసమున్న ఈజిప్టియన్లకు ఈ ఉద్యోగ మిస్తూంది.

ఈమధ్య కువాయిట్ ప్రభుత్వ శాఖలలోను, ఇతరత్రా వ్యాపారసంస్థలలోనూ పనిచేస్తున్న భారతీయులను ఉద్యోగాలనుండి తొలగించారు. తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవలసిన వారిని తీసుకొనటం లేదు. కువాయిట్ ప్రభుత్వం బొంబాయిలో నెలకొల్పిన సమాచారశాఖ కార్యాలయం మూసివేయబడింది. ఈ కార్యాలయం తగిన సిబ్బందిని సేకరించేందుకు ఏర్పాటు చేయబడింది. అరబ్ జాతీయత కువాయిట్ ప్రభుత్వం అన్ని శాఖలలోకి ప్రాకుతూ ఇదివరలో బ్రిటీషు ధర్మకర్తృత్వంలో గుమాస్తాలుగాఉన్న ఇంగ్లీషు వచ్చిన ఈ భారతీయులస్థానే అరబ్బులను ఉద్యోగాలలోనికి తీసుకోవలసిందిగా ప్రభుత్వంపై వత్తిడి తేబడుతోంది. కువాయిట్ అధికారులకు భారతీయులంటే సానుభూతి కలదని, వీరి శక్తిసామర్థ్యాలను కొనియాడుతారని తెలియజేయబడింది. కాని, అరబ్‌జాతీయశక్తులతో ఘర్షణ పడటం వారికి యిష్టంలేక ఈపని చేస్తున్నట్లు తెలుస్తున్నది. అయినా కువాయిట్ తనవ్యక్తిత్వాన్ని, నూనె సంపదను కాపాడుకోగలదని అధికారులు విశ్వసిస్తున్నారు.

భారతీయ వ్యతిరేకత గత సంవత్సర మధ్యలో షేక్ ఫహద్ మరణానంతరం ఏర్పడింది. షేక్ ఫహద్ సమాచారశాఖాధ్యక్షుడు, రాజుకు దగ్గర బంధువు.

పాలకులలో ఒకవర్గంవారు (ప్రధానోద్యోగాలలో నున్నవారందరూ ఎక్కువగా రాజబంధువులే) ఏదో ఒక కారణంతో భారతీయులను ఉద్యోగాల నుండి తొలగించేందుకు పూనుకున్నారు. గత కొన్ని నెలలుగా అరబ్‌భాష తెలిసినవారిని భారతీయుల స్థానే ప్రభుత్వకార్యాలయాలలోనూ, వాణిజ్య సంస్థలలోనూ నియమించటం తీవ్రంగా సాగుతూంది.

అరబ్‌జాతీయతను ప్రజలలో వ్యాపింపజేయడాన్ని కువాయిట్ ప్రభుత్వం తీవ్రంగా అణచివేసేందుకు ప్రయత్నించిందని, తెలుస్తోంది. కొందరుజాతీయవాదులను "కమ్యూనిస్టులుగా" చిత్రించి షేక్‌డం (కువాయిట్)నుండి బయటకు తరిమివేయబడ్డారు.

ఇది ఇలాఉండగా, అక్కడ శాశ్వతంగా ఉద్యోగాలలో నియమింపబడిన భారతీయును ఉద్యోగాన్వేషణలో అక్కడకువెళ్ళినవారు స్వదేశానికి తిరిగి వచ్చుచుండుటచేత భారతీయులకు అక్కడ అవకాశాలు కలిగించడం లేదు.

ప్రజాస్వామ్యం: పత్రికలు

శ్రీ వి. పి. వి. రాజన్ వివరణ

గుంటూరు, జనవరి 8:—

ఏ దేశంలోను పత్రికలులేనిదే ప్రజాస్వామ్యం వర్ధిల్లనేరదనీ, ప్రజలకు పత్రికలు సమాచారాన్ని తెలియజేరచి వివిధవిషయాలను తెలుసుకొనేటటులచేసి వినోదింపజేయాలనీ, మెయిల్‌పత్రిక న్యూస్ ఎడిటర్ శ్రీ వి. పి. వి. రాజన్ రోటరీ క్లబ్‌లో మాట్లాడుతూ చెప్పారు.

డాక్టర్ డి. జగన్నాథరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ టి. కోటేశ్వరరావు అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ మృత్యుంజయరావు సభికులకు కృతజ్ఞత తెలియబరిచారు.

అంతకుముందు శ్రీ రాజన్ స్టాల్స్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ మిస్ రాజేశ్వరి స్వాగతం చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భానుమతి పాఠశాలను అతిథికి చూపించారు.

నాగార్జునసాగర్ త్రవ్వకాలను శ్రీ రాజన్ సందర్శించారు.

కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ సమావేశం

విజయవాడ, జనవరి 12:—

ఆంధ్రప్రదేశ స్వతంత్రపార్టీ కార్యాలయంలో కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ కార్యకర్తలు, అభిమానులు శ్రీ గుళ్లపల్లి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతను 10వ సమావేశం ఏర్పాటుచేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలనుండి ముఖ్యులు సుమారు 100 మంది హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానాలమీద ప్రదేశపార్టీ అధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, ప్రదేశ కార్యవర్గ సభ్యుడు శ్రీ సుంకర సత్యనారాయణగార్లు హాజరైనారు. అధ్యకుడు శ్రీ గుళ్లపల్లి గోపాలకృష్ణమూర్తి వచ్చిన సదస్యులకు స్వాగతం చెప్పారు. ఈ దిగువ తీర్మానాలును అంగీకరించారు.

సుప్రసిద్ధ దేశభక్తులు గాంధిజీ సిద్ధాంత భాష్యకారులు జాతీయపోరాట చరిత్రకారకులైన డాక్టరు పట్టాభి సీతారామయ్య, నటరాజ శేఖర డి. వి. సుబ్బారావు, విజయవాడ పట్టణ ప్రముఖులు యల్లంరాజా రామచంద్రరావు గార్ల అకాలమరణాలకు తమ గాఢసంతాపాన్ని వెలిబుచ్చి, వారి ఆత్మలకు శాంతి కలిగించవలసిందిగా భగవంతుని ప్రార్థించారు.

కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ అధ్యకుడు శ్రీ గుళ్లపల్లి గోపాలకృష్ణమూర్తిని, ప్రధాన కార్యదర్శిగ శ్రీ చిగురుపాటి వెంకటేశ్వరరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గాన్ని ఏర్పాటు చేయుటకు అధ్యకుడు ప్రధాన కార్యదర్శులకు అధికార మిచ్చారు.

ప్రతి నియోజకవర్గంనుండి 10 మంది, ద్విసభ్య నియోజకవర్గం నుండి 20 మంది చొప్పున జిల్లా స్వతంత్రపార్టీ కౌన్సిలును ఏర్పాటు చేయుటకు అంగీకరించారు.

పెదగొట్టిగల్లు, జనవరి 10:—

"చిత్తూరు జిల్లా వాయల్‌పాడు తాలూకా చిన్నగొట్టిగల్లు పంచాయతీ సమితికి చెందిన "పెద్దగొట్టిగల్లు" లో పోస్టాఫీసు నిమిత్తము సుమారు 6 సంవత్సరములుగా గ్రామస్థులు సల్పిన కృషిఫలితంగా ఇటీవల తిరుపతి పోస్టు డివిజన్ పోస్టల్ యిన్‌స్పెక్టరు శ్రీ పి. రామచంద్రన్ బ్రాంచి పోస్టాఫీసు తెరిచారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ సాహెబ్‌గారిని, సదరు పోస్టాఫీసుకు పోస్టుమాస్టర్‌గా నియమించారు.

ఇరిగేషన్ మంత్రికి చిన్న ప్రమాదం

సదాశివనగర్, జనవరి 12:—

భారత ప్రభుత్వపు ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం కారుకి ఇవాళ ఒక చిన్న ప్రమాదం సంభవించింది. వారి కుడికాలి మీదుగా వారి కారు వెనుకచక్రం పోయింది.

కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరుకావడానికై వచ్చిన శ్రీ హాఫీజ్ కారు దిగిన సమయంలోనే వెనుకనుంచి ప్రధానమంత్రికారు వచ్చింది. పోలీసువారుగజిబిజిపడి హాఫీజ్ కారు డ్రయివరును కారింకా ముందుకు పోనిమ్మన్నారు. ఆ త్రోపిడిలో శ్రీ హాఫీజ్ కొంచెం తూలడం, వారి కారు చక్రమే వారి కాలిమీదుగా పోవడం జరిగింది.

శ్రీ హాఫీజ్ వెంటనే పడిపోయారు. అంతట శ్రీ నెహ్రూ తటాలున క్రిందికి దూకి ఆయనను లేవదీశారు.

బాధతో వున్న శ్రీ హాఫీజ్‌ను వెంటనే ఎక్స్‌రే నిమిత్తం ఆసుపత్రికి తీసుకొనిపోయారు.

ఎడమపాదం నడిమి ఎముక ఒకటి విరిగినట్లు ఎక్స్‌రే ఫొటోలో తేలింది. పాదానికి ప్లాస్టర్ కట్టు కట్టారు.

శ్రీ హాఫీజ్ ప్రస్తుతం ఆసుపత్రిలో నే ఉన్నారు. ఆయన మూడు వారాలు విశ్రాంతి తీసుకోవాలని డాక్టరు అన్నారు. ఆయన స్థితిలో ఇప్పుడు అదుర్దా పడవలసిందేమీ లేదు.

మామిడికుదురుప్రాంత పంచాయతీ అధ్యక్షులసభ

రాజోలు, జనవరి 9:—

మామిడికుదురు నాన్‌బ్లాక్ పంచాయతీ సమితి ప్రాంతంలో గ్రామపంచాయతీ అధ్యక్షుల యిష్టాగోష్ఠి సమావేశం యిటీవల తాటిపాక శ్రీ తులసీమహాల్లో జరిగింది. సమితి ప్రాంతంలో ఇరవైయేను గ్రామాలకు యిరవై ఐదు గ్రామ పంచాయతీల అధ్యక్షులు యీ సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెసు అభ్యర్థిగా విజయం పొందిన సమితి అధ్యక్షుడు శ్రీ బోళ్ల సత్యనారాయణమూర్తి సమావేశానికి అధ్యక్షత వహించారు.

పంచాయతీ పాలనలో తమతమ గ్రామాల సాధక బాధకాల వివరిస్తూ, బాపూజీ ఆశించిన రామరాజ్య అవతరణకు పంచాయతీ పాలనయే ప్రాతిపదిక కావలెనంటూ కొందరు అధ్యక్షులు ప్రసంగించారు.

ముఖ్యంగా మద్యనిషేధశాఖను గ్రామపంచాయతీల ఆధిపత్యం క్రిందకు తీసికొని రావడం క్షేమదాయకమని యీ సమావేశంలో సూచించారు.

దీనిని గురించి నగరం గ్రామపంచాయతీ అధ్యక్షుడు శ్రీ నిత్తిపూడి గణపతిరావు సుదీర్ఘమైన ఉపన్యాసమిస్తూ మద్యనిషేధ చట్టం విఫలమైన విషయం అతిరహస్యమైనదేననీ, దానికికారకులు కొన్ని రాజకీయ పక్షాల ప్రముఖులే నన్న అంశంకూడ అసత్యంకాదనీ కనుక గ్రామపంచాయతీలకు దీనిపై అధికారం యివ్వగల పక్షంలో సక్రమ నిర్వహణయేకాక, చట్టాన్ని అమలు పరచడంతో ఆంధ్రప్రదేశ్ ఆదర్శం కాగలదని స్పష్టపరిచారు.

రాజమండ్రి పట్టణ స్వతంత్రపార్టీ

రాజమండ్రి, జనవరి 10:—

పట్టణ స్వతంత్రపార్టీ కార్యకర్తల, సానుభూతిపరుల సమావేశం నిన్న సాయంకాలం విక్రమహాలులో పార్టీ అధ్యక్షుడు శ్రీ టి. యన్. నరసింహారావు అధ్యక్షతను జరిగింది. పట్టణంలోని పలువురు న్యాయవాదులు, డాక్టర్లు, చాలామంది యితరులు పాల్గొన్నారు. శ్రీ యం. వి. శాస్త్రి ప్రసంగిస్తూ ప్రభుత్వ యాజమాన్యంక్రింద పరిశ్రమల వ్యాపారం నడవడం అంటే పార్టీయాజమాన్యం క్రిందనే అవుతుందని, పదిమంది నెత్తికొట్టి, సోమరుల జేబులనింపే కాంగ్రెసు పద్ధతిని తమస్వతంత్రపార్టీ యెదిరించి తీరుతుందని, సోషలిజం కావాలనటం ఒక ఫాషన్ అయిపోవటంవల్లనే కాని, నిజంగా సోషలిజం అంటే యేమిటో వారికి తెలిసికాదని అన్నారు. మార్క్సు సిద్ధాంతాలపై యిప్పుడు నమ్మకం ప్రదర్శించేవారు 16వ శతాబ్దానికి చెందినవారని, కాలానుగుణంగా సిద్ధాంత వ్యక్తీకరణకు ఆచరణకు పూనుకొన్నది ఒక్క స్వతంత్రపార్టీయే యని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ తమ స్వతంత్రపార్టీ తక్కువ ప్రభుత్వ జోక్యంతో యెక్కువ వ్యక్తిస్వేచ్ఛను యిస్తూ మధ్య తరగతి ప్రజలు, రాజకీయాలతో సంబంధం లేకుండా కష్టపడి జీవించేవారు, యితర పార్టీల దగాలకు లోనుగాకుండా వారి శక్తియుక్తులనుబట్టి యెంత అభివృద్ధిలోకైన రావటానికి, దోహదమిస్తుందని అన్నారు. పట్టణాలలో, పల్లెటూళ్లలోను వృత్తి వ్యాపారాలు లేకుండా అనేకమంది నిరుద్యోగులుగా వున్నారని వారియోగక్షేమాలకు కూడా తమ పార్టీ కృషిచేస్తుందని, అధికారంలోవున్న కాంగ్రెసువారు తమ పార్టీ ప్రాబల్యంకోసం యేర్పరచుకొన్న జిల్లాపరిషత్తులలో శాసన సభాసభ్యులకు మండలి సభ్యులకు, సభ్యత్వం యివ్వటమనేది ముఖ్య పెట్టటంతప్ప ప్రజాస్వామికం కాదనికూడా శ్రీ లచ్చన్న అన్నారు. సోషలిజం దైనందిన జీవితంలోకి వస్తే నియంతృత్వానికి దారి తీస్తుందని కూడా ఆయన అన్నారు.

పట్టణ స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ యం. బి. బి. యస్. ఆర్. శర్మ ఫిబ్రవరిలో శ్రీ రాజగోపాలాచారి పర్యటన విజయవంతంగా చేయవలసిందని, యీలోపుగా సభ్యులు విరివిగా చేరవలసిందని చెబుతూ, వందన సమర్పణ చేశారు.

ఈ క్రింది వారితో పట్టణ సంఘం యేర్పాటైంది: అధ్యక్షుడు: టి. యన్. నరసింహారావు, కార్యదర్శి: యం. బి. బి. యస్. ఆర్. శర్మ, ఉపాధ్యక్షులు: పోశ్యబ రామచంద్రయ్య, పోతుకూచి సూర్యనారాయణమూర్తి, వి.వి. శర్మ, యస్. ఆర్. వి. కె. కృష్ణారావు, సంయుక్త కార్యదర్శులు: యన్. చిన్నారావు, సి. అప్పారావు రెడ్డిగారలు.

మహబూబాబాద్‌లో సత్రనిర్మాణం

ధనసేకరణ కృషి

మహబూబాబాద్, జనవరి 9:—

శివాలయం ప్రక్కను సత్రం నిర్మించటానికి స్థానిక వర్తక సంఘం ఇటీవల ఏర్పాటుచేసిన బెనిఫిట్ డ్రామాకు రెండువేల మూడువందల రూపాయల నికరాదాయం వచ్చిందని అధ్యక్షుడు శ్రీ బి. లింగయ్య తెలియబరిచారు. మొత్తంమీద మూడువేల రూపాయలు సమకూరాయని, అన్నిటికి లక్ష పదిహేడువందల రూపాయలు ఖర్చయ్యాయని తెలియజరిచారు.

మోరిలో ఆసుపత్రి

రాజోలు, జనవరి 9:—

తూర్పు గోదావరి జిల్లా మోరిలో యీటీవల లోకల్‌ఫండ్ ఆసుపత్రి ప్రారంభించారు. డాక్టర్, కాంపౌండరు, మరి ముగ్గురు సిబ్బందితో యీ ఆసుపత్రి నిర్వహిస్తున్నారు. సాలీనా రు 2500—లు జిల్లా పరిషత్తు యీ ఆసుపత్రికి వ్యయపరచగల దంటున్నారు.

అంతర్వేది అలయనిర్మాణం

రాజోలు, జనవరి 9:—

అంతర్వేది శ్రీ ఆంజనేయస్వామికి ఆలయం నిర్మించుటకు కావలసిన స్థలం య 0. 80 సెంట్లని మోరి కాపురస్థుడు పుల్కిపురం మండల్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెదివెల వెంకటాచలం తన దత్తతల్లి సూరమ్మగారి స్మారక చిహ్నంగా దానమిచ్చారు. ఆలయనిర్మాణం మరుకుగా సాగుతున్నది. సముద్రుని దురాక్రమణవల్ల పూర్వపు ఆలయం పోయినసంగతి పాఠకులకు విదితమే. ఈ స్థలదానాన్ని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్వీకరించి, అమోదించి, కృతజ్ఞత తెలిపారు.

తలమంచి పంచాయతీ వ్యవహారం

నెల్లూరు, జనవరి 8:—

కొవ్వూరు తాలూకా తలమంచి గ్రామ పంచాయతీ ద్రవ్యం దాదాపు రు. 1950 లోగడ అధ్యక్షుడు హయాంలో దుర్వినియోగం ఆయినట్లు చెబుతున్నారు.

నెల్లూరులోని యీ గ్రామ పంచాయతీ గత మూడేండ్లుగా కమ్యూనిస్టుల ఆధీనంలో ఉంటూ వచ్చింది. గత అక్టోబరు నెలలో జరిగిన ఎన్నికల్లో 8 స్థానాలకు గాను కమ్యూనిస్టులు రెండు స్థానాలు మాత్రం గెలుచుకోగలిగారు.

పంచాయతీ నూతన అధ్యక్షుడు శ్రీ వేగురు సుబ్బానాయుడు, పదవి స్వీకరించిన వెంటనే పంచాయతీ లెక్కలు పరిశీలన జరుపగా కొన్ని మొత్తాలు దుర్వినియోగం చేయబడినట్లు కనుగొన బడినదని చెబుతున్నారు. ఈ విషయం గూర్చి జిల్లా పంచాయతీ ఆఫీసరుకు రిపోర్టు చేసినట్లు లెక్కపరిశీలన మరికొంత జరిపించదలచినట్లు ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ సుబ్బానాయుడు తెలియజేస్తున్నారు.

సభలు-సమావేశాలు

శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటకోత్సవాలు తూర్పు గోదావరిజిల్లా నెల్లపాల ప్రాథమిక పాఠశాల ఆవరణలో యీ నెల 14 నుండి 31 వరకూ జరుగుతాయి.

విజయవాడలో ఫిలిం చేంబర్సు భవన ప్రవేశోత్సవ సందర్భంలో దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య సంఘాధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి చిత్రపటాన్ని అఖిలభారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ అజిత్ బోస్ ఆవిష్కరిస్తున్న దృశ్యం.

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

ఈ సంవత్సరం 16 కోట్ల డాలర్లు లభించవచ్చునని భావన

అమెరికా ఋణనిధి ఉద్యోగి శ్రీ వాన్స్‌బ్రాండ్ భారత అధికారుల చర్చలు సమాప్తం

న్యూఢిల్లీ, జనవరి 11:—

భారత ప్రభుత్వ ప్రతినిధులలో అమెరికా అభివృద్ధిఋణనిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టరు వాన్స్‌బ్రాండ్ గత కొన్ని రోజులుగా జరుపుతున్న చర్చలఫలితంగా అమెరికా ఋణనిధినుంచి భారతదేశానికి వర్తమాన ఆర్థికసంవత్సరంలో 15 కోట్లనుంచి 16 కోట్ల డాలర్లవరకు లభించగలదని భావిస్తున్నారు.

కాని ముఖ్యమైన అభివృద్ధి పథకాల నన్నింటినీ అమలుచేయడానికి భారతదేశానికి వెంటనే కావలసిన విదేశ మారకద్రవ్యానికి ఈ మొత్తం చాలదు.

రైల్వేబోర్డు అధికారులలో చర్చలు జరిపే సందర్భంలో ఋణనిధిసంస్థ మూడవపర్యాయంగా మరొక 3 కోట్ల డాలర్లు మంజూరు చేయగలదని డాక్టర్ బ్రాండ్ సూచించినట్లు తెలుస్తున్నది.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు 5 కోట్ల డాలర్ల విదేశ మారకద్రవ్యం కావలసివున్నది. ఈ రెంటికీకూడా ఋణాలు మంజూరు చేయడం గురించి ఋణనిధి సంస్థ ఆలోచించగలదని తెలుస్తున్నది. పారిశ్రామిక పెట్టుబడిసంస్థకు, లఘుపరిశ్రమలకు ఒక కోటి డాలర్ల విదేశ మారకద్రవ్యం కావలసి వున్నది. ఈ పద్దును గురించి కూడా అమెరికా అభివృద్ధి ఋణనిధిసంస్థ ఆలోచించగలదని తెలిసింది.

తుది సంభాషణలు ముగించుకున్న అనంతరం డాక్టర్ బ్రాండ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం తమ సంస్థ భారతదేశానికి ఎంత మొత్తాన్ని యిచ్చేదీ తాను వాషింగ్టన్ వెళ్ళిన తరువాతనే నిర్ణయమవుతుందని చెప్పారు. భారతరాయబారి శ్రీ హెచ్. సి. చాగ్లాతోనూ, ఆర్థిక వ్యవహారాల కమీషనరు శ్రీ బి.కె. నెహ్రూతోను సంప్రదింపులు సాగగలవనికూడా ఆయన చెప్పారు.

అమెరికావస్తువులను కొనండి అన్న అభివృద్ధి ఋణనిధిసంస్థ విధానంపట్ల ప్రస్తుతం భారతదేశంలో చాలా సౌహార్దం కానవస్తున్నదని ఆయన అన్నారు.

డాక్టర్ బ్రాండ్ నేటి ఉదయం ప్లానింగు కమిషనుఉపాధ్యక్షుడు శ్రీ వి.టి. కృష్ణమాచారిని పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయ్‌షాని, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా కార్యదర్శి శ్రీ టి. శివశంకర్‌ని కలుసుకున్నారు.

ఆ తరువాత ఆయన పారిశ్రామిక పెట్టుబడి సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. కె. మీనన్‌ని, రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ కె. బి. మాథుర్‌ని కలుసుకున్నారు.

డాక్టర్ బ్రాండ్ రేపు బొంబాయి బయలుదేరుతున్నారు. అక్కడ ఆయన రెండు రోజులుండి రిజర్వుబాంక్ గవర్నరుతోనూ, వాణిజ్య పారిశ్రామికసంస్థల ప్రతినిధులతోనూ చర్చలు జరుపుతారు.

ఋణాన్ని గ్రహించేవారు అమెరికా వస్తువులనే కొనాలన్న విధానం అమెరికా విదేశ మారక నిధులు తగ్గిపోవటంచేత అవసరమైనదనీ, ఏమైనప్పటికీ ఇకముందు ప్రత్యేక సందర్భాలలో ఈ నిబంధనలు సడలించటం గురించి ఆలోచిస్తామనీ డాక్టర్ బ్రాండ్ చెప్పారు. లోగడ ఇచ్చిన 19.5 కోట్లడాలర్ల ఋణానికి ఈసూత్రం వర్తించదని కూడా ఆయన వివరించారు.

ఋణం స్వీకరించినవారికి కావలసిన ప్రత్యేక పరికరాలు వస్తువులు అమెరికాలో దొరకకపోయినా లేక అమెరికాలో తయారు కాకపోయినా అలాంటివాటిని ఇతర దేశాలలో కొనుక్కోవడానికి అనుమతించటంగురించి ఆలోచిస్తామని ఆయనచెప్పారు.

అమెరికానుండి అప్పు తీసుకునేవారు అమెరికా వస్తువులనే కొనాలనే నూతన విధానంవలన కలిగే యిబ్బందులను అతిశయించి వర్ణిస్తున్నారనీ, కూలిరేటు మొదలైన విషయాలదృష్ట్యా అమెరికా యంత్రాలు యూరప్‌లోకంటే అధికధరగాఉండటం సహజమనీ, కాని కొనుగోలుదార్లు తమకు అనవసరమైన యంత్రాలనుగురించి ముందుగానే నిర్దిష్టంగా సంప్రదింపులు జరుపుకొన్న పక్షంలో ఆ బేరం లాభసాటిగా వుండగలదని ఋజువైనదనీ, డాక్టర్ బ్రాండ్ చెప్పారు.

ఉదాహరణకు 1959 ఆగస్టు నెలాంతంవరకు ఇచ్చిన ఋణాలలో నూటికి 56 వంతుల ధనం అమెరికా యంత్రాలను కొనడానికే వినియోగించారనీ, ఇది చాలా ముఖ్యమైన విషయమన్నీ ఆయన చెప్పారు.

ప్రస్తుతం మంచిఅవకాశాలను అనుభవిస్తున్న పశ్చిమ యూరోపియన్ దేశాల్లో తమ ఎగుమతులకు తామే పెట్టుబడిపెట్టేటట్లు చేయడమే ఈ నూతన విధానం ఆశయమనీ, ఆదేశాలకు అమెరికా యింకనుంచి ఏలోక వ్యాపారావకాశాలనుఇవ్వలేదనీ భారతదేశానికి పశ్చిమ యూరప్‌నుంచి అధిక సహాయం అందడానికి ఈ నూతనవిధానం మార్గం వేయగలదనీ ఆయన చెప్పారు.

అమెరికాలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉత్పత్తి విధానాన్ని గ్రహించడానికికూడా ఈ నూతనవిధానం భారతదేశానికి సహాయపడగలదని డాక్టర్ బ్రాండ్ అన్నారు. ఘనవిజయాలను సాధించిన అమెరికనులు తమయంత్రాలకు పరికరాలకు గర్వపడుతున్నారనికూడా ఆయన అన్నారు.

అమెరికాల గల అనంతమైన పెట్టుబడిశక్తి భారతదేశంలో ఆర్థికాభివృద్ధికి వినియోగపడగలదని తాను ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

పత్రికావిలేఖరులకు అందజేసిన వ్రాతపూర్వక ప్రకటలలో ఆయన ఇంకా యిలా అన్నారు.

ఆర్థికాభివృద్ధికి ప్రైవేటు పెట్టుబడి పద్ధతులు ప్రధానమార్గమని ఒకనాడు చాలా వెనుకబడివున్న అమెరికాఖండంలో గత రెండు శతాబ్దాలుగా మేము పొందిన అనుభవం వల్ల మాకు సంపూర్ణ విశ్వాసం కలిగింది.

ప్రైవేటు పెట్టుబడిదారుల చేతులలోకెల్ల ధనంకాక, మరి చాకచక్యం, ఉత్సాహం, అనుభవం ఆర్థికాభివృద్ధికి ప్రధానమార్గాలనీ, ఆయన వివరించారు.

ప్రభుత్వరంగంతోపాటు ప్రైవేటురంగం కూడా శక్తివంతంగా, ఉత్పత్తిదాయకంగా పెంపొందుచుండటం చాలా సంతోషమనీ, నిరంతర కృషితో పయనిస్తున్న జాతికి ఇది విశిష్టలక్షణమనీ ఆయన అన్నారు.

అమెరికా అభివృద్ధి ఋణనిధిసంస్థనుండి లాభంపొందడానికి భారతదేశం అన్నివిధాలా తగివున్నట్లు ఆ సంస్థ భావించినదనికూడా ఆయన చెప్పారు.

స్వేచ్ఛాప్రపంచంలో భారతదేశానికిగల పరీక్షాపూరితమైన స్థానాన్ని దాని జనాభాను, కీలకమైన ఉనికిని, ప్రజాస్వామిక సంప్రదాయాలను ప్రస్తావిస్తూ, విస్తృతిలోను, పలుకుబడిలోను భారతదేశం మొత్తం యూరపుఖండానికే దీటుగాగలదని డాక్టరు బ్రాండ్ అన్నారు.

అమ్మనబ్రోలు, జనవరి 9:—

ఒంగోలు తాలూకా కనపర్తి గ్రామంలో గ్రామస్థుల కృషి ఫలితంగా ఒక సహకార సాధక సహకార సంఘాన్ని ఏర్పరచుకున్నారు. సహకార సంఘాన్ని సహకార విస్తరణ అధికారి శ్రీ గొల్లపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. నాటి సభకు శ్రీ సానె వెంకారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రారంభోత్సవానికి శ్రీయుతులు యం. యల్. నరసింహారావు (పరిశ్రమల విస్తరణాధికారి) విలేజి లెవెల్ వర్కరు శ్రీ వెంకటరత్నం, పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ పోగిరెడ్డి, స్వామిరెడ్డి హాజరైనారు. సంఘంలో సభ్యులుగా 78 మంది చేరారు. సంఘానికి శ్రీ గోనుగుంట్ల కమలసుందరావారి అధ్యకుడుగా, శ్రీ శ్రీరాములరెడ్డి కార్యదర్శిగా ఎన్నికైనారు.

విశాఖపోర్టు కళాసీల సంఘం

శ్రీ వేదుల జగన్నాధరావు ప్రకటన

విజయనగరం, జనవరి 10:—

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ వేదుల జగన్నాధరావు ఇలా ఒక ప్రకటన చేస్తున్నారు. "విశాఖపట్నంలోని శ్రీ పి. మునపలయ్య నాయుడు అధ్యక్షుడుగాగల పోర్టు కళాసీల సంఘం భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధింప బడింది. శ్రీ బి. జి. యస్. యేం. నరసింగ రావు అధ్యక్షుడుగా ఏర్పడిన పోటీ సంఘం డాకీవర్కర్ల యూనియన్‌కు అనుబంధం నిరాకరింప బడింది. ఇంతవరకూ డాకీ వర్కర్సుయూనియన్ ఐ. ఎన్. టి. యు.సి. అనుబంధ సంస్థ అని ప్రకటిస్తున్నారు. ఇది అసత్యం".

శ్రీ కాంతారాం సమాజ సంతాపం

ఆరవల్లి, జనవరి 9:—

శ్రీ కాంతారాం డ్రమెటిక్ అసోసియేషన్ సమావేశమై ఆంధ్రనాటక రంగమునకు నూతన కళ నాపాదింప జేసిన కీ॥శే॥ డి. వి. సుబ్బారావుగారి ఆత్మకు శాంతినొసగ భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానించారు.

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 12:—

బంగారం రెడీ	రు 129—1—0
,, ఫార్వర్డు	129—7—0
వెండి రెడీ	213—2—0
,, ఫార్వర్డు	214—10—0
సావరిన్	81—12—0

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 12:—

	రూ. నయాపై.
బంగారం మూసా	128.00
సావరిన్	83.50
వెండి 100 తు.	213.00
వెండి 1 తు.	2.12

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 12:—

టాటా స్టీల్ ఆర్డినరి	రు.	149.25
ఇండియన్ ఇనుము	రు.	22.06
ప్రత్తి బరిల్లా (మార్చి)	రు.	777.25
బంగారం (మాఖం)	రు.	129.22
వెండి (మాఖం)	రు.	214.31
ఆముదాలు (మే)	రు.	172.12
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	203.25
లిన్‌సీడ్ (మే)	రు.	34.75
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	151.50
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		21.81

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 12:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	190.00
పీనట్	185.00 నుంచి 186
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడి	358.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్రైలన్. ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	26—00

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 12:—

సావరన్ (చిల్లర ధర)	84—0—0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	130—0—0
మూసా బంగారంరెడీ (తులం)	127—4—0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	216—0—0
,, (చిల్లరధర 1 (తులం)	2—3—6

SIM-SIM
సిం-సిం
దొంగలకు అలవికాని కప్పతాళం



ప్రత్యేక డబుల్ లాకింగ్ అమరిక!
దృఢమైనది, గట్టిది!!
మాస్టర్ తాళపు చెవికికూడ అలవికాదు!!!
అతుకులులేని, తుప్పుపట్టని తాళం!!!!
ఓరియంటల్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్
13 ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఒఖ్లా, న్యూఢిల్లీ.
దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
అనూర్ ఏజన్సీస్, 3 మల్లై పెరుమాల్ వీధి, మద్రాసు-1.

కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను
ఎక్కువ శక్తివంతముగా
శుభ్రపరుచునట్లుగా
తయారైనది!

శాస్త్రోక్తముగా తయారు చేయబడిన కాల్గేట్ టూత్ బ్రష్ చాల సులభముగా పండ్ల సందులలోకి పోవును....లోపలిభాగమును, వెలుపలిభాగమును ఎక్కువ శక్తివంతముగా శుభ్రపరుచును.... మెత్తగా తోమినచో చిగుళ్ళను గట్టిపరచును! కాల్గేట్ టూత్ బ్రష్ వాడి మీ పండ్లను, చిగుళ్ళను జాగ్రత్తగా కాపాడుకొనండి.
4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు
★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి
అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును!
శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది!



TB/G/12T

శ్రీ బాలాజీ యాత్రా స్పెషల్
5-2-60 తేది తిరుపతి నుండి 25 రోజుల
దక్షిణదేశ యాత్ర జరుపబడును.
3 వ క్లాస్ టిక్కెట్టు 2 వేళల భోజనముతో రూ 125/-
మహాశివరాత్రికి రామేశ్వరములో యుండునటు యేర్పాటు చేయబడినది. కొద్ది సీట్లు మాత్రమే ఖాళీయున్నవి.
వివరములకు: కె. మునిరెడ్డి, 99 స్టేషన్ తిరుపతి.
ఫోన్: 4 టెలిగ్రాం: 'బాలాజీ'

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 14
8 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: గురువారం
14-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 30565

వీధినిండా విషం

ఏన్‌టీ—పార్వ (ఇంగ్లండు), జనవరి 12 :—

ఇది 130 మంది జనాభా వున్న కుగ్రామం. కాని, ఇది లక్షలమందిని పరిమార్చడానికి సరిపోయినంత పొటాసియం సైనైడ్ ఇక్కడి పెద్దబజారులో ఒలికిపోయింది.

ఈ మహావిషపదార్థాన్ని డబ్బాలలో ఒక లారీ కేర వేస్తూవుండగా, అందులో ఒక డబ్బావిచ్చిపోయి బజారు అంతా ఒలికిపోయింది.

"ఆర్థికాభివృద్ధి సాధన కార్యక్రమాలను తీవ్రతరం గావించాలి"

దేశభద్రతకు ఆర్థిక సౌష్ఠవమే పునాది అని కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం

—: x :—

వ్యవసాయవిధానంవిషయంలో నాగపూర్ కాంగ్రెసు చేసిన నిర్ణయాల పునరుద్ఘాటన

సదాశివనగర్, జనవరి 13 :—

సరిహద్దు సంఘటనల దృష్ట్యా, ఆర్థికపురోభివృద్ధికి విశేష ప్రాముఖ్య మివ్వాలని, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాల అమలు విషయమై ఆమోదించిన తీర్మానంలో కాంగ్రెస్ కార్యవర్గం నేడు ప్రతిపాదించింది.

వ్యవసాయరంగానికి సంబంధించిన నాగపూర్ కాంగ్రెస్ తీర్మానం లోని అంశాలను పునరుద్ఘాటించింది.

కొంతవరకు వదాలుగల ఈ తీర్మానంలో ఇంకా ఇలా వుంది:

"దేశ భద్రత, రక్షణ ఆర్థిక సౌష్ఠవంపైన ఆధారపడి వుంటాయి. కనుకనే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయవలెను. స్వయంపోషకమైన ఆర్థిక వ్యవస్థ నిర్మించటానికి అనువుగా తృతీయ పంచవర్ష ప్రణాళిక తీర్చిదిద్దిన రూపొందించవలెను."

భూసంస్కరణలు, సహకార సంఘాల విషయంలో సాధించబడిన అభివృద్ధికి ఈ తీర్మానం హర్షాన్ని వెలిబుచ్చుతోంది. దేశంలోని ప్రతి గ్రామంలోను సమర్థంగా పనిచేసే సేవా సహకార సంఘం స్థాపించబడేంతవరకు నిర్విరామంగా, తీవ్రతరమైన కృషి జరగాలని పేర్కొంటున్న ఈ తీర్మానం ఇలా చెబుతున్నది:

"ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో పారిశ్రామికాభివృద్ధి సాధనకు భారీపరిశ్రమలు అత్యంత ప్రాముఖ్యాన్ని వహిస్తున్నవి. తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో భారీపరిశ్రమల అభివృద్ధి సాధించబడాలి. అదే సమయంలో చిన్నతరహా పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలు ప్రోత్సహించబడాలి.

"ప్రణాళిక నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడాలి. ఆచరణలో జాప్యమూ, అలసత్వమూ ఎంత మంచి కార్యక్రమాల నైనా, విధానాలనైనా నిర్వీర్యం చేస్తాయి. ఈ విధానాలు ఐక్యతతోనూ, క్రమశిక్షణతోనూ అమలుచేయబడినప్పుడు జాతి గౌరవం ఇనుమడిస్తుంది.

"దేశంలోని చీలికలు, భేదాలు, విచ్ఛిన్నకర శక్తుల యెడల జాగరూకత వహించాలి. ఈ తరుణంలో దేశాభివృద్ధికి ఇవి హానికరమైనవి. భారతదేశ భవితవ్యం అనేకవిధాల ప్రజాస్వామ్యంతో ముడిపడివున్న

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ సంజీవరెడ్డి కేరళ పర్యటన

తిరువేంద్రం, జనవరి 13:—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ బెంగుళూరు కాంగ్రెసు మహాసభ సమావేశం కాగానే కేరళలో పర్యటించటానికి కార్యక్రమం వేసుకొన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి జనవరి 20 వ తేదీని ఎర్నాకులం చేరతారు. కేరళ కాంగ్రెసు ఎన్నికల ప్రచార నిమిత్తం ఆరాష్ట్రంలో వారంరోజులు ఉంటారు. ఆ వారంరోజులలోను ఆయన 16 బహిరంగ సభలలో ప్రసంగిస్తారు. తిరువేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు జనవరి 27వ తేదీని తిరువేంద్రంలో న్యాయికా ప్రతినిధుల సమావేశంలో మాటాడి విమానంలో అక్కడినుంచి బయలు దేరుతారు.

సోవియట్ ప్రధానికి బర్మా ఆహ్వానం

మాస్కో, జనవరి 12:—

ఇండొనేసియాను సందర్శించి వచ్చేటపుడు బర్మా నాసందర్శించవలసినదిగా కోరుతూ శ్రీ నికిటా కృశ్చేవ్‌కు బర్మారాయబారి శ్రీ యూవిన్ నేడు అహ్వానపత్రాన్ని సమర్పించారు.

బర్మావెళ్ళడం సాధ్యపడగలదన్న ఆశాభావాన్ని సోవియట్ ప్రధాని వ్యక్తపరచారని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

భారత-చైనాసరిహద్దులు నిర్ణయంకాలేదనేవాదం ఎంతమాత్రం ఆమోదించబోమని

విదేశప్రభుత్వాలకు ఇండియా స్పష్టీకరణ

—: x :—

న్యూఢిల్లీ, జనవరి 12 :—

భారత-చైనా సరిహద్దు వివాదంలో భారతిపై ఖరిని స్పష్టీకరిస్తూ భారతప్రభుత్వ విదేశాంగశాఖ విదేశప్రభుత్వాలకు, విదేశాలలో తన రాయబారులకు ఒక పత్రం పంపింది. అందులో సరిహద్దులు నిర్ణయింపబడలేదన్న చైనా వాదాన్ని ఖండించింది.

ఇండియా, చైనా సరిహద్దు వివాదంవిషయంలో, భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలోని ముఖ్యాంశాలను వివరిస్తూ విదేశాంగ మంత్రిత్వశాఖ నేడు (నాలుగువేల మాటలతోకూడిన) ఒక కరపత్రాన్ని విడుదల చేసినది.

చైనా ప్రభుత్వం ఇటీవల తాజాగా వ్రాసిన లేఖ అందటానికి పూర్వం గత డిసెంబర్ 22 వ తేదీన సిద్ధం చేయబడిన ఈ కరపత్రాన్ని భారత ప్రభుత్వం అన్ని విదేశ ప్రభుత్వాలకు, విదేశాలలోని భారతరాయబార కార్యాలయాలకు అందజేసినట్లు తెలుస్తున్నది.

భారత దేశానికి చెందినట్టు భూభాగాలపై చైనా తొలిసారిగా తన హక్కులను ప్రకటించటమే ఈ వివాదానికి కారణమైనది. 1959 సెప్టెంబర్ 8 వ తేదీన చైనా ప్రధాని శ్రీ చౌ—ఎన్—లై ఒక లేఖలో భారతదేశానికి చెందినట్లు ఉన్న విస్తృతమైన కొన్ని భూభాగాలను తమవే అని ప్రకటించాడు.

నేఫా ప్రాంతంలో 36 వేల చదరపు మైళ్ళ, ఈశాన్య లడక్‌లో 15 వేల చదరపు మైళ్ళ ప్రాంతంపై చైనా ప్రకటిస్తున్న హక్కులకు సమాధానంగా ఇండియా తన వాదాన్ని అంతులో సుస్పష్టంగా వివరించినది.

చైనాతో ఇండియా సరిహద్దు రేఖ ఒడంబడిక పూర్వకంగా, సాంప్రదాయకంగా, ఏర్పడినది కనుక దాని విషయం ప్రపంచం అంతటికీ విదితమే. ఇంతవరకు చైనాతో ఏ ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని కాదనలేదు.

ఈ హక్కులను సమర్థించుకోవటానికిగాను చైనా బలప్రయోగానికి దిగి, ముందుకు చొచ్చుకుపోవటానికి, (తత్ఫలితంగా) సరిహద్దు ప్రాంతంలో జరిగిన సంఘర్షణలలో భారత సైనికులు అనేకమంది ప్రాణాలు కోల్పోయారు.

చైనా ఈవిధమైన అకారణ దౌర్జన్యానికి పూనుకున్నప్పటికీ భారతప్రభుత్వం సహనం కోల్పోకుండా సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవటమే లక్ష్యంగా పెట్టుకున్నది. శాంతియుత పరిష్కారానికిగల అవకాశాలన్నిటినీ అన్వేషించి ఒక తరుణోపాయాన్ని సాధించటమే భారతప్రభుత్వ లక్ష్యం. అయితే మొత్తం సరిహద్దు అంతా అనిర్ధారితంగా ఉందనే చైనావాదననిమాత్రం భారత ప్రభుత్వం అంగీకరించదు. ఈ ప్రాతిపదికపై సంప్రదింపులు సాగించాలనటానికికూడా భారత ప్రభుత్వం అంగీకరించదు. ఒక ఒప్పందం ద్వారా సరిహద్దులలో చిన్న చిన్న సర్దుబాట్లు చేసుకోవటానికైతే మాత్రం చైనాతో సంప్రదింపులకు భారతప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

చైనా ప్రభుత్వం జనవరి 2 వ తేదీన వ్రాసిన లేఖలో ఇండియావాదాన్ని పూర్తిగా త్రోసిపుచ్చి భారతభూభాగంలో 2,30,000 చదరపు కిలోమీటర్ల ప్రాంతంపై తిరిగి తన హక్కును ప్రకటించినది. అంతేగాక ఇటు తూర్పు, పడమర ప్రాంతాలలో మొత్తం సరిహద్దు అంతా 'అనిర్ధారితమైనదే'నని, కాబట్టి ఆ విషయంపై సంప్రదింపులుసాగించాలనిపేర్కొన్నది.

ఈ విషయంలో భారత ప్రభుత్వం కూడా పట్టుదలతోనే వ్యవహరిస్తున్నది. చారిత్రకంగా గాని, చట్టరీత్యాగాని దీర్ఘకాలంగా సాగుతున్న వినియోగాన్ని, ఆచారాన్ని బట్టిగాని చైనా, భారతదేశాలమధ్య సాంప్రదాయకంగా స్థిరపడి ఉన్న సరిహద్దురేఖ విషయం ప్రపంచానికి విదితమే. ఇటి సందర్భంలో సంప్రదింపులు జరగాలనటం ఎంతమాత్రం అంగీకరించబడదు.

ఇండియా, చైనా సరిహద్దు మొత్తం 2,200 మైళ్ళదాకా విస్తరించుకుని ఉన్నది. టిబెట్ ప్రాంతాన్ని ఆనుకుని సిక్కిమ్ సరి

(మిగతా 7 వ పేజీలో)

నెహ్రూ ఆహ్వానానికి కృశ్చేవ్ ఆమోదం

—: x :—

సోవియట్ ప్రధానికి భారతదేశంలో ఐదురోజుల కార్యక్రమం ఏర్పాటు

న్యూ ఢిల్లీ, జనవరి 12:—

ఇండొనీషియా సందర్శించేందుకు వెళ్ళేటప్పుడు ఢిల్లీకి రావలసిందిగా భారతప్రధాని నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని సోవియట్ ప్రధాన మంత్రి శ్రీ నికిటా కృశ్చేవ్ ఆమోదించారు. ఆయన భారతదేశంలో ఐదురోజులు గడుపుతారని భావించబడుతోంది.

భారత చైనా వివాదం, మేలో పారిస్‌లో జరుగనున్న 'శిఖరాగ్ర' సమావేశం, ఇంకా ఇరుదేశాలకు ఆసక్తిగల ఇతర విషయాలపైన శ్రీ నెహ్రూ, శ్రీ కృశ్చేవ్‌లు చర్చలు జరుపుతారని, శ్రీ కృశ్చేవ్ ఢిల్లీలో బహుశా ఐదు రోజులు గడపవచ్చునని ఇక్కడ భావించబడుతోంది.

ఢిల్లీలో కృశ్చేవ్‌కార్యక్రమం ఇండొనేసియాలో ఆయనకు నిర్ణయింపబడే కార్యక్రమంపై ఆధారపడియున్నప్పటికీ, ఆయన ఢిల్లీ ఫిబ్రవరి 12వ తేదీన వచ్చి ఫిబ్రవరి 17వ తేదీన బయలుదేరి ఇండొనేసియా వెడతారని రూఢిగా తెలుస్తోంది.

రష్యాలో భారతరాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్, ఇక్కడ ఢిల్లీలో రష్యన్ రాయబారి శ్రీ బెనెడిక్టోవ్‌తో చర్చించి, భారతదేశంలో శ్రీ కృశ్చేవ్ కార్యక్రమాన్ని నిర్ణయించాలు.

శ్రీ కృశ్చేవ్, భారత రష్యా సమైక్య కృషి ఫలితమైన భిలాయ్ కర్మాగారం తప్ప ఇంకే ఇతర ప్రాంతాలను సందర్శించే విషయం, ఆయనకు వున్న తక్కువ వ్యవధిలో సాధ్యంకాకపోవచ్చునని భావించబడుతున్నవి. శ్రీ కృశ్చేవ్ తాను భారతదేశంలో గడిపేకాలంలో ఎక్కువ భాగాన్ని శ్రీ నెహ్రూతోను, ఇతర ప్రముఖ భారత నాయకులతోను చర్చించేందుకు వినియోగించుకోగలరని భావిస్తున్నారు.

ప్రధాని నెహ్రూతో, ప్రధాని కృశ్చేవ్ సమావేశం తరువాత భారత చైనా ప్రధానుల మధ్య వివాద పరిష్కారానికి ఆస్కారం కలుగవచ్చునని ఇక్కడ భావిస్తున్నారు.

శ్రీ కృశ్చేవ్ భారత ప్రజాశీకసభ్యులతో కూడా

(మిగతా 2-వ పేజీలో)

N.V.K.R.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార వియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను	పోస్టుద్వారా
	రూ. నయా.	రూ. నయా.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

ఒంగోలు మునిసిపాలిటి

1960—61 సంవత్సరమునకు ఈ మునిసిపాలిటీకి కావలసిన దిగువ ఉదహరించబడిన వస్తువుల నిమిత్తం సీల్డు టెండర్లు కమీషనరుగారిచే 11—2—60 సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు తెరవబడును. ఇతర వివరములు ఆఫీసు మీద పొందవచ్చును.

(1) ప్రింటింగు, బైండింగు పనులు (2) స్టేషనరీ సామానులు (3) ట్రాక్టరుకు కావలసిన సామానులు (4) మలేరియాకు కావలసిన ఎల్. డి. ఆయిల్స్, (5) కిరోసిన్ నూనె (6) డ్రెయిన్ రిబ్బను తయారుచేయుటకు ఇనుపపారలు 8' పొడుపు 6 అం. X 4 అం. సైజువి (7) ట్రాక్టర్ (పెట్రోలురకు) టారిక్టర్లకు విడిభాగములు (8) కన్సర్వెన్సీ మెటీరియల్, ఆహార పదార్థములలో కలితీ, వాక్సినేషన్ పనులకు కావలసిన సామగ్రి.

కమీషనరు.

యిరగవరం గ్రామ పంచాయితి

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా, యిరగవరం గ్రామ పంచాయితి ఏరియాలో రోడ్లు పనులు చేయుటనిమిత్తం - సీలువేసిన టెండర్లు ది. 20—1—1960 బుధవారం సాయంకాలము 3—0 గంటలు వరకు పంచాయతి ప్రెసిడెంటు గారిచేగాని, వారు అధికారమీయబడిన వారిచేగాని తీసుకొనబడును. అదే జనే సాయంత్రము 4—0 గంటలకు టెండరుదారుల ఎదుటనే టెండర్లు విప్పబడును.

ఎస్టిమేట్లు మొత్తం: రు. 7,350 లు.

డిపాజిట్టు మొత్తం: రు. 370.

కనా :— మరి ఏ ఇతర విషయములకైనను పంచాయితీ పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

మంగెన అప్పారావు, ప్రెసిడెంటు.

ప్రకటన

కడప జిల్లా, చెన్నూరు పంచాయితి

ఈ పంచాయతి 1—1—'60 తేదీ గల ప్రకటనలోతెల్పిన వస్తువులకు 15—1—60 తేది పెట్టవలసిన అయినందువ 22-1-60 తేదీ వరకు టెండర్లు అమోదింపబడును. అదే తేది సా. 5. గం.లకు టెండర్లు తెరువబడును.

(సం.) ... ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు

రు. 1,500 ఖరీదు మించకుండ బాల సాహిత్యం సంబంధించిన పుస్తకములు సప్లయి చేయుటకొరకు సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 21—1—'60 సాయంకాలం 1 గంటవరకు తీసుకొనబడి ఆదేరోజున టెండరుదారుల సమక్షమున తెరువబడును. షరతులు, నిబంధనలు ఆఫీసులో జాలలోదిగువసంతకందారునుంచిపొందవచ్చును.

(సం.) సిహెచ్. లక్ష్మీకాంతం, సెక్రటరి, లోకల్ లైబ్రరీ అథారిటీ, ప. గో. ఏలూరు.

ఏలూరులో షెల్లరు వార్షికోత్సవం

ఏలూరు, జనవరి 11—

స్థానిక జిల్లా షెల్టరు ద్వితీయ వార్షికోత్సవం గత బుధవారం సాయంకాలం పార్లమెంటు సభ్యురాలు కుమారి మోతే వేదకుమారి గారి అధ్యక్షతక్రింద జరిగింది. ఉదయం పతాకోత్సవం, సంగీత పోటీలు జరిపారు. సాయంకాలం సభ జరిగింది. షెల్టరు సూపరింటెండెంటు శ్రీమతి యం. లక్ష్మీతులసి వార్షిక నివేదికను చదివి సమర్పించారు. శ్రీమతి ముదూరు రమాదేవి స్త్రీ సంక్షేమము ప్రభుత్వకృషిని గురించి పద్యరత్నాలు చదివారు. శ్రీమతి ఉ. సౌభాగ్యవతమ్మ, షెల్టరు హోముల ఆవశ్యకతను గూర్చి ఉపన్యసించారు. జిల్లా షెల్టరుహోము బాలికలు బుర్రకథ, విచిత్ర వేషాలు, నాటికలు ప్రదర్శించారు. వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించిన ఆట, పాటలు వగైరా పోటీలలో గెలుపొందిన బాలికలకు శ్రీమతి బాలా శ్రీనివాసన్ బహుమతులను పంచిపెట్టారు. సూపరింటెండెంటు వందన సమర్పణ, జనగణమన జాతీయ గీతాగానంతో సభ ముగిసింది.

పాలకొల్లులో సన్మానసభ

పాలకొల్లు, జనవరి 9:—

పాలకొల్లు సర్వోదయపురంలో శ్రీ పోడూరి పేర్రాజు పంతులు అధ్యక్షతను సన్మాన సభ ఏర్పాటు చేసి శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి, శ్రీ చోడిపెట్టి సూర్యారావు, శ్రీ బొల్ల వెంకట సుబ్బారావుగార్లను సన్మానించారు.

వేదపారాయణతో సభ ప్రారంభమైంది. వైద్య శ్రీ చేబ్రోలు వెంకట సుబ్బారావు సన్మాన పత్రాలు సమర్పించారు.

"సర్వోదయపురానికి" మంచినీటి కుళాయి, రోడ్లు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేసినందుకు పెద్దలను అభినందించారు. పెద్దలు ముగ్గురూ సర్వోదయ పురంలో నిర్మించిన గృహాలకు పట్టాలు తెప్పించుటకు కృషిచేస్తామని వాగ్దానం చేశారు.

శ్రీ బొండాడ వెంకటరాజు గుప్త, శ్రీమతి కంకాయల సరోజినీ, శ్రీ మునుసూరు చలపతి రావుగార్లు ప్రసంగించారు. అల్పాహార విందు జరిగింది. రాత్రి శ్రీ కె. కృష్ణమూర్తి భాగవతార్ హరికథా కాలక్షేపం చేశారు.

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్య బహుళ పాడ్యమి

1960 జనవరి 14 గురువారం

బహుళ పాడ్యమి తె. 6—10 గం. వరకు

పునర్వసు ప. 12—14 గం. వరకు

వర్జ్యం: రా. 8—53ని. 10—37గం. వరకు

ఆంధ్రప్రభ

1960 జనవరి 14, గురువారం

న్యాయానికి పన్ను

అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ధావన్, మొన్న ఒకానొక తీర్పు సందర్భంలో, కోర్టుఫీజు చట్టాన్ని అధిక్షేపిస్తూ ఒక ముఖ్యమైన విమర్శచేశారు.

ప్రభుత్వానికి ఆదాయం రాబట్టడం ముఖ్యలక్ష్యంగా రూపొందిన కోర్టుఫీజు చట్టం మన రాజ్యాంగచట్టపు ఆశయానికి విరుద్ధమనీ, మన కెంత మాత్రమూ గౌరవప్రదం కాదనీ వారి నిర్ధారణ.

ప్రభుత్వానికి ఆదాయంకోసం కోర్టుఫీజు వసూలు చెయ్యడమంటే న్యాయానికి పన్నుకట్టడమన్నమాట. ప్రజలకు సాంఘిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో న్యాయం కలగజెయ్యడం తన లక్ష్యమనికదా రాజ్యాంగచట్టం ఉద్ఘాటిస్తోంది? అట్టియెడ, న్యాయానికి ఈ విధంగా పన్ను కట్టడం రాజ్యాంగచట్టానికి విరుద్ధమౌనో కాదో పార్లమెంటు ఆలోచించదగిన విషయం—అని ఆయన సూచన చేశారు.

ఒక దొక దావాలో క్రింది రెండుకోర్టుల్లోనూ ఓడిపోయి, హైకోర్టు అప్పీలులో గెలుస్తాడనుకోండి. వెనుకటి రెండు తీర్పులూ తప్పుతీర్పు లన్నమాటే గదా! ఈ రెండు తప్పు తీర్పులు పొందడంకోసమూ అతడదివరకే ఎంతో సుంకం ఫీజు రూపంలో చెల్లించుకొని ఉంటాడు. అవి ... అని హైకోర్టు తాను సరియైన తీర్పు చెప్పినప్పుటికైనా, అతడంతకుపూర్వం కట్టిన ఫీజును వాపసుచెయ్యడమనేది జరగదు. హైకోర్టొకవేళ అతనికి ఖర్చులు కూడ ఇప్పిస్తుందే అనుకుందాం. అప్పుడుమాత్రం ఏమవుతోంది? క్రిందికోర్టులు చేసిన తప్పులకు శాస్తి అనుభవించేవాడు ప్రతివాది అవుతున్నాడు. ఇదైనా ఏమి న్యాయం?

ఈ వైపరీత్యం ప్రస్తావిస్తూ శ్రీ ధావన్, ఒక ఘాటైన మాట అన్నారు - 'ప్రజలకు న్యాయమైన తీర్పు లభించడానికి ముందు తన న్యాయస్థానాలు చేసే తప్పిదాలకు ప్రభుత్వ ప్రజలనే బాధ్యుల్నిచేసి, వారే ఆ దండుగ పెట్టుకొనేటట్లు చెయ్యడమనేది రోమనుల కాలంలోనూ, మనం వరించిన రాజ్యచిహ్నానికి మూలపురుషుడైన అశోకునికాలంలోనూ చాల ఘోరమైన విషయంగా భావించి ఉండేవారు'—అన్నా రాయన.

ఏతావతా ఒక అన్యాయం న్యాయంగా ఎంతకాలంనుంచో మనదేశంలో చలామణి అయిపోతోంది. బ్రిటిష్‌వారు రెండు వందల ఏళ్ళక్రితం ప్రవేశపెట్టిన పద్ధతి యిది. కాని, చిత్ర మేమిటంటే, ఈ పద్ధతి బ్రిటనులో లేదు. ఆధునిక ప్రభుత్వవిధానం చలామణిలో ఉన్నదనిపించుకునే మరే ఇతరదేశంలోనూ లేదు. మరి బ్రిటిషువారు ఎందుకిక్కడ ప్రవేశపెట్టారంటే, చిలిపి దావాలు నిరుత్సాహపరచడానికని సమాధానం. ఈ లక్ష్యం ఎంతవరకు నెరవేరిందో చెప్పలేముగాని, న్యాయం పొందవలసిన పేదజను లనేకులు ఈ సుంకా లిచ్చుకోలేక అన్యాయం పాలై పోవడం మాత్రం సంభవిస్తున్నది.

మనకు స్వాతంత్ర్యం వచ్చినా ఈ అన్యాయ మింకా సవరణ కాలేదు. లా కమిషన్ ఈ విధానంలోని అక్రమాన్ని ఎత్తిచూపినా దీనిని తొలగించే ప్రవృత్తి ఇంకా బలపడలేదు. పైపెచ్చు, రాష్ట్రప్రభుత్వాలకు ఆదాయాభివృద్ధి సాధించుకొనేటందుకు ఇదొక ప్రబల సాధనమై, ప్రతి రాష్ట్రంలోనూ ఈ కోర్టు ఫీజులు అంతకంతకు పెంచివేయడమే జరుగుతోంది. తాముచేసే దుబారా ఖర్చులకు ఆదాయం పెరుగుతోందన్న సంతోషమే కాని, ప్రజకు న్యాయం దూరంచేసి అన్యాయాన్ని పోషిస్తున్నామే యన్న చింత ఏ మంత్రివర్గానికీ కలగడం లేదు.

కోర్టుఫీజు నామమాత్రంగా ఏ కొంచెమో విధించడం అంత తప్పుకాకపోవచ్చును. కాని, కోర్టు ఫీజు కట్టేటప్పటికే తల ప్రాణం తోకకు వచ్చేటట్లుంటే ఇక న్యాయంకోసం అర్రులు సాచడం వృథాయాసమేకదా! 'న్యాయంకోసం అటమటించే దీనునికి, ఈ కోర్టు ఫీజు ఎలాగో తెచ్చి కట్టగలిగినంతతోమాత్రం అయిందా? అపైన అతని నవనాడులూ క్రుంగదీసే సందర్భాలెన్ని లేవు? కోర్టుల నాశ్రయించుకొని ఉన్న ఉపజీవులకు బ్రతుకుతెరువు లభిస్తోందని సరిపెట్టుకోడానికేతప్ప, అన్యాయం సవరణకై న్యాయానికి పోషణ జరుగుతోందని సంతోషించడానికెక్కడా ఆస్కారంలేదు.

న్యాయం కావలసినవానికి న్యాయం సులువుగా, త్వరితంగా చేకూర్చే విధానంకోసం చర్చలూ, విచారణలూ ఎన్ని జరుగుతున్నా, గమ్యం మన మనకింకా అగమ్యంగానే ఉంటున్నది. ఏది ఎలా ఉన్నా, ముందీ కోర్టు ఫీజుల రూపంలో పన్నుల వసూలుకు స్వస్తి చెప్పిం... రాష్ట్రప్రభుత్వాలు ఈ అవశ్యకతను ఇప్పటికైనా గుర్తించగలుగునుగాక.

జపాన్‌లో ప్రాచీన సంస్కృత గ్రంథాలు

ప్రొఫెసర్ నకామురా ప్రసంగం

బొంబాయి, జనవరి 11:—

జపాన్ ప్రొఫెసర్ హాజీమీ నకామురా ఇక్కడ సంస్కృతంలో ఉపన్యసిస్తూ జపానులో సంస్కృత భాషా పాండిత్యం సజీవంగా వున్నదనీ, జపానీయులకు సంస్కృతంపై ఆసక్తి ఆదరాభిమానాలున్నాయనీ అన్నారు.

ఇండో—జపనీస్ సంఘం ఆయన గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ఉపన్యసిస్తూ ఈ విషయం చెప్పారు. ప్రొఫెసర్ హాజీమీ టోక్యో విశ్వవిద్యాలయంలో భారతీయ తత్వశాస్త్రం, బౌద్ధ తత్వం బోధిస్తారు. భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఆయన ఇండియా వచ్చారు.

ప్రొఫెసర్ నకామురా ఇంగ్లీషులో ప్రసంగించడానికి పూర్వం కొద్ది నిమిషాలు సంస్కృతంలో ఉపన్యసించారు. ప్రాచీన సంస్కృత శాసనాలు, గ్రంథాలు, బౌద్ధ సాహిత్య గ్రంథాలు జపానులో భద్రపరుపబడ్డాయని ఆయన చెప్పారు.

మధ్య ఆసియాలోని గిల్‌గిట్ ప్రాంతంలో, కొన్ని గుహలలోను, భూగర్భంలోను ప్రాచీన వ్రాతప్రతులు దొరికినవనీ, జపానులో ఆవే అతి ప్రాచీన గ్రంథాలు కావడంవలన జాగ్రత్తగా భద్రపరుపబడ్డాయని ఆయన చెప్పారు.

ఏ హిందూమత గ్రంథాలు జపాన్‌భాషలోకి అనువాదం చేశారో తెలియజేశారు. జపాన్‌లోని దేవాలయాలపైన దేవనాగరలిపి పోలిన లిపి వ్రాయబడి వున్నదనీ సుస్పష్టంగా లేదనీ, బహుశా గుప్తకాలంనాటి రచనలై వుంటాయనీ అన్నారు.

ప్రాచీన భారతీయ సంస్కృతి ప్రభావం జపానుపై కలదనీ. వేదాలలో, పురాణాలలో పేర్కొన్న బద్మ ఇంద్రుడు, సరస్వతి, యముడు, వీరికి ప్రతిరూపాలు జపాన్ పురాణేతిహాసాల్లో కలవనీ అన్నారు.

ప్రొఫెసర్ నకామూరా టోక్యోలోని జపాన్—ఇండియా సంఘానికి అధ్యక్షులు. రెండుదేశాల సాంస్కృతిక సంబంధాలు అభివృద్ధి పరచుకోవాలని తన ఆశయాన్ని వెల్లడించారు.

సంక్రాంతి శలవు

హైదరాబాద్, జనవరి 12:—

హైదరాబాదు దుకాణాలు, సంస్థలచట్టం క్రింద జనవరి 15వ తేదీ ఆ యా సంస్థలలో పనిచేసేసిబ్బందికి జీతంయిస్తూ శలవుదినంగా ఇంచాలని ప్రకటించారు.

ఖమ్మంజిల్లాలో నీటి పారుదల

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఖమ్మంమెట్టు, జనవరి 11:

వైరా ప్రాజెక్టుక్రింద 3,700 ఎకరాలకూ, పాలేరు ప్రాజెక్టుక్రింద 18,00 ఎకరాలకూ, బైతపల్లి ప్రాజెక్టు క్రింద 750 ఎకరాలకూ తాబీపంటకు నీరు లభిస్తుందని, నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎ. విఠల్ రావు తెలిపారు.

నూతుల పథకంక్రింద 43,500 రూపాయలు మంజూరు అయింది. ఖమ్మంజిల్లాలోని 59 గ్రామాలలో దరఖాస్తుపెట్టుకున్న రైతులకు నూతులు త్రవ్వుకొనేందుకు గాను యీ మొత్తాన్ని మంజూరు చేశారు.

రష్యాలో నేరాల తగ్గుదల

శ్రీ గోర్కిన్ వివరణ

హైదరాబాద్, జనవరి 11:—

రష్యా సుప్రీంకోర్టు చైర్మన్ శ్రీ గోర్కిన్ నేడు ఇక్కడ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సమావేశంలో ప్రసంగిస్తూ, రష్యాలో నేరాలు కఠిన శిక్షలు విధించడంవలన, నేరాల గురించి ప్రజలలో ప్రచారం చేయుడంవలన తగ్గిపోయినవని పేర్కొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించడానికి నిరుద్యోగాన్ని, దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి ఇటీవల ఆమోదించిన శాసనాలు న్యాయ నిర్వహణకు తోడ్పడినవని కూడ ఆయన అన్నారు.

కొన్ని దేశాల శిక్షా స్మృతులలోని కొన్ని ఉత్తమ నిబంధనలు తమ శిక్షా స్మృతులలో నేర్చుకున్నామని ఆయన వెల్లడించారు.

రష్యా న్యాయవాదుల ప్రతినిధివర్గానికి శ్రీ గోర్కిన్ నాయకత్వం వహించారు.

లెనిన్‌గ్రాడ్ న్యాయవాద సంఘాధ్యక్షుడు శ్రీ సుఖులోవ్ మాట్లాడుతూ చట్టబద్ధమైన పరిపాలన విధానాన్ని సంరక్షించడంలో భారత న్యాయవాదుల బాధ్యతలు గురుతరమైనవని పేర్కొన్నారు.

రష్యాలో న్యాయవాద సంఘం నిర్వహిస్తున్న పాత్ర గురించి వివరిస్తూ, న్యాయవాద సంఘం సాంఘిక సంస్థగా అన్ని స్థాయిలలోను వ్యవహరిస్తున్నదని ఆయన తెలిపారు.

జోహాన్సన్ పాటర్సన్ బాక్సింగ్ పోటీ

జరుగనున్నట్లు ప్రకటన

న్యూయార్క్, జనవరి 11—

హెవీవెయిట్ బాక్సింగులో ప్రపంచ వీరుడుగా పరిగణన పొందిన ఇన్‌గేమార్ జాహాన్సన్ (స్వీడన్) నేడిక్కడ మాట్లాడుతూ, ఫ్లాయిడ్ పాటర్సన్‌తో తిరిగి బాక్సింగు పోటీ జరిపే ఒప్పందంపై సంతకాలు చేయడానికి పూర్వ న్యూయార్క్‌లో బాక్సింగు నిర్వాహక వర్గంవారితో తాను చర్చలు జరుపుతానని ఆయన అన్నారు.

పాటర్సన్‌తో గత జూనులో బాక్సింగుపోటీ చేసి ఆయనవద్ద నుంచి జోహాన్సన్ ప్రపంచ వీరుడు గౌరవాన్ని గుంజుకున్నారు. మీరు పాటర్సన్‌తో తిరిగి బాక్సింగు పోటీ జరుపుతారా అని అడుగగా ఆయన ఇలా సమాధానం చెప్పారు. "ఔను, జరుపుతాను. ఇక్కడే, న్యూయార్క్‌లోనే, వచ్చే జూనులో."

ఉమ్మడి వ్యవసాయ క్షేత్రం

భుజబలపట్నం, జనవరి 11:—

ఆంధ్ర దేశములో ప్రప్రథమముగా భుజబలపట్నం (కైకలూరు తాలూకా) లో స్థాపించబడిన సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘ ప్రథమ వార్షికోత్సవము ఇటీవల సంఘ ఆవరణలో కైకలూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సంబూరు వెంకట నరసింహరాజు అధ్యక్షతను జరిగింది.

సంఘ శక్రటరీ వార్షిక నివేదిక చదివారు. ఈసంఘంలో 458 మెంబర్లున్నారు. 18,280 లు షేరు ధనము కలదు. ఇందులో సగము 5 సంవత్సరములకాలములో తీర్చు కొనే పద్ధతిని ప్రభుత్వం అప్పుగా ఇచ్చింది. గవర్నమెంటుభూమి యె. 1,161—79 సెంట్లు సంఘమునకు వ్యవసాయమునకు యిచ్చారు. ఇందులో 1368 ఫసలీలో యె. 705—0 సెంట్లు సాగులోనికి తీసుకొని తాబడిపది. రు. 1,07,215 విలువగల 4,520 బస్తాల ధాన్యము పండినది. సంఘము కృష్ణా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నుండి అప్పుగా రు. 1,40,000 తీసుకొనుటకు గవర్నమెంటు హామీ యిచ్చి యున్నారు. సంఘ వ్యవహారములు చూచుటకు ఒక కో ఆపరేటివు సబు రిజిస్ట్రారు, ఒక అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు, ఒక జూనియర్ ఇన్‌స్పెక్టరు, ఇద్దరు బంట్రోతులను గవర్నమెంటు ఖర్చుపైని శాంక్షన్ చేశారు.

గుడివాడ రివిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ బి. కుమార స్వామిరెడ్డి, విజయవాడ తూర్పు సర్కిలు డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ సి. వైకుంఠరావు, కృష్ణా కో ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు డెవలప్ మెంటు ఆఫీసరు శ్రీ కె. వెంకటేశ్వరరావు, మాట్లాడారు. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ కనకాచలరావు శ్రీ పి. హెచ్. లక్ష్మయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

రూర్కెలా ఉక్కు కర్మాగారం విశిష్టత

కొలిమికి ప్రారంభోత్సవం జరుపుతూ భారత ఉక్కుశాఖా మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ వెల్లడి

రూర్కెలా, జనవరి 12—

రూర్కెలా ఉక్కు కర్మాగారంలోని ఉక్కు కరగించే విభాగానికి భారత ఉక్కుశాఖ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ఇవ్వాళ లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు.

దీనికి ఒక ప్రత్యేకత ఉంది. ఆస్ట్రియనస్లై నెలకొల్పిన ఈ కర్మాగారం వంటిది ఒక జపాను లోతప్ప ఆసియాలో మరెక్కడా లేదు. దీనివలన తక్కువ వ్యయంతో అధిక ఉత్పత్తిని సాధించవచ్చును.

ఈ ప్రారంభోత్సవానికి హాజరైనవారిలో ఆస్ట్రేలియా ఉపాధ్యక్షుడు డాక్టర్ ట్రోసో పీటర్‌మన్, పశ్చిమజర్మనీ పారిశ్రామికవేత్త శ్రీ ఆల్‌ఫ్రెడ్‌క్రూప్‌లు కూడా వున్నారు.

ఈ ఉక్కు కరగించే ప్రత్యేక కొలిమివలన ఇంతవరకూ ఆవరణవున్నవాటికంటే కాలంలోను, అవసర పని సామగ్రి విషయంలోనూ ఎక్కువ పొదుపు సాధించేందుకు వీలవుతుందని ఆస్ట్రియా నిపుణులు తెలియజేస్తున్నారు.

ప్రస్తుతం ప్రపంచమంతటా వ్యాపించుచున్న ఉక్కుఉత్పత్తి విషయంలో నిజంగా విజయాన్ని సాధించటమే రూర్కెలాలో జరుగుతున్నకృషిఅని సర్దార్ స్వరణ్‌సింగు అన్నారు.

ఆస్ట్రియా ఉపాధ్యక్షుడు డాక్టర్ పీటర్‌మన్, శ్రీక్రుపులను మంత్రి ఈ కర్మాగారాని జనకులుగా పేర్కొన్నారు.

మంత్రి ఇంకా యిలా అన్నారు: "ఈ ఉక్కు కర్మాగారం ప్రారంభంలో పదిలక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసేందుకు వీలైన రీతిలో నిర్మించబడినసంగతి అందరికీ తెలిసిన విషయమే. ప్రపంచమంతటా అంగీకరించబడిన పద్ధతిననుసరించి ఉత్పత్తి చేయబడేఉక్కు ఇందులో వాల్లవంతులు వుంటుంది. మిగతా మూడువంతులు ఆస్ట్రియన్‌పద్ధతి అయిన "ఎల్. డి." విధానంపై ఉత్పత్తి చేయబడుతూంది. యిలాంటి పద్ధతి ననుసరించే ఉక్కుకర్మాగారం ఒక్క జపానుతోతప్ప ఇంతవరకూ మిగతా ఆశియా ప్రాంతంలో మరెచ్చటా లేదు. ఈ పద్ధతి రూర్కెలాలో అనుసరించేందుకు నిర్ణయించినప్పుడు కొన్ని సంవత్సరాలక్రితం మిశ్రితంగా ప్రజాభిప్రాయం వచ్చింది. కొందరు ఉత్సాహాన్ని చూపించారు. కొందరు అనుమానాన్నీ, భయసందేహాలను వెల్లడించారు. తీవ్ర ప్రాతికూల్యంకూడా కొందరిచే వెల్లడించబడినది. అనేకమంది మా సీనియర్ సహోదారులకే అనుమానాలు వ్యక్తపరిచారు. ఇప్పుడు "ఎల్. డి. పద్ధతిలో ప్రయత్నంచేసి, ఈ పద్ధతి విజయవంతమయినదని రుజువు పరిచాము.

సర్దార్ స్వరణ్‌సింగు యింకా యిలాఅన్నారు. ఈ పద్ధతి అనుసరించేందుకు ధైర్యంగా పూనుకున్న నా పూర్వమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి, ఆయన సహోదారులకు ఈ సందర్భంలో జోహారులర్పిస్తున్నాను. ఇప్పుడు ఆ విధానం పరిశీలించబడి విజయవంతమైన పద్ధతిగా ఆమోదించబడింది. ఇంతవరకూ ఈ నూతన విధానాన్ని అనుసరించకపోతే విధానాన్ని అనుసరించే సిరికితనం మనకేలవచ్చిందని ఇప్పుడు ప్రజలు తడుగుతున్నారు.

అప్పట్లో ఓడలు ముస్నుగునవి నిర్మించేందుకు అవసరమైన ఉక్కు ఉత్పత్తిని ఈ పద్ధతివలన సాధించలేమని అభిప్రాయపడటం జరిగింది. కేవలం జాగ్రత్తకోసం పాతపద్ధతిని కొన్నింటిలో అనుసరించడం మంచిదని భావించబడింది. కొన్ని సంవత్సరాలక్రితం సిరికితనంతో కూడిన పూర్వాచారంగా పరిగణింపబడి వచ్చినది ఆయినది. అందుచేతనే దూరదృష్టితో, ధైర్యంతో ఐదు సంవత్సరాలక్రితమే ఈ విధానం నిర్ణయించుకున్నందుకు నాకు మిక్కిలి సంతోషదాయకంగా వుంది. అంతేగాకుండా ఈ పద్ధతిని దేశవ్యాప్తంగా అనుసరించేందుకూ, అభివృద్ధిపరచుకునేందుకూ మనం హక్కులను పొందివున్నాము."

రూర్కెలా ఉక్కు కర్మాగార నిర్మాణాన్ని విజయవంతముగా పూర్తిచేసుకోగలిగినందుకు అభినందిస్తూ పశ్చిమజర్మనీ ఆర్థికవ్యవహారాల మంత్రి డా. లడ్విగ్ ఎర్హర్డు సందేశాన్ని పంపారు.

వ్యవసాయాభివృద్ధికి రిజర్వుబ్యాంకు సేవ

శ్రీ బుర్రా వెంకటప్పయ్య వివరణ

కాకినాడ, జనవరి 13—

9 తేదీ రాత్రి రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర శ్రీ బుర్రా వెంకటప్పయ్య రిజర్వు బ్యాంకు కృషిని, ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధికి చేసిన సేవను గురించి పునరుద్ఘాటించారు.

కార్యదర్శి శ్రీ రాఘవేంద్రరావు, శ్రీయుతులు వి. మార్కండేయశ్వరరావు, ఎస్. టోరబాబు ప్రభృతులు శ్రీ వెంకటప్పయ్యకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. ఎల్. నరసింహమూర్తి అధ్యక్షతవహించారు.

"చట్టబద్ధమైన పంపిణా, కరెన్సీ చెలామణిలో సుస్థిరతకు, ప్రభుత్వ బ్యాంకుగానూ, బ్యాంకు లన్నింటికీ బ్యాంకుగానూ వుంటూ, ఖాతాదారుల సొమ్ములపట్ల భద్రత చూపటానికీ రిజర్వు బ్యాంకే బాధ్యతవహిస్తుంది. పట్టబద్ధమైన విధులేకాక యింకా చాలా విధులను రిజర్వుబ్యాంకు నిర్వహించవలసి వుండటంచేత, వ్యవసాయ ఋణశాఖ, పారిశ్రామిక పెట్టుబడి శాఖ, బ్యాంకుల అభివృద్ధి శాఖలు స్థాపించబడినాయి. వ్యవసాయ ఋణాలశాఖ అన్నిటికంటె ముఖ్యమైనది." అనిచెప్పారు శ్రీ వెంకటప్పయ్య.

స్వాతంత్ర్యం రాకముందు వ్యవసాయఋణాల విషయంలో రిజర్వుబ్యాంకు ఎలా వ్యవహరించిందో, స్వాతంత్ర్యం వచ్చింతర్వాత ప్రస్తుతం ఎలా కృషి చేస్తూందో ఆయన వివరించారు. దీని విషయమై శ్రద్ధతీసుకునేందుకు రిజర్వు బ్యాంకు ఎలా సహకార బ్యాంకుల విధానాన్ని మార్చివేసిందో వివరించారు. శిక్షణా శిక్షణాలయాలను, మార్కెటింగు సంఘాలను, గోదాముల సంఘాలను స్థాపించి, గ్రామీణ సహకార పరపతి పరిశీలనా సంఘాలను నియమించిందని కూడా ఆయన చెప్పారు.

ఒక సంస్థ నమూలాక సంస్థ మింగివేయాలని చూడకుండా వున్నంతకాలం, రాజకీయాలు యీ సంస్థలలో ప్రవేశించనంతకాలం వ్యవసాయం ఎంతగానైనా అభివృద్ధి చెందగలదని ఆయన చెప్పారు.

బ్యాంకుల అభివృద్ధిని గురించి ఆయన ప్రస్తావించారు. ప్రభుత్వానికి, స్టేట్ బ్యాంకులకూ మధ్య స్థసంస్థగా వుంటూ, రిజర్వు బ్యాంకు, స్టేట్ బ్యాంకుల షేర్లలో నూటికి 90 వంతులను ఆధీనంలో వుంచుకుంటుందని చెప్పారు.

శ్రీ బచ్చు సన్యాసిరావు వందన సమర్పణ చేశారు.

ఆయుర్వేద విశారద పరీక్షలు

ప్రిన్సిపాల్ ప్రకటన

హైదరాబాద్, జనవరి 12:

1960 ఏప్రియల్‌లో జరుగనున్న ఆయుర్వేద విశారద పరీక్షలకు ఫీజు 1960 జనవరి 25వ తేదీనిగాని, ఈలోపుగాగాని చెల్లించాలని అయితే లేటుఫీజు రూపాయి అదనంగా చెల్లించే పక్షంలో జనవరి 31వ తేదీ వరకు ఫీజుపంపవచ్చునని హైదరాబాద్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రధానాధ్యాపకులు తెలియబరుస్తున్నారు.

"మూడవ ప్రణాళిక భారీ ఎత్తున ఉండాలి"

పరిపాలనాయంత్రాన్ని పూర్తిగా సంస్కరించాలని కాంగ్రెసు సారథ్యసంఘం అభిప్రాయం

సదాశివనగర్, జనవరి 13:—

స్వశక్తిపై ఆధారపడగల ఆర్థికవ్యవస్థను త్వరగా నెలకొల్పటంకోసం తృతీయ పంచవర్షప్రణాళిక భారీఎత్తున ఉండటం అవసరమని కాంగ్రెసు సారథ్యసంఘం నిన్న, నేడు రెండు సమావేశాలలో సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం నిర్ణయించింది.

ఈ ఆశయసాధనకు అనువుగా త్వరగా సమర్థవంతముగా సంఘటితంగా పనిచేయగల పరిపాలన యంత్రాంగాన్ని రూపొందించవలసిన అవసరాన్ని గురించిన కాంగ్రెసు సారథ్యసంఘం నొక్కి చెప్పింది. ప్రస్తుత నిబంధనలోనూ, పరిపాలనా విధానములోనూ, సత్వర పరిణామానికి లోనవుతున్న ఆర్థిక వ్యవస్థ అవసరాలమేరకు సంస్కరించాలనికూడా ఈ సంఘం వివరించింది.

ప్రణాళికా కార్యక్రమాలను ఆలస్యం లేకుండా ఆచరణలోపెట్టే బాధ్యత కొందరు ప్రత్యేక వ్యక్తులమీద పెట్టాలని, ప్రణాళికా కార్యక్రమాలు అమలులో ఆలస్యం కలిగిస్తున్న పద్ధతులను పూర్తిగా సంస్కరించాలనికూడా ఈసంఘం సూచించింది.

ఆలస్యంలేకుండా విప్లవాత్మకమైన ఆర్థిక, సాంఘికఅభివృద్ధిని సాధించడంకోసం పరిపాలనా వేగంలో ప్రజల దృక్పథంలో మార్పుతీసుకొనిరావాలనికూడా వీరు సూచించారు.

ప్రభుత్వం రూపొందించిన విధానాలకు నాటి ఆచరణలో కలుగుతున్న ఆలస్యాన్ని గుర్తిస్తూ, ప్రభుత్వం రూపొందించిన విధానాలను అనుకొన్న కాలానికిపూర్తిగా ఆచరణలో పెట్టడానికి, రెండవ ప్రణాళికలో మిగిలివున్న కార్యక్రమాలలోనైనా అనుకొన్నట్లు పూర్తిచేయడానికి తగిన చర్యతీసుకోవాలనికూడా ఈ సంఘం సూచించింది.

మద్రాసురాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం విషయనిర్ణయసభలో ఈ తీర్మానం ప్రవేశపెడతారు. శ్రీ విజలింగప్ప బలపరుస్తారు.

రాజమండ్రి ప్రభుత్వ కళాశాల శతవార్షికోత్సవాలకు సహాయం

ఆర్యా!

రాజమండ్రి ప్రభుత్వ కళాశాల శతవార్షికోత్సవాలు యీ నెల 31 నుండి జరుగనున్న సంగతి విని సంతోషించని ఆంధ్రు డుండడు. ఒక శతాబ్దంపైనా లక్షలకొలది యువకులకు విద్యాదాన మొసంగి దేశాని కర్పించి నదీ కళాశాల. దేశంలో వివిధరంగాల్లో ప్రఖ్యాతి గాంచిన మహాపురుషు లెందరో యీ కళాశాలలోనే విద్య నభ్యసించారు. ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి, పొట్టి బ్రహ్మ శ్రీ భమిడిపాటి, శ్రీ అడవి బాపిరాజు, వి. కె. కృష్ణమీనను, కోకా సుబ్బారావు, మున్నగు పెద్దలెందరో ఈ కళాశాలపూర్వ విద్యార్థులే. ఆంధ్రదేశప్రథమ కళాశాల శతవార్షికోత్సవాలను డా. రాధాకృష్ణ (సిరిదివరలో ఇక్కడనే ప్రొఫెసరు) అధ్యక్షతన జరుపుకోటం అందరికీ ఆనందదాయకంగా వున్నది. పూర్వ ప్రస్తుత విద్యార్థులెల్లరూ విరివిగా విరాళాలను శతవార్షికోత్సవ సంఘానికి పంపి, ఉత్సవాలతో పాల్గొని జయప్రదమొనర్ప గోరుచున్నాను.

ఇట్లు,

వై. ఎస్. నరసింహారావు

పొదుపుపుద్యమం: గ్రామోద్యోగుల ఇబ్బందులు

ఆర్యా,

గత రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వం తలపెట్టిన చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని ప్రచారం గ్రామాలవారిగా కోటాలు నిర్ణయించటం ఆ మొత్తాలను వసూలు చేయుటకు గ్రామోద్యోగులనే బాధ్యులుగా చేయుట జరుగుచున్నది. కాని యీ సందర్భంలో గ్రామోద్యోగులు ఎదుర్కొనుచున్న చిక్కులను, ఉన్నతాధికారులు ఏమాత్రమూ గుర్తించక గ్రామోద్యోగులను ఒత్తిడి చేయుట విచారకరం కూడా! చిన్న మొత్తాల పొదుపుఉద్యమంయొక్క లక్ష్యాలను గురించి గాని యీ ఉద్యమాన్ని జయప్రదమొనర్చుటవలన ప్రజలకూ, ప్రభుత్వానికీ కలుగు ప్రయోజనాలనుగురించి గాని, గ్రామీణ ప్రజలకు వివరించుటలో అనధికార ప్రముఖులు గాని ప్రజా ప్రతినిధులుగాని బాధ్యతగల అధికార్లులు గాని గ్రామోద్యోగులతో ఎక్కువగా సహకరించుట లేదు. పైగా ప్రజా ప్రతినిధులు, ప్రజానాయకులు అయినవారే అనేకమంది పొదుపు పత్రాలను కొనుటకు నిరాకరిస్తున్నారు. ఇట్టి పరిస్థితులలో గ్రామీణ రైతాంగం ప్రజలు కూడా కేవలం ప్రభుత్వం యొక్క వెంపానూ, ఉన్నతాధికారుల గౌరవాన్ని పొందుటకై గ్రామోద్యోగులే ఈ పొదుపు ఉద్యమాన్నిగురించి తమను ఒత్తిడిచేయుచున్నారని అపోహ పడుట, అందువలన రైతాంగం గ్రామోద్యోగులను పరుషంగా మాట్లాడుట, కొన్ని గ్రామాలలో రైతులకూ గ్రామోద్యోగులకు మధ్య వైషమ్యాలు పెరుగుట జరుగుచున్నది.

ఈ ఉద్యమం ముఖ్యంగా శిస్తు వసూలు కాలంలోనే ఎక్కువగా కేంద్రీకరింప బడుచూడుట వలన శిస్తులు వగైరా వసూలు పనులు కుంటుబడుట, జమాబందీలెక్కల తయారీ వంటి ముఖ్యవిధులు వెనుకబడుట, అందువలన గ్రామాలలో శిస్తులు ప్రభుత్వ ఋణాల ఎక్కువగా బకాయిలు ఏర్పడుట జరుగుచున్నది.

ఈ పరిస్థితుల వలన ప్రభుత్వ విధులలో ఏర్పడుచున్న జాప్యాన్ని గ్రామోద్యోగుల ఇబ్బందులను ప్రభుత్వం సానుభూతితో గుర్తించి చిన్న మొత్తాలపొదుపుఉద్యమం యొక్క వసూలు బాధ్యతల నుండి గ్రామోద్యోగులను తప్పించి యీ బాధ్యతలను పంచాయతి సమితి సభ్యులకు, విలేజి లెవెల్ వర్కర్లకు, యితర పంచాయతి సమితి ఉద్యోగులకూ, అనధికార సంస్థలకూ వప్పగించు ఏర్పాటు చేయగోరుచున్నాను.

ఇట్లు,

గాదె మురుత్కుమార వెంకట్రావు,

సహాయ కార్యదర్శి,

ప. గో. జిల్లా గ్రామోద్యోగీయ సంఘం

అమ్మకంపన్ను సవరణబిల్లు

ఆర్యా,

మనకు ఆంధ్ర ప్రదేశ్ వచ్చి మూడు సంవత్సరాల కాలమయినా మన వ్యాపారస్థులకు ముఖ్యంగా అమ్మకం పన్ను విషయంలో బాధలు తగ్గుటలేదు. ఎక్కువగుచునేయున్నవి. భారత దేశంలో ఏశాఖకు లేనటువంటి హక్కులు అమ్మకం పన్ను శాఖకు కలదు.

భారత దేశీయాభివృద్ధికి వ్యాపారస్థుడు వెన్నెముకవంటి వాడు. అట్టివానిని మన మెంతో గౌరవించవలసి యున్నది. కాని అమర్యాదగాను, అవస్యంగాను ప్రవర్తించకూడదు.

ప్రచురించిన కొత్త బిల్లు ప్రకారం వ్యాపారస్థుని అనుమతి లేకుండా ఆతనియొక్క "క్యాష్ బాక్సు" తనిఖీ చేయవచ్చును. తనిఖీ చేయుగా అందులో ఉన్న డబ్బు పుస్తకంలో నున్ననిల్వతో సరిపోవాలని వారి వాదన. ఈ పద్ధతి అన్యాయం, అక్రమం. అదేగాక వ్యాపారస్థునికి హైకోర్టులో "రిట్" వేసుకునే అధికారాన్ని కూడా తీసివేశారు. ఇప్పటి సేల్సుటాక్సు ఆఫీసర్లు చేయు దౌర్జన్యాలనుబట్టి వ్యాపారస్థుడు కొద్దికాలంలో పూర్తిగా వ్యాపారాన్ని మానుకొనునేమో యను భయంకూడా కల్గుచున్నది.

కావున వెంటనే ప్రభుత్వం తనిఖీ విషయం ఏర్పాటు చేసిన బిల్లును ఉపసంహరించుకొని, వ్యాపారస్థులకు తగు న్యాయాన్ని కలుగచేసి, వ్యాపారాభివృద్ధికి తోడ్పడగలరని నమ్ముతున్నాను.

ఇట్లు,

శేషగిరిరావు, విజయవాడ.

కమలాపురంలో బస్‌స్టాండ్ కట్టించాలి

ఆర్యా,

మా గ్రామం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకాలో వున్న గ్రామం. మా గ్రామ జనాభా సుమారు 8 వేలు. ఇది ఏరియా గ్రామాలకు వ్యాపారకేంద్రం. మా గ్రామంగుండా సుమారు 40 ... బస్సులు నడుస్తు... ఫాటు ఉంటాయి. వ్యాపారకేంద్రమయిన కారణం చేత రాక పోకలు బాగాగాఉంటాయి. గ్రామానికి 3 ఫర్లాంగుల దూరాన ఉన్న ఈ రోడ్డువద్ద ప్రయాణీకు బండుటకు కొంచెం పెడ్డు కూడా లేదు. ఎండాకాలంలో వేడిమికి వర్షాకాలంలో వర్షపు బాధకు ప్రయాణీకులు చాలా బాధ పడుతున్నారు. ఇదివరకు రెండుసార్లు ఇదేవిధంగా ప్రభుత్వానికి విన్నవించగా ఇంతవరకు కూడా షెడ్డు కట్టించ లేదు. ఈవిషయం గురించి ప్రభుత్వం తొందరగా బస్‌స్టాండ్ కట్టించ గలందులకు తగినశ్రద్ధ వైకొన గలరని ప్రార్థన.

ఈపూరుపాలెం మిడిల్ స్కూలు

ఆర్యా,

ఈపూరుపాలెం, మిడిల్ స్కూలు నిర్మాణం చేయించాలని ఆ పంచాయతి ప్రయత్నం చేస్తున్నది. ఇది చాలా సంతసించవలసిన విషయమే. కానీ, ఈపూరుపాలెమునకు దాపునవున్న వాడరేవు, గవినివారిపాలెం పంచాయతీలో దాదాపు పది గ్రామా లున్నవి. ఆ ప్రాంతం అన్ని విధములా చాలా వెనుకబడి వున్నది. కావున యీ మిడిల్ స్కూలు నిర్మాణం యీ దిగువ సూచించిన విధంగా ఏర్పాటుచేసినచో అన్ని విధాల సౌకర్యంగా ఉంటుంది.

ఈపూరుపాలెమునకు, తోటవారిపాలెమునకు మధ్య చాలా ఖాళీ స్థలమున్నది. ఈ స్థలంలో నిర్మించినట్లయితే ఈపూరుపాలెమునకు, వాడరేవు—గవినివారిపాలెం పంచాయతి గ్రామములకు చాలా అందుబాటులో ఉంటుంది. స్కూలుకు గాని ఆటస్థలమునకు గాని కావలసినంత స్థలముండుటయే గాక విద్యార్థుల ఆరోగ్యమునకు కూడా చాలా వసతిగా ఉంటుంది.

ఈపూరుపాలెం పేరాల—స్వాపర్టుపురం మధ్యలో ఉన్నది. పేరాల స్వాపర్టుపురంనుండి 3 మైళ్లు ఉంటుంది. స్వాపర్టుపురంలో 4వ ఫారంవరకు ఏర్పాటుచేయబడిన స్కూలు వున్నది. పేరాలలో ఒక హైస్కూలు వున్నది. విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఇదికూడా ఒక ప్రతిబంధకముగా నుండునని భావిస్తున్నారు.

కావున ప్రభుత్వం గాని, ఈపూరుపాలెం పంచాయతి గాని, స్కూలుకు విరాళము చేయు తలంపుతో నున్న దాతలుగాని ఈవిషయమును అతి శ్రద్ధతో పరిశీలించి ఈపూరుపాలెం—తోటవారిపాలెం మధ్య యీ స్కూలునిర్మాణమును కేర్పాటుచేసినచో, ఆటు ఈపూరుపాలెం పంచాయతికి, ఇటు పల్లె ప్రాంతాలకు ఎంతో ఉపయోగముగా నుండి, విద్యార్థుల ఆరోగ్యమునకు కూడా ఎంతో తోడ్పడగలదని మనవి చేస్తున్నాను.

ఇట్లు,

బాలా బాపయ్య,

వాడరేవు — గవినివారిపాలెం.

నర్సాపురం – కాకినాడ నరాసరి రైలుబండ్లు

ఆర్యా,

నర్సాపురంనుండి రాజమండ్రి—కాకినాడలకు, కాకినాడ — రాజమండ్రిలనుండి నర్సాపురంకు మొత్తం నాలుగు సరాసరి ప్యాసింజరు రైలు 1958 అక్టోబరు నెలనుండి రద్దుచేసినప్పటి నుండి ఉభయ గోదావరి జిల్లాల ప్రయాణీకులకు నిత్యవ్యవహారాలలో రాకపోకల సౌకర్యానికి చాలా యిబ్బంది కలుగుతున్నది. వీటిని రద్దుచేసినప్పుడు "నర్సాపూర్—నిడదవోలు" బ్రాంచి లైనునుండి వెళ్లే ప్రయాణీకులకు రాజమండ్రి కాకినాడలు వెళ్లటానికి కనెక్షన్సుకూడా సక్రమంగా యిచ్చియుండలేదు. కనెక్షన్సు సక్రమంగాలేక ప్రయాణీకులకు చాలా అసౌకర్యం కలుగుతున్నది.

గాన రైల్వే టైంటేబిల్ నిర్ణాయక సంఘం ఉభయగోదావరిజిల్లాల ప్రయాణీకులకు కలుగుతున్న అసౌకర్యాన్ని పూర్తిగా పరిశీలించి 1960 ఏప్రిల్‌నుండి గతంలో వున్న విధంగా నర్సాపూర్ నుండి రాజమండ్రి, కాకినాడలకు, కాకినాడ, రాజమండ్రిల నుండి నర్సాపూర్‌కు మొత్తం నాలుగు సరాసరి రైళ్లు పునరుద్ధరించి నడిపేలాగున మార్పుచేయించి ప్రజలకు రాకపోకల సౌకర్యం కలుగ జేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను.

ఇట్లు,

ముద్దాల రాజారావునాయుడు, కార్యదర్శి,

పిఠాపురం రైలు ప్రయాణీకుల సంఘం

భీమవరం లలితకళా సమితి సమావేశం

భీమవరం, జనవరి 10:—

భీమవరం లలిత కళా సమితి నిన్న అత్యవసర సమావేశం జరిపి శ్రీ డి. వి. సుబ్బారావు మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు. సమితి కార్యదర్శి శ్రీ తాడినాడ జగన్నాధరావు మాట్లాడుతూ శ్రీ డి. వి. సుబ్బారావు ఆంధ్ర దేశంలోని ప్రముఖ నటుడని, ఆయన మరణం ఆంధ్ర నాటక రంగానికి తీరని లోటని, వారి హరిశ్చంద్రపాత్రలోని ఔచిత్యాన్ని గురించి మాట్లాడారు.

స్థానిక భవ్య లలిత కళాసమితి కూడా శ్రీ సుబ్బారావు మరణానికి తమ సానుభూతి సంతాపము తెలియపరుస్తూ తీర్మానించారు. శ్రీయుతులు మూలా నారాయణరావు, వేగేసిన సుబ్బరాజు మాట్లాడారు.

నెహ్రూ ఆహ్వానానికి...

(1 వ పేజీ తరువాయి

చర్చిస్తారని విశ్వసించబడుతోంది. తృతీయ ప్రణాళికను సోవియట్ ఆర్థిక సహాయాన్నిగూర్చి చర్చిస్తారని విశ్వసించబడుతోంది. సోవియట్ ప్రధాని తృతీయ ప్రణాళికను అప్పుడే 150కోట్ల రూబుల్సు వాగ్దానం చేసియున్నారు. ఈమధ్య భారతదేశానికి వచ్చిన సోవియట్ ప్రతినిధివర్గం ఆ ధనం వినియోగాన్నిగూర్చి వివిధ కేంద్ర మంత్రిత్వశాఖలతో చర్చించి తృతీయ ప్రణాళికలో ఇంకా ఇతర యంత్రసామగ్రి విషయమై పూర్తిగా తెలుసుకొనివెళ్లింది ఈ దృష్ట్యా ప్రధాని కృశ్చేవ్ ప్రణాళికా సంఘంతో చర్చించవచ్చునని ఎంచబడుతోంది.

"పౌష్యలక్ష్మి" - సంక్రాంతి

"దినకరుడు శాంతుడై తోచె, దినములింత
కురుచలయ్యెను, జలిగాలి మిరుకు హెచ్చె
బొండుమల్లెల రేల గ్రుడ్డి వెన్నెలలోన
గుమ్మలన్ మార్చుకాపులు గొంతులెత్తి
పదములన్ బాడవాడుగిరి, పచ్చపూల
జనుపచేలకు ముత్యాలసరులు గూర్చి
మిరపపండ్లకు గుంకుమ మెరుపుదార్చి
బంతిపూవుల మొగములు బల్లంత విచ్చి
మన గృహమ్ముల ధాన్యసంపదలు నిల్చి
కరుణరాశైన పుష్యమాసమ్ము వచ్చె!!"
(— పింగళి — కాటూరి)

ఇంతటి రమణీయమైన పుష్యమాసంలో విచ్చేస్తుంది ఆంధ్రుల గృహాలకు అందాల "పౌష్య లక్ష్మి" సంక్రాంతిసుందరి!! కొత్త పంటలు కొత్త అల్లుళ్లు, కొత్త బట్టలు! — ఈనాడు, ఆంధ్రావని అంతా మాతృత్వంతో వెల్లివిరుస్తుంది! ఆంధ్రమాత మాతనోత్సాహంతో పులకిస్తుంది! ఇది మన పండుగలన్నింటిలోనూ మిక్కిలి వైశిష్ట్యం కలది. — ఇది తెలుగువారి 'పెద్ద పండుగ'!!

'సంక్రాంతి' అనేది ముఖ్యంగా సూర్యునకు సంబంధించిన పండుగ. భారతీయులు సూర్యోపాసకులు. అతి ప్రాచీన కాలమునుండియు సూర్య భగవానుని శ్రీమహావిష్ణుస్వరూపునిగా భావించి పూజిస్తున్నారు. 'పౌష్య లక్ష్మి' మన ఆంధ్రదేశంలో తన దివ్య పాదపద్మం మోపిన కాలంలోనే సూర్యభగవానుడు ద్వాదశరాసుల్లోని "మకరరాశి"లో ప్రవేశించి,ఉత్తరముఖంగా తనదివ్యయాత్రను మళ్లీ ఆరుమాసాలు సాగిస్తాడు. అందుచేతనే దీనికి "మకరసంక్రాంతి" అనే నామధేయం కూడా కద్దు.

సూర్యభగవానుడు మకరరేఖనుంచి కర్కటరేఖపైవు మళ్లగానే భారతీయులకూ, అరేబియా, సిరియా, బాబిలోను, రోము, గ్రీసు, దేశముల వారికందరికీ దినప్రమాణం హెచ్చుతుంది. ఎముకల్ని కొరికే చలిపిశాచం అంతరిస్తుంది. అందుచేత ఈదేశములవారుఅందరూ ఈ మకరసంక్రాంతిని మహోత్సవదినంగా పరిగణిస్తారు.

ఈ సంక్రాంతిపండుగనాటినుండి హిందువులు ఎదురుతెన్నులు చూసే "ఉత్తరాయణ పుణ్యకాలం" ప్రారంభ మవుతుంది. సంక్రాంతి సుందరి 'స్వర్గానికి గొళ్లెం' తీస్తుంది! ఈనాడు స్వర్గ ద్వారాలు బారుగా విడిపోతాయట. ఈ మహత్తర పుణ్యకాలంకోసమే, ఆనాడు భీష్ముడు అంపశయ్య పై శయనించి నిరీక్షించాడు!!

"పౌష్యలక్ష్మి" వడువడిగా వస్తూంటే ఆమె పాదపద్మముల మంజీర మధుర ధ్వని, కంకణ కింకిణీరవములు ఆంధ్రదేశంలో ధనుర్మాసారంభం నుంచి (వెంగంటు పెట్టడం) వినబడుతూనే వుంటాయి. ప్రభాత సంధ్యలయందు,గృహిణులు ముంగిళ్లు శుభ్రంచేసి, అలికి, అతిమనోహరంగా రంగవల్లికలు పెడతారు. వాటిమధ్య తెలుగు కన్నెలు గొబ్బిళ్లు పెట్టి, మురళీకృష్ణుని మోహన గీతిలా, గొంతెత్తి గొబ్బిపాటలు పాడుతారు.

(1) "చందమామా! చందమామా! ఓచందమామా!
చందమామ కూతుళ్లు — నీలగిరి కన్నెలు!
నీలగిరి కన్నెలకు — నిత్యమల్లె తోట!
నిత్యమల్లె తోటలో — నిమ్మల్ల బావి
నిమ్మల్ల బావికి — గిలకల్ల తాడు
గిలకల్లతాడుకు — బుడికిబుడికి చెంబు.
బుడికిబుడికి చెంబు — అందరికి ఏనసు.
అందరికి ఏనసైన — నే నీయనేర.
నే నీయకుంటేను — నాచెల్లె ఇచ్చు.
నాచెల్లె నాకన్న — కడుముద్దరాలు!!"

(2) సుబ్బి గొబ్బెమ్మా! — సుబ్బణ్ణియ్యావే!
తామరపువ్వంటి — తమ్ముణ్ణియ్యావే!
"చామంతి పువ్వంటి — చెల్లెల్నియ్యావే!
మొగలి పువ్వంటి — మొగుణ్ణియ్యావే!!"

— ఇంకా ఎన్నోరకాల "గొబ్బిపాట" లున్నాయి. ఈ గొబ్బిపాటలు మన జానపద సాహిత్య ప్రపంచంలో నర్తించే రమణీయ తరంగాలు! ప్రాచీన "కవితిలకులైన "పాల్కురికి సోమనారాధ్యుడు"

శ్రీ తంగిరాల సుబ్బారావు

"తాళ్లపాక అన్నమాచార్యులు" — "గొబ్బిళ్లో" అనే చివరిమాటతోగల పాటలను పేర్కొన్నారు.

ఆంధ్రులు సంక్రాంతిపండుగను మూడు దినాలుగా జరుపుకుంటారు. (1) భోగి, (2) సంక్రాంతి (3) కనుము.

మొట్టమొదటిరోజు "భోగిపండగ". 'భోగి' అనేశబ్దం సమృద్ధినీ, ఆనందానుభవాన్నీ వెల్లడిచేస్తుంది. ఈ పండుగనాటికి ఆంధ్రదేశంలో పంటలు పండడం పూర్తి అయ్యి, కోతలు అయిపోయి, కర్షకులు ధాన్యాన్ని ఇంటికి చేర్చుకుని, కాంతి సౌఖ్యాలను అనుభవిస్తూ వుంటారు. భోగి పండుగనాడు ఎంత బద్ధకస్తులైనా 'ప్రవరాఖ్యునిలా' "ప్రత్యూష పవనాంకురములు పైగొనని వేళ" నిద్రలేచి,వీధుల్లో పెద్ద పెద్ద భోగిమంటలు వేసుకుని, ఎముకలు కొరికే చలికి స్వస్తి చెప్పి, అభ్యంగన స్నానాలుచేసి, అతి పవిత్రులై "పౌష్య లక్ష్మి" ని ఆహ్వానిస్తారు. సాధారణంగా స్నానానంతరం దోసెలు తింటారు. తరవాత పిండివంటలతో భోజనాలు చేస్తారు. భోగినాటి సాయంకాలం ప్రమదలు తమపసిబిడ్డలకు భోగిపళ్లు పోసి, ముత్తయిదువులను పిలుచుకొని పేరంటాలు పెట్టుకుంటారు.

రెండవదినం 'సంక్రాంతి పండుగ'. ఇది పర్వదినం. ఈనాడు స్వర్గద్వారాలు తెరుచుకొని వుంటాయని హిందువుల నమ్మకం. దీన్ని మన వారు పితృదినంగా భావిస్తారు. సముద్రతీరాల్లో స్నానసంధ్యాదులు గావించుకొని, పితృదేవతలకు పుణ్యప్రాప్తికోసం తిలతర్పణలు విడుస్తారు. గోదాన,సువర్ణదానాలు చేస్తారు. ఈరోజున సాధారణంగా పతివారూ నద్బ్రాహ్మణులకు "కూష్మాండదానం" చేస్తారు. ఒక బ్రాహ్మణ్ణి పిలిచి పప్పు, ఉప్పు, చింతపండు, బియ్యం, కూరగాయలు, నెరపకాయలు వగైరాలతో ఒక పసుపుపచ్చని గుమ్మడికాయకూడా దానంచేస్తారు. గృహాలలో పట్టింట గోడమీద పసుపుపూసి, కుంకుమపెట్టి, పప్పు, నెయ్యి, బెల్లం, పెరుగు వేసిన అన్నంతో గృహదేవతలకూ, పితృదేవతలకూ నైవేద్యం పెడతారు. కొత్త వరికంకులు గుత్తులుగా కట్టి, తమ ఇళ్ల చూరులకీ, గుళ్ల చూరులకీ పక్షుల ఆహారంకోసం వ్రేలాడదీస్తారు. ఈ రోజున అందరూ కొత్త బట్టలు ధరిస్తారు. సంక్రాంతినాడు తెలుగునాటి పల్లెసీమల్లో "కోడిపందెములు" వేస్తారు. కోడిపుంజులు పౌరుషంతో పెనగులాడుతూ, అతి రౌద్రంగా యుద్ధం చేస్తూంటే, చూపరుల హృదయాలు వీరావేశంతో ఉర్రూత లూగుతాయి. పౌరుషాగ్నిలో ప్రజ్వరిల్లుతాయి. ఆ కోడిపుంజుల భీకర సంగ్రామంతో కవికుమారులకు పల్నాటివీరుల బాహు జాగ్రద్వాడబాగ్గులు గోచరిస్తాయి.

సంక్రాంతి మరునాటి దినాన్ని ఆంధ్రులు "కనుము" అంటారు. దీనినే "పశువులపండుగ" అని కూడా అంటారు. సాధారణంగా ఈ రోజున ఎవ్వరూ ఎక్కడికీ ప్రయాణం చెయ్యరు. "కనుమునాడు కాకి అయినా బయలుదేరదు" అనే సామెత వుంది. ఈ రోజున దేశమంతటా 'గోపూజ' జరుగుతుంది. ధాన్యం ఇళ్లకు తెచ్చిన ఖళ్లను అలంకరించి, చక్రాలకు చుక్కలు పెట్టి, తమ ధాన్యవృద్ధికి ముఖ్యకారణాలైన పశువులను స్నానముచేయించి,పసుపుపారాణులుపూసి,ఘంటికాదులతో అలంకారాలుచేసి, కర్పూరహారతులిచ్చి పాటలు పాడుతారు. నృత్యోత్సవాలు చేస్తారు సల్లేరుపూలు, తంగేడుపూలు మాలలుకట్టి ఆవు మెడలలో వేస్తారు. పందిపాటలు పాడుతారల స్త్రీలు.

"గో" అనే శబ్దానికి "కిరణము" అనికూడా అర్థం. సంక్రాంతి సూర్యభగవానునికి సంబంధించిన పండుగ. అందుచే ఈ సందర్భంలో గోవును పూజించడం ఎంతో సమంజసంగా వుంది.

ఆంధ్రులు ఈ పెద్దపండుగకు తమ తమ అల్లుళ్లనూ,కూతుళ్లనూ ఆహ్వానించి,పంచభక్ష్య పరమాన్నాదులతో విందులుచేసి, కొత్త పుట్టములు కట్టబెట్టి, దేవేంద్రభోగంలా గౌరవిస్తారు. అత్తవారింటికి వెళ్లే కొత్త పెళ్లికొడుకులకు ఈ సంక్రాంతి పండుగ బ్రహ్మానందాన్ని చేకూరుస్తుంది! (ఓ కొత్త పెళ్లికొడుకా ! —)

"ముద్దు మరదలు సీతోడ ముచ్చటాడు,
పదిన సీతోడ మాటికి పరుసలాడు,
గరపుతిరగనిను గాంచు తెరవులేక
తలుపువాటున నిలిచి నీ తరుణి నిన్ను
నోరచూపుల జూచి, యుగ్రూతలూచు
జిత్తమును, విను జూచి యా చిగురుబోడి
పట్టజాలని సంతోషభరముచేత
నింట మాటికి నటు నిటుసేతెంచు నడి
ముగ్ధమోహన కళ్యాణ మూర్తితోడ
సమయమగు నేడ నీకు సాక్షాత్కరించు !!"
(—'పింగళి — కాటూరి')

నూతన వధువులు కనుముపండుగ మర్నాటినుంచి ప్రారంభించి, తొమ్మిదిరోజులు 'సావిత్రి గౌరి నోములు' పడతారు. దీనినే 'బొమ్మల నోము' అని కూడా అంటారు.

ఈ తొమ్మిదిరోజులు నూతన వధువులు తాము స్వయంగా సిద్ధంచేసిన నవవిధ నైవేద్యాలు అమ్మవారికి నివేదిస్తారు. తొమ్మిదవనాడు ఈ బొమ్మలను బాజాభజంత్రీలతో వూరేగించి నదులలోనూ లేకపాలేకూపాదులల్లోనూ వోలలాడిస్తారు. ఈ బొమ్మలన్నీపతులతోసహగమనంచేసిన సతుల బొమ్మలు. కొత్తగా పెండ్లయినపడుచుల కిది మిక్కిలి ఆదర్శవ్రతం !!



నూర్పిళ్లు అయినాయి.
ఫొటో : శ్రీ టి. యస్. ఆర్. మూర్తి.

ఈ సంక్రాంతి పండుగ మూడురోజులూ తెలుగుదేశంలో భిక్షుపులహరిదాసుల బహూరమ్యంగా వుంటుంది. బ్రాహ్మీముహూర్తంలో రకరకాల పాటలు కర్ణపేయంగా వినబడతాయి.

ఒకప్రక్క :—
"పాలకడలి శయనా ! రారా !
నే పిలువగానే......"
అంటూ సాతాని జియ్యరు చిరుచిరుతల మేళవింపుతో తంబురా మీటుతూ పాడుతాడు.

మరొకప్రక్క :—
"అంబ పలుకు ! జగదంబా పలుకూ !
కంచిలోని కామాక్షీ పలుకూ !"
అంటూ డమరుకం చప్పుడుచేస్తూ జోస్యం చెపుతాడు బుడబుక్కలవాడు.

ఇంకొకప్రక్క :—
"హరహర ! సాంబశివ !
కైలాసవాసా !"
అంటూ జంగందేవర గంటవాయిస్తూ శంఖం పూరిస్తాడు.

ఈ పండగల్లో తెల్లవారింది మొదలు సాయంకాలంవరకూ తండోపతండాలుగా రకరకాల బిచ్చగాళ్లు వస్తారు. ఈ పండుగ రోజున ప్రతి ఆంధ్రుడూ లేదనకుండా భిక్షం పెడతాడు. బియ్యంబుట్ట సిద్ధంగావీధి అరుగుమీద పెట్టుకొనిబిచ్చగాళ్లకై ఎదురుచూసే గృహస్థులు పల్లెసీమల్లో కోకొల్లలు !

"డూడూ డూడూ బసవన్నా !
బొడ్డుదొరండీ బసవన్నా !
అయ్యగారికీ దణ్ణంపెట్టు !
అమ్మగారికీ దణ్ణంపెట్టూ !!"

అని పాడుతూ వచ్చే గంగిరెద్దువాళ్లని చూసి తెలుగు పిల్లలు ఆనందంతో చిందులు తొక్కుతారు !

నేడు మన ముక్కోటి ఆంధ్ర ప్రజానీకం పరమపావని పౌష్యలక్ష్మిని వినమ్ర ప్రణామాలర్పిస్తున్నారు.!!

"..............................
నగుమొగమ్ములతోడ గన్యకలు నీకు
నర్చలొనగగ నిలిచి, నీ వరుగునపుడు
వచ్చిపోవమ్మ మా యింటి పచ్చకీపు,
పరమ కళ్యాణీ, మా తల్లి, పౌష్యలక్ష్మి !"
—(పింగళి — కాటూరి)

సంక్రాంతి స్వాగతము

సీ॥ కళ్హారఁ దూర్వారఁ గ్రమ్మి దుమారమ్ము
బాణసంచయ ధూమపటలి కాఁగ
నెఱఁబండి విండారు మిరియంపుఁ బండు కో
భలు వసంతోత్సవ ప్రభలు కాఁగ
కావలికాంద్రకే కలకలారావమ్ముల్
స్వాగతోపన్యాననరణి కాఁగ
విరఁబూయు క్రొంబంతివిరులకాంతి పసిండి
తళియ నెత్తైడు దీపకళలు కాఁగ

తే॥ గీ॥ నుత్సవము నీకుఁ గూర్ప నాంధ్రోర్వి యుత్స
హించు నీప్రియు హేమంతుఁ గొంచు వచ్చి
భోగి పండుగు కమ్మని భోజనముల
విందరుచి గాంచు మమ్మ ! సంక్రాంతి లక్ష్మి !

సీ॥ క్రవంపు భోగి పుల్గముఁ జూడు మిడె చూడు
పండువంకాయ దబ్బల రసమ్ము
అల యలవందగారెల దొంతరలు చూడు
మదె చూడు కొతిమేరయావబజ్జి
మేదుపైన పెసరట్ల మిసమిస లవె చూడు
క్రొంజిక్కుడుల పొడికూర చూడు
తిల లద్దు తోట సజ్జల రొట్టియలు చూడు
తీయ గుమ్మడికూర తీరు చూడు

తే॥ గీ॥ క్రొత్తనువ్వుల మధురంపు గుజ్జుచూడు
బూది గుమ్మడి మజ్జిగపులుసు చూడు
నీకు విందిద వండె నాంధ్రీపురంధ్రి
సంతసంబున దినుము సంక్రాంతి లక్ష్మి.

సీ॥ నెహూర్రి స్వయంగ్రహో నిదాఘణధర్మమౌ
కాంతికి భంగమ్ము జరుగనీక
ఆసేతుహిమవన్నగాంత భారతభూమి
సరిహద్దువాదాలు సాగనీక
కాటస్థ్యభావసౌందర్యమౌ భరతోర్వి
విధిలేని కలహాల వినువనీక
గాండేయ సిద్ధాంత గణ్య మహింసకు
భారతోర్వర లోటుపాటునీక

తే॥ గీ॥ సూదిమోపినమాత్రంపు జోటునైన
భరతపుత్రులహక్కులోఁ దరుగ నీక
కుంచుము త్తెంపుజల్లు దీవించి చల్లి
రావె ! సంక్రాంతిలక్ష్మి ! మారాజ్యమునకు.

—విద్వాన్ పి. వి. ఆర్. శర్మ. అష్టావధాని.

వేలం నోటీసు

నంద్యాల డివిజన్ ఫారెస్టు ఆఫీసరు గారిచే 20—1—60 తేది ఉదయం 9 గంటలకు, కర్నూలు జిల్లా ఆత్మకూరులో, సుమారు, 10,000 ఘ.అ. నల్లమద్ది, టేకు, వల్లమద్ది, యేగి వగైరా కలప, 150 అ. మొదలుకొని 300 అ. వరకూ లాట్లుగా వేలం వేయబడును. ఇందుకు ధరావత్తు లాటుకు 300 రూపాయలు మాత్రం. తక్కిన వివరములకు ఆత్మకూరు గవర్నమెంటు టింబరు డిపో రేంజరుగారి నుండి తెలుసుకొనవచ్చును.

ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, నంద్యాల డివిజన్.

టెండరు నోటీసు

కర్నూలు 'బి' క్యాంపులోనుండు పి. డబ్ల్యు. డి.కి సంబంధించిన ఖాళీస్థలమున "గవర్నమెంటు ట్రెయినింగు కాలేజి మరియు దానికి సంబంధించిన మోడలు సెకండరీ స్కూలు బిల్డింగు కట్టుటకు" సీలువేసిన టెండర్లు, అనంతపురం పి డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరువారిచే వారి కార్యాలయమునందు 28—1—'60 తేది మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరించబడును.

టెండరు నిర్ణీత ఫారములు, ప్లానులు సేకరించబడును సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయపు మేనేజరువారి వద్దనుండి దరఖాస్తుపైన మరియు రు. 15.30 న.పై. (సేల్స్‌టాక్సుతో సహా) చెల్లించి, 18—1—'60 నుండి 25—1—'60 తారీఖులోపున తీసుకొనవచ్చును.

ధరావతు సొమ్ము : రు. 17,200.
కాంట్రాక్టు ఫారము : క—2.

(సం.) సయ్యద్ హసన్ ఆలీ,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. అనంతపురం.

టెండరు నోటీసు

హైదరాబాదువద్ద దిగువ నం. 8 (గ్రూపు) పనులు చేయుటానికి పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కంట్రాక్టర్లనుంచి, పేరొందిన ఫరమ్ములనుంచి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

1. సబ్‌ఇన్‌స్పెక్టర్ల నివాస గృహములు నిర్మాణము — ఒక బ్లాకు—రెండంతస్తుల మేడ—జి. ఎఫ్. లో రెండు క్వార్టర్సు — ఎస్. ఎఫ్. లో రెండు క్వార్టర్సు — నాలుగు హెడ్‌కానిస్టేబులతో నివాస గృహములు — రెండంతస్తుల మేడ — ఒక్కొక్కదానికి — జి. ఎఫ్. లో 2 క్వార్టర్సు, ఎస్. ఎఫ్. లో 2 క్వార్టర్సు, హైదరాబాదు గ్రూపు నం. 8 — ఏ వద్ద.

కంట్రాక్టు సుమారు మొత్తము రు 1,53,300 —
ధరావతుసొమ్ము రు 3840 —

ఎస్. ఎఫ్. లో 10 క్వార్టర్సు, హైదరాబాదు గ్రూపు నం. 8 — బి. వద్ద.

కంట్రాక్టు సుమారు మొత్తం రు 2,32,500 —
ధరావతుసొమ్ము రు 5820 —
కాలపరిమితి 11 నెలలు.
టెండరుడాక్యుమెంట్లు ఖరీదు రు 15—30

3. డిటో — డిటో. రెండు బ్లాకులు — ఒక్కొక్కదానికి జి. ఎఫ్. లో 10 క్వార్టర్సు ఎస్. ఎఫ్. లో 10 క్వార్టర్సు — హైదరాబాదు గ్రూపు. నం. 8 సి వద్ద

కంట్రాక్టు సుమారు మొత్తం రు 1,55,000 —
ధరావతు సొమ్ము రు 3880 —
కాలపరిమితి 9 నెలలు.
టెండర్లు డాక్యుమెంట్ల ఖరీదు రు. 12—24

టెండరు 21—1—60 సా. 3—30గం. వరకు దిగువ సంతకందారుచే తీసుకొన బడును.

టెండర్లు 21—1—60 సా. 4 గం. కు తెరవబడును. రేట్లు షెడ్యూలు, స్పెసిఫికేషన్లు వగైరాలతో టెండరు ఫారములు 8—1—60 నుంచి 18—1—60 వరకు పైన తెలిపిన ఖరీదుకు ఆఫీసు వేళలలో అమ్మబడును.

ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్టు దాఖలు చేసిన కంట్రాక్టర్లే టెండరు పెట్టుకొనడానికి అర్హులగుదురు. ఎం. డి. ఎస్. ఎస్. ప్రకారము పనులు నిర్వహించవలెను. అగ్రిమెంటుబాండు సంతకంచేసిన తేదీనుంచి, ఆయా అంటుటమునకు తెలిపిన కాలపరిమితి లోగా పనులు పూర్తిచేయవలెను. వార్కు ఆర్డర్ చేసినతేదీయే అగ్రిమెంటబాండు తేదీగా పరిగణింపబడును.

డిపాజిటు చేయవలసిన ధరావతుసొమ్ము మేజర్ హెడ్: పి. డిపాజిట్, అడ్వాన్సులు.
పి. 2 వడ్డీలేని డిపాజిట్లు
మైనర్ హెడ్: ఇతర డిపాజిట్లు — డిపార్టుమెంటల్, జుడిషల్ డిపాజిట్లు — సివిల్ డిపాజిట్సు కాతా — రివిన్యూ డిపాజిట్లు — ఎస్. ఇ. హెడ్‌క్వార్టర్సు సర్కిల్ తరఫున ధరావతు సొమ్ము డిపాజిట్లు.

సూపరింటెండింగ్ యింజనీరు,
పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్సు సర్కిల్,
హైదరాబాద్.

దేశి సారస్వతము :

జానపద వ[illegible]

శ్రీ మల్లెల నారాయణ

సంక్రాంతి మన కెంత పెద్దపండుగో అంత పాతదికూడా! మొట్టమొదట అది యెప్పుడు ఆరంభమయినదీ నిష్కర్షగా తేల్చిచెప్పటం కష్టమైనపనే. ఋతుధర్మములమీద ఆధారపడివున్నదీపండువు. తక్కిన పండుగలలోకంటె ఈ పండుగలో ఒక వింత విశేషమున్నది. అసలు ఆంధ్రదేశములో ఏ పండుగలకూ లేనివిలువ గౌరవము దీనికిమాత్రం ప్రత్యేకించి ఉన్నదన్నచో ఏదో కొంత చరిత్ర ముందుండవలె.

ఈ పండుగ సంవత్సరమున కొక్కమారు వచ్చును. అన్ని పండుగల మాదిరి వచ్చి రావడమే తడవు పోవలెనన్న కుతూహలము చూపదు. కారణం దీనిలోని సౌభాగ్య సౌభ్రాతృత్వ రుచిరత్వమే. దీనినే దక్షిణాదివారు పొంగలి అని, గుజరాత్, సౌరాష్ట్ర ప్రాంతీయులు దోసెగల్, విలాన్ అనియు వ్యవహరింతురు. కాని ఇటువంటిదే అని చెప్పలేము. ఎందుచేతనంటే వారి ఆచారసాంప్రదాయాలు మరొక విధముగానుండి వేరుత్రోవ,వేరుతీరున చేసుకుందురు. ఈ పండుగ మన ఆంధ్రదేశములో ముఖ్యముగా శ్రీకాకుళం, అనంతపురం, కడప, కృష్ణా, విశాఖపట్నం, నెల్లూరు ప్రాంతములో జరిగినంత వైభముగా మరెక్కడా జరుగదు. ఒకవేళ జరిగినా అంత కళగానూ, దివ్యముగానూ ఉండదు.

ఆంధ్రసాహిత్యమందలి పద్యకావ్యములలో ఈ సంక్రాంతికి అంత ప్రాధాన్యతయిచ్చినట్లుగుపించదు. జానపదవాఙ్మయమునందు మాత్రం దీనికి సంబంధించిన వర్ణనలు కుప్పతెప్పలుగా కన్పడుతున్నవి. ఈ పండుగకు కొంచెము ముందుగానే రైతుల గాదెలు, గరిసెలు కర్షణముల క్రొత్తపంటతో నిండిపోవును. ఇండ్లు పౌష్యలక్ష్మితో కళకళలాడుచుండును. పండుగ ప్రారంభము కాగానే తమ గడప ద్రొక్కుకువచ్చిన బ్రాహ్మణులకు యాచకులకు ఎంతో ఆప్యాయతతో తమకు తోచినవిధముగా దానము చేసెదరు. తమ తోటలలో క్రొత్తగా పండిన గుమ్మడిపండ్లను బ్రాహ్మణులకు దానము చేసినచో పండుగ భాగ్యఫలము లభించునన్న గంపెడాశతో సమర్పించెదరు. ఆ ఫలము నొసగుచూ

"క్రొత్తింటిపండోయి,క్రొత్తఫలమూనోయి
ఎత్తుకెళ్ళు స్వామి ఎవ్వరేమనుకోరు,
పాత్తిట్లో దాచుకుని పురమెల్ల జొచ్చేవు
తొత్తుజేర్చుకొంద్రు తోయజాక్షులునేడు
మెల్లగా చల్లగా పోవోయి"

అని ఎంతో ముద్దు ముచ్చటగా పాడుతూ ఆ వచ్చిన బ్రాహ్మణునకు ఒక్క గుమ్మడిపండేగాక, దంచిపెట్టిన కొత్తబియ్యము, క్రొత్త బేడలు, కొత్త ద్రష్ప్మిపంచలతోసహా మూడు బేడకాసులు ముడుపు చెల్లించెదరు. పండుగరోజు పిల్లలఉత్సాహమునకు పట్టపగ్గము లుండవు, తల్లిదండ్రులు ఆడుబిడ్డలను పుట్టింటికి దెచ్చుకుని వారికి పసుపు కుంకుమలను యిచ్చెదరు. ఇది ఒక ఆచారము కాని ఖర్చుచేసుకుని సంసారము నంతటినీ దోచిపెట్టు పద్ధతిమాత్రం కాదు. పుట్టింటివారు బిడ్డను తెచ్చుకొనుటకు పోయినప్పుడు వియ్యాలవారు

"తనపు నుదుటాడిస్తు తప్పగా పిలంపు
కసిరి విసురుకొక కన్న నీ బిడ్డనూ".

అని దీవించి అమ్మగారింటికి పంపుతారు. క్రొత్తగా వచ్చిన అల్లుండ్రకు అత్తగారు తోచిన విధమున సత్కరించెదరు. అల్లునికి ఆదరముతో తలంటుతూ—

"లాలపోసికోబాబు ! నీ
ఇల్లాలు మాయింటి యిలవేల్పురా తండ్రి,
లాలపోసికో బాబు!
మరియాదలో మేము మరచిపోకుండకే
ఏమంటు అనుకోకు ఎర్రని నాబాబు
లాలపోసికోబాబూ ! నీ
ఇల్లాలు మాయింటి ఇలవేల్పురా తండ్రి"

అని పాడి ఆప్తై వేడినీట స్నానము చేయింతురు. భోగిపండుగ సంక్రాంతికన్నా ఒకరోజు ముందు. ఆరోజు జీరెనుగాల్లు, బేరటోపీగాల్లు, గంగిరెద్దుల వాళ్ళు, మలిపొని కామలోళ్లు, సిద్ధాంతి జంగాలు, కిల్లకట్టు కిల్లులు,బారెమూరెండ్లోండ్లు, చీమలపుట్టలు పగిలినట్లు దిగివత్తురు. వీ రందరికీ యధాశక్తి దానధర్మాలొనర్చి ఇంటిలోపాడి వారి ఆశీర్వాదబలము పొందెదరు. పై బారెమూరెండ్లోండ్లు కొన్నిప్రాంతాలలో అరుదు.విశాఖపట్నం పల్లెటూర్లలో వీరు పండుగరోజు తెల్లవారు ఝామునసే లేచి, నుదుట విభూతిరేఖలు చక్కగా తీర్చిదిద్దకొని హస్తమునందు శంఖము పట్టుకొని పూదుమా, ఓం! హరహర! శంభో అని హోరున మిన్నుకు కేకలు వినబడ అరుస్తూ వస్తారు. వారు ప్రతి యింటికడకూ వచ్చి—

"బారెమూరెండ్లోండ్లు మూరెండ్లకోసరి
ఆరెబూరెలు దినగ ఆత్రుతతో వత్తారు
నోరెండిపోకుండ నోచినంతా ఫలము
తోసేయకుండకే తోచినంతా విడువడు"

అనంటూ ఒక్కమారు ఆహాకారాలు ప్రతిధ్వనింపజేస్తారు. ఇంతేగాక కర్నూలు ప్రాంతములోని రైతులు క్రొత్త కొరముట్లకు మునుపు నవరాత్రులలో చేయు ఆయుధపూజలను ఇప్పుడు ఒకరింతురు. ఆయుధపూజను ఆనాడు అర్జునుడు శమీవృక్షముపై నున్న ఖడ్గ గదా గాండీవాదులకు చేసిన పూజ కాదు. వీటికి ఆయుధపూజనియు, ఆయనపూజనియూ వ్యవహరించుకొని గొప్పగా నెరవేర్చుకుందురు. కొయ్యకొరముట్లకు కుంకుమపెట్టి—

"క్రొత్తవార్లా మీరు
ఎత్తుకొని ఎత్తుకొని ఏటేట సాకామె
ఏమయ్య సిగ్గుబడి ఏ దెదురుబోతారె
క్రొత్తవార్లము గాము,

(మిగతా 4 వ పేజీలో)

రసోదయం

ప్రతి వత్సర మీ రోజున
పరవశించు ప్రతి హృదయం -
సుప్రజగతి జాగృతమై
భవిష్యత్తును–ప్రేమించినట్లు.

వయసు పట్టమహిషివలె
వసంతాన్ని కోరి పిలుచు–
వలపు తలపు శ్రుతులు గలిపి
ప్రాతర్మందానిలమై–వీచు–

కోత కోయలేని క్రొత్త
కోడలి చిరునవ్వు వోలె–
కమ్మని పూ దుమారమ్ము
కవిత్వమై -గుబాళించు.

విరిసిన ప్రతి పూవులోని
మధువు గ్రోలి–మురిసినట్లు–
ముద్దు మరదలాడు తేట
నరాగాల–దేలు–క్రొత్త బావ.

నేడంతా–నవప్రసూత
కుసుమోత్థపరాగం -
ఆలముకొంది–ప్రకృతి -
నేడు – మనకందరికీ
రసరాజ్య పట్టాభిషేకం -

"రాఘవ"

★

పంట రైతు పలవరింతలు

తొలకరి మబ్బుల కదలిన
తొయ్యలి క్రొమ్ముడి సరిదెను!
వరిపొలాల కాపురు లొహో
వయసుదాని కన్ను బొమలు !

పండిన బంగరు కోతో
జనపచేల పసిడిపూతో
జవ్వనిసిగ బంతిపూత !

—మొక్కపాటి కృష్ణమూర్తి

చంద్రికా సబ్బు
(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, చుండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్దస్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:—
ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.

జానపద వాఙ్మయంలో "స్వర్ణ" సంక్రాంతి

(4 వ పేజీ తరువాయి)

(1) కోరంజికాపోని కొడుకు సంతనవార్లె"

అని తమ వినయవిధేయతలను వ్యక్తపరుతురు. ఆరోజు గంగిరెద్దులకు గోవులకు అందముగా అలంకరించి, ఆనందముగా అందరూ తిలకింతురు. క్రొత్తజొన్నల అన్నము వండి వాటికి పెట్టుదురు. రైతులు ఎద్దుల కొమ్ములకు కుచ్చులు తొడగి

"రంకెలేసుకుంటు రట్టు సల్పుకొంటు
ఫీంకరించుకొంటు గెనసికొంటూ ఎంతొ
ముందుకూ పదరోయి, మూతి ముడుకుకొక
జాలెందరవలలో కంజమాణ్యము కదకు
కరకరా క్రొత్తింటి, కన్నెగడ్డి పసుల
ఈనాడె ఈరోజె ఈ సమయమందునే
పదవోయి, పదవోయి"

అన్న ఉత్సాహపూరితమైన పాటలు పాడుకుంటూ కేరింతలు కొడుతూ గడ్డి మేపుకొనుటకు బయలుదేరెదరు. శ్రీకాకుళంజిల్లా ప్రాంతంలో తోగితండుగరోజు రాత్రి హరికథలు ఏర్పాటుచేసి మధ్య కథాసందర్భమునందు ఈ పండుగ గూర్చి కథలనే చెప్పమనెదరు. రాయలసీమ పల్లెటూర్ల అంద్లముంగిల్ల యందు గొబ్బెమ్మలను అలంకరించెదరు. ఇతర ప్రాంతములందు పెట్టుకొనరని వారు. అక్కడి గొల్లలు ఇంటిలో కుండలు అవు త్తుకొనెడి ఉట్లను భక్తితో ఆరాధించెదరు. రేనాటి ప్రాంతములోని కూలిజనము కొడవండ్ల మొనలకు గజ్జెలను గట్టి ఆయుధపూజ చేసుకొనుచూ ఆ సమయములో—

"క్రొత్తది నా కొడవలి ఏరేని
కూరుకొన పైరునా గురగురా కోసేసి
ఆవలిపై వ్రాల్చేము."

అనెడి పౌరుషాత్మకమైన గీతాలను వినిపింతురు. నెల్లూరు ప్రాంతములో పండుగరోజు ఎవ్వరూ కువ్వానికి పోరట. అనగా వారు గోవులను ప్రొద్దున్నే కొండకు తోలుకొనిపోతారు. ఆ రోజుమాత్రం ఇంటనే వుండెదరు. అందుకే వారు—

"మన్నానికే పోను ఈ రోజు నా
వన్నెల పీరన్న కావా
సంక్రాంతి పండుగా
సరసరా వచ్చేర
ఆ క్రాంతిలో నేను ఆత్రుతతో నూడా!
సంక్రాంతివేళల్లో సల్లంగ చంద్రుడ్ని
చక్కగా ముద్దిడుచు
ముక్కుపతో యుంటాను
మన్నానికే వెళ్లిపోను ! నాబావ!"

అని దీర్ఘాలు తీయుచూ తమ భర్తలతో సరసమాడుకొంటూ కాలక్షేపంచే యుదురు. తెంగు...

(1) వీరు కృష్ణదేవరాయల కాలంలో పల్లెపల్లెలనుండి శిస్తులు రాబట్టుకొనివచ్చి యిచ్చేవారని ప్రతీతి ఉన్నది.

(2) కన్నెల్లోగడ్డి వెన్నెల పాలయ్యేనని ఒక సామెత. కన్నెల్లో గడ్డి అంటే కొండకు కొండకు మధ్య మొలచిన పచ్చని గడ్డి.

పురుదూరి పీరన్న పోయెనని కొటటా
పీర్లన్ని ఏకమై ఏరుకొనిపోయినోయ్
నీ భక్తునీ ఒక్కవాడూ..."

అన్నదానినిబట్టి ఈ పురుదూరి పీరన్న ఎవ్వతో ఏ యేటిలోనో వరద రాగా కొట్టుకొనిపోయినట్లు తెలుస్తుంది. మొన్నమొన్ననే మన కండ్లముంగిట మరణించిన బుడ్డా వెంగళరెడ్డిగారు సంక్రాంతి నాడు క్రొత్తగా వండి అప్పుడే తన ఇంటికి చేరిన ధాన్యములో సగముకుపైగా దానము చేసేవారట. అనాడు అంతమాత్రమేగాక జనించిన ప్రతి బ్రాహ్మణునికి గోదానమొసరించేవారట.

చూడుడు—

"ఉత్తరాది ఉయ్యాలవాడనా
ఉన్నది ధర్మం చూతకయా
నేటికి బుడ్డా వెంగళరెడ్డి
దానపరుడనే తెలియుకయా
గోవిందలు పెట్టినవారికి
గోవుదాన మొసరించెనయా
సంక్రాంతాలకు సల్లగ తాను
సరుకులన్ని పెప్పించెనయా
వండిన వంటలో పాతికపైగా
పరులపంచవేర్పెనయా
ఎండిపోయినా ఎండలో కూడా
ఎంతయోని ఛీటిల్లకయా"

ఇట్టి దానధర్మార్థకమైన త్యాగశీలుని గీతాలల్లికలు ఎన్నయినా ఈతనిపై ప్రచారములో నున్నవి. శ్రీరంగపట్నం, కంచి, శ్రీశైలం, ప్రయాగపట్టణ దేవాలయములలో ఆరాధనములు ఉత్సవములు పండుగరోజు మహావైభవోన్నత స్థాయిలో దిగ్విజయోపేతంగా జరుగును. అహోబిల క్షేత్రమందు నాడు ఆ స్వామికి అభిషేక మొనర్చి కొంగ్రొత్త పద్ధతులలో అలంకరించి ఆ స్వామికానాడు భజనకూటమిలో పారువేటకు తీసికొనివెళ్లెదరు. అక్కడ పారువేట జరిగినట్లు మరెక్కడా జరుగదు. ఆ దేవాలయముకడ వేసిన పెద్ద రాతిదూలములను కొమ్ములుదిరిగిన మకురు బట్టిన ఎద్లతో ఈడ్పించెదరు. గుండ్రని రాతి గుండ్లను దట్టముగా బలిసి బలముగల్గినట్టి మగవాళ్లతో నెత్తుతురు. ఎవరైనా గెలుపొందిన వారికి తగిన బహుమానాలను వెనువెంటనే బహూకరింతురు. ఈనాటికిని ఈ ఆచారమున్నది. రాతిదూలములకు ఎద్లను గట్టి

"హరహరశంభో! హరహరశంభో!
కదలవే కదలవే సంక్రాంతి వేలొచ్చె
కదలకుంటే నీకు కమ్మనీ పాయసము
ముదముతో మూతికీ ముడిబెట్టికట్టుమూ
నా యింటి బసవడూ! కదలవే కదలవే"

అంటూ ఉక్రోశముతో ఉప్పొంగెడి ఆవేశముతో ఈడ్పింతురు. రేనాటిగడ్డలో కోళ్లను, పొట్టేళ్లను ముక్కువతో పెంచుకుని ఆనాడు పందెమాడ దిగుతారు. పందెములలో కోళ్ల పొట్టేలు పందెమే ఇక్కడ చూడతగ్గది.

"ఒంగోలు పొట్టేలురా ఓరన్నా!

కొండపీటి మూనాకాడా

(4) 'కోరుకువ్వలకు దొరికేటట్టే
కోలమూరిగొబ్బిల్లారా
మూతిముడుపులు మాసి మీరు
ముందునడిచి రారండమ్మా
ముందుకెక్కి రారండీ"

ఆవేళ రైతులు పొలము పనులకు స్వస్తి చెప్పి పగలు వేడుకలలోనూ, రాత్రులు రామభజన శివమంత్రపారాయణ, భాగవతములోని శ్రీకృష్ణలీల వర్ణనలు ఉత్తర రామాయణ కావ్యపఠనము నారాయణ శతక గానములనూ ఒక్కమారు తమ హృదయములను మనసారి విప్పి చదువ నారంభింతురు. గొల్లవారు ఆవేళ తమ గొర్రెలను మేపుకొనుటకు కొండలకెళ్ళక యిండ్లకడనే వుందురు. వారి గొల్లెతలు ప్రీతితో

"సల్లెత్తుకొనురోజు సల్లంగ తప్పేయె
సంక్రాంతివేళందు నా వదిన అమ్మా
కొర్రగంజిలోన గొర్రెలాపాలన్ని
జీరబట్టిబోసి జిడ్డుగా కల్లెదిప్పి
ఎర్రని బొజ్జకు యున్నవే ఓ నా
కట్టిబోతూ వదిన వినవే"

అని తాము ప్రీతితో భర్తలకయినవారికి కొర్రగంజిలో గొర్రెపాలను కలిపి ఇచ్చేవారు. రాయలసీమలోని గొల్లలు నేటికీ ఈ అంబలిని త్రాగుతారు. తంజావూరు నేలిన "రఘునాథరాయలు" కొర్రఅంబలి, గొర్రెపాలను కలిపి త్రాగేవాడని వింతకథలు చెప్పుకుంటారు.

16 వ శతాబ్దములో రాయలవారు సంక్రాంతివేళ గుత్తికోటకు జనుదెంచి, సుగంధ పుష్ప రాజములతోనూ, కర్పూరనీరాజనాలిచ్చి పూజించిపోయేవారని నేటికీ ప్రతీతి. అనాడు గుత్తి ప్రాంతము ప్రత్తిపంట కెంతో ప్రసిద్ధిచెందినట్టి పొలముట. ప్రత్తిని విడిచే కాపుపడుచులు పండుగనాటి సాయంసమయమున షికారికి ... దోసెడు

ముంకెపాగా దీర్చి ముందేగ డిప్పుడే
ముందుగా ఢాడులే ముద్దులా నా స్వామి..."

అని ఆవేదనతో విలపింతురు. బళ్ళారి ప్రాంతంలో సిలపాలె ఆటవారు క్రొత్తగా పండిన రాగు తమ కోడిపుంజులకు దినిపించి బాగా బలమెక్కి మేపుకొని సంక్రాంతి కడపటిరోజు అన్నపొరాట కేళ రోజు (కనుమనాడు) వాటిని పందెమునకు తీకొనివచ్చి—

"నా కోడి భీమన్నరా
ఓహో! నా కోడి హనుమన్నరా
నా కోడి నీ కోడి ఏకమై కలబడితె
సాకెండ్ల సిన్నదీ సంకలే ఎగిరేసి
ముక్కుపై వ్రేలెట్టి మునుముందు నూచురా
నా కోడి భీమన్నరా ఓహోరి!
నా కోడి హనుమన్నరా!"

అన్నఆవేశపూరితమైన సకూనిరాగానుసాగదీయుచూ అపురూపమైన కోళ్లపందెమును దిగ్విజయోపేతముగా కూడగట్టెదరు. పై పదములోగల "సాకెండ్ల సిన్నది" శ్రీ కృష్ణదేవరాయల పరిపాలనాకాలములో దివిటీ పట్టే చాకలిపిల్లట. నేటికిని అక్కడివారు "సాకెండ్ల సిన్నది బట్టి పట్నుండే దివిటీ" అని కులాసాగా అనుకొంటుంటారు. ఆ కాలమునందు సంక్రాంతిపండుగరోజు విరూపాక్షస్వామి దేవాలయములోనూ, లేపాక్షి దేవాలయములోనూ మూడు రోజులు తియుక ఆరిపోనీకుండునట్లు చమురుదీపములను అఖండముగా వెలిగించేవారు. "పురుదూరి వీరన్న అన్నసాతడు లేపాక్షిన ఆ పండుగరోజున బీదలకు" పదమూడు రోజులు పండుగ అయిపోయిననూ అన్నము లేదనక దేహి అని వచ్చిన ప్రతి భిక్షగానికీ సంతృప్తికరముగా పంచిపెట్టేవాడని ప్రతీతి. ఈ పురుదూరి వీరన్న ఏ కులమువాడో మనకు స్పష్టపడుటలేదు. కానీ అతనిపై ఒక పదముంది—

"లేపాక్షి బసవయ్య
కోపమేలావయ్య

ఆనాడు ... చుకుని అప్పచెప్పరు. అందుకే అక్కడివారు "సల్లంగ సంకురయ్యా సాగుతుంటే సాకు జెప్పను వత్తున్నావా వెధవ" అని చీ కొట్టెదరు. అనంతపురం ప్రాంతీయులు గొబ్బిళ్ళను యింటి వసారాలయందు వరుస అమర్చి వాటిచుట్టూ ఎన్నో ఎనలేని రకరకముల్లైన రంగులు కల్గినట్టి ముగ్గు కర్రలను అపురూపమైనట్టి పద్ధతిలో వేసెదరు. ఆ ముగ్గులు ఎన్ని రకములో చూడుడు.

"క్రొత్తపెళ్ళిముగ్గు, కోలంకీఉలిముగ్గు
సాలోనిగోలాట శాస్త్రయుక్తముగ్గు
సీతమ్మ గుడిముగ్గు పిల్లమూతిముగ్గు,
కొండెమ్మకూర్చేటి క్రొత్తపద్ధతిముగ్గు
ఏతమెక్కీతొక్కు ఎంకిమోమూ ముగ్గు
సాతాని వీరక్క పూత పసిడిముగ్గు
తాతబెట్టేటట్టి తలపాగపురి ముగ్గు
కోలకోసేటట్టి కొత్తకోడలి ముగ్గు
చింతచెట్టునడాగు జీరంగిచెలిముగ్గు
పాతింటిసామరుని పడతిమూతిముగ్గు
ముచ్చటగ గుంబంబు ముందువాకిలియెదుట
కుచ్చికుచ్చియుగూర్చుదామూ — రావే
సిన్నారి నా సింగి రావే"

అన్న పదములోని ముగ్గులు ఈనాడు ప్రచారమునందున్నవా అని అనుమానము. కోలికొమ్మచ్చులాట ఆడేవారు ఆరోజు ఉత్సాహముతో ఉడురల్లాగా రాత్రి పదుజాముపేళ అయినను అయినదని తలంచక ఆడుకొందురు. కృష్ణాజిల్లా ప్రాంతపు పిల్లలు ఎక్కువగా ఆటలాడుచు

"కోతికొమ్మచ్చి లాడుదామూ నా బావ
కొండకొమ్మచ్చులాడుదామూ — కేటున్న
బండెక్కి బారెడూ బర్రో నీకూ? బర్రో?
అండకూరకోయి అన్నట్టి ఆటనే
(3) "ముందుకొంచూ"నాడుదామా చెప్పవోయ్
ఎండెక్కి పోతుంది బావా

అని తమాషాగా ఒక కొమ్మమీదుండి మరోకొమ్మమీదికి ఎగురుచుంటారు. చిత్తూరుజిల్లా ప్రాంతీయులు ఇండ్లకు చుక్కింటి ఆడువారిని పిలిపించి కాయులొ పండ్లో యిచ్చి మర్యాద చేతురట! అపుడు

"సంకురాంతి సంకురాంతి
సంకురాంతి వచ్చింది,
సరుకుజేయుకొనకమీరు
వేరకు మే మిత్తువట్టి
మేల్మి మల్లెమొగ్గదండ
కల్మితో మే మిత్తువట్టి
కర్రుబుజ్జ కట్టెదండు,
బల్మితో మేమిచ్చునట్టి
కవ్వపచ్చ పొడిపండ్లు
దయచేసి గైకొండమ్మలా ఓ చుక్కింటి
కాయుబోయిన దేహమండు తల్లులా"

అనంటూ సంక్రాంతి పండుగ వచ్చిందని వారికి గుర్తుతుదెచ్చి తగివరీతి సత్కరించి పంపెదరు. ఇంకనూ కొన్ని కొన్ని ప్రదేశాలలో గొబ్బిళ్ళను పెట్టుకుని ఈ క్రిందివిధముగా పాడుకుందురు.

"గోపెటజేసికాడే

శ్రీరంచేవారో వూహించుకొనుడు. అక్కడవుండు కాపువారు

"గుత్తికోటానెక్కి గుజ్జ భైరవికూసె
సత్తిగిలపడిపోవ సంక్రాంతి కన్నింక"

అన్న మాటలో కొంత నిజము లేకపోలేదు. ఎందుచేతననగా ఒకనాడు ఎంతో ముద్దుముచ్చటగా జరిగిపోయిన సంక్రాంతిపండుగ నేడు అద్దానిని ప్రీతితో జేసుకొనిపోయేవారు లేరు గనుకనే. ఈ పండుగలు పెనుగొండలోని బాపులకు ఆ పల్లెజనులు పూజలు చేసేవారు. అవి లోతుగా అఘాతములు కలిగివుండి సామాన్యులు ఎంతదేవినను లోనికివిడిచిన చేంతాడుచెంబు బయటకురాదు. అప్పుడు

"సెంతాడ సెంతాడ
సంక్రాంతి వచ్చింది
ముంతనూ పైకీనురుతావా లేకున్న
పంతమేసి లాగమున్నావా
పినెగొని పెద్దింటిపిల్లనూ నేనేరా
పేరైసమావి నీ పెత్తనమూ గట్టేసి
నామట్టిరుత్తింత పోనాడకే వినురు"

అని తాడును బావిగిలుకకు తగిలించి భంగపడి లాగుతూ పాడుతుంటారు. ఈ "పిన్నెగొని పెద్దింటోల్లు" నాడు పెనుగొండనేలిన అళియ రామరాయలకడ శిస్తు వసూలుచేయుటకై నియమించబడ్డ కట్టుబడులట. ఈ మాట ఎక్కడా కనుపించదు. కాని ఈనాటికీ హిందూపురము ప్రాంతములో అక్కడక్కడగా పిన్నెగొని పాలేరుగాండ్రు ఉండనేఉన్నారు. పిరిపృత్తి పత్తి పంటలకు నీరుగట్టడమే! ఇప్పటికినీ వారు "పినిగొని పెద్దింటోళ్ళు వస్తే పైసాలతోబాటు వస్తు చెల్లించవలసిందే" నని నిష్కర్మగా అంటుంటారు. ఈ పండుగ సర్వవిధాలా ఒక్క సాహిత్యమందేగాక, చరిత్రలందు, మంత్రతంత్రశాస్త్ర హోమాదులందు ప్రాకిపోయినది. ముఖ్యముగ పిల్లలుఆడుకొనుటకు సంక్రాంతి మూడోరోజు పారువేటకై పోదురు. అప్పుడక్కడ దృగ్గోచరమయ్యే కుందేటి, కుక్కల పరుగు పందెములను జూచితీరవలసిందే! ఆరోజు పూరిలోని దేవతలందరినీ పూరేగింపుచేయుచు భజనలతో పారువేటకు దీసుకొని పోదురు. సంకురుమయ్య పండుగ సదుత్సాహము ఆంధ్రదేశములో అఖండ దిగ్విజయోపేతముగా ప్రతి పల్లెయందునూ పట్టణమందునూ నాటికీ, నేటికీ కొతుకుబడకుండా జరుగుచునే ఉన్నది.

(3) ఒకరినొకరు త్రోసుకుంటూ ఆడటం.

(4) రాపిసోపినధాన్యములోనుండి కొంతదీముకోవి భిక్షాటనకై వచ్చినవారికి యిచ్చి గొబ్బిళ్లను తయారుచేయించే పంటదారులకే కోరుకొన్నవలిచి, కూడా చెప్పుకొంటు తెప్పుకొంటుంటారు.)

పాదముల దురద
చర్మము దురద

మీ చర్మము యొక్క దురద, మంట మీకు పూర్తి [illegible] నిక్సోడెర్మ్ (NIXODERM) [illegible] నిక్సోడెర్మ్ (NIXODERM) [illegible] నిక్సోడెర్మ్ [illegible] నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.

జవహర్‌లాల్ నెహ్రూకు అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, పరిచయంచేసినప్పటి చిత్రం మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ కూడా ఉన్నారు.

భారతదేశంలో ముడి ఫిలిం తయారీ

:x:

నాణ్యతపట్ల ఫిలిం ఫెడరేషన్‌వారి ఆందోళన

విజయవాడ, జనవరి 12 :—

ముడిఫిలిం భారతదేశంలోనే తయారుచేసేందుకు కర్మాగారాన్ని స్థాపించాలని కేంద్రప్రభుత్వం చేసిన సూచనలను, యిక్కడ రెండురోజులపాటు సమావేశమైన 'ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' కార్యవర్గం చర్చించింది. భారతీయ చిత్రాలకు విదేశాల్లో గిరాకీ తగ్గకుండా వుండేటట్లు, అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గని, వుత్తమ తరగతి ఫిలిం యీ కర్మాగారంలో వుత్పత్తి అయేట్లు జాగ్రత్తపడాలని వీరు తెలియజేశారు.

ఈ ప్రణాళికకు సంబంధించిన యితరవివరాలన్నింటిని ప్రభుత్వంనుంచి తెలుసుకోవాలని నిశ్చయించారు.

అధ్యక్షుడు శ్రీ అజిత్‌బోస్, విగతా సభ్యులు 27 గురిలో 12 మంది హాజరయారు. శ్రీయుతులు బి. నాగిరెడ్డి, ఎ. ఎల్. శ్రీనివాసన్, సుందర్‌లాల్ నహతా, జి. కామరాజు, డి. సత్యనారాయణ ఎం. సదానందరావు, జె. బి. హెచ్. వాడియా, బి. డి. బరూచా, జె. బి. రుంగ్టా, ఎస్. ఎస్. అగర్వాల్, ఎస్. సి. జైన్, సి. పి. దేశాయిలు హాజరయారు.

రాష్ట్ర బహుమతులకోసం కొంతమంది పేర్ల పట్టికను కేంద్ర, ప్రాంతీయ సంఘాలకు, నిర్మాతల సంఘం తరఫున కార్యవర్గం సిఫార్సు చేసి ... మించరాదన్న ప్రభుత్వనిబంధన అన్యాయమనీ, యీ విషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయాలని కార్యవర్గం నిశ్చయించింది.

ఒక ఏడాదిపాటు 35 మిల్లీమీటర్ల ఫిలిం విడుదలైన చోట 16 మిల్లీమీటర్ల ఫిలిం ప్రదర్శించరాదనే నిబంధనను కూడా తమ కాంట్రాక్టులో చేర్చాలని యీ కార్యవర్గం నిర్మాతలనూ, డిస్ట్రిబ్యూటర్లనూ కోరింది.

ఆస్కార్ బహుమతికి అపూర్ సంసార్

ఆస్కార్ బహుమతికి శ్రీ సత్యజిత్‌రాయ్ నిర్మించిన అపూర్‌సంసార్‌ను కార్యవర్గం సిఫార్సు చేసింది. ప్రొజెక్షను, ప్రింటింగు సామగ్రి విడిభాగాల దిగుమతి విషయమై, దిగుమతికంట్రోలు అధికారులతో రాయబారం నడపాలని కార్యవర్గం తీర్మానించింది. ఫెడరేషన్ కేంద్ర ముడి ఫిలిం సలహా సంఘంపై ప్రాతినిధ్యం ఇవ్వవలసిందని సరఫరాల సంఘం, ఎగుమతుల సంఘంవారు చేసిన సూచనలను వీరు ఆలోచించారు. ముడి ఫిలిం ప్రసక్తి వచ్చినపుడల్లా చర్చలు జరిపేందుకు ఈ ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానం ఇవ్వాలని నిశ్చయించారు.

వచ్చే సమావేశం కలకత్తాలో మార్చి 3వ తేదీన జరపాలని వీరు నిశ్చయించుకున్నారు. ఆ సమావేశపు నిబంధనావళిలో జవాబుదార్ల ఆమోదం, వార్షిక నివేదిక, వార్షిక సాధారణ మహాసభకు స్థలనిర్ణయం మొదలైనవి వుంటాయి.

జెనీవాలో అణ్వస్త్ర సంభాషణలు

విజయవంతంకావటం అమెరికాపై ఆధారపడి ఉన్నదని రష్యా ప్రతినిధి వ్యాఖ్య

జెనీవా, జనవరి 11:—

జెనీవాలో రేపటినుంచి తిరిగి ప్రారంభంకానున్న త్రైరాజ్య అణ్వస్త్ర సమావేశం విజయవంతమయేదీ, లేక విఫలమయేదీ అమెరికా ప్రతినిధివర్గం అవలంబించే వైఖరిపై ఆధారపడివుందని సోవియట్ ప్రతినిధి సెమ్యోన్ సారాస్కిన్ పత్రికా విలేఖరులతో అన్నారు.

తిరిగి అణ్వస్త్ర పరీక్షలను సాగించే విషయంలో అమెరికాకిప్పుడు పూర్తి స్వేచ్ఛ కలిగివున్నదని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఇటీవల చేసిన ప్రకటన "చాలాచెడ్డ ప్రభావాన్ని" కలగజేస్తుందని ఆయన అన్నారు. ఆ ప్రకటన ప్రకారం తిరిగి అణ్వస్త్ర పరీక్షలు సాగించటం అమెరికా ఉద్దేశం అయితే సమావేశం విజయవంతమవుతుందనే ఆశ నాకు లేదని రష్యా ప్రతినిధి అన్నారు.

లలితకళాసమితి శ్రద్ధాంజలి

వేటపాలెం, జనవరి 10:—

నిన్న సాయంకాలం ఆఫీషియల్ క్లబ్ భవనంలో శ్రీ కొలిసెట్టి సూర్యనారాయణ శ్రేష్ఠి అధ్యక్షతన ఆంధ్ర నాటకరంగంలో అద్వితీయ స్థాయినందు కొనిన మహానటుడు శ్రీ డి. వి. సుబ్బారావు గారి మరణము పట్ల సంతాపసూచకంగా లలిత కళాసమితి ఒక సభ ఏర్పాటు చేశారు. పలువురు పెద్దలు విచ్చేశారు. శ్రీ వందుల శేషగిరిశర్మ ఆంధ్రనాటక రంగంలో వారు ఆదర్శ ప్రాయులని వారి క్రమశిక్షణ, కట్టుబాటు, నాటక నిర్వహణ అనన్య సాధారణమైనవని అన్నారు. శ్రీ లొల్ల శ్రీరామమూర్తి తమకు శ్రీ సుబ్బారావు గారితో సన్నిహితంగా మాటలాడే అవకాశాలు బందరులో రెండు మూడు కలిగినవని, అకాల కాలంలోనే నాటక రంగాభివృద్ధికీ, యువనటుల అభివృద్ధికీ వారిచ్చిన సూచన అమూల్యమైనవని అన్నారు. శ్రీ బందా వీరయ్య, శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి, శ్రీ పి. వి. రెడ్డి, సుబ్బారావుగారి యాత్మశాంతికి రెండు నిముషాలు నిశ్శబ్దంగా మౌనం వహించారు.

ఆదర్శహిందీ విద్యాలయం

విశాఖపట్టణం, జనవరి 11:—

"ఆదర్శ హిందీ విద్యాలయ"పు తృతీయ వార్షికోత్సవం పురమందిరంలో మ్యునిసిపల్ కమీషనరు శ్రీ వై. గురురెడ్డి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షులు హిందీభాషా ప్రచార ఆవశ్యకతను తెలియజేస్తూ పాఠశాల నిర్వాహకురాలు శ్రీ యుత్. వేదవల్లి కృషిని కొనియాడేరు. ఉపన్యాసకులు శ్రీయుత కంచర్ల శ్రీరామమూర్తిగారు, విదేశాలలో ప్రజలందరికి తెలిసే భాషలలోనే రాజ్యాంగ వ్యవహారాలు జరుగుతున్నవని, మనదేశంలో కూడ ప్రజలందరికీ తెలియు ఏకభాష వుండాలని, ఆభాష హిందీయే అవగలదని తెలియపరచేరు. పాఠశాల నిర్వహణలో విద్యార్థులు చూపు శ్రద్ధకు సంతోషించవలతున్నానంటూ పాఠశాల అభివృద్ధికి ప్రజలు తమపిల్లలను పాఠశాలకు పంపి తోడ్పడవలసినదిగా కోరేరు.

పాఠశాల బాలబాలికలు హిందీ, తెలుగు నాటికలనూ, నృత్యములనూ ప్రదర్శించి సభికులను ఆనందపర్చారు. శ్రీమతి గురురెడ్డి బహుమతి ప్రదానం గావించారు. పాఠశాల నిర్వాహకుల వందనసమర్పణతో సభ ముగిసినది.

హైదరాబాద్, జనవరి 11:—

"ఎర్రిండలపాడు ప్రాంతీయ చరిత్ర" అనే విషయంపై నివేదిక సమర్పించిన శ్రీ వై. జనార్దనరావుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం [illegible]

శ్రీ బుద్ధా రాములు స్మారక దినోత్సవం

విజయవాడ, జనవరి 10 :—

శ్రీ బుద్ధా రాములు స్మారక దినోత్సవం నాడువారి స్వగృహంలో సుమారు 3000 మంది బంధు మిత్రులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఆరోజున సాయంకాలం 3 గంటలనుండి వారిచిత్రపటాన్ని అలంకరించి గుర్రపు సార్టుపై ఏర్పాటు చేసి పుర వీధులలో వూరేగించారు. ఇసుక రాలని జన సమూహం వూరేగింపులో పాల్గొని తమ యువజన నాయకుని చిత్ర పటాన్ని పూలమాలలతో నింపివేశారు. దారి పొడుగునా స్త్రీలు తమతమ సౌధాలనుండి పూల వర్షం కురిపించి, హారతులతో అభినందించారు. ఆ రాత్రి 9 గంటలకు చిత్రపటాన్ని వారి తండ్రి శ్రీ బుద్ధా జగన్నాథం పట్టణ యువజన కాంగ్రెసు కార్యాలయంలో ప్రతిష్ఠించారు. శ్రీ తల్లం సత్యనారాయణ అధ్యక్షతన సంతాప సభ ఏర్పాటు చేశారు. యువకవిరాజు శ్రీ పిల్లా వెంకటరత్నకవి, శ్రీ మాధవపురి రత్నకవి, శ్రీ గెద్దా వల్లి భార్గవ వరావు, మొదలగువారు శ్రీ రాములుగారి సుగుణాలను గురించి, వారి కార్యదీక్షా పరత్వాన్ని గురించి ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ యోగ సెమినార్

గుంటూరు, జనవరి 11 :—

తెలుగుదేశం పడిగడ్డమీద ఆంధ్రదేశంలోగల యోగానుభవపరులగు వారల సందర్శనోత్సవ సమావేశపరచి ప్రజానీకం వ్యాధులబాధనుండి తప్పించుకొనటం, బల ఆయురారోగ్యాలను ప్రాచీన వైభవానికి మరలించుట సందరకు ఆందుబాటులో వుండిపెట్టు యోగ, ఆసన, ప్రాణాయామ, సూర్య నమస్కారాల కుంభ పద్ధతి శిక్షణ కేంద్రాలను కనీసం జిల్లా కొకటి స్థాపించి శిక్షణ నివ్వటం, ప్రచారాలు చేయుటకుగాను ఒక సంఘాల పేర్పరచుట ముఖ్యంగా వాటిని గూర్చి చర్చించుట కొక మహా సభను త్వరలోనే జరుపదలచి యున్నారు. కావున యోగానుభవపరులగువారలు తమ అనుభవాలు, చిరునామాలు యీ క్రింది చిరునామాకు తెలుపగోరుచున్నారు. యువరైతు యోగాభ్యాసకుల చిరునామాలు తెలిసినవారు మాకు తప్పక తెలియజేయ గోరుచున్నామని వ్యాయామకళ ఎడిటర్ వ్రాస్తున్నారు. ఆచార్య గజ్జెల్ల [illegible], గుంటూరు.

జంటనగరాల వార్తలు

హైదరాబాద్, జనవరి 12:—

భారతదేశంలోని యుగోస్లేవ్ అక్టింగు కాన్సల్ జనరల్ శ్రీ డ్రాగోల్ జబ్ పొంటిక్, హోం మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, లెఫ్టినెంట్ జనరల్ శారదానంద్ సింగు, సికింద్రాబాదు స్టేషన్ కమాండర్ కె. యస్. థిలాన్ ప్రభృతులు నేడు రాజభవనంలో గవర్నరు శ్రీ భీమసేన సచార్‌ను సందర్శించారు.

నిజాం కాలేజీలో జరిగిన ఒక సమావేశానికి గవర్నరు అధ్యక్షత వహించారు. శ్రీమతి అలితా సచార్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

సికింద్రాబాద్ కార్పొరేషన్

సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్‌లో ఆర్థిక సంవత్సరంలో నూతనంగా పన్నులువేసే ప్రతిపాదనలు ఏవీ లేవు. ఆదాయ వ్యయాలు సరిపుచ్చుతూ బడ్జెట్‌తయారుచేశారు. దీనిని కార్పొరేషన్ స్థాయీసంఘం ఆమోదించింది. ఈ బడ్జెట్‌ను జనవరి 20 వ కార్పొరేషన్ సర్వసభ్య ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెడతారు.

ఆస్తి పన్నుద్వారా ఆదాయం పదిన్నర లక్షల రూపాయల మొత్తం వస్తుందనీ, వినోదపుపన్ను వల్ల రు. 2.25 లక్షల మొత్తం వస్తుందనీ స్థాయీ సంఘం అంచనావేసింది.

నగరవాసులకు ఎక్కువ సౌకర్యాలను కలుగజేయుటానికి స్థాయీసంఘం పెద్ద మొత్తాన్ని కేటాయించింది.

శారదిన ఉత్సవాలకు కేటాయించిన పదివేల రూపాయలను స్థాయీసంఘం మినహాయించింది. ఈ మొత్తాన్ని పౌరసౌకర్యాలకు వినియోగిస్తే ఎక్కువ ఉపకారం జరుగుతుందని స్థాయీసంఘం భావించింది. వార్షిక ఉత్సవానికి కేటాయించిన వెయ్యిరూపాయలను, ఇదేకారణాన్ని పెట్టుకొంటూ స్థాయీసంఘం బడ్జెట్‌లో తీసివేసింది.

కేంద్ర సమాచారశాఖ

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఒక మంటపాన్ని ఏర్పాటుచేసింది. పంచవర్ష ప్రణాళికలలో సాధించిన విజయాలను, ఏర్పరచిన లక్ష్యాలను చిత్రాలద్వారా ప్రజలకు ఎరుకపరుస్తారు. భాక్రా ఆనకట్ట, కోయానా జలవిద్యుత్ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వీటి నమూనా చిత్రాలు, మన దేశంలో తయారుచేసే విమానాలు, ఓడల నమూనా చిత్రాలు ఈ మంటపంలో చూపెడతారు.

జాతీయవిద్యార్థి సైనికశిక్షణ

జాతీయ విద్యార్థి సైనికశిక్షణ వార్షిక శిబిరాన్ని జనవరి 8 నుంచి, ఇక్కడ ప్రారంభించారు. హైదరాబాదు, సికిందరాబాదు, వరంగల్‌లోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులు 700 మంది ఈ శిబిరంలో తరిఫీదుపొందుతున్నారు. యుద్ధరంగంలో వివిధ ఆయుధాలను ఎలా ప్రయోగించాలో విద్యార్థులకు తీవ్రంగా తరిఫీదు యిస్తున్నారు. మేజర్ ఎం. ఎస్. సిరీన్ ఆధ్వర్యంలో ఈ తరిఫీదు యిస్తున్నారు. ఈ శిబిరాన్ని జనవరి 17 వరకూ నడుపుతారు.

రిపబ్లిక్ ఉత్సవాలు

పన్నెండవ సర్కిల్‌కు చెందిన జాతీయ విద్యార్థి సైనికులు, 42 మంది బాలబాలికలు, జనవరి 26వ తేదీని ఢిల్లీలో జరుగనున్న రిపబ్లిక్ ఉత్సవాల విన్యాసాలలో పాల్గొనేందుకు నిన్న బయలుదేరారు. ఈ దళానికి సబ్ లెఫ్టినెంట్ ఎస్. టి. వెంకటేశ్వర్ నాయకత్వం వహించారు.

ప్యాసింజరు రైలుపై రాళ్ళురువ్వడం

రాయచూర్—రేణిగుంట ప్యాసింజర్ రైలు గుత్తి స్టేషన్ సిగ్నల్ దాటి వెడుతూండగా కొంత మంది దానిపై రాళ్ళు రువ్వారని ఇక్కడికి చేరిన వార్తలనుబట్టి తెలుస్తోంది. ఈ సంఘటన మొన్న శనివారం జరిగింది. మొదటి తరగతి పెట్టె కిటికీ అద్దాలు బాగా బద్దలయ్యాయి. కాని ఎవరికీ దెబ్బలు తగలలేదు.

గుడ్సుబండి పట్టాలు తప్పింది.

సెంట్రల్ రైల్వేలో షాద్‌నగర్, బాలనగర్ స్టేషన్ల మధ్య క్రిందటి రాత్రి షాద్‌నగర్ దాటిన వెంటనే ఒకగూడ్సుబండి, ఆరుపెట్టెలు పట్టాలు తప్పాయి. ఆస్తినష్టం జరగలేదు. పట్టాలు తప్పిపోటానికిగల కారణాలు విచారిస్తున్నారు.

సంఘసేవకుల తరిఫీదు

నల్లగొండ జిల్లా తిప్పర్తి గ్రామంలో సంఘసేవకుల వ్యవస్థాపకులశిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అప్పుశాలా నిర్వహణ పథకం క్రింద ఈ శిబిరాన్ని వారంరోజులు నడిపారు. శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఈ శిబిరంలో శిక్షణ పొందేవారి నుద్దేశించి మాట్లాడటంతో శిబిర కార్యక్రమం ముగిసింది.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఈ శిబిర అధ్యక్షుడు అయిన శ్రీ జి. ఎస్. రెడ్డి శాసనసభ స్పీకరుకు, తదితర అతిథులకు స్వాగతంచెప్పారు. వివిధ విషయాల్లో 26 మంది స్త్రీలకు, 25 మంది పురుషులకు ఈ శిబిరంలో తరిఫీదు యిచ్చారని చెప్పారు.

శ్రీ కాళేశ్వరరావు మాట్లాడుతూ 1920లో స్వాతంత్ర్యోద్యమంతోపాటు హరిజనోద్యమం ప్రారంభమైందన్నారు. అప్పటినుంచి హరిజనోద్ధరణకు అనేక చర్యలు తీసుకున్నారని చెప్పారు.

శ్రీ శివరావు, తదితరులు మాట్లాడారు.

శ్రీ ఎం. లక్ష్మీనరసింహారావు సభికులకు వందనా అర్పించారు.

• • •

హైదరాబాద్, జనవరి 11 :—

పోలీసు, బందిపోటు దొంగతనాలు చేశారనే నేరారోపణపైన బాబు ఉరఫ్ బాటుసింగ్, వృధయ్య, జగన్నాథ్‌లకు స్పెషల్ రైల్వే మాజిస్ట్రేట్ శ్రీ ఓ. ఎల్. ఎన్. రాజా శిక్షలు విధించారు. మొదటి ఇద్దరకూ రెండేసి సంవత్సరాల కఠినసరకం, మూడవవానికి ఒక సంవత్సరం కఠినసరకం విధించారు.

• •

హైదరాబాద్, జనవరి 11:—

ప్రజా—సోషలిస్టుపార్టీతో సోషలిస్టుపార్టీ పొత్తు కలుపుతుందనే వార్త "నిరాధారమైనదీ, ప్రజలదృష్టిలో పార్టీప్రతిష్ఠను కించపర్చటానికి ఉద్దేశించబడినదీ" అని సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించింది.

పార్టీతో సంబంధాలను శ్రీ లోహియా తెగతెంపులు చేసుకున్నా అనే వార్తను కూడా ఖండించింది.

ఆంధ్రో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రమాణస్వీకారం చేస్తున్నది

బకాయిల వసూళ్లలో వాస్తవిక పరిస్థితుల గుర్తింపు అవసరం

:x:

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సూచన

సత్తెనపల్లి, జనవరి 11

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య యిలా వ్రాస్తున్నారు:

"శిస్తులు అన్నిచోట్లకూడ మాఫీచేయాలని నేను చెప్పదలచుకోలేదు. ప్రభుత్వానికి 13కోట్ల రూపాయలు రావాల్సారు, దానిని వసూలు చేయుడం అవసరమే. పందలాది, వేలాది రూపాయలు బాకీ వున్నవారు కాస్త నోరుగలవారంటే వారు ప్రభుత్వంపైన ఒత్తిడిచేస్తే వసూలు చేయకుండా వెనక్కుతగ్గుతున్నారు. కలెక్టర్లు, తాసిల్దారులు వసూలుచేయడానికి వెడితే కూడ వసూలుచేయవక్కరలేదని పైవారు ఫోనులో చెప్పడం జరుగుతున్నదంటున్నారు. చెల్లించలేక బాధపడేవారివద్ద హఠాత్తుగా నిర్బంధంగా వసూళ్లను వేలంపాటపెట్టి వసూలుచేయడం జరుగతోంది. నేను యిప్పుడు ముఖ్యంగా సత్తెనపల్లి తాలూకా గురించి మాట్లాడుతున్నాను. ఆతాలూకాలో బాకీలు వసూలుచేయడానికి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యం వచ్చారు. వారివద్దకు నేను వెళ్లాను. ఈ తాలూకాలో ఎట్లా వసూలు చేస్తారని నేను వారిని అడుగగా, చూడండి, నేను వసూలుచేస్తానన్నారు. ఆ తాలూకాలో క్రిందటి సంవత్సరం ఆహారపంట పండలేదు. పొగాకుపంట మాత్రం వున్నది. పొగాకు విషయం ఒక సమస్యగా వున్నది. మా తాలూకాలో దాదాపు 13 మిలియనుల పౌనుల నాటుపొగాకు పండివున్నది. ఆ పండిన పంటను అమ్మలేదు, అమ్ముటకు అది కొనుకునేవాడు లేదు అనిచెప్పాను. మరికేంద్రమంత్రి వచ్చారుకదా అన్నారు. కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వచ్చారు. ఒక సమావేశం జరిగింది. అందులో స్టేట్ కార్పొరేషనుద్వారా పొగాకు అమ్మకం చేయించడానికి ప్రయత్నం చేస్తామనిచెప్పారు. ఆ నాటుపొగాకులో రెండు రకాలువున్నాయి: (1) సి.జి.ఎల్., జి.పి. ఎల్, (2) పి. బి. ఆర్., సి. డి. కె. సి. డి. కె. రకమును జపాను కొంటానన్నది. సత్తెనపల్లి తాలూకాలో సి. జి. ఎల్.కు సి.జి.ఎల్.కు సంబంధించిన పొగాకు వున్నది. దాదాపు 10 మిలియను పౌనుల పొగాకు అమ్ముడుగాకుండ వున్నది. ఐ. ఎల్. టి. డి. వారు 5 మిలియనుల పౌనులు కొన్నారు. తరువాత ఒత్తిడిచేయగా, ఇంకొక మిలియను పౌనుల పొగాకు కొన్నారు. ఇంకా దాదాపు సగం పొగాకు మిగిలివున్నది. ఎవరైనా ఆ పొగాకు కొనే ఏర్పాటుచేయండి, లేక పాతె ప్రభుత్వమేఆ సరుకు తీసుకొని అమ్మించేఏర్పాటు చేయమనిచెప్పాం. అట్లాచేస్తే ప్రభుత్వానికి డబ్బు ఇవ్వటానికి రైతులు సిద్ధంగా వున్నారు కాని వేరుసెనగ పంట రాలేదు. వచ్చిన పంట అమ్ముడు పోలేదు. ప్రజల దగ్గర ధాన్యంలేక అప్పు తెచ్చుకుని బ్రతుకుతున్నారు. రెవిన్యూ బోర్డు సభ్యునికి చెప్పానని తాసిల్దారుకు చెప్పినాకూడ, అదంతా మాకు తెలియదు, వసూలుచేయవలసినదే అని వూళ్లలోకి వెళ్లి నిర్బంధంగా వసూలుచేస్తున్నారు. పొగాకును అమ్మించడానికి ఆర్థికమంత్రి ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయ మంత్రి ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. ప్రభుత్వం అంతాకూడ పొగాకును అమ్మించడానికి ప్రయత్నం చేస్తున్నది. స్టేట్ కార్పొరేషనువారు నవంబరు 29 వ తేదీన ఒక ఉత్తరం వ్రాశారు. ఈ పరిస్థితిలో పొగాకు అమ్ముడుపోయే మార్గం చూడాలని చెబితే వినేవారులేరు. క్రిందటి సంవత్సరం పంట పోయిందని చెబితే ప్రభుత్వం విచారణచేసి, ఆలోచిస్తామని చెప్పింది. పరిహారం ఇవ్వలేదు. మూడు సంవత్సరాలక్రితం ఉద్యోగస్తులంతా రాజీనామాలిచ్చే సందర్భంలో శిస్తు తీసుకువెళ్లి తీసుకోమంటే ఎవరూ తీసుకోలేదు. బకాయిలు వసూలుకాకపోవడానికి ఆఫీసరులు ఆ సమయంలో రాకపోవడంకూడ ఒక కారణమని చెప్పారు. ఇప్పుడు కొత్తగా ఎసెస్‌మెంట్స్ వేస్తున్నప్పుడు ఎంత వేస్తున్నారో సరిగా వివరించడంలేదు. ఎన్నాళ్లనుంచో అట్టే పెట్టి, ఇప్పుడు వేశాము, వసూలుచేయాలంటున్నారు. కాని, వివరాలన్నీకూడ చెప్పవలసియున్నది. కలెక్టరులకు ఏవో అధికారాలిచ్చామంటున్నారు. కాని, వారు ఆ అధికారమును వినియోగించుకోకుండా నిర్బంధంగా వసూలుచేస్తున్నారు. వారు వున్న పరిస్థితులను కూడ అర్థంచేసుకోవడంలేదు. పన్నుల వసూలు ఆపమని, వసూలుచేయవద్దని నేను చెప్పడంలేదు. కాని, ప్రత్యేక పరిస్థితులు వున్నచోట పన్నుల వసూలు సమయమున జాగ్రత్తగా ఆలోచించాలి. ఫిబ్రవరినెలలో పంటలు అమ్మకానికి వస్తాయి. అప్పుడుపాత బాకీలను, ఈ పంట వరపు శిస్తునుకలిపి చెల్లించే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. క్రిందటి సంవత్సరం ఇవ్వాసన్న శిస్తు రెమిషన్ ఇప్పించేప్రయత్నం చేయవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

కోటప్పకొండ ఎన్. సి. సి. శిబిరం

గుంటూరు, జనవరి 11 :—

కోటప్ప కొండలో జరుగుతున్న కృష్ణా, గుంటూరు జిల్లాల ఎన్. సి. సి. ప్రాంతీయ వార్షిక శిబిరం నిన్న పరిసమాప్తి అయింది. ఎ. సి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి. ఎస్. పాల్ షీల్డులు ప్రదానంచేసారు.

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

64 పేజీలు 25 న. పై.

20-1-60 సంచికలో

కథలు

శిథిలశిల్పాలు, జీవితవలయంలో జీవనరాగం, చీకటిదాయలు, కర్ణపిశాచి, 'ద'.

సీరియల్

నిష్కాదయులు (నవల), పంకజాక్షి (నాటకం)

వివిధ రచనలు

కాలెండర్లముప్పు, కీ॥ శే॥ డి. వి. సుబ్బారావు, కళాపూర్ణోదయం, దువ్వెనలు, మల్లినాథపురాణం, ఈహోగానం, తిరుపతినిదర్శనాలు. మహతి.

ప్రమదావనం

ఉవలింగ్ క్లాత్‌తో హేండ్‌బాగ్, లేసులు, వంటలు వార్పులు, డిజైనులు, ముగ్గులు, జవాబులు.

బాలప్రభ

పాతివ్రత్యం, పిచ్చితుగ్లక్, సంపెంగ తపస్సు

చిత్రప్రభ

తెలుగుఫిల్ములు - వెలుగుల వ్యక్తులు, ఫిలిం సంగీతం - కొన సమాజం, బానుబాను తెలుగుచిత్రాలు, క్రొత్తసంవత్సరం క్రొత్త సమస్యలు.

ఇంకా

బొమ్మలు, చిత్రాలు, ఫోటోలు - వగైరాలతో వెలువడింది.

రేడియో

జనవరి 15 శుక్రవారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఎమ్. ఎ. సుందరం : వేణువు, 7—40 గాంధీవర్ధ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 భవానీసింగు, బృందం: భజన్, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 స్త్రీల కార్యక్రమము, (హిందీ), 1—30 భవానీసింగు, బృందం : భజన్, 1—50 తెలుగులో వార్తలు, 2—00 వీణ: నిలయ విద్వాంసుడు, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కవ్వీ వడక్ నాటిక (ఉర్దూ), 6—45 ప్రసారగీత్, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గాంధివర్ధ (ఉర్దూ), 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 వైరివేషాలు, నాటిక రచన : జి. వి. జి. కృష్ణ, 9—45 తపార్దక్ హౌస్పేన్ : హిందూస్థానీ గాత్ర సంగీతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయము 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 ఎన్. వంకటం, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వీణ : నిలయ విద్వాంసుడు, 2—20 ఎమ్. ఎ. సుందరం : వేణువు 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 సి. రామకృష్ణశర్మ : లలిత్ సంగీత్, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం 6—30 శుభోదయం 6—35 ప్రసార విశేషాలు వాద్య సంగీతం 6—40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 7—00 తెలుగులో వార్తలు 7—15 హైదరాబాద్ ఎ వలె 7—40 గాంధివర్ధ (హైదరాబాద్ నుండి రిలే) 8—00 ఆంగ్లములో వార్తలు 8—15 హిందీలో వార్తలు మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము 1—00 సువర్ణ శివరావ్ 1—30 డి. వి. సలాన్ ఖర్ 1—50 తెలుగులో వార్తలు సాయంత్రము 3—30 శ్రోతలు కోరిన పాటలు, 3—45 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 4—15 వాతావరణ సూచన సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆంగ్లములో వార్తలు, 9—15 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9—30 వైరివేషాలు, నాటిక (హైదరాబాద్‌నుండి రిలే), 9—45 సపర్ణ శివరావ్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం 6—55 మంగళగానం, 7—15 తమిళమున వార్తలు, 7—30 కె. ఆర్. గణపతి: వేణువు, 8—00 మధురగీతం, 8—15 కె. వి. నారాయణస్వామి, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ : వయొలిన్, వెల్లూర్ రామభద్రన్ మృదంగం, మధ్యాహ్నం 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళములో వార్తలు, 2—10 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 ముఖవీణ : లిలిలయవిద్వాంసుడు, 6—00 భజన్, 7—15 తమిళమున వార్తలు, 7—30 ద్వారం వెంకటస్వామినాయుడు: వయొలిన్, ద్వారం మంగతాయారు : వయొలిన్, మద్రాస్ ఎ. కణ్ణన్ : మృదంగం, 9—00 కదంబం, 9—15 వాద్యగోష్ఠి, 9—30 మెల్లిసై : శీర్కాళి గోవిందరాజన్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లములో వార్తలు, 8—15 సంక్రాంతి వేడుకలు, మధ్యాహ్నం 1—00 కదంబం 1—30 ఆంగ్లములో వార్తలు 1—40 గానమంజరి 1—50 తెలుగులో వార్తలు 5—00 వాతావరణ సూచన సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు(ఆంగ్లము) 6—00 ఆంగ్లములో వార్తలు 6—05 మద్రాస్ ఎ వలె 6—25 మన్నార్‌గుడి కృష్ణవర్తి అయ్యర్ 7—00 తెలుగులో వార్తలు 7—15 సంగీతవాల 7—30 మద్రాస్ ఎ వలె 9—00 ఆంగ్లములో వార్తలు 9—30 పాశ్చాత్య సంగీతం 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

శ్రీ సంజీవయ్యకు ప్రజల అభినందనలు

విజయవాడ, జనవరి 13:—

ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పక్షనాయకునిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ దామోదరం సంజీవయ్యను ఎన్నుకున్నందుకు తెలుగునాడులోని అశేషప్రజానీకం హర్షాన్ని వెల్లడిస్తూ వారికి తమ శుభాకాంక్షలను అందజేస్తున్నారు.

విజయవాడ, జనవరి 12—

శ్రీ డి. సంజీవయ్య గారు ఆంధ్ర ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మాయొక్క ఆనందానికి అంతే లేదు. 1960 సం. ఎంత గొప్పది. గాంధీజీ కోరే హరిజనయువకుడు మన ముఖ్యమంత్రి. ఇక గాంధీజీ కోరిన రెండవ కోరిక గోహత్యా నిషేధం. 1956 లోనే శ్రీ ప్రకాశం పంతులు గారి మంత్రివర్గ ముప్పవ్వు డీబిల్లు అసెంబ్లీకి వచ్చినది. ఆబిల్లు 1958లో విచారణ కమిటీకి వెళ్ళటం జరిగినది. ఆ కమిటీ అధ్యక్షులు మన నూతన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గారే. గాన ఈ నూతన ముఖ్యమంత్రి యీ గోహత్యా నిషేధ బిల్లును చట్టంగా తయారుచేసి దేశంలో గోహత్యను తొలగించగలరని ఆశిస్తున్నాము. 1960 సంవత్సరం ఆరంభంలోనే ఆనందాన్ని కలిగించింది. ఇదే ఆనందం చివరివరకూ వుంటుందని ఆసిద్దామని శ్రీ అహింసా ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ గుజ్జారి సింహాచలం వ్రాస్తున్నారు.

హరిజనులకు పర్వదినం

గుంటూరు, జనవరి 11:—

గుంటూరుజిల్లా హరిజన సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మాదాసు నాగయ్య ఇలా వ్రాస్తున్నారు: "భారతదేశానికి స్వరాజ్యం వచ్చిన తరువాత బాపూజీ ఆశయాల ననుగుణంగా ఈ నాడు ఆంధ్రప్రదేశంలో ప్రప్రథమంగా హరిజనుడు ముఖ్యమంత్రి అయినాడు అంటే హరిజనులకు హరిజన క్రైస్తవ ప్రజానీకానికి గర్వకారణమేగాక, పర్వదినం. దీనికి ముఖ్యకారకులైన శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు యింకా యితర కాంగ్రెస్ నాయకులెంతో ప్రశంసనీయులు. వారియెడ హరిజన, హరిజన క్రైస్తవ ప్రజానీకం కృతజ్ఞతను, ధన్యవాదాలను హృదయపూర్వకంగా వెలిబుచ్చుచున్నారు. ఈ మార్గాన ఇండియాలో అన్ని రాష్ట్రాలు మార్గదర్శులు కాగలరని ఆశిస్తున్నాము. కుల, మత, పక్ష భేదం లేకుండా అన్నిపార్టీలవారు ఆంధ్ర అసెంబ్లీలో శ్రీ సంజీవయ్య ప్రభుత్వాన్ని, నాయకత్వాన్ని బలపరచి సర్వతోముఖమైన ఆంధ్రదేశ అభివృద్ధికి, హరిజనోద్ధరణకు సహకరిస్తారని వాంఛిస్తున్నాము."

శ్రీ సంజీవయ్య ఎన్నికపట్లహర్షం

మిడుదుటూరు, జనవరి 11—

ఆంధ్రుల అభిమాన నాయకుడు శ్రీ సంజీవరెడ్డి అఖిల భారత కాంగ్రెసు నాయకుడుగా ఏకగ్రీవంగా నెన్నుకొనబడి నందుకు ఆంధ్రులు గర్వపడు తుంటే, వారిస్థానే శ్రీ సంజీవయ్యని ముఖ్యమంత్రిగా ఎన్నుకోడానికి కాంగ్రెసు శాసన సభ్యులు నిశ్చయించు కొన్నందుకు మరింత సంతోషం చేకూరినది. ఆంధ్రులలో అనైక్యతకు స్థానం లేదని మరొక్కసారి రుజువైంది. మొదటి సారిగా హరిజనుని ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్న కీర్తి ఆంధ్రప్రదేశ్‌కే దక్కినది. నిరంతర నిస్వార్థ సేవాపరాయణుడు, సరసుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సంజీవయ్య గారి సారధ్యమును ఆంధ్రులకు కలుగజేసినందుకు కాంగ్రెస్ శాసనసభ్యులకు,నాయకులకు కృతజ్ఞతను శ్రీ ఎస్. అబ్దుల్ మునాఫ్, తెలియ చేస్తున్నారు.

రాజ్‌భోజ్ అభినందనలు

న్యూఢిల్లీ, జనవరి 11:—

భారతదేశంలో ప్రప్రథమ హరిజన ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్యను ఎన్నుకున్నందుకు భారతదళిత సేవకసంఘం అధ్యక్షుడు శ్రీ పి.ఎన్. రాజ్‌భోజ్ (ఎం. పి.) నేడు తన సంతోషం ప్రకటించారు.

శ్రీ రాజ్‌భోజ్ ఒక ప్రకటనచేస్తూ ఇలా అన్నారు: ఆంధ్రప్రదేశ్‌కు ఒక హరిజనుని ముఖ్యమంత్రిగా ఎన్నుకొనటం చాలా ప్రధానసంఘటన. పీడితజాతుల గురించి మహాత్మా గాంధీ కలలు దీనితో నిజం అవుతున్నాయి. సర్వ కుల విచక్షతలను రూపుమాపి సంపూర్ణసాంఘికసమానత్వాన్ని స్థాపించడానికి ఈ ఎన్నిక పూర్ణం కావాలి.

ట్రేడ్ యూనియన్ నాయకునిహర్షం

యూకమూరు, జనవరి 10:—

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ చావ్వవరపు సుబ్బారావు ఇలా వ్రాస్తున్నారు: "ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా శ్రీ డి. సంజీవయ్య గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కార్మికలోకం మిక్కిలి ఆనందం చెందుతున్నది. కార్మికశ్రేయోభిలాషి, పేద ప్రజానీకానికి సంజీవని వంటి, సంజీవయ్యగారు ముఖ్యమంత్రి కావటం మహాభాగ్యం. ఆంధ్ర ప్రజలకు మిక్కిలి హర్షదాయకమనుటలో అవంత అయినా సందేహంలేదు. ఇండియాకు ఒక హరిజనుడు అధ్యక్షుడు కావాలని పదే పదే, చెప్పిన మహాత్మాగాంధి నుడువులను, ఆంధ్రప్రజలు శ్రీ సంజీవయ్యను ముఖ్యమంత్రిగా ఎన్నుకొనుటలో శ్రీ గాంధి కలలను సార్థకం చేసినారని యావద్భారతదేశానికి రుజువు చేశారు. కార్మిక, యజమానుల మధ్య సామరస్యమే దేశాభివృద్ధికి పెట్టని కోటయను మహాత్ముని పలుకులను దృష్టినందుంచుకొని, పారిశ్రామిక శాంతిని కాపాడుతూ, తన యావచ్ఛక్తిని ఉపయోగించి, తన కర్తవ్య నిర్వహణలో, ఏ లోపం రాకుండా, భగవంతుడు నిత్యం శ్రీ సంజీవయ్యకు తగు శక్తిని ప్రసాదించి, కాపాడాలని కార్మికలోకం, ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నది. మన రాష్ట్రంలోని కార్మిక అండ దండలు పూర్తిగా మీకు కలవని, ఇ. ఎన్. టి. యు. సి. ఆంధ్రశాఖ తరపున మీకు పూర్తి హామీ యిస్తున్నాను.

బాపూజీకల నిజమైంది

బుచ్చిరెడ్డిపాలెం, జనవరి 11:—

భారతదేశంలో శతాబ్దాలుగా జరుగుతున్న వర్గ కుల విభేదాల పోటీలో అట్టడుగున నలిగిపోతున్న జాతివారికుద్ధరణయే తనచిరకాల వాంఛగా కలలుగన్న జాతిపిత మహాత్మా గాంధి పవిత్ర ఆశయంమేరకు, భారతజాతీయ కాంగ్రెసు ఆంధ్ర కాంగ్రెసు నాయకులు విశాల దృక్పథంతో భారతదేశంలో మొట్టమొదటిసారిగా హరిజన ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొనినందులకు ఆంధ్రప్రదేశ్‌లోని హరిజన, గిరిజన, తదితర వెనుకబడిన తరగతులవారు ఎంతో సంతోషం పొందుతున్నారు. తద్వారా భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని స్థాపించినందుకు తోడ్పడిన ప్రముఖులెల్లరును మరొకసారి అభినందించదగియున్నది. ఈ సందర్భంలో రాజకీయ, ఆర్థిక, సాంఘిక, విద్యా రంగాలలో వెనుకబడిన జాతులకు సంబంధించిన వారైన శ్రీ సంజీవయ్యను ముఖ్యమంత్రిగా వరించినందుకు మానెల్లూరుజిల్లా వెనుకబడిన తరగతుల సంఘం తరపున హృదయపూర్వక అభివందనాలు ప్రకటిస్తున్నామని, యువకులు ఉత్సాహవంతులు విద్యావంతులు అయిన వారు అఖిలాంధ్ర ప్రజానీకానికి గణనీయమైన సేవచేసి చరితార్థు లగుదురని ఆశిస్తున్నామని అధ్యక్షుడు శ్రీ మోర్ల యానాదయ్య వ్రాస్తున్నారు.

ఆంధ్రి ధన్యమైనది

కాకినాడ, జనవరి 11:—

సచ్ఛీలురు, సౌమ్యులు, సాహితీమూర్తులు అయిన శ్రీ దామోదరం సంజీవయ్యగారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి యగుటకు వెనుకంజ వేయక దోహదం గావించిన ఆంధ్ర ప్రదేశ్ అగ్ర నాయకుల న్యాయనిర్ణయమునకు హరిజన కళాకారులు తమ హర్షాన్ని వెలిబుచ్చుతున్నారు. పూజ్య బాపూజీ హరిజనాభ్యున్నతికి కనిన స్వప్నాలు వాస్తవ రూపం దాల్చిన పనుటకు నిది నాందీసూచక మనుటలో అతిశయోక్తి లేదు. అఖిల భారతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య నాయకులు ముందంజవేసి హరిజనునకు ముఖ్యమంత్రి పట్టం గట్టుట ద్వారా వినూతన చరిత్ర సృష్టించి గాంధేయసిద్ధాంతాన్ని అమలు పరచినందుకు యావద్భారత హరిజనులు ఆనందపరవశ మెట్లుండ గలరు? ఇట్టి న్యాయనిర్ణయము నకు అవకాశం గల్పించిన శ్రీయుతులు సంజీవ...

గ్రామసేవక బహుమతి

రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు

(మన విలేఖరి)

ఏలూరు, జనవరి 12:—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రస్థాయిని చక్కగా పనిచేసే గ్రామసేవకునకు కేంద్రప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట మొత్తం మేరకు రూ. 900 లను బహుమతిగా ఇచ్చుటకు అంగీకరించినట్లు జిల్లాకలెక్టర్లు అందరికి తెలియజేస్తూ ఉత్తర్వులను జారీచేసింది.

రాష్ట్రస్థాయిని ఇచ్చే యీ బహుమతి యీ క్రిందివిధంగా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించుకొంది. తన విధుల నిర్వహణలో గ్రామసేవకునికి ఉపయోగపడే వస్తువులను కొనడానికి రూ. 600 లు; ట్రెజరీ సేవింగ్సు సర్టిఫికెట్లు రూపకంగా రూ. 300 లు.

రెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజు, కాసు బ్రహ్మానందరెడ్డిగారు అభివందనీయులు. ఆంధ్రి ధన్యమైనది. కుల మత వర్గ విచక్షణా రహితమగు నిట్టివి యావద్భారతంలో జరుగగలవనుటకు అవకాశమున్నది. శ్రీ సంజీవయ్య పాలన మహాంధ్రం నోచుకొన్నందుకు హర్షింపదగ్గదని శ్రీయుతులు గంటి కామయ్య, జ్ఞానానందకవి గారలు వ్రాస్తున్నారు.

హరిజన, గిరిజనులఆనందం

ఏలూరు జనవరి 11:—

శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ నూతనవ ముఖ్యమంత్రిగా ఎన్నికైనందుకు పశ్చిమ గోదావరి జిల్లా హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల తరపున అభివందనములు తెలియ జేస్తున్నారు.

కాంగ్రెసు సేవకులు శ్రీ పోతాబత్తుల శివబ్రహ్మం, యస్. బాబు అప్పలరాజుగారు సభలో మాట్లాడారు.

మహాత్ముని ఆశయం ఫలించింది

బందరు, జనవరి 11—

తూర్పు కృష్ణాజిల్లా హరిజన సేవాసంఘ ఆర్గనైజరు శ్రీ అంకపల్లి వెంకట్రామయ్య ఇలా వ్రాస్తున్నార : ఆంధ్రప్రదేశ్‌కు శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారని చదివి చాల ఆనందించితిని. పూజ్యులు గాంధి మహాత్ములు భారతదేశానికి గవర్నరు జనరలుగాను, శ్రీ రాష్ట్రపతిగాను హరిజనుని చేస్తానన్న నం నేటికి ఫలించింది. ఇది గాంధిమహాత్ముడు యిచ్చిన ఆశీర్వాదం. గాంధి మహాత్ముడు చెప్పిన సూత్రమునకు విజయం ఈ వరకే భారత ప్రభుత్వం హరిజనులకు మరి 10 సంవత్సరాలవరకు ప్రత్యేక సౌకర్యాలన కలుగచేస్తూ చట్టం సవరణ చేసింది. ఆంధ్ర ల ముఖ్యమంత్రిగా ఒక హరిజన యువకుని చేసినందుకు నా హృదయపూర్వక ధన వాదాలు. నేడు ఆంధ్రప్రదేశ్‌లోవున్న 60 లక్షల హరిజనులు గాంధి మహాత్ముడు చూపించిన యీ రాజకీయ బాటగుర్తి ఆలోచించుటకు అవకాశం కలిగినది. ఆంధ్రపత్రిక అను శీర్షిక క్రింద ఆంధ్ర ప్రభ సంపాదకులు వ్రాసిన సంపాదకీయం చూచి ఎంతో మితిమీరిన ఆనందం పొందితిని. భారతదేశంలోవున్న అన్ని రాష్ట్రాల కన్న ముందుగా ఆంధ్రప్రదేశ్‌కు హరిజన డు ముఖ్యమంత్రిగా రావటం స్వర్గలోకంలో వున్న గాంధి మహాత్ముని ఆత్మ మహాత్ముని రూపంలో వచ్చి ఆశీర్వదించగలదని నేను ప్రార్థిస్తున్నాను.

వెనుకబడినజాతులకు వెలుగు

రేపల్లె, జనవరి 11—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేటివు పార్టీ శ్రీ సంజీవయ్యను ఎన్నుకోవటంవల్ల, ఆంధ్రప్రదేశ్‌లో జాతిపిత మహాత్మాగాంధీజీ ఆశయాలలో ఒకటయిన మహాశయాన్ని నెరవేర్చినందుకు, మాబోటి వెనుకబడిన జాతులకు వెలుగుబాటను కలుగచేసినందుకు కాంగ్రెసుమహాసంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రముఖులకు ప్రత్యేకాభివందనాలను ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దాలిపర్తి శేషయ్య వ్రాస్తున్నారు :

ఆంధ్రప్రదేశ్ ఆదర్శరాష్ట్రమైంది

పొన్నూరు, జనవరి 11:—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారికి అఖిలభారత కాంగ్రెసు మాజీసభ్యులు, ప్రసిద్ధ సంఘసేవకులు, హరిజన మాజీ సంపాదకులునగు ఉండ్రు సుబ్బారావు గారి అభినందన, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగా కాంగ్రెసు శాసనసభాసభ్యులచే ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినందులకు తమకు నాహృదయపూర్వక అభినందనలు. ఆంధ్రప్రదేశ్ యిట్టి ఎన్నిక చేయడం భారతదేశ వివిధరాష్ట్రాలకు ఆదర్శమైనది. కాంగ్రెసు శాసన సభ్యులేకాక ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అభినందనీయులు. తమకు శక్తిసామర్థ్యములనొసగి ఆయురారోగ్యాలివ్వాలని భగవంతుని ప్రార్థించుచున్నాను.

రాయలసీమ ఆదిమజాతుల సంఘాధ్యక్షుని అభినందన

గుంతకల్, జనవరి 11:—

ఆంధ్ర శాసనసభా నాయకత్వమును వహింపడానికి శ్రీ దామోదరం సంజీవయ్య గారిని యెన్నుకొన్నందుకు నాయకమణులు శతుంగడు అభినందనీయులు. విద్యాధికుడుగా మాత్రమే కాక, గుణాధిక్యత కూడ, కల వ్యక్తిగా గణన కెక్కినవారు శ్రీ సంజీవయ్య.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా వుండి, లేకుండి కూడ ఆయన హరిజన, గిరిజన (ఆదిమజాతులు) తదితర వెనుకబడిన జాతుల అభివృద్ధికి తోహద మెంతో కార్యములనెన్ని...

భారతదేశంలో ప్రజాస్వామ్యం

పాశ్చాత్యదేశాలకు దీటు కాగలదని బ్రిటన్‌మంత్రి భావం

మద్రాసు, జనవరి 11:—

బ్రిటన్ కామన్వెల్తు సంబంధాల మంత్రి శ్రీ సి. జె. యం. ఆల్‌పోర్టు నేడిక్కడ మాట్లాడుతూ 'పంచాయతీ ఉద్యమం'వల్ల భారతదేశం తన ప్రజాస్వామిక వ్యవస్థ యింకా పటిష్ఠం చేసుకొని పాశ్చాత్య దేశాల ప్రజాస్వామ్యంతో తులతూగగలదని అన్నారు.

ఇక్కడనుండి కలకత్తామీదుగా ఇంగ్లాండ్ వెళుతూ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ ఆల్‌పోర్టు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఆయన మద్రాసులో నాలుగు రోజులున్నారు.

వెళ్లబోయేముందు భారత సందర్శనంపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

ఇండియా దేశీయ, అంతర్జాతీయ రంగాల్లో ఎలా కృషిచేస్తున్నది చెప్పారు. "విశ్వాసం అనేది ఎంతో అవసరం. అవకాశాలు లేకపోతే పోవచ్చు. కాని ఎవరూ విశ్వాసం కోల్పోరాదు. అయినా భారతదేశం వ్యవసాయ రంగంలోనూ, పారిశ్రామిక రంగంలోనూ ఎంతో అభివృద్ధి సాధించింది. కామన్వెల్తు దేశాభివృద్ధి మిగిలిన కామన్వెల్తుకు కూడ ముఖ్యం. ఇండియా సాధించిన అభివృద్ధి మాకు గర్వకారణంగా వున్నది. ఇంగ్లండ్, ఇండియాల మధ్య సిద్ధాంతాలలో భేదం వుండవచ్చు. కాని ఒకరి సమస్యలను మరొకరు సుహృద్భావంతో పరిశీలింపవచ్చు", అని శ్రీ ఆల్‌పోర్టు అన్నారు.

సభలు—సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా చేనేతకాంగ్రెస్ కార్యవర్గ, కార్యకర్తల సంయుక్త సమావేశం 17 వ మధ్యాహ్నం 2 గంటలకు భీమవరం వర్తకసంఘ భవనంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ సమతం పిరకోటయ్య వ్రాస్తున్నారు.

మాపురూ వచ్చిన శ్రద్ధ, అభిమానము మిక్కిలి ప్రశంసాపాత్రము. ఇంతకాలంగా వారితో మాకు యేర్పడిన పరిచయమును పురస్కరించుకొని పేద ఆదిమజాతులవారిపట్ల వారు కనబరచిన వాత్సల్యతను తలపునకుతెచ్చికొన్నపుడు, వారిసేవానిరతిని యెంతని కొనియాడగలమా యని మా కనిపిస్తూవుంటుంది.

త్రిలింగదేశమున మా ఆరుంధతీ తనయుడు యింకొక్క పదికాలములు పాటు అంబేద్కరంతటివానుడుగా గణుతికెక్కి, కీర్తికాంతను చేపట్టి విలసిల్లగలడుల కా పరమేశ్వరుని ప్రార్థించుచున్నామని రాయలసీమ ఆదిమజాతుల సంఘాధ్యక్షుడు శ్రీ ఇ. గంగప్ప తెలియజేస్తున్నారు.

చరిత్రాత్మకమైన సంఘటన

హైదరాబాద్, జనవరి 11:—

గుంటూరుజిల్లా వ్యవసాయ కూలీ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా శ్రీ దామోదరం సంజీవయ్యనుఏకగ్రీవంగా ఎన్నుకోవటం ఎంతోసంతోషకరం. ఇది ఆంధ్రప్రదేశ్‌కాంగ్రెస్‌కే కాదు, అఖిలభారత కాంగ్రెస్ సాధించిన మహత్తర విజయం. ఒక్క ఆంధ్ర ప్రజలకేకాక మొత్తం దేశంలోని సర్వప్రజానీకానికే ఇది ఆనందదాయకమైన విషయం. భారతదేశానికి ఒక హరిజనుడు నాయకుడు కావాలని గాంధీజీ కలలు కన్నారు. ఇప్పుడు మొత్తం దేశంలో పెద్ద రాష్ట్రంగా ఉన్న సువిశాలఆంధ్రావనికి అధిపతిగా శ్రీ సంజీవయ్య ఎన్నిక అయినారు. ఇది కాంగ్రెస్ చరిత్రలోనేకాదు, దేశచరిత్రలో ఒక చరిత్రాత్మక విషయం. ఒకానొక సామాన్య కుటుంబంలో జన్మించిన వ్యక్తి రాష్ట్రానికి అధిపతికావడం, దేశచరిత్రలోనూ, గాంధీజీ ఆదర్శాలను అనుసరించి ఒక హరిజనుడు పార్టీనాయకుడు కావడం కాంగ్రెస్‌చరిత్రలోనూ ఒక ప్రధానమైన మార్పు. ఇది ప్రజాస్వామ్యానికే విజయం.భారత రాజ్యాంగానికే విజయం. అనేకమంది మేధావులు ఇదివరలో కాంగ్రెస్‌సంస్థయొక్క అధినేతలుగా వుండి మొత్తందేశాన్ని నడిపించినపుడుకూడ జరగని ఇట్టి మహత్కార్యం, ఈనాడు సాధించగలిగినందుకు అఖిలభారత కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజు గార్లను యీ విషయంలో ఎంతగానో కొనియాడుతూ వీరియొక్క కార్యక్రమాన్ని సంపూర్ణంగా సహకరించినటువంటి శాసనసభ్యులందరికీ మాజిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెస్ సంఘం తరపున కృతజ్ఞత తెలుపుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ నూతనచరిత్ర సృష్టించింది

కర్నూలు, జనవరి 10:—

ఆంధ్రప్రదేశ్ శాసన సభా నాయకునిగా శ్రీ డి. సంజీవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందులకు కాంగ్రెసు శాసన సభ్యులను అభినందిస్తూ హర్షిస్తూ జిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. సి. శేషాద్రి ఇలా వ్రాస్తున్నారు.

"ఆంధ్రప్రదేశ్ తిరిగి భారతదేశంలో నూతన చరిత్రను సృష్టించగలిగినది. హరిజనుడు యువకుడైన శ్రీ సంజీవయ్యను నాయకునిగా వరించినందులకు ఆదర్శరాష్ట్రంగా అవతరించింది. ఇందుకు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వాన నడచిన, నాయకులు శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, కాసు బ్రహ్మానందరెడ్డి, కె. వి. రంగారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి అభినందనీయులు.

ఈ విషయంలో తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో భేదాభిప్రాయాలు శాసనసభ్యులలో కలుగజేసి, లాభాలు పడాలనే వ్యక్తులకు ఈ ఎన్నిక చికాకు కలుగజేసి ఉంయుంది. మరొక ముఖ్యవిషయం మేమంటే యువకుడు, హరిజనుడు, మంచివాడు శ్రీ డి. సంజీవయ్య ముఖ్యమంత్రి కావడం సముచితమని ప్రకటించడంతో తృప్తిపడక, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలంతా సంపూర్ణ సహకార మిచ్చి రాష్ట్ర పురోభివృద్ధికి తోడ్పాటాలి. అప్పుడే భారతదేశంలో మన ఎన్నిక చరిత్రాత్మకంగా వుంటుంది. అందులో ముఖ్యంగా కర్నూలు జిల్లా ప్రజలకు మరింత బాధ్యత, ఉత్సాహం వుండాలి."

చేమగ్గాలు పనిచేస్తున్నంతవరకూ వస్త్రాల కొరత రాదు

మిల్లులప్రచారాన్ని శ్రీ ప్రగడ కోటయ్య ఖండన

(మన విలేఖరి) విజయవాడ, జనవరి 11 :—

దేశంలో వస్త్ర కొరత యేర్పడగలదన్న ప్రచారం మిల్లులు స్వప్రయోజనంకొరకు సాగిస్తున్న దేతప్ప, లక్షలకొలది చేమగ్గాలు దేశమంతటా పరచుకొని, పనిచేస్తున్నంతకాలం అట్టిప్రమాదం దేశానికి సంభవించ దంటూ చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు తెలియజేశారు.

దేశానికి దేశంలో బట్టలకొరత యేర్పడిన గత యుద్ధపురోజులలో మిల్లులు విశేషంగా పనిచేస్తున్నప్పటికీ ప్రజలు బట్టలకొరకు యిబ్బందిపడటం జరిగిందేతప్ప, చేమగ్గాలు విశేషంగావున్న మద్రాసు, ఆంధ్రప్రాంతాలలో మిల్లుబట్టల సరఫరా అంతగా లేకపోయిన ప్పుడుకూడా ప్రజలు బట్టలకొరకు యిబ్బంది పడలేదు. ప్రజల ప్రధాన అవసరాలకు సంబంధించిన వస్తువుల ఉత్పత్తి కేంద్రీకరించబడినప్పుడు, పెట్టుబడిదారుల తమ స్వప్రయోజనం కొరకు ప్రజలను ప్రభుత్వాన్ని యిబ్బంది పెట్టడం సహజమైన పరిణామం. ఇట్టి అనుభవాన్ని గతయుద్ధకాలంలో మనం చవిచూచాము. నిన్న, మొన్నటివరకు దేశావసరాలకు మించి బట్టలఉత్పత్తి సాగిందని, తలసరి సాలు వినియోగం పెరగలేదని, విదేశాలకు యెగుమతులు అనుకున్నంతగా సాగడంలేదని, వస్త్రాల విడుదలకు సదుపాయం కలిగించనియెడల, మిల్లులు మూతపడే ప్రమాదం వుందని ప్రభుత్వాన్ని భయపెట్టి, యక్సయిజ్‌డ్యూటీ 25 కోట్ల రూపాయల మేరకు తగ్గింపు పొందిమిల్లులు విశేషంగా లాభం పొందాయి. ఇంతలోనే దేశానికి కావలసిన బట్టలు లేవని చాటి, కృత్రిమపు కొరతను సృష్టించి, అక్రమలాభాలను పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నంలోని భాగమే నేటి నూలుధరపెరుగుదల. ఈవిధంగా చేనేతపరిశ్రమ నడుంవిరుగకొట్టి, తమబట్టలధరలను విశేషంగా పెంచుకుని, మితిమీరిన లాభాలు సంపాదించాలన్న దృష్టి తప్ప మిల్లులకు యితరం కనిపించడంలేదు. ప్రభుత్వం ఈ మాటలకు లొంగుతుం దని అనుకోవడం లేదు.

అమ్మనబ్రోలు సమితి స్థాయీ సంఘాలు

అమ్మనబ్రోలు, జనవరి 9:—

అమ్మనబ్రోలు పంచాయతీ సమితి కార్యాలయంలో సమితి అధ్యక్షుడు శ్రీ వోగూరి వీరయ్య అధ్యక్షతన సమావేశమై ఈ క్రిందివారిని ఆయాస్థాయీ సంఘాలకు సభ్యులుగా ఎన్నుకున్నారు.

వ్యవసాయము, పశుపోషణ: శ్రీ పిన్నక రామకృష్ణయ్య, పాటిబండ్ల సుబ్బారాయుడు, రమణమ్మ, శ్రీ జాగర్లమూడి వెంకటసుబ్బయ్య గూడూరు వెంకయ్య, చోడవరపు శ్రీరాములు, కాండ్రగుంట అబ్బయ్య, ముప్పా వెంకటేశ్వర్లు గారలు.

విద్య, సాంఘికవిద్య: శ్రీమతి జట్ల అక్కమ్మ, కర్నం వెంకటాద్రి, తుమ్మల శింగారెడ్డి, తాళ్ళూరి లక్ష్మీకోటయ్య, గుంపుల చినకోటయ్య మారెళ్ల వెంకటేశ్వర్లు గారలు.

రహదార్లు: యార్లగడ్డ నాగేశ్వరరావు, సోలవరపు వెంకటేశ్వర్లు, చుంచు సుబ్బయ్య, జాగర్లమూడి రామయ్య, చుండూరు రామకోటయ్య, వసంతవెంకటేశ్వర్లుగారలు.

ఆర్థికం, పన్నులు: బెజవాడ సుబ్బారాయుడు, చేబ్రోలు సుబ్బారావుగారు శ్రీ గోరంట్ల పెద వీరయ్య, సూరనగుంట శింగయ్యగారు, రావినేని పులపతిరావు, బెజవాడ వెంకట్రావుగారలు.

పెదవేగి ఎన్.సి.సి. శిబిరం

ఏలూరు, జనవరి 12—

ఏలూరుకు 7 మైళ్లదూరంలో ఉన్న పెదవేగి విమాన ఆశ్రమంలో, క్యాంపు కమెన్‌డెంటు, మేజర్ సి. ఇ. కార్‌ఫీల్డ్‌గారి పర్యవేక్షణ క్రింద జరుగుతున్న రెండవ జోనల్ వార్షిక యన్. సి. సి. శిక్షణ శిబిరానికి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ దిల్‌సుఖ్‌రాం ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. క్యాపటన్ యన్. శ్రీమన్నారాయణన్ యన్. సి. సి. గారి ఆధిపత్య క్రింద జరిగిన యన్. సి. సి. ఆ కవాతులో అర్పించిన సైనిక వందనాన్ని జిల్లా కలెక్టరు స్వీకరించారు. సమావేశానికి వచ్చిన పెద్దలకు మేజర్ సి. ఇ. కార్‌ఫీల్డ్‌గారు స్వాగతమిచ్చారు. శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ కలెక్టరు యువకులంతా చక్కని క్రమశిక్షణను అలవరచుకొని భారతదేశ భావి ఆర్థిక, సాంఘిక జీవితాన్ని సరిదిద్దడానికి పాటుపడాలని అంటూ సైనిక విన్యాసాల ప్రదర్శనలో గనబరచిన క్రమశిక్షణ పదవిన్యాసాల ప్రావీణ్యమును కొనియాడి, చక్కటి శిక్షణనిచ్చిన ఆఫీసర్లను అభినందిస్తూ తమహర్షాన్ని వ్యక్తపరచారు. క్యాప్టన్ యన్. శ్రీమన్నారాయణన్ వందనసమర్పణ గావించారు.

శిక్షణకాలపరిమితి 14 రోజులవియు, ఆర్మీవింగు క్యాడెట్లు తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలనుంచి మొత్తం 26 ఆఫీసర్లు, 800 ల మంది సీనియర్ డివిజన్ బాలికలు, బాలురు యీ శిబిరంలో పాల్గొంటున్నారని యీ తెలియవచ్చింది.

ఏలూరు పురపాలకసంఘ సమావేశం

ఏలూరు, జనవరి 12—

ఏలూరు పురపాలక సంఘ అత్యవసర సమావేశం ఛైర్మన్ శ్రీ దామరాజు వెంకట్రావు అధ్యక్షతక్రింద ఇటీవల జరిగింది. మాజీ గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలచారిగారు, ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డి. మునికన్నయ్యగారు త్వరలో ఏలూరు పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంలో వారికి సౌరసన్మానాలు చేయుటకు నిశ్చయిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

బ్యాంక్ సిబ్బంది సమావేశం

వరంగల్, జనవరి 7:—

స్థానిక బ్యాంక్ సిబ్బంది ఫెడరేషన్ స్టేట్ బ్యాంక్ భవనంలో క్రిందటి రాత్రి శ్రీ బి. హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షతను సమావేశమయింది. దేశంలోని బ్యాంక్ సిబ్బంది జీవన ప్రమాణాన్ని తెలుసు కునేందుకు ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ రాజబహదూర్‌గౌర్ సూచించారు. రెండవ వేతన నిర్ణాయక సంఘ నివేదికను శ్రీ గౌర్ విమర్శించారు. అంతకు ముందు శ్రీ వి. భాస్కరరావు స్వాగతం చెప్పారు. శ్రీ కృష్ణమూర్తి సభికులకు కృతజ్ఞత తెలిపారు.

ఆదోని సమితి స్థాయీసంఘాలు

ఆదవాని, జనవరి 10:—

ఆదవాని పంచాయితీ సమితి సభ్యులు 8 న సమావేశమై అయిదు స్థాయీ సంఘాలకు ఈ క్రింది వారిని యేకగ్రీవంగా యెన్నుకున్నారు. సమావేశానికి పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ టి. వసంతగుప్త అధ్యక్షత వహించారు. ఆదోని సమితి అధ్యక్ష పదవికి తీవ్రంగా పోటీ జరిగినను పుభయపక్షాలవారు రాజీ అయినందున సభ్యుల యెన్నిక యేకగ్రీవంగా జరిగింది.

(1) వ్యవసాయం, పశుసంపద, నీటివసర్లు: హెచ్. రామమూర్తి ఆచార్లు, బసిరెడ్డి, లక్ష్మిరెడ్డి, లక్ష్మయ్య, సభ్యులు కానివారినుండి కేళప్ప, భీమనగౌడుగారలు.

(2) సహకారం, ప్రొహిబిషను, రూరల్ హౌసింగు: శంకరగౌడు, మహదేవప్ప, గొల్ల బసప్ప, నాగభూషణరెడ్డి, సభ్యులు కావివారిలో నుండి: వెంకయ్యసెట్టి, హనుమంతరెడ్డిగారలు.

(3) విద్య, మెడికల్, హెల్తు, శానిటేషన్: ఎస్. విఠ్ఠలరావు, నీలకంటరెడ్డి, ముప్పారెడ్డి, చిరంజీవగౌడు,సభ్యులు కానివారిలో: శ్రీమతి రామ రామలింగమ్మ, శ్రీ తిరుమూర్తిగారలు.

(4) కమ్యూనికేషన్స్: చిన్న లక్ష్మయ్య, ఈరణ వెంకటరెడ్డి, శివరామరెడ్డి, సభ్యులు కానివారిలో నుండి: వరసంగప్ప, ఫాలాక్ష రెడ్డిగారలు.

(5) ఆర్థిక: అంజనేయులు, విరూపాక్ష రెడ్డి, లులో పెట్ట ప్రణాళికలను సభ్యులకు వివరుపరిచారు.

స్టేపిల్ శాలువ

రు. 8/—

పీచు ఇష్కృవైన రంగులో 100" X 50" సైజు స్టేపిల్ శాలువ రు. 6/—లకే పంపించుకొనండి. పోస్టేజి,ప్యాకింగు రు. 1—50 అదనము. 2 శాలువలు ఒకేసారి కొంటే పోస్టేజి ఉచితం.

HIND SHAWL HOUSE, 4093, Urdu Bazar, Delhi.

నెల్లూరు, కడప, చిత్తూరు, బెంగుళూరు, మద్రాసు పిలుపు.

మీవ్యాధులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ, వైద్యవాచస్పతిని



దిగువచోట్ల సంప్రదించండి.

1. నెల్లూరు : ప్రతి నెల 14 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 1 గం. వరకు) అజంతా హోటల్, ట్రంక్‌రోడ్డు, ఫోన్ : 100.
2. కడప : ప్రతి నెల 14 వ తేదీ (సా. 5 గం.నుండి రా. 7—30 గం.వరకు) 15వ తేదీ(ఉ. 7—30గం. నుండి మ. 12 గం. వరకు) ట్రావెలర్సు బంగళా, రైల్వేస్టేషన్ రోడ్డు, ఫోన్ : 72.
3. చిత్తూరు : ప్రతి నెల 15 వ తేదీ (సా. 4 గం. నుండి సా. 6—30 గం. వరకు) ఓరియంటల్ లాడ్జి, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, బస్ స్టాండ్ ఎదురుగా.
4. బెంగుళూరు : ప్రతి నెల 16 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు) మరియు 27 వ తేదీ (మ. 3 గం. నుండి రా. 7—30 గం. వరకు) 28 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు) మద్రాసు వుడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి టాంకు రోడ్డు, ఫోన్ : 2161.
5. మద్రాసు : ప్రతి నెల 28 వ తేదీ (సా. 5 గం. నుండి రా. 7—30 గం. వరకు) 29 వ తేదీ (ఉ. 7—30 గం. నుండి మ. 12—30 గం. వరకు, మరియు సా. 4 గం. నుండి రా. 7—30 గం. వరకు) వుడ్‌లాండ్సు హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్ రోడ్డు, మైలాపూర్, ఫోన్ : 86461.

వీరు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

పై షెడ్యూలు గమనించి, ఈ దిగువ జబ్బులకు ఆరితేరిన వీరి సలహా పొందండి.

గుండె జబ్బు, నరముల బలహీనత, జీర్ణ...

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యము గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష, శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, వ్యాపారములు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, ...సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మానవారిగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము శాంతులు చేయుటకు కూడా తెలుపగలము. వివరములు మా పూర్తి పైన పంపబడును. మేము పంపిన లోగిట్లా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothi (AM18,) Jullundur City

మా ఖాతాదారులకు, అభిమానులకు సంక్రాంతి అభినందనలు

మా ఖాతాదారులకు, అభిమానులకు సంక్రాంతిశుభాకాంక్షలు

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

— సంపూర్ణ దక్షిణదేశ యాత్ర —

26-1-60 తేదీన తిరుపతినుండి యాత్ర ప్రారంభించబడును. 4-2-60 రథసప్తమి పర్వదినమందు, రామేశ్వరంలో బంగారు పల్లకి, వెండి వృషభవాహన మహోత్సవము చూచి తరించుట కొరకై ఈ యాత్ర ఏర్పాటు చేయబడినది.

50 క్షేత్రములు రు. 125/— లు అన్ని ఖర్చులతోసహా

వివరములకు: కె. యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి — చిత్తూరుజిల్లా.

మత హక్కుల పట్ల విచక్షణ

సమితి ఉపసంఘ ప్రధాన చర్చనీయాంశం

న్యూయార్కు, జనవరి 12—

అల్పసంఖ్యాకుల పట్ల విచక్షణను ఆపడానికి, జాతి సంరక్షణకు కృషిచేసే సమితి ఉపసంఘ సమావేశం నిన్న నిక్కడ ప్రారంభమయింది. మత హక్కులు, ఆచరణ విషయంలో పాటిస్తున్న విచక్షణ విషయమై ప్రాథమిక పరిశీలన జరిపినమీదట డాక్టర్ కృష్ణస్వామి తయారుచేసిన నివేదిక ఈ ఉపసంఘ సమావేశపు చర్చనీయాంశాలలో ముఖ్యమైనది.

యూరపు, యునైటెడ్ స్టేట్సులలో యూదు విద్వేష సంఘటనలు చెలరేగడం దృష్ట్యా ఈ చర్చపట్ల విశేష శ్రద్ధ వహించడం జరుగుతుందనుకుంటున్నారు.

ఇజ్రాయిల్ ప్రతినిధి వర్గము, ప్రపంచ యూదు కాంగ్రెసు, మానవ హక్కుల కోసం పాటుపడే అంతర్జాతీయ సంఘమూ విజ్ఞప్తి చేయగా ఈ ఉపసంఘం సుదీర్ఘ చర్చకుపూనుకున్నది.

డాక్టర్ కృష్ణస్వామి ఉపసంఘ ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

తూర్పు పాకిస్తాన్ నిర్వాసితులు

లక్నో, జనవరి 12:—

తూర్పుపాకిస్తాన్‌కు చెందిన మరొక 5 వేల నిర్వాసిత కుటుంబాలకు ఉత్తరప్రదేశ్‌లో పునరావాస సౌకర్యాలు కల్పించగలరని తెలుస్తున్నది.

తూర్పుపాకిస్తాన్‌కు చెందిన వెయ్యి నిర్వాసిత కుటుంబాలకు నైనిటాల్ ప్రాంతంలో ఉత్తరప్రదేశ్ ఇదివరకే పునరావాససౌకర్యాలు ఏర్పాటు చేసింది.

పరిషత్తుల, సమితుల మధ్యంతర బడ్జెట్టులు

తిరుపతి, జనవరి 12—

1959—60 సంవత్సరానికి మధ్యంతరపు బడ్జెట్టును తయారుచేసి సమితుల మంజూరు లభించగానే, జిల్లాపరిషత్తులకు జనవరి 25 నాటికి అందజేయవలసిందిగా బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లకు ఉత్తరువులు వచ్చాయి. వాటిని జిల్లా పరిషత్తులు ఆమోదించి ఫిబ్రవరి 10 లోగా, ఆయా సమితులకు తిరిగి పంపాలి.

1959—60 సంవత్సర మధ్యంతర బడ్జెట్టులను జిల్లాపరిషత్తుల కార్యదర్శులు తయారుచేసి, పరిషత్తుల మంజూరులను పొంది,

ముంకెపోగా దీర్ఘ ముందేగ డిప్పుడే ముందుగా వారుఖే ముద్దుల్లో సాస్తాము..."

లకూ, అక్కౌంటెంట్లకూ, కార్యదర్శులకూ అందజేశారు.

సైకిళ్ల దొంగతనం

ఒకని అరెస్టు

పాలకొల్లు, జనవరి 11:—

సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ శిరిగినీడి నాగేశ్వరరావుగారి సిబ్బందితో వెళ్ళి శృంగవృక్షంలో ఉంటున్న ...నాం రామారావు అను నతని అరెస్టు చేశారు.

అతను కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలలో తిరుగుతూ కొన్ని సైకిళ్ళు అపహరించాడనే ఆరోపణపై ఇలా అరెస్టుచేసినట్లు చెపుతున్నారు. పోలీసులుకొన్నిసైకిళ్ళు వశపరుచుకున్నారుకూడా చెబుతున్నారు.

కేసు దర్యాప్తు జరుగుతున్నది. (ప. ప్ర.)

పాండురంగాచారి అరెస్టు

హైదరాబాద్,జనవరి 12:

పాతనేరస్తుడైన యస్. కె. వి. పాండురంగాచారికి (21 వయస్సు) ఆదివారం నాంపల్లె రైల్వేస్టేషనులో రైల్వేపోలీసులు అరెస్టు చేశారు. అతని వైఖరిని అనుమానించి, పోలీసులు అరెస్టు చేశారు. రైల్వేస్పెషల్ మేజిస్ట్రేటుకోర్టులో హాజరుపరిచి రిమాండులో ఉంచారు. విచారణ జరిపారు.

చదువుమాని పాండురంగాచారి దొంగతనానికి దిగాడనీ,దొంగతనం అలవాటయిందనీ విచారణలో బయటపడింది.

బెంగుళూరుకు ఆంధ్రమంత్రుల పయనం

మద్రాసు, జనవరి 12:—

భారత ప్రభుత్వం రేడియో, సమాచారశాఖా మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ ఢిల్లీనుంచి విమానంలో నేటిసాయంకాలం ఇక్కడికి వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ కె. వి. రంగారెడ్డిగార్లు నేటి సాయంకాలం హైదరాబాద్‌నుంచి ఇక్కడికి వచ్చి తిరుపతి వెళ్లారు. వారు అక్కడినుంచి బెంగుళూరువెళ్లి భారత జాతీయ కాంగ్రెసు 65 వ మహాసభలో పాల్గొంటారు.

హైదరాబాద్, జనవరి 11:—

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా సికిందరాబాద్ సాంఘిక విద్యా కేంద్రం తెలుగు పద్యాలు, కథ, నాటకాలు, వ్యాసరచన, హరిభజన, బుర్రకథలలో పోటీలు నిర్వహించి కవిసమ్మేళనాన్ని ఏర్పాటుచేస్తుంది.

ఈ పోటీలు కళాశాలల, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మాత్రమే పరిమితం చేయబడ్డాయి.

కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

ఈ సమయంలో, ఉత్పత్తిని, జాతీయైక్యతనూ భంగపరిచే ఏ చర్యయైనా ప్రమాదభూయిష్టమవుతుంది.

"సహకారం దాని వివిధరూపాలలోనూ ఇవ్వి కమ్మేవిధంగా... రైతులుకోరినచోట ఆచరణసాధ్యమైనచోట సహకార వ్యవసాయ విధానం అమలు చేయాలి. సమాజవికాస కేంద్రాల కృషిని పటిష్టంగా సాగించాలి.

"వ్యావసాయిక, పారిశ్రామిక, కార్మికుల సంక్షేమానికి తగు చర్యలు తీసుకోవాలి. ఇందువల్ల కార్మికులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, ఉత్పత్తివేగాన్ని అధికం చేయటానికి ఉత్సహిస్తారు. సమ్మెల రూపేణా ఉత్పత్తి దెబ్బతినటం దేశానికి అరిష్టదాయకం."

పురోభివృద్ధి సాధనకై భారత ప్రజలందరూ తమ "అపార శక్తి యుక్తులను" వినియోగించగలరనే ఆశాభావాన్ని తీర్మానం వ్యక్తపరిచింది.

పారిశ్రామిక రంగంలోనూ, వ్యావసాయిక రంగంలోనూ సాధించబడిన అభివృద్ధిని స్థూలంగా ప్రస్తావిస్తూ, అభివృద్ధి త్వరితగతిని జరగాలని తీర్మానం కోరింది.

భారత గ్రామీణ ప్రాంతాలలోని అశేష ప్రజా సమూహం "ఉత్పత్తి శక్తి" సద్వినియోగం చేయబడాలనీ, ఇది రైతుల ఐచ్ఛిక కృషిద్వారా సాధింపబడాలనీ తీర్మానం విజ్ఞప్తి చేసింది. వ్యావసాయిక పద్ధతులను ఆధునికీకరణ చేయటం అవసరం అని కూడా తీర్మానం తెలియపర్చింది.

తీర్మానంలో ఇంకా క్రింది వివరాలు కలవు:

"గత సంవత్సరాలలోని ఒత్తిడులను తట్టుకొని, దేశ ఆర్థిక రంగంలో సాధింపబడిన అభివృద్ధిని కాంగ్రెసు ప్రశంసిస్తున్నది. ఈ అభివృద్ధి వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో సాధింపబడి, భవిష్యత్ పురోభివృద్ధికి దృఢమైన ప్రాతిపదిక అయింది. కాంగ్రెసు సంస్థ, ప్రజా శిక్షా సంఘాలు నిర్దేశించిన ప్రణాళికలను, కార్యక్రమాలను ప్రభుత్వం అమలు పర్చటం ద్వారా వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో కల్గిన గణనీయమైన అభివృద్ధి ప్రశంసల నందకొనటమేకాక, ఆ విధానాలు సమర్థనీయమైనవని కూడా బుజువు చేసుకున్నాయి. అయినా, బృహత్తర సమస్యల దృష్ట్యానూ, దేశంలో త్వరితగతిని పెరుగుతున్న జనాభా దృష్ట్యానూ, సాధింపబడిన అభివృద్ధి వేగం తగినంతగా లేదు.

"సుదృఢ ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికి అభివృద్ధి వేగం హెచ్చుచేయటం అవసరం. నిర్దేశింపబడిన ప్రణాళికల అమలు సంపూర్ణంగా జరుగలేదని విమర్శలు చేయడం జరిగింది. ప్రణాళికలు, కార్యక్రమాలూ, వాటి ఆచరణలోనూ వ్యత్యాసం కనుపిస్తుంది. కార్యక్రమాలు, ప్రణాళికల అమలులో జాప్యం లేకుండా చేయటానికి, పరిపాలనా యంత్రాంగంలో అన్ని స్థాయిలలోనూ చిత్తశుద్ధి, కార్యదీక్ష అవ...

ఆనాడు ... అర్పించుకుని ... చెప్పారు. అందుకే అక్కడివారు "నల్లంగ సంకు ... శ్రీంచేవారో పూహించుకొనుడు. అక్కడవుండు మించరాదన్న ప్రభువునిబంధన ... కామవారు ...

కాలేకపోతోంది. ఈ పూర్వాలు, పద్ధతులను త్వరితగతిని మార్పు చెందే ఆర్థిక వ్యవస్థ కనుగుణంగా మార్పు చేయబడాలి."

స్థూలంగా నిర్దేశింపబడిన ప్రణాళికలు, కార్యక్రమాలకు అప్పుడప్పుడు వివరణ, ప్రచారం అవసరం తప్పు. అవి సవ్యమైనవనీ, వాటి అమలు విషయంలో శ్రద్ధ, అవసరమైనచోట్ల పరిపాలనా సంబంధమైన మార్పులు అవసరం అనీ తీర్మానం పేర్కొంది. ఆర్థిక, సాంఘిక రంగాలలో బృహత్తరమైన మార్పులు అవసరమైన సమాజంలో, పరిపాలనా వ్యవస్థ పరిమాణం కూడా సహజంగా పెరగాలి అనీ, ఈ అభివృద్ధి విపరీతంగా జరిగినట్లయితే కార్యక్రమాల అమలు కుంటుపడుతుందనీ ప్రజలనుండి దూరమైపోయి వారి అవసరాలను గుర్తించటం అసాధ్యమైపోతుందనీ, ప్రతి రంగంలోనూ ప్రజల మధ్య, అధికారుల మధ్య సన్నిహిత సంబంధాలు వుండటం అత్యంతావశ్యకమనీ తీర్మానం స్పష్టీకరించింది.

స్వయంపోషకమైన, స్వయం సమృద్ధమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకొనటం భారత దేశ లక్ష్యం అనీ, ఆ లక్ష్య సాధనవలననే దేశం శ్రేయోరాజ్యంగా, సామ్యవాద సరళి సమాజంగా రూపొందగలదని తీర్మానం తెలియ జేసింది.

విపరీతంగా పెరుగుతున్న జనాభా దృష్ట్యా ప్రజల నిత్యావసరాల సరఫరా దృష్ట్యే మాత్రమే కాక, భవిష్యదభివృద్ధి నిమిత్తమై సంపదను సంతరించుకొనడానికి కూడా ఆర్థికాభివృద్ధి వేగం ద్విగుణీకృతం చేయబడాలని తీర్మానం పేర్కొంది.

ప్రతి ఎకరం యొక్క ఉత్పత్తిని పెంచటానికి, రైతుల సహకారంతో కృషిచేయాలనీ, అధికోత్పత్తి ద్వారా వచ్చే లాభాలను రైతులకు వివరించి, వారిని ప్రణాళికా కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేస్తూ రైతుల సహకారాన్ని పొందాలనీ తీర్మానం వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే అధికారులు, రైతులతో సన్నిహిత సంబంధాలను కలిగించుకొని వారి కష్టాలను, సమస్యలను అర్థంచేసుకోవడానికి ప్రయత్నించాలనీ, ఈ విషయంలో గ్రామసేవకులు ప్రత్యేకమైన కృషి చేయాలనీ తీర్మానం తెలియజేసింది.

విశాలమైన పారిశ్రామికాభివృద్ధి, భారీ పరిశ్రమలను స్థాపించటం మీదనే ఆధారపడివున్నదనీ, తృతీయ ప్రణాళికా కాలంలో భారీ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలనీ, అదే సమయంలో నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తికి చిన్న తరహా పరిశ్రమలకూ గ్రామీణ పరిశ్రమలకూ ప్రోత్సాహం ఇవ్వాలనీ తీర్మానం స్పష్టపరిచింది. చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధిచేయడంవలన,నిరుద్యోగులకు ఉద్యోగవసతులు కల్పించబడతాయనీ, ప్రత్యేక కార్యక్రమాల ద్వారా దేశంలోని అపార జనశక్తి వినియోగానికి కృషి జరుగాలనీ తీర్మానం పేర్కొంది.

అలహాబాద్, జనవరి 13:

గంగా, యమునా, సరస్వతీ సంగమంవద్ద అర్ధకుంభమేళా ప్రారంభదినమైన నేడు మాసపూర్ణిమ సందర్భంగా దాదాపు లక్షమంది యాత్రికులు త్రివేణీ సంగమంలో స్నానం చేశారు.

గవర్నరు శ్రీ సాచార్ తో నూతన మంత్రివర్గం.



కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నిక అయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సదాశివనగర్‌కు ఊరేగుతూ వెళుతున్నప్పటి దృశ్యం



సోమవారం సాయంత్రం జరిగిన పౌరసన్మానసభలో శ్రీ సంజీవరెడ్డిగారికి బెంగుళూరు మేయరు శ్రీ ఎన్. నారాయణచెట్టి స్వాగతపత్రంతో కూడిన రజతపేటికను సమర్పించినప్పటి ఫొటో

కీ. శే. కె.టి. బాష్యం సేవకు జోహార్లు

స్మృతి చిహ్నానికి నామకరణంచేస్తూ శ్రీ సంజీవరెడ్డి ప్రశంస

సదాశివనగర్, జనవరి 12:—

మైసూరు కాంగ్రెసు ప్రముఖ నాయకులలో ఒకరైన కీ. శే. శ్రీ కె. టి. భాష్యం దేశానికిచేసిన సేవకు, కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన శ్రీ నీలం సంజీవరెడ్డి జోహారు లర్పించారు.

సదాశివనగర్‌లోని పశ్చిమ ప్రాంగణంలో నెలకొల్పబడిన వర్తులాకార శాశ్వత స్మృతి చిహ్నానికి ఆయ నపేర నామకరణంచేస్తూ, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ భాష్యం స్వాతంత్ర్యోద్యమంలో ప్రదర్శించిన వీరోచితాన్ని, ఆయనతో తనకుగల సాన్నిహిత్యాన్ని గూర్చి చెప్పారు. శ్రీ భాష్యం వలెనే స్వార్థరహిత సేవలో నిమగ్నమై నిర్భయ కృషి జరపటమే ఆయనకు ఉచితమైన స్మారకచిహ్నం కాగలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఇండియాలో నేపాల్ ప్రధాని పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 12:—

భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఆహ్వానంపై నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా భారతదేశంలో సుహృద్భావ పర్యటన కు రానున్నారు.

శ్రీ కోయిరాలా జనవరి 17 వ తేదీని కలకత్తాలో దిగుతారు. గండకీ ప్రాజెక్టును, కొండప్రాంతాలలోను హిమాచల ప్రదేశ్‌లోను జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయన చూస్తారు. జనవరి 24 వ తేదీని ఢిల్లీ చేరతారు. ఆరోజురాత్రి ఆయన గౌరవార్థం శ్రీ నెహ్రూ విందు చేస్తారు.

ప్రభుత్వ రంగంలో మరిరెండు భారీ పరిశ్రమలు

వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 12 :—

భారీకట్టడాల నిర్మాణానికి అవసరమయ్యే సాధన సామగ్రిని ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని, నౌకా నిర్మాణం మున్నగువాటికి అవసరమయ్యే లోహపురేకులు తయారుచేసే మరొక కర్మాగారాన్ని స్థాపించటానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినదని కేంద్ర వాణిజ్య పారిశ్రామికశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

రెండవ ప్రణాళికా కాలంలోనే ఈ రెండు పథకాల పనిని ప్రారంభిస్తారు.

దేశంలోగల భారీ ఇంజనీరింగు శక్తిని విస్తరింపటం గురించి భారత ప్రభుత్వానికి సలహాలు ఇయ్యటానికి 1956 లో సర్ ఎరిక్ కోట్స్ నాయకత్వాన బ్రిటిష్ భారీ ఇంజనీర్ల బృందం ఒకటి భారత దేశంలో పర్యటించి కొన్ని సిఫారసులు చేసింది. ఈసిఫారసుల ఆధారంతో ఒక బ్రిటిష్ ఇంజనీర్ల సంస్థ ఈరెండు కర్మాగారాల స్థాపనకు సంబంధించిన నివేదిక తయారుచేసి ఇచ్చింది. ఈనివేదిక ప్రస్తుతం భారత ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

భారీకట్టడాల నిర్మాణ సామగ్రిని ఉత్పత్తిచేసే కర్మాగారం సంవత్సరానికి 10 వేల టన్నులు, నౌకానిర్మాణ పరికరాల కర్మాగారం సంవత్సరానికి 10 నుంచి 12 వేల టన్నుల పరికరాలు తయారు చేయగల విధంగ ఈ నివేదిక రూపొందించారని ఈ పత్రిక ప్రకటన వివరిస్తున్నది.

లింగాలలో చందా వెంకట్రామయ్య హత్య

హైదరాబాదు, జనవరి 12 :—

కృష్ణాజిల్లా లింగాల గ్రామవాస్తవ్యుడు చందా వెంకట్రామయ్య అనేవ్యక్తి తన బంధువు బోయిడి వెంకటాపురం కుటుంబరావు అనే వ్యక్తితో కలిసి ఇంటికి తిరిగి వస్తూండగా ఆదివారం కత్తితో పొడవబడి మరణించాడు.

కొందరు వెంకట్రామయ్యనైనా, అతడి బంధువునైనా పడి పొడిచారనీ, ఆసుపత్రికి తీసుకుపోక పూర్వమే వెంకట్రామయ్య మరణించాడనీ చెపుతున్నారు. ఇతని బంధువుకూడా తీవ్రమైన గాయాలు తగిలాయి. చికిత్స పొందుతున్నాడు.

ఇతని హత్యకు కారణం తెలియలేదు. పోలీసులు విచారణ జరుపుతున్నారు. (మ. వి)

తెలుగు సాహిత్యంలో ఉత్తమ రచనలు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీచే బహుమతుల ప్రకటన

హైదరాబాదు, జనవరి 13 :—

గత ఫిబ్రవరిలో ప్రకటించినట్లు 1959—60 సంవత్సరానికి 'తెలుగు సాహిత్యంలో చందస్సు', 'తెలుగు సాహిత్యంలో వీరరసము' అనే విషయాలపై ఉత్తమ రచనలకు రెండు బహుమతులను యివ్వాలని సాహిత్య అకాడమీ నిశ్చయించుతుంది. 1960—61 సంవత్సరానికికూడా యిప్పుడే విషయాలను ప్రకటించారు. ఒకటి 'కీ. శే. నాగేశ్వరరావు పంతులుగారి జీవిత చరిత్ర', రెండవది '19 వ శతాబ్దపు తెలుగు సాహిత్యం'.

జనవరి 10 నుంచి మూడురోజులపాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సర్వసభ్య సమావేశం క్రితం రాత్రి ముగిసింది. కేంద్ర ఆయవ్యయ శాఖా మంత్రి, అకాడమీ అధ్యక్షుడు అయిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. 1957 లో అకాడమీ రూపొందినప్పటినుంచి యీ మూడేళ్ళలో, అకాడమీ చేసిన కృషిని సమీక్షించిన పిమ్మట 1960 అగస్టులో ప్రస్తుత సభ్యుల పదవీ కాలం ముగిసేనాటికి, తిరిగి ఎన్నికలను నిర్వహించటానికి నిబంధనల ముసాయిదాను సమావేశం ఆమోదించింది. 60 మంది సభ్యుల్లో 50 మంది హాజరయారు.

1960—61 సంవత్సరానికి మొత్తా రెండు సంపుటాలనూ రూపొందించాలని సమావేశం నిశ్చయించుకుంది. ఒకటి నన్నయ్య సమకాలికుడైన, ప్రసిద్ధ గణిత శాస్త్రజ్ఞుడు పావులూరిమల్లన్న, నన్నెచోడులగురించి. రెండవ సంపుటం ఒక నిఘంటువు. నేత పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మొదలగువాటికి సంబంధించిన పారిభాషిక పదాలు యీ నిఘంటువులో వుంటాయి.

అకాడమీ యీ సంవత్సరం రెండు సంపుటాలను ప్రకటించింది. ఒకటి: ఆంధ్ర ప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలలోని వ్యవసాయ పదాలను క్రోడీకరించిన నిఘంటువు. రెండోది: 'నన్నయ్య పద ప్రయోగ కోశము'.

తెలుగు, సంస్కృత భాషలలో నిధియైన అకాడమీ సభ్యుడు శ్రీ శివకామేశ్వరరావు మృతికి సమావేశం సంతాపం ప్రకటించింది.

అకాడమీ కార్యవర్గం కూడా యిక్కడ సమావేశమయింది. క్రితం సాయంకాలం అకాడమీ ఆవరణలో కర్నాటక, హిందూస్థానీ సంగీత కచ్చేరీలు జరిగాయి. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ వ్యవస్థ సంస్కరణ సమస్య

వచ్చే ఎన్నికలవరకువాయిదా వేయాలని వడపోతసంఘంసిఫారసు

(మన ప్రత్యేక విలేఖరి)

సదాశివనగర్, జనవరి 13:—

కాంగ్రెస్ వ్యవస్థ నిర్మాణక్రమంలో మార్పులను తీసుకొని రావడానికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించిన అయిదుగురు సభ్యుల 'వడపోత' సంఘం, ఇటీవల ఏర్పాటు చేయబడిన మండల కాంగ్రెస్ సంఘాలు మొదలైన కొత్త కమిటీలను తారుమారు చేయడం వాంఛనీయం కాదని అభిప్రాయం ప్రకటించింది.

కాంగ్రెస్ నియమావళిలో 'పెద్దఎత్తున మార్పులను చేయదలిస్తే ఆ పనిని వచ్చేసారి కాంగ్రెస్ సంఘాలకు ఎన్నికలు జరిగేవరకు ఆపి వుంచాలని ఈ సంఘం సూచించింది.

అయితే కాంగ్రెస్ వ్యవస్థలో ఇప్పుడైనా అవసరమైతే చిన్నచిన్న మార్పులు చేసుకోవచ్చునని కూడా పేర్కొన్నది.

పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ నియమించిన వివిధసంఘాలు సమర్పించిననివేదికలనుమైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప సమర్పించిన సమగ్రమైన నివేదికను పరిశీలించిన మీదట వడపోత సంఘం పై సిఫారసులు చేసింది.

ఈ వడపోత సంఘానికి శ్రీ యు. ఎన్. డేబర్ అధ్యక్షుడు, శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ సాదిక్ ఆలీ సభ్యులు.

కాంగ్రెస్‌లో 'ద్వంద్వ నాయకత్వానికి' స్వస్తి చెప్పాలంటూ శ్రీ కె. హనుమంతయ్య చేసిన సూచనను ఈ సంఘం తిరస్కరించింది.

ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వ పక్షంగా సుస్థిరంగా నిలిచేటట్టు చేయడానికి ఒక వ్యవస్థీకరణశాఖ వుండడం అవసరమనీ, కాంగ్రెస్ పార్లమెంటరీ విభాగానికీ, పార్టీ విభాగానికీ మధ్య మరింతగా సన్నిహిత సహకార సమన్వయాలు అవసరమనీ, ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుని ప్రత్యేక ప్రతిపత్తి ఇతోధికంగా గుర్తింపబడాలనీ, కాంగ్రెసులో సాధారణసభ్యులుచేర్చబడుతున్న పద్ధతులు అసంతృప్తికరంగా వుంటున్నవనీ, సభ్యులుగా సరియైనవారిని చేర్చుకోకపోతే ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకొనడం సాధ్యంకాదనీ, అవినీతికర పద్ధతుల నివారణకు కఠినచర్యలు తీసుకోవాలనీ, వివిధ కాంగ్రెస్ సంఘాలకు ఎన్నికలు రెండేళ్ళకొకసారికాక అయిదేళ్ళ కొకసారిచొప్పున జరగాలనే ప్రతిపాదనఎంతమాత్రం ఆమోదయోగ్యమైనది కాదనీ ఈ సంఘం స్పష్టం చేసింది.

విజయవాడ, జనవరి 12 :—

భారత ప్రభుత్వ ఫిల్ము డివిజన్ విజయవాడ కార్యాలయం, ఆ శాఖ పునర్వ్యవస్థీకరణ పథకం ప్రకారం హైదరాబాద్‌కు మారుస్తారు.

హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయం 18 నుండి పనిచేయటం ప్రారంభిస్తుంది. స్థానిక కార్యాలయం 16 నుండి మూసివేస్తారు.

ఈ కార్యాలయాన్ని మార్చటం పట్ల ఆంధ్ర ఫిలింఛేంబర్ తన నిరసనను లోగడే తెలియపరిచియున్న విషయం పాఠకులకు తెలిసిందే.

పైలట్ల సమ్మె

విరమణకు గిల్డ్ షరతు కార్పొరేషన్ తిరస్కృతి

బొంబాయి, జనవరి 12:—

707 బోయింగ్ శిక్షణకు కెప్టెన్ గిల్డర్‌తోపాటు లోగడ ఎన్నికైన 22 మందిలో మరొకరిని కూడ వెంటనే పంపిన పక్షంలో తమ సమ్మెను విరమించగలమని ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌సంస్థ పైలట్ల గిల్డ్ నేడు తెలియచేసింది.

కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ జె. ఆర్. డి. తాతాతో గిల్డ్ సంప్రదింపుల సంఘం నేడు జరిపిన సమావేశంలో ఈ విషయం తెలియజేసింది.

కార్పొరేషన్ మేనేజిమెంటు ఈ సూచనను తిరస్కరించినదని గిల్డ్ ప్రతినిధి ఒకరు చెప్పారు. అందుచేత సమ్మె పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదనికూడ ఆ ప్రతినిధి అన్నారు.

అయితే, సమ్మె విరమింపబడవచ్చు నిరాశ తనకు ఏమాత్రం లేదని ఈ సమావేశం అనంతరం శ్రీ తాతా చెప్పారు.

సమ్మెను విరమించాలంటె ముందు కెప్టెన్ గిల్డర్‌ని పిలిపించాలని గిల్డ్ నిన్న పట్టుబట్టింది. దానిమీదట శ్రీ తాతా సమ్మెలో పాల్గొంటున్న పైలట్ల కందరకు వ్యక్తిగతంగా లేఖలు వ్రాసిన ఫలితంగా ఈ సమావేశం జరిగింది.

బోయింగ్ శిక్షణకు ఎవరు వెళ్ళినా అది అంత ప్రధాన విషయం కాదని మేనేజిమెంటు చేసిన ప్రకటనమీద ఆధారపడి తాము ఈ క్రొత్త ప్రతిపాదన చేశామనీ, మేనేజిమెంటు ఈ మాటకే కట్టుబడి ఉంటే తమ ప్రతిపాదన అంగీకరించి వెంటనే మరొకరిని కూడ శిక్షణకు పంపాలని గిల్డ్ ప్రతినిధి చెప్పారు. పైగా శిక్షణకు మరొకరిని పంపటానికి ఖాళీకూడా ఉన్నదని ఆయన చెప్పారు.

ఎంతో ఆశతో తాము శ్రీ తాతాను కలిసికొన్నామనీ, అయితే చివరకు నిరాశపడవలసివచ్చినదనీ ప్రతినిధి అన్నారు.

దేశ ప్రయోజనాలో, లేక కెప్టెన్ గిల్డర్ ప్రయోజనాలో ఏది ప్రధానమో కార్పొరేషన్ తేల్చుకోవాలని కూడ ఆయన అన్నారు.

ప్రస్తుతం నిర్ణయం తీసికోవలసింది గిల్డ్ మాత్రమేనని శ్రీ తాతా ఈ సమావేశానంతరం అన్నారు.

విజయవాడలో ఓరియంటల్ కళాశాల

విజయవాడ మునిసిపాలిటీచే యాజమాన్య స్వీకారం

విజయవాడ, జనవరి 12:—

ఐదు సంవత్సరముల క్రితం హైదరాబాద్ హిందీ ప్రచారసభ వారు విజయవాడలో నెలకొల్పిన ఓరియంటల్ కళాశాల పరిపాలనను నిన్న విజయవాడ మ్యునిసిపాలిటీ స్వీకరించింది. సభ తరపున శ్రీ శ్రీనివాసలాహోటీ వచ్చి రికార్డులను మునిసిపల్ స్పెషల్ ఆఫీసరుకు అప్పగించారు. 1959 జూన్ 23 వ తేదీన మాజీ చైర్మన్ డా. జె. దక్షిణామూర్తి అధ్యక్షతను మ్యునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ఫలితంగా ఇది అమలుజరిగింది. గత జూలై 7 నుండి పాలనా బాధ్యతను పురపాలక సంఘమే నిర్వహిస్తోంది.

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమంగా ఓరియంటల్ కళాశాలను నిర్వహించే బాధ్యతను స్వీకరించిన పురపాలకసంఘమే విజయవాడ పురపాలకసంఘం.

బొగ్గుగనులలో ఉత్పత్తి పెరుగుదల

హైదరాబాద్, జనవరి 13:—

సింగరేణి ప్రాంతాల బొగ్గుగనుల ఉత్పత్తి 1959 డిసెంబరు నెలలో 2,22,776 టన్నులు. అంతక్రితం సంవత్సరం అదే నెలలో ఉత్పత్తి 1,91,427 టన్నులు వుంది.

1959 సంవత్సరం మొత్తం ఉత్పత్తి 22,30,049 టన్నులు. 1958 లో ఉత్పత్తి 21,16,567 టన్నులు.

ఖట్మాండుకు ఇండియా రాయబారి ఆగమనం

ఖట్మండూ, జనవరి 12:—

నేపాల్‌లో భారత రాయబారిగా నియమితులైన శ్రీ హరీశ్వరదయాళ్ నేడు ఇక్కడికి వచ్చారు.

ఆయనకు విమానాశ్రయంలో చీఫ్ ఆఫ్ ప్రోటోకోల్ సర్దార్ ప్రకటిమాన్‌సింగ్, రాజు మహేంద్ర మిలిటరీ కార్యదర్శి స్వాగతం చెప్పారు. నేపాలీస్ సైనిక దళంవారు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు.

శ్రీ దయాళ్ రాయబారిగా తన నియామక పత్రాలను రాజు మహేంద్రకు ఈ నెల ఆఖరున సమర్పిస్తారు.

బ్యాంకు ఉద్యోగి హత్యకేసు

నారాయణస్వామికి జీవిత ఖైదు; విజయకుమార్‌కి ఉరిశిక్ష

మద్రాసు, జనవరి 12:—

మద్రాసు ఆంధ్రాబ్యాంకు ఉద్యోగి సూర్యనారాయణ హత్యకేసులో మరణశిక్ష విధింపబడిన శ్రీ నారాయణస్వామి శిక్షను యావజ్జీవిత ఖైదు శిక్షగా, విజయకుమార్‌పై మరణశిక్షను ఖాయంచేస్తూ మద్రాసు హైకోర్టు డివిజను బెంచి నేడు తీర్పుచెప్పింది.

మద్రాసు రెండవ సెషన్సుజడ్జి ఆ ఇరువురికీ మరణశిక్ష విధించిన విషయం పాఠకులకు తెలిసిందే. కాని దానిమీదట నిందితు లిరువురు కోర్టులో అప్పీలు చేసుకున్నారు.

న్యాయమూర్తులు శ్రీ ఎస్. సోమసుందరం శ్రీ పి. ఎస్. రామస్వామి గారలు నేడుఅప్పీలుమీద తీర్పుయిస్తూ, నారాయణస్వామి తన చేతులతో కత్తిని ఉపయోగించలేదనీ, కేసు దర్యాప్తులో పోలీసులకు తోడ్పడ్డాడని భావించారు. అతని మరణశిక్షను యావజ్జీవశిక్షగా మార్చారు.

విజయకుమార్ క్రూరంగా హత్యచేశాడని అభిప్రాయపడి అతనిమరణశిక్షను ఖాయంచేశారు.

ఈ హత్యకు సంబంధించిన జోగిందర్ అనే వ్యక్తి ఇంకా పరారీలోనే ఉన్నాడు.

తణుకు రోడ్లపక్క కాలిబాటల నిర్మాణం

మండలకాంగ్రెసు విజ్ఞప్తి

తణుకు, జనవరి 9.—

తణుకు మండల కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ సుబ్బారావు అధ్యక్షతన మండలి కాంగ్రెసు సభ్యులు సమావేశమైనారు. శ్రీ పంబొద్దు సుబ్బారావు కీ. శే. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి మరణమునకు సంతాపతీర్మానాన్ని ప్రవేశపెడుతూ అఖిల భారత కాంగ్రెసు అగ్రనాయకులు, స్వతంత్ర పోరాటమును జరిపిన మహాయోధులు, ఆంధ్రుల ప్రియతమ నాయకులు అగు వారి మరణంపట్ల రెండు నిమిషాలు మౌనంగా నిలబడి సంతాపాన్ని తెలియ జేయవలసినదిగా కోరారు. శ్రీ సంకురాత్రి సుబ్బారావు గారు మహానాయకుని పాండిత్యమును, దేశభక్తిని తరతరాలపాటు సగౌరవంగా కాపాడవలసిన బాధ్యత కాంగ్రెసు కార్యకర్తలమీద పడినదనీ, వారి అడుగు జాడలలో మెలగిన దేశాభ్యున్నతికి కృషి సల్పటలో ప్రజలు సహకరించవలసిందని కోరారు. శ్రీ మెహతా కాంతిలాల్ తణుకు పట్టణం అత్యంతఅభివృద్ధి పొందుచున్నందున జనసమ్మర్దం పెరిగిపోవుచున్నది. గాన ప్రమాదం వాటిల్లకుండ రాయల్‌టాకీస్ లగాయతు పాలిటెక్‌నిక్ కాలేజి వరకు కాలిబాటల నిర్మాణం, రోడ్ల కిరువైపుల చేయించవలసినదిగా హైవేసుశాఖను, తణుకు పంచాయితీని కోరుటకు ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ జవ్వాది వెంకట సత్యనారాయణ అభివందనాలతో సమావేశం ముగిసింది.

రైల్వే సిబ్బంది సభ

వేతన సంఘాన్ని ఏర్పరిచాలని తీర్మానం

రాజమహేంద్రవరం, జనవరి 10:—

దక్షిణరైల్వే సిబ్బందిసంఘం స్థానికశాఖ శ్రీ పి. వి. రామారావు అధ్యక్షతను ఇటీవల ఒక బహిరంగసభ జరిపింది. రెండవ వేతననిర్ణాయకసంఘం చేసినసిఫార్సులను శ్రీపి.కామేశ్వరరావు వివరించారు. ఈ సిఫార్సులు కార్మికుల ఆర్థికబాధలను తొలగించవన్నారు. కార్మిక ప్రతినిధులతో కూడిన వేతనసంఘాన్ని వెంటనే ఏర్పాటుచేయడం చాలా అవసర మన్నారు.

ఈ సభలో చాలామంది మాట్లాడారు. వేతనసంఘాన్ని వెంటనే ఏర్పాటుచేయాలనికోరుతూ ఒక తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

సైకిల్‌రిక్షాతో ట్రక్కు ఢీకొని 7 గురి మరణం

సిలిగురి, జనవరి 11—

భారీగా బరువు వేసికొనిపోతున్న ఒక ట్రక్కు ఇక్కడికి 8 మైళ్లలోగల బగ్డోగ్రా వంతెనమీద ఎదురుగా వస్తున్న ఒక సైకిల్‌రిక్షాతో ఢీకొని వంతెనమీదనుంచి నదిలో పడగా 7 గురు మరణించారు. ఈ దుస్సంఘటన గత రాత్రి జరిగింది.

ట్రక్కులోని ఆరుగురు, రిక్షా వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. డ్రయివర్‌కు తీవ్రమైన గాయాలు తగిలాయి. ట్రక్కులోని చాలమంది ఎలాంటి గాయాలు తగలకుండా తప్పించుకొన్నారని ఇక్కడికి చేరిన వార్తవలన తెలుస్తున్నది.

కృష్ణమీనన్ విమానం మద్రాసుకు మళ్లింపు

మద్రాసు, జనవరి 12:—

శ్రీ వి. కె. కృష్ణమీనన్ పయనిస్తున్న విమానం ఢిల్లీనుండి బెంగుళూరుకు వెళ్ళవలసి, బెంగుళూరులో పొగమంచు అధికంగావుండ్రలో కనిపించనికారణంగా ఈ ఉదయం మద్రాసు విమానాశ్రయం చేరుకుంది. ఈ విమానం మీనంబాకం విమానాశ్రయం కొద్దిసేపువున్నతర్వాత బెంగుళూరులో వాతావరణం అనుకూలంగా వున్నదని వర్తమానం రాగా బయలుదేరి బెంగుళూరు వెళ్ళింది.

రష్యా న్యాయవాద ప్రతినిధివర్గం

మద్రాసు, జనవరి 12:—

రష్యన్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎఫ్. గోర్కిన్ నాయకత్వాన ఏడుగురు న్యాయవాదులు గల ఒక ప్రతినిధివర్గం ప్రత్యేక విమానంలో నేడు హైదరాబాద్‌నుండి మద్రాసుకు వచ్చింది.

వీరు మద్రాసు హైకోర్టు జడ్జీలను, బార్ కౌన్సిలు సభ్యులను కలుసుకొని రేపు మధ్యాహ్నం బొంబాయి వెడతారు.

విపణి వీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 13:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	148.75
ఇండియన్ ఇనుము	రు.	22.00
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	777.25
బంగారం (మాఖం)	రు.	129.50
వెండి (మాఖం)	రు.	214.62
ఆముదాలు (మే)	రు.	173.37
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	203.00
వేరుశనగ (మే)		205.50
లిన్‌సీడ్ (మే)	రు.	34.75
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	151.00
పత్తిగింజలు (మే)		150.00
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		21.75

హైదరాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 12:—

సన్న బియ్యం(పాతవి)	74.00 నుండి	88.00
,, (కొత్తవి)	63.00 నుండి	67.00
ముతకబియ్యం	57.00 నుండి	59.00
అక్కుళ్ళ బియ్యం	68.00 నుండి	72.00
కొత్తవి	58.00 నుండి	60.50
19 నెం. బియ్యం	58.50 నుండి	60.50
24 నెంబరు	75.00 నుండి	78.00
ఎస్. కె. శ	72.00 నుండి	75.00
డి. బి.	71.00 నుండి	72.00
గోధుమ (బన్సీ)	75.00 నుండి	96.00
జవార్ (గుండు)	55.00 నుండి	57.00
జవార్ (బద్ద)	42.00 నుండి	44.00
జవార్ (పసుపు)	42.00 నుండి	43.00
పెసలు	48.00 నుండి	49.00
పెసరపప్పు	68.00 నుండి	70.00
కందిపప్పు (చిన్నది)	60.00 నుండి	65.00
కందిపప్పు (పెద్దది)	70.00 నుండి	80.00
మినుములు	51.00 నుండి	53.50
మినపప్పు	70.00 నుండి	72.00
సెనగలు	57.00 నుండి	59.00
బెల్లం	54.00 నుండి	64.00
సెనగపప్పు	49.00 నుండి	55.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 12:—

వెండి	
ఓపెనింగ్	211—0—0
క్లోజింగ్	212—0—0
బంగారం	
ఓపెనింగ్	127—14—0
క్లోజింగ్	128—4—0

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, జనవరి 12:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	18.26
క్లోజింగ్	18.30
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	68.00
ఆముదాలనూనె రెడీ	15.75
వేరుసెనగ రెడీ (బోల్డు)	63.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	68.00
వేరుసెనగరెడీ మద్రాసు	65.00
వేరుసెనగ నూనె రెడీ	17.88
వేరుసెనగ పిట్టు	24.00
అవిసె విత్తనాలు	54.00
ప్రత్తి విత్తనాలు	47.00
,, (లక్ష్మి)	42.00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 13:—

వేరుశనగ (531 వీసెల బారువ)	
కోరమండల్	195.00
పీనట్	190.00
వేరుసెనగనూనె (500 వీసెల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడీ	361.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలనూనె (500వీసెలబారువ)	320—00
కొబ్బరినూనె (37 వీసెల డబ్బా)	
క్విలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 వీసెల బస్తా)	26—75

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 13:—

సావరిన్ (చిల్లర ధర)	84—0—0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	130—12—0
మూసా బంగారంరెడీ (తులం)	127—12—0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	216—0—0
,, (చిల్లర ధర 1 (తులం)	2—3—6

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 13:—

బంగారం రెడీ	రు.129—3—0
,, ఫార్వర్డు	129—9—0
వెండి రెడీ	213—6—0
,, ఫార్వర్డు	214—12—0
సావరిన్	81—14—0

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 13:—

	రూ. న. పై.
బంగారం మూసా	128.50
సావరిన్	83.50
వెండి 100 తు.	213.00
వెండి 1 తు.	2.12

వరంగల్, జనవరి 11:— భద్రకాదాం అధికారులు, ఉద్యోగులు నిన్న సాయంత్రం నాలుగు నెలలుగా యిక్కడ పనిచేస్తున్న సైనిక ఇంజనీర్లకు వీడ్కోలిచ్చారు. ఆగస్టు 21 వ తేదీ సంభవించిన ప్రమాదాన్ని పురస్కరించుకుని కుడికాల్వను మళ్ళించవలసి వచ్చింది. వీరు నాలుగు నెలలుగా పనిలో వున్నారు.

భద్రకాదాం ఉద్యోగులు, అధికారులు తాత్కాలిక సైనికులను అభినందించారు.

పౌర, సైనిక శాఖలవారి సాన్నిహిత్యానికి, సహకారానికి సైనికయింజనీర్లకృషి ఉదాహరణప్రాయమైనదని ఈ వీడ్కోలులో ప్రస్తుతించారు.

భారత-చైనా వివాదం

(1 వ పేజీ తరువాయి)

హద్దు 160 మైళ్ళు. అటు భూటాన్ సరిహద్దు సుమారు 300 మైళ్ళు. మొత్తం ఈ సరిహద్దు అంతా ఒక ఒడంబడిక ద్వారా నిర్ణయించబడి ఉన్నది. లేదా దీర్ఘకాలంగా సాగుతున్న ఆచారంద్వారా, లేదా రెండింటి ద్వారా గుర్తింపబడే ఉన్నది. ప్రస్తుతం లేవనెత్తబడిన వివాదానికి పూర్వం మరే ఇతర చైనా ప్రభుత్వం కూడా రివాజుగా వస్తున్న భారత సరిహద్దు రేఖను ప్రశ్నించటంగాని, భారత ప్రభుత్వం అంతవరకు తన అధికారాన్ని వినియోగించుకోవటంపట్ల వ్యతిరేకత ప్రకటించటంగాని చేయలేదు. కాని, నేటి చైనా ప్రభుత్వం మట్టుకు మొత్తం ఈ సరిహద్దు రేఖ అంతా 'అనిర్ధారితమైనదే' అని వాదిస్తున్నది. ఇది పూర్తిగా అసత్యం. శతాబ్దాలతరబడి సాంప్రదాయకంగా వస్తున్న భారత సరిహద్దు రేఖ విషయం ప్రపంచం అంతటికీ తెలుసు.

ఎక్కువభాగం హిమాలయ పర్వత శిఖరాలను ఆనుకొని నదీపరీవాహ క్షేత్రం ఆధారంగా ఒక భౌగోళిక సూత్రాన్ని పురస్కరించుకుని ఈరేఖ ఏర్పడినది. పైగా సరిహద్దులలో చాలాభాగం అంతర్జాతీయ ఒడంబడికల ద్వారా కూడా నిర్ధారించబడి ఉన్నది.

ఈశాన్య సరిహద్దు

దాదాపు 50 సంవత్సరాలక్రితం సిమ్లాలో 1913 నుంచి 1914 జూలై వరకు జరిగిన త్రైపక్ష సమావేశంలో ఈశాన్యభాగానికి అదనంగా ఒక సరిహద్దు రూపొందించబడినది. సమావేశంలో ఇండియా, టిబెట్, చైనా ప్రభుత్వాల తరఫున సర్వాధికారాలు కలిగిన రాయబారులు పాల్గొన్నారు. అందరిదీ ఒకటే సమాన హోదా. భూటాన్ తూర్పువైపున టిబెట్, ఇండియా సరిహద్దు 1914 అక్టోబర్ 24, 25 తేదీలలో టిబెట్, ఇండియా ప్రతినిధుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా స్థిరీకరించబడినది. ఉత్తర సరిహద్దును తెలియచేస్తున్న ఒక పెద్ద పటంపై సరిహద్దు రేఖ స్పష్టంగా గీశారు. పటం తాలూకు రెండు కాపీలపై టిబెట్, ఇండియా ప్రతినిధులు సంతకాలు చేశారు. సమగ్రమైన చర్చల అనంతరం ఈరేఖ గీయబడినది. తర్వాత ఇండియా, టిబెట్ ప్రతినిధులు అంగీకరించిన ప్రకారం టిబెట్, ఇండియా సరిహద్దు విషయంపై లాంఛనంగా ఉభయుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగి, సిమ్లా ఒడంబడికకు సంబంధించిన ముసాయిదా పత్రానికి జేర్చబడిన పటంలో దానిని ప్రవేశపెట్టారు.

సమావేశంలో పాల్గొన్న చైనా ప్రతినిధి అప్పుడుగాని, ఆ తర్వాతగాని దాన్నిగూర్చి ఎట్టి అభ్యంతరం ప్రకటించలేదు. రేఖనిర్ణయం విషయంలో టిబెట్ అధికారులు అసంతృప్తి వెల్లడించినట్లుకూడా ఎక్కడా దాఖలాలు లేవు. పైగా టిబెట్ ప్రతినిధి లోన్‌చెన్ షాత్రా తన ఉత్తర ప్రత్యుత్తరాలలో, పటంలో చిత్రీకరించబడిన ప్రకారం సరిహద్దును అంగీకరించవలసినదిగా లాసానుంచి ఉత్తర్వులు వచ్చినట్టు స్పష్టంగా పేర్కొన్నాడు.

సిమ్లా ఒడంబడిక, దానికి జేర్చబడినపటంపై చైనా ప్రతినిధి ఇవాన్‌చెన్ సంతకంచేశాడు. అతని సంతకాన్ని చైనా ప్రభుత్వం తర్వాత ఖండించినా సిమ్లా ఒడంబడిక విషయానికి సంబంధించి 1914 ఏప్రిల్ 25, మే 1, జూన్ 13 తేదీలలోను, 1919 మే 30 వ తేదీన సమర్పించిన నివేదికల్లో వెల్లడించబడిన అభ్యంతరాలు చైనా టిబెట్ సరిహద్దు, 'ఇన్నర్ టిబెట్, ఔటర్ టిబెట్' మధ్య సరిహద్దులకు సంబంధించినవి మాత్రమే. ఇండియా టిబెట్ సరిహద్దుపట్ల చైనా నిరసన ప్రకటించటంగాని, సిమ్లా ఒడంబడిక అనంతరం దానిని సవరించాలని కోరటంగాని ఏమీ చేయలేదు. అంతేగాక 1956—57 లో మాక్‌మోహన్ సరిహద్దు తూర్పుభాగాన్ని (దాదాపు 120 మైళ్ళమేర బర్మా, చైనాల మధ్య సరిహద్దుగా ఉన్నది) ఉభయదేశాలమధ్య సాంప్రదాయసిద్ధమైన సరిహద్దుగా గుర్తించటానికి చైనా అంగీకరించటాన్ని ఈ సందర్భంలో ప్రత్యేకించి పేర్కొనవలసిన విషయం.

టిబెట్, ఇండియా సరిహద్దులో మధ్యభాగం ఉత్తర హిందూస్థాన్‌లో ఉత్తరప్రదేశ్, హిమాచల ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకు సరిహద్దుగా ఉన్నది. ఉత్తరప్రదేశ్, టిబెట్‌మధ్య ఉన్న సరిహద్దు ఒక వైపున సట్లెజ్, మరోవైపున గంగా నదుల పరీవాహ క్షేత్రం మధ్యగా సాగుతున్నది. ఈ ప్రాంతంలో జలవిభాజక క్షేత్రానికి దక్షిణంగా 30 మైళ్ళమేర ఎత్తయిన హిమాలయ పర్వతశ్రేణులు (మధ్య 17 వేల అడుగుల ఎత్తుగల కనుమలతో) సాగుతున్నాయి. ఈ నదీ పరీవాహ క్షేత్రం నిన్న స్థాయిలోనిది కావటంవల్ల టిబెట్ పీఠభూమి గుండా సులభంగా అక్కడికి దాటిరావచ్చు. అయినప్పటికీ ఇదే సాంప్రదాయసిద్ధమైన సరిహద్దుగా వస్తున్నది. 1850 నాటి గార్వాల్ జిల్లా రెవెన్యూ రికార్డులు ఈ విషయాన్ని ఖచ్చితంగా నిరూపిస్తున్నాయి. 1958 వరకు చైనా పటాలుకూడా దీన్నే సరిహద్దుగా చూపిస్తూ వచ్చాయి. చైనా వాదన ప్రకారం టిబెట్‌లో కలిసిఉన్నట్లుగా చెప్పబడుతున్న నిలాంగు, జదాంగు ప్రాంతం, బారాహోతీ, లప్తాల్, సాగుచామల్లా ప్రాంతాలు నిజానికి పైన పేర్కొన్న నదీపరీవాహ క్షేత్రంతో ఇండియా వైపున ఉన్నాయి. నిలాంగు, జదాంగు, ప్రాంతం ప్రధాన హిమాలయ పర్వతశ్రేణులకు ఉత్తరంగా, నదీ పరీవాహ క్షేత్రానికి దక్షిణంగా 700 చదరపు మైళ్ళ మేర విస్తరించుకొని ఉన్నది. బారాహోతీ ప్రాంతం చాలా చిన్నది. విస్తీర్ణం ఒకటిన్నర చదరపు మైళ్ళు మాత్రమే. ఇదికూడా హిమాలయ ప్రధాన శ్రేణులకు నదీ పరీవాహ క్షేత్రానికి మధ్యగా ఉన్నది. లప్తాల్, సంగ్‌చామాలా ప్రాంతాలు ఉత్తరప్రదేశ్‌లో, ఆల్మోరా జిల్లాలోని బారాహోతీ ప్రాంతానికి ఆగ్నేయదిక్కుగా ఉన్నాయి. సట్లెజ్‌నదికి సంబంధించిన తూర్పు, పశ్చిమ ఉపనదులమధ్య జలవిభాజక ప్రాంతం టిబెట్, హిమాచల్ ప్రదేశ్ సరిహద్దుగా ఏర్పడినది. పరేఛూ, స్పితీనదీ మండలాల మధ్య ఉన్న ప్రధాన నదీ పరీవాహ క్షేత్రం పంజాబ్, టిబెట్ మధ్య సరిహద్దుగా ఏర్పడినది.

సింకియాంగు, టిబెట్‌లను ఆనుకుని జమ్మూ, కాశ్మీర్ సరిహద్దు 1,100 మైళ్ళవరకు వ్యాపించుకుని ఉన్నది. ఇందులో లడక్ సరిహద్దు (ఇది జమ్మూ కాశ్మీర్‌లో అంతర్భాగం.)

దాదాపు రెండింట మూడు వంతులు ఉత్తరంవైపున సరిహద్దు ముస్టాగు, అఘిల్, క్యూయెన్‌లున్ శ్రేణులను అనుసరించి తూర్పువైపు 80 డిగ్రీలు దాటిపోతున్నది. దక్షిణంవైపు సింకియాంగు సరస్సులలో కలిసే అనేకనదులతాలూకు పరీవాహ క్షేత్రాన్ని అనుసరించిపోతున్నది.

లడక్, టిబెట్‌లమధ్య శతాబ్దాల క్రితం ఏర్పడిన ఈ సరిహద్దును 1842 లో ఒక ఒడంబడికద్వారా తిరిగి అంగీకరించటం జరిగి కాశ్మీర్ ప్రతినిధులు, దలైలామా, చైనా చక్రవర్తి దానిపై సంతకాలు చేశారు.

ఒడంబడికకు సంబంధించిన టిబెట్ డాక్యుమెంట్లు చైనా అందులో ఒక భాగస్వామి అనే విషయాన్ని ధ్రువపరుస్తున్నాయి. ఒడంబడికలో "దీర్ఘకాలికంగా స్థిరపడిఉన్న సరిహద్దులను" తిరిగి ప్రకటించటం తప్పించి, సరిహద్దులను ప్రత్యేకం నిర్వచించనిమాట నిజమే. కాని అవి ప్రపంచం అంతటికీ తెలిసినవే కనుక, లాంఛనంగా వాటిని నిర్వచించవలసిన అవసరం ఉన్నట్టు భావించబడలేదు. 1847 లో చైనా ప్రభుత్వం ఈ సరిహద్దుకు సంబంధించి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్రాసిన ఒక లేఖలో సరిహద్దు సమగ్రంగా, స్పష్టంగా నిర్ధారించబడి ఉన్నది కనుక దానిని తిరిగి నిర్ణయించవలసిన అవసరం లేదని వ్రాసినది.

చైనా వైఖరి

1949 లో చైనాలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి చాలాయేళ్ళవరకు చైనా అధికారులకు సాంప్రదాయకంగా వస్తున్న ఈ సరిహద్దు రేఖ విషయాన్ని గమనింపలేదనిగాని, దాన్ని వివాదగ్రస్తమైనదిగా భావించినట్లుగాని అనుకోవటానికి ఆధారాలు లేవు. 'ఇండియా, చైనా సరిహద్దును' సుపష్టం చేయాలని భారత ప్రభుత్వం వెల్లడించిన అభిలాషపట్ల 1950 లో చైనాప్రభుత్వం హర్షాన్ని ప్రకటించటం కూడా జరిగినది. దానికి సమాధానంగా ఇండియా ప్రభుత్వం అప్పుడు ఇండియా, టిబెట్ మధ్య ఏ భూభాగం అయితే సరిహద్దుగా గుర్తింపబడి ఉన్నదో దాన్ని యథాతథంగా నిరాక్రమణంగా ఉంచాలని కోరినది. చైనా ప్రభుత్వం సరిహద్దు ఉనికి విషయాన్నిగూర్చిగాని, పరిగణన విషయాన్నిగూర్చిగాని అప్పట్లో ఏమీ ప్రశ్నించలేదు కనుక సరిహద్దు విషయంలో వారికి సందేహాలు ఉన్నట్టు భారత ప్రభుత్వం భావించలేదు. అలా అనుకోటానికి కారణాలుకూడా లేవు. అదిగాక టిబెట్‌తో ఇండియా అవసరాలను గూర్చి 1951 లోను, 1952 లోను అనేక సందర్భాలలో చైనా వారితో సంప్రదింపులు జరిగాయి. కాని ఏ సందర్భంలోకూడా సరిహద్దు సమస్యనుగూర్చి సకారించటం జరగలేదు. ఈ విషయంలో సందేహాలు పొడసూపటానికి చైనా పటాలు మాత్రమే కారణంగా కనిపించేవి. సరిహద్దు ప్రాంతాలు వాటిలో తప్పులు ఒప్పులుగా చూపబడ్డాయి. ఈశాన్య సరిహద్దులో 36,000 చదరపు మైళ్ళ ప్రాంతం, ఈశాన్య లడక్ ప్రాంతంలో 15,000 చదరపు మైళ్ళ భూభాగం చైనాలో జేరిఉన్నట్టు తప్పుగా చూపబడింది.

1950 నవంబర్ 20 వ తేదీన ప్రధాని నెహ్రూ లోకసభలో "మాక్‌మోహన్ రేఖ మన సరిహద్దు అని, పటాలలో ఏవిధంగా చిత్రించబడినప్పటికీ ఎవరినీకూడా దాన్ని దాటి రానివ్వమని" ప్రకటించారు. స్పష్టంగా, బహిరంగంగా చేసిన ఈ ప్రకటనను చైనా అధికారులు ఎప్పుడూ ప్రశ్నించటం జరగలేదు. సరిహద్దులకు సంబంధించి ఇండియా, చైనా పటాలలో ఉన్న వ్యత్యాసాలను వారి దృష్టికి తేగా అవి క్వొమింటాంగు ప్రభుత్వ కాలంనాటి పటాలనుబట్టి జరిగాయని, ఈ పటాలను ఆధారం చేసుకుని ఏ భూభాగంమీదగాని హక్కును ప్రకటించబోవటం లేదని చైనా అధికారులు సదిమాధానం చెప్పేవారు.

టిబెట్, ఇండియాలమధ్య వాణిజ్యం, సన్నిహిత సంబంధాల విషయంపై 1953 డిసెంబర్‌లో ఉభయదేశాల మధ్య సంప్రదింపులు ప్రారంభమైనాయి. సరిహద్దు విషయంలో సందేహాలు ఉంటే వాటిని వెల్లడించటానికి అది చాలా అనువైన సమయం. కాని చైనా అప్పుడు అటువంటి సందేహాలను వేటినీ వెల్లడించటం జరగలేదు. ఇండియా పటాలలో చూపబడిఉన్న సరిహద్దు రేఖ తమకు అంగీకారం కాదని సూచనప్రాయంగా కూడా వారు అనలేదు.

1954 లో మన ప్రధాని చైనా వెళ్ళినప్పుడు అక్కడి నాయకులతో చర్చల సందర్భంలో సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి చైనా పటాలలోని తప్పులగూర్చి వారితో చూచాయగా ప్రస్తావించారు. బహుశా అవి పాతపటాలవల్ల జరిగి ఉండవచ్చునని, ఇండియా, చైనా సరిహద్దులు స్పష్టంగా నిర్ధారించబడి, వివాదగ్రస్తమైనవికావు కనుక భారత ప్రభుత్వం ఆవిషయంలో అంతగా ఆందోళన చెందటంలేదని అన్నారు. చైనా ప్రధాని అప్పుడు, తిరిగి మరోసారి అటువాటు ఎప్పుడో 1949 సంవత్సరానికి ముందు నాటివి ఉన్న పటాలను నకళ్లని, చైనా ప్రభుత్వం వాటిని ఇంకా సవరించలేదని సమాధానం ఇచ్చారు.

మాక్‌మోహన్‌రేఖ అన్నది సహజంగా, సాంప్రదాయకంగా, జాతివిషయకంగా, పరిపాలనా విషయకంగా ఏర్పడిన ఒక సరిహద్దును సూచిస్తున్నదనటంలో ఎట్టి సందేహానికి గాని ఆస్కారంలేదు. ఎక్కువభాగం అది హిమాలయ పర్వతశ్రేణులను అనుసరించి (ప్రకృతి సృష్టించిన సరిహద్దు అది) ఉత్తరం వైపున టిబెట్ పీఠభూమి గుండా — దక్షిణం వైపున చిన్న చిన్న పర్వతాలగుండా పోతున్నది. అక్కడ నివసించే మొంపా, అకా, దాఫా, మిరి, మిష్మి—మొదలైన కొండజాతులవారు అస్సాములో కానవచ్చే ఇతర కొండజాతులలాంటి వారే. టిబెటన్లతో వారికి ఎటువంటి సంబంధంలేదు. టిబెటన్లు వారిని 'లొఫో' (దక్షిణాది అటవికులు) అని పిలుస్తారు. అయితే, సరిహద్దులు అనేవి రెండుదేశాలమధ్య అటూ సరిహద్దు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల జాతిసంబంధాలనుబట్టి నిర్ణయింపబడవు. భారతదేశం అనేకజాతుల కూటమి, అట్లసంబంధాల జాతులజాతుల అనేకమంది సమాన పౌరసత్వహక్కులను అనుభవిస్తున్నారు. ఉదాహరణకు మన సరిహద్దు ప్రాంతాలలో టిబెట్ జాతికి సంబంధించిన భారత పౌరులు అనేకమంది నివసిస్తున్నారు. ఇంతకీ చెప్పవలసిన విషయం ఏమిటంటే, సరిహద్దు ప్రాంతాలలో నివసించే ప్రజల జాతికసాన్నిహిత్యం ఒక విషయం నిర్ధారించటానికి వీలులేదు. ఈ ప్రాంతంలోని ప్రజలపై టిబెట్ అధికారులు ఎటువంటి అధికారాన్ని చెలాయించలేదనే విషయాన్ని ఈ సందర్భంలో ప్రత్యేకించి గుర్తుంచుకోవాలి. పైగా భారత ప్రభుత్వం ఈ ప్రాంతంపై ఎంతో దీర్ఘకాలంగా తన అధికారాన్ని సాగిస్తున్నది.

అయితే చైనావారు 1954 నుంచి ఉత్తరప్రదేశ్‌లోని బారాహోతి ప్రాంతానికి అదేపనిగా వెళ్ళి రావడం ప్రారంభించారు. 1956 చివరిలో చైనావారి పరిశీలకబృందం ఒకటి స్పితీ ప్రాంతానికి వచ్చింది. చైనా సాయుధ సిబ్బంది నిలాంగు జదాంగులోనికి అక్రమప్రవేశం జరిపి షిప్కి కనుమను దాటారు. భారతప్రభుత్వం పంపిన అనమ్మతులకు ఇంత వరకు సమాధానం లేదు. దాదాపు అదే సమయాన టిబెట్‌నుంచి సింకియాంగ్‌కు చైనాప్రభుత్వం ఒకరహదారినినిర్మించటంకూడా ప్రారంభించినట్లు యిప్పుడు తెలుస్తున్నది. ఈ రహదారి ఇండియాలో అంతర్భాగమైన అక్సాయ్‌చిన్ ప్రాంతంలో సుమారు వంద మైళ్ళపొడవున ఈ మార్గం వేశారు. అయితే 1956 చివరిరోజుల్లో శ్రీ చౌ ఎన్—లై భారతదేశానికి వచ్చినప్పుడు చైనా భారత సరిహద్దును గురించి మెక్‌మహన్‌అంటున్న దానినిగురించి ఆయన ప్రస్తావించారు. చైనా బర్మాలమధ్య సరిహద్దుగా మెక్‌మహన్‌రేఖను తను ఆమోదించాననీ, పూర్వం ఏమి జరిగినప్పటికీ నూతన పరిణామందృష్ట్యాను చైనా భారతదేశాలమధ్యవున్న స్నేహసంబంధాలదృష్ట్యాను ఇదేరేఖలు భారతదేశంతోకూడా సరిహద్దుగా తాను ఆమోదిస్తాననీ ఆయన అన్నారు.

చైనా ప్రధానమంత్రితో తన సంభాషణల సారాంశాన్ని ప్రధానమంత్రి నెహ్రూ ఇప్పుడు ఇలా ప్రకటించారు. "మెక్‌మహన్‌రేఖవిషయం ప్రధాని చౌ—ఎన్‌లై ప్రస్తావించారు. అప్పటి చైనాప్రభుత్వం ఈ రేఖవిషయమై ఆలోచించి దానిని ఆమోదించినప్పటికీ దాని గురించి తాను ఎప్పుడూ వినలేదని ఆయన అన్నారు. బర్మాతో సరిహద్దు వివాద సందర్భాన ఈ రేఖవిషయం ఆయన పరిశీలించారు.

ఈరేఖ బ్రిటిష్‌సామ్రాజ్యవాదం ఏర్పరచిందనీ, న్యాయమైనది కాదనీ, ఆయన భావించినప్పటికీ అధికపటాలలోకివచ్చిన వాస్తవికవిషయం కావడంవల్లను, చైనాకు ఈ విషయంతో సంబంధమున్న దేశాలైన ఇండియా, బర్మాలకు మధ్య స్నేహసంబంధాలుండటంవల్లనూ, ఈ మెక్‌మెహన్ రేఖను గుర్తించాలని చైనాప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. అయితే ఈ విషయమై టిబెట్ అధికారులతో వారు ఇంకా సంప్రదించలేదు. అయినప్పటికీ వారు అలా చేయాలనుకుంటున్నారు."

ఈ వ్యవహారాన్ని గురించి ప్రధానమంత్రులిద్దరూ కొంతవరకు చర్చించారు. చైనాప్రభుత్వం చైనా భారతదేశాలమధ్య సాంప్రదాయసిద్ధమైన సరిహద్దును ఆమోదించటానికి సుముఖంగా వున్నదని చౌ ఎన్—లై స్పష్టంచేసినమీదట ఉభయదేశాలమధ్య సరిహద్దు వివాదాలేవీలేవనీ, స్వల్పమైన సరిహద్దుసమస్యలు మాత్రమే ఉన్నాయనీ, శ్రీ నెహ్రూ అన్నారు. ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు సమావేశమై ఆమూలలోనున్న ఆధార సాంప్రదాయాలప్రకారం నైసర్గిక పరిస్థితులదృష్ట్యాను, ఈ స్వల్పవివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని నిర్ణయం జరిగింది.

ఇలా జరిగినప్పటికీ భారతభూభాగంలోనికి చైనావారు చొచ్చుకురావడం కొనసాగుతూనే వచ్చింది. అక్సాయిచిన్‌గుండా రహదారినిర్మాణం పూర్తి అవుతూవుండగా ఒక గస్తీదళం అక్కడ కనుపించింది. ఆ మరుసటిసంవత్సరం వారు లడక్‌లోని ఖుర్నాక్‌కోటకు వచ్చి, అక్సాయ్‌చిన్ లోని భారతగస్తీదళాన్ని అరెస్టుచేశారు. సాంచామల్లా, ఆ స్పాతోల్‌లోకి అక్రమంగా ప్రవేశించారు. ఈ రెండు సాంప్రదాయసిద్ధమైన ఉత్తరప్రదేశ్ సరిహద్దువ భారతదేశంలటువైపునే వున్నాయి. భారతదేశంవైపు సరిహద్దున చైనావారి ఈ చర్యలకు భారతప్రభుత్వం అభ్యంతరం తెలియచేయగా అరెస్టుచేసిన భారత గస్తీదళంవారిని విడుదల చేశారు. ఇతర సంఘటనల విషయమై సమాధానమేమీపంపలేదు.

చైనా అధికారపత్రిక ఒకదానిలో 1958 జూలైలో చైనామ్యాపు ఒకటి ప్రచురించారు. ఈశాన్య సరిహద్దు ప్రాంతపు పదింట నాలుగు ప్రాంతాలను ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను, లడక్‌లోని విస్తృతప్రాంతాలను ఈ మ్యాపులో చేర్చివున్నారు. దీనిని భారత ప్రభుత్వం చైనాధికారులదృష్టికి తెచ్చి, చైనాప్రజాప్రభుత్వం దాదాపు తొమ్మిది సంవత్సరాలుగాఅధికారంలో వుండటంవల్ల చైనామ్యాపులలో అవసరమైన దిద్దుబాటులు చేయటం ఇక ఎంతమాత్రం జాగుకాకూడదని సూచించింది. 1949 కి పూర్వం ప్రచురణజరిగిన పాతమ్యాపులను ఆధారంగా తీసుకుని చైనా మ్యాపులలో సరిహద్దు చిత్రణ జరిగిందని చైనా ప్రభుత్వం సమాధానం చెప్పింది. అయితే తమ సరిహద్దుపరిశీలన కింకా పూనుకోవడంగానీ, దీనితో సంబంధమున్న దేశాలతో సంప్రదించడంకానీ తాము ఇంకా చేయలేదనీ, తమ కుతాముగా సరిహద్దులో మార్పులు చేయమనీ చైనాప్రభుత్వంవారు అన్నారు. భారత చైనా మధ్యసరిహద్దుఇంకా నిర్ణయం కావలసివున్న విషయమనీ, దీనికై చర్చలు జరుగవలసివున్నదనీ దీని అర్థం. అందువల్ల ఈ సూచనను భారతదేశం ఎన్నటికీ అంగీకరింపజాలదని శ్రీ నెహ్రూ చైనాప్రధానమంత్రికి 1958 డిసెంబరు 14 వ ఒకలేఖలో సూచించారు. భారతదేశపు ఈ విస్తృతప్రాంతాలు భారతదేశానికితప్ప మరేవిధమైన ఆలోచనకు తావేలేదు. వాటిని గురించిన వివాదమే లేదు. సువిదితమైన నిర్ధారితమైన ఈ సరిహద్దులలో ఏవిధమైన సర్వేలు మార్పుతీసుకు రాగలవని నాకు తెలియకుండావుంది.

ఈ లేఖకు శ్రీ చౌ—ఎన్‌లై 1959 జనవరి 23 వ జవాబు వ్రాశారు. సర్వేలు పరస్పరం సంప్రదింపులు జరిగిన అనంతరం సరిహద్దు నిర్ధారణ కావాలనీ, ఆయన సూచించారు, అంతవరకు యథాస్థితిని పాటించాలనికూడా ఆయన సూచించారు. శ్రీ నెహ్రూ మార్చి 22 వ సమాధానం వ్రాస్తూ ఇండియా సూచించిన సరిహద్దు సహజ భౌగోళిక లక్షణాలపైన ఆధారపడినది మాత్రమే గాక, సంప్రదాయానికి సరిపోతున్నట్టిదనీ, చాలా భాగం అంతర్జాతీయ ఒప్పందాలు ధృవపరుస్తున్నట్టిదనీ మళ్ళీ సూచించారు.

జూలైలో చైనాసాయుధదళం ఒకటి లడక్‌లోని పశ్చిమ పాంగాంగ్ ప్రాంతంలో ప్రవేశించి స్పాంగూర్‌లో ఒక శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నది. ఆగస్టులో చైనా సాయుధబలాలు ఖింజమానేలో ఆక్రమప్రవేశం జరిపి, లాంగ్జూవద్ద తమ బలాధిక్యతను ప్రదర్శించాయి. ఈరెండు ప్రదేశాలు ఈశాన్యసరిహద్దు ప్రాంతానివే. సెప్టెంబరు 8 వ శ్రీ నెహ్రూకు శ్రీచౌఎన్—లై ఒకలేఖ వ్రాస్తూ సరిహద్దులు నిర్ధారణచేస్తూ ఉభయ దేశాలమధ్య ఒప్పందం లేనేలేదని వక్కాణించారు. భారతదేశానికి చెందిన విస్తృత ప్రాంతాలలో తమవని మొట్టమొదటిసారిగా ఆయన వాదించారు. సంప్రదింపుల ద్వారా సమగ్ర పరిష్కారం జరగాలని ఆయన ప్రతిపాదించారు. ఇది జరిగేలోపల తాత్కాలిక చర్యగా దీర్ఘకాలంగావున్న యథాస్థితిని సరిహద్దు వద్ద పాటించాలి. శ్రీ నెహ్రూ సెప్టెంబరు 26 తన సమాధానం వ్రాస్తూ భారత ఉత్తర సరిహద్దు యావత్తును గురించి చర్చించే ప్రశ్నే లేదనీ, చరిత్ర, భూగోళం, ఆచారం, సంప్రదాయం శతాబ్దాలతరబడి దీనిని పరిష్కరించినే [illegible]

కొన్ని కొన్నిచోట్ల స్వల్పంగా సరిహద్దు సర్దుబాటు బహుశా అవసరం. అటువంటివానికై చర్చలకు భారతప్రభుత్వం యిష్టపడుతున్నది. అయితే ఏ చర్చకైనప్పటికీ మొత్తంమీద సరిహద్దు విదితమైనదీ, వివాదానికి అతీతమైనదీ అనే విషయం ఆధారంగా తీసుకుని జరగాలి. అనేక దశాబ్దాలుగాను, కొన్నిచోట్ల అనేక శతాబ్దాలుగాను, భారతభూభాగంలో అంతర్భాగంగావున్న సుమారు యాభైవేల చదరపుమైళ్ళ భూభాగం తనదంటూ చైనా వాదిస్తున్న వాదన విషయమై భారతప్రభుత్వం చర్చజరుపజాలదు. గతంలో చైనాకు వ్యతిరేకంగా బ్రిటన్ జరిపిన దురాక్రమణనుంచి స్వతంత్ర భారతప్రభుత్వం ప్రయోజనం పొందగోరుతున్నదన్న సూచన నిరాధారమైనదేగాక, భారతదేశంలో చాలా ఆగ్రహాన్ని కలిగించిందికూడానని శ్రీ నెహ్రూ సూచించారు.

భారతప్రభుత్వం వైఖరిని శ్రీ నెహ్రూ మరొక్కసారి ప్రకటించారు. నిర్దిష్టమండలాలలో సరిహద్దు సర్దుబాటులో జరిగేలోపల యథాస్థితిని పాటించాలనీ, సాంప్రదాయసిద్ధమైన సరిహద్దును ఉభయపక్షాలు మన్నించాలనీ, ఆయన తెలియజేశారు. సంప్రదాయసిద్ధమైన సరిహద్దున టిబెట్‌వైపున భారతీయోద్యోగులు ఎక్కడా కానరాలేదు. కాని, చైనా సిబ్బందిమాత్రం తూర్పులడక్‌లో అడుగుపెట్టి కాజేస్తున్నారు. లాంగ్జూను ఆక్రమించుకున్నారు. సరిహద్దు వివిధ రంగాల విషయంలో శ్రీ చౌఎన్—లై చేసిన వాదనను శ్రీ నెహ్రూ ఖండించి, ఆ సందర్భాలకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. లడక్, టిబెట్‌లమధ్య ఇండియా మ్యాపులలోని సరిహద్దు సాంప్రదాయసిద్ధమైనదనీ, 1842 లో జరిగిన ఒప్పందంలో చైనా భాగస్వామిఅని ఆయన వెల్లడించారు. మధ్యమండలంలో సరిహద్దు విషయంలో సందేహానికి ఆస్కారంలేదు. ఎందువల్లనంటే భారత చైనా దేశాలమధ్య 1954 లో జరిగిన ఒప్పందంలో ఈ ప్రాంతంలో ఆరు కనుమలను పేర్కొనటం జరిగింది. అంటే ఇవి సరిహద్దువ కనుమలుగా గుర్తింపబడమన్న మాట. నిజానికి ఈ కనుమలలో ఎక్కువ భారతదేశం వైపునవున్నకొసలు ఎల్లప్పుడు భారతప్రభుత్వం స్వాధీనంలోనే వున్నాయి.

మెక్‌మహన్‌రేఖ అంటూన్న దానికి సంబంధించి చివరివరకు సిమ్లాసమావేశంలో పాల్గొన్న చైనా ప్రతినిధికి ఇండియా టిబెట్‌లమధ్య నిర్ధారణ అయిన సరిహద్దును గురించి పూర్తిగా తెలుసు. దీనికి అప్పుడు కాని తరువాతకానీ, చైనాప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదు. ఈపరిస్థితులలో 1914 లో భారత టిబెట్‌లమధ్య నిర్ధారణ అయిన సరిహద్దు అంతర్జాతీయ మర్యాదప్రకారం తాముకట్టుబడివుండవలసినదిగా టిబెట్ చైనాలు భావించవలసి వున్నది. అంతేగాక ఈ సర్దుబాటు ఈ ప్రాంతంలో సంప్రదాయసిద్ధమైన సరిహద్దుకు సరిగా సూచిస్తున్నది.

టిబెట్‌తో చాలా ప్రాంతాలపై భారతప్రభుత్వం ఇటీవల దాడిచేసి ఆక్రమించుకున్నదనే ఆరోపణను శ్రీ నెహ్రూ గట్టిగా తిరస్కరించారు. భారత సరిహద్దును అనేకచోట్లదాటి వచ్చినది నిజానికి చైనావారేననికూడా ఆయన వెల్లడించారు.

"ప్రస్తుత భారత సరిహద్దులు చరిత్రప్రసిద్ధమైన తన సరిహద్దులని నిరూపించడానికి కావలసిన సాక్ష్యాన్ని ప్రధాని ఈ లేఖలో పేర్కొన్నారు. సరిహద్దువరకు కూడ పరిపాలన విస్తరణ జరిగింది లడక్‌లో ప్రజలు నివసించని ప్రాంతాలకు కూడ గస్తీదళాలు నిర్ణీతమైన సమయాలలో వెడుతూవుండేవి. చైనీయులు క్రమంగా ఈ ప్రాంతంలో ప్రవేశిస్తున్నట్టు ఇటీవలనే వారు కనుగొన్నారు. శ్రీ నెహ్రూ లేఖకు చైనా ప్రభుత్వం ఇంతవరకు సరియైన సమాధానమివ్వలేదు. కనీ ఈశాన్య సరిహద్దు ఏజెన్సీలోని లాంగ్జూ, లడక్‌లోని అధిక ప్రాంతం ఇంకా వారి ఆక్రమణలోనే వున్నవి.

"అక్టోబర్ 20, 21 తేదీలలో భారతీయ పోలీస్ గస్తీదళంవారు తమ విధ్యుక్తధర్మాలను నిర్వర్తిస్తుండగా భారత భూభాగంలో దాదాపు 50 మైళ్ళ లోపల కాంగా కనుమ సమీపాన చైనీయులుదాడిచేసి తొమ్మండుగురిని చంపారు. భారత ప్రభుత్వం దానికి నిరసన తెలుపగా ఆ సంఘటన చైనీస్ భూభాగంలో జరిగినట్టు పేర్కొంటూ చైనీస్ ప్రభుత్వం తిరస్కరించింది. నవంబర్4వ తేదీన చైనీస్ ప్రభుత్వవాదాన్నిపూర్తిగాఖండిస్తూ భారత ప్రభుత్వం లేఖ వ్రాసింది. అధికారపు మ్యాపులలో స్పష్టంగా చూపబడిన భారత ఉత్తర సరిహద్దు విషయమై సందేహంలేదని, ఆ సంఘర్షణ భారత భూభాగంలోనే జరిగిందని భారత స్పష్టంగా తెలియజేసింది. తాను సరిహద్దువరకు [illegible] తెల్పుతున్నా, చైనీస్ [illegible] ఎన్నడూ స్పష్టమైన ప్రకటన చెయ్యలేదు.

"నవంబర్ 7వ తేదీన శ్రీ చౌ ఎన్—లై తన లేఖలో సరిహద్దున పరిస్థితి యథాతథంగా వుండేటట్టు చూసి, సరిహద్దు సమస్య పరిష్కారానికి ఉభయపక్షాల వాతావరణాన్ని తొలగించేందుకు చైనా, ఇండియా సాయుధదళాలు వెంటనే మెక్‌మెహన్ రేఖనుంచి ఉపసంహరించుకోవాలని, లడక్‌లో ఆ రేఖనుంచి ఉభయులు వాస్తవంగా తమ తమ అధికారంలోవున్నప్రాంతాల వరకు ఉపసంహరించుకోవాలని ప్రతిపాదించారు. సరిహద్దు గురించి, ఇతర సమస్యల గురించిచర్చలు జరపడానికి ఇద్దరు ప్రధానులు అద్యతనభవిష్యత్తులో సమావేశం కావలెనని కూడ ఆయన సూచించారు.

"నవంబర్ 16వ తేదీన శ్రీ నెహ్రూ తన సమాధానంలో సరిహద్దు సంఘర్షణలు జరిగే ప్రమాదాలను తొలగించడానికి అంత్యం లేకుండా ఉభయప్రభుత్వాలు ఒడంబడిక కుదుర్చుకోవాలన్న సూచనను ఆమోదాన్ని తెలిపారు. అంతర్జాతీయపు సరిహద్దువగాని, దానికి సమీపానగాని భారత ప్రభుత్వం ఎక్కడా కూడ సాయుధ దళాలను నియమించలేదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ఇటీవల సంఘటనలు జరగడం, చైనీస్ దళాలు వాటిలో పాల్గొనడం తెలుసుకున్న తర్వాతనే సరిహద్దు రక్షణ బాధ్యతలను స్వీకరించాలని సైన్యాన్ని భారత ప్రభుత్వం కోరింది. ముందుగా పంపే గస్తీదళాలను పంపరాదని కూడ సరిహద్దున వున్న గస్తీదళాలకు సూచించాము. ఈ సూచనను చైనా ప్రభుత్వం ఆమోదించి వున్నట్టయితే సరిహద్దు సంఘర్షణలు జరిగే ప్రమాదాలనుపూర్తిగా తొలగించడం సాధ్యమవుతుందని తెలియజేశాము. భారత భూభాగంలో వున్న లాంగ్జూ ప్రాంతంచైనా ఆక్రమణలోనే వుండేలప్ప ఒడంబడికనుగాని, తాత్కాలిక చర్యనుగాని భారత ప్రభుత్వం ఆమోదించజాలదు. కాని చైనీయులు ఆ ప్రాంతం నుంచి ఉపసంహరించుకొంటే భారతీయదళాలు దానిని తిరిగి ఆక్రమించుకోబోవని భారతప్రభుత్వం సూచించింది."

"లడక్‌కు సంబంధించినంతవరకు 1956 మ్యాపులలో అంతర్జాతీయపు సరిహద్దుగా చైనీస్ ప్రభుత్వం చూపిన రేఖ పశ్చిమ ప్రాంతానికి భారత ప్రభుత్వం తన పూర్తి సిబ్బందిని ఉపసంహరించుకుంటుందని శ్రీ నెహ్రూ సూచించారు. 1956 మ్యాపులను చైనీస్ ప్రభుత్వం పరిగణిస్తున్నది. అయితే చైనీస్ ప్రభుత్వంతనసిబ్బందిని అధికారపు ఇండియన్ మ్యాపులలో చూపబడిన సంప్రదాయసిద్ధమైన సరిహద్దు తూర్పు ప్రాంతానికి ఉపసంహరించుకోవాలన్న షరతును భారత ప్రభుత్వం విధించింది. ఈ ప్రాంతం విషయంలో ఉభయుల అధికారంలో వున్న ప్రాంతాలగురించి, అధికారాల గురించిన విషయాలు వివాదాస్పదమైనవి కావున యథాతథపరిస్థితిని నిర్ణయించడానికి తగిన మార్గాలులేవు. కావున శ్రీ నెహ్రూ సూచించిన ప్రతిపాదనలు మాత్రమే ఆచరణయోగ్యమైనవి.

"ఉభయ ప్రధానుల సమావేశం విషయమై ప్రస్తావిస్తూ ఉద్రిక్తతను తగ్గించడానికి తోడ్పడగల తాత్కాలికపు ఒడంబడికను కుదుర్చుకొనడానికి తక్షణ చర్యలను తీసికోవలెనని శ్రీ నెహ్రూ సూచించారు. అట్టి ఒడంబడికకు అవసరమైన ప్రాథమిక చర్యలను తీసికొనవలెనని ఆయన తెలియజేశారు."

"శ్రీ చౌ ఎన్—లై డిసెంబర్ 17వ తేదీన వ్రాసిన తన లేఖలో సరిహద్దు సంఘర్షణలను నివారించడానికి తక్షణచర్యలను తీసికోవాలనిసూచిస్తూ శ్రీ నెహ్రూ చేసిన ప్రతిపాదనలను తిరస్కరించారు. సెప్టెంబర్ 27 తేదీన శ్రీ నెహ్రూ వ్రాసిన లేఖకు, నవంబర్ 4వ తేదీన పంపిన "నోట్"కు సమాధానమివ్వలేదు. ఇండియన్ మ్యాపులలో చూపబడిన సంప్రదాయసిద్ధమైన సరిహద్దు గురించి నిరూపించడానికి కావలసిన సాక్ష్యాన్ని భారత ప్రభుత్వం వాటిలో పేర్కొన్నది. వాటికి సమాధానమివ్వడానికి బదులు చైనావారు [illegible] పురోలో డిసెంబర్ 26వ తేదీన ఉభయుల సమావేశం జరగాలని శ్రీ చౌ ఎన్—లై సూచించారు.

"శ్రీ నెహ్రూ డిసెంబర్ 21వ తేదీన శ్రీ చౌ ఎన్—లై కు సమాధానం పంపారు. సరిహద్దున ఉద్రిక్తతను వెంటనే తగ్గించడానికి భారతప్రభుత్వం సూచించిన సహేతుకమైన ప్రతిపాదనలను శ్రీ చౌ ఎన్—లై ఆమోదించకపోవటం విచారకరమని శ్రీ నెహ్రూ తెలియజేశారు. ఉభయదేశాల మధ్యగల విభేదాల గురించి చర్చించడానికి చైనీస్ ప్రధానిని కలుసుకోడానికి తాను సంసిద్ధుడనని పేర్కొంటూ వాస్తవ విషయాలపై పూర్తిగా భిన్నాభిప్రాయాలు వున్నప్పుడు సూత్రాలపై ఒడంబడిక కుదరజాలదని, కాబట్టి తన లేఖకు సమాధానం పంపగలమని చైనీస్ ప్రభుత్వం వాగ్దానం చేసివున్నందున దానిని పంపేవరకు వేచిచూడడం సముచితమని తాను భావిస్తున్నానని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

"చైనాతో సిక్కిం, భూటాన్‌ల సరిహద్దుల సమస్య ఇండియా, చైనాల మధ్యగల సరిహద్దు సమస్యతో ముడిపడివున్నది. సెప్టెంబర్ 8వ తేదీన శ్రీ చౌ ఎన్—లై తన లేఖలో భూటాన్, సిక్కింల సరిహద్దుల సమస్య భారత, చైనాలమధ్య జరగవలసిన చర్చలలోకి రాదని తెలియజేశారు. దానికి శ్రీ నెహ్రూ సెప్టెంబర్ 26వ తేదీన సమాధానంగా వ్రాసిన లేఖలో సిక్కిం, భూటాన్‌ల భూభాగ సమగ్రతను కాపాడడంలో భారతదేశానికి గల బాధ్యతను గురించి చైనాకు తెలిపిన విషయమేనని పేర్కొన్నారు. సిక్కిం ఆంతరంగిక పరిపాలనపై, వైదేశిక సంబంధాలపై భారత ప్రభుత్వం ప్రత్యక్షమైన, ప్రత్యేకమైన అధికారాన్ని కలిగివున్నదని 1890 లోనే చైనీస్ ప్రభుత్వం గుర్తించినదని, భూటాన్ విదేశ సంబంధాలకు సంబంధించిన సమస్యలను గురించి ఇతర ప్రభుత్వాలతో చర్చించడానికి భారతప్రభుత్వానికి మాత్రమే అధికారాలు కలవనీ, భూటాన్ ప్రభుత్వం తరఫున పెక్కు సమస్యల గురించి చైనీస్ ప్రభుత్వంతో ఈవరకే తాము చర్చించివున్నామని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు.

"ఈ విషయంలో ముఖ్యమైన అంశాలు ఇవి:

(ఏ) చైనాతో భారతదేశానికిగల సంప్రదాయసిద్ధమైన సరిహద్దు సుప్రసిద్ధమైనది. సంధులు, ఒడంబడికలు, సంప్రదాయాలు ప్రాతిపదికగా వున్నవి. ఇటీవలివరకు ఏ చైనీస్ ప్రభుత్వం ఎన్నడూ దానిని కాదనలేదు.

(బి) 1959 సెప్టెంబర్ 8వ తేదీన చైనీస్ ప్రధాని శ్రీ చౌ ఎన్—లై తన లేఖలో భారత భూభాగంలోని విశేషమైన ప్రాంతాలు తమవని ప్రథమంగా పేర్కొనడంతో సరిహద్దు పై ప్రస్తుత వివాదం ఉదయించింది.

(సి) గత కొన్ని మాసాలలో భారత—చైనా సరిహద్దున ఉద్రిక్తత పెరిగింది. తమవాదనలను నిలుపుకోడానికి చైనీస్ పై నికరదళాలు ముందుకు చొచ్చుకొని రావడమే దానికి కారణం. అనేకకొన్ని సంఘర్షణలు జరగడానికి దారితీసింది. పెక్కు మంది భారతీయులు మరణించారు.

(డి) [illegible] అకృత్యాలు జరిపినప్పటికీ శాంతియుత పద్ధతుల ద్వారా ఒడంబడికను కుదుర్చుకోవడానికి తాము సర్వదా ప్రయత్నించగలమని భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. అయితే, [illegible] యులు చేస్తున్న వాదాన్ని భారత ప్రభుత్వం ఆమోదించజాలదు. అట్టి ప్రాతిపదికపై రాయభారాలు భారతదేశానికి ఆమోదకరం కావు



ఐసెన్‌హోవర్‌కు క్రుశ్చేవ్ శుభాకాంక్షలు

నూతన సంవత్సర సందేశం

వాషింగ్టన్, జనవరి 11:— అమెరికాలోని రష్యా రాయబారి మైకేల్ మెన్షికోవ్ నేడు ప్రధాని కృశ్చేవ్ పంపిన ఒక సుహృద్భావ సందేశాన్ని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు అందజేశారు.

వైట్‌హౌస్‌కు వెళ్లి వాక్పూర్వకంగా ఆ సందేశాన్ని ఆయన అందజేశారు.

అధ్యక్షునితో 20 నిముషాలపాటు గడిపిన అనంతరం పత్రికా విలేఖరులతో శ్రీ మెన్షికోవ్ ఇలా అన్నారు:

"ప్రధాని కృశ్చేవ్‌నుంచి ఒక సుహృద్భావ సందేశాన్ని తీసుకు వచ్చాను. నూతన సంవత్సరం సందర్భంగా అధ్యక్షునికి, ఆయన కుటుంబానికి కృశ్చేవ్ శుభాకాంక్షలను కూడా తీసుకువచ్చాను."

విలేఖరులు అడిగిన ఇతర ప్రశ్నలకు సమాధానంగా రష్యా—అమెరికా దేశాలకు సంబంధించిన సమస్యలను గూర్చి అధ్యక్షునితో చర్చలేమీ జరుపలేదని ఆయన అన్నారు.

యూదు వ్యతిరేక చర్యలు

డాక్టర్ మూరిన్ సూచన

మిత్రరాజ్యసమితి, జనవరి 11:— జాతివివక్షత విచారణకై మిత్రరాజ్య సమితి నియమించిన ఉపసంఘం, సెమెటిక్ జాతుల వ్యతిరేక విషయంలోను, స్వస్తిక్ ముద్రలను అతికించే విషయంలోను ఏర్పరచుకున్న ముసాయిదా ప్రతిని బహిరంగ చర్చకు సమర్పించింది.

ఇటాలియన్ డెలిగేట్, ప్రపంచ యూదు కాంగ్రెస్ మానవ హక్కుల సంఘానికై వినియోగించబడ్డ అంతర్జాతీయ సంస్థల కోరికపై వచ్చి జరుగుతుండే సభ్యులుగల హ్యూమన్ రైట్స్ కమిషన్ ఏర్పాటు చేయబడింది.

ఇటాలియన్ డెలిగేట్ వ్రాసిన ఒక ఉత్తరంలో "యూదు వ్యతిరేక చర్యలవల్ల తానా కలత చెందిం" అని తెలియజేసింది.

ప్రపంచ యూదు కాంగ్రెస్ ప్రతినిధి డాక్టర్ మారిస్ పెర్ల్‌జవిగ్ ఈ విషయాన్ని గురించి సావకాశంగా చర్చించవలసిందిగా సభ్యులను కోరారు.

వాక్ స్వాతంత్ర్యాన్ని గురించి ప్రస్తావిస్తూ నాగరిక దేశాల్లో భావ స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం విషయంలో కొన్ని హద్దులు, కట్టుబాట్లు ఏర్పరచుకున్నారు అన్నారు.

ఈ దృష్టితోనే ఈ ఉపసంఘం, ఏదైనా చర్యకు ప్రోత్సహించవచ్చు. మిత్రరాజ్యసమితి ఇలాంటిచర్య తీసుకోవడానికి వెనుకంజవేయుదు అన్నారు డాక్టర్ మూరిన్.

పశ్చిమ గోదావరిజిల్లా ప్రాథమిక పాఠశాలలు

పోషణకు విద్యా సెస్సు చెల్లించాలని కలెక్టరు ఉత్తరువు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఏలూరు, జనవరి 12:— పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టరు శ్రీ దిల్‌సుఖ్‌రాం జిల్లాలో ఉన్న ప్రాథమిక పాఠశాలల పోషణనిమిత్తం ప్రతినెల అంటే జనవరి నుంచి జూన్ 1960 వరకు పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్‌కు, జిల్లాలో ఉన్న 14 పంచాయతీ సమితులకు విద్యాసెస్సుల క్రింద అడ్వాన్సులుగా యీ క్రింద సుదహరించిన ప్రకారం డబ్బును ఇవ్వవలసినదిగా ఉత్తర్వులను జారీచేసినట్లు రూఢిగా తెలియవచ్చినది.

జిల్లా పరిషత్‌కు నెలకు రూ 75,000. సమితులు, నెలకు: పెదపాడు రూ. 6,300, దెందులూరు రూ. 3,000, భీమడోలు రూ. 3,800, చింతలపూడి రూ. 2,100, కామవరపుకోట, రూ. 1,300, తాడేపల్లిగూడెం రూ. 1,400, పెంటపాడు రూ. 5,600, గణపవరం రూ. 6,300, నిడదవోలు 2,200, కొవ్వూరు రూ. 2,500, గోపాలపురం 1,600, మొగల్తుర్రు రూ. 2,800, ఆకివీడు రూ. 7,800, కోయలగూడెం రూ. 1,200.

నూజెళ్ళపల్లిలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం

అమ్మనబ్రోలు, జనవరి 9:— అమ్మనబ్రోలు పంచాయతీ సమితి వారి ఆధ్వర్యాన నూజెళ్లపల్లి గ్రామంలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం ఇటీవల జరిగింది. పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ వోగూరి పిరయ్య జెండా ప్రతిష్ఠ చేశారు. శిబిరాన్ని బ్లాక్ ఆఫీసరు శ్రీ ఎం. గోపాలక్రిష్ణారెడ్డి ప్రారంభించారు. సభకు శ్రీ పెంట్యాలవీర రాఘవయ్య (పంచాయతీ అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు. రావూడి, దుద్దుకూరు, నూజెళ్లపల్లి గ్రామాలకు చెందినవారు 50 మంది శిక్షణ పొందారు. శిబిరంలో శ్రమదానం, గ్రామక్రీడలు, వైజ్ఞానిక ప్రదర్శనాలు నిర్వహించారు.

శిబిరనిర్వహణ ఎస్. ఇ. ఒ. శ్రీ యస్. శ్రీరామమూర్తి నిర్వహించారు. పంచాయతీ సమితి విస్తరణ ఉద్యోగులు శ్రీయుతులు గొల్లపూడి శ్రీనివాసరావు, ఆదిరాజ విష్ణురావు, కరవది రామచంద్రరావు, వోడుకూరి లక్ష్మీనరసింహారావుగార్లు పాల్గొన్నారు. నూజెళ్లపల్లి గ్రామంలో సకలార్థ సాధక సహకారసంఘం నెలకొల్పుటకుగాను రూ 500 షేరుధనం వసూలు చేశారు.

అమ్మకం పన్ను సవరణబిల్లు

పశ్చిమ గోదావరి చేంబర్సు అసమ్మతి

ఏలూరు, జనవరి 12:— ఆంధ్రప్రభుత్వం తలపెట్టిన అమ్మకం పన్ను సవరణ బిల్లుకు తమ పూర్తి అసమ్మతిని తెలుపుతూ పశ్చిమ గోదావరి అసోషియేటెడ్ మర్చెంట్సు చేంబర్సు సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

10 వ తేదీ సాయంకాలం పశ్చిమ గోదావరి అసోసియేటెడ్ మర్చంట్సు చేంబర్సు సర్వసభ్య సమావేశంలో శ్రీ కట్టా సుబ్బారావు తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

అధ్యక్షుని ఎన్నికను జరుపుటకుగాను స్థానిక పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దామరాజు వెంకట్రావుని సర్వసభ్యసమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడుగా ఉండాలని కోరుకున్నారు. సభవారి అభిప్రాయాన్ని అంగీకరించి శ్రీ వెంకట్రావు అధ్యక్షత వహించి ఎన్నికను జరిపారు.

శ్రీ మాతే వెంకటనారాయణ అధ్యక్షపదవికి శ్రీ కట్టా సుబ్బారావు పేరును ఉపపాదించారు. శ్రీ వంకినేని రాఘవేంద్రరావు బలపరచారు. ఇతర పేర్లేవీ అధ్యక్షపదవికి సూచింపబడకపోవుటచేత శ్రీ కట్టా సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు తాత్కాలిక అధ్యక్షులు ప్రకటించి గత పదిహేను ఏళ్ళరాలనుంచి ఏకగ్రీవంగా చేంబర్సు అధ్యక్షుడుగా ఎన్నిక అవుతున్న శ్రీ సుబ్బారావుని అభినందించి, అధ్యక్షపదవి నలంకరించి కార్యవర్గ సభ్యుల ఎన్నికలను జరుపవలసిందిగా కోరారు.

శ్రీ సుబ్బారావు అధ్యక్షపీఠమును అలంకరించి ఎన్నికలను జరిపారు. ఈ క్రిందివారు ఏకగ్రీవంగా కార్యనిర్వాహకవర్గానికి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు కందుల రాధాక్రిష్ణారావు, సింహాద్రి కృష్ణారావు, సామంతుల వెంకటేశ్వరరావుగార్లు ఉపాధ్యక్షులు. శ్రీ మండా జగన్నాథరావుగారు ప్రధాన కార్యదర్శి. శ్రీయుతులు మాతే వెంకటనారాయణ, కారుమూరి సత్యనారాయణ సంయుక్త కార్యదర్శులు. శ్రీ మడుపల్లి వీరరాఘవులు కోశాధిపతి.

ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టి, ప్రవేశపెట్టిన అమ్మకంపన్ను రెండవసవరణ బిల్లుకు తమ పూర్తి అసమ్మతిని తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సవరణపట్ల అసమ్మతిసూచకంగా యీ సభవారు నిర్ణయించే తేదీని పూర్తిగా హరతాల్ జరిపి ప్రజావాణిని ధ్వనింపజేయుటకు నిశ్చయిస్తూ మరియొక తీర్మానంగూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. (మ. వి.)

కొచ్చిన్‌కు బర్మా బియ్యం దిగుమతి

ఎర్నాకులం, జనవరి 12:— బర్మానుండి 9,330 టన్నుల బియ్యాన్ని తీసుకొని "జలమంజరి" నౌక గత శుక్రవారం కొచ్చిన్ రేవు చేరినట్లు ప్రకటింపబడింది. ఈ మొత్తం దిగుమతి అయిన బియ్యం కొచ్చిన్‌లో కేంద్రప్రభుత్వపు గిడ్డంగులలో నిల్వచేస్తారు.

విశాఖ జిల్లా స్వతంత్ర పార్టీ సమావేశం

విశాఖపట్నం, జనవరి 10:— విశాఖజిల్లా స్వతంత్రపార్టీ సమావేశం ఇటీవల విశాఖపట్టణ పురమందిరంలో జరిగింది. శ్రీయుతులు యల్.పి. సింహాచలం, సర్దార్ గౌతు లచ్చన్న, వి. వి. రమణ, బి. అప్పారావు, ఇ. నాగయ్య, ఆర్. అప్పాప్రెతుడు, జి. బి. అప్పారావు, టి. నరసింగరావు, ఏ. దశావతారం ఈ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ కొల్లూరు జానకిరామయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. పార్టీ ఆశయాలను సభలో సర్దార్ వివరంగా చెప్పారు. జిల్లా తాత్కాలిక కమిటీని ఏర్పాటుచేశారు. అధ్యక్షుడు: శ్రీ జి. బి. అప్పారావు, ఉపాధ్యక్షులు: శ్రీ సిహెచ్. రామారావు, శ్రీ యస్. అప్పలనాయుడు, శ్రీ కె. అప్పలస్వామి. ప్రధాన కార్యదర్శి: శ్రీ బి. అప్పారావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ యల్.పి.సింహాచలం శ్రీ ఏ. దశావతారం; శ్రీ వి. సూర్యనారాయణ రాజు.

ఇతర సభ్యులను చేర్చుకోవడానికి అధ్యక్షునకు అధికారం యిచ్చారు.

బందరు, జనవరి 13:— శ్రీ డి. వి. సుబ్బారావు దశాహం 16న జరుగుతుందని నారి ప్రముఖులు శ్రీయుతులు బాల గంగాధరతిలక్, బాలవెంకటసుబ్రహ్మణ్యం, వెంకటబాల నటరాజశేఖర్‌లు తెలియజేశారు.

సోమశిల ప్రాజెక్టును తృతీయ ప్రణాళికలో చేర్చాలి

గూడూరు డివిజన్ స్వతంత్రపార్టీ అభ్యర్థన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గూడూరు, జనవరి 12:— ప్రభుత్వం సోమశిల ప్రాజెక్టు ఆవశ్యకతను గుర్తించి, తృతీయ ప్రణాళికలోనైనా చేర్చాలని గూడూరు డివిజన్ స్వతంత్రపార్టీ కార్యకర్తలు తీర్మానించారు.

గూడూరు డివిజనులోని వాకాడు, వెంకటగిరి, సూళ్ళూరుపేట, గూడూరు తాలూకాలనుండి సుమారు 200 మంది స్వతంత్రపార్టీ సభ్యులు కార్యకర్తలు, సానుభూతిపరులు 10 వ 'జయా మ్యాన్షన్సు' భవనములో శ్రీ బెజవాడరామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశమైనారు.

ప్రారంభములో యిస్కా రామయ్య ప్రత్యేక ఆహ్వానితులను నాయకులను శ్రీయుతులు బెజవాడ రామచంద్రారెడ్డి, వాకాటి సంజీవశెట్టి, దివి కొండయ్య చౌదరి, ఎం. ఎల్. ఏ. ధనింకుల నరసింహంగార్లను ప్రతినిధులకు పరిచయం చేశారు.

శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి స్వాగతోపన్యాసములో స్వతంత్రపార్టీస్థాపన ఆవశ్యకతను గూర్చి, ప్రస్తుతంనాగపూరు తీర్మానాన్ననుసరించి భూసంస్కరణల విషయంలో ప్రభుత్వం తప్పుదారిన నడుచుచున్నదని ప్రస్తుత ప్రభుత్వమైఖరి మధ్యతరగతులకు గ్రామికప్రజానీకానికీ ఎడతెగని అక్రమం చేయుచున్నదని నుడివారు.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి తమ దీర్ఘోపన్యాసములో శ్రీ సి. రాజగోపాలాచారి నాయకత్వాన భూస్వాములకూ, వ్యాపారస్థులకూ, మధ్యతరగతులప్రజానీకానికీపేటకజనానికీఎంతైనను శ్రేయస్కరం పెంపొందింపజేయడమేనని నొక్కివక్కాణించారు.

శ్రీయుతులు దివి కొండయ్యచౌదరి, దండమూడి దశరధరామయ్య, ఎస్. విజయరాజకుమార్‌గారలుకూడా మాట్లాడారు.

ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు: అఖిలభారత స్వతంత్రపార్టీ బొంబాయి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన పార్టీ ప్రణాళికలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

గూడూరు డివిజన్ స్వతంత్రపార్టీ కార్యసభ్యులుగా శ్రీయుతులు కె. రాజారామరెడ్డి, ఇస్కా రామయ్య, పెట్లూరి రాఘవరెడ్డి, బి. వి. కృష్ణారెడ్డి, కొల్లపనేని లక్ష్మీనారాయణయ్య, చింతా రాఘవరెడ్డి, పెమ్మసాని నరసయ్యనాయుడు గారలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి యీ కార్యవర్గ సభ్యులును, ఆ యీ తాలూకా పట్టణములలో పర్యటించి, తాలూకా పట్టణ సంఘాలనునియమించే అధికారం యిచ్చారు. శ్రీ ఇస్కా రామయ్యగారి వందనసమర్పణతో కార్యక్రమం విజయవంతముగాసమాప్తమయింది.

భద్రాచలంకు శ్రీ ఎం. పి. పాయ్‌రాక

భద్రాచలం, జనవరి 11 ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎం. పి. పాయి యిటీవల భద్రాచలం విచ్చేశారు.

తాలూకా ప్రధాన కాంగ్రెసుకార్యదర్శి వై. వి. శివశాస్త్రి తదితర ఉద్యోగులు స్వాగతమిచ్చారు. పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ కొత్తగూడెములో నిర్మాణము, చేయదలచిన ఎరువుల కర్మాగారానికి ఫాస్‌ఫేట్సు కాకినాడరేవునుండి గోదావరిపై తీసుకువచ్చుటకు గల అవకాశాల తనిఖీ నిమిత్తం వచ్చినట్లు తెలియజేశారు.

తాడికొండలో ముక్కోటి ఉత్సవం

తాడికొండ, జనవరి 10:— తాడికొండలోని శ్రీ వేణుగోపాల స్వామి ముక్కోటి ఏకాదశిన ఉత్తరద్వార దర్శన ఉత్సవం, శ్రీ వావిలాల శ్రీరామమూర్తి దేవాలయ పునరుద్ధరణ సంఘం ఆధ్వర్యాన చాల వైభవంగా జరిపారు.

శ్రీ స్వామి ఆలయం, వాహనాలు, రథం శిథిలావస్థలో నుండుటచే, నామమాత్రంగా, నిత్య ధూప, దీప, నైవేద్యం జరుగుచున్నవే గాని, ఉత్సవాలు జరుగుటలేదు. ఇట్టి శిథిల దేవాలయాన్ని, స్థానిక దేవాలయ పునరుద్ధరణసంఘం భక్తుల సహాయ, సంపత్తితో, పడిపోయిన కట్టడాల కొన్నింటిని, మరమ్మతు చేసి, గత వైశాఖమందు యథావిధిగా ఉత్సవాలు చేయించి ఆలయమున కొక నూతనశోభను కలుగజేశారు. ఇటీవల శ్రీ పైడి లక్ష్మయ్య ఆలయ విద్యుద్దీపాల ప్రారంభోత్సవం జరిపిన సంగతి వాని "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే.

స్థానిక పంచాయతీ బోర్డుచే నియుక్తులై గత రెండు మాసాలనుండి, భాగవతంలోని "దశమ స్కంధాన్ని" పురాణ కాలక్షేపం చేసిన, "అభినవవ్యాస" శ్రీ బిట్రా ఆంజనేయులుకి దేవాలయ పునరుద్ధరణ సంఘం ఆధ్వర్యాన శ్రీ వంగర శ్రీరామమూర్తి నూతన వస్త్రాలను బహూకరించారు.

చిత్తూరునుంచి 'ఆంధ్రప్రభ'

రాయలసీమ, మద్రాసు, మైసూరు ప్రాంతీయులకు ప్రత్యేక సౌకర్యం

రాయలసీమ, మద్రాసు, మైసూరు ప్రాంతాలలోని మా పాఠకుల సౌకర్యంకోసం 1960 జనవరి 16 మొదలుకొని చిత్తూరునుంచికూడా "ఆంధ్రప్రభ" ప్రత్యేకంగా వెలువడగలదు.

పై ప్రాంతాలలోని పాఠకులకు "ఆంధ్రప్రభ" ఇతర దినపత్రికలకంటే ముందుగా అందగలదు. అన్ని చోట్ల మా ఏజంట్లవద్ద "ఆంధ్రప్రభ" కాపీలు అమ్మబడును.

మేనేజర్
ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్
విజయవాడ

నేడే చూడండి! విజయవాడ-సరస్వతిలో

నయా సంసార్‌వారి
చార్ దిల్ చార్ రాహే
రాజకపూర్, మీనాకుమారి, షమ్మీకపూర్
నిమ్మి, అజిత్, కుంకుమ్, డేవిడ్
డైరక్షన్ అబ్బాస్ మ్యూజిక్ అనిల్ విశ్వాస్
త్వరలో
లీలామహల్ - వైజాగ్
విజయ - రాజమండ్రి
పూర్ణా - కాకినాడ
—శ్రీశైల్ రిలీజ్

ఉదయం ఆటతో ప్రారంభము

Printed and Published by S. V.Swami, B.A., at The Andhra PrabhaPress, Gandhinagar, VIJAYA-WADA-2. Editor: NeelamrajuVenkata Seshaiah.

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 15
8 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: శుక్రవారం
15-1-1960

THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801 566

అణ్వస్త్ర పరీక్షలు: రష్యా వైఖరి

మాస్కో, జనవరి 14:—

అణ్వస్త్ర పాటవ పరీక్షలను పాశ్చాత్యరాజ్యాలు తిరిగి ప్రారంభించకపోతే, రష్యా వాటిని మళ్లీ మొదలుపెట్ట దల్చుకోవటంలేదని సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా కృష్చేవ్ నేడిక్కడ సుప్రీం సోవియెట్ (రష్యన్ పార్లమెంటు)లో ఆయుధ విసర్జనపై ప్రసంగిస్తూ ప్రకటించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారిచే కాంగ్రెసు అధ్యక్ష పదవీ స్వీకారం

బొంబాయి, కేరళ మున్నగు సమస్యలు సాధించినందుకు శ్రీమతి ఇందిరా గాంధికి నూతనాధ్యక్షుని ప్రశంస

శోభాయమానంగా అలంకరించిన సభాస్థలిలో విషయనిర్ణయ సంఘంచే ఆర్థికతీర్మానంపై చర్చ

సదాశివనగర్, జనవరి 14:—

కాంగ్రెసు అధ్యక్ష పదవిని శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ ఉదయం శ్రీమతి ఇందిరా గాంధీ వద్దనుంచి స్వీకరించి అధ్యక్షస్థాన మలంకరించగానే 65 వ కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణయసంఘ సమావేశం ప్రారంభమైంది. ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వీరన్నగౌడ్ పూర్వ, ప్రస్తుత అధ్యక్షుల నిరువురనూ పూలమాలాలంకృతులను చేశారు.

విషయ నిర్ణయ సభగా రూపొందిన అఖిలభారత కాంగ్రెసు సంఘం, శోభాయమానంగా అలంకరింపబడిన సదాశివనగర్ సభాస్థలిలో సమావేశమై ఆర్థిక తీర్మానంపై చర్చ ప్రారంభించింది. ప్రణాళిక కార్యక్రమాలను పూర్తిగానూ, శీఘ్రంగానూ, ప్రజలకు మిక్కిలి ప్రయోజనకరంగాను ఉండేరీతిని అమలుపరచవలసిన ఆవశ్యకతనుగూర్చి పలువురు వక్తలు ప్రసంగించారు. శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని శ్రీ యస్. నిజలింగప్ప బలపరచారు.

కాంగ్రెసు అధ్యక్షపదవి స్వీకరిస్తూ, శ్రీ సంజీవరెడ్డి కేరళ, బొంబాయి మున్నగు సమస్యలను పరిష్కరించి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రశంసార్హమైన కృషిచేశారని ప్రశంసించారు.

శోభాయమానంగా అలంకృతమైన వేదికపై కాంగ్రెస్ మహాసభ విషయ నిర్ణాయక సంఘం ఇక్కడ సమావేశమైంది.

పదవినుంచి విరమిస్తున్న శ్రీమతి ఇందిరా గాంధి గత సంవత్సరంలో జరిగిన కృషిని గూర్చి ప్రతినిధులకు వివరించిన అనంతరం నూతన కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ నీలం సంజీవరెడ్డిగారు బాధ్యతాయుత పదవిని చేపట్టారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఆయనను పూలమాలాలంకృతులను చేశారు.

విశాలంగా నిర్మించబడిన వేదికపై శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ సంజీవరెడ్డిగార్లతో పాటు ప్రధాని నెహ్రూ, కేంద్రమంత్రులు, రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యదర్శులు, వర్కింగు కమిటీ సభ్యులు మొదలైన వారంతా ఆసీనులై ఉన్నారు. వేదిక వెనుక నేపథ్య సన్నివేశంగా వెండి, ఆకుపచ్చ రంగుకాగితాలతో తయారు చేయబడిన మైసూర్ శాసనసభా భవనం నమూనా చిత్రం అమర్చబడింది. గాంధీమహాత్ముడు, ప్రధాని నెహ్రూ, శ్రీ సదాశివరావు చిత్రపటాలు వేదికను అలంకరించాయి.

'వందే మాతరం' ఆలాపనతో సభ కార్యక్రమం ప్రారంభమైంది.

ఉపోద్ఘాత వాక్యాలు

నూతన అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి తొలి పలుకుల్లో పార్టీ అభివృద్ధికై పదవిలో ఉన్న కొద్దికాలంలోను శ్రీమతి ఇందిరాగాంధి సాధించిన గణనీయమైన, శ్లాఘనీయమైన కృషిని బహువిధాల ప్రశంసించి కమిటీ తరఫున ఆమెకు అభినందనలు సమర్పించారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఇంకా మరికొన్నాళ్లపాటు అధ్యక్షురాలుగా ఉండాలని అంతా వాంఛించామని, కాని అనేక కారణాలవల్ల, ప్రత్యేకించి ఆరోగ్య కారణం దృష్ట్యా ఆమె ఆ వాంఛితాన్ని తీర్చలేకపోయారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఈ పరిస్థితుల్లో 'నేను' ఒక వైపు ఎంతో సంకోచంతో, మరోవైపు అందరి నుంచి పరిపూర్ణ సహకారం ఉంటుందనే ఆశతో అధ్యక్ష పదవిని నిర్వహించటానికి అంగీకరించానని అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

ఇందిరా గాంధి కృషి ప్రశంస

పదవిలో ఉన్నది ఎంతో తక్కువ కాలమే అయినా శ్రీమతి ఇందిరాగాంధి విజయవంతంగా అనేక సమస్యలను పరిష్కరించటంతో పాటు కేరళ సమస్యను ధైర్యంగా ఎదుర్కొని, ఒక పరిష్కారాన్ని సాధించగలగటం అనేకవిధాల గణనీయం అని శ్రీ సంజీవరెడ్డి ప్రస్తుతించారు. శ్రీమతి ఇందిరాగాంధి త్వరలో ఆరోగ్యాన్ని కోలుకొని అధ్యక్షహోదాలో కాకపోయినా కాంగ్రెస్ సంస్థను మరింత శక్తిసంపన్నం చేయటానికి ఎక్కువ బాధ్యతలు స్వీకరించగలరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

డాక్టర్ పట్టాభి మృతికి సంతాపం

తర్వాత విషయ నిర్ణాయకసభ గత యేడాది మరణించిన కాంగ్రెస్‌వాదులను సంస్మరిస్తూ

(మిగతా 2 వ పేజీలో)

నెహ్రూ ఆహ్వానం: కృశ్చేవ్ ఆమోదం

మాస్కో, జనవరి 14:—

ఇండోనేసియా వెళ్లేటప్పుడు భారతదేశాన్ని సందర్శించవలసిందిగా భారత ప్రధాని నెహ్రూ పంపిన సందేశాన్ని తాను ఆమోదించానని సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ ఇవ్వాళ రష్యాపార్లమెంటు అయిన సుప్రీం సోవియట్‌తో ఉపన్యసిస్తూ తెలియజేశారు.

జనవరి 11 న హైదరాబాదు విచ్చేసిన సోవియెట్ న్యాయమూర్తుల, న్యాయవాదుల ప్రతినిధివర్గంతో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి (కాంగ్రెసు అధ్యక్షుడు)

మాస్కో, జనవరి 14:— రష్యా సాయుధ బలాలలో 12 లక్షలమందిని తగ్గించివేసుకొనడంవల్ల 1600 నుంచి 1700 కోట్ల రూబుల్స్ వరకు ధనం ఆదా కాగలదని శ్రీ కృశ్చేవ్ విశదంచేశారు.

లండన్, జనవరి 14:— దక్షిణాఫ్రికా వస్తువులను బహిష్కరించాలని మలయన్ ట్రేడర్స్ యూనియన్ కాంగ్రెస్ వ్యాపార సంస్థలకూ, ఛాంబర్ ఆఫ్ కామర్సులకూ విజ్ఞప్తి చేసింది.

యువజనావళికి అత్యధిక అవకాశాలు

ఆంధ్రముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్య ఎన్నిక కావటమే నిదర్శనమని పదవీవిరమణ చేస్తూ శ్రీమతి ఇందిరా గాంధీ వివరణ

సదాశివనగర్, జనవరి 14:—

యువకుల ఆశయాలకు అధిక అవకాశాలు కల్పించుటకు కాంగ్రెసు సంస్థ చేస్తున్న ఇతోధిక ప్రయత్నాల ఫలితంగా యువజనావళి కాంగ్రెసు పిలుపును అందుకొని, కాంగ్రెసులో అధిక సంఖ్యాకంగా చేరుతున్నారని నేడు ఇక్కడ కాంగ్రెసు అధ్యక్షపదవీ విరమణచేస్తున్న శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

పదవి విరమణ చేసేముందు శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రసంగంలో కాంగ్రెసు సంస్థ సమస్యల దగ్గరనుండి, ఉత్తర సరిహద్దుల పరిస్థితుల వరకూ సింహావలోకనం చేశారు.

భారత భూభాగంపై చైనాదురాక్రమణ చర్య, భారతజాతి క్రోధానికి, ఆగ్రహానికి దారి తీసిందన్నారు. [illegible] సమైక్యతను సాధించి, దేశానికి [illegible] ప్రమాదాన్ని ఎదుర్కొనటానికి [illegible] మనస్పష్ట పర్యాలపట్ల యాతనప్పట్టి కేంద్రీకృతం చేయటానికి బదులు, కొందరు నిరసన ప్రకటించుట వంటివి జరుపుతూ కొంతశక్తిని దుర్వినియోగం చేయటంవల్ల, అనుచితవాదాన్ని ప్రోత్సహించారు. ముఖ్యంగా ఆశయసిద్ధికి, పట్టుదలకు సంసిద్ధం కావాలన్నారు.

కాంగ్రెసు సంస్థ, కాంగ్రెసు ప్రభుత్వాలు చేసిన పనిని గురించి స్థూలంగా సమీక్షిస్తూ

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసు కార్యదర్శి పదవి

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నియమింపబడనున్నారని వార్త

(మన విలేఖరి) హైదరాబాదు, జనవరి 14:—

అఖిలభారత కాంగ్రెసు ప్రధానకార్యదర్శులలో ఒకరుగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు వెళ్ళటం దాదాపు నిర్ణయం కావడంవలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గంనుంచి ఆయన త్వరలోనే తప్పుకో వచ్చునని భావిస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ప్రయత్నాలుచేసినప్పటికీ శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకుడు కావడానికి జరిపిన ప్రయత్నంలో విజయాన్ని పొందలేదని ఇక్కడ అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారి అనుచరులలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మినహాగా తక్కినవారి నందరినీ మంత్రివర్గంనుంచి మినహాయించినారని కూడ భావిస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ నాయకుడు అయినప్పుడు అవలంబించిన వైఖరినే ప్రస్తుత నాయకత్వం కూడ శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారిని మాత్రమే మంత్రివర్గంలోకి తీసికొనడంద్వారా అనుసరిస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు కాంగ్రెసులోని ప్రత్యర్థి వర్గంనుంచి శ్రీ గోపాలరెడ్డిగారిని మాత్రమే మంత్రివర్గంలోకి తీసికొనడం వలన ఆంధ్ర కాంగ్రెసు రాజకీయాలలో పెక్కు పరిణామాలు సంభవించినవి. డెమోక్రాటిక్ పార్టీని ఏర్పాటుచేశారు. ఆపార్టీ నితర్వాతస్వతంత్రపార్టీలో విలీనంచేశారు.

"సాహసోపేతుడు శక్తిసంపన్నుడు"

సదాశివనగర్, జనవరి 14:—

కాంగ్రెసు అధ్యక్షపదవిని శ్రీ సంజీవరెడ్డికి అప్పగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధీ ఆయనను ఇలా ప్రశంసించారు:

కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు యువకుడు, శక్తిసంపన్నుడు, ముందుకు చొచ్చుకుపోగల సాహసోపేతుడు కావటం చాలా సంతృప్తి కరమైన విషయమని, కాంగ్రెసువాదులు తమ శక్తి ప్రపత్తులను వారిపట్ల వ్యక్తపరచటానికి అన్నివిధాలా అర్హులని, కాంగ్రెసును మరింత శక్తివంతంగా చేయటానికి, కాంగ్రెసు కార్యక్రమాలను చాలావరకూ అమలు పర్చటానికి వారు పూనుకోటానికి వెనుకాడరనే విషయంలో తమకెట్టి సంశయం లేదన్నారు.

చిత్తూరు నుంచి 'ఆంధ్రప్రభ'

రాయలసీమ, మద్రాసు, మైసూరు ప్రాంతీయులకు ప్రత్యేక సౌకర్యం

రాయలసీమ, మద్రాసు, మైసూరు ప్రాంతాలలోని మా పాఠకుల సౌకర్యంకోసం 1960 జనవరి 16 మొదలుకొని చిత్తూరునుంచికూడా "ఆంధ్రప్రభ" ప్రత్యేకంగా వెలువడగలదు.

పై ప్రాంతాలలోని పాఠకులకు "ఆంధ్రప్రభ" ఇతర దినపత్రికలకంటె ముందుగా అందగలదు. అన్ని చోట్ల మా ఏజంట్లవద్ద "ఆంధ్రప్రభ" కాపీలు అమ్మబడును.

మేనేజర్
ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్
విజయవాడ

రష్యా కమ్యూనిస్టు పార్టీలో పెద్ద మార్పు

అంతరంగికవ్యవహారాల మంత్రిత్వశాఖ రద్దు

వాషింగ్టన్, జనవరి 13:—

సుప్రీమ్ సోవియట్ (సోవియట్ పార్లమెంటు) సమావేశం కాబోయే సమయాన రష్యా ప్రభుత్వోద్యోగాలలో పెద్దమార్పులను ప్రకటించింది. ముఖ్యోద్యోగులలో పెద్దమార్పు తెచ్చేటటువంటివివి. దానిప్రకారం, అంతరిక వ్యవహారాలశాఖ ఎత్తివేయబడుతున్నది.

ఈ సమావేశం చాలా ముఖ్యమైనదని భావిస్తున్నారు. శ్రీ నికితా కృశ్చేవ్ విదేశవిధానంపైన బహుశా నిరాయుధీకరణపైన ఒక ప్రకటన చేస్తారనుకుంటున్నారు.

నేడు ప్రకటించిన మార్పులు ఇవి:

1. అంతరంగిక వ్యవహారాలశాఖ ఎత్తివేస్తారు. ఈ శాఖ బాధ్యతలను సోవియట్ యూనియన్‌లోని వివిధ రిపబ్లిక్కుల అంతరంగిక వ్యవహారాల శాఖలకు వికేంద్రీకరిస్తారు.

2. శ్రీ కృశ్చేవ్‌కు సన్నిహితుడుగాను, సోవియట్ కమ్యూనిస్టుపార్టీలో ద్వితీయుడుగా పరిగణించబడుతున్న అలెక్సీ కిరిచెంకోకు [illegible] రోస్టోవ్ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి పదవి అప్పగించారు. ఈ రోస్టోవ్ ట్రాక్టర్ల ఉత్పత్తి విషయంలో చాలా ముఖ్యకేంద్రం.

3. లండన్‌లో సోవియట్ రాయబారి జాకోబ్ మాలిక్‌ను "ఇతరమైన పని" మీద [illegible] చేశారు.

శ్రీ కిరిచెంకో

రోస్టోవ్ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శిగా శ్రీ కిరిచెంకో నియమింపబడినట్లు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ వార్తాపత్రిక 'ప్రావ్దా' నేడు ప్రకటించింది.

అయితే, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రిసీడియం సభ్యత్వాన్ని, కేంద్ర సంఘ కార్యదర్శి పదవిని ఆయన తనకు తానుగా వదులుకున్నారో లేదో ఈ ప్రకటన తెలియజేయలేదు.



"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను	పోష్టుద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

జనతా కాలేజి గుంటూరు-1.

కనీసము: ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్, ప్యాసయినవారు భారత రాష్ట్ర ప్రభుత్వములచే రికగ్నైజు కాబడి, గొప్ప ఉద్యోగ అవకాశములుగల ఎ. సి. డబ్ల్యు. ఎ.(లండన్) ఎ. ఐ. సి. డబ్ల్యు.ఎ. (ఇండియా) తప్పినవారు డి. కాం (ఢిల్లీ, బొంబాయి) కోర్సులు చదువవచ్చును.
క్లాసులు ప్రారంభం: 15—1—1960. పూర్తి వివరములకు రు 1 లు ఎం. ఒ. పంపవలెను.

డా. కె. బి. యస్. రావ్ ప్రిన్సిపాల్.

సత్తెనపల్లి పంచాయతి

సీలువేసిన టెండర్లు యీ దిగువ కనుపరచిన పనులు చేయుటకు, సప్లయి చేయుటకు గుంటూరు జిల్లా సత్తెనపల్లి పంచాయితి ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే 25—1—60 తేది సాయంత్రం 4 గంటలవరకు తీసికొనబడును. టెండర్లు పంపగోరువారు ఆ యా పనులకు దిగువగా కనుపరచిన డిపాజిట్లు రొక్కముగా చెల్లించవలయును. డిపాజిట్లు కట్టని టెండర్లు నిరాకరించబడును. సదరు టెండర్లు 25—1—60 తేది సాయంత్రం 4—30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తెరువబడును. వివరములు సత్తెనపల్లి పంచాయతి ఆఫీసుతో తెలిసికొనవలయును.

ఎ. వేణుగోపాలస్వామి వీధి రిపేరు.
ఎస్టిమేటు మొత్తము రూ. 1600 లు. డిపాజిట్టు రూ. 38— లు.
బి. 7 వ వార్డులో సిమెంటు పైపులు బిగించుట.
ఎస్టిమేటు మొత్తము రూ. 448— లు. డిపాజిట్టు రూ. 13— లు.
సి. సత్తెనపల్లి పంచాయతి ఏరియాలో 3000 ఇండ్ల నెంబర్లు వేయుట.
డిపాజిట్టు రూ. 30— లు.
డి. 20 లైట్ పోలులు ప్రకమ్ములు 16 గాజ్ జి. ఐ. షీటు ప్రక్కల హోల్డర్స్‌తో సహా.
డిపాజిట్టు రూ. 30— లు.

ఎస్. నరసింహులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కెమికల్సు లిమిటెడ్, నిడదవోలు

కంపెనీ కార్యదర్శులు విజ్ఞానం ఇండస్ట్రీసు వారి రాజీనామాను ఆలోచించి, కంపెనీ నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయుటను గురించి:

తీర్మానం: కార్యదర్శుల రాజీనామా ఉత్తరం చదవబడ్డమైనది. ఉత్తరంలో పేర్కొన్న విషయాలను బట్టి అత్యంత విచారంతో కార్యదర్శుల రాజీనామాను ఇందువెంట్లాలముగా అంగీకరించబడ్డమైనది. కంపెనీకి వారు చేసిన సేవను జనరలుబాడీ ప్రశంసించి రికార్డు చేసింది. తిరిగి జనరలుబాడీ సమావేశము జరిగేవరకు గానీ, లేక మేనేజింగు ఏజంట్లను నియమించేవరకు గాని — ఏది త్వరలో జరిగితే అంతవరకు — కంపెని మేనేజింగు డైరెక్టరుగా శ్రీ కే. కొండయ్యగారిని నెలకు అయిదు వందల రూపాయలపై నియమిస్తూ కూడా తీర్మానించడమైనది.

ప్రతిపాదకులు: శ్రీ కె. శేషశాయి, ఉపపాదకులు: శ్రీ టి. నరసింహారావు— ఏకగ్రీవంగా ఆమోదించడమైనది.

(సం.) పాతూరి నాగభూషణం, మీటింగు చైర్మను.

కంపెనీ ఆక్టు 269 సెక్షను ప్రకారం, నిడదవోలులో తీ. 30—7—1959 వ తేదీని జరిగిన కెమికల్సు లిమిటెడ్ వాటాదార్ల సమావేశంలో ప్రవేశపెట్టబడిన పై తీర్మానం కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందవలసి యుంది.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

ఆంధ్ర యూనివర్సిటీ కాంపస్‌లో ఒక కాంటీన్ నడుపుటకు సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 30—1—60 శనివారము సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. స్పెసిఫికేషన్ కండిషనులతో దరఖాస్తు ఫారం, రిజిస్ట్రారుకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

కె. సింహాద్రిరావు, డిప్యూటీ రిజిస్ట్రారు.

కావలెను

విజయవాడ మునిసిపాలిటీ

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు క్రింది సంతకం దారుకు 30—1—60 లోగా అందునట్లుగా అర్హతగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణీత దరఖాస్తు ఫారములు విజయవాడ మునిసిపల్ ఇంజనీరునుండి పొందవచ్చును.

1. డ్రాఫ్ట్స్‌మన్ 1వ గ్రేడు జీతం స్కేలు రు. 70—3—115.
2. ట్రేసరు జీతం స్కేలు రు. 35—1—55.
3. మెకానికల్ సూపర్‌వైజర్ జీతం స్కేలు రు. 100—5—150—10—180.
4. ఎలక్ట్రీషియన్ 2వ గ్రేడు జీతం స్కేలు రు. 40—2—60—1—65.

(సం.) [illegible], మునిసిపల్ అండ్ స్పెషల్ ఆఫీసరు.

శ్రీ వికారినామ సంవత్సరం
పుష్య బహుళ విదియ
1960 జనవరి 15 శుక్రవారం
బహుళ విదియ పూర్తి
పుష్యమి న. 2—10 గం. వరకు
వర్జ్యం రా. 3—44 ను. 5—26గం. వరకు

ఆంధ్రప్రభ
1960 జనవరి 15, శుక్రవారం

ఉత్తర సరిహద్దు అనిశ్చితమా?

చీనా-భారత సరిహద్దు రేఖను గూర్చి ప్రధాని నెహ్రూ ప్రభృతులు ఇంతకుపూర్వం ఎన్ని వివరణలు చేసినా, చాలమందికి అనుమానం ఒక పట్టాన వదలడంలేదు, - నిజానికి రేఖ ఇవతల మిథ్యయని కచ్చితంగా ఇదివరకెన్నడూ నిర్ధారణ కాలేదేమో నని.

అందుకనే, చీనా అవలంబించిన దౌర్జన్యపద్ధతులను ఒక ప్రక్క కంటగించుకుంటూనే, యీ సరిహద్దు రేఖను ఇప్పుడు సంప్రదింపులద్వారా క్రొత్తగా నిర్ధారణ చేసుకొంటామంటున్న చీనా ప్రధాని వాదనలోనే ఎక్కువబలం ఉన్నదేమో అని పలువురు విశ్వసించుకోడం జరుగుతూవున్నది.

అమెరికా విదేశాంగమంత్రి హెర్టరంతవాడు ఇటీవలలో ఈ అనుమానాన్ని బలపరచడం జరిగింది. తనకు తెలిసినంతవరకు ఈ సరిహద్దురేఖ నిర్ధారణ కానట్లే అతడు మాట్లాడాడు. ఇక అతని తీవ్రాక్షేపణకు గురియైన విషయం ఇదొక్కటే,- జబర్దస్తీగా దురాక్రమణలు జరిపి చీనా ఈ సరిహద్దు సమస్య పరిష్కరించ బూనుకోవడం.

దురాక్రమణబుద్ధి గల చీనాకు వ్యతిరేకంగా భారతదేశానికి అమెరికా అన్నివిధాలా తోడ్పడగలదనే అతని హామీ. ఆవిధంగా భారతదేశానికి తోడ్పడే అవకాశం లభించడంకంటె పండగలేదు అమెరికాకు నిజంగా. తాటస్థ్యవిధానంతో తమకు ఆ అవకాశం భారతదేశం ఇచ్చింది కాదనే అతని బాధ. కాని, అమెరికా తోడ్పాటుమాట ఎలావున్నా, హెర్టరన్న యీమాటవల్ల సరిహద్దురేఖ విషయంలో భారతదేశ వాదానికి కొంత బలహీనత చేకూరినట్లయింది.

తరువాత పార్లమెంటులో ఈ ప్రసక్తి వచ్చినప్పుడు, నెహ్రూ ప్రధాని కొంత కలతపడి, అమెరికన్ ప్రభుత్వానికి మనవాదం సరిగా అర్థంకాలేదో, లేక అర్థమయ్యేటట్లుగా మనవాళ్ళు చెప్పలేకపోయినారో, ఏదో జరిగి వుంటుందని వక్కాణించారు.

అమెరికాయే ఈ అపోహలో పడ్డప్పుడు, ఇక ఇతర దేశాలు పడవన్న హామీ ఏమిటి? ఎలాగైనా తంటాలుపడి ఈ అపోహను తొలగించవలసిన బాధ్యత భారత ప్రభుత్వానికున్నది. బహుశః అందునిమిత్తమే, ఈ సరిహద్దు రేఖను గూర్చి తమవాదం మరింత సోపపత్తికంగా స్పష్టంచేస్తూ ఒక చిన్నపొత్తం తయారుచేసి విదేశప్రభుత్వాల కన్నిటికీ ఈ వారం అందజేశారు. ఇకనైనా ఈ అపోహలు అంతరిస్తాయని ఆశించవచ్చు.

ఏలనంటే, ఇదివరకు బాగా వెల్లడికాని విషయాలు కొన్ని ఈ పొత్తంలో వారు ప్రస్తావించారు. ఒడంబడికలనుబట్టీ, ఆచారాన్నిబట్టీ ఈ సరిహద్దురేఖ ఏనాటినుంచో సునిశ్చితమై ఇరువాగులవారికీ ఆమోదపాత్రమై వుంటూ వచ్చినదనీ, నిన్నమొన్న తలయెత్తిన యీ కమ్యూనిస్టు ప్రభుత్వంతప్ప యింతకుపూర్వం ఏ చీనాప్రభుత్వమూ ఈ సరిహద్దురేఖను అధిక్షేపించియుండలేదనీ ఇందు వారు విశదీకరించారు.

చీనా, భారత దేశాల మొత్తం సరిహద్దుపొడవు 2200 చదరపు మైళ్ళు. ఇందులో సిక్కిం, భూటాన్‌భాగాల సరిహద్దుపొడవు 440 మైళ్ళు. ఈ సరిహద్దును ఆచారంతో పాటుగా ధ్రువపరిచే ఒడంబడికలున్నవి. అలా ధ్రువమైన సరిహద్దు వరకూ భారతప్రభుత్వం తన అధికారం చలాయించి యుండడాన్ని ఇదివరకే చీనాప్రభుత్వమూ ఆక్షేపించియుండలేదు.

'మెక్‌మహన్ రేఖ' అనబడే ఈశాన్య సరిహద్దు రేఖ నిర్ణయం 1913-14 సిమ్లా సమావేశంలో జరిగినప్పుడు, చీనా ప్రతినిధి సంతకం పెట్టేతరువాత చీనా ప్రభుత్వం దాని ఆమోదించనిమాట నిజం. కాని, ఈ ఆమోదించకపోవడం టిబెట్టుకూ చీనాకూ మధ్య గల సరిహద్దుల విషయమై ఆ ఒడంబడికలో ఉటంకించిన దానికి సంబంధించినదే కాని, భారత ఈశాన్యసరిహద్దుకు సంబంధించినది కాదు. చీనా ప్రభుత్వం దరిమిలా మొదట 1914 లోను, తరువాత 1919 లోనూ, ఆ ఒడంబడికలో తనకు సమ్మతం కాని విషయాలను క్రోడీకరిస్తూ చేసిన ప్రకటనవల్ల ఇదిస్పష్టపడుతూ ఉన్నది. అందు భారత ఈశాన్య సరిహద్దు ప్రస్తావన లేనేలేదు. అంటే, అది వారికి ఆక్షేపణీయంగా అప్పటికి కనిపించలేదనేఅర్థం చేసుకోవలెనుగదా!

సిమ్లా ఒడంబడికలోని ఇతరాంశాలను అధిక్షేపించ సాహసించిన చీనా ప్రభుత్వం, ఈ భారత ఈశాన్య సరిహద్దు నిర్ణయాన్ని మాత్రం ఎందుకు అధిక్షేపించక పోవాలి? నిన్నగాక మొన్న, 1956-57లో, బర్మాతో తమకుగల 120 మైళ్ల సరిహద్దునుగూర్చి ఒడంబడిక చేసుకున్నప్పుడుగూడ, ఈ మెక్‌మహన్ రేఖలోని భాగాన్నే ప్రమాణంగా స్వీకరించి, అదే ఉభయ దేశాలకూ మధ్య ఆచారసిద్ధమై వస్తున్న సరిహద్దని అంగీకరించుకున్నారే! ఆ తానులో ముక్కేకదా ఈ భారత ఈశాన్యసరిహద్దు? దీని విషయంలో ఈ విపరీత వాదమేమిటి?

ఈ ఈశాన్య సరిహద్దు వాస్తవానికి టిబెట్టుకూ భారతదేశానికీగల సరిహద్దు. టిబెట్టు సిమ్లా సమావేశంలో చీనాతో సమాన ప్రాయాలో పాల్గొన్నది. మెక్‌మహన్ రేఖను ఆమోదిస్తూ టిబెట్టు అనాడే ఉత్తరాలు పంపింది. దాని విషయమై టిబెట్టు అసంతృప్తి చెందిన సూచన ఎక్కడా కనిపించలేదు. టిబెట్టు పీఠభూమికీ భారతదేశపు పర్వత ప్రాంతానికీ నడుమగా ఉన్నతమై పర్విన హిమాలయపర్వత శ్రేణి ముఖ్యముగ సహజమైన సరిహద్దుగా గైకొన్న యీ రేఖలో నిజానికి, ఏదో దురుద్దేశమున్నవాళ్ళకి తప్ప, ఆమోదించగూడని దేమున్నది?

ఇదివరకే చీనా ప్రభుత్వమూ ఆక్షేపించని మెక్‌మహన్‌రేఖ ఇప్పుడీ కమ్యూనిస్టు చీనా ప్రభుత్వంచే ఆక్షేపించబడుతున్నంతమాత్రాన ఎందుకు ప్రమాణం కాకపోతుందో అర్థంకాదు. ఉత్తర సరిహద్దులోని ఇతర భాగాలనుగూర్చి కూడా పై పొత్తం ఇలాంటి విశేషాలనే అనేకం బయటపెట్టింది. ఉత్తర సరిహద్దు ఇదివరకు ఎన్నడూ కచ్చితంగా నిశ్చితం కాలేదనే అనుమానాన్ని ఇకనైనా దేశీయులూ విదేశీయులూ తొలగించుకొంటారని ఆశించవచ్చు.

ఆర్థిక తీర్మానంపై చర్చ

(1 వ పేజీ తరువాయి)

అధ్యక్షస్థానం నుంచి ప్రవేశపెట్టబడిన సంతాప తీర్మానాలను ఆమోదించినది.

1948—49 లో కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేసిన డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ విడిగా మరొక తీర్మానం చేయబడింది.

విషయ నిర్ణాయక సభ చర్చ వివరాలు

తర్వాత మద్రాస్ ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టిన "ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పథకాల ఆచరణ" అనే తీర్మానంపై సభవారు చర్చ ప్రారంభించారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి సంబంధించి తలపెట్టబడిన పథకాలను ఆచరణలో పెట్టే విషయంలో పాలక యంత్రాంగాన్ని చక్కదిద్ది అన్నివిధాలా దాన్ని కార్యసన్నద్ధం చేయాలన్న అవసరాన్ని పదేపదే ఉద్ఘాటించటమే ఈ తీర్మాన లక్ష్యం అని శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు. దేశం నిర్వహించవలసినపని ఎంతో ఉన్నది. ఆ సందర్భంలో ఎదుర్కోవలసిన 'సవాళ్లు' కూడా అనేకం ఉన్నాయి. ఈ దృష్ట్యా ప్రస్తుత పరిపాలక యంత్రాంగంలోని లోపాలను సవరించవలసిన అవసరం (అభివృద్ధి కార్యక్రమం తీవ్రగతిని సాగేటట్లు చేయుటానికి) ఏర్పడిందని శ్రీ సుబ్రహ్మణ్యం గారు వివరించారు.

ఇది ఇలా ఉండగా ఉత్తర సరిహద్దులో ఏర్పడిన పరిస్థితి దేశానికి మరొక 'సవాల్'గా ఉన్నదని, ఆ దృష్ట్యా కూడా ఆర్థికాభివృద్ధి కార్యక్రమాన్ని మరింత తీవ్రతరం చేయవలసిన అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు. సమస్య సైనిక సమస్యగా త్వరలోగాని, లేక కొంత ఆలస్యంగాగాని అంతరించక తప్పదనటంలో సందేహం లేదు. అయితే ఇటు ఆర్థికంగాను, అటు ఆదర్శాలకు సంబంధించి, ఎదుర్కొనవలసివున్న 'సవాళ్లు' మట్టుకు చాలాకాలంవరకు నిలిచి ఉంటాయి. ప్రజాస్వామ్య వ్యవస్థద్వారా దేశంలో నూతన సాంఘిక పరిణామాలు తీసుకురాగలిగినావరే, లేదా మరొక విభిన్న ఆదర్శంద్వారా గాని (కమ్యూనిజం) అవి సాధ్యమవుతాయోనావరే అనే 'సవాళ్లు' చాలాకాలంవరకు మనల్ని వెంటాడక తప్పదనీ, సైనిక 'సవాల్' కంటె కూడా వీటిని చాలా ప్రధానమైనవిగా పరిగణించాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఇండియా, చైనామధ్య సంబంధాలు క్షీణించినందుకు ఆయన విచారం వెల్లడించారు. అయితే ఒకవిధంగా అది దేశ సమస్యల విషయంలో మనస్సుందర్శి ప్రమత్తతనుంచి మేలొలిపిందని, అదృష్టవశాత్తు దాన్ని అభ్యసిస్తున్నామనీ శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు. లేకపోతే సాధ్యమైనంత తొందరలో మనం మేల్కొనలేదు. అది ఒక్కటే తనకి విచారం కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

ఆర్థికంగా ఎదురయ్యే సవాల్‌ను ఎదుర్కొనటానికి ఒక్కటే ఒక మార్గం ఉన్నది. అది ఏమిటంటే, పాలక యంత్రాంగాన్ని చక్కదిద్ది, దాన్ని మరింత బలవత్తరం చేయటం. ఈ విషయంలో చాలా బృహత్తరమైన కృషి జరగాలని ఆయన అన్నారు. ఈ అవసరం ఈనాడు వెనుకటికంటె చాలా ఉన్నది. ప్రస్తుత పరిపాలక యంత్రాంగం పోలీస్ రాజ్యానికి తగినట్టుగా ఉన్నదిగాని శ్రేయోరాజ్యానికి తగినట్టు లేదు. కాబట్టి దాన్ని పూర్తిగా ప్రక్షాళించేసి 'కొత్త పరిస్థితిని' ఎదుర్కొనటానికి వీలుగా దాన్ని సర్వసన్నద్ధం చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికా కాలాల్లో పారిశ్రామిక రంగంలోను, వ్యావసాయికరంగంలోను సాధించిన అభివృద్ధిని సమీక్షించి, జరిగిన కృషి పూర్తి సంతృప్తిని ఇవ్వలేకపోతున్నదాన్ని గూర్చి క్షమాపణపూర్వకంగా చెప్పుకోవలసిన దేమీలేదని ఆయన అన్నారు. 1951—52 లో వ్యవసాయోత్పత్తి 51 మిలియన్‌ల 175 వేల టన్నులవరకు మాత్రమే ఉంటే 1958—59 లో అది 73 మిలియన్ల 53వేల మిలియన్ల టన్నులవరకు పెరిగినది. చెడ్డ సంవత్సరం అను 1957—58 లో కూడా ఉత్పత్తి 62 మిలియన్ల టన్నులవరకు ఉన్నది. తొలి సంవత్సరాలలో కొంత నిరసంగా ఉన్నా (విదేశ మారకద్రవ్యంకొరత, ముడిసరుకుల లోపంవల్ల) పారిశ్రామిక ఉత్పత్తి కూడా చాలావరకు పెరిగి భావి అభివృద్ధికి సౌష్ఠవమైన పునాది ఏర్పడిందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

దేశ జనాభాలో పెరుగుదలనుబట్టి చూస్తే ఈ అభివృద్ధి అంత తీవ్రతరంగా సాగలేదనే చెప్పాలి. ఈ లోపాన్ని మనం సాధ్యమైనంత త్వరలో తొలగించుకోవాలి. దేశాన్నిగాని, ఇటు ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ సంస్థనుగాని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇదేనని ఆయన అన్నారు.

రక్షణవ్యవస్థకు అవసరమైన యంత్రాలను ఉత్పత్తిచేసే స్థితికి వచ్చేవరకుగాని దేశం బలవత్తరం కాజాలదు. కాబట్టి కీలక పరిశ్రమలు, భారీ పరిశ్రమలను పెద్దయెత్తున అభివృద్ధి పర్చుకోవాలి. వినియోగ వస్తువుల ఉత్పత్తికి మాత్రమేగాక రక్షణ వ్యవస్థను కట్టుదిట్టం చేసుకోవటానికి కూడా అవి ఎంతైనా అవసరం.

అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు బహుళ సంఖ్యాకంగా పాల్గొనవలసిన అవసరాన్ని గూర్చి కూడా శ్రీ సుబ్రహ్మణ్యం పదేపదే ఉద్ఘాటించారు. అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ప్రజలు తమభాగం పంచుకోవాలి. స్వల్ప ప్రమాణంలో అయినప్పటికీ అది తప్పనిసరిగా జరగాలి. ఈ మహాసభ ఇచ్చే సందేశం అదేనని శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు.

వ్యవసాయ సంస్కరణలకు సంబంధించిన నాగపూర్ తీర్మానాలను గూర్చి ప్రస్తావించి ప్రస్తుత తీర్మానం కాంగ్రెస్ లక్ష్యాన్ని పునరుద్ఘాటించి సహకారం అన్నది అన్నిరూపాల్లో ఒక స్వచ్ఛంద ఉద్యమం అన్న విషయాన్ని స్పష్టంగా నిరూపిస్తున్నదని ఆయన అన్నారు.

చవన్‌తో, త్యాగి ఘర్షణ

విషయ నిర్ణాయకసభ సమావేశం అంతంలో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్‌కీ, శ్రీ మహావీర్ త్యాగికీ మధ్య కొంత ఘర్షణ జరిగినది.

మధ్యలో ప్రధాని నెహ్రూ జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

కాంగ్రెస్ కోశాధికారి అయిన శ్రీ వై. బి. చవన్ గత సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ ఎకౌంట్లను సభవారికి సమర్పించిన సందర్భంలో ఈ ఘర్షణ జరిగినది.

ఎకౌంట్లకు సంబంధించిన స్టేట్‌మెంటు ప్రతినిధులకు అందజేయబడలేదని శ్రీ త్యాగి ఫిర్యాదు చేశారు. సభ్యులను ఇలా తేలికగా చూడడం ఎ. ఐ. సి. సి. కార్యాలయానికి తగని విషయం అనీ, "మేము దీన్ని ఎంతమాత్రం సహించము" అనీ ఆయన విమర్శించారు.

శ్రీమతి ఇందిరాగాంధి అప్పుడు లేచి మరుని స్టేట్‌మెంటు సభ్యులందరికీ అందజేయబడిందనీ, దానిపై వారు ఎప్పుడైనా వ్యాఖ్యానం చేయవచ్చుననీ అన్నారు. కాంగ్రెస్ నిబంధనావళి ప్రకారం దాన్ని వెంటనే ఆమోదించవలసిన అవసరంలేదు.

స్టేట్‌మెంటులో అభ్యంతరకరమైన విషయాలు ఉన్నట్టుల్లు ఏ సభ్యునికైనా అనిపించినట్టయితే మహాసభ ముగిసేలోగా ఎప్పుడైనా సరే ఆ విషయాన్ని అతడు విషయ నిర్ణాయక సభలో వెల్లడించవచ్చునని శ్రీ నెహ్రూ సూచించారు.

ఆడిటర్లనుంచి కొద్దిరోజుల క్రితమే రావటంవల్ల స్టేట్‌మెంట్‌ను సభ్యులకు ముందుగా అందజేయటానికి వీలుపడలేదని శ్రీ చవన్ అన్నారు.

శ్రీ త్యాగి: ఆ తప్పు మీదే.
చవన్: తప్పు ఎవరిదీ కాదు.

సభ్యుడు ఇలా తేలికగా మాట్లాడినందుకు శ్రీ చవన్ అభ్యంతరాన్ని ప్రకటించి "తోటి సహచరులయెడల ప్రవర్తించే పద్ధతి ఇదేనా?" అని కూడా అన్నారు.

శ్రీ త్యాగి: మీరు మాత్రం తేలికగా మాట్లాడలేదా?

ఎ. ఐ. సి. సి. కార్యాలయం ఇకముందు ప్రతాలని అటిని సభ్యులకు ముందుగా అందజేయాలని శ్రీ త్యాగి చేసిన సూచన ఆమోదించబడినది.

శ్రీ వి. బి. రాజు సవరణ

విషయ నిర్ణాయక సభలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టిన తీర్మానానికి ఆంధ్ర ప్రతినిధి శ్రీ వల్లూరి బసవరాజుగారు ఒక సవరణ ప్రవేశపెట్టారు. వ్యవసాయ విషయాలకు సంబంధించి నాగపూర్ కాంగ్రెస్‌లో చేయబడిన తీర్మానాలు అలక్ష్యంచేయబడుతున్నాయనిగాని లేదా కాంగ్రెస్ వాటినుంచి వెనుకడుగువేస్తున్నదనిగాని అపోహ ప్రబలకుండా సహకార వ్యవసాయ సేవా సంఘాలకు, ఉమ్మడి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వబడాలని సవరణలో ఆయన సూచించారు.

సేవా సహకార సంఘాలకు సంబంధించి ప్రస్తుత తీర్మానంలో ఉపయోగించబడిన మాటలనుబట్టి చూస్తే నాగపూర్ తీర్మానాలనుంచి కాంగ్రెస్ వెనకడుగు వేస్తున్నదనే అభిప్రాయం కలుగవచ్చునని శ్రీ రాజుగారు అన్నారు. కాబట్టి సహకార సేవా సంఘాలకు, ఉమ్మడి వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని తన సవరణలో పేర్కొన్న అంశాలు తీర్మానంలో చేర్చాలని ఆయన కోరారు. నాగపూర్ తీర్మానాలలో సెలవిచ్చిన ప్రకారం మూడేళ్లలోగా దేశంఅంతటా సహకార వ్యవసాయ సంఘాలు నెలకొనటం పూర్తి కావాలనీ, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన సహాయం అందజేయాలన్నది శ్రీ రాజుగారు ప్రవేశపెట్టిన సవరణ సారాంశం.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శ్రీ ఎస్. నిజలింగప్ప బలపరిచారు. ప్రభుత్వవిధానాలు, తలపెట్టిన కార్యక్రమాలను గూర్చి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలలోకి వెళ్లి వారికి సుబోధకంచేయాలని శ్రీ నిజలింగప్ప ఈ సందర్భంలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ అలుగురాయ్ శాస్త్రి (ఉత్తరప్రదేశ్) తీర్మానానికి రెండు సవరణలు ప్రవేశపెట్టారు. మొదటి సవరణలో పాలక యంత్రాంగం సమర్థతను గూర్చి ప్రస్తావించబడిన విషయాలను తీర్మానంనుంచి తొలగించాలని సూచించారు. రెండవ సవరణలో కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేసి సభ్యుల మధ్య ఐక్యత నెలకొనేటట్టు చేయటానికి వర్కింగు కమిటీ కట్టుదిట్టమైన చర్యలు గైకొనాలని సూచించారు.

శ్రీ కృష్ణకుమార్ చటర్జీ (పశ్చిమ బెంగాల్) మరొక సవరణ ప్రవేశపెట్టారు. ప్రస్తుత పరిపాలక యంత్రాంగంపైన బరువు ఎక్కువైపోయి క్రింది భాగంలో పునాది గట్టిగా లేకపోవటంవల్ల దేశాన్ని ఎదుర్కొంటున్న బృహత్తరమైన సమస్యలను పరిష్కరించగలిగిన శక్తి లేకుండా పున్నదని ఆయన అన్నారు.

శ్రీ నారాయణ చౌదరి (పశ్చిమ బెంగాల్) ప్రభుత్వంలో అన్ని శాఖలకీ మధ్య సన్నిహిత సహకారం వుండాలని అన్నారు.

శ్రీ చౌదరీ రణబీర్ సింగు (పంజాబ్), దర్బారీ లాల్ శర్మ (ఉత్తరప్రదేశ్) మొదలైనవారుకూడ ప్రసంగించారు. శ్రీ దర్బారీలాల్ శర్మ ఒక సవరణ ప్రవేశపెట్టారు. తీర్మానంలో "జాతీయలక్ష్యాన్ని సాధించటానికి తలపెట్టబడిన బృహత్తర కార్యక్రమాలలో ప్రజలు తమ శక్తినంతటినీ ధారపోసి పాల్గొనా"లని వున్న ఆఖరివాక్యంలో 'ప్రజలు' ప్రత్యేకించి ప్రభుత్వోద్యోగులు' అనే మాట చేర్చాలని ఆ సవరణలో ఆయన సూచించారు.

(7 వ కాలం తరువాయి)

సంవత్సరాల క్రిందట, ఈ నాడు హర్షించినంతగా, యువకులు ముందుకు రావటాన్ని అంత ఉత్సాహంతో హర్షించటం జరిగేది" కాదని పేర్కొన్నారు.

కాంగ్రెసు సంస్థల ఎన్నికలు నిర్వహించటంలో ఇప్పుడు ఎంతోకాలం, శక్తి వినియోగించ వలసి వస్తున్నదనీ, ఈ పద్ధతిని మరింత క్లుప్తంగా ముగించటానికి ఏదో ఒక మార్గం కనుగొనటానికి వీలున్నదనీ, అసెంబ్లీ ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థుల ఖర్చులను తగ్గించటానికి సూచనలు జారీచేయటం జరిగిందనీ చెప్పారు. కాంగ్రెసు వాదులపైచేసే ఆరోపణలను విచారణ జరపటానికి ఏ. ఐ. సి. సి ఎల్లప్పుడూ ప్రయత్నించిందనీ, క్రమశిక్షణా రాహిత్యాన్ని సాధ్యమైనంత తీవ్రంగా ఎదుర్కొటానికి పూనుకున్నదనీ, ఆరోపణలు చేయబడ్డ కాంగ్రెసువారి ఆరోపణలు రుజువైనప్పుడు, వారిపై తగిన విధంగా చర్యతీసుకోవటం ఎంత అవసరమో, తప్పుడు ఆరోపణలు చేసినవారిని శిక్షించుకోవటం కూడా అంతే అవసరమన్నారు.

యువజనావళికి అవకాశాలు

(1 వ పేజీ తరువాయి)

మన ప్రభుత్వాలు సాధించిన అభివృద్ధి ఒకవైపు, మరోవైపు ప్రజల ఉత్సాహం అనన్యములు ఉన్నవని అన్నారు. అంతమాత్రాన సంస్థలోపాలు, ముఠాతగవుల లోపాలు, పొరపాట్లు దాచదలచు కోలేదన్నారు. చిన్న ముఠా కీచులాటలు వంటివి లేకపోలేదు. అందువల్ల మనం సాధించిన ఘనకార్యాలతో తృప్తి పడరాదనీ, లేదా పత్రికలు, ప్రతిపక్షం చేస్తున్న విమర్శలకు దిగులుచెందనూ రాదని అన్నారు.

"కేరళ పరిణామాలను" గురించి ప్రస్తావిస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన లేదా దేశ సమైక్యత విచ్ఛిన్నానికి దారితీసే పార్టీల చర్యలను ఆటకాయించటానికి ఎట్టిచర్యలు తీసుకోవాలనే ప్రశ్నను కేరళలో జరిగే ఎన్నికలు ఉదయింపచేస్తున్నవి అన్నారు.

మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నిర్మాణానికి చేసిన నిర్ణయంపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంలో, రాష్ట్రఅభిమానం, భాషాభిమానం కొంతవరకు ఐక్యతను సమకూర్చినా ఈ శక్తుల ప్రభావంవల్ల జాతీయ సమైక్యత దెబ్బతినే ప్రమాదం చాలాఉందన్నారు. అందువల్ల, అట్టి ప్రమాదానికి గురికాకుండా జాగ్రత్త వహించవలసి ఉందన్నారు.

సహకార సేద్యం విషయంలో నిర్దిష్టలక్ష్యాల సాధనకు కాంగ్రెసు వాదులు ద్విగుణీకృతోత్సాహంతో కృషిచేయాలన్నారు. ఒకవైపు గ్రామీణప్రాంతాలలో నివసించే వారి మనస్సులలోను, మరోవైపు కాంగ్రెసు కార్యకర్తలలోనూ తగినంతగా కలవరపాటుకు కారణభూతమయేటంతగా ప్రతిపక్షాలు ఈ విషయమై ఎంతగనో తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ ఉద్యమ పురోగమనాన్ని నిరోధించటంలో ఈ తప్పుడు ప్రచారం జయప్రదం కాలేదన్నారు.

గ్రామీణ ప్రాంతాలవార సహకార సేద్యాన్ని అప్పుడే ఆకళింపు చేసుకోగలిగారనీ, పనిచేస్తున్న కొన్నిసంఘాలు సత్ఫలితాలను సాధిస్తున్నవన్నారు.

తాము పదవిలోఉన్నకాలం ఒక్కొక్కప్పుడు ఉల్లాసపరిచేదిగానూ, మరొకప్పుడు ఉద్రేకపరిచేదిగానూ ఉండడనీ, అట్లయితే ఎల్లప్పుడూ ఆసక్తిజనకంగానూ, విలువైనదిగానూ కాలం గడిచిందన్నారు.

ఒరిస్సా మినహా, కాశ్మీరుతోసహా దేశంలోని అన్ని రాష్ట్రాలను సందర్శించ గలిగారు. కాంగ్రెసు కార్యకర్తలను, ప్రతిపక్షాల సభ్యులను కలుసుకునే అవకాశం చిక్కింది.

చేయవలసినపని ఎంతో శారీరక శ్రమను కలుగజేసినా, అంతకు పదింతలుగా ప్రస్ఫుటమయిన ప్రజల ఉత్సాహం, వాత్సల్యం ఎంతో బలాన్ని సమకూర్చినవి. బొంబాయిలో నాల్గు రోజులు ఉన్నప్పుడుదాదాపు 5 లక్షల ప్రజనుద్దేశించి ప్రసంగించటం జరిగింది.

తాము ప్రసంగించిన సభలకు హాజరైన ప్రేక్షకులను గురించి వివరిస్తూ ఎక్కువగా యువజనావళి, ప్రత్యేకంగా మహిళలు ఎక్కువగా పాల్గొన్నారన్నారు. తాముపదవిలో ఉన్న కాలంలో కాంగ్రెసు సంఘాలలోనూ, మండల సంఘాలవంటి వాట్లలోనూ మహిళల సంఖ్య బాగా పెరిగిందన్నారు. మహిళల ప్రతిపత్తి విషయంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పుకు ఇదినూచనయన్నారు. యువజనావళి, ప్రధానంగా విద్యార్థులు ఎక్కువగా ముందుకు వస్తున్నారనీ, 38 ఏళ్ల వయస్సు గల శ్రీ సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావటం ఇందుకొక నిదర్శనమన్నారు. కొన్ని

[మిగతా 5వ కాలంలో]

శ్రీ నెహ్రూకు తన ప్రాంత ప్రపంచ పరిస్థితులు కరతలామలకం

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రశంస

వాషింగ్టన్, జనవరి 13:—

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధానమంత్రి నెహ్రూతో గతమాసంలో న్యూ ఢిల్లీలో తాను సంప్రదింపులు జరిపాననీ, తనకు ప్రత్యేకంగా సంబంధమున్న ప్రాంతాల పరిస్థితిని ఆయన పూర్తిగా అవగాహన చేసుకునివున్నట్లు కనిపించారనీ తెలియజేశారు.

అయితే భారత నాయకునితో తాను ఏయే విషయాలపైన సంప్రదింపులు జరిపారో వివరించడానికి ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ నిరాకరించారు.

తమ సంభాషణలు చాలా శ్రద్ధ వహించ తగినవిగా ఉన్నాయనీ తామిద్దరూ మాత్రమే ఉన్నపుడు జరిగిన సంభాషణలు సుబోధకంగా కూడా ఉన్నాయనీ ఆయన అన్నారు.

తాను గత మాసంలో 11 దేశాలలో పర్యటించినపుడు అనేక కోట్లమంది ప్రజలు తనకు ఘనగౌరవం జరుపవడానికి కారణం— తాము అమెరికావట్ల అమిత్రవైఖరి వహించి ఉన్నామనే వాదనలను ఖండించటానికి వారు అనుకొనడమేనని కూడా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తెలియజేశారు.

అక్కడ తనకు ఆతిధ్యమిచ్చిన జన సమూహాలు అమెరికావట్ల తమకు గల గౌరవాదరాలను శాంతియుత ప్రపంచానికై అదిచేస్తున్న కృషిపట్ల తమ హర్షాన్ని ప్రకటించాలని జరిపిన ప్రయత్నంలో తాను భావిస్తున్నా నన్నారు.

సోవియట్ సాయుధ బలాల తగ్గింపు

సుప్రీమ్ సోవియెట్ ఉభయసభల సమావేశంలో శ్రీ కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, జనవరి 14:—

సోవియట్ ప్రధాన మంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ సుప్రీమ్ సోవియట్ (సోవియట్ పార్లమెంటు) ఉభయసభల సంయుక్త సమావేశంలో నేడు ఉపన్యసిస్తూ, సోవియట్ సాయుధ బలాలనుంచి పన్నెండులక్షలమందిని తగ్గించివేస్తున్నట్టు ప్రకటించారు.

"ప్రజలమధ్య శాంతి, స్నేహాలకు నిరాయుధీకరణ మార్గం" అనేది యీ సమావేశపు ఏకైక చర్చనీయాంశమని మాస్కో రేడియో ప్రకటించింది.

శ్రీ కృశ్చేవ్ గత సుప్రీం సోవియట్ సమావేశంలో తానిచ్చిన ఉపన్యాసాన్ని జ్ఞాపకం చేస్తూ ప్రస్తుత ఉపన్యాసాన్ని ప్రారంభించారు. సమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించిన నిరాయుధీకరణ సూచనలను, అన్ని పార్లమెంట్లకు సుప్రీం సోవియట్ చేసిన విజ్ఞప్తిని అనేకమంది హర్షించారనికూడా, ఆయన తెలియజేశారు.

శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు. "మన దేశపు సాయుధ బలాలను తగ్గించేటందుకు తీసుకొన తగ్గ, నిర్దిష్ట చర్యలను సోవియట్ ప్రభుత్వం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ రూపొందించాయి. సుప్రీం సోవియట్ ప్రస్తుత సమావేశం వారు ఆ ప్రతిపాదనలను చర్చిస్తారు.

'నెహ్రూ నాయకత్వాన సమైక్యంగా ఉండాలి'

సదాశివనగరలో త్రివర్ణ పతాకను ఆవిష్కరిస్తూ సంజీవరెడ్డి ప్రబోధం

సదాశివనగర్, జనవరి 14:

నేటి పరిస్థితులలో కాంగ్రెసువాదులలో ఐక్యత చాల ప్రధానమనీ, శ్రీ నెహ్రూ నాయకత్వాన సమైక్యంగా ఉంటూ ఎలాంటి త్యాగం చేయటానికైనా సిద్ధంగా ఉండాలని శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ త్రివర్ణ పతాకను ఆవిష్కరిస్తూ ప్రబోధించారు.

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు మహాసభల ప్రారంభానికి అరగంట ముందుగా నేటి ఉదయం ఇక్కడ కాంగ్రెసు పతాకను ప్రతిష్ఠించారు. అఖిల భారత కాంగ్రెసు సంఘం పెండాల్‌కు సమీపంలో ఏర్పాటు చేసిన యీ జెండా ప్రతిష్ఠాపనోత్సవంలో ప్రధాని శ్రీ నెహ్రూ, నిష్క్రమించనున్న అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ యు. ఎన్. ధేబర్ ఇంకా పలువురు కాంగ్రెసు నాయకులు హాజరైయారు! మూడువేల వాలంటీర్లతోసహా జెండా ప్రతిష్ఠాపనోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన స్త్రీ, పురుషులందరూ కలసి 'వందేమాతరం' పాడటం పూర్తికాగానే శ్రీ సంజీవరెడ్డి త్రివర్ణ పతాకను ఎగురవేశారు. అదే సమయంలో వాలంటీర్లు రంగు రంగుల రబ్బరు బూరలు 15 ఎగురవేశారు. శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు పతాకను ఎగురవేసి సేవాదళ వాలంటీర్లతో కలసి కరచాలన స్వీకరించారు.

పతాకావిష్కరణాన్ని తిలకించడానికి వచ్చినవారిలో ముగ్గురు ఉగాండా స్వాతంత్ర్యోద్యమ నాయకులు కూడా ఉన్నారు.

పతాకావిష్కరణానంతరం ప్రసంగిస్తూ కాంగ్రెసు వారిలో ఐక్యత యీనాడు చాలా అవసరమని శ్రీ సంజీవరెడ్డి నొక్కి వక్కాణించారు.

ప్రస్తుతం తాము వందనం చేస్తున్న ఈ త్రివర్ణ పతాకం గతంలోని ఐక్యతకు, పోరాటాలకు చిహ్నమనీ, యీ జెండా గౌరవాన్ని కాపాడి, దాని ఛాయలక్రింద ఐక్యతను, క్రమశిక్షణను నిలబెట్టటం కోసం గతంలో వేలాది భారతీయులు తమ ప్రాణాలను అర్పించారని శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధించారు.

ప్రస్తుత పరిస్థితుల ప్రాముఖ్యాన్ని గుర్తించి కాంగ్రెసు వాదులందరూ ఐక్యంగా ఉండటానికి, సంస్థ గౌరవ ప్రతిష్ఠను నిలబెట్టడానికి దీక్షపూనాలని శ్రీ సంజీవరెడ్డి పిలుపు ఇచ్చారు.

దేశ ప్రజలందరూ ప్రస్తుతంలో లేనిదే ఏ దేశమూ మనలేదని ఆయన చెప్పారు. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వాన అందరూ సమైక్యంగా ఉండాలనీ, ఎలాంటి త్యాగం చేయటానికైనా సిద్ధంగా ఉండాలని శ్రీ సంజీవ రెడ్డి ఉద్బోధించారు.

కాంగ్రెసువాదులు స్వచ్ఛంగా సామాన్యంగా భావిస్తూ తమ జెండా 'స్వచ్ఛతను' నిలబెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రభుత్వ అటవీశాఖ
అప్పరుగోదావరి డివిజను

కలప వేలం నోటీసు

రాజమహేంద్రవరం కలప డిపోలో నిల్వయుంచబడిన సుమారు 20,000 ఘన అడుగుల టేకు మారుజాతి కలప లాట్లు వారిగా 20—1—1960 ఉదయం 11 గంటలకు అవసరమైన సహో మరుసటి దినములలోను అప్పర గోదావరి జిల్లా ఫారెస్టు ఆఫీసరువారిచే గాని వారి అనుమతి పొందిన వారి యొకరిచే గాని బహిరంగంగా వేలం వేయబడును.

పాడదలచినవారు ప్రతి లాటుకు రు. 500 చొప్పున పాటకు పూర్వమే ధరావత్తు కట్టవలెను. ఇతర షరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని, సర్కారు డిపో రేంజి ఆఫీసులోగాని తెలిసికొనవచ్చును.

(సం) ఎ. కె. మాథూర్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అప్పరు గోదావరి.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

ఈ క్రిందివారిచే "పంచాయతి ఆఫీసు" కట్టుటకు సీలువేసిన టెండర్లు 5—2—60వ తేదీ సా. 4 గం.వరకు తీసుకొబడి అనాడే సా 4—30 గం.కు టెండర్లు తెరువబడును.
ఎస్టిమేటు మొత్తం రూ. 5,220 లు.
డిపాజిట్ మొత్తం రూ. 261 లు.

కె. లక్ష్మీనరసింహం,
ప్రెసిడెంటు,
నావహోలు పంచాయితి, హిందూపురం తాలూకా.

టెండరు

టి. యు. సి. యస్. లిమిటెడ్

10,000 బస్తాల పాత సెల్లారు నిల్వ బియ్యం సన్నంగాని, మాములురకం గాని, సప్లయి చేయుటకి సీల్డు టెండర్లు 25—1—60 సోమవారం సా. 5 గం. వరకు కోరబడుచున్నవి. బియ్యం, రాళ్లుగాని, మట్టిగాని నూకలుగాని లేకుండ ఉండవలెను. నరుకు రెండేసి మణుగుల వంతున కొత్త సంచులలో ప్యాకింగుచేసి 5000 బస్తాల లాట్లుగా రెండు లాట్లలో పంపవలెను. మొదటి లాటు 1960 ఫిబ్రవరి మొదటి వారంలోను రెండవలాటు 1960 ఫిబ్రవరి మూడవ వారంలోను సప్లయి చేయవలెను. సన్నం, సాధారణ బియ్యానికి మణుగు 1 కి ధరలు విడివిడిగా తెలుపవలెను. గోనె ఖరీదు, బస్తాలు మద్రాసు — 6, గోపాలపురంలోని మా గొడవునులవద్ద డెలివరి చేసి ఖర్చులు కలుపుకొని రేట్లు తెలియపరచవలెను. సప్లయిచేసే బియ్యం మచ్చులుసీల్డు కవర్లలో విడిగా పంపవలెను. పూర్తి వివరములతో సెక్రటరి, టి. యు. సి. ఎస్. లిమిటెడ్, పి. బి. నం. 446, మద్రాసు (5) అడ్రసుకు వ్రాయవలెను.

వేలం ప్రకటన

రేలంగి పంచాయితి

పశ్చిమ గోదావరిజిల్లా రేలంగి పంచాయతి తాలూకు 1960—61 సం.రం.కు మార్కెట్టు, బర్కస్థలాలలో సీలలు వసూలు చేయు కామందు తీ. 29—1—60 తేది శుక్రవారము ఉద. 12 గంటలనుండి సా. 5 గం లవరకు రేలంగి పంచాయతి ఆఫీసు భవనము నందు సదరు పంచాయతి ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలము వేయబడును. ఇతర వివరములు పంచాయతి ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవలెను.

(సం) ఎన్. వి. యస్. సూర్యనారాయణరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, రేలంగి.

కావలెను

ఖమ్మంమెట్టు జిల్లా కొత్తగూడెంలో ఆంధ్ర ప్రభ, ఆంధ్ర ప్రభ వారపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, స్క్రీన్ అమ్ముటకు ఏజంట్లు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు
విజయవాడ.

మా ఖాతాదారులందరికీ హృదయపూర్వకమైన

సంక్రాంతి అభినందనలు

రిక్షా బ్రాండ్

రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు

నం. 186403



మా రిక్షా బ్రాండ్

మైదా, సూజీ, ఆట్టా

శ్రేష్ఠతకు, బలానికి, రుచికి పేరొందినవి. నిత్యం వాడుతుంటే మీరు ఆరోగ్యంగాను దృఢంగాను ఉందురు. ఏగటి వసంతా ఉత్సాహంగా చేయగలరు.

ఇవి పెద్దలకు పిన్నలకు మంచివి.

మిఠాయిలు యితర తినుబండారములు చేసుకొనడానికి యివి శ్రేష్ఠమైనవి. విటమినులు పుష్కలంగా కలవి.

గవర్నమెంటు నిర్ణయించిన ధరలకు దొరకును.

తయారుచేసినవారు:

మద్రాసు ఫ్లోర్ మిల్స్,

ఆఫీసు: 196, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు - 1. ఫోన్: 55905.

మిల్లులు: 23, సెనియమ్మన్ కోయిల్ వీధి, వ్యాషర్‌మన్ పేట, మద్రాసు—21. ఫోన్: 21930.

Grams: "RIMJHIM"

MFM-4. L. R. SWAMI.

సంక్రాంతికి మా అభినందనలు

నాణ్యతకు, మన్నికకు

(సాదా & యింటర్ లాక్)

గమిని బనియన్లనే వాడండి

ఆంధ్ర పరిశ్రమను ప్రోత్సహించండి

గమిని నిట్టింగు వర్క్సు, తణుకు (ఆంధ్ర)

మా ఖాతాదారులకు, హితైషులకు, సంక్రాంతి శుభాకాంక్షలు



కాఫీ పౌడరు అమ్మకందార్లకు

ఆంధ్రప్రదేశ్ అంతటా పేరుపొందిన అత్యధికంగా అమ్ముడుపోతున్న చికోరి మా

సన్ బ్రాండ్ చికోరి

మాత్రమే మీ అవసరములకు

ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:

RATNAM FOODSTUFF SUPPLY COMPANY, Post Box No. 103, Tuticorin.

పదివేలమేరకు ఋణ సహాయం

ప్రభుత్వానికి సికిందరాబాద్ కార్పొరేషన్ అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 14

సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌వారు గొల్ల కుమరయ్య మురికిపేట విద్యాలయ పథకాన్ని అమలుపరచే నిమిత్తం 10,000 రూపాయల సొమ్మును అప్పుగా మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సదాశివనగర్ వార్తలు

సదాశివనగర్, జనవరి 13:—

కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేటి సాయంత్రం ఇక్కడ ఎ. ఐ. సి. సి. మహాసభ సందర్భంగా ఏర్పాటు చేయబడిన కాంగ్రెస్ ఎగ్జిబిషన్‌కు వెళ్ళి ఒక గంటసేపు అక్కడ గడిపారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ హెచ్. కె. వీరన్నగౌడ వెంటరాగా శ్రీ రెడ్డిగారు ఎగ్జిబిషన్ ఆవరణం అంతా తిరిగి వివిధ ప్రదర్శనశాలలను ఎంతో ఆసక్తితో తిలకించారు. ప్రత్యేకించి మైసూరు రాష్ట్ర పారిశ్రామిక మంటపంలో కోలారు బంగారుగనులకు సంబంధించిన అవి ఏవిధంగా పనిచేసేదీ తెలిపే నమూనా ప్రదర్శనాన్ని ఆయన ఎన్నోవిధాల మెచ్చుకున్నారు.

శ్రీ రెడ్డిగారు 'ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్' మంటపాన్నికూడా తిలకించారు. దాదాపు 120 నమూనా టెలిఫోన్‌లు అక్కడ ప్రదర్శింపబడ్డాయి. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలకు సంబంధించిన మంటపాన్ని కూడ శ్రీ రెడ్డిగారు తిలకించారు. తర్వాత ఆయన కెనరా బ్యాంక్ మంటపానికివెళ్ళి, దేశానికి ఎంతో ఉపయుక్తమైన సేవచేస్తున్నందుకు బ్యాంక్‌వారిని ప్రశంసించారు. మద్రాస్ రాష్ట్రానికి సంబంధించిన టెక్నలాజికల్ మంటపం, అఖిలభారత చేతిపనుల సంఘంవారు ఏర్పాటుచేసిన మంటపం, తదితర మంటపాలను కూడా శ్రీ రెడ్డిగారు దర్శించి ప్రదర్శనాన్ని ఎంతో ఆసక్తిదాయకంగా ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను ఆయన పరిపరివిధాల ప్రశంసించారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మంటపానికి శ్రీ రెడ్డిగారు వచ్చినప్పుడు నిర్వాహకుడు శ్రీ ఎ. వి. జీర్జానికాకే పూలమాలతో ఆయనను సత్కరించి ఆహ్వానించారు. శ్రీమతి ఇందిరా గాంధి కూడా నేటి సాయంత్రం ఈ ప్రదర్శనాన్ని తిలకించారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మంటపాన్ని దర్శించిన వారిలో శ్రీయుతులు యు. ఎన్. దేబర్, కె. ఎన్. కట్జూ, కామరాజు, వై. బి. చవాన్, ఎస్. కె. పాటిల్, సి. సుబ్రహ్మణ్యం, ఎమ్. భక్తవత్సలం, ఎమ్. వి. కృష్ణప్ప, తదితర ప్రముఖులు ఉన్నారు. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జట్టికూడా ప్రదర్శనానికి వచ్చారు.

ఎగ్జిబిషన్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మల్లప్ప కొల్లూరు శ్రీ సంజీవరెడ్డిగారికి తేనీటితో విందు జరిపారు.

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ: నెహ్రూ సందర్శన

ప్రధాని నెహ్రూ నేటి మధ్యాహ్నం హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీకి వెళ్లి కొంతసేపు అక్కడ గడిపారు. ఫ్యాక్టరీలోని వివిధ భాగాలను ఆయన పరిశీలించారు.

దీనికిముందు శ్రీ నెహ్రూ రక్షణ మంత్రిశాఖకు సంబంధించిన 'ఎలక్ట్రానిక్ రిపేర్స్' కేంద్రానికివెళ్లి అక్కడ జరుగుతున్న కార్యక్రమాన్ని పరిశీలించారు.

రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ కూడా నెహ్రూవెంట ఉన్నారు. కల్నల్ బి. ఎమ్. చక్రవర్తి ప్రధానిని ఆహ్వానించి కేంద్రంలోని వివిధ భాగాలను ఆయనకి చూపించారు.

మహాసభకు హాజరైన ఎ. ఐ. సి. సి. సభ్యులు ప్రతినిధులు ప్రత్యేక ట్రెయిన్‌లలో సదాశివనగర్ చేరుకుంటున్నారు.

హవురా, ఆక్సే, తిరుచ్చి, కోయంబత్తూరుల నుంచి మూడు స్పెషల్ ట్రెయిన్‌లు నేడు ఇక్కడికి వచ్చాయి. బస్సులుకూడా అనేకం వివిధ ప్రాంతాలనుంచి గుంపులు గుంపులుగా వచ్చి పడుతున్నాయి.

మహాసభ నిమిత్తం వచ్చినవారికి దోవచూపించి, నియమిత స్థలాలకు తీసుకువెళ్లటంలో సేవాదళ వాలంటీర్లు గణనీయమైన సేవ చేస్తున్నారు.

విషయ నిర్ణయసభ సమావేశానికి ముందు రేపు ఉదయం అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు ఆవిష్కరించే త్రివర్ణపతాకాన్ని మహాసభ ఆహ్వాన సంఘం వారు నేటి ఉదయం సేవాదళ వాలంటీర్లకు సమర్పించారు. ఈ సందర్భంగా జెండామైదాన్‌లో చిన్న ఉత్సవం జరిగినది.

పతాకాన్ని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ హెచ్. కె. వీరన్నగౌడ సేవాదళ నాయకుడు శ్రీ కె. ఎ. వెంకట్రామయ్యకు సమర్పించారు. త్రివర్ణ పతాకం గౌరవాన్ని, ప్రతిష్ఠను కాపాడాలని శ్రీ వెంకట్రామయ్య ఈ సందర్భంలో వాలంటీర్లకు విజ్ఞప్తి చేశారు.

జెండామైదాన్‌లో రేపు ఉదయం ఈ పతాకాన్ని శ్రీ సంజీవరెడ్డిగారు ఆవిష్కరిస్తారు. జెండాస్తంభం 45 అడుగుల ఎత్తున ఏర్పాటు చేయబడినది. 3 వేలమంది వలంటీర్లు (850 మంది స్త్రీలతోసహా) నాయకులు రేపు అక్కడ స్వాతంత్ర్య వీరులకు జోహార్లు సమర్పిస్తారు.

కెంప్‌గౌడ శిఖరం మీద 184 అడుగుల వ్యాసార్థంగల పెద్ద బెలూన్ కూడా రేపు ఎగరవేస్తారు. జెండాస్తంభం చుట్టూరా కొయ్యలమీద 75 చిన్న చిన్న బెలూన్లు ఎగురవేయబడతాయి.

కాంగ్రెస్ సంస్థ ప్రబోధించే శాంతి సందేశానికి చిహ్నంగా శ్రీ సంజీవరెడ్డిగారు రేపు మహాసభ ప్రాంగణంలో 75 పావురాలను కూడా విడిచిపెడతారు.

ప్రధాని శ్రీ నెహ్రూ జనవరి 18వ తేదీ సాయంత్రం తన విడిదిలో స్థానిక పత్రికా విలేఖరులతో గోష్ఠి జరుపుతారు. ఆదేరోజు ఉదయం శ్రీ నెహ్రూ సెంట్రల్ కళాశాల క్రికెట్ గ్రౌండ్స్‌లో విద్యార్థులను ఉద్దేశించి ఒక సభలో ప్రసంగిస్తారు.

భారత-పాకిస్తాన్ సరిహద్దు సంభాషణలు ముగిసిన తరువాత రాష్ట్రపతి భవనంలో జనవరి 11 వ తేదీన సంయుక్త ప్రకటనపై సంతకాలుచేస్తున్న దృశ్యం. సంయుక్త ప్రకటనపై భారతదేశం తరఫున శ్రీ యం.జె.దేశాయ్ (కుడిప్రక్క), పాకిస్తాన్‌తరఫున శ్రీ జె.జి. ఖరాస్ (ఎడమప్రక్క) సంతకాలుచేశారు



హైదరాబాదులో ఉస్మానియా విశ్వవిద్యాలయ సాంకేతిక కళాశాలకు జనవరి 8 వ తేదీన ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన జరిపిన దృశ్యం.

ఫీల్డు మార్షల్ మాంట్‌గొమరీ భారతరాజధాని ఢిల్లీ విచ్చేసిన సందర్భంలో జనవరి 8 వ తేదీన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనను సందర్శించారు. రక్షణవిభాగంలో ఆయన, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో తయారైన ఒక తుపాకి గురిపెడుతూన్న దృశ్యం.

రు. 48 కోట్లతో విద్యుత్పరికరాల కర్మాగారం

భోపాల్‌లో మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ పటాస్కర్‌చే ప్రప్రథమ యంత్రావిష్కరణ

భోపాలు, జనవరి 13:—

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ ఈ రోజున రు. 48 కోట్ల పెట్టుబడితో నిర్మించదలచిన భారీ విద్యుద్యంత్ర ఆయావరణలో మంత్ర విధిపూర్వకంగా మొట్టమొదటి యంత్రాన్ని ఆవిష్కరించారు. ఇలాటి కర్మాగారం భారతదేశంలో ఇదే మొదటిది.

వచ్చే జులై నెలనాటికి ఈ యంత్రాగారం పనిచేయ నారంభిస్తుందని అంచనా.

భారత పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయి షా ఈ కార్యకలాపానికి అధ్యక్షత వహించారు. ఈ పథకానికి సలహాదారులైన అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ అనే బ్రిటిష్‌సంస్థ అధ్యక్షులు లార్డ్ షెండాన్ మున్నగు పెద్దలు సభకు విచ్చేసారు.

జోరున వాన కురుస్తూన్నప్పటికీ, ఇక్కడ కర్మాగారంలో శిక్షణ పొందుతూవున్న కార్మికులు మున్నగువారు ఈ ఉత్సవాన్ని శ్రద్ధగా తిలకించారు.

ఇప్పుడు నెలకొల్పబడిన ఈ మొదటియంత్రం బెంగుళూరులోని యంత్రపరికరాలకర్మాగారం వారు తయారుచేసినది.

భారీ విద్యుద్యంత్ర కర్మాగారసంస్థాపన ప్రయత్నం చురుకుగా కొనసాగుతూవుండడం సంతోషప్రదమనీ, భారత పారిశ్రామికాభివృద్ధికి ఈ యంత్రాగారం ఎంతో దోహదం చెయ్యగలదనీ అన్నారు గవర్నరు శ్రీ పటాస్కర్.

యంత్రాగార నిర్మాణంలో బ్రిటిష్‌వారు చేస్తున్న హృదయపూర్వక సహకారానికి కృతజ్ఞత ప్రకటించారు.

దేశంలో విద్యుచ్ఛక్తి కొరత చాల తీవ్రంగా వున్నందువల్ల ఈ యంత్రాగార స్థాపనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది అన్నారు, శ్రీ మనూభాయి షా.

గడచిన 18 మాసాల్లోనూ దీని విషయమై పని చాల చురుగ్గా జరిగిందనీ, దేశంలో ఇలాంటి మరే పథకం పని కూడా ఇంత చురుగ్గా సాగి వుండలేదని అన్నా రాయన.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 79 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి నుత్పత్తిచేయగల యంత్రస్థాపన లక్ష్యంగా పెట్టుకోగా తృతీయ పంచవర్ష ప్రణాళికలో 150 లక్షల కిలోవాట్లు యంత్రస్థాపన లక్ష్యంగా పెట్టుకున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేసరికి దేశంలో తలకు సగటున 50యూనిట్లు విద్యుచ్ఛక్తి వాడకానికి వస్తుందనీ, తృతీయపంచవర్ష ప్రణాళిక ఆఖరుకు ఇది 100యూనిట్లు కాగలదనీ అంచనా. కాని, దీనిని ఇంకా పెంచవలసిన అవసరం ఎంతో వున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరయ్యేసరికి భారీ విద్యుద్యంత్రాలయం ఉత్పాదనశక్తి ఏటా రు. 50 కోట్లకు పెంచాలని సంకల్పం. కాని, దేశానికింకా కొరత చాలా వుండనేవుంటుంది అన్నారు శ్రీ షా.

భారతదేశ తక్షణ శీఘ్ర పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతున్న భారతీయ ఇంజనీర్లను ప్రశంసించారు. భారతీయ ఇంజనీర్లు పరాయిదేశాల ఇంజనీర్లకు ఏమంత తీసిపోయేవారు కాదన్నారు.

నేటి తొలి యంత్రపరికరస్థాపన సందర్భంలో లార్డ్ షెండాన్ కూడ దగ్గిర వుండడం చాల శుభసూచకమన్నారు.

లార్డ్ షెండాన్ మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి వినియోగం పారిశ్రామికాభివృద్ధికి కీలకమనీ ఇప్పుడు నిర్మించే ఈ యంత్రాలయం చాల ముఖ్యమైనదనీ అన్నారు. భారతప్రభుత్వంతో తమ కంపెనీ ఎట్టి పేచీలూ లేకుండా వ్యవహరించగలుగుతోందనీ, ఈమధ్య శిక్షణ నిమిత్తమై బ్రిటన్ వచ్చినబృంద నూరుమంది భారతీయ ఇంజనీర్లూ చాల చక్కగా పని నేర్చుకుంటున్నారనీ అన్నారు.

డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు శ్రీ కె. బి. మాథుర్ ప్రసంగిస్తూ, సాంకేతిక రంగంలో ఆదర్శప్రాయంగా వుండేటట్లు పనివాండ్రు కష్టించి పనిచెయ్యాలని హెచ్చరించారు.

మేనేజింగు డైరెక్టరు శ్రీ సారంగపాణిగారు లార్డ్ షెండాన్‌గారికీ, వారికంపెనీకీ తమ కృతజ్ఞత తెల్పుతూ, తమకు అన్నివిధాలా సౌకర్యాలు కల్పిస్తున్నందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి గూడ ధన్యవాదా లర్పించారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్

అధ్యక్షుడుగా శ్రీ పిచ్చిరెడ్డిగారి నియామకం

హైదరాబాద్, జనవరి 14:—

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. ఏ. వెంకటరమణ నాయుడుగారు నేడు సర్వీసునుంచి రిటైర్ అయ్యారు.

రెవిన్యూ బోర్డు కార్యదర్శి శ్రీ వై. పిచ్చిరెడ్డి (ఐ. ఏ. ఎస్.) గారు కమిషన్ అధ్యక్షుడుగా నియమితులైనారు. ఆయన ఆరు సంవత్సరాలు అధికారంలో వుంటారు.

దక్షిణ భారతంలో లలిత కళలు

డాక్టర్ కేస్కర్ అభిభాషణ

కోయంబత్తూరు, జనవరి 13:—

కేంద్ర సమాచార, రేడియో మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ గురుగుహ గానసభా షష్టిపూర్తి వార్షికోత్సవాలలో ప్రసంగిస్తూ "భారతదేశంలో సంగీతం, నాట్యం, నాటకం యిత్యాది లలితకళలు దేశాంతరాలకి, అవిచ్ఛిన్నంగా భారతదేశం ప్రసిద్ధం కాగలదని" అన్నారు. గానసభా కృషిని కొనియాడుతూ దేశవ్యాప్తంగా సంస్కృతి పునరుజ్జీవనానికి ఈ సంస్థ ఇతోధిక కృషిచేయగలదని అన్నారు.

దక్షిణ భారతదేశంలో సంగీతం పునర్వికాసం పొందింది. కాని, అది ఇంకా సంపూర్ణంగా రాలేదు. ఇప్పటికీ ఉత్తర భారతదేశంలో చాలామంది తల్లిదండ్రులు సంగీతం అనీతికరమైనదిగా భావిస్తున్నారు. అది కారణంగా వారు తమ బిడ్డలకు సంగీతం, నాట్యం యిత్యాది లలితకళలు నేర్పడానికి ఉత్సాహపడటంలేదని డాక్టర్ కేస్కర్ అన్నారు.

గురుగుహ గానసభ షష్టిపూర్తి వార్షికోత్సవాలకు పలువురు ప్రముఖులు తమ శుభసందేశాలు పంపారు. వారిలో ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ట్రాన్సుపోర్టు, కమ్యూనికేషన్సు మంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్, కేరళ గవర్నరు డాక్టర్ బి. రామకృష్ణరావు, మద్రాసు మంత్రులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఎం. భక్తవత్సలం వున్నారు.

విద్యార్థి మహాసభలు

గుంటూరు, జనవరి 13:

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల విద్యార్థుల ప్రథమ మహాసభలు ఫిబ్రవరి నెలలో జరుపనెంచి గుంటూరు పట్టణ విద్యార్థులు శ్రీ పుతవర్తి రత్నగిరిరావు అధ్యక్షతన జనతా కాలేజినందు సమావేశమై యీ క్రింది వారితో ఆహ్వాన సంఘం ఏర్పరిచారు. అధ్యక్షుడు: శ్రీ వి. కుశలరావు, జనరల్ సెక్రటరి: శ్రీ జె. పాండురంగారావు, ఉపాధ్యక్షుడు: శ్రీ ఇ. అమరయ్య, శ్రీ యల్. సుబ్రహ్మణ్యం, ఉపకార్యదర్శులు: శ్రీ పి. రత్నగిరిరావు, శ్రీ సి. హెచ్. సేతురామారావు, సభ్యులు: శ్రీ డి. వి. రమణయ్య, శ్రీ యస్. గురునాథం, శ్రీ కె. నాగేశ్వరరావు, శ్రీ ఇ. గాలేబు, శ్రీ వి. కృష్ణమూర్తి, శ్రీ ఆర్. వెంకటస్వామి, శ్రీ కె. వెంకటేశ్వర్లు, శ్రీ యస్. ఆర్. కె. శర్మ.

పై మహాసభలు భారీయెత్తున గుంటూరులో జరుపుటకు తీర్మానించారు. వెనుకబడిన విద్యార్థుల పురోభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర మంత్రికి పటిష్టమైన పంథా నిర్మాణం చేయ నుద్దేశించారు. పై మహాసభను జయప్రదమొనర్చుటకు విద్యార్థులందరు తమకు తోచిన సలహాలను, శక్తికొలది సహాయాన్ని కోరారు. పై సమావేశానికి సంబంధించిన కార్యక్రమాలకు, తదితర వివరాలకు ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ జె. పాండురంగారావు, కేరాఫ్ డాక్టర్ జె. బి. ఎన్. రావు, గుంటూరు 1 కి వ్రాసి తెలుసుకోవచ్చును.

సురభి సప్తతి మహోత్సవాలు

తెనాలి, జనవరి 13:—

సురభి నాటక కళా సంఘం తెనాలిలో సప్తతి వార్షికోత్సవాలూ, శ్రీ గోవిందరాయ వర్ధంతి జరుపుటకు సన్నాహాలు గావిస్తున్నది. విద్యాశాఖా మంత్రి శ్రీ పట్టాభి రామారావు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్ర సంగీత నాటక ఎకాడమీ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజా పద్మశ్రీ స్థానం నరసింహారావుగారు వివిధ కార్యక్రమాలకు ప్రారంభకులు — తెనాలిలో ఈనెల 29, 30 తేదీలలో జరుగబోవుమహోత్సవాలలో దేశానగల 36 సురభి సమాజాలు పాల్గొని నాటికలు, నాటకాలు, నాట్య ప్రదర్శనాలు జరుపుతారు. 30 వ తేదీని సంఘం యొక్క ఆహ్వానాన్ని పురస్కరించుకొని సాహితీ సమితి సమావేశం జరుగుతుంది. ప్రముఖాంధ్ర సాహిత్య పరుల ప్రసంగాలు రచనలు వినిపిస్తారు. సురభి హారెచ్చటనున్నను తప్పక విచ్చేసి కార్యక్రమాలలో పాల్గొనుకోరుచున్నామని కార్యదర్శి వ్రాస్తున్నాడు.

కాకినాడకు విద్యాశాఖ డైరెక్టర్ రాక

కాకినాడ, జనవరి 11:—

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ శ్రీ యస్. రామలాల్ గారి గౌరవార్థం నిన్న పి.ఆర్. గవర్నమెంటు కాలేజీ స్టాఫ్ వారు విందుచేశారు. స్టాఫ్ క్లబ్ కార్యదర్శి శ్రీ రామలాల్‌గార్ని పూలమాలాలంకృతుని చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ యస్. రామారావుగారు స్వాగతం చెప్పారు. తమకు జరిగిన గౌరవమునకు శ్రీ రామలాల్‌గారు కృతజ్ఞత తెల్పారు.

సింగరేణిలోని బిర్లే బొగ్గుగని

కొత్తగూడెం, జనవరి 13:—

సింగరేణి బొగ్గుగనులలో ఒకటైన బిర్లే బొగ్గుగని, 22 సంవత్సరాలు పనిచేయాగాన్ని పొందిన తర్వాత ఇప్పుడు బొగ్గు అయిపోయినందు కారణంగా దీన్ని శాశ్వతంగా మూసివేశారు.

మొత్తం బిర్లే గనినుంచి లభించిన బొగ్గు 57 లక్షల టన్నులని, రెండు మాసాలకు 22 వేల టన్నుల ఉత్పత్తి జరిగిందనీ, సింగరేణి బొగ్గుగనుల కంపెనీ ఏజంట్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఆర్. శర్మ తెలిపారు. ఈ బొగ్గుగని అనేక విభ్రమాలకు గురిచేసిందనీ, ఒక టన్ను బొగ్గు పైకి తీసేందుకు 30,40 టన్నుల నీటిని పంపుల ద్వారా బయటికి తీయవలసి వచ్చేదని ఆయన చెప్పారు. ఈ గనిలో పనిచేసే కార్మికులందరినీ ఆంప్పుడు, బెల్లంపల్లి, రామగుండం రుద్రాపురం గనులలో చేర్చుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సు శాఖ కంట్రాక్టర్ల వద్ద నుండియు, మరియు ప్రశస్తి చెందినవర్క్సులనుండి ఈ క్రింద ఉదహరించిన పనికి సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

హైదరాబాద్ నగరములో రాజభవన్ వద్ద "ఎ" టైపు క్వార్టర్లు రెండు, సెక్రటరి మరియు, ఎ. డి. సి. లకు నిర్మించుటకు.

కంట్రాక్టు మొత్తము (ఉజ్జాయింపు) రూ. 1,84,100 లు.

కంట్రాక్టు విధము. పీస్‌వర్కు. క. 2.

బయానా సొమ్ము మొత్తం రు. 4603

టెండరు ఫారం ఖరీదు. రూ 13—10 న.

పని పూర్తిచేయవలసిన కాలం. 8 నెలలు.

1. డి. 8—2—1960 సాయంత్రం3—30 గంటలవరకు టెండర్లు తీసుకొనబడును.
2. డి. 8—2—1960 సాయంత్రం 4 గంటలకు ఈ దిగువ సంతకం చేసిన అధికారిచే విప్పబడును.
3. డి. 27—1—60 నుండి 3—2—60 వరకు, టెండరు ఫారములు, షెడ్యూలు రేట్లు స్పెసిఫికేషన్సుతోసహా ఆఫీసు పనిచేయువేళలందు పైన పేర్కొన్న ఖరీదుకు అమ్మబడును.
4. అగ్రిమెంటు బాండుపై సంతకం చేసిన తేదీనుండి పై పనిని 8 నెలలలోగా పూర్తి చేయవలయును.
5. ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పంపవలెను.
6. పై పని యం. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలయును.
7. బయానా సొమ్ము మొత్తం, ట్రెజరీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్పెషల్ డివిజన్ నెం. 1 హైదరాబాద్, పేర ఈ క్రింద ఉదహరింపబడిన పద్దులకు కట్టవలెను. మేజర్‌హెడ్: పి. డిపాజిట్లు, అడ్వాన్సు, పి. 11 అడ్వాన్సు, వడ్డీలేని డిపాజిట్లు, మైనర్ హెడ్, యితర డిపాజిట్ల అకౌంట్లు, డిపార్టుమెంటల్, జుడిషల్ డిపాజిట్, సివిల్ డిపాజిట్, రివిన్యూ డిపాజిట్లు ధరావతుసొమ్ము డిపాజిట్టు, ఇ. ఎఫ్. పి. డబ్లియు. డి. స్పెషల్ డివిజన్ నెం. 1. సదరు చలాను టెండరుతో జతపరచవలెను.

టి. వీర్నాధరాయి

సూపరింటెండింగు ఇంజనీరు,

హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైదరాబాద్



OLYMPIC BANIANS

ఒలింపిక్ బనియనులు

OLYMPIC KNITTING CO. TIRUPUR

బెంగుళూరు పిలుపు.........

.........దేశమంతా శ్రద్ధాసక్తులతో ఆలకిస్తుంది.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 65 వ మహాసభ బెంగుళూరులో 1960 జనవరి 16 శనివారంనుంచి జరుగును.

చరిత్రాత్మకమైన ఈ మహాసభకు మా మిత్రులను, ఖాతాదారులను ఆహ్వానించుటకు కుతూహలపడుచున్నాము.

బెంగుళూరులో మీరు ఉన్నప్పుడు మీఉనికి ఆహ్లాదకరంగాను లాభదాయకంగాను ఉండడానికి మేము సంతోషపూర్వకంగాసహాయ పడుదుము.

మీరు బెంగుళూరుకు చేరిన వెంటనే, ఈ నగరంలో వున్న మా ఏడు ఆఫీసులలో దేనికైనను తప్పక వచ్చి మమ్ము సందర్శింపవలసిందిగా కోరుతున్నాము.

బెంగుళూరులో మా ఆఫీసులు:

1. సదాశివనగరులో స్పెషల్ బ్రాంచి, 2. అవెన్యూ రోడ్డు, 3. బసవన్ గుడి, 4. మహాత్మాగాంధి రోడ్డు, 5. మల్లేశ్వరం, 6. శ్రీ నరసింహరాజ రోడ్డు.

మరియు

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు.

సిల్వర్ జూబిలీ పార్కు రోడ్డు.

కెనరా బ్యాంకు లిమిటెడ్.

(స్థాపితము 1906)

— ప్రజా సేవలో —

సంతోషకరమైన ఈ సంక్రాంతి శుభదినమున
మా అభిమానులకు హృదయపూర్వక
అభినందనములు



మా ఫోన్ నంబర్లు: ఆఫీసు: 2782, నివాసము: 3932.
మా బ్రాంచీలు: 31, తంబుచెట్టి వీధి, మద్రాసు 1, 66, పాండిరోడ్డు, విల్లుపురం, 59, సిల్వర్ జూబిలీ పార్కురోడ్డు, బెంగుళూరు—2.

బాలసంఘాలకు సహాయ సంపత్తి

శ్రీ ఆమంచర్ల గోపాలరావు సూచన

విజయవాడ, జనవరి 13: ఆంధ్ర బాలకేళిన సంఘ చతుర్థ వార్షికోత్సవం హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ ఆమంచర్ల గోపాలరావు అధ్యక్షతన జరిగినది.

అధ్యక్షులు ఉపన్యసిస్తూ నేటి బాలబాలికలకు విదేశాలలో ఎట్టి ప్రాముఖ్యం ఉన్నదీ వెల్లడిచేస్తూ మనదేశంలోగూడా బాల సంఘాలకు ప్రజలతర ఫున, ప్రభుత్వం తరఫునా గూడా తగిన సహాయ సంపత్తి చేకూర్చి బాలల పురోగమనానికి తోడ్పడ వని కోరారు.

శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు ఉపన్యసిస్తూ బాలబాలికలకు యిటువంటి సంఘ నిర్వహణకోసం పురపాలకసంఘం ఎంతైనా తోడ్పడవలసి యుంటుందని, అట్టి తోడ్పాటు చేయుటకొరకు పురప్రముఖులంతా ఏకగ్రీవంగా ఒత్తిడి చేయవల సిందిగా కోరుతూ బాలల పురోభివృద్ధికి ఆశీస్సు లందజేశారు.

శ్రీ వింజమూరి శివరామారావు తను నాటిన మొక్క ఈనాటికి ఏస్థితిలో ఉందో చూడడానికి వచ్చానని, ఈనాటికి మొక్క చిన్నచిన్న కొమ్మలూ, రెమ్మలూ వేస్తుంటే చూడడానికి మహదానం దంగా ఉందని అన్నారు.

సంఘ కార్యదర్శి శ్రీ జి. యస్. రావు తమ నివేదికను, సంఘ ముఖ్యోద్దేశాలు, వాటి ఆదాయ వ్యయాలను వెల్లడిచేస్తూ సంఘాభివృద్ధికి ప్రజ లందరూ తోడ్పడవలసినదిగా కోరారు.

సభానంతరం సంఘ సభ్యులు "బంగారు సంకెళ్లు" "స్వర్గసీమ" నాటికలు, "దుర్యోధన" ఏకపాత్రాభినయం ప్రదర్శించి ప్రజల మన్ననల నందుకున్నారు.

ప్రదర్శనానంతరం శ్రీ తె. వెంకటేశ్వరరావు (ర. స. వ. సమాఖ్య, విజయవాడ) తుది పలుకు లుగా నేటి ప్రజలు యిలాటి సంఘాలకు ఏవి ధంగా తోడ్పడవలసినదీ వెల్లడిచేశారు. శ్రీకొడాలి ఆదిశేషయ్య "నేటి బాలులే రేపటి పౌరులు" అని చెపుతూ బాలల అభివృద్ధికి తోడ్పడవని కోరారు.

'దేశమనే పూలతోటలో మనం పూవులం కావాలి'

బెంగుళూరు బాల బాలికలు ఘన స్వాగతం చెప్పిన సందర్భంలో నెహ్రూ ఉద్బోధ

బెంగుళూరు, జనవరి 13—

ఇక్కడ శ్రీ కంఠీరవ స్టేడియంలో వేల కొలది బాలబాలిక లీరోజున నెహ్రూ ప్రధానికి ప్రేమపూర్వకమైన స్వాగతం చెప్పారు.

శ్రీ నెహ్రూ కొంది నిమిషములసేపు వారి యెదుట ప్రసంగించి, 'భారతదేశ మనే ఉద్యాన వనంలో మీరంతా చక్కని పూలవంటి వారు కావాలని నా కోరిక', — అన్నారు.

ధనుర్మాస సూర్యుని బంగారు కిరణ కాంతు లతో మిలమిలా మెరసిపోతున్న స్టేడియం లోనికి, కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధితో సహా శ్రీ నెహ్రూ అడుగు పెట్టుతూ ఉన్న ప్పుడు, స్టేడియం హర్షధ్వానాలతో పులకరించి పోయింది.

వేర్వేరు పాఠశాలలకు చెందిన బాలబాలి కలు, వేర్వేరు యూనిఫారములలో, వేర్వేరు జెండాలు చేతబుచ్చుకొని వేర్వేరు దళాలుగా అంతకుపూర్వం తీర్చినిలబడ్డ ఆబాలబాలిక అంతా, శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పే సంబర ధంలో ఉప్పొంగిపోయి, మైమరచి, అంతా ఒక్కటిగా కలిసిపోయి జయజయ ధ్వానాలు చేస్తూ వేదికవద్దకు పరుగెత్తారు. ఆ త్రోపి డిలో కొందరు చిన్నపిల్లలు ప్రక్కకు త్రోయ బడి రాగాలు పెట్టారు. వాలంటీర్లు కెవరికీ, ఆ బాలబాలికల పొంగును హద్దులో పెట్టడం చేతగాలేదు. 'చాచా నెహ్రూ జిందాబాద్' అనే కోలాహల ధ్వనులతో స్టేడియం పిక్కటిల్లి పోయింది.

నెహ్రూ ప్రధాని అంతట ఉన్యాస వేదిక మీదికి మెట్లెక్కి వచ్చి, వాలంటీర్లతోసహా అందరినీ ఎక్కడివారి నక్కడే కూర్చోవలసిం దని హెచ్చరించారు.

రద్దీని సర్దుబాటు చెయ్యడం సాధ్యం కాక పోగా, అనాటి కార్యక్రమంలోని పాట్యాలు, కవాతు, వ్యాయామ ప్రదర్శనలు విరమించ కోవలసివచ్చింది.

వదేండ్ల బాలిక యొకతె స్వాగత ప్రసంగం చేసిందిగాని, ఆ కోలాహలంలో ఎవ్వరికీ విని పించలేదు.

అందరికీ వినిపించడంకోసం శ్రీ నెహ్రూ గొంతెత్తి ప్రసంగం చేశారు. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జట్టి దాని ననువదించారు.

శ్రీ నెహ్రూ ఇలా ప్రసంగించారు: 'ప్రియ మైన బాలబాలికలారా! ఈరోజున మీమధ్య నిలచి మీ స్వాగతం అందుకోటం నాకు పరమా నందం కలిగించింది.

'చక్కని చెట్లు, చక్కనిపూవులుగల చక్కని పట్టణం బెంగుళూరులో మీ రుంటున్నా రెట్లున్నా, పూలన్నా మీకు చాల ఇష్టమని నే ననుకుంటాను. మీరుకూడా అపూలవంటి వారు కావాలని నా కోరిక.

చక్కని పూలు కొల్లలుగాగల చక్కని తోటగా మనమీ దేశాన్ని మార్చివెయ్యాలి. ప్రతి బాలుడూ, ప్రతి బాలికా ఈ తోటలో ఆడుతూ పాడుతూ తోటను మరింత శోభాయ మానం చెయ్యాలి."

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: 'పిల్లల కోసమై ఇక్కడ ఒక మహాప్రాసాదం నిర్మిస్తు న్నారని విన్నాను. ఇప్పటికాలంలో మహాప్రాసా దాలు కట్టవలసినది పిల్లలకోసమేగాని పెద్ద వాళ్ళకోసం కాదు. పిల్లలీ మహాప్రాసాదాల్లో ఎక్కువ తక్కువ లనేవి లేకుండా అంతా సమా నంగా ఆడుతూ పాడుతూ విద్యార్జన చేసి అభివృద్ధి పొందేందుకు అవకాశాలు కలిగించాలి.'

పేదపిల్లలకు సహాయం చేసే నిమిత్తం పిల్లలే చిన్న చిన్న నిధులనేకం వసూలుచేసి తనకు సమర్పించినట్లు శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో చెప్పారు.

ఆరోపితుల విడుదల

మహబూబాబాద్, జనవరి 11:—

ఇంగుర్తి గ్రామానికి చెందిన వాసోజు అచ్చయ్య 12గురు యితరులపైనా వున్న కొట్లాట కేసును ఉపసంహరించుకొంటూ, ప్రాసిక్యూషన్ తరఫున వచ్చిన దరఖాస్తును, మునసబు మేజిస్ట్రేటు శ్రీ యం. కృష్ణమోహనరావు అమోదించారు. సహాయ పోలీసు ప్రాసిక్యూటింగు ఆఫీసరు శ్రీ ఎస్. సాంబమూర్తి, 494 వ సెక్షన్ క్రింద తమ దరఖాస్తులో యీ కేసు ఎన్నికల ప్రచారానికి సంబంధించింది కనుక ఉపసంహరించుకోవలసిందని తనకు ఉత్తరువులు వచ్చాయని తెలియజేశారు. ఫలితంగా ఆరో పితుల నందరినీ విడుదలచేశారు.

క్రిందటి సంవత్సరం జూన్ 17 వ తేదీన వీరు కమ్యూనిస్టు పార్టీ తరఫున, ప్రతిరేక పక్షం వారిని (కాంగ్రెసు) ఎదుర్కొన్న ఫలితంగా గంజ్ యాకూబ్ రెడ్డి కుడిచేతి మూపుడువేలు విరిగింది. ప్రస్తుతపు కేసు దానికి సంబం ధించినది.



పెషావర్నుంచి కాబూలుకు నయీమ్ ప్రయాణం

పాకిస్తాన్ నాయకులతో చర్చల అనంతరం

రావల్పిండి, జనవరి 12:—

ఆఫ్గన్ విదేశాంగ మంత్రి సర్దార్ నయీమ్‌ ఖాన్ పాకిస్తాన్‌లో రెండురోజులు వున్న తర్వాత తన దేశానికి తిరిగి వెడుతూ నేడు పాక్—ఆఫ్గన్ సరిహద్దు పట్టణమైన టోర్ఖ్యమ్‌కు వెళ్లాడు.

పాకిస్తాన్ నాయకులతో సర్దార్ నయీమ్ జరిపిన సంభాషణల స్వభావాన్ని గురించి సంయుక్త ప్రకటన జరగలేదు.

ఉభయ దేశాలు పరస్పరం యుద్ధ ప్రచా రాన్ని కొనసాగించడం వలన దెబ్బతిన్న సంబంధా లను మెరుగుపరచడానికి సర్దార్ నయీమ్ జరిపిన సంభాషణలు ప్రయోజనకరంగా లేవని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

తను రాయబారాలు జరిపే ఉద్దేశంతో ఇక్క డికి రాలేదని, ఉభయదేశాల మధ్యగల సమస్య లపై తన అభిప్రాయాలను తెలియజేసి, పాకి స్తాన్ నాయకుల అభిప్రాయాలను తెలుసుకొన డానికి మాత్రమే వచ్చినానని సర్దార్ నయీమ్ నేడు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ తెలిపారు.

నేటి మధ్యాహ్నం పెషావర్ నుంచి టోర్ఖమ్ బయలుదేరి వెళ్ళబోయే ముందు ఒక పత్రికా విలేఖరి అడిగిన ప్రశ్నకు బదులుచెబుతూ, పాకిస్తాన్,ఆఫ్గనిస్తాన్ దేశాలు రెండూ సత్సంబం ధాలను కోరుతున్నవని తను విశ్వసిస్తున్నానని సర్దార్ నయీమ్ తెలిపారు.

రావల్పిండిలో సర్దార్ నయీమ్‌కు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మన్‌జూర్ క్వాదిర్ వీడ్కోలు చెప్పారు.

చీరాలలో మేజిస్ట్రేటు లేక 2000 కేసుల నిల్వ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గుంటూరు, జనవరి 11:—

గత నాలుగు నెలలుగా మేజిస్ట్రేటు లేనికార ణంగా చీరాలలో 2,000 లు దాకా కేసులు విచా రణ జరుగవలసి యున్నవని నేడు పోలీసు సూపరిం టెండెంటు శ్రీ టి. పొన్నయ్య తెలియజేశారు.

మద్యనిషేధ కేసులు పట్టుకోవటం పెరుగు తుందనీ, జిల్లాలో మద్యనిషేధ చట్టాన్ని అమలు పరచటంలో మొత్తంమీద అభివృద్ధి కనుపిస్తున్న దనీ వివరించారు. డిసెంబరులో పోలీసులు 2160 కేసులు పట్టుకుని 23167 గాలను పర్మెంటెడ్‌వాష్, 162 గాలనుల కల్లు, 519 గాలనుల ఐ. డి. యారక్, 111 తులాల గంజాయి 158 గంజాయి మొక్కలూ స్వాధీనపరచుకున్నా రనీ డిసెంబరులో 4655 కేసులు విచారణపూర్తి చేయటం జరిగిందనీ, డిసెంబరు 1 న 11616 కేసులుంటే, జనవరి 1 కి వాటిసంఖ్య 9121 కి తగ్గిందనీ వివరించారు.

గత నెలతో పోలిస్తే, డిసెంబరులో ఇళ్ళలో దొంగతనాలు బహు కొద్దిగా పెరిగినట్లు కని పిస్తుం దన్నారు. వీటికి బాధ్యులైన 2 ఎరుకల ముఠాలను బాపట్ల, నరసరావుపేట సర్కిల్ ఇన స్పెక్టర్ కనుగొనడం జరిగిందన్నారు. 66 ఇంటి దొంగతనాలు, 102 ఇతర దొంగతనాలలో 38 ఇంటి దొంగతనాలు, 59 ఇతర దొంగతనాలు కనుగొనటం జరిగిందనీ, పై కేసులకు సంబంధిం చిన 34 తో ముద్దాయిలకు శిక్షలు వేయటం జరిగిందన్నారు.

సహకార సందేశం

ప్రజలకు అందించటానికి నిర్దిష్ట చర్యలు అవసరమని కాంగ్రెసు కార్యదర్శుల నివేదిక

సదాశివనగర్, జనవరి 13:—

సహకార సందేశాన్ని నిర్దిష్టరూపంలో ప్రజలముందుకి కొనిపోవ టానికి కాంగ్రెసుసంస్థ ఆచరణయోగ్యమైన అనేకచర్యలు గైకొనడం చాల అవసరమని గత సంవత్సరపు కార్యక్రమాలపై కాంగ్రెసు సమర్పించిన వార్షిక నివేదికలో కాంగ్రెసు కార్యదర్శులు నొక్కి వక్కాణించారు.

నేడిక్కడ ప్రకటించబడిన ఈ నివేదికలో ఇలా ఉన్నది:

"ప్రభుత్వ స్వరూపం ఎలా ఉన్నా ఆర్థిక సాంఘికాది అనేక జీవిత రంగాలలో సహకారం చాల అవసరం. ప్రజాస్వామ్యంలో ప్రతి విష యంలోను ప్రజలనుంచే ప్రోత్సాహం,ఆసక్తి రావలసి ఉండటంచేత ప్రజాస్వామిక ప్రభు త్వంలో ఈ సహకారం అత్యవసరం."

స్వతంత్ర పార్టీని గురించి ఒకచిన్నర పుటల వ్యాఖ్యగల ఈ నివేదికలో ఇంకా ఇలా ఉన్నది: "అభ్యుదయ విధానాలతో మిత్రత్వం లేని దేశంలోని అనేక వర్గాలనుంచి వచ్చిన వ్యతిరేకత కారణంగా కాంగ్రెసు పార్టీ తన ప్రధాన దృక్పథాన్ని మరొకసారి స్పష్టం చేయ గల అవకాశం లభించింది."

నూతన వ్యవసాయ విధానం గురించిన నాగపూరు తీర్మానంపై వచ్చిన వ్యతిరేక వాతా వరణంలో స్వతంత్రపార్టీ పుట్టినదని ఈ నివే దికలో ఉన్నది.

నాగపూరు తీర్మానంలో గల సహకార వ్యవ సాయం, భూవసతులపై గరిష్ఠ పరిమితుల విధింపు—అన్న రెండు అంశాలు స్వతంత్రపార్టీ సంస్థాపకులలో వ్యతిరేకతను కలిగించినవని ఈ నివేదికలో ఉన్నది.

"సహకార వ్యవసాయంపై వారికి గల వ్యతి రేకత వారి తీర్మానాన్ని అనుసరించి సేవా సహకార సంఘాలకు కూడ విస్తరించింది. ఈ వివిధ సహకారాలు వ్యక్తి స్వేచ్ఛకు, వ్యక్తుల ఉత్సాహ ప్రోత్సాహాలకు విరుద్ధమనీ, ఈ ప్రయత్నం అధికారాన్ని సమస్తం ప్రభుత్వ హస్తాలలో కేంద్రీకరించటానికి చాల విచిత్రమైన కోరణితో భావిస్తున్నారు వారు" అని ఈ నివేదిక చెపు తున్నది.

అధికార వికేంద్రీకరణ, వ్యక్తుల ఉత్సాహ ప్రోత్సాహాలు, స్వేచ్ఛ పెంపొందించటమే సహ కారోద్యమ ఆశయాలని ఈ నివేదికలో పేర్కొ న్నారు. ప్రజలు చిన్న చిన్న కూడలులుగా కలిసి సమైక్యమై కొన్ని కార్యకలాపాలను సహకార విధానంతో నిర్వహించుకొన్నందువలన వ్యక్తి స్వేచ్ఛకు ఏలాటి భంగం కలుగదని ఈ నివేదిక వక్కాణిస్తున్నది.

ఫలప్రదమైన సహకారం సాధ్యమా అని గాని లేక నేడున్న అనేక వ్యవసాయ విధానాల దృష్ట్యా ఈ విధానం త్వరలో సాధ్యమా అని గాని సహకార వ్యవసాయం గురించి భేదాభి ప్రాయాలు ఉండడానికి అవకాశం ఉన్నదనీ, అయినా సహకార వ్యవసాయ విధానంలోని సమ స్యల నన్నింటిని పూర్తిగా అర్థంచేసికొన్న అనం తరం రైతులే ఇచ్ఛికంగా నిర్ణయం తీసికొని ఈ సహకార వ్యవసాయ సంఘాలలో చేరగల రని పలుమారులు స్పష్టం చేసిన తరువాత ఈ భేదాభిప్రాయానికి అవకాశమే లేదనీ ఈ నివే దికలో వ్రాశారు. ఈ ప్రతిపాదనపై హేతుబద్ధమైన ఆక్షేపణ ఉండటానికి ఆస్కారం లేకపోయినా స్వతంత్రపార్టీ మాత్రం దానిమీదనే తన ఆగ్రహాన్ని కేంద్రీక రించినదని కూడ ఈ నివేదికలో అన్నారు. ఈ సహకార వ్యవసాయం, స్వతంత్రపార్టీకి కమ్యూనిజంగాను, నియంతృత్వంగాను కాన వచ్చిందని ఈ నివేదిక అంటున్నది.

భూవసతులకు గరిష్ఠ పరిమితులు విధిం చటం కూడ స్వతంత్రపార్టీకి కోపకారణమైన దనీ, అదీ ఇదీ అనకుండా అన్ని విషయాలకు స్వతంత్రపార్టీ కాంగ్రెసును విమర్శిస్తున్నదనీ, మానవతా పూరితమైన ఈ సమతా ధర్మంలో స్వతంత్రపార్టీకి స్వతంత్ర రైతాంగ విధ్వంసం కానవస్తున్నదనీ, తాము అనుభవిస్తున్న ప్రత్యేక సదుపాయాలను నిలుపుకొనడానికి ఆశపడుతున్న పెద్ద రైతుల సానుభూతి కోసం స్వతంత్రపార్టీ ప్రయత్నిస్తున్నదని ఈ నివేదికలో ఉన్నది.

ఈ నివేదికలో ఇంకా ఇలా వున్నది. "దేశంలో భూమి ఎక్కువగా వుండి, జనాభా తక్కువగ ఉన్న ట్లయితే బహుశా కాంగ్రెసు ఈ సమస్యనుశేవ నెత్తేదే కాదేమో. కాని దేశ జనాభా పెరిగిపోతుం డటంచేత, భూమి పెరిగేది కాదు కనుక, సోష లిజం ప్రజాస్వామ్యాల నూతన పరిణామ భావాలు ఇంకా గాలిలోనే ఉండటంచేత ప్రజాభిప్రాయానికి బాధ్యత వహించవలసిన ప్రభుత్వం ఒక కొంత సమానత్వాన్ని నిరోధించటం సాధ్యంకాదు."

స్వతంత్రపార్టీ సిద్ధాంతాలను గురించి ఈ నివేదిక ఇలా చెపుతున్నది: "స్వతంత్రపార్టీ సిద్ధాంతాలలో ప్రైవేటు కృషికి సంబంధించిన భావాలు, సూత్రాలు కొంతవరకు ప్రవేశించాయి. ప్రైవేటు కృషిపట్ల కాంగ్రెసుకి కూడ కొంత స్నేహం ఉన్నది, కాని ప్రజాస్వామిక బద్ధమైన సోషలిస్టు విధానం అనుమతించే మేరకు మాత్రమే కాంగ్రెసుపార్టీ ప్రైవేటు కృషిని సమర్థిస్తుంది. ప్రజల సంక్షేమం దృష్ట్యా, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి దృష్ట్యా ప్రైవేటు కృషికి కొన్ని పరి మితులు అవసరమని కాంగ్రెసు ఆమోదిస్తున్నది. ఈ పరిమితులు వ్యక్తి స్వేచ్ఛకు, కృషికి వ్యతిరేక మని స్వతంత్రపార్టీ వ్యాఖ్యానిస్తున్నది. ప్రణాళికా భావాన్నే వారు వ్యతిరేకిస్తున్నారు"

1959 లో కేరళలోని పరిస్థితి కాంగ్రెసుకి చాల ఆందోళన కలిగించిందని కేరళ విషయం గురించి ప్రస్తావించిన సందర్భంలో ఈ నివేది కలో వ్రాశారు.

ప్రజాస్వామిక విధానాలలో, విశ్వాసంలో తమకు విశ్వాసాన్ని రుజువు చేసుకొనడానికి కమ్యూనిస్టు లకు చక్కని అవకాశం దొరికిందనీ, అణగారి పో తున్న వారికి సాయంచేయటమే కమ్యూనిస్టు ఆశయమైతే ప్రజాస్వామిక బద్ధమైన పరిపాల నలో ఎన్నో అవకాశాలు ఉన్నాయనీ, కేరళ కమ్యూ నిస్టు ప్రభుత్వం ఇందుకోసం కృషిచేసి ఉన్నట్లు యితే అంత పెద్ద ఎత్తున ఆందోళన సాగేది కాదనీ, కేరళలో కమ్యూనిస్టులు తమచేతికి దొరి కిన అధికారాన్ని తమ పార్టీస్థితిని బలపరచుకోవ టానికి వినియోగించు కొంటున్నారని కేరళ ప్రజ లలో ఒకభావం ఏర్పడటంచేతనే ఆ ఆందోళన సాగినదని ఈ నివేదికలో చెప్పారు.

బొంబాయి సమస్యను ప్రస్తావించి కాంగ్రెసు మాజీఅధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రజల మనోభావాలను గ్రహించి ఈ సమస్యను పునః పరిశీలించటం ఆరంభించారని ఈ నివేదిక చెపు తున్నది.

కాంగ్రెసు సంస్థ తన గౌరవ ప్రతిష్ఠలు, నైతిక పలుకుబడి కోల్పోయిన పక్షంలో దేశమూ ప్రజాస్వామ్యమూ నష్టానికి గురికాగలవని, అందు చేత నిరంతర జాగరూకత అవసరమనీ ఈ నివేదిక హెచ్చరిస్తున్నది.

బగ్గేశ్వరం చేనేత పారిశ్రామికులకు సహాయం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

పాలకొల్లు, జనవరి 13:—

ఇక్కడకు సమీపానగల బగ్గేశ్వరం గ్రామ చేనేత పారిశ్రామికు లకు, శ్రీ కోటి లింగేశ్వరా వీవర్సు కో ఆపరేటివ్ సొసైటిలోని 32 సభ్యులకు, గృహాల మరమ్మతు చేసుకొనుటకు ఆంధ్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వంవారి సెస్సు నిధి నుండి రు 32,000 రూపాయలు మంజూరు చేసింది. అందు 10 వేల రూపాయలు ఉచితంగాను, మిగిలిన 22 వేల రూపాయలు 25 సంవత్సర వాయిదాలలో తక్కువ వడ్డీకి ఋణం మంజూరు చేసింది.

పట్టణ ప్రైవేటు ఉపాధ్యాయసంఘం

విజయవాడ, జనవరి 12:—

శ్రీ కవికుమార్ పాఠశాలలో శ్రీ నల్లపల్లి రాజేశ్వరరావుగారి అధ్యక్షతను ప్రయివేటు ఉపా ధ్యాయసంఘ సమావేశం జరిగింది. కన్వీనరు శ్రీ మాధవపురి వెంకటరత్నకవి మాట్లాడుతూ గతవారంకన్నా యీవారం ఎక్కువమంది ఉపా ధ్యాయ సోదరులుపాల్గొనడం చాలా ఆనందంగా ఉందనీ, సంఘానికి ఉజ్జ్వలభవిష్యత్తు కందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

విద్రాణమైన ఉపాధ్యాయుల నందరినీ జాగృత మొనర్చి సంఘావసరాన్ని గుర్తింపచేసిన కన్వీనరు శ్రీ మాధవపురివెంకటరత్నకవిని అభినందిస్తూ శ్రీ జె. శంకరదేవ్ మాట్లాడారు.

సంఘరిజిస్ట్రేషన్ ఆవశ్యకతనుగూర్చి, నిబం ధనావళినిగూర్చి శ్రీయుతులు మద్దాలి సత్యనారా యణ,వెంటూరి సూర్యనారాయణ, ఎల్. వి. వీర భద్రరావు, సి. ఆంజనేయులు, ఏ. వి. సుబ్రహ్మ ణ్యం, తాడిపర్తి వెంకటేశ్వర్లు, బి. రామారావు పట్నాయక్, బొమ్మిరెడ్డి వీరరాఘవరెడ్డి, కొక్కి రిగడ్డ నాగేంద్రరావు, పుచ్చా సీతారామయ్య, గొట్టిపాటి భాస్కరరావు, బాయన రాంబాబు పాత్రుడు, కప్పగంతుల సత్యనారాయణ ప్రభృ తులు మాట్లాడారు.

సంఘం కార్యవర్గపుఎన్నికలు 24న జరుపు టకున్నూనాటికి ప్రైవేటుఉపాధ్యాయ సంఘావ శ్యకతను ప్రచారంచేయుటకు ఉపసంఘానికి అధి కార మిచ్చారు. అనంతరం నటశేఖరుడు శ్రీ డి. వి సుబ్బారావు ఆకాలమరణానికి సంతాపాలిన్ని ప్రక టిస్తూ తీర్మానించారు. శ్రీ ఆర్. ఆర్. స్వామి వందనాలతో సభ ముగిసింది.

పొన్నూరు కలపవ్యాపారుల సంఘం

నిడుబ్రోలు, జనవరి 11:—

పొన్నూరు కలప వ్యాపారుల సంఘ ప్రథమ వార్షికోత్సవం శ్రీ గోపాలం వెంకటకృష్ణయ్య అడితిలో గురువారం సాయంకాలం జరిగినది. శ్రీ పుండవల్లి అనంతరామయ్య అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరం కార్యదర్శి శ్రీ గోపాలం వెంకటకృష్ణయ్య తమ నివేదిక సమ ర్పించారు. సంఘ కార్య కలాపాలను గురించి చర్చించారు.

అనంతరం డాక్టరు పట్టాభి సీతారామయ్య గారి మరణానికి సానుభూతి తీర్మానం చేశారు.

భారత కాంగ్రెస్ అధ్యక్షుడుగా డాక్టరు నీలం సంజీవరెడ్డిగారు యేకగ్రీవంగా ఎన్ని కైనందుకు హర్షం తెలిపారు. నూతన సంవత్స రమునకు ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని యెన్ను కున్నారు.

అధ్యక్షుడు: శ్రీ పుండవల్లి అనంతరామయ్య గారు, కార్యదర్శి: శ్రీ గోపాలం వెంకటకృష్ణయ్య గారు.

11 వందల విలువగల నగల దొంగతనం

హైదరాబాదు, జనవరి 12:—

అనంతపురం జిల్లా సుబ్బరాగన్నపల్లి గ్రామ ములో వై. వెంకటరమణ యింట్లో శుక్ర వారం దొంగలుపడి రు 1,100 ల విలువగల బంగారు నగలు, వెండి నగలు దోచుకు పోయా రని నేడు ఇక్కడికి వచ్చిన వార్తను బట్టి తెలి సింది. పోలీసులు విచారణ చేస్తున్నారు.

మా అభిమానులకు ఫీల్డు సిబ్బందికి
హృదయపూర్వకమైన
సంక్రాంతి శుభాకాంక్షలు
ప్రెమీర్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
(దక్షిణ ఇండియాలో పెద్ద మోటార్ ఇన్స్యూరెన్సు కంపెనీ)
289 తంబు చెట్టి వీధి, మద్రాసు-1.
డివిజనల్ ఆఫీసు: మశీదుప్రక్క, మెయిన్‌రోడ్డు, కాకినాడ.

మీరు కూడ ఇపుడు కొనవచ్చును

తెనాలి - కాంగ్రెస్ ఎగ్జిబిషన్ 114 నంబరు స్టాలులో గోల్డు మెడల్ పొందిన శాండల్ సోప్
నాగరాజ ఇండస్ట్రీస్
రాజాజినగర్, బెంగుళూరు-3.
ఇంకను
నాగరాజా వాషింగ్ సోప్పు కూడ
అడిగండి
మా మొబైల్ వాన్ ఇప్పుడు మద్రాసులో తిరుగుతున్నది.

భీమవరం మునిసిపాలిటి

టెండరు నోటీసు

భీమవరం మున్సిపాలిటీకి 1960-61 సంవత్సరమునకు యీ క్రింద సుదహరించిన సామానులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు దీ. 30-1-1960 వ తేదీ సాయంకాలము గం. 4-00 ల వరకు కమీషనరుగారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తీసుకొనబడును. వివరములకు ఆఫీసు పనిచేయు కాలమున తెలుసుకొనవచ్చును.

టెండరు వివరము	టెండరు ఫారం ఖరీదు	ధరావతు
	రు.	రు.
1) కిర్సనాయిలు	1-00	50-00
2) హెచ్. ఎస్. డి. ఆయిలు, ల్యాబ్రికేటింగు ఆయిలు మరియు గ్రీజు.	1-00	25-00
3) కన్సర్వెన్సీ సామానులు	0-50	50-00
4) ఎద్దులు సప్లయి చేయుట	0-50	ఎద్దు 1 కి 50-00
5) ప్రింటింగు మరియు బైండింగు పనులు	2-00	50-00
6) స్టేషనరీ సామానులు సప్లయిచేయుట	2-00	100-00

ఇందుకూరి సుబ్బరాజు
మునిసిపల్ కమీషనరు భీమవరం 13-1-60

మా హితైషులకు, అభిమానులకు సంక్రాంతి అభినందనలు
కాలికో బనియనులు చిరకాలం మనును • మెత్తగా ఉండును • అందంగాఉండును. అందువల్లవాటిని విశేషంగాకొని వాడతారు.

THE CALICO KNITTING CO., TIRUPUR.

గూడూరు నీటిసరఫరా అభివృద్ధి పథకం

కేటాయించిన రు 2.67 లక్షలు అప్పు మంజూరుకు కౌన్సిల్ అభ్యర్థన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గూడూరు, జనవరి 13:— **జాతీయ నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమానుసరించి, పట్టణాల నీటి సరఫరా, మురుగు పారుదల పథకాలకు 1959-60 సంవత్సరానికి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చే అప్పు మొత్తంలో ఈ పురపాలక సంఘ నీటి సరఫరా అభివృద్ధి పథకానికి కేటాయించిన రు 5.67 లక్షలఅప్పు దరఖాస్తును మంజూరు చేయాలని పురపాలక సంఘం ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది.**

పురపాలకసంఘ అత్యవసర సమావేశం చైర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది.

రాజోలు తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సభ

రాజోలు, జనవరి 12: రాజోలుతాలూకా కాంగ్రెసు ఆధ్వర్యాన తాలూకాలోని మండల్‌కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం, రాజోలులో జరిగింది. కీర్తిశేషులు డా. శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి మరణమునకు విచారం తెల్పారు. జనవరి 26 స్వతంత్ర దినోత్సవం మండల్ కేంద్రాలలో జరుపుటకు 30 వ తేదీవరకు తాలూకాలో ప్రచార కార్యక్రమం సాగించు ఏర్పాట్లు చేశారు. శ్రీ డి. సంజీవయ్యగారి ఆంధ్రప్రదేశ్ శాసనసభా నాయకత్వానికి ఏకగ్రీవామోదంతో ఆంధ్రకాంగ్రెసు ముఖ్యులు ప్రకటించిన ఐకమత్యానికి ప్రశంసించారు. శ్రీ నీలం సంజీవరెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రిగా గడించిన ప్రతిభ, ప్రాధాన్యతల మూలంగా అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయి, ఆంధ్రకు గౌరవ ప్రాధాన్యాలు కల్గించినందుకు వారి నభినందిస్తూ, కాంగ్రెసు నిర్మాణాది వ్యవహారాలు పునర్వ్యవస్థీకరణతో వారి ప్రతిష్ఠ యినుమడించాలని ఆశిస్తూ ప్రకటించారు. చైనా దురాక్రమణ, భారత కమ్యూనిస్టుల వైఖరిని తీవ్రంగా గర్హించారు.

పట్టాభి సేవాదళ సమావేశం

విజయవాడ, జనవరి 13: పట్టాభి సేవాదళం (విజయవాడ) కార్యాలయంలో శ్రీ పైడిపాటి సింహాచలం ఆధ్వర్యాన సమావేశమై, ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీయుత దామోదరం సంజీవయ్యగారిని కాంగ్రెస్ శాసనసభ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ అభినందనాలు సమర్పించారు. డాక్టర్ శ్రీ నీలం సంజీవరెడ్డి నాయకత్వాన, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందినట్లుగనే, యికముందుకూడా శ్రీ సంజీవయ్య నాయకత్వాన, అన్ని రంగాలలో ముఖ్యంగా పారిశ్రామికంగా, రాష్ట్రం ముందడుగు వేయగలదని ఆకాంక్షిస్తున్నామన్నారు. శ్రీ నీలం సంజీవరెడ్డి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు. 1960 జనవరి 26 న రిపబ్లిక్ దినోత్సవం పట్టాభిచౌక్‌లో జరుపుటకు తీర్మానించినట్లుగా కార్యదర్శి శ్రీ నట్టు వెంకటేశ్వర్లు తెలుపుతున్నారు.

ప్రభుత్వ పత్రాలకు ప్రతులు మంజూరు

అర్జీ కొట్టివేస్తూ సిటీమేజిస్ట్రేటుతీర్పు

హైదరాబాదు, జనవరి 13:— శక్రటేరియట్ ఆఫీసు నిబంధనల ననుసరించి ప్రభుత్వ పత్రాలను, ప్రతులను పొందే విధానాన్ని ప్రశ్నిస్తూ చీఫ్ సిటీ మేజిస్ట్రేటు కోర్టులో శ్రీ పి. సుబ్బారావు ఒక అర్జీ దాఖలు చేశారు. అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ బి. భాస్కరరావు ఈ అర్జీని విచారించారు.

ఎనిమిది పత్రాలకు ప్రతులు కావాలని అర్జీదారు కోరిన రెండుపత్రాలు పూర్తిప్రతులను తీసుకోవచ్చుననీ, మరిరెండు పత్రాలలో కొన్నిభాగాల ప్రతులను మాత్రం తీసుకోవచ్చుననీ, రివిన్యూశాఖ అసిస్టెంటు కార్యదర్శి, పత్రాల మంజూరుకు బాధ్యులు అయిన శ్రీ ఐ. రామస్వామి అర్జీదారు కోరిన కొన్నిపత్రాలు కనపడకుండా దాచిపెట్టారనీ, అర్జీదారు రాయకీయబాధితుడుగా పొందిన అయిదు ఎకరాల మాగాణి భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న సందర్భానికి ఈ పత్రాలు చెందినవనీ అర్జీదారు తన అర్జీలో వివరించారు.

పత్రాల ప్రతులను మంజూరు చేయుటానికి బాధ్యులైన ఉద్యోగులపై చట్టరీత్యా చర్య తీసుకునేందుకు అనుమతివ్వాలని అర్జీదారు పెట్టుకున్న దరఖాస్తును సిటీ మేజిస్ట్రేటు శ్రీ సి. అగారెడ్డి కొట్టివేశారు.

దానిపై అర్జీదారు తిరిగి ఈ దరఖాస్తు పెట్టుకున్నారు. దినిని కొట్టివేస్తూ సిటీచీఫ్ మేజిస్ట్రేటు పత్రాలు కోర్టువారికి సమర్పించాలని నోటీసు యివ్వలేదుగనుక అర్జీదారు వాదం చట్టసమ్మతం కాదనీ, ఉద్యోగికి దురుద్దేశం ఉన్నట్లు కనుపించలేదనీ పత్రాలు కనిపించకుండా చేశారనేవాదంలో పటుత్వం లేదనీ తీర్పులో వ్రాశారు.

శక్రటేరియట్ నిబంధనల ప్రకారం ఏ అధికారపత్రానికి రహస్యపత్రమని ప్రభుత్వం భావించినా, లేక ప్రజలక్షేమానికి భంగంకలుగుతుందని ప్రభుత్వం అనుకున్నా ప్రతిని మంజూరుచేయకుండా ఉండేందుకు ప్రభుత్వానికి అధికారం కలదు.

చీఫ్ సిటీమేజిస్ట్రేటు ప్రభుత్వానికి ఈ హక్కుకలదని గుర్తించారు. ఆయాపత్రాల స్వభావాన్నిబట్టి వివ్రతానికి అయినా ప్రతిని యివ్వటానికి ప్రభుత్వం అనుమతించవచ్చు నన్నారు.

అర్జీదారు కోరిన పత్రాలు రహస్య పత్రాలు కావనీ, లేక ప్రజలక్షేమానికి భంగం కలుగజేసేవి కావనీ, పక్షపాతరహితంగా చూస్తే ఇదేభావం తట్టుతుందనీ, అయితే ప్రభుత్వం ఈ సందర్భంలో పక్షపాతరహిత వైఖరిని అవలంబించినటుల కనుపించిందనీ, ఈ విషయాన్నిగూర్చి అసలు ప్రభుత్వం ఆలోచించినటుల కనుపించటంలేదనీ, దీనినిబట్టి పత్రాలను మంజూరుచేసే బాధ్యత గల అధికారిపై చట్టరీత్యా చర్యతీసుకోవాలని అర్థంచేసుకోకూడదనీ, తీర్పులో వివరించారు.

నోటీసును జారీచేసి కోర్టుద్వారా పత్రాలను తెప్పించుకునే హక్కుగాక, పత్రాలమంజూరుకు బాధ్యులైన ఉద్యోగిపై చట్టరీత్యా చర్యతీసుకునే హక్కు అర్జీదారుకు కలదనే వాదనను గూర్చి ప్రస్తావిస్తూ న్యాయమూర్తి ఎవరిమీదనైనా ఎవరైనాసరే ఎట్టిదావానైనా వేయుటానికి ఏది అడ్డగింపదనీ, అయితే ఫలితమే ఈ సందర్భాలలో ముఖ్యమని న్యాయమూర్తి తీర్పులో ఉదహరించారు.

గోమ్మారునుండి ఖమ్మంకు బస్సు

భద్రాచలం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

భద్రాచలం, జనవరి 12:— భద్రాచలం, నూగూరు తాలూకాలు ఖమ్మంమెట్టు జిల్లాలో కలిసిన కారణంగా కేంద్రమయిన ఖమ్మంమెట్టుకు సరాసరి బస్సును గోమ్మారు నుండి నడపవలసినదిగా తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పసమా వెంకటేశ్వరరావు వ్రాస్తున్నారు.

జిల్లా కేంద్రానికి, అధికార్లు, అనధికార్లు, వ్యాపారస్తులు, అనేక పనులపై వెడతారు. వారు ప్రస్తుతం కొత్తగూడెం వెళ్లి అచ్చట బస్సును మరల మారవలసివచ్చుచున్నది. సరాసరి ఎక్స్‌ప్రెస్ బస్సు ఒకటి నడిపి ప్రజా సౌకర్యం చేకూర్చాలన్నారు.

గాయత్రి యజ్ఞం

మంగళగిరి, జనవరి 12:— శ్రీ సచ్చిద రామదాసు స్వామివారి రాష్ట్ర గురు జాతీయ ధర్మ పీఠ మంతు శ్రీ శ్రీ శ్రీ సత్యసందర్శనానంద యోగిగారి పర్యవేక్షణ, అధ్వర్యాన శ్రీ మహా గాయత్రీ యాగము జనవరి 7 నుంచి 11 వరకు భక్తుల సహకార, సహాయముతో జయప్రదముగా జరిగింది. నిన్న పూర్ణాహుతి. 10 వందల మందికి అన్న ప్రధానం జరిగింది. శ్రీ మంచాళ్ల చక్రధరరావు యాగమునకు ధనధాన్య వివిధ రూపేణ సహాయపడి యజ్ఞము నిర్విఘ్నముగా సాగుటకు తోడ్పడిన భక్తులకు అభివందనలు చెప్పారు.

ఆంధ్రలో మరి 1000 సేవా సహకార సంఘాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

తిరుపతి, జనవరి 12:— సేవా సహకార సంఘాల స్థాపన సందర్భంలో నూతన కార్యక్రమం క్రింద, లేక ఇప్పుడు అమలులో నున్న సంఘాలను పునర్వ్యవస్థీకరించటంలోను, ఈ ఆర్థిక సంవత్సరాంతానికి, సేవా సహకార సంఘాల సంఖ్య బాగా పెరగవచ్చు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో 23,068 సేవా సహకార సంఘాలున్నాయి. సంవత్సరాంతానికి ఇవి 38,795 వరకూ పెరుగుతాయని ఇక్కడి తరిఫీదు కేంద్రంలోని సహకారోద్యోగులు ఇచ్చిన సమాచారాన్నిబట్టి తెలిసింది.

ఆంధ్రప్రదేశ్‌లో 1000, అస్సాంలో 1400, బీహార్‌లో 2000, బొంబాయిలో 3000, మధ్యప్రదేశ్‌లో 500, మద్రాసులో 500, పంజాబులో 1253 రాజస్థాన్‌లో, 1785, ఉత్తరప్రదేశ్‌లో 4000 సేవా సహకారసంఘాలను నూతనంగా ఏర్పాటుచేస్తారని తెలిసింది.

పాఠశాలలలో సహకారాన్ని ఒక సబ్‌జెక్టుగా ప్రవేశపెట్టాలనే విషయాన్నిగూర్చి రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయనికూడా తెలిసింది.

పండితులకు హెచ్చు జీతాలు లేకపోతే చదువుకే ముప్పు

పశ్చిమ గోదావరి పండిత పరిషత్తుకు అధ్యక్షత వహిస్తూ విద్యాశాఖాధికారి స్పష్టీకరణ

తాడేపల్లిగూడెం, జనవరి 14:— **తెలుగు పండితులందరికీ తృప్తిగా జీతాలు యిస్తే కొన్ని వేల రూపాయిలు ఖర్చు అవుతుందని మానేస్తే, ప్రస్తుతపద్ధతి ప్రకారం విద్యార్థులకు చెప్పేచదువు అంతా పూర్తిగా దెబ్బతింటుందని పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యాయపండిత పరిషత్తుకు అధ్యక్షత వహిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ చిపురుల లక్ష్మీకాంతం స్పష్టీకరించారు.**

తెలుగు మాష్టారు అంటే పిచ్చివాడుగా గట్టిన రోజులలో అనగా సుమారు 32, 33 సంవత్సరాల క్రితం పద్యం ఒక్కసారిచెబితే అవగాహన అయ్యేది. ఆ రోజులలో డిగ్రీలకుకాక విద్యకు ప్రాధాన్యం యిచ్చేవారు. పాలకవర్గానికి మంచిభావాలుంటేనే పండితుల పరిస్థితులు చక్కబడుతవి. వారియోగ్యతలకు తగిన గౌరవం యింకా లభ్యంకాలేదు. 4 నుంచి 7 పీరియడ్లకు ఎక్కువవేసినా భాష అభివృద్ధి అయిందని అనుకోను.'' అని శ్రీ పి. వీరయ్య చౌదరి ప్రత్యేక జిల్లా విద్యాధికారి, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు 21వ వార్షికోత్సవం ప్రారంభిస్తూ, అన్నారు.

ఇంకా యిలా అన్నారు: ''పుస్తక పఠనం కూడ ఒక వ్యసనంవంటిది. ప్రజలలో అటువంటి అభ్యాసాన్ని అభివృద్ధిచేయగలిగిననాడే దేశంవిజ్ఞానవంతం అవుతుంది. స్కూల్‌ఫైనల్ ప్యాసవాలనే నిర్బంధం ప్రస్తుతం వున్న పండితులకుగాక, ఉత్తరోత్తరా వచ్చేవారికి అనువర్తింపజేస్తే బాగుంటుంది. అదిన్నీగాక రానున్న భాషాప్రవీణ పరీక్షలో ఒక ఆంగ్లబోధ కూడా పెట్టితే బాగుంటుంది. ఒకరినొకరు విమర్శించుకోవటం అంత మంచిది కాదు.''

శ్రీ చిపురుల లక్ష్మీకాంతం (జిల్లా విద్యాశాఖాధికారి) అధ్యక్షత వహించారు.

ముందు శ్రీ గోనెళ్ల రామమూర్తిశాస్త్రి ప్రార్థన గావించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సోమంచి శ్రీరాములు స్వాగతపత్రం సమర్పించారు.

సాహిత్యసభ ప్రారంభంలో శ్రీ కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు మాట్లాడుతూ, పాండిత్యంలో యవ్వనం వున్నవాడిని ముందుకు తీసుకువచ్చి, దంతపటుత్వం లేనివానికి తాంబూలం యివ్వటం ప్రధానంగా ప్రస్తుతం వుంది. దుఃఖాన్ని పిలిచే కవిత్వంకన్నా, కాయకల్ప చికిత్స చేసే కవిత్వం కావాలి.

శ్రీ దీక్షితులు తాము అనువదించిన 'నారాయణీయం' నుంచి పద్యాలు చదివారు.

పండితులంతా ప్రపంచాన్ని మరమ్మతుచేసే సాహిత్యాన్ని సృష్టించుకోవాలని శ్రీ కొత్తపల్లి వెంకట్రామశాస్త్రి అన్నారు.

శ్రీ వేదుల సూర్యనారాయణశర్మ 'లక్ష్మీ సహస్రం' నుంచి పద్యపఠన గావించారు. శ్రీ గోనెళ్ల రామమూర్తిశాస్త్రి 'వెంకటేశ్వరస్తవం' నుంచి పద్యాలు చదివారు. శ్రీ విమ్మలూరి సత్యన్నారాయణ 'శంకర శతకం' నుంచి పద్యపఠన చేశారు. శ్రీ పిల్లలమర్రి మార్కండేయ శాస్త్రి లోయర్ పాఠాలకు మాతృభాషను పండితులే చెప్పే ఏర్పాటు అవసరం అన్నారు.

శ్రీ లక్ష్మీకాంతం మాట్లాడుతూ, ఎవరు వ్రాసిన గ్రంథాన్ని వారే చదవటంవల్ల ఎక్కువ రసపుష్టి కలుగుతుంది. కవులను ఒకరితో ఒకరిని పోల్చటం శక్యంకాదు. పుస్తకాలను బీరువాల్లో పెట్టి జాగ్రత్తగా వుంచితేపూర్తి నష్టం సంభవిస్తుంది. పండితులందరికీ తృప్తిగా జీతాలు యిస్తే సుమారు 20,000 రూపాయలు ఖర్చు వుతుందని మానేస్తే, ప్రస్తుత పద్ధతిప్రకారం విద్యార్థులకు చెప్పే చదువు అంతా పూర్తిగా దెబ్బతింటుందన్నారు.

శ్రీ కె. సూర్యనారాయణగారు శ్రీ లక్ష్మీకాంతంమీద 'భక్తికిరణాలు' చదివారు. శ్రీమతి లీలావతమ్మ మాట్లాడారు.

బెంగుళూరులో సోవియట్ విద్యాబృందం

బెంగుళూరు, జనవరి 13:— శ్రీ ఆర్సెనోవ్ నాయకత్వాన మూడు వారాలు ఇండియాలో పర్యటించ సంకల్పించిన ఐదుగురు సభ్యులుగల సోవియట్ విద్యాబృందం ఈరోజు యిక్కడకు వచ్చారు.

బృందం సభ్యులు మధ్యాహ్నం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు, శ్రీ సి. వి. రామన్ పరిశోధనాలయం, నగరంలోని మరికొన్ని విద్యా కేంద్రాలు సందర్శించారు. సాయంత్రం రాష్ట్ర విద్యామంత్రి శ్రీ అన్నారావు గణముఖిని కలుసుకుని మైసూరు వెళ్ళారు.

మైసూరులో, మైసూరు విశ్వవిద్యాలయాధ్యాపకులు కొందరినీ, వయోజన విద్యాధికారుల్ని కొందరిని కలుసుకుంటారు. రేపు సాయంత్రం మద్రాసు ప్రయాణమై వెళతారు.

ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యావశ్యకత

ముద్దనూరు, జనవరి 12:— కడప జిల్లా ప్రాథమికోపాధ్యాయ పరిషత్తు అర్ధసైజర్ల సమావేశం ముద్దనూరులో 10 న జరిగింది. విద్యార్థుల హాజరు బాధ్యత ఉపాధ్యాయులపై వుంచరాదని, మధ్యాహ్నపు భోజన ఏర్పాటు చేసినచో పై సమన్వ తీరునని, కొత్త వేతనాలు ప్రకటించి 14 నెలలైనా ఇంకా అమలులోనికి రానందుకు విచారిస్తూ, త్వరలో అందులాగున చూడాలని, మద్రాసు ప్రభుత్వం వలె పెన్షన్ — ప్రావిడెంటు ఫండు సౌకర్యాలు కలుగజేయాలని తీర్మానించారు. ముద్దనూరు సమితి అధ్యక్షుడు శ్రీ బి. జయరామ శ్రీష్మా రెడ్డి వద్దకు శ్రీ బి. వీరారెడ్డి నాయకత్వాన శ్రీ యం. సి. వెంకటరెడ్డి, శ్రీ అశ్వత్థరెడ్డి ఎన్. సంజీవరెడ్డిగార్లు వెళ్లి అక్టోబరు జీతాలు ఇంకా ఉపాధ్యాయులకు అందలేదని, త్వరలో అందులాగున చూడాలని కోరారు.

సంక్రాంతికి మా శుభాకాంక్షలు
ది ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్
విజయవాడ.
మేనేజింగ్ ఏజెంట్సు:
ది ఆంధ్రా యింజనీరింగ్ కం. (పి) లిమిటెడ్
రాజమండ్రి
వేలాది టన్నులు ప్రతి పెద్ద చిన్న ప్రాజెక్టులలోను తదితర కట్టడములలోను వాడబడుచు
విలువకు ప్రతి నిత్యము కోరబడుచు
ప్రఖ్యాతిగాంచిన
దుర్గాబ్రాండ్ పోర్టులాండ్ సిమెంట్
తయారుచేయువారు
మద్రాసు, హైదరాబాదు, సికింద్రాబాదు, నగరములలోను, శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, జిల్లాలలోను, తెలంగాణ జిల్లాలలోను స్టాకిస్టుల సంఖ్యను అధికము చేయుచున్నందున అనుభవముగల వ్యాపారస్థులవద్దనుండి అప్లికేషన్లు కోరబడుచున్నవి. యినుప వర్తకులకు, కలప వర్తకులకు ఎరువుల వర్తకులకు ప్రాధాన్యతఇవ్వబడును. అప్లికేషన్లు, ది ఆంధ్రా సిమెంట్ కంపెనీలిమిటెడ్, బకింగ్‌హామ్‌పేట, విజయవాడ-2 కు పంపవలెను.

ప్రగతిపథంలో ప్రజావాహినిని ప్రమోదపరిచే ప్రబోధాత్మక చిత్రం!

రవుతూ వారి పిక్చర్సు
నిత్యకల్యాణం పచ్చతోరణం
నిర్మాత...తోట కృష్ణమూర్తి
సంగీతం పెండ్యాల
రచన, దర్శకత్వం...ఎస్.ఆర్.పినిశెట్టి
ఛాయ ప్రసాద్
పాటలు... ఆరుద్ర

మంత్రుల ఆస్తులపై న్యాయ విచారణ

కాంగ్రెసు విషయ నిర్ణయ సభకు ముఖ్యవిషయాలపై అనధికార తీర్మానాలు

సదాశివనగర్, జనవరి 14 :—

విషయ నిర్ణయసభలో రేపటినుంచి చర్చింపబడనున్న 21 అనధికార తీర్మానాలలోను కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు సంపాదించిన ఆస్తులను గురించి న్యాయవిచారణ జరపాలన్న సూచన ప్రధాన చర్చనీయాంశం కానున్నది.

నాగపూరు కాంగ్రెసు మహాసభలో ఆమోదించిన ఉమ్మడి సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకిస్తున్న అనధికార తీర్మానాలు కూడా ఈ21లో ఉన్నాయి. సహకార వ్యవసాయాన్ని వ్యతిరేకిస్తున్న రెండు అనధికార తీర్మానాలలో ఒక దానిని ఉత్తరప్రదేశ్ మాజీ రెవెన్యూ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ ప్రవేశపెట్టారు. వ్యవసాయోత్పత్తిని అధికతరం చేయటానికి చిన్న చిన్న కమతాలే ప్రయోజనకరమని శ్రీ చరణ్‌సింగ్ ప్రతిపాదించగా భూసంస్కరణలకు బదులు భూముల పునర్వ్యవస్థీకరణ జరగాలని మైసూరు సభ్యులు శ్రీ రామారెడ్డి ప్రతిపాదించారు. సొంత భూములు లేని రైతులకు భూములు పంపకంకోసం, గరిష్ఠ పరిమితికి మించి ఉన్న భూములను ప్రస్తుతపు మార్కెట్టు ధర చెల్లించి తీసుకోవాలని తమిళనాడు సభ్యుడు డాక్టర్ వి. వరదాచారి ప్రతిపాదించారు.

వర్ణాంతర వివాహాలను ప్రోత్సహించాలన్న ప్రతిపాదనకూడా ఒకటి వచ్చింది. ఇక మిగిలిన అనధికార తీర్మానాలలో ఒకటిమాత్రం చైనా దురాక్రమణ పై భారత ప్రభుత్వవిధానాన్ని సమర్థిస్తున్నది. మిగిలినవి కాంగ్రెసు సంస్థ నిర్మాణాల వ్యవహారాల గురించి, మండల కాంగ్రెసు ఎన్నికలలో కానవస్తున్న దురాచారాలను నివారించటం గురించి సూచనలు చేస్తున్నాయి.

కాంగ్రెసు పార్లమెంటరీ సభ్యులు, శాసన సభ్యులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు సంపాదించిన ఆస్తులమీద న్యాయ విచారణ జరపాలని శ్రీ అన్వార్ హర్వాణీ, శ్రీ చరణ్‌సింగ్‌లు విడివిడిగా రెండు తీర్మానాలు ప్రవేశపెట్టారు. అధికారంలో వున్న కాంగ్రెసువారిపై ప్రజలలో గల అపోహలను తొలగించడానికి సహాయంగా ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ అన్వార్ హర్వాణీ కోరారు. శ్రీ చరణ్‌సింగు మరొక అడుగు ముందుకు వెళ్లి ప్రముఖ న్యాయమూర్తులతో ఒక శాశ్వత విచారణ సంఘం కాని, అది మంచిది కాదనుకొన్న పక్షంలో, ప్రజాజీవితాన్ని కలుషితం చేసే తమకుగల అధికారాన్ని స్వప్రయోజనాలతో వినియోగించుకునేవారు తప్పించుకొని పోకుండా చేయటం కోసం ఏదైనా ఒక మార్గం కాని అత్యవసరమని ప్రతిపాదించారు.

పదవిపెరిగిన కొలదికి నేరాలను మరింత కట్టుదిట్టంగా విచారించాలనీ, ప్రాచీన భారతదేశంలో ఉన్నట్లుగా పెద్ద పదవులలో ఉన్న నేరాలకు పెద్ద శిక్షలు విధించాలనికూడా శ్రీ చరణ్‌సింగు సూచించారు.

గరిష్ఠ పరిమితికి మించి వున్న భూములు ఉమ్మడి వ్యవసాయానికి గాని, లేక సహకార సంఘాల రైతుల వ్యవసాయానికి గాని తీసికొన్న పక్షంలో ఆ భూములకు నష్ట పరిహారం చెల్లించరాదని, ఆ భూముల మీద యాజమాన్యపు హక్కుమాత్రం ఆ భూస్వాములకే ఉంచుతూ సహకార సంఘాల విధానాన్ని అనుసరించి వారికి రావలసిన వాటామాత్రం ఇయ్యాలని డాక్టరు వరదాచారి ప్రతిపాదించారు.

సహకార వ్యవసాయ విధానాన్ని మొట్టమొదటినుంచి తీవ్రంగా వ్యతిరేకిస్తున్న చరణ్‌సింగు మన గ్రామీణ రంగంలోని సమస్యల పరిష్కారానికి సహకార వ్యవసాయము ఒక్కటి మాత్రమే మార్గమని గాని లేక అదే ప్రధానమార్గమని కాని అనరాదని తన తీర్మానంలో స్పష్టం చేశారు. పరిశ్రమలలో వలె ఉత్పత్తి సాధనాన్ని విస్తృతం చేసినంత మాత్రాన వ్యవసాయంలో పెరగదని పైగా ఉమ్మడి సేద్యంలో రైతుల ఉత్సాహ ప్రోత్సాహాలు బలహీనం కావటంచేత ఉత్పత్తి పడిపోవచ్చుననీ, చిన్న చిన్న భూకమతాలలోకూడ శాస్త్రీయ విధానాలు ప్రవేశపెట్ట వచ్చుననీ, శ్రీ చరణ్‌సింగు తన తీర్మానంలో వివరించారు.

అధికోత్పత్తి సాధనకు సహాయపడటంకోసం ప్రధానమంత్రి లోగడ ఒకప్పుడు సూచించిన విధంగా ఐచ్ఛిక ప్రయోగాలు, జరగాలని శ్రీ చరణ్‌సింగు కోరారు.

ఇవేకాక మరొక ప్రధానమైన తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఘనతకూడా శ్రీ చరణ్‌సింగుకే దక్కింది. ప్రణాళికలో భారీ పరిశ్రమలకు కాక వ్యవసాయోత్పత్తికి లఘు పరిశ్రమలకు క్రమంగా ప్రథమ ద్వితీయ స్థానాలు ఇవ్వాలని ఈయన తన మూడవ తీర్మానంలో ప్రతిపాదించారు.

అన్ని దశలలోనూ, ప్రభుత్వం చేస్తున్న అనావశ్యక వ్యయంమీద ఆంక్ష విధించాలనీ పరిపాలనా శాఖలోని ప్రధాన ఉద్యోగుల, వేతనం నెలకు రు. 2 వేలకు మించి వుండని విధంగా వేతనాలమీద గరిష్ఠ పరిమితి విధించాలని యీ పక్షంలో కనీస వేతనం, రు. 75 గా ఉండాలని సూచిస్తూ మధ్యప్రదేశ్ సభ్యుడు శ్రీ హమీదుల్లాఖాన్ ఒక తీర్మానం ప్రతిపాదించారు.

శ్రీ హమీదుల్లాఖాన్ తీర్మానానికి అధికారవర్గాల మద్దతు లభించే అవకాశంమాత్రం కానరావటం లేదు. మాజీ సంస్థానాధీశులకు ఇస్తున్న పరిహారంలో మూడింట ఒకవంతు వెంటనే తగ్గించివేయాలని, పది సంవత్సరాల అనంతరం యీ పరిహారం చెల్లింపుని పూర్తిగ నిలిపివేయాలని ఆయన తన తీర్మానంలో కోరారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు గౌరవ వేతనాలను భత్యాలను, నాలుగ వంతు తగ్గించాలనికూడా ఆయన ప్రతిపాదించారు.

“ఘన నైతిక ప్రమాణాలు చాల పడిపోయాయని” అందుచేత జాతీయ శ్రవణ శిక్షణను, సౌర్య శ్రమ శిక్షణను నిర్వహించటం కోసం, ఈ నైతిక ప్రమాణాల విషయమై శ్రద్ధ తీసుకోవలసిందిగా శ్రీ నెహ్రూని బాధ్యులను పెద్దపదవులలో ఉన్న ఇతర నాయకులను కోరుతూ కాంగ్రెసు సంఘం ఒక తీర్మానం చేయాలని మధ్యప్రదేశ్‌సభ్యుడు శ్రీ ఆర్. ఎం. త్రోట్లా తన తీర్మానంలో ప్రతిపాదించారు.

దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు నైతిక విధానాన్ని ఆమోదించాలనీ, వ్యక్తుల సహాయంలో ఇది సరి ముఖ్యమని ఆయన విజ్ఞప్తి చేశారు.

పార్టీ నిర్మాణ వ్యవహారాలపై డాక్టరు వరదాచారి మంచి తీర్మానం ప్రవేశపెట్టారు. కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ పార్లమెంటరీ సంఘాలలో సభ్యులుగా ఉన్నవారు శాసనకాంగ్రెసు సంస్థలో ఏలాంటి పదవిలోను, ఉండరాదని యీయన తన తీర్మానంతో ప్రతిపాదించారు.

పరిశ్రమలను గ్రామ ప్రాంతాలలో నెలకొల్పి పెద్ద పెద్ద పట్టణాలలో ఆంక్ష విధించాలని ఆంధ్రసభ్యుడు శ్రీ కడప కోటిరెడ్డి గారు తన తీర్మానంలో ప్రతిపాదించారు.

దారిద్ర్యంతో కుమిలిపోతున్న లక్షలాది ప్రజలకు ప్రభుత్వం అన్నవస్త్ర నివాసాది ప్రాథమిక అవసరాలను కూడా తీర్చలేక పోయినందుకు అస్సాం సభ్యురాలు శ్రీమతి బుద్ధేశ్వరీ హజారికా విచారం వెలిబుచ్చింది. యీ దరిద్ర నారాయణులకు చిన్న చిన్న క్యాంపులలో నివాసవసతి కల్పించి చేతి పరిశ్రమలు లఘు పరిశ్రమలు నెలకొల్పి వీరి బాధలను తీర్చటానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆమె తన తీర్మానంలో కోరింది.

ఈ సమావేశంలో యీ అనధికార తీర్మానాలన్నీ చర్చించబడే అవకాశం ఉన్నట్లు లేదు కాని వీటిలో ముఖ్యమైన అధాయుల మీద విచారణ సాగించాలన్న తీర్మానం గురించి, సహకారవ్యవసాయాన్ని వ్యతిరేకిస్తున్న తీర్మానం గురించి మాత్రం చర్చ జరుగగల అవకాశమున్నది.

వసంతకాలం చివరలో ఐక్ మాస్కో రాక?

మాస్కో, జనవరి 13:— రాను వసంతకాలపు చివరిరోజులలో మాస్కో సందర్శించనున్నట్టు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పంపిన ఒక సందేశాన్ని ఇక్కడి అమెరికా రాయబారి శ్రీ లెవెలిన్ థామ్సన్ శ్రీ నికితా కృశ్చేవ్‌కు అందజేసినట్లు భావిస్తున్నారు.

అమెరికా రాయబారి తనకు తానుగా కోరి సోవియట్ ప్రధానమంత్రిని కలుసుకొని ఒకగంట సేపు సంభాషించారు. అమెరికా అధికారవర్గాలవారు ఈ విషయమై ఏవిధమైన వ్యాఖ్యానమూ చేయలేదు.

ఫ్రాన్సు ప్రభుత్వంనుంచి శ్రీ పినే నిష్క్రమణ

పారిస్, జనవరి 13:—

ఫ్రాన్సు ఆర్థిక మంత్రి ఎమ్. ఆంటోనీపినే ప్రభుత్వాన్నుంచి తప్పుకుంటున్నానని ప్రకటించారు.

జనరల్ డిగోల్‌ను నేడు కలుసుకున్న అనంతరం ఆయన ఈ విధంగా ప్రకటించారు.

ఆయన అన్నమాట లివి: “నేను ప్రభుత్వాన్నుంచి తప్పుకుంటున్నాను. అయితే, నేను పూనుకున్న పనిని కొనసాగించడానికై దేశానికి అందుబాటులో వుంటాను.”

కొలంబో ప్లాను దశమ వార్షికోత్సవం

శ్రీ నెహ్రూ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 13

కొలంబో ప్లాను ఎంతో ఆశాజనకంగా ఉత్సాహపూరితంగా అమలు జరుపబడుతుందనీ, ఇలా అంతర్జాతీయ సహకారంతో ఇకముందు కూడా సత్ఫలితాలివ్వగలదనీ శ్రీ నెహ్రూ తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు.

కొలంబోప్లాను రేపు పదియవ వార్షికోత్సవం జరుపుకుంటోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వెనుకబడ్డ దేశాలకు కొలంబో ప్లాను ఎంతగానో ఉపయోగపడ్డది. ప్రారంభంనుండి ఈ సంస్థ సదుపయోగంగానే పని చేస్తున్నది. ఆర్థిక పురోభివృద్ధికి కూడా ఎంతో దోహదం చేసింది.

కొలంబో ప్లానుకు సంబంధించిన ఇతర దేశాల నాయకులు ఈ సందర్భంలో ప్లాను అమలుజరపటంవల్ల కలిగిన సత్ఫలితాలను పేర్కొ కొనియాడారు.

ఆస్ట్రేలియా అంతర్జాతీయ వ్యవహారాలమంత్రి శ్రీ ఆర్. జి. కేసీ సందేశం

ఆస్ట్రేలియా విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్. జి. కేసీ తన శుభసందేశంలో “ప్లాను అమలుజరపడానికి, దాన్ని అమలు జరపడానికిగల అవకాశాలే మంచివని అన్నారు. ఆర్థిక రంగంలో ప్లాను అమలుజరపడంవల్ల అనేక సత్ఫలితాలను సాధించవచ్చు. సోదరదేశాల సహకారం వల్ల ఎన్నో సత్ఫలితాల్ని సాధించ వీలవుతున్నది” అన్నారు.

“కొలంబో ప్లాను అమలు జరుపుతున్న దేశాలలో ఆర్థిక సమస్యల పరిష్కారానికి కొత్త కొత్త మార్గాల్ని మనం వెదకవలసి వున్నది. చెప్పుకోదగ్గంత అభివృద్ధి మొదటి పది సంవత్సరాలలోనే సాధించాం. సాంకేతిక రంగాలలో శిక్షణ ఇవ్వడం విషయంలో దేశదేశాల సహకారం ఎక్కువగా లభించింది. ఇలాగే ఇకముందు కూడా కొనసాగాలని నా అభిలాష” అన్నారు శ్రీ కేసీ.

“ఆర్థికాభివృద్ధి మాత్రమేగాక, ప్లాను ఆశయాలు ఇంకా అనేక రకాలుగా నెరవేర్చడానికి అవకాశం వున్నది. ఈమధ్య జక్కార్తాలో జరిగిన సమావేశంలో మరో అయిదు సంవత్సరాలపాటు అంటే 1966 వరకు ఈ కొలంబో ప్లాను అమలుకు అవకాశం కలిగించవలసిందిగా యితర సభ్యుల్ని కోరాము” అన్నారు శ్రీ కేసీ.

రష్యాలో యాటం, హైడ్రొజన్ బాంబుల నిర్మాణం

ప్రధాని కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, జనవరి 14:— రష్యాలో యాటం, హైడ్రొజన్ బాంబుల నిర్మాణం ఇప్పటికీ కొనసాగుతున్నదని ప్రధాని కృశ్చేవ్ నేడిక్కడ సుప్రీం సోవియట్ (రష్యా పార్లమెంటు) లో ఆయుధ విసర్జన సమస్యపై ఉపన్యసిస్తూ వెల్లడించారు.

ఒకవేళ అణ్వస్త్రాలతో యుద్ధమే సంభవిస్తే, దానిలో సోవియట్ యూనియన్ కంటె పాశ్చాత్య రాజ్యాలే ఎక్కువగా నష్టపడ గలవని ఆయన వక్కాణించారు.

విశాఖపట్నం కౌన్సిల్ పునర్నిర్మాణం వాయిదా

మరి ఆరు మాసాల వరకు స్పెషల్ ఆఫీసర్ పదవీకాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తరువు

హైదరాబాద్ జనవరి 14:—

రద్దుచేయబడిన విశాఖపట్నం మునిసిపల్ కౌన్సిల్ పునర్నిర్మాణాన్ని జనవరి 10 వ తేదీనుంచి మరి ఆరుమాసాలవరకు వాయిదావేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

చట్టరీత్యా తనపైగల బాధ్యతలను నిర్వర్తించటంలో కౌన్సిల్ అసమర్థతవలన, అధికారాల దుర్వినియోగంవలన మునిసిపాలిటీ పరిపాలన అసంతృప్తికరంగా వున్నట్టు భావించినందున గత జనవరి 9వ తేదీన ఈ కౌన్సిల్‌ను ఒక సంవత్సరం వరకు రద్దుచేశారు.

ఈ పురపాలక సంఘ పునర్నిర్మాణ సమస్య గురించి ప్రభుత్వం ఇటీవల పరిశీలించింది.

ఈ కౌన్సిల్‌ను రద్దుచేసిన తర్వాత గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ మునిసిపాలిటీ పరిపాలన ఇంకా సాధారణ స్థాయిలోకి పునరుద్ధరణ జరగలేదని ప్రభుత్వం అభిప్రాయపడింది. అందుచేత ఉన్నత ప్రమాణాన్ని అందుకొంటున్న కార్యక్రమాలను కొనసాగించి, రద్దుచేయబడిన కౌన్సిల్ పరిపాలనలోని అపకతవకలను, లోపాలను సవరించి, మునిసిపాలిటీని సాధారణ స్థితిలోకి తీసుకొనిరావడానికి స్పెషల్ ఆఫీసర్‌కు తగిన అవకాశాలను కల్పించే నిమిత్తం కౌన్సిల్ పునర్నిర్మాణాన్ని మరి ఆరుమాసాలవరకు వాయిదావేయడంఅవసరమని ప్రభుత్వం భావించింది.

ఇండియాకు హెలికాప్టర్లు

ఢిల్లీలో పోలిష్‌వర్గాల సూచన

న్యూఢిల్లీ, జనవరి 14: భారత వైమానిక దళంవారు సరిపడు ఆలో గాని, ఇతర అవసరాలకుగాని ఉపయోగించడానికి వీలైన హెలికాప్టర్ విమానాలను అమ్మడానికి పోలెండ్ సిద్ధంగా వున్నట్లు ఇక్కడి పోలిష్ వర్గాలవారు సూచించారు.

రూపాయలలో సొమ్మును చెల్లించే ప్రస్తుతపు ఒడంబడిక ననుసరించి భారతదేశానికి రెండు హెలికాప్టర్లను అమ్మజూపినట్లు తెలియవచ్చింది. ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంకోసం పోలిష్ ప్రదర్శనశాలలో ఈ విమానాల నమూనాలను త్వరలోనే ప్రదర్శిస్తారు.

ఈ హెలికాప్టర్లు ఎస్. యం. —1, ఎస్. యం. 2 గా పిలువబడుతున్నవి. ఈ రెండింటిలోను పిస్టన్ ఇంజన్‌లు కలవు. అవి 12,009 అడుగుల ఎత్తువరకు ప్రయాణం చేయగలవు. ఎస్. ఎం. — 1 అనే ఇంజన్‌గల హెలికాప్టర్ విమానం వైమానికుడు సమేతంగా నలుగురు ప్రయాణీకులు కూర్చొనవచ్చు. ఎస్. ఎం.—2 ఆధునిక పద్ధతిలో నిర్మించబడింది. ఆరుగురు ప్రయాణీకులు కూర్చొనవచ్చు.

ఈ హెలికాప్టర్లలో ఎస్. ఎం. —1 భారతదేశంలోని పరిస్థితులకు ఎక్కువ అనుకూలంగా వుండగలదని అభిప్రాయ పడుతున్నారు. దాని వెల 3,00,000 రూపాయలు. హెలికాప్టర్లతోనే విడిభాగాలు, సాంకేతిక సౌకర్యాలు లభించగలవు.

నూతన ప్రపంచానికి అనువైన నూతన దృక్పథం

అలవరచుకోడానికి గట్టి ప్రయత్నం జరగాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

సదాశివనగర్, జనవరి 14:—

విజ్ఞానశాస్త్రాలు, పరిశ్రమలు వర్ధిల్లే, ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కృషి కొనసాగే నూతన ప్రపంచంలో ప్రవేశించడానికి సమాయత్తం కావలసిందిగా ప్రధాని నెహ్రూ నేడు ప్రజలను ఉద్బోధించారు.

కాంగ్రెస్ విషయ నిర్ణయ సభలో ప్లానింగు తీర్మానంపై జరిగిన చర్చలో జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ, భారత ప్రజలు అనేకవిధాల ఇంకా పాత ప్రపంచంలోనే జీవిస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారు:

“ఈ నూతన ప్రపంచం తెచ్చిపెడుతున్న సవాల్‌ను ఎదుర్కొనడానికి అనుగుణమైన నూతన దృక్పథాన్ని అలవరచుకోడానికి పెద్దఎత్తున ప్రయత్నం జరగవలసి వున్నది. ఈ సందర్భంలో మనం పాత ప్రపంచానికి చెందిన అభిప్రాయాలను నమ్మకాలను, ఆచారాలను విడవలసి వుంటుంది.”

కాంగ్రెస్‌కు, దాని ప్రాథమిక సూత్రాలను, ప్రభుత్వపు దేశీయ, విదేశాంగ విధానాలను వ్యతిరేకించే రాజకీయపక్షాలకు మధ్య పొత్తు కుదరదని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు. ప్రతినిత్యం తనపై దుమ్మెత్తిపోస్తూ, అపహసిస్తూ, తన విధానాలను వ్యతిరేకిస్తున్న పార్టీలతో కాంగ్రెస్ చేతులు కలపడం ఎలాగ సాధ్యమవుతుంది? అని ఆయన ప్రశ్నించారు.

ఈ పద్ధతిని కార్యరూపంలో పెట్టడానికి ఇదివరలో తాను ప్రయత్నించాననీ, కాని అది అనేక విధములైన వాదోపవాదాలకు, విమర్శలకు దారితీసిందనీ ఆయన వివరించారు.

అయితే ప్లానింగులోను, పునర్నిర్మాణ కార్యక్రమాలలోను విశ్వాసం వున్న పార్టీలతో ఆరంగాలలో సహకరించడానికి కాంగ్రెస్, ప్రభుత్వం కూడా సర్వదా సుముఖంగానే వున్నవని ఆయన స్పష్టీకరించారు.

సేవా సహకారసంఘాల ప్రసక్తి తెచ్చి, సహకార వ్యవసాయం కడకు ఎక్కువ లాభసాటి అయినదనీ, ఉత్తమమైనదనీ కాంగ్రెస్ భావిస్తున్నప్పటికీ, అది ముందు సేవాసహకార సంఘాలపై మాత్రమే తన దృష్టిని కేంద్రీకరిస్తున్నదని ప్రధాని నెహ్రూ వివరించారు.

గుంటూరుజిల్లా పరిషత్ సమావేశం

స్థాయీ సంఘాల ఏర్పాటు

గుంటూరు, జనవరి 13 :— గుంటూరు జిల్లా పరిషత్తు ప్రథమ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ వేమూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అయిదు స్థాయీసంఘాలను ఏర్పాటుచేశారు. వీటికి కలెక్టరు అధ్యక్షుడు.

ప్రణాళిక స్థాయీసంఘం:— శ్రీయుతులు యస్. ఆంజనేయులురెడ్డి, వి. వెంకటరెడ్డి, టి. వెంకటరత్నం, కె. వి. సుబ్బయ్య చౌదరి, యం. చెన్నయ్య, డి. రమాకాంతరావు, డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు.

వ్యవసాయ, పశుపోషణసంఘం: శ్రీయుతులు జి. గోపిరెడ్డి, సి. హెచ్. వీరయ్య, కె. రామలింగారెడ్డి, ఆర్. రామస్వామిరెడ్డి, కె. చిన్నప్పరెడ్డి, కె. వెంకయ్య, కె. ఉమామహేశ్వరరావు.

కుటీర పరిశ్రమలు: శ్రీయుతులు, జి. కోటయ్య, పి. ఆదినారాయణ, జి. కనకయ్య, టి. జి. యల్. దాస్, ప్రగడ కోటయ్య, యం. బసవపున్నయ్య, వి. వెంకటేశ్వర్రావు

విద్య, వైద్యం, ప్రజారోగ్య స్థాయీసంఘం: శ్రీయుతులు వి. ఆదినారాయణ, యస్. కోటయ్య, షేక్ మహబూబ్, జి. రామస్వామిరెడ్డి, యం. పున్నయ్య, శ్రీమతులు కె. సరోజినీదేవి, టి.రుక్మిణీదేవి, సి. హెచ్. అతితకుమారి.

ఆర్థిక సంఘం: శ్రీయుతులు పి. శ్రీరాములు, యం. వెంకటరాజు, పి. వెంకటరామయ్య, వి. సత్యనారాయణరావు, కె. వెంగళరెడ్డి, ఆర్. నారపరెడ్డి, షేక్‌గరీబ్.

పదవులలోని కాంగ్రెసువాదులపై ఆరోపణలు

న్యాయమూర్తి విచారణ అవసరమని కొందరిభావం: ట్రిబ్యునల్ నియామకానికి నెహ్రూవైముఖ్యం

సదాశివనగర్, జనవరి 13 :—

పెద్దపెద్ద పదవులలో ఉన్న కాంగ్రెసువాదులపై వచ్చే ఆరోపణలను విచారించటానికి ఒక ట్రిబ్యునల్‌ని ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన గురించి కాంగ్రెసు కార్యవర్గం నేడు తన తుదిసమావేశంలో కూడ కొంత చర్చ జరిపినట్లు తెలుస్తున్నది.

శ్రీ సి. డి. దేశముఖ్ చేసిన ఆరోపణలను గురించి విచారించి, ఆ ఆరోపణలలో సత్యం ఏమైనా ఉన్నదేమోనని నివేదిక సమర్పించవలసిందిగా ఒక న్యాయమూర్తిని కోరాలని, నేటి చర్చలలో ఒక సూచన వచ్చింది. ప్రధాన మంత్రికి కూడా వివరాలు ఇయ్య నిరాకరిస్తూ, ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తే దానికి మాత్రమే తనవద్ద ఉన్న సమాచారం అందించగలనని శ్రీ దేశముఖ్ ఇకముందు అనటానికి వీలు లేకుండా చేయాలని కార్యవర్గం నేడు భావించింది.

ఇలాంటి ట్రిబ్యునల్‌కి తాను ఎందుచేత ఇష్టపడడం లేదో శ్రీ నెహ్రూ యీ సమావేశంలో వివరించారనీ, అయితే ప్రతి ఆరోపణ మీద దానిలో ఎంతవరకు నిజం ఉన్నదో విచారించి తనకు ఇష్టమేనని తన దృక్పథాన్ని పునరుద్ఘాటించారనీ తెలిసింది.

ఈ విషయం గురించి కార్యవర్గం ఇంకే నిర్ణయమూ చేయలేదు. కాని నేటి చర్చల దృష్ట్యా యీ విషయం గురించి కొత్త కార్యవర్గం కాని, కేంద్ర ప్రభుత్వం గాని పరిశీలించవచ్చునని భావిస్తున్నారు.

మంత్రుల మీద ఇతర పదవులలోవున్న వారిమీద వచ్చే ఆరోపణలను స్వీకరించి విచారించటంకోసం ఉన్నతాధికారులు గల ఒక ట్రిబ్యునల్ ఏర్పాటుచేయటం అవసరమని చాలాకాలంనుంచి అనేక సూచనలు వస్తున్నవి ఇటీవల శ్రీ సి. డి. దేశముఖ్‌కూడా యీసూచన చేశారు. పైగా యీ సూచనలో ప్రజలలో చాల అనుకూల్యత కానవచ్చింది. పంజాబ్‌లో వచ్చిన ఆరోపణల సందర్భాన్ని పురస్కరించుకొని అధ్యక్షుడు డాక్టరు రాజేంద్రప్రసాద్ కూడా ప్రధానికి యీ విషయమై కొద్ది వారాల క్రితం ఒక లేఖ వ్రాశారు. కాంగ్రెసు కార్యవర్గం ఢిల్లీలో గత సమావేశంలో దీనిని గురించి ఆలోచించి యీ సూచనకు వ్యతిరేకంగా తన అభిప్రాయం వెల్లడించింది.

ప్రధానమంత్రి యీ సూచనను బహిరంగంగా తిరస్కరించారు. అందుకు కారణాలు కూడా వివరించారు. ప్రజాస్వామిక పద్ధతులలో ఇలాంటి ట్రిబ్యునల్‌ని నియమించటం సాధ్యంకాదనీ, విప్లవాలు మొదలైన ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే ఇలాంటి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయటం సాధ్యం కాగలదనీ శ్రీ నెహ్రూ లోగడ చెప్పారు. పైగా ఇలాంటి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయటంవలన ప్రతి వ్యక్తిమీద నిర్లక్ష్యంగా బాధ్యతారహితంగా అన్నిరకాల ఆరోపణలు చేయబడుతాయనీ, యీ ఆరోపణలన్నీ అబద్ధాలనీ, చివరకు రుజువుకాగల అవకాశం ఉన్నప్పటికీ ఇవి ప్రజాజీవితాన్ని కలుషితం చేయగలవనీ, యీ ఆరోపణలు నిజం కాదని రుజువు చేసుకోవలసిన వ్యక్తులు ఎంతసేపూ వీటిని గురించే ఆలోచించవలసి ఉండడం చేత ప్రభుత్వం కార్యక్రమాలు మందగించగల ప్రమాదం, ఉన్నదనీ, అదికాక దేశాభివృద్ధికి ఆటంకంగా ప్రజలు పత్రికలు యీ ఆరోపణలను గురించి నిత్యంగా చర్చలు సాగిస్తుంటారనీ, అందుచేత ఇలాంటి ట్రిబ్యునల్ నిర్మాణం మంచిది కాదని శ్రీ నెహ్రూ చెప్పుతున్నారు.

ఇప్పుడు కూడా ఆకాశంలోని నలుమూలలనుంచి తనకు అనేక ఆరోపణలు అందుతున్నాయని, ఇలా తనకు వచ్చిన ప్రతి ఆరోపణను గురించి తాను పరిశీలిస్తున్నాననీ, యీ ఆరోపణలో అత్యధికభాగం అవిశ్వాసనీయమైన ఆధారంతో వస్తున్నాయని తనకు తెలుస్తున్నదనికూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈ విషయం నేటి ఉదయం కాంగ్రెసు కార్యవర్గం ముందుకి వచ్చినపుడు శ్రీ నెహ్రూ తన పాత అభిప్రాయాన్నే మరొకసారి వివరించారనీ, యీ విషయంపై శ్రీ దేశముఖ్‌కి తనకీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలనుకూడ కార్యవర్గానికి సమర్పించారని తెలిసింది.

ఇలాంటి ఆరోపణలకు, వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అందించిన పక్షంలో విచారణ చేయించగలనని శ్రీ దేశముఖ్‌కి తాను వ్రాయగా ట్రిబ్యునల్‌కి తప్ప మరెవరికీ ఆ సమాచారం అందించనని శ్రీ దేశముఖ్ సమాధానం వ్రాసినట్లు శ్రీ నెహ్రూ నేటి సమావేశంలో చెప్పారట. ట్రిబ్యునల్‌ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలో గల కొన్ని సత్యాలను కూడ శ్రీ నెహ్రూ నేటి సమావేశంలో వివరించినట్లు తెలుస్తున్నది.

దీనిపై జరిగిన చర్చలో చాలమంది సభ్యులు శ్రీ నెహ్రూ సూచనలకు వివరాలకు సంతృప్తి చెంది నా అనేక పదవు లధిష్ఠించి నేటికి ప్రధానస్థానంలో ఉన్న శ్రీ దేశముఖ్‌వంటి వ్యక్తి ప్రతివేదికమీద ఇలాంటి ఆరోపణలు చేయటంవలన ప్రజలు అపోహపడగల అవకాశం ఉన్నది. కనుక ఇవి అబద్ధాలని ప్రజలకు రుజువు చేయటంకోసం కొన్ని చర్యలు గైకొనటం అవసరమని కొందరు సభ్యులు భావించారట. అయితే ఇలాంటి విచారణ తప్పక రహస్యంగానే జరిగితీరుతుందని ఒకవేళ ఏ ఆరోపణలోనైనా సత్యం ఉన్నదని న్యాయమూర్తి భావించిన పక్షంలో అలాంటివాటిని గురించి పోలీసు విచారణ జరిపించడానికి, ఆ దుష్ప్రవర్తన గలవారిని పదవింపుకోవటానికి శ్రీ నెహ్రూకి ఇందువలన అవకాశం కలుగుతుందని కూడా వీరు సూచించారట. అలా చేసిన పక్షంలో కాంగ్రెసు పట్ల ప్రజలకు భయ విశ్వాసాలు పెరగడానికి శ్రీ దేశముఖ్‌వంటివారు నిలాపనిందలు వేయటానికి అవకాశం ఉండదని కూడా వీరు అన్నారట.

ప్రధానమంత్రి, కాంగ్రెసు హైకమాండ్ ప్రస్తుతం ఇలాంటి విచారణ జరుపుతున్నప్పటికీ యీ విచారణమీద ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండకపోవచ్చుననీ, అలాకాక, పార్టీకి ప్రభుత్వానికి దూరంగా ఉండే న్యాయమూర్తి చేత యీ విచారణ చేయిస్తే ప్రజలలో విశ్వాసం పెరుగుతుందని వీరుసూచించారట.

మద్రాసు, జనవరి 14— ఆస్ట్రేలియా జట్టు తమ మొదటి ఇన్నింగ్సులో 342 పరుగులకు అంతా ఔట్ —అయ్యారు. తేనీరు సేవించేవేళకు అయిదు నిమిషాలు అనంతరం వారిలో ఔట్ కావడం జరిగింది.

తిరిగి మూడునెలల్లో ఎ. ఐ. సి. సి. సమావేశం

పార్టీ నిర్మాణ విషయాలపై చర్చలకు

సదాశివనగర్, జనవరి 13— ప్రస్తుత మహాసభ అనంతరం మూడు నెలల తర్వాత జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో, ఎక్కువభాగం పార్టీ నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై చర్చలను వినియోగించబడవచ్చునని తెలుస్తున్నది.

పార్టీ నిర్మాణ విషయాలకు సంబంధించి డేబర్ కమిటీ సమర్పించే నివేదికను రేపు విషయ నిర్ణాయక సభ పరిశీలించటం జరిగినప్పటికీ నివేదికలో సూచించబడిన అంశాలన్నిటిపై చర్చజరపటానికి తగినంత వ్యవధి ఉండకపోవచ్చు. జనరల్ సెక్రటరీ శ్రీ సాదిక్ ఆలీ ఈ విషయాన్ని నేడు పత్రికా విలేఖరులతో ప్రస్తావించి అంతర్జాతీయ వ్యవహారాలు, సరిహద్దు సమస్య వీటికి తోడు ప్లానింగు, మొదలైన విషయాలపై తీర్మానాలతోపాటు అనధికార తీర్మానాలన్నీ పూర్తిఅయి, వ్యవధి ఏమైనా మిగిలితే పార్టీ నిర్మాణానికి సంబంధించిన ప్రధాన సూచనలు కొన్ని పరిశీలించబడటం జరుగవచ్చునని అన్నారు.

వాటిలో ద్వంద్వ నాయకత్వ సమస్య ఒకటి. పార్టీ ‘ఎగ్జిక్యూటివ్’ వర్గం, పార్లమెంటరీవర్గం అని పిలవబడుతున్న రెండు శాఖలనీ విలీనం చేయాలన్న ప్రతిపాదన పరిశీలించబడవచ్చునని శ్రీ సాదిక్ ఆలీ అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ చైర్మన్‌గా ముఖ్యమంత్రి వ్యవహరించాలనే సూచన కూడా ఒకటి వచ్చినట్టు ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 13: అన్ని విద్యుదుత్పాదక కేంద్రాలలో ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తి మొత్తం 1959 సెప్టెంబరులో 1235.6 మిలియన్ల కిలోవాట్లు. అందులో 996.2 మిలియన్ల కిలోవాట్లు వినియోగదార్ల ఉపయోగానికి యివ్వబడ్డదని అధికారవార్త.

1958 లో ఉత్పత్తి 1050.9 మిలియన్ల కిలోవాట్లు, అందులో వినియోగం 843.1 మిలియన్ల కిలోవాట్లు.

‘తక్కువవాడిననే భావంతో శిఖరాగ్ర చర్చకు వెళ్లడంలేదు’

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఉద్ఘాటన

వాషింగ్టన్, జనవరి 13 :—

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, తను తక్కువవాడని అనే ఏవిధమైన భావంతోనూ శ్రీ నికితా కృశ్చేవ్‌తో శిఖరాగ్ర సమావేశానికి హాజరుకాబోవడం లేదని తెలియజేశారు.

రాకెట్ల విషయంలో అమెరికా ద్వితీయ స్థానాన్ని ఆక్రమిస్తూ వుండడంవల్ల సోవియట్ యూనియన్‌తో సంప్రదింపుల సందర్భాన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అననుకూల పరిస్థితిలో వుంటారంటూ రక్షణ వ్యవహారాలను విమర్శిస్తున్నవారు చేస్తున్న వాదనలపై వ్యాఖ్యానించవలసిందని ఒక విలేఖరి కోరగా ఆయన ఈవిధంగా అన్నారు.

తక్కువవాడిననే భావంతోను, కొద్దిగా భయంతోనూ తాను ఏమైనా సంప్రదింపులకు వెడుతున్నాననే పూర్వాలోచనతో ఇటువంటి వాదనలు జరుగుతున్నాయని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సమాధానం చెప్పారు. తాను అలా వెళ్లడంలేదని హామీ నివ్వగలనని కూడా ఆయన ప్రకటించారు.

తాను మధ్య పసిఫిక్ ప్రాంతంలో రాకెట్ పరీక్షలు జరుపబోతున్నానంటూ సోవియట్ యూనియన్ చేసిన ప్రకటనకు అమెరికా అభ్యంతరం తెలియజేస్తే అది చాలా అసాధారణ విషయంగా కనుపిస్తుందని ఆయన అన్నారు. ఇటువంటిపనినే అమెరికా ఇంతకు పూర్వం చేయడమూ, మళ్లీ చేయా లనుకోవడమూ ఇందుకు కారణమని కూడా ఆయన అన్నారు.

సక్రమమైన శాస్త్ర విజ్ఞాన పరీక్షలకు మహాసముద్రాలను వినియోగించుకునే హక్కు వున్నదని అమెరికా ఎల్లప్పుడు వాదిస్తున్నదని ఆయనతెలియజేశారు. అలాపరీక్షలు జరుపుతున్నప్పుడల్లా, ఇందుకు సంబంధించినవారందరికీ ఈ విషయాన్ని సూచించి, సముచితంగా కట్టుదిట్టాలు చేసిందని కూడా ఆయన అన్నారు.

శ్రీ కృశ్చేవ్‌తో శిఖరాగ్ర సమావేశానికి వెళ్లేటప్పుడు సెనేట్‌లో డెమోక్రాటిక్ సభ్యులను కూడా వెంటరావలసిందిగా ఆహ్వానించవలసిందంటూ మాజీ ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన సూచనను ప్రస్తావించి, సెనేటు ధ్రువపరచవలసిన ఒప్పందాన్ని దేనినైనా శిఖరాగ్ర సమావేశం తయారుచేసే పక్షంలో ఇది మంచి ఆలోచనేనని ఐసెన్‌హోవర్ అన్నారు.

కేరళ ఎన్నికలు

ఉద్యోగులకు గవర్నర్ సలహాదారుని ఉత్తర్వు

త్రివేండ్రం, జనవరి 13— కేరళ గవర్నరు సలహాదారుడైన శ్రీ పి. వి. రామారావు గవర్నమెంటు ఉద్యోగులందరూ రానున్న ఎలెక్షన్‌ల విషయంలో పక్షపాతరహితంగా, క్రమశిక్షణాయుతంగా పనిచేయవలసి వున్నదని సలహా యిచ్చారు. అధికార పత్రాన్నొకటి జారీచేస్తూ, ప్రభుత్వోద్యోగులు, సామాన్య ప్రజలలో ఎలాంటి అనుమానాలకు తావీయరాదనీ, తామొక పార్టీనిగాని, అభ్యర్థినిగాని సమర్థిస్తున్నారనే అనుమానాలు ఎవరికీ రాకుండా చూచుకోవలసిన బాధ్యత ప్రభుత్వోద్యోగులపై వున్నదనీ తెలియజేశారు. ఎలక్షన్ల విషయంలో ఎలాంటి పొరబాట్లు, కట్టువ్యతిరేకచర్యలు జరిపినా నిందితులు శిక్షార్హులు కాగలరనీ, అలాంటివారిపై వెంటనే చర్య తీసుకోవడంలో వెనుకంజ వేయడమనేది అవలం లేదనీ శ్రీ రామారావు తెలియజేశారు.

నెహ్రూకు పదిఅణాల ఉన్నిటోపీ బహుమతి

సదాశివనగర్, జనవరి 14: కాంగ్రెస్ ప్రదర్శనంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల విభాగంలో ప్రదర్శకు డొకడు తుక్కు ఉన్నితోతయారుచేసిన టోపీని(ఖరీదు పదిఅణాలు) నేడు శ్రీ నెహ్రూకు బహూకరించారు. ఆ బహుమతిని శ్రీ నెహ్రూ స్వీకరించారు.

నేటి మధ్యాహ్నం ఖాదీ గ్రామీణ పరిశ్రమ విభాగాన్ని సందర్శించిన సందర్భంలో ఈటోపీ శ్రీ నెహ్రూ దృష్టిని ఆకర్షించగా, దానిని ఆయన తీసుకొని అటూఇటూ త్రిప్పి చూశారు.

రిబేట్ మినహాయించకుండా టోపీ ఖరీదు పది అణాలు అనీ, కాని శ్రీ నెహ్రూవద్దనుంచి, మూల్యం తీసుకోరాదని నిర్ణయించు కొన్నామనీ ప్రదర్శన విభాగాధికారి శ్రీ జారాజానికర అనగానే శ్రీ నెహ్రూతోపాటు అక్కడ వున్నవారందరూ నవ్వారు.

భారత సైన్యం వార్షికోత్సవం నేడే

న్యూఢిల్లీ, జనవరి 14: భారతసైన్యం 11 వ వార్షికోత్సవమైన రేపు, సైన్యంలోని అన్ని విభాగాలనుంచి సమీకరించబడిన 3,000 దళాలు సైనిక విన్యాసంలో పాల్గొంటాయి. 11 సంవత్సరాల క్రితం సరిగా ఇదేరోజున భారత సైన్యానికి ప్రప్రథమంగా భారతీయుడు ఒకరు అధికారి అయ్యారు. ఈ మధ్యకాలంలో 2,200 మైళ్లు పొడవుగల హిమాలయ సరిహద్దు రక్షణ అనే గురుతరమైన, లక్ష్యసాధ్యమైన బాధ్యత భారత సైన్యం ఎదుర్కోవలసి వుంది.

ఉద్యోగ వార్తలు

శ్రీ టి. ప్రభాకర రావు, ఐ. ఏ. ఎస్., కు జనవరి 3 నుంచి 40 రోజులపాటు సెలవు మంజూరైంది.

డాక్టర్ సి. పద్మనాభరావు, ఆంధ్ర ప్రదేశ్ ప్రజారోగ్య శాఖలో తాత్కాలిక హెల్త్ ఆఫీసరుగా నియామకమయ్యారు.

చీఫ్ ఇంజనీర్ (ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు) కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీ కాశీపతి ఛార్జీ తీసుకున్న తేదీనుండి విద్యుచ్ఛక్తి శాఖలో డిప్యూటీ అక్కౌంటెంటుగా తాత్కాలికంగా నియామకమయ్యారు.

డివిజనల్ ఇంజనీరు (ప్రైవేట్) శ్రీ ఎతిరాజులుకు గత నవంబరు 27 నుంచి యీనెల 25 వరకు సెలవు మంజూరు అయింది.

అసిస్టెంటు ఇంజనీరు (ప్రైవేట్) శ్రీ కె. రామమూర్తి తాత్కాలికంగా డివిజనల్ ఇంజనీరుగా నియామకమయ్యారు. భద్రాచలం ప్రత్యేక డివిజనులో వీరిని నియమించారు.

డివిజనల్ ఇంజనీర్ (ప్రైవేట్) శ్రీ పి. ఎస్. పాత్రులకు 60 రోజులు సెలవు మంజూరు అయింది.

అసిస్టెంటు ఇంజనీరు శ్రీ జె. ఆర్. కె. ప్రసాద్, డివిజనల్ ఇంజనీరుగా తాత్కాలికంగా ప్రమోటు అయి, చీఫ్ ఇంజనీరు (ప్రైవేట్) డివిజనల్ ఇంజనీరు కార్యాలయంలో శ్రీ పి. ఎస్. పాత్రులు స్థానంలో నియామకమయ్యారు.

సెలవునుంచి తిరిగిరాగానే డివిజనల్ ఇంజనీరు శ్రీ పి. ఎతిరాజులు భద్రాచలం ప్రత్యేక డివిజనులో శ్రీ కె. రామమూర్తి స్థానంలో నియామకమవుతారు.

సెలవులోవున్న పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. వెంకటేశన్‌కు గత డిసెంబరు 1 నుంచి 8 వరకూ సెలవు పొడిగింపు, డిసెంబరు 9 నుంచి 1960 ఫిబ్రవరి 2 వరకు మెడికల్ సర్టిఫికెట్‌పైన సెలవు మంజూరయింది.

విశాఖపట్టణం, జనవరి 12

14వ ఆంధ్ర క్రైస్తవ మహాసభ స్థానిక సి. బి. ఎం. హైస్కూలు ఆవరణలో యీనెల 8వ తేదీని ప్రారంభమైంది. డాక్టర్ గోర్డన్ జోన్స్ ఉపన్యాసాలు ఏర్పాటు చేయబడ్డాయి.

అస్వాన్ డామ్: ప్రపంచబ్యాంకు ద్వారా అమెరికా సహాయం

ఐక్ ప్రకటనకు ప్రపంచ బ్యాంకివారి మౌనం; యు.ఆర్.ఎ. ప్రతినిధుల ఆశ్చర్యం

వాషింగ్టన్, జనవరి 13 :—

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈజిప్టు నిర్మిస్తున్న అస్వాన్ డాములో తరువాత ఘట్టాలకు ప్రపంచ బ్యాంకి ఆర్థికసహాయం చేయడాన్ని అమెరికా బలపరుస్తూందని తెలియజేశారు.

నైలునదిపైన జరుగు బ్రహ్మాండమైన నిర్మాణంలో తరువాత ఘట్టాల నిర్మాణానికిగాను యునైటెడ్ అరబ్ రిపబ్లిక్కు తోడ్పడే విషయమై ఆలోచిస్తున్నారా అని ఆయన్ని అడిగారు.

ఈ డామ్‌లో తొలిఘట్టం నిర్మాణం సోవియట్ ఆర్థిక సహాయంతో యీ వారంలో ప్రారంభమైంది.

తరువాత ఘట్టాలు అమెరికా సహాయాన్ని అందజేసే విషయమై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, తాము అందుకిప్పుడు ప్రపంచ బ్యాంకిద్వారా ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. ఇటువంటి ప్రభుత్వ నిర్మాణాలకు తోడ్పడే విషయంలో పశ్చిమ దేశాలను అందుబాటులో వున్న అత్యంతోపయోగకర సాధనం ప్రపంచ బ్యాంకి అనీ, ఇటువంటి విషయాలను గురించి దానికి బాగా తెలుసుననీ ఆయన అన్నారు.

అయితే, ప్రపంచ బ్యాంకి వారిని, దౌత్యవర్గాలవారిని విచారించగా, అస్వాన్ ప్రాజెక్టు తర్వాత ఘట్టాల నిర్మాణానికి పెట్టుబడిపెట్టే ఆలోచన ఉన్న సూచన నిజానికిఏమీలేదనితేలింది.

“ప్రెసిడెంట్ మాటలపై చేయతగ్గవ్యాఖ్య ఏమీలేదు” అని బ్యాంకి ప్రతినిధి ఒకాయన అన్నారు. అస్వాన్ డామ్ నిర్మాణానికి సాయపడాలని బ్యాంకి ప్రస్తుతం ఏమైనా ఆలోచిస్తున్నదా అని అడుగగా ఆయన సమాధానం చెప్పడానికి నిరాకరించారు.

శ్రీ ఐసెన్‌హోవర్ మాటలకు తాము, ఆశ్చర్యపోయామని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాయబార కార్యాలయోద్యోగులు దాపరికమేమీలేకుండా చెప్పారు. తమకు తెలిసినంతవరకు, అస్వాన్ డామ్‌కు సాయపడే విషయమై ప్రపంచబ్యాంకి ప్రస్తుతం ఆలోచించడం లేదనికూడా వారు తెలియజేశారు.

నాలుగు సంవత్సరాలకు పూర్వం తన ఆర్థిక సహాయ సూచన చేయడానికి పూర్వం యీ ప్రాజెక్టును ప్రపంచ బ్యాంకి పరిశీలించిందనీ, ఆ తరువాత మాత్రం దాని పరిశీలనార్థం బ్యాంకి ప్రతినిధి వర్గమేదీ ఈజిప్టు వెళ్లలేదని వారు అన్నారు. యీ ప్రాజెక్టు విషయమై యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రపంచ బ్యాంకిల మధ్య సంభాషణలేమీ జరుగలేదని కూడా యీ ఉద్యోగులన్నారు.

ఏ వయస్సువారికైనా మంచి టానిక్....

అడకోస్ కాంపౌండ రుచిగా ఉంటుంది. ఆరోగ్యానికి నిరూపితమైన టానిక్కు. పెరుగుచున్నవు జీవసత్వాలకు అదనంగా పుష్టి, నిద్ర, అలసట, దగ్గు, జలుబులకు నిరోధకశక్తిని గూర్చును. బాలింతలకు, జబ్బుపడి కోలుకొనువారికి, అడ్కోస్ కాంపౌండు కొత్తగా మంచి ఆరోగ్యాన్ని కలుగజేస్తుంది.

Start taking **ADCCO'S COMPOUND**
each spoonful leads to health

ADCCO LTD. CALCUTTA-27, Gauhati, Vijayawada-2, Ludhiana



కెవెంటర్స్ వారి "పాశ్చరైజ్డ్" వెన్న మార్కెటులో దొరుకు వాటిలోకెల్ల శ్రేష్ఠమైనది మీ ఆరోగ్యము కాపాడుకొనుటకు సదా కెవెంటర్స్ వారిచే తయారుచేయబడిన వెన్న, నెయ్యి, పాలు, మీగడ, ఐస్‌క్రీము, రొట్టె వస్తువులు వగైరా వాటినే కావాలని అడగండి.

వ్యాపారస్తులకు:—

ఎల్. ఆర్. ఫౌజా, జనరల్ మానేజరు,
ఇడి. డబ్ల్యు. కెవెంటర్ (ఐ) ప్రైవేట్ లిమిటెడ్.
కిచ్నరురోడ్డు న్యూఢిల్లీ.

ప్రకటన

సిండికేట్ బ్యాంకు

కొత్త బ్రాంచి

రాజమండ్రిలో

(నం. 16/882, హాస్పిటల్ రోడ్డు, రాజమండ్రి)

1-2-60 తేదీ ప్రారంభింపబడును.

కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లి.

హెడ్డాఫీసు: ఉడిపి.

మా అభిమానులకు, హితైషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

విజయవాడలో మా స్టాకిస్టు: శ్రీ కొప్పురావూరి కోటయ్య, విజయవాడ.

ఆర్యవైద్యశాల, కొట్టాకల్.

వైద్యరత్నం పి. యస్. వారియర్

(కేరళ స్టేట్)

స్థాపితము: 1902 ఫోన్: 44 (తిరూర్)

బ్రాంచీలు: కల్లారోడ్డు, కోళికోడ్, (ఫోన్ నం. 155) వడక్కాంతర, పాల్ఘాట్ (ఫోన్ నం. 104)

సేల్సుడిపో: పెట్టలకులం రోడు, తిరూర్ (ఫోన్ నం. 31) ఈరోడు (మునిసిపల్ బస్‌స్టాండు ఎదుట) మహాత్మాగాంధి రోడ్డు, ఎర్నాకులం (ఫోన్: 674) స్టాచురోడ్డు, తిరువేంద్రం.

శుద్ధమైన ఆయుర్వేద ఔషధములు, అతిశీఘ్ర వైద్య సలహా కొట్టాకల్‌లోను, బ్రాంచీలలోను లభించును. పోస్టుద్వారా వైద్యసలహా, కొట్టాకల్‌లోని మా చీఫ్ ఫిజిషియన్ చే ఇవ్వబడును. రోగులకు ప్రత్యేక చికిత్స చేయబడి కొట్టాకల్, గర్ల్స్ హైస్కూల్ సమీపంలో మా చీఫ్ ఫిజిషియన్ ప్రత్యక్ష పరిశీలన క్రింద వైద్యం జరుపబడును.

మేనేజింగ్ ట్రస్టీ.

తమిళనాడులో పంటల పండుగ అయిన ఈ తరుణమున — సంక్రాంతి పండుగనాడు అందరికి మా హృదయపూర్వకమైన అభినందనలు

ఎల్లప్పుడు కోరండి

బకెట్ బ్రాండ్

మైదా, సూజీ, ఆటా

వాస్తవమే వాడండి. తయారుచేయువారు:

సాహువాల ఫ్లోర్ మిల్స్

38 స్ట్రాటన్‌ముత్యా ముదలివీధి, మద్రాసు 1.

S. F. M. 2 L. R. SWAMI.

రేడియో

జనవరి 16 శనివారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, 8—30 బాలానందం, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1—30 లలిత్ సంగీత్, 1—50 తెలుగులో వార్తలు, 2—00 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—10 ఉర్దూలో వార్తలు, 2—30 'బొమ్మరిల్లు' (విజయవాడనుండి రిలే), 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 'నగర వాణి', 7—00 తెలుగులో వార్తలు, 7—15 ఉర్దూలో కార్యక్రమము, 7—30 విజయవాడ వలె, 7—30 ప్రసంగము (ఉర్దూ), 7—50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—10 వివిధ సంగీతం, 8—15 శాస్త్రీయ సంగీత్, 8—40 వివిధ సంగీతం, 8—45 సుగమ్ సంగీత్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 ఉర్దూలో వార్తలు, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, మీరాబాయ్ బాడ్కర్, డి. కె. దతార్: వయొలిన్ (ఢిల్లీనుండి రిలే), 11—00 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—30 హైదరాబాద్ ఎ వలె, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 7—40 లలిత్ సంగీత్, 7—50 హైదరాబాద్ ఎ వలె, 9—15 బంగాళీ భావ నాటిక (విజయవాడనుండి రిలే), 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం 6—55 మంగళగానం, 7—15 తమిళమున వార్తలు, 7—30 రాధ, జయలక్ష్మి, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం 1—30 గానమంజరి, 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, 2—10 వీణ: నిలయ విద్వాంసుడు, 2—30 సంగీతగోష్ఠి, కుంభకోణం ఎన్. ఆత్మనాధన్, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 వి. ఆర్. రామలింగం, 7—15 తమిళమున వార్తలు, 7—30 వలని విజయలక్ష్మి, 7 00 రంగనాయకి పార్థసారథి: వీణ, ఎస్. పార్థసారథి: వయొలిన్, 8—40 వాద్య సంగీతం, 8—45 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 9—00 సంగీతామృతం, 9—15 మధుర గీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 'సుప్రభాతమ్': త్యాగరాజ సంస్కృత సంకీర్తనలు ప్రసంగం, డా. వి. రాఘవన్, 7—30 మద్రాస్ ఎ వలె, 7—45 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, మధ్యాహ్నం 1—00 కదంబం. 1—30 ఆంగ్లమున వార్తలు 1—40 గానమంజరి 1—50 తెలుగులో వార్తలు 2—00 మధుర గీతం 3—00 ప్రసార సమాప్తి. సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతం 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము) 6—00 ఆంగ్లమున వార్తలు. 6—05 మద్రాస్ ఎ వలె 6—15 సేలం కె. ఎల్. రంగదాస్: వేణువు 7—00 తెలుగులో వార్తలు 7—15 సంగీతమాల అరియక్కుడి రామానుజఅయ్యంగార్ ఎమ్. ఎల్. వసంతకుమారి 7—30 మీనాక్షి కల్యాణం సంగీత నాటిక 8—30 ఆర్. ఎస్. శ్రీనివాసన్ 9—00 ఆంగ్లమున వార్తలు 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్యసంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం 6—30 శుభోదయం, 6—35 వాద్య సంగీతం, 6—40 భక్తిరంజని: వెంకటేశ్వర సుప్రభాతం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 చల్లపల్లి సీతాదేవి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలో వార్తలు, మధ్యాహ్నం, 12—30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 వనితావాణి, 1—30 బృందగానం, 1—50 తెలుగులో వార్తలు, 2—00 పిల్లలకు సంగీత శిక్షణ, 2—20 బొమ్మరిల్లు, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తెలుగులో వార్తలు 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 పుస్తక సమీక్ష, కొల్లకొండ రామన రావు, 7—40 ఫిల్మ్ సంగీతం, 8—00 చల్లపల్లి సీతాదేవి, 8—40 లలిత సంగీతం, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—15 బంగాళీ భావ నాటిక (శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి కథానికకు రేడియో అనుసరణ: కపిల చినవెంకటరావు, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము మీరాబాయ్ బాడ్కర్ డి. కె. దతార్: వయొలిన్, 11—00 ప్రసార సమాప్తి.

ఉత్తమ శీలంగల అధ్యాపకుల నియామకం

విద్యార్థుల క్రమశిక్షణకు రాచబాట కాగలదని ఆచార్య భన్సాలి అభిభాషణ

మధిర, జనవరి 13:— ఎన్ని విద్యావిధానాలు మారినా, అసలు మారకపోయినా, అధ్యాపకులైనవారు ఉత్తమశీలం కలవారై, విద్యార్థులను తమ సోదరులుగా భావించి పనిచేసిననాడే ఆ ప్రయత్నం, వ్యాసంగం సఫలీకృత మవుతుందని ఆచార్య భన్సాలీ, విద్యార్థుల క్రమశిక్షణ విషయమై ప్రతికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రస్తావిస్తూ వివరించారు.

ఇటీవల ఆచార్య భన్సాలీ మధిర తాలూకా సిరిపురం, బ్రాహ్మణపల్లి, రావలై, కృష్ణాపురం ఇత్యాది 12 గ్రామాలు కాలినడకన పర్యటన చేశారు. శ్రీ భన్సాలీ వెంట ప్రముఖ సర్వోదయ కార్యకర్త, శ్రీ వేమిరెడ్డి ప్రతాపరెడ్డి వున్నారు. శ్రీ భన్సాలీ నారాయణాపురం గ్రామంలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో దేశీయ వివిధ సమస్యలపై మాట్లాడారు.

ముఖ్యమంత్రి ఎన్నికవిషయంలో ఒక హరిజన సభ్యుణ్ణి ఆంధ్రప్రదేశ్ ప్రప్రథమంగా ముఖ్యమంత్రిగ ఎన్నుకోగలగడం ఆంధ్రులకు గర్వకారణమని ఒకరు ప్రస్తావించగా, శ్రీ భన్సాలీ, ముఖ్యమంత్రిగ హరిజనుణ్ణి ఎన్నుకోగలిగామనేకంటె ఆయన ప్రతిభావిశేషాలవల్లనే ముఖ్యమంత్రి అయినారనడం సమంజసం అన్నారు.

హరిజనోద్ధరణ విషయంలో ఆంధ్రప్రదేశ్ జరిపిన కృషి సరిపోతుందా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ 'ప్రభుత్వం ఎప్పుడూ కృషిచేస్తూనే వుంటుంది. ఈ ప్రశ్న తృప్తికరమైనదికాదు. మనం వారి ఉద్ధరణకు ఎంతకృషిచేశాం అన్న ఆలోచన ప్రతివారికీవుంటే సమాధానం వెంటనే తెలుస్తుంది అన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఎన్నివిధానాలు మారినా, అసలు మారకపోయినా అధ్యాపకులైనవారు ఉత్తమశీలం కలవారై, విద్యార్థులను తమ సోదరులుగా భావించి పనిచేసిననాడే ప్రభుత్వం, వ్యాసంగం సఫలీకృత మవుతుందన్నారు.

ఆంధ్రుల కీర్తి ప్రతిష్ఠలు

రేపల్లె, జనవరి 12: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఒక హరిజన యువకుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆంధ్ర నాయకులు, శాసనసభ్యులు ప్రశంసాపాత్రులు. ఇందులో ముఖ్యంగా అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి అయిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, అఖిలభారత కాంగ్రెస్‌కు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డిగార్ల కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌కు కలిగిన కీర్తి ప్రతిష్ఠలకు వారి ఉభయులకు సర్వదా ఆంధ్రులు కృతజ్ఞులు. భవిష్యత్‌లోకూడా ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతముగా చేయుగల శక్తిని మన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు ప్రసాదించాలని పరమేశ్వరునినికాండూరిసీతారామయ్య ప్రార్థిస్తున్నారు.

"పేరెంట్లు డే" ఉత్సవం

నర్సరావుపేట, జనవరి 11:— కోటప్పకొండవద్ద నడుపబడనున్న జాతీయ విద్యార్థి సైనిక శిక్షణ కార్యక్రమం పూర్తి అయిన సందర్భంలో జరిగిన "పేరెంట్సుడే" మహోత్సవానికి గుంటూరు, నర్సరావుపేట పట్టణములనుండి రెండు వందలకు పైగా అధికార, అనధికార ప్రముఖులు చుట్టు గ్రామాలనుండి అనేకమంది ప్రజలు వచ్చి తిలకించారు. కళాశాలల విద్యార్థులు 1100 వందలమంది శిక్షణపొందారు. ఒక కృత్రిమ యుద్ధ వాతావరణాన్ని కల్పించి దానిలో పలురకముల ఆయుధములు కాల్పులను చూపించారు. ఈ సందర్భంలో కాల్చిన బ్రెన్‌గన్ మోతలకు ఆ ప్రదేశం దద్దరిల్లింది.

విద్యార్థులు పలురకములైన పోటీలు విచిత్ర వేషధరణ, విద్యార్థినులు 75 మీటర్ల పరుగు పందెములు జరిపారు. వుత్సవానికి వచ్చిన అతిథులకు అల్పాహారవిందు చేశారు.

గురజాల పంచాయితీ సమావేశం

గురజాల జనవరి 13: పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ కావూరి వెంకయ్య అధ్యక్షతన పంచాయతీ సభ్యులు 11న సమావేశమై కీర్తిశేషులైన శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య మరణానికి సంతాపం తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి గలుగుటకు భగవంతుని ప్రార్థిస్తూ సభ్యులందరు రెండు నిమిషాలు మౌనంగా నిలిచారు.

1959—60 సంవత్సరానికి రివైజ్డు బడ్జెట్టు 1960—61 సంవత్సరం బడ్జెట్టు అంచనాలకు ఆమోదించారు.

గ్రామాభివృద్ధికరమైన పనులు రోడ్లు, పార్కు, ఆఫీసు బిల్డింగ్ పాకీదొడ్లు, మురుగు కాలువలు మొదలైనవి నిర్మాణం చేయుటకు గాను ప్రభుత్వాన్ని అప్పుగాను, ఉచిత గ్రాంటును కోరుతూ తీర్మానించారు.

నగరిలో 16 న పశు ప్రదర్శనం

నగరి, జనవరి 14:— నగరిలో పశువైద్యశాల ఆవరణలో ఈ నెల 16 న పశుప్రదర్శనం జరుగుతుంది. నగరి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జె. వెంకట్రాజు ప్రారంభోత్సవం జరుపుతారు. శ్రీ ఎ. మురుగేశమొదలి పశుప్రదర్శనం పోటీలలో పాల్గొన్న మేలురకం పశువులకు బహుమతులు పంచి పెడతారు.

సంకీర్తన సారస్వతోత్సవాలు

ఆంధ్ర నలంద యోగాశ్రమాధ్యక్ష సంఘంలో శ్రీ అరుణాచలేశు ఆలయంలో 16 నుండి 18 వరకు శ్రీ వికారి మకర సంక్రమణ సారస్వతోత్సవాలు జరుగుతాయని అధ్యక్షులు డాక్టరు ఆడుసుమిల్లి నారాయణరావు, కార్యదర్శి యుగంధర్ ప్రధానకార్యదర్శిగారు తెలిపారు.

జంటనగరాల వార్తలు

హైదరాబాదు, జనవరి 13:— 'హైదరాబాదు కో ఆపరేటివ్ ఎపెక్స్ బ్యాంకు లిమిటెడ్' యజమానులకూ, పనివారికీ జరుగుతున్న పారిశ్రామిక తగాదాకు హైదరాబాదు పారిశ్రామిక న్యాయస్థానం మధ్యవర్తిత్వం వహిస్తోంది.

సహకార శాఖామంత్రి శ్రీ కె. చంద్రమౌళి 14 వ తేదీ కొత్తగూడెం భద్రాచలం వెళ్తారు. తిరిగి 15 వ తేదీకి హైదరాబాదు వస్తారు.

శ్రీ సంజీవయ్యకు శుభాకాంక్షలు

నవ్యసాహితీ సమితి, అఖిలాంధ్ర సాహిత్య సంఘము, శ్రీ డి. సంజీవయ్య ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు నేడు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పరిపాలన, తెలుగు భాష, తెలుగు సారస్వతం వర్ధిల్లగలదనే ఆశాభావం ప్రకటించారు. ఆయన స్వయంగా కథాకారుడూ, రచయితా మాత్రమేకాక, తెలుగు సారస్వతాభిమానిగా కూడా పేరొందారని, పైరెండు సంస్థల కార్యవర్గాలూ తమ తీర్మానంలో పేర్కొన్నారు. ఆయన తెలుగు రచయితల మహాసభకు అధ్యక్షుడుకూడా కావటంవల్ల, ఇకముందు తెలుగు సారస్వతపు ప్రఖ్యాతి ఇంకా ఔన్నత్యాన్ని సాధించగలదని కూడా తీర్మానంలో వుంది.

రాజభవన్ వార్త

గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ అనూ క్రిందివారిని తమ రాజభవనంలో కలుసుకొన్నారు. ప్రాంసు లోని భారత రాయబారి శ్రీ ఎస్. రాఘవన్, భూగర్భ శాస్త్రజ్ఞుడు శ్రీ పి. పరశురామయ్య, శ్రీ నవాబ్ మహదీనవాజ్‌జంగ్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధ్యక్షుడు శ్రీ ఎం.వి. వెంకటరమణనాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్, ఐ. సి. ఎస్.

శ్రీమతి లతీఫానవాజ్‌ను నసీరుద్దీన్ హాషిమ్ కలుసుకున్నారు.

శ్రీ నరసింగరావు కార్యక్రమం

హోంశాఖామంత్రి శ్రీ యం. నరసింగరావు 15 వ తేదీ కారులో యాదగిరి గుట్టకు వెళ్లి ఆ సాయంత్రమే హైదరాబాదుకు తిరిగి వస్తారు. వెళ్లేటప్పుడు భువనగిరిలో ఉదయం 10, 11 గంటలమధ్య రహదారి బంగళా వద్ద ఆగుతారు.

17 వ తేదీ సిరు షాద్‌నగర్ తాలూకా కంసనపల్లి, ప్రతాపగిరి నరసింహస్వామి గుడిని సందర్శిస్తారు. ఆ సాయంత్రమే హైదరాబాదు తిరిగి వస్తారు. వెళ్లేటప్పుడు 3, 4 గంటల మధ్య షాద్‌నగర్ రహదారి బంగళాలో ఆగుతారు.

హిందూబౌద్ధ వేదాంతి ఆగమనం

హిందూ బౌద్ధ వేదాంత తత్వవేత్త, ప్రొఫెసర్ హాజీమీ నకామురా యీనెల 14 న ఔరంగాబాదునుంచి సికింద్రాబాదు వస్తున్నారు. 14 వ తేదీన గోల్కొండ సందర్శించి, 15 వ నాగార్జునసాగర్, 16న సాలార్‌జంగమ్యూజియం దర్శిస్తారు. ఆరోజే బెంగుళూరుకు వెళ్లిపోతారు.

నీటిపారుదల చట్టం

1959 ఆంధ్రప్రదేశ్ నీరుపారుదల విస్తరణ, సవరణచట్టం, 1960 జనవరి 11 నుంచి అమలులోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది.

ఆంధ్రసెనేట్ ఎన్నిక

వాల్తేరు, జనవరి 14:— ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియోజకవర్గం నుండి ఆంధ్ర విశ్వ కళాపరిషత్తు సెనేట్‌కు శ్రీ శిర్ల బ్రహ్మయ్య ఒక్కరే నామినేషను దాఖలు కావటంవల్ల, వారు ఎన్నికైనట్లు ప్రకటిస్తూ, జనవరి 11 నుండి తిరిగి సెనేట్ పునర్వ్యవస్థీకరించబడేవరకూ ఆ పదవిలో ఉంటారని ఆంధ్ర విశ్వకళా పరిషత్తు రిజిస్ట్రారు తెలియజేస్తున్నారు.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 14:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	148.50
ఇండియన్ ఇనుము	రు.	22.12
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	777.00
ఆముదాలు (మే)	రు.	173.50
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	204.00
వేరుశనగ (మే)		206.75
లిన్‌సీడ్ (మే)	రు.	34.87
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	151.00
పత్తిగింజలు (మే)		150.00
వెండి సెంగమావాశి (ప్రతి ఔ—కు)		21.81

దుమ్ముగూడెం హరిజనవాడలో సంఘటన

భద్రాచలం, జనవరి 11:— దుమ్ముగూడెం గ్రామంలో హరిజన వాడలో ఇరువురు మధ్య జరిగిన ఘర్షణ ఫలితంగా దేవతల అప్పన్న అను అతడు మరణించినట్లు చెబుతున్నారు.

స్థానిక డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. (మ.ప.)

టెండరు నోటీసు

కాకినాడ సర్కిలు ఫారెస్టు కన్సర్వేటరు వారిచే పశ్చిమ గోదావరి జిల్లా రివర్ రేంజిలోని కొవ్వాడ బ్లాకు 2 రిజర్వు అడవిలో పుంటి నరికి ఉంచిన సుమారు 40,000 ఘనపు అడుగుల టేకు, ఇంకా ఇతర జాతి కలపను కన్నాపురము లోని ఫారెస్టు సేల్ డిపోకు లారీల ద్వారా ఎగుమతి దిగుమతి ఖర్చులతో సహా రవాణా చేయుటకు తే 25—1—60 ది. సాయంత్రము 4 గంటలకు లోగా చేరునట్లు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. కావలయు వారు రూ. 1—0—0 మరియు సేలుటాక్సు 0—02 న. పై. మనియార్డరు చేసినయెడల వారికి టెండరు ఫారము ఇతర వివరములు అందజేయబడును.

(1) కొవ్వాడ బ్లాకు, (2) రిజర్వు అడవినుంచి కన్నాపురము సుమారు 20 మైళ్ళ దూరము ఈ రెండు ప్రదేశములను కలుపుచు మెటలు వేయని కొత్తరోడ్డు కలదు.

శ్రీ జె. బెనర్జి,
ఫారెస్టు కన్సరువేటరు, కాకినాడ.

డాక్టరు కండి

గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజి ద్వారా పోస్టల్ ట్యూషన్‌లో హోమియోపతి నేర్చుకోండి డిప్లొమో ఇవ్వబడును. ప్రాస్పెక్టస్ ఉచితం జాబులు ఇంగ్లీషులో. వ్రాయండి.

BHARAT HOMEOPATHIC COLLEGE Gurgaon (Punjab)

మా ఖాతాదార్లకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి అభినందనలు !

సి. వి. రాజన్ & కో

శ్రేష్ఠమైన మద్రాసు వస్యం అండ్ ఆర్. ఎస్. సుగంధ ముక్కుపొడి

తయారుచేయునారు

ఆరక్కోణం, (నార్త్ ఆర్కాట్) మద్రాసు—1.

సంక్రాంతి శుభాకాంక్షలు

అపూర్వ పరిశోధన ఒకటి సేవ శిరోజాలు మాత్రమే

వెల రు. 5/- లు

నాగార్జున మూలికా కుటీరం
మాచర్ల (ఆంధ్ర)

ఉబ్బసము, గుండె జబ్బు కడుపులో పుండు, నొప్పి మధుమేహాముల అస్పత్రి

డా॥ పి. భీమారావును

పైవ్యాధుల 4 వారములలో, ఇతర జీర్ణ మేహ వికారముల తప్పక నయమొనర్చు సిద్ధౌషధ చికిత్సకు సంప్రదించండి.

గుంటూరు: 17-1-60 నుండి 26-1-60 వరకు

ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్డు.

ఏనుగు దంతం

అమ్మకమునకు ఉన్నది

కావలసినవారు ఈ క్రింది అడ్రసుకు వ్రాయుగోరడమైనది.

జి. రామారావు

మధురాఘాట్, యల్. యం. 10 యూనిట్ నెం. 2. సెంటర్ ఆఫీసువద్ద, ఖర్గపూరు

బలమునకు ఉత్సాహమునకు ఆనందమునకు మరలయవ్వన సౌఖ్యమునకు

మీరు యవ్వన జీవితపు సౌఖ్యమును అనుభవించలేక విసుగుచెందినవారో, అలయుట, నిత్య కృత్యములను నెరవేర్చుకొనలేక, వృద్ధాప్య లక్షణములను గలిగియున్నారా? నేడే మీ దెబ్బస్తు వద్దకు వెళ్ళి వై-టాబ్స్ (VITABS) కొనండి. అధిక పోషకములతో తయారైన యీ బిళ్ళలను వాడినచో ఏదివరకు యవ్వనోత్సాహముతో బలము గలిగి యుండగలరు. అకాల వృద్ధాప్యమునకు మీరు బలియ్యెప్పనవసరములేదు. మీ దెబ్బస్తు వద్ద నేడే వై-టాబ్స్ (VITABS) కొనండి.

డాక్టరుగా వుండండి !

ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజినుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

సౌఖ్యానికి వాడండి

ఛాంపియన్ బనియన్లు

మా సంక్రాంతి అభినందనలతో



ఈరోడ్ చేనేత పారిశ్రామికుల నమ్మకమైన దుప్పట్లు తువ్వాళ్లు ధోవతులు మల్ లాంగ్‌క్లాత్ గాడా షర్టింగ్.

ఈరోడ్ హ్యాండ్‌లూం వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలిమిటెడ్ (కె. 1216) ఈరోడ్డు.

శ్రీ ఎస్. జగన్నాథన్, ప్రెసిడెంట్



స్పష్టమైన ధ్వని

శ్రావ్యమైన సంగీతమునకు

'ఫిలిప్స్' రేడియోలనే వాడండి

సిటీ ఎంపోరియం

తణుకు అండ్ ఏలూరు



రాంతీర్థ బ్రాహ్మీ ఆయిల్

స్పెషల్ నం. 1 రిజిస్టర్డ్

జుట్టు రాలకుండుటకు, ముందు నివారణకు అమూల్యమైన హెయిర్ టానిక్కు, మెదడును చల్లపరచి, హాయిగా నిద్ర పట్టించి, శరీరానికి ఆరోగ్యం కలిగించేట్లు ఇది శాస్త్రీయంగా తయారు చేయబడింది. ఒంటి మర్దనకుకూడా మంచిది. అన్ని ఋతువులలో దీనిని ప్రతి వారు వాడవచ్చును.

ధర: పెద్దసీసా 4/—రు. చిన్నది రు. 2/—ప్రతిచోట దొరకును.

"ఉమేష్ యోగదర్శన్"

(మొదటి భాగం)

(ఇంగ్లీషు, హిందీ, గుజరాతి, మహారాష్ట్రం, తెలుగు భాషలలో దొరకును.)

రచయిత: శ్రీ యోగిరాజ్ ఉమేశ్ చంద్రజీ

యోగాను గురించి వ్రాసిన పతంజలిసూత్రాలు, శబ్దకోశం, పూర్వపరిచయాలు మొదలైనవాటిని అనువులో పెట్టుకొనేవిధం వివరింపబడింది. 108 ఆసనాలఫోటోగ్రాఫులతో సచిత్రమైనది. యోగనాచురోపతి, క్రోమోపతి, మనోవిజ్ఞాన శాస్త్రంద్వారా వైద్యచికిత్స గురించిన అంశములు క్షుణ్ణంగా వివరీకరింపబడినవి. ప్రతి ఇంటిలోను, ఆస్పత్రిలోను లైబ్రరీలోను తప్పక ఒక పుస్తకం ఉంచుకోవలెను.

ధర: రు. 15 లు పోస్టేజి రు. 2 లు అదనము. వి. పి. పి. గా పంపబడదు.

యోగాసన పటము: ఆర్టు పేపరుమీద యోగాసన చిత్రములతో ముద్రించినపటం. ధర పోస్టేజితో రు. 2.50 సొమ్ము ముందుగా మనియార్డరు చేయవలెను.

శ్రీ రాంతీర్థ యోగాశ్రమం

దాదర్, సెంట్రల్ రైల్వే, బొంబాయి—14, టెలిఫోన్: 62899.

Grams: 'Pranayam'. Dadar, BOMBAY.

దిబ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(స్థాపితం: 1906)

చందా వేయబడిన మూలధనము	రు. 5,50,00,000
చెల్లింపబడిన మూలధనము	రు. 3,00,00,000
రిజర్వు ఫండు	రు. 3,10,00,000

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీ రోడ్డు, బొంబాయి.

దక్షిణ ఇండియాలో బ్రాంచీలు:

విశాఖపట్నం ...	థాంప్సన్ వీధి.	హైదరాబాదు ...	సుల్తాన్ బజార్.
బెంగుళూరు ...	అవెన్యూరోడ్డు.	కాలికట్ ...	సిల్కువీధి.
కోయంబత్తూరు ...	పోస్టాఫీసు రోడ్డు.	మద్రాసు ...	ఆర్మీనియన్ వీధి,
కొచ్చిన్ ...	మట్టాన్‌చేరి.	సౌకార్‌పేట ...	రత్తన్ బజార్.

విదేశీ బ్రాంచీలు: లండన్: 17, మూర్‌గేట్, లండన్, ఇ. సి. 2.
ఏడెన్—దార్ఎస్ సలాం—జింజా—కంపాల—మొంబాసా—నైరోబీ—ఒసాకా—సింగపూర్—టోక్యో.

డైరెక్టర్లు:

సర్ కొవస్జీ జహంగీర్, బారొనెట్, జి.బి.ఇ., కె.సి.ఐ.ఇ. (చైర్మన్);
శ్రీ ఎ. డి. ష్రాఫ్, (వైస్—చైర్మన్);
శ్రీ అంబాలాల్ సారాభాయ్; శ్రీ రాంనివాస్ రాంనారాయణ్; శ్రీ భగవాన్‌దాస్ సి. మెహతా; శ్రీ కృష్ణరాజ్ ఎం. డి. థాకర్సే; శ్రీ మదన్‌మోహన్ మంగళదాస్; శ్రీ ఎన్. శ. పెటిగారా; శ్రీ జగ్‌మోహన్ ప్రసాద్ గోయెంకా; శ్రీ కైఖుస్రూ విటల్‌దాస్; శ్రీ గిర్‌ధరిలాల్ మెహతా.

విదేశ మారక వ్యాపారము, జనరల్ బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును. కోరువారికి వివరములు సంతోషపూర్వకముగ పంపబడును.

టి. ఆర్. లాల్వాని,
జనరల్ మేనేజర్.









Printed and Published by S. V. Swami, B.A., at The Andhra PrabhaPress, Gandhinagar, VIJAYA-WADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 11
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: శనివారం
16-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

గొప్ప భూకంపం

లిమా, జనవరి 15:—

తీవ్ర భూకంపంవల్ల పెరూలోని ద్వితీయ మహా నగర మైన అరిక్విపాలో 48 మంది మరణించారు. అనేకమంది గాయపడ్డారు. 70% గ్రామాలు వినాశనమొగ్గం కాకుండా పోయాయి.

ఉన్నత లక్ష్యాలవల్లనే ప్రపంచంలో భారతావనికి కీర్తిప్రతిష్ఠలు

భారత విదేశాంగ విధానాన్ని విమర్శించేవారు ఆ మహద్భాగ్యాన్ని కోల్పోవాలని కోరుతున్నారని నెహ్రూ తీవ్రవిమర్శ

ప్రభుత్వ విధానాన్ని బలపరుస్తూ కాంగ్రెసు విషయనిర్ణయసభ తీర్మానం

సదాశివనగర్, జనవరి 15:—

అంతర్జాతీయ వ్యవహారాలపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ రూపొందించిన తీర్మానాన్ని విషయనిర్ణయకసభ నేడు ఎలాంటి మార్పులు లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించింది.

తటస్థ వైదేశిక విధానాన్ని సమర్థిస్తూ సైనిక ఒడంబడికలకు దూరంగా ఉండాలని సూచిస్తున్న పేరాను తొలగించాలన్న సవరణను విషయనిర్ణయసభ తిరస్కరించింది.

ఎలాంటి పరిణామాలు సంభవించినా భారత భూభాగంమీద విదేశీ సైన్యాలను ఉంచటంమాత్రం జరగరాదని ప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయం విదేశవిధానం గురించిన తీర్మానంపై వచ్చిన సవరణలను తిరస్కరిస్తూ వేదికపైగల బల్లను పిడికిటితో గుద్ది నొక్కి వక్కాణించారు.

విషయ నిర్ణయ సభలో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చవన్ ప్రవేశపెట్టిన విదేశవిధానం తీర్మానానికి ముగ్గురు సభ్యులు సవరణలు ప్రతిపాదించగా శ్రీ నెహ్రూ కలగజేసికొని భారత ప్రభుత్వ విదేశ విధానాన్ని ఎంతో ఆవేశంతో సమర్థించారు. భారత దేశం అనుసరిస్తున్న విధానాల మూలంగా ప్రపంచంలో ఇండియాకు గల ప్రముఖ స్థానాన్ని, గౌరవ ప్రతిష్ఠలను ఈ తీర్మాన విమర్శకులు పట్టిలో కలపజూస్తున్నారని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతదేశపు ఉత్తర సరిహద్దులలోని ప్రమాదాలను ఎదుర్కొనటంకోసం సైనిక ఒడంబడికలకు సిద్ధంగా ఉండాలని డాక్టర్ నన్నాల్, శ్రీ బనారసీదాస్‌లు అధికార తీర్మానానికి సవరణలు ప్రతిపాదించగా శ్రీ నెహ్రూ వారిని తీవ్రంగా విమర్శించి అపహాస్యం చేశారు.

ఆర్థిక, సైనిక రంగాలలో, సరిహద్దులలో ఎదురవుతున్న సవాల్‌ని ఎదుర్కొనటంకోసం దేశమంతా సమాయత్తమవుతుండగా దేశ రక్షణ పేరుతో విదేశ విధానం మారాలని కొందరు అంటుండడం చాలా విచిత్రంగా ఉన్నదని శ్రీ నెహ్రూ విమర్శించారు.

"కాంగ్రెసు ఇంత భయభ్రాంతమై ఉన్నదా? విదేశ విధానాలలో, ఆదర్శాలలో ఇంతకాలంగా భారత సైన్యాలు ఇలాంటి విపత్తును రానీయమనం అనుసరిస్తున్న మార్గాలను వదులుకొని మాకు మీరు సహాయం చేయండి అని ఇతరులను అర్థించవలసినంతగా భయపడిపోతున్నదా కాంగ్రెసు? ఈ వేదికనుంచి అలాంటి మాట అనకముందే కాంగ్రెసుకి దహన సంస్కారాలు జరగటం మంచిది." అని శ్రీ నెహ్రూ ఆవేశంతో అన్నారు.

విదేశ సైన్యాలను భారత దేశంలోకి రప్పించుకొని సరిహద్దులను రక్షించుకోవాలన్న ప్రతిపాదన ఆచరణ సాధ్యమేనేమో మరొకసారి ఆలోచించుకోవలసిందిగా ఆయన చెప్పారు. ఒకవేళ ఈ సూచన ఆచరణీయమైనప్పటికీ కాంగ్రెసుమాత్రం ఈ సూచనకు అంగీకరించజాలదని, ఎలాంటి పరిణామాలు వచ్చినా భారత దేశ భూభాగంమీద విదేశ సైన్యాలు ఉండరాదని, ఇలా విదేశ సైన్యాలు మనగడ్డపై ఉండటంవలన కలిగిన ఫలితాలను మనం రుచిచూశామని, తెలివిగా వ్యవహరించటంచేతకాకపోతే మరొకసారి అనుభవంతో గ్రహించవలసి వస్తుందని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

దేశ సరిహద్దులను భారతదేశ సైన్యాలు ఏక్షణాన రక్షించలేకపోతాయో అక్షణానే దేశ స్వాతంత్ర్యం అంతరిస్తుందనీ, అయితే

నేపాలు విదేశ విధానం

ప్రభుత్వపక్ష కార్యవర్గ ఆమోదముద్ర

ఖాట్మాండూ, జనవరి 14:—

నేపాలు ప్రభుత్వపక్షమైన నేపాల్ కాంగ్రెస్ కార్యవర్గం, ప్రభుత్వ విదేశవిధానాన్ని చైనా—భారత పరిణామాలపై దానివైఖరిని ధ్రువపరిచింది. వారంరోజులుగా జరుగుతున్న ఈ కార్యవర్గ సమావేశాలు నేడు పూర్తి అయినాయి.

"దేశ ఆంతరంగిక బహిర పరిస్థితులదృష్ట్యా ప్రధానమంత్రి శ్రీ బి. పి. కోయిరాలా పార్టీ అధ్యక్షునిగా కనీసం మరి రెండు సంవత్సరాలువుండవలసిందిగా కార్యవర్గం నిర్ణయించింది.

వని తనకు సంపూర్ణ విశ్వాసం కలదని శ్రీ నెహ్రూ చెప్పారు.

దేశ ప్రజలు ఎలాంటి విపత్కర పరిస్థితిలోనైనా ఇతరులపైన ఆధారపడక తమ కాళ్లమీద తాము నిలబడాలని గుర్తెరుగవలసిన ఈ తరుణంలో సైనిక ఒడంబడికలను గురించి ఇలా మాటాడటం దేశానికి, ప్రజలకు చాలా హానికరమని ఆయన హెచ్చరించారు. ఇలాంటి సూచనల మూలంగా తమను ఎవరో ఒకరు రక్షించగలరన్న అలసభావం ప్రజలలో పెంపొంది, దేశంలో మొత్తని మనస్తత్వం వ్యాపించే ప్రమాదం కలదని, దేశానికి ఇంతకుమించిన అరిష్టం మరొకటి ఉండదని కూడ శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

శ్రీ ఐసెన్‌హోవర్‌కి భారతదేశం అంతటి బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వటంచే దానికి కారణం అమెరికాకుగల ఆయుధ సంపదకాదనీ, శాంతికి ఆయన చిహ్నం కావటమే దానికి కారణమనీ శ్రీ నెహ్రూ అన్నారు. అలాగే శ్రీ కృశ్చేవ్‌కు స్వాగతం ఇచ్చినా, ఇవ్వనున్నా దానికి కారణం 'ఇటీవల ప్రపంచ శాంతికి ఆయన చేస్తున్న కృషికారణ'మని కూడ శ్రీ నెహ్రూ చెప్పారు.

అంతర్జాతీయ కమ్యూనిజం గురించి ప్రసంగించే విమర్శకులు ఇతరుల మాటలతోకాక తమకు తామే సొంతంగా ఆలోచించుకోవాలని శ్రీ నెహ్రూ సలహా ఇచ్చారు. ఏ రాజ్యకూటంలోను చేరని తటస్థ విదేశ విధానం అనుసరించాలని అన్యంతమాత్రాన దేశంలో సల ఇష్టంవచ్చిన విధానాలను అనుసరించవచ్చునన్న స్వేచ్ఛ లేకుండాపోదని అంటూ శ్రీ నెహ్రూ ఇలా చెప్పారు: "మనదేశంలో మనం కమ్యూనిజంపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి. మనకూ దేశంలో ఒక కమ్యూనిస్టు పార్టీ ఉన్నది. జాతీయ ప్రమాదం సంభవించిన తరుణంలో ఈ కమ్యూనిస్టు పార్టీ ఎలా తప్పుదుదారి పడుతుందో ఇటీవలి నెలలో రుజువు అయింది. అలాంటి పరిస్థితిని మనం ఎదుర్కోవాలి, నిస్సందేహంగా ఎదుర్కోగలం."

అంతర్జాతీయ రంగంలో ఇటీవల వచ్చిన పరిణామాలు, ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణాన్ని విచ్ఛిన్నంచేసిన పరిస్థితులు అంతర్జాతీయ విషయాలలో భారతదేశం అనుసరిస్తున్న విధానం సమంజసమైనదని రుజువు చేసినవని తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ చవన్ అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)



శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధీవద్దనుంచి అధ్యక్షపదవి స్వీకరిస్తున్నప్పటి దృశ్యం

కాంగ్రెసు ఆర్థికవిధాన తీర్మానానికి విషయనిర్ణయ సంఘ ఆమోదం

నాగపూరు తీర్మానాలను బలపరుస్తూ శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రసంగం

సదాశివనగర్, జనవరి 15:—

ఆర్థికవిధానానికి సంబంధించిన తీర్మానాన్ని ఈ రోజున కాంగ్రెసు విషయ నిర్ణయసంఘం ఆమోదించింది రేపు ఇక్కడ జరుగనున్న కాంగ్రెసు బహిరంగ మహాసభకు ఈ తీర్మానాన్ని అందజేసింది.

ఈ తీర్మానానికి ఈ సంఘం బహు కొద్ది సవరణలను మాత్రమే అంగీకరించింది. వీటిలో ఒకదానిని ప్రధాన తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ సి. సుబ్రహ్మణ్యమే ఉపపాదించారు. అందులో తృతీయ ప్రణాళికలో నూనె, కెమికల్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలని పేర్కొనటం జరిగింది.

ఆంధ్రకు చెందిన శ్రీ వి. బి. రాజు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన శ్రీ కాశీముఖర్జీలు ప్రతిపాదించిన రెండు సవరణలు ప్రజల ఆసక్తిని పెంపొందించటానికి ప్రణాళిక అవకాశాలను కలుగజేయాలనీ, పారిశ్రామిక, వ్యవసాయరంగాలలోని కార్మికులకు తగినంత ప్రోత్సాహాన్ని ఇవ్వాలనీ కోరాయి.

మార్పుతో బహుకొద్ది సవరణలను— ప్రధాన తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ సి. సుబ్రహ్మణ్యం అంగీకరించారు. ఇతర సవరణలను ఉపపాదితులే ఉపసంహరించుకోవడం జరిగింది.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగం

దాదాపు తొమ్మిది గంటలు జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ సి. సుబ్రహ్మణ్యం నాగపూరు తీర్మానాలకు నీళ్లు వదలటమనే ప్రసక్తి లేనేలేదనీ, సామ్యవాద సరళ సమాజ వ్యవస్థను రూపొందించాలనే కాంగ్రెసు లక్ష్యం చెక్కుచెదరకుండా అలానే ఉందనీ, పునరుద్ఘాటించారు. పునశ్చరణవల్ల కలిగే ప్రయోజనం ఏమీలేదు గనుక ఆ విషయమై పునశ్చరణ చేయటం జరుగలేదన్నారు.

కొంతమంది సూచించినట్లు, అనేక భావాలను గుదిగుచ్చటమే జరిగితే, తీర్మానం చేంతాడులాగా పెరగటానికి తప్పనిసరిగా దారితీసి ఉత్సాహం దెబ్బతినటానికి దోహదం కాగలదన్నారు. తీర్మానంలో చేర్చని పెట్టుబడులకు పరిమితి, భూమి, లేదా, భూముల ధరలను అదుపులో పెట్టటం వంటి కొన్ని అంశాలు చాలా ప్రధానమైనవేనని, అయితే వాటిని తీర్మానంలో ఇమిడ్చక పోవటంవల్ల ఆ అంశాలను అలక్ష్యం చేసినట్లుగానీ, వాటిని చులకనగా భావించినట్లు గానీ అర్థం కాదన్నారు.

ఇదివరకే ఆమోదించిన ప్రణాళిక, కార్యక్రమాల అమలు విషయంలోనే మునుముందు తీర్మానం నొక్కి చెబుతోందన్నారు. ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కార్యక్రమాల అమలును, మన దేశంలో స్వయంపోషక, స్వయం సమృద్ధి ఆర్థిక వ్యవస్థల లక్ష్యాన్ని సాధించడానికి అనువుగా పరిపాలనా యంత్రాంగాన్ని పరిశోధించి, సరిదిద్దవలసి వుందన్నారు.

ఈ సందర్భంలో జరిగే కృషి, ఆ శాఖలలో పనిచేసే సిబ్బందిపైన నిందమోపటానికి కాకుండా లక్ష్యసిద్ధిని సాధించే దృక్పథంతో జరగాలన్నారు.

సభ్యులు కూర్చున్న ప్రదేశం నుండి శ్రీ మహావీర్ త్యాగి మంత్రుల విషయం ఏమిటి అని మధ్యలో ప్రశ్నించారు. వారు నిర్వహించే పద్ధతి ఆధారంగా మంత్రుల విషయంకూడా పరిశీలించాలనీ, తాము భావిస్తున్నామన్నారు.

శ్రీ త్యాగి 'రాజకీయ విషయం ఏమిటి' అన్నారు. "రాజకీయ వేత్తలను ఎవరైనా పరిశోధించగలరని నేను భావించడంలేదు". అని శ్రీ సుబ్రహ్మణ్యం పరిహాసం చేశారు.

జరిగినదానికి బాధ్యతలను నిర్ణయించే విషయం తీర్మానంలో మరొకటి అన్నారు. జరిగిన దానికి ప్రస్తుతం ఎవరిమీదా బాధ్యత

వేయటం అన్నది నిర్ణయించటం చాలా కష్టమైన విషయం. ఇతరదేశాలు మనదేశంలో ఆదర్శ ప్రాయంగా తమ విధానాలను నిర్వర్తింపజేసి ఉండవచ్చును.

స్వయంపోషకమైన ఆర్థిక వ్యవస్థను సాధించడానికి జరగవలసిన పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యాలనుండి మనదృష్టి, కొంచెమైనా పక్కకు తొలగకుండా ...... లేకుండా కీలకమైన ...... జరగరాదని అన్నారు. ...... సాధనకు మనం ...... దీక్షతో కృషి చేయాలని అన్నారు.

అభివృద్ధి కార్యకలాపాలవలన దేశం బలాన్ని సంపాదించుకోగలగాలనీ, ... పరిపాలనా యంత్రాంగం మనను సంరక్షించుకో గలిగేటట్లు రూపొందాలని అన్నారు. తూతుకుంచం, ... ట్యాంకుల ఉత్పత్తిమీద ఇప్పుడు కేంద్రీకరించవలసిన ...... భారీ, కీలక పరిశ్ర

(మిగతా 2 వ పేజీలో)

రష్యన్ విమానబలంస్థానే రాకెట్‌దళాల ఏర్పాటు

బాంబర్ల నిర్మాణం నిలిపివేయగలమని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, జనవరి 15:—

రష్యా తన విమాన దళాలను దాదాపు పూర్తిగా రద్దుచేసుకొని వాటి స్థానే రాకెట్ దళాలను నెలకొల్పుకొనగలదని ప్రధాని క్రుశ్చేవ్ నిన్న సుప్రీం సోవియట్ (రష్యన్ పార్లమెంటు) లో వెల్లడిచేశారు.

ఆయన ఇంకా యిలా వివరించారు: "సోవియట్ యూనియన్‌కు బ్రహ్మాండమైన శక్తివంతములైన రాకెట్‌లు వున్నవి. ఈనాడు సైనిక తంత్రం విపరీతంగా అభివృద్ధి చెందిన కారణంగా విమానబలం, నౌకాబలం వాటి పూర్వపు ప్రాముఖ్యాన్ని కోల్పోయాయి. కనుక, ఈ యుద్ధ శాఖలలో తగ్గింపు ప్రసక్తి లేదు. వాటిలో ఇంతవరకు వుంటున్న విమానాలు, నౌకలవంటి పాత యుద్ధసాధనాలు తొలగించి, వాటిస్థానే మాతన సాధనాలను వినియోగించవలసిందే.

"బాంబర్ విమానాలు మున్ముందు పాతకాలపు యుద్ధసాధనాల నిర్మాణాన్ని మనం ఇప్పుడు చాలావరకు తగ్గించి వేశాము. కాలదోషంపట్టిన వాటి ఉత్పత్తిని మనం పూర్తిగానిలిపి వేయగలం కూడా.

"నౌకాబలానికి సంబంధించినంతవరకు, జలాంతర్గాముల ప్రాముఖ్యం నానాటికి హెచ్చుతున్నది.

"మిగా, సోవియట్ సాయుధ బలాలకు రాకెట్‌లను, అణ్వస్త్రాలను వినియోగించడంలో శిక్షణ ఇవ్వబడుతున్నది. ఈ ఆధునిక ఆయుధాలను అభివృద్ధి పరచడంపై మన దృష్టిని పూర్తిగా కేంద్రీకరిస్తున్నాము. అవి నిరుపయోగమయ్యేవరకు వాటిని అభివృద్ధి పరచే కృషి కొనసాగుతూనే వుంటుంది.

"అవసరమైనప్పుడు ఉదజని బాంబులను, హైడ్రోజన్ బాంబులను ఉపయోగించే సిద్ధంగా వుంటుంది.

"అణ్వస్త్ర నిషేధంపై ఒడంబడిక జరిగే వరకు వాటి ఉత్పత్తిని మనం అభివృద్ధిపరచుకొనసాగించవలసి వుంటుంది. మనం అణ్వస్త్ర నిర్మాణాన్ని త్యజించవలసిన వాటి నిషేధం కానీ, అట్టి చర్యను ఈ విషయమై అణుశక్తి రాజ్యాల మధ్య ఒక ఒడంబడిక జరిగేవరకు మనం తీసుకోజాలము".

పాశ్చాత్య అగ్రరాజ్య త్రయానికి గ్రోమికో విజ్ఞప్తి

మాస్కో, జనవరి 15—

తమ సాయుధబలాలను తగ్గించుకోవడంద్వారా ఆయుధ విసర్జన సాధనకు దోహదంచేయవలసిందిగా సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికో నేడు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

సుప్రీం సోవియట్‌లో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేశారు.

నెహ్రూతో నేపాల్ ప్రధాని సంభాషణలు

ఢిల్లీలో ఈనెలాఖరున జరగగలవని

న్యూఢిల్లీ, జనవరి 15—

ప్రధాని నెహ్రూ, నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా ఈ నెలాఖరున, జనవరి 27, 28 తేదీలలో ఇక్కడ తమ ఉభయ దేశాలకు సమానంగా ఆసక్తి గల సమస్యలను, ముఖ్యంగా చైనాతో ఇండియా నేపాళాలు గల సరిహద్దుల పరిస్థితిని గురించి సంభాషణలు జరపగలరని తెలుస్తున్నది.

శ్రీ కోయిరాలా ప్రధాని నెహ్రూ ఆహ్వానంపై వచ్చి ఇండియాలో 12 రోజుల పాటు పర్యటిస్తారు. ఆయన న్యూఢిల్లీలో అన్నాళ్లు రోజులు వుంటారు.

ప్రధాని నెహ్రూతో సంభాషణలకు ముందు శ్రీ కోయిరాలాను రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ కలుసుకొని చర్చలు జరప గలరు.

శ్రీ సంజీవరెడ్డి తికమక

సదాశివనగర్, జనవరి 14:—

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు ఇవాళ విషయనిర్ణయ సభలో 'ప్రధాన మంత్రి ప్రసంగించబోతున్నారని ప్రకటించి, శ్రీ నెహ్రూ ప్రసంగించడానికి లేవకపోయేసరికి కొంచెంసేపు తికమక పడ్డారు.

కాంగ్రెసు విషయనిర్ణయ సభలో 'ప్రధాన మంత్రి'కి స్థానం లేదనే విషయం గుర్తుకు తెచ్చే వరకూ ఆయనకు తాను అన్నదానిలోని పొరపాటు స్ఫురించలేదు.

కొంచెంసేపాగి శ్రీ నెహ్రూయే ఈ విషయం ఎత్తగా అప్పుడు శ్రీ సంజీవరెడ్డిగారు సర్దుకొని అప్పుడు పండిట్‌జీ ప్రసంగిస్తారంటూ ప్రకటించారు.

అంతట శ్రీ నెహ్రూ చెంగున లేచి, వేదికకు ఆవలి ప్రక్కనవున్న ఉపన్యాసపీఠం వద్దకు నడుచు తీశారు, ప్రణాళికా నిర్వహణ తీర్మానంపై ప్రసంగించడానికి.

సదాశివనగర్, జనవరి 14:

కాంగ్రెస్ ప్రదర్శనంలో ఖాదీ గ్రామ పరిశ్రమల విభాగాన్ని శ్రీ నెహ్రూ నేడు గంటన్నర సేపు సందర్శించారు.

బాబూజీ:

"ఇదేమిటి, మీ తిక్కుడు సబాళికనగర్‌లో వుండవలసింది, ఇక్కడ ఏమి చేస్తున్నాడు?"

అలహాబాదు యూనివర్సిటీ !

19 మంది విద్యార్థులపై క్రమశిక్షణ చర్య

త్వరలోనే యూనివర్సిటీ పని ప్రారంభించ గలదని ఉపాధ్యక్షుని ఆశాభావం

అలహాబాద్, జనవరి 14—

అలహాబాద్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు 19 మంది విద్యార్థులపైన క్రమశిక్షణ చర్య తీసుకున్నట్లు ఇవ్వాళ రాత్రి ప్రకటించబడింది.

వీరిలో విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శులలోనివా తొమ్మిదిమందిపైన ఒక సంవత్సరం మొదలు మూడు సంవత్సరాలవరకు విద్యాభ్యాసానికి వీలు లేకుండా శిక్షణచర్య తీసుకోబడింది. మిగిలిన పదిమంది విషయంలో ప్రస్తుత వార్షిక విద్యాభ్యాసానికి అవరోధాలుగా చేస్తూ తొలగించటంగాని రు. 25 మొదలు రు. 50 వరకు జరిమానాలు విధించటంగాని జరిగింది.

ఈ క్రమశిక్షణ చర్యలను ప్రకటిస్తూ, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీరంజన్ త్వరలోనే విశ్వవిద్యాలయాన్ని తిరిగి ప్రారంభించగలమని ఆశించారు. ఆయన విద్యార్థులను, వారి యజమానులను విశ్వవిద్యాలయపునికి విద్యార్థులవిద్యాభ్యాసానికి భంగం కలుగకుండా చూచుటలో సహకరించవలసిందిగా కోరారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, అలహాబాదు విశ్వవిద్యాలయాన్ని విద్యార్థులసమ్మె, ప్రదర్శనల మూలంగా డిసెంబరు 13వ తేదీనుంచి నిరవధికంగా మూసివేస్తూ ప్రకటించారు.

డాక్టర్ రంజన్ ఇలా అన్నారు: 'నేను ఇదివరలో చేసిన పత్రికాప్రకటనలో పేర్కొన్న పరిస్థితులదృష్ట్యా విశ్వవిద్యాలయాన్ని డిసెంబరు 13వ తేదీనుండి నిరవధికంగా మూసివేశాను. అప్పటినుంచి నేను, విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసానికి అనువైన శాంతియుతవాతావరణంలో విశ్వవిద్యాలయాన్ని తిరిగి తెరిపించడానికు విశ్రమించక కృషిచేయుచునే వున్నాను. ప్రతి కేసు విషయంలోను న్యాయంకలుగజేసేందుకుగాను క్రమశిక్షణ సంఘం కూలంకషంగా పరిశీలన జరిపింది. సహజంగా ఈ కార్యవిధానమంతా పూర్తిగా పాటించి సిఫార్సు అందించేందుకు కొంతకాలం పడుతుంది. అలా జరిపిన ఈ సందర్భంలో అన్ని కేసుల విషయంలోను విద్యార్థులసంక్షేమం చూచే ఆచార్యునితో సంప్రదించడం జరిగింది.

"ఇలా జరిగినప్పటికీ కొందరు సర్వోదయ కార్యకర్తలు, ఇకముందు విశ్వవిద్యాలయంలో ఇలాంటి క్రమశిక్షణారాహిత్యానికి తావులేకుండా చేసేందుకు అనువైన పరిష్కారమార్గాన్ని అన్వేషించవలసిన ఆవశ్యకతను గూర్చి విశ్వవిద్యాలయాధికారులతో సంప్రదించారు. సక్రమ నిర్ణయం తీసుకునేందుకు నేను సహజంగా ఎల్లరి సహకారంకోసం ఎప్పుడూ ఆతురతతో వుంటాను. దురదృష్టవశాత్తు ఈ చర్యలవల్ల ఎలాంటి ఫలితమూ సిద్ధించలేదు.

"విశ్వవిద్యాలయపుపనికిభంగంరాకుండా, అధిక సంఖ్యాకులైనవిద్యార్థుల శ్రేయస్సుకు భంగంకలుగకుండా వుండాలనినేనుసర్వదాభావిస్తూ వుంటాను."

క్రమశిక్షణ సంఘం సిఫార్సుల దృష్ట్యాను, సర్వోదయ కార్యకర్తల కృషిదృష్ట్యాను నేను ఈ కేసులను సానుభూతితో పరిశీలించాను. విశ్వవిద్యాలయంయొక్కయు, విద్యార్థులయొక్కయు శ్రేయస్సుదృష్ట్యానే నేను ఈ నిర్ణయాలు తీసుకున్నాను. సాధ్యమైనంత త్వరలో విశ్వవిద్యాలయం తిరిగితెరువగలమని భావిస్తున్నాను. విద్యార్థుల యజమానులు, వారి శ్రేయస్సుదృష్ట్యాను విశ్వవిద్యాలయ శ్రేయస్సుదృష్ట్యా విశ్వవిద్యాలయం అధికారులతో సహకరించగలరని ఆశిస్తున్నాను.'

కార్మిక నాయకుడు శ్రీ జి. సంజీవరెడ్డి విడుదల

కాగజ్‌నగర్‌లో మాత్రం ప్రవేశించరాదని నిషేధం

హైదరాబాద్, జనవరి 15:—

భారతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సిర్పూర్ కాగితంమిల్లు కార్మికుడూ అయిన జి. సంజీవరెడ్డిని ఆదిలాబాదు సెషన్సుజడ్జి వరంగల్ జైలునుంచి విడుదల చేశారు. అయితే అతడు కాగజ్‌నగర్‌ను సమీపించరాదనీ, హైదరాబాద్ నగర అవధులలోనే వుండాలనీ షరతు విధించారు.

సిర్పూర్ ఫ్యాక్టరీ కార్యదర్శి శ్రీ సింఘ్వీ ఇంటి వద్ద సంజీవరెడ్డి, 22గురు యితరులు దొమ్మీ జరిపినకారణంగా పోలీసులు వారిని అరెస్టుచేసిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ సంజీవరెడ్డికి పండితపంత్ అభినందన

హోంమంత్రిచే శ్రీమతి గాంధీ కృషి ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 14:—

భారతజాతికి కాంగ్రెసుసంస్థ ఈనాటి కష్టదశలో సారథ్యం వహించవలసిఉన్న తరుణాన యువకోత్సాహ సంరంభాలతో పాటు కాంగ్రెసు లక్ష్యాలపట్ల గాఢమైన శక్తి ప్రతిపత్తులు కలిగిన వ్యక్తి అధ్యక్షుడుగా కావడం చాల సంతోషించదగ్గ విషయం,— అంటూ భారత దేశీయ వ్యవహారాల మంత్రి పండితపంత్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారికి నేడొక తంతి పంపారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి స్వీకారం చేస్తున్నందుకు శ్రీ సంజీవరెడ్డిని అభినందిస్తూ ఆయన "మహత్తరమైన బాధ్యతను మీమీద ఈ మహాసంస్థ నేడు మోపింది. దీన్నినిర్వర్తించగల శక్తిసామర్థ్యాలు మీకు కలవనటంలో నా కెట్టి సందేహమూ లేదు." అని ఉదాటించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"దేశచరిత్రలోని ఈ క్లిష్ట సమయంలో ప్రజలకు మార్గం నిర్దేశిస్తూ, జాతి తన ఉత్పాదనశక్తికి దోహదం కల్పించి, తద్వారా జాతీయ లక్ష్యాలనుసాధించవలసిన బాధ్యత కాంగ్రెసు మహాసంస్థకుఎంతైనా ఉన్నది. సభకు నేను రాలేకపోయినందుకు చాలా విచారిస్తున్నాను. నా మనస్సు మాత్రం మిమ్మల్నే అనుసరించాలంటోంది. మీ సారథ్యఫలితంగా ఉత్తేజంపొంది, సాధించవలసిన మహత్కార్యాలు సాధింపగలుగుతుంగాక అని కోరుతున్నాను."

శ్రీమతి ఇందిరాగాంధీకి మరొక తంతిపంపుతు శ్రీ పంత్ ఇంతకుపూర్వం ఒకవిధమైన ప్రత్యేకతతో కాంగ్రెస్ అధ్యక్షపదవిని నిర్వహించిన ఆమె సేవానిరతిని కొనియాడారు.

తంతిలో యిలా ఉంది.

ఈ ఉన్నతపదవి నిర్వహణలో ప్రత్యేకతతో కూడిన విజయంతోసాధించిన మిమ్మల్ని నేను ప్రేమపూర్వకంగా అభినందిస్తున్నాను. కాంగ్రెస్‌కు శక్తిశ్రద్ధలతో కూడిన నిస్వార్థసేవచేయుటలో విశ్రాంతమూ అలక్ష్యం చూపక అవిరళకృషి చేశారుమీరు. ధైర్యంతోనూ, విజ్ఞతతోను సంస్థను ఈక్లిష్టదశలోనడిపించటానికిమీరుతోడ్పడం కలిగించారు. ఇప్పుడు మీ ఆరోగ్యం మీరు చక్కచేసుకోవలసిన అవసరం ఉంటుంది. ఆరోగ్యం కుదిర్చి, భవిష్యత్తులో ఇంకా మహత్తరమైన సేవ చేయాలని కోరుతున్నాను.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను		తపాల్ ద్వారా
	రూ. న్యా.	రూ. న్యా.
ఒక నెలకు	2 40	2 65
3 నెలకు	7 00	7 90
6 నెలకు	14 00	15·50
సంవత్సరానికి	28 00	31 00



ఇండియాలో పేరొందిన

ఫ్లోర్ మిల్లుల

WHEATBRAN

గోధుమపొట్టు మావద్ద దొరకును.

SOBHAGYACHAND & CO.
369, Duncan Road, Bombay-4.
Tel. H.O. 71819. Resi. 71819
Branch 71387, & 73931.
Gram: 'LALGHODA', Bombay-4.

డాక్టరుగా వుండండి!

ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.

INDIAN HOMEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

వేలం నోటీసు

నంద్యాల డివిజన్ ఫారెస్టు ఆఫీసరు గారిచే 20—1—60 తేది ఉదయం 9 గంటలకు, కర్నూలు జిల్లా ఆత్మకూరులో, సుమారు, 10,000 ఘ. అ. వల్లపుల్లే, గుకు, పల్లపుల్లి, యేగి వన్నెరా కలప, 150 అ. మొదలుకొని 800 అ. వరకూ లాట్లుగా వేలం వేయబడును. ఇందుకు ధరావత్తు లాటుకు 300 రూపాయలు మాత్రం. తక్కిన వివరములకు ఆత్మకూరు గవర్నమెంటు టింబరు డిపో రేంజరుగారి నుండి తెలుసుకొనవచ్చును.

ఇ. చిన్నస్వామి,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, నంద్యాల డివిజన్.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

చిత్తూరు జిల్లా, పుంగనూరు తాలూకా, పెద్ద చిన్నదేవర కుప్పము జోడి గ్రామాల విస్తీర్ణము తరిఖుష్కి చేరి సుమారు 300 ఎకరాలు, తరిభూమి 61½ పుట్లకు మంచి పూటగలది. భూములు చాల సారవంతమైనవి. అందులో 3 రాతి కట్టడము బావులు పూటగలవి కలవు. వీటిని మొత్తము అమ్మగలను. కొనువారు క్రింది అడ్రెసుకు ఉత్తరముల మూలకముగాగాని స్వయముగాని మాట్లాడి కొనవచ్చును. సయ్యద్ హుస్సేన్, పెద్ద దేవలకుప్పం, పెద్ద ఉప్పరపల్లె, పుంగనూరు తాలూకా, చిత్తూరు జిల్లా, ఆం. ప్రదేశ్.

ఒంగోలుకు నీటి సప్లయి

తాత్కాలిక ఏర్పాట్లకు కౌన్సిల్ నిర్ణయం

ఒంగోలు, జనవరి 14:— పురపాలకసంఘ అత్యవసర సమావేశం చైర్మన్ శ్రీ వరదా నారాయణరావు అధ్యక్షతన నిన్న సాయంకాలం జరిగింది.

రైల్వేస్టేషనునుండి పట్టణంలోకి పైపులైను నిర్మించుటకు ఖర్చులను మంజూరు చేయవలసిందిగా కోరుతూ ప్రభుత్వం పంపిన ఉత్తర్వును కృతజ్ఞతతో చేశారు.

రైల్వేస్టేషన్ భావినుండి పైపులైను నిర్మించుటకు నీరుసరఫరా చేయుటకు అవసరమైన డబ్బు, ప్రజారోగ్యశాఖ ఇంజనీరింగు శాఖవద్ద ధరావతు కట్టినవారికి ఆ పని అప్పగించుటకు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

సభ్యులు మాట్లాడుతూ, తీవ్రంగావున్న పరిస్థితి విషమించుతున్నందున ప్రభుత్వం ఆలోచించక వెనువెంటనే తగుచర్యలు గైకొనాలి ప్రభుత్వం తలపెట్టిన గుండ్లకమ్మ నీటిపన్నులు పథకంలో పైపులైన్ క్రింద తాత్కాలికపు ఏర్పాట్లుగా గుండ్లకమ్మనీటిని సప్లయిచేయా లన్నారు.

ఒంగోలు వర్తకుల సంఘ సమావేశం

ఒంగోలు, జనవరి 14:— ఒంగోలు మర్చెంట్సు అసోసియేషన్ సమావేశం శ్రీ మద్ది వరదరాజులుగారి అధ్యక్షతను నిన్న జరిగింది. పట్టణ ప్రజలు నీటికొరతకు యిబ్బంది పడుతున్నందున శాశ్వత నీరు సరఫరాకు మునిసిపాలిటీ పిటిషనును ప్రభుత్వం పెద్దలకు రాయబారులతో శ్రీ కొంటేటి (శివరామకృష్ణా)రావుగారి అను మంత్రి (పట్టాభిరామ) సంఘం ...

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్య బహుళ విదియ

1960 జనవరి 16 శనివారం

బహుళ విదియ ఉదయం 7—9 గం. వరకు
శ్రేష సాయంత్రం 3—36 గం. వరకు
వర్జ్యం తె. 4—5 ని. రా. 8—45 గం. వరకు

ఆంధ్రప్రభ

ఇతోధిక దీక్ష

దేశాభ్యుదయ సాధనకై ఇకముందు జరగవలసిన కార్యక్రమం విద్దేశిస్తూ బెంగుళూరు కాంగ్రెసు విషయనిర్ణయ సభ తయారుచేసిన ముసాయిదా తీర్మానం ఇతోధిక దీక్షకై కాంగ్రెసు పునశ్చరణ చేసుకో వలసినమహాసంకల్పంలాగాధ్వని స్తోందనడానికి సందేహంలేదు.

సంకల్పాలకేం, ఏ శే టా ఇలాంటి సంకల్పాలు కాంగ్రెసు చేస్తూనే ఉంది, ఇందులో విశేషం ఏముంది, ఇవి సక్రమంగా అమలుజరిపినప్పుడుగదా సంతోషించవలసింది, అనేవారుండవచ్చు.

కాని, విస్పష్టమైన చింతనా, వినూత్నమైన ఉత్సాహం ఈనాటి సంకల్పంలో తొణికిసలాడుతూ ఉండడం మనం గమనించకుండా ఉండలేం. శ్రీ రాజగోపాలాచార్యులుగారి స్వతంత్రపార్టీ ఇటీవల కాంగ్రెసు కిచ్చిన కుదుపే ఈ చింతనకూ, ఈ ఉత్సాహానికీ కారణమయిందని మా విశ్వాసం. శ్రీ రాజాజీ ఈరీత్యా కాంగ్రెసుకు పరోక్షంగా మంచి ఉపకారమే చేశారు.

రాజాజీ విమర్శలకు నెహ్రూ ప్రధాని ఎప్పటికప్పుడు సమాధానాలు చెపుతూనే ఉన్నమాట నిజం. కాని, ఆ సమాధానాల్లో స్థాయికంటె చికాకు ఎక్కువగా ప్రకటితం అవుతూండడం వల్ల, రాజాజీకి తగిన సమాధానం ఇంకా లభించలేదని తలపోసే వారు దేశంలో చాలామంది ఉంటవచ్చు. నెహ్రూ ప్రభృతుల పునశ్చింతనకు ఇప్పుడొక విధంగా స్థాయి కుదిరింది. ప్రజానీకాన్ని కూడగట్టుకొంటూ కాంగ్రెసు తనదారిని మరింత హుటాహుటిగా పురోగమించవచ్చుననే ధైర్యం నేటితీర్మానం కలిగిస్తూ ఉన్నది.

ఉత్తరసరిహద్దులో చీనాతో మనకువచ్చిన ఘర్షణ కూడా కాంగ్రెసు పెద్దల చింతనా పటిమను మరింత తీక్ష్ణం చేసింది. ఈ సమస్యను శాంతిమార్గాన పరిష్కరించుకోవాలనే మనమెంతగా కోరుతున్నా, కీడెంచి మేలెంచాలి గనుక, త్వరితంగా దేశరక్షణ సన్నాహాలను వృద్ధి పొందించుకోవలసిన అవసరం కూడ వేరొకప్రక్క మనలను వెన్నాడు తున్నది. దేశంలో మౌలికమైన బృహత్పరిశ్రమలు వేగంగా వృద్ధిపొంది, సర్వతో ముఖమైన వ్యావసాయిక, పారిశ్రామికాభివృద్ధికి దోహదం కల్పిస్తే తప్ప, రక్షణ సన్నాహాలకు దార్ఢ్యంచేకూరే అవకాశం లేదు. రక్షణసన్నాహాలు బలహీనం కావడం ఆత్మహానికరమే కదా?

ఈ ప్రత్యేక పరిస్థితి కర్తవ్యమేమిటో తేల్చివేసింది. తృతీయ పంచవర్ష ప్రణాళికను పెద్దఎత్తున అంచనా వెయ్యడం సముచితమో కాదా యన్న సంశయాలు కిదివరలో కొంత ఆస్కారముండేది. ఇప్పుడలా సంశయించడానికి వీలులేదు. ఎలాగైనా శ్రమపడి, భారీయెత్తుననే ప్రణాళికను కొనసాగించి, మనదేశరక్షకు సర్వవిధాలా ఉపకరించ గల ఆర్థికసౌష్ఠవం సాధించి తీరవలసినదే.

ఇంతవరకు ఇతోధికదీక్ష అవసరం. వెనుక అవలంబించిన విధానాల్లో లోపమేమీ లేదు. అవి సరియైన రీతిగా అమలు జరపలేకపోతూ ఉండడమే పెద్ద లోపం. దీనిని పట్టుదలతో నిర్మూలించి వెయ్యాలని కాంగ్రెసు తీర్మానం హెచ్చరిస్తోంది. ప్రణాళిక లక్ష్యాలు సాధించలేకపోవడమనేది పనికిరా దన్నారు. పరిపాలనశాఖల నిర్వహణలో అలస్యాలకు తావులేకుండేటట్లు నిబంధనలను తగురీతిగా సవరించా లన్నారు. అన్ని అంతస్థుల్లోనూ ఉద్యోగులకు బాధ్యతలు కల్పించి, వారు సాధించిన పనులనుబట్టి వారి సమర్థతలు నిర్ణయిస్తూ, తద్వారా ఆర్థికవిప్లవ సాధనకు వారిని మంచి ఉపకరణాలుగా మార్చివేయా లన్నారు.

స్వయంపోషకమై స్వయంవృద్ధిచెంద గల ఆర్థిక వ్యవస్థా నిర్మాణం లక్ష్యంగా నిరూపించబడింది. ఉన్నవసతులు పూర్తిగా వినియోగానికితెచ్చే ప్రయత్నాలు జరగాలన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ప్రోత్సహించడంతోపాటు, పశుసంపద్వృద్ధికి గూడ తగిన కృషి జరగకపోతే, రైతుజనం బాగుపడనేరదన్నారు. ఈ సన్నివేశంలోనే సేవాసహకార సంఘాల స్థాపనావశ్యకత యేర్పడుతోంది. సహకార వ్యవసాయం కూడ ఈ లక్ష్యంతో ప్రతిపాదించినదే. అయితే, సహకారం పూర్తిగా ఐచ్ఛికంగానే ఉండాలి. పంచాయితీ రాజ్యస్థాపన ద్వారా గ్రామీణార్థిక వ్యవస్థను వికేంద్రీకరించి గ్రామ, కుటీర పరిశ్రమాభివృద్ధిద్వారా జనానీకానికి జీవనోపాధులు విశేషంగాకల్పించాలని తీర్మానం ఉద్ఘాటిస్తోంది. అన్నిరంగాల్లోనూ ఉత్పత్తి అధికతరంగా జరగాలి గనుక, సమ్మెలూ, మూసివేతలూ జరగరాదని అర్థించారు.

ఈ కార్యక్రమం సాధించడంలో కాంగ్రెసు నంస్థకుగల ప్రత్యేక బాధ్యత నొక్కి వక్కాణించబడింది. సేవా సహకార సంఘాలూ, గ్రామ పంచాయితీలూ స్థాపించడంతో పాటుగా, ప్రతి కాంగ్రెసు కార్యకర్తా దేశాభివృద్ధికి సంబంధించిన ఏదో ఒక కార్యక్రమంలో విధాయకంగా పాల్గొంటూ ఉండా లన్నారు. విశుద్ధమైన దీక్షతో వారీపనికి పూనుకోవడమనేదే జరగాలిగాని, ఆశించిన ఫలితాలెందుకు సిద్ధించవు?

సువర్ణఘట్టం

కొలది నెలలక్రిందట స్వరాష్ట్రానికి తరలివచ్చి ఆంధ్రప్రదేశ్ లో రెండవ ముఖ్యనగరమైన విజయవాడలో నెలకొన్నప్పుడే "ఆంధ్రపత్రిక" చరిత్రలో నూతన పరిచ్ఛేదం ప్రారంభమైంది. రాష్ట్ర దక్షిణ సరిహద్దుల లోని ప్రధాన పట్టణమైన చిత్తూరునుంచికూడా ఒకేసారి వెలువడటంతో "పత్రిక" జీవితంలో మరొక సువర్ణఘట్టం యిప్పుడు ఆరంభమౌతున్నది.

విజయవాడనుంచి వెలువడే "పత్రిక" ద్వారా తెలుగువారిలో ఇప్పుడు మనకున్న 60,000 మంది పాఠకులకు మాత్రమే మా సేవాసక్తి పరిమితం చేసుకోదలచి కోవడం మా అభిమతం కాదు. ఆంధ్రావని నాలుగు చెరగులకూ, రాష్ట్రేతర ప్రాంతాలకు సైతం వ్యాపించి, ముక్కోటి ఆంధ్రుల కరకమలాలను అహరహం అలంకరించడమే "ఆంధ్రపత్రిక" స్థిర సంకల్పం. అట్టి సంకల్ప సాధనలో ద్వితీయ ఘట్టం చిత్తూరులో నేడు "ఆంధ్రపత్రిక" సంస్థాపనం.

పౌరాణిక, చారిత్రక యుగాలలో చిత్తూరు ప్రఖ్యాతి సువిదితం. పలువురు ఆంధ్రమహాపురుషులకు జన్మస్థానమైన హేతువుచే ఇటీవలి కాలంలో కూడా చిత్తూరు కీర్తి మిన్నుముట్టినది. రాజనీతికోవిదుడు పానుగంటి రామరాయణింగారు, విశ్వవిఖ్యాతి గల తత్త్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణయ్య, ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రధాన నిర్మాత డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి, సమష్టి మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రజారంజకులైన శ్రీ బొల్లిని మునుస్వామి నాయుడు, లోక్ సభ "స్పీకరు"గా జగమెరిగిన ప్రముఖుడు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారు ప్రభృతులకు పుట్టినిల్లయిన చిత్తూరు మండల ప్రశస్తినిగురించి సవిస్తరంగా చెప్పనక్కరలేదు.

పైన పేర్కొన్న అంశాలన్నిటినీ మించి "ఏడుకొండలవాడు"గా ఆంధ్రప్రజానీకమంతటిచే అనుదినం పూజలనందుకొనే శ్రీ తిరుపతి వేంకటేశ్వరునికి కూతవేటుదూరంలో ఉండటం చేతగూడా సంస్కృతికేంద్రంగా చిత్తూరు ఖ్యాతి ఇనుమడించింది.

అట్టి చిత్తూరుమండలంలో —ఒక్క చిత్తూరులోనే అనడమెందుకు?— సువిశాలమైన రాయలసీమ ప్రాంతం మొత్తంలో ఒక్క తెలుగు దినపత్రిక అయినా లేని లోటును చిత్తూరునుంచి వెలువడే "ఆంధ్రపత్రిక" తీర్చ గలదని మా విశ్వాసం.

ఆంధ్రసాహిత్య కళారహస్య సంవేది, కీర్తికాయుడు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి సాహిత్య సౌరభం నలుగడల నలముకొన్న "పద్మపత్రిక" భవనంనుంచి "ఆంధ్రపత్రిక" వెలువడటం మరొక ఎన్నదగిన విశేషం.

ఇండియా - భూటాన్ రోడ్డు నిర్మాణం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ పర్యవేక్షణ క్రింద పని ప్రారంభం

కలకత్తా, జనవరి 14:— భారతదేశాన్ని, హిమాలయాల పర్వత ప్రాంతంలోని భూటాన్ లో కలిపే జైంటియా—అక్సదార్, గెయిస్ గోలా రోడ్డు నిర్మాణానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ అధ్వర్యాన జరుగుతున్నది. దీని పొడవు 30 మైళ్లు.

ఈ రోడ్డు నిర్మాణానికి 87 లక్షలరూపాయలుఖర్చవుతుందనిఅంచనా. అందులో 52 లక్షలు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భరిస్తుంది. దీని నిర్మాణం పూర్తికావడానికి మూడుసంవత్సరాలు పడుతుందని అంచనా. సరిహద్దులలో చివరికున్న జాల్ పైగురినుండి భూటాన్ లోని వనాకావరకు ఈరోడ్డు వేస్తారు. భూటాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వ సహకారంతో పారోకు నిర్మించుకోవాలని ఆలోచిస్తుంది.

ఢిల్లీలో ఉద్యోగులకు గృహనిర్మాణపథకం

ఆరువేలపైన ఆదాయంకలవారికి అవకాశాలు

న్యూఢిల్లీ, జనవరి 14:— భారత ప్రభుత్వం ఢిల్లీ పాలకవర్గానికి ఈ ఆర్థికసంవత్సరానికిగాను ముప్పయి లక్షల రూపాయలు, గృహనిర్మాణపథకంక్రింద సంవత్సరానికి ఆరువేలనుండిపంద్రెండువేలు ఆదాయంగల ఉద్యోగులకు అప్పులు యిచ్చేనిమిత్తం మంజూరు చేసింది.

అప్పుగాయిచ్చిన మొత్తంపైన అయిదున్నరశాతం వడ్డీ తీసుకుంటారు. అసలు ఫాయిదాలతో సహా మొత్తాన్ని యిరవై ఆయిదు సాలీనా వాయిదాల పద్ధతిని చెల్లించవలసివుంటుందని ఒక అధికారపత్రికాప్రకటనలో వివరించబడింది.

మధ్యతరపు ఆదాయంకలవారికై కేంద్ర ప్రభుత్వ గృహనిర్మాణమంత్రిత్వశాఖ రూపొందించిన పథకానికి లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషను ఈ పథకం అమలుజరిపేటందుకు ఆర్థిక సహాయం చేస్తుంది. కేంద్రపాలిత రాష్ట్రాలకు ఈ పథకం వర్తించదు. భారతప్రభుత్వం ఢిల్లీకి సంబంధించినంతవరకు ఆర్థికసహాయాన్నియిచ్చింది.

ఉత్తమ లక్ష్యాల....

(1 వ పేజీ తరువాయి)

భారతదేశం అనుసరిస్తున్న తటస్థ విధానం సమంజసమైనదని రష్యా, అమెరికాలు ఇటీవల తీసికొన్న దృక్పథం రుజువు చేసినదని కూడ ఆయన అన్నారు.

గోవాకుకూడ పలస రాజ్యాధిపత్యంనుంచి స్వాతంత్ర్యం చేకూరవలసిన అవసరం గురించి ప్రస్తావించి అక్కడి జాతీయ శక్తులు క్రమంగా విజయం పొందుతున్నాయని శ్రీ చవన్ అన్నారు. భారతదేశంలోని కొన్ని భాగాలు పలస రాజ్యాధిపత్యానికి లోబడి ఉండటం భారతదేశానికి ఏమాత్రం సమ్మతం కాదని, ప్రపంచంలో పురోగమిస్తున్న జాతీయ వాదశక్తులు తమ తమ ప్రయత్నాలలో విజయం పొందగలవని తాము నిస్సందేహంగా భావిస్తున్నామనీ ఆయన అన్నారు.

ఇటీవల ప్రపంచంలో ఏర్పడిన పరిస్థితులనన్నింటిని ఈ తీర్మానం వివరిస్తున్నదని ఆయన చెప్పారు. అంతర్జాతీయ వ్యవహారాలలో, ఆఫ్రికా, యూరప్, అమెరికాలలో వస్తున్న పరిణామాలను ఈ తీర్మానం గుర్తిస్తున్నదనీ, పెద్ద దేశాలైన రష్యా, అమెరికాలు నిర్మాణాత్మక దృక్పథాన్ని అనుసరించటం సంతోషదాయకమనీ ఆయన అన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలకు వ్యతిరేకంగా భారతదేశం తీసికొన్న దృక్పథాన్ని ప్రస్తావించి, దీనికి మనం గర్వపడవచ్చుననీ, కాంగ్రెసు ప్రచారం మూలంగానే ప్రపంచ దేశాలు అణ్వస్త్ర పాటవ పరీక్షలు విరమించాయని చెప్పగల అవకాశం లేకపోయినా కాంగ్రెసు అనుసరిస్తున్న విధానం సరైనదని రుజువైనదని ఆయన చెప్పారు.

రష్యా, అమెరికాలు అణ్వస్త్ర పాటవ పరీక్షలను విరమించి నిర్మాణాత్మక దృక్పథాన్ని అవలంబించటంచేత ప్రపంచ ఉద్రిక్తత కొంత సడలినదనీ, వచ్చినప్పుడు యుద్ధవాతావరణం చిచ్చినప్పుడు నపుతున్నదనీ, ఇది సంతోషకరమైన విషయమని శ్రీ చవన్ అన్నారు. ప్రపంచంలో ఈ నూతన వాతావరణాన్ని సృష్టించిన దేశాలను ఈ తీర్మానంలో కాంగ్రెసు అభినందిస్తున్నది.

ఆఫ్రికాలోని పరిణామాలను ఈ తీర్మానం గుర్తిస్తున్నదని, ఆఫ్రికాలో ఒకదానివెంట ఒకటి అనేక దేశాలు స్వపరిపాలన పొందుతున్నాయనీ, భారతదేశం ప్రారంభించిన జాతీయోద్యమం ఫలితం ఆ దేశాలకు ప్రాక్ విజయం పొందుతుండటం చాల సంతోషంగా ఉన్నదనీ ఆయన అన్నారు.

శాస్త్రీయ పరిశోధనలకు అభివృద్ధికిగల ప్రాధాన్యాన్ని ఈ తీర్మానం నొక్కివక్కాణిస్తున్నదనీ, గత పదేండ్లలోను జరిగిన శాస్త్రీయ జ్ఞానాభివృద్ధి ఒకవిధంగా ప్రవచ్ఛన్నయుద్ధ వాతావరణానికి కారణమైనదనీ, అయితే ఆ శాస్త్రీయ జ్ఞానాభివృద్ధి ఈ సమస్యకు పరిష్కార మార్గం కూడ సూచించినదనీ, శాస్త్రీయజ్ఞానం విధ్వంస విలువేదని ఇటీవలి సంఘటనలు రుజువు పరచినవనీ, వీటి అన్నింటిని గుర్తించి అణ్వాయుధ పాటవ పరీక్షలను విరమించాలనీ ఆయన అన్నారు.

శిఖరాగ్ర సమావేశం సాధించవలసిన ముఖ్య విషయం నిరాయుధీకరణ అనీ, శాంతినిగురించి ఉపన్యాసాలిస్తూనే మరొకవంక ఆయుధోత్పత్తికి తలపడితే శాంతిసాధ్యంకాదనీ, ఆయుధోత్పత్తివలన పరస్పర భయాందోళనలు తప్పలేదంగా అనుమానాలు, ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణం తప్పవనీ శ్రీ చవన్ చెప్పారు. ఈ విషయమే తీర్మానంలో నొక్కిచెప్పబడినదని ఆయన వివరించారు.

సర్వులతోనూ స్నేహంగా ఉండాలన్న విధానం కారణంగా భారతదేశానికి నిజమైన మిత్రదేశమే లేకుండా పోయిందని విమర్శించేవారిని గురించి ఆయన ప్రస్తావించారు. భారతదేశపు నిజమైన బలం దేశ నైతికశక్తి మీద, ఆర్థిక సౌష్ఠవంమీద మాత్రమే ఆధారపడి ఉంటుందనీ, అప్పుడే ఒక దేశం బలవత్తరం కాగలదనీ, అది లేనప్పుడు ఏ దేశానికి మిత్రులుండరనీ, అందుచేత భారతదేశమూ, భారత ప్రజలూ పరులపైకాక తమపైనే ఆధారపడి ఉండాలని శ్రీ చవన్ చెప్పారు.

తమ ఆశయం శాంతి అనీ, విదేశ విధానం, ఇతర దేశాలతోటి సంబంధాలు సర్వం దీనిపైనే ఆధారపడి రూపొందించబడ్డాయనీ ఆయన చెప్పారు. మనం సక్రమంగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రపంచంలో ఎవరిని చూచిగాని భయపడవలసిన అవసరం లేదనీ, ఆర్థిక సౌష్ఠవం, ఐకమత్యం, ఆత్మవిశ్వాసం మాత్రమే మనకు సహాయపడగలవనీ శ్రీ చవన్ వివరించారు.

జాతివివక్షణ విధానాలను ఈ తీర్మానం ఖండిస్తున్నదనీ, ఆఫ్రికాలోని కొన్ని భాగాలలో జాతివివక్షత ఇంకా కొనసాగుతుండటం విచారకరమనీ, ఇతర దేశాలలోకూడ జాతివివక్షణ కొద్దిగానో, గొప్పగానో ఉన్నా ఆఫ్రికాలో ప్రభుత్వమే ఆ విధానాన్ని అనుసరిస్తున్నదనీ, అమెరికాలో జాతివివక్షతను అంతమొందించటానికి ప్రభుత్వం సకల చర్యలు తీసికొన్నదని ఆయన చెప్పారు. ఆఫ్రికాలో ఈ వివక్షణను అంతమొందించాలనీ, ఈ విధానానికి తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నామనీ శ్రీ చవన్ ...

ప్రపంచ శాంతిస్థాపనకు సోవియట్ ప్రజల కృషి

రష్యా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోర్కిన్ వివరణ

బొంబాయి, జనవరి 14:— రష్యా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎఫ్. గోర్కిన్ "ప్రపంచ వ్యవహారాలు పరస్పర సమాలోచనలద్వారా సౌహార్దంతో సాధించుకోగలంకానీ, సైనికశక్తులద్వారాగానీ, రాజకీయ వ్యత్యుల ద్వారాగానీ సాధించలేం" అని అన్నారు.

శ్రీ గోర్కిన్ ఆ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ, సోవియట్ దేశం ప్రపంచశాంతికోసం, ప్రపంచ దేశాలన్నింటి స్నేహంకోసం కృషిచేస్తోం దన్నారు. సోవియట్ రష్యాలోని న్యాయవిధానాన్ని గురించి ప్రస్తావిస్తూ న్యాయం సామాన్యంగా, నిరాడంబరంగా వుండి, సామాన్యప్రజల సమస్యలను, ఆర్థిక రాజకీయ సాంస్కృతిక సమస్యలను పరిష్కరించేదిగా వుండాలని మా ఆశయం అన్నారు.

రష్యానుండి భారతదేశ పర్యటనకై వచ్చిన ఏడుగురు న్యాయవాదుల బృందానికి శ్రీ గోర్కిన్ నాయకుడు. ఈ బృందం యిప్పటికి ఢిల్లీ, చండీఘర్, ఆగ్రా, హైదరాబాద్, మద్రాసు చూచారు. రేపు ఔరంగాబాద్ వెళ్ళి తర్వాత ఢిల్లీ చేరుకుంటారు.

తర్వాత యీ బృందం బొంబాయి హైకోర్టు దర్శించింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ హెచ్. కె. చైనాని, యితర న్యాయమూర్తులు వీరికి స్వాగత మిచ్చారు.

నేపాలు రాజదంపతుల జపాన్ యాత్ర

ఖాట్మండూ, జనవరి 14:— నేపాలు రాజు మ. మహేంద్ర, జపానురాజు ఆహ్వానంపై రేపు ఏప్రియల్ నెలలో రాణితో సహా జపాను దర్శించనున్నారు. ఏనిమిది, పది రోజులపాటు జపానులో రాజదంపతులు అతిథులుగా వుంటారు అని తెలుస్తూంది. జపానువెళుతూ హాంకాంగ్లు తిరిగి అమెరికాకూడా వస్తారు. ఈ పర్యటన ఏప్రిల్ 27 వ ప్రారంభం కాగలదు. తిరిగివచ్చేటప్పుడు నేపాలు రాజదంపతులు యూరోపుమీదుగా వస్తారు.

నేపాలు ప్రధానమంత్రి శ్రీ కోయిరాలా వైనానుండి తిరిగివస్తూ జపానులో ఆగుతారు. శ్రీ కోయిరాలా ముందు భారతదేశాన్ని దర్శించి, తర్వాత జపాను ఫిబ్రవరిచివరకు చైనా వెళతారు.

సిమ్లా, జనవరి 14:— కొద్దిసిరామంలో సిమ్లా అంతటా తిరిగి మంచువాన కురిసింది. మధ్యాహ్నం ఒంటిగంటకు మూడు అంగుళాలయెత్తున మంచు పేరుకున్నది. దీనికితోడు తుఫాను గాడ్పులు వీస్తున్నాయి. ఎత్తు ప్రదేశాలలోనున్న యిండ్లకు మూడు నిముషాల పాటు మంచుతుఫాను ప్రమాదం యేర్పడింది.

ఈ ఉదయం సిమ్లాలో 29.7 డిగ్రీల ఉష్ణోగ్రత వున్నది. హిమాచల ప్రదేశ్ నుండి వచ్చిన వార్తలనుబట్టి గత మూడురోజులుగా ... మంచు ...

పశ్చిమ జర్మనీలో యూదు విద్వేషం

అంతరంగిక శాఖచే వివరాల వెల్లడి

బెర్లిన్, జనవరి 14:— పశ్చిమజర్మనీ అంతరంగిక మంత్రిత్వశాఖకార్యదర్శి హెర్ రిటర్ వాన్ లెక్స్ పశ్చిమజర్మనీ దిగువసభలో నిన్న మాట్లాడుతూ పశ్చిమజర్మనీలో ఇటీవలి వారాలలో మొత్తం రెండువందల యూదు విద్వేష చర్యలు జరిగాయని తెలియజేశారు.

వీటిలో 136 సంఘటనల పరిశీలన జరిగిందని వీటిలో 23 కేవలం యూదువిద్వేష ప్రచారం "యూదులారా బయటకు నడవండి" "యూదు వ్యక్తి వెధవలు" వంటి నినాదాలు వ్రాయడంవంటి చర్యలని, 46 సందర్భాలలో యూదు విద్వేష నినాదాలు, స్వస్తిక చిహ్నాలు వ్రాతకూడా జరిగింది. 67 సందర్భాలలో స్వస్తికలు, నాజీచిహ్నాలు మాత్రమే చిత్రించడం జరిగింది.

ఈ సంఘటన సందర్భాన 23 మంది అరెస్టు జరిగింది. వీరిలో ముగ్గురు రీచ్ పార్టీ సభ్యులు. ఒకరు సాయుధబల సభ్యుడు. తీవ్ర మితవాదపక్షమైన రీచ్ పార్టీని నిషేధించే చర్యలు తీసుకోవలసి వుందని ప్రభుత్వం భావిస్తుందని ఆయన తెలియజేశారు.

శ్రీ పంజాబ్ రావ్ దేశ్ ముఖ్

కోయంబత్తూరు, జనవరి 14: కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబ్ రావు దేశ్ ముఖ్ త్రివేండ్రం నుంచి విమానంలో ఇక్కడకు నేటి మధ్యాహ్నం వచ్చారు.

భారత కేంద్ర అరికానట్ కమిటీ 11 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేసిన అనంతరం శ్రీ పంజాబ్ రావు దేశ్ ముఖ్ రేపు మధ్యాహ్నం బెంగుళూరు వెళ్తారు.

అమృతసర్ లో చలిగాలి

అమృతసర్, జనవరి 14:— ఈ పరిసర ప్రాంతాలన్నిటా చలిగాలి చాలా తీవ్రంగా వున్నది. సామాన్యవర్షం యింకా కురుస్తూనే వున్నది. ఇంకా వర్షం హెచ్చుగలవాయులు ఆనుమిస్తున్నాయి.

రేవల్లె, జనవరి 14:— దేశాయి ఆర్థికమంత్రి శ్రీ ...

కాంగ్రెసు ఆర్థికవిధాన తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

మలమీద కేంద్రీకరించడం అవసరమని అన్నారు.

తృతీయ ప్రణాళిక సాధించ ఉద్దేశించిన లక్ష్యాలు సాధించడానికి సాధ్యపడదన్న విమర్శను ప్రస్తావిస్తూ, లక్ష్యాలు ఎప్పుడూ సాధ్యమైనంత ఎక్కువగానే ఉండాలని, అప్పుడు లక్ష్యసిద్ధికి తీవ్ర ప్రయత్నాలు చేయటమనేది సంభవిస్తుందని అన్నారు. ద్వితీయ ప్రణాళిక అనుభవాన్ని గుర్తుకు తెస్తూ, అవిరళ కృషి ఫలితంగా మనం ఆశించిన లక్ష్యాలు అందుకోగలుగుతుం జరుగుతోందన్నారు. ఏవో తక్కువ లక్ష్యాలను నిర్ణయించుకోటం వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని, ప్రణాళిక ఉద్దేశించిన లక్ష్యాలేమాదనే విదేశ సహాయమనేది కూడా ఆధారపడి ఉంటుందని సభ్యులకు గుర్తు చేశారు.

నాగపూరు తీర్మానం నిర్దేశించిన కార్యక్రమంలో ఎట్టి సవరింపులేదనీ, ఆ తీర్మానానికి నీళ్లు వోడడమనే ప్రసక్తి లేనేలేదని పేర్కొన్నారు. కొన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అపార్థం చేసుకున్నట్లు, లేదా ఖావిస్తున్నట్లుగా ఉమ్మడి సహకార సంఘాలలో నిర్బంధంగా చేరాలని నాగపూరు తీర్మానం ఎప్పుడూ చెప్పలేదని స్పష్టీకరించారు. వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు ఉమ్మడి సహకార సంఘాలు ఉత్తమోత్తమమైన పద్ధతి అన్న విషయం విస్పష్టమైన సంగతి అని మాత్రం గుర్తించాలన్నారు.

ప్రధాన తీర్మానానికి సూచించిన సవరణలను ఉపసంహరించుకోవాలని సభ్యులను కోరుతూ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించటంతో పని పూర్తికాదనీ, తీర్మానాన్ని అమలు పరచటానికి వెంటనే చర్య తీసుకోవటం అవసరమన్నారు.

ముసాయిదా తీర్మానంలో ఉక్కు, విద్యుచ్ఛక్తిలతోపాటు నూనె, కెమికల్ పరిశ్రమలను కూడ పరిశ్రమలలో చేర్చటానికి శ్రీ సుబ్రహ్మణ్యం అంగీకరించారు.

ప్రారంభంలో చర్చకు ఉపక్రమిస్తూ, శ్రీ కె. డి. త్రిపాఠి ప్రణాళికం అమలుకు ఎదురౌతున్న పరిపాలనా యంత్రాంగంలోని లోపాలేమిటో కనుగొనాలన్నారు. పదవీయోగ్యతను, సీనియారిటీ పేరుతో ఒకవ్యక్తి పైకి రావటానికి దోహదం చేసే ఉద్యోగ నిబంధనలను విమర్శిస్తూ, ఆయా వ్యక్తులు చేసే పని ఆధారంగా పైకివచ్చేటట్లు నిబంధనలను సవరించాలని అన్నారు.

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ కార్యక్రమాల అమలులో గల బలహీనతలనూ, లోపాలనూ తెలుసుకోవటానికి వీలుపడినందుకు సంతోషం వెల్లడించారు. ఆహారధాన్యాల వ్యాపారం ప్రభుత్వం నిర్వహించే విషయంలో ఏమీ స్పష్టమైన ప్రధాన సూత్రాన్ని గురించి తీర్మానంలో లేకపోవటానికి తమ విచారాన్ని తెలియజేశారు. యీ విషయంలో సార్థక సంఘం పట్టుదలవ్యవహరించాలన్నారు.

బహుళార్థ సాధక పేరుతో సమూలాభివృద్ధి కార్యక్రమాన్ని అమలుజరుప వీలు కానంత భారంగా చేయరాదని, రైతులలో కార్యక్రమం ఆసక్తిని కలుగజేయలేక పోయిందనీ అన్నారు.

సహకార వ్యవసాయ క్షేత్రాల విషయం ప్రస్తావిస్తూ, ఈ విధాన విజయం సేవా సహకార సంఘాలమీద ఆధారపడి ఉంటుందనే భావాన్ని అంగీకరిస్తున్నామన్నారు.

గ్రామాలలోని కనీసం మాటికి సరిపడని మందినా యీ సేవా సహకార సంఘాలలో చేరేటట్లు చూడాలని, అట్టి సంఘాలు విస్తృతంగా ఉంటూ అనేక గ్రామాలకు విస్తరించేవిగా ఉండాలని అన్నారు. ఈ సంఘాలకు కావలసిన అవసర బుణాలను సమకూర్చాలని స్వల్పకాలిక బుణాలను ఇచ్చే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

పట్టణాలలోని, పల్లెలలోని నిరుపేదలను దృష్టిలో నిడుకొని ప్రణాళికలు ఎక్కువ ప్రయోజనకారిగా రూపొందేటట్లు చూడాలని అన్నారు.

శ్రీమతి బుద్దేశ్వరి హజారికా, శ్రీ బి. ఆర్. భగత్, శ్రీ అస్టిన్ చర్చలలో పాల్గొన్నారు. గ్రామ పంచాయితీల ప్రాముఖ్యం, దేశంలోని మానవశక్తి వినియోగం, బడుగు ప్రాంతాల అభివృద్ధి గురించి నొక్కి వక్కాణించారు.

ఇంకా అనేకమంది మాట్లాడాలని వాంఛించినప్పటికీ, మెజారిటీ సభ్యులు చర్చ ముగించాలని కోరటం జరిగింది.

నడిబజారులో కత్తిపోట్లు

హైదరాబాదు, జనవరి 15:— పట్టపగలు నగరంలో, మూసీ బజారువద్ద నిన్న జరిగిన కొట్లాటలో, ఖయాముల్ హక్ కు కత్తిపోట్లు తగిలాయి. వెంటనే ఆస్పత్రికి చేర్చారు. ప్రమాదంలేదని తెలిసింది.

నగర పోలీసులు యీకేసును 326 సెక్షను క్రింద నమోదు చేసుకున్నారు.

పొడిచి పారిపోయిన మహమ్మద్ ఖాజాకోసం పోలీసులు గాలిస్తున్నారు.

చిన్నగంజాం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సస్పెన్షన్

చీరాల, జనవరి 14: చిన్నగంజాం పంచాయితీధనం సుమారు రు. 800 లు తాత్కాలికంగా దుర్వినియోగ పరచినారనే ఆరోపణపై పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు శ్రీ ఎన్. అభిషేకంగారిని హైదరాబాదు యినస్పెక్టరు జనరల్ ఆఫ్ లోకల్ ఆడ్మినిస్ట్రేషన్ సస్పెండుచేస్తూ ఉత్తర్వులుజారీచేశారు. పంచాయితీ డిస్ట్రిక్టు కలెక్టరు శ్రీ కె. గిరావులు ఒంగోలు డివిజనల్ పంచాయితీ ఆఫీసర్ గారు గుమాస్తా టి. జి. కృష్ణమూర్తిగారిని, విజయవాడ రీజనల్ యినస్పెక్టర్ ఆఫ్ లోకల్ ఆడ్మినిస్ట్రేషనువారు సస్పెండు చేశారు.

శ్రీ పి. పిచ్చిరెడ్డిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా నియమించారు. వారు యిటీవలనే చార్జిపుచ్చుకున్నారు. స్థానిక స్వపరిపాలనా శాఖాధికారులు ...

జంట నగరాల వార్తలు

నల్గొండ — అర్వేలురోడ్డు

హైదరాబాద్, జనవరి 14— నల్గొండనుంచి అర్వేలువరకు రోడ్డును నిర్మించేందుకు 7.575 లక్షల రూపాయల, ప్రభుత్వం మంజూరు చేసింది.

ఉరి

తూర్పు గోదావరి జిల్లా, కుందుకు మరం గ్రామవాసి కాకినాడ సత్తికొండ అనే వ్యక్తిని, రాజమండ్రి సెంట్రలు జైలులో యీ నెల 4వ తేదీన ఉరి తీశారు. ఇతను 1959, జనవరి 21 తేదీన కుదుపూడినుబ్బన్నను కత్తితో పొడిచి చంపినట్లు ఆరోపించారు. రాజమండ్రిలోని తూర్పు గోదావరి డివిజను సెషన్సు జడ్జి యితనికి మరణశిక్ష విధించారు. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టుకూడా ఈ తీర్పును బలపరచింది.

ఆర్యవైశ్య మహాసభ

రాబోతున్న ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ వార్షిక సమావేశం ఆహ్వాన సంఘం, శ్రీ మొటూరు రామయ్య అధ్యక్షుడుగా, శ్రీ జి. రామయ్య కార్యదర్శిగా, 60 మంది ఇతరులు సభ్యులుగా రూపొందింది. ఈ నాలుగవ వార్షిక సమావేశం మంచేరియల్ లో మార్చి నెలలో రెండు రోజులపాటు జరుగుతుంది.

సైనిక ప్రదర్శనలు

ఈ నెం 26 వతేదీ రిపబ్లిక్ దిన సందర్భంగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్సులో ఉదయం 9 గంటలకు సైనిక, విమాన, పోలీసు ఎన్. సి. సి. అగ్నిమాపక దళాల సమైక్య కవాతు జరుగుతుంది.

రాజభవనం వార్త

కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనముల, మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ రాజభవనానికి వచ్చి ఆతిధ్యాన్ని స్వీకరించి వెళ్లారు.

హైదరాబాద్ లోని కేంద్ర ప్రభుత్వ సీటి పారుదల, విద్యుచ్ఛక్తిశాఖ సలహాదారుడు శ్రీ దిల్ దార్ హుస్సేన్ శ్రీ నవాబ్ ను కలుసుకున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సమాచార ప్రజా సంబంధాల శాఖ చీఫ్ ఆర్గనైజరు, ప్రాదక్షిణ ఆఫీసరు శ్రీ ఎస్. వి. నారాయణరావు వరంగల్లు జిల్లాలోని మహబూబాబాద్, వర్ధన్నపేట, పర్కాల్, ములుగు, సంగెం బ్లాకులను సందర్శించారు. బల్రాల్, వర్ధన్నపేట, ములుగు, సంగెం గ్రామాలలో 'గ్రామీణ రేడియో గోష్టులు' ఆయన ఏర్పాటుచేశారు. పైబ్లాకుల్లో సమాచార కేంద్రాలను కూడా ఆయన పరిశీలించారు.

సాయంకాలాల కవిసమ్మేళనం

సాయం కళాశాల తెలుగు సారస్వత సమితి వారు నిన్న సాయంకాలం కవి సమ్మేళనంతో సంక్రాంతి ఉత్సవాన్ని జరిపారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు. శ్రీ అమ్మంగుడక మాధవరాయశర్మ ప్రసంగించారు. శ్రీయుతులు కాళోజి నారాయణరావు, ఎం. ఎల్. సి., కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, పల్లా దుర్గయ్య, దాశరథి, కుందుర్తి, మురళీధర్, కుమ్మంగారాచారి, ఇందా వలపురు ఇతరులు పద్యాలు గానం చేశారు. సారస్వత సమితి కార్యదర్శి శ్రీ సి. లక్ష్మీశరావు వందన సమర్పణం చేశారు.

శ్రీ రషీద్ స్వదేశాగమనం

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ సాధారణ కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రషీద్, విదేశ పర్యటన నుంచి, నేడు తిరిగి వచ్చారు. ట్రేడ్ యూనియన్ సభ్యులు, ఇతర మిత్రులు విమానాశ్రయంవద్ద ఆయనకు స్వాగతమిచ్చారు.

విదేశాలలో ట్రేడ్ యూనియన్ల తీరు కృషి పరిశీలించే కొలంబో పథకం క్రింద భారత ప్రభుత్వం, విదేశ పర్యటనకు పంపిన నలుగురిలో యీయన ఒకరు. ఆస్ట్రేలియా, హాలెండ్, బెల్జియం, స్విట్జర్లాండ్, ఇటలీ, ఫ్రాన్సు, బ్రిటన్ దేశాలు కూడా శ్రీ రషీద్ పర్యటించారు.

శ్రీ సంజీవయ్యకు స్వాగతం

నిన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సంఘం, కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైనందుకు శ్రీ డి. సంజీవయ్యకు ఘనస్వాగత మీయాలని నిశ్చయించింది. ఈ సందర్భంలో శ్రీ జె. పి. కాశీనాథం అధ్యక్షుడుగా ఆహ్వాన సంఘం రూపొందింది.

హెచ్. ఎస్. సి. సర్టిఫికెట్లు

1959 అక్టోబరులో గానీ, అంతకు ముందేగాని హెచ్. ఎస్. సి. పరీక్ష ఉత్తీర్ణులైన విద్యార్థుల సర్టిఫికెట్లు, పరీక్ష తరఖాస్తులు ఎవరిద్వారా పంపారో, ఆ అధికారులకు పంపబడినాయని విద్యార్థులు వారి వారి సర్టిఫికెట్లను ఆ అధికారుల నుంచి పొందవలసిందని 'బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్' కార్యదర్శి తెలియజేశారు.

ఇదివరకే హెచ్. ఎస్. సి. స్థానంలో పరీక్షకూడా తమ పాత సర్టిఫికెట్లను పొందవలసిందని కూడా ఆయన తెలియజేశారు.

శ్రీ సంజీవయ్యకు కార్మికుల శుభాకాంక్షలు

శివరాత్రి జరిగిన విద్యుచ్ఛక్తి కార్మికుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, శ్రీ బి. ఎస్. మహదేవసింగు శ్రీ డి. సంజీవయ్య ముఖ్యమంత్రి పదవికి ఎన్నికైనందుకు హర్షం వెలిబుచ్చారు. శ్రీ సంజీవయ్య కార్మిక మంత్రిగా ఉన్నకాలం అంత ప్రోత్సాహకరంగా తాను సమాజంలో అణగారిన వర్గంనుంచి వృద్ధిలోకి వచ్చినవాడు కనుక ఆయన కార్మికుల కష్టనష్టాలను సానుభూతితో పరిశీలించగలడనీ వారి అభివృద్ధికి తగినచర్యలు తీసుకోగలరని తీర్మానంలో వారు పేర్కొన్నారు.

మాజీ సి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఎం. పి. నరసింగరావు విభాగం, కార్మికుల పక్షాన ఆయనకు ఖంగకరంగా, కార్మికవర్గాల ఉద్యమానికి అన్యాయంగా ... తీర్మానం చేశారు.

గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

శ్రీకాకుళం, జనవరి 14:—

తృతీయ గ్రామసహాయకుల తరిఫీదు శిబిరాన్ని జనవరి 9 నుంచి, 11 వరకు నర్సన్నపేటలో జరిపారు. వ్యవసాయవిషయాలకు సంబంధించిన వాటిలో తరిఫీదు యిచ్చారు. 50 మంది అభ్యర్థులు తరిఫీదు పొందారు. పంచాయితీలు,సహకారసంఘాలు నిర్వహించవలసిన నూతన బాధ్యతలను కూడా తరిఫీదు కాలంలో తెలియబరిచారు. శ్రీ బి. సూర్యనారాయణపతాకోత్సవాన్ని జరిపారు. శ్రీ పి. ఎల్. నారాయణ శిబిర ప్రారంభోత్సవం జరిపారు. పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ టి. సత్యనారాయణ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరు గ్రామసహాయకుల శిబిరాలకార్యక్రమాలను సమీక్షించారు. ఎన్. ఓబులపతి, శ్రీమతి డి. గురుదేవి సమావేశంలో మాట్లాడారు. శ్రీ బి. వైకుంఠం అభివందనాలు సమర్పించారు.

నరసన్నపేట పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ యన్. జగన్నాథం ఆఖరిరోజున వీడ్కోలు సందేశ మిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

సాంకేతిక విద్యాశాఖ

హైదరాబాద్

1—2—'60 తేదీ విజయవాడలో ప్రారంభింపబడే మ్యూజిక్ న్యూ కాలేజీలో ప్రవేశములు.

—:o:—

ఈ కాలేజీలో ప్రవేశమునకు దరఖాస్తులు అర్హులైన అభ్యర్థులనుంచి 30—1—'60 తేదీ మధ్యాహ్నమువరకు కోరబడుచున్నవి.

కాలేజీ, విజయవాడ—2, సూర్యారావుపేట, తాడేపల్లివారి వీధిలో నం. 26—8—216 ఇంటిలో నెలకొల్పబడింది. దరఖాస్తులు తెల్లకాగితములమీద వ్రాసి 30—1—'60 తేదీ మధ్యాహ్నంలోపుగా తప్పక అందేలాగున ప్రిన్సిపాల్ అడ్రెసుకు పంపవలెను. అన్ని కోర్సులలో స్త్రీలు, పురుషులు చేరవచ్చును.

తరగతులు: (1) రెండు సంవత్సరములు—డిప్లొమో కోర్సు (కర్నాటక సంగీతం) గాత్రం, ఫిడేలు, వీణ. ఆంధ్ర యూనివర్సిటీ డిప్లొమా పరీక్షలకు హాజరయేందుకు (2) అయిదేండ్ల కోర్సులు—గాత్రం, వీణ, ఫిడేలు. నాలుగు సంవత్సరముల కోర్సులు — మృదంగం — భరతనాట్యం ఆంధ్రప్రదేశ్ ' టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుచే జరుపబడు సర్టిఫికెట్టు పరీక్షకు.

రెండేళ్ల డిప్లొమో కోర్సులకు అర్హతలు యితర వివరములు :

వయస్సు: 13 సంవత్సరములపైన,

విద్య—ఎస్. ఎస్. ఎల్. సి. గాని, మెట్రిక్ గాని దానికి సమానమైన పరీక్షగాని ప్యాసు కావలెను.

అనుభవము: సంగీతం కనీసం రెండు సంవత్సరాలయినా నేర్చుకొని వుండవలెను.

ట్యూషన్ రుసుము: టెరముకు రు. 4 లు (మూడు టెరములు)

లైబ్రరీ, ఆటల రుసుములు: సంవత్సరానికి రు. 2 లు.

ఇతర రుసుములు: లేవు.

అభ్యర్థులు ఒక కోర్సుకే అనగా గాత్రం ఫిడేలు వీణ వీటిలో ఏదైనా ఒకదానికే దరఖాస్తు పెట్టుకొనవలెను. అభ్యర్థులను ప్రాక్టీసులోను తియరీలోను ముందు పరీక్షచేసి ఈ కోర్సులలో వారిని చేర్చుకొందురు. కోర్సు అయినతరువాత డిప్లమోలు బహూకరించే నిమిత్తం ఆంధ్ర యూనివర్సిటీచే జరుపబడు డిప్లమో పరీక్షలకు అభ్యర్థులు హాజరు కావలెను.

వీణ, ఫిడేలు, గాత్రంలో అయిదేండ్ల సర్టిఫికెటు కోర్సుకు అర్హతలు, యితర వివరములు, మృదంగం భరతనాట్యంలో నాలుగేండ్ల సర్టిఫికెట్టు కోర్సుకు అర్హతలు తదితర వివరములు:

వయస్సు: 10 సంవత్సరములు పైన

విద్య: తెలుగు చదువను వ్రాయను బాగా తెలిసియుండవలెను.

అనుభవము: సంగీతంలో పూర్వపు అనుభవం వుంటే మంచిది.

ట్యూషన్ రుసుములు లైబ్రరీ ఆటల రుసుములు. ఇతర రుసుములు లేవు.

అయిదు కోర్సులలో ఒక కోర్సుకే అభ్యర్థులు దరఖాస్తు పెట్టుకొనవలెను.

గెలుపొందిన అభ్యర్థులకుసర్టిఫికెట్లు బహూకరించే నిమిత్తం అయిదేండ్ల లేదా నాలుగేండ్ల కోర్సుల అనంతరం టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుచే పరీక్షలు జరుపబడును. సర్టిఫికెటు పొందిన అభ్యర్థులు ఫిడేలు లేదా వీణ లేదా గాత్రంలోఇష్టమైన హోదా ఆగకుండ డిప్లమో కోర్సులకు శిక్షణ కొనసాగించవచ్చును. చెవుడు గ్రుడ్డి అభ్యర్థులు యితర అర్హతలు వున్నప్పటికీ ఏ కోర్సులోను చేరుటకు వీలులేదు.

అకడమిక్ సెక్షన్: కాలేజి తరగతి ప్రతి సంవత్సరం జులై 1వ తేదీన ప్రారంభమై మే 1వ తేదీన ముగియును. ఈ సంవత్సరము మాత్రమే తరగతి 1—2—'60 నుంచి 1—5—'61 వరకు జరుగును. వేసంగిసెలవులు 2—5—'60 నుంచి 30—6—'60 వరకు యివ్వబడును. ఈ సంవత్సరం జులై 1 వ తేదీన క్రొత్తగా ప్రవేశములు తీసుకొనబడవు.

పనివేళలు: ఉ.9 గం.నుంచి 10—30 గం. వరకు. మ.2—30 గం.నుంచి సా.5 గంటల వరకు శనివారములుసహా అన్ని వారపురోజులు.

సెలవులు: అన్ని ఆదివారాలు గవర్నమెంటు సంస్థలు పాటించే యితర సెలవురోజులు సెలవులుగా పరిగణింపబడును.

ఇతర సెలవులు: గవర్నమెంటు ఇతర సంస్థలు పాటించే సెలవులు.

హాస్టల్ వసతులు: ప్రస్తుతం లేవు. అడ్మిటుచేయబడిన అభ్యర్థులు లాడ్జింగుకు బోర్డింగుకు తామే స్వంత ఏర్పాట్లు చేసుకొనవలెను. తరగతులు 1—2—'60 నుంచి యీ సంవత్సరం ప్రారంభమగును. దరఖాస్తులు 30—1—'60 మధ్యాహ్నంవరకు ప్రిన్సిపాలుగారిచే కాలేజి అడ్రెసున తీసుకొనబడును. ఈ కాలేజీలో జరుపబడు తరగతులకు బాలురు, బాలికలు చేరవచ్చును.

సి. వి. డి. మూర్తి,
డైరెక్టరు, డిపార్టుమెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్.

"నూతన ప్రపంచానికి అనువైన నూతన దృక్పథం అవసరం"

—:x:—

పాతపద్ధతులు విడనాడి కొత్త భావాలు అలవరచుకోవాలని నెహ్రూ ఉద్బోధ

సదాశివనగర్, జనవరి 14:—

65వ అఖిల భారత కాంగ్రెసు సమావేశపు విషయ నిర్ణయ సంఘం నేడిక్కడ సమావేశమై ప్రధాన ఆర్థిక విధానాల తీర్మానాన్ని గురించి 7 గంటలు చర్చించింది. శ్రీ నెహ్రూ చర్చలో కలగజేసికొని ఈ తీర్మానం అమలు, పరిపాలనలోని వ్యక్తులకు ప్రత్యేక బాధ్యతలు విధించే తీర్మానమని వర్ణించారు. చర్చ అసంపూర్తిగా ముగిసింది. తిరిగి రేపుకూడ కొనసాగుతుంది.

కాంగ్రెసు సారధ్య సంఘం నిన్న విడుదలచేసిన ఈ ముసాయిదా తీర్మానం ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను త్వరగా సమర్థవంతంగా చిత్తశుద్ధిలో అమలుచేయటానికి అనువుగా పరిపాలనా యంత్రాన్ని, పరిపాలనా పద్ధతులను మార్చవలసిన అవసరం గురించి నొక్కి వక్కాణిస్తున్నది.

తీర్మానాన్ని శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టారు. పరిపాలన ప్రజలకు బాధ్యత వహించగల విధంగా పరిపాలనా యంత్రాన్ని పూర్తిగా సంస్కరించవలసిన అవసరాన్ని గురించి శ్రీనెహ్రూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇరువురు కూడ గట్టిగా చెప్పారు.

పరిపాలనా పద్ధతులలో మార్పులు అవసరమని కాంగ్రెసు ఇదివరకే గుర్తించినప్పటికీ మొట్టమొదటసారిగా ఈ సమావేశం ఆ విషయాన్ని స్పష్టంగా, నిర్దిష్టంగా వివరిస్తున్నదనీ, ఈ దృక్పథాన్ని సభ్యులందరు ఆహ్వానించాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

భారత ప్రజలు అనేకవిధాల ఇంకా పాత ప్రపంచంలోనే నివసిస్తున్నారనీ విజ్ఞానశాస్త్రాలు పరిశ్రమలు, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కృషి వికసిల్లగల నూతన ప్రపంచంలో ప్రవేశించటానికి ప్రజలు సమాయత్తం కావాలనీ శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

నూతన ప్రపంచపు సవాల్‌ని స్వీకరించి తదనుగుణమైన నూతన దృక్పథాన్ని పెంపొందించుకోవటానికి పాత ప్రపంచపు నిరర్థక సంప్రదాయాలు భావాలు, ఈర్ష్యాసూయలు వదలి నూతన దృక్పథం పెంపొందించుకోవటానికి ప్రయత్నించాలని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ప్లానింగు ఉపమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, లోగడచేసిన ఒక సూచనను ప్రస్తావించి కాంగ్రెసు పార్టీ తన ధోరణిలో పయనిస్తున్న ఇతర పార్టీలతో పొత్తు ఏర్పాటుచేసికోవాలన్న సోషలిస్టు ఫోరం సూచనను ఉద్దేశించి ఇలా అన్నారు :

"నిత్యం మనలను అపహాస్యంచేస్తూ దుయ్యబట్టే ఇతర పార్టీలతో పొత్తు మనకు ఎలా సాధ్యమో నాకు అర్థంకావటంలేదు. ఇలాంటి విషయాలవలన పత్రికలలో ప్రజలలో అన్నిరకాలైన వాదోపవాదాలు బయలుదేరతాయి. ఈ ప్రతిపాదనను తిరిగి ఆలోచించటం ప్రారంభిస్తే ఈవాదోపవాదాలు పునఃప్రారంభమవుతాయి, పని ఆగిపోతుంది" అదీకాక ఈ కాంగ్రెసు ధోరణిలో వున్నట్లు చెప్పబడుతున్న ఇతర పార్టీలు విదేశవిధానం విషయంలో కాంగ్రెసుపార్టీని తీవ్రంగా ఎదుర్కొని విమర్శించినవని అంటూ "విదేశవిధానంవంటి ప్రధాన విషయంలో తీవ్రమైన భిన్నాభిప్రాయాలుగల రెండు పార్టీలకు పొత్తు ఎలా కుదురుతుంది ?" అని శ్రీ నెహ్రూ ప్రశ్నించారు.

ఈ సూచనను తాను ఇదివరలో ప్రయత్నించి చూశాననీ దీనివలన అన్నివిధాలైన వాదోపవాదాలు ఉత్పన్నమైనాయనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

అయితే ప్లానింగు, పునర్నిర్మాణ కార్యక్రమాలు మొదలైన విషయాలలో ఈ పార్టీలకు విశ్వాసం వుంటే మాత్రం కాంగ్రెసు ప్రభుత్వమువారితో సహకరించి కృషిచేయటానికి సంతోషంతో అంగీకరిస్తాయని ఆయన చెప్పారు.

ప్రణాళికను అమలుచేయటంలో సాధ్యమైనంత అధికంగా సహకారం సంపాదించటంకోసం అన్ని పార్టీలవారితోకలిపి ఢిల్లీలో ఒక ప్లానింగు కమిటీ ఏర్పాటుచేయబడినదని శ్రీ నెహ్రూ చెప్పారు.

"ఈ సంఘం కార్యకలాపాలు పెంపొందాలని నేను కోరుతున్నాను. ప్లానింగు అనేది కేవలం ప్రభుత్వానికీ, కాంగ్రెసుకీ మాత్రమే సంబంధించిన విషయం కావటం నాకు ఇష్టంలేదు. అన్ని పార్టీలు శ్రద్ధతీసికొనగలవిధంగా ప్లానింగు పెరగాలని నా ఆశ." అని ఆయన అన్నారు.

ప్లానింగు అన్న భావాన్నే అంగీకరించని కొన్ని రాజకీయపార్టీలు వున్నాయని శ్రీ నెహ్రూ అన్నారు. అంటే స్వతంత్రపార్టీని ఉద్దేశించి ఆయన ఈ మాట అన్నట్లు స్పష్టమే. స్వతంత్రపార్టీని ఉద్దేశించి శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :

"ప్లానింగు అన్న భావాన్నే పూర్తిగా తిరస్కరించే ఒక కొత్త పార్టీ ఇక్కడే దక్షిణానని పుట్టుకొని వచ్చింది. భారతదేశంలో చేయవలసినప్రధాన కర్తవ్యం ఒకే ఒకటి వున్నదని ఆ పార్టీ చెపుతుంది. కాంగ్రెసుని, ప్రభుత్వాన్ని దూషిస్తే చాలు భారతదేశానికి ముక్తి లభిస్తుందని ఈ పార్టీ భావిస్తున్నది. వారి భావాలు వారికి వుండవచ్చు. కాని ఆ భావాలను అనుసరించటంద్వారా వారు ప్రస్తుత స్థితిని దాటి ముందుకు రాలేరని నేను అనుకొంటున్నాను."

ఒకే ధోరణిలో ఆలోచిస్తున్న పార్టీల మధ్య పొత్తు అవసరమన్న సూచనను ప్రస్తావించి కొన్ని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఆ సూచన అనుసరణీయం అవుతుంది. కాని, ప్రస్తుత పరిస్థితిలో ఆ సూచన ఎలా సాధ్యమో తనకు అర్థం కావటంలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని గురించిన తీర్మానం ప్రజలను ఉత్సాహపరచలేదనీ, ముందుకు పోవటానికి ప్రజలలో తగిన గమనాన్ని సృష్టించలేదనీ కొందరు సభ్యులు చేసిన విమర్శలను ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు : ఈ విషయంలో కేవలం నినాదాలు, ఆవేశాలు లాభంలేదు, స్వాతంత్ర్యం, సరిహద్దుల రక్షణ మొదలు ప్రధాన విషయాలమీద ఉద్రేకపూరిత వాతావరణాన్ని సృష్టించవచ్చు. ఇలాంటివి రైతులు కూడా అర్థం చేసికోగలిగినంత తేలిక విషయాలు కాని ప్లానింగు ఇలాంటిది కాదు. దేశంలోగల సాధన సామగ్రిని, సంపదను పూర్తిగా వినియోగించుకొనగల విధంగా ఒక ప్రత్యేక వాతావరణాన్ని, నైపుణ్యాన్ని, పద్ధతిని అనుసరించనిదే ప్లానింగు విజయవంతం కాజాలదు.''

"భారత దేశం లోని ప్రజలు అనేక విషయాల ప్రభావానికి లోనయ్యారు. విచిత్రమైన ప్రతి శక్తి వారిమీద తన ప్రభావాన్ని ప్రసరింపజేసింది. అయినా నూతన ప్రపంచములో ప్రవేశించాలన్న ఆకాంక్ష మాత్రం ప్రజలలో ఉన్నది. కాని పాత ప్రపంచంలోనే నివసించాలనే వాంఛ ఒక ప్రక్కన ఉంటూనే ఉన్నది. పాత ప్రపంచంలో నివసిస్తూ కొత్త ప్రపంచపు ప్రయోజనాలను అనుభవించాలని కోరుతున్నారు. కొత్త ప్రపంచానికి కొత్త దృక్పథం అవసరం. అందుచేత పాత ప్రపంచంలో ఉంటూ కొత్త ప్రపంచపు లాభాలు అనుభవించాలన్న వాంఛ సాధ్యంకాదు. పాతకాలపు ఈర్ష్యాసూయలు సాంప్రదాయాలు, భావాలు మారి నూతన భావాలకు స్థానం ఇయ్యాలి. ఈనాడు వ్యవసాయాలు, పరిశ్రమలు పాత ప్రపంచపు పద్ధతులలో సాగించడం సాధ్యం కాదు.

"అన్ని శతాబ్దాల భావాలు కలవారు నేడు భారత దేశంలోనే కానవస్తున్నారు. ప్రజల మనసులలో ప్రాచీన భావాలు ఆధునిక భావాలు కూడా ఉన్నాయి. అందుచేత ప్రజలనుకొత్తభావాలకు అనుకూలురుగా చేసిపాతఈర్ష్యాసూయలు, సాంప్రదాయాలు వదలించడానికి తీవ్రమైన ప్రయత్నం అవసరం.''

సూత్రాల విషయానికి వస్తే పాత — ప్రపంచానికి సంబంధించిన కొన్ని సూత్రాలను ఆమోదించటానికి తాను సిద్ధమేననీ, అయితే పాత ప్రపంచపు రాగద్వేషాలు పరిశ్రమలకు విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన నూతన పద్ధతుల ఆచరణకు అడ్డువచ్చి అవరోధం కలిగిస్తున్నాయని అందుచేత వాటినిమాత్రం ఆమోదించే వీలులేదని శ్రీ నెహ్రూ అన్నారు.

రైతుల మనసులలో పాత ప్రపంచపు భావాలు అనేకం కరుడు కట్టివున్నాయని రైతులు నూతన భావాలను స్వీకరించి పాతవాటిని వదలివేసేటట్లు చేయటం అంతతేలిక కాదని ఆయన అన్నారు. అందుచేత ప్రజలను మానసికంగా ఇతర విధానాల నూతన ప్రపంచ భావాలకు సుముఖులనుగ చేయటానికి చాకచక్యంతో కూడిన ఒక విధానం అవసరమని ఆయన చెప్పారు. ఆధునిక శాస్త్రీయ విధానాలను, యాంత్రిక పద్ధతులను అనుసరించడం,— ద్వారానే స్వయంపోషకమైన ఆర్థికవ్యవస్థ రూపొందగలదని శ్రీ నెహ్రూ చెప్పారు. ఆధునిక పద్ధతులద్వారా ప్రకృతి సంపదను వినియోగించుకొనటంద్వారానే ప్రతి రంగంలోను అధికోత్పత్తిని సాధించగల విధంగా మానవుని శక్తిని పెంపొందించగలమని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రజలు పాత ప్రపంచంలో ఒక కాలు కొత్త ప్రపంచంలో ఒక కాలు పెట్టారని, దీనిఫలితంగా పాత కొత్త ప్రపంచాల భావాలమధ్య ఘర్షణ జరుగుతున్నదనీ యీ విషయాలవల్ల ప్రజల మనస్సు రెండుగా చీలి వున్నదని అందుచేత యీ పరిస్థితులలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పట్ల ఆవేశపూరితమైన ఉత్సాహంగల వాతావరణాన్ని కలిగించడం కష్టమని శ్రీ నెహ్రూ వివరించారు. రైతుల మనస్సు అనేక మార్గాలకు లాగబడుతున్నదనీ పాత ప్రపంచం వెనుకకు లాగుతుంటే కొత్త ప్రపంచం ముందుకు లాగుతున్నదనీ శ్రీనెహ్రూ అన్నారు.

"పశు పోషణను గురించి అనేక ప్రసంగాలు వినవస్తున్నాయి. భారత దేశంలో పశువు పరిస్థితి ఏమీ బాగులేదని ప్రపంచానికంతకూ తెలుసు. పశువులను భారతీయులు చూచినంత గౌరవంగా పవిత్రంగా చూచే జాతి ప్రపంచంలో మరొకటిలేదు. అయినా మనం పశువులను సరిగా పోషించటం లేదు. పశువులపై మనకున్న పవిత్ర భావం ఇతరులకు లేదు. అయినా యూరప్, అమెరికాలలోని పశువుల పరిస్థితి మన పశువులకంటే అన్నివిధాల మెరుగుగా ఉన్నది. ఆ దేశాలలోని పశువులు మన పశువులకంటే మంచి నాణ్యంగల పాలు ఇస్తున్నాయి. అధికంగాకూడా యిస్తున్నాయి. మన దేశంలో పంజాబ్ మొదలైన రాష్ట్రాలలో పశువుల స్థితి కొన్ని విషయాలలో దారుణంగా ఉన్నది. నిరుపయోగమైన పశువులను ఇష్టం వచ్చినట్లు వదలివేస్తున్నారు ఆ పశువులకంటే క్రూరంగా తయారవుతున్నాయి. అయినా రైతులలో గల పాత ప్రపంచపు రాగద్వేషాలు కారణంగా ఈ పరిస్థితి ఇంతకంటే మారటానికి వీలులేక పోతున్నది. మనం కొత్త ప్రపంచంలో నివసిస్తున్నాం. కనుక మనకు కొత్త విషయాలు భావాలు కావాలి. పాత ప్రపంచపు భావాలు రాగద్వేషాలు ఉండకుండానే కొత్త ప్రపంచంలో నివసించాలని కోరుతున్నాం. కాని ఇది కుదరదు.'' అని శ్రీ నెహ్రూ అన్నారు.

భారత ప్రజలు 1857 లోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదం స్వాతంత్ర్య సమరం కొనసాగించారని, అందుచేత వారిలో ధైర్యసాహసాలు ఉత్సాహ ప్రోత్సాహాలు కొరవడిన వని [illegible] అయితే వారి భావాలు పాత ప్రపంచానికి చెందినవి కావటంచేత నూతన ప్రపంచాన్ని, యీ నూతన ప్రపంచం సృష్టించిన శక్తియుక్తులను వారు గ్రహించలేకపోయినందున యీనాడు వెనుకబడి ఉన్నారని శ్రీ నెహ్రూ వివరించారు.

"ఈ తీర్మానం కొత్తమార్గాన్ని చూపటం లేదని ఎస్. ఎన్. మిశ్రా విమర్శించారు. ఇతే ఏలాంటి నూతన మార్గం కావాలో ఆయన తన సుదీర్ఘ ప్రసంగంలో సూచించలేదు. ప్రజలకు వాతావరణాన్ని కలిగించే ఇలాంటి దృక్పథం నాకు గిట్టదు. యీ తీర్మానం ప్రజలలో ఉత్సాహం కలిగించ లేదని విమర్శిస్తూ మరొక మార్గాన్ని సూచించక పోవటం నాకు నచ్చటంలేదు. ఇలాంటి దృక్పథం వలన ఇతరుల ఉత్సాహంకూడా తగ్గిపోవటం తప్ప మరొక ప్రయోజనం ఉండదు. ఇలా అంటున్నానంటే నేను ఎవరిని ఏమి అంటున్నానని కాదు. కాని ఇలాంటి ప్రసంగాల ఫలితం మంచిగా ఉండదు. ప్లానింగుకి సంబంధించిన విషయాలపై ఇతర పార్టీలవారు మనకు వ్యతిరేకంగాఉన్నారు కాని కొన్ని కొన్ని సందర్భాలలో మన పార్టీ లోనివారే ఇతరులలో ఇలాంటి పరాజయ వాతావరణం ఏర్పడటానికి తోడ్పడుతున్నారు. శ్రీ మిశ్రాకి ప్లానింగుతో సన్నిహిత సంబంధం ఉన్నది. ఉదకమండలంలో జరిగిన కాంగ్రెసు గోష్ఠిలో కూడా ఆయన పాల్గొన్నారు, కావాలంటే కొత్తమార్గం సూచించగల స్వేచ్ఛ ఆయనకు ఉన్నది. కాని అది చేయకుండా, ఒక తీర్మానం ప్రజలలో ఉత్సాహం కలిగించలేదని అనటం అంత తెలివైన విషయంకాదు.

సోషలిజం, పెట్టుబడిదారీ విధానం అనేవాటిని మార్చ వీలులేని సంకుచిత సిద్ధాంతాలుగా పరిగణించరాదనీ పరిణామాత్మకమైన ప్రపంచంలో అవికూడా మార్పులకు లోనవుతూంటాయని మార్క్సు రూపొందించుకున్న సోషలిజం యీనాటి శాస్త్రీయాభివృద్ధి సాధించిన తంత్రమండలాన్ని, తాక్ రాకెట్లను ఊహించలేదని శ్రీ నెహ్రూ అన్నారు. పారిశ్రామిక యుగాన్ని, నూతన శాస్త్ర పద్ధతులను అనుసరించి కమ్యూనిస్టు కాపిటలిస్టు దేశాలు రెండుకూడా చాలా అభివృద్ధి చెందాయని శ్రీ నెహ్రూ చెప్పారు. పరిశ్రమలలో కాని లేక వ్యవసాయంలో గాని ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారానే మనం అభివృద్ధి సాధించగలం అని శ్రీ నెహ్రూ స్పష్టంగా చెప్పారు. స్వయంపోషకమైన ఆర్థిక వ్యవస్థకు ఇది తప్ప మార్గంలేదని ఆయన అన్నారు.

ఆ తరువాత ఆంగ్లంలో ప్రసంగిస్తూ, హోం మంత్రి శ్రీ పంత్, వాణిజ్య పరిశ్రమ మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి సమావేశంలో లేకపోవటాన్ని ప్రస్తావించి వారిరువురు త్వరలోనే ఆరోగ్యవంతులై పూర్వంవలెనే కాంగ్రెసుకి సేవచేయాలని శ్రీ నెహ్రూ తన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆ తరువాత శ్రీ నెహ్రూ 1912 నుంచి కాంగ్రెసుతో తనకు గల సంబంధాన్ని ప్రస్తావించి గత 40, 50 ఏళ్లుగా కాంగ్రెసు సంస్థలో తాము చేసిన కృషి ఫలితంగా సంస్థకు తమకు మధ్య గట్టి అనుబంధాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. "మనం ఎంతగా తగవులాడుకున్నా, గందరగోళపడ్డా యీ సంస్థ బిడ్డలమే'' అని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగ్రెసు దేశాన్ని, దేశ పటిష్టతను మాత్రమే గాక దేశ బలహీనతలను కూడా ప్రతిబింబిస్తుందని శ్రీ నెహ్రూ అన్నారు. ప్రస్తుతం బెంగుళూరులో ప్రభుత్వ రంగంలోఅభివృద్ధి చెందుతున్న అనేక శాస్త్రీయ, యంత్ర పరిశ్రమాగారాలను గురించి ప్రస్తావించి వాటిని చూచినప్పుడల్లా తనలోఎన్నో ఆశలు ఉత్సాహాలు మొలకలెత్తుతుంటాయని శ్రీ మిశ్రా పేర్కొన్న నిరుత్సాహ భావం తనకు ఎక్కువగా గోచరించదనీ శ్రీ నెహ్రూ అన్నారు. అయితే భారత దేశంలోని ఇతర చోట్లవలెనే బెంగుళూరులోకూడ మరణించిన పాత ప్రపంచం ఇంకా చేతులు చాపి ముందుకు పోయే ప్రపంచాన్ని వెనుకకు లాగుతూనే ఉన్నదని భారత దేశమంతటా యీ ముందు వెనుకల పోరాటం జరుగుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

"ఈ రెండు వైపులతో మనం ఏ ప్రక్కన ఉన్నామో, ఏ ప్రక్కన ఉండాలో నిర్ణయించుకోవాలి. అభ్యుదయ గమనానికి అవరోధం కలిగిస్తున్న బంధాలను ఎలా విడిపించుకోగలమో ఆలోచించు కోవాలి'' అని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

నవభారత నిర్మాణం

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఇంకా ఈ విషయాలు వెల్లడించారు :

పరిశ్రమల విషయంలో అంత కష్టంలేదు. ఎందువల్లనంటే అది ప్రస్తుతానికి సంబంధించిన విషయం. కాకపోతే వ్యవసాయ రంగంలో మట్టుకు తీవ్రమైన మార్పులు జరగాలి. శిథిలీభూతమైన గతాన్ని ఆవలకునెట్టి అది ముందుకు పురోగమించేలా కృషి జరగాలి.

భారతీయ కృషీవలుడు శుద్ధ ఛాందసుడనీ, అతడు మార్పులు సహించడనీ అనటం సరిపాటి. ఒకవిధంగా ఇది నిజమే అయినప్పటికీ మార్పువల్ల ప్రయోజనం ఉందని అతన్ని నమ్మించగలిగినట్లయితే దానికి అతడు సిద్ధమే అని తన అభిప్రాయం అని శ్రీ నెహ్రూ అన్నారు. మార్పు అన్నది ప్రసంగాలవల్ల రాదు. ఆచరణద్వారా దాన్ని తీసుకురావాలి.

ప్రస్తుతం మనముందున్న సమస్య భారతదేశాన్ని ఆధునికంగా అభివృద్ధిచేయటం, అధునాతన రీతులల్లో దానికి ఒక కొత్తరూపాన్ని కల్పించటం, ఇది చాలా జాగ్రత్తగా జరగాలి. శతాబ్దాల తరబడిగా వస్తున్న భారతీయ సంస్కృతికి దెబ్బతగలకుండా, దానిలో పాతుకుని ఉన్న వేళ్ళు తెగిపోకుండా జరగాలి. కొన్ని సాంఘికాచారాల విషయంలో తప్పించి, ప్రధాన సంకల్పాన్ని సాధించటంలో సంఘర్షణ సంభవిస్తుందని 'నేను' అనుకోను. గతానికీ, కొత్తదనానికీ మధ్య ఏదో ఒకదాన్ని ఎంచుకోవాలి.

ప్రణాళికా కార్యక్రమాలు

ప్రణాళిక, అందులో తలపెట్టబడిన కార్యక్రమాలకు సంబంధంలో స్వల్పమైన భేదాభిప్రాయాలు ఉంటే ఉండవచ్చు. కాని మౌలిక విషయాలలోమట్టుకు భేదాభిప్రాయాలులేవు. దేశంలోని మేధావులలో అధిక సంఖ్యాకులు వాటిని ఆమోదించారు. ప్రణాళికా కార్యక్రమాన్ని సైద్ధాంతిక దృష్టితోగాక శాస్త్రీయదృష్టితో, గణాంకదృష్టితో చూసినట్లయితే, భేదాభిప్రాయాలు అంతగా కనపడవు. ఇంతకీ జరగవలసినది ఏమిటంటే దేశం కష్టించి ముందడుగు వేయటం, ఆర్థిక విధానాలు ఎటువంటివైనప్పటికీ ప్రజలకష్టంద్వారా ఈ లక్ష్యం సాధించబడాలి.

సోషలిస్టు సమాజ సిద్ధాంతాలలో స్థూలంగా మనం నమ్మకం పెట్టుకుని ఉన్నాం. సోషలిస్టువాదం మాట అలా ఉంచి అందరికీ సమానావకాశాలు లభించే నవసమాజాన్ని సృష్టించటం మన లక్ష్యం. విస్తృతమైన ఈ లక్ష్యం ప్రతిదేశానికీ వర్తిస్తుందని మన అభిప్రాయం. ప్రత్యేకించి భారత దేశానికి ఇది ఎక్కువగా వర్తిస్తుంది. ప్రస్తుతం మనదేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రణాళికా కార్యక్రమాన్ని శీఘ్రగతిని సాగించాలంటే ఈ సోషలిస్టు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికా కార్యక్రమాన్ని ఒక ప్రత్యేకోద్దేశంతో రూపొందించటం తప్ప గత్యంతరంలేదు. పెద్దదేశాలు, లేక అభివృద్ధి పొందినదేశాల విషయంలో అయితే మరో ప్రత్యామ్నాయ మార్గం ఉండవచ్చు. కాని, మనదేశానికిమట్టుకు మరోమార్గం లేదు.

మరో మార్గం ఉందని వూహించేవారంతా కేవలం ఏదో భ్రమలో ఉన్నారు. లేదా పాతకాలానికి సంబంధించిన సాలెగూళ్లలో చిక్కుకుని ఉన్నారు. లేదా మరో ఇతర విషయాల ప్రభావానికి లోనై ఉన్నారు.

స్వతంత్రపార్టీపై విమర్శ

స్వతంత్రపార్టీనిగూర్చి తిరిగి ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు :

"బూజుపట్టిన గతకాలాన్ని పెకలించుకుని హఠాత్తుగా తలయెత్తిన ఈ 'మనస్థితి' అనేకవిధాల నన్ను ఆశ్చర్యపరుస్తున్నది. ప్రస్తుతకాలంతో దానికి ఎంతమాత్రం సంబంధం లేదు. స్వతంత్రపార్టీ వేదికనుంచి వినపడే అరుపులు — పెడబొబ్బలన్నీ ఇంచుమించు అటువంటివే. ప్రస్తుతాన్ని చూస్తే వారికి భయం. మరేప్రపంచాన్ని చూసినా వారికి భయమే. ఈ పెడబొబ్బలన్నీ ఆ భయంనుంచే ఉద్భవిస్తున్నాయి. వారిలో కొందరు మార్పును వాంఛించకపోలేదు. అయితే అది మరోవిధంగా రావాలని అంటున్నారు. పరిస్థితిని కాస్త ఆచరణ దృష్టితో చూసినట్లయితే ఆమార్పును వారు ఏవిధంగా రావాలని కోరుతున్నారో అది ఇండియాలో సంభవించటం కష్టం అని గ్రహించటానికి ఆట్టేకాలం పట్టదు. "ప్రస్తుతం దేశంలో వీరవిహారం చేస్తున్న శక్తులు వారిని ఆవిధంగా చేయటానికి ఎంతమాత్రం అనుమతించవు. దేశసమస్యలను వారు ఎన్నటికీ పరిష్కరించలేరు.''

ప్రపంచ దేశాలను నాలుగు రకాలుగా విభజించవచ్చు. (1) సాంప్రదాయక సమాజాన్ని కలిగిఉన్న దేశాలు, (2) ఆధునిక పద్ధతుల ద్వారా సమాజంలో మార్పును తెచ్చుకుంటున్న దేశాలు, (3) ఆధునిక, యాంత్రిక సమాజాన్ని క్రమేణా అధిగమిస్తున్న దేశాలు, (4) వినియోగశక్తి అత్యంత ఉన్నతస్థాయికి పెరిగి విపరీతంగా అభివృద్ధి చెందిన దేశాలు.

ఆఫ్రికాలోఉన్న కొన్నిదేశాలు తప్పించి ప్రపంచంలో ఈనాడు ఏదేశంకూడా పాతకాలంలో లేదు. పాత సాంప్రదాయాలకు పేరువడిన టిబెట్ సైతం క్రమేణా మారిపోతున్నది. అక్కడి ప్రజలపైఅది బలవంతంగా రుద్దబడినప్పటికీ టిబెట్ ఈనాడు చాలా మారిపోయినది. ఇక భారతదేశం అయితే ప్రస్తుతం ఈదశ దాటి ఆధునిక సమాజాన్ని అధిగమించేస్థితిలో ఉన్నది. తృతీయ ప్రణాళికాంతంనాటికి ఆ దశను చేరుకుంటామని, లేక అధమం ఆదశను చూడగలుగుతామని మన ఆశ.

సోషలిజం ప్రాతిపదికగా మనం నిర్ణయించు కొన్న విస్తృతలక్ష్యాలు నైతికంగా, ఆచరణ రీత్యా మంచివే అని తన అభిప్రాయం అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రస్తుతం మనముందున్న ఆర్థిక తీర్మానం ప్రత్యేకించి ఇంతకుముందునుంచీ మనం చెప్పున్న విషయాలను పునరుద్ఘాటిస్తున్న తీర్మానం. ఒకవిధంగా ఇది "చెప్పేదాన్ని ఆచరించాలని కోరుతున్న'' తీర్మానం.

స్థూలంగా చెప్పాలంటే కాంగ్రెస్‌సంస్థ విధానాలను రూపొందిస్తున్నది. నిపుణుల సహాయంతో వాటిని చర్చించి ప్లానింగు విషయంలో మనం కొన్ని విస్తృతమైన నిర్ణయాలకు వచ్చాం. ప్లానింగు కమిషన్ మూడు నాలుగు నెలల్లో ముసాయిదా ప్రణాళికను సమర్పించబోతున్నది. దాన్నిగూర్చి దేశం చర్చించిన తర్వాత ముసాయిదాను స్థిరీకరించటం జరుగుతుంది.

మొత్తంమీద వ్యవహారం అంతా అందర్నీ కూడగట్టుకొని కొన్ని లక్ష్యాలతో జరుగుతున్నది.

ప్రణాళిక ఆచరణ విషయంలో సాధనసంపత్తి కొరత ప్రధాన సమస్య అనుటలో సందేహం ఏమీలేదు. అయితే విదేశాలనుంచి కొంత సహాయం లభిస్తుంది. కాని ఎక్కువ భారాన్ని మన ప్రజలే మోయాలి. పూర్తిగా ఇతరులమీద ఆధారపడి, వారి సహాయంతో ముందుకు వెళ్లటం అంత సంతోషించదగినదికాదు. "ఏదేశమైనా తనంతట తాను కష్టించి, శ్రమించి ముందుకు వెళ్లాలి.''

పాలక యంత్రాంగంపై విమర్శలకు సమాధానం

శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు :

తీర్మానంలో ఎక్కువభాగాన్ని పరిపాలనా యంత్రాంగానికి సంబంధించి వినియోగింపడం జరిగినది. దానిపై సభ్యులు చేసిన ప్రసంగాలు విరుద్ధంగా ఉన్నాయి. పాలక యంత్రాంగాన్ని కొందరు తీవ్రంగా విమర్శించారు. చాలా పరుషమైన భాష ఉపయోగించారు. పాలక యంత్రం వేగంగా, సమర్థవంతంగా నిజాయితీతో పని చేయాలని శ్రీ త్యాగి మొదలైన వారు అన్నారు అలా అనటంద్వారా పాలక యంత్రాంగం నిజాయితీపై సందేహాలు సృష్టించటం వారి ఉద్దేశం కావచ్చు.

పాలకయంత్రాంగంలో అవినీతిని గూర్చికూడా కొన్ని మాటలు వినవచ్చాయి. అయితే దాని జోలికి ఇప్పుడు నేను పోదల్చుకోలేదు. సమాజం మారుతున్న దశలో అవినీతి, నిజాయితీ లోపించటం తప్పు.

ఇటు కేంద్రంలోను, రాష్ట్రాలలోను పాలక యంత్రాంగం ఎలా పనిచేస్తుందో 'నాకు' తెలుసు. ఈ విషయంలో భారతదేశం ప్రపంచంలోని అనేక ఇతర దేశాలకంటె మెరుగైన స్థితిలో ఉన్నది. అయితే ఇంతటితో 'నేను' సంతృప్తిపడటం లేదు. కొన్ని ప్రభుత్వ శాఖలలో నిజాయితీ లోపించి ఉన్నది. ఎవరైనా పట్టుకుంటే అతనిమీద కేసు పెట్టారు. అయితే కొన్ని సందర్భాలలో చట్టసంబంధమైన చిక్కులు ఎదురవుతాయి. నైతికంగా ఒక ఉద్యోగిని నేరస్థుడుగా పరిగణించవచ్చు. కాని కోర్టు కేసులో అతడు తప్పుకోవచ్చు.

ఇటు కేంద్రాన్ని, అటు రాష్ట్రాలనీ దృష్టిలోకి తీసుకున్నట్లయితే దేశంలో కోట్లకొలది ప్రభుత్వోద్యోగులు ఉన్నారు. వారిలో ప్రతి ఒక్కరి నిజాయితీనిగూర్చి హామీ ఇవ్వటం కష్టం.

కాకపోతే సీనియర్ సర్వీసులలోని ఉద్యోగులకు సంబంధించినమట్టుకు శక్తి సామర్థ్యాల మాట ఎలాఉన్నా వారి నిజాయితీనిమట్టుకు శంకించటానికి వీలులేదు. ఆవిషయంలో వారు ఉన్నతప్రమాణం కలిగిఉన్నారు. కాబట్టి తీర్మానంలో 'నిజాయతీ' అనే మాట ఉపయోగించామంటే దానితర్థం ఒకర్ని ఖండించటం కాదు. ఒక ప్రధానమైన విషయాన్ని నొక్కి చెప్పటమే అందులోని ఉద్దేశం. రక్షణశాఖలవారిపై మనం దాడిచేయటంలేదు (శ్రీ త్యాగి భావించినట్టు). ప్రత్యేకించి సివిల్ పరిపాలక వర్గాన్నిగూర్చి మాత్రమే ప్రస్తావిస్తున్నాం. మన ప్రభుత్వోద్యోగులు సమర్థులని అనటం ఒప్పుమాత్రమేకాదు చాలా సబబైన విషయం. వస్తున్న చిక్కంతా పాతపద్ధతులు, పాతవిధానాలు, పాత నిబంధనల విషయంలో మాత్రమే. అవి ఎప్పుడో బ్రిటిష్‌కాలంలో, నేటికి విభిన్నమైన పరిస్థితులలో రూపొందించబడ్డాయి. అవి ఈరోజుల్లో చెల్లవు.

సహకార వ్యవసాయం

సహకారం అన్నదానికి శిక్షణ అవసరంకనుక తీర్మానంలో శిక్షణ విషయానికి ప్రాధాన్యం ఇవ్వబడినది.

ఉమ్మడి సహకార వ్యవసాయం ఆయులలో ఉన్న పక్షంలో లఘుపరిశ్రమను స్థాపించుకోవటం తప్పనిసరిగా అవసరం కాగలదు. ఇక్కడా, అక్కడా ఒక లఘుపరిశ్రమను స్థాపించవలసినదిగా రైతుకు ఒక ధరవంతుడిని కోరవచ్చు. కాని, అంతకుమినహా సహకార రంగంలో ప్రస్తుతం రిజర్వు బ్యాంక్ సాగించే సర్వే కార్యక్రమం పూర్తై అయితేగాని దాన్ని విస్తృత పరిధితో సాగించటం సాధ్యపడదు.

కర్రనాగళ్లకు బదులు ఇనుపనాగళ్లను ఉపయోగించటం చాలా మంచిదే, కాని ఇనపనాగళ్లు ఇప్పుడు ఒక్కొక్కటి 25 రూపాయల నుంచి 75 రూపాయలకుగాని దొరకటం లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఇనపనాగళ్లను తమంత తామై ఉత్పత్తిచేసి అద్దెకొనుగోలు పద్ధతిపై రైతులకు అందజేయటానికి బదులు వాటిని సంపాదించుకొనే భారాన్ని పూర్తిగా రైతులకే వదిలిపెట్టాయి. ఇది చాలా విచారకరమైన విషయమనీ, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడైనా ఈ విషయంలో తగిన చర్యలు గైకొంటాయని ఆశిస్తున్నాననీ శ్రీ నెహ్రూ అన్నారు.

"దేశంలో రెండు, మూడేళ్లలోపల కర్రనాగలి అన్నది ఎక్కడా కనపడకూడదు'' అని అన్నారు ఆయన.

వెనుకబడిన ప్రాంతాలకు గ్రాంట్ల విషయంలో శ్రీ విశ్వంభర్‌నాథ్ చేసిన విమర్శను శ్రీ నెహ్రూ అంగీకరించారు. భవిష్యత్తులో ఈ విషయంపై శ్రద్ధవహించటం అవసరం అని ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు కావాలంటున్న రాష్ట్రాల అభిలాషలనుగూర్చి ప్రస్తావించి, ఒరిస్సా మొదలైన వ్యవసాయ ప్రధాన రాష్ట్రాలు లఘుపరిశ్రమలను ఎక్కువగా స్థాపించుకోవటం మంచిదనీ, వాటివల్ల వారు హెచ్చులాభం పొందగలరనీ అన్నారు.

తీర్మానాన్నిగూర్చి శ్రీ నెహ్రూ మరొకసారి ప్రస్తావించి ఇది ఆచరణ తీర్మానం అనీ, వ్యక్తి స్వాతంత్ర్యను నిర్దేశిస్తున్నదని అన్నారు.

ప్రజలకు సంబంధించినంతవరకు వారికి ఆహ్వానాలకు సంబంధించిన రథకట్టో నిమిత్తం లేదు, వారు కోరేదల్లా ఆచరణ, దానివల్ల వచ్చే ఫలితాలు. ఒక పధకాన్ని ఆచరణలో పెడితే వారు సంతోషిస్తారు. సంతృప్తి పొందుతారు. కాబట్టి ఈ తీర్మానంలో ఆచరణకు ప్రాధాన్యం ఇవ్వబడిందని శ్రీ నెహ్రూ అన్నారు.

"కాబట్టి ఈ తీర్మానాన్ని మీరు ఆమోదించేటప్పుడు, అందులో పొందుపరచబడిన మాటలవెనుక కార్యసన్నద్ధత్వానికి సంబంధించిన తీవ్రభావాన్ని గమనిస్తారని ఆశిస్తున్నాను. మనం ఇప్పుడు తీవ్రమైన ఒక సవాల్‌ను ఎదుర్కోవలసి ఉన్నదనటంలో సందేహం లేదు. నిజానికి అది మన అస్తిత్వానికే ఒక సవాల్. దేశం అస్తిత్వానికి కూడా'' అని అన్నారు శ్రీ నెహ్రూ.

"మాంత్రిక చక్రవర్తి" ప్రొఫెసర్ టి. అంజన్‌గారి సన్మానసభలో ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, శ్రీ జటావల్లభుల పురుషోత్తంగార్లు

రూర్కెలా కొత్త రైల్వేస్టేషన్

కలకత్తా, జనవరి 14:—

రూర్కెలాలో ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుచేయడంతో రైలుస్టేషను ప్రాముఖ్యం హెచ్చింది. ఇప్పుడున్న స్టేషనుకు ఆనుకుని ఆగ్నేయరైల్వే కొత్తస్టేషను నిర్మించింది. నూతన భవనానికి దాదాపు రెండులక్షల రూపాయలు ఖర్చుఅయ్యాయి. ఈ స్టేషన్ చాలా విశాలంగానూ, ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యంగానూ ఉంది.

చిత్తూరు స్వతంత్రపార్టీ

చిత్తూరు, జనవరి 10 :—

స్వతంత్రపార్టీకి చెందిన అభిమానులందరు శ్రీ ఎ. శ్రీనివాసులునాయుడు అధ్యక్షతను సమావేశమై చిత్తూరు నియోజక వర్గమునకు యీ క్రింది కార్యకర్తలను ఏకగ్రీవముగా యెన్నుకోవడమైనది. అధ్యక్షులు: శ్రీ సైయుద్ సుల్తాను మొహిద్దీన్, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు పి. శ్రీనివాసులునాయుడు, శ్రీ కె. సి. రఘునాథరెడ్డి, కార్యదర్శులు : శ్రీ కొత్తూరు ఎ. సుబ్బనాయుడు, సంయుక్త కార్యదర్శులు: ఎ. కె. రంగారెడ్డి, బి. గోవిందరాజులుమొదలి, కోశాధికారి: డి. కృష్ణమనాయుడు, వీరితోపాటు మరి 12 మంది సభ్యులకు కూడా కార్యవర్గ సభ్యులుగా యెన్నుకొన్నారు.

ఖాదీ బోర్డు సమావేశం

అంచనాసంఘం నివేదికపై చర్చ

సదాశివనగర్, జనవరి 13 :—

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి నేడిక్కడ సమావేశమై గ్రామీణ పరిశ్రమల అంచనా సంఘం సమర్పించిన నివేదికను గురించి చర్చించింది.

ఖాదీమండలి గ్రామీణ పరిశ్రమల అభివృద్ధిని అంచనావేయటం కోసం యీ సంఘం 1958 లో నియమించబడింది.

రాష్ట్రమండలులు, డెవలప్‌మెంటు కమీషనర్లు, పరిశ్రమల డైరెక్టర్లు తమ తమ ప్రాంతాలలో మండలి కార్యక్రమాలను అమలులో పెట్టుకోలేకపోయారని, తమవద్దవున్న ధనాన్ని అనుబంధశాఖలకు పంచటం తప్ప వీరు పని ఏమీచేయలేకపోయారని యీనివేదికలో ఉన్నది. అయితే, 1958—59 సంవత్సరంలో వీరిలో చాలామంది పనికి ఉపక్రమించారనీ, వర్తమాన సంవత్సరంలో ఎక్కువ పనిచేయగల అవకాశం ఉన్నదని కూడా యీ నివేదిక చెప్పుతున్నది.

శ్రీ యు. ఎన్. దేబర్ శ్రీ ఎం. భక్తవత్సలం కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు. అంచనాల సంఘం నివేదికలోని అంశాలను చూచి నిరాశపడవలసిం దేమీ లేదని వారు అన్నారు.

ఈ చర్చలు ఆత్మవిమర్శన ధోరణిలో సాగాయి. పెద్ద పరిశ్రమల స్థాపన, నిర్వహణ తేలిక అనీ, వీటిలో యంత్రాలతో మాత్రమే పనిచేస్తారు గనుక అక్కడ అది సాధ్యమనీ, అయితే గ్రామీణ పరిశ్రమలవంటి వ్యక్తులతో సాగవలసి ఉండడంటంచేత అంత తేలిక కాదని శ్రీ దేబర్ అన్నారు.

ఈ సమావేశంలో సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను, మూడవ ప్రణాళిక ప్రతిపాదనలను దృష్టిలో ఉంచుకొని అంచనాల సంఘం నివేదికను ఖాదీమండలి ప్లానింగ్‌కమీషన్ పరిశీలించాలని సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ వైకుంఠలాల్ మెహతా సూచించారు. ఈలోగా ఖాదీమండలి సభ్యులు రాష్ట్ర మండలులతో సాన్నిహిత్యం ఏర్పరచుకొని, వారి వారికి కేటాయించిన ధనాన్ని వినియోగించుకొనలేకపోవడానికి గల కారణాలు, కష్టాలు తెలుసుకోవాలని, అభివృద్ధి నివేదికను తయారుచేసి తెప్పించాలని శ్రీ మెహతా సూచించారు. ఈ సూచనను సమావేశం ఆమోదించింది.

నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి గ్రామీణ పరిశ్రమలు తోడ్పడతాయని అందుచేత వాటిని ప్రోత్సహించడం అవసరమనీ, శ్రీ దేబర్ అన్నారు.

మగన్‌వాడిలో గల పరిశోధనా సంస్థను విస్తరింపడంగురించికూడా ఈ సమావేశం చర్చించింది.







రష్యాలో ఊహాతీత ఆయుధోత్పత్తి

తమపై ఎవరైనా దాడిజరిపితే వారిని తుడిచిపెడతామని శ్రీ కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో, జనవరి 14—

సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ నేడు సుప్రీం సోవియట్ (రష్యా పార్లమెంటు)లో మాట్లాడుతూ, దేశపు సాయుధబలాలను మూడు వంతులు తగ్గించివేయాలనే తన నిర్ణయం అంతర్జాతీయ ఉద్రిక్తతలను ఇంకా సడలించడానికి దారి ఏర్పరచిందని తెలియజేశారు. "పశ్చిమ దేశాలు మమ్మల్ని ఉదాహరణగా తీసుకుని ఇదేవిధంగా ప్రవర్తించకపోతే సర్వమానవులను నిరాశపరచినవారవుతా"రని కూడా ఆయన అన్నారు.

ఈ నూతన చర్య సోవియట్ యూనియన్ రక్షణ సామర్థ్యానికి హాని కలిగించదనీ, దానికి అత్యాధునిక ఆయుధ పరికరాలున్నాయనీ కూడా ఈ సందర్భాన ఆయన నొక్కి చెప్పారు.

"సోవియట్ యూనియన్ తనకు కావలసినన్ని రాకెట్లను, అణ్వస్త్రాలను నిల్వచేసుకుని వుంది."

"సోవియట్ యూనియన్‌కు వున్నంత ప్రబలమైన ఆయుధాలు మరే దేశానికీ లేవు" అని ఆయన ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: 'మనదేశంపైగాని ఇతర సోషలిస్టు దేశాన్ని మరే దేశంపైన గాని దాడిచేయాలని ఉన్మత్తుడెవరైనా ప్రయత్నించే పక్షంలో అటువంటి దురాక్రమణదారు దేశంపైకి కావలసినన్ని అణు ఉదజని బాంబులు, వాటిని చేరవేయుతగ్గన్ని రాకెట్లు సోవియట్ యూనియన్ నిల్వచేసుకుని వున్నదని నేను మరోకసారి చెప్పవలసివుంది. దాడి జరిపే దేశాన్నిగాని, దేశాలనుగాని ఈ భూగోళాన్నుంచి అక్షరాలా మేము తుడిచిపెట్టగలం.''

సుప్రీమ్ సోవియట్ సమావేశంలో శ్రీ కృశ్చేవ్ ఇంకా ఇలా అన్నారు

"మనకు ఇప్పటికే వున్న ఆయుధాలు ప్రబలమైనవనీ, అందుబాటులోకి వస్తున్నవి. ఇంకా మేలురకమైనవి, ఇంకా ప్రబలమైనవనీ ప్రతి విధి సోదరులకు చెప్పగల స్థితిలో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ, సోవియట్ ప్రభుత్వాలున్నాయి.

నిర్మాణంలోవున్న అస్త్రాలు, శాస్త్రజ్ఞులు, తదితర సాంకేతిక నిపుణులు రూపొందిస్తున్న అస్త్రాలు అమోఘమైనవని చెప్పతగ్గవి.''

అణ్వస్త్ర పరీక్షలను ఆపుచేయాలనే తన నిర్ణయానికి సోవియట్ యూనియన్ కట్టుబడివున్నప్పటికీ, వాటి ఉత్పత్తిని పూర్తిగా ఆది వదులుకోవాలదని శ్రీ కృశ్చేవ్ తెలియజేశారు. అటువంటి నిర్ణయం 'అణ్వస్త్ర దేశాల మధ్య ఒక ఒడంబడికద్వారా అమలులోకి రావాలి'' అని కూడా [illegible] అన్నారు.

సోవియట్ యూనియన్ సాయుధ బలాలు రాకెట్, అణ్వస్త్రాలపై తమ శ్రద్ధను కేంద్రీకరిస్తున్నాయి. ఈ అస్త్రాల "నిషేధం జరిగే వరకు వీటిని మేము నిర్దుష్టంచేసే కృషి కొనసాగిస్తూ వుంటాము'' అని కూడా ఆయన స్పష్టంచేశారు.

సాధారణ ఆయుధాలను గురించి మాట్లాడుతూ, "వీటి ఉత్పత్తిని ఇప్పుడు మేము చాలా వరకు తగ్గించివేశాం. బాంబర్లను, కాందోషం పట్టిన తదితర యుద్ధసాధనాలను నామమాత్రం ఉత్పత్తిచేయడంకాని, పూర్తిగా మాని ఉత్పత్తిచేయడంకాని జరుగుతుంది. సోవియట్ తన సాయుధబలాలను తగ్గించివేయడం ధనలోపంవల్ల కాని, శక్తిసామర్థ్యాల లోపంవల్లకాని జరుగుతున్నది కాదు'' అని ఆయన ఉద్ఘాటించారు.

దేశం తన సప్తవర్ష ప్రణాళికను 'చాలా బాగా, ప్రారంభించిం'దని ఆయన అన్నారు. 1959 పారిశ్రామికోత్పత్తి ప్రణాళిక ప్రకారం పెరగవలసింది నూటికి ఏడుపాళ్ళు మాత్రమే కాగా నూటికి పదకొండుపాళ్లకు పైగా పెరిగింది. దేశంలోని కొన్ని ప్రాంతాలలో అనావృష్టి ఏర్పడినప్పటికీ వ్యవసాయోత్పత్తి కూడా బాగా పెరిగింది.

రక్షణమంత్రి ప్రసంగం

సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ రోడిన్ మలినోవ్స్కీ ఈ సాయంత్రపు సుప్రీమ్ సోవియట్ సమావేశంలో మాట్లాడుతూ, అణ్వస్త్రాలను ముక్కున కరుచుకు ప్రయాణించే రాకెట్లు సోవియట్ సైన్యపు ప్రాథమిక ఆయుధాలని తెలియజేశారు.

'ఆయుధధారణ విషయంలో సాంకేతికంగా అత్యున్నత స్థాయిని సోవియట్ సైన్యం చేరుకుని వున్నది. అత్యంత బలీయమైన రాకెట్ అణ్వస్త్రాలతోను, అంచెలవారీగా ప్రయాణించేసే రాకెట్ల సాయంతోను వారు అనంతదూరస్థ ప్రాంతాలపైనకూడా దెబ్బతీయగలరు.''

"రాకెట్ ఆయుధాలు అత్యంత శక్తివంతమైన యుద్ధసాధనాలు.''

"మన రక్షణ శక్తికి ఏ విధమైన భంగం వాటిల్లకుండా మనసైన్యాన్నుంచిపన్నెండులక్షల మందిని మనం తగ్గించవచ్చు''నని ఆయన అన్నారు.

హటాత్తుగా దాడిజరపడం అత్యంత సంభవనీయమైన వివాద ప్రారంభపద్ధతిఅని తాను భావిస్తున్నానంటూ ఆయన ఇలా ప్రకటించారు:

"యుద్ధాన్ని మనపైన ఎవరైనా రుద్దితే అణ్వస్త్రాలన్నిటినీ పూర్తిగా వినియోగించే పద్ధతిలో ఆ యుద్ధం కొనసాగుతుందని మేము గట్టిగా చెప్పగోరుతున్నాం.''

సాయుధబలాల తగ్గింపు విషయం ప్రస్తావించి, అది సోవియట్ యూనియన్ రక్షణ శక్తిని తగ్గించదని ఆయన వెల్లడించారు. అవసరమేర్పడేపక్షంలో రద్దుచేసిన సైన్యాన్ని త్వరలో తిరిగి ఏర్పాటుచేయవచ్చునని కూడా ఆయన ప్రకటించారు.

సోవియట్ యూనియన్ రోదసీయాన కార్యక్రమాన్ని అభివృద్ధిపరచే నిమిత్తం పసిఫిక్ సముద్రంలో చాలా రాకెట్ పరీక్షలు జరుగబోతున్న సమయాన, రాకెట్‌ను గురించి రక్షణ మంత్రి ఈ విధంగా అన్నారు. కాని, రేపు ప్రారంభమైన ఒక నెల [illegible] గాని, మరే వక్తగాని నేటి సమావేశంలో ఏమీ ప్రస్తావించలేదు.

అమెరికా వ్యాఖ్య

సోవియట్ సాయుధబలాలతగ్గింపు "ప్రస్తుత ప్రపంచ ఉద్రిక్తతలకుగల కారణాలలో ఒకదానిని తగ్గించగల''దనిఅమెరికావిదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

"అయితే, వాస్తవ తగ్గింపులు జరిగాయో లేదో పరీక్షించతగ్గ అవకాశాలులేవు గనుక దీనిని వారి సంకల్పమాత్రంగా పరిగణించవచ్చు''నని కూడా ఒక అధికారప్రకటన తెలియజేస్తున్నది.

పశ్చిమజర్మనీ వ్యాఖ్య

పన్నెండు లక్షలమందిని సోవియట్ సైన్యాన్నుంచి తగ్గించాలనే కృశ్చేవ్ నిర్ణయానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వవర్గాలవారు హర్షం వెలిబుచ్చారు.

అయితే, కంట్రోలు చేయుతగ్గ ఒప్పందాలకు లోబడి ఈ తగ్గింపులు జరగడం వాంఛనీయమని కూడా వీ రన్నారు.

ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి నూతన భవన ప్రారంభోత్సవ దృశ్యం. గృహప్రవేశోత్సవం జరిపిన శ్రీ బి. నాగిరెడ్డి, ఫెడరేషను అధ్యక్షులు శ్రీ అజిత్‌బోస్, మండలి అధ్యక్షులు శ్రీ గంగ్వాల్ చిత్రంలో గలరు. కుమారి గోపాలరత్నం ప్రారంభగీతాన్ని పాడుతున్నారు.

నెహ్రూ అనుతాపం

పండిత పంత్, శాస్త్రిగార్లు దగ్గర లేనందుకు

సదాశివనగర్, జనవరి 14:—

తోటి కార్యకర్తలు పండిత గోవిందవల్లభ పంత్, లాల్‌బహదూర్‌శాస్త్రిగార్లు కాంగ్రెస్ చర్చల్లో దగ్గర లేకపోయారే అని శ్రీ నెహ్రూ చాలా మనస్తాపం చెందారు.

విషయనిర్ణయసభలో వారినిగూర్చి ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ సభకు వారు తప్పక రావాలనే అనుకున్నారనీ, డాక్టర్లు వద్దని సలహా యిచ్చినందువల్ల ఆగిపోవలసివచ్చిందనీ, శ్రమ అవుతుంది కనుక రావద్దని తాముకూడా వారించడం జరిగిందనీ అన్నారు.

"నలభై సంవత్సరాలుగా కాంగ్రెసులో ఉంటున్న పండిత పంత్, ఇదివరకుఒక్కసారికూడా కాంగ్రెస్ మహాసభకు రాకుండా పోయింది లేదు. వారూ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగారూ త్వరలో మరల ఆరోగ్యవంతులై కాంగ్రెసుకు వారు చేసే మహత్సేవ ఎప్పటివలెనే కొనసాగించగలరని ఆశిస్తున్నాము'' అన్నారు శ్రీ నెహ్రూ.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూకు కాంగ్రెస్‌తో తనకున్న సంబంధం గుర్తుకు వచ్చింది. 1912లో ఆయన కాంగ్రెసుమహాసభకు హాజరు కావటం మొదలుపెట్టారు. అనగా 47 సంవత్సరాల క్రిందటి మాట. అప్పటినుండి తాను జైలులో ఉన్నప్పుడూ, యూరపులో ఉన్నప్పుడూ తప్ప ఎన్నడూ సభలకురాకుండా పోలేదు. ఇట్టి దీర్ఘకాల సంబంధమే తనకూ, తన మిత్రులకూ ఈ సంస్థతోవిడరానిఅనుబంధాన్ని పెంచిందనీ ఆయన అన్నారు. ఏతావతా ఈ సంస్థకు మేము బిడ్డలం. సంస్థతోపాటుగానే పెరుగుతుంటూ వచ్చాం.'' అన్నా రాయన.

భారత-ఆస్ట్రియా దేశాల వాణిజ్యం

కలకత్తా, జనవరి 14:—

ఇండియా, ఆస్ట్రియా దేశాలమధ్య వాణిజ్యావకాశాల పరిశీలనకై, ఆస్ట్రియా ఆర్థిక వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎంయస్ హోర్డ్ కమిజ్ జనవరి 17న ఇండియా వస్తున్నారు. ఆస్ట్రియా వైస్—చాన్సలర్ పార్టీ ప్రతినిధి డాక్టర్ పెట్టర్ మన్ పత్రికావిలేఖరులతోముచ్చటించారు. డాక్టర్ పెట్టర్‌మన్ భారతదేశంలో పర్యటిస్తున్నారు. జంషెడ్‌పూర్‌నుండి యిక్కడికి వచ్చి రైలులో బనారస్ వెళ్లారు.

డాక్టర్ పిట్టర్‌మన్, తనూ, డాక్టర్ కమిజ్ జనవరి 19న ఢిల్లీలో శ్రీ నెహ్రూను కలుసుకోగలమని అన్నారు.

తెలుగు చిత్రపరిశ్రమ ప్రఖ్యాత సినిమా డైరెక్టరు శ్రీ బి. నాగిరెడ్డిగారిని వారి చిత్రపటావిష్కరణ సందర్భంలో ఫిలింఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ అజిత్‌బోస్ సన్మానిస్తున్న దృశ్యం.

కాంగ్రెసు కార్యవర్గానికి ఎన్నిక పద్ధతి కూడదు

పునర్వ్యవస్థీకరణ సంఘ నివేదిక

సదాశివనగర్, జనవరి 15:—

అఖిలభారత కాంగ్రెస్‌సంఘ కార్యవర్గాన్ని ఏర్పరచడంలో పటుత్వంగల ఎన్నిక పద్ధతిని ప్రవేశపెట్టాలనే సూచనను కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ సంఘం నిరాకరించింది. ఈ సంఘంలో అయిదుగురు సభ్యులున్నారు.

ఈ సంఘం తయారు చేసిన నివేదికను నేడు ఇక్కడ ప్రకటించారు. కాంగ్రెస్‌సంస్థ అంతటిలోనూ కార్యవర్గం సుస్థిరమైనదనీ, కాంగ్రెస్ వ్యవస్థను సుస్థిరపరచడానికి దీనికి చెల్లుబడి అనీ, కాబట్టి ప్రస్తుత విధానంలో ఎట్టిమార్పు తీసుకువారావడానికి వీలులేదనీ ఈ నివేదికలో ఉదహరించారు.

అఖిలభారతకాంగ్రెస్ సంఘాధ్యక్షుడే కార్యవర్గ సభ్యులను ఇప్పటి నియమావళి ననుసరించి నియమించుకుంటారు. ఈ పద్ధతిని మార్చాలని కాంగ్రెస్‌వాదులు వ్యక్తిగతంగా సూచించారు. కాంగ్రెస్ కార్యవర్గానికి వీరు ఈ సూచనతో నివేదికలను సమర్పించారు. ఎ. ఐ. సి. సి. లో ఒకవర్గంవారుకూడా ఈ మార్పిడి కోరుతున్నారు.

కాంగ్రెస్ వ్యవస్థలో అధ్యక్షునకు అసమాన హోదా కలదు. కార్యవర్గంలో వారికి ఇష్టమైనవారినేసభ్యులుగానియమించుకోవాలి. మంత్రివర్గ సభ్యులను నాయకుడు నియమించుకునేటట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులను నియమించుకోవాలి. కార్యవర్గసభ్యులుగా సహచరులను నియమించుకోవడంలో అధ్యక్షుడు ఎన్నో అంశాలను విచారించవలసి వుంటుంది. రాష్ట్రాలు, అల్పసంఖ్యాకవర్గాలు, యువకులు, స్త్రీలు వీరందరికీ తమ కార్యవర్గంలో ప్రాతినిధ్యం కలుగజేయాలి. అంతేకాని, అందరూ కలిసి పనిచేసేవారై ఉండాలి. ఇన్ని అంశాలవుప్పట్ల కార్యవర్గ ఏర్పాటులో మార్పు తీసుకురావడంమంచిదికాదనినివేదికలో సంఘసభ్యులు పేర్కొన్నారు.

శ్రీయుతులు యు. ఎన్. ఢేబర్, జగజీవన్ రాం, ఎస్. కె. పాటిల్, సి. సుబ్రహ్మణ్యం, సాదిక్ ఆలీ—వీరు అయిదుగురు కాంగ్రెస్ పునర్వ్యవస్థీకరణ సంఘంలో సభ్యులు.

పార్లమెంటులో కాంగ్రెస్‌పక్షాలు, రాష్ట్ర శాసనసభల్లో కాంగ్రెస్‌పక్షాలు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు, వృత్తులు, కార్మికులు, పరిశ్రమలు, సహకారసంఘాలు వీటన్నింటికీ ఎ. ఐ. సి. సి. లో ప్రాతినిధ్యం కలుగజేయాలని సంఘం సిఫారసు చేసింది.

పునర్వ్యవస్థీకరణసంఘాన్ని ఇటీవలనే కాంగ్రెస్ కార్యవర్గం నియమించింది. కాంగ్రెస్‌సంస్థను ఎక్కువ శక్తిగలదానినిగా జేయడానికి మార్గాలను సూచించవలసిందిగా ఈ సంఘాన్ని కార్యవర్గం కోరింది. కాంగ్రెస్ కార్యవర్గానికీ, కాంగ్రెస్ పార్లమెంటరీ కమిటీకూ శ్రీ హనుమంతయ్య సమర్పించిన పత్రాల నన్నింటినీ ఈ సంఘం పరిశీలించింది. పార్లమెంటరీ పద్ధతులో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ నెలకొల్పేందుకు కాంగ్రెస్ సంస్థను ఎక్కువ శక్తిగలదానినిగా తిరిగి చేయడానికి ఈ పత్రాలలో అనేక సూచనలు చేశారు.

కార్మికులు, కిసాన్‌లు, అధికాహారోత్పత్తి మొదలగు విషయాలను చూసేందుకు చాలా సంఘాలను ఎ. ఐ. సి. సి. ఏర్పాటుచేయాలనే సూచనను ఈ సంఘసభ్యులు ఆమోదించారు. విదేశ వ్యవహారాలను చూసేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేయాలనే సూచనను ఈ సంఘం నిరాకరించింది. ఇది చాలా ముఖ్యమైన విషయం కనుక ఎ. ఐ. సి. సి. ఏర్పాటుచేసే సంఘం దీనిని చూడటం సముచితం కాదని నివేదికలో ఉదహరించారు.

క్రమశిక్షణచర్యలు తీసుకునేందుకు ఒక సంఘాన్ని నియమించాలనీ, ఈ సంఘం క్రమశిక్షణ భావాన్ని కాంగ్రెస్‌లోనూ, దేశంలోనూ అభివృద్ధిపరిచే చర్యలను తీసుకోవాలనీ, క్రమశిక్షణను అభివృద్ధి చేసేందుకు ఒక ప్రత్యేకసంఘం ఉండవచ్చునని కూడా సంఘం సూచించింది.

పశువులపారుడువ్యాధి నివారణ కార్యక్రమం

శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్ర సరిహద్దువద్ద తనిఖీ కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం

విజయవాడ, జనవరి 13:—

శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్రసరిహద్దువద్ద కీలక స్థానాలలో కొన్ని తనిఖీ కేంద్రాలను ఏర్పాటుచేసి, పశువుల పారుడు అంటువ్యాధి రాకుండా అరికట్టే చర్యలను తీసుకోవాలని నిన్న ఇక్కడ జరిగిన జిల్లా పశువైద్య ఉద్యోగుల సమావేశంలో నిర్ణయించారు.

పశుపెంపక డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ సి. కృష్ణారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలోని పశువుల సంతలలో ఈ అంటు వ్యాధి ప్రవేశించకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలనికూడా సమావేశంలో నిర్ణయించారు.

ఈ అంటువ్యాధి నివారణకు రాష్ట్ర వ్యాప్తంగా తగిన చర్యలు తీసుకోటానికి ఏ విధానాన్ని అవలంబించాలో ఆలోచించటానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు పరుస్తారు. ఈ సమావేశానికి 16 మంది ఉద్యోగులు హాజరయ్యారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇట్టి కార్యక్రమం ముందుగా ఆంధ్రప్రదేశ్‌లోనే అమలులో పెట్టబోతున్నారని డాక్టర్ కృష్ణరావు చెప్పారు. ఈ అంటువ్యాధి పశువులకు [illegible] ఈ కార్యక్రమాన్ని ఆమల్లో పెట్టడం అవసరమనీ డిప్యూటీ డైరెక్టరు చెప్పారు.

ఈ కార్యక్రమంలో పశువైద్యశాఖ ఇంత వరకు తీసుకున్న చర్యలనుగూర్చి ప్రత్యేకోద్యోగి డాక్టర్ పి. యల్. నారాయణరావు సమీక్షిస్తూ తాయిల్యాండులో ప్రభుత్వం ఇటువంటి పథకాన్ని అమల్లో పెడుతున్నారన్నారు. ఈ వ్యాధి నివారణకు ముందుగా రక్షణచర్యలు తీసుకోనిచో వ్యాధి తిరిగి వ్యాపించవచ్చు నన్నారు. కాబట్టి ఎప్పుడూ అప్రమత్తులై ఉండా లన్నారు.

తప్పు అడుగువేస్తే కార్యక్రమం అంతా చెడుతుం దని ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరు, డాక్టర్. పి. యస్. రాజా ఉద్యోగులను హెచ్చరించారు.

కృష్ణాజిల్లా వెటరినరీ ఆఫీసరు డాక్టరు శ్రీ కామేశ్వరరావు అభివందనాలు తెలిపారు.

మాక్మిలన్ సభల బహిష్కరణ

ఆఫ్రికా రంగుజాతుల చర్య

శాలిస్బరీ (దక్షిణ రొడీషియా) జనవరి 14—

ఇక్కడి రంగు జాతులవారు ఆసియా జాతీయులు చాలామంది ఆఫ్రికా ప్రముఖులను ఉదాహరణగా తీసుకొని బ్రిటిష్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ వచ్చేవారం ఇక్కడ ఉపన్యసించనున్న సమావేశాన్ని బహిష్కరించాలని నిర్ణయించుకున్నారు.

రంగు జాతులు, ఆసియా జాతి వారి నాయకుడు శ్రీ గాస్టన్ థార్న్ క్రాఫ్ట్ మాట్లాడుతూ యీ సమావేశం జరిగే సినిమా హాలులోనికి తనవారిని రానిస్తామనే నిర్ణయం "శ్రీ మాక్మిలన్‌ను మోసపుచ్చడానికి జరిగిన ప్రచారం పన్నాగమే'' నని అన్నారు.

స్టాక్‌హోం, జనవరి 14:—

స్వెయిన్‌బ్యాంకు వట్టంపురేటుకు రేపటి నుండి నాలుగు శాతాన్ని ఐదు శాతానికి పెంచాలని నిర్ణయించింది.

కేరళ ఎన్నికలలో

ప్రభుత్వోద్యోగులకు ప్రమేయం: గవర్నరు సలహాదారు ఆదేశం

త్రివేంద్రం, జనవరి 14:—

కొందరు ప్రభుత్వోద్యోగులు ఎన్నికల ప్రచారంలో బహిరంగసభలలో పాల్గొనడం, ఓట్ల ప్రచారంచేయడం, తమకుగల రాజకీయ అభిమానానికి నిదర్శనగా తమ కిష్టమైన కాంగ్రెసు, పి. ఎస్. పి., కమ్యూనిస్టు అభ్యర్థులను బలపరచడం వంటి పనులు చేస్తున్నట్లు తనకు అనేక వార్తలు వస్తున్నాయని కేరళ గవర్నరు సలహాదారు శ్రీ పి. వి. ఆర్. రావు జిల్లా కలెక్టర్లకు అధికారపత్రం జారీచేశారు. అంతేగాక కొందరు ప్రభుత్వోద్యోగులు ఎన్నికల ప్రచారంలో, ఊరేగింపులలో బహిరంగంగా పాల్గొంటున్నట్లు, కొందరు ప్రభుత్వ భవనాలను పార్టీ సమావేశాలకు అనుమతి ఇస్తున్నట్లు కూడా తనకు రిపోర్టు వచ్చిందన్నారు ఆయన.

ప్రభుత్వోద్యోగుల యిలాంటి చర్యలు క్షమార్హంకావని, వారిపై క్రమరాహిత్య చర్యలు తీసుకోవలసి వుంటుందని, అలాంటి సందర్భంలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోగలమనీ శ్రీ రావు అన్నారు.

అలాంటి సందర్భాలలో ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణచర్య తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లకు అధికార పత్రాలు జారీచేశారు. అలా జిల్లా అధికారులు చర్య తీసుకోవడానికి వెనుకంజవేసే సందర్భాలలో వెంటనే తనకు తెలియజేయవలసి వుంటుందని ఆయన అన్నారు.

ఎలాగైనా, ప్రభుత్వోద్యోగులు చాలాభాగం ఎంతో ఉజ్వలంగా కృషి చేస్తున్నారని శ్రీ రావు అన్నారు.

జపానులో భారత రాయబారి పిలిపింపు

టోక్యో, జనవరి 14—

భారత రాయబారి శ్రీ పి. ఎస్. [illegible] తన ఉద్యోగాన్ని వదలి భారత దేశానికి [illegible] వరి ఒకటవ తేదీన వస్తారు. పది మాసాల క్రిందట ఆయన యీ పదవీ నిర్వహణకు పూనుకున్నారు.

ప్రధానమంత్రి నెహ్రూ ఆయన్ని తిరిగి పిలిపిస్తున్నారు. అయితే ఇందుకు కారణాలు తెలియవు. కాని, భారత దేశంలో ఆయనకు ఒక ముఖ్యోద్యోగ మిస్తారని ఇక్కడి వారు వూహాగానాలు చేస్తున్నారు.

ఇంత తొందరగా ఎందుకు పిలిపిస్తున్నారో తనకు తెలియదని శ్రీ సింగు అన్నారు.

ఈయన గౌరవార్థం జపాను చక్రవర్తి హిరోహిటో తన రాజభవనంలో విస్ప విందు చేశారు.

అర్ధకుంభమేలా

సుమారు 3 లక్షలమంది స్నానాలు

అలహాబాద్, జనవరి 15—

అర్ధకుంభమేలా మాసంలో ప్రముఖ స్నాన దినమైన మకర సంక్రాంతి సందర్భంగా నేడు గంగా, యమునా, (భూగర్భవాహిని) సరస్వతీ నదుల పవిత్ర సంగమంలో దాదాపు మూడు లక్షలమంది జనులు స్నానం చేశారు.

మకరరాశిలో సూర్యుని ప్రవేశానికి మకర సంక్రాంతి సంకేతం. హిందూ పంచాంగం ప్రకారం సూర్యుడు ఉత్తర దిశకు మొగ్గటం ఉత్తరాయణం ప్రారంభమవటం మకరసంక్రాంతి నుంచే.

చలి ఎంత తీవ్రంగాఉన్నా లెక్కచేయక యాత్రికులు పసుపుపచ్చని గంగా ప్రవాహం నీలిరంగు యమునా ప్రవాహంతో సంగమించే ప్రదేశంలో ప్రాతఃకాలంనుంచే స్నానాలు ప్రారంభించారు.

కాషాయంబరాలు ధరించిన సాధువులు ప్రార్థనలు, రామనామ కీర్తనలు చేస్తూ ప్రథమంగా స్నానం చేశారు. రెండు నదుల సంగమ ప్రదేశానికి యాత్రికులను తీసుకుని వెళ్లేందుకు గాను వెయ్యి పడవలను ఏర్పాటు చేశారు. సంగమ ప్రదేశంవద్ద అనేకులు పూజలు జరిపారు. సాధువులు చెప్పే హరికథలను పడవలలో ఉండి ఆలకించారు.

స్నానానంతరం యాత్రికులు వంటకాలూ, పళ్లూ, ఫలాలూ, డబ్బులూ బిచ్చగాళ్లకు దానాలు చేశారు.

వేతన నిర్ణాయకసంఘ సిఫార్సులు: స్టేషన్‌మాస్టర్ల విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 14—

తూర్పు రైల్వే జోన్‌కు చెందిన మూడు వేలమంది స్టేషనుమాస్టర్లు "వేతన నిర్ణాయక సంఘం తమ కనీస కోర్కెల్ని మన్నించక పోయినట్లయితే తాము అదే జీవితభత్యాల మీద సీనియారిటీకి చెరుపులేని పక్షంలో ఇతర రైల్వే జోన్లలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేసినట్లు స్టేషన్ మాస్టర్ల సంఘాధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ సుబిమన్ ఘోష్ తెలియజేశారు.

శ్రీ ఘోష్ ఇంకా ఇలా అన్నారు: "రెండు వేలకు పైగా స్టేషను మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లు కేంద్ర రైల్వే మంత్రికి సమర్పించడం కొరకు ఒక మెమొరాండం తయారుచేసి, సంతకాలు చేసి సిద్ధంగా ఉంచారు. మెమొరాండం కాపీ నొకదానిని రైల్వే బోర్డు సెక్రెటరీకి కూడా పంపుతారు. రాబొయ్యే పార్లమెంటు బడ్జెటు సమావేశాలు ప్రారంభమయ్యేనాటికి మిగిలిన స్టేషను మాస్టర్లు కూడా సహకరించగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ మెమొరాండం పూర్తిపాటం కొత్త సర్వీసు నిబంధనలకు అనుగుణంగా తమ కోర్కెల్ని తీర్చడం లేదా అవసరమైన బాధ్యతల మోసుస్తువారిని బాధ్యతలు రహితుల్ని చేయడం, అలాంటివారికి ఎక్కడైనా అవకాశాలు కలుగచేయాలి. వారి సర్వీసుకు భంగం కలుగకుండా ప్రస్తుతం తీసుకుంటున్న జీతాలకు లోపం రాకుండా చూడవలసిఉన్నది.

ప్రణాళిక క్రింద ఆంధ్ర ప్రదేశ్‌కు ఈయేడు కేటాయింపు

43 కోట్ల రూపాయలు

న్యూఢిల్లీ, జనవరి 15:—

ద్వితీయ ప్రణాళిక పరంగా 1960 61 సంవత్సరంలో ఖర్చు 43 కోట్ల రూపాయలుండాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు ప్రణాళికాసంఘ ప్రతినిధులమధ్య అంగీకారం కుదిరింది.

1960—61 సంవత్సరంలో కేటాయించబడిన మొత్తంలో అధిక భాగం విద్యుచ్ఛక్తి, నీటి పారుదల పథకాలకు కేటాయించబడిందట.

కాంగ్రెస్ సంస్థకు ఇందిరగాంధి సేవ

మహావీర్‌త్యాగి ప్రశంస

సదాశివనగర్, జనవరి 14—

గత సంవత్సరం కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీమతి ఇందిరాగాంధి పేరు ప్రతిపాదించ బడినప్పుడు, అంగీకరించవద్దని శ్రీ నెహ్రూకు తాను ఒకజాబు వ్రాశానని శ్రీ మహావీర్‌త్యాగి నేడు వెల్లడించారు.

"తాను విషయంలో ఏమీనా చేయజాలనని శ్రీ నెహ్రూ నాకు జవాబు వ్రాశారు. కాని శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ సంస్థకు చేసిన సేవను, అధ్యక్షపదవిని హుందాగా నిర్వర్తించిన పద్ధతిని చూసిన అనంతరం నెహ్రూ కుటుంబపు ఉదాత్త సాంప్రదాయాలను ఆమె నిలబెట్టిందని 'నేను ఒప్పుకొనక తప్పదు'' అని శ్రీ మహావీర్ త్యాగి అన్నారు.

భారత సైన్యం వార్షికోత్సవం

జనరల్ తిమ్మయ్యచే సైనికవందన స్వీకరణ

న్యూఢిల్లీ, జనవరి 15:—

భారత సైన్యం వివిధ భాగాలనుంచి సమీకరించబడిన 3,000 మంది సైనికులు చేసిన సైనిక విన్యాస సందర్భంలో సైనిక యుద్ధతంత్ర కార్యాధ్యక్షుడు జనరల్ కె. ఎస్. తిమ్మయ్య నేడిక్కడ సైనికవందనాన్ని స్వీకరించారు.

భారత సైన్యం 11వ వార్షికోత్సవ సందర్భంలో ఈ సైన్య విన్యాసం ఏర్పాటుచేయబడింది.

సైనిక, సివిల్ అధికారులు, పెక్కుమంది పురప్రముఖులు, రాయబార కార్యాలయాల ప్రతినిధులు ఈ సైనిక విన్యాసాన్ని వీక్షించారు.

సైనికులను ఉద్దేశిస్తూ జనరల్ తిమ్మయ్య ఇలా అన్నారు: "భారత సైన్యంలో భారత ప్రజలకు విశ్వాసమున్నది. క్రమ శిక్షణ, ఋజుమార్గానువర్తన, ప్రజా సేవానురక్తి, ఈ మూడింటి విషయంలోనూ మీరు ప్రజల ఆశలను వమ్ము చేయరు. 11 సంవత్సరాల క్రితం సరిగా ఇదేరోజున బ్రిటిష్‌వారు భారత సైన్యాలమీద ఆధిపత్యాన్ని వదులుకొని ఒక భారతీయుని అధికారిగా నియమించారు. హిమాలయా ప్రాంతాలలో పెద్ద యెత్తున రహదారి నిర్మాణం పథకాన్ని మనం త్వరలోనే చేపట్టబోతున్నాం. ఈవిషయంలో మీరు కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. కాని, మీసేవానురక్తి, సమర్థంగా పనిచేయగల్గిన సనత్తా ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయగలవు".

సైనిక దినోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 14:—

సైనిక దినోత్సవాల సందర్భంలో నావికశాఖాధికారి వైస్ ఎడ్మిరల్ ఆర్. డి. కటారి ఎయిర్ మార్షల్ యస్. ముఖర్జీ సైనిక ముఖ్యాధికారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

"సివిల్, మిలిటరీ, నావికోద్యోగుల తరుపున, నా తరపునకు,మీ అధికారంక్రింద పనిచేస్తున్నవారందరికీ సైనికదినోత్సవసందర్భంలోయినేనాహృదయపూర్వక శుభాకాంక్షలు''అని శ్రీ కటారి సందేశ పాఠం.

ఎయిర్‌మార్షల్ శ్రీ యస్ ముఖర్జీ సందేశం: దేశరక్షణకోసం పూర్తి సహకారాన్ని అభిలషిస్తున్నాను. వైమానికశాఖ ఉద్యోగుల తరపున, నా తరపున ఇవే నా శుభాకాంక్షలు.

"సైన్యంలో మీ సంపూర్ణ సహకారంతో పనిచేయడాని కెంతో ఆనందదాయకం.ఇకముందు కూడా మీకుండేయిలాంటి సంపూర్ణ సహకారమే మాకు లభించగలదని ఆశిస్తున్నాం."

ఇండియా-జోర్డాన్ వ్యాపార ఒడంబడిక

న్యూఢిల్లీ, జనవరి 14—

"ఇండియా, జోర్డాన్‌ల మధ్య వ్యాపార సంబంధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు ఈ రోజే కొనసాగినాయి. ఉభయ దేశాలు వాణిజ్యాన్ని అభివృద్ధిపరచుకోడానికి అంగీకరించినయీ ఒడంబడిక ప్రకారం ఒక సంవత్సరం కాలంపాటు వాణిజ్యం నిర్విఘ్నంగా కొనసాగించబడుతుంది'' అని రెండు దేశాల ప్రభుత్వ కార్యాలయాలు ప్రకటించినాయి.

భారతదేశం నుండి ఎగుమతి అయ్యే వస్తువులలో రసాయనాలు, మందులు, లైట్ ఇంజనీరింగు, సామగ్రి, ఆటవస్తువులు ఉంటాయి. ఆలివ్ నూనె గూడా ఎగుమతి చేయవచ్చు.

జోర్డాన్‌నుంచి వచ్చిన వాణిజ్య సంఘ సభ్యుడు శ్రీ హరీమ్ ఆరిఫ్, జోర్డాన్ ప్రభుత్వం తరపున వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ శ్రీ కె. ఆర్. [illegible] ఇండియా తరపున ఒడంబడిక పత్రంపై సంతకాలు చేశారు.

ప్రస్తుత ప్రపంచంలో మూడు కూటములు

అమెరికా, రష్యాలు కాక చైనాది మరొక కూటమని ఆచార్య రంగా భావన

కటక్, జనవరి 14:—

తటస్థ విధానం ఇక ఏ మాత్రం చెల్లనేరదనీ, దానివల్ల ప్రయోజనం పూర్తిగా శూన్యమని గుర్తించవలసిన సమయం ఆసన్నమయిందని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నేడు ఇక్కడ అన్నారు.

"ఆ విధానం ఇక నిలబడజాలదు'' అని అన్నారు శ్రీ రంగా.

పార్టీ నిర్మాణ వ్యవహారాలకు సంబంధించి ఒరిస్సాలో మూడురోజుల పర్యటనార్థమై వచ్చిన శ్రీ రంగా స్థానిక పత్రికావిలేఖరుల గోష్ఠిలో పై అభిప్రాయాన్ని వెల్లడించారు.

శ్రీ రంగా ఇంకా ఇలా అన్నారు:

"తటస్థవిధానం అన్నది రెండు కూటాలు వున్నప్పుడు మాత్రమే నెగ్గ గలదు. కాని, ఈనాడు మూడు, కూటాలు వున్నాయి. ఒకటి అమెరికా కూటమి, రెండవది రష్యా కూటమి, మూడవది చైనా కూటమి.''

"మొదటి రెండు కూటాలలో మనం తటస్థంగా ఉన్నటుగ్గానే రష్యా ఈనాడు చైనా, ఆగ్నేయ ఆసియా దేశాల మధ్య తటస్థంగా వ్యవహరించటానికి వాంఛిస్తున్నది. పశ్చిమ దేశాలతోగల విభేదాల విషయంలో ఒక ఒప్పందానికి రావటానికి కూడా చూస్తున్నది. ఇట్టి పరిస్థితుల్లో రష్యా, అమెరికాల మధ్య ఇండియా ఇంకా తటస్థంగా వ్యవహరించటంవల్ల ప్రయోజనం ఏమీ వుండదు.''

చైనా దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితుల్లో ఆగ్నేయ ఆసియా దేశాలైన ఇండియా, ఇండోనేసియా, బర్మా, థాయ్‌లాండ్, కంబోడియా, లావోస్—మొదలైనదేశాలవారంతా కలియటం చాలా అవసరమని శ్రీ రంగా అన్నారు.

తప్పనిసరిగా వచ్చే ఈ పరిణామాన్ని రాజకీయజ్ఞులు గుర్తించి పై అన్నిదేశాల మధ్య ఒక అంగీకారాన్ని సాధించటంద్వారా (సైనికమైనది కావచ్చు, లేక నైతికమైనది కావచ్చు) దాన్ని ఆహ్వానించాలని శ్రీ రంగా అన్నారు.

"అది త్వరలోనే రానున్నది. దానికి మనం ఏ విధంగా సహాయపడగలమో ఈ విషయాలను చర్చించటం ద్వారా తేల్చుకోవచ్చు. తటస్థవిధానం మన దేశానికి ఎంతైనా ప్రమాదకరం'' అని అన్నారు శ్రీ రంగా.

పాకిస్థాన్‌తో భారతదేశం సమష్టి రక్షణ ఏర్పాట్లుచేసుకోవటం విషయంపై మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా "ఆ విషయాన్ని మనం చర్చించా''లని ఆయన అన్నారు.

"పాకిస్థాన్‌తో మనకు భేదాభిప్రాయాలు వున్నప్పటికీ ఆ దేశంతో కలిసి సమష్టి రక్షణ ఏర్పాట్లు చేసుకునే అవకాశాన్ని మనం త్రోసివేయరాదు'' అని అన్నారు శ్రీ రంగా.

లడక్ ప్రాంతం తమదే అని పాకిస్థాన్ అంటున్నట్టు వినవచ్చిన వార్తలపై మీ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించగా శ్రీ రంగా ఇలా అన్నారు:

"ప్రస్తుతం మనం లక్కడ వుంటున్నాం. ఆ విషయం లేవనెత్తబడినప్పుడు దాన్ని మనం పరిశీలించాలి.''

విలేఖరులు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా కేరళలోకాంగ్రెస్,ముస్లిమ్‌లీగ్, ప్రజా—సోషలిస్టు పార్టీలవారు కలియటం "చాలా చెడ్డ విషయం అని, ఒక చెడ్డ దృష్టాంతరాన్ని సూచిస్తున్న''దని శ్రీ రంగా అన్నారు.

ఒరిస్సాలో స్వతంత్ర పార్టీ అవకాశాలనుగూర్చి ప్రశ్నించగా శ్రీ రంగా ఇలా అన్నారు:

"ఒరిస్సాలో ఇటు కాంగ్రెస్‌లోను, అటు గణతంత్రపరిషత్తులోను స్వతంత్రపార్టీ వాతావరణం బోలెడంత కానవస్తున్నది. అటువంటి శక్తులన్నిటిని సమీకరించి, ఒక పార్టీ వేదికను కల్పించినట్లయితే క్రమేణా అవి స్థిరమైన రాజకీయరూపం ధరించవచ్చు.''

"గణతంత్ర పరిషత్తును స్వతంత్ర పార్టీలో విలీనంచేసే విషయంపై సంభాషణలు ఏమైనా జరిగాయా అని ప్రశ్నించగా, "రాజకీయంగా అయితే మేం స్నేహితులుగా వున్నాం. పార్టీలుగా ఎప్పుడూ ఒకరితోఒకరు సంప్రదించుకోవటంలే'' దని శ్రీ రంగా అన్నారు.

జపాను-అమెరికా రక్షణ సంధి

చైనా ఆక్షేపణ

పెకింగు, జనవరి 14:—

జపాను—అమెరికా రక్షణ ఒడంబడిక తిరగ వ్రాసుకొనడం "చాలా తీవ్రమైన చర్య'' అనీ, అమెరికా "దురాక్రమణ, యుద్ధపు'' ఆలోచనలు కలిగివున్నదనీ చైనా నేటి రాత్రి ఆరోపించింది.

జపాను ప్రధానమంత్రి శ్రీ నొబు సూకె కిషీ వాషింగ్టన్ వెళ్లడం ఇక రెండురోజులున్నదనగా పెకింగు విదేశశాఖ ఒక ప్రకటనచేస్తూ, జపాను, యునైటెడ్ స్టేట్స్ రక్షణ ఒడంబడికను తిరగ వ్రాసుకొనే నెపంతో యునైటెడ్ స్టేట్సులోని సైనిక సంధిని జరుపుకొనిరావడానికై ఆయన అక్కడికి వెడుతున్నాడని ప్రకటించింది.

ఈ సంధి జరగడంవల్ల "ఆసియాదేశప్రజలు బాగా అప్రమత్తులు కావాలి'' అని ఈ ప్రకటన తెలియజేసింది.

ఈ సంధిని చైనా గట్టిగా వ్యతిరేకిస్తున్నది. "యునైటెడ్ స్టేట్స్, జపాను అభివృద్ధినిరోధకుల పన్నాగ''లను వమ్ముచేయడానికి జపాను ప్రజలు దీక్షతో పోరాటం జరుపుతారనే ఆశాభావాన్ని ఈ ప్రకటన వెలిబుచ్చింది.

శ్రీ కిషీ ప్రకటన

జపానులో ప్రస్తుతమున్న సైన్యాన్ని జపానుతో ముందు సంప్రదించకుండ ఇతర దూర ప్రాచ్యదేశాలకు అమెరికా తరలించరని తాను విశ్వసిస్తున్నానని జపాను ప్రధానమంత్రి శ్రీ నొబాసూకెకిషీఅన్నట్లుటోక్యోవార్త తెలియజేస్తున్నది

వాషింగ్టన్‌లో జనవరి 19న జపాను, యునైటెడ్ స్టేట్స్‌ల మధ్య జరుగనున్న నూతన రక్షణ సంధి పై సంతకాల సమయాన ఇచ్చిపుచ్చుకొనే పత్రాలలో ఉభయదేశాల మధ్య ఈ ముందు సంప్రదింపుల విషయం స్పష్టంచేయబడిందని ఆయన అన్నారు.

సంధిని తిరగవ్రాసుకొంటున్నందుకు అభ్యంతరాలను అమెరికా రాయబార కార్యాలయంలోను, ప్రభుత్వ పక్షమైన లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ కార్యాలయంలోను, ప్రధానమంత్రి ఇంటివద్ద అందజేశారు.

పశ్చిమ విదేశ మంత్రుల సభ

ఏప్రిల్ మధ్యలో

లండన్, జనవరి 14:—

యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ విదేశ మంత్రులు ఏప్రిల్ మధ్య కాలంలో ప్రత్యేక సమావేశం ఒకదానినిజరిపి ఒక నెల తరువాత జరుగనున్న శిఖరాగ్ర సమావేశానికిగాను తమ అభిప్రాయాలను సమన్వయపరుచు కుంటారని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారన్నారు.

ఈ మంత్రులు బహుశా వాషింగ్టన్‌లో సమావేశమవుతారని, అయితే, ఇంకా స్థలనిర్దేశం పూర్తిగా జరగలేదనీ వారన్నారు.

బెజవాడ మెడికల్ అసోసియేషన్‌చే ఉపన్యాసం ఏర్పాటు

విజయవాడ, జనవరి 15—

17—1—60 ఉదయం 10—30 గంటలకు బెజవాడ మెడికల్ ఎసోసియేషన్ మరియు విజయవాడ బ్రాంచి ఆఫ్ ఇండియన్ మెడికల్ ఎసోసియేషనువార్ల ఆధ్వర్యమున డాక్టరు ఎల్లాప్రగడ సుబ్బారావుగారి చతుర్థ స్మారక ఉపన్యాసము జరుగును. డాక్టరు సి. గోపాలన్ యం. డి. పి. హెచ్. డి. (డిప్యూటీ డైరెక్టర్, న్యూట్రిషన్ రిసర్చి ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్) ఆహారము—గుండెజబ్బు గురించి ఉపన్యసించెదరని డాక్టరు టి. ఎ. యస్. చలపతిరావుగారు తెలుపుచున్నారు.

రేడియో

జనవరి 17, ఆదివారం

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, వాద్యసంగీతం, 6—40 భక్తిరంజని: భద్రాద్రిరామప్రభాతం, 7—00 తె. వా., 7—15 అమరవాణి: సంస్కృతకార్యక్రమం సావిత్రీయమునంభాషణం (మహాభారతమునుండి కావ్యపఠనము) 7—30 అపురూపరాగములు: కీర్తనలు: అహిరి, 7—45 సంగీతశిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—15 పెలపెల్లి, మధ్యాహ్నం: 12—30 ఎం. గోపాలాచారి 1—00 సుగమసంగీతం. 1—30 రేడియోకళాశాల, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ఉభయకుశలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7—40 లలితసంగీతం: వింజమూరి సరస్వతి 7—50 ఆన్టన్‌చెకోవ్ నాటకాలు, కధానికలు ప్రసంగము: సి నరసింహశాస్త్రి (అమరేంద్ర) 8—00 ఎం. గోపాలాచార్, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—45 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి, 9—30 ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ 10—0 భక్తిరంజని, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 ఇ. వా., 7—30 ఎస్. కోదండపాణి వేణువు, 8—00 మధురగీతం, 8—15 ఉమని శంకర శాస్త్రి : వీణ, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం, 10—45 ఆటవిడుపు: నిర్వహణ జి. రామకృష్ణరావు, 12—00 హవాయన్, 12—30 కీర్తనలు, 1—00 హిందుస్థానీ సంగీతము, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—5 గీతమంజరి, ఎం. ఎల్. వసంతకుమారి, 2—00 త. వా., 4—00 వాతావరణ సూ., సాయంత్రం: 5—30 హరికేశనల్లూర్ ఎం. వైద్యలింగం, 7—15 ఇ. వా., 7—30 మిరాసా జి. కృష్ణన్: వీణ, 8—00 డి. విమల, 8—50 సంగీతసభ, 9—00 కిషన్లూర్ టి. ఎం. కృష్ణసుందరం, 9—30 తమిళదేశపు జానపదగేయాలు, 9—50 మధుర సంగీతం 10—00 భక్తిరంజని (విజయవాడనుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 మద్రాసు ఎ వలె, 7—00 ఇ. వా., 7—30 మద్రాసు ఎ వలె, 8—00 ఆం. వా., 8—15 మద్రాసు ఎవలె, మధ్యాహ్నం : 12—30 సూర్యసంక్రాంతి (తిరుచ్చినుండి రిలే), 1—30 ఆం. వా., 1—40 ...1—50 తె. వా., 3—00 విరామగీతం, 5—30 పాశ్చాత్యసంగీతం, 5—5 ... (ఆంగ్లములు), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—15 కదంబ 6—25 విరామసంగీతం 6—30 ఆన్టన్‌చెకోవ్ శతవార్షికోత్సవం, రూపకం, (తమిళం), రచన: కృ. వా. సుబ్రహ్మణ్యం, 6—45 వాద్యసంగీతం, 7—00 తె.వా., 7—15 వాద్యగోష్ఠి, 8—30 టి. వెంకటరామ అయ్యర్: వయోలిన్, 9—00 ఆం. వా., 9—30 పాశ్చాత్యసంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం : 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని 7—0 తె. వా., 7—15 సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 7—30 రాగలక్షణం, కేదారగౌళ, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా. 8—15 హిం. వా., 8—30 శాస్త్రీయ సంగీత్ 8—45 పిల్లలకు కొత్తపాటలు, 9—00 బహ్వేండ్ రీతియేం (హిందీ), మధ్యాహ్నం : 12—30 చిత్రజగత్, 1—00 రంగవల్లి, 1—30 రేడియో కళాశాల (విజయవాడనుండి రిలే), 1—50 తె.వా. 2—00 శాస్త్రీయ సంగీతం, 2—10 ఉ. వా., 2—20 బాలవినోదం, 3—0 ప్రకటింపబడును, సాయంత్రం : 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 నగరవాణి, 7—00 తె. వా., 7—15 కన్నడమును కార్యక్రమము, 7—30 రూపకం (ఉర్దూ), 8—00 చిత్రసీమ, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—45 ఎం. వి. సంపత్‌కుమార్ గీత్, భజన్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 రష్యన్ రచయిత చెకోవ్ శతవార్షికోత్సవ కార్యక్రమం, కధానిక: డి. రామలింగం, నాటిక: ఏ. రామకృష్ణరావు, భారతీయసారస్వతంలో చెకోవ్ స్థానం ప్రసంగం: గోరాశాస్త్రి, 10—00 లలితసంగీత గోష్ఠి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—45 ఎం. సి. సత్యనారాయణ, మధ్యాహ్నము : 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 శాస్త్రీయ సంగీతం, 2—20 హైదరాబాద్ ఎ వలె, 4—00 వాతావరణసూచన, సాయంత్రం : 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 ఎం. సి. సత్యనారాయణ, 8—0 హైదరాబాద్ ఎ వలె, 9—15 వాద్యబృందం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన—ప్రసార సమాప్తి.

మంగళగిరి, జనవరి 12 :— కాంగ్రెసు వర్కర్లు శ్రీ డి. సీతారామయ్య అధ్యక్షతను సమావేశమయ్యారు. లోగడ మండలి కాంగ్రెసువారు అన్నిపార్టీలలో కాంగ్రెసు ఆఫీసులు పెట్టి 10 మంది వర్కర్లను ఏర్పాటుచేసి ప్రతియింటికి వర్కర్లు వెళ్లి ప్రతివిషయం, వారి యిబ్బందులు, తెలుసుకొని కమిటీద్వారా వీరికి సౌకర్యములు కలుగ చేయుటకు, వారి యిబ్బందులు తొలగించుటకు కృషిచేసి ప్రజలకు కాంగ్రెసుయందు అభిమానము గలుగునట్లు చేసి యిప్పుడు కాంగ్రెసు యందున్న అవిశ్వాసమును తొలగించుటకు ప్రయత్నము చేయవలెనని మండలి కాంగ్రెసును కోరుచూ తీర్మానించారు.

సాలీనా 10,000 ఇంజనీర్ల తర్ఫీదు

కేంద్ర విద్యాశాఖ నూతన పథకం రూపొందించినట్లు శ్రీ గోపాలరెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) అనంతపురం, జనవరి 14:— వివిధ అభివృద్ధి పథకాలను తృతీయ ప్రణాళికా కాలంలో అమలు పరిచేందుకుగాను, సాలీనా పదివేల ఇంజనీర్లను తయారుచేసే నూతన ఇంజినీరింగ్ కళాశాల పథకాన్ని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ రూపొందించిందని నిన్న కేంద్రీ రెవిన్యూ పౌరవ్యయశాఖ మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి ప్రకటించారు.

భారత దేశంలో ప్రస్తుతం, డెబ్బదిఅయిదువేలమంది ఇంజినీర్లు ఉన్నారనీ, కాని వీరు సాధించవలసిన పనికి సరిపోరనీ శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ కళాశాలల్లో హైవే, టెలి-కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ప్రవేశపెట్టలేదనీ, రాబోయే సంవత్సరం నూతన ఇంజనీరింగ్ పద్ధతిని ప్రవేశపెడతారనీ శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

ఇంజనీరింగులో పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులను, డాక్టరేట్ కోర్సులను ప్రవేశపెట్టి నిపుణులను తయారుచేసి, విదేశాలనుంచి నిపుణులను తెప్పించుకోవలసిన అవసరం లేకుండా ప్రభుత్వంచేయా లనుకుంటూాందని మంత్రి ప్రకటించారు.

స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ గోపాలరెడ్డి విద్యార్థులను, సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ సమావేశానికి కలెక్టర్ శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. ఇంజనీరింగ్ కళాశాలలకు సమర్థులైన నిపుణులను ఆకర్షించేందుకు సేవాపరిస్థితిని మెరుగుపరచి, ఎక్కువ జీతాలివ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

భారీయంత్రాల ఉత్పత్తి, కళాశాలలకు వలయు సూక్ష్మతమగు పరికరాల ఉత్పత్తి దేశంలోనే చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు. ఇలాచేస్తే విదేశాలనుంచి వీటిని దిగుమతి చేసుకోవలసిన అవసరం తప్పుతుందన్నారు. కొద్దికాలంలోనే విద్యార్థులు, సిబ్బంది సాధించిన విజయాలను శ్రీ గోపాలరెడ్డి ప్రస్తుతించారు. ఇరవైలక్షల రూపాయలు ఖర్చుపెట్టి నూతన భవనాలను నిర్మించి ఒకటవ తరగతి సంస్థగా తయారుచేసినందుకు శ్రీ గోపాలరెడ్డి రాష్ట్రప్రభుత్వాన్ని అభినందించారు. అధునిక యంత్రాలు అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో గలవనీ, ఈ సౌకర్యాలు ఏ ఇతర కళాశాలలో లేవనీ మంత్రి వివరించారు. కళాశాల వర్ధిల్లాలని శ్రీ రెడ్డి ఆశీర్వదించారు.

అంతకుముందు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ శర్మ కళాశాలలోని వివిధ భాగాలను మంత్రికి ఎరుకపరిచారు. ప్రొఫెసర్ భువనేశ్వర్ స్వాగత పత్రాన్ని చదివారు. కళాశాల ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. ఇంజనీరు వృత్తిని ఎక్కువ ఆకర్షణీయంగా చేయవలెనని విజ్ఞాపించారు. సిబ్బంది కార్యదర్శి శ్రీ రఘుపతి కృతజ్ఞతను తెలిపారు.

హైదరాబాదులో అంతర కళాశాల ఉర్దూ సభలు

శ్రీ గోపాలరెడ్డిచే ప్రారంభం

హైదరాబాద్, జనవరి 14 :— ఆరవ అంతరకళాశాల ఉర్దూ సభలు జనవరి 18, 19, 20 తేదీలలో లేడీ హైదరీ క్లబ్బులో జరుగుతుంది. కేంద్ర ఆయవ్యయ శాఖామంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి 18వ తేదీ సాయంకాలం ఆరు గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. నగరం మేయరు శ్రీ రోషన్ అలీఖాన్ చివరిరోజున బహుమతులను పంచిపెడతారు.

ఈ సందర్భంలో 17వ తేదీన హోం శాఖా మంత్రి శ్రీ ఎం. నరసింగరావు సాహిత్య సమాలోచనలో ప్రసంగిస్తారు.

ప్రతి యేటా ఆనవాయితీగా వస్తూన్న ఈ కార్యక్రమాలలో ఉర్దూ అభిమానులు, విద్యార్థులూ ఉత్సాహంగా పాల్గొంటారు. వీటివల్ల వారి సృజనాత్మక శక్తికి ప్రోత్సాహం లభిస్తుంది. సౌభ్రాతృత్వభావం పెంపొందుతుంది. నాల్గవ వార్షిక ఉర్దూ సభలో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, ఉర్దూ రాష్ట్రంలోని ప్రాంతీయభాష అని ప్రకటించారు.

ఈ ఉత్సవం కార్యవర్గం అధ్యక్షుడు శ్రీ సయ్యద్ మహమూద్ అలీ మాతీన్, ఉత్సవంలోని వివిధ విభాగాలను నిర్వహించేందుకుగాను 15 మందిగల ఉపసంఘాన్ని నియమించారు.

ఈ ఉత్సవ సలహా సంఘం వివిధ కళాశాలల అధ్యాపకులతోరూపొందింది. ఉర్దూశాఖకు ప్రధానాధ్యాపకుడు శ్రీ అబ్దుల్ ఖ్వాదర్ సర్వారి ముఖ్య సంపాదకుడు.

కార్యక్రమంలో 18వ తేదీ సాయంకాలం సంగీత కచ్చేరీలు 19వ తేదీన ఉర్దూ ప్రదర్శనం, నాటకాలు, 20వ తేదీన కవిత్వపు పోటీ ఏర్పాటు చేశారు.

నిషిద్ధ చైనా ప్రచురణల స్వాధీనం

హైదరాబాదు, జనవరి 13:— 1959 నవంబరులో చైనా సంక్షేమసంస్థ ప్రకటించిన 'చైనాపునర్నిర్మాణం' అనే పుస్తకపు ప్రత్యేక అనుబంధం, 'భారత చైనా సరిహద్దు సమస్య పత్రాలూ, సత్యాలూ', యింగ్లీషు ప్రతులన్నింటినీ భారత ప్రభుత్వం అధీనం చేసుకొన్నట్లు ప్రకటించబడింది. ద్వేషంకూ, భారత చట్టంమీద, ప్రచురణలమీద అసంతృప్తికి దారితీయగల అంశాలు వాటిలో వున్నాయని ప్రభుత్వం ఆరోపించింది. ప్రతులు, పునర్ముద్రణలూ, అనువాదాలూ కల, పత్రాలన్నీ కూడా యిదేవిధంగా అధీనం చేసుకో బడినాయి.

"భారత—చైనాసరిహద్దు సమస్యను గురించిన సత్యం', సరిహద్దు వెనుకటికథ' అన్న పేర్లతో రెండువ్యాసాలు ఆపత్రాలలో వున్నాయి. వాటిలో భారత దేశానికి వ్యతిరేకమైన విషయాలుఅనేకం వున్నాయనీ, అసలే వుద్రిక్తంగావున్న యీ తరుణంలో, ఒకపక్కనారి సంప్రదింపులు జరుగుతుండగా, యిలాంటి ప్రచురణలు ... ప్రభుత్వానికి వ్యతిరేకమైన భావాలను రేకెత్తి... తాయని ప్రభుత్వం భావించి...

ఉపాధ్యాయ పండితపరిషత్తు

తాడేపల్లిగూడెం, జనవరి 11:— పశ్చిమ గోదావరిజిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు 21 వ వార్షిక సమావేశము శ్రీ జె. పార్థసారధి ప్రసాద్ అధ్యక్షతను ఇటీవల జరిగింది. ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా నామోదింప బడినవి:

ప్రభుత్వ కళాశాలలలోని ప్రాచ్యభాషాబోధకులైన పండితులకు తెలుగు యం. ఏ. లతో సమానముగా స్కేళ్లను ఇప్పించవలసిందిగాను, హైయ్యర్ సెకండరీ పాఠశాలలలో 6, 7 ఫారములలో తెలుగు సంస్కృతము బోధించు ప్రాచ్యభాషా బిరుదము గలవారికి రు 150 మొదలు 280 కు స్కేలు ఇయ్యవలసిందిగాను, ప్రతి ఉన్నత పాఠశాల యందును సంస్కృతము ఉరుదు పండితుని వలె ఒక తెలుగుపండితునిగూడ నియమించవలసిందిగాను, తెలుగు పండితులకు 24 పిరియడ్లు (4 సెక్షనులు) కనీసపు పని చాల భారముగానున్నది కనుక 21 పిరియడ్లు మాత్రమే కనీసపు పనిగా నిర్ణయించవలసిందిగాను ప్రభుత్వాన్ని ఈ సమావేశం కోరింది.

ఈ క్రింది కార్యవర్గపు ఎన్నికలు జరిగాయి: ... శ్రీ పెన్మెత్స మార్కండేయశాస్త్రి ... శ్రీ గరిమెళ్ల గంగాధరశాస్త్రి, కార్యదర్శి: శ్రీ గారపాటి శేషగిరిరావు (తాడేపల్లిగూడెం), సహాయకార్యదర్శి: శ్రీ తంగిరాల సుభావధాని (ధర్మాజిగూడెం), కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు ... మూర్తి, సత్యనారాయణ, వారణాసి వెంకట్రావు, రాయపల్లి శ్రీరామచంద్రమూర్తి, సి. హెచ్. చినవెంకట్రాజు, రామసుబ్బయ్యవార్లు, వేదుల సూర్యనారాయణశర్మ, సి. హెచ్. నరసింహమూర్తి, రాష్ట్ర పండితపరిషత్తు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు డి. సిహెచ్. నరసింహమూర్తి, యస్. సత్యనారాయణ మూర్తి, వేదుల సూర్యనారాయణశర్మ.

కేరళకు బియ్యం

సరఫరాచేయటానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

త్రివేంద్రం, జనవరి 14 :— 1960 వ సంవత్సరంలో ఒకలక్ష మూట ముప్ఫైవేల టన్నుల బియ్యాన్ని కేరళకు సరఫరా చేయటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నే డిక్కడ తెలియజేశారు.

కేరళలో చౌక ధరల దుకాణాలద్వారా కుటుంబానికి వారానికి ఒక కుంచం చొప్పున సరఫరా చేయటానికి ఈ బియ్యం సరిపోతాయనీనా, రాష్ట్ర ప్రభుత్వం అధికంగా బియ్యం కేటాయించబడాలని కోరిందని ఈ ప్రతినిధి వెల్లడించారు.

మదనపల్లి స్వతంత్రపార్టీ

మదనపల్లి, జనవరి 11 :— మదనపల్లి వాసవి భవనంలో నిన్న స్వాతంత్ర్య పార్టీ సానుభూతిపరుల సమావేశం శ్రీ పి. నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. తాలూకా కన్వీనరు శ్రీ సకలా ప్రభాకర్ పార్టీ ముఖ్యోద్దేశాలను, శ్రీ ఎన్. జి. రంగా, సి. రాజగోపాలాచార్యులుగారు ఫిబ్రవరిలో చిత్తూరు జిల్లా పర్యటన గురించి, స్వతంత్రపార్టీకి సభ్యులను చేర్చుకొను విషయమును గూర్చి విపులంగా చెప్పారు. ఈ క్రిందివారిలో ఒక తాత్కాలిక సంఘాన్ని ఎన్నుకున్నారు. శ్రీయుతులు పి. నారాయణరెడ్డి, డి. వెంకట్రమణసెట్టి, కె. ఎస్. వెంకటనర్సప్ప, డాక్టర్ బి. కె. మూర్తి, పి. రాజారాం, జి. వెంకటస్వామి, వి. ఆర్. వేణుగోపాల మొదలియార్, పి. శ్రీనివాసమూర్తి, ఎ. రామకృష్ణయ్య, ఎస్. ప్రభాకర్ (కన్వీనరు), సభ్యులను చేర్పించుట మొదలు పెట్టారు.

సైకిళ్ల దొంగతనాలు

మంగళగిరి, జనవరి 12: ఈ ప్రాంతాలలో ఇటీవల సైకిళ్ల దొంగతనాలు జాస్తి అయినందున పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జె. బలరామమూర్తి అనుమానస్తులను పట్టుకొని వారి యిండ్లు సోదా చేశారు. కొన్ని సైకిలు సామానులు, మూడు సైకిళ్లు పట్టుకొన్నట్లు చెబుతున్నారు. ఒకరుని అరెస్టు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు. (ము. వి.)

తెలుగునాడు

అరవల్లి

అరవల్లి జిల్లా పరిషత్తు హైస్కూలు స్టాఫ్ మెంబర్సు అసోసియేషన్ పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తునందలి 'విద్య సాంఘిక సంక్షేమం' స్థాయీసంఘ సభ్యురాలుగా ఎన్నికైన శ్రీమతి పెన్మెత్స సూర్యకాంతమ్మగారిని సన్మానించారు. ప్రార్థనానంతరం శ్రీమతి సూర్యకాంతమ్మగారికి బాలికలు క్రొత్తరీతిని స్వాగతమిచ్చారు. సభకు గ్రామ పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ నత్తి సూర్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయబృందం తరఫున హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. సత్యనారాయణమూర్తి స్వాగతపత్రం సమర్పించారు. సాంఘిక శాస్త్రోపాధ్యాయులు దశభాషాప్రవీణ, నాట్యాచార్య శ్రీ ఐ. ఎస్. పి. శర్మగారు అభినందనపత్రాన్నితాము రచించిన 'శర్మశతకము'ను బహూకరించారు. హిందీ పండితుడు శ్రీ ఆముజాల నరసింహమూర్తి అభినందనపత్రాన్ని సమర్పించారు. తెలుగు పండితుడు శ్రీ టి. అప్పారావుగారు, తోటపని ఉపాధ్యాయుడు శ్రీ డి. ప్రతాపరెడ్డిగారు, గ్రామస్థులైన శ్రీయుతులు కర్రి పిరిరెడ్డి, నత్తి సత్యనారాయణరెడ్డి, కె. సూర్యనారాయణరెడ్డిగారలు, శ్రీమతి సూర్యకాంతమ్మగారి దీక్షాపరాయణతను కొనియాడారు. శ్రీమతి సూర్యకాంతమ్మగారు ఉచితరీతిని సమాధానమిచ్చారు. సంఘ కార్యదర్శి శ్రీ చాగంటి నాగభూషణరావు సంఘం ఆమోదించిన తీర్మానాన్ని సూర్యకాంతమ్మగారికి అందజేశారు. తీర్మానం: ప్రభుత్వం ఉపాధ్యాయుల కష్టసుఖాలాలోచించి క్రొత్తగా నేర్పరచిన స్కేళ్లను జిల్లా పరిషత్తు అధ్యక్షుడు త్వరలో కార్యరూపంతో జిల్లా పరిషత్తు యాజమాన్యమున నడుపబడుచున్న పాఠశాలలలో ప్రవేశపెడతారనిఆశిస్తున్నామన్నారు. కార్యదర్శి శ్రీ చాగంటి నాగభూషణరావు అభివందన సమర్పణ, తేనేటివిందుతో సభ ముగిసింది.

తుని

పట్టణ మండలి కాంగ్రెసు సర్వసభ్య సమావేశం శ్రీ కుచ్చర్లపాటివారి కొట్లవద్ద ప్రెసిడెంటు శ్రీ పాలివేల రామునాయుడు అధ్యక్షతను జరిగింది. ఈ దిగువ తీర్మానాలు ఆమోదించారు. భారతదేశంలో అఖండమైన కాంగ్రెసు సేవచేసి ప్రజాదరణ పొంది అగ్రస్థానం వహించిన శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య అకాలమరణానికి తమ సంతాపం తెలిపారు. తునిపట్టణ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులను యధాతథంగా వుంచి, శ్రీమేడిది నారాయణమూర్తిని జాయింట్ సెక్రటరీగా ఈ సభవారు ఎన్నుకొన్నారు. భారత దేశ సరిహద్దులలో కమ్యూనిస్టు చైనావారు చేయుచున్న అక్రమచర్యలను విశితంగా విమర్శించారు.

రాజమండ్రి

కుంతముండ సహకార రూరల్ బ్యాంకు సర్వసభ్య సమావేశం దానిఅధ్యక్షుడు శ్రీ ఉదరకొండల రావు అధ్యక్షతను నమావేశమై యీ క్రిందివారిని నూతన డైరెక్టర్లుగా ఎన్నుకొన్నారు : శ్రీయుతులు ఉప్పు సూర్యనారాయణమూర్తి, ఉప్పుగంటి గవిర్రాజు, సంగీత సూరన్న, అద్దంకి భాస్కరరామమూర్తిశర్మ, ఉదర కొండలరావు, ఉప్పులూరు వెంకట్రామమూర్తి, వట్టికూటి తిరుపతిరావు, మొగలపు విశ్వనాథం, ఉదర వెంకట్రాయ చౌదరి, బలిజేపల్లి శ్రీరామరావు, గారపాటి సత్యనారాయణమూర్తిగారలు.

బొబ్బిలి

కళామందిర్‌లో 'రక్తకన్నీరు' నటీనటులు శ్రీయుతులు సి. నాగభూషణం, ఎస్. ఎస్. రామారావు, శ్రీమతి సీతగార్లు బొబ్బిలి విచ్చేసిన సందర్భంలో శ్రీ పొట్టి శ్రీరాములు నాట్యమండలి సన్మానం జరిపారు. ఈ సన్మానానికి శ్రీయుతులు సాలా కొండలరావు అధ్యక్షత వహించారు. సి. నారాయణ ప్రార్థనగీతంతో నాటి కార్యక్రమం ప్రారంభించారు. శ్రీ చెలికాని సీతారామస్వామి సన్మానితులను పుష్పమాలాలంకృతులను గావించారు. సన్మానపత్రసమర్పణ శ్రీ పొట్టి శ్రీరాములు నాట్యమండలి జరిపారు. డాక్టర్ ప్రతాపరావు, హరిహరరావుగార్లు ఉపన్యసించారు. సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీయుతులు నాగభూషణం, ఎస్.ఎస్. రామారావుగార్లు ఉపన్యసించారు. అల్పాహారవిందు జరిగినది. కన్వీనరు శ్రీ సుంకరపల్లి కస్తూరిరావువందనసమర్పణతో నాటికార్యక్రమం జయప్రదంగా ముగిసినది.

చీరాల

చీరాల నాయీ బ్రాహ్మణ సంఘం సమావేశం స్వర్ణ శివరామకృష్ణయ్యగారి అధ్యక్షతనుజరిగినది. కీ. శే. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి మృతికి సంతాపం వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మునిసిపాలిటీ కేంద్ర స్థానంలో క్షౌర శాలలు మునిసిపాలిటీవారే కట్టించి, చౌక అద్దెలకు నాయీబ్రాహ్మణులకు యివ్వాలని స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య ఉత్తరువులు జారీచేసినందులకు వారి కృతజ్ఞను తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మునిసిపల్ కమిషనర్లు, చైర్మన్లు పై ఉత్తరువులను సావధానంగా ఆలోచించి, పేద నాయీబ్రాహ్మణులకు సహాయపడగలందులకు ప్రార్థించారు. ప్రతి మునిసిపల్ ఆవరణలోయున్న నాయీబ్రాహ్మణ సంఘీయులు వారివారి స్థానికాధికారులను కలుసుకొనివారివల్ల తగు సహాయంపొందాలని తీర్మానించారు.

చలన చిత్ర కళాకారులకు ఆంధ్రా ఫిలిం ఛేంబరు సన్మానం

విజయవాడ, జనవరి 12— ప్రముఖ చలనచిత్ర సంగీత దర్శకుడు శ్రీ పి. ఆదినారాయణరావునూ, అగ్రశ్రేణి హాస్యనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యనూ ఆంధ్రా ఫిలిం ఛేంబరువారు సన్మానించారు.

శ్రీ ఆదినారాయణరావు 1958 సంవత్సరపు ఉత్తమ సంగీత దర్శకుడుగా బొంబాయి జర్నలిస్టుల సంఘంచే ఎన్నుకోబడినందుకూ, శ్రీ రేలంగి 116 చిత్రాలలో నటించినందుకు గౌరవపురస్సరంగా యీ సన్మానం ఏర్పాటు చేశారు. భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ అజిత్ బోస్ హాజరయ్యారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకే కీర్తి తెచ్చిన వారిద్దరికృషిని ప్రశంసిస్తూ ఆంధ్ర ఫిలిం ఛేంబరు అధ్యక్షుడు శ్రీ కె. సి. గంగ్వాల్ ప్రసంగించారు :'ఇంత గొప్ప గౌరవాన్ని అందుకొన్న ప్రథమ దక్షిణ భారత సంగీత దర్శకుడు శ్రీ ఆదినారాయణరావు, 'శ్రీ రేలంగిపేరు ఆంధ్రులలో ఎరుగనివారు లేరు. ఆయన పేరు వుంటేనే చిత్రం విజయవంతమవుతుంది' అని శ్రీ గంగ్వాల్ అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాల్సిందిగా యీ క్రిందివారు సందేశాలు పంపారు:

శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, అయ్యదేవర కాళేశ్వరరావు, తిరుపతి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ యస్. గోవిందరాజులు నాయుడు, శ్రీయుతులు జెమిని గణేషన్, ఎన్. టి. రామారావు, నాగయ్య.

కళాకారు లిద్దరికీ శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీయుతులు పి. పుల్లయ్య, జి. కృష్ణరాజు (ప్రభ) తులు ప్రసంగించారు. శ్రీ నాగిరెడ్డి ప్రసంగిస్తూ శ్రీయుతులు ఆదినారాయణరావూ, రేలంగి పరిశ్రమలో ప్రవేశించిన తొలిరోజుల్లో పడిన శ్రమను తలుచుకుంటే ఎవరికైనా కళ్లనెంట నీళ్లు రాకపోవనీ, ఆ కృషి ఫలితంగానే వారు నేడు యింత పేరయ్యారని చెప్పారు. తర్వాత శ్రీ నాగిరెడ్డి, ఆంధ్రా ఫిలిం ఛేంబర్ తరఫున శ్రీ ఆదినారాయణరావుకు వెండి షీల్డునూ, శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు వెండి ఫోటో స్టాండ్‌ను బహూకరించారు. విజయవాడ ఫిలిం ప్రేక్షక సంఘంవారు కళాకారులిద్దరికి సన్మానపత్రం చదివారు.

సన్మానానికి సమాధానం చెప్తూ శ్రీ ఆదినారాయణరావు, మానవజన్మ సార్థకత యితరులను ఆనందింపజేయటమేననీ, తన సంగీతంవల్ల ఇంత మందిని ఆనందింపజేస్తున్నానంటే తన జన్మ సఫలమైందనే తాను భావిస్తున్నాననీ చెప్పారు. "నేను యీ కృష్ణానదీతీరంలో, అర్జునుడుతపస్సు చేసిన యీ విజయవాడలో పుట్టాను. నా కింత గౌరవం లభించటానికి యీ కృష్ణా జలాల మహిమే కారణమేమో ! ఒకవిధంగా నేను యింట గెల్చి రచ్చ గెలిచాను. 'సువర్ణసుందరి' రజతోత్సవాన్ని చేసుకుందామంటే కారణం సంగీతమేనని పలువురు ప్రశంసించారు. ఆ ధైర్యంతోనే, సాహసించి శాస్త్రీయసంగీతాన్ని ప్రవేశపెట్టాను. వారంటే గొప్పవాళ్లు బొంబాయి చిత్రరంగంలో అనేకులున్నారు. వారందరిలోనూ నాకీ గౌరవం లభించిందంటే నేను శాస్త్రీయ సంగీతాన్ని ప్రవేశపెట్టటమే కారణం. 35 సంవత్సరాల నా సంగీత అనుభవానికి ఒక రూపం యిచ్చాను. ఈ బహుమతి అందుకోవటంతో నా జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. నా జీవితంపోయేకాదు చలనచిత్ర చరిత్రతోనే చారిత్రాత్మక ఘట్టం. ఇక చిత్రనిర్మాణం విషయానికి వస్తే కేవలం కళాత్మకంగా నిర్మిస్తే జనం ఆనందించరు. వినోదం ప్రధానం. ఈ విషయంలో శ్రీ నాగిరెడ్డి వారికు మార్గదర్శకులు.'' అన్నారు శ్రీ ఆదినారాయణరావు.

శ్రీ రేలంగి అధ్యక్షులకు, కళాకారులకూ, పోషకులకూ వందనాలు చెప్తూ ప్రసంగం ప్రారంభించారు. "సన్మానాలు లేనంతకాలం హాయిగా, వున్నాను. సన్మానాలు ఎక్కువయినాయి తర్వాత భయం ఎక్కువయింది. ఉపన్యాసం అంటేనే నాకు భయం. అది సహజం. ఉపన్యసించటం ఎంత కష్టమో 'శాంతినివాసం' చిత్రంలో నటించి చూపాను. అసలు యీ సన్మానాలు నాకు హైదరాబాద్‌లో ఆంధ్ర నాటక కళాపరిషత్తులో ప్రారంభమైనాయి. ఈ రోజు నాకు పండుగ. సన్మానం అంటే పండగేగా. ఇదివరకు శత దినోత్సవానికి వస్తే పండగగా వుంది. పండగని అనందిస్తాగానీ ఉపన్యసించమంటే భయం. ఇప్పుడూ భయంగానే వుంది. గాభరాగా. ఇదివరకు ప్రసంగించవలసివస్తే, పాత రోజులూ, కష్టాలూ అన్నీ జ్ఞాపకం వచ్చి, ఏడుపొచ్చి మాటలొచ్చేవికాదు. అన్నికష్టాలుపడ్డాను. నేను పదో యేటనాటకాల్లో ప్రవేశించాను. నాటకాలపునాదే నన్ను యిప్పటికీ నిలబెట్టుతోంది. నేను సినిమాల్లో ప్రవేశించేసరికి టాకీలులేవు, మూకీలే. నేల టిక్కెట్టు బేడా. శ్రీకృష్ణ తులాభారంలో వేషం యిస్తామంటే వెళ్లాను. 75 రూపాయలిచ్చారు. ఆ డబ్బంతా మిగిల్చేశాను. తిండి వాళ్లే పెట్టారు. ఆరోజుల్లో సినిమాల్లో నటించటమంటే నీచం, అమర్యాద, అగౌరవం అనేవాళ్లు. మేము లక్షలార్జిస్తున్నామనుకుంటారు మీరు. మేం సంపాదించిందంతా గవర్నమెంటుకే పోతోంది. మిగతాది దానధర్మాలకు పోతోంది. రకరకాలమంది రకరకాలుగా కల్లబొల్లి కథలు చెప్పి, మాయచేసి ధర్మాలు తీసుకుపోతారు. ఇంతకీ నేను యిన్ని సంవత్సరాల్లోనూ కనీసం 15 లక్షల రూపాయలు సంపాదించాను యిప్పటికి 75,000 రూపాయల ఇల్లుమాత్రం మిగిలింది. మీ ఆదరణ అంతా మీ అనురాగం. పూర్వాపరాలు నే నింకా మరిచిపోలేదు. మిమ్మల్ని ఆనందపెట్టటానికే నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. ఎన్నైనా తప్పులుంటే ఉత్తరాలలో రాయవచ్చు. దిద్దుకుంటాను. ఇతర భాషాచిత్రాల్లో నటించాలని వుంది. కాని, ఇంతవరకు నాకు తమిళమే ఆ ఆ లా రావు. ఇంకా హిందీ ఏం వసుంది?''

శ్రీ కె. సుబ్రహ్మణ్యం వందన సమర్పణంతో, వింజమూరి లక్ష్మి జాతీయగీతంతో సభ ముగిసింది.

కాకినాడ డివిజన్‌లో పొదుపు ఉద్యమం

కాకినాడ, జనవరి 11 : రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ జి. వి. పలపతిరావు, తాసిల్దార్ శ్రీ వై. రమణారావు, నేషనల్ సేవింగ్సు ఆర్గనైజరు శ్రీ బి. కేశవరావు పోస్టల్ అధికారులతో కలసి చిన్న చిన్న మొత్తాల పొదుపు పథకాలు కార్యక్రమాన్ని సాగించి, ఆదేరోజున రు. 3000 లు. వసూలుచేసి మరి 50,000 ల మేరకు వాగ్దానాలు తీసుకొన్నారు. ఈ ఉద్యమ కార్యక్రమం యీ జిల్లాలో జనవరి ఫిబ్రవరి వరకు సాగుతుంది.

నూతన భావాల కనుగుణంగా న్యాయవాదులు నడచుకోవాలి

ఏలూరు న్యాయవాదుల సంఘంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మునికన్నయ్య ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఏలూరు, జనవరి 12 :— న్యాయవాదులు కాలమార్పిడికి అనుగుణంగా నడుచుకోవాలనీ, దేశంలో ప్రచారంలోనున్న నూతనభావాలకు, పద్ధతులకు తగినటుల ప్రవర్తించాలనీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డి. మునికన్నయ్య వక్కాణించారు.

న్యాయమూర్తి శ్రీ డి. మునికన్నయ్య ఏలూరు వచ్చారు. ఏలూరు న్యాయవాదుల సంఘం నిన్న సాయంకాలం వీరి గౌరవార్థం తేనీటి విందును ఏర్పాటుచేశారు. జిల్లాజడ్జి శ్రీ యం. రామమూర్తి, అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ బి. ఆర్. చలపతిరావు, సబార్డినేట్ జడ్జి శ్రీ బి. వెంకటరమణ, ఈ తేనీటివిందుకు హాజరయ్యారు.

స్థానిక న్యాయవాది సంఘం అధ్యక్షుడు శ్రీ వి. పద్మనాభం న్యాయమూర్తి శ్రీ మునికన్నయ్యకు స్వాగతం చెప్పారు. హిందూన్యాయశాస్త్రానికి సంబంధించిన దావాలు, ఆస్తి, వ్యాపారానికి సంబంధించిన దావాలతో పోల్చి చూస్తే ఇంతక్రితం చాలా బాగుండేవనీ, ఇటీవల హిందూ న్యాయశాస్త్రంలో చాలా శాఖలలో చేసిన మార్పిడి వల్ల హిందూ న్యాయశాస్త్రానికి సంబంధించిన దావాలలోని చమత్కారం పోయిందనీ, వారసత్వపు హక్కు, వారసుల క్రమం, హిందూమతంతో కలిసి ఉండేదనీ, ఇప్పుడు మతసంబంధం లేకుండా చేశారనీ శ్రీ వి. పద్మనాభం చెప్పారు.

క్రింది కోర్టుల సంవాద ఉత్తర్వులపై చేసిన అప్పీళ్లను హైకోర్టులో సత్వరంగా విచారణ చేయాలని శ్రీ పద్మనాభం సూచించారు.

న్యాయమూర్తి శ్రీ మునికన్నయ్య సమాధానమిస్తూ నేటి హిందూసమాజంలోని ఆదర్శాలను ఆధారం చేసుకుని హిందూన్యాయశాస్త్రాన్ని రూపొందించా రన్నారు. న్యాయవాదులు అతిశ్రద్ధతో, తెలివితేటలు ఉపయోగించి వాదించవలసిన దావాలు హైకోర్టులో ఎన్నోఉన్నా యన్నారు. కాబట్టి న్యాయవాదులు కాలానుగుణంగా సంచరించా లన్నారు.

అప్పీళ్లను సత్వరంగా విచారణ జరిపించే విషయాన్నిగూర్చి మాట్లాడుతూ న్యాయమూర్తి శ్రీ మునికన్నయ్య సత్వరవిచారణ చాలా కారణాలపై ఆధారపడి ఉంటుందన్నారు. న్యాయవాదులే దావావిచారణకు సిద్ధంగా ఉండరని చెప్పారు. ఇదీ ఒక కారణమేనన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లానుంచి, ఏలూరు నుంచి చాలామంది ప్రముఖులు వచ్చారనీ, ఒక గవర్నరు, ఇరువురు హైకోర్టు జడ్జీలు, ప్రముఖ రాజకీయవేత్తలు పశ్చిమ గోదావరి జిల్లావారనీ, ఏలూరు న్యాయవాదుల సంఘం అంటే తనకు సదభిప్రాయం గలదని న్యాయమూర్తి శ్రీ మునికన్నయ్య చెప్పారు.

న్యాయమూర్తి ఏలూరు పురపాలకసంఘ కార్యాలయాన్ని సందర్శించారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ డి. వెంకటరావు స్వాగతం చెప్పారు. సన్మాన పత్రాన్ని సమర్పించారు.

తనకు చేసిన సన్మానానికి న్యాయమూర్తి కృతజ్ఞత తెలిపారు. ఏలూరుకు తాము క్రొత్త వారు కాదన్నారు. గత 40 సంవత్సరాలనుంచి ఏలూరు తనకు తెలుసునన్నారు. కాని ఏలూరులో చెప్పుకోదగినంత అభివృద్ధి కనిపించటం లేదన్నారు. ఏలూరు పట్టణాన్ని అనేక విధాల అభివృద్ధి చేయవచ్చునన్నారు. పౌరసౌకర్యాలను అభివృద్ధిపరచి, మురికి పేటలను పురపాలక సంఘ సభ్యులు బాగుపడేటట్లు చూడాలని విజ్ఞాపన చేశారు.

పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. వెంకటప్పయ్య కృతజ్ఞత తెలిపారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణన్ చిత్రపటాన్ని పురమందిరంలోనున్న ఏలూరు క్లబ్బులో సాయంకాలం న్యాయమూర్తి శ్రీ మునికన్నయ్య ఆవిష్కరించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు అధ్యక్షత వహించారు.

చేనేత కాంగ్రెసు

మంగళగిరి, జనవరి 12:— శ్రీ కాసినబసవరాజు ఆంధ్ర చేనేత సహకార సంఘాధ్యక్షులుగా ఎన్నుకోబడినందున చేనేత కాంగ్రెసువారు వారిని సన్మానించుటకు గౌరవించుటకు సి. కె. హైస్కూలులో శ్రీ కె. వి. సుబ్బయ్యచౌదరి అధ్యక్షతక్రింద యీ రోజు సాయంత్రం సభజరిపారు.

శ్రీయుతులు ప్రగడ కోటయ్య, అక్కల కోటయ్య, టి. రామకృష్ణ, శ్రీ బసవరాజు చేనేత కాంగ్రెసు అధ్యక్షులుగా వుండి చేనేత ప్రజలకు చేసిన సేవ, సంఘాభివృద్ధికి చేసిన కృషి, త్యాగమును అభినందిస్తూ మాట్లాడారు. చేనేత పారిశ్రామికులయిబ్బందులు కష్టములు చెప్పుచూ నూలు ధరలు విపరీతముగా పెరిగినందున గుడ్డ ధరలు హెచ్చు అయిన సందర్భమున పారిశ్రామికులకు వచ్చు ఆదాయం తగ్గనని అందువల్ల పారిశ్రామికులకు కొంత యిబ్బందులు, కష్టములు గలుగుచుగాన మనము సమిష్టిగా ఆందోళన జరిపి ప్రతిచోట చేనేత కాంగ్రెసు యాజమాన్యమున పారిశ్రామికులు మహజర్లు తయారుచేసి నూలు ధరలు తగ్గించవలయునని ప్రభుత్వమును కోరుచు ఆయా జిల్లా అధికారులవద్దకు వెళ్లి మహజర్లు సమర్పించాలనీ, ప్రతిచోట అహింసాయుతముగా ఆందోళన జరపాలనీ, ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రజాస్వామ్యములో ప్రజలు వారి హక్కులు రక్షించుకొనుటకు శాంతియుతంగా ఆందోళన జరిపి వారి కష్టములు తొలగించుకొనుటకు హక్కుగలదనీ, కేరళలో ప్రజలు వారి హక్కులకొరకు ఆందోళన జరిపి ప్రభుత్వమును తొలగించి, వారి హక్కులు పొందుటకు ప్రయత్నించి నెగ్గినారనీ, ప్రజాస్వామ్యములో యిది చాలా ముఖ్యవిషయమని చెప్పారు. శ్రీ ఎ. గోపాలరావు గారు అభివందన సమర్పణతో సభ ముగిసింది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు అభినందనలు

హరిజనులకు పర్వదినం

బందరు, జనవరి 12:— శ్రీ గోవాడ నిరీక్షణరావు ఇలా వ్రాస్తున్నారు: "గాంధిజీ ఆశించిన రామరాజ్యంతోపాటు వారి కలలు నేడు నిజమైనాయి. భారతజాతికి అంతటికీ ఆదర్శప్రాయ మయిన శ్రీ దామోదరం సంజీవయ్యగారి ఎన్నికయే నేడు నిదర్శనమనక తప్పదు. భారత హరిజను లందరకూ యీనాడు పర్వదినం.

గాంధిమహాత్ముని ఆశయం సిద్ధించిందనక తప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో యిలాంటి మార్గదర్శకులై, 30 సం. రాల రాజకీయ జీవిత మొక ఎత్తు, త్యాగధనముతో ఆదర్శమార్గం చూపిన ఈ ఒక్కరోజు ఒక ఎత్తు. శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి విశాల హృదయంవల్ల లభించిన యీనాటి కీర్తితోపాటు, ఈ సంఘటన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించక తప్పదు.

శ్రీ రాజుగారికి, శ్రీ సంజీవరెడ్డిగారికి హరిజన జాతి కృతజ్ఞులై వుండగలదు. వీరుచూపిన ఆదర్శమార్గాన్ని హరిజనులు సద్వినియోగం చేసుకొనగలరని ఆశిస్తున్నాను. ఏకగ్రీవంగా హరిజనుని ముఖ్యమంత్రిని చేసిన కీర్తి ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే దక్కింది.''

రాజమండ్రి పట్టణ కాంగ్రెసు అధ్యక్షుని శుభాకాంక్షలు

రాజమండ్రి, జనవరి 12 :— శ్రీ సంజీవయ్య నాయకత్వాన ఏర్పడిన ఆంధ్ర నూతన మంత్రివర్గానికి నా హృదయపూర్వక స్వాగతం. సోషలిస్టు వ్యవస్థా స్థాపనలక్ష్యంగల నేటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో శ్రీ అల్లూరి శ్రీ పి. వి. జి. శ్రీ పిడతల వంటి యువకులు మంత్రులుగావుండడం, సోషలిస్టు శక్తుల పురోగమనానికి, ఆంధ్రలో నాంది ప్రస్తావన కాగలదని ఆశిస్తూ వున్నాను. మంత్రివర్గంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి కాముకులేననడం అతిశయోక్తి కాదు. ఆంధ్రకు మంచిరోజులు రావడమేగాక యావద్భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శప్రాయంగా సోషలిస్టు సమాజవ్యవస్థా నిర్మాణానికి పురోగామి దృక్పథంతో వ్యవహరించగలదనడానికి ఎట్టి సందేహం వుండబోదు.

యువకుని నాయకత్వం క్రింద ఏర్పడి ఆత్యధిక యువకులూ, అనుభవజ్ఞులూ, అభివృద్ధి కాములూ అయిన పెద్దలు కలిగిన యీ మంత్రివర్గానికి మా పట్టణ కాంగ్రెసు శుభాకాంక్షలు తెలియజేస్తోందని అధ్యక్షుడు శ్రీ మామిడి అప్పారావు వ్రాస్తున్నారు.

అభినందనసభ

పాలకొల్లు, జనవరి 12 :— శ్రీ సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంలో నిన్న పాలకొల్లు హరిజన, క్రైస్తవ, వెనుకబడిన తరగతుల కార్యకర్తల ఆధ్వర్యాన పాలకొల్లులో గొప్ప అభినందనసభ జరిపారు. సభకు పరిసర ప్రాంతాల నుండి సుమారు 400 మంది కార్యకర్తలు హాజరైనారు. సభకు ప. గో. జిల్లా నేషనల్ రిపబ్లిక్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. గనిరాజుగారధ్యక్షత వహించారు. ప. గో. జిల్లా వ్యవసాయకూలీకాంగ్రెస్అధ్యక్షులు శ్రీ డేనియల్ స్మిత్‌గారు సభను ప్రారంభించారు. శ్రీ సంజీవయ్య గత ఎనిమిది సంవత్సరాలుగా మంత్రి సంపాదించిన అనుభవాన్ని గూర్చిన్నీ అన్ని వర్గాల వారి అభిమానాన్ని చూరగొనగల్గిన సుగుణ లక్షణాలను గూర్చిన్నీ శ్రీ చీకట్ల శ్రీమత్తెనర్సింహం, శ్రీ కటికిరెడ్డి తాతయ్య, శ్రీ బి. మనోహరం గార్లు ఉపన్యసించారు. ఒక హరిజనుని ముఖ్యమంత్రిగా ఎన్నుకుని మహాత్ముని ఆశయసిద్ధికి దోహదమిచ్చి హరిజన క్రైస్తవ, వెనుకబడిన తదితర పేదప్రజల హృదయాలను చూరగొనగల్గిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంస్థకు, అధినేతలు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ సంజీవరెడ్డిగార్లను అభినందిస్తూ శ్రీ చీకట్ల శ్రీహోడగిరి ప్రవేశపెట్టిన తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించారు. ముఖ్యమంత్రి సంజీవయ్యను స్వయముగా పాలకొల్లు ఆహ్వానించి సన్మానించుటకుగాను శ్రీ దాసరి పెరుమాళ్లు అధ్యక్షతను ఒకఆహ్వానసంఘాన్ని ఏర్పాటుచేశారు. కన్‌వీనర్ శ్రీ దుండి సుబ్బారావు అభివందనముతో సభ ముగిసింది.

లలితకళాసమితి

తాడేపల్లిగూడెం, జనవరి 12:— లలిత కళాసమితి ప్రాంగణంలో, విజయవాడ, నవ్య కళా మండలి వారిచే, ఇదేమిటి అనే నాటకము ప్రదర్శించి ప్రేక్షకుల మెప్పు పొందారు.

సమితి కార్యదర్శి, శ్రీ యడ్లపూడి సూర్యనారాయణమూర్తి ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

నాటక ప్రదర్శన అనంతరం శ్రీ జె. పి. ప్రసాద్ సమితి తరఫున, నవ్యకళా మండలికి రు. 58 లు బహూకరించారు.

శ్రీ దామోజీపురపు బదరీనారాయణరావు నాటకంలో ప్రధాన పాత్రను సమర్థతతో నిర్వహించి శ్రీ పి. వెంకటేశ్వరరావుగారికి ప్రత్యేక బహుమతి నిమిత్తం రు. 25 లు ఇచ్చి సత్కరించారు.

శాంతి సాధనలో చరిత్ర కారులపాత్ర

శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ వివరణ

మద్రాస్, జనవరి 14:— దేశదేశాల ప్రజల మధ్య సుహృద్భావ పూర్వకమైన సామరస్యాన్ని, ఒకరి నొకరు అర్థంచేసుకోవాలనే సహోదరభావాన్ని పెంపొందించటానికి చరిత్రకారులు శాంతి దూతలై సమర్థంగా కృషి చేయగలరని, మద్రాస్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ నే డిక్కడ వక్కాణించారు.

చరిత్ర నభ్యసించే విద్యార్థులు, చరిత్రను బోధించే అధ్యాపకులు, చరిత్రకారులుపాక్షికమైన సంకుచితమైన, ప్రాంతీయ పరిమితులకు అతీతులై వసుధైక కుటుంబం అనే దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, "చారిత్రక సత్యాలు" అనే అంశంమీద ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ అన్నారు.

రాజకీయ సంఘటనలను చారిత్రకంగా క్రోడీకరించటమేకాక, వైద్య శాస్త్రం, సాంకేతిక శాస్త్రం, కళలు, నాగరికత తత్సంబంధమైన అనుబంధ అంశాల మీదకూడా చారిత్రక పరిశీలన, క్రోడీకరణ అవసరమని ఆయన అభిభాషించారు. పరస్పర సన్నిహితములైన ఈ అంశాలన్నింటి చరిత్ర వ్రాయబడినదే, ప్రపంచ సమగ్ర చరిత్రను చరిత్రకారులు వ్రాయగలరు అని పేర్కొన్నారు.

సమావేశంలో పాల్గొంటున్న వారికి స్వాగతమిస్తూ, ప్రముఖ అమెరికా, భారతీయ చరిత్రకారులను ఒకచోట సమావేశపర్చటమే సమావేశ లక్ష్యమని, అమెరికా ప్రచారశాఖ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ ఎల్. ఫంక్ అన్నారు.

ఖాదీగ్రామ పరిశ్రమల సంస్థ

పత్తికొనుగోలుపై అమ్మకంపన్ను మినహాయింపు

హైదరాబాద్, జనవరి: 14— అఖిలభారత ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్ వారు ఖాదీ నూలునుగానీ, ఖాదీ వస్త్రాలనుగాని ఉత్పత్తి చేయడానికి చేసే పత్తి కొనుగోలుపై జనవరి 1 వ తేదీనుంచి అమ్మకం పన్నును మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువుచేసింది.

హైకోర్టు న్యాయమూర్తి గుడివాడకు రాక

గుడివాడ, జనవరి 12— ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ డి. మునికన్నయ్య నాయుడు ఇక్కడ కోర్టుల తనిఖీ నిమిత్తం విచ్చేసిన సందర్భంలో న్యాయవాదుల సంఘం విందుచేశారు. అధ్యక్షుడు శ్రీ పి. బి. ఆనంగరాచారి, కార్యదర్శి కూచిపూడి కుటుంబరావు, న్యాయమూర్తికి స్వాగతం చెప్పారు. న్యాయమూర్తి సన్మానానికి కృతజ్ఞత తెలిపి, న్యాయ విచారణలో న్యాయమూర్తి న్యాయవాదుల సహకార మెంతైనా అవసరమని, అట్టి పరిస్థితి న్యాయమూర్తుల ఆదరణ వృథా వసవల్లనే లభ్యం కాగలదని, చెప్పారు. వందన సమర్పణతో సభ ముగిసింది.

మాస్టర్సు సంఘం

మంగళగిరి, జనవరి 12 : మంగళగిరి మాస్టర్సు ఎస్సోసియేషన్ సాధారణ సభ్యుల సమావేశ పంచమ వార్షికోత్సవం శ్రీ తాటిపర్తి శ్రీ కంఠముగారి అధ్యక్షత క్రింద యిటీవల జరిగింది. యీ దిగువ వారితో నూతన కార్యవర్గమును ఎన్నుకొన బడెను.

అధ్యక్షులు: శ్రీ యం. మంగయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ గోవినాగన్న, కార్యదర్శి: శ్రీ జంజనం రామన్న, సహాయ కార్యదర్శి శ్రీ జె. మంగళాద్రి కోశాధికారి శ్రీ జి. వాగముని 10 మంది కార్యవర్గమును ఎన్నుకున్నారు.

మంగళగిరి సబ్‌తాలూకా జనాభా సుమారు 60 వేల మంది వుండి చుట్టుపట్ల గ్రామాదులకు వ్యాపార కేంద్రముగావుండి భారతదేశ ప్రముఖ పుణ్యక్షేత్రములలో నొకటైన మంగళగిరిలో ప్రజాసౌకర్యమునునకు వ్యాపారుల సౌకర్యము నిమిత్తం స్టేటుబ్యాంకివారు గాని ఇండియన్ బ్యాంకు వారు గాని వారి బ్రాంచిని యిచ్చట స్థాపించ వలయునని కోరుచున్నారు.

కర్నూలుజిల్లా పశుప్రదర్శనం

నంద్యాల, జనవరి 13 :— కర్నూలుజిల్లా రెండవ పశుప్రదర్శనం నంద్యాల పశువుల ఆసుపత్రి ఆవరణలో జరిగింది. నంద్యాల సమితి అధ్యక్షుడు శ్రీ బసిరెడ్డి ప్రదర్శనాన్ని ప్రారంభించారు. కర్నూలుజిల్లా జాయింటు కలెక్టరు శ్రీ వి. కె. ధార్ అధ్యక్షత వహించిన సభలో శ్రీ కె. నరసింగరావు, శ్రీ ఒ. రామిరెడ్డి, శ్రీ ఒ. లక్ష్మణస్వామి, శ్రీ జి. రామసుబ్బారెడ్డి పశుపోషణను గురించి వుపన్యసించారు. ప్రదర్శనంలో పాల్గొన్న వివిధ జాతులు సుమారు 240 పశువులలో గెలుపొందిన 93 పశువులకు జాయింటు కలెక్టరు శ్రీ ధార్ బహుమతులు పంచిపెట్టారు. ప్రథమ బహుమతి ఒంగోలు జాతి ఆంబోతు, ఒంగోలు జాతి ఆవుకు లభించినవి.

తవణంపల్లి స్వతంత్రపార్టీ

చిత్తూరు, జనవరి 10 : తవణంపల్లి నియోజక వర్గమునకు చెందిన స్వతంత్రపార్టీ అభిమానులు పల్లిచెర్వు శంకర రెడ్డిగారి అధ్యక్షతను సమావేశమయి యీ క్రింది కార్యవర్గమును యేకగ్రీవంగా యెన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ ఎ. వి. రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు: యస్. పి. సుబ్బానాయుడు, శ్రీ బి. వరదారెడ్డి, కార్యదర్శి: శ్రీ గాజులపల్లి రామచంద్రనాయుడు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ కె. మునిసామిపిళ్ల, డి. వాసుదేవన్, కోశాధికారి: శ్రీ వి. శ్రీనివాసులునాయుడు.

దక్షిణ పెరూలోని పట్టణంలో భూకంపం

38 మంది మృతి

వమా (పెరు), జనవరి 14:— దక్షిణ పెరూలో వ్యాపార కేంద్రమైన ఆరెకూబా పట్టణంలో భూకంపం వలన 38 మంది మృతి నొందారని తెలుస్తున్నది.

200,000 మంది జనాభాగల ఆరెకూబా పట్టణానికి విమానాల ద్వారా ఆహార పదార్థాలు సరఫరా చేయబడుతున్నాయి.

దక్షిణ పెరూలోని ఇతర పట్టణాలలోకూడా భూకంపం వలన నష్టం వాటిల్లిందని తెలుస్తున్నది.

విద్యార్థులకు శ్రీ అనంతశయనం అయ్యంగార్ హెచ్చరిక

బొంబాయి, జనవరి 13:— భారతీయ విద్యాభవన్ పదమూడవ స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు విద్యార్థి లోకానికి ఒక హెచ్చరిక చేశారు. దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలదృష్ట్యా, సరిహద్దు వివాదాల విషయంలో అవసరమైతే విద్యార్థులు తమకు తాముగా సైన్యములో చేరి దేశంకొరకు పోరాడవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ తరంలో యువకులు నిజంగా యుద్ధోన్మాదులు కాకూడదు. శాంతి కొరకు పోరాడాలి. కాని, చైనా సరిహద్దు వివాదాల విషయంలో అవసరమైతే సైనిక సమీకరణానికి విద్యార్థులు పూనుకోవాలని స్పీకరు తన ఉపన్యాసంలో స్పష్టం చేశారు.

శ్రీ అనంతశయనం అయ్యంగారు యింకా యిలా అన్నారు: "హైస్కూల్సులోను, కాలేజీలలోను విద్యార్థులు విధిగా యన్. సి. సి., ఎ. సి.సి. కాడెట్లుగా చేరాలి. ప్రతి విద్యార్థి విధిగా రెండు సంవత్సరాలైనా సైనికశిక్షణ తీసుకోవాలి. అయినపుడే యిలాంటి అవసర సమయాలలో ఆదుకో వీలవుతుంది.

"ఇలాంటిక్లిష్టపరిస్థితులొచ్చినపుడుచూస్తూ కూచుంటే ప్రయోజనం వుండదు. మాతృదేశ సంరక్షణకోసం త్యాగం చేయవలసి వున్నది. ప్రభుత్వం పిలుపు అందగానే మీరంతా వడుం కట్టుకుని ముందుకు రావాలి.

"విద్యార్థిదశలో విద్యార్థులు రాజకీయాలలో ముఖ్యపాత్ర తీసుకోరాదు. అలా తీసుకుంటే ఆటు వారికే లాభంవుండదు. వారి ఆశయాలు కలతలౌతాయి" అన్నారు శ్రీ అయ్యంగారు.

సంస్కృతభాషా వ్యాప్తికి భారతీయ విద్యాభవన్‌వంటి సంస్థలు చేస్తున్న కృషిని శ్రీ అయ్యంగారు శ్లాఘించారు. ఇండియా తిరిగి తన నైతిక విలువల్ని పునః ప్రతిష్ఠించుకోగలదని, అదే మనకు గర్వకారణమనీ, స్కూళ్లలోనూ, కాలేజీలలోనూ సంస్కృతభాషను నిర్బంధంగా నేర్పినప్పుడే మన నైతిక విలువలు పునర్వికాసం పొందగలవు అన్నారు.

"ఇంగ్లీషు భాషనే పట్టుకు ప్రేలాడటంలో అర్థంలేదు. ఇంగ్లీషుస్థానే సంస్కృత భాషాభ్యసనం చేస్తే మన సంస్కృతీ వికాసానికి దోహదం కాగలదు" అని అన్నారు.

స్నాతకోత్సవాలకు హాజరైన విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ ఆయన ఇలా అన్నారు: ఈనాడు విద్యాభ్యాసం పూర్తిచేసుకుని ప్రపంచంలో కాలుపెడుతున్న విద్యార్థులకుమించి అవకాశాలున్నాయి. తమ విద్యార్థిగా వున్న రోజులలో స్థితి వేరని, అప్పుడు రెండు పెద్ద యుద్ధ ప్రమాదాలుండేవనీ, స్వాతంత్ర్య పోరాటం, ఎల్లెడలా వ్యాపించిన సంఘర్షణ, కాని ఈ తరంలో దేశీయ, అంతర్జాతీయ రంగాల్లోనే అనేక మార్పులొచ్చినయ్. ఈ తరంవారు యుద్ధ ప్రమాదాలకు దూరంగా వుండి శాంతిస్థాపనకు కృషి చేయవలసి వున్నదని శ్రీ అయ్యంగార్ ప్రసంగించారు.

చైనా వివాదాల విషయం ప్రసక్తికి తెస్తూ, భారత భూభాగాన్ని ఆక్రమించుకోక పూర్వమే మన ప్రధాన మంత్రితో సంప్రదింపులు జరిపి వుంటే బావుండేది. రెండుదేశాల మధ్య సంబంధాలు నెలకొనాలంటే ఇప్పుడు చైనావారు అవలంబించిన విధానం సక్రమమైనది కాదు అన్నారు.

"సంస్కృతభాషను సక్రమంగా నేర్చుకుంటే ఈనాటి యువకులు పూర్వీకుల మార్గాన్ని అనుసరించి, ప్రస్తుతంలో బాటలు వేసుకుని భవిష్యత్తులో సక్రమంగా పయనించ గలుగుతారు. అలా అయినప్పుడే కష్టపడి సంపాదించుకున్న స్వతంత్రాన్ని నిలబెట్టుకోగలం. జాతీయ ఆర్థికాభివృద్ధికి కృషిచేయగలం" అన్నారు శ్రీ అనంతశయనం అయ్యంగారు.

కేంద్రీ వేతననిర్ణయంపై కటక్ రైల్వే ఉద్యోగుల నిరసన

కటక్, జనవరి 13:— కేంద్ర వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులను వ్యతిరేకిస్తూ సౌత్ ఈస్టరన్ రైల్వే ఉద్యోగులు ఈ రోజు తమ నిరసన తెలియజేశారు. కటక్ బ్రాంచిలోని ఉద్యోగులందరూ నిరసనగా బాడ్జీలను ధరించారు.

సాయంత్రంజరిగినసమావేశంలో ఆలిండియా రెండవ పేకమిషన్ రికమెండేషన్లు నిరసించి, రైల్వే ఉద్యోగుల జీతాలు పెరగాలని, అందుకు కృషిచేయవలసి వున్నదనీ ఏకగ్రీవంగా తీర్మానించారు.

చిరపుంజినియోజకవర్గఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

షిల్లాంగు, జనవరి 13: అస్సాం అసెంబ్లీకి చిరపుంజి నియోజకవర్గంనుంచి జరిగిన ఉపఎన్నికలో, ప్రత్యర్థియైన శ్రీ టి. కాజీ (స్వతంత్ర) 5, 884 వోట్ల తేడాతో వోడించి శ్రీ మాహమ్ సింగు (కాంగ్రెస్) ఎన్నికయ్యారు.

రివరెండ్ నికాల్స్ మరణించి సందువలన ఈ ఉపఎన్నిక జరుప బడింది. నియోజకవర్గంలోని వోటర్లసంఖ్య మొత్తం 44, 060. పోల్ అయినవోట్లు 15, 805. శ్రీ మహమ్ సింగుకు వచ్చిన వోట్లు 10, 034.

దక్షిణాఫ్రికా వస్తు బహిష్కరణ

లండన్, జనవరి 14:— దక్షిణాఫ్రికా వస్తువులను అమ్మటంకాని నిల్వ చేయుటంకాని చేయవద్దని స్థానిక లేబర్‌పార్టీ సంస్థలు దుకాణాదార్లను కోరాలనీ, ఆవిధంగా సహకరించని దుకాణాలముందు పికెటింగు చేయాలనీ, పార్టీ కార్యదర్శి శ్రీ మోర్గన్ ఫిలిప్స్ సంతకం చేసిన సర్క్యులర్ జారీచేయబడింది.

జర్మనీలో యూదు విద్వేషానికి లండన్‌లో ప్రతీకార చర్యలు

బ్రిటిష్ సంస్థలచే జర్మన్ కార్మికుల తొలగింపు

లండన్, జనవరి 13:— పశ్చిమజర్మనీలో యూదు విద్వేష సంఘటనలకు ప్రతీకారంగా బ్రిటన్ అంతటా వివిధ సంస్థలు జర్మనీ కార్మికులను పనినుంచి తొలగించివేస్తున్నాయని డెయిలీ హెరాల్డ్ పత్రిక ఇవ్వాళ ప్రకటించింది.

లండన్‌లోని ఒక పెద్ద అంగడివారు జర్మనీలో తయారైన స్వెట్టర్లు, కోట్లు బొమ్మలు మొదలైన వాటినన్నింటినీ బయటికి కనుపించేటట్లు కిటికీలలో ప్రదర్శించడం మానివేశారు. జర్మనీ సంస్థలనుంచివచ్చిన ఆర్డర్లన్నిటినీ రద్దుచేసుకున్నారనీ యీ లేబర్ వార్తాపత్రిక మొదటి పుటలో ఒక వార్తను ప్రచురించింది.

జర్మనీవారిపట్ల వ్యతిరేకభావం ప్రబలుతున్న వార్తలను పశ్చిమ జర్మనీ రాయబార కార్యాలయంలో ప్రచారోద్యోగి డాక్టర్ క్రిస్టియన్ హ్యూబెనర్ ధ్రువపరచారు.

జర్మనీ కార్మికులను ఏయే సంస్థలు పనినుంచి తొలగిస్తున్నాయో వాటి జాబితాను తాము తయారు చేస్తున్నామని ఆయనఅన్నారు.

ఇలా జరుగుతున్నందుకు లండన్‌లోని పశ్చిమ జర్మనీ రాయబారి హెర్—హోవ్స్—వాన్ హెర్వార్త్ ఆందోళన ప్రకటించారు.

జర్మనీ కార్మికులను పనినుంచి తొలగించిన సంస్థలపేర్లను నేను వెల్లడించలేను. కాని, ఇలా తొలగించడం ఇంకా కొనసాగితే యీ సంస్థల జాబితా ప్రకటన సంభవం" అని డాక్టర్ హ్యూబెనర్ తెలియజేశారు.

యూదు విద్వేష సంఘటన పట్ల బ్రిటన్‌లోనే నేడుకూడా ప్రజలు తీవ్రంగా ఆగ్రహావేశులైవున్నారు. యీ సంఘటనలను పురస్కరించుకొని బెదిరిస్తూ ఉత్తరాలు ఇవాళ కూడా పశ్చిమ జర్మనీ రాయబార కార్యాలయానికి వస్తున్నాయని డాక్టర్ హ్యూబెనర్ తెలియజేశారు.

యూదు మాజీ సైనిక సంఘం వారు— స్త్రీ, పురుషులు మధ్య లండన్‌గుండా పశ్చిమ జర్మనీ రాయబార కార్యాలయం వద్దకు మౌనంగా వెళ్లి, ఆ దేశ రాయబారికి తమ అసమ్మతి పత్రాన్ని అందజేస్తారని కూడా తెలుస్తున్నది.

లిబరల్ పార్టీ కార్యవర్గాధ్యక్షుడైన శ్రీ వియోనార్డ్ ఫర్స్ నేటిరాత్రి ఒకచోట ఉపన్యసిస్తూ, జర్మనీలో 'వికృతమైన — యూదు విద్వేషచర్యలు ప్రబలడం, ప్రజల దేహాలను తుత్తునియలు చేయడం ద్వారా వారి మనసులను మార్చలేమని స్పష్టం చేస్తున్నా' యని తెలియజేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "పిటవర్ల ఒక మంచి జరిగినట్లు కనిపిస్తున్నది. తమ మధ్యనే వున్న ప్రమాదమేదో గుర్తించేటట్లు జర్మనీవారిని మేల్కొలిపింది."

"స్వస్తిక్‌పీడ" అనే వార్తా చిత్రాన్ని లండన్‌లోని విలేఖరులకు చూపించారు. యీ చిత్రాన్ని ప్రపంచమంతటా రేపు విడుదల చేస్తారు.

నిర్బంధశిబిరాలలోనే నాజీ జర్మనీలో యూదులను ఏవిధంగా హింసించారో యీ చిత్రం ప్రదర్శిస్తున్నది.

పాకిస్తాన్ రాజధానిలో "స్వస్తిక" చిహ్నాలు

లాహోర్‌లోకూడా కానవచ్చినవైనం

రావల్పిండి, జనవరి 14:— ప్రాచ్య దేశాలలో ప్రప్రథమంగా "స్వస్తిక" చిహ్నం చిత్రించబడిన గౌరవం రావల్పిండికి దక్కింది.

రావల్పిండిలో సుందరంగావుండే మాల్ ప్రాంతంలో, పూర్వం విక్టోరియా మహారాణి ప్రతిమవున్న స్థలంలో, "స్వస్తిక" చిహ్నం చిత్రించబడింది. ఈ చిహ్నాలతోపాటు "యూదులు ముర్దాబాద్" అనే నినాదాలు కూడా చిత్రించబడివున్నాయి.

లాహోర్‌లో కూడా ఇదేవిధమైన చిహ్నాలు నినాదాలు చిత్రించబడినట్టు వార్తలు అందాయి. "నాజీ ఉద్యమం" పాకిస్తాన్‌లో తలెత్తగలదనే భయం లేదనీ, పశ్చిమ దేశాలలో విజృంభించిన ఈఉన్మాదానికి ఇక్కడి కొంతమంది ప్రజలు ప్రభావితులై జరిపిన చర్యమాత్రమేననీ ఒక పోలీసు అధికారి అన్నారు.

ప్రపంచ విజ్ఞాన సమితి డైరక్టర్ జనరల్

భారతదేశ పర్యటనకై ఢిల్లీకి ఆగమనం

న్యూ ఢిల్లీ, జనవరి 14:— ప్రపంచ విజ్ఞాన సమితి డైరెక్టర్ జనరల్ శ్రీ విట్టోరినో వెరోనీసీ భారతదేశ పర్యటనకై కరాచీ నుండి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

శ్రీ వెరోనీసీ ఇక్కడవున్న కాలంలో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌ను, కేంద్ర మంత్రులు శ్రీ హుమయూన్ కబీర్, శ్రీ కె. ఎల్. శ్రీమాలిలను కలుసుకుంటారు.

మకరసంక్రమణ మహా పర్వదినం

గంగాసాగరస్నానం

గంగాసాగర్, జనవరి 13:— ఇండియా, నేపాల్, పాకిస్తాన్‌నుండి వేలకొలది యాత్రికులు గంగాసాగర్ సుందర ద్వీపానికి యాత్రకొరకై వస్తున్నారు. ఈ గంగా సాగర్ ద్వీపం పవిత్ర గంగానది బంగాళాఖాతంలో కలిసేచోట వున్నది. రేపు మకర సంక్రాంతి మహాపర్వదిన సందర్భంలో ఇక్కడ సముద్రస్నానం చేస్తారు. యాత్రికులు అనేక రకాల స్టీమరు లాంచీలలో, బోట్లలో, పడవలలో వేలాదిగా వస్తున్నారు. కొందరు యాత్రికులు విమానాలలో సైతం వస్తున్నారు.

ఇరవైనాలుగు పరగణాల జిల్లాబోర్డు అధికారులు యాత్రికుల సౌకర్యార్థమై విస్తృతంగా సదుపాయాలు కలుగజేశారు.

పోలీసులు, ఇతర్రతా వాలంటీరు దళాలు తగు బందోబస్తుతో వున్నారు. ఇచ్చటి దేవాలయం, కపిలముని దర్శనంకొరకు బోర్డువారు తగు ఏర్పాట్లుచేసి, యాత్రికులకు యిబ్బందులు లేకుండా తగు సన్నాహాలు చేశారు.

ఒకసారి గంగాసాగర దర్శనం, ఇతర సర్వ తీర్థాలను ఎన్నోసార్లు సేవించడమంత పుణ్యమని కథలు చెపుతారు. పురాణాలలో సాగర ప్రభువు కుమారుడు భగీరథుడు, గంగను భూలోకానికి తెప్పించి ఉగ్రుడైన కపిలమహర్షికి శాంతి ప్రసాదించాడని చెప్పబడింది. భగీరథుని ప్రమేయంవల్లనే గంగానదికి భాగీరథి అనే పేరు వచ్చిందని పురాణగాథ.

పోలెండ్ న్యాయవాదుల బృందం

జనవరి 16 న ఇండియా రాక

న్యూఢిల్లీ, జనవరి 13:— అయిదుగురు సభ్యులుగల పోలెండ్ న్యాయవాదుల బృందం జనవరి 16 న భారతదేశం వచ్చి పదమూడురోజులపాటు ఇండియాలో పర్యటించనున్నది.

ఈ బృందంలో న్యాయశాఖ మెంబరు శ్రీ మారిన్ రిబికీ, డిప్యూటీ ఆటార్నీ—జనరల్ జాన్ విస్నిష్కీ, న్యాయశాఖ డైరెక్టరు శ్రీ వుడ్జీహెంజా కోవాస్కీ వున్నారు.

ఈ బృందం ఖజారాహో, ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ, కలకత్తా, బొంబాయి పర్యటిస్తారు. ఢిల్లీలో వుండగా రిపబ్లిక్ దినోత్సవాలను చూస్తారు. సుప్రీంకోర్ట్, వ్యవసాయ ప్రదర్శనం న్యాయశాఖ, ఢిల్లీ విశ్వవిద్యాలయం సందర్శిస్తారు.

గ్రామీణ వృత్తులలో అంధులకు శిక్షణ

సూరత్ జిల్లాలో కేంద్రం ఏర్పాటు

బొంబాయి, జనవరి 13:— గ్రామాలలోని అంధులకు గ్రామీణ వృత్తులలో శిక్షణనివ్వడానికి సూరత్‌జిల్లాలోని సోన్వాలో ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేసిన కేంద్రానికి జనవరి 26 వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతుంది.

ఆసియాలోకెల్లా యీతరహాది కేంద్రం ఇదే మొదటిది. అంధుల సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి ఏర్పాటైన జాతీయ సమితి వారు ఈ కేంద్రానికి రెండులక్షల రూపాయలను విరాళంగా ఇచ్చారు. దాదాపు 240 ఎకరాల వ్యవసాయ క్షేత్రం శ్రీ ఆర్. ఏ. బాబానౌకు అప్పగించారు. ఆయన వ్యవసాయంలో అంధులకు శిక్షణనివ్వడంలో నిపుణులు.

మహేశ్‌చంద్ర ఆగర్‌వాల్ మృతి

న్యూఢిల్లీ, జనవరి 13:— విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖలో అసిస్టెంటుగావున్న శ్రీ మహేశ్‌చంద్ర అగర్‌వాల్ ఈ ఉదయం కాలధర్మం చేశారని పోలీసుశాఖ తెలియజేస్తోంది. సెంట్రల్ సెక్రెటేరియట్ కార్యాలయంనుండి క్రిందికి దూకి అకస్మాత్తుగా మరణించారని చెబుతున్నారు. వారికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

జెకొస్లొవేకియా పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఢిల్లీలో ఇటీవల భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థను సందర్శించినప్పుడు వివిధరకాల గోధుమపంటను ఆసక్తితో తెలుసుకున్నప్పటి చిత్రం.

కళాసంస్కృతులు దేశ సిరిసంపత్తికి ముఖ్యం

విజ్ఞానదీపిక ప్రథమ సాంస్కృతికఉత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ కాళేశ్వరరావు సూచన

హైదరాబాదు, జనవరి 14:— కళాసాంస్కృతిక రంగాలు శీఘ్రగతిలో అభివృద్ధి పొందాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు చెప్పారు. స్వాతంత్ర్యం సిద్ధించడంతో దేశ సిరిసంపత్తులను అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రజలు నిర్వహించవలసివచ్చిందన్నారు. కళాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలద్వారా ప్రజలలో ఈ దృష్ట్యా చైతన్యంకలిగించవచ్చునని శ్రీ కాళేశ్వరరావు సూచించారు.

విజ్ఞాన దీపిక ప్రథమ సాంస్కృతిక ఉత్సవాలను శ్రీ కాళేశ్వరరావు విజ్ఞాన కళాశాలలో ప్రారంభిస్తూ, కళావేత్తలు దేశాభివృద్ధికి తాము వహించవలసిన బాధ్యతలను గుర్తించాలన్నారు. దేశాన్ని తిరిగి రూపొందించడంలో కళావేత్తలు నిర్వహించవలసిన ప్రత్యేక పాత్ర కల దన్నారు. ఈ దృష్ట్యా కళా సంస్కృతులను అందరూ పోషించి, ఆదరించా లన్నారు.

గతకాలంలో ఆంధ్ర కళావేత్తలు, సాంఘిక సంస్కర్తలు వహించిన పాత్రను శ్రీ కాళేశ్వరరావు ప్రస్తుతించారు.

కుమారగిరి లక్ష్మణరావు, కందుకూరి వీరేశలింగం గార్ల చిత్రపటాలను శ్రీ కాళేశ్వరరావు ఆవిష్కరించారు. వీరిరువురూ చేసిన సేవను ప్రశంసించారు. ఈ చిత్రపటాలను బాగుగా రచించిన శ్రీ మాదిరాజు మురళీకృష్ణను శ్రీ కాళేశ్వరరావు కొనియాడారు. శ్రీ మురళీకృష్ణ వయస్సు 16 సంవత్సరాలు. ఈ బాలచిత్రకారుని ప్రావీణ్యాన్ని మెచ్చుకున్నారు.

అంతకుముందు యీ సంఘ కార్యదర్శులలో ఒకరైన శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు ప్రధాన అతిథికి స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కళా సాంస్కృతిక విషయాలను అభివృద్ధిచేసేందుకు యీ సంఘం ఏర్పడిందని, విజ్ఞానదీపికవారు ఇంతవరకు తెలుగులో 43 గ్రంథాలను ప్రచురించారని శ్రీ పురుషోత్తం వివరించారు.

క్రిందటి సంవత్సర నివేదికను శ్రీ గుమ్మలూరు నరసింహశాస్త్రి సమర్పించారు.

ఈ ఉత్సవాలకు ఉస్మానియా విశ్వకళాపరిషత్తు తెలుగుశాఖ అధిపతి శ్రీ లక్ష్మీరంజన్ అధ్యక్షత వహించారు.

తెలుగు సారస్వతంలో ప్రముఖరచయితల ఉపన్యాసాలు, సంగీత నృత్య ప్రదర్శనాలు, నాటకాలు, కవి సమ్మేళనం, మొదలగు కార్యక్రమాలు ప్రథమ సాంస్కృతిక ఉత్సవాలలో ఏర్పాటు చేసారు.

తాడేరు విశాల సహకార పరపతి సంఘం

భీమవరం, జనవరి 13:— తాడేరు విశాల సహకార పరపతి సంఘ నూతన అధ్యక్షుని యెన్నిక జరిగింది. శ్రీ దివ్వి వెంకటరెడ్డి అధ్యక్షునిగాను, శ్రీ కొట్టి నరసింహమూర్తి ఉపాధ్యక్షునిగాను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ తిరుమల నారయ్య, శ్రీ గంధం వీరబ్రహ్మం, శ్రీ బండి నరసింహారావు, శ్రీ గంధం ధర్మారావు, శ్రీ ప్రగడ రామారావు, శ్రీ నాదెళ్ళ అప్పయ్య, శ్రీ నమశతం రామచంద్రుడు, శ్రీ కడియం రామన్న, శ్రీ ఏలేటి యోహానుగార్లు డైరక్టర్లు.

కొత్తగూడెంకు పాల్వంచతాలూకా కేంద్రం బదిలీ

హైదరాబాద్, జనవరి 14:— పాల్వంచతాలూకా ప్రధాన కేంద్రాన్ని ఖమ్మం జిల్లాలోనికొత్తగూడెంకు బదిలీచేసి, పాల్వంచతాలూకాను కొత్తగూడెం తాలూకాగా నామకరణం చేయాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

'భారత దర్శన్' యాత్రికులు

మద్రాసు, జనవరి 13:— 'భారతదర్శన్' యాత్ర చేస్తున్న పలుకుబడిగల అరవైమంది నాగ నాయకులు మద్రాసు గవర్నరు శ్రీ బిష్ణురాంమేధిని ఈ రోజు సాయంకాలం రాజభవన్‌లో కలుసుకున్నారు. వారు రెండురోజులుగా మద్రాసు, పరిసర ప్రాంతాల పర్యటన పూర్తిచేసుకుని తర్వాత గవర్నరు దర్శనం చేసుకున్నారు. గవర్నరు ఈ యాత్రికులకు తేనీటివిందు చేశారు. నేఫాలో అనేక తెగలకు ప్రతినిధులైన ఈ యాత్రికులు కొన్ని జానపద గేయాల్ని ఆలపించారు.

లోగడ శ్రీ మేధి అస్సాం గవర్నరుగా పనిచేసివుండటంవల్ల, ఆయన అస్సాం భాషలో ఉపన్యసించారు. వింత వింత దుస్తులలో ఈ కొండజాతి ప్రజలు రాజభవన ప్రాంగణానికే వింత సౌందర్యాన్ని చేకూర్చారు.

ఈ నాగజాతీయులు రిపబ్లిక్ దినోత్సవాలకు ఢిల్లీ చేరుకుంటారు. దానితో వారియాత్ర పూర్తవుతుంది. ఢిల్లీ చేరుకొనేలోగా దేశ పర్యటన గార్తి చేస్తారు.

నిన్న ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ, థియోసాఫికల్ సొసైటీ, సెయింట్ జార్జికోట చూచారు. రాత్రికి బెంగుళూరు వెళ్లే బండిలో వెళ్ళారు. అక్కడ సదాశివనగర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ సమావేశాలకు హాజరవుతారు.

పామర్రులో కవిరాజ వర్ధంతి

పామర్రు, జనవరి 12:— నిన్న సాయంత్రం శ్రీ భారత సమితి ఆధ్వర్యమున శతవధాని, కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి గారి వర్ధంత్యుత్సవం జరిగింది. సభకు శ్రీ చాగంటి శరభయ్య గారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు, టి. వీరాంజనేయులు, తుర్లపాటి తిరుమలరావుగార్లు రామస్వామిచౌదరి గారి సారస్వత సేవను గొనియాడారు. రచనా విధానములో వారిదొక నూతన పద్ధతియన్నారు.

రెండవ వేతనసంఘ సిఫార్సులు

తపాలాశాఖ మూడవతరగతి ఉద్యోగుల నిరసన

నెల్లూరు, జనవరి 10:— ఆంధ్ర పోస్టల్ సర్కిల్‌కు చెందిన మూడవ తరగతి ఉద్యోగుల సంఘం జనరల్ కౌన్సిలు యీ నెల 6, 7 తేదీలలో యిక్కడ సమావేశమైనపుడు రెండవ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులు వాస్తవ 'విదూరంగాను, అన్యాయంగాను' ఉన్నందుకు తమ నిరసన తెలియచేస్తూ తీర్మానించారు. ఈ సిఫార్సుల వల్ల కేంద్ర ప్రభుత్వోద్యోగుల్లో ఏర్పడిన అసంతృప్తిని, ఆశాభంగాన్ని గురించి న్యాయం సమకూర్చుటకు గాను, వివిధ సంఘాల ప్రతినిధులతో కేంద్రప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించాలనికూడా తీర్మానంలో పేర్కొన్నారు.

శ్రీ ఎన్. మహదేవయ్య అధ్యక్షతన వి.ఆర్. కళాశాలలో జరిగిన యీ కౌన్సిలు సమావేశములో మద్రాసు సర్కిల్ మూడవతరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ప్రేమనాథన్ ప్రసంగిస్తూ, అధికధరలవల్ల బాధపడుతున్న ప్రభుత్వోద్యోగులకు రెండవవేతన నిర్ణాయక సంఘం తగు జీత భత్యాలు హెచ్చించుటకు బదులు, వారు ఇప్పటికీ అనుభవిస్తున్న వసతులు, సౌకర్యాలు తొలగించుటకు సిఫార్సుచేసిం దని అన్నారు. ఆంధ్రసర్కిల్ కార్యదర్శి శ్రీ టి. జయంత్, ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. కె. మూర్తి, సహాయకార్యదర్శి శ్రీ ఎన్.ఎస్.మూర్తి, మరికొందరు ప్రతినిధులు యీసిఫార్సులు కలిగించిన ఆశాభంగాన్ని, వాటిపట్ల తమ ఆందోళనను వ్యక్తంచేస్తూ ప్రసంగించారు.

ఆ నివేదికను ఆమోదించరాదని, తీసివేసిన సౌకర్యాలను పునరుద్ధరించాలని, అదనపు జీత భత్యాలపై ఆంక్షలు తొలగించాలని, సర్వీసు నిబంధనలలోని 4 (ఏ, బి) సెక్షనులు రద్దుచేయాలనికూడా కోరారు. పురమందిరంలో 'నిరసన దినోత్సవ సభ' జరిగినపుడు శ్రీ డి. జ్ఞానయ్య కేంద్రప్రభుత్వోద్యోగులకు జరిగిన అన్యాయాన్ని గూర్చి మాట్లాడారు. నెల్లూరు డివిజన్ కార్యదర్శి శ్రీ ఎస్. జయరామరావు వందనసమర్పణతో సభ ముగిసింది.

రాజమండ్రి కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ల సభ

భద్రాచలం, జనవరి 12:— రాజమండ్రి కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్లు శ్రీ పీరన్న అధ్యక్షతన భద్రాచలంలో సమావేశమైనారు.

శ్రీయుతులు టి. వీరాస్వామి (ఉపాధ్యక్షుడు), సి. హనుమంతరావు (కోశాధికారి), సత్యనారాయణ (కార్యదర్శి), పరినెల మాధవరావు (గౌరిదేవిపేట), బి. లచ్చన్న దొర, వై. వీర్రాజు, పి. సుబ్బారావు, డి. వి. రామారావు గార్లు హాజరైనారు.

1958—59 సం. నివేదికను డైరెక్టర్లు ఆమోదించారు. ఆడిట్ నివేదికను యథాతథంగా ఆమోదించారు. రు 88,000లు నికరాదాయం వచ్చినట్లు వెల్లడించారు.

వందన సమర్పణతో సమావేశం ముగిసినది.

"మహారథి కర్ణ" తెలుగు డబ్బింగ్ చిత్రం దావా

ఏలూరు జిల్లాజడ్జి తీర్పు

ఏలూరు, జనవరి 12:— శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్సు, మదరాసు వారిచే తెలుగులో డబ్బుచేయబడిన "మహారథి కర్ణ" ఫిలిం విడుదలను ఆపుచేస్తూ లోగడ తాత్కాలికముగా ఇచ్చిన ఇంజెక్షన్ ఉత్తర్వును పశ్చిమ గోదావరి జిల్లా జడ్జి శ్రీ యం. రామమూర్తి నిన్న రద్దుచేస్తూ తీర్పు చెప్పారు.

వాదులు, చిట్టూరి బ్రదర్సు, తణుకు, ఫిలిం సంస్థవారి కథనం ప్రకారం తాము పృథ్వీరాజ్, షాహుమోడక్, దుర్గాఖోటే, లీల, స్వర్ణలతా మొదలగు నటీనటవర్గంతో హిందీలో మెసర్స్ ప్రభాకర్స్ పిక్చర్సు, కొల్హాపూరువార తీసిన "మహారథి కర్ణ" ఫిలిం కాపీ రైటు హక్కుదారులమనియు, 4 వ ప్రతివాదియైన ప్రభాకర్ పిక్చర్సువారు సదరు హిందీ మహారథికర్ణ ఫిలింను ప్రపంచమంతటా విడుదల, ప్రదర్శన, సరఫరా, చేసుకొనే సర్వ, శాశ్వతహక్కులను 5 వ ప్రతివాది మేనక్‌లాల్ అండ్ సన్సు, బొంబాయి వారికి సంక్రమింపజేశారనీ 5 వ ప్రతివాది ఆ హక్కుల నన్నింటిని 6 వ ప్రతివాది ఫేమస్ ఫిలింసు, నెల్లూరు వారికి దక్షిణ ఇండియాలో దక్షిణ సర్క్యూటు అని పిలువబడే ఏరియాకు అమ్మకం ద్వారా సంక్రమింపజేసిందనీ, 6 వ ప్రతివాది తనకు సంక్రమించిన ఆ హక్కులను విడివిడిగా దక్షిణ సర్క్యూటులో ఇతరులకు అమ్మికొన్నాడనీ, యీ సంక్రమణ పరలో శ్రీ భద్రం అనే ఒకరు పాత ఆంధ్రరాష్ట్రానికి యీ హిందీఫిలిం హక్కులను కొన్నాడనీ, సదరు భద్రంగారు ఆ హక్కులను వాది పరంకు ట్రాన్స్‌ఫరు చేసి, తానుకూడా చిట్టూరి బ్రదర్సు పరంలో ఒక భాగస్థుడుగా ఉన్నాడని, అందుచేత వాదిపాతఆంధ్రరాష్ట్ర ప్రాంతానికి సంబంధించినంతవరకు మహారథికర్ణ ఫిలింకు కాపీరైటుహక్కుదారు అయినాడని, తన కాపీరైటు హక్కులకు భంగకరంగా 1 వ ప్రతివాది శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్‌సు మదరాసు వారు హిందీ మహారథికర్ణ ఫిలింను తెలుగులో డబ్బుచేసి 2 వ ప్రతివాది గోపీకృష్ణ ఫిలింను, మదరాసు, 3 వ ప్రతివాది పద్మ పిక్చర్సువారల ద్వారా సదరు తెలుగు మహారథి కర్ణ ఫిలింను విడుదలచేయదలచారనీ అందుచేత పై 1, 2, 3 ప్రతివాదులు సదరు ఫిలింను విడుదల, సరఫరాలు మొదలగునవి చేయకుండా శాశ్వతంగా ఆపుదలచేస్తూ, ఇంజెక్షన్ ఉత్తర్వులను ఇప్పించవలసినదిగా కోరుచూ పశ్చిమ గోదావరి జిల్లా కోర్టులో దావా దాఖలుచేశారు. దావా పరిష్కారం తేలేంతవరకు తాత్కాలికంగా ఫిలిం విడుదలను ఆపుచేయవలసినదిగా కోరుచూ మరియొక పిటీషన్‌ను కూడా దాఖలుచేశారు.

జిల్లా జడ్జిగారు ఉభయపక్షాల వాదనలను విని, వారలు దాఖలుచేసిన దస్తావేజులను పరిశీలించి, "6 వ ప్రతివాది తన అగ్రిమెంటులో సదరు ఫిలింను ఇతరభాషలలోను ఉపయోగించుకొనవచ్చునని అంగీకరించినట్లు లేదు. తదుపరి వచ్చిన అగ్రిమెంట్లలో కూడా స్పష్టంగా మహారథి కర్ణ హిందీ పిక్చరుకు మాత్రమే సంబంధించి ఉన్నాయి. అందుచేత వాది హిందీమహారథి కర్ణ ఫిలింకు సంబంధించినంతవరకు కాపీరైటు హక్కుదారు అవుతాడు కాని ఇతర భాషల తర్జుమా పిక్చరుకు హక్కుదారు కాడు" అని అభిప్రాయపడి పిటీషన్‌ను కొట్టివేస్తూ, ప్రతివాది ఖర్చులను వాది భరించవలసిందిగా తీర్పు ఇచ్చారు.

వాది తరఫున శ్రీయుతులు చిట్టూరి ఇంద్రయ్య, టి. ఆనందరావు, జి. వి. నారాయణరావు, ఒకటవ ప్రతివాది తరఫున శ్రీ వారణాసి పద్మనాభం, 2, 3 ప్రతివాదుల పక్షాన శ్రీ పి. హెచ్. వి. సోమయాజులు వాదించారు. (ప.వి.)

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 15:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు. 148.75
ఇండియన్ ఇనుము	రు. 22.20
బంగారం (వాయిదా)	రు. 129.56
వెండి (వాయిదా)	రు. 214.37
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు. 776.75
ఆముదాలు (మే)	రు. 172.62
వేరుశనగ (ఫిబ్రవరి)	రు. 203.62
లిన్‌సీడ్ (మే)	రు. 34.75
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు. 150.50
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)	21.75

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 15:—

	రూ. న.పై.
బంగారం మూసా	128.00
సావరిన్	83.50
వెండి 100 తు.	213.00
వెండి 1 తు.	2.11

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, జనవరి 14:—

సావరన్ (చిల్లర ధర)	84—0—0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	131—0—0
మూసా బంగారంరెడీ (తులం)	128—0—0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	216—8—0
,, (చిల్లర ధర 1 (తులం)	2—3—6

నెల్లూరు వార్తలు

నెల్లూరు, జనవరి 12:— గవర్నమెంటు ట్రయినింగు కాలేజి పాత విద్యార్థి సంఘం స్థాపించారు. ఈ క్రింది కార్యకర్తలు యెన్నికైనారు. శ్రీయుతులు కె. రామనాథం (అధ్యక్షుడు), బి. పాండురంగం (ఉపాధ్యక్షుడు), సి. పీటర్ (కార్యదర్శి) కె. సూర్యనారాయణ, యం. రాధాకృష్ణమూర్తి, డి. సత్యనారాయణ, బి. రఘురాములు, కుమారి డబ్ల్యు. సువర్చల (సభ్యులు).

* * *

నెల్లూరు మధ్వసంఘ సభ్యులు తమ ఉత్తరాది మఠంలో సమావేశం జరిపి, శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనం నెలకొల్పుటకు నిర్ణయించారు. నూతన కార్యవర్గానికి, శ్రీయుతులు న్యాపతి శేషగిరిరావు, గొల్లూరు సుబ్బారావు, నందగిరి రామమూర్తిరావు, అంబర్‌ఖానా రామారావు, కరూరు అనంతరావు, నందగిరి కృష్ణారావు, డబ్ల్యు. కె. యస్. రఘునాథరావు, పత్రిన బ్బారావు, కెంటెం నారాయణరావు గారలు యెన్నికైనారు.

* * *

కనుపూరు కాలువ సంఘ సభ్యులు శ్రీ. ఆర్. జానకిలో సమావేశమై యీ క్రింది కార్యవర్గాన్ని యెన్నుకున్నారు. శ్రీయుతులు పెద్దినేని రంగయ్యనాయుడు (అధ్యక్షుడు), మరుపూరు దశరథరామిరెడ్డి (ఉపాధ్యక్షుడు), మోపూరు రామిరెడ్డి (కోశాధికారి), తిరువీధుల రామకృష్ణయ్య (కార్యదర్శి), వరేపల్లి [illegible] రామయ్య (సంయుక్త కార్యదర్శి), [illegible] రామిరెడ్డి (ఆర్గనైజింగు సెక్రటరీ). ఫిబ్రవరి 2 వ తేదీన జరుగు కనుపూరు కాలువనీరు ప్రారంభోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించుటకు ఆయకట్టుదారులవద్ద చందాలు వసూలు చేయుటకు నిర్ణయించారు.

క్యాస్టోఫిన్

సేఫ్ డిపాసిట్ లాకర్
అద్దెకు తీసుకొని మీ విలువైన వస్తువులను భద్రపరచుకోండి
అనేక బ్రాంచీలవద్ద నరసమైన రేట్లకు
లభించును
SBH
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హెడ్. ఆఫీసు: హైదరాబాద్, దక్కన్ (ఆంధ్రప్రదేశ్)
ఆంధ్రప్రదేశ్, బొంబాయి పట్టణము మరియు రాష్ట్రమందు, మైసూర్ రాష్ట్రము మరియు మద్రాసు పట్టణమందును, 50 కంటె ఎక్కువగా నున్న బ్రాంచీలద్వారా మీకు సేవ చేయుచున్నది.
SISTA'S-SBH-6-TEL

ఖమ్మంమెట్టు జిల్లా ప్రజాసోషలిస్టులు

200 పైగా కాంగ్రెసులో ప్రవేశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఖమ్మంమెట్టు, జనవరి 15:— ప్రజాసోషలిస్టుపార్టీ జిల్లా ఆర్గనైజరు, హరిజన వెనుకబడిన జాతుల సోషల్ ఆర్గనైజరు శ్రీమతి జి. సరోజినీదేవి ఇటీవల తమతోటి కార్యకర్తలు శ్రీయుతులు ఆర్. సత్యనారాయణప్రసాద్, వంజర మల్లయ్య, వంజర నారాయణ, సింగు బిచ్చం, యం. సామ్యేలు ఇంకా 200 మంది కార్యకర్తలతో తమ పార్టీకి రాజీనామా నిచ్చి కాంగ్రెసులో చేరారు.

భారత జాతీయ సంపూర్ణ సమైక్యవికాసానికి నేడు దేశంలో అన్నిశక్తుల ఐక్యవిలీనీకరణను ఆశిస్తూ, నేడు కాంగ్రెస్‌ను ఏకైక మహాజాతీయసంస్థగా రూపొందించవలసిన ఆవశ్యకతను స్పష్టీకరిస్తూ, ఈ ఉద్దేశ్యంతోనే తాము కాంగ్రెసు సభ్యత్వాన్ని స్వీకరించడం జరిగిందనీ, ఇకనుండి కాంగ్రెస్ ఆశయాదేశాల ననుసరించి జాతీయ వికాసానికి తోడ్పడగలమనీ శ్రీమతి సరోజని పేర్కొన్నారు.

పాలకొల్లు ప్రాంతంలో జీతాలురాని ఉపాధ్యాయులు

నవంబరు నుండి ముట్టలేదని వార్త

(ఆంధ్రప్రభ ప్రతినిధి) పాలకొల్లు, జనవరి 14:— పాలకొల్లు చుట్టుప్రక్కల జిల్లాపరిషత్తు ప్రాథమిక ఉపాధ్యాయులకు నవంబరు, డిసెంబరు నెలల జీతాలు ఇంతవరకూ ముట్టలేదని చెబుతున్నారు.

సంక్రాంతి పండుగనాటికైనా వస్తాయనుకున్న ఉపాధ్యాయుల ఆశ నిరాశ అయింది.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు తక్షణం జీతాలు అందే ఏర్పాటు చేసి తమ ఉపాధ్యాయులకు సహాయపడాలని కోరుతున్నారు.



Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYA-WADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి: 23 — సంచిక: 17
10 పేజీలు వెల: 13 నయాపైసలు
విజయవాడ: ఆదివారం
17-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య 80568

కార్మికుల ఆదర్శ కృషి

ఆమ్‌స్టర్‌డామ్, జనవరి 15:— ఆమ్‌స్టర్‌డామ్‌కు ఉత్తరంగా సముద్రపు కాల్వకు కట్టకట్టను పండగజాల వెడల్పున పడిన గండిని నేటిరాత్రి కార్మికులు కష్టపడి పూడ్చివేశారు. ఈ గండిమూలంగా 11,250 మంది ప్రజలు నిరాశ్రయులైనారు. దాదాపు 2,600 ఇండ్లు వరదలో మునిగిపోయినవి. కొన్ని మిలియన్ల ఫ్లారిన్ల నష్టం వాటిల్లినట్టు అంచనా వేస్తున్నారు.

దేశంలో పంచమాంగదళాలను ప్రోత్సహించేవారిపై తీవ్ర చర్యలు

65 వ కాంగ్రెసు మహాసభ అధ్యక్షపీఠంనుంచి కమ్యూనిస్టులకు శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

స్వతంత్రపార్టీ అభివృద్ధి నిరోధక శక్తులకు నిలయమని తీవ్ర విమర్శ

కాంగ్రెసులోని క్రమశిక్షణారాహిత్యాన్ని కట్టుదిట్టంగా అరికట్టాలని ఉద్ఘాటన

సదాశివనగర్, జనవరి 16:— దేశరక్షణకు అవరోధంగా దేశంలో పంచమాంగదళం పెరిగే విధంగా వ్యవహరించిన పక్షంలో అలాంటి శక్తులను సమూలంగా పెకిలివేయటానికి తీవ్రచర్యలు గైకొనవలసి ఉంటుందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు 65 వ కాంగ్రెసు మహాసభ అధ్యక్షపీఠంనుంచి గంభీరోపన్యాసం చేస్తూ భారత కమ్యూనిస్టులకు హెచ్చరిక చేశారు.

భారత, చైనాల సరిహద్దు వివాదంపట్ల భారత కమ్యూనిస్టుల వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ ప్రభుత్వంపట్ల, దేశంపట్ల భక్తి విశ్వాసాలు ప్రదర్శించే విషయంలో భిన్నాభిప్రాయానికి తావేలేదని ప్రతిపౌరునిలో దేశంపట్ల భక్తి విశ్వాసాలు సహజంగా ఉండితీరాలనీ శ్రీ సంజీవరెడ్డి వక్కాణించారు.

కమ్యూనిస్టు ప్రభుత్వ హయాంలో కేరళ ప్రజలకు కలిగిన ఇక్కట్లనుబట్టియేమి, భారత భూభాగంపై చైనా జరిపిన దురాక్రమణలపట్ల భారత కమ్యూనిస్టులు ప్రదర్శించిన వైఖరినిబట్టియేమి, సరిహద్దులలోనే కాక దేశంలోని ప్రతి జిల్లాలోనూ ప్రతి గ్రామంలోనూ నిరంతరం అప్రమత్తత అవసరమని ఆయన హెచ్చరిక చేశారు.

విద్యార్థులకు నెహ్రూ క్షమాపణ

బెంగుళూరు, జనవరి 16:— ప్రధానమంత్రి ఈరోజున విద్యార్థి సభలో ఉపన్యసించుటకు ఏడు నిమిషాలు ఆలస్యంగా వచ్చినందుకు క్షమాపణ చెప్పుకున్నారు.

మైకువద్దకు వెళ్లటంతోటే మొట్టమొదటగా ఇదేవిషయం ఆయన ప్రస్తావిస్తూ 'నేను ఇలా ఆలస్యంగా రాగూడదు నిజానికి-నిద్రలేకపోవడం, రోజల్లా ఏదో పనిలో ఉండడం మూలంగా నాకు చాల శ్రమ కలిగిస్తోంది. ఆలస్యానికి క్షమించాలి'—అన్నారాయన.

స్వతంత్రపార్టీ అవతరణను ప్రస్తావించి శ్రీ సి. రాజగోపాలాచారిగారిపట్ల ఈనాటికీతమకు గౌరవాభిమానాలున్నాయనీ, అలాంటి వ్యక్తి తన జీవిత ప్రథమ భాగంలో ఏ ఆదర్శాలకోసం ఆశయాల కోసం నిలబడ్డారో ఈనాడు ఆ ఆదర్శాలకే భిన్నమైన పార్టీని నెలకొల్పటం దురదృష్టమనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ రాజగోపాలాచారిగారి కొత్తపార్టీకి కాంగ్రెసు నాయకులను విమర్శించటంతప్ప సిద్ధాంతపు పునాదులు లేవనీ, అస్పష్టమైన సూత్రాలు తప్ప నిర్దిష్టమైన కార్యవిధానం లేదనీ ఆయన అన్నారు.

ఏమిజరిగినా దేశంలో ప్రజా ప్రాతినిధ్యంగల బలవత్తరమైన పార్టీ కాంగ్రెసేననీ, అయితే కాంగ్రెసు సంస్థలో ఎలాంటి దోషాలు లేవని భ్రాంతి పడరాదనీ ఆయన అన్నారు.

స్వాతంత్ర్య సమర కాలంలో కాంగ్రెసు సంస్థలో వెల్లివిరిసిన స్వయంసహాయ ధోరణి, త్యాగబుద్ధి అంతరించి అధికారం, పదవుల పట్ల వ్యామోహం పెరిగినవని శ్రీ సంజీవరెడ్డి తన విచారం ప్రకటించారు. కాంగ్రెసుసంస్థ సమర్థతతో శక్తిమంతగా పనిచేయగలుగుటకై క్రమశిక్షణారాహిత్యాన్ని తీవ్రచర్యలతో అరికట్టాలని ఉద్ఘాటించారు.

అఖిలభారత కాంగ్రెసు 65 వ మహాసభ నేటి మధ్యాహ్నం మూడు గంటలకు సదాశివనగర్ మైదానంలో ప్రారంభమైంది.

చాలమంది వర్కింగ్ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆహ్వానితులు శోభాయమానంగా అలంకరించిన వేదికపై ఆసీనులైయ్యారు.

శ్రీ నెహ్రూ, వర్కింగ్‌కమిటీ సభ్యుల సమేతంగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఊరేగింపుతో సభాస్థలికి విచ్చేశారు.

శ్రీ సంజీవరెడ్డి తన అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:

ప్రసంగం పూర్తిపాఠం

సోదర ప్రతినిధులారా! మిత్రులారా!

భారత జాతీయ కాంగ్రెసువంటి మహత్తర సంస్థ భావి కార్యకలాపాలకు, మీ చర్చలకు ఒక టరమ్ వరకు అధ్యక్షత వహించడానికి నన్ను ఎన్నుకొని మహోన్నతంగా గౌరవించినందుకు మీకందరికి నేను కృతజ్ఞుణ్ణి. ఇంతటి అద్వితీయ గౌరవస్థానాన్ని స్వీకరించడానికి నేను తగినవాడనని అనుకోను. అంతే కాకుండా మనముందున్న మహత్తర కార్యక్రమాల గురించి, రానున్న క్లిష్ట సమయంలో చరిత్రాత్మకమైన విధుల నిర్వహణలో కాంగ్రెసు సంస్థ నాయకత్వంకోసం ఎదురుచూడగల దేశపు ఆశల గురించి నేను ఎరుగక పోలేదు. ఈ గొప్పపదవికిగల గురుతర బాధ్యతలను స్వీకరించడంలో నా పరిమితులు నాకు బాగా తెలును. కాంగ్రెసువంటిమహాసంస్థకు నాయందు గల విశ్వాసానికి పాత్రుడను కావడానికి మీ హృదయపూర్వక సహాయ సహకారాలు లభించగలవన్న విశ్వాసంతో, ఆశతో నేను ఈ పదవిని స్వీకరించడానికి అంగీకరించాను. గ్రామసీమ యందే ఇంకా మనస్సును లగ్నంచేసివున్న నన్ను, గ్రామీణ భారతంలో రైతుబిడ్డగా జన్మించినానని సగర్వంగా చెప్పుకోగల నన్ను ఈసంస్థలో అత్యున్నత గౌరవస్థానానికిఎన్నుకొనడంకాంగ్రెసుసంస్థ సంపూర్ణ ప్రజాస్వామ్య స్వభావానికి నిదర్శనమని నేను భావిస్తున్నాను. నాకన్నముందు ఈ పదవిని అలంకరించి తమ ప్రతిభావిశేషంతో దాని కీర్తి ప్రతిష్ట

(మిగతా 2 వ పేజీలో)



బెంగుళూరు బాల బాలికలు నెహ్రూను సన్మానించిన సందర్భంలో ఒక దృశ్యం

చైనా ప్రమాదాన్ని ఎదుర్కోటానికి రక్షణ ఒడంబడిక వాంఛనీయంకాదు

భారత-చైనా వివాదం తరతరాలవరకూ పరిష్కారం కాకపోవచ్చునని నెహ్రూ స్పష్టీకరణ

సదాశివనగర్, జనవరి 16:— కమ్యూనిస్టు చైనావలన ప్రమాదం కలుగుతుందనే దేశాలన్నీ కలిసి సహకార రక్షణ ఒడంబడిక చేసుకోవాలనే సూచనను నిరాకరిస్తూ ప్రధానమంత్రి నెహ్రూ నొక్కి వక్కాణించారు.

భారత సరిహద్దులకు సంబంధించిన తీర్మానంపై జరిగిన చర్చలో కలుగజేసుకొని శ్రీ నెహ్రూ ఈ సూచన మూడవ కూటాన్ని ఏర్పాటు చేయాలని స్ఫురింపజేస్తుందనీ, ఇది ఆచరణయోగ్యంగాని, వాంఛనీయంగాని కాదన్నారు.

చైనా భారత దేశాలు రెండూ పెద్ద దేశాలనీ, ఆత్మగౌరవంగల దేశాలనీ, ఈ రెండు దేశాల మధ్య వచ్చే సంఘర్షణ తరతరాలుగా నిలచిపోవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పారు.

భారత సరిహద్దు తీర్మానంపై డాక్టర్ సంపూర్ణానంద్ చర్చను ప్రారంభిస్తూ, ఇండో పాక్ సంబంధాలు బాగా అభివృద్ధి పొందాయన్నారు. ఉభయ దేశాలమధ్య శాశ్వతమైన శాంతియుగం ప్రారంభమైందన్నారు. ఆర్థికాభివృద్ధికి రెండు దేశాలు పరస్పరం సహకరించుకుంటాయన్నారు.

భారత—చైనా సరిహద్దును గూర్చి డాక్టర్ సంపూర్ణానంద్ ఇలా మాట్లాడారు: "ఉత్తర సరిహద్దు ప్రాంతంలో భారతదేశాన్ని తీవ్రమైన సమస్య ఎదుర్కొంది. చరిత్రలో భారత దేశం ఇంత తీవ్రమైన సమస్యను ముందెన్నడూ ఎదుర్కోలేదు.

"అరవైవేల జనాభాగల జాతితో ముఖాముఖిని నిలబడ్డాము. తనకు శక్తి కందనే అహంభావం ఆజాతికి ఎందు. — తొలి ప్రయత్నాలు సఫలమయ్యాయని ఆజాతి విర్రవీగుతూంది. ఇతర దేశాల అభిప్రాయాలను తృణప్రాయంగా చూస్తుంది"

ఉత్తరప్రదేశ్‌లోనూ సరిహద్దు ప్రాంతంలోనూ ఈశాన్య సరిహద్దులోనూ, లడక్‌లోనూ చైనా జరిపిన దురాక్రమణను డాక్టర్ సంపూర్ణానంద్ వివరించారు. ఇన్నిచోట్ల చైనా దురాక్రమణ జరిపి భారత దేశమే దురాక్రమణ జరిపిందని లేనిపోని నేరాలను ఆరోపిస్తూందన్నారు.

"ఇంతకు మించిన శుద్ధ అబద్ధపు ప్రచారం మరొకటి ఉండదు. భారతదేశంలో కొంతమంది బహుశా ఉద్దేశపూర్వకంగా ఈ ప్రచారానికి తప్పుడు అర్థాలను వెదజల్లుతున్నారు. ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోటానికి మన ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాని సంప్రదింపులకు చైనా కొన్ని షరతులను ప్రతిపాదించింది. ఈ షరతులను ఆత్మగౌరవంగల ఏ దేశం అంగీకరించదు. అని డాక్టర్ సంపూర్ణానంద చెప్పారు.

ఇంతకు పూర్వం చైనా—భారత దేశాలు మిత్రభావంతో ఉన్నాయనే కారణంతోఇపుడు భారతీయులు చేతులు ముడుచుకొని కూరోటానికి అంగీకరించరని వక్కాణించారు. చైనా తగాదా మన మంచికే వచ్చిందని ఒక్కొక్కప్పుడు అనుకుంటానన్నారు, దేశంలో ఉన్న వివిధ వివాదాలుపోయి ఈచైనా తగాదావలన సమైక్యత ఏర్పడిందన్నారు. చైనా దురాక్రమణను తొలగించడానికి భారత దేశం సమైక్యతతో పాటుబడగలదన్నారు. ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రం ప్రభుత్వ విధానాన్ని బలపరచడం లేదన్నారు. దేశంలో అందరూ తీవ్రమైన చర్య తీసుకోవాలని అవసరమైతే యుద్ధాన్ని ప్రకటించాలని ఆందోళన చేస్తుండగా ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రం సంప్రదింపులు జరుపమని ప్రభుత్వానికి సలహా యిస్తూందన్నారు. ఈ సమయంలో దేశ ప్రజలెవ్వరూ ఇట్టి సలహా ప్రభుత్వానికి ఇవ్వరాదని ఎవ్వరూ అనుకోరన్నారు.

ఈ తీర్మానాన్ని [illegible] సభలో శ్రీ హరేకృష్ణ మెహతాబ్ బలపరచారు. ప్రధానమంత్రి నెహ్రూ అవలంబిస్తున్న వైదేశిక విధానాన్ని భారతీయులందరూ ఆమోదిస్తున్నారని శ్రీ మెహతాబ్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ విధానాన్ని శ్రీ మెహతాబ్ విమర్శించారు. అంతర్జాతీయ కమ్యూనిజం ఒక్క భారత దేశంలోనే కనుపిస్తూందన్నారు.

(మిగతా 10 వ పేజీలో)



బాబూజీ: "చైనావారు టిబెట్‌లోని కుక్కలను స్వాహా చేశారట - ఇక్కడ నుంచి కొన్ని కుక్కలను అక్కడకు పంపిస్తే బాగుండదూ ?"

ఇండియా చైనీస్ 'ముట్టడి'లో ఉన్నట్టే

టిబెట్‌లో చైనా చర్యను అల్బేనియాలో ముసోలినీచర్యతోపోలుస్తూ శ్రీ ఈడెన్ ప్రకటన

న్యూయార్క్, జనవరి 15:— మాజీ బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ ఆంథోనీ ఈడెన్, టిబెట్‌లో చైనావారి చర్యలను "ముష్కరమైనవిగాను, క్షమార్హము కానివిగాను" పేర్కొని తాను భారతదేశంలో వుండివున్నట్లయితే భారతదేశంపై వత్తిడి తెచ్చేందుకుగాను భారతదేశమే ముట్టడింపబడినట్లుగా ఎంచేవాడినన్నారు.

ఆయన తన స్వగృహంలో ఈమధ్య ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

చైనావారి ఈ చర్యను 1939 లో ముసోలినీ ఆల్బేనియా ముట్టడించిన విధంతో పోల్చారు.

చైనా కమ్యూనిస్టులుటిబెట్‌కోసం, అందరి వర్తకాలకోసం దానిని ముట్టడించారని తాను అనుకోనని ఆయన అన్నారు.

ఆల్బేనియాను ముట్టడించేందుకు ముసోలినీకిగల కారణమే టిబెట్‌ను ముట్టడించేందుకు చైనావారిపట్లను వర్తిస్తుందనిఆయన అన్నారు.

టోకియో, జనవరి 14:— నేటిరాత్రి టోకియో నగరాన్ని పెద్ద భూకంపం వూపివేసింది.

టోకియోకు 30 మైళ్ళ దూరంలోనున్న ఎదొసాకిపట్నం ప్రాంతంలో భూకంపం ఉధృతం ఎక్కువగా వుంది. ప్రాణ నష్టం కాని, ఆస్తి నష్టంకాని సంభవించ లేదని పోలీసులు వెల్లడించారు.

డాక్టర్ పట్టాభి మృతిపట్ల సంతాపం

కాంగ్రెస్ మహాసభ తీర్మానం

సదాశివనగర్, జనవరి 16:— 65 వ కాంగ్రెసు మహాసభ డాక్టర్ భోగరాజ పట్టాభి సీతారామయ్యగారు, మరి 46 మంది కాంగ్రెసు సభ్యులు మరణించినందుకు నేటి సాయంత్రం సంతాపం ప్రకటించింది. ఈ తీర్మానాన్ని ఆమోదించబడినపుడు సభాసదులందరు లేచి రెండు నిమిషాలసేపు మౌనంగా నిలబడ్డారు.

1947 నుంచి 1949 వరకు కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్న డాక్టర్ పట్టాభిగారు కాంగ్రెసుకు చేసిన సేవను గురించి తీర్మానంలో ఉగ్గడించబడింది.

వారణాసి, జనవరి 15:— సైన్సుకాంగ్రెస్ మహాసభల్లో పాల్గొన్న ఆరుగురు సోవియట్ శాస్త్రజ్ఞులు నిన్నటిదినం కాశీ విశ్వవిద్యాలయానికి వచ్చారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎస్. ఝా వారికి స్వాగతమిచ్చారు.

నియో-నాజీ ఉద్యమానికి తూర్పు జర్మనీ వత్తాసు

పశ్చిమ బెర్లిన్‌లో అరెస్టు చేయబడినవాని కథనం

బెర్లిన్, జనవరి 15:— పశ్చిమ బెర్లిన్‌లో జనవరి 3వ తేదీన జరిగిన కాగడాల ఊరేగింపు సందర్భంలో అరెస్టు చేయబడినవారిలో ఒక్కరైనా ఇప్పుడు తాము తూర్పు జర్మనీ రక్షణదళాల ఆజ్ఞల ననుసరించి నియో నాజీ ఉద్యమాన్నిజరుపుతున్నట్లు తెలియజేసినట్లు పశ్చిమ బెర్లిన్ న్యాయశాఖ ఉద్యోగులు ఇవాళ వెల్లడించారు.

అయితే న్యాయశాఖ ఉద్యోగులు ఆ వ్యక్తి పేరును ప్రకటించలేదు. ఈ విషయంలో పోలీసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది.

తూర్పు జర్మనీ రక్షణశాఖే తాను పశ్చిమ బెర్లిన్‌లో జరిగే నియో—నాజీ సభలకు హాజరు కావలసిందిగా ఆదేశించబడ్డానని తెలియజేశారు.

ప్రణాళికాబద్ధంగా దేశాభ్యున్నతికి కృషి

పరిపాలనావ్యవస్థలో సంస్కరణల ఆవశ్యకత గురించి శ్రీ దేబర్ వివరణ

సదాశివనగర్, జనవరి 16:— నేటి సాయంకాలం ఇక్కడి కాంగ్రెసు బహిరంగ సమావేశంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిని సాధించడానికై లక్షించిన కార్యక్రమాలనిర్వహణపై ప్రతిపాదించిన తీర్మానంపై శ్రీ యు. ఎన్. దేబర్ చర్చను ప్రారంభిస్తూ మారిన పరిస్థితులకు అనుగుణంగా పరిపాలనావ్యవస్థను సంస్కరించవలసిన ఆవశ్యకతను స్పష్టీకరించారు.

"ఇప్పటి పరిపాలనా విధానానికి శత్రువులుగా కాక వివిధ రంగాలలో కృషిచేస్తున్న మిత్రులుగా ఈ సమస్యను మనము పరిశీలిస్తున్నాము" అని శ్రీ దేబర్ తెలిపారు.

శ్రీ దేబర్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన సమస్యలన్నిటినీ ప్రస్తుత కాంగ్రెస్ మహాసభ శ్రద్ధ వహిస్తున్నది. అంటే విధానాల నిర్మాణంలో సమస్యలు తక్కువ ప్రాధాన్యం కలిగివున్నవని అనుకోరాదు. మనము ఆరు ఏడు సంవత్సరాలుగా అనుసరిస్తున్న విధానాలు సక్రమమైనవని భావించడమే దానికి కారణం. ఈ విధానాలపై వెనుకంజవేసే ప్రశ్నగాని, సోషలిస్టు సహకార శ్రేయోరాజ్య స్థాపన లక్ష్యాన్ని పరిత్యజించే సమస్యగాని లేదు. కార్యాచరణలో గల సాధక బాధకాలను దృష్టిలో వుంచుకొని ఈ సమస్యను పరిశీలించాలి. నాగపూరు కాంగ్రెసు సభలు పూర్తి అయినప్పుడు సహకార పద్ధతిని అమలుపరచాలన్న కృత నిశ్చయంతో మనము వెళ్ళాము. అవిధంగానే ఇక్కడినుంచి కూడ తీర్మానంలో సూచించిన కార్యక్రమాన్ని నిర్వహించాలన్న దీక్షాబద్ధులమై వెళ్ళాలి.

"ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి సాధనకై కృషి జరపడంలో మందగతికి ప్రభుత్వ మంత్రాంగమే పూర్తిగా కారణమన్న ధోరణి దేశంలో పెరగడం గర్హనీయం. మనం ఎదుర్కొంటున్న చిక్కులన్నిటికీ పరిపాలనా వ్యవస్థకు కారణమనడం నిష్ప్రయోజనం. భారతదేశంలో నేడున్న పరిస్థితులలో సమర్థంగా పనిచేస్తున్న సంస్థ ఏదైనా వున్నదంటే అది ప్రభుత్వ మంత్రాంగం ఒక్కటేనని చెప్పాలి. కాని ప్రభుత్వ మంత్రాంగము మరింత సమర్థంగా కృషి చేసేటట్టు చూడడానికి దాని నిబంధనలలో, నియమావళిలో, విధానాలలో తగిన సంస్కరణలను ప్రవేశపెట్టడం సమంజసం. ప్రభుత్వ శాఖల కృషిపై న్యాయమైన దృక్పథంతో మనము విమర్శలు జరిపితే వాటి గౌరవను మనము పెంపొందించగల్గుతాము. అప్పుడు అవి స్వేచ్ఛగా సమర్థంగా పనిచేయగలుగుతాయి."

శ్రీ దేబర్ తన 45 నిమిషాల ప్రసంగంలో మిగిలిన భాగంలో స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు.

స్వశక్తిపై ఆధారపడి పనిచేయగల ఆర్థిక వ్యవస్థను రూపొందించే లక్ష్యం దృష్ట్యా వ్యవసాయాభివృద్ధి ప్రాధాన్యాన్ని గురించి, భారీ పరిశ్రమలను, యంత్ర పరికరాలను ఉత్పత్తి చేసే పరిశ్రమలను నెలకొల్పవలసిన అవసరాన్ని గురించి ఆయన విపులీకరించారు.

సహకార విధానంలో కాంగ్రెసు విశ్వాసాన్ని తీర్మానంలో పునరుద్ఘాటించడం గురించి ప్రస్తావిస్తూ, లాభదాయకంకాని వ్యవసాయాన్ని లాభదాయకమైన వ్యవసాయంగా మార్చడానికి సహకార పద్ధతిని అనుసరించక తప్పదని, సహకార విధానం స్వచ్ఛందంగానే ప్రవేశపెట్టబడుతుందని తీర్మానం స్పష్టం చేస్తున్నదని, నిర్బంధ సహకార విధానాన్ని తాము ఎన్నడూ లక్షించి వుండలేదని శ్రీ దేబర్ తెలిపారు.

గ్రామాలలోని పరిస్థితులను అవగాహనం చేసుకొని రైతాంగంతో సహకరిస్తూ అభివృద్ధి కృషిపట్ల వారిలో శ్రద్ధాసక్తులను పెంపొందించవలెనని 18,000 మండల సంఘాలలోని కాంగ్రెసు కార్యకర్తలకు శ్రీ దేబర్ విజ్ఞప్తి చేశారు.

గ్రామ ప్రాంతాలలో పనిచేసే ఉద్యోగులు ప్రత్యేకించి గ్రామ సేవకులు రైతాంగం సన్నిహిత సంబంధాలను కలిగివుండడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ మొరార్జీదేశాయ్ ఇలా అన్నారు: "ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాల అమలుకు విశేష ప్రాధాన్యం ఇవ్వబడింది కనుక యావన్మంది ప్రజలు, ప్రత్యేకంగా కాంగ్రెస్ కార్యకర్తలు తమ శక్తినంతా వాటిపై కేంద్రీకరించాలి. గత సంవత్సరాలలో సాధించబడిన అభివృద్ధి విషయంలో మనం గర్వపడవచ్చు. కాని, నిత్యావసర వస్తువుల ధరలతో పోటీ కూడా అభివృద్ధి త్వరితగతిని జరిగి వుండవలసింది."

అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ప్రస్తుత సర్వీస్ తీర్మానంలోని రెండవ పేరాలోని అంశాలను ప్రస్తావిస్తూ, ఏ ప్రణాళికమైనా విజయవంతంగా అమలుచెయ్యబడాలంటే ప్రజలు, సర్వీసుల సహకారం అవసరం అని శ్రీ మొరార్జీ అన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ సమర్థంగానే పని చేస్తున్నాయనీ, కాని అవి కొన్ని సూత్రాలు, పద్ధతులకు కట్టుబడి పనిచేయవలసి వుంటున్నందున అనవసరమైన జాప్యం కలుగుతున్నదని శ్రీ మొరార్జీ వక్కాణించారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయక రంగానికున్న ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, ఇటీవల వ్యవసాయోత్పత్తిలో గణనీయమైన అభివృద్ధి సాధించబడినదనీ, ఈ అభివృద్ధి ఈవిధంగానే కొనసాగితే ఆహారపదార్థాలను నిల్వచేసుకొనే అవసరం ఉండదనీ, వాటి ధరలు తగ్గుముఖం పట్టగలవని శ్రీ మొరార్జీ వక్కాణించారు.

ప్రస్తుతం వున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ రైతులు ఉత్పత్తిని సాగిస్తే, వ్యవసాయక రంగానికి అదనంగా డబ్బును కేటాయించవలసిన అవసరంలేదని తన విశ్వాసమని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

మైసూరురాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జత్తి ఇలా అన్నారు: "వ్యవసాయక పద్ధతులను ఆధునీకరణ చేసినట్లయితే, ఉత్పత్తి ఖర్చు తగ్గగలదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సెలెక్ట్ కమిటీ ముందున్న భూసంస్కరణల చట్టం ఒక నెలలో పూర్తిగా ఆమోదించబడ గలదని ఆశిస్తున్నాను. గ్రామ పంచాయితీల చట్టాన్నికూడా ప్రభుత్వం అమలు చేస్తోంది."

తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అళగేశన్ తమిళంలో ప్రసంగిస్తూ, అభివృద్ధి ప్రణాళికలు సర్వత్రా మైనవనీ, ప్రథమ, ద్వితీయ ప్రణాళికలు అధికభాగం విజయవంతమయ్యాయని అన్నారు.

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు (ఆంధ్ర) తీర్మానంపై ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"గ్రామాలు ప్రాతిపదికగా దేశాభ్యున్నతి సాధించుటాలనే మహాత్ముని సుందర స్వప్నం నేడు నిజం కాబోతోంది. ఈ విషయాన్నే తీర్మానం ధ్రువపరుస్తోంది. స్వాతంత్ర్యసిద్ధికి కారణభూతులైన కాంగ్రెస్ కార్యకర్తలపై ఆర్థికపునర్నిర్మాణ బాధ్యత కూడా ..."

... నెహ్రూ వాక్యం కల్పించి మాట్లాడిన అనంతరం, సభ రేపటికి వాయిదా వేయబడింది.

నెహ్రూకు చిత్తూరు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రతిసమర్పణ

సదాశివనగర్, జనవరి 16:— చిత్తూరునుంచి వెలువడుతున్న "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" తొలిసంచిక ప్రతిని నేడు ఇక్కడ సమర్పించగా ప్రధాని శ్రీ నెహ్రూ సంతోషంతో స్వీకరించారు. ఈ సంచిక నేడే బెంగుళూరుకు అందింది.

నగరంలోని క్రికెట్ సంఘంనుంచి విద్యార్థుల సభలో ప్రసంగించబోతున్న ప్రధానికి ప్రత్యేక విలేఖరి సందేశం ద్వారా పత్రిక అభినందనలు ప్రతిని సమర్పించారు.

తమ అభిమానపత్రిక ఉదయాన్నే ప్రధానమంత్రి తిరిగి ఈదినమున రావడం బెంగుళూరు పాఠకులకు ఆనందం కలిగించింది.

రాయలసీమ, మద్రాసు, మైసూరు ఆంధ్ర పాఠకుల సౌకర్యార్థం "ఆంధ్రప్రభ" కూడ చిత్తూరునుంచి వెలువడింది.

గడ్డ పాలు

శీతలించిన మా శక్తి బ్రాండ్ గడ్డ పాలకు ఏజంట్లు కావలెను.
వివరములకు :
SHAKTI MILK PRODUCTS,
Fatehpuri, Delhi.

పోలీసుడిపార్టుమెంట్

వేలము నోటీసు

ఏ.పి.టి. 2247 నంబరుగల 1946 మోడలు షెవర్లేట్ లారీ విశాఖపట్నం పోలీసు రిజర్వులైన్లలో తేదీ 30—1—'60 తేదీ ఉ. 10 గం.కు బహిరంగముగా వేలము వేయబడును. అన్ని కట్టు వివరములు రిజర్వు పోలీసు ఇన్‌స్పెక్టరువారి ద్వారా తెలుసుకొనవచ్చును.

(సం.) పి. ధనరాజులనాయుడు
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, విశాఖపట్నం.

ఆంధ్ర ప్రభుత్వ అటవీశాఖ
అప్పరుగోదావరి డివిజను

కలప వేలం నోటీసు

రాజమహేంద్రవరం కలప డిపోలో నిల్వయుంచబడిన సుమారు 20,000 ఘన అడుగుల టేకు మారుజాతి కలప లాట్లు వారిగా 20—1—1960 ఉదయం 11 గంటలకు అవసరమైనచో మరుసటి దినములలోను అప్పర గోదావరి జిల్లా ఫారెస్టు ఆఫీసరువారిచే గాని వారి అనుమతి పొందిన మరి యొకరిచే గాని బహిరంగంగా వేలం వేయబడును.

పాడదలచినవారు ప్రతి లాటుకు రు. 500 చొప్పున పాటకు పూర్వమే ధరావత్తు కట్టవలెను. ఇతర షరతులకు జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని, సర్కారు డిపో రేంజి ఆఫీసులోగాని తెలిసికొనవచ్చును.

(సం) ఎ. కె. మాదూర్
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అప్పరు గోదావరి

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

కావలి డి. ము. కోర్టులో
OS 246/59 and IA 1718/1959
కోటిరెడ్డి అంజమ్మ — వాది
1. మంగళగిరి కృష్ణదాసు, 2. ఈ. ఉమా మహేశ్వరరావు కె. గార్డియన్ తండ్రి మంగళగిరి కృష్ణదాసు — ప్రతివాదులు.

పైదావాలో, దావా నోటీసు, గార్డియన్ నోటీసుకు 19—1—60 తేదీకి వాయిదా వేయబడినది. కావున పై వాయిదా రోజున మీరు పై కోర్టువారి ఎదుటకు హాజరై ఉదయం 10 గంటలకు మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనినచో మీరువోక్కొండు విచారించి తీర్మానింపబడునని తెలుసుకోవలెను.
పి. ఎస్. ప్రకాశరావు, వాదితరఫువకీలు, కావలి.

టెండరు

టి. యు. సి. యస్. లిమిటెడ్

10,000 బస్తాల పాత నెల్లూరు వడ్లు బియ్యం సన్నంగాని, మామూలుగాని, సన్నంగా చేయుటకు సీల్డు టెండర్లు 25—1—60 సోమవారం సా. 5 గం. వరకు కోరబడుచున్నవి. బియ్యం, రాళ్ళుగాని, మట్టిగాని నూకలుగాని లేకుండ ఉండవలెను. నరకు రెండేసి మణుగుల సంచుల కొత్త సంచులలో ప్యాకింగుచేసి 5000 బస్తాల లాట్లుగా రెండు లాట్లలో పంపవలెను. మొదటి లాటు 1960 ఫిబ్రవరి మొదటి వారంలోను రెండవలాటు 1960 ఫిబ్రవరి మూడవ వారంలోను సప్లయి చేయవలెను. సన్నం, సాధారణం బియ్యానికి మణుగు 1 కి ధరలు విడివిడిగా తెలుపవలెను. గోనె ఖరీదు, బస్తాలు మద్రాసు — 6, గోపాలపురంలోని మా గోడవునువద్ద డెలివరీ చేసే ఖర్చులు కలుపుకొని రేట్లు తెలియపరచవలెను. సప్లయిచేసే బియ్యం మచ్చులుసీల్డు కవర్లలో విడిగా పంపవలెను. పూర్తి వివరములతో సెక్రటరీ, టి. యు. సి. ఎస్. లిమిటెడ్, పి. బి. నం. 446, మద్రాసు (5) అడ్రెసుకు వ్రాయవలెను.

ప్రకటన

జనతా కాలేజి గుంటూరు-1.

కనీసము ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్, ప్యాసయినవారు భారత రాష్ట్ర ప్రభుత్వముంచే రికగ్నైజు కాబడి, గొప్ప ఉద్యోగ అవకాశములుగల ఏ. సి. డబ్ల్యు. ఏ. (లండన్) ఏ. ఐ. సి. డబ్ల్యు. ఏ. (ఇండియా) తప్పినవారు డి. కాం (ఢిల్లీ, బొంబాయి) కోర్సులు చదువవచ్చును.
క్లాసులు ప్రారంభం: 15—1—1960.
పూర్తి వివరములకు రు 1 లు ఎం. ఓ. పంపవలెను.
డా. కె. వి. యస్. రావ్ ప్రిన్సిపాల్.

కావలెను

పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రఫిస్టులుగను, వైయర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను శిక్షణపొందేనిమిత్తం ఎస్.ఎస్.ఎల్.సి. లేదా హెచ్. ఎస్. సి. ప్యాస్ లేక ఫెయిల్ అయిన స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను.
రిటయర్ రైల్వే స్టేషన్ మాస్టరు ద్వారా శిక్షణ ఇయ్యబడును.
30 న. పై. తో దరఖాస్తు చేయండి.
Principal, Bharat Technical Training Institute, Tilak Road, Hyderabad.

శ్రీ వికారినామ సంవత్సరం
పుష్య బహుళ తదియ
1960 జనవరి 17 ఆదివారం
బహుళ తదియ ఉదయం 7—45 గం. వరకు
మఖ సాయంత్రం 4—33 గం. వరకు
వర్జ్యం రా. 12—48 ను. 2—28 గం. వరకు

ఆంధ్రప్రభ
1960 జనవరి 17, ఆదివారం

శ్రీ సంజీవరెడ్డి అధ్యక్ష ప్రసంగం

శ్రీ సంజీవరెడ్డిగారి అధ్యక్ష ప్రసంగం చాల సూటిగా, ముక్తసరిగా నడిచింది. నేడు బెంగుళూరులో రూపొందుతున్న కాంగ్రెసు తీర్మానాల చింతనా ధోరణి అంతా అందు సంక్షిప్తంగా ప్రతిబింబితమైనదని చెప్పవచ్చు. దీర్ఘమైన సిద్ధాంత చర్చలలోనికి దిగకుండా, కార్యవాది కుండదగిన సునిశిత దృష్టితో ఆయన విషయ సమీక్ష చేశారు. ఇందుకాయనను అభినందించక తప్పదు.

అయిదేండ్లనాడు ఆవడి కాంగ్రెసులో రూపొందిన సోషలిస్టు పద్ధతి సమాజ నిర్మాణపు తీర్మానంగాని, గత సంవత్సరం నాగపూరుకాంగ్రెసులో రూపొందిన సహకారపద్ధతి వ్యవసాయ వ్యవస్థా నిర్మాణపు తీర్మానం గాని, కాంగ్రెసు ఏనాడో పెట్టుకొన్న ఆశయాల ననుసరించి రూపొందినవే కాని, క్రొత్తగా తెచ్చిపెట్టినవి కావని చెప్పుతూ ఆయన, గాంధీజీకూడా పెక్కు పర్యాయములు తమ వ్రాతల్లోనూ ప్రసంగాల్లోనూ ఈ లక్ష్యాలను మొత్తముమీద బలపరచిన సంగతి సుద్ఘాటించారు.

అంతేకాదు, ఈ ఆశయాలు మన రాజ్యాంగచట్ట లక్ష్యాలకు గూడ అనుగుణమైనవే. 'భారత పౌరులకు సాంఘిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో న్యాయం' చేకూర్చాలనీ, 'భావస్వాతంత్ర్యం, వాక్స్వాతంత్ర్యం' మత స్వాతంత్ర్యం' వారికి కల్పన చేస్తూ, 'సమాన ప్రతిపత్తి, సమానావకాశాలూ' ఒనగూర్చాలనీ, 'వ్యక్తి గౌరవానికి జాతి సమైక్యానికీ' భంగం రానివ్వకుండా 'సౌభ్రాత్ర' వారిలో పెంపొందించాలనీ మన రాజ్యాంగచట్టం ఆశిస్తోంది.

ఇదిగాక, ప్రభుత్వ విధానానికి ఏడుగడగా కొన్ని నిర్దేశాలు చేస్తూ, ప్రజలకు (స్త్రీలకు పురుషులకూ గూడ) తగిన జీవనోపాధి కల్పన అయ్యేటట్లు చూడాలనీ, దేశంలోని భౌతిక సంపదపై యాజమాన్యమూ పెత్తనమూ సమష్టిక్షేమానికి కనుగుణంగా విభక్త మయ్యేటట్లు చూడాలనీ, దేశసంపదా ఉత్పత్తి సాధనలూ సమష్టి శ్రేయానికి భంగకరంగా ఒక్కొక్క చోట కేంద్రీకృతం కాకుండే పద్ధతిలో ఆర్థిక వ్యవస్థను మలచుకు రావాలనీ, రాజ్యాంగచట్టం కోరుతోంది.

ఆవడి తీర్మానాలుగాని, నాగపూరు తీర్మానాలుగాని, ఈ రాజ్యాంగచట్టపు ఆశయాల ననుసరించి రూపొందినవేయని, శ్రీ సంజీవరెడ్డిగా రన్నారు. ఇది స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నది. మరి, రాజాజీ ఈ తీర్మానాలపై ఎందుకు ధ్వజమెత్తినట్లు?

భారతదేశంలో రూపొందవలసిన ఆర్థిక వ్యవస్థనుగూర్చి శ్రీ రాజాజీకి కొన్ని ప్రత్యేకాభిప్రాయాలుండవచ్చు. ఇటీవల అవి మరీ నిశ్చితరూపం దాల్చిఉండవచ్చు. వాటిని ఆయన ప్రచారం చేసుకోనూ వచ్చు. కాని, కాంగ్రెసు ఇప్పుడు అనుసరిస్తున్న మార్గం పూర్వపు కాంగ్రెసు ఆశయాలకుగాని, రాజ్యాంగచట్టపు ఆశయాలకు గాని విరుద్ధంగాఉన్నదని అంటే మాత్రం ఒప్పుకోడానికి వీలు లేదు.

బ్రిటనులో వలె శ్రీ రాజాజీ ఒక కన్సర్వేటివు పార్టీని నిర్మించాలని చూస్తున్నారు. దానికి కన్సర్వేటివు అని పేరుపెట్టడం ఇష్టంలేక స్వతంత్రపార్టీ అని పేరుపెట్టారు. స్వతంత్రత అనే దానికి ఆయన యెక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. కాంగ్రెసు అవలంబించే సోషలిజం కమ్యూనిస్టు పంథాలో పడిపోయి తుదకు కమ్యూనిజమే అయిపోతుందని ఆయన విమర్శ. కమ్యూనిజమూ సోషలిజమూ ఆయన ఏకంచేసివేశారు. అందుకనే సోషలిస్టు పంథాలో కాంగ్రెసు చేసే ఆలోచన అంతా ఆయనకు స్వాతంత్ర్య భంజకంగా గోచరిస్తోంది. మరి, ఆయన కోరే స్వాతంత్ర్యం దేశంలో సమానత్వసాధనకు ఎంతవరకు దోహదమౌతుందో ఆ పరమాత్ముని కెరుక!

సమానత్వసాధనకు విశేష ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెసు మాత్రం, ఆ ఉత్సాహంలో స్వాతంత్ర్య భంజకమైన పనులకు దొరకొనకుండ జాగరూకతతో మెలగడం అవసరం. స్వాతంత్ర్య సమానత్వాల సమన్వయ మార్గంలో నడక సాగవలసి వుంటుంది. కాంగ్రెసు అధినేతలు ముఖ్యంగా జాగ్రత్త పడవలసినది ఇక్కడే.

లోపం విధానాలలో కంటె, వాటిని అమలుజరిపే తీరులో ఉంటోంది. శ్రీ సంజీవరెడ్డిగారు కూడ ఇది అంగీకరించినదే. ఇందుకు కాంగ్రెసు కమిటీలూ, కాంగ్రెసు ప్రభుత్వాలూ గూడ బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించవలసి వుంటుంది. వివిధ ప్రభుత్వ శాఖల నిర్వహణగూడ తదనుగుణంగా సంస్కారం పొందవలసి ఉంటుంది. వ్యక్తులలో పరివర్తన రావడం అన్నిటి కంటె ముఖ్యం. అది లేనినాడు, కాంగ్రెసు ఏమీ సాధించలేదు. కాంగ్రెసును దుయ్యబట్టుకొంటున్న రాజాజీ కయినా, తన పార్టీ వ్యక్తులలో పరివర్తన సాధించలేకపోతే సిద్ధించేది వైఫల్యమే.

కాంగ్రెసులో ఆయా అంతస్తులలో వుండవలసిన కర్మిశీలతను గూర్చి, వ్యక్తులలో ఉండవలసిన నీతి నిజాయితీలనుగూర్చి నొక్కి వక్కాణించారు శ్రీ సంజీవరెడ్డిగారు. పదవీ వ్యామోహవైముఖ్యం, త్యాగబుద్ధి, ప్రజాసేవానిరతీ, కాంగ్రెసు కార్యకర్తల్లో దీపించవలసిన అవసరాన్ని ఉద్ఘాటించారు. కాంగ్రెసు అధ్యక్షుడుగా వారి హయాములో ఈ గుణాలు కాంగ్రెసు కార్యకర్తల్లో ఎంతగా ప్రకాశిస్తే వారి హయాము అంతగా విజయవంతమైనట్లు ఎంచుకోవలసివుంటుంది. లేని యెడల తిరిగి ఎప్పటి విమర్శలకే కాంగ్రెసు పాత్రమౌతూ, ప్రజానీకాన్ని ఉద్ధరించే సంస్థగా గాక, ప్రజలు గత్యంతరంలేక ఆమోదించవలసిన సంస్థగామాత్రమే, దేశంలో చలామణి కావలసి వస్తుంది.

మణిపూర్ ప్రాంతంలో నాగజాతినాయకుని హత్య

ఇంఫాల్, జనవరి 14:— ఎనిమిదిమంది నాగజాతీయులు సాయుధులై టుంగ్జొ గ్రామాన్ని ముట్టడించారు. ఆసందర్భంలో ఒక నాగజాతినాయకుడు మరణించాడు. మరి యిద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన జనవరి 12 న జరిగినట్లు వార్త. వెంటనే పోలీసుశాఖవారు ఈసంఘటన జరిగిన ప్రదేశానికి పోయారు. ఇక్కడకు 70 మైళ్ళ దూరంలోనున్న కురల్ కరసోం రోడ్డు ప్రాంతంలో వారంరోజులనాడు నలుగురు నాగజాతివారు, అందులో యిద్దరు బర్మావారు వచ్చి నట్లు తెలిసింది. కొన్ని ఆయుధాలు, పటు సడినయ్. పోలీసు దర్యాప్తు జరుగుతూంది.

65 వ కాంగ్రెసు మహాసభాధ్యక్షుని గంభీరోపన్యాసం

(1 వ పేజీ తరువాయి)

లను ఇనుమడింపజేసిన సురేంద్రనాథ్ బెనర్జీ, పండిత మోతీలాల్ నెహ్రూ, సి. ఆర్. దాసు, హకీమ్ అజ్మల్ ఖాన్, శ్రీమతి సరోజినినాయుడు మహాత్మగాంధి, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, పండిత జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాబూ రాజేంద్రప్రసాద్ వంటి జాతీయ మహామహులు ఎందరెందరినో స్మరించినప్పుడు నా శక్తిసామర్థ్యాలు స్వల్పమైనవని నేను భావిస్తాను. వివిధ మానవ జీవిత రంగాలలో అనన్యసామాన్య కృషి సల్పిన ఈ మహాప్రతిభావంతులతో పోల్చి చూచినప్పుడు నాపరిమితులు నాకు స్పష్టంగా ద్యోతక మవుతున్నవి.

2. భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్ష పదవికి స్వాతంత్ర్యసమరం జరిగిన రోజులలో వున్నంత ప్రాధాన్యత ఇప్పుడు లేదని నాకు పూర్తిగా తెలుసు. ఆరోజులలో కాంగ్రెసు ఒక మహిమాన్విత సంస్థ. ప్రపంచమెరిగిన అతిబ్రహ్మాండమైన సామ్రాజ్యాలలో ఒకదానిని ఎదిరించడమే అప్పటి దాని లక్ష్యం. కావున దేశంలోని ప్రతిభావంతులు దానికి నాయకత్వం వహించారు. ఆనాడు దేశ భక్తాగ్రేసరుడు ఎవ్వడో ఆయనే సాధారణంగా కాంగ్రెసు అధ్యక్షుడు ఆయే వాడు. కాని స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రభుత్వం మనదే అయింది. అందుచేత దేశంలోని ప్రతిభావంతులలో కొందరు పార్టీ నిర్మాణ విభాగంలోను, తక్కినవారు ప్రభుత్వ విభాగంలోను పనిచేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది జాతికి ఉత్తమంగా సేవ చేయడంకోసం ఈ ఉభయవిభాగాలు ఎట్టి ఘర్షణ లేకుండా పరస్పర సహకారంతో కృషిచేయడం అత్యవసరం. మనము కాంగ్రెసు సైనికులుగా పోరాడి మన స్వాతంత్ర్యాన్ని సాధించాము. మనలో చాలమందికి ఈ సంస్థతో మూడు దశాబ్దాలకు పైగా సంబంధాలు కలవు. మనము ఈ విప్లవాత్మకమైన సంస్థ బిడ్డలుగా పెరిగాము. గౌరవాభిమానాలతో ఆదరిస్తున్నాము. ఎంత జరిగినా దేశంలో కాంగ్రెసు ఇప్పటికీ మహా శక్తివంతమైన ప్రజాసంస్థగా నిలచివున్నదని నేను విశ్వసిస్తున్నాను. అవిచ్ఛిన్నమైన పవిత్ర సేవా త్యాగాల చరిత్రయే కాంగ్రెసు చరిత్ర. అది పుట్టినదగ్గరనుంచి ఏ సంస్థ ఎదుర్కొనజాలని పెక్కు తుపానులను మహామేరువువలె ఎదుర్కొన్నది ప్రపంచ చరిత్రలో ఏ దేశానికైనా, ఏ తరంవారికైనా గర్వకారణం కాగల స్వార్థత్యాగాన్ని చేసింది. నేడుకూడ దేశసేవకు జీవితాలను అంకితంచేసి నిష్కళంకమైన శీలం, చిత్తశుద్ధి, దేశభక్తి, స్వార్థత్యాగంగల స్త్రీ పురుషులలో అత్యధికసంఖ్యాకులు కాంగ్రెసులోనే వున్నారు. అందుచేత స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రభుత్వాన్ని కాంగ్రెసు నడుపుతున్నప్పుడు కూడ పార్టీ కార్యక్రమాలు, ప్రత్యేకించి ప్రజలను చైతన్యవంతులను చేసి సంఘటితపరచే కార్యక్రమం పార్టీకే వున్నది. ఏ ప్రభుత్వమైనా తన తీర్మానాలను విధానాలను అమలుపరచడంలో ప్రజలు హృదయపూర్వకంగా సహకరించనిదే తన లక్ష్యసిద్ధిని పొందజాలదు. ఏ నాయకుడైనా తన సహపౌరుల ప్రజలు బుద్ధిపూర్వకంగా విశ్వాసంతో, వివేకంతో అనుసరించనప్పుడు తను చెప్పుకోదగిన కృషిని నిర్వహించజాలడు. కావున కాంగ్రెసు భారత ప్రజానీకానికి ఇంకా ఈ పవిత్రమైన సేవ చేయవలసి వున్నది.

3. అయిదేళ్ళక్రితం జరిగిన ఆవడి మహాసభలో సోషలిస్టు పద్ధతి సమాజస్థాపనమే మన ఉత్కృష్టమైన లక్ష్యమని స్పష్టీకరించాము. ఇది కాంగ్రెసుకు కొత్తదికాదు. అంతకు పెక్కు సంవత్సరాల క్రితం కాంగ్రెసుఆమోదించిన విస్తృత విధానానికి ఈ లక్ష్యం అనుగుణమైనదే. క్రిందటి సంవత్సరము నాగపూరు కాంగ్రెసులో "వ్యవసాయక వ్యవస్థ" అను తీర్మానాన్ని ఆమోదించాము. ఇది కూడ క్రొత్తదేమీకాదు. కాంగ్రెసు ఆదినుంచి చెబుతున్న విషయానికి అది స్పష్టమైన రూపం మాత్రమే. ఈవిధానంపై విమర్శలు జరిగినవి. ఇటీవల అవి తీవ్రరూపం దాల్చినవి. అయితే ఆ విధానాన్ని వ్యతిరేకిస్తున్నవారు ఎక్కువమందిలేరు. కాంగ్రెసు పూర్వంనుంచి ఆచరిస్తున్న విధానానికి అనుగుణమైన సంస్కరణలను ప్రవేశపెట్టడాన్ని ప్రతిఘటించడానికి దేశంలోని అభ్యుదయనిరోధక శక్తులను సంఘటితం చేసే ఉద్యమంలో శ్రీ సి. రాజగోపాలాచారివంటి ప్రసిద్ధనాయకుడు పాల్గొనడం దురదృష్టకరం. కాంగ్రెసు ఇప్పుడు అవలంబిస్తున్న విధానం శ్రీ సి. రాజగోపాలాచారిగారు దీర్ఘకాలం అనుసరించినట్టిదే. అది ఆయన పూర్వం ఆమోదించినవిధానమే. శ్రీ రాజగోపాలాచారిగారు పెక్కు యేళ్ళుగా అవలంబించిన ఉత్కృష్టమైన విధానంపై ఇప్పుడు వెనుకంజ వేయుడం ఆశ్చర్యకరం. మన స్వాతంత్ర్య సమరాన్ని ప్రతిఘటించిన పెక్కుమంది వ్యక్తులతో సహకరించి ఆయన ఈ ఉద్యమాన్ని సాగించడం మరింత ఆశ్చర్యకరం. కాంగ్రెసు విస్తృత విధానాన్నిపై స్వల్పమైన విభేదాలు వుండవచ్చు. కాని అవి దాదాపు అందరూ ఆమోదించినట్టివే. కాంగ్రెసు అవలంబిస్తున్న ఈ మహోన్నతమైన లక్ష్యాలకు అనుకూలంగా గాంధిజీ పెక్కు సందర్భాలలో ప్రసంగించి వ్యాసాలుకూడ రచించారు.

4. భారతీయ పౌరులుగా మనకు భక్తి విశ్వాసాలుగల మన రాజ్యాంగంలో భారత ప్రజలు దేశంలోని పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, మత, ఆరాధన, భావ, వాక్ స్వాతంత్ర్యాలను, సమానమైన ప్రతిపత్తిని, అభివృద్ధి చెందడానికి సమానమైన అవకాశాలను సాధించవలెనని, జాతినమైక్యతను, వ్యక్తిగౌరవాన్ని పరిరక్షిస్తూ పౌరులలో సౌభ్రాత్రాన్ని పెంపొందించవలెనని మనము శాసించాము. రాజ్యాంగంలోని ఆదేశకసూత్రాలకు అనుగుణంగా దిగువ లక్ష్యాలను సాధించడానికి తగిన కార్యక్రమాన్ని ప్రభుత్వం అనుసరించాలని నిర్ణయించారు.

(ఏ) సంతృప్తికరమైన జీవనోపాధికై తగిన సౌకర్యాలను పొందడానికి ప్రతి పౌరునికీ, స్త్రీలకు, పురుషులకు సమానంగా గల హక్కు.

(బి) సమాజపు భౌతిక సంపదపై స్వామ్యాన్ని, ఆధిపత్యాన్ని సమష్టి శ్రేయస్సు సాధన లక్ష్యంతో పంపకం చేయాలి.

(సి) సమష్టి శ్రేయస్సుకుభంగకరంగా ఉత్పత్తి సాధనాలు, సంపద కేంద్రీకృతంకానివద్ధతిలో ఆర్థిక వ్యవస్థను నడపాలి. సోషలిస్టు పద్ధతి సమాజ స్థాపనం మనరాజ్యాంగంలో పేర్కొనబడిన ఈలక్ష్యాలకు అనుగుణమైనదే. ఈ ఆశయాల సాధనకై లక్ష్యించని ఏగినిహనానమైనా మనఅకంఠత్తీ భక్తివిశ్వాసాలుగల మన రాజ్యాంగ ప్రధాన సూత్రాలకే విరుద్ధం కాగలదు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి అనుసరించదగు మార్గం విషయంలో అభిప్రాయభేదాలు వుండవచ్చు. కాని దానిని ఒకలక్ష్యంగా, దానిని సాధించడానికై ఉద్దేశించిన ఒక విధానంగా ఆమోదించడంలో తగాయిదాకు ఏమాత్రం ఆస్కారంలేదు. అందుచేత ఇప్పటికే నేను ఆదరాభిమానాలతో, భక్తిశ్రద్ధలతో గౌరవిస్తున్న శ్రీ సి. రాజగోపాలాచారిగారు తన జీవితప్రారంభదశలో ఏ లక్ష్యాలకైతే పోరాడారో ఆలక్ష్యాలపైనే వెనుకంజ వేయడం, భారత రాజ్యాంగాన్ని ఆమోదించి పదేళ్ళు గడచిన తర్వాత కాంగ్రెసు ఏ లక్ష్యాలకోసం పోరాడినదో ఆలక్ష్యాలనే కాక రాజ్యాంగంలో గల ఆదేశక సూత్రాలలో పొందుపరచబడిన లక్ష్యాలను కూడ తిరస్కరించడం దురదృష్టకరం. శ్రీ సి. రాజగోపాలాచారి కొత్తపార్టీ కార్యక్రమం మేమిటో, విధానమేమిటో చెప్పడం క్లిష్టమైన సంగతే. కొన్ని అస్పష్టమైన సూత్రాలు మినహాగా వారు స్పష్టంగా చెప్పిన విషయమేమీ లేదు. వారు చెప్పినదానిలో కేవలం కాంగ్రెసును, కాంగ్రెసు నాయకులను తీవ్రంగా విమర్శించడం తప్ప వేరే ఏమీ లేదు. ఈ కొత్తపార్టీకి కేవలం విమర్శలు జరపడమే లక్ష్యం. దానికి బలమైన పునాదులు లేవు. అధికార వికేంద్రీకరణ గురించి, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని గురించి ప్రచారం జరుగుతున్నది. నిజానికి ఈ ఉన్నతలక్ష్యాలపై భేదాభిప్రాయాలు లేనే లేవు. అస్పష్టంగా సూచిస్తున్న ఆర్థిక విధానం అసలు విధానమే కాదు. అది 19 వ శతాబ్దంలోనున్న పాశ్చాత్యదేశాలలో ప్రబలి వున్న నియమరహిత స్వేచ్ఛా వ్యాపార భావాన్ని స్ఫురింపజేస్తున్నది. ఈ భావాన్ని ప్రచారంలోకి తీసికొనివచ్చిన దేశాలే చాలావరకు దానిని విడనాడినవి. భారతదేశంలోని ప్రస్తుత పరిస్థితులకు అది పూర్తిగా అననుగుణమైనది. అభ్యుదయకరమైన ఆలోచనలంటే ఎన్నడూ పొసగని వారై అభ్యుదయనిరోధకదృష్టిగల అనేకమంది వ్యక్తులకు కొత్తపార్టీలో స్థానమివ్వడం ఆపార్టీ నిజస్వభావానికి నిదర్శనం.

5. మనకు ఉత్కృష్టమైన లక్ష్యాన్ని ఎన్నుకోవడం ఒక యెత్తు. దానిని నెరవేర్చడం మరి యొక యెత్తు. వాస్తవికవిషయాలతో సంబంధంలేని లక్ష్యాలూ, అస్పష్టమైన ఆశలూ, అనవసరమైన వూహాగానమూ నిరాశానిస్పృహలకు మాత్రమే దారితీయగలవు. కావున ప్రజల ఆర్థిక, సాంఘిక, నైతిక, పౌరప్రమాణాల సర్వతోముఖాభివృద్ధి సాధనకై పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి సమగ్రమైన ప్రణాళికను రూపొందించడం అత్యంతావశ్యకం. భౌతిక పారిభాషిక పదాలలో మన లక్ష్యాలు ఏమిటి ? దారిద్ర్యాన్ని నిర్మూలించి శ్రేయోరాజ్యాన్ని నిర్మించడ మొకటి. నేడు సంపదలోనున్నతీవ్రమైన అసమానతలను తగ్గించి సాంఘికన్యాయాన్ని సాధించడం రెండవది. అందరూ అభివృద్ధిచెందడానికి సమానమైన అవకాశాలను కల్పించడం మూడవది. జాతి స్వాతంత్ర్యాన్ని, వ్యక్తి స్వేచ్ఛను దృష్టిలో వుంచుకొని మనము యీ లక్ష్యాలను సాధించాలి. మన సాధనసంపత్తి పరిమితం. కాని దానిద్వారా సంపూర్ణమైన ప్రయోజనాలను పొందడానికి సమన్వితమైన సమగ్ర ప్రణాళికను మనము సిద్ధంచేసుకోవాలి.

రాజకీయ సంఘర్షణ ఫలితంగా ఉద్భవించే ఉద్రిక్తతలో, ఆవేశంలో ఈసాధారణసూత్రాన్ని మరచిపోవడం కద్దు. ప్రణాళికలను రూపొందించి దేశాభ్యున్నతికి ప్రణాళికాబద్ధమైన కృషిని జరిపే భావాన్ని దేశానికే వినాశకారిగా చిత్రించి తిరస్కరించడంధోరణి కొందరు ప్రసిద్ధ నాయకులలోనే కానరావడం ఆశ్చర్యకరం. ఆచరణలో కొన్ని విభేదాలున్నా ఈ భావం నేడు ప్రపంచమంతటా సర్వజనామోదాన్ని పొందింది.

6. మన దేశంలోగల ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దారిద్ర్యంపై, నిరుద్యోగంపై పోరాటం జరపడం, మన ప్రజానీకపు ఆర్థికాభ్యున్నతికి పాటుపడడం మన ప్రధాన ఆశయమై వుంది. వాటిని మనము అధికోత్పత్తిద్వారా, న్యాయమైన పంపిణీద్వారా సాధించగలము. మన దేశపరిస్థితులను దృష్టిలో వుంచుకొని మన ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా మనము కృషి జరపాలి. అయినప్పటికీ మానవసంక్షేమానికి సహజ శక్తులను సద్వినియోగపరచిన, ఉత్పత్తిలో అమితాభివృద్ధిని సాధించిన విదేశాల గడించిన అనుభవంనుంచి మనము విషయాన్ని విశేషంగా నేర్చుకోవచ్చు. ప్రభుత్వరంగానికి ప్రయివేట్ రంగానికి పోటీపెట్టడం మనము తరుచుగా వింటూవుంటాము. కొద్దిమంది వ్యక్తులచేతులలో సంపద పోగుపడరాదన్న మన రాజ్యాంగపు ఆదేశకసూత్రాలను, మన లక్ష్యాలను దృష్టిలో వుంచుకొని ఉభయరంగాలు పనిచేస్తే వాటిమధ్య సంఘర్షణకే తావుండదని నా విశ్వాసం. అంటే కొద్దిమంది వ్యక్తుల చేతులలో కేంద్రీకృతం కారాదన్నమాట. ఈ లక్ష్యం దృష్ట్యా మన జాతీయవిధానంలో, ప్రణాళికాబద్ధంగామనము జరిపే కృషిలో ప్రభుత్వరంగం, ప్రయివేటు రంగాలు రెండింటికీ అవకాశాలు వుండడమేకాక ఆ రెండూగూడ అత్యవసరములు. 1931 లో కరాచీ కాంగ్రెసులోనే ఆమోదించిన తీర్మానం సూచించే విధంగా ప్రభుత్వరంగంలో సహజంగానేకీలకమైన ప్రాథమికపరిశ్రమలుంటాయి. ఏ నాగరికసమాజంలోనైనా ప్రజాహితకార్యక్రమంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధంలేని ప్రయివేట్ కృషి వుండజాలదు. ప్రభుత్వం, ప్రయివేట్ రంగాల మధ్యనున్న ముఖ్యమైన తేడా ఏమంటే ప్రయివేట్ రంగంలో లాభాలు, ఆర్థిక అధికారం ప్రజానీకానికికాక ప్రయివేట్ వ్యక్తులకు లభించడమే. ఈ కారణం చేతనే ప్రయివేట్ పరిశ్రమల నిర్వహణ విధానం విభిన్నమైనది. కావున మన ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన రంగ మొకటి అవసరం. అదే ప్రభుత్వరంగం. ప్రభుత్వమే ఈ రంగానికి అధిపత్యం వహిస్తుంది. కీలకమైన ప్రాథమిక పరిశ్రమలు ఈ రంగంలో వుంటాయి. ఈ పరిశ్రమలను కూడ ప్రభుత్వశాఖలే నిర్వహించవలసి పనిలేదు. మనము కొన్ని పరిశ్రమల విషయంలో ఏర్పాటుచేసుకొంటున్న విధంగానేస్వయంనిర్ణయం ఏర్పాటుచేసుకొంటున్న విధంగానేస్వయంనిర్ణయాధికారంగల కార్పొరేషన్‌లు మొదలైన సంస్థలు ఈ పరిశ్రమలను నిర్వహించవచ్చు. ఈ విధానం ప్రయివేట్ రంగానికి విశేషమైన అవకాశాలు కల్పించగలదు. అయితే ప్రయివేటురంగం దేశాభ్యున్నతికి ప్రణాళికాబద్ధమైన కృషిలో ఖుుడాలి. ఈ రెండింటిమధ్య సంఘర్షణకు తావులేదు. రెండింటిని ప్రోత్సహించాలి. అయితే భారత దేశంలో నేడున్న పరిస్థితులలో ప్రభుత్వంద్వారా తప్ప భారీ పరిశ్రమల సత్వరాభివృద్ధి సాధనకు మార్గాంతరం లేదు.

7. మన ప్రణాళికలు, మన విధానాలు సమున్నత మార్గాలలోనే వున్నవని దాదాపు అందరూ గుర్తించారు. మన దేశంలో ఏమైనా నిజమైన ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నదంటే అవి ప్రణాళికలలోగాని విధానాలకుగాని సంబంధించినవి కావని చెప్పవచ్చు. మన ప్రణాళికలను, కార్యక్రమాలను అమలుపరచడంలోనే చిక్కులు ఎదురవుతున్నవి. ఈ విషయంపట్లనే మనము శ్రద్ధాసక్తులు చూపాలి. నేటి ప్రధానమైన సమస్య ఇదే. ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలుపరచడంలో అనేకవిధములైన ఇబ్బందులు కలిగినవి. అయినప్పటికీ దానిని మనము విజయవంతం చేయగలుగుతున్నాము. తృతీయపంచవర్ష ప్రణాళికను రూపొందించడములో, మనము నిమగ్నులైనాము. దేశాభ్యున్నతికై సాగుతున్న కార్యక్రమాలను తీవ్రతరంచేసి స్వశక్తిపై ఆధారపడగల ఆర్థిక వ్యవస్థను రూపొందించే లక్ష్యాన్ని శీఘ్రగతిని అందుకొనడంకోసం మూడవప్రణాళికను ఏవిధంగా రచించాలన్నదే నేడు మనముందున్న గొప్పసమస్య. ఈ లక్ష్యసాధనకు కృషిజరిపిన ప్రతి దేశంలోను ప్రజలు అధికభారాన్ని వహించవలసివచ్చింది. ఇట్టి దశలో అధికభారాలు తప్పవు. మనము ఎంత త్వరగా ఈ వాస్తవాన్ని గుర్తిస్తే అంత త్వరగా మనము యీ క్లిష్టదశనుంచి విముక్తులము కాగలము. మన లక్ష్యం దెసకు త్వరితగతిని పురోగమించడానికి వీలైన దశను చేరుకోగలము.

8. వ్యవసాయం ప్రధాన వృత్తిగాగల ఇండియావంటి దేశంలో వ్యవసాయం ప్రధాన పాత్రను వహించక తప్పదు. వ్యవసాయోత్పత్తులను హెచ్చించడంద్వారానే పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన సాధనసంపత్తిని సమకూర్చుకొనగలము. పారిశ్రామికాభివృద్ధిద్వారానే మనము అంతిమంలో దారిద్ర్యనిరుద్యోగాల నిర్మూలనానమస్యను పరిష్కరించుకోగలము. కావున వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెండింటిలోను ఒకేసారి మనము అభివృద్ధిని సాధించాలి. ఇవి రెండు పరస్పర పోషకములు. ఈ రెండూ అభివృది చెందినప్పుడే ఆధునిక పద్ధతులను, నవీన ఉత్పత్తి విధానాలను ప్రవేశపెట్టగలము. ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టినప్పుడే మనము ఇప్పటికంటె ఉత్తమ ఫలితాలను పొందుతాము.

9. వ్యవసాయంలో మనమెన్నో ఒడుదుడుకులను ఎదుర్కొన్నాము. రెండుమూడేళ్ళ పంటలు నరిగావండక నష్టాలుపడవలసిందిగా క్రిందటి సంవత్సరమే మంచివంటపండింది. మన ఆహారధాన్యాల ఉత్పత్తి ఏడుకోట్ల ముప్పయిలక్షల టన్నులవరకు పెరిగింది. ఈ పెరుగుదల కూడ చాలదు. మన దేశంలో పెరుగుతున్న జనాభాకు చాలినంత ఆహారాన్ని సమకూర్చడానికేకాక అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి కావలసినంత సరకును నిల్వచేయడానికి కూడ వీలుగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని త్వరితగతిని హెచ్చించడానికి మనము కృషిజరపాలి, ఈ లక్ష్యాన్ని సాధించడంకోసం ఏమి చెయ్యాలో మనకు తెలుసు. భూమి దున్నడానికి ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టాలి. మేలిరకం విత్తనాలను కంపోస్టు ఎరువులను, రసాయనపు ఎరువులను విశేషంగా వినియోగించాలి. ఇరిగేషన్ సౌకర్యాలను అభివృద్ధి పరచాలి. జలాలను సద్వినియోగపరచాలి. భూసార రక్షణకు చర్యలు తీసికోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే ఉత్తమ వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి మన కోట్లాది రైతులలో ప్రచారం జరిపి వాటిని ఆచరణలోకి తీసికొనిరావాలి. ఈ కృషిఅంతా దేశంలో జరుగుతున్నది. కాని మనము అనుకున్నంత త్వరగా మార్పులు జరగడంలేదు.

10. మన వ్యవసాయాన్ని గురించి, అభివృద్ధి సాధనలో మందగతి గురించి ఇటీవల విమర్శలు కొంతవరకు జరిగినవి. ఈ విమర్శలు కొంతవరకు సమర్థనీయములే. కాని భవిష్యత్తు గురించి నా కెట్టి భయాందోళనలు లేవు. మన రైతాంగం స్వభావం నాకు తెలుసు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రధానమైన మార్పులు కలుగుతున్నవి. ఉత్తమ ఫలితాల నివ్వగల ఆధునిక పద్ధతులు అమలులోకి వస్తున్నవి. కావున ఈ విమర్శలు చాల అతిశయోక్తులని నేను భావిస్తున్నాను. సమాజాభ్యుదయ ఉద్యమంద్వారా, సహకారసంస్థల ద్వారా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వికేంద్రీకరణ జరపడంద్వారా రూపొందుతున్న నవభారత స్వరూపాన్ని విమర్శకులు కానలేకపోయారు. మనకు తెలిసిన ఈ ఆలోచనలను, మనము రూపొందించిన కార్యక్రమాలను ఆచరణలోకి తీసికొనిరావడమే నేటి ప్రధాన సమస్య. ఇప్పటి సాధన సంపత్తినంతటినిసద్వినియోగపరచడంఅత్యంతావశ్యకం. మనము సృష్టించిన వనరులను వినియోగించుకోడానికే చాల కాలం పట్టుతుందని కొందరు తరచుగా విమర్శిస్తున్నారు. ఈ విమర్శ సమర్థనీయమే. కొన్ని సందర్భాలలో కాల్వలలో నీరుప్రవహిస్తున్నా గ్రామాలకు పంటకాల్వలు లేక ఆ నీరు వినియోగం కావడంలేదు. కొన్ని సందర్భాలలో చెరువులకు, బావులకు మరమ్మత్తులు చెయ్యరు. దానికిశ్రద్ధే కారణం. కొన్ని సందర్భాలలో కట్టలు సరిగాలేక భూమిని కోసుకొనిపోతుంది. మరికొన్ని సందర్భాలలో మేలిరకం విత్తనాలను లేక కంపోస్టు ఎరువులను వినియోగించడంలో శ్రద్ధ చూపరు. మన రైతాంగం ఇప్పుడు రసాయనపు ఎరువుల ప్రాధాన్యాన్ని గుర్తించింది. వాటికి గిరాకీ పెరిగింది. సప్లయిలు ఏమాత్రం చాలడంలేదు. కావున ఈ సప్లయిలను త్వరితగతిని హెచ్చించాలి. రసాయనపు ఎరువుల ఉత్పత్తికై భారీ యంత్రాగారాలను స్థాపించడంతోపాటు దేశమంతట చిన్నరకం పరిశ్రమలను ఏర్పాటుచేయాలి. దేశమంతట విస్తరించివున్న చిన్నరకం ఇరిగేషన్ పథకాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కూడ నేను సిఫారసు చేస్తున్నాను. ఈ చిన్న పథకాలు, చిన్నచిన్న యంత్రాగారాలు గొప్ప ప్రయోజనదాయకములు. పెట్టుబడి తక్కువ. ఫలితాలు త్వరితంగా చేకూరుతాయి. రైతుకు సత్వర ఫలితాలను చూపడంకన్నా ప్రోత్సాహకరమైనది మరొకటిలేదు.

11. మనము అనుకున్నకృషిచేస్తే మునుపటికన్నా ఎక్కువ త్వరగా ఆహారధాన్యాలను ఉత్పత్తిని హెచ్చించగలమని నేను విశ్వసిస్తున్నాను. ఇందుకు నిస్సందేహంగా గొప్ప కృషి అవసరం. రైతుల స్వచ్ఛందసహకారం కూడ అత్యవసరం. అంతిమంగా ఈ లక్ష్యసిద్ధి కర్షకుని సామర్థ్యంపై కృషిపై ఆధారపడివున్నది. దురదృష్టవశాత్తు ప్రభుత్వంపై ఎక్కువగా ఆధారపడడం జరుగుతున్నది. రాష్ట్రప్రభుత్వాలు సహాయంకోసం కేంద్రంవైపు చూస్తున్నవి. మన రాజ్యాంగం ప్రకారంకూడ వ్యవసాయం రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించవలసిన ప్రధాన కార్యక్రమం. కేంద్రానికి ప్రధాన బాధ్యతలేదు. కావున రాష్ట్ర ప్రభుత్వాలు ఈ గొప్ప కార్యనిర్వహణకు ఉత్సాహంతో, దీక్షతో తమ శక్తిసామర్థ్యాలను కేంద్రీకరించాలి ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వానికి ఎస్. ఓ. ఎస్. సిగ్నల్ పంపడమూ, విదేశాలనుంచి ఆహారధాన్యాలు దిగుమతి కాగలవని ఊహించడమూతగదు.

12. ప్రపంచంలో వ్యవసాయం ప్రధాన జీవనాధారంగాగల ప్రతిదేశంలోను వ్యవసాయాభివృద్ధికి సహకార పద్ధతిని అనుసరించడం అత్యవసరమని గుర్తించారు. చిన్నచిన్న కమతాలుగల ఇండియాకు ఆవిధానం మరింత ప్రయోజనదాయకం. సహకారంలేకుండా వ్యవసాయోత్పత్తులలో అభివృద్ధి సాధ్యంకాదు. ఈ విషయానికే నాగపూర్ కాంగ్రెసు ప్రాధాన్యమిచ్చింది. భారతదేశంలో ప్రతిగ్రామానికి ఈ సహకారోద్యమాన్ని విస్తరింపజేయాలి. ఇందుకు అత్యవసరమైన ఉత్సాహమేకాక శిక్షణకూడ కావాలి. ఈ శిక్షణనివ్వడానికి ప్రతి రాష్ట్రంలోను తగిన చర్యలుతీసికొంటున్నారనడం సంతోషదాయకం.

13. కొందరు ప్రజలు సహకారాన్ని ప్రత్యేకించి ఉమ్మడిసేద్యాన్ని ప్రతిఘటిస్తున్నారు. వారు పూర్తిగా అసత్యమైన ప్రకటనలను చేయడానికి కూడ వెనుకాడడంలేదు. నాగరు మహాసభలో వచ్చే రెండుమూడేళ్ళలో ప్రతిగ్రామంలోను సేవా సహకార సంఘాలను నెలకొల్పవలెనని కాంగ్రెసు ప్రకటించింది. భవిష్యత్తులో ఉమ్మడి వ్యవసాయ పద్ధతి ప్రవేశపెట్టడం తన లక్ష్యమని కూడ కాంగ్రెసు స్పష్టంచేసింది. ఆ పద్ధతిని విప్పిన్నంగామాత్రమే ప్రవేశపెట్టగలమని, భూమిపై యాజమాన్యపు హక్కు విషయంలో ఎట్టి మార్పు వుండబోదని కూడ కాంగ్రెసు వివరించింది. ఈ పద్ధతిని ఎవరైనా ఏ కారణంచేత ప్రతిఘటిస్తారో నేను అర్థంచేసుకోజాలను. ప్రజలుఉమ్మడి సేద్యాన్ని కోరితే మనము వారిని వారించగలమా ? ప్రజలు ఆ విధానాన్ని కోరకపోతే సేవాసహకార సంఘాలుమాత్రమే పని చేస్తాయి. మన అనాగరికమైన పాత వ్యవసాయ పద్ధతులు నేటి పరిస్థితులకు అనుకూలమైనవి కావన్నదే ముఖ్యాంశం. మన పాతవ్యవసాయపద్ధతులద్వారా మనము లభిస్తున్న ఫలితాలను పొందజాలము. మన దేశపరిస్థితులకు అనుగుణంగా మనము ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టాలి. ప్రతిరైతూ విడిగా ఆధునిక వ్యవసాయ పరికరాలను సమకూర్చుకోవాలంటే అతనికున్న సాధనసంపత్తి చాలదు. కాని కొందరు రైతులు కలిస్తే తగిన సాధనసంపత్తిని సమకూర్చుకోగలరు. దానివలన వ్యవసాయాభివృద్ధికి కాక సమాజాభ్యున్నతికికూడ వినియోగించడానికి అవకాశం కలుగుతుంది. వ్యక్తిస్వేచ్ఛ ఏవిధంగా చూచినా పరిమితం కాదు. దారిద్ర్యంనుంచి కాక ఇతరాధిక సాధనసంపత్తినుంచి స్వేచ్ఛ ఉద్భవిస్తుంది.

14. సహకారం అధికోత్పత్తికి, జీవనప్రమాణాభివృద్ధికి సాధనమేకాక అదొక నూతనజీవన విధానం. నేటి జీవనంలోగల సంఘర్షణలు పెక్కింటికి దానితో తావు వుండదు. జీవనవిధానంలో ఇట్టి ప్రధానమైన మార్పును సాధించడమే మన లక్ష్యం. సహకార శ్రేయోరాజ్యస్థాపనమే మన లక్ష్యమని పెక్కు సంవత్సరాలక్రితమే కాంగ్రెసు బంధనావళిలో పొందుపరచారు.

మొత్తం సమాజం — అందరి వ్యక్తులు అభివృద్ధిచెందా లని మన ఆశయం. ఈ ఆదర్శంతోనే సమాజాభివృద్ధి పథకం అనుష్ఠేయబడింది. 1947 లోనే అప్పటి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంగారు ఫిర్కా డెవలప్‌మెంట్ పథకం ప్రారంభించారు. ఇవన్నీ అఖిల భారత స్థాయిలో ప్రారంభమైన సమాజాభివృద్ధి పథకంలో లీనమైనాయి. స్వయం సహాయంతో స్వయంశక్తిపై ఆధారపడి స్వీయాభివృద్ధిని సాధించుకోవటమే దాని ఆశయం. ఆ తరువాత ఇటీవల గ్రామ పంచాయతులకు, గ్రామ సహకారసంఘాలకును ప్రాముఖ్యం ఇచ్చాం.

ప్రస్తుతం భారతదేశంలో ఒక నూతన అభివృద్ధి జరుగుతున్నది. ఇది చాల ప్రధానమైన అభివృద్ధి అని నేను అనుకొంటున్నాను. అదే గ్రామీణప్రాంతాలలో పరిపాలనావికేంద్రీకరణ. ఈ విషయంలో రెండు రాష్ట్రాలు ముందంజ వేసినవి. వీటిలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అని చెప్పటానికి సంతోషంగా ఉన్నది. రెండవది రాజస్థాన్. ఈ వికేంద్రీకరణ దేశమంతటా వ్యాపించగల దనటంలో నాకు ఏమాత్రం సందేహం లేదు. ఇది జరిగినతరువాత మన గ్రామప్రాంతాలలో మన పరిపాలనకు ఆర్థికస్వాస్థ్యకు కూడ ప్రజాస్వామ్యం, వికేంద్రీకరణలు పునాదులు కాగలవు.

ఈ మార్గంలో సహజంగానే కొన్నిచిక్కులు ఉన్నాయి. కాని, ఈ వికేంద్రీకరణ జరిపినచోటులలో రైతులలో ఒక నూతనఉత్సాహం వెల్లివిరిసింది. గ్రామప్రజలు తమకు కావలసిన సహాయంకోసం నిరంతరం ఆఫీసర్ల వంక, ప్రభుత్వంవంక చూచేకంటె తమపైన తామే ఆధారపడటం మంచిది. మన గ్రామప్రజలు అమాయకులే. వారికి తగిన అవకాశాలులేకపోవచ్చు. అయినా వారికి విశిష్టమైన లోకజ్ఞానం, తెలివితేటలుమాత్రం ఉన్నాయని నావిశ్వాసం. తగిన అవకాశాలు లభిస్తే వారు తప్పక మంచిని చేయగలరు. ప్రజలను ఎంత ఎక్కువగా విశ్వసిస్తామో, ఎంత ఎక్కువగా వారికి బాధ్యతలు అప్పజెప్పుతామో అంతఎక్కువగా వారు ఉత్సాహం ప్రదర్శించగలరు. పెద్దపెద్ద మార్పులు పైనుంచి ఉత్తరువులిచ్చినంతమాత్రాన రావని మనం గుర్తించాలి. ఆఫీసర్లు ప్రధానపాత్ర నిర్వర్తించవలసి ఉన్నది. కాని ఆఫీసరు ఎప్పుడూ తెరవెనుకనే ఉండాలి. ప్రజలకు సలహాలిస్తూ, సహాయంచేస్తూ ఉండాలేకాని అధికారం చలాయించకూడదు. తమ పరిపాలనతో ప్రజలను ఐక్యంచేసే ఈ ప్రయత్నం దేశమంతటా అన్ని కార్యరంగాలకు వ్యాపించగలదని ఆశిస్తున్నాను.

భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలఎల్లలు ఏర్పడేటట్లుగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతో ఇండియామ్యాపుని పూర్తిగా మార్చివేశాం, పైనచెప్పిన వికేంద్రీకరణను ప్రవేశపెట్టటానికి ఇదే చక్కని తరుణం.

స్వభాషా ప్రేమను సంకుచిత ప్రాంతీయాభిమానంగా దిగజారనీయరాదు. కాని, ఒకే భాష మాటాడుతూ, ఒకే ఆచారవ్యవహారాలుగల ప్రజలందరూ తమకు తామే తమ పరిపాలను నిర్వహించుకోవటంకోసం సమైక్యంకావటంలో తప్పు ఏమీ లేదు. ప్రజలను సంఘటితపరచటంలో భాష చాల ప్రధానమార్గం. తమ భాషతో తామే తమ పరిపాలనను నిర్వహించుకోవటంచేత ప్రజలలో పరస్పర సుహృద్భావం, సహకారం పెంపొందటానికి ఎంతో ఆస్కారం ఉన్నది. ఈ భాషాప్రాతిపదిక ఇందుకు ఎంతో తోడ్పడుతుంది. ఆంధ్రరాష్ట్రం 195[illegible] లో ఏర్పడింది. మూడేళ్లకే ఎన్నో విజయాలు పొందింది. వివిధభాషలవారి సమ్మేళనంతో ఏర్పడిన రాష్ట్రంకంటె ఏక భాషా ప్రాతిపదికపై ఏర్పడిన రాష్ట్రం పరిపాలనను బాగా నిర్వహించగలదని, పైగా కేంద్ర ప్రభుత్వంలో సరిఅయిన అన్యభావం ప్రజలలో బాగా పెంపొందగలదని ఈ విజయాలు రుజువుచేశాయి. ద్విభాషా బొంబాయి రాష్ట్రాన్ని బొంబాయి, గుజరాతు రాష్ట్రాలుగా విభజించటానికి కాంగ్రెసు సరియైన నిర్ణయం తీసికొన్నందుకు నాకెంతో సంతోషంగా ఉన్నది.

హిందీ, హిందీకి ఇతరమైన భాషల విషయం గురించికూడ ఒకమాట చెపుతాను. హిందీ, ఇతర ప్రాంతీయభాషలకు అనవసరంగా పెద్దవివాదం ప్రారంభంకావటం దురదృష్టకరం. హిందీ మాతృభాషకానిప్రాంతాల ప్రజలు తమంతతామే హిందీ కావాలని కోరేటంతవరకు హిందీభాష వారిపై నిర్బంధంగా ప్రవేశపెట్టబడదని ప్రధానమంత్రి ఇచ్చిన హామీతో ఈ అనవసర వివాదం కొంతవరకుసమసిపోయినందుకు చాల సంతోషం. దేశప్రజలందరిలో అనుకూలదృక్పథం, వాతావరణం ఏర్పడే భాషాసమస్యకాని, లేక అంతకంటె ముఖ్యమైన భాషావివిధ్యత సమన్వయంకాని / మరే ఇతరసమస్యకాని పరిష్కారం కాజాలదని మన ప్రధానమంత్రి మెంటులో స్పష్టంగా వివరించి ఉన్నారు.

ఇంగ్లీషుని తీసివేసి హిందీని ప్రవేశపెట్టటంచేత కష్టనష్టాలకు గురిఅయ్యే ఆవారుకు అంగీకరించేటంతవరకు హిందీతో పాటు ఆంగ్లంకూడ ప్రభుత్వభాషగా మనలో ఉంటుందని ప్రధానమంత్రి ప్రవిధానాన్ని స్పష్టంగా ప్రకటించారు. ఆ ఇంగ్లీషునుంచి హిందీకి మారటంకంటె ఇంగ్లీషునుంచి ప్రాంతీయభాషలకు మార్పు చెందటం ప్రధానమని ఈ సందర్భంలో మనం గుర్తుంచుకోవాలి. విద్యారంగంలో మనం కొనసాగిస్తున్న కార్యక్రమాలమూలంగా విద్యావంతులసంఖ్య పెరుగుతున్నది. దేశంనుంచి నిరక్షరాస్యతను పారద్రోలగల అవకాశంకూడ కనపడుతున్నది. ఈ మార్పు జరిగిన తరువాత ప్రజలు మాటాడుకొనేభాష, అంటే ప్రాంతీయభాష చాల ప్రముఖస్థానంలోకి వస్తుంది. ఇక ఇప్పుడు ఇంగ్లీషు విధిగా తెరమరుగుకి పోవలసివస్తుంది. అపరిస్థితిలో ఇంగ్లీషుకి హిందీకి రాష్ట్రాలమధ్య జరిగే ఉత్తరప్రత్యుత్తరాల విషయంలో తప్ప పోటీఉండదు. భాష అనేది ప్రజల అభీష్టాలకు వ్యక్తీకరణ సాధ్యం. అదృష్టవశాత్తు చూచినప్పుడు ఆంగ్లస్థానాన్ని ప్రాంతీయ భాషలు ఆక్రమించటం భాషావివిధ్యం వస్తుంది. దానితో ఎవరికీ ఏమీ తగువూ ఉండదు. రాష్ట్రాలమధ్య, కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించినంతవరకు హిందీ ప్రవేశంలో కష్టనష్టాలకు గురిఅయ్యేవారు కోరేటంతవరకు ఇంగ్లీషుకూడ ఉంటుందని ప్రధానమంత్రి ఇచ్చిన హామీ ఈ విషయంలోని భయాలను నివృత్తి చేస్తుంది.

ఏమైనా, జాతిగౌరవం, ఆత్మగౌరవంకోసం మనమందరము కలిసి ఒక భారతీయ భాషను పెంపొందించుకోవటం మాత్రం అవసరం. దేశంలోని అధికసంఖ్యాకులు మాటాడే భాష మాత్రమే అందుకు అనువైన దనటంలో సందేహంలేదు, అలాంటి భాష హిందీ. యూరప్ ఖండంలోని అనేక జాతుల ప్రజలు నివసిస్తున్న అమెరికాలోకూడ వారందరు కలిసి ఒకే సాధారణభాషను, ఆంగ్లాన్ని, ప్రవేశపెట్టుకొని అనుసరిస్తున్నారు. అలాగే మనమంతా ఒక జాతిగా ఉన్నంతకాలం మనకూ మన జాతీయ భాష ఒకటి ఉండాలి, హిందీతప్ప మరొకభాష మనజాతీయభాష కాజాలదు. అయితే ఈమార్పు మాత్రం త్వరగా జరగరాదు, ఈమార్పుమూలంగా ప్రజలలో ద్వేషం, వైరభావం ప్రబలరాదు. బాలబాలికలకు హిందీబోధించటానికి ఇప్పటినుంచే తగిన చర్యలు తీసికోవిపక్షంలో ఈమార్పు సులభసాధ్యంకాదు. అని పాఠశాలలలోను బాలబాలికలకు హిందీ నేర్పటానికి ఆంధ్రప్రదేశ్ పెద్దఎత్తున కార్యక్రమం నడుపుతున్నది, ఇతర రాష్ట్రాలుకూడ త్వరలోనే ఈ మార్గం అనుసరిస్తాయని ఆశిద్దాం. హిందీ చాల తేలికభాష కావటం మన అదృష్టం, పైగా అభివృద్ధి చెందటానికి కావలసిన లక్షణాలన్నీ దానిలో ఉన్నాయి. బహుభాషలు నేర్పటంలో దక్షిణభారత ప్రజలకు పెద్దశక్తి ఉన్నది. అనాదికాలంలోనే హిందీభాష తమ జాతీయంలో పలుకుబళ్ళతోపాటు దాని నాణ్యతకై లిపి అలవరచుకొనగలదని నా విశ్వాసం. ఈ అభివృద్ధి పోటీలో ఉత్తరాది సోదరులు వెనుకపడినా పడవచ్చు! ఈ ఉత్తర దక్షిణాల సమ్మేళనంతో హిందీభాష విశిష్టంగా అభివృద్ధి చెందటం మన మందరమూ ఆకాంక్షిస్తామనటంలో నాకు ఏమాత్రం సందేహంలేదు.

ఇంతవరకు నేను మన వైదేశిక విధానం గురించి ప్రస్తావించనే లేదు. మన వైదేశిక విధానం సూత్రాల వివరణకు మన ప్రధానిని మించినవారు మరొకరు లేకపోవటమే దీనికి కారణం. శ్రీ నెహ్రూ ప్రధానమంత్రి కాకపూర్వమే, మన రాజకీయ పార్టీలు జాతీయ దృక్పథాన్ని అలవరచుకోకపూర్వమే ఆయన నాయకత్వాన కాంగ్రెసు తనసొంత వైదేశిక విధానాన్ని రూపొందించి పెంపొందించుకొన్నది. అందుచేత నేటి మన ప్రభుత్వ వైదేశిక విధానం భారత జాతీయ కాంగ్రెసు వైదేశిక విధానమేగాని దానితో ఏమాత్రం మార్పులేదు. కాంగ్రెసు వైదేశిక విధాన ప్రధాన నిర్మాత పండిట్ నెహ్రూ. మన వైదేశికనిధాన సూత్రాలు భారతీయ దృక్పథానికి ప్రతిబింబాలు. కొన్ని సంవత్సరాలక్రితం మనం రూపొందించిన పంచశీల సూత్రాలు, తటస్థవిధానం కొందరికి చాల గందరగోళంగా కనిపించాయి, మరికొందరికి ఆచరణయోగ్యంకాని ఆదర్శాలుగా కనిపించాయి.

(మిగతా 9 వ పేజీలో)

ఆంధ్ర పత్రిక వివిధవ్యాసానుబంధం

16, 17 శతాబ్దాలలో ఆంధ్రదేశ ఐశ్వర్యం-
-కుతుబ్‌షాల సాంస్కృతిక సేవ

శ్రీ సత్యం శంకరమంచి

పదహారు పదిహేడు శతాబ్దాలలో ఆంధ్ర దేశాన్ని గోల్కొండ రాజధానిగా పరిపాలించిన వారు కుతుబ్‌షాలు. అనాటి రాజ్యము ఉత్తరమున ఒరిస్సా పరిహద్దుల వున్న చింక వరస్సు నుంచి దక్షిణమున చిత్తూరు జిల్లావరకును పడమట కోహీర్, కోలాలనుండి తూర్పు సముద్రతీరంవరకు వ్యాపించి వుంది. కుతుబ్‌షాలు పాలించిన ఆంధ్ర దేశం రెండు భాగాలుగా విభజింప బడింది. ఒకటి చికాకోల్, ఏలూరు, రాజమండ్రి, గుంటూరు జిల్లాలుగా వున్న కోస్తా ప్రాంతం. రెండవ భాగంలో నల్గొండ, దేవరకొండ, ఖమ్మం, గోల్కొండ జిల్లాలున్నాయి.

కుతుబ్ షాల యుగంలో తెలుగుదేశం అపూర్వమైన ఐశ్వర్యం అనుభవించింది. నికొలో కొంటి అన్న ఇటలీ యాత్రికుడు, టెవర్నియర్ అన్న ఫ్రెంచి యాత్రికుడు వారివారి యాత్రా గ్రంథాల్లో ఆంధ్రదేశాన్ని సర్వ సంపత్సమృద్ధమైన దేశంగా అభివర్ణించారు. ఫెరిష్తా తన చరిత్రలో టర్కిస్థాన్, అరేబియా, పర్షియా, దేశాలనుండి వర్తకులు బృందాలుగా ఇక్కడకు వచ్చి తృప్తిగా తిరిగి వెళ్ళేవారని వివరించాడు. ఆనాడు దేశంలో వజ్రాల గనులు విరివిగా ఉండేవి. రత్నగర్భ అని చెప్పటానికి ఒక్క ఉదాహరణ చాలు. కోహినూర్ రత్నం మీర్ జుమ్లాచే షాజహానుకు బహూకరింప బడటం.

సాహిత్య మెప్పుడూ రాజాశ్రయమై నట్టిది. రాజుయొక్క వ్యక్తిత్వం అభిరుచి, దయార్ద్ర దృష్టి, హృదయ వైశాల్యం ఐశ్వర్యంమీద ఆనాటి సాంఘికాభివృద్ధి, సంపత్సమృద్ధి, సాహితీ వైభవము, లలితకళా విన్యాసము మొదలైనవి ఆధారపడి ఉంటాయి. కుతుబ్‌షాలందరూ సారస్వతోపాసకులు. ఆనాటి సారస్వతంలో ప్రజల రసాస్వాదనాయత్త చిత్తము, మతము, ఆచారాలు, జాతీయత పలుకుబడి, పండుగలు, పబ్బాలు అన్నీ అందులో ప్రతిబింబించినవి. సాహిత్యం మీద సమకాల కాల ప్రభావం ఎప్పుడూ ఉంటుంది. కాలగతి అవలంబనగా సాహితి ప్రగతి సాధిస్తుంది. శాంతి విరిసిన వేళ కవిత దివ్య వర్షనం చేస్తుంది.

కావ్య స్వాదకుడైన ఖులీకుతుబ్‌షా తన కుత్బ సామ్రాజ్యాన్ని సుప్రతిష్ఠితం చేసే కోవటంలో ఎంత నిమగ్నమైనా అతడి కళా హృదయం సారస్వతం వైపు మొగ్గు చూపకుండా ఉండలేక పోయింది. రాజ్యస్థితి అవ్యవస్థంగా ఉన్న అరోజుల్లోనే ఆతడు 'అశోభానా' అన్న సాహిత్యమండలిని సృష్టించి తనవారసులకు మార్గదర్శకుడైనాడు. చివరి రాజైన అబుల్‌హసన్ కాలంలో మొగలాయి దురాక్రమణను వారించే యత్నంలో దేశం అల్లకల్లోలమై ఉంది. మధ్య కాలంలో రెండవ ఖులీ, మహమ్మద్, ఇబ్రహీం, అబ్దుల్లాషాల పాలనలో సాహితీ లక్ష్మికి పట్టాభిషేకం జరిగింది. రెండవ జంషీద్‌షా కవి. ఒకానొక సందర్భంలో నిజాంషా తనకు చేసిన సన్మానానికి సమాధానం ఆశువుగా పద్య రూపంలో చెప్పినాడట. 'తారికే కుతుబ్ షాహీ' రచయిత ఎత్తి వ్రాసిన జంషీద్‌షా ద్విపద పద్యాల్లోని సారళ్యం, సంఘర్ష శుద్ధి గణనీయ మైనవిగా చెప్ప బడుతున్నాయి. కాని చరిత్ర ఇతని కావ్యాత్మ గురించి కంటె కఠినాత్మ గురించే ఎక్కువ చెబుతోంది. ఇతడు చిన్న చిన్ననేరాలకు కూడా అతి కఠిన మైన శిక్షలు విధించేవాడట.

ఇబ్రహీం ఖులీషా తన స్థానం సాహితీ సభామధ్యంలో అని గుర్తించాడు. భాషాకోవిదులు, కవులు, ఆశయాన్ని అతడు ఇంటనే కాకయాత్రకు వెళ్ళినా వెంట తీసికొని వెళ్ళేవాడు. అతడి ఆస్థానాన్ని అలంకరించిన వారిలో అమీర్‌షా మహమ్మద్, అంజా, అమీర్ ఇమాదుద్దీన్, మహమ్మద్ షీరాజీ, ఖాసింబేగా షీరాజీ, హుస్సేన్ ఖాలీమిర్జా మొదలైనవారున్నారు. వీరందరూ ఉన్నంత శ్రైవ భాషా శాస్త్రజ్ఞులు, తార్కికులు, ఈ కాలంలోనే ఫోరిష్తా ఏన్ ఖుదా దుల్ హుస్సేని 'కుతుబ్‌షాల చరిత్రను రచించాడు. మీర్జా మహమ్మద్ అమీన్ ఖుస్రూ నిజామిని అనుకరిస్తూ షిరిన్‌ఖుస్రూ, లైలా మజ్నూ, వంకుల్ ఖరుత్, మత్‌ముహల్ అన్వర్ అన్న పేర్లతో నాలుగు మస్నవీలను ఖాజీ సమ్నాని, మిరక్ మోయిన్ సబ్జవారి మీర్జా మహమ్మద్ అమిన్ సీస్తాని మొదలైన సాహితీ పరులు ఈ కాలంలో ఉన్న వింటారు.

మహమ్మద్ కుతుబ్‌షా కావ్యరసాస్వాదనలో తన పూర్వీకులను మించిపోయినాడు. ఇతడి ఆస్థానంలో అన్ని శాస్త్రాలకు కళలకు సంబంధించిన విద్వాంసులకు స్థానం మీద ముక్కువ ఎక్కువ. అతడి మేధాశక్తి అపారము. షయిద్ కమాల్ ఉద్దీన్ మజింద్రాని, మిర్ కుతుబుద్దీన్ నిమాతుల్లా మొదలైన విద్వాంసులు అనవరతము అతణ్ణి అనుసరించి ఉండేవారు.

'కుతుబ్ షా చరిత' నిర్మాణం ఇతడి సమాదరణతో జరిగింది. 1. రుహుల్‌ఖుదుస్. 2 జఫరుల్ ఖులుబ్ 3. ఖుదత్ వాహా 4. మిస్బాహుల్ అర్వాహ్ 5. అఖముల్ మొహబ్బిన్. 6. నెహాతుల్ హికమ్. 7. హిదాయతుల్‌మొహబత్. 8. హిదాయతుల్ మొరా. 9. ఫతిహాల్ అబ్వాబ్ అనే తొమ్మిది పుస్తకాలు మహమ్మద్‌షా చే రచింపబడినవిగా చెప్పబడుతున్నాయి. సాలార్ జంగ్ గ్రంథాలయంలో ని ఈ పుస్తకాల సంపుటి మీద 'మహమ్మద్‌షా చేత' అన్న రాతను బట్టి ఈ ప్రకారం ధృవీకరింప బడింది. ఇతడు పారశీక ఉర్దూభాషలలో అనర్గళంగా కవిత చెప్పగల సవ్యసాచి. పారశీకంలో జిలుల్లా, ఉర్దూలో సుల్తాన్ అనే మారు పేర్లతో కవన మల్లినాడు.

ఇతడి వారసుడు అబ్దుల్లా కుతుబ్ షా. ఇతడి ఆస్థానంలోనూ వాణి కమనీయంగా వీణాలాపన చేసింది. అల్లామా మీర్ ముజాహుద్దీన్, మౌలానా రాంశీ, ఖాజీ, అహసన్ మీర్ మిరాన్, హకీమ్ అబ్దుల్ జబ్బార్ జలానీ, షేక్ అబ్దుల్‌లతీఫ్, నూరు, మీర్జా మహమ్మద్ జావాహ్ తబ్రేజ, మీర్జా హంజా అస్త్రబాదీ, మీర్ ఫజలుల్లా షైరాజీ షేక్ హారూన్, ముల్లా తఫతి షైరాజీ, మొదలైన కవివతంసులు అబ్దుల్లా ఆస్థానంలోను వ్రాలు విర్చించారు. నిజాముద్దీన్ అహమ్మద్ హదీఖతస్ సలాతన్ కుతుబ్‌షాహీ పేరుతో చారిత్రక గ్రంథం రచించాడు. అల్లామా ఇబ్నే ఖాతూన్ కితాబుల్ ఇర్షద్ జమే అబ్బాసి పేర్లు గల పుస్తక సమీక్షలు చేశాడు. పారశీక భాషనుండి అల్లామా జిమాలుద్దీన్ 'అల్మిబాష్' అన్న గ్రంథాన్ని, ముల్లా అలిబిన్ తైఫూర్ బిస్ — ఇ — అక్బర్‌రజా అన్న గ్రంథాన్ని అనువదించారు. ముల్లా ఫజలుల్లా సమ్నాని 'రోజల్ రైహిన్' అనే పేరుతో చేసిన ఇమామ్ ఏ. పి. అన్న పారసీక కావ్యానువాదం విస్తారమైన ప్రజాదరణ పొందింది. ఇబ్నే ఇమాద్ రచించిన 'కిర్‌ఖతుల్ ఉలేమా' అన్న గ్రంథంలో వివిధమైన కళలు శాస్త్రముల గురించి వివరింప బడింది. ఆరు సంపుటాలుగా నున్న ఈ గ్రంథం కుతుబ్‌షాయుగ ప్రఖ్యాతిని చరిత్రలో శాశ్వతం చేసింది. మహమ్మద్ హుస్సేన్ తయారు చేసిన 'బర్హాన్—ఇ—ఖతే' అన్న పారశీక శబ్దకోశం ఈనాటికీ అమూల్య గ్రంథంగా పరిగణింపబడుతోంది. అహమ్మద్ షెహుద్దీన్ ఆమేలి, షైక్ బహాయుద్దీన్ రచించిన 'అల్‌కోష్ కోల్' అన్న ఉత్తమ అరబ్బీ గ్రంథాన్ని పారసీకంలోకి అనువదించాడు. ఈ గ్రంథం మత సిద్ధాంతాలదృష్ట్యా శిరోధార్యమైనది. అబ్దుల్లా కుతుబ్‌షా పాలనలో రచింపబడినన్ని గ్రంథాలు మరి ఎవరి పాలనలోనూ రచింపబడలేదు. వివిధ శాస్త్రాలలోని విషయమై విద్యం, సార్వజనీనత, పాండితీ ప్రకర్షలకు మారుపేరు అబ్దుల్లా పాలనలో సముద్భవించిన సాహితీ సంపద.

అబ్దుల్ హసన్ కాలంలో ఇస్లాం తత్వ వివరణకు సంబంధించిన రెండు అపూర్వ గ్రంథాలు వెలువడినై. ఒకటి మహాజబుద్దీన్ అహమ్మద్ రచించిన ఖురాన్ పీఠ సమీక్ష. రెండవది అలీ హుస్సేని అల్మోఖయిలరీ రచించిన 'హిదాయతుల్ ఖాటీ'. రెండవ పుస్తకంలో శాస్త్రీయమైన ఖురాన్ భాష్య ప్రవచనం వివరింపబడింది. వీటవలన అబుల్ హసన్‌కుగల గాఢమైన మతాభిమానము, సత్సంప్రదాయానురక్తి వ్యక్తమవుతున్నాయి.

ఉర్దూభాష కుతుబ్‌షాల కాలంలో మహోజ్వలమైన తేజాన్ని పుంజుకుంది. గుజరాత్‌ను మొగలులు ఆక్రమించుకోవటంతో ఉర్దూ కవులు దక్షిణానికి తరలివచ్చారు. మొదట ఆదిల్‌షా ఆస్థానం, తర్వాత కుతుబ్‌షాల సారస్వతాళి వారికి స్వాగతం పలికాయి. స్వాతంత్ర్యమైన ఖులీ కుతుబ్‌షా, తర్వాత రాజైన జంషీద్‌ల కాలంలో ఉర్దూభాషకు దాదాపుగా ప్రోత్సాహం లభించలేదనే చెప్పాలి. మహమ్మద్‌షా కాలంలో ఉర్దూభాష వైభవం అనుభవించింది. రాజు తానే 'మాని' అన్న పేరుతో కవిత నల్లిన ప్రతిభాశాలి. ఖులీ కుతుబ్‌షా ఆస్థానంలో 'వజహి', 'అహమ్మద్' కవులు ఉర్దూలో చేసిన కావ్యగానం నేటికీ శ్రవ్యపేయంగా వినబడుతూనే ఉంది. అబ్దుల్లాషా కాలంలో ఉర్దూభాష వికాసం సంపూర్ణతని సంతరించుకుంది.

భాషా మాత్సర్యంలేని కుతుబ్‌షా యుగాన్ని ఏ సాహిత్య ప్రియుడు మర్చిపోలేడు. భాషా మాత్సర్యం లేదనటానికి ఉదాహరణలు ఆనాడు ఆంధ్రభాష అనుభవించిన ఆస్థాన గౌరవం, సాధించిన సమన్వయ దృష్టి. పాలకులు పరమతస్థులైనా పరమత సహనం మీద విశ్వాసం కలవారు. వారిలో తెలుగుతనం జీర్ణించుకు పోయింది. వారు పాలిస్తున్న తెలుగునేల సౌరభ్యాన్ని, ప్రజల తెలుగు పలుకుబడుల తీయందనాన్ని మనసా ఆలింగనం చేసికొని రసానందాన్ని పొందిన కళాహృదయులు.

ఇబ్రహీంషా పాలనలో తెలుగు కవిత పట్టు చీర కట్టుకుంది. ఇబ్రహీంషా ఏడు సంవత్సరాలు విజయనగరంలో ఉండటంతో తెలుగు పలుకులోని స్వారస్యం గ్రహించి, కవితలోని మధురిమలమీద మమత పెంచుకున్నాడు. ఇతడి ఆధ్వర్యంలో అద్దంకి గంగాధరకవియొక్క 'తపతీ సంవరణోపాఖ్యానం', కందుకూరి రుద్రకవియొక్క 'నిరంకుశోపాఖ్యానం', 'సుగ్రీవ విజయం' అనే యక్షగానం వెలువడ్డాయి. స్వతంత్రమైన ఫణితిలో ప్రాచీన సంప్రదాయోల్లంఘనంచేసి పొన్నకంటి తెలగనార్యుడు 'యయాతి చరిత్ర' అన్న మొట్టమొదటి అచ్చతెనుగు కావ్యాన్ని రచించాడు.

తరువాతి రాజైన ఖులీ కుతుబ్‌షాయందు ఆంధ్ర కవితా పిపాస అధికమైంది. ఇతడు తెలుగున పద్యరచనచేసినాడని చరిత్ర తెలుపుతోంది. కాని ఈనాడు ఆ పద్యము లెక్కడా కానరావు. అతడి ఆలోచనాశక్తిమీద తెలుగుభాష ప్రభావం ఎక్కువగా వున్నదని అని చెప్పటానికి అతడి ఉర్దూ కవితలో వాడబడిన తెలుగు పదాలే నిదర్శనం. అతడు హిందువుల పండగైన వసంతోత్సవం మొదలైన వాటి మీద కవితల్లి తెనుగునకు తనకుగల సన్నిహితత్వాన్ని ప్రకటించుకున్నాడు. సరంగు తిమ్మయ్య, మల్లా రెడ్డి, సురభి మాధవయ్య (జెట్ప్రోలు జమీందారు) మొదలైన కవులు ఈ కాలంలో వుట్టారు. సరంగు తిమ్మయ్య (గోల్కొండ కరణం) వైష్ణవ భక్తుని గాథకు వైజయంతీ విలాసమను పేర కావ్యరూపమిచ్చినాడు. సీతకు ఖులీ కుతుబ్‌షా వితరణగుణాన్ని, సాహసశీలాన్ని ప్రస్తుతించాడు. మల్లారెడ్డి 'షట్చక్రవర్తి చరిత్రము', 'పద్మపురాణము' అను రచించాడు. సురభి మాధవయ్య 'చంద్రికాపరిణయం' చేసినాడు. పదకవితాధురీణుడైన క్షేత్రయ్య కావ్యపోషకుడైన కుతుబ్‌షాను దర్శించి సత్కారములు పొందాడు.

మొత్తంమీద ఉర్దూభాష సాధించిన అభివృద్ధితో పోల్చి చూస్తే ఆంధ్రభాష వెనకబడ్డ విషయం స్పష్టమవుతుంది. అనాటి ఉర్దూ సాహిత్యానికున్న సార్వకాలికత ఆంధ్ర సాహిత్యానికి లోపించినదన్న విషయం సుస్పష్టం.

కుతుబ్‌షా యుగ సంస్కృతి సందర్శనలో రెండవ విషయం శిల్పం. ఈనాటికీ దిగ్భ్రమ కల్గించే కట్టడాలు, వాటిలోని శిల్పవిన్యాసం, అనాటి ఉత్తమ సంస్కృతికి విపణులు. ఇబ్రహీం పట్నం తటాకం, గుల్జార్ హౌజు, గోష్‌మహల్, అష్రఫ్‌ఖానా, పురానామహల్, గోల్కొండ కోట ఇత్యాదులు పాలకుల శిల్పకళాభిజ్ఞతను వ్యక్తం చేస్తున్నాయి. మహమ్మద్ ఖులీ నిర్మించిన చార్ మినార్ సౌధం తన నాలుగు స్తంభాలతో, నాల్గు దిక్కులకు కుతుబ్‌షా యుగ శిల్ప సౌభాగ్యాన్ని పంచి పెడుతోంది. షైబుల్లా బేగు అనే వాస్తు శాస్త్రకారుడు, రంగయ్య అనే తాపీపని నిపుణుని సహాయంతో ప్రారంభించిన అతిపవిత్రమైన మక్కా మసీదు 77 సంవత్సరాలకట్టబడితరువాతయారయుంది. 'నిపుహత్ యాత్ర మక్కాకు చేయ వశక్యమైనైతే, దక్కనులోని మక్కా మసీదులో సిద్ధ్యానం సాగించుకో' అన్న పద్యాన్నిబట్టి ముస్లింజగత్తులో ఈ మసీదుకున్న స్థానం పూహించుకోవచ్చు.

భాగ్యనగర్ నిర్మాణమే, ఆనాటి రాజుల శిల్పకళానురక్తికి ఒక పెద్ద తార్కాణం. ఈ నగర నిర్మాణంలో శిల్పంమీది మమతతోపాటు మరొక విషయం కూడా వ్యక్తమయింది. అది ఖులీ కుతుబ్‌షాకు భాగమతి లేక భగవతి అన్న కన్య యందు గల గాఢానురక్తి. తన రాజధానిని ప్రేయసి నామాంకితంచేసిన రసికుడు. భగవతి మరణానంతరం, ఒత్తిడిచేయబడడంవల్ల భాగ్యనగరం అన్న పేరును హైదరాబాదుగా మార్చి ఈ విషయాన్ని ఎందరు చరిత్రకారులు అనుమానిస్తున్నా ఖులీషా పద్యాలలో కన్పించే, ప్రేయసియందుండే తప్తమైన హృదయం ఈ విషయాన్ని బుజువుచేస్తూనే వుంది.

దక్కనులోని ముస్లిం శిల్పవిన్యాసాన్ని మూడు రకాలుగా విభజింపవచ్చు. ఒకటి అతి పురాతనమైన భామినీ శిల్పపద్ధతి. ఇది గుల్బర్గా, బీదర్ లలో కన్పడుతుంది. రెండవది బీజపూర్‌లో కన్పించే అదిల్‌షా శిల్పపద్ధతి. మూడవది హైదరాబాద్, గోల్కొండలలో దర్శనమిచ్చే కుతుబ్‌షాశిల్ప ఫణితి. కుతుబ్‌షాయుగ శిల్పఫణితి విలక్షణమైనది. అదిల్‌షా, భామినీ శిల్పపద్ధతులకు భిన్నమయి, ఒక ప్రత్యేకమైన శిల్పపద్ధతిగా రూపొందింది. కుతుబ్‌షా శిల్పవిన్యాసంయొక్క విలక్షణత్వం, జిలుగు చెక్కడంలోనూ, గవాక్ష నిర్మాణంలోనూ కన్పిస్తుంది.

ఏనాడు దేశం సంపత్సమృద్ధితమో, ఏనాడు సాహితీలత విరబూసిందో, ఏనాడు శిల్పకళ నూత్నరీతులు సంతరించుకుందో, ఆనాడు ఉత్సాహోల్లాసాలకు ప్రతిధ్వనిగా కొత్త పండుగలు, కొత్త ఉత్సవాలు ప్రారంభం కావటం సహజం. అలాంటిదే ఖులీషా కాలంలో పుట్టిన లంగరు ఉత్సవం. మొహరం పండుగ నాల్గవ రోజున జరిగే ఈ లంగరు ఉత్సవం ఈనాటికీ అనూచానంగా ఆచరింపబడుతోంది. లంగరు ఉత్సవ ప్రారంభాన్ని గురించి చాలా కథలున్నాయి. వాటిలో ముఖ్యంగా చెప్పబడే కథ ఇది. యువరాజా ఎక్కిన ఏనుగుకు పిచ్చి ఎక్కింది. పట్టణం విడిచి అడవులంట పరుగెత్తింది. ఈ విషయం తెలిసిన గోల్కొండలోని రాణివాసం 'యువరాజా క్షేమంగా తిరిగివస్తే బంగారు లంగరు (ఏనుగును కట్టే గొలుసు)ను ఫకీరుకు దానం చేస్తా' నని మొక్కుకుంది. యువరాజు క్షేమంగా తిరిగివచ్చాడు. రాజమాత బంగారు లంగరు చేయించి, రాజలాంఛనాలతో పూరేగించి ఫకీరుకు గుడిసెకు పాదచారియై వెళ్లి దానం చేసింది.

అనాటి పండుగలు, హిందువులు, మహమ్మదీయులు ఏకకాలికంగా కలిసి చేసికొనేవారంటే వారి మత సామరస్యాన్ని అర్థం చేసికోవచ్చు. అబుల్‌హసన్ కాలంలో అక్కన్న మాదన్నలు మంత్రులుగా నిర్వహించిన పాత్ర మత సామరస్యానికి పతాక. 'హిందూ దేశాన్ని పాలించిన ముస్లింరాజులందరిలోనూ గోల్కొండ కుతుబ్‌షాలు వివేక సంపన్నులు. వారు శత్రురాజ్యాలలోని హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన మాట వాస్తవమైనప్పటికీ, వారి రాజ్యంలోని హిందువులు, ఏ మహమ్మదీయులపాలకుల కింద అనుభవించని మత స్వాతంత్ర్యాన్ని అనుభవించారు. రాజులు ఉద్యోగాలవిషయంలో మతం ప్రాతిపదికగా వివక్షత చూపలేదు. హిందువులు మహమ్మదీయులు ఉన్నత పదవులకు సమానమైన అర్హతను కలిగి ఉన్నారు. . . . . రాజులకు తాము పరదేశీయులమన్న భావనేలేదు. . . (డా. యస్. పై. వెంకటరమణయ్య సిల్వర్ జుబిలీ సావనీర్, ఆంధ్ర చేంబర్ ఆఫ్ కామర్సు 46 వ పేజి.)

కుతుబ్‌షాలు ప్రజల్ని ప్రేమించారు. ప్రజలు పాలకులనైపు పితృభావంతో చూసేవారు. ప్రజలు ఖులీకుతుబ్‌షాను ఆప్యాయంగా 'బారామాలిక్' అని పిలిచేవారు. ప్రజలు స్వామిభక్తిపరులు. ఈ స్వామిభక్తి పాలకులనుండే గ్రహింపబడింది. కుతుబ్ వంశ స్థాపకుడైన ఖులీ స్వామిభక్తి పరాయణుడు. ఖులీ క్రీ. శ. 1512 లోనే తన్ను తాను స్వతంత్రుడుగా ప్రకటించుకున్నాడని చరిత్ర గ్రంథాలన్నీ చెపుతున్నాయి. కాని ఖులీ క్రీ. శ. 1518 లో కట్టించిన జుమ్మా మసీదు ముందు రాతిఫలకమీద 'భామినీ సుల్తానైన మహమ్మద్‌షాకు విధేయుడైన ఖులీ' అని లిఖించబడి ఉంది. క్రీ. శ. 1518 లో భామినీ సుల్తాను మహమ్మద్‌షా మరణించాడు. భామినీ రాజ్యం అస్తమించింది. అంటే మహమ్మద్‌షా మరణించేదాకా ఖులీ అతడికి విధేయుడై ఉన్నాడు. ఎవరినుంచి ఖులీకు, రాజ్యం సంప్రాప్తమైందో అతడు గతించేదాకా స్వతంత్రుడిగా ప్రకటించుకోక, స్వామిభక్తిని ప్రదర్శించాడు. ఇంతటి స్వామిభక్తిని ప్రజలు పుణికి పుచ్చుకున్నారు.

మనూకి అనే యాత్రికుడు, షాజహాను ఆస్థానంలో స్వయంగా చూసిన ఈ క్రింది సంఘటనను గ్రంథస్థం చేశాడు. షాజహాను ఆస్థానంలోని గోల్కొండ రాయబారిని పిలిచి, అక్కడ ఉన్న బానిసను చూపించి 'మీరాజు అతనికంటె పొడగరా?' అని ప్రశ్న వేశాడు. గోల్కొండ రాయబారి 'జహాపనాహ్! మారాజు తమకంటె బెత్తెడెత్తు' అని సమాధానం అతని రాజభక్తికి మెచ్చి షాజహాను సత్కరించాడు.

అనాటి పరిపాలనా విధానాన్ని సంక్షిప్తంగా పరిశీలిద్దాము. రాజు సర్వాధికారి. పాలన మంత్రులు, ఉపమంత్రుల సహాయంతో నడుపబడేది. మంత్రులు, ఉపమంత్రుల బాధ్యతలు, విధులు స్పష్టంగా నిర్వచింపబడినై. ప్రధాన మంత్రిని వాకీల్ ముత్లాక్ లేక పీష్వా అనేవారు. ఇతడు పరిపాలనాయంత్రాంగ పర్యవేక్షణ నే కాక, దేశీయ విదేశీయ విధానాల విషయాల్లో ముఖ్యసలహాదారుగా ఉండేవాడు. ఇతడు రాజ స్థానానికి సరాసరి పల్లకీలో వచ్చేవాడు. ఆస్థానంలో రాజుకు ఎడమవక్కనా ఇతడికి ఉచితాసనం నిర్దేశింపబడింది. చివరి కాలంలో పీష్వా పదవిని 'దివాను' పేరుతో పిలిచే వారు. ఇట్లా మాదన్న దివానుగా నియమింపబడ్డాడు.

ఆమీరిజుమ్లా మంత్రి తర్వాత ముఖ్యుడు. ఇతడిని మీర్‌జుమ్లా అని పిలిచేవారు. ఇతడు ఆర్థిక వ్యవహారాలు, పన్ను వసూలు చేయటం మొదలైన విధులు నిర్వహించేవాడు. లెక్కలు తనిఖీకి సంబంధించిన అధికారం ఇతడికే సంపూర్ణంగా ఉండేది. రక్షణ బాధ్యతలు నిర్వహించే మంత్రిని 'సరకే ముక్సా' అనేవారు. లెక్కల తనిఖీకాఊ ఉపమంత్రిని మజుందార్ అనేవారు. మజూ ఖర్చుల జాబితాలు తయారు చేయటం, తనిఖీ ఇతడి ముఖ్యమైన విధులు. దబీర్ రాజలేఖకుడు. ఫర్మానాలు, రాజ్యానికి సంబంధించిన రాతకోతలు ఇతడు చూసేవాడు. కొత్వాలు, ఈనాటి పోలీసు కమీషనరు విధులను నిర్వహించేవాడు.

న్యాయ నిర్వహణ రాజా స్వయంగా చేసేవాడు. తాను న్యాయాధిపతి పీఠాన్ని అధిష్ఠించి, ఖాజీలు, పండితుల సహాయంతో తాను వివాదాలు పరిష్కరించేవాడు. వివాదాలు విచారించేటప్పుడు రాజు 'దాద్‌మహల్' అనే న్యాయ మందిరంలో ప్రత్యేకంగా సమావేశమయ్యేవాడు. దాద్‌మహల్ శిథిలమైన తర్వాత 'అమీన్ మహల్' అనే కొత్త భవనం న్యాయస్థానంగా ఉండేది.

ఇలా సాహిత్యము, శిల్పము, మత సామరస్యము పాలక పాలితులమధ్య సుహృద్భావము, ధార్మికత ఉత్తమ పరిపాలనా విధానాలతో నిండి ఉన్న కుతుబ్‌షా యుగ సంస్కృతికి మనం వారసులం. పారసీక, మహమ్మదీయ, ఆంధ్ర సంస్కృతులు, మూడూ కలిసి ఒకే సంస్కృతిగా రూపొందిన మధుర సమ్మేళనం. ఒక సాంస్కృతిక మహాప్రయోగ్య



'జలపాతం'

ఫొటో: 'బాలాజీ'

హిమవత్ప్రకృతి

"అభినవ జయదేవ" "కవిసమ్రాట్"

కీ॥ శే॥ శ్రీ చల్లా పిచ్చయ్య శాస్త్రి

"గడ్డపొత్తులను జాగటిదాళ్ళ తొల్త పొ
యిగ బిడ్డలకు తలలెత్తు నవియు
కమ్మచ్చుదీసిన కలికి తీగల లాగు
కాడల నగ్గడ గ్గవియునవియు
గిలిగింతలను కింకిల వెలిబుచ్చు న
వ్వులరీతి నెల్లెడ బూయునవియు
పెద్దలవెంగటి పిన్నల దండాన
వరుసగా నబ్బులవంచునవియు
అకు బమ్మెద నద్ది ముద్దాడి కంకి
పురిటిపిల్లలకుం బాలుపోయునవియు
నగుచు జలికారునందు దృశ్యంబు లయ్యె.
దేవమాతృక భువిపైర్లు తెలుపిదార్లు —"

"గరుడపచ్చలమధ్య గనకమ్ముపలె తేల
సొబగులు ధాన్యరాసులు చెలంగె
దేవమాతృకలు నదీమాతృకలు బరి
స్వరము సాయమొనర్ప కాలువడియె
మనుజుని గాకరూపుని గాకిని నరాక్ష
తిగ జేసి చలియగ్ని బొగలు వెంచె
వానసీటను గ్రాగి బ్రహ్మాండభాండ మా
విరి గ్రక్కు నటు మంచు కురియుచుండె
పుష్యమాసమందు పూసంత వేసంగి
యన్నయట్లు తిలక మనలుకొనియె
సాగె బయెర కాంత సాయంసమయమున
జాత మందగించె శీతువునను—"

"కొలకుల దమ్మిపూవులొక క్రొత్తరకంబుగ నొప్పచుండె గా
డ్పులును, జనాధరోష్ఠములు పుండుబగాగను వీచుచుండు రా
త్రులు కడుదీర్ఘభావమున దోచును. తొంబదియేండ్ల
తొక్కులన్
గలయగ గోరుచుండెదరు కాంతలతో హిమవర్ధినంబులన్."

(చాటూక్తిరత్నాకరమునుండి)

మంగాపురం శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి గోపురం.

ఫొటో: 'బాలాజీ'

భరతార్ణవము

శ్రీ పుచ్చా వేంకటసుబ్రహ్మణ్య శాస్త్రి

నందికేశ్వర ప్రోక్తమగు భరతార్ణవమును ఇటీవలతంజావూరుసరస్వతీగ్రంథాలయమువారు తమిళ, ఆంగ్లభాషల అనువాదములతో ప్రకటించిరి. శ్రీ కె. వాసుదేవశాస్త్రిగారు దీనికి సంపాదకులు.

అసలు భరతార్ణవ మనునది నాలుగువేల గ్రంథము. కాని ఈ గ్రంథమున 15 అధ్యాయములు గల 800 శ్లోకములు మాత్రమే కలవు. అనుబంధమనుపేర మరి 400 శ్లోకములు దీనివివరకు చేర్చబడినవి. గ్రంథమనగా 32 అక్షరములు కలదని అర్థము.

మూలగ్రంథమునందలి మొదటి 15 అధ్యాయములే యీ గ్రంథమని ప్రిఫేసునందు శ్రీ యస్. గోపాలన్‌గారు వ్రాసిరి. ఈ భరతార్ణవము అసంయుత హస్తలక్షణములతో ప్రారంభమైనది. దీనియందు గ్రంథ ప్రారంభ లక్షణమేమియు లేదు. అసమగ్రమైనదైనను ఉన్నంతవరకు అధ్యాయములు ఒక క్రమములో లేకున్నవి. ముఖ్యముగా ఉండవలసిన విషయములు దీనియందు అనేకం లేవు.

ఇవి మూలగ్రంథమునుండి ఎవరో అచ్చటచ్చటనుండి తమకు కావలసినవానిని ప్రత్యేకించి వ్రాసుకొనిన గ్రంథముగా తోచుచున్నది. ఇట్టి సందర్భములలో మూలగ్రంథమునగల మొదటి 15 అధ్యాయములకే ఈ గ్రంథమని చెప్పుటకు ఆధారము కనుపించుటలేదు.

ఇతరతాళపత్రములలోనివి యిందు అనుబంధములుగా చేర్చబడినవి. గ్రంథాదియం దుండవలసిన లక్షణములు కొన్ని యీ అనుబంధమున గలవు. అసలు నాలుగువేల గ్రంథముగల భరతార్ణవము అసంయుత హస్తలక్షణములతోనే ప్రారంభమైనదనుట సంప్రదాయవిరుద్ధము. ఆద్యంతములులేని యీ భరతార్ణవమును క్రమమైన గ్రంథముగా అంగీకరించుటకు అవకాశములేదు. మూలగ్రంథమునందు అచ్చటచ్చటను గల కొన్ని భాగములే యీ గ్రంథమని చెప్పవచ్చును.

అసమగ్రముగ నుండిన ఇట్టి భరతార్ణవ గ్రంథమున ప్రిఫేసునందును, ఉపోద్ఘాతమునందును కొన్నివిషయములు పొరబాటుగా నిర్ణయించబడినవి. కొన్నిసిద్ధాంతములు చిత్రముగకల్పింపబడినవి. అవి నిరాధారములు. అవి సంప్రదాయమునకు ఎంతవరకు సరిపోగలవో వానిని గురించి పండితులు పరిశీలించగలరు.

నాలుగువేల గ్రంథమగు భరతార్ణవమును దర్పణమనుపేర (శ్లో. వదామి సుమతే దేవ, సంక్షిప్య భరతార్ణవం' దర్పణాఖ్య మిదం సూక్ష్మ మవధారయ సాదరం) నందికేశ్వరుడు సంగ్రహముగా నొక గ్రంథమును చెప్పియుండెను. దానికి అభినయ దర్పణమని పేరు. అభినయ దర్పణము చిన్నదైనను ఇష్టదేవతా ప్రార్థనాదులచేత ఆద్యంతములు కలదై ఉన్నంతవరకును క్రమపద్ధతిలో నున్నది. దీనియందలి శ్లోకములు కొన్ని సరస్వతీగ్రంథాలయమువారు ప్రకటించిన ఈ భరతార్ణవమునందు అనుబంధమున గలవు. వీనిలో రెండు శ్లోకములను గురించి మాత్రమే యిచ్చట అనుకొనవలసి యున్నది. 491 పేజిలో.

శ్లో. అంగేనాలంబయే ద్గీతం
హస్తేనార్థ ప్రదర్శనం
చక్షుర్భ్యాం భావయేద్భావం
పాదాభ్యాం తాళనిర్ణయ:

అనునది మొదటి శ్లోకము. ఇందు ప్రారంభమున
"అంగేనాలంబయే ద్గీతం"
అను వాక్యము తప్పుగా పడినది. తాళపత్రమునందే తప్పుగా యుండవచ్చును. గీతాదులు వాచికాభినయములోనివి (శ్లో. వాచా విరచిత: కావ్య నాటకాది న్యాచిక:) కాని ఆంగికాభినయమునం దరిని కాజాలవు. తాళపత్రమునందు యీ పాఠమును చూచియే కాబోలును శ్రీమాన్ సీతారామగళం తిరువేంకటాచార్యులుగారు క్రీ. శ. 1874 సం. న. ప్రథమ ముద్రణమున అభినయ దర్పణమునందుకూడ "అంగేనాలంబయేత్" అను పాఠమునే ప్రకటించి యుండిరి. పిమ్మట అందరి తప్పును గ్రహించినవారై క్రీ. శ. 1905 సం. లో అభినయదర్పణము పునర్ముద్రణము నందును, అంతకుపూర్వమే 1899 సం. లో భరతరస ప్రకరణమునందును

"కంఠే నాలంబయేద్గీతం"

అని శుద్ధమైన పాఠమును ప్రకటించి యుండిరి. భరతార్ణవమునుఅనువదించినవారు మాత్రము తప్పును సవరించక ఉన్నదానినే సమర్థించుటకు ప్రయత్నించి "దేహముయొక్క మెలికలు పాటతో మేళవింప బడవలెనని వ్రాసిరి. ఇచ్చట అంగమనగా దేహమని వ్యాఖ్యానించిరి. గాత్రముతో గీతమును అనుష్ఠించుచు హస్తములతో అట్టి గీతార్థమును ప్రకటించవలెనని పై శ్లోకమునందలి మొదటి పాదముయొక్క తాత్పర్యము. రెండవపాద ప్రారంభము"

"చక్షుర్భ్యాం భావయేద్భావం"

అని కలదు. ఇదికూడ తప్పుగా పడినది. ఇంతవరకు ఎవరును ఈవిధముగా ప్రకటించి యుండలేదు. దేనినైనను మనస్సు భావించునుకాని నేత్రములు భావించుట ఎట్టిదో తెలియకున్నది. అభినయ దర్పణము, భరతరస ప్రకరణము మొదలైన వానియందు చెప్పబడినట్లు "చక్షుర్భ్యాం దర్శయేద్భావం" అని యుండవలెను. నేత్రములచేత భావమును వెల్లడించవలెనని దీనియొక్క తాత్పర్యము. ఇదియే శుద్ధమైన పాఠము. ఈ ప్రకారము పై శ్లోకము సవరింపబడవలసి యుండెను.

ఈ శ్లోకము చివరను "పాదాభ్యాం తాళ నిర్ణయ:" అని యున్నది. తాళమును పాదములు నిర్ణయించజాలవు. ముందుగానే నిర్ణయమై యుండిన గీతముయొక్క తాళమును పాదములు ఆచరించవలెను. అందువలన మిగతా గ్రంథములందు చెప్పబడినట్లు "పాదాభ్యాం తాళ మాచరేత్" అని శ్లోకమును సవరించవలసి యుండెను.

గాత్రముచేత గీతమును అనుష్ఠించుచు, అట్టి గీతార్థము హస్తములచేత ప్రకటించుచు, అట్టి గీతభావమునే నేత్రములచేత ప్రదర్శించుచు, ఆ గీతముయొక్క తాళమును పాదములచేత ఆచరించుచు నాట్యము చేయవలెనని పై శ్లోకము యొక్క తాత్పర్యము.

ఈవిధముగా నాట్యమునేయు నటునియందు మనస్సు, హస్తములు, నేత్రములు, పాదములు అనీ గీతము ననుసరించుచుండ వృత్తి దీపశిఖవలె ఏకాకారతనొంది రసనిష్పత్తి కలుగగలదని ఈ క్రిందివిధముగా రెండవ శ్లోకమునందు చెప్పబడినది.

శ్లో. యతోహస్త స్తతోదృష్టి
ర్యతోదృష్టి స్తతో మన:
యతోమన స్తతోభావో
యతోభావ స్తతో రస:

భరతార్ణవమున యీ శ్లోకము తప్పుగా ప్రకటింప బడలేదు కాని అనువాదకులే బ్రహ్మాండమంతటితప్పుగా తమ అనువాదమున ప్రకటించిరి.

ఈ శ్లోకారంభమున గల

శ్లో. "యతోహస్త స్తతో దృష్టి:" అన్నచోట "కంఠేనాలంబయేద్గీతం" అను మొదటి శ్లోకము ననుసరించి అర్థమును చెప్పుకొనవలెను. హస్తములు ఏ గీతార్థమందో (యస్మిన్నర్థే హస్త:) అట్టి గీతార్థమునందు దృష్టిని ఉంచవలెనని దీని తాత్పర్యము. ఈ అర్థమును గ్రహించుటకు బదులు అనువాదకులు "హస్తములు ఎటో అట్టి హస్తములను దృష్టి అనుసరించవలెనని" వ్రాసిరి. దీనితో నాట్యముయొక్క ప్రయోజన మంతయు వ్యర్థము చేయుబడినది.

లోకమున యితరులతో ప్రసంగించు నప్పుడు తమ వాక్కులయందలి అర్థమునకు తగినట్టి తమ హస్తములు నేత్రములు మొదలగునవి సహజముగనే చలించుచుండును. ఆ సమయమున చలించుచుండిన తమ అంగములను ఎవరును చూచుకొనరు. అవి ఎట్టుల చలనమగుచున్నవి కూడ తెలియబడవు. నమస్కరించువారు ఎదుటి వ్యక్తిని చూచుచు నమస్కరించెదరు గాని అనవయమున నమస్కారముద్రతోనున్న తమ హస్తములను చూచుకొనరు. మన అనువాదకులుకూడ అటుల చూచుకొనరు. లోకధర్మి నాట్యము ఇట్టివిధముగనుండ నాట్యధర్మియందు అసహజమైన అర్థకల్పనను చేయుటకుగల కారణము కనుపించుటలేదు. లోకధర్మి నాట్యము లోక జ్ఞానమువలన తెలియబడును. నాట్యధర్మి నాట్య శాస్త్రమువలన తెలియబడును. అందువలననే లోకజ్ఞానము, శాస్త్రజ్ఞానము అనునవి రెండును నాట్యవేత్తకు ఉండవలసిన యోగ్యతలుగా చెప్పబడినవి. లేకున్న భ్రమ ప్రమాదాదులకు లోనుగావలసి వచ్చును.

ఈ శ్లోకములయొక్క వివరణములను సోదాహరణముగ వ్రాయవలయునని ఒక చిన్న గ్రంథమే కాగలదు. భారతీయ నాట్యవిద్యయొక్క ప్రయోజనమంతయు యీ రెండు శ్లోకముల మీదనే ఆధారపడియున్నది.

మొదటి శ్లోకమున అంగమనగా దేహమని అనువాదమునందు కలదు. మొత్తము దేహమని చెప్పేయెడల హస్తములకు, నేత్రములకు, పాదములకు వినియోగములు వేరువేరుగా చెప్పబడినవి. కనుక యీ మూడును కాని దేహమని (మొండెమును అని) అనువాదకుల అభిప్రాయముగా చెప్పవలసియున్నది. ఇది అసందర్భముగ నున్నది.

ఇంత అశ్రద్ధచేసి ప్రకటించిన గ్రంథమునందు తప్పులు లేకుండిన బాగుండెడిది. వీనితో గ్రంథ ప్రయోజనమే తారుమారైనది. ఏమైనను కేవలముగ గ్రంథములమీదనే ఆధారపడినచో విద్యార్థులకే గాక, లక్షణమునందు పరిచయము తరుగైన విద్వాంసులకు గూడ ప్రమాదములు తప్పవనుటకు యిదియే నిదర్శనము. ఇట్టివారు గ్రంథమును ఒక పర్యాయము గురుముఖమును సరిచూచుకొనుటయే శ్రేయస్కరము.

శుచిస్మిత

ఒక చిరునవ్వు చాలు.
సకలోర్విని సంతత కాంతసాగరోర్మికల
విహారయాత్ర నొనరింప, అదే కరువయ్యెనమ్మ!
నీ రిక కరకంకణమ్ముల ధరించి
విలాసముగా పరోపకారకమతితోడ
పాతక పరంపరలన్ సృజియింప తప్పదా!

2

పెదవి కదల్చనన్న కలకే
పులకింపగజేసెనమ్మ! ఆ కదలికలో
జనించిన పకారణరాగము లేవా తీయగా.
వదలిన వీణతీగవలె-వాగధినేతవు నీవుగాక,
మా పెదవుల పైరిసవ్వు లవి ప్రేమనిధానములా! సరస్వతీ!

3

పకపక నవ్వలేని పసిపాపనుజూడగ రోతపుట్టు
తానొక చిరునవ్వునవ్వని నవోదితయౌవ నరాగిణిం గనన్
వికవికలాను మానసము-వెరిగనవ్విన భీతిరేగు మా
మకహృదయాంతరమ్మున-అమాయిక నౌదునె, నే, శుచిస్మితా!

—వ్యాస శ్రీమతి



భద్రాచలం శ్రీ రామాలయంలో పునరుద్ధరణ కార్యక్రమం చురుకుగా సాగుతోంది.

భారత రచనలో వెల్లివిరిసిన నన్నయ కవితా ప్రాభవం

(గతసంచిక తరువాయి)

నన్నయభట్టు కవితాశక్తి అత్యద్భుతమైనది. ఒక్కొక్కచోట ఆయన అచిరూపి మరీ పద ప్రయోగం చేస్తాడు. సందర్భోచితంగా, భావానుగుణంగా శబ్దశక్తిని గుర్తించి చేసే ఆయన పదప్రయోగశుద్ధిని గుర్తించి ఆయన కవిత్వాన్ని అనేకమంది అనేకరకాలుగా అనుకరించారు. పూర్వకాలంలో గాలి నర్సయ్య అని ఒక పండితుండేవాడు. ఆయన ఆంధ్ర శబ్ద చింతామణికి భావ్యమంతకాదున్నాని భాష్యంపేరి పెద్ద వ్యాఖ్యానం వ్రాశాడు. గాలి నర్సయ్య అంటే తనపేరు పేలవంగా ఉన్నదని ఆలోచించి "గాలి" అనే శబ్దానికి "ప్రభంజన" గాను, నరసయ్య అనే స్వంతపేరును "అహోబలుడు" గాను మార్చుకొన్నాడు. తన గ్రంథానికి "అహోబలపండితీయం" అని పేరుపెట్టాడు. ఇలా పేర్లు సంస్కృతీకరించుకోవడానికి మొదట దారి చూపినవాడు శ్రీనాథుడే ననుకుంటారు. శ్రీనాథుని అసలు పేరు "సీనయ్య". శ్రీనివాసయ్యకు వికృతరూపం సీనయ్య. సీనయ్య అంటే బాగుండలేదని కాబోలు శ్రీనాథు డని మార్చుకొన్నా డనిపిస్తుంది. నన్నయభట్టు ఆదిపర్వం పంచమాశ్వాసాదిలో వేసిన,

"శ్రీనాథమూర్తి విబుధని
భావ మహోదానతర్పితద్విజవర నే
గ్రీవాత పార్వతీశ ధూళి
యూదనుకార్మి వమహేంద్రమహిమాతిశయా"

అనే పద్యంలో మొట్టమొదటనే ప్రయోగించిన శ్రీనాథ శబ్దాన్ని స్వీకరించే తన పేరు శ్రీనాథుడుగా మార్చుకొన్నాడని కూడా అనిపిస్తుంది. నన్నయ్యను ఎక్కువగా చదివి అర్థం చేసుకొని అనుకరించినవారిలో పెద్దన ముఖ్యుడుగా కనిపిస్తాడు. పెద్దన తెనుంగుకవిత్వం ప్రాస్తిక్కు, తెలుంగు శాలిత్యాన్ని తెలిసిన పెద్దన్ నిజాన్ తెలును. సామాన్యంగా మనుచరిత్ర చదివినవా రందరు అంత్రదుల్లో, మనుచరిత్రలో ప్రవరుని ఇంటికి సిద్ధుడు వస్తాడు. అతడు రాగానే ప్రవరుడు తెలుగులోనే మర్యాదలు చేసి సేదతీర్చి యిలా ప్రశ్నిస్తాడు:

"ఎందుండి యెందు కేగుదు
విందుల కేలంచినారు నిప్పుడు, నిద్దా
ద్యంచిత నేడుగదా మా
వంటి గృహస్థుల వసింప సాఫల్యంబై
నైతన్."

పెద్దన వర్ణించిన యీ పద్యం నన్నయ ఆదిపర్వంలో రెండువర్ణాలకు అర్థంగా ప్రతిబింబాన్ని కలిగిస్తుంది. ద్రుపదుడు తిరస్కరించగా అవమాన హృదయుడై ద్రోణుడు హస్తినాపురానికి వస్తాడు. అక్కడ కృతరాష్ట్ర పాండుసుతు లందరూ ఒక బంతితో ఆడుకుంటూ ఉంటారు. ఆబంతి నూతిలో పడిపోగా ఆ పిల్లలంతా నూతిచుట్టూ చేరి తొంగిచూస్తూ ఉంటారు. ద్రోణుడు ఆ పిల్లలదగ్గరకు వెళ్ళి బంతిని తీయిస్తానంటాడు. మంత్రించి ఒకబాణం ప్రయోగిస్తాడు. ఆ బాణం వెళ్ళి బంతికి గుచ్చుకుంటుంది. తిరిగి మరొకబాణం మొదటిబాణానికి వెనక గుచ్చుకుంటుంది. ఇలాగే మరికొన్ని బాణాలు ప్రయోగించి బాణాలనే తాడుగా చేసి ఆ బంతిని పైకిలాగి పిల్లల కిస్తాడు. ఈ అద్భుతమైన అస్త్రవిద్య కౌశల్యం చదివిన ఆ పిల్లలు ద్రోణుని భీష్ముడిదగ్గరకు తీసుకొని వెళ్తారు. అప్పుడు భీష్ముడు ద్రోణుణ్ణి ఉద్దేశించి ప్రశ్నించినట్లు నన్నయ ఈ క్రింది పద్యాన్ని రచియించాడు:

"ఎందుండి వచ్చి తిందుల
కెందుండగ నీకు నిష్ట మెరిగింపుము న
న్నందిత యని యడిగిన నా
నందుడు ద్రోణుండు భీష్మునకు
విన్నవియున్."

ఈ పద్యాన్ని పెద్దన అనుకరించాడు. ఇలాగే దీర్ఘతమునివృత్తాంతంలో ఉన్నపద్యాన్ని పులికి పుచ్చుకున్నాడా అన్నంతగా నన్నయ, పెద్దనల పద్యాలకు సాన్నిహిత్యం కనిపిస్తుంది. ఉచథ్యుడనే మునీశ్వరుడికి "మమత" అనే భార్య ఉంది. ఈమె విందుగర్భిణిగా ఉండగా అభ్యాగతుడై వచ్చిన బృహస్పతి దేవరన్యాయంతో మమతను అభిలషిస్తాడు. మమత గర్భంలో ఉన్న పిల్లవాడు ఇది ధర్మవిరుద్ధమైన కార్యమని బృహస్పతి కృత్యాన్ని నివారిస్తాడు. బృహస్పతికి కోపం వచ్చి ఆకుర్రవాడికి దీర్ఘతముడివి కావలసిందని శపిస్తాడు. ఆ శాపంవల్ల అతను పుట్టు గుడ్డిగా జన్మిస్తాడు. తను గుడ్డివాడే అయినా వేదవేదాంగాలన్నీ చదివాడు. చాలాకాలానికి అతనికి వివాహం అవుతుంది. దీర్ఘతముని భార్యపేరు "ప్రద్వేషిణి." ఆమెకు నల్గురు కొడుకులు పుట్టిన తర్వాత ఏ సంపాదనా లేని యీ గుడ్డివాణ్ణి నే నెంతకాలం పోషించాలని ఆలోచించి అతనికి ఉపచారాలు చెయ్యడం మానివేస్తుంది. నన్నెందుకిలా భిన్నంగా చూస్తున్నావని అతను ప్రశ్నిస్తాడు. భరించేవాడు కాబట్టి భర్త, భరింపబడేది కాబట్టే భార్య అని పెద్ద లంటారు. ఇది మన యిద్దరివిషయంలో విరుద్ధమైనది. ఎంతోకాలం నేను భరించలేను అని ఆమె అంటుంది. దాని కతడు ఆమెను శపిస్తాడు. ప్రద్వేషిణి కోపించి కొడుకుల్ని పిలిచి దీర్ఘతముణ్ణి నదిలో పడవేయుమని ఆజ్ఞాపిస్తుంది. తాళ్ళతో బంధించి తండ్రిని కొడుకులు నదిలో విడిచి పెడతారు. సుస్వరయుక్తంగా వేదాలను పఠిస్తూ, త్రిభువానంతో ఆ దీర్ఘతముడు నదిలో మునిగిపోకుండా తేలి, పద్మాసనమ్ముడై కొట్టుకుపోతూ ఉంటాడు. అలా కొట్టుకుపోతూ ఉండగా ఒక రేవులో బలి అనే రాజు స్నానంచేస్తూ దీర్ఘతముణ్ణి చూచి పట్టుకొని ఒడ్డు చేర్చి యిలా ప్రశ్నిస్తాడు:

"ఎందుండి వచ్చి తిందుల
కెందుల కేగుదు మహామునీశ్వర విద్వ
ద్వందిత నా పుణ్యంబున
జెందితి నీ దివ్య దర్శన ఫలము జెందిన పాటన్."

ఈ పద్యంలో ఉన్న యితరశబ్దసంపత్తితో ఈ పద్యంలో ఉన్న ఇతర శబ్ద సంపత్తితోపాటు 'విద్వద్వందిత' అనే సంబోధనను సైతం పెద్దన పులికిపుచ్చుకొనడాన్ని గమనించవచ్చును.

ఈ దీర్ఘతముని కథాభాగంలోనే ఒక ధర్మ పరిణామం తెలుస్తుంది. దీర్ఘతముడు తన భార్య ప్రద్వేషిణి

"పతిహీనలైన భామిను,
లతిధనవతు లయ్యు కులజలయ్యుడుదునలం
కృతలయ్యెదు మాంగల్య ర
హితలయ్యెదు కృపణవృత్తి నిదియు
మొదలుగాన్"

అని శపిస్తాడు. ఈ దీర్ఘతమునిశాపానికి పూర్వకాలంలో భర్తృహీనలైన స్త్రీలకు సంఘంలో భర్తృసహితలైన స్త్రీలతోపాటే ఉన్నతమైన స్థానం ఉండేదని తెలుస్తుంది. భర్తలేనివారు కూడా అలంకృతలై మంగళకార్యాల్లో పాల్గొనే వారని కూడా తెలుస్తున్నది. అలా ఉండక అద్విరుద్ధంగానే ఉన్నప్పుడు దీర్ఘతమునిశాపంవల్ల ప్రయోజనం లేదు గదా! 'ఇదియు మొదలుగాన్' అనడాన్ని బట్టి చూస్తే భర్త లేని స్త్రీలు అలంకృతలై మాంగల్యసహితలై ఉండేవా రని స్పష్టంగా వూహించుకోవచ్చును.

వరూధినిని తిరస్కరించిన ప్రవరుడు తన వూరు చేరడానికి దిక్కుతోచక, దారి తెలియక యీ విధంగా అగ్ని దేవుని ప్రార్థిస్తాడు.

"దానజపాగ్నిహోత్రపర
తంత్రుడ నేని భవత్పదాంబుజ
ధ్యానరతుండనేని పర
దారధనాదుల గోరనేని స
న్మానముతోడ నన్ను సద
నంబున నిల్పు మినుండు పశ్చిమాం
భోనిధిలోన గ్రుంకకయ
మున్న రయంబున హవ్యవాహనా"

ఈ మనుచరిత్రపద్యం నన్నయ భారతంలో ఉన్న ఒక పద్యానికి అనుకృతి. రురుడు అనే ముని

వాఙ్మయమహోధ్యక్ష
వడ్లమూడి గోపాలకృష్ణయ్య

ప్రమద్వర అనే కన్యను ప్రేమిస్తాడు. వివాహంచేసుకోడానికి కూడా నిశ్చయించుకుంటాడు. ఇలా వుండగా ప్రమద్వర ఆడుకుంటూ ఉండి పాము కరచి చనిపోతుంది. అప్పుడు ఆమెను బ్రతికించవలసిందని దేవతలను ఉద్దేశించి రురుడు ఈ విధంగా ప్రార్థిస్తాడు:

"అలయక యేను జేసియున్న
వాధ్యయన వ్రత పుణ్య కర్మముల్
కలవుదునేని నేని గురు
వృద్ధ్యభితుష్టజనేని నేను తప
స్తుతుందునయ్యేని దివి
జాధిప! భూసురులారా! మున్నన్
పెంపుడు నీ ప్రమద్వరకు
నిర్విష మయ్యెడు నేడు మీదయన్."

నన్నయభట్టు ఆదిపర్వంలో రైవతక పర్వతోత్సవం సందర్భంగా సుభద్ర తద్దేవిని పూజించినవిధానాన్ని యిలా వర్ణిస్తాడు:

"క్వణదణు కింకిణీ కలిత
కాంచన కాంచి కలాపమున్ రణ
న్మణి కంకూపురంబుల న
మద్భుత సౌన్దగ భక్తి పాదతా
తిలీ యయి కన్యకాజన స
మేత సుభద్ర తద్ద్రి పూజక
వ్రతములు సేసె విం్రదులు
పార్థు విశేష్వరుగా దలంచుచున్."

ఈ పద్యంలో సుభద్ర నడకను అద్భుతంగా వర్ణించాడు. నన్నయ సుభద్రకు మువ్వల వడ్డాణం ఉన్నది. సుభాలతో కూడిన మానురాలు ఉన్నాయి. వడ్డాణం మువ్వలూ, అందెలూ సమంగా మ్రోగుతున్నాయని వర్ణించడం రూపంగా ఉత్తమజాతి స్త్రీ నడకను తెలియచేశాడు. నిజానికి వడ్డాణానికి ఉన్న మువ్వలు చాలా చిన్నగా మ్రోగుతాయి. అందెలు పెద్ద శబ్దాన్ని యిస్తాయి. హెచ్చుతగ్గులుగా మ్రోగే యీ రెండింటి శబ్దాన్ని సమధ్వనిగా వర్ణించడంతో ఆమెని హంసయానగా గజగామినిగానే నడుస్తున్నదని మనకు నన్నయ వ్యక్తపరచాడు. స్త్రీలు ఎప్పుడూ నేలను తన్నుతూ చప్పుడుచేస్తూ నడవకూడదు. ఎప్పుడైనా మనయిళ్లల్లో ఆడపిల్లలు కోపంవచ్చి గారాంచూపి తపతపా నేలనుకొడుతూ నడవడం జరుగుతుంది. అలా తపతపకొట్టినప్పుడు సాంప్రదాయాలు తెలిసిన పెద్దలు, ఆడవాళ్ళు అలా భూదేవిని తపతపా తన్నకూడదమ్మా అని మందలించుతారు. అందుకే స్త్రీని ఎప్పుడు వర్ణించినా గజగామినిగానో హంసయానగానో వర్ణించారు మన కవులు. ఏనుగు పెద్ద జంతువే అయినా దాని పాదాలక్రింద కండ పరువుకుంటె కూడా అతిమెత్తగా ఉంటుంది. అందువల్ల అంత బరువుగల శరీరం ఏనుగుకున్నా అదినడుస్తున్నప్పుడు చప్పుడవదు. మామూలుగా బాతు నడుస్తుంటేనే చప్పుడుకాదు. ఇంక హంస నడిచినప్పుడు చప్పుడవుతుందా? ఉత్తమవంశంలో జన్మించిన సుభద్ర గజగామినిగానే హంసయానగానే ఉంటుందిగాని అశ్వగామినిగా ఉండదు గదా! ఆమె యెంత మెల్లిగా యెంత వినయంగా నడవకపోతే కాళ్ల అందెలు వడ్డాణం మువ్వలతో సరిసమానంగా ధ్వనిస్తాయో వూహించండి. సమధ్వని అనే వాలుగక్షరాల పదాన్ని ప్రయోగించి యెంత ఉత్తమమైన విషయాన్ని నిక్షిప్తపరచాడో చూడండి. అర్థని యెంత చిన్నదిగా ఉన్నదో కూడా నన్నయ "క్వణదణుకింకిణీకలిత" అన్నప్పుడు ణకారాలను మూడింటిని వెంటవెంటనే ప్రయోగించడంద్వారా సూచించాడు. ఈ సందర్భంలో ఉన్న నన్నయపదప్రయోగశుద్ధిశబ్దసౌందర్యాన్ని పరిగ్రహించి పెద్దనతనమనుచరిత్రలో ఒక అత్యద్భుతమైన ఘట్టంలో వినియోగించుకున్నాడు.

హిమలేపం కరగిపోయిన ప్రవరుడు దారివెతుక్కుంటూ, వరూధినిఉన్నచోటుకి వస్తాడు. ఒక అరుగుమీద కూర్చుని వీణవాయించుకుంటున్న వరూధినిని ప్రవరుడు చూచాడు. వరూధిని గొప్ప అందగత్తె. ఆమెఅందాన్ని ప్రవరుడు మామూలుగానే చూచాడు. ఆ అందం అతని మనస్సుకు కదల్చలేదు. ప్రవరుడు వరూధినిని చూచినట్లు వరూధినికితెలియదు. వరూధినికూడా ప్రవరుణ్ణి చూచింది. అతని అతిలోకసౌందర్యానికి సంచలిత అయ్యింది. అతన్ని వాంఛించింది. అతనే కాదు, తనుకూడా గొప్పసౌందర్యవతేకదా! తన అందాన్ని అతడు చూచాడో లేదో! చూడాలి మరి. అది యెలా సాధ్యం?

ప్రవరుణ్ణి వరూధిని చూచిన తరువాత ఆమె ప్రవర్తనను పెద్దన యిలా వర్ణించాడు.

చూచి ఝుళంఝుళత్కటక
సూచితవేగ పదారవిందయై
లేచి కుచంబులున్ దురుము
లేనడు మల్లలనాడ నయ్యెడం
బూచిన యొయ్యకారమున
బోదియ జేరి విలోకన ప్రభా
వీచికలం దదీయపదవీకల
శాంబుధి వెల్లిగొల్పుచున్.

స్త్రీ సామాన్యముగా పురుషుణ్ణి ఆకర్షించి అతడు తనవైపు చూడాలని కోరుకొన్నప్పుడు ఏ గాజులో చప్పుడుచేసి, ఆ వంగవానిదృష్టిని తనవైపు మళ్ళించుకుంటుంది. ఆదే వంగవాడైతే ఏకి లించడండ్వారాన్, కూనిరాగాలు తియ్యడం రూపమున్గానో ఆ స్త్రీ తనవైపు చూచేలా ప్రయత్నం చేస్తాడు. అలాగే ఇక్కడ వరూధిని అత్యద్భుతమైన తన సౌందర్యాన్ని కళ్ళుజిగేలుమనే విధంగాచూచి, ఆసక్తుడుకావాలని వాంఛించింది. తనవైపు అతడుచూడాలి. చూచినతర్వాత తన సౌందర్యాన్ని అలాగేచూచే అవకాశం అతనికి వుండకూడదు. తా నలా ఎదురుగానే వుంటే తన సౌందర్యం మొదట గొప్పదనిపించినా వది నిముషాలు గడిచాక అంతగా ఆసక్తిని కలిగించకపోవచ్చు. ఒక్కసారి కళ్ళు జిగేలనే విధంగా తనఅందచందాలు చూపి, తళుక్కుమని మెరిసిపోయే మెరుపుతీగలాగా కనపడకుండా పోకచెట్టు చోదెచాటుకు పోవాలి. అలా దాక్కుని ప్రవరుని మనస్సుకుతనఅందచందాలు చూడాలనే ఆకాంక్ష తహతహ పుట్టించాలి. అప్పుడుగాని, తనపట్ల అతడు ఆసక్తుడు కాడు. ఇంత పన్నుగడ వుంది వరూధిని వీణ వదిలిపెట్టి లేచి పోకచెట్టు చాటున దాక్కోనడంలో — ఆమె పోకచెట్టు చాటుకు వెళ్ళిన విధాన్ని ప్రవరుడు తనవైపు చూడాలనే ఆకాంక్షతో వరూధిని చేసిన పనిని పెద్దన పదప్రయోగవైభవంలోఅత్యద్భుతంగా సూచించాడు.ఆమె పోకచెట్టుచాటుకు వెళ్ళినవిధాన్ని 'చూచి ఝుళంఝుళత్కటక సూచితవేగ పదారవిందయై లేచి కుచంబులున్ దురుము లేనడుము ల్లలనాడ నయ్యెడం యొక్క పోకనునుబోదియ జేరి' పట్లు వర్ణించాడు. నిజానికి పెద్దన చెప్పదలచిన పద్ధతి వేరు. ఆమె ప్రవరుణ్ణి చూచింది. చూచి, లేచి ఝుళంఝుళత్కటక సూచితవేగపదారవిందయై కుచంబులు దురుము లేనడుము అల్లలనాడగా ఆ పోకచెట్టుచాటుకు వెళ్ళినట్లు పెద్దన చెప్పాలి. ముందు వరూధిని లేవాలి, లేచి నడచినతర్వాతనేగాని అందెలు మ్రోగవు. తాను నడచేవరకు అందెలు మ్రోగవు. అప్పటివరకు అతడు తనవైపు చూడడు. లేచి నడవడానికి ఎంత వ్యవధి కావాలి? ఒక్కక్షణం చాలు. ఆ క్షణకాలంకూడా ఆమె ఆగలేదు. అందుకని వెంటనే ప్రవరుడు తనవైపు చూడాలని ఆత్రుత వచ్చింది. అందుకని ఆమె లేచి నడవడానికిముందే తన కాలుతో నేలను తన్ని మరీలేచి పోకచెట్టు చాటుకు వెళ్ళింది. ఆమెకాలిఅందెలు ఝల్లుమని మ్రోగి, ప్రవరునిగుండెలు ఝల్లుమనేలా తన్ని, అందెలు మ్రోగించి వెళ్ళినది. ఈ విషయాన్ని సూటిగా యిలాపాడిమాటలతోచెప్తే కవిత్వం కాదు. అందుకే పెద్దన 'లేచి' అనే పదాన్ని ప్రయోగించడానికి ముందే,ఆమె పాదారవిందాలు 'ఝుళంఝుళ' మన్నట్లు చెప్పాడు. ఇంతభావం చూచి అన్న అనుసమాపక్రియ తర్వాత "లేచి" అనే దాన్ని ప్రయోగించకుండా అందెలమోతను వచించే పదాలను ప్రయోగించిన తర్వాత 'ఝళంఝళత్కటక సూచిత వేగ పదారవిందయై' అన్న వాటి తర్వాత 'లేచి' అనే అసమాపక్రియను ప్రయోగించడంద్వారా పెద్దన వెల్లడించాడు.

ఆ తరువాత వరూధినికి, ప్రవరునికి కొంత సంభాషణ జరుగుతుంది.ఆమెవాంఛను తీర్చడానికి ప్రవరుడు నిరాకరిస్తాడు. అతనివదిని అతను వెళతాడు. ఈ కథనంతటినీ అంతకుముందే వరూధినిని ప్రేమించియున్న గంధర్వుడు తెల్సుకుని మాయాప్రవరునివేషంతో వరూధినివున్న ప్రాంతాలకు వస్తాడు. వీడు మాయాప్రవరుడుఅన్న సంగతి వరూధినికి తెలియదు. తానుచూచిన అప్పు ప్రవరుడనే వరూధిని తలపోస్తున్నది. తాను అతన్ని వాంఛించింది.అతడు తన్ను కాదని నిరాకరించాడు.అతడునిరాకరించడానికిపూర్వం అతనిభావ యెలావుంటుందోతెలియకఅతన్నిఆకర్షించాలని తనవైపు తిప్పుకోవాలని, తన అందచందాలను చూచేలా చేయాలని ప్రయత్నం చేయడంలో తనకాలిఅందెలను ఝల్లుమనేవిధంగా "ఝళఝళ" లాడించింది. ఇప్పుడో అతనిహృదయం తెలిసింది. తాను గట్టిగా కవుగలించబోయినా, కాదు, కౌగిలించినా, "ఛీ" అని త్రోసిపుచ్చివెళ్ళిపోయాడు. తాను మళ్ళీ అతని వద్దకు వస్తున్నానని తెలిస్తే అసలు వదిలిపెట్టననే భయంతో తనగాలి తగిలితేనే పారిపోతాడేమో! కనీసం అతని అతిలోకసౌందర్యం చూచైనా తృప్తిచెందే అవకాశం లభించదేమోఅన్న ఆందోళన వరూధినికివుండటం సహజం.

ఈసారి ప్రవరుడుదృష్టి తనవైపు మళ్ళించుకోవడానికి వరూధిని ప్రయత్నించదు. కాబట్టి అందెలు ఝుళఝుళ లాడడానికి వీలులేదు. మామూలుగానేఅందెలమోత వినిపిస్తే అతను అంతూ హంతూ లేకుండా పోవచ్చు. అందుకని యిప్పుడు (మాయా) ప్రవరుణ్ణి చూచేపద్ధతి వేరుగా వుండాలి. ఆపద్ధతి యెలాఉన్నదో ఈపద్యంలో పెద్దన వర్ణించి, తనపూర్వాపరజ్ఞానాన్ని,సమయజ్ఞతను, లోకజ్ఞతను అద్భుతంగా వెల్లడించాడు.

కాంచి కలస్వన త్కనక
కాంచికయై, యెదురేగి, యప్పుడ
శ్చాంచన కేతకీకుసుమగాత్రి
వయస్యల డించి, తన్నికుం
జాంచలవీథిదారుచు ఘనాంత
చలచ్చపలాకృతిం గలం
గాంచిన వన్నెవుం దెలిసి కాంచిన
యట్టనురక్తి కాంచుచున్.

'చూచి ఝుళంఝుళ' అన్న పద్యంలో చూచి లేచి అని రెండసమాపక్రియలను క్వార్థాలను ప్రయోగించినవిధంగానే యిక్కడ కూడా ఆ పద్యాన్నే స్ఫురింపచేస్తున్నట్టు "కాంచి, ఏగి" అన్న భూతార్థక అసమాపక్రియలు రెండింటిని ప్రయోగించాడు పెద్దన. ఇక్కడ వరూధిని పాదం చాటున వుండి ప్రవరునిసౌందర్యాన్ని చూరగొనాలని వెళ్తున్నది. ఆమె చప్పుడుకాకుండా గప్పుచిప్పుగా వెళ్ళింది. ఆమెవడ్డాణం మువ్వలమోత తప్ప మరేమోతా వినిపించలేదు. ఈ పద్యంలో అసలు అందెలమాటే ఎత్తలేదు పెద్దన. అంటే ఆమె ఏమీచప్పుడుకాకుండా మునివ్రేళ్ళమీద మెల్లమెల్లగా నడచిం దన్నమాట! స్త్రీల కటిప్రదేశం దృఢంగానూ, బరువుగానూ వుంటుందేమో, వరూధిని మునివ్రేళ్ళమీద నడవడంలో నడుంమాత్రం వూగి, వడ్డాణానికి ఉన్న మువ్వలు మాత్రం "కుణుకుణు"మని మ్రోగుతున్నాయట. పెద్దన యీ పద్యాన్ని రచియించడంలో భారతంలో సుభద్రనడకను వర్ణించిన నన్నయభట్టు పద్యాన్ని దృష్టిపథంలో వుంచుకున్నాడనడం స్పష్టం. (సశేషం)

కర్నూలు ఉస్మానియా కళాశాలలో జరిగిన నన్నయ వర్ధంతి సందర్భంగాను, హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయం కళాశాలల ఆధ్వర్యాన జరిగిన దశమాంధ్ర అభ్యుదయ మహోత్సవాల సందర్భంగాను నన్నయ భారతరచనపై యిచ్చిన ఉపన్యాసం రూపాంతరం.



న్యూఢిల్లీ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో అమెరికా మేళాలోని కోళ్ల పెంపక ప్రదర్శనం భారత వ్యవసాయదార్ల దృష్టిని ఎంతగానో ఆకర్షించింది.

కథానిక:

రథయాత్ర

నడుస్తున్న రథం ఆగింది. ఆ ఆలయం దగ్గర బయులుదేరిన రథం అరమైలు దాటకుండా ఆగిపోయింది.

ఆనాళ పర్వదినం. ఆ వూళ్లోవా ళ్లందరూ ఏటేటా ఆరోజున దేవాలయందగ్గర చేరి పూజల్లో పాల్గొంటారు. పూజలు పూర్తిఅయినతర్వాత బ్రహ్మాండమైన ఆ రథాన్ని పూన్చి, బజార్లవెంట పూరేగిస్తూ మళ్ళా ఆలయానికి చేరుకుంటారు.

ఎన్నోసంవత్సరాలు కష్టపడి ఆగుడిని కట్టారు. ఆ గుడికి ఆ వూళ్లోఉన్నప్రతివాళ్లూ రాళ్ళు మోశారు. ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు. గుడికి శంకుస్థాపన చేసిన మహనీయుడు తన కర్తవ్యాన్ని మిగతావాళ్లమీద వేసి అనువులు బాసాడు.

వ్యక్తులతో సంబంధం ఉన్నా, వ్యక్తుల నిర్లక్ష్యంతో అంతంకాని సన్నాహం సాగిపోయింది.

ఒక తరం ... మరో తరం. ఆ దేవాలయం అందరికీ ఆరాధ్యం కావాలని శంకుస్థాపన జరిగినప్పుడే నిర్ణయించారు. ఆ ఆలయంలో అన్ని మతాలకూ సామరస్యంచేకూరుతుందని విశ్వసించారు. ఆ ఆలయ ప్రాంగణంలో మానవత్వపు పునాదులు వెయ్యబడటానికి సన్నాహాలు జరిగాయి అనుకున్నారు.

ఎంతముందో ఆ ఆలయపు కోనేరు త్రవ్వారు. అప్పురమయమైన జల పడిందన్నారు. ఆ కోనేరు చుట్టూ ఉద్యానవనం పెంచారు. అది అందరి విహారానికి అనువుగా వుంది.

పక్కనే ఒక సత్రం కట్టారు. ఆ సత్రం ఎంతో విశాలంగా ఎవరైనా నాలుగురోజులు ఉండటానికి వీలుగా ఉంది. ఆలయం కట్టడానికయిన శ్రమలో కనీసం సగం అయినా అయింది, ఆ సత్రంకోసం. సత్రంలో రెండుపూటలా అన్నప్రదానం జరిగేటట్టు ఏర్పాటుచేయబడ్డది.

ఆలయానికి ముందర మండపం ఎంతో విశాలమైనది, గానూ, సమావేశాలకు అనువైనదిగానూ కట్టారు. ప్రాకారం మనోహరంగా సమకూర్చారు.

ఇవన్నీ పూర్తిచేసి పిట్ల అందం, హొదా చేకూర్చే రథం సంగతి మరచిపోలేదు. పిట్లన్నిటికన్నా బ్రహ్మాండంగా నిర్మించాలని సంకల్పించారు.

అనుకున్నదే తడవుగా ఎన్నో అంతస్థులతో ఎన్నో నగిషీలతో విశిష్టంగా, నైపుణ్యంగా కళానైపుణ్యమంతా వెచ్చించి కూర్చారు రథాన్ని.

ఆలయం కట్టి ఒక్క పుష్కరం గడిచింది. రాళ్లెత్తిన కూలీలు, శిల్పాలనుచెక్కిన కళాకారులు మళ్లా జనంలో కలిసిపోయారు.

"మేము మునుపు ఈగుడికి రాళ్ళు మోశాం."

"మా తండ్రి తాతలు ఈ ఆలయ నిర్మాణంలో అనువుల వర్పించారు."

"మేము ఈ ఆలయపు పునాదిరాళ్లం."

"మేము ఈ మందిర నిర్మాతలం."

"మేము నిలబడి ఈ ఆలయనిర్మాణానికి పూనుకోకపోతే,కుంటుపడిపోయి, యింకా ఎన్నో ఏళ్లకు గాని పూర్తయ్యేది కాదు సౌధం."

"మేము ఈ ఆలయాన్ని నిర్మించక పోయినా, అవరోధాలను కల్పించలేదు కనీసం. మేమే గనక అడ్డు కుంటే ఒక్క రాయి కదిలేదీ....?"

"మా కెందుకని మిగతావాళ్లపై ఒదిలేశాం. ఈమాత్రం మాకు చేతగాకా...!"

"ఈ ఆలయం ఇంత బ్రహ్మాండంగా తయారవుతుందంటే మేమూ ఒక చెయ్యి వెయ్యక పోయామా?" అన్నారు తలోకళ్లూ.

ఆ ఆలయాన్ని నిర్మించినందుకుగాను ఆ వూళ్లో వాళ్లంతా ఎంతో గర్వించారు. తమను తాము అభినందించుకున్నారు.

ఏటేటా జరిగే రథోత్సవాలలో అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారు. ఒక వారం రోజులముందర సత్రంలో విశ్రమించేవారు. ఆ ఉత్సవం ముగిసిన తర్వాత మరో వారంరోజులదాకా సత్రంలో తిష్ఠవెయ్యడం అలవాటైపోయింది.

ఇదీ ఆలయ నిర్మాణం పూర్తిఅయింతర్వాత ఆ వూళ్లోవాళ్ల చరిత్ర.

ఆ ఆలయంలో పూజాపునస్కారాలు యథావిధిగా జరిగి పోతున్నాయి. తీర్థప్రసాదాలు పంచి పెడుతూనే వున్నారు. పూజార్లు దేవుడిపేరుచెప్పి, ప్రజలసొమ్ము యథావిధిగా మేసేస్తూనేఉన్నారు.

మర్నాడురథోత్సవం. అసాయంత్రంఆలయపు మండపంలో కూర్చుని ప్రక్కనున్న ఉద్యానవనం లోంచి వస్తూన్న సుగంధాన్ని ఆఘ్రాణిస్తూన్నారు ఆ వూళ్లో ఇద్దరు వ్యక్తులు.

ఆ ఇద్దర్లో ఒకడు ఆ ఆలయానికి రాళ్లెత్తిన కూలీ. మరొకడు ఆలయానికీ, మండపానికీ ప్రాకారానికీ, నగిషీలు చెక్కిన శిల్పి.

మొదటి వ్యక్తి రాళ్ళు మోస్తున్నప్పుడు ఒక రాయి కాలుమీద పడి అవిటివాడై పోయాడు. అప్పటినుంచీ అతని జీవితం చాలా నిశ్శబ్దంగా

కథ:
మురళీధర్

గడిచింది. ప్రతిసాయంత్రం ఆ దేవాలయావరణలో కాస్సేపు గడిపి ఏదో తృప్తితో యింటికి వెళ్ళిపోయేవాడు.

రెండో వ్యక్తి ఉలితో చెక్కి చెక్కి వేళ్లు పనికిరాకుండా పోయాయి. తర్వాత అతడి జీవితం మూలుగుతూ తొర్లుతూంది. దూరంనుంచి చూస్తూ, దగ్గరకొచ్చి ఆ శిల్పాలపై వడి ఏడ్చేవాడు, ఎవ్వరూ చూడనప్పుడు. వాట్లను తన కన్నీళ్లతో ప్రక్షాళితం చేసేవాడు.

ఆరోజు సాయంత్రం వాళ్లిద్దరూ, ఆ గుడి ఆవరణలో కూర్చుని మాట్లాడుకుంటూంటే, రథోత్సవ ప్రయత్నాల్లో నిమగ్నులై, వీళ్లను గమనించినవాళ్లే లేకపోయారు.

"ఆ కనిపిస్తూన్నవ్యక్తి మనం రాళ్ళు మోస్తూ వుంటే మనల్ని వింతగా చూసిన వ్యక్తి కదూ?"

'ఆ కళ్లజోడు సవరించుకునే మనిషి అప్పుడు నన్ను అవహేళన చేసిన మనిషిలాగున్నాడే?'

"ఇంతకీ ఆ తెల్లటోపీ, జారిపోతున్న కండువా వేసుకున్నతను ఆ ఆలయ నిర్మాణం జరుగనివ్వనని పట్టుబట్టిన వాడేనే."

"నీకు జ్ఞాపకముందా, నిర్మాణం జరిగేటప్పుడు పనిచేసే కూలీలు ఘర్షణపడి, మత సామరస్యం లేక కొట్టుకు చస్తూవుంటే పని కుంటుపడ్డప్పుడు, వీళ్ల సామరస్యం కోసం బలియైన ఆ బక్కచిక్కిన మలినిషి జ్ఞాపకం ఉన్నాడూ ?"

"ఆ బక్కచిక్కిన వ్యక్తి ఈ ఆలయ నిర్మాణానికి పునాది రాయి అవుతాడని కళ్లైనా కనడానికి సాధ్యం అయిందా అప్పుడు?"

'ఆ వ్యక్తి తప్ప మిగతా మసి అయిపోయిన వాళ్లగతి, నిర్మాణం పూర్తి అయే ముందు బలిఅయినవాళ్ల సంగతి ఎల్లా మరచి పోగలం?' అన్నాడు.

'ఆరే, ఇంతమంది యింత హోదాపుడిగా తిరుగుతూ మనని గుర్తుపట్టనట్టు వెళ్లిపోతున్నారే?'

'మనమేమన్నా మారామా?' అన్నాడు రాళ్లెత్తిన కూలీ.

'మారకేం చేస్తాం. మన శిలా కాలం తెచ్చింది మార్పు. మన యవ్వన ఘడియలు గడచిపోయి వార్ధక్యంలో పడ్డాం' అన్నాడుశిల్పి.

'వాళ్ళ మాత్రం?'

'వాళ్లనీ మార్చింది కాలం. కాలం మనల్ని మార్చినా మనం మారలేదు. మనం మనంగానే ఉన్నా, వాళ్లు వాళ్లుగా లేరు. శివుడిగుళ్లో 'శివోహం, వైష్ణవాలయంలో 'రామానుజాయనమః' అంటూ అక్కడి వంగనామాలు, యిక్కడి విభూతీ— ఇది చేతనయింది వాళ్లకు. కంగారు పడకు.'

రాను రాను చీకటి కమ్ముకుంటుంది. వనాలు సాగుతూనేఉన్నాయి. ఈ ఇద్దరు వ్యక్తుల్ని నిష్క్రమించారు అక్కడినుంచి.

మర్నాడు రథయాత్ర. ఉదయమే అట్టహాసం. రథాన్ని పూన్చారు. అన్ని విధాలా అలంకరించారు. దేదీప్యమానంగా వెలిగే కాంతివంతమైన వజ్రాల కాంతి ఆ రథంలోంచి తొంగి చూస్తోంది.

సత్రంలో బసచేసిన అయ్యవార్లనందరినీ రమ్మని కబురంపారు. అందరూ యింతవుంచు ఆలస్యంగా నిద్రలేవడం అలవాటు కావడంవల్ల అందించిన పిలుపు అందుకోలేదు. ప్రభాతంలో పూదిన బాకా దగ్గరున్నా వాళ్ల చెవుల్లోకి పోలేదు.

ప్రొద్దెక్కుతూంది. ఎల్లాగో ఒక్కరొక్కరే వచ్చి దులుపుకుంటూ, ఆవులించుకుంటూ వస్తాంబుల్తు వచ్చారు, 'అబ్బ! మాళ్ళా సౌఖ్యం దాకా ఈ భవంతిలోకి రా అత్రయంలేదు. కాబోలు. గోల్చి పడింది.'

'మాడబ్బాయ్! నాకు తెలియ కడుగుతాను. మనం లాగక పోతేనేం? ఎవడిచేతనైనా లాగిద్దాం. రథం లాగబడటం కదా కావలసింది? కూలి యిచ్చి లాగిద్దాం. ఒక్క కునుకు తీసి వస్తా.'

'మాడు! ఈ సత్రంలో ఉండటానికి అనుమతించినంత మాత్రాన మాచేత బలవంతంగా రథం లాగించడమే? మేము ఈ సత్రంలో ఉంటున్నా మంటే ఈ సత్రానికే, ఈ ఆలయానికే, ఈ ఊరికే పేరు. స్వార్థం ఏమాత్రం లేదు. సుమీ....

'తప్పాం. తప్పుకపోతే తప్పురుంది...,

ఇంతట్లోకి ఎవరో గద్దించారు. మరోకళ్ళు హుంకరించారు.

అందరూ లేచారు. వళ్ళు విరుచుకున్నారు. పడుతూ, లేస్తూ రథం దగ్గర కొచ్చారు.

'అబ్బ' అంటూ ఒక్కసారి పైకి చూశారు.

'ఊ...కద అండి...కదలండి...లాగండి...

రథపు తాడును లాగండి....ముందుకు జరగండి....

ఊ,....ఊ,.....హారోం హారోం హర హర హర హర మహాదేవ్... రఘుపతిరాఘవ రాజారాం....ఈశ్వరఅల్లా తేరేనాం......ఊ..వూ.....

రథం ముందుకు కదిలింది. ఉత్సాహం వాళ్ళను ముందుకు నడిపింది.

ఊ....లాగండి....ఆంఘేంఆండి....

ఇంకా కొంచెం కదిలింది రథం. మొదటి వర్లాంగుదూరం గబగబా కదిలారు. రథం ఒక వర్లాంగుదూరం కదిలింది. మరోక ఫర్లాంగు దూరం కష్టంతో కదలింది. తర్వాత ప్రతివాళ్ళూ ముందర వాళ్లను లాగ మంటున్నారు. ముందున్న ప్రతివాడూ అంతకన్న ముందున్న వాడినీ, వెనుకున్న ప్రతివాడూ, అంతకన్న వెనక వాడినీ లాగ మంటున్నాడు.

ముందువాళ్ళు వెనక వాళ్లఅదరినీ లాగమంటున్నారు.

'మీరే లాగవలసింది. మీరు లాగినట్టు మేం చెబుతాం అందరికీ, మీరే నిజంగా లాగేది.

'మేము మీకు ముంద రుంటాం. మీరు మాకు వెనకుండండి. మీరు రథాన్ని లాగండి. మేము అందు కుంటాం.

'లాగండి...లాగండి...ఈ రథం మనం లాగాలి. మనమే లాగాలి... మనమే...' 'అనే హుంకరింపులు ప్రతిక్షణం వినవస్తూనే ఉన్నాయి.

'ఆ హెచ్చరింపులు అంతే. మునిల్ని కాదన్నట్టు పోవాలిగాని'

"ఆ మనిషి మొదట్నుంచీ తొందరపడే మనిషి. మనకు తెలియదు కనుకనా.....అప్పుడు మాత్రం ?'

రథం మూడవ ఫర్లాంగు దాటలేదు. లాగటానికి అందరూ నతమతమౌతున్నారు. మూల్గుతున్నారు. ముక్కుతున్నారు. గునుస్తున్నారు. లాగాలని లాగే వాళ్ల సంఖ్య వేళ్లమీద లెక్కపెట్టే స్థితికి వచ్చింది.

రథం కదలుతూనేఉంది ముందకొడిగా. అది కదలట మనిపించుకోదు.

'కదలటంలేదా..... కదలటం లేదూ......'

మనం కదలటంలేదా..... రథం కదలటంలేదా?

'అరే మనమందరం ముందుకు లాగటానికి వచ్చిన వాళ్లమే కదా. మనం లాగకపోతే ఈ రథయాత్రను చూసేవాళ్లవన్నా లాగనిద్దాం......ఆగిపోతే ఎలా.....'

"వీళ్లేదు...... వీళ్లేదు.... ఆగటానికి వీళ్లేదు. ఎంతమాత్రం ఆగటానికి వీళ్లేదు. రథం ముందుకు సాగవలసిందే."

'ఇది లాగాలని అరచేదీ, లాగనిదీ మనమే కదా!'

'సారిలేకలు వెయ్యకు.'

"లాగండ్రా... లాగండ్రా" అన్నాయి కొన్ని గొంతులు మళ్ళా.

ఊ!'..... ఉహూ.........!!'

అందరి చేతుల్లోనూ తాడు ఉంది. అందరూ లాగా లనుకుంటున్నట్లే కనిపిస్తున్నారు.

ఉత్సవాన్ని చూస్తున్నవాళ్ళల్లో రథయాత్రన్నా ఉత్సాహంపెరుగుతోంది. రథంలాగేవ్వాళ పైన వెగటుపుడుతోంది. వాళ్ళ సబ్బరం ఉత్సవంచూసేవాళ్ళను రంగంలోకి దూకుమని ప్రేరేపిస్తోంది.

మూలమూలల్ని వుస్తకాలలో మునిగిన వాళ్ళూ, సిద్ధాంత చర్చల్లో కొడిగట్టిపోయిన వాళ్ళూ మంచి చెడ్డల వివక్షతాజ్ఞానాన్ని గూర్చి జీవుడు—వేదనను గూర్చి జీవితం భస్మంచేసి చేసుకుంటున్నవాళ్ళూ, బజార్లో ఏం జరుగుతోందోనని లేచివచ్చారు.

తమ పట్టుపీతాంబరాలు మట్టి అవుతాయనే విషయం, వాళ్ళు ఎందుకో మరచారు, ఆ సత్యపుమైకంలో.

దూకక దూకక రంగంలోకి దూకినవాళ్ళ లాగ ఉన్నారు, వాళ్లంతా. ఇక దూకకపోతే... భవితవ్యం లేదనుకున్నట్టుంది. ఆ క్షణం మూడు.... కొన్ని గజాలు..... మరికొన్ని... యింకా కొన్ని.... యింకా... ఎంతో కష్టంగా మరొక్క గజం....

మరి కదలలేదు. ముందుకు నడవలేదు.

(మిగతా ౬వ పేజీలో)

వ్యాసపీఠం

ఉపనిషత్సారములు

(గ్రంథకర్త: శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు. ప్రకాశకులు: అజంతా పబ్లికేషన్సు, సికింద్రాబాదు. వెల: 1—0—0.)

శ్రీ కాళేశ్వరరావుగారు ఉపనిషత్తులలోని ఆయాభాగ భావాల్ని కొన్ని శీర్షికల క్రింద విభజించి, వాటికి చక్కని వ్యాఖ్యానాలు వ్రాశారు. సత్యాన్వేషణము, సృష్టికి కారణము, పరమార్థ జీవాత్మ, పరమాత్మను పొందుట, మానవ ధర్మములు, స్త్రీల ఉన్నతస్థితి అనునవి ఈ గ్రంథమునందలి భాగములు. ఆయా విషయములపై వివిధములైన ఉపనిషత్తులు, భగవద్గీత చెప్పిన భావములను క్రోడీకరించి, చక్కని వ్యాఖ్యలుగా వాటిని రూపొందించారు. గ్రంథంచివర వర్ణములను గూర్చి వ్యాసమొకటి ప్రచురించారు. గ్రంథానికి శ్రీ వినోబాభావేగారు తొలిపలుకు వ్రాశారు.

శ్రీ కాళేశ్వరరావు గారు సుదీర్ఘమైన ఉపోద్ఘాతం ఒకటి వ్రాశారు. ఇందు వారు నేటి పరిస్థితులనుకూడా జోడించి చక్కని వ్యాఖ్యానం చేశారు. ఈ ఉపోద్ఘాతమునుండి కొన్ని భావాలనిక్కడ ప్రచురిస్తున్నాం. — రావూరు.

1. ఉపనిషత్తులు భారతీయ ధార్మిక జీవనమునకేగాక మానవకోటియొక్క ఆధ్యాత్మిక జీవితమునకు పునాది గ్రంథములని చెప్పుటలో అతిశయోక్తి లేదు. వేదములు ఇవ్వదలచిన విజ్ఞానమునకు గమ్యస్థానమైనందునను వేదములయొక్క సారమైనందునను ఉపనిషత్తులు వేదాంతములని కూడ పిలువబడుచున్నవి. వైయాకరణుల అర్థప్రకారము ఉపనిషత్తు లనగా బ్రహ్మమును పొందచేయునవి. "పశుబలమే ధర్మము. బలవంతులదే రాజ్యము" అను నమ్మకములు మానవులందరిలో ప్రబలి యున్న వని పాంఫిక శాస్త్రజ్ఞులు చెప్పుకాలములో, ఇప్పటికి పదివేల సంవత్సరముల పైకాలమున భరతవర్షమునుండి ఉపనిషత్తులు "ఈ సృష్టితో కంతకు ప్రభువైన ఈశ్వరుడొక్కడే. ఆయన సర్వవ్యాపి, అందరి మానవుల హృదయములలో కూడ నున్నాడు. ఆయన స్వరూపమే ధర్మము. ఆయన పేరే సత్యము. ధర్మమే సత్యము. ధర్మముకన్న గొప్పది లేనే లేదు. ధర్మపక్షము నవలంబించిన వాడెట్టి బలహీనుడైనను ఆధర్మప్రవర్తన గొప్ప బలవంతుని యోడించ గలడు. ధర్మపక్షమున పోరాడువారికి జయము తప్పదు. ఇది ఈశ్వరశాసనము" అని చేసిన నిస్పష్టమైన ప్రకటన (బృహదారణ్యక) మానవుల భావములలోను, ఆదర్శములలోను నైతికవిప్లవమును కలుగజేసినది. అది నేటికిని ముందుకును మానవులకును మానవ సంఘములకును మానవజాతులకును వర్తించుచున్న ఈశ్వరశాసనము.

ఈ మహా సందేశమునే ప్రస్తుతకాలమున భరతవర్షమునుండి మహాత్మాగాంధి మరల మానవకోటి కిచ్చియున్నాడు. ఈ ధర్మము ననుసరించియే ఆయన నిరాయుధులైన భారతీయులచేత తమ జన్మహక్కైన సంపూర్ణ జాతీయ స్వతంత్రముకొరకు ఆధర్మపరులును, అత్యంత పశుబలము గలవారును నగు బ్రిటిషు సామ్రాజ్యవాదులతో అహింసాయుతమైన సత్యాగ్రహ పోరాటమును చేయించి జయమును పొందినాడు. భరతవర్షమునకు స్వతంత్రము వచ్చినది. ఆయన ధర్మసంస్థాపనకొరకు నవతరించిన మహాపురుషుడు. "సత్యమేవ జయతే నానృతం" అనగా సత్యమే అనగా ధర్మమే జయించును,(ఆధర్మము) అసత్యము జయించదు—అను ఉపనిషన్మహామంత్రమును స్వతంత్ర భారత జాతీయజండా పీద అశోకుని ధర్మచక్రముక్రింద ముద్రింపించినాడు. బలవంతులగు అధర్మపరులచే నణగద్రొక్కబడి కష్టములలో మగ్గియున్న జాతులకు ఈ మహాసందేశమే నేడు ఆశాజ్యోతిగా నున్నది.

రెండవది యేమనగా: ఎవరును తాను చేసిన అధర్మకార్యములకు శిక్ష తప్పించుకొనజాలరు. ప్రభుత్వ మాతనిని శిక్షింపక పోయినను ఈశ్వరుడాతని శిక్షించును. ఈజన్మలో గాకపోయినను, మరియొక జన్మలోనైనను తగిన శిక్ష కలుగును. దుఃఖముకలుగును. అతనికి చెడు జన్మ కలుగును. అట్లనే ధర్మమైన పనులు చేసినవానికి సుఖము కలుగును. ఈశ్వరానందము కలుగును. అతడు మంచి జన్మమెత్తును. ఇట్లు ప్రతి మానవుడు తనయొక్క భాగ్యమునకు తానే కర్తగా చేయబడినాడు. ఇది కర్మసిద్ధాంతము. ఇది మానవునికేగాక మానవ సంఘములకును, మానవ జాతులకును వర్తించును. ధర్మావలంబన మొకజాతిని పైకెత్తును. అధర్మకార్యము లోకజాతి నధోగతికి తెచ్చును.—ఇది యెప్పటికైనను జరుగును జరుగక తప్పదు. ఎట్టి పాపాత్ముడైనను (అధర్మ ప్రవర్తకుడైనను) పశ్చాత్తాపపడి మంచి త్రోవలోనికి వచ్చుటకు ఎపుడు వడితే అపుడే అవకాశము కలదు. అట్లు ప్రయత్నించువానికి పైకి వచ్చుటకు ఈశ్వరసహాయము కలుగును. ఒక జన్మలోచేసిన మంచిచెడుగులను బట్టియే శాశ్వతానందము శాశ్వతనరకము కలుగునని కొంతమంది నమ్ముచున్న విషయము సహేతుకము కాదు. మానవుడు శాశ్వతమైన జీవుడు. మోక్షము పొందువరకును జన్మముల నెత్తుచుండును. ఆధర్మరహితుడై దుఃఖవిముక్తి నొంది శాశ్వతానందమును పొందుటకు ఏ జన్మలోనైనను అవకాశము ఎప్పుడుపడితే అప్పుడు కలదు" అని సందేశమును ఉపనిషత్తులు ఇచ్చుచున్నవి.

మూడవది ఏమనగా: "మానవుడు శరీరము కాదు. శరీరములోనున్న శాశ్వతుండైన జీవుడు. శరీరము బంధబడినను జీవుడు బంధబడనేరడు. జీవుడు సహజముగా స్వతంత్రుడు. జ్ఞానస్వరూపుడు" అని ఉపనిషత్తులు చెప్పుచున్నవి. మానవులు స్వతంత్రులు, స్వతంత్రము వారికి సహజమైన జన్మహక్కు అను సిద్ధాంతమునకు ఇది సిద్ధమైన పునాది. ఇంతేగాక "ఈశ్వరుడు సర్వశక్తి గలవాడు. విజ్ఞానఘనుడు, సర్వజ్ఞుడు, సృష్టిలోని సర్వవస్తువులు నడుపుచున్న శాసనకర్త, సృష్టి, ప్రళయములకు నియామకుడు. ప్రాణములకును శరీరములకును ప్రభువు. తేజస్సుకు స్థానము. ప్రేమ, సత్య, ధర్మ జ్ఞానానందస్వరూపుడు. ఆత్మ పరిపూర్ణుడగు, పరమపురుషుడు ఈ విశ్వమునంతయు, ఈ విశ్వమును లోని ప్రతి చిన్నభాగములోను వ్యాపించియున్నాడు. ఆయన మానవుని హృదయములో కూడ నున్నాడు" అని ఉపనిషత్తులు చెప్పుచున్నవి. కావున ప్రతి మానవుని శరీరము ఈశ్వరుని దేవాలయమై పరమపవిత్రమగుచున్నది. ఈసంగతి గ్రహించి ప్రతిమానవుడును హృదయ పారిశుద్ధ్యమును గలిగి యుండవలెను. ఏ స్త్రీని అపవిత్రమైన తలంపుతో చూడకూడదు. ఏమానవుని తన కన్న తక్కువవానిగచూడకూడదు. ఇతర మానవులకన్న తా నెక్కువ వారమను అహంకారమును మానవులు వదలుకొనవలెను. ప్రతి వాని ఈశ్వరుడే సర్వమానవులహృదయములలో కూడ నున్నందున ఈశ్వరునిద్వారా మీకు సర్వమానవుల ఐక్యత, సర్వమానవ సమానత్వము, సర్వమానవ సోదరత్వము ఏర్పడినవి.

"ఈశ్వరుని సర్వభూతములందును ఉన్నటుల సర్వదా తెలిసికొనవలెను. నీవలెనే సర్వ మానవులనేగాక సర్వభూతములను కూడ ప్రేమించి వారి కష్టములు నీవిగనే యెంచి వారి దుఃఖనివారణకొరకు కృషి సల్పుము. సర్వ భూతదయ కలిగి యుండుము. అహింస నవలంబింపుము. త్యాగము చేయుము" అని ఉపనిషత్తులు బోధించుచున్నవి. ఉపనిషత్తులు బోధించెడి మానవ సమానత్వము, సోదరత్వము, స్వతంత్రము ప్రెంచి విప్లవనాయకులగు రూసో, వాల్టేరు మహాశయుల మానవసమానత్వము సోదరత్వము స్వతంత్రములకన్న ఎక్కువదృఢమై శాశ్వతమైన పునాదులమీదస్థాపించబడుచున్నవి. ఇంతేగాక ఈశ్వరుని అవతారశక్తి నీలోపల నున్నది! చిత్తశుద్ధి కలిగినచో దాని సహాయము నీకు లభించును. ఇంద్రియ నిగ్రహమును, చిత్తశుద్ధిని, హృదయ పారిశుద్ధ్యమును పొంది అత్యంతవినమ్రతతో ఈశ్వరధ్యానము చేసి ఈశ్వరసహాయమును కోరినచో నీ న్యాయమైన కోరికలు నెరవేరుటయే గాక నీలోనున్న పరమాత్మ సత్యమును నీకు వెల్లడించి నీవు నడవవలసిన సరియైన మార్గమును చూపును.

ఇదియే నీలోనున్న ఆత్మశక్తి లేక అంతర్వాణి. "ఈశ్వరుడు నీ మనస్సునకు మనస్సు. నీ ప్రాణమునకు ప్రాణము" అని కేనోపనిషత్తు చెప్పుచున్నది. ధ్యానయోగము గావించి తమలోపల నున్న ఆత్మశక్తివలన (పరమాత్మ యొక్క ప్రబోధము వలన) చర్చలకును పట్టి ఆలోచనలకును అందని పరమాత్మను సృష్టిని గూర్చిన సత్యములను ఋషులు కనుగొనినటుల శ్వేతాశ్వతరోపనిషత్తు చెప్పుచున్నది. సంపూర్ణమైన చిత్తశుద్ధిని హృదయపారిశుద్ధ్యమును పొంది ఈశ్వరునికి సర్వసమర్పణ గావించి ఈశ్వరధ్యానములో తన అంతర్వాణి తనకు బోధచేసిన విధముగా నడచి ఋషిసత్తముడగు మహాత్మా గాంధి అత్యుత్కృష్టమైన మహాకార్యములను సాధించినాడు. ఈశ్వర సహాయమును పొంది ఆత్మస్వతంత్రమును, ఆత్మవిశ్వాసము, ఆత్మశక్తి కలిగి గొప్ప కార్యములను చేయుటకు ప్రయత్నించుము, వేరగానివాడ నని తలంచకుము.

నాలుగవది— అతిముఖ్యమైనది విషయమా: ఉపనిషత్తుల ఋషులు పరిపూర్ణులైన ఆత్మను స్వయముగ పొందినవారై ఆయన యొక్క స్వభావస్వరూపములను వర్ణించియున్నారు. సత్యవాక్పరిపాలనాదక్షుడగు శ్వేతాశ్వతర మహర్షి "అంధకారమునకు అజ్ఞానమునకును అవలియొద్దున్న సుప్ర స్వరూపుని ప్రకాశమానుడును సర్వజ్ఞుడును నగు మహాపురుషుని నేను పొందినాను" అని చెప్పినాడు. అట్టి మహాఋషులు పరమేశ్వరుని ఆధారమనగా "పరమేశ్వరునివలె నగుటకు ప్రయత్నించుట" యని స్పష్టముగా చెప్పియున్నారు. మానవుడు తన అల్పజ్ఞత్వమునుండి ఈశ్వరునివలె సర్వజ్ఞత్వమును పొందుటకును తన అపరిపూర్ణత్వమునుండి ఈశ్వరునివలె పరిపూర్ణత్వమును పొందుటకును, తన లోపభూయిష్టత నుండి ఈశ్వరునివలె పాపరహిత మైన పరిశుద్ధమైన సత్యధర్మప్రేమ స్వరూపమును పొందుటకును సదా కృషి సల్పుటయే మోక్షమార్గము. ఇదియే సమస్తనీతికిని, ధర్మమునకును మూలసూత్రము. ఈ కృషి సలిపి పై మెట్టుకు పోయిన కొలదియు మానవునికి ఆత్మశక్తి వృద్ధిచెందును.

(మిగతా ౬వ పేజీలో)

చంద్రికా సబ్బు
(ఔషధీకృతము అండ్ టాయిలెట్)
ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చును.
అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, పగ్గివా, మంగు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.
పెద్దస్టోరు లన్నిటిలోనూ దొరకును.
తయారుచేసినవారు:—
ఎస్. వి. ప్రొడక్ట్స్ ఇరింజాలకుడ, కేరళ స్టేట్.

తారాబలం-చంద్రబలం

17-1-1960 మొదలు 23-1-1960 వరకు

గ్రహస్థితి

కన్యలో రాహువు, గురువు 22వ తేదీ సాయంత్రం వరకు వృశ్చికంలో, తరువాత ధనుస్సులో, శుక్రుడు 21వ తేదీ సాయంత్రం వరకు వృశ్చికంలో, తరువాత ధనుస్సులో, కుజ, శనులు ధనుస్సులో: బుధుడు 19వ తేదీ ఉదయం, వరకు ధనుస్సులో, తరువాత మకరంలో, మకరంలో సూర్యుడు, మీనంలో కేతువు, చంద్రుడు సింహ, కన్య, తుల, వృశ్చికాలలో.

బంగారు ధర 22వ తేదీ తరువాత కొద్దిగా తగ్గుతుంది.

వేరు శనగపప్పు, నూనె ధరలు ఈ వారం అంతా గిరాకిగానే ఉంటవి.

మేషం

అశ్వని నాలుగు పాదములు, భరణి నాలుగు పాదములు, కృత్తిక మొదటి పాదము.

గ్రహబలం ఈవారం నుంచి చాలా అనుకూలంగా మారుతున్నది. మీ ప్రయత్నాలు చిన్నవీ, పెద్దవీ కూడా—సక్రమంగా ఫలవంతం కావటం ప్రారంభం అవుతుంది. శుభకార్య ప్రయత్నాలకు ఈ సమయంలో బాగా ప్రోత్సాహం కనబడుతుంది. దూరపు ప్రయాణాలు చేస్తారు. ఈ సమయంలో బంధుమిత్రులు తగినంత సహాయం చేస్తారు. సహాయం అక్కరకు వస్తుంది. వారం మొదటి సగంలో కొద్దిగా అనారోగ్యం చేస్తుంది. విలువగల బట్టలు మొదలయిన వాటికి కొంత నష్టం కలుగుతుంది. తీర్థయాత్రలకు, ఇతర దైవ పుణ్య కార్యాలకు, ఈ వారం అనుకూలత తక్కువ. స్థిరాస్తిని అభివృద్ధి చేయుటానికి తగిన అవకాశాలు కనబడుతవి. వృత్తి ఉద్యోగంలో గౌరవం, ఆదాయం పెరుగుతవి. 17, 18 తేదీలలో వివాదాలు, ప్రయత్నాలలో కొ[illegible]ష్టం, 23 తేదీ విజయప్రదమైన రోజు.

వృషభం

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి నాలుగు పాదములు, మృగశిర 1, 2 పాదములు.

ధనాదాయంలో ఈ వారం బాగా పెంపుదల కనబడుతుంది. ఈ వారం సుఖం తక్కువ, పరిశ్రమ యెక్కువ. కుటుంబంలో పెరిగిన బాధ్యతలు పైపడటంవల్ల కష్టమైనా తీరిక లేకుండా, శ్రద్ధతో పడవలసి ఉంటుంది. విసుగు, కోపం యెక్కువ అవుతవి. వివిధ తొందరపాటు ఎక్కువవలను, చేసే పొరపాట్లవల్ల నిందలు, కొంత ధననష్టం పొందవలసి వస్తుంది. చిన్న చిన్న ప్రయాణాలు యెక్కువ. పడమర, తూర్పు ప్రదేశాలలో బాధలు కనబడుతవి. వృత్తి, వ్యాపారంలో ఈ వారం భాగస్తుల వంటి వ్యక్తుల సహాయంగా చిక్కులు రాకుండా చూచుకోవడం అవసరం. సాహసంతో రేసు, లాటరీవంటి వాటిలో ధన దుర్వ్యయం. పిల్లలనిమిత్తం ఈ వారం డబ్బు యెక్కువగా ఖర్చుచేస్తారు. అనుకూలం కాదు. కాని, పాదాలకి యెక్కువ. 19, 20 తేదీలలో విందులు, ఉత్సవాలు. డబ్బు రాబడి.

మిథునం

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర నాలుగు పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములు.

కొన్ని తగాదాలు, వివాదాలు వస్తవి. స్థిరాస్తి విషయంలో దండగగా కొంత డబ్బు ఖర్చు అవుతుంది. దీనినిగురించి దూరపు ప్రయాణాలు చేస్తారు. కొత్త మిత్రులను కలుసుకొంటారు. చివరకు, కొంత సమరస పద్ధతిలో పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నవి. వృత్తి హోదాల విషయంలో ఈ వారం యోగప్రదంగా ఉంటుంది. ఈ సంబంధంలో మీకు సమర్థులైన మనుష్యులు సహాయం చేస్తారు. వాహనాలు, విలువయిన నగలు మొదలయినవి కొంటారు. ఈ వారం రాజకీయ కార్యకలాపాలలో అనుకూలత కలుగుతుంది. మీ తో బాటు, మరి కొంత మంది సమర్థులను చేర్చుకొని, కొత్త వృత్తి, వ్యాపారాలు ప్రారంభంచేసే అవకాశాలు వస్తవి. ఇదేవిధంగా సాంఘిక కార్యాలు పైన వేసుకొని నిర్వహిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పెరుగుతవి. అప్పులు తేవటం వల్ల, ఇవ్వటం వల్ల ఇబ్బందులు వస్తవి. 21, 22 తేదీలలో శుభకార్యాలలో అనుకూలత, వివాదాలత డబ్బు రాబడి.

కర్కాటకం

పునర్వసు 4 వ పాదం, పుష్యమి నాలుగు పాదములు, ఆశ్లేష నాలుగు పాదములు.

ప్రశాంతంగా వెళ్లుతూ ఉన్న జీవిత రంగంలో, తిరిగి కొన్ని ఉపద్రవాలు తలయెత్తే సూచనలు ఉన్నవి. ముఖ్యంగా, డబ్బునుగురించి అయినవారితోనే వివాదపడవలసి వస్తుంది. ఇందువల్ల విరోధుల సంఖ్య యెక్కువ అవుతుంది. కాని డబ్బు, ఆస్తి—మొదలయినవి చేతిలోకి వస్తవి. అప్పుడు కుటుంబపు చిక్కులలో బాధ్యత పైన వేసుకొనవలసి వస్తుంది. ప్రారంభించిన పనులను ముందుకు సాగించటానికి పట్టుదల కావాలి. దేవుడి దయవల్ల మాట పలుకుబడి యెక్కువ అవుతుంది. యుక్తిబలంతో చిక్కుసమస్యలను పరిష్కరించుకొంటారు. వారం చివరి రోజులలో మీ దగ్గర కొందరు వంచకులు చేరి, తిరిగి చిక్కుల్లోకి లాగటానికి ప్రయత్నిస్తారు. అందువల్ల జాగ్రత్తగా ఉండండి. వృత్తి వ్యాపారాలను గురించి దూరపు ప్రయాణాలు చేసి, కొత్త స్నేహితులను సంపాదిస్తారు. 18, 19 తేదీలలో వ్యవహారానుకూలత, ధర్మకార్యాలు, బంధు సమావేశం.

సింహం

మఖ నాలుగు పాదములు, పుబ్బ నాలుగు పాదములు, ఉత్తర మొదటిపాదము.

ఈవారం డబ్బువిషయంలో యెక్కువ జాగ్రత్త తీసుకొనవలసి ఉంటుంది. సమర్థతతో డబ్బు సంపాదిస్తారు. అది మీ చేతిలోకి వచ్చేలోపు ముందే పెద్దపెద్దఖర్చులు తయారౌవుంటాయి. అయితే ఈ ఖర్చులలో ఏది వెనక, ఏది ముందు అనేది విచారించుకొని, తగినట్లు ఏర్పాటు చేసుకోవటంలో మీ సమర్థత రాణిస్తుంది. ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు. పుణ్యం పేరుతో, దయ, జాలి, పేరుతో కొందరు, మీ మంచితనాన్ని వినియోగించు కోటానికి ప్రయత్నిస్తారు. వృత్తి వ్యాపారాలలో అతి ముఖ్యములైన వ్యవహారాలు వస్తవి. రకరకాల వ్యక్తులను కూడగట్టుకొని, సాధన్ని తగ్గించుకొని, గౌరవప్రతిష్ఠలనే ముఖ్యంగా ఎంచి, కొత్త దారులు తొక్కుతారు. వాహనాలు, స్థిరాస్తి కొనే అవకాశాలు ఉన్నవి. 17, 18 తేదీలలో పెద్ద ఖర్చులు, అనారోగ్యం.

కన్య

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త నాలుగు పాదములు, చిత్త 1, 2 పాదములు.

యోగదాయకమయిన వారమిది. హోదా పెరుగుతుంది. రాజ్య, అధికార స్థానానికి శుభగ్రహబలం అనుకూలంగా ఉంది. మీరు ప్రయత్నిస్తే ఉన్న ఉన్నతస్థితి, లాభ ఫలితం అందటానికి అవసరమయిన అనుకూలం అంతా అమరుతుంది. ఈ సంబంధంలో, సహజంగా మనుష్యులు కొందరు ఆటంకాలు కలిగించటానికి పూనుకోవటం సహజం. కాని, మీరు వాటికి బెదరవలసిన అవసరం లేదు. మీ సంకల్ప, విశ్వాస బలం, మీ మీద అభిమానం ఉన్న అధికారబలం మీకు గొప్ప అండగా నిలుస్తవి. దూరపు ప్రయాణాలు తప్పనిసరిగా చేయవలసి వస్తుంది. ఇందుకు నిరుత్సాహ పడవద్దు. ఆరోగ్య విషయమై శ్రద్ధ చూపండి. శుభకార్యాలు కలిసి వస్తవి. 21, 22 తేదీలలో డబ్బు రాబడి, విందులు.

తుల

చిత్త 3, 4 పాదములు, స్వాతి నాలుగు పాదములు, విశాఖ 1, 2, 3 పాదములు.

మీ రాశికి ఈ వారంనుంచి ఏర్పడుతూ ఉన్న గ్రహ అనుకూలత వల్ల జరగబోయే సంఘటనలు మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తవి. మీకు అవసరమయిన డబ్బు చేతిలోకి వస్తుంది. ఇది ఇద్దరు, ముగ్గురు వ్యక్తుల సహాయంతో జరుగుతుంది. కళ్యాణ, ఉద్యోగ, ప్రతిష్ఠ ప్రయత్నాల సందర్భంలో, మీలో పట్టుదల లోగడకన్నా ఎన్నోరెట్లు యెక్కువ అవుతుంది. దీనికి తగినట్లు, అన్ని కష్ట సుఖాలలో, నష్టాల విషయంలోను—ఇంటిలోను, వ్యాపార రంగంలోను—మీతోపాటు బాధ్యత వహించ వలసినవారు, మీమాటతో మాటకలిపి మీ అడుగుజాడలలో నడుస్తారు. మీ పని ఒత్తిడి తగ్గుతుంది. ఈ వారం డబ్బు ఖర్చు యెక్కువ. స్థానం మార్పులు లేక అవకాశాలు ఉన్నవి. 17, 18, 19 తేదీలలో అధికారులవల్ల విజయం, అనుకూలత, గౌరవ వృద్ధి.

వృశ్చికం

విశాఖ నాలుగవ పాదము, అనూరాధ నాలుగు పాదములు, జ్యేష్ఠ నాలుగు పాదములు.

చాలకాలం నుంచి రావలసిన డబ్బు ఈ వారం మీ చేతికి వస్తుంది. ఈ విధంగా వచ్చిన డబ్బు సక్రమంగా, తృప్తికరంగా ఖర్చు అవుతుంది. కుటుంబంలోని చిక్కులు తగ్గుతవి. డబ్బు గొడవలు పరిష్కారం అవుతవి. ఇళ్లు కొనటం, కట్టటం, భూములు, తోటలు పెంచ చెయ్యటం, —ఇటువంటి పెద్ద ప్రయత్నాలు నెరవేరుతవి. అంతేగాదు. కుటుంబంలో ఎవరూ మీ మీద విమర్శ చెప్పటానికి వీలులేకుండా ఉండేటట్లు వారివారి అవసరాలు తీర్చి, మంచి వారని పించుకొనగలుగుతారు. వృత్తి, ఉద్యోగ విషయంలో ఈవారం కొన్ని పరీక్షలు సమస్యలు ఎదురవుతవి. కాని మీరు, వాటిని నేర్పుతో సవరించుకొని, కార్యసాధన చేసుకొనగలుగుతారు. ఓర్పు అవసరం. 21, 22 తేదీలలో వంచనలోపడి నష్టపడటం, తిరుగుడు, అనారోగ్యం.

ధనుస్సు

మూల నాలుగు పాదములు, పూర్వాషాఢ నాలుగు పాదములు, ఉత్తరాషాఢ మొదటి పాదము.

రావలసిన డబ్బును గురించి తగాదాలు, వ్యవహారాలు వస్తవి. ఈ వ్యవహారాలలో మీరు గెలుస్తారు., మీడబ్బు మీకు వస్తుంది. ఈవారంనుంచి, గ్రహబలంలో క్రమంగా మంచి మార్పులు వస్తవి. స్నేహితం, స్థిరత్వం కనబడుతవి. స్థిరాస్తి వృద్ధిచెయ్యటం, కొనటం, అమ్మటం, మొదలయిన ప్రయత్నాలలో మీ ఆలోచనలు సరిగా ఫలిస్తవి. శుభకార్యాల ఆలోచనలు మీ ఇష్ట ప్రకారం అంది వస్తవి. బంధువులలో కొందరు ప్రతికూలభావంతో ఉన్నట్లు కనబడుతారు. కాని, ఈ విషయమై మీరు కలవర పడవలసిన అవసరం లేదు. కొద్ది రోజుల తరువాత ఈ విభేదాలు ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో బాధ్యత పరిశ్రమ యెక్కువ అవుతుంది. అయితే, మాట, పలుకుబడి, హోదాపెరుగుతవి. 19, 20, 21 తేదీలలో శుభవార్తలు, డబ్బు రాబడి.

మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం నాలుగు పాదములు, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారం మీరు వ్యవహారపు పేచీలలోనుంచి బయటపడతారు. ఈ సంబంధంలో కొన్నినెలల నుంచి మనస్సులో వుంటున్న గొడవలు తొలగిపోతవి. ఇంతవరకు మీ విషయంలో లేనిపోని అనుమానాలతో వుంటున్న బంధువులు మొదలైన వారు తమ అభిప్రాయాలను మార్చుకొని మీతో కలిసికట్టుగా వుంటారు. డబ్బుఖర్చులు లోగడ కన్నా ఎక్కువ కావటంతోపాటు, ఆదాయంకూడా కొంతవరకు పెరుగుతుంది. వారం రెండవసగంలో ముందు ప్రయత్నంలేకుండా ముఖ్యమయిన దూరపుప్రయాణాలు చేస్తారు. వృత్తి, ఉద్యోగాలలో మంచి అనుకూలత కలుగుతుంది. 22, 23 తేదీలలో పుణ్యకార్యాలు, విజయవార్తలు.

కుంభం

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం నాలుగు పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

విజయవంతంగా, అన్ని ప్రయత్నాలు గట్టెక్కుతవి. ఈ వారం తీరిక తగ్గించుకొని యెక్కువ సమయాన్ని మీ మీ కృషికోసం ఉపయోగించుకోవలసి ఉంది. ఎక్కువగా ప్రయాణాలు చెయ్యవలసి ఉంటుంది. ఈ ప్రయాణాలవల్ల మీకు చాలా ప్రయోజనం ఉంటుంది. పెద్ద స్థితులలో ఉండేవారి స్నేహం కలుగుతుంది. గౌరవ, మర్యాదలు పెరుగుతవి. మీ వృత్తి వ్యాపారాలలో వృద్ధిసూచక మయిన మార్పులు వస్తవి. పుణ్యయాత్రలు సాగుతవి. అప్పులు మీకు అనేకరకాల సహాయం చేస్తారు. ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా ఉండండి. వారం మధ్యకాలంలో పేచీకోరులతో వివాద పడవలసిన పట్టాలు కొన్నివస్తవి, జాగ్రత్తగా వ్యవహరించండి. 19, 20 తేదీలలో విప్రాతిభయం, త్రిప్పట.

మీనం

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర నాలుగు పాదములు, రేవతి నాలుగు పాదములు.

ప్రయాణాలు యెక్కువ. ఏ పనీ పూర్తిగా ఒకదరి పట్టదు. డబ్బురాబడి మాత్రం బాగుంటుంది. అయితే, కుటుంబంలోని కొన్ని భిన్నాల వల్ల మనశ్శాంతి ఉండదు. ఇతరుల కార్యకలాపాల బాధ్యతలు యెక్కువ అవుతవి. అందువల్ల ఒక నిముషమైనా విశ్రాంతి దొరకదు. సంఘం గౌరవం పెరుగుతుంది. అధికారవంతంగా వ్యవహారాలను సాధించగలుగుతారు. ఈ వారం దూరపు ప్రయాణాల విషయం విరమించుకోవటం మంచిది. స్థిరాస్తి అభివృద్ధికి ఈ వారం అనుకూలముగా కనబడుతుంది. జీవిత మార్గంలో ముందడుగు వేయటానికి కనబడే అవకాశాలను వినియోగించుకొనటం మంచిది. 17, 18 తేదీలలో వివాదాలు, గౌరవం, పెద్ద ఖర్చులు.

శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి
147—11 ఉ. బాలాజీనగర్, మద్రాసు—14

రథయాత్ర

(4 వ పేజీ తరువాయి)

అందరూ ఒక్కొరొక్కరే తప్పుకొనే స్థితిలో ఉన్నారు.

వాళ్లు ఎవరూ ఆ రథాన్ని లాగటంలేదనేది, ఆ రథం కదలటంలేదుగనక తెలుస్తోంది—ఎందువల్లనంటే వాళ్లు ఆ తాటిని వదలడం లేదు.

ఇంకా అజ్ఞానంలోఉన్నవాళ్లూ, వెలుగంటే తెలియనివాళ్లూ రథం ఇంకా కదులుతోందని అనుకుంటున్నారు.

మీసాలు, ఉత్తరీయాలూ, టోపీలూ, పంచెలూ, లాల్చీలూ, మడత నలగని ఉడుపులూ..

రథయాత్ర సాగుతూంటే చూస్తున్న వాళ్లు రథపు తాళ్లను వాళ్ల చేతుల్లోకి తీసుకోడానికి ముందుకు లంఘిస్తున్నారు.

'ఏమైనా రథం సాగవలసిందే, ఏమైనా రథం లాగవలసిందే. తాళ్లు చేతుల్లోకి తీసుకుందాం.........'

'ఆ లాగేవాళ్లందరూ విడివిడిగా పక్కపక్కకు చేరుకుంటున్నా రేమిటి?'

'వాళ్లు అలసిపోతే యిక ఈ రథం సాగదా?'

'ఇక ఈ రథాన్ని లాగేవాళ్లే లేరా?'

'ఎంతకాలం ఈ ఆలయం, ఈ రథం నిర్మిద్దామని కలలుకన్నారు?'

'ఎంతమంది ఈ మహోత్కరువును నిర్వర్తించటంకోసం సమిధలుగా అయిపోయారో?' 'ఎంతమంది....ఎంతమంది.... ఎంతమంది..... ఎంత మంది..........?'

'అబ్బా! ఈ రథం లాగలేనివాళ్ల దండు.... ఈ పక్షంలో పడి మేసే దండు.....'

'మిడతల దండు?'

'అక్కడ యిక్కడా ఒక్కొక్క మెరుపు....అదీ కొండంత చీకటిలో కలిసిపోవడ..'

'దేవుడి పేరు చెప్పి పూజార్లు మేసేసే రోజులు....'

'ఏం చేద్దాం'...ఏం చేద్దాం' అంటూ ముందుకు తోసుకు వస్తున్నారు. ఆ జనసందోహాన్ని ఆపడం ఎవరితరం? వాళ్లు ముందుకు మున్ముందుకు తోసుకువస్తున్నారు.

వాళ్లకు తెలుసు, ఆ ఆలయం వాళ్లందరిదీ అని, ఆ రథగమనం అవశ్యం అని.

వాలుగోపుర్లంగుకు యింకో అడుగు ఉందనగా అందరికీ కనిపించేలాగ రథగమనం ఆగింది.

ఇంతలోకే ఎవరో యిద్దరు 'ఈ........ వూ....హూ....హూ....!' అంటున్నారు.! బలంగ గుండెల ఉప్పులు తెగేలాగ లాగుతున్నారు. వాళ్ల నోట్లోంచి రక్తం......వాళ్లకళ్ళ రక్తసిక్తాలు... వాళ్లలో వెయ్యేనుగుల బలం'... వూ.....వూ... హూ.....హూ...'

రథం ఒక్కసారి ఒక్క అడుగు ముందుకు జరిగింది.

ఏదో చలనం. అందరిలో సంచలనం. హఠాత్తుగా అందరిదృష్టి వాళ్లమీద లగ్నంఅయింది.

'అరే, కదలిందే రథం!. అరెరె..కదలింది..?'

'ఇంక కదులుదాం. మనం కదులుదాం. రథాన్ని ముందరకు లాగుదాం.'

'ఎవరో... వాళ్లెవరూ... అరే..వాళ్లేరి.... వాళ్లేరి?'

ఎవరో గుర్తించారు వాళ్లని—ఒకడు రాళ్లు కొట్టే కూలీ! మరొకడు శిల్పి!!

వాళ్లిద్దరి నెత్తురుమడుగు.

'ఒక్కడుగు ముందుకువెయ్యండి అనిఅన్నారు వాళ్లు.'

అందరూ కుప్పగా కూలిపోయారు.

ఆ క్షణంలో అందరూ ఒకే జీవ లయ్యారు

అందరూ లేచారు. అందరికీ రథయాత్రలో పాల్గొనటం తప్పదనిపించింది.

రథపు తాళ్లు లాగేవాళ్లు యిక గలాక పోయినా, మిగతావాళ్లు లాగగల రనిపించింది.

వాళ్లరక్తార్పణతోగాని ఆ క్రతువు పూర్తికాలేదు.

కదిలింది. ఆగిన రథంకదిలింది. ఎప్పటి కప్పుడు ఉత్సాహం పుంజుకుంటూ ముందుకు తోసుకుపోతేనేగాని ముందుకు పోని ఆ రథం ముందుకు నడచింది.

దేశ ప్రగతికి కుటుంబ నియంత్రణ విధానం

[శ్రీ బి. వి. నరసింహం]

నేడు దేశంలో విపరీతంగా పెరిగే జనాభా సమస్యను గురించి భిన్నాభిప్రాయములున్నవి. ప్రస్తుతంలోనే జనాభా పెరిగినట్లయితే, మొత్తం జనాభాకు కావలసిన అవసరాలను, అదుకోలేము. కాబట్టి, కుటుంబ నియంత్రణ విధానంద్వారా, దేశజనాభాను అరికట్టాలని కొందరి అభిప్రాయం. దేశరక్షణకు అంగబలం అవసరమని, కుటుంబ నియంత్రణ అనుసరించడంవలన స్త్రీజాతి నాశనమవుతుందని, కాగా — సహజంగా కలిగే సంతానోత్పత్తిని, కృత్రిమ పద్ధతుల ద్వారా నిరోధించటం ప్రకృతికి విరుద్ధం — భగవదిచ్ఛకు వ్యతిరేకం — మొత్తం జాతికే తీరని ప్రమాదం. ఇది రెండోవర్గంవారి వాదన.

అసలు జనాభా సమస్య మన ఆర్థిక, సామాజిక పరిస్థితులకు సంబంధించిన బృహత్తర సమస్య. మనదేశంలోని ప్రజలందరికీ కావలసిన తిండి, బట్ట, గృహవసతి, విద్య, వైద్య సౌకర్యాలు ఉన్నట్లయితే, మనం జనాభా సమస్యను గూర్చి ఆందోళనపడవలసిన అవసరం లేదు. మన ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణ విధానాన్ని అమలుపరచుటకు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టవలసిన అవసరం లేదు. ఎవరో భూస్వాములూ, పారిశ్రామికవేత్తలూ, గొప్పవ్యాపారం చేయువారూ, లేక బస్తీలలో ఉన్నతోద్యోగాలు చేయువారూ తప్ప, అధిక సంఖ్యాకులు దిన గండం, నూరేండ్లాయువుగా కాలాన్ని గడుపుతున్నారు. మధ్యతరగతికి చెందిన సామాన్య రైతులు, ఇతర వృత్తులవల్ల జీవించే వారు, వ్యవసాయ కూలీలు, చిన్నతరగతి వుద్యోగాలతో జీవించేవారు అనేక సాధక బాధకాలకు గురియగుచున్నారు. మనదేశ ప్రజలు కష్టజీవులు. కష్టపడి చెమటోడ్చి జీవించుటకు అలవాటుపడినవారు. కాని చేతినిండా పనిలేదు. స్త్రీలు, పురుషులు కలిసి ఏడు,ఎనిమిదిమంది జనంగల కుటుంబంలో సగం మందికి కూడా చేతినిండా, సంవత్సర పర్యంతం పనిలేక పోవడంతో పనిపాటలు లేని బస్తీలలోని ప్రజలతోబాటు, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలుకూడ దుర్భర దారిద్ర్యంతో, పేదతనంతో, తిండితిండిలేక, అర్ధాకలితో — కట్టుకోడానికి సరైన బట్టలేక, చినిగిన చింపిరి కలతో — తల దాచుకోడానికి యోగ్యమైన గృహవసతిలేక, పూరి గుడిసెలలో, మురికి గూడెముల మధ్య నిరాశ, నిస్పృహలతో, బక్కచిక్కిన దేహాలతోమృత్యువుతో పోరాటాన్ని సాగిస్తున్నారు. ఈ ఆరాట, పోరాటముల నుండి మన ప్రజలను విముక్తులను జేసి వారి బ్రతుకులను బాగుచేయుటం మన కర్తవ్యం కాదా ?

జనసంఖ్య పెరిగే ప్రమాణం

ఈజిప్టు మినహా, ప్రపంచంలోని కెల్ల సంతానోత్పత్తిలో ఇండియాదే అగ్రస్థానం. రోజుకు 20 వేల మంది పుడుతున్నట్లు తెలుస్తున్నది. నిముషానికి 14 మంది ఈ సంతానోత్పత్తి కొంచెం ఎంచు మించుగా ఒకే ప్రమాణంలో సాగడంవల్ల సంవత్సరానికి 50 లక్షల మందికిపైగా కొత్తగా పోషించవలసి వస్తున్నది. అనగా దినానికి 20 వేలమంది జనాభా గల ఒక కొత్త పట్టణం ఏర్పడుచున్నది. సెన్సస్‌కమీషనరు అంచనా ప్రకారం 1981 కి 52 కోట్లు, 2050 సంవత్సరానికి 200 కోట్ల జనాభా వరకు పెరుగునట్లు అంచనా వేయబడింది. ఈ క్రింది పట్టిక వల్ల గత అర్ధశతాబ్దిలో మనదేశ జనాభా పెరుగుదలను తెలుసుకొనవచ్చును:

1901 నుండి 1951 వరకు

జనాభా పెరుగుదల

1901	235.50	— —	0.2
1911	249.05	13.55	5.8
1921	248.18	0.87	0.4
1931	275.52	27.34	11.0
1941	314.88	39.36	14.0
1951	356.83	41.95	13.5

పై పట్టీలోని అంకెలను బట్టి, విశేషంగా పెరిగే మన జనాభాను అరికట్టకపోతే, మన ప్రణాళికా ఫలితాలు తారుమారై, ప్రజల జీవన ప్రమాణం తగ్గిపోగల ప్రమాదం ఏర్పడగలదు.

ప్రజల జీవన ప్రమాణం

సంతానోత్పత్తిలో మనది అగ్రస్థానమేకాని, ప్రజల జీవన ప్రమాణంలో మనం అన్ని దేశాలకంటె వెనుక బడివున్నాం. మన సగటు ఆదాయం సంవత్సరానికి రూ. 276 లు కాగా, అమెరికాలో రూ 9,500 లు. మనదేశంలో సగటున సాలుకు 16.6 గజాల బట్టను వినియోగించుకుంటుండగా అమెరికాలో 4వందల గజాలకుపైగా లభ్యమగుచున్నది. మనకు పుష్టికరమైన ఆహారం లభించడం లేదు. ప్రపంచంలోని ప్రజలకు సగటున 22శాతం వారికి 20700 కాలరీలు, 12 శాతం వారికి 2200—2700 కాలరీలు, మిగతా 66శాతం వారికి2300కాలరీల ఆహారం లభిస్తుండగా, మన ప్రజలకు సగటున 1600 కాలరీల ఆహారం కూడ లభించుట దుర్లభంగావున్నది. మనదేశంలో సగటు ఆయుర్దాయం 32 సంవత్సరాలు కాగా, అమెరికా సగటు ఆయుర్దాయం 66 సంవత్సరాలు. మనదేశంలో శిశుమరణాల సంఖ్య వెయ్యికి 115మంది. బ్రిటన్, అమెరికా, స్వీడన్, నార్వే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్—మొదలగు దేశాలలో శిశు మరణాల సంఖ్య వెయ్యికి 16 నుండి 30 వరకు వున్నది. పై అంకెల పరిశీలనవల్ల మనం జీవన ప్రమాణాభివృద్ధిని ఎన్నోరెట్లు అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఎంతైనా కనిపిస్తున్నది.

అకాల మరణాల నిరోధించేదానికి, శిశు మరణాలను తగ్గించడానికి, అంటువ్యాధులను తొలగించడానికి, జీవన ప్రమాణాన్ని హెచ్చింపడానికి ద్వితీయ ప్రణాళికలో అనేక పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకాలు జయప్రదం కావడంతో ఆయుర్దాయం పెరిగి, మరణాల సంఖ్య తగ్గడంవలన నేడు వారి అంచనాకంటె జనాభా అధికంగా పెరిగే అవకాశాలు హెచ్చుగా వున్నవి.

ఆహారసమస్య: జనాభా పెరుగుదల మన దుస్థితికి కారణంకాదని కొందరి అభిప్రాయంగా వున్నది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో మన ఉత్పత్తిని పెంచడంద్వారా ఈ జనాభా పెరుగుదలను ఎదుర్కొంటున్న తిండి వగైరా కొరతలను తీర్చవచ్చునని వీరి అభిప్రాయం. మనదేశంలోనే కాకుండా, పరాయి దేశాలలోని రాజకీయవాదులు, ఆర్థిక శాస్త్ర నిపుణులు, శాస్త్ర విజ్ఞానాన్ని సమగ్రంగా ఆకళింపు చేసుకొన్న పండితులు అందరుకూడా, జనాభా పెరుగుదలకు అనుగుణంగా, దేశ సంపదను హెచ్చించడంకాని, ఉత్పత్తిని పెంచడం కాని సాధ్యంకాదుకాబట్టి, దేశసంపదకు, ఉత్పత్తికి అనుగుణంగా జనాభాను పరిమితం చేసుకోక తప్పదని హెచ్చరించి యున్నారు.

ఇటీవలె ఇండియాలో పర్యటించి మన వ్యవసాయ విధానాలను పరిశీలించిన 13 మంది అమెరికన్ వ్యవసాయ శాస్త్రజ్ఞుల నివేదికను పరిశీలించినట్లయితే మనఆహారసమస్య వచ్చేయేడేండ్లలో ఎంతగా విషమించగలదో తెలియగలదు. జనాభా పెరుగుదల ప్రస్తుత ప్రమాణంలోనే పెరిగినట్లయితే, 1966 నాటికి 480,000,000 ప్రజలను పోషించవలసియుండును. వీరందరికి ఆహారం లభించాలంటే 110,000,000 టన్నుల ఆహార ధాన్యాలు అవసరం. కాని, ప్రస్తుతం 70,000,000 టన్నుల ఆహార ధాన్యాలను మాత్రమే పండించగలుగుచున్నాము. ఈ 7 సంవత్సరాల కాలంలో వ్యవసాయ రంగంలో ఎన్ని మార్పులు ప్రవేశపెట్టినప్పటికి, 1966 నాటికి 28,000,000 టన్నుల ఆహార ధాన్యాల కొరత ఏర్పడటం తథ్యమని, యీ ప్రమాదాన్ని భారతదేశం ఎదుర్కొనకపోయినట్లయితే, భారత దేశ ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లగలదని హెచ్చరించియున్నారు.

మన తక్షణ కర్తవ్యం

జనాభా పెరుగుదల సమస్య యీనాటిది కాదు. 18, 19 శతాబ్దాలలో ఈజిప్టు మొదలగు దేశాలను ఎదుర్కొన్నది. అవి కృత్రిమ పద్ధతులద్వారా పరిష్కరించుకొన్నవి. 20 వ శతాబ్దంలో జపాన్ కూడ యీ సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది. 1947 లో జపాన్ జనాభా 78,000,000. అది 1957 లో 90,300,000 లకు పెరిగింది. అనగా సగటున సంవత్సరానికి వెయ్యిమందికి 1947 లో 34 నుండి, 1949 లో 33, 1951 లో 25, 1953 లో 22, 1955 లో 19, 1957లో 17 కు సంతానోత్పత్తి క్రమేణా తగ్గించబడింది. ఆరువందల కోట్ల ప్రజలు కలిగిన చైనాదేశంవారు, కుటుంబ నియంత్రణతో నిమిత్తం లేక, జనాభాను పోషించగల్గినప్పుడు, మన దేశంలో సంతానాన్ని నిరోధించడమెందుకన్న పొరపాటు అభిప్రాయం కొంతమంది కలిగియున్నారు. చైనా దేశంలో పర్యటించిన డాక్టర్ ఎస్. చంద్రశేఖరంగారు (డైరెక్టర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ పాప్యులేషన్ స్టడీస్ మెడ్రాస్ . . . .) చైనాలో కూడా గత సంవత్సరం వరకు కుటుంబ నియంత్రణ విధానం అమలు జరిపినట్లు, మార్క్సు సిద్ధాంతానికి వ్యతిరేకమైనప్పటికీ, యీనాటికీ అన్ని వైద్యశాలల్లో కుటుంబ నియంత్రణకు సంబంధించిన కార్యక్రమం జరుపబడుతున్నట్లు తెలియజేశారు. జపాన్‌లాగే, చైనా కూడ సందర్భాన్ని బట్టి గర్భ స్రావాన్ని నేరంగా పరిగణింపనట్లు కూడా పెకింగులోని చిన్న పిల్లల హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఉయ్‌సింగ్ డాక్టర్ చంద్రశేఖరంగారికి తెలిపినట్లు తెలియుచున్నది. పై పరిస్థితులలో మన కర్తవ్య మేమిటో ఆలోచించాలి.

జనాభా సమస్య మన ఆర్థిక, సామాజిక పరిస్థితులకు సంబంధించిన సమస్య. దీనిని నైతిక సూత్రాలతో ముడిపెట్టి ప్రజలలో అపోహ కల్గించడం భావ్యంకాదు. జనాభా సమస్యను గురించి ఆలోచించేటప్పుడు మన కండ్లెదుట కనబడే నిత్య సత్యాలను దృష్టిలో వుంచుకొని, వాస్తవ పరిస్థితుల దృష్ట్యా పరిశీలించాలే గాని, ఎక్కడో వూహాతీతమైన ప్రపంచంలో విహరిస్తూ, వాదించటం యోగ్యంకాదు. జనాభా సమస్య పరిష్కారానికి బ్రహ్మచర్యం ఒకమార్గంగా ఆలోచించడం నిష్ప్రయోజనం. పూర్వ కాలంలో ఎవరో బ్రహ్మచర్యమును దీక్షతో అవలంబించారని తృప్తి పడడంవల్ల లాభంలేదు. ఇది పురాతనమైన వాదన. ఈ కాలంలో ఎంతమంది అవలంబించగలరు? ఇది ఆచరణ యోగ్యమేనా? ఇదే మనకు అవసరం. మరి కొందరు 'ఇంద్రియ నిగ్రహం' మరొక మార్గంగా బోధిస్తున్నారు. ఇలా ఆచరణయోగ్యం కానిమార్గాలవల్లనేమీ కోడం వృథా ప్రయాస తప్ప, మరి లాభంలేదు. సంతాన నిరోధం అనుసరించడం ద్వారా, స్త్రీలు గొడ్డుమోతుతనం పొందుతారని చెప్పడం కూడా ఆధారరహితంగా కన్పిస్తుంది.

దేశానికి అంగబలం ప్రధానమని, పాకిస్తాన్ చైనా దురాక్రమణ రక్షణకుగాను, జనాభా పెరుగుదల ఆవశ్యకతను గూర్చి ఆలోచిస్తున్నది. ఇది అణుయుగం, కొన్ని ఆటంబాంబులతో సర్వ ప్రపంచంలోని సర్వ జీవరాసులు నాశనం చేయగల మారణాయుధాల యుగం. ఈ యుగంలో అంగబలంతో దేశాన్ని రక్షించుటకు ప్రయత్నించడమే అవివేకం. కృత్రిమ మార్గాలద్వారా సంతానాన్ని నిరోధించడం ఈశ్వరాభిమతానికి విరుద్ధం కాదు. భగవంతుని సృష్టిమైన ప్రకృతి రహస్యాలను భేదించి, మానవాభ్యుదయానికి వుపయోగించుకోటం లేదా? సంతాన నిరోధం ప్రకృతి శాసనాన్ని వుల్లంఘించడం కాదు. ఇది భగవంతుని సృష్టితో జరిపే పోరాటం కాదు. అలాంటప్పుడు నది జల ప్రవాహాన్ని ఆపి ఆనకట్టలు కట్టడం, పర్వతాలను భేదించి ఖనిజ సంపదను తీయడం భగవంతుని అభిమతానికి వ్యతిరేకమా ?

మానవ విజ్ఞానం మారణ హోమానికి కాక మానవాభ్యుదయానికి, విశ్వనాశనానికి కాక విశ్వ కల్యాణానికి, విశ్వకల్లోలానికి కాక విశ్వ శాంతికి ఉపకరించినప్పుడు అందులో పాపంలేదు. అది ప్రకృతికి విరుద్ధం కానేరదు. అది ఈశ్వరాభిమతానికి వ్యతిరేకము కాదు. ఈ 20 వ శతాబ్దంలో ఆధునిక భావాలతో కాల ప్రవాహంతో కలిసిరావాలి. మూఢ విశ్వాసాలకు, నమ్మకాలకు తిలోదక లివ్వాలి. అప్పుడే మన భారతదేశం అభివృద్ధి చెంది, మన ప్రజలు సుఖంగా జీవించగలరు.

వ్యాసపీఠం

(4 వ పేజీ తరువాయి)

మును. ఆనందమయుడైన ఈశ్వరుని యొక్క ఆనందము ఈ కృషిలో కలుగును. కృషి యొక్కువైన కొలదియు ఆత్మశక్తి ఆనందములు ఇంక నెక్కువగును. ఈ జన్మలో కొంత వరకు సాధించినయెడల ముందుజన్మలోనైన మానవుడు (జీవుడు) గమ్యస్థానమును చేరగలడు. జీవుడు ఈశ్వరునివంటి ఆధ్యాత్మికస్వభావము కలిగినవాడైనందున తిరిగి ఈశ్వరునివలె అయి, ఈశ్వరుని పొందుటకు శక్తికలిగియున్నాడు. కొన్ని ఇతరమతములలో ఈశ్వరుని నమ్మినందువలన సుఖములు అనుభవించు లోకమందు జీవుని పడవేతురని తలపబడుచున్నది. ఉపనిషత్తుల ప్రకారము ఇట్టి నమ్మకము మోక్షము నివ్వజాలదు. అనగా ఈశ్వరునివలె అగుటయే మోక్ష మార్గము. ఈశ్వరు డను వీణాగానములోని మధుర శ్రుతులలో మానవుడు (జీవుడు) ఒక మధుర శ్రుతి కావలెను. తక్కిన శ్రుతులతో సమానముగ మాధుర్యము నిచ్చు శ్రుతిగానిచో, ఆ శ్రుతి నిచ్చును గావున ఆ వీణాగానములో భాగముగుటకు అర్హతలేదు (బృహదారణ్యక). అమధుర శ్రుతి అయినపుడు జీవుడు ఈశ్వరుని పొందును.

అపుడే దుఃఖభాజనమైన జనన మరణ చక్రమునుండి జీవునికి విముక్తి కలుగును. మోక్షము, శాశ్వతానందము కలుగును.

ఈశ్వరుని పొందిన పిమ్మట కూడ జీవుడు తన వ్యక్తిత్వమును నిలుపుకొనును (తైత్తిరీయ, ఛాందోగ్య). ఈశ్వరుని పొందిన పిమ్మట కూడ జీవుడు సర్వస్వతంత్రుడై ఈశ్వరుని ధర్మ సంస్థాపన కార్యము కొరకు అనేక లోకములలో అనేకమైన అవతారము లెత్తు చుండును. ఉపనిషత్తులు "ధీరాః" ధీరులు అను శబ్దమును తరచుగా నుపయోగించుచున్నందున, మోక్షమును కోరువాడు అనగా ఈశ్వరునివలె కావలెనని ప్రయత్నించువాడు ధీరుడై శ్రీరాముడు, బుద్ధుడు, గాంధి మొదలగు నాటినుండి నేటివరకును జన్మించిన మహాపురుషులవలెకావలెను. కూడదు. అనగఆత్మశక్తిని నైతికశక్తిని బుద్ధి బలమును విజ్ఞానమును సంపాదించి దానినంతను తీవ్రమైన మానవసేవలోను దేశసేవలోను వినియోగింపవలెను. పేదరికములోను అజ్ఞానములోను కష్టములోను మ్రగ్గుచున్న కోట్లకొలది ప్రజల నుద్ధరింపవలెను. అధర్మమును పారద్రోలి ధర్మమును స్థాపించుటకు నిరంతరము కృషిసలుపవలెను. అంతేగాని ఈశ్వరధ్యానము చేసుకుంటున్నాము పేరున ముడుచుకొని కూర్చొనకూడదు. నలుబది కోట్ల భారతీయులును, రెండు వందల ఏబదికోట్ల మానవులును, సర్వభూతములును ఈశ్వరుని శరీరమై యున్నదని ఉపనిషత్తము. దీనికి విరాట్‌స్వరూప మని నారాయణుడని పేరు. కావున మాతృదేశసేవను మానవసేవను సర్వభూతసేవను చేయుటయే ఈశ్వరసేవ అయి యున్నది. ఇంకొకవిధముగ ఈశ్వరసేవ చేయ వీలులేదు.

ఈశ్వరసేవ యనగా మానవసేవయే యనియు, తాను ఈశ్వరసేవ చేయుట కొరకే దాస్యములోను దైన్యములోను దరిద్రములోను మ్రగ్గియున్న తన మాతృదేశములోని నలుబది కోట్ల జనులకు స్వతంత్రమును కలుగచేసి మాతృదేశపునర్నిర్మాణము గావించు మహాయజ్ఞములోనికి దిగితి ననియు, మానవకోటికి సేవచేయుటకు సంకల్పించితి ననియు మహాత్మా గాంధి చెప్పి యున్నాడు. తాను భరత వర్షము యొక్కయు, తద్వారా మానవకోటి యొక్కయు సేవ సలుపుచున్న నౌకరునని ఆయన చెప్పినాడు.

ఆంధ్రప్రదేశ్ అమ్మకపు పన్నుచట్టము

రచన: బి. అప్పారావు, సత్యనారాయణపురం, విజయవాడ—2. ప్రతులకు : శ్రీ దుర్గా డ్రగ్ స్టోర్సు, గాంధినగరం, విజయవాడ 2. పేజీలు : 292 వెల : రూ.4—50.

ప్రజా స్వామ్య ప్రభుత్వంలో ప్రజోపయోగ కార్య క్రమాలనిర్వహణ పరోక్షంగా గాని, ప్రత్యక్షంగా గాని వారు యిచ్చే సహకారం పైననే ఆధారపడి వుంటుందనే ప్రాథమిక సూత్రాన్ని అంగీకరిస్తే, పన్నులు విధించడం, వసూలు చేయడం ప్రభుత్వ విధులలో ఒకటై తీరుతుంది. రాజుల విలాసాలకు పన్నులు వేసే రోజులు పోయి, శాసనబద్ధమైన విధానాలలో సామ్యవాద పద్ధతిని సమాజాన్ని పునర్నిర్మాణానికి పన్నులు వేసే కాలం వచ్చింది. ప్రతి దేశంలో అక్క డక్కడి పరిశ్రమల రక్షణకూ, పోషణకూ, ధనవంతులు పేదల మధ్య తారతమ్యాన్ని తగ్గించ డానికి ప్రజారాజ్యాల్లో పన్నులు విధించడంలో గల పరమార్థం. ఎందుకంటే రాజ్యాంగ నిర్వహణలో ప్రతి పౌరునకు హక్కు వుండాలని అన్నట్లుగానే ప్రభుత్వపాలనకు లోబడిన ప్రతివ్యక్తి కొంత వ్యయాన్ని భరించాలి. అమ్మకపు పన్ను వంటి పరోక్షపు పన్నులు విధించడంలో తాత్పర్యమదే. మనదేశంలో 1937 రాజాజీ హయాంలో ప్రారంభమయిన అమ్మకపు పన్ను ప్రభుత్వానికి కామధేనువుగా మారి, అన్ని రాష్ట్రాలలో క్రమేణా అమలులోకి వచ్చింది.

ప్రజాస్వామికవాదుల కెవరికీ అందుచేత పన్నులు వేయడంలో అభ్యంతరం వుండ కూడదు. కాని పన్నులు వసూలు చేయడానికి ప్రభుత్వం నియోగించే యంత్రాంగమే కొన్ని సమయాల్లో దుస్సహ మవుతుంది. మానవునిలో సహజమైన స్వార్థపరత్వం పన్నులు ఎగవేయడానికి ప్రోత్సహించినట్టే, మానవత్వ నిహీన మయిన పన్ను వసూలు వేసే యంత్రాంగానికి వర్తకుల నిజాయితీని శంకించడమే ధర్మమయిపోయింది.

మానవుని నిజాయితీ పరుని చేయాలంటే, స్వార్థం తగ్గించుకొనేట్లు చేయగలిగే విజ్ఞానమే శరణ్యం. అమ్మకపు పన్ను ఆఫీసరు వచ్చి లెక్కలు చూపించ మంటే ఎందరు గుండె నిబ్బరంగా చూపగలరు? అందరూ తప్పుడు వ్యాపారాలు చేయడం చేతనే కాదు భయపడడం, అమ్మకపు పన్నుకు సంబంధించిన విషయాలు తెలియక పోవడమే. ఆఫీసర్ల తెలిసీ తెలియక కూడా చేసే జబర్దస్తీకి జడియడం యీ అజ్ఞానం చేతనే.

శ్రీ అప్పారావు వ్రాసిన "ఆంధ్రప్రదేశ్ అమ్మకపు పన్ను చట్టం" ముఖ్యాంశములు గ్రంథం సేల్సుటాక్సుకు సంబంధించిన లోగుట్టూ వర్తకులకు అంద చేస్తుంది. చట్టాలలోవాడిన ఇంగ్లీషు మాటలకు తెలుగులో వివరణకు ఇస్తూ ఆ మాటలనే వుపయోగించటంవల్ల వర్తకులకు ఏమాత్రం ఇంగ్లీషువచ్చిన వారి కయినా రానివారి కయినా ఉపయోగకరంగా వుంది. ప్రత్యేకంగా వర్తకుల ప్రయోజనార్థం కోసం వ్రాసిన ఈ పుస్తకం దగ్గర దగ్గరగా ముద్రిస్తుండడమో లేక ప్రతి ఒకటి, రెండు సంవత్సరాలకు ఒక సప్లిమెంటరీ ప్రచురిస్తుంటేనో చాలా ఉపయోగంగా వుంటుంది. ప్రచురణ ప్రయత్నంగా పుస్తకంలో విషయాలు చాలా సరళమైన భాషలో వ్రాసి విజయం పొందారు. గ్రంథకర్త, పుస్తకంలో అంశాలను జీర్ణం చేసుకుంటే సేల్సుటాక్సు ఆఫీసరును చూచి నిజాయితీ పరులయిన వర్తకులు భయపడ వలసిన అవసరం వుండదు, పైగా పన్ను భారమని ఫిర్యాదు చేయవలసిన అవసరం కూడా వుండదు. పన్నులు ఎగవేయాలనే భావం కంటె పన్ను స్వభావాన్ని తెలుసుకొని వ్యవహరించడం విపులీకరించారు గ్రంథకర్త. పుస్తకం చివర వర్తకులకు కావల్సిన ఫోరముల నమూనాలు ఇవ్వడం ఉపయోగకర మయినదనే.

అనుభవంతో పుస్తకంలో వ్రాసిన విషయాలపై వివరాలు కావల్సినా, సంశయాలు వున్నా గ్రంథకర్తకు తెలియ చేస్తే ముందు ముద్రణలలో వాటిని కూడా జత పరచడం చాలా మంచిది.

భారతీయ స్వస్తిక: నాజీ స్వస్తిక చిహ్నం

అది వెలుగుకు, ఇది చీకటికి చిహ్నాలు

భారతీయ స్వస్తిక్‌కు వ్యతిరేకరూపంలోవుండే నాజీ స్వస్తిక్ తిమిరచిహ్నమని భారత పార్లమెంటు సభ్యుడైన డాక్టర్ ఎల్. కృష్ణస్వామి నిన్న నిక్కడ ఒక పత్రికావిలేఖరుల సమావేశంలో అన్నారు.

మత హక్కులు, ఆచరణ విషయంలో పాటింపబడుతున్న విచక్షణవిషయమై ఈయన తయారు చేసిన నివేదికను అల్పసంఖ్యాకులపట్ల విచక్షణను నివారించడానికి కృషిచేసే సమితి ఉపసంఘ సమావేశం నిన్న ఉదయం చర్చించిన వెంటనే పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ఉపన్యసిస్తూ, ఇటీవల ప్రబలిన యూదు వ్యతిరేక సంఘటనలను గురించి "కొండంతలుచేసి" చెప్పరాదని అన్నారు.

విచక్షణ పాటింపు విషయమై తాను తయారుచేసిన నివేదిక విషయం ప్రస్తావించి, స్వాతంత్ర్యం అనేది ఒక సహించవలసిన విషయంకాని, నమ్మి తీసవలసిన విషయంగాని ఇప్పుడు కాదని, అది ఒక హక్కు అని అన్నారు.

దాదాపు ప్రతి జాతీయ రాజ్యాంగ చట్టమూ ఈ సత్యాన్ని గుర్తించింది. ఆచరణలో జరుగుతున్నది ఇందుకు భిన్నంగా వుండవచ్చుగాక.

మానవజాతిని ఇంతగా ఇడుమలపాలు జేసిన నాజీతత్వం తిరిగి తలెత్తడాన్ని ఆయన ఖండించారు. స్వస్తిక భారత చిహ్నమన్న విషయాన్ని సూచించి, నాజీలు దీనికి వ్యతిరేక రూపమిచ్చి, భారతీయ ఆధ్యాత్మికనేత్రాల దృష్టిలో అది వెలుగుకుగాక చీకటికి చిహ్నంగా తయారుచేశారని ఆయన అన్నారు.

యువ

(సచిత్ర మాస పత్రిక)

ప్రాప్తిస్థానం : "యువ" కార్యాలయం, పబ్లిక్ గార్డెన్స్ రోడ్, హైదరాబాద్—1.

విజ్ఞానాన్ని సరిగా ఉపయోగించు కోవడం చేతకాక, ఉపయోగించుకొనే చేవలేక పత్రికలకి అమ్మేశారు ప్రస్తుత 'కవి' నామధేయులు. వర్తమాన పత్రికలు (చాలావరకూ) యీ విజ్ఞానాన్ని ముక్కలు ముక్కలుగా తరిగేసి రాజకీయాల లాంకోట్లలో, కాస్మోపాలిటన్‌వనితల బాడీలలోనూ తలనొప్పిమందు లేబర్లలోనూ, నర్తేసింది. ఇదంతా ఆలోచించడానికి టైము లేక అంతరిక్షానికి ఎగరడానికి, యాతనలు పడుతున్నాడు. మానవుడు.

ఈ పరిస్థితుల్లో చాలా అడ్డంకులకు తెగించి నాలుగు మంచికథల్నీ రెండుమంచి అనువాదాల్నీ వో మంచి విమర్శనీ యిచ్చే పుస్తకం వెలువడడం, ముదావహమే. "యువ" అలాంటిది. మళ్లీ పాత 'ఆంధ్ర జ్యోతి'ని గుర్తుతెస్తూ ఎప్పటికన్నా మంచి ఫలితాలివ్వదా? అనే ఆశ కలిగిస్తోంది. షడ్రసోపేతమైన భోజనం కూర్చిన విస్తరిలాగ వివిధ గేయాలు కథలూ, వ్యంగ్య రచనలు కార్టూన్లు, అనువాదాలూ, అన్నీ ఉన్నాయి. 'పనిలేని మంగలి' శీర్షిక కూడా వుంది. బావుంది కూడాను. సి. నారాయణరెడ్డిగారి 'కావిరంగు పొగలు' గేయం జిలేబి అంత తియ్యగా వుంది. కొడవటిగంటి కుటుంబరావు గారి "గ్రహాంతర యాత్ర" అనే వ్యంగ్య రచన ఉత్తమ స్థాయిలో సరళంగా ఉంది. 'నాస్త్రోకోలోనా అనుభవం' అన్నరచన ఎ. జె. ఆలన్ అనువాదం హృద్యంగా ఉంది. ముఖ్యంగా అనువాదం ప్రశంసనీయంగా చేశారు. "డుంబు" బొమ్మలకథ తమాషాగా చదివి మరచిపోయేదిగా ఉంది.

పోతే 'ఇజ్జత్' కథ భాస్కరభట్ల కృష్ణారావుగారు యీ కథలో తెలంగాణా మాటలు చొప్పించడానికి తీసుకున్న జాగ్రత్త శిల్పానికి పాత్రల వ్యక్తీకరణకూ తీసుకున్నట్టు కన్పించదు. "తెలంగాణకు ప్రత్యేకం"అని వ్రాసే వేసంగతి. కథ చెప్పుకోదగ్గంత స్థాయిలోలేదు.

ముద్రణ చాలాబావుంది. అయితే ఒక్కటే— కార్టూన్లు మరీ తక్కువ స్థాయిలో ఉండి, పత్రిక పరపతిని క్రిందికి లాగేస్తున్నాయి.

— మారుతీరావు.

టీకా-టిప్పణం

దేవాలయాలు—కార్యాలయాలు

అనాదిగా దేవాలయాలు జాతీయ జీవనానికి స్నిగ్ధతను, నమ్రతను, భక్తిని బోధించే, నిరూపించే, శాసించే చిహ్నాలుగా విలసిల్లుతున్నాయి. మానవుడు సంఘరీత్యా ఎంతవాడైనా కావచ్చు, పదవిరీత్యా అతిప్రముఖుడు కావచ్చు, విద్యరీత్యా ఎంత పండితుడైనా కావచ్చు, కాని ఆలయంలో అడుగుపెట్టినతర్వాత అతడు సామాన్య మానవుడే. ఆ దివ్యపురుషునిసంతానంలో తానూ ఒకడే!

ఆలయంలో ఎక్కువతక్కువలకు అవకాశం లేదు. కుల మత భేదాలకు తావు లేదు. అధికారాలకూ, పదవులకూ తావులేదు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని సమక్షంలో అనంతకోటి జీవరాసులు సమానగౌరవాన్నే పొందుతాయి. సహజగుణమైన నమ్రతను, భక్తిని ప్రదర్శించుకొంటాయి.

ఆలయద్వారంవద్ద చెప్పులు విడిచి వెళ్లే ఆచారము వుంది. కాళ్లు ముఖం కడుక్కొని వెళ్లే సాంప్రదాయం వుంది. లౌకికంగా అంతవరకే చేయువచ్చు. కాని, మానసికంగా చేయవలసిన పని ఇంకా వుంది. వారివారి గర్వాన్ని, అహంకారాన్ని, పదవిని, వ్యామోహాన్నిఅన్నిటినీఆగుమ్మంవద్ద విడిచి, కేవలం 'మానవుడుగా' మాత్రమేలోపల అడుగుపెట్టాలి. భక్తి తప్పమరిఏఇతరప్రసక్తి అక్కడరాకూడదు.

అంబాలాలో విశ్వశాంతికోసం జరుగుతున్న 108 రోజుల యజ్ఞాన్ని తిలకించడానికి వెళ్లిన గవర్నర్ గాడ్గిల్ పైన పేర్కొన్న విషయాన్నే పేర్కొన్నారు. దేవాలయాలలో రాజకీయచర్చలు రాకూడదని హెచ్చరించారు. అలా జరిగిననాడు ఆవిశ్వరకార్యాలయాలతోపాటే అయిపోతాయి— కక్షలతో, ప్రతిపక్షాల వివాదాలతో. నేడు దేవాలయాలు ప్రతిధ్వనించవలసింది—భక్తుల భక్తి వినాదాలతో, ముక్తి గీతాలతో.

ఈ ప్రత్యేకతను పాటించడానికి నిరాకరించేవారు, ఆ ప్రాంగణంలో అడుగుపెట్టకుండా వుండటం దేశక్షేమం, లోకశాంతి.

జేరగానే మంత్రి

సంజీవయ్యగారి మంత్రివర్గ నిర్మాణాన్నిగూర్చి అంతా హర్షం వెలిబుచ్చారు. ఒక మహిళనుకూడా చేర్చడంవల్ల మరింతగా శ్లాఘించారు, సంజీవయ్యగారిని. (హరిజన ఎం. ఎల్. ఏలు మాత్రం జనాభా ననుసరించి తమకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం చాలదంటే దంటున్నారనుకోండి) కాంగ్రెసు సేవలో కాకలుతీరినవారినే మంత్రివర్గంలోకి తెచ్చారు. "కాకపోతే కాంగ్రెసులో చేరి కనీసం నెల అయినా కాని పి. ఎస్. పి. రాజాగారి వ్యక్తికొంచెం తర్వాత దారితీయవచ్చు" అంటోంది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఒకవార్త.

జెండాలపై జెండాలు

కేరళలో ఎన్నికలు దగ్గరకొస్తున్నాయి. శక్తిమంతంగా అధికమైంది. అక్కడవున్న మిప్పుడు రెండేపార్టీలు. కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు వ్యతిరేకులు. ప్రచారానికి ఎక్కువగా వీరు జెండాలు ఎగరవేస్తున్నారు. కాంగ్రెసు అయిదుగజాల వాసానికి జెండాకట్టి ఎగరవేస్తే, కమ్యూనిస్టులు ఆరుగజాల వాసానికి జెండా కడుతున్నారు. ఎవరిజెండా ఎక్కువ ఎత్తుక ఎగురుతోందా అనేదే నేటి వారి ప్రచారపు పోటీలో ఎక్కువగా కనిపిస్తుంది. జెండాలవల్ల వచ్చే దేం వుంటుంది ? 'ధంధుని? ధీమకుజై' ఎన్నికల్లో విజయం సంపాదించలేనిదారి, వాసాల ఎత్తుకాదు కావలసింది — మనుష్యుల ఎత్తు, ఆశయాల్లో.

నారీమణులు—నవభారతి

ఇటీవలే ప్రధాని నెహ్రూ నిర్వచించారు 'నారీమణులు పూనుకొంటేనే నవభారత నిర్మాణం సాధ్యమవుతుంది' అని. ఈవిషయంలో మహాత్ముడు చేసినకృషి ఎంతో వుంది. 'ఇంట్లో నాలుగ'డు, నౌకర్లుగా పడివున్నవారికి సమాన హక్కు, స్వాతంత్ర్యం కావాలని పోరాడినవారిని వెలుగులోకి తెచ్చాడాయన. ఒకసారిమహాత్ముడుతో కాయనచెప్పెడు: "మగవాళ్ళ పదవులన్నీఆడవాళ్లకు వదిలిపెడితే తగినశాంతి లభిస్తుం"దని. కాంగ్రెసు సమరంలో వారుచేసిన త్యాగం ఎంతోవుంది. నేడు అన్నిరంగాలల్లో ముందడుగు వేస్తున్నమాట నిజమే. మొగవారు వారిని అర్థంచేసుకోవడంతో, అభినందించడమో, ఆశీర్వదించడమో నేర్చుకోవలసిన అవసరంమాత్రం ఇంకా వుందేమోనని సందేహం ఒకటి వుంది. పదవులు నిర్వహింతడంలో వారేమీ తీసిపోవడంలేదు. తక్కినదేశాల్లో కన్న మనదేశంలో నే ఎక్కువగా స్త్రీలకు పదవులు లభించినాయని చెప్పొచ్చు. ఒకానొక విదేశరాయబారి, మహిళామణి. మొన్నటిదాకా కేంద్రంలో ఒక మహిళామణి వుంది. ఎప్పుడో ఒక మహిళ గవర్నరుగానియమించబడింది. ఇప్పటికీ ఆపదవిలో ఒక కాంతామణి వుంది. మంత్రులుగా మహిళలుంటూ వచ్చారు. ఇప్పుడు మన రాష్ట్రంలో వున్నారు. స్పీకర్లుగా పనిచేశారు. ప్రస్తుతం హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అన్నాచాండీ వుంటున్నది. చిన్నచిన్న ఉద్యోగాలమాట చెప్పనే అక్కర్లేదు. కేంద్రంలో ఉపమంత్రిణు లిద్దరు వున్నారు. వారిని ప్రోత్సహించడంలోనే వుంది నవభారత నిర్మాణం. [illegible]

హరిజను లంటే ?

మహాత్మాగాంధి ఆదివరకువాడా సంఘంచేత వెనక్కు నెట్టబడినవారిని చేరదీసి హరిజను లనే పేరు పెట్టారు. ఆ పేరు, వ్యాప్తిలోకి వచ్చింది. వారంతా సంఘంలో సమున్నతస్థాన మాక్రమించారు. మనకు హరిజన ముఖ్యమంత్రి వచ్చారు. మహాత్ముని వుద్దేశ్యంలో హరిజనులంటే 'హరి' జను లని భావం. వారంతా న్యాయాన్ని, ధర్మాన్ని పోషించగల తెగకు చెందినవా రని భావం. కనుక మన ప్రధాని రాష్ట్రంలో ధర్మాన్ని నాలుగుపాదాలా నడవగలరని ఆశించవచ్చు. విష్ణుప్రియంగా సంతరిస్తూ ధర్మసంస్థాపనకోసం పదవిని వినియోగపరుస్తారని విశ్వసించ వచ్చు.

నేరంలో జాప్యం 'అన్యాయమే'

చీరాలలో నాలుగు నెలలనుంచి మేజిస్ట్రేటు లేదట. అందువల్ల 2,000 కేసులు తీర్పులు లేకుండా పడివున్నాయట. ఇంతవరకు మేజిస్ట్రేటును నియమించినట్లు వార్త రా లే దు. (12—1—60). ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జస్టిస్ అనే పేరుతో ఒకరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు వుత్తరం వ్రాస్తూ, "న్యాయానికి జాప్యం జరగడం అన్యాయమే" నన్నారు. అసలు ఎందువల్ల మేజిస్ట్రేటు నియామకం జరగలేదో తెలియదు. బహుశః ప్రజల నైతికబలం ఎంత వరకు అభివృద్ధిచెందిందో గమనించడానికే ఇలా చేసివుంటారేమో !

"శైల"

రూపవాణి

చిత్రజగతి

రాజమకుటం

వాహినీవారి హాస్య, శృంగార, వీరరస ప్రధానమైన విశిష్ట జానపద చిత్రం 'రాజమకుటం' సెన్సారు అయి విడుదలకు సిద్ధంగావుంది. చిత్రాలమధ్య పోటీ పెరిగి ఏచిత్రానికీ తిన్నగా డబ్బురాక దెబ్బతింటున్నాయని, అందుకే తమ చిత్రాన్ని పోటీలేని మంచి తరుణంలో విడుదల చేయాలని, నిర్మాత దర్శకుడూ శ్రీ బి. ఎన్. రెడ్డి అనుకుంటున్నారు. రెడ్డిగారి చిత్రాలు ఏచిత్రాలకీ పోటీరావు, కాని చిత్రాలకీ ఎవరి చిత్రాలు పోటీరావు. ఈచిత్రంలో రామారావు, రాజసులోచన, కన్నాంబ, గుమ్మడి, రాజనాల మున్నగువారు నటిస్తున్నారు. రచన డి. వి. నరసరాజు. పాటలు దేవులపల్లి కృష్ణశాస్త్రి, సంగీతం వేణు. ఈచిత్రం రెడ్డిగారికి కీర్తిప్రతిష్ఠలన్నీకూడా ఆర్జించి పెట్టగలదని పలువురు అంటున్నారు.

బాటసారి

శరత్ ''బడదీదీ'' ఆధారంగా భరణివారు నిర్మిస్తున్న 'బాటసారి' చిత్రం పూర్తి కావచ్చింది. నాయకుడిగా నాగేశ్వరరావు, నాయికగా భానుమతి, రచయితగా సముద్రాల, దర్శకుడిగా రామకృష్ణ, విప్రనారాయణ తర్వాత తిరిగి యిన్నాళ్ళకు తటస్థపడుతున్నందుకు భరణి పతాకక్రింద మరో కళాఖండం వెలువడగలదని చాలామంది ఎదురు చూస్తున్నారు. జానకి, రమణమూర్తి, రామన్నపంతులు, రాజనాల మున్నగువారుకూడా యీ చిత్రంలో నటిస్తున్నారు. సంగీతం వేణు.

'నిత్యకళ్యాణం పచ్చతోరణం'

కవుతూ పిక్చర్సువారి 'నిత్యకళ్యాణం పచ్చతోరణం' 14 రీళ్ళకు పైగా తయారయింది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి25వ-మహాశివరాత్రి విడుదల చేయాలనుకుంటున్నారు. గుమ్మడి, సి. యస్. ఆర్., రమణాచలం,కృష్ణకుమారి, రమణారెడ్డి, సూర్యకాంతం, హేమలత, వంధ్య, అల్లు రామలింగయ్య, పేకేటి, వల్లభజోస్యుల—మున్నగువారు నటిస్తున్నారు. రచన, దర్శకత్వం పేకేటి.

కులదైవం

పి. పి. యుం. వారి హిందీ చిత్రం 'భాభీ' ఆధారంగా హైదరాబాద్ సారథీ స్టూడియోస్ వారు నిర్మించిన 'కులదైవం' విడుదలకు సిద్ధంగా వుంది. అంజలీదేవి,గుమ్మడి,కృష్ణకుమారి,చలం, గిరిజ, జగ్గయ్య—మున్నగువారు నటిస్తున్నారు. దర్శకుడు కబీర్‌దాస్. సంగీతం వేణు.

కాళిదాసు

సారథీవారి కాళిదాసు కె. కామేశ్వరరావు దర్శకత్వాన ముమ్మరంగా పెరుగుతోంది(?). బాలాకట్టు దిట్టమైన స్క్రిప్టుతో(?), రమణీయ సింగరి(?) పాటలతో రచించారని, త్రిపాఠీదర్శకత్వంలో తయారైన హిందీ కాళిదాసు కంటే యీ చిత్రం చాలా వున్నతప్రమాణంలో వుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాళిదాసుగా నాగేశ్వరరావు, నాయికగా శ్రీరంజని నటిస్తున్నారు. ఇతర పాత్రధారులు: రంగారావు, రేలంగి, సి. యస్. ఆర్., రాజసులోచన మున్నగు ప్రముఖులు. సంగీతం పెండ్యాల.

కాలాబజార్

నవకేతన్‌వారి కాలాబజార్ చిత్రాన్ని బ్లాక్ అండ్ వైట్ ... త్వరలో విడుదల చేస్తున్నారు. 'మదర్ ఇండియా' చిత్రాన్ని ప్రేక్షకులు చూస్తున్నట్టి దృశ్యం వున్నట్టుగా, కాలాబజార్‌లో ప్రారంభ దృశ్యంగా కనిపిస్తుంది. దేవానంద్, వహీదా,నందా, విజయ్ ఆనంద్,చేతన్ఆనంద్, కిశోర్‌సాహు,—మున్నగువారు నటించారు. నిర్మాత:దేవానంద్, దర్శకుడు: విజయ్ ఆనంద్, సంగీతం: ఎస్. డి. బర్మన్.

చౌద్‌విన్ కా చాంద్

గురుదత్ స్వంత చిత్రం 'చౌద్‌విన్‌కా చాంద్' సగానికి పైగా తయారయింది. గురుదత్ వహీదా రహమాన్ నాయికా నాయకులుగా నటిస్తున్నారు. ఇంకా జానీవాకర్, రహమాన్, మినూముంతాజ్ మున్నగువారు నటిస్తున్నారు. దర్శకుడు: యం.సాదిక్. యింతవరకు తీసినవాటిలో పాటలను చిత్రీకరించారు. సంగీతం: రవి. మార్చిలో విడుదల చేయాలని సంకల్పం.

గరల్ ఫ్రెండ్

వను చిత్రమందిర్‌వారి కొత్త హిందీ చిత్రం ''గరల్ ఫ్రెండ్''లో కిశోర్‌కుమార్ ఒక పాట పాడిన దృశ్యం యీమధ్యనే చిత్రీకరించారు. సహీర్ లూధియాన్వీ ఈ పాటతోపాటు యితర పాటలు కూడా రచించాడు. వాటికి శ్రీ హేమంతకుమార్ సంగీతం సమకూర్చాడు. కిశోర్ కుమార్‌తో నాయికగా వహీదా రెహమాన్ నటిస్తుంది. శ్రీ సత్యేన్‌బోస్ దర్శకుడు. శ్రీవజ్జన్ సంభాషణలు వ్రాశాడు. బిపిన్ గుప్త, నజీర్ హుస్సేన్, గౌతమ్, మాస్టర్ అన్వర్ మున్నగువారు కూడా ఈ చిత్రంలో పాల్గొంటున్నారు.

అమర్ షహీద్

పద్మినీ పిక్చర్స్ పూర్తి గేవాకలర్‌లో నిర్మించిన ''వీరపాండ్య కట్టబొమ్మన్''చిత్రాన్ని బొంబాయి అశోక్‌భారతి హిందీలో డబ్‌చేసి విడుదలచేస్తూ వుంది.

ఈ చిత్రంలో శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, రాగిణి, పద్మిని ప్రధాన భూమికలు నిర్వహించారు. శ్రీ బి. ఆర్. పంతులు దర్శకుడు. హిందీలో సంభాషణలు వ్రాసినది దేవ్‌కృష్ణన్, పాటలు వ్రాసినది అర్జున్, సంగీతం సమకూర్చినది జమాల్‌సేన్.

సింగపూర్

శ్రీ ఎఫ్. సి. మెహరా (ఈగిల్ ఫిలింస్) నిర్మిస్తున్న ఈ చిత్రంలో షమ్మీకపూర్ నాయకుడుగా నటిస్తున్నాడు. నాయికగా మలయా తార మేరియా మెనాడో నటిస్తూవుంది. ఈమె అందచందాలు, అభినయకౌశలం అప్పుడే అనేకుల ప్రశంసల నందుకొంది.

గంగా-జమున

నటుడు దిలీప్‌కుమార్ నిర్మిస్తున్న వర్ణచిత్రం యిది. దిలీప్,వైజయంతిమాల,అన్వర్,అజ్రా, నజీర్‌ఖాన్, నజీర్ హుస్సేన్‌లుకూడా ఈచిత్రంలో వున్నారు. శ్రీ నితిన్‌బోస్ దర్శకుడు. నౌషాద్ సంగీత దర్శకుడు.

చలన చిత్రాలకు ప్రచార ఆవశ్యకత

ఎం. జి. ఎం. అంటే హాలీవుడ్ మెట్రోగోల్డ్విన్ మేయర్ ఫిలింకంపెనీ మూగచిత్రాల రోజుల్లో 'బెన్‌హర్' చిత్రం తయారుచేసింది. ఇప్పుడు తిరిగి అదే చిత్రాన్ని కొత్తగా నిర్మించింది. ఈ చిత్రాన్ని విడుదలచెయ్యడంకోసం బ్రహ్మాండమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనివిడుదలకు ప్రత్యేకంగా చేస్తున్న ఏర్పాట్లకే కొన్ని లక్షల పౌనులు ఖర్చుచేస్తున్నారు. థియేటర్లలో ప్రేక్షకులు ఈ చిత్రాన్ని చక్కగా చూసి ఆనందించడం కోసం సీట్ల ఏర్పాట్లలో మార్పులు, కూర్పులు అనేకం జరుగుతున్నాయి.

లండన్ ఎంపైర్ థియేటర్ ఈ ఏర్పాట్ల కోసం రెండువారాలపాటు ప్రదర్శనలు నిలిపివేసింది. వాషింగ్టన్‌లోని కొలంబియా థియేటర్‌కూడా థియేటర్‌లో మార్పులు చెయ్యడానికి ఎంతో ద్రవ్యంఖర్చుపెట్టింది.

'బెన్‌హర్' చిత్రనిర్మాణానికి ఎం. జి.ఎం. సంస్థ 50 లక్షల పౌనులు ఖర్చుపెట్టింది. ల్యూవాలెస్ వ్రాసిన నవల ఆధారంగా ఈ చిత్రం నిర్మించింది. 80 సంవత్సరాల క్రితం ప్రచురించబడిన ఈ నవల యిప్పటికి 150 ఎడిషన్లు ముద్రించారు. బైబిల్ తర్వాత యింత ఎక్కువగా అమ్ముడుపోయిన గ్రంథం మరేదీలేదు.

డైరెక్టర్ విలియం వైలర్ ఈ చిత్రంలో 25,000 మంది ఎక్స్‌ట్రాలను వినియోగించాడు వీరితో దృశ్యాల చిత్రీకరణకు 40 మంది అసిస్టెంట్ డైరెక్టర్లు పనిచేశారు. నాటకంగా 20 సంవత్సరాలు ప్రదర్శించబడి 40 లక్షలపౌన్లు గడించింది. 1925 లో ఎం. జి. ఎం. మూగచిత్రంగా దీనిని నిర్మించడానికి 10 లక్షల పౌన్లు ఖర్చుచేసింది. ఆ సంవత్సరంలో ఈ కంపెనీ నిర్మించిన 24చిత్రాలు ఎంత రాబడిని తెచ్చాయో అంత డబ్బూ ఈ ఒక్క చిత్రం ఆర్జించింది.

ఈ చిత్రం విడుదలకు ప్రపంచంలోని అన్ని దేశాలలోను ఏర్పాట్లు జరిగాయి. ఫిల్ములకు ప్రచారం(పబ్లిసిటీ) విలువను సూచించడానికి ఇది గొప్ప తార్కాణం.

ఇంత భారీ ఎత్తులో కాదు, కాని మనదేశంలో ముఖ్యంగా తెలుగునాట జనవరి 9వ తేదీని విడుదలకానున్న పద్మశ్రీవారి ''వెంకటేశ్వర మాహాత్మ్యం'' చిత్రానికి కూడా బ్రహ్మాండమయిన ప్రచారం జరుగుతోంది.

ఆంధ్ర, మైసూర్ రాష్ట్రాలలో 43 కేంద్రాలలో దీనిని విడుదలచేస్తున్నారు. ప్రతీ థియేటర్ దగ్గర ఎనిమిది అడుగుల ఎత్తుగల శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ''పేపర్ మోల్డ్''తో తయారుచేసి, నల్లరంగుపూసి, ఆభరణాలన్నీ రంగురంగుల కాగితాలతో అలంకరించి, ప్రదర్శించడానికి డైరెక్టర్ శ్రీ పి. పుల్లయ్య ఏర్పాట్లు చేస్తున్నారు.

విజయవాడలో శ్రీ వెంకటేశ్వరస్వామి గర్భగుడి నకలునే దుర్గాకళామందిరంవద్ద రూపొందిస్తున్నారు. ఈ ప్రచారానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చుకాగలదనుకొంటున్నారు.

వెనుక జెమినీ అధిపతి శ్రీ ఎస్. ఎస్. వాసన్ ''చంద్రలేఖ'' చిత్రాన్ని విడుదలచేసినప్పుడు దేశవిస్తృతంగా చేసిన ప్రచారాన్ని చూసి, అటు బొంబాయి, ఇటు కలకత్తాలోని నిర్మాతలు విస్తుపోయారు. ప్రచారంలోని ప్రయోజనాన్ని బాగా గుర్తించారు.

చలనచిత్రానికి ప్రచారం చాలా అవసరం. దీనిని అనేకవిధాలుగా చెయ్యవచ్చు. ఈ ప్రచారంలో నిర్మాతకు ముఖ్యంగా ఉపకరించేదీ, అవసరమైనదీ పత్రికలు. ముహూర్త సమయంనుంచి చిత్రం విడుదల జరిగేవరకు నిర్మాతకు పత్రికల సహకారం అవసరం.

ముహూర్తాన్ని గురించి పత్రికలు ముందు చిన్న వార్త. తరువాత చిత్రనిర్మాణం సాగినకొలదీ ప్రజలకు ఆ నిర్మాణ పరిస్థితిని వివరించే బులెటిన్లు, స్టిల్ ఫోటోగ్రాఫుల ప్రచురణ, విడుదలకు పిదప సమీక్ష ప్రచురించడంవిధి ఒకఎత్తు. ప్రకటనలు ఒక ఎత్తు.

స్టిల్‌ఫోటోగ్రాఫులను చక్కగా ప్రేమ్స్‌తో అమర్చి డైఅప్లికేషన్‌లో అమర్చడం, కట్ ఔట్లు, బ్యానర్లు, వాల్‌పోస్టర్‌లు, కరపత్రాలు, క్యాలెండర్లు, హోటల్ బిల్లులవెనక చిత్రం ప్రకటనలు, అగ్గిపెట్టె లేబిల్స్‌మీద ప్రకటనలు, ఇవి అన్నీ ప్రచారానికి నిర్మాతలు వినియోగించుకోదగ్గ సాధనాలే.

పేల్ పిక్చర్స్‌వారు కాబోలు తమ తొలి చిత్రానికి ప్రచారంచెయ్యడంకోసం విమానంద్వారా కరపత్రాలను నగర, పట్టణ, గ్రామప్రాంతాలలో గిరవాటువేయించారు. అదికొత్త వింత కనక అప్పుడు ఆ చిత్రానికి బాగా డబ్బు సంపాదించిపెట్టింది.

ప్రచారం ప్రాధాన్యాన్ని నిర్మాతలు గుర్తించి, కొంగ్రొత్త పద్ధతులను ప్రవేశపెడుతూవుండాలి, శతదినోత్సవాలనాడు స్టేజీమీద నటీనటులను ప్రవేశపెట్టడం ఒకపద్ధతి. తమ అభిమాననటీనటులు తెరమీద వేషంలోగాక బయట ఎలా వుంటారో చూడాలనే తహతహ ప్రజలలో వుండడం సహజం. ఆ తహతహలేనిదే చిత్రానికి డబ్బురాదు.

చిత్రంలోని పాటల పోటీపెట్టి బహుమతులివ్వడం ఒక పద్ధతి.

టిక్కెట్లమీద సంఖ్యలువేసి 'అదృష్ట సంఖ్య'కు (లాటరీ)బహుమతి యివ్వడం మరో పద్ధతి.

ఇవి అన్నీ యింతకుముందు బొంబాయి, మదరాసు, కలకత్తాలలోని నిర్మాతలు ఏదోఒక సందర్భంలో అనుసరిస్తూవచ్చినవే. అయితే ఇతర దేశాలలోని పబ్లిసిటీ విధానాలను ఎప్పటికప్పుడు గ్రహించి మన నిర్మాతలు ప్రజలలో తమ చిత్రాల పట్ల ఔత్సుక్యం కలిగించే ప్రయత్నాలు చేస్తూ వుండాలి.

ఇంతకీ చిత్రం బాగుంటేనే ఈ ప్రచారం నూటికి నూరురెట్లు లాభిస్తుంది. నోటుచిత్రానికి వెయ్యిడప్పులతో ఆర్భాటంచేసినా ప్రయోజనం లేదు. చిత్రం మంచిదైతే పదిమంది చెప్పుకొంటేనే చాలు డబ్బు పెట్టినంతవరకైనా చేతికి వస్తుందని తృప్తిపడ్డంకూడా తప్పే. మంచి చిత్రమైతే మరింత ఆట్టహాసంచేసి ప్రచారం విరివిగాచేసి ఇతర భాషలలోకూడా నిర్మించి విదేశాలకూ కూడా పంపి తనకు లభ్యమైన పరిశ్రమకు స్వదేశంలోనూ, విదేశంలోనూ, గౌరవ ప్రతిష్ఠలను సమకూర్చుకోగల అవకాశాన్ని ఏ నిర్మాత జారవిడువరాదు.

— జె. వి. ఆర్.

శాంతినివాసంలో దేవిక

విశేషాలు

అగ్రనిర్మాతల సమగ్రపథకం

16 గురు అగ్రశ్రేణి బొంబాయి నిర్మాతలు మెహబూబ్‌ఖాన్, చందూలాల్ షా, ఎస్.ముఖర్జీ, బిమల్‌రాయ్, బి. ఆర్. చోప్రా, జి. పి. సిప్పీ దేవానంద్,మోహన్‌సెగల్, కె. అసీఫ్, గురుదత్ జగదీష్ సేఠీ, గౌరీశంకర్, దేవేంద్ర గోయల్ దీప్ ఖోస్లా, సి. యం. త్రివేది, ఎం. ఎస్. అహ్లువాలియాలు భారతీయ చలన చిత్ర నిర్మాత సంఘం(ఐ. యం. పి. పి. ఎ) నుంచి తలవైదొలగారు. కార్యవర్గానికి జరుగుతున్న ఎన్నిక నుంచి ఉపసంహరించుకోవటమేకాకుండా, సభ్యత్వాలకు కూడా రాజీనామా యిచ్చారు. క్రొత్తగా చిత్ర నిర్మాతల గిల్డులో చేరటమా, లేక క్రొత్త సంస్థను స్థాపించటమా అని యింకా వీరు తేల్చలేదు. వీరు ఏంచేద్దామనుకున్నా బలపరిచేందుకు 90మంది యితర నిర్మాతలున్నారు. అంతా కలిసి క్రొత్త సంస్థను స్థాపించటమే సబబుగా వుంటుందని వీరిలో పలువురు భావిస్తున్నారు. అయితే, ఏ విషయం నిర్ణయించేందుకు రెండువారాలు పట్టవచ్చు.

80 వేల రూపాయల భారీసెట్టు

'కొంజుం సలంగై' అనే తమిళ చిత్రానికి 80వేల రూపాయిలతో బ్రహ్మాండమైన దర్బారు సెట్టు నిర్మించారు. ఇంతపెద్ద సెట్టుకి లైటింగు ఏర్పాట్లు ఎలాసాధ్యం అనే ప్రశ్న ఏర్పడింది కానీ, వెంటనే ఒకపవర్ జనరేటరుని సంపాదించటంతో కావలసిన దానికంటే ఎక్కువ కరెంటు లభించింది. ఈసెట్టుపై జెమినీ గణేశన్ 'నాదస్వరం' వూదటం, సావిత్రి పాడటం, కమలాలక్ష్మణ్ నృత్యం చెయ్యటం చిత్రీకరించారు.

జీవిత వక్రగతినిమార్చగల చిత్రాలు

ఖయిదీలకు చలన చిత్రాలను చూసే అవకాశం కల్పించాలని మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈచిత్రాలవల్ల వారు నూతనజీవితంలోనికి మేలుకొనటానికి అవకాశం వుండవచ్చుననే వుద్దేశ్యంతో యిలా చేస్తున్నారు. అయితే జేబుదొంగతనాలు, యితర నేరాలువున్న చిత్రాలను మాత్రం వారికి చూపరట.

నిరూపరాయికి పాపాయి

క్రిందటినెల 27న నిరూపరాయికి పాపాయి పుట్టాడు. బంధువులంతా, పిల్లాడికి అచ్చంగా వాళ్ళ అమ్మమ్మ పోలికలు వచ్చాయని అంటున్నారు. మెరైన్‌డ్రైవ్ లోని ఒక ఆస్పత్రిలో శిశువు జన్మించాడు. ఫొటోగ్రాఫర్లంతా ఆస్పత్రి ప్రాకి ఎగబడ్డారు. కాని పదిహేను రోజుల వరకూ పిల్లవాడిఫొటో బహిరంగంగా చూపకూడదనేసరికి వారంతా నిరుత్సాహ పడ్డారు. శిశువు బరువు 7 పౌనుల 8 ఔన్సులు.

బేబీకాని బేబీ

గత ఆగస్టులో 16వ పుట్టిన రోజుపండగ చేసుకోవటంతో బేబీప్రాయాన్ని అధిగమించిన బేబీనాజ్, ప్రస్తుతం జనుస్పైగా చిత్రాలలో నాయికగా నటిస్తోంది. 'కుమారి' గామారిన తర్వాత మొట్టమొదటగా నటరాజ ప్రొడక్షన్స్ వారి 'ఫస్ట్‌లవ్' చిత్రానికి నాయికగా సంతకం చేసింది. ఆచిత్రంలో నాయకుడు మహమూద్. అభినయంలో కూడా ఆమె చాలా అభివృద్ధి సాధిస్తోంది. మరొక అద్భుతమైన విషయం ఏమంటే, ఆమె ఒకచిత్రంలో నిత్య యవ్వననటుడు, అశోక్ కుమార్‌కు నాయికగా నటిస్తోంది.

శిఖరాగ్ర నిర్మాతలు

శిఖరాగ్ర చలనచిత్ర దర్శక నిర్మాతలు శాంతారాం, మెహబూబ్, ఎస్. ముఖర్జీలు ముగ్గురూ కలిసి బెంగాలు ప్రాంతానికి ఒక డిస్ట్రిబ్యూటింగు సంస్థను స్థాపిస్తున్నారు. ఈసంస్థ యీ ముగ్గురి చిత్రాలనూ విడుదల చేస్తుంది.

ఈ నెల 12 వ తేదీన ప్రఖ్యాత సంగీత దర్శకుడు శ్రీ ఆదినారాయణరావునూ, శ్రీ రేలంగి వెంకట్రామయ్యనూ ఆంధ్ర ఫిలిం ఛేంబరువారు విజయవాడలో సన్మానించారు. మధ్యనున్న వారు భారత ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ అజిత్‌బోస్

చిత్రసమీక్ష: 'చార్ దిల్ చార్ రాహే'

సంగీతం, నృత్యం, హాస్యం, ఉత్కంఠత, ప్రేమ వియోగం అన్నీ తగుపాళ్లలో చక్కగా మేళవించి పండిత పామరజనాలందరి హృదయాలను అలరించగల గొప్ప చిత్రం నయా సంసార్‌వారి 'చార్ దిల్ చార్ రాహే. చెత్తచిత్రాలను చూసి చూసి బూజుపేరుకున్న హృదయాలను చిగురింపచేయగల చిత్రం యిది. చిత్రం అంతటా స్వచ్ఛమైన, స్వతంత్రమైన, సరిక్రొత్త వాతావరణం. సగటు సినిమాల అవధులను అతిక్రమించి, బాక్సాఫీసు సూత్రాలనబడే బంధనాలను త్రెంచుకుని హాయిగా స్వేచ్ఛగా విహంగంలా విహరించిన మనోజ్ఞమైన ఇతివృత్తం. కరుణారసభరితమైన ఉత్కంఠ తను పోషించే గొప్ప కథ, అంతకంటే అద్భుతమైన కథనం.

నిర్మాత,దర్శకుడు,కథకుడు శ్రీ కె.ఎ. అబ్బాస్ తన ప్రతిభలో, ప్రత్యేకతలో శిఖరాగ్రమన్నత్వాన్ని(?) సాధించాడు యీ చిత్రంతో. ఆయనే వ్రాసిన ఒక నవల ఆధారంగా యీ చిత్రాన్ని నిర్మించారు. చిత్రం ప్రత్యంగుళంలోనూ, ఆయన వ్యక్తిత్వం, ప్రత్యేకత ప్రతిబింబిస్తాయి. ప్రతి నటుడి నటనలోనూ అబ్బాస్ అదుపు కనిపిస్తుంది. వేగంగా పరుగెత్తే జవంగల గుర్రాన్ని కళ్లెంపట్టి లాగి పట్టుకుంటున్నట్టు, అడుగడుగునా ఉత్కంఠను రేపుతూ, చిత్రం చివరిదాకా ప్రశ్నార్థకాలు వేస్తూ, చిట్టచివరి అన్ని చిక్కులకీ ముడులు విప్పి ఆశ్చర్యార్థకం వేస్తాడు అబ్బాస్. చిత్రం అంతంలో 'ది ఎండ్'కు బదులు 'ది బిగినింగు' అని చూపిస్తాడు. ప్రేక్షకులు దిగ్భ్రమచెంది హాలు బయటకొస్తారు. నిజానికి ఆ పాత్రలఒడిదుడుకులన్నీ సమసిపోయి, తిన్నని బాట అందుకుని క్రొత్త జీవితాలు ప్రారంభమయేది చిత్రం అంతంలోనే. అబ్బాస్ ఇంద్రజాలానికి బుర్ర రూడించుకుంటారు పండితులు. అబ్బాస్ ప్రతి చిత్రంలోనూ ఏదోఒకవిభిన్నత కనిపించి తీరుతుంది. నేలబారు కథని ఆయన తాకడు. ఈ విభిన్నతే ఆయన వ్యక్తిత్వం. ప్రతి చిత్రంతోనూ ఆయన ఒక చిన్న విప్లవాన్ని లేవదీస్తాడు ప్రేక్షకుల్లో. చలన చిత్ర చరిత్ర పథంలో ఒక మైలురాయిని దిగవేస్తాడు. ఇంతమంది అగ్రనటీనటులతో ఇంత సాహసంగా ఇంతవరకు ఎవరూ చిత్రాన్ని నిర్మించలేదు. అన్ని పాత్రలూ విభిన్నమైనవే. సమానమైన ప్రాముఖ్యం కలవే.

నాలుగు జీవిత పథాలు ఒక కూడలిలో కలుసుకుంటాయి. నాలుగూ నాలుగు విభిన్న పథాలు. కాని, వాటి గమ్యం మాత్రం ఒకటే. నలుగురు వ్యక్తులూ, తమ ప్రథమాంకం స్వరం(?) ప్రకాశించక మూర్ఛ జీవితాలను పొందుతారు.

మొదటి కథ గోవింద్‌ది. గోవింద్ (రాజకపూర్), చావలి (మీనాకుమారి) అనే కడజాతి పిల్లా చిన్నతనంలో కలిసి ఆడుకున్నారు. పెద్దయింతర్వాత ప్రేమగా మారింది. తక్కువ కులం పిల్లతో తిరుగుతున్నాడని తల్లిదండ్రులు అతని చిన్నతనంలోనే పట్నానికి పంపిస్తారు చదువుకి. తిరిగి వచ్చేసరికి చావలి పెద్దదై వుంటుంది. కన్నతండ్రిని, బంధువులనూ ఎదిరించి, ఆమెను పెళ్లిచేసుకునేందుకు సిద్ధపడే సమయానికి ఎవరో దుండగులు ఆమె గుడిసెకు నిప్పు పెట్టేస్తారు. గుడిసె బూడిదైపోతుంది. ఆమె కనిపించదు. ఆమెను వెదుక్కుంటూ పిచ్చివాడిలాతిరుగుతూ కూడలి దగ్గరికి వస్తాడు. అక్కడ ఆమె కాలి అందెలు కనిపిస్తాయి. అతడు అక్కడే వేచివుంటాడు. అక్కడే అతని కథకి 'సెమికోలన్', ప్రేక్షకుల మనస్సుల్లో ప్రశ్నార్థకంతో, వేస్తాడు దర్శకుడు.

రెండవ కథ ఒక పఠాను (అన్వర్‌హుస్సేన్) గారికి సంబంధించిన గాయని ప్యారీ (నిమ్మీ) ఆకర్షణకు దారుణంగా దగ్గరకు వస్తాడు. ప్రతి రోజూ ఆమెను తీసుకొచ్చి పఠాను గారింట దిగవిడుస్తూంటాడు. ఆమె తెల్లవారగా పాటలు పాడుతూ సహాయకు అలవాటెట్టుంది. డ్రయివరుకూ, ఆమెకూ మధ్య ప్రేమ అంకురిస్తుంది. ఆమెను వివాహం చేసుకుంటానని మాట యిస్తాడు. ఆమె వృత్తిని విడిచి యితని వెంట నడుస్తుంది. డ్రయివర్ దిలేవర్‌ఖాన్ ఆమె తల్లిని మాత్రం చేరనీయనంటాడు. తల్లిని విడవనంటుంది ఆమె. కోపంతో అతడు ఆమెని ఆ కూడలి దగ్గరే విడిచి వెళ్లిపోతాడు కారులో. ఆమె తల్లితో కూడా అక్కడొక కిళ్లీ దుకాణం పెట్టుకొని వుంటుంది. అక్కడ యీ కథ మరో సెమికోలన్.

మూడవ కథ జానీ(షమ్మీకపూర్)ది. నిరుద్యోగి. నిరుపేద. టిక్కెట్టులేని కారణంచేత అప్పు కండక్టరు అతన్ని ఆ కూడలిలో దింపేశాడు. ఆ కూడలిలో ఒక వాడలో నంలో వున్న 'హోటల్ పర్బాత్'లో సర్వర్‌గా చేరాడు. ఆ హోటల్లోనే వుంటున్న 'స్టెల్లా' (కుంకుం) అనే పిల్లను ప్రేమిస్తాడు. హోటల్ యజమాని (జీవన్) అసూయతో దొంగ సారా వ్యాపారి అని ఆరోపించి అతన్ని జైలుకు పంపుతాడు. జైలునుంచి, తిరిగివచ్చేసరికి తన ప్రియురాలు 'స్టెల్లా' హోటల్ యజమానికి భార్యగా మారిపోయింది. నిరాశతో కూడలి దగ్గరకొచ్చి కార్లు మరమ్మత్తు షాపు అనే పేరుతో దొంగ సారా వ్యాపారం చేస్తూంటాడు. అతని ఖాతాదార్లలో సంపూర్ణసింగు అనే గనుల కంట్రాక్టరు ఒకడు. చావలి అతని కంపెనీలో పందలమంది కూలీలలో ఒకతెగా పనిచేస్తోంది. అతను ఒక రోజు ఆమెను బలాత్కరించబోతే ఆమె సీసాలతో కొట్టేసరికి స్పృహతప్పి పడిపోతాడు. చనిపోయాడనుకొని ఆమెమీద హత్యానేరం మోపుతారు.

నాల్గవ కథ నిర్మల్‌కుమార్ (జైరాజ్)ది. చార్ దిల్ చార్ రాహే...

న్యాయంకోసం పోరాడటం అతని జీవిత లక్ష్యం. ఆమె తన గాథ అంతా అతనికి చెప్తుంది. అతను గోవింద్‌కోసం ఆరాతీస్తుంటాడు. కూలీలందర్నీ ప్రోగుచేసి అందరినీ ఒక త్రాటిమీద నడిపి దేశాభ్యుదయంకోసం పాటుపడాలని అతని ఆశయం. కనిపించినవారందరికీ బోధిస్తూంటాడు. అంతా కలిసి కొండలను త్రవ్వుతూంటారు. ఈ సందర్భంలోనే దిలేవర్‌ఖాన్ (డ్రయివరు) అతనికి తటస్థపడతాడు లారీతో. ఒకరోజు వారిద్దరూ లారీలో వస్తూండగా తుఫాను వస్తుంది. జానీని చంపేందుకు కుట్రపన్నుతున్నారని తెలిసి, ఆ విషయం తెలపటానికి 'స్టెల్లా' పరుగెత్తుకొస్తూ, దారిలో స్పృహతప్పి పడిపోతుంది. డ్రయివరూ, నిర్మల్‌కుమార్ ఆమెను మోసుకొని జానీ వుండే షెడ్డుకి తీసుకువస్తారు. ప్యారీ వుండే దుకాణం కూలిపోతుంది. వాళ్లని కూడా వీరు రక్షిస్తారు. డ్రయివరూ, ప్యారీ కలుసుకొంటారు. గోవింద్ వుండే పాకను పరామర్శించటానికి వెళ్లిన నిర్మల్‌కుమార్ అతన్ని కూడా తన ముఠాలో కలిసి కృషిచెయ్యమని బోధిస్తాడు. అంతా కలిసి నవ భారత నిర్మాణం ప్రారంభిస్తారు. ముగ్గురి జీవితాలను చక్కబరచి, తిన్నని దోవ చూపిన నిర్మల్‌కుమార్ గనుల కంట్రాక్టరు కుట్రవల్ల మరణిస్తాడు. 'ది బిగినింగు'తో చిత్రం ముగుస్తుంది.

ఈ చిట్టచివరి విషాదాలూ, పీడలూ పాతవే అయినా, అబ్బాస్ ప్రేక్షకుల హృదయాలకు హత్తుకు పోయేవిధంగా వాటిని చిత్రించాడు. అబ్బాస్‌కాక మరో రెండోతరగతి దర్శకుడు యీ సీనులు చెప్పితే కుదుర నవాలుగా వచ్చేవి. అనిల్ బిస్వాస్ సంగీతం, అబ్బాస్ యింకా ఎంతో చెప్పాలనుకుని చెప్పలేక వదిలేసినదానికి వ్యాఖ్యానంగా వుంది. ఉన్నవి మొత్తం ఆరు పాటలు. అన్నీ చాలా బావున్నాయి. ముఖ్యంగా మొదటి మూడుపాటలు వరసకే పాడిన (లతా మంగేష్కర్) మరీ అద్భుతంగా వున్నాయి. అటువంటి భరించలేక కంటివెంట నీళ్లు వచ్చేస్తాయి ఆ పాటలు అంత గొప్ప వరుసలు—హిందూస్థానీ బాణీలో.. నవరంగ, సుజాత చిత్రాల తర్వాత యింత హాయైన సంగీతం యీమధ్య వినిపించలేదు.

నటులలో ఏ ఒక్కరినీ తక్కువ చెయ్యడానికి వీలు దొరకదు. షమ్మీకపూర్, అంతా ఇంత చక్కగా నటించటం విశేషం. ఇందుకు దర్శకుడు చాలా అభినందనీయుడు. రాజకపూర్, మీనాకుమారి, నిమ్మీ తక్కువకాని వారు. ప్రతి ఒక్కరూ చూడతగిన చిత్రం 'చార్ దిల్ చార్ రాహే'.

—నా ర శ

నయాసంసార్ వారి ''చార్ దిల్ చార్ రాహే''లో మీనాకుమారి, రాజకపూర్

చిత్రసమీక్ష: ''చాంద్''

తస్వీర్‌స్తాన్ వారి 'చాంద్' లేఖ్‌రాజ్ భాక్రి దర్శకత్వంలో సినీమావాళీ కరుణారస భరితంగా శరత్ నవలల నమూనాలో నటుడు చిత్రంగా రూపొందింది.

కపూర్ (బల్‌రాజ్‌సహానీ) అనే యువకునికి బోలెడుడబ్బు,భారీసెట్టు అంతఃకరణంఅంతకన్నా విశాలమైన హృదయం, సుగుణవతియైన కమల (పండరీబాయి) అనే భార్య పెరుగుతున్నప్పటికీ వుంటాయి. కానీ వంశోద్ధారకుడు ఒక్కడైనా కడుపున పడకపోవటంతో ఆమెకూ, అతనికీ కూడా సమస్యగా, బాధగా, నిస్సారంగా ఈ సినిమాగా తయారవుతుంది జీవితం. మన మెరుగని కాలంలో అయితే పుత్రకామేష్టి యాగంచేసేవారు రాజులు. కాని కపూర్‌కి మరొక స్త్రీని వివాహం ఆడటంకన్నా గత్యంతరం వుండదు, భార్య విశాల హృదయుని కనుక వాలే వివాహం చేసుకోవాలని ప్రోత్సహిస్తూ, బతిమాలుతుంది. అతి కష్టంమీద అతడు ఒప్పుకుంటాడు. తన నౌకరు చుట్టాలలో ఒక అమాయకమైన అల్లరి పిల్ల వుంది. ఆమె పేరు విమల (మీనాకుమారి). ఆమె తండ్రి బీదవాడు కావటంచేతనూ, రెండోపెళ్లి అయినా కపూరు పుదారుడు కావటం వల్లనూ, విమలకూ, కపూరుకూ వివాహం అవుతుంది. మొదటి భార్య మీద జాలితో, తాను తప్పుచేశాననే మనస్తాపంతో అతడు విమలను సమీపించలేడు. వారిద్దరి మధ్య పొత్తుకుదర్చాలని కమల ఎంతో ప్రయాసపడుతుంది. పనిమనిషి చెప్పుడుమాటలవల్ల విమలకు కమలపై ద్వేషం కలుగుతుంది. విమలకు మగపిల్లవాడు పుడతాడు. భర్త అనుకూలంగాలేడని పిల్లవాణ్ణి కూడా విడిచి పుట్టింటికి వచ్చేస్తుంది. పిల్లాణ్ణి తనకిచ్చివెయ్యమని పేచీ పెడుతుంది. కోర్టు కెక్కుతుంది. ఓడిపోతుంది. పిచ్చెక్కుతుంది అప్పుడినుంచి అర్ధరాత్రి ఇంటికి పరుగెత్తుకొచ్చి, పిల్లాణ్ణి తీసుకుని కోర్టువెంట, వంతెనల మీద, రైలుపట్టాలమీద, పరుగెత్తి, కల్లుం మాక్కు హడావుడి అంతా చేసి, నదిలో పిల్లవాడితో సహా దూకుతుంది. వెంట పరుగెత్తుకున్న కపూర్‌కూడా ఆమెను రక్షించేందుకు నదిలో దూకుతాడు. తర్వాత సీనులో ఆమె, పిల్లవాడు బతుకుతారు. అంతాకలిసి కిలకిలా నవ్వుతారు. ఇందులో శరత్ నమూనా దేవత కమలగా పండరీబాయి, విమలగా మీనాకుమారి నటించారు. మీనాకుమారి గొప్పగా నటించింది. అంత నేలబారు పాత్రను అంత వున్నతస్థాయికి పుద్ధరించి ప్రేక్షకుల సానుభూతి పొందటం ఆమెకే చెల్లింది. బల్‌రాజ్ సహానీ పూర్తిగా హాలీవుడ్ నటుడిలా నటించాడు. ఆఫీసులో అయితే పరవాలేదు కానీ, స్వంత ఇంటిలో భార్య దగ్గర కూడా, హాలీవుడ్ నటుడిలా అభినయించటం, పోజులివ్వటం కృత్రిమంగా, ఎబ్బెట్టుగా వుంది. పండరీబాయి ముచ్చటగా నటించింది. సుందర్ హాస్యం తాకటాలుగా వుంది.

హేమంతకుమార్ సంగీతం ప్రత్యేకంగా చెప్పుకోతగింది. పుష్ప బాలాగారు పాటల్లోనూ సుందర్, తదితర ఆడా మగా కలిసి పాడిన కవ్వాలి పాట మినహా మిగతావన్నీ (లతపాడినవి) చక్కని వరసల్లో హాయిగా వున్నాయి. పాటల చిత్రీకరణ విసుగుపుట్టించినా, విడిగా వింటే పాటలు బాగా వుంటాయి. నేపథ్య సంగీతం గొప్పగావుంది.

ఈ చిత్రంలో ఇంటర్‌వెల్‌వరకూ, కపూర్ రెండో పెళ్ళి చేసుకోకపోవడం వల్ల, వుండే యిబ్బంది బాధలూ, తర్వాత, చేసుకుంటే వుండే బాధలూ వర్ణించారు. రెండింటినీ అనాకంపేసి వివరికి, చేసుకోవడమే మంచిదని తేల్చారు దర్శకులు. చిత్రం ఆద్యంతం కథానాయకునితో [illegible] వుంది.

డబ్బుచేసుకోగల హంగులు కూడా చిత్రంలో అంతగా కనబడవు.

''నిత్యకళ్యాణం—పచ్చతోరణం''లో రమణాచలం, గిరిజ.

ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు శ్రీ బి. నాగిరెడ్డి విజయవాడలో ఫిలింఛేంబరు నూతన భవన ప్రవేశోత్సవం జరుపుతున్న దృశ్యం.

తారాబలం

1960 సంవత్సర ప్రారంభానికి తెలుగు చలన చిత్ర తారామండలి తారాబలం యీ క్రింది విధంగా వుంది:

	చిత్రాలు
నాగేశ్వరరావు	11
రామారావు	16
జగ్గయ్య	15
గుమ్మడి	17
రంగారావు	8
రేలంగి	22
అంజలీదేవి	6
సావిత్రి	12
జమున	8
కృష్ణకుమారి	14
జానకి	3
భానుమతి	1

దక్షిణాది చిత్రపరిశ్రమ

1959 లో దక్షిణ భారతంలో మొత్తం 76 తమిళ చిత్రాలూ, 44 తెలుగు చిత్రాలూ, 5 కన్నడ చిత్రాలూ, 3 మలయాళ చిత్రాలూ, 5 హిందీ చిత్రాలూ నిర్మించబడ్డాయి. వీటిలో సుమారు 80 సాంఘిక చిత్రాలు, 30 వరకు జానపదాలూ, 3 చారిత్రాత్మకాలూ, 19 పౌరాణికాలూ.

రుక్మిణీ హరణం

దశమస్కంధము

[ఉత్తరభాగము]

(గత ఆదివారం సంచిక తరువాయి)

వది[illegible] తొంగింది [illegible] [illegible] ప్రకృతి [illegible] [illegible]. [illegible] గోపాలుని [illegible], [illegible] సంక్రమించి వచ్చుచున్నాయి. [illegible] [illegible] కస్తూరీపుగంధి నంద [illegible] [illegible] [illegible]. [illegible] ఆ [illegible] [illegible], [illegible] [illegible]. [illegible] [illegible] అగ్నిద్యోతనుడు [illegible] [illegible]. ఆ [illegible] ద్విగుణీకృతమవుతుంది. ఏమి వార్త తెలుసాడో అని మనస్సు గాలిపటంలాగు కొట్టుకుంటూంది. ముహూర్తకాలంలో శుభమూర్తిగా అగ్నిద్యోతనుడు లోనికి వచ్చాడు. 'అమ్మాయీ! వచ్చాడు, కృష్ణుడు' అన్నాడు ముందుగా. ఆనందాతిరేకంతో వణకిపోతూ శాతోదరి రుక్మిణి సాష్టాంగంగా నమస్కరించింది. 'కల్యాణమస్తు' అని సాదరంగా దీవించాడు బ్రాహ్మణుడు. ఆసనం చూపి, దరహాసముఖియై చేతులుజోడించి, నిలిచిఉన్న రుక్మిణిని ఆశ్వాసిస్తూ, 'బిడ్డా! నీ సౌందర్యగుణాలకు కృష్ణుడెంతో మెచ్చుకున్నాడు. తనవెంటా నాకు కానుకలిచ్చాడు. మద[illegible]యుధుడై వచ్చాడు. శిశుపాలుని పక్షం వాళ్ళను, [illegible] [illegible] వచ్చినా నిర్జించి [illegible]విధానంగా నిన్ను తీసుకొనిపోయి పెండ్లి చేసుకుంటాడు. నీ వ్రతము, అదృష్టమూ ఫలించాయి. అని శుభవార్త చెప్పాడు.

రుక్మిణి మేను పులకరించింది. బ్రాహ్మణుడు తెలిపిన ఒక్కొక్కమాట రతనాలమూటగా, భాగ్యపుమూటగా, తేనెతేటగా [illegible] అమెకు. 'బంధుచింతామణీ! [illegible] సంతసమూర్తివి! నయమున్న [illegible] నాకోసం శ్రమపడి, ఉత్తమమైన [illegible] వెళ్ళి, నా సందేశం వందనంతో అందించి తోడితెచ్చావు. నా సౌభాగ్యముతోపాటు ప్రాణాలు నిలిపిన పుణ్యశాలివి నీవు. నీకు నేను ప్రత్యుపకారం ఏమి చేయగలను. నీ బిడ్డగా నన్ను భావించి దీవించు. సాంజలిబంధంగా నీకు మ్రొక్కుతున్నాను. మన్నించు' అని నమస్కరించింది రుక్మిణి. ఆ బ్రాహ్మణుడు 'శుభమస్తు' అని దీవించి, 'అమ్మా! నా అదృష్టం వల్ల నీమూలంగా కృష్ణునకు రాయబారి నయ్యాను. ఇంత మహత్తరకార్యంకోసం నన్ను నీవు నియోగించడం చాలదా? కోటిజన్మలెత్తినా యీలాటి పుణ్యకార్యంచేయవలసిన అదృష్టం ఏలాగు కలుగుతుంది? మహాలక్ష్మివి నమ్మా నువ్వు. నీవు సంతోషించడమే నాకు ప్రతిఫలం. నీ దాంపత్యానికి తగిన కొడుకునుగన్న తల్లివై వర్ధిల్లు నా చిట్టితల్లీ!' అని ఆశీర్వదించి, సెలవుతీసుకొని అగ్నిద్యోతనుడు తననింటికి వెళ్ళిపోయాడు. నా నోములు ఫలించాయి అని మాత్రమే రుక్మిణి అనుకున్నది.

అంతలో భీష్మకుడు రామకృష్ణులు వచ్చిన వార్త విని మంగళవాద్యాలతో ఎదురువెళ్లాడు. శుభగుణరోచిష్ణులైన రామకృష్ణులను తోడితెచ్చి వివిధాలంకారసుందరములైన మందిరములలో వారికి విడిది ఏర్పాటుచేశాడు. [illegible] అంగాగా వివిధాలంకారాభరణాలు కానుకలిచ్చి యథోక్తవిధిగా సంభావించాడు. వారితో వచ్చిన బంధుమిత్ర సేనాజనానికి ఉచితమైన సత్కారాలు జరిపించాడు. ఇదేవిధంగా నానా దేశాగతులైన నృపతులకూ, వారి పరిజనానికీ తగిన మర్యాదలు చూపాడు.

అందరి రాకతోపాటు శ్రీకృష్ణుడు వచ్చినట్టు పురవాసులకు తెలిసింది. ఒక్కొక్కరే వచ్చి, బారులుతీరి, గుమిగూడి నిండువేడుకతో పద్మాక్షుని చూచి ముగ్ధులయారు. కృష్ణముఖ సరోజమును తమ నయనపుటాలతో తనివితీరా త్రాగి పరవశులయారు. తమలో తాము అనుకుంటున్నట్టు అనేశారు.

మన రాచపట్టికి తగినవాడు కృష్ణుడొక్కడే. ఏనికి తగిన వధువు మన రుక్మిణి మాత్రమే. తగిన వధూవరులను కూర్చి బ్రహ్మ తనకు వచ్చిన నింద ఇన్నాళ్లకు పోగొట్టుకున్నాడు. మన పుణ్యం ఫలించి కృష్ణుడు శత్రుమర్దనుడై రుక్మిణిని చేపట్టవలసిందే అని అనుకుంటూ ఇండ్లకు మరలిపోయారు.

గౌరికి మ్రొక్కి రావలసిన వేళ ఇది అని పురోహితుడు చెప్పగా, మంగళవాద్యాలు మిన్నుముట్టినట్టు మ్రోగాయి. విద్యుత్కాంతి వీరభటులు బరాబరులుచేస్తూ ముందు నడుస్తున్నారు. వారాంగనలు పింఛవంటల పళ్లెరాలు పట్టుకొని ఒయ్యారంగా వెళుతున్నారు. పూజాకుసుమాలు, సుగంధపాత్రలు, నూతనవస్త్రాలు పట్టుకొని మూర్తీభవించిన సౌభాగ్యదేవతలా అనేట్టు విప్రకాంతలు ముందు వస్తున్నారు. భేరీభాంకారాలు, వేణువుల విన్నాణపు ధ్వనులూ, మద్దెలల దిందిమధ్వానాలూ, శంఖాల హుంకారాలూ అఖండదీక్షతో వినవస్తున్నాయి. చెలికత్తెలు చతురోక్తులతో నవ్విస్తుండగా, తల్లులూ, చుట్టపక్కాలూ దీవిస్తుండగా గౌరీపూజకు రుక్మిణి బయలుదేరింది. గౌరీపూజకు బయలుదేరిన బాలామణి రుక్మిణి వధూమంగళవేషం పవిత్రభావనంతరికి నిశాంతమై ఉంది.

పల్లవి నటీజాలంతో జలకమాడింది. క్షీరాబ్ధి మట్టుపీర కట్టుకొన్నది. జరీబుటా రైక తొడిగింది. తడియార్చి తీర్చి జారుసిగ అల్లుకొన్నది. నవ్వీగరిక చిగుళ్ళు, సన్నజాజులు, మొగలిరేకు జారుసిగలో ముడుచుకున్నది. చెవులకు ఉంచుకున్న రవలకమ్మలు గోరు వెలుగులు ఆ జాలా గులాబిరెక్కలనుపోలిన చెక్కుటద్దాలపై చిందులుతొక్కుతూ [illegible]. నడుమున కట్టిన సిరిమువ్వల ఒడ్డాణము మెరుగులు మురుగులుగక్కుతున్నాయి. లేవయసులిగితో నిగనిగలాడే చేతులకు తొడిగిన గాజులూ కంకణాలూ అనంగుని కుసుమబాణం విలాసాలకు వికాసాలు దిద్దుతున్నాయి. ముద్దు మోగాన దిద్దిన కుంకుమ బొట్టు కారుమబ్బు లల్లే ముంగురులమధ్య పున్నమ చందమామ వన్నెలకు వంకలు దిద్దుతూన్నట్టుంది. గండుమీలగం డడగించే కన్నులకు దిద్దిన సన్నకాటుకరేఖ మీనకేతనుని పతాకకు జోకగా ఉంది. వెండువంటి వయసుతో, స్వయంవరపు సొగసుతో, కృష్ణ వ్రణం చేసిన మనసుతో ఆ మనస్విని అంబకు నివేదించవలసిన ఉపహారపాత్రను చేత నుంపుకొని వెన్నెలలా వికటే పరువులువారే కనుదోయి హోయలుతో మందగమనంతో బయలుదేరింది.

ఆ విధంగా గౌరీపూజకు రుక్మిణి బయలుదేరగా వెంట మస్తాబూ, పరిజనమూ పయనించారు. వందిమాగధులు స్తోత్రాలుచేస్తున్నారు. క్రమంగా అందరూ దుర్గగుడికి చేరారు. గుడికి చేరిన వెంటనే రుక్మిణి కాళ్ళు చేతులు కడుగుకొని, ధ్యానించి శుచియై గౌరి సమీపానికి వెళ్ళింది. సువాసినులైన భూసురభామినులు సుహాసినులై భవసతియైన భవానికి వస్తుటితో స్నానంచేయించి గంధాక్షతలు సమర్పించి తాము తెచ్చిన క్రొత్త చీరలూ, పూలమాలలూ, రత్నాలంకారాలూ దేవికి అలంకరించి, ధూపదీపాలిచ్చి బహువిధములైన ఉపహారాలు నివేదించారు. మంగళహారతు లెత్తి మంగళాంగియైన రుక్మిణిచే గౌరికి మ్రొక్కించారు. అపుడా బ్రాహ్మణపత్ని గౌరీదేవిని ఈ విధంగా వేడుకున్నది.

'శంకరసతీ శర్వాణీ! దయాంబురాశీ! నన్ను దయజూడు తల్లీ! భక్తకల్పవల్లీ! నిన్ను నమ్మిన పిల్లను. నా కోర్కె తీర్చు భవానీ! నీవు శంకరుని అర్ధాంగివై ఉన్న నైజము తలచుకొని నన్ను కృష్ణునకు ఇల్లాలిని చేయుమమ్మ! మేటిపెద్దమ్మా నీవూ, శంకరుడూ ముజ్జగాలకూ తల్లిదండ్రులు, శ్రీల పురాణదంపతులని, నమ్మినవారి కోరికలు తీర్చేవారని నమ్మి నిన్ను సేవిస్తున్నాను. నా యావజ్జీవమూ నిన్ను పువ్వులతో పూజించుకుంటూ ఉంటాను. నిత్యకల్యాణీ, నన్ను మన్నించి ఆ నందుని పల్లవాని నాకు మగనిగా కూర్చి రక్షించు అని వేడుకొని ముమ్మారు మ్రొక్కి ఆ చక్కరబొమ్మ సుమంగలులైన బ్రాహ్మణాంగనలకు లవణపూపాలూ, తాంబూల కంఠసూత్రాలూ, ఇక్షుదండాలూ ఇచ్చి పూజించింది. వారవన్నీ తీసుకొని సేసలు చల్లి, రుక్మిణిని మనసారా దీవించారు. మళ్లీ గౌరీ వందనంచేసి రుక్మిణి నగరికి పయనం సాగించింది.

వెలుల, బంధువులు చుట్టూ నడుస్తున్నారు. కారుమబ్బు నడుమనుండి వచ్చిన మెరపుతీగలాగు గుడినుండి రుక్మిణి వెలుపలకు వచ్చింది. మానససరస్సులో బంగారు తామరపువ్వుల మధ్య రాజహంసివలె వెలుపల మధ్య ఒయ్యారంగా ఒక చెలికత్తె భుజాన చేయి ఉంచి నడుస్తూంది. చెక్కుటద్దాలపై తూగాడు రతనాలకమ్మల మెరుగులతో, ముఖపద్మాన మూగిన తుమ్మెదల వలె ముంగురులు చిరుగాలికి అల్లలాడుతూండగా, లేయెండకు కందిన సొగసు చూపే చిరునవ్వులతో, మల్లెమొగ్గల నిగ్గులకు పెరపెట్టినట్టు పలువరుస మెరిసి పాటింపు కెందెదవి పొందికతో వస్తూన్న రుక్మిణి త్రిభువనమోహన మన్మథకేతనాన్ని ఎద నక్కరింపుతున్నట్టు గారికి తూగుతూంది. వదులు ఒట్టి కందర్పుడు సందడిగా ఎదనుండి పెరికి జళిపించి విసిరేసిన బాణాలను మించి ఆ మిందుచూపులు రాజవీరుల హృదయాలు భేదిస్తున్నాయి. మల్లవి మ్రోగే అబాలపాదమంజీరాలచప్పుడు విని రాచవారి గుండెలు ఝల్లు మంటున్నాయి. అడుగులలో అడుగులువేసుకొంటూ వీరమోహినియై వస్తూన్న రుక్మిణిని చూచి స్వయంవరానికి వచ్చిన రాచవారంతా మీసాలు దిద్దుకొంటూ రథాలపై రివిగా కూర్చున్నారు. ఒక్కసారి మెరుపుమెరిసినట్టు రుక్మిణి రాజలోకంపై అలోకనం నిగిడించింది. ఆ సుందరి సుందరదరహాసవిలాసాలతో వెలువకనమాను రాజలోకాన్నికి ముక్తైక్యం ఎంది. దానితో నాతికి ధైర్యం దిగజారిపోయింది. గాంభీర్యం సన్నగిల్లింది. గౌరవం వరాతి అయింది. నోట మాట రాలేదు. వైమరుపుతో చేతులు పట్టువిడి ఆయుధాలు నేలపై పడి జోహారు చేసినట్టయిపోయారు. మరుక్షణంలో తావ్వే నేల కూలారు. సవిలాసంగా ఆ విలాసిని ఎడమ వేలిగోటితో ముంగురులు పద్దుకుంటూ పయ్యెద సవరించుకుంటూ మెల్ల మెల్లగా అడుగులువేస్తూ మేరుపర్వతంమీద నున్న నీలమేఘంవలె బంగారురథంపై నున్న శ్రీకృష్ణుణ్ణి చూచింది. చూచి, క్షణం ఆగి, మనసులో అనుకొన్నది. నేను కోరుకొన్న పురుషుడితడుగో! అమ్మయ్య, నానోములీడేరాయి. నా కోర్కెలు సఫలం అయాయి. గౌరి కరుణించింది. ఆహా! కేవలమైనా కిరియురాని సర్వమంగళాకారుడు, పురుషోత్తముడు, వనమాలి, దనుజోన్మూలి, జయావహిష్ణుడు, కృష్ణుడు నాకోసం వచ్చాడు. ఏమి నా అదృష్టం అని ముందడుగు వేసింది. తేరు సమీపించింది. అడుగులు తడబడుతున్నాయి. ఒడలు జలదరించింది. ఒక్కమారు తలయెత్తి ఒరకంట చూచింది. ఆ మాపులకు చిరునవ్వు చెలికత్తె అయి శ్రీకృష్ణునకేమో చెప్పింది. నడుము వడకి అడుగు పడదు. సిగముడి వీడి జాజులు చుక్కలవలె జలజలా రాలాయి. కాటుక కనుదోయినుండి ఆనందబాష్పాలు ముత్యాలవలె రాలాయి. తెలియరాని తడబాటుతో ఆ వడకే వడకతో పైట జారిపోతూంది. దానిని సవరించే తొందరపాటులో కరకంకణాలు సల్లమంటూ కృష్ణునకు జయగీతా లాలాపించుతున్నట్టున్నాయి. బంధురావపుష్పిష్ఠి కింకిణులు మందరక్షపోలాలు చెమర్చాయి. సందేహం, సిగ్గు, వలపు కలగలుపై రుక్మిణిని మరి ఒక్క అడుగైనా ముందుకి వేయనీలేదు. సరిగా రథచక్రం దగ్గరకు వచ్చింది. చటాలున కృష్ణుడు చేయిచాచి రథంమీదకు తీసుకున్నాడు. మేఘం గర్జించినట్లు దారుకుడు కొరడా కొట్టాడు. రథచక్రాలు నేలకు అంటనీకుండా శరత్కాల మేఘాలలాగు గుర్రాలు దౌడుతీశాయి. మేఘములో అడగియున్న మెరపుమాదిరిగా కృష్ణుని అంటిపెట్టుకుని రుక్మిణి రథంపై కూర్చుంది. రథం సాగిపోతూంది.

తలాలు కొట్టిన జరాసంధాదులు కళ్ళు విప్పి చూశారు. రుక్మిణీకృష్ణులు కూర్చున్న రథం శరవేగంతో పోతూంది. సింహంవచ్చి తనసొత్తు తీసుకుపోతూంటే దిగులుదిగులుగా చూస్తున్న నక్కలవలె శిశుపాలాదులు మిణుకుమిణుకుమని రుక్మిణిని తీసికొనిపోతూన్న కృష్ణుణ్ణి చూస్తున్నారు. వానివెంట ఘూర్జిల్లుతూన్న సముద్రుడులాగు అపారవాహినీసమేతుడై బలభద్రుడు శంఖం పూరిస్తూ నడుస్తున్నాడు. కృష్ణరథం ద్వారకానగరంపోయేదారికి మళ్ళింది.



జరాసంధుడు, సాళ్వుడు, ఇంకా వీరాలు పలికిన రాజవీరులు ఇది తమకు తలవంపులుగా కలిగిన అవమానం అని సిగ్గుపడ్డారు. పోనివ్వకూడదని అనుకొని మచ్చరించారు. మూర్ఖాగ్రేసరుడు రుక్మిపట్టుదల దానికి తోడయింది.

"రుక్మిణితోపాటు మనకీర్తి నీకాడా తాక్కొని గొల్లలు పోతున్నారు. మృగరాజులకీర్తిని నక్కలెత్తుకు పోతున్నట్టుంది. శూరులమూ, వీరులమూ అని పేరుపొందినవారం. సమయం వచ్చింది. నడుములు కట్టండి. ముందుకి ఉరికి శౌర్యం, వీర్యం ప్రకటించండి. రుక్మిణిని విడిపించి తెచ్చుకోకపోతే పలుగురిలో నగుబాటు. ఇక తలెత్తుకొని తిరగలేము. అని ఒకరినొకరు హెచ్చరించుకొని జరాసంధాదులు తమతమసైన్యాలను పురిగొలిపి యదువీరుల నెదిరించారు. అపారంగా బాణవర్షాసారం కురిశారు. యాదవులు వెనుకకు తిరిగి ఓహాటించి నిలిచి శరవర్షంతో జవాబు చెప్పారు. అప్పుడు రుక్మిణి బెదరుతూ కృష్ణుణ్ణి చూచింది. కృష్ణుడా భీతహరిణేక్షణను సముదాయించి 'జలజాక్షీ! భయపడకు. మనవారు క్షణంలో పగవారిని మట్టుపెట్టి, జయలక్ష్మిని నీకుతోడుగా తీసుకువస్తారు. అడుగో మా అన్న బలరాముడు, భీమబలుడు, తన బలాన్ని సముద్రతరంగాలవలె ముందుకి ఉరికిస్తున్నాడు, చూడు. భయపడక'ని మృదువుగా వెన్నుగిట్టి ఓదార్చాడు.

ఒక్కొక్క యదువీరుడు ఉక్కుమిగిలి నారి ఎక్కుపెట్టి విడుస్తూన్న బాణం అరివీరుల గుదులు గుదులుగా పడివి పృథివికి బలితెట్టుతూంది. ఎగురుతూన్న ఖడ్గాలు మిణుగురులు విమ్ముతూ మృత్యుదేవత వాలుకకు శత్రువీర రక్తంతో తృప్తికలిగిస్తున్నాయి. బలభద్రుని పాతాళానికి అణిద్యౌక తలవాడి [illegible] ఖాతకానికి కంతమూల అవుతున్నాయి. తెగిన రథాలతో, ఒరిగిన గుర్రాలతో, పడిన ఏనుగులతో, అరిచే కాల్బలంతో శత్రుసైన్యం చిందరవందర అయి పలపలబడిపోయింది. [illegible] నట్టూ, [illegible] తెలిసినట్టూ అయింది. ఇల్లాలిని పోగొట్టుకొన్నవానివలె శిశుపాలుడు సొకమంతా సన్నగిల్లి ఒంటి ప్రాణంతో ఒంటరిగా నిల్చి, [illegible] తెల్లబోయై గాలమాతో నిట్టూర్పులు విడుస్తూ ఏడుస్తున్నట్టు ఒక చోట నిలిచి ఉన్నాడు. తెలిసిచూసుకొని జరాసంధుడు మొదలైన మహాయోధులు ఒక్కొక్కరే వానిదగ్గరకు చేరి—

'శిశుపాలా! ప్రాణాలతో బయటపడ్డావా? అంతే చాలు. పెండ్లిమాట దేవుడెరుగును కాని, బ్రతికుంటే భార్యలు రాకపోరు.' అని [illegible] ఓదార్చారు. వారిలో పెద్దవాడు జరాసంధుడు శిశుపాలుణ్ణి చేతబుచ్చుకొని ఉత్తరీయముతో మొగాన కన్నీరు తుడుచు [illegible],

'మిత్రుడా! విచారించకు. నీకు ఒకరహస్యం చెబుతున్నా విను. బ్రహ్మగీసిన వ్రాతగీటు తప్పించడానికి ఎవరికీతరంకాదు. ఈశ్వర సంకల్పం ఈలాటిది అని పూహించడం దేహధారులకు సాధ్యంకాదు. దేహధారి అస్వతంత్రుడు. ఈశ్వరుడొక్కడే స్వతంత్రుడు. గారడీవానిచేతిబొమ్మలాగు ఈశ్వరునిచేతిలో మనం బొమ్మలమై ఆయన ఆడించినట్లు ఆడుతూ ఉంటాము. ఈశ్వరుణ్ణి విరోధించేసే పురుషకారం నిష్ఫలం అవుతుంది. దుఃఖం తెచ్చుకొని ప్రయోజనం లేదు. నాకథ నీకు తెలియదా? మునుపు నేను పదేడుమారులు మధురాపురంమీద దండెత్తి ఈ కృష్ణునిచేతిలో ఓడిపోయాను. బలరాముడు నన్ను పట్టి బంధించాడు. అప్పుడు కృష్ణుడే కనికరించి విడిపించాడు. పద్దెనిమిదవసారి నేను వెళ్ళి దాడిచేశాను. పూర్తిగా చేతులెత్తకుండానే ఈ కృష్ణుడు పరారి అయిపోయాడు. దుర్నిరీక్ష్యమైన పరాక్రమంతో యాదవుల నోడించి జయించివచ్చాను. జయాపజయాలూ, మోదఖేదాలూ విమర్శించడంచేసి, నిర్ణయించవలసినవి కావు. నాకే ఆశ్చర్యం వేసింది. కృష్ణుని చేతిలో ఉన్న చక్రం ఇంకా మనపై పడకముందే, అది అలాగు తిరుగుతూనే ఉంది. మనమైన్యం మీద నవ్విన దైవ అనుకూలవర్ణం తట్టుకోడం ఈ నాడు మనశక్తాక ఫాలాక్షుడున్నా సాధ్యంకాని విషయం. యాదవులకిది మంచికాలం. త్రిలోకాధిపతి శచీపతికూడా మనపేరు చెబితే జోహారు చేస్తాడు. అలాటి అసహాయశూరులం కృష్ణుని తేరిచూడలేకపోయాం ఈ సందర్భంలో. యాదవులు యమభటులులాగు విజృంభించి గెలుపొందారు. కసీ! మనకు మేలైన కాలం రాకపోదు. యాదవుల పని పట్టించకపోను. కాలఘోషాత్వంవల్లవచ్చిన యీ ఓటమిని సాటించ మనస్సు మళ్లింపకు. పెళ్లికోసం ఇంత బెంగ యెందుకోయీ! వెర్రివాడా! తుంటరిగొల్లవాడెత్తుకపోయిన పిల్లకోసం ఇంత తల్లడిల్లడాలెందుకు? దానిని తలదన్నే కన్య నీ ఇల్లాలుగా రాకూడదటూ? వెళ్ళు..... అని బుద్ధులు చెప్పి, తన స్నేహితులతో, చావగా మిగిలిన సైన్యాలతో తనపూరికి పోయాడు. అదేవిధంగా మిగిలిన వారంతా తమతమదారులు చూచుకున్నారు. తేలుకుట్టిన దొంగవలె నోటమాటలేక వచ్చిన త్రగాపాటుకి తలవంచుకొని శిశుపాలుడు మళ్లిపోయాడు. మిగిలినవాడు రుక్మిణిపెద్దన్న రుక్మి. చెల్లెలిని గొల్లవాడెత్తుకపోతున్నాడే అని వానికి రుసరుస పుట్టింది. వినవినలాడాడు. దెబ్బతిన్న పాములాగు రోజుకుంటూ ఒక అక్షౌహిణీ పరిమితమైన సైన్యాన్ని కూర్చుకుని రథారోహియై కృష్ణునివెంట వచ్చాడు.

'సారథీ! చూడు, నన్నింత అలక్ష్యంచేసి ఆ పల్లెగొల్లవాడు మనపిల్లని తీసుకుపోతున్నాడు. రథం వడిగా తోలు. నా ప్రతాపం చూపి, వాడిమదం మాపి, చెల్లెలిని తీసుకువస్తాను. నా ప్రాణమిత్రుడికి శిశుపాలుడికి పెళ్లిచేస్తాను. పోని, రథం' అని హెచ్చరించాడు. రుక్మిరథం కృష్ణునిరథాన్ని సమీపించింది. కృష్ణుణ్ణి చూడగానే రుక్మికి ఒళ్లు మండింది. కోపంతో బిగ్గరగా అరిచాడు:

'ఓరీ వెన్నదొంగా! ఎక్కడికి పోతావు? నిలు, నిలు, అని మూడు వాడిబాణాలతో కృష్ణుణ్ణి కొట్టాడు, మొదలకించి, కృష్ణుణ్ణి నిందిస్తూ.

'ఏమిరా! తారతమ్యంచూసుకోకుండా మా పాప నెత్తుకుపోతున్నావు? మాకు సరివాడవా నువ్వు? కులమా? గుణమా? రూపమా? ఏ నమందిరా నీవు? ఎక్కడ పుట్టావో? ఎక్కడ పెరిగావో? వచనమే ఏమిటో? ఎవరేనా [illegible] నీకు? [illegible]? మానమా? మర్యాదా? ఏముంది? అంతా మాయ. మాకు నేమ [illegible] రాశివిధంగా నున్న. కాని నేను, పరత నేను. గుణహీనుడవు. మాపిల్లను విడిచిపెట్టు పో. లేదా నిగర్వం మట్టిపెట్టి మాచెల్లెలిని తీసుకుపోతాను, అని హెచ్చరించాడు.

రుక్మిమాటలన్నీ విని, కృష్ణుడు నవ్వి 'అనవలసినవన్నీ అన్నావా? ఇంకా యేమేనా అనవలసి ఉన్నదా? నాని మాయలా? సరేలే! తారతమ్యం ఎంచమంటున్నావా? మహాత్మా! నీచెల్లెలు రుక్మిణి తాడుబారం పంపిన సమాచారం నీకు తెలియదుకదా? అది ఆమె గుండని! మాకుమాకు రాక్షసవివాహం తప్పు కాదు. నీ చెల్లెలికి మనసుకుదాని మనువు జరిగింది, దానికి గొంతుక కోయుదలచుకున్నావు. అది నీతప్పు. గొప్పలుచెప్పక తప్పుకొని పో. జరాసంధాదుల కేమయినాలో చూడలేదా? మదాంధా! కాదా, నీ భుజబలం చూపి, చెల్లెలి విడిపించుకో! వాగాల్లతనం, నీచాధికం తెలుస్తుంది! మితిమీరి మాటాడకు. మేడిసిళ్లకి ఇళ్ళు కాలుతాయా? పిబంటుతనం దీనితో చెల్లు, అని ఒక్కబాణంతో రుక్మిచేతిలో ఉన్న విల్లు తెగగొట్టాడు. రెప్పపాటుకాలంలో అరుబాణాలు ప్రయోగించి వానిని నొప్పించి, ఎనిమిది బాణాలతో గుర్రాలనూ, రెండుబాణాలతో సారథినీ, మూడింట జెండానూ తెగగొట్టాడు. వెంటనే రుక్మి మరొక విల్లందుకున్నాడు. దానిని పాటించకముందే కృష్ణుడు విరగగొట్టాడు. అలా రెండుమూడు విల్లులు అందుకుంటూండడం, కృష్ణుడు వాటిని వెంటవెంటనే విరగగొట్టడం, ఆవిధంగా చిన్న ఆటగా జరిగింది, వారియుద్ధం. వాడేదో ఆయుధం అందుకునేవాడు. అవి కృష్ణుని బాణాలతో క్షణంలో విరిగి నేలపడేవి. రుక్మి సహించలేక తెగించి, పెద్ద కత్తిపుచ్చుకొని, రథంమీదించి కిందికి దుమికి, కారుచిచ్చుమీద పడే మిడుతలాగ కృష్ణునిమీదికి ఉరికాడు. ఒక్కఅడుగులో కృష్ణుడు లంఘించి, వానికత్తిని తుత్తునియలుచేసి, రెండుచేతులూ పట్టుకొని అదిమిపట్టి, కత్తి జళిపించి, తల తెగనరకపోయేసరికి చటాలున రుక్మిణి అడ్డగించి కృష్ణుని రెండుకాళ్ళూ పట్టుకొని—

'జగదీశా! ప్రాణేశా! కృష్ణా! లక్ష్మీశా! అప్రతిఘజనవ్వా! నాకోసం మాఅన్నను క్షమించు. దేవదేవా! మహాపరాధంచేశాడు. కాదనను. నీవు జగద్వల్లభుడవు. అల్లుడ వయ్యావని మురిసిపోతూన్న మాతల్లిదండ్రులకు ఈ వయసులో పుత్రశోకం కలిగించకు. నాముద్దు చెల్లించు, అని అపరాని విచారమూ, భయమూ కలదై గడగడ వడకుతూ, కన్నీటిధారలతో కృష్ణుని పాదాలు కడిగివేసింది.

వెన్నలిన్న కృష్ణుని మనస్సు ఆమగువ దీనాలాపంతో కరిగింది. 'క్షమించానులే, అని ఒక చేతితో రుక్మిణిని లేవనెత్తి,

'బావా! నీకు పెండ్లిముస్తాబు చేస్తాను, రావోయ్, అని గడ్డము, మీసమూ, తల మెట్లు మెట్లుగా వంపడానికెత్తిన కత్తితో గొరిగి, వికారుని చేసి 'ఇక పో, బుద్ధితెచ్చుకొని బ్రతుకు, అని త్రోసివేశాడు. అంతలో యదువీరులు రుక్మిసైన్యాన్ని చెల్లాచెదరుచేసి అక్కడకు చేరుకున్నారు. ఒంటిప్రాణంతో బతికినట్టు పడి ఉన్నాడు రుక్మి. నోటమాటలేక రుక్మిణి రథాన్ని అంటిపెట్టుకొని నిలబడి ఉన్నది. బలరాముడు రుక్మిణిని లేవనెత్తి ఓదార్చి కృష్ణుణ్ణి చూచి, 'కృష్ణా! నీచేతనం ఏమిటో నిర్ణయించలేకున్నాను. ఏమిటి రుక్మికి చేసిన చేటం? ఎంత మోసం? మనకి చుట్టం అయాడుకదా! అందుకోసమూ రాదబిద్దడు. సీసంబతిచేసి తలగొరిగితే తలతీసినట్టు కాదా! నీకు 'తన—పర' అనేది లేదే? నీవు ఉద్దేశించేది యేమిటో ఎవ్వరికీ ఊహ కందదు. ఎంత పనిచేశావు?, అని రుక్మికి జరిగిన అవమానానికి కొయ్యబారి చూస్తూన్న మరదలివంక తిరిగి —

'అమ్మా! నీ అన్నకు జరిగిన యీ పరాభవానికి మావాణ్ణి నిందించకు. తల్లీ! పూర్వజన్మలో చేసుకున్న కర్మల ననుసరించి దేహి ఫలం అనుభవిస్తూ ఉంటాడు. అంతేగాని, ఒకడు శిక్షించేవాడనీ, ఒకడు రక్షించేవాడనీ అనుకోడం ఉత్త భ్రాంతి. ఈశ్వరమాయవల్ల దేహంమీద అభిమానం కల జీవులకు పగవాడనీ, బంధువనీ ఒక అజ్ఞానపుతెర కమ్ముతుంది. ఏటేటో సూర్య [illegible], [illegible] [illegible] [illegible] విధంగా దేహాభిమానం [illegible] [illegible] అనేకంగా తోచుతుంది. పుట్టుక, చావు [illegible] [illegible], [illegible] [illegible] [illegible] ఉంటాయి. కాని, ఆత్మ మార్పులు లేకుండా ఒకేవిధంగా ఉంటుంది. [illegible] ధారలు సంపాదించాలని [illegible] కొట్టుకుంటూ ఉంటారు. వృద్ధిక్షయాలు చంద్రకళలకేగాని చంద్రుడికి లేనట్టు జన్మమూ, నాశమూ దేహానికేగాని ఆత్మకి లేదు. కనుక అజ్ఞానంవల్ల కలిగిన దీనిని విజ్ఞానదృష్టితో పోగొట్టుకో. ప్రజ్ఞావంతురాలవు నీవు అజ్ఞానులవలె విచారించడం తగదు' అని బలరాముడు బోధించగా రుక్మిణి తెలివి పొంది శోకాన్ని దూరీకరించింది.

అప్పుడు బలరాముడు రుక్మికి తగినబుద్ధి చెప్పి పొమ్మన్నాడు. కాని వాడికి బుద్ధి రాలేదు. కృష్ణుణ్ణి గెలిచికాని కుండినపురంలో కాలుపెట్టనని ప్రతిజ్ఞపట్టి పట్టణానికి సమీపంగా బసచేసుకొని ఉండిపోయాడు.

ఈ విధంగా కృష్ణుడు రాజలోకాన్ని గెలిచి, బంధుసముద్రం ఆనందంతో ఉప్పొంగి జయజయాపెట్టుతూండేటట్టు రాజసుతిని రుక్మిణిని రాక్షసవివాహవిధానంగా తీసుకొనివచ్చాడు.

ద్వారక పెండ్లిముస్తాబుతో కళకళలాడింది. తనయింటనే పెండ్లిజరుగుతూన్నట్టు పురవాసులు పెండ్లియత్నాలు సమృద్ధిగా చేశారు. ముత్యాల ముగ్గులతో, రంగురంగుల జెండాలతో, మామిడాకుతోరణాలతో, కర్పూరపు దీపాలతో, అగరుధూపాలతో, చాందినీల పందిళ్లతో, ద్వారక రకరకాలవన్నెలతో చిన్నెలతో నేత్రపర్వమయింది. వచ్చిన చుట్టపక్కాలకు విడిది ఏర్పాటుచేయడం, రాజులకు సత్కారాలు జరిపించడంతో బలరామునకు తీరికలేకపోతూంది. ముత్తైదువలమధ్య ఎక్కడచూచినా దేవకీదేవి గొంతుక కోకిలకూతగా, [illegible] వినిపింపుతూంది. ఏనుగుల ఘీంకారాలూ, గుర్రాల హేషారవాలూ పెండ్లివారిసందడికి శ్రుతులుగా [illegible]. మంగళవాద్యాల చప్పుడు కప్పుకప్పులను కదిలించివేస్తూ పుష్పవర్షం కురిపింపుతూంది. గుమ్మాలకు కట్టిన అరటిచెట్లు ద్వారపాలకులను హెచ్చరిస్తున్నట్లు కెరటాల చిరుగాలుల సయ్యాటలతో ఒయ్యారంగా ఆకు లాడిస్తున్నాయి. ఊర్ధ్వలోకవాసులను రుక్మిణీకృష్ణుల కల్యాణ మహోత్సవానికి రండని ఆహ్వానిస్తున్నట్టు కోటపై పతాక ఆడేసునిలా ఊగుతూంది. బురుజులమీద నగారా తెరిపిలేకుండా మ్రోగుతూ వచ్చే బంధుమిత్రులకు స్వాగతంచెబుతున్నట్టుంది.

భూమి అంతా పెండ్లిపీటగా, ఆకాశమంత పందిరిగా అయినట్టు ఎక్కడచూచినా పెండ్లి సందడితప్ప ఇంకేమీ లేదు.

యాదవపురోహితుడు గర్గుడు వచ్చి, బ్రహ్మగా పీటమీద కూర్చున్నాడు. మంగళస్నానంతో మిలమిలమెరుస్తూ పీతాంబరధారియై సర్వమంగళాకారుడై పెండ్లిపీటపై శ్రీకృష్ణుడు ఆసీను డయాడు. రేవతీదేవిచేయూతగా రుక్మిణిని తోడితెచ్చి దేవకీదేవి కృష్ణునిప్రక్క తెరచాటుగా కూర్చుండబెట్టింది. లాంఛనాలన్నీ సక్రమంగా జరిపించి గర్గుడు యథావిధిగా మంగళసూత్రధారణ చేయించాడు. 'పరిపూర్ణ మాయుష్యమస్తు, అని దీవించాడు. ఆ నవవధూవరులు పెద్దలకు అభివందనాలుచేసి దీవనలన్న పొందారు. అభ్యుదయాభివృద్ధిని సూచిస్తూ మంగళవాద్యాలు మ్రోగాయి. వచ్చిన రాజులందరూ తమతమ శక్తికొలదీ కట్నాలూ, కానుకలూ వధూవరులకు చదివించి ఆశీర్వదించారు.

కట్టిన మట్టు వదలకుండా [illegible] తెచ్చుకొని మా కృష్ణుడు పెండ్లికొడుకయాడని పౌరులు సముద్రంలాగు జయపెట్టారు.

బాజాల బంతులతో, బంతులాటలతో వసంతాల చిలికియ్యాలతో రుక్మిణీకల్యాణం కన్నులపండుగాలయింది. ముసలిముత్తైదువలు వచ్చి రుక్మిణీనొసట బొట్టుపెట్టి, అక్షంతలు చల్లుతూ 'మాకృష్ణయ్యని పోలిన కొడుకుని కను, అని దీవించి బుగ్గలునొక్కారు. రుక్మిణీ కృష్ణుల కల్యాణ వార్త విని పెండ్లి ఆయినవారందరూ 'అసాధ్యమయిన పనిచేశాడు కృష్ణు' డని మెచ్చుకొన్నారు. పెండ్లికాబోయే పిల్లలు 'పెండ్లంటే అదే పెండ్లి' అని ముచ్చటలాడుకున్నారు. అందరూ అన్నివిధాలా ఆనందించేట్టు జగత్కల్యాణమూర్తిగా శ్రీ రుక్మిణీ కృష్ణుల కల్యాణం జరిగింది.

ప్రద్యుమ్న [illegible] చరిత్ర

[illegible] శ్రీ[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గోవిందుని [illegible] [illegible] శ్రీ [illegible] [illegible]! [illegible] [illegible] [illegible] మన్మథుడు [illegible] తిరిగి [illegible] శ్రీకృష్ణ[illegible] [illegible]. లక్ష్మీనాథుడు [illegible] శ్రీ రుక్మిణీ కృష్ణులకు సర్వలక్షణాలతో దివ్యసుందరాకారుడై పుత్రుడై పుట్టాడు. వానికి ప్రద్యుమ్నుడని పేరుపెట్టారు. ఆ పసికూన పురుటింటిలో తల్లి పొదిగిట పాలుత్రావి నిద్రిస్తూన్న సమయం చూచి వీడు తనకు శత్రువని నారదునివల్ల తెలిసిన శంబర అనే రాక్షసుడు తనమాయవల్ల ఎవరికీ కనపడకుండా వచ్చి ఎత్తుకుపోయాడు. [illegible] తన పూరికి ప్రక్కనేఉన్న సముద్రంలో విసిరివేసి శత్రుసంహారం పురిటిలోనే చేశానని సంతోషిస్తూ తనపురికి పోయాడు.

సముద్రంలో పడిన ఆ శిశువును ఒకచేప మింగివేసింది. అంతలో చేపలపట్టేవానికి వచ్చిన జాలరులు వేసినవలలో [illegible] అది కూడా పడిపోయింది. ఒడ్డుకి చేర్చి జాలరులు దాని రూపూ, మేని ఠీకం చూసి ఇది [illegible] ఉన్నది. దీనిని మన రాజుగారికి కానుకగా ఇస్తే సంతోషిస్తాడని వాళ్ళు దానిని కానుకగా శంబరాసురునికి సమర్పించి పోయారు. శంబరుడు కూడా ఆ చేపను చూసి ఇది బలే చేపలాగున్నది. వెంటనే దీనిని తరిగి వండి తీసుకురండని సేవకుల కిచ్చి వంటసాలకు పంపించాడు.

శంబరుని వంటలవారు దానిని కత్తితో పొడుపుగా చీల్చి చూచి ఆశ్చర్యపడ్డారు, దాని కడుపులో చంద్రబింబంవలె ముద్దులొలుకు మోముతో పుష్టిగా మురిసిపోయే బాలుడు కళ్లెదుట కలకలలాడుతూ లావణ్యం చాటేసి నవ్వుతున్న చిన్నవాడు ఉండడం ఆశ్చర్యంకాదా? వంటశాలకు అధికారిణిగా ఉన్న మాయావతికి ఆ చేప సమాచారం చెప్పి శిశువు నప్పగించారు. మాయావతి పేరుకేగాని ఆమె రతీదేవి. మాయావతి అనేపేరు పెట్టుకొని శంబరుని వంటింటికొలువు సంపాదించుకొని కాలం వెళ్లబుచ్చింది. తన నాథుడు మన్మథుడు జన్మించి తనకు లభ్యం అవుతాడనే విశ్వాసం గాఢంగా ఉన్న మహాపతివ్రత. తన పాతివ్రత్యానికి భంగం రాకుండా ప్రొద్దుపుచ్చుతూన్న మానవతి. పిల్లవాణ్ణి చేతులలో పెట్టుకొని అందచందాలు చూస్తూ [illegible] ఉండగా వేలుపుల జడదారి నారదుడువచ్చి పిల్లవానిపుట్టుక, శంబరుడు చేసిన దొంగపని, [illegible] చెప్పి 'జాగ్రత్తగా పెంచుకో' అని వెళ్ళిపోయాడు. మాయావతి వెంటనే శంబరుని దర్శించి 'పిల్లవాణ్ణి పెంచుకుంటాను. నాకు అనుమతి దయచేయవలసిం'దని కోరింది. 'హాఁ. అలాగేచేసుకో!' అని ఏదో ఘనకార్యంచేసినట్టు [illegible] రాజసంగా అనుమతి విచ్చాడు.

ఉన్నప్పటినుండి తనపతిని పెంచి పెద్దచేసిన ఆ రతి ఒక్కతె మాత్రమే—అని శ్రీశుకులు ఇట్లా చెబుతున్నారు:

ఒంటిమీద ఈగనైనా వాలనీక, కంటికి రెప్పలాగు మాయావతి పసడు పోషిస్తూంది. అంతకంతకు పెరిగి పసడు పెద్దవాడయాడు. శైశవపుతెర తొలగి యౌవనం [illegible] గుంటుంది. మీసకట్టుతో మోము మిసమిసలాడుతూంది. కన్నెత్తి అన్న చూచిన పతికాంతకూ మనసు మనసులాగు నిలవక వెలవెలపోయేది. ఇంతకీ మన్మథుడంటే సామాన్యుడా ?

లోకంలో సౌందర్యానికి సాటిగా చెప్పదగిన రూపసి మన్మథు డొక్కడే. వానితాకు అగలేక శంకరు డంతటివాడు పార్వతికోసం సగం అయిపోయాడు. సృష్టికర్త సరస్వతికి తన నాలుగు నోళ్ళూ అప్పగించిన ఛాందసుడైనాడు. [illegible] దేవతలైన ఎందరో మునులు మన్మథుని కుసుమబాణాలకు వివశులైనారు. ఓర్పు అప్పు కొన్నారు. మగువమగతనాన్ని మగువలకు [illegible] అప్పగించడం మరుని విరిమూపుల తిరుగులేని విజయచరిత్ర. వాడు వేసే కత్తి చిగురైనా దానిపోటు గుండెలకు నాటి ఎంతటివాడైనా గిరగిరతిరిగి కామినీజనం కాళ్ళు పట్టుకోవలసిందే—అని లోకులు అనేకవిధాల కథలుగా చెప్పుకొనే రీతిని భువన మోహనాకారుడై ప్రద్యుమ్నుడు తన ఇంట వెలుగుతున్నాడు. ఒకనాడు మాయావతి మనసు పట్టలేక లజ్జతో బరువై, నవ్వుతో మెరుపులు మెరిసే చూపులతో తన అపేక్ష దాచేకింది. చటాలున చేయిపట్టుకొన్నది. బిగువుగా కౌగిలించుకొని మోము ముద్దాడబోయింది. దానిని తప్పించుకొని ప్రద్యుమ్నుడు తొలగి నిలిచి

'అమ్మా! ఏమిటే పని! నువ్వు మా అమ్మవు కావూ? ఎంత సిగ్గు! కామినివై అపకీర్తిపాలు పడిపోతున్నావు. [illegible] కళంకం కాదా ? ఇది ధర్మమా ?

అని నిందించాడు. మాయావతి [illegible] ఉన్న రతి కొంచెం మనస్సు కుదుటపరచుకొని "నాథా! నీవు నారాయణుని కుమారుడవైన మారుడవు. పూర్వకాలంలో నేను నీ సతిని రతిని. నీవు రెండవజన్మలో రుక్మిణీ కృష్ణుల కొమారుడవై పుట్టి శిశువుగా ఉన్నప్పుడు శంబరుడనే ఈ నగరాధీశుడు రాక్షసేశుడు నిర్దయుడై నిన్ను దొంగిలించి నీతల్లికి నిన్ను దూరంచేసి తీసుకుని వచ్చి సముద్రంలో విసిరివేశాడు. నిన్నొక చేప మ్రింగింది. నా తపస్సు ఫలించి ఆ చేపకడుపులో ఉన్నవాడవు నాచేతికి వచ్చావు. ఇదీ నీ కథ. ఇంక ఈమీద చేయవలసింది నీమీద ఆధారపడి ఉన్నది..... విను

(శేషం)

సాంకేతిక సిబ్బందికి ఎక్కువ జీతాలు, సౌకర్యాలు

కల్పించబడాలని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 15:—

సాంకేతిక సిబ్బందికి ప్రత్యేకంగా 'కేడర్'ను ఏర్పాటుచేసి, వారికి ఐ. ఎ. ఎస్. ఉద్యోగులకు ఇస్తున్న జీతాలూ, సౌకర్యాలూ ఇవ్వాలని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ సూచించినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలియ వస్తున్నది.

ప్రధాన మంత్రికీ, ఇతర కేంద్ర మంత్రులకూ ప్రెసిడెంట్ అప్పుడప్పుడూ పంపే లేఖ ద్వారా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పై సూచనలు చేశారు.

ఐ. ఎ. ఎస్ ఉద్యోగులు, ఇతర కేంద్ర ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగుల తోనూ పోల్చి చూసే వప్పుడు సాంకేతిక సిబ్బందియెడల అనుసరింప బడుతున్న విచక్షణను డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నిరసించినట్లు తెలుస్తున్నది.

బొంబాయి సమస్య

ప్రభుత్వానికి సహాయ కారిగా వుండేందుకు గాను ప్రెసిడెంట్ అప్పుడప్పుడు ప్రభుత్వానికి అందజేసే సూచనల సందర్భంగా పరిపాలనా సౌలభ్యం దృష్ట్యానూ, ప్రజల మధ్య సుహృద్భావం పెంపొందించే దృష్ట్యానూ బొంబాయి విభజన జరగాలని అనేక సార్లు డాక్టర్ ప్రసాద్ ప్రభుత్వానికి సూచించినట్లు తెలియ వస్తున్నది. బొంబాయి విభజనకై ఇటీవల జరిగిన సంఘటనలతో ప్రెసిడెంట్ సూచనలకు ఎక్కువ సంబంధం వున్నదని భావింప బడుతోంది.

ప్రాథమిక విద్యావ్యాప్తి

ప్రాథమిక విద్య విస్తరణ విషయంలో అభివృద్ధి తగినంతగా జరుగ లేదనీ, బేసిక్ విద్యా పాఠశాలలు కేవలం లేదలకై ఉద్దేశించ బడినట్లుగా కనుపిస్తున్నవనీ, ఈ విధంగా ఆపాఠశాలలను సమాజంలోని ఒక వర్గ ప్రయోజనానికి మాత్రమే ఎందుకు పరిమితం చేయాలనీ శ్రీ రాజేంద్ర ప్రసాద్ అన్నారని తెలుస్తున్నది.

మంత్రుల ఆస్తుల వివరాల నివేదిక

కాంగ్రెసు వర్కింగు కమిటీ కోరుటకు నిర్ణయించిందని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన

ఆదాయపు పన్ను విధింపులు బహిరంగంగా ప్రకటించేందుకు ప్రభుత్వ నిర్ణయం

సదాశివనగర్, జనవరి 16:—

ఇకముందు ఆదాయపుపన్ను విధింపులను బహిరంగపర్చటానికి భారతప్రభుత్వం నిర్ణయించిందని నేడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటించారు. అందరు కాంగ్రెసుమంత్రులు స్వచ్ఛందంగా కాంగ్రెసు వర్కింగు కమిటీకి ఎప్పటికప్పుడు తమ తమ ఆస్తుల వివరాలను, ఎలా వృద్ధిఅయిందీ, లేక ఎలా తగ్గిందీ తెలియచేయాలని కోరటానికి కాంగ్రెసు వర్కింగుకమిటీ నిర్ణయించిందనికూడా ప్రకటించారు.

మంత్రులు, పార్లమెంటుసభ్యులు, శాసనసభల సభ్యుల ఆస్తుల విషయం దర్యాప్తుచేయడానికి ఒక ట్రిబ్యూనల్ ఏర్పాటుచేయాలనే సిఫార్సుచేసే శ్రీ అన్‌సారీహర్‌వాని అనధికార తీర్మానంపై ఈ ఉదయం కాంగ్రెస్ విషయ నిర్ణయసభ చేస్తున్న చర్చలో శ్రీ నెహ్రూ కలుగజేసుకున్నారు.

ఉన్నతాధికార ట్రిబ్యూనల్‌వేసి, ఉన్నతాధికారంలో ఉన్నవ్యక్తుల అవినీతికి సంబంధించిన ఆరోపణలను దర్యాప్తుచేయాలన్న శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ సూచనను ఈ తీర్మానాన్ని శ్రీ నెహ్రూ తోసివేస్తూ కాంగ్రెసు వర్కింగుకమిటీ ప్రభుత్వం ఈ విషయంలో చేయదలచుకున్న సూచించారు.

శ్రీ నెహ్రూ ప్రసంగం చేసిన తరుతాత అనధికార తీర్మానాన్ని ఉపసంహరించుకోవడం జరిగింది.

ఆరోపణలవిషయమై అనుసరించాలని సూచించిన పరంల విషయంలో తమ అభిప్రాయాలను వ్యక్తీకరిస్తూ, అట్టి చర్యలు ప్రజాజీవితాన్ని కలుషితంచేసి, ప్రణాళికాభివృద్ధినుంచి ప్రజల దృష్టిని మరలించడానికి దోహదం చేస్తవని, ప్రాథమిక విచారణలో రుజువైన సంఘటనలు ఏవైనా వుంటే తమదృష్టికితెస్తే, విచారణకు ఉత్తర్వు చేస్తామని పునరుద్ఘాటించారు.

అన్నిఆదాయపుపన్ను విధింపులు ఇకముందు బహిరంగ పర్చబడతా యన్నారు. (దేశంలో ప్రత్యేక పన్నుల విషయంలో త్యాగి కమిటీ సిఫార్సులలో యిదికూడ). ఆది అంత గొందితనాన్ని అరికట్టలేకపోయినా ఆదాయపుపన్ను ఎవరికి ఎంతపడుతున్నదీ ప్రజలు తెలుసుకోగలుగుతా రన్నారు. అక్కడక్కడ ఇబ్బందులు కలిగినా, వాటివిషయం అంతగా పట్టించుకోవలసిన పని లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు తమ ఆస్తుల వివరాలు ఎప్పటి కప్పుడు తెలియజేయాలనే విషయాన్ని కాంగ్రెస్‌వర్కింగు కమిటీ పరిశీలిస్తున్న దన్నారు.

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

అమెరికన్ పరిశీలక సంఘం రాక

న్యూఢిల్లీ, జనవరి 14:—

ఇండియాకు ఆర్థిక సహాయంచేసే విషయంలో ప్రాథమికచర్యలు జరపడానికి పలుగురు సభ్యులు గల అమెరికన్ బృందం వచ్చేవారం ఇండియాకురానున్నది. ఈసంఘం ఇక్కడ పరిశీలనలు జరిపిన తర్వాత అమెరికన్ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పిస్తుంది. అమెరికన్ కాంగ్రెసు సమావేశాల్లో ప్రభుత్వం ఈ సలహాలను కాంగ్రెసుకు సమర్పిస్తుంది.

ఈపరిశీలక సంఘ సభ్యులలో ఒకరైన శ్రీ క్లిన్టర్ గోర్డన్ సహాయసంఘాధ్యక్షుడు. ఈయన అభివృద్ధి అవసరాలను గురించి పరిశీలిస్తారు. అమెరికా స్టేట్ డిపార్టుమెంటు ఉద్యోగి శ్రీ ఫ్రాంక్ హెడ్లర్, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎడిషనల్ సెక్రటరీ శ్రీ యస్. జగన్నాథంతో ప్రాథమిక సంభాషణలు చేశారు. ఈ పరిశీలక సంఘంలోని మిగిలిన యిద్దరు సభ్యులు రెండుమూడు రోజులలో యిక్కడకు రాగలరని భావిస్తున్నారు.

రష్యా మాజీ సైనికులకు ఆర్థిక రంగంలో పని

మాస్కో, జనవరి 15:—

శ్రీ నికితా కృశ్చేవ్ నిన్న ప్రకటించిన సైన్యపు తగ్గింపు ప్రకారం పనినుంచి తొలగింపబడిన పన్నెండు లక్షలమంది జాతీయ ఆర్థిక రంగంలో ఉద్యోగాలివ్వడం జరుగుతుందని దేశ ప్రణాళికా సంఘపు కార్మిక, వేతనాలశాఖ ఉప ముఖ్యాధికారి అయిన శ్రీ నికితా జారివాకిన్ తెలియజేశారు.

ముఖ్యంగా ఉత్తర ప్రాంతాలలోను, సైబీరియాలోను, యూరల్ పర్వత ప్రాంతంలోను, తూర్పు ఆసియాలోను, కజక్‌స్తాన్‌లోను పనివారికి మంచి గిరాకీ వున్నదని లెనిన్‌స్కోజ్నామ్యా (లెనిన్‌పతాకం) అనే పత్రికలో ప్రచురితమైన ఒక ఇంటర్వ్యూలో ఆయన అన్నట్లు తెలుస్తున్నది.

ఇజ్రాయెల్‌కు నీరు దక్కకుండా నది మళ్లింపు

లెబనాన్ నిర్ణయం

బీరూట్, జనవరి 15:—

జోర్డాన్ నది యొక్క ఉపనది అయిన హాజ్బనీ నదీజలం ఇజ్రాయెల్‌కు దక్కకుండా చేయడానికై ఆ ఉపనది ప్రవాహ మార్గాన్ని మళ్లించాలని లెబనాన్ ప్రభుత్వం నిర్ణయించినట్లు లెబనాన్ విదేశ వ్యవహారాల సంఘం ప్రకటించింది.

ఆంధ్ర మంత్రివర్గంలో హరిజనుల ప్రాతినిధ్యం

మూడు స్థానాలు కోరుతూ కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞప్తి

సదాశివనగర్, జనవరి 15:—

నూతన మంత్రివర్గంలో హరిజనసభ్యులసంఖ్య పెంచాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని 38 గురు కాంగ్రెస్ సభ్యులలో 9 మంది కాంగ్రెస్ అధ్యక్షునకూ, ఆంధ్రప్రదేశ్ శాసన సభ కాంగ్రెస్‌పక్ష నాయకునకూ శ్రీ జగజీవన్ రాంకు విజ్ఞప్తులు అందజేశారు.

ఈవిజ్ఞప్తిలో 14 గురు సభ్యులుగల ఆంధ్ర మంత్రివర్గంలో ఒక్కరైనా హరిజన సభ్యుడు లేరని తెలియజేశారు. రాష్ట్రం జనాభాలో నూటికి 18 మందికిపైగా హరిజనులున్నారని, శాసనసభలో కాంగ్రెసుపక్షాన గెలుపొందిన 35 మందితోసహా మొత్తం 46 గురు హరిజన సభ్యు లున్నారనీ, ఈ లెక్క ననుసరించి ముగ్గురు సభ్యులకు మంత్రివర్గంలో స్థానం వుండాలని వారన్నారు. తెలంగాణానుంచి ఒకరు, ఆంధ్రనుంచి ఒకరు కనీసం రాష్ట్రస్థాయి మొత్తంమీద ఇద్దరైనా హరిజన సభ్యులు మంత్రివర్గంలో వుండాలని వారు కోరారు.

ఈ విజ్ఞప్తిమీద సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు వి. కూర్మయ్య, ఆర్. రామయ్య, గోకా రామలింగం, బి. ముత్యాలరావు, యస్. కె. లింగం, ఎస్. వి. జగన్నాథన్, జి. వెంకటస్వామి, ఇద్దరు రాజారాంలు వున్నారు.

మహబూబాబాద్ మంచినీటి పథకం

మహబూబాబాద్, జనవరి 12:—

ఈ పట్టణ మంచినీటి సరఫరా, మురుగుపారుదల పథకాలను రాష్ట్ర తృతీయ ప్రణాళికలో చేర్చాలని మునిసిపల్ వైస్‌ప్రెసిడెంటు శ్రీ గోపాలరావు తెలియజేశారు. ఈ పథకాల పరిశీలనకు స్థానిక పరిపాలన శాఖ ఇంజనీరు జనరల్ రు 4 వేలు మంజూరు చేశారన్నారు. (మ ప)

ఆంధ్రప్రదేశ్‌లో వజ్ర పరిశ్రమ పునరుద్ధరణ

అవకాశాల పరిశోధనకు ప్రత్యేక సంఘాన్ని నియమించాలని భూగర్భశాస్త్రజ్ఞుని సూచన

హైదరాబాద్, జనవరి 15:—

ఆంధ్ర ప్రదేశ్‌లో వజ్రాల గనుల పరిశ్రమను పునరుద్ధరించటానికి గల అవకాశాలను పరిశోధించటానికి అనువుగా ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించాలని రాష్ట్ర గనులు, ఖనిజాల శాఖ మంత్రికి సూచించవలసిందిగా శ్రీ పింగళి పరశురామయ్య గవర్నరుకు సమర్పించిన ఒక విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ప్రఖ్యాత భూగర్భ శాస్త్రజ్ఞుడు శ్రీ పింగళి పరశురామయ్య ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్‌ను ఇటీవల రాజభవనంలో సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో రత్న పరిశ్రమను నెలకొల్పే అవకాశాన్ని గూర్చి గవర్నరుతో సంభాషించారు. ఈ పరిశ్రమకు పెక్కు అవకాశాలు గలవని ఒక విజ్ఞాపన పత్రాన్ని గవర్నరుకు సమర్పించారు.

ప్రపంచంలో ప్రసిద్ధి పొందిన కోహినూరు వంటి వజ్రాలన్నీ ఆంధ్రలో లభ్యమైనవే. 1725 లో బ్రెజిల్‌లోనూ, 1817 లో దక్షిణాఫ్రికాలోనూ విలువైన వజ్రాలు లభించక పూర్వం ఆంధ్రదేశమే ప్రపంచానికి విలువైన వజ్రాలను అందజేసిందనే విషయాన్ని చరిత్ర విస్పష్టంచేస్తుంది. ఇప్పటికీ అనంతపురం జిల్లా గుత్తి తాలూకా వజ్రకరూరు ప్రాంతంలో చెదురుగా కొన్ని వజ్రాలు దొరుకుతూనే ఉంటున్న వనేది అందరికీ తెలిసిన సంగతే.

ఇంకా ఇంతవరకూ ప్రజలదృష్టిని ఆకర్షించని గనుల ప్రాంతం ఎంతో ప్రకృతి గర్భంలో దాగి ఉంటుం దన్నది నిర్వివాదాంశం. ఈ ప్రాంతంలోని గనులను పరిశోధించి, ఒక నివేదికను రూపొందించడానికి అనువుగా ఆంధ్రప్రదేశ్ గనులు, ఖనిజాల శాఖామంత్రి ఒక ప్రత్యేకసంఘాన్ని నియమించాలని సలహా ఇవ్వాలని కోరుతున్నాను అని విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

బొంబాయి రాష్ట్రంలో మరొక ఎరువుల ఫ్యాక్టరీ

భోపాల్, జనవరి 14:—

ఆరుగురు సభ్యులుగల ఎరువుల సాంకేతిక సంఘ అధ్యక్షుడు శ్రీ జి. పి. కానే పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ మధ్య ప్రదేశ్‌లో నిర్మించనున్న ఎరువుల ఉత్పత్తి కర్మాగారంలో సంవత్సరానికి 70 వేల టన్నుల నైట్రజన్ తయారు కాగలదని అన్నారు. ఈకమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది.

ఈఫ్యాక్టరీని నెలకొల్పేందుకు అనువైన ప్రదేశాన్ని నిర్ణయించడం కొరకు మధ్యప్రదేశ్‌లో ఇటార్సి, కట్నీ, ఉజ్జయిని, మున్నగు ప్రాంతాలు సందర్శిస్తున్న ఈసంఘం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో సాంకేతిక విషయాలపై చర్చిస్తుంది.

1959 లో ఉన్న ఉత్పత్తికంటె మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తయేనాటికి ఎరువుల ఉత్పత్తి పన్నెండు రెట్లు అధికం కాగలదని శ్రీ కానే అన్నారు. గత సంవత్సరం మార్చిలో ఏర్పడ్డ కమిటీ ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, రాజస్థాన్‌లలో పర్యటించి, ఆయా రాష్ట్రాలలో ఎక్కడ ఎరువుల ఫ్యాక్టరీలు నిర్మించడానికి అవకాశాలున్నాయో పరిశీలించారు. ఈ కమిటీ పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మైసూరు, బొంబాయి, జమ్ము కాశ్మీరు, రాష్ట్రాలలో పర్యటించ నున్నది.

బొంబాయి రాష్ట్రంలో ఇప్పటికే ట్రాంబేలో ఒక ఫ్యాక్టరీ వున్నది. ఇప్పుడు నెలకొల్పబడేదానితో రెండు. రెండు ఎరువుల ఫ్యాక్టరీలు గల రాష్ట్రం బొంబాయి ఒక్కటే గలదు. ఇప్పుడు కోయనాలో రెండవ ఫ్యాక్టరీ నిర్మించ సమకట్టింది ప్రభుత్వం.

విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు ఎన్నికల సభ

విజయవాడ, జనవరి 14—

దేశపునర్నిర్మాణ బాధ్యత యువజనుల కప్పగించడంలో ప్రజలెంతో ఆసక్తి వెల్లడిస్తున్నారు. కావుననే విజయవాడలో యువజన కాంగ్రెసు అనతికాలంలో ఇంత ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకున్నదంటె ప్రజల అండదండ కారణం. మన ప్రధాన కార్యదర్శి శ్రీ బుద్దా రాములుగారి మరణంవల్ల వేలాది ప్రజలు ప్రదర్శించిన సంతాపం రుజువు చేస్తూవుంది. కావున ప్రతి యువకర్త మంచి యుగకర్తగా రాణించాలి అంటూ శ్రీ వాండ్రాసి పోతన్న అధ్యక్షతను జరిగిన పట్టణ యువజన కాంగ్రెసు సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ చీఫ్ ఆర్గనైజరు శ్రీ పిల్లా వెంకటరత్న కవి అన్నారు.

అధ్యక్షుడు శ్రీ పోతన్న శ్రీ బుద్దా రాములు సంఘసేవను కొనియాడారు. ఏకగ్రీవంగా ఎన్నుకొని మన సంఘ ఐకమత్యాన్ని రుజువుచేయవలసిందిగా సభ్యులను కోరుతూ ఈ క్రింది కార్యవర్గాన్ని ఎరుకపరచారు. సభ్యులంతా కరతాళధ్వనులతో ఏకాభిప్రాయాన్ని ప్రకటించారు.

అధ్యక్షుడు: శ్రీ గెద్దా మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శులు: శ్రీ వాండ్రాసి పోతన్న, శ్రీ గ్రంధి రఘునందనరావు, ఉపాధ్యక్షులు: శ్రీ వక్కలగడ్డ గోవిందరావు, శ్రీ తాటికొండ వెంకట సుబ్బారావు, సహాయకార్యదర్శి: శ్రీ పాలమరశెట్టి వెంకటేశ్వరరావు, కోశాధికారి: శ్రీ గుండు వెంకటేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజరు: శ్రీ పిల్లా వెంకటరత్నకవి, ఆర్గనైజర్లు: శ్రీ కొంపల్లి దుర్గయ్య, శ్రీ బొట్టా కొండలరావు, శ్రీ సుంగవరపు జగ్గారావు, శ్రీ పిల్లా కనకారావు, కార్యవర్గం: గ్రంధి రామారావు, తల్లం కాశీ విశ్వనాథం, కర్రి ముత్యాలు, పైడిముక్కల కనకయ్య, దంగేటి వెంకటేశ్వరరావు, జయలంక అప్పలస్వామి, తమ్మిన కనకయ్య, పిల్లారాములు, రెడ్డి పరదేశి, నందిపాటి రామమోహనరావు, కాకరపర్తి వెంకటరత్నం, గోపు వెంకట సుబ్బయ్య ఆర్య, మనికొండ ప్రఫుల్ల చంద్రరావు, మాటూరి రామచంద్ర ప్రకాశరావు, మహబూబ్ షరీఫ్, చెన్న కేశవుల రామచంద్రరావు, మాధవపురి వెంకటరత్నకవి, కాళ్ళ హైదారావు, తొత్తడి సత్యనారాయణగారలు.

యూదు విద్వేష చర్యల ఖండన

సమితి ఉపసంఘంలో ఆరుదేశాల తీర్మానం

సమితి, జనవరి 15:—

ఇటీవల జరిగిన యూదు విద్వేష సంఘటనలను ఖండించే తీర్మానాన్ని ఆరుదేశాల ప్రతినిధులు ప్రతిపాదించి, ఆటువంటి సంఘటనల విచారణ జరిపించే ఒక సంఘాన్ని సమితి ఏర్పాటుచేయాలని కోరారు.

విచక్షణ విచారణను గురించిన ఉపసంఘంలో తీర్మానాన్ని అమెరికా న్యాయ ప్రస్తుత

పశ్చిమ జర్మనీలో యూదు విద్వేష సంఘటనలకు నిరసనగా, యూదుల యాజమాన్యానవున్న లండన్ సంస్థ, సాలీనా పదిహేనువేల పౌండ్ల విలువచేసే వస్త్రాల విషయంలో పశ్చిమ జర్మనీతో తాను చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకున్నది.

ఇకనుంచి ఈ సంస్థ హాలెండునుంచి బట్టలు దిగుమతి చేసుకుంటుంది.

సార్‌లో జర్మన్ రీష్ పార్టీసభల నిషేధం

సార్‌బ్రూకెన్, జనవరి 15:—

తీవ్ర మితవాద పక్షమైన జర్మన్ రీష్ పార్టీవారు సార్‌లో జరుపనున్న తొమ్మిది ధివేశాలను స్థానికాధికారులు ఇవాళ నిషేధించారు.

జర్మన్ రీష్ పార్టీని గురించి ఫెడరల్ అధికారులు విచారణ జరుపుతున్నారు. అంతేగాక రాజ్యాంగ వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్నట్లు అనుమానించి మరి రెండు పశ్చిమ జర్మనీ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పార్టీని విచారిస్తున్నాయి.

పార్టీ కార్యవర్గంలోని పన్నెండు మంది సభ్యులలోను పదిమంది పూర్వపు హిట్లర్ నాజీపార్టీలో సభ్యులని హానోవర్‌లో రాజ్యాంగ రక్షణ వ్యవహారాలు చూచే దిగువ శాక్సనీ ఉద్యోగి ప్రకటించారు.

పోర్చుగల్ ఉపప్రధాని పాకిస్తాన్ పర్యటన

కరాచీ, జనవరి 15:—

పోర్చుగల్ ఉప ప్రధానమంత్రి డాక్టర్ పి. టి. పెరీరా ఏడురోజులపాటు పాకిస్తానులో వుండి పోవడానికి గాను జనవరి పదిహేడున కరాచీ వస్తున్నారు. ఆయన రావల్పిండి, పెషావర్, లాహోర్ సందర్శిస్తారు.

బస్సు ప్రమాదం

18 మందికి గాయాలు

జ్వాలాముఖి, జనవరి 15:—

గత మంగళవారం రాత్రి ఇక్కడ జ్వాలాముఖి హాస్పటల్‌కు సమీపంగా బస్సు ప్రమాదం సంభవించి అందులో ప్రయాణం చేస్తున్న మొత్తం పద్దెనిమిది మందికి గాయాలు తగిలాయి.

బస్సు ఒక వీధిలోకి మలుపు తిరుగుతుండగా 50 అడుగులలోతు గుంటలోనికి పడిపోయినది. స్థానిక ప్రజలు ప్రయాణీకులందర్నీ పైకితీసి రక్షించారు.

చుర్రుమనే ఎండలో శ్రీ నెహ్రూ

65 వ కాంగ్రెసు 16 ప్రారంభమైనప్పుడు శ్రీ నెహ్రూ మండుటెండనుంచి కాపాడుకోడానికి తన మెడచుట్టూ జేబురుమాలు చుట్టుకొని ప్రతినిధుల మధ్య ఆసీనులైనారు. ఆయనకు అందుబాటుదూరంలో ప్రజలు, ప్రతినిధులు కూర్చొనేచోట్లకు మధ్యనున్న కంచెకు సమీపాన ఒకరిద్దరు భద్రతాధికారులు కూర్చున్నారు.

సుందరంగా అలంకృతమైన వేదికతో థియేటర్‌గా ఏర్పాటుచేసిన విశాలమైన మైదానంలో కాంగ్రెసు మహాసభ ప్రారంభమైంది. నాయకులు, ప్రముఖ అతిథులు వేదికమీద కూర్చున్నారు. ప్రతినిధులు, పత్రికా విలేఖరులు, ఇతరులు మండుటెండలో మైదానంలో కూర్చున్నారు. కొందరు ప్రతినిధులు, పత్రికా విలేఖరులు వేదిక చాటున వచ్చారు.

వేదికమీద మంచి దృశ్యాన్ని చూస్తున్న శ్రీ నెహ్రూ "వందేమాతరం" గేయాన్ని పాడుతూండగా గబగబా క్రిందికి దిగివచ్చి శ్రీమతి ఇందిరాగాంధీ మరి కొందరితో కలిసి ప్రతినిధులు కూర్చున్నచోటుకు వెళ్లి వారి సరసను ఆసీనులైనారు.

కొద్దిసేపు గడచిన పిదప శ్రీమతి గాంధీ, మరి కొందరు నాయకులు వార్తా పత్రికలను తమ తలలమీద వేసుకొని ముఖాలకు ఎండ తగలకుండా చూసుకున్నారు. శ్రీ నెహ్రూ మాత్రం ఎండ విషయం పాటించకుండా ధైర్యంగా కూర్చున్నారు.

మొట్టమొదట కొందరు ఫొటోగ్రాఫర్లు ఫొటోలు తీశారు. కాని తర్వాత మరి కొందరు రాగా శ్రీ నెహ్రూ వారిని వెళ్లిపోవలసిందిగా సైగ చేశారు.

వారిలో ఒకరు ఏమైనాసరే ఫొటో తీయుటానికి ప్రయత్నించగా ఆయన కాగితాలను తీసికొని కెమెరామన్ పడకుండా తన ముఖానికి అడ్డం పెట్టుకున్నారు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు

వార్షిక మహాసభల వాయిదా

విజయవాడ, జనవరి15:—

ఆంధ్ర నాటక కళాపరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు ఇలా వ్రాస్తున్నారు:

"తణుకులో జనవరి 20, 21, 22, 23, 24 తేదీలలో జరుగవలసిన పరిషన్మహాసభలు అనివార్య కారణాలవల్ల వాయిదా పడిన వని తెలుపుటకు విచారిస్తున్నాము. త్వరలో జరిగే పరిషత్కార్యవర్గ సమావేశంలో మహాసభల తేదీలు పకైరా నిర్ణయింప బడగలవు."

న్యూఢిల్లీ,జనవరి16:—

సోవియట్ అధ్యక్షుడు ఫిబ్రవరి 3, 4, తేదీలలో ఖట్మండును సందర్శిస్తారు..ఆయన ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ తిరిగి వచ్చి పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తారు.

సాయుధబలాల తగ్గింపుకు సుప్రీమ్ సోవియెట్ ఆమోదం

రాకెట్ల వాహకంతో రక్షణశక్తి రెట్టింపు కాగలదని సేనానుల హామీ

మాస్కో, జనవరి 15:—

సోవియట్ ప్రధాన మంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ ప్రకటించిన రీతిగా సాయుధ బలాలనుంచి పన్నెండు లక్షల మందిని తగ్గించడాన్ని సుప్రీమ్ సోవియట్ (సోవియట్ పార్లమెంటు) ఆమోదించింది.

ఇంతకుపూర్వం సోవియట్ ప్రముఖ సేనానులు చర్చలో పాల్గొంటూ, సాయుధ బలాల తగ్గింపుతోపాటు రాకెట్లను వాడుకునే విధంగా సైనిక పద్ధతిలో మార్పు రావడం ఎంత అవసరమో చెప్పారు. రాకెట్ల వాడకంవల్ల ... న్నారు.

సోవియట్ యూనియన్ కొత్తరకం నౌకాదళాన్ని సృష్టించిందని అడ్మిరల్ వ్లాడిమర్ కసటనోవ్ ప్రకటించారు. శ్రీ కృశ్చేవ్ సోవియట్ నౌకాదళాన్ని చాలాసార్లు సందర్శించారని, "మేలురకం నూతన నౌకాదళ" నిర్మాణంలో ఆయన ప్రత్యక్షపాత్ర వహించారని ఆయన అన్నారు.

నౌకాదళపు దెబ్బతీసే శక్తి అంతా జలాంతర్గాములపైన ఇప్పుడు ఆధారపడి వున్నదనికూడా ఆయన తెలియజేశారు.

లెనిన్‌గ్రాడ్ మండలకమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ ఇవాన్ సిరిడొవోవ్ మాట్లాడుతూ శ్రీ నికితా కృశ్చేవ్ నిన్న పేర్కొన్న "అసాధారణ ఆయుధాల" ఉత్పత్తికి ఈ మండలం చురుకుగా కృషిచేస్తున్నదని తెలియజేశార.

సుప్రీమ్ సోవియట్ ఉభయసభల సంయుక్త సమావేశంలో ఉపన్యసిస్తూ, "రాకెట్లు, అణ్వస్త్రాలకంటె విధ్వంసకమైన, ప్రబలమైన .... ఊహాతీతమైనది" అంటూ వర్ణించిన నూతన సోవియట్ అస్త్రాన్ని గురించే బహుశా ఈయన ఇలా అనివుంటా డని కుంటున్నార.

సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్ నెస్మెయానోవ్ మాట్లాడుతూ, అదుపులో వుండేరీతిని అణువిచ్ఛేదం, పరమాణు సంఘట్టనం జరిగే పద్ధతిని కనిపెట్టి, దానివల్ల మానవజాతికి అనంతశక్తిని అందించాలని సోవియట్ యూనియన్, యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్ కృషిచేస్తున్నాయని తెలియజేశారు.

"ఈకృషికలిసికట్టుగాచేయడంప్రయోజనకరం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. "అయితే, నిరాయుధీకరణ తరువాతనే ఇది సాధ్యం" అని కూడా ఆయన అన్నారు.

భూగోళానికి అత్యంత సమీపాన వున్న గోళాలకు ప్రయాణం త్వరలో సాధ్యమవుతుంది. దరిమిలా, అంతకంటె ఎక్కువ దూరానవున్న సూర్యమండల గోళాలకు ప్రయాణాలు జరుగుతాయి.

ప్రపంచమంతట ఆయుధాలకోసం ఇప్పుడు వెచ్చిస్తున్నదానిలో కొద్దిభాగాన్ని శాస్త్రవిజ్ఞానానికి వెచ్చించినప్పటికీ, అది కని విని ఎరుగని విధంగా వర్ధిల్లగలదు.

శాస్త్రజ్ఞులందరూ సంయుక్తంగా కృషిచేస్తే క్యాన్సరు, కలరా, ఇతర భయంకర వ్యాధులను పూర్తిగా నిర్మూలించడం సాధ్యమని ఆయన వక్కాణించారు.

అకాడమీషియన్ఇగ్నార్ కుర్చాటోవ్ మాట్లాడుతూ అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందంలోకి యునైటెడ్ స్టేట్సును "ఈడ్చడం" జరుగుతున్నదని అన్నారు. ఆదేశం అణ్వస్త్ర పరీక్షలు తిరిగి ప్రారంభించే అవకాశ మున్నదంటూ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఇటీవలచేసిన ప్రకటనకు ఆయన ఆశ్చర్యాన్ని ప్రకటించారు. అయితే, అణ్వస్త్ర పరీక్షల కంట్రోలు విషయంలో సోవియట్, అమెరికా శాస్త్రజ్ఞులు చివరకు ఒక ఒప్పందానికి రాగలరని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

తూర్పు జర్మనీలో రష్యా సైన్యాల ముఖ్య సేనాని మార్షల్ జుకారోవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం సాయుధ బలాలను కొత్తగా తగ్గించడం సోవియట్ యూనియన్ ... బలాధిక్యతకు నిదర్శనమని తెలియజేశారు.

... జరిగిన ఆనంతరం కొద్ది నిమిషాలలో సభామందిరం అంతా ఖాళీఅయిపోయింది.

ప్రతినిధులు ప్రోకోఫీవ్ రచించిన "సమరము—శాంతి" అనే నృత్య నాటకను ఈరాత్రి సందర్శిస్తార.

పసిఫిక్‌లో రష్యా రాకెట్ పరీక్షలు

నౌకల సంసిద్ధత

మాస్కో, జనవరి 15—

ఇతర గ్రహాలకు ప్రయాణంచేయడంకోసం రూపొందించిన బలీయమైన ఒక కొత్త రాకెట్టును పరీక్షించడంకోసం మధ్య పసిఫిక్‌లో సోవియట్ నౌకలు సిద్ధంగా వున్నట్లు తెలుస్తున్నది.

మార్షల్ దీవుల సమీపాన చాలామేర నౌకలేవీ ప్రయాణంచేయవద్దని అంతర్జాతీయ నౌకా సంస్థలను రష్యా గతవారంలో హెచ్చరించింది. సంస్థలను రష్యా గతవారంలో హెచ్చరించింది. అంచెలవారీగా ప్రయాణంచేసే రాకెట్‌లో కట్టకడపటిదానికిపూర్వపు విభాగం ఈ పరీక్షల సందర్భాన ఇక్కడ పడుతుందని భావిస్తున్నారు. నేడు ప్రారంభమయ్యే పరీక్షలు నెలరోజులపాటు జరుగుతాయి.

సూర్యమండలంలోని అంగారకుడు, శుక్రుడు వంటి గ్రహాలకు ప్రయాణం చేయడానికి, "బలువైన స్పూట్నిక్"లు ప్రయోగించడానికి ఈ రాకెట్ నిర్మాణం జరిగింది.

"ఊహాతీత ఆయుధం" రష్యాలో నిర్మాణదశలో వున్నదని శ్రీ నికితా కృశ్చేవ్ నిన్న ప్రకటించిన అనంతరం ఈ పరీక్షలకాలం ప్రారంభమవుతున్నది.

కులాయిలలో మంచుగడ్డ

సిమ్లాలో వెచ్చచేసి నీరు పొందుతున్న వైనం

సిమ్లా, జనవరి 16:—

ఈ ప్రాంతమంతా విపరీతమైన చలికిలోనైంది. గత ఇరవై నాలుగు గంటలలో ఉష్ణోగ్రత ఘనీభవోష్ణోగ్రత కంటె — 26 డిగ్రీలు తక్కువలో ఉన్నది. సిమ్లానుండి ఇతర ప్రదేశాలకు 'టెలిఫోను' టెలిగ్రాఫ్ రవాణాకు మాత్రమేగాక మామూలు రవాణా సౌకర్యాలకు కూడా కొంతసేపు అవరోధం కలిగింది. సిమ్లాలోని నీటి కొళాయిలలోని నీరు కూడా ఇవ్వాళ గడ్డకట్టుకుపోయింది. దైనందిన ఉపయోగార్థం ప్రజలు నీటికోసం వెచ్చబెట్టవలసి వచ్చింది.

విద్యాధికులైన పట్టణ మహిళలు గ్రామీణ స్త్రీలకు విద్యగరపాలి

మహిళా సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ హెచ్చరిక

సదాశివనగర్, జనవరి 15:—

పట్టణాలలో నివసిస్తున్న విద్యాధికులైన మహిళలు పల్లెప్రాంతాలకు వెళ్లి అక్కడి మహిళలకు విద్య నేర్పే బాధ్యతను వహించవలసిందని శ్రీ నెహ్రూ నేడు హెచ్చరించారు.

సదాశివనగర్‌లో ఈ రోజు ఒక మహిళా సమావేశంలో ప్రసంగిస్తూ విషయ నిర్ణయసభ ఆమోదించిన ఆర్థిక ప్రణాళికా ప్రతిపాదనను గూర్చి ముచ్చటించారు. ఈరోజు ఉదయమే కాంగ్రెస్ విషయనిర్ణయసభ ఈ ప్రతిపాదనను ఆమోదించింది. ఈ ప్రతిపాదనలు అమలుజరుపుటానికి ఎలాంటి చర్యలు అవసరమో దేశం ఎట్లా కృషిచేయవలసి ఉన్నదో తెలుసుకోవలసిందిగా కోరారు.

దేశంలోని 40 కోట్ల ప్రజల ప్రమాణాలు పెంచడానికి తాము సమకట్టామనీ, అందుకు మహిళల బాధ్యత ఎంతగానో వున్నదనీ, వారు స్వాతంత్ర్యోద్యమంలోచేసిన కృషికంటే మిన్నగా ఇప్పుడు దేశ భవిష్యత్తుకొరకు కృషిచేయవలసి వున్నదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఉత్తర సరిహద్దులో నెలకొన్న ప్రమాదాన్ని స్మరణకుతెస్తూ దేశాన్ని సక్రమ పద్ధతులో రక్షించుకోకపోయినట్లయితే అభ్యుదయంసాధించడం అసాధ్యం. ఈ ప్రమాద పరిస్థితులను సైనికశక్తులు ఎదుర్కొనగలవు. అయితే వారికి నైతికబలము,దేశంలోని స్త్రీపురుషులు యివ్వ వలసివున్న దన్నారు శ్రీ నెహ్రూ.

కాంగ్రెసు నూతనాధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీమతి సుచేత కృపలానీకూడా ప్రసంగించారు.

ఢిల్లీలో అఖిలభారత కవి సమ్మేళనం

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా

న్యూ ఢిల్లీ, జనవరి 15:—

రానున్న రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఢిల్లీలో జనవరి 22 వ తేదీన అఖిలభారత కవి సమ్మేళనం జరుగబోతున్నది. ఢిల్లీ ప్రాదేశిక హిందీ సాహిత్య సమ్మేళనం వారు దీన్ని ఏర్పాటుచేస్తున్నారు.

హిందీ సాహిత్యరంగంలో ప్రసిద్ధి కెక్కిన శ్రీయుతులు మైధిలీశరన్‌గుప్త, రామ్‌ధరిసింహ్ (దినకర్) ఉదయశంకరభట్, శ్యామ్ నారాయణ్ పాండే, గోపాల్‌ప్రసాద్ వ్యాస్ మొదలైన 40 మంది హిందీ కవులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారు.

ఆంధ్రబ్యాంక్ సిబ్బందికి ఒకనెల జీతం బోనస్

బందరు, జనవరి 16—

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్‌కు 1959 డిసెంబరు 31 తో అంతమైన సాలుకు ఆడిట్ కావలసియున్న లెక్కల ప్రకారం రూపాయలు 12,12,282 — లు నికరలాభము వచ్చినది. 1958 సంవత్సరాంతమునకు వచ్చిన లాభము రు. 8,26,277 — లు. సిబ్బందికి ఒక నెల జీతము బోనసుగ మంజూరు చేయబడినది.

కాంగ్రెసు మహాసభల ఏర్పాటుకు ఖర్చు

తగ్గింపు అవసరమని సూచన

సదాశివనగర్, జనవరి 15—

ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సభ్యులు 80 మంది అధ్యక్షునికి వ్రాతమూలకంగా ఒక విజ్ఞప్తినిఅందజేశారు.ప్రతిసంవత్సరం కాంగ్రెసు మహాసభలకు అయ్యే ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్నదనీ, దాన్ని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలనీ వారి విజ్ఞప్తి.

ప్రస్తుతం జరుగుతున్న కాంగ్రెసు మహాసభలకు ఇరవైలక్షలు ఖర్చుపెడుతున్నారని విజ్ఞప్తిపత్రంపై సంతకాలుచేసినవారిలో ఒకరైన శ్రీ మహావీర్ త్యాగి అన్నారు. మహాసభలకు సంబంధించిన ఈ ఖర్చును తగ్గించాలని అందుకు వర్కింగు కమిటీ తగు సలహాలను ఇకముందైనా యివ్వవలసివుంటుందని, సభలకై వ్యయం ఎంత తగ్గిస్తే అంత మంచిదని వారు తెలియజేశారు.

శ్రీ సాదత్ అన్సారీ

నిరాహారదీక్ష ఐదవరోజు పరిస్థితి

హైదరాబాద్, జనవరి 16—

నిజామియా యూనాని టిబ్బీ కళాశాలవిద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ సాదత్ అన్సారీ నిరాహార దీక్షకు నేడు ఐదవదినం. ఎనిమిది పౌనులు బరువు తగ్గాడు యిప్పటికే. విద్యార్థులు కోరిన ఎన్నో కోరికలను ప్రభుత్వం వాగ్దానంచేసికూడా నెరవేర్చనిదానికి గుర్తుగా యీ నిరాహార దీక్ష పూనుకున్నాడు.

తమను ప్రభుత్వం పక్షపాతంతో చూస్తూం దనీ, ఈ వైద్యాన్ని క్రమక్రమంగా నిర్మూలించివేస్తూందనీ యూనానీ విద్యార్థులు భావిస్తున్నారు. అందుకే యీ వైద్యాన్ని నిర్మూలం కాకుండా రక్షించాలనీ, దాని ప్రత్యేకతను నిలబెట్టాలనీ, మూలంత: దీన్ని ఆయుర్వేదంనుంచి వేరుచేయాలనీ వారు కోరుతున్నారు.

యూనానీ వైద్య అభిమానులు పలువురు, శ్రీ సాదత్ అన్సారీని చూచిపోతున్నారు. చార్మినార్ వద్దవున్న టిబ్బీ కళాశాల ముందు ఒక షెడ్డులో శ్రీ అన్సారీ పడకపై వున్నారు.

పెరూ భూకంపంలో 60 మంది మరణం

పెరూ, జనవరి 16—

గత బుధవారంనాడు దక్షిణపెరూలోభూకంపం వచ్చి 60 మంది ప్రజలు మరణించినారని ఇక్కడికి చేరిన తాజావార్తలు తెల్పుతున్నవి.

భూకంపంవలన ధ్వంసమైన ఆరెక్విపా పట్టణానికి ఉత్తరంగాగల ఛుక్విబాంబిల్లా పట్టణానికి విశేషంగా నష్టం కలిగి 30 మంది ప్రజలు చనిపోయారు.

ఎలెక్ట్రిసిటీ పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీ

వచ్చే జూలైలో పని ప్రారంభం

భోపాల్, జనవరి 14:—

1960 — 61 సంవత్సరంలో పదికోట్ల రూపాయల వ్యయంతో భారీఎత్తున ఎలెక్ట్రికల్ పరికరాల ఉత్పత్తికి పూనుకోవాలని బోర్డ్ ఆఫ్ డైరక్టర్ల సమావేశంలో అధ్యక్షులు ప్రసంగించారు.

వచ్చే జూలైనెలనుండి ఉత్పత్తి ప్రారంభించి ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్ గేరులు, రైల్వేలకు ఉపకరించే ఎలెక్ట్రిక్ మోటారులు సాధ్యమైతే తయారు చేయాలని ఆలోచించారు.

ఇవి తయారుచేసే ఫ్యాక్టరీలో ఏర్పరచవలసిన ఇంజన్లు, మెషిన్లు, ఆతర్వాత కొనసాగింపు వనిని గురించి ఆలోచించారు. ప్రభుత్వం ఇరవైనృరకోట్ల రూపాయలు ఖర్చు చేయాలని మొదట అనుకున్నది. కాని 50 కోట్ల రూపాయలకు దాన్ని హెచ్చించనున్నది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి 78 కోట్లు ఖర్చవుతుంది.

బోర్డు సమావేశం మాధూర్‌లో బోర్డు చైర్మన్ అధ్యక్షతన సమావేశమైంది.

మ్యూనిచ్ (పశ్చిమ జర్మనీ), జనవరి 15:—

గత నవంబరులో జరిగిన సాల్ట్ సెల్లార్ విషయానికి సంబంధించిన కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉపసంహరించుకున్నట్లు ఇవ్వాళ ప్రకటింపబడింది.

విషవాయువు సోకి బాలిక దుర్మరణం

హైదరాబాద్, జనవరి 14—

నిన్నరాత్రి ఇక్కడ రామకోటిలో విషవాయువు సోకి ఆరేళ్ల బాలిక దుర్మరణం పాలైనది.

ప్రమాదానికి కారణం కేవలం ఒకబొగ్గుకుంపటి. రాత్రి నిద్రపోతుండగా (కుంపటిలోనుంచి విషవాయువు) కార్బన్ మోనాక్సయిడ్) గది అంతటా క్రమ్మి ఊపిరి సల్పక ఆమె చనిపోయింది. ఆమె తమ్ముడు, అమ్మమ్మ స్పృహ కోల్పోయి పడివున్నారు.

ఇల్లు చాలా చిన్నది. కేవలం ఒకగూడుస్థలం. గది ఎత్తు అయిదు అడుగులమాత్రమే. వున్నఒక్కటి తలుపూ మూసేయటంవల్ల విషవాయువు త్వరలో గదినిండా క్రమ్మి బాలిక చనిపోయిందని పోలీసులు అన్నారు.

తెల్లవారి మకర సంక్రాంతి కనుక పిల్లలకోసం అరిసెలు కొన్ని యేదో ముందురోజునలాగే కుంపటిమీద పిండివంటలేవో తయారుచేసిందట.

చనిపోయిన బాలిక అంజమ్మ, ఆమె సోదరుడు సత్యనారాయణ (వయస్సు 9) తమ ఇంట్లో చోటు లేకపోవటంవల్ల ఆ రాత్రి అమ్మమ్మగారి ఇంట్లో పడుకోటానికి వచ్చారు. వాళ్ల ఇల్లు కొంచెం దూరంలో వున్నది.

తెల్లవారు సమయంలో పొరుగున వున్న ఒక వ్యక్తి తలుపుతట్టగా సత్యనారాయణ తలుపు తీశాడట. కాని వెంటనే అతడు స్పృహతప్పి పడిపోయాడు. మిగతా ఇద్దరు కూడా అదే స్థితిలో వుండటాన్ని చూసి పోలీసులకు కబురంపగా అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఆర్. పద్మారెడ్డి వెంటనే అక్కడికి వచ్చారు.

బాలిక చనిపోయి వున్నది. స్పృహతప్పిపోయిన ఇద్దర్నీ హాస్పిటల్‌కు పంపగా తర్వాత వారు కోలుకున్నారు.

న్యూ ఢిల్లీ, జనవరి 15:—

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా రాజధానిలో ఈయేడాది తృతీయ జానపద వంగీతోత్సవాలు జనవరి 24 వ తేదీన జరుగుతాయి. బీహార్, బొంబాయి, హిమాచలప్రదేశ్, కేరళ, నేఫా, పుదుచ్చేరి, పంజాబ్, రాజస్థాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలనుంచి వచ్చే దళాలు ఉత్సవాలలో పాల్గొంటాయి.

వరంగల్ జిల్లా ప్రజాసోషలిస్టులు పెద్దపెట్టున కాంగ్రెసులో చేరిక

శ్రీ నెహ్రూ నాయకత్వంపట్ల విశ్వాస ఫలితంగా

(ఆంధ్రప్రభ ప్రతినిధి) వరంగల్, జనవరి 15:—

వరంగల్ జిల్లాలోని సుమారు రెండువందలమంది ప్రజాసోషలిస్టు కార్యకర్తలు, రెండువేలమంది ప్రాథమిక సభ్యులు, ఇరవై అయిదు పంచాయతీ కమిటీల సభ్యులు కాంగ్రెసులో చేరటానికి నిర్ణయించుకొని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసును సభ్యత్వాలు ఇవ్వాలని కోరటం జరిగిందని శాసనసభ్యుడు శ్రీ పి. నరసింగరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజా సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు ఈ రోజున ఇక్కడ తెలియజేశారు.

శ్రీ నరసింగరావు కాంగ్రెసులో చేరడానికి గల కారణాలను వివరిస్తూ 1947 లో దేశంలో సోషలిజం స్థాపన సంకల్పంతో కాంగ్రెసునుండి సోషలిస్టులు విడిపోయి నేటికి దశాబ్దందాటినా సోషలిస్టులు సోషలిజాన్ని తేలేకపోయారనీ, కాంగ్రెస్ సోషలిజ స్థాపనదృష్టితో పనిచేస్తున్నదనీ, శ్రీ నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు జరుపుతున్న అభివృద్ధి కార్యకలాపాలలో ... సోషలిస్టులకు విశ్వాసం ఉందనీ వివరించారు.

కాంగ్రెసులో చేరినవారిలో ప్రముఖులు:— వరంగల్ జిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి ఎం. నరసింహారావు, పురుషోత్తమరావు, మన్‌మోహనసింగు, సి. ఉమారెడ్డి, రాజేశ్వరరావు, దాసయ్య, జి. వెంకటస్వామి, రామయ్య, మధుసూదనరెడ్డి, ఏ. గోపాలరావు, వై. సూర్యనారాయణరావు, ఏ. కొమరయ్య, ఆర్. వీరాస్వామి, రాణీరాజమోహి గార్లు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఉపన్యాసం

(2 వ పేజీ తరువాయి)

కాని అస్త్రాల విలువ ఏమిటో వారే గ్రహించ గలుగుతున్నారు ఇప్పుడు. ప్రపంచ యుద్ధ విధానాలు అంతమొందించాలనీ, పరస్పరం భయాందోళనలను, అవిశ్వాసాలను కలిగించే సమస్యలను పరిష్కరించాలనీ ప్రపంచంలోని అన్నిదేశాల ప్రజలు ఈనాడు గొంతెత్తి కోరుతున్నారు. ప్రపంచంలోని బలవత్తర దేశాలైన రష్యా అమెరికాలు రెండూ మానవజాతి మనుగడకు సహజీవన సూత్రాలే ఏకైక మార్గం అన్న ధోరణిలో ఆలోచిస్తున్నాయి ఈనాడు. ఈ పరిణామాలను మనం ఆహ్వానించాలి, ప్రస్తుత విషమ పరిస్థితికి పరిష్కారం చూపటానికి శిఖరాగ్ర సమావేశాలద్వారా జరుగుతున్న ప్రయత్నాలకు సంతోషం వెలిబుచ్చాలి. ప్రపంచంలో జరిగిన, జరుగుతున్న ప్రధాన సంఘటనలను, పరిణామాలను అర్థం చేసుకోలేని వారుమాత్రమే మన విధానాన్ని విమర్శించ గలరు, పంచశీల సూత్రాలను, ప్రత్యర్థి రాజ్య కూటాలలో చేరకుండా తటస్థంగా ఉండాలన్న మన వైదేశిక విధానాన్ని ప్రపంచ పరిస్థితులు అర్థంకానివారుమాత్రమే సవాల్ చేయగలరు.

మనసరిహద్దులలో చైనా దురాక్రమణలు జరిపి మన భూభాగాన్ని కొంత ఆక్రమించుకొని కూర్చున్నది. అందుచేత సరిహద్దులలో ప్రమాదకరమైన సమస్యలను ఎదుర్కోవలసిఉన్న మాట నిజమే. అంతమాత్రాన మనం అనుసరిస్తున్న ప్రధాన వైదేశికవిధానం నిరర్థకం కాజాలదు. చైనా తాను తరచు ప్రబోధిస్తున్న పంచశీల సూత్రాలకు కట్టుబడి ఉండకపోవటం దురదృష్టకరం. మనకు సంబంధించినంతవరకు మనంమాత్రం మన విధానానికే కట్టుబడి ఉండాలి. అయితే ఈ విధానం నూతన పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు కావాలి. మన వంతు మన ఒక్కరితోనే ఉండదు. భారత భాగంపై దురాక్రమణ జరిగితే మాత్రం దాని ఎదుర్కోవలసి ఉన్నది.

సరిహద్దులలోని నూతన పరిణామాలదృష్ట్యా అనివార్యమైన సమస్యలను ఎదుర్కోవలసి ఉన్నది. ఈ మార్పులు ఆసియా స్వరూపాన్నే మార్చివేస్తున్నాయని, చాలాకాలంవరకు ఇబ్బందులు కలిగిస్తాయనే ఉద్దేశం మనం గుర్తించాలి. భయాందోళనలు లేకుండా ధైర్యసాహసాలతో తెలివితేటలతో ఈ పరిస్థితిని ఎదుర్కోవాలి. బలహీనంగా భయభ్రాంతులమై ఉండటమనేది కాంగ్రెసు మార్గం కాదు, భారత ప్రజల సంప్రదాయమే దానికి విరుద్ధం. అయితే యుద్ధోన్మాదం కూడ మన పద్ధతికాదు. మన భూభాగాలను రక్షించుకోవటానికి, దురాక్రమణలను ఎదిరించటానికి మనం సకలచర్యలు తీసుకోవాలి. ఇవి ప్రయత్నాలు చేసుకొంటూనే గౌరవప్రదమైన పరిష్కారానికి మాత్రం మనం ఎప్పుడూ సిద్ధంగానే ఉండాలి. ఈ రోజులలో ఏ దేశం బలమైనా దాని పారిశ్రామికాభివృద్ధిమీదనే ఆధారపడి ఉంటుందని మనం గుర్తుంచుకోవాలి. అందుచేత వ్యవసాయోత్పత్తితో పాటు పారిశ్రామికాభివృద్ధిని కూడ సత్వరమే సాధించటం గురించి ఆలోచించాలి. సంక్షేమ రాజ్యఆర్థికవ్యవస్థను, తగిన దేశరక్షణను రూపొందించుకోవటానికి ఇవే పునాదులు. మనకేకాక ఆసియాఖండమొత్తం ప్రపంచానికికూడ ప్రమాదం కలిగించగల పరిస్థితిని మనం ఎదుర్కోవలసివున్నాం. జాతి పిత గాంధీజీ నేర్పిన ప్రధాన పాఠం 'అభయం' ఈ సందర్భంలో మనందరం గుర్తు చేసుకోవాలి. అంతేకాదు, బలవంతులంమాత్రమే నిర్భయంగా వుండగలరు కనుక మన బలాన్ని పెంపొందించుకోవాలి అన్న విషయం కూడ మనం గుర్తుంచుకోవాలి.

ఒక విపత్కర పరిస్థితి ఏర్పడి దృఢచిత్తంతో మన ప్రధాని దానిపట్ల తగిన రీతిలో వ్యవహారం జరుపుతుండగా, మన సైన్యాలు సరిహద్దుల రక్షణకు తరలి సన్నద్ధం అవుతుండగా కళ్ళు మూసుకొని భారతదేశంపై దురాక్రమణ జరగనేలేదని వాదించే దేశభక్తిరహితులు కూడ మనదేశంలో ఉండటం విచారకరం. ఏదేశమైనా ఐచ్ఛికంగా తనకు నచ్చిన సిద్ధాంతాన్ని అనుసరిస్తే, కాంగ్రెసుకి దానిలో ఎలాంటి వ్యతిరేకత లేదు. అమెరికాగానీ, రష్యాకానీ ఏదేశమైనా మనం స్వాగతం ఇస్తాం, వారి అనుభవాలనుంచే నేర్చుకొనవలసిందేమైనా వుంటే మనం సిద్ధంగానున్నాం, నా అనుభవాలలో విధానాలలో మనకు మంచివిగా తోచినవాటిని స్వీకరించి వినియోగించుకుంటానికికూడ మనం సిద్ధమే. కాని మన కమ్యూనిస్టు స్నేహితులు మాత్రం ఈ దేశంలో పునాదులు కోల్పోయారు. మాతృదేశానికికాక విదేశానికి భక్తిప్రపత్తులు ప్రదర్శించే మనోదృక్పథం అలవరచుకొన్నారు. భారత దేశం సుదీర్ఘ సంప్రదాయాలుగల పెద్దదేశం. ఎన్నో తత్వాలను, విధానాలను తనలో ఇముడ్చుకొన్న దేశం మనది. ఈ దేశం అదే సంప్రదాయంతో కొనసాగగలదని, విభిన్నభావాలను ఇముడ్చుకొంటూ అభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నాను. అయితే, మన విశాల దృక్పథాన్ని ఆసరాగా తీసుకొని దేశరక్షణకు అవరోధం కలిగిస్తూ, సరిహద్దుల వెనుక పంచమాంగదళాన్ని పెంచటానికి ప్రయత్నించే శక్తులు ఉంటే మాత్రం అలాంటివారి పట్లమనం తీవ్రచర్యలు తీసుకోవాలి, అలాంటి శక్తులను శాఖలతోసహా కాక సమూలంగా విచ్ఛిన్నం చేయాలి. ప్రభుత్వంపట్ల, దేశంపట్ల భక్తిప్రపత్తులు కలిగి ఉండాలనేది నిర్వివాదాంశం, ప్రతి పౌరునిలోను సహజంగా పెంపొందవలసిన విశిష్ట లక్షణం, దీనిలో వాదోపవాదాలకు చోటులేదు. అందుచేత దేశవిద్రోహకర శక్తులను సమూలంగా వినాశనం చేయగలమని కమ్యూనిస్టు స్నేహితులకు స్పష్టం చేస్తున్నాను.

ప్రజాస్వామిక సూత్రాలలో విశ్వాసం లేని పార్టీ కేరళలో పరిపాలనాయంత్రాన్ని చేజిక్కించుకొని ప్రభుత్వానికి వచ్చింది. కేరళ ప్రజల బాధలను మనమందరం ఎంతో విచారంతో వీక్షించాం. కాంగ్రెసు ప్రభుత్వంలో కూడ కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి రావటానికి మనం అనుమతించాం. కాంగ్రెసు ప్రభుత్వం ఈ దేశంలో నెలకొల్పిన ప్రజాస్వామిక సంప్రదాయాలను, సూత్రాలను నిర్మించింది ఈ ఒక్క సంఘటనమూలంగా విశదమవుతున్నది. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వమున్న ఒక్క రాష్ట్రంలో మాత్రం కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఎన్నుకోగల స్వేచ్ఛను మనంఅందించాం. భారత జాతీయ కాంగ్రెసు కీర్తి, మనత ఈ విషయాని బట్టే రుజువు అవుతున్నాయి. కాంగ్రెసు పరిపాలన నియంతృత్వంగా మారుతున్నదని కొందరు చేస్తున్న విమర్శ ఎంత నిరాధారమైనదో ఈ విషయమే రుజువు చేస్తున్నది. చివరకు కేంద్రప్రభుత్వం జోక్యం కలిగించుకోకతప్పనివిధంగా కేరళలో తీవ్రమైన సమస్యలు తలఎత్తాయి. భారత అధ్యక్షుడు రాజ్యాంగరీత్యా తనకుగల బాధ్యతలను నిర్వర్తించవలసి వచ్చింది. కేరళ ప్రజలకు కలిగిన ఇక్కట్టుల దృష్ట్యా, మన సరిహద్దులలో చైనా జరిపిన దురాక్రమణలపట్ల భారత కమ్యూనిస్టులు ప్రదర్శించిన వైఖరి దృష్ట్యా ఒక్క సరిహద్దులలోనేకాక దేశంలోని ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలోకూడ మనం అప్రమత్తతో వ్యవహరించవలసి ఉన్నది. పంచమాంగ దళానికి, దేశద్రోహులకు ఎలాంటి అవకాశం లభించకుండా చూడాలి, దేశంపట్ల భక్తిశ్రద్ధలు, విశ్వాసంలేని వారికి దేశవ్యవహారాలలో భాగస్వామ్యం లేకుండా చూడవలసి ఉన్నది. మన విశాలలోకల్లా కేరళలో విద్య చాలఎక్కువ, విద్యావంతులు అక్కడ ఎందరో ఉన్నారు. సంగీత సాహిత్య చిత్రకళలలో ప్రసిద్ధ వ్యక్తులను తయారుచేసిన రాష్ట్రం కేరళ. ప్రభుత్వోద్యోగులలో చాలమంది ఆరాష్ట్రం వారే! ఇలాంటి విశిష్టమైన, విద్యావంతమైన, స్వతంత్రమైన, అభ్యుదయపూరితమైన కేరళ రాష్ట్రం రానున్న ఎన్నికలలో కమ్యూనిస్టు స్నేహితులకు తరతరాలు మరచిపోలేని చక్కని గుణపాఠం నేర్పుతుందనటంలో నాకు ఎలాంటి సందేహంలేదు.

ఇక ముఖ్యమైన అంతరంగిక విషయమైన నిర్మాణ వ్యవహారం గురించి చెప్పాలి. కాంగ్రెసుసంస్థ చాలపెద్దది, అయినా దానిలో ఎలాంటి చెడుగుణాలు అవలక్షణాలు లేవని మాత్రం విశ్వసించలేము. మన సంస్థలో కొన్ని కులతత్వాలు ఉన్నాయని మనకు తెలుసు, అలాగే మనం అమలుచేయ ప్రయత్నిస్తున్న విధానాలలో విశ్వాసంలేనివారు కూడ కొందరు ఉన్నారని మనకు తెలుసు. మనజాతికిగల ఆధ్యాత్మిక విలువలను మనం కోల్పోయినామేమో ననిపిస్తున్నది, ఇది చాల శోచనీయమైన సంగతి. అలాగే ఈ దేశంలో మేధావులు, శక్తిసంపన్నులు అనుభవించిన గౌరవ ప్రతిష్ఠలనుకూడ మనం కోల్పోయినట్లున్నాం. భారత దేశంలో మహామహులుగా కీర్తివడసినవారు, గౌరవం పొందినవారు, పొందుతున్నవారు, యుద్ధవీరులు కారు. సామాన్యజీవితం గడుపుతూ విశిష్ట చింతనాపరులైనవారికే ఈ దేశంలో ఆ గౌరవ ప్రతిష్ఠలు దక్కినవి. భారతీయ సంస్కృతిలోని విశిష్టత ఇదే. అశోకుడు శతయుద్ధ వీరుడే. కాని ఆసేతుహిమాచల పర్యంతం భారతీయులు ఈనాటికీ స్మరిస్తూ కీర్తిస్తున్నది ఆయన శతయుద్ధ పరాక్రమానికికాదు, కళింగ యుద్ధంలో ఆయనకు కలిగిన మనోవిప్లవానికి వివాద పరిష్కారానికి యుద్ధం మార్గంకాదని గ్రహించి యుద్ధాలను విరమించి శాంతిదూత అయినందుకుమాత్రమే, మనం ఆయనను స్మరిస్తున్నాం, గౌరవిస్తున్నాం. అలాగే బుద్ధుని మనం గౌరవిస్తున్నాం. కాని అతడు రాజపుత్రుడుగా జన్మించినందుకు కాదు, ఆత్మవిశ్వాసంతో సత్యాన్వేషణార్థం జీవిత సౌఖ్యాలను సర్వమూ త్యజించినందుకు ఆయనను మనం స్మరిస్తున్నాం. ఇక మనకాలంలో మహాత్ముడుకూడ దరిద్రనారాయణునితో తనను పోల్చుకొన్నాడు, అణగారిపోతున్న ప్రజలతో ఐక్యమయ్యాడు. లక్షలు, కోట్లు ఆర్జిస్తున్న అనేక సంస్థల మేనేజర్లతో, మేనేజింగు డైరెక్టర్లతో పోల్చిచూచినప్పుడు ఏ మూలా కనిపించని ఇలాంటి సేవలకే మనం గౌరవిస్తాం. కాని, ఈ దృక్పథం ఈనాడు అంతగా కానరాకపోవటంమాత్రం విచారకరం. ఇలాంటి సంప్రదాయాలను, విలువలను ఆదర్శాలుగా పెట్టుకొని వాటిమేరకు జీవించటానికి మనం నిరంతరం ప్రయత్నించాలి.

మన సంస్థలో ప్రబలిన దురాచారాలను గురించి, క్రమశిక్షణారాహిత్యాన్ని గురించి పరిశీలించండి. వెనుకటి రోజులలో మన సంస్థలో విలసిల్లిన స్వయం సహాయదృష్టి, త్యాగబుద్ధి అంతరించినవి, అధికారంమీద, పదవులమీద మోజు ప్రబలిపోయింది. ఈ దృక్పథాన్ని నివారించుకొంటూ ఉండటంకోసం రెండేళ్ల కొకసారి సామాన్య సైనికునిగా పనిచేయటం తప్పనిసరి అని ఒక పెద్ద సైనికాధికారి అన్న మాటలు నాకు ఈ సందర్భంలో గుర్తుకొస్తున్నవి. మనం కూడ అలాంటి మార్గం ఏదైనా ఏర్పాటు చేసుకోవాలని నా వ్యక్తిగత అభిప్రాయం. మనం ప్రజల ప్రతినిధులం. వారి ప్రయోజనాలను గురించే మనం చూసుకోవాలి. ఈ పని నిర్వహించటంకోసం ప్రజలతో మనకు అనుదినం సన్నిహిత సంబంధాలు ఉండాలి, ఈ సన్నిహిత సంబంధాలు ఉండాలంటే పైన చెప్పినట్లు ఆ సైనికాధికారివలె మనం కూడ ఏదైనా ఒక మార్గం అనుసరించటం అవసరమని నా భావం. ఇది కేవలం కాంగ్రెసులోని అంతరంగిక విషయం. సంస్థలో క్రమశిక్షణారాహిత్యం కట్టుదిట్టంగా వ్యవహరించాలని నా అభిమతం. క్రమశిక్షణారాహిత్యాన్ని కట్టుదిట్టంగా శిక్షించినప్పుడే సంస్థ సమర్థవంతంగా, శక్తిమంతంగా పనిచేయగలుగుతుంది.

ఇంతకంటె ముఖ్యమైన విషయం మరొకటి ఉన్నది. కాంగ్రెసువాదుల వ్యక్తిగత చిత్తశుద్ధి, నీతి నిజాయితీ అన్నిటికంటె ముఖ్యం. అందునా పరిపాలనలోఉన్న కాంగ్రెసువాదులకు ఇవి మరీ ముఖ్యం. ప్రతి కాంగ్రెసువాది ఆత్మపరిశీలన చేసుకోవాలి. తాము చేసే ప్రతిపని సంస్థకు గౌరవప్రతిష్ఠలు సమకూర్చేదిగా ఉండాలి. అభిప్రాయ భేదాలు ఉంటే ఉండవచ్చు, సూత్రాలలో, విధానాలలో భిన్నాభిప్రాయాలు ఉండటం మంచిదికాదనను. శక్తిసామర్థ్యాలు ఉండవచ్చు, లేకపోవచ్చు. పరిపాలనను సమర్థవంతంగా కొనసాగించగలవారు, తామే కొత్తసిద్ధాంతాలను ప్రవేశపెట్టలేక ఉన్నవాటితో సంతృప్తి పడేవారు అని రకాలవారు ఉండవచ్చు, ఏమైనా అధికారంలోని వ్యక్తులకు చిత్తశుద్ధి నీతినిజాయితీలు మాత్రం ప్రధానం. ఒక్కమాటలో చెప్పాలంటే శీలం ప్రధానం. శక్తిసామర్థ్యాలు ఎంత గొప్పగా ఉన్నా లేకపోయినా శీలం మాత్రం ప్రధానంగా కావాలి. కొన్ని కొన్ని సందర్భాలలో కొందరి మీద నిరాధారమైన అవినీతి ఆరోపణలు జరుగుతుండటం చాలబాధాకరంగా ఉన్నది. దేశంలోని అన్ని పార్టీలవారికి వర్గాలవారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. వారు మనని ఎదిరించవచ్చు, విమర్శించవచ్చు, మన విధానాలమీద, కార్యక్రమాలమీద విమర్శలు చేయవచ్చు. కాని అందరంకలిసి ప్రజాజీవితంలో మర్యాదను పాటించాలనీ, రుజువు చేయలేని ఆరోపణలు చేయవద్దనీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

కాంగ్రెసులోని మిత్రులుకూడ ఈ సూత్రానికి కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిపక్షాల మన్ననలను, గౌరవం సంపాదించటం కోసం ఎన్ని కష్టాలకైనా ఓర్చి వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నీతినిజాయతీలతో ప్రవర్తించటమేకాక నీతినిజాయతీలతో వ్యవహరిస్తున్నట్లు ఎదుటివారు విశ్వసించగలవిధంగా ప్రవర్తించాలని కోరుతున్నాను.

రుజువుఅయిన ఆరోపణలపట్ల తీవ్రంగా వ్యవహరించాలి. ప్రతి ఆరోపణమీద సంపూర్ణ విచారణ చేయించాలి. ప్రజాజీవితంలో గాంధీజీ నేర్పిపోయిన ఉన్నత ప్రమాణాలను అందుకోటానికి ఇకనైనా మనం తీవ్రంగా ప్రయత్నించాలి.

ఇక నా ఉపన్యాసం ముగించబోతున్నాను. ఈ మహాసంస్థ కార్యభారాన్ని వహించవలసిందిగా మీరు నను పిలిచారు. నా బలం, బలహీనతలు తెలిసే మీరు నన్ను ఎన్నుకొన్నారు అందుచేత నా లోపాలు, దోషాలు ఏమైనా ఉంటే మీరందరు వాటిని భరించాలి. మీ సుహృద్భావం అండగా మీరు నాపట్ల చూపిన విశ్వాసానికి తగినట్లుగా వ్యవహరించాలని ఆశిస్తున్నాను. పండిట్ జవహర్‌లాల్‌తో, ఇతర కాంగ్రెసు నాయకులతో కలిసి పనిచేయుటం నా కొక పెద్ద గౌరవంగా భావిస్తున్నాను. అయితే, మీ సహకారం, విశ్వాసం లేనిదేమాత్రం నేను చేయ దలచుకొన్న కొద్దిపాటి కృషికూడ నాకు సాధ్యం కాకపోవచ్చు. మనలోని చిన్నచిన్న తగవులు సంకుచితత్వాలు, అనుమానాలు త్యజించి స్వాతంత్ర్య పోరాటంనాటివలె ఉన్నతంగా వ్యవహరించాలి. ఏ చిన చిన కార్యక్రమాలు ఫలించినా, ఫలించక విఫలమైనా వాటికి మనం అంత ప్రాధాన్యం ఇవ్వనవసరంలేదు. మనతో మనకు ఉన్న పోరాటంలో జయించగలగాలి, కులతత్వ శక్తులమీద, సంస్థపట్ల భక్తివిశ్వాసాలులేని శక్తులమీద జయించగలగాలి, పరస్పర ఈర్ష్యాద్వేషాలను జయించగలగాలి, పరస్పర సహకారంతో సౌహార్దంతో సోదరీసోదరులవలె నడవగలగాలి. ఇవన్నీ జయించగలిగిననాడు మన ప్రయత్నాలలో మనం తప్పక విజయం పొందగలం. ఉత్తమ కారణంకోసం చేసే కృషిలోనే బలం, ఆనందం ఇమిడి ఉనాయి. మన కంటె ఉన్నతమైన ఉత్తమమైన కారణం కోసం కృషిచేయాలి, నిర్మలచిత్తంతో, నిష్కళంక శీలంతో సర్వశక్తిని వినియోగించి అలాంటి ఉత్తమ కారణం కోసం పాటుపడగలిగితే దానికి దీటైన ప్రతిఫలం, ఆనందం, విజయం మరొకటి ఉండబోదు.

ఆహ్వాన సంఘాధ్యక్షుని ప్రసంగం

కాంగ్రెస్ అధ్యక్షుని, మహాసభకు వచ్చిన ప్రతినిధులను ఉద్దేశించి ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ హెచ్. కె. వీరన్న గౌడ తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఆహ్వానసంఘం తరపున, నా తరపున ఈ 65వ కాంగ్రెస్ మహాసభకు మిమ్మల్నందర్నీ ఆహ్వానించే అవకాశం కలిగినందుకు అనేకవిధాల సంతోష పడుతున్నాను."

"కాంగ్రెస్ మహాసభను మైసూరురాష్ట్రంలో జరపాలని చాలాకాలంగా మేం అందజేస్తున్న ఆహ్వానాన్ని దయతో అంగీకరించినందుకు కాంగ్రెస్ వర్కింగు కమిటీవారికి ఈ సందర్భంలో నాకృతజ్ఞత తెల్పుకుంటున్నాను. పూర్వం 1924 లో బెల్గాంలో జరిగిన కాంగ్రెస్ మహాసభకు గాంధి మహాత్ముడు అధ్యక్షత వహించారు. కర్ణాటకంలో జరిగిన మొదటి కాంగ్రెస్ మహాసభ అదే. బెల్గాం అప్పుడు బొంబాయిరాష్ట్రంలో చేరివున్నది. ఇప్పుడు అది మైసూర్ రాష్ట్రంలో ఒక భాగం కావటం అనేకవిధాల మాకు సంతృప్తి కారణం. ప్రస్తుతం సదాశివనగర్‌లో జరుగుతున్న ఈ మహాసభ నూతన మైసూరు రాష్ట్రానికి రాజధాని అయిన బెంగుళూరులో మొట్టమొదటిదిగా జరుగుతున్నది."

బెంగుళూరునగరం విశిష్టత

"స్వతంత్ర భారతంలో ప్రముఖ పారిశ్రామిక నగరాలలో ఒకటిగా శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్న బెంగుళూర్ నగరం భారత చరిత్రలో శతాబ్దాల తరబడి ఒక ప్రముఖస్థానాన్ని కలిగివున్నది. 16వ శతాబ్దంలో కెంపె గౌడ అనే ఒక ప్రసిద్ధికెక్కిన సేనానాయకుడు ఈ నగరాన్ని నిర్మించాడు. భావికాలంలో ఈ నగరం నలుమూలలా విస్తరించి ఒక మహానగరం కాగలదనే విషయాన్ని ముందే అతడు ఊహించి నగర పొలిమేరల్లో నాలుగు కీలకస్థానాలవద్ద నాలుగుశిఖరస్తంభాలను ప్రతిష్ఠించాడు. అతని ఊహ అక్షరాలా నిజం కావటమేగాక బెంగుళూరు నగరం ఆ నాడు కెంపె గౌడ ప్రతిష్ఠించిన శిఖర స్తంభాలను కూడా దాటి నలువైపుల విస్తరించుకున్నది. ప్రస్తుతం ఈ మహాసభ ఆవరణంలోని జెండా మైదానం భావి దర్శకుడైన ఆ మహాపురుషుడు కెంపె గౌడ నిర్మించిన ఉత్తర శిఖర స్తంభం ప్రాంతంలో వున్నది."

"తర్వాత 18వ శతాబ్దంలో బ్రిటిష్ పరిపాలకులకు సింహస్వప్నంగా, చరిత్రలో 'మైసూరు

(మిగతా 10 వ పేజీలో)

రేడియో

జనవరి 18, సోమవారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని త్యాగరాజ దివ్యనామసంకీర్తనలు, 7—00 తె. వా., 7—15 విటల్‌రావ్ యెల్లస్వాజాదవ్: క్లారినెట్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హైదరాబాద్ బి వలె, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 శాస్త్రీయసంగీతం, 1—30 విటల్‌రావ్ యెల్లస్వాజాదవ్: క్లారినెట్, 1—50 తె. వా., 2—00 వేణువు, నిలయ విద్వాంసుడు 2—10 ఉ. వా., 2—50 వాతావరణ సూచన, సాయంత్రము: 4—45 హైదరాబాద్ బి వలె, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 హిందీలో వినోదకార్యక్రమము, 7—00 తె. వా., 7—15 ఉర్దూ పద్య పఠనము, 7—30 హైదరాబాద్ బి వలె, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 హైదరాబాద్ బి వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—15 త్యాగరాజ ఆరాధనోత్సవం(తిరువైయారు నుండి రిలే), మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 షేక్ మహబూబ్ లలితసంగీతం, 2—20 శాస్త్రీయసంగీతం, 2.50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము: 4—45 త్యాగరాజ ఉత్సవం(తిరువైయారు నుండి రిలే), 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—30 త్యాగరాజ ఉత్సవము (తిరువైయారు నుండి రిలే), 9—00 హైదరాబాద్ ఎ వలె, 9—15 త్యాగరాజ ఉత్సవము(తిరువైయారునుండిరిలే) 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి రిలే) 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ ఎవలె 7—45 సంగీతశిక్షణ, 8—00 ఆం. వా., 8—15 శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవము, (తిరువైయారునుండిరిలే), మధ్యాహ్నం: 12—30 కార్మికులకార్యక్రమం, 1—00 వల్లపల్లి కృష్ణమూర్తి, 1—30 లలితసంగీతం, 1—40 హి. వా., 1—50 తె. వా., 3—30 శ్రోతలు కోరిన పాటలు, 4—15 వాతావరణసూచన, సాయంత్రం 4—45 త్యాగరాజ ఉత్సవం (తిరువైయారు నుండిరిలే), 6—00 స్థానికప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్తుల కార్యక్రమం, 7—30 త్యాగరాజ ఉత్సవం (తిరువైయారునుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజ ఉత్సవం (తిరువైయారు నుండి రిలే), 11—00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 ముడికొండాన్ ఎస్. కృష్ణమూర్తి, 8—00 మధురగీతం, 8—15 త్యాగరాజ ఆరాధనోత్సవం (తిరువైయారునుండిరిలే) మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, సేలం డి. చెల్లం అయ్యంగార్, డి. కె. పట్టమాళ్, 2—00 త. వా., 2—40 వాతావరణ సూచన, సాయంత్రము: 5—30 త్యాగరాజ ఉత్సవం (తిరువైయారు నుండి రిలే) 7—15 త. వా 7—30 వినాడి వినా, 7—50 మద్రాసు బి వలె, 9—00 కదంబం, 9—15 హిందీపాటం, 9—30 త్యాగరాజ ఉత్సవం (తిరువైయారు నుండి రిలే), 11—0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె.వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాసు ఎ వలె, 8—00 ఆం. వా., 8—15 మద్రాసు ఎ వలె, 9—30 మద్రాస్ ఎ వలె మధ్యాహ్నం: 12—30 మద్రాసు ఎ వలె, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 3—10 వినోద సంగీతం, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానికప్రకటనలు వా.వార్తలు(ఆం) 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—15 డి. కిట్టప్ప: గోటువాయిద్యం, 7—0 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 త్యాగరాజఉత్సవం(తిరువైయారునుండి రిలే)., 9—00 ఆం వా., 9—15 వాద్య సంగీతం, 9—30 ముల్లో కాలు, మహాభారతస్వర్గారోహణపర్వమును చిత్రించు సంగీతనాటిక, రచన: ఎ. విశ్వేశ్వరరావు, సంగీత నిర్వహణ: కె. ఎస్. ప్రకాశరావు. ఇందు పాల్గొను వారు: ఎం. ఎస్. రామారావు, బి. గోపాలం, జె. వి. రాఘవులు, ఎం. సావిత్రి, పి. కృష్ణకుమార్, వి. పట్టాభిరాం, బి. పాపారావు, డి. పద్మప్రియ, ఎన్. సత్యవతిశర్మ, జి. వైదేహి,. 10—30 ప్రసార సమాప్తి.

రేడియో కార్యక్రమంలో మార్పు

విజయవాడ, జనవరి 16:— 17 వ తేది మధ్యాహ్నం 1—30 నుండి 1—50 మధ్య రేడియో కళాశాల కార్యక్రమంలో ప్రకటించిన కార్యక్రమం బదులు బుచ్చిబాబుగారి అత్తగారి ముచ్చట్లు ప్రసారమవుతుంది. తిరుపతి శ్రీపద్మావతీకళాశాల మహిళా విద్యార్థులు నటిస్తారు. తిరుపతిలో జరిగిన శ్రీ వెంకటేశ్వర విద్యాలయం 1959—60 అంతర్‌కళాశాల పోటీలో బహుమతి పొందినది.

నవాబ్ మెహదీజంగ్‌కు నిజాం ఆహ్వానం

హైదరాబాదు, జనవరి 15 — శ్రీ డి. సంజీవయ్య మంత్రివర్గంలో స్థానం లభించని నవాబ్ మెహదీజంగును, నిజాం తమ సంస్థానంలో ఒకపదవికిఆహ్వానించారు. హోదాలో వున్న వ్యక్తిగా ఆయన తమ భవనాన్ని కోరినప్పుడల్లా సందర్శించవచ్చునని కూడా నిజాం అన్నారు

చిట్ టెండరు నోటీసు

దిగువ పనులకు "కె. 2 ఫారములో" సీలు టెండర్లు 16—2—60 సా. 3 గం. వరకు హొస్పేట పోస్టు, అమరావతివద్ద హైలెవల్ కెనాల్ డివిజన్ నెం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజినీరువారిచే ఆఫీసులో తీసుకొనబడును.

వరుస	పని పేరు	టెండరు ఫారములు అమ్ము బడు కాలము	టెండరు ఖరీదు పన్నుతో	ధరావత్తు సొమ్ము డిపాజిట్టు
1	2	3	4	5
1.	మైలు 9—2—330 నుంచి మైలు 10—4—110 వరకు హైలెవెల్ కెనాల్ త్రవ్వకం	2—2—60 నుంచి 15—2—60	రు. నపై. 10—15	రు. నపై. 17,500
2.	హైలెవెల్ కెనాల్ మైలు 9—7—227 వద్ద అండర్ టనెల్ నిర్మాణం.	2—2—60 నుంచి 15—2—60	5—08	1550

2. టెండర్లు అదేరోజు సా. 3—30 గం.కు హాజరైన టెండరుదారుల లేదా ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

3. కంట్రాక్టు డాక్యుమెంట్లు హైలెవెల్ కెనాల్ నెం. 1 డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఆఫీసులో 3 వ కాలములో చూపిన తేదీలలో ఆఫీసు రోజులలో ఉ. 10—30 గం. నుంచి సా. 5—30 గం. వరకు చూడుకొనవచ్చును.

4. టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. సదరు ఫారములు దరఖాస్తుమీద అమరావతి, హొస్పేట పోస్టు, హైలెవెల్ కెనాల్ డివిజన్ నెం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నుంచి పొందవచ్చును. 4 వ కాలములో చూపిన మొత్తము మనిఆర్డరు ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైలెవెల్ కెనాల్ డివిజన్ నెం. 1 అమరావతి, హొస్పేట పి. ఒ. బళ్లారి జిల్లాకు పంపవలెను.

సూపరింటెండింగ్ యింజనీరు,
ఇరిగేషన్ బ్రాంచ్, తుంగభద్ర బోర్డు, తుంగభద్రా డామ్.

ప్రఖ్యాతిగాంచిన దంతవైద్యులు

కాల్గేట్ క్లోరోఫిల్

చిగుళ్లను గట్టి పరుస్తుంది

నోటిదుర్గంధమును ఎక్కువ నమ్మకముగా పోగొట్టును! 'ఆస్మోస్కోప్' దంత పరీక్షల ద్వారా ఇతర టూత్ పేస్టులకన్న కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్ట్ ఎక్కువ శక్తివంతముగా నోటి దుర్గంధమును పోగొట్టినట్లు తేలినది.

దంతక్షయమునకు కారణమైన క్రిములను సంహరించును! ముఖ్యముగా, భుజించిన వెంటనే కాల్గేట్‌తో దంతములను తోముకొన్న ఎడల దంతక్షయమునకు కారణభూతమైన క్రిములు నశించును.

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్టుతో, దంతములను క్రమం తప్పకుండా తోముచుండే, యిందులోని సచేతనమైన క్లోరోఫిల్ చిగుళ్లను ఆరోగ్యముతో గట్టిగానుంచును! ఇది ప్రపంచములోకెల్ల భారీ ఎత్తున టూత్ పేస్టు చేయుటలో ఎంతో అనుభవముగల వారిచే తయారు చేయబడిన మిక్కిలి మేలైన క్లోరోఫిల్ టూత్ పేస్టు!

ఇంతకు మించి సచేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్‌లేదు!



పెద్ద ఎకానమీ సైజు సొమ్ము ఆదాచేయును!

ఆంధ్రప్రదేశ్-కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ముఖ్య సేవికల నియామకం - దరఖాస్తుల పిలుపు

ఆంధ్రప్రాంతంలోని బ్లాకులలో ముఖ్య సేవికల 69 తాత్కాలిక ఉద్యోగములకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు 10—2—60 వరకు కోరబడుచున్నవి.

సర్వీసుకుపైన ఈ ఉద్యోగములకు రిక్రూట్‌మెంటు దిగువ విధముగా చేయబడును.

బహిరంగ పోటీ — 41

షెడ్యూల్డు కులాలు

షెడ్యూల్డు జాతులు — 11

మొత్తం 69

నోటు: వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డుజాతులకు కేటాయించబడిన కోటాలో అర్హులుగా ఉన్న తగినఅభ్యర్థులు తగినంతమంది లభించని పక్షంలో సదరు ఖాళీలు బహిరంగ పోటీ ద్వారా భర్తీచేయబడును.

అర్హతలు: రికగ్నైజు కాబడిన యూనివర్సిటీలో బాచులర్ డిగ్రీ లేదా సోషల్‌వర్కులో కనీసము 3 సంవత్సరముల నిరూపితమైన అనుభవముతో ఇంటర్మీడియేట్ ప్యాసుకావలెను.

మునిసిపల్, డిస్ట్రిక్టుబోర్డు, లేదా రికగ్నయిజుకాబడిన ఎయిడెడ్ స్కూల్సులో ఆంధ్రప్రదేశ్ లోని 11 జిల్లాల ఆంధ్రప్రాంతంలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడు ట్రెయిండ్ టీచర్లు, టీచర్లుగా కనీసము 3 సంవత్సరాలు సర్వీసు కలిగివుండి, సాంఘిక సేవలో అభిరుచి గలవారు కూడ దరఖాస్తు చేయవచ్చును.

వయస్సు: 1—1—60 తేదీకి 21 సం. ల వయస్సు పూర్తిచేసి ఉండవలెను. అయితే అదే తేదీకి 35 సం. లు నిండి ఉండకూడదు.

జీతము: మామూలు అలవెన్సులతో నెలకు రు. 100—5—140—7½—200 లు. పరిమితి తెలియజేయబడుతేదీవ స్టేటులో ఎక్కడయినను, సెలెక్షన్ కమిటీ యెదుట ఇంటర్‌వ్యూకు హాజరయ్యే నిమిత్తం, అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో వచ్చేందుకు సిద్ధపడి ఉండవలెను. దరఖాస్తుల ప్రాథమిక పరిశీలనలో తగినవారుగా పరిగణింపబడిన అభ్యర్థులు ఇంటర్‌వ్యూకు పిలువ బడుదురు.

సెలెక్టు అయిన అభ్యర్థులు 10½ నెలలపాటు స్పెషల్ కోర్సులో శిక్షణ పొందవలెను. సెలెక్టు అయిన అభ్యర్థులు కనీసము మూడు సంవత్సరాలు గవర్నమెంటులో పనిచేస్తామని బాండువ్రాసి ఇవ్వవలెను.

దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరిలో పంపవలెను. వాటిలో దిగువవాటిని గురించిన పూర్తి వివరములు తెలుపవలెను.

(1) పూర్తిపేరు. (2) తండ్రి పేరు, (3) ప్రస్తుతం అడ్రసు, (4) శాశ్వత అడ్రసు, (5) పుట్టిన తేదీ, స్థలము, (6) అభ్యర్థులు చెందివున్న కులము షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు వెనుకబడిన తరగతులకుచెందిన వారైనచో ఆ విషయము తెలుపవలెను. (7) సోషల్ వర్కులోగల అనుభవం పూర్తి వివరములు. (8) 15 వ సంవత్సరపు వయస్సు నుంచి విద్య ఆర్జించిన స్థలములు — సంవత్సరములు—స్కూల్సు — కాలేజీలు — గురించిన వివరములు తెలుపవలెను.

స్కూల్సు లేదా కాలేజి పేరు—పూర్తి అడ్రసు	ప్రవేశపు తేది	స్కూలు వదిలి పెట్టిన తేది	ప్యాసయిన పరీక్షలు

9. గత సన్నిహిత అయిదు సంవత్సరములలో ఒక సంవత్సరం కంటె ఎక్కువగా నివసించి ఉన్న అడ్రసు.

నుండి	వరకు	నివాసపు అడ్రసు పూర్తిగా, అనగా గ్రామం, పోలీస్ స్టేషన్, డిస్ట్రిక్టు లేదా ఇంటి నంబరు, సందు/వీధి, రోడ్డు.

10. లోగడ ఉద్యోగం చేసిఉన్నయెడల — వివరములు.

ఉద్యోగం హోదా లేదా పని వివరణ	కాలము		పనిచేసిన ఆఫీసు, ఫరం లేదా సంస్థ పూర్తి అడ్రస్
	నుంచి	వరకు	

ఆటెస్టు చేసిన వయసు సర్టిఫికెట్టు జతపరచవలెను.

ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని, స్టేటుబ్యాంకులో గాని దిగువ అక్కౌంటు హెడ్ క్రింద రు. 5/— లు రుసుము జమకట్టవలెను. "ఎల్. బి. ఏ. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల ఖాతాలో జమలు — నేషనల్ ఎక్స్‌టెన్షన్‌సర్వీసు — లోకల్ డెవలప్‌మెంట్ వర్క్సు — ఏ కమ్యూనిటీ డెవలప్‌మెంటు ప్రాజెక్టులు—బి. ఇతర జమలు" సదరు చలాను దరఖాస్తుతో జత పరిచి పంపవలెను. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు జాతులకు, వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లింపవలసినది లేదు. దరఖాస్తులు అసిస్టెంటు సెక్రటరీ, గవర్నమెంటు, ప్లానింగు, లోకల్ అడ్మినిస్ట్రేషన్‌డిపార్టుమెంటు, హైదరాబాద్—ఆంధ్రప్రదేశ్, అడ్రసుకు పంపవలెను.

అటెంటికేటు చేయబడిన యోగ్యతాపత్రముల కాపీలు మాత్రమే జతపరచవలెను.

వి. పి. ఆర్. విఠల్,
డిప్యూటీ సెక్రటరీ, గవర్నమెంటు.

తిరిగి ఆశ్చర్యముగాపూర్తి స్వస్థత చేకూరుతుంది!



వాటర్‌బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు అందరూకూడా ఆరోగ్యము నిప్పుటలో సాటిలేనిదని పొరాండుటచే విడువక వాడుచున్నారు. ఈ వాటర్‌బరీస్ కాంపౌండ్‌లో ముఖ్యమైన పోషక పదార్థములు కలసియుండుటచే సౌఖ్యప్రదమగు జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అపుర్వమైన అదనపు శక్తిని చేకూర్చును వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశములు, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును. వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు దీనిని సిఫారసు చేయుచున్నారు.



ఆరోగ్యమునకు హితమైన
వాటర్‌బరీస్ కాంపౌండ్
వాడుడు

ఇపుడు పిల్‌ఫర్‌ప్రూఫ్ మూతతోను, క్రొత్త ఎరుపు లేబిల్‌తోను. దొరుకును. ఎరుపు రాపరు మానివేయబడినది.

ఆహ్వానసంఘాధ్యక్షుని స్వాగతోపన్యాసం

(9 వ పేజీ తరువాయి)

పెద్దపులి' అని ప్రసిద్ధికెక్కిన టిప్పుసుల్తాన్ కెంపెగౌడ కట్టిన మట్టికోటను పునరుద్ధరించి అందులో తాను నివసించే నిమిత్తం సౌధాన్ని నిర్మించుకున్నాడు. ముస్లిమ్ మతాచారపరాయణుడైనప్పటికీ టిప్పుసుల్తాన్ దృష్టి సంకుచితమైనదికాదు. మతవ్యవహారాలవిషయాలలో అతడు యెంతో విశాల హృదయంతో వ్యవహరించేవాడు. తన సౌధ పరిసరాలలో శ్రీ వెంకటరమణస్వామి పేరిట హిందూ దేవాలయాన్ని నిర్మించటం దానికి ప్రత్యక్షతార్కాణం.

"బెంగుళూరు వాతావరణం సంవత్సరం పొడుగునా చాలా ఆహ్లాదకరంగా ఆరోగ్యకరంగా వుంటుంది. 1927 లో గాంధిమహాత్ముడు ఇక్కడికి 35 మైళ్ల దూరంలో వున్న నంది కొండలలో విశ్రాంతికోసం వచ్చి అక్కడకొన్నాళ్లు గడిపారు. దేశరక్షణ, అభివృద్ధికి సంబంధించి కీలక ప్రాధాన్యం గలిగిన పరిశ్రమలను స్థాపించటానికి బెంగుళూరు ఎంతో అనువైన నగరంగా పరిగణించబడుతున్నది. యాంత్రికులు, వ్యాపారస్థులు, పారిశ్రామికవేత్తల దృష్టిలో ఈ నగరం ఇంకా అనేకవిధాలైన ఆకర్షణలను కల్గివున్నది. వాటన్నిటినీ ఇప్పుడు నేను ప్రస్తావించదల్చుకోలేదు. సౌందర్యవంతమైన ఈ నగరం మహాసభలు జరుపుకొనటానికి భారతదేశ సౌభాగ్యానికి మాత్రమేగాక, ప్రపంచంలోని ఇతర దేశాలలో కూడా అటువంటి పరిస్థితి ఏర్పడటానికి, మన సరిహద్దులను కట్టుదిట్టం చేసుకోవటానికి దారితీసే విషయాలపై ప్రశాంతంగా చర్చలు జరిపి, విజ్ఞతతో కూడిన నిర్ణయాలు గైకొనటానికి అనేకవిధాల తగివున్నది."

ఆదర్శ రాష్ట్రం

"మైసూరు నివాసస్థుడిని కనుక మా రాష్ట్ర సంపత్తిని, అది సాధించిన విజయాలను గూర్చి సంక్షిప్తంగా కొంత మీకు ఎరుకపరచాలని అభిలషిస్తున్నాను. సుప్రసిద్ధ మతప్రవక్తలైన జైన తీర్థంకరులు, శంకరాచార్యుడు, రామానుజాచార్యుడు, మధ్వాచార్యుడు, బసవేశ్వరుడు మొదలైన వారంతా ఇక్కడ వేదాంతప్రచారం గావించారు. పంప, రన్న, పొన్న, లక్ష్మీశ, రాఘవాంక, హరిహరుడు, ముద్దన్న, నారాయణప్ప — మొదలైన చరిత్రప్రసిద్ధులైన మహాకవులు, పండితులు అనేక ఉత్తమ గ్రంథాలు, కావ్యాలు రచించి భారత ఐతిహాసిక సాహిత్యాభివృద్ధికిగణనీయమైన సేవ చేశారు. శిల్పం, వాస్తు కళల్లో గోమఠేశ్వరం హాలీబీడ్, బేలూరు, సోమనాథ్, ఐహోల్, పట్టడకల్—మొదలైన ప్రాంతాలలోని దేవాలయాలు, బదామి గుహాలు, గోల్—గుంబాలు మైసూరు శిల్పకారుల కళావైదుష్యానికి, ప్రతిభావిశేషాలకు ప్రత్యక్ష తార్కాణాలు. షిమోగా, ఉత్తర కనరాజిల్లాలోని ప్రజలుగంధపుచెక్కతోతయారు చేసే బొమ్మలు ప్రపంచ ప్రసిద్ధికెక్కినవి. విశాలమైన సౌందర్యాలు, పర్వతప్రాంతాలపై విశ్రాంతి నిలయాలు యాత్రికులకు అపూర్వమైన అనుభూతిని కలుగజేస్తాయి. కృష్ణరాజ సాగర ఆనకట్టకు వెనుకవైపున బృందావనోద్యానవనం, రంగురంగుల దీపకాంతులు అక్కడ మిలమిలలాడే ఫౌంటెన్లు' అక్షరాలా స్వర్గభూమిని గుర్తుకుతెస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సౌందర్యం, సంస్కృతి అన్నవి ఇక్కడ ఉగ్గుపాలతో పెంచబడ్డాయి."

దూరదృష్టి గలపరిపాలకుల కృషి ఫలితంగా మైసూర్ రాష్ట్రానికి 'ఆదర్శ రాష్ట్రం' అనే పేరు వచ్చినది. దేశంలో, బహుశా ఆసియాలో కల్లా పెద్దదైన మొట్టమొదటి జలవిద్యుత్ ప్రాజెక్టు ఇక్కడ 1902 లో శివసముద్రం దగ్గర కట్టబడినది. ఇక్కడికి 90 మైళ్ల దూరంలో వున్న కోలారుబంగారుగనులకువిద్యుచ్ఛక్తిని అందజేయుటానికిగాను ఈ ప్రాజెక్టు నిర్మించబడినది. ప్రకృతి కరుణించి, ఈ రాష్ట్రానికి ఖనిజాలు, అడవులు, సిరి, సహజసిద్ధమైన రేవులు మొదలైనసహజ సంపత్తిని బోలెడంత ప్రసాదించినది. వీటిని తెలివిగా వినియోగించుకుంటే మైసూరు రాష్ట్రం ఇంకా మరెంతైనా వృద్ధిచెందగలదు.

దేశ స్వాతంత్ర్య సాధనలో మైసూరు రాష్ట్రం నిర్వహించిన పాత్రకూడ ఎన్నోవిధాల గణనీయమైనది. స్వాతంత్ర్య సమరాంగణంలో మైసూర్ దేశభక్తులు అనేకమంది అసువులు సమర్పించి అమరత్వాన్ని పొందారు. సిర్సీ, సిద్దపూర్ తాలూకా ప్రజలు సాగించిన పన్నులవ్యతిరేకోద్యమాన్ని గాంధీమహాత్ముడు బహువిధాల ప్రశంసించాడు. భార్దోళీ సత్యాగ్రహం కన్నాదాన్ని గూర్చి మిన్నగా కొనియాడాడు. దేశ స్వాతంత్ర్యంకోసం మైసూరు కాంగ్రెస్ సాగించిన అన్ని పోరాటాలలోను వేలకొలది ప్రజలు, రైతులు, కార్మికులు, వర్తకులు, విద్యార్థులు పాల్గొని చిరస్మరణీయమైన పాత్ర నిర్వహించారు.

భారత్ స్వాతంత్ర్యంకోసం ఆత్మబలిదానం చేసిన మహాదేశభక్తుడు, మంగళూరునివాసియైన స్వర్గీయ కోర్నాడు సదాశివరావు జ్ఞాపకార్థం ఈ సభాస్థలికి ఆయనపేరు పెట్టబడినది. ప్రాంగణం చేరువలో వున్న వర్తులాకార స్థలానికి, ద్వారాలకు, రోడ్లకు స్వర్గీయ కె. టి. భాష్యం, కె. హెచ్. సిద్దయ్య, మహాదేవ్ మిలార్ తదితర చరిత్ర ప్రసిద్ధులైన రాణీ కిట్టూరు చిన్నమ్మ, పాళెగార్ మదకరినాయక, టిప్పుసుల్తాన్ మొదలైనవారి పేర్లు పెట్టబడ్డాయి.

ఇక మహాసభకు సంబంధించిన విషయాలను గూర్చి ప్రస్తావిస్తాను. మన దేశాన్ని ఈనాడు ఇటు అంతరంగికంగా, అంతర్జాతీయంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. అందరికీ సమానావకాశాలు సృష్టించటం అన్నది లక్ష్యంగా శ్రేయోరాజ్యాన్ని అవతరింపజేయుటానికి జాతీయ పునర్నిర్మాణం ప్రస్తుతం మనముందున్న తక్షణ కర్తవ్యం. మన ప్రధాని పదేపదే చెప్తున్నట్లు భారతదేశం ఒంటరిగా వుండి బ్రతకజాలదు. అణుయుగంలోముందుకు పురోగమిస్తున్న ఇతర దేశాలతో అడుగు కలపాలి. అదే సమయంలో భారతదేశం ఏ కూటములతోగాని చేరకుండా తన తటస్థ విధానాన్నినిలద్రొక్కుకోవాలి. ప్రపంచశాంతికోసం పంచశీల సూత్రాలను ప్రబోధించిన భారతదేశం ఈనాడు హిమాలయ పర్వతాల అవలనుంచి ఒక ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది. భారత ప్రజలు ఈ సందర్భంలో చైనా దురాక్రమణ చర్యలని ఏకకంఠంతో ఖండించటం చాలా ముదావహమైన విషయం. న్యాయాన్యాయ విచక్షణ జ్ఞానం కలిగిన ప్రపంచంలోని ఇతర ప్రజలంతా ఈ విషయంలో మన వైఖరిని, మన విదేశాంగ విధానాన్ని (ప్రత్యేకించి చైనాతో) అన్నివిధాలా సమర్థిస్తున్నారు."

ఆర్థిక, సాంఘిక రంగాలలో కూడ భారత దేశాన్ని అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. గడిచినపదేళ్లలోను అభ్యుదయపథంలో మనదేశం చాలాముందుకు వెళ్ళగలిగినది. ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో తలపెట్టబడిన లక్ష్యాలకుఅనుగుణ్యంగా జరిగిన అభివృద్ధి కృషి, విస్పష్టమైన విజయాలనుబట్టి ప్రతి వ్యక్తీ ఆ విషయాన్ని అర్థంచేసుకోవచ్చు. విమర్శకులు, మన వ్యతిరేకులైనవారు కాంగ్రెస్ ఆర్థిక విధానాన్ని ప్రస్తుతం దుయ్యబడుతున్నారు. సోషలిస్టు పద్ధతి సమాజాన్ని స్థాపించటం కాంగ్రెస్ లక్ష్యం అని ఆవడిమహాసభలో ప్రకటించబడినది. ఈ లక్ష్యాన్ని సాధించటానికి సహకార వ్యవసాయం ఒక సాధనం అనినాగపూర్ మహాసభ ప్రకటించింది. ఆహారోత్పత్తిని పెంచటానికిగాను సేవా సహకార సంఘాల సహాయంతో దేశం అంతటా విస్తృతంగా సహకార వ్యవసాయం కొనసాగాలని నాగపూర్ తీర్మానాల సారాంశం. కాంగ్రెస్‌ను విమర్శించేవారికే ఇదీ ఒక ఇదిఒక ఆయుధంగా కనపడి చాలాకాలంనుంచి అంతా ఆమోదిస్తున్న కాంగ్రెస్ ఆర్థిక విధానాలపైన, లక్ష్యాలపైన దాడి ప్రారంభించారు. ప్రజల్లో గగ్గోలు సృష్టించటానికి వృథాప్రయత్నాలుసాగిస్తున్నారు. అంతమాత్రంలో కాంగ్రెస్ తన భూసంస్కరణ విధానాన్నిగూర్చి భయపడడంగాని, క్షమాపూర్వకంగా చెప్పుకోవలసిన అవసరం ఏమీలేదు. సహకార వ్యవసాయం చెడ్డదికాదు. జాయింట్ స్టాక్ కంపెనీలకన్నా వినాశకరమైనది ఎంతమాత్రం కాదు."

"దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ రాజకీయ ఆర్థిక సమస్యల విషయంలో ఈ మహాసభ ప్రజలకు ధైర్యవంతమైన ఒక మార్గాన్ని చూపాలి. కాంగ్రెస్‌విధానాలు, కార్యక్రమాలతో ఏకీభవించనివారు సంస్థనువిడిచిపోయిన మరోమార్గాన్నిచూసుకోవటానికి స్వేచ్ఛ వుండేవున్నది. అయితే, కాంగ్రెస్ విధానాలతో ఏకీభవించేవారునుట్టుకు తమపై వున్న బాధ్యతలను గుర్తించిపూర్వనాయకులు కొందరు సాగిస్తున్న వ్యతిరేకోద్యమాలను గాని వారుసాగించే ప్రచారాన్నిగానిలెక్కచెయ్యకుండా పార్టీ లక్ష్యాలను సాధించటానికి దృఢనిశ్చయంతో ముందుకు సాగాలి."

"ఏటా జరుగుతున్న ఈ భారత జాతీయ కాంగ్రెస్ మహాసభ, ఇప్పుడేకాదు పూర్వంనుంచీ కూడా, మొత్తం దేశం అంతటికీ సంబంధించిన సభగా సాగుతూ వస్తున్నది. కేవలం ఎన్నికలు అధికారాలనిమిత్తం ఒక రాజకీయపార్టీగా కుంచించుకుపోవటమో, లేక జాతి జీవనంలో ఒక బృహత్తరమైన పాత్ర ధరించటమో కాంగ్రెస్ సంస్థ తేల్చుకోవలసిన ప్రధాన సమస్య. ఏ సందర్భంలో అయినప్పటికీ కాంగ్రెస్ తనలో ప్రవేశించిన అవకాశవాదుల్ని, నెమ్మది నెమ్మదిగాఉన్నత స్థానాలలోకి ఎగబ్రాకిన స్వప్రయోజనాపరుల్ని పూర్తిగా బైటకి నెట్టివేయుటానికి తీవ్ర చర్యలు గైకొనవలసిన సమయం ఆసన్నమైనది. ఈ విషయంలో ఇక జాప్యం పనికిరాదు."

చైనా ప్రమాదాన్ని ఎదుర్కోటానికి....

(1 వ పేజీ తరువాయి)

టిబెట్ నుండి భారత దేశం సేనను ఉపసంహరించటం తప్పనే వాదనను ఖండించారు. భారత దేశం ఆ నీతి ననుసరించి ఇది జరిగిందన్నారు. చైనాకు భారతదేశంపై దాడి జరిపాలనేభావం వున్నట్లు కనుపించటం లేదన్నారు.

అటుపిమ్మట శ్రీ కె. హనుమంతయ్య (మైసూరు) చర్చలో పాల్గొన్నారు. చైనా దురాక్రమణ జరిపిన దేశాలన్నీ కలిసి చైనా దురాక్రమణను అరికట్టాలని సూచించారు. 60 కోట్ల జనాభా ఉందని చైనా గర్వపడుతూంటే అప్పుడు యీ దేశ అన్నిటిలోనున్న జనాభాకలిసి 120 కోట్లు ఉంటుందన్నారు. యీ సహకార రక్షణ కార్యక్రమం చైనా ఆహంభావాన్ని తొలగించగలదన్నారు. ఏ కూటంలోనూ చేరకూడదనే సిద్ధాంతాన్ని దేశక్షేమానికి మార్చుకోవలసి ఉంటుందన్నారు దేశ భద్రతకు ముప్పుతెచ్చే విధానం వివేకవంతమూ కాదు. దేశభక్తీ కాదన్నారు. పటేలు వంటి వజ్ర సంకల్పంగల వ్యక్తి ఒకరు లేనందుకు శ్రీ హనుమంతయ్య విచారాన్ని వెలిబుచ్చారు. నెహ్రూ శాంతి సిద్ధాంతం, పటేల్ వజ్ర సంకల్పం దేశానికి రెండూ అవసరమేన్నారు.

శ్రీయుతులు ఎ. రహమాన్, (బొంబాయి) డాక్టర్ ఆర్. సింగు (బీహార్), అన్సార్ హర్వానీ (ఉత్తరప్రదేశ్) మహావీర్ త్యాగి (ఉత్తరప్రదేశ్) డాక్టర్ ఎస్. సన్యాల్ (పశ్చిమ బెంగాల్) ప్రతాప్‌చంద్ (మధ్యప్రదేశ్) జగన్నారాయణలాల్ (బీహార్) కె. కె. ఛటర్జీ (పశ్చిమ బెంగాల్) భగత్‌ఝా ఆజాద్ (బీహార్) చర్చలో పాల్గొన్నారు.

తీర్మానం మొదటి భాగంలో చైనా దురాక్రమణ ప్రస్తావన ఉండాలని, శాంతియుత మార్గం విఫలమైతే యుద్ధానికి సిద్ధపడాలని, యీ విధానాన్ని అందరికీ తెలిసేటట్లుగ స్పష్టపరచాలని శ్రీ మహావీర్‌త్యాగి సూచించారు.

నెహ్రూ ప్రసంగం

భారతదేశ సరిహద్దులకు సంబంధించిన తీర్మానాన్ని, కొద్దిపాటి సవరణతో కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ ఆమోదించింది.

హుందాగా, బలయుతంగా, సమైక్యతతో చైనా దురాక్రమణను భారతదేశం ఎదుర్కోవాలని తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ఉత్తర సరిహద్దులో చైనా దురాక్రమణ సవాలును ఎదుర్కోటానికి భారతదేశం రక్షణ విధానంలో సాంకేతిక శాస్త్రీయ పద్ధతిలో అభివృద్ధి పొందటం అత్యంత ఆవశ్యకమని ప్రధాని నెహ్రూ నేడు చర్చలో కలుగజేసుకుని ఉద్ఘాటించారు.

"రక్షణలో స్వయం సమృద్ధిని బడయుటానికి ఆయుధాల ఫ్యాక్టరీలను అభివృద్ధిచేయాలి. దేశ రక్షణలో, దేశ ఆర్థికాభివృద్ధిలో ప్రయివేటు హక్కులు జోక్యం కలిగించుకునేందుకు అవకాశం వుండకూడదు. ప్రయివేటు హక్కులలో జోక్యం కలుగజేసుకుంటున్నారని కొంతమంది విమర్శిస్తున్నారు. ఈ మానసిక తత్వాన్ని ఏమనాలి ? ఈ మానసిక తత్వం ఏ శతాబ్దానికి చెందింది ? దేశ రక్షణకు, ఆర్థికాభివృద్ధికి అడ్డువచ్చే ప్రయివేటు హక్కులను ఏమనాలి ? ప్రయివేటు రంగ క్షేమం, దేశ క్షేమానికంటే మించినదైతే ఆ రంగాన్ని ప్రోత్సహించరాదు. చైనా దురాక్రమణ దృష్ట్యా మన రక్షణశాస్త్రాని అభివృద్ధిపరచాలి. చాలామంది శాస్త్రజ్ఞులు రక్షణశాఖలో పనిచేస్తున్నారు. రక్షణకు కావలసిన ప్రత్యేక అవసరాలు త్వరితగతిలో తీరాలి" అని శ్రీ నెహ్రూ వివరించారు.

ఇతర దేశాలతో భారతదేశం సహకరించాలని ఆశిస్తుందని, కాని ఇతర దేశాలతో జ్యేష్ఠ సోదరునివలె వ్యవహరించాలని భారతదేశానికి లేదని ప్రతి దేశానికి ఆ దేశం యిష్టవచ్చినట్లుల నడుచుకునే హక్కు కలదని శ్రీ నెహ్రూ చెప్పారు.

చైనా దురాక్రమణ జరిపిన దేశాలన్నీ సహకరించి సంయుక్త రక్షణ పథకాన్ని ఏర్పరచాలనే సూచనను శ్రీ నెహ్రూ నిరాకరించారు.

ప్రజల వివేకం, బలం, స్వతంత్రయం; ప్రభుత్వ విధానాని బలపరచటానికి అవసరమనీ, తగాదాలను శాంతియుత పద్ధతితో పరిష్కరించాలని ప్రభుత్వం ఆశిస్తుందనీ, భారతదేశ గౌరవప్రతిష్ఠలకు, సమైక్యతకు భంగం కలుగజేసే ఎట్టి దురాక్రమణకు తలఒగ్గినట్లు దీనినిబట్టి భావించకూడదని, భారత రక్షణ, ఆర్థిక వ్యవస్థలను త్వరితగతిలో అభివృద్ధి చేయాలని, కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ తీర్మానించింది.

అంతకుముందు విమర్శకులకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ మాట్లాడారు.

"దేశాన్ని ఎదుర్కొన్న తీవ్రతమ సమస్యను ప్రభుత్వం గుర్తించింది, పరిస్థితిని, చాలామంది విమర్శకులకంటె ప్రభుత్వమే ఎక్కువగా గ్రహించింది. భారత—చైనా దేశాలు రెండూ చాలా పెద్ద దేశాలు. శక్తిమంతమైనవి. ఆత్మగౌరవం గల దేశాలు. ఈ రెండు దేశాల మధ్య వచ్చే ఒక సంఘర్షణ తేలికగా అంతమవదు. తరతరాలపాటు ఆ సంఘర్షణ తెగకుండా వుండవచ్చు. మధ్యకాలపు ఆశయాలతో ఆధునిక యుద్ధాలను నిర్వహించలేము. మధ్యకాలంనాటి వీరత్వం ఎంతవున్నప్పటికీ ఆధునిక యంత్ర సామగ్రిలేనిచో ఆధునికయుద్ధ రంగంలో నిలబడలేరు. ఆ దేశంనుంచి, ఈ దేశంనుంచి ఆయుధ సామగ్రి కొని దిగుమతి చేసుకుంటే సరిపోదు. ఆయుధాలను మన దేశంలోనే ఉత్పత్తిచేసుకోవాలి. ఆయుధాల ఫ్యాక్టరీలను అభివృద్ధిపరచాలి. రెండుమూడు సంవత్సరాలకుపూర్వమే మేలుకున్నాము. రక్షణశాస్త్రంలోను, ఆయుధాల ఫ్యాక్టరీలలోను అభివృద్ధిసాధించాలనుకునాము. ప్రత్యక్షంగా అభివృద్ధి కనుపిస్తూంది. రక్షణదళాలకు కావలసిన ట్రక్కులను మన ఫ్యాక్టరీలే ఉత్పత్తిచేస్తున్నాయి. ఈ విషయాన్ని నిన్న విమర్శించారు. ఈ ట్రక్కులను ఫ్యాక్టరీలు చవకగా ఉత్పత్తిచేస్తున్నాయి. త్వరితగతిలో అందజేస్తున్నాయి. అంతేకాదు. రక్షణ దళాలకు ఆత్మవిశ్వాసం కలిగింది. స్వశక్తి మీద ఆధారపడగలుగుతున్నాయి. రక్షణకు సంబంధించిన ఆయుధాలను ఉత్పత్తిచేసుకునేందుకు ఫ్యాక్టరీలకు హక్కు కలదు. రక్షణ శాస్త్రాని అభివృద్ధిచేయుటం ముఖ్యావసరం. ఆయుధాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలు ప్రయివేటు రంగంలో నున్నా, ప్రభుత్వ రంగంలోనున్నా వాటికి అవసరమైన వస్తువులను ఉత్పత్తిచేసుకునే హక్కు వాటికి కలదు. దీనినిబట్టి ప్రయివేట హక్కులకు భంగం కలిగిందని భావించరాద" అని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చార.

రక్షణదళాలకు అవసరమైన ఉత్పత్తి విధానాని విమర్శించిన విమర్శకులకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఇలా చెప్పార :

"చాలా రోజుల క్రిందట సైన్యం తన పొట్ట మీద కొట్టిందనారు అంతేకాద. రాజకీయ వేత్తలే తన పొట్టమీద కొట్టారనవచ. ప్రతి వ్యక్తి ఇదే చెప్పవచ్చు. చెప్పుతనాడ కూడాన. నేడ శాస్త్రాని సైన్యం అరికడతూంది. సేనా నల వ క్యం. సందేహంలేదు. అంతేవ సం వారికి అందజేసే ఆయుధాలబట్టి వార నడవ కొటం జరగత ంది."

దురదృష్టవశాత్తు భారత—చైనా దేశాల మధ్య సంఘర్షణ ఉద్భవించిందన్నారు. "మనం పెకింగుకు పోవటంగాని, చైనా ఢిల్లీకి రావటం గాని సంభవించదు." అని శ్రీ నెహ్రూ ఖచితంగా ప్రకటించారు.

ఆఫ్రికాలో జరుగుచున్న పరిణామాలనుగూర్చి మాట్లాడి శ్రీ నెహ్రూ తమ ఉపన్యాసాన్నిముగించారు. ఆఫ్రికా ప్రజలకు స్వాతంత్ర్యం రావాలనార. ప్రపంచంలో ఏ ప్రజలూ వీరు పడిన బాధలు పడలేదన్నారు.

చైనా దురాక్రమణ జరిపిన దేశాలన్నీ, సహకరించి సంయుక్తంగా చైనా దురాక్రమణను అరికట్టాలని శ్రీ కె. హనుమంతయ్య (మైసూర) చేసిన సూచనను గూర్చి శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ ఈ సూచన మూడవ పక్షకూటాని నిర్మించాలని స్ఫురింపజేస్తుందనారు.

వెంటనే శ్రీ హనుమంతయ్య లేచి అటువంటి అర్థం ఆ సూచనలో లేదనీ, మూడవ పక్ష కూటాని గూర్చి అసలు తాను అనుకోనేలేదనీ వివరించారు. అనుకోకపోయినా అనుభవాన్ని స్ఫురింపజేస్తుందని శ్రీ నెహ్రూ సమాధానమిచారు. సహకార రక్షణ పథకం ఆచరణ యోగ్యం, వాంఛనీయం కాదనారు.

విపణివీధి

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 16:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	197.00
పీనట్	
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్	
3% ఎస్. ఎస్. ఏ. రెడీ	362.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలనూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్రౌన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	26—50

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 16:—

	రూ. న.పై.
బంగారం మూసా	128.75
సావరిన్	83.50
వెండి 100 తు.	212.00
వెండి 1 తు.	2.12

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 16:—

బంగారం రెడీ	రు 130—4—0
,, ఫార్వర్డు	130—3—0
వెండి రెడీ	212—14—0
,, ఫార్వర్డు	214—4—0
సావరిన్	82—0—0

మద్రాసు బులియన్ మార్కెట్టు

మద్రాసు, జనవరి 16:—

సావరిన్ (చిల్లర ధర)	84—0—0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	131—0—0
మూసా బంగారంరెడీ (తులం)	128—4—0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	216—8—0
,, (చిల్లర ధర 1 (తులం)	2—3—6

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 14:—

వెండి	
ఓపెనింగ్	211—3—0
క్లోజింగ్	211—12—0
బంగారం	
ఓపెనింగ్	129—0—0
క్లోజింగ్	129—2—0

పైలట్ల సమ్మె విరమణ

బొంబాయి, జనవరి 16—

ఎయిర్ ఇండియా ఇంటర్‌నేషనల్ పైలట్లు తొమ్మిది రోజులనుంచి చేస్తున్న సమ్మెను నేటి ఉదయంనుంచి విరమించుకున్నారు. విదేశాలకు వెళ్లవలసిన విమానాలు తొమ్మిది రోజులనుంచి నిలిచిపోయాయి.

ఎయిర్ ఇండియా ఇంటర్‌నేషనల్ కార్పొరేషన్ రేపటినుంచి విమానాలు ఆయా మార్గాల వెంట మామూలుగా నడుపుతుంది.

పైలట్ల గిల్డు నేటి ఉదయం సమావేశమై సమ్మెను విరమించాలని నిర్ణయించింది. కార్పొరేషన్, పైలట్ల గిల్డుల మధ్య ఒక ఒడంబడిక కుదిరింది.

ఈ సమావేశం యూనియన్ రవాణా మంత్రి శ్రీ పి. సుబ్బరాయన్ సూచనపై జరిగింది. మేనేజిమెంటుతో సంప్రదించమని పైలట్ల గిల్డుకు వీరు టెలిఫోనులో సలహా యిచ్చారు.







డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్రా, సిడెడ్ : విజయా పిక్చర్స్; నైజాం : ఈస్టిండియా ఫిలిం కంపెనీ;
మైసూరు : శారదా మువీస్.

Printed and Published by S. V.Swami, B.A., at The Andhra PrabhaPress, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA
సంపుటి : 23 — సంచిక : 18
6 పేజీలు వెల : ఏడు నయాపైసలు
విజయవాడ : సోమవారం
18-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్ : నీలంరాజు వెంకట శేషయ్య

వెయ్యిన్నొక్క రూపాయల బహుమతి

మద్రాసులోని క్రికెట్ టెస్టులో సెంచరీ ఎవరైనా భారత యువకుడు చేస్తే అతడికి వెయ్యిన్నొక్క రూపాయల రొక్కాన్ని బహుమానంగా ఇస్తానని అత్తూరు (తిరునల్వేలి) ధరంగధర కెమికల్స్ సంస్థకు చెందిన శ్రీ డి. సి. జైన్ ప్రకటించారు.

బృహత్తర సమస్యల పరిష్కారానికి దృఢ విశ్వాసంతో సిద్ధపడాలి

భారతదేశానికి యుద్ధ భయమున్నట్టు తాను భావించడంలేదని నెహ్రూ ప్రకటన

---: x :---

కాంగ్రెసు సంస్థ పటిష్ఠమైనదనీ, పరిస్థితులనే మార్చగల చైతన్యం కలదని మహాసభలో ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

సదాశివనగర్, జనవరి 17 :—

ఆత్మవిశ్వాసంతో, దృఢనిశ్చయంతో ఎలాంటి దౌర్బల్యానికి తావీయకుండా భారతదేశం ఎదుర్కొంటున్న బృహత్తర సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధపడాలని నెహ్రూ కాంగ్రెసును హెచ్చరించారు. కాంగ్రెసు ప్రపంచ పరిస్థితుల కనుగుణంగా మారగల శక్తి కలిగియుండడమేగాక, పరిస్థితులను కూడా మార్చగల పటిష్టమైన సంస్థ అనికూడా అన్నారు.

ఏ కూటమితోను కలవకుండా ఉండాలనే విధానము భారతదేశం మనుగడకు ఆధారభూతమనీ, ఈ విధానాన్ని మార్చుకుంటే తీవ్రమైన విపర్యలకు భారతదేశం గురి అవుతుందనీ, ఈవిధానంలో మార్పు తీసుకురావాలని స్వప్రయోజన పరులు చేసే ప్రయత్నాలకు కాంగ్రెస్‌వాదులు లొంగకూడదనీ, తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించారు.

"మార్పు కావాలనే కాంగ్రెస్ సభ్యులు ఎవరైనా ఉంటే ముందుగా ఒక్క విషయాన్ని తేల్చుకోవాలి. వారంతటవారు మార్పు కావాలని కోరుతున్నారా, లేక ఒక చిన్న వర్గపు అభిప్రాయాన్ని పురస్కరించుకుని మార్పు కావాలంటున్నారా? ఒక చిన్న వర్గాన్ని తృప్తిపరచటానికే ప్రభుత్వ విధానాన్ని నేటి వరకు సంపూర్తిగా బలపరుస్తున్న ప్రజల శ్రేయానికి భంగం కలిగేటట్టుల ప్రవర్తించవచ్చా?" అని శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పారు.

ఆఫ్రికా ప్రజలపట్ల సానుభూతిని ప్రకటించి సహాయపడాలనీ, అల్జీరియా ప్రజలకు ఆర్థిక, వైద్య సహాయం చేయాలనీ, శ్రీమతి ఇందిరాగాంధీ విజ్ఞాపన చేశారు.

ఆర్థిక విధానానికి సంబంధించిన తీర్మానాన్ని కాంగ్రెస్ మహాసభ ఏకగ్రీవంగా నేటి ఉదయం ఆమోదించింది. అటుపిమ్మట అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

విధానంలో మార్పు రావాలనే విమర్శకులకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ ఇలా చెప్పారు:

"మన సరిహద్దులవద్ద ప్రమాదం కనిపిస్తుంది కనుక మన విధానంలో మార్పు జరగాలని కొంతమంది కోరుతున్నారు. ఈ రెంటికీ ఏదైనా సంబంధం ఉందని నాకు కనుపిస్తే, నిజానికి ఆ విధానాన్ని అంటిపెట్టుకోవలసిన సమయం ఇదే. ఎందుచేతనంటే నా పూహలకు, కాంగ్రెస్ పూహలకు ఇది పరీక్షా సమయం. మనం భద్రంగా వున్నకాలంలోనే ఏ కూటమిలోనూ కలవమని చెప్పాలా ? ధైర్యస్థైర్యాలతో మన పతాకాన్ని ఆకసంలో ఎగురవేశాము. కాని ప్రమాదం ఎదుర్కొన్నప్పుడు చేతులు వణకటం ప్రారంభించి, కాళ్ళు చల్లబడి, రక్షణకోరకు ఎవరి గొడుగు క్రిందికో చేరాలా ? గత చరిత్రను, గత కార్యక్రమాన్ని, సమర్థించవలసిన రీతి ఇదేనా ? ఆత్మగౌరవంగల జాతి ప్రవర్తించవలసిన పద్ధతి ఇదేనా? ఈ రకపు వాదన నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది."

భారతదేశం యుద్ధానికి దిగవలసివస్తుందని భావించవని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు. అయితే యుద్ధానికి సర్వసన్నాహాలు చేయాలన్నారు. భారత దేశ సర్వశక్తి సమీకరించాలన్నారు. యుద్ధం శాంతి, యుద్ధం రాకపోని, కాంగ్రెస్ సంస్థ స్వంత సంస్థ అన్నారు. విధానాన్ని మారు కోవలసిన సమయం ఏదైనా వస్తే కాంగ్రెస్ సజీవమైన సంస్థ గనుక మార్చుకోవచ్చునన్నారు.

"పరిస్థితి మారితే పరిస్థితికి వీలుగా కాంగ్రెస్ ప్రవర్తించవచ్చు. లేక పరిస్థితినే మార్చటానికి కాంగ్రెస్ ప్రయత్నించవచ్చు. గతకాలంలో చరిత్ర గమనంతో నడవగలిగాము. అంతేకాదు, చరిత్రకు కారణభూతులమయ్యాము. సంఘటనలనే సుడిగాలిలో పడిపోయి కొట్టుకునే ఎండు ఆకులం మాత్రం మనం కాదు. పరిస్థితిని తీర్చి దిద్దగలిగాము. ఈ దేశంలో చరిత్రను సృష్టించాము. భయోత్పాతంతో కాదు. ఏదో ఒక ఆదర్శాన్ని అచంచలంగా విశ్వసించాము. దానికొరకు పవిత్ర పోరాటం సాగించాము. శాంతి పద్ధతిలో యుద్ధం చేశాము. తుదకు విజయాన్ని సాధించగలిగాము. కాబట్టి ఆకస్మికంగా, ఒక్కసారిగా, పిరికిపందలం ఎందుకవాలి? ఇతర పక్షాలు మరోరీతిగా భావిస్తే వారు భావించుకోవచ్చు. వారివలె మనంమాత్రం భావించం" అని శ్రీ నెహ్రూ వివరించారు.

దేశాన్ని ఎదుర్కొన్న దారుణసమస్యలను ధైర్యంతో సాధించాలని కాంగ్రెస్‌వాదులకు, ప్రజలకు ఇలా విజ్ఞాపన చేశారు :

"కల్మషరహితమైన మనస్సుతో, పిక్క చెదరక, గుండెనిబ్బరంతో ప్రమాదాన్ని ఏ సమయమందైనా సరే ఎదుర్కోటానికి సిద్ధపడండి!"

(మిగతా 4 వ పేజీలో)

65 వ కాంగ్రెస్ మహాసభ ఖర్చు

రు. 20 లక్షలని అంచనా

సదాశివనగర్, జనవరి 17—

66వ కాంగ్రెస్‌మహాసభను తమతమ రాష్ట్రాలలో జరుపవలసిందిగా కోరుతూ ఒరిస్సా, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల నుంచి ఆహ్వానాలు అందాయని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు మహాసభలో ప్రకటించారు. ఈ విషయమై కాంగ్రెస్ కార్యవర్గం ఆలోచించి నిర్ణయించగలదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ మహాసభలకు అయ్యే ఖర్చును తగ్గించటానికి తిరిగి మహాసభ జరిగేలోపున తగు చర్యలు తీసుకోగలమని ఆశిస్తున్నామని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

కొన్ని అంచనాల ప్రకారం ఇప్పుడు బెంగుళూరులో జరిగిన కాంగ్రెస్ మహాసభ ఖర్చు రు. 20 లక్షలు అయివుంటుందని తెలుస్తున్నది.

మహాసభకు హాజరైన ప్రతినిధులు, కార్యకర్తలు తమ తమ స్థానాలకు బయలుదేరి వెళ్ళిపోవటం ప్రారంభించారు.

నీగ్రోకు మరణ శిక్ష

లాస్ట్‌వీక్, జనవరి 16 :—

ఒక శ్వేత జాతి స్త్రీని కొట్టి, ఆమెవద్ద నుంచి 92 డాలర్లు అపహరించి నందుకుగాను హోమ్ జంక్లీకి విద్యుత్ ప్రయోగం ద్వారా మరణ శిక్షను అమలు జరిపారు.

యుగోస్లావ్ ప్రముఖునితో శ్రీ కృశ్చేవ్ భేటీ

---: x :---

1957 తరువాత ఈ స్థాయిని ఇదే మొదటి సమావేశం

మాస్కో, జనవరి 16:—

సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ ఇవ్వాళ యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులలో ఒకడైన శ్రీ వుక్మానోవిక్ - టెంపోను కలుసుకున్నారు.

ఈ స్థాయీ సమావేశం 1957 తరువాత జరుగడం ఇదే మొదలు. ఈ వుక్మానోవిక్ టెంపో అభ్యర్థనపై ఈ సమావేశం జరిగింది. ఈయన యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు. యుగోస్లావియా ఫెడ్‌యూనియన్ల కేంద్రమండలి అధ్యక్షుడు.

ఈ యుగోస్లావియా ట్రేడ్‌యూనియన్ నాయకుడు పదిరోజుల క్రిందట మాస్కోకు హటాత్తుగా బయలుదేరాడు.

సోవియట్ ట్రేడ్‌యూనియన్ సమితి ఆహ్వానాన్ని పురస్కరించుకుని "ప్రయాణము సవిమాదను, విశ్రాంతికోసము, ఆరోగ్యానికై చికిత్స పొందటం కోసమూ ఈ పర్యటన జరుగుతున్న" దని యుగోస్లావియా అధికారులు వర్ణించారు.

రష్యా కాస్మిక్ రాకెట్ ప్రయోగంజరిగే మధ్య పసిఫిక్ నిర్మానుష్యం

హానోలులూ, జనవరి 17:—

45,000 చదరపు మైళ్ళ వైశాల్యంగల మధ్య పసిఫిక్ నిన్న పూర్తిగా నిర్మానుష్యమై పోయింది.

రాకెట్ ప్రయోగించిన జాడలకై ప్రాక్ పశ్చిమ దేశాల పరిశీలకులు రాడార్, రేడియో పరికరాలను జాగరూకతతో సన్నద్ధం చేసుకొంటున్నారు. మధ్య పసిఫిక్‌కు 1000 మైళ్ళ దూరంలో పోలిష్ ఫ్రైటర్—షిప్ నౌకలు మూడు కీలక ప్రాంతాలలో ఉన్నట్టు అమెరికా నౌకాదళంవారు తెలియజేశారు.

కాంగ్రెసు ప్రచారానికి నూతన విధానం

సదాశివనగర్, జనవరి 17:—

అఖిల భారత కాంగ్రెసు సంఘ ప్రచార, ప్రచురణ సంఘం భారతదేశమంతా పర్యటించి, కాంగ్రెసు నాయకులతో సంప్రదించి, కాంగ్రెసు కార్యక్రమాల, సిద్ధాంతాల ప్రచారానికి నూతన విధానం ఏర్పరచాలనినిర్ణయించారు. ఈసంఘంలో శ్రీ ఫిరోజ్ గాంధీ, శ్రీ ఆర్. ఎస్. దినకర్, ఆచార్య కె. సి. శర్మ, శ్రీ జగదీష్ కొడేషియ సభ్యులుగా వుంటారు. ఆచార్య శర్మ ఈ సంఘానికి కన్వీనరు.

దేవనాగరి లిపి వినియోగం

కేంద్ర ప్రభుత్వానికి బెంగుళూరు సభ విజ్ఞప్తి

బెంగుళూరు జనవరి 17:—

సంకుచితమైన భాషా భేదాలను నిర్మూలించి వివిధ ప్రాంతాల భాషావర్గాల మధ్య మైత్రీ భావాన్ని పెంపొందించడం కోసం, భారత సమైక్యతను పరిరక్షించడం కోసం దేవనాగరిని దేశమంతటా ఉపయోగించగల ఏకైక లిపిగా ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ అఖిలభారత దేవనాగరి ప్రచారసమితి వారు ఇక్కడజరిగిన మహాసభలో తీర్మానించారు.

దేవనాగరి స్క్రిప్ట్ రైటర్, కీ బోర్డును అభివృద్ధి పరచడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల పట్ల యీ మహాసభవారు తమ తీర్మానంలో హర్షాన్ని ప్రకటించారు.

లోక్‌సభ స్పీకర్ శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ అన్ని భాషలలోను ఉపయోగార్థం లిపిని విస్తరింప జేయడానికి మహాసభ ప్రయత్నించిందని యీ లిపిని ఉపయోగిస్తే ఇతర భాషలు క్రమంగారూపుమాసిపోయి, హిందీ వాటిస్థానాన్ని ఆక్రమించుకొంటుందన్న అపోహకు ఏమాత్రం తావులేదని, దేశమంతటా ఒకే లిపిని ఉపయోగిస్తే వివిధ భాషలు వికాసాన్ని పొందడానికి ఎట్టి ప్రతిబంధకం కలుగబోదని వివరించారు.

మైసూరు విద్యామంత్రి శ్రీ అన్నారావు జ్ఞానమూర్తి ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, దేవనాగర లిపిని ప్రాతిపదికగా తీసికొని "రాష్ట్ర లిపి"ని రూపొందింపడానికి శక్తియుక్తులను కేంద్రీకరించవలెనని సభవారికి సూచించారు.

నేపాలు ప్రధాన మంత్రి భారతదేశం రాక

---: x :---

పాట్నా విమానాశ్రయంలో ప్రజలఘనస్వాగతం

పాట్నా, జనవరి 17:—

నేపాలు ప్రధాన మంత్రి శ్రీ బిశ్వేశ్వర్ ప్రసాద్ కొయిరాలా, దేశీయాంగ మంత్రి శ్రీ సూర్య ప్రసాద్ ఉపాధ్యాయకు పాట్నా విమానాశ్రయంలో ప్రజలు బ్రహ్మాండమైన స్వాగత మిచ్చారు. విమానాశ్రయం వద్ద యాత్రికులు చేరుకుంది ... గాబవంపోర్ధయ్యారు.

ప్రధానమంత్రి డకోటా విమానంపాట్నా విమానాశ్రయంలో అనుకున్న దానికంటే ఏడు నిమిషాలు ఆలస్యంగా మధ్యాహ్నం పన్నెండు గంటల 20 నిమిషాలకు దిగింది.

భారత దేశం రావడానికై నేటి ఉదయం బయలు దేరి నప్పుడు ఖాట్మండు విమానాశ్రయంలో కూడా చాలా మంది జనం వారికి వీడ్కోలిచ్చారు.

నేపాలు ప్రధాన మంత్రి, ఆయన తోటివారు భారతదేశంలో రెండువారాల పాటు వుంటారు. ప్రధాన మంత్రి వెంట, నేపాలులో భారతరాయబారి శ్రీ హరీశ్వర్ దయాళ కూడా వచ్చారు. ప్రధాన మంత్రి అందరికీ వీడ్కోలు చెప్తూ "ఈ భారత పర్యటనకు నేను సంతోషిస్తున్నాను—చాలా సంతోషిస్తున్నాను." అని అన్నారు.

తొలి వార్త లు

ప్రధాన మంత్రి శ్రీ బి. పి. కొయిరాలా నిన్న ఖాట్మండులో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతోతాను జరుప బోవు సంభాషణలకు ఒక నిర్ణీత కార్య క్రమావళి అంటూ ఏమీ లేదని తెలియ జేశారు. భారత ప్రధాన మంత్రి నెహ్రూ వ్యక్తిగత ఆహ్వానంపై నేపాలు ప్రధాన మంత్రి, ఆయన బృందంవారి భారత పర్యటన జరుగు తున్నది. ఏవిషయాన్నైనాయినా చర్చించ డానికి సిద్ధమై నేను వెడుతున్నా నని నేపాలు ప్రధాని తెలియజేశారు. ఆర్థిక సమస్య పైన, తానెంతో శ్రద్ధ వహిస్తున్నట్లు తన దేశానికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చగల విషయాలపై చర్చలు జరుగ వచ్చునని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ కొయిరాలా అన్నారు.

భారత దేశానికి తన పర్యటన వల్ల, నేపాలు, భారత దేశాల మధ్య అనాదిగా వున్న సంబంధాలు ఇంకా గట్టి పడగలవని తాను భాయంగా నమ్ముతున్నానని నేపాలు ప్రధాన మంత్రి అన్నారు. నేపాలు రాజు నేపాలు ప్రజల సద్భావాన్ని తన వెంట తీసుకు పోతున్నానని కూడా ఆయన అన్నారు.

"దురాక్రమణజరిపి చైనా పరువును కోల్పోయినది"

"భారత సరిహద్దులు" తీర్మానం చర్చలో శ్రీ అల్లూరి అభిభాషణ

సదాశివనగర్, జనవరి 17:—

భారతదేశంపైన దురాక్రమణ జరిపి చైనా ప్రపంచం దృష్టిలో తన పరువును పోగొట్టుకొన్నదనీ, వివాదాల పరిష్కారానికి శాంతియుత పద్ధతులు అవలంబించాలనే విధానంలో భారతదేశానికున్న విశ్వాసం బలహీనపడలేదు ... నేటి మధ్యాహ్నం కాంగ్రెస్ ప్లీనరీ సెషన్‌లో "భారత దేశ సరిహద్దులు" విషయమై ఒక తీర్మానంమీద చర్చను ప్రారంభిస్తూ శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు (ఆంధ్ర) అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :

"ఈ తీర్మానం భారతదేశ సరిహద్దు వివాదం మీద ప్రజాశాంతిని ప్రతిధ్వనిస్తోంది. భారత దేశం అవలంబిస్తున్న శాంతియుత విధానం దురాక్రమణకు, దేశ సార్వభౌమత్వానికి సవాలుచేసే శక్తులకు తలొగ్గటంగా భావించరాదు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవాలనే అంశానికి తీర్మానం ప్రాధాన్యత నివ్వటం సరియైనదే."

భారతదేశం, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు బాగుపడటం, అన్నిదేశాలతోను స్నేహం సాధించాలనే భారతదేశం విధానంయొక్క ... స్థిరపరిచిందని శ్రీ రాజు వ్యాఖ్యానించారు.

తీర్మానాన్ని బలపరుస్తూ పాకిస్తాన్ భారత దేశాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఆస రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారని, శాంతి కాముకులైన భారతప్రజల మనస్సులు చైనా దురాక్రమణ యెడల విముఖత్వాన్ని, జుగుప్సనూ కలిగి వున్నాయని శ్రీమతి పుర్బి ముఖర్జీ (పశ్చిమ బెంగాల్) అన్నారు.

భారత—చైనా సరిహద్దు వివాదం విషయంలో కమ్యూనిస్టులు సాగిస్తున్న ప్రచారాన్ని శ్రీ జి. హెచ్. దేశపాండే (బొంబాయి) ఖండించారు.

శ్రీ ఆర్. ఎస్. పాండే (బొంబాయి) శ్రీ కె. డి. దత్తా (పంజాబ్) శ్రీ గంగారామ్ తివారి (మధ్య ప్రదేశ్) శ్రీ శైలకుమార్ ముఖర్జీ, (పశ్చిమ బెంగాల్) ప్రభృతులు తీర్మాన చర్చలో పాల్గొన్నారు.

శ్రీ బ్రహ్మానంద రెడ్డి (ఆంధ్ర) ఇలాఅన్నారు "మన దేశ సరిహద్దులమీద చైనా దురాక్రమణ జరిపింది కాబట్టి భారత దేశ తటస్థ విధానాన్ని మార్చుకోవాలనటం సరియైనది కాదు. మానవజాతి పురోభివృద్ధికి శాంతి, అత్యంతావశ్యకం అని కాంగ్రెసు భావిస్తోంది మన ప్రధానమంత్రి శాంతికై అవిరామ కృషి సల్పుతున్నారు.''

ప్రభుత్వ విధానాలను బలపర్చమని ప్రజలకు శ్రీ బ్రహ్మానంద రెడ్డి విజ్ఞప్తి చేశారు.



సదాశివనగర్‌లో 65 వ కాంగ్రెస్ మహాసభ పరిసమాప్తం

---: x :---

కొత్త కార్యవర్గ సభ్యుల పేర్ల ప్రకటన నేడు జరగవచ్చునట

సదాశివనగర్, జనవరి 17:—

65 వ కాంగ్రెస్ మహాసభ నేడిక్కడ అన్ని తీర్మానాలను ఆమోదించిన పిమ్మట, అనుకొన్నదానికంటె ఒకరోజు ముందుగా, పరిసమాప్తమైంది.

కాంగ్రెస్ కొత్త కార్యవర్గం సభ్యుల పేర్లను రేపు ప్రకటించగలనని ఆశిస్తున్నానని అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియజేశారు.

65వ కాంగ్రెస్ మహాసభ నేటి సాయంత్రం ఇక్కడ 7—15 గంటలకు పరిసమాప్తమైంది.

ఇంతకుముందు జరిగిన కాంగ్రెస్‌మహాసభలలో ఆమోదించబడుతూవచ్చిన తీర్మానాలకంటె, ప్రస్తుత మహాసభలో ఆమోదించబడిన తీర్మానాల సంఖ్య చాలా తక్కువట.

సంతాప తీర్మానాలుకాక ప్రస్తుత మహాసభ మొత్తం మూడు అధికార తీర్మానాలను ఆమోదించింది. వీటిలో ఒకటి ప్రణాళికా కార్యక్రమాల అమలుకు సంబంధించినది. రెండవది అంతర్జాతీయ వ్యవహారాలకు మూడవది సరిహద్దుల సమస్యకు సంబంధించినవట్టివి.

నేడు మహాసభ పరిసమాప్తం కావడానికి ముందు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెస్ సందేశాన్ని తమతో గొనిపోయి ప్రణాళికా కార్యక్రమాల అమలుకు సంబంధించిన తీర్మానాన్ని కార్యరూపం పొందించడంపై తమ దృష్టినంతను కేంద్రీకరించి కృషి చేయవలసిందిగా కాంగ్రెస్‌వాదులను కోరారు. ఈ విషయంలో తమలో ప్రతి ఒక్కరూ ఏమేమి సాధించినదీ వచ్చే కాంగ్రెస్ మహాసభకు నివేదించాలని కూడా ఆయన వారిని కోరారు.

మనదేశపు విదేశాంగ వ్యవహారాలు ప్రధాని చేతులలో వుండడమే శ్రేయస్కరమని, నాటిని ఆయనకే విడిచిపెట్టవచ్చునని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

ఆర్థిక సమస్యలకు పరిపాలనా యంత్రాంగంతో లోపాలకు, భారత భూభాగంపై చైనా దురాక్రమణ కారణంగా ఏర్పడిన సవాలును ఎదుర్కొనడానికి కాంగ్రెసు సంస్థను ఉత్తేజపరచవలసిన అగత్యానికి కాంగ్రెసు నాయకులు, డెలిగేట్‌లు కూడా అధికతర ప్రాముఖ్యమిచ్చి చర్చించడమే యీ మహాసభ విశిష్టత.

ఇండియా—చైనా సరిహద్దు సమస్యల పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ వైఖరిని, అధినిర్వహిస్తున్న పాత్రను కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాని నెహ్రూ, తదితర కాంగ్రెసు నాయకులు కూడా తీవ్రంగా విమర్శించారు.

ప్రయాణీకుల బస్సుకు ప్రమాదం

కడలూరు, జనవరి 17 :—

తిరువణ్ణామలైకు 10 మైళ్ళ దూరంలో పుష్ప వెర్రైయార్ గ్రామంవద్ద ఒక రోడ్డు మలుపు తిరుగుతుండగా కాంగ్రెసు మహాసభ సమావేశానికి వెళ్తున్న ప్రయాణీకుల బస్సు బోల్తాపడి ఇద్దరు మృతి నొందారు. 25 మంది గాయ పడ్డారు.

ఇక్కడ స్థలంలో గాయాలు తగిలిన శ్రీ ఎం. ఎతిరాజ్ (ఎం. ఎల్. సి.) చెల్లారు ఆసుపత్రి లోనూ, గాయపడిన మిగతా ప్రయాణీకులు తిరువణ్ణామలై ఆసుపత్రిలోనూ చికిత్స పొందుతున్నారు.

హాలెండులో వరద బీభత్సం

ఆంస్టర్‌డాం, జనవరి 16:—

ఆంస్టర్‌డాంలోని ట్యూనేడోర్ప్—కొమ్మజాన్ ప్రాంతంలో ఒక ఆనకట్ట (డైక్) బద్దలైన కారణంగా వరదనీటిని తోడడానికి బ్రహ్మాండమైన పంపులు పనిచేస్తూండటంవల్ల ఆ నీరు క్రమంగా తీస్తున్నది. వరదనీటికారణంగా పదకొండువేలమందికిఇళ్లూ,నాటిలీ,లేకుండాపోయింది.

ఈ ఆనకట్టగండిని నిన్న ఇసుక, రాళ్ళతో పూడ్చారు. దరిమిలా దీనిని మట్టితో ఇంకా బలంగాపూడ్చారు. ఇప్పుడు గంటకు పదిలక్షల ఘనపు టడుగులకుపైగా నీటిని తిరిగి ఉత్తర సముద్రంలోకి తోడటం జరుగుతున్నది.

అమెరికాచే నూతన రాకెట్ ప్రయోగం

---: x :---

250 మైళ్ళ ఎత్తుకు ఒకగోళాన్ని పంపిన సైన్యం

వాషింగ్‌టన్, జనవరి 16:—

అల్యూమినియం పూతపూసిన ఒక గోళాన్ని వర్జీనియాలోని వాలప్స్ ఐలండ్‌నుంచి 250 మైళ్ళ ఎత్తుకు నేటి ఉదయం ప్రొద్దుపోయినవేళ ఎగురవేయగా, అక్కడ అది నక్షత్రాలకంటె ఎక్కువగా వెలుగొందింది.

ఆకాశ, మహాకాశయాన నిర్వహణజాతీయ సంస్థవారు లిటిల్‌జోరాకెట్ ముక్కున ఈగోళిని ముడిచివుంచి పైకి పంపారు.

ఈ సాధనం రెండువందల యాభైమైళ్ళ ఎత్తు చేరినప్పుడు దీనివ్యాసం ఒక వందఅడుగులు అయ్యేటట్టు ఉబికింది.

పత్రికా విలేఖరులకు ఈ గోళం పేకబ్బొస్పష్టంగా కనుపించింది. ఆకాశ, మహాకాశయాన నిర్వహణ జాతీయసంస్థవారి రిక్కడికి ప్రధానకార్యాలయంపై భాగాన్నుంచి వారు దీనినిగమనించారు. ఆకాశం నిర్మలంగావుంటే, అది అన్నివైపులా పైభాగంనుంచి వీక్షించలేము కూడ ఉద్యోగులు అన్నారు.

ప్లాస్టిక్‌తో తయారు చేసిన ఒక గోళాన్ని మడిచి చాలా ఎత్తుకు పంపి అక్కడ దానిని ఉబికించటం సాధ్యమవునోకాదో చూడడానికై ఈ తాజా ప్రయోగం జరిగింది. వచ్చే వసంతఋతువులో భూమిచుట్టు గ్రహమార్గంవెంట ఉబికేగోళాలు చాలావాటిని ప్రవేశపెడతారు.

ఇవాళ ప్రయోగించిన, అల్యూమినియం, రంగు ప్లాస్టిక్, సిగరెట్టుపెట్టెపై నవుండే సెల్‌ఫోన్ కాగితపుమందంలో సగం మాత్రమే వుంది.

బ్యాంకి ఉద్యోగుల కోరికలు

---: x :---

పరిశీలనకై జరపదగు ఏర్పాట్లపై కార్మిక, ఆర్థిక మంత్రిత్వ శాఖల భిన్నాభిప్రాయాలు

(మన ప్రత్యేక విలేఖరి) కాన్పూరు, జనవరి 17:—

బ్యాంకి ఉద్యోగులు సమర్పించిన కోరికల ప్రణాళికను పరిశీలించే నిమిత్తం నెమ్మదగు ఏర్పాట్ల విషయమై కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఆర్థిక మంత్రిత్వ శాఖలమధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు పొడచూపినట్టు తెలుస్తున్నది.

బ్యాంకి ఉద్యోగుల కోరికల ప్రణాళికను పరిశీలించే నిమిత్తం సుప్రీం కోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా ఒక కమిషన్‌ను ఏర్పాటు చెయ్యాలని కొద్దికాలం క్రితం కార్మిక మంత్రి సూచించగా రిజర్వు బ్యాంకి, ఇతర బ్యాంకులు సూచించిన విధంగా నేషనల్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖవారు సుముఖంగా వున్నట్టు తెలుస్తున్నది.

ఈ సమస్యపై కార్మిక, ఆర్థిక మంత్రిత్వ శాఖల మధ్య ప్రతిష్టంభన ఏర్పడినకారణానతగిన నిర్ణయాన్ని తీసికొనడానికి ఈ సమస్యను పరిశీలనార్థం మంత్రివర్గం ముందు పెట్టగలరని భావిస్తున్నారు.

కమిషన్‌ను ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదాన్ని పొందడంలో కార్మిక మంత్రి విజయాన్ని సాధించడం విషయమై తీవ్రమైన ఆందోళనాలుగల బ్యాంకి ఉద్యోగుల నాయకులు త్వరలోనే తీవ్రమైన నిరసన చర్యలు తీసికొనడానికి సన్నాహాలు జరుపుతున్నారు.

23 న ఆంధ్రప్రదేశ్‌లో నిరశన ప్రదర్శనాలు

హైదరాబాద్, జనవరి 17—

ఆంధ్రప్రదేశ్ బ్యాంకి ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ (ఎం.పి.) నేడిక్కడ మాట్లాడుతూ తమ వివాదాల పరిష్కారానికి కమిషన్‌ను ఏర్పాటుచేయాలన్న తమ కోరికపై నిర్ణయాన్ని తీసికొనడంలో కేంద్రప్రభుత్వ కార్మిక, ఆర్థిక మంత్రిత్వశాఖల మధ్యగల విభేదాలను పరిష్కరించాలని ప్రధాని శ్రీ నెహ్రూకు తాము త్వరలోనే విజ్ఞప్తి చెయ్యగలమని వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ బ్యాంకి ఉద్యోగులు తమ నిరసనను ప్రకటించడానికి జనవరి 23వ తేదీన అన్ని బ్యాంకుల ముందు ప్రదర్శనలు జరపగలరని ఆయన తెలియజేశారు.

తిరిగి ఫిబ్రవరి 3వ తేదీన ఊరేగింపులు జరపగలమని, ఫిబ్రవరి 10 వ తేదీన ఇతర ట్రేడ్ యూనియన్‌ల సహకారంతో పెద్ద బహిరంగ సభను జరపడానికి కూడ సన్నాహాలు చేస్తున్నామని ఆయన ప్రకటించారు.

బ్యాంకి ఉద్యోగులు జనవరి 20, 29 తేదీలలో దేశమంతటా "కోరికల దినం" జరుపనున్నారు కూడా.

బ్యాంకుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడినందున ఉద్యోగుల కోరికలను తేలికగానే నెరవేర్చవచ్చునని డాక్టర్ రాజబహదూర్ గౌడ్ పేర్కొన్నారు.

అమెరికా రక్షణ బలం ఎన్నడూ తగ్గరాదు

---: x :---

రష్యా సైన్యం తగ్గింపుపై వ్యాఖ్యానిస్తూ అమెరికా ఉపాధ్యక్షుని సూచన

గెంటెస్‌విల్, జనవరి 16:—

యునైటెడ్‌స్టేట్స్ ఉపాధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ గతరాత్రి ఫ్లారిడా విశ్వకళాపరిషత్తులో ఉపన్యసిస్తూ, సోవియట్ సాయుధబలాలనుంచి పన్నెండు లక్షల మందిని తగ్గించ మన్నట్లు శ్రీ కృశ్చేవ్ ప్రకటించడం యునైటెడ్‌స్టేట్స్ రక్షణ విధానాలలో కోతకు దారితీయరాదని తెలియజేశారు.

"యునైటెడ్‌స్టేట్స్, దాని మిత్రదేశాలు, దాని బలాన్ని స్థితులలోనూ తగ్గించుకోరా" దని కూడా ఆయన అన్నారు.

సోవియట్ ప్రధానమంత్రి ప్రకటన గురించి మాట్లాడుతూ, సోవియట్ సప్తవర్ష ప్రణాళికకు పనివారు అవసరం కావడం వంటి కొన్ని ఆంతరిక సమస్యలు కారణం కావచ్చునని ఆయన తెలియజేశారు.

లేక, నానా కొత్తరకం ఆయుధాల కారణంగా పదాతిదళాల అవసరం ఇప్పుడు అక్కర లేకపోవడం కారణం కావచ్చునని కూడా ఆయన అన్నారు.

అమెరికా అభేద్యం

రిచర్డ్ నిక్సన్ ఇవ్వాళ మయామిలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, వూహించతగ్గ ఏ రష్యా ఆయుధమూ యునైటెడ్ స్టేట్స్‌కుగల దెబ్బతీసే శక్తిని నాశనం చేయలేదని తెలియజేశారు.

ప్రబలమైన ఒక నూతన తయారుచేస్తున్న దంటూ శ్రీ నికితా కృశ్చేవ్ ... ఈవిధంగా వ్యా... "వారికి ... యుదు. దెబ్బతీ... నప్పటికి, వరి... అసినంత ... దాడి జరి... ఆయు... తప్పుకో... [illegible]

సాఖ్యానికి వాతంతి
ఛాంపియన్
బనియన్లు

సినె ప్రొజెక్టరు



దీనితో సినిమాలోవలె మీకు యిష్టమైన సినిమాతారలనుచిత్రాలను చూచుకోవచ్చు. దీనిస్క్రీను 4'×3' సైజు, 35. ఎం. ఎం. ఫిలింను ఇది టార్చితోకాని, ఏసి/డిసి ట్యాటరీతోగాని పనిచేయును.
సాధారణము రు: 15/—
స్పెషల్ పెద్దరకము రు 20/—
40 అ. ఫిల్ములు ఉచితం. స్పెషల్ స్క్రీన్ గుడ్డ రు 3 లు. అదనం, అదనపుఫిలిం గజం25 న.పై., వి. పి. ఛార్జీలు రు 4.
TIMA Co.,
Jambali Naka, Thana.

సంగ్రహ ప్రకటనలు

టెండర్లు

1960—61 సంవత్సరమునకు అనంతపురము జిల్లా పరిషత్, అచ్చు, బైండింగు పనులకుగాను సీల్డు టెండర్లు 27—1—1960వ తేదీన 2 గంటల లోపల పంపుకోవలెను. టెండరు ప్రకటన నమూనా ఫారములు దరఖాస్తుపైన పంపబడును. (సం.) సి. చెన్నకేశవులు నాయుడు. సెక్రెటరి, జిల్లా పరిషత్, అనంతపురం.

నోటీసు

గూడూరు డి. ము. కోర్టులో
ఎస్. సి. ఎస్. 133 ఆఫ్ 1959
పెద్దమ్మసాని పోలులు నాయుడు, వాది.
2. బండి చినపెంచెలు వరఫ్ బి. నారాయణరావు, కుర్దాలావుపురంపోస్టు, ప్రతివాది.
వాది ప్రామిసరినోటునుబట్టి రు 103—75 లకు దావా తెచ్చియున్నాడు. మీకు అక్షేపణవున్న తే. 25—1—1960దీ. హాజరై తెలుపుకోవలెను.
కె. పి. సుబ్బారావు, వాది అడ్వకేటు.

టెండరు నోటీసు

ఏడిద గ్రామ పంచాయితి (తూ. గో.)

ఈ దిగువ పనులకు సీలువేయబడిన టెండర్లు తే 28—1—1960 సాయంత్రం 4—0 గం. లవరకు యేడిద పంచాయితీ ఆఫీసులో ఎక్సిక్యూటివు ఆఫీసరు గారికి అందవలెను. ఆ తేదీన 4—30 గం. లకు తెరువబడును. ఎస్టిమేట్లు వివరములు, షరతులు, యీ ఆఫీసు పనిదినాలలో కార్యాలయ వేళల్లో తెలిసికొనవచ్చును. ఎస్టిమేటు మొత్తములో డిపాజిటు రూ ॥ లు పైగా చెల్లించిన టెండర్లు మాత్రమే అంగీకరింప బడును.

1. ఏడిద పంచాయితీ ఆఫీసు భవనమునకు గ్రౌండు కట్టుట.
ఎస్టిమేటు మొత్తం రూ 9,900—
2. సావరం లోడ్డు రీమెటలు చేయుట.
ఎస్టిమేటు మొత్తము రు 1,900—
3. పేరువెట్టు నుండి పెద్దరెడ్డి సైకిలుషాపు వరకు రోడ్డు రీమెటలు చేయుట.
ఎస్టిమేటు మొత్తము రు 750—
4. జి. శ్రీరాజు ఇంటి వద్దనుండి గరల్సు హైస్కూలు వరకు మెటలురోడ్డు రిపేరుచేయుట.
ఎస్టిమేటు మొత్తము రు 1,350—
5. తుండపేట రోడ్డు నుండి పావరం రోడ్డు వరకు రోడ్డు రీమెటలు చేయుట.
ఎస్టిమేటు మొత్తము రు 1,100—
(సం.) యం. వెంకట్రావు, బి. ఏ. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రామపంచాయితి, ఏడిద.

ది నడిగూడెం విశాల సహకార పరపతి సంఘం లిమిటెడ్ నడిగూడెం హెచ్. 5399

హుజూరునగర్ తాలూకా నల్లగొండజిల్లా మునగాల పరగణాలో చేరిన నడిగూడెం గ్రామంలో నడిగూడెం విశాలసహకార పరపతిసంఘం తాలూకు యిందిగువనుదహరింపబడిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ది 5—2—60 వ తేదీ సాయంకాలం 5 గంటలవరకు నడిగూడెంలోవున్న పై సంఘ ఆఫీసులో సంఘ కార్యదర్శిగారికి దాఖలు చేయవచ్చును. యితర వివరములు పై ఆఫీసులో తెలుసుకొన వచ్చును. ది 6—2—60 తేదీన టెండర్లు పరిశీలించి ఖాయము చేయబడును. పై సంఘముతాలూకు నడిగూడెం గ్రామంలోని హైస్కూలుకు ఎదురుగా లోకల్ ఫండు రోడ్డుకు ప్రక్కనావున్న ఖాళీస్థలంలో గిడ్డంగులు కట్టుటకు.

ఎస్టిమేటు మొత్తం రు 24000—లు. నాటికి రు 5 — ౯ చొప్పున ధరావతు

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ

మహబూబ్‌నగర్ సభలో ప్రసంగాలు

హైదరాబాద్, జనవరి 15:—

ముస్సోరీలోని ట్రైనింగు కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఎస్. చక్రవర్తి, ఐ. ఎ. ఎస్. జనవరి 12 న మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు కలెక్టొరేట్ కార్యాలయం, సభ్యులు, జిల్లా అధికారుల సభలో ప్రసంగిస్తూ, పరిపాలనా వ్యవస్థలో ఎంతో అద్భుతమైన మార్పు వచ్చిందని చెప్పారు.

పరిషత్తు అధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి, ప్రజాస్వామిక విధానాన్ని అభివృద్ధి చేయటానికి, పరిషత్తులూ, సమితులు ఎంతవరకు తోడ్పడగలవో ఇప్పుడే చెప్పటానికి వీల్లేదని చెప్పారు. అయితే ప్రజాదరణ మాత్రం తప్పక వుండగలదన్నారు.

ముస్సోరి ట్రైనింగు కేంద్రం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాథ్, గ్రామాల సర్వతోముఖాభివృద్ధిని గురించి వక్కాణించారు.

సేవింగ్ సర్టిఫికేట్లు

మహబూబ్‌నగర్ జిల్లాలో 20 లక్షల రూపాయల వసూలు నిర్ణయం కాగా జనవరి 12నాటికి 13 లక్షల రూపాయల సేవింగ్ సర్టిఫికేట్లు అమ్ముడుపోయినాయి. కలెక్టరు శ్రీ బి. వెంకటరత్నం, జిల్లా ఆర్గనైజరు శ్రీ ఎల్. రాజుల శ్రమ ఫలితంగా యింతమొత్తం వసూలు అయింది. కొద్ది నెలల్లో మిగతా మొత్తాన్ని కూడా పూర్తుగలమని వారు ఆశాభావం ప్రకటించారు.

ఐదురోజుల్లో 13 వేలు

జడచర్ల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కొత్త కేశవులు, ఇతర బ్లాకు వుద్యోగుల తీవ్ర కృషి ఫలితంగా 5 రోజులలో 13 వేల రూపాయల సేవింగ్ సర్టిఫికేట్లు అమ్ముడుపోయినాయి.

సహకారసాధనకు కృషి

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ శ్రీ బి. వెంకటరత్నం, ఐ. ఎ. ఎస్. షాద్‌నగర్ పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ రామదేవరెడ్డి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ డి. జె. శామ్యూలులతో కలిసి జనవరి 11 వ మహబూబ్ నగర్ జిల్లాలోని పోరెడ్డు గూడ గ్రామాన్ని సమాజాభివృద్ధి కార్యక్రమంపట్ల ప్రజలలో ఆసక్తి పెంపొందించేందుకుగాను సందర్శించారు.

ముస్సోరి ట్రైనింగు కేంద్రం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాథ్, ముస్సోరిలోని సమాజాభివృద్ధి పరిశోధక అధికారి శ్రీ డ్యూబే కూడా వారివెంట వున్నారు. గ్రామంలో సహకారాన్ని పెంపొందించటంలో శ్రీ వెంకటరెడ్డి కృషిని ప్రస్తుతించారు.

ఖాసింపేటలో ఆరోగ్యకేంద్రం

షాద్‌నగర్ పంచాయతీ బ్లాకులోని ఖాసింపేట గ్రామంలో జనవరి 11 న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తూ శ్రీ వెంకటరత్నం, ప్రజల ఆరోగ్యం కేవలం, ప్రజారోగ్య శాసనం మీద ఆధారపడి వుండదని, జాతి నిర్మాణ కార్యకలాపాల సమన్వయంతో కూడు కొన్న సాంఘిక ఆర్థిక వ్యవస్థపై ఆధారపడి వుంటదని చెప్పారు.

కేంద్రానికి కావలసిన పరికరాలు అమర్చటానికి 75 వేల రూపాయలూ, వైద్య వసతులకై మరో 10 వేలు వెచ్చించవచ్చునని ఆయన చెప్పారు.

సమితి అధ్యక్షుడు శ్రీ రామదేవ్‌రెడ్డి, కలెక్టరుకు స్వాగతం చెప్తూ, నియమాలు నిబంధనల అవధుల్లోనే జిల్లాధికారులంతా సహకరించినందుకు ప్రస్తుతించారు.

జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి. రఘునాథ్, శ్రీ డి. జె. శామ్యూల్ కూడా ప్రసంగించారు. ముస్సోరి ట్రైనింగు కేంద్ర వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాథ్, పరిశోధక అధికారి శ్రీ డ్యూబే కూడా హాజరయ్యారు.

శ్రీ కాళేశ్వరరావు 80వ జన్మదినం

హైదరాబాద్, జనవరి 16:—

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు 80 వ జన్మదిన సందర్భంగా లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ జనవరి 22 వ తేదీన రెండు తెలుగు గ్రంథాలను విడుదల చేస్తారు.

మొదటిపుస్తకం 'భూమి' డీన్నిడాక్టరు బి. బాలకృష్ణ రచించారు. రెండవది శ్రీ కె. రఘునాథాచార్యులు రచించిన 'శ్రీ కృష్ణదేవరాయలు' ఈ రెండు గ్రంథాలను అంజుమన్—ఇ—ఆరేకి పుర్దూ, ఇదరే—అదాబియాత్ ఉర్దూ, పుర్దూ మిజ్లిస్, అనే హైదరాబాద్ ప్రకాశకులు ప్రచురించారు.

శనివారాలు సెలవు విషయంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులకు శ్రీ పాయ్ సలహా

బొంబాయి, జనవరి 14:—

కేంద్రప్రభుత్వోద్యోగుల సమాఖ్య ఎక్జిక్యూటివు కమిటీ జనవరి 20 నుండి 23 వరకు బొంబాయిలో సమావేశమై ప్రభుత్వోద్యోగులకు శనివారాలు పర్మనెంటుగా సెలవుగా తీర్పునివిషయ ప్రభుత్వప్రకటనను చర్చిస్తుంది.

టు సభ్యుడు, సమాఖ్య అధ్యక్షుడు ... ఉద్యోగులు, దక్షిణశాఖ ... ఒక ఒప్పందం కుదుర్చడా ... ఈరలో సత్ఫలితాలు

... పకునితో

15:—

ప్రఖ్యాత చలనచిత్రదర్శకుడు శ్రీ హెచ్.ఎం. రెడ్డి కాలధర్మం

మద్రాసు, జనవరి 16:—

దక్షిణ భారతదేశంలో తెలుగు, తమిళభాషలలో ప్రథమంగా చిత్ర నిర్మాణంచేసి చిత్ర పరిశ్రమలో ప్రథమ తాంబూలం పుచ్చుకున్న ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు, నిర్మాత శ్రీ హెచ్. ఎం. రెడ్డిగారు కాలధర్మం చెందారని తెలియజేయడానికి విచారిస్తున్నాం.

ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు, నిర్మాత శ్రీ హెచ్. యం. రెడ్డి నిన్న సాయంత్రం కాలధర్మం చెందారు. వీరి వయస్సు 68 సంవత్సరాలు.

చలనచిత్ర రంగంలో శ్రీ రెడ్డిగారిని ఎరుగనివారంటూ వుండరు. పరిశ్రమకు ప్రాణంపోసింది రెడ్డిగారు. 1927 లో మైసూరునుండి బొంబాయి వెళ్లి ఫిలింరంగంలో ప్రవేశించారు. 32 సంవత్సరాలపాటు చలనచిత్ర పరిశ్రమలో నిర్విరామంగా కృషిచేసి పరిశ్రమను పటిష్ఠంచేసి, జీవంపోశారు. దక్షిణ భారతంలో తొలిచిత్రాన్ని నిర్మించిన ఘనత శ్రీ రెడ్డిగారికి దక్కింది. దక్షిణ భారతంలోనే కాదు. బొంబాయిలో సైతం, తొలి హిందీచిత్ర నిర్మాణానికి రెడ్డిగారు ఎంతో తోడ్పడ్డారు. వీరి సంపూర్ణ సహకారంతోనే ఇండియాలో మొదటగా చిత్రం నిర్మించబడింది. ఈ విషయంలో భారత చిత్రపరిశ్రమలోని వారు శ్రీ రెడ్డిగారికి ఋణపడి వున్నారు.

శ్రీ రెడ్డి దక్షిణ దేశంలో చిత్రపరిశ్రమకు నాందిప్రస్తావనలు పలికి, ప్రార్థనగీతం పాడారు. కాళిదాసు, చిత్రం అరవంలో నిర్మించబడ్డ తొలి చిత్రం. అది శ్రీ రెడ్డిగారు నిర్మించిందే. అంటే టాకీ చిత్రాలకు ప్రారంభోత్సవం చేసింది రెడ్డిగారు. అరవంలోనేగాక, తెలుగులోను మొదటగా చిత్రాన్ని నిర్మించి, దక్షిణ భారతదేశంలో చిత్ర నిర్మాణావకాశాలను, కలిగించి, అభిరుచిని పెంపొందించిన గౌరవం శ్రీ రెడ్డిగారికి దక్కింది. వీరు నిర్మించినదే తొలి తెలుగు చిత్రం భక్తప్రహ్లాద.



కీ. శే. శ్రీ హెచ్. యం. రెడ్డి

శ్రీ రెడ్డిగారు 1927 ప్రాంతాలలో బొంబాయిలోని 'శారద ఫిలిమ్స్' వారి చిత్రాలకు దర్శకత్వం నెరపుతుండేవారు. బొంబాయిలో ఎంతో అనుభవాన్ని పొంది, చిత్రపరిశ్రమలో, నిర్మాణంలో, దర్శకత్వంలో లోతుపాతుల్ని గ్రహించి దక్షిణదేశానికి తిరిగి వచ్చారు. మద్రాసులో స్థిరనివాసంఏర్పరచుకుని దక్షిణాది భాషలలో చిత్రాలు నిర్మించాలని వారి సంకల్పం. వారి సంకల్పం నెరవేరింది. అప్పుడే ఒక స్టుడియో నిర్మించి, 'రోహిణి పిక్చర్స్' అనేసంస్థను నెలకొల్పారు. ఉనుకన్నకలల్ని ఆసంస్థద్వారా నిజంచేయాలని వారి దృఢసంకల్పం "గృహలక్ష్మి చిత్రం నిర్మించారు, గృహలక్ష్మి" ఈనాటికీ ఉత్తమ చిత్రాలలో ఒకటైంది. 'గృహలక్ష్మి' చిత్రంలోనే అనేకమంది నటీనటులకు చక్కని అవకాశాన్ని కలిగించారు. ఆతర్వాత ఆయన నిర్మించిన చిత్రాలలో అవకాశం పొందినవారు, తర్వాతా అభ్యున్నతికి వచ్చినవారు అసంఖ్యాకులు.

ప్రస్తుతం శ్రీ రెడ్డిగారు ప్రారంభించిన త్రిభాషాచిత్రం నిర్మాణంలో వున్నది. తెలుగు తమిళ, హిందీ భాషలలో ఒక జానపద చిత్రాన్ని నిర్మిస్తూ, అదిపూర్తి కాకుండానే కన్నుమూశారు.

మూకీచిత్రాల యుగానికి టాకీ చిత్రాల యుగానికి వారధికట్టి, అటు ఇటు సమర్థు లనిపించుకున్నారు. పాతిక సంవత్సరాలనాటి చిత్రపరిశ్రమవిషయంతెలిసినవారికి రెడ్డిగారిని చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. అన్ని కష్టనష్టాల కోర్చి ఎలా పరిశ్రమలో నిలదొక్కుకున్నారా అనిపిస్తుంది ఆరోజుల్లో సినిమాలువ్యాపారం కాదు. పెట్టుబడిదారులకు ఈ పరిశ్రమ అంటే బొత్తిగా విశ్వాసం లేదు. ఈనాటివలె ఏదో ఉబుసుపోకకు సినిమాలు చూచే అలవాటు ప్రజలలోనూ లేదు. అది ఏమాత్రం లాభాలు గడించిపెట్టే వ్యాపారం కాదని పెట్టుబడిదారుల అభిప్రాయం. అందుకే డబ్బుగలవా రెవరూ ఈ పరిశ్రమజోలికి వచ్చేవారు కాదు. కళారాధన చేస్తున్నవారు, నాటకరంగంలో అనుభవం గలవారు, ఇదీ ఒకరకమైన నాటకమే అన్నదృష్టితో, భయం భయంగానే సినిమాలలో చేరేవారు. ఆర్థికస్తోమతు లేకుండా ఆశయాలతో, సంకల్పంతో సినిమాలు నిర్మించడమంటే ఎంత కష్టమో అందరికీ తెలుసు.

పైగా ఆరోజుల్లో నటీనటుల కొరత ఒకటి వుండేది. ఎవరూ ధైర్యంచేసి ముందుకువచ్చి వేషం వేసేవారు కాదు. ఎంతో భయం. అలాంటి శకంలోసినిమానిర్మాణానికి పూనుకొని, కష్టనష్టాలకోర్చి, సినిమాకూడా ఒక పరిశ్రమ, ఇందులో కళాకారుల ప్రతిభ వ్యక్తం కావడానికి అవకాశం వున్నది, పెట్టుబడిదారులు లాభాలు గడించడానికి అవకాశం వున్నది అని నిరూపించినవారు రెడ్డిగారు. అచంచలమైన విశ్వాసం, దీక్ష, పట్టుదల వారిలోని శిష్ట లక్షణాలు. అలాంటి లక్షణ లక్షితుడు కావడంవల్లనే రెడ్డిగారు మూడు దశాబ్దాల పరిశ్రమలో నిలదొక్కుకుని అపర భీష్ముడు అనిపించుకున్నాడు.

వీరంటే పరిశ్రమలోని పిన్నా, పెద్దా అందరూ గౌరవిస్తారు. జోహారు లర్పిస్తారు, నివాళులర్పిస్తారు. ఎందుకంటే పరిశ్రమకు ఒరవడిపెట్టి కళాకారులను సాకబట్టి, పురుగువవున్న మాణిక్యాలను బయటకు తీయగలిగారు.

చిత్తూరు వి. నాగయ్య, కన్నాంబ, కాంచనమాల,మొదలైన నటీనటులకు మొదట అవకాశం కల్పించింది రెడ్డిగారే. రెడ్డిగారంటే ఉత్తర భారతంలో తమవారే నంటారు. బొంబాయిలోనే ఆయన తన ప్రతిభా వ్యుత్పత్తులను ప్రకటించుకున్నారు. మరి,

శ్రీ రెడ్డిగారు వాసడానికి కన్నడ ప్రాంతానికి చెందినవారైనా తెలుగువారే. బెంగుళూరు ప్రాంతములోని ఎలహంకా వీరిస్వగ్రామం మొదట నాటకాలంటే అభిమానం కలిగింది. ఆతర్వాత సినిమాలంటే మోజు కలిగింది. దానితో బొంబాయి చేరుకున్నారు. కొద్దిరోజులపాటు సహాయ దర్శకుడుగా పనిచేశారు. అనతికాలంలోనే దర్శకులైనారు. ఎంతో దీక్ష, పట్టుదల, శ్రమకోర్చగల శక్తి వీరి భూషణాలు గనకనే, బొంబాయిలో రాణించి దర్శకులు కాగలిగారు. 1930 ప్రాంతంలో శ్రీ హెచ్. ఎం. రెడ్డిగారంటే తెలియనివారులేరు. తెలుగు తమిళ భాషల చిత్రాలకు దర్శకత్వభారం నిర్వహించడమే కాక మొదటి హిందీ చిత్రం "ఆలం ఆరా" కు సహాయదర్శకుడుగా పనిచేశారు. ఆతర్వాత కొల్హాపూరులో కొంతకాలం మకాంవేశారు. తర్వాత మద్రాసు చేరుకున్నారు. వరుసగా గృహలక్ష్మి, తెనాలిరామ, సత్యమేజయం వంటి ఉత్తమ చిత్రాలు నిర్మించారు. 'సత్యమేజయం' ఈనాటికీ మరిచిపోము. ఈచిత్రంతోనే ప్రసాద్‌వంటి ఉత్తమ దర్శకుని తెలుగు సినిమా రంగానికి పరిచయం చేశార రెడ్డిగారు. 1949 లో 'నిర్దోషి' తీశారు. ఆతర్వాత పది సంవత్సరాలుగా రోహిణి సంస్థ పనిచేయలేదు. మళ్లీ 1959 లో గజదొంగ ప్రారంభించారు. ఇదే మూడు భాషల్లో నిర్మిస్తున్నారు. ఇంకా నిర్మాణం పూర్తికాలేదు.

శ్రీ రెడ్డిగారి మరణవార్త విని పరిశ్రమలోని చిన్నా పెద్దా విచారించారు. వీరు వేసిన బాటల్లో పయనించి,మహోన్నత శిఖరాన్నిఅందుకున్నవారు సర్వదా వారికి ఋణపడే వుంటారు. వీరి ఆత్మకు శాంతి కలుగుగాక!

శాంతినివాసం

విజయవాడ, జనవరి 16:—

"మెజారిటీ ప్రజలను రంజింప చెయ్యటమే మాలక్ష్యం. డెమొక్రసీ లక్ష్యం కూడా యిదేగా" అని యీమధ్య ఒక ప్రముఖ చలనచిత్రనిర్మాత అన్నారు. ప్రజ బాహుళ్యాన్నిరంజింప చెయ్యటమే చిత్రాల లక్ష్యమైతే శ్రీ ప్రొడక్షన్సువారి 'శాంతినివాసం' ప్రథమ శ్రేణి చిత్రాల కోవకు చెందుతుంది.

వినోదం కోసం, దేవిక నటన కోసం ప్రతి ఒక్కరూ చూడతగిన చిత్రం. ఆర్థికంగా విజయవంతం కాగల చిత్రం. ఆంధ్రప్రదేశ్ అంటా 14 వ తేదిన సంక్రాంతి కానుకగా యీ చిత్రం విడుదలయింది. రాజశ్రీ డిస్ట్రిబ్యూటర్లకు నూతన సంవత్సర శుభ సూచకం 'శాంతినివాసం'.

ఒక దేవిక నటనను మినహా చిత్రంలో మిగతా ఏ అంశాన్ని గురించీ ప్రత్యేకంగా చెప్పుకోనవసరంలేదు. ఎంతో నిరాడంబరంగా, నిండుగా, ఆప్యాయంగా, వదినగా ఆమె గొప్పగా నటించింది. వదిన అనే మూడు అక్షరాలలోని పవిత్రతకూ, నిండుతనానికీ, ఆప్యాయతకు ఆమె నటన ఒక గొప్ప వ్యాఖ్యానం. పకపకా నవ్వేస్తూ అల్లరి చేసే పండితులు కూడా ఆమె తెరమీదికి రాగానే, మౌనంగా, వినమ్రంగా వుండిపోయారు. అసంకల్పితంగా అందరికీ ఆమె మీద ఒకవిధమైన గౌరవం, భక్తి కలుగుతుంది కనీసం అకాపేప్పైనా, వదినపాత్రను యింత సహజంగా తెలుగులో యింతవరకూ ఎవరూ నటించలేదనటం సాహసంకాదు.

"సినిమాలలో వాస్తవికతకు తావులేదు. కృత్రిమంగా వున్నాసరే, అతిగా కన్నీళ్లు కారిస్తేగాని, ప్రేక్షకుల సానుభూతి లభించదు మాకు" అని ప్రఖ్యాత నటి ఒకరు యీ మధ్య అన్నారు. కాని ఆమాట అబద్ధమని దేవిక ఋజువు చేస్తుంది. రచన, దర్శకత్వం, ఆమె నటనా ప్రమాణాన్ని అందుకో గలిగివుంటే యింకా ఎంత గొప్పగా నటించేదో! పతియే ప్రత్యక్ష దైవము వగైరా నీతులు ఆమెచేత పలికించకుండా వుంటే కనీసం అన్నిసార్లు, ఆమె యింకా ఎంతో స్థిరంగా ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచిపోయేది. ప్రేమగీతమేకాక, ఒకపద్యంకూడా ఆమె చేత చదివించటం అన్యాయం అనిపించింది. ఆమె సహజత్వం,నిరాడంబరత ముందు—మిగతా ప్రముఖనటులు తేలిపోయారు. వదినగా ఆమె నటించిదనడం కంటే జీవించిందనటం న్యాయం.

మిగిలిన నటీనటుల నటనలు విశేషంగా ఏమీలేవు. అందుకు పూర్తిగా వారూ బాధ్యులు కారు. పాత్రోచితంగా శాయశక్తులా నటించారు.

ఆడపెత్తనం వల్ల వచ్చే అరిష్టాన్నీ అత్తా ఒకింటి కోడలే అనే సత్యాన్నీ, బోధించే ఒక సంసారం కథయిది. ఇల్లరికం, కోడరికం, తోడికోడళ్ళ అన్యోన్యత, మొదలయిన వాటికి యీకథలో జాగావుంది. దృశ్యాలూ, సంభాషణలూ, పాటలూ, వాటి వరసలు, అన్నీ మనకు సుపరిచితములే.

దర్శకత్వం ప్రజాస్వామిక లక్ష్యానికి అనుగుణంగావుంది. ప్రేక్షకులను ఇబ్బందిపెట్టకుండా చిత్రం అంతా అనుకున్న విధంగా పొల్లుపోకుండా సాగిపోతుంది సాఫీగా. ఒకచోట దేవిక మెట్లమీద వుంటుంటే, అమెక్రింద పడిపోతుందనీ గాయం తగులుతుందనీ, మళ్లీ స్థిరంకూడా తప్పే ప్రమాదం వుందనీ మనకు ముందే తెలుస్తుంది. నటించింది దేవిక కాబట్టి ముందే మనకు సానుభూతి కలుగుతుంది. నాయికా నాయకులకు ప్రేమాంకురం జరగటం, క్రమక్రమంగా అభివృద్ధి కావటం వగైరా మామూలు విషయాలకోసం, అనవసరంగా కాలవ్యయం, ముడిఫిలిం వ్యయం చెయ్యకుండా, దర్శకుడు వారికి ప్రథమ వీక్షణంలోనే ప్రేమ అంకురించి అభివృద్ధిఅయ్యే ఏర్పాటు చెయ్యటం ప్రేక్షకులకు చాలా విశ్రాంతి నిచ్చింది. దృశ్యాల చిత్రీకరణలో చాలా సౌలభ్యం చెయ్యలిగినవనటం కనుపిస్తుంది.

ప్రధాన పాత్రధారులు నాగేశ్వరరావు, రాజసులోచన, దేవిక, కృష్ణకుమారి, రేలంగి, కాంతారావు, నాగయ్య,సూర్యకాంతం,హేమలత, రమణారెడ్డి, బాలసరస్వతి, కె. వి. యస్. శర్మ. దర్శకుడు సి. యస్. రావు. రచన జూనియర్ సముద్రాల, సంగీతం ఘంటసాల, ఛాయాగ్రహణం కమల్‌ఘోష్.

— సారథి.

ముస్లింలకు తగినంత ప్రాతినిధ్యం అవసరం

ఆంధ్ర ముస్లిం రాజకీయకార్యకర్తల సూచన

గుంటూరు జనవరి 12:—

గుంటూర్ అంజుమన్ బిల్డింగు లైబ్రరీ హాలులో జనాబ్ యస్. మూసా సాహెబ్‌గారి అధ్యక్షతను ఆంధ్ర ప్రదేశ్ ముస్లిం రాజకీయ కార్యకర్తల అడ్‌హక్ కమిటీ సమావేశం జరిగింది. ఈక్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హరిజన అభ్యర్థి శ్రీ దామోదరం సంజీవయ్యను యేకగ్రీవంగా యెన్నుకొని తమ విశాల దృక్పథాన్ని ప్రదర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను అసెంబ్లీ సభ్యులను అభినందించారు. అధికారంలోవున్న పెద్దలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం ప్రజల సాంఘిక హక్కులరక్షణలో నైతేనేమి, ఉద్యోగ నియామకాలలో నైతేనేమి, శాసనసభ పార్లమెంటులలో నైతేనేమి తగినంత ప్రాతినిధ్య మివ్వక పోవుటపట్ల తమ అసమ్మతిని తెలిపారు. మహమ్మదీయ సోదరులు వంత ప్రాధాన్యంకల పార్టీలతో ఎలాంటి పొత్తు పెట్టుకోనరాదని వుద్బోధించారు.

మైనారిటీ వర్గాల హక్కుల రక్షణకు శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల సూచించిన సౌకర్యాలు, పథకాలు వెంటనే అన్ని రాష్ట్రప్రభుత్వాలు అమలులో పెట్టవలసిందిగా కోరారు.

1960 మార్చినెలలో ఆంధ్రా ముస్లిం రాజకీయ కార్యకర్తల కాంగ్రెస్ కాన్ఫరెన్సు జరిపించుటకు, ముస్లిం పర్కర్లను విశేషంగా ఆకర్షించే కార్యక్రమం రూపొందించుటకు, మహాసభలకు ఆహ్వాన సంఘ అధ్యక్షులుగా శ్రీ మహమ్మద్ మొహిద్దీన్ (జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి) యెన్నుకొంటూ తీర్మానించారు.

మార్చి మహాసభల యెజండా నిర్ణయించుటకు అందుకు వలయు సమస్త వ్యవహారాలు చూచుటకు ఈ క్రిందివారితో ఒక కమిటీనీ యేకగ్రీవంగా యెన్నుకున్నారు.

ఆహ్వానసంఘం: అధ్యక్షుడు: ఎమ్. మొహిద్దీన్ సాహెబ్ (జి. కాం. కార్యదర్శి), సభ్యులు: ఎమ్. ఏ. సలాంసాహెబ్, ఎమ్. మూసా సాహెబ్, అండన్ మహబూబ్‌ఖాన్ సాహెబ్, టైలర్ మహబూబ్‌ఖాన్ సాహెబ్, అమెరికన్ మస్తాన్ సాహెబ్, ఆదంషఫీ సాహెబ్, సుభాన్ సాహెబ్, ఖాసిమస్తాన్ సాహెబ్, గౌస్ సాహెబ్ గార్లు.

నవ్యసాహితీసమితి హర్షం

హైదరాబాద్, జనవరి 14:—

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ డి. సంజీవయ్యను ఏకగ్రీవంగాఎన్నుకున్నందుకు నవ్యసాహితీ సమితి కార్యవర్గం అధ్యక్షుడు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. శ్రీ డి. సంజీవయ్య కళాకోవిదుడు, రచయిత, వారికి కళలన్నా, సాహిత్యమన్నా అభిమానమెండు. కళాకోవిదుడు ముఖ్యమంత్రిగా ఎన్నిక అయినందుకు సాహిత్యానికి ఎక్కువ ఉపకారం జరుగుతుందని సారస్వతాభిజ్ఞులు భావిస్తున్నారు. వీరు ముఖ్యమంత్రిగా ఎన్నిక అయినందుకు ప్రత్యేకించి సమితికి గర్వకారణమయింది. అమిత సంతోషాన్ని కలిగించింది.

అఖిలభారత తెలుగు రచయితల సమావేశానికి వీరు అధ్యక్షులవడం తెలుగుభాషాసాహిత్యాల గౌరవం పెరిగింది. వీరి ఆధ్వర్యంలో కళాసాహిత్యరంగాలు పూర్తిగా వికసిస్తాయని నవ్యసాహితీ సమితి ఆశిస్తూంది.

పట్టణాల అభివృద్ధికి ప్రణాళిక అవసరం

రాష్ట్ర ముఖ్యమంత్రులకు ప్రధాని నెహ్రూ లేఖ

మద్రాస్, జనవరి 16:—

పట్టణాల నిర్మాణం అభివృద్ధి విషయంలో యోచనాబద్ధమైన ఒక పథకాన్ని రూపొందించుకొని, అవి ఇష్టారాజ్యంగా పెరగకుండా ఒక క్రమబద్ధమైన రాతిలో పెరిగేటట్టు వెంటనే తగిన చర్యలు గైకొనటం చాలా అవసరమని ప్రధాని నెహ్రూ ఇటీవల రాష్ట్రాల ముఖ్యమంత్రులందరికీ ఒక లేఖలో తెలియజేశారు.

రానున్న పది పదిహేను సంవత్సరాలలో పట్టణాలు ఏ విధంగా వుండాలి అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ పథకం తయారుచేయబడాలని శ్రీ నెహ్రూ సూచించారు.

శ్రీ నెహ్రూ ఆ లేఖలో యిలా అన్నారు. "మన పట్టణాలలో జనాభా రోజురోజుకూ పెరిగిపోతున్నది. పట్టణాలుకూడా అలాగే ఒక క్రమంగానీ, పద్ధతిగానీ లేకుండా యిష్టంవచ్చినట్లు అస్తవ్యస్తంగావిస్తరించుకుంటున్నాయి. దీనిమూలంగా ఇప్పటికే ఉన్న సమస్యలకు తోడు కొత్త సమస్యలు అనేకం ఉద్భవిస్తున్నాయి.

మురికిపేటల బాధ పోలేదని ఒకవైపు అనుకుంటుంటే కొత్తవి అనేకం వెలుస్తున్నవి. ముందు దీన్ని నిరోధించాలి. అలా నిరోధించి రాబోయే పదిహేను సంవత్సరాలలో పట్టణాలు ఏవిధంగా ఉండాలి అన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని యోచనాబద్ధమైన ఒక పథకాన్ని రూపొందించుకోవాలి. అటువంటి పథకం కనుక సిద్ధంగావున్న పక్షంలో వెంటనే దాన్ని అమలు పరచాలి. ఆలస్యం ప్రమాదకరం."

శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో పట్టణాలలో భూమి స్థలాలపై జరిగే వ్యాపారం, స్పెక్యులేషన్ విషయాన్ని ప్రస్తావించి దాన్ని నిరోధించడానికి వీలుగా ప్రభుత్వమే ముందర ఖాళీస్థలాలు కొనుక్కొని ఉంచుకోవాలని సూచించారు. పట్టణ నిర్మాణానికి (ప్లానింగు) ఇది ముందుముందు చాలా తోడ్పడుతుందని కూడా ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ ఆలేఖలో యింకా యిలా అన్నారు.

"అయితే యిది ఒక్కటే సరిపోదు. సమన్వయ నిపుణుల సహాయంతో ఎదుర్కోవాలి. ప్లానింగు నిరంతరంసాగాలి అంటే ఒకసారి 'ప్లాన్' వేసుకున్న తరువాత ఆ కార్యక్రమం అంతటితో పూర్తి అయిందని అనుకోవడానికి వీలులేదు. దీన్ని ఆచరణలో పెట్టడం కూడా ప్లానింగులో ఒకభాగమే. పెరుగుతున్న శ్రద్ధ విషయంలో ప్లానింగు అన్నది నిరంతరంగా సాగాలి"

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ ఢిల్లీలో ప్లానింగుసమన్వయవిషయాన్నిప్రస్తావించి, అదిచాలా పెద్ద యెత్తున తలపెట్టబడిందని, 'ఫోర్డు' సంస్థవారు పంపించినవున్నతాధికారులైన నిపుణుల సహాయం ఒకప్లానింగుకమిటీ అక్కడ చాలాఏళ్ళనుండి పనిచేస్తున్నదనీ అన్నారు.

ప్రణాళికాకార్యక్రమాల సత్వర నిర్వహణ

యుద్ధకాలంలోవలె మహా వేగంతో జరగాలని నెహ్రూ హెచ్చరిక

సదాశివనగర్, జనవరి 16:—

ప్రణాళిక కార్యక్రమాన్ని శీఘ్రగతిని ఆచరణలో పెట్టటానికిగాను ప్రజలు – ప్రభుత్వోద్యోగులు తమ మనస్సులలో యుద్ధకాల తత్తావసరాన్ని గుర్తుకుతెచ్చే భావాన్ని పుంజీభవింప జేసుకోవాలని ప్రధాని నెహ్రూ నేడుద్బోధించారు.

కాంగ్రెసు మహాసభలో ప్లానింగు తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకుంటున్న సందర్భంలో శ్రీ నెహ్రూ పైవిధంగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

"మనం యిప్పుడు యుద్ధంలోలేము. అటువంటిపరిస్థితి సంభవించదని నా ఆశ. అయితే యుద్ధకాలంలోఎదురయ్యే తక్షణావసరంలాంటిది ఒకటి ఏర్పడిందనే భావాన్ని మనస్సులలో ప్రవేశపెట్టుకుని ఇటు పరిపాలకంగా త్వరితగతిని నిర్ణయాలు గైకొని వాటిని శీఘ్రగతిని అమలుపర్చడానికి పూనుకోవాలి. ప్రజలలో ప్రతివ్యక్తీ ఈ అవసరాన్ని గుర్తించాలి. ఈ తీర్మానంలో ఉద్దేశించబడిన లక్ష్యం అదే! దాన్నిగూర్చి మనం మాట్లాడుతున్నాం.చర్చలుజరుపుతున్నాం.తీర్మానాన్ని మీరు వెలగాఆమోదిస్తారు.ఆ విషయంలో సందేహం లేదు.అయితే మీరు గుర్తించవలసిన ముఖ్యవిషయం ఏమిటంటే తీర్మాన లక్ష్యాన్ని అందులో ప్రస్ఫుటంగా కానవస్తున్న భావావేశాన్ని మనస్సుకు పట్టించుకుని దాన్ని మీకూడా తీసుకు వెళ్ళాలి. దేశంఅంతటా ప్రతివ్యక్తిలో దాన్ని వ్యాపింపచేయాలి. పరిపాలక యంత్రాంగాన్ని నడుపుతున్న ఉద్యోగులుకూడా ఈ భావాన్ని మనస్సుకు పట్టించుకోవాలి."

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

"ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి సంబంధించిన అన్నివిషయాలలో పాలకయంత్రాంగం చాలా చురుకుగా ఎక్కువ వేగంగా పనిచేయాలి. యుద్ధకాలంలోమాదిరి తక్షణావసర పరిస్థితులు ఏర్పడ్డాయనే భావంతో ఉద్ధృతంగా పనిచెయ్యాలి. లేకపోతే దేశం అధోగతికిదిగజారిపోతుంది. యుద్ధకాలంలో సేనాధిపతి త్వరితగతని నిర్ణయాలు చేయాలి. వాటిని ఆచరణలో పెట్టడానికి అవసరమయిన సకలజనాను అంతా అత్యవసరంగా ... వుండాలి. ఒకనిర్ణయంకోసం ఆరునెలల కాలయాపన చేయడానికి వీలుపడదు. అలాచేస్తే యుద్ధం ఈలోగా పూర్తయిపోయి మీరు ఓడిపోవడం తథ్యం. కాబట్టి యుద్ధకాలంలో తప్పైనాసరే, ఒప్పైనాసరే త్వరితగతిని నిర్ణయాలుగైకొనాలి.

పారిశ్రామిక వ్యవసాయక ఉత్పత్తిని పెంచవలసిన తక్షణావసరాన్ని ప్రజలదృష్టికి తేవడానికి ఈ తీర్మానం ఉద్దేశించబడింది. ఒకదేశంయొక్క బలం ఈనాడు దాని ఆర్థికపరిస్థితిపై ఆధారపడి వుంటుందనే విషయం ప్రతివ్యక్తీ గమనించాలి కాబట్టి సరిహద్దు ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి గాని, భారతప్రజల జీవనప్రమాణాన్ని పెంచడానికిగాని దాన్ని (ఆర్థికపరిస్థితిని) మరింత శక్తిసంపన్నం చేసుకోవాలి."

వ్యవసాయాభివృద్ధి విషయంలో ప్రతి కాంగ్రెస్ వాదీ చేయగలిగినంతవరకు కృషిచేయాలని శ్రీ నెహ్రూ అన్నారు. ఈ విషయంలో ప్రత్యేకించి, గ్రామీణప్రాంతాలలోని కాంగ్రెస్‌వాదులు గట్టిగా కృషిచేయాలని ఆయన అన్నారు.

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు:

ఆదర్శాలను వల్లించటంకాక, ఒకపని చేసిమాపెట్టవలసినపరిస్థితులలో ఇప్పుడు మనం ఉన్నాం. భారతదేశం ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలు దానిఅభివృద్ధికి సంబంధించినవి. శీఘ్రగతిని అభివృద్ధి వేగంగా మనం అభివృద్ధిచెందేకొద్దీ మన సమస్యలుకూడా క్లిష్టతరమైతాయి. అయితే తాత్కాలికమైనవి మాత్రమే. అభివృద్ధికరమైన ఒక ఆర్థిక స్థాయికి చేరుకున్న తరువాత వాటిని పరిష్కరించుకోవటం చాలా సులభం. భారతదేశం ఈనాడుసదిమధ్యంలో ఉన్నది. చాలా తీవ్రమైన ప్రవాహవేగాన్ని ఎదుర్కోవాలి. ఈతగాడు నదీమధ్యలో ఆగి విశ్రాంతి ఎలా తీసుకోలేడో భారతదేశంకూడా అంతే! విశ్రాంతికిగాని, సమయంలో కాస్త ఆగడానికిగాని ప్రస్తుతానికి అవకాశం లేదు. ప్రవాహవేగాన్ని ఎదుర్కొని అవలి ఒడ్డు చేరాలి. దీనికి ఎంతో శ్రమ అవసరం.

మొత్తంమీద ఈ తీర్మానం దేశాభివృద్ధికి సంబంధించి జరుగవలసివున్న కార్యక్రమాలపై ఇటు ప్రజలు ప్రత్యేకించికాంగ్రెస్‌వాదులు ఆటు ప్రభుత్వోద్యోగుల దృష్టిని కేంద్రీకరింపచేయడానికి ఉద్దేశించబడినది. అదృష్టాన్ని ఇది ఎంతో ప్రాముఖ్యం కలిగిన తీర్మానం.

"కార్యరంగంలో ఎదుర్కొనవలసిన సమయం ఆసన్నమైంది. ప్రజలు, ప్రభుత్వోద్యోగులు మానసిక ధోరణులలో మార్పు తీసుకురావాలి."

దీనికిముందు శ్రీ నెహ్రూ కాంగ్రెస్ తలపెట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుపర్చడానికి గాను కాంగ్రెస్‌పార్టీలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావలసిన ఒక సభ్యుడు చేసిన సూచనలను ప్రస్తావించి అది చాలా ముఖ్యమైన విషయమనీ, అయితే దాన్ని పరిశీలించాలని అన్నారు. ఈ విషయానికిగాను ఎ. ఐ. సి. సి. ఒక ప్రత్యేక సమావేశం జరిపి సమస్యను చర్చించాలని కూడా ఆయన అన్నారు.

పరిపాలనా వికేంద్రీకరణ విజయవంతం చేయాలి

నల్గొండలో సమితుల అధ్యక్షుల సమావేశంలో శ్రీ జి. యస్. రెడ్డి ప్రసంగం

హైదరాబాద్, జనవరి 16:—

నల్గొండజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి గ్రామపంచాయితీలను ధృఢతరం చేసేందుకు ప్రజాస్వామిక వికేంద్రీకరణపథకం విజయానికి తోడ్పడేందుకు ప్రత్యేకకృషి జరుగాలని చెప్పారు.

బ్లాక్ డెవలప్ అధికారి,జిల్లా అధికారి పంచాయితీ సమితుల అధ్యకుల సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంలో శ్రీ రెడ్డి పైవిధం అన్నారు. గత మంగళవారం నల్గొండలో ఈ సమావేశం జరిగింది. ప్రణాళికా కార్యక్రమాన్ని అమలులో పెట్టేవిషయమై చర్చించేందుకే యీ సమావేశం ఏర్పాటయిందని ఆయన చెప్పారు.

పంచాయితీసమితుల గ్రామీణ కళాకారులకు శిక్షణ యిచ్చేందుకు ఒక ప్రాంతీయ గ్రామీణ కళాకారుల శిక్షణకేంద్రాన్ని స్థాపించారని, పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ దయారాం ప్రసాద్ తెలిపారు. ఈ సంవత్సరానికి 143 మంచినీటిబావులు నిర్మించాలని అంచనావేశారని అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వెంకట్రావు తెలిపారు.

పంచాయితీసమితుల వివిధశాఖల నిర్వహణను గురించి సభ్యులకు శిక్షణ యివ్వాలని సూర్యాపేట పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. రాజేశ్వరరావు అన్నారు.

ప్రజలు పన్నులను సంతోషంగా, హృదయపూర్వకంగా యివ్వగల వాతావరణాన్ని సృష్టించాలనీ, వారివద్ద వసూలుచేసిన పన్నులను వారి గ్రామాలకే వినియోగించాలనీ, జిల్లా పంచాయితీ అధికారి శ్రీ వెంకయ్య అన్నారు.

వయోజన విద్యా రచనలు

కేంద్ర ప్రభుత్వ బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 15:—

వయోజనులకు అర్థమయ్యే భాషలో వ్రాసిన పుస్తకాలకు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఏడవసారి పోటీ ఏర్పాటు చేసింది. ఈపోటీకి ఏ భారతీయ భాషలో వ్రాసిన పుస్తకాలైనా పంపవచ్చు. ఉత్తమ గ్రంథాలకు ప్రభుత్వం బహుమతులిస్తుందని యిటీవలఒక అధికార ప్రకటన వెలువడింది.

ఈపోటీకి వ్రాతప్రతులుగానీ, అచ్చువున్న కాలుగాని పంపవచ్చు. ఆర్థిక,సాంఘిక సాంస్కృతిక సంబంధమై, వయోజనులకు ఉపయోగించేవిగా ఈపోటీకి పంపే పుస్తకాలు వుండాలి. డెమ్మీ సైజులో 48 పేజీలకు మించకుండా వుండాలి. వ్రాత ప్రతులలోగాని, అచ్చు పుస్తకాలలో గాని, పోటీకి పంపేవి నాలుగు ప్రతులు ఏప్రియల్ 30లోగా విద్యామంత్రిత్వ శాఖ కార్యాలయానికి అందవలసివుంది.

భట్లపెనుమర్రులో త్యాగరాజ ఉత్సవాలు

తణుకు తాలూకా భట్ల మగటూరు గ్రామములో శ్రీ త్యాగరాజ సంగీత సాహిత్య సమ్మేళనం 27 మొదలు 31 వరకు జరుగుతాయని కార్యదర్శి శ్రీ వి. రమణంరాజు (కళాక్షేత్రం) ఆకివీడు తెలుపుతున్నారు. (మ. వి.)

జనవరి 15, 16 తేదీలలో ఉదయం పంజాబు ఢిల్లీ రైలుమార్గం మంచుతో కప్పబడిపోయినట్లు నార్తరన్‌రైల్వే అధికారులు తెలియచేశారు, నార్తరన్‌రైల్వే ప్రయాణాలు దెబ్బతిన్నాయి. రాత్రివేళ, ఉదయం సరిగా అగుపించని కారణంగా కొన్నికొన్నిచోట్ల రైళ్ళప్రయాణాన్ని తగ్గించవలసివచ్చింది.

ఆయుర్వేద యూనాని వైద్య విధానాలు

గుర్తించాలని విద్యార్థి నాయకుని పత్రికా ప్రకటన

హైదరాబాద్, జనవరి 14—

దేశీయ వైద్యవిధానానికిచెందిన ఆయుర్వేద, యూనానీ వైద్యాలకు సంబంధించిన అవసరాలను వెంటనే సమ్మతించాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు, హైదరాబాద్ విద్యార్థి సంఘసమావేశకర్తఅయిన శ్రీకె.కృష్ణారెడ్డి నేడు ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రెండువైద్యాలకు ప్రజాదరణ విస్తృతమౌతున్నందున వాటి రెంటినీ విడదీసి,స్వోమతు నవు కూర్చితే అవి స్వతంత్రంగా అభివృద్ధి చెందగలవని కూడా ఆయన పేర్కొన్నారు.

యూనానీవైద్యశాల విద్యార్థిబృందం అధ్యక్షుడు జనవరి 12నుంచి చేస్తున్న నిరాహారదీక్షను ప్రస్తావిస్తూ, ఆధునిక వసతులు, ఆస్పత్రి వసతులు, ఎం. బి. బి. ఎస్. తో సమానంగా యూనానీ వైద్యవిద్య పరిగణన,ప్రయోగాత్మక శిక్షణను పెంపొందించడం—మొదలయిన వసతులనుకూడా ఆయన సూచించారు. అఖిలభారత యూనానిటిబ్బి మహాసభకూడా యీ విషయాలపై యిదివరకు సూచించింది.

ఆయుర్వేద విద్యార్థుల అవసరాలు కూడా యిలాగే వున్నాయనీ,యూనానీకళాశాలలో విస్తృతం చేసేపక్షంలో ఆయుర్వేద విభాగానికి దెబ్బ తీస్తుందేమోననే భయాన్నికూడా ఆయన ప్రకటనలో తెలియజేశారు. (రెండు కళాశాలలూ ఒకే ఆవరణలో ఉండటంవల్ల) ఈ రెండింటి నిపూర్తిగా విడదీసి, వాటి కోరికలను ఆలోచించవలసిందిగా ఆయుర్వేద విద్యార్థులు కోరుతున్నారు.

శ్రీ అల్లూరి నియామకానికి పలువురి హర్షం

పాలకొల్లు, జనవరి 15—

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రిగా పదవీస్వీకారం చేసిన సందర్భంలో పూలపల్లి గ్రామంలో గొప్ప అభినందన సభ జరిగింది. సభకు సుమారు 500 మంది కార్యకర్తలు నర్సాపురంతాలూకా పలుప్రాంతాల నుండి విచ్చేశారు. సభకు ఆంధ్ర రాష్ట్ర సాంస్కృతి సంవర్ధకసమితి సహాయకార్యదర్శి శ్రీ అడబాల వీరాస్వామిరాజా అధ్యక్షత వహించారు.

పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ కూలి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డేనియల్‌స్మిత్ సభను ప్రారంభించారు.

శ్రీయుతులు. దాసరి పెరుమాళ్ళు, యంగనిరాజు, పోకల నరసింహారావు, చీకట్ల వరసింహమూర్తి, వఁదుల బుచ్చిరామయ్య, కె. గంగయ్య గార్లు శ్రీ అల్లూరి భక్తతను, త్యాగనిరతిని, ప్రశంసించారు.

శ్రీ అల్లూరి తమ విప్లవార్థ హరిజనసేవను ప్రదర్శించింది. ఆదర్శంగా ఒక హరిజనుని ముఖ్యమంత్రిగా చేయుటకు పట్టిన కృషికి తాకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ఒక సభ్యునిగా చేరినందులకు అభినందిస్తూ శ్రీ చీకట్ల వరసింహమూర్తి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని హర్షధ్వానాల మధ్య సభికులు ఏక గ్రీవంగా ఆమోదించారు.

సభికులందరకూ, శ్రీ. పి. ఓ. రాజా అల్పాహార విందు ఇచ్చారు.

శ్రీ డి. సుబ్బారావు అభివందనలతో సభ ముగిసింది.

దౌర్జన్య చర్యలు తగవు

శ్రీ వాసవాడ విమర్శ

అహమ్మదాబాద్, జనవరి 16:—

జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వార్షిక మహాసభలు ఫిబ్రవరి 20 న హైదరాబాదులో జరుపుటకు తొగడ ఏర్పాటుచేసిన కార్యక్రమం వాయిదా వేయబడింది. జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హైదరాబాదు సంస్థ సకాలంలో ఏర్పాట్లు చేయని కారణంగా యిలా వాయిదా వేయవలసి వచ్చిందని జనరల్ సెక్రెటరి శ్రీ యస్. ఆర్. వాసవాడ తెలియజేశారు.

ఫిబ్రవరి 15 న ఢిల్లీలో వర్కింగు కమిటీ సమావేశం ఏర్పాటు చేయవలసిందని, హైదరాబాదు వ్యవహారాలు పరిశీలించి, తర్వాత సమావేశాలు ఎప్పుడు నిర్వహించేది నిర్ణయించవలసి వుప్పదనీ, ఐ. ఎన్. టి. యు. సి. సెక్రెటేరియట్‌కు సూచించామన్నారు. సిర్పూర్ వ్యవహారం మూలంగా వాయిదావేయుట తప్పలేదన్నారు.

పనివారి కోరిక న్యాయమైనదైనప్పటికీ దౌర్జన్య చర్యను జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆమోదించలేదని ఆయన అన్నారు. ఇలాంటి చర్య జాతీయయూనియన్ కాంగ్రెస్ సిద్ధాంతానికే చెరుపు, పైగా క్రమశిక్షణారాహిత్య చర్యకు ఇదొక నిదర్శనం. అన్నాడు శ్రీ వాసవాడ.

విజయవాడలో సినిమాలు

దుర్గాకళామందిరం :	శ్రీవెంకటేశ్వరమహాత్మ్యం
లక్ష్మీటాకీస్	రేణుకాదేవి మహాత్మ్యం
రాజకుమారి	
అలంకార్ :	వచ్చిన కోడలు
వినోదా :	భక్త అంబరీష
శ్రీరామ	శాంతినివాసం
మారుతీ	
జైహింద్ :	మనోహర
శ్రీనివాస :	మధారి
శేష్‌మహల్ :	బ్యాంకు మేనేజర్
శ్రీతాషవ్ :	మిస్టిరియస్
సరస్వతి :	చార్ దిల్ చార్ రాహే
ఈశ్వర్ :	స్త్రీ శపథం
విజయా :	సువర్ణసుందరి

నవయుగ మనః ప్రవృత్తి

కాంగ్రెసువాదులకు నెహ్రూ హితవు

సదాశివనగర్, జనవరి 16:—

శ్రీ నెహ్రూ ఈ రోజున విజయ నిర్ణయ సభలో జరిపాద్యాంత తీర్మానంపై ప్రసంగిస్తూ, ఒక్కొక్క ప్రాంతం ఒక్కొక్క మత్స్యయుగాన్ని అనుసరిస్తూ ఏదో మిగిలి వుంటాయని, సత్యాలు నవీన యుగపు మనః ప్రవృత్తి నలవరచుకోవాలని హెచ్చరించారు.

కొన్ని మూఢాచారాలు వదలకుండా కాపాడుకుంటూ భారతదేశం ప్రతి యుగం, లోంచి క్రొత్త యుగంలోకి రాక తలపెట్టిన అవసరం వున్నదనీ, రక్షణకొరకు ఉపయోగించే ఆయుధాలేకాక, మనస్సులు కూడ క్రొత్త యుగానికి అనుగుణంగా వుండాలనీ అన్నారాయన.

ఉచితం : 1960 కాలెండరు ఉచితం :

ఈ క్రింది ప్రతి ఒక్క సీసాతోను

క్వీన్స్ గ్రైప్ వాటర్



లేక

క్వీన్స్ నల్ల పళ్ళపొడి

పెద్ద సైజు

దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు :

కే. కె. సేట్, 2, బందరువీధి, మద్రాసు-1.

కే. కె. సేట్ అండ్ కం; కె. 33, అవెన్యూరోడ్డు, బెంగుళూరు-2.

ఏ. వి. థామస్ & కం. (ఇండియా) లి.

2/21, ఫస్ట్ లైన్ బీచి, మద్రాసు 1.

దిగువ వాటికి దక్షిణ ఇండియాలో సోల్ ఏజంట్లు :

"అట్లాస్" కుట్టు మెషీన్లు, వెయ్ బ్రిడ్జీలు, ప్రింటింగు ప్రెస్‌లు, మెషిన్ పనిముట్లు, మోలు మగ్గాలు వగైరా.

"స్లీకా" ఫ్లెక్సిబుల్ ట్యూబులు, పోడిమికి, ప్రయోజనానికి ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ (జాయింట్లుగాని, కనెక్షనులుగాని అవసరంలేదు. కావలసినంత పొడవుగా రూల్ సెక్షనల్ ఏరియా తగ్గకుండ సులభంగా వంచవచ్చును). ఫ్లేం ప్రూఫ్, వాటర్ ప్రూఫ్ వగైరా.

"మిండార్క్" వెల్డింగు ట్రాన్స్‌ఫార్మర్స్, మల్టి—ఆపరేటర్ యూనిట్లు వగైరా.

విజయవాడ, విశాఖపట్టణంలో సబ్ ఏజంట్లు కావలెను.

Tropical

ట్రాపికల్ డీలక్సు మీ ఫ్యాన్

భారత ప్రభుత్వంతో రేటు కంట్రాక్టు మీద

ఏజంట్లు : ది ఓరియంటల్ మర్కంటైల్ కంపెనీ లిమిటెడ్,

కలకత్తా—బొంబాయి—ఢిల్లీ—కాన్పూరు—మద్రాసు. T-2

ఉక్కు తలుపులు, కిటికీలు



ఎమ్. ఎస్. అండ్ జి. ఐ.

వివరములకు వ్రాయగోరెదము.

జయలక్ష్మీ అండ్ కంపెనీ.

పోస్టుబాక్సు నెం. 1001, ప్యాలెస్ గుట్టహళ్లి, బెంగుళూరు—20.

ఫోన్ : 5535

ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయాలి.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీ పైన పంపబడును. మేము పంపిన బోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothi (AM13,) Jullundur City

గౌరి కాఫీ బిళ్లలు



అవి ఇవిగో,

శ్రేష్ఠమైన రకం కాఫీ తక్కువ ఖరీదు ప్రతిచోట దొరకును

నూర్జహాన్ టీ సప్లయింగ్ కంపెనీ, ట్యుటికోరిన్. S.I

VIVEKA RAJAN

లక్నో యూనివర్సిటీకి పోలీసు దళాల కాపలా

నిషేధాజ్ఞను ఉల్లంఘించిన 8 మంది విద్యార్థుల అరెస్టు

లక్నో, జనవరి 16:—

అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా నిరోధించటానికిగాను లక్నో యూనివర్సిటీ ఆవరణంలో నేడు సాయుధ పోలీసుదళాలు ఏర్పాటు చేయబడ్డాయి.

యూనివర్సిటీ ఆవరణంలో ఎవరూ ప్రవేశించరాదని 144 వ సెక్షన్ క్రింద నేటి సాయంత్రము నిషేధాజ్ఞలు కూడ జారీచేయబడ్డాయి. ఇది జరిగిన కొద్ది సేపట్లో 8 మంది విద్యార్థులు నిషేధాజ్ఞను ఉల్లంఘించటానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అరెస్టు చేశారు.

యూనివర్సిటీ విద్యార్థులకీ, అధికారులకీమధ్య ఒక వివాదాన్ని పురస్కరించుకొని ఈ సంఘటనలన్నీ సంభవించాయి. గత డిసెంబర్ 10 వ తేదీ నుంచి యూనివర్సిటీ మూసివేయబడి ఉన్నది.

విద్యార్థి యూనియన్ నాయకులు నిన్నటి దినం ప్రదర్శనలు జరిపి యూనివర్సిటీని బుధవారంలోగా తెరవాలనీ — లేకపోతే ప్రత్యక్ష చర్యలు ప్రారంభిస్తామనీ ప్రకటించారు.

విద్యార్థుల ఆరోపణలు

యూనివర్సిటీ పరిపాలనలో అవినీతి పెరిగిపోయిందనీ, ఈవిషయంపై న్యాయ విచారణ జరిపించాలనీ విద్యార్థులు పెద్ద యెత్తున ఉద్యమము లేవనెత్తడంతో ఈ వివాదం ప్రారంభమయింది. ఈ సందర్భంలో ఒక ఉపాధ్యాయుడిని 'సస్పెండ్' చేయాలని కూడా వారు కోరారు. ఇదిగాక రెండవటరమ్ పరీక్షలకు వెళ్లకూడదనికూడ వారు నిశ్చయించుకున్నారు.

యూనివర్సిటీ అధికారులు ఈ సందర్భంలో కొందరు విద్యార్థులపై సంజాయిషీ నోటీసులు జారీచేయటం వాటికి వారు జనవరి 11 వ తేదీన సమాధానాలు అందజేయటం కూడ జరిగింది.

క్రమశిక్షణ ఉల్లంఘించి వివిధ అక్రమ చర్యలలో పాల్గొన్న కొంతమంది విద్యార్థులను యూనివర్సిటీ నుంచి బహిష్కరించటానికి నిర్ణయం జరిగిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ శ్రీ కె. వి. ఎస్. అయ్యర్ నేడు ఒక ప్రకటనలో వెల్లడించారు.

వైస్ ఛాన్సలర్ ప్రకటన

యూనివర్సిటీలో క్రమశిక్షణ నిలబెట్టటానికి బైటనుంచి ఎందుకు సహాయాన్ని కోరవలసి వచ్చిందో వివరిస్తూ శ్రీ అయ్యర్ ఇలా అన్నారు:

"పత్రికలలో వెల్లడించ బడుతున్న ప్రకటనలు, బహిష్కరించబడిన విద్యార్థులు సాగిస్తున్న ప్రసంగాలు, సంజాయిషీ నోటీసులకు సమాధానాలు అందజేయటానికి వచ్చి కార్యాలయం ముందు కొందరు విద్యార్థులు సాగించిన అలజడి, యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ నాయకులు చేసిన తీర్మానం, జనవరి 15 వ తేదీన వివిధ సంఘాల ప్రతినిధులు సాగించిన రాయబారాలు, వీటన్నిటినీబట్టి యూనివర్సిటీని జనవరి 20 వ తేదీలోగా తెరవక పోవటంగాని, విద్యార్థులపై చర్య తీసుకోవటంగాని జరిగితే విద్యార్థులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దౌర్జన్యాలకు దిగటం ముమ్మాటికీ ఖాయం అని స్పష్టమైనది. ఈ ప్రత్యక్ష బెదిరింపులను విదుల్చేని, యూనివర్సిటీ ఆస్తులు, దానికి సంబంధించిన వ్యక్తులను కాపాడటానికి, అవాంఛనీయమైన సంఘటనలేవీ జరగకుండా మొదట్లోనే వాటిని నిరోధించటానికి ఈవిధంగా బైట సహాయాన్ని కోరటం జరిగినది. ఈ చర్య ఫలితంగా యూనివర్సిటీలో వాతావరణం కుదుటపడి తిరిగి దాన్ని త్వరలోనే తెరవటానికి అవకాశం ఏర్పడుతుందని నా దృఢవిశ్వాసం."

నేడు అరెస్టు కాబడిన విద్యార్థులలో యూనివర్సిటీ యూనియన్ నాయకుడైన శ్రీ ఎస్. జి. రాస్తగి, మాజీ అధ్యక్షుడు శ్రీ జి. గాంధీ మొదలైన వారు ఉన్నారు.

నిషేధాజ్ఞను ఉల్లంఘించటానికి ముందు యూనివర్సిటీ యూనియన్ నాయకులుఇతర విద్యార్థిసంఘాల నాయకులు ఒక సమావేశం జరిపి ప్రస్తుత పరిస్థితిపై సమీక్షిగా ఒక ముసాయిదా ప్రకటన తయారుచేశారు.

యూనివర్సిటీని త్వరగా తెరవాలనీ, పోలీస్ దళాలను ఉపసంహరించి, విద్యార్థులపై బహిష్కరణాజ్ఞలను రద్దుచేయాలని అందులో వారు 'డిమాండ్' చేశారు.

వైస్ ఛాన్సెలర్‌గాని, ప్రభుత్వం గాని తమ వైఖరిని మార్చుకోకుండా ఇదే మాదిరి వ్యవహరించిన పక్షంలో విద్యార్థులు తమ హక్కులు కాపాడుకోటానికి స్థిరనిశ్చయంతో, అహింసాయుతంగా, చట్టానికి కట్టుబడి పోరాటం సాగించాలని సోదర విద్యార్థు లందరికీ ఆ ప్రకటనలో వారు విజ్ఞప్తి చేశారు.

సింహళంలో ఘోర అగ్ని ప్రమాదం

వ్యవసాయశాఖగిడ్డంగులసర్వనాశనం

కొలంబో, జనవరి 16:—

కొలంబోకు పదిమైళ్ల దూరాన రత్మాలంలో గతరాత్రి సంభవించిన ఒక అగ్ని ప్రమాదంలో సింహళ ప్రభుత్వ వ్యవసాయశాఖ గిడ్డంగులన్నీ తగలబడి పోయినాయి. సింహళంలో జరిగిన అతి పెద్ద అగ్ని ప్రమాదాలలో ఇది ఒకటని దీనిని వర్ణిస్తున్నారు.

చాలా కోట్లకొద్దీ రూపాయల నష్టం జరిగి వుంటుందని అంచనా వేస్తున్నారు.

ఈ అగ్నిప్రమాదాన్ని అర్ధరాత్రి పసిగట్టారు. మంటలు యాభై అడుగుల ఎత్తున పైకిలేచి చుట్టూ దాదాపు ఒక మైలుమేర దేదీప్యమానమయింది.

ఖరీయంత్ర పరికరాలకు, టైర్లకు, అమ్మపు జాడీలకు నిప్పు అంటుకుని, మంటలు నలుమూలలకు వ్యాపించాయి.

రత్మాలంలోని పోలీసులు, అగ్నిమాపక దళంవారు, కొలంబోనుంచి వెళ్లిమాపు మంటను చల్లార్చడానికి నాలుగు గంటలపాటు తంటాలు పడ్డారు.

ఈ అగ్నిప్రమాదం ఏకారణంవల్ల జరిగిందో విచారణ జరుపుతున్నారు.

హైదరాబాదులో రైల్వే పనివారి నిరసన దినం

అవసరమైతే సమ్మెకు సిద్ధంకావాలని కార్మిక నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 15 :—

జాతీయ రైల్వే మజ్దూర్ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. మలాగి యీ సాయంత్రం రైల్వే పనివారి సభలో ప్రసంగిస్తూ, రెండవ వేతనసంఘం సిఫార్సులను నిరసించి, రైల్వే పనివారి వర్తమాన అవసరాలను గుర్తించి, జీవనానికి సరిపోయే వేతనాలను నిర్ణయించేందుకుగాను నూతన వేజి బోర్డును రూపొందించాలన్న తమ విజ్ఞప్తిని ప్రభుత్వం నిరాకరించినట్లయితే అఖిలభారతంలోని 10 లక్షల రైల్వే పనివారు తప్పనిసరిగా సమ్మె చేయవలసి వస్తుందనీ, అందుకు పనివారంతా తుది ప్రయత్నానికి సమ్మెక్యంగా సిద్ధం కావాలని చెప్పారు.

ఈ సభ చిలకలగూడాలోని రైల్వే కార్యాలయావరణలో జరిగింది. ప్రభుత్వంతో సంప్రదింపులద్వారా వ్యవహారాన్ని పరిష్కరించుకోవాలె తమ కోరిక అనీ, రెండవ వేతన సంఘం సిఫార్సులు ప్రకటిత మయిననాటినుంచీ ఇప్పటి వరకూ, సంప్రదింపులు జరుపుతున్నా ప్రభుత్వం ఇంకా వేతన సంఘం సిఫార్సులపైపే మొగ్గుతోందనీ, ఇటువంటి పరిస్థితుల్లో సమ్మెజాతీయ రైల్వే మజ్దూర్ సంఘం ఆదేశంపై మునారు 60 వేల మంది రైల్వే కార్మికులు నేడు కేంద్ర వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులకు నిరసన దినంగా పరిగణించారని ఈ సంఘాధ్యక్షుడ శ్రీ మలాగి తెలియజేశారు.

అఖిలభారత రైల్వే మజ్దూర్ సంఘం కార్యవర్గం ఫిబ్రవరి 8 వ తేదీన న్యూఢిల్లీలో సమావేశమై, పరిస్థితులను సమీక్షించి, సమ్మె ప్రారంభించే విషయమై ఒక నిర్ణయానికి వస్తారని శ్రీ మలాగి తెలిపారు. పార్లమెంటరీ జరిగే సమయంలో ప్రదర్శనకూడా జరుపుతారని ఆయన అన్నారు.

తర్వాత అఖిలభారత రైల్వే కార్మికుల సమాఖ్య, ప్రాంతీయ మండల కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. పాటిల్ ప్రసంగించారు.

సికింద్రాబాద్ రైల్వే మజ్దూర్ సంఘం సాధారణ కార్యదర్శి శ్రీ మల్లిఖార్జునరావు నాయకులకు స్వాగతం చెప్పారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కార్మికసంఘం కోరికలను పరిష్కరించాలని యీ సమావేశం తీర్మానించింది. అఖిలభారత రైల్వే కార్మికుల సమాఖ్య తీసుకునే చర్యలను పూర్తిగా బలపరచాలని కూడా వీరు తీర్మానించారు.

ఢిల్లీలో సంయుక్త వైద్య సమ్మేళనం

జనవరి 25 వ తేదీన

న్యూఢిల్లీ, జనవరి 15—

అఖిలభారత వైద్యశాస్త్ర సంస్థ ఆధ్వర్యంలో జనవరి 25 వ తేదీనుండి అయిదురోజులపాటు జరుగనున్న సంయుక్త వైద్య సమ్మేళనానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు.

వివిధ వైద్యశాఖలలో నిపుణులైన వారితోకూడినటువంటి అఖిలభారత సంస్థలు కలిసి సమిష్టిగా ఈ సమ్మేళనాన్ని జరుపుతున్నాయి. దేశం మొత్తంపై దాదాపు 500 మంది వైద్య శాస్త్ర నిపుణులు సమావేశంలో పాల్గొంటారు. అమెరికా, ఫ్రాన్స్, పాకిస్తాన్ ఆదితరం విదేశాలనుంచి కూడ నిపుణులు అనేకమంది సమావేశానికి రావచ్చు.

"రాధ-కృష్ణ"

లండన్, జనవరి 16:—

"రాధ—కృష్ణ", "భారతీయ జానపద నృత్యాలు" అనే డాక్యుమెంటరీ ఫిలిం ప్రదర్శనకు నిన్నఇక్కడపూజజరిగింది. ఇవి కళాత్మకంగాను, సాంకేతికంగాను కూడా అత్యుత్తమమైనవని ఈ ప్రదర్శనకు హాజరైన ఫిలిం డిస్ట్రిబ్యూటర్లు, పత్రికా విలేఖరులు ప్రశంసించారు.

భారత రాయబార కార్యాలయపు ఫిలిం విభాగంవారు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

"రాధ—కృష్ణ" కు గత సంవత్సరం బెర్లిన్‌లో జరిగిన చలనచిత్రోత్సవంలో "రజత పతకం", శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన తృతీయ అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవంలో "స్వర్ణ పతకం" లభించాయి.

బెంగుళూరు బాలబాలికలు నెహ్రూను సన్మానించిన నవ దృశ్యం

సమాజం అవసరాలకు తగిన సహకార చట్టం

రూపొందించేందుకు సంఘాన్ని ఏర్పాటు చేయదలచినట్లు శ్రీ చంద్రమౌళి ప్రకటన

హైదరాబాదు, జనవరి 16:—

ప్రస్తుత సమాజానికి సరిపోవునటుల సహకార చట్టాలను తిరిగి రచించటానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేయదలచినట్లు ధర్మాదాయ సహకారశాఖల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

"ఆంధ్ర రాష్ట్రం విడిపోకమునుపు నేను మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా ఉన్నపుడే ఈచట్టాలను తిరిగి రచించే ఏర్పాటు చేయాలనుకున్నాము. కాని ఈలోపలే నేను మంత్రి పదవి నుంచి వెళ్ళిపోయాను. ఇప్పుడా ఉద్దేశాన్ని నెరవేర్చుకోవాలని విశ్వసిస్తున్నాను", అని శ్రీ చంద్రమౌళి చెప్పారు.

ఆర్థికరంగంలో అభివృద్ధికి సహకారోద్యమం చాలా ఉపయోగ పడుతుందన్నారు. సహకారాన్ని కాంగ్రెస్ ఆదర్శంగా పెట్టుకుందనీ ఉత్పత్తి, పంపకం అమ్మకం వీటికి ఒక్క సహకార సంఘాలు [illegible]కవే ఎక్కువగా ఉపకరించగలవని శ్రీ చం[illegible]ళి ప్రకటించారు.

భద్రాచలంన[illegible] నేడే హైదరాబాదుకు శ్రీ చంద్రమౌ[illegible] తిరిగి వచ్చారు. ఆపట శ్రీరాములవారి [illegible]వాలయ నిర్మాణ కార్యక్రమాలను తి[illegible] వచ్చారు.

గయలో దలైలామా మకాం

గయ, జనవరి 16:—

వేలకొలది టిబెట్టు శరణార్థులు నేపాల్, సిక్కిం, భూటాన్ తదితర ప్రాంతాలకు చెందిన బౌద్ధులు అనేకమంది బుద్ధగయ చేరుకున్నారు. దలైలామా బుద్ధగయలో మూడు వారాలపాటు వుంటారు. ఆ సందర్భంలో బౌద్ధులు గయకు రావటం జరిగింది.

బుద్ధగయ నిరంజన నదీతీరాన వున్నది. బుద్ధ భగవానుడు ఇక్కడనే బోధివృక్షచ్ఛాయలో తపోపాయం తెలుసుకుని బుద్ధుడైనాడు. ఇక్కడనే ప్రస్తుతం మహాబోధ్ద దేవాలయం వున్నది.

దలైలామా జనవరి 25 ఇక్కడకు వస్తారు. రిపబ్లిక్‌దినోత్సవాలకు హాజరవుతారని భావిస్తున్నారు. కొత్తగా భిక్షువులకు ఉపదేశంచేసి, బౌద్ధ సిద్ధాంతాలను బోధిస్తారు. అక్కడనుంచి నలందా, రాజగిరికూడా దర్శిస్తారు.

భక్తబృందాల మధ్య కొట్లాట

ఒకనిమరణం, నలుగురికి గాయాలు

కొట్టాయం, జనవరి 16:—

ఇక్కడకు 5 మైళ్ల దూరంలో వున్న ఒక గ్రామంలో దేవాలయానికి పూజకై వెళ్లిన భక్త బృందం మధ్య చిన్న కొట్లాట చెలరేగిన ఫలితంగా ఒకరు వెంటనే మరణించారు. నలుగురు గాయపడ్డారు.

'కావడి అట్టం' వూరేగింపులో పాల్గొన్న భక్త బృందాలు అభిషేకం మేము ముందంటే మేము చేస్తామని పోట్లాడుకున్నారు. పోట్లాట కొట్లాటగా పరిణమించి ఒకరి మృతికి నలుగురి గాయాలకూ దారితీసింది. గాయపడినవారిని, కొట్టాయంజిల్లా ఆస్పత్రికి తీసుకుని వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అల్జీరియా జాతీయపోరాటం

కైరో, జనవరి 15:—

"అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ"సమాచారశాఖ యొక్క కైరో కార్యాలయం నేడొక ప్రకటనచేస్తూ, అల్జీరియా జాతీయవాదులు జనవరి పది, పదకొండవ తేదీలలో సలభై మంది ఫ్రెంచి సైనికులను హతమార్చి, ఒకనిని నాయ పరిచి, నాలుగు సాయుధశకటాలను పేల్చగొట్టారని తెలియ జేసింది.

ఇండియా-పాకిస్తాన్ పోలీసు అధికారుల సంప్రదింపులు

సరిహద్దు సర్వేదళాలకు పరస్పరం తోడ్పడటానికి అంగీకారం

అమృత్‌సర్, జనవరి 15 :—

ఇక్కడికి 43 మైళ్ల దూరంలో ఉన్న ఖేమ్‌కారన్ సరిహద్దు వద్ద ఇండియా, పాకిస్తాన్ పోలీస్ ఉన్నతాధికారులు నేడు సమావేశమై మూడు గంటల పాటు రహస్య సంభాషణలు జరిపారు. ఇండియా, పాకిస్తాన్ పశ్చిమ సరిహద్దుకు సంబంధించి ఇటీవల ఢిల్లీ, లాహోరులలో జరిగిన సంభాషణల్లో రూపొందించబడిన 'గ్రౌండ్‌రూల్స్' విషయంపై నేటి సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

ఉభయ దేశాలకు సంబంధించిన సరిహద్దు సర్వే దళాలకు పరస్పరం తోడ్పడటానికీ, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోటానికి సమావేశంలో ఉభయ పక్షాల వారు అంగీకరించినట్టుకూడా తెలుస్తున్నది.

సమావేశం సుహృత్ వాతావరణంలో జరిగినది. భారత దేశం తరపున సర్దార్‌భక్తావర్ సింగ్— పాకిస్తాన్ తరపున మేజర్ గులామ్ అహమ్మద్ సమావేశాన్ని నడిపించారు.

ఇండియా-భూటాన్‌ల మధ్య రోడ్డు

కాలింపాంగ్, జనవరి 15 :—

పశ్చిమబెంగాల్ ఉత్తర జిల్లాలను భూటాన్‌లో కలుపుతూ 115 మైళ్ల పొడవున నిర్మిస్తున్న రోడ్డు చిరకాలంగా ఉన్న ఒక వాంఛితాన్ని తీర్చటమేగాక ఇండియా, భూటాన్‌ల మధ్య స్నేహ సంబంధాలను మరింత బలీయం చేయగలదని నేపాల్ ప్రధాని శ్రీ జిగ్మీదోర్జీ అన్నారు.

పుంచోలింగు, థింబూ ప్రాంతంలో రోడ్డు నిర్మాణ కార్యక్రమానికి జోయ్‌గాన్ వద్ద ప్రారంభోత్సవ సమయంలో భూటాన్ ప్రధాని పైవిధంగా అభిభాషించారు.

సిక్కిమ్‌లోని భారత రాజకీయ అధికారి శ్రీ ఎ. బి. పంత్ చిన్న కుమార్తె కుమారి అవలోక్య ప్రారంభోత్సవం జరిగినది. హిమాలయాలగుండా, అక్కడక్కడ 8 వేల అడుగుల ఎత్తులో సాగే ఈ రహదారి రోడ్డు ఇంజనీరింగులో అద్భుత నైపుణ్యానికి నిదర్శనం కాగలదు.

ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో ఇంతవరకు ఒంటరిగా ప్రపంచంతో సంబంధం లేకుండా తెగిపోయి ఉన్న భూటాన్ ఆ పరిస్థితి నుంచి విముక్తి పొందుతుందని భారత రాజకీయ అధికారి శ్రీ పంత్ అన్నారు.

జేపులు వెళ్లటానికి వీలుగా 500 మైళ్ల ప్రాంతంలో ఇదేమాదిరి మరో నాలుగురోడ్లు నిర్మించటానికి భారత ప్రభుత్వం భూటాన్‌కు 4 కోట్ల రూపాయలు వాగ్దానం చేసి ఆయన అన్నారు.

ప్రస్తుతం ప్రారంభించబడిన భూ[illegible] పుంచోలింగు, థింబూ రోడ్డును కలి[illegible] బెంగాల్‌లోని జైగాన్ టియా, బు[illegible] గోలా రోడ్డు ఇంతకుముందే ప్ర[illegible] బడింది.

ఐదుగు దేశాలకు సహాయ చర్చలు

పశ్చిమదేశాలతోపాటు జపాను పాల్గొనవచ్చు

వాషింగ్టన్, జనవరి 15:—

ఐదుగు దేశాలకు ఆర్థిక సహాయం దీర్ఘ కాలంపాటు చేసే విధానం విషయమై పశ్చిమదేశాలు జరుపబోవు సంభాషణలలో పాల్గొనటానికి జపానుకు ఆహ్వానించటం జరుగవచ్చునని, అమెరికా ఉద్యోగులు అన్నారు.

ఈ సమావేశంలో పాల్గొనే ఎనిమిది పశ్చిమదేశాల తొమ్మిదిమంది ప్రతినిధులలో యునైటెడ్‌స్టేట్సు, కెనడాలకూడా వున్నారు. ఈ సమస్యను పరిశీలించటానికై అమెరికా ఆర్థికాభివృద్ధి వనరుల సమావేశం జరుగుతుంది.

ఈ సంభాషణలలో జపాను పాల్గొనే విషయమై ఒక నిర్ణయం పశ్చిమదేశాలమధ్య సంప్రదింపుల అనంతరం జరుగుతుందని ఈ ఉద్యోగులు అన్నారు.

తూర్పుఆసియాలోకెల్లా అత్యధికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి గాంచిన దేశమైన జపాను కూడా ఐదుగు దేశాలకు సహాయాన్నిందించేసే విషయంలోపశ్చిమదేశాలతోచేరాలని యునైటెడ్ స్టేట్సు వాంఛిస్తున్నది.

ఫ్రాన్సుప్రభుత్వంనుండి కార్యదర్శి నిష్క్రమణ

పారిస్, జనవరి 15:—

విదేశ వాణిజ్య వ్యవహారాల మంత్రిత్వశాఖలోని ఇన్‌డిపెండెంట్‌పార్టీకి చెందిన కార్యదర్శి శ్రీ మార్క్ ప్లైవెట్ ప్రభుత్వంనుంచి యివ్వాళ రాజీనామా చేశారు.

శ్రీ ప్లైవెట్ ఫ్రాన్సు అధ్యక్షుడు జనరల్ డీగాల్‌ను కలుసుకున్న తరువాత ఈ రాజీనామాను ప్రకటించారు.

ఫ్రెంచి ప్రధానమంత్రి శ్రీ డెబ్రీతో కలిగిన వివాదం సందర్భంగా ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి శ్రీ పినేను అధ్యక్షుడు బర్తరఫ్‌చేశాడు. ఆతరువాత ఇది మరొక రాజీనామా. శ్రీ పినే ఇన్‌డిపెండెంట్‌పార్టీ నాయకుడు.

పైలట్లసమ్మె విరమణ

సాధకకు నెహ్రూ జోక్యం

బొంబాయి, జనవరి 15:—

భారత వైమానికుల గిల్డు, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ కార్పొరేషన్ల మధ్య వారంరోజులనుంచీ జరుగు తున్న పైలట్ల సమ్మె వివాదంలో రాజీ కుదిరే మార్గం తెలియ కానరానందున, ఎయిర్ ఇండియా కార్పొరేషన్ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. లోబో, గ్రౌండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సి.ఎమ్.మోడీ,వివాదంలో జోక్యంకల్పించుకోవలసిందిగా ప్రధాని నెహ్రూను అర్థించటానికి బెంగుళూరు వెళ్ళారు.

కేంద్ర రవాణా మంత్రి డాక్టర్ పి.సుబ్బరాయన్‌నుకూడా కలుసుకొని ఆయనను తన పలుకుబడి వినియోగించి తోడ్పడవలసిందిగా కూడా కోరుతారని తెలుస్తోంది.

తాజా పరిణామాలను గురించి తెలుసుకొనటానికి శ్రీ పి. సుబ్బరాయన్ ఎయిర్ ఇండియా కార్పొరేషన్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారని తెలుస్తున్నది.

ఎయిర్‌వుద్యోగుల కోర్కెలకు డా. సుబ్బరాయన్ సుముఖత

బెంగుళూరు, జనవరి 15:—

ఎయిర్ కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ వి. లోబో, ఎయిర్ క్రాఫ్టు అధ్యక్షుడు శ్రీ సి. యం. మోడీ రవాణామంత్రి డాక్టర్ సుబ్బరాయన్‌ను ఈరోజు కలుసుకున్నారు.

వారి సంభాషణల ఫలితంగా, పైలట్స్‌గిల్డ్ అధ్యక్షునీ, జనరల్ సెక్రటరీని రేపు మధ్యాహ్నం బెంగుళూరు వచ్చి డాక్టర్ సుబ్బరాయన్‌ను కలుసుకోవలసిందిగా హెచ్చరించారు.

తమా, శ్రీ మోడీ కలసి డాక్టర్ సుబ్బరాయన్‌తోజరిపినచర్చలుఅనుకూలంగావున్నాయని శ్రీ లోబో తెలియజేశారు. మరొకరిని పైలట్ శిక్షణకుపంపడానికి శ్రీ సుబ్బరాయన్ అనుకూలంగానే వున్నారని ఆయన తెలియజేశారు.

డాక్టర్ సుబ్బరాయన్‌తో సంప్రతించడానికి ఈరాత్రి అవకాశం కలగలేదు. కానీ ఒకటి రెండు రోజులలో సమ్మె పూర్తికావచ్చునని, అన్నారు. ట్రయినింగుకొరకు అమెరికా పంపే వారిని గిల్డులోంచి తీసుకోవాలని, అదే వారి ముఖ్యాశయమని వారు తెలియజేశారు.

కేంద్రమంత్రి శ్రీ ఇబ్రహీం ఢిల్లీకి పునరాగమనం

న్యూఢిల్లీ, జనవరి 15:—

నీటిపారుదల శాఖ కేంద్రమంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం యీరోజు బెంగుళూరునుండి న్యూఢిల్లీ వచ్చారు. బెంగుళూరులో కాంగ్రెసు మహాసభలకు వెళ్లిన సందర్భంలో వీరి ఎడమ పాదానికి [illegible] విరిగిన సంగతి పాఠకులకు విదితమే. ఆంబ్యులెన్సు కారులో వీరిని స్వగృహానికి చేర్చారు. వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి శ్రీ ఇబ్రహీం [illegible] వెళ్లి [illegible] గురించి తెలుసు[illegible]కున్నారు. [illegible] ఆరువారాలపాటు [illegible] టుందని డాక్టరు [illegible]

జాగ్రత్తగా వుండండి :

ఇండియన్ హోమియోపతిక్ కాలేజీ ద్వారా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కాలేజీ డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు టెండర్లు

పనిపేరు : గుంటూరుజిల్లా రాజోలులో జలసూత్ర కాలువల భవనములు కట్టుట.

పై తుదపారింపిన పనికి సీలు వేసిన టెండర్లు ఎం. ఎస్. ఫారములో విజయవాడ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారికి వారి ఆఫీసులో ది 16—2—60 తేదీ సాయంత్రం 4 గం. వరకూ తీసుకొనబడును. పెంగ్గా వివరములకు సూపరింటెండింగు ఇంజనీరువారికి ఆఫీసును చూచి పెట్టుకొన వలయును.

1. టెండరు ఫారముల ఖరీదు. 10.7
2. ప్రథమ ధరావతు రు 3900 —
3. అదనపు ధరావతు రు 3900 —
4. టెండరు ఫారముల కొరకు దరఖాస్తు ఆఖరుతేది. 6—2—60.

[సం] సి. కృష్ణారెడ్డి, సూపరింటెండింగు ఇంజనీరు, విజయవాడ సర్కిలు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు టెండర్లు

పనిపేరు: బాపట్ల వ్యవసాయ కళాశాలలో రెండు పరిశోధనా యంత్రముల కట్టుట.

పై తుదపారింపిన పనికి సీలు వేసిన టెండర్లు ఎం. ఎస్. ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరువారికి వారి ఆఫీసులో 16—2—60 తేదీ సా. 4 గం. వరకు తీసుకొనబడును. పెంగ్గా వివరములకు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారికి దరఖాస్తు పెట్టుకొన వలయును.

1. టెండరుఫారముల ఖరీదు రు 10.20
2. ప్రథమ ధరావతు. రు 2600 —
3. అదనపు ధరావతు. రు 2600 —
4. టెండరు ఫారములకొరకు దరఖాస్తు ఆఖరుతేది. 6—2—1960.

[సం] సి. కృష్ణారెడ్డి, సూపరింటెండింగు ఇంజనీరు. విజయవాడ సర్కిలు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు టెండరు నోటీసు

దిగువపనులకు విడివిడిగా సీలువేసిన టెండర్లు ఆయా అంతటములకు తెలిపిన తేదీలలో మ 12 గం. వరకు చేరులాగున దిగువ సంతకందారుచే కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు మ 1 గం.కు హాజరయిన టెండరుదారుల సమక్షముతు తెరవబడును.

1. విశాఖపట్నం జిల్లా, సింహాచలం హైడ్రోసబ్‌స్టేషన్‌వద్ద స్టాఫ్ సిబ్బందికి నివాస గృహముల నిర్మాణము.

స్పెసిఫికేషను, నంబరు రిఫరెన్సు — జి. సి. సి. నం. 88.

మొత్తముల బిల్లుతో అమ్మకంపవన్న సహో టెండరుసెట్టు ఖరీదు రు 14—28 న. పై.

టెండరుసెట్లు దిగువతేదీనుంచిపొందబడును 20—1—60.

సీల్డు టెండర్లు తీసుకొనుతేది 19-2-60

2. శ్రీకాకుళం జిల్లా, టెక్కలి 33—11 కే. వి. సబ్‌స్టేషన్‌వద్ద, నివాస, నివాసేతర గృహముల నిర్మాణము.

స్పెసిఫికేషన్ నంబరు,రిఫరెన్సు. జి. సి. సి. నం. 89.

మొత్తముల బిల్లులో అమ్మకంపవన్న సహో టెండరుసెట్టు ఖరీదు రు 16—32 న. పై.

టెండరుసెట్టు దిగువ తేదీనుంచి పొందబడును. 20—1—60.

సీల్డు టెండర్లు తీసుకొను తేదీ19—2—60

టెండరుసెట్లు పైన తెలిపిన తేదీలు గాని దరిపిలాగాని దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును. ఇందుకుగాను టెండరుసెట్టు ఖరీదు ఏ గవర్నమెంటు ట్రెజరీలోగాని, స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, "డిపాజిట్లు— అడ్వాన్సులు — పార్టు 2 — వడ్డీలేని డిపాజిట్లు సి. ఇతర డిపాజిట్ అకౌంట్లు — లోకల్ ఫండు డిపాజిట్ — స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు — వర్కింగు ఫండ్సు — 3. ఇతర రెమిటెన్సులు స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు సూపరింటెండింగు ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్, విశాఖపట్నం 4 కాతాలో జమలు —" అకౌంటు హెడ్ క్రింద చెల్లించవలెను.

డిపార్టుమెంటల్ ఫారములో గుడువుతేదీలోపుగా చేరని టెండర్లు నిరాకరింపబడును. ఏల్ని కారణములు తెలుపకుండనే, ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకును, పని ఒక కంట్రాక్టరుకంటె ఎక్కువమందికికేటాయించుటకుగాని దిగువ సంతకందారుకు హక్కు కలదు.

[సం] టి. నారాయ

అధికాహారోత్పత్తికి జిల్లాపరిషత్తులు కృషిచేయాలి

విశాఖజిల్లాసభలో కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి ఉద్ఘాటన

హైదరాబాదు, జనవరి 16—

జిల్లా పరిషత్తులు, జిల్లా స్థాయిలో సూక్ష్మమైన శాసనసభలనీ, కాబట్టి జిల్లాప్రజల అవసరాలను దృష్టిలోనుంచుకొని ఎక్కువ సహకారంతోనూ, సద్భావంతోనూ, విజ్ఞానంతోను సభ్యులు వ్యవహరించాలనీ కేంద్ర సహకార ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి వక్కాణించారు.

విశాఖపట్టణ జిల్లా పరిషత్తు సభ్యులను ఉద్దేశించి శ్రీ మూర్తి జనవరి 12వ తేదీని మాట్లాడారు.

"జిల్లాకు సంబంధించిన పథకాలను అమలు పరిచే విస్తృతాధికారాలు జిల్లా పరిషత్తులకు సంక్రమించాయి. ఉద్యోగులందరూ పరిషత్తుల చెప్పుచేతల్లో ఉంటారు. సాంకేతిక సహాయం, సలహాలు యిస్తూ ఉంటారు. దేశాన్ని ఎదుర్కొన్న ప్రముఖ సమస్య ఆహార సమస్య. కాబట్టి ఆహారాన్ని అధికంగా ఉత్పత్తి చేసేట్టుగుల చూడాలని పరిషత్ సభ్యులకుసలహా యిస్తున్నారు. దేశంలోని ప్రజలందరూ ఆంధ్రప్రదేశ్ వైపు ఆతురతతో చూస్తున్నారు. పరిపాలన వికేంద్రీకరణ పథకం ఎలావని చేస్తుందో తెలుసుకోవాలని అధికంగా కుతూహల పడుతున్నారు. ఎందుచేతనంటే ఈరాష్ట్రమే ఆ పథకాన్ని ముందుగా అమలులో పెట్టింది," అని శ్రీ మూర్తి వివరంగా చెప్పారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు, యం. యల్. ఏ. అయిన శ్రీ రాజా యస్. సూర్య నారాయణ రాజా ఉపమంత్రికి స్వాగతం చెప్పారు. జిల్లా కలెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి ఈసభకు హాజరయ్యారు.

ఉదయం శ్రీ మూర్తి కణితి పంచాయతీ సమితిని సందర్శించారు. శ్రీయుతులు యం. సూర్యనారాయణమూర్తి, యం. పి., జిల్లా పరిషత్ కార్యదర్శి టి. త్రియంబకం, బి.జి.ఎం. ఏ. నరసింగరావు. ఎం. యల్. ఏ. శ్రీమూర్తి వెంట వెళ్ళారు. కణితి సమితి అధ్యక్షుడు శ్రీ తాడికొండ నరసింగరావు మంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీ హరిపురంలోని పుస్తక భాండాగారాన్ని, వసతినాలయాన్ని, ప్రసూతి కేంద్రాన్ని శ్రీ మూర్తి సందర్శించారు. గుర్ల పాలెంలోని మహిళామండలిని చూచారు. సమితి నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను శ్రీ మూర్తి తిలకించారు.

పరవాడ పంచాయితీ సమితి అమలు పరుస్తున్న పథకాలను కొన్నిటిని చూచారు. కేంద్ర సాంఘిక సంక్షేమబోర్డువారు నడుపుతున్న అంబర్‌చరఖా కేంద్రాన్ని సందర్శించారు. దేవాలయాన్ని తిలకించారు.

కుటీర పరిశ్రమలలో ఇచట తయారు చేసిన కొన్ని వస్తువులను, విశాఖపట్టణ కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఐ. శేషగిరిరావు మంత్రికి సమర్పించారు.

అగనంపూడిలో ఒక బహిరంగ సభలో శ్రీ మూర్తి ప్రసంగించారు. ప్రజల అవసరాలను త్వరిత గతిలో తీర్చాలని నొక్కి వక్కాణించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ యం. అప్పలరాజు మంత్రికి స్వాగతం చెపుతూ విస్తృతరహా పరిశ్రమలను నెలకొల్పటానికి, చిన్న చిన్న నీటి పారుదల వనరులను ఏర్పాటు చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. రాకపోకల సౌకర్యార్థం ట్రంకు రోడ్డుమీద రైల్వే క్రిష్టిని, పరవాడలోగాని, అగనంపూడిలోగాని ఒక రైలు స్టేషన్నుఏర్పాటు చేయాలని సూచించారు.

లామ్మత్తిలో ప్రభుత్వ యాజమాన్యంలోనడుపుతున్న నారుపెంపక క్షేత్రాన్ని, స్థానిక పుస్తక భాండాగారాన్ని, పరిషత్ నడిపే ఉన్నత పాఠశాలను శ్రీ మూర్తి సందర్శించారు.

జనవరి 15వ తేదీని శ్రీ మూర్తి తాసంలో ఒక బహిరంగ సభలో మాట్లాడారు. సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పి. సన్యాసినాయుడు మంత్రిని ఆహ్వానించారు.

ఆరోజునే శ్రీ మూర్తి వాల్తేరునుండి హౌరాకు వెళ్ళారు.



జనవరి 16 న ప్రధానమంత్రి నెహ్రూ బెంగుళూరులోని కేంద్ర కళాశాలా భవనంలో జరిగిన విద్యార్థుల సభలో ఉపన్యసిస్తున్న దృశ్యం.



సదాశివనగర్ లో జనవరి 15 వ తేదీన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి మహిళా కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తున్న దృశ్యం. ఆయన తెలుగులో ఉపన్యసించగా శ్రీమతి సరోజమ్మ కె. సి. రెడ్డి తెలుగులో అనువదిస్తున్నారు.



సదాశివనగర్ లో అఖిలభారత కాంగ్రెసు కమిటీ విషయ నిర్ణయ సంఘ సమావేశంలో ప్రధాని నెహ్రూ, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ మొరార్జీ దేశాయి, శ్రీమతి ఇందిరాగాంధి చర్చిస్తున్న దృశ్యం.

పేజీలనుబట్టి పత్రికల ధరలు

ప్రభుత్వనిర్ణయం బడ్జెట్ సమావేశ మప్పుడు ప్రకటన

కోయంబత్తూరు, జనవరి 15:—

కేంద్ర సమాచార శాఖామంత్రి డాక్టరు బి. వి. కేస్కర్ పత్రికల పేజీలను బట్టి ధరను నిర్ణయించే విషయంలో కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వచ్చే పార్లమెంటు బడ్జెట్ సమావేశ సందర్భంలో ప్రకటించ నున్నట్లు ఇటీవల తెలియ జేశారు.

గురుగుహ గానసభ వార్షికోత్సవాలు ప్రారంభించటానికి డాక్టర్ కేస్కర్ యిక్కడికివచ్చారు. పత్రికావిలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రభుత్వం నియమించిన కమిటీ ఒకటి ఈవిషయంలో సాంకేతిక విషయాలను పరిశీలిస్తున్నదనీ ఒక వారంరోజుల్లో ప్రభుత్వానికి నివేదిక అందగలదనీ అన్నారు. అప్పుడు పేజీలనుబట్టి ధరలను నిర్ణయించవచ్చా లేదా అన్నది ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

కొత్త రేడియో స్టేషన్ల నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ మంచి కార్యక్రమాలను మరింతగా ఏర్పాటు చేయటం ప్రభుత్వ్యయమేగాని, కొత్త రేడియో స్టేషన్లను నిర్మించటమే ప్రభుత్వ ఉద్దేశం కాదని తెలియ జేశారు. ప్రస్తుతం వున్న స్టేషన్లనే శక్తివంతం చేస్తున్నారు. తిరుచిలోనున్న 50 కిలోవాట్ల ట్రాన్స్‌మీటర్ వచ్చే వేసంకాలంలో ప్రారంభించబడుతుందనీ, రేడియో స్టేషను కొరకు కొత్త భవనాల నిర్మాణం కొనసాగుతున్నదనీ డాక్టర్ కేస్కర్ తెలియ జేశారు.

రేడియో లైసెన్సు ఫీజు సగానికి తగ్గింపు: నూరు రూపాయలలో తయారయే తక్కువ ఖరీదు రేడియోలను తయారు చేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. బెంగుళూరులోని భారత ఎలెక్ట్రానిక్ కంపెనీ ఒక విదేశ కంపెనీతో రేడియో వాల్వుల ఉత్పత్తి విషయమై ఒడంబడిక కుదుర్చుకున్నది. ట్రాన్స్ మీటర్ల ఉత్పత్తి విషయంలో కూడా పరిశీలన జరుపుతోంది. వాటి నిర్మాణానికి ఉన్నత సాంకేతిక విజ్ఞానం అవసరం అన్నారు శ్రీ కేస్కర్.

దేశంలో రేడియో లైసెన్సులు ప్రస్తుతం ఇరవై లక్షల లున్నాయన్నారు. పోస్టు, టెలిగ్రాఫ్ శాఖను 120 రూపాయల కిస్తున్న లోపుగల లైసెన్సుఫీజు సగానికి తగ్గించ వలసిందిగా ప్రభుత్వం వత్తిడి చేస్తోందన్నారు.

లిథువేనియాలో భారతీయ నర్తకులు

న్యూఢిల్లీ, జనవరి 16:—

సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న భారతీయ "దర్పణ" నృత్య సంఘం నిన్న లిథువేనియాలోని విల్నియస్‌లో మొదటి ప్రదర్శన యిచ్చిందని యిక్కడకుచేరిన టాస్ వార్తల వల్ల తెలుస్తోంది.

ఈ నాట్య ప్రదర్శన జరిగిన హాలు పూర్తిగా నిండి పోయింది. నాట్య ప్రదర్శకుల పట్టణంలోకి రాక పూర్వమే టిక్కట్లు అన్నీ అమ్ముడు పోయినాయి. లిథువేనియన్ నాట్య సంఘం అధ్యక్షుడు భారత శాస్త్రీయ నాట్య ప్రదర్శనానికి తాను అచ్చెరువందానని, భారతీయ నర్తకులు తమ కళా కౌశలాలతో వేనియస్ ప్రేక్షకుల హృదయాలు ...న్నారు.

...క్రమాలు
18 న విజ...
...పి అర్య...
...శ్రీ
...ందు
...ని
...శ్రీ

బృహత్తర సమస్యల పరిష్కారం

(1 వ పేజీ తరువాయి)

అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన తీర్మానంపై, కాంగ్రెసు సర్వప్రతినిధి సభలో శ్రీ నెహ్రూ మాట్లాడుతూ ఇలా చెప్పారు.

"మన కన్నుల ఎదుటనే ప్రపంచం మారిపోతూంది. యీ మారే ప్రపంచంలో మన మనస్సులు కల్మష రహితంగా ఉండాలి. వేసిన అడుగు కదలకూడదు. గుండె నిబ్బరం చెదరరాదు. వీటికి మించి, నిజానికి మనకు ఏమి ఉంది? కల్మష రహితమైన మనస్సు ఉంటే మారే ప్రపంచాన్ని అర్థం చేసుకోగలం. కదలని అడుగు వేస్తే గాలికి కొట్టుకుపోము. దోవలో ఎదురయ్యే భయం మనలను ఏమీ చేయలేదు. దేశంలోనూ, యీ మహా సంస్థలోనూ మనలోనూ అఖండ విశ్వాసం గుండె నిబ్బరంతో మనకు కలుగుతుంది. ప్రతి ప్రతి ఘటనను గుండె నిబ్బరం ఉంటే ఎదుర్కోగలం."

ఏ కూటమిలోను భారతదేశం చేరదనే విధానపట్ల పెద్ద పెద్ద రాజ్యాలు ఇటీవల తమ దృక్పథాన్ని మార్చుకున్నందుకు శ్రీ నెహ్రూ సంతోషిస్తున్నానన్నారు. కనీసం రహస్యంగా భారత దేశం ఏకూటంలోనూ చేరలేదని పెద్ద పెద్ద రాజ్యాలు భావిస్తున్నాయన్నారు. యీ విధానం పొరపాటని ఆ రాజ్యాలు భావించినా, యీ పొరపాటు భారత దేశం చేయాలనే చేస్తూందన్నారు. యుద్ధదృష్టి కూడదన్నారు. అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, రష్యా ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ యుద్ధ భయాన్ని ...ద్దాన్ని తొలగించడానికి పూను... ...రాన్ని వెలి...

"ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాల అమలు"

తీర్మానానికి కాంగ్రెసు మహాసభ ఏకగ్రీవ ఆమోదం

సదాశివనగర్, జనవరి 17:—

ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సంబంధించిన తీర్మానాన్ని ఈ రోజున కాంగ్రెసు బహిరంగ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

కుటుంబ నియంత్రణాన్ని తీర్మానంలో చేర్చాలన్న శ్రీమతి సుశీలసింగ్ సవరణను కాంగ్రెసు మహాసభ త్రోసిపుచ్చింది. ఇతర సవరణలను ఉపసంహరించుకున్నారు.

ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సంబంధించిన అధికార తీర్మానంపై ఈరోజున తిరిగి చర్చ ప్రారంభమైంది.

శ్రీ ఈశ్వర్‌చంద్ర జైన్ ప్రణాళికల విషయంలో ప్రజల సహకారం ఇతోధికంగా వచ్చేటట్లు కాంగ్రెసు చూడాలన్నారు.

శ్రీ గంగారామ్ తివారీ (మధ్యప్రదేశ్) ఒక సవరణలో సమ్మె లేదా లాకవుట్ జరిగినప్పుడు వాటివిషయం విచారించి, అవి అంత కావటానికి ఉత్పత్తి కొనసాగటానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

శ్రీమతి సుశీలసింగు (పశ్చిమ బెంగాల్) కుటుంబ నియంత్రణం విషయం ప్రభుత్వం, అనధికార సంస్థలు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నప్పటికీ, అనుకున్నంతగా ఏమీ జరగటంలేదనీ ప్రతిమండలిలోని కాంగ్రెసు వాదులు గ్రామాలలో కుటుంబ నియంత్రణాన్ని ప్రచారం చేయాలన్నారు.

శ్రీమతి సావిత్రి నిగం (ఉత్తర ప్రదేశ్) వ్యవసాయ రంగానికి ఎక్కువ ఉపయోగపడేలాగ ఖాదీ గ్రామోద్యోగ కమీషన్ పద్ధతిలో ఒక వ్యవసాయ కమీషన్ ఏర్పాటు చేయాలని సూచిం...

...రామస్వామి (మైసూరు) పరిపాలనా యంత్రాంగానికి సంబంధించిన నియమ నిబంధనల లోపంవల్ల కాక, ప్రధానంగా ఉద్యోగుల్లో ఉన్న వ్యక్తుల వల్లనే ప్రణాళికా కార్యక్రమాల అమలులోపం కలుగుతున్నదని తమ అభిప్రాయమన్నీ అందువల్ల ఉద్యోగాలకు ఎంచుకొనే విధానంలో సంస్కరించకుండా, నియమ నిబంధనావళి సంస్కరణవల్ల అంత ప్రయోజనం ఉండదన్నారు.

శ్రీ సుబేదార్ ప్రభుసింగు (పంజాబు) బంజరు భూములు భూకమతాల గరిష్ఠ పరిమితుల నిర్ణయంవల్ల లభ్యమయ్యే అదనపు భూమిని భూములు లేని కార్మికులకు ఇవ్వాలనే క్లాజును చేర్చాలని కోరారు. కేరళలో దేశంలో ఇతరత్రా కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న ప్రచారంలో అతి ప్రధానమైనది కాంగ్రెసు భూసంస్కరణలకు వ్యతిరేకిస్తున్నదనేది. అందువల్ల తమ సవరణ ఆమోదిస్తే, కమ్యూనిస్టులకు చక్కటి జవాబు కాగలదన్నారు.

కార్యక్రమాలు విఫలంకావటానికి ప్రధాన కారణం, ప్రాతిపదిక విధానాలలో విశ్వాసంలేని అనేకమంది కాంగ్రెసు వాదురు పెద్ద హోదాగల పదవులను ఆక్రమించు కోవటమే నన్నారు.

శ్రీమతి నిర్మలరాణి పోటేదార్ (మధ్యప్రదేశ్) శ్రీ నెహ్రూ తమముందు ఉంచిన అభివృద్ధి కార్యక్రమాల స్థాయికి కాంగ్రెసు సంస్థ పని చేయలేక పోయిందన్నారు.

శ్రీ హెచ్. సి. హెడా (ఆంధ్ర) వివిధ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించటంలో ప్రజలు ఉత్సాహం, ఆసక్తి చూపుతున్నారనీ, అయితే పరిపాలనా ఆమోదం పొందటంలో జరిగే జాప్యాలవల్ల కార్యక్రమాలపని దెబ్బ తింటోందన్నారు.

ఈపరిస్థితిలో చర్చ ముగిస్తూ శ్రీ యు. ఎన్. ఢేబరు కాంగ్రెసు నిబంధనావళి పరిపూర్ణతగలదని తామనమనీ, ఇప్పుడు జరగవలసిందల్లా కాంగ్రెసు వాదుల దృక్పథంలో ప్రధానమైన మార్పు రావలసి ఉందనీ, ఈమార్పు రానప్పుడు ప్రయోజనం ఉండదనీ అన్నారు.

ఒక ప్రత్యేక వ్యవసాయ కమీషన్ ఏర్పాటు చేయాలన్న సూచనను గురించి పేర్కొంటూ, వ్యవసాయాన్ని ప్రభుత్వ చేతులనుండి తీసివేసి ఒక స్వతంత్ర సంస్థ పరం చేయటానికి వీలుకాదన్నారు.

కుటుంబ నియంత్రణానికి సంబంధించిన శ్రీమతి సుశీలసింగు సవరణను కాంగ్రెసు మహాసభ త్రోసివేసింది. ఇతర సవరణలను ఉపసంహరించు కోవటం జరిగింది.

మంత్రివర్గంలో అగ్రత్రయం

రాజకీయవర్గాల సంతృప్తి

హైదరాబాద్, జనవరి 16 :—

శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గం రాజీనామా యిచ్చినపిమ్మట అధికారంలోకి వచ్చిన నూతన మంత్రివర్గ నిర్మాణం సవ్యంగావుందని రాజకీయ వర్గాలు మిక్కిలిసంతృప్తి పడుతున్నాయి. మంత్రివర్గ సభ్యులు అనుభవం గడించిన నాయకులనీ కాంగ్రెస్‌లోని వివిధవర్గాలకు మతాలకు ప్రాతినిధ్యం కలిగిందనీ, వీటిని అన్నింటినీ అటుంచి ఆంధ్రతెలంగాణా ఒడంబడిక ననుసరించి ఉపముఖ్యమంత్రి పదవిని నిర్మించటం సముచితంగా వుందనీ, కాంగ్రెస్ విధానానికి కార్యక్రమాలకు అనుగుణంగా నూతన మంత్రివర్గ నిర్మాణం జరిగిందనీ రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.

ప్రభుత్వ విధానంలోగానీ, కార్యక్రమాలలోగానీ, తీవ్రమైన మార్పులు ఏవీ వుండవనీ, వెనుకటి ప్రభుత్వ విధానాన్ని ఇకముందుకూడా కొత్త ప్రభుత్వం ఆచరణలో పెడుతుందనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమిష్టిమంత్రివర్గమనీ, అల్లూరి, సంజీవయ్య, పిడతల రంగారెడ్డి — మూర్తిత్రయం ప్రభుత్వవిధానాన్ని రూపొందిస్తూ వుంటారనీ రాజకీయవర్గాలు వూహిస్తున్నాయి.

దేశాభివృద్ధికి పంచశీల తటస్థ విధానం అవసరం

శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

సదాశివనగర్, జనవరి 15 :—

ఇండియా సరిహద్దులలో ఇటీవల తగాదాలు, సరిహద్దులలో చైనా అనుసరిస్తున్న సాయుధ చర్యలు, మన సమస్యలను గురించి ప్రజలు ఎక్కువగా ఆలోచించేటట్లు చేసినవని శ్రీ నెహ్రూ అన్నారు. 65వ జాతీయకాంగ్రెసు మహాసభల ఆహ్వాన సంఘం తయారుచేసిన సావనీర్‌కు తన సందేశాన్నిస్తూ శ్రీ నెహ్రూ పై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సరిహద్దు వివాదాల సమస్య దేశరక్షణ శాఖ పరిశీలిస్తున్నది. నేను తటస్థ విధానం, పంచశీల, పారిశ్రామిక విధానం మొదలగు విస్తృతవిధానాలు అమలుజరపడంలో నిమగ్నమై ఉన్నాను. వీటివల్ల దేశానికి బలము, భవిష్యత్‌లో వికాసము ఏర్పడగలదు. రక్షణకు సంబంధించిన విషయాలైనా మరేవైనా అవన్నీ పరస్పర సంబంధం కలవే. దేశం అన్ని రంగాలలోనూ ఒకే విధంగా పురోగమించాలి. అవసరాన్నిబట్టి ఒక్కొక్కసారి ఒక్కొక్క విషయానికి ప్రాధాన్యత నీయడం అవుతుంది.

మన జాతీయ జీవనానికి, ఆర్థికాభివృద్ధికి మొత్తంగా కృషి చేయాలి. అన్ని దేశాలను సమీకరించుకోవాలి. అంతవరకు మనకు విశ్రాంతి లేదు. వుండదు." అని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

మహబూబాబాద్ ప్రాథమిక పాఠశాల

మహబూబాబాదు, జనవరి 16:—

'కేంద్ర ప్రాథమిక పాఠశాల సంరక్షకుల సంఘం' సభ్యుడు శ్రీ కొండపల్లి లక్ష్మణరావు, ప్రభుత్వకేంద్ర ప్రాథమిక పాఠశాల స్వంత శాశ్వత భవన నిర్మాణానికి విరివిగా విరాళాలు సమర్పించ వలసిందిగా మహబూబాబాదు, చుట్టుప్రక్కల యితర గ్రామాల పౌరులను తాము కోరుతున్నామని చెప్పారు. త్వరలోనే విరాళాలు విరివిగా లభించి భవన నిర్మాణం పూర్తి కాగలదనే, సంరక్షకుల సంఘం, భవన నిర్మాణసంఘం కూడా ఆశాభావం వెల్లడిస్తున్నాయని ఆయన తెలిపారు.

ఆంధ్రలో 22.5 లక్షల ఎకరాలకుమించి జపాను సాగు

ద్వితీయ ప్రణాళికాంతానికి జరగగలదని అధికార ప్రతినిధి ఆశాభావం

హైదరాబాదు, జనవరి 17 :—

ద్వితీయపంచవర్ష ప్రణాళిక ఆఖరుకల్లా ఆంధ్రప్రదేశ్‌లో 22.5 లక్షలకుపైగా ఎకరాలలో జపాను పద్ధతి వరిసాగు జరుగుతుంది.

ఈ పద్ధతిలో యిప్పటికే 14 లక్షల యకరాలలో వరిసాగు జరుగుతూ వున్నదని ఒక అధికార ప్రతినిధి ఈ రోజున చెప్పారు. ఈ నూతన పద్ధతి వ్యవసాయదార్ల ఆదరణను బాగా పొందినదనీ, ప్రస్తుత ఆర్థికసంవత్సరాంతానికి 17 లక్షల యకరాలకుపైగా ఈ పద్ధతి వ్యాప్తిపొందగలదని ఆశిస్తున్నామనీ చెప్పారు. ఇదేవాదిరిగా ఈ పద్ధతి అమలుజరిగే పక్షంలో రెండవప్రణాళిక నిర్దేశించిన 22.5 లక్షల యకరాల లక్ష్యాన్ని మించ వీలున్నదని ప్రతినిధి వివరించారు.

జపానుపద్ధతి వరిసాగులో మేలిరకం విత్తనాలు రసాయనిక ఎరువులు ఇతర ఆధునిక వ్యవసాయ పద్ధతులూ, ఇమిడివున్నాయన్నారు. దానివల్ల చాలా విలువైన ఫలితాలు వచ్చాయన్నారు. రాబి కరీఫ్ ఉద్యమాలుకూడా విజయవంతముగా జరుగుతున్నాయి.

ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుదల పథకాలకు తోడుగా, వాణిజ్య, వ్యాపారపంటల అభివృద్ధికి పథకాలు అమలు జరుపుతున్నారని చెరుకు, ప్రత్తి నూనెవిత్తనాలు, కొబ్బరి, పొగాకువంటి ఎన్నో ప్రత్యేక అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నారనీ, ఈ పంటల అభివృద్ధికిగాని, రైతులకు ఉదారంగ రుణాలు మంజూరుచేస్తున్నారని వివరించారు.

విదేశమారకాన్ని సంపాయించిపెట్టే జీడిపప్పు వంటి వాటికిప్రత్యేకపథకాలు ఉన్నవనీ, అటువంటి తోటలను పెంచదలచినవారికి దీర్ఘకాలికరుణాలు యిస్తున్నారనీ చెప్పారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి వ్యవసాయ ఉత్పత్తి విషయంలో ఆంధ్రప్రదేశ్ తగినంతగా పురోగమించగలదనీ అధికార ప్రతినిధి అన్నారు.

యూదు విద్వేషపరులను "చితక కొట్టండి"

ప్రజలకు పశ్చిమజర్మనీ చాన్సెలర్ అడెనోవర్ సూచన

బాన్, జనవరి 16:—

యూదు విద్వేషపరులైన తుంటరులను కనపడ్డ చోటల్లా "చితక కొట్టం"డని చాన్సెలర్ కొన్రాడ్ అడెనోవర్ పశ్చిమజర్మనీ ప్రజలకు నేడు బోధించారు.

సర్వశక్తులతోటి ప్రభుత్వం తమకు బాసటగా వున్నదని పశ్చిమ జర్మనీలోని యూదులకు ఆయన వ్యక్తిగతంగా హామీనికూడా ఇచ్చారు.

రేడియో టెలివిజన్‌ద్వారా ఆయన ఉపన్యసిస్తూ, జర్మనీవాసిలో అధికసంఖ్యాకులు నియంతృత్వపు వత్తిడివల్ల నాజీజం క్రింద పనిచేశారని ఆయన అన్నారు. యూదులకు వ్యతిరేకంగా ఇటీవల జరుగుతున్న అసహ్యకర సంఘటనలలో చాలా భాగం, దుర్మార్గులు జరుపుతున్నారనీ, వీటి కారకులను శిక్షించాలనీ ఆయన వక్కాణించారు.

అయితే కొలోన్‌లోని యూదు దేవాలయాన్ని అపవిత్రం చేయడంమాత్రం రాజకీయ స్వభావం కలదని ఆయన అన్నారు.

మహబూబాబాద్‌లో శాంతి భద్రతలు

ఏర్పాటుపై పోలీసుఅధికారి వివరణ

మహబూబాబాద్, జనవరి 16—

మహబూబాబాద్ తాలూకాలో, శాంతి భద్రతల కాపాడటంలో అధికారులు వుద్యోగులు నిమగ్నం కావటంవల్ల ఆస్తులకు సంబంధించిన నేరాల ఆచూకీలు తీయటం క్రితం సంవత్సరం అనుకున్నంతగా సాగలేదని, వరంగల్లు పోలీసు సూపరింటెండెంటు శ్రీ ప్రహ్లాదసింగు తెలిపారు. సమర్థుడైన సబ్ యిన్స్పెక్టరు మహమ్మద్ ఖాన్ నాయకత్వం క్రింద ఒక ప్రత్యేక అపరాధ పరిశోధకుల బృందాన్ని ఏర్పాటు చేశామనీ, యీబృందం సత్ఫలితాలను సాధించ గలదనే ఆశిస్తున్నామని కూడా ఆయన తెలియ జేశారు. ఆస్తి అపహరణ నేరాలు తగ్గుముఖం పట్టిన సూచనలు కనిపిస్తున్నాయని కూడా ఆయన అన్నారు.

మహబూబాబాద్ పోలీసు స్టేషను పర్యవేక్షణ క్రింద వుంటున్న డోర్నకల్ పోలీసు ఔటుపోస్టు భవనపు శిథిలావస్థను గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతం వుంటున్న మూడు పోలీసు స్టేషనులకు బదులు, తాలూకాలో 5 పోలీసు కేంద్రాలను స్థాపించాలని తాను చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం కార్య రూపంలో పెట్టగానే డోర్నకల్‌లో కూడా ప్రత్యేక పోలీసు స్టేషనుగా అవుతుందని ఆయన చెప్పారు. ప్రతిపాదనల ఆలోచనలు జరుగుతున్నాయనీ త్వరలోనే ఆవులు లోనికి రాగలవని కూడా ఆయన చెప్పారు.

పోలీసు స్టేషనుకు ప్రత్యేక భవనం నిర్మాణమయ్యేవరకు యీశిథిల భవనం నుంచి తాత్కాలికంగా ఔటుపోస్టును ఒక అద్దె గృహంలోనికి మార్చుతారని ఆయన చెప్పారు.

25 వేలుగాని అంతకంటే ఎక్కువ గాని జనాభాగల స్టేషనులకు సహాయ సబ్ యిన్స్పెక్టరుల నియమించే విషయం ప్రభుత్వం బాగా ఆలోచిస్తూందనీ, యిది కార్యరూపం పొందినప్పుడు మహబూబాబాద్‌కు కూడా యీ సౌకర్యం లభిస్తుందనీ ఆయన చెప్పారు.

నేరాలకు సంబంధించిన వార్తలు ప్రచురిస్తున్నందుకు పత్రికలను ఆయన ప్రశంసించారు.

లక్షన్నర మాటల టెలిగ్రాములు

సదాశివనగర్ పోస్టాఫీసు సేవ

సదాశివనగర్, జనవరి 15 :—

సదాశివనగర్‌లో నెలకొల్పబడ్డ పోస్టు, టెలిగ్రాఫ్ ఆఫీసును కేంద్ర మంత్రి డాక్టరు పి. సుబ్బరాయన్ ఈరోజు దర్శించారు. ఈ ఆఫీసులో ఉద్యోగులు ప్రజలకు కావలసిన సహాయాన్ని అనతికాలంలో చేస్తున్నట్లు, సంతృప్తికరమైన కృషిచేస్తున్నట్లు విజిటర్స్ పుస్తకంలో వ్రాశారు.

టెలిగ్రాఫ్, ట్రాఫిక్ కంట్రోలర్ శ్రీ యస్. ఆర్. బెనర్జీ సదాశివనగర్‌లో పోస్టాఫీసు పని ప్రారంభించిననాడు 32 టెలిగ్రాములలో మాటలే, నిన్న జనవరి 14 న 32 వేల మాటల టెలిగ్రాములనీ, ఈరోజు అనగా జనవరి 15 న 50 వేలకు మించిపోయినవనీ అన్నారు. ఇప్పటికి మొత్తం ఒకలక్షా, వలక్ష వేల మాటలకు మించినవనీ అన్నారు.

శిబిరంలోని ఆఫీసు బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, మద్రాసు నగరాలకు టెలిప్రింటర్ సంబంధాలు కలిగి వున్నదనీ, బొంబాయి, న్యూ ఢిల్లీలకు వెంటనే టెలిప్రింటర్ వార్తలు పంపుతున్నదనీ అన్నారు.

ప్రజలలో బౌద్ధమత ప్రచారం

ఉచితంగా కరపత్రాలు పంచాలని దలైలామా సూచన

సారనాథ్, జనవరి 15:—

బౌద్ధమత ప్రచారానికిగాను ఆ మతశాస్త్రాలకు సంబంధించిన కరపత్రాలను భారీయెత్తున ప్రచురించి ప్రజలకు వాటిని ఉచితంగా అందజేయాలని దలైలామా నేడు సూచించారు.

మహాబోధి సంఘం ఆధ్వర్యాన బౌద్ధ నాయకులతో దలైలామా జరిపిన రెండవ సమావేశంలో ఈ సూచన చేశారు. యీ సమావేశం మంగళవారంనాడు జరిగినది. రెండు సమావేశాలకు దలైలామా అధ్యక్షతవహించారు.

టిబెట్ గ్రంథాలను వివిధ భారతీయ భాషలలోకి అనువదించాలని కూడా దలైలామా నేటి ప్రసంగంలో సూచించారు.

విజయవాడలో సంగీత కళాశాల

ఫిబ్రవరి 1 వ తేదీనుంచి ప్రారంభం

హైదరాబాదు, జనవరి 17 :—

విజయవాడలో క్రొత్తగా స్థాపించిన ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల వచ్చే ఫిబ్రవరి 1 వ తేదీనుంచి పనిచెయ్యగలదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతున్న లలిత కళల కళాశాలలలో ఇది మూడవది. మిగిలినరెండు సంస్థలు హైదరాబాద్, విజయనగరం పట్టణాలలో ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు, తిరుపతి దేవస్థానంవారు తిరుపతిలో ఇదేవాదిరి సంస్థనొకదానిని స్థాపిస్తున్నారు. ఇది నాలుగవ కళాశాల అవుతుంది.

నేడు ఇక్కడ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా లేఖరులతో మాట్లాడుతూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించే డిప్లమా పరీక్షలకు హాజరు కావడానికి వీలుగా విజయవాడ కళాశాలలో కర్ణాటక సంగీతంలో (గాత్ర, ఫిడేలు, వీణ) రెండు సంవత్సరాల డిప్లమాకోర్సు వుంటుందనీ, రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక ద్యాశాఖవారు నిర్వహించే సర్టిఫికెట్ పరీక్షకు హాజరుకావడానికి వీలుగా మృదంగం, భరతనాట్యాలలో నాలుగేళ్ళకోర్సులు గాత్ర, ఫిడేలు, వీణ సంగీతాలలో అయిదేళ్ల కోర్సులు వుండగలవనీ, ఈ కోర్సులలో బాలబాలికలు ఇరువురికీ ప్రవేశార్హత వుండగలదనీ తెలియజేశారు.

రాష్ట్రంలో సంగీత గురుకులాలను స్థాపించే ప్రతిపాద గురించి ప్రశ్నించగా, జయవాడ, గుంటూరు పట్టణాలలో సంగీతాన్ని బోధించడానికి గురుకుల పాఠశాలలు నెలకొల్పాలన్న రెండు ప్రతిపాదనలు రాష్ట్ర సంగీత నాటక అకాడమీ వారు ఆమోదించారని ఆయన తెలిపారు.

సైలెట్ల సమ్మెవల్ల నష్టం

దాదాపు 30 లక్షలుంటుందని అంచనా

(మన ప్రత్యేక విలేఖరి)

బొంబాయి, జనవరి 16:—

ఎనిమిదిరోజులపాటు సాగిన పైలెట్ల సమ్మె ఫలితంగా 'ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్' వారికి దాదాపు 30,00,000 రూపాయలవరకు నష్టం వచ్చి ఉండవచ్చునని అంచనా వేయబడింది.

రోజువారీ ఆదాయాన్ని బట్టి (రూ 3 లక్షల 50 వేలు) ఈ నష్టాన్ని లెక్కకట్టారు. ఇక పైలెట్లు కైతే సమ్మెకాలం సెలవు ఎక్కవుంటులో జమకట్ట బడుతుంది.

ప్రధాని నెహ్రూ

అలహాబాద్, జనవరి 16:—

ప్రధాని శ్రీ నెహ్రూ జనవరి 19 న యిక్కడకు వస్తారని తెలుస్తోంది. బెంగుళూరునుంచి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో బమ్రౌలీ విమానాశ్రయంలోదిగి, నరాసరి అర్ధకుంభమేలా జరుగుతున్న ప్రాంతాలకువెళ్ళి అక్కడి ఏర్పాట్లను పరిశీలిస్తారు. భోజనానంతరం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్ళిపోతారు.

రేడియో

జనవరి 19, మంగళవారం

విజయవాడ 357.1 మీ.

ఉదయం : 6—30 శుభోదయం 6—40 భక్తిరంజని, ఆదిభట్ల నారాయణదాసు కీర్తనలు 7—00 తె. వా., 7—15 త్యాగరాజసంకీర్తనలు నిలయవిద్వాంసుడు, 7—45 సంగీతశిక్షణ, 8—00 ఆం. వా., 8—15 త్యాగరాజ ఉత్సవం (తిరువైయారునుండి రిలే), మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమం, (హైదరాబాద్‌నుండి రిలే), 1—00 సేరంటం, (స్త్రీల కార్యక్రమం, 1—40 హిం వా., 1—50 తె. వా., 3—30 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 3—45 ఉన్నతపాఠశాల విద్యార్థులకు, (హైదరాబాద్‌నుండి రిలే(, 4—15 వాతావరణ సూచన, సాయంత్రం:4—45త్యాగరాజ ఉత్సవం (తిరువైయారునుండి రిలే), 6—00 స్థానిక ప్రకటనలు,6—05ప్రాంతీయవార్తలు,6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 త్యాగరాజ ఉత్సవం (తిరువైయారు నుండి రిలే), 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజ ఉత్సవం (తిరువైయారునుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడవలే, 7—45 సంగీతశిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హైదరాబాద్ బి వలే, మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 కె. డి. కటేకర్, హిందూస్థానీ గాత్రసంగీతం, 1—30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1—50 తె. వా., 2—00 వయొలిన్ నిలయవిద్వాంసుడు, 2—10 ఉ. వా., 2—20 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ) 2—50 వాతావరణ సూచన, 3—45 ఉన్నతపాఠశాలలకు పరిపాలనావిధానము,రాచరికము, ప్రజాస్వామ్యము ప్రసంగము. సంస్కృతపాఠము, ఈ వారపు కథ. సాయంత్రము : 4—45 హైదరాబాద్ బి వలే 6—00 స్థానిక ప్రకటనలు,6—05ప్రాంతీయ వార్తలు, 6—15 కన్నడ శ్రోతలకు, 7—0 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు, 7—30 సుగమసంగీత్, 7—45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ(, 7—50 ఆధునిక హిందీ మహాకావ్య ప్రియప్రవాస్ ప్రసంగము, 8—00 హైదరాబాద్ బి వలే, 8—30 పద్మా గోపాలకృష్ణన్, 9—00 ఆం. వా., 9—15ఉ. వా., 9—30 శాస్త్రీయ సంగీతం, 10—00 కె. టి. కటేకర్, 10—30 హైదరాబాద్ బి వలే, 11—00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వలే, 8—45త్యాగరాజ ఉత్సవం,(తిరుచి నుండి రిలే) మధ్యాహ్నం : 12—30 హైదరాబాద్ ఎ వలే, 2—10 వయొలిన్, నిలయ విద్వాంసుడు, 2—20 పద్మా గోపాలకృష్ణన్, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలే, సాయంత్రము: 4—45 త్యాగరాజ ఉత్సవం (తిరుచినుండిరిలే),6—00హైదరాబాద్ ఎ వలే, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం,7—30 త్యాగరాజ ఉత్సవం, (తిరుచి నుండి రిలే), 9—0 ఆం. వా., 9—15 త్యాగరాజఉత్సవం, (తిరుచ్చి నుండి రిలే), 11—00వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం : 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 ఎం. రాజగోపాలఅయ్యర్ 8—00 మధుర గీతం, మధ్యాహ్నం : 1—00 భక్తిగీతావళి, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—00త. వా., సాయంత్రం:7—15 త. వా., 7—30 త్యాగరాజఉత్సవం (తిరుచ్చి నుండి రిలే),9—00సంగీతమాల, అరియక్కుడి రామానుజ అయ్యర్, డి. కె. పట్టమ్మాళ్, 9—15 లక్ష్మీదయం: హిందీనాటిక, తెలుగు మాతృక: ఎ. జి. యశోదాబాయ్, 9—30 త్యాగరాజ ఉత్సవం, (తిరుచి నుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం : 6—55 మద్రాసు ఎ వలే, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాసు ఎ వలే, 8—00 ఆం. వా., మధ్యాహ్నం : 12—30 మద్రాసు ఎ వలే, 1—00 మద్రాసు ఎ వలే, 1—30 ఆం. వా. 1—40 గానమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాసు ఎ వలే సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లమున), 6—00 ఆం. వా., 6—05 మద్రాసు ఎ వలే, 6—15 ఎస్. నరసింహులు, 7—00 తె. వా., 7—15 క్లారినెట్ నిలయవిద్వాంసుడు,7—30మ్యాక్స్ మపీవ్యూర్పై పుస్తకసమీక్ష (తమిళం), 7—45 మద్రాస్ ఎవలే 9—00 ఆం. వా., 9—15 ఆడిప్పువడు నాటిక (తమిళము), 9—30 మద్రాసు ఎ వలే, 11— ప్రసార సమాప్తి.

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్య బహుళ చవితి

1960 జనవరి 18 సోమవారం

బహుళ చవితి ఉదయం 7—50 గం. వరకు పుబ్బ సాయంత్రం 5—01 గం. వర్జ్యం రా.12—13 మొ. 1—49గం.వరకు

త్రిచూర్, జనవరి 16 :— జనవరి 24వ తేదీని ఇక్కడ 'నటనానికేతన్' కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారని నికేతన్ అధ్యక్షుడు శ్రీ కె. కృష్ణన్ నేడు తెలియజేశారు. కథకళి, భరత నాట్యంలలో ఈకేంద్రం శిక్షణనిస్తోంది.'

బందరు పట్టణానికి అందం తెచ్చేది రాబర్టుసన్ చౌకు

దాన్ని ఆకర్షణీయంగా చేయటానికి కృషి జరగలేదని కలెక్టరు వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) బందరు, జనవరి 15:— **1958-59** పురపాలకసంఘ పరిపాలనా నివేదికపై కృష్ణాజిల్లా కలెక్టరు తమ అభిప్రాయాలను జతపర్చి ప్రభుత్వానికి పంపారని తెలియవచ్చింది. అందు విమర్శనాత్మకమైన యీ క్రింది అంశాలు గమనార్హాలు. పట్టణానికి అందం తెచ్చేదీ, పరాయివారిని ఆకర్షించేదీ బందరులోని రాబర్టుసన్ చౌకు. ఈ చౌకును పరిశుభ్రంగానూ, ఆకర్షణీయంగానూ ఉంచవలసిన అవసరాన్నిగూర్చి లోరదకూడ పేర్కొనబడ్డది. కాని, ఆ ప్రదేశంలో నిర్మించిన మురుగుదొడ్లు దూరానికి తొలగించటానికిగాని, చౌకును ఆకర్షవంతంగా చేయటానికి గాని కృషి జరుగలేదు. పట్టణాన్ని అందంగా ఉంచవలసిన పురపాలకసంఘం యీ విషయంలో అశ్రద్ధచేయటం దురదృష్టమని పేర్కొన్నట్లు చెబుతున్నారు.

రహదారులు మామూలుగానే వుంటూవున్నవి. హిందూకళాశాలకు ఎదురుగావున్న చల్లపల్లి రోడ్డు కొన్నిసంవత్సరాలుగాబాగులేకఉంటున్నది. రోడ్లకై కేటాయించిన పైకములో 62 శాతంమాత్రం ఖర్చుకావటం శోచనీయం. కౌన్సిలూ,కమీషనరూ రోడ్లను సక్రమంగా వుంచుటకు ఎక్కువశ్రద్ధ వహించాలి. లైట్లు తరచు ఆరిపోతూ వుండటంచేత ప్రజలు యిబ్బంది పడుతున్నారు. లైట్లు ఆరిపోని రోజంటూ లేదు. ఇందుకు పైనుంచివచ్చే సప్లయి లోపమంటారు. మునిసిపాలిటీ విషయంలో గవర్నమెంటుతోనూ, ఎలక్ట్రిసిటీ శాఖతోనూ సంప్రదించి కట్టుదిట్టం చేయాలి.

ఆక్రమణలు గత సంవత్సరం 608 పరిష్కరింపగా, యీ సంవత్సరం 213 మాత్రం పరిష్కరించారు. వెంటనే ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకునేలా కమీషనరు చూడాలి. పన్నుల వసూళ్ళలో జాగులేకుండా చూడాలి.

బందరు కౌన్సిల్‌కు ఉపసంఘాల నియామకం

బందరు, జనవరి 15:— బందరు పురపాలక సంఘానికి యీ క్రింది ఉపసంఘాలను నియమించారు.

ఆర్థికసంఘం :— శ్రీ హనుమకొండ నాంచారయ్య, శ్రీ వర్ది రంగారావు, శ్రీ ఎ. వి. రామారావు, శ్రీ కె. నరసింహారావు, శ్రీ పి. లక్ష్మణరావు శ్రీ జి.వి. పేంరాఘవస్వామి, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ వి. వెంకటస్వామినాయుడు.

పన్నుల అప్పీళ్ళసంఘం :— శ్రీ కె. కోటేశ్వరరావు, శ్రీ సిహెచ్. పాండురంగారావు, శ్రీ వి. ధర్మారావు, శ్రీ జి. ఆదినారాయణ, శ్రీ వి. కృష్ణారావు శ్రీ జి. రాఘవయ్య, శ్రీ యం. నాగేశ్వరరావు, శ్రీ కె. కామేశ్వరరావు, శ్రీ ఎ. కోటేశ్వరరావు, శ్రీ ఎస్. నాగేశ్వరరావు.

విద్యాసంఘం :— శ్రీ వి. రంగారావు, శ్రీ పి. సత్యనారాయణమూర్తి, శ్రీ వి. సూర్యనారాయణ, శ్రీ వి.ధర్మారావు, శ్రీ ఎ.వి. రమణారావు, శ్రీ కె. కామేశ్వరరావు.

పన్నులసంఘం :— శ్రీ ఎ. వి. రమణారావు, శ్రీ మీర్‌ఆలీ అక్బర్ ముసాఫీర్, శ్రీ వి. సూర్యనారాయణ, శ్రీ ఎస్. నాగేశ్వరరావు, శ్రీ వి. కృష్ణారావు, శ్రీ కె. నాగేశ్వరరావు.

ప్రజారోగ్యసంఘం :— శ్రీ వి. సూర్యనారాయణ, శ్రీ కె. వెంకట్రామశాస్త్రి, శ్రీ జి. ఆదినారాయణ, శ్రీ కె. నాగేశ్వరరావు, శ్రీ పి. వి. కృష్ణారావు, శ్రీ ఎస్. గురుమూర్తి.

పట్టణ ప్లానింగు సంఘం :— శ్రీ వి. ధర్మారావు, శ్రీ కె.సూర్యనారాయణరావు, శ్రీ మీర్‌ఆలీ అక్బర్ ముసాఫీర్, శ్రీ ఎ. కోటేశ్వరరావు, శ్రీ బి. హెచ్. నాగేశ్వరరావు, శ్రీ ఎల్.టి. జ్ఞానప్రకాశం (ప్రిన్సిపాల్, సివిల్ యింజనీరింగు కాలేజి), శ్రీ సిహెచ్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ సి.ఎల్. నరసయ్య.

పై అన్ని సంఘాలకు చైర్మన్ శ్రీ ఎస్. వి. గోపాలరావు అధ్యక్షులుగ వుంటారు.

శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ కొండా లక్ష్మన్ మంత్రులుగా నియామకంపట్ల హర్షం

డోర్నకల్, జనవరి 14:— శ్రీ డి. సంజీవయ్య నాయకత్వమున ఏర్పడిన మంత్రివర్గంలో డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యుడు ఆయిన శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారిని నియమించినందుకు డోర్నకల్ పురపాలకసంఘ అధ్యక్షుడు శ్రీ గండి సత్యనారాయణ డోర్నకల్ చేనేత సహకార సంఘ అధ్యక్షుడు శ్రీ మోరం లక్ష్మీనారాయణ, శ్రీ మూడే బోయిన పీరయ్య, మహమ్మద్ జాఫర్ రంగా చక్రధరరావు, వల్లభనేని నారాయణ, దళిత జాతీయసంఘ అధ్యక్షుడు శ్రీ. సాములు యింకా యితర ప్రముఖులు అభినందనలు తంతిద్వారా తెలియ పరిచారు. తెలంగాణా చేనేత ఉద్యమ నాయకుడు శ్రీ కొండా లక్ష్మన్ కూడ మంత్రివర్గ సభ్యునిగా నియమించ బడినందుకు డోర్నకల్ చేనేత సహకార సంఘ అధ్యక్షుడు శ్రీ మోరం లక్ష్మీనారాయణ హర్షం ప్రకటించారు.

ఎమ్మిగనూరు సమితి సమావేశం

ఎమ్మిగనూరు,జనవరి 14:— ఎమ్మిగనూరు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ కె. ఆర్. హనుమంతరెడ్డి అధ్యక్షతను జరిగింది. గంగులపాడు గ్రామంలో ఒక ప్రాథమిక పాఠశాల ప్రారంభించుటకు, గుడికల్లు నుండి సమితి సరిహద్దు వరకుగల రోడ్డు పునర్నిర్మించుటకు రూ 50,000 వరకు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను ప్రజలచేత, పంచాయతులచేత కొనుగోలు చేయించుటకు, పార్లపల్లె గ్రామంలో చేనేత పరిశ్రమాభివృద్ధికి అవకాశం కల్పించుటకు ఇద్దరు యితర కుటీర పరిశ్రమాభివృద్ధికి తోడ్పడుటకు, తీర్మానాలు చేశారు.

రెడ్‌క్రాస్ సంస్థకు చందాలు వసూలు చేశారు.



ఆంధ్ర సాంస్కృతిక ఉత్సవాలలో ఉస్మానియా లా కాలేజీ విద్యార్థి శ్రీ సి. ప్రభాకర్ తెలుగులో జరిగిన అంతర్ కళాశాల వక్తృత్వ పోటీలో ప్రథమ బహుమతి పొందారు.

1959-60లో ఉత్తమ గ్రంథాలు

బహుమతులిచ్చేందుకు హైదరాబాద్ ఆంధ్రసాహిత్య అకాడమీ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 15:— 1959—60 సంవత్సరానికి తెలుగుభాషలో 'ధంవోరేతులు' 'ఆంధ్రసారస్వతమునందలి వీర రసము' అనే వుత్తమ గ్రంథాలకు రెండు బహుమతులు యివ్వాలని ఆంధ్రసాహిత్య అకాడమీ కార్యవర్గం నిశ్చయించుకుంది.

పై విషయాలపై పోటీకివచ్చే గ్రంథాలు, 1960 సంవత్సరాంతంలోగా అకాడమీకి చేరాలి.

ఉపాధ్యాయునికి జాతీయ బహుమతి

తిరుపతి, జనవరి 15:— ఉపాధ్యాయులకు జాతీయ బహుమతులు ఇచ్చే పథకంక్రింద కేంద్ర విద్యాశాఖ తిరుపతి మునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీస్కూలు హెడ్మాస్టరు శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యంను ఎంచారు.

ఈ బహుమతిని స్వీకరించడానికి జనవరి 24 నుండి 26 వరకు ఢిల్లీలో జరిగే ఉత్సవంలో పాల్గొనడానికి ఆహ్వానించారు.

25 సంవత్సరాలుగా తిరుపతిలో జరుగుతున్న సాంస్కృతిక విద్యా కార్యకలాపాలతో శ్రీ సుబ్రహ్మణ్యంకు సన్నిహిత సంబంధం ఉన్నది. ఇక్కడ 15 సంవత్సరాలుగా జరుగుతున్న శ్రీ త్యాగరాజ ఉత్సవాలు జయప్రదంగా జరగటంలో వారు నిర్వహించేపాత్ర విస్మరించరాదని అనవచ్చును.

1,50,000 కార్యకర్తలు

స్వతంత్ర పార్టిలో చేరినట్లు శ్రీ జె. చంద్రమౌళి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గుంటూరు, జనవరి 15 :— రాష్ట్రంలో ఇంతవరకూ 1,50,000 మందికి పైగా కార్యకర్తలు తమ పార్టీలో చేరటం జరిగిందని గుంటూరు జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జె చంద్రమౌళి తెలియజేశారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే 20,000 దాకా సభ్యత్వం ఉందన్నారు.

ఈ రాష్ట్రంలో ఒక కోటిరూపాయల ఎన్నికల నిధిని సమకూర్చడానికి సంకల్పించడం జరిగిందన్నారు.

రాష్ట్ర జిల్లా సమావేశాలు ఏప్రియల్‌లో జరుగుతాయని శ్రీయుతులు శ్రీ సి. రాజగోపాలాచారి, కె. ఎం. మున్షి, ఎం. ఆర్. మసాని, ఎన్. జి.రంగా, పి.వి.మీనన్ వంటి అగ్రనాయకులు హాజరు కాగలరని భావిస్తున్నారు.

యద్దనపూడిలో సన్మానసభ

చిలకలూరిపేట, జనవరి 14 :— పూనూరు పంచాయితీల జాయింటు కమిటీకి యిటీవల జరిగిన పంచాయితీ యెన్నికల ఫలితంగా యెన్నుకోబడిన సభ్యులకు స్వాగతమివ్వటానికి, మాజీ సభ్యులకు వీడ్కోలు యివ్వటానికి, యిరువదికి 6 మైళ్ళ దూరములోనున్న యద్దనపూడి గ్రామములో యేర్పాటు చేయబడిన సభకు, స్థానిక స్వపరిపాలన రీజినల్ యిన్‌స్పెక్టరు శ్రీ యస్. కృష్ణయ్యచెట్టి అధ్యక్షత వహించారు. పంచాయితీల జాయింటు కమిటీ చైర్మన్ శ్రీ బి. వి. శివయ్య రీజినల్ యిన్‌స్పెక్టరుగారికి స్వాగతపత్రమును సమర్పించారు. స్వాగతపత్రములో 1958 సంవత్సరంలోనే యిక్కడ పూనూరు, గన్నవరము, యద్దనపూడి యనమదల, అనంతవరం, పసుమర్రు అను ఆరు గ్రామ పంచాయితీలు 10 మైళ్ళ నిడివిగల రు. 6.5 లక్షల వ్యయముకాగలపూనూరు పసుమర్రు రోడ్డు నిర్మాణమునకు మద్రాసు గ్రామ పంచాయితీ చట్టముక్రింద ఒక జాయింటుకమిటీ నేర్పరచుకొని రోడ్డు నిర్మాణములో సగము ఖర్చును భరించుటకు పూనుకొవాలని సగర్వంగా చెప్పుకొన గలుగు చున్నామని, అధికారులయొక్క సహకారము, సానుభూతి మాకు సకాలములో లభించుచున్న, యీకార్యమును అనుకొన్న వ్యవధిలో తృప్తికరముగా పూర్తి చేయగలమని తెలిపారు.

శ్రీ కృష్ణయ్యచెట్టిగారు తమ అధ్యక్షోపన్యాసములో యీ పంచాయితీలు 10 మైళ్ళ నిడివిగలరోడ్డు నిర్మాణమునకు పూనుకొనుట సాహసోపేతమైన కార్యమని, యీ పంచాయితీలు పూనూరు పంచాయితీల జాయింటు కమిటీ నిర్మాణ, నిర్వహణలు విగా గుంటూరు జిల్లాకేగాదు, ఆంధ్ర ప్రదేశమునకే మార్గదర్శకమైనదని కొనియాడారు. చట్టానుసారముగా, యీ జాయింటు కమిటీని గాదు, ఆంధ్ర ప్రదేశమునకే మార్గదర్శకమైనదని కొనియాడారు. చట్టానుసారముగా యీ జాయింటు కమిటీని నిర్మించుటలోనూ, చైర్మన్‌గా యీ కమిటీ నిర్వహణలు శాసన సభ్యులు శ్రీ బి. వి. శివయ్యగారి పట్టుదల. సేవాతత్పరతలు ప్రశంస నీయమైనవని, పంచాయతీ పరిపాలనలో ఒక్కకొత్త మార్గాన్ని సాధించి చూపించినారని పేర్కొన్నారు.

ఒంగోలు డివిజనలు హైవేస్ యింజనీరు శ్రీ కె. బాసారావుగారు యీరోడ్డు ప్లానులు, యెస్టిమేటులు తయారు చేయించుటలోను పవనిప్రారంభించి ప్రత్యేక గ్రాంటును పూర్తిగా సద్వినియోగ [illegible] కనుకమిటీ చైర్మన్ శ్రీ బి. వి. [illegible]య్యగారు చేసిన కృషిని ప్రశంసించారు.

మాజీ సభ్యులకు వీడ్కోలు పలుకుతూ, శ్రీ బి. వి. శివయ్యగారు యీ కమిటీ ప్రథమ నిర్మాణములోనున్న పంచాయితీ ప్రెసిడెంటులు, సభ్యులు సమాజ సేవాతత్పరతతో యిచ్చిన సహకారమునకు ధన్యవాదాలు చెప్పారు. అదే విధమైన దీక్షతో, సేవాతత్పరతతో క్రొత్తగా యెన్నుకోనబడిన సభ్యులు చేయూత నిచ్చి ప్రారంభించబడిన పూనూరు పసుమర్రు రోడ్డు నిర్మాణమును పూర్తి చేయుటకు కంకణము కట్టుకొనవలెనని, వారికి స్వాగతము చెప్పారు.

యద్దనపూడి గ్రామ పంచాయితీ చే శ్రీ బి. వి. శివయ్య గారికి స్వాగతపత్రము సమర్పించారు. కమిటీ సభ్యులు శ్రీ ముద్దన హనుమయ్యగారి వందనసమర్పణతో సభ ముగిసింది. సభానంతరము శ్రీ వెంకటరత్నం అతిథులకు అల్పాహారవిందు గావించారు. కమిటీలోని ఆరు పంచాయితీల అధ్యక్షులు, సభ్యులు, మార్కాపురం బ్లాకు పరిషత్ సభ్యులు శ్రీ కందిమళ్ళ శివయ్యగారు, ప్రత్తిపాడు బ్లాకు పరిషత్ సభ్యులు శ్రీ మన్నె చిన నాగయ్యగారు, పంచాయితీ పనుల అసిస్టెంటు యింజనీరుగారు, గుంటూరు డివిజనలు పంచాయితీ ఆఫీసరు శ్రీ సీతారామారావుగారుమొదలగువారు సభయందుపాల్గొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య

శ్రీ పూటుకూరి నరసింహారావు ప్రశంస

విజయవాడ, జనవరి 16:— శ్రీ దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి పదవికి ఎన్నుకోబడినందుకు తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ ఆంధ్రప్రదేశ్ హరిజనసేవకసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ పూటుకూరి నరసింహారావు ఇలా ఒక ప్రకటన చేశారు:

"శ్రీ దామోదరం సంజీవయ్య ఉత్సాహవంతమైన ఆదర్శజీవితం గడిపే హరిజనయువకుడు, నాయకులు. ఒక్క హరిజనులకేకాక ముక్కోటి ఆంధ్రుల ఆంధ్రేతరుల ప్రేమాభిమానాల గౌరవానికి తన సహజ సౌమ్యతవల్ల పాత్రులైనారు. వీరు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడటం ఆనందించతగ్గ విషయం. ఆంధ్రులు, హరిజనులు, కళాకారులు నాకు తెలిసినంతవరకు శ్రీ సంజీవయ్య ముఖ్యమంత్రి అయినారన్న విషయం తెలియగానే పొందిన ఆనందం ఈమధ్యఎప్పుడూ పొందివుండరనుటలో అతిశయోక్తి లేదు. అస్పృశ్యతానివారణకు, హరిజనోద్ధరణకు రాష్ట్రాభివృద్ధికి దేశసమైక్యతకు శ్రీ సంజీవయ్య నిరంతరం నిర్విరామకృషి చేస్తారనుటలో ఎవరికీ సందేహం లేదు.

"హరిజనాభ్యుదయానికీ, అస్పృశ్యతా నివారణకు, ఆంధ్రప్రదేశ్‌లో గాంధీజీ ముఖ్యశిష్యులగు ఆచార్య భన్సాలీ, హరిజన సేవక్‌సంఘము అప్పనంమీద సంచారంచేయుచున్నఈ రోజులలో ఒక హరిజనయువకుడు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అగుట గాంధీజీ స్వతంత్ర భారతదేశంయొక్క రూపురేఖలుగురించి కన్న మధురస్వప్నాల ప్రతిరూపం.''

సైకిలు దొంగతనానికి కఠినశిక్ష

పాలకొల్లు, జనవరి 14 :— పాలకొల్లు సబ్ మేజిస్ట్రేటు శ్రీ పి. శాస్త్రులు నాయుడు చొప్పల ఆశీర్వాదం (అంకలకోడేరు) అనువానికి సైకిలు దొంగిలించిన నేరానికి మూడు నెలలు కఠినశిక్ష విధించారు.

తెలుగు భాషా బోధకు తెలుగు పండితులనే వేయాలి

పశ్చిమ గోదావరిజిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు సూచన

తాడేపల్లిగూడెం, జనవరి 15 :— లోయర్ ఫారాలలో తెలుగుభాషను బోధించుటకు తెలుగు పండితులను మాత్రమే నియమించాలనే ఉత్తర్వును అమలుజరిపి ఆంధ్రభాషకు న్యాయం చేయించాలని జిల్లాపరిషత్తును కోరుతూ యిక్కడ సమావేశమయిన పశ్చిమ గోదావరిజిల్లా ఉపాధ్యాయ పండితపరిషత్తు 21 వ వార్షిక సమావేశ సర్వసభ్య సభ తీర్మానించినది.

సమావేశానికి శ్రీ జె. సి. ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముందుగా కార్యదర్శి శ్రీ గారపాటి శేషగిరిరావు ప్రతినిధులకుస్వాగతం చెప్పారు ప్రభుత్వ కళాశాలలోని ప్రాచ్యభాషా భోధకులైన పండితులనకు తెలుగ ఎం. ఏ. లతో సమానపు జీతపు స్కేళ్ళు యివ్వించాలని, హయ్యరు సెకండరీ స్కూలులో 6, 7, ఫారములలో తెలుగు, సంస్కృతము బోధించు ప్రాచ్యభాషా బిరుదం కలవారికి కూడా పై జీతపు స్కేళ్ళను యివ్వించాలని, ప్రతి ఉన్నతపాఠశాలలో సంస్కృతం ఉర్దూ పండితులవలె ఒకటవగ్రేడు తెలుగు పండితుని నియమించాలని తెలుగు పండితునకు 24 పీరియడ్లు కనీసపుపని చాలా భారంగా వున్నందున 3 పిరియడ్లు తగ్గించవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మరో తీర్మానంలో 60—4—120 స్కేలుపై పనిచేయుచున్న ఒకటవగ్రేడు పండితునకు (స్కూల్ ఫైనల్ లేనివారికి కూడా) క్రొత్తస్కేళ్ళలో ఒకటవ పండితునకు నిర్ణయించబడిన 90—200 జీతపుస్కేలు యివ్వించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎం. ఏ. ప్యాసయిన ప్రాచ్యభాషా పండితునకు పండితుల ట్రైనింగులని, బిఇడి. అవసరం లేకుండా 6, 7, ఫారములకు భోధించుటకు అర్హత కల్పించాలని, ప్రాచ్యభాషా పండితులు బి. ఏ. ప్యాసయి పండితుల ట్రైనింగు పొందినచో బి. ఇడి. లతో సమానముగా జీతం పొందుచూ చేసిన ఒకటవగ్రేడు సర్వీసునుకూడా లెక్కించి హెడ్మాస్టరుగా నియమించే అవకాశం యివ్వించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

పి. ఒ. ఎల్. ప్యాసయి, ప్రాచ్యభాషాపండితులకు కూడా రెండుడిగ్రీలున్నపండితులకుయిచ్చే మూడు అడ్వాన్సు యింక్రిమెంట్లను యివ్వించవలసిందిగా 15 సంవత్సరాల సర్వీస వున్న 2 వ గ్రేడు పండితులకు ఒకటవగ్రేడు పండితుల జీతము వీయవచ్చునను ప్రభుత్వ ఉత్తరువును సవరించి, 10 సంవత్సరములు సర్వీసువున్న వారికి రెండవగ్రేడు జీతము యివ్వవలసిందని ఉభయభాషాప్రవీణ, విద్వాన్ (మద్రాసు) బిరుదములు గలవారికి రెండవ డిగ్రీ అక్కరలేకయే మూడు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు యివ్వవలసిందని సర్టిఫికేట్లు ట్రైనింగు అవసరములేకుండానే, 6, 7, ఫారములకు బోధించుటకు అర్హత కలిగించవలసిందనీ బి. ఏ. డిగ్రీతో సమానముగా గుర్తింపబడిన ప్రాచ్యబోధకులకు భాషా బిరుదములుపొందిన రెండవగ్రేడుపండితులకు అన్‌ట్రైన్డు గ్రాడ్యుయేట్లకుయివ్వు 64—120 జీతపు స్కేలును యివ్వించ వలసిందనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ప్రాచ్యభాషాబిరుదులు పొందిన పండితులు బి. ఏ. పరీక్ష ప్యాసయినచో వారికి పోస్టుగ్రాడ్యుయేట్లతో సమానముగా గుర్తించి, డిగ్రీ యివ్వవలసిందని ఆంధ్ర విశ్వకళాపరిషత్తును కోరారు. పశ్చిమగోదావరిజిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు 21 వ వార్షిక సమావేశం శ్రీ జె. పి. ప్రసాద్ గారి అధ్యక్షతను సమావేశమై యీ దిగువ వారిని కార్యనిర్వాహకవర్గంగా ఎన్నుకున్నారు:

శ్రీ పిల్లలమర్రి మార్కండేయశాస్త్రిగారు అధ్యక్షులు, శ్రీ గరిమెళ్ళ గంగాధరశాస్త్రి ఉపాధ్యక్షులు, శ్రీ గారపాటి శేషగిరిరావు కార్యదర్శి శ్రీ తంగిరాల సుబ్బావధాని సహాయ కార్యదర్శి, శ్రీయుతులు చామర్తి సత్యనారాయణ, వారణాసి వెంకట్రావు, రాంపల్లి శ్రీరామచంద్రమూర్తి, సి. హెచ్. చినవెంకట్రాజు, ఎన్. రామప్పయ్య వేదుల సూర్యనారాయణశర్మ, (కోశాధికారి,) సి. హెచ్. నరసింహమూర్తిగార్లు కార్యనిర్వాహక వర్గ సభ్యులు.

నాటకకళాపరిషత్తు ఉత్సవాలు మార్చినెలకు వాయిదా

తణుకు, జనవరి 16— తణుకులో జనవరి 20, 21, 22, 23,—24 తేదీలలో జరుగబోవు ఆంధ్రనాటకకళాపరిషత్తు మహాసభలు అనివార్యకారణాలవల్ల వాయిదా పడ్డవని తెలియపరచుటకు ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ చింతిస్తున్నారు. ఆహ్వానసంఘం, పరిషత్తు కార్యవర్గం మార్చినెలకు వాయిదావేయుటకు నిర్ణయించారు. నాటక, నాటక సమాజాలవారు, యితర ఆహ్వానితులు, యావజ్జీవసభ్యులు పై అసౌకర్యములకు మన్నించవలసినదిగా కోరుచున్నారు.

వినుకొండలో త్యాగరాజ మహోత్సవాలు

వినుకొండ, జనవరి 14:— శ్రీ త్యాగరాజస్వామి ద్వితీయారాధన మహోత్సవాలు శ్రీ వినుకొండ కోదండరామస్వామి ఆలయంలో 18 లగాయతు 22 వరకు కళ్యాణాలు, భజనలు, ఉపన్యాసాలు, గానసభలు హరికథలు జరుగుతాయి.

దుర్మరణం

మంగళగిరి, జనవరి 13:— గుండిమెడ కాపురస్తుడు అనుమోలు వెంకటేశ్వరరావుగారు ఒరిస్సా రాష్ట్ర రాయఘడ్ ప్రాంతాలలో అడవులకు జీపుకారుమీద వేటకు వెళ్ళుతుండగా ప్రమాదవశాత్తు జీపునుండిక్రింద పడి, తలపగిలి మరణించారని ఇక్కడకు సమాచారం తెలిసింది. వారిమృత దేహం హరిస్వగ్రామానికి తీసుకొనివచ్చి దహన సంస్కారం జరిపినట్లు తెలుపుటకు విచారాన్ని తెలియ జేస్తున్నారు. వీరికి భార్య ఒక పిల్లడు, యిద్దరు ఆడపిల్లలు వున్నారు. వీరు గొప్ప భూస్వామి. (ప్ర. వి.)

సంస్కరణ వివాహం

విజయవాడ, జనవరి 16 :— సర్వోదయ నాయకులు, శ్రీ గోరా (గోపరాజు రామచంద్రరావు) పెద్ద కుమారుడు శ్రీ లవణం వివాహం ప్రఖ్యాత తెలుగు కవీశ్వరులు శ్రీ జాషువా కవి కుమార్తె కుమారి హేమలతతో సేవగ్రాం గాంధీజీ ఆశ్రమంలో జనవరి 12న జరిగింది.

హరిజనేతర వివాహాలనే తమ ఆశ్రమంలో జరుపడానికి అనుమతించాలని గాంధీజీ నియమం. ఆ నియమం ప్రకారమే యీ వివాహం సేవాగ్రాంలో జరుపడానికి నిర్ణయం జరిగింది. పదకొండు సంవత్సరాల క్రిందట గోరాగారి పెద్ద కుమార్తె శ్రీమతి మనోరమ వివాహం శ్రీ అర్జునరావుతో జరిగిన తర్వాత ఆశ్రమంలో జరిగిన వివాహం ఇదే.

శ్రీ లవణం, శ్రీమతి హేమలత సేవగ్రాం నుండి హైదరాబాద్ మీదుగా నేటి వుదయం ఇక్కడి వచ్చారు.

ఆదోనిలో గ్రామీణ పారిశ్రామిక ఎస్టేటు

పై ఆర్థిక సంవత్సరం నుండి ప్రారంభించే సంకల్పం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కర్నూలు, జనవరి 13:— **మూడున్నరలక్షల రూపాయల వ్యయంతో గ్రామీణ పారిశ్రామిక ఎస్టేటు మంజూరైంది. రాబోయే ఆర్థిక సంవత్సరంనుండి ఆదోనిలో ఒక నూతన గ్రామీణ పారిశ్రామిక ఎస్టేటును ప్రారంభించాలని సంకల్పించటం జరిగింది.**

నెల్లూరులో శ్రీ టి. అంజన్‌కు సన్మానం

నెల్లూరు, జనవరి 12:— ప్రసిద్ధ జ్యోతిశ్శాస్త్రజ్ఞుడు, 'మాంత్రిక చక్రవర్తి' బిరుదాంకితులు ప్రొఫెసర్ టి. అంజన్‌గారికి పౌరులుతరఫున నిన్న ఇక్కడ జరిగిన సన్మాన సభలో రు. 1,600 బహూకరించారు.

ఆస్థాన కవీశ్వరుడు శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి యీసభకు అధ్యక్షతవహిస్తూ, శ్రీ అంజన్‌తో తమకు 30 ఏండ్లక్రిందట పరిచయం యేర్పడినదని, అనేక సభలు, సమావేశాల్లో శ్రీ అంజన్ తమ ప్రతిభా విశేషాలను ప్రదర్శించి మెప్పుబడసినారని అన్నారు.

శ్రీ జటావల్లభుల పురుషోత్తం మాట్లాడుతూ జ్యోతిశ్శాస్త్రం, మాంత్రిక శాస్త్రం మొదలగు గుప్తవిద్యలలో కృషిచేసి పేరు సంపాదించిన శ్రీ అంజన్‌కి సన్మానం జరుగుతున్నందుకు తమ హర్షం ప్రకటించారు. నక్షత్రశాస్త్రంవలె జ్యోతిశ్శాస్త్రం కూడా ఒక సైన్సుగా పేర్కొనవచ్చునని చెబుతూ, భారతదేశంలో ఆంగ్లేయ పరిపాలన అంతాన్ని గూర్చి ప్రాచీన గ్రంథంలో పేర్కొన్న శ్లోకాన్ని చదివి వినిపించారు. సమస్తప్రపంచానికి భారతదేశం యీ విషయంలో విజ్ఞానభిక్ష పెట్టినదని కూడా వారు వివరించారు. ఆదేవిధంగా మంత్రశాస్త్రం యేదో మూఢనమ్మక మని త్రోసివేయుటకు వీలులేదని, మన ప్రాచీనులు పేర్కొన్న అనేక ఉదాహరణలు, ప్రయోగాలు నేడు వివిధదేశాల్లో బుజువు అవుతున్న వని శ్రీ పురుషోత్తం వివరించారు.

శ్రీ మోచర్ల రామకృష్ణయ్య మాట్లాడుతూ శ్రీ అంజన్ మంత్రప్రభావాన్ని, కవితాశక్తిని సోదాహరణంగా వివరించారు. శ్రీయుతులు స్వయంపాకుల వెంకటశేషశాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వరశాస్త్రి, మొగళ్ళూరు శివయ్య గారలు తమ అభివందనాలు తెలియచేస్తూ మాట్లాడారు.

శ్రీ అప్పల ఆంజనేయులు కాశ్మీరు శాలువ, పూలమాలతో శ్రీ అంజన్‌ని సత్కరించారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి ఆశీర్వదిస్తూ పంపిన ప్రసాదం శ్రీ అంజన్‌కి సమర్పించారు.

ఈ సన్మానసభ జయప్రదంగా జరగాలని, రాయలసీమ సాహిత్య పరిషత్తు తరఫున, మరి కొందరు శుభసందేశాలు పంపారు. సన్మాన సంఘం తరఫున శ్రీ మునుగంటూరు వెంకట సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జనవరి 16 :— కృష్ణానది ఆనకట్టమీద ఈ ఉదయం 6 గంటలకు 3.9 అడుగుల నీరు ప్రవహిస్తున్నది.

సాలూరు తాలూకా రామభద్రపురం సమితి అధ్యక్షుడు శ్రీ గంది పైడిపునాయుడు

ఆంధ్ర మునిసిపలు ప్రాథమికోపాధ్యాయుల సభ

ఫిబ్రవరి 27, 28 లలో జరిపే సన్నాహాలు

విజయవాడ, జనవరి 16:— ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ప్రాథమికోపాధ్యాయులమహాసభ విజయవాడలో ఫిబ్రవరి 27, 28 తేదీలలో జరిపే సంకల్పంతో ఈ రోజున డాక్టరుకోనేరు మధుసూదనరావుగారు అధ్యక్షుడుగా, శ్రీ శంకరకృష్ణమూర్తి కార్యదర్శిగా ఒక ఆహ్వానసంఘం ఏర్పడింది.

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, మునిసిపల్ పరిపాలనామంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి, విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభి రామారావు గారలను ప్రముఖవిద్యావేత్తలను ఆహ్వానించడానికి నిర్ణయించారు.

విద్యాసంస్థలపై పలువురి పెత్తనం

[illegible], జనవరి 14:— ఎన్నిసార్లు ప్రవాసిరా జిల్లాబోర్డుక్రింద జరిగిన పనులబిల్లులుచెల్లించుటకు నిధులనుప్రభుత్వం సమకూర్చలేదనీ, కొత్తపనులకు నిధులు కేటాయించుటంజరుగలేదనీ, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ వెంగళరావుతెలియజేస్తున్నారు.

జిల్లా పరిషత్తు ఏర్పడినతరువాత వివిధ రకాల పాఠశాలలమీద విభిన్నశాఖలు అధికారం వహించడంతోఉపాధ్యాయులపరిస్థితి చాలాఆయోమయంగా తయారయింది.

కొత్తయేర్పాటుప్రకారం బ్లాకుప్రాంతాల్లోని ప్రాథమిక విద్యా సమితుల అధ్యక్షుల పర్యవేక్షణక్రింద ఉంది, మున్సిపల్‌నాన్‌బ్లాకు ప్రాంతాలలో ప్రభుత్వంఆధీనంలో వుంది. బాలికల ప్రాథమికస్కూళ్ళు నేరుగా హైదరాబాద్ఇన్‌స్పెక్ట్రెస్ క్రిందఆ స్కూళ్ళున్నవి. మున్సిపల్ ప్రాంతాలు కానిచోట్ల ఉన్న సెకండరీవిద్యా జిల్లాపరిషత్తు నిర్వహణలో వున్నవి. మున్సిపల్ ప్రాంతంలో ప్రభుత్వ పర్యవేక్షణక్రింద పనిచేస్తున్నవి.

ఉస్మానియా ప్రాచ్యగ్రంథ ప్రచురణ సంస్థ కృషి

70 వ వార్షికోత్సవంతో [illegible] ప్రశంసలు

హైదరాబాద్, జనవరి 16:— ఉస్మానియా ప్రాచ్య గ్రంథ ప్రచురణల సంస్థ 70వ వార్షికోత్సవం జనవరి 25 నుంచి 28వరకు, భారత ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖ, ఆంధ్ర ప్రభుత్వం, ఉస్మానియా విశ్వవిద్యాలయాల సంయుక్త ఆధ్వర్యాన జరుగుతుంది.

జనవరి 25న వుదయం 10—30 గంటలకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ నవార్ ప్రారంభోత్సవం చేస్తారు.

నాలుగు రోజుల పాటు జరిగే యీ కార్యక్రమంలో జనవరి 25న ఒక సారస్వత సమావేశంకూడా జరుగుతుంది. ఇందులో, ఆసియా, యితర పశ్చిమ దేశాల పండితులు పాల్గొంటారని ఆశిస్తున్నారు. కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ మౌలానా హాఫీజ్ మొహమ్మద్ ఇబ్రాహీం సాహెబ్, 25న 3 గంటలకు జరిగే యీ సారస్వత సమావేశానికి అధ్యక్షత వహించ గలరని అనుకుంటున్నారు.

"ఆధునిక శాస్త్ర పరిజ్ఞాన ప్రకాశంలో ప్రాచ్య శాస్త్రాల పునరుద్ధరణ"పై ఒక సమాలోచన, "ప్రాచ్య అరబిక్ శాస్త్రాల అధ్యయనం ప్రస్తుతం ఆవశ్యకత"పై మరొక సమాలోచనా, ఎంతో ఆసక్తిని రేకెత్తించుతాయను కుంటున్నారు.

ఆసియా భాషల విలువైన లిఖిత ప్రతాలూ, భారత దేశంలోని పరిశోధనా విషయాలూ కల ఒక ప్రదర్శనను విద్యా మంత్రి శ్రీ ఎస్.బి. పి. పట్టాభి రామారావు ప్రారంభిస్తారు. కొందరు ప్రముఖ కవుల సమావేశంకూడా ఏర్పాటు చేశారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి, ఆహ్వాన సంఘానికి అధ్యక్షుడు. ఈ సంస్థ యీ 70 సంవత్సరాలుగా, ప్రాచ్య మహాకావ్యాలనూ, ముఖ్యంగా మధ్య ప్రాచ్య, శాస్త్రాలనూ, కళలనూ తెలుగులోకి తీసుకొనివచ్చి, మువారు 170 గ్రంథాలను 370 సంపుటాలుగా ప్రకటించిందని, ఇలాంటి కృషి చేసిన ఏకైక సంస్థ యిది అని శ్రీ డి. ఎస్. రెడ్డి అన్నారు.

"అరబిక్ లోని మూల విషయాలనెన్నింటినో ప్రపంచానికి అందజేసి యీ సంస్థ భారత దేశానికే పేరు తెచ్చింది. ఈ సంస్థ ప్రచురణలు, ప్రాచ్య శాస్త్రాలలోని క్రొత్త విషయాలను వెలుగులోకి తేవటమే కాక భారత దేశానికి యితర దేశాలకూ మధ్యవున్న స్నేహ సంబంధాలను దృఢతరం చేశాయి." అన్నారు శ్రీ డి. ఎస్. రెడ్డి.

ఈ సంస్థ ఒక విజ్ఞాన సర్వస్వంలో పాశ్చాత్య మిక యుగపు ఇండో యిరేనియన్ వేదాంతి శాస్త్రజ్ఞుడు, చరిత్ర కారుడు అయిన 'ఆల్, బిరూనీ' ఖగోళశాస్త్రాన్ని, 9 శతాబ్దాల అనంతరం ప్రప్రథమంగా ప్రకటించింది.

'నూతన గ్రంథసంపద'లో యీ మధ్య క్రొత్త చేర్పులు ప్రాచ్య విజ్ఞానంలో అత్యుత్తమశ్రేణికి చెందినవనీ, విశ్వవిజ్ఞానానికి అమూల్య కానుక అనీ ప్రస్తుతించ బడినాయి.

కేంద్ర శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీరు, యీసంస్థ భవనానికి ఫిబ్రవరి 1న ఉదయం 10—30 గంటలకు శంకుస్థాపన చేస్తారు.

ఎర్నాకులం, జనవరి 16:— పంచాయతీ అధ్యక్షులు, బ్లాక్ డెవలప్‌మెంట్, సలహా సంఘం అనధికార ఉపాధ్యక్షుల ప్రతినిధుల సమావేశంలో శ్రీ నెహ్రూ 'కేరళ పంచాయత్‌రాజ్'కు వచ్చే సోమవారం ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ పథకం వలన 20 నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ బ్లాకుల క్రిందవున్న పంచాయతులు సంపూర్ణమైన పరిపాలనా వ్యవస్థలుగా రూపొందించ బడతాయి.

ఇప్పటికి అంతా చాల బాగుగా వుంది!

పొరుగులు పట్టుకపోయి తీయడంలో బాధంటూ లేదు...కాగితాలు అన్నీ కలగా పులగంగా కలిసిపోవడంలేదు...సైక్లుతో స్థలమంతా ఆక్రమింపకోవడంలేదు... కాగితాలు కనపడక చిర్రుబుర్రు లాడడంలేదు, అల్విన్ ఫైలింగ్ కేబినెట్ ల స్థలం తక్కువలో ఎక్కువ వెసులుబాటు వుండేటట్టు అతి జాగ్రత్తగా తయారుచేయబడినవి. గాల్వనైజ్డ్ బాల్ బేరింగ్ లతో ఎక్కడపడితే అక్కడే నిలిచేటట్టుగా తయారుచేయబడినందున డ్రాయర్లు ముట్టుకుంటేనే సాఫీగా వెలుపలికి రావడం, అలా నెట్టగానే లోపలికి పోవడం జరుగుతుంది కోరినవారికి కంప్రెసర్ లతోగాని లేదా ఆధునికమైన సస్పెండింగ్ ఫైలింగ్ సిస్టమ్‌కు అనువుగా రెయిల్స్‌తోగాని ఏది కావాలంటే అది 2, 3 లేదా 4 డ్రాయర్లుగల కేబినెట్ లు లభ్యం కాగలవు. అతి జాగ్రత్తగా ఎన్నుకోబడిన లోహాలతో సాంకేతిక ప్రవీణులైన అల్విన్ పనివారు రోనియోవారి సహాయ, సహకారాలతో పనిచేస్తూ వున్నందున, మా ఫైలింగ్ సామగ్రిలో అదనపు విశేషాలు అన్నీ కలవు.



మేలిరకమూ దీర్ఘకాలం మన్నిక ఫైలింగ్ ఎలిమెంట్లు

అల్విన్ H రోనియో లి.

సి-13, మిషన్ రో ఎక్స్‌టెన్షన్ కలకత్తా-1 బ్రాంచీలు: బొంబాయి, మద్రాసు, హైద్రా

హైదరాబాద్ అల్విన్ మెటల్ వరి

సనత్‌నగర్, హై

శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

బంగుళూరులో విద్యార్థులకు నెహ్రూ హితవు

సదాశివనగర్, జనవరి 16:— ప్రధాని శ్రీ నెహ్రూ విద్యార్థుల నుద్దేశించి విద్యార్థులు తమ బాధ్యతలను గుర్తెరిగి, భవిష్యత్తులో వారు నిర్వహించవలసిన మహత్కార్యానికి సన్నద్ధులు కావాలని అన్నారు.

ఇక్కడ సెంట్రల్ కాలేజీ క్రికెట్ గ్రౌండ్సులో ఏర్పాటుచేసిన విద్యార్థి సభలో ప్రసంగిస్తూ, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో అపరిమితంగా వస్తున్న మార్పుల్ని విద్యార్థులు జ్ఞాపకం చేసుకుంటూ వుండాలని హెచ్చరించారు.

విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఏటి వంటి తను పొంది రేపటి సమస్యలను పరిష్కరించగల శక్తిని పొందాలని, సాహసోపేత కార్యాలు చేయవలసిన నేటి ప్రపంచంలో నిర్మాణాత్మకమైన కృషి చేయవలసిన బాధ్యత విద్యార్థులపై కలదని శ్రీ నెహ్రూ ప్రసంగించారు.

"ప్రపంచంలో ఇంతటి మహత్తరమైన మార్పులొస్తున్న కాలంలో పయనించగల అదృష్టం ఈనాటి విద్యార్థులకు దక్కింది. వారు బలవంతులైతే అనేకానేక ఇజాలవాదాలకు, ప్రతిభలకు లోనయ్యే ప్రమాదం వుండదు. అలా అయినపక్షంలో బలహీనమైన ఇజాలు, సిద్ధాంతాలు—అవి ఎంతబలమైనవైనా, బలహీనమైపోతాయి." అన్నారు శ్రీ నెహ్రూ.

"నేను ఈనాటివాణ్ని కాదు. పూర్వకాలం వాడిని. మీరు భవిష్యత్తుకోసం వున్నారు. ప్రపంచంలో అద్భుత పరిణామాలేర్పడే యుగంలో మీ రున్నారు" అన్నారు శ్రీ నెహ్రూ.

"జాతి అభివృద్ధికి మన్నికగల ప్రజలే దోహదం చేస్తారు. బలహీనులైనవారు ఎందరున్నా ప్రయోజనం వుండదు." శీలసంపదల అవసరాన్ని గురించి ప్రస్తావిస్తూ, భారతీయులకు శీలసంపదలే పెట్టని ఆభరణాలు అన్నారు శ్రీ నెహ్రూ. ప్రజాస్వామిక పునాదులపైన భవిష్యత్తు నిర్మించుకోవడానికి మానసిక శక్తి, శీలసంపద, శారీరదార్ఢ్యం అవసరం అని శ్రీ నెహ్రూ తన ఉపన్యాసంలో పేర్కొన్నారు.

స్కూళ్లలోనూ, కాలేజీలలోను విద్యార్థులు శీలాన్ని పెంపొందించుకుంటూ మానసికంగా అభివృద్ధి చెందాలి. అయినప్పుడు భవిష్యత్తులో తమ కర్తవ్యాన్ని నెరవేర్చుకోగలుగుతారు." అని నెహ్రూజీ వక్కాణించారు.

ఇండియా భవిష్యత్తును గురించి తనకు శాశ్వతమైన అనుమానంలేదని, అయితే ప్రజలు తమ పాత్రను సక్రమంగా నిర్వహించాలని శ్రీ నెహ్రూ వక్కాణించారు. ప్రజలకు కానిది భారతదేశంలో ఏమీలేదు. అయితే ప్రజలను మించిన బాధ్యత వున్నది అన్నారు. దేశంలో ప్రమాదకర విషయాలు కొన్ని వున్నాయి. వాటి విషయంలో ప్రజలు తగు జాగ్రత్తతో వుండాలి. శీలము, క్రమశిక్షణ లోపించడం వల్లనే తను చెప్పిన ప్రమాదకరమైన దోరణులు బయల్దేరడానికి కారణం అన్నారు. ప్రమాదకరమైన ఈ ప్రపంచంలో అనేక విషమ పరిస్థితులను, సమస్యలను ఎదుర్కోవలసివున్న దనీ, అది విద్యార్థులు మరచిపోరాదని శ్రీ నెహ్రూ వక్కాణించారు. తాముగా సర్వసన్నద్ధులైతేనే వీటిని పరిష్కరించుకో వీలు పడదని అన్నారు. ప్రస్తుతం యువకుల ప్రవర్తన చూస్తే తనకే అప్పుడప్పుడు అనుమానం కలుగుతువున్నదనీ, ఇందుకు కారణం క్రమశిక్షణా రాహిత్యమేనని, చిన్న చిన్న విషయాలలో ప్రమేయం కల్పించుకుని మహత్తర బాధ్యతను మరచిపోతున్నారేమోనని అనుమానం తనకు కలుగుతున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

తాను ఎంతో సంతృప్తికరమైన జీవితం గడుపుతున్నాననీ, అందుకు కారణం తన ప్రధాని పదవికాదనీ, ఉపయోగకరమైన కార్యభారాన్ని వహించడమనీ అన్నారు నెహ్రూ. తెచ్చిపెట్టుకున్న ఆనందం తాత్కాలికమే కాగలదు. తను చేస్తున్న కృషిలో తాను తృప్తిపొందగలననీ, దాని ఫలితాలకొరకు ఎదురుచూడననీ, ఒకవేళ ఫలితాలు ఎక్కువ ఆనందాన్నిస్తే యివ్వవచ్చు— అది వేరేవిషయం — అన్నారు నెహ్రూ.

విద్యార్థులకు ఏదో సలహాలియ్యాలని తన అభిప్రాయం కాదు. పూరికే సలహాల నివ్వడంవల్ల ప్రయోజనంలేదు. అది అంత ఉపయోగకరమూ కాదు. కనుక వారితో పరస్పర సంభాషణలు జరిపినట్లయితే, వారికి తాను సన్నిహితుడు కాగలడనీ, కేవలం ఉపన్యాసాలవల్ల ప్రయోజనంలేదని శ్రీ నెహ్రూ అన్నారు. పూర్వకాలంలో గురుకులాశ్రమాచారాలను జ్ఞప్తికితెస్తూ, ప్రతి గురువువద్ద అనేకమంది విద్యార్థులుండేవారు. వారితో ప్రతి ఒక్కరితో గురువుకు సన్నిహిత సంబంధం వుండేది. ఈ విషయంలో అధ్యాపకులు విద్యార్థులతో యిటువంటి సత్సంబంధాలే ఏర్పరచుకోవాలని అన్నారు. జీవనమార్గం ఎవరికి వారుగా ఏర్పరచుకోవాలి. విద్యవల్ల మానసిక, శారీరక పటిష్టత ఏర్పడుతుంది అని శ్రీ నెహ్రూ ఉపన్యాసంలో అన్నారు.

విద్యవల్ల శారీరక, మానసిక పరిణామాలకు [illegible] పరీక్షలవల్లకాదు. జీవి[illegible] [illegible]ను తెలుసుకోవడానికి పిలైన మార్గంలో విద్యలు సర్పిస్తున్నాయి. అది మానవుని మనస్సు ప్రపంచంలో తిరగడం మొదలైననాడే మొదలైంది." అన్నారు నెహ్రూ.

"మానవునికీ, మృగానికీ వున్న తేడా ఏమిటంటే మానవుడు నవ్వగలడు, మృగం నవ్వలేదు. మరీ భేదం ఏమిటంటే మానవునికి జ్ఞాపకశక్తి వున్నది. పురోభివృద్ధిని మానవుని మేధస్సు అనుసరించి జ్ఞాపకం పెట్టుకుంటున్నది, అన్నారు నెహ్రూ.

విద్యార్థులసభలో ప్రసంగిస్తుంటే, యాభై సంవత్సరాలనాడు, తాను డిగ్రీ తీసుకున్నప్పటి విషయం జ్ఞాపకం వచ్చింది. అది ఇంగ్లండులో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో శ్రీ నెహ్రూ డిగ్రీ పుచ్చుకున్న రోజు. అది జ్ఞాపకంవచ్చి నెహ్రూజీ నవ్వుతూ అన్నారు: "మీకూ నాకూ 50 సంవత్సరాల తేడావున్నది. అర్ధశతాబ్దం కరిగిపోయింది. 50 సంవత్సరాలనాడు వున్న పరిస్థితుల వేరు. ఈనాటి పరిస్థితులు వేరు, అన్నారు నెహ్రూ.

ఈనాడు విద్యార్థులలో ప్రసంగించటంలో తన శాయశక్తులా కృషిచేసి వారివారి సమస్యలను అర్థం చేసుకోవలసి వస్తున్నదని, భారత యువకుల సమస్యలు జీర్ణంచేసుకోవలసివస్తున్నదని అన్నారు. తన తరంవారిలో చాలామంది కన్నా ఈ విషయంలో తాను కృతకృత్యుడైనట్లు నెహ్రూ చెప్పారు. ఎక్కడ మనమున్న వెనకదారి, ముందు విషయాలు ఆలోచించటం హాస్యాస్పదం. 50 సంవత్సరాలనాడు ఇండియా వున్నస్థితివేరు. ఆదృష్టితో ఈనాటి భారత దేశాన్ని, ప్రపంచాన్నిపరిశీలిస్తే ప్రయోజనంలేదు.

50 సంవత్సరాలలో ప్రపంచం ఎంతో మారిపోయింది. స్వాతంత్ర్యానికి పూర్వపుస్థితిని జ్ఞప్తికితెస్తూ, అప్పటికీ యిప్పటికీ యున్న మార్పులు రావడానికి కారణం, అవిరామకృషి, దీక్ష, త్యాగం అన్నారు. వీటివల్ల మనజాతి, ప్రజలు నిలబడ గలిగారు. ఈనాడు యువకులకు అపూర్వావకాశాలున్నాయి. సమున్నతులు కాగల అవకాశాలెన్నో వున్నాయి. పూర్వం యిన్ని అవకాశాలు వుండేవికాదు అన్నారు శ్రీ నెహ్రూ.

నిరుద్యోగ సమస్య ప్రసక్తికితెస్తూ దేశంలో ముఖ్యంగా పల్లెలలో నిరుద్యోగ సమస్య పెరిగి పోయిందనీ, అయితే ఉద్యోగావకాశాలు పెరిగిన వనీ, ఆర్థికాభివృద్ధి పెరిగినదనీ అన్నారు. తాము సంధియుగంలో వున్నారు. ఒక ఉద్యోగం నుండి మరో ఉద్యోగానికి మారడం అంత తేలికైన విషయంకాదు. దానికి ఎంతోకాలం పడుతుంది. ఆర్థికస్థితి పెరిగింది. దేశంలో జనాభా పెరిగింది. మన వ్యవసాయాభివృద్ధి ఎంత అధికమైనా మన జనాభా అభివృద్ధితో తులతూగటంలేదు. ఇప్పటికే వ్యవసాయరంగంలో అసంఖ్యాకులున్నారు. వారిని తగ్గించాలి.

పరిశ్రమలలో అయితే అలాంటి నిబంధన లేదు. సాంకేతికాభివృద్ధి కలిగినప్పుడు ఉద్యోగావకాశాలు కలక్కపోవు, అన్నారు నెహ్రూ. దేశంలో నాలుగుకోట్ల ముప్పయి లక్షలమంది బాలబాలికలున్నారు. విద్యారంగంలో పదికోట్లమందికి, అధ్యాపకులతోసహా అవకాశం వుంటుంది. అంటే మన జనాభాలో నాలుగోవంతు. వీరంతా ఉత్పత్తి చేసేవారు కారు వాడకందారులే. కాని విద్యావ్యాప్తి ఎక్కువగా జరగాలి. అలా విద్యావ్యాప్తి జరగాలంటే ప్రజలలో సమానమైన ఉత్సాహంకూడా వుండాలి. అన్నారు శ్రీ నెహ్రూ విద్యార్థులసభలో ప్రసంగిస్తూ.

ఈ యుగంలో సాధించిన శాస్త్రీయ విజయాన్ని గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. రోదసిలోకి స్పుత్నిక్కులను వదలడం జరిగింది. మరికొద్దికాలంలో చంద్రమండలాన్ని చేరుకోగలం. దానివల్ల ప్రయోజనం వున్నదా లేదా అనేది వేరే విషయం. కాని మానవుని చేతుల్లో ఎంత శక్తివున్నదో ఇది నిరూపిస్తుంది.

ఈ రాజకీయ మార్పులు శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నకాలంలోనే మనకు భారతయుంలో నవచైతన్యం కలుగుతున్నది. ఈవిష దేశంలో నైతిక విలువలతో సంబంధంలేదు. తనకు నైతిక విలువలంటే గౌరవం, విశ్వాసం వున్నాయి. అవి లేనపుడు శీలం కుంటుపడుతుంది. మనం గర్వించదగ్గ ప్రాచీన సంప్రదాయాలున్నాయి. గతానికి, ప్రస్తుతానికి అనేక విధాలుగా యుద్ధం జరుగుతోంది. ఉత్పత్తి పెరుగుదలతోపాటు జనాభా పెరుగుదల ఒక సమస్య అయింది. విదేశాలలో అపూర్వ శాస్త్రీయ పరిశోధనలు జరుగుతున్నవి. వాటి ఫలితంగా ప్రపంచమే మారిపోతోంది. దీనివల్ల మానవుడు ఎంతటి శక్తిసమన్వితుడో అర్థమవుతున్నది. ఈ పరిణామాలవల్ల మానవజాతి పటిష్ఠం కావాలిగానీ విచ్ఛిన్నం కాకూడదు. కోతికి ఆయుధం ఇచ్చినట్లయితే ఏం జరుగుతుందో అదే జరుగుతుంది. మనము విజ్ఞానాన్ని సక్రమ మార్గాలలో వినియోగించుకోకపోయినట్లయితే" అన్నారు శ్రీ నెహ్రూ.

ఈ విజ్ఞానంతో మంచి కృషి అవసరం. అప్పుడే ఆర్థిక పునర్నిర్మాణం సాధ్యపడుతుంది అన్నారు శ్రీ నెహ్రూ.



సదాశివనగర్లో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి త్రివర్ణ పతాకావిష్కరణ జరిపిన సందర్భంలో దృశ్యం

విషయ నిర్ణయ సభలో అనధికార తీర్మానాలపై చర్చ

సదాశివనగర్, జనవరి 16:— కాంగ్రెసు విషయ నిర్ణయ సభ కార్యక్రమావళిలోని అనధికార తీర్మానాల చర్చను ఇవాళ పూను కున్నది.

రెండు తీర్మానాల ప్రతి పాదన జరిగింది. ఉత్తర సరిహద్దును సందర్శించే సదుపాయాలు కాంగ్రెసు వారికి కల్పించాలని సూచిస్తున్న మూడవ తీర్మానం, ఎందరు సభ్యుల నైనా సరిహద్దుకు పంపడానికి తాను సిద్ధంగా వున్నానంటూ అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డిహామీ నిచ్చిన మీదట ఉపసంహారణ జరిగింది.

"ప్రజల మనస్సులలో ఏర్పడిన అనుమానాన్ని తొలగించడానికి గాను శాసన సభ్యులు తాము సభ్యులుగా వున్న రోజులలోను, రాష్ట్ర, కేంద్ర మంత్రులు తాము పదవులు నిర్వహించిన రోజులలోను ఎంతెంత ఆస్తిపాస్తులు సంపాదించారో విచారించడానికిగాను" ఒక విచారణ సంఘాన్ని నియమించాలనికోరే ఒక తీర్మానాన్ని శ్రీ అన్సార్హర్వానీ (ఉత్తర ప్రదేశ్) ప్రతి పాదించారు.

శ్రీ జగన్నాథ్ పహారియా (రాజస్థాన్) ఈ తీర్మానాన్ని బల పరిచారు.

కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ఢేబర్ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, మొట్టమొదట, కాంగ్రెసు సంస్థకు చెందని శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను, మంత్రులను విచారించే అధికారం ఈ విచారణ సంఘానికి కూడదని, రెండవ విషయం, రాష్ట్ర శాసన సభలలోను, పార్లమెంటులోను కాంగ్రెసుకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ఈనాడు రెండువేల మంది దాకా వున్నారని తెలియ జేశారు. కాంగ్రెసు ఏర్పాటు చేసే ఏవిచారణ సంఘానికీ జనాన్ని హాజరు పరిచి, పద్దులు, ప్రభుత్వపు దస్తరాలు పరిశీలించే అధికారం వుండదని కూడా ఆయన అన్నారు.

మణిపూర్లో నాగప్రాంతాలు

విడదీసి నాగప్రాంతంలో చేర్చేందుకు రాజకీయపార్టీల పై ముఖ్యం

ఇంఫాల్, జనవరి 15:— కొండజాతి సంఘాలతో సహా ఏడు రాజకీయ పార్టీలు నిన్న యిక్కడ సమావేశమై మణిపూరులో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్పి రాష్ట్ర సమైక్యతను సాధించేందుకు ఒక ఉద్యమం అవశ్యకమని ఏకగ్రీవంగా తీర్మానించారు.

నాగ జాతీయులు కాని ఒక వర్గం ప్రత్యేక నిర్మాణాన్ని కోరుతూ ఇందలి నాగా ప్రాంతాలను దానితో విలీనం చేయాలనే కోరికకు ఈ సభ ప్రాతికూల్యం ప్రకటించింది. మణిపూరునుంచి నాగా ప్రాంతాలు విడదీస్తే దాని వలన రాష్ట్ర సమైక్యతకు భంగం కలుగుతుందని యీ సమావేశం భావించింది. ఫిబ్రవరి నెలలో అన్ని రాజకీయ పార్టీలలో కొండ జాతుల సంఘాలతో ఒక మహాసభను ఏర్పాటు చేసి సమైక్యంగా కార్యవిధానం ఏర్పాటు చేసుకునేందుకు యీ సమావేశం నిర్ణయించింది.

నడుస్తున్న రైలుపై సాయుధుల దాడి

లక్నో, జనవరి 16:— ఫరషాజాబాద్—షికోహాబాద్ రైలుమార్గంలోని కోస్మా— ఆరోన్ స్టేషన్ల మధ్యసాయుధ దుండగీండ్రు జనవరి 14వ రాత్రి మూడవ తరగతి పెట్టెలో ప్రవేశించి ఆరుగురు ప్రయాణికుల్ని దోచు కున్నారనీ, అందులో ఒక స్త్రీ కూడా వున్నదని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తోంది.

మరోవార్తను బట్టి, ముస్సోరీ స్కూలుకు చెందిన ఒక బంట్రోతును ఢిల్లీ ఎక్స్ప్రెస్ లోగతరోజు రాత్రి పొడిచి, జబల్పూర్ ప్రాంతంలో క్రిందికి నెట్టి వేశారని, తెలుస్తోంది.

కేంద్ర వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులకు రైల్వే ఉద్యోగుల నిరసన

లక్నో, జనవరి 15— ఇక్కడ రైల్వే ఉద్యోగులు కేంద్ర వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులను నిరసనసనుకు తెలియజేస్తూ నేటిరాత్రి కాగడాలతో పూరేగింపు జరిపారు.

ప్రయాగవద్ద పైవంతెన

[illegible], జనవరి 15:— ఇంజనీరింగు [illegible]ంగా నదిపై తాత్కాలిక [illegible]ంభమేలా [illegible]ర్మించ [illegible]ుండి ఈ [illegible]వంతెన [illegible]కో గల [illegible]

యువ కళాకారులకు కేంద్ర స్కాలర్ షిప్పులు

మొత్తం 32 మందిలో ఆరుగురు ఆంధ్రులు

న్యూఢిల్లీ, జనవరి 16:— కేంద్రప్రభుత్వపు శాస్త్రపరిశోధనలు సాంస్కృతిక వ్యవహారాల శాఖవారు వివిధ సాంస్కృతిక రంగాలలో కృషి చేస్తున్న యువ కళాకారులను ప్రోత్సహించడానికిగాను, స్కాలర్ షిప్పు లివ్వడానికి గాను 32 మందిని ఎన్నిక చేశారు. వారిలో ఆరుగురు ఆంధ్రులు.

ఒక్కొక్కరికి నెలకు 250 రూపాయలు ఈ స్కాలర్షిప్పుగా ఇస్తారు. సాధారణంగా రెండేళ్ల పాటు ఇలా ఇవ్వడం జరుగుతుంది.

సంగీతం, నృత్యం, నాటకం, లలితకళల వంటి వివిధ సాంస్కృతిక రంగాలలో భారతదేశంలో శిక్షణ పొందడానికిగాను యువ కళాకారులకు భారత ప్రభుత్వం ఈ స్కాలర్షిప్పు లిస్తున్నది. అభివృద్ధిలోకి వచ్చే సూచనలు విశేషంగా కనపరుస్తున్నవారికి ఈ స్కాలర్షిప్పు లిస్తారు. ఇటువంటి స్కాలర్షిప్పులు ప్రస్తుత పథకం ప్రకారం వందదాకా ఇవ్వవచ్చు.

వీటిని 1959—60 సంవత్సరంలో పొందడానికి ఎన్నికచేసిన 32 మంది వివరాలివి:

భరతనాట్యం: కుమారి కె. ఎ. కృష్ణకుమారి (మద్రాసు), కుమారి ఆర్. జీవరత్నమాల (మద్రాసు),

కూచిపూడి నాట్యం: శ్రీ కోరాడ నరసింహారావు (ఆంధ్ర), కుమారి మోతే వసుంధర (ఆంధ్ర) కుమారి వి. సుమతి (ఆంధ్ర).

కథాకళి: శ్రీ వి. పి. ధనంజయన్ (కేరళ).

కథక్: శ్రీ తీర్థరామ్ అజ్మానీ (న్యూఢిల్లీ), కుమారి భారత్గుప్త (ఉత్తరప్రదేశ్).

చిత్రలేఖనం, పెయింటింగు: శ్రీ ఎస్. వి. రామారావు (ఆంధ్ర), శ్రీ సుధాంసుభూషన్దాస్ (పశ్చిమబెంగాల్), శ్రీ ఎమ్. రేడప్పనాయుడు (ఆంధ్ర), శ్రీ గోపాల్సన్యాల్ (పశ్చిమబెంగాల్) శ్రీ రాజెన్సేన్ (న్యూఢిల్లీ), శ్రీ హెచ్. సి. డేనియల్ (మద్రాసు).

శిల్పం: శ్రీ రాఘవ్ కనేరియా (బొంబాయి), శ్రీ కృష్ణఛత్పారి (బొంబాయి).

హిందూస్థానీ సంగీతం (గాత్రం): కుమారి సులోచనా కరేల్కర్ (ఉత్తరప్రదేశ్), శ్రీమతి శివానీ చటర్జీ (పశ్చిమబెంగాల్), శ్రీ ఘులాం సాదిక్ఖాన్ (ఉత్తరప్రదేశ్), శ్రీ నాజిర్ ఫియాజుద్దీన్ దాగర్ (రాజస్థాన్).

హిందూస్థానీ సంగీతం (జంత్రం): శ్రీ డి. దినోత్కర్ (బొంబాయి), శ్రీ కిరన్ సదాశివరావ్ (మధ్యప్రదేశ్).

కర్ణాటక సంగీతం (గాత్రం): శ్రీమతి రాజలక్ష్మీ జగన్నారాయణన్ (మద్రాసు), కుమారి ఎమ్. బాల సరస్వతి (మద్రాసు), కుమారి త్రిపురసుందరి (మద్రాసు), కుమారి సి. లలిత (కేరళ).

కర్ణాటక సంగీతం (జంత్రం): కుమారి ద్వారం అలివేలుమంగతాయారు (ఆంధ్ర) కుమారి వి. ఎ. మంగళం (మద్రాసు).

భూమి తగాదాలో ముగ్గురి మరణం

కర్నూల్, జనవరి 15:— హాలీ అనే గ్రామంలో రెండు ప్రత్యర్థి ముఠాలమధ్య గత బుధవారంరాపోయి తి. పెద్ద కొట్లాట జరిగి ముగ్గురు చని పోరు. ఒక వ్యక్తి గాయపడ్డాడు.

ఇరుపక్షాలవారు తుపాకులు, బరిసెలు ఉపయోగించారట. చిన్న భూమి విషయంలో చాలా కాలంగా సాగుతున్న కక్షలు ఈ కొట్లాటకు కారణమని తెలుస్తున్నది. హతులు తుపాకిగుళ్లు తగిలి చనిపోయారు. వార్తతెలిసిన తర్వాత పోలీసులు వచ్చి వారివద్దవున్న ఆయుధాలన్నీ లాక్కొని నలుగుర్ని అరెస్టు చేశారు.

మాండలే విశ్వవిద్యాలయానికి భారత రాయబారి బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 14:— బర్మాలోని భారతరాయబారి శ్రీ లాల్జీమెహరోత్రా మాండలేవిశ్వవిద్యాలయ ప్రథమ స్నాతకోత్సవ సందర్భంలో యూనివర్సిటీ డెప్యూటీ శ్రీ యూలూన్బాకుభారతదేశాన్ని గురించిన 152 గ్రంథాలు బహూకరించాడు. ఈ గ్రంథాలు భారతదేశ చరిత్ర, తత్వశాస్త్రము, కళలు, సాహిత్యం ఆర్థిక వ్యవహారాలకుసంబంధించినవి. ఈ గ్రంథాలను మాండలే విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో చేర్చుకుంటారు.

ఇండియాలో నిర్బంధ శిక్షణకు అవకాశంలేదు

సేవాదళసభ్యుల సభలో శ్రీ నెహ్రూ అభిభాషణ

సదాశివనగర్, జనవరి 15:— శ్రీ నెహ్రూ సేవాదళసభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ సేవాదళంఅభివృద్ధి, వారుపొందే ఆర్థికసహాయాన్నిబట్టిగాక దేశానికి వారుచేసే సేవనుబట్టి వుంటుందనీ, వారికృషి ఉపయోగకరముగాను, ఎన్నదగినదిగాను వుండాలనిఅన్నారు.

ఈ ఉదయం కాంగ్రెస్ శిబిరంలో మూడువేలమంది సేవాదళసభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ ముప్పయి సంవత్సరాలనాడు సేవాదళం ప్రారంభమయినదనీ, ఆనాటినుండి నేటివరకు దాని అభివృద్ధిని తాను పరిశీలిస్తూనేవున్నాననీ, సేవాదళం శ్లాఘనీయమైన కృషిచేసింది, అలాగే యికముందు కూడా కృషిచేయాలని శ్రీ నెహ్రూ అన్నారు.

ఢిల్లీలోసేవాదళ అకాడమీ నొకదాన్ని స్థాపించవలసిందిగా సభ్యులు చేసిన ప్రతిపాదనపై శ్రీ నెహ్రూ యిలా అన్నారు:

అలాంటి అకాడమీ ఏర్పడితే అది దేశంలోని యువకులకు చక్కని శిక్షణను యివ్వాలిగానీ, అసంఖ్యాకంగా సభ్యులను పెంచరా దన్నారు.

సేవాదళ నాయకులు ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులతో సన్నిహితంగావుండి వారికి అవ శరమయినప్పుడు సేవచేస్తుండాలి అన్నారు.

పాశ్చాత్యదేశాలలో నిర్బంధ సైనిక శిక్షణ అమలు జరుగుతున్నది గనుక అక్కడి ప్రజలు క్రమశిక్షణకు బద్ధులై వుంటారు. ఇంతపెద్దదైన భారతదేశంలో అలాంటి నిర్బంధ శిక్షణకు అవకాశంతక్కువ. కనుక అందుకు ప్రతిగా దేశంలోని యువకులలో క్రమశిక్షణ పెంపొందించటం కొరకు మార్గాలు అన్వేషించాలి. అది వారి కృషికి, సహకార, సమైక్యచర్యలకు దోహదం చేస్తుంది" అన్నారు శ్రీ నెహ్రూ.

యన్. సి. సి. జూనియర్స్

హైదరాబాద్ శిబిరవార్షికఫలితాలు

హైదరాబాద్, జనవరి 15:— జాతీయవిద్యార్థి సైనికదళం జూనియర్సు విభాగంలో సర్కిల్ కాడెట్ కోర్వార్షిక శిక్షణశిబిరం 'సంరక్షకులదినం' ఈరోజు ఉప్పలగూడలో జరిగింది.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా డైరెక్టరు ఎన్. రామలాల్ బహుమతులు పంచిపెట్టారు. ప్రధాన అధికారి టి. థామస్రెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ జి.ఎల్. ఆంథోనీ వందనసమర్పణం చేశారు.

శిబిరం నడచిన 10 రోజులలోనూ 700 మందిశిక్షణ పొందారు.

ఫలితాలు:—

ఆల్రవుండ్ ఛాంపియన్షిప్: మెథాడిస్టు హైస్కూల్.

అత్యుత్తమ ఎన్.సి.సి: సెయింట్ విన్సెంట్ మెథాడిస్టు హైస్కూలు.

అత్యుత్తమ విద్యార్థి సైనికుడు: ఆల్ సెయింట్స్కూల్ విద్యార్థి ఎస్. కమలాకర్.

ఉత్తమ కవాతు: సర్విలియంబార్డన్ హైస్కూల్, సికింద్రాబాద్.

బెస్టు టెన్ శేడోట్: ప్రభుత్వ ఉన్నతపాఠశాల, సికింద్రాబాద్.

బెస్టుషాట్: కేశవ మెమోరియల్ హైస్కూలు విద్యార్థి సత్యప్రథముడు, ఆల్ సెయింట్స్ స్కూల్ విద్యార్థి కార్పొరల్, జోసెఫ్మోరిస్. షామిర్పేటలో ప్రభుత్వఉన్నత పాఠశాల: గోపీకుమార్.

భారతదేశంలో రష్యా అధ్యక్షుని పర్యటన

కార్యక్రమ వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 15:— భారత దేశంలో 20 రోజులు పర్యటించటానికిగాను జనవరి 20 వ తేదీన ఢిల్లీ వస్తున్న సోవియట్ అధ్యక్షుడు మార్షల్ వొరోషిలోవ్కు వివిధ రాజ మర్యాదలతో హార్దిక స్వాగతం ఇవ్వటానికి ఏర్పాట్లు చేయబడ్డాయి.

వొరోషిలోవ్వెంట సోవియట్ మంత్రి మండలి మొదటి ఉపాధ్యక్షుడు కోజ్లోవ్, మరొక ప్రముఖునితో పాటు ఆయన కోడలు కూడా వస్తున్నది.

మొత్తం ఆయన వెంట వచ్చే బృందం 70మంది దాక ఉంటారు. వారంతా రెండు లేక మూడు సోవియట్ విమానాలలో వస్తారు. అధ్యక్షుని వెంట మొత్తం 20 మంది పత్రికా విలేఖరులు, సినీ ఫొటోగ్రాఫర్లు వస్తున్నారట. ఇండియాలో వొరోషిలోవ్ పర్యటనకు సంబంధించిన విశేషాలను సోవియట్ పత్రికలకు తెలియజేయటానికి, అక్కడి టెలివిజన్లో ప్రదర్శింపజేయటానికి బృందం అంతా వస్తున్నది.

అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు, రక్షణ దళాల అధిపతులు, దౌత్య వర్గానికి సంబంధించిన ప్రతినిధులు పాలమ్ విమానాశ్రయంవద్ద వొరోషిలోవ్కు స్వాగతం ఇస్తారు. ఆ తర్వాత సైనిక వందనం, స్వాగత ప్రసంగం, దానికి వొరోషిలోవ్ సమాధానం— మొదలైనవన్నీ జరిగినతర్వాత రష్యా అధ్యక్షుడు రాష్ట్రపతి భవనానికి తరలివెళతారు. ఆ రోజున ఆయన గౌరవార్థం భారతాధ్యక్షుడు విందుజరుపుతారు. సంగీతం, నృత్య కార్య క్రమాలు జరుగుతాయి.

ఆ మర్నాడు వొరోషిలోవ్ రాజఘాట్కు వెళ్లి గాంధి సమాధిమీద పూలమాలలు ఉంచుతారు. ఢిల్లీలో ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనాన్ని కూడా ఆ రోజున ఆయన దర్శిస్తారు.

జనవరి 21వ తేదీన ఆయన ఒక సమాజ వికాస కేంద్రాన్ని దర్శిస్తారు.

ఆగ్రా వెళ్లి తాజ్మహల్ను చూస్తారు. 23 వ తేదీన శ్రీ వొరోషిలోవ్ భిలాయ్ వెళ్లి అక్కడ ఉక్కు ఫ్యాక్టరీని చూస్తారు.

సోవియట్ అధ్యక్షుడు తన పర్యటనలో బొంబాయి, మద్రాస్, బెంగుళూరు, కలకత్తా నగరాలనుకూడా దర్శిస్తారు. ఫిబ్రవరి 4 వ తేదీన ఆయన ఖాట్మాండూ వెళతారు.

పర్యటన ఆఖరి రోజున శ్రీ వొరోషిలోవ్, ఆయన వెంట వచ్చే ఇతర సోవియట్ నాయకులు ప్రధాని నెహ్రూతోను, ఇతరులతోను గంట సేపు చర్చలు జరుపుతారు.

రష్యా సాయుధ బలాల తగ్గింపు

గ్రోమికో వ్యాఖ్య

మాస్కో, జనవరి 15:— సోవియట్ సాయుధ బలాలనుంచి పన్నెండు లక్షలమంది తగ్గింపు జరుగుతున్నట్లు సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ నిన్నచేసిన ప్రకటనపై సోవియట్ విదేశ మంత్రి శ్రీ ఆంద్రీ గ్రోమికో వ్యాఖ్యానిస్తూ, గత పదిహేను సంవత్సరాలలోనూ సమితికి సంబంధించిన వివిధ సంఘాలు 660 నిరాయుధీకరణ సమావేశాలను జరిపాయనీ, కావలసినంత చర్చ జరిగింది గనుక, ఈ చర్చకు దిగతగ్గ సమయమిది అని ఆయన అన్నారు.

సోవియట్ ఈ తగ్గింపును జరుపడమంటే సోవియట్ యూనియన్ తాను సంరక్షించుకొనవలసిన సరిహద్దు అమెరికా సరిహద్దుకంటె దీర్ఘమైన దైనప్పటికీ, అది అమెరికాకంటె తక్కువ సైన్యాన్ని కలిగివుంటుందన్నమాట.

"ఇది సోవియట్ యూనియన్ చెదురగా తీసుకున్న చర్య కా"దనీ, అది పాటిస్తున్న శాంతి కాముక విదేశవిధానంలో ఒక ముఖ్య విభాగం మాత్రమే ననీ ఆయన తెలియజేశారు.

సైనిక యంత్రాంగం యావత్తును తుత్తునియలు చేయడానికి సోవియట్ యూనియన్ అనుకూలంగా వున్నది. సమగ్ర నిరాయుధీకరణ విషయంలో గల ఇబ్బందులు, జరూరుగా పరిష్కారం కావలసిన ఈ సమస్య విషయంలో తాత్సారం చేయడానికి ఒక సాను కారాదని కూడా ఆయన అన్నారు.

బ్రిటన్ విదేశకార్యాలయ వ్యాఖ్య

లండన్, జనవరి 15:— సోవియట్ సాయుధ బలాలనుంచి పన్నెండు లక్షలమందిని తగ్గిస్తూ సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ నిన్నచేసినప్రకటనను హర్షిస్తూ బ్రిటిష్ విదేశ కార్యాలయం నేడ ఒక అధికార ప్రకటన చేసింది.

ఆ కార్యాలయం ప్రతినిధి పత్రికా విలేఖరుల సమావేశంలో ఇలా అన్నారు: "సోవియట్ తన మానవాను సైనికబలాల ఇంకా తగ్గించటోతూ వుండడాన్ని మేవ ము సహజంగా హర్షిస్తాం."

అధికార ప్రకటన దేనినీ చేయడానికి విదేశ కార్యాలయంవారు నిన్న నిరాకరించారు.

ఫ్రెంచి వర్గాల విమర్శ

సోవియట్ యూనియన్ తన సాయుధ బలాల్లో మూడ వంతులను 1955 నుంచీ తగ్గించితే, అదే కాలంలో సాయుధ బలాలకై చేసే వ్యయాన్ని నూటికి అరవైపాళ్లు హెచ్చడం కూడా హెచ్చించిందని ఫ్రాన్సు విదేశశాఖ ప్రతినిధి ఒకరు నిన్న అన్నారు.

సోవియట్ సాయుధ బలాలనంచి పన్నెండు లక్షలమందిని తగ్గిస్తామనే ప్రకటనపై ఈయన వ్యాఖ్యానిస్తూ, దానిలో "నిజంకంటె ఆర్భాటం జాస్తి" అని అన్నారు. దాని ఆర్థిక సమస్యలతో జతకలిపి చూడాలని కూడా ఆయన అన్నారు.

స్టాక్హోం, జనవరి 16:— ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ గారిని ఈ నెలాఖరున పర్యటనకై రావలసిందిగా స్వీడన్, డెన్మార్క్, నార్వే, ఫిన్లెండ్ల ప్రభుత్వాలు ఆహ్వానించినట్లు నేటిక్కడ తెల్యనున్నది.

రక్షణబలాల ధైర్యసాహసాలు

సైనిక దినోత్సవం సందర్భంలో కృష్ణమీనన్ ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 15:— సైనిక దినోత్సవ సందర్భంలో ఈరోజు శ్రీ వి.కె.కృష్ణమీనన్ జనరల్ కె.యస్ తిమ్మయ్యకు ఈవిధంగా తనసందేశాన్ని అందజేశారు.

"ఈసైనికదినోత్సవం సందర్భంలో భారత సైనిక శాఖలలో పనిచేస్తున్న అందరు ఉద్యోగులను అభినందించే అవకాశంకలిగినందుకు సంతసిస్తున్నాను. అన్నిపదవులలోని ఉద్యోగులధైర్య సాహసాలకు స్థిరసంకల్పానికీ దేశం గర్విస్తుంది. సైనిక శాఖలలోని ఉద్యోగులుతాము రక్షణ శాఖోద్యోగులమనీ, స్వతంత్రదేశరక్షణకు స్థిర సంకల్పంతో కృషిచేయవలసివున్నదనీ వారి కృషిపై దేశ గౌరవ ప్రతిష్ఠలు ఆధారపడివున్నవనీ అన్నారు.

ప్రజలు ప్రభుత్వం వారికృషిని సర్వదా శ్లాఘిస్తుంది. ఈ సంవత్సరం ముఖ్యంగా సరిహద్దు విషయాల్లో మాతృదేశరక్షణకై దూరతీరాల్లో అనేకకష్టనష్టాలకోర్చిచేస్తున్నకృషిశ్లాఘనీయమనీ శ్రీకృష్ణమీనన్ తనసందేశంలో తెలియజేశారు.

హైదరాబాద్, జనవరి 16:— సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ రఫీ హైదరీ తూర్పు ఆఫ్రికానుంచి మూడునెలల శలవు అనంతరం తిరిగి వచ్చారు.

ఢిల్లీలో సోవియట్ చలనచిత్ర వారోత్సవాలు

సోవియట్ రాయబారిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 15:— సోవియట్ ఫిలిం వారోత్సవాలు యీరోజు సాయంత్రం గ్రాండ్ప్రెక్స్ బహుమతిపొందిన చిత్రం "ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగు"గా ప్రదర్శించటంతో ప్రారంభమైనాయి.

ఏడు రోజులపాటు జరిగే యీ ఉత్సవాలను ఢిల్లీలోని సోవియట్ రాయబారి శ్రీ బెనిడిక్టోవ్ ప్రారంభోత్సవం చేశారు. తన ప్రారంభోపన్యాసంలో సోవియట్, భారతదేశాల మధ్య దృఢ సంబంధాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను గూర్చి చెబుతూ సోవియట్ ఫిలిం ప్రదర్శనాల వల్ల సోవియట్ చిత్రకళను గురించి భారతీయులు తెలుసుకునే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.

ఈ ఉత్సవాల సందర్భంలో ఢిల్లీకి వచ్చిన ప్రఖ్యాత సోవియట్ కళాకారులు శ్రీ వి. అంద్రియేవ్, ఎస్. మిస్కికోవ్లు కూడా ఉపన్యసించారు.

ప్రారంభోత్సవాలకు హాజరైన వారిలో నగరంలోని ప్రముఖ పౌరులు, ఢిల్లీలోని రాయబార కార్యాలయాల ప్రతినిధులు ఉన్నారు.



Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYA-WADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి: 23 — సంచిక: 19
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: మంగళవారం
19-1-1960

రెండు లక్షల మాటలు

సదాశివనగర్, జనవరి 18:- సదాశివనగర్ క్యాంపు టెలిగ్రాఫ్ కార్యాలయంనుంచి న్యూఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరాలకు నేరుగా టెలిప్రింటర్ మీద కాంగ్రెసు మహాసభలకు సంబంధించి మొత్తం రెండు లక్షల మాటలు పంప[illegible] దానిలో 60 వేల మాటలు. విదేశాలకు కేబుల్ మీద పం[illegible] క్యాంపు కార్యాలయం సూపరింటెండెంట్ చెప్పారు.

భారత నైతిక సంప్రదాయాలకు కమ్యూనిస్టుపార్టీ విరుద్ధం

సరిహద్దుసమస్యపై భారత కమ్యూనిస్టుల సందిగ్ధస్థితిపై నెహ్రూ నిశిత విమర్శ

ఎర్నాకులం, జనవరి 18:—

కమ్యూనిస్టుపార్టీ ప్రాథమికంగా జాతీయవాదాన్నీ, భారత ప్రజల నైతిక సంప్రదాయాన్నీ ప్రతిబింబించదని తన అభిప్రాయమని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ ఒక పెద్ద బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఇండియా చైనాల సరిహద్దు సమస్యపై భారత కమ్యూనిస్టు నాయకులు మంచి చెడ్డలను నిర్ణయించుకోలేని కింకర్తవ్యతామూఢత్వంలో పడ్డారని విమర్శిస్తూ, వారిలో ఇలాంటి మానసిక సంఘర్షణ ఇకముందు కూడా పదేపదే ఉత్పన్నం కాగలదని శ్రీ నెహ్రూ జోస్యంగా ప్రకటించారు.

ఏ రాజకీయ పార్టీయైనా యిలాంటి మానసిక సంఘర్షణకు గురి అయిన పక్షంలో దాని మూలంగా, ఆపార్టీకీ, ఆపార్టీ సభ్యులకే కాక, భారతదేశానికే కష్టాలు కలగగలవని శ్రీ నెహ్రూ అన్నారు.

"భారత దేశంలోని ఏపార్టీ అయినా ఒక విషమ పరిస్థితిలో భారత దేశంపట్ల తనకుగల భక్తి విశ్వాసాలను విస్మరించిన పక్షంలో ఆపార్టీ ఏమైనా కావచ్చుకానీ భారత దేశానికి మాత్రం ప్రాతినిధ్యం వహించదు అని ఆయన ఖండితంగా వక్కాణించారు.

దృక్పథంలో ఒకవిధమైన ఐక్యతను సాధించటం కోసం జాతి వాంఛించి ప్రయత్నించిన సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ వైఖరి చీలికలు కొనితెచ్చే, విచ్ఛిన్నకరం కొలుపుతుందని, యీ విచ్ఛిన్నతకు మామూలు పద్ధతుల ఉల్లంఘనకు నిరంతర సంబంధం ఉంటుందని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఇటీవల ఆలెప్పీలో ఒక యువ కాంగ్రెసు కార్యకర్త చచ్చిపడివున్న సంఘటనను ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "యీ దారుణం ఎవరు చేశారో, ఎవరు చేయలేదో చెప్పటం నాకోరిక కాదు. ఒక్క విషయంమాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చు. యీ వాతావరణంలో దౌర్జన్యం ఎలా పెరుగుతుందో యీ సంఘటన స్పష్టం చేస్తున్నది. ఇలాంటి దౌర్జన్యానికీ—కమ్యూనిస్టు ప్రచారానికి చాలా సందర్భాలలో సంబంధం ఉంటున్నది."

ఇలాంటి దౌర్జన్యదోరణి ప్రబలితే భారత దేశానికి చాలా చెడు రాగలదని శ్రీ నెహ్రూ హెచ్చరిక చేశారు. "ఇలాంటి ఉచ్చులలోమీరు పడకూడదు. మన ప్రజలలో చీలికలు తెచ్చి అధోగతికి నెట్టడానికి నిర్మాణాత్మక కృషి అభ్యుదయ కార్యక్రమాలు ఆగిపోవటానికి మాత్రమే ఇలాంటివి దారితీస్తాయి. అందుచేత ఇలాంటి ఉద్రేకాలకు ప్రజలు లొంగరాదు. కొంతకవ్వం

(తరువాయి 4 వ పేజీలో)

కొత్తరకం రాకెట్

వాషింగ్టన్, జనవరి 18:—

యుద్ధంలో పాల్గొంటున్న అగ్రగామి దళాలకు సహాయంగా 'ఘన పదార్థ రూపంలో వుండే ఇంధనం' వాడబడే క్రొత్తరకం రాకెట్‌ను రూపొందించడానికి కృషి జరుగుతొందని 1960—61వ సంవత్సరానికి ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన బడ్జెట్టులో వెల్లడించబడింది. రాకెట్ పేరును రక్షణశాఖ అధికారులు వెల్లడించలేదు. వారు దానిని 'మిస్సిల్—ఎ' అని ప్రస్తావిస్తూ వచ్చారు.

సైన్యానికి సంబంధించిన మారణాయుధాల అభివృద్ధి, ప్రయోగం, పరిశోధన నిమిత్తమై దాదాపు 392కోట్ల డాలర్లు ఖర్చును శ్రీ ఐసెన్‌హోవర్ ప్రతిపాదించారు.

త్వరలో రక్షణ మంత్రిత్వ శాఖ విభజన సంభవం

రక్షణ సాధనసామగ్రి ఉత్పత్తి కృష్ణమీనన్‌కు త్రివిధ యుద్ధశాఖలు నెహ్రూకు అప్పగింత

(మన విలేఖరి) కాన్పూర్, జనవరి 18:—

అద్యతన భావిలో కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ విభజన జరుగుతుందని ఇక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రక్షణ సాధన సామగ్రి ఉత్పత్తి శాఖామంత్రిగా శ్రీ కృష్ణమీనన్ నియోగింపబడతారనీ, పదాతి, నౌకా, వైమానిక దళాలు శ్రీ నెహ్రూ ఆధిపత్యంలో వుండగలవనీ అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమీనన్ విషయంలో చెలరేగిన వివాదం దృష్ట్యా, ప్రస్తుత రక్షణావసరాల దృష్ట్యానూ ఈ విభజన అవసరమైందట.

రక్షణ సాధనసామగ్రి ఉత్పత్తిలో సాధించబడిన గణనీయమైన అభివృద్ధి శ్రీ కృష్ణమీనన్ కృషివల్లనే జరిగినట్టు గుర్తించబడినందున, ఆ ఉత్పత్తిలో దేశం స్వయంసమృద్ధం కావటానికి ఉత్పత్తిని మరింత పెంపొందించే బాధ్యతను శ్రీ కృష్ణమీనన్‌కు అప్పగించగలరట.

అసాధారణ పరిస్థితులలో సైనికులు విశ్వాసయుతంగా వ్యవహరించటానికి వీలుగా శ్రీ నెహ్రూ మూడు సర్వీసెస్‌మీదనూ ఆధిపత్యాన్ని స్వీకరిస్తారట.

వచ్చే పార్లమెంటు సమావేశం జరుగుతున్నప్పుడుకానీ, అంతకుముందుగాగానీ ఈ మంత్రిత్వశాఖ విభజన విషయం ప్రకటింపబడగలదట.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

ఫిబ్రవరి రెండవవారంలో సమావేశం

హైదరాబాద్, జనవరి 18:—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం అధ్యక్షుని ఎన్నుకోవడానికి ఫిబ్రవరి రెండవవారంలో సమావేశం అవుతుందని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి నేడిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

గతమాసంలో సమావేశమైనప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికను వాయిదావేసిన విషయం పాఠకులకు విదితమే. ఇప్పుడు అధ్యక్షుడుగ ఉన్న శ్రీ రంగారెడ్డి మంత్రిగా నియమింపబడటంచేత నూతనంగా అధ్యక్షుని ఎన్నుకోవలసి ఉన్నది.

జపాన్‌లో మంచు తుఫాన్

8 మంది మరణం

టోకియో, జనవరి 18—

ఉత్తర జపాన్‌లో నిన్న అతి తీవ్రమైన మంచుతుఫాన్‌కి మంచుకొండలు విరిగిపడి 8 మంది మరణించారనీ, మరొక 9 మందికి గాయాలు తగిలాయనీ పోలీసులు నేడు చెప్పారు.

ఈ మంచు తుఫాన్‌కి గురైన 30 బోటులలోని 45 మంది జాలరులు ఏమైనదీ తెలియటంలేదట.

నిన్నట్లా రైళ్ల రాకపోకలు ఆగిపోయాయి.

సదాశివనగర్, జనవరి 17 :— కేరళ ఎన్నికల సందర్భంలో శ్రీ యు. ఎన్. ఢేబర్, శ్రీమతి సుచేతా కృపలానీ నేడు ఇక్కడనుంచి కేరళకు పయనమై వెళ్ళారు. శ్రీ సాదిక్ ఆలీ రేపు బయలుదేరి కేరళకు వెడతారు.

అమెరికా బడ్జెటులో సగం రక్షణ వ్యయం

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో ఇది అవసరమైందని ఐక్ ప్రకటన

మొత్తం 7,980 కోట్ల డాలర్లు; రక్షణ వ్యయం 4,100 కోట్ల డాలర్లు

వాషింగ్టన్, జనవరి 18 :—

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈ సంవత్సరపు బడ్జెటును కాంగ్రెసులో నేడు ప్రతిపాదించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో, సుదూర లక్ష్యం గల రాకెట్ల నిర్మాణానికి, పొలారిస్ రాకెట్లు ప్రయోగించే జలాంతర్గాములు మరికొన్నిటి నిర్మాణానికి ఈ బడ్జెటు వీలుకల్పిస్తున్నది.

ఇది మొత్తంమీద 7,980 డాలర్ల (సుమారు 38,400 కోట్ల రూపాయల) బడ్జెట్.

ఇందులో సగానికి పైగా మొత్తాన్ని — 4,100 కోట్ల డాలర్లు (సుమారు 19,700 కోట్ల రూపాయలు) — రక్షణకై వినియోగించాలని ప్రెసిడెంట్ సిఫారసుచేశారు. ఈ మొత్తం 1959—60 నాటి దానికంటె "కొంచెం ఎక్కువ" అని ఆయన వర్ణించారు.

ఇది దేశానికి "ప్రస్తుత ప్రపంచపరిస్థితులలో అవసరమైన ప్రబల సమగ్ర రక్షణను" కల్పిస్తున్నదనికూడా ఆయన అన్నారు.

ఈ బడ్జెటు "మన సంపదలను పొదుపుగా కేటాయించే విషయంలోను, దేశ రక్షణ నిర్వహణ విషయంలోను, ద్రవ్యోల్బణంఏర్పడకుండాఆర్థికాభివృద్ధిని జరిగేటట్లుచేసే విషయంలోను ఒక జాతిగా మన నిశ్చయానికి ఒక పరీక్ష" అని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఉద్ఘాటించారు.

ఆర్థిక విస్తరణ ఫలితంగా గరిష్ఠ ప్రమాణాన్ని మించి ఆదాయం లభిస్తుందనీ, ఇది 420 కోట్ల డాలర్లదాకా వుంటుందనీ ఆయన అంచనా వేశారు. దానిని పన్నుల తగ్గింపుకు కంటె, జాతీయ ఋణం తగ్గింపుకు వినియోగించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

ముందు ముందు బహుశా పన్నులు తగ్గించవచ్చునేది, వచ్చే నవంబరులో కొత్త ప్రెసిడెంట్‌కు, కొత్త కాంగ్రెసుకు ఎన్నికలు జరిగి, వచ్చే జనవరిలో కొత్త ప్రెసిడెంట్ పదవిస్వీకారానంతరం సంభవమని ఆయన అన్నారు.

విదేశ సహాయ వ్యయాన్ని పదికోట్లడాలర్లకు

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి

కేరళలో కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

జనవరి 20 నుంచి 27 వరకు

బెంగుళూరు, జనవరి 18 :—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి రేపు ఇక్కడనుంచి బయలుదేరి మద్రాసు వెడతారు. ఆయన జనవరి 20 వ తేదీకి ఎర్నాకులం చేరుతారు.

కాంగ్రెసు అధ్యక్షుడు కేరళలో ఏడురోజులు పర్యటించి, జనవరి 28 నాటికి హైదరాబాదు చేరతారు.

శ్రీ రెడ్డి ఫిబ్రవరి 2 లేక 3 వ తేదీనాటికి ఢిల్లీ చేరతారు.

రోదసీలోకి అమెరికా పంపిన గోళం

పదినిమిషాలలో క్రిందపడిన వైనం

వాషింగ్టన్, జనవరి 17:—

అమెరికా ఎగురవేసిన గోళం ఆకాశంలో సుమారు పది నిమిషాలసేపు వున్నది. దరిమిలా అది అట్లాంటిక్ సముద్రంలో పడిపోయింది. దానిని పట్టుకునే ప్రయత్నం జరుగదని అధికారులు ప్రకటించారు.

కాంగ్రెసు నూతన కార్యవర్గం

కార్యదర్శులుగా శ్రీ సాదిక్ ఆలీ, శ్రీ జి. రాజగోపాలన్‌లు; శ్రీ యస్. కె. పాటిల్ కోశాధికారి

బెంగుళూరు, జనవరి 18:—

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ నూతన కార్యవర్గంలో 18 పేర్లు ప్రకటించారు. ఇందులో చాలావరకు పాతకార్యవర్గంలో వున్నవారే.

శ్రీ రెడ్డిగారు ముగ్గురు కార్యదర్శులలో ఇద్దరి పేర్లను, కోశాధికారి పేరునుకూడా ప్రకటించారు. మూడవ కార్యదర్శి పేరు తరువాత ప్రకటింపబడుతుంది.

ఇప్పుడు కార్యదర్శులుగా నియమింపబడిన యిద్దరు శ్రీ సాదిక్‌ఆలీ, శ్రీ జి. రాజగోపాలన్ గార్లు, కోశాధికారిగా శ్రీ ఎస్. కె. పాటిల్ నియమింపబడ్డారు.

శ్రీ జి. రాజగోపాలన్ ప్రస్తుతం సమాచార ప్రసారశాఖామంత్రికి పార్లమెంటరీ కార్యదర్శిగా వుంటున్నారు.

కార్యవర్గంలో మిగతా సభ్యులలో ఈ క్రిందివారున్నారు:

శ్రీయుతులు పండిత గోవిందవల్లభపంత్, మొరార్జీదేశాయ్, యు. యన్. ఢేబర్, శ్రీమతి ఇందిరాగాంధి, కామరాజనాడార్, యస్. నిజలింగప్ప, జగజీవన్‌రాం, [illegible], శ్రీమతి సుచేత కృపలానీ, వై.బి.చవాన్, హరేకృష్ణ మెహతాబ్, పంజాబు, బీహార్, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘాల అధ్యక్షులు. ఈ ముగ్గురు అధ్యక్షులు శ్రీ దర్బారాసింగ్ (పంజాబ్) శ్రీ అబ్దుల్ కయూంఅన్సారీ (బీహార్), శ్రీ ఆర్. శంకర్ (కేరళ),

కాంగ్రెస్ అధ్యక్షునితోసహా 21 సభ్యులు వుండవలసిన కార్యవర్గంలోని మిగిలిన మూడు ఖాళీలకు సభ్యులపేర్లు తరువాత ప్రకటించబడుతాయని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. వారిలో పూరించవలసిన కార్యదర్శి ఒకరు. మిగిలిన రెండుఖాళీలను ఒకరిని అస్సాంనుండి, మరొకరిని పశ్చిమ బెంగాల్‌నుండి నియమించవలసియున్నది.

రెండు ప్రదేశ్‌కాంగ్రెసుసంఘాల నాయకులతోసహా సంప్రదించినతరువాత పశ్చిమబెంగాల్ అస్సాంలనుండి ఆ యిరువురు సభ్యులపేర్లను ప్రకటిస్తానని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

ఫిబ్రవరి ఆఖరున ఢిల్లీలో కాంగ్రెసు నూతన కార్యవర్గ సమావేశం జరిగినతరువాత కాంగ్రెసు పార్లమెంటరీబోర్డులో సభ్యులపేర్లు ప్రకటింపబడుతాయి.

శ్రీ సాదిక్‌ఆలీని మరల కాంగ్రెస్ కార్యదర్శులలో ఒకరుగాతీసుకోవటం వలన కాంగ్రెసు నిబంధనావళి ననుసరించి ఏసభ్యుడు ఒక పదవిలో ఒకసారికంటె వరుసగా మరొకసారి వుండరాదని నిషేధిస్తున్నందున దానికి విరుద్ధంకాదా అని పత్రికావిలేఖరి ప్రశ్నించారు.

"ఆయన సహకారం, అనుభవం నాకు అవసరమయినందువలన నేను శ్రీ సాదిక్‌ఆలీని తీసుకున్నాను" అని శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెప్పారు.

అన్ని కార్యవర్గసమావేశాలను ప్రత్యేకంగా ఆహ్వానింపబడేవారిలో ప్రధానమంత్రికూడా ఒకరని మరొకప్రశ్నకు జవాబుచెపుతూ శ్రీ రెడ్డిగారన్నారు.

"ప్రతినిముషం, ప్రతిదశలోనూ మాకు శ్రీ నెహ్రూ మార్గదర్శకత్వం, ఆశీర్వచనాలు అవసరం. అనుభవజ్ఞులు అయిన మిగతా సభ్యులు కూడా కార్యవర్గ సమావేశాలకు ఆహ్వానింపబడుతారు. వారి అనుభవంవలన మేము ప్రయోజనం పొందాలని వాంఛిస్తున్నాము" అని శ్రీ రెడ్డి అన్నారు.

మేము చరిత్రాత్మకంగా ఆమోదిస్తున్న తీర్మానాలను అమలుజరుపడంలో మేము మా శక్తిని కేంద్రీకరిస్తాము" అని శ్రీ సంజీవరెడ్డిఆయన ప్రధానకర్తవ్యాన్ని గూర్చి అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ అన్నారు.

బొంబాయి, మైసూరు సరిహద్దు వివాదం పరిష్కారానికి ఆంధ్ర, మద్రాసులు అనుసరించిన సూత్రాన్ని అనుసరించాలని శ్రీ సంజీవరెడ్డి ఇవ్వాళ అన్నారు. నూతనకార్యవర్గాన్ని ప్రకటిస్తూ, సరిహద్దు సమస్యలు సుహృద్భావంతో పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.అయితే ఆయన బొంబాయి, మైసూరు సరిహద్దు వివాదానికి సంబంధించి ఏరీతిగానూ వ్యాఖ్యానించలేదు.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గంలోకి కొత్తరక్తం ప్రవేశించిందని మీరు సంతృప్తిచెందుతున్నారా అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ శ్రీ సంజీవరెడ్డి "కొత్తకార్యవర్గం తప్పనిసరిగా కొత్తపాతల కలయికలో వుండవలసిన అవశ్యకత వుంది. దీనికి కారణంగా భారతదేశ ఉత్తర సరిహద్దులలో కలుగుతున్న చిక్కులు, 1962 లో రానున్న సాధారణ ఎన్నికలను ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు వ్యవస్థకు సంబంధించిన విషయాలు పరిశీలించేందుకుగాను వచ్చే మే నెలలో ఢిల్లీలో అఖిలభారత కాంగ్రెస్‌సంఘం ప్రత్యేక మహాసభ జరుగవచ్చునని శ్రీ రెడ్డిగారు అన్నారు.

సైప్రస్ చర్చలు విఫలంకానున్నవా?

బ్రిటిష్‌స్థావరాల వైశాల్యంపై సమాధానం కుదరని కారణాన

లండన్, జనవరి 17:—

సైప్రస్ స్వాతంత్ర్యానికి అవరోధంగా వున్న సమస్యలను పరిష్కరించ వలసిన, విఫలంకావడానికిగల అవకాశాలను ఈ సమావేశపరిశీలకులు నేటి రాత్రి ఇక్కడ చర్చిస్తున్నారు.

బ్రిటిష్ విదేశమంత్రి శ్రీ సెల్విన్‌లాయిడ్ "ఒప్పుకుంటే ఒప్పుకోండి, లేకపోతే పొండి"అనే ధోరణిలో ఒక ప్రతిపాదన చేశారని అంటున్నారు. సైప్రస్‌లో బ్రిటన్ స్వాధీనంలో ఉండవలసిన రెండుస్థావరాల విస్తీర్ణం 122చదరపుమైళ్లకు తగ్గడానికి వీలుకాదని ఆయన సూచించినట్లు తెలుస్తున్నది.

దీనికి, సైప్రస్‌లోని గ్రీకువారి ప్రతినిధివర్గ నాయకుడైన ఆర్చిబిషప్ మకారియోస్ (ఈయన సైప్రస్ అధ్యక్షుడుగా ఎన్నికైనారుకూడాను) ఒప్పుకొనడానికి సిద్ధంగావున్న 36 చదరపుమైళ్ల ప్రదేశానికి ఎంతో తేడా వున్నది.

నిన్న ప్రారంభమై మంగళవారంనాడు ముగియవలసిన ఈ సమావేశంలో రేపు ఆటోఇటో తేలతగ్గ రోజు అని అంటున్నారు.

"గ్రామ పంచాయతులే ప్రజాస్వామ్యానికి పునాదులు"

కేరళలో పంచాయతీ రాజ్య పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నెహ్రూ ఉద్ఘాటన

ఎర్నాకుళం, జనవరి 18:—

ప్రజాస్వామ్యం బాగా వ్రేళ్లు పాతుకొని మంచి పునాదులు ఏర్పరచుకోవాలంటే గ్రామ పంచాయతులు,సహకారసంఘాలు దేశమంతటా విరివిగా ఏర్పడి బలపడటం అవసరమని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

గ్రామ పంచాయతులు, సహకార సంఘాలు భారతదేశ మంతటా నిర్మాణం కావాలని ప్రభుత్వం ఆశిస్తున్నదనీ, వాటినిర్మాణానంతరమే ప్రజాస్వామ్యానికి మనం పునాదులువేసినట్లు కాగలదనీ, ఆ పునాదులు వేసిన తరువాతకూడ దేశంలో ఏవైనా తప్పులు జరిగితే వాటిని దేశం ఎదుర్కొనగలదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

కేరళలో పంచాయతీ రాజ్య పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ ప్రసంగం చేశారు. ఈ పథకం అమలు జరిగిన తరువాత కేరళలో 146 పంచాయతులకు అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేసే అధికారాలు లభిస్తాయి.

కేరళ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రసంగిస్తూ కేరళలో ఈ పథకంలో పరిపాలన గ్రామస్థాయిలో వికేంద్రీకృతం కావటం ప్రారంభిస్తుందని అన్నారు. ఈ ప్రయోగం విజయవంతమైన పక్షంలో ఈ పథకం రాష్ట్రంలోని మిగిలిన పంచాయతులకన్నిటికీ వర్తింపజేయబడుతుందని కూడ ఆయన చెప్పారు.

ఈ పథకంక్రిందికి రానున్న పంచాయితీ సంఘాల సభ్యులందరు హాజరైన సభలో ప్రసంగిస్తూ ఈ పథకంసూత్రాలు తనకు చాల ప్రియమైనవని శ్రీ నెహ్రూ అన్నారు. గ్రామ పంచాయతులను, సహకారసంఘాలను ఏర్పాటు చేయటం ఈనాడు చాల ముఖ్యవిషయ మని ఆయన వక్కాణించారు.

ఉత్పత్తిని అధికంచేయుటంతోపాటు చివరికి మానవుడు, మానవవ్యక్తిత్వం ప్రాధాన్యం వహిస్తాయనీ, అందుచేత చక్కనివ్యక్తిత్వంగల స్త్రీ పురుషులను తయారుచేయుటానికి ప్రాముఖ్యం ఇయ్యాలనీ, కొన్నివిషయాలను రూపొందించి నిర్వహించగల వ్యక్తులను తయారుచేయుగల సంస్థలు ఎప్పుడూ అవసరమేననీ శ్రీ నెహ్రూ చెప్పారు.

బ్రిటిష్ పరిపాలనా కాలంలో పరిపాలనా

(మిగతా 2 వ పేజీలో)



"తీరిక మరమ్మత్తు చేసే ఎవరు ?"

భారత-నేపాల్ మై సంబంధాలు అభేద్యం

నేపాల్ ప్రధాని శ్రీ కొయిరాలా అభిభాషణ

భైసలోటాన్, జనవరి 17:—

ఇండియా, నేపాల్ దేశాలు భౌతికంగా వేరువేరు దేశాలైనప్పటికీ అవి ఎదుర్కొంటున్న సమస్యలు ఒకటేననీ, వాటిని పరిష్కరించుకోవటంలో అనుసరిస్తున్న విధానంకూడా ఒకటేననీ, ఆ దృష్ట్యా ఉభయదేశాల మధ్య ప్రగాఢమైన మైత్రీబంధం నెలకొన్నదనీ నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇండియాలో శ్రీ కొయిరాలా సాగించనున్న పన్నెండు రోజుల పర్యటన నేటితో ప్రారంభమైనది. ఇండియా, నేపాల్ సరిహద్దులలో గాండక్ ప్రాజెక్టు బ్యారేజ్ సమీపంగా భైసలోటాన్ వద్ద భారత భూభాగంపై చేసిన తొలి ప్రసంగంలో శ్రీ కొయిరాలా పైవిధంగా ఉద్ఘాటించారు. నేపాల్ హోంమంత్రి శ్రీ ఎస్.పి. ఉపాధ్యాయ, నేపాల్‌లో ఇండియా రాయబారి శ్రీ హెచ్. దయాల్ మున్నగువారు సభలో పాల్గొన్నారు.

గాండక్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఇండియా, నేపాల్ ప్రభుత్వాలు గత డిసెంబర్ 4 వ తేదీన ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ప్రాజెక్టు నిర్మాణానికయే మొత్తం ఖర్చు 47 కోట్ల రూపాయలు. భైసలోటాన్ వద్ద గాండక్ నదిపై బ్యారేజ్ నిర్మించటం ఈ ప్రాజెక్టు లక్ష్యం. బ్యారేజ్‌లో సగం భాగం ఇండియాలో, మిగతా సగం నేపాల్‌లో జేరి ఉంటుంది. ప్రధానమైన తూర్పు కాలవ నేపాల్ భూభాగం గుండా 12 మైళ్లు ప్రవహిస్తుంది. ఈ కాలవ అరవమైలు వద్ద ఒక పవర్‌హౌస్ నిర్మించబడుతుంది. ఈ ప్రాజెక్టు ఫలితంగా నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలలో 40 లక్షల ఎకరాలకు పుష్కలంగా నీరు లభిస్తుంది.

శ్రీ కొయిరాలా కొద్దిసేపుమాత్రమే ప్రసంగించారు. శ్రీ నెహ్రూ ఆహ్వానంపై భారత దేశానికి వచ్చాననీ, ఉభయదేశాలవారు సమష్టిగా తలపెట్టిన ఒక ప్రాజెక్టు స్థలం నుంచి తన పర్యటన ప్రారంభంకావటం చాలా సంతోషాన్ని కల్గిస్తున్నదనీ ఆయన అన్నారు. ఈప్రాజెక్టు ఉభయదేశాలవారికి ఎంతోప్రాధాన్యమైనదనీ,ఉభయదేశాల ఆర్థికాభివృద్ధికి ఎంతైనా దోహదం చేస్తుందనీ ఆయన అన్నారు.

భారత ప్రజలు ప్రదర్శించిన సుహృద్భావానికి శ్రీ కొయిరాలా కృతజ్ఞతాభివందనలు సమర్పించారు.

బీహార్ ఇరిగేషన్ మంత్రి శ్రీ డి. ఎన్. సిన్హా నేపాల్ నాయకునకు స్వాగతం చెప్పారు. ఇండియా, నేపాల్ దేశాలమధ్య స్నేహ సంబంధాలు ఈనాటివి కావనీ, అనాదినుంచీ అవి వర్ధిల్లుతున్నాయనీ ఆయన అన్నారు. ప్రజాస్వామ్య సోషలిజం పట్ల విశ్వాసంతో ఉభయ దేశాలు ఆర్థికాభివృద్ధికి కృషి జరుపుతున్నాయనీ, ఈ విషయంలో ఇరుదేశాలమధ్య సహకారం నానాటికీ పెంపొందుతుందని విశ్వసిస్తున్నాననీ శ్రీ జె. ఎస్. సింగు అన్నారు.

భైసలోటాన్ ప్రజల తరఫున బీహార్ ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ కేదార్ పాండే ఒక రజత పేటికలో స్వాగతపత్రాన్ని శ్రీ కొయిరాలాకు సమర్పించారు. కోసీ, గాండక్‌ప్రాజెక్టు ప్రధాన నిర్వహణాధికారి శ్రీ టి. డి. సింగు గాండక్ ప్రాజెక్టు నిర్వహణానికి శ్రీ కొయిరాలా అనుమతించినందుకు కృతజ్ఞత ప్రకటించారు. నేపాల్ ప్రధాని రాకవల్ల ప్రాజెక్టుఅధికారులలో ఉత్సాహం ఇనుమడించి నిర్వహణ కార్యక్రమాన్ని మరింత వేగంతో సాగించగలరని ఆయన విశ్వాసాన్ని వెలడించారు.

భైసలోటాన్ ప్రాంతానికి వచ్చి రావడంతో శ్రీ కొయిరాలా అక్కడ ఒక హాస్పిటల్ భవనానికి శంకుస్థాపన జరిపారు. తర్వాత ఆయన గాండక్ ప్రాజెక్టు బ్యారేజి స్థలానికి వెళ్లి దాన్ని దర్శించారు.

నేపాల్ ప్రధాని శ్రీ కొయిరాలా, హోం మంత్రి శ్రీ ఎస్. పి. ఉపాధ్యాయ పాట్నానుంచి విమానంలో నేటి మధ్యాహ్నం 2—30 గంటలకు భైసలోటాన్ ప్రాంతానికి వచ్చారు. బీహార్ ఇరిగేషన్ మంత్రి, నేపాల్‌లో ఇండియా రాయబారి శ్రీ హెచ్. దయాల్ అదే విమానంలో వారిని అనుసరించి వచ్చారు. విమానాశ్రయం వద్ద బీహార్ మంత్రులు, అధికారులు, నేపాల్ ప్రధానికి స్వాగతం ఇచ్చారు. కొయిరాలాను దర్శించటం కోసం నాలుగు గంటలుగా ఎండలో వేచివున్న 5 వేలమంది ప్రజలు "ఇండియా, నేపాల్ స్నేహం వర్ధిల్లాలి" అని జయధ్వానాలు చేశారు.

పాట్నాలో స్వాగతం

నేపాల్ ప్రధాని శ్రీ కొయిరాలా రాక సందర్భంగా పాట్నాలోని నేపాల్, ఇండియా మైత్రి సంఘంవారు నేటి సాయంత్రం ఒక సభ జరిపి ఆయనకు స్వాగత పత్రం సమర్పించారు. నేపాల్ హోమ్ మంత్రి శ్రీ ఎస్. పి. ఉపాధ్యాయ, ఇండియాలో నేపాల్ రాయబారి శ్రీ [illegible] షమ్‌షేర్ ప్రభృతులు కూడా ఆ సభలో పాల్గొన్నారు.

స్వాగత పత్రానికిచ్చిన సమాధానంగా భారతదేశంతో ప్రస్తుతం తను సాగిస్తున్న పర్యటన ఉభయ దేశాల మధ్య చిరకాలంగా సాగుతున్న స్నేహాన్ని మరింత ఇనుమడింపజేయగలదనీ ఆశిస్తున్నానని శ్రీ కొయిరాలా అన్నారు.

శ్రీ నెహ్రూ ఆహ్వానంపై భారతదేశంలో జరుగుతున్న సాంఘిక, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను చూసివెళ్లటానికి వచ్చాననీ, నెహ్రూ నాయకత్వం క్రింద అతి స్వల్పకాలంలో భారత దేశం విప్లవాత్మకమైన అభ్యుదయాన్ని ఎలా సాధించగలిగిందీ చూడాలని ఎన్నాళ్ల నుంచియో అభిలషిస్తున్నానని శ్రీ కొయిరాలా అన్నారు. భారత, నేపాల్ మైత్రీసంఘం వారు సాదర పూర్వకంగా ఇచ్చిన ఈ స్వాగతానికి శ్రీ కొయిరాలా కృతజ్ఞత ప్రకటించారు. దీనికిముందు పాట్నా సెక్రటేరియట్‌లో శ్రీ కొయిరాలా గౌరవార్థం బీహార్ ప్రభుత్వం ఒక విందు జరిపి వారిని సత్కరించింది.

ఆగ్నేయ ఆసియా దేశాలమధ్య సమిష్టి రక్షణ

నేపాళ్ ప్రతిపక్షనాయకుని సూచన

ఖాట్మండూ, జనవరి 17:—

నేపాల్ భూభాగంలో చైనా ఆక్రమణ ప్రవేశాలు నానాటికి ఎక్కువౌతున్నాయని ప్రస్తుతం భారత దేశంలో పర్యటిస్తున్న శ్రీ కొయిరాలా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆగ్నేయ ఆసియా దేశాల మధ్య సమిష్టి రక్షణ అవకాశాలపై ప్రధాని నెహ్రూతో సంభాషణలు సాగించాలని నేపాల్ ప్రతిపక్ష నాయకుడు (గూర్ఖా పరిషత్) శ్రీ భరత్ షమ్‌షేర్ నేడుసూచించారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ నేపాల్ భూభాగంలోని కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించుకొన్నదని కూడ ఆయన అన్నారు.

"[illegible]

[illegible]

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

అధికార నియుక్త ఏజంటు ప్రదేశాలలోను	పోస్టుద్వారా
రూ. నయాపై.	రూ. నయాపై.
1 నెలకు 2 40	2 65
3 నెలలకు 7 00	7 90
6 నెలలకు 14 00	15 50
సంవత్సరానికి 28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఒక వర్కికల్ క్రాస్ ట్యూబ్ బాయిలరు, ఆరు లోకోమోబైలు — ఏ యంత్రం మంచి తయారీలో ఉండాలి — కొత్తదిగాని — బాగా పనిచేస్తున్నదిగాని. ఇటీవలి సర్టిఫికెట్లతో 50 నుంచి 100 వరకు హా. ప. సర్కింగు ప్రజరు కలది కావలెను. అక్సెసరీస్ వివరములతో బాక్సు నం. 19 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడకు వ్రాయుండి.

గుంటూరుజిల్లా దుగ్గిరాలలో శ్రీ కే. సుబ్బారావుగారు దుగ్గిరాలలో 1—12—59నుంచి ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డు, ఆంధ్రప్రభ వారపత్రిక, స్క్రీన్ అమ్మడానికి శ్రీకోవలాని వీరయ్య మాదిరిజంటుగా నియమించబడెను.

సర్క్యులేషను మేనేజరు
విజయవాడ.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, దివి తాలూకా, మొవ్వ గ్రామ పంచాయతీలోని మొవ్వపాలెం రోడ్డుపై మెటలు వేయుట — ఎస్టిమేటుకూ. 9,900— లు. తేదీ 23—1—1960 తేదీ సాయంత్రం 3—30 గంటలవరకు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. అదే దినం 4—00 గంటలకు హాజరయిన టెండరుదారుల యెదుట టెండర్లు తెరువబడును. టెండరుదారు రూ. 495— లు, డిపాజిట్టు కట్టవలెను. టెండరు షరతులున్నూ, ఇతర వివరములను — పై ఆఫీసు పనివేయుకాలములందు తెలుసుకొనవచ్చును. (సం.) పి. శ్రీరాములు, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం ప్రకటన

బందరు సబు కోర్టులో
O.S. No. 19/55 I.A. 944/56

జిల్లా ఆంతరపుకురాను ఆర్శి లోని రాయారావు......... పిటీషనరు (వాది)
పులపర్తి విశ్వనాథం వగైరా.........రెస్పాండెంటు (ప్రతివాదు)

కృష్ణాజిల్లా, బందరు సబు రిజిస్ట్రారు వారి ఆఫీసు బందరు కోస్టలు పేటలో. నెం. 102—22 కలిగి, తూర్పు, ఉత్తరం సీతామహాలక్ష్మిగారి యిల్లు, దక్షిణం: రోడ్డు, పడమర: వేమూరి నరహరిరావు, గెల్లి లక్ష్మి నారాయణగార్ల గోడ్లు. పుత్రత: జగన్నాయకస్వామి వారి స్థలము — హద్దుల మధ్యనున్న దుంకుల 1600 చ. గ. విస్తీర్ణముగల స్థలము అందలి మేడ, పె. ఆ. రేకుల వసారా, సిమెంటు రేకుల వసారా పెంకుటింట్లు ఇతర కట్టడములతో సహా పై సెంబరు ప్రొసీడింగులో కోర్టువారిచే వియోగించబడిన కమీషనరు గారిచే సదరు మేడయందు ది 19—2—1960 ఉత్తర్వారము సాయంత్రము 3 గంటల ఆగాయకు బహిరంగ వేలము వేయబడును. 'ఆశిర్ల వారి మేడ' అనబడే సదరు మేడ బందరు పట్టణముల్లో మార్కెట్టుకు పరిశ్రమ వాణిజ్యములకు కూడలి స్థానములో వున్నది. పాట వరతులు పాటకాలముందు తెలుపబడును. వివరములు తెలుసుకొనగోరువారు కమీషనరుగారిని అడిగి తెలుసుకొనవచ్చును.

కోర్టువారి కిమ్మతు రు.20,000/—
యక్కల పాండురంగారావుగ్రవాల
అడ్వకేటు ఆండ్ కమీషనరు, మచిలీపట్నం.

ప్రకటన

కావలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
ఓ. పి. 69/59

1. తాతా పేరమ్మ పురప్ మహాలక్ష్మమ్మ,
2. కొత్తూరు గోపాలకృష్ణయ్య.

రెస్పాండెంట్లు లేరు

తాతా నెంబరులో పిటీషనర్లు కావలి గ్రామ కాపురస్తులు అగు లేటు తాతా వరదయ్య సెట్టికి వారసులమువున్నీ లేటు వరదయ్య సెట్టికి రావలసిన బాకీలకు వారసు సర్టిఫికేటు ఇప్పించమని పిటీషన్ దాఖలుచేసి యున్నారు. నోటీసు నిమిత్తం 21—1—60 దీకి వాయిదా వేయబడి వున్నది. గావున ఆక్షేపణలు వున్నవారు 11 గంటలకు కోర్టుకు హాజరై ... తెలియపరచు ఎక్స్...

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్య బహుళ పంచమి

1960 జనవరి 19 మంగళవారం

సూర్య ఉదయం ఉదయం 7—23 గం. వరకు
ఉత్తర సాయంత్రం 5—0 గం. వరకు
వర్జ్యం రా.3—13 ను. 4—47 గం.వరకు

ఆంధ్రప్రభ

1960 జనవరి 19, మంగళవారం

ప్రధాన సూత్రాలు

ప్రజాస్వామ్య విధానాన్ని సుఖ్యంగా, ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభ్యుదయ సాధనను అంగీకరించడంలో నేమి, ప్రత్యర్థి రాజ్యకూటాలలో చేతులుకలప కుండా భారతప్రభుత్వం అవలంబిస్తున్న స్వతంత్ర వైదేశిక విధానాన్ని ఆమోదించడంలో నేమి కాంగ్రెసు మహాసభ భారత దేశ ప్రతిష్ఠను కాపాడింది.

పై నుదహరించిన విధానాలలో మొదటిది ఆంతరంగికమూ, రెండవది అంతర్జాతీయమూ. అయినప్పటికీ, మొత్తంమీద రెంటికీ మూలసూత్రం ఒకటే. రెండూ విశ్వకళ్యాణప్రదమైన భారతీయ చింతననుంచి, గాంధీ మహాత్ముని తపశ్శక్తిచే పునరుజ్జీవనంపొందిన అహింసా సిద్ధాంతంనుంచి ఆవిర్భవించినవే. సాధారణ రాజకీయ ధోరణులతో భిన్నం కావడంవల్ల పై రెండు విధానాలు ప్రపంచానికి అపూర్వంగా తోచవచ్చు. వాటి విశిష్టతను విదేశీయులు గమనించలేకపోవచ్చు. అదేమంత వింతకాదు.

కాని, గడచిన పది, పన్నెండు సంవత్సరాలుగా స్వతంత్రభారతం అనుసరిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విధానాల సాఫల్యాన్ని, విదేశీయులు అనేకులు గుర్తించగలిగిన ప్పుడు ఇండియాలోనే, విశేషించి కాంగ్రెసు వాదులలోనే కొందరు దాని ప్రయోజనాన్ని అనుమానించేవారూ, వాటిని తీవ్రంగా ఆక్షేపించేవారూ వుండడం వింతలలో వింత.

నియంతృత్వంలో కంటె ప్రజాస్వామ్య విధానాలద్వారా ఆర్థికప్రణాళికలను అమలు జరపడం సులభం కాకపోవచ్చు; కాలవిలంబనకూడా అనివార్యం కావచ్చు. కాని, సత్వరఫలితాలనాశించి భారతప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలను త్యజించబోదు. నియంతృత్వ రాజ్యాలను అనుకరించదు. ఉత్తములక్ష్యసాధనకు ఉత్తమ విధానాలనే అవలంబించడానికి కృతనిశ్చయమైన భారతజాతికి ఇంతకంటె మార్గాంతరం లేదు.

అయినా, గడచిన ఏడెనిమిదేళ్లలో ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలద్వారా భారతదేశం సాధించగల్గిన బహుముఖాభివృద్ధి గర్వకారణమే ననడానికి సందేహంలేదు. ప్రణాళికానిర్వహణకు ప్రజలు, ప్రభుత్వోద్యోగులుకూడా నూతనులు కావడంచేత ప్రథమదశలలో తగినంత అభివృద్ధి చేకూరి వుండకపోవచ్చు. ప్రభుత్వం తప్పటడుగులు నయితం వేసి వుండవచ్చు. అదీ సహజమే. ...న్ని, పారిశ్రామిక, వ్యవసా... వివిధరంగాలలో ప్రణా... పురోగతిని కాన... నినదానిని కాద... లేదు.

...రాజ్య... లేకుండా, ...చేర ...నుసరి ...శిక ...తాలను రాజకీయ పాత్రిం

శాసనం నుదాహరిం. అణ్వాయుధ పరీక్షల విరమణ విషయంలో, రష్యా అమెరికాల పరస్పర సంబంధాలసందర్భంలో, అంతర్జాతీయ రాజకీయ వైఖరులలో నేడు కన్పించే సుపరిణామాలపై భారత వైదేశిక రాజనీతి ప్రభావాన్ని గమనించలేని వారు కనులుండికూడా కానలేనివారు.

తలవని తలంపుగా చైనా మనదేశంపై సల్పిన దురాక్రమణవల్ల స్వాతంత్ర్య రక్షణను గురించి మన ప్రజలలో సంచలనం కలిగిన మాట నిజమే. చైనా విధానాల విషయంలో భారతప్రభుత్వం, కొంతకాలం వరకు ఇతికర్తవ్యతావిమూఢంగా వర్తించినమాట కూడా యథార్థమే. అయితే, అంతమాత్రంచేత విలక్షణమైన మన వైదేశిక విధానాన్నే తప్పుపట్టడమేమి, విదేశీయుల సాయమపేక్షించుమనడమేమి దీర్ఘలక్షణం కాదు; దూరదృష్టికి నిదర్శనమూ కాదు.

భారతదేశం రూపొందించిన జాతీయ, అంతర్జాతీయ విధానాలు ఒకే చెట్టునపుట్టిన రెండు శాఖలవంటివి. కాని ఒక దానికొకటి భిన్నమైనవి కావు. రెంటిచే భారతవ్యక్తిత్వం సుప్రతిష్టితం కావాలి. గాంధీజీ కలలు కన్న భారతసందేశం రెంటిద్వారా ప్రపంచానికి సువ్యక్తం కావాలి. రెంటిలో కూడా భారతీయాత్మ సమగ్రంగా, సముజ్వలంగా ప్రతిబింబించాలి.

ఇండియా సరిహద్దులపై చైనా చేసిన దురాక్రమణను ప్రాణాలుపోడ్డి అయినా ప్రతి భారతీయుడూ అరికట్టవలసిందే. దేశరక్షణపట్ల ప్రజలు, ప్రభుత్వం కూడా అప్రమత్తంగా మెలగవలసిందే. శత్రుపక్ష మవలంబించిన గోముఖవ్యాఘ్రాల పని పట్టవలసిందే. కాని, మనకు స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన, శాంతిసాధనకృషిలో మనకు ప్రపంచఖ్యాతిని కట్టబెట్టిన, పీడితప్రజానీకానికి ఆశాజ్యోతిగా మనకు స్థానంకల్పించిన ప్రధానసూత్రాలనే త్యజించడం కాపురుషలక్షణమే కాగలదు.

సాలుకు 100 గంటలు ఐచ్ఛిక శ్రమదానం

ప్లానింగ్ కమిషన్ ఒక పథకాన్ని పరిశీలిస్తున్నట్టు శ్రీమన్నారాయణ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 17:—

ప్రధాని నెహ్రూ మొదలు మామూలు సామాన్యుడివరకు భారత దేశంలోని ప్రతివ్యక్తీ తృతీయ ప్రణాళికా కాలంలో దేశంకోసం ఏటా 100 గంటలపాటు ఉచితంగా, ఐచ్ఛికంగా శ్రమదానం చేయాలనే ఒక ప్రతిపాదనను ప్లానింగ్ కమిషన్, భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శ్రీ శ్రీమన్నారాయణ నేడు ఇక్కడ భారత్ సేవక్ సమాజ్ కార్యకర్తల సభలో వెల్లడించారు.

ప్లానింగు కమిషన్ సభ్యులలో ఒకరైన శ్రీ శ్రీమన్నారాయణ ఈవిషయంపై ఇంకా ఇలా అన్నారు:

"కొట్లాది ప్రజలనుంచి లభించే ఈ శ్రమదానాన్ని జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాల నిమిత్తంగాని, బంజరుభూముల సాగుబడి, భూసార పరిరక్షణ, మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలు, రోడ్లు, తదితర నిర్మాణాలు మొదలైన ఉత్పత్తి కార్యక్రమాల నిమిత్తం గాని, లేదా నిరక్షరాస్యతా నిర్మూలన, వెనుకబడిన వర్గాల సంక్షేమం మొదలైన సాంఘిక సంక్షేమ కార్యక్రమాల నిమిత్తంగాని వినియోగించుకోవచ్చు. శారీరంగా శ్రమదానంచేయలేని స్థితిలో ఉన్నవారు దాని విలువను డబ్బురూపేణా చెల్లిస్తే జాతీయ నిర్మాణకార్యక్రమాలకు దాన్ని వినియోగించుకోవచ్చు.

"ఈ ప్రతిపాదన వివిధ రాష్ట్రాలలోని ముఖ్య మంత్రులకు వారిపరిశీలన నిమిత్తం, దానిపై వారి అభిప్రాయాలను తెలుసుకోవటానికి పంపబడింది. ప్రతివ్యక్తీ ఏడాదికి 300 గంటల పాటు శ్రమదానం చేయాలనే ఈ ప్రతిపాదనకు వివిధ రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించగలవనే ఆశించబడుతున్నది. దాన్ని పురస్కరించుకొని తృతీయ ప్రణాళికలో చేర్చటానికిగాను ప్లానింగు కమిషన్ ఒకనిర్దిష్టమైన పథకాన్ని రూపొందించవచ్చు."

భారతదేశం అన్ని రంగాలలో స్వయంపోషకత్వాన్ని సాధించి, అది అన్నివిధాలా బలపడేటట్టు దేశవ్యాప్తంగా భారీయెత్తున సామూహిక కృషి జరగటానికి ఈ పథకం ఎంతైనా తోడ్పడుతుందని శ్రీ శ్రీమన్నారాయణ అన్నారు.

మైసూరులోని మహారాష్ట్ర ప్రాంతాలు

బెల్గాం, జనవరి 17:—

సంయుక్త మహారాష్ట్ర సమితి పార్లమెంటరీ బోర్డు, సరిహద్దునిర్ణాయకసంఘం సంయుక్తంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మైసూరులోని బెల్గాం, కార్వార్, బీదర్, నిప్పాణి, భల్కి ప్రాంతాలలోని మహారాష్ట్రభాషా ప్రాంతాలను కొత్తగా ఏర్పాటుకానున్న మహారాష్ట్రంలో విలీనం చేయాలని కోరుతూ పన్నులనిరాకరణోద్యమాన్ని తీవ్రతరంచేయడంకూడా తమ కార్యక్రమంలోని భాగమేనని నిర్ణయించారు.

సరిహద్దు ప్రాంతాలలోని మరొక నూరు గ్రామాలను పన్నులనిరాకరణఉద్యమం సాగించేందుకు ఎన్నుకున్నారు. సమితి ఎనిమిది నెలల క్రితంనుండే నూరు గ్రామాలలో ఈ ఉద్యమం కొనసాగిస్తున్నది.

వచ్చే సంవత్సరం రాకెట్ల సందడి

జోరుగా వుంటుందని అంతర్జాతీయ మహాసభలో శాస్త్రజ్ఞుల వెల్లడి

నాస్, జనవరి 17:—

రోదసి పరిశోధనలు ఈ సంవత్సరం చాలా జోరుగా జరుగనున్నాయి. భూమిచుట్టూ ప్రదక్షిణంచేసే ఉపగ్రహాలను ఇంకా ఎక్కువగా ప్రయోగించడం, అంగారకగ్రహానికి రాకెట్‌ను పంపే ప్రయత్నాలు ఈ సంవత్సరంలో జరుగనున్నాయి. ఇక్కడ ఐదు రోజులపాటు జరిగిన రోదసి పరిశోధనల మహాసభకు హాజరైన ప్రతినిధులవల్ల ఈవిధంగా తెలుస్తున్నది.

రేడియో కిరణ ప్రసరణ ఆయాస్కాంతీకరణ, తదితరసమస్యలను గురించిన విజ్ఞానాన్ని యింతోధికం చేసే ఉద్దేశ్యంతో సెప్టెంబరు 16 నుండి 22 వరకు అంతర్జాతీయ రాకెట్ ప్రయోగవారం జరుగుతున్నది.

రేడియోకిరణ ప్రసరణ మానవునకు అగినంతగాతెలియదని, రోదసిలో ప్రయాణించనున్న మొదటి మానవునికి ఆతనిరోదసినౌకకు బహుశా తారసిల్లే ఉల్కలవల్లకంటె ఈ రేడియో కిరణ ప్రసరణవల్ల ఎక్కువ ప్రమాదమున్నదని ప్రతినిధులు ఏకీభవించారు.

రోదసిపరిశోధనల అంతర్జాతీయ సంఘం ఏర్పాటుచేసిన ఈ సమావేశం జరిగినన్నిరోజులూ సోవియట్ ప్రతినిధి శ్రీ అనటోలి బ్లాగోన్రవోవ్ సభాసదుల అత్యధికశ్రద్ధాసక్తులను చూరగొన్నారు.

శ్రీ బ్లాగోన్రవోవ్ ఆయనతోటి సోవియట్ ప్రతినిధులు మూడవలూనిక్ దానంతట అదిగీసిన చంద్రుని ఫోటోలు ఒకపెట్టెడు పట్టుకువచ్చారు. సమావేశపు లాబీలలోవారిని అనేకమంది వివిధవిషయాలపైన పదే పదే ప్రశ్నించారు.

మూడవలూనిక్‌లో ఉపయోగించిన పద్ధతులను గురించి శ్రీ బ్లాగోన్రవోవ్ తయారుచేసిన నివేదిక విస్మయకరంగా కుదుపు, ఏమీ లేకుండా చంద్రగోళంలో నెమ్మదిగా దిగటగ్గ బ్రేక్ సాధనాన్ని ఒకదానిని అమర్చి త్వరలో ఒక రాకెట్‌ను ప్రయోగించదగ్గస్థితిలో రష్యావారున్నారనే నమ్మిక తమకు కుదిరిందని ప్రతినిధులన్నారు.

శ్రీ బ్లాగోన్రవోవ్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ చోదకులులేనిరాకెట్లను అంగారక శుక్ర గ్రహాలకు "చాలా సమీప భవిష్యత్తులో" పంపడం సాధ్యమనీ, మానవుని మరొకగ్రహానికి పంపడం సమీపభవిష్యత్తులో జరుగవచ్చుననీ, అయితే ఈ రెండు సంఘటనలూ సంవత్సరంలో జరుగకపోవచ్చుననీ తెలియచేశారు.

సెల్వారాగ్రామంలో సతీసహగమనం

జబ్బల్‌పూర్, జనవరి 17:—

ఇక్కడకు నలభై మైళ్ళ దూరంలో వున్న సెల్వారా గ్రామంలో పాతికేండ్ల వయస్సుగల వితంతువు తనభర్త చితిపై దూకి గత బుధవారం నాడు సహగమనం చేసిందని అధికారవార్తల వల్ల తెలుస్తున్నది.

జనవరి 12న టాగూర్ సుంకర్‌రాన్‌సింగు (30 సం) క్షయవ్యాధివలన మరణించారు. మృతకళేబరాన్ని ఆమరునాడు దహనక్రియలు జరిపారు. దహనసంస్కారం జరుగుతున్న సమయంలో ఆతనిభార్య ఇంటినుండి ఎవరికీ తెలియకుండా శ్మశానానికిపోయి చితిలోదూకి మరణించింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రధాని నెహ్రూ ఇవాల్టిమధ్యాహ్నం 12 గంటలకు బెంగుళూరునుండి ప్రత్యేక విమానంలో కొచ్చిన్ సందర్శించేందుకు ఎర్నాకుళం వచ్చారు.

కేరళలో పంచాయతీ రాజ్

(1 వ పేజీ తరువాయి)

బాధ్యత ప్రధానంగా ఉన్నతస్థాయిలోను, కొంత వరకు జిల్లా అధికారులలోను కేంద్రీకృతమై ఉండేదనీ, ఇప్పుడు మనం అలాకాక బాధ్యతను పదుగురికీ పంచటానికీ, అధికారుల పెత్తనాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించటానికీ ప్రయత్నాలు చేయాలని శ్రీ నెహ్రూ చెప్పారు. ప్రజలు, ప్రభుత్వం పరస్పరం అర్థంచేసుకొననిదే, అధిక సంఖ్యలో ప్రజలు సహకరించి, కష్టించి పని చేయనిదే ఏ పెద్దపనీ సాధ్యంకాదని తాను అనుకొంటున్నానని కూడ శ్రీ నెహ్రూ చెప్పారు.

ఈనాడు దేశమంతటా ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు ముఖ్యంగా పంచాయతులకు అధికారాలు ఇయ్యటం, మంచి అధికారాలతో సహకార సంఘాలకు ఏర్పరచటం అనేవి విప్లవాత్మకమైన ప్రాధాన్యంగల చర్యలనీ, ఒకవంక గ్రామ పంచాయతులు మరొకవంక సహకార సంఘాలు తమ తమ రంగాలలో అధికమైన అధికారాలు బాధ్యతలు పొందుతాయనీ, ఇప్పటి వరకు జిల్లా మేజిస్ట్రేటు దగ్గరనుంచి కింది ఉద్యోగుల వరకు నిర్వహిస్తున్న అనేక కార్యకలాపాలను, అభివృద్ధి కార్యప్రణాళికలు ఇవే నిర్వహిస్తాయనీ శ్రీ నెహ్రూ చెప్పారు. గ్రామాలలో, స్థానిక విషయాలలో ప్రజలను పరిపాలనావ్యవస్థలోకి తీసికొని రావటం ప్రభుత్వ వాంఛితమనీ, అది జరిగిననాడే నిజమైన ప్రజాస్వామిక స్వయం పరిపాలన నెలకొని నిలిచిల్లగలదని ఆయన అన్నారు.

పన్నులు విధింపుద్వారా ఇతర మార్గాలద్వారా ఆదాయాన్ని పెంచుకోగల అధికారాలు పంచాయతులకు ఉండాలనీ, ఈనాటి పంచాయతులు తమ పనులు కూడ ఇతరులు చేసిపెట్టగలరన్న ధోరణికి అలవాటు పడ్డాయనీ, ఈ అలవాటు పోయి పంచాయతులు కాళ్లమీద తాము నిలబడగలగాలని శ్రీ నెహ్రూ సలహా ఇచ్చారు. కేరళలోని అన్ని పంచాయతీ సంఘాలకు ఈ అధికారాలు లభించగల విధంగా తగు శాసనం రాగలదని ఆయన తన ఆశాభావం వెల్లడించారు.

పిమ్మట శ్రీ నెహ్రూ నేటినుంచి ఈ పంచాయతీ రాజ్య పథకం క్రిందికి రానున్న ప్రాంతాలను సూచిస్తున్న కేరళ మ్యాపుని ఆవిష్కరించారు.

కేరళ ఎన్నికలు

ప్రజాస్వామ్యపార్టీల మహిళలచే బ్రహ్మాండమైన ప్రదర్శనం

త్రిచూర్, జనవరి 17:—

రానున్న కేరళ ఎన్నికలలో త్రిచూర్ నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థిని బలపరచవలసిందిగా కోరుతూ ఇక్కడ మహిళలు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

వేలకొలది స్త్రీలు, బాలికలు ముఖ్యంగా బ్రాహ్మణ,ముస్లిం వనితలు పెద్దపెద్ద కాంగ్రెస్, పి. ఎస్. పి., ముస్లింలీగు పతకాలను పట్టుకుని కాంగ్రెసును బలపరుస్తూ, కమ్యూనిస్టు వ్యతిరేకనినాదాలు చేస్తూ మహాత్మాగాంధీ, ప్రధాని నెహ్రూ చిత్రపటాలను ఊరేగింపు జరిపారు.

ప్రజాస్వామికశక్తులను బలపరచవలసిందిగా మహిళోపన్యాసకులు కోరారు.

శ్రీ కరుణాకర్ ప్రసంగిస్తూ, 'విముక్తి' ఉద్యమంలో కేరళమహిళల కృషిని శ్లాఘించి, రాబోయే యెన్నికలలో కూడా మహిళలు అదేవిధంగా ప్రశంసనీయమైన కృషి జరుపాలనీ, సాధ్యమైనంతమంది ఎక్కువ వోటర్లను ప్రతి నియోజకవర్గంలో మా పోల్గొని కమ్యూనిస్టుల పరాజయానికి కృషిచేయాలని ఆయన కోరారు.

హైదరాబాదులో కోళ్ళ ప్రదర్శన

శ్రీమతి పాయ్‌చే బహుమతి ప్రదానం

హైదరాబాద్, జనవరి 17:—

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో జరిగిన కోళ్ళప్రదర్శనం పోటీలో సమినాకోళ్ళ పెంపక కేంద్రానికి సంబంధించిన కెప్టెన్ ఎం. ఏ. వహబుద్దీన్, శ్రీ దినేష్ (ప్రైవేట్‌కేంద్రం) అత్యధికసంఖ్య (19) బహుమతులు గెలుచుకున్నారు.

శ్రీ ఎం. పి. పాయ్. అధ్యక్షత వహించారు. శ్రీమతి పాయ్ బహుమతులు పంచిపెట్టారు.

పోటీలోని అత్యుత్తమ కోడికిగానూ, కెప్టెన్ వహబుద్దీన్, శ్రీదినేష్‌లకు ఒకరోలింగు షీల్డును అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంవారు బహూకరించారు.

కోళ్ళప్రదర్శనం సమావేశకర్త డాక్టర్ అహమ్మదుద్దీన్, నివేదికను సమర్పిస్తూ ఈ సంవత్సరం మొత్తం 810 కోళ్ళలో 210 కి బహుమతులు యిచ్చారని తెలిపారు.

ప్రదర్శనసంఘం కార్యదర్శి శ్రీ ఎం. నరసింగరావు వందన సమర్పణం చేశారు.

యూరప్, అమెరికాల పారిశ్రామిక నాగరికత

హైదరాబాదులో గృహసామగ్రి నమూనాల ప్రదర్శన

హైదరాబాదు, జనవరి 17:—

"అమెరికా యూరపులలో గృహసామగ్రి నమూనాలు" అనే ప్రదర్శనను, అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో 19 తేదీన గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభిస్తారు. న్యూయార్కులోని 'అధునాతన శిల్ప ప్రదర్శనశాల' వారూ, జాతీయ లఘుపరిశ్రమల సంఘం (వాణిజ్య, పరిశ్రమలశాఖ) వారూ సంయుక్తంగా యీ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

చైనామట్టి (పింగాణి) పాత్రలూ, వంటపాత్రలూ, గాజుసామాను, విద్యుచ్ఛక్తిపరికరాలూ, ఆటబొమ్మలు, ప్లాస్టిక్ సామానులు, ఇనుము, కొయ్య, ఫైబర్, నైలానులతో తయారుచేసిన వివిధ సామగ్రులూ మొత్తం 400 వస్తువులు ప్రదర్శించ బడినాయి. వీటిలో మూడోవంతు వస్తువులు అమెరికానుంచి, మిగతావి వివిధయూరోపియన్ దేశాలనుంచి వచ్చాయి.

ఢిల్లీలోని అమెరికా సమాచారశాఖవారు యిచ్చిన గోళాకారంగావున్న అందమైన (లోహ) శిబిరంలో వాటిని అమర్చారు. ఇది అందరిదృష్టినీ ఆకర్షింపగలదు.

మనదేశంలో ఇంతవరకు ప్రదర్శితమైన అన్ని పారిశ్రామిక నమూనా ప్రదర్శనలలోనూ యిది చాలా పెద్దది. ఈ ప్రదర్శన యిప్పటికే ఢిల్లీ, అమృతసర్, మద్రాసు, బెంగుళూరు, కటక్‌లలో జరిగింది. బొంబాయి, కాన్పూరు, కలకత్తా నగరాలతోసహా యింకా 10 నగరాలలో యీ ప్రదర్శన ఏర్పాటు చేస్తారు.

శాస్త్రవిజ్ఞానం, సాంకేతికశాస్త్ర విజ్ఞానాలు ప్రాతిపదికగా గల పారిశ్రామిక నాగరికతకు యీ పరికరాలు మచ్చుతునకలు. ఈ అధునాతన సాంకేతిక శాస్త్రం అందించే యీ వస్తువులు, ప్రజల దైనందిన అవసరాలను తీర్చేవి. రూపంలో ఎంతో అందమైనవి.

19 వ తేదీనుంచి ఫిబ్రవరి 10 వరకూ యీ ప్రదర్శన వుంటుంది.

అమెరికా బడ్జెట్

(1 వ పేజీ తరువాయి)

(సుమారు 49 కోట్ల రూపాయలు) పెంచాలని కూడ ప్రెసిడెంట్ సిఫారసుచేశారు.

విస్తృత మౌతున్న ఆర్థిక వ్యవస్థవల్ల ఆదాయము గరిష్ఠప్రమాణాన్ని మించిపోతుందనీ, ఈవిధంగా 8,400 కోట్ల డాలర్ల దాకా రావచ్చుననీ, ఇందువల్ల వ్యయాన్ని మించి 420 కోట్ల డాలర్ల మిగులు తేలవచ్చుననీ ప్రెసిడెంటు అంచనావేశారు.

ఈ ఆదనపు నిల్వను 28,450 కోట్ల జాతీయఋణాన్ని తీర్చేటందుకు వినియోగించాలని ఆయన కోరారు.

ప్రస్తుతం వున్న రాబడిపన్నురేట్లలో మార్పులు నేమీ ఈ బడ్జెటు కోరడం లేదు. కాని వైమానికుడు ఇంధనాలపైన,ఆదేవిధంగా ఇంతవరకు పన్నులవిధింపు కాని జెట్ ఇంధనాలపైన పన్నులు విధించాలనీ, పెట్రోలుపైన మరి అర్థశాతం, మొదటి తరగతి, ఎయిర్ మెయిల్ తపాలా రేట్లను ఒకశాతం పన్ను పెంచాలనీ ఈ తీర్మానం మళ్లీ ప్రతిపాదిస్తున్నది. జూలై ఒకటవతేదీనుంచి అమలులోనికి వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన దీ కొత్త బడ్జెటు.

జూన్ 30 తో అంతమయ్యే ఆర్థికసంవత్సరంలో 21 కోట్ల 70 లక్షల డాలర్ల ఆదనపు ఆదాయం వస్తుందని ప్రెసిడెంట్ అంచనావేశారు. దానితో పోల్చిచూస్తే,1958—59లో 1,240 కోట్ల డాలర్ల లోటు వచ్చిందని ప్రెసిడెంట్ అంచనావేశారు.

"ఈ కొద్దిపాటి మిగులు ఖాయంగా దక్కేటందుకై, కేంద్ర నిధులకు వ్యయపరచే విషయంలో కట్టుబాటులకు ఖచ్చితంగా అమలు జరుపవలసిందని అన్నిప్రభుత్వశాఖలకు, ఏజన్సీలకు నేను ఆదేశాలు పంపుతున్నా"నని ఆయన ప్రకటించారు. "అలా అయినప్పటికీ, ఆర్థికాభివృద్ధికి అంత రాకుండా వుప్పుడే ఈ కొద్దిపాటి మిగులు అయినా సాధ్యపడుతుం"దని కూడా ఆయన హెచ్చరించారు.

భారత - నేపాల్ మైత్రి

(1 వ పేజీ తరువాయి)

చైనా ఎక్కడెక్కడ అక్రమ ప్రవేశాలు జరిపిందీ శ్రీ షెమ్‌షేర్ ఈ దిగువ వివరాలు వెల్లడించారు.

పశ్చిమ నేపాల్‌లో జుమ్లా జిల్లాలోని 'లిమీ' అనే ప్రాంతంలోనికి చైనా సర్వేదళాలు ప్రవేశించి, అక్కడ నివసిస్తున్న ప్రజలతో నేపాల్‌లోని ఖోజార్‌నాథ్ ప్రాంతానికీ,టిబెట్‌లోని టక్లాకోటా ప్రాంతానికి మధ్య రోడ్డు నిర్మించబోతున్నామని చెప్పారు. ఆ రోడ్డు నిర్మించినట్లయితే నేపాల్‌లోని కొంత భూభాగం చైనా వారికి పోయిందని శ్రీ షెమ్‌షేర్ అన్నారు.

మరొ ప్రాంతంలో చైనావారు పన్నుల వసూలు పేరుతో ప్రవేశించారు. చిరకాలంగా వస్తున్న ఒక ఆచారం ప్రకారం ఆప్రాంతంలోని ప్రజలు టిబెట్‌లో టక్లాకోటాలోని ఒక బౌద్ధ దేవస్థానానికి చెందిన దేవరాజా అనేవానికి 'వ్యక్తిగత పన్ను'చెల్లించవలసి ఉన్నది. ప్రస్తుతం అతడు చైనా వారి చేతుల్లో ఖైదులో ఉన్నాడు. ఈ ప్రాంతంలోని నేపాలీయులు రెవెన్యూ పన్నును నేపాల్ ప్రభుత్వానికి కట్టేవారు. ఐతే, చైన పేర్కొన్న దేవరాజా అనే వ్యక్తికి 'వ్యక్తిగత పన్ను'కూడ కొంత చెల్లించేవారు. ప్రధాని కొయిరాలా ఇండియానుండి తిరిగి వచ్చిన వెంటనే ఈ అక్రమ ప్రవేశాల విషయంపై ఆయనతో చర్చించబోతున్నానని, అయితే ఈలోగా ఆగ్నేయ ఆసియా దేశాల మధ్యసమిష్టి రక్షణ విషయం నేపాల్ ప్రధాని నెహ్రూతో చర్చలు జరపాలని కోరుతున్నానని శ్రీ షెమ్‌షేర్ అన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 16:—

ఫిబ్రవరి 4, 5, తేదీలలో ఇక్కడ జరుగనున్న భారత చారిత్రక పత్రాల కమిషన్ 35 వ వార్షిక మహాసభలకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు.

లేఖలు:

విజయవాడలో ధోబీఘాట్ల నిర్మాణావశ్యకత

ఆర్యా,

విజయవాడ పట్టణంలో రమారమి 15వేల జనాభాగల రజకులకు ఒకవంక దిన దినాలు పెరిగిపోవుట, మరియొక వంక వృత్తికి అవసరమగు సరుకులు విపరీతముగు ధరలకు అమ్ముచుండుటవలన వృత్తి చేసుకొనుట చాల కష్టతరంగా యున్నది. వృత్తికి అవసరమగు సోపాయినిదపు వస్తువులు అధిక ధరలలో అమ్ముతున్నట్లు ప్రభుత్వం వారికిని, కంపెనీల వారికిని ఎన్నియో పర్యాయాలు తెలియజేసినా, వారెవరు ఆలకింపువారు లేకుండుట చాల శోచనీయమైన విషయం. బట్టలసోడా రేట్లు కొద్దిరోజులనుండి కొంచెం అదుపులోనికి వచ్చినవి. కానీ రేబిన్ బ్లూ కంపెనీ నీలి పొడి రు. 2—12 వుండగా ప్రస్తుతం విజయవాడ మార్కెట్టులో రు. 6—25 కు అమ్ముతున్నారు. పై విషయం కంపెనీవారికి తెలియపరచగా పరిశీలించుటగాని, ధరలను అదుపులో యుంచుటగాని 'ప్యారి' కంపెనీవారు తగిన చర్య తీసుకొనియుండలేదు. ఈ అధిక ధరలతో బాధపడుటకు తోడు వృత్తి చేయుచోట పి. డబ్ల్యు. డి. స్థలములలో కాలువలలో బట్టలు వుతకవలదని, కాలువ గట్లపై బట్టలు ఆరపెట్టవలదని, బండలు పడగొట్టుట, వృత్తి పరికరాలు పాడుచేయుట, ఆరబెట్టుటకై నిర్మించుకున్న త్రాళ్లను కోసివేయుట వంటి పనులు జరుపుతున్నారు. ఈ విజయవాడ పట్టణంలో రజకులకు వృత్తి చేసుకొనుటకు అనువైన స్థలాలుగాని, చెరువులుగాని, మున్సిపల్ ధోబీ ఘాట్లుగాని లేకపోవుటవలన యీ రజకుల కష్టాలు వేరే చెప్పనవసరం లేదని తలుస్తాం. పై విషయాలను గమనించి రేబిన్‌బ్లూ కంపెనీ రేట్లకు సరఫరా చేయునట్లు ప్యారీ కంపెనీవారు తగు చర్య తీసుకొందురని, విజయవాడలో ధోబీ ఘాట్స్ మున్సిపాలిటీ కట్టించి రజకులకు ప్రాణసంకటమైన కష్టాలను తొలగించాలని కోరుతున్నాము.

ఇట్లు,
కొత్తపల్లి నరసింహమూర్తి,
కార్యదర్శి, రజకజన సేవాసంఘం, విజయవాడ.

పాలకొల్లులో నాటకశాల నిర్మాణం అవసరం

ఆర్యా,

సాహిత్యమునకు, లలితకళలకు, రాజకీయనేతలకు పుట్టినిల్లయిన పాలకొల్లు పట్టణంలో ఇంతవరకు నాటకశాల నిర్మించకలేకపోవడం శోచనీయం. లలితకళలకు తగిన ప్రోత్సాహంలభిస్తున్న ఈరోజుల్లో ప్రతి పట్టణంలోనూ, పల్లెలలోనూ నాటకసమితులు నెలకొని వున్నాయి. అన్నినాటక పరిషత్తులలోనూ పాల్గొని తమశక్తిసామర్థ్యాలను ప్రదర్శించి, పాలకొల్లు నాటకసమాజాలు ఎక్కువ బహుమతులు తెచ్చుకుంటున్నవి. నాటకాలు ప్రదర్శన చేయుటకు వీలయిన నాటకశాల పాలకొల్లులో లేదు. దానికిగల కారణం పాలకొల్లు పురపాలకసంఘంవారుకానీ, కళాభిమానులుగానీ, పెద్దలుగానీ, అంతగా ప్రోత్సహించడంలేదని చెప్పాలి. సంగీత ఆకాడమీ వారిదృష్టి పెద్దనగరాలపై ప్రసరిత మవుతూంది గానీ, ఇలాంటి ప్రదేశాలమీదకు మళ్ళడం లేదు.

కనుక యికనైనా పాలకొల్లు మునిసిపల్ పాలకవర్గం పాలకొల్లులో ఒక నాటకశాలను నిర్మించి ఔత్సాహికుల నిరుత్సాహం తొలగిస్తారని ఆశిస్తున్నాము.

ఇట్లు,
వి. వి. ఎస్. మూర్తి,
ఆర్గనైజర్, విద్యార్థి, ఆర్ట్‌థియేటర్,
పాలకొల్లు.

నీళ్ళులేని హనుమాపురం నీటికొరత తీరే దెప్పుడు?

ఆర్యా,

పై పేరునుబట్టియే మాపూరి పరిస్థితిని మీరు అర్థం చేసుకొనగలరు. మా వూరికాపేరు తరతరాలనుండి వచ్చినది. కాని ఇప్పటివరకు పేరు పోయే సూచన అగపడుటలేదు. అనంతపురంజిల్లాకు చెందిన మా గ్రామంలో ఈ సంవత్సరం బొత్తిగా వర్షంలేక పంటలు దెబ్బతిన్నవి. త్రాగడానికి నీరుకూడా లేదు. ఒక కడవ నీరు దొరకుట ఎంతో కష్టంగా నున్నది. మన ప్రభుత్వం ఇంతవరకు ప్రణాళికలనేయుచున్నదే కాని ఇంతవరకు మాపూరికి త్రాగడానికి నీటి సౌకర్యం కల్పించలేక పోయినది. ఎన్నో విజ్ఞాపనలతర్వాత ప్రభుత్వం నీటి సౌకర్యానికగు ఖర్చులో సగం ప్రజలను భరించమని చెపుతున్నారు. కాని ఐదుసంవత్సరాలనుండి వర్షాలు లేక పంటలు లేక బాధపడుతున్న ఈ కరవు రోజులలో అంత ధనాన్ని ప్రజలెట్లు భరించగలరు? కావున ప్రభుత్వం దానికగు ఖర్చునంతా తామే భరించి మావూరుకుగల పేరును మాపి ప్రజల కృతజ్ఞతకు పాత్రులగుదురని నమ్ముతున్నాను. ప్రభుత్వం తప్పక సహాయం చేయాలని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు,
గడుపూటి రామచంద్రప్ప,
ఎన్. హనుమాపురం

అమ్మకంపన్ను సవరణ బిల్లు అనుచితం

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా అమ్మకం పన్నుల చట్టాన్ని సవరణచేసే నిమిత్తం గెజెట్టులో ప్రకటించిన బిల్లు వ్యాపారుల ప్రాథమిక హక్కులకే హానికరం.

ఒకప్రక్కన కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యాపారాన్ని అత్యధికంగా ప్రోత్సహించి, దేశ ఆర్థిక స్తోమతను, జీవన ప్రమాణాన్ని పెంచుటకు ప్రోత్సాహం జరుపుతుండగా ఏరాష్ట్ర ప్రభుత్వంలోను లేని చట్టాలను మన రాష్ట్ర ప్రభుత్వము అనవసరంగా కల్పించుకొని ప్రయివేటు వ్యాపారులను అనేక కష్టనష్టాలపాలు చేయుటకు ప్రయత్నించటం మిక్కిలి విచారకరం,శోచనీయం.

వ్యాపారస్థులకు స్వేచ్ఛలేని దేశం అభివృద్ధికాలేదని చరిత్ర రుజువు చేయుచున్నది. వ్యాపారస్తుల డబ్బును తనికీ చేయుటకు అధికారం యీయనున్న ఈ సవరణబిల్లు ఎన్నో అపూరాలు...

దారులకు తప్పకుండా దారితీయగలదు. భారత ప్రభుత్వ రాజ్యాంగ చట్టంలో కల్పించిన ప్రాథమిక హక్కులకు ఈ సవరణబిల్లు తీరని గొడ్డలిపెట్టు. ప్రజాస్వామిక దేశమైన మన భారతదేశంలో నిరంకుశమైన చట్టాలు వ్యాపారులకు తీరని భయాందోళనలు కలిగించు చున్నవి.

సేల్సుటాక్సు ఆఫీసర్లు చేసిన నిర్ణయాలను కోర్టులలో అప్పీలు చేసుకునే హక్కునుకూడ నిరోధించ యత్నించటం తీరని అన్యాయం. ఇది సహించరాని ప్రతిపాదన.

కనుక ప్రభుత్వం తలపెట్టిన సవరణను వెంటనే ఉపసంహరించుకొనడం సమంజసం. ఈ ఉపసంహారణ జరిగేవరకు ఆంధ్ర వ్యాపారులు అందరూ సంఘటితమై తీవ్ర ఆందోళన జరుపవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

ఇట్లు,
డి. సుబ్బారావు.
గుంటూరు టెక్స్‌టైల్ డీలర్సు అసోసియేషన్ కార్యదర్శి.

భవనాసి చెరువు సాగు సౌకర్యం

ఆర్యా,

భవనాసి చెరువుక్రింద సాగు 1500 ఎకరముల భూమి మాగాణి క్రింద సాగుబడి అవుతున్నది. దానికాలువ దక్షిణంగా అద్దంకి, వేలమూరిపాడు, మణికేసరం. చక్రాయపాలెం మున్నగు గ్రామాలు రెండవ కాలువలో సహా 8 మైళ్ళదూరం వరకు పారుచున్నది. 1957 నవంబరు ఆఖరులో ఒకపర్యాయం కాలువఎండి పోయినది. పంటలు పండలేదు. అప్పటినుంచి యిప్పటివరకు సరిగా పంటలు పండక రైతులు, సకాలంలో నీరు లభించక నానా యిబ్బందులు పడవలసి వచ్చుచున్నది. ఈ సంవత్సరం చెరువు అక్టోబరులోనే ఎండిపోయి నీరులేక చిరపట్టపైన ఉన్న వరిపైరుకు దెబ్బ తగిలినది. గాన యీసంవత్సరం శిస్తు రెమిషన్ యిప్పించవలసిందిగాను, ముందువచ్చే సంవత్సరం చెరువులో నీరు నిల్వఉండేటట్లు గోపాలపురంవద్ద గుండ్లకమ్మనుంచి మళ్ళింపుస్కీమును పూనుకుంటె ప్రతియేడు రైతులు ఆదునులో ధైర్యంగా ఉండేందుకు వీలు కలుగుతుందని మనవి చేయుచున్నాను.

ఇట్లు,
యం. మధుసూదనరావు.

కళాకారునికి తోడ్పడండి

ఆర్యా,

కాకినాడ వాస్తవ్యుడు, సంగీత విద్వాన్ శ్రీ మద్దూరి బుచ్చన్నశాస్త్రి మంచి నటుడుగాను, హరికథకులుగాను, సంగీత దర్శకులుగాను, సినినటకులుగాను, ఆంధ్రదేశానికి సుపరిచితులే.

వీరిటువ్య మద్రాసులో షూటింగ్, వీరిటీ విధంగా కాలం గడుపుతున్న తరుణంలో, కాలు ప్రమాదానికి లోనై, కాలు విరిగి జనరల్ ఆసుపత్రిలో వున్నారు. కొన్ని నెలలవరకు కోలుకొనలేని ఆవాంతరస్థితి ఏర్పడినది. ఆర్థికంగా చాలా బాధపడుతున్నారు.

సహృదయులు, కరుణామయులు, కళాప్రియులు నగు యాంధ్రమహాశయులు యీ కళాకారునికి ఆర్థికంగా, వీలయినంత ఎక్కువ సహాయం చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను. వారి విలాసం: వార్డు నెం. 37— బెడ్ నెం.9, జనరల్ ఆసుపత్రి, మద్రాసు.

ఇట్లు,
ముసుగంటి శ్రీరామమూర్తి,
గౌరవ కార్యదర్శి, సంగీత విద్వత్సభ, కాకినాడ.

కాకర్లపల్లిలో పోస్టాఫీసు

ఆర్యా,

ఖమ్మం జిల్లా మధిరతాలూకాలోని కాకర్లపల్లి గ్రామమునందు పూర్వం ప్రభుత్వంచే బ్రాంచి పోస్టాఫీసు పెట్టబడింది. అప్పటినుండి అదిసక్రమంగానే నడువ బడుచున్నది. కాని 2సం. 5 నెలలనుంచి కాకర్లపల్లినుంచి పోస్టాఫీసును ఎత్తివేసి అచ్చటికి 2న్నర మైళ్ళ దూరములోగల సత్తుపల్లి గ్రామంలో పెట్టారు. గాన ప్రభుత్వంవారు వెంటనే చర్యగైకొని మరల పోస్టాఫీసును కాకర్లపల్లిలో పెట్టునట చేయాలి.

ఇట్లు,
చెల్లారి జగన్నాథరావు,
కాకర్లపల్లి, మధిర తాలూకా.

ప్రభుత్వ బకాయిల వసూళ్ల సమస్య

ఆర్యా!

గత రెండు మూడు నెలలుగ ప్రభుత్వానికి రావలసిన బకాయిల విషయమై తమ పత్రికలో ప్రచురిత మవుతున్న వార్తలు చూచిన తర్వాత, ముఖ్యముగా జనవరి ఒకటవ తేదీ సంచికలో నిడుబ్రోలు నుండి వచ్చిన వార్తలవల్ల అటు ప్రజలకు, యిటు గ్రామోద్యోగులకు ఉపకారం జరిగినందుకు రైతుగ ప్రత్యేకించి గ్రామోద్యోగిగా, గ్రామోద్యోగుల సంఘ ప్రతినిధిగా తమను అభినందిస్తున్నాను.

వసూలుకొరకు గైకొనబడుచున్న చర్యలు అటు రైతులకే గాక, యీనాడు అట్టి పరిస్థితులకు దారితీయకుండా గ్రామోద్యోగులు పడుచుకుంటున్న పరిస్థితులలో యీనాడు అట్టి పరిస్థితులు కల్పించిన విధానమునకు రైతులలో రైతుగ జీవించుచున్న గ్రామోద్యోగులకు చిక్కు పరిస్థితులు కల్పించకుండా ఆవార్త సహాయపడ కలుగుట సంతోషకరం. క్లిష్ట పరిస్థితులలో తమ పత్రికద్వారా చేసిన ఉపకారానికి మాసంఘం తరపున మా కృతజ్ఞత అందచేస్తున్నాను.

ఇట్లు,
నాయుని సుబ్బారావు.
అధ్యక్షుడు, బాపట్లతాలూకాగ్రామోద్యోగసంఘం.

సభలు : సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి కార్యవర్గ సమావేశం 25 న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లో దక్షిణ భారత హిందీ ప్రచార సభ — ఆంధ్ర కార్యాలయ భవనంలో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలం తెలియజేస్తున్నారు.

నిర్దిష్ట ఫలితాల సాధనకు దీక్షతో కృషి చెయ్యాలి

ఇటుపై కాంగ్రెసు మహాసభలను నిరాడంబరంగా నిర్వహించాలి

65 వ కాంగ్రెసు మహాసభను పరిసమాప్తిచేస్తూ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

సదాశివనగర్, జనవరి 17:—

సదాశివనగర్‌లో నేటిరాత్రి 65 వ కాంగ్రెసు మహాసభను ముగిస్తూ అధ్యక్షులు- శ్రీ సంజీవరెడ్డిగారు, ప్రణాళికా నిర్వహణకు సంబంధించిన కాంగ్రెసు ఆమోదించిన తీర్మానాన్ని కాంగ్రెసు కార్యకర్తలంతా అక్షరశః అమలుజరపవలసిన విధిని గుర్తుంచుకొని, వచ్చే కాంగ్రెసు మహాసభనాటికి తామీ పనులు చెయ్యగలిగామని చెప్పుకోడానికి వీలుగా సత్ఫలితాలు సాధించాలని హెచ్చరించారు.

మహాసభ ఆమోదించిన మూడు తీర్మానాలను గూర్చి, అనగా విదేశ వ్యవహారాలు, సరిహద్దు పరిస్థితికి సంబంధించిన తీర్మానాలను గూర్చి తామంతగా చెప్పవలసిన పనిలేదని, శ్రీ నెహ్రూయే అదంతా చక్కచూచుకోగలరనీ, మూడవదైన ప్రణాళికా నిర్వహణ తీర్మానాన్ని అమలు జరిపే బాధ్యతే ఇప్పుడు ముఖ్యంగా తమమీద ఉన్నదనీ, ఆదే మహాసభ తీర్మానాల్లో చాల ప్రధానమైనదనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

చర్చల్లో పాల్గొనదలచిన వారందరికీ తగిన అవకాశం కలుగజెయ్యలేకపోయినందుకు విచారం వెలిబుచ్చారు. కొందరు ప్రతినిధులు సుందరమైన మైసూరు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను చూచి త్వరగా స్వస్థలాలకు చేరుకోవాలని కోరినందువల్ల మహాసభను ఈనాటితోనే ముగించే నిర్ణయం జరిగిందని ఆయన అన్నారు.

వచ్చినవారందరూ ఇక్కడ సుఖంగా ఉండటానికి మంచి ఏర్పాటులు చేసి చక్కని ఆతిథ్యమిచ్చినందుకు ఆహ్వానసంఘానికి మధ్యప్రదేశ్ రివిన్యూ మంత్రి శ్రీ భగవంతరావు మండలాయ్ అభినందన అర్పించారు.

'జనగణమన' గానంతో 65 వ కాంగ్రెసు మహాసభ కార్యక్రమం మొదట అనుకున్న దానికంటె ఒకరోజు ముందుగా ముగిసింది.

ఇకమీద పటాటోపముండదు

కాంగ్రెసు మహాసభలను ఇక్కడ పెద్ద పటాటోపంగా జరిపించడం ఉండదు, అని శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో ప్రకటించారు.

మహాసభ నిమిత్తంగా ఇంతింత విశేష వ్యయం చెయ్యడం అనవసరమని చాలామంది కాంగ్రెసు కార్యకర్తలు వ్యాఖ్యానించారని, కాంగ్రెసు వర్గానికి కూడా అదే అభిప్రాయం కలిగిందనీ, కనుక ఖర్చులు తగ్గించే ప్రయత్నాలికమీదట చేస్తామనీ, అన్నారు. అయితే, వచ్చిన ప్రతినిధులకు సౌకర్యాలుమాత్రం ఎప్పటివలెనే ఉండగలవన్నారు. ఏయే ఖర్చులను తగ్గించేదీ ఆ సమయం వచ్చినప్పుడు నిర్ణయించడమవుతుంది గాని, ఇప్పుడు వెంటనే చెప్పడానికి వీలులేదు.

వెనుకటి కాంగ్రెసు మహాసభలతో పోల్చిచూస్తే, ఈ మహాసభకు వచ్చిన జనం చాల తక్కువయని తెలిసినవారంతా వ్యాఖ్యానించారు. నిన్న మొన్నటికంటె ఈ రోజున జనం కొంచెం ఎక్కువగా వచ్చినమాట నిజం. కాని, మహాసభ సమావేశం ఈరోజున విషయ నిర్ణయ సభామంటపంలో జరిగింది. ఇది మహాసభ ఆవరణకంటె చాల చిన్నది.

మహాసభ సమావేశస్థితి ఇలా మార్చడానికి కారణా లనేకం ఉన్నాయి. వచ్చిన జనం పెద్ద ఆవరణలో తీవ్రమైన యెండలో కూర్చోవలసి రావడం ఒక ముఖ్యమైన కారణం. జనాన్ని ఇలా బాధించడం బాగుండలేదని శ్రీ నెహ్రూ చాల నొచ్చుకున్నారు. తన యీ భావం వ్యక్తం చెయ్యడానికే నిన్న విశేషకాలం ప్రతినిధుల మధ్యకు క్రిందికి వచ్చి కూర్చున్నారు.

ఇక పోతే, మరొక కారణమేమంటే, నిన్న మహాసభ జరిగినప్పుడు, సభాస్థలిలో ఖాళీ చోట్లు చాలాఉండి బావురుమన్నట్లు కనిపించింది. జనం ఇలా ఎక్కువగా రాకపోయినందువల్లనే తెలివిగా మహాసభను ముందుగా ముగించివేశారు. అని వ్యాఖ్యానించా డొకాయన. అయితే, ఆహ్వాన సంఘం చేసిన ఏర్పాట్లు మాత్రం చక్కగానే ఉన్నాయి.

66 వ మహాసభకు ఆహ్వానాలు

వచ్చే కాంగ్రెస్ మహాసభ ఏరాష్ట్రంలో జరిగేదీ ఇంకా నిర్ధారణ కాలేదు. గుజరాతు, మధ్యప్రదేశ్, ఒరిస్సా, — ఈ మూడు ప్రదేశ్ కాంగ్రెసుల వారూ కాంగ్రెసు మహాసభను తమ తమ రాష్ట్రాలకు ఆహ్వానించారు. ఎక్కడ జరిపేదీ కాంగ్రెసు కార్యవర్గం తరువాత నిర్ణయిస్తుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యులలో 370 మంది మహాసభకు హాజరైనారు.

మహాసభ ప్రత్యేక ఆకర్షణలు

జనవరి 12 వ ప్రారంభమైన యీ సమావేశాల్లో కాంగ్రెసు కార్యవర్గం మూడు సార్లు, సంఘ సమావేశాలూ, విషయ నిర్ణయ సభ అయిదు సమావేశాలూ, మహాసభ మూడు సమావేశాలూ జరిపింది.

అంతా అనుకున్నట్లుగానే, అన్ని సమావేశాల్లోనూ శ్రీ నెహ్రూ ప్రముఖ పాత్ర వహించారు. [illegible] మహాసభలో రెండుసార్లు ఆయన ప్రసంగించారు.

చివరి రోజున, విదేశ వ్యవహారాల్లో భారత ప్రభుత్వ తటస్థ విధానాన్ని సమర్థిస్తూ రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ చేసిన ప్రసంగం శ్రోతలను బాగా ఆకర్షించింది. ఆ విధానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఆవిధానాన్ని విడనాడితే రాగల ప్రమాదాలను ఆయన విశదీకరించిన ధోరణి శ్రోతల హృదయాలను ఉఱ్ఱూత లూపింది.

భారతదేశంలో కాశ్మీరు సమైక్యతను పునరుద్ఘాటిస్తూ శ్రీ బక్షీ గులాం మహమ్మద్ ప్రసంగించినప్పుడు సభలో హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

65 వ కాంగ్రెసు మహాసభ నేటి సాయంత్రం గం. 7—15 లకు ముగిసింది. అభ్యుదయ ప్రణాళికను త్వరితంగా అమలుపరచవలసిన అవసరాన్ని గుర్తించిన లక్షణం సభ్యుల వైఖరిలో ద్యోతకమైంది.

విద్యార్థులపై క్రమశిక్షణ చర్య

లక్నో విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు ప్రకటన

లక్నో, జనవరి 17:—

దుష్ప్రవర్తన, క్రమశిక్షణరాహిత్యం నేరానికిగాను విశ్వవిద్యాలయంనుండి ఏడుగురు విద్యార్థులను బర్తరఫ్ చేస్తున్నట్లు నిన్న విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు ప్రకటించారు. ఈ విషయం ఈరోజు రిజిస్ట్రార్ తెలియజేశారు.

ఈ ఏడుగురిలో విద్యార్థిసంఘం అధ్యక్షుడు ఎస్. జె. రాస్తోగి, మరియిద్దరు కార్యవర్గ సభ్యులు వున్నారు. వీరి పేర్లు యూనివర్శిటీ రిజిస్టరునుండి తొలగించివేయబడ్డాయని అధికారికంగా తెలుస్తోంది.

మైగా 144 వ సెక్షనును వ్యతిరేకించినందుకు గాను ఈరోజు ఏడుగురు విద్యార్థులనరెస్టు చేయబడ్డారు. డిసెంబరు 10నుండి జరుగుతున్న సమ్మె కారణంగా విద్యార్థులు ప్రత్యక్షచర్య తీసుకోగలమని బెదిరించటంవల్ల 144 వ సెక్షన్ అమలు జరుపబడింది. ఇంతవరకు విశ్వవిద్యాలయాలు తిరిగి తెరువబడలేదు.

"ఆక్రమిత ప్రాంతాలనుంచి చైనా వైదొలగక తప్పదు"

— కాశ్మీర్ ప్రధాని ఉద్ఘాటన

సదాశివనగర్, జనవరి 17:—

ప్రపంచంలో కొత్తగా తలయెత్తుతున్న శాంతిశక్తులకు తలవొగ్గి భారతదేశంలోని ఆక్రమితప్రాంతాలను చైనా ఖాళీచేసి వెళ్ళిపోక తప్పదని కాశ్మీర్‌ప్రధాని శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్ నేడు ఇక్కడ కాంగ్రెస్‌మహాసభలో ఉద్ఘాటించారు.

తన బలసంపత్తిని తలచుకొని చైనా విర్రవీగితే వీగవచ్చు. కాని ప్రస్తుతయుగంలో కేవలం బలదర్పంవల్ల ఏపనీ జరగదనే విషయాన్ని చైనా గ్రహించా లని శ్రీ బక్షీ అన్నారు.

అపారబలసంపన్నులైన రష్యా, అమెరికా రాజ్యాలవారే శాంతియుత సంప్రదింపులద్వారా సమస్యలను పరిష్కరించుకోటానికి పూనుకుంటున్నప్పుడు బలదర్పాన్ని తలచుకొని విర్రవీగటంలోని ప్రయోజనం ఎటువంటిదో స్పష్టమవుతున్నదని ఆయన అన్నారు.

"చైనావారు అకారణంగా మనమీదికి దండెత్తివచ్చి మన భూభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ శాంతియుతపరిష్కారంలో నమ్మకం ఉన్నవాళ్లం కనుక వారిని వెనక్కి తరిమివేయటానికి మనం తుపాకులు పట్టుకోలేదు. అయినప్పటికీ ఇవాళకాకపోతే రేపైనా ఆక్రమితప్రాంతాన్ని చైనా ఖాళీచేయక తప్పదు'' అని అన్నారు శ్రీ బక్షీ.

ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు సమస్యలు శాంతియుతంగా పరిష్కారమైనందుకు కాశ్మీర్ ప్రధాని హర్షాన్ని వెల్లడించారు. అయితే దీనికీ, కాశ్మీర్ వివాదానికీ సంబంధం ఏమాత్రం లేదనీ, కాశ్మీర్ భూభాగంలో పాకిస్తాన్ సైన్యం ఇంకా తిష్ఠవేసుకునే ఉన్నదనీ శ్రీ బక్షీ అన్నారు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ సమస్య పాకిస్తాన్ ప్రజల జీవన్మరణ సమస్యఅని, ఇటీవల అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ చేసిన ప్రకటన విషయాన్ని ప్రస్తావించి—భారతదేశం ఒక వైపు స్నేహ హస్తాన్ని అందిస్తూ వుంటే, పాకిస్తాన్ వైపునుంచి ఆటువంటిసూచనలేమీ కానరావటంలేదనీ, కాశ్మీర్‌సమస్య విషయంలో పన్నెండేళ్లక్రితం లియాఖత్ ఆలీఖాన్ ఏవిధంగా మాట్లాడేవాడో ఆయూబ్‌ఖాన్‌కూడ ఈనాడు అదేమాదిరి తీవ్రపదజాలాన్ని ఉపయోగిస్తున్నాడని శ్రీ బక్షీ అన్నారు.

పాకిస్తాన్ నాయకులు పన్నెండేళ్లక్రితం పాడిన పాటనే ఇంకా పాడుతున్నారు. అందులో వాస్తవికతగాని, నిజంగాని ఏంతమాత్రం లేదు.

"కాశ్మీర్‌లో మతవిషయకమైన సంబంధాలు ఉన్నాయని వారు మాట్లాడటం పరిపాటి. దీనికి పన్నెండేళ్లక్రితమే సరియైన సమాధానం ఇచ్చాం. ఏదీ ఎటుమారినా కాశ్మీర్ భారతదేశంలోనే ఉంటుంది. ఈవిషయాన్ని వారు స్పష్టంగా గ్రహించాలి'' అని అన్నారు శ్రీ బక్షీ.

"భారతసరిహద్దులకు సంబంధించిచేయబడిన తీర్మానాన్ని ప్రస్తావించి ప్రాక్, పశ్చిమ దేశాలు పరస్పరం సన్నిహితంగా రావటానికి ఒక వైపు కృషి జరుగుతూ ఉంటే, ఎటువంటి ప్రేరణగాని లేకుండా భారతదేశంపై చైనా దురాక్రమణ జరపటం అత్యంత విచారకరమైన విషయం'' అని శ్రీ బక్షీ అన్నారు.

"చైనా వైఖరి ఏమిటో అర్థంకావటంలేదు. ప్రపంచశాంతిని భగ్నం చేయటానికే చైనా ఇటువంటిచర్యలు సాగిస్తున్నట్లయితే భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో ఏవ్యక్తీ దాన్ని సమర్థించజాలడు.

కాశ్మీర్ మొదట పాకిస్తాన్ దురాక్రమణకు గురిఅయింది. ఇప్పుడు చైనా దురాక్రమణకు బలికాబోతున్నది. అకారణంగా చైనా ఇటువంటి దురాగతానికి పూనుకున్నప్పటికీ మనం ఆగ్రహాన్ని ప్రదర్శించలేదు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అభిలషిస్తున్నాం. ఇది బలహీనత ఎంతమాత్రంకాదు. నమ్మిన ఆశయాలపట్ల విశ్వాసాన్ని, భారతదేశం విజాయతీని ఇది రుజువుపరుస్తున్నది. ప్రపంచంలో నూత్నంగా ఉద్భవిస్తున్న శాంతి శక్తులకు చైనా తలఒగ్గక తప్పదు. ఇవాళకాకపోతే రేపైనా భారతదేశంలోని ఆక్రమితప్రాంతాలను ఖాళీచేసి వెనక్కి నిష్క్రమించక తప్పదు.

నిజాయతీ పేరుతో దేశంలోని కొన్ని పార్టీలు భారతదేశం విజాయతీని శంకింపజేయటానికి ప్రయత్నిస్తున్నాయి. కాని, ఈ క్లిష్టసమయంలో వాద ప్రతివాదాలకు ఆస్కారంలేదు. "మన శక్తినంతనీ ధారపోసి మన సేనా నాయకుడైన శ్రీ నెహ్రూకు బలం చేకూర్చా''లని శ్రీ బక్షీ ఉద్ఘాటించారు.

సరిహద్దుప్రాంతం ఎంత దుర్గమమైనదో, దాని భౌగోళిక పరిస్థితిని ప్రజలు తెలుసుకోవటానికిగాను, వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు దేశంఅంతటినుంచి 50 లేక వంద మంది ప్రతినిధివర్గాన్ని హిమాలయసరిహద్దుప్రాంతాలకు పంపాలని శ్రీ బక్షీ ప్రధాని నెహ్రూను అభ్యర్థించారు.

సరిహద్దు ప్రాంతం ఇప్పుడు 20 అడుగుల మంచు కప్పబడి ఉన్నది. ఒక మైలు దాటటానికి ఒక రోజుపడితే, ఒక కావలాకేంద్రంనుంచి మరో కావలా కేంద్రానికి వెళ్లటానికి కొన్ని వారాలు పడుతుందని ఆయన అన్నారు.

"చైనా దురాక్రమణవిషయంలో మనం భయపడవలసినది ఏమీ లేదు. మనకి కావలసినదల్లా ఒక్కటే. గుండెధైర్యం, పట్టుదల. బ్రిటిష్ సామ్రాజ్యం అంతదాన్ని పట్టుదలపట్టి ఆనాడు బైటికి నెట్టేశాం. ఈనాడుకూడ అంతే. పట్టుదలపడితే ఎటువైపునుంచి వచ్చిన ప్రమాదాన్నైనా మనం ఎదుర్కోగలం'' అని అన్నారు శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్.

పాకిస్తానుకు ఇండియా ఉల్లిపాయలు

కరాచీ, జనవరి 17:—

కరాచీలో కొరతను తగ్గించడానికిగాను ఇండియానుంచి ఒక లక్షరూపాయల విలువచేసే ఉల్లిపాయలనుదిగుమతి చేసుకునేటందుకు పాకిస్తాను ప్రభుత్వం లైసెన్సులు జారీచేసింది.

బెంగుళూరులో కేంద్రీ భూమి తనఖా బ్యాంకు ఆవరణలో శ్రీ యస్. చన్నయ్య ఏర్పాటుచేసిన సామూహిక భోజన సంతర్పణను పరిశీలిస్తున్న నెహ్రూ.

ఇండియా నేపాల్‌లకు రక్షణ ఒడంబడిక అవసరం లేదు

నేపాల్ ప్రధాని సమాధానం

పాట్నా, జనవరి 18—

నేపాల్ ప్రధానమంత్రి శ్రీ బి. పి. కొయిరాలా నేటి ఉదయం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ చైనీయులు రహస్యంగా నేపాల్‌లో ప్రవేశించినట్లు తనకు తెలియదని అన్నారు.

ఇండియా నేపాల్‌ల మధ్య ఉమ్మడి రక్షణ ఒప్పందం అవసరమని భావిస్తున్నారా అని ప్రశ్నించగా రక్షణ ఒప్పందం అవసరంలేదని ఆయన సమాధానమిచ్చారు.

ఇండియా చైనాల సరిహద్దు వివాదంలో నేపాల్ మధ్యవర్తిత్వం నెరపబోతున్నదా అని మరొక ప్రశ్న అడుగగా ఈ సమస్యను వారే పరిష్కరించుకోవాలనీ తాము మధ్యవర్తిత్వం నెరపబోవటంలేదనీ శ్రీ కొయిరాలా సమాధానం చెప్పారు.

పాట్నానుండి జంషెడ్పూరుకు పయనం

పాట్నా, జనవరి 18:—

నేపాలు ప్రధానమంత్రి శ్రీ బి. పి. కొయిరాలా ఇవ్వాళఉదయం ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి జంషెడ్పూరు వెళ్లారు.

ఆయనవెంట నేపాలు హోమ్ మంత్రి శ్రీ సూర్యప్రసాద ఉపాధ్యాయ, భారతదేశంలో నేపాలు రాయబారి శ్రీ దామన్ షంషేర్, నేపాలులో భారత రాయబారిగా నియమితులైన శ్రీ హెచ్. దయాల్ బీహారు నీటిపారుదలశాఖామంత్రి శ్రీ దీప్‌నారాయణ్ సిన్హా ఆయనవెంట వున్నారు.

నిముకలు కొరికే తీవ్రమైన చలివేస్తున్నప్పటికీ పిల్లలతోసహా అసంఖ్యాకప్రజానీకం విమానాశ్రయంవద్ద ఆయనకు వీడ్కోలుచెప్పారు.

విమానాశ్రయంవద్ద ఆయనకు వీడ్కోలు చెప్పేందుకు హాజరైనవారిలో బీహారు గవర్నరు శ్రీ జకీర్ హుస్సేన్, పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రామస్వామి, పాట్నా మేయరు, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, రాష్ట్రమంత్రిమండలిలోని కొందరు సభ్యులు, ఇతర అధికార, అనధికార ప్రముఖులు వున్నారు.

డీగోల్ విధానాలపై యం.ఆర్.పి. విమర్శ

అయితే ప్రభుత్వంనుండి నిష్క్రమించబోమని స్పష్టీకరణ

పారిస్, జనవరి 17—

అట్లాంటిక్ మిత్ర సంధిపట్ల, యూరప్ సమైక్యతపట్ల ప్రెసిడెంట్ చార్లెస్‌డిగోల్ విధానాన్ని తీవ్రంగా విమర్శించడం, ఎం. ఆర్. పి. (కేథలిక్) పార్టీ జాతీయసంఘపు చివరిరోజు సమావేశపు ముఖ్యవిశేషం, ప్రభుత్వానికి మెజారిటీని చేకూర్చిపెడుతుంది. అన్ని పార్టీలలో ఇది ఒకటి.

సమావేశం ముగిసిన సమయాన విడుదల చేసిన విధాన నివేదికలో ఈ సంఘంవారు ఈ సమస్యలపై తమ సందేహాలను వెలిబుచ్చి మన స్వాతంత్ర్య, శాంతి ప్రయోజనాల దృష్ట్యా అట్లాంటిక్ మిత్ర సంధిని బలపరచాలి, విస్తృతీకరించాలి'' అని వక్కాణించారు.

ప్రభుత్వ విధానాల విషయమై ఫ్రెంచి మంత్రివర్గంలో అభిప్రాయభేదాలు ఇప్పటికీవున్నాయి. వీటిని ఈ పార్టీ సమావేశంకూడా వెల్లడించింది. అయితే,మితవాది అయిన ఆర్థికమంత్రి ఎం. ఆంటోనీ పినే బర్తరఫ్ అనంతరం విదేశ వ్యాపారమంత్రి పినే పార్టీమనిషి అయిన ఎం. మాక్స్ ఫ్లెచెట్ రాజీనామా అనంతరం ఎం.ఆర్.పి. మంత్రులు ఫ్రెంచి మంత్రివర్గాన్నుంచి నిష్క్రమించే అవకాశం ఏమీ లేదనికూడా ఈ సంఘంవారు స్పష్టపరిచారు.

జెనరల్ డిగోల్ అనుసరిస్తున్న ఆల్జీరియా స్వయంనిర్ణయవిధానంపై ఎం. ఆర్. పి. జాతీయసంఘ సమావేశంలో చర్చ ఏమీ జరుగలేదు అయితే దీనికిసమ్మతిస్తున్నట్లు తుదివిధానంప్రకటనలో సమావేశకర్తలు ప్రత్యేకంగా పేర్కొన్నారు.

బోగస్ పాస్‌పోర్టుల పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 18 :—

బోగస్ పాస్‌పోర్టులకు సంబంధించిన కేసులను పరిశీలించేందుకుగాను స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్‌మెంటు శాఖ ప్రత్యేకసిబ్బందిని నియమించింది.

ఈ సిబ్బంది జలంధర్, బొంబాయి నగరాలతోసహా దేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి పరిశీలనలు జరుపుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో మూడు వైద్యకళాశాలల విస్తృతీకరణ

కేంద్రంచే కోటి రూపాయలు మంజూరు

హైదరాబాద్, జనవరి 17:—

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు వైద్య కళాశాల విస్తృతీకరణకై దాదాపు ఒక కోటి రూపాయలను రాష్ట్రప్రభుత్వానికి మంజూరు చేయడానికి ఇండియా ప్రభుత్వం ఆమోదించింది.

ఆ మూడు కళాశాలలలోను ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకొనడంవల్ల అయే అదనపు ఖర్చును భరించడానికి కేంద్రప్రభుత్వం ఈ మొత్తాన్ని మంజూరు చేస్తున్నదని ఒక ప్రభుత్వ ప్రతినిధి విశదం చేశారు.

గుంటూరు, కర్నూలులలోని వైద్యకళాశాలలలోను, హైదరాబాదులోని గాంధీ మెడికల్ కాలేజిలోను 25 సీట్లు చొప్పున సీట్ల సంఖ్య అధికం చేయబడింది. ఇంకా సీట్లు అదనంగా ఏర్పాటు చేయబడుతాయని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

వచ్చే జూన్‌నుంచి కర్నూల్ కాలేజిలో 100 సీట్లు, గుంటూరు కాలేజిలో 150 సీట్లు, హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజిలో 100 సీట్లు వుంటాయి.

హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కాలేజీ, విశాఖపట్నంలోని కింగు జార్జి హాస్పిటల్‌లలోనూ సీట్ల సంఖ్య అధికం చేయబడినప్పటికీ కేంద్రంనుంచి వాటికి సహాయం అందటంలేదు. రాష్ట్ర ప్రభుత్వం సహాయాన్ని అర్థించింది కూడా.

రాష్ట్రంలో ప్రస్తుతం 7 వైద్య కళాశాలలు వున్నాయి. తిరుపతిలో మరొక్క వైద్య కళాశాలను స్థాపించాలని ప్రభుత్వం భావిస్తోంది.

విజయవాడ గుంతకల్ రైలుమార్గం

రైలుపట్టాలుతప్పినకారణంగా రాకపోకలు అవరోధం

విజయవాడ, జనవరి 18:—

దక్షిణరైల్వేలోని విజయవాడ— గుంటకల్ మీటర్‌గేజ్ విభాగంలో విజయవాడకు27మైళ్ల దూరంలో తెలిచర్ల, ఫిరంగిపురం స్టేషనులమధ్య ఒక రైలు యింజను చక్రాలు పట్టాలు తప్పినందున యీ వుదయం ఆగిపోయింది. ప్రమాదమేమీ జరిగినట్లు వార్తలు రాలేదు, మార్గానికి అవరోధం కలిగింది.

పాకిస్తాన్‌కు లంక హైకమీషనర్

సైన్యంలో పనిచేసిన ప్రముఖుని నియామకం

కొలంబో, జనవరి 18 :—

సింహళసైన్యం మాజీ కమాండర్ శ్రీ ఆంటన్ ముట్టుక్ మారూ కరాచీలో సింహళ హైకమీషనర్‌గా నియమించబడ్డారు.

ఆయన నేడు ఇచటినుంచి కరాచీకి పయనమై వెళ్ళారు. సైన్యంలో పనిచేసిన ప్రముఖుడు దౌత్య ప్రతినిధిగా నియమించబడటం ఇదే మొదలు.

స్వతంత్రపార్టీలో వన్నియాకుల క్షత్రియ సంఘం చేరిక

కడలూరు, జనవరి 18 :—

వన్నియాకుల క్షత్రియ సంఘం సభ్యులు కాంగ్రెసు సంస్థనుండి వైదొలగి స్వతంత్ర పార్టీలో చేరటానికి నిశ్చయించుకొన్నారని, ఆ సంఘాధ్యక్షుడు, మద్రాస్ రాష్ట్ర మాజీ మంత్రి అయిన శ్రీ ఎస్. ఎస్. పడయాచి నేడు ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియజేశారు. స్వతంత్రపార్టీలో తమ సంఘసభ్యులు ఎంతమంది చేరేది ఆయన వెల్లడించలేదు.

యూదువిద్వేష చర్యలకు అసమ్మతి

లండన్, జనవరి 17:—

చాలావేలమంది యూదులు క్రైస్తవులు పశ్చిమ జర్మనీలో యూదు విద్వేష సంఘటనలకు అసమ్మతిసూచకంగా లండన్‌లోని ఫెడరల్ జర్మన్ రాయబార కార్యాలయంవద్దకు మౌనంగా నడిచి వెళ్లారు.

వారం రోజులలో రైలు క్రిందపడి ముగ్గురు యువకుల మృతి

హైదరాబాద్, జనవరి 18:—

గతవారం రోజులలోనూ ప్రమాదవశాత్తు రైలుక్రిందపడి ముగ్గురు మృతినొందారని రైల్వే పోలీసులు ప్రకటించారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అడ్వాన్స్‌డ్ స్టార్టర్ సిగ్నల్‌వద్ద గుర్తు తెలియని 30 ఏండ్ల వయస్సు యువకుని మృతదేహం నేటి ఉదయం కనుగొనబడింది. పరుగిడుతున్న ప్యాసింజరు ట్రెయిన్ క్రింద పడి యీ యువకుడు మరణించితిఉంటాడని పోలీసులు విశ్వసిస్తున్నారు.

శేరిసముద్రం మహబూబాబాద్ రైల్వేస్టేషనుల మధ్య గూడ్సు రైలు క్రింద పడి 25 సంవత్సరాల యువకుడొకడు నిన్నమరణించాడు.

కొండూర్ రైల్వే స్టేషనువద్ద పట్టాలు దాటుతూండగా గూడ్సు రైలుక్రిందపడి 20 సంవత్సరాల యువకుడొకడు గత సోమవారం నాడు మరణించాడు. పై మూడు కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైలులో ప్రయాణిస్తూ నగలు అపహరించిన ముగ్గురి స్త్రీల అరెస్టు

హైదరాబాదు, జనవరి 18 :—

జనవరి 14 వ తేదీన రైలులో ప్రయాణం చేస్తున్న శ్రీమతి లలితాదేవిఉమాపతిరావుకు చెందిన నగలను (విలువ రు 1,200) దొంగిలించారనే నేరారోపణపై పోలీసులు ముగ్గురు స్త్రీలను అరెస్టు చేశారు. ఆస్త్రీల పేర్లు ఇవి: లక్ష్మి (వయస్సు 30 సం.) ఎల్లమ్మ (వయస్సు 28 సం.) (భీమక్క) వయస్సు 40 సం.)

పెనుకొండనుంచి కాచిగూడకు మూడవ తరగతి రైలుపెట్టెలో ప్రయాణం చేస్తున్న ఈ ముగ్గురు స్త్రీలు సహ యాత్రికురాలైన శ్రీమతి లలిత పెట్టెలోనుంచి నగలను దొంగిలించారనీ, ఆనగలను స్వాధీనంచేసుకొన్నామనీ పోలీసులు తెలియజేశారు. దర్యాప్తు ఇంకా జరుగుతున్నది.

జపాను ప్రధాని అమెరికా రాక

ఉమ్మడి రక్షణసంధి సంతకాలకై

వాషింగ్టన్, జనవరి 17:—

పశ్చిమదేశాలకు అనుకూలుడైన జపాను ప్రధానమంత్రి శ్రీ నోబుసుకే కిషి మూడు రోజులపాటు వాషింగ్టన్‌లో వుండి, జపాను — యునైటెడ్ స్టేట్స్ రక్షణ సంధిపై సంతకాలు జరుపుకు పోవడానికై వచ్చారు.

శ్రీ కిషీ అమెరికా అనుకూలవిధానాలను చైనావారు, జపానులోని వామపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈయన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో వచ్చేవారంలో సంప్రదింపులు జరుపుతారు.

మాజీ న్యాయమూర్తి కృషికి రాజమన్నార్ ప్రశంస

మద్రాసు, జనవరి 18—

1929 నుంచి 37 వరకు మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగ పనిచేసిన శ్రీ హొరేస్ చివెస్ కాట్సన్ బీస్లీ జ్ఞాపకార్థం ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ నేడు తన కోర్టుని 15 నిమిషాలపాటు వాయిదా వేశారు. శ్రీ బీస్లీ ఈనెల మొదటి తేదీని ఇంగ్లండ్‌లో పరమపదించారు.

మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ బీస్లీ నెలకొల్పిన ఉన్నత సంప్రదాయాలను, క్రమశిక్షణను శ్రీ రాజమన్నార్ ప్రస్తుతించారు.

"విప్లవ పరిణామాలకై కృషి చేయడమే కాంగ్రెస్ లక్ష్యం"

ప్రధాని నెహ్రూ ప్రసంగం

ఎర్నాకుళం, జనవరి 18:—

కాంగ్రెసుగానీ లేక మరేపార్టీగానీ దానికిగల సిద్ధాంతబలంతోమాత్రమే అభివృద్ధి చెందుతుందనీ, గత చరిత్రనుబట్టి ఇతరుల బలహీనతలు, చెడుగుణాలు ఆసరాగాతీసికొని అభివృద్ధి చెందలేదనీ శ్రీ నెహ్రూ నేడిక్కడ కేరళ కాంగ్రెసు కార్యకర్తల సభలో మాటాడుతూ అన్నారు.

ఉన్న పరిస్థితిని యథాస్థితిగా ఉంచటం కాంగ్రెసుపని కాదనీ కాంగ్రెసు మార్పుని వాంఛిస్తున్నదనీ, శాంతియుతమైన విప్లవాత్మక పరిణామాలను కోరికృషిచేయటమే కాంగ్రెసు చరిత్ర అనీ, ప్రతి పెద్దమార్పూ విప్లవాత్మకమైనదేననీ, ప్రతిపార్టీ, ప్రతి తరం తనను తాను కొనసాగించుకోవలసి ఉన్నదనీ, అందుచేత ఏ పార్టీకూడ తనగత చరిత్రమీద, ఇతరుల బలహీనతలమీద ఆధారపడి అభివృద్ధి చెందలేదనీ శ్రీ నెహ్రూ చెప్పారు. ఏ పార్టీ అయినా ప్రజలలో స్థిరపడాలంటే సమర్థవంతంగా నిర్మాణాత్మకంగా కృషి చేయాలని ఆయన అన్నారు.

కేరళలో కాంగ్రెసు బలపడాలంటే ప్రజల స్థితిని దేశాన్ని అభివృద్ధి చేయటంలో పాటుపడి కృషిచేయటం అవసరమని ఆయన ప్రబోధించారు.

కాంగ్రెసుపార్టీ శాంతియుత విధానంగల ఒక ప్రత్యేకవ్యక్తిత్వాన్ని పెంపొందించుకొన్నదనీ, ఆవ్యక్తిత్వాన్ని దృక్పథాన్ని విడనాడిన పక్షంలో కాంగ్రెసుకి పునాదులు ఉండవనీ శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

కేరళలో జరగనున్న మధ్యంతర ఎన్నికల ఫలితాలకోసం దేశమంతా ఎదురుచూస్తున్నదనీ, ఈ ఎన్నికలు కేరళరాష్ట్ర ప్రజలకంటె బైటవారికి ముఖ్యంగా ఉన్నాయనీ ఆయన చెప్పారు.

ఎన్నికల సమయంలోనేకాక ఎన్నికల అనంతరంకూడ అదే ఉత్సాహంతో నిర్మాణాత్మక కృషి చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

ఎన్నికల సమయంలోని ఉత్సాహం, పట్టుదల దేశమంతటిలో కలిగించగల పక్షంలో దేశంలో ఒక్కసారిగా ఎంతో మార్పు రాగలదనీ, అభివృద్ధి కార్యక్రమాలు అతివేగంగా పూర్తి అయి దేశస్వరూపమే మారిపోగలదనీ శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

బెంగుళూరు కాంగ్రెసు మహాసభలో చేసిన ప్లానింగు, ఆర్థికాభివృద్ధి తీర్మానాలను ప్రజలకు వివరించవలసిందిగా ఆయన కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసుపార్టీ లోగడ కేరళలో శాసనసభకు విఫలమైనదనీ, ప్రజలలో కాంగ్రెసుపట్ల అభిమానం ఉన్నా సంస్థనిర్మాణవ్యవహారాల బలహీనతచేత ఈ పరిస్థితి ఏర్పడినదనీ ఆయన అన్నారు.

కాంగ్రెసువాదులు శీలసంపన్నత్వవర్తనమూ అలవరచుకొని ప్రజలలో విశ్వాసం కలిగేటట్లు ప్రవర్తించగలిగితే పార్టీ బలపడుతుందని ఆయన సలహా ఇచ్చారు.

దేశంలో ఈనాడున్న పరిస్థితులలో ఒక్క కాంగ్రెసు మాత్రమే ప్రజలకు లాభదాయకమైన ప్రభుత్వాన్ని నడపగలదనీ, మిగతా పార్టీలు మాటలలో పెద్దవే ఐనా దృక్పథాలలో చిన్నచూపుగలవేననీ ఆయన విమర్శించారు.

కమ్యూనిస్టుపార్టీ సూత్రాలు, దృక్పథం భారతీయంకావనీ, ఆపార్టీ దేశానికి పెద్ద ప్రమాదాన్ని తెచ్చిపెట్టవచ్చుననీ ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 16:—

ఫిబ్రవరి 4, 5, తేదీలలో ఇక్కడ జరుగనున్న భారత చారిత్రక పత్రాల కమిషన్ 35 వ వార్షిక మహాసభలకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు.

(1 వ పేజీ తరువాయి)

చినా పీటని పరిహరించి దూరంగా ఉండటం అవసరం''అని ఆయన ప్రజలకు సలహాఇచ్చారు.

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ మార్షల్ వొరొషిలోవ్ త్వరలో ఇండియా పర్యటనకు రానున్న విషయం ప్రస్తావించి శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "ఆయనకు మనం హృదయపూర్వక స్వాగతం ఇస్తాం. పోతే దానికి కారణం కమ్యూనిజం కాదు. సోవియట్ యూనియన్ మన మిత్రదేశం కనుక ఆయనకు, ఆయన బృందానికి మనం స్వాగతం ఇస్తాం. రష్యా మనకు సహాయం చేసింది. ఇతర రంగాలలో అనేక విధాల మనం వారితో సహకరించాం. స్నేహ సహకారాలకోసం మనం సాగిస్తున్న అన్వేషణను ఇతరదేశాలతోనూ మనదేశాన్ని ఎదుర్కొనే పరిస్థితితోనూ ముడిపెట్టకూడదు.

త్వరలో ఎన్నికల సందర్భంగా శ్రీ నెహ్రూ కేరళ ప్రజలకు తన శుభాభినందనలు ప్రకటించగా ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ఎన్నికల ప్రచార సందర్భంలో శ్రీ నెహ్రూ కేరళలో పర్యటించటం సమంజసం కాదని కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని పత్రికల్లో చదివాననీ దానిఅర్థమేమిటో తనకు బోధపడలేదనీ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు :

"నా హృదయం, బుద్ధి సర్వం కాంగ్రెసు సంస్థతో పెనవేసికొని ఉండటంచేత కాంగ్రెసు పార్టీ ఏ ఎన్నికలో పాల్గొన్నా దానికి [illegible] విజయం చేకూరాలనే నేను ఆకాంక్షిస్తా[illegible]

ఉపఎన్నికలలో సహజంగా [illegible] నవీ, జనరల్ ఎన్నికలలో మా[illegible] తీసికొంటుంటాననీ ఆయ[illegible] జనరల్ ఎన్నికలు జర[illegible] వచ్చాననీ, భారతదే[illegible] సూత్రాలపై [illegible] గ్రెసుపార్టీ మంచిదని, మైనదని ఎక్కువైనా పార్టీ స్వ[illegible] ర్థులపట్ల ఉంటుంది గిండనీ [illegible]

నేను ఏసుక్రీస్తుకంటె పూర్వకాలంవాణ్ణి

రాజాజీ వివరణ

మధురై, జనవరి 18:—

స్వతంత్రపక్ష సంస్థాపకులు శ్రీ రాజాజీ ఇక్కడ త్యాగరాజ ఇంజనీరింగు విద్యార్థి మహాసమావేశంలో ప్రసంగిస్తూ నేను 19వ శతాబ్దికి చెందినవాణ్ణని ప్రధానమంత్రి అన్నారు. నిజానికి నేను క్రీస్తుకంటెకూడా పూర్వకాలానికి ప్రాచీన తమిళకావ్యం "తిరుక్కురళ్ జన్మించిన కులానికి చెందినవాణ్ణి. బలమైన కొబ్బరికాయలాంటి పాతచిప్పురుకట్టవంటివాణ్ణి'' అని అన్నారు.

ఇంకా యిలా అన్నా రాయన:

"ప్రధాని యెప్పుడూ నవ్యతనుగూర్చి, కొత్తదనాన్నిగూర్చి మాట్లాడుతూ ఉంటారు. పాత విషయాల్లోవున్న మంచినిగూరించి నేను చెపుతూ వుంటాను. అందువలననన్ను క్రొత్తవిషయాలు ద్వేషించేవాని క్రింద జమకట్టి వేశారు. నే నన్నది అదికాదు. ప్రాతవిషయాలైనా ఎల్లకాలానికీ పనికి వచ్చేవి కొన్నివున్నాయి. కొత్తవిషయాల్లో అనేకం చెడ్డవి ఉండడానికి వీలుంది. అక్కడ మనం చూచుకోవలసింది ఏది క్రొత్త, ఏదిపాత అనేది కాదు. ఏది సత్యం, ఏది అసత్యం అని చూచుకోవాలి. మన ప్రధానమంత్రిని మీరు చక్కగా గౌరవించవలసిందే. కాని, సత్యం అనేది అంతకంటె, అంతకంటె గౌరవపాత్రమైనది.''

పాతవైనప్పటికీ మంచివిషయాలను విడనాడవద్దని విద్యార్థుల నుద్దేశిస్తూ, ఆయన పడమటులకు విలువ నివ్వరాదనే బ్రిటిష్‌న్యాయవిచారణ పద్ధతిని త్రోసిపుచ్చడం ఎటువంటిదో, పాతదనే కారణం చేత ప్రతిదాన్నీ త్రోసిపుచ్చటం అటువంటిదే నని వాక్రుచ్చారు.

విద్యార్థులు నోట్సులపై ఆధారపడక మూలగ్రంథాలు విజ్ఞాన సముపార్జన చెయ్యాలనీ, ఇంజనీరింగు విద్యార్థులకు తాపీమేస్త్రీపనికూడా బాగా చేతనై వుండాలనీ ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వోద్యోగులలో అవినీతి

రాజాజీ అభిప్రాయం

మేలూరు, (మధురజిల్లా), జనవరి 17:—

మంత్రులమైనా, పెద్ద పెద్ద ఉద్యోగులపైనా వచ్చిన ఫిర్యాదులు విచారించడానికి శాశ్వతమైన న్యాయవిచారణసంఘం ఒకటి నియామకం కావాలన్న సూచనను ఇక్కడ మధురజిల్లా స్వతంత్రపార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాలాచారిగారు బలపరిచారు.

బెంగుళూరు కాంగ్రెసు మహాసభ సమావేశంలో ఈ ప్రతిపాదన ఉన్నట్టు దాఖలుకావడాన్ని ఆక్షేపిస్తూ ఆయన తప్పుడుకేసులు కొన్ని రాగలవనే కారణంచేతకోర్టులక్కరలేదనటం ఏమైనా బాగుందా అని ప్రశ్నించారు. "అసలు విషయం ఏమిటంటే, మంత్రులపై లంచగొండితనాన్ని కేసులు న్యాయవిచారణసంఘంలో విచారణకు వచ్చేటట్లయితే తమ ప్రతిష్ఠ మంటగలిసిపోతుందని ఈ కాంగ్రెసువారి భయం'' అని ఉద్ఘాటించారు.

"దేశంలో అవినీతి, లంచగొండితనం బాగా పెచ్చుపెరిగిపోయాయి. ప్రతివారూ లంచంతీసుకోడం బాగా నేర్చుకున్నారు. ప్రతివారికీ ఉద్యోగులంటే భయం ఏర్పడిపోయింది. పన్నెండు సంవత్సరాల కాంగ్రెసుపాలనలో ప్రజలకుచేకూరిన ప్రయోజనాలివి'' అన్నా రాయన.

సర్కార్ జిల్లాలలో రాజాజీ పర్యటన

విజయవాడ, జనవరి 18:—

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ శ్రీ సి. రాజగోపాలాచారి ఆంధ్రప్రాంతంలో ఈ క్రింది కార్యక్రమం ప్రకారం పర్యటిస్తారని ఆంధ్రప్రదేశ్‌పార్టీకార్యాలయం ప్రకటిస్తున్నది.

27—2—60 తేదీన ఉదయం 10 నుంచి 11—30 వరకూ పౌరసన్మానం, పశ్చిమ గోదావరి పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగం, సాయంకాలం 6 గంటలకు ఏలూరులో బహిరంగ సభ.

28—2—60 సాయంకాలం 3 నుండి 4 వరకు రాజమండ్రిలో బహిరంగసభ, రాత్రి 7—30 కు కాకినాడలో బహిరంగసభ.

29—2—60 న ఉదయం 9 నుండి 10—30 వరకు పౌరసన్మానం, కాకినాడ న్యాయవాదులసంఘంలో ప్రసంగం,సాయంత్రం3—30 కు అనకాపల్లిలో బహిరంగసభ. రాత్రి 7—30 గంటలకు వైజాగ్‌లో బహిరంగసభ.

1—3—60 న ఉదయం 10—0 లకు బొబ్బిలిలో బహిరంగసభ.

ఈ పర్యటనలో సగటున ప్రతిజిల్లానుండి పదివేల రూపాయల వంతున మొత్తం 70 వేల రూపాయలదాకా రాజాజీకి పర్సుబహూకరించాలని అనుకుంటున్నారు.

రాజాజీవెంట ఆంధ్రపర్యటనలో ఆచార్య ఎన్. జి. రంగా, శ్రీ సి. రామచంద్రారెడ్డిగారలు ఉంటారు. [illegible]తో సంప్రదించినమీదట ఈ పర్యటన కార్యక్రమాన్ని శ్రీ ఎం.వి.శాస్త్రి ఖరారు చేశా[illegible] కూడా కార్యాలయ ప్రకటనలో [illegible]టం జరిగింది.

భారత-చైనా తగాదా

భూస్వాధీనానికి రాష్ట్రాలకు సొమ్ము కేటాయింపు

కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 16—

భూస్వాధీనానికి, దాని అభివృద్ధికి సంబంధించిన పథకం క్రింద ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఇంకా మిగిలివున్న కాలానికి వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం కొన్ని కేటాయింపులు చేసింది.

పిటీప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలంలో మొత్తంమీద రు. 1,500 లక్షల వరకూ ఖర్చు పద్దులు అట్టుకోవచ్చును. కాని, వాస్తవంగా ఖర్చుపెట్టవలసినది మాత్రం రు. 270 లక్షలు.

ఈ పథకానికి ప్రస్తుతం కేటాయించడానికి వీలున్న డబ్బునుబట్టి వివిధ రాష్ట్రాల అక్కరలనబట్టి, గత సంవత్సరం హైదరాబాదులో జరిగిన గృహవసతుల శాఖాకు మంత్రుల సమావేశం చేసిన సిఫార్సులనుబట్టి ఈ కేటాయింపులు జరిగాయి.

పిటీప్రకారం ఈ కాలంలో ఏ రాష్ట్రం ఎంత ఖర్చు అట్టుకోవచ్చునో, ఎంత వాస్తవంగా ఖర్చుపెట్టవచ్చునో ఈ దిగువ పట్టికలో చూడవచ్చు:—

బొంబాయి రు. 434, రు. 84 లక్షలు, మద్రాసు రు. 124.25, రు. 24.25 లక్షలు, ఉత్తరప్రదేశ్ రు. 296, రు. 57.20 లక్షలు, ఢిల్లీ రు. 99, రు. 19.20 లక్షలు, ఆంధ్రప్రదేశ్ రు. 52.75, రు. 10.15 లక్షలు, అస్సాం రు. 10, రు. 2 లక్షలు, బీహారు రు. 44.75, రు. 8.65 లక్షలు, జమ్మూ—కాశ్మీరు రు. 8.50, రు. 1.65 లక్షలు, కేరళ రు. 20.75, రు. 4 లక్షలు, మధ్యప్రదేశ్ రు. 33.25, రు. 6.35 లక్షలు, మైసూరు రు. 35.75, రు. 6.85 లక్షలు, ఒరిస్సా రు. 9.85, రు. 1.85 లక్షలు, పంజాబు రు. 43, రు. 8.30 లక్షలు, రాజస్థాన్ రు. 27.75, రు. 5.35 లక్షలు.

డాక్టర్ జోసెఫ్ ఆత్మహత్యా సంఘటన

విచారణసంఘం నివేదిక నెహ్రూకు అందజేయబడినట్టు వార్త

న్యూఢిల్లీ, జనవరి 16:—

పూసాలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థకు సంబంధించిన శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎస్.టి. జోసెఫ్ ఆత్మహత్యకు కారణాలు, దానికి దారితీసిన పరిస్థితులను గూర్చి విచారణ జరిపిన అధికార కమిటీ తన నివేదికను ప్రస్తుతం బెంగుళూరులో ఉన్న ప్రధాని నెహ్రూకు పంపినట్టు తెలుస్తున్నది.

డాక్టర్ జోసెఫ్ ఆత్మహత్య తనకెంతో విచారం కలిగించిందని ప్రధాని నెహ్రూ గతనెల పత్రికా విలేఖరుల గోష్ఠిలో చేసిన ప్రకటనను పురస్కరించుకుని ఈవిచారణజరిగినది. ఆహార,వ్యవసాయ మంత్రిత్వశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎ. హెచ్. బి. త్యాబ్జీ విచారణ నిర్వహించారు.

విచారణలో తెలియవచ్చిన విషయాలకు సంబంధించి ఈమధ్య కొన్ని పత్రికల్లో వెల్లడించబడిన వార్తలు తప్పుడు అభిప్రాయాలు కలిగించేట్టుగా ఉన్నాయని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

మద్రాసులో బ్రిటిష్ యుద్ధనౌక

మద్రాసు, జనవరి 16:—

రాయల్ నావికాదళానికి చెందిన యుద్ధనౌక బెల్‌ఫాస్ట్ ఈ రోజు మద్రాసు హార్బరు చేరుకున్నది. బెల్‌ఫాస్ట్ రెండవ ప్రపంచయుద్ధంలోను, కొరియా యుద్ధంలోను పాల్గొన్నది.

రేపు ఫిబ్రవరి మధ్య కాలంలో హిందూ మహాసముద్రంలో 15 రోజుల పాటు జరిగే నావికా క్రీడలలో, ఇండియా, మలయా, సిలోన్ నావలతో పాటు ఇది పాల్గొంటుంది. ని.అడ్మిరల్ ఎ. సి. జెగ్ పత్రికా విలేఖరులతోఅన్నారు.

శ్రీ బెగుకు భారత నావికా దళం అంటే ఎంతో గౌరవం వున్నది. స్వాతంత్ర్యానంతరం భారతనౌకా శాఖ ఉత్తమంగా తయారైందన్నా రాయన. బెల్‌ఫాస్ట్ మద్రాసులో నాలుగు రోజులుండి తర్వాత విశాఖ పట్టణం వెళ్ళుతుంది. అక్కడ నాలుగు రోజు లుండి సింగపూరు వెళ్ళుతుంది.



బొంబాయి - మైసూరు సరిహద్దు సమస్యలు

భాషాప్రాతిపదిక సామరస్యంతో పరిష్కరించుకోవాలని శ్రీ సంజీవరెడ్డి హితవు

సదాశివనగర్, జనవరి 17 :—

ప్రస్తుతం రద్దుచెయబడిన కాంగ్రెసు జనపరిషత్తు నాయకులు డాక్టర్ టి. ఆర్. నరవాణే, శ్రీ ఎల్. ఎం. పాటిల్ నేడు ఇక్కడ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారిని కలుసుకొని బొంబాయి, మైసూరు రాష్ట్రాలమధ్యగల సరిహద్దు వివాదాలను పరిష్కరించడానికి తమ అధికారాన్ని వినియోగించవలె నన్నారు.

ఈ సంవత్సరారంభంలో తిరిగి కాంగ్రెసులో చేరిన ఈ ఉభయనాయకులతో శ్రీ రెడ్డిగారు జరిపిన చర్చలలో రెండు ప్రాంతాలలోని కాంగ్రెస్ వాదులు పరస్పరం అంగీకారయోగ్యమై నడంబడి కను కుదుర్చుకుని సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనడం సమంజసమని తెలియచేశారట.

భౌగోళిక సామీప్యాన్నిబట్టి, భాషారీత్యా మెజారిటీనిబట్టి ఉభయులలోను నిర్వేషభావం కలుగకుండా సరిహద్దు వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకొనడం సాధ్యం కాగలదని విశ్వసిస్తున్నానని శ్రీ రెడ్డిగారు పేర్కొన్నారు.

ఈ సమస్యకు సత్వరపరిష్కారం సాధ్యంకాదని భావిస్తున్నారు. ఈ సమస్యపై బొంబాయి, మైసూరు, ముఖ్యమంత్రులు ఉద్ధరుకూడా పట్టువిడువులులేనివై ఖరిని అవలంబిస్తున్నట్లు అభిప్రాయపడుతున్నారు.

అయితే బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ బొంబాయి రాష్ట్రాన్ని రెండు కొత్తభాషా ప్రయుక్తరాష్ట్రాలయిన గుజరాత్, మహారాష్ట్ర ప్రాంతాలుగా విభజించే కార్యక్రమాన్ని ప్రతిబంధకం కలిగేవిధంగా బొంబాయి, మైసూరు సరిహద్దు వివాదాన్ని బొంబాయిరాష్ట్ర విభజన సమస్యతో ముడిపెట్టలేదని తెలియచేశారు.

కాంగ్రెసు మహాసభ సందర్భంలో యిక్కడ ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య ఈ సమస్యపై అధికారపూర్వకంగాకాని, ఇష్టాగోష్ఠిపూర్వకంగాకానీ, వార్తలు జరుగలేదని శ్వానీయంగా తెలుస్తున్నది.

ఒకవైపు ఐశ్వర్యం, మరోవైపు గర్భదారిద్ర్యం

సదాశివనగర్, జనవరి 16:—

బెంగుళూరు నగరంలో ఒకవైపు పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు, ఎత్తయిన మేడలు, సుందర స్థలాలు, మరోవైపు హరిజన వాడలో గర్భదారిద్ర్యం, ఈ రెండింటికీ మధ్య వ్యత్యాసాన్ని చూసి ప్రధాని నెహ్రూ ఎంతో ఆవేదన వెల్లడించారు.

"ఈ వ్యత్యాసాన్ని చూసి నిలువెల్లా నేను తలక్రిందులై పోతున్నానని" అన్నారు శ్రీ నెహ్రూ.

అయితే ఈ విషయాలు పట్టణ ప్రజలను, పట్టణ కార్పొరేషన్‌లో అధికారాన్ని చెలాయించేవారిని ఎందుకు చలింప చేయటంలేదో చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన అన్నారు.

పేదరికాన్ని పారద్రోలటానికి బృహత్తరమైన చర్యలు గైకొనాలనే విషయాన్నిగూర్చి శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ ఒక విద్యార్థుల సభలో ప్రసంగిస్తున్న సందర్భంలో పై వ్యత్యాసాన్ని ప్రస్తావించి బెంగుళూరు ప్రజలు దాన్ని నిర్మూలించటానికిప్రతిజ్ఞ వహించాలనిఉద్బోధించారు.

కేరళలో ప్రజాస్వామ్య శక్తుల విజయాలకు తోడ్పాటు

హుండినిధి వసూలుచేయటానికి యువజన కాంగ్రెసు జాతీయ మండలి నిర్ణయం

సదాశివనగర్, జనవరి 16:—

యువజన కాంగ్రెస్ జాతీయమండలి నిన్న రాత్రి ఇక్కడ నేతా నివాస్‌లో శ్రీ రామ్‌లాల్‌పరీక్ అధ్యక్షతన సమావేశ మయింది. నిర్గమిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి, నూతన అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగార్లు కూడ సమావేశానికి హాజరైనారు.

కేరళ పరిస్థితిపై చర్చ జరిగింది. ప్రజలనుంచి విరివిగా విరాళాలు వసూలుచేసి ప్రజాస్వామ్య శక్తుల విజయానికి తోడ్పడటానికి గాను ఆ సొమ్మును కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి పంపటానికి జాతీయమండలి నిశ్చయించింది.

భారతదేశంలో యువజనాలిని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గూర్చికూడా మండలి చర్చించింది. ఆ తర్వాత శ్రీమతి ఇందిరాగాంధికి కృతజ్ఞత, అభివందనలు అందజేస్తున్న ఒక తీర్మానాన్ని మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది.

దేశంలో శాసనసభ్యుల మహాసభ

త్వరలో పాట్నాలో జరుగుతుందని ప్రకటన

సదాశివనగర్, జనవరి 17 :—

దేశంలోని శాసన సభ్యుల మహాసభ ఒకటి త్వరలోనే పాట్నాలో జరుగుతుందని బీహారు శాసన మండలి సభ్యుడు శ్రీ ఆర్. యల్. పాండే ఇవ్వాళ ఇక్కడ తెలియజేశారు.

ఈ మహాసభ దేశంలో శాసన సభ్యుల హక్కులు, బాధ్యతలు మున్నగు విషయాలను గూర్చి చర్చిస్తుంది.

కాశ్మీరు ప్రధానమంత్రి శ్రీ బక్షీగులాం మహమ్మద్ ఈ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

పార్లమెంటు సభ్యుడు డా. రామ్‌సుభాగ్ సింగు తాత్కాలికంగా ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

నేతాజీ జన్మదినోత్సవం

నెహ్రూ సందేశం

సదాశివనగర్, జనవరి 17—

గుగుపుతున్న శ్రీ నేతాజీ సుభాష్ [illegible]త్సవ సందర్భంగా శ్రీ [illegible] పారు. ఆ సందేశంలో సుభాష్ చంద్రబోస్ [illegible] మహం. భారత [illegible] న్నైంది. భారత [illegible] చి తమ [illegible] [illegible]దినోత్సవ [illegible] కూక శ్రీ [illegible] శ్రీ నేతాజీ [illegible]ంది.

హైదరాబాద్ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలోని ఇండియా మెటెరొలాజికల్ శాఖ స్టాల్‌ను ఇటీవల సివిల్ ఏవియేషన్ యూనియన్ డిప్యూటీమంత్రి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్ సందర్శించినప్పటి చిత్రం

లూనెజ్ నూనె గనులు

ఫలప్రదంగా ప్రథమదశ ముగిసినట్లే

సదాశివనగర్, జనవరి 17 :—

భారత ప్రభుత్వ నూనె, సహజవాయువుల సంఘ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు నిన్న కాంబే సమీపంలోని లూనెజ్ ప్రాంతంలో నాల్గవ పరిశోధన నూతినుండి నూనెను కనుగొన్నారు.

భారత సాంకేతిక నిపుణులు, రుమేనియన్ ఇంజనీర్ల సహకారంతో తొలుస్తున్న ఈనూతి నుండి నూనె తీవ్రవత్తిడి శక్తితో పైకి చిమ్మింది.

1958 సెప్టెంబరులో లూనెజ్‌వద్ద మొదటి పరిశోధన నూతినుండి ఐదువేల అడుగులలోతున నూనెలభించింది.

ఈ నూతిమాత్రమేగాక, ఆ ప్రాంతంలోని మరిరెండు నూతులనుండి కూడా నూనెను తోడటం పూర్తిఅయింది.

కాంబే ప్రాంతంలో నూనెపరిశోధన విషయమై మొదటిదశ ఇప్పుడు పూర్తి అయిందనీ ఇక ఆ ప్రాంతంలో నూనెగనులకై పరిశోధన తీవ్రతరం చేయవలసిన ద్వితీయ ప్రధాన దశకు ఇప్పుడు వచ్చిందనీ ఆ ప్రాంతాలను నాలుగు రోజుల క్రితం చూచివచ్చిన పత్రికా విలేఖరులకు తెలియవచ్చింది.

నూనెల, సహజవాయువుల కమిషన్, వచ్చేనెలలో రష్యన్ ఇంజనీర్ల సహాయంతో రెండు పరిశోధక నూతులను, మార్చినెలలో రుమేనియన్ ఇంజనీర్ల సహాయంతో రెండు పరిశోధక నూతులను త్రవ్వించేందుకు పూనుకో నున్నదని తెలుస్తోంది.

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ

నూటికి 60 వంతులు నిర్మాణం సమాప్తి

రాయపూర్ జనవరి 16—

భిలాయ్ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికిసంబంధించిన మొత్తం జరగవలసిన పనిలో గత సంవత్సరానికి నూటికి 0 వంతులు పూర్తి అయినట్టు ఫ్యాక్టరీ అధికార ప్రతినిధి ఒకరు నిన్నటి దినం భిలాయ్ వద్ద పత్రికా విలేఖరులతో అన్నారు.

రెండు 'బ్లాస్ట్ ఫర్నేసులు', రెండు "కోక్ ఒవెన్ బ్యాటరీలు', రెండు 'ఓపెన్ హార్త్ ఫర్నేసులు' సంవత్సరానికి 4 లక్షల 27 వేల టన్నుల ఉత్పత్తి శక్తిగల 'బిల్లెట్ మిల్లు', గంధక ద్రావకం, అమ్మోనియం సల్ఫేటును ఉత్పత్తిచేసే రెండు 'కెమికల్ ప్లాంటులు'ఒక ఫౌండ్రి, తదితర మరమ్మతు దుకాణాలు నెలకొల్పబడ్డాయి.

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ గత యేడాది — రోజుకు 2270 టన్నుల చొప్పున దుక్క ఇనుము, 500 టన్నుల ఉక్కు, 2300టన్నుల 'కోక్' ఉత్పత్తి చేసినది.

3,21000 టన్నుల దుక్క ఇనుము, 2,942 టన్నుల ఉక్కు కడ్డీలు 1200—టన్నుల బిల్లెట్లు, 3,84,840 టన్నుల, 'కోక్‌ను' కూడా ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసినది.

2,48,000 టన్నుల బిల్లెట్ల అమ్మకానికి ఆర్డర్లు వచ్చాయని ఫ్యాక్టరీ ప్రతినిధి అన్నారు. గత ఏడాది తయారైన 'కోక్'—మొత్తం అంతా ఫ్యాక్టరీవద్దనే ఉపయోగించబడుతుంది. 2 లక్షల 65 వేలటన్నుల దుక్క ఇనుము మట్టుకు దేశంలోని వివిధ ఫౌండ్రీలకు పంపబడింది. 20 వేల టన్నుల దుక్క ఇనుము జపానుకు పంపబడింది.

21 మిలియన్ల క్యూబిక్ మీటర్ల కంటే ఎక్కువగా మట్టిపని, 9 లక్షల 50 వేల—క్యూబిక్ మీటర్లకు ఎక్కువగా కాంక్రీట్ పని పూర్తి అయింది. ఇది అలా వుంచి 130 వేల టన్నుల ఉక్కు నిర్మాణాలను నిలబెట్టడం కూడా పూర్తి అయింది.

ప్రస్తుత సంవత్సరంలో అదనంగా మరొక 'బ్లాస్ట్ ఫర్నేస్', మరొక'కోక్ ఒవెన్ బ్యాటరీ' నాలుగు 'ఓపెన్ హార్త్ ఫర్నేసు'లు నెలకొల్పబడతాయి. వీటి ఫలితంగా ఫ్యాక్టరీ ప్రతి ఏడాది 10 లక్షల టన్నుల దుక్క ఇనుము, 124 వేల 5 వందల టన్నుల 'కోక్' ఉత్పత్తి చేయగలుగుతుంది.

స్థానిక అభివృద్ధికి అదనంగా రు. 3 కోట్లు

భారత ప్రభుత్వంచే కేటాయింపు

న్యూఢిల్లీ, జనవరి 16—

ద్వితీయ ప్రణాళికా కాలంలో స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కేంద్రప్రభుత్వ ప్రణాళికలో భాగంలో మరొక 3 కోట్ల రూపాయలు కేటాయించుటకు కేంద్రప్రభుత్వం తాత్కాలికంగా నిశ్చయించింది.

ఇదివరలో యీ పద్దు క్రింద రు. 15 కోట్లు కేటాయించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వాల కోరికపై ఇప్పుడీ రు. 3 కోట్లు కూడా కేటాయిస్తున్నారు.

నీటివసరుల్ల ఏర్పాటు గ్రామ పాటశాలల నిర్మాణం దగ్గరలో ఉన్న రైలు స్టేషనుకు రాజమార్గాలకు కలిసే చిన్న రోడ్ల నిర్మాణం పీటి నిమిత్తానికి శ్రమదానంలోగాని, ఇతర విధాల గాగాని ప్రజలు తా ముకూడా కొంత తోడ్పాటు చెయ్యడానికి ముందుకు వచ్చే పథకాలకు యీ సొమ్ము వినియోగిస్తారు.

రాష్ట్రాల అభివృద్ధి కమీషనర్ల సమావేశం

"పంచాయతీ రాజ్యం" విధానం అమలుజరిగేతీరు చర్చించడానికి

న్యూఢిల్లీ, జనవరి 16:—

ఇక్కడ జనవరి21, 22 తేదీలలోజరుగనున్న వివిధ రాష్ట్ర అభివృద్ధి కమిషనర్ల ఉద్యోగవర్గ సమావేశంలో "పంచాయతీ రాజ్యవిధానం" వివిధ రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న తీరును గూర్చి చర్చ జరుగ గలదని తెలుస్తోంది.

స్థానిక సంస్థల సభ్యులకు, బ్లాకు పంచాయతీ సమితుల తాలుకు సబ్ కమిటీల ఉద్యోగ సభ్యులకు, పంచాయతీల కార్యదర్శులకు, బ్లాక్ డెవలప్‌మెంట్ కమిటీల అనుద్యోగ సభ్యులకు ఇచ్చే శిక్షణ కార్యక్రమం గురించి కూడా చర్చ జరుగవచ్చు.

అల్లే మైనరు ఇరిగేషన్ కార్యక్రమాలు నిర్వహించడం రోడ్లను మొదలైసనావినిసరియైన తీరులో ఉంచడం యీ బాధ్యతకూడా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు, బ్లాకు పంచాయతీ సమితులకు అప్పగించే విషయంకూడా చర్చకు వస్తుంది.

పరిస్థితుల అవగాహనకై కేంద్ర, రాష్ట్ర శాసన సభ్యులు నడిపే శిబిరాలవల్ల గ్రామ సహాయక శిబిరాలవల్ల కలుగుతూన్న ప్రయోజనాలు సహకార సంస్థల్యద్వారా సప్లయిలు, సహకార విధానంలో శిక్షణ — పీటినిగూర్చి కూడా చర్చ జరిగే అవకాశముంది.

పైలట్ల సమ్మె విరమణ

విమానరవాణా ప్రారంభం

బొంబాయి, జనవరి 17:—

తొమ్మిది రోజులుగా జరుగుతున్న ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ పైలట్ల సమ్మె నిన్నటితో అంతమైంది. ఈ రోజు ఉదయం 19 మంది ప్రయాణికులతో ఒక విమానం సింగపూరు బయలుదేరి వెళ్లింది. సమ్మె విరమణానంతరం ప్రయాణంచేసిన మొదటి విమానం యిదే.

పేకమిషన్ నిరసన దినోత్సవం

బిట్రగుంట, జనవరి 16 :—

పేకమిషన్ నిరసన దినోత్సవ సందర్భంగా నిన్న బిట్రగుంట లోకో మందిరం వద్ద దక్షిణ రైల్వే కార్మికుల సంఘ సమావేశం శ్రీ పెంచలయ్య అధ్యక్షత క్రింద జరిగింది. శ్రీ పెంచలయ్య, శ్రీ సుందరమూర్తి రెండవ పేకమిషన్ రిపోర్టును తీవ్రంగా ఖండించారు. ఆ రిపోర్టు కార్మికులలో ఆందోళన కలిగించినదని, దానిలోని సిఫారసులు కార్మికులకు లాభదాయకం కాకుండా పోవుటయేగాక, ఉండిన హక్కులను కూడా కోల్పోవున ట్లున్నవని అన్నార

ఐసెన్‌హోవర్ రష్యా పర్యటన

జూన్ 10 నుంచి 19 వరకు జరుగునని ప్రెసిడెంట్ కార్యాలయ ప్రకటన

అగస్టా, జనవరి 17:—

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియట్ యూనియన్‌లో జూన్ 10 నుంచి 19 వరకు పర్యటిస్తారని ఇక్కడి ప్రెసిడెంట్ కార్యాలయాన్నుంచి ప్రకటన వెలువడింది.

ప్రెసిడెంట్ పర్యటన వివరాలను వాషింగ్టన్, మాస్కోలు రూపొందిస్తాయని వాషింగ్టన్ ప్రచార కార్యదర్శి తెలియజేశారు.

ప్రెసిడెంట్ ఏరోజున పర్యటన ప్రారంభిస్తారో, ఎంతకాలం పర్యటిస్తారో మాత్రమే ప్రస్తుతం నిర్ధారణ అయిందని కూడా వీరన్నారు.

ప్రెసిడెంట్ సోవియట్ యూనియన్ నుంచి తూర్పు ఆసియాగుండా తిరిగి రావడానికి ఆ సందర్భాన చాలా ఆసియా రాజధానులను సందర్శించడానికిగల అవకాశాలను గురించి విలేఖరులు ప్రశ్నించారు.

ఈ సందర్భాన జపాను, ఫార్మోజా, కొరియా, ఫిలిప్పీనులు, బహుశా థాయిలెండ్ దేశాలనుకూడా దర్శించే అవకాశాన్ని గురించి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆలోచిస్తున్నట్లు అదేపనిగా వార్తలు వస్తున్నాయి.

"ఇలాగని పత్రికలలో చాలావార్తలు వెలువడిన విషయం నాకు తెలుసు. సోవియట్ పర్యటన వివరాలను రూపొందించడం ఇంకా జరగలేదనీ, ఈ వివరాలు దరిమిలా ప్రకటించవలసి వుంటుందనీ మాత్రమే ప్రస్తుతం వైట్‌హౌస్ తెలియజేయగలదు.

"పర్యటన తేదీలైన అంగీకారం కుదరటం తప్ప అంతకుమించి మరేమీ జరగలేదు" అని వైట్‌హౌస్ ప్రచార కార్యదర్శి ప్రకటించారు.

ఐసెన్‌హోవర్‌కు శాంతిసంఘ విజ్ఞప్తి

శిఖరాగ్ర సమావేశంవరకైనా అణ్వస్త్రపరీక్షలకు పూనుకోవద్దని

లండన్, జనవరి 16: —

శిఖరాగ్ర సమావేశం జరిగే లోపల అణ్వస్త్ర పరీక్షలు తిరిగి ప్రారంభించ బోమని మాట ఇమ్మని ప్రపంచ శాంతి సంఘపు పదిహేడు మంది అధ్యక్షులు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు విజ్ఞప్తిచేస్తూ ఒక లేఖ వ్రాశారు.

అణ్వస్త్ర పరీక్షల విషయమై ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ డిశంబరులోచేసిన ఒక ప్రకటనను ప్రస్తావించి వారు ఈలేఖలో ఇలా తెలియజేశారు. "తనిఖీపద్ధతుల విషయంలో అపరిష్కృతంగావున్న విబేధాలు ఏమైనప్పటికీ,అణ్వస్త్రపరీక్షలను తిరిగి కొనసాగించే స్వేచ్ఛ తనకు వున్నట్లు అమెరికా ప్రభుత్వం భావిస్తున్నదన్న అణ్వస్త్రపరీక్షల నిలుపుదలనుగూర్చిన సమావేశానికి, మార్చిలో ప్రారంభం కానున్న నిరాయుధీకరణ సమావేశానికి కూడా హాని కలిగించక పోనదు.

బెల్జియన్ కాంగోలోని కాసాయ్ రాష్ట్రంలో అసాధారణ పరిస్థితి

లులువా, బాలుబా తెగల పోరాటాన్ని నిరోధించేందుకు

లియోపోల్డ్‌విల్లీ బెల్జియన్‌కాంగో, జనవరి 17

మధ్య కాంగోలోని కాసాయ్ రాష్ట్రంలో అసాధారణ పరిస్థితి ప్రకటించబడింది. లులువా బాలుబా, తెగలమధ్య ఒక నెలరోజుల నుంచీ, జరుగుతున్న భీకర ఘర్షణలను నిరోధించేందుకై బెల్జియన్ అధికారులకు విశేషాధికారాలు ఇచ్చేందుకు గాను యీ అసాధారణ పరిస్థితి — ప్రకటించబడింది.

కంపాలా (ఉగాండా) జనవరి 17:—

తూర్పు ఉగాండాలో నిన్న ఆఫ్రికన్ ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరిపారు.ఒకడు మరణించాడు. గాయపడిన ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రదర్శకులు బ్రిటిష్ అసిస్టెంట్ డైరెక్టరు మీద మరొక పోలీసు అధికారిమీద దౌర్జన్యం జరిపిన అనంతరం కాల్పులు జరిగాయని పోలీసులు తెలియజేశారు.

విదేశవ్యాపారులపై ఇండొనేసియా ఆంక్ష

చైనా ఆమోదించిందనలేదని డాక్టర్ సుబాంద్రియో వివరణ

జకర్తా, జనవరి 16: —

ఇండొనేసియా విదేశ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నిన్నసొక ప్రకటన చేస్తూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వున్న చిన్న విదేశ వ్యాపారులపైన— చాలావరకు చైనా వారిపైన— ఇండొనేసియా విధించిన నిషేధాన్ని కమ్యూనిస్టు చైనా ఆమోదించినట్టు బుధవారం నాడు తాను ప్రకటించలేదని తెలియజేశారు.

నిషేధాన్ని విధిస్తున్న "అధ్యక్షుని పదవ నిబంధనను చైనా ఆమోదించి"దని డాక్టర్ సుబాంద్రియో పశ్చిమ జావాలోని తసిక్మలయ పట్టణంలో స్థానికోద్యోగులతో అన్నట్టు గత గురువారం నాడు రాయిటర్ విలేఖరి తెలియ జేశారు.

"అలా ప్రకటన చేసినట్టు నాకు గుర్తులేదు" అని డాక్టర్ సుబాంద్రియో అన్నారు.

గత మూడు మాసాలలోను ఈ నిషేధం కారణంగా ఉభయ దేశాల మధ్య సంబంధాలు దాదాపు నాశనమై పోయే పరిస్థితి ఏర్పడింది. చైనా వారిని ఇండొనేసియా హింసిస్తున్నదని చైనా ఆరోపించింది. తన అంతరంగిక వ్యవహారాలలో చైనా జోక్యం కలిగించు కుంటున్నదని ఇండొనేసియా ఆరోపించింది.

రోదసి పరిశోధన వివరాల వినిమయం

అంతర్జాతీయసంఘ సమ్మతి

నాస్, జనవరి 16 :—

రోదసీ పరిశోధనలకు గురించి అంతర్జాతీయ సంఘంవారు ఈ పరిశోధనలకు సంబంధించిన సకలవిషయాలను సభ్యదేశాలు పరస్పరంతెలియజేసుకోవాలని అంగీకరించారు. ఇలా తెలియజేసుకొనవలసినవాటిలో భూమిచుట్టూ గ్రహమార్గాన ఉపగ్రహాలను ప్రవేశపెట్టడాన్నిగురించిన వివరాలు ఆ ఉపగ్రహాలనుంచి భూగోళానికి వివరాల ప్రసారం ఏ మీటర్లమీద ప్రసారం జరుగుతుందో ముందుగా తెలియజేయడం మొదలైన అంశా లున్నాయి.

ఉపగ్రహాలు పంపేవార్తలను సేకరించే శాశ్వత కేంద్రాలుగా నాలుగింటిని ఈసంఘంవారు పేర్కొన్నారు. అవి వాషింగ్టన్, మాస్కో, టోన్‌స్లో (ఇంగ్లండు).

గతంలో జరిగిన పరిశోధనల విషయమై యిటీవల జరిగిన సమావేశంలో పరస్పరం అందజేసుకున్న వివిధ వివరాలను సమన్వయంపరచడం, సరిదిద్దడంకూడా జరుగాలని ఈ సంఘంవారు అంగీకరించారు.

ఒకరు చేస్తున్నవాటినే మరొకరు వృధాగా చేయకుండా వుండేటందుకు, తమ రోదసీపరిశోధనల స్వభావలక్ష్యాలను గురించి సాధ్యమయినంత ఎక్కువగా ప్రకటనలు జరిగేటందుకు వీలుగా అన్ని దేశాలు రోదసీపరిశోధనలు ఒకేపద్ధతిని జరుపాలనే సూచనకూడా నేడు ఆమోదంపొందిన వాటిలో వుంది.

నిర్దిష్ట శాస్త్రవిజ్ఞాన కార్యక్రమంతో ఈ సంవత్సరం సెప్టెంబరు 16 మొదలు 22 వరకు రాకెట్ ప్రయోగవారాన్ని జరుపాలనికూడా ఈ సంఘంవారు నిర్ణయించారు.

హైదరాబాదు, జనవరి 17 :—

కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి, ఐ. సి. యస్., జనవరి 15 న విశాఖపట్నం చేరారు. జిల్లా కలెక్టరు, శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి, శ్రీ సి. బి. పాటిల్, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ వి. ఎస్. కృష్ణ, యితర అధికారులు శ్రీ రెడ్డిని విమానాశ్రయంలో కలుసుకున్నారు.

నిరాయుధీకరణ సాధించే అద్భుతాలు

సోవియట్ శాస్త్రజ్ఞుల వెల్లడి

మాస్కో, జనవరి 17:—

బేరింగ్ జలసంధిగుండా న్యూయార్క్‌ను లండన్‌తో కలుపుతూ వైడ్‌గేజి రైలుమార్గ నిర్మాణం, ఎడారులను వలవృక్షశోభితం చేయడం, జిబ్రాల్టర్, డార్డనెల్స్ జలసంధులపై డాముల నిర్మాణం ద్వారా మెడిటరేనియన్ సముద్రపు లోతు తగ్గించడం—ఇవి, అన్ని దేశాలు నిరాయుధీకరణ జరిపి, సైన్యపు బడ్జెటులను "శాంతియుత నిర్మాణాలకు" వినియోగిస్తే జరుగతగ్గపనులని సోవియట్ శాస్త్రజ్ఞులు సూచించారు.

ట్రడ్ అనే ట్రేడ్‌యూనియన్ పత్రికలో ఈ నిర్మాణాల సూచన జరిగింది. ఈ సూచనలను "టెక్నిక్ ఫర్ యూత్" అనే పత్రిక తనకు అందజేసిందనీ, వాటి వివరాలు రాబోయే కొద్ది మాసాలలోనూ ఆ పత్రికలో వెలువడుతాయనీ ట్రడ్ పత్రిక వ్రాసింది.

సోవియట్ నిరాయుధీకరణ చర్యలను గురించి, ఇటీవల జరిగిన మక్రీవ్ సోవియట్ సమావేశంలో శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రకటనలను పురస్కరించుకుని వెలువడుతున్న వ్యాసాలివి.

ఈ రైలుమార్గం న్యూయార్కునుంచి, శాన్‌ఫ్రాన్సిస్కో, అలాస్కాలగుండా, బేరింగు జలసంధిపై సొరంగపు వంతెనలోనుంచి, మాస్కో, బెర్లిన్, పారిస్ నగరాలకు, ఇంగ్లీషు చానెల్‌లో సొరంగంగుండా లండన్‌కు ఏర్పాటు అవుతుంది. ఈ రైలుమార్గాన్ని వ్లాడివాస్టాక్, పెకింగు, ఉప హిమాలయ సొరంగంద్వారా భారతదేశాలతో సంధిస్తూ ఉపమార్గా లుంటాయి.

ఈ రైలుమార్గ నిర్మాణ పథకాన్ని శ్రీ ఎ. మార్కిన్ రూపొందించారు. 4.5 మీటర్ల (సుమారు 15 అడుగుల గేజ) ఈ రైలుమార్గంపైన రైళ్ళు సగటున గంటకు300కిలోమీటర్ల వేగాన ప్రయాణిస్తూ అవసరమైన ముడి పదార్థాలను, వ్యవసాయ పదార్థాలను ఫలవంతమైన తూర్పుప్రాంత భూములనుంచి పశ్చిమ యూరపుకు చేరవేయగలవని ఈయన వెల్లడించారు.

పురుషోత్తపట్నంలో అగ్నిప్రమాదం

భద్రాచలం, జనవరి 15:—

ఇక్కడకు నాల్గుమైళ్ళ దూరాన గల పురుషోత్తపట్నం అను రెడ్డిపాలెంలో అగ్నిప్రమాదం సంభవించింది. పదునాల్గు గృహాలు దగ్ధమైనవి. సుమారు ఇరువది వేల వరకు నష్టం వంభవించినట్లు రెవెన్యూ అధికారుల అంచనా. ఇంకా పూర్తి దర్యాప్తు జరుపబడుతున్నది. (మా. వి.)

70 ఏండ్లకు పైగా జనప్రియమైన క్షేమమైన దగ్గు నివారిణి

పెర్టూసిన్

పెర్టూసిన్ మరల దొరకుచున్నది. పెర్టూసిన్‌నే కొనండి. ఇది ప్రత్యేకముగా బ్రిటనులోని ఎ.జి.సి. లిమిటెడ్ వారితో ఏర్పాటు చేయబడి ఇప్పుడు ఇండియాలో చేయబడుచున్నది.

ఉత్పత్తి చేయువారు:
ఫ్రాంక్ రాస్ అండ్ కో., లి.
హెరింగ్, కలకత్తా — 13.



ఏజంట్లు:
ఖండేల్‌వాల్ బ్రదర్స్, (ప్రై) లిమిటెడ్.
మద్రాసు.

చిట్ టెండరు నోటీసు

దిగువ పనులకు "శ. 2 ఫారములో" సీలు టెండర్లు 16—2—60 సా. 3 గం. వరకు హొసపేట పోస్టు, అమరావతివద్ద హైలెవెల్ కెనాల్ డివిజన్ నెం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే ఆఫీసులో తీసుకొనబడును.

వరుస నెం.	పనిపేరు	టెండరు ఫారములు అమ్మబడు కాలము	టెండరు ఖరీదు వస్నులో	ధరావతు సొమ్ము డిపాజిట్టు
1	2	3	4	5
1.	మైలు 9—2—330 నుంచి మై 10—4—110 వరకు హైలెవెల్ కెనాల్ త్రవ్వకం	2—2—60 నుంచి 15—2—60	రు. నప్లై. 10—15	రు. నప్లై. 17,500
2.	హైలెవెల్ కెనాల్ మై.9—7—227 వద్ద అండర్ టనల్ నిర్మాణం.	2—2—60 నుంచి 15—2—60	5—08	1550

2. టెండర్లు అదేరోజు సా. 3—30 గం.కు హాజరైన టెంటరుదారుల లేదా ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

3. కంట్రాక్టు డాక్యుమెంట్లు హైలెవెల్ కెనాల్ నెం. 1 డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసులో 3 వ కాలములో చూపిన తేదీలలో ఆఫీసు రోజులలో ఉ. 10—30 గం. నుంచి సా. 5—30 గం. వరకు చూచుకొనవచ్చును.

4. టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. సదరు ఫారములు దరఖాస్తుమీద అమరావతి, హొసపేట పోస్టు, హైలెవెల్ కెనాల్ డివిజన్ నెం. 1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నుంచి పొందవచ్చును. 4 వ కాలములో చూపిన మొత్తము మణిఆర్డరు ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైలెవెల్ కెనాల్ డివిజన్ నెం. 1 అమరావతి, హొసపేట పి. ఒ. బళ్లారి జిల్లాకు పంపవలెను.

సూపరింటెండింగ్ యింజనీరు,
ఇరిగేషన్ బ్రాంచ్, తుంగభద్ర బోర్డు, తుంగభద్రా డామ్.

రేడియో

జనవరి 20, బుధవారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 పేరి సుబ్బారావు: వయొలిన్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హైదరాబాద్ బి వశె. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం, 1—30 నాగేశ్వరీ నారాయణ్, 1—50 త. వా., 2—00 శాస్త్రీయ సంగీత్, 2—10 ఉ. వా., 2—20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు. సాయంత్రం: 4—45 హైదరాబాద్ బి వశె, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ఉర్దూలో కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 అదాన్ ప్రదాన్: కుమార్ వ్యాస్ యుగెకే—గౌరవ్ గ్రంథ్: లక్ష్మీశ్ కృత్ జైమినీ భారత్—ప్రసంగం (హిందీ), 7—30 రేడియో వార్తావాహిని, 7—40 విరామ సంగీతం, 7—45 భూదానయాత్రలో కొన్ని మరపురాని మజిలీలు: ప్రసంగం, 7—55 డాక్యుమెంటరీ చిత్రాల సమీక్ష, 8—00 హైదరాబాద్ బి వశె, 8—50 వి. హెచ్. సత్యనారాయణ: గీత్, భజన్, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 హైదరాబాద్ బి వశె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వశె, 8—15 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చి నుండి రిలే). మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వశె, 2—10 శాస్త్రీయ సంగీతము, 2—20 పేరి సుబ్బారావు: వయొలిన్, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వశె. సాయంత్రం: 4—45 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చి నుండి రిలే), 6—00 హైదరాబాద్ ఎ వశె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చినుండి రిలే), 9—00 ఆం.వా. 9—15 త్యాగరాజఉత్సవం (తిరుచ్చినుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వశె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 త్యాగరాజ ఉత్సవం (తిరువైయార్ నుండి రిలే). మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1—30 లలిత సంగీతం, 1—40 హిం. వా., 1—50 తె. వా., 3—30 వేణువు: విలయ విద్వాంసుడు, 3—45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే), 4—15 వాతావరణ సూచన. సాయంత్రం: 4—45 త్యాగరాజ ఉత్సవం (తిరువైయార్ నుండి రిలే), 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 త్యాగరాజ ఉత్సవం (తిరువైయార్ నుండి రిలే) 8—30 ఢిల్లీనుండి రిలే, 8—50 వాద్య సంగీత్, 9—00 ఆం. వా., 9—15 త్యాగరాజ ఉత్సవం (తిరువైయార్ నుండి రిలే), 11—0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 ఎస్. బాలచందర్: వీణ, 6—00 మధుర గీతం. మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీత మంజరి: అంమేలు మంగాళ్, ఎం. ఎ. మజీద్, 2—00 త. వా., 2—40 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చినుండి రిలే), 7—15 త. వా., 7—30 తిరుచ్చి వశె, 7—45 'ముక్కళ్ మన్రం': ప్రశ్నోత్తర కార్యక్రమం, 8—00 మద్రాస్ బి వశె, 8—50 వాద్య సంగీతం—టి. చౌడయ్యా: వయొలిన్, 9—00 భక్తి గీతావళి, 9—30 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చి నుండి రిలే), 11—00 వాతావరణ సూచన.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వశె, 7—00 త. వా., 7—15 వాద్య గోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వశె, 8—00 ఆం.వా. [..]: 12—30 మద్రాస్ ఎ వశె, 1—[..]0 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీత మంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10 మద్రాస్ ఎ వశె. సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వశె, 6—15 [..], 7—00 తె. వా., 7—15 [..], 7—30 నా పర్యటన అనుభవాలు [..] మలరావుగారితో పరిచయము—పరిచయకర్త: జనమంచి రామకృష్ణ, 7—45 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చి నుండి రిలే), 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

శ్రీ సంజీవయ్య ఎన్నికపట్ల హర్షం

చీటగుంట, జనవరి 16:— దక్షిణ రైల్వే హరిజన సేవాసంఘ కార్యనిర్వాహక సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ దామోదరం సంజీవయ్య ఎన్నుకొనబడినందుకు, శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి మంత్రిగానియమించబడినందుకు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నుండి ఒక హరిజన అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొనుట మిక్కిలి ప్రశంసనీయమని శ్రీ కనకాంబరం పలికారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి

—:x:—

పరపతి సౌకర్యాల కల్పన విషయమై త్వరలోనే రిజర్వుబ్యాంకి ఉద్యోగిచే పరిశీలన

హైదరాబాదు, జనవరి 17:—

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకై కావలసిన పరపతి సౌకర్యాలను సమకూర్చు కొనడానికి సంబంధించిన సమస్యలను ప్రాజెక్టు అధికారుల కోరికను పురస్కరించుకొని రిజర్వుబ్యాంకికి చెందిన ప్రధానోద్యోగి ఒకరు పరిశీలించగలరని నేడు ఇక్కడ తెలియవచ్చింది.

ప్రాజెక్టు కంట్రోల్ బోర్డు అధికారులు, రిజర్వు బ్యాంకి డిప్యూటీ గవర్నర్, సహకారశాఖ ప్రతినిధులు ఇటీవల సమావేశమై స్వల్ప, మధ్య, దీర్ఘ కాలికపు పరపతి సౌకర్యాలను సమకూర్చుకొనడానికి సంబంధించిన వివిధాంశాల గురించి చర్చలు జరిపారు.

ఇరిగేషన్ సౌకర్యాలకింద వీలైనంత త్వరలో విశేషాభివృద్ధిని సాధించడానికి తగిన సౌకర్యాలను కల్పించే నిమిత్తం ఉత్పత్తి అవసరాలకు పరపతి సౌకర్యాలను కల్పించడానికి, ఇరిగేషన్ సౌకర్యాలకు సమన్వయాన్ని ప్రణాళికాబద్ధంగా సాధించడం అత్యవసరమని ఆ సమావేశంలో అంగీకరించారు.

ఈ లక్ష్యాన్ని సాధించడానికై ప్రాథమిక పరిశీలన జరిపి, పూర్తి ఆర్థిక సహాయాన్ని చెయ్యడానికి వీలుగా దాదాపు 5,000 ఎకరాలకు ప్రయోగాత్మకమైన పథకాన్ని రూపొందించడం అవసరమని సూచించారు.

ఆయకట్టు నిర్ణయానికి సంబంధించిన సమస్యలను ప్రయోగాత్మకంగా పరిశీలించే నిమిత్తం ఏర్పాటుచేసిన అధికార బృందంతో సహకరించడానికి సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ హోదాలోనున్న ఒకరిని పంపాలని ప్రాజెక్టు అధికారులు సహకారశాఖను కోరారు.

వెనుకబడినతరగతుల మహాసభ

హైదరాబాదు, జనవరి 17:— ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం ప్రత్యేక మహాసభ గుంటూరులో 6, 7 తేదీలలో జరుగుతుంది. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల విద్యార్థుల సమావేశం కూడా యీ సందర్భంలో ప్రత్యేకంగా జరుగుతుంది. ఈ ప్రత్యేకమహాసభ సందర్భంలో యీ సంఘంవారు సినిమా కళాకారులు, రేలంగి, అంజలీదేవి, ఆదినారాయణరావు, యితరులకూ ప్రత్యేక స్వాగతం ఏర్పాటు చెయ్యాలనికూడా నిశ్చయించారు.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న జనవరి 19 వ హైదరాబాదునుంచి బయలుదేరి, గుంటూరు, తెనాలి, రేపల్లె తాలూకాలలో యీ సమావేశం సందర్భంగా పర్యటిస్తారు. శ్రీ లచ్చన్న 20 వ తేదీ తెనాలినుంచి విజయవాడ వచ్చి, మరునాడు పుదయం అనకాపల్లి వెళ్తారు. 22 నుంచి 26 వరకు ఆయన శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో పర్యటిస్తారు.

అనుమతిలేని కుటీరాలు

హైదరాబాద్, జనవరి 14:— నగరం వెలుపల యాకుత్‌పురావద్ద పురపాలకసంఘం అనుమతిలేకుండా కట్టుకున్నందుకుగాను 40 గుడిసెలను పురపాలక అధికారులు పీకివేశారు. ఫలితంగా 400 కుటీరాలు నిరాశ్రయమైనవి.

వీటిలో సుమారు 250కుటుంబాలు హరిజనులు. మిగిలినవారు ముస్లింలు. జాగీర్దార్ నవాబు సురాజజంగు బహదూర్‌కు చెందినభూమిలో వీరు గుడిసెలు కట్టుకొని నివసిస్తున్నారు. జాగీర్దారు ఈ భూమిని ప్రభుత్వానికి అమ్మజూపుతున్నారు. దీన్ని ఆధారముగా తీసుకుని అనేకమంది బీదవారూ, కార్మికులూ యిక్కడ గుడిసెలు కట్టుకోవటం ప్రారంభించారు. జాగీరు పురపాలకసంఘంవారికి ఫిర్యాదు చేయడంతో గుడిసెల నన్నింటినీ పీకివేశారు.

గుడిసెలసంఘం స్థానిక నాయకుడు ఈ విషయం ప్రభుత్వానికి నివేదించేసరకుపై గుడిసెలు మళ్ళీ నిర్మించుకొని అక్కడే నివసించుమని వారికి సలహా యిచ్చారు.

రయిస్‌బజారు పోలీసుస్టేషను పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటకృష్ణ శాంతిభద్రతలకు [..] రెండుకు పోలీసులను వినియోగించారు. [..] ఇంతవరకు విలాంటి సంఘటనా జరుగలేదు.

బందరు జాతీయ సేవాసంఘం

బందరు, జనవరి 14:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హరిజన నాయకుడైన శ్రీ దామోదరం సంజీవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభ్యులను అభినందిస్తూ ఆంధ్రలో సుప్రసిద్ధ నటకులైన నటశేఖర బిరుదాంకితులైన శ్రీ డి. వి. సుబ్బారావు మరణంపట్ల విచారం వెలిబుచ్చుతూ, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుతూ నిన్న సాయంత్రం ఆంధ్ర కేసరి హాలులో శ్రీ పెనమర్తి లక్ష్మీపతి శాస్త్రి అధ్యక్షత క్రింద జరిగిన జాతీయ సేవాసంఘ సభ్యుల సమావేశంలో తీర్మానాలు చేశారు.

శ్రీ సుబ్బారావు స్మారక చిహ్నానికి గాను వారి చిరకాల కోరిక అయిన ఒక నాటకశాల నిర్మాణం చేయవలసినదిగా పట్టణ ప్రముఖులకు, అభిమానులకు విజ్ఞప్తి చేస్తూ ఇంకొక తీర్మానం చేశారు.

శ్రీ కృష్ణమోహన్‌దాస్ ప్రశంస

నిడుబ్రోలు, జనవరి 13:— హరిజనుని తొలిగా ఆంధ్రప్రదేశంలో ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్నందుకు, ప్రశంసిస్తూ, ఆంధ్రప్రదేశ్ నిమ్నజాతీయ లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. కృష్ణమోహన్‌దాస్ తెలియజేస్తున్నారు.

ఆచార్య భన్సాలీ యాత్ర

విజయవాడ, జనవరి 16:— అస్పృశ్యతా నివారణ, హరిజనోద్ధరణ ప్రచార సందర్భంలో గాంధీగారి శిష్యులగు ఆచార్య భన్సాలీ 15 సాయంకాలం మధిర తాలూకా సిరిపురంనుంచి దెందుకూరు గ్రామం వచ్చారు.

శ్రీ భన్సాలీతోపాటు ఆంధ్ర ప్రదేశ్ హరిజన సేవక్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పూటుకూరి నరసింహారావు, తిరువూరుతాలూకా 'హరిజనసేవక్' సంఘ కార్యదర్శి శ్రీ మురుకుంట్ల వెంకటప్పయ్య, సర్వోదయ కార్యకర్తలు శ్రీ వేమిరెడ్డి ప్రతాపరెడ్డి, శ్రీ పాండురంగ కుక్కేటి మున్నగు వారు వున్నారు.

శ్రీ ఆచార్య భన్సాలీ వారి బృందం దెందుకూరు చేరగనే గ్రామస్థులు భజనలతోను, మేళతాళాలతోనూ ఎదురేగి సన్మానించి, పూరేగింపు జరిపారు.

ప్రతిఇంట శ్రీ భన్సాలీకి కర్పూరహారతులిచ్చారు. హరిజనులవాడలో వందలకొలది స్త్రీ పురుషులు భక్తి, వినమ్రతలతో ఆచార్యునికి స్వాగత మిచ్చారు.

రాత్రి 8 గంటలకు శ్రీ అవధానుల వీరాంజనేయ శాస్త్రి అధ్యక్షతన పెద్ద బహిరంగసభ జరిగింది.

గ్రామ పంచాయితీ బోర్డు [..] ఆచార్య భన్సాలీకి సన్మానపత్రం సమర్పించారు. సన్మాన పత్రంలో లోగడ రజాకార్ల ఆందోళనపు రోజులలో తెలంగాణాప్రజలకు శ్రీ భన్సాలీ గావించిన సేవను ప్రస్తుతించారు. హరిజనులకు ప్రభుత్వంద్వారా కాలనీ నిర్మించుటకై ప్రయత్నించాలని కోరారు.

ఆచార్య భన్సాలీ ఉపన్యసిస్తూ భారతజాతికి హిందూమతానికి, ధర్మానికి, మానవత్వానికి కళంకమైయున్న స్వతంత్ర భారతదేశానికి తలవంపులు గావున్న ఈ అస్పృశ్యతను సవర్ణులంతా నాశనం చేసి, జాతిపితయైన గాంధీజీ జీవితాశయాలను సఫలం చేయమని చేతులు జోడించి, ప్రార్థించారు.

శ్రీ భన్సాలీ ఉపన్యాసం ప్రేక్షక హృదయాలను చలింపజేసింది. గ్రామస్థులు, హరిజనులు తనపై చూపిన అవ్యాజమైన ప్రేమాభిమానాలకు ఆచార్యుడు ఆనందాశ్రువులు వదిలారు.

శ్రీయుతులు పూటుకూరి నరసింహారావు, మురుకుంట్ల వెంకటప్పయ్యలుకూడ ఉపన్యసించారు.

శ్రీ నరసింహారావు ఈ యాత్ర ఆశయాలను వివరిస్తూ ఈగ్రామంలో హరిజన కాలనీ నిర్మాణము విషయమై వికేంద్రీకరణకు ఆశయంగా నిర్మింపబడిన ఖమ్మంజిల్లా పరిషత్ ద్వారా ఈ సమస్య సత్వరం పరిష్కరింప బడగలదని పరిషత్ అధ్యక్షులగు శ్రీ జలగం వెంగళరావు ఈప్రయత్నం సఫలమగుటకు గ్రామస్థులు, హరిజనులు ప్రయత్నించుట మంచిదని చెప్పారు అంతమున శ్రీ భన్సాలీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్య ఎన్ను కోబడటంపట్ల తమ హర్షామోదాలను వ్యక్తపరచారు.

శ్రీ భన్సాలీ ఈనెల 16 వ తేదీ రాత్రికి విజయవాడ చేరగలరు.

ఆంధ్రప్రదేశ్ సాధించిన ఘనకార్యాలు

లక్కవరం, జనవరి 14— [..] తాలూకా లక్కవరం మండలి [..] సమావేశం సంఘ కార్యాలయంలో [..] మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ [..] అధ్యక్షతన జరిగింది. యువకులు ఉత్సాహవంతులు సమర్థులు అయిన శ్రీ నీలం సంజీవరెడ్డిని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా యెన్ను కున్నందుకు హర్షాన్ని తెలియ జేస్తూ తీర్మానించారు. అఖిల భారత దేశంలో యేరాష్ట్రమూ సాధించలేని ముఖ్యమంత్రి పదవికి హరిజనుడైన శ్రీ డి. సంజీవయ్యను అధిష్ఠింపచేసి మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శాన్ని నిరూపించి ఆంధ్ర అసెంబ్లీ సభ్యులను మిక్కిలి కొనియాడారు. సభలో శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ డి. సంజీవయ్య గుణగణాలను, విశిష్టతలను కొనియాడుతూ మండల కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అజెం వెంకట నరసింహారావు పుపన్యసించారు.

లంకలకోడేరుసర్వోదయనాట్యసమితి

పాలకొల్లు, జనవరి 14— లంకల కోడేరు "సర్వోదయనాట్య సమితి" సమావేశం శ్రీ డి. వి. సుబ్బారావు హఠాన్మరణానికి తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ వారి ఆత్మ శాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

కీర్తిశేషులు శ్రీ డి. వి. సుబ్బారావు నటనా విశేషాలు. పాత్రౌచిత్యాలను, హరిశ్చంద్ర, బాహుక, శ్రీకృష్ణ, పఠాన్—రుస్తుం. దుష్టబుద్ధి, విశ్వపతి—వగైరా పాత్రలు నటించినప్పుడు వారు చూపిన ప్రత్యేక పద్ధతులను, నాట్యకళకు వారి నిష్క్రమణ వల్ల కలిగిన తీరని లోటును గురించి శ్రీ ద్రోణంరాజు నరసింహారావు విపులంగా మాట్లాడారు.

కారంకివారిపాలెంలో దంపుడుబియ్యపు గృహ పారిశ్రామిక సహకార సంఘాన్ని శ్రీ నసకా కోటయ్య ప్రారంభించినప్పటి చిత్రం.

కళా సరస్వతిని విపణి వీథిలో విక్రయించనిదిట్టు

—:x:—

నటశేఖరుని గురించి శ్రీ స్థానం ప్రశంస

హైదరాబాద్, జనవరి 16:— శ్రీ డి. వి. సుబ్బారావు మరణానికి తమ సంతాపాన్ని వెల్లడిస్తూ ఈమధ్య శ్రీ స్థానం నరసింహారావు 'ఆకాశవాణి' హైదరాబాద్ కేంద్రంనుంచి ప్రసంగించారు. ఆ ప్రసంగంలో వారు యిలా అన్నారు:

"మన డి.వి.సుబ్బారావుకూడా వెళ్ళిపోయాడా! మొన్ననే గోవిందరాజుల అస్తమించాడు. మొన్ననే మాధవపెద్ది మాయమయ్యాడు. ఈనాడు యితనా? అయ్యో! ఒక్కొక్కరే నక్షత్రం లాంటి వాళ్ళు అదృశ్యం అయిపోతూవుంటే, ఎంతచీకటి అలుముకుంటూవుంది ఈ తెలుగునాటిలో! ఇక, ఈ కనుమావున కందకుండా దాటిపోయినవాడు మన అప్పుడూ, సాటివాడూకూడా అయితే, మరీ వెలితిగా వుండదూ యీ లోకం.

పాపం! బందరు ప్రత్యేకంగా మహా దెబ్బ తిన్నది ఈమధ్య.

కొందరు దేశానికంతకూ చెందినవారైనా, ఏదో ఒకవూరి పేరుతో వారిపేరు కలిసి వినపడుతూ వుంటుంది. బళ్ళారి రాఘవ, గుంటూరు హరిప్రసాదరావు, రాజమండ్రి జగ్గరాజు—అన్నట్లు ఆ స్థలానికి వాళ్ళవల్ల ప్రత్యేకత వస్తుంది. బందరుకు ప్రత్యేకత యిచ్చింది నటులలో మొదట ఈయుని లక్ష్మణస్వామి, తరువాత, డి. వి. సుబ్బారావు.

బతికున్నప్పుడు కాకపోయినా ఎప్పుడైనా గొప్పవాళ్ళందరూ ప్రజలకు ప్రియులే! అయితే, జీవించి వున్నప్పుడే నటుడు ప్రజారంజనం పొందుతాడు. ఆ రంజన ఒక జన్మాంతర సుకృతి. ఒక ప్రకృతిసాధనా ఏకమై కొందరిని వృతజీవులుగా చేస్తూవుంటుంది. అట్టివారిలో ఒకరు డి. వి. సుబ్బారావు. ప్రతినటునిలోనూ మనలోని ఒక్కొక్కభాగం మనం చూచుకొంటూ వుంటాం. మనమే, మనలోంచి ఇవతలికి వచ్చి, మన కళ్ళెదుట నిలబడ్డట్టుంటుంది—అతగాణ్ణి రంగస్థలం మీద చూచినప్పుడు—అద్దంలో కన్నా స్పష్టంగా జీవంతో. అందువల్ల, అతడస్తమించాక, మనలో కొంతభాగం మననుంచి సెలవు తీసుకొని వెళ్ళిపోయినట్లుంటుంది. అప్పుడు లోపల ఒక చిన్నఖాళీ చీకటికోణం ఏర్పడుతుంది. అది మహాదుస్సహం. డి. వి. సుబ్బారావు అస్తమయంవల్ల ఆంధ్రదేశంలోనూ, నావంటి మిత్రుల అంతరంగంలోనూ కూడా కొంత శూన్యం ఏర్పడింది.

నలుగురి అనురాగం పొందడం కష్టం. నలుగురి గౌరవం పొందడం ఇంకా కష్టమే. ఈ రెండూ పొందినవారు నూటికి కోటికీ ఒక్కరైనా దొరకడం ఎంతైనా కష్టం. సుబ్బారావు అంటేనే హుందా, గౌరవం. నటలోకానికి ఇంత మర్యాద, ఇంత పెద్దరికం తరవాత సంపాదించినవారు తక్కువ [..]. తన కళాపద్ధతిని తాను ఏ విమర్శకోసమూ వినియోగించలేదు—అతను. ఏ భూమి దారుణ్ణైనా త్రిప్పలేదు. ఎక్కడ రంగస్థలంమీద సుబ్బారావు దర్శనమిచ్చినా తన [..]లోనే. తన [..] ఎలాగ? ధనం, దర్పం ఏమీ అతణ్ణి లొంగదీయలేదు. అయినా, సుబ్బారావు అహంకారి కాడు. [..] కళాకారుడెప్పుడూ అహంకారి కాకూడదు.

వ్యక్తులు రకరకాలు. నటకుల్లోనూ అంతేగద? చూడగానే కొట్టొచ్చినట్లుండేది బళ్ళారి రాఘవమూర్తి. ఆ కళ్ళూ, ఆ ముక్కూ, ఆ విగ్రహమూ అవీ. వేయిమందిలో ఇతగాడెవరూ అని అడిగించుకొనేట్టుండేవాడు. డి. వి. సుబ్బారావు అలాకాదు. కాని, పరిచయమైనకొద్దీ ఆకర్షించి, మనస్సు హరించి, మన మనస్సులో శాశ్వతంగా ఇల్లుకట్టుకునేవాడు.

సుబ్బారావు హరిశ్చంద్ర, చిత్రనళీయం, నారాజ, వింధ్యరాణి, చంద్రగుప్త—మొదలైన నాటకాల్లో ప్రధాన భూమిక ధరించి ప్రజ్ఞ చూపేవాడని, ఆంధ్రనాటక పరిషద్వ్యక్తృత్వానికి, ఆంధ్ర[..] సంగీత నాటక [..] అంతగా ప్రత్యేకించి చెప్పవలసిన అవసరంలేదు. ఎన్నో గౌరవాలు పొందాడు డి. వి. సుబ్బారావు. వాటిని పొందదగిన అర్హత ఉంది. అయినా, ఒక్కమాట—రంగస్థలం మీద అతను చూపించే ప్రజ్ఞయొక్క ప్రత్యేకతను గురించి.

హెన్రీ ఇర్వింగ్, ఫోర్బ్సు రాబర్ట్సన్ అని ఇద్దరాంగ్ల నటు లుండేవారట. ఇర్వింగ్ ఒక్క చూపుతో, ఒక్క నడకతో రంగస్థలంమీద అడుగుపెట్టగానే ఒక అపూర్వ వాతావరణం కల్పించేవాడట.

ఫోర్బ్సు రాబర్ట్సన్ క్రమక్రమంగా ఆ వాతావరణాన్ని ఆచూణంతో సాధించేవాడట. వాళ్ళ పద్ధతులు వేరు. ఇద్దరూ గొప్పవాళ్ళే. అలాగే మన నటుల్లోనూ ఒక్క చూపు మెరుపు, ఒక నవ్వురేక, ఒక్క కనుబొమ్మ విరుపు, ఒక గవాక్షం తెరిచినట్లు, దానిలోంచి మానవ ప్రకృతులు లోతులు చూపించినట్లు, ఆవేశ నభాలతో ప్రేక్షకుల మనస్సులు గుచ్చిపట్టు కొని అంతరిక్షాని కెగిరి, కావలసిన అనుభవ సీమల్లో విసరడం మరొకపద్ధతి. డి. వి. సుబ్బారావుది ఈ రెండో ఉదాత్త పద్ధతిని ఎక్కువగా అనుసరిస్తూ వుంటుందని అంటారు కొందరు.

డి. వి. సుబ్బారావు నటుల్లో నటుడు. నట శిరోమాణిక్యం. కైలాస వాసియైన ఆ మహానటుని సన్నిధానంలో పరమ శాంతిని పొందివుంటాడు. ఆయన ఆత్మకు నటలోకం తరఫున అశ్రుతర్పణ మర్పిస్తున్నాను."

బరంపురం కళాకారుల సూచన

బరంపురం, జనవరి 14— 'ఆంధ్ర భాషాభి వర్ధనీ సమాజంలో వివిధ సాంస్కృతిక—నాటక సంస్థల ప్రతినిధులు 12న సమావేశమై యీ క్రింది తీర్మానాన్ని గావించారు:

"సుప్రసిద్ధ నటుడు డి. వి. సుబ్బారావుగారి అస్తమయం నాటక రంగానికి తీరని లోటు. హరిశ్చంద్ర నాటకం పేరు వినగానే డి. వి. సుబ్బారావుగారు గుర్తుకు రావటం సహజమైనది. ఆదర్శ నటుడు. అట్టి నటునికోల్పోవుట ఆంధ్ర నాటక రంగానికేకాక, కళాక్షేత్రానికే దెబ్బ. వారి మరణానికి గాఢ సంతాపం వెలిబుచ్చుతూ వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటిస్తున్నాము. ఆంధ్ర ప్రజలు సుబ్బారావుగారి జ్ఞాపకార్థం శాశ్వత చిహ్నాన్ని నెలకొల్ప గలరని ఆశిస్తున్నాము".

ధర్మపురి కృష్ణమూర్తి (ఆంధ్రసంస్కృతి సమితి), కొంబాడ భాస్కర బృందావనసుబుద్ధి (శాంతి అమెచ్యూర్ నాటకసంస్థ), జమ్ము లక్ష్మీపతి (ఆంధ్రభాషాభి వర్ధనీ సమాజము), డి. వి. యస్. రామారావు. (ఆంధ్ర విజ్ఞాన మిత్ర మండలి), పట్నాయం సీతారాం (ఆదర్శ నాటక మండలి), కొరిమిల్లి రాజేశ్వరరావు (ఏకాడమీ ఆఫ్ ఫైనార్ట్స్.) గారలు పాల్గొన్నారు.

నటశేఖరునికి శ్రద్ధాంజలి

బందరు, జనవరి 12:— నటశేఖరుడు తన అద్వితీయ హావభావ ప్రకటనలతో, పద్యవిభాగాలతో నాటకరంగస్థలంలో ఏ పాత్రవేస్తే ఆ పాత్రను అతిసమర్థతో పోషించి ధన్యజీవియైనవారు శ్రీ సుబ్బారావుగారిని చెప్పుకొని, మరొకర్ని చెప్పుకోతగినవ్వదు.

ఆయన స్వంతకంపెనీ స్థాపించి క్రమశిక్షణ, పట్టుదల, కృషి, నాటకరంగానికి ఒక వన్నె తెచ్చిన కంపెనీ ఒక్క ఇండియన్ డ్రమెటిక్ కంపెనీయే! శ్రీకృష్ణుడుగా, హరిశ్చంద్రుడుగా ఏ పాత్రను ధరించినా అది సజీవంగా పోషించే వ్యక్తిగా శ్రీ డి. వి. సుబ్బారావుగారిక మనకు లేరు. నాటక కంపెనీని రద్దుచేసిన పిదప శ్రీవారు ఆంధ్రప్రదేశ్ అంతా ఆ వయస్సులో రాత్రియనక, పగలనక తిరిగి నాట్యకళారాధనకు తోడ్పడుట చాలా గొప్ప విషయం.

అలాంటి కళాప్రియుడు ఇక మనకు లేడు. వీరి ఆత్మ కిదే మా హరిజనుల తరఫున శ్రద్ధాంజలి. ఇట్టి ప్రముఖ నటరాజు హఠాత్తుగా మరణించుటలో వారికుటుంబంతోపాటు ఆంధ్ర హరిజనులు కూడా వారిదుఃఖాన్ని పంచుకొని, వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని, కోరుతూ, దుఃఖసాగరంలో మునిగివున్న వారికుటుంబానికి మాసానుభూతిని అందజేస్తున్నాము. మని శ్రీ గోపాద సేరీ [..]రావు తెలియజేస్తున్నారు.

బందరు కౌన్సిల్ సంతాపం

బందరు, జనవరి 17:— శ్రీ దేవులకొండ వెంకట సుబ్బారావుగారు పరమపదించి నిన్నటికి పదిదినాలు. ఈ పదిదినాలుగా బందరునుండి, సంస్థలనుండి, వ్యక్తులనుండి పెక్కు సానుభూతి సందేశాలు వారి కుటుంబానికి అందజేయబడినవి.

బందరు మున్సిపలు కౌన్సిలు, 12 వ, చైర్మన్ శ్రీ సహిన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను సమావేశమై శ్రీ సుబ్బారావు అకాల మరణానికి సంతాపాన్ని వారి కుటుంబానికి సానుభూతిని తెల్పుతూ తీర్మానించారు. సుబ్బారావు గారు నాటక రంగంలో చేసిన సేవను ప్రశంసించారు. తీర్మానప్రతి శ్రీ సుబ్బారావు కుటుంబానికి అందజేశారు.

ఉపాధ్యాయులు సన్మానించిన శ్రీ దాసరి పరిపూర్ణయ్యానాయుడు

మంత్రులు కాళహస్తి దేవాలయ సందర్శనం

కాళహస్తి, జనవరి 12:— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్లానింగు మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మద్రాసు నుండి కారులో నూళూరుపేట మీదుగా కాళహస్తికి విచ్చేశారు. రహదారి బంగళావద్ద శ్రీయుతులు ఏ. బలరామరెడ్డి, ఆర్. నాథముని రెడ్డి, యస్. పి. చంగల్రాయ నాయుడు, కే.ఆది కేశవులు నాయుడు, విలియమ్సు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు డిప్యూటీకలెక్టరు, మేనేజరు ఘన స్వాగతమిచ్చి పూలమాలాలంకృతులను చేశారు.

శ్రీ కాళహస్తీశ్వరాలయానికి దర్శనానికి మంత్రులు వెళ్లారు. శ్రీ పి. బలరాంరెడ్డి, ధర్మకర్త, అర్చకులు, ఆలయ మర్యాదలతో స్వాగత మిచ్చారు. అర్చనలు జరిపారు. ఏ. బలరామరెడ్డి ఇచ్చిన విందారగించి, తిరుమలకు శ్రీ వేంకటేశ్వర దర్శనానికి వెళ్లారు.

దర్శి సమితి స్థాయీసంఘాలు

దర్శి, జనవరి 15:— దర్శి పంచాయితీ సమితి స్థాయీ సంఘాల ఎన్నికలు ఇటీవల అధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద అధ్యక్షతను జరిగి సవుడు యీ క్రింది సభ్యులను యేకగ్రీవంగా ఎన్నుకున్నారు: వ్యవసాయం, పశుపోషణ:— శ్రీ అచ్చనాల శేషయ్య, అయినవోలు నాగయ్య, బెల్లం పుల్లయ్య, రాయుని వెంకటసుబ్బయ్య, గొట్టిపాటిరామలింగయ్య, అయిలూరిరామిరెడ్డిగారలు. సహకారము, గృహపరిశ్రమలు:—శ్రీ దుగ్గెంపూడి దస్తగిరి, కురంగి చినవాగయ్య, గుద్దేటి పిచ్చిరెడ్డి, అబ్బు పుల్లయ్య, యం—గఫార్ బేగ్, పోతశెట్టి సర్పయ్య గారలు.

విద్య, ఆరోగ్యం:—శింగంశెట్టి చిన అంకయ్య శింగంశెట్టి సుబ్బారావు, తడికమళ్ల సుబ్బరామయ్య, గొట్టి ముక్కల లక్ష్మయ్య, యేరేసి రామయ్య, గొట్టిముక్కల లక్ష్మయ్య, యేరేసి గంగిరెడ్డి, శ్రీమతి అలహరి సుందరమ్మగారలు. రవాణాలు, నిర్మాణాలు:— శ్రీ వేమూరు సర్పయ్య మానికొండ కొండయ్య, తోట నాగయ్య పాపిశెట్టి చిన వెంకటేశ్వర్లు, అన్నయ సుబ్బారావు, సయ్యదు మోలాలి.

ఆర్థికశాఖ:— పఠాన్ మహబూబ్‌ఖాన్, కనకం వెంకయ్య, మేడవరం సుబ్రమణ్యం, నుసుం కాశిరెడ్డి, పిల్లి ఓబుల రెడ్డి, శేషభట్లరు కృష్ణమాచార్యులుగార్లు.

నర్సాపురం తపాలశాఖ నాలుగవ తరగతి సిబ్బంది సమాఖ్య

పాలకొల్లు, జనవరి 15:— అఖిలభారత తంతి తపాలశాఖ పోష్టమెన్, నాలుగవ తరగతి ఉద్యోగుల సమాఖ్య నర్సాపురంశాఖ సర్వసభ్యసమావేశం పాలకొల్లు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలులో ఆంధ్ర సర్కిల్ కార్యదర్శి శ్రీ యం. రామమూర్తి అధ్యక్షతను జరిగింది.

శ్రీ యం. మారెయ్య కార్యదర్శి నివేదిక సమర్పించారు. నూతన సంవత్సరానికి యీ క్రింది కార్య నిర్వాహక వర్గం ఎన్ను కున్నారు.

శ్రీ జాన నాగేశ్వరరావు పాలకొల్లు అధ్యక్షుడు, శ్రీ టి. యస్. ఆర్. స్వామి (నర్సాపురం) ఉపాధ్యక్షుడు, శ్రీ మహమ్మద్ బాషా మొహిద్దీను (భీమవరం) ఉపాధ్యక్షుడు, శ్రీ షేషీర్ పాషా (పాలకొల్లు) కార్యదర్శి శ్రీ యం. నారాయణరావు (భీమవరం) ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ వి. రామారావు శ్రీ వై. వెంకట్రావు— కోశాధి కార్లు మరి కొందరిని చేర్చు కొనుటకు అంగీకరించారు.

జంట నగరాల వార్తలు

ఢిల్లీలోని జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం డైరెక్టరు డాక్టర్ ఎ. పి. రే, ఇక్కడ జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమ హైదరాబాద్ శాఖ ప్రాంతీయ సమన్వయ సంఘ కార్యాలయంలో ఒక రిక్రియేషన్ క్లబ్బును ప్రారంభిస్తూ, క్లబ్బులద్వారా, బృందంగా కలిసి పని చెయ్యటం, సౌభ్రాతృత్వం పెంపొందించవలసిన అవసరాన్ని గురించి వుద్ఘాటించారు.

అధ్యక్షత వహించిన, ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్, డాక్టర్ సి. ఆర్. నాయుడు, ప్రతిక్లబ్బు సభ్యుల సౌకర్యార్థం ఒక సహకార సంఘాన్ని స్థాపించుకోవాలని సూచించారు.

రానున్న సంవత్సరానికి అధ్యక్షుడుగా డాక్టర్ ఎస్. ఎల్. ముఖర్జీ, ఉపాధ్యక్షుడుగా డాక్టర్ ఎ కె. గుహ, సాధారణ కార్యదర్శిగా శ్రీ మీర్‌మహదీ ఆలీ, ఆరుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

డాక్టర్ .డి. పరమశివం, డాక్టర్ బి. మానిక్ చందూర్, డాక్టర్ కామేశ్వరరావు, శ్రీ ఎం. ఏ. కరీమ్ ప్రభృతులు హాజరయ్యారు.

గ్రామ సహాయకశిబిరం

గ్రామసహాయకుల వ్యవసాయ విషయాల ప్రత్యేక శిక్షణ శిబిరం, మహబూబ్ నగర్‌జిల్లా ఆత్మకూరులో జనవరి 6 నుంచి 9 వరకూ మూడు రోజులపాటు జరిగింది. ప్రజలలోని అన్ని తరగతులనుంచీ మొత్తం 55 మంది సహాయకులు ఎంచబడ్డారు. వీరు ఒక వ్యవసాయదారుని శిబిరానికీ అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

కార్యక్రమంలో, జాతీయ విస్తరణశాఖాధికారి పశువ్యాధుల లక్షణాలను గురించి, చికిత్సా విధానాలను చూపారు.

పంచాయతీ అధికారి, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు ప్రజాస్వామిక కేంద్రీకరణను గురించి మాట్లాడారు. ఎస్. యి. . ముస్సగువారు ఆరోగ్యాన్ని గురించి ప్రసంగించారు.

స్థానిక భజనమండలుల సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రమదానం మున్నగునవి జరిగాయి.

శిశువుల ప్రదర్శనలో వందమంది శిశువులు పాల్గొన్నారు. 5గురికి బహుమతులు లభించాయి.

రాజమహేంద్రవరం క్రికెట్ పోటీలు

రాజమహేంద్రవరం, జనవరి 11— నేడు విశాఖపట్నం క్రికెట్ క్లబ్ జట్టుకు, (వి. సి. సి.), సికింద్రాబాదు రైల్వే రిక్రియేషన్ క్లబ్ (ఆర్. ఆర్. సి.) జట్టుకు ఆర్ట్సు కాలేజీ మైదానంలో జరిగిన ఫైనల్సు ఆటలో విశాఖపట్నం క్రికెట్ క్లబ్బు 80 పరుగుల తేడాతో రైల్వే రిక్రియేషన్ క్లబ్బు జట్టును వోడించింది. ఆటముగిసిన తరువాత శ్రీ డాక్టర్ భావరాజరామచంద్రరావుగారి అధ్యక్షతను ఆర్ట్సు కాలేజీలో ఒక సభ ఏర్పాటు జరిగింది. ఈ పోటీలలో గెలుపొందినవారికి శ్రీమతి నసీమ్ ఇమాదుద్దీన్ బహుమతులు పంచిపెట్టారు. తదుపరి అధ్యక్షుడు ఈ ఆటయందు క్రమశిక్షణ అవశ్యకతను గూర్చి అమూల్యమైన సలహానిచ్చారు. శ్రీ అగన్నన్ బృందంవారు సంగీత, నృత్యములతో సభాసదులనానందపరిచారు. శ్రీ వి. ఎల్. ఎస్. రావుగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

స్కోరు వివరాలు, ఫలితాలు:

విశాఖపట్నం క్రికెట్ క్లబ్బు జట్టు 133 పరుగులకు అంతా ఔటయ్యారు. శ్రీ ఎం. ఎస్. మణి 27 పరుగులు, లక్ష్మన్ 27 పరుగులు చేశారు. శ్రీ కె. రామకృష్ణారావు 45 పరుగులకు 7 వికెట్లు, శ్రీ కోటేశ్వరరావు 54 పరుగులకు 3 వికెట్లు తీసికొన్నారు.

రైల్వే రిక్రియేషన్ క్లబ్బు జట్టు 53 పరుగులకు అంతా ఔటయ్యారు. ప్రతాప్ 24పరుగులకు 4 వికెట్లు, నజీరుద్దీన్ 27 పరుగులకు 4 వికెట్లు తీసికొన్నారు.

బౌలింగు అత్యుత్తమంగావున్నందుకు బహుమతి శ్రీ కె. రామకృష్ణారావు (ఆర్. ఆర్. సి.) గారికి, బ్యాటింగు బహుమతి శ్రీ శ్రీనివాసరావు (ఆర్. ఆర్. సి.) గారికి వికెట్ కీపింగు బహుమతి శ్రీ పాండురంగం (ఆర్. ఆర్. సి.) గారికి, ఫీల్డింగు బహుమతి శ్రీ ఎల్. హెచ్. రాజు (వి. సి. సి.) గారికి ఆల్‌రవుండర్ బహుమతి శ్రీ ప్రతాప్ (వి. సి. సి.) గారికి ఇచ్చారు.

అన్నివిధాల అర్హుడు

గుంటూరు, జనవరి 15:— శ్రీ దామోదరం సంజీవయ్య గారిని కాంగ్రెస్ లెజిస్లేచరుపార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు హర్షం వెలిబుచ్చుతూ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. రాజగోపాలాచారి (బాబు) ఒక పత్రికా ప్రకటన చేశారు.

శ్రీ దామోదరం సంజీవయ్య కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ నాయకునిగా ఎన్నుకొన్నందుకు కాంగ్రెసు శాసన సభ్యులందరిని అభినందించవలసి వుంటుంది. వీరి ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుటకు కారణ భూతులైన శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజుగార్లు ప్రత్యేకంగా అభినందనీయులు. శ్రీ సంజీవయ్య ఈస్థానానికి అన్నివిధాల అర్హులు. విద్యావంతుడు, అనుభవజ్ఞుడు, యువకుడు, నిగర్వి అయిన శ్రీ సంజీవయ్య ఎన్నిక యువకులకు మరీ సంతోషదాయకం. శ్రీ నీలం సంజీవరెడ్డి నెలకొల్పిన సత్సంప్రదాయాలు, ఐక్యతలను నిలబెడుతూ ఆంధ్రప్రదేశ్‌కు భారతదేశములో సముచిత స్థానాన్ని శ్రీ కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

మంచిబే[..]
రు. 28[..]
వెర్విన్ రేడియో కంట్రోలుతో 6 వాల్వు[..]
ఎన్. జే. [..]
136, మసీద్
బొంబాయి—

తెలుగునాడు

తాడిపత్రి

ఈనెల 9 10 తేదీలు గుత్తి వాస్తవ్యులగు శ్రీ డి. శ్రీరాములు గారి అరవింద కేంద్రం వద్దను, శ్రీ భావనాఋషీశ్వర ఆలయంలో భజనకీర్తనలు నవీన పద్ధతిలో ప్రజలను ఆకర్షింపజేయుపద్ధతిలో శ్రావ్యంగా ప్రజలను ఆనందింప చేశారు. ఈకార్యక్రమమునకు గ్రామ పురప్రముఖులు చాలామంది విచ్చేశారు. ఈసందర్భమున పలువురు మిత్రులు శ్రీ డి. శ్రీరాములుని అభినందిస్తూ మాట్లాడారు.

విజయవాడ

శ్రీ నటరాజ నాట్యమండలి సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు శ్రీ గడె మల్లికార్జునరావు గారి అధ్యక్షతన జరిగింది. అందు జాతీయ నాయకులు, శ్రీ పట్టాభి, నటశేఖరులు శ్రీ డి. వి. సుబ్బారావు స్థానిక యువజన కాంగ్రెసు నాయకులు శ్రీ బుద్ధా రాములుగార్ల అకాలమరణములకు తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ వారి ఆత్మలకు శాంతి చేకూర్చవలసినదిగా శ్రీ నటరాజస్వామిని ప్రార్థిస్తూ తీర్మానించారు.

• • •

విజయవాడ బ్రాస్, అల్యూమినియం మర్చెంట్సు యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ తల్లం సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ బుద్ధా రాములు గారి కృషిని ప్రశంసిస్తూ, వారి అకాలమరణమునకు సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు. 12 ఏండ్ల నుండి అధ్యక్షులుగా ఉండి సంఘాన్ని అభివృద్ధి పరచిన శ్రీ తల్లం సత్యనారాయణ గారినే తిరిగి సంఘ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. శ్రీ గెద్దా మల్లికార్జునరావు ఉపాధ్యక్షులుగా శ్రీ గుండు వెంకటేశ్వరరావు కార్యదర్శిగా శ్రీ రంగా పాలనయ్యగారు సహాయ కార్యదర్శిగా శ్రీ చలవాది రామకృష్ణయ్యగార్ని కోశాధికారిగా మరి నలుగురు కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. చేంబర్ ఆఫ్ కామర్స్ లో యీ సంఘం సభ్యత్వం పొందుటకు తీర్మానించారు.

గుడివాడ

శ్రీ ప్రభాకర నాట్యమండలి కార్యవర్గ శ్రీ పామర్తి సుబ్బారావు అధ్యక్షతన సమావేశమై నటరాజశేఖర డి. వి. సుబ్బారావుగారి ఆకస్మికమరణానికి తమసంతాపం వెలిబుచ్చారు. శ్రీ చల్లపల్లి కామశాస్త్రి, శ్రీ సి.ఆర్. దాసు, శ్రీ మతితులసిగారలు మాట్లాడుతూ కీర్తిశేషునిసామర్థ్యాలను, నాటకకళామతల్లికి ఆయన చేసినా ఉగ్గడించారు. అఖిలభారత నాటక కళాలోకానికి ఆయన మృతి తీరనిలోటని చెప్పారు. నటరాజశేఖరుని ఆత్మకు శాంతిని కోరుతూ, ఆయన కుటుంబానికి తమ గాఢసంతాపాన్ని తెలియజేశారు.

కాళహస్తి

కాళహస్తి మునిసిపల్ ఆఫీసులో పనిచేస్తున్న హెల్తు అసిస్టెంటు శ్రీ షురుక్‌నిజాన్ శానిటరీ ఇనస్పెక్టరుగా ప్రమోషన్ అయిన సందర్భములో స్థానిక ముస్లింసంఘం వారి గౌరవార్థం తేనీటివిందు చేశారు. శ్రీ వి. రాములు కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు అధ్యక్షత వహించారు.

శ్రీ రాములు గారు శ్రీ పి. గోపాలయ్య గారు మాట్లాడారు. శ్రీ షేక్ మిర్జాన్ సాహెబ్ వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల విద్యాగోష్ఠి

జగిత్యాల, జనవరి 15:— ఆంధ్రప్రదేశ్ విద్యార్థి అసోసియేషన్ విద్యా గోష్ఠి 24న జగిత్యాల (కరీంనగర్‌జిల్లా) లో జరుగుతుంది. ఈ గోష్ఠిని డా: యస్.రాక్‌లాల్, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు, ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు.

విద్యార్థి ప్రతినిధుల ఉపసంఘాలు విద్యావిషయకమైన సమస్యలను చర్చించి తగు సూచనలు చేస్తారు. కవి సమ్మేళనాలు, నాటకాలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి, ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాల అసోసియేషన్ సభ్యులు పాఠశాల సిద్ధకరణ చెప్పిన ఇందులో పాల్గొంటారు. ప్రతినిధులందరికి ఉచిత భోజన, వసతులు ఏర్పరచారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని మొత్తం బాల బాలికల పాఠశాలలకు ఆహ్వాన పత్రికలు పంపారు. ఆహ్వానపత్రికలు చేరనియెడల ఆపాఠశాల విద్యార్థి ప్రతినిధులు ఈ పత్రికా ప్రకటననే ఆహ్వానంగా భావించి విచ్చేసి ఈ గోష్ఠిని జయప్రదంగా చేయాలని కార్యదర్శి శ్రీ కె. సుధాకర్ వ్రాస్తున్నారు.

శ్రీ తూనుగుంట్ల వెంకటకృష్ణయ్య మృతి

గుంటూరు, జనవరి 16:— ప్రముఖ పొగాకు వర్తకుడు శ్రీ తూనుగుంట్ల వెంకటకృష్ణయ్య తమ 64 వ ఏట మరణించారని తెలియజేయుటకు విచారిస్తున్నాము.

ఆయన ఇదివరకే యున్నార్లు అనేక

స్వతంత్రపార్టీ సూత్రాలు స్పష్టమే

కాంగ్రెసు నాయకుల విమర్శలకు రాజాజీ జవాబు

మేలూరు,(మధురజిల్లా,) జనవరి 17:— బెంగుళూరు కాంగ్రెసు సమావేశంలో స్వతంత్రపార్టీపై శ్రీ సంజీవరెడ్డి చేసిన విమర్శలను సమాధానంగా శ్రీ సి. రాజగోపాలాచారి స్వతంత్ర పార్టీ సూత్రాలూ, విధానాలూ యీ నాయకులు చెపుతున్నట్లు అస్పష్టంగాలేవనీ, అర్థంచేసుకోవాలనే యిచ్ఛవున్నవారికి చాలా స్పష్టంగానేవుంటాయనీ ఒక ప్రకటనలో తెలియచేశారు. మేము కాంగ్రెసుపార్టీని పూరికే విమర్శించడం లేదు. పదవీఅధికారాన్ని దుర్వినియోగం చేస్తూండటం వల్లనూ, కాంగ్రెస్‌పార్టీ విధానాలలో తప్పులుంటంవల్లనూ, విమర్శించవలసి వస్తూంది. కాంగ్రెస్‌పార్టీలోపాలు త్వరలోనే బయటు పడతాయి. నిజానికి ఆ లోపాలన్నీ యిదివరకే బయటపడినాయి. వాటిని చాలావరకు ఉపసంహరించుకోవటం కూడా జరిగింది." అన్నారు శ్రీ రాజగోపాలాచారి.

మధురజిల్లా స్వతంత్రపార్టీ సమావేశం సందర్భంగా ఆయన యిక్కడ వున్నారు. కాంగ్రెస్ సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, చీకటి దరిత్రనుంచి దక్షిణాదిన పుట్టుకొచ్చిన పార్టీగా స్వతంత్రపార్టీని వర్ణించారు. 70 సంవత్సరాల క్రితం మద్రాసు లోనే మహాజనసభలో కాంగ్రెస్ పుట్టినట్లు బహుశా శ్రీ నెహ్రూ మరచిపోయి వుంటారు. అనేకమంది ప్రఖ్యాత తత్వవేత్తలు జన్మించిన దక్షిణభారతాన్ని యీ విధంగా వర్ణించటంలో అర్థంలేదు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు, పడమరకు పయనిస్తాడు. అలాగే స్వతంత్రపార్టీ దక్షిణాదిన పుట్టినా, ఉత్తరాదిన వ్యాపించగలదు. దక్షిణభారతంలో ఎవరో కొంద ఉత్తరాదివారిపట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టినంత మాత్రాన స్వతంత్రపార్టీయే దక్షిణాది ఉద్యమంగా శ్రీ నెహ్రూ భావించటం దురదృష్టం.

కాంగ్రెసును నిందించడం తప్ప స్వతంత్ర పార్టీకి వేరే ప్రణాళికాయుతపథకం యేమీ లేదని శ్రీ నెహ్రూ అన్నారు. మా విమర్శలు వారికి నిందలుగా కనుపించటానికి వారి అక్కసు మాత్రమే కారణం. మా పార్టీనిగురించి శ్రీ నెహ్రూ అస్పష్టం,కటువుఅయినభాషను ప్రయోగించలేదంటే నేను నమ్మను. అయినా మేము దీన్ని గురించి ఏమీపట్టించుకోము. తమ అధినాయకుని మాటలనే ప్రతిధ్వనించే శ్రీ సంజీవరెడ్డి తమకు మా పార్టీ సూత్రాలూ, విధానాలూ, విమర్శలూఅర్థంకావడంలేదన్నారు. ప్రధానమంత్రికి రాష్ట్రాలలోమంత్రిపదవులు అలంకరించినవారికీ స్పష్టమూ,నిర్దిష్టమూ అయినభాషలలో మేము ప్రకటించిన సూత్రాలను చదువుకునే తీరికకూడ లభించలేదనుకుంటాను. వ్యక్తి స్వాతంత్ర్యం విషయంలోనూ, ప్రభుత్వ యాజమాన్యం పరిమితంగా వుండాలనే విషయంలోనూ, కాంగ్రెసుకు స్వతంత్రపార్టీకీ ఎట్టిభేదమూ లేదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. కాంగ్రెస్‌లో యిటువంటి దృక్పథాన్ని తీసుకువచ్చినందుకు దేశమంతా స్వతంత్ర పార్టీని ప్రశంసిస్తూంది. రెండు పార్టీలు లేకుండ ఏ దేశంలోనూ ప్రజాస్వామ్యం పనిచేయలేదు. ప్రజావ్యవహారాల విషయంలో తమ దృక్పథాలలో స్పష్టత, ధ్రువీకరణలేకుండా ప్రజాస్వామ్యం పనిచేయలేదు. ప్రభుత్వపక్షం, ప్రతిపక్ష విమర్శలను కలిపేసుకుంటుంది. యీ దృష్టితోచూస్తే, ఇంగ్లాండులోనికన్సర్వేటివ్‌పార్టీకీ లిబరల్‌పార్టీకీ అలాగే అమెరికా డెమోక్రాట్కూ, రిపబ్లికనులకూ భేదమేమీ లేదు. పరస్పరం పూర్తిగా విభిన్నంగా, దృఢంగావున్న రెండు పార్టీలున్న పుడే సమగ్రమైన సమన్వయరూపం ఏర్పడుతూంది. ఆ కీర్తికోసం యిరుపక్షాలు వాదించవచ్చును. స్వతంత్రపార్టీ చీకటిలోనుండి పుట్టిందని శ్రీ నెహ్రూ ఆధునికపద్ధతిలోఅన్నా, ఆయన్ని వ్యతిరేకించడానికి మాకు స్వేచ్ఛవుంది. వెలుగును చూసి చీకటిగా పొరపడుతున్నారు వారు. అధునికతపై పదేపదే తాను చెప్పటం నవ్వులపాలు అవుతున్నదనేసంగతి శ్రీ నెహ్రూకు తెలియటం లేదు ఆధునికత పేరిట అణ్వాస్త్రాలనుకూడా ఆయన బలపరచకపోవడం సంతోషించతగ్గదే. కాలగర్భంలోకలిసిపోయిన ఆధునిక విషయాలు అనేకం వున్నాయి. మానవజాతికి శ్రేయోదాయకమైన అనేక ప్రాచీనవిషయాలు యిప్పటికీ నిలచివున్నాయి. ఒకరినిచూసి మరొకరు పూరికే పైవారు మాట్లాడితే, క్రిందివారు మాట్లాడక మాపార్టీ తరపున ప్రకటించిన సూత్రాలనూ, ప్రకటనలను కాంగ్రెసు నాయకులు చదవటం మంచిది. కాంగ్రెస్ పాతచరిత్రనంతా చెప్పుకోవడం మానెయ్యాలి. ప్రస్తుతం వీరికి పేరు అనుచరులపైవుండే స్నేహంకంటే, కాంగ్రెసులో మాతో పనిచేసిన మా అనుచరులపై మాకు తక్కువస్నేహం లేదు. ప్రేమ, స్నేహం వుంటే వుండవచ్చునుగానీ ప్రభుత్వ విధానాలలో ఈ ప్రేమను దూరంగా వుంచాలి.

ఏది ఏమయినా నాతో జైలులో కలిసివున్న నాటినుంచీ ప్రజాసేవలో తన అభివృద్ధి గమనిస్తున్నందుకు కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు తమ ప్రేమనూ, గౌరవాన్నీ వెలిబుచ్చటం నాకు చాలా ఆనందంగావుంది'' అన్నారు శ్రీ సి. రాజగోపాలాచారి.

పోక అభివృద్ధి సంఘం నిర్ణయాలు

కోయంబత్తూరు, జనవరి 16:— పోకతోటల అభివృద్ధి కేంద్ర సంఘంనిన్న యిక్కడ సమావేశమై, దేశంలో పోకతోటలు ...షలలో అభివృద్ధి అనికి ...నిక్షనాంకు పవన ...ర్పాటు ...వారు

నూలు ధరలు విపరీతంగా పెరుగుదల

సత్వర ప్రభుత్వ చర్యలకై అభ్యర్థన

హైదరాబాద్, జనవరి 16:— గత ఆరు మాసాలనుంచీ నూలుధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్వరచర్య తీసుకోనిచో నేతవారు ఈ వృత్తిని విడిచిపెట్టి మరొక వృత్తిని చూచుకోవలసి వస్తుందనీ, ఇప్పటికే కొంతమంది ఇతరవృత్తులలో ప్రవేశించటానికి పట్టణాలకు వెడుతున్నారనీ హైదరాబాద్ ప్రాంతీయ చేనేత కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది.

హైదరాబాద్ కేంద్ర చేనేత సహకారసంఘ కార్యాలయములో శ్రీ పి. శంకరయ్య అధ్యక్షతన హైదరాబాద్ ప్రాంతీయ చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము ఇటీవల జరిగి యీ దిగువ తీర్మానాన్ని అంగీకరించారు:

''గడచిన ఆరుమాసములలో, గత సంవత్సరం ఇదే కాలమున చేనేత వస్త్ర వినిమయం చాలవరకు తగ్గిపోవుటవల్ల, చేనేత పరిశ్రమ కఠిన పరిస్థితిని ఎదుర్కొంటూ వచ్చింది. ఇదీగాక భారతప్రభుత్వ ప్రత్తి, నూలు విదేశ ఎగుమతి విధానమువలన, దేశీయ ప్రత్తి ఉత్పత్తి తగ్గిపోయిన ఫలితంగా పెరుగుతూవచ్చిన నూలుధరలు గత నవంబరు, డిసెంబరు మాసములలో విపరీతముగా పెరిగిపోయాయి. గత ఆరుమాసముల (కిందటి కంటే వివిధ రకముల నెంబర్ల) నూలు ధరలు 20 శాతంనుండి 50 శాతం వరకు అధికమైనవి. ఇదే అదనుగా భావించి పెద్ద పెద్ద నూలు వ్యాపారస్థులు నూలు గట్టాలను బ్యాంకుల తోడ్పాటుతో నిల్వచేస్తూ ధరలు ఇంకా పెరుగుటకు కారణభూతు లగుచున్నారు. ఈ కారణంగా చేనేత వస్త్రములు గిట్టుబాటుగా తయారు చేయుజాలక నేతవారు కఠిన నిరుద్యోగమునకు గురియై వేరు వృత్తులలో ప్రవేశించటానికి పట్టణాలకు దారి పట్టుచున్నారు. మాస్టరు వీవర్లు కాని, చేనేతవారి సహకారసంఘములుగాని నష్టానికి వెరచి పారిశ్రామికులకు వృత్తి కల్పించటానికి వెనకాడుతున్నారు. ఈ పరిస్థితులలో భారత, స్టేట్ ప్రభుత్వాలు చేనేత పారిశ్రామికులను యీ ఘోర విపత్తునుండి రక్షించనిచో చేనేత పరిశ్రమకే తీరని హాని కలుగగలదు.

నూలు ధరలను చేనేతపారిశ్రామికులకు అందుబాటులో ఉండునట్లు కేంద్ర ప్రభుత్వం సత్వరం యీ దిగువ చర్యలను తీసుకోవాలనీ, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వంగూడా తగువిధంగా తోడ్పడాలనీ కోరుచున్నాము.

ప్రత్తినూలును విదేశాలకు ఎగుమతి కాకుండా వెంటనే ఆపివేయాలి. పెద్ద పెద్ద వ్యాపారస్థులు నూలు నిల్వచేయకుండా కట్టుదిట్టము చేయుటయేగాక షెడ్యూల్డ్ బ్యాంకులు నూలుపై (కీలోన్) ఇవ్వకుండా రిజర్వుబ్యాంకుఆఫ్ ఇండియా ద్వారా వాటిని నిర్బంధించాలి. చేనేత పారిశ్రామికులకు గిట్టుబాటుగు విధముగా నూలు ధరలు తగ్గువరకు ప్రస్తుత రిబేటు రేటును రెండు రెట్లు (హోల్‌సేల్‌పై 6 నయాపైసలు మరియు రిబేటుపై 12 నయాపైసలు) చేసి రాష్ట్ర ప్రభుత్వమువారు స్వంతముగా నైనా లేక కేంద్రమునుండి యైనా భరించాలి.

గుంటూరు పట్టణ స్వతంత్ర పార్టీ

గుంటూరు, జనవరి 16:— ఆంధ్రరాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ తెళ్ల కృష్ణమ్మ పట్టణ స్వతంత్ర పార్టీ ప్రారంభోత్సవంచేస్తూ, దేశ స్వాతంత్ర్యాన్ని, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని కాపాడుటకు కాంగ్రెసులో 40 సంవత్సరాలకుపైగా పనిచేసిన శ్రీ రాజగోపాలాచారి స్వతంత్రపార్టీని స్థాపించారని, అందువల్ల అందరూ ఈ నూతన పార్టీలోచేరి సురాజ్య స్థాపనకు దీక్షవహించాలని కోరారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లాస్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి మాట్లాడుతూ కాంగ్రెస్ కమ్యూనిస్టుల కంటె వామపక్ష మార్గాన పోతున్నదని చెప్పారు. కాంగ్రెసు వ్యవహారాలను తీవ్రంగా విమర్శిస్తూ, ఈనాటి పరిస్థితులు తమ స్వతంత్రపార్టీకి వచ్చే ఎన్నికలలో విజయానికి తోడ్పడగలవనే భావిస్తున్నానన్నారు.

శ్రీకృష్ణమ్మగారు మాట్లాడుతూ కాంగ్రెస్ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 12 సంవత్సరాల పరిపాలనలో ప్రజల నిత్యావసరాలయిన తిండి, గుడ్డ, నివాస స్థలం కల్పించలేక పోయినదని, ఈ విధమైన దేశాభివృద్ధిలో ప్రజలకు ఇండ్లు కల్పించడానికి కనీసం 600 సంవత్సరాలయినా పడుతుందని; ఇది చాల శోచనీయమైన విషయమని అన్నారు. కాంగ్రెసువారు ఎన్నికలయిన తరువాత ప్రజల సౌకర్యముకొరకు కృషిచేయుటలేదని, వారి పదవులను నిలువుకొనుటకు విరామంలేకుండా పనిచేస్తున్నారని ఆరోపించారు.

ఇటీవల స్వతంత్రపార్టీ, కమ్యూనిస్టు పార్టీలవారు కలిసి జిల్లా పరిషత్ ఎన్నికలలో పనిచేసినప్పుడు వచ్చిన విమర్శలకు సమాధానమిస్తూ, కాంగ్రెసువారు కేరళలో రేపు జరుగబోయే ఎన్నికలలో విజయానికై మతప్రచారానికి చెందిన ముస్లింలీగ్‌పార్టీతో పెట్టుకొన్న పొత్తుకంటే ఏమీ పెద్దదికాదని శ్రీ కృష్ణమ్మ అన్నారు. అధికారంలోవున్న, చెడుదారిని పోతున్న కాంగ్రెసును అణచడంకోసం కమ్యూనిస్టుల సహాయం కోరినామని, అంతకంటే వేరే ఉద్దేశం ఏమీలేదని, కాంగ్రెసు, కమ్యూనిస్టులిద్దరు తమకు విరోధులేనని అన్నారు. ఎప్పటికైనా కాంగ్రెసు, కమ్యూనిస్టులు కలవవచ్చునేమోగాని స్వతంత్రపార్టీ కమ్యూనిస్టులతో కలవదని, అందుకు వారి సిద్ధాంతాలే వేరని అన్నారు.

స్వతంత్రపార్టీ రాష్ట్రమహాసభ ఏప్రిల్ నెలలో జరుగుతుందని, అప్పుడు రాజాజీకి పర్సు బహూకరించాలని తలపెట్టామని, అందుకు ప్రజలు సహకారం చేయాలని కోరారు.

ప్రముఖ న్యాయవాది శ్రీ దేశరాజు హనుమంతరావు మాట్లాడుతూ, తాను ఇంతవరకు ఎప్పుడూ ఏ పార్టీలో చేరలేదని, ఇదే ప్రథమమని, కాంగ్రెసులో త్యాగంచేసినవారికి ఈ రోజుల్లో స్థానంలేకుండా పోయిందని, అవకాశవాదులు చొరబడి పదవుల నలంకరించారని, అది చాల శోచనీయమయిన విషయమనిఅన్నారు. ఏ దేశంలోనైనా పటిష్టమైన వ్యతిరేకపక్షం ప్రభుత్వానికి లేనియెడల అక్కడ ప్రజాస్వామ్య ప్రభుత్వం వర్ధిల్లదన్నారు. స్వతంత్రపార్టీ స్వార్థరహితమైన సేవచేసి, ప్రజలలో నమ్మకం కుదిర్చినప్పుడు, వచ్చే ఎన్నికలలో ప్రజలే సరియైన వారికి ఓటువేసి అధికారంలోకి పంపుతారన్నారు. ఎన్నికలలోపల ఈ పార్టీ శాసన సభ్యులు ప్రజల కష్టసుఖాలను, అవసరాలను తెలిసికొని, వాటిని తీర్చుటకు ప్రయత్నం చేసినపుడు ప్రజలలో విశ్వాసం కలుగుతుందన్నారు.

శ్రీ చెరుకువాడ నరసింహం మాట్లాడుతూ స్వతంత్రపార్టీవారు ఐకమత్యంతో పనిచెయాలని, కాంగ్రెసు వారివలె తలాఒకదారిన పోరాదని చెప్పారు. స్వార్థపరత్వం లేకుండా అన్నిరంగాలలో శ్రద్ధవహించి పనిచేసి, ఆ విషయాలు తెలిసికోవాలన్నారు. ప్రస్తుత విద్యావిధానం దేశానికి పనికివచ్చేటట్లు లేదని, ఏదో ఒక పరీక్షప్యాసయి అన్ని ఉద్యోగాలకు దరఖాస్తులు పంపుతున్నారని, అట్లాప్రతిదానికీ తరిఫీదు పొందినవారు చేరిన దేశాభివృద్ధి గల్గుతుందని, తదనుగుణంగా విశ్వవిద్యాలయాలు వారి విద్యాపద్ధతులను మార్చాలని కోరారు.

శ్రీ పోలిశెట్టి ఆదినారాయణగుప్త, శ్రీ పింజమూరి పార్థసారథి మాట్లాడారు. పట్టణంలో వివిధరంగాలకు చెందిన ప్రముఖులతో ఒక అడ్‌హాక్‌కమిటీని నియమించారు.

శ్రీ పోలిశెట్టి ఆదినారాయణగుప్త అధ్యక్షుడు, శ్రీ వడాల కోటయ్యనాయుడు ఉపా..., శ్రీ పింజమూరి పార్థసారథి, యు. కార్యదర్శులు, శ్రీ పోలూరి వెంక...శాధికారి, శ్రీయుతులు దేశరాజు... కలవగుంట నరసింగరావు, ...ష్ణయ్య, వి. శ్రీరాములు, ...వ సు, కె. కాశ్యపరావు, ...వారు.

...ఘాందిని కో—అప్షు చే... ...పన్నారు.

...గ్రి పయనం

...యు, జనవరి 18:— ...హ్రూ ఇవ్వాళ ఉదయం ప్రత్యేక విమానంలో ఇక్కడ ...కొచ్చిన్ వెళ్లారు.



రాజమండ్రి మహిళా విశ్రామ క్రీడాభవన నిర్మాణసహాయార్థం జరిగిన భరతనాట్యప్రదర్శనాలలో మన్ననలను పొందిన పురపాలకసంఘ స్పెషల్‌గ్రేడ్ కమీషనర్ కుమార్తె కుమారి కె. దేవకి చౌదరి.

చెంగన్నూరువద్ద విద్యార్థి శవం

హత్య అని అనుమానం

ఎర్నాకులం, జనవరి 17 :— చెంగన్నూరు పోలీసు స్టేషన్‌ప్రాంతంలో అల్లెప్పీకి షుమారు ఏబదిమైళ్ల దూరంలో వున్న పండనాన్‌లో ఒక విద్యార్థి శవం కనిపించింది. ఈ శవం అతని ఇంటికి సమీపంలోనే ప్రేలాడుతుండగా, దానిని నిన్నఉదయం కనుగొన్నారు.

అల్లెప్పీ పోలీసులు దర్యాప్తుతుకులోబడి హత్యగా అనుమానింప బడుతున్నట్లుగా ఈ కేసును నమోదు చేసుకున్నారు.

శవపరీక్ష వలన, ఆ శవంపైనగాని, లోపలగాని ఎలాంటి గాయాలు లేవని ధృవపడిందని అల్లెప్పీజిల్లా పోలీసు సూపరింటెండెంటు తెలియజేశారు.

గత సాయంత్రం ఈ విద్యార్థి శవాన్ని చెంగన్నూరు పురవీధులగుండా ఊరేగింపుతో తీసుకొని వెళ్లారు.

నిడదవోలు-భద్రాచలం రైలు మార్గం అన్నివిధాలా అవసరం

ప్రజా శ్రేయస్సుదృష్ట్యా సమైక్యంగా కృషి చేయాలని నిడదవోలు సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నిడదవోలు, జనవరి 17:— ప్రాంతీయ అభిమానాలను విడిచిపెట్టి, కేవలం ప్రజానీక శ్రేయస్సును, వర్తక, వాణిజ్య సదుపాయాలను, దాదాపు 1920 నుండి జరుగుతున్నకృషిని దృష్టిలో నిడుకొనినట్లయితే, అన్ని విధాలా నిడదవోలునుండిమాత్రమే భద్రాచలంరోడ్డుకు రైలుమార్గం నిర్మాణం ఉపయోగకరమనీ, అందువల్ల మూడవ ప్రణాళికను రూపొందిస్తున్న ఈ సమయంలో అందుకే అందరూ సమైక్యంగా కృషి చేయాలని నిడదవోలు—భద్రాచలం రోడ్డు రైలుమార్గ నిర్మాణ సలహా సంఘం విజ్ఞాపన చేసింది.

మొన్న సాయంకాలం నిడదవోలు — భద్రాచలం రోడ్డు రైలుమార్గ నిర్మాణ సలహా సంఘం శ్రీ గ్రంధి సూర్యరాజుగారి అధ్యక్షతను సమావేశమై ఈ దిగువ తీర్మానాలను చేసింది.

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి మరణానికి సానుభూతి తెలియజేశారు. ప్రదేశ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా హరిజన యువకులైన శ్రీ డి. సంజీవయ్యని ఎన్నుకొని తమ విజ్ఞతను ప్రకటించినందుకు ఆంధ్ర శాసన సభ్యులను అభినందిస్తూ శ్రీ సంజీవయ్యగారికి తమ శుభాకాంక్షలను అందజేస్తున్నారు.

నిడదవోలు — భద్రాచలం రోడ్డు రైలుమార్గ నిర్మాణాన్ని గురించి ఇంతవరకు జరిగిన కృషిని గురించి కన్వీనరు శ్రీ గోపరాజు వెంకటానందం సభికులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్లానింగుకమీషను ఈ రైలుమార్గ నిర్మాణం విషయంలో ఇచ్చిన జవాబులను పరిశీలించి సభవారు తమ సంతృప్తిని వెల్లడించారు. ఈ సందర్భంలో తాడేపల్లిగూడెం రైల్వే ప్రయాణికుల సంఘం వారికి కేంద్ర ప్రభుత్వం ''తాడేపల్లిగూడెం — కొత్తగూడెం'' రైలుమార్గ నిర్మాణాన్ని గురించి వ్రాసిన సమాధానాన్నికూడా పరిశీలించారు. మొత్తంమీద క్రొత్త రైలు మార్గ నిర్మాణాలవిషయం గుర్తించామనీ, ఇతర రైలుమార్గ నిర్మాణాలతోపాటు ఈ విషయంకూడా మూడవ ప్రణాళికలో చర్చించబడువని కేంద్ర ప్రభుత్వం స్థూలంగా వ్రాసిన సమాధానాలేనని కూడా ఈ సభ గ్రహించి కేంద్ర ప్రభుత్వానికి, ప్రజలకు ఈ సంఘం ఒక విజ్ఞాపన చేసింది.

శ్రీ కొంపెల్ల కామేశ్వరరావు, శ్రీ తల్లాప్రగడ లక్ష్మీనారాయణగార్లు కూడా చర్చలలో పాల్గొన్నారు.

అభినవ జయదేవ వర్ధంతి

పొన్నూరు, జనవరి 12:— ''శ్రీ పిచ్చయ్య శాస్త్రులవారు జగమెరిగిన కవిశేఖరులు. నిరంతరం వారు సాహితీ సేవలోనే తమ యావజ్జీవితం గడిపారు. శ్రీశాస్త్రిగారి మూర్తి పలుకు నాస్తికులను సైతం ఆస్తికుల్నిగా చేసేది. సరస్వతీదేవి స్తనయుగళామృతాన్ని గ్రోలిన సంగీతసాహిత్య సార్వభౌములు శ్రీ చల్లా పిచ్చయ్య శాస్త్రిగారు. వారి సంగీతాభినివేశనకు శ్రీ వారణాసి (పొన్నూరు) రామసుబ్బయ్య గారి జీవితచరిత్ర రచనే నిదర్శనం. శతాధికగ్రంథకర్తలైన మహామహులు శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, శ్రీ హరి నాగభూషణం; శ్రీ పోరుపల్లి రామకృష్ణయ్య పంతులు మొదలగు సాహిత్య సంగీత చక్రవర్తుల ప్రశంసలనంది ఇటీవలనే అత్యధిక వైభవంగా అఖిలాంధ్ర సంగీతసాహిత్య వేత్తల సమక్షమున కవి సార్వభౌములు శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రుల వారి అధ్యక్షతను షష్టి పూర్త్యుత్సవము జరుపుకొని ఇంతలోనే కీర్తిశేషులైన శ్రీ పిచ్చయ్యశాస్త్రి వారిని గూర్చి ఎంతని చెప్పగలం? కీర్తిశేషులకు మరణం పరమపవిత్రమైన ముక్కోటి ఏకాదశినాడు సంప్రాప్తమైన దంటే శ్రీ శాస్త్రులవారు పూర్వజన్మమున ఏ ఋషిసత్తములో అయివుండి ఏ శాపవశమునో లేక మన జాతి అదృష్టవశమునో మనలో పుట్టి పెరిగి, వారి సాహచర్యభాగ్యం మనకు కల్పించారు. మానవుల మంచి మరణకాలం నిరూపిస్తుం దని పెద్దల నానుడి. దానికి చక్కని తార్కాణం శ్రీ పిచ్చయ్య శాస్త్రులవారి ఆదర్శజీవిత మరణమే. శ్రీ శాస్త్రులవారి నివాసస్థలమైన పొన్నూరునందే గాక శ్రీ త్యాగరాజు, దీక్షితదాసు, కాళిదాసు మున్నగు మహానుభావుల జయంతులవలెనే అభినవజయదేవులు శ్రీ పిచ్చయ్య శాస్త్రుల వారి వర్ధంతి ఉత్సవాలుగూడ ముక్కోటి ఆంధ్రులు జరుపుకోవాలని నా ఆకాంక్ష'' అని శ్రీ పిచ్చయ్య శాస్త్రులవారి ప్రథమ వర్ధంత్యుత్సవాలను ప్రారంభిస్తూ ''సంగీత సాహిత్య భావ సమ్మేళన చక్రవర్తి'' శ్రీ మహావాది వెంకటప్పయ్య శాస్త్రిగారు అన్నారు.

ఆనాటి సభకు అధ్యక్షత వహించిన శ్రీ క్రోవి సత్యనారాయణగారు ప్రసంగిస్తూ, ''శ్రీ పిచ్చయ్యశాస్త్రి గారు గత ముక్కోటి ఏకాదశినాడు పరమపదించారు. 1956 లో ఇదే స్థానంలో ఆంధ్ర ప్రభుత్వాస్థాన కవులు 'కవి సార్వభౌమ' శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులవారి అధ్యక్షతను, కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మహాకవి, శ్రీ తాడేపల్లి రాఘవనారాయణ శాస్త్రి, శ్రీ దోమా వెంకటస్వామి గుప్తా, అభినవ తిక్కన శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి మున్నగు కవి పండితుల ప్రశంసల నందుకొని షష్టిపూర్త్యుత్సవము శ్రీ శాస్త్రిగారికి జరుపుకొన్నాం. శ్రీ శాస్త్రులవారు అనువదించిన 'గీతగోవింద కావ్యం' వారికి శ్రీ వెళ్లపిళ్లవారిచే 'అభినవజయదేవ' బిరుదాన్ని సంగీత సాహిత్య సార్వభౌమత్వాన్ని సంపాదించిపెట్టింది. ''శుక రంభా సంవాదం'' సాహిత్య వేత్తలలోను, ప్రాచీనకవులు పింగళి సూరన, రామరాజభూషణుల తర్వాతివారుగా శ్రీ పిచ్చయ్య శాస్త్రిగారికి ఎనలేని ఖ్యాతిని కూర్చిపెట్టింది. ''చాణక్య నీతిదర్పణం'' ఆంధ్రంలో ఆబాలగోపాలానికి చక్కని నీతిదాయకమైన ఉత్తమోత్తమ గ్రంథంగా శాశ్వత కీర్తిని సంపాదించిపెట్టింది. ''శ్రీ వారణాసి రామసుబ్బయ్య శాస్త్రులవారి జీవిత చరిత్ర'' చరిత్రరచన కుండవలసిన లక్షణాలను చక్కగా ప్రతిబింబిస్తూ ఒక మహాగాయకుని జీవితాన్ని ఆంధ్రదేశానికి ఎరుకపరచిన ఘనతను చేకూర్చిపెట్టింది.

ఇక 'హేరంబ స్తుతి' 'శ్రీ బాలకోటేశ్వర శతకము'' ''శ్రీ సీతానగర హనుమచ్ఛతకము'' ''శ్రీ శివాపరాధ, దేవ్యపరాధ స్తోత్రములు'' యీ యుగ శతకకర్తలలో ప్రముఖస్థానాన్ని సంపాదించిపెట్టినై.

శ్రీ పిచ్చయ్య శాస్త్రిగారు శతాధిక గ్రంథకర్తలు. ముద్రితాలు దాదాపు ఇరవై, అముద్రితాలు అసంఖ్యాకం. ఏనాటికైనా శ్రీ శాస్త్రిగారి అముద్రితరచనలు ముద్రించే అవకాశం కళాప్రియులు, ముఖ్యంగా సంగీత సాహిత్య అకాడమీలు కల్పించాలి'' అన్నారు.

నాటకకళాభివృద్ధికి బహిరంగ ప్రదర్శనశాలలు

ఆంధ్ర విశ్వకళాపరిషత్ రిజిస్ట్రార్ శ్రీ గోపాలస్వామి సూచన

గొల్లప్రోలు, జనవరి 16:— బహిరంగ నాటక ప్రదర్శనశాలలను విరివిగా నిర్మించి నాటకకళను పోషించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామి సూచించారు.

శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటకకళా పరిషత్తు చతుర్థ వార్షికోత్సవాలకు జనవరి14న ఇక్కడ ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు శ్రీ కె. వి. గోపాలస్వామి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ మొక్కపాటి నరసింహమూర్తి అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ డాక్టర్ యన్. సి. మార్కండేయు అతిథులకు స్వాగతవచనములు పలికారు. శ్రీ కె. వి. గోపాలస్వామి ప్రస్తుతము నాటక కళాభివృద్ధికి ఆంధ్రరాష్ట్రంలో పరిషత్తులు నలుమూలల జరిపి, పోటీలలో ఉత్తమ ప్రదర్శనకు, నటులకు ప్రోత్సాహ మిచ్చుటలో ఎంతవరకు కృషి చేస్తున్నదీ, సమాజములు ఎంత ఉత్సాహముగ ప్రదర్శనలిచ్చి క్రొత్తక్రొత్త పోకడలను చూపుచున్నదీ విపులంగా వివరించారు. పరిషత్తు లెంతవరకు అవసరమో అనువది విశదీకరిస్తూ, వారి స్వానుభవ మునుబట్టి న్యాయ నిర్ణయాన్ని చేయుటలో కొన్ని నూతన పద్ధతులను సూచిస్తూ, బహిరంగ ప్రదర్శనశాలలు విరివిగా నిర్మించటం చాల అవసరమని చెప్పారు. శ్రీ మొక్కపాటి నరసింహమూర్తి నాటక కళలో వచ్చుచున్నపరిణామములను వివరించి ఇటువంటి పరిషత్తును ప్రతి జిల్లాలోను జరిపి ఆ ప్రాంత సమాజములను ప్రోత్సహించు టెంతయో అవసరమని చెప్పారు. తరువాత సాయంత్రం శ్రీ ప్రజానాట్యమండలి, తొండంగివారు ''అంకెల బిందెలు'' అను నాటకము, రాత్రి శ్రీ విజయ ఆర్ట్సు థియేటర్సు, పెదపాలపర్రువారు ''తప్పు నాదే'' అను నాటకము ప్రదర్శించారు.

మంత్రులకు సన్మానం

పట్టణ యువజన కాంగ్రెసు నిర్ణయం

విజయవాడ, జనవరి 17:— నూతన ప్రధాన కార్యదర్శి శ్రీ గ్రంధి రఘునందనరావుగారి భవనంలో శ్రీ గెద్దా మల్లికార్జునరావుగారి అధ్యక్షతను విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు ప్రథమ కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ చదలవాడ చృయ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ, విజ్ఞానవంతులైన వైశ్య ప్రముఖులు, యువకులు యువజన కాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికకావడంవల్ల కాంగ్రెసు నందుగల వారి భక్తి, ప్రజాసేవానురక్తి నిరూపణ అవుతుందనీ, కీ.శే. శ్రీ బుద్ధా రాములుగారు సాధించి విడిచిన కార్యక్రమం జయప్రదంగా నిర్వహించి, సంఘ కీర్తిని ఇనుమడింప జేస్తారని ఆశిస్తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డి సాధించిన సమైక్యత, కార్యదక్షత భారత కాంగ్రెసు అధ్యక్షస్థానానికి అర్హుని జేసినవనీ, అందుకు ఆంధ్రజాతి ఎంతో గర్విస్తూందని, వారి ఆదేశాలను, అనుజ్ఞ ముద్రలతో యువజన కాంగ్రెసు సర్వతోముఖ ప్రజాసేవ చేయుడానికి ముందుంటుందని కమిటీ యేకగ్రీవాభినందనలను తెలియజేసింది.

దక్షుడైన యువకుడు శ్రీ దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రిగా యెన్నికకావడం వల్ల హరిజనుడు పరిపాలనాధినేత కావాలని కోరిన గాంధీజీ ఆకాంక్షను ఆచరణలోపెట్టిన కీర్తి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పక్షానికి లభించడం గర్వకారణమని అనందిస్తూ, యీ కమిటీ వారిని, పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారిని యీ నెలాఖరులో విజయవాడకు ఆహ్వానించి బ్రహ్మాండంగా సన్మానించుటకు తీర్మానించారు.

శ్రీ కాకరపర్తి వెంకటరత్నం అధ్యక్షుడుగా, శ్రీ గ్రంధి రామారావు, శ్రీ కాళ్ల పైడారావు, శ్రీ మాటూరి రామచంద్రప్రకాశరావు, శ్రీ కర్రి ముత్యాలుగార్లతో ఆర్థిక కమిటీని నియమించారు.

శ్రీ బి. యస్. మూర్తికి విజ్ఞాపన పత్ర సమర్పణ

విజయనగరం, జనవరి 16 :— విజయనగర పట్టణ వెనుకబడిన కులాలకు చెందిన సిబ్బంది, రైల్వే గౌరవ మేజస్ట్రేట్ శ్రీ బి. ముత్యాలు నాయకత్వాన, కేంద్ర సమాజాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

మద్రాసు—హౌరా మెయిలులో ఈనెల 13 వ తేదీని మంత్రి ప్రయాణం చేస్తూండగా విజయనగరం స్టేషన్‌లో మంత్రిని సందర్శించి పత్రాన్ని సమర్పించారు.

రాయలసీమ నూనె మిల్లులయజమానుల కష్టాలు

కేంద్ర రెవిన్యూమంత్రి హామీ

అనంతపురం, జనవరి 14:— రాయలసీమ నూనెమిల్లుల యజమానుల ఇబ్బందులను ప్రభుత్వం తొలగిస్తూందని కేంద్ర రెవిన్యూమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి హామీ యిచ్చారు. వేరుసెనగనూనెఉత్పత్తిపై చాలాసార్లు పన్ను విధించటం, వివిధ ఎకౌంటులను నిర్వహించడం; నెలసరిలెక్కలు పంపడం వివిధశాఖల ఉద్యోగులు తనిఖీచేయటం వీటివలన యజమానులకు కష్టాలు కలుగుతున్నాయని విజ్ఞాపన చేశారు.

రాయలసీమలు నూనెమిల్లుల యజమానులు సమర్పించిన విజ్ఞాపనకు సమాధానమిస్తూ శ్రీ గోపాలరెడ్డి ఈమధ్యనే ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసిం దన్నారు. ఎకౌంటుల నిర్వహణను సులభతరచటం, ఆ యా కాలాల్లో లెక్కలు పంపడం, వేరుసెనగనూనె ఉత్పత్తిపై పన్నువిధించడం వీటి నన్నింటినిగూర్చి ఈ సంఘం విచారణ జరుపుతుం దన్నారు.

చైనా జాతీయరక్షణమండలి ఉపాధ్యక్షుని మరణం

హాంకాంగు, జనవరి 17:— చైనా జాతీయ రక్షణమండలి ఉపాధ్యక్షుడు వైకీ—హువాంగు నేడు పెకింగులో మరణించారు. ఈయన దీర్ఘ కాలంగా సుస్తీగా వున్నాడని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

భద్రాచలంలో మంత్రి శ్రీ చంద్రమౌళి

భద్రాచలం, జనవరి 15:— దేవాదాయ సహకారమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి శ్రీమతి చంద్రమౌళి, శ్రీ జియ్యర్ దాస్, వై. చెన్నయ్య, శ్రీ పి. శ్రీరాములు, శ్రీమతి వాణీ రమణారావు, శ్రీ శంకరరావు తదితర మిత్రులు వెంటరాగా నిన్న సాయంత్రం భద్రాచలం వచ్చారు.

ధర్మకర్త శ్రీ యం. మాధవరావు సబ్‌కలెక్టరు శ్రీ బండార్కర్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ వెంకటేశ్వరరావు, తాలూకాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వనమా వెంకటేశ్వరరావు కార్యదర్శి శ్రీ మాదిరెడ్డి దయానందసరస్వతి, డాక్టర్ ఎన్. వి. వి. నరసింహం, తహసిల్దారు శ్రీ జలగం వెంకటేశ్వరరావు, మంత్రికి ఘనమైన స్వాగతమిచ్చారు. మంత్రిగారినీ,వారిబృందమును ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. శ్రీ రామాలయంలో పూజలు జరిపారు. రాత్రి విందుఏర్పాట్లు ధర్మకర్త ఏర్పాట్లు చేశారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ చంద్రమౌళి భద్రాచలం నూగూరు తాలూకాలు ప్రస్తుతం బదలాయింపులో వున్నవనీ, అందువల్ల అటు తూర్పుగోదావరిలోగాని, ఇటు ఖమ్మంమెట్టు జిల్లాలోగాని పూర్తిగా వ్యవహరించడంలేదని కొన్ని శాఖలు మారినవనీ, కొన్ని మారనున్నవనీ, 1960 ఏప్రియల్‌తో స్థిరమైన ప్రభుత్వపు పనులు జరుగగలవనీ చెప్పారు.

మన్యప్రాంతము మాన్యప్రాంతమునుటయేగాని ఎక్కువ అభివృద్ధి కనుపించటంలేదన్నారు.

పంచాయితీలు సమితులను గురించి మాట్లాడుతూ యిట్టి ముఖ్యప్రదేశమందు పంచాయితీ లేకుండా ఉండడం శోచనీయమన్నారు. మన్యప్రాంతము అయినందున ప్రత్యేకమైన గవర్నరుగారి ఆర్డరు ఉండినగాని ఏ ఉత్తరువు పనిచేయదన్నారు.

ఖమ్మంమెట్టు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు విలేఖర్లతో మాట్లాడుతూ నూగూరు తాలూకునుండి పరిషత్తుకు మెంబరు వచ్చునా లేదా అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్రాశా మన్నారు.

భద్రాచలంతాలూకా, నూగూరు తాలూకాలు రోగడ విజన్సు జిల్లానుండినవారి పరిపాలన క్రింద వుండేవి. నేడు అవి రద్దు అయినవని కాని ఖమ్మంమెట్టుజిల్లాలో అట్టి ఏజన్సీ జిల్లానేర్పు లేనందున దాని భవిష్యత్తుకు యింకా రూపొందించలేదన్నారు.

శ్రీ చంద్రమౌళి వారి బృందముతోసహా నేడు కొత్తగూడెం మీదుగా హైదరాబాదు వెళ్లారు.

శ్రీ జయప్రకాశ్ దలైలామాల భేటీ

దలైలామాతో సిక్కిం భారత రాజకీయోద్యోగి సమావేశం

సారనాథ్, జనవరి 17 :— సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ ఈరోజుసాయంత్రం దలైలామాను కలుసుకుని నాలుగు గంటలసేపు సంప్రదింపులు జరిపారు. దలైలామా బసచేస్తున్న సారనాథ అంతర్జాతీయ అతిథిగృహంలో ఈ సంప్రదింపులు జరిగాయి.

పత్రికలకు యివ్వదలచిన సమాచారం ఏమీ లేదని శ్రీ జయప్రకాశ్‌నారాయణ అక్కడ వేచియున్న పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

సిక్కింలోని భారత రాజకీయోద్యోగి శ్రీ ఎ. బి. పంత్ కూడా ఈరోజు దలైలామాను కలుసుకున్నారు. శ్రీ దలైలామా ఒక పక్షంరోజులు తీర్థయాత్ర సాగిస్తున్న సందర్భంలో ఇక్కడకు వచ్చారు. పాట్నానుండి ఈ సాయంత్రం యిక్కడకువచ్చిన శ్రీ జయప్రకాశ్‌నారాయణ రేపు ఉదయం ఢిల్లీ వెడతారు.

అలహాబాదులో తీవ్రమైన చలిగాలి

అలహాబాదు, జనవరి 18:— అలహాబాదులో నిన్నటినుంచీ తీవ్రంగా చలిగాలి ప్రారంభమయింది.

గంగా యమునా సంగమంవద్ద గుడారాలలోను, పాకలలోను అర్ధకుంభమేళాకి వచ్చిన యాత్రికులు చలిగాలికి ఎక్కువ బాధపడుతున్నారు.

రాత్రి ఉష్ణోగ్రత ఏడు డిగ్రీలు తగ్గింది. పాదరసం ఆరుడిగ్రీల సెంటిగ్రేడ్‌కు దిగింది. అంటే నార్మల్‌కు రెండుడిగ్రీలు తగ్గింది.

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 18:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	195.00
పీనట్	190.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడీ	362.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలనూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్యీలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోన్	41—00
వేరుసెనగపిట్టు (160 పౌనుల బస్తా)	26—50

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 18:—

సావరన్ (చిల్లర ధర)	84-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	131-14-0
మూసా బంగారంరెడీ (తులం)	128-12-0
వెండికడ్డీరెడీ (100 తులాలు)	215-8-0
,, (చిల్లర ధర 1 (తులం)	2-3-6

విపణి వీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 18:—

టాటా స్టీల్ ఆర్డినరి	రు. 146.50
ఇండియన్ ఇనుము	రు. 22.12
బంగారం (మాఘం)	రు. 130.59
వెండి (మాఘం)	రు. 214.43
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు. 768.25
ఆముదాలు (మే)	రు. 171.25
వేరుశనగ (ఫిబ్రవరి)	రు. 202.75
లిన్‌సీడ్ (మే)	రు. 34.37
ప్రత్తిగింజలు (ఫిబ్రవరి)	రు. 147.00
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)	21.62

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 18:—

	రూ. న.పై.
బంగారం మూసా	129.75
సావరిన్	84.00
వెండి 100 తు.	212.00
వెండి 1 తు.	2.12

హైదరాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 18:—

సన్న బియ్యం(పాతవి)	74.00	నుండి 88.00
,, (క్రొత్తవి)	63.00	నుండి 64.68
ముతకబియ్యం	57.50	నుండి 59.00
అక్కుళ్ళ బియ్యం	61.00	నుండి 63.00
క్రొత్తవి	59.00	నుండి 60.00
19 నెం. బియ్యం	59.00	నుండి 61.00
24 నెంబరు	75.00	నుండి 78.00
ఎస్. కె. కె	72.00	నుండి 75.00
డి. బి.	71.00	నుండి 73.00
గోధుమ (బన్సీ)	85.00	నుండి 95.00
జవార్ (గుండు)	54.00	నుండి 57.00
జవార్ (బద్ద)	42.00	నుండి 43.25
జవార్ (పసుపు)	42.00	నుండి 44.00
పెసలు	46.50	నుండి 48.50
పెసరపప్పు	68.00	నుండి 70.00
కందిపప్పు (చిన్నది)		
కందిపప్పు (పెద్దది)		
మినుములు	50.00	నుండి 54.00
మినపప్పు	70.00	నుండి 72.00
సెనగలు	44.50	నుండి 49.00
బెల్లం		50.50
సెనగపప్పు	54.31	నుండి 59.00

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 18:—

బంగారం రెడీ	రు 131—2—0
,, పార్వర్డు	130—14—0
వెండి రెడీ	213—6—0
,, పార్వర్డు	214—6—0
సావరిన్	82—4—0

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA
సంపుటి : 23 — సంచిక : 20
6 పేజీలు వెల : ఏడు నయాపైసలు
విజయవాడ : బుధవారం
20-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్ : నిలంరాజు వెంకట శేషయ్య

801571

దర్శ గ్రామదానం

మాస్కో, జనవరి 18 :— గత వారం ఆఖరున ఇక్క జరిగిన ప్రత్యేక ఉత్సవంలో తారాపూర్ తాణాలోని పాన్‌సాయి గ్రామానికి చెందిన కార్మిక, వ్యవసాయదార్ల మూడువం కుటుంబాలు స్వచ్ఛందంగా గ్రామదానం మహాదానంగా చేశారు. ఆ గ్రామమంతా ఒక సహకారసంఘంగా గ్రామ సంస్థ యాజమాన్యాన పనిచేస్తుంది. కార్మికుని దినసరికూ గ్రామనిధిలో జమచేశారు. గ్రామ ఉమ్మడి వ్యవస్థ అవసరాలను తీరుస్తు

నాగార్జునసాగర్‌కు రెండవ ప్రణాళికలోనే అదనంగా రు. 4 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం పై మొత్తాన్ని ఖర్చు పెట్టడానికి ప్లానింగ్ కమిషన్ ఆమోదం

ప్రణాళిక వ్యవధిలోగా అంచనాల మొత్తం ఖర్చు కాగలదని మంత్రి పి. రంగారెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 19 :—

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆఖరు సంవత్సరమైన ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రణాళిక అంచనాలపైన మరొక రు. 4 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రభుత్వం అదనంగా భరిస్తుందనీ, దీని ప్రణాళికా సంఘ ఆమోదం లభించిందనీ, ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఇవ్వాళ ప్రకటించారు.

ఈ అదనపుసొమ్ము నాగార్జునసాగర్ ప్రాజెక్టుపని ఇతోధికంగా సాగేందుకు వినియోగపడుతుందని మంత్రిగా రన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో రాష్ట్ర ప్రణాళికాంశాలకుగాను, ప్రణాళికాసంఘం నిర్ణయించిన 175.4 కోట్లు మాత్రమేగాక అదనంగా 4.15 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ఖర్చు పెడుతుందని ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు పత్రికావిలేఖరులతో చెప్పారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలోని మొదటి మూడు సంవత్సరాలలోనూ 91.59 కోట్ల రూపాయలు ఖర్చు అయిందనీ, జరుగుతున్న సంవత్సరం 44.26 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందనీ, చివరి సంవత్సరం (1960—61) లో 44.04 కోట్ల రూపాయలు ఖర్చు పెట్ట బోతున్నారనీ ఆయన చెప్పారు.

రాష్ట్రపు చివరి సంవత్సర ప్రణాళికను ఆమోదిస్తూ, ప్రణాళికా సంఘం 43.16 కోట్ల రూపాయల ఖర్చును స్థిరపరిచిందని శ్రీ రంగారెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుపని యథాప్రకారం చురుకుగా సాగాలంటే ఆయ్యే అధిక ఖర్చుదృష్ట్యా, మంజూరు యింకా పెంచవలసిందిగా కోరగా, ప్రణాళికా సంఘం, యీ అదనపు ఖర్చును రాష్ట్రమే స్వయంగా భరించగల్గితే అభ్యంతరంలేదని చెప్పిందనీ శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు. కేంద్రం మంజూరు చేసే మొత్తం 20.50 కోట్లు. రాష్ట్ర శాసనసభ ఆమోదంతోవచ్చే సంవత్సరానికి 44.04 కోట్లతో ప్రణాళికను సాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని కూడా ఆయన చెప్పారు.

ప్రస్తుత సంవత్సరానికి, నికరమైన ఖర్చును 40 కోట్ల రూపాయలకు సరిపెట్టాలని ప్రణాళికా సంఘం సూచించింది. కాని, అది సాధ్యం కాకపోవటంవల్ల, 44.26 కోట్ల రూపాయలకు తిరిగి అంచనా వేశారని శ్రీ పిడతల రంగారెడ్డి చెప్పారు. ఈ అంచనా ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1.50కోట్ల రూపాయలూ, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు 1కోటి రూపాయలు మంజూరుచేసేందుకుగానూ జరిగిందనీ, మార్చి నెల అంతానికి యీ మొత్తం 44.26 కోట్ల రూపాయలూ వినియోగమవుతుందనీ ఆయన తెలియజేశారు.

1960—61 సంవత్సరానికి నిర్ణయమైన 44.04 కోట్ల రూపాయలలోనూ, 41.87 కోట్ల రూపాయలు 1,252 సాగుతున్న పథకాల కొరకూ, 2.17 కోట్ల రూపాయలు 227 కొత్త పథకాలకూ వినియోగిస్తారు. పై మొత్తములో యీ క్రింది అంశాలుకూడా కలుస్తాయి. హైదరాబాదు, విజయవాడ నగరాలకు పౌరసరఫరా అభివృద్ధికి 26 లక్షల రూపాయలు, వచ్చే సంవత్సరం నాగార్జునసాగర్ ఖర్చుకు 9 కోట్ల రూపాయలు, వంశధారా ప్రాజెక్టుకు లాంఛనప్రాయంగా 10 లక్షలు, శ్రీశైలం ప్రాజెక్టు ప్రాథమిక పనులకు 15 లక్షలు, రాజమండ్రి ప్రభుత్వ కాగితం మిల్లు అభివృద్ధికి 4.70 లక్షల రూపాయలు, పోచంపాడు ప్రాజెక్టుకు 40 లక్షలు, కదం ప్రాజెక్టుకు 50 లక్షలు, తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కు 133.69 లక్షలు, తిరుపతి పశువైద్య కళాశాలకు సుమారు 11 లక్షలు, గ్రామీణ పరపతి సంఘాలకు 47 లక్షలు, సహకార మార్కెటింగు అభివృద్ధికి 55 లక్షలు, పాలిటెక్నిక్ సంస్థ స్థాపనకూ అభివృద్ధికి 29.66 లక్షల రూపాయలు, ఇంకా అనేక ఇతరపథకాలు.

అమలు పరచవలసిన పథకాలు

గత సంవత్సర ప్రణాళికను సిద్ధపరిచేందుకు ప్రణాళికా సంఘం సూచించిన సూచనలను నాడా దృష్టిలో వుంచుకునే యీ ప్రణాళికను రూపొందించటం జరిగిందని శ్రీ రంగారెడ్డి అన్నారు. ప్రణాళికా సంఘం సూచనలలో ముఖ్యమైనవి.

1. పూర్తి అయిపోయిన ప్రాజెక్టుల ప్రయోజనాన్ని పూర్తిగా పొందేందుకూ, సాగుతున్న ప్రాజెక్టులను త్వరగా ముగించేందుకూ వీలుగా వార్షిక ప్రణాళికను తయారు చేయాలి.

2. విదేశ ద్రవ్య మారకం కొరత దృష్ట్యా, విదేశమారకం అవసరమయే క్రొత్త పథకాలను వచ్చే సంవత్సరం ప్రణాళికలో చేర్చకూడదు. అయితేకొన్ని విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకుమాత్రం మినహాయింపు లభిస్తుంది.

3. తృతీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించేలోగా, —960—61 ప్రణాళలో శిక్షణ దర్యాప్తులు, పరిశీలనలు మున్నగు అవసరమనుకున పథకాలను చేర్చాలి పారిశ్రామిక పథకాలనుగాని ఇతర పథకాలకు అవసరమయ్యే కొద్ది జలవిద్యుచ్ఛక్తి పథకాలకు సివిల్ వర్క్స్, యంత్రాల నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకొనేందుకు ఆలోచించవచ్చును. ఈ పథకాల వివరాలు 1960—'61 సంవత్సర చిత్తు ప్రణాళికలో పొందుపరచబడతాయి.

4. రాష్ట్రంలోని కొండప్రాంతాలకు సౌకర్యాలు కలుగజేసేందుకు తగిన చర్యలు వార్షిక ప్రణాళికలో వున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరిపేందుకు తగిన చర్యలు కూడా ప్రత్యేకంగా వివరించబడినాయి.

రాజ్యసభ సభ్యత్వాలు

ఏప్రిల్‌లో 77 ఖాళీలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 19 :—

రాజ్యసభ సభ్యులలో ముగ్గురు మంత్రులు శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీమతి లక్ష్మీమీనన్, శ్రీమతి వైలెట్ ఆల్వాలతో సహా 77 మంది సభ్యత్వకాలపరిమితి ఏప్రిల్ 2 వ తేదీతో అంతమవుతుంది.

ఈ విరమించబోయే సభ్యులలో అధ్యక్షునిచే నామినేటు చేయబడిన శ్రీ పృధ్విరాజ కపూర్, శ్రీ సత్యనారాయణ్, ఆచార్య ఎ.ఆర్. వాడియా, శ్రీ జైరామ్‌దాస్ దౌలత్‌రామ్‌లు కూడా వున్నారు.

మంత్రులు తిరిగి ఎన్నుకోబడతారని భావింపబడుతున్నప్పటికీ కొత్తవారికి స్థానం కల్పించేందుకుగాను చాలామంది పాతవారు విడిచివేయబడవచ్చును.

ఈ రీతిగా సభ్యత్వకాలపరిమితి ముగిసిన ఆరుగురు కమ్యూనిస్టు సభ్యులలో పార్టీ సెక్రటేరియట్ ప్రముఖ సభ్యుడు శ్రీ యం. బసవపున్నయ్య కూడా వున్నారు. శ్రీ త్యాగి పన్నుల విచారణ సంఘంలో సభ్యుడుగా వున్న ఒక ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ ఆర్. పి. సిన్హా కూడా విరమించనున్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆంధ్ర మంత్రివర్గంలో చేరినందువలన, ఆయనకు తిరిగి ఎన్నికోవలసిన అవసరంలేకుండాపోయింది.

సభ్యత్వాలు విరమించనున్న కాంగ్రెసు సభ్యులలో ఈ క్రింది ప్రముఖులున్నారు:

శ్రీయుతులు ఆచార్య ఆర్. డి. సిన్హా దినకర్, డాక్టరు యం. డి. డి. గిల్డర్, పి. టి. లియూవా, దియోకినందన్ నారాయణ్, మాధవ మీనన్, డాక్టరు ఆర్. పి. దూబే, గోపీకృష్ణ విజయవర్గీయ, శ్రీమతి అమ్ముస్వామి నాథన్, టి. పట్టాభిరామన్, బి. శివరావు, విశ్వనాథదాసు, డాక్టరు అనూప్‌సింగ్, రఘువీర్‌సింగ్ పంచహజారీ, జైనారాయణ్ వ్యాస్, అక్బర్ ఆలీఖాన్, మౌలానా మహమ్మద్ ఫరూకీ, బాలకృష్ణశర్మ, ఓంకార్‌నాథ్.

శాసనసభల అధ్యక్షుల సమావేశం

జనవరి 21 వ తేదీన

హైదరాబాద్, జనవరి 19—

మూడు రోజులపాటు జరిగే శాసనసభల అధ్యక్షుల సమావేశం ప్రారంభోత్సవం జనవరి 21వ తేదీన ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ హాలులో జరుగుతుంది.

"భగవాన్ నెహ్రూకీ జై!"

అలహాబాద్, జనవరి, 19 :—

ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం అర్ధకుంభమేళా సందర్భంగా ఇక్కడకు వచ్చి గంగా యమునా సంగమ స్థానంలోని పవిత్ర జలాలలో భక్తిపురస్సరంగా కొబ్బరకాయను, పుష్పాలను సమర్పించి పూజచేసినప్పుడు అక్కడ తండోపతండాలుగా చేరి ఉన్న యాత్రికులు మిన్నుముట్టేటట్టు "గంగామాయాకీ జై" అని నినాదాలు చేశారు.

జంతకుముందు ప్రయాగవాలాసభ (పురోహితుల సంఘం) అధ్యక్షుడు, వైదికమంత్రాల పఠనం జరుగుతూండగా, ప్రధాన మంత్రిని ఆశీర్వదిస్తూ ఆయనపై పవిత్ర గంగాజలాలను చల్లాడు.

శ్రీ నెహ్రూ గంగాయమునా సంగమ స్థానంవద్ద ఒడ్డున నిర్మించబడిన పందిరిలో ప్రవేశించినప్పుడు యాత్రిక సందోహం "భగవాన్ నెహ్రూకీ జై" అని పెద్దపెట్టున నినాదాలు చేశారు.

శ్రీ నెహ్రూ మేళా ప్రాంతం చేరడంతోనే, నిర్వాహకులు ఆయనను, తప్పిపోయిన పిల్లలను వెతకి చేర్చడానికి ఏర్పాటుచేయబడిన కమలా నెహ్రూ విద్యాలయశిబిరానికి తీసుకువెళ్లారు. అక్కడ ఆయన మేళా జనసమర్దంలో తల్లిదండ్రులనుంచి తప్పిపోయిన కొందరు పిల్లలను చూశారు. వారిలో వున్న నాలుగేళ్ల బాలికను చూచి ఆమెను వీపుమీద వాత్సల్యంతో తట్టి బుజ్జగించి ఒక పూల మాలను యిచ్చారు.

ఇండో-పాక్ రక్షణ వ్యవస్థ ప్రతిపాదన

గాంధీజీ అభిప్రాయాలు తనకు తెలియవని శ్రీ నెహ్రూ ప్రకటన

బెంగుళూరు, జనవరి 18:—

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య ఉమ్మడి రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను గాంధీజీ ఆమోదించారని తెల్పుతూ శ్రీ సి. రాజగోపాలాచారి ఇటీవల చేసిన ప్రకటన గురించి నేడు ఇక్కడ పత్రికావిలేఖరి ప్రశ్నించగా ప్రధాని శ్రీ నెహ్రూ బదులు చెబుతూ గాంధీజీ ఆలోచించిన విషయ మేమిటో తనకు నిజంగా తెలియదని పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ తన సమాధానంలో ఇంకా ఇలా అన్నారు :

గాంధీజీ ఆమోదించిన విషయమేమిటో నాకు వాస్తవంగా తెలియదు. ఆరోజులలో దేశ విభజన గురించి చర్చలు జరుగుతున్నప్పటికీ అప్పటి పరిస్థితి ఏమిటో, దేశ విభజన జరిగిక ముందే ఇట్టి ఏర్పాట్లు జరుపుకొనడం అవశ్యకిమో, అనావశ్యకమో నాకు తెలియదు. నాకు మాత్రం జ్ఞాపకం లేదు. కాని విభజనకుముందే మనకు ఉమ్మడి రక్షణ వ్యవస్థ కావాలనో, పెక్కు ఇతర విషయాలలో ఉమ్మడి ఏర్పాట్లు జరుపుకోవాలనో గాంధీజీ చెప్పివుండనూవచ్చు, లేదా చర్చించి వుండనూవచ్చు.

ఈ విషయాన్ని గురించి మనము కూడ చర్చించాము. కాని మనము చర్చించిన తర్వాత దానిని గురించి చెప్పడానికి అవకాశం లేకుండ పోయింది. విభజన జరిగినవెంటనే కాశ్మీరుపై పాకిస్తాన్ దురాక్రమణ జరపడమే దానికికారణం. ఈ విషయం మీకందరికీ గుర్తువున్నదే. ఎట్టి దురాక్రమణ అయినా మనకు ఆందోళన కలిగించి వుండేది. కాని ఈ విషయంలో మనము మరింత ఆందోళనచెందాము. మనము వెంటనే సైనిక చర్యలను తీసికోవలసిరావటమే అందుకు కారణం. మనము అహింసగురించి ఇంకా దానికి సంబంధించిన ఇతర విషయాల గురించి మాట్లాడుతూ వుండేవాళ్ళము. ఆకస్మాత్తుగా మనము సైనికచర్యలను తీసికోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ పరిస్థితులలో మనలను రక్షించుకోవడం మన ధర్మమని, కాశ్మీర్‌కు రక్షణ ఇవ్వవలెనని, కాశ్మీర్‌ను రక్షణ లేకుండా విడిచిపెట్టజాలమని గాంధీజీ చెప్పడం నాకు జ్ఞాపకం."

శ్రీ నెహ్రూ కేరళనుంచి తిరిగివచ్చిన తర్వాత ఇక్కడ వెంటనే జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.

కేరళ ఎన్నికలు

కేరళలోగల పరిస్థితుల గురించి తన అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు :

"కేరళ ఎన్నికలలో తగిన మెజారిటీతో గెలుపొందగలమని ఆశిస్తున్నట్లు కేరళకాంగ్రెస్ వాదులు నాకు చెప్పారు. నేను కేరళలో నేను కొన్ని గంటలు మాత్రమే వున్నాను. ఆ రాష్ట్రంలోనున్న పరిస్థితులగురించి తెలుసుకొనడానికి నాకు వ్యవధి లేకపోయింది.

కేరళ రాష్ట్రంలో గల పరిస్థితుల గురించి నాకు ఎట్టి అభిప్రాయం లేదు. కాని ఎన్నికలలో ఘనవిజయాన్ని పొందగలమని, అంటే తగిన మెజారిటీతో గెలుపొందగలమని ఆశిస్తున్నట్లు కేరళ కాంగ్రెసువాదులు నాకు చెప్పారు."

కాశ్మీర్ సమస్య

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల సరిహద్దు సమస్యలు పరిష్కారం కావడం కాశ్మీరు సమస్యను సామరస్యంతో పరిష్కరించుకోడానికి దారితీయగలదా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు :

(మిగతా 4 వ పేజీలో)

బొంబాయిలో ఆంధ్రా స్కూలు

బొంబాయి ప్రభుత్వ విరాళం

విజయవాడ, జనవరి 18 :—

బొంబాయిలో ఆంధ్రుల ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి బొంబాయి ప్రభుత్వం రెండు లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ భవనానికి నాలుగున్నర లక్షల రూపాయలు ఖర్చవుతా యన్నారు. ఆంధ్ర విద్యా సంఘానికి బొంబాయి ప్రభుత్వం పై మొత్తాన్ని మంజూరు చేసింది.

బొంబాయి ఆంధ్ర విద్యా సంఘ అధ్యక్షుడు శ్రీ వి. రామలింగస్వామి పత్రికా విలేఖరులకు ఈ సమాచారాన్ని తెలియబరుస్తూ కార్పొరేషన్ ఒక స్థలాన్ని భవనం నిర్మించడానికి మంజూరు చేసిందన్నారు. ఎప్పటినుంచో ఆంధ్రులు కోరుతున్న కోరిక కొద్దిరోజులలో తీరుతుందన్నారు. తొమ్మిది ప్రాథమిక పాటశాలలను, అయిదు ఉన్నత ప్రాథమిక పాటశాలలను, ఆంధ్ర విద్యార్థుల కొరకు బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ నడుపుతుండన్నారు. ఈ పాటశాలలో విద్యాబోధ తెలుగులో ఉంటుంది.

షాంగ్‌హైలో చైనా కమ్యూనిస్టునాయకుల రహస్య సమావేశం

పెకింగు, జనవరి 19—

చైనా ప్రముఖ నాయకులు శ్రీ మావ్ సే-టుంగు, శ్రీ లియు షావో చి షాంగైలో ఉన్నారని నేడు వెలువడిన ప్రకటన ఇక్కడి విదేశీ పరిశీలకులలో అనేక వూహాగానాలకు కారణమైంది. షాంగుహైలో చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకులు చాల ముఖ్యమైన సమావేశం జరుపుతూ వుండివుంటారని వీరు భావిస్తున్నారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ మావో, పొలిట్‌బ్యూరోలోని ప్రముఖ సభ్యుడు శ్రీ లియోలు గత వారాంతంలో షాంగుహైలో తూర్పుజర్మనీ ప్రతినిధివర్గాన్ని కలిసికొన్నారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

పొలిట్ బ్యూరోలోని మరొక సభ్యుడు షాంగుహై మేయరు కో చింగు షి కూడ ఆసందర్భంలో అక్కడ వున్నారట.

అక్టోబరు 7వ తేదీని పెకింగులో తూర్పు జర్మనీ జాతీయ దినోత్సవ సందర్భంగా జరిగిన విందులో పాల్గొన్న అనంతరం శ్రీ మావో ఇంతవరకు మరే ఇతర కార్యక్రమంలోనూ కానరాలేదు. ఆ తరువాత ఆయన రాష్ట్రాలలో పర్యటిస్తున్నట్లు వార్తలు మాత్రం వచ్చాయి.

ఢిల్లీకి శ్రీ నెహ్రూ పునరాగమనం

న్యూ ఢిల్లీ, జనవరి 19:—

అలహాబాద్ సందర్శించిన అనంతరం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేటి సాయంత్రం ఢిల్లీకి తిరిగి వచ్చారు.

వ్యాపారాభివృద్ధికి వీలుగా పన్నుల చట్టాల అమలు

ప్రభుత్వ విధానంపై ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ వివరణ

త్రివేండ్రమ్, జనవరి 18:—

పన్నులకు సంబంధించిన అన్ని చట్టాలను, వాటికి ప్రతిబంధకాలు కల్పించకుండ, ఇటు వాణిజ్యం, అటు దేశం సిరిసంపదలు విస్తరిల్లటానికి దోహదంచేసే భావంతో ఖచ్చితంగా అమలుపర్చటం ప్రభుత్వ లక్ష్యం మాత్రమేగాక విధ్యుక్తధర్మం అని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

స్థానిక వాణిజ్యమండలివారు సమర్పించిన ఒక నివేదికకు సమాధానం యిస్తున్న సందర్భంలో శ్రీ దేశాయ్ పైవిధంగా అన్నారు. పన్నులు చెల్లించవలసినవారిని ఆదాయపు పన్ను అధికారులు చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వాణిజ్యమండలివారు ఆ నివేదికలో పేర్కొన్నారు.

నివేదికలో పేర్కొనబడిన విషయాలు అస్పష్టంగా ఉన్నాయనీ, వాటిని అంగీకరించడం కష్టమనీ శ్రీ దేశాయి అన్నారు.

శ్రీ దేశాయ్ యింకా యీ విధంగా అన్నారు: చట్టాలు అన్నవి ఎప్పుడైనా ప్రజల ప్రయోజనంకోసం చేయబడుతాయి. వాటిని ఆ దృష్టితోనే అమలు పర్చాలి. అయితే యిది "పీడన"కు మాత్రం దారితీయరాదు. రాబడికి లెక్కలు తరుచు సరిగ్గా చూపబడటం లేదు. అయినప్పటికీ సక్రమమయిన వాతావరణాన్ని నెలకొల్పడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నాను" అని శ్రీ దేశాయ్ అన్నారు.

ఇంతకీ వ్యాపారస్తులు తమపాత్ర సక్రమంగా నిర్వహించినట్లయితే యే యిబ్బందీ వుండదు. ప్రభుత్వపని సులభమై అధికార్లు మరింత సమర్థవంతంగా పనిచేయగలుగుతారు. అది ఉభయత్ర లాభకరం.

అప్పీళ్ళు పెండింగులోఉన్న సమయంలో వాటిపై పన్నులు వసూలుచేయడాన్ని నిలిపివేయాలని నివేదికలో పేర్కొనబడ్డ అంశాన్ని ప్రస్తావించి ,అప్పీళ్ళునిర్ణయించబడేదాకాపన్నుచెల్లింపులు ఆపివుంచాలన్నదాన్ని ఎంతమాత్రం అంగీకరించనని శ్రీ దేశాయి అన్నారు. ఎందువల్లనంటే అది అప్పీళ్ళు మరీమరీ ఎక్కువకావడానికి దోహదం చేయడమేగాక, పన్నుచెల్లింపులో ఇంకా ఎక్కువ ఆలస్యానికి దారితీస్తుందని ఆయన అన్నారు.

"కట్టనడబ్బు వాపసు రాదనుకోవడానికి ప్రభుత్వ ఖజానా అంత నీరసంగా ఉందని నేను అనుకోను" అని అన్నారుమొరార్జీ.

చెల్లింపులలో ఆలస్యంవిషయాన్ని ప్రస్తావించి దాన్ని నివారించడానికి ఇంతకుముందే అవసరమైన చర్యలుగైకొనబడ్డాయని ఆయన అన్నారు.

దేశ ఆర్థికపరిస్థితిని చక్కదిద్ది, దాన్ని మరింత పోషించాలి. కోరుకుంటున్న ట్లయితే దారిద్ర్యాన్ని బహిష్కరించి, సుఖంగా, సౌభాగ్యవంతంగా బ్రతకాలని అనుకుంటున్న ట్లయితే వ్యాపారస్థులు ఎక్కువగా పెట్టుబడులు పెట్టి ఉత్పత్తిని అధికంచేయాలని శ్రీ మొరార్జీ ఉద్బోధించారు. దేశాభివృద్ధికి అవసరమైన సాధన సంపత్తిని అందజేయటమేగాక అది సక్రమంగా వినియోగించబడేటట్లు చూడటంకూడా వ్యాపారస్థుల కర్తవ్యం అని శ్రీ మొరార్జీ అన్నారు. లభించిన సాధనసంపత్తిని ప్రజలకు గరిష్ఠప్రయోజనాన్ని చేకూర్చేవిధంగా వినియోగించబడేటట్లు చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తూందని ఆయన హామీ యిచ్చారు.

ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య సహకారం, ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకోవడం జరగాలని మండలి అధ్యక్షుడు చేసిన సూచనను ప్రస్తావించి, ప్రస్తుతం అధికారంలోఉన్నది ప్రజాప్రభుత్వంఅనీ, ప్రజాప్రతినిధులు రూపొందించిన చట్టాలకు అనుగుణ్యంగా నడుచుకోవటం ప్రజల కర్తవ్యం అనీ శ్రీ దేశాయి అన్నారు.

శ్రీ దేశాయ్ గౌరవార్థం స్థానిక వాణిజ్య మండలివారు విందు జరిపారు.

"స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవడమో, పోగొట్టుకోవడమో" అదే యీనాడు కేరళఓటర్లు తేల్చుకోవలసిన సమస్యఅనీ, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి నేడు యిక్కడ ఒక ఎన్నికలసభలో అన్నారు.

సరిహద్దు సమస్య, ఇదితరసమస్యలవిషయంలో భారతకమ్యూనిస్టులు ఏవిధంగా ప్రవర్తిస్తున్నదీ ప్రజలకు తెలుసు. కాబట్టి కేరళప్రజలు కేవలం తమప్రయోజనాలదృష్ట్యామాత్రమేగాక,మొత్తం దేశప్రయోజనాలదృష్ట్యా తమకర్తవ్యాన్ని నెరవేరుస్తారని ఆశిస్తున్నాను అని ఆయన అన్నారు.

రానున్న ఎన్నికల సందర్భంగా కేరళలో ఆయిదురోజులపాటు పర్యటించడానికి వచ్చిన శ్రీ దేశాయ్ నేడు త్రివేండ్రం దక్షిణప్రాంతంలోని వివిధనియోజకవర్గాలను దర్శించారు. త్రివేండ్రమును, నేమోం, నెయ్యాట్టిన్‌కాలా మొదలైన నియోజకవర్గాలలో దారిపక్క ప్రోగైన జన

(మిగతా 2 వ పేజీలో)

ఉపాధ్యాయులకు జాతీయబహుమతులు

మొత్తం 71 మందిలో ఐదుగురు ఆంధ్రులు

న్యూఢిల్లీ, జనవరి 19:—

సమాజానికి ఉన్నతమైన సేవ చేసినందుకుగాను ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు చెందిన 71 మంది ఉపాధ్యాయులకు ఈ నెల 25 వ తేదీని ఇక్కడ విజ్ఞానభవనంలో ప్రత్యేకంగా జరగనున్న ఉత్సవంలో ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ జాతీయ బహుమతులు ఇస్తారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులు ఐదుగురికి ఈ గౌరవం అందనున్నది.

హైదరాబాద్‌లోని వివేకవర్ధని హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ సి. ఎ. చారి, విస్సన్నపేట కూరులోని సీనియర్ బేసిక్ స్కూలు ప్రధానోపాధ్యాయుడు, శ్రీ మల్లికార్జునయ్య, తిరుపతి పురపాలక సంఘం హయ్యర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. వై. సుబ్రహ్మణ్యం జాలమూరులోని బోర్డు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఓ. ఎ. జగన్నాథరావు, నందికొట్కూరులోని బోర్డు ప్రాథమిక పాటశాల ఉపాధ్యాయుడు శ్రీ ఎం. రుద్రయ్య గారలు ఈ 71 మందిలో ఉన్నారు.

వీరికందరకు ఒక్కొక్కరికి రు 500 నగదు బహూకరిస్తారు. ఒక మెరిట్ సర్టిఫికెట్ కూడా ఇస్తారు.

సమాజానికి ఉపాధ్యాయులు చేసిన ఉన్నతమైన సేవను గుర్తించి, సంఘంలో వారి హోదాను పెంచాలన్న ఆశయంతో ఈ జాతీయ బహుమతుల విధానం గత సంవత్సరం ప్రారంభించారు.

అలహాబాద్, జనవరి 18:—

ఇంతవరకూ 'అర్ధకుంభమేళా'కు లక్షా యాభైవేల మైళ్ళకు ప్రజలు వచ్చారని అధికారికవర్గాలు నేడు తెలియజేశారు.

"కాంగ్రెసు కార్యదర్శిని కాబోవటంలేదు"

బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 19:—

అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శులలో తాను ఒకరుగా నియమింపబడనున్నట్టు వెలువడిన వార్తను శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు తిరస్కరించారు. శ్రీ కామరాజు నాదర్ సంప్రదింపులద్వారా తనను కాంగ్రెసు కార్యదర్శిగా తీసికోవాలని శ్రీ సంజీవరెడ్డి ఒకప్పుడు భావించారని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరినైనా తీసికోవాలని ఆయన ఎప్పుడూ అనుకోలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

న్యూఢిల్లీ, జనవరి 19:—

ఆస్ట్రియా ఉపాధ్యక్షుడు డా. బి. పిటర్‌మన్, అర్థికమంత్రి డా. ఆర్. కమిట్జ్ వారి పరివారంతో ఇవ్వాళ ఉదయం ప్రముఖ వ్యవసాయ ప్రదర్శనాన్ని సందర్శించారు. అక్కడ వారు 75 నిముషాలు గడిపారు.

బాబూజీ :

"మద్రాసు క్రికెట్ టెస్ట్ మ్యాచ్ ఫలితంపై వేసిన పందెం ఓడిపోయాను."

భారత-చైనా వివాదం :

బలప్రయోగం పరిష్కారమార్గంకారాదు

రష్యన్ న్యాయవాద ప్రతినిధివర్గం అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 19:—

సరిహద్దు వివాదాల పరిష్కారానికి బలప్రయోగం చేయడాన్ని నిరసిస్తూ భారత - చైనా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవలసిన ఆవసరాన్నిగురించి ఇండియాలో రెండు వారాలపాటు పర్యటనకై వచ్చిన సోవియట్ న్యాయవాద ప్రతినిధివర్గం సభ్యులు స్పష్టీకరించారు.

నేడు యిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో భారతచైనా సరిహద్దు వివాదంపై తన అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరగా, ఉభయదేశాలు ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ చేసిన ప్రకటనను పునరుద్ఘాటించారు.

"ఉభయదేశాల మధ్యగల సంబంధాలపై అలుముకున్న చీకటిమబ్బులు త్వరలోనే తొలగిపోయి, రెండు మంచి యిరుగు పొరుగు దేశాల మధ్య వుండవలసిన సంబంధాలు ఆ రెండుదేశాల మధ్య తిరిగి నెలకొనగలవని మేము ఆశిస్తున్నాము" అని వారు పేర్కొన్నారు.


ఇతర ప్రవహించు ద్రవములకు

మురికినీళ్ల చేరు తోట్లు, వంచదార ఫ్యాక్టరీలు, రసాయనిక కార్ఖానాలు, బట్టలు మొదలగు చోట్ల తోడుపనులకు ఉపయోగించే పంపుల నమూనాలను చేయుట, తయారు చేయుట ఎంతో కష్టముతో కూడుకున్న పని. కాని ఎన్నో ఏళ్ల అనుభవము మరియు సాంకేతిక జ్ఞానము ప్రతిఫలముగా తయారైన జ్యోతి 'నాన్-క్లాగ్' పంపులు అటువంటి పనులకు దివ్యముగా ఉంటాయి.

జ్యోతి 'నాన్-క్లాగ్' పంపులు మురికినీళ్ళ, రసాయనిక ద్రవములు మరియు పేస్ట్ ... లోహములతో తయారు చేయబడి...

మిస్త

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

నెలలు	పోస్టుద్వారా
రూ. న.పై.	రూ. న.పై.
2 40	2 65
7 00	7 90
14 00	15 50
28 00	31 00

కాశ్మీరు శాలువ

6/- మాత్రమే

X50" కొలతలో మీకు ఇష్ట రంగులో కాశ్మీరు శాలువకు 6/- కే ఇరకును. పోస్టేజి రు 1/50 అదనం. 2 శాలువలకు ఆర్డరిస్తే పోస్టేజి ఉచితం. 3 శాలువలకు ఒక శాలువ ఉచితం.

INDIA SHAWL HOUSE (A.P.M.), Karolbagh, New Delhi-5.

సంగ్రహ ప్రకటనలు

టెండర్లు

1960—61 సంవత్సరమునకు అనంతపురము జిల్లా పరిషత్, అచ్చు, బైండింగు పనులకుగాను సీల్డు టెండర్లు 27—1—1960వ తేదీన 2 గంటల లోపల పంపుకోవలెను. టెండరు షెడ్యూలు నమూనా ఫారములు దరఖాస్తుపైన పంపబడును. (సం.) పి. చెన్నకేశవులు నాయుడు. సెక్రెటరి, జిల్లాపరిషత్, అనంతపురం.

గృహ పరిశ్రమ

కోళ్ళ పెంపకము

కోళ్ల పెంపకము వాటికి తగు చికిత్సలతోసహా తెలుగులో సులభపద్ధతిలో వ్రాసిన పుస్తకము. ఖరీదు: పోస్టేజితోసహా రు. 1/-. మేనేజర్, మణిపాల్ ట్రేడర్సు, 16—6—193, కటంగుడ, హైదరాబాద్.

ప్రకటన

శ్రీ అక్కమాంబా టెక్స్‌టైల్స్ లిమిటెడ్, వెంకటరాయపురం, తణుకు, ప. గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్.

1956 కంపెనీలచట్టం 154వ సెక్షను క్రింద యిందుమూలమున తెలియపరచడమేమనగా మెంబర్ల రిజిస్టరు ఇతర షేరు ట్రాన్సుఫరు పుస్తకములు 5—2—60నుంచి 19—2—60 వరకు (రెండురోజులు సహా) 15 రోజులపాటు మూసివేయబడి వుండును. ఆ సదరుకాలములో షేర్ల ట్రాన్సుఫరు రిజిస్టరు చేయబడదు.

(బోర్డు అనుమతిని)
ఖర్ ప్రసాద్ అండ్ కంపెనీ
(సం.) ఎం. హరిశ్చంద్రప్రసాద్,
మేనేజింగుపార్టనర్
మేనేజింగుఏజంట్లు, తణుకు.

కావలెను

విజయవాడ మునిసిపాలిటి

విజయవాడ మునిసిపాలిటీ టవున్ ప్లానింగు శాఖనందు టౌన్ ప్లానింగ్ సర్వేయర్ తాత్కాలిక ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి. నియామకం తేదీనుంచి నాలుగు నెలలపాటు వుండును. జీతము 70—3—115. ఇవ్వబడును.

అర్హతలు:— బిల్డింగు డ్రాయింగు, ఎస్టిమేషన్, సర్వేయింగు, లెవెలింగు, బిల్డింగు మెటీరియల్ టెస్టింగు పరిజ్ఞానము వుండవలెను.

దరఖాస్తులు 30—1—60 లోగా మునిసిపల్ ఆఫీసు కమీషనర్, అండ్, స్పెషల్ ఆఫీసరుకు చేరులాగున పంపవలెను.

కమీషనరు.

నోటీసు

ది. ఆదవాని మ్యూచుయల్ బెనిఫిట్ పర్మనెంట్ ఫండ్ లిమిటెడ్, ఆదవాని.

1960 సం. ఫిబ్రవరి నెల 8వ తేదీలు సోమవారం ఉదయం 9—30 గంటలకు ఆదవాని మ్యూచుయల్ బెనిఫిట్ పర్మనెంట్ ఫండ్ లిమిటెడ్ కంపెనీ షేరుహోల్డర్ల జనరల్ మీటింగు ఆదవానిలో సదరి కంపెనీవారి రిజిస్టర్డు ఆఫీసులో జరుపబడునని షేరుహోల్డర్లకు ఇందువల్ల తెలుపడమైనది.

విషయములు

28—2—59 తేదీతో అంత్యమైన 91వ ... అందించిన (1) ఆడిట్లు ... ప్రాఫిట్

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్యబహుళ షష్ఠి

1960 జనవరి 20, బుధవారం

బహుళ షష్ఠి ఉదయం 6—36 గం. వరకు
... 5—17 గంటలవరకు
హస్తనక్షత్రం 4—36 గం. వరకు
వర్జ్యం రా 3—15 ను. 4—47 గం.వరకు

1960 జనవరి 20, బుధవారం

భారత కమ్యూనిస్టుల విజాతీయ ధోరణులు

నెహ్రూ ప్రధాని మున్న ఎర్నాకులంలో బహిరంగ సభయందుపన్యసిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ భారత జాతీయతకు గాని, భారత ప్రజల నైతిక విచార ధోరణికిగాని ప్రతినిధి కానేరదని ఉద్ఘాటించినది అక్షరాలా నిజం.

భారత జాతీయతకు భారత కమ్యూనిస్టు లెలా ప్రతినిధులు కారో రుజువుచెయ్యడానికి మన సరిహద్దుపై చీనా చేసిన దురాక్రమణ సందర్భంలో వారు కొట్టిన పల్టీకంటె సరిక్రొత్త నిదర్శనం ఇంకేమి కావాలి? మొదటి కంగారు కొంత సంబాళించుకొని నిలబడ్డ తర్వాత సైనా వారి వైఖరిలో భారత జాతీయత మృగ్యంగానే ఉండిపోయింది. నిజమే, లేనిది కనిపించమంటే ఎలా కనిపిస్తుంది?

శ్రీ డాంగే ప్రభృతులు కొలదిమందిలో ఈ జాతీయత మొదట కొంచెంగా పొటమరింప జూచినమాట వాస్తవం; కాని, జాతీయతకోసమై తమ విజాతీయాభిమానాన్ని వదలుకోడానికి వారు సిద్ధంగా లేరు. పర్యవసానం, వారు కొంతసేపు గుక్కతిరక్క ఉక్కిరిబిక్కిరై తుదకు తమ విజాతీయాభిమానంలోనే ఊపిరి పీల్చుకొని స్వస్థచిత్తులైనారు.

కాని, ఆ స్వస్థచిత్తత వారికి హాయి కూరిస్తే కూర్చవచ్చు గాని, భారతజాతి స్వస్థతకు మాత్రం అది ప్రమాదహేతువే. నలభైవేల చదరపు మైళ్ళ భూభాగాన్ని జబర్దస్తీగా చీనా ఆక్రమించి కూర్చున్నదన్న కఠినసత్యం వారి నేమాత్రం కలవరపెట్టడంలేదు. ఆ దురాక్రమణను ముందు ఉపసంహరించి మరీ మాట్లాడండని మన నెహ్రూ ప్రధాని అంటే వారికది తప్పుగా కనిపిస్తున్నది. దురాక్రమణ దురాక్రమణగానే వుంచి సంప్రతింపులు జరపగోరే చీనా ప్రధాని వాదమే వారికి సబబనిపిస్తున్నది. సరిహద్దురేఖ ఆద్యంతమూ ఇప్పుడు క్రొత్తగా నిశ్చితం కావాలన్న చీనావాదంలోకూడా వారికేమీ వైపరీత్యం గోచరించడంలేదు. ఏది ఎలా ఉన్నా, ఉభయ ప్రధానులూ ముందు కలుసుకొని మాట్లాడితే అన్ని సమస్యలూ సవ్యంగా పరిష్కారం కాగలవని వారి వాదం. అంతే తప్ప, ఈ అడుగు వెయ్యడం భారతజాతికి ఎంత గౌరవ ప్రదమో వారికి ... ఇట్టివారిని భారతజాతీ ...లు కానేరరని ... చాలా ... చడమే. నైతిక ...నిధులు ... ఈ ...శ్వ ...నం ...చ్చ ...వంటి ...ందనేది ఈ ...స్య సూత్రం. ...నికి విశుద్ధమైన సాధన వుండాలన్న నియమం వీరికి లేదు. సాధనలో మాలిన్యం సాధ్యంలో ప్రతిఫలిస్తుందనేది వీరొప్పుకోరు. అందుచే, తాము సాధించిన విజయాల్లోని దోషాలను కనిపెట్టలేకపోవడం వీరి ముఖ్య లక్షణం. ఆ దోషాలు గుణాలుగా వారికి కనిపిస్తాయి. అవే స్వర్గధామం సృష్టించగలవన్నట్లు ప్రచారం చేస్తారు. ఇందలి ప్రమాదం సామాన్యప్రజ ఒకపట్టాన గుర్తించడం కష్టం.

భారతజాతి నైతిక పద్ధతుల నభిలషించే జాతి. శాంతి విధానాల నభిమానించే జాతి. అవినీతికీ దౌర్జన్యానికీ భారతప్రజలు దూరస్థులని దీని అర్థం కాదు. ప్రజాహృదయంమాత్రం నీతికీ శాంతికీ అర్రులు చాస్తుంది. ఆసేతుహిమాచల వ్యాప్తిగల 'ధర్మం' అనే పదం ఈ హృదయాకాంక్షకు చిహ్నమే. రాజాధిరాజులు సైతం ధర్మానికి తలయొగ్గారు. ప్రజలకు స్వస్తి, సకలలోకాలకూ సుఖమూ కలిగేట్లుగా మహీశుల న్యాయ పరిపాలనను విధించిన జాతి మనది. శాంతి సౌభ్రాత్రాల ద్వారా ప్రజకు సుఖం ఆకాంక్షించిన జాతి. వర్గద్వేషం ప్రధాన సాధనగా పెట్టుకొన్న కమ్యూనిస్టులు భారత నైతిక విచార ధోరణికి ప్రతినిధు లెలా అవుతారు?

నెహ్రూ ప్రధాని సోషలిజం ఈ నైతిక విచార ధోరణికి అత్యంత సన్నిహితం. గాంధీజీ ఈవిచారధోరణినే సకల కార్యరంగాలలోనూ ప్రత్యక్షంగా రూపింపజేసి భావితరాల వారికి మార్గదర్శకులైనారు. ప్రభుత్వరంగంలో నెహ్రూ ఆ ధోరణిలోనే కృషిచేస్తున్న విషయం లోకవిదితం. భారత కమ్యూనిస్టుల ధోరణికీ, దీనికీ ఎంత వ్యత్యాసం!

భారతకమ్యూనిస్టుల విచార ధోరణిలో సరియైన మార్పే దైనా వచ్చి ఉంటే అది వారి కేరళరాష్ట్ర పరిపాలన కాలంలోనే సువ్యక్తమై ఉండేది. నియంతృత్వ విధానపూర్వకమైన దౌర్జన్యపద్ధతులను గాక ప్రజాస్వామిక విధానపూర్వకమైనశాంతిపద్ధతులు తా మనుసరింప నిశ్చయించుకొన్నామని వారు చాటుకొన్నదానిలో చిత్తశుద్ధి ఏమైనా ఉండిఉంటే అది కేరళపరిపాలనలో రుజువు చేసి చూపే అమూల్యావకాశాన్ని వారు చేజేతులా జారవిడుచుకొన్నారు. ప్రజాస్వామ్యంపై వారు ప్రకటించిన విశ్వాసం గోముఖవ్యాఘ్రంవంటిదని తమచేతుల్లో సర్వ ప్రత్యక్షం చేశారు. ఈ సందర్భంలో వారు తిన్న దెబ్బనుంచి ఇప్పట్లో కోలుకోడం కల్ల.

అయితే ఒకపట్టాన ఓటమి నొప్పుకోడం వారి స్వభావంలో లేదు. అచిరకాలంలో జరుగనున్న కేరళ యెన్నికల్లో ప్రజానీకం తమపక్షానే ఉన్నదని రుజువుచేసుకోడానికి వారు నానాతంటాలు పడుతున్నారు. కాని వారి కలరూపు స్వానుభవంచే గుర్తెరిగిన కేరళ ప్రజానీకం యీసారి మోసపోదనే మా విశ్వాసం.

గురుద్వారా ఎన్నికలు

అకాలీల విజయం

చండీఘర్, జనవరి 18:—

శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఎన్నికల ఫలితాలు ఇంతవరకు అందినవాటిని ఇవ్వాళ అధికారికంగా ప్రకటించారు.

ఫలితాలు అందిన సంఖ్య మొత్తం 108 స్థానాలలోను మాస్టర్ తారాసింగు సిరోమణి అకాలీదళానికి 104 స్థానాలు లభించాయి. అకాలీలు పోటీలేకుండా ఎన్నుకోబడిన 4 స్థానాలు కూడా ఇందులో చేరి వున్నాయి.

ఇంకా 32 స్థానాల ఫలితాలు తెలియవలసి వున్నాయి.

కమ్యూనిస్టులు బలపరచిన దేశభారత్‌పార్టీకి ఇంతవరకు ఒక్క స్థానం కూడా లభించలేదు.

అనధికార వార్తల ననుసరించి అకాలీలు మొత్తం 140 స్థానాలలోను 134 స్థానాలలో గెలుపొందినటు! తెలుస్తోంది.

రాష్ట్రంలో సిక్కు మత సంస్థల యాజమాన్యాన్ని వచ్చే ఐదు సంవత్సరాలవరకు ఇక అకాలీలు వహిస్తారు.

సద్ సంఘట్ సంస్థ తరఫున ఎన్నుకోబడిన నలుగురు అభ్యర్థులలో ప్రస్తుత శిరోమణి గురు ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు, శాసన సభ్యుడు సర్దార్ ప్రేమ్‌సింగు లాల్‌పురా కూడా వున్నాడు.

మాస్టర్ తారాసింగు అమృతసర్, లూధియానా రెండు నియోజకవర్గాలనుండి ఎన్నుకోబడ్డారు.

ఆయన ప్రత్యర్థులందరూ ధరావతులు కోల్పోయారు.

అకాలీదళానికి చెందిన ప్రతిపక్ష శాసన సభ్యురాలు శ్రీమతి కాన్వరానీ జగదీష్ కౌర్ ఒక్కరే ఈ పార్టీ తరఫున ఎన్నుకోబడిన మహిళ.

మాస్టర్ తారాసింగ్ ప్రకటన

శిరోమణి గురు ప్రబంధక్ కమిటీ ఎన్నికలలో అకాలీ దళం విజయం పొందటం, సత్యానికి నిదర్శనమనీ, సిక్కు మత వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యాన్ని వ్యతిరేకిస్తూ వ్యక్తపరచిన సిక్కుల ప్రజాభిప్రాయమనీ మాస్టర్ తారాసింగు ప్రకటించారు.

భారత రాజ్యాంగంలోఅంతర్భాగంగా పంజాబీ భాషా ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రాన్ని నిర్మించాలని సిక్కు ప్రజానీకం స్పష్టంగా వెలిబుచ్చిన తీర్పు అని మాస్టర్ తారాసింగ్ అన్నారు.

చైనా - తూర్పుజర్మనీ నౌకా, వాణిజ్య సంధి

హాంకాంగు, జనవరి 18:

చైనా, తూర్పుజర్మనీలు నౌకా, వాణిజ్యసంధిపై 1960—62 మధ్యకాలానికి సరుకుల వినిమయ ఒప్పందంపైన సంతకాలుచేసుకున్నాయని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

పెకింగులో యీ సంతకాలు జరిగిన సమయాన చైనా ప్రధానమంత్రి శ్రీ చౌఎన్‌లై కూడా ఉన్నారు.

ఆగ్నేయ ఆసియాలో వార్తాసంస్థల వృద్ధి

బ్యాంకాక్‌లో 25 దేశాల మహాసభ విశేషాలు

బాంకాక్, జనవరి 18:—

ఆగ్నేయఆసియాలో సమాచారసంస్థల అభివృద్ధివిషయమై నేడిక్కడ ప్రారంభమైన 25 దేశాల మహాసభలో, సమితి విద్యా శాస్త్ర విజ్ఞాన సాంస్కృతికసంఘం డైరెక్టర్ జనరల్ డాక్టర్ విట్టోరినో వెకొనీస్ మాట్లాడుతూ, కోట్లకొద్దీ ఆసియావారికి విజ్ఞానం ఇప్పటికీ అందుబాటులోకి రాకుండా వుందని తెలియజేశారు.

ఈవిషయమై సత్వర చర్య తీసుకోనకపోతే ప్రాథమిక మానవహక్కు అయిన సమాచార స్వాతంత్ర్యం వారికి సంబంధించినంతవరకు ఒక నిర్జీకారంగా తయారవుతుందని కూడా ఆయన అన్నారు.

ఈ మహాసభను థాయ్‌లెండ్ ప్రధానమంత్రి ఫీల్డ్ మార్షల్ సరిత్ తనారత్ ప్రారంభించారు. ఆగ్నేయఆసియా దేశాలన్నిటినుంచి, జపాను, యునైటెడ్‌స్టేట్స్, ఆస్ట్రేలియా, బ్రిటన్, ఫ్రాన్సులతో సహా సమితి సాంస్కృతిక సంఘంలోని ఇతర దేశాల నుంచి ప్రతినిధులువచ్చారు.

ఆగ్నేయ ఆసియాలో సమాచార సాధనాల అభివృద్ధికోసం సమితిసాంస్కృతికసంఘపుఆహ్వానాన్ని పురస్కరించుకొని పత్రిక, రేడియో, టెలివిజన్ రంగాలలో నిపుణులైన 30 మంది కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

థాయ్‌లెండ్ ప్రతినిధివర్గ నాయకుడైన శ్రీ ప్రసోంగ్ హాస్సనంద్ మహాసభాధ్యక్షుడుగా ఎన్నికయారు.

భారతదేశపు శ్రీ టి. ఆర్. చారి, వియత్నాం వార్తా సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ గుయెన్ తాయ్ ఉపాధ్యక్షులుగా నియమితులయారు.

శ్రీ ఇ. ఎల్. సొమర్లాండ్ (ఆస్ట్రేలియా) సమాధాన కర్తగా ఎన్నికయారు.

ఈ సమావేశం జనవరి 30 దాకా జరుగుతుంది. వీరు వేర్వేరు బృందాలుగా విడిపోయి వార్తా పత్రికలు, న్యూస్ ప్రింటూ, పత్రికా విలేఖరుల శిక్షణ, వార్తా సంస్థలు, తంతి వార్తా సౌకర్యాలు, రేడియో, టెలివిజన్ మొదలైన అంశాలపైన సూచనలను రూపొందిస్తారు.

శ్రీ రామనాధన్ నివేదిక

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా జెనరల్ మానేజర్ శ్రీ కె. ఎస్. రామనాధన్ ఈ మహాసభ సభ్యులకు ఒక నివేదిక అందజేశారు. ప్రాంతీయ వార్తా విశేషాలను ఎక్కువగా సేకరించాలనే వాంఛ ఆగ్నేయ ఆసియా వార్తా సంస్థలలో చాలా ఎక్కువగా వున్నదని ఇందులో ఆయన తెలియజేశారు.

జాతీయ వార్తా సంస్థల మధ్య వార్తల వినిమయం ఇంకా పెంపొందాలని కూడా ఆయన సూచించారు.

రాకెట్ ప్రయోగాలకు అదనపుమంజూరులు

కాంగ్రెసుకు ఐక్ అభ్యర్థన

వాషింగ్టన్, జనవరి 18:—

మానవుని రోదసీ యాత్ర కృషిని ద్విగుణీకృతం చేయడానికి, కేప్ కానావిరల్ రాకెట్ ప్రయోగ స్థావరాన్ని ఒకదానిని కొత్తగా నిర్మించడానికి ఈ ఆర్థిక సంవత్సరంలో 2 కోట్ల 30 లక్షల డాలర్లు అదనంగా మంజూరు చేయవలసిందని ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు కాంగ్రెసును కోరారు.

రాకెట్ ప్రయోగాలకు అదనపు కేటాయింపు

ప్రసిడెంటు ఐసెన్‌హోవర్ నేడు తనబడ్జెట్ ప్రకటనలో, దేశరక్షణ కృషిని వివరించారు. దాడి జరిగినట్లు హెచ్చరిక వెలువడిన పదిహేను నిమిషాలలో ఆయత్తంకాగల బాంబర్లు, వాటికి తోడుగా టాంకర్లు "చాలావాటిని" సిద్ధం చేయడానికి వీలుకలిగించే చర్యలు తీసుకొనడం జరిగిందని ఆయన తెలియ జేశారు.

యుద్ధ విమాన స్థావరాలను పలు మూలల ఏర్పాటు చేసి, హెచ్చరిక సదుపాయాల ఏర్పాటు చాలావరకు పూర్తి అయిందని కూడా ఆయన కాంగ్రెసు సభ్యులకు తెలియజేశారు.

అదనపు రక్షణకుగాను బలీయమైన బాంబర్లను నిలిపి వుంచే ఏర్పాటులు ప్రారంభించడానికిగాను రక్షణశాఖకు తను అనుమతించాలని కూడా ప్రసిడెంటు తెలియజేశారు.

సోవియట్ విజ్ఞప్తి

సోవియట్ సాయుధ బలాలనుంచి పన్నెండు లక్షల మందిని తగ్గించ డానికితాను తలపెట్టడం ఇతర దేశాలు అనుకరించతగ్గ దవుతుందనే ఆశాభావాన్ని ప్రకటిస్తూ సోవియట్ యూనియన్ ఇవాళ అమెరికాకు ఒక లేఖపంపింది.

సోవియట్ రాయబారి శ్రీ మైకేల్ మెన్షికోవ్ అమెరికా విదేశమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టరును కలుసుకొని ఇరవై నిమిషాలసేపు మాట్లాడిన సందర్భాన ఈలేఖను అందజేశారు.

శ్రీ హెర్టర్ ఏమన్నారో వివరించడానికి రష్యారాయబారి నిరాకరించారు.

ఇదేమాదిరిలేఖలు ప్రపంచంలోని అన్నిదేశాలకు అన్ని పార్లమెంటులకు పంపడం జరుగుతుందని శ్రీ మెన్షికోవ్ తెలియ జేశారు.

లక్నో విద్యార్థుల కొట్లాట

—పలువురికి గాయాలు

(మన విలేఖరి) లక్నో, జనవరి 18:—

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి నగరంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు నేటి ఉదయం యూనివర్సిటీ ఆవరణంలోకి ప్రవేశించటానికి ప్రయత్నించిన సందర్భంలో, అక్కడ కాపలా కాస్తున్న పోలీసులకీ వారికీ మధ్య ఘర్షణ జరిగి 21 మంది విద్యార్థులు, వారి సానుభూతిపరులు అరెస్టు కాబడ్డారు

ఘర్షణ దాదాపు ఒకగంటసేపు జరిగింది. రాళ్ళు విసరబడ్డాయి. అదృష్టవశాత్తూ ఎవరికీ బలమైన గాయాలు మటుకు తగులలేదు.

జూనియర్ పాటశాలలకు చెందిన చిన్న విద్యార్థులు సానుభూతిసూచకంగా తరగతులకువెళ్ళడం మానివేశారు. చేత పుస్తకాలు పట్టుకుని చిన్న చిన్న గుంపులుగా యూనివర్శిటీ దగ్గరకు తరలి వచ్చారు.మధ్యలో అనేకచోట్ల వారికీ,పోలీసులకూ మధ్య ఘర్షణలు జరిగాయి.

యూనివర్శిటీ ఆవరణంలో పోలీసు కాపలా ఏర్పాటు చేయబడి ఇది మూడవరోజు. గడిచిన రెండురోజులలోను విద్యార్థినాయకులు హజరత్‌గంజ్, అమీనాబాద్ బజారులలో 144వ సెక్షనును ఉల్లంఘించి ప్రదర్శనలు జరిపారు.సంఘవిచ్ఛిన్నపరులుకొందరు ఆసందర్భంలో వారితోచేరి అనేకచోట్ల పోలీసులను అల్లరిపెట్టారు.

అరెస్టుకాబడి జైలులో ఉంచబడినవారి మొత్తంసంఖ్య ఇప్పటికి 42.

జరిగిన సంఘర్షణకు సంబంధించి పి. టి. ఐ. విలేఖరి ఇంకా యీ క్రిందివివరాలు అందచేస్తున్నారు.

యూనివర్శిటీకిచెందిన ఒక అధ్యాపకుని అక్రమ ప్రవర్తనకు నిరసనగా విద్యార్థులు గత డిసెంబర్ నెలనుంచి ఆందోళన సాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే. యూనివర్శిటీ డిసెంబరు 10వ తేదీన వాయిదా వేయబడింది. శాంతికి భంగం కలగకుండా కాపాడడానికి గాను జిల్లా మేజిస్ట్రేటు గత శనివారంనాడు 144వ సెక్షన్ జారీచేశారు. యూనివర్శిటీ అనుమతులకు భంగంకలుగకుండా ఆరోజునుంచి యూనివర్శిటీ ఆవరణలో పోలీసు కావలాకూడా ఏర్పాటుచేశారు.

విద్యార్థులు నేడు యూనియన్ భవనంలోకి వెళ్ళడానికి చాలాసార్లు వృథా ప్రయత్నాలు చేశారు. పట్టణాన్నీ, యూనివర్శిటీని కలుపుతున్న గోమతీనది వంతెన దగ్గరచేరి ఆవలివైపుకాపలా కాస్తున్న పోలీసులపై రాళ్ళు విసిరారు. ఏవిధంగానైనాసరే యూనియన్ భవనంలోకి ప్రవేశించాలని విద్యార్థులు నేటిమధ్యాహ్నం చాలాసార్లు ప్రయత్నించారు. అయితే,అధికారులు బలాన్ని ప్రయోగించి, వారిని వెనక్కు నెట్టివేశారు.

కొన్ని కార్ల విధ్వంసం

యూనివర్శిటీకి వెళ్లే రోడ్డుపై ఇప్పపోయే ప్రైవేటు మోటారుకార్లు కొన్ని యీ ఘర్షణలో దెబ్బతిన్నాయి. విద్యార్థులు విసిరిన రాళ్ళు తగిలి వాటి గాజుతలుపులు పగిలిపోయాయి.

యూనివర్శిటీ భవనానికి ప్రక్కగాఉన్న రోడ్డంతా చెల్లాచెదురు గొపడ్డ రాళ్ళతో నిండి పోయింది. నగరంలోని ప్రముఖ న్యాయవాదులు లెజిస్లేటివ్ కవున్సిలు సభ్యులు శ్రీ పుష్కరనాథ భట్ మొదలైన వారు యూనివర్సిటీ ప్రాంతంలో అరెస్టుకాబడిన విద్యార్థులవద్దకువెళ్ళి వారినిచూసి వచ్చారు. పోలీసు అధికార్లతో వీరు సమాలోచనలుకూడా జరిపారు.

డిల్లీకి సోవియట్ అధ్యక్షుని పయనం

మాస్కో, జనవరి 19:—

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు వోరోషిలోవ్ ఇవ్వాళ ఉదయం 9—53 లకు (భారత కాలమానం మధ్యాహ్నం 12—23 మాస్కోనుంచి న్యూఢిల్లీకి బయలు దేరారు.

ఆయనవెంట ప్రథమ ఉపప్రధాని శ్రీ ఫ్రోల్‌కోజ్లోవ్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రసీడియం సభ్యురాలు శ్రీమతి ఎల్. ఫెరీనాఫరుత్సేవా వున్నారు.

తణుకు యువజన ఉత్సవాలు

తణుకు, జనవరి 18:—

తణుకు యువజనసంఘ అధ్వర్యాన సంక్రాంతి సందర్భంలో చెడుగుడు ఆటల పోటీలు సంత మార్కెట్టులో నిర్వహింప బడ్డాయి. 14, 15, 16 తేదీలలో 24 టీములు పాల్గొన్నాయి. ప్రతి రోజు 1000 మంది చూచి ఆనందించేవారు. 16వ తేదీరాత్రి గం. 8—30లకు తణుకు గాంధీచౌకులో శ్రీ చిట్టూరి సుబ్బారావుగారధ్యక్షత వహించారు. తణుకు వైద్యసంఘముతరఫున అధ్యక్షులు భాస్కరరావు, జి. సోమరాజు, డి. గోపాలకృష్ణమూర్తి గార్లు యువజన కార్యక్రమమును అభినందించి, రక్తదానమును యువకులు చేయవలసినదిగా, తణుకు బ్లడ్ బ్యాంకుకు దాతలను సంపాదించ వలసినదిగాను కోరిరి. యువజన సంఘ కార్యదర్శి సంగుల సత్యనారాయణ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టిరి. యువకుల కర్తవ్యాలను గూర్చి వంక సత్యనారాయణ వి. వి. యస్. శర్మగార్లు ఉపన్యసించారు. జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు విడదవోలు మృత్యుంజయ రావుగారు బహుమతులు పంచిపెట్టారు. సీనియర్సులో ఆంధ్ర అమెచ్యూర్‌క్లబ్, ఫ్రెండ్స్ యూనియన్.క్లబ్‌లవారు, జూనియర్సులో ఎమ్. యస్. రెడ్డి మెమోరియల్ కమిటీవారు బహుమతులు పొందిరి. సభానంతరం తణుకు యువజన ప్రజానాట్యమండలివారు "దొంగవీరుడు" అను నాటకము ప్రదర్శించారు. చింతకాయల చంద్రరావుగారు అభివందనము అర్పించారు.

విశాఖపట్టణం

విశాఖపట్టణ ప్రాథమికోపాధ్యాయ సర్వసభ్య సమావేశం శ్రీ పి. కృపానందము అధ్యక్షతను జరిగినప్పుడు ఏకగ్రీవంగా 1960 సం. నకు క్రింది ఆర్గనైజింగు కమిటీని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ ప్రభుదాస్, ఉపాధ్యక్షుడు: శ్రీ యస్. గనిరాజు, కార్యదర్శి: శ్రీ బి. ధావన్, సంయుక్త కార్యదర్శి: శ్రీ పి. వెంకటేశ్వర్లు, కోశాధ్యక్షుడు: శ్రీ బి. సన్నిపాత్రుడు.

పాడేరు ప్రాంతంలో పశువుల పెంపకం

మూఢ నమ్మకాలకు స్వస్తి

హైదరాబాదు, జనవరి 18:—

పాడి పశువులను పెంచటం యజమానికి వినాశకరమని, పాలుపితకటం పాపమనే మూఢనమ్మకాలతో, విశాఖపట్టణం జిల్లాలోని పాడేరు ప్రాంతంలోని వెనుకబడిన జాతులవారు, పాలిచ్చే పశువులను పెంచటం మానివేశారు. ఫలితంగా యీ ప్రాంతం పశు సంపద చాలా హీనంగా వుంది. ఎద్దులను, దున్నపోతులను మాత్రమే పెంచుతున్నారు. ఈ కారణంగా వీటి జాతి బలహీనమై పోతుంది. ఈప్రాంతంవారంతా అదృష్టంమీద భారం వేసి బ్రతికేవారు కాబట్టి మంచి మేత విషయంలోకూడా శ్రద్ధతీసుకోరు.

బహుళార్థ సాధక ప్రయోగాత్మక ప్రణాళిక అమలు లోకి రాగానే బ్లాక్ అధికారులు వీరి శక్తి సామర్థ్యాలను ధారపోసి, యీ మూఢ నమ్మకాలను విచ్ఛిన్నం చేయటానికి ప్రచారం సాగించి కృతార్థు లయ్యారు. సింధీజాతి ఆబోతులను, ముర్రాజాతి గేదెలనుకూడా వీరు దిగుమతి చేశారు. మండ్యజాతి గొర్రెపోట్టేళ్ళనూ ఆడగొర్రెలనూ దిగుమతి చేశారు. పాలు పితకటం గురించి ప్రచారం చేశారు. ప్రస్తుతం యీ ప్రాంతం ప్రజలు పాడి పశువులను పెంచుతూ, పశు సంపదను అభివృద్ధిచెయ్యటంలో మంచి ఆసక్తిచూపుతున్నారు.

ఆదోనికి స్వామి కేశవయ్యా రాక

ఆదోని, జనవరి 18:—

స్వామి కేశవయ్య ఇటీవల ఇక్కడకు వచ్చినప్పుడు శ్రీ హెచ్. సి. మాణిక్యరెడ్డి శ్రీధర్మరెడ్డి, తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు.

ద్వారకా టాకీసులో శ్రీ వెంకటేశ్వరమహత్యం సినిమా విడుదల సందర్భంగా మాట్లాడుతూ సాయిబాబా ఎలా తన అశేష భక్తులకు సహాయపడిందీ వివరించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ సాయిబాబాలకు గల సన్నిహితత్వాన్ని గురించి వివరించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి మానవాళిని అజ్ఞానంనుండి ఉద్ధరించటానికి కృషి చేస్తాడు. దయాసముద్రుడు. ఎవరు తన్ను ప్రార్థించినా, ఎట్టి జాప్యం లేకుండా సహాయపడతాడు. భక్తులు చేసిన పనులకు తనమీదే బాధ్యత వేసుకొని, తన భక్తులను తాను అన్ని విధాలా సంరక్షిస్తాడు. ఇంతకీ భగవంతుని దయ ఎలా ఉండినదీ అనుభూతిద్వారా తెలుసుకోవలసిందేకానీ, వర్ణించ నలవి కాదన్నారు.

తర్వాత బళ్ళారికి స్వామి కేశవయ్య వెళ్ళారు. అక్కడ తమ దర్శనానికి ఎదురుచూస్తున్న గ్రామస్థుల నుద్దేశించి శ్రీ సాయిబాబా బోధలను అనుసరించాలనీ, అప్పుడుఆధ్యాత్మిక, నైతిక మానసిక రంగాలలో సత్ప్రయోజనాలను సాధించ వీలున్నదనీ ఉద్బోధించారు. అక్కడ శ్రీ హెచ్. సీతారామరెడ్డి గృహంలో పూజలు జరిపారు. అనేకమంది హాజరైనారు.

ఆతర్వాత ఆదోనికి తిరిగివచ్చి, మద్రాసు మెయిల్‌లో వెళ్ళిపోయారు.

సొరచేప నూనె, చేప పొట్టు ఫ్యాక్టరీల నిర్మాణ పథకం

సముద్రపు రొయ్యలు విదేశాలకు ఎగుమతి: ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

హైదరాబాద్, జనవరి 18:—

రాష్ట్రంలో చేపలుపట్టే కేంద్రాలలో తయారుచేసే సొరచేపనూనెను శుభ్రపరచి మనుష్యులు సేవించటానికి ఉపయోగపడే సొరచేప నూనెను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఆంధ్రకోస్తాలో సొరచేపలు విరివిగా లభిస్తున్నాయనీ, ప్రయోగాత్మక చేపలవేటలో ఈ సంగతి తెలిసిందనీ, కొత్తరకపు వలలతో, ఆధునిక పద్ధతిలో సొరచేపలను ఎక్కువగా పట్టడానికి వీలవుతుందనీ అధికార ప్రతినిధి ఒకరు తెలియబరిచారు.

రాష్ట్రంలో యిప్పుడు సొరచేపనూనెను ఉత్పత్తిచేసే 'ఫ్యాక్టరీ లేదు. కాని ఈ నూనెను చాలామంది వాడుతున్నారు. అదిన్నీగాక సొరచేప నూనె దిగుమతిపై కట్టుబాట్లను ప్రవేశపెట్టడంతో దీనిని కావాలనే వారిసంఖ్య చాలా పెరిగింది. ఫ్యాక్టరీ నిర్మాణానికి రెండులక్షల రూపాయలు మాత్రం ఖర్చవుతాయి. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం రాష్ట్ర అవసరాలు, ఇరుగుపొరుగు రాష్ట్ర అవసరాలు తీరుతాయి.

చేపపొట్టు ఉత్పత్తి ఫ్యాక్టరీ

ఇదిగాక చేపపొట్టు తయారుచేసే ఫ్యాక్టరీనికూడా ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తూందని ఈ ప్రతినిధి చెప్పారు. చేపపొట్టుకు స్వదేశంలోనేగాక, విదేశాలలోనూ గిరాకీ వుంది.

రాష్ట్రంలో చేపపొట్టును తయారుచేసే ఫ్యాక్టరీని ఉప్పాడలో నెలకొల్పా లనుకుంటున్నారు. చేపలుపట్టే కేంద్రాలలో ఇప్పటి కేంద్రమే పెద్దది. పలురకాల చేపలు యిక్కడ లభ్యమవుతున్నాయి. ఈ చేపలరకాలలో చాలావాటిని తినరు. అందుచేత వీటికి పెద్దధర రాదు. వీ టన్నింటినీ లాభసాటిగా చేపల పొట్టుగా మార్చవచ్చు. సొరచేపలనుంచి నూనె పిండివిమ్మట మిగతాభాగాన్ని పొట్టుగా తయారు చేయవచ్చు.

అమెరికాకు ఎగుమతి

కొన్ని రకాల చేపలను మంచులో భద్రపరిచి కొద్దికాలంలో రాష్ట్రప్రభుత్వం అమెరికాకు ఎగుమతి చేస్తుంది. దీనివలన విదేశమారకం లభిస్తుంది. సాలీనా ఏడులక్షల రూపాయలు విదేశమారకం లభింపగలదని ఈ ప్రతినిధి వివరించారు.

ఆంధ్రకోస్తాలో దొరికే పెద్దపెద్ద సముద్రపురొయ్య చేపలకు, మంచినీటిలో దొరికే చేపలకు విదేశాలలో ఎక్కువ గిరాకీవుంది. ఎండు రొయ్యలను యిప్పటివరకు మలయా, సింగపూర్ బర్మా, మొదలగు దేశాలకు ఎగుమతి చేస్తున్నారు.రొయ్యలనేగాక మిగతారకాల చేపలను అమెరికా,యూరప్‌దేశీయులు ఆప్యాయంగాతింటారు.

ఆంధ్రకోస్తాలో దాదాపు 250 టన్నుల రొయ్యచేపలు సామాన్యంగా మిగులుతూంటాయి. చేపలను మంచులో భద్రపరిచి విదేశాలకు ఎగుమతి చెయ్యడంలో మొదటిప్రయత్నం అప్పుడే జరుగనున్నది.విశాఖపట్టణంలో మంచుతోచేపలనుభద్రపరిచేకేంద్రాన్ని ఏర్పాటుచేయాలనుకుంటున్నారు. భారతదేశంలో సాంకేతిక సహకారసంఘం ఈ కేంద్రానికి సహాయం చేస్తుంది.

రెండవ ప్రణాళిక అంతమయ్యేలోపల ఆధునిక పద్ధతిలో చేపలను మందుతో భద్రపరిచే మూడు ఫ్యాక్టరీలను ప్రభుత్వం ఏర్పాటుచేయాలనుకుంటూందని ఈ ప్రతినిధి చెప్పారు. విశాఖపట్టణం, హైదరాబాద్, నిజాంసాగర్, ఈ మూడుచోట్ల వాటిని ప్రభుత్వం నెలకొల్పా లనుకుంటూంది.

మూడవ ప్రణాళికాకాలంలో యింకా రెండు ఫ్యాక్టరీలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందన్నారు.

రాజాజీ

పాటియాలా, జనవరి 19:—

స్వతంత్రపార్టీ వ్యవస్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి మార్చి ఆఖరువారంలో పంజాబులో పర్యటిస్తారని భావించబడుతోంది.

ఆయనకు పంజాబు రాష్ట్ర కార్యాలయం మూడురోజుల కార్యక్రమం ఏర్పాటు చేస్తోంది. పంజాబు రాష్ట్రంలోని పంజాబీ భాషాప్రాంతంలో రెండురోజులు, హిందీ భాషా ప్రాంతంలో ఒక రోజు కార్యక్రమం ఏర్పాటు చేయబడుతోంది.

కేరళ ఎన్నికలు

వివిధపక్షాలచే భారీయెత్తున ప్రచార ప్రారంభం

త్రివేండ్రమ్, జనవరి 18:—

కేరళలో ఎన్నికలయుద్ధం ఉగ్రరూపం దాల్చటంతో, పోటీ చేస్తున్న వివిధ రాజకీయ పక్షాలవారు తీవ్రస్థాయిలో ప్రచారం ప్రారంభించారు. భారతదేశంలో ఇంత తీవ్ర పోటీగల ఎన్నికలు బహుశా ఇవేనేమో. పోలింగుకు ఇక రెండు వారాలు మాత్రమే ఉన్నది.

అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ప్రచారం సాగిస్తున్నారు. ఓటర్లను వశపరచుకోవటానికి దీన్ని ముఖ్యమైన సాధనంగా వారు ఎంచుకున్నట్లు తోస్తున్నది. ప్రధాన పక్షాలైన కాంగ్రెస్, ముస్లింలీగు, పి. ఎస్. పి. ఫ్రంట్ అభ్యర్థులుగాని, కమ్యూనిస్టు అభ్యర్థులుగాని, ఇందుమిందు అంతా ఒకే పద్ధతిలో ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు.

ఇంటింటికీ వేట

ప్రతి నియోజకవర్గంలోను వార్డు వార్డుకు ఉభయపక్షాలవారు ఎన్నికలకమిటీలు నెలకొల్పారు. తర్వాత ప్రతివార్డును విభజించి ఇన్ని ఇళ్లకు చొప్పున ఓటర్లను కనిపెట్టుకొని ఉండటానికి దళాలను ఏర్పాటు చేశారు.

ఈ లోగా వివిధపార్టీలకు చెందిన రాష్ట్ర నాయకులు, అఖిలభారత నాయకులు రాష్ట్రం అంతటా పర్యటిస్తూ ఎన్నికలసభల్లో ప్రసంగాలు గావిస్తున్నారు. వారి వారి పార్టీ కార్యకర్తలకు ఆదేశాలు ఇస్తున్నారు.

గోడలపై దాడి

ఇక రోడ్లమీద, గోడలమీద నినాదాల విషయం అయితే వేరే చెప్పక్కరలేదు. మొత్తం రాష్ట్రం అంతటా వాటితో నింపేశారు. నినాదాలు వ్రాయబడకుండా ఖాళీగా ఉన్నగోడ మచ్చుకైనా కూడా లేదు. కాంగ్రెసు, పి. ఎస్. పి.,ముస్లిమ్ లీగ్, ఫ్రంట్, వారైతే "చైనా పంచమాంగ దళాన్ని తరిమివేయం" అనేనినాదంతో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఇక కమ్యూనిస్టు లైతే 'సుస్థిర ప్రభుత్వంకోసం కమ్యూనిస్టులకు ఓటువేయం' అని నినాదాలు చేస్తున్నారు.

ఓటర్లను ఆకర్షించటానికి వివిధపార్టీలవారు వాడుకలో పెట్టిన మరొకసాధనం ఏమిటంటే రోడ్డు జంక్షన్లలోను, చెట్ల చిటారుకొమ్మలమీద చాలా ఎత్తుగా జెండాలు ఆయా పార్టీల తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్యను సూచిస్తూ కాంగ్రెస్ తరఫున 81, పి. ఎస్. పి. తరఫున 33, ముస్లింలీగ్ తరఫున 12 పెద్ద పెద్ద ఎత్తయిన జెండాస్తంభాలు తిరువాన్కూర్ కొచ్చిన్ ప్రాంతం అంతటా దర్శనం ఇస్తున్నాయి. కమ్యూనిస్టులుకూడా సుత్తి కొడవలి జెండాలను చాలా ఎత్తులో ఎగురవేశారు.

రాష్ట్రం అంతటా విస్తృతంగా పర్యటించిన పి.ఎస్.పి. నాయకుడు శ్రీ అశోక్‌మెహతా ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టులకోటమే తథ్యమేననీ, యునైటెడ్ ఫ్రంట్‌కు 60 లక్షల ఓట్లుదాకా వస్తే,వారికి 15 లక్షలమించి రావని అన్నారు. గడిచిన ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీకి 20.59 లక్షలఓట్లువస్తే, కాంగ్రెస్, ముస్లిమ్‌లీగ్, పి. ఎస్. పి. పార్టీలు మూడింటికి కలిసి 31.14 లక్షల ఓట్లు వచ్చాయి.

కేరళ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎమ్. ఎస్. గోవిందన్‌నాయర్ అయితే, ప్రజల ధోరణిలో విస్పష్టమైన మార్పు కావస్తున్నదనీ, కమ్యూనిస్టుపార్టీకి ఈసారి వెనుకటికంటె ఎక్కువ స్థానాలు వస్తాయనీ అంటున్నాడు. గడిచిన ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ 35 శాతం ఓట్లతో 60 స్థానాలు గెల్చుకున్నది. పార్టీ మద్దత్తులో అయిదుగురు స్వతంత్రులుకూడా గెలిచారు.

కాంగ్రెస్, పి. ఎస్. పి., ముస్లిమ్‌లీగ్‌పార్టీలు కలియుటంమూలంగా 63 ద్విసభ్య నియోజకవర్గాలలో త్రిముఖ పోటీలు, బహుముఖపోటీలు తప్పిపోయాయి. ఇవిగాక ఏడు ద్విసభ్య నియోజకవర్గాలలో ప్రతి రెండు స్థానాలకు నలుగురు మాత్రమే పోటీచేస్తున్నారు.

ఇక మిగిలిన 43 నియోజకవర్గాలలో 34 చోట్ల త్రిముఖపోటీలు, మిగిలినచోట్ల బహుముఖ పోటీలు జరుగుతున్నాయి. గడిచిన ఎన్నికల్లో 53 నియోజక వర్గాలలో త్రిముఖపోటీలు, 35 చోట్ల బహుముఖ పోటీలు జరిగాయి. ప్రస్తుతం యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పడిన పార్టీలు ఆనాడు ఒకరితో ఒకరు పోటీచేయుటమే దీనికి కారణం.

గడిచిన ఎన్నికల్లో మాదిరిగానే రాష్ట్రం అంతటా ఈసారి పోలింగు ఒకేరోజులో జరిగి ఫలితాలు మర్నాడు ప్రకటించబడుతాయి. మొత్తం 8,769 పోలింగు కేంద్రాలలోను ప్రతి కేంద్రంలో గంటకు 100ఓట్లు పడతాయని అధికార్లు భావిస్తున్నారు.

బ్యాలెట్ కాగితాలపై గుర్తులుపెట్టే పద్ధతిని కూడ ఈఎన్నికల్లో ప్రవేశపెడుతున్నారు. రాష్ట్రప్రాతిపదికపై ఈపద్ధతిని ప్రవేశపెట్టటం దేశంలో ఇదే ప్రథమం కాబోతున్నది.

ఎన్నికలలో పోటీచేస్తున్న ఇతర పార్టీలు: రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, కేరళ సోషలిస్టు పార్టీ, లోహియా సోషలిస్ట్‌పార్టీ, జనసంఘం, వరుసక్రమంగా వీరు పోటీచేస్తున్న స్థానాల సంఖ్య: 18, 13, 4, 3.

వ్యాపారాభివృద్ధి

(1వ పేజీ తరువాయి)

నిమూహాలను ఉద్దేశించి ప్రసంగాలుచేశారు. ఈనియోజకవర్గంలో ప్రజాసోషలిస్టులు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా పోటీచేస్తున్నారు.

కమ్యూనిస్టులను తరిమివేయటానికి కేరళ ప్రజలంతా ఏకంకావటం ఒక మహత్తర విజయమనీ, ఆయన అన్నారు. కమ్యూనిస్టులకు వోటు చేస్తే, ప్రమాదకరం అని గడచిన ఎన్నికల్లో తను ప్రజలను హెచ్చరించాననీ, అయితే ఆ ప్రమాదం ఎటువంటిదో కమ్యూనిస్టులు స్వయంగా రుచిచూపించారు కనుక ఈసారి ఎన్నికలలో యునైటెడ్‌ఫ్రంట్‌కు మంచి మెజారిటీ లభిస్తుందని ఆశిస్తున్నానని, శ్రీ మొరార్జీ అన్నారు.

అంతేకాక అంతమాత్రంతో సరిపోదు. కమ్యూనిస్టులకు ఈసారి ఘోరపరాజయం సంభవించాలి. కేవలం ఒక్క స్థానాలవిషయంలోనేకాదు, ఓట్లుకూడా బాగా తగ్గిపోవాలని శ్రీ దేశాయ్ హెచ్చరించారు.

దక్షిణాది భాషలు: వాటి అవసరం

మైసూరు, జనవరి 16:—

"తమిళ సాహిత్య విద్యార్థులు తమ సొంత భాషా సాహిత్యాలను, పరిశోధనా పటిమను పెంపొందింప చేసుకోవడానికి ద్రావిడ భాషలోని వేరొక భాషా సాహిత్యాలను విధిగా నేర్చుకోవాలి" అని సంక్రాంతి పండుగనాడు మైసూరు విశ్వవిద్యాలయ తమిళ విద్యార్థి సంఘంలో ఉపన్యసిస్తూ ఉదకమండలం మునిసిపల్ హైస్కూల్ తమిళ పండితుడు విద్వాన్ కె. నారాయణన్ గారు అన్నారు. విశ్వవిద్యాలయ తమిళ శాఖాధ్యక్షుడు శ్రీ పి. ఆర్. వెల్లప్పన్ అధ్యక్షత వహించారు.

శ్రీ నారాయణన్ ఉపన్యసిస్తూ, ఆయా విషయంలో ముందంజవేసిన మైసూరు విశ్వవిద్యాలయాన్ని (కన్నడ ఎం. ఏ. తరగతులలో తమిళం లేక తెలుగు—ఆయా భాషా సాహిత్యాలను వీరు అభ్యసిస్తున్నారు.) తెలుగు అనర్సు కూడా ఎం. ఏ. తరగతులకు తమిళం లేక కన్నడం భాషా సాహిత్యాలను ప్రవేశపెట్టిన ఆంధ్ర, వెంకటేశ్వర, ప్రవేశపెట్టనున్న ఉస్మానియా విశ్వవిద్యాలయాలను కొనియాడారు.

మద్రాసు, అన్నామలై విశ్వవిద్యాలయాలు కూడా తమిళ ఎం. ఏ. తరగతులకు తెలుగు, కన్నడం లేక మళయాళం భాషలలో ఒకదానిని విధిగా పాఠ్యప్రణాళికలో చేర్చాలని ఆయా విశ్వవిద్యాలయాధికారులను కోరారు. తమిళం, కన్నడ భాషల సన్నిహితత్వాన్ని తమిళంనుండి జన్యాలైన తెలుగు భాషా పదాలకు అనేకం పేర్కొన్నారు. శ్రీ నారాయణన్ తెలుగు మాతృభాషగా గల తమిళ పండితుడు.

సంక్రాంతి పండుగ వైశిష్ట్యాన్ని గూర్చి తాను రచించిన తమిళ పద్యాలను శ్రావ్యంగా చదివి వినిపించారు. శ్రీ పి. ఆర్. వెల్లప్పన్ అభినందనా అర్పించారు.

సహారాలో అణ్వాస్త్ర పరీక్షాసన్నాహాలు

"సంతృప్తికరం" అని రక్షణమంత్రి ప్రకటన

పారిస్, జనవరి 17:—

ఫ్రాన్సు తన మొట్టమొదటి అణ్వాస్త్ర పరీక్ష జరిపినప్పుడు అమలుజరిగే విమానాశ్రయ నిర్వహణ ఎలా అమలు జరుగుతుందో ఫ్రాన్సు రేపటినుంచి పరీక్షించి చూస్తుందని ఫ్రెంచి రక్షణశాఖ నేడు ప్రకటించింది.

"ఈ పరీక్షలు వచ్చే మాసాలలో జరుగుతాయి. విమానసర్వీసులకు సాధ్యమైనంత తక్కువ అవరోధాలు కలిగేటట్లు గా కూడ జరుగుతాయి" అని ఈ ప్రకటన తెలియజేస్తున్నది. ఈ ప్రకటన ఇంకా ఇతర వివరాలనేమీ తెలియజేయడంలేదు.

ఫ్రెంచి రక్షణమంత్రి ఎమ్. జాక్వెస్ సేస్టెల్ నిన్నను నైపీలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఫ్రాన్సు ప్రథమ అణ్వాస్త్ర పరీక్షా సన్నాహాలు "సంతృప్తికరంగా వున్నా" యని అన్నారు. సహారాలోని రెగ్గన్ పరీక్షా కేంద్రాన్నుంచి ఆయన గతరాత్రే ఇక్కడకు వచ్చారు.

తటస్థ విధానం

నైజీరియా ప్రధాని విమర్శ

సర్దూనా, జనవరి 17:—

సొకోటో సర్దూనా, ఉత్తర నైజీరియా ప్రధాని అయిన అల్హాజీగెరియా నేడిక్కడ మాట్లాడుతూ, ఈనాడు ఎవ్వరూ తమ కాళ్లపై తాను నిలువజాలడనీ, అందువల్ల తాటస్థ్యానికి తావే లేదని తెలియజేశారు.

మద్రాసు ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్.

38, వైట్సురోడ్డు, రాయపేట, మద్రాసు—14.

మద్రాసు గవర్నమెంటుచే ఫిక్సెడ్ డిపాజిట్లు గ్యారంటీ చేయబడినవి.

1—7—1959 నుంచి మా ఫిక్సెడ్ డిపాజిట్లకు దిగువ తెలిపిన రేట్ల ప్రకారం వడ్డీ ఇవ్వబడును.

1 సం. — సాలుకు 3 1/2%	3 సం. — సాలుకు 4 1/4%
2 సం. — „ 4%	4 సం. — „ 4 1/2%

5 నుంచి 20 సం. వరకు — సాలుకు 4 3/4%

ఒక్కొక్క డిపాజిట్టుకు కనీస మొత్తం రు. 5000/—

మా ఫిక్సెడ్ డిపాజిట్లకు సొమ్ము దిగువ బ్యాంకులు వారి అన్ని బ్రాంచీలలోను తీసుకొని వారి మద్రాసు ఆఫీసులలోని మా ఖాతాలకు ట్రాన్సువరు చేయుదురు.

1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.	7. కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్‌సిండికేట్‌లిమిటెడ్.
2. ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.	8. దేవకరన్ నాన్‌జీ బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్.
3. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్.	9. ఇండో కమర్షియల్‌బ్యాంక్ లిమిటెడ్.
4. బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్.	11. బ్యాంక్ ఆఫ్ బికనీర్ లిమిటెడ్.
5. యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.	
6. కెనరా బ్యాంక్ లిమిటెడ్.	

మీ ఉపయోగము కొరకు ట్రస్టీసర్టిఫికేట్ చలానులు సప్లయిచేయబడును.

వివరములకు: శీరముకకు. రూల్సుకు వ్రాయండి.

ఎస్. రాజరత్నం, సెక్రటరీ

శ్రేష్ఠతకు చిహ్నము

Regd: 1947 Ellora

Electrical Accessories

Phone: 34179 Grams: ELLORART

ELLORA ART INDUSTRIES
Lohar Chawl, Bombay-2

MEI "STANDARC" HEAVY-DUTY
A.C. ARC WELDERS
Manufactured by THE MYSORE ELECTRICAL INDUSTRIES LTD., Bangalore.

FOR WELDING THE EFFICIENT WAY!
Portable, oil immersed, affording step-less variation of welding current. Welding range: 40/275 amps. off 400V. 50 cycles, 3 phase

For Details :- IAEC

INDUSTRIAL & AGRICULTURAL ENG. CO. (HYD) LTD.
Phone: 34481 Gunfoundry, Hyderabad-A.P. Grams: PUMPS
Associated Offices at: BOMBAY, CALCUTTA, BANGALORE, MADRAS, NEW DELHI.



అఖిల భారత కాంగ్రెసు సంఘ విషయ నిర్ణయసభలో శ్రీయుతులు జగజీవన్‌రామ్, యు. యన్. డేబర్, యస్. కె.పాటిల్

ఆస్వాన్ డాము ద్వితీయ ఘట్టానికి రష్యా సాయం

తాము సహాయం చేసే యోచన లేదని ప్రపంచ బ్యాంకి ప్రతినిధి ప్రకటన

కైరో, జనవరి 18:—

ఈజిప్టులో ఆస్వాన్ హైడాము నిర్మాణంలో ద్వితీయ ఘట్టాన జరుగవలసిన కృషికి పెట్టుబడి పెట్టడానికి రష్యా అంగీకరించిందని నేడిక్కడ అధికారపూర్వక ప్రకటన జరిగింది.

ప్రెసిడెంట్ నాసర్, సోవియట్ ప్రధానమంత్రి ఎ నికితా కృశ్చేవ్‌లమధ్య నడిచిన లేఖలలో ఈ ఒప్పందం ఉన్నట్లు ఈ ప్రకటన తెలియచేస్తున్నది.

1956 లో సూయజ్ సంక్షోభం కొద్ది రోజులకు పూర్వం డాము నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తానంటూ తాను చేసిన తాత్కాలిక సూచనలను అమెరికా ఉపసంహరించుకున్నది. బ్రిటన్ ప్రపంచబ్యాంకుకూడా చేసిన యిటువంటి ప్రతిపాదనలే ఫలప్రదం కాలేదు.

రెండు సంవత్సరాల అనంతరం ఈ డాము నిర్మాణపు తొలిఘట్ట కృషికి యునైటెడ్‌అరబ్ రిపబ్లిక్‌కు నాలుగుకోట్ల రూబుల్సు రుణమివ్వడానికి తాను సమ్మతించినట్లు రష్యా ప్రకటించింది.

ప్రపంచంలో మానవుడు నిర్మించిన జలాశయాలన్నింటికన్నా పెద్దదికాగల ఈ డాము నిర్మాణానికి ఇచ్చిన అప్పును తిరిగి చెల్లించటం మూడు ఘట్టాలలో నిర్మాణంకానున్న ఈ డాము నిర్మాణంలో మొదటిఘట్ట పని పూర్తికాగానే ప్రారంభం కావలసి వుంది.

మొదటిఘట్టాన్ని నిర్మాణానికి యిచ్చిన వద్దనే రెండవఘట్టం నిర్మాణానికికూడా సోవియట్ యూనియన్ పెట్టుబడి పెడుతుందని నేటి కైరో అధికారప్రకటన తెలియజేస్తున్నది.

సోవియట్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఇగ్నాటోవ్ నోవికోవ్, ప్రెసిడెంట్ నాసర్‌ల మధ్య రెండుగంటలపాటు యిక్కడ సమావేశం జరిగిన అనంతరం నేటి ప్రకటన వెలువడింది. ఈ సమావేశ సందర్భాన ప్రెసిడెంట్ నాసర్‌కు శ్రీ కృశ్చేవ్ పంపిన ఒక సందేశాన్ని అందజేయడం జరిగింది.

పెట్టుబడి ఆలోచన ప్రపంచ బ్యాంకుకు లేదు

ప్రపంచబ్యాంకు ప్రతినిధి ఒకాయన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, ఈజిప్టులో అస్వాన్‌డాము నిర్మాణంలో కొంతభాగానికి పెట్టుబడిపెట్టే ఆలోచన ప్రపంచబ్యాంకికి లేదని తెలియజేశారు.

నైల్‌నదిపై జరుగుతున్న బృహత్ నిర్మాణంలో తరువాత ఘట్టాలకు ప్రపంచబ్యాంకి రుణమివ్వడాన్ని అమెరికా బలపరుస్తోందంటూ గత బుధవారంనాడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నమీదట ఈ బ్యాంకువారు వెలిబుచ్చిన మొట్టమొదటి అధికారపూర్వక అభిప్రాయమిది.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రత్యేకంగా అస్వాన్‌డామును గురించిగాక, స్థూలంగా మధ్య ఆసియాక ఆర్థికసహాయాన్ని గురించి ప్రస్తావించినట్లు, తాము విశ్వసిస్తున్నట్లు అమెరికా ఉద్యోగులు తెలియజేశారు.

కెన్యా రాజ్యాంగసభ సమావేశం బహిష్కరణ

ఆఫ్రికన్‌లచే ఎన్నుకొనబడిన ప్రతినిధుల చర్య

లండన్, జనవరి 18:—

కెన్యా రాజ్యాంగసభ సమావేశ ప్రారంభోత్సవాన్ని, శ్రీ టామ్ ఎంబోయా, శ్రీ రొనాల్డ్ న్గాలాం నాయకత్వాన ఆఫ్రికన్‌లచే ఎన్నుకోబడిన ప్రతినిధులు బహిష్కరించారు.

ఆ సమావేశంలో శ్రీ పీటర్ కొయినాంగి ప్రత్యేక ద్వితీయ సలహాదారుడుగా పాల్గొనాలనే వారిసూచన నిరాకరించబడినందుకు అసమ్మతిసూచకంగా వారు ఈ బహిష్కరణ జరిపారు.

మావ్‌మావ్ ఉద్యమంతో శ్రీ కొయినాంగికి సంబంధం వున్నదనీ, కెన్యాకు తిరిగి వచ్చిన పక్షంలో నిర్బంధంలో వుండాలనే ఆంక్ష ఆయనమీద వున్నదనీ కలోనియల్ ఆఫీస్ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ కలోనియల్ శాఖ కార్యదర్శి శ్రీ మెక్‌లాయిడ్ బహిష్కరణ విషయాన్ని ప్రస్తావించారు. "ద్వితీయ సలహాదారుని నియమించటం అనే అంశం కష్టసాధ్యమైనదేమీ కాదు. కాని, ఆ పదవికి ప్రతిపాదించబడినవారు ఏడునంవత్సరాల క్రితం కెన్యాలో జరిగిన దురదృష్టకరసంఘటనలకు తత్పూర్వపానంగా నెంకొన్న అసాధారణ పరిస్థితికి బాధ్యులని కెన్యా ప్రభుత్వం భావిస్తోంది" అని శ్రీ మెక్‌లాయిడ్ అన్నారు.

ఆస్ట్రియా ఆర్థికమంత్రి

వ్యాపారవిస్తరణ చర్చలకై భారత పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 17:—

ఆస్ట్రియా ఆర్థికమంత్రి శ్రీ రీన్‌హార్డ్ కమిట్జ్ భారతదేశంఆస్ట్రియాలమధ్యవ్యాపారవిస్తరణపై భారతప్రభుత్వంతో సంప్రదింపులు జరుపడానికి గాను కరాచీనుంచి విమానంలో నేటిరాత్రి ఇక్కడకు వచ్చారు.

డాక్టర్ కమిట్జ్ కేంద్ర ఆర్థిక మంత్రిని, వాణిజ్య పరిశ్రమల మంత్రిని, ఈ శాఖల ఉద్యోగులను, ప్లానింగు కమిషన్‌వారిని కలుసుకుంటారు. ఆయన రాజధానిలో వారంరోజులపాటువుంటారు.

ఆయన పాలంవిమానాశ్రయం చేరగానే, వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానందకానుంగో, ఆర్థికశాఖ సహాయకార్యదర్శి శ్రీ జగన్నాథన్, ఇండియాలో ఆస్ట్రియా రాయబారి డాక్టర్ హలూసా ఆయనకు స్వాగత మిచ్చారు.

డాక్టర్ కమిట్జ్ రేపు ఉదయం శ్రీ కానుంగోను, శ్రీ మనూభాయ్ షాను కలుసుకొంటారు.

వైస్ ఛాన్సలర్ (ఉపప్రధాని) డాక్టర్ బి. పిట్టర్మన్ రేపు సాయంత్రం ఇక్కడకు రావలసి వుంది. మూడురోజులపాటు వుండిపోవడానికిగాను ఆయన ఇక్కడకు వస్తున్నారు.

ఈ నాయకులిద్దరూ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను మంగళవారంనాడు కలుసుకుంటారు. ప్రపంచవ్యవసాయ ప్రదర్శనను కూడా వారు సందర్శిస్తారు.

డాక్టర్ పిట్టర్మన్ జనవరి 20 న ఇక్కడినుంచి వెళ్లిపోతారు. డాక్టర్ కమిట్జ్ 21 న ఇక్కడనుంచి కలకత్తా వెళ్లి అక్కడ ఒకరోజు ఆగి తరవాత భారతదేశాన్నుంచి వెళ్లిపోతారు.

కాంబేలో నూనె అవకాశాలు

చాలా ఆశావంతంగా వున్నాయని శ్రీ మాలవీయ ఉద్ఘాటన

జనవిలేఖరి మద్రాస్, జనవరి 18:—

"కాంబేలో నూనె లభించే అవకాశాలు చాలా ఆశావంతముగా పెరుగుతున్నాయని" నూనెగనుల శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు ఇక్కడ మా ప్రత్యేక విలేఖరితో అన్నారు.

కాంబేలో నాల్గవ పరిశోధనాకూపం త్రవ్వుతూ వెలిభించిన విషయమై నేటిఉదయం పత్రికలలో వెలువడ్డ వార్తలను ఆయనపై దృష్టికితెచ్చి యితర వివరాలను తెలియచేయమని కోరిన సందర్భంలో శ్రీ మాలవియా పైవిధంగా అన్నారు.

ఇతర వివరాలు అందజేయడానికి ఆయన అంగీకరించలేదు. కాంబేలో నూనె లభించే అవకాశాలకు సంబంధించి, తన బడ్జెట్ ప్రసంగంలో పూర్తి అంచనాలను అందజేస్తానని ఆయన అన్నారు.

కేరళలో మొట్ట మొదటి టైర్ల ఫ్యాక్టరీ

నెహ్రూ శంకుస్థాపన

ఎర్నాకులం, జనవరి 18:—

ఇక్కడికి సమీపంలోనున్న కలమశ్శేరి గ్రామంలో ప్రధాని నెహ్రూ నేడు టైర్ల ఫ్యాక్టరీకి శంకుస్థాపన జరిపారు.

రబ్బరు సంపద్విరిగా కలిగిన కేరళలో నెలకొల్పబడుతున్న మొట్టమొదటి టైర్లఫ్యాక్టరీ ఇదే.

కేరళప్రభుత్వం, ప్రీమియర్ టైర్లకంపెనీ అనబడే ఒక ప్రయివేటుసంస్థ కలిసి సమిష్టిగా దీన్ని నిర్మిస్తున్నారు. అమెరికాలోని ఒక టైర్ల కంపెనీవారి సహాయంకూడా దీనికి లభిస్తుంది.

నిర్మాణం పూర్తిఅయిన తరువాత ఈ ఫ్యాక్టరీ, ఏడాదికి 2,40,000 టైర్లు,ట్యూబులు ఉత్పత్తి చేయగలుగుతుంది.

ఒకవేపు ప్రభుత్వ సహాయం, మరోవేపు ఒక ప్రయివేటు కంపెనీ సహకారం వాటికి తోడ ఒక అమెరికన్‌కంపెనీ తోడ్పాటుతో ఈ ఫ్యాక్టరీ తలపెట్టబడటం తనకు చాలా ఆనందం కలుగజేస్తున్నదని, ఇది తప్పనిసరిగా మంచి ఫలితాలను ఇస్తుందనీ, శ్రీ నెహ్రూ అన్నారు. ఫ్యాక్టరీ నెలకొల్పడానికి గ్రామీణప్రాంతాన్ని ఎన్నుకున్నందుకుకూడా శ్రీ నెహ్రూ హర్షం వెల్లడించారు.

కొత్తకొండ గ్రామంలో పోలీసు కాల్పులు

హైదరాబాద్, జనవరి 18 :—

కరీంనగర్ జిల్లా కొత్తకొండ గ్రామంలో గుంపులను చెదరకొట్టటానికిగాను పోలీసులు శనివారం ఉదయం రెండుసార్లు కాల్పులు జరపవలసి వచ్చిందనీ, పోలీసులపైన మూకలు రాళ్లురువ్వారనీ, ఇక్కడకు వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తూంది. పోలీసుకాల్పులలో ఎవరికీ గాయాలు తగులలేదు.

ఈ గ్రామంలో జరిగిన జాతరను చూడడానికి చాలామంది జనం వచ్చారు. ఈజాతరలో సైకిల్, మోటారుసైకిల్‌ఫీట్లువంటి ప్రదర్శనలు జరిగాయి. కొయ్యతో కట్టిన నూతిచక్రం కొంత విరిగిపోయినందున సైకిల్, మోటారుసైకిల్ ప్రదర్శన జరుపడానికి వీలులేకపోయింది. టికెట్లు కొన్నవారికి డబ్బు తిరిగివాపసుచెయ్యడానికి ప్రోప్రయిటరు నిరాకరించారని తెలిసింది. అంతట మూకలు కొయ్యచక్రానికి నిప్పు అంటించారు.

గుమిగూడిన మూకలను వెళ్ళిపొమ్మని పోలీసులుఅడుగగా వారిపైన రాళ్ళురువ్వారనీ, సర్కిల్ యిన్‌స్పెక్టరుకు దెబ్బలు తగిలాయనీ ఇప్పటికి చేరిన వార్తవల్ల తెలిసింది. పోలీసులు అంతట లాఠీప్రయోగం చేశారనీ, లాఠీప్రయోగం చేసినా మూకలు రాళ్ళు రువ్వుతూనే వున్నారనీ, అప్పుడు పోలీసులు కాల్పులు జరిపారనీ తెలిసింది.

అంతట మూకలు చెదిరిపోయాయి. వాని తిరిగి వచ్చి పోలీసులపైన పడగా, రెండవతూరి వారిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు కాల్చవలసి వచ్చిందని తెలిసింది.

మూకలు చేసిన యీ అల్లరిలో అయిదువేల రూపాయల విలువగల ఆస్తి నష్టం అయినట్లు పై వార్తలనుబట్టి తెలిసింది.

మచిలీపట్టణంలో అగ్నిప్రమాదం

ఒక స్త్రీ మరణం

4 వేల రూపాయల ఆస్తి నష్టం

హైదరాబాదు, జనవరి 18—

జనవరి 16 న మచిలీపట్టణంలో రైల్వే స్టేషనుకు ఎదురుగా అగ్నిప్రమాదం జరిగిందని వార్త చేరింది. 30 సంవత్సరాల వయస్సుగల స్త్రీ మరణించింది. 3 గుడిసెలు తగులబడిపోయినాయి. మొత్తం 4 వేల రూపాయల ఆస్తికి నష్టం కలిగింది.

వంటయింటినుంచి నిప్పురవ్వ పడటంతో యీ ప్రమాదం సంభవించింది.

'భారత గౌరవానికి శాంతివిధానమే కారణం'

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన

బెంగుళూరు, జనవరి 18:—

ప్రభుత్వ న్యాయకళాశాలలో ప్రసంగిస్తూ కేంద్ర రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రపంచంలోని ఏదేశానికీ లొంగిపోయే పద్ధతిపై సంప్రదింపులు జరిపేది లేదన్నారు. చైనా దురాక్రమణను ఆయన తీవ్రంగా నిరసించారు. ఆక్రమితభూభాగాన్ని ఖాళీ చేస్తేనే గాని, ఉభయ దేశాలమధ్య ఎలాంటి సర్దుబాట్లు గాని సంప్రదింపులు గానీ, జరుగవని ఆయన అన్నారు. "మనం బెదిరింపులకు భయపడేది లేదని వారికి తెలియజెయ్యాలి. ఆ విషయం వారికీ తెలుసు ననుకుంటాను" అన్నారు శ్రీ కృష్ణమీనన్.

"వారికున్న బలసంపదలు చూసుకునే ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. ఉభయ దేశాలమధ్య బలప్రయోగాలు జరిగితే ఏమవుతుందో ఎవరూ చెప్పలేక పోతున్నా, మన భూభాగంలో ఒక్క అంగుళం కూడా, పరాయి ఆక్రమణ క్రిందకు పోదని చెప్పగలం. చైనా చాలా అవివేకమైన పనిచేసింది. అంతర్జాతీయ చట్టనిబంధనల నతిక్రమింపటమే కాక, ఉభయదేశాలమధ్య స్నేహబంధాలను త్రెంచివేసింది"

"చైనా దురాక్రమణ దృష్ట్యా చూసినాకూడా మన తటస్థవిధానం మేలైనదే. మనం కూడా ఏదో ఒక కూటమిలో చేరివున్నట్లయితే చైనా వ్యతిరేకంగా ఆ కూటమి కయ్యానికి కాలుదువ్వి వుండేది. ఫలితంగా మన దేశం మాతృభూమి కాక యుద్ధ భూమిగా మారిపోయి ఉండేది. యీ ప్రమాదంనుంచి మనం తప్పుకో గలిగాం. సైనికంగా బలహీనమైన దేశం యితర కూటములతో సైనిక ఒడంబడిక చేసుకుంటే ఆ నాడే ఆదేశ స్వాతంత్ర్యం అంతం కావటానికి ప్రారంభదిన మవుతుంది. సైనిక ఒడంబడికలో భారతదేశం చేరితే మన స్వాతంత్ర్యాన్ని మనం అంతం చేసుకోవటం అవుతుంది. స్వాతంత్ర్యం వచ్చిన యీ పదకొండు సంవత్సరాలుగా భారతదేశం సైనిక బలంలేకుండా, ఆర్థికంగా కూడా వెనుకబడివున్నా, రాజకీయ చతురత ప్రదర్శించకుండానే ప్రపంచంలో శాంతి సహకారాల స్థాపనకు ఎంతో సేవచేసింది. విభేదాలను సడలించ గలిగింది. శాంతి విధానాన్ని అనుసరించబట్టే యిదంతా సాధ్యమైంది. అన్నారు శ్రీ మీనన్.

"ప్రస్తుతం పదవుల్లోవున్న వారూ, ప్రధానమంత్రి దేశ వ్యవహారాలను చూడవలసి వస్తే, యీవిధానంలో మార్పు ఉండబోదు అగ్రగామి కూటములలో చేరటం జరుగదు. కేవలం కత్తి కటార్లలో మాకు నమ్మకంలేదు ప్రపంచశాంతి ఆశ్యాన్ని విడిచిపెట్టము. జాతి బలహీనతవల్ల తప్ప దేశంలో ఏ భాగమూ పరాయి హస్తగతంకాదు. బలహీనత ఆర్థికంగా కాదు. శీలంలో చైనా ఉపద్రవం మనప్రజలకు సవాలు అయింది.

"భారత దేశం విదేశాంగనీతివల్ల అందరి స్నేహాన్ని కోల్పోయిందని కొందరు విమర్శిస్తున్నారు. కానీ, ఏదేశం ఇండియాకంటె స్నేహ గౌరవాలను సంపాదించుకో గలిగింది? వార్సా ఒడంబడికలో చైనాకు సభ్యత్వంవుంది కాని రష్యా చైనాను ఏవిధంగానూ బలపరచడం లేదు. కారణం మనమీద, మన విధానాలమీద మన ప్రధానిమీద, వుండే గౌరవంకొద్దీ చైనా సరిహద్దులను అతిక్రమించినా దానికి మిత్ర రాజ్యసమితిలో స్థానం ఇవ్వాలని మనం వాదించాం. ఇది చైనాను వెనకవేసుకురావటం కనుపించవచ్చును గాని, ప్రపంచ దృష్టితో యిలా చేశాము" అన్నారు శ్రీ కృష్ణమీనన్.

"చైనా దురాక్రమణవల్ల ఎంతో రక్షణ బాధ్యతభారం పడింది మనమీద. సైనిక, నావిక, వైమానిక బలాల వృద్ధి చెయ్యటంతో ఆర్థిక బాధ్యతలేకాక, రక్షణ బాధ్యతలుకూడా మన పౌరులపై బడ్డాయి" అన్నారు రక్షణ మంత్రి.

వచ్చే ఏప్రిల్‌నాటికి 50 వేలమంది విద్యార్థులు ఎన్. సి. సి. లో చేరుతారని రాబోయే 12 నెలల్లో రెండున్నర లక్షలమంది చేరుతారని ఆయన చెప్పారు. జాతిలో క్రమశిక్షణ లేకపోతే ఎంత సైనికబలం వున్నా ప్రయోజనం లేదన్నారాయన. దేశాన్ని రక్షించేది ప్రజలే. నాబాధ్యతను తప్పించుకుందామని నేనటంలేదు. 'నాస్వంత దేశం' అనే భావం లేకపోతే యిది సాధ్యంకాదు" అన్నారాయన.

శ్రీ కృష్ణమీనన్ గంటసేపు ప్రసంగించారు. విద్యార్థులలో క్రమశిక్షణ సమస్యను గురించి, సంఘంలో న్యాయవాదుల పాత్రను గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

గురుద్వారాల ఎన్నికలు

అకాలీదళం విజయమందే సూచన

చండీఘర్, జనవరి 17:—

సిక్కుల పవిత్రక్షేత్ర నిర్వహణసంఘం శిరోమణి గురుద్వార ప్రబంధకసంఘం పాలకవర్గ ఎన్నికలలో వోటర్లు పంజాబులోనిపట్టణాలలోనీ, పల్లెలలోని పోలింగుస్టేషనుకు ముందు బెండలో వెళ్ళి అసంఖ్యాకంగా పాల్గొన్నారు.

ఈ పాలకవర్గసభ్యులు 140 మందిలో 4 గురు పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. మిగిలిన 136 స్థానాలకు పోటీ జరుగుతున్నది.

ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగు సాయంత్రం 4 గంటలకు శాంతియుతంగా ముగిసిందని యింతవరకు అందినవార్తలను బట్టి తెలుస్తూంది. నూటికి 50, 60 మంది ఓటర్లు మహిళలతోసహా 200 పోలింగుకేంద్రాలలో తమ ఓటర్లను నమోదుచేశారు. మొత్తం 18 స్వర లక్షలమంది ఓటర్లు వున్నారు.

ఈ ఎన్నికలలో శిరోమణి అకాలీదళం 100 స్థానాలలోవిజయం సాధించిందని చెబుతున్నారు. పోటీలేకుండా ఎన్నుకోబడ్డ నలుగురుకూడా ఈ నూరుమందిలో చేరివున్నారు. గురుదాసపూర్, జలంధర్, లూధియానా, కపుర్తలా, అంబాలా, కర్నాల్, హిస్సార్ జిల్లాలలో అన్ని నియోజకవర్గాలలో ఈ అకాలీదళం అభ్యర్థులే గెలుపొందారని వారు తెలియజేస్తున్నారు. రేపు మధ్యాహ్నం అధికారప్రకటన వెలువడగలదని భావిస్తున్నారు.

మారుతున్న సమాజంలో విద్యార్థినుల బాధ్యత

శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధ

బెంగుళూరు, జనవరి 18 :—

స్త్రీలుచితంగానూ, తల్లులుగానూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించేందుకు అవసరమైన విజ్ఞానార్జనతో బాటు, ప్రజాజీవితంలో ప్రముఖపాత్రను వహించేందుకుకూడా విద్యార్థినులు తగు శిక్షణను పొంది ముందుకు రావాలని కాంగ్రెసు మాజీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి నేడు మౌంట్ కార్మెల్ కాలేజి సమావేశంలో ప్రసంగిస్తూ విద్యార్థినులను ఉద్బోధించారు.

శ్రీమతి ఇందిరా గాంధి ఇంకా ఇలా అన్నారు. "ప్రాచీన భారత దేశంలో స్త్రీలలోకూడా చాలామంది గణితశాస్త్రజ్ఞురాండ్రు గాను పరిపాలనా దక్షులుగాను వాసికెక్కారు. జాతి పునర్నిర్మాణంలో స్త్రీలు నేడు అధిక సంఖ్యలో పాల్గొనవలసిన అవసరం ఎంతయినావుంది. సాంఘికవాతావరణాన్ని మెరుగుపర్చటంలోను, శిశు సంక్షేమం విషయంలో కృషి చేయటంలోను స్త్రీలు పాల్గొనవలసివున్నది. స్త్రీలు ప్రజాహితాన్ని ప్రభావితంచేయగలరు.

కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఆనోసియేట్ శ్రీమతి ఇందిరా గాంధికి స్వాగతం చెప్పారు. కుమారి నళినీమీనన్ అభినందన సమర్పణ చేశారు.

ఇండో - పాక్ రక్షణ ఒడంబడిక

రాజాజీ పునరుద్ఘాటన

మేలూరు(మధురజిల్లా), జనవరి 17 :—

ఇండియా పాకిస్తానులు ఉమ్మడి రక్షణ ఒడంబడిక చేసుకోటం అవసరమని ఉద్ఘాటిస్తూ శ్రీ రాజగోపాలాచార్యులుగారు, వెనుక గాంధిమహాత్ముడు చివరిసారి జైలునుంచి విడుదలై జిన్నాగారితో రాయబారం జరిపినప్పుడు ఈ ప్రతిపాదనే చేశారనీ, కాని జిన్నాగారు అప్పట్లో ఆ ప్రతిపాదనను త్రోసిపుచ్చారనీ అన్నారు. ఈ సలహా అప్పట్లో గాంధిమహాత్మునికి తానిచ్చినదేననీ, దానిమీదనే ఆయన జిన్నాగారికి ఈ ప్రతిపాదన చేశారనీ అన్నారు.

మధురజిల్లా, స్వతంత్రపార్టీ సమావేశంలో ప్రసంగించే సందర్భాన శ్రీ రాజాజీ చేసిన ప్రస్తావన యిది.

ఈ సందర్భంలో శ్రీ రాజాజీ ఇంకా ఇలా అన్నారు : "ఆనాడు జిన్నాగారు త్రోసిపుచ్చినది, గాంధిజీ చనిపోయిన తర్వాత పన్నెండేళ్లకు జనరల్ అయూబ్‌ఖాన్ ఆమోదించి ఒడంబడిక చేసుకుందాం రమ్మంటుంటే, నెహ్రూప్రధాని నిరాకరించటం ఎంతమాత్రమూ తెలివిగలతనమనిపించుకోదు. సహకారం ఎక్కడ సాధ్యమో, ప్రయోజనకరమో అక్కడ తాను సహకరించడానికి శ్రీ నెహ్రూ నిరాకరిస్తున్నారు. సహకారం ఎక్కడ దుస్సాధ్యమో, ఎక్కడ శ్రేయోజనకరం కాదో అక్కడ, సహకారం వ్యవసాయం పేరిట దానిని ప్రజలపై బలాత్కారంగా విధింపజూస్తున్నారు. ఏమి వివేక మిది ?"

"కేవలం మొండిపట్టుదలవల్ల తేలే వ్యవహారాలు కావివి. భారతదేశంపై చీనా చేస్తున్న దురాక్రమణ విషయమున చీనా రష్యాలకు భేదాభిప్రాయాలు పుట్టాయనుకోడం తప్పు. ఇద్దరు కమ్యూనిస్టులు ఎప్పుడూ ఒక్కమాటమీదే నడుస్తారు. అది వారి జన్మహక్కు. ఎందువల్లనంటే, ప్రపంచమంతా తమకు వ్యతిరేక మని వారికి తెలుసు. అందుకే చోరులూ, కౌరవులూ ఎలా ఒక్కటో, అలాగే వారుకూడా ఒక్కటే!"— అన్నారు శ్రీ రాజాజీ.

ఇండియా పాకిస్తానులు ఆస్తివంపకాన్ని వేరైన అన్నదమ్ములను పోలినవని చెప్పుతూ ఆయన, ఈ రెండిటిమధ్యగల పెక్కు వివాదాలు ఈమధ్య పరిష్కారం కావటం శుభసూచకమనీ, రెండు దేశాలనూ ఏకం చెయ్యడం సాధ్యపడే విషయం కాకపోయినా, మిలిటరీ రంగంలో ఉభయులకూ ఒడంబడిక కుదరడం శుభప్రదం కాగలదనీ అన్నారు.

చీనాను ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వ మివ్వకపోవడం గొప్పలోపమని ఆయన విమర్శించారు. జైలులో ఖయిదీలకు గాలీ, నీరూ నిరాకరించటంవంటి దిది యని ఆదిక్షేపించారు. ఐక్యరాజ్యసమితిలో చీనాకు సభ్యత్వ ముంటే, దాని చెడునడత రచ్చకుదెచ్చి దారికి తేవడానికి కొంత వీలుండే దన్నారు.

"చీనాను మనం ఎంతో విశ్వసించాం. దానికి ప్రతిఫలంగా, అడివునప్రబలశత్రువై కూర్చుంది. చీనా దుశ్చేష్టితాన్ని అయిదారు సంవత్సరాల నుంచీ బయటపెట్టక దాచిపుచ్చి మన ప్రధాని తప్పుచేసిందే అనుకోండి. కాని, ఇకముందు మన కర్తవ్య మేమి టనేదే ప్రశ్న. ఆఫ్గనిస్థానం మొదలుకొని ఇండొనేషియావరకూగల నాన్ కమ్యూనిస్టు రాజ్యాలన్నిటినీ ఒకే సహకార రక్షణ సమాఖ్య క్రిందికి తీసుకు రావడం అవసరమనీ, ఇండియా పాకిస్తానులు ఉమ్మడి రక్షణ ఒడంబడిక చేసుకోటం శ్రేయస్కరమనీ, నా అభిప్రాయం" — అన్నారు శ్రీ రాజాజీ.

కాంగ్రెసు పోషిస్తున్న విధానాలు ప్రజాస్వామ్యాన్ని రూపుమాపుతున్నవని విమర్శి... ద్వేషపరిస్థితులలో అభివృద్ధి ఈ... 21 అంశాలతోగూడి... నాన్ని బలపరుస్తూ... నాలు ఆమోది...

రక్... సింగ్... ఈ... త్వరత్వర... నవచ్చినదని అన్నారు.

PURGO LAX
పర్గోలా
శ్రేష్ఠమైన, సుఖవిరేచనకారి
E TABLETS PACKET ONE ANNA
DAWN & COMPANY (PRIV...)
419 F. KALBADEVI ROAD

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరునోటీసు

ఆర్. సి. సి. టన్నెలు బ్రిడ్జి మధిర, యెర్రుపాలెం రోడ్డు ఖమ్మం జిల్లా కొరకుతీసుకొబడు టెండర్లు తుదితేది 12-2-60 మధ్యాహ్నం 2 గంటలవరకు స్వీకరింపబడును. టెండర్ ఫారం వగైరాలు 4—2—60 నుండి 10—2—60 వరకు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును. ఇతర నిబంధనలు పూర్వపు టెండరు నోటీసు ప్రకారం యుండును.

(సం) పి. చందర్ రావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్.

ఉబ్బసము రొమ్ముపడిశము జలుబు అరికట్టు విధము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరునోటీసు

సీలువేయబడిన టెండర్లు రిజిస్టర్డు అంతట కంట్రాక్టర్లు గాని లేక పెద్ద కంపెనీలు నుండి దిగువ సూచించిన పనులకొరకు, తీసుకోబడును.

ఖమ్మం జిల్లా మధిర తిరువూరు రోడ్డుపై మేజరు — మేస్త్రీరి పనులు (4).

1. ఆర్. సి. సి. బ్రిడ్జి 3. 4×25 మధిర వర్ క్వీన్స్ మైళ్లు 0—7.
2. ఆర్. సి. సి. బ్రిడ్జి 3. 3×20 మారివాగు మైళ్లు 2—6.
3. ఆర్. సి. సి. బ్రిడ్జి 3. 7 × 10 3 వ మైలువద్ద వాగు మైళ్లు 8—1.
4. ఆర్. సి. సి. బ్రిడ్జి 3. 7×12. పురం వాగు మైళ్లు 10.

కంట్రాక్టు సొమ్ము: రు. 2,09,700/—
కంట్రాక్టు పద్ధతి: లమ్సం
ధరావతుడబ్బు: రు 5243/—
టెండరు ఫారం ఖరీదు: రు. 22—44
పని పూర్తిచేయు కాలము: 12 నెలలు.

1. టెండర్లు ది. 12—2—60 మధ్యాహ్నము గం. 2 తీసుకోబడి ఆదేదినము గం. 2—30 తెరువబడును.
2. టెండర్ల దస్తావేజుఫారము వగైరాలు ది 4—2—60 నుండి 10—2—60 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవుదినములు మినహా) పొందవచ్చును.
3. ఇంకమ్‌టాక్సు సేల్సుటాక్సు సర్టిఫికెటు పొందినకంట్రాక్టర్లు మరియు కంపనిలే టెండర్లు దాఖలు చేయవచ్చును.
4. యం. డి. యస్. యస్. మరియు ఇండియన్‌స్టాండర్డు కోడు ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పనిపూర్తిచేయ వలయును.
5. టెండర్ దాఖలుచేయు వర్క్సులు తమురు పూర్తిచేసిన పనులకు లిస్టు దాఖలు చేయవలయును.

(సం) పి. చందర్ రావు,
సూపరింటెండింగు ఇంజనీయర్.
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్,హనుమకొండ.

ఫిబ్రవరి ఆఖరులో ...న్సు అణ్వస్త్ర పరీక్ష

...ఏ అధికారులచే మూడవసారి ...స్త్ర వ్యతిరేక ప్రదర్శకుల గెంటివేత

పారిస్, జనవరి 18 :—

తన ప్రథమ అణ్వస్త్ర పరీక్షను ఫిబ్రవరినెల చివరి పదిరో జులలో జరుపుతుందని నేడిక్కడ అనధికారపూర్వక ప్రకటన

...పరీక్ష ప్రారంభించడానికి పత్రికా ప్రతి... ఫ్రెంచి ...రాశా ప్రతినిధి ఒకాయన తెలియజేశారు. ...ఐతే, పరీక్ష జరిగిన అనంతరం దానిని ...ంచిన వార్తా విశేషాలను, ఫొటోలు సాధ్య...వంత త్వరలో వార్తా పత్రికలకు, వార్తా...న్షలకు అందజేయడం జరుగుతుందనికూడా ...పెరువ అన్నారు.

ఆఫ్రికా-ఆసియా ప్రతినిధుల చర్చ

...ఆఫ్రికా — ఆసియా ప్రతినిధి ప్రతినిధులు అల్జీరియాలో పరిణామాలను, ...రాలో ఫ్రాన్సు జరపనున్న అణ్వస్త్ర పరీక్షను గురించి చర్చించడానికిగాను గురువారం నాడు ఒక ప్రయివేటు సమావేశాన్ని జరపాలని నిర్ణయించుకున్నారు.

...చేట వివయాలను గత వారం ... ఈ ప్రాంతకున్న తొమ్మిది ఆఫ్రికా దేశాల స...త్రం జరూరు'' అభ్యర్థనపై ఈ సమావేశం జరుగుతున్నది.

ఖైదీల కేంద్రాలలో అల్జీరియా వారిపట్ల జరుగుతున్న 'ఘాతుక చర్య'ల గురించి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థవారు తయారుచేసిన నివేదికలపట్ల ఈ ఉభయవర్గాలవారు తమ ఆందోళన ప్రయివేటుగా వెలిబుచ్చారు.

నిరసన ప్రదర్శకుల తృతీయ విఫలయత్నం

అణ్వస్త్ర పరీక్ష జరపడానికి ఫ్రాన్సుచేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా "అహింసాయుత ప్రదర్శన'' జరపడానికై సహారా చేరాలని రివరెండ్ మైకేల్ స్కాట్ నాయకత్వాన ఉత్తర ఘనానుంచి బయలుదేరిన ఏడుమందిని ఫ్రెంచి అధికారులు అటకాయించి, వారిని ''బలవంతాన'' ఘనాకు తిప్పి పంపడం జరిగినట్లు అక్కడకు చేరిన రేడియో వార్తవల్ల తెలుస్తున్నది. ఈ ప్రదర్శన జరపాలనుకున్నవారిలో వివిధ దేశాల వా రున్నారు.

ఈ బృందంవారు ఘనానుంచి ఫ్రెంచి భూభాగాన ప్రవేశించడమూ, అక్కడవారిని ఫ్రెంచి సరిహద్దు కావలా వారు అటకాయించటమూ ఇది మూడవసారి.

నేటి-నెహ్రూ: ఐక్ అభిప్రాయం

న్యూయార్కు, జనవరి 18:— ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ అమెరికా కాంగ్రెసు సభ్యులు కొందరితో ఇష్టాగోష్ఠి జరుపుతూ, ఇటీవల తన పర్యటన సందర్భంలో కలుసుకున్న కొందరు వ్యక్తులను గురించి తన అభిప్రాయాలను వెల్లడించారని న్యూస్ వీక్ అనే అమెరికా పత్రిక వెల్లడించింది. శ్రీ నెహ్రూను గురించి శ్రీ ఐసెన్ హోవర్‌కు కలిగిన అభిప్రాయమిది :

నేటి ప్రపంచ నాయకులలో ఎవ్వరూ ఎదుర్కొననని బృహత్తర సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. రెండు సంవత్సరాల క్రిందట మన దేశానికి వచ్చినప్పుడు నేను కలుసుకున్న నెహ్రూకు నేటినెహ్రూకు ఎంతో భేద మున్నది.

'చైనా కమ్యూనిస్టుల మంచిచెడ్డలను నిర్ణయించే విషయంలోను, వారి ముప్పు ఎంత తీవ్రమైనదో నిర్ధారణ చేసే విషయంలోను ఆయన మరింత వాస్తవిక దృష్టిని ప్రదర్శిస్తున్నారు.'

కేరళలో పోలింగు తేదీ

కేంద్ర కార్యాలయాలకు సెలవు

న్యూఢిల్లీ, జనవరి 19:— కేరళలో రాష్ట్ర శాసనసభకు పోలింగుజరిగే రోజు ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవుదినంగా నేడు ఒక అధికార పత్రికా ప్రకటన చేయబడింది. కేంద్ర ప్రభుత్వోద్యోగులు వోటింగులో పాల్గొనేందుకు అవకాశం కలిగించే ఉద్దేశంతో ఇలాంటి చర్య తీసుకోబడిందని ఈ ప్రకటనలో తెలియజేయబడింది.

ఇండియాకు వొరోషిలోవ్ రాక

ఢిల్లీలో స్వాగత సన్నాహాల పరిసమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 18:— రష్యా సుప్రీం సోవియట్ ప్రెసిడియం అధ్యక్షుడు మార్షల్ క్లిమెంట్ ఇ. వొరోషిలోవ్ బుధవారంనాడు భారత రాజధానికి వచ్చినప్పుడు ఆయనకు ఆడంబరంతో సముచితరీతిని స్వాగతంచెప్పడానికి జరుపుతున్న ఏర్పాట్లకు తుదిమెరుగులు దిద్దుతున్నారు.

సోవియట్ అధ్యక్షుని వెంట రష్యా మంత్రి మండలి ప్రథమ ఉపాధ్యక్షుడు శ్రీ ఎఫ్.ఆర్.కోజ్లోవ్, మడామ్ ఇ. ఏ. ఫుట్సేవా వస్తున్నారు.

పాలం విమానాశ్రయంనుంచి రాష్ట్రపతి భవన్ వరకు ఎనిమిది మైళ్ళ పొడవున దగ్గరదగ్గరగా పాతిన స్తంభాలపై వేలాది త్రివర్ణ పతాకాలు, ఎర్రజెండాలు ప్రతిష్ఠించారు. కొన్ని ముఖ్యమైన తోర్ణాలను రంగురంగులతోరణాలతో అలంకరించారు.

రష్యానాయకుని కారణంగా రిపబ్లిక్ దినోత్సవాలకు ముందుగానే రాష్ట్రపతి భవనం, పార్లమెంటు భవనాల సమేతంగా ముఖ్యమైన పబ్లిక్ భవనాలు విద్యుద్దీపాలతో అలంకరించారు.

మార్షల్ వొరోషిలోవ్ తన బృందంతో బుధవారం మధ్యాహ్నానికి ప్రత్యేకమైన జెట్ విమానంతో ...క్కడికి చేరుకుంటారు. విమానాశ్రయంలో వారికి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ, కేంద్ర మంత్రులు, విదేశ రాయబార ప్రతినిధులు స్వాగత మిస్తారు.

రాజధాని పౌరులు విమానాశ్రయానికి వెళ్ళ ...యట్ అధ్యక్షునికి స్వాగతం చెప్పడానికి ప్రత్యేక ఏర్పాట్లు జరిపారు.

...యట్ అధ్యక్షుడు ఇండియాలో 16 ...ర్యటన జరుపుతారు. ఆయన వెంట ... శ్రీ కె. డి. మాలవీయ ...

—శ్రీ కె. పి. ఎస్.

'ప్రతి ఉద్యోగి కొన్ని పనులకు బాధ్యతవహించాలి'

ప్లానింగ్ మంత్రి సూచన

హైదరాబాద్, జనవరి 19:— అభివృద్ధి కార్యక్రమాలపట్ల ఉత్సాహం తీసికొని త్వరగా అమలు చేయుటలో అడ్డంకులుగావున్న పద్ధతులను, పరిపాలనా నియమాలను సవరించాలని ప్లానింగు మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. క్రియాత్మకమైన ఆర్థిక వ్యవస్థా నిర్మాణంకోసం అభివృద్ధి కార్యక్రమాలవేగాన్ని పెంచటం అవసరమేమో పరిశీలించటం ప్లానింగు మంత్రిగా తన ప్రథమ కర్తవ్యమని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ప్రభుత్వ విధానాలకు పథకాలకు వాటి ఆచరణకు కొన్ని కొన్ని సందర్భాలలో కొంత అంతరం ఉంటున్నమాట నిజమేననీ, ప్రభుత్వం రూపొందించిన పథకాలను త్వరత్వరగా పూర్తిచేయుటానికి అనువుగా పరిపాలనా యంత్రంలో ప్రతి దశలోను వేగం, సామర్థ్యం, అవసరమనీ, సక్రమమైన విధానాలు, పథకాలు రూపొందించటంతో చాలదనీ, ఆపథకాలను అమలు చేయుటమే అభివృద్ధికి కొలబద్ద అనీ ఆయన అన్నారు.

ఇకముందు ప్రతిఉద్యోగి చేసేకృషివిలువ అతని పని నిర్ణయింపబడుతుందనీ, పరిపాలనలో కొన్ని కొన్ని పనులకు కొందరు ఉద్యోగులు బాధ్యత వహించవలసినవిధంగా సంస్కరించకపోతే వారు స్వతనిర్ణయంతో తమ కార్యభారాన్ని నిర్వర్తించరనీ ఆయన సూచించారు.

పరిపాలనరంగంలోను ఉద్యోగులకు ప్రజలకు సన్నిహితసంబంధాలు అవసరమనీ, ప్రభుత్వవిధానాలను పథకాలను నడుపుతున్న ఉద్యోగులు ప్రజలతో పరిచయం కలిగిఉంటూ వారి నిజమైన అవసరాలేమిటో గ్రహించాలనీ, అన్ని గ్రేడుల ఉద్యోగులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని ఉద్యోగులు రైతులతో శ్రామికులతో సన్నిహితంగా మెలగుతూ వారి సమస్యలను గమనించాలనీ, ఈ విషయంలో సాధించినదానిని బట్టి ఆయా ఉద్యోగుల కృషి నిర్ణయింపబడుతుందనీ శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ప్రభుత్వ విధానాలు, పథకాలు సమర్థవంతంగా అమలు చేయుటంలో ప్లానింగుమంత్రిగా తాను వహించవలసిన క్లిష్టమైన పాత్ర తనకు తెలుసుననీ ప్లానింగుశాఖ సహకారంతో, ఇతర అధికార అనధికార ప్రముఖుల సహకారంతో ఈ కార్యభారాన్ని నిర్వర్తించగలనని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

అట్లాంటిక్‌లో కొత్త దీవి

న్యూయార్కు, జనవరి 18— ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో గుడ్‌హోప్ అగ్రానికి 550 మైళ్ళ పశ్చిమాన ఐదుమైళ్ళ పొడవున్న ఒక కొత్త ద్వీపాన్ని, కొలంబియా విశ్వకళా పరిషత్తు శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య పరిశ్రమాభివృద్ధి

తృతీయ ప్రణాళికలో 2.25 కోట్లు రూపాయలు వినియోగిస్తారట

హైదరాబాదు, జనవరి 19 :—

తృతీయ పంచవర్ష ప్రణాళికలో, ఆంధ్రప్రదేశ్‌కు 2.25 కోట్ల రూపాయలు మత్స్యపరిశ్రమాభివృద్ధికి వినియోగిస్తారని తెలుస్తోంది. తృతీయ ప్రణాళిక మొత్తం 24,200 టన్నుల చేపల వుత్పత్తికి వుద్దేశించబడింది.

147.82 లక్షల ఖర్చుతో 17 పథకాలు ఆంధ్రప్రాంతానికీ, 21.11 లక్షంతో 8 పథకాలు తెలంగాణా ప్రాంతానికీ తృతీయ ప్రణాళికా కాలంలో అమలులో పెట్టాలని ప్రతిపాదించబడింది.

రాష్ట్ర మంతటా 56.07 లక్షల రూపాయలతో 8 పథకాలు ప్రతిపాదించబడినాయి. (ఆంధ్ర వంతు 37.38 లక్షలు, తెలంగాణా వంతు 18.69 లక్షల రూపాయలు. నిష్పత్తి 2 : 1)

యాంత్రిక నావలను నిర్వహించేందుకుగాను 1600 మంది జాలరులకు శిక్షణ యివ్వాలని ప్రతిపాదించబడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో సముద్రతీర జాలరులకు యిచ్చిన ప్రోత్సాహం అప్పటికి పూర్తిగా వినియోగానికి వస్తుంది. తృతీయ ప్రణాళికలో 250 యాంత్రిక నావలు సరఫరా అవుతాయి. రెండు పడవలు నిర్మించే కేంద్రాలు రేవులు స్థాపించబడతాయి.

చేపపిల్లలు సేకరణ, పంపకం పథకంక్రింద 40 కేంద్రాలు స్థాపించటంద్వారా అదనంగా 5 వేల టన్నుల చేపలు లభిస్తాయని అంచనా వెయ్యబడింది. ప్రభుత్వ పరిశ్రమలేకాక, వ్యక్తులు నిర్వహించే చేపలపరిశ్రమలకుకూడా త్వరగా పెరిగే మేలురకం చేపలను సరఫరాచేసి అభివృద్ధి చేస్తారు.

మత్స్యపరిశ్రమకు పనికిరాకుండా శీతున్న 400 టాంకులను తృతీయ ప్రణాళికాకాలంలో మరమ్మతు చేస్తారు. వ్యక్తులు నిర్వహించే వాటికి అప్పులు మంజూరు చేస్తారు. చేపలు పాడుకాకుండా నిల్వవుండేందుకు నాలుగు మంచు యంత్రాలనుకూడా నిర్మిస్తారు. మత్స్య వుత్పత్తి ప్రదేశాలనుంచి మార్కెట్టుకు త్వరగా కొనిపోయేటందుకు 20 బస్సులనుకూడా కొంటారు.

మారుమూలలవున్న సముద్రతీర గ్రామాలను, పెద్ద రోడ్లతో కలిపేటందుకు 20 మైళ్ళుపొడుగుగల రోడ్లు నిర్మిస్తారు. వీటివల్ల మారుమూల గ్రామాలనుంచి, జనసమ్మర్దమైన పట్టణాలకు చేపలకు త్వరగా చేరవేయవచ్చును. జాలరులకు, కొనేవారికికూడా అనుకూలంగా వుండేందుకు 17 ఆధునిక మార్కెట్టులనుకూడా నిర్మించాలని ప్రతిపాదించబడింది.

అధునాతనమైన పద్ధతులను ప్రవేశపెట్టటంద్వారా మత్స్య వుత్పత్తి విపరీతంగా పెరుగుతుంది.

ఇండో-పాక్ రక్షణ

(1 వ పేజీ తరువాయి)

సత్సంబంధాలను పెంపొందించగల ఏవిషయమైనా, పరిస్థితులను మెరుగుపరచగల ఏవిషయమైనా మిగిలిన సమస్యల పరిష్కారానికి తోడ్పడగలదు.

'పెక్కు సంవత్సరాలక్రితమే నిరుద్ధ ప్రకటన విషయమై పాకిస్థాన్ ప్రభుత్వానికి నేను సూచనచేసిన సంగతి మీకు తెలిసినదే. యుద్ధంద్వారా ఏ సమస్యనూ పరిష్కరించుకోజాలమని, ఇతర పద్ధతులద్వారానే వివాదాలు పరిష్కారం కాగలవని ప్రకటించాలని నేను సూచించాను. దురదృష్టవశాత్తు పాకిస్థాన్ ప్రధాని, ప్రభుత్వముకూడ దానిని ఆమోదించలేదు. ఆ ప్రకటన చేసినంతమాత్రాన ఈ సమస్యలు అన్నీ పరిష్కారం కావనుకోండి. కాని, ఉద్రిక్తతను తొలగించి సమస్యల సులభపరిష్కారానికి అనువైన వాతావరణాన్ని అది సృష్టించగలదు.''

ఇండియాకు శ్రీ కృశ్చేవ్ రాకవైనా "సత్రువర్తన''కు సూచన కాగలదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా బదులు చెప్పారు.

"సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఢిల్లీ మీదుగా ఇండొనేషియా వెడుతున్నందున ఆయన ఢిల్లీలోకూడ దిగడానికి ఏర్పాట్లు జరపడం సాధ్యమైంది. చైనాతోగానీ, మన సరిహద్దు పరిస్థితితోగానీ శ్రీ కృశ్చేవ్ రాకను మీరు ఏవిధంగా ముడిపెడుతున్నారో నాకు తెలియడం లేదు.''

ఇండియా, చైనాల మధ్య ఉద్రిక్తతను సడలింపజేయడానికి సోవియట్ యూనియన్ ఏమైనా చర్యలనుతీసికొన్నదా, లేదా, అందుకోసం ప్రయత్నిస్తున్నదా అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వవలెనని ఒక విలేఖరిగట్టిగా కోరగా నా కేమీ ...యదు'' అని శ్రీ నెహ్రూ బదులు చెప్పారు.

భారత, చైనాలు తమ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సోవియట్ ప్రభుత్వం సూచించినట్లు "టాస్'' చేసిన ప్రకటన గురించి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా సమాధాన మిచ్చారు:

"ఆవిషయం అంతే. కాని ఇండియా,చైనాల మధ్య ఉద్రిక్తతను సడలించడానికి సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తున్నదా అని మను ప్రశ్నిస్తే, వారేమి ప్రయత్నం చేస్తున్నారో నే నేమి చెప్పగలను ?''

సరిహద్దుపై చైనా దురాక్రమణ దృష్ట్యా భారత ప్రభుత్వం తన రక్షణదళాలను పెంచగలదా అని ప్రశ్నించగా అట్టి విషయాలను తను ఇక్కడ చర్చించజాలనని శ్రీ నెహ్రూ తెలిపారు.

ప్రాంతీయ సైన్యం, విద్యార్థులపై నిక దళాలు, పెక్కు ఇతర సహాయ సంస్థలు కలవనీ వాటిని శక్తివంతంచేయడం జరగవచ్చుననీ, అది అపరిమితంగా జరగకపోవచ్చుననీ శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

భారతదేశంలో ప్రాథమిక విద్య విశేషంగా వ్యాప్తిచెందినదనీ, తృతీయ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి దేశంలో ఏడేళ్ళ మొదలుకొని పదకొండుయేళ్ళ వయస్సుగల బాలబాలికల అందరికీ ఉచిత నిర్బంధవిద్యావిధానం ప్రవేశపెట డానికి విద్యామంత్రిత్వశాఖవారు నిశ్చయించినారనీ శ్రీ నెహ్రూ వెల్లడించారు.

మైసూరు రాష్ట్ర జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. సీతారామశాస్త్రి శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పి మైసూరు జర్నలిస్టుల శుభాకాంక్షలను అందజేశారు. కార్యదర్శి శ్రీ ఆర్. షామన్నూ తమ ఆహ్వానాన్ని అంగీకరించినందుకు శ్రీ నెహ్రూకు కృతజ్ఞత తెలిపారు.

అణ్వస్త్ర నిషేధంపై జెనీవా చర్చలు

అనుకోని ప్రతిష్టంభనలు పొడచూపినట్లు వార్తలు

జెనీవా, జనవరి 18 :— అణ్వస్త్ర నిషేధానికై మూడుదేశాలు జరుపుతున్న చర్చలకు సంబంధించి నేటి సమావేశం రెండుగంటలపాటు జరిగినప్పుడు అనుకోకుండా ప్రతిష్టంభనలు పొడచూపాయి.

తొమ్మిదవ నిబంధన ముసాయిదాపై ఈరోజు చర్చ తిరిగి ప్రారంభమయింది. కంట్రోలు స్థావరాల ఏర్పాటు, విమానాలద్వారా తనిఖీజరిపే మార్గాల ఏర్పాటుకు సంబంధించిన నిబంధన. కంట్రోలు స్థావరాలు ఒకచోట ఏర్పాటు చేయుడానికిగాని, విమానం ద్వారా తనిఖీలు ఏదైనా ఒక మార్గంద్వారా జరపడానికిగాని ఒకదేశం అభ్యంతరం చెబితే, కంట్రోలు సంస్థయొక్క ఏడుదేశాల సంఘానికి సంతృప్తికరమైన ప్రత్యామ్నాయాన్ని ఆదేశం సూచించాలని పశ్చిమదేశ ప్రతినిధులు వక్కాణించారు.

ఈ ప్రత్యామ్నాయసూచనలు సాంకేతికంగాను, శాస్త్రీయంగాను సంతృప్తికరంగా వున్నాయో లేదో నిర్ణయించేది ఈ ఏడుదేశాల సంఘమే అయివుండాలని కూడా పశ్చిమదేశాల ప్రతినిధులు వాదించారు.

రష్యావారు ఇందుకు అభ్యంతరం తెలియజేశారనీ, ఈ నిర్ణయం ఎవరు చేయాలో చెప్ప నవసరంలేదనీ, ఇది ప్రధానంగా అందుకు సంబంధించిన దేశపు బాధ్యత అని వారన్నారని సమావేశ వర్గాలవారు తెలియజేశారు.

విమానాలద్వారా తనిఖీ జరిపే మార్గాల విషయంలో, వాటి విషయమై శాశ్వత నిర్ణయము ముందుగా జరగాలనీ, ఆ మార్గాల మార్పు దరిమిలా ఎన్నడూ జరగరాదనీ రష్యావారంటున్నారు.

ప్రత్యేకంగా విమానాన్ని పంపడంలో ఉద్దేశం, ఎక్కడైనా అణ్వస్త్ర పరీక్ష జరిగిన సూచనలు వాతావరణంలో వున్నాయేమో పరీక్షించడమని పశ్చిమదేశాల వారన్నారు.

ఇటువంటి పరీక్ష ఎక్కడ జరిగివుండవచ్చునని కంట్రోలు సంఘంవారు భావిస్తున్నారో అక్కడికి తనిఖీ విమానం చివరికి చేరే అవకాశం వుంటే, ఆ విమానం ఏ మార్గాన ప్రయాణం చేసిందనే విషయం అట్టే ప్రధానంకాదనికూడా పశ్చిమ దేశాల వా రన్నారు.

రక్తనాళాల రోగాలు పురుషులలోనే ఎక్కువ

నువ్వుల నూనె వాడితే వ్యాధి రాదని డాక్టర్ సి. గోపాలన్ వివరణ

విజయవాడ, జనవరి 18:—

శుద్ధ రక్తనాళములలో కనుపించే జబ్బులు, ప్రత్యేకించి గుండె కాయకు సంబంధించినవి, వెనుకబడిన దేశాలలోకంటే నవ నాగరిక దేశాలలోను, స్త్రీలలోకంటె పురుషులలోను ఎక్కువగా కనుపిస్తాయి.

ప్రాంతీయ పోషక ఆహార సంస్థ డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ సి. గోపాలన్ నిన్న గాంధీజీ పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు స్మారకచిహ్నంగా ఏర్పాటు చేసిన ఉపన్యాసకార్యక్రమంలో మాట్లాడుతూ పైన సూచించిన విషయాన్ని వెలి బుచ్చారు.

రక్తనాళాలలో నెత్తురు ఒకచోట గడ్డ కట్టుకుపోటంవంటి రోగాలు పూర్తిగా పురుషులకే వస్తాయున్నారు. ఈ రోగాలు నువ్వుల నూనెవంటి నూనెలు వాడితే రావన్నారు.

బెజవాడ వైద్యసంఘం 31వ వార్షికోత్సవం, భారత వైద్యసంఘం విజయవాడశాఖ 21వ వార్షికోత్సవం రెండూ సంయుక్తంగా నిన్న జరిపారు.

సంఘాధ్యక్షుడు డాక్టర్ టి.వి.యస్.చలపతిరావు సభికులకు స్వాగతం చెప్పి డాక్టర్ గోపాలన్ గారిని సభికులకు ఎరుకపరిచారు.

కార్యదర్శి డాక్టర్ బి. సాంబమూర్తి స్మారక ఉపన్యాసాలకు సంబంధించిన నివేదికను చదివారు.

స్వర్గీయ డాక్టర్ సుబ్బారావు గారి జీవిత విశేషాలను, వైద్య పరిశోధన రంగంలో వారు సాధించిన విజయాలను సూర్బి లీడర్ లీ లేబరేటరీస్, అమ్మకాలశాఖ మేనేజరు శ్రీ వి. రామలింగస్వామి వివరించారు.

రక్తనాళాల జబ్బులు ఏకారణాలవల్ల వచ్చేదీ డాక్టర్ గోపాలన్ వివరించారు.

"బ్రిటన్‌లో 1928లో ఈ రోగాలవల్ల 700 మంది మరణించారు. 1956లో 46 వేల మంది పురుషులే మరణించారు. అమెరికాలో కూడా ఇటీవల ఈరోగం పురుషులకు రావటం ఎక్కువగాఉంది. ఎక్కువ అభివృద్ధి పొందని దేశాలలో ఈ రోగ వివరాలకు సంబంధించిన సమాచారందొరకలేదు అని డాక్టర్ గోపాలన్ వివరించారు. చార్టులు, గ్రాఫులు చూపించి ఆధునిక పరిశోధనల ఫలితాలను తెలియజరిచారు.

వయస్సు, ఆదాయం, వృత్తికి చెందిన వివిధ వర్గాల వ్యక్తులకు సమానమైన కొవ్వు పదార్థాలను యిస్తే విభిన్న ఫలితాలు కలిగాయనీ, ఇటులనే వివిధజంతువులలో వివిధఫలితాలు కనుపించాయనీ డాక్టర్ గోపాలన్ చెప్పారు. శారీరక పరిశ్రమవల్ల ఫలితాలలో భేదం కనుపించదన్నారు. పోషకపదార్థాలతో కూడిన సక్రమభోజనం వల్ల ఈవ్యాధిని అరికట్ట వచ్చునన్నారు.

ఉపన్యాసం ముగించిన పిమ్మట డాక్టరు గారు ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ఆటుపిమ్మట జరిగిన శాస్త్ర విజ్ఞాన సమావేశానికి డాక్టర్ గోపాలన్ అధ్యక్షత వహించారు. గుంటూరు వైద్యకళాశాలలో అధ్యాపకులు డాక్టర్ పి. లక్ష్మణరావు ప్రసంగించారు.

అమెరికాలో పిట్సుబర్గు విశ్వవిద్యాలయ వైద్య పాఠశాలలో అధ్యాపకులు డాక్టర్ జె. శ్రీరాం మాట్లాడారు.

లీడర్‌లీ లేబరేటరీస్ వారు డాక్టర్లకు విందు ఏర్పాటుచేశారు.

శ్రీ బందా కనకలింగేశ్వరరావు తెలుగు నాటకాలలోని కొన్ని రంగాలను ప్రదర్శించారు. సుగమ సంగీత కచ్చేరీ జరిపారు.

కేరళ కాంగ్రెసు నుంచి సభ్యుని తొలగింపు

అధికార అభ్యర్థితో పోటీకి పూనుకున్న ఫలితం

త్రివేండ్రం, జనవరి 18:— అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేయడానికి పూనుకున్నందుకుగాను రాష్ట్రఅసెంబ్లీలో మాజీకాంగ్రెస్‌సభ్యుడైన శ్రీ ఎం. కుంజు కృష్ణన్ నాడార్‌ను కేరళప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్ నేడు పార్టీనుండి తాత్కాలికంగా తొలగించారు.

ప్రదేశ కాంగ్రెస్‌కమిటీ సభ్యత్వంనుంచి ఇతర ఉపసంఘాలనుండి శ్రీనాడార్‌ను సస్పెండ్‌చేశారు.

"పరసాల'' నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి పోటీగా శ్రీ నాడార్ స్వతంత్రుడుగా పోటీచేస్తున్నాడు.

ఉగాండా ప్రతినిధులు కేరళ రాక

ఎన్నికల ప్రచారాన్ని చూడటానికి

త్రివేండ్రం, జనవరి 18:— కేరళ ఎన్నికల ప్రచారాన్ని చూడడానికిగాను అఖిలభారత కాంగ్రెసుకమిటీఅతిథులుగా ఉగాండా నుండి ముగ్గురు ప్రతినిధులు నేడు ఇక్కడకు వచ్చారు.

వీరిపేర్లు శ్రీ ఎ. ఎం. చిబోకే, (ఉగాండా జాతీయకాంగ్రెస్‌అధ్యక్షుడు) శ్రీకిర్యా, (ఉగాండా జాతీయకాంగ్రెస్‌చైర్మన్), శ్రీ మాగేజీ (ఉగాండా పీపుల్సు యూనియన్ చేర్మన్).

ఈ ముగ్గురూ ఇటీవల ఉగాండాలో నెలకొల్పబడిన రాజ్యాంగకమిటీలో సభ్యులు.

కేరళ మంత్రివర్గం

ఇప్పుడే ఆలోచనలు అనవసరమని సంజీవరెడ్డి సమాధానం

మద్రాసు, జనవరి 19— కేరళలో త్వరలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ గెలవటం జరిగితే ఎన్నికల అనంతరం పి. ఎస్. పి. ముస్లిం లీగులతో కలిసి కాంగ్రెసు మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచగలదేమో ప్రకటించవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న సవాల్‌కి మీరేమంటారని శ్రీ సంజీవరెడ్డిని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు. "ఎన్నికల తరవాత ఏమి జరుగుతుందో మనం ఇప్పుడే ఎందుకు ఆందోళనపడాలి. కమ్యూనిస్టులను, ఓడించడం మా ప్రధాన కృషి. అది చేయగల మనటంతో మాకు ఏలాంటి సందేహం లేదు.''

గత ఆదివారంనాడు కోయంబత్తూరులో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నంబూద్రిపాద్‌పై సవాలు చేశారు.

శ్రీ సంజీవరెడ్డి బెంగుళూరునుంచి నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. ఒక రోజు విశ్రాంతి తీసుకొని ఆయన కేరళ ఎన్నికల పర్యటనకు పోతారు.

భారత మద్యనిషేధం చట్టాలపట్ల హర్షం

రష్యాలో న్యాయపాలనా విధానంపై రష్యా ప్రతినిధివర్గం వివరణ

న్యూఢిల్లీ, జనవరి 19:—

భారతదేశంలో పర్యటించవచ్చిన సోవియటు న్యాయవాదుల ప్రతినిధివర్గాన్ని ఇచటి మద్యనిషేధశాసనాలు ఏంతో ఆకర్షించాయి. మద్యపానసప్తత సోవియటు రష్యాలో పెక్కునేరాలకు కారణం అవుతోంది. అయితే, దీనికి ప్రతిక్రియగా భారతదేశపు చట్టాలమాదిరివి వా రేమీ తలపెట్టకపోయినా, మద్యపాన వ్యతిరేకప్రచారం కొరకు సాంఘికవ్యవస్థలను ప్రోత్సహించే ప్రయత్న మొకటి ప్రస్తుతం చెయ్యబోతున్నారు.

ఈ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎ. ఎఫ్. గోర్కిన్ పత్రికావిలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, సోవియట్‌రష్యాలోని ప్రజల ప్రజాస్వామిక హక్కుల రక్షణ నిమిత్తమై న్యాయపరిపాలనా విధానంలో కొన్ని ప్రముఖమైన మార్పులు ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు.

అన్నింటిలోకీ ముఖ్యమైన మార్పేమిటంటే, ఇతరదేశాలలో వలెరష్యాలోకూడా ఇకమీదటకోర్టు ముద్దాయిని, ఆదిలో నిర్దోషిగనే భావించి విచారణ ప్రారంభిస్తాయి, అతడు దోషియని నిరూపించవలసిన బాధ్యత నేరారోపకులది. మినహాయింపులేకుండా ఈనియమమున్ని ఇకమీదట అన్నిరకాలకేసులకూ వర్తింపచేస్తారు.

క్రిమినల్‌నేరాలకు సంబంధించిన చట్టా... మార్పుచెందుతున్నాయి. నేరస్తులకువిధించే ... తగ్గిస్తున్నారు. పూర్వం చాలా ... ఇకమీదట ...ంచారు. ఇప్పుడవి చాలా ...లకూడా ఇప్పుడు ...ంది లేదు. ముద్దా... కటి... వు...

...యూనియన్‌లోకూడా ప్రవేశపెట్టబోతారట. శ్రీ శే. ఆంద్రీ వైషిన్స్కీ నాడు సోవియట్ రష్యాలో తమ నేరాలొప్పుకుంటూ, ముద్దాయిలు ఇచ్చిన వాఙ్మూలాల కెక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. ఇప్పుడది మార్చివేశారు. వాఙ్మూలాలకు తోడు, బలమైన ఇతర సాక్ష్యంకూడా ఉంటేనే ముద్దాయి నేరం చేసినట్లు.

నేరస్థులను దండించడంగాక యీనాడు ప్రధానంగా ఎంచుతున్నారు. నేరాలు నివారణ చెయ్యడానికి వివిధ ప్రజాసంస్థ లీనాడు రష్యాలో విశేషంగా శ్రద్ధ వహిస్తున్నాయి. ఇందువలన దేశంలో నేరాలసంఖ్య చాలవరకు తగ్గింది కూడా.

దీనికితోడు దేశంలో ప్రజల ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులు చక్కబడి, పోలీసురాజ్య మిక అంతరించాలని ప్రజలు కోరుతూవచ్చిన దాని ఫలితంగా పోలీసు సిబ్బందిని తగ్గించడంతో పాటు కేంద్రంలో దేశీయవ్యవహారాలమంత్రిత్వ శాఖను రద్దు చెయ్యాలనికూడా జరిగింది.

సోవియట్ యూనియన్‌లో ఇప్పుడు యుద్ధ ప్రచారం చెయ్యడం నేరం. యీ నేరస్థులకు మూడునుంచి ఎనిమిది సంవత్సరాల వరకు శిక్ష విధిస్తారు.

విద్య, జీవనోపాధి, అశక్తస్థితిలో భద్రత సమకూర్చే పద్ధతిపై సోవియట్ యూనియన్‌లో వ్యక్తి స్వేచ్ఛ ఉన్నదన్నారు. శ్రీ ...స్కీ. ఎవరివలనా తాను అక్రమంగా అరెస్టు కాకుండే హక్కుకూడా సోవియట్ పౌరుని కున్నదన్నారు. ఆస్తి హక్కులు, కార్మిక హక్కులు, ఇతర రాజకీయ హక్కులు సోవియట్ పౌరునికి ఉన్నవని వక్కాణించారు.

కాంగ్రెసు కార్యవర్గ నిర్మాణం

ఢిల్లీవర్గాల సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 19:— నూతన కాంగ్రెసు కార్యవర్గంలో మిక్కిలి ప్రముఖమైనవి,గమనించదగినదీ, ఎంతకాలంగానో కాంగ్రెస్ కార్యవర్గంలో సభ్యుడుగా వుంటున్న పంజాబు ముఖ్యమంత్రి ప్రతాపసింగ్‌కైరాన్‌కు ఇప్పుడు స్థానం లేకపోవడమేనని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

ఈమధ్య ఢిల్లీలో కాంగ్రెస్ అధివేశనవర్గంలో చర్చనీయాంశమైన ప్రస్తుత పంజాబురాష్ట్ర పరిస్థితులదృష్ట్యా, శ్రీ కైరాన్‌ను కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెస్ కార్యవర్గ లోకి తీసుకొనకపోయి వుండవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాలవారు అంటున్నారు.

శ్రీ సంజీవరెడ్డి నూతనకార్యవర్గాన్ని నిర్మించుటలో, కొత్తవారికి ప్రాతినిధ్యమివ్వటమేగాక, తగినంతగా ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని కూడా కలుగజేశారని వీరు సంతృప్తి ప్రకటిస్తున్నారు.

కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు కాకుండా ప్రత్యేకాహ్వానాలపై సమావేశానికి హాజరయ్యే ప్రధాని నెహ్రూతప్ప మిగిలిన అగ్రనాయకులనందరిని కార్యవర్గ నిర్మాణవిషయంలోవారిఅనుభవంవలనప్రయోజనం పొందేందుకుగాను చేర్చుకోబడినట్లు భావిస్తున్నారు.

కాంగ్రెసు కార్యవర్గంలోకి క్రొత్తగా తీసుకొనబడినవారు శ్రీయుతులు యస్. కె. పాటిల్, హరేకృష్ణమెహతాబ్, ఆర్. శంకర్, దర్శానసింగు, జి. రాజగోపాలన్‌లు.

శ్రీ యస్. కె. పాటిల్ యిదివరలో బహుకాలంగా కార్యవర్గ సభ్యులుగా వుండేవున్నారు. కానీ గత కొన్నిసంవత్సరాలుగా ఆయనను విడిచి వేయటం జరుగుతున్నది. ఇప్పుడు ఆయనను మరల కోశాధికారిగా తీసుకున్నారు.

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించిన కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్‌ను కార్యవర్గంలోకి తీసుకున్నందుకు మిక్కిలి ప్రాముఖ్య మీయబడుతూంది. ఆయన యువకుడు. కాంగ్రెస్ కార్యవర్గంలో ఎప్పుడూ కేరళ ప్రాతినిధ్యం వుంటూనే వున్నది.

గోనపీడులో అస్పృశ్యతా నివారణ సభలు

విజయవాడ, జనవరి 19:— గోనపీడు గ్రామంలో ఖమ్మం, కృష్ణాజిల్లాల అస్పృశ్యతా నివారణ మహాసభలు ఆంధ్రప్రదేశ్ హరిజన సేవకసంఘం ఆధ్వర్యాన ఫిబ్రవరి రెండవవారంలో జరుపుటకై ఏర్పాట్లు జరుగుతున్నవనీ, గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్‌ను ఆహ్వానించుటకు తీర్మానించారని పూటుమూరి నరసింహారావు వ్రాస్తున్నారు.

రిహాండ్ డాంవద్ద పోలీసు కాల్పులు

ఒకని మరణం

లక్నో, జనవరి 19:— మిర్జాపూరు జిల్లాలోని రిహాండ్ డామ్ ప్రాంతమంద పిప్రిమార్గ నిన్న పోలీసులు, కాల్పులు జేయగా ఒకరు మరణించారనీ ఆరుగురికి గాయాలు తగిలాయనీ నేడిక్కడచేరిన అధికార పూర్వక వార్తనుబట్టి తెలుస్తున్నది.

గత కొన్ని రోజులుగా అధిక వేతనాలకోసం సమ్మె చేస్తున్న కార్మికులు రిహాండ్ డామ్ కట్టడాలకు నష్టం కలిగింప యత్నించగా, యీకాల్పులు జరిగినట్లు చెప్పబడుతున్నది.

డామ్ స్థలంవద్ద గందరగోళం చేసినందుకు గాను పోలీసులు 300 మంది సమ్మెదారులను కస్టడీలోకి తీసుకున్నారు.

డామ్‌వద్ద నిరసన వ్రతం పూనిన ముగ్గురు కార్మికులను అధికారులు అంతకుముందు అక్కడినుంచి తొలగించారు.

కీన్యా స్వాతంత్ర్యం బ్రిటన్ వాంఛ

కాలనీల మంత్రి వివరణ

లండన్, జనవరి 18:— కీన్యాకు పూర్తి స్వపరిపాలన, అంతిమ స్వాతంత్ర్యాలవైపు దారి తీయించడం బ్రిటన్ ఉద్దేశమని కాలనీల మంత్రి కీన్యా రాజ్యాంగ సమావేశంలో తెలియజేశారు.

తెల్లవారి ప్రదర్శన

ఎంప్లైర్ లాయలిస్టుల లీగు సభ్యులిద్దరు తమ దేహాలకు పల్లరంగు పూసుకొని మాంత్రికులవలె దుస్తులు ధరించి యీ సమావేశ భవనం ఎదుట ప్రదర్శన జరిపారు.

వారిలో ఒకరు పుచ్చుకున్న అట్టపైన ఇలా ఉంది : "మావ్, మావ్‌లకు స్వపరిపాలన, మాంత్రికులు కోరుతున్నారు.''

రెండవ వ్యక్తి పుచ్చుకున్న అట్టపైన ఇలా ఉంది : "తరువాత ఏమిటి? ప్రీవీ కౌన్సిల్ బాండాను నియమిస్తారా ?''

వీరితోపాటు ఎంప్లైర్ లాయలిస్టుల లీగు సభ్యురాలు ఒకామెకూడా ఉంది. ఆమె పుచ్చుకున్న అట్టపైన ఇలా వుంది : "ఆఫ్రికాలో నివాసమేర్పరచుకున్న తెల్లవారికి బాసటగా నిలవమని ఎంప్లైర్ లాయలిస్టులు కోరుతున్నారు.''

కావేరీడెల్టాప్రాంతంలో నూనె అన్వేషణ

మద్రాసు మంత్రులతో శ్రీ మాలవీయ చర్చలు

మద్రాస్, జనవరి 18 :— కావేరీ డెల్టా ప్రాంతంలో నూనె లభించగల అవకాశాలను అన్వేషించటానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఏమిచేయాలని అనుకుంటున్నదీ కేంద్ర నూనె, గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు మద్రాస్ ప్రభుత్వానికి తెలియజేశారు.

మద్రాస్ ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, పారిశ్రామికమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ గార్లను శ్రీ మాలవీయ నేటి మధ్యాహ్నం సెక్రటేరియట్‌లో కలుసుకుని ఆవిషయంపై వారితో కొంతసేపు సంభాషణ జరిపారు.

అన్వేషణ కార్యక్రమాన్ని శీఘ్రగతిని సాగించటం తనకి చాలా సంతోషం కలిగిస్తుందనీ, అయితే ఈ విషయంలో భూగర్భశాఖ సర్వే నుసహా ఇంతవరకు మరేమీ జరగలేదని పత్రికా విలేఖరులతో ఆయన అన్నారు.

భూగర్భశాఖ సర్వే ఫలితాలను పురస్కరించుకొని కావేరీడెల్టాను అన్వేషణకేంద్రంగా ఎన్నుకోవటం జరిగిందనీ, పరిశోధనా కార్యక్రమం ఏవిధంగా సాగేదీ నూనె సహజవాయువుల కమిషన్‌వారు నిర్ణయిస్తారనీ ఆయన అన్నారు.

భూమి వివాదంలో యిరువర్గాల కొట్లాట

17 గురికి గాయాలు

హైదరాబాదు, జనవరి 18:— చిత్తూరుజిల్లా, వాయల్‌పాడు తాలూకా, జిల్లేళ్ళమందుకు సమీపంలో చిన్న బత్తిని చెరువు అనే కుగ్రామంలో భూముల సాగు విషయంలో హరిజనులకు, మరొక వర్గానికీ జరిగిన కొట్లాటలో 17 గురు గాయపడ్డారు. ఈసంఘటన 16వ తేదీ జరిగింది.

సుమారు 15మంది హరిజనులు ఇబ్రహీం అనేవ్యక్తి దుకాణానికి, యీ విషయమై ఫైసలు చేసుకునేందుకు వచ్చారు. కాని వ్యవహారం తెగక పోవటంతో కొట్లాట చెలరేగింది. గాయపడ్డ వారందరినీ నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రికి చేర్చారు.

పోలీసులు యీవిషయమై దర్యాప్తు చేస్తున్నారు.

రష్యన్ విమానం భస్మీపటలం

కాబూల్, జనవరి 18— 21 మందిని మోసుకొనిపోతున్న ఒక రష్యన్ విమానం గత డిసెంబరు 13 వ తేదీన కాబూల్‌నుంచి తాష్కెంట్ పోతూ కూలి పోయిందన్న వదంతులను పశ్చిమ జర్మనీ— రాయబార కార్యాలయం నేడు ధ్రువపరచింది.

అఫ్ఘనిస్థాన్‌లో ఒక వస్త్రాలమిల్లు నిర్మాణంలో పనిచేస్తున్న ముగ్గురు జర్మన్ ఇంజనీర్లు యీ చనిపోయినవారిలో ఉన్నారు. మిగిలినవారందరూ రష్యన్‌లని భావించబడుతున్నది.

నేపాల్ రాజదంపతుల బ్రిటన్ పర్యటన

అక్టోబరు 17 నుంచి 20 వరకు

ఖాట్మండు, జనవరి 18— ఈ సంవత్సరంలో బ్రిటన్‌కు రావలసిందిగా ఎలిజబెత్ రాణి పంపిన ఆహ్వానాన్ని నేపాల్ రాజా మహేంద్ర, రాణీ రాజ్యలక్ష్మీదేవి ఆమోదించినట్లు నేడిక్కడ అధికారపూర్వక ప్రకటన వెలువడింది.

ఈ పర్యటన అక్టోబర్ 17 నుంచి 20 వరకు జరుగుతుందని యీ ప్రకటన వలన తెలుస్తున్నది.

ఈ రాజదంపతులు బ్రిటన్ వెళ్ళడం, ఇదే మొదటిసారి.

వీరు యీసంవత్సరకాలంలో జపాన్, యునైటెడ్ స్టేట్స్, కూడా పర్యటించడానికి ఏర్పాటు జరిగివుంది.

భోపాల్, జనవరి 15:— ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సరిహద్దులలో లూటీలు, దొంగతనాలు సాగిస్తూన్న మూరత్‌సింగు అనే పేరుమోసినబందిపోటుదొంగ గతవారం పోలీసులతో జరిగిన సంఘర్షణలో చంపివేయబడ్డాడు.

ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీజిల్లాలో ఒకచోట జనవరి 13 వ తేదీ రాత్రి పోలీసులు అతన్ని ఒక సంఘర్షణలో తుపాకులతో కాల్చి చంపివేశారు. మూరత్‌సింగు ఉత్తరప్రదేశ్‌లో సాల్టా అనే గ్రామానికి చెందినవాడు. 15 మంది ముఠాతో గత నాలుగైదేండ్లుగా ఇతడు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సరిహద్దుజిల్లాలలో దోపిడీలు సాగించి, ప్రజలను కొల్లగొడుతున్నారు.

నిరాయుధీకరణ సమస్య

ఇండియా విదేశాంగ కార్యదర్శికి రష్యా విజ్ఞాపనపత్రం సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 18 :— భారతదేశంలో సోవియట్ రాయబారి శ్రీ ఐ. ఎ. బెనెడిక్టోవ్ నేడు విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యాలయానికి వచ్చి కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. పిళ్లైను కలుసుకున్నారు.

సోవియట్ వార్తాసంస్థ 'టాస్' సమాచారం ప్రకారం శ్రీ బెనెడిక్టోవ్ నిరాయుధీకరణ విషయంలో తీసుకొనవలసిన ఆచరణయుత మార్గాలకు సంబంధించి ప్రపంచంలోని అన్నిదేశాల ప్రభుత్వాలకు, రాజ్యాంగ సభలకు సోవియట్ యూనియన్ విజ్ఞప్తిని తెలియజేస్తున్న ఒకపత్రాన్ని విదేశాంగ శాఖ కార్యదర్శికి అందజేసినట్లు తెలుస్తున్నది.

ఇతర దేశాలకు మార్గదర్శకంగా సోవియట్ యూనియన్ ఇటీవల తన సైనిక బలగంలో దాదాపు మూడవవంతును తగ్గించివేయటానికి తీసుకొన్న నిర్ణయంకూడా ఆ విజ్ఞప్తిలో ఉదహరించబడినది.

విజ్ఞాపనపత్రాన్ని భారతప్రభుత్వానికి, పార్లమెంటుకు అందజేయవలసినదిగా రష్యా రాయబారి శ్రీ పిళ్లైను అభ్యర్థించారు.

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 19:—

వెండి	
ఓపెనింగ్	211—0—0
క్లోజింగ్	212—0—0
బంగారం	
ఓపెనింగ్	130—4—0
క్లోజింగ్	130—12—0

హైదరాబాదు ధాన్యాల మార్కెట్టుకు నేడు సెలవు.

ప్రజారోగ్యానికి కేటాయించిన ధనం

స్వల్పంగావున్నదని మంత్రి పి. వి. జి. రాజు వెల్లడి

హైదరాబాద్, జనవరి 18:- కౌన్సిల్ సభ్యులకు, ప్రజారోగ్యానికి బడ్జెట్‌లో కేటాయించబడిన ధనం చాలా స్వల్పంగా ఉన్నదని ప్రజారోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు గారు నేడు ఒక విలేకరితో అన్నారు.

అధికంగా వైద్యశాలలను స్థాపించుట ద్వారా దేశంలో ప్రస్తుతం ఉన్న దారిద్ర్యం తీరదని, ప్రతి జిల్లాకూ ఒక పెద్ద వైద్యశాలయున్నా స్థాపించబడాలని శ్రీ రాజుగారు అన్నారు.

కృష్ణాలో స్వతంత్ర పార్టీ ప్రచారం

గుడివాడ, జనవరి 15:- స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ బి. రామచంద్రారెడ్డి శ్రీ ఎన్. ఇన్నయ్యతో నిన్న యిక్కడకు వచ్చారు. కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ గుళ్ళపల్లి గోపాలకృష్ణమూర్తి, గుడివాడ నియోజకవర్గ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ పర్వతనేని లక్ష్మణరావు, ఇతరులు రైల్వేస్టేషనులో స్వాగతమిచ్చారు.

శ్రీ అరుణాటాకీస్‌లో కోలవెన్ను వెంకటరత్నం అధ్యక్షతన గుడివాడ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. గుడివాడ స్వతంత్రపార్టీ తరఫున శ్రీ పర్వతనేని లక్ష్మణరావు శ్రీ రామచంద్రారెడ్డికి స్వాగతపత్రం సమర్పించారు.

శ్రీ రామచంద్రారెడ్డి స్వతంత్రపార్టీ విధానాలను వివరిస్తూ విరివిగా పార్టీలో చేరాలని విజ్ఞప్తి చేశారు.

ఈరోజున బందరువెళ్ళి అక్కడ పట్టణ స్వతంత్రపార్టీ కార్యవర్గంతో పార్టీవిషయాలను చర్చించారు. పామర్రులో ఒకబహిరంగసభలో పాల్గొన్నారు. శ్రీ జి. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ రామచంద్రారెడ్డికి స్వాగతపత్రం ఒకటి సమర్పించారు. శ్రీ ఇన్నయ్య ప్రజలకు వక్తలను పరిచయం చేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి సహకారసేద్యంవల్ల సంభవించే ప్రమాదాలను వివరిస్తూ స్వతంత్రపార్టీని గ్రామస్థుల శ్రేయస్సుదృష్ట్యా బలపరచాలని కోరారు.

ఆర్గనైజర్ శ్రీ ఎన్. వీరావారి సహకార వ్యవసాయంలో రైతులపరిస్థితులను వివరించారు.

కృష్ణాజిల్లా వైద్యశాఖ వార్షికోత్సవం

బందరు, జనవరి 17 — కృష్ణాజిల్లా వైద్యశాఖ వార్షికోత్సవం గతవారం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ వార్షికోత్సవం 'గిరీ హోం'లో జరిగింది. గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. జగన్నాథరెడ్డి 'జనరల్ ప్రాక్టీస్‌లో అతిమూత్ర వ్యాధిని' గూర్చి ప్రసంగించారు. సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి డా. డి. సుబ్బారావు గారు వార్షిక నివేదిక సమర్పించగా అంగీకరింపబడ్డది. యీ మాతన కార్యవర్గం ఎన్నుకోబడ్డది: డా. సి. బి. ఎతిరాజులు, డి. ఎం. ఒ. అధ్యక్షుడు. డా. యు. నాగేశ్వరరావు ఉపాధ్యక్షుడు, డా. టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు కార్యదర్శి, డా. డి. సుబ్బారావు సహాయ కార్యదర్శి, డా. ఎన్. రామారావు డా. ఎస్. హనుమంతరావు, డా. కె. వెంకట్రామశాస్త్రి, సభ్యులు. స్టేట్ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులుగా వరుసగా డా. యు. సుబ్బారావు, డా. టి. గంగరాజు గారలు.

బందరుకోటలో పడవల నిర్మాణ పారిశ్రామిక కర్మాగారం

స్థాపనకు కేంద్ర ప్రభుత్వ మంజూరు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) బందరు, జనవరి 17:- బందరు కోటలో సముద్రయానార్హమైన పడవల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని లక్షల వ్యయంతో ఒక పారిశ్రామిక కర్మాగారం మంజూరుచేసి ఉన్నారు. దాని స్థాపనాయత్నంలో తగు ప్రదేశాన్ని ఎంచుకొనుటకు పారిశ్రామిక అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ ఎల్. వి. ఎల్. నరసింహారావు వచ్చారు. ఈ పారిశ్రామిక కర్మాగార స్థాపనకుగాను శ్రీ జల్లు రామారావు పూర్వం పంచదార ఫ్యాక్టరీ ఉన్న స్థలంలో నాల్గు ఎకరాలు ఉచితంగా ఇవ్వటానికి వాగ్దానం చేశారు.

పదహారవ శతాబ్దంలో బ్రిటిషువారు బందరు రేవులో వర్తకానికి ప్రవేశించారు. వారితో పాటు సెక్కు పాశ్చాత్యరాజ్యాలు ఇక్కడ వర్తక గిడ్డంగులను స్థాపించి ఓడ వ్యాపారం సాగించారు. వాటి చిహ్నాలుగా ఇంగ్లీషుపాలెం, పరాసుపేట, వలందపాలెం (హాలెండ్) యీనాటికీ గలవు. ఆనాటినుండి నేటివరకు స్థానికులగు వర్తకులు కాజవారు, తాడేపల్లివారు, జల్లువారు, పెదసింగువారు సముద్రయానానికి అనువైన ఓడలను గలిగి వ్యాపారం సాగిస్తూవచ్చారు ఓడ వ్యాపారానికే గాక పడవల నిర్మాణానికి కూడా బందరు రేవు పట్టణం ప్రసిద్ధమైనది.

అట్టి బందరు రేవు గ్రామమైన బందరు కోటలో సముద్ర యానార్హమైన పడవల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని లక్షల వ్యయంతో ఒక పారిశ్రామిక కర్మాగారం మంజూరు చేసియున్నది. దాని స్థాపన యత్నంలో తగు ప్రదేశాన్ని ఎంచుకొనుటకు గాను పారిశ్రామిక అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎల్. వి. ఎల్. నరసింహారావుగారు గతవారం బందరు వచ్చారు.

స్థానిక వర్తకులతో యీ విషయంలో సంప్రదించారు. శ్రీ జల్లు రామారావు పూర్వపు పంచదార ఫ్యాక్టరీ తాలూకు భవనం ఉన్నస్థలం సుమారు ఏడు ఎకరాలలో నాలుగు ఎకరాల స్థలాన్ని పారిశ్రామిక కర్మాగారం స్థాపించుటకు దానంచేయ వాగ్దానం చేశారు. కాలక్రమేణా యీ నాలుగు ఎకరాల భూమినీ అనుకొనియున్న విశాలమైన పోరంబోకును ఎస్టేట్ క్రిందికి తేవచ్చును.

ఈ విరాళానికి శ్రీ రామారావును నేషనల్ హార్బర్‌బోర్డ్ సభ్యుడు శ్రీ ఎస్. భక్తవత్సలంను, శ్రీ నరసింహారావు అభినందించారు. శ్రీ రామారావుగారి ఔదార్యాన్ని గుర్తించి బందరువాసులు ముఖ్యంగా వణిక్ ప్రముఖులు. పడవల నిర్మాణము, తదనుబంధ పరిశ్రమల స్థాపనకు అనువుగా పారిశ్రామిక కర్మాగారస్థాపనకు పూర్తిగా సాయపడగలరనే ఆశను వెల్లడించారు.

ఖరగ్‌పూర్ ఆది ఆంధ్రసంఘ విజ్ఞప్తి

ఖరగ్‌పూర్, జనవరి 16:- కేంద్ర సమాజాభివృద్ధి ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఇటీవల వాల్తేరు నుండి మద్రాసు మెయిలులో కలకత్తా వెళ్తుండగా ఖరగ్‌పూర్ స్టేషన్‌లో ఖరగ్‌పూర్ ఆది ఆంధ్ర సంఘంతరపున సంఘ అధ్యక్షుడు శ్రీ కె. పైడితల్లి, కార్యదర్శి శ్రీ కె. ఏ. స్వామి స్వాగతమిచ్చి పూలమాలలు వేశారు. ఉద్యోగ విషయంలో జరుగుతున్న ఇబ్బందుల గురించి, నీళ్ళపైపుల వద్ద కొన్ని స్థలాలలో పాటిస్తున్న అంటరానితనాన్ని గురించి శ్రీ మూర్తిగారికి విన్నవించి, ఒక విజ్ఞప్తిని సమర్పించారు. శ్రీ మూర్తి అన్ని విషయాలు సావధానంగా విన్నారు.

వ్యంగ్య చిత్రాల ప్రాధాన్యం

ఆంధ్ర శాసనమండలి అధ్యక్షుని ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 17:- ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు ఆదివారం పారిశ్రామిక ప్రదర్శనంలో నవభారత్ వైమ్సు కార్టూనుల (వ్యంగ్యచిత్రాలు) ప్రదర్శనను ప్రారంభిస్తూ దేశంలోని అధునాతనమైన అభివృద్ధి ప్రజలకు తెలియచేసేందుకు కార్టూనులు చాలా అద్భుతమైన సాధనమని ప్రజల మనస్సులను సరియైన మార్గంలో తోసే సాధనంలో కార్టూను చిత్రకారులు గొప్ప పాత్ర నిర్వహిస్తారని చెప్పారు. నవభారత వైమ్సు పత్రికను, వ్యంగ్యచిత్రకారుని ఆయన ప్రశంసించారు. కార్టూనులు మనుష్యుకు మురుకైన పనిని కల్పిస్తాయి అనికూడా ఆయన అన్నారు.

నవభారత వైమ్సు చిత్రకారుడు శ్రీ కుట్టి ఢిల్లీలోని అనేక యితర ప్రదేశాలలోనూ, తన చిత్రాలను ప్రదర్శించారు. ఢిల్లీలోని ప్రదర్శనను లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభించారు. ఈ ప్రదర్శనంలో 200 చిత్రాలు ప్రదర్శించారు. ఆ కార్టూనులన్నీ చాలా వరకు దేశంలోని రాజకీయ పరిస్థితులను ప్రతిబింబించేవిగా వున్నాయి.

నవభారత వైమ్సు విలేఖరి స్వాగతంచెప్పారు. శ్రీ ఎం. నరసింగరావు వందన సమర్పణ చేశారు.

కైకలూరు తాలూకాలో దాళ్వాపంటకు నీరు

పుష్కలంగా అందజేయాలని విజ్ఞప్తి

కైకలూరు, జనవరి 17:- కైకలూరు తాలూకా చివరి గ్రామాలకు దాళ్వాసాగుకు భూములకు నీరు బాగా అందక స్వవసాయదార్లు చాలా బాధపడుతున్నారనీ, అందువల్ల పి. డబ్ల్యు. డి. శాఖవారు ఎప్పటికప్పుడు నీరు పుష్కలంగా అందే ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలనీ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గడ్డుకూటి శ్యామలరాజు వ్రాస్తున్నాడు.

యునానీ కళాశాల

అధ్యక్షుని నిరశనవ్రతవిరమణ

హైదరాబాద్, జనవరి 18:- విద్యార్థుల కోర్కెలను ఆమోదించవలసిందిగా కోరుతూ జనవరి 12 వ తేదీనుంచి నిరశనవ్రతం పూనిన నిజామియాయునానీ టిబ్బికళాశాల అధ్యక్షుడు ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. రాజు సలహామీద నేడు తనవ్రతం విరమించాడు.

కళాశాలలోని యునానీఆయుర్వేదభాగాలను విడగొట్టాలనీ, యునానీ వైద్యాలయం కళాశాలను అభివృద్ధి చేయాలనీ, కళాశాలకు ఒక హకీంని డైరెక్టరుగా నియమించాలనీ, విద్యార్థులు కోరుతున్నారు.

ఆ కళాశాలవిద్యార్థుల ప్రతినిధివర్గం నిన్న తనను కలుసుకొనగా నిరశన సమ్మెను విరమించి జనవరి 20 వ తేదీని తిరిగి తనను కలుసుకోవలసిందిగా సలహాయిచ్చారని శ్రీ రాజు పత్రికావిలేఖరులతో చెప్పారు.

శ్రీ అమృతరావు సంకల్పం

ఒంగోలు, జనవరి 15:- ఒంగోలు మంచినీటి సమస్యపట్ల ప్రభుత్వ దృష్టిని మరలించే సంకల్పంతో శ్రీ టి. అమృతరావు ఈరోజున ప్రారంభించాలనుకున్న ఉపవాస దీక్షను కార్యాచరణసమితిసభ్యులైన శ్రీయుతులు కరవది వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు, శృంగారపు సీతారామయ్య, నాగిశెట్టి రంగారావు, వరదా నారాయణరావు ప్రభృతుల సలహాప్రకారం తాత్కాలికంగా నిలుపుదలచేసినట్లు శ్రీ అమృతరావు తెలియజేశారు. జనవరి 20 వ వెళ్ళనున్న రాయబారవర్గ విజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలించి తక్షణచర్యలను తీసుకోవాలని కోరారు.

కూనవరంలో పశువుల ప్రథమ చికిత్సాలయం

భద్రాచలం, జనవరి 15:- శబరి నదీగ్రామమైన కూనవరంలో పశువుల ప్రథమ చికిత్సాలయం శ్రీ మహమ్మద్ తాహశీలు తెరిచారు. సభకు శ్రీ నరహరశెట్టి శనిప్రసాదరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. రామచంద్రరావు, టూరింగ్ పశువుల అసిస్టెంటు సర్జను, ఇట్టి ప్రథమ చికిత్సాలయం నెలకొల్పుట యీ మన్య ప్రాంతంలో ప్రథమమన్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఇది నెలకొల్పారు. ఇట్టి చికిత్సాలయం పూర్తిసహాయం రైతులు పొందాలి. అసలే వెనుకబడిన ప్రాంతమైనందున పశుపోషణ చాలాకుంటుపడిన దన్నారు.

శ్రీ శనిప్రసాదరావు మాట్లాడుతూ భద్రాచలానికి 30 మైళ్లలోగల యీ కుగ్రామంలో యిట్టి చికిత్సాలయం నెలకొల్పినందులకు ప్రభుత్వాన్ని అభినందించారు.

శ్రీ తహశీలు యీ ప్రాంతపు రైతులకు ముర్రాజాతి దున్నలు, ఒంగోలుజాతి ఎడ్లు సరఫరాచేసి పశు సంపదను పెంపొందించగలరన్నారు.

శ్రీ డాక్టర్ రామచంద్రారావుగారు వందన సమర్పణచేస్తూ కూనవరం ప్రజలకు ప్రత్యేక అభివందనాలు సమర్పించారు.

గుంటూరుజిల్లాలోని గ్రామోద్యోగ సంఘాల సభలు

విజయవాడ, జనవరి 18:- గుంటూరుజిల్లా గ్రామోద్యోగ సంఘ ప్రచార కార్యదర్శి శ్రీ పి.ఎస్.ఆర్.ఆంజనేయులు యిలా తెలియజేస్తున్నారు: "బాపట్ల తాలూకా గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం 24 వ చీరాలలో జరుగుతుంది. రేపల్లె తాలూకా గ్రామోద్యోగ సంఘ సర్వసభ్య సమావేశం 25వ రేపల్లెలో జరుగుతుంది. పల్నాడు తాలూకా గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం 26 వ గురజాలలో జరుగుతుంది. గుంటూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం 29 వ గుంటూరులో జరుగుతుంది. తెనాలి తాలూకా గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం 27వ తెనాలిలో జరుగుతుంది.

పై అన్ని సర్వసభ్య సమావేశాలలోనూ జిల్లా గ్రామోద్యోగ సంఘ ఆదేశాన్ని అనుసరించి "మూక ఉమ్మడి సెలవులు" సేకరించు విషయం చర్చిస్తారు.

వినుకొండ, సత్తెనపల్లి, నరసరావుపేట తాలూకా గ్రామోద్యోగులు ఇప్పటికి 1,300 మంది తమ సెలవు దరఖాస్తులు తమ తాలూకా సంఘ కార్యాలయానికి పంపించారు. 20 వ ఆయా తాలూకాఅధికారులకు అందజేయబడును.

ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గం 6-1-60 న గుంటూరుజిల్లా గ్రామోద్యోగ సంఘ కార్యవర్గం "మూక ఉమ్మడి సెలవులు"తీర్మాన ఆదేశాన్ని కార్యాచరణలో పెట్టుటకు తమ అనుమతి నొసంగారు."

రాజమండ్రిలో శ్రీ చిన్మయానందస్వామి కార్యక్రమం

రాజమండ్రి, జనవరి 19:- భగవద్గీతకు మూడు సంపుటాల వ్యాఖ్యానం వ్రాసిన శ్రీ చిన్మయానందస్వామి రాజమండ్రి పట్టణానికి యీ నెల 26 వ విచ్చేసి, ఆధ్యాత్మిక విషయాలపై కొన్ని ఉపన్యాసాలు యిస్తారు.

కుర్దారోడ్ లలితకళాసమితి సభ

కుర్దారోడ్, జనవరి 15:- నటరాజశేఖర శ్రీ డి. వి. సుబ్బారావుగారి మరణానికి చింతిస్తూ 'లలితకళాసమితి' ఆధ్వర్యాన సంతాపసభ జరిపారు. సమితి అధ్యక్షుడు శ్రీ మోటూరు దుర్గాప్రసాద్ అధ్యక్షతవహించారు. సమితి కార్యదర్శి శ్రీ జయంతి రామం, శ్రీ సుబ్బారావు కళాసేవను ప్రస్తుతించారు. సభ్యులు సంతాప సూచకంగా ఒక నిముషం సేపు మౌనం వహించారు.

పశ్చిమగోదావరి రాజకీయబాధితుల సభ

భీమవరం, జనవరి 18:- పశ్చిమ గోదావరిజిల్లా రాజకీయ బాధితుల మహాసభ ఈనెల 26 వ మధ్యాహ్నం ఒంటిగంటకు తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ కొత్తపల్లి నర్సరాజు అధ్యక్షతను జరుగుతుంది.

భౌతిక పురోభివృద్ధి మాత్రమే నిరుపయోగం

జమాఅత్-ఇస్లామి హింద్ కార్యదర్శి మౌలానా మహమ్మద్ యూసఫ్ ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నెల్లూరు, జనవరి 18:- నేటి సమాజంలో ఆధ్యాత్మిక, నైతిక విలువలను పాటించవలసిన అగత్యాన్నిగూర్చి నొక్కి వక్కాణిస్తూ, నైతిక విలువలను గుర్తించనప్పుడు, కేవలం భౌతిక సంబంధమైన పురోభివృద్ధి నిరుపయోగమనీ, ముస్లింలు ఆ విలువలను పాటించాలనీ, అప్పుడే దేశ శ్రేయస్సుకు కృషిచేయగలరనీ, ఇస్లాంమత బాధ్యతలను నిర్వర్తించగలరనీ అఖిలభారత "జమా-అత్-ఇస్లామిహింద్" ప్రధాన కార్యదర్శి మౌలానా మహమ్మద్ యూసఫ్ ఉద్ఘాటించారు.

అఖిలభారత 'జమా-అత్-ఇస్లామిహింద్' ఆంధ్రశాఖ వార్షికమహాసభ ఈనెల 13, 14 తేదీలలో యిచ్చట వి. ఆర్. కాలేజీ మైదానములో జరిగినది. ఆంధ్రప్రదేశ్ వివిధపట్టణాలనుండి దాదాపు 600 మంది ప్రతినిధులు పలువురు స్త్రీలు యిందులో పాల్గొన్నారు.

అఖిలభారతసంస్థ ప్రధానకార్యదర్శి మౌలానా మహమ్మద్ యూసఫ్‌సాహెబ్ మహాసభనుప్రారంభిస్తూ దేశ పునర్నిర్మాణంలో తమ సంస్థ ప్రముఖపాత్ర వహిస్తున్నదని వివరించారు.

మహాసభలో మౌలానా అబ్దుల్ అజీజ్ సాహెబు (మద్రాసు), మహమ్మద్ అబ్దుల్‌రజాక్ లతీఫ్ (కరీంనగర్) మౌలానా సయ్యద్ హమీద్ హుస్సేన్ సాహెబుగారలు ఉపన్యసించారు.

మౌలానా యూసఫ్‌సాహెబ్ చివరిరోజురాత్రి బహిరంగసభలో ఉపన్యసిస్తూ నేటి సంక్షోభిత ప్రపంచ వాతావరణంలో ఇస్లాం ధర్మాలను పాటించవలసిన అగత్యాన్నిగూర్చి సుదీర్ఘంగా ముచ్చటించారు.

మహాసభ సందర్భాన ఉదయంవేళ ఖురాన్ సందేశాన్నిగూర్చి ఉపన్యాసాలు జరిగినవి.

రామాయణ-మహాభారత ఉపన్యాసాలు

కాకినాడ, జనవరి 15:- కాకినాడ ఆంధ్ర కళాపరిషత్తు ఆధ్వర్యాన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రసిద్ధ పౌరాణిక పండితులు, విమర్శకాగ్రేసరులు అయిన విజయనగర వాస్తవ్యులు శ్రీ కాశూరి వ్యాసమూర్తిగారు "రామాయణము — విశ్వామిత్రుడు", "మహాభారతము — ద్రౌపదీ వస్త్రాపహరణము" అను అంశములనుగూర్చి సవిమర్శకముగ మహోపన్యాసములు గావించారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి రమణశ్రీ స్వాగతోపన్యాస పరిచయములను, దేవాలయ ధర్మకర్త అయిన శ్రీ పైండా వెంకటాచలపతి జమీందారుగారు అధ్యక్షోపన్యాసములను గావించారు. మహిళలు, పండితులు, కవులు పెక్కుమంది సభల నలంకరించారు.

గొల్లప్రోలులో నాటకోత్సవాలు

గొల్లప్రోలు, జనవరి 16:- శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటక కళాపరిషత్తు చతుర్థ వార్షికోత్సవాలలో 15 వ తేదీని ఉదయం శ్రీ భారతీయ కళా నృత్య నికేతన్, కాకినాడవారు "కళకోసం" అను నాటకను ప్రదర్శించారు. తరువాత శ్రీ రోహిణిగారి అధ్యక్షతను రంగస్థల నటుడు శ్రీ కె. వెంకటేశ్వరరావుకు సన్మానం జరిగినది. అధ్యక్షుడు శ్రీ వేదుల జగన్నాథరావుగారు శ్రీ వెంకటేశ్వరరావు నటనా సామర్థ్యాన్నిగూర్చి సభికులకు పరిచయం చేశారు. శ్రీ వెంకటేశ్వరరావు సన్మానంతరం వారు ధరించిన వివిధ పాత్రలను ప్రదర్శించి ప్రేక్షకులను ముగ్ధులను గావించారు. సాయంత్రం శ్రీ విశ్వకళాసమితి, రాజమండ్రి వారు "దేవుడేడి" అను నాటకం ప్రదర్శించారు. ఉత్సవాలకు శ్రీ ఎ. నాగేశ్వరరావు నాగయ్య, సంపత్‌కుమార్, శ్రీనివాస చక్రవర్తి, శ్రీ వంకాయల పురుషోత్తంగార్లు ఆశీస్సులు పంపారు.

సంక్రాంతి పండుగ ఆటల పోటీలు

భీమవరం, జనవరి 18:- సంక్రాంతి పండుగ సందర్భంలో భీమవరంతాలూకా రాయకుదురు, పెదపేట యువజన సంఘం వారిచే నిర్వహింప బడిన వాలీబాల్, చెడుగుడు పోటీలలో వాలీబాల్‌లో జొన్నలపాలెంజట్టు, చెడుగుడులో రాయకుదురు గుడాలవారివీధి జట్టు గెలుపొందాయి. రాయకుదురు గ్రామ పంచాయితీ అధ్యక్షుడు శ్రీ ముప్పన జగపతిరావు బహుమతి ప్రదానంచేశారు. శ్రీ జగపతిరావు ఆటల పోటీలయొక్క ప్రాముఖ్యం వాటివలన కలుగు ప్రయోజనాలు గురించి మాట్లాడారు. యువజనసంఘ అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. శిఖామణి వందన సమర్పణ చేశారు.

నిడదవోలు హిందీ ప్రేమీమండలి

నిడదవోలు, జనవరి 17:- హిందీ ప్రేమీమండలి ఇటీవల శ్రీ కాశీభొట్ల కామేశ్వరరావు అధ్యక్షతను సమావేశమైంది. 1959 ఆగస్టు నెలలో జరిగినహిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు యోగ్యతా పత్రాలను ఇచ్చారు. శ్రీ చర్ల గణపతి శాస్త్రిగారు బహుమతిప్రదానం చేసిన పిమ్మట కొందరు ప్రసంగించారు. ప్రేమీమండలి అధ్యక్షుడు శ్రీ కాకొళను రత్నయ్య వందనాలతో సభ ముగిసింది.

మంత్రి శ్రీ కె. చంద్రమౌళి కృతజ్ఞత

హైదరాబాద్, జనవరి 17:- సమాచార, ధర్మాదాయశాఖలమంత్రి శ్రీ కె. చంద్రమౌళి తాను మంత్రివర్గంలో చేరినందుకు శుభాకాంక్షలు పంపిన హితాభిలాషులందరికీ తన కృతజ్ఞత తెలియజేశారు. ఈ సందర్భంలో ప్రతివారికీ విడివిడిగా తన కృతజ్ఞత తెలియబరచలేకపోయినందుకు తమ విచారాన్ని వెల్లడించారు.

"మూక ఉమ్మడి సెలవులు"

గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల నిర్ణయం

గుంటూరు, జనవరి 17- గుంటూరు జిల్లా గ్రామోద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం యీ రోజున యిక్కడ గ్రామచావడిలో సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. చింపిరయ్య అధ్యక్షతనజరిగింది. 2-12-59న యీ సంఘ కార్యవర్గం ఆమోదించిన "మూక ఉమ్మడి సెలవుల"కు సంబంధించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యవర్గం తీర్మానం ప్రకారం సెలవు దరఖాస్తులు సేకరించిన తాలూకా సంఘాలు వెంటనే స్థానికాధికార్లకు అందజేయుటను గురించి ఆయా సంఘ అధ్యక్ష కార్యదర్శులకు అధికారంఇస్తూ మిగతాతాలూకా సంఘాలుకూడా 31-1-60 తేదీకి సేకరించి స్థానికాధికార్లకు అందజేయవలసిందిగా ఆదేశిస్తూ తీర్మానించారు.

సెలవు దరఖాస్తులు స్థానికాధికార్లకు అందజేసిన తర్వాత పరిస్థితులు జాగ్రత్తగా పరిశీలిస్తూ తగినట్లు వ్యవహరించుటకు యీ సంఘ కార్యవర్గానికి అధికారమిస్తూ తీర్మానించారు. 2-12-59 నుండి 16-1-60 వరకు జమాఖర్చులు ఆమోదించారు.

కృష్ణా మైనింగ్‌కంపెనీ

సెంట్రల్‌వర్క్సు కమిటీ ప్రారంభోత్సవం

గూడూరు, జనవరి 17- కృష్ణా మైనింగ్ కంపెనీ సెంట్రల్ వర్క్సు కమిటీకి ప్రారంభోత్సవం కృష్ణా మైనింగ్ కంపెనీ మేనేజింగ్ పార్ట్నర్ శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుచే నిన్న సాయంత్రం పల్లిమిట్ట భవనంలో జరిగింది.

కె. ఎం. సి. సెంట్రల్ వర్క్సు కమిటీ సెక్రటరీ శ్రీ సి. బొజ్జేశ్వరరావు శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు ఔదార్యమును కొనియాడుతూ స్వాగతపత్రాన్ని సమర్పించారు. కె. ఎం. సి.లో పనిచేస్తున్న పనివారలందరి తరఫున ఎ. సి. సుబ్రహ్మణ్యం, కె. ఎం. సి. కంపెనీ ఎలా వృద్ధిలోకి వచ్చింది, ముఖ్యంగా శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు పరిపాలనలో దినదినాభివృద్ధి గాంచుతున్న ఘట్టాలను వివరించారు.

శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, వర్క్సుకమిటీ న్యాయరీత్యా ఏ నిర్ణయంచేసి పంపినా తప్పక దానిని అమలు పరచగలనని వాగ్దానం చేశారు. కమిటీ ప్రెసిడెంట్ శ్రీ కె. హెచ్. ప్రసాదరావు మాట్లాడుతూ కార్మికులు ఇతర యూనియన్లలో చేరి అనవసరంగా బయటివారి ప్రోద్బలముతో మన సమస్యలను సాధించుకొనటం మనకు ఏమాత్రం శ్రేయస్కరంకాదు. మనకు ఎట్టి సమస్యలున్నా యీ వర్క్సు కమిటీ ద్వారా ప్రాప్యయుటరుకు విన్నవించుకుంటే అందరికీ శ్రేయస్కర"మని చెప్పారు.

శ్రీ ఈడ్పుగంటి సురేంద్రనాద్ జనరల్ మేనేజరు, కృష్ణా మైనింగ్ కంపెనీ) కార్మిక సమస్యలను యీ కమిటీ ద్వారా ఎలా పరిష్కరించుకొనవచ్చునో వివరించారు.

తర్వాత శ్రీ బులుసు వెంకటరామమూర్తి "అష్టావధానం" చేశారు. శ్రీ ఆండ్రూస్ మెస్మరిజం జరిపారు. కమిటీ జాయింట్ సెక్రటరీ శ్రీ యు. కృష్ణమూర్తి వందనసమర్పణతో కార్యక్రమం విజయవంతంగా సమాప్తమయింది. మైకా వెల్‌ఫేర్ ఫండ్ సెక్రటరీ శ్రీ నారాయణస్వామి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

పల్నాడుతాలూకా గ్రామోద్యోగులకు విజ్ఞప్తి

పల్నాడు, జనవరి 17:- పల్నాడుతాలూకా గ్రామోద్యోగుల సంఘ సెక్రటరి శ్రీ టానపాటి తిరుపతిరావు ఇలా వ్రాస్తున్నారు: "మన ప్రభుత్వ యంత్రాంగాన్ని నడుపు ప్రధాన వుద్యోగులలోగల చిన్న తరగతి వుద్యోగులం. మనమీదవున్న ప్రభుత్వ కార్యభారం బహుబాధాకరమైనదీ, బాధ్యతతో కూడినదీ అయివున్నా, ప్రభుత్వం మనకు కల్పించిన ఏ సదుపాయముఫలనైనను మనకు సక్రమంగా లభింపకుండా, స్థానికాధికారులు చేస్తున్నారు. మనకు నానాయాతనలు కల్పించుతున్నారు. ఈ దుస్థితినుండి బయటపడుటకు, ప్రస్తుతం మనజిల్లాలో మూక వుమ్మడి సెలవులు పెట్టుచున్నారు. అందరూ తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

పోలవరం తాలూకా గ్రామోద్యోగియసంఘం అత్యవసర మహాజనసభ 22-1-60 న పోలవరం సత్రంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ కొప్పాక వీరభద్రరావు వ్రాస్తున్నారు.

రేడియో

జనవరి 21, గురువారం

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6-30 శుభోదయం 6-40 భక్తిరంజని: త్యాగరాజ కీర్తనలు., 7-00 తె. వా, 7-15 ఎం. వి. రమణమూర్తి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం. వా., 8-15 హిం. వా., మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే,) 1-00 దారివర్తి పిచ్చిహరి: నాదస్వరం, 1-50 తె. వా. 3-30 వీణ: నిలయవిద్వాంసుడు, 3-45 మాధ్యమిక పాటశాలలకు, 4-15 వాతావరణ సూచన, సాయంత్రము: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 చరిత్ర ఎలాసాగునే: శాతవాహనులే జయిస్తే: ప్రసంగము, 7-45 రాగం, తానం, పల్లవి ఎస్. వి. పార్థసారథి (తిరుచ్చినుండి రిలే), 8-40 గాత్ర సంగీతం, 9-00 ఆం. వా., 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 అఖిలభారతరూపక కార్యక్రము ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనము, 10-00 శాస్త్రీయ సంగీతము, నారాయణరావువ్యాస్, 10-30వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6-55 మంగళగానం, 7-15 త. వా., 7-30 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ వయోలిన్, 8-00 మధురగీతం, మధ్యాహ్నం: 1-00 మహిళా మండలి, 1-30 గానమంజరి 1-40 హిం. వా., 1-50 గీతమంజరి: పి. లీల, సి. ఎస్. జయరామన్, 2-00 త. వా., 2-40 వాతావరణసూచన, సాయంత్రం: 5-30 కె. ఎల్. జగన్నాథం, నాదస్వరం, 7-15 త. వా., 7-30 ఇశై నిన్నైపుగల్: కీరనూర్ గోవిందపిళ్లే ప్రసంగము (తమిళం) ఎల్. ఆర్. విశ్వనాథశర్మ, 7-40 వాద్యసంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి, (తిరుచినుండి రిలే), 8-40 వాద్యసంగీతం, 8-45 సంగీతమాల, జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 9-00 జి. ఎన్.దండపాణి: వీణ, 9-30అఖిలభారత రూపక కార్యక్రమం, ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం (విజయవాడనుండి రిలే), 10-00 మద్రాసు ఎ వలే, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6-55 మద్రాసు ఎ వలే, 7-00 తె. వా., 7-15 సంగీతమంజరి, 7-30 మద్రాసు ఎ వలే, 8-00 ఆంగ్లమున వార్తలు, సాయంత్రము: 12-30 మద్రాస్ ఎ వలే, 1-00 కదంబం, 1-30 ఆం. వా., 1-40 గానమంజరి, 1-50 తె. వా., 2-00 మధురగీతం, 2-10 మద్రాసు ఏ వలే, సాయంత్రము: 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లమున), 6-00 ఆం. వా., 6-05 మద్రాసు ఎ వలే, 6-15 జి. వైదేహి, 7-00 తె. వా., 7-15 వీణాయుగళం: నిలయవిద్వాంసులు, 7-45 మద్రాసు ఎ వలే, 9-00 ఆం వా., 9-25 నాద్యసంగీతం, 9-30 మద్రాసు ఎ వలే, 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తె. వా., 7-15 విజయవాడవలే, 7-45 సంగీతశిక్షణ, 8-00 ఆం. వా., 8-15 హిం. వా., 8-30 హిందుస్థానీ సంగీతపాటం, మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం, రామప్పకథ, 1-00 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ) 1-30 ఉత్తమరాన్‌పాటేర్: హిందుస్థానీగాత్ర సంగీతం, 1-50 తె.వా., 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ.వా., 2-20 మాధ్యమిక పాటశాల విద్యార్థులకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, 3-45 మధ్యమిక పాటశాలలకు, సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె. వా., 7-15 ఘజల్, 7-30 చరిత్ర యెలాసాగునో: శాతవాహనులే జయిస్తే, ప్రసంగము: 7-45 రాగం, తానం, పల్లవి (తిరుచ్చినుండి రిలే), 8-40 విరామ సంగీతం, 9-00 ఆం.వా., 9-15 ఉ. వా., 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము, ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనము రూపకము, (విజయవాడనుండి రిలే), 10-00 ఉత్తమరాన్ పాటిల్: హిందూస్థానీ గాత్రసంగీతం, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6-30 హైదరాబాద్ ఎ వలే, మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ ఎ వలే, 1-00 ఆర్. స్వామినాథన్, 1-30 హైదరాబాద్ ఎ వలే, 2-10 శాస్త్రీయ సంగీతం, 2-20 ఆర్. స్వామినాథన్, 2-50 వాతావరణ సూచన, 3-45 హైదరాబాద్ ఎ వలే, సాయంత్రము: 6-00 హైదరాబాద్ ఎ వలే, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమ హైదరాబాద్ ఎ వలే, 9-15 దరి: లలితసంగీత్, 9-30 వలే, 10-30 వార్త సమాప్తి.

జూద,

స్థానిక ఎ. ఎ. రా సబ్ ఇన్ వెంటరా క్లబ్‌లో రొక్కాన్ని సులు వ్య అదే హోటల్‌పై దాడిచేసి రనే నేరారోపణ అరెస్టు చేశారు.

అమర్‌కోస్
(స్వచ్ఛమైన స్వర్ణాది రసాయనం)
శక్తికి, పుష్టికి
అమరచంద్ శోభాచంద్

కొత్త డైరీలు
పుస్తకము. 1959 సంపు. 3వ ఎడిషనులో 250 రకాల మంచి ఎంబ్రాయిడరీ డిజైనులు కలవు. ధర రు. 5. పోస్టేజి రు.1-. ఆర్డర్లు ఇంగ్లీషులో వ్రాయవలెను.
DEEN BROTHERS (D), Aligarh-17

ఉబ్బసము, గుండెజబ్బు కడుపులో పుండు, నొప్పి మధుమేహముల అస్వస్థత డా॥ పి. శ్రీరామారావును. హైద్యానుల 4 వారములలో, ఇతర జీర్ణమేహ వికారముల తప్పక నయముచేయగల్గు సిద్ధౌషధ చికిత్సకు సంప్రదించండి. గుంటూరు: 17-1-60 నుండి 26-1-60 వరకు ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్డు.



క్రోం కాలెండర్ వాచి నెం. 103 5 సం. గ్యారంటీ 17 జు. సి. రు 75/- 21 జు.ఎస్.సి రు 60/-

డాక్టరుగా వుండండి! ఇంటివద్ద వున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డ్ కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.
INDIAN HOMEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

ఉబ్బసం నివారణకు బ్రోవోన్
పీల్చు మందు హైద్రంతే
బిడిల్ సాయర్ అండ్ కో. (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. 25, దలాల్ వీధి, బొంబాయి.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు టెండర్లు

పనిపేరు: గుంటూరువద్ద లామ్‌లో వ్యవసాయ శాలకు భవనములు కట్టుట.

పై వుదహరించిన పనికి సీలువేసిన టెండర్లు యల్. యస్. ఫారములో విజయవాడ సర్కిలు సూపరింటెండింగు యింజనీరువారిచే వారి ఆఫీసులో ది 16-2-60 తేదీ సాయంత్రం 4 గం. వరకూ తీసుకొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగు యింజనీరువారికి దరఖాస్తు పెట్టుకొన వలయును.

1. టెండరు ఫారముల ఖరీదు 10.20న.పై
2. ప్రథమ ధరావతు రు 3900—
3. అదనపు ధరావతు రు 3900—
4. టెండరు ఫారముల కొరకు దరఖాస్తు ఆఖరుతేది. 6-2-60.

[సం] సి. కృష్ణారెడ్డి, సూపరింటెండింగు యింజనీరు, విజయవాడ సర్కిలు

దేశంలో క్షయవ్యాధి

ఊపిరితిత్తుల క్షయ ప్రబలంగా ఉన్నట్లు పరిశీలనలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 17:— భారతదేశ ప్రజలలో 50 లక్షలమంది అంటే 1.3 మంది ఊపిరితిత్తుల క్షయతో బాధపడుతున్నట్లు, క్షయవ్యాధి పరిశీలన ఫలంగా వెల్లడైనదని నేషనల్ పత్రికా ప్రకటనలో వివరించారు.

లోగడ భావించినదానికంటే దేశంలో క్షయవ్యాధి చాలా ఎక్కువగావున్నదని, ఈ పరిశీలనవల్ల తెలిసింది.

ఈ 50 లక్షలలోనూ, ఏటేటా 15 లక్షలమందికి అంటువ్యాధి లక్షణాలుగల క్షయ వున్నది.

దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోను పట్టణ ప్రాంతాలలోను ఇంత ఎక్కువమందికి అంటుక్షయ వుండటంవల్ల ఆందోళనకరమైన విషయం ... దేశంపట్ల ప్రణాళికలలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమాలకు ప్రధానస్థానం ఇయ్యవలసివున్నదని ఈ పరిశీలనానివేదిక చెప్పుతున్నది.

గ్రామీణ ప్రాంతాలలో కంటె పట్టణాలలో క్షయ ప్రబలంగా వున్నదని లోగడవున్న అభిప్రాయం తప్పుఅని, అందుచేత మూడవ ప్రణాళికలోను, ఆ తరువాత ప్రణాళికలలోను క్షయవ్యాధి ... కార్యక్రమాలను గ్రామీణ ... విస్తరింపజేయాలని ఈ ... [illegible] ... కేంద్రఆరోగ్యమంత్రి ... ఈ నివేదికకు వ్రాసిన పీఠికలో ... [illegible]

ఈ ప్రమాణాధ్యాయం దృష్ట్యా ప్రధాన ప్రమాదకారణమైన ఊపిరితిత్తుల క్షయవ్యాధి విషయమై ఈ పరిశీలన జరిగింది. ఈ పరిశీలన 1955 చివరిలో ప్రారంభమై 1958 ఆరంభంలో పూర్తిఅయింది. పశ్చిమ బెంగాల్, బీహారు, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పంజాబు, ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు, బొంబాయి, కేరళ రాష్ట్రాలలో కొన్నికొన్ని నగరాలలో, పట్టణాలలో, గ్రామాలలో ఈ పరిశీలన సాగించారు. మొత్తం 6 నగరాలు, 30 పట్టణాలు, 151 గ్రామాలు తిరిగి మూడు లక్షల మందిని పరీక్షించారు.

రాజాజీ రాయలసీమ పర్యటన ప్రస్తుతానికి రద్దు

విజయవాడ, జనవరి 19:— ఆంధ్ర పర్యటనలో రాజాజీ శ్రీకాకుళంలో మార్చి 3న సాయంకాలం 7 గంటలకు ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారని రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యాలయం ప్రకటిస్తున్నది. స్వతంత్ర పార్టీ కేంద్ర మండలి బెంగుళూరులో ఫిబ్రవరి 5నుండి 7వరకు సమావేశం కానున్నందున ప్రస్తుతానికి రాయలసీమపర్యటనరద్దుచేయటం జరిగింది.

అఖిలభారత స్వతంత్రపార్టీ సెట్నాలో మార్చి 19న సమావేశ మవుతుంది. ఆలోగా రాష్ట్ర సమావేశాలు పూర్తి కావలసి ఉన్నది.

స్వతంత్రపార్టీ (ఆంధ్రశాఖ) ఉపాధ్యక్షుడు శ్రీ జి. అప్పన్న జనవరి 21 నుండి 29 వరకూ శ్రీకాకుళం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పార్టీ సంఘాల ఏర్పాటుకు పర్యటిస్తారు.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, శ్రీ ఎన్. వీరాచారి గారలు నెల్లూరు జిల్లాలో ఫిబ్రవరి మొదటి వారంలో పర్యటిస్తారు.



భార్యవుండగా ముస్లిం ద్వితీయ వివాహం

అలహాబాదు హైకోర్టుతీర్పు

అలహాబాదు, జనవరి 17 :— నేటి భారతదేశ సాంఘిక పరిస్థితి దృష్ట్యా మొదటి భార్యా బ్రతికి ఉండగా ఒక ముస్లిం రెండవ భార్యను చేసుకోటం, మొదటి భార్యపట్ల క్రూరంగా సంచరించినటుల అవుతుందని, మొదటి భార్యను క్రూరంగా చూడలేదని, అగౌరవించలేదని రుజూచేసుకునే భారం భర్తకే ఉంటుందనీ అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ధవన్ నేడు తీర్పు చెప్పారు.

రెండవ భార్యను చేసుకోటానికి సరైన కారణం చూపకపోతే ప్రస్తుత సామాజిక పరిస్థితి ననుసరించి, మొదటిభార్యను క్రూరంగా చూచినటుల, అగౌరవ పరచినటుల ఎంచవలసి వస్తుంది. అటువంటి భర్తతో కాపురం చేయునని మొదటిభార్యను న్యాయస్థానం నిర్బంధించటం 'అన్యాయం' అని న్యాయమూర్తి వివరించారు.

ఇరువురితో దాంపత్యం చేస్తాననే భర్త వాంఛను "వైవాహికపు పేరాస" అని న్యాయమూర్తి అభివర్ణించారు. రాంపూర్ జిల్లా జడ్జి ఇచ్చిన తీర్పుపై చేసిన ఒక ముస్లిం భర్త చేసిన అప్పీలును కొట్టివేశారు. అప్పీలుదారు మొదటి భార్య ఇతనితో కాపురం చేయునని నిరాకరించింది. ఎందుచేతనంటే ఇతడు రెండో పెళ్లి చేసుకున్నాడు. అదిన్నీగాక అప్పీలుదారు ఆమెపట్ల క్రూరంగా వ్యవహరిస్తున్నాడని వాదించింది. అందుచేత వైవాహిక హక్కును కలుగజేసి మొదటి భార్యను తనతో కాపురం చేసేటటుల చేసి న్యాయంకలుగజేయాలని రాంపూర్ జిల్లాకోర్టులో భర్త దావావేశాడు.

ముస్లిం న్యాయశాస్త్ర ప్రకారం బహుభార్యలను చేసుకోటం సహించవలసిందే అయినప్పటికీ భార్యలో ఈ సిద్ధాంతానికి కట్టుబాట్లున్నాయని న్యాయమూర్తి ఉదహరించారు. ఒకేసారి నలుగురు భార్యలకంటే ఎక్కువ ఉండటానికి భార్య అంగీకరించదన్నారు. ఈ కట్టుబాటుతో "వైవాహికపు పేరాస!" కు భార్య పరిమితిని ఏర్పాటు చేసిందన్నారు. ఈ పేరాస పురుషులలో చాలా ప్రబలంగా ఉండేవన్నారు. అన్నిపరిస్థితులలోను మొదటిభార్యను, మరో స్త్రీతోకలసి, తనతో కాపురంచేయునని ప్రాథమిక హక్కును ముస్లిం న్యాయశాస్త్రం కలుగజేయ దని న్యాయమూర్తి తీర్పులో ఉదహరించారు.

"మొదటిభార్య జీవించి ఉండగా ఒక ముస్లిం రెండవ భార్యను చేసుకోటానికి హక్కు ఉంది. రెండవస్త్రీని పెండ్లిచేసుకుని, ఇష్టంలేని మొదటి భార్యను కోర్టుద్వారా తనతో దాంపత్యంచేయాలని, లేనిచో ఖయిదుశిక్ష అనుభవించాలని నిర్బంధించినప్పుడు, అటువంటి వ్యక్తికి సహచర్యలు జరుపుమని న్యాయస్థానం తీర్పుచెప్పవచ్చు. అది న్యాయస్థానాన్ని ప్రశ్నించే హక్కు మొదటిభార్యకు కలదు. అటువంటి దావాలో రెండవ వివాహం జరిగినప్పటి పరిస్థితినిగూర్చి విచారణచేయవలసి వస్తుంది. రెండవ వివాహం చేసుకోటమే మొదటిభార్యను క్రూరంగా చూచినటుల అవుతుందా, కాదా అని నిర్ణయించవలసి వస్తుంది. ఈ ఒక్క అంశమే న్యాయస్థానాలలో భర్తకు హక్కు లేకుండా చేస్తుంది. న్యాయస్థానాలు న్యాయం కలుగజేయాలిగనుక" అని తీర్పులో న్యాయమూర్తి ఉదహరించారు.

ముస్లిం న్యాయ శాస్త్రాన్ని అమలుపరచటంలో ముస్లింధర్మశాస్త్రం సామాజిక పరిస్థితిలో కలిగేమార్పును దృష్టిలోకి తీసుకుంటుందని న్యాయమూర్తి తెలియ బరిచారు. ముస్లిం సమాజం ఎన్నడూ స్థావరంగాలేదని, దీనిని నిరాకరిస్తే ముస్లింనాగరికతను కాదనవలసి వస్తుందనీ, వివిధ శతాబ్దాలలో ముస్లిం ధర్మం పొందిన పరిణామాన్ని లేదనవలసి వస్తుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

1939 ముస్లిం వైవాహిక చట్టాన్ని ఆమోదించటమే ముస్లిం న్యాయశాస్త్రంలో సాంఘిక మార్పుల ప్రభావం ప్రతిఫలించిందనటానికి ప్రబల తార్కాణమని న్యాయమూర్తి తమతీర్పులో ఉదహరించారు. ఈ చట్టరీత్యా ముస్లింభార్యకు వివిధకారణాలవల్ల, వివాహాన్ని రద్దు పరచుమని దావాదాఖలుచేసే హక్కులభించింది. ఈ హక్కు ఈ చట్టాన్ని ఆమోదించక పూర్వం లేదు.

న్యాయమూర్తి తమతీర్పులో ఇలా పేర్కొన్నారు:—

"నేడు ముస్లింస్త్రీలు సమాజంలో తిరుగుతున్నారు. ఆనేకమంది భార్యలతో హిందూభర్త అయినాసరే నేడు తిరగటం అసాధ్యం. సంఘ జీవితంలో భాగస్వామిగా ఇందరిలో ఒకరివిమాత్రం భార్యగా పొందాలి. ఆధునిక పరిస్థితిలో బహుభార్యలపట్ల పక్షపాత రహితంగా ప్రవర్తించటం అసాధ్యం. వెనకటి రోజుల్లో రెండవ భార్యను ముస్లింభర్త ఇంట్లోకి తీసుకురాగలిగేవాడు. మొదటి భార్యను క్రూరంగా చూడటంగాని, అగౌరవపరచటంగాని లేకుండానే రెండవ భార్యను ముస్లింభర్త ఇంట్లోకి తెచ్చుకునేవాడు. అప్పుడప్పుడు మొదటిభార్య ఆమోదంతోగాని లేక ఆమె సూచన ప్రకారంగాని రెండోవివాహం జరిగేది. అయితే భారతదేశంలోని ముస్లిముల సాంఘిక పరిస్థితి, అలవాట్లు చెప్పుకోతగి ... మారాయి. దాంతో ముస్లిముల ... విచక్షణాజ్ఞానం మారింది. నేడు ... ఇంట్లోకి తీసుకురావటంతో ... గాచినంత మంట కలుగు

మన్న వేసే

ధాన్యంపై బ్యాంకులు యిచ్చే అప్పులు

అన్ని రాష్ట్రాలలోను ఒకేవిధమైన పద్ధతి అమలుకు వీలుగా రిజర్వు బ్యాంకి ఆదేశం

బొంబాయి, జనవరి 18:— **1958, 59** సంవత్సరాలలోని ఆ యా మాసాలలో ధాన్యంపై, బియ్యంపై అప్పులను మంజూరు చేయడానికి నిర్ణయింపబడిన గరిష్ఠ పరిమితులలో ఏది హెచ్చుగా వుంటే దాని ప్రకారం 1960 ఫిబ్రవరినుంచి ధాన్యంపై, బియ్యంపై అడ్వాన్సుల నివ్వవలెనని రిజర్వుబ్యాంకివారు బ్యాంకులకు క్రొత్తగా ఉత్తరువును జారీచేస్తూ ఆదేశించారు.

అన్ని రాష్ట్రాలలోను ధాన్యంపై, బియ్యంపై మంజూరు చేయగల అప్పుల విషయంలో ఒక విధమైన పద్ధతిని నిర్ణయించడానికి అవకాశాలను కల్పించడం ఈ క్రొత్త ఆదేశం విశేషం.

ఇప్పటివరకు వివిధరాష్ట్రాలలో ఆహారధాన్యాలపై అప్పులను మంజూరుచేయుడానికి భిన్నమైన పద్ధతులలో గరిష్ఠ షరతులను నిర్ణయించారు. కొన్ని ప్రత్యేకమైన కారణాలవలన కొన్ని రాష్ట్రాలలో షరతులు హెచ్చుగావుంటే, యితర రాష్ట్రాలలో తక్కువగా వున్నవి.

ఈ కొత్త ఆదేశం ప్రకారం నూటికి 40 వంతుల చొప్పున కనీసపు "మార్జిన్" అవసరాలకుగల పరిమితి విషయంలో మార్పు వుండదు. ఒరిస్సా ప్రభుత్వానికి చెందిన కొనుగోలు ఏజంటుల విషయంలో అమలులోవున్న ప్రత్యేక సౌకర్యాలు రద్దుచేశారు. పంజాబు ప్రభుత్వం తరఫున వ్యవహరించే స్టాకిస్టు డెలివరి కంట్రాక్టర్లకు గల ప్రత్యేక సౌకర్యాలు అమలులో వుండగలవు. ప్రత్యేక సౌకర్యాలు గల ఈ రెండు తరగతులకు చెందినవారికి నూటికి 25 వంతులచొప్పున తగ్గించబడిన "మార్జిన్ ప్రకారం" బ్యాంకులు అప్పులను మంజూరు చేయగలవు.

రిజర్వుబ్యాంకువారు తమ క్రొత్త సందేశంలో 1959 జూలైలో జారీచేసిన ఉత్తరువును సవరించడానికి గల కారణాలను వివరిస్తూ యిలా పేర్కొన్నారు: —

"1958—59 సంవత్సరంలో వరిపంట బాగా పండింది. 1959—60 వ సంవత్సరంలో కూడా వరిపంట అంత బాగాపండగలదని భావిస్తున్నారు.

"1959 అగస్టునుంచి బియ్యం ధరలలో తగ్గుదల కనుపిస్తున్నప్పటికీ మామూలుగా ధరలు తగ్గే రోజులలో క్రిందటి సంవత్సరంలోకంటే ఈ ఏడాదిలోనే ధరలు హెచ్చుగా వున్నవి.

"1959 డిసెంబరు ఆఖరున బియ్యం ధరల సూచిక 98.2 వరకు వుండగా, 1958 వ సంవత్సరంలో అదేవారంలో బియ్యం ధరలసూచిక 95.2 వరకు మాత్రమే వున్నది. వరుసగా రెండు సంవత్సరాలు పంటలు బాగావున్నప్పటికీ ధరలు నిలకడగా వుండగలవని అనుకోవడానికి వీలులేదు. అంతేకాకుండా, బియ్యం సప్లయిలకు సంబంధించినంతవరకువిస్తృతఆహారమండలాలను ఏర్పాటు చేయుడానికి వీలుగా కేంద్రప్రభుత్వం విధానంలో మార్పుకూడా వచ్చింది.

"ఈకారణాలదృష్ట్యా ధాన్యంపై,బియ్యంపై మంజూరు చేయగల అప్పులవిషయంలో మార్పులకు విశేషమైన అవకాశాలను కల్పిస్తూ, ఆహారధాన్యాలపై అడ్వాన్సుల నివ్వడానికి గల పరిమితులను కొనసాగించడం అత్యవసరం. కొత్త బ్యాంకుల విషయంలో ఈ ఉత్తరువును నడలించడం జరుగుతుంది."

కేరళ ఎన్నికలలో కాంగ్రెస్‌కు మెజారిటీ

లభించగలదని శ్రీ నెహ్రూ అంచనా

బెంగుళూరు, జనవరి 18— వచ్చే కేరళ ఎన్నికలలో కాంగ్రెస్ గణనీయమైన మెజారిటీతో విజయం సాధించగలదని కేరళ కాంగ్రెస్ కార్యకర్తలు తనకు తెలియజేశారని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు పత్రికా విలేఖరులతో అన్నారు. కేరళ స్థితిగతులను గురించి మీ అంచనా ఏమిటి అన్న విలేఖరుల ప్రశ్నకు జవాబిస్తూ, తాను కేరళకు వచ్చి కొద్ది గంటలేయైనదనీ, పరిస్థితుల అంచనాకు వ్యవధి లేదనీ శ్రీ నెహ్రూ అన్నారు.

సైప్రస్ స్వాతంత్ర్యం నెలరోజులు వాయిదా

బ్రిటిష్ సైనిక స్థావరాల విస్తీర్ణంపై అభిప్రాయ భేదాలు

లండన్, జనవరి 18:— సైప్రస్‌కు స్వాతంత్ర్యప్రదానం జరిగే తేదీని ఈ సంవత్సరం ఫిబ్రవరి 19 నుంచి మార్చి 19 వ తేదీవరకు, ఒక నెల రోజుల పాటు వాయిదావేయాలని ఇక్కడ జరుగుతున్న ఐదు పక్షాల సమావేశంవారు నిర్ణయించినట్లు అధికారవర్గాలవల్ల తెలుస్తున్నది.

శనివారంనాడు ప్రారంభమైన ఈ సమావేశం అభివృద్ధిని సాధించినట్లు ఒక అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

అయితే అందులో యిలాకూడా వున్నది:

"సైప్రస్ స్వాతంత్ర్యాన్ని పొందేలోపల పరిష్కారం కావలసివున్న విషయాలన్నింటిని ఈ సమావేశం పూర్తిగా పరిశీలించలేక పోయింది."

సైప్రస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఆర్చిబిషప్ మకారియోస్, డాక్టర్ ఫాదిల్‌కచుక్‌లు సైప్రస్ సమస్యా పరిష్కారానికి కృషిచేస్తున్న సంఘాలకు తోడ్పడడానికిగాను కొద్దిరోజులపాటు లండన్‌లో వుంటారు.

ఈ సమావేశానికి బ్రిటిష్, గ్రీక్, తురుష్క విదేశమంత్రులుకూడా హాజరయ్యారు.

గత ఫిబ్రవరిలో జరిగిన ఒక అంతర్జాతీయ సమావేశం వారు పన్నెండు మాసాలలో సైప్రస్ రిపబ్లిక్ కావాలని నిర్ణయించారు.

సైప్రస్ ద్వీపంలో బ్రిటిష్‌వారి స్వాధీనంలో యికముందు వుండతగ్గ సైనికస్థావర పరిమాణంపై ఏర్పడినప్రతిష్టంభనకారణంగా ప్రస్తుత సమావేశం వాయిదాపడింది.

బ్రిటన్ తన స్వాధీనంలో ఉండుకునే రెండు సైనికస్థావరాలు మొత్తం సుమారు 122 చదరపుమైళ్ళ వైశాల్యం కలిగివుండాలని పట్టుపడుతున్నది.

సైప్రస్‌లోని గ్రీకుజాతీయులు 36 చదరపు మైళ్ళ మేరకు మాత్రమే వుండాలంటున్నారు.

దీనితో ఈ సమావేశం ప్రతిష్టంభన పరిస్థితికి గతరాత్రి వచ్చింది.

సమాధానాన్ని కుదుర్చుకునే విషయమై కృషిని కొనసాగించడానికిగాను ఏర్పాటులు చేసు కొనడానికై ఆర్చిబిషప్ మకారియోస్‌ను, డాక్టర్ కచుక్‌ను బ్రిటిష్‌విదేశమంత్రి శ్రీ సెల్విన్‌లాయిడ్ కలుసుకుంటారని ఒక బ్రిటిష్ ప్రతినిధి ప్రకటించారు.

గోవా వెళ్లే నౌకలపై కార్మికులసమ్మె విరమణ

బొంబాయి, జనవరి 18:— గోవాకు, ఇండియాలోని ఇతర పోర్చుగీసు స్థావరాలకు వచ్చే నౌకలలో పనిచేయరాదని అఖిల భారత నౌకా కార్మికసంఘం ఐదేండ్లనాడు విధించిన నిషేధాన్ని తొలగించినదని ఆ సంఘంప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

5 సంవత్సరాలుగా సాగుతున్న ఈ సమ్మె పరిస్థితిని సమీక్షించడంకోసం సంఘ కార్యవర్గం గతవారంతో ఢిల్లీలో సమావేశమై నిషేధ నిర్ణయాన్ని తొలగించవలసిన సమయం వచ్చినట్లు భావించినదని ఆ ప్రతినిధి చెప్పాడు.

నిషేధాన్ని ఎత్తివేస్తున్న ఈ నిర్ణయం కేంద్రప్రభుత్వానికి, నౌకల యజమానుల సంఘానికి, విదేశాల నౌకాయాన సంస్థలకు తెలియజేయుబడినదని, కూడ ఆయన చెప్పారు.

నౌకాకార్మికులసమ్మె మూలంగా 1954 సెప్టెంబరులో గోవా—బొంబాయిల మధ్య నౌకలను నడిపే బొంబాయి నౌకాసంస్థ సర్వీసుని నిలిపివేసింది. అయితే కార్మికులు సమ్మె విరమించినా ఇండియా గోవాలమధ్య నౌకారవాణ ప్రారంభమయ్యేసూచనలేమీ లేవనీ, ఈ విషయంలో కేంద్రప్రభుత్వ ఉత్తరువుల కోసం ఎదురుచూస్తున్నామనీ బొంబాయి సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

హైదరాబాదు, జనవరి 18:— శ్రీ అబ్దుల్ రహమాన్‌ఖాన్ బదిలీ కావడం చేత, అస్థానంలో సికింద్రాబాదు ప్రధానసెషన్సు జడ్జి శ్రీ ఉమాపతిరావు నేడు ఛార్జి తీసుకున్నారు.

భారతదేశానికి కెనడా ఆర్థిక సహాయం

కొలంబో పథకం క్రింద 1960 లో రెండున్నర కోట్ల డాలర్లు

న్యూఢిల్లీ, జనవరి 18:— కొలంబో పథకంక్రింద 1959 - 60 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి 25,000,000 డాలర్ల (కెనడియన్) పెట్టుబడి సహాయం లభించగలదు.

కెనడా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ హొవార్డ్ సి. గ్రీన్ ఒట్టావాలో నేడు ఈ విషయాన్ని ప్రకటించాడు. ఢిల్లీలో ఇది అధికారికంగా నేటిరాత్రి వెల్లడించబడింది.

కొలంబో పథకం క్రింద భారతదేశానికి కెనడా ఈ యేడాది అందజేస్తున్న సహాయం గత ఆర్థిక సంవత్సరం కంటె 8,000,000 డాలర్లు మించి ఉన్నది. సాంకేతిక సహాయ కార్యక్రమం క్రింద కెనడియన్ నిపుణులను పంపటం, శిక్షణ సదుపాయాలకు సంబంధించి కేటాయించబడిన సొమ్ము ఇందులో జేర్చబడలేదు. ఈ సాంకేతిక సహాయం వెనుకటిలాగే కొనసాగటం గాక ఈ యేడాది మరింత విస్తృతంగా జరుగుతుంది.

ఒట్టావానుంచి వెలువడిన ప్రకటనలో ఈ దిగువ వివరాలు వెల్లడించబడ్డాయి.

భారతదేశం సాగిస్తున్న ఆర్థికాభివృద్ధి కార్యక్రమంలో తోడ్పడటానికిగాను ఇనుముగాకతక్షణం అవసరమయే ఇతర లోహాలను సమకూర్చుకునే నిమిత్తం 11,00,000 డాలర్లు కేటాయించటానికి కెనడా ప్రభుత్వం నిశ్చయించింది.

గోధుమ గ్రాంటుక్రింద 7,000,000 డాలర్లు, ఆహారోత్పత్తిని అధికతరం చేసుకోవటానికి వీలుగా వివిధ రకాలైన ఎరువులు సమకూర్చుకునే నిమిత్తం 2,500,00 డాలర్లు కేటాయించబడ్డాయి. భారతదేశంలోని పెద్ద పెద్ద ఓడరేవులలోసరుకులమోతకుగాను డీసిల్‌స్విచింగు వాహనాలను సమకూర్చుకునే నిమిత్తం 2,000,000 డాలర్లు కేటాయించబడ్డాయి. ఉభయ ప్రభుత్వాలు తలపెట్టబోయే ఒక జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి ఆరంభంలో ఆయ్యే ఖర్చులకుగాను 750,000 డాలర్లు కేటాయించబడ్డాయి. పుట్టకురుపు నివారణ నిమిత్తమై నెలకొల్పబడే 'కోబాల్ట్ బీమ్‌థెరపీ' కేంద్రాలకుగాను 130,000 డాలర్లు కేటాయించబడ్డాయి.

ట్రాంబేలో ఈ యేడాదినుంచి పని ప్రారంభించనున్న కెనడా, ఇండియా రియాక్టర్ నిర్మాణము పూర్తి కావటానికిగాను అదనంగా 700,000 డాలర్లు కేటాయించబడ్డాయి. ఇక మిగిలిన సొమ్ములో 250,000 డాలర్లు రేడియో టెలి టైప్ సామగ్రి నిమిత్తం 120,000 డాలర్లు ఫ్యాక్టరీలు, పారిశ్రామిక గృహనిర్మాణాలకు అవసరంపడే ముడి ఆస్‌బెస్టాస్ నిమిత్తం వినియోగించబడతాయి.

కెనడా, ఇండియా అధికారులు ఆరునెలలపాటు సుదీర్ఘంగా సాగించిన చర్చల అనంతరం ఈ కేటాయింపులు అంగీకరించబడ్డాయి.

కెనడా సహాయం వస్తురూపంలో ఉన్న అన్నిసందర్భాలలోను,సదరువస్తువులఅమ్మకంపై వచ్చే సొమ్మునుంచి ప్రతిరూప నిధులు ఏర్పాటు చేయటానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. గతంలో మాదిరి ఉభయ ప్రభుత్వాలు అంగీకరించిన ప్రకారం ఈ నిధులు ఆర్థికాభివృద్ధి పథకాల నిమిత్తం ఆయా స్థానిక ఖర్చులకు వినియోగించబడతాయి.

పోలెండు న్యాయవేత్తల ప్రతినిధివర్గం

ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 17— అయిదుగురు సభ్యులుగల న్యాయశాస్త్రవేత్తల ప్రతినిధివర్గం పోలెండునుండి ఈరోజు ఉదయం యిక్కడకు వచ్చింది. ఈ ప్రతినిధివర్గ సభ్యులకు కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్, న్యాయశాఖామంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ జి. ఆర్. రాజగోపాల్ విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పారు.

ప్రతినిధివర్గ నాయకుడు, పోలెండు న్యాయశాఖామాత్యులు అయిన శ్రీ మారియన్ రూబికీ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "పోలెండు ప్రజలనుండిభారతప్రజలకుతాము శుభాకాంక్షలు తీసుకువచ్చామని" అన్నారు.

వీరు ఢిల్లీలో వుండగా, జరిగే రిపబ్లిక్ దినోత్సవాలనుసందర్శిస్తారు.సుప్రీంకోర్టు, ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం భారత న్యాయపరిశోధనా సంస్థకూడా వీరు సందర్శిస్తారు.

ప్రతినిధివర్గం గౌరవార్థం విందు

కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ పోలెండున్యాయవేత్తల ప్రతినిధివర్గనాయకుడు, పోలెండు న్యాయశాఖామాత్యుడు శ్రీ రూబికీ గౌరవార్థం విందుచేశారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ రూబికీ పోలెండు ప్రజలకు భారతీయులయెడ ఎంతో గౌరవం వున్నదనీ దారిద్ర్య నిర్మూలనకు భారతీయులు జరుపుతున్న పోరాటం వారు గమనిస్తూనేవున్నారనీ అన్నారు.

ఉభయదేశాలమధ్య సత్సంబంధాలు నెలకొనాలనీ,భారతదేశ సౌభాగ్యాన్ని పోలిష్‌ప్రజలు సర్వదా వాంఛిస్తున్నారనీ, ఆయన తమప్రసంగంలో తెలియజేశారు.

విశ్వశాంతిసాధనకు శ్రీ నెహ్రూ చేస్తున్న కృషికి ఆయన జోహారు అర్పించారు.

గతసంవత్సరంలో భారతీయ న్యాయవేత్తల ప్రతినిధివర్గం పోలెండ్ దర్శించిన విషయాన్ని ఈ సందర్భంలో స్మరణకుతెస్తూ వార్సాలో పోలిష్‌ప్రజలు తమయెడ చూపిన వాత్సల్యం తాము చేసిన గౌరవం పోలిష్‌ప్రజలకు భారతీయులపట్ల సుహృద్భావానికి నిదర్శనమని శ్రీ సేన్ అన్నారు.

శ్రీ సేన్ ఇంకా యిలా అన్నారు:

పోలెండ్, ఇండియా చరిత్రలకు ఎంతో సారూప్యం వున్నది. రెండుదేశాలు విదేశీయుల పాలనలో అనేక కష్టనష్టాల నెదుర్కొన్నాయి. విజయవంతముగా స్వాతంత్ర్యాన్ని సాధించాయి, రెండుదేశాలు. ఇప్పుడు ప్రజల సజీవప్రమాణాలను పెంచడానికి నిర్విరామకృషి చేస్తున్నాయి.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 19:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రూ.	147.50
ఇండియన్ ఇనుము	రూ.	22.12
బంగారం (మాఘం)	రూ.	131.25
వెండి (మాఘం)	రూ.	214.75
ప్రత్తి జరిల్లా (మార్చి)	రూ.	764.50
ఆముదాలు (మే)	రూ.	172.12
వేరుశనగ (ఫిబ్రవరి)	రూ.	204.50
లిన్‌సీడ్ (మే)	రూ.	34.69
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రూ.	148.00
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		21.75

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 19:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	200.00
పీనట్	195.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎఫ్. ఎఫ్. ఏ. రెడీ	362.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరుపత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్విలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆలెప్	41—00
వేరుశెనగపెట్టు (160 పౌనుల బస్తా)	26—50

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 19:—

సావరిన్ (చిల్లర ధర)	84-8-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	132-12-0
మూసా బంగారంరెడీ (తులం)	129-12-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	217-0-0
,, (చిల్లరధర 1 (తులం)	2-3-6

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 19:—

	రూ. న.పై.
బంగారం మూసా	131.00
సావరిన్	84.00
వెండి 100 తు.	212.00
వెండి 1 తు.	2.12

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 19:—

బంగారం రెడీ	రు 132—1—0
,, ఫార్వర్డు	131—12—0
వెండి రెడీ	214—4—0
,, ఫార్వర్డు	215—4—0
సావరిన్	82—12—0

కల్లూరులో పోలీసు ఆత్మహత్య

హైదరాబాదు, జనవరి 18 :— చిత్తూరుజిల్లా, తిరుపతి ప్రాంతంలోని కల్లూరు పోలీసు స్టేషనులో, టి. చంగల్ రెడ్డి అనే హెడ్‌కాన్‌స్టేబుల్ జనవరి 14వ తేదీ వుదయం, తుపాకీతో పేల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వార్త చేరింది. ఒక కప్పు టీ తీసుకురమ్మని యితడు ఒక కానిస్టేబుల్‌ను పంపాడట. అతను తిరిగి వచ్చే సరికి చనిపోయి వున్నాడట.

THY-3 TEL.



N.V.K.R. Printed and Published by S. V.Swami, B.A., at The Andhra PrabhaPress, Gandhinagar, VIJAYA-WADA-2. Editor: NeelamrajuVenkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 21
6 పేజీలు వెల : ఏడు నయాపైసలు
విజయవాడ: గురువారం
21-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

801572

1960 అశోకచక్ర గ్రహీతలు

న్యూఢిల్లీ, జనవరి 20 :— సాహసోపేతమైన కార్యాలకు ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన కెప్టెన్ సంపూర్ణసింగ్ గ్రేవాల్, అస్సాం రైఫుల్ దళానికిచెందిన లెఫ్టినెంట్ కర్నల్ జె.బి. దొరాజ్జీ, హవల్దార్ ముజీర్‌సింగ్ గురంగ్, జమేదార్ ధన్‌బహదూర్ గురంగ్, తపాలాశాఖ డ్రైవర్ శ్రీ మోహన్‌లాల్‌సింగ్‌లు ఐదుగురికి క్రొత్త అశోకచక్ర పతకాలు బహూకరించేందుకు డా. రాజేంద్రప్రసాద్ ఆమోదించారు.

ఇండియా, సోవియెట్ రష్యాలమధ్య వర్ధిల్లుతున్న మైత్రి అభేద్యం

న్యూఢిల్లీకి విజయంచేసిన సుప్రీం సోవియెట్ అధ్యక్షుడు శ్రీ వొరోషిలావ్ అభిభాషణ

అంతర్జాతీయ వివాదాలన్నీ శాంతియుతంగా పరిష్కారం కావాలనికూడా ఉద్ఘాటన

పాలం విమానాశ్రయంవద్ద సోవియెట్ నాయకునకు వేలాది ప్రజల ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 20:— సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరొషిలోవ్‌కు ఇవ్వాళ పాలం విమానాశ్రయంవద్ద భారతఅధ్యక్షుడు డా. రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, అసంఖ్యాక భారతప్రజానీకం ఘనస్వాగతం చెప్పారు.

సోవియట్ అధ్యక్షుడు భారత అధ్యక్షుని స్వాగతానికి సమాధానం చెబుతూ భారత-సోవియట్ దేశాల మైత్రి తిరుగులేనంత గాఢమైనదిగా పేర్కొని, రష్యా అన్ని అంతర్జాతీయ వివాదాలూ శాంతియుతవిధానాలద్వారానే పరిష్కారం కాగల పనీ, కావా లనీ వాంఛిస్తున్న దని ఉద్ఘాటించారు.

న్యూఢిల్లీ, జనవరి 20:— సోవియట్ అధ్యక్షుడు మార్షల్ కె. ఇ. వొరొషిలోవ్, పదహారు రోజులపాటు భారతదేశాన్ని సందర్శించేందుకుగాను ఇవ్వాళ మధ్యాహ్నం సరిగా గం. 12—10 లకు భారతభూభాగంపై అడుగుపెట్టగనే వారికి పాలంవిమానాశ్రయంవద్ద ఘనస్వాగతమీయబడింది.

ఎనుబది సంవత్సరాల వయస్సుగల సోవియట్ అధ్యక్షుడు జెయింట్ రష్యన్ ఇల్యూషిన్ 18 విమానంనుండి దిగగానే 21 సార్లు తుపాకులు ప్రయోగింపబడ్డాయి.

భారత అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సోవియట్ అధ్యక్షునితో గాఢంగా కరచాలనంచేసి, వారికి స్వాగతం చెప్పారు. ప్రధానమంత్రి నెహ్రూ, భారతదేశంలో సోవియట్ రాయబారి శ్రీ ఐ. ఏ. బెనెడిక్టోవ్ మాస్కోలో భారతరాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్‌లు ఆ తర్వాత స్వాగతం చెప్పారు.

సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరొషిలోవ్‌తో వచ్చిన సోవియట్‌మంత్రిమండలి ఉపాధ్యక్షుడు శ్రీ కోజ్లోవ్ ప్రెసీడియం తరుపున వచ్చిన శ్రీమతి ఫర్త్సేవాకు ఆతర్వాత ప్రధాని నెహ్రూ స్వాగతం చెప్పారు.

పాలం విమానాశ్రయంవద్ద చేరిన వేలాది ప్రజానీకం సోవియట్ అధ్యక్షునికి హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

భారత వైమానికదళానికి చెందిన 18 జెట్ ఫైటర్లు అధ్యక్షుడు వొరొషిలోవ్ ప్రయాణం చేస్తున్న విమానాన్ని అనుసరిస్తూ అంబాలావిమానంలో 110 మైళ్ళదూరంనుంచి ప్రయాణించి వచ్చాయి.

రష్యన్ ఇల్యూషిన్—18 విమానానికి స్వాగతం చెబుతూ దానికి ఎదురుగా రెండు వైపులనుంచి మూడేసి విమానాలు దగ్గరలోకి వెళ్లి పాలంవిమానాశ్రయాన్ని చేరాయి.

సోవియట్ అధ్యక్షుని పరివారంలోని 74 మందిలో ప్రధానమంత్రినెహ్రూ రష్యాపర్యటనలో ఆయనవెంటవున్న ఉపవిదేశాంగమంత్రి శ్రీ కుజ్‌నెట్సోవ్‌తోసహా సోవియట్ యూనియన్ రిపబ్లిక్కుల ఉన్నతోద్యోగులు ఉన్నారు.

దౌత్యకార్యాలయాల ప్రతినిధులతో పరస్పరులు చేరియున్న ప్రదేశానికి సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరొషిలోవ్ నడిచివెళ్ళారు.

మార్షల్ వొరొషిలోవ్ ఆ ఆవరణలోకి చేరగనే సోవియట్ బాలబాలికలు ఆయనవద్దకు పరుగెత్తి పుష్పగుచ్ఛాలను సమర్పించారు.

అంతకుముందు సోవియట్ అధ్యక్షుడు భారత సైనిక, వైమానిక, నౌకాదళాలకు చెందిన 150 మంది సమర్పించిన సైనికవందనాన్ని స్వీకరించారు.

సైనిక వాద్యాలపై భారత, సోవియట్ యూనియన్ల జాతీయగీతాలు ఆలపించబడ్డాయి.

విమానాశ్రయంవద్ద చేరిన అసంఖ్యాక ప్రజానీకాన్ని ఉద్దేశించి ఉపన్యసిస్తూ సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరొషిలోవ్ "శాంతిని అభిలషిస్తూ మాతో గాఢమైత్రి నెరపుతున్న దేశమైన భారత గడ్డ"పై అడుగిడినందుకు ఆయన మిక్కిలి ఆనందిస్తున్నానని అన్నారు.

"మనయిరుదేశాలమధ్యగల స్నేహసంబంధాలు తిరుగులేనట్టివి" అని ఆయన అన్నారు.

ఒకరి వ్యవహారాలలో మరొకరుజోక్యంకల్పించుకోకుండా వుండాలన్నదే ఈ మైత్రికి ప్రాతిపదిక.

అధ్యక్షుడు వొరొషిలోవ్ ఇలా అన్నారు: "అంతర్జాతీయ సంబంధాలలో వివాదగ్రస్త సమస్యలన్నీ కేవలం శాంతియుత విధానాలద్వారానే పరిష్కరించుకోగలమని, పరిష్కరించబడాలని, సోవియట్‌యూనియన్ ప్రగాఢంగా విశ్వసిస్తున్నది."

ఆయన సోవియట్ ప్రభుత్వం తన సైనికబలంలో మూడోవంతు తగ్గిస్తూచేసిన నిర్ణయాన్ని గూర్చి పేర్కొని యుద్ధభయాన్ని తొలగించి శాంతిని సాధించాలనే తమ గాఢవాంఛకు అది నిదర్శన మన్నారు. శాంతిని వాంఛిస్తున్న ఇతర జాతులు కూడా వాంఛను తమ చర్యలద్వారానూ, వారి ఆయుధాలను, సైనికబలాన్ని తగ్గించుకోవడం ద్వారా బుజువుచేసుకోగలవని తన ప్రభుత్వం ఆశిస్తోందని ఆయన అన్నారు.

సోవియట్ ప్రధానమంత్రి శ్రీ క్రుశ్చేవ్ గత సంవత్సరం అమెరికాసందర్శించినతరువాత ప్రపంచరాజ్యాలలో "ఒక నూతనమైన ఆశ" ద్యోతకమౌతూందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ పరిస్థితికూడా అభివృద్ధి చెందింది.

భారత రిపబ్లిక్ దశమవార్షికోత్సవసందర్భములో ఇక్కడవుండగలిగినందుకు శ్రీ వొరోషిలోవ్ తన సంతోషాన్ని వెల్లడిస్తూ ఇలా అన్నారు:

"భారతదేశానికి మారాకవలలనను, భారత నాయకులతోనూ, భారతప్రజలతోనూ మేము జరిపే సమావేశాలవలన ఇరుదేశాల సంబంధాలు మరింత దృఢతరంకాగలవని మాకు తెలియును." అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్ భారత సోవియట్ యూనియన్ మైత్రి జిందాబాద్, "హిందూ రూసీ భాయీ భాయీ" అని నినాదాలుచేస్తూ రష్యన్‌భాషలో తమ ఉపన్యాసాన్ని ముగించారు.

అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్‌కు స్వాగతం చెబుతూ భారతఅధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, భారతప్రజలు ఆయన రాకకోసం మిక్కిలి ఆతురతతో ఎదురుచూస్తూన్నా రన్నారు.

"మన రెండుదేశాలు అతి సన్నిహితమైనవి" అని ఆయన అన్నారు. ఇరుదేశాల నాయకులు

(మిగతా 4 వ పేజీలో)

తిరుపతి వైద్యకళాశాల

పై విద్యాసంవత్సరంనుండి ప్రారంభించాలని విజ్ఞప్తి

తిరుపతి, జనవరి 19:— శ్రీ వెంకటేశ్వరరామనారాయణరూయా ఆసుపత్రి సలహాసంఘం ఇక్కడ శనివారంనాడు ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.ఎన్. గుప్త అధ్యక్షతన సమావేశ మయింది.

వైద్యశాఖా డైరెక్టర్ మేజర్ కె. ఎన్. రావు, శ్రీ రాధాకృష్ణరూయా, శ్రీ నాథమునిరెడ్డి, శ్రీ సి. అన్నారావు, డాక్టర్ నారాయణరెడ్డిగారలు, ఇతర సభ్యులు హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానంపై శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు కూడా హాజరైనారు.

రాబోయే విద్యాసంవత్సరారంభంనుండి తిరుపతిలో ప్రీ—మెడికల్, ఎమ్.బి.బి.ఎస్. మొదటి సంవత్సర తరగతులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరటానికి తీర్మానించారు. ఇక్కడ ప్రారంభించవలసిన వైద్యకళాశాలయే ఈ రాష్ట్రంలో ఆఖరిది కాగలదనీ, మరి కొన్నేళ్ల వరకూ ఇక నెలకొల్పటం జరుగదనీ తెలుస్తున్నది.

బొంబాయి రూయా కుటుంబం ఇచ్చిన అయిదులక్షల విరాళంతోనూ, తిరుపతి దేవస్థానం ఇచ్చిన పదిలక్షలతోనూ ఆసుపత్రిని నిర్మిస్తున్నారనేది తెలిసిన విషయమే. గత సంవత్సరం కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ఆసుపత్రికి శంకుస్థాపన జరిపారు. తిరుపతిలో ఒక వైద్యకళాశాల ప్రారంభించదలిస్తే, దేవస్థానం చెప్పుకోదగ్గ విరాళం యిస్తానని వాగ్దానం చేసింది.

దేవస్థాన నిధులను మత సంబంధంలేని ఇతర పనులకు వినియోగించరాదనే కొన్నివర్గాల విమర్శకు సమాధానమిస్తూ అమెరికన్ మిషనరీలు ఆసుపత్రులనూ, వైద్యకళాశాలలనూ నడుపుతున్నప్పుడు, అటువంటివాటికి దేవాదాయాన్ని వినియోగించవచ్చని దేవస్థానంప్రతినిధి ఒకరన్నారు.

గురుద్వారా ఎన్నికల్లో అకాలీల విజయం

చండీఘర్, జనవరి 19— పోటీలేకుండా ఎన్నుకోబడిన నాలుగు స్థానాలతోసహా మొత్తం శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీలోని 140 స్థానాలలోను, 132 స్థానాలలో అకాలీదళం విజయాన్ని సాధించిందని అధికార అంచనాలవలన తెలుస్తోంది.

రైలులో మంత్రి శ్రీ కె. సి. రెడ్డి పర్సు గల్లంతు

అందులో రు. 7000 వున్నట్లువెల్లడి

మద్రాసు, జనవరి 20:— భారతప్రభుత్వం నిర్మాణాలశాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డి రు. 7,000 ల విలువగల కరెన్సీ నోట్లుగల పర్సును పోగొట్టుకున్నట్లు, యిక్కడ రైల్వేపోలీసులకు దాఖలుచేసిన ఫిర్యాదు ననుసరించి తెలుస్తోంది.

బెంగుళూరులో కాంగ్రెసు మహాసభలకు హాజరై నిన్న యిక్కడ సెంట్రల్‌స్టేషనుకు చేరగానే తనపర్సు పోయిన సంగతిని ఆయన గుర్తించారు. బెంగుళూరులో రైలు ఎక్కినసమయంలో పర్సుసురక్షితంగానే వుందని తెలియజేయబడింది.

కేరళకు శ్రీ సంజీవరెడ్డి ఆగమనం

ఎర్నాకులం, జనవరి 20 :— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి కేరళలో వారంరోజులపాటు ఎన్నికల పర్యటన జరుపడానికి మద్రాసునుంచి విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు.

వెలింగ్టన్ విమానాశ్రయంలో పెక్కుమంది కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ రెడ్డికి ఘనస్వాగతమిచ్చారు. వారిలో కేరళప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శంకర్, అఖిలభారత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ సాదిక్‌ఆలీ, కేరళ ప్రదేశ్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టరు హెన్రీ ఆస్టిన్ ప్రభృతులు కలరు.

ప్రభుత్వ అతిథిగృహానికి చేరినతరువాత శ్రీ రెడ్డి పత్రికావిలేఖరులతో ముచ్చటిస్తూ, వోటర్లను పోలింగుకేంద్రాలకు తీసుకొనివెడడానికి యావచ్ఛక్తిని వినియోగించిన పక్షంలో కాంగ్రెసుకు అఖండవిజయం చేకూరగలదని తెలిపారు.

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ కాలికట్‌లో నిన్నరాత్రి జరిగిన ఎన్నికలసభలో ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశ చరిత్రలో కేరళఎన్నికలు ప్రధానఘట్టంగా పరిణమించగలవని పేర్కొన్నారు.

ఈ ఎన్నికలపర్యవసానంపై ఇండియాలో ప్రజాస్వామ్యం భవిష్యత్తూ, దేశ స్వాతంత్ర్యమహాత్రమే కాక, ఆసియాలోనే, అంతేకాదు, ప్రపంచంలోనే ప్రజాస్వామ్య భవితవ్యం ఆధారపడివున్నదని ఆయన తెలిపారు.

భారత—చైనా సరిహద్దు వివాదంపట్ల కమ్యూనిస్టు పార్టీ వైఖరిని శ్రీ కామత్ విమర్శించారు. టిబెట్‌లోని చైనీస్ కమ్యూనిస్టు ప్రాంతంనుంచి బెంగాల్‌కు అక్రమంగా ధనం, ఆయుధాలు రవాణా చేయబడుతున్నవని ఆయన అన్నారు.

బందిపోటు దొంగచే పట్టపగలు 6 గురిహత్య

గ్వాలియర్, జనవరి 19— గ్వాలియర్ జిల్లాలోని పనిహార్ పోలీసుస్టేషన్ ప్రాంతంలో పావా గ్రామంలో పట్టపగలు గిరివార్ అహీర్ అనే బందిపోటు దొంగ ఆరుగురిని చంపినట్లు అధికారికంగా తెలుస్తోంది.

ఈ సంఘటన వివరాలు వెంటనే తెలియరావడంలేదు.

గత నెలలో పోలీసులతో సంఘటితపడిన సంఘర్షణలో చంపివేయబడిన కల్లా ముఠాకు చెందిన బందిపోటుదొంగలకై పోలీసులు గాలిస్తున్నారు.

రు. 20 వేల నోట్లకట్ట

వెంకటేశ్వరుని హుండీకి సమర్పణ

తిరుపతి, జనవరి 19 :— తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ సొమ్మును నిన్న లెక్కిస్తూ ఉండగా కాగితంలో చుట్టిన ఒకపాకెట్ కనిపించింది. మొత్తం రు. 20,000 విలువ గల వరుస సంఖ్యలుగల వంద రూపాయల నోట్లకట్ట ఒకటి ఆ పాకెట్ లోఉంది. సమర్పించినవ్యక్తి ఎవరో తెలవదు.

గత సంవత్సరం ఒక లక్ష రూపాయలకు పైగా విలువ గల వందరూపాయల నోట్ల కట్ట హుండీలో కనిపించిన సంగతి పాఠకులకు తెలిసిందే.

పసిఫిక్‌లో రష్యాచే నూతన రాకెట్ ప్రయోగం

మాస్కో, జనవరి 20 :— సోవియట్ యూనియన్ వాతావరణ సంబంధమైన ఒక రాకెట్‌ను పశ్చిమ పసిఫిక్‌లో గత ఆదివారంనాడు ప్రయోగించింది. వాయికోవ్ అనే పరిశోధక నౌకపైనుంచి దీని ప్రయోగం జరిగిందని ఆ నౌకనుంచి వచ్చిన రేడియో వార్త తెలియజేస్తున్నది.

ఆ నౌక దీర్ఘయాత్ర జరుపడానికై జనవరి 10 న మాస్కోనుంచి బయలుదేరినట్లు కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

వొరోషిలోవ్ రాజేంద్రప్రసాద్‌ల గోష్ఠి

న్యూఢిల్లీ, జనవరి 20— సోవియట్ అధ్యక్షుడు మార్షల్ వొరోషిలోవ్ నేటి సాయంకాలం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌ని కలిసికొని ఆయనతో ఒక అరగంటసేపు గడిపారు.

రాష్ట్రపతి భవనంలో శ్రీ వొరోషిలోవ్‌కి డాక్టర్ రాజేంద్రప్రసాద్ స్వాగతమిచ్చి తన ఉద్యోగబృందాన్ని పరిచయం చేశారు.

ఆ తరువాత అధ్యక్షులిరువురూ కాఫీత్రాగుతు దుబాసీలసాయంతో కులాసాగామాట్లాడుకున్నారు.

వొరోషిలోవ్‌తో నెహ్రూ చర్చలు ప్రారంభం

న్యూ ఢిల్లీ, జనవరి 20— ప్రధాని నెహ్రూ నేటి సాయంత్రం ఇక్కడ సోవియట్ ప్రెసిడెంట్ వొరోషిలోవ్‌ను కలుసుకొని సంభాషణలు ప్రారంభించారు.

ఈ సమావేశానికి సోవియట్ మంత్రులు శ్రీ ఎఫ్. ఆర్. కోజ్లోవ్, మదాం ఫర్ట్‌సేవా, శ్రీ వి.వి. కుజ్నెట్సోవ్, భారతవిదేశాంగకార్యాలయం సెక్రటరీ జనరల్ శ్రీ ఎన్. ఆర్. పిళ్లె, కార్యదర్శి శ్రీ ఎస్. దత్, రష్యాలోని భారత రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్, సోవియట్ రాయబారి శ్రీ ఐ. ఏ. బెనెడిక్టోవ్ కూడా హాజరైనారు.

ఈ సమావేశంలో సంభాషణలు దుబాసుల సహాయంతో 65 నిమిషాలసేపు జరిగాయి.

ఈ ప్రాథమిక సంభాషణలలో ఫిబ్రవరిలో ఇండియాకు సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ ఆగమనాన్ని గురించి, సాయుధబలాలను తగ్గించుకోడానికి రష్యా తానై చేసుకొన్న నిర్ణయాన్ని గురించి ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.

ఈ సంభాషణలు రేపు తిరిగి కొనసాగించబడగలవని తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డికి జంటనగరాల సన్మానం

హైదరాబాద్, జనవరి 20— జనవరి 31న పబ్లిక్‌ఉద్యానవనంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డికి హైదరాబాద్, సికిందరాబాద్ కార్పొరేషన్‌లు సంయుక్తంగా సన్మానం చేస్తాయి.

ఈ సన్మానం మన మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌అధ్యక్షుడుగా ఎన్నుకోబడినందుకుగాను పెద్దలు యివ్వటానికి ఏర్పాటుచేయబడింది.

సైనిక వ్యయం తగ్గింపువల్ల మిగిలే నిధి

రష్యాచే ఆరోగ్య ... వినియోగ

సైనిక బలంలో తగ్గించనున్న నిధుల్లో ఎక్కువ భా... ఆరోగ్య రక్షణ నిమిత్తం ... యట్‌రష్యా నేడు ప్రకటిం... సప్తవర్ష ప్రణాళికలో ... లక్ష్యాల ప్రకారం 1961-... మధ్య కొత్త ఆసుపత్రులు, ... కేంద్రాలు (పుట్టకురుపు ... మందుల పరిశోధనలు నెలకొల్పు... పరిశోధన రాబుల్పు అదనపు బడతాయని.

చిన్ననీటి వనర్లు

రెండవ ప్రణాళికాంతానికి ప్రమాణాలు అధిగమించే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 20— చిన్నరకం నీటివనర్ల క్రింద రెండవ ప్రణాళికలో సాగులోకి తీసుకొని రావలసిన 90 లక్షల ఎకరాల భూమి సాగులోనికి రావటమే కాక రెండవ ప్రణాళిక అంతానికి యీ ప్రమాణాన్ని అధిగమించటం కూడా సంభవమేనని తెలుస్తున్నది.

రెండవ ప్రణాళికలో ఇప్పటికి సాధించిన విజయాన్ని దృష్టిలో పెట్టుకొని మూడవ ప్రణాళికలో 1,40,78000 ఎకరాలు సాగులోకి తీసుకొని రావాలని భావిస్తున్నారు.

రెండవ ప్రణాళికలోని మొదటి మూడు సంవత్సరాలలో అమలుచేసిన చిన్నరకం నీటి వనర్ల క్రింద 58 లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చిందని అంచనా వేశారు. వర్తమాన సంవత్సరంలో 21 లక్షల యెకరాలు సాగులోకి రాగలదనీ, ప్రణాళికలోని చివరి సంవత్సరంలో మిగిలిన 11 లక్షల ఎకరాలు సాగులోకి రాగలదని భావిస్తున్నారు.

మౌంట్‌బాటెన్ సతి ఇండియా పర్యటన

న్యూ ఢిల్లీ, జనవరి 19:— సెయింట్ జాన్ వైద్యసహాయదళం నాయకురాలైన మౌంట్‌బాటెన్ సతి విదేశాలలోని దళ విభాగాలను పరిశీలించేనిమిత్తం పదిహారురోజులపాటు ఆయా దేశాలలో పర్యటించనున్నారు. ఈపర్యటనలో ఆవిడ భారతదేశానికి రెండుసార్లు వస్తారు. మౌంట్‌బాటెన్‌సతి జనవరి 18 వ తేదీన బ్రిటన్ నుంచి బయల్దేరారు.

జనవరి 24 వ తేదీన ఆవిడ ఢిల్లీ రావచ్చు. ఫిబ్రవరి 5 వ తేదీవరకు భారతదేశంలో ఉండి తర్వాత ఆవిడ దూర ప్రాచ్య దేశాలకు వెడతారు. తిరిగి మార్చి 8 వ తేదీన ఆమె భారతదేశానికి వస్తారు. బహుశా మార్చి 26 వ తేదీవరకు ఇక్కడ ఉండవచ్చు. ఈ పర్యటనలో ఎక్కువకాలం ఆమె బొంబాయి, ఢిల్లీ, పంజాబ్, కలకత్తా మద్రాస్ నగరాలలో గడుపుతారు.

శిశురక్షణ నిధి, అధ్యక్షురాలుగాను, అంతర్జాతీయ శిశు సంక్షేమసంఘం గౌరవాధ్యక్షురాలుగాను మౌంట్‌బాటెన్ సతి భారత శిశు సంక్షేమమండలి, శిశు సంక్షేమానికి సంబంధించిన భారత దేశంలోని ఇతరసంఘాలను దర్శిస్తారు. వైద్య, ఆరోగ్య, సాంఘికసేవా కార్యక్రమాలకు సంబంధించిన సంస్థలను కూడా ఆమె దర్శించాలని అనుకుంటున్నారు. సెయింట్‌జాన్ వైద్యసహాయదళం, రెడ్‌క్రాస్ సొసైటీ చేస్తున్న పనినికూడా ఆమె చూస్తారు.

అమెరికా-జపాను భద్రతా సంధి

జపానులో అమెరికాకు సైనిక స్థావరాలు

వాషింగ్టన్, జనవరి 19 :— యునైటెడ్‌స్టేట్స్, జపానులు పది సంవత్సరాలపాటు అమలులోవుండే ఒక క్రొత్త సంధిపైన ఇవాళ సంతకాలు చేసుకున్నాయి. జపాను భూభాగంలో ఉభయపక్షాలలో దేనిపైన దాడి జరిగినా దానిని ఉభయదేశాలు ఎదుర్కొంటాయని ఇందులో తెలియజేశారు.

ఈ నూతనసంధి జపాను సైనిక స్థావరాలను యునైటెడ్‌స్టేట్సు ఆక్రమించి వుండేటందుకు అనుమతి నిస్తున్నది. 1951 భద్రతా సంధికి బదులుగా ఇది అమలులోకి వస్తున్నది. జపానును అమెరికా రక్షించాలనే అధికారపూర్వక నిర్దేశమే ఈ పూర్వసంధిలో లేదు.

ప్రధానమంత్రి కిషి, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరులమధ్య అంతర్జాతీయ సమస్యలపై వైట్‌హౌస్‌లో సంభాషణల అనంతరం ఈ సంధి సంతకాలు జరిగాయి.

యునైటెడ్‌స్టేట్సు సెనేటు, జపాను పార్లమెంటు ధ్రువపరిచిన అనంతరం ఈ నూతనసంధి పదిసంవత్సరాలపాటు అమలులోకి వస్తుంది. దీనిని రద్దుచేయాలని ఉభయపక్షాలలో ఎవరైనా ఒక సంవత్సరం నోటీసునిస్తేతప్ప ఇది కాలనియమం అంటూ లేకుండా అమలులో వుంటుంది.

"జపాను భద్రతకు దోహదం చేయడానికి తూర్పుఆసియాలో అంతర్జాతీయ శాంతిభద్రతలు నిలబెట్టడానికిగాను జపానులో సైనిక స్థావరాలను ఆక్రమించివుండేహక్కును యిది యునైటెడ్‌స్టేట్సుకు మంజూరు చేస్తున్నది.

జపాను పరిపాలనక్రిందవున్న ప్రాంతాలను రక్షించవలసిన ప్రాంతంగా ఈ సంధిలోని ప్రధానమైన షరతు నిర్వచిస్తున్నది.

అయితే, సంధిప్రాంతానికి వెలుపల యునైటెడ్‌స్టేట్సు సైన్యంపైన దాడిజరిగేపక్షంలో జపానుకూడా ఆ దాడిని ఎదుర్కొనాలని ఈ సంధి నిర్దేశించటం లేదు.

ఈ విషయంలో ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధికి దీనికీ, యునైటెడ్‌స్టేట్స్ ఇతర దేశాలతో చేసుకొన్న కొన్ని సంధులకూ దీనికీ తేడా వున్నది. ఆత్మరక్షణకు సైన్యాన్ని వినియోగించవచ్చునుగానీ, విదేశాలకు పంపడానికిమాత్రం వినియోగించరాదనీ నిర్దేశిస్తున్న జపాను "నిరుద్ధ రాజ్యాంగా"న్ని దృష్టిలో వుంచుకుని తయారు చేసినదీ సంధి.

మాస్కో రేడియో వ్యాఖ్య

జపాను నాయకులు స్వజన ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అంతర్జాతీయ ఉద్రిక్తత తీవ్రంకావడానికి బుద్ధిపూర్వకంగా తోడ్పడుతున్నారనీ, మాస్కోరేడియో నేటిరాత్రి వ్యాఖ్యానించింది.

భద్రత, ఆత్మరక్షణ సమస్యలకు ఈ నూతన సంధికి ఏమీ సంబంధంలేదని పూర్తిగా తెలుస్తూవున్నదనికూడా ఆ రేడియో వ్యాఖ్యానించింది.

ఇది అసాధారణ ప్రమాదకర మార్గానికి జపానునులాగి, దూరప్రాచ్యంలో సైనిక ఉద్రిక్తతలకునిలయంగాఆదేశాన్నిమార్చుతున్న సైనిక సంధి మాత్రమే అనికూడా ఆరేడియో ప్రకటించింది.

చైనా ఉపప్రధాని వ్యాఖ్య

యునైటెడ్‌స్టేట్సు — జపాను భద్రతా సంధి, చైనా, రష్యాలను దిగ్బంధంచేయాలని ఉద్దేశిస్తున్న "అత్యంత తీవ్రచర్య" అని చైనా ఉపప్రధాని శ్రీ శీ దీన్—సీన్ ప్రకటించారు.

(మిగతా 2 వ పేజీలో)

రష్యా, ఇండియాల ఆశయాల సామ్యం

సోవియెట్ ప్రెసిడెంట్ గౌరవార్థం చేసిన విందులో ప్రెసిడెంట్ ప్రసాద్ అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 20— రష్యా తన సాయుధబలాలను తగ్గించుకొంటున్నట్లు ఇటీవల చేసిన ప్రకటన భారతదేశానికి అమితసంతృప్తికరంగా వున్నదని ఈ సోవియట్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ వొరొషిలోవ్ గౌరవార్థం నేటిరాత్రి ఇక్కడ యిచ్చిన విందులో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ అన్నారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇంకా ఇలా అన్నారు: "మీ, మా ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యంతో చూస్తున్న శిఖరాగ్రసమావేశానికి ఇది శుభసూచన."

"నేటి ప్రపంచంలో అనేక విషయాలు ఈ శిఖరాగ్ర సమావేశ చర్చలపై ఆధారపడి ఉన్నాయి. పరస్పరం ఒకరినొకరు అర్థం చేసికోవటంలో ఆఫ్రికా ఆసియాలలోని విశాల ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామికీకరణ జరిగిన దేశాల శాస్త్రజ్ఞానం, అనుభవం, సంపద ఉపకరించగల అవకాశాలు ఉంటాయని మా నమ్మకం."

శ్రీ వొరోషిలోవ్‌కి స్వాగతమిస్తూ ఆయన ఇలా అన్నారు: "మీరు, మీ బృందం మామధ్య ఉండటం మాకెంతో సంతోషంగా ఉన్నది. ఈ శుభసమయంకోసమే మేము ఎదురుచూస్తున్నాం. ఒక విప్లవంద్వారా మానవ చరిత్రలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించిన పెద్ద దేశానికి అధిపతులుగా మీకు మేము స్వాగతం ఇస్తున్నాం. ఎన్నో కష్టాలను ఎదుర్కొని మీదేశం శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో విశేషకృషి చేసింది. మీ శాస్త్రజ్ఞులు రోదసిని జయించి మానవునికి అందని దానిని అందుబాటులోకి తెచ్చారు. కళా సంస్కృతి రంగాలలో మీదేశం ప్రపంచ మన్ననలను పొందగలవిధంగా కృషిని కొనసాగిస్తున్నది.

"మా దేశంలో మేము విప్లవాన్ని మరొక విధంగా మలుచుకొన్నాం. అయినా మన రెండు దేశాలకు పోలికలు ఎన్నో ఉన్నాయి. సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌ల సమాఖ్యవలెనే మాకుకూడ భిన్నభిన్న ప్రజలు, తెగలు, సంస్కృతులు, భాషలు ఉన్నాయి. మా ప్రజలకు ఉన్నత జీవిత ప్రమాణాలను అందించటానికి మేము కంకణం కట్టుకొన్నాము. ప్రపంచ శాంతికోసం, వివిధ దేశాలు పరస్పరం అర్థంచేసుకోవటానికి మేము కూడ మీవలెనే యత్నిస్తున్నాం. శాశ్వతశాంతి సాధనకోసం సర్వప్రయత్నాలు జరగాలనీ, మానవుని శక్తియుక్తులు ఉన్నత కార్యాలకోసం వినియోగం కావాలనీ మేముకూడ మీ నాయకులవలెనే" విశ్వసిస్తున్నాం.

స్వతంత్రపార్టీనుంచి శ్రీకాకుళం శాసనసభ్యుడు శ్రీ పున్నయ్య రాజీనామా

జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షపదవిని కూడా వదులుకుని కాంగ్రెసులో చేరడానికి నిర్ణయం

శ్రీకాకుళం, జనవరి 20 :— శ్రీకాకుళంజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడూ, స్వతంత్రపార్టీ నాయకుడూ, శాసన సభ్యుడూ అయిన శ్రీ కె. పున్నయ్య, కాంగ్రెసులో చేరే వుద్దేశ్యంతో ఉపాధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చినట్లు "ఆంధ్రప్రభ" విలేకరికి తెలియజేశారు.

"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ డి. సంజీవయ్య ఎన్నిక కావటంతో బాపూజీ కలలు నెరవేరినందున హరిజనునికైనా ప్రతిపక్షంలో వుండవలసిన అవసరమేమీ నాకు తెలియటం లేదు. పండిట్ నెహ్రూ శాయశక్తులా కృషి చేస్తున్న సోషలిస్టు సమాజలక్ష్య సాధనకు కాంగ్రెసుద్వారానే నేనుకూడా ఈ లక్ష్యసాధనలో కృషిచేయగలనని భావించటం వలన నేను కాంగ్రెసులో చేరేందుకు నిర్ణయించుకున్నాను" అని ఆయన అన్నారు.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను	పోస్టుద్వారా
	రూ. న. పై.	రూ. న. పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సౌఖ్యానికి వాడండి

ఛాంపియన్ బనియన్‌లు

చర్మశుభ్రతకు

నిక్సోడెర్మ్ (NIXODERM)ను రాసినచో మొటిమలు మాయమగును. నేటి క్రొత్త నిక్సోడెర్మ్ (NIXODERM) రాసినచో, చర్మము మృదువుగాను, నాజూకుగాను తయారగును. గజ్జి, తామర, దురద, పొక్కులు, ఎగ్జిమా మొదలగు చర్మవ్యాధులను త్వరితముగా నివారించు శక్తిగల నిక్సోడెర్మ్ (NIXODERM) ను ఉపయోగించుడు. చర్మవ్యాధులు [illegible] మీ చర్మము మృదువుగాను, నాజూకుగాను చేయు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.

స్టేపిల్ శాలువ

రు. 6/—

మీకు ఇష్టమైన రంగులో 100"×50" సైజు స్టేపిల్ శాలువ రు. 6/— లకే తెప్పించుకొనండి. పోస్టేజి, ప్యాకింగు రు. 1—50 అదనము. 2 శాలువలు ఒకేసారి కొంటే పోస్టేజి ఉచితం.

HIND SHAWL HOUSE,
4093, Urdu Bazar, Delhi.

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రద్దు

నేను వికారాబాదు తాలూకా [illegible] శ్రీ కొండమూరి శివకేశవరావుగారికి తు. నరసింహారావుగారికి నా భూములు, ఆస్తులు గురించి నా స్థానే వ్యవహరించగలందులకు హైదరాబాదు సబ్—రిజిస్ట్రార్ ఆఫీస్ డాక్యుమెంట్ నెం. 22—58, బుక్ 4వ 2వ—12—'58 తేదీని రిజిస్టర్డ్ పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చియున్నాను. సదరు పవరు ఆఫ్ అటార్నీ నేను 28—12—59 తేదీని సదరు కొండమూరి నరసింహారావుగారికి యిచ్చిన రిజిస్టర్డ్ నోటీసు మూలంగా రద్దుపరచబడియున్నది. కావున 28—12—'59 తేదీనుండి శ్రీ కొండమూరి నరసింహారావుగారు నా స్థానే నా ఆస్తులు గురించి వ్యవహరించుటకు హక్కులేదు.

వల్లమూడి అమ్మాజీ అనే గిరికుమారి.

నోటీసు

బందరు సబ్ కోర్టులో

ఒ.ఎస్. 31ఆఫ్1956 ఇ.పి 124ఆఫ్ 1957.

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (వాది) డి. హెచ్. ఆర్.

ఎస్. ఆర్. సై. గురునాథప్రసాద్ బహద్దరు వగైరా —— జె. ఓ. ఆర్.ఎస్ (ప్రతివాదులు)

జె. డి. ఆర్.ఎస్. తాలూకా ఈ దిగువ ఆస్తి హైకోర్టువారివలన ది 25—1—60 తేదీన 10 గంటలకు లగాయతు వేలము వేయబడును.

బందరు సబ్‌రిజిస్ట్రారువారి ఋలాకా బందరు యూజేపల్లిలోని యం. సి. ఓల్ నెం. 7—171 రు. మునిసిపల్ కొత్త నెంబరు 19—157 రు. రి. స. నెం. 305—1 రు. యు. 1—15924 చ.అ.లు.రీ.స. 306—1 రు. యు. 0—21128 చ. అ. లు అనగా 8964—6 చదరపుగజములు స్థలముకుహద్దులు తూర్పు: పి. డబ్ల్యియు. డి. సబ్ డివిజనల్ ఆఫీసు స్థలము షుమారు 287 గజములు, పడమర: ఈడేపల్లి మాచవరం రోడ్డు, ఆర్.298 లు, ఉత్తరం: పోలీసులైన్సు షుమారు 190 గజములు, దక్షిణం: ప్రయివేటు స్థలము [illegible] గజములు, తాలూకా ఆఫీసు గజములు, ఈ [illegible] షుమారు [illegible]

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్య బహుళ అష్టమి

1960 జనవరి 21, గురువారం

బహుళ అష్టమి రాత్రి 3—33 గం. వరకు

చిత్త పగలు 3—42 గం. వరకు

వర్జ్యం రా.10—1 మొ. 11—32 గం.వరకు

ఆంధ్రప్రభ

1960 జనవరి 21, గురువారం

వొరోషిలోవ్ ఆగమనం

సోవియట్ రష్యా అధ్యక్షులు మార్షల్ వొరోషిలోవ్ భారతదేశ అతిథిగా నేడు న్యూఢిల్లీ విచ్చేశారు. పదునారు దినముల పాటు వీరీ దేశంలో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు. రష్యా అధ్యక్షులు తమ దేశం కదిలి మనదేశం రావడం ఇదే మొదలు.

రష్యా-భారతదేశాల మైత్రికి ఈ రాక మరింత దోహదం చెయ్యగల దనుటకు సందేహం లేదు. త్వరలో ప్రధాని కృశ్చేవ్ కూడ మన దేశం రాబోతున్నారు. మన దేశంతో స్నేహం రష్యా గాఢంగా అభిలషిస్తున్నది.

రష్యాలో ఇటీవల శాంతి కాముకత్వం ఎక్కువైన దని చెప్ప వచ్చు. కృశ్చేవు హయాము విశేషంగా ఈ ధోరణిలోనే నడుస్తున్నది. అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ కూడా ఈ విషయం అంగీకరించినందువల్లనే, శిఖరాగ్ర చర్చలకు అనుకూల వాతావరణం ఏర్పడ్డది. కృశ్చేవు అమెరికా రావడం, ఐసెన్‌హోవర్ రష్యా పోనుండడం సాధ్యపడింది. ఈమార్పు లోకమంతా హర్షిస్తూ ఉన్నదే.

సైనికబలాన్ని ఇటీవల తనంతట తాను మూడోవంతు తగ్గించివేసి, కృశ్చేవ్ గతవారం శాంతిసాధనలో చొరవగా మరొక అడుగు ముందుకు వేశాడు. అయితే, ఇందువలన రష్యా నతడు బలహీనపరచకుండా మార్గాంతరంద్వారా జాగ్రత్తపడినమాట నిజం. సుదూరలక్ష్యాలు గురితప్పకుండా భేదించగల సరిక్రొత్త అస్త్రాయుధాలపై అతడాధారపడుతున్నాడు. ఈ ఆయుధ శక్తి విశేషం అమెరికాకంటె రష్యాకు అధికతరంగా ఉన్నదనే సత్యం లోక మెరిగినదే. అయినా, రష్యన్ సైన్యాల తగ్గింపు ఆయుధవిసర్జనసమస్యా పరిష్కారసాధనలో ఒక ముఖ్య ఘట్టంగానే ఎంచవచ్చు.

తృతీయ మహా సంగ్రామం వల్ల సర్వనాశనం తప్పదని చూడనేర్చిన కృశ్చేవు, అది నివారించడానికే మనసార కోరుతున్నాడని చెప్పక తప్పదు. యుద్ధభీతి తొలగినందువల్ల రష్యాలో అభివృద్ధిప్రణాళికలు చక్కగా కొనసాగగలవని కూడా అత డాసిస్తున్నాడు.

భిలాయి ఉక్కుకర్మాగార నిర్మాణంవంటి మన పారిశ్రామిక పథకాలకు రష్యా చేస్తున్న సహాయం ఎంతో ఉన్నది. గోవాసమస్య విషయంలోనేమి, కాశ్మీరు తగాదా సందర్భంలో నేమి మనవాదాన్నే బలపరిచింది. కమ్యూనిస్టుదేశాలతో మనకు వచ్చిన [illegible] రష్యా చీనా [illegible] కపోవడం గమనించ[illegible] గాలా చీనాది తప్పని [illegible] యినా, చీనా [illegible] మధ్య ఈ కయ్యం [illegible] రి నందుకు వగచి, [illegible] ది సుహృద్భావంతో [illegible] ం కావాలని ఆశిం[illegible] రష్యాదృష్టిలో భారత దేశంతోడి స్నేహం పోగొట్టుకోదగినది కాదు.

ఇది మన మైత్రీసాధన ఫలితమే యని చెప్పక తప్పదు. మన తాటస్థ్యవిధానం రష్యాకూ, అమెరికాకూ మనలను సన్నిహితులను చేసినదిగాని దూరస్థులను చేయలేదు. తాటస్థ్యాన్ని ప్రోత్సహిస్తున్న మైత్రిని వీరు చూడగలిగి, తిరిగి మనయెడ మైత్రిని చూపగలుగుతున్నారు. ఇలా, ప్రత్యర్థికూటాలకు చెందిన రష్యా, అమెరికాలు రెండింటి గౌరవాన్నీ మనం పొందగలగడం మనం అవలంబిస్తున్న పై దేశిక నీతికి ఘనవిజయం.

రష్యా-భారత దేశాలమధ్య మైత్రి మరింత దృఢతరం కావాలని ఆశిస్తూ మార్షల్ వొరోషిలోవ్ ప్రపంచంలోని సకల వివాదములూ శాంతిమార్గాన పరిష్కారం కావాలన్న అభిలాషను వ్యక్తంచేశారు. ఈ సత్పరిణామానికే ఇకమీది ప్రపంచఘటనలు దారితీయ గలవని ఆసిద్దాము.

కలకత్తాలో ఐదవ టెస్టు క్రికెట్ పోటీ

కలకత్తా, జనవరి 19:— ఇండియా, ఆస్ట్రేలియా జట్లమధ్య కలకత్తాలో జరుగనున్న ఐదవ టెస్ట్ క్రికెట్ పోటీని దర్శించటానికిగాను పశ్చిమ బెంగాల్ క్రికెట్ సంఘం క్రికెట్‌ఆటలో ప్రవీణుడైన మేజర్ ధ్యాన్‌చంద్, ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదిన డాక్టర్ బిమల్‌చంద్ర, కుమారి ఆరతీసాహా గార్లను తన అతిథులుగా ఆహ్వానించింది.

వీరితోపాటు టెస్ట్ క్రికెట్ పోటీలలో పెను కటి ఆటగాళ్లయిన శ్రీయుతులు షూటేబెనర్జి, మంటో బెనర్జి, రంజీట్రోఫీ పోటీలలో బెంగాల్ జట్టుకు నాయకత్వం వహించిన మాజీ కెప్టెన్ లందర్నీ కూడ ఆహ్వానించినట్లు బెంగాల్ క్రికెట్ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్.ఎన్. దే వెల్లడించారు.

ఆఫ్రికా అభివృద్ధికి మిత్రసమితి సూచన

సంప్రదాయిక ఆర్థిక వ్యవస్థ ఆధునిక ఆర్థిక వ్యవస్థగా మారాలని సమితి సంఘం నివేదిక

సమితి, జనవరి 19:— ఆఫ్రికాలోని ప్రభుత్వాలు సాంప్రదాయిక ఆర్థిక వ్యవస్థను ఆధునిక ఆర్థిక వ్యవస్థగా మార్చడానికై విశేషంగా కృషిచేయవలసి వుందని సమితినివేదిక ఒకటి తెలియజేస్తున్నది.

ప్రయివేటు వ్యక్తులు, సంస్థల చొరవపై ఆధారపడిన ఆర్థికాభివృద్ధికి పరిస్థితులు బాగా అనుకూలంగా లేవని ఈ నివేదిక తెలియజేస్తున్నది. ఇంకా వేగంగా అభ్యుదయసాధన జరగాలంటే దేశంలో ఆదా అయ్యేమొత్తాలను మళ్లించే విషయంలోను, వస్తూత్పత్తికై పెట్టుబడులు పెట్టడం జరిగే విషయంలోనూ, చివరకు వివిధ సంస్థల నిర్వహణ బాధ్యతలను వహించే విషయంలోనూ కూడా చాలా ఆఫ్రికాదేశాలు పారిశ్రామిక వేత్తల బాధ్యతలను స్వీకరించాలని ఈ నివేదిక సూచిస్తున్నది.

'1950 నుంచి ఆఫ్రికా ఆర్థిక పరిశీలన' అనే నివేదికలోని ముఖ్యాంశాలివి: ఈ నివేదిక విడుదల నేడు జరిగింది. దీనిని సమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాలశాఖవారు, ఆఫ్రికాకోసం కొత్తగా ఏర్పడిన సమితి ఆర్థిక సంఘపు అభ్యర్థనపై తయారుచేశారు. ఈ సంఘపు ద్వితీయ సమావేశం ఈపరిశీలనలనుప్రధానంగాదృష్టిలో వుంచుకుని జరుగుతుంది. ఈ సమావేశం జనవరి 6 వ టాంజీర్ (మొరాక్కో) లో ప్రారంభం కానున్నది.

నివేదికలో ఇంకా ఇలా వుంది: పనివారిని నియమించుకునే విషయంలోనూ, దేశీయ పశువులను వాడుకునే విషయంలోను చాలా ప్రభుత్వాలు చాలాఅనుకూలపరిస్థితిలో ఉన్నాయి. ఆర్థికాభివృద్ధి బాగా జరగాలంటే రవాణా, జల, విద్యుత్ సదుపాయాల అభివృద్ధి సత్వరం జరగవలసి వుంది. ఈ రంగాలలో ప్రభుత్వం చొరవ చేయడం అత్యవసరం.

ఈ నివేదికలో సంచించిన, తల ఒక్కింటికి వస్తున్న ఆదాయాన్నిబట్టి చూస్తే, ఆఫ్రికాదేశాలలో పరిస్థితి భారత దేశంలో కంటె చాలా బాగున్నది. ఇండియాలో 1958 లో తల ఒక్కింటికి ఆదాయం అరవై డాలర్లుకాగా, మారిషస్‌లో 232డాలర్లు, అల్జీరియాలో221డాలర్లు, ఘనాలో191డాలర్లు, ట్యునీసియాలో176 డాలర్లు, ఫ్రెంచి కేమరూన్స్‌లో 142 డాలర్లు, ఫ్రెంచి పశ్చిమ ఆఫ్రికాలో 133 డాలర్లు, రొడేషియా న్యాసాలెండులో 132 డాలర్లు, మడగాస్కర్‌లో 119 డాలర్లు, ఈజిప్టులో 109 డాలర్లువుంది. ఆఫ్రికాలోకల్లా తల ఒక్కింటికి ఆదాయం దక్షిణ ఆఫ్రికాలో ఎక్కువగా ఉన్నది. అక్కడి ఆదాయం 346 డాలర్లు. చాలా తక్కువగా తల ఒక్కింటికి ఆదాయం వున్నదేశాలు ఇథియోపియాలో 30 డాలర్లు, టంగనీకాలో 48 డాలర్లు, ఉగాండాలో 57 డాలర్లు, నైజీరియాలో 69 డాలర్లు.

ఈ ఖండ విస్తీర్ణం ప్రపంచ విస్తీర్ణంలో నూటికి 22 వంతులు. ఇక్కడి జనాభా 1956 లో 22 కోట్లు. మొత్తం జనాభాలో ఆఫ్రికా జాతీయులు నూటికి 97 వంతులు. యూరోపు జాతీయులు ఒక కోటి 70 లక్షలవుంది. ఆసియావారు (ముఖ్యంగా భారత, పాకిస్తానీయులు) సుమారు ఎనిమిది లక్షలవుంది.

అఖిలభారత వణిక్ప్రముఖుల మహాసభలు

ఢిల్లీలో సన్నాహాలు

మా ఢిల్లీ, జనవరి 19— దేశంలని పెద్దపెద్ద వ్యాపారాలగల వణిక్ ప్రముఖుల మహాసభ ఈ నెల 24, 25 తేదీలలో ఇక్కడి [illegible] లీలా మైదానంలో జరగనున్నది. ఇలాంటి సమావేశం భారతదేశంలో వస్తున్నదూ జరగలేదు. వ్యాపారస్థుల [illegible] కేంద్రీకరించ [illegible] ఏటా చేస్తున్నారు. ఈ సమావేశంలో 10వేల మంది పైగా వ్యాపార ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఈ సమావేశం తొలినాడు ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తారు. ప్రతినిధుల సమావేశంలోనికి [illegible] ఎ. రామస్వామి మొదలియార్, శ్రీజి. డి. బి[illegible], వాణిజ పరిశ్రమల మండలాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. రూయా ప్రసంగిస్తారు.

సమావేశం ఏర్పాట్లు చేయుటానికి శ్రీ లాలా శ్రీరామ్ అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటైంది.

సాంఘిక న్యాయానికి సంబంధించిన నూతన భావాల దృష్ట్యా ప్రయివేటు వ్యక్తుల చేతులలో వ్యాపార భవిష్యత్తును గురించి ఈ సమావేశం చర్చిస్తుంది.

వాణిజ్య పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించటం, అభివృద్ధి పరిశ్రమలను అభివృద్ధిచేయటం ప్రభుత్వ విధానాలు, పద్ధతులు సవరించటం మొదలైనవికూడ ఈ సమావేశం చర్చనీయాంశాలలో వున్నవి.

అమ్మకం పన్ను, వృత్తి పన్ను, ఆదాయపు పన్ను మొదలైన పన్నుల విధానాలు పద్ధతిని మెరుగుపరచటం గురించి కూడ ఈ సమావేశం చర్చిస్తుంది.

ఐ. ఎల్. టి. డి. కార్మిక సంఘం నమోదు

ఒంగోలులోని గుంటూరుజిల్లా ఐ.ఎల్.టి.డి. పనివారి సంఘం, 1926 భారత ట్రేడ్ యూనియన్ చట్టం క్రింద రిజిస్టరయింది. శ్రీ ఆర్. వారదరెడ్డి అధ్యక్షుడు, శ్రీ బి. వి. సుబ్బారావు కార్యదర్శి, గుంటూరులోని ఆంధ్ర ప్రదేశ్ జాతీయ పొగాకు కంపెనీ కార్మికుల సంఘంకూడా పై చట్టంక్రింద రిజిస్టరయింది. శ్రీ వారదరెడ్డి, శ్రీ సుబ్బారావు అధ్యక్ష కార్యదర్శులు.

మాజీ సైనికులకు దండకారణ్యంలో వసతులు

ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలన

విశాఖపట్నం, జనవరి 17:— గడ సైన్యంలో పనిచేసిన వారికి దండకారణ్యంలో నివాస ఏర్పాట్లు కలుగజేయటానికి ఉద్దేశించిన ఒక ప్రతిపాదనను భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

జిల్లా సిపాయిలు, నావికులు, వైమానికదళ బోర్డు రు. 32,000 ఖర్చుతో నిర్మించిన ఆరన్‌ఘర్ కు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఒ. పుల్లారెడ్డి పై విషయం వెల్లడించారు.

దేశంలోని ముఖ్యపట్నల మాజీసైనికులకు పనిని పారిశ్రామిక సహకార సంస్థలు కలిగించగలవని అన్నారు. ప్రభుత్వం అమలుపరిచే వివిధ అభివృద్ధిప్రణాళికలను లాభసాటి అయిన ఉద్యోగావకాశాలను సాధించుకోటానికి వినియోగించుకోవాలని సలహాయిచ్చారు. మాజీ సైనికుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, రక్షణశాఖ అత్యంత శ్రద్ధాసక్తులతో నిరంతరం పరిశీలిస్తుంటుందని హామీ నిచ్చారు.

బోర్డు అధ్యక్షుడయిన జిల్లా కలెక్టర్ శ్రీ శాస్త్రి మాజీ సైనికుల సంక్షేమానికి బోర్డు వాంఛనీయ చేస్తున్నదని, గత యుద్ధంలో పని చేసినవారిలో దాదాపు ఇరవై వేలమంది ఈజిల్లాలోవారేనని అన్నారు.

మాజీ సైనికులకోసం పశ్చిమ గోదావరి ఆరువందల ఎకరాల మాగాణి భూమిలో ఒక కాలనీ ఏర్పాటు చేసే పథకం అమలు జరుగుతున్నదని శ్రీ శాస్త్రి తెలియ జేశారు.

మాజీ సైనికులను జట్లు జట్లుగా ఏటా సాంకేతిక శిక్షణకు పంపుతూ ఉన్నారు.

రక్షణశాఖ కార్యదర్శికి సమర్పించిన ఒక విజ్ఞాపనపత్రంలో పాత, కొత్త పెన్షన్ నిర్బంధ నలతోని వ్యత్యాసాలను తొలగించాలనీ, కరువుభత్యం పెంచాలనీ, వైద్య, విద్యా సదుపాయాలు పెంచాలనీ కోరారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ సాగి సూర్యనారాయణరాజు దేశ రక్షణ ఈనాటి సమస్య అనీ, సరిహద్దుల పరిస్థితులపట్ల ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తతతో మెలగాలనీ చెప్పారు.

శ్రీ కనకయ్య రెడ్డి రక్షణశాఖ కార్యదర్శిని పరిచయం చేశారు. శ్రీ కోనయ్యరెడ్డి వందన సమర్పణ చేశారు.

భోపాల్ విద్యుత్ యంత్ర కర్మాగారం

ఈ సంవత్సరాంతంలో పని ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 18:— భోపాల్‌లో ప్రభుత్వ యాజమాన్యాన నిర్మాణం అవుతున్న భారీ విద్యుత్పరికరాల కర్మాగారం ఐదేండ్లలో సంవత్సరానికి రు 25 కోట్ల విలువగల భారీ విద్యుత్ యంత్రాలను తయారు చేయగలదని బ్రిటన్ అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు లార్డ్ చాండోస్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఈరకం యంత్రాగారాలలో భారతదేశంలోకల్లా పెద్దదైన భోపాల్ కర్మాగారం విషయంలో ఈ బ్రిటన్ సంస్థ భారతప్రభుత్వానికి సలహాదార.

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఈ కర్మాగారం ఎనలేని సాయం చేయగలదని ఇటీవల భోపాల్ వెళ్లి ఆకర్మాగారాన్ని చూచివచ్చిన లార్డ్ చాందోస్ అన్నారు.

ఈ కర్మాగారంలో ఈ సంవత్సరాంతానికి ఒక షిఫ్టులో పనిప్రారంభ మౌతుందనీ, సంవత్సరానికి పన్నెండున్నరరూపాయల విలువగలవిద్యుత్ యంత్రాలు తయారు అవుతాయనీ ఆయన చెప్పారు. ఈ కర్మాగారంలో రెండుషిఫ్టులు ప్రవేశపెట్టాలని ఆశయమనీ, పదేళ్లలో ఈ కర్మాగారం సంవత్సరానికి రు. 50 కోట్ల విలువగల విద్యుత్ యంత్రాలు తయారుచేయగలదనికూడ లార్డ్ చాందోస్ చెప్పారు.

ఈ కర్మాగారం అన్ని హంగులతో పూర్తి అయినప్పుడు ప్రపంచంలోకల్లా పెద్ద సింగిల్ యూనిట్ కాగలదనికూడ ఆయన చెప్పారు.

గ్రామీణ మహిళా కార్యకర్తల శిక్షణ

విజయవాడ, జనవరి 19:— భారతీయ గ్రామీణ మహిళా సంఘ ఆధ్వర్యాన జరుగుతున్న మూడు వారాల గ్రామీణ మహిళా కార్యకర్తల శిక్షణ ఆదివారం నాటితో ముగిసింది.

గ్రామీణ మహిళా మండలులద్వారా అక్కడి మహిళలలో స్వచ్ఛంద సాంఘిక సేవ చేయటానికి వీలుగా మహిళా కార్యకర్తలను తయారు చేయుటానికి ఈ శిక్షణ ఉద్దేశించబడింది.

ఈ శిబిరాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. దీనిలో సంపాదించిన అనుభవాలను పూతగా తీసుకొని మహిళా సంఘం ఇంకా ఎన్నో శిబిరాలను నిర్వహిస్తుంది.

ప్లానింగు కమిషన్ సహకారశాఖ ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో రెండు ఇటువంటి పథకాలను ఆమోదించింది.

ఇక్కడ ముగిసిన శిబిరాన్ని డిశంబరు 27వ స్థానిక మహిళామండలి ఆవరణలో కేంద్ర హోమ్ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి వైలట్ ఆల్వా ప్రారంభించారు.

గ్రామాలకు సంబంధించిన అనేక విషయాలలో ఇరవైమంది స్త్రీలు శిక్షణ పొందారు. వ్యాయామవిద్య, యోగఆసనాలు, బృందగానం వంటి ఆదనపు అంశాలలోకూడా శిక్షణ నగరపటం గమనించదగ్గ విషయం. అనేక విషయాలలో వారికి ప్రయోగాత్మకమైన శిక్షణ ఇచ్చారు.

డాక్టరు సత్యనారాయణ, జె. రామలింగయ్య, శ్రీమతి కోటేశ్వరమ్మ, కుమారి జె. వరలక్ష్మి, శ్రీమతి శకుంతలాదేవి, డాక్టర్ కె. అచ్చమాంబ, సి. పట్టాభిరామయ్య గారలు ఉపన్యాసాలు ఇచ్చారు.

శ్రీ మేడూరి వెంకట్రామ లింగ శాస్త్రి మృతి

స్పీకర్ సంతాప ప్రకటన

హైదరాబాద్, జనవరి 20:— స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇలా తెలియజేస్తున్నారు: "సుప్రసిద్ధ జ్యోతిష శాస్త్ర పారంగతులైన మేడూరి వెంకట్రామలింగ శాస్త్రిగారు అకస్మాత్తుగా ఈ నెల 11వ కాలధర్మం నొందుట అత్యంత దుఃఖకరమైన విషయం. వారు గొప్ప జ్యోతిషశాస్త్ర పండితులు. వారు వ్యక్తుల విషయములోనేకాకుండా విశాలాంధ్రమును గూర్చి, అంతర్జాతీయ విషయములను గూర్చి చెప్పిన జ్యోతిష విషయాలు వారు చెప్పిన ప్రకారం జరిగినవి. వారు చని పోవుట జ్యోతిషశాస్త్ర లోకమునకు గొప్ప కొరత. వారి కుటుంబమునకు నా హృదయ పూర్వకమైన సానుభూతిని తెలుపుచున్నాను. పరమేశ్వరుడు వారికి పుణ్యలోకము నిచ్చు గాక."

విద్యామంత్రి కార్యక్రమం

హైదరాబాదు, జనవరి 18:— విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు, బెంగుళూరులో 19వ తేదీ సాయంత్రము 4 గంటలకు బయలుదేరి మదనపల్లె వెళ్తారు. తంబళ్లపల్లి, అనంతపురం, కర్నూలు కూడా ఆయన దర్శిస్తారు. 21 నాటికి తిరిగి హైదరాబాదులో వుంటారు. తిరిగి 22న ఆయన విజయవాడ వెళ్ళి, తర్వాత గుంటూరు, రాజమండ్రి, కొత్తపేట, గుడివాడ కూడా దర్శిస్తారు. 26 నాటికి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

"రెండు మహత్తర దేశాల మైత్రికి తార్కాణం"

సోవియట్ ప్రెసిడెంట్ రాకసందర్భంగా ప్రసంగిస్తూ రాయబారి మీనన్ వివరణ

మా ఢిల్లీ, జనవరి 19:— "సోవియట్ యూనియన్ పేరును, రష్యన్ ప్రజల ఔన్నత్యమును, ఇంతవరకూ [illegible] మరువకుండా వున్న మంత్రదండం [illegible] భాగాన్ని పరిశీలించి [illegible] రష్యా [illegible] ప్రతిష్ఠించిన సోవియట్ అధినేత" అని శ్రీ వొరోషిలోవ్‌ను రష్యాలోని ఇండియా రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ అభివర్ణించారు.

"నిరాడంబరత, మానవత ప్రెసిడెంట్ వొరోషిలోవ్ గుణవిశేషాలు" అని శ్రీ మీనన్ ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ అన్నారు.

భారతదేశాన్ని 16 రోజులపాటు సందర్శించే నిమిత్తం మార్షల్ వొరోషిలోవ్ రేపు మధ్యాహ్నం 12 గంటలకు ఢిల్లీకి రానున్నారు.

రష్యా అధ్యక్షునికి బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వటానికి రాజధానిలో భారీ ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రెసిడెంట్ వొరోషిలోవ్‌తో వచ్చే ప్రతినిధి వర్గంలో ఈ క్రిందివారున్నారు: ప్రథమ డిప్యూటీప్రధాని శ్రీ ఎఫ్.ఆర్. కొజ్లోవ్, సుప్రీం సోవియట్ డిప్యూటీ మేడమ్ ఫర్ట్‌సేవా, విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రధాన ఉపమంత్రి శ్రీ కుజ్నెట్సోవ్.

79 సంవత్సరాల వొరోషిలోవ్‌ను పర్శిస్తూ, శ్రీ మీనన్ ఇలా అన్నారు:

సైనికునిగా, పౌరునిగా శ్రీ వొరోషిలోవ్ చర్యలు చరిత్రలో ఇతిహాసాలుగా నిలిచిపోయాయి. 60 సంవత్సరాల క్రితం 18 ఏళ్ల వయస్సు యువకుడైన వొరోషిలోవ్ 1889వ సంవత్సరంలో కార్మికుల సమ్మెను నడిపి జారిస్ట్ పోలీసులచే అరెస్టు యబడ్డాడు. అప్పటినుంచీ ఇప్పటి వరకూ రష్యా సంక్షుభిత రాజకీయరంగంలో ప్రముఖుడుగా వుంటూనేవున్నారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో ప్రముఖ పాత్ర వహించినారు. స్టాలిన్ మరణానంతరం రష్యా ప్రెసిడెంట్‌గా ఆయనను రష్యా ప్రజలు వరించారు."

ఒరిస్సా ఉపఎన్నికలో కాంగ్రెసు గెలుపు

కటక్, జనవరి 18:— నౌరంగుపూర్ ద్విసభ్య నియోజకవర్గం నుంచి ఒరిస్సా శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జగన్నాథ్ త్రిపాఠీ గెలుపొందినట్లు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయానికి నేడు చేరిన వార్తనుబట్టి తెలుస్తున్నది. తనతో పోటీచేసిన కమ్యూనిస్టు అభ్యర్థి రఘునాద్ చౌదరిని, స్వతంత్ర అభ్యర్థి ప్రభుధాన్‌చోత్రాను శ్రీ త్రిపాఠీ ఓడించినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి ఒకరు అన్నారు. శ్రీ సదాశివ త్రిపాఠీ (కాంగ్రెస్) రాజీనామా కారణంగా ఈఉపఎన్నిక జరిగినది.

నేటి ఎన్నిక ఫలితంతో 140 మందిసభ్యులుగల ఒరిస్సా అసెంబ్లీలో వివిధపార్టీల బలాబలాలు ఈవిధంగా ఉంటాయని అతడు అన్నాడు. కాంగ్రెస్ (స్పీకర్‌తో కలిపి) 64, గణతంత్ర పరిషత్తు 46, ప్రజాసోషలిస్టులు 11, కమ్యూనిస్టులు 8, జార్ఖండ్ పార్టీ 5, స్వతంత్రులు 4, సోషలిస్టులు 1.

కాంగ్రెస్ సభ్యుడైన శ్రీ రాజా బహదూర్ గతశనివారం మరణించటంతో అసెంబ్లీలో ఒక స్థానానికి ఖాళీ ఏర్పడినది.

శ్రీ వివేకానంద జన్మదినోత్సవం

శ్రీ వివేకానందస్వామి 98వ జన్మదినోత్సవం 21, 22 తేదీలలో విజయవాడ పున్నమ్మతోట లోని శ్రీ రామకృష్ణ సమితిలో జరుగుతుంది మొదటిరోజు జనపూజలు, జీవితపఠనం ఉంటాయి. రెండవరోజున దరిద్రనారాయణ సమారాధన, విద్యార్థుల కార్యక్రమం, సాయంకాలం శ్రీ జె. పురుషోత్తమ శర్మ, శ్రీ ఇ. వి. శేషావతారంగారల ఉపన్యాసాలు ఉంటాయి.

ఒంగోలు, జనవరి 19:— నవ్యకళాసమితి కార్యాలయంలో 15వ జరిగిన సమావేశంలో వెంకటేశ్వర సంగీత సమితిని స్థాపించారు.

శ్రీ యం. బాలాజీసింగుగారు అధ్యక్షత వహించారు. నూతన సంవత్సరానికి శ్రీయుతులు వరదా శివరామకృష్ణయ్య (అధ్యక్షుడు), పి సింగారెడ్డి (కార్యదర్శి) ఆర్. బాలాజీసింగు, తోటపల్లి జాలరావు, యం. కె. విశ్వనాథం, యం. కృష్ణమోహన్, కోలా కోటేశ్వరరావు, తోటపల్లి సుబ్బారావు, సభారంజని గారలు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అల్జీరియా జాతీయ ప్రభుత్వంలో మార్పు

ఫ్రాన్సుతో సంప్రదింపులు కోరే సైనిక వర్గానికి విజయం

కైరో, జనవరి 20:— ప్రధానమంత్రి ఎమ్. ఫెర్హత్ అబ్బాస్ ఆధ్వర్యాన అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ పునర్నిర్మాణం జరిగింది. అల్జీరియా విషయంలో ఫ్రాన్సు చేసిన తాజా సూచనలపై మంత్రివర్గంలో ఏర్పడిన విభేదాల ఫలితంగా ఈ మార్పు జరిగింది.

మంత్రివర్గంలో సైనిక, పౌర వర్గాల మధ్య ఏర్పడిన అభిప్రాయభేదాలు జాతీయసంఘం చర్చించినమీదట ఈ మార్పు జరిగింది.

పునర్నిర్మాణం జరిగిన మంత్రివర్గంలో పౌరవర్గానికి చెందిన ఇద్దరు మంత్రులు తొలగింపు జరిగింది. వీరు సైనికవర్గ మంత్రులు సూచించే విధానాలను ప్రతిఘటించేవారు. వీరి తొలగింపు జాతీయోద్యమనాయకత్వంలో సైనికవర్గ విజయంగా భావిస్తున్నారు.

అయితే, సౌమ్య స్వభావంకల అబ్బాస్ నాయకుడుగా వుండడంవల్ల ఫ్రాన్సుతో సంప్రదింపులకు అవకాశాలు ఇంకా వున్నాయి.

అల్జీరియా స్వాతంత్ర్యానికి ఫ్రాన్సు అంగీకరించే పక్షంలో, ఏదైనా ఒక తటస్థ దేశంలో ఫ్రాన్సుతో సంప్రదింపులు జరపాలని సైనికవర్గం వాదిస్తున్నది. అల్జీరియావారు మొట్టమొదట యుద్ధవిరమణ జరిపి, ఆ తరువాత తమ భవిష్యత్తు విషయమై సంప్రదింపులు జరపాలనే వైఖరిని ఫ్రాన్సు అవలంబిస్తున్నది. ఈ వైఖరికి సైనికవర్గం వ్యతిరేకంగా వున్నట్లు తెలుస్తున్నది. అయితే ముందుగా హామీ అంటూ ఏమీ లేకుండా ఫ్రాన్సుతో సంప్రదింపులకు మంత్రివర్గంలో కొందరు అనుకూలంగా వున్నట్లు కనుపిస్తున్నది. ఈ రెండవ మార్గాన్ని ట్యునీసియా ప్రెసిడెంట్ బోర్గీబా బలపరుస్తున్నారు.

కేరళ ఎన్నికలు

కాంగ్రెస్ అధ్యక్షుని సవాల్‌ను అంగీకరిస్తామని శ్రీ ఘోష్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18:— కేరళ ఎన్నికల విషయమై కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి చేసిన సవాల్‌ను తాను నిస్సందేహంగా [illegible]వాదించగలనని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ ఘోష్ నేడిక్కడ పేర్కొన్నారు.

ఫిబ్రవరి 1వ తేదీన జరగనున్న ఎన్నికలలో కేరళ ఓటర్లు కమ్యూనిస్టులకు గుణపాఠం నేర్పుతారని శ్రీ రెడ్డిగారు కాంగ్రెసు మహాసభలో చేసిన అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించారు.

కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టులు గెలుపొందగలరనడంలో తనకు సందేహం లేదని శ్రీ ఘోష్ అన్నారు.

భారత — చైనా సరిహద్దు వివాదంపట్ల కమ్యూనిస్టులు అనుసరిస్తున్న వైఖరిని బట్టి వారిని శ్రీ రెడ్డిగారు పంచమాంగదళంగా చిత్రించడం గురించి ప్రస్తావిస్తూ, తమపార్టీమీద ఈవిధంగా నిరాధారమైన ఆరోపణ జరపడం ఇది మొదటపర్యాయం కాదని శ్రీ ఘోష్ తెలిపారు.

ప్రజా సోషలిస్టుపార్టీ సమేతంగా వివిధ వర్గాలు తమపై పదే పదే ఆరోపణలు చేసినప్పటికీ భారత కమ్యూనిస్టుపార్టీ బలం స్థిరంగా పెరుగుతూనే వున్నదనీ, తమపార్టీపై వేయబడిన ఆరోపణను ప్రజలు తిరస్కరించి దేశభక్తిగల పార్టీగా తమ పార్టీని ఆదరించారనీ ఆయన అన్నారు.

భారత ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానాన్ని ప్రతిఘటిస్తున్నవారిని గురించి కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు ఏమీ చెప్పకపోవడం ఆశ్చర్యకరమని శ్రీ ఘోష్ పేర్కొన్నారు.

మధ్య భారత్‌లో ఇనుప ఖనిజం

త్రవ్వకానికి జపానుసంస్థలతోడ్పాటు

టోక్యో, జనవరి 18:— మధ్య భారతదేశంలోని బైలాదిలా జిల్లాలో ఇనుము ఖనిజం త్రవ్వకం కృషిని సంయుక్తంగా కొనసాగించే విషయమై భారతప్రభుత్వంతో ప్రముఖ జపాను ఉక్కు కర్మాగారాలవారు ఫిబ్రవరి మధ్యకాలంలో సంప్రదింపులు ప్రారంభిస్తారని జపాను ఉక్కు పారిశ్రామిక ప్రతినిధి ఒకాయన ఇవాళ తెలియజేశారు.

కొందరు నిపుణులు ముందుగా భారతదేశం వెళ్ళి అక్కడ ఈసంప్రదింపుకు సంబంధించిన తొలి ఘట్టాన్ని ముగిస్తారు. అనంతరం ఫ్యూజీ ఇనుము, ఉక్కు కంపెనీ అధ్యక్షుడైన బిగియోనగో నాయకత్వాన ఫిబ్రవరిచివరలోగాని, మార్చి మొదటిలోగానీ ఒక ప్రతినిధివర్గంవారు కంట్రాక్టుపై సంతకాలు చేయడానికి వెడతారు.

సంప్రదింపుల సందర్భాన చర్చించే ముఖ్య విషయాలలో ఆర్థిక సాంకేతిక సహకారపద్ధతి, రైలుమార్గ నిర్మాణంలో సహకారం వున్నాయి. జపానుకు ఇనుము ఖనిజాన్ని ఏధరకు అమ్మాలి అనేది తరువాత విషయం. జపానుకు ఎంత అమ్మాలనేదికూడ ఒక విషయం.

బైలాదిలా గనుల వినియోగం విషయంలో సంయుక్త కృషిని జపాను ఉక్కు పరిశ్రమ కోరుతున్నది. ఈగనులు 1965 నుంచి జపానుకు సాలీనా సుమారు 40 లక్షల ఇనుము ఖనిజాన్ని సరఫరా చేస్తాయనుకుంటున్నారు.

అప్పుడు, సాలీనా 60 కోట్ల ఇనుము ఖనిజాన్ని భారతదేశం ఎగుమతి చేస్తూవుంటుంది. జపానుకు ఇనుముఖనిజాన్ని అత్యధికంగా ఎగుమతి చేసేదేశం ఇండియా అవుతుంది.

జేబుదొంగతనం ఫిర్యాదు

మహబూబాబాద్, జనవరి 18:— వరంగల్లునుండి రైలులో ప్రయాణం చేస్తుండగా రు. 1,100 కరెన్సీనోట్లను తన జేబునుండి ఎవరో అపహరించారని శ్రీ మంగీలాల్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. (మ. వి.)

మాజీ పోలీసు దొంగతనం

హైదరాబాద్, జనవరి 19:— మాజీ నగర పోలీసు కానిస్టేబుల్ రాములును సైకిల్ దొంగిలించాడన్న నేరంమీద అరెస్టు చేశారు. రాములు చెప్పిన ఆచోకీ ప్రకారం ఒక మార్వాడీ దుకాణదారుని వద్ద సైకిల్ లభించింది అని పోలీసులు చెప్పారు.

పాల్స్ హైస్కూలు ఆటల పోటీలు

హైదరాబాద్, జనవరి 19:— ఆల్ సెయింట్స్ హైస్కూల్ శాఖ సెయింట్ పాల్స్ హైస్కూలు వార్షిక ఆటల పోటీలకు అధ్యక్షత వహించిన సందర్భంలో డాక్టర్ వి. పి. వామనరావు క్రమశిక్షణ పాఠశాలలోనూ, కళాశాలలోనూ మాత్రమేకాక, దేశమంతటా వుండాలనీ, అది ప్రాథమికావసరమనీ అన్నారు. ఈపోటీలు గగనమహల్ ఆవరణలో జరిగాయి.

ఈ విద్యాసంస్థ ఆటలలోనేకాక, విద్యావిషయికంగా కూడా మంచి ప్రమాణాలను సాధించిందన్నారు. శ్రీమతి వామనరావు ట్రోఫీలు అందజేసింది. స్కూలు రెక్టార్ రివరెండ్ బ్రదర్ స్టానిస్లా నివేదిక సమర్పించారు. 'గ్రీన్‌హౌస్' జట్టుకు 120 పాయింట్లు, 'వైట్‌హౌస్' జట్టుకు 108 పాయింట్లు వచ్చాయి. జోసెఫ్ కార్డ్రో ఛాంపియన్‌షిప్ సంపాదించాడు.

అమెరికా—జపాను భద్రతా సంధి

(1వ పేజీ తరువాయి

తూర్పుజర్మనీ ప్రతినిధివర్గ గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ ఆయన ఈవిధంగా తెలియజేశారు.

ఆయన యిలా అన్నారు:

"యునైటెడ్‌స్టేట్సు— జపాను సైనిక సంధి జపాను సైనికవాదాన్ని తిరగతోడి, యునైటెడ్‌స్టేట్సు దురాక్రమణపూరిత సైనికకూటమిలో జపాను బహిరంగంగా పాల్గొనడాన్ని సూచిస్తున్నది. బాగా స్పష్టమవుతూనే వున్నది.

అయినప్పటికీ సోవియట్ యూనియన్, చైనాలను దిగ్బంధించడానికి, ఆసియా దేశాలను తిప్పలుపెట్టడానికి తూర్పు ఆసియాలో ఉద్రిక్తతను ప్రకోపింపజేయడానికి యునైటెడ్‌స్టేట్సు తీసుకున్న అత్యంత తీవ్రచర్య.

ఈ చర్యలు యునైటెడ్‌స్టేట్సుయొక్క బూటకపు శాంతి, విజయుద్ధసన్నాహ కృత్రిమ విధానాన్ని పూర్తిగా బట్టబయలు చేస్తున్నాయి. యునైటెడ్‌స్టేట్సు మాయోపాయాన్నుంచి ప్రపంచ శాంతిశక్తులు జాగ్రత్తపడి, దాని నూతన దురాక్రమణ, రాజ్య విస్తరణ చర్యలను నిర్విరామంగా పట్టుకుంటూ వుండాలి.

తూర్పుజర్మనీ ఉపప్రధాని

తూర్పుజర్మనీ ఉపప్రధాని హైన్రిచ్ రౌ మాట్లాడుతూ యునైటెడ్‌స్టేట్సు— జపాన్ సంధిపట్ల చైనా అవలంభిస్తున్న దృఢవైఖరిని తూర్పుజర్మనీ ఏకగ్రీవంగా బలపరుస్తున్నదని తెలియచేశారు.

"భద్రతాసంధి"ని తిరగ వ్రాసుకొనడం అనే దానిమాటున సైనిక సంధిని చేసుకున్నందుకు యునైటెడ్‌స్టేట్స్ అభివృద్ధి నిరోధక కిషి ప్రభుత్వాలను ఆయన ఖండించారు.

ఈ సైనికసంధి ఆసియా ప్రజల భద్రతను, దూరప్రాచ్యంయొక్క భద్రతకు, చైనా ప్రజారిపబ్లిక్ భద్రతకు యితర సోషలిస్టుదేశాల భద్రతకు, సర్వమానవ ప్రయోజనాలకుఅన్నింటికి మించి జపాను ప్రజాతికి హానికరమయిన దని తూర్పుజర్మనీ ఉపప్రధాని ప్రకటించారు.

మురపాకలో ఒక స్త్రీ పునర్జన్మ!

మురపాక, జనవరి 18:— శ్రీకాకుళం జిల్లా మురపాకలో చాకలికులం తాలూడ కన్నయ్య భార్య మాలచ్చి అనే 20 సంవత్సరాల వయస్సు గలిగిన ముగ్గురు బిడ్డల తల్లి నిన్న సాయంత్రం 5 గంటలకు చని పోయింది. రాత్రి 10 గంటలకు శవాన్ని శ్మశానం లోనికి తీసకొని పోయి, చితి పేర్చి చితిమీద శవాన్ని చేర్చి, అగ్ని ముట్టించగా కొవ్వు కొంత భాగం కాలిన తరువాత శవం చితిమీద లేచి కూర్చున్నది. అదిచూచి శవవాహకులు, యితరులు భయపడి పరుగెత్తినారు. మంటలో కొంచెం కాలిన కొవ్వును ఆర్పుకొని చితిమీదనుండి దిగి యెవరి సహాయం లేకుండా యింటిముఖంగా నడుచుచున్న ఆ వ్యక్తిని కొంచెం దూరంలో అనుసరించి బంధువులు కూడ యింటికి చేరుకున్నారు.

ఈ సంగతి తెలిసి పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ జల్లేపల్లి కూర్మనాయకులు స్వయంగా వెళ్ళి మాట్లాడగా, ఆమె పెద్ద [illegible], పెద్ద పెద్ద పళ్ళు, పెద్ద ముక్కులు గల చాలా పొడవయిన మనుష్యులు తన్ను గొప్ప యెత్తుయిన స్థలంనుండి క్రిందికి త్రోసివేయగా క్రిందపడితిననీ వెంటనే తెలివివచ్చి చూడగా తనకొవ్వు మంటలో కాలుచున్నట్లు గుర్తించి వెంటనే లేచి కొవ్వు ఆర్పుకొని చితిమీదనుండి దిగి యింటికి వచ్చినాననీ, యింతకంటే అదనంగా, తనకేమీ తెలియదని నవ్వుతూ జవాబు చెప్పింది.

స్థానిక డాక్టరు శ్రీ జి. సత్యనారాయణ 18 ఉదయం యీవార్తను నమ్మక వచ్చి బ్రతికిన ఆమె ఆరోగ్యాన్ని స్వయంగా పరీక్షించి కొంచెం మూత్రపిండ వ్యాధి తప్ప మిగిలిన ఆరోగ్యం బాగున్నట్లు ప్రకటిస్తూ, యీ మనిషికి ఉచితంగా చికిత్స చేయుటకు కూడ నిశ్చయించారని మురపాక పంచాయతీ అధ్యక్షుడు శ్రీజె. కూర్మనాయకులు వ్రాస్తున్నారు.

గుజరాత్ తాత్కాలిక రాజధాని అహమ్మదాబాద్

శాశ్వత రాజధాని నిర్మాణానికి ప్రాథమిక చర్యలు వెంటనే తీసుకోబడతాయని డా॥ మెహతా

అహమ్మదాబాద్, జనవరి 18:— నూతనంగా నిర్మాణంకానున్న గుజరాత్‌రాష్ట్ర రాజధాని విషయం, ఆ రాష్ట్ర నిర్మాణసమయం తో మార్చి 31 వ తేదీన ప్రకటించబడుతుందని బొంబాయి ఆర్థికమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా ఇక్కడ తెలియజేసారు.

తాత్కాలికంగా నూతన రాష్ట్రానికి అహమ్మదాబాద్ రాజధానిగా వుంటుందనికూడా డాక్టర్ జీవరాజ్ మెహతా వెల్లడించారు.

నూతనరాజధాని నిర్మాణానికి అవసరమయిన ధనం, రోడ్లు, భవనాల నిర్మాణానికి భూముల స్వాధీనం పిటికయిఖర్చు మున్నగువిషయాలన్నింటిలోనూ ప్రభుత్వచర్య తీసుకోకసమయుండే భారతపార్లమెంటు అవసరమయిన శాసనం చేసేందుకు వీలుగా ముందుగానే దాని కవసరమయిన ప్రాథమికచర్యలు తీసుకోవలసివుందని ఆయన అన్నారు. నూతన రాజధానీనగర నిర్మాణం మూడు సంవత్సరాల లోపున పూర్తి కాగలదని ఆయన భావించారు.

ఎబ్బదిరెండువేల చదరపుటడుగుల విస్తీర్ణం గల అహమ్మదాబాదు వెలుపల పశ్చిమానగల పోలీటెక్నిక్‌భవనం దానిని ఆనుకొనియున్న ఆవరణలో సెక్రటేరియట్ నెలకొల్పేందుకు భవనాల నిర్మాణం చురుకుగా సాగుతున్నదని ఆయన ఈ సందర్భంలో తెలియజేశారు.

ఇక్కడవున్న ప్రభుత్వ అనుమతితో అవుట్ పేషంట్ల విభాగం ఏర్పాటుచేయబడివున్న అవరణలో ప్రభుత్వ వివిధశాఖల అధిపతుల కార్యాలయాలు, శాసనసభ కార్యాలయం నెలకొల్పబడతాయి. అని ఆయన అన్నారు.

లక్నోలో మరల విద్యార్థుల ఆందోళన

:x:

144 సెక్షన్ ఉల్లంఘన: 30 మంది అరెస్టు; యూనివర్శిటీ భవనంవద్ద అల్లర్లు

లక్నో, జనవరి 19 :— గత డిసెంబర్ 10 వ తేదీనుంచి మూసివేసిన లక్నో విశ్వవిద్యాలయ పునః ప్రారంభంకోసం ఆందోళన జరుపుతున్న విద్యార్థులు నేడు 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించి పోలీసుల రక్షణలోనున్న యూనివర్శిటీ యూనియన్ భవనాన్ని చేరడానికి ప్రయత్నించగా రాష్ట్ర సాయుధ పోలీసుదళం బలప్రదర్శనంతో చెదరగొట్టింది.

విద్యార్థులు రాళ్లతోను, పెద్దపెద్ద కర్రలతోను వచ్చి నగరంనుంచి విశ్వవిద్యాలయానికివెళ్లే దారిలోనున్న వంతెనమీద రాళ్లు రువ్వడం ప్రారంభించి యూనివర్శిటీ యూనియన్ భవనాన్ని చేరడానికి పట్టుదలతో ప్రయత్నాలు జరిపారు. దాదాపు 15 నిమిషాలసేపు విద్యార్థులు రాళ్లు రువ్విన తరువాత పోలీసులు బల ప్రదర్శనం జరిపినట్లు పోలీసులు తెలియజేశారు.

విద్యార్థులు విచ్చలవిడిగా నగరవీధులలో తిరుగుతూ దీపాలనుధ్వంసంచేసి, బస్సులను నష్టపరచినారనీ, నేటి ఆందోళనలో అల్లరి మూకలు విజృంభించినవని పోలీసులు ప్రకటించారు.

నగరంలో 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించి రాళ్ళు రువ్వడంద్వారా వీధి దీపాలను ధ్వంసంచేసి, ప్రభుత్వపురోడ్డు రవాణాబస్సులను నష్టపరచినారన్న ఆరోపణలపై 30 మంది వ్యక్తులను నేడు అరెస్టు చేశారు. వారిలో విద్యార్థి శిక్కువనా వున్నారు.

లక్నో విశ్వవిద్యాలయ నిర్వహణలో గల అవకతవకలు, అవినీతిగురించి దర్యాప్తు జరపడానికి న్యాయవిచారణ సంఘాన్ని నియమించి విశ్వవిద్యాలయాన్నిపునఃప్రారంభించాలని విద్యార్థులు ఆందోళన జరుపుతున్నారు.

లక్నో విశ్వవిద్యాలయం అధ్యాపకుల సర్వసభ్య సమావేశం నేడు వైస్—ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ఏ. ఎస్. అయ్యర్ అధ్యక్షతను జరిగింది. విద్యార్థుల చర్యలపట్ల వారు తమ తీవ్ర ఆందోళన వ్యక్తపరచారు.

అధ్యాపకులు వైస్—ఛాన్సలర్ చర్యను మొత్తంమీద బలపరుస్తూ విశ్వవిద్యాలయ పునఃప్రారంభసమస్యగురించి చర్చించారట. మామూలు పరిస్థితి తిరిగి నెలకొనేవరకు విశ్వవిద్యాలయాన్ని పునఃప్రారంభించరాదని మొత్తంమీద అభిప్రాయపడినారట.

నేటి తెల్లవారుఝామునుండి విద్యార్థులనినాదాలు చేస్తూ చిన్నచిన్న వూరేగింపులు జరిపారు. ఉదయం తరగతులకు హాజరవుతున్న స్థానిక కళాశాలల విద్యార్థులను వూరేగింపులలో చేరవలసిందిగా ఒత్తిడి జరిపారు. పోలీసు అధికారులు వూరేగింపులను నిరోధించారు. అయినప్పటికీ విద్యార్థులు నగరంనుంచి యూనివర్శిటీకి వెళ్లే దారిలోనున్న వంతెనను చేరుకోగలిగారు.

ఆ వంతెనవద్ద పోలీసులు చెదరగొట్టగా విద్యార్థులు తర్వాత జట్లుగా విడిపోయి అల్లర్లు జరిపారు.

నేటిరాత్రి జరిగిన పౌరుల సమావేశంలో లక్నో విశ్వవిద్యాలయ వ్యవహారాలగురించి న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ తీర్మానించారు. ఆందోళనను విరమించవలసిందిగా వారు విద్యార్థులకు సలహా ఇచ్చారు.

అరెస్టు చేయబడిన విద్యార్థుల నందరినీ విడుదలచేసి విశ్వవిద్యాలయ సాధారణ కార్యకలాపాలలో పాల్గొననివ్వాలని కోరుతూ ఆ సమావేశం మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రస్తుతం విశ్వవిద్యాలయ ఆవరణను కాపాడుతున్న రాష్ట్ర సాయుధపోలీసుదళాన్ని ఉపసంహరించాలనికూడ వారు కోరారు. ఈ సమావేశానికి శ్రీ చౌదరి హైదర్‌హుసేన్ అధ్యక్షత వహించారు.

టాష్కెంట్‌కు వొరోషిలోవ్ ఆగమనం

మాస్కో, జనవరి 19— సపరివారంగా రష్యా ప్రెసిడెంట్ ఒరోషిలోవ్ నేడు టాష్కెంట్ చేరారనీ, ఢిల్లీకి రేపు ఉదయం పయనమై వెళ్లగలరనీ సోవియట్ యూనియన్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

ఆయన టాష్కెంట్ విమానాశ్రయంలో చేసిన చిన్న ఉపన్యాసంలో ఇలా అన్నారు: "మేము భారతదేశానికి సోవియట్ ప్రజల ప్రతినిధులుగా వెడుతున్నాము. మేము మహోన్నతమైన భారతదేశప్రజలందరికీ ఉజ్బెక్‌స్తాన్, టాష్కెంట్ మహానగరముల కార్మికులతో సహా ప్రపంచదేశాలన్నిటితో స్నేహాన్ని వాంఛిస్తున్న సోవియట్ కార్మికులందరి తరఫున అభినందనలను అందజేస్తాము."

పశ్చిమ జర్మనీలో నాజీ వ్యతిరేక ప్రదర్శన

పోస్టర్లపై ఇద్దరు మంత్రుల పేర్ల ఉదాహరణ

బెర్లిన్, జనవరి 18:— నాజీతత్వ వ్యతిరేక ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులు నేడు దక్షిణ పశ్చిమజర్మనీ పోలీసులకు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపారు. నినాదాస్పదమైన పోస్టర్లను పుచ్చుకునియున్నారని నాలామంది యువకులను పోలీసులు డిటెయిన్ చేసిన కారణాన పిరిలా చేశారు.

గతంలో నాజీలతో సంబంధాలున్నట్టు ఖ్యాతికెక్కిన యిద్దరు పశ్చిమజర్మనీ మంత్రులను పేర్లు యీ పోస్టర్లపై వ్రాసియున్నాయి.

డిటెయిన్ చేసిన విద్యార్థులను పోలీసులుకారులోకి ఎక్కిస్తూంటే విద్యార్థులు ముందుకువచ్చి పోలీసులపైన నాజీవ్యతిరేకనినాదాలు గుప్పించడం మొదలుపెట్టారు.

"మీరంతా నాజీలే" "మీరంతా గెస్టపోలు" అంటూ వారు అరిచారు.

దరిమిలా విద్యార్థులు "డాక్టర్ ప్రొడర్ ఒబెర్లాండర్" అని పదేపదే అరవటం మొదలుపెట్టారు.(ఈయన దేశీయాంగ, శరణార్థుల శాఖల మంత్రి) పోస్టర్లపై సిపున వ్రాసిన రెండు పేర్లలో (ఈయనదొకటి).తాము డిటెయిన్ చేసిన విద్యార్థులనందరినీ ఈ సాయంత్రం విడుదలచేశామని పోలీసులప్రతినిధి ఒక రన్నారు.

భారతదేశ ప్రధాన సమస్య అధికోత్పత్తి

అమెరికా రైతు ప్రతినిధివర్గం నాయకుని అభిప్రాయం

మద్రాస్, జనవరి 18:— ప్రణాళికరం ఉత్పత్తి శక్తిని పెంచి, పోతం బోతు జనాభాకు సాగుతు తాయుకైత భూమిని మార్పటం భారతదేశ వ్యావసాయక రంగాన్ని ఎదుర్కొంటున్న ప్రధానసమస్య అని భారతదేశం సందర్శిస్తున్న అమెరికా రైతుల ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ గార్లాండ్ ఎ. హెన్‌డ్రిక్స్ నేడు మన విలేఖరితో అన్నారు.

భారతదేశంలో విపరీతంగా పెరుగుతున్న జనాభా, వ్యావసాయకోత్పత్తి మధ్యవున్న అగడ్తను పూడ్చటం అత్యంత ప్రధానమైన సమస్య అని ఆయన అన్నారు.

చిన్న కథకు బహుమతి

మచిలీపట్టణం, జనవరి 18— స్థానిక తెలుగు పత్రిక "చుక్కాని" ప్రథమ వార్షికోత్సవం పురమందిరంలో ఏ. జి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్. శివకామయ్య అధ్యక్షతన జరిగింది. ఎడిటర్ శ్రీ కంచి వాసుదేవరావు స్వాగత మిచ్చారు. శ్రీవత్స, డాక్టర్ కె. వెంకటరామ శాస్త్రి, జి. ఎ. జోగారావు గారలు మాట్లాడారు.

శాంతిభద్రతలు విచ్ఛిన్నం చేసేవారిపై తీవ్ర చర్యలు

:x:

పంజాబ్ ప్రభుత్వం హెచ్చరిక

చండీఘర్, జనవరి 19 :— రాష్ట్రంలో శాంతి భద్రతలను, వివిధ మతాల, కులాల మధ్య స్నేహ సంబంధాలను విచ్ఛిన్నం చేయటానికి దారితీసే చర్యలకు ఉద్యమించేవారిపై తీవ్రచర్యలు గైకొనడానికి ఎంతమాత్రం సందేహించమని పంజాబ్ ప్రభుత్వం నేడు హెచ్చరించినది.

శాంతిభద్రతలకు సంబంధించిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని చర్చించిన పిమ్మట ఈ హెచ్చరిక జారీ చేయటంజరిగింది. సిక్కు గురుద్వారా ఎన్నికలలో ఇటీవల తమ విజయాన్ని పురస్కరించుకుని అకాలీదళంవారు సాగిస్తున్న వూరేగింపులు, సభలు, సమావేశాల దృష్ట్యా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని గూర్చి సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

వూరేగింపులో చేయబడుతున్న నినాదాలు ఎదుటిపక్షంవారికి చాలా ఆగ్రహం కలిగించేవిగా ఉంటున్నాయనీ,నెహ్రూనుపై తలహేళనచేస్తున్న పద్ధతిలో నినాదాలు చేయబడుతున్నాయట. ఈ ధోరణిని ఇలాగే కొనసాగనిస్తే, రాష్ట్రంలోని ప్రత్యర్థివర్గాలమధ్య, వివిధకులాల, మతాలమధ్య తప్పనిసరిగా పెద్ద సంఘర్షణకు దారితీసే ప్రమాదం ఉందని పంజాబ్‌ప్రభుత్వం పేర్కొన్నది.

దీనికిసంబంధించి నేడు వెలువరించబడిన ఒక పత్రికా ప్రకటనలో ఈ దిగువ వివరాలు వెల్లడించబడ్డాయి:—

"సిక్కు గురుద్వారా ఎన్నికల అనంతరం రాష్ట్రములోఏర్పడ్డ ఉద్రిక్తపరిస్థితిని శాంతిభద్రతలను భంగం కలిగించే ధోరణిలో కానవస్తున్న సూచనలను చూసే పంజాబుప్రభుత్వం ఎంతో ఆందోళన చెందుతున్నది. ఎన్నికలలో పోటీచేసే పార్టీలు విజయం సాధించడంకోసం తమ సానుభూతిపరులందరినీ సమీకరించుకొనటంగాని, విజయం సాధించినతర్వాత భారీఎత్తున సంతోషసంరంభాలు ప్రదర్శించడం గాని సహజమైన విషయమే. అయితే, గత రెండురోజులుగా వారు సాగిస్తున్న ప్రవర్తన దానికి చిహ్నంగా జరిగిన సంఘటనలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. దీన్ని మొదట్లోనే నిరోధించకపోయినట్లయితే,ప్రత్యర్థి వర్గాలమధ్య, రాష్ట్రంలోని వివిధ మతాలమధ్య తీవ్రమైన సంఘర్షణకు దారితీస్తుందనడంలో సందేహం లేదు. వూరేగింపులలో చేయబడుతున్న నినాదాలు ప్రత్యర్థి వర్గాలవారిని చాలా రెచ్చగొట్టేవిగా ఉన్నాయి.

ప్రధాని నెహ్రూకు అమర్యాద కలిగించే నినాదాలు కూడా చేయబడుతున్నాయి. ఈ రకమైన ప్రవర్తన ఒక ప్రత్యేక పరిస్థితిలో ప్రత్యేకించి విశేష జనసమ్మర్దంగల ఒక ప్రాంతంలో తీవ్ర సంఘర్షణకు దారితీస్తుందంటే ఎవరైనా దాన్ని సులభంగా అర్థంచేసుకోవచ్చు.

"ఇటువంటి పరిస్థితిని అధికార్లు ఉపేక్షించిన ఫలితంగా గతంలో యీ రాష్ట్రం అనేక విధాల నష్టపడినది. రాష్ట్రంలోని రెండుజాతుల వారిమధ్య తీవ్రమైన కొట్లాటలు, సంఘర్షణలు జరిగాయి. కాబట్టి లోగడ అనుభవందృష్ట్యా రాష్ట్రంలో శాంతిభద్రతలను విచ్ఛిన్నం చేయుటానికి ఎవరు తలపడినా వారిపై తీవ్రచర్యలు గైకొనడానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నది.

నేపాల్ ప్రధాని చైనా పర్యటన

వచ్చే మార్చినెలలో

జంషెడ్‌పూర్, జనవరి 18:— నేపాల్‌ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా వచ్చే మార్చినెలలో పెకింగు వెళ్తున్నారు.

ప్రస్తుతం ప్రధానితోకలిసి భారతదేశంలో పర్యటిస్తున్న నేపాల్‌విదేశాంగమంత్రి శ్రీఎస్.పి. ఉపాధ్యాయ నేడు ఈ విషయాన్ని ఇక్కడ పత్రికా విలేఖరులకు వెల్లడించారు.

చైనా — నేపాల్ సరిహద్దు వివాదానికీ, పర్యటనకీ ఏదైనా సంబంధముందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, శ్రీ ఉపాధ్యాయ దానికిసమాధానం చెప్పకుండా తప్పించుకున్నారు.

చైనాప్రభుత్వం ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ కొయిరాలా పెకింగు వెళుతున్నారని ఆయన అన్నారు.

భారతాధ్యక్షునితో ఆస్ట్రియా ఉపప్రధాని సంభాషణ

న్యూఢిల్లీ, జనవరి 19: ఆస్ట్రియా ఉపప్రధాని డాక్టర్ బి. పిటర్‌మన్ నేటి మధ్యాహ్నం రాష్ట్రపతి భవనంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొని ఆయనతో కొద్దిసేపు సంభాషణలు జరిపారు.

దీనికిముందు శ్రీ పిటర్‌మన్ ఆస్ట్రియా ఆర్థికమంత్రి డాక్టర్ రీన్‌హార్డ్ కామిట్జ్‌తో కలిసి ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనాన్ని దర్శించారు. అక్కడ ఆయ 75 నిమిషాలు గడిపారు.

శ్రీ పిట్టర్‌మన్ నేడు భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కూడా కలుసుకొని 15 నిమిషాల పాటు ఆయనతో సంభాషణలు జరిపారు. ఉభయదేశాలమధ్య వాణిజ్య విస్తృతి, ప్రత్యేకించి ఆస్ట్రియా దేశానికి ఇండియానుంచి ఎక్కువ ఎగుమతులు లభించగల అవకాశాన్ని గూర్చి వారు చర్చించారు.

స్వీడన్ ప్రజల భారత దర్శనం

స్టాక్‌హోం, జనవరి 18:— భారతదేశాన్ని గురించి వివరించే చిత్ర కార్యక్రమాలు వరుసగా వాటిని స్వీడన్‌రేడియో, టెలివిజన్‌సంస్థవారు ఈ వసంతవేసవికాలాలలో ప్రసారంచేస్తారు. ఐదులక్షలగృహాలకు ప్రసారమయ్యే ఈ కార్యక్రమాలు ఒక యువభారత పత్రికా రచయిత టెలివిజన్ కార్యక్రమాల నిర్వాహకుడు చూపిన చొరవకారణంగా సాధ్యమవుతున్నది.

ఈ యువకునిపేరు అజయ్‌మహాలనోబిస్. తాను కొన్ని సంవత్సరాలుగా స్కాండినేవియాలో పనిచేస్తూ చదువుకుంటూ వున్నానని రాయిటర్ విలేఖరికి తాను తెలియజేశారు.

భారతదేశంవిషయంలో మహాలనోబిస్ చేసిన సూచనను స్వీడన్ ప్రభుత్వపు రేడియో కార్పోరేషనువారు ఆమోదించారు. ఇందుకు కావలసిన ఫిలిం సాంకేతిక సామగ్రిని వారే యిస్తారు.

భారతదేశానికి ఆయన పర్యటన ఏర్పాటులను స్కాండినేవియన్ ఎయిర్‌లైన్సువారు చేస్తారు. ఆయన డేనిష్ టెలివిజన్ కెమెరామన్ ఈవా సెంతాన భారతదేశానికి వస్తారు.

టెక్స్టయిల్ వస్త్రాల ఉత్పత్తి

గత సంవత్సరాలలోకంటె 10 కోట్ల గజాలు అధికంగా జరిగినదట

బొంబాయి, జనవరి 19:— వస్త్రోత్పత్తిలో గత సంవత్సరాలకంటె 1959 వ సంవత్సరంలో 100 మిలియన్ల గజాల అధికోత్పత్తి సాధించబడిందని అధికారిక ప్రకటనద్వారా తెలుస్తున్నది.

1959 వ సంవత్సరంలో హేండ్‌లూమ్ పవర్ లూమ్ రంగాలలో 2,228 మిలియన్ల గజాలు, కాటన్ టెక్స్టయిల్ మిల్లులలో 4,925 మిలియన్ల గజాలు పెరసి 7,153 మిలియన్ల గజాలు ఉత్పత్తి అయినట్టున్నూ, 1958 వ సంవత్సరంలో 7,056 మిలియన్ల గజాలు ఉత్పత్తి అయినట్టున్నూ ప్రకటన తెలియజేస్తున్నది.

లక్నో, జనవరి 18:— స్థానిక పురపాలకసంఘంవారు ప్రయాణాంతర పన్నునుహెచ్చింతడానికి పూనుకున్నందుకు నిరసనగా నగర వ్యాపారస్తులు నేడుదుకాణాలన్నీ మూసివేసి, హర్తాళ్ జరిపారు.

SIM-SIM

సిం-సిం

దొంగలకు అలవికాని సప్తతాళం.



ప్రత్యేక డబుల్ లాకింగ్ ఏర్పాటు!

దృఢమైనది, గట్టిది!!

మాస్టర్ తాళపు చెవికికూడ అలవికాదు!!!

అతుకులులేని, తుప్పుపట్టని తాళం!!!!

ఓరియంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్

13 ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఒక్లా, న్యూఢిల్లీ.

అన్ని ముఖ్య కేంద్రాలలో రీజనల్ స్టాకిస్టుల నియామకమునకు దిగువవారికి వ్రాయుండి.

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

అనూర్ ఏజన్సీస్, 3 మల్లైపెరుమాల్ వీధి, మద్రాసు-1.

పేకాటలో హైవాకి ఆలాగ్గా అవుతే సాదా ఉంటుంది, కానీ ఆమె తమ్ముని స్నాకులు జతచేసి యిచ్చే మంచి టీ యింకా బాగుంటుంది. మంచి టీ యొక్క రహస్యము దానిని తయారుచేయు పద్ధతిలో ఉన్నట్లే స్నాకుల రుచీను. గుండ్రని డబ్బాలో వచ్చే పార్లేస్ మోనాకో పాకెట్ స్నాకులు కరకరలాడుతూ, ఎంతో తేలికగా మెత్తగా వుండి పూరిచేలా తయారు చేయబడుతున్నాయి. పార్లేస్ మోనాకో స్నాకులను వడ్డిస్తే, ... బాగుంటాయి.

పార్లేవారి

మోనాకో

ఖారా బిస్కట్లు

ఎల్లప్పుడు అగ్రస్థానంలో



మీరు బాటా స్పోర్ట్స్ పాదరక్షలు ఎన్నుకుంటే దివ్యంగా ఉంటారు. మేలిరకం సామగ్రితో నిపుణులైన పనివారిచే హాయిగాఉండేట్టు యీ పాదరక్షలు తయారుచేయబడినవి. ఏ స్పోర్టుకైనా పాదం సులభంగా పనిచేసేట్టు గట్టిగా పట్టుకొని ఉండేందుకు హాయికి ఈ పాదరక్షలు అత్యవసరము.

Bata

బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్



నేషనల్ రేయాన్ కార్పొరేషన్ వారు భారతదేశములోకెల్ల అత్యంత నాణ్యమైన రేయాన్ దారమును, లక్షలాది జనులు ఉపయోగించు వస్త్రములను తయారుచేయుటలో సహాయపడేది, తయారుచేస్తున్నట్లు మీకు తెలియును, అంతేకాక, వారు యింకా ఎన్నో యితర పరిశ్రమలకు అవసరమైన ఉప రసాయనిక పదార్థములను కాస్టిక్ సోడ హైడ్రోక్లోరిక్ ఆసిడ్, క్లోరిన్, సల్ఫ్యూరిక్ ఆసిడ్ మరియు కార్బన్ బై-సల్ఫైడ్ మొదలగు వాటిని తయారుచేస్తారని మీకు తెలియునా? ఈ విధముగా NRC వారు భారతదేశమును గర్వవంతముగా చేసే ప్రణాళికలలో తోడ్పడుతున్నారు.

చైనా NRC వారు దేశము ఎదికి ఆపత్తు వచ్చినచో దేశరక్షణకు సహాయపడుటలో సిద్ధముగా ఉన్నారు. అప్పుడు ఉప రసాయనిక పదార్థములు ... NRC వా...

పే కమిషన్ సిఫార్సుల పట్ల తీవ్ర అసంతృప్తి

సమిష్టికార్యాచరణ పథకానికి ఉద్యోగుల సన్నాహాలు

కలకత్తా, జనవరి 19:— 'పేకమిషన్' సిఫార్సులకు వ్యతిరేకంగా ఒక సమిష్టి కార్యాచరణపథకాన్ని రూపొందించుకోవటానికిగాను మూడుకేంద్ర ట్రేడ్‌యూనియన్‌ల వారు (కేంద్ర ప్రభుత్వోద్యోగుల, కార్మికుల సమాఖ్య, అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య, రక్షణ ఉద్యోగుల యూనియన్) ఢిల్లీలో ఫిబ్రవరి మొదటివారంలో సమావేశ మవుతున్నారు. వీరి మొత్తం సంఖ్య 18 లక్షలు.

ఇటీవల 'పేకమిషన్' చేసిన అన్యాయాల విషయంలో జోక్యంచేసుకొని వాటిని తొలగించవలసిందిగా పై మూడుయూనియన్‌లనుంచి ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తులు వెళుతున్నాయి.

కేంద్ర ఉద్యోగులు, కార్మికుల యూనియన్ పశ్చిమ బెంగాల్‌లోని తదితరసంఘాలసమన్వయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జి. బోస్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ 'పేకమిషన్' చేసిన విరుద్ధమైన సిఫార్సులు, ప్రస్తుతం ఉన్న నడుమ [illegible] కేంద్ర ఉద్యోగులలోని అన్ని వర్గాలవారినీ ప్రతిఘటనకోసం ఐక్యం చేస్తున్నాయని అన్నారు. ఏదో ఒకపరిష్కారం కనుక కుదరకపోయినట్లయితే ఉద్యోగులు సమ్మెకు పూనుకోవటం తప్పు అనపదని, అవకాశాన్ని ప్రోసేవేయటానికి వీలు లేదని ఆయన అన్నారు.

ఉరుదూ ప్రాంతీయ భాష కాదు

శ్రీ గోపాలరెడ్డి వివరణ

హైదరాబాద్, జనవరి 18:— ఉర్దూ భాష ఒక ప్రాంతీయభాష కాదనీ, కాశ్మీర్ నుండి కన్యాకుమారివరకు ఈ భాషలో విరివిగా మాట్లాడుతున్నారనీ, కేంద్ర రేడియో మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి అంతర్జాతీయ ఆదివ ఉర్దూ ఉత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

ఉర్దూభాష సారవంతమైన భాష అనీ, ఈ భాషకు సహజ సౌందర్యం కలదనీ, ఉర్దూ కవిత్వ సంపద ఈ తమకు ఎక్కువ అభిమానమని గోపాలరెడ్డి చెప్పారు.

తెలుగు, కన్నడం, తమిళంవంటి ప్రాంతీయ భాష ఉర్దూ కాదన్నారు. ఈ భాష దేశమంతటా వ్యాపించిందనీ, ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూందనీ చెప్పారు.

జంటనగరాలలో దీపాలంకరణ

రిపబ్లిక్ దినోత్సవసందర్భాన బహుమతులు

హైదరాబాద్, జనవరి— ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ సందర్భముగా యీ నెల 26 వ తేదీని జంటనగరాలలో అత్యంత ఆకర్షణీయంగా భవనాలకు దీపాలంకరణ చేసిన వ్యక్తులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 150 రూపాయలచొప్పున రెండు బహుమతులను యివ్వ నిశ్చయించుకుంది. ఒక బహుమతి హైదరాబాద్‌నగరానికి, మరొకటి సికింద్రాబాద్ నగరానికి. జంటనగరాల మున్సిపల్ అవధులలోనివారికే యివి ఇవ్వబడతాయి.

జంటనగరాల మేయర్, సమాచార, ప్రజా సంబంధశాఖ డైరెక్టరు కలిసి ఈబహుమతులను నిర్ణయిస్తారు.

సబ్ఇన్‌స్పెక్టర్ అరెస్టు:

బెయిలుమీద విడుదల

వరంగల్, జనవరి 19:— సెంట్రల్ క్రైమ్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ సంపతిని వరంగల్ జిల్లా చాగల్ గ్రామంలో జరిగిన ఒక దొంగతన నేరసందర్భంగా అరెస్టు చేశారు. ఈదొంగతనంలో రు. 18,000 విలువగల ఆస్తి పోయినట్లు చెబుతున్నారు.

ఈ నేరానికి సంబంధించిన నేరస్తునితో సంపతికి చాలాకాలంగా సన్నిహితత్వం ఉన్నట్లు, అతనితో వాటా ఉన్నట్లు నేరారోపణ జరిగింది. ఒక బంగారు గొలుసు, ఉంగరం, ఒక చేతి గడియారంసంపతి ఇంట్లోనుండి స్వాధీన పర్చుకున్నారని చెపుతున్నారు. బెయిలుమీద విడుదల చేశారు.

ఈ నేరం సందర్భంగా అరెస్టు అయినవారు జె. కనకడు, బి. చంద్రిగ, పి. బి. చంద్రిగ, పి. కొమరయ్య, ప్రకాశం (వరంగల్‌వారు), లక్ష్మీనరసయ్య (చాగల్).

[illegible] అరెస్టు

శ్రీ వొరోషిలావ్ అభిభాషణ

(1 వ పేజీ తరువాయి)

ఉభయదేశాలకు సందర్శించడంవలన భారత సోవియట్‌యూనియన్‌లమధ్య పరస్పర సుహృద్భావం సహకారం పెంపొందాయని ఆయన అన్నారు.

సోవియట్ అధ్యక్షుని ఆహ్వానిస్తూ రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు:

"ఘనతవహించిన మీకు మా ప్రభుత్వం తరుపున, నా ప్రజల తరఫున హృదయపూర్వకమైన స్వాగతం ఇస్తున్నాను. మామధ్యమిమ్మల్ని చూసి హృదయపూర్వకంగా మిమ్మల్ని ఆహ్వానించే క్షణం కోసం దీర్ఘకాలంగా మేము నిరీక్షిస్తున్నాము. ఈనాడు మీరు యిక్కడకు రావడంతో ప్రపంచ దేశాలలో ఒక గొప్పదేశమైన మాకు మిత్రరాజ్యమైన సోవియట్‌యూనియన్ అధ్యక్షుడు మా దేశానికి వచ్చి మాతో కొన్నాళ్ళు గడపాలన్న మా కోరిక సిద్ధించింది.

"ఇటీవలికాలంలో మన ఉభయదేశాలు తారాసన్నిహితంగా వచ్చాయి. ఉభయదేశాల నాయకులు ఒకరిదేశాల ఒకరు పర్యటన సాగించారు. వాటిద్వారాను, ఇతర పరస్పర చర్యలద్వారాను, ఒకరి జీవితవిధానాన్ని, ఒకరి ఆలోచనాక్రమాన్ని ఒకరు తెలుసుకుని అర్థంచేసుకొనగలిగాము. మీ ప్రస్తుత పర్యటన ఉభయదేశాలమధ్య మరింత సన్నిహితత్వాన్ని సాధిస్తుందని నా పరిపూర్ణ విశ్వాసం.

"ప్రపంచప్రజలమధ్య సుహృద్భావాన్నీ, ఒకరినొకరు అర్థంచేసుకునే వాతావరణాన్ని పెంపొందించటంకోసం నిరంతరంగా మేము కృషిచేస్తున్నాము. సుస్థిర శాంతిస్థాపన నిమిత్తమై ప్రపంచంలోని అగ్రరాజ్యాలు సాగిస్తున్న కృషి విజయవంతం కాగలదనే మా ఆశ. అలా జరగాలని ప్రార్థిస్తున్నాము. సుస్థిర శాంతివాతావరణంలో ప్రపంచంలోని వెనుకబడిన దేశాలు తమ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందించడానికి తలపెట్టిన కార్యక్రమాలను నిర్విఘ్నంగా సాగించుకుని ముందుకు పురోగమించగలవు. మీ పర్యటన సమయంలో దేశాభివృద్ధికై ప్రస్తుతం మేము సాగిస్తున్న కృషిని సమాజ వికాసకేంద్రాలను, కొత్తకొత్త పారిశ్రామికపథకాలను మీరు దర్శిస్తారు. వాటిలో కొన్ని మీ సహాయంతో నిర్మించబడుతున్నవే. ఇవేగాక, చారిత్రకంగాభారతదేశంలో ఎప్పుడు ఒక పరంపరాన్ని, దాని సముద్రగరిమాన్ని మీరు దర్శిస్తారు. చిరకాలంగా ఎన్నెన్న ప్రాచీనసామ్రాజ్యసహాయంలు ఈ రెండింటి సమ్మేళనరూపాన్ని మీరు దర్శిస్తారు. భారతదేశాన్నిదర్శించడానికివచ్చిన మీకు నా ప్రజల తరుపున నా ప్రభుత్వం తరఫున మరొకసారి స్వాగతం యిస్తున్నాను."

సోవియట్ అధ్యక్షుని సమాధానం

సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్ తన సమాధానంలో యిలా అన్నారు:

"ఆహ్లాదకరమైన ఒక భావాన్ని, హృదయంలో నిక్షిప్తం చేసుకుని శాంతినీ, స్నేహాన్నీఆకాంక్షించే భారత భూభాగంపై మేము అడుగు పెట్టాము. ఘనత వహించిన భారతాధ్యక్షుని భారతప్రభుత్వం ఆహ్వానంపై మీ దేశంలో సౌహార్దపర్యటన గావించడానికి మేము ఇక్కడికి వచ్చాం. సోవియట్‌ప్రజల తరుపున భారతప్రజలనువారు పంపిన శుభాకాంక్షలను వ్యక్తిగతంగా అందజేసే భాగ్యం కలిగినందుకు అనేకవిధాల సంతోషపడుతున్నాను.

"భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన మొట్టమొదటి దినంనుంచి, మన ఉభయదేశాలకు మధ్య సంబంధాలు స్నేహభావంతో, సౌహార్దభావంతో వృద్ధిచెందుతూ వచ్చాయి. ఆ విషయాన్ని యిప్పుడు తెలుసుకోవటం ఎంతో నా ఆనందాన్ని కలుగజేస్తున్నది. ఉభయదేశాలమధ్య స్నేహం, అభేద్యమై వదని గడిచిన సంవత్సరాలు రుజువు పరిచాయి ఇది సహజమైన విషయం. ఎందువల్లనంటే, ఈ సంబంధాలు పరస్పర మర్యాద, సంపూర్ణ సమానత్వం, ఒకరి విషయాలలో మరొకరు జోక్యం చేసుకోకపోవడం అనే అంశాలు ప్రాతిపదికగా నెలకొల్పబడ్డాయి. ఒకరితో ఒక రుసహకరించి, ప్రపంచ శాంతికి పటిష్టత్వ నిర్మాణంకు కృషిచేయ అనే సంకల్పంనుంచి అవి ఉద్భవించాయి.

రాజకీయవిధానాలు ఏటువంటివైనప్పటికీ, ప్రపంచంలోని అన్నిదేశాలు తమ తమ ప్రజలకు ప్రయోజనం చేకూరేవిధంగా ఒకరితో ఒకరు శాంతిగా బ్రతుకవచ్చుననే విషయాన్ని మన ఉభయదేశాలు నిరూపిస్తున్నాయి. వివాదగ్రస్తమయిన అంతర్జాతీయసమస్యలన్నీ శాంతియుత సాధనాలద్వారా పరిష్కరింపబడగలవని తప్పనిసరిగా అలా పరిష్కరింపబడాలని సోవియట్‌యూనియన్ విశ్వసిస్తున్నది.

యుద్ధభయాన్ని తొలగించి, శాంతిని సంఘటితంచేయడానికి మాదేశం అవసరమయిన కృషిఅంతా చేస్తున్నది. సోవియట్ ప్రభుత్వ అధినేత శ్రీ కృశ్చేవ్ ఇటీవల అమెరికాలో సాగించిన పర్యటన ప్రపంచ ప్రజానీకంలో కొత్త ఆశలను రేకెత్తించి, అంతర్జాతీయ ప్రతిష్టంభనము సడలింపచేయడానికి ఎన్నో విధాల తోడ్పడినది. ఈ విషయాన్ని యావత్ప్రపంచం అంగీకరిస్తున్నది. ఇదిగాక తనంతట తనే సైనిక బలగంలో బోలెడంత భాగాన్ని తగ్గించుకోవడంద్వారా శాంతిస్థా[illegible] జరుగుతున్న సంరంభంలో సోవియట్ [illegible] లోకఅడుగుముందుకువేసింది. పశ్చిమ [illegible] దా ఇప్పుడు ఇదేమాదిరి శాంతి [illegible] గిలాషను మాటలద్వారాగాక, చిత్తశుద్ధితో ప్రపంచ [illegible] ని కోరడం సహజం. [illegible] తం మా పర్యటన [illegible] తాత్మకమైన ఒక [illegible] సంభవముతున్నది. [illegible] రించి, యిది [illegible] రా ప్రాధాన్యం [illegible], పవిత్రమైన [illegible] జరుపుకోవడం [illegible] తీయఆర్థికాభి [illegible] కష్టించి, ఈ [illegible] యింతకుముందే [illegible] స్వయంగా చూ [illegible] సంతోష కారణం [illegible]

[illegible] ర్యటన, భారత రాజ [illegible] సంభాషణలు, కష్టజీ [illegible] మన మా ప్రజలతో

విద్యారంగంలో భారత ప్రభుత్వం సాధించిన అభివృద్ధి

రష్యా ప్రతినిధివర్గనాయకుని ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 19:— భారతదేశంలో మూడు వారాలపాటు పర్యటించిన సోవియట్ విద్యావేత్తల ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఏ. ఎమ్. ఆర్సెన్‌యేవ్ భారతదేశంలో విద్యావిషయకంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు గావించిన కృషిని గూర్చి నేడు ఇక్కడ విలేఖరులగోష్ఠిలో బహువిధాల ప్రశంసించారు.

ప్రత్యేకించి 6, 11 సంవత్సరాల వయస్సులోని పిల్లలనిమిత్తం భారతప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్బంధవిద్యావిధానం భారతదేశంలో విద్యాప్రమాణాలు పెంచటానికి సంబంధించిన ప్రధానమయిన కృషిఅనీ, ఇబ్బందులు ఎన్నివున్నా వివిధరాష్ట్రాలను పరిశీలించిన పిమ్మట భారత ప్రభుత్వం విజయవంతంగా ఈలక్ష్యాన్ని చేరుకోగలదని తనకు విశ్వాసంకలిగిందనీ ఆయనఅన్నారు.

భారతదేశంలోని ప్రాథమిక పాఠశాలల్లో ప్రాతిపదిక విద్యాబోధన విషయాన్ని ప్రస్తావించి, సిద్ధాంతాన్ని ఆచరణజీవితంలో మేళవించి, ఆసూత్రంపై జరిగే విద్యాబోధన మంచి ఫలితాలనే ఇవ్వగలదని ఆయన అన్నారు.

తన దేశంలోని విద్యావిధానాన్ని గూర్చి శ్రీ ఆర్సెన్‌యేవ్ ఈ దిగువ విషయాలు వెల్లడించారు.

సోవియట్ దేశంలోని పిల్లలంతా ఏడేళ్ళపాటు నిర్బంధంగా పాఠశాలలోజేరి చదువుకోవాలి. ఆ తర్వాత హైస్కూళ్ళు, ఇవి రెండు రకాలుగా వుంటాయి. ఒకపద్ధతి హైస్కూలులో విద్యార్థి నాలుగురోజులు పాఠశాలలో చదువుకోవాలి, రెండురోజులు ఫ్యాక్టరీలో, లేక సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో పనిచేయాలి. రెండవ రకానివి రాత్రిపాఠశాలలు. వాటిలో కార్మికులు చదువుకోవచ్చు.

సోవియట్ ప్రతినిధివర్గం పర్యటన పూర్తి అయి రేపువారు మాస్కో బయల్దేరివెళ్తున్నారు.

పారిశ్రామిక సహకార సంఘాలు

ఢిల్లీ గోష్ఠిలో సూచనలు

న్యూఢిల్లీ, జనవరి 19:— పారిశ్రామిక సహకార సంఘ లకు సంబంధించిన సమస్యలపై ఇక్కడ ఏడురోజులపాటు జరిగిన విద్వద్గోష్ఠి నిన్న సమాప్తమైంది.

పారిశ్రామిక నగరాలలకి స్థలాలను కేటాయించడంతో, ముడిసరుకులను సప్లయి చేయడంతో, అప్పులను మంజూరు చేయడంతో, ఉక్కువగైరా కంట్రోల్ వస్తువులను పంపకం చేయడంతో పారిశ్రామిక సహకార సంఘ లకు ప్రత్యేక ప్రాధాన్య మివ్వాలని ఆ గోష్ఠిలో సూచించారు.

ఢిల్లీలోని ఏడు పారిశ్రామిక సహకార సంఘ లకు సంబంధించిన సమస్యలను ఈ గోష్ఠిలో పరిశీలించారు.

ఫ్రెంచి శాస్త్రజ్ఞుని రాక

హైదరాబాద్, జనవరి 19— ప్రసిద్ధ ఫ్రెంచి శాస్త్రజ్ఞుడు,మొక్కల సంరక్షణ నిపుణుడు అయిన ప్రొఫెసర్ ఎ. ఎన్. బలా చౌస్కీ నిన్న హైదరాబాద్ వచ్చారు. ఈరోజు సాయంకాలం మద్రాసు వెళ్ళారు.

భారత దేశ వ్యవసాయాభివృద్ధి ప్రణాళికలకు సహాయం చేసేందుకూ, భారత— ఫ్రెంచి దేశాల మధ్య సాంకేతిక సహకారాన్ని గాఢతరం చేసేందుకూ మార్గాలన్వేషించేందుకై ఆయన భారతదేశంలో పర్యటిస్తున్నారు. దేశంలోని ముఖ్యమైన వ్యవసాయ సంస్థలనూ, పరిశోధనా కేంద్రాలనూ కూడా ఆయన సందర్శిస్తున్నారు. ఆయన హైదరాబాద్‌లో, భారతీయ కేంద్ర మూనెగింజల సంఘాన్ని, ఉస్మానియా విశ్వవిద్యాలయ వ్యవసాయ కళాశాలను, యితర వ్యవసాయ ప్రాముఖ్యంగలప్రదేశాలను సందర్శించారు.

హైదరాబాదు, జనవరి 20:— రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రుల మహాసభ యీనెల 31న న్యూఢిల్లీలో జరుగుతుంది. కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ జి. బి. పంత్ అధ్యక్షత వహిస్తారు.

సమావేశాలు ఫలవంతమై ఉభయదేశాలమధ్య స్నేహసంబంధాలు మరింత దృఢవంతం కాగలవని ఆశిస్తున్నాము.

"పరస్పరస్నేహం అనే సూర్యుడు మన ఉభయదేశాలమీద ప్రకాశించి, మన ప్రజలహృదయాలను పులకాంకితంచేయాలని సోవియట్ ప్రజలు పదేపదే ఆకాంక్షిస్తున్నారు.

"ప్రియమయిన స్నేహితులారా! భారతప్రజలారా! హృదయపూర్వకమైన ఈ స్వాగతానికి నా కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

ఇండియా, సోవియట్ యూనియన్ల మధ్య స్నేహం కలకాలం వర్ధిల్లాలి."

విమానాశ్రయంనుంచి రాష్ట్రపతి భవనానికి ఊరేగింపు

రాజధాని నగరంనుంచి చుట్టుపట్లనుంచి దాదాపు రెండున్నర లక్షలమంది ప్రజలు శ్రీ వొరోషిలోవ్‌కి స్వాగతం ఇచ్చారు. విమానాశ్రయంనుంచి రాష్ట్రపతి భవనానికి వెళ్ళే 11 మైళ్ళ దారిపొడవున త్రివర్ణపతాకాలతో ఎర్రజెండాలతో అలంకరించారు.

పూరేగింపు విదేశ రాయబారులపేటను సమీపించినప్పుడు ప్రజావాహిని పెల్లుబికింది.

పాఠశాలల బాలబాలికలు జైహింద్ 'వొరోషిలోవ్‌కి స్వాగతం' అన్న వినాదాలు చేశారు.

న్యూ ఢిల్లీలోని ప్రధాన వ్యాపార కేంద్రమైన కనాట్‌ప్లేస్‌వద్ద ప్రజలు క్రిక్కిరిసి పోయారు.

సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్ ఎంతో ఉత్సాహంతో ఇరుపైపులకు తిరుగుతూ చేతులు వూపుతూ ప్రజలకు ప్రత్యభివాదం చేశారు.

'కమ్యూనిస్టులవిజయం దేశానికి ప్రమాదకరం'

క్రిందటి ఎన్నికలలో చేసినతప్పును దిద్దుకోవాలని కేరళప్రజలకు మురార్జీ హితవు

క్విలన్, జనవరి 20:— క్రిందటి ఎన్నికలలో అధికారానికి కమ్యూనిస్టులను పంపడం ద్వారా కేరళ ప్రజానీకం అత్యంతప్రమాదకరమైన ప్రయోగాన్ని చేసిందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి నిన్న రాత్రి యిక్కడ పేర్కొన్నారు.

"అది రాష్ట్రానికేకాక మొత్తం దేశానికే ప్రమాదకరం ఒక్క చిన్నరాష్ట్రంలో మాత్రమే అట్టి ప్రమాదం జరిగినందుకు మనము అదృష్టవంతులము. పరిస్థితులను చక్కబరచడానికే కేంద్రంతో శక్తివంతమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం వుండాలి అని ఆయన తెలిపారు.

శ్రీ మురార్జీ దేశాయ్ కుండపేర గ్రామంలో జరిగిన ఎన్నికలసభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టులకు ఘోరపరాజయం కలిగించడంద్వారా లోగడ చేసిన తప్పును దిద్దుకొనడానికి కేరళ ప్రజలకు ఈ మధ్యంతరపు ఎన్నికలు ఒక అవకాశమని ఉద్బోధించారు.

కేరళలో కేంద్రప్రభుత్వం జోక్యాన్ని సమర్థిస్తూ, రాజ్యాంగబద్ధమైన మార్గంలో ప్రజాభిమతాన్ని తెలుసుకోవడానికి ఎన్నికలు జరపాలని ప్రధాని శ్రీ నెహ్రూ యిచ్చిన సలహాలను కమ్యూనిస్టుప్రభుత్వం ఆమోదించినందున అట్టి చర్యను తీసుకోవలసివచ్చిం దని శ్రీ దేశాయి పేర్కొన్నారు.

కమ్యూనిస్టుమంత్రివర్గం రాజ్యాంగవిరుద్ధమైన వైఖరియే దానిబర్తరఫ్‌కు కారణమని ఆయన తెలిపారు.

దేశస్వాతంత్ర్యం కోసం పోరాడి సాధించిన కాంగ్రెసు ప్రజలకు తమకు యిష్టమైన ప్రభుత్వాన్ని ఎన్నుకొనడానికి హక్కును కల్గించిందని ఆయన అన్నారు.

"దేశస్వాతంత్ర్యాన్ని పరిరక్షించి, శక్తివంతం చేసుకోవాలని మనమునుకోరుతున్నామా, లేక కమ్యూనిస్టులకు దానిని అప్పగించగోరుతున్నామా ఈ ఎన్నికలు నిరూపిస్తా"యని శ్రీ దేశాయ్ ఉద్ఘాటించారు.

రాష్ట్ర ప్రభుత్వాల యన్.జి.ఓ.ల మహాసభ

హైదరాబాద్‌లో జనవరి 23న ప్రారంభం

హైదరాబాద్, జనవరి 19:— లోక్‌సభ ప్రతినిధి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇక్కడ మూడు రోజులపాటు జరిగే వివిధ రాష్ట్రాల ఉద్యోగుల అఖిలభారత మహాసభా ప్రారంభ సమావేశానికి జనవరి 23 వ తేదీ అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి మహాసభను ప్రారంభిస్తారు.

పంజాబు మినహా మిగతా అన్ని రాష్ట్రాలనుంచి సుమారు 7 వందలమంది ప్రతినిధులు మహాసభకు హాజరవుతారని ఆశిస్తున్నారు. ఇలాంటిసభ జరుగుటం యిదే ప్రథమం. అందరికీ వర్తించే కొన్ని ఉద్యోగసమస్యలను యీసభ చర్చించి, రాష్ట్రాలన్నింటిఉద్యోగసంస్థలకూ ఏకైకసంస్థను స్థాపిస్తుంది. జాతీయ పునర్నిర్మాణంలో ఉద్యోగులపాత్ర, దేశంలోని వుద్యోగాలకు కనీస వేతనాలు మొదలయిన విషయం పైకూడా యీ సభలో చర్చలు జరుగుతాయి.

రెండవనాటి మహాసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగించగలరని ఆశిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం ప్రభుత్వ ఉపాధ్యాయులసంఘం, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌సంఘం, ఎన్. జి. ఓ. ల కేంద్ర సంఘముల సంయుక్త ఆధ్వర్యంక్రింద యీ మహాసభ జరుగుతుంది.

చైనాతో వివాదాల పరిష్కారం

బాండుంగ్ సద్భావంతో జరగాలని అలీశాస్త్రోమిడ్జోయో

సమితి, జనవరి 19:— చైనా—భారత సరిహద్దు వివాదాన్ని, చైనా జాతీయుల విషయంలో చైనాతో ఇండొనేసియా వివాదం "బాండుంగు సద్భావంతో" పరిష్కరించడం సాధ్యంకావాలని సమితిలో ఇండొనేసియా శాశ్వత ప్రతినిధి, ఇండొనేసియా మాజీ ప్రధానమంత్రి డాక్టర్ అలీశాస్త్రో మిడ్జోయో అన్నారు.

వివాదాలను సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవడం, బలప్రయోగాన్ని విడనాడడం బాండుంగు సద్భావమని నిర్వచించి, భారత, ఇండొనేసియాలకు చైనాతోవున్న వివాదంవల్ల బాండుంగు సద్భావం నమ్మకం అయిపోయినట్లు కాదని ఆయన తెలియజేశారు. ఆ సద్భావాన్ని ఇంకా బలపరచడం జరగాలని అని సూచిస్తున్నాయని ఆయన అన్నారు.

1955 లో బాండుంగు సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ శాస్త్రోమిడ్జోయో సమితి పత్రికా విలేఖరులిచ్చిన వీడ్కోలు విందులో ఉపన్యసిస్తూ ఈ విధంగా తెలియజేశారు.

ఆయన సమితిలో ఇండొనేసియా ప్రతినిధి పదవిని వదలి త్వరలో జకార్తాకు తిరిగి వెడుతున్నారు.

అభివృద్ధిలోని దేశాలమహాసభ హవానాలో జరగాలంటూ క్యూబా చేసిన ప్రతిపాదనను ఆయన గట్టిగా బలపరిచారు. "లాటిన్ అమెరికా దేశాలతోసహా బడుగు దేశాలన్నిటి మహాసభ జరపాలనేది చాలాకాలంనుంచి ఆలోచన, కాలపరిణామంతో బలిసివస్తోంది" అని ఆయనఅన్నారు.

నేపాల్ ప్రధానికి బెరెల్లీలో ఘన స్వాగతం

వేలాది ప్రజల హర్షధ్వానాలు

బెరెల్లి, జనవరి 19:— నేపాల్ ప్రధాని శ్రీ బిషేశ్వర్ ప్రసాద్ కొయిరాలా, నేపాల్ హోంమంత్రి శ్రీ సూర్యప్రసాద్ ఉపాధ్యాయ జెంషెడ్‌పూర్‌నుంచి నేడు ఇక్కడికి వచ్చినపుడు ఇజ్జత్‌నగర్ విమానాశ్రయంవద్ద వారికి ఘనస్వాగతం ఇవ్వబడినది.

రోహిల్‌ఖండ్ కమిషనర్ శ్రీ ఎమ్. లాల్, శాసనసభ్యుడు శ్రీ జగదీష్‌శరన్ అగర్వాలాగార్లు నేపాల్ ప్రధానిని, హోంమంత్రిని పూలమాలాలంకృతులను చేశారు.

విమానాశ్రయంవద్ద వేచిఉన్న విద్యార్థులు హర్షధ్వానాలు చేసి నేపాల్ నాయకులకు పూలగుత్తులు సమర్పించారు.

నేపాల్ ప్రధానికి స్వాగతం ఇవ్వటానికి అధికార్లు, అనధికార ప్రముఖులు అనేకమంది విమానాశ్రయానికి వచ్చారు. నేపాల్ ప్రధాని తర్వాత తన బృందంతో కలిసి ఏడుమైళ్ళదూరంలోఉన్న సర్క్యూట్ భవనానికి కారులో తరలివెళ్ళారు. దోవపొడుగునా నిలబడిఉన్న వేలాది ప్రజలు, విద్యార్థులు నేపాల్ జెండాలనుచేతపట్టుకుని 'ఇండియా నేపాల్ మైత్రి వర్ధిల్లుగాక' అని నినాదాలు చేశారు.

తర్వాత నేపాల్ ప్రధాని శ్రీ కొయిరాలా, హోంమంత్రి శ్రీఉపాధ్యాయ నేటి సాయంత్రం నేపాల్ ఇండియ సరిహద్దుల్లో 'లోహియా హెడ్' వద్ద ఉన్న శార్దా పవర్‌హౌసుకువెళ్లి అక్కడ 65 నిమిషాలు గడిపారు. చీఫ్ ఇంజనీర్ శ్రీ ఒ. పి. బిషప్, తదితర అధికారులు వారికి స్వాగతం ఇచ్చారు. బెరెల్లీనుంచి లోహియా హెడ్ వరకు దోవపొడుగునా (మొత్తం 65 మైళ్ళు) ప్రజలు బారులుతీరి నిలబడి కరతాళధ్వనులు చేశారు.

పవర్‌హౌస్‌నుంచి సర్క్యూట్ భవనానికి తిరిగి వచ్చినతర్వాత నేపాల్ ప్రధాని గౌరవార్థం సాయుధ పోలీసులు వందనవిన్యాసాలు చేశారు. తర్వాత నేపాల్ నాయకులకు సన్మానం జరిగినది. బెరెల్లీలోని ఉత్తరప్రదేశ్ ప్రాంత కేంద్ర కార్యాలయంలో మేజర్‌జనరల్ యు. సి. డ బే నేపాల్ ప్రతినిధికి విందు జరిపారు.

కేరళకు ఈసాలు ప్రణాళిక ఖర్చు రు. 21 కోట్లు

ప్రణాళికా సంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 19:— ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరు సంవత్సరమయిన ఈఆర్థికసంవత్సరానికి వివిధ పథకాలకుగాను, రాష్ట్ర ప్రతినిధులకు ప్రణాళికా సంఘానికీ ఈమధ్యజరిగిన చర్చల పర్యవసానంగా కేరళకు రు. 21 కోట్లు నిర్ణయించబడింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు కేరళకు మొత్తం రు. 87 కోట్లు కేటాయించ బడింది.

ప్రణాళికక్రింద మొదటి మూడు సంవత్సరాలకు వరుసగా రు. 10 కోట్లు, రు. 13 కోట్లు, రు. 16 కోట్లు, ఖర్చు అయింది. 1959—60 సంవత్సరానికి ఖర్చు రు. 18 కోట్లు వుంటుందని భావించబడుతుంది

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకుఅత్యధిక ప్రాధాన్య మీయబడి, రు. 8 కోట్లు కేటాయించబడింది.

పెన్నియార్ జలవిద్యుత్పథకానికి పంబా జలవిద్యుత్ పథకంతో ప్రథమ దశకు తగినంతసొమ్ము కేటాయించడం జరిగింది.

ఉపాధ్యాయుల జీతాల బిల్లు

మహబూబాబాద్, జనవరి 18:— ఒక ఉపాధ్యాయుడననే పేరుతో ఒక పూరు పేరు తెలియని వ్యక్తి స్థానిక సబ్‌ట్రజరీనుండి డిసెంబరు 11 న రు. 1,000 పైచిలుకు గల జీతాలబిల్లును మార్చుకున్నారని నేడు ఇక్కడ తెలియవచ్చింది.

విద్యాశాఖలో ప్రస్తుతం అమలులోఉన్న విధానం ప్రకారం, పది లేదా పన్నెండు ప్రాథమిక పాఠశాలలకు కలిపి, అన్నిటికీ కేంద్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాల హెడ్‌మాష్టర్ జీతాలబిల్లు తయారు చేస్తారు.

జయ్యారాప్ ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టర్ తన చుట్టు ప్రక్కల ఉన్నవడి, లేదా పన్నెండు పాఠశాలల తాలూకు బిల్లును పైకి పంపారనీ ఆ 1959 నవంబరు బిల్లు డిశంబరు మూడవ వారం వరకూ మంజూరై రాలేదనీ, స్థానిక సబ్‌ట్రజరీకి వెళ్ళి ఆబిల్లు విషయం ఆచోకీ చేయగా, డిశంబరు 11నే గూడూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడన్న మహమ్మద్ హుస్సేన్ ద్వారా బిల్లును జయ్యారాప్ హెడ్మాష్టర్‌కు చెల్లించినట్లు చెప్పారని తెలియవచ్చింది

మంజూరైన జీతాల బిల్లును తీసుకొని, లేదా ఎవరిపేర ఆబిల్లును ఆర్డరు వేయని ఆ హెడ్మాష్టరు వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారికి తెలియ జేశారు. విద్యాశాఖాధికారి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ కిషన్ మృతికి సంతాపం

హైదరాబాదు, జనవరి 19:— ఆదిహిందూ సాంఘిక సేవా సమాజంవద్ద యీ సాయంకాలం జరిగిన సమావేశంలో, రాయ్ సి. శ్రీ కిషన్ మృతికి సంతాపం ప్రకటించారు. గౌరవ పురస్సరంగా రెండు నిమిషాలు యిప్పటివరకూ కీ. శే. కిషన్ యీ సమాజానికి అధ్యక్షుడు. పార్లమెంటు సభ్యుడు శ్రీ మీర్. అక్బర్ అలీఖాన్ యీ సంతాప సభకు అధ్యక్షత వహించారు.

కొత్తపంట వచ్చినా ధరలు తగ్గవా?

విజయవాడ, జనవరి 19:— పంట బాగావుంది. ఎనిమిది లక్షల టన్నుల మిగులు ఉన్నదన్న వార్తలను అధికారులు ధృవపర్చినా, ధాన్యం, బియ్యం ధరలు తగ్గుముఖం పట్టిన సూచన ఏమీ కనుపించటంలేదు.

సంక్రాంతికి ముందే కళ్ళంలోనే ఏటా చాలావరకు ధాన్యాలను విక్రయించేరైతులు ఎక్కువ ధరలకోసం నిల్వలను అమ్మటం లేదని చెబుతున్నారు.

నవంబరు మధ్యలో పుట్టిగు రు. 30 అమ్మిన ఆక్కుళ్ళు కొత్తపంట రావడంతో డిసెంబరు ఆఖరికల్లా రు. 23 కి తగ్గింది. 1958 డిశంబరులో ఉన్న ధరమీద ఇది ఇంకా మూడు రూపాయలకుపైనే ఉంది.

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరలకు మించి మార్కెట్టుధరలు ఉంటున్నందున, కేంద్ర, రాష్ట్ర ఆహారశాఖ ఉద్యోగులు చేయవలసిన సేకరణ కార్యక్రమంలో దాదాపు స్తబ్ధత ఏర్పడింది.

ధాన్యం, బియ్యం వ్యాపారంలో మందగొండితనం ఏర్పడింది. రాష్ట్రమంత్రివర్గంలోని మార్పులు రాజధాని నగరంలో, ఇతర తరుగు ప్రాంతాలలో అత్యవసరపరిస్థితి తలెత్తినప్పుడు సరఫరాకు వీలుగా పెద్దపెట్టున నిల్వలను సృష్టించుకునే విషయంలో చేయవలసిన అధికార ప్రకటన జరగటంలో జరిగిన ఆలస్యం, మార్కెట్టులోనిఅనిశ్చయస్థితికి దోహదంచేసినవి.

జి. సంజీవరెడ్డి కేసు విచారణ

ఫిబ్రవరి 2 కు వాయిదా

హైదరాబాద్, జనవరి 19:— భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హైదరాబాద్‌శాఖ ఉపాధ్యక్షుడు జి. సంజీవరెడ్డి, సిర్పూరు పంచాయితీ సమితి అధ్యక్షుడూ, సిర్పూరు కాగితం మిల్లు పనివార్ల సంఘం సాధారణ కార్యదర్శిఅయిన ఆర్. బాబు ఇంకా 17మంది పైన మోపబడిన దోపిడీ, దొమ్మీ నేరాల కేసు నిన్న సిర్పూరు మొదటితరగతి మునసబు మేజిస్ట్రేటు వద్ద విచారణకు వచ్చింది.

ఫిబ్రవరి 2కు కేసు వాయిదా పడింది.

ఖమ్మంజిల్లాలో బావులకు సబ్సిడీలు

ఖమ్మంమెట్టు, జనవరి 12:— ఖమ్మంజిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ అనంత సత్యనారాయణ ఈ సంవత్సరం ఖమ్మం డివిజనులో ద్వితీయ ప్రణాళిక ననుసరించి నూతన బావుల సబ్సిడీ త్రవ్వకానికి-45 వేల రూపాయలు ఏబదితొమ్మిది దరఖాస్తుదార్లకు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సహాయాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకొని లాభం పొందుటలేదని, దీనికి కారణం ప్రభుత్వం చేస్తున్న సహాయం ప్రజలకు తెలియకపోవుటయే యని నుడివారు. తాను ప్రజలనుండి అభ్యర్థనలు రాని కారణాన యీ బావుల తక్కావీ డబ్బు మురిగిపోవునని భీతిజెంది తానే స్వయంగా గ్రామాలకు వెళ్లి ప్రజలకు నచ్చచెప్పి వారినుండి దరఖాస్తులు తీసికొని మంజూరుచేసినట్లు తెలిపారు.

వరంగల్ జిల్లాలో చిన్నమొత్తాల పొదుపు

హైదరాబాదు. జనవరి 20:— వరంగల్లు జిల్లాలో యింతవరకూ మొత్తం 15.50 లక్షల రూపాయలు చిన్న మొత్తాల పొదుపు పథకం క్రింద వసూలు అయింది. ఈజిల్లాలో వసూలు చేయ దలుచుకున్నమొత్తం 25 లక్షల రూపాయలు. మిగిలిన 38 శాతం మొత్తాన్ని వసూలు చేయటానికి, ప్రచార కార్యక్రమాన్ని జిల్లా అధికారులు వివరంగా తయారుచేశారు.

ఈచిన్న మొత్తాల పొదుపుపట్ల ప్రజలలో స్వచ్ఛంద ఆసక్తిని కలుగ జేసేందుకు గాను సినిమాలు, డ్రామాలు కూడా ప్రదర్శించే ఏర్పాట్లు కూడా చేస్తారు.

ఆలూరులో ఉచిత సంస్కృతవర్గం

ఆలూరు, జనవరి 14:— ఆలూరు తాలూకా హిందీ ప్రేమీమండలి యాజమాన్యమున, ప్రేమీమండలి స్వంత భవనంలో ఉచిత సంస్కృతవర్గం ప్రారంభోత్సవం జరిగినది. సభకు పలువురు పురప్రముఖులు, ఉద్యోగులు వచ్చారు.

మేజిస్ట్రేటు శ్రీ వి. నరసింహారావుగారు సభకు అధ్యక్షత వహించారు. మండలి కార్యదర్శి శ్రీ విద్వాన్ కె. హెచ్. సత్యనారాయణరావు గారు తాము చేయుచున్న హిందీ, ఆంధ్రభాషా ప్రచారమునకు తోడుగా భారతీయ విద్యాభవనం వారి సంస్కృత విశ్వపరిషత్తు శాఖను స్థాపించి సంస్కృతభాషా ప్రచారం కూడా చేయ నిశ్చయించితిమని తెలియజేశారు.

అధ్యక్షులు శ్రీ శేషగిరిరావుగారు సంస్కృతం నేర్చుకొనవలసిన ఆవశ్యకతను గురించి విపులంగా ఉపన్యసించి—సంస్కృత భాషాజ్ఞానం లేనిదే భారతీయ భాషలందు పాండిత్యం పూర్తిగా అలవడదని చెప్పి, బాలబాలికలు—యువతీ యువకులు — అందరూ సంస్కృతం నేర్చుకొనవలెనని ప్రబోధించారు.

పండిత శ. భీమాచార్యులుగారు విద్యార్థిని విద్యార్థులకు ప్రప్రథమంగా సంస్కృతపాఠము బోధించారు.

విద్వాన్ కరిచేడు హేమాద్రి సత్యనారాయణ రావుగారు ఉచిత సంస్కృత వర్గము నడుపుచున్నారు. భారతీయ విద్యాభవనం వారి సరళ సంస్కృత పరీక్షలకు విద్యార్థులు తయారు చేయబడుచున్నారు.

శ్రీ విశ్వేశ్వర—సరస్వతీ పూజాప్రసాద వితరణం తరువాత సభ ముగిసినది.

వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులు

ఫిబ్రవరి 5 నుంచి భారత తంతి తపాలా ఉద్యోగుల సమావేశం

హైదరాబాద్, జనవరి 19: అఖిలభారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగు వుద్యోగుల సంఘం కేంద్ర వేతనసంఘం సిఫార్సులను పరిశీలించేందుకూ, భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలనునిశ్చయించేందుకూ బెంగుళూరులో ఫిబ్రవరి 5 నుండి 8 వరకూ సమావేశ మవుతుందని, ఈసంఘ హైదరాబాద్‌శాఖా కార్యదర్శి శ్రీ పి. ఇ. జైపాల్ నేడు ప్రకటించారు.

వేతనసంఘం సిఫార్సులపట్ల అసంతృప్తిని ప్రకటిస్తూ ఈ విషయంలో జోక్యం కలుగచేసుకొని కేంద్ర ప్రభుత్వ వ్యుద్యోగులకు న్యాయం చేకూర్చవలసిందని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు శ్రీ జైపాల్.

"15 వ భారత కార్మిక త్రైపాక్షిక మహాసభ కనీసవేతనం 125 రూపాయలుగా నిర్ణయించింది. శ్రీ జగన్నాథదాస్ నాయకత్వాన కాంగ్రెస్ వేతనసంఘం పై మహాసభ సూచనలకు పూర్తిగా విస్మరించి, 70 రూపాయలు బేసిక్‌వేతనం, 10 రూపాయలు కరువుభత్యం వుద్యోగుల అత్యధిక వేతనం సిఫార్సు చేసింది. క్యాజువల్ శలవులను 15 నుంచి 12 క, శలవులను 23 నుండి 15 క తగ్గించివేసింది. 5 సంవత్సరాల సర్వీసుగల ఉద్యోగులకు 30 రోజులవేతనం యిచ్చే శలవు లను 21 రోజులకు తగ్గించారు. వేతన ప్రమాణాలు ముఖ్యంగా తక్కువ జీతాలవారికి నిర్బంధ ప్రావిడెంటుఫండుద్వారా తగ్గించివేశారు" అని శ్రీ జైపాల్ చెప్పారు.

పోస్టుకార్డుధర

పెంచేవిషయమై ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదనిమంత్రిసుబ్బరాయన్ ప్రకటన

కోయంబత్తూరు, జనవరి 20: భారతప్రభుత్వ తంతి తపాలాశాఖామంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్, ప్రభుత్వం కార్డు ధరను పెంచేవిషయమై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలియచేశారు.

తిరుచెంగోడునుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ సుబ్బరాయన్ పోస్టుకార్డుధరను ఐదునయా పైసలనుండి ఆరు నయా పైసలకు పెంచదలచిందని వెలువడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ పైరీతిగ చెప్పారు.

శ్రీ సుబ్బరాయన్ యిలా అన్నారు:

"కేంద్ర వేతన నిర్ణయకసంఘ సిఫార్సుల దృష్ట్యా అవసరమయిన అదనపుఖర్చుకు ఖర్చీ చేసుకునేందుకుమేము మార్గాలు అన్వేషించవలసి వుంది. కొత్త పన్నుల విధింపువిషయమై ఆర్థిక మంత్రి నిర్ణయించవలసి వుంటుంది"

హైదరాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 20:—

సన్న బియ్యం(పాతవి)	74.00	నుండి	88.00
,, (కొత్తవి)	64 00	నుండి	69 00
ముతకబియ్యం	57.50	నుండి	59.00
ఆక్కుళ్ళ బియ్యం	58.50	నుండి	61.00
19 నెం. బియ్యం	58.00	నుండి	61.50
24 నెంబరు	74.00	నుండి	75.00
ఎస్. కె. 3	70 00	నుండి	73 00
గోధుమ (బన్సీ)	80.00	నుండి	90.00
జవార్ (గుండు)	54.00	నుండి	57.00
జవార్ (బద్ద)	42.00	నుండి	43.00
జవార్ (పసుపు)	42 00	నుండి	44.00
సెనలు	46 50	నుండి	49.00
పెసరపప్పు			70.00
కందిపప్పు (చిన్నది)	62.00	నుండి	68.00
కందిపప్పు (పెద్దది)	75.00	నుండి	84.00
మినుములు	51.00	నుండి	54.00
మినపప్పు	70.00	నుండి	72.00
సెనగలు	48 50	నుండి	50 00
బెల్లం	51.00	నుండి	63.00
సెనగపప్పు	48.00	నుండి	57,00

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, జనవరి 20:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	18 32
క్లోజింగ్	18 50
వేరుశనగనూనె ఏప్రిల్ కాంట్రాక్టు	
ఓపెనింగ్	18.81
క్లోజింగ్	18.92
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	71.00
ఆముదాలనూనె రెడీ	16.00
వేరుసెనగ రెడీ (బోల్డు)	65.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	70.00
వేరుసెనగరెడీ మద్రాసు	68.00
వేరుసెనగ నూనె రెడీ	18.25
వేరుసెనగ పిట్టు	24.25
అవిసె విత్తనాలు	54.00
ప్రత్తి విత్తనాలు	48.00
,, (లక్ష్మి)	42.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 20:—

వెండి	
ఓపెనింగ్	212—0—0
క్లోజింగ్	212—8—0
బంగారం	
ఓపెనింగ్	131—4—0
క్లోజింగ్	132—0—0

కట్టుతున్న ఆనకట్ట విధ్వంసానికి చర్య

సైటువద్ద గూండాలపై పోలీసు కాల్పులు, ఒకని మృతి; ఆరుగురికి గాయాలు

లక్నో, జనవరి 19:— మిర్జాపూరు జిల్లాలో కల రిహాండ్ ఆనకట్ట స్థలమైన సైటువద్ద పోలీసులు కాల్పులు జరపగా ఒకవ్యక్తి మరణించాడనీ, ఆరుగురు వ్యక్తులు గాయపడినారనీ యిక్కడికి చేరిన అధికారవార్తలు తెల్పుతున్నవి.

ఈ పోలీసు కాల్పులలో ముగ్గురు వ్యక్తులు చనిపోయినారనీ, ఎనమండుగురు గాయపడినారనీ అనధికారవార్తలు తెల్పుతున్నవి.

తమకు ఎక్కువ వేతనాలను ఇవ్వాలని, తమ ఉద్యోగపరిస్థితులను అభివృద్ధిపరచాలనీ కోరుతూ కొన్నిరోజులుగా సమ్మెచేస్తున్న కూలీలు రిహాండ్ ఆనకట్టకట్టడాలనుధ్వంసంచేయడానికిప్రయత్నించగా పోలీసులు కాల్పులు జరిపినారట. ప్రదర్శకులు కొన్ని టెలిఫోన్‌తీగలను కూడ తెగగొట్టినారట.

ఆనకట్ట స్థలంవద్ద 144 వ సెక్షన్‌క్రింద జారీచేసిన నిషేధపు ఉత్తరువును ఉల్లంఘించి అల్లర్లు జరిపిన నేరంపై 300 మందికి పైగా కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. అయిదు వందలమందిదాకా అరెస్టు అయినట్టు అనధికార వార్తలు తెల్పుతున్నవి. అరెస్టుచేసిన వ్యక్తులను మిర్జాపూరు, వారణాసి జైలుల్లో పెట్టారు.

ఆనకట్ట స్థలంవద్ద నిరాహారదీక్ష సాగిస్తున్న ముగ్గురు కూలీలను జిల్లా అధికారులు ఆస్పత్రికి తీసికొని వెళ్లారు. వారు తమనిరాహారదీక్షను నేడువిరమించారని అధికారప్రకటన తెల్పుతున్నది.

ఆంధ్రమంత్రివర్గ సమావేశం

హైదరాబాదు, జనవరి 20— ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గపు ప్రథమ సమావేశం ఫిబ్రవరి 1న జరుగుతుంది.

సర్వోదయ మహాసభ 12వ సమావేశం

అఖిలభారత సర్వోదయ మహాసభ 12వ [illegible] జరుగుతుంది

శ్రీ సంజీవరెడ్డి తిరుపతికి రాక

తిరుపతి, జనవరి 19:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, ఆంధ్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ బలరామరెడ్డి, శ్రీ ఆర్. నాథమునిరెడ్డి, శ్రీ ఎన్. పి. చంగల్‌రాయ నాయుడు, శ్రీ కె. ఆదికేశవులుతో కలిసి ఈ ఉదయం ఇక్కడ శ్రీ వెంకటేశ్వరస్వామిని సందర్శించారు. తరాత శ్రీ సంజీవరెడ్డి మద్రాసుకు వెళ్ళారు. శ్రీ సుబ్బారెడ్డి నెల్లూరుక వెళ్లారు.

మాడ్రిడ్ యూనివర్శిటీలో భారతీయ శాస్త్రబోధ

మాడ్రిడ్, జనవరి 18:— మాడ్రిడ్ విశ్వకళాపరిషత్తులో భారతీయశాస్త్రబోధన కొత్తగా ప్రారంభమయింది.

ఇందులో భారతీయ మతాలు, తత్వశాస్త్రం, సాహిత్యం, ఆధునిక ఆర్థికపరిణామాలు బోధిస్తారు.

శాస్త్రవిజ్ఞాన పరిశోధనలకు సంబంధించిన పత్రాలు తయారుచేసే శాఖకు చెందిన డాక్టర్ జువాన్ రోజర్‌ను ఈ భారతీయ శాస్త్ర శాఖాధికారిగా పనికి నియమించారు.

యోగ్యతనుబట్టి జీతాలు

ఉపాధ్యాయుల కోర్కెలు

హైదరాబాద్, జనవరి 18— వేతన నిర్ణాయక సంఘ నివేదికను, ఉపాధ్యాయుల సందర్భంలో, అమలుపరచటంలో పొడచూపిన కొన్ని అసంబద్ధాలను తొలగించవలసిందిగా ఒక విజ్ఞాపన పత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు సమర్పించారు. ఉపాధ్యాయుల నియోజకవర్గాలనుంచి శాసనమండలికి ఎన్నికైన యువ శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, ఎస్. రామకృష్ణయ్య ఈ విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

అసంబద్ధాల్ని తొలగించవలసి ప్రధానంగా విజ్ఞాపన పత్రంలో కోరారు. వేతన నిర్ణాయక సంఘ సిఫార్సుల్ని అనుసరించటంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే అర్థం చెప్పుకోవాలన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల అమలుపరచటంలో ఎక్కువగా కాలవిలంబన జరిగిందన్నారు.

విద్యార్హతల్ని బట్టికాక ఉపాధ్యాయుల యోగ్యతనుబట్టి జీతభత్యాలు ఇవ్వాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి సూచించారు.

మొత్తం సర్వీసును లెక్కకట్టటంలో విరామం లేకుండా చేసిన సర్వీసునే లెక్కలోకి తీసుకోకూడదని వివిధ మేనేజిమెంట్ల క్రింద చేసిన సర్వీసును అంతా లెక్కలోకి తీసుకోవాలని ఈ విజ్ఞాపన పత్రంలో కోరారు.

భవిష్యత్తులో వచ్చే ఉపాధ్యాయులంటే కొత్తగా నియమింపబడేవారనే అర్థం చెప్పుకోవాలనీ, 1958 నవంబరు 1వ తేదీకి ముందు ఉద్యోగం నుంచి తగ్గించినవారిని 1958 జనవరి 9 తరువాత ఉద్యోగాలలో నియమించేవారిని కొత్త ఉపాధ్యాయులుగా భావించకూడదనీ సూచించారు.

పరిహారపు భత్యాలు అందరి ఉపాధ్యాయులకు ఇవ్వాలనీ, ఫస్టుగ్రేడ్ దేశభాషల పండితులకు ఇచ్చే స్కేలు ప్రకారం తెలుగు పండితులకు ఇవ్వాలనీ విజ్ఞాపన పత్రంలో కోరారు.

రాజమండ్రి కళాశాల శతవార్షికోత్సవాలు

ఫిబ్రవరిమధ్యలో జరపడానికి నిర్ణయం

రాజమండ్రి, జనవరి 18:— గవర్నమెంటు ఆర్ట్సు కళాశాల శతవార్షికోత్సవాలు ఫిబ్రవరి మధ్యలో జరుపుటకు వార్షికోత్సవ సంఘం నిర్ణయించింది.

ఒంగోలు నీటి ఎద్దడి:

పంపులద్వారా నీటి సరఫరా ప్రయత్నం

ఏనుగులబావి, పెళ్లూరు కోనేరులనుంచి నీరు తెప్పించడానికి యోచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఒంగోలు, జనవరి 18— రైల్వేక్వారీ బావిలోని నీరు ప్రజలకు సరఫరా చేయటానికి ఉపయోగపడదని తలంచబడుతున్నది.

పట్టణానికి శాశ్వతంగా నీరు పంపులద్వారా సరఫరా చేయటానికి ఏనుగుల బావినీరు, పెళ్ళూరు వద్దగల కోనేరు నీరు సరఫరాకు గల అవకాశాలను పరిశీలిస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రామప్రసాద్ ఇక్కడికి వచ్చారు. ఛైర్మన్ శ్రీ ఎరదా నారాయణరావు, పవులూరి శేషగిరిరావు గారలతో కలసి ఏనుగుల బావిని పెళ్ళూరు వద్ద గల కోనేరును చూచారు.

ఒంగోలు రైల్వేక్వారీ బావిలోని నీరు ప్రజల నీటి సప్లయికి నిరుపయోగమని తలంచబడుచున్నది. అందువల్ల పై రెండు బావులద్వారా ఒంగోలుకు శాశ్వతంగా నీరు పంపులద్వారా సప్లయి చేయుటకు గల అవకాశాలు ఆలోచిస్తున్నారు.

ఆవ్యువేసిన విజ్ఞాపనలు విడి విడిగా వందల కొలది ప్రభుత్వానికి ఒంగోలు ప్రజలు పంపుతున్నారు. అందులో ఒంగోలు నీటికరువు ప్రాంతంగా ప్రకటించి, నీటిసప్లయి పథకం జాబితాలో ప్రథమ స్థానమొసంగి, గుండ్లకమ్మ స్కీమును, హైలెవెల్ స్కీంగా అమలు జరపాలని కోరారు.

ఆకిలి మల్లిఖార్జునయ్య

నెల్లూరు, జనవరి 18— నెల్లూరు తాలూకా చినచెరుకూరు సీనియర్ బేసిక్ స్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆకిలి మల్లిఖార్జునయ్యని కేంద్ర విద్యాశాఖ 'జాతీయ బహుమతి' ప్రదానానికి ఢిల్లీకి ఆహ్వానించారు.

'ఉపాధ్యాయులకు జాతీయ బహుమతులు' పథకం క్రింద శ్రీ మల్లిఖార్జునయ్యని ఆహ్వానించడం జరిగినది. జనవరి 24వ తేదీనుండి 26వ తేదీ వరకు వారు ఢిల్లీలో విద్యాశాఖఅతిథిగా వుంటారు. ఆ సందర్భంలోనే బహుమతిని స్వీకరిస్తారు.

శ్రీ మల్లిఖార్జునయ్య ఉపాధ్యాయుడుగానేగాక, విజయవాడ ఆకాశవాణి కేంద్రంద్వారా 'పౌరాణికుడు'గా రేడియో శ్రోతలకు సుపరిచితుడు. గంభీరమైన, విశిష్టమైన కంఠంతో వారు నాటకాలలో 'భీముడు' మొదలగు పాత్రలు ధరిస్తుంటారు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్య లాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచిపైన పంపబడును. మేము పంపిన ఫోర్‌కాస్టు మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothi (AM13,) Jullundur City

త్యాగబ్రహ్మ మందిరం

కాకినాడలో నిర్మాణానికి పూనిక

కాకినాడ, జనవరి 19:— ఈ పట్టణంలో ఒక త్యాగబ్రహ్మ మందిర నిర్మాణం జరపాలని సంకల్పించటం జరిగింది. మందిర సంఘ అధ్యక్షుడు శ్రీ డి. భాస్కరరావు ఈ మందిర నిర్మాణానికి విరివిగా విరాళాలు ఎస్. ఆర్. ఎమ్. వైద్య కళాశాల రిజిస్ట్రార్ డాక్టరు ఎమ్. వి. కృష్ణారావు ఇక్కడ 14వ త్యాగబ్రహ్మ ఆరాధన ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో శ్రీ భాస్కరరావు మాట్లాడారు.

కార్యదర్శి శ్రీ జి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పట్టణంలో త్యాగబ్రహ్మ విగ్రహం ప్రతిష్ఠించిన కే. శే. శ్రీమతి బి. నాగరత్నమ్మకు జోహార్లు అర్పించారు.

శ్రీ బి. వి. ఎస్. శాస్త్రి త్యాగబ్రహ్మను యోగి వేమన, పోతనలతో పోల్చి చెప్పారు. త్యాగరాజ కీర్తనం బహుళ ప్రచారానికి త్యాగరాజ పేరుతో విశ్వకళాపరిషత్తు స్థాయితో ఒక సంగీత కళాశాల స్థాపనకు ప్రయత్నాలు జరుగాలన్నారు.

తెనాలి శ్రీ సంగీత సరస్వతీ త్యాగరాజ పరిషత్ మండలి పదునాలుగవ వార్షికోత్సవం 28వ జరుగుతుంది.

శాసనసభ్యుని హత్యాప్రయత్న నేరారోపణ కేసు

ఏలూరుసెషన్సుకోర్టులో విచారణ ప్రారంభం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఏలూరు, జనవరి 18— పశ్చిమ గోదావరిజిల్లా అడిషనల్ స్పెషల్ జడ్జి శ్రీ బి. ఆర్. చలపతిరావుగారు హైదరాబాదు క్రయుంబ్రాంచి సి. ఐ. డి. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ కోటేశ్వరరావుగారు చిననిండ్రకొలను కాపురస్థులు, ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తి రాజాగారిని కుట్రచేసి చంపడానికి ప్రయత్నించినారని, చింతలపాటి మూర్తిరాజు (1వ ము), చింతలపాటి సూర్యనారాయణరాజు (2వ ము), మంచాల గెరటరాజు (3వ ము), గెడల తాతయ్య (4వ ము), జాలకంటి రాములు (5వ ము) ల మీద ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్ 120—బి, మరియు 302, 115 సెక్షన్‌లతో కలిపి నేరం చేశారని దాఖలుచేసిన కేసు విచారణను ఇవాళ ప్రారంభించారు.

ఈ కేసులో మొదట మరడా అప్పలస్వామి అనే అతనిని 4వ ముద్దాయిగా చేర్చినప్పటికీ, తరువాత జిల్లా మేజిస్ట్రేటుగారు క్షమాభిక్ష మంజూరు చేయడం మూలకంగా అప్రూవరుగా తీసుకొనబడి ప్రాసిక్యూషన్ తరఫున సాక్షిగా విచారించబడ్డారు.

ప్రాసిక్యూషన్‌వారి కథనం ప్రకారం కేసులో వివరాలు ఇల్లా వెల్లడి చేయబడ్డాయి:

ఈ కేసులో 1, 2, ముద్దాయిల తండ్రి శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజాగారికి జ్ఞాతి సోదరుడు 1, 2, ముద్దాయిలు సోదరులు. 1953వ సంవత్సరంనుంచి యీ రెండు కుటుంబాలకు వైషమ్యాలు ఏర్పడి కొట్లాట జరిగి శ్రీ వరప్రసాదమూర్తిరాజా పార్టీకి చెందిన ఇద్దరు వ్యక్తులు చావడం, ముద్దాయిల పార్టీకి చెందిన కొందరికి గాయాలు తగలడం, ఉభయపార్టీలు క్రిమినల్ కేసులు దాఖలు చేసుకోవడం జరిగింది. తరువాత 1, 2, ముద్దాయిలు మూర్తిరాజాగారిమీద దాఖలు కాబడియున్న సివిల్ దావాను ఉపసంహరించుకొంటామని, రాజీపడవలసిందని కోరడం, తత్కారణం మూలకంగా ఉభయ పార్టీలు దాఖలు చేసిన క్రైమ్ కేసులు కొట్టివేయడం జరిగింది. అసెంబ్లీ సభ్యుడు శ్రీ మూర్తిరాజాగారి ప్రోద్బలంవలన గవర్నమెంటు 1, 2, ముద్దాయిల కుటుంబానికి చెందిన కొన్ని భూములను స్వాధీనం చేసుకొందనియు, ఇంకాకొంత భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తోందనియు మొదలగు కారణాలచేత 1, 2, ముద్దాయిలు శ్రీ మూర్తిరాజుమీద కోపం పెట్టుకొని చంపడానికి అవకాశంకోసం ఎదురు చూస్తున్నారని, మూడవ ముద్దాయి మంచాల గెరటరాజు తాడేపల్లిగూడెంలో సినిమా ప్రొప్రయిటరని, బస్సు సర్వీసు యజమానని, సదరు 3వ ముద్దాయి తాడేపల్లిగూడెం పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ వై. అప్పలరాజుమీద 1956లో అక్రమంగా లంచగొండి తనాన్ని ఆరోపించడానికి కారకుడని, ఏలూరు అసిస్టెంటు మోటారు ఇన్‌స్పెక్టరుగా అప్పటిలో పనిచేస్తున్న శ్రీ బాలకృష్ణనాయుడ్ని 1958లో వారి విధ్యుక్త ధర్మాలను చేస్తుంటే కొట్టాడని, పై ఇరువురి పక్షాన శ్రీ మూర్తిరాజు కల్పించుకొని పని చేస్తాడనే కోపం మనస్సులో నుంచుకొని, 1, 2, 3, ముద్దాయిలు 4వ ముద్దాయిద్వారా మరడా అప్పలస్వామిని కలుసుకొని 1959 జనవరినెలలో చిననిండ్రకొలనులో 1వ ముద్దాయి ఇంటివద్ద మీటింగు జరిపి, హరిద్వారా 5వ ముద్దాయి జాలకంటి రాములు శ్రీ మూర్తిరాజును చంపడానికి రూ 5,000 లకు మాట్లాడుకొని ఏర్పాటు చేశారని, అందుక్రింద 4, 5, ముద్దాయిలకు, మరడా అప్పలస్వామికి సుమారు వెయ్యి రూపాయలు, 1, 2, 3 ముద్దాయిలు అడ్వాన్సుగా ఇచ్చినారని, 5వ ముద్దాయి తరువాత శ్రీ మూర్తిరాజును హైదరాబాదులో, ఏలూరులో చంపడానికి ప్రయత్నించినాడని, కాని, కృతకృత్యుడు కాలేదని, తరువాత శ్రీ మూర్తిరాజును అతని ఇంటివద్ద చిననిండ్రకొలనులో చంపుతానని 5వ ముద్దాయి చెప్పాడని, అయితే 1959 ఏప్రిల్ 7వ తేదీన 5వ ముద్దాయిని పోలీసువారు అరెస్టు చేయడం జరిగింది.

ఇవాళ ప్రాసిక్యూషన్ తరఫున మరడా అప్పలస్వామి (అప్రూవరు) మొదటిసాక్షిగా విచారించబడ్డాడు. అతను తన సాక్ష్యంలో ప్రాసిక్యూషన్‌వారి కథకు అనుగుణ్యంగా సాక్ష్యమిచ్చాడు. కేసు విచారణ ఇంకా జరుగుతోంది. రేపటికి వాయిదా వేశారు.

ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జె. లక్ష్మన్న, శ్రీ కంభంమెట్టు నారాయణరావుగార్లు, ముద్దాయిల తరఫున శ్రీయుతులు జే. వెంకటేశ్వరరావు, జి. వి. రాఘవులు, కొమ్మన సీతారామయ్య, కె. వీరాస్వామి, వి. విశ్వనాథరావు, వి. రామదాస్ రావుగార్లు వాదిస్తున్నారు.

నీళ్లుకలపని పాల విక్రయానికికార్యక్రమం

రాజమండ్రి పాలవర్తక సంఘం తీవ్ర కృషి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) రాజమండ్రి, జనవరి 19:— స్థానిక పాలవర్తక సంఘం సుమారు 20 రోజులనుండి రాజమండ్రి పట్టణంలో అమ్మే నీళ్ళ పాలను పట్టుకొని జీవకారుణ్య సంఘానికి యిచ్చివేస్తున్నారు. ఇంతవరకు సుమారు 800 శేర్లు పాలు యీ విధంగా పట్టుకొన్నారు. ఇదివరలో శేరు అర్ధరూపాయకు అమ్మే పాలను 10 అణాలకు పెంచి, నీళ్ళు కలపని పాలు ప్రజలకు అందివ్వాలనే సదుద్దేశంతో యీ కార్యక్రమం తలపెట్టబడింది.

అధ్యక్షుని కాస్టింగ్ ఓటు

కర్నూలు పురపాలక సంఘ కార్యక్రమం

కర్నూలు, జనవరి 18— కర్నూలు పురపాలక సంఘ అత్యవసర సమావేశం నేటి ఉదయం జరిగింది. స్థాయీసంఘాల నియామకంలో, సంఘాధ్యక్షుడు శ్రీ మహబూబ్ అలీఖాన్, తీర్మానాన్ని వోటుకు పెట్టినప్పుడు సభ్యులతోపాటు వోటుచేసిన పిమ్మట, తను కాస్టింగు వోటును వేశారు. ఆర్థిక సంఘ రెండు జాబితాలకు సమంగా వోట్లు వచ్చాయి. అప్పుడు అధ్యక్షుడు కాస్టింగు వోటు వేశారు. మొదటి జాబితాను అధ్యక్షునివర్గం ప్రతిపాదించింది. అప్పుడు అధ్యక్షుడు వోటువేశారు. వోటు సమంగా రావటంతో తను కాస్టింగు వోటువేసి తన వర్గం ప్రతిపాదించిన జాబితా ఎన్నిక అయినటుల అధ్యక్షుడు ప్రకటించారు.

శ్రీయుతులు పట్టాభిరామయ్య, అక్బర్ సింగు, నిసార్ అహమ్మద్‌లు ఈ చర్య క్రమబద్ధంగా లేదన్నారు. సంఘ సభ్యులను ఎన్నుకునేటప్పుడు అధ్యక్షుడు తన కాస్టింగు వోటువేయకూడదనీ, ఇలాటి సందర్భాలలో లాటరీవేసి నిర్ణయించాలనీ చెప్పారు. ఈ అభ్యంతరాన్ని అధ్యక్షుడు త్రోసిపుచ్చారు.

పార్కులు, లైటింగు, స్థాయీసంఘం, పబ్లిక్ వర్కుల సంఘంతప్ప మిగతా సంఘాలన్నీ కాస్టింగు వోటుతో ఏర్పడ్డాయి. ఈ రెంటికీమాత్రం అధ్యక్షునివర్గానికి అత్యధిక వోట్లు వచ్చాయి.

శ్రీకాకుళంలో కళాకారులకు సన్మానం

శ్రీకాకుళం, జనవరి 18— శ్రీకాకుళం నటరాజ కళాసమితివారి 6వ వార్షికోత్సవం ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామిగారి అధ్యక్షతను జరిగినది. పట్టణంలో ప్రముఖులు, ప్రజలు సుమారు ఆరువేలమంది హాజరయ్యారు.

నటరాజ కళాసమితి కార్యదర్శి శ్రీ వెంకటాప్రగడ శివరావు సదస్యులకు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలోనే "పంజరం" నాటక రచయిత శ్రీ ఆవసరాల సూర్యారావుగారికీ, సుప్రసిద్ధ సినిమా నటులు, నటరాజ కళాసమితి సభ్యులు అయిన శ్రీ జె. వి. రమణమూర్తిగారికి సన్మానముకూడా జరిగింది.

శ్రీ సూర్యారావుగారికి శ్రీ తిమ్మరాజు వెంకటశివరావు శ్రీ రమణమూర్తిగారికి శ్రీ ఆరవల్లి లక్ష్మీనారాయణాచార్యులుగార్లు సన్మాన పత్రాలు సమర్పించారు. విశాఖపట్నం వాస్తవ్యులు, వాణిజ్య ప్రముఖులు శ్రీ కె. ఎస్. దత్తుగారు సమితి తరఫున సూర్యారావు, రమణమూర్తి గార్లకు పండిత శాలువలు కప్పి, ఆల్బాస్లేటు యిచ్చి సత్కరించారు. పరిగ్రహీతలు ఉచితంగా జవాబు చెప్పారు.

తర్వాత 'పంజరం' నాటకం ప్రదర్శింపబడ్డది. శ్రీమతి రాధాకుమారి, జొన్నలగడ్డ సోమయాజులు, శ్రీరామమూర్తి, గరిమెళ్ళ రామమూర్తి ప్రభృతులు రమ్యంగా నటించారు. ప్రేక్షకులు కడుపుబ్బిపోయినట్లు నవ్వారు. నటరాజ కళాసమితి నటుల నటనా నైపుణ్యమును శ్రీ గోపాలస్వామిగారు కొనియాడారు.

మంగళగిరి మండలికాంగ్రెసు కర్తవ్యం

మంగళగిరి, జనవరి 17— మంగళగిరి కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ డి. సీతారామయ్య అధ్యక్షతన సమావేశమై మండలి కాంగ్రెసు ప్రతి వార్డులోను డివిజనల్ కమిటీలను కొంతమంది కార్యకర్తలను ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి తిరిగి ప్రజల యిబ్బందులను తెలుసుకొని మండలి కాంగ్రెసుద్వారా ప్రజలకు సౌకర్యాలు కలుగజేసి, ప్రజల యిబ్బందులు తొలగించుటకు గత రెండు సంవత్సరాల క్రిందట చేసిన తీర్మానాన్ని అమలుపర్చి, ప్రజలతో వున్న సత్సంబంధ పెరిగించి, ప్రజలకు కాంగ్రెసుయందు విశ్వాసం కలుగునట్లు తగు చర్య తీసుకొనవలసిందిగా మండలి కాంగ్రెసును కోరారు.

అమ్మకంపన్ను చట్టసవరణకు కావలివర్తకుల నిరసన

కావలి, జనవరి 14— స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో నేడు వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ వెంటా ఆనవయ్యగారి అధ్యక్షత క్రింద స్థానిక వర్తక ప్రముఖుల సమావేశమై ప్రభుత్వం క్రొత్తగా తలపెట్టిన అమ్మకం పన్ను చట్ట సవరణకు తీవ్ర వైముఖ్యాన్ని ప్రకటించారు. శ్రీ చక్కా సత్యనారాయణ గుప్త, వోరుగంటి వెంగయ్య, గోనుగుంట్ల నరసింహం, పొన్నూరి వెంకటరత్నం, కొత్త శేషయ్యగార్లు చట్టంలోని లోపాలను వివరించి, దీన్ని అమలుపరచుట వివేకవంతమగునది కాదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే చట్టాన్ని ఉపసంహరించుకోవలసినదిగా కోరుతూ తీర్మానం చేశారు.

రేడియో

జనవరి 22, శుక్రవారం

విజయవాడ 357.1 మీ.

ఉదయం : 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 7—40 గాంధీచర (హైదరాబాద్‌నుండి రిలే), 8—00 అం. వా., 8—15 హిం. వా, మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమం, 1—00 విస్సాకొట్ల లక్ష్మీనరసమ్మ, 1—30 సుగమ సంగీత్, 1—50 తె. వా., 3—30 శ్రోతలు కోరిన పాటలు, 3—45 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు, 4—15 వాతావరణ సూచన. సాయంత్రము, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 1—00 తె.వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 టి. బృంద, టి. ముక్త, (మద్రాసునుండి రిలే), 9—00 అం. వా., 9—15 హైదరాబాద్ బి వలె, 10—00 విస్సాకొట్ల లక్ష్మీనరసమ్మ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం : 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—0 తె. వా., 7—15 కె.పుష్ప, 7—40 గాంధీవర్చ 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 రాధా జె. సుజీర్: భజన్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 స్త్రీల కార్యక్రమము, (హిందీ), 1—30 రాధా జె. సుజీర్: భజన్, 1—50 తె. వా., 2—00 కానూన్ వాద్యము, నిలయ విద్వాంసుడు, 2—10 ఉ. వా., 2—20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుండి రిలే), సాయంత్రము, 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 రూపకము (ఉర్దూ), 6—45 ప్రసారగీత్, 7—00 తె.వా., 7—15 గాంధీవర్చ, 7—30 మద్రాసు ఎ వలె, 9—00 అం. వా., 9—15 ఉ. వా., 9—30 ప్రకటింపబడును, 9—45 గోవిందరావ్ దంతాలే: హిందూస్థానీ గాత్రసంగీతం 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం, 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 కె. పుష్ప, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వి. బి. సీతారాయ్: వీణ, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 అం.వా. 9—15 ఆధారవిద్యావిధానము పైన ప్రాథమిక పాఠశాలలను సమాయత్తము చేయుట ప్రసంగము, 9—25 విరామసంగీతము, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం : 6—55 మంగళగానం, 7—15 త. వా., 7—30 తిరుప్పావై, 8—00 మధుగీతం. మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, వి. పి. రాజేశ్వరి, ఎన్. ఎల్. గానసరస్వతి, 2—00 త. వా., 2—40 వాతావరణ సూచన, సాయంత్రము: 5—30 ముఖవీణ: నిలయవిద్వాంసుడు, 6—00 భజన్, 7—15 త. వా., 7—30 టి. బృంద, టి. ముక్త, టి. అభిరామసుందరి వయొలిన్, గురువాయూర్‌దొరై: మృదంగం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 10—వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం : 6—55 మద్రాసు ఎ వలె, 7—00 త. వా., 7—15 సంగీతమంజరి, 8—30 మద్రాసు ఎ వలె 8—00 ఆ. వా. మధ్యాహ్నం : 12—30 మద్రాసు ఎ వలె, 1—00 కదంబం, 1—30 అం. వా., 1—40 గానమంజరి 2—10 మద్రాసు ఎ వలె, 2—40 వాతావరణసూచన 5—50 స్థానికప్రకటనలు, వాణిజ్య వార్తలు, (ఆంగ్లమున), 6—00 అం. వా., 6—05 మద్రాసు ఎ వలె, 6—15 ఎ. ఆర్. కణ్ణన్, 7—00 త. వా., 7—15 సంగీతమాల, 7—30 మద్రాసు ఎ వలె, 9—00 అం. వా., 9—25 వాద్యసంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

ఆంధ్రా సెనేటుకు ఎన్నిక

కృష్ణాజిల్లా స్థానిక సంస్థ నియోజకవర్గంనుండి

బందరు, జనవరి 19 :— కృష్ణాజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి ఆంధ్రా సెనేటుకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో రిటర్నింగు ఆఫీసరు శ్రీ కె. సింహాద్రిగారు నిన్న ఫలితాలను ప్రకటించారు.

శ్రీ వెలుకూరి పిచ్చయ్య (కమ్యూనిస్టు) 426 వోట్లతో ఎన్నుకోబడ్డారు. శ్రీ పాతూరి కృష్ణమూర్తి (కాంగ్రెసు) కు 424 వోట్లు వచ్చాయి. పాడువోట్లు 8 వున్నవి. వోటర్లకు బ్యాలెట్ పేపర్లు పంపిణీలో ఏదో తికమక జరిగి వుంటుందని, అందుచేతనే తప్పకుండా గెలుస్తారనుకున్న కాంగ్రెసు అభ్యర్థికి రెండు వోట్లు మాత్రమే తక్కువవచ్చి ఓడిపోవడం సంభవించివుంటుందని ఇచ్చటి కాంగ్రెస్ వర్గాలవారభిప్రాయపడుతున్నారు.

హైదరాబాద్, జనవరి 19:— జనరల్ సేల్స్‌టాక్సు చట్ట సవరణలకు అసమ్మతి సూచకంగా నల్గొండజిల్లా సూర్యాపేటలోని 300 మంది వర్తకులు నిన్న హర్తాళ్ జరిపారు. ఆంధ్రప్రదేశ్ ధాన్యం వర్తకుల సంఘం ఆదేశానుసారం ఈ హర్తాళ్ జరుపబడింది.



ఆంధ్ర, కేరళస్టేట్‌లోని మలబార్‌జిల్లా, మూడు దక్షిణజిల్లాలు రామనాడ్, మధురై తిరునెల్వేలి మినహా మద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు: ఈశ్వరన్ ఏజన్సీస్, 49 బందరు వీధి, మద్రాసు-1.







మజ్దూర్ సంఘ సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక వార్త

శ్రీ గోవిందసింగ్ ప్రకటనను శ్రీ గోవిందాచారి ఖండిస్తున్న వైనం

హైదరాబాద్, జనవరి 19:— మజ్దూర్‌సంఘానికి చెందిన 60 వేలమంది సభ్యులు కాంగ్రెస్‌లో చేరగలరని మజ్దూర్ సంఘం ఉపాధ్యక్షుడు గోవిందసింగు చేసిన ప్రకటనను, మజ్దూర్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. గోవిందాచారి నేడు ఖండించారు.

మజ్దూర్ సంఘంలో 30,000 మంది కంటె ఎక్కువ సభ్యులు లేరనీ, స్వేచ్ఛాయుత ట్రేడ్‌యూనియన్ ఉద్యమంలో మజ్దూర్ సంఘంకు విశ్వాసం వున్నదనీ గత ఇరవై సంవత్సరాలతో మారాజకీయ ప్రాబల్యానికి సంఘ సభ్యులు ప్రభావితులు కాలేదనీ శ్రీ గోవిందాచారి వెల్లడించారు.

ఉగాండాలో హత్యలు, గృహదహనాలు

కంపాలా (ఉగాండా), జనవరి 19:— ఉగాండాలోని బుకేడీజిల్లాలో ముగ్గురు నాయకులను ప్రజలు నేడు కొట్టి హింసించి, చంపివేశారు.

ఒక నాయకునిభార్యకూడా చంపివేయబడ్డట్టు తెలుస్తున్నది. హింసాకృత్యాలకు పాల్పడిన జనసమూహాలపై పోలీసులు కాల్పులు జరిపారు. అయితే, ఎవరికీ ప్రాణాపాయం సంభవించలేదు.

జిల్లాలో పన్నుల వసూళ్ళు పురస్కరించుకుని జరుగుతున్నఆందోళన సందర్భంగా నేడు ఈ హింసాకాండ జరిగినది. ఉగాండా తాత్కాలిక గవర్నర్ ఛార్లెస్ హార్ట్‌వెల్ మొత్తం జిల్లా అంతటినీ నేడు కల్లోలితప్రాంతంగా ప్రకటించాడు.

జిల్లాలో అనేకచోట్ల ప్రజలు ఇంకా గుంపులు గుంపులుగా చేరుతున్నట్లు నేటిరాత్రి వార్తలు వచ్చాయి. నాయకుల ఇండ్లు అనేకం తగులబెట్టబడ్డాయట.

ఈ హత్యలు, గృహదహనాలపై దర్యాప్తు జరుపడానికిగాను కొందరు డిటెక్టివ్‌లు అక్కడికి తరలి వెళ్ళారు.

సమితుల, పరిషత్తుల లక్ష్యసాధనకు సమైక్య కృషి

విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) మదనపల్లి, జనవరి 20 :— సమితుల, పరిషత్తుల లక్ష్యాల సాధనకు సభ్యులు కృషి చేయాలని విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు తంబళ్ళపల్లి మాధ్యమిక పాఠశాల భవనాలకు ప్రారంభోత్సవంచేస్తూ విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి కావటం, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకావటం ఆంధ్ర ప్రదేశ్‌కు గర్వకారణం.

శ్రీవెంకట సుబ్బారెడ్డి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. కుమారి సుమిత్ర ప్రార్థన చేసింది. సమితి అధ్యక్షుడు శ్రీ కె. నరసింహారెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎస్. పెద్దారెడ్డి, స్కూలు కమిటీ అధ్యక్షుడు శ్రీ రఘునాథరెడ్డి గారలు స్వాగతపత్రం సమర్పిస్తూ మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాల స్థాయికి పెంచాలని కోరారు.

మంత్రి శ్రీ పట్టాభిరామారావు పండిత జవాహర్‌లాల్ నెహ్రూ విధానాన్ని ప్రజలందరూ బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. స్కూలు స్థాయి పెంచే విషయంలో మంజూరు చేస్తుందన్నారు.

బ్లాక్ డెవలప్‌మెంటుఆఫీసరు శ్రీ నారాయణం రాజు వందన సమర్పణ చేశారు. మదనపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

మంత్రి ఇక్కడనుండి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు.

లక్సెట్టిపేటలో గోదావరిస్నానఘట్టం

ఆదిలాబాదు, జనవరి 15 :— ఆదిలాబాద్ జిల్లాకలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి, ఐ. ఎ. ఎస్. లక్సెట్టిపేటలో గోదావరి స్నానఘట్టానికి యీనెల 15వ తేదీన శంకుస్థాపన చేశారు. జిల్లాబోర్డు దీనికి 5 వేల రూపాయిలు మంజూరు చేసింది. ఆదిలాబాద్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎ. ఎ షఫీయుల్లాఖాన్, ఐ. పి. ఎస్. లక్సెట్టిపేట పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ కృష్ణారావు, ఉపాధ్యక్షుడుశ్రీ రత్నాకరరావు హాజరయ్యారు.

రాజభవనం వార్తలు

హైదరాబాదు, జనవరి 19— రిచ్చర్డ్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు రావు బహద్దూర్ వి. భుజంగరావు, కేంద్ర ఆదాయ వ్యయ శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి, పంజాబు శాసనమండలి కార్యదర్శి శ్రీ ఆర్. ఎల్. నిరోలా, పంజాబు శాసనసభ కార్యదర్శి డాక్టర్ కుల్‌దీప్ చాంద్‌బేదీ రాజభవనంలో ఆతిథ్యం స్వీకరించారు.

రాజభవనంలో జరిగిన మహిళా వైద్యశాల సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశానికి శ్రీమతి లలితానవాబ్ అధ్యక్షత వహించారు.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 20:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	148.25
ఇండియన్ ఇనుము	రు.	22.24
బంగారం (మాఖం)	రు.	132.19
వెండి (మాఖం)	రు.	215.50
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	760·75
ఆముదాలు (మే)	రు.	173.00
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	206.00
లిన్‌సీడ్ (మే)	రు.	34.37
ప్రత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	148.50
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		21.94

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 20:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	202.00
పీనట్	196.00 నుండ 197.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడీ	367.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్విలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుసెనగపిట్టు (160 పౌనుల బస్తా)	26—75

మద్రాసు బులియన్ మార్కెట్టు

మద్రాసు, జనవరి 20:—

సావరన్ (చిల్లర ధర)	85-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	134-8-0
మూసా బంగారంరెడీ (తులం)	131-8-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	218-8-0
,, (చిల్లరధర 1 (తులం)	2-3-6

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 20:—

	రూ. న్యా.
బంగారం మూసా	132.00
సావరిన్	85.00
వెండి 100 తు.	212.00
వెండి 1 తు.	2.12

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 20.-

బంగారం రెడీ	రు 132—12—(
,, ఫార్వర్డు	132—0—(
వెండి రెడీ	214—3—0
,, ఫార్వర్డు	214—15—0
సావరిన్	83—0—0

వెండితెర నవల వెల: 0—60 న. పై. (పోస్టేజి అదనం) ప్రతులకు విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ—2.

Printed and Published by S. V.Swami, B.A., at The Andhra PrabhaPress, Gandhinagar, VIJAYA-WADA-2. Editor: NeelamrajuVenkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY — ఉదయం — SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND CHITTOOR

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 22
6 పేజీలు వెల : ఏడు నయాపైసలు
విజయవాడ: శుక్రవారం
22-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 90/573

స్వచ్ఛంద సహకార సేద్యం

పూర్ణియా, జనవరి 20:— ఇక్కడకు సమీపానగల జలసార గ్రామంలోని 148 కుటుంబాలవారు తమ తాలూకు మొత్తం 214 ఎకరాలు కలిసికట్టుగా సహకారపద్ధతిని సాగుచేసుకోటానికి నిర్ణయించుకున్నారు.

ఆ గ్రామ చావడిలో జరిగిన బహిరంగసభలో ఈ నిర్ణయాన్ని బీహార్ గ్రామ పంచాయతీల శాఖ మంత్రి శ్రీ హృదయ నారాయణ చౌదరి ప్రశంసిస్తూ సహకార సేద్యం ద్వారా మాత్రమే ఉత్పత్తిని పెంపుచేసుకునేందుకు సాధ్యమవుతుందన్నారు.

ప్రజాస్వామ్య సార్థక్యతకు అధికార వికేంద్రీకరణం అవసరం

హైదరాబాద్ సభలో లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ వివరణ

"పార్లమెంటరీ విధాన సాఫల్యానికి బలమైన ప్రతిపక్షం వుండాలి"

శాసన సభాపతుల సమావేశం ప్రారంభం

హైదరాబాద్, జనవరి 21:— **ప్రజాస్వామ్యాన్ని సార్థకం కావించి నియంతృత్వ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు లేకుండా చేయడానికి గ్రామస్థాయి వరకు అధికార వికేంద్రీకరణ జరపడం అవసరమని లోకసభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ నేడిక్కడ పేర్కొన్నారు.**

భారతదేశంలోని శాసనసభల అధ్యక్షాధికారుల 25 వ మహాసభకు శ్రీ అయ్యంగార్ అధ్యక్షత వహిస్తూ స్వయం పరిపాలనలో గ్రామస్థులు పాల్గొనడానికి అవకాశమిస్తే నియంతృత్వ ప్రభుత్వం ఏర్పడడానికి వారు తేలికగా అవకాశమివ్వబోరని తెలిపారు.

శ్రీ అయ్యంగార్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"మన ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థలో కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య అధికార విభజన జరిగింది. అదేవిధంగా రాష్ట్రాల అధికారులనుకూడ జిల్లాలకు, గ్రామాలకు పంపకం చేయాలి. వివిధ స్థాయిలలో ప్రత్యేకమైన విషయాలపై స్వయం నిర్ణయాధికారాలతో ప్రజా ప్రభుత్వం వుండాలి. పరిపాలనా వ్యవస్థలో ఏ భాగంలోనైనా ఒక్క వ్యక్తిగాని, వర్గంగాని నిరంకుశాధికారాన్ని చెలాయించకుండా నివారించడానికి ఇదొక్కటే మార్గం.

"అధికార వికేంద్రీకరణకు చర్యలను తీసికొన్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. రానున్న సంవత్సరాల గ్రామ పంచాయతులకు విపులాధికారాలు అప్పగించగలరని ఆశిస్తున్నాను. జిల్లా పరిషత్తులు, పంచాయితీలు స్థానిక వ్యవహారాలలో జిల్లా, స్థానిక శాసన సభలుగా వ్యవహరించాలి. వివిధ జిల్లాల కృషిని సమన్వయపరచి, సమిష్టి కార్యక్రమాలను నిర్వహించే బాధ్యతలు మాత్రమే రాష్ట్రానికి వుండాలి.

"ఆవిధమైన ఏర్పాట్లు జరిపితే మన ఫెడరల్ వ్యవస్థ స్వయం నిర్ణయాధికారంగలకేంద్ర, రాష్ట్ర, జిల్లా, గ్రామ పరిపాలనా కేంద్రాలతో కూడినవ్యవస్థగా రూపొందగలదు. ఇట్టి ప్రయోగము మనదేశానికి క్రొత్తకాదు. పూర్వం గ్రామ రిపబ్లిక్‌లు వుండేవి. అవి పరిపాలనా వ్యవస్థకు సుస్థిరతను చేకూర్చేవి. దేశ రాజకీయ వ్యవస్థలో నిరంతరం మార్పులు జరిగినప్పటికీ అవి నిరాఘాటంగా వర్థిల్లుతూ వచ్చినవి.

ప్రజాస్వామ్య జీవిత విధానం భారత దేశానికి అవసరమేకాక ప్రపంచ మంతటికీ దానిని విస్తరింప జేయడం ఆత్యవసరం. అదృష్టవశాత్తు మనదేశంలో ప్రజాస్వామ్యం వేళ్ళు నాటుకొంటున్నవి. అయితే ఇక్కడకూడ దానిని శక్తివంతం చేయడానికి ప్రజాస్వామ్య భావాన్ని, సంస్థలను గ్రామాలకు విస్తరింపజేయాలి.

"దాదాపు అన్ని రాష్ట్రాలలోను ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతం గాకా కేరళలో మాత్రం ఈ ప్రయోగానికి ప్రతిబంధకం ఏర్పడడం విచారకరం. ఆ రాష్ట్రంలో కూడ వచ్చే ఎన్నికల సుస్థిర ప్రభుత్వ స్థాపనకు దోహదమిచ్చి, సర్వతో ముఖాభివృద్ధిసాధనకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడడానికి తోడ్పడగలవని ఆశిస్తున్నాను.

"మనదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అఖండ విజయాన్ని పొందాలంటే కేంద్రంలోను, రాష్ట్రాలలోను క్రమబద్ధమైన ప్రతిపక్షం వర్ధిల్లడం అవసరం. ఇప్పటి పార్లమెంటులో ప్రతిపక్షానికి తగినంత బలంలేదు. పార్లమెంటరీ విధానంలో ప్రతిపక్షం సమర్థంగా వ్యవహరించాలంటే తగిన సంఖ్యా బలాన్ని, స్వతంత్ర విధానాన్ని కలిగివున్నదై అధికార పక్షం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినపుడు అధికారాన్ని స్వీకరించ దానికి సిద్ధంగా ఉండాలి. ప్రతిపక్షం చిన్న చిన్న గ్రూపులుగా వున్నప్పుడు చేసే విమర్శలు బాధ్యతారహితంగావుంటాయి. విచ్ఛిన్నకరమైన పోకడలను అనుసరిస్తాయి.

"ప్రతిపక్షం బలాన్ని ప్రభుత్వం కృత్రిమంగా పెంపజాలదు. అంతేకాకుండా ప్రభుత్వపక్షం తన బలంలో కొంతభాగాన్ని ప్రతిపక్షానికి ఇవ్వజాలదు. కాని శాసనసభలను ముందుకు వచ్చే అన్ని ప్రధాన విషయాల గురించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రతిపక్షంలోని గ్రూపుల నాయకులతో సంప్రదింపులు జరపవచ్చు. అది ప్రతిపక్షం సభ్యుల మనస్సులలో సంతృప్తి భావం కలిగించడానికి తోడ్పడగలదు. [illegible] శాఖలను సంబంధించిన వ్యవహారాలపై సలహా ఇవ్వడానికి స్థాయీ సంఘాలను ఏర్పాటు చేయవచ్చు. [illegible] కూడిన స్థాయీ సంఘంతో మంత్రి సంప్రతింపులు జరిపితే, సభలో ఆ విషయాలపై వివాదాలను తొలగించవచ్చు.

దేశంలో జరిగే సమ్మెలకు శాసన సభ్యులు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాని పార్టీలు కారాదు. ప్రతిపక్షం సభ్యులు తమ వాదాన్ని గురించి ప్రభుత్వానికి నచ్చచెప్పలేకపోయినప్పుడు తాము స్వయంగా ప్రత్యక్ష చర్యకు ఉద్యమించడం కాక శాసనసభ వెలుపల తమ వర్గానికి చెందిన వారిచేత ప్రత్యక్ష చర్యను జరిపించడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధం.

పార్లమెంటు పట్ల ప్రజలకుగల గౌరవాభిమానాలపై పార్లమెంటరీ ప్రజాస్వామ్య భద్రత ఆధారపడి వుంటుంది.

శాసనసభల్ల సభ్యులు కేవలం తమ ప్రయోజనాలకు, తమ నియోజక వర్గాల అభిప్రాయాలకు మాత్రమే ప్రాతినిధ్యం వహించడం చాలదు. వారు ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించాలి. అప్పుడే వారు తమచుట్టూ జరుగుతున్న దేమిటో తెలుసుకుంటారు. వారిలో దేశ పరిపాలనపట్ల శ్రద్ధాసక్తులు పెంపొందగలవు.

సభ్యులు సమావేశాలకు హాజరుకావడానికి ఎంత ప్రాధాన్యత కలదో సభలో వారి ప్రవర్తనకు కూడ అంత ప్రాధాన్యత వున్నది. వ్యక్తిగత ఉద్రేకాలను, ఆవేశాలను ప్రదర్శిస్తే శాసనసభ పవిత్రతకు భంగం వాటిల్లగలదు.

'శాసనసభ అధ్యక్షులకు నిరంతరం బాధ కలిగించే విషయాలకి విచక్షణా రహితంగా వాయిదా తీర్మానాలను ప్రతిపాదించడం ఒకటి. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కేంద్రంలోను, రాష్ట్రాలలోను బాధ్యతాయుత ప్రభుత్వాలు నెలకొన్నప్పుడు వాయిదా తీర్మానాలకున్న ప్రాధాన్యత తగ్గింది.

"పార్లమెంటరీ విధుల నిర్వహణలో శాసనసభల సభ్యులకు సంపూర్ణ రక్షణ కల్పించడం పార్లమెంటరీ ప్రభుత్వం సాఫల్యానికి కావలసిన ప్రధాన అవసరాలలో ఒకటి. శాసనసభ సభ్యులు స్వేచ్ఛా వాతావరణంలో ఎట్టి ప్రతిబంధకాలు లేకుండా పనిచేయడానికి అవకాశాలు కల్పించాలి.

పార్లమెంటు సభ్యులకుగల సౌకర్యాలగురించి ప్రస్తావిస్తూ, పశ్చిమబెంగాల్ శాసనసభ్యులకు కూడ రైల్వే ప్రయాణ సౌకర్యాలను పరిమితంగానైనా కల్పించడం సంతోషకరమని శ్రీ అయ్యంగార్ తెలిపారు.

"పార్లమెంటు సభ్యుల, ఇతర శాసన సభల సభ్యుల సౌకర్యార్థం నిధిని ఏర్పాటు చేయుడం అవసరమని నేను భావిస్తున్నాను. బ్రిటన్‌లో కామన్సు సభ్యుల నిధి పద్ధతిని అనుసరించి ఒక నిధిని ఏర్పాటుచేశారు. అది రిటైర్డు పార్లమెంటు సభ్యులకు సహాయం చేయడానికి వినియోగింపబడుచున్నది అని శ్రీ అయ్యంగార్ తెలిపారు.

వివిధ రాష్ట్రాలలో శాసన సభ సంఘాలను ఏర్పాటు చేసుకొని భారత పార్లమెంటరీ సంఘానికి అనుబంధం చేయాలని ఆయన తిరిగిశాసన సభల సభాపతులకు సలహా ఇచ్చారు.

కష్టపడి జీవించ దలచిన కబోదులు

ఖమ్మంమెట్టు, జనవరి 19 :— ఖమ్మం పట్టణంలో జన సమర్థంగల ప్రదేశాలలో శ్రీ అడపా రామదాసు, శ్రీ నరసింగు గోపాలం అనే అంధులు 'ఆంధ్రప్రభ', 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' అమ్మి, దానిపై వచ్చేకమీషన్ డబ్బుతో తమ జీవన భృతిని సంపాదించుకొంటున్నారు. భిక్షాటన వృత్తి చాలా నీచమైన వృత్తిగా భావించితిమని, నేత్రాలు లేకపోయినప్పటికీ భగవంతుడు కాళ్ళు చేతులు స్వాధీనంలో నుంచినందుకు కష్టపడి జీవించుటయే తమ లక్ష్యమని, అందుకే ఈపని చేసుకొని జీవిస్తున్నామని తెలియజేశారు.

ఆల్జీరియా పట్ల డిగాల్ విధానం

పునరుద్ఘాటిస్తూ ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయం

పారిస్, జనవరి 21 — ఆల్జీరియాలో నెలకొనివున్న ఉద్రిక్తత దృష్ట్యా ఆల్జీరియాకు సంబంధించినంత వరకు ప్రెసిడెంటు డిగాల్ "స్వయం నిర్ణయాధికార విధానాన్ని" అమలు చేయాలని, ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రెసిడెంట్ నిర్దేశించి, ప్రభుత్వం నిశ్చయించి, పార్లమెంటు ఆమోదించిన విధానంలో విశ్వాసాన్ని శ్రీ డిగాల్ అధ్యక్షతను సమావేశమైన ఫ్రెంచి మంత్రి మండలి పునరుద్ఘాటించింది.

నిరాయుధులైన పౌరులపైన ఆల్జీరియా జాతీయవాదులు జరుపుతున్న దౌర్జన్యకాండవల్ల ఆల్జీర్స్ నగరంలో ఉద్యమం ప్రారంభమైంది.

పెద్ద పెద్ద నదులను కలపడానికి పథకం

పరిశీలనకై సంఘం నియామకం

విద్యుచ్ఛక్తి సరఫరాకు ఒకేసంస్థ ఏర్పాటు ఆలోచనలోకలదని కేంద్ర మంత్రి హాతీ వెల్లడి

మద్రాసు జనవరి, 21:— దేశంలోగల పెద్దనదులన్నింటిని కాల్వలద్వారా కలపటం గురించి పర్యాలించటానికి కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించినదని కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ జైసుక్ లాల్‌హాతి నేడిక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు.

దేశంలోని వివిధ రాష్ట్రాలలోగల విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లనన్నింటినీకలిపి ఒకేపెద్దగ్రిడ్ ఏర్పాటుచేయాలనికూడా కేంద్రప్రభుత్వం వాంఛిస్తున్నదని ఆయన తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం నియమించిన సంఘం ఇతర నిపుణులతోపాటు సమీపంలో ఏదవల్లపై రవాణా, రాకపోకలను అభివృద్ధిచేయటానికి తీసుకోవలసిన చర్యలను గురించి కూడా ఆలోచించగలదని శ్రీ హాతీ చెప్పారు.

వివిధ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి పథకాల ఏకీకరణ దాక్షిణాత్యంలో మొదటి మెట్టుగా మూడవ ప్రణాళికాకాలంలో మద్రాసు, ఆంధ్ర, కేరళ విద్యుచ్ఛక్తి పథకాల ఏకీకరణ ప్రతిపాదన కలదని ఆయన వెల్లడించారు.

శ్రీ హాతీ నేడు ఇక్కడనుంచి విమానంలో ఢిల్లీ వెళ్లారు.

అంతకుముందు శ్రీ హాతీ వివిధ రాష్ట్రాల మంత్రులతో కలసి మద్రాసురాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పథకాలుగల ప్రదేశాలన్నీ పర్యటించారు.

రు.35 కోట్లతోపూర్తికానున్న కుందా ప్రాజెక్టుని వారు నిన్న దర్శించారు. వీరు నిన్న మంగళవారంనాడు ఉదకమండలం వచ్చి, పైకారా, గ్లెన్ మోర్గాన్ ప్రాజెక్టులవద్దకుకూడా వెళ్లి చూశారు.

ఢిల్లీ డ్యూరాండు కప్పు ఫుట్‌బాల్ ఫైనల్సులో కలకత్తా మోహన్ బాగన్ జట్టుకూ, మహమ్మడన్ స్పోర్టింగు జట్టుకూ ఇటీవల జరిగిన పోటీలో మోహన్ బాగన్ జట్టు గెల్చింది. ఈ జట్టులో ఆడి గోలు చేసిన విశాఖపట్టణం స్పోర్ట్సుమెన్‌క్లబ్ ఆంధ్రి ఆటకాడు శ్రీ ఎస్. వరహాలు ఆటకుముందు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌తో కరచాలనం చేసినప్పటి చిత్రం.

కమ్యూనిస్టులు తిరిగి అధికారంలోకి వస్తే మొత్తం దేశానికే ముప్పు

కేరళప్రజలు వారికి 'మరచిపోలేని గుణపాఠం' చెప్పాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డి విజ్ఞప్తి

ఎర్నాకులం జనవరి 20:— **"కేరళలో జరుగనున్న ఎన్నికలయుద్ధం కేవలం ఒక్క ఆ రాష్ట్రానికి సంబంధించినదిమాత్రమే కాదు. కమ్యూనిస్టు ప్రమాదంనుంచి మొత్తం దేశాన్ని రక్షించటానికి జరిగే యుద్ధం అది. కేరళ ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి రానున్న ఎన్నికల్లో వారిని ఘోరంగా ఓడించటంద్వారా కమ్యూనిస్టులకు "మరచిపోవని గుణపాఠం చెప్పాలని" కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు కేరళ ఓటర్లందరికీ విజ్ఞప్తి చేశారు.**

1955 ఎన్నికల్లో ఆంధ్రప్రజలు కమ్యూనిస్టులకు ఏవిధంగా గుణపాటం చెప్పారో, కేరళ ప్రజలుకూడ ఈనాడు అదేమాదిరి వారికి మరిచిపోలేని గుణపాటం చెప్పాలని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

కేరళ ఎన్నికలసందర్భంగా వారంరోజులు పర్యటనార్థమై వచ్చిన శ్రీ సంజీవరెడ్డిగారు నేడు ఎర్నాకులం జిల్లాలోని ఆరు నియోజకవర్గాలను దర్శించి ఆయాచోట్ల బహిరంగసభల్లో ప్రసంగించారు. దారిప్రక్కన మూగిన జనసమూహాలను ఉద్దేశించి కూడా అనేకచోట్ల ఆయన ప్రసంగించారు. దాదాపు ఎనిమిదిగంటలపాటు సాగిన ఈ కార్యక్రమం నేటి అర్ధరాత్రితో ముగిసినది. శ్రీ సంజీవరెడ్డిగారు వెళ్ళినచోటల్లా రోడ్లప్రక్క, బహిరంగ సభల్లోను ప్రజలు తండోపతండాలుగా జేరి ఆయనకి ఘన స్వాగతం ఇచ్చారు.

కేరళ ప్రజలను ఉద్దేశించి శ్రీ సంజీవరెడ్డిగారు ఇలా అన్నారు:

"ఈ ఎన్నికల్లో తిరిగి కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చినట్లయితే దేశానికి ఎంతైనా ముప్పు ప్రమాదం ఉన్నది. అధికారంలో ఉన్న పార్టీగా కేరళలో కమ్యూనిస్టులు తిరిగి స్థానం సంపాదించటం జరిగినట్లయితే ప్రజాస్వామ్యం పూర్తిగా అంతరించటమేగాక దేశం మొత్తంపై కల్లోలం చెలరేగ గలదు."

కమ్యూనిస్టులకు ప్రజాస్వామ్యంమీద విశ్వాసం లేదు. దేశంలో ఒక ప్రజాస్వామిక పార్టీగా వారు వ్యవహరించదల్చుకుంటే ప్రజాస్వామ్యాన్ని వారు విశ్వసించాలి. దేశాన్ని ప్రేమించాలి. కాని కమ్యూనిస్టులు అలా కాకుండా ప్రజాస్వామ్యానికి శత్రువులైన విదేశాలవారితో చేతులుకలిపి వారికి ఏజెంట్లుగా, పంచమాంగ దళంగా వ్యవహరిస్తున్నారని శ్రీ సంజీవరెడ్డిగారు విమర్శించారు.

"వారు పఠించే ప్రజాస్వామ్యం అధికారంలోకి రావటానికి ఉపయోగిస్తున్న ఒక ముసుగుమాత్రమే" అని అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగాలన్నిట్లో ముఖ్యంగా కమ్యూనిస్టులకు పరాజయం సంభవింపచేయటానికిగాను ఓటర్లంతా నూటికి నూరుపాళ్ళ ఎన్నికల్లో పాల్గొనాలనీ, ఆవిషయంలో వారి కర్తవ్యాన్ని గూర్చి పదేపదే ఉద్బోధింఛారు.

కమ్యూనిస్టుపార్టీ చరిత్ర అంతా జాతీయ ప్రయోజనాలకు ద్రోహం తలపెట్టిన సంఘటనలతో నిండిఉన్నది. గాంధి మహాత్ముడినే ఒకప్పుడు వారు అభివృద్ధి నిరోధకుడని అన్నారు. సుభాష్ బోస్‌ను జపాన్‌వాళ్ల ఏజెంటని అన్నారు. జాతీయ లక్ష్యంకోసం పోరాటం సల్పిన ప్రతివ్యక్తినీ కూడా వారు దేశద్రోహిగా చిత్రించారు.

కేరళ ఎన్నికల ఫలితం ఎలా ఉండేదీ ఒక్క భారతదేశమేగాక విదేశాలవారు కూడా ఎంతో శ్రద్ధతో నిరీక్షిస్తున్నారు. కాబట్టి మన దేశ స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సంస్కృతిని పరువు ప్రతిష్ఠలను పరిరక్షించుకోవటానికిగాను కమ్యూనిస్టులకు ఘోర పరాజయాన్ని సంభవింపజేయటంద్వారా కేరళ ప్రజలు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలని శ్రీ సంజీవరెడ్డిగారు ఉద్బోధించారు.

ఈ యత్నంలో హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు తమతమ విభేదాలను విస్మరించి అంతా ఐక్యమై పట్టుదలతో తమపాత్ర నిర్వహించాలి.

మొత్తం దేశం విముక్తికోసం జరుగుతున్న యుద్ధం

"ఇది కేరళ ప్రజలు ఒక్కరే సాగిస్తున్న యుద్ధంకాదు. కమ్యూనిజంనుంచి, కమ్యూనిజం ప్రమాదంనుంచి మొత్తం దేశాన్ని రక్షించటానికి జరుగుతున్న యుద్ధం" అని అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

కాంగ్రెస్, ముస్లింలీగు, పి. ఎస్. పి. ఐక్య సంఘటనసుగూర్చి ప్రస్తావించి దేశాన్ని ప్రేమిస్తున్న ప్రజాస్వామ్య పార్టీలవారంతా 'కమ్యూనిస్టు ప్రమాదాన్ని' పారద్రోలటానికి చేతులు కలిపారు. ఇనుక దాన్ని పురస్కరించుకొని ఈ 'యునైటెడ్ ఫ్రంట్' ఏర్పడిందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు:

"కేరళ బ్రతికి బైటపడితే భారతదేశంకూడా బ్రతికి బైటపడుతుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో కేవలం ఒక్క కేరళకోసంకాక మొత్తం దేశంకోసం పోరాటం సాగిస్తున్నాం. కేరళ ప్రజలు ఇచ్చేతీర్పునుబట్టి ఇండియా భవితవ్యంనిర్ణయించబడుతుంది.

ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టులకు 20 స్థానాలకంటె ఎక్కువరావని శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయం వెల్లడించారు. 1955 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిజంఏడునిలువులలోతున పాతివేయబడిందనీ, తిరిగి కొన్ని దశాబ్దాలదాకా అది తల యెత్తలేదనీ ఆయన అన్నారు. విద్యావంతులు మేధాశక్తి సంపన్నులైన కేరళ ప్రజలుకూడా ఆంధ్రులమార్గాన్నిఅనుసరిస్తారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

స్వతంత్రుల బెడద

కమ్యూనిస్టులు నిలబెట్టిన స్వతంత్రుల విషయంలో కేరళ ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని శ్రీ సంజీవరెడ్డి హెచ్చరించారు. స్వతంత్రులు కమ్యూనిస్టులకంటె ప్రమాదమైనవారు. కమ్యూనిస్టులకు అధమం ఒక సిద్ధాంతమైనా ఉన్నది. స్వతంత్రులకు అటువంటిదేమీ లేదు. దేశానికి వారు ఒక అరిష్టంలాంటివారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెస్‌వారు అధికారంకోసం ప్రాకులాడుతున్నారనే ఆరోపణలను శ్రీ సంజీవరెడ్డి తీవ్రంగా ఖండించారు. దేశానికి, ప్రజలకు సేవ చేయుటంకోసం కాంగ్రెస్‌వాదులు మంత్రిపదవులు వదులుకుంటున్నారని ఆయన అన్నారు.

అధికారంలోకి వచ్చిన సందర్భంలో యునైటెడ్ ఫ్రంటు ఎటువంటి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న విషయంపై విమర్శలకు సమాధానంగా 'బిడ్డ పుట్టకముందే పేరువిషయం ఎవరూ ఆలోచించరని'' శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రస్తుత సమస్య కమ్యూనిస్టులను ఓడించటం ప్రభుత్వం విషయం తర్వాత నిర్ణయించుకోవలసిన సమస్య అని ఆయన అన్నారు.

బెంగుళూరు తీర్మానాలు

గతవారం బెంగుళూర్ కాంగ్రెస్ మహాసభ చేయబడిన మూడు తీర్మానాలు విషయం ప్రస్తావించి భారతదేశంలోని ప్రతివ్యక్తికి చాలా ప్రధానమైనవని ఆయన అన్నారు. ఆర్థికాభివృద్ధి విషయాలపై చేయబడి[illegible] నాన్ని ప్రజలు పట్టుదలతో ఆచరణలో [illegible]

"తమకై దేన్నీ వాంఛించకుండా [illegible] కోసం పనిచేస్తున్నట్టు కమ్యూనిస్టు [illegible] పటం పరిపాటి. కాని దేశంలోఉన్న [illegible] మైన సంపత్తిని అందరికీ పంచిపె

(మిగతా 2 వ పేజీలో)

ఆఫ్గనిస్థాన్‌కు రష్యా సహాయం

జలాలాబాద్ ప్రాజెక్టుకు 2 కోట్ల 24లక్షల డాలర్లు

కాబూల్, జనవరి 20 :— నిన్న సంతకాలు జరిగిన సోవియట్—ఆఫ్ఘన్‌స్తాన్ ఒప్పందం ప్రకారం జలాలాబాద్ ప్రాజెక్టు నిర్మాణానికై 2 కోట్ల 24 లక్షల డాలర్ల సోవియట్ సాంకేతిక ఆర్థిక సహాయం ఆఫ్ఘన్‌స్తాన్‌కు లభిస్తుంది.

దేశపు పంచవర్ష ప్రణాళికలో నిర్మాణంలో జరిగే ప్రాజెక్టులలోకల్లా ఇదే చాలా పెద్దది.

క్రుశ్చేవ్ నుండి నెహ్రూకు ప్రత్యేక సందేశం?

అధ్యక్షుడు శ్రీ వోరోషిలోవ్ అందజేసినట్టు వార్త

న్యూఢిల్లీ, జనవరి 20:— **ఇవ్వాళ మధ్యాహ్నం, సోవియట్ అధ్యక్షుడు శ్రీ వోరోషిలోవ్ భారత ప్రధాని నెహ్రూ అంతర్జాతీయ పరిస్థితులపైన, భారత-సైనా సంబంధాలను గూర్చి పరస్పరాభిప్రాయాలు తెలుసుకొనేందుకు 65 నిముషాలు సమావేశం జరిపారు.**

సోవియట్ అధ్యక్షుడు శ్రీ వోరోషిలోవ్, ప్రధాని నెహ్రూకు సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ వద్దనుంచి ఒక ప్రత్యేక సందేశాన్ని అందజేసినట్లు విశ్వసించబడుతోంది.

సోవియట్ ప్రధానమంత్రి ఇండొనేషియా వెడుతూ న్యూఢిల్లీకి ఫిబ్రవరి 11 వ ప్రాంతాల రాగలరని భావించబడుతోంది.

భారత రాజధానికి విచ్చేసిన ఇంచుమించుగంటలోపున సోవియట్ అధ్యక్షుడు శ్రీ వోరోషిలోవ్, అభివృద్ధి చెందుతున్న భారత — సోవియట్ దేశాల మైత్రి గూర్చి రెండుసార్లు నొక్కి చెప్పటం మాత్రమే గాక, ఆ మైత్రి అభేద్యమైనదనీ అవిచ్ఛిన్నంగా నిలిచివున్న అన్ని అంతర్జాతీయ వివాదాలు శాంతియుత విధానాల ద్వారానే పరిష్కరించుకోవాలనీ చెప్పిన విషయానికి దౌత్య వర్గాలలో భారత—సైనా వివాదం దృష్ట్యాను, రానున్న 'శిఖరాగ్ర' సమావేశం దృష్ట్యాను అధిక ప్రాధాన్య మిస్తున్నారు.

భారత ప్రధాన మంత్రి రేపు మధ్యాహ్నం శ్రీ వోరోషిలోవ్‌కు ఇచ్చే విందు సందర్భంలో వారి సంప్రతింపులు తిరిగి కొనసాగిస్తారని భావించబడుతోంది.

శ్రీ వోరోషిలోవ్ చండీఘర్ సందర్శన

జనవరి 25 వ తేదీని

చండీఘర్, జనవరి 21:— సోవియట్ అధ్యక్షుడు శ్రీ వోరోషిలోవ్ జనవరి 25వ తేదీని చండీఘర్ సందర్శిస్తారు. ఆరోజు ఉదయం గం. 10 లకు విమానంలో వచ్చి విమానాశ్రయంనుంచి నగరానికి రాజభవన్‌కు వెడతారు.

రాష్ట్ర ప్రభుత్వము మంత్రిమండలి శ్రీ వోరోషిలోవ్ గౌరవార్థం విందు చేస్తారు. ఆ తరువాత ఆయన ఢిల్లీకి పయనమై వెడతారు.

గాంధీమహాత్మునికి సోవియట్ అధ్యక్షుని శ్రద్ధాంజలి

సమాధివద్ద పూలమాల సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 21 :— సోవియట్ అధ్యక్షుడు మార్షల్ వోరోషిలోవ్ నేటిఉదయం రాజఘాట్‌కువెళ్లి గాంధి మహాత్ముని సమాధివద్ద పూలమాల ఉంచారు.

చిక్కని నీలిరంగు సూటు ధరించి సోవియట్ అధ్యక్షుడు రాజఘాట్‌కు రావటంతో అక్కడ చేరిఉన్న వేలాదిప్రజలు కరతాళ ధ్వనులు చేశారు. రష్యామంత్రివర్గ మండలి ఉపాధ్యక్షుడు శ్రీ కోజ్లోవ్, సుప్రీమ్ సోవియట్ సభ్యురాలు మడామ్ పురుట్సెవా అధ్యక్షునివెంట వచ్చారు.

సమాధిపై ఉంచటానికి తీసుకువచ్చిన పూలమాలను (చాలాపెద్దగా ఉన్నది) మార్షల్ వోరోషిలోవ్, కోజ్లోవ్ ఉభయులు కలిసి సమాధి అంతర్భాగంలోనికి మోసుకొనివెళ్లారు. సమాధివద్ద దాన్నిఉంచిన తర్వాత తలవంచి ఉభయులూ ఒకనిమిషంపాటు నిశ్శబ్దంగా నిలబడ్డారు.

తర్వాత శ్రీ వోరోషిలోవ్ సమాధి తూర్పు దెసన అంతకుముందే త్రవ్వి ఉంచిన గోతిలో ఒక మొక్కను నాటారు. మొక్కపేరు 'టోటా'. శ్రీ వోరోషిలోవ్ పారతో మట్టి త్రవ్వి గోతిని పూడ్చారు.

వృక్షారోపణ ముగిసిన తరా[illegible] లోవ్ ఇలా అన్నారు: "రష్యా భారతస[illegible] ఈ ఉదయ[illegible] వందుకు[illegible] ఈ [illegible]

అమెరికా ఆర్థికస్థితి

అవిచ్ఛిన్నంగాఅభివృద్ధిచెందగలదని ఐక్ విశ్వాసం

వాషింగ్టన్, జనవరి 20— 1960 లోను తదనంతరంకూడా అమెరికా ఆర్థికవ్యవస్థ అవిచ్ఛిన్నంగా అభివృద్ధి చెందగలదని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ నేడు జోస్యంగా ప్రకటించారు.

ఈ సంవత్సరం అంతర్జాతీయ బాకీల చెల్లింపు పరిస్థితి కొంతమేరకు కాగలదని కూడా ఆయన కాంగ్రెసుకి సమర్పించిన వార్షిక నివేదికలో చెప్పారు.

గత రెండు సంవత్సరాలలో కంటె దిగుమతులు కొద్దిగా పెరుగవచ్చుననీ, ఎగుమతులు విదేశాల సౌభాగ్యంమీద ఆధారపడి పెరగవలసి ఉంటుందనీ కూడా ఆయన అన్నారు.

ఇది ఇలా ఉండగా విదేశాలలో అమెరికా పెట్టుబడులు పెరగవచ్చుననీ, అందుచేతబాకీల చెల్లింపు లోటు 1960 లో కూడా ఎక్కువగానే ఉండవచ్చుననీ ఆయన సూచించారు.

1959 అమెరికా తన బాకీల చెల్లింపులో 4 వేల మిలియన్ల డాలర్లు లోటుపడింది. వచ్చే 12 నెలల్లో యీలోటుని 3 వేల మిలియన్ల డాలర్లకి తగ్గించగల అవకాశం ఉన్నదని అధికారులు అంటున్నారు.



జంటనగరాల వార్తలు

హైదరాబాద్, జనవరి 20— రిపబ్లిక్ దిన పోటీల సందర్భంగా సికింద్రాబాద్ సాంఘిక విద్యాకేంద్రం ప్రదర్శిస్తుంది. జంటనగరాలలోని సారస్వత, సాంస్కృతిక కార్యకలాపాలు కూడా యిందులో వుంటాయి.

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. రామానుజం 18న బేగంపేట మీదుగా పోతూ, ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ జి. రాజలింగం, హైదరాబాద్ శాఖ సాధారణ కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రషీద్ లను కలుసుకొని, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ వార్షిక సమావేశం ఏ తేదీన జరపాలో చర్చించారు.

ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో పెన్న భారతీయ మానె, నవాజ వాయువులశాఖను సందర్శించారు.

ఉద్యోగస్వామ్య పారిశ్రామిక ప్రదర్శన ఉపాధ్యక్షుడూ అయిన శ్రీ కె. వి. రంగారెడ్డి ఉన్నత అధికారులతో కలిసి ఆయనను సందర్శించారు. ఈ విభాగపు నిర్వాహక అధికారి శ్రీ గ్యాన్‌చంద్ గవర్నరుకు సహజవాయువులు, నూనెలు దొరికే ప్రదేశాల పరిశోధన, త్రవ్వటం—మొదలయిన వివిధదశలను వివరంగా చూపారు.

సికింద్రాబాద్ స్పెషల్ జడ్జి శ్రీ ఎం. వి. ఎ. మెదక్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరు బి. ఎడ్విన్ జాన్‌పై ప్రభుత్వసొమ్ము గల్లంతు చేసినట్లు ఆరోపణలు చేసినందుకు లైసెన్స్ ఫీజు రూ. 305—4—0 వసూలుచేసి ఆ మొత్తాన్ని ట్రెజరీలో చెల్లించలేదని ప్రత్యేకపోలీసులు తెలియజేశారు.

జాతీయ ప్రణాళిక క్రింద అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో వుచిత సాంస్కృతిక కార్యక్రమాలను జనవరి 21 నుంచి సమాచార ప్రజాసంబంధాలశాఖ ఆధ్వర్యం క్రింద ఏర్పాటు చేస్తున్నారు.

ప్రణాళిక, సమాచారశాఖల మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, ప్రథమకార్యక్రమం 'గృహ ప్రవేశం' అనే తెలుగు నాటకాన్ని ప్రారంభిస్తారు. ఈ నాటకానికి పద్మశ్రీ స్థానం నరసింహారావు దర్శకత్వం వహిస్తారు. సికింద్రాబాద్, జయశ్రీ నాట్యమండలివారు 21వ తేదీరాత్రి 7 గంటలకు ప్రదర్శిస్తారు.

తెలుగు కవిసమ్మేళనం, స్త్రీ బాలల వినోద కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. వీటి అన్నింటిలోనూ, జాతీయ ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రచారం వుంటుంది.

ఫుట్‌బాల్ పోటీ

హైదరాబాద్, జనవరి 20 :— అఖిలభారత శివకుమార్‌లాల్ చాలెంజి ఫుట్‌బాల్ టూర్నమెంటు ఇక్కడ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సాధారణ కార్యదర్శి శ్రీ ఏ. బి. రాజా అధ్యక్షత వహిస్తారు. ప్రవేశపత్రాలకు గడువుతేదీ మార్చి 15. టూర్నమెంటులో పాల్గొనదలచిన జట్లు తమసంఘాల ద్వారా, అహమ్మద్ మొహియుద్దీన్, గౌరవ కార్యదర్శి, ముల్లా నిఫురా, బేగం బజార్, హైదరాబాదుకు దరఖాస్తులను పంపాలి.

పురపాలకసంఘసభ్యుల కార్యక్రమం

హైదరాబాద్, సికింద్రాబాదు పురపాలకసంఘ సభ్యులు 44 గురు, యీ వారం, సికింద్రాబాదు కార్పొరేషన్ కమీషనర్, శ్రీ ధర్మరాజ బహదూర్ నాయకత్వాన, ఢిల్లీలోని ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనను సందర్శిస్తారు. వీరు శుక్రవారంనాడు ఇక్కడ బయలుదేరుతారు. ఔరంగాబాద్, చండీఘర్, ఆగ్రా, ఇతర ప్రదేశాలను కూడా సందర్శించి వీరు 31 వ తేదీకి తిరిగి వస్తారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవ రెడ్డికి జంటనగరాల కార్పొరేషనులు వుమ్మడిగా జరిపే పౌర సన్మానంలో పాల్గొంటారు.

కబాడీలో కొట్లాట
మహిళా హాకీ జట్టు

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన టూర్నమెంట్సులో, గతరాత్రి చంచల్ గూడా కబాడీ క్లబ్బు సభ్యులూ, కాంతి కబాడీ క్లబ్బు సభ్యులూ, ఆట ముగిసేముందు 5 నిమిషాలసేపు కొట్లాడుకున్నారు. ఈ ఆటలు ప్రదర్శన ఆవరణలోనే జరిగాయి. చంచల్‌గూడా జట్టు 5 పాయింట్లు కోల్పోయిన సమయంలో ప్రతిపక్ష ఆటగానిని పట్టుకొని కొట్టారు. దీనితో అధికారులకు కూడా పరిస్థితి అనివార్యమైంది. ప్రేక్షకులు కలుగజేసుకొని పరిస్థితిని శాంతపరిచారు.

కార్యక్రమం

ఉస్మానియా విశ్వ విద్యాలయ మహిళా హాకీ జట్టు, కుమారి విజయలక్ష్మి మహేంద్ర నాయకత్వాన, యీనెల 21 వ జబల్పూరు బయలుదేరుతుంది. 24 కి జబల్‌పూర్ విశ్వవిద్యాలయం ... నిజాం కదాశాల వ్యాయామ శిక్షకు ... డబ్ల్యు. పెపర్ ఈ జట్టు వెంట ... వెళ్తారు.

... లో, విజయలక్ష్మి మహేంద్ర ... సాయ్, సయీదా మనువూరా, ... సుగుణ

శ్రీ వికారినామ సంవత్సరం
పుష్య బహుళ నవమి
1960 జనవరి 22, శుక్రవారం
బహుళ నవమి రాత్రి 1—33 గం. వరకు
స్వాతి పగలు 2—32 గం. వరకు
వర్జ్యం రా.7—36 ము. 9—06 గం. వరకు

ఆంధ్రప్రభ
1960 జనవరి 22, శుక్రవారం

కర్మయోగి నెహ్రూ

ప్రయాగలో జరిగిన అర్ధకుంభ మేళంలో శ్రీ నెహ్రూ పాల్గొని త్రివేణీసంగమంలో పూజచేసి పూవులూ పళ్లూ అర్పించడం ఒక ముచ్చటైన దృశ్యం.

సనాతన ప్రతినిధి సభా శిబిరంలో సాధుజనుల సమక్షమున ప్రసంగిస్తూ ఆయన, ఇలాంటి ఉత్సవాలు మనదేశపు సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వ సంపదను జ్ఞాపకంచేస్తూ వుంటవన్నారు. అయితే, మంచితో పాటు చెడుగూడా ఈ ఉత్సవాలలో మిళితమై వుంటున్నదనీ, చెడును వర్జించి మంచిని మాత్రమే అనుసరించడం అవసరమనీ ఆయన హెచ్చరించారు.

ఈ హెచ్చరికలోని సామంజస్యం ఎవ్వరూ కాదనలేదు. జాగరూకత లేకపోతే కూడని వెన్నో మన సంప్రదాయాలలో వచ్చి చేరుతూ వుంటవి. ఏవి కూడనివనే విషయంలో అభిప్రాయభేదాలుండవచ్చు. కాని, కూడనితనాన్ని ఎప్పటికప్పుడు కనుగలిగి వర్జిస్తూ, సంప్రదాయానికి మెరుగు పెట్టుకుంటూ వుండడం అత్యావశ్యకం కాదా?

దైవభక్తి అనేదే ఎరుగని నెహ్రూ ఆధ్యాత్మిక విషయాలపై అభిప్రాయాలు ప్రకటించడానికి అనధికారియని అనేవారు వుండవచ్చు. కాని, దైవభక్తిపరుల మనుకొనే చాల మందికంటె కూడా ఆతడు మేలైన ఆస్తికుడని గుర్తించడం అవసరం. దీనిని గుర్తించడం వల్లనే గాంధీజీ ఆయనను తన వారసునిగా ప్రకటించారు. అలా ప్రకటించే అధికారం గాంధీజీకి లేదనగలమా?

దైవం ధర్మం రూపంలో నెహ్రూను నిత్యమూ ప్రేరేపిస్తూ వుంటుంది. లోకానికి మంచి జరగాలనే నిరంతరాకాంక్ష కంటె ఘనతరమైన ఆస్తిక్యం మరేముంటుంది? ధర్మ స్వరూప సాక్షాత్కారం నెహ్రూకు కలిగిన తీరులో ప్రత్యేకత వుంది. అది యీనాటి యుగ ప్రవృత్తికి అనుగుణమైనది.

నెహ్రూ కర్మయోగి. ధర్మమే ఆయన కర్మనిష్ఠను అనవరతమూ ప్రేరేపించేది. ధర్మ కర్మ నిమిత్తమే ఆయన జన్మ. ఆయన భగవంతునికి దూరుడనుకోడం అవివేకం. ధర్మధ్యానమే ఆయనచేసే భగవద్ధ్యానం.

విద్యార్థులదుండగాలు

లక్నోలో మొన్న యూనివర్సిటీ విద్యార్థులు చెలరేగి, వీధిదీపాలు పగలగొట్టారు. రోడ్డు ...ను నష్టపరిచారు. ...రువ్వారు. ...కుండ ...ని తాము కోరు తున్నారు. వారి ఆరోపణలోని సత్యాసత్యములు మాట యెలా వున్నా, విద్యార్థులు ఈ విధంగా ఇరగబడి ఆకతాయితనానికి దిగడం మాత్రం ఎవ్వరూ హర్షించలేరు.

క్రమశిక్షణతో గూడిన వర్తనం విద్యార్థులకు ముఖ్యంగా ఉపాదేయం. విద్యాభ్యాసంలో, తదితర ప్రవృత్తులలో గూడ వారి కిట్టి శిక్షణ అలవడినప్పుడే, వారి భవిష్యత్తేమి, తద్ద్వారా దేశభవిష్యత్తేమి, చక్కగా రాణించగలవు. విద్యార్థి లీవిషయాన్ని గుర్తించడం అత్యావశ్యకం. వారిచే దీనిని గుర్తింప జెయ్యడానికై దేశంలో ఒక మహాప్రయత్నం జరగవలసిన అవసరంకూడా ఎంతో ఉన్నది.

దురదృష్టవశాత్తూ, విద్యార్థి యూనియన్ల నాయకత్వం వారిలో క్రమశిక్షణ నుద్దీపింప జెయ్యడానికి బదులు, వారి యందలి ఆకతాయితనాన్ని రెచ్చగొట్టేదిగా తయారయింది. ఈ విపరీత నాయకత్వపు విషప్రభావంనుంచి విద్యార్థుల నుద్ధరించడం ముఖ్యాతిముఖ్యం. విద్యార్థులను పెడమార్గాలకు లాగజూచే యూనియన్లను నిషేధించవలసిన అవసరంకూడా ప్రభుత్వానికి ఏర్పడవచ్చు.

కాని, నిషేధాలకంటె సత్ఫలితాలను సాధించగలవి పెద్దల బోధాచరణలు. విద్యార్థులను సత్క్రమమార్గాలలో నడిపించగల నాయకత్వం ప్రస్తుతం కావాలి. గాంధీజీ కొన్ని విధానాల నిదివరకు నిర్దేశించే వున్నారు. కాని, ఆ విధానాలను వారిచే అనువర్తింపజేసే నాయకత్వమే మృగ్యమయింది. అందుచేత విపరీత నాయకత్వ ప్రభావానికి లోనైన విద్యార్థులు ఆకతాయితనమే ప్రధానంగా నేర్చుకుంటున్నారు.

యూనివర్సిటీ పరిపాలకుల లోపాలంటూ ఎత్తిచూపి వారిని సత్క్రమమార్గానబెట్టగోరే ధర్మాభినివేశం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు ఆ ప్రయత్నంలో తమ్ముచూచి పెద్దలు సైతం నేర్చుకునేటట్లు చెయ్యగల ధర్మాచరణంమాత్రం ఎందుకు ప్రదర్శించలేరు? ప్రదర్శించగలరు. ఆదర్శాలకు అవలీలగా ఆకర్షితులు కాగల తామే నిజానికి అట్టి ధర్మాచరణోత్సాహం చూపుటకు తగిన అధికారులు. ఈ సత్యం సావకాశంగా పరికించి చూచుకోగల స్థాయి వారికి లేకపోవడమే పెద్ద లోపం.

శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు మొన్న మధురలో విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ, శోకులకు ప్రాధాన్యమిచ్చి యథేచ్ఛగా సంచరింపజూచే విద్యార్థి ప్రవృత్తికి వగచి, నోట్సు ముక్కున గరచుకొని పరీక్షలో ఎట్లో కడతేరడంగాక, మూలగ్రంథ పరిశీలనద్వారా విజ్ఞాన సముపార్జనం చెయ్యవలసిందిగా వారికి హితబోధ చేశారు. విద్యార్థులు ముందీ స్థాయి కుదుర్చుకోడం అవసరం.

ఆకతాయితనాలవల్ల వారికీ దేశానికికూడ మేలు లేదు. ఇది వారు ఎంత త్వరగా తెలుసుకుంటే అంత మంచిది.

తృతీయ ప్రణాళిక :

అదనంగా ఆర్థిక సహాయం చేసేందుకు రష్యా సంసిద్ధత

—: x :—

భారత ప్రణాళికాసంఘానికి రష్యా ప్రతినిధివర్గం హామీ

న్యూఢిల్లీ, జనవరి 21 :— భారతదేశం, తన భారీ నూనెపరిశ్రమలను తృతీయ ప్రణాళికలో అభివృద్ధి చేసుకునేందుకు ఇంకా అదనంగా ఆర్థిక సహాయాన్ని అందించి తోడ్పడేందుకు సోవియట్ ప్రభుత్వ సంసిద్ధతను ఇవ్వాళ ఉదయం రాష్ట్రపతి భవనంలో ప్రణాళికాసంఘాన్ని అధ్యక్షులు శ్రీ మార్షల్ వొరోషిలోవ్‌తో విచ్చేసిన సోవియట్ ప్రతినిధివర్గం కున్న సందర్భంలో సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ కుజ్నోవ్ తెలియజేశారు.

ఆ తర్వాత ప్రధానమంత్రి అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్, సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ కుజ్నోవ్‌లకు విందుచేశారు.

ప్రణాళికా సంఘంతో సమావేశం అధికార కార్యక్రమంలో చేర్చబడకపోయినప్పటికీ, సోవియట్ అధ్యక్షుని వెంట వచ్చిన ప్రతినిధివర్గం, ద్వితీయ ప్రణాళిక పథకాలలో సాధించిన అభివృద్ధిని గూర్చి, తృతీయ ప్రణాళిక ఏర్పాట్లను గూర్చి తెలుసుకోదలచారు.

ప్రణాళికా సంఘం, శ్రీ కుజ్నోవ్‌కు, ఈ సందర్భంలో తయారు చేయబడిన ఒకపత్రాన్ని అందజేశారు.

ఈ పత్రంతో భారీ పరిశ్రమలకు మిక్కిలి ప్రాధాన్యత యీయాయబడినవి. తృతీయ ప్రణాళిక అస్థుల స్వరూపాన్ని పేర్కొన్నారు.

సోవియట్ ప్రభుత్వం తృతీయ ప్రణాళికకు ఇప్పటికిప్పుడే 1500మిలియన్ల రూబుల్స్ మంజూరు చేసిందని, ప్రణాళిక అమలు జరుగుతూంటే ఇంకా అదనపు సహాయాన్ని అందించగలమని శ్రీ కుజ్నోవ్ ప్రణాళికా సంఘానికి, తెలియజేసినట్లు చెప్పబడుతోంది.

సోవియట్ ప్రతినిధివర్గం, భారత దేశం, నూనెలు, ఇతర ఖనిజాల ఉత్పత్తుల విషయములో స్వయం సమృద్ధిని సేవించవలసిన అవశ్యకతను గూర్చి గట్టిగా నొక్కి చెప్పినట్లు, విశ్వసించబడుతోంది.

ప్రణాళికా సంఘ సభ్యులు సోవియట్ ప్రతినిధి వర్గానికి భారత ప్రభుత్వ సహకార వ్యవసాయ విధానాన్నిగూర్చి వివరించారు. భారీఎత్తున సహకార వ్యవసాయ పథకాలను అమలు జరుపబోయే ముందు, సర్వీసు కో—ఆపరేటివ్‌ల భారత విధానాన్ని సోవియట్ ప్రతినిధివర్గం ఆమోదించినట్లు తెలుస్తోంది. సోవియట్ యీ పద్ధతినే సోవియట్ యూనియన్ కూడా తన విధానాలను అమలు పరిచింది.

పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ ఇటలీ యాత్ర

రోమ్, జనవరి 20 :— జర్మనీ చాన్సెలర్ డాక్టర్ కాన్రాడ్ అడెనోవర్ ఇటలీ ప్రభుత్వంతో సంభాషణలకు గాను తన విదేశమంత్రి డాక్టర్ హెన్రిచ్ వాన్ బ్రెంటానోతో కూడా ఇవాళ రోము వచ్చారు.

విమానాశ్రయంలో డాక్టర్ అడెనోవర్ ఒక ప్రకటన చేస్తూ, 1960 వ సంవత్సరం రాజకీయ సంప్రదింపుల సంవత్సరంగా చరిత్రకెక్కే అవకాశాలు ఏవిధంగా చూసినా కనిపిస్తున్నాయని ఆయన అన్నారు.

ఇరుదేశాల వారి మధ్య వ్యక్తిగత సంబంధాలు

—: x :—

పరస్పరభావ గ్రహణకు అవసరమని మార్షల్ వొరోషిలోవ్ అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 21:— రష్యా భారతదేశాల ప్రజలు పరస్పరం ఒకరిభావాల నొకరు గ్రహిస్తుండటానికి రెండు దేశాల వారిమధ్య వ్యక్తిగత సంబంధాలు అవసరమని రష్యా ప్రెసిడెంట్ మార్షల్ వొరోషిలోవ్ నేడిక్కడ నొక్కి చెప్పారు.

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు మార్షల్ ఒరోషిలోవ్ తన బృందంతో నేటి ఉదయం ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనశాలలో రెండు గంటలు గడిపారు. అక్కడవున్న భారత వ్యవసాయోత్పత్తులను ఆయన ఎంతో మెచ్చుకొన్నారు.

మార్షల్ ఒరోషిలోవ్‌వెంట ఆయన సతీమణి, కూతురు, కోడలు, శ్రీమతి కొజ్లోవ్ ఉన్నారు. కేంద్రమంత్రి శ్రీ కె.డి. మాలవీయా వీరివెంట వచ్చారు. వీరు వ్యవసాయ ప్రదర్శనశాలకు రాగానే భారతీయ సంప్రదాయపద్ధతిలో సెహనాయ్ వాయించారు.

కేంద్ర వ్యవసాయశాఖమంత్రి డాక్టర్ పంజాబురావ్ దేశముఖ్, ప్రదర్శన అధికారులు మార్షల్ వొరోషిలోవ్ బృందానికి స్వాగతమిచ్చి వారిని ప్రదర్శనశాల అంతటా త్రిప్పి చూపించారు.

ఒరిస్సానుంచి వచ్చిన జానపదనృత్య కళాకారులు ఎరుపు, పసుపుపచ్చ రంగుల వస్త్రాలు ధరించి నృత్యం చేశారు. ఈ నృత్యం మార్షల్ ఒరోషిలోవ్‌ని బాగా ఆకర్షించింది.

డాక్టర్ పంజాబురావ్ దేశముక్ అతిథులకు స్వాగతం చెపుతూ ఇంతవరకు ఎక్కడా ఏర్పాటచేయని ఈ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనలో సోవియట్ నాయకులు 40 కోట్ల భారత ప్రజల కృషిని చూడగలరని ఆశిస్తున్నామని అన్నారు.

మార్షల్ ఒరోషిలోవ్ స్వాగతానికి సమాధానమిస్తూ కృతజ్ఞతను వెల్లడించారు. రష్యా భారత దేశాల మైత్రి నిరాఘాటంగా కొనసాగగలదని ఆయన తన ఆశాభావం వెల్లడించారు.

మాస్కోలోని ఇండియా రాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్ ఈ సందర్భంలో రష్యాబృందం వెంట ఉన్నారు. 'నేటి భారతదేశం' పేరుతో ప్రదర్శనశాలలో భారతదేశం ఏర్పాటుచేసిన విభాగంలోని అనేక అంశాలను, వ్యవసాయరంగంలో భారతదేశం సాధించిన అభివృద్ధిని శ్రీ మీనన్ అతిథులకు వివరించిచెప్పారు.

ప్రెసిడెంట్ ఒరోషిలోవ్ ప్రదర్శనశాలలో ఉన్నంతసేపు చాల ఉత్సాహంగా ఉన్నారు. ప్రదర్శనశాలలో ఒకచోట ఆగి, బుద్ధునికాలంనాటి ప్రాచీనాలంకారాలను చాలఆసక్తితో తిలకించారు. ఆధునిక కుడ్యచిత్రాలకంటె పాతఅలంకారాలు తనకు ఇష్టమని ఆయన అన్నారు.

ప్రదర్శనశాల దుకాణంలోని వేరుశనగకాయలు తింటూ చాల రుచిగా ఉన్నాయని మెచ్చుకొన్నారు, ఆయన సతీమణి.

భారతప్రజల విజయాలకు, నవజీవన నిర్మాణ కృషికి ఈ ప్రదర్శన చక్కని దర్పణమని ఆమె శ్లాఘించారు.

ప్రదర్శనశాలలో ప్రజలతో కలిసిమెలిసి తిరుగుతూ, కులాసాగా మాటాడుతూ ''దైవసంకల్పం లేనిదే మనం ఒక్క వేలుకూడ కదిలించలేము'' అన్న రష్యన సామెతను శ్రీ ఒరోషిలోవ్ చెప్పేసరికి చాలమందికి ఆశ్చర్యం వేసింది. ఆయనకు దేవునిలో విశ్వాసం ఉన్నదా అని ప్రశ్నించారు. శ్రీ ఒరోషిలోవ్ ప్రాచీన రష్యన్ సామెతను మాత్రమే ఉదాహరించారని ఆయన సహచరులు సమాధానమిచ్చారు.

ఆతరువాత ఒరోషిలోవ్ బృందం ఉత్తరప్రదేశ్ విభాగంలోకి వెళ్ళి దానిలోని వివిధ భాగాలను తిలకించారు. అందులోని చేతిపరిశ్రమల వస్తువులు, బెనారస్ చీరలు రష్యన్ స్త్రీలను చాలా బాగా ఆకర్షించాయి.

సోవియట్ అధ్యక్షుడు ఒకచోట ఒంగోలుజాతి వృషభంతో ఫోటోదిగారు.

భారతదేశం ఒక ప్రత్యేకమైన ప్రదర్శనను ఏర్పాటు చేసిందనీ, దానిని సందర్శించటం తనకు చాల సంతోషంగా ఉన్నదని, మార్షల్ ఒరోషిలోవ్ ప్రదర్శనశాలనుంచి వెలుపలికి వచ్చిన తరువాత అన్నారు.

తృతీయ ప్రణాళికలో సోమశిల ప్రాజెక్టు

—: x :—

చేరే అవకాశాలు స్వల్పమని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నెల్లూరు, జనవరి 20 :— తృతీయప్రణాళికలో సోమశిలవంటి కొత్త నీటిపారుదల ప్రాజెక్టులు చేర్చే అవకాశాలు స్వల్పంగా ఉంటాయని పరిశ్రమల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఈ రోజున సాయంకాలం ఇక్కడ అన్నారు.

రాష్ట్ర తృతీయ ప్రణాళికలో నీటివనరులకు రు 110 కోట్లు కేటాయించబడవచ్చునీ, అందులో రు 64కోట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఖర్చు చేయటం జరుగుతుందనీ, మిగతామొత్తం ఇతర చిన్న నీటి వనరులతోపాటు ఇతర స్కీములకు ఖర్చు చేయవలసి వస్తుందన్నారు.

నాగార్జునసాగర్ కుడికాలువ 57 మైలువద్ద ఆపివేయబడుతుందనే వదంతులను నిరాకరించారు. నాగార్జునసాగర్ ఎత్తు తగ్గించే నిర్ణయంవల్ల మొదట అనుకున్న కాలువ పొడవు ఏమీ తగ్గదన్నారు. నిజానికి, కాలువ రెండవదశ నిమిత్తం ఒక కోటి రూపాయలు తాత్కాలికంగా కేటాయించటం జరిగిందన్నారు.

ధరా కమతాలమీద గరిష్ట పరిమితులలాగానే గృహాల యాజమాన్యంలో కూడా గరిష్ట పరిమితులు ఉండాలనే విషయానికి తను అనుకూలుడను తెలియజేశారు.

కావలి — కనుపూరు కాలువలను గురించి ప్రస్తావిస్తూ, రెండూ ఒకే సర్వేయింగ్ అధికారి జరగవచ్చన్నారు.

తెలుగు వారపత్రిక ''జమీన్‌రైతు'' వారి గౌరవార్థం ఏర్పాటుచేసిన ఒక విందులో పత్రికా విలేఖరులతో శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

స్వతంత్ర పార్టీకి మద్దతు

లాయర్లు, డాక్టర్లనుంచి స్వేచ్ఛగా లభిస్తుందని ఆచార్యరంగా ప్రకటన

షిల్లాంగు, జనవరి 20: — అఖిలభారత స్వతంత్రపార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా నేడు ఇక్కడ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలలో తను ఇటీవల జరిపినపర్యటనలో తనపార్టీకి స్వేచ్ఛగల వృత్తులను అవలంబిస్తున్న లాయర్లు, డాక్టర్ల వంటి అతి స్వచ్ఛందంగా మద్దతు లభిస్తున్నట్లు కనుగొన్నానన్నారు.

''వారు స్వేచ్ఛాప్రియులు. కాంగ్రెసు విధానాలు అంతా వారికి అయిష్టం. కాబట్టి వారు మాపార్టీని బలపరుస్తున్నారు'' అని ఆయన తెలిపారు.

తనపార్టీ నిర్మాణ కార్యక్రమం సందర్భంలో ఇక్కడికి గతరాత్రి వచ్చిన ఆచార్యరంగా పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఇలాఅన్నారు. స్వేచ్ఛ మా ఆశయం. స్వేచ్ఛలేని ప్రజాస్వామ్యం వుండదు.

''స్వతంత్రపార్టీ ధనికులతోకూడిన అభివృద్ధి నిరోధక పక్షమని కాంగ్రెసు నాయకులు ఇటీవల విమర్శిస్తున్నారు. నిజంగా ధనికులు ఎవ్వరు 'సేవచేస్తున్నారో', ధనికులు ఎవ్వరిని బలపరుస్తున్నారో చరిత్ర నిరూపింపగలదు.

''పారిశ్రామిక రంగంలో ప్రభుత్వ యాజమాన్యం విస్తరణకు మాపార్టీ వ్యతిరేకం. పరిశ్రమలను జాతీయంచేసి ప్రభుత్వాధికారాన్ని పెంచడం కార్మికులకు శ్రేయస్కరం కాదు.

''ఈసారి జరిగే జనరల్ ఎన్నికలలో అన్ని రాష్ట్రాలలోను స్వతంత్రపార్టీ తన అభ్యర్థులను నిలబెడుతుంది. ఇప్పటి సూచనలనుబట్టి కొన్నిరాష్ట్ర శాసన సభలలో పార్టీకి మెజారిటీ లభించగలదని భావిస్తున్నాను.''

తెలుగు - కన్నడ ఏకలిపి

...క్షేమవుతుందని మైసూరు మంత్రి

బెంగుళూరు, జనవరి 18:— 16వ తేదీన జరిగిన అఖిల భారత ప్రచార్ సభలో ప్రారంభోపన్యాసం చేస్తూ మైసూరు ప్రభుత్వ విద్యామంత్రి రావ్ గణపతిగారు తెలుగు కన్నడ ఏకలిపిని రూపించే ప్రయత్నాలను చేసి యీ రెండు భాషలకు ఏకలిపి ఏర్పడుతుందని అన్నారు.

ఐసెన్‌హోవర్ జపాను పర్యటన

జూన్ 20 ప్రాంతాన

వాషింగ్టన్, జనవరి 20 :— ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియట్ యూనియన్ పర్యటించిన అనంతరం జూన్ 20 వ తేదీ ప్రాంతాన జపాను వెడతారని వైట్‌హౌస్ నేడు ప్రకటించింది.

జపాను ప్రధానమంత్రి శ్రీ నొబుసూకే కిషి అందజేసిన ఆహ్వానాన్ని ''అత్యంత సంతోష పూర్వకంగా'' ప్రెసిడెంట్ ఆమోదించారనికూడా ఈ ప్రకటన తెలియజేసింది.

ఇండొనీసియాలోని చైనావారికి ద్వంద్వ జాతీయత

—: x :—

చైనా, ఇండొనీసియాలచే సంధి ధృవీకరణ పత్రవినిమయం

పెకింగు, జనవరి 21:— చైనా, ఇండొనీసియాలు, ఉభయదేశాలమధ్య ద్వంద జాతీయతను అమలులోనికి తెచ్చే సంధిని ధృవపరుస్తున్న పత్రాలను ఒకదేశం మరొకదేశానికి అందజేసుకున్నట్లు ఇక్కడి ఇండొనీసియా రాయబార కార్యాలయోద్యోగి ఒకాయన నేడిక్కడ ప్రకటించారు.

చైనా విదేశమంత్రి చెన్‌యీ, ఇండొనీసియా రాయబారి సుకార్నోపిరో ప్రానోలో ఇక్కడి విదేశ కార్యాలయంలో నిన్న పత్రాలు పరస్పరం అందజేసుకున్నారని కూడా ఆ ఉద్యోగి అన్నారు.

ఈ ఉద్యోగి పైప్రశ్నలకు సమాధానమిస్తూ, సంయుక్త ప్రకటన ఒకటి దరిమిలా వెలువడుతుందని అన్నారు. అయితే ఆయన ఇంకా సమాచారాన్ని తెలియజేయడానికి నిరాకరించారు.

ధ్రువపత్రాలను పరస్పరం అందజేసుకొనడం జరిగినట్లు చైనా విదేశ శాఖనుంచి నిర్ధారణగా ఏమీ వెంటనే తెలియరావడంలేదు.

ఇండొనీసియాలకి చైనా వ్యాపారుల చైనా, ఇండొనీసియాలమధ్య చెలరేగిన వివాదాన్ని పరిష్కరించే విషయంలో జరిగిన ఒకచర్య ఈ పత్రాల వినిమయమని ఇక్కడివారు భావిస్తున్నారు.

ఈ ద్వంద జాతీయత ఒప్పందం ప్రకారం ఇండొనీసియాలోనున్న చైనావారు తాము ఆదేశీయులుగా వుండగోరుతున్నారో, లేక వేరొక దేశీయులుగా వుండగోరుతున్నారో రెండు సంవత్సరాలలో నిర్ణయించుకోవాలి.

గ్రామీణ ప్రాంతాలలో 1960 నుంచి విదేశీ దుకాణదారులు—వీరిలో అధిక సంఖ్యాకులు చైనావారు — వ్యాపారం చేయడాన్ని షేధిస్తూ ఇండొనీసియా శాసనం చేయగా ఉభయదేశాల మధ్య గత నవంబరులో తగాదా చెలరేగింది.

ఈ నిషేధంవల్ల ఇండొనీసియాలోని మొత్తం చైనావారిలో ఐదవవంతుమందికి హానికలుగుతుందని అంచనావేశారు. (ఇండొనీసియాలో మొత్తం చైనావారు 25 లక్షలమంది వున్నట్లు అంచనా వేస్తున్నారు.)

ఈ నిబంధనవల్ల చాలామంది చైనావారికి జీవనోపాధి, ఇల్లూవాకిలీ లేకుండా కోపోతున్నదనీ, వారిపట్ల వివక్షత చూపడం, వారిని హింసించడం జరుగుతున్నదని చైనా ఫిర్యాదుచేసింది.

పాలస్తీనా సమస్యకు జోర్డాన్ 'యుద్ధపథకం'

జోర్డాన్ రాజు, ప్రధాని పార్లమెంటులో ప్రకటన

జెరూసలేం, జనవరి 19 :— పాలస్తీనా సమస్యా పరిష్కారానికి జోర్డాను రాజు, ప్రధాని ఒక ''యుద్ధ పథకం'' నేడు ప్రకటించారు. అరబ్ వాతావరణం గాఢమేఘావృతమై వుందని వారు హెచ్చరించారు.

''మనం ఒక నిమిషమైనా నిదురపోరాదు'' అని కూడా ప్రకటించారు.

''పాలస్తీనా సమస్యను తుద ముట్టించడానికి,'' ''అరబ్‌ల మధ్య అనైక్యతను వ్యాపింపజేయడానికి''గాను కొన్ని అరబ్ దేశాలు అవ్యవస్థ విధానాన్ని అవలంబిస్తున్నాయని హుసేన్ రాజు హెచ్చరించారు.

ప్రధానమంత్రి హజ్జా మజాలీ పార్లమెంటు దిగువసభతో మాట్లాడుతూ, పాలస్తీనా విషయంలో ఒక సమగ్ర ప్రణాళికను కల్పించే ''యుద్ధ పథకం'' ఒక దానిని జోర్డాను ప్రతినిధివర్గం రానున్న అరబ్‌లీగు సమావేశంలో ప్రతిపాదించనున్నదని తెలియజేశారు.

పాలస్తీనా ప్రభుత్వం, పాలస్తీనా రిపబ్లిక్ ఏర్పాటాలంటూ ఇరాక్ ప్రధాన మంత్రి మేజర్ జనరల్ అబ్దుల్ కరీమ్ కాసిం చేసిన విజ్ఞప్తి దృష్ట్యా పాలస్తీనా విషయం చర్చించడానికిగాను జోర్డాన్ దిగువసభకూడా నేడు సమావేశమయింది.

ఇరాక్ పథకం భేదోపాయంతో కూడినదని సభ్యులు విమర్శించినమీదట రెండు ప్రతిపాదనలను సభవారు తిరస్కరించారు. ''జోర్డాన్, పాలస్తీనాలోని మిగిలిన భాగం సమైక్యంగా వున్నాయి. వాటిని వేరుచేయడం అసాధ్య''మని కూడా సభవారు ప్రకటించారు.

ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా అరబ్ సంఘర్షణానంతరం, అప్పుడు పాలస్తీనాలోవున్న జెరూసలెంతో కొన్ని భాగాలతో సహా జోర్డాన్ నది పడమటి గట్టులోని కొంతభాగాన్ని జోర్డాన్ ఆక్రమించివుంది. (పాక్—పశ్చిమ జోర్డానుల ఏకీకరణ జరగాలని 1950 లో వోటింగుద్వారా నిర్ణయ మయింది.

అన్యాక్రాంతమైన తమ హక్కులను తిరిగి పొందడానికి అరబ్బులందరూ సమైక్యం కావాలనీ, సంసిద్ధం కావాలనీ శ్రీ హజ్జా మజాలీ విజ్ఞప్తి చేశారు.

పాలస్తీనా సమస్య విషయంలో గత పన్నెండు సంవత్సరాలుగా నిష్ప్రయోజనకరమైన సంప్రదింపులు, ''పరిష్కారాలు'', జరుగుతున్నాయనీ, ఈ స్థితి నిజస్వరూపాన్ని వెల్లడించలేకపోయినా అరబ్ నాయకత్వాన్ని ఇందుకు బాధ్యత వహించేటట్లు చేయడం జరుగుతున్నదనీ ఆయన అన్నారు.

జోర్డాన్ ''యుద్ధపథకం'' విషయం ప్రస్తావించి, పాలస్తీనాను గురించిన ఏపథకమైనా అరబ్ సమష్టి సహకారంపైన ఆధారపడి వుండాలని ప్రధాన మంత్రి అన్నారు. జోర్డాన్ నది తూర్పు పడమర గట్టులు న్యాయబద్ధమైన రాజ్యాంగ చట్టరీత్యా జోర్డాను దేశంలో చేరి వున్నాయని కూడా ఈ పథకం గుర్తించాలి.

శ్రీ మజాలీ ప్రకటనను సభవారు ఏకగ్రీవంగా బలపరిచారు. పవిత్ర నగరమైన జెరూసలేం ''జోర్డాను ద్వితీయ రాజధాని'' అని కూడా ఆయన తన ఉపన్యాసంలో పార్లమెంటుకు తెలియజేశారు.

మాజీమంత్రి నవాబ్ మెహదీ నవాబ్ జంగు, నిజాం కుటుంబ ధర్మనిధికి నిర్వాహణాధికారిగా నియామక మయ్యారు. నిజాం కుమారుల, కుమార్తెల, సాహెబ్‌జాదాలతో సహా, నిజాంపై ఆధారపడివుండే యితరుల యోగక్షేమాలను చూస్తూండేందుకు గాను, యింకా చాలా ధర్మనిధులున్నాయి.

లేఖలు

అమ్మకంపన్ను చట్టం సవరణ బిల్లు

ఆర్యా,

ప్రస్తుతం ఆంధ్రప్రభుత్వం అమ్మకంపన్ను చట్టంలో సవరణ చేయదలచిన అంశాలు చాలా కఠినంగానున్నవి. ఇప్పటికున్న యుధికారాలతోనే అధికారులు నిరంకుశప్రవర్తన చూపుచున్నారు. వ్యాపారస్థులకు న్యాయాధికార్లవద్ద అపీలు చేసుకొనే అధికారం లేకుండా చేయడం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధం. కనుక ప్రభుత్వం వ్యాపారులపై తలపెట్టిన ఈ కఠినమైన సవరణలు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

ఇట్లు,
ఎస్. ఈశ్వరయ్య,
కార్యదర్శి, ఆళ్లగడ్డ ఆర్యవైశ్యసంఘం.

హిందూమతాన్ని స్వీకరించిన హరిజన క్రైస్తవ విద్యార్థులు

ఆర్యా,

హరిజన క్రైస్తవ విద్యార్థులు ఆంధ్ర శుద్ధిసంఘ నిబంధనల ప్రకారం హిందూమత స్వీకారం చేయుచున్నారు. వారు హిందూమతంలో చేరినట్లు ఆంధ్ర శుద్ధి సంఘం తరుపున సర్టిఫికేట్లు యిచ్చుచున్నారము. మేము క్రైస్తవుని హిందూమతంలో చేర్చిన తేదీనుండి, సనాతన హిందువుడు భారతదేశంలో అనుభవించే హక్కులకు అర్హుడై యున్నాడని ప్రకటిస్తున్నాము.

హరిజన క్రైస్తవ విద్యార్థులు హిందూమత స్వీకారం చేసినప్పటికీ హైస్కూళ్ళలోను, కాలేజీలలోను వారి పేర్లు క్రైస్తవులుగానే పిలవబడుచున్నారు.

ప్రభుత్వం హిందూమతం స్వీకరించిన క్రైస్తవ విద్యార్థుల సర్టిఫికేట్లలో హిందూ హరిజనుడుగా మార్చునట్లు హైస్కూళ్ల హెడ్మాష్టర్లకు, కాలేజి ప్రిన్సిపాల్సుకు ఉత్తర్వులు యివ్వవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,
నక్కా చినవెంకయ్య,
ఆంధ్ర శుద్ధి సంఘం, ఏలూరు.

పోతన కవితపై ఆరోపణ

ఆర్యా,

ఈమధ్య ఒక కావ్యాగోష్ఠిలో 'క్షోణితలమ్ము నెన్నుదురుసోకగ మ్రొక్కినుతింతుసైకత శ్రోణికి' అన్న పోతన్న భాగవత పద్యమును గూర్చి ఒకకవి ''సరస్వతీదేవి పిరుదులకు మ్రొక్కినాడని'' ఆక్షేపణ చేశారు. నేను నావోపికకొద్ది అర్థ వివరణ చేసి అడ్డు తగిలినాను. ఇందు రమణీయార్థ ప్రతిపాదన ఉన్నది. అది నిరూపింపగల సమర్థులు కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ తప్ప మరొక్కరు మాకు కనుపింపకున్నారు. శ్రీవారు దీనిని వివరించి కవితాలోకమునకు రమణీయార్థ భిక్ష పెట్టుదురని ఎదురు చూచుచున్నాము. లేనిచో మరే మహానుభావులయిననుసరే వివరిస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు,
పిల్లా వెంకటరత్నకవి, విజయవాడ

బందిపోటు దొంగలచే ఎనమండుగురు హత్య

పావా గ్రామంనుంచి పట్టపగలుజరిగిన సంఘటన వివరాలు

భోపాల్, జనవరి 20: — గ్వాలియర్ జిల్లా లోని పణిహార్ పోలీస్ స్టేషన్ అధికారంలోగల పావా అనే గ్రామంలో జనవరి 18వ తేదీన పట్టపగలు సాయుధులైన పన్నెండుమంది బందిపోటు దొంగలు ఎనిమిది మంది గ్రామస్థులను కాల్చి చంపినారని నేడు ఇక్కడ పోలీసు ప్రధాన కేంద్రానికి చేరిన తాజా వార్తలు తెల్పుతున్నవి.

ఈ గ్రామంలో గరివార్ అఖార్ అనే బందిపోటుదొంగ ఆరుగురు గ్రామస్థులను చంపినట్లు నిన్న తొలివార్తలు వచ్చినవి.

సాయుధులైన బందిపోటు దొంగలలో గరివార్ అఖార్ ఒకడు. ఈదొంగలు హరదయాల్ లాఖాలు నాయకులుగావున్న ముఠాలోనివారు. ఇందులో కేల్లాముఖాలోని వారు కూడకొందరు వున్నారు. కల్లాఅనే బందిపోటు దొంగ క్రిందటి నెలలో పోలీసులతో జరిగిన సంఘర్షణలో మరణించాడు.

ఈముఠా ఆకస్మాత్తుగా గ్రామంలో ప్రవేశించి ఎనమండుగురు వ్యక్తులను చంపి పారిపోయినారు. పోలీసుబృందం వారికోసం గాలిస్తున్నది.

గుంటూరు, జనవరి 19 :— నిన్నసాయంత్రం ఏడు సంవత్సరాల బాలిక అరండల్‌పేట డొంకరోడ్డువద్ద లారీక్రింద పడి మరణించినది. ఆ అమ్మాయి పేరు తెలియలేదు.

కేరళ ప్రజలకు సంజీవరెడ్డి విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

తప్ప వారికి నిర్దిష్టమైన ఒక పథకంగాని, కార్యక్రమంగాని లేదు. కాంగ్రెస్ ఆలాకాక దేశసంపదిని మరింత అభివృద్ధిచేసే ప్రణాళికాబద్ధమైన ఒక ప్రాతిపదికపై దాన్ని పంచిపెట్టటానికి అభిలషిస్తున్నదని శ్రీ సంజీవరెడ్డి వివరించారు.

దేశసంపత్తిని అభివృద్ధి చేయటం ఎలాఅన్నదే ప్రస్తుతం మనముందున్న తక్షణ సమస్య.

రాజకీయ దృష్ట్యా అంతర్జాతీయవ్యవహారాలకై చేయబడిన తీర్మానం అన్నిటికంటె ప్రధానమైనది. ఇండియా భౌగోళిక సార్వభౌమత్వం శంకించబడి మన సారుగున ఉన్న చైనావారు కొన్నివేల చదరపుమైళ్ళ భూభాగాన్ని ఆక్రమించుకున్నారు. చైనా ఇటువంటి దురాక్రమణ జరిపినప్పటికీ భారత కమ్యూనిస్టులు దాన్ని దురాక్రమణ అనటంలేదు. ''మరి ఈ కమ్యూనిస్టులు మన దేశంలో చైనా ఏజెంట్లుగా పనిచేస్తున్నారో లేక మరోవిధంగా పనిచేస్తున్నారో తెలియటంలేదని'' శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఇండియా, పాకిస్తాన్లకు సమష్టి రక్షణ

భౌగోళిక పరిస్థితి దృష్ట్యా అభిలషణీయమని జయప్రకాశ్ సూచన

గయ, జనవరి 19:— భారత భూభాగంపై చైనా దురాక్రమణ జరపటం "స్నేహద్రోహం"గా సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ అభివర్ణించారు. "40కోట్ల భారత ప్రజలు చైనా దురాక్రమణను విరోధించేందుకు, తమభూభాగాన్ని రక్షించుకొనేందుకు చివరివరకూ పోరాడటానికి సంసిద్ధులై వున్నారని చైనాకు తెలిసివున్నట్లయితే చైనా భారత భూభాగాలలోకి చొచ్చుకురావటానికి సాహసించేదికాదు" అని ఇక్కడ ఒక బహిరంగసభలో ఆదివారంనాడు ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

భౌగోళిక పరిస్థితి దృష్ట్యా పాకిస్తాన్, భారతదేశాలు తమ రక్షణను వ్యష్టిగా సాధించడం అసంభవం కనుక, భారతదేశం, పాకిస్తాన్ల మధ్య సమష్టి రక్షణ ఒప్పందం ఏర్పరచుకోవాలని శ్రీ జయప్రకాశ్ సూచించారు.

దాయిలాలకు శిక్షణ

స్టయిపెండు మొత్తం హెచ్చింపు

న్యూఢిల్లీ, జనవరి 18:— 1956 లో దాయిలకు శిక్షణ నివ్వడానికి ప్రారంభించిన పథకాన్ని అనుసరించి శిక్షణపొందే దాయీలకు నెలకు ఇచ్చే స్టయిపెండును 20 రూపాయల నుంచి 30 రూపాయల వరకు పెంచడానికి కేంద్రప్రభుత్వం ఆరోగ్యమంత్రిత్వ శాఖవారు నిశ్చయించారు.

ఈ సందర్భంలో విడుదలచేసిన పత్రికా ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"ద్వితీయ ప్రణాళికలోని ఆరోగ్యపథకాలను అమలుపరచడం కోసం కావలసిన ఆరోగ్యశాఖ సిబ్బందిలోభాగంగా 36,000 మంది దాయీలకు శిక్షణ నివ్వాలి. ఇందు నిమిత్తం ఆరుమాసాల కోర్సును ఏర్పాటుచేశారు. ఇండియన్ నర్సింగు కౌన్సిల్ నిర్ణయించిన పాఠ్య ప్రణాళిక ప్రకారం ఈ కోర్సును నిర్వహిస్తున్నారు.

రష్యా ఉన్నతాధికారి ప్రతినిధివర్గం

జనవరి 29 నుండి మూడువారాలు అమెరికా పర్యటన

వాషింగ్టన్, జనవరి 18:— నదరు సోవియట్ రిపబ్లిక్ల ప్రధాన మంత్రులతో సహా రష్యా ఉన్నతాధికారుల ప్రతినిధివర్గం ఒకటి యునైటెడ్ స్టేట్స్ జనవరి ఆఖరున రానున్నట్లు సోవియట్ రాయబారి శ్రీ మెన్షికోవ్ ప్రకటించారు.

శ్రీ మెన్షికోవ్ నేడు విదేశకార్యాలయానికి వెళ్లి ఈ ప్రతినిధివర్గ పర్యటన ఏర్పాటుల విషయమై ఉపవిదేశమంత్రి శ్రీ లివింగ్స్టన్ మర్చంట్తో చర్చించారు.

సోవియట్ ప్రతినిధివర్గంలో సుమారు 115 మంది సభ్యు లుంటారనీ, వీరు జనవరి 29న యునైటెడ్స్టేట్స్ వచ్చి సుమారు మూడు వారాలు పర్యటిస్తారనీ ఆయన అన్నారు.

అమెరికా సైనికబలం

రష్యాకంటె అధికమని అమెరికా రక్షణశాఖ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 19— మనుష్యులతో బాంబర్ విమానాలను పంపి అత్యాయుధాలను విసిరే శక్తితో రష్యాను అమెరికా చాల అధిగమిస్తున్నదనీ, సైనికబలంలో రష్యా అమెరికాను అధిగమించటం జరగలేదనీ అమెరికా రక్షణశాఖ ఉన్నతాధికారులు కాంగ్రెస్ సంఘానికి చెప్పారు.

రక్షణ మంత్రి శ్రీ థామస్ గేట్స్, జాయింట్స్ చీఫ్స్ ఆఫ్ స్టేట్ అధ్యక్షుడు శ్రీ నాథన్ ట్వయినింగులు గత వారంలో అప్రోప్రియేషన్ సంఘానికి ఇచ్చిన సైనివేదిక నేడు ప్రకటించింది.

త్వరలో జరగనున్న శిఖరాగ్ర సంప్రదింపులను గురించి వ్యాఖ్యానిస్తూ, మనం బలంతో వ్యవహరించగోరుతున్నాం. సైనికంగా, దేశంతో మనకు చాల పెద్ద బలం వున్నది" అని శ్రీ ట్వయినింగు అన్నారు.

అమెరికా ప్రజల శక్తినీ, స్వాతంత్ర్యదేశాల ప్రజల శక్తిని కొంచెపరుస్తూ, కమ్యూనిస్టు కూటమి బలాన్ని ఆకాశానికి ఎత్తి వర్ణించే ధోరణులను వీరిరువురు తీవ్రంగా విమర్శించారు.

అమెరికా జాతి రాకెట్ శబ్దాల నియంత్రణ్యానికి తొంగేదికాదని వీరు అన్నారు.

ఇపుడు ఇండియాలో చేయబడిన

వరం రిడక్షన్ గేర్ బాక్సు

ఫ్యాక్టరీగా మూయబడిన షెల్పు, ఫాన్కూల్డ్, ఆయిల్ బాత్ ల్యూబ్రికేటెడ్, దిగుమతిచేసిన టేపర్ రోలర్ బేరింగులతో అమర్చబడింది.

స్టాకువద్ద డెలివరి



తయారు చేసినవారు:
న్యూ ఆశీంజనేరి వర్క్స్
62 హజ్రారోడ్డు, కలకత్తా,
ఫోన్: 47—3242/43

అందమైన అలంకరణ

మీరు ఇతరులకు ఎంత స్ఫుర్ద్రూపంగా కనబడేదీ మీరు వాడే క్రీమ్ మీద ఆధారపడి వుంటుంది. వ్యక్తిగత ఆకర్షణ చాలావరకు శరీరం మెరుగుపై ఆధారపడి వుంటుంది. బసంత్ మాలతి చర్మం సహజ కాంతిని మెరుగుపరిచి ప్రకృతి మీకు ప్రసాదించిన శోభను ఇనుమడిస్తుంది.

సి.కె. సేన్ & కం. ప్రైవేట్ లి.
జబకుసుమ్ హౌస్, కలకత్తా-12.

కమ్యూనిస్టుల పాలనపై కేరళ గవర్నర్ విమర్శ

కళాశాలలను ప్రభుత్వపరం చేయడం దురదృష్టమని డాక్టర్ రామకృష్ణారావు ప్రకటన

తిరువేంద్రం, జనవరి 20— విశ్వవిద్యాలయంనుంచి అన్ని కళాశాలలను స్వాధీనం చేసుకొనడానికి వీలుగా వెనుకటి కమ్యూనిస్టుప్రభుత్వం నిర్ణయం చేయడం దురదృష్టమని, ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలన జరపడం అవసరమని కేరళ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు నేడు పేర్కొన్నారు.

కేరళ విశ్వ విద్యాలయం చట్టాన్ని చేయడంతో యూనివర్శిటీ నడుపుతున్న అన్ని కళాశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని స్వయముగా నడుపుతున్నది.

డాక్టర్ రామకృష్ణారావు ఈ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ఈ చట్టంవలన రాగల మరి కొన్ని మార్పుల గురించి కూడ నాకు తెలుసు. అయితే, విద్యావేత్తలు విద్యార్థి వేతనాలకు, పరిశోధనలకు పూర్తి అవకాశాలను కల్పించడానికి ప్రథమ స్థానమివ్వడం అవసరమని నేను భావిస్తున్నాను. అతి ముఖ్యమైన ఈ విషయాన్ని పరిష్కరించు కొన్న తర్వాతనే నియామకాలు, ప్రమోషన్లు మొదలైన విషయాల గురించి ఆలోచించాలి.

"ఈ దురదృష్టకరమైన మార్పు ఫలితంగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్నుంచి విశేషమైన ఆర్థిక సహాయాన్ని పొందడానికి గల అవకాశాన్ని మనము కోల్పోయినాము. ఈచర్యను తీసికొనకపోతే యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి హెచ్చుగా నిధి లభించి వుండేదని నేను విశ్వసిస్తున్నాను."

కేరళ యూనివర్శిటీ యూనియన్కు ఛాన్సలర్ డాక్టర్ రామకృష్ణారావు ప్రారంభోత్సవం చేస్తూ అభివృద్ధి చెందిన విశ్వ విద్యాలయాలలో గల అత్యవసరమైన పెక్కు శాఖలను కేరళ యూనివర్శిటీ సమకూర్చుకొనలేకపోయినదని, ఈ లోపాలను తొలగించేటట్లు చూడడం వారి ధర్మమని పేర్కొన్నారు.

"వారు కొన్ని పొరపాట్లు చేశారు. కళాశాలలన్నిటిని ప్రభుత్వ పరిపాలనలోకి తీసికొనడం వాటిలో ఒకటని నా అభిప్రాయం" అని డాక్టర్ రామకృష్ణారావు తెలిపారు.

అస్వాన్ రెండో ఘట్టానికి సోవియట్ పెట్టుబడి

ఆఫ్రికాలో రష్యాఘనత పెరిగిందని కైరో పరిశీలకుల వ్యాఖ్య

కైరో, జనవరి 19— అస్వాన్ హైడాము ద్వితీయ ఘట్ట నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడానికి సోవియట్ యూనియన్చేసిన సూచనను ప్రెసిడెంట్ నాసర్ ఆమోదించడం ఆఫ్రికా ఖండంలో మాస్కోకు గొప్ప ఘనత చేకూర్చిందని ఇక్కడి ఆర్థిక, రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారని కైరోనుంచి పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

డాము ద్వితీయఘట్ట నిర్మాణానికిగాను నూటికి రెండున్నర వడ్డీ చొప్పున తొమ్మిదికోట్ల ఈజిప్టు పౌండ్లకు తుల్యమైన ఋణాన్ని సోవియట్ యూనియన్ ఇస్తున్నదని కైరోలోని అధికారవర్గాలు సూచించారు.

సోవియట్ విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ ఇగ్నాట్ నోవికోవ్ ప్రస్తుతం కైరోలో వున్నారు. ఈయనతో చర్చలు జరిపినమీదట, అస్వాన్ డామును వివిధ ఘట్టాలుగా విభజించి కాక సమీకృతంగా నిర్మించాలని ప్రెసిడెంట్ నాసర్ నిర్ణయించారు.

ఈ సమీకృత పథక ప్రకారం, వివిధ ఘట్టాలలో పని ఒకేసారి ప్రారంభమవుతుంది. పూర్వం అనుకున్నదానివల్ల డామునిర్మాణం పది సంవత్సరాలలో గాక, ఏడు సంవత్సరాలలోనే పూర్తి అవుతుంది.

కేంద్ర క్రీడా మండలి

అధ్యక్షుడుగా పాటియాలామహారాజా నియామకం

న్యూఢిల్లీ, జనవరి 19:— అఖిల భారత క్రీడా మండలి అధ్యక్షుడుగా పాటియాలా మహారాజాను భారతప్రభుత్వం నామినేట్ చేసిందని నేడిక్కడ జారీచేసిన అధికార పత్రికా ప్రకటన తెల్పుతున్నది. ఈ ప్రకటన ప్రకారం ఆయన వెంటనే పదవిని స్వీకరిస్తారు.

కారుప్రమాదంలో బాలుని మరణం

కొల్హాపూర్, జనవరి 20— కొల్హాపూర్ — బెల్గాం రోడ్డుమీద నేటి ఉదయం ఒక కారు బోల్తాపడి అందులో వున్న ఒక ఆరేళ్ల బాలుడు మరణించాడు. మరొక 5 గురు బాలురకు గాయాలు తగిలాయి. వీరందరూ 18 ఏండ్లలోపువారే.

న్యూఢిల్లీ, జనవరి 19— నాలుగు రోజుల పర్యటన నిమిత్తం యిక్కడకు వచ్చిన సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, కేంద్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ మంత్రి శ్రీ ఎస్. కె. డే ను కలుసుకున్నారు.

గ్రామదాన్ ఉద్యమసందర్భంగాస్వీకరించబడిన గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పనుప్యలను ఆయన శ్రీ డేతో చర్చించారని తెలుస్తున్నది. జనవరి 23వతేదీన శ్రీ జయప్రకాశ్ బొంబాయికి విమానమై వెళ్లగలరు.

విదేశ వార్తలు

ఇటలీ అణుశాస్త్రజ్ఞులు 143 మంది, సహారాలో ఫ్రాన్సు జరుపనున్న అణ్వస్త్ర పరీక్షవల్ల ఇటలీ ప్రజలకు ఏర్పడగల "విషమ పరిణామాల" పట్ల తమ ఆందోళనను వెలిబుచ్చినట్లు రోమునుంచి వచ్చిన వార్త తెలియజేస్తున్నది.

ఆఫ్రికాకు అధిక సహాయం

ఆఫ్రికా దేశాలకు ఇతోధిక సాంకేతిక సహాయం జరగాలని యూరపు సలహా మండలివారు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు స్ట్రాస్బోర్గ్ వార్త.

నైరోబీ తగాదా

ఆసియావారి అంగళ్లున్నచోట ఆసియావారికీ, ఆఫ్రికా వారికీ మధ్య దెబ్బలాట జరిగిన అనంతరం అక్కడ గుమిగూడిన ఆఫ్రికావారిని చెదరగొట్టడానికై నైరోబీ పోలీసులను పిలవడం జరిగినట్లు నైరోబీ వార్త.

బ్యూకీలో పరిస్థితి

బ్యూకీ (ఉగాండా)లో పరిస్థితి మొత్తం మీద ఏమీ బాగుపడలేదనీ, అక్కడికి పంపిన సైన్యం మురుకునా పనిచేయవలసి వస్తున్నదని కాంపాలా చేరిన వార్త తెలియజేస్తున్నది. పన్నుల మదింపు సందర్భాన ఈ బ్యూకీజిల్లాలో చాలా సంఘటనలు జరిగాయి. పోలీసులు రెండుసార్లు కాల్పులు జరిపారు.

మరాథన్ కుట్ర విచారణ

దక్షిణాఫ్రికా మరాథన్ కుట్ర విచారణ జరగడం నేటితో నాలుగవ సంవత్సరం ప్రారంభమయినట్లు ప్రిటోరియా వార్త. ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు, ప్రజా కాంగ్రెసు, తదితర సంస్థల సమావేశాలలో ఉపన్యాసకుల ఉపన్యాసపు రికార్డులను నేడు కోర్టువారు విన్నారు. ప్రభుత్వాన్ని బలవంతాన కూలద్రోయాలని కుట్రపన్నారంటూ 32 మందిమీద జరిగిన ఆరోపణను ప్రత్యేక న్యాయస్థానంవారు విచారిస్తున్నారు. ఇందులో ఇద్దరు తెల్లవారు.

మిరియాల బహిష్కరణ

మిరియాల ధర తగ్గేటట్లు చేయడానికిగాను వాటి అమ్మకాన్ని బహిష్కరించవలసిందని ఉత్తర మండల అమ్మకపుదారుల కార్యదర్శి శ్రీ ఆల్విన్ కర్టిన్ విజ్ఞప్తి చేసినట్లు మాంచెస్టర్ వార్త.

సోవియట్ విమాన పతనం

32 మందితో కాబూలునుంచి తాష్కెంట్కు పోతున్న సోవియట్ ఇల్యూషిన్ విమానం గత డిసెంబరు 13 న కూలినట్లు కాబూలులోని రాయబార కార్యాలయం వారు ధృవపరిచారు.

బ్రిటిష్ విమాన పతనం

యాభై మందితో ప్రయాణం చేస్తున్న ఒక బ్రిటిష్ వైకౌంట్ విమానం వర్జీనియా (అమెరికా)లో కూలిపోయింది. ఇందులో అందరూ మరణించి వుంటారని భావిస్తున్నారు.

జపానులో భారతరాయబారి

జపానులో భారత రాయబారి శ్రీ సి. సి. సింగ్ త్వరలో తన పదవిని విరమించనున్నందువలన ఆయనకు బుద్ధభక్త సమాజంవారు వీడ్కోలిచ్చినట్లు టోక్యో వార్త.

బాంకాక్ మహాసభ

ఆసియా దూరప్రాచ్య ఆర్థిక సంఘ తృతీయ సమావేశానికి శ్రీ కె. ఆర్. ఎఫ్. ఖిలాని అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఈయన భారత ఆర్థిక, పారిశ్రామికశాఖ సంయుక్త కార్యదర్శి.

జపాను విదేశ మారకం

విదేశ మారకపు పరిస్థితిని సడలించడానికిగాను రాబోయే కొద్దిమాసాలలోను వరుసగా చాలా చర్యలు అనుభవంలోకి రానున్నట్లు జపాను ఆర్థిక మంత్రి శ్రీ ఈసాకుసాటో, టోక్యోలో తెలియజేశారు. విదేశమారకాన్ని కలిగివుండడానికి వ్యాపార సంస్థలకు అనుమతి, విదేశాలలో పెట్టుబడి నిబంధనల సడలింపు, విదేశమారకం వినియోగ నిబంధనల సడలింపుకూడా ఈ చర్యలలో వున్నాయి.

మందుల దొంగ రవాణా

మందుల దొంగరవాణాను అరికట్టే పద్ధతులు చర్చించడానికిగాను ఆగ్నేయ ఆసియా దేశాల మహాసభ నేటినుంచి ఆరురోజులపాటు జరుగుతున్నది.

మరొక భూకంపం

అగ్నిపర్వత మయమైన దక్షిణ ఇటలీలో మరొకసారి భూమి కంపించగా ఇక్కడి ప్రజలు, పెద్దలు నాలుగు వందలమందికిపైగా పారిపోవడం మొదలుపెట్టారు. చీకటిని మంచును కూడా లెక్కచేయకుండా ప్రాణరక్షణార్థం వీధిలో చెల్లాచెదరైనారు.

దక్షిణ ఆఫ్రికా వస్తుబహిష్కరణ

బ్రిటిష్ లేబర్పార్టీ, ట్రేడ్యూనియన్ కాంగ్రెసు, సహకార సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక జాతీయ సమితి దక్షిణాఫ్రికా వస్తు బహిష్కరణను తాను బలపరుస్తున్నట్లు ప్రకటించింది. ఈ బహిష్కరణ, "జాతినిర్మాణ విధానంపట్ల నాగరిక ప్రజలందరి ఏకాగ్రీవపు వ్యక్తీకరణ" అని కూడా ఈ సమితి వర్ణించింది.

డాము ప్రమాదం

మాల్పాసెట్ డాము ప్రమాదంలో 421 మందిమరణించారనీ, 82మందిజాడ తెలియడం లేదనీ, ఫ్రెంచి రివీరాలో తాజా అంచనాలు తెలియజేస్తున్నాయి.

ఇండియాలో హంగరీ రాయబారి

హంగరీ ప్రథమ ఉపమంత్రి డాక్టర్ లాజ్లోరెజ్జీ భారతదేశంలో హంగరీ రాయబారిగా నియమితులౌతా రనట్లు బుడాపెస్టు రేడియో ప్రకటించింది.

రష్యా సైన్యం తగ్గింపు

పన్నెండు లక్షలమందిని సాయుధ బలాన్నుంచి తగ్గించిన సుప్రీమ్ సోవియట్ చేసిన నిర్ణయాన్ని మాస్కో సైనికదళాధికారులు ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

మాల్దీవులు

బ్రిటన్ సంరక్షణక్రిందనున్న మాల్దీవుల ప్రధానమంత్రి శ్రీ ఇబ్రహిమ్ నాసిర్కు బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధికి మధ్య కొలంబోలో జరుగుతున్న సంభాషణలు ఫిబ్రవరి ఆఖరు వారానికి వాయిదాపడ్డాయి.

అంకారా సమీపంలో ఘోర విమాన ప్రమాదం

42 మంది మరణం

అంకారా, జనవరి 19— స్కాండినేవియా ఎయిర్ లైన్స్ సంస్థకు చెందిన ప్రయాణీకులవిమానం ఒకటి నేటిరాత్రి ఇక్కడికి సమీపంలో కొండకుకొట్టుకొని మంటలు రేగి భస్మీపటలంకాగా, ఖరుపురు పిల్లలతోసహా మొత్తం 42 మంది మరణించారు.

ఇటీవలనే కొత్తగా తయారైన ఈ విమానం నేటిఉదయం కోపెన్హేగన్నుంచి కైరో బయలుదేరింది. దారిలో డూసెల్డార్ఫ్, వియన్నా, ఇస్తాంబుల్లలో ఆగింది.

మేఘచ్ఛన్నమైన వర్షపు వాతావరణంలో ఈ విమానం చాల ఎత్తుగా ప్రయాణంచేస్తూ ఒక్కసారిగా ఎత్తు తగ్గిపోయి కొండకు కొట్టుకొని ముక్కలుముక్కలై పడనీ, విమానభాగాలు దాదాపు 300 గజాల దూరంవరకు చెదిరిపోయినవని చూచినవారు చెప్పారు.

విమానంలో ప్రయాణంచేస్తున్న ఒక్క స్త్రీ తప్ప మిగిలినవారంతా వెంటనే మరణించారు. ఆమెకు కూడ తీవ్రమైన గాయాలు తగిలి ఆస్పత్రిలో చేర్చబడినతరువాత మరణించింది.

వజ్రాల వ్యాపారంలో మార్పు ఏమీరాదు

రష్యాతోఒప్పందంపై దక్షిణాఫ్రికా సంస్థల వివరణ

జోహాన్స్బర్గ్, జనవరి 20:— సోవియట్ యూనియన్లో తయారైన వజ్రాలను కొనడానికిగాను సోమవారంనాడు లండన్లో సంతకాలు జరిగిన ఒప్పందంవల్ల దక్షిణ ఆఫ్రికా డైమండ్ కార్పొరేషన్ అమ్మకాల విషయంలోకాని, ధరల నిర్ణయం విషయంలో కాని ఏవిధమైన మార్పు రాదని ఆసంస్థ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈ ఒప్పందంప్రకారం, డి బీర్స్ వర్గ సంస్థలలో ఒకటైన ఈ దక్షిణ ఆఫ్రికా డైమండ్ కార్పొరేషన్, పశ్చిమదేశాలకు సోవియట్ యూనియన్ అమ్మాలనుకునే వజ్రాలన్నిటినీ తాను కొనడానికి సిద్ధపడింది.

ఆఫ్ఘనిస్తాన్కు సాంకేతిక సహాయం

రష్యా ఒప్పందం

మాస్కో, జనవరి 19:— జెలాలాబాద్ సంటకాల్వను తవ్వకం విషయంలో ఆఫ్ఘనిస్తాన్కు సోవియట్ సాంకేతిక సహాయమిచ్చే ఒప్పందంపై కాబూలులో నేడు సంతకాలు జరిగాయి.

ఈ కాల్వ పథకంలో పదకొండువేల కిలోవాట్ల జలవిద్యుదుత్పత్తి కేంద్ర నిర్మాణం, 70 ని టర్ల పొడవు కాల్వత్రవ్వకం, ఐదువంతెనల నిర్మాణం, మూడు ఆక్విడక్టుల నిర్మాణం వగైరా లున్నాయి.

ఈ పథకంవల్ల 25,800 హెక్టర్ల భూమి సాగు అవుతుంది. ఇందులో 20,600 హెక్టర్లు కొత్తగా సాగులోకి వస్తున్నది.

కాశ్మీరులో కొట్లాట

రాజకీయమైన తగవులే కారణమని ఒకపక్షం ప్రకటన

శ్రీనగర్, జనవరి 19— పుల్వామా తహసీల్లోని మెట్రిగాం గ్రామంలోని ఇరుపక్షాలకు చిన్న సంఘర్షణ జరిగి రెండు వర్గాలవారికి గాయాలు తగిలాయని కాశ్మీరు డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఠాకూర్ చెప్పారు.

ఈ కొట్లాటకు సంబంధించిన వివరాలకోసం ఎదురుచూస్తున్నామనీ, ఇది నేషనల్ కాన్ఫరెన్సు, డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్సు పార్టీ వారిమధ్య జరిగిన కొట్లాట అవునో కాదో చెప్పలేమనీ శ్రీ టాకూర్ చెప్పారు.

డెమొక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్సు అధ్యక్షుడు శ్రీ సాదిక్ మాత్రం నేషనల్ కాన్ఫరెన్సు కార్యకర్తలు తమపార్టీవారిపై దాడిజరిపి 15 మందిని గాయపరచారని ఆరోపించారు.

గాయాలు తగిలిన వారిలో ఒక వ్యక్తి ఆతరువాత ఆస్పత్రిలో మరణించాడనికూడ ఆయన చెప్పారు.

పోలీసుల నిష్క్రియాపరత్వంచేత అరాజకపరిస్థితులు గ్రామాలకుకూడ వ్యాపిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

కేరళలో ఎన్నికల కొట్లాట

కాంగ్రెసు సానుభూతిపరునికి కత్తిపోట్లు; మరి ఎనిమిది మందికి స్వల్పగాయాలు

త్రివేండ్రం, జనవరి 21:— ఇక్కడకు 20 మైళ్ల దూరంలో పెరుంబవూర్ సమీపంగా 'వాళాయమరుత్' అనే గ్రామంలో నిన్నరాత్రి రెండు ప్రత్యర్థి రాజకీయ పక్షాల మధ్య కొట్లాట జరిగి కాంగ్రెస్ సానుభూతిపరుడుగా చెప్పబడుతున్న ఇబ్రహీం అనే 32 సంవత్సరాల యువకుడు ఆ సందర్భంలో తీవ్రమైన కత్తిపోట్లకు గురిఅయినాడు. ఎనిమిది మందికి స్వల్పంగా గాయాలు తగిలాయి.

ఇబ్రహీమును ఆల్వాయిలోని హాస్పటల్కు తీసుకువెళ్లి అక్కడ చేర్చారు. ఈ సంఘటనకు సంబంధించిన పోలీసుల కథనం ఈ విధంగా ఉన్నది.

ఆల్వాయి మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ఎమ్. సి. వార్కి అనే అతని నాయకత్వాన కమ్యూనిస్టు కార్యకర్తలు కొందరు ఎన్నికల సభ నిమిత్తమై వెళుతుండగా కాంగ్రెసు సానుభూతిపరులైన కొందరు ఒక రోడ్డు మొగలో జేరి కాంగ్రెసుకు అనుకూలంగా నినాదాలు చేశారట. దానిపై మొదట చిన్న వాగ్యుద్ధం, ఆ తర్వాత ఇరుపక్షాల మధ్య పెద్ద కొట్లాట జరిగి ఇబ్రహీమ్ ఆ సందర్భంలో కత్తిపోట్లకు గురి అయినాడు. ఎనమండుగురికి (ఇరుపక్షాలు కలిసి) స్వల్పమైన గాయాలు తగిలాయి.

పోలీసులు కేసు రిజిస్టరుచేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

'నేపాల్ భూభాగంలో ఒక్క అంగుళంకూడా చైనావారికి దక్కనివ్వం'

నేపాల్ కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

ఖాట్మండూ, జనవరి 20:— చైనావారికి, లేదా మరెవరికైనాగాని నేపాల్ భూభాగంలో ఒక్క అంగుళం కూడా దక్కనివ్వమని నేపాల్ పార్లమెంటులో కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ తులసీలాల్ అమాత్య నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

నేపాల్ సరిహద్దులను చైనావారు అతిక్రమిస్తారనిగాని, నేపాల్లో ప్రవేశించి కొంత భూభాగాన్ని ఆక్రమిస్తారనిగాని తను అనుకోవటంలేదని ఆయన అన్నారు.

విలేఖరుల గోష్ఠిలో ప్రధానంగా రెండు విషయాలు ప్రస్తావనకు వచ్చాయి: (1) గాండక్ ప్రాజెక్టు విషయంపై ఇండియా, నేపాల్ దేశాల మధ్య ఒడంబడిక, (2) చైనావారు నేపాల్ సరిహద్దులలోకి చొరబడినట్లు ఘూర్ఖా పరిషత్తు నాయకుడు శ్రీ భరత్ షెమ్షేర్ ఇటీవల చేసిన ప్రకటన.

'ఘూర్ఖా నాయకుడు చేసిన ఆరోపణలు కేవలం ఊహా కల్పితమైనవిగా తోస్తున్నా'యని శ్రీ తులసీలాల్ అమాత్య అన్నారు.

అంతేగాక నానాటికి పెరుగుతున్న కమ్యూనిస్టు ప్రభావానికి వ్యతిరేకంగా ఘూర్ఖా నాయకుడు మితవాద శక్తులను విజృంభింప జేయటానికి ప్రయత్నిస్తున్నాడని కూడా ఆయన ఆరోపించారు. నేపాల్లో 'చైనావర్గం' అనేది ఏదీ లేదనీ, దేశ భక్తులైనవారంతా ఘూర్ఖా నాయకులు రెచ్చగొడుతున్న జాత్యహంకారాన్ని, నూతన ఫాసిస్టు ధోరణిని ఎదుర్కొనాలని శ్రీ తులసీలాల్ విజ్ఞప్తి చేశారు.

ఆగ్నేయ ఆసియా దేశాలమధ్య సమష్టి రక్షణ ఒడంబడిక జరగాలని శ్రీ షెమ్షేర్ చేసినసూచన విషయాన్ని ప్రస్తావించి ఘూర్ఖా నాయకుడు తద్వారా నేపాల్లోకి భారత సేనలు ప్రవేశించటానికి అవకాశం కల్పిస్తున్నాడని శ్రీ తులసీదాస్ ఆరోపించారు.

గాండక్ ప్రాజెక్టుకు వ్యతిరేకత

గాండక్ ప్రాజెక్టు ఒడంబడిక విషయాన్ని ప్రస్తావించి నేపాల్ దేశానికి అది రాజకీయంగా, ఆర్థికంగా అంత సదుపాయకరమైనది కాదని శ్రీ తులసీదాస్ అన్నారు. బ్యారేజి నిర్మించ దలచుకున్న స్థలాన్ని నేపాల్కు మరింత లాభాన్ని చేకూర్చే విధంగా ఇంకా కొంత ఉత్తరానికి మార్చాలని ఆయన సూచించారు. ఒడంబడికను ప్రస్తుతం ఉన్న రూపంలో చూసినట్లయితే భారతదేశానికి అన్నివిధాలా లాభం చేకూరి, నేపాల్కు అంగా సున్నా అని తేలుతుందని ఆయన అన్నారు.

ప్రాజెక్టు, దానికి సంబంధించిన ఒడంబడికకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 13 వ తేదీన ప్రదర్శనలు జరుపుతామని కమ్యూనిస్టులు ప్రకటించి ఉన్నారు.

అహూజా హత్యకేసు

ఫిబ్రవరి 8 నుంచి బొంబాయి హైకోర్టులో విచారణ

బొంబాయి, జనవరి 18:— బొంబాయి సెషన్స్జడ్జి శ్రీ ఆర్. బి. మెహతా హైకోర్టు అభిప్రాయంకోసం పంపిన అహూజా హత్యకేసు విచారణను ఫిబ్రవరి 8 వ తేదీన బొంబాయి హైకోర్టు డివిజన్బెంచివారు ప్రారంభిస్తారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ ప్రకారం కమాండర్ కె. ఎమ్. నానావతి గత ఏప్రియల్ 27 వ తేదీన భగవాన్దాసు అహూజాను ఆయన అపార్టుమెంటులో కాల్చి చంపివేశారు.

సెషన్సు విచారణలో కమాండర్ హత్య చేయలేదనీ, హత్యచేసినట్లు తేలదనీ జూరీలు మెజారిటీ [illegible] ఈ తీర్పుకు ఎనమండుగురు అంగీకరించగా, ఒకరు ప్రతికూలంగా ప్రకటించారు. సెషన్సుజడ్జి నిర్ణయాన్ని అంగీకరించక [illegible] యాన్ని కోరారు.

దక్షిణ ఆఫ్రికాలో రిపబ్లిక్ స్థాపన

జాతీయ ఎన్నికల ద్వారాగాక రిఫరెండం ద్వారా జరిగేసూచన

కేప్టౌన్, జనవరి 20:— దక్షిణ ఆఫ్రికాలో రిపబ్లిక్ ఏర్పాటు సమస్యను సమయం వచ్చినప్పుడు జాతీయ ఎన్నికలద్వారా గాక రిఫరెండమ్ ద్వారా ప్రజానిర్ణయానికి పెట్టడము జరుగుతుందని దక్షిణ ఆఫ్రికా ప్రధానమంత్రి డాక్టర్ హెండ్రిక్ వెర్వోర్డ్ పార్లమెంటులో నేడు తెలియజేశారు.

ప్రస్తుతపు ఎన్నికల యంత్రాంగాన్ని రిపబ్లిక్ ఏర్పాటు విషయమై రిఫరెండమ్ జరపడానికి వినియోగించనిచ్చే సంస్కరణను పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెట్టడం జరుగుతుందని డాక్టర్ వెర్వోర్డ్ ప్రకటించారు.

ఆ రిఫరెండమ్ కేవలం సంఖ్యాధిక్యతపై నిర్ణయమయేదిగా వుంటుంది. వేరుమాటల్లో చెప్పాలంటే, ఒక్క ఓటు అధికంగా వచ్చినప్పటికీ రిపబ్లిక్ స్థాపనకు పూనుకునే అధికారం పార్లమెంటుకు వస్తుంది.

పసిఫిక్లో రష్యా రాకెట్ విభాగం

అమెరికా రక్షణశాఖ పరిశీలన

వాషింగ్టన్, జనవరి 20:— శంకువు ఆకారంలో వుండే రష్యా రాకెట్ ముక్క ఒకటి పసిఫిక్లో హవాయీకి దక్షిణంగా కిందికి దిగిందంటూ వచ్చిన ధృవపడని వార్తలు ఎంతవరకు నిజమో విచారిస్తున్నట్లు యునైటెడ్ స్టేట్స్ రక్షణశాఖ నేడు ప్రకటించింది.

కజక్స్తాన్ కమ్యూనిస్టు నాయకుని బర్తరఫు

లండన్, జనవరి 18:— కజక్స్తాన్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంనుంచి శ్రీ నికోలాయ్ బెల్యాయెవ్ బర్తరఫ్ జరిగినట్లు మాస్కో రేడియో వెల్లడించింది. కజక్స్తాన్ వ్యవసాయ ప్రాంతాలలో చాలా ముఖ్యమైనది. సోవియట్ రిపబ్లిక్లలో వైశాల్యంలో ద్వితీయస్థానం ఆక్రమిస్తున్నది.

అయితే బెల్యాయెవ్ పేరును మాస్కోరేడియో ఉదాహరించలేదు. కజకస్తాన్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ ప్రథమ కార్యదర్శి కావడంకోసం కజకస్తాన్ ప్రధాని పదవీ బాధ్యతలనుంచి శ్రీ డి. ఎ. కునాయెవ్ను విముక్తుని చేయడం జరిగిందని మాత్రం ఆ రేడియో తెలియజేసింది.

సోవియట్ ప్రధానమంత్రి శ్రీ నికితా కృశ్చేవ్ వీర్ల రినే గతమాసంలో విమర్శించారు. నిర్వహణ విధానం చెడుగావున్న కారణాన ఈ సంవత్సరం పంటలో కొంత నష్టం కావడానికి వీరు బాధ్యులని ఆయన ఆరోపించారు.

హిమాచల ప్రదేశ్లో హిమవర్షం

సిమ్లా, జనవరి 19— హిమాచల్ప్రదేశ్లోనేడు రెండు గంటలసేపు విపరీతంగా మంచు కురవగా పంగి, చినీలోయలలో ఆరు అంగుళాల మంచు పడిందని ఇక్కడికి చేరిన అధికారపూర్వక వార్తనుబట్టి తెలుస్తున్నది.

సిమ్లాలో కూడ నేడు కొద్ది నిమిషాలసేపు మంచు కురిసింది.

గోడ కూలి ఒక స్త్రీ మృతి

త్రివేంద్రం, జనవరి 20:— నేటి మధ్యాహ్నం ఇక్కడ సెక్రటేరియట్ ఆవరణలో ఒక కొత్త భవనానికి కొంతమంది కార్మికులు పునాదిపనులు చేస్తూవుండగా ఒక భవనపు ప్రక్కగోడ కూలి గాయపడిన ఒక ఆడకూలి ఆస్పత్రిలో మరణించింది. ఈ ప్రమాదంలో మరొక పురుషునికి కూడ గాయాలు తగిలా

పాకిస్తానీయులు తోలుకుపోయిన ఆలమంద

తిరిగి రాజస్థాన్ పోలీసులకు అప్పజెప్పిన సైన్యం

శ్రీ గంగానగర్ (బికనీర్), జనవరి 19:— జనవరి 1 వ తేదీన పాకిస్తానీయులు [illegible] గ్రామంపై దాడిచేసి తోలుకుపోయిన గోవులను పాకిస్తాన్ సరిహద్దు పోలీసులు రాజస్థాన్ పోలీసులకు నేడు తిరిగి అప్పగించారు.

గోగ్రహణం సంఘటన అనంతరం కొన్ని గోవులను తిరిగి ఇచ్చివేశారని, భారత, పాకిస్తాన్ల సరిహద్దు పోలీసు ఉద్యోగుల సమావేశం అనంతరం మిగతా ఆవులను నేడు అప్పజెప్పారని గంగానగర్ పోలీసు సూపరింటెండెంట్ నేడు తెలియజేశారు.

గంగానగర్ జిల్లాలోని [illegible] గ్రామంలో నవంబరు 22 న దాడిజరిపి పాకిస్తానీయులు [illegible] దోచుకుపోయారనీ, ఆ విషయం [illegible] పోలీసు ఉద్యోగుల సమావేశంలో [illegible] జరిగిందని ఆయన తెలియజేశారు.

డాక్టరుగా వుండండి:
ఇంటివద్ద వుంటున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజిలు డిప్లొమా పొందగలరు.
నకు ప్రాయండి.
INDIAN HO[illegible] COLLEG[illegible] (APV) Julluu[illegible]

35సం॥ పైబడిన
[illegible]



కాశ్మీరు శాలువ
రు. 6/—మాత్రమే

100"×50" కొలతలో పైకట్టు ఉన్ని అయిన రంగులో కాశ్మీరు శాలువలు 6/— కే దొరకును. పోస్టేజి రు 1/50 అదనం. 2 శాలువలకు ఆర్డరిస్తే పోస్టేజి ఉచితం. 3 శాలువల ఆర్డరుకు ఒక శాలువ ఉచితం.

INDIA SHAWL HOUSE (A.P.M.),
Karolbagh, New Delhi-5.

కల్పనా

పసిఫిక్‌లో రష్యా రాకెట్ వైఫల్యం

బాగా గురితప్పి పడ్డట్టు అమెరికా సైనికాధికారుల అంచనా

వాషింగ్టన్, జనవరి 21:— ఒక సోవియట్ రాకెట్‌ను మధ్య పసిఫిక్ ప్రాంతంలోకి నిన్నను ప్రయోగించడం జరిగిందని అమెరికా సైనికాధికారులు తెలియజేశారు. ఇది గురితప్పి చాలాదూరం పోయిందనీ అంతకు పూర్వం సుమారు ఎనిమిదివేల మైళ్ల ప్రయాణం చేసివుంటుందనీ వీరు జోస్యం చెపుతున్నారు.

సోవియట్ యూనియన్ దక్షిణ ప్రాంతాల సరిహద్దు, కాస్పియన్ సముద్రాల దగ్గర నించి ఈ రాకెట్ ప్రయోగం జరిగినట్లు మా విశ్వసిస్తున్నామని ఈ అధికారు అన్నారు.

రాకెట్ తన లక్ష్యాన్నుంచి చాలా వందల మైళ్ల దూరం తప్పిపోయివుంటుందని వీరు అన్నారు.

కాస్పియన్ ప్రాంతాన్నుంచి ఈ రాకెట్ ప్రయోగం జరిగితే, ఇది సుమారు ఎనిమిదివేల మైళ్ల ప్రయాణం చేసిఉన్నమాట అని కూడా వీరు సూచించారు.

క్రొత్త ఘనా అవతరణ

జులై 1వ తేదీన

అక్రా, జనవరి 20:— రిపబ్లిక్ రాజ్యాంగాన్ని పార్లమెంటు, ప్రజలు ఆమోదించినట్లయితే, ఘనా ఒక రిపబ్లిక్‌గా మారి తన ప్రథమ అధ్యక్షుని జులై ఒకటి తేదీన నియమించుకుంటుందని నేటి ముఖ్య ప్రకటన తెలియజేస్తున్నది. ఈ రాజ్యాంగ నిర్మాణం ప్రస్తుతం చివరి ఘట్టాన్ని వుంది.

"రాజ్యాంగ పరిషత్తు, జనవాక్యం బిల్లు" పేరుగల ఘనా అసాధారణ గెజెట్‌లో ఈ ప్రకటించారు.

నూతన రాజ్యాంగాన్ని శాసనం చేయడానికి ఒక రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేయడానికి, తలపెట్టిన రాజ్యాంగ సంస్కరణలపట్ల ప్రజాభిప్రాయం తెలుసుకోవడానికిగాను" జనవాక్యసేకరణ జరపడానికి ఈ బిల్లు ముసాయిదా తోడ్పడుతున్నది.

శాసనసభ (పార్లమెంటు) "నూతన ... అందుకు సంబంధించిన చర్యలను చేయడానికిగాను అప్పుడప్పుడు రాజ్యాంగ ... మారిపోయే"టందుకు ఇది అధికారమిస్తున్నది.

గత మూడు సంవత్సరాలుగా స్వతంత్ర ప్రతిపత్తి వుంటున్న ఘనా (పూర్వమిది గోల్డ్ కోస్ట్ బ్రిటిష్ వలసప్రాంతం), కామన్వెల్త్ రిపబ్లిక్‌గా అధికారపూర్వకంగా మారడానికి అవలంబించవలసిన పద్ధతులను ఒక పత్రికా ప్రకటన సూచించారు.

ఇందుకు మొదట తీసుకోవలసిన చర్యలలో ... ఏప్రిల్‌లో జనవాక్య సేకరణ జరగాలని ప్రభుత్వం అనుకుంటున్నది. ఈ దిగువ రెండు అంశాలపై వోటర్ల అభిప్రాయాలను సేకరించడానికిగాను జనవాక్య సేకరణ జరగాలని ప్రభుత్వం అనుకుంటున్నది.

1. రిపబ్లిక్ రాజ్యాంగపు ఆలోచనకు వారు అనుకూలంగా వున్నారా లేదా?
2. నూతన ప్రభుత్వ నాయకునిగా ఏ అభ్యర్థిని వారు కోరుకుంటున్నారు?

ఘనా రిపబ్లిక్ కావాలని, ప్రస్తుత ప్రధాని (ఈయనే మొదటి ప్రధానమంత్రి కూడాను) ఆయన డాక్టర్ క్వామేన్క్రూమా అధ్యక్షుడు కావాలని అక్కడి వోటర్లలో అత్యధిక సంఖ్యాకులు నిర్ణయిస్తారనడంలో సందేహం లేదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

లక్నోలో విద్యార్థుల ఆందోళన

మరి 20 మంది అరెస్టు

లక్నో, జనవరి 20:— ... నగరంలోని పెక్కు ప్రాంతాలలో విద్యార్థులు 144వ సెక్షన్‌ను ఉల్లంఘించి రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగిన సందర్భంలో 20 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. ...కి మూడురోజులుగా విద్యార్థులు ... తున్నారు.

...లో జనవరి 16వ ... అవరణను పోలీస్ సిబ్బందిపై రువ్వడం ఒకటి. ప్రదర్శకులను ...

ఢిల్లీ రిపబ్లిక్‌దినోత్సవం ఊరేగింపు ఏర్పాటు

వివిధరాష్ట్రాలనుంచి ప్రభలు

న్యూఢిల్లీ, జనవరి 21:— రిపబ్లిక్ దినోత్సవం నాడు సాయుధదళాల విన్యాసానంతరం జరిగే వూరేగింపులో అంబారీలతో సుందరంగా అలంకరింపబడిన పది ఏనుగులు పాల్గొంటాయి.

ఈ వూరేగింపులో రంగు రంగుల దుస్తులు ధరించిన రెండువేల మంది బాలబాలికలూ, 800 మంది జానపద కళాకారులూ కూడా పాల్గొంటారు. రాష్ట్రాలు పంపిన 15 ప్రభలూ, కేంద్ర మంత్రిత్వశాఖ పంపిన 3 ప్రభలూ కూడా వూరేగింపులో వుంటాయి.

"నాగార్జున సాగర్ ప్రాజెక్టు"ను ప్రభగా చిత్రించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపుతోంది. ఈ వూరేగింపుకు పంపుతున్న వాటిలో ఈ క్రింది ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలూ, కేంద్ర మంత్రిత్వశాఖలూ వున్నాయి. అండమాన్, నికోబార్ దీవులూ, అస్సాం, బీహారు, బొంబాయి, ఢిల్లీ, జమ్ము—కాశ్మీరు, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూరు, ఈశాన్య సరిహద్దు ప్రాంతం, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేంద్ర గృహ నిర్మాణ, సరఫరా మంత్రిత్వశాఖ, కేంద్ర ఉక్కుగనులూ, ఇంధన మంత్రిత్వశాఖ, రక్షణ మంత్రిత్వశాఖ.

నిరుడు మధ్యప్రదేశ్ పంపిన ప్రభకు (మల్వా ప్రాంతంలో గ్రామీణ దృశ్యం) బహుమతి లభించింది. ఉత్తమమైన ప్రభను నిర్ణయించేందుకు ఏర్పాటు చేయబడిన సంఘంలో ఈ క్రిందివారు "సభ్యులుగా" వున్నారు. శ్రీ కె. శంకర్‌పిళ్లై (శంకర్స్ వీక్లీ), శ్రీ బి. సన్యాల్ (ఢిల్లీ పాలిటెక్నిక్ సంస్థలో కళ విభాగం అధిపతి); డాక్టర్ చార్లెస్ ఫాబ్రి (స్టేట్స్‌మన్).

తాల్ కటోరా ఉద్యానాలలో గుడారాలలో మకాం వున్న గ్రామీణ కళాకారుల బృందాలు తమ ప్రదర్శనాలకు గట్టిగా రిహార్సల్సు చేసుకుంటున్నారు. ఈ నెల 24వ తేదీన జానపద సంగీతోత్సవమూ, ఈనెల 27, 28వ తేదీలలో జానపద నృత్య ప్రదర్శనమూ జరుగుతాయి.

సాంకేతిక శాస్త్రాలలో ఉన్నత విద్య

భారతప్రభుత్వ ప్రత్యేక సంఘం ప్రథమ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 19:— ఇంజినీరింగు, సాంకేతిక శాస్త్రాలలో పోస్టు గ్రాడ్యుయేటు తరగతులను అభివృద్ధి పరచడానికి చేస్తున్న కృషి ఎంతవరకు వచ్చిందీ పరిశీలించడానికి భారత ప్రభుత్వం ఇటీవల నియమించిన ప్రత్యేక సంఘం నిన్న ఉదయం ఇక్కడ ప్రథమ పర్యాయంగా సమావేశం అయింది. వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, ప్రత్యేకం సంఘం అధ్యక్షులు అయిన ప్రొఫెసర్ ఎమ్. ఎస్. థాకర్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశ విదేశాలలో సాంకేతిక ఇంజినీరింగు సంస్థలలో ప్రస్తుతం పోస్టు గ్రాడ్యుయేటుశిక్షణ ఎలా ఇవ్వబడుతున్నదీ, పరిశోధనలు ఎలా జరుగుతున్నదీ వివరిస్తూ, అధ్యక్షులు తయారుచేసిన ఒక పత్రాన్ని సంఘం పరిశీలించింది.

ఈ పత్రాన్ని గురించి, సంఘం అనుసరించవలసిన కార్యక్రమ విధానాన్ని గురించి విస్తారంగా చర్చ జరిగింది. సమస్యలను విశాల దృక్పథంనుంచి పరిశీలించాలనీ, సాంకేతిక, ఇంజినీరింగు విద్యా వ్యవస్థను అభివృద్ధి పరచడానికి స్వల్పకాలిక పర్యంతా, దీర్ఘకాలిక చర్యలను కూడా సూచించాలనీ భవిష్యదభివృద్ధి దృష్ట్యా అవసరమైతం చేయదగు మార్పు ... అభిప్రాయపడ్డారు. ... వివిధ ...లకు

సోవియట్ రష్యా ప్రయోగించిన రాకెట్

అనుకున్న ప్రకారం పయనించిందని టాస్ వెల్లడి

మాస్కో, జనవరి 21:— మధ్యపసిఫిక్‌లో పరీక్షార్థం రష్యా ఒకరాకెట్‌ను నిన్న సాయంత్రం ప్రయోగించిందనీ, అది అనుకున్న ప్రకారం పయనించిందనీ సోవియట్ యూనియన్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

కమ్యూనిస్టులకు వోటు వేస్తే చైనా దురాగతాన్ని బలపర్చినట్టే

కేరళ ప్రజలకు శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

అలెప్పీ, జనవరి 21:— "కమ్యూనిస్టు అభ్యర్థికి వేసే ప్రతి వోటు భారత సరిహద్దుల్లో చైనా దురాక్రమణకు వోటు అవుతుంది" అని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ షేర్‌తల్లై ప్రాంతంలో జరిగిన ఒక ఎన్నికల సభలో అన్నారు.

అలెప్పీ, ఎర్నాకులానికి మధ్యదారిలో వున్న షేర్‌తల్లై నియోజకవర్గంనుంచి మాజీ కమ్యూనిస్టు రెవిన్యూ మంత్రిణి శ్రీమతి కె. ఆర్. గౌరీ థామస్‌కు వ్యతిరేకంగా పి.యస్.పి. యు. సి. నాయకుడు శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం పోటీచేస్తున్నారు.

శ్రీ సంజీవరెడ్డి తమ ప్రసంగంలో చైనావారు మన భూభాగంలో వేలకొలది చదరపుమైళ్ల ప్రాంతాన్ని దురాక్రమించారనీ, కాని మన భారత కమ్యూనిస్టులు దాన్ని దురాక్రమణ అనటంలేదని అన్నారు. ఎందువల్లనంటే—విదేశ కమ్యూనిస్టుల సహాయం లేకుండా వారు ఇక్కడ మనలేరు. కాబట్టి కేరళప్రజలంతా ఐక్యమై పట్టుదలతో వ్యవహరించి ఇటువంటి విదేశ ఏజెంట్లకు ఘోర పరాజయం సంభవింపజేయాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

బహిరంగసభలు జరపటానికి బదులు కేరళ కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చే పదిరోజుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారంచేయాలని ఆయన సూచించారు.

రైల్వే ఉమేజుదారుల పరీక్ష

దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జనవరి 21:— భారత రైల్వేలలో సుపీరియర్ రెవిన్యూ శాఖ తాలూకు మెకానికల్ ఇంజినీరింగు, రవాణా (విద్యుత్తు) శాఖలో ప్రత్యేక ఉమేజుదారులుగా నియామకానికి అభ్యర్థులను నిర్ణయించే పరీక్షకు దరఖాస్తులు స్వీకరించడానికి గడువును 1960 ఫిబ్రవరి 29 వరకూ పొడిగించాలని యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషను నిర్ణయించిందని యీవాళ్లో పత్రికా ప్రకటనలో తెలియజేయబడింది. విదేశాలలో అభ్యర్థులనుంచి దరఖాస్తులు 1960 మార్చి 14వ తేదీ వరకూ స్వీకరించబడతాయని కూడా అందులో వుంది.

ఈ పరీక్షను గురించి 1959 అక్టోబరు 3వ తేదీన ప్రకటన చేయబడింది. ఇదివరకే యీ పరీక్షకు దరఖాస్తులు పెట్టుకున్నవారు తిరిగి దరఖాస్తులు పంపుకోనక్కరలేదు.

బడుగు దేశాలకు సహాయం

జపాను సంసిద్ధత

వాషింగ్టన్, జనవరి 20:— జపాను ప్రధానమంత్రి శ్రీ నొబుసుకె కిషి, నేడు నేషనల్ ప్రెస్ క్లబ్బులో మాట్లాడుతూ, బడుగు దేశాలకు సహాయం చేయడంలో "తనవంతు భారాన్ని వహించడానికి" జపాను సంసిద్ధంగా వుందని తెలియజేశారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "సగంమంది ధనికులుగాను, సగంమంది దరిద్రులుగాను, సగంమంది ఆరోగ్యవంతులుగాను, సగమ్మంది అనారోగ్యవంతులుగాను సగంమంది బలవంతులుగాను సగంమంది బలహీనులుగాను మనం జీవించజాలం".

నిన్న వైట్ హవుసులో సంతకాలు జరిగిన యునైటెడ్‌స్టేట్స్ — జపాను పరస్పర సహాయ సంధిని ప్రస్తావించి శ్రీ కిషి ఇలా అన్నారు". ఈసంధి యుద్ధాన్ని గాక శాంతిని కాంక్షించేటటువంటిదని చెప్పనవసరం లేదు. ఇది కేవలం సైనిక రక్షణను సహకరించడాన్ని మించినదీ సంధి.

"అంతర్జాతీయ శాంతి, సుస్థిరత్వాల స్థాపనకుగాను, ఈసంధిద్వారా మా ఉభయ దేశాలు సమాన, సన్నిహిత భాగస్వాములుగ తమకు సంబంధించిన అన్నిరంగాలలోను విస్తృత ప్రాతిపదికపై సహకరించడానికి దీక్ష వహించాయి".

అమెరికన్ పౌరునిచే నేత్రదానం

ఇద్దరకు దృష్టినిస్తున్న వైనం

పాట్నా, జనవరి 20:— ...గర వాస్తవ్యుడు డాక్టర్ ... మరణించేముందు బ్యాంక్‌కు రెండు నేత్రాలు పాట్నాకు రాబడ్డాయి.

...నే 16 ఏళ్ల బాలునికి, ...వృద్ధునికి కుర్జీ హోలీ ...రేషన్ జరిగింది. డాక్టర్ ... నేత్రాలు వీరికి దృష్టిని ...

'అమూల్య వజ్రాలు'

సోవియట్ రష్యా భారతదేశాలు అని అకెడిమీషియన్ సీట్సిన్ వివరణ

మాస్కో, జనవరి 20:— "యుద్ధాన్ని నివారించే కృషిలో నిమగ్నమైన రష్యా భారత దేశాలు ప్రపంచ మానవావసికం దృష్టిలో రెండు అమూల్య వజ్రాలువంటివిగా ప్రకాశిస్తున్నాయి." అని రష్యా భారత దేశాల సాంస్కృతిక సంబంధాల సంఘం అధ్యక్షుడు అకెడిమీషియన్ శ్రీ సీట్సిన్ నేడు యిక్కడ అన్నారు.

ప్రపంచ శాంతి సాధనకు యుద్ధం నివారణకు అణ్వస్త్రాలను నిర్మూలించేందుకుగాను స్వాతంత్ర్యం సిద్ధించిన తొలిదినాలనుంచి భారతీయులు రష్యా ప్రజలతో సహ యాత్రికులై కృషి సల్పుతున్నారని శ్రీ సీట్సిన్ భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ, ఉద్ఘాటించారు.

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జరిగిన సమావేశానికి భారత రాయబార కార్యాలయం సిబ్బంది, ఇండియన్ చార్జిడి ఎఫైర్స్ శ్రీ ఎస్. ఆర్. ఖాన్ హాజరయ్యారు. సమావేశం అనంతరం రష్యన్ కళాకారులు పాల్గొన్న నృత్య వినోదకార్యక్రమం జరిగింది.

రవీంద్ర కవీంద్రుడు, ప్రేమచంద్,—ముల్కరాజు ఆనంద్, ఖ్వాజా అహ్మద్ అబ్బాస్ ప్రభృతుల పుస్తకాల ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది.

పశ్చిమ ఆసియా పెట్రోలుకై బ్రిటన్ పోరాటం

సూయజ్ యుద్ధానికి ముందు కృశ్చేవ్‌కు ఈడెన్ స్పష్టీకరణ

లండన్, జనవరి 20— పశ్చిమ ఆసియానుంచి పెట్రోలు సరఫరా జరుగుతూ ఉండేటట్లు చూడడానికై బ్రిటన్ పోరాడుతుందని బ్రిటన్ మాజీప్రధాన మంత్రి సర్ ఆంథోనీ ఈడెన్ వెల్లడించడంపై బ్రిటిష్ అధికారులు మౌనం వహించారు.

బ్రిటన్ — ఫ్రాన్సు సైనిక జోక్యానికి దారితీసిన సూయజ్ వివాదాన్ని మూడు మాసాలకు పూర్వం యీ సంభాషణ జరిగింది.

సర్ ఆంథోనీ ఈడెన్ యీ విషయాలను తన జీవిత స్మృతులలో వెల్లడించారు. ఇవి లండన్ టైంస్ పత్రికలో ధారావాహితంగా వెలువడుతున్నాయి.

బ్రిటన్ పెట్రోలు లేకుండా జీవించలేదని దిగ్బంధనం పొంది చచ్చే ఉద్దేశం దానికి లేదని అది ఎవ్వరినీ బెదిరించడంలేదని తాను, శ్రీ కృశ్చేవ్‌తో మళ్లీ అన్నానని, ఆయన ప్రకటించారు.

ఈ హెచ్చరికను రష్యావారు లక్ష్యపెట్టారనీ, బ్రిటన్ వైఖరిని బాగా అర్థం చేసుకొన్నారనీ దరిమిలా జరిగిన సంఘటనను వెల్లడించాయని మాజీప్రధాని చెప్పుకున్నారు. పోరాటం ప్రారంభమైనపుడు రష్యావారితో సూచనలు చాలా జాగ్రత్తతో కూడుకున్ననిగా ఉన్నాయని సర్ ఆంథోనీ ఈడెన్ అన్నారు.

ఆఫ్రికా ఆర్థిక సంఘ కృషి సఫలమౌతుంది

హామర్ షెల్డ్ దృఢవిశ్వాసం

ఖార్టూమ్, జనవరి 20— సమితి సెక్రెటరీ జనరల్ శ్రీ డాగ్‌హామర్ షెల్డ్ నేడు ఖార్టూమ్‌లో మాట్లాడుతూ, ఆసియా ఆర్థికాభివృద్ధి విషయమై మిత్రరాజ్య సమితి ఏర్పాటుచేసిన సంఘం టాంజీర్‌లో వచ్చేవారం సమావేశమైనపుడు — ఆఫ్రికా ప్రజలకు భవిష్యత్తు మరింత ఆశావహంగా వుంకేటట్లు అది చేస్తుందని తాను ఆశిస్తున్నానని తెలియజేశారు.

సూడాన్ విదేశమంత్రి అహమ్మద్ ఖయిర్‌తో అధికారసంభాషణల అనంతరం శ్రీ హామర్ షెల్డ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆ సంఘ కృషి విజయవంతమవుతుందని తాను గట్టిగా విశ్వసిస్తున్నానని ఆయన తెలియజేశారు.

పాకిస్తాన్ విమానం భస్మీపటలం

రావల్పిండి, జనవరి 21— క్వెట్టా జిల్లాలోని సిబి ప్రాంతంలో పాకిస్తాన్ వైమానికబలానికి చెందిన విమానం ఒకటి భస్మీపటలమైపోయిందనీ, ఇద్దరు మరణించారనీ ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

మృతినొందినవారి ఇద్దరిలోనూ వైమానికుడు స్క్వాడ్రన్‌లీడర్ అబ్బాస్ ఒకరు, మరొకరు ఆర్మీఇంజనీర్ బ్రిగేడియర్ షహీద్. ఈ విమానం క్వెట్టానుంచి కరాచీ వెడుతున్న సందర్భంలో ఈ దుస్సంఘటన జరిగింది.

అనూరిన్ బెవాన్ అనారోగ్యం

లండన్, జనవరి 21:— బ్రిటిష్ లేబర్ పార్టీ ఉపనాయకుడు శ్రీ అనూరిన్ బెవాన్ ఇంకా చాలా అనారోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి అధికారులు నేడు ప్రకటించారు. శ్రీ బెవాన్ వయస్సు 62 ఏండ్లు.

గత డిసెంబరు 29వ తేదీన శస్త్రచికిత్స చేయించుకున్నప్పటి నుంచి ఆయన లండన్‌లోని రాయల్ ఆస్పత్రిలో వున్నారు.

శస్త్రచికిత్స అనంతరం క్రమంగా కోలుకుంటున్న శ్రీ బెవాన్‌కు నిన్నటినుంచి వ్యాధి తిరగబెట్టింది. శ్రీ బెవాన్ పరిస్థితి చాల ఆందోళనకరంగా ఉన్నదనీ, అయినా, కోలుకొంటున్నాడనీ నేడు వెలువడిన ఆస్పత్రి బులెటిన్‌లో ఉన్నది.

భారత-గోవా సరిహద్దులో సరకుల అక్రమరవాణా

రు. 39వేల విలువగల సరకులను స్వాధీనం చేసుకొన్న వైనం

బొంబాయి, జనవరి 21:— 1959 సంవత్సరం డిసెంబరు నెలలో రు. 38,635 ల విలువచేసే వస్తువుల ఎగుమతి దిగుమతులు దొంగతనంగా జరిగినట్లు భారతదేశం పోర్చుగల్ సరిహద్దులలో వున్న భారత సరిహద్దు పోలీసులు కనుగొన్నారని నేడిక్కడ అధికారికంగా తెలియవస్తున్నది.

గోవా సరిహద్దులో రు. 20,668 విలువచేసే వస్తువులు, డామన్ సరిహద్దులో రు. 17,637 ల విలువచేసే వస్తువులు స్వాధీనం చేసుకొనబడ్డాయని తెలుస్తున్నది. యీ సందర్భంలో 68 మందిని పోలీసులు నిర్బంధించారని, పోర్చుగీసు వలసలనుంచి భారతదేశానికి అనధికారికంగా ప్రవేశించిన నేరానికి గాను 48 మంది పైన అభియోగాలు మోపబడ్డాయని పోలీసులు తెలియజేశారు.

పాండిచేరి కమ్యూనిస్టు నాయకునికి శిక్ష

ధృవపరుస్తూ హైకోర్టు తీర్పు

పాండిచేరి, జనవరి 21:— రాష్ట్రఅసెంబ్లీలోని కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి.సుబ్బయ్యకు ట్రిబ్యునల్ విధించిన ఒక సంవత్సరం కారాగార శిక్షను, 200 ఫ్రాంకుల జరిమానాను పాండిచేరి హైకోర్టు నేడు ధృవపరిచింది.

పురపాలకసంఘానికి చెందిన సిమెంటు, పెట్రోలు, ఇనుపకడ్డీల దొంగతనంలో శ్రీ సుబ్బయ్య నేరంచేశాడని ట్రిబ్యునల్ భావించి, శిక్ష విధించింది.

ఈ శిక్షను ధృవపరుస్తూ హైకోర్టు ఫుల్ బెంచి నేడు తీర్పు యిచ్చింది. అయితే మూడు రోజులలోగా పారిస్‌లోని సుప్రీమ్ కోర్టుకి కేసుని అప్పీలు చేసుకోవచ్చునని తీర్పులో అవకాశమిచ్చారు.

హిందీ ప్రాంతీయ భాషలు

ఇంగ్లీషుస్థానే ప్రవేశపెట్టాలని స్పీకరు శ్రీ కాశేశ్వరరావు విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 21:— ఆంగ్లభాష స్థానే హిందీ, ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టే సమస్యకు శాసనసభల అధ్యక్షులు అధికప్రాధాన్యత నివ్వాలని ఆంధ్రశాసనసభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారు నేడు విజ్ఞప్తిచేశారు.

శాసనసభల అధ్యక్షుల 25వ సమావేశం నేడిక్కడ జరిగిన సందర్భంలో స్వాగతోపన్యాసమిస్తూ, ఇంగ్లీషు స్థానే కేంద్రంలో హిందీని, రాష్ట్రాలలో ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టే విషయంలో జరిగిన కృషి అత్యల్పమైనదని శ్రీ కాశేశ్వరరావుగారు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ప్రజాస్వామిక వ్యవస్థకు అవసరమైన ఈ అంశానికి ప్రాధాన్యతనిచ్చి కృషిచేయుటం వివిధ శాసనసభలకు అధ్యక్షులమైన మన బాధ్యత. రాష్ట్రాలకు అప్పజెప్పబడిన అంశాలు, ప్రజల నిత్య వ్యవహారాలు, ప్రజలు వారిని వారు పరిపాలించుకోవటం, ప్రాంతీయభాషలలో జరగనిదే కేంద్రంలో ఇంగ్లీషుస్థానే హిందీని ప్రవేశపెట్టే విషయంతో ఏమంత ఉత్సాహం వుండదు. లోక్‌సభ సెక్రెటేరియట్‌వలెనే రాష్ట్ర శాసనసభ సెక్రటేరియట్‌మీదకూడ ప్రభుత్వవ్యవస్థ ఆధ్వర్యం వుండరాదు. శాసనసభాధ్యక్షునికి రాష్ట్ర శాసనసభ సెక్రటేరియట్‌మీద విస్తృతాధికారాలు వుండాలి."

కేంద్రం రాష్ట్రాలకు ఇంకా అధికంగా పరిపాలనాంశాలను కేటాయించాలని ప్రతిపక్ష సభ్యుడొకడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని ప్రస్తావించి, "ఇటువంటి సవరణ రాజ్యాంగంలో చేయబడాలని ఆశిస్తున్నాను" అని శ్రీ కాశేశ్వరరావుగారు అన్నారు.

పంజాబ్‌లో శాంతి భద్రతల రక్షణ

నెహ్రూ జోక్యంచేసుకోవాలని అకాలీనాయకుని విజ్ఞప్తి

అమృతసర్, జనవరి 21:— పంజాబ్‌లో అకాలీల మూలంగా శాంతి భద్రతలకు ప్రమాదం సంభవించిందనీ, కాని రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణి చూస్తే ప్రమాదానికి వారే దారి తీయదల్చుకున్నట్లు తోస్తున్నదనీ, అకాలీదళం ప్రధాన నిర్వాహకుడు పంజాబ్ శాసనసభ్యుడైన సర్దార్ ఆత్మసింగ్ ప్రధాని నెహ్రూ వ్రాసిన ఒకలేఖలో పేర్కొన్నారు.

పరిస్థితిని అదుపులో పెట్టటానికి వెంటనే జోక్యం చేసుకోవలసిందిగా ప్రధానిని, కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అభ్యర్థించారు. దేశీయాంగ మంత్రి పండిట్ గోవిందవల్లభపంత్‌కు, పంజాబ్ గవర్నర్ శ్రీ ఎస్. వి. గాడిల్‌కుకూడా సర్దార్ ఆత్మసింగ్ ఇటువంటి లేఖను వ్రాశారు.

చైనా-భారతదేశాల వివాదం విషాదకరం

శ్రీ అనంతశయనం అయ్యంగారి అభిభాషణ

హైదరాబాద్, జనవరి 21:— మన ఉత్తర సరిహద్దులలోనికి చైనా చొచ్చుకొని రావడం చాలా విచారకరమైన విషయం అని లోక్‌సభాధ్యక్షులు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ఇచట భారతదేశంలోని వివిధ శాసన సభాధ్యక్షుల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ప్రసంగించిన సందర్భంలో అన్నారు.

చీనా—భారత దేశాలు అనాదినుండీ స్నేహముగా ఉంటూ వచ్చిన దేశాలనీ, ఉభయ ప్రధానులు కొంది సంవత్సరాల క్రిందట పంచశీలను ఆమోదించి ఉభయదేశాలనూ మరింత సన్నిహిత పరచడం జరిగిందనీ, అట్టి సందర్భంలో యీ వైపరీత్యం జరిగడం విషాదకరమనీ అన్నా రాయన.

1956 అక్టోబరులో తాము పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించి చీనాకు వెళ్లినపుడు, అధ్యక్షుడు మావో — సెటుంగు తమతో ఏమన్నదీ ఆయన ప్రస్తావించారు. చీనాకు రెండే మిత్ర దేశాలున్నాయి. ఒకటి—మాకు పలురకాల భౌతిక సహాయం అందించిన రష్యా, రెండవది—మాకు నైతిక సహాయ్యం అందించిన భారత దేశం — అన్నాడట అధ్యక్షుడు మావో. అటువంటి చీనాలో ఆకస్మికంగా యీ మార్పు రావడం ఆశ్చర్యకరం అన్నారు శ్రీ అయ్యంగార్.

శాంతి సౌభ్రాతృత్వాలకోసమై మనం పరచిన అంతర్జాతీయ ధర్మాలకనుగుణంగా — ప్రధాని నెహ్రూ చాలా హుందాతనంతో ఈ పరిస్థితిలో మనలను నడిపిస్తున్నారని చెపుతూ చీనా ఇప్పటికైనా తన చేష్టలు పునర్విమర్శ చేసుకొని మన భూమినుంచి తనసేనలను ఎంత త్వరగా ఉపసంహరించుకుంటే అంత మంచిదనీ, ముఖ్యంగా 'ప్రచ్ఛన్నయుద్ధం' అంతరింపజేయడానికి యింతకానికి తీవ్రప్రయత్నం జరుగుతున్న సమయంలో ఆసియా ఖండపు, రెండు పెద్ద దేశాల నడుమ యీ పోరుపు పుట్టడం వాంఛనీయంకాదని అన్నా రాయన.

జీవితావసరవస్తువుల ధరల తగ్గింపు

తగు చర్య లాలోచిస్తున్నట్లు ఆంధ్రమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వెల్లడి

హైదరాబాద్, జనవరి 21:— జీవితావసర వస్తువుల ధరలు తగ్గించడం ఎలాగా అనేసమస్య తనను ఇప్పుడు ముఖ్యంగా వేధిస్తున్నదని, రాష్ట్రవ్యవసాయమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డిగారు నేడు పత్రికా విలేఖరుల తోడి గోష్ఠిలో అన్నారు.

ధరలు విపరీతంగా పెరిగిపోయినందువల్ల మధ్య తరగతులవారు పడుతున్న బాధలు తనకు బాగా తెలుసుననీ, పంచదార దేశంలో తగినంత నిల్వ ఉన్నప్పటికీగూడా, కొరత ఉన్నట్లు లేనిపోని కల్పన యొకటి చెయ్యడం జరిగిందనీ, బియ్యం, గోధుమలు మొదలైన వాటి విషయంలోకూడా ఇలాగే సంభవించిందనీ అన్నా రాయన.

చింతచెట్లను ఇష్టవచ్చినట్లుగా కొట్టివేయడము జరిగినందువల్ల చింతపండుధర పెరిగినట్లు తెలుస్తున్నదనీ, ప్రభుత్వానుమతి లేనిదే చింత చెట్లను కొట్టరాదని నిషేధించడానికి ఎంతవరకు వీలున్నదో చూడాలనీ, అన్నారు.

మొత్తంమీద, ఎట్టిచర్యలు తీసుకుంటే ధరలు తగ్గుదలకు రాగల తాము పరిశీలన చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి సన్మాన సభ

గుడివాడ, జనవరి 18:— ఆంధ్ర నలందా వికారి మకర సంక్రమణోత్సవంలో శ్రీపూతలపట్టు శ్రీరాములురెడ్డి సన్మాన సభ 16న జరిగింది. సాయంకాలం జరిగిన ఈ సన్మాన సభకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ఆధ్యక్షత వహించారు. శ్రీ కాకాని నరసింహారావు, శ్రీ మలిరెడ్డి పట్టాభిరామిరెడ్డి స్వాగత పద్యాలు చదివారు. ప్రొఫెసర్ గంటి జోగిసోమయాజిగారు ప్రారంభోపన్యాసం చేస్తూ కవులను, వారి సన్మానాలు మొదలగు విషయాలు సింహావలోకనం చేశారు. శ్రీరాములు రెడ్డి రచించిన కంబరామాయణం, మణిమేఖలై—మొదలగు కావ్యము లందలి విశేషాలను ప్రశంసిస్తూ శ్రీ రెడ్డికి నన్నయాదుల స్థానమివ్వాలని వక్కాణించారు. అధ్యక్షుడు కవి జీవిత విశేషాలను, వారి కావ్యాలను, ఆంధ్ర భాషాకోశమును ప్రశంసించి, వారి భక్తి భావమును వివరపరిచారు. ఆంధ్రనలందాధ్యక్షుడు డాక్టర్ నారాయణరావుగారు కవిగారికి సన్మానపత్రాన్ని పీతాంబరాలను సమర్పించి పద్యమాలతో ప్రశంసించారు. శ్రీ తూమాటి దోణప్పగారు కవిగారి అనువాద పటిమకు మెచ్చుకొని మూలము నుండి తమిళ పద్యాలను ఆంధ్ర అనువాద పద్యాలను చదివి వినిపించారు. శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారు మూల గ్రంథ కర్తయగు కంబకవి భక్తివిశేషాలను, కవిత్వ మహత్వమును శ్రీ రెడ్డిగారి అనువాదములోని గొప్పతనమును సోదాహరణముగ వర్ణించి కవిగారు సర్వధా సన్మానమునకు అర్హులు అని వాక్రుచ్చారు. శ్రీ కొత్త సత్యనారాయణ, శ్రీ రాములు రెడ్డిగారి జన్మవృత్తాంతమును చెప్పి వారి కావ్యగత విశేషములను కొనియాడారు. శ్రీ సుంకర శివరామయ్య శ్రీరాములురెడ్డిగారి "కుమార సంభవము" అను కావ్యమును, దాని మూలమగు కాళిదాస ప్రణీత కుమార సంభవమును, శ్రీనాథకవీశ్వరుని "హరవిలాస" కావ్యమును పోల్చి చూపారు. కవిగారి గ్రంథములందలి విశిష్టతను ప్రస్తుతించారు. శ్రీ టి. వీరరాఘవశర్మగారు కవిగారిని ప్రస్తుతించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ యర్రోజు మాధవాచార్యులు వందన సమర్పణతో సభ ముగిసింది.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం

ప్రతిజిల్లానుండి పంటదార్లను పంపే ఏర్పాటు

ఏలూరు, జనవరి 20:— కేంద్రప్రభుత్వ సూచనప్రకారం, ప్రతిబ్లాక్ ప్రాంతంలోను సత్పూరు బాగా పంట పండించిన పంటదారులను, నాన్‌బ్లాక్ ప్రాంతాలనుండి ఇద్దరేసి మంది పంటదారులను న్యూఢిల్లీలో జరిగే ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనానికి పంపాలని జిల్లా కలెక్టరులకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులుపంపింది. ప్రతిజిల్లానుండి ఒక బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసర్, ఒక వ్యవసాయ విస్తరణాధికారి, ఐదుగురు గ్రామ సేవకులను ఎంచాలి. పంటదార్లకు, ఈ ఉద్యోగులకు ఆయే ఖర్చులనిటిని ఆయా సమితులు సాంఘిక విద్యానిధినుండి భరించవలసి ఉంటుంది.

నాన్‌బ్లాక్ ప్రాంతాలనుండి ఎంపికైన రైతు ఖర్చులకుగాను ప్రభుత్వం ప్రతిజిల్లాకు రు 100 మంజూరు చేసింది. ప్రతి పంటదారుకు తగ్గింపు రైల్వే టిక్కెట్లుకు, తిండికి, వసతికి ధావాసానికి రు 50 దాకా ఇస్తారు. (మ. ప.)

అమెరికాలో విమాన ప్రమాదం

37 మంది మృతి

న్యూయార్కు, జనవరి 21:— జమైకాలోని మాన్టెగోబే వద్ద సూపర్ కాన్స్టలేషన్ విమానం ఒకటి భస్మీపటలమైపోయినందున విమానంలోని ప్రయాణీకులు 46 గురిలోను 37 మంది మృతినొందారు.

ఈ విమానం ఐడిల్‌వెల్డ్ విమానస్థావరంనుంచి పయనమై బొగోటే మార్గ మధ్యంలో మియామిలో యంత్రాలను బాగుచేసుకునే నిమిత్తం ఆగిందట.

ఒంగోలులో రోటరీక్లబ్ స్థాపన

ఒంగోలు, జనవరి 18— స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో ఇటీవల జరిగిన సభలో రోటరీ క్లబ్ స్థాపించారు. ఈ సమావేశానికి శ్రీ జి. జగత్పతిరావుగారు అధ్యక్షత వహించారు.

డాక్టరు ఎన్.జి. భానుమూర్తిగారు మాట్లాడుతూ రోటరీక్లబ్ స్థాపించినప్పటినుండీ ఇప్పటివరకు ప్రపంచంలో జరిగిన కృషిని వివరించారు. శ్రీ రావుల దేవేంద్రనాథంగారు రోటరీక్లబ్ నియమావళి ఉపనియమాలను వివరించారు.

శ్రీ కె. బి. శర్మ రోటరీ క్లబ్ నిబంధనలను గురించి వివరించారు. ఒంగోలు రోటరీ క్లబ్‌కు శ్రీయుతులు డా. ఎస్. సుందర రాజారావు (అధ్యక్షుడు) దాసరి నారాయణరావు (ఉపాధ్యక్షుడు), తాతా లక్ష్మీనరసింహస్వామి (కోశాధికారి) ఉప్పలపాటి సుబ్రహ్మణ్యం, జి. రాఘవాచార్యులు, (డైరెక్టర్లు) జి. ప్రకాశరావు (సార్జెంటు ఎట్ ఆరమ్సు) శ్రీ ఎస్. పార్థసారథిగారు (కార్యదర్శి) గా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడ్డారు. శ్రీ ఎం. వి. రామమూర్తిగారు ఉపన్యసించిన తరువాత శ్రీ ఎస్. పార్థసారథిగారు వందన సమర్పణ గావించారు.

నూజెళ్లపల్లి గ్రామ సహాయకుల శిబిరం

ఒంగోలు, జనవరి 18— అమ్మనబ్రోలు బ్లాకు యాజమాన్యమున యిటీవల నూజెళ్లపల్లిలో గ్రామసహాయకుల శిక్షణశిబిరం మూడురోజులు నడుపబడింది.

అమ్మనబ్రోలు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వోగూరి వీరయ్య జాతీయజెండా ప్రతిష్ఠించారు.

ఈ శిక్షణ శిబిరం ఆశయాలను గురించి బ్లాకు ఆఫీసరు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి, సాంఘిక విద్యాప్రచారకుడు శ్రీ ఎస్. శ్రీరామమూర్తిగారు ఉపన్యసించారు. వ్యవసాయం, పశుపోషణ, సహకార పంచాయతీలు, కుటీర పరిశ్రమలు, వాటి ప్రాముఖ్యాలను గురించి బ్లాకు ఆఫీసర్లు ఉపన్యాసాలొసంగారు.

గ్రామ సహకార సంఘం స్థాపించుటకు రు. 500— మూలధనంగా గ్రామస్థులు చెల్లించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ టి. వీరరాఘవయ్య శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం గావించారు.

విజయవాడలో క్రికెట్ శిక్షణ

విజయవాడ, జనవరి 21:— వ్యాయామ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. సుబ్బారావు 19న ఒక క్రికెట్ కోచింగ్ క్యాంపుకు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ కెళా రామారావు శిక్షణ గురువుతున్నారు. స్థానిక క.వి. శాల, హైస్కూళ్ళ తాలూకు నలభై మంది విద్యార్థులు క్యాంపులో చేరారు. ఉదయం సాయంత్రం శిక్షణ ఇస్తారు.

శ్రీ సుబ్బారావు ప్రారంభోత్సవం చేస్తూ ఇండియాలో ఆటలలో ఆసక్తిని పెంపొందించటానికి ఇటి శిక్షణ శిబిరాలు అవసరమన్నారు. రాజకుమారి అమృత్‌కౌర్ కోచింగు స్కీమును ఆట నేర్పను చెయ్యస్తున్నందుకు అభినందించారు. శ్రీ రామారావు శిక్షణలు బాలురు చాలా ప్రయోజనాన్ని పొందగల రన్నారు.

ఆంధ్ర పారిశ్రామిక సహకార మంత్రులు

హైదరాబాదు, జనవరి 20:— గృహనిర్మాణ, పరిశ్రమల శాఖామంత్రి శ్రీ పి. పి. సుబ్బారెడ్డి ఖాదీ పారిశ్రామిక సహకార సంఘాలతోసహా భారీపరిశ్రమల మంత్రిత్వ శాఖను నిర్వహిస్తారు.

చిన్న పరిశ్రమలు, ఎక్సైజ్ సుంకాల మంత్రి శ్రీ కుంజా లక్ష్మణబాపూజీ చిన్న పరిశ్రమల సహకార సంఘాలతోసహా చిన్న పరిశ్రమల కుటీర పరిశ్రమల మంత్రిత్వశాఖను నిర్వహిస్తారు.

రాజమండ్రి కళాశాల శతవార్షికోత్సవాలు

విరాళాలకు కమిటీ విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 20:— (ప్రభుత్వ ఆర్ట్సు) కాలేజీ శతవార్షిక ఉత్సవాల కమిటీ ఇలా ఒక విజ్ఞాపన చేస్తున్నది:

"రాజమండ్రి గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీ శతవార్షిక ఉత్సవాలు ఫిబ్రవరి నెల మధ్యభాగంలో జరుపుటకు నిర్ణయించటం జరిగింది. ఈ కళాశాలకు, నూరు సంవత్సరాలు అయిదేళ్ల క్రితమే నిండినా, ఎంతగా ప్రయత్నించినప్పటికీ, ఇంతవరకూ ఉత్సవాలు జరపటానికి సాధ్యపడలేదు.

ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా, జయప్రదంగా జరపటానికి కమిటీ కృతనిశ్చయమై ఉంది. అందుకు కావలసిన విరాళాలు పోగుచేయటానికి పూనుకుంది.

ఈ కళాశాల ఆంధ్రలో ప్రథమంగా ఏర్పడింది. దశాబ్దాలుగా ఈ విద్యాసంస్థ విద్యను వేలాదిగా విద్యార్థులకు అందజేస్తూంది. దాని అంతస్తుకు తగినవిధంగా రెండు, లేదా మూడు రోజులు ఉత్సవాలు జరపటానికి, ఈ సందర్భంలో ఒక సావనీర్ ప్రకటించటానికి, యోగ్యతా విద్యార్థి వేతనాలు ఏర్పాటుకు సెంటెనరీ ఎండోమెంటు నిధిని సమకూర్చటానికి సంకల్పించటం జరిగింది. వీటన్నిటికీ దాదాపు రు 50000 ఖర్చు కాగలదని అంచనా. ఈ కార్యభారాన్ని ఆంధ్రలోని అందరూ వహించవలసి ఉంటుంది. పాత విద్యార్థులు కూడా ముందంజవేయవలసి ఉంది. విరివిగా విరాళాలు ఇవ్వవలసిందిగా ఉదారులైన వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. శతవార్షికోత్సవాల కమిటీ ఆహ్వాన సంఘంగా కూడా వ్యవహరిస్తుంది. రు 25 తక్కువ కాకుండా చెల్లించే ప్రతి పాత విద్యార్థిని కమిటీలో కో—ఆప్టు చేసుకోవటం జరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు "సెంటెనరీ సెలబ్రేషన్సు కమిటీ జనరల్ సెక్రెటరీ, శ్రీ ఆర్. వి. సీతారామారావు, రిటైర్డు జిల్లాజడ్జి, రన్‌గిజాపేట్, రాజమండ్రి"కి వ్రాయాలి. విరాళాలు పంపేవారు "ట్రెజరర్" (శ్రీ బులుసు పాపయ్యశాస్త్రి, దానవాయిపేట, రాజమండ్రి"కి పంపాలి. పోషకులు రు 1000 ఆపైన, దాత రు 100 ఆపైన కమిటీ సభ్యుడు రు 25 ఆపైన, సాధారణ సభ్యుడు రు 5. ఇవిగాక ఒక రూపాయికి తక్కువ కాని మొత్తం స్వీకరిస్తాం."

స్వామి వివేకానంద వ్యాసరచన పోటీ

నరేంద్రపూర్, 24 పరగణాలు, జనవరి 20— రామకృష్ణ మఠం ఆశ్రమం, సాంఘిక విద్య, రిక్రియేషన్ సంస్థ ఆధ్వర్యాన స్వామి వివేకానంద జీవితం, భావాలకు సంబంధించిన విషయాలమీద వ్యాసరచన పోటీ జరుగుతుంది. ఈ పోటీలో హైస్కూలు, కళాశాల, విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొనాలి.

వివిధతరగతి విద్యార్థులు ఈ క్రిందివిషయాలమీద రచనలు వ్రాయవలసి ఉంటుంది.

(1) వివేకానంద బాల్యావస్థ. ఎనిమిదవ తరగతి వరకూ చదివే విద్యార్థులు. పోటీవ్యాసం ఇంగ్లీషులో 2500 మాటలకు మించకుండా ఉండాలి.

(2) ఆధునిక భారత నిర్మాత — స్వామి వివేకానంద: తొమ్మిదవ, ఆపై తరగతులలోని హైస్కూలు విద్యార్థులు. వ్యాసం 3000 మాటలకు మించకుండా (1) బెంగాలీ, (2) హిందీ, (3) ఒరియా, (4) తెలుగు లేదా (5) తమిళంలో గాని వ్రాయవచ్చు.

(3) స్వామి వివేకానంద సందేశం: అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులే పాల్గొనాలి. వ్యాసం ఆంగ్లభాషలో 3500 మాటలకు మించి ఉండరాదు.

ఆయాతరగతులవారు వ్రాసేవ్యాసంతోటేవారు స్వదస్తూరీలో ఉండాలి. వ్యాసం వ్రాసిన పుస్తకం పై భాగంమీద లేదా వ్యాసం వ్రాసిన కాగితంపై భాగంమీద రచయితపేరు పెద్ద అక్షరాలలో వ్రాసి, చిరునామా, చదివే తరగతి, చదువుతున్న విద్యాసంస్థపేరు వ్రాయాలి. వారు చదివే విద్యాసంస్థ ప్రధానాధికారి ఆ వివరాలను ధృవపర్చి పంపాలి. వివిధ తరగతులలోని వ్యాసాలకు విడివిడిగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వటం జరుగుతుంది.

వారివారి వ్యాసాలు "డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ ఎడ్యుకేషన్ అండ్ రిక్రియేషన్, రామకృష్ణ మిషన్ ఆశ్రమం, నరేంద్రపోస్టు, 24 పరగణాలు"కు ఫిబ్రవరి 15 కు లేదా ఆతేదీలోగా చేరేటట్లు పంపాలి. వ్యాసాలు పంపే కవరు పైభాగాన ఎడమచేతిమూల "వ్యాస పోటీ" అని వ్రాసి పంపాలని ఆశ్రమ కార్యదర్శి స్వామి లోకేశ్వరానంద ప్రకటిస్తున్నారు.

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, జనవరి 21:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	18.48
క్లోజింగ్	18.53
వేరుశనగనూనె ఏప్రిల్ కాంట్రాక్టు	
ఓపెనింగ్	18.93
క్లోజింగ్	18.96
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	71.00
ఆముదాలనూనె రెడీ	16.00
వేరుసెనగ రెడీ (బోల్డు)	65.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	70.25
వేరుసెనగరెడీ మద్రాసు	65.00
వేరుసెనగ నూనె రెడీ	18.32
వేరుసెనగ పిట్టు	24.50
అవిసె విత్తనాలు	57.00
ప్రత్తి విత్తనాలు	47.00
,, (లక్ష్మి)	42.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 20:—

వెండి	
ఓపెనింగ్	212—0—0
క్లోజింగ్	212—8—0
బంగారం	
ఓపెనింగ్	132—0—0
క్లోజింగ్	132—4—0

రేడియో

జనవరి 23, శనివారం

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 వాద్య సంగీతం, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 ఎమ్. కమలాదేవి, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా.. మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 1—00 'వనితావాణి', 1—30 వాద్యసంగీతం మైసూర్ టి. చౌడయ్య: వయొలిన్, ఎ. కె.సి. నటరాజన్: క్లారినెట్, మద్రాస్ కార్పొరేషన్ బ్యాండు. 1—50 తె. వా., 2—00 పిల్లలకు సంగీత శిక్షణ, 2—20 బొమ్మరిల్లు, 3—30 వాతావరణ సూచన. సాయంత్రం: 60—0 స్థానిక ప్రకటనలు 6—15 గ్రామస్థుల కార్యక్రమము, నాగార్జునసాగర్ ప్రాజెక్టు రూపకం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సుభాస్ చంద్రబస్ ప్రసంగం, 7—40 ఫిల్మ్ సంగీతం, 8—00 హైద్రాబాద్ వలె, 8—10 ఎమ్. కమలాదేవి, 9—00 ఆం. వా., 9—15 హైద్రాబాద్ బి వలె, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, అలత్తూర్ సోదరులు (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 విజయవాడ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 బాలానందం. మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1—30 శ్రీ. శారదాదేవి, లలిత సంగీత్, 1—50 తె. వా., 2—00 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—10 ఉ. వా., 2—20 'బొమ్మరిల్లు' (విజయవాడ నుండి రిలే,) 3—00 వాతావరణ సూచన. సాయంత్రం : 6—00 స్థానికప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 'నగరవాణి', 7—00 తె. వా., 7—15 హిందీలో కార్యక్రమము, 7—30 నేతాజీ సుభాస్‌చంద్రబోస్: ప్రసంగం, 7—40 స్వీయకవిత (ఉర్దూ) జగన్నాథ్ అజాద్, 7—50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—10 'షేర్. ఎ. బెంగాల్ రూపకము(ఉర్దూ), 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము: అలత్తూర్ సోదరులు (ఢిల్లీనుండి రిలే), 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైద్రాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైద్రాబాద్ ఎ వలె, 2—10 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 2—20 హైద్రాబాద్ ఎ వలె, 3—00 వాతావరణ సూచన. సాయంత్రం: 6—00 హైద్రాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము నాగార్జునసాగర్ ప్రాజెక్టు రూపకము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైద్రాబాద్ ఎ వలె, 7—40 లలిత్ సంగీత్, 7—50 హైద్రాబాద్ ఎ వలె, 9—15 సుభాస్ చంద్రబోస్ రూపకము,—రచన: బోయి భీమన్న, 9—30 హైద్రాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళగానం, 7—00 భక్తిపాడల్‌గళ్, 7—15 ఆ. వా., 7—30 ఎస్. కల్యాణరామన్, 8—00 మధురగీతం. మధ్యాహ్నం : 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి: టి. వి. రత్నం, సీతామణి శ్రీనివాసన్, 2—00 ఆ.వా., 2—45 విరామ సంగీతం, 4—35 వాతావరణ సూచన. సాయంత్రం: 5—30 కె. ఎస్. కృష్ణన్, 6—05 (ప్రాంతీయ సెయిదిగళ్) (తమిళము), 6—15 గ్రామస్థులకు (తమిళం తిరుచి నుండి రిలే), 7—15 ఆ. వా., 7—30 ఎ. వేదనాయకి, 8—00 మొక్కపాటి నాగేశ్వరరావు: వీణ, 8—45 వేణువు: నిలయవిద్వాంసుడు, 9—00 సంగీతామృతం, మహారాజపురం సంతానం, 9—15 మధుర గీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, ఆలత్తూర్ సోదరులు, 11—00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 'సుప్రభాతమ్': సంస్కృత కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వలె, 7—45 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం. సాయంత్రం : 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—15 సుభాస్ చంద్రబస్ ప్రసంగము (తమిళము), కె. సంతానం, 6—25 ఎస్. వేదవల్లి 7—00 తె. వా. 7—15 నం తవాల, 8—15 మద్రాస్ ఎ వలె 8—30 సెలెక్టెడ్‌శికప్ 9—00 ఆం. వా. 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం 10—30 ప్రసారసమాప్తి.

ఉచిత క్యాలెండరు

వెజిటబుల్ సోప్ వర్క్స్, కాలికట్

పేరొందిన తమ టాయిలెట్ సబ్బులతో క్యాలెండర్ బహుమతి స్కీమును ప్రకటిస్తున్నారు.

మేలిరకం టాయిలెట్ సబ్బులు

మూడు మలబార్ గ్లోరీ బిళ్లలు, లేదా ఆరు మలబార్ లిండా బిళ్లలు

కలిగిన ప్రతి క్యాలెండర్

సెట్లు కొనుక్కునేవారికి ఆకర్షణీయమైన ఒక క్యాలెండరు ఉచితంగా యివ్వబడును.

అన్ని షాపులలో దొరకును.

కాఫీ పొడర్ అమ్మకందార్లకు



ఆంధ్రప్రదేశ్ అంతటా పేరుపొంది అత్యధికంగా అమ్ముడుపోతున్న చికోరీ మా

సన్ బ్రాండ్ చికోరి

మాత్రమే మీ అవసరములకు

ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:

RATNAM FOODSTUFF SUPPLY COMPANY,
Post Box No. 103, Tuticorin.

తెలుగునాడు

ఆత్మకూరు

మహబూబ్‌నగరజిల్లా ఆత్మకూరు కళాసమితి గ్రంథాలయ పునరుద్ధరణ ప్రారంభోత్సవం శ్రీ సూరంపల్లి నాగయ్య శ్రేష్టి జరిపారు. శ్రీ డి. విశ్వనాథ శాస్త్రి, శ్రీ ఎస్. నారాయణ దాస్, శ్రీ డి. వెంకట రామారెడ్డిగార్లు కళా సమితి గ్రంథాలయ అవశ్యకత గూర్చి ఉపన్యసించారు. ఈ దిగువ నుదహరించినవారు తాత్కాలిక కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు. శ్రీ డి. విశ్వనాథ శాస్త్రి అధ్యక్షుడు, శ్రీ వి. వెంకటరామారెడ్డి కార్యదర్శి, శ్రీ యస్. కోదండరామయ్య, సంయుక్తకార్యదర్శి, శ్రీ ఎంగలి బాలయ్య కోశాధికారి, శ్రీ బలరాంగౌడు, శ్రీ యస్. నారాయణదాస్, శ్రీ ఆర్. చక్రధరాచారి, శ్రీ యస్. అంబాజీరావు, శ్రీ సాయిబన్న గార్లు సభ్యులు.

పోడూరు

పశ్చిమ గోదావరిజిల్లా పోడూరులోని నేతాజీ బాలసంఘం ఆధ్వర్యాన జనవరి 13, 14, 15 తేదీలలో ఆటలపోటీలు నిర్వహించబడినవి. 3 సం.ల నుండి 15 సం. వయస్సుగల బాల బాలికలు సుమారు 200 మంది పోటీలలో పాల్గొన్నారు. ఆటలలో గెలుపొందిన వారికి స్థానిక నేతాజీ సుభాస్ చంద్రబోస్ ఓపెన్ స్కౌట్ ట్రూప్ ఉపాధ్యాయుడు శ్రీ కె. జానకి రామరాజు బహుమతులు పంచిపెట్టారు.

బందరు

ఆంధ్రకేసరి హాలులో జాతీయ సేవా సంఘ యాజమాన్యాన నిన్న సాయంకాలం జరిగిన సభకు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ దామోదరం సంజీవయ్య ఆంధ్ర ముఖ్య మంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు, వారిని ఎన్నుకున్నందుకు కాంగ్రెసు శాసనసభా పార్టీని అభినందిస్తూ తీర్మానించారు. అధ్యక్షుడు చిట్టా బాలకృష్ణశాస్త్రి, శ్రీ కుర్తివెంటి వెంకటేశ్వరరావుగార్లు ప్రసంగించారు.

పాలతోడు

ఆంధ్రా హైకోర్టు జడ్జీ శ్రీ డి. ముని కన్నయ్యగారు పాలతోడుకు వచ్చిన సందర్భంలో శ్రీ ఏలేటి నారాయణమూర్తిగారు, శ్రీ ఏ. కామేశ్వరరావుగారు, శ్రీ వై. శేషగిరిరావుగారు స్వాగతం చెప్పారు. ఆంధ్రా మిల్లర్ల ఎసోసియేషన్ ప్రసిడెంటు శ్రీ యేలేటి నారాయణమూర్తి శ్రీ ముని కన్నయ్య గౌరవార్థం విందుజరిపారు. శ్రీ ముని కన్నయ్యవెంట ఆయన కుమారులు, భార్యకూడా విందులో పాల్గొన్నారు.

తణుకు

పశ్చిమ గోదావరిజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి తణుకు తాలూకానుండి ప్రతినిధిని ఎన్నుకొనుటకు ఇటీవల తణుకు పంచాయతీ బోర్డు ఆఫీసులో తణుకులోని 35 పంచాయతీ అధ్యక్షులు హాజరైనారు. కొవ్వూరు డివిజనల్ పంచాయతీ ఆఫీసరు కె. తాతయ్యగారు ఎన్నికను నిర్వహించారు. తణుకు తాలూకాలో 100 పంచాయతీలుండగా 35మంది మాత్రమే హాజరైనారు. ఉండ్రాజవరం పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ గన్నమని సత్యనారాయణ మూర్తిగారు ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పెదన

శ్రీ కారిపర్తి వెంకట సుబ్బారావు పంచాయతీ అధ్యక్షుడు అధ్యక్షత వహించిన బహిరంగ సభలో శ్రీ దామోదరం సంజీవయ్యను అభినందిస్తూ తీర్మానించారు. శ్రీయుతులు భట్టకుమారస్వామి, కె. నాగభూషణం, నున్న ఎలవందయ్య మున్నగువారు ఉపన్యసించారు.

ముంగలదొర్వ

14—1—60 శ్రీ పి. పెంచల నరసింహయ్యగారి అధ్యక్షతన వారి స్వగృహమున సభ జరిగినది. శ్రీ యాదాటి వెంకటరమణయ్యగారి బదిలీ సందర్భమున వారికి తేనీటివిందు సత్కారం జరిగినది. సభలో డాక్టర్ ఏ.వి. రమణారెడ్డిగారు శ్రీ రమణయ్య జరికిచేసిన కృషినిగూర్చి కొనియాడారు. శ్రీ పి. పుండరీకాక్షయ్యగారి వందనసమర్పణతో సభ ముగిసినది.

బాపట్ల తాలూకా పరుచూరు

బాపట్లతాలూకా పరుచూరు గ్రామంలో సంగీత జగద్గురు శ్రీ త్యాగరాజస్వామి 19 వ ఆరాధన మహోత్సవాలు సప్తాహ్నికంగా జరుపబడెను. శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర్లు గుప్త, బేబీ రాణి, రాజశేఖరుని లక్ష్మీపతిరావు, నాదస్వరవిద్వాన్ షేక్ చిన మొగలాసాహేబు, మృదంగ విద్వాన్ టి. రామానుజ నూరి, చి. గౌరవయుల రామమోహనరావు, టి. ఆర్. సుబ్రహ్మణ్యం, చీరాల వెంకటేశ్వర్లుగారలు పాటకచ్చేరి, హరికథాది కాలక్షేపాలతో ఉత్సవాలు జయప్రదంగా నిర్వర్తించారు.

ఒంగోలు

ఒంగోలు, జనవరి 18: నవ్యకళాసమితి అత్యవసర సమావేశం సమితికి అధ్యక్షులైన శ్రీ దాసరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. అందులో సుప్రసిద్ధ చలనచిత్ర దర్శకులు, ఆంధ్ర చలనచిత్ర పితామహులైన శ్రీ హెచ్. ఎమ్. రెడ్డి మరణానికి సంతాపం వెలిబుచ్చారు.

సత్యవాడ

శ్రీ సీతారామగ్రంథాలయ ప్రారంభోత్సవం శ్రీ ముదిగంటి జగ్గన్న శాస్త్రి గారి అధ్యక్షతను కడు వైభవంగా జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పెన్మెత్స కృష్ణంరాజు అతిథులను ఇద్దరు శాలువలతో సత్కరించి స్వాగతమిచ్చారు. తణుకు స్కూళ్ళ సీనియర్ డిప్యూటీ యినస్పెక్టర్ కె. సుబ్బలక్ష్మి గారు ప్రారంభోపన్యాస మొసంగారు. శ్రీ సామర్తి వెంకటరమణమూర్తి, శ్రీ వెంపరాల వెంకటరామ శాస్త్రిగార్లు గ్రంథాలయ సేవను గూర్చి గంభీరోపన్యాసము లిచ్చారు. శ్రీ శ్రీపాద కామేశ్వరరావుగారు వందన సమర్పణ జేశారు. శ్రీ పాదిల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు పురాణ పఠనం గావించారు.

కోటిలింగాల హరిజనుల సభ

రాజమండ్రి, జనవరి 18—

కోటిలింగాల హరిజ పేటలో శ్రీ మోతా రామస్వామి అధ్యక్షతను ఆ పేట హరిజనుల మహాసభ ఇటీవల జరిగింది. శ్రీయుతులు కుసుమ నాగన్న తలారి సన్యాసిరావు, నూకపాయి ప్రభుదాస్ ప్రభృతులు శ్రీ దామోదర సంజీవయ్య గారు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఎన్నికైనందుకు తమ హర్షామోదాలు తెలియజేస్తూ కాంగ్రెసు కార్యక్రమ నిర్వహణలో వారికి తమ సంపూర్ణ సహకారాన్ని యిస్తామని చెప్పారు. ఆ వార్డు కౌన్సిలరు శ్రీ కళింగరావు కూడా ప్రసంగించిన తర్వాత 'పీలునామా' అనే నాటకాన్ని ఆ పేట యువకులు ప్రదర్శించారు.

హైవేస్ కార్మికుల సమస్య

రాజమండ్రి, జనవరి 18—

నిన్న సాయంకాలం శ్రద్ధానంద ఘాటులో హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన శ్రీ ఎ. వి. రమణయ్య అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఆ సంఘ కార్యదర్శి శ్రీ సోతాబత్తుల వెంకట్రావు హైవేస్ కార్మికులు ఎట్టి పరిస్థితులలో జీతాలు తీసుకొనుటకు నిరాకరించారో వివరించారు. గత 10, 12 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులకు కూడా నౌకరి భాయం చేయకుండా కూలివని చేస్తున్నట్లే వారిని ఉంచారని ఇంతవరకు ఇస్తున్న ఇండ్ల అద్దెల అలవెన్సులు యీ నెల ఇవ్వడం మానివేశారని, శ్రీ వెంకటరావుగారు చెప్పారు. యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. అప్పలస్వామి వందనసమర్పణ గావించారు.

ఆసుపత్రి పనివారలు

రాజమండ్రి పట్టణ ఆసుపత్రి పనివారల యూనియన్ ఆధ్వర్యాన నిన్న సాయంకాలం శ్రద్ధానంద ఘాటులో శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు వై. రాజశేఖరరావు, అల్లాడ అయ్యన్న, పరమాత్ముని వెంకటరామయ్య గార్లు శానిటోరియంలో పనివారలకు జరుగుచున్న అన్యాయాలను గూర్చి విపులంగా వివరిస్తూ, యీ మధ్యనే పనిలోనుండి తొలగించబడిన రాజశేఖర్ అనే వంగ నర్సును తిరిగి పనిలో పెట్టుకొనవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

13—2—60 వ తేదీన గుత్తి తాలూకా తొండపాడు గ్రామంలో శ్రీరంగస్వామి రథోత్సవ సందర్భమున పశు ప్రదర్శనం జరుగుతుంది. పశుజాతులన్నిటిని ప్రదర్శనానికి రైతులు తీసుకొచ్చి ప్రభుత్వంవారొసగు బహుమతులు పొంది ప్రదర్శనం జయప్రదం చేయాలని పశు సంరక్షణశాఖ విజ్ఞప్తి చేస్తున్నది.

హైదరాబాద్ మద్రాసులమధ్య ఎక్స్‌ప్రెస్ రైలు

ప్రతిపాదన పరిశీలనకు ఆమోదం

మద్రాసు, జనవరి, 20—

మద్రాసు, హైదరాబాద్‌ల మధ్య ప్రస్తుతం ఉన్న పాసింజర్ రైళ్లను తీసివేసి వాటి స్థానంలో ఒక ఎక్స్‌ప్రెస్‌ని నడపాలన్న ప్రతిపాదనను పరిశీలించటానికి దక్షిణరైల్వే ప్రాంతీయ టైంటేబుల్ సంఘం ఆమోదించింది.

చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంట్ శ్రీ పి. హెచ్. శర్మ అధ్యక్షతన జనవరి 5, 6 తేదీలలో మద్రాసులో పై సంఘం సమావేశమైనప్పుడు ఈ నిర్ణయం జరిగింది.

ఈ కొత్త ప్రతిపాదన అమోదించటం జరిగితే మద్రాసునుంచి హైద్రాబాద్ పోయే ఎక్స్‌ప్రెస్ మద్రాసులో సాయంకాలం గం. 6—30 కు బయలుదేరి మరునాటి మధ్యాహ్నం గం. 1—30 లకు హైదరాబాద్ చేరుతుంది. హైదరాబాద్ నుంచి బయలుదేరే ఎక్స్‌ప్రెస్ ఉదయం గం. 10—30 లకు మద్రాస్ చేరుతుంది.

హౌరా — హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌రైళ్లను ఇప్పటికంటె ముందుగా గమ్యస్థానం చేర్చే విధంగా రాకపోక వేళలను మార్చాలన్న ప్రతిపాదన కూడ ఈ సమావేశం ఆమోదించింది.

భారత, రామాయణాల పఠనావశ్యకత

తుని, జనవరి 18:—

రాజకీయవేత్తలతో పాటు రచయితలకు కూడా భారత, రామాయణాలు ఆవశ్య పఠనీయాలు. అయితే, ఇవి కథాదృష్టితో కాక, వీనిలో ప్రతిపాదింపబడిన మానవ జీవిత పథాన్వేషణ దృష్టితోనే వారు చదవాలి. కథ ప్రధానంకాదు. దానిలో వ్యాస, వాల్మీకులు నిర్దేశించిన మానవత్వ లక్షణాలనూ, దైవత్వ మార్గాలను చూచుకోవాలి — అంటూ శ్రీ ఉష్ణశ్రీ, ఇక్కడ ఇటీవల జరిగిన సంక్రాంతి గోష్ఠిలో ఉపన్యసించారు.

"ఏవరయినా ఇప్పుడు నువ్వు ఏం చేస్తున్నావని అడిగితే, వ్రాయడం మాని చదవడం అలవరుచుకుంటున్నానని చెపుతున్నాను. ఏమంటే, వ్రాయడంకంటె నేటి రచయితకు చదవవలసింది, ప్రపంచంనుంచి గ్రహించవలసినదీ ఎంతో ఉన్నది. ఈ విషయాన్ని విస్మరించడం వల్లనే రచయితలు తమ రచనలు తాముచదువుకుని తృప్తిపడుతూ నూతన సృష్టి చేయలేకపోతున్నారు. కొందరు పుట్టలో పుట్టి మఖలో మాడటం జరుగుతుంది. ప్రపంచం ఏక్షణాన ఏ పరిణామం పొందుతున్నదో గ్రహిస్తూ, అది ఎటువంటి పరిణామం పొందాలో నిర్దేశించవలసిన స్థితి, శక్తి రచయితకు అవశ్యం. ఈ శక్తి భారత, రామాయణాలనుండి మనకు లభిస్తుంది. అవి జరిగినవా, వ్రాసినవా— అనే మీమాంస మన కనవసరం. వాటిలో మానవ జీవితం దైవత్వంవైపు పయనించడానికి ఉపదేశించిన ఉత్తమ పథమేమిటో తెలియాలి" అన్నారు శ్రీ ఉష్ణశ్రీ.

ఫండ్రు కల్చరల్ ఫోరం ఏర్పాటుచేసిన సంక్రాంతి సాహిత్య గోష్ఠికి శ్రీ పులుగుర్త వెంకటరత్నం అధ్యక్షతవహించారు. శ్రీ అవసరాల రామకృష్ణరావు వక్తను పరిచయంచేశారు. అధ్యక్షులు ప్రసంగిస్తూ : "ఉన్నదానిని ఉన్నట్టుగా చిత్రించడం చరిత్రకారులు చేసేపని. దాదాపు విలేఖరులుకూడా ఆ పని చేస్తారు. ఈ విధంగానే చేస్తే కవి కవికాడు. దానికి కొంత అందం, చమత్కారం కలిపి రచించినవాడు అది కవిత్వమవుతుంది. కవికి త్రికాలాలనూ చూడగలశక్తి ఉంటుంది. భూతకాలాన్ని అర్థం చేసికొని, వర్తమానాన్ని పరిశీలిస్తూ, భవిష్యత్తును పూహించగలవాడు ఉత్తమ కవి. కవులు ఎన్నడూ రాజుల విలాసాలకోసం వ్రాయలేదు. వారిదగ్గరకూడా వారి విరంకుశంగానే ఉన్నాడు. కవులే జాతికి శాసన నిర్మాణం చేయగలవారు" అన్నారు.

దేవులచెరువులో గ్రామసహాయక శిబిరం

మదనపల్లె, జనవరి 18 :—

తంబళ్లపల్లె పంచాయితీ సమితి బ్లాక్ ఆధ్వర్యంక్రింద దేవులచెరువులో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము నొకదానిని శ్రీ టి. ఎన్. కృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. జి. నారాయణరాజు సదస్యుల నాహ్వానించారు. శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి పబ్లిసిటీ ఆఫీసరు, శ్రీ శ్రీరాముల రెడ్డి, తదితరులు ఉపన్యసించారు. శ్రీ టి. ఎన్. రఘునాథరెడ్డిగారుపన్యసించారు. శ్రీ నారాయణరాజు అభివందనములతో, బహుమతులపంపకంతో సభ ముగిసింది.

తునితాలూకా హరిజన మహాసభ

తుని, జనవరి 18—

తునిలో శ్రీ కొల్లాబత్తుల పోతయ్యగారి అధ్యక్షతను ఇటీవల తునితాలూకా హరిజనమహాసభ జరుపబడినది. శ్రీ సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడినందులకు యీ సభవారు తమ హర్షమును ప్రకటించారు. నూటికి 27గురు వున్న హరిజనులకు, అసెంబ్లీలో సుమారు 58 మంది హరిజన శాసనసభ్యులకు ఒక హరిజన ప్రతినిధిని మంత్రివర్గంలో నియమించినందులకు విశ్వాన్ని వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి ఆలోచించి హరిజనులకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఏర్పాటుచేస్తారని నమ్ముతున్నామన్నారు.

శ్రీ మేడిడి నారాయణమూర్తిగారి వందనాలతో సభ ముగిసింది.

మద్యనిషేధ నేరానికి కఠినశిక్ష

విజయవాడ, జనవరి 20—

పట్టణాన్ని ఆనుకొనివున్న పరిసరాలలో మద్యనిషేధ దాడి జరిగింది. 55 గాలనుల ఆరక్‌గం 11 పొటాలు ట్యూబులతో ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేయటం జరిగింది. ఏలూరుకాలువ సమీపాన అరెస్టులు జరిగాయి. నేరస్థులకు వాళ్ళ నెలల కఠినశిక్ష విధించబడింది.

ఏర్పాట్లుపూర్తిఅయినా విద్యుచ్ఛక్తి కొరత

భీమవరంలోని కొన్ని వార్డులలో పరిస్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) భీమవరం, జనవరి 20:—

భీమవరంలోని, భీమవరం-గుడివాడ రైల్వే లైనుకు ఆనుకొనివున్న 3, 4, 7, 12 వార్డులలో విద్యుచ్ఛక్తి సరఫరాకు కావలసిన ఏర్పాట్లన్నీ సుమారు మూడుసంవత్సరాలక్రితమే పూర్తి అయినప్పటికీ, ఇంతవరకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయటం జరగలేదు.

ఈ వార్డులలో ప్రజలు అధిక సంఖ్యాకంగా వున్నారు. ఈ ప్రాంతానికి వెంటనే విద్యుచ్ఛక్తిని సరఫరాచేయటానికి అవసరవర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విన్నవించుకొంటూ అధికారులకు మహజరులు పంపారు.

ఉమ్మడి వ్యవసాయం

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి విమర్శ

బందరు, జనవరి 18:—

నిన్న సాయంకాలం ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ ఆవరణలో జరిగిన స్థానిక రోటరీ క్లబ్ సమావేశంలో స్వతంత్రపార్టీ ప్రముఖ నాయకుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి "భూసంస్కరణల — ఉమ్మడి వ్యవసాయం" గూర్చి విపులీకరిస్తూ ప్రసంగించారు. రోటరీ అధ్యక్షుడు శ్రీ ఇ. ఎల్. పతి అధ్యక్షతవహించి, శ్రీ రామచంద్రారెడ్డి ప్రతిభను, సేవాతత్పరతను వివరించారు. పురప్రముఖులు పెక్కురు సమావేశానికి హాజరైనారు. చివరకు శ్రీ ఎస్. శ్రీధరం వందన సమర్పణ చేశారు. శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యానంతరం మద్రాసు, ఆంధ్ర మున్నగు పెక్కు రాష్ట్రాలలో భూసంస్కరణల సందర్భమై తీసుకున్న చర్యలను, ప్లానింగు కమిషన్ వారు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో సూచించిన ధ్యేయమును, అది రెండవ ప్రణాళికనాటికే పరిణామదశ పొంది నాగపూరు తీర్మానముల ద్వారా తీవ్రరూపము దాల్చిన విధమును వివరించారు.

తాని ప్రసంగంలో రాజకీయాల జోలికి పోవటంలేదంటూ భారతదేశం ప్రధానంగా వ్యవసాయ దేశమనీ, అనాదిగా రైతుకుటుంబాలు, ఆధునిక పరిశోధనలకు అలవాటు పడకపోయినా, మంచి వ్యవసాయ పరిజ్ఞానం కలవంటూ, వ్యవసాయ పరిస్థితు తెరుగగలవారు, అసలు జరుపజాలే విధానాలు వ్యవసాయాన్ని అభివృద్ధి పరుపజాలకపోగా కుంటుపరిచేవిగా వుంటున్నాయన్నారు.

సేవాసహకార సంస్థల విషయంలో ఎవ్వరికీ అభ్యంతరం లేదనీ, సహకార సంస్థలు ప్రస్తుతం పనిచేస్తున్న తీరు ప్రజాభిప్రాయాన్ని చూరగొనేదిగా లేని కారణాన దానిని ముందు సంస్కరించాలనీ, బ్లాక్ డెవలప్‌మెంటు శాఖలలోవలెనే యీ రకం వ్యవసాయముకూడ అనుభవశూన్యులగు ఉద్యోగి బృందం చేతులలో వదలిన ఫలితాలు శోచనీయంగా వుండక తప్పదనీ హెచ్చరించారు.

సమష్టి వ్యవసాయం అమలుజరిపిన 13 కమ్యూనిస్టు దేశాలలో ఫలితాలు ప్రోత్సాహకరంగా లేవనీ, చైనా మున్నగు దేశాలలో మనకు చూపిన అంకెలు చాలా లోపభూయిష్ఠంగా వుంటూ వచ్చాయని దరిమిలా రుజువయిందని పేర్కొన్నారు. యీ దేశాలవారు తమ అవసరాలు తీరగా బైటికి పంపే సరుకులు అంతగా లేకపోగా, అమెరికావంటి రైతుస్వామ్య దేశాలు మనకు మిలియనుల టన్నుల ధాన్యాలు సరఫరా చేయగలుగుచున్న వన్నారు.

రైతు భూమిని పరిమితం చేస్తామనే మాట చాలకాలంగా వినటంవల్ల భూములు త్వరత్వరగా చేతులు మారిపోవటంతో వంచే భూమిలేక ప్రభుత్వం ఇప్పుడు ఉమ్మడి వ్యవసాయంవైపు ప్రభుత్వం దృష్టి మళ్లిందంటూ మనదేశంలో సమష్టి కుటుంబ వ్యవస్థ జయప్రదంకాని యీ రోజులలో సహకార వ్యవసాయం జయప్రదం కావటం అసంభవమంటూ యిందులో ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగావుండే పత్తిడివల్ల అనేక విషపరిణామాలు రాగలవని హెచ్చరించారు.

"ప్రస్తుతం ప్రజలకు గల అవకాశం, యీ నూతన పరిణామాలవల్ల తమకూ, దేశానికీ రాగల ఇబ్బందులను గూర్చి హెచ్చరించటమే కాని ప్రభుత్వం వానిని వినేటేరులో లేదు. ఏలనంటే, కొద్దినెలలక్రితం అ. భా. వ్యవసాయకుల వక్తాన మేము నెహ్రూను జూచి విజ్ఞప్తినిచ్చి, 45 నిమిషాలు వాదించినా, ఆయన చాలా పట్టుదలతో వున్నట్లు స్పష్టమౌతుంది. అట్టి పట్టుదలతో ఉన్న ప్రభుత్వాన్ని ఒప్పించజూడటం చాలా కష్టతరమైన పని." అని అన్నారు.

రుద్రవరంలో స్త్రీ శవం

ఒకని అరెస్టు

మంగళగిరి, జనవరి 20—

ఆతురాతని పోలీసు స్టేషనుకు చెందిన ధరణికోట వాస్తవ్యురాలు అక్కనాపు లక్ష్మమ్మ (40) అను వితంతువు ఎవరిచేతనో హత్యచేయబడి సత్తెనపల్లి తాలూకా రుద్రవరం గ్రామ కంది పొలములో పడవేయగా శవమును నక్కలు తినగా మిగిలిన భాగములు కనపడుచున్నట్లు వార్త పోలీసు వారికి రాగా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్.వి. కృష్ణారావు ఆ ప్రదేశమునకు వెళ్లి శవ శరీరభాగములు పుర్రె, దుస్తుల ముక్కలు పరిశీలించి స్వాధీనపర్చుకొని పరీక్షకు నిపుణులకు పంపారు. ఈసందర్భమున పేరెల్లి గోపాలం నాయీ (బ్రాహ్మణులు)ను అరెస్టుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. (ఋ. ఎ.)

బిల్లుపుస్తకాల అచ్చు అమ్మకమే ఔతుంది

హైకోర్టు రూలింగ్

హైదరాబాద్, జనవరి 19—

బిల్లు పుస్తకాలు, ఎకౌంటు పుస్తకాలు, లెటర్‌హెడ్‌లు—మొదలైన వాటిని ముద్రాపకులు తమ ఖాతాదారులకు ఇరువురు అనుకొన్నధరకు ముద్రించి ఇయ్యటం వస్తువుల అమ్మకం క్రిందికే వస్తుందనీ, వర్క్స్ కాంట్రాక్టు క్రిందికి రాదనీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు తీర్పు ఇచ్చింది.

విజయనగరంలోని ఒక ముద్రాపకునికి 1953—54 సంవత్సరానికి మొత్తం రు. 12,580లు టరర్నోవర్‌మీద అమ్మకం పన్ను విధించగా ఆయన అమ్మకంపన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్‌కి దరఖాస్తు పెట్టుకొన్నారు. తన ఖాతాదారులకు ఆయన బిల్లు పుస్తకాలు, ఎకౌంట్ పుస్తకాలు, లెటర్‌హెడ్లు అచ్చువేసి ఇయ్యటం వర్క్స్ కాంట్రాక్టు క్రిందికి వస్తుందిగాని, అమ్మకంక్రిందికి రాదని ఆ ట్రిబ్యునల్ తీర్పు యియ్యగా ప్రభుత్వం హైకోర్టులో రివిజన్‌పిటిషన్ పెట్టింది. న్యాయమూర్తులు శ్రీ పి. చంద్రారెడ్డి, శ్రీ కె. వి. ఎల్. నరసింహంగారలు ఆ పిటీషన్‌ని అనుమతించి పైవిధంగా తీర్పు ఇచ్చారు.

బిల్లు పుస్తకాలు, ఎకౌంటు పుస్తకాలు అచ్చువేసినందుకు ఈ కేసులో ఖాతాదారులు చెల్లించిన ధనం అమ్మకంక్రిందికే వస్తుందని కూడ రూలింగు ఇచ్చారు.

శ్రీ బోయి భీమన్న సన్మానసభ

గుడివాడ, జనవరి 18—

ఆంధ్ర నలందా వికారి మకర సంక్రమణోత్సవంలో శ్రీ బోయి భీమన్న సన్మానసభ 16 న జరిగింది. సభకు నిడుదవోలు వేంకటరావుగారు అధ్యక్షతవహించారు. కవిశేఖర శ్రీ కాకాని నరసింహారావు స్వాగతపద్యాలతో సభ ప్రారంభమైనది. శ్రీ కప్పగంతు లక్ష్మణ శాస్త్రి ప్రారంభోపన్యాసంచేస్తూ సాహిత్యం, కవి, కావ్యం, రసం—మొదలగునవి చర్చిస్తూ — కవిగారి కావ్యాలలోని రసవత్తర ఘట్టాలను చదివి వినిపించారు. ఆంధ్ర నలందాధ్యక్షుడు డాక్టరు అడుసుమిల్లి నారాయణరావుగారు గత మూడు సంవత్సరాలనుండి "ఆంధ్ర నలంద" చేసిన కవి, పండిత సన్మానాలను గూర్చి ప్రాచ్య కళాశాల, మాధ్యమిక పాఠశాలలను గూర్చి, తాము రచించిన పద్యాలను చదవారు. శ్రీ నిడదవోలు వేంకటరావు కవిగారి మధుబాల, దీపసభ, రాగవాసిష్ఠము, నాటకములు మొదలగు గ్రంథముల విశిష్ట తలనుగూరి ప్రశంసించి, వారి యోగ్యతను, వ్యక్తిగత విశేషాలను గూర్చి విశదపరిచారు. ఆంధ్ర నలందాధ్యక్షుడు నారాయణరావు పద్యరూపమైన సన్మాన పత్రాన్ని కవిగారికి సమర్పించి పీతాంబరాలతో వారిని సత్కరించారు. "బాలకవి" కోట సీతారామశర్మ తాము రచించిన పద్యమాలతో కవిని అలంకరించారు. శ్రీ దురిశేటి శ్రీరామాచార్యులు భీమన్నగారి కావ్యగీత విశేషాలను ప్రస్తుతించి, రసవత్తర ఘట్టాలను చదివి వినిపించారు. శ్రీ సూరవనేని సొబ్బయ్య అనే శోభనరావుగారు "పాలేరు" మొదలగు నాటకాలను, వాని కథా వస్తువులను, లక్ష్యాన్ని, వాటి సఫలితనుగూర్చి ప్రశంసించారు. శ్రీ బోయి భీమన్న సమాధానమిస్తూ, తమ కావ్యాలలోని రసవత్తర ఘట్టాలను చదివి వినిపించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ యర్రోజా మాధవాచార్యులుగారి వందన సమర్పణతో సభముగిసింది.

గుర్రాల పందెం

మంగళగిరి, జనవరి 17—

తక్కెళ్లపాటి గుర్రమునకు, గుంటూరు గుర్రమునకు 3 మైళ్ళ రానుపోను పందెం జరిగింది. వివిధ ప్రాంతాలనుంచి సుమారు 4, 5 వేలమంది ప్రజలు వచ్చి పందాలు తిలకించారు. గెలుపొందిన తక్కెళ్లపాటి గుర్రమునకు రు. 1,016 నగదు బహుమానం ఇచ్చారు. మూడు మైళ్ల పొడుగున సుమారు గంటకాలం రాకపోకలు ఆగిపోయినవి.

దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

విదేశీవస్తువుల కొనుగోలు తగ్గించాలని శ్రీ సచార్ హితవు

హైదరాబాద్, జనవరి 19:—

స్థానికంగా ఉత్పత్తి అయ్యే వస్తువులు తక్కువరకం వస్తువులుగా చూసే కొంతమంది దృక్పథాన్ని గవర్నరు భీమసేన్‌సచార్ నేడు విమర్శించారు. మనదేశంలో తయారయే వస్తువులుకొంచెం తక్కువరకంవి అయినా, వాటికి ప్రాముఖ్యం యివ్వకపోతే దేశం అభివృద్ధిసాధించలేదని ఆయన అన్నారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో ఫోర్డు ధర్మసంస్థ న్యూయార్క్ ఆధునిక శిల్ప ప్రదర్శనశాల, కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ వారు సంయుక్తంగానిర్వహిస్తున్న అమెరికాయూరపులలో నేటి గృహసామగ్రి నమూనాలు ప్రదర్శనలు ప్రారంభిస్తూ శ్రీ సచార్ పైవిధంగా వివుర్శించారు.

మనదేశంలో తయారయే వస్తువులు మనం కొంటే, వాటిని తయారుచేసేవారికి మనం సహాయంచేసినవాళ్ళం అవుతాం. ఈ వస్తువులు కొనడం అనేది ఆ పనివారికి పోషణకలిగించడానికి ఒక సాధనం అన్నారు శ్రీ సచార్.

వెనుకబడిన దేశాలకు వివిధరంగాలలో సహాయంచేస్తున్నందుకు ఫోర్డు ధర్మసంస్థను ఆయన ప్రశంసించారు. ఆ సంస్థ ఏ దేశమందూ వ్యక్తిగతమైన పక్షపాతంలేకుండా మంచికృషి చేస్తూందన్నారు. 1953 లో యీ సంస్థ ఒక నిపుణుల బృందాన్ని భారతదేశానికి పంపిందనీ, ఆ బృందం పారిశ్రామిక నమూనాలకు ఒక శిక్షణాలయంస్థాపించవలసిందిగా సూచించిందనీఆయన విజ్ఞప్తి చేశారు.

జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషను డైరెక్టరు శ్రీ ఎ. డి. బోహ్రా గవర్నరుకు స్వాగతం చెపుతూ, వస్తువుల నమూనా సమస్యలపట్ల దృష్టిని ప్రసరించేందుకే యీ ప్రదర్శన ఏర్పాట్లు చేయబడిం దన్నారు.

"యంత్రాలు చేసే సవాలుకు పాశ్చాత్యులు చూపిన పరిష్కారాలు యీ ప్రదర్శనద్వారా మనకు తెలుస్తాయి. కానీ అవన్నీ వారి అవసరాలకూ, వాతావరణానికీ, దృక్పథానికీ అనుగుణమయినవి. ఈ వస్తువులను బాహ్యాకృతులను మనంకూడా అనుకరిస్తే యీ ప్రదర్శన లక్ష్యమే నాశనమైపోతుంది. దైనందిన అవసర వస్తువుల నమూనా సమస్యల అత్యావశ్యకతను అందరూ గుర్తించేటందుకు ఆ యా వస్తువుల వుత్పత్తిలో పనివాడితనం పొదుపు, శిల్పం, అవగాహన పరిచేందుకూ ఈ ప్రదర్శన ఉద్దేశింపబడింది. అన్నారు శ్రీ బోహ్రా.

ప్రదర్శనఅధికారి శ్రీ పి. ఎల్. ఒహారే వందన సమర్పణంచేస్తూ, యీ ప్రదర్శన జరిగిన అన్ని నగరాలలోనూ ఎంతో ఆకర్షణా, ఆశక్తీ కలిగించిందనీ, ఈ ప్రదర్శన ఫిబ్రవరి 10 వ తేదీవరకు వుంటుందనీ, తరువాత బొంబాయి వెళుతుందనీ చెప్పారు.

ప్రారంభోత్సవానంతరం గవర్నరు ఉపముఖ్యమంత్రి, పారిశ్రామిక ప్రదర్శన సంఘం అధ్యక్షుడూ అయిన శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ బోహ్రా మున్నగు వారితో కలిసి ప్రదర్శనలోని వివిధ వస్తువులను పరికించారు.

గుంటూరులో చిత్రికళా, అల్లిక, కుట్టుపని ప్రదర్శనాలు

గుంటూరు, జనవరి 18—

ఫిబ్రవరి 10 నుండి 14 వరకు గుంటూరులో జరుగు ప్రథమ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి, యువజనోత్సవాల సందర్భంలో యువకళాకారుల చిత్రకళా ప్రదర్శనం ఏర్పాటుచేయబడుతుంది. ఈ ప్రదర్శనలో పాల్గొనదలచినవారు తమ చిత్రాలను ఫిబ్రవరి 5వ తేదీలోపుగా 'కార్యదర్శి, ప్రదేశ్ విద్యార్థి, యువజనోత్సవ సన్నాహక సంఘం గుంటూరు—2'చిరునామాకు చేరునట్లుపంపాలి. ఉత్తమ చిత్రాలకు బహుమతులివ్వబడును.

ప్రత్యేకంగా యువతులకొరకై అల్లిక, కుట్టుపని ప్రదర్శన ఏర్పాటుచేయబడుతున్నది. ఈప్రదర్శనలో పాల్గొనగోరువారు తమ అల్లిక, కుట్టుపనిని ఫిబ్రవరి 5వ తేదీ లోపుగా చేరునట్లు 'కార్యదర్శి, ప్రదేశ్ విద్యార్థి, యువజనోత్సవ సన్నాహక సంఘం, గుంటూరు—2' చిరునామాకు పంపాలి. ఉత్తమ పనితనానికి బహుమతులివ్వబడును.

భాగవతార్‌కు సన్మానం

రాజమండ్రిలో ఈనెల15వ ఇన్నీస్‌పేటగొల్లం వీధిలో సంగీత విద్వన్మండలి కార్యదర్శి శ్రీ బుగ్గా పాపయ్య శాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ కట్టా శరభాచారి భాగవతార్ గారికి సన్మానం జరిగింది. వీరు గత 20 రోజులనుండి వీరబ్రహ్మంగారి కాలజ్ఞాన చరిత్రను హరికథా కాలక్షేపంగా చెప్పారు. శ్రీయుతులు నలుమూరి పోతరాజు, అన్నిన వీరభద్రుడు, రామేన ఆదినారాయణ గార్లు యీ సందర్భంలో ఉపన్యసించారు. మరునాడు ఆ వార్డు కౌన్సిలర్ శ్రీ అమ్మిన వీరభద్రుడు సుమారు రెండువేలమంది బీదలకు అన్నదానం చేశారు.

సంస్కృత ప్రవేశ పరీక్షలు

ఫిబ్రవరి 15 దరఖాస్తులకు ఆఖరి తేదీ

హైదరాబాద్, జనవరి 19:—

రాష్ట్రీయసంస్కృతం ప్రవేశపరీక్షలు (ఆంధ్ర ప్రదేశ్) ఏప్రియల్‌లో జరుగుతాయని ప్రకటించారు. పరీక్షకు హాజరు కాదలచుకున్న అభ్యర్థులు తమదరఖాస్తులను 1960, ఫిబ్రవరి 15 నాటుగాని, అంతకుముందుగాని చేరేటట్లుగా పంపాలి. ఫిబ్రవరి 29 వరకూ 1రూపాయి జరిమానాతో పంపవచ్చును. దరఖాస్తులను 'జాయింట్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమిషనర్, హైదరాబాద్'కు పంపాలి.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాలు

గుంటూరు, జనవరి 18:

ఫిబ్రవరి 10 నుండి 14 వరకు గుంటూరులో జరుగనున్న ప్రథమ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాలకు సన్నాహాలు చురుకుగా జరుగుతున్నవి. గుంటూరు పట్టణ విద్యార్థి, యువజన కార్యకర్తలు ఇటీవల సమావేశమై పట్టణంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో కూడిన విస్తృతమైన ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారు.

ఆ ఆహ్వాన సంఘానికి ప్రముఖ పాగాకు వ్యాపారస్థులు శ్రీ వి. ఎస్. కృష్ణా అధ్యక్షుడు. ఉపాధ్యక్షుడుగా శ్రీయుతులు ఆచార్య విస్సా అప్పారావు (ఆంధ్ర విశ్వవిద్యాలయకళాశాల మాజీప్రిన్సిపాల్) గోళ్లమూడి నారాయణరావు, నిశ్శంకరరావు వెంకటరత్నం (బార్ అసోసియేషన్ కార్యదర్శి), బి. సోమయాజులు (అఖిల భారత పర్కింగు జర్నలిస్టుల సమాఖ్య కార్యవర్గ సభ్యులు), కొనవర్తి నాగయ్య (పురపాలక సంఘ అధ్యక్షులు), యం. బషీర్ అహమ్మద్ కారసాని రామిరెడ్డి (మునిసిపల్ కౌన్సిలర్)కె. పద్మజ, కుమారి పి. లీలావతిగారలు, ప్రధానకార్యదర్శిగా శ్రీ పెదమల్లు మల్లికార్జునరావు, కార్యదర్శులుగా శ్రీయుతులు చిగురుపాటివీరయ్య పి. సాంబరావు ఎం. జె. మోహనరావుగార్లు, కోశాధికారిగా శ్రీ బి. రామారావుగారిని ఎన్నుకొన్నారు.

నోటీసు

బొంబాయి హైకోర్టు ఆఫ్ జుడికేచర్

ఆర్డినరి ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షన్

దావా నం. 1302 ఆఫ్ 1952.

వాదులు : అమృతలాల్ అండ్ కంపెనీ లిమిటెడ్ ఒక కంపెనీ

ప్రతివాదులు : జి. పెద్ద సుబ్బారాయుడు అండ్ తదితరులు

పై దావాలో అమ్మకమునకు 27—6—59 తేదీనాటి అబ్సొల్యూట్ డిక్రీ ననుసరించి, బళ్లారి జిల్లా అనంతపురం, తాడిపత్రి సబ్ డిస్ట్రిక్టులో నున్న దిగువ స్థిరాస్తులు, బహిరంగవేలములో బొంబాయి, హైకోర్టు కమిషనరు గారిచే నం. 1 లాటు స్థలంవద్ద 22—2—60 సోమవారం మ. 12—30 గంటలకు అమ్మబడును.

షెడ్యూలు

లాటు నం. 1

తాడిపత్రి టౌనులోవున్న (1) సర్కార్‌పల్లం కులం నం. 845 సర్వే నం. 515 డి. పరిమితిలో యు. 0. 21½ భూమి, (2) సర్కార్‌పల్లం కులం నం. 845, సర్వే నం. 515 ఇలో పరిమితి యు. 0. 4½ భూమి, (3) సర్కార్ పల్లం, కులం నం. 845 ఎస్. నం. 515 ఇలో పరిమితి యు. 0. 17½ భూమి, పశ్చిమ భాగం సర్వే నం. 515 మునిసిపల్ నం. 119, 120 కలిగి వార్డు నం. 9 లో ఉన్న ఇంటితో సహా.

లాటు నం. 2.

బళ్లారి అనంతపుర్ రిజిస్ట్రేషన్ జిల్లా తాడిపత్రి టవున్ బజారులో మునిసిపల్‌నంబరు, 9—423, 424— ఏ, 425— బి కలిగి, 9 వ వార్డులో తూర్పు నుంచి పడమర 14 క్యూబిట్లు, ఉత్తరంమంచి దక్షిణం 81 క్యూబిట్లు గల భూమిలోని స్థలం, ఇల్లు మలిగ సహా.

లాటు నం. 3.

బళ్లారి అనంతపూర్ రిజిస్ట్రేషన్ జిల్లాలో తాడిపత్రి టవునులో యోటియానా చేను అని పిలవబడే సర్కార్ మెట్టు— కులం — నం. 217 సర్వే నం. 45, పరిమితి యు. 9—88, ఎ. భూమిలోని, అవరణ యానత్తు పారంపర్యమైన హక్కులతోసహా.

లాటు నం. 4.

తూర్పునుంచి పడమర 27 క్యూబిట్లు, ఉత్తరం నుంచి దక్షిణం 13 క్యూబిట్లు కలిగి, అమ్మవారి శాల, 8 వ వార్డులో నం. 121 డోరు నంబరుగల ఇల్లు, స్థలను.

లాటు నం. 5.

తూర్పుమంచి పడమర 16 క్యూబిట్లు, ఉత్తరంనుంచి దక్షిణం 25 క్యూబిట్లు కలిగి, తాడిపత్రిలో, 7 వ వార్డు, రామూరి వందలా వీధిలో మునిసిపల్ డోర్ నంబర్లు 160, 161 గల ఇల్లు స్థలమును వార్డులో తూర్పునుంచి పడమర బిట్లు, ఉత్తరంనుంచి దక్షిణం … కలిగి మునిసిపల్ …

పశ్చిమ గోదావరిలో దాళ్వా పంటకు …

కృష్ణా కాలువక్రింద 2,24… క్రింద 3,450 ఎకరా…

(ఆంధ్రప…

పశ్చిమ గోదావరి దాళ్వాప… ఇక్కడ కలెక్టర్ శ్రీ దిలీప… కృష్ణ కాలువక్రింద … డెల్టా కాలువక్రింద 3,450 … పంటకు నీరు ఇవ్వడానికి తీర… ఇదివరకు ప్రకటించి… విస్తీర్ణం అదనంగా నిర్ణయ…

మనుమని ఖనన సంస్కారాలు జరుపని తాతపై అభియోగం

జనవరి 24 న కళేబరాన్ని ఖననంచేయాలని మాజిస్ట్రేటు ఉత్తర్వు

మదురై, జనవరి 20:—

53 రోజుల క్రితం మరణించిన మనుమని (వయస్సు నాలుగున్నర సంవత్సరాలు) ఖననసంస్కారాలు జరపటానికి నిరాకరించిన సీనియప్ప నాడార్ అను ఆ బిడ్డ మృతదేహానికి ఖననసంస్కారం జనవరి 24వ తేదీన జరపాలని తిరుమంగళం మేజస్ట్రేట్ నేడు ఉత్తరువుచేశారు.

39 సంవత్సరాల క్రితం ఇలా సంఘటన గురించిన దైవప్రేరేపితమైన ఒక ఒకటి వచ్చిందట. మృతినొందిన బాలుడు 56 రోజుల అనంతరం పునరుజ్జీవితు డవగలడనే విశ్వాసంచేత తాను కళేబరాన్ని శ్మశానానికి తీసుకుపోకుండా భద్రపరచి వుంచానని సీనియప్ప నాడార్ కోర్టులో తెలియజేశాడు.

న్యాయవిచారణ వాయిదాపడినాక జరిగిన నేడు పంచాయతీ అధ్యక్షుడు, పంచాయతీ సభ్యు లొకరు సాక్ష్యమిస్తూ, సీనియప్పనాడార్ తన మనుమని శవానికి ఏవో తైలాలు, సుగంధపూతలు పూసి ఒక కర్రలపెట్టెలో భద్రంగా వుంచాడని, తాము అతని గుడిసెను చూచివచ్చామనీ, దుర్వాసనకానీ, ఆ గుడిసె అపరిశుభ్రంగా వుండటంకానీ తాము గుర్తించలేదనీ వారు కోర్టుకు తెలియజేశారు.

నేరవిచారణ సూత్రాన్ని ఆధారం చేసుకొని బాలుని ఖననం జరగాలని మేజిస్ట్రేటు అన్న అంశాన్ని నిందితుని న్యాయవాదిఖండిస్తూ, అంటువ్యాధులవల్లకానీ, ప్రమాదకర రోగాలవల్లకానీ మరణించినవారిని తప్ప, ఇతర కారణాలవల్ల మృతిపొందినవారిఖననాన్నిఉద్దేశించే అధికారం చట్టం ఏకోర్టుకూ నిర్దేశించబడి వుండలేదని అన్నారు.

జనవరి 24వ తేదీన సీనియప్ప నాడార్ తన మనుమని ఖననాన్ని జరిపించని పక్షంలో, ఆ దేహాన్ని గ్రామ శ్మశానవాటికకు కొనిపోయి దహనసంస్కారాలు జరిపాలని గ్రామ మునసబును మేజిస్ట్రేటు ఆదేశించారు.

హైకోర్టులో ఆదాయం పన్ను విధింపుపై దరఖాస్తు

అంగీకరిస్తూ అధికారుల చర్య నిలుపుదలచేస్తూ ఉత్తర్వు

హైదరాబాదు, జనవరి 20:—

కడప వాస్తవ్యులైన శ్రీ రంగనాథం, అతని సోదరుడు, తాము సమిష్టి కుటుంబంలో సభ్యులుగా వున్నందుకు ఆదాయపుపన్ను బకాయిలు చెల్లించవలసిందిగా ఆదాయపుపన్ను అధికారులు జారీచేసిన నోటీసులపైన ఆంధ్ర హైకోర్టులో దాఖలు చేసుకున్న రిట్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ శేషాచలపతి అంగీకరించారు.

ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నమైన తరువాత ఆస్తులను పంచుకొని భాగస్వాముల మధ్య విభజించకుండా అమ్మకంపన్ను వసూలు చేయరాదనీ, అలాంటి పన్ను విధింపు ఉమ్మడి కుటుంబ ఆస్తికి మాత్రమే పరిమితం చేయబడాలిగానీ, దరఖాస్తుదార్ల జీతాల పైన విధించబడరాదని వీరు తమ దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ దరఖాస్తుదార్లు ఒక లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగులు.

హిందూ ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నమైన తరువాత పన్నులుకూడా విభజించబడాలనీ, అలాంటి చర్యతీసుకోకుండా మొత్తం కుటుంబభాగస్వాములలో ఏ ఒక్కరినుండో పన్నురాబట్టేందుకుగాను అధికారులు నోటీసులు జారీచేసినందున ఆ చర్య న్యాయసమ్మతం కాదనీ, వాటిని నిలుపుదల చేయాలనీ తీర్పు చెప్పారు.

దరఖాస్తుదారుల పిటిషన్లను న్యాయమూర్తి అంగీకరించి కడప ఇన్‌కంటాక్సు ఆఫీసరుకు పన్ను వసూలు చేసేందుకు చర్య తీసుకోరాదని రిట్ ఆఫ్ మాండమస్ జారీ చేశారు.

వాదులతరపున శ్రీ పి. రామారావు, ప్రతివాదుల తరపున శ్రీ సి. కొండయ్య వాదించారు.

సభలు : సమావేశాలు

పల్నాడుతాలూకా ప్రాథమికోపాధ్యాయ విదవ మహాసభలు ఈనెల 23, 24 తేదీలలో గురజాల హైస్కూలులో జరుగుతాయి.

ఈ మధ్య బెంగుళూరు విచ్చేసిన రష్యా విద్యావేత్తల ప్రతినిధివర్గం మైసూరు విధాన సౌధంలో విద్యామంత్రిని కలుసుకున్న దృశ్యం

గుంటూరు పురపాలక సంఘం పరిపాలన లోపాలు

అన్ని పార్టీలసభ్యుల నిశితవిమర్శ: కట్టుదిట్టం చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గుంటూరు, జనవరి 20:—

పురపాలకసంఘ పరిపాలనలో జరుగుతున్న లోపాలను అన్ని పార్టీలకు చెందిన సభ్యులు నిన్నటి పురపాలకసంఘ సమావేశంలో నిశితంగా విమర్శించారు.

గతరాత్రి చైర్మన్ డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొన్ని వార్డులలో రోడ్డు పనులకు ఏసి మెట్లు మంజూరు కుసంబంధించిన అంశాల చర్య సందర్భంగా ఈ విమర్శ జరిగింది.

డాక్టరు సుబ్బారావుగారు మాట్లాడుతూ పరిపాలన సవ్యంగా కొనసాగటానికి కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటామని, తమ విధుల నిర్వహణలో విఫలులైన ఉద్యోగులను క్షమించేది లేదనీ, అవసర సంజాయిషీ ఇవ్వవలసిందిగా తాము కమిషనర్‌నూ, ఇంజనీర్‌నీ కోరగలమనీ హామీ ఇచ్చారు.

పదమూడవ వార్డులోని రోడ్ల మరమ్మతుకు సంబంధించిన పనికి రు. 3100 మంజూరు చేసే అంశాన్ని చర్చించేటప్పుడు, పాత గుంటూరు వార్డు కవున్సిలర్ శ్రీ కట్టా నరసింహారావు గత మూడేళ్ళుగా తమ వార్డులో ఒకపని గూడా జరగ లేదనీ, ఈవిషయంలో ఉద్యోగులు పక్షపాత వైఖరిని అనుసరిస్తున్నారని ఆరోపించారు.

శ్రీ టి. బాలయ్య మాట్లాడుతూ రోడ్డు పనులను సమానంగా కేటాయించని పక్షంలో, బడ్జెటు ప్రతిపాదనలను త్రోసి వేయవలసి వస్తుందన్నారు. రోడ్డుపనులక్రిందఉన్న మూడు లక్షల రూపాయల మొత్తంలో వార్డుకు రు. 5000 వంతున 32 వార్డులలో రోడ్లు వేయుటానికి, మరమ్మత్తులను కేటాయించాలనీ, మిగతా మొత్తం ఇతర వార్డుల అవసరాలను బట్టి వినియోగించాలని సూచించారు.

శ్రీ యస్. అంకమ్మ తమ వార్డులో ఆరు నెలలుగా ఏపనీ ప్రారంభించ లేదన్నారు.

శ్రీ ఎస్. ఆ. ఎల్. నరసింహారావు కొండరులను సరిగా పరిశీలించనట్లు తాము భావిస్తున్నా మన్నారు.

శ్రీమస్తాన్ ప్రస్తుత కౌన్సిలు ఏర్పడినది మొదలుగా, ఇంతవరకూ ప్రతివార్డులో జరిగిన రోడ్ల పనులకు సంబంధించిన నివేదికను సమర్పించాలని కమిషనరును కోరాలని సూచించారు.

ఆతర్వాత కవున్సిల్ అనేక రోడ్ల పనులను మంజూరు చేసింది.

పీధులాడ్డేవారి కాలనీ అభివృద్ధికి రు. 3600 మంజూరు చేశారు. విషేస్ సత్రం ఎదురుగా ఉన్న మురుగు కాలువ మళ్ళింపుకు రు. 10,000 మంజూరు చేశారు.

గ్రామకరణంపై దౌర్జన్యం

యలమంచిలి, జనవరి 19:—

ఇక్కడకు రెండుమైళ్ళదూరానగల సోమలింగపాలెం గ్రామానికి యీనెల 12 న ఫిర్కారివిన్యూ యిన్‌స్పెక్టరు, స్పెషల్ రివెన్యూయిన్‌స్పెక్టరు ప్రభుత్వానికి రావలసిన బకాయిలు వసూలు చేయుటకుగ్రామఉద్యోగులకు తోడ్పడుటకుగాను వెళ్లారు. గ్రామ కాపరస్తుడు బి. పెద అప్పలనాయుడును గ్రామకరణం శ్రీ పాతూరుఅచ్యుత రామయ్య సర్కారుపన్ను యివ్వవలసినదిగా అడుగగా కొంత ఘర్షణ జరిగి, తీవ్రమైన కోపంచెంది కాలి చెప్పుతో కొట్టినట్లు తెలియవచ్చింది. ఈ విషయం యలమంచిలి పోలీసువారికి రిపోర్టు చేయగా నిన్న అప్పలనాయుడును అరెస్టుచేశారు. వెంటనే ఇచ్చటనే ఒకటవక్లాసు మేజిస్ట్రేటు కోర్టులో జామీనుపైని విడుదలకుగాను పిటిషను దాఖలుచేయగా జామీనుపైని విడుదల చేశారు. ముద్దాయి తరఫున శ్రీ నేమాని నరసింహమూర్తి వాదించారు.

నరసింగపల్లిలో అగ్నిప్రమాదం

యలమంచిలి, జనవరి 18:—

యలమంచిలి మండలి కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ ఆకెళ్ల శ్రీహరి, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎ. విటల్, కార్యదర్శిగా శ్రీ వెంకటోట సూర్యనారాయణగార్లు ఎన్నుకోబడ్డారు.

* *

15 దినాలక్రిందట నరసింగపల్లి గ్రామం జరిగిన అగ్నిప్రమాదంగాక, తిరిగి యీనెల 6 యిండ్లు కాలిపోయినవి. నష్టం 00 అంచనా వేయబడుచున్నది.

సదాశివపేట, జనవరి 18:—

గ్రామ పరిశ్రమల ప్రదర్శనంలో నుండి 17 వరకూ విక్రయించిన ఖాదీ రు3,27,794 లు 56 నయాపైస సర్వన కార్యాలయ అధికారి తెలియజేసు

శ్రీ సంజీవయ్య మంత్రివర్గం

శ్రీ కూర్మయ్య ప్రభృతుల ప్రకటనతో తనకు సంబంధం లేదని శ్రీ రాజారాం ప్రకటన

హైదరాబాదు, జనవరి 21:—

శ్రీ దామోదరం సంజీవయ్య మంత్రివర్గమును గురించి శ్రీ వేముల కూర్మయ్య మున్నగు వారు చేసినట్లు వెలువడిన ప్రకటనతో నాకెట్టి సంబంధమూలేదు. ఆప్రకటనలో నేనెన్నడూ ఏకీభవించను. శ్రీ దామోదరం సంజీవయ్యగారి మంత్రి వర్గము సమర్థులు త్యాగధనులతో కూడి యున్నది. వస్తుతః శ్రీ సంజీవయ్య గారు పరిపాలనా దక్షత — ప్రజాసేవాసక్తి గలవారు. వారు ముఖ్యమంత్రి కావడం ఆంధ్ర దేశానికి, యువలోకానికి ముఖ్యంగా హరిజనులకు భాగ్యమని భావించేవారిలో నేనొకరను. ఈ సందర్భంలో శ్రీ కూర్మయ్య ప్రభృతులు ప్రకటన చేయడం అర్థరహితం, పైగా అటువంటి వారి అభిప్రాయాలతో ఎన్నడూ ఏకీభవించని నాపేరు నాకు తెలియకుండా చేర్చడం మరీ అన్యాయం.

ఆంధ్రప్రజలు ముఖ్యంగా హరిజనులు సహృదయుడూ, సంస్కారవంతుడూ, సాహితీవేత్త సమర్థుడూ అయిన శ్రీ సంజీవయ్య మంత్రివర్గాన్ని బలపరచి గాంధీజీ కలలుకన్న సిద్ధాంతాలు వాస్తవంగా పరిణమించినందుకు సంతోషిస్తారని ఆశిస్తున్నాను.

మంత్రి శ్రీ పళ్లంరాజుకు పౌర సన్మానం

కాకినాడ కౌన్సిల్ నిర్ణయం

కాకినాడ, జనవరి 20:—

చైర్మన్ శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతన కాకినాడ మునిసిపల్ కవున్సిలు 19 వ సమావేశమై, అటవీ జంతు, మత్స్యశాఖా మంత్రి అగు శ్రీ ఎం. పళ్లంరాజుకు పౌరసన్మానం చేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించింది. (మ. వి.)

పిఠాపురంలో సంతాపసభ

పిఠాపురం, జనవరి 18:—

పిఠాపురం గ్రామ సేవాసంఘం కార్యవర్గం 17 వ సంఘ కార్యాలయంలో శ్రీ వా(డే)పు పార్థసారథి అధ్యక్షతను సమావేశమై యీ దిగువ తీర్మానం గావించారు. "శాసన సభ్యులు సహకారోద్యమ పితామహులు జమిందారీ వ్యవస్థాపకశేషాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, అసువులు బాసిన శ్రీ వా(డే)పు గోపాలకృష్ణ ఆకస్మిక మరణం ప్రజాహితాభిలాషులకు తీరని లోటుగాను, భరించలేని గొడ్డలిపెట్టుగాను అయింది. వారి మరణమునకు మా అశ్రుతర్పణాలను అందజేస్తూ వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలిగించుగాక అని పరమాత్ముని ప్రార్థించుచున్నాము. వారి కుటుంబానికి మా సానుభూతి పరంపరలు అందజేయుచున్నాము."

యోగవాసిష్ఠపై ప్రసంగం

రాజమండ్రి, జనవరి 18:—

పద్మభూషణ, దర్శనాచార్య శ్రీ వి. యల్. ఆత్రేయగారు యీ నెల 16 వ పుదయం హిందూ సమాజంలో యోగవాసిష్ఠమైన వుపన్యసించారు. 15 వ తేది సాయంకాలం శంకరాచార్యని "మిథ్యావాదం" గురించి వుపన్యాసం యిచ్చారు.

శ్రీ గౌతమీ విద్యాపీఠం, దివ్యజ్ఞాన సమాజం, హిందు సమాజం, ఆంధ్రా హిస్టారికల్ రీసెర్చి సొసైటీల తరఫున శ్రీ ఆత్రేయ గార్కి వారి పాండిత్య ప్రకర్షలను ప్రశంసిస్తూ సన్మాన పత్రాలు సమర్పింపబడ్డాయి. వీటిని శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తిగారు చదివారు.

డాక్టర్ దువ్వూరి రామకృష్ణారావు ఆత్రేయగారికి ఇతరులకు స్వాగతం చెప్పారు.

బర్మానుంచివచ్చిన నాగజాతీయుని అరెస్టు

"ఫిజో" సోదరుడని అనుమానం

కలకత్తా, జనవరి 19:—

బర్మానుంచి వెళ్లగొట్టబడిన ఒక నాగజాతీయుడిని కలకత్తా పోలీసులు నేడు ఇక్కడ డమ్ డమ్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు.

అతనిపేరు 'కవియాపి.' బి. ఎ. యస్. ఎస్ప్రెస్ విమానంలో రంగూన్‌నుంచి నేటి సాయంత్రం ఇక్కడికి వచ్చాడు.

నాగా తిరుగుబాటు నాయకుడైన 'ఫిజో'కు ఇతడు చాలాసన్నిహితుడని పోలీసులు అంటున్నారు.

అతని సామగ్రిని సోదా చేయగా కొన్ని రికార్డులు, డాక్యుమెంట్లు దొరికాయనీ, వాటినిబట్టి చూస్తే అతడు 'ఫిజో' సోదరుడై ఉంటాడని అనుమానం కలుగుతున్నదనికూడ పోలీసులు అన్నారు. అయితే ఆ విషయాన్ని వారు నిర్ధారణగా చెప్పలేకపోతున్నారు.

పోలీసులు అతన్ని నేటిరాత్రి మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా అస్సామ్ పంపటానికి ముందు వెంటనే అతన్ని నిర్బంధంలో ఉంచాలని ఆయన ఉత్తర్వు చేశారు.

'కవియాపి' బ్రహ్మవారి అనీ, కోహిమా ప్రాంతానికి చెందిన వాడనీ పోలీసులు అన్నారు. అయిదేళ్లక్రితం అతడు బర్మా వెళ్లి ఉపాధ్యాయుడుగా అక్కడ పనిచేశాడు. బర్మా ప్రభుత్వం ఇటీవల అతన్ని దేశం విడిచి వెళ్లిపోవాలని ఉత్తర్వు చేయగా రంగూన్‌లోని భారతరాయబార కార్యాలయంవారు కలకత్తా వెళ్లటానికి అతనికి 'పాస్‌పోర్ట్' ఇచ్చారు. నేటి సాయంత్రం ఇక్కడికి చేరుకోగానే పోలీసులు అతన్ని అరెస్టుచేసి నిర్బంధంలో వుంచారు.

ఆల్జీరియా స్వాతంత్ర్యం

కోరుతూ నాజర్, మొరాకో రాజుల సంయుక్త ప్రకటన

కైరో, జనవరి 19:—

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్, మొరాకోలు కలిసి ఒక సంయుక్త ప్రకటనలో ఆల్జీరియాకు వెంటనే స్వాతంత్ర్యం చేకూర్చాలని కోరుతూ, సహారాలో అణ్వస్త్రపరీక్ష జరిపేందుకు ఫ్రాన్సు ఉద్దేశిస్తున్నందుకు విమర్శించారు.

ఈ సంయుక్త ప్రకటనపై అధ్యక్షుడు నాసర్, మొరాకో రాజు మహమ్మద్ సంతకాలు చేశారు.

పాలస్తీనా కాందిశీకులు తమ మాతృదేశానికి తిరిగిరావాలనే కోరికను కూడా బలపరుస్తూ ప్రకటించారు. ప్రస్తుతం ఈ కాందిశీకులు ఇజ్రాయిల్ భూభాగంలో నివసిస్తున్నారు.

పట్టణ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం

విజయవాడ, జనవరి 19:—

కవికుమార్ పాఠశాలలో విజయవాడ ప్రైవేటు ఉపాధ్యాయ సంఘసభ 17 న శ్రీ చిట్టా సుబ్రహ్మణ్యం అధ్యక్షతను జరిగింది. పలువురు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సంఘ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ ప్రైవేటు ఉపాధ్యాయులను సంఘంలో ప్రవేశించి బలపర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ కన్వీనర్ శ్రీ మాధవపురి వెంకటరత్నకవి మాట్లాడారు. శ్రీ జె. శంకరదేవ్ ఉపాధ్యాయులకు స్వాగతరూపంగా ప్రబోధగేయాన్ని గానం చేశారు.

కార్యవర్గపు ఎన్నికలకు సలహాలు సూచిస్తూ శ్రీయుతులు పుసులూరు కుమారస్వామి, పువ్వాడ సీతారామయ్య, చల్లపల్లి రాజేశ్వరరావు, అక్కూరి వీరరాఘవశర్మ, జి. భాస్కరరావు, గరిమెళ్ళ సూర్యనారాయణ ప్రభృతులుపన్యసించారు.

24—1—60 సంఘ కార్యవర్గపు ఎన్నికలు సామరస్యంగా జరిపించవలసిందిగా ఆనాటికి కార్యస్థానమునకు సోదర ఉపాధ్యాయులంతా రావలసిందిగా కన్వీనరు విజ్ఞప్తి చేశారు. చలన చిత్ర పితామహులు శ్రీ హెచ్. ఎమ్. రెడ్డి అకాల మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు.

గ్రామోద్యోగుల మూకుమ్మడి సెలవులు

నర్సరావుపేట, జనవరి 20:—

రాష్ట్రప్రభుత్వం వారు రూపాయలలోపు పుద్యోగులజీతంలో పెంచిన అరురూపాయలను గ్రామోద్యోగులకునూడా వర్తింపచేయనందుకు నిరసనగా మూకుమ్మడి సెలవులు పెట్టాలని రాష్ట్రసంఘం తీర్మానించినందుకు యీ తాలూకాలోగల 500 మంది గ్రామోద్యోగులు సెలవు పెట్టుటకు నిశ్చయించారు.

నర్సరావుపేట తాలూకాసంఘ కార్యదర్శి శ్రీ దమ్మాలపాటి వెంకట కృష్ణమూర్తి యిప్పటికి 400 లకు పైగా సెలవుదరఖాస్తులు తమకుచేరినట్లు, మిగిలిన దరఖాస్తులు గూడా త్వరలోరాగల వని అన్నారు.

అవిభక్త హిందూ కుటుంబంపై ఆస్తి పన్ను

విధింపుకు పార్లమెంటుకు హక్కు కలదని తీర్పు చెప్తూ రిట్ దరఖాస్తు త్రోసివేత

హైదరాబాద్, జనవరి 19:

భారత రాజ్యాంగంలోని యూనియన్ ప్రభుత్వపు విధులకు సంబంధించి 86వ నిబంధ ననుసరించి అవిభక్త హిందూ కుటుంబంపైన ఆస్తిపన్ను విధించేందుకు అనుమతిస్తుందని, ఈ విషయంలో ఈ నిబంధన ననుసరించి పార్లమెంటుకు శాసనం చేసేందుకు సంపూర్ణాధికారం లభిస్తోంది అని నిర్ణయిస్తూ, ఏలూరు వాస్తవ్యులైన శ్రీ యస్. వి. సుబ్రహ్మణ్యం దాఖలు చేసుకొన్న రిట్ దరఖాస్తును త్రోసిపుచ్చుతూ న్యాయమూర్తి శ్రీ యం. శేషాచలపతి తీర్పు చెప్పారు.

భారత శాసనసభల కార్యదర్శుల మహాసభ

వివిధ విషయాలపై చర్చ

హైదరాబాదు, జనవరి 20:—

భారతదేశంలోని శాసనసభల కార్యదర్శుల అష్టమ మహాసభ లోక్‌సభ కార్యదర్శి శ్రీ యం. యన్. కౌల్ అధ్యక్షతను ఇవ్వాళ ఇక్కడ జరిగింది.

ఒక్క కేరళతప్ప మిగతా అన్ని శాసనసభల కార్యదర్శులు ఈ మహాసభకు హాజరయారు. లోక్‌సభ సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. యల్. షక్దేర్ కూడా హాజరయారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి స్వాగతం చెప్పారు. ఆతర్వాత సభాధ్యక్షులు ఉపన్యసించారు.

ఈ సందర్భంలో జారీచేయబడిన పత్రికా ప్రకటనలో కార్యదర్శుల సంఘం సవరించిన నివేదికను మహాసభ పరిశీలించిందని తెలియజేయబడింది.

డిటెన్షన్‌లో వున్న శాసనసభ్యులు శాసనసభ స్పీకర్లను, అధ్యక్షులను శాసనసభల కార్యాలయాలకు వ్రాసే ఉత్తరాలను జైలు అధికారులు నిలిపివేయటం సక్రమమేనా, అలా నిలిపివేయటం సభ్యుని హక్కులకుగాని లేదా సభా హక్కులకుగాని భంగకరమా అనే విషయం, హక్కుకు భంగం కలిగిందనేవిషయం సభ్యుడు సభలోలేవదీసేందుకు సభాధ్యక్షుడు అనుమతినీయకుండావుండవచ్చునా, అలా అయేయెడల సమ్మతి నియనందువలన కలిగే పరిణామాలకు సంబంధించిన విషయం, రాజ్యాంగంలోని 356 సూత్రాన్ననుసరించి భారత అధ్యక్షుడు పరిపాలనస్వీకరించిన రాష్ట్రాలలో శాసనసభలకార్యాలయాల స్థానాన్నిగూర్చి ఈమహాసభలో చర్చించారు.

చర్చల ధోరణినిగూర్చిగాని, ఆ విషయాలపై చర్చలలో వెలిబుచ్చబడిన అభిప్రాయాలనుగూర్చిగాని ఈ పత్రికా ప్రకటనలో పేర్కొనబడలేదు.

పోర్చుగీసు సైన్య సమీకరణ

న్యాసాలెండ్ సరిహద్దున

శాలిస్బరీ, దక్షిణ రొడీషియా జనవరి 18:—

పోర్చుగీసు తూర్పుఆఫ్రికా అధికారులు న్యాసాలెండ్‌తో తమకున్న సరిహద్దువెంట సైన్యాన్ని, పోలీసులను కేంద్రీకరిస్తున్నట్లు దక్షిణాఫ్రికా పత్రికాసంఘంవారు నేటి రాత్రి ప్రకటించారు.

ఆఫ్రికా జాతీయనాయకుడు డాక్టర్ హేస్టింగ్సు బాండాను; ఆయన ప్రధాన అనుయాయులను డిటెన్షను నుంచి విడుదల చేయగానే న్యాసాలెండ్‌లో ఇంకా వివాదాలు చెలరేగే అవకాశం వుందనే భయంతో నదీ శతఘ్నిదళాలు ఈ ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తున్నది.

(రాబోయే కొద్ది రోజులలో డాక్టర్ బాండాను విడుదల చేయ నున్నట్లు వెలువడిన ప్రకటన కాదని న్యాసాలెండ్ ప్రభుత్వం నేడు అధికారపూర్వకంగా ప్రకటించింది.)

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 20:—

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 23వ తేదీన, మద్రాసుకు బయలుదేరుతున్నారు అక్కడ రెండు రోజులుంటారు.

* * *

లఘు, కుటీర పరిశ్రమలూ, ఎక్సైజు మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఢిల్లీ యీనెల 21, 22 తేదీలలో జరిగే లఘు పరిశ్రమలసంఘం 15వ సమావేశానికి హాజరై తిరిగి 24వ తేదీ హైదరాబాదు వస్తారు.

* * *

సాంఘిక సంక్షేమశాఖామంత్రిణి శ్రీమతి మసూమాబీగం యీరాత్రి మద్రాసుకు బయలుదేరుతారు. మద్రాసులో జరిగే అఖిలభారత మహిళామహాసభ మద్రాసు సమావేశానికి హాజరై ఆమె తిరిగి 26వ తేదీకి హైదరాబాద్‌వస్తారు.

* * *

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు బెంగుళూరులోని కాంగ్రెసు సభనుంచి నేడు తిరిగి వచ్చారు.

రాజభవనం వార్తలు

హైదరాబాదు, జనవరి 21:

లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీమతి అనంతశయనం అయ్యంగార్, రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు, పంజాబు శాసనసభ సభాపతి సర్దార్ గురుదయాళ్‌సింగ్ ధిల్లాన్, పంజాబు శాసనమండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. కపూర్ సింగ్ రాజభవనానికి విచ్చేశారు. పంజాబునుంచి శ్రీ అబ్దుల్‌గనీఖాన్‌మ్నా వచ్చి శ్రీ సవార్‌ను కలుసుకున్నారు. రాజభవనంలో జరిగిన సేవాసమాజం పాలకవర్గ సమావేశానికి శ్రీమతి లలితానవార్ అధ్యక్షత వహించారు.

70 లక్షల డాలర్లు విలువచేసే గోధుమ

భారతదేశానికి కెనడా సహాయం వివరాలు

ఒట్టావా, జనవరి 19:—

భారతదేశానికి సహాయంగా కెనడా ప్రభుత్వం 7,000,000 డాలర్ల (కెనడియన్) విలువగల గోధుమ, 11,500,000 డాలర్ల విలువగల అల్యూమినియం, రాగి, నికెల్ లోహాలను అందజేస్తుందని కెనడా విదేశాంగమంత్రి శ్రీ హోవార్డ్ గ్రీన్ నేడు కామన్స్‌సభలో ప్రకటించారు.

కొలంబో పథకంక్రింద ఈ సహాయం జరుగుతున్నది.

కెనడానుంచి భారతదేశానికి ఓడలలో పంపబడే ఇతర సరుకులు ఇవి: 2,550,000 డాలర్ల విలువగల ఎరువులు, 2,000,000 డాలర్ల విలువగల డీసెల్ వాహనాలు, అణురియాక్టర్ నిమిత్తం 700,000 డాలర్లు విలువచేసే సామగ్రి, జల, విద్యుత్ ప్రాజెక్టులనిమిత్తం 750,000 డాలర్లు విలువచేసే సామగ్రి, కోబాల్ట్ థెరపీ యూనిట్ల నిమిత్తం 130,000 డాలర్ల సామగ్రి, 250,000 డాలర్లు విలువచేసే రేడియో టెలిప్రింటర్ సామగ్రి, 120,000 డాలర్లు విలువచేసే ముడి ఏస్‌బెస్టాస్.

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 21:—

	రూ. నప్పై.
బంగారం మూసా	132.00
సావరిన్	84.75
వెండి 100 తు.	212.00
వెండి 1 తు.	2.12

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 21:—

బంగారం రెడీ	రు 132—14—0
,, ఫ్యాచర్సు	132—15—0
వెండి రెడీ	214—9—0
,, ఫార్వర్డు	215—5—0
సావరిన్	83—4—0

విపణి వీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 21:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	147.75
ఇండియన్ ఇనుము	రు.	22.28
బంగారం (వాయిదా)	రు.	132.25
వెండి (వాయిదా)	రు.	214.37
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	760.75
ఆముదాలు (మే)	రు.	172.75
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	206.75
లిన్‌సీడ్ (మే)	రు.	34.50
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	148.50
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		22.15

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 21:—

వేరుశనగ (531 పౌనుల బారువ)

కోరమండల్	202.00 నుండి 208.00
పీనట్	197.00 నుండి 198.00

వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ	374.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరుపత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	320—00

కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)

క్యిలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోన్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	26—75

మద్రాసు బులియన్ మార్కెట్లు

మద్రాసు, జనవరి 21:—

సావరిన్ (చిల్లర ధర)	85-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	134-12-0
మూసా బంగారంరెడీ (తులం)	132-0-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	217-8-0
,, (చిల్లరధర 1 (తులం)	2-3-6

రైతు బాంధవుడు

ఆంధ్రులచే అమెరికా అధ్యక్షులకు ఒంగోలు గిత్త బహూకరించబడినది. ఈ గిత్తలే ఆంధ్ర రైతుకు, దేశ అవసరాలకు కగినంత ఆహారోత్పత్తి చేయుటకు సహాయపడుతోంది. ఇదే

మా ఫిలింస్ వారి

నమ్మినబంటులో



N.V.K.R.

నూతన నటి ఆశాపరేఖ్ ప్రముఖనటుడు షమ్మీకపూర్ నటించిన 17 సం.ల బాలిక ఉపాఖ్యానం; మనఃపులకిత సంగీతముతో

ఫిల్మాలయావారి ఉత్తమ వినోదరస చిత్రము.

దిల్ దేకే దేఖో

రెండవ వారం నెల్లూరు : విజయమహల్ - కాకినాడ : సత్యగౌ

మూడవ వారం గుంటూరు : శేష్‌మహల్

త్వరలో : న్యూ పూర్ణా : విజయనగరం - చాంద్ టాకీస్ : కర్నూలు పూర్ణా థియేటర్.

దినకృత్యములతో మీరు అలసి పోవుదు...., నీరస భావముతో దుర్బలులైనప్పుడు.... సారాంశమేమన మీ ఆహారము మీకు యిచ్చు సత్తువకంటే ఎక్కువ శక్తిని మీరు ఉపయోగించుచుండవచ్చును. అప్పుడు మీ ఆహారమునకు తోడు అదనపు పోషణ అవసరము..... మీరు వాడవలసినది వాటర్ బరీస్ కాంపౌండ్

తిరిగి ఆశ్చర్యముగాపూర్తి స్వస్థత చేకూరుతుంది!

వాటర్‌బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు అందరూకూడా ఆరోగ్యము నిచ్చుటలో సాటిలేనిదని పొగడుచుటచే విడువక వాడుచున్నారు.

వాటర్‌బరీస్ కాంపౌండ్‌లో ముఖ్యమైన పోషక పదార్థములు కలసియుండుటచే సౌఖ్యప్రదమగు జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అవుసరమైన అదనపు శక్తిని చేకూర్చును

వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశము, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును. వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు దీనిని సిఫారసు చేయుచున్నారు.

ఆరోగ్యమునకు హితమైన వాటర్‌బరీస్ కాంపౌండ్ వాడుడు

ఇపుడు పిల్ఫర్ ప్రూఫ్ మూతతోను, కొత్త ఎరుపు లేబిల్‌తోను, దొరుకును. ఎరుపు రావరు మానివేయబడినది.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఉదయం

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND CHITTOOR

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 23
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: శనివారం
23-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

'సేద్యం తెలిసిన సేనాని'

వ్యవసాయ ప్రదర్శనలో అమెరికన్ పెవిలియన్‌లో శ్రీ వొరోషిలోవ్‌కు ... కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు వారిని ఇలా ప్రశ్నించారు: "మీరు ... " ... శ్రీ వొరోషిలోవ్ ఇలా సమాధానం ... "...అంత ... వారిని గురించి తెలియజేయండి"

నిరాయుధీకరణపై పెకింగ్‌తో చర్చలకు అమెరికా సంసిద్ధం

అగ్రరాజ్యాలతో సమాన ప్రతిపత్తిని కోరుతూ చైనా చేసిన ప్రకటనకు శ్రీ హెర్టర్ సమాధానం

—:x:—

అయితే, అంతమాత్రాన చైనాను గుర్తించినట్లు కాదని అభిజ్ఞవర్గాల భావన

వాషింగ్టన్, జనవరి 22:—

సోవియట్ యూనియన్ పశ్చిమ దేశాలమధ్య నిరాయుధీకరణ ఒప్పందం ఏదైనా గట్టిగా అమలుజరగాలంటే, అటువంటి ఒప్పందంలో చైనాను చేర్చడం తప్పనిసరిగా జరిగితీరవలసి వుంటుందని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిష్టియన్ హెర్టర్ అన్నారు.

ఈ ఒప్పందంలో చైనాను చేరనివ్వడంవల్ల, కమ్యూనిస్టు చైనా పరిగణనపట్ల యునైటెడ్ స్టేట్స్ వైఖరి ఏవిధంగాను మారినట్లు కాదని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

సెనేట్ విదేశసంబంధాల సంఘ సమావేశంలో శ్రీ హెర్టర్ తన అభిప్రాయాలను తెలియజేశారు.

ఈ సంఘ రహస్య సమావేశానికి శ్రీ హెర్టర్ హాజరయారు. సంఘాధ్యక్షుడు సెనేటర్ జె. విలియం ఫుల్‌బ్రైట్ ఈయన అభిప్రాయాలను విలేకరులకు తెలియజేశారు.

పెకింగు ప్రభుత్వాన్ని చేర్చడం విషయమై ప్రశ్నించగా, నిరాయుధీకరణ విషయంలో సోవియట్ యూనియన్, పశ్చిమదేశాలు ఎన్నడైనా ఒక ఒప్పందానికి వస్తే అందులో చైనాను "చేర్చితీరాలి" అని శ్రీ హెర్టర్ అన్నారని సెనేటర్ ఫుల్‌బ్రైట్ తెలియజేశారు.

ఆయుధోత్పత్తిని, వినియోగాన్ని అదుపులో పెట్టే విషయంలో ఆచరణ సాధ్యమైన ఒక కార్యక్రమంలో తాను చేరగోరితే ఏ నిరాయుధీకరణ ఒప్పందంలోనైనా చైనానుకూడా చేర్చడం "సహేతుకం"గా వుంటుందని యునైటెడ్ స్టేట్స్ విదేశశాఖ ప్రకటించింది.

నిరాయుధీకరణ ఒప్పందంలో కమ్యూనిస్టు చైనానుచేర్చడం, పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించే విషయంలో యునైటెడ్ స్టేట్స్ విధానంలో ఏవిధమైన మార్పును కలిగించబడదని యునైటెడ్ స్టేట్స్ అధికారులు అన్నారు.

మత్స్యపరిశ్రమ అభివృద్ధి

తృతీయ ప్రణాళికలో 40 కోట్లు కేటాయించబడే సూచన

కాలికట్, జనవరి 21—

దేశంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికిగాను తృతీయపంచవర్ష ప్రణాళికలో 40 కోట్లరూపాయలు కేటాయించటానికి సంకల్పించబడిందని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప నేడు ఇక్కడ అన్నారు.

మత్స్యపరిశ్రమ నిమిత్తం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో 10 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడ్డాయి.

చేతి పనుల అభివృద్ధికి 27 కోట్లు

ప్లానింగ్ కమీషన్‌కు బోర్డు ప్రతిపాదన

మద్రాసు, జనవరి 21—

అఖిల భారత చేతిపనుల సంఘం విన్నటిదినం ఇక్కడ శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ అధ్యక్షతన సమావేశమై చేతిపనుల అభివృద్ధికిగాను తృతీయ ప్రణాళికలో చేర్చేనిమిత్తమై ప్లానింగు కమీషన్‌కు సమర్పించదలచిన పథకాలను పరిశీలించినది.

చేతిపనుల అభివృద్ధి నిమిత్తం తృతీయ ప్రణాళికాకాలంలో 27 కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని ఆ పథకాలలో సూచించబడినది. అందులో 21 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు, 6 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా నిర్వహించే పథకాలకు ఖర్చుచేయాలని బోర్డు వారు సూచించారు.

వొరోషిలోవ్ తాజ్‌మహల్ సందర్శనం

న్యూఢిల్లీ, జనవరి 22

విశ్వవిఖ్యాతమైన తాజమహల్ సందర్శనం నిమిత్తం సోవియట్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ ఒరోషిలోవ్ సపరివారంగా ఆగ్రాలో మూడు గంటలసేపు ఉన్నారు. తాజను దర్శించిన అనంతరం ఆయన సపరివారంగా ఢిల్లీకి నేటి మధ్యాహ్నం తిరిగివచ్చారు.

ఆగ్రా విమానాశ్రయంలో వెయ్యిమంది ప్రజలు శ్రీ ఒరోషిలోవ్‌కు ఘన స్వాగతము ఇచ్చారు. సర్క్యూట్ హవుస్‌నుంచి తాజమహల్ వరకు ఉన్న ఏడుమైళ్ళ దారి పొడవునా వేలాది ప్రజలు బారులుతీరి ఆయనకు స్వాగతము ఇచ్చారు.

శ్రీ వొరోషిలోవ్ ఇల్యూషిన్ — 18 విమానంలో ఆగ్రా వచ్చారు. ఆయనతోపాటు మదామ్ ఫర్ట్సేవా, శ్రీ కొజ్లోవ్, సోవియట్ ప్రతినిధి వర్గం సభ్యులు, గనులు, నూనెలు శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ ప్రభృతులు ఉన్నారు.

ఆగ్రా డివిజన్ కమిషనర్ శ్రీ బి. బి. సన్యాల్ తదితర అధికారులు శ్రీ ఒరోషిలోవ్‌కు ఆగ్రా విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు. ఆగ్రా పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఒరోషిలోవ్‌ను పుష్పమాలాలంకృతులనుజేశారు.

ఇటాలియన్ పాలరాతితో అతిలోక సుందరంగా చెక్కబడిన తాజమహల్ బొమ్మను నగిషీలు చెక్కబడిన బెనారసు శిల్కు దుస్తుల్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం తరఫున శ్రీ సన్యాల్ శ్రీ ఒరోషిలోవ్‌కు బహూకరించారు.

బహుమతిని స్వీకరిస్తూ శ్రీ ఒరోషిలోవ్ ఇలా అన్నారు: 'ఈ పాలరాతి బొమ్మ ప్రాచీన భారతీయ సంస్కృతి చిహ్నం. ఇవాళ బొమ్మను నాకు వ్యక్తిగతంగా ఇచ్చిన కానుకగా గాక నాదేశ ప్రజలకు అందజేసిన బహుమతిగా గుర్తిస్తూ మన ఉభయ దేశాల సంస్కృతులు మరింత సన్నిహితం కావాలని ఆశిస్తున్నాను.

సర్క్యూట్ హవుస్‌లోని సుందరోద్యాన వనంలోని పచ్చిక బీడులో శోభాయమానంగా అలంకరించబడిన చాందినీలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం శ్రీ ఒరోషిలోవ్‌కు విందు భోజనాన్ని ఏర్పాటు చేసింది. శ్రీ ఒరోషిలోవ్‌కు ఒక ప్రక్క శ్రీ కొజ్లోవ్, మరొక ప్రక్క శ్రీ కె. డి. మాలవీయా ఆసీనులయ్యారు.

విందు భోజనానంతరం శ్రీ ఒరోషిలోవ్ సపరివారంగా తాజమహల్‌కు కారులో వెళ్లారు. దారిపొడవునా వేలాది ప్రజలు పాఠశాలల బాలురు శ్రీ ఒరోషిలోవ్‌కు ప్రతినిధి వర్గ సభ్యులకు హర్షధ్వానాలతో స్వాగతమిచ్చారు.

న్యూ ఢిల్లీలో పాలం విమానాశ్రయంవద్ద సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్‌కు భారత అధ్యక్షుడు డా. రాజేంద్రప్రసాద్, ప్రధానమంత్రి నెహ్రూ, ఇతర మంత్రిమండలి సభ్యులు దౌత్యవర్గాల ప్రతినిధులు, అసంఖ్యాక ప్రజానీకం జనవరి 20 న ఘన స్వాగతం చెపుతున్న దృశ్యం.

ప్రపంచ దేశాల మధ్య శాంతియుత సహకారం

—:x:—

ఇండియా, రష్యా అధ్యక్షుల అభిభాషణ

న్యూఢిల్లీ, జనవరి 21

భారతదేశం ఈనాడు తన భవిష్యత్తును రూపొందించుకోవటంలో నిమగ్నమై ఉన్నదనీ, ప్రపంచంలోని మరే ఇతర దేశంకన్నా భారతదేశానికే శాంతి చాలా అత్యవసరమనీ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు అన్నారు.

శాంతి సంస్థాపన విషయంలో ప్రపంచానికి ఏవిధంగానయినా ఉపకరించగలిగినట్లయితే భారతదేశం దాన్ని మహాదృష్టంగా భావిస్తుందనికూడా ఆయన అన్నారు.

రష్యా జాతీయదినం సందర్భంగా ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో 'రష్యన్ పెవిలియను' వద్ద నేటిసాయంత్రం జరిగిన ప్రత్యేక ఉత్సవంలో రాష్ట్రపతి పై విధంగా ఉద్ఘాటించారు.

ధగధగమెరిసే దీపాలతో వెలుగు విరజిమ్ముతున్న ఉత్సవవేదికపై ప్రధాని నెహ్రూ సోవియట్ మంత్రివర్గమండలి ఉపాధ్యక్షుడు శ్రీ కొజ్లోవ్ సోవియట్ ప్రిసిడియం సభ్యురాలు మదామ ఫుర్ట్సేవా, సోవియట్ రాయబార కార్యాలయాధికారులు, భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్, డాక్టరు పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్, శ్రీ కె. డి. మాలవీయ ప్రభృతులు ఆసీనులై ఉన్నారు.

కేంద్రమంత్రులు, రాయబారులు, అధికార, అనధికార ప్రముఖులు, మొత్తం వెయ్యిమంది ఆహ్వానితులు ఉత్సవంలో పాల్గొన్నారు.

ప్రపంచదేశాలమధ్య శాంతియుత సహకారం పరస్పర అవగాహన, స్నేహసంబంధాల ఆవశ్యకతను గూర్చి రష్యా అధ్యక్షుడు శ్రీ ఒరోషిలోవ్, భారత అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉభయులు తమ ప్రసంగాలలో పదేపదే ఉగ్గడించారు. ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం అలక్ష్యాన్ని కొంతవరకు నెరవేర్చిందని వారు అన్నారు.

ఆధునిక పద్ధతులద్వారా వ్యవసాయోత్పత్తిని పెంచడానికి భారతప్రజలు కావిస్తున్న కృషిని శ్రీ ఒరోషిలోవ్ బహువిధాల ప్రశంసించారు.

భారతదేశం పురాతన సాంప్రదాయాలకుకట్టుబడిన ప్రాచీనదేశం- అయినప్పటికీ ఆధునిక విధానాలలోని విలువను గుర్తించినదని భారత అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆధునిక యాంత్రిక విజ్ఞానం ప్రపంచదేశాలన్నింటినీ దగ్గరకు తీసుకువచ్చినది. విజతతో వ్యవహరించి ఈ సంబంధాలను ఫలవంతం చేసుకోవాలని ఆయన అన్నారు. భారతదేశం ఈనాడు తన భవిష్యత్తును రూపొందించుకోవడంలో నిమగ్నమై వున్నది. ప్రపంచంలోని మరే ఇతర దేశంకన్నా భారతదేశానికి శాంతి చాలా అవసరం. శాంతి సంస్థాపన విషయంలో ప్రపంచానికి ఏ విధంగానైనా ఉపకరించగలిగినట్లయితే భారతదేశం దాని మహా అదృష్టంగా భావిస్తుందని డాక్టరు రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటించారు.

కొజ్లోవ్ ప్రసంగం

ఉత్సవంలో ప్రత్యేకించి చెప్పుకోవలసిన విశేషం ఏమిటంటే, సోవియట్ ఉపప్రధాని శ్రీ కొజ్లోవ్ చేసిన ప్రసంగం. భారతదేశానికి వచ్చిన తరువాత తొలిసారిగా ఆయన చేసిన ప్రధాన ప్రసంగం యిది.

వ్యవసాయరంగంలోనూ, తదితర రంగాలలోను సోవియట్ యూనియన్ సాధించిన ఘనతరమైన అభివృద్ధినిగూర్చి ఆయన ప్రసంగించారు. భారత ప్రజలయెడల సోవియట్ ప్రజలకు అపారమైన ప్రేమాభిమానాలు ఉన్నాయనీ, తమ అనుభవాలను వారితో పంచుకోవడానికి సోవియట్ ప్రజలు ఎప్పుడూ సంసిద్ధులేననీ ఆయన అన్నారు.

సోవియట్ సైనికబలగం తగ్గింపు విషయాన్ని ప్రస్తావించి, తత్ఫలితంగా మిగిలే అపారమైన నిధులను, పాఠశాలలు, ఆసుపత్రులు, అదికారోత్పత్తి, మొదలైన నిర్మాణకార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం భారతదేశంలోనూ, ఇతర దేశాలలోనూ, ఆసక్తిని జనింపజేయటం సహజమే, ఇతర దేశాల అనుభవాన్ని తెలుసుకోవడం వ్యవసాయశాస్త్రంలోనూ, యాంత్రిక విజ్ఞానంలోనూ, కొత్తగా సాధించబడిన విజయాలను పరిచయం కలిగించుకోవడంద్వారా భారతదేశంలోని వ్యవసాయదార్లు చాలా ప్రయోజనాన్ని పొందుతారనటంలో సందేహం లేదు. అంతేగాక ఈ వ్యవసాయ ప్రదర్శనం అంతర్జాతీయ సంబంధం మరింత గట్టిపడడానికి సహకరిస్తుందనీ కూడా సందేహం లేదని శ్రీ కొజ్లోవ్ అన

కామారెడ్డివద్ద విమాన ప్రమాదం

—:x:—

ముగ్గురి మరణం: ఇద్దరికి గాయాలు

హైదరాబాద్, జనవరి 22:—

ఇవ్వాళ ఉదయం బేగంపేట విమానాశ్రయంనుండి నాగపూరుకు బయలుదేరిన భారత ఎయిర్ సర్వేకు చెందిన డొమినీ విమానం, ఇక్కడకు 80 మైళ్ళ దూరంలోగల కామారెడ్డివద్ద కూలిపోయిందని ఇక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

పైలట్‌తోసహా విమానంలోవున్న ముగ్గురు సంగతి ఏమైందీ యింకా తెలియరాలేదు.

ఈ విమానం బేగంపేటనుండి ఉదయం గం. 5—12 లకు బయలుదేరింది. నాగపూర్ గం. 7—50 లకు చేరవలసి వుంది. ఆ తరువాత ఎంతసేపటికీ ఆ విమానం రాకపోయేటప్పటికీ, దానిజాడ తెలియక నాగపూర్‌నుండి విమానయాన శాఖ అధికారులు బేగంపేట, నాగపూరు వాయుమార్గంలో ఆ విమానాన్ని వెదికేందుకుగాను ఒక విమానాన్ని పంపారు.

విమాన శకలాలు నిజామాబాదు జిల్లాలోని కామారెడ్డివద్ద కనుగొనబడ్డాయి.

ఇక్కడ అందిన ప్రథమ వార్తలనుబట్టి ముగ్గురుమరణించారనీ, ఇద్దరు గాయపడ్డారని తెలుస్తోంది.

ఈ విమానంలో పైలెట్‌తోసహా ముగ్గురే ప్రయాణం చేస్తున్నందున అక్కడ పొలాల్లో పనిచేసుకుంటున్న మరి యిద్దరుకూడా ఈ ప్రమాదంలో చిక్కుకున్నారనిభావించబడుతోంది.

విమానం పూర్తిగా భస్మీపటలమయిపోయిందని తెలియజేయబడింది.

ఈ సమాచారం తెలియగానే బేగంపేట విమానాశ్రయాధికారి అవసరమయిన వైద్య సహాయంతోసహా అంబులెన్సు కారులో బయలుదేరి వెళ్ళారు.

ఈ విమానం బేగంపేట విమానాశ్రయం నుండి ఇవ్వాళ ఉదయం గం.5—12లకు బయలుదేరింది. నాగపూరుకు గం.7—50కు చేరవలసి వుంది. వివరాలు ఇంకా అందలేదు.

కొత్తరకం తంబురా

మద్రాసు, జనవరి 20:—

"శ్రుతి" కి ఉపయోగించే ఒక కొత్త "తంబురా" ను కుంభకోణ సోదరులలో ఒకరైన శ్రీ విశ్వనాథన్ రూపొందించారు. సాంప్రదాయకంగా వాడే "తంబురా" అంతగా స్థలాన్ని ఇది ఆక్రమించదు.

—నా ఫెన్

అవినీతి నిర్మూలన

పాట్నాలో సభలు సమావేశాలు ఊరేగింపులు

పాట్నా, జనవరి 21 :—

బీహార్‌రాష్ట్ర లో భారత సేవక్ ఆధ్వర్యాన ప్రారంభించబడిన అవినీతి నిర్మూలనదినం సందర్భముగా నగరం అంతటా నేడు ప్రభాతభేరీలు, వూరేగింపులు సభలు, సమావేశాలు, అవినీతివ్యతిరేక కరపత్రాల పంపకం, ప్రతిజ్ఞా స్వీకరణ మొదలైనవన్నీ జరిగాయి.

పాట్నా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. సి. మిశ్రా అధ్యక్షతన ఒక బహిరంగసభ కూడా జరిగి ప్రస్తుతం దేశంలో వ్యాపిస్తున్న అవినీతికి కేవలం ప్రభుత్వోద్యోగులనే నిందించడం భావ్యమైన విషయం కాదనీ, మొత్తం సమాజం దానికి బాధ్యత వహిస్తున్నదనీ" ఆయన అన్నారు.

రాకెట్‌తో పైకివెళ్లి బ్రతికి వచ్చిన కోతి

—అమెరికన్ల ప్రయోగం

వేలప్స్ ఐలెండ్, జనవరి 21:—

ఏడున్నర పౌండ్ల బరువున్న "మిస్ శామ్" అనే ఆడకోతిని రాకెట్‌లో చాలామైళ్ళ ఎత్తుకు పంపి, దానిని సజీవంగా మళ్లీ పట్టుకొనడం జరిగింది.

ఈ పరీక్షను ఆకాశ, మహాకాశయాన నిర్వహణ జాతీయసంస్థ ఆధ్వర్యాన జరిగింది. ముందుముందు మానవుని రోదసిలో ప్రయాణంచేయించేటందుకై ఒకపరీక్షగా "లిటిల్ జో" రాకెట్‌తో ఈ కోతిని పైకి పంపటం జరిగిందని ఈ సంస్థవారు తెలియజేశారు.

అట్లాంటిక్ మహాసముద్రంపై ఏడుమైళ్ళ ఎత్తునుంచి, గాలిగుమ్మటం సాయంతో ఒక పెట్టెలో కూర్చున్న ఈ కోతి క్రిందికి దిగింది. రాకెట్ చేరవేసిన ఒక టన్ను బరువుగల గోళం (కేప్సూల్)లో ఈపెట్టె ఒక భాగం. ఈ గోళం అట్లాంటిక్ సముద్రంపై పడగా, దానిని ఒక హెలికాప్టర్‌లోకి ప్రయాణంచేసి పట్టుకున్నారు.

రాకెట్ ప్రయాణం జరిగినప్పుడు ఈకోతి నదరు ఆడుగుకు వెయ్యి పౌనుల వాయుపీడనానికి గురి అయింది.

ఇతరకోతులను ఇంకా ఎక్కువ ఎత్తుకు, ఇంకా దూరప్రయాణాలకు పంపినప్పటికీ మరేదీ ఇంత ఎక్కువ వాయుపీడనానికి గురికాలేదు.

రాకెట్‌లోని ఏ యంత్రవిభాగమైనా చెడితే, రోదసి యాత్రికుడు తప్పించుకు బయటపడటానికి వీలైన ఏర్పాటు ఈ రాకెట్‌లో వుంది.

కృశ్చేవ్ ఇండియా పర్యటన

ఫిబ్రవరి 12 వ తేదీన ఢిల్లీకి రాగలరట

మాస్కో, జనవరి 22—

అధికారికంగా ఇండొనేషియాను పర్యటించే నిమిత్తం శ్రీ కృశ్చేవ్ ఫిబ్రవరి 11 వతేదీన కాని అంతకు ముందుగా గాని మాస్కోనుంచి బయలుదేరగలరని తెలుస్తున్నది.

ముందుగా నిర్ణయించబడి ప్రకటింపబడని కార్యక్రమానుగుణ్యంగా శ్రీ కృశ్చేవ్ ప్రప్రథమంగా ఢిల్లీలో ఆగుతారు. శ్రీ నెహ్రూతో సంభాషణల నిమిత్తం శ్రీ కృశ్చేవ్ భారత రాజధానిలో నాలుగు రోజులపాటు ఉంటారు.

శ్రీ కృశ్చేవ్ పర్యటన వివరాలు త్వరలోనే ప్రకటింపబడగలవని మాస్కోలోని భారతీయ వర్గాలవారంటున్నారు.

ఇండొనేషియాను సందర్శించిన అనంతరం శ్రీ కృశ్చేవ్ తిరుగు ప్రయాణంలో— కాబూల్‌లో కొద్దికాలంపాటు ఆగుతారని తెలుస్తున్నది.

కృశ్చేవ్ సతీమణికి ఇండియా ఆహ్వానం

న్యూఢిల్లీ, జనవరి 20 —

ఫిబ్రవరి నెలలో భారత దేశం సందర్శించనున్న శ్రీ కృశ్చేవ్‌తో ఆయన సతీమణికూడా ఉండగలరని తెలుస్తున్నది.

భారత ప్రభుత్వం కృశ్చేవ్ సతిని తమ దేశాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

వాషింగ్టన్‌లో కృశ్చేవ్ పతిని జరిగిన సన్మానసభ సందర్భంలో, ఆమె కృశ్చేవ్‌తోకూడా ఉంటూ ఆయనకెంతో సహాయకారిగా ఉండగలిగిందని ఇక్కడి భావిస్తున్నారు. (నా ఫెన్)

హైదరాబాద్, జనవరి 21:—

...

కమ్యూనిస్టుల వింత ప్రచార విధానం

త్రివేండ్రం, జనవరి 22

కేరళలో రాజకీయపక్షాలు నేడు తమ ఎన్నికల ప్రచారం సందర్భంగా నినాదాలకు లిఖింపని చోటుఅంటూ ఎక్కడా కానరావడంలేదు. వ్రాయడానికి ఇంక ఎక్కడా చోటు లభించకుండా పున్నందునో, వ్రాసినచోటికి వెళ్లి చదువుకొనే ప్రజలకు తప్పించాలనే ఉద్దేశంతోనో గాని, తమ ప్రచారం నోటర్ల సమక్షం చేరేటట్టు చేయడానికి కుశాగ్రబుద్ధులైన కేరళ రాజకీయ నాయకులు ఒక విచిత్రమైన సంచార ప్రచారసాధనాన్ని కనుగొన్నారు.

కమ్యూనిస్టులు ... ఆవుల ... పైన వ్రాస్తున్నారు! ... గేదెలపై ఎర్రరంగులతో ... కాంగ్రెసు ... చిహ్నమైన ... ప్రదర్శిస్తున్నారు.

బాబూజీ : "రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనటానికి సన్నాహమా?"

ఆగ్నేయ ఆసియాలో జాతీయ వార్తాసంస్థలు

అభివృద్ధికి సమితిసాయం జరగాలని బాంకాక్ సభ సూచన

బాంకాక్, జనవరి 21:—

ఆగ్నేయ ఆసియాలో సమాచార సాధనాల విషయమై చర్చలు జరుపుతున్న సమితి సాంస్కృతిక సాంస్కృతిక సంఘ వార్తా సంస్థల కమిటీవారు ఈ ప్రాంతంలో జాతీయ వార్తాసంస్థల అభివృద్ధికి తోడ్పడ వలసిందని సమితికి సిఫారసు చేయాలని నిర్ణయించుకున్నారు.

ఆగ్నేయ ఆసియా వార్తాసంస్థను ఒకదానిని ఏర్పాటు చేయాలంటూ కుమింటాంగు చైనా కేంద్ర వార్తాసంస్థ డైరెక్టర్ శ్రీ హెచ్. పి. సెంగు చేసిన ప్రతిపాదన కమిటీవారు ఆమోదించలేదు.

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా జనరల్ మానేజర్ శ్రీ కె. ఎస్. రామనాథన్ శ్రీ సెంగు సూచనను ప్రతిఘటిస్తూ, ప్రపంచవార్తా సంస్థలు ఈ ప్రాంతానికి ప్రపంచవార్తలు అందిస్తున్నవని ...

ప్రభుత్వానికి తెనాలి పురపాలక సంఘం అప్పుదరఖాస్తు

మార్కెట్టుషెడ్ల నిర్మాణానికి రు 8,0,000 కోరుతూతీర్మానించారు

హైదరాబాద్, జనవరి 21:—

తెనాలి పురపాలక సంఘం, మార్కెట్టుకు పక్కా షెడ్లు నిర్మించుకునేందుకు గాను 80 వేలు అప్పు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసింది.

హైదరాబాద్, జనవరి 21—

విశాఖపట్టణం జిల్లాలోని కొప్పి ఎస్టేట్ల విషయంలో, ప్రాథమిక పార్టిక మొత్తం, ముదరా, తిరిగి ఇచ్చివేసేందుకు రిసీవర్యూ బోర్డు నిశ్చయించుకుందని నేడు విడుదలయిన అధికార గజెట్‌లో ప్రకటించబడింది.

ఆవనూనెలో విషం

బొంబాయి ఆరోగ్యశాఖాధికారుల స్వాధీనం

బొంబాయి, జనవరి 20 :—

ఇచటి పురపాలకసంఘపుఆరోగ్యశాఖాధికారులు ఈరోజున కొన్ని ప్రాంతాలలో అమ్మకానికి ఉన్న ఆవనూనె నరుకును స్వాధీనం చేసుకున్నారు. కడచిన మూడురోజులలోనూ, ఈనూనె వాడిన 15 మంది కి విపరీతంగా జబ్బుచేసినందున ఇందులో విషం కలిసివుంటుందనే అనుమానంతో యీ ఈ సరుకును యిలా స్వాధీనం చేసుకున్నారు.

నూనెను పరీక్షకు పంపారు. ఫలితం రేపు తెలుస్తుంది. జబ్బుపడినవారు నెమ్మదినా కోలుకుంటున్నారు. ఆవనూనె వాడేటప్పుడు జాగ్రత్తగా వుండాలని ఆరోగ్య శాఖాధికారులు పౌరులకు హెచ్చరిక చేశారు.

మూడవ ప్రణాళికలో లఘు పరిశ్రమలు

—:x:—

రెండవ ప్రణాళికలో కంటె నాలుగురెట్లు ధనం కేటాయించాలని సిఫారసు

న్యూఢిల్లీ, జనవరి 22:—

మూడవ ప్రణాళికలో లఘుపరిశ్రమలకు రెండవ ప్రణాళికలో కేటాయించిన దానికంటె నాలుగురెట్లు ధనం అధికంగా ప్రత్యేకించాలని లఘుపరిశ్రమలమండలి సిఫారసుచేసింది.

గత రెండురోజులనుంచి ఇక్కడ జరుగుతున్న ఈ మండలి సమావేశం నేడు పూర్తి అయింది. లఘుపరిశ్రమల రంగానికి ప్రైవేటురంగంలో కాక మూడవ ప్రణాళికలో రు. 232 కోట్లు కేటాయించాలని ఈ సమావేశం సిఫారసు చేసింది.

రాష్ట్రాల పారిశ్రామిక మంత్రులు సభ్యులుగాగల ఈ మండలి సమావేశానికి కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయ్ షా అధ్యక్షత వహించారు.

ఈ సిఫారసు ననుసరించి పెట్టుబడి పెట్టిన పక్షంలో లఘుపరిశ్రమల మూలంగా కనీసం మరొక 7.6 లక్షల మందికి పని లభించగలదనీ రెండవ ప్రణాళికలో లఘుపరిశ్రమలమూలంగా వృత్తులు లభించినవారికంటె ఈ మొత్తం ఆరుకోట్లు కాగలదనీ ఈసమావేశం భావించింది. రెండవ ప్రణాళికలో లఘుపరిశ్రమలమూలంగా అదనంగా వృత్తులు లభించవలసిన 1.6 లక్షల సంఖ్య ఇప్పటికే అధిగమించినందుకు ఈ మండలి తన సంతృప్తిని వెల్లడించింది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా బాగా వెనుకబడినటువంటి ప్రాంతాలలో శీఘ్రగతిని పారిశ్రామికీకరణను ప్రవేశపెట్టటానికి తీవ్రతరంగా కృషిజరగాలనీ, మూడవ ప్రణాళికలో ఈ దృష్టిని అనుసరించాలనీ ఈ మండలి భావించింది.

రాజాజీ తమాషాలు

హాటిలోకల్లా పెద్దగ్రామ... పార్టీ అని శ్రీ...

రాజ... రసీ, ... ప్రజ... అధ... ప...

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగుండా (ప్రదేశాలలోను)	సొమ్ముద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

టెండరు

పాలకొల్లు మునిసిపాలిటి

దిగువ పనులకు సీల్డు టెండర్లు పాలకొల్లు మునిసిపాలిటీ కమీషనరుగారిచే 4—2—'60 సా. 4 గం. వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. వివరములుగల టెండరు నోటీసు, టెండరు షెడ్యూల్సు వగైరా 3—2—'60 సా. 5 గం. వరకు ఒక్కొక్కపనికి రు. 1 చెల్లించి పొందవచ్చును.

1. హెడ్ వాటర్‌వర్క్సులో స్టోరు షెడ్డుకు ప్రత్యేక మరమ్మతులు, ఇంప్రూవ్‌మెంట్లు—
ఎస్టిమేటు రు. 3,400.
ధరావతు సొమ్ము డిపాజిటు రు. 170.
2. బోయిన్ పశువధశాలనుంచి చర్చివరకు 12వ వార్డులో బెతల్‌హోంపేట రోడ్డుకు మెటలింగు—
ఎస్టిమేట్లు రు. 1,350.
సొమ్ము డిపాజిటు రు. 70.
3. భీమవరం రోడ్డుమీద ఒక పక్కా కార్టు స్టాండ్ బిల్డింగు నిర్మాణం—
ఎస్టిమేటు రు. 5,000.
ధరావతు సొమ్ము డిపాజిటు రు. 250.
4. కాటిల్ షెండ్ స్థలంవద్ద ఒక పక్కా కార్టు స్టాండ్ బిల్డింగు నిర్మాణం—
ఎస్టిమేటు మొత్తం రు. 5,000.
ధరావతు సొమ్ము డిపాజిటు రు. 250.
5. 17వ వార్డులో సుబ్బరాయుడు ఆలయం వరకు సాంబుడు చెరువుకు బ్లాక్ టాపింగు—
ఎస్టిమేటు రు. 14,300.
ధరావతు సొమ్ము డిపాజిటు రు. 715.
6. లాక్‌పేర్‌నుంచి కల్వర్టువరకు 4వ వార్డులో సబ్—రిజిస్ట్రారు ఆఫీసు రోడ్డుకు బ్లాక్ టాపింగు—
ఎస్టిమేటు రు. 4,500.
ధరావతు సొమ్ము డిపాజిటు రు. 225.

(సం) ఆర్. రామానుజులునాయుడు, కమీషనరు.

కావలెను

మా సిల్కు, కాటన్ జంపకానాలకు, దుప్పట్లకు మంచి షరతులమీద ఏజంట్లు కావలెను.
THE ANGAPPA TEXTILES, Bhavani P.O., (via) ERODE, S. India.

రబ్బరు స్టాంపులు

అందమైన డిజైనులో మీ అడ్రెస్ రబ్బరు స్టాంపు రు. 2.50. ఏజంట్లు కావలెను. వివరములకు :— విజయ్ ట్రేడర్స్, గుంతకల్లు, (ఆం. ప్ర.)

నోటీసు

ఆంధ్రా హైకోర్టుపైలు AS. 422/56 లో 11వ ప్రతివాది కందుకూరిసత్యనారాయణమూర్తి చనిపోయివుండుట ఆతడి వారసులలో మూడవ వారను అయిన అద్దాల సుబ్బలక్ష్మికి పోస్టుద్వారాను కోర్టుద్వారాను ఎన్ని నోటీసులు పంపినా అందకుండుట కోర్టువారి ఆర్డరు ప్రకారం ఈ పేపరులో ప్రచురించడమైనది. ఈ ప్రచురణ ప్రకారం పై కోర్టులో కుద్దునగాని, వకీలుద్వారాగాని హాజరు కానియెడల ఎక్స్‌పార్టీగా డిక్లేరుచేయబడును.

(సం.) పి. సీతారామరాజు, అప్పీలు వాది అడ్వొకేటు.

టెండరు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా వెనుతురుమిల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ కోదండరామస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయములకు ఈ క్రింద ఉదహరించిన పనులకు సీల్డు టెండర్లు 9—2—60 తేదీ మ. 3 గం. వరకు కోరబడుతున్నవి. సదరు టెండర్లు 10-2-60 తేదీ మ. 3 గం. లకు దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంటు కమీషనరు గారిచే బందరులో వారి ఆఫీసువద్ద తెరువబడును.

1. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయమునకు.
(1) మరమ్మతులు. ఎస్టిమేటురూ. 2800—లు.
2. ధ్వజస్థంభమునకు మరమ్మతులు.
ఎస్టిమేటు రూ. 1900— లు.
3. ముఖ మండపం కట్టుటకు.
ఎస్టిమేటు రూ. 3200— లు.
శ్రీ కోదండరామస్వామివారి ఆలయమునకు.
మరమ్మతులు. ఎస్టిమేటురూ. 2800—లు.
...ధ్వజస్థంభమునకు మరమ్మతులు.

శ్రీ వికారినామ సంవత్సరం
పుష్య బహుళ దశమి
1960 జనవరి 23, శనివారం
బహుళ దశమి రాత్రి 11—21 గం. వరకు
విశాఖ పగలు 1—08 గం. వరకు
వర్జ్యం సా.4—53 ను. 6—23 గం. వరకు

ఆంధ్రప్రభ
1960 జనవరి 23, శనివారం

అధికార వికేంద్రీకరణం

మన ప్రజాస్వామ్యం సార్థకం చేసి, దేశంలో నియంతృత్వ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు లేకుండా చెయ్యడానికి, గ్రామ స్థాయి వరకూ అధికార వికేంద్రీకరణం అవసరమంటూ లోకసభ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారు శాసనసభాధ్యక్షుల సమావేశంలో చేసిన ప్రస్తావన గమనించదగ్గది.

నేడు గ్రామాలలో చెలరేగుతున్న కతులు, అధికార వ్యామోహాల దృష్ట్యా, ఈ అధికార వికేంద్రీకరణం అనర్థదాయకమని తలపోసేవారు కొందరున్నారు. కాని, ఇవి తగ్గేవరకూ అధికార వికేంద్రీకరణం కూడదనడం మరింత అనర్థదాయకం.

ఇప్పటి కలుషిత వాతావరణంలో అధికార వికేంద్రీకరణం ఏమైనా వైరితలలు వేస్తే అది తాత్కాలికం మాత్రమే. గ్రామీణులు తమ హక్కుబాధ్యతలను క్రమేణా గుర్తెరుగనేర్చి, గ్రామ వ్యవహారాలలో ధైర్యంగా ప్రవేశం కల్పించుకోడం నేర్చుకొన్న కొలదీ, అధికార వికేంద్రీకరణం పాలిన గ్రామ స్వరాజ్య పుమొలక చక్కగా వేరూనుకొని, త్వరితగతిని ననలువేసుకుంటూ కనులపండువుగా ఎదిగి రాక తప్పదు.

నిజానికి ఈ పంచాయితీ రాజ్యం మన దేశానికి క్రొత్త కాదు. అనాదిగా మన దేశంలో వర్ధిల్లుతూ వచ్చి, పెక్కు పాశ్చాత్య పండితుల ప్రత్యేక ప్రశంసలనందుకొన్నదే. బ్రిటిషు సామ్రాజ్యాధినేతలు తమ హయాములో తమ సామ్రాజ్య ప్రయోజనాలకోసం దీనిని విచ్ఛిన్నం చేసివేశారు. తిరిగి దీనిని పునరుద్ధరించుకోడం మన అనాది సంప్రదాయాన్ని పునఃప్రతిష్ఠించుకోడమే.

ప్రజాస్వామ్య విధానం మన దేశానికి క్రొత్త అనే వాదానికి ఈ పంచాయతీ పద్ధతి గొడ్డలిపెట్టు. రాజ్యాలను పూర్వం రాజవంశము లేలినమాట నిజమే. కాని, ఆ యేలుబడి గ్రామాల స్వపరిపాలన కెన్నడూ భంజకం కాలేదన్నది చరిత్ర ముక్తకంఠంతో ఘోషిస్తున్న సత్యం.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతి మన దేశానికి క్రొత్త కావచ్చు. కాని, స్వరాజ్య సిద్ధ్యనంతరం మనం దానిని అమలు జరుపుకోగలిగినతీరు పరిశీలించుకుంటే, మన కది అప్పుడే ప్రాతదై సొంతమైపోయిందని అనిపించక మానదు. యుక్త... లందరికీ వోటింగు ...ంతవరకూ జరిగిన ఈ విష... ...చేస్తు సౌభాగ్యాన్ని నిర్మించుకోడం. కొన్ని పరిమితులలో నైనా మన రాష్ట్రప్రభుత్వం ఈ పంచాయతీ రాజ్యస్థాపనకు ముందంజ వేసి ప్రశంసలనందుకోడం గర్వించ దగ్గది. ఇలాగే రాజస్థానం కూడా చేసింది. మొన్న కేరళలో దీనికి ప్రారంభోత్సవం జరిగింది. మరికొన్ని యితర రాష్ట్రాలు సయితం త్వరలో ఈ బాట పట్టనున్నాయి. ఇది మిక్కిలి సంతోషించ దగ్గ విషయం.

గ్రామీణ ప్రజలు మన రాజ్యాంగచట్టం హామీయిస్తున్న హక్కులను గుర్తెరిగి, వాటిని వెన్నంటివుండే బాధ్యతలను గూడా గ్రహించి, నిర్భయంగా గ్రామపరిపాలనలో ప్రవేశం కల్పించుకొన్నకొద్దీ. గ్రామ వాతావరణం క్రమంగా దానంతటదే చక్కబడుతుంటూ రాగలదన్నాము. గ్రామప్రజ వ్యష్టిగా సమష్టిగాకూడ స్వాతంత్ర్యం అనుభవిస్తూ స్వీయాభ్యుదయంతోపాటు భారతాభ్యుదయానికి కృషిచేయగల సన్నివేశ మది. సుందరమైన ప్రకృతి మధ్య చక్కని గాలి, వెలుతురూ అనుభవించడానికి అలవాటుపడ్డ ప్రాణులు, చీకటి యిరుకు గొందులలో నివసించడం ఎలా సహించలేరో, అలాగే ఈ స్వాతంత్ర్యవాయువులు పీల్చిన మన గ్రామీణ ప్రజలు తమమధ్య నియంతృత్వ ధోరణులు తలయెత్తడం సహించలేరు. దేశం నియంతృత్వంపాలై పోకుండా ఉండడానికి ఇదే శ్రీరామరక్ష.

గ్రామపంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు తమ అధికార బాధ్యతలను విస్తరింప జేసుకుంటూ, ఎక్కడికక్కడే స్వరాజ్యం అనుభూతమయ్యే శుభ తరుణాన్ని మనం ఎదురుచూద్దాము. జిల్లా పరిపాలన యావత్తూ జిల్లా పరిషత్తు ఆధ్వర్యాన జరిగే కాలం త్వరలోనే రాకతప్పదు. అల్లే, గ్రామపరిపాలనాధ్వర్యం గ్రామపంచాయతీల దికావాలి.

రాష్ట్ర శాసనసభాధ్యక్షులు శ్రీ కాశేశ్వరరావుగారు చెప్పినట్లు, రాష్ట్ర శాసనసభా వ్యవహారాలు పూర్తిగా తెలుగులోనే నడిస్తేతప్ప, ఈ ప్రజారాజ్య వ్యవస్థకు పరిపుష్టిలేదు. త్వరలో ఈ సుపరిణామంకూడా జరగగలదని ఆసిస్తున్నాము. శాసనసభా కార్యాలయోద్యోగులపై పెత్తనం రాష్ట్రశాసనసభాధ్యక్షునకే వుండాలని శ్రీ కాశేశ్వరరావుగారన్నారు. ఇది చాలా అవసరం. శాసనసభాధ్యక్షుని పెత్తనం శాసనసభ స్వతంత్రతకు ఆయువుపట్టు. ఈ పద్ధతి కేంద్రంలోనే ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎందుకు వుండకపోవాలి?

అధికార వికేంద్రీకరణ మార్గంలో దేశం త్వరితంగా పురోగమించాలనీ, అధికారం ప్రజకు బాధ్యతాయుతవర్తనం అలవరచి, రక్షణబంధంగా వెలయగల స్వాతంత్ర్యాన్ని అనుభుక్తం చెయ్యాలనీ ఆకాంక్షిస్తున్నాము.

టెలిఫోన ఎక్స్‌చేంజి భవనానికి స్థలం

పురపాలక సంఘాధ్యక్షునకు విజ్ఞాపనపత్రం

మహబూబాబాదు, జనవరి 21:— టెలిఫోను ఎక్స్‌చేంజి భవనాన్ని నిర్మించటానికి ప్రస్తుతం ఉద్దేశించిన స్థలాన్ని మంజూరు చేయవద్దని ప్రోగ్రెసివ్ గ్రూపు ప్రతినిధులు, మహిళా మండలివారు పట్టణ పురపాలక సంఘాధ్యక్షునకు విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారని తెలిసింది.

మహిళామండలి భవనం ప్రక్కనే దీనిని నిర్మిస్తే తమకు అసౌకర్యం కలుగుతుందని మహిళామండలివారు, స్థానిక గాంధిపార్కులో కొంతభాగం ఎక్స్‌చేంజి భవనంనిర్మిస్తే పోతుందని ప్రోగ్రెసివ్ గ్రూపువారు విజ్ఞాపన పత్రంలో ఉదహరించారని తెలిసింది.

తృతీయ ప్రణాళిక :

భూసార సంరక్షణకు రు. 115 కోట్లు కేటాయింపు

ఆహారధాన్యాల అభివృద్ధికి భూ-జలసార రక్షణ ఎంతైనా అవసరమని శ్రీ పటేల్ ప్రకటన

హైదరాబాద్, జనవరి 22:— భూసార సంరక్షణ, నీటిసార సంరక్షణ, దేశ ఆహారధాన్యాల అభివృద్ధి కార్యక్రమాలలో ప్రముఖపాత్ర వహిస్తాయని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య చెప్పారు.

భారత భూసార సంరక్షణ సంఘ ఏనిమిదవ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీసంజీవయ్య భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ఆహారంలో దేశాన్ని స్వయం సమృద్ధిగా ఉంచటానికి చేయుటానికి ఎంతో కృషి సాగుతూందన్నారు. ఇంతవరకు స్వయం సమృద్ధిని సాధించలేదన్నారు. దేశ జనాభా సాలుకు ఏబది లక్షల చొప్పున పెరుగుతూందన్నారు.

ఈ సమావేశం ఇంజినీర్ల సంస్థ ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి భారత ప్రభుత్వ వ్యవసాయ కమిషనర్ డాక్టర్ జె.యస్. పటేల్ అధ్యక్షత వహించారు. భూసార సంరక్షణకు తృతీయ ప్రణాళికలో 115 కోట్ల రూపాయలను కేటాయించారనీ, ఈ పథకాలవల్ల 135 లక్షల ఎకరాలలో భూసారానికి రక్షణ ఏర్పడుతుందనీ శ్రీ పటేల్ తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు. దాదాపు 29 లక్షల ఆహార ధాన్యం, దాదాపు 180 లక్షల పశుగ్రాసం ఈ భూమివల్ల లభిస్తుందన్నారు. అమెరికా వంటి అభివృద్ధి పొందిన దేశాలలో అవలంబించే పద్ధతిలో భూసారాన్ని, నీటిని సంరక్షించే పథకాలను దేశ వ్యాప్తంగా అమలు పరచాలని శ్రీ పటేల్ వాదించారు.

వ్యవసాయమే ప్రధానంగాగల భారతదేశంలో ఆహారంలో స్వయం సమృద్ధిని సాధించలేకపోవటం విషాదకరమని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

"మొదటి ప్రణాళికా కాలంలో అయిదు లక్షల ఎకరాలను భూసార సంరక్షణ పథకం క్రిందకి తీసుకువచ్చారు. ప్రస్తుత ప్రణాళికా కాలంలో ముప్పది లక్షల ఎకరాల సారాన్ని సంరక్షించాలని ప్రభుత్వం పథకాలను అమలు పరుస్తూంది.

"1949 లో భూసార సంరక్షణకు తొలి ప్రయత్నం ఆంధ్రప్రదేశ్‌లో అనంతపూరు, కర్నూలు జిల్లాలలో జరిగింది. ఒరిస్సా ప్రభుత్వ సహాయంతో ఈ కార్యక్రమాన్ని తరువాత మాచ్‌ఖండ్ ప్రాంతంలో ప్రభుత్వం అమలు పరిచింది. ద్వితీయ ప్రణాళికా కాలంలోకి లక్ష ఎకరాలను ఈ పథకం క్రిందికి 75 లక్షల రూపాయల ఖర్చుతో తీసుకురావాలని కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది. తృతీయ ప్రణాళికా కాలంలో 325 లక్షల ఎకరాలాలకు వర్తించేటటుల పథకాలు తయారయ్యాయి. ఈ పథకాలను అమలుపరిచే కార్యక్రమాన్ని నూతనంగా ఏర్పడిన జిల్లా పరిషత్తులకు వప్పగిస్తే ఎక్కువ జయప్రదంగా అమలు జరుగుతుందని భావిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సాంకేతిక సాయం చేస్తుంది" అని శ్రీ సంజీవయ్య వివరించారు.

వ్యవసాయ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. భూసారం చెడకుండా దేశ వివిధ ప్రాంతాలలో చేసే కృషిని సమన్వయించటానికి ఈ సమావేశం బాగా ఉపకరిస్తుందన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు కార్యనిరాహకులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు గనుక తగిన ఫలితం చేకూరగలదని ఆశిస్తున్నానని వ్యవసాయ మంత్రి చెప్పారు.

భారత నౌకాదళ సేనాని ఆగమనం

హైదరాబాద్, జనవరి 21:— భారతీయ నౌకాదళ సేనానాయకుడు అడ్మిరల్ ఆర్. డి. ఖాతరీ యీరోజు ఉదయం ప్రత్యేక విమానంలో యిక్కడకు చేరారు.

కాశ్మీరు ప్రధాని బక్షీ గులాంమహమ్మద్ ఢిల్లీకి తిరిగివెళ్తూ, బేగంపేట విమానాశ్రయంలో రెండుగంటలసేపు ఆగారు.

కృష్ణాజిల్లా ఎలెక్ట్రిసిటీ కార్మికుల సమావేశం

విజయవాడ, జనవరి 21:— కృష్ణాజిల్లా ఎలక్ట్రిసిటీ కార్మికుల సర్వసభ్య సమావేశం శ్రీ జి. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన నిన్నజరిగింది. ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు.

శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి ఆకస్మిక మరణానికి గాఢసంతాపం తెలిపారు. ప్రభుత్వం ప్రకటించదలచిన నూతన జీతాలను కార్మిక ప్రతినిధులతో సంప్రదించి పెంపుచేయాలన్నారు.

విజయవాడ హైసెన్ వర్క్‌షాపులో 20 రోజులుగా జీతాలనిరాకరణసమ్మె చేయుచున్న కార్మికులను అభినందిస్తూ, వెంటనే ప్రభుత్వం వారిన్యాయమైన కోర్కెల విషయంలో జోక్యం కలుగజేసికొని పరిష్కరించవలసిందిగా కోరారు.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 21:— హోంశాఖామంత్రి శ్రీ ఎం. నరసింగరావు మెదక్ జిల్లాలోని నర్సాపురానికి 24 వ తేదీ బయలుదేరుతారు. ఆరోజు రాత్రికే ఆయన తిరిగి వస్తారు.

* * *

వ్యవసాయ, కార్మికశాఖల మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి 24 వ తేదీ భువనగిరి వెళ్తారు. ఆయన అరోజే తిరిగి హైదరాబాదుకు వస్తారు.

మంత్రిపదవికి ఎన్నికయినందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి శుభాకాంక్షలుపంపిన వారందరికీ శ్రీ రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సాల్లాపురంలో స్త్రీ హత్య

సొమ్ములతో హంతకుని పరారీ

హైదరాబాదు, జనవరి 21:— అనంతపురం జిల్లా సాల్లాపురంలో శ్రీమతి కపలి అమ్మక్క అనే మధ్యవయస్సు స్త్రీని 18వ తేదీ అర్ధరాత్రి ఎవరో హత్యచేశారు. ఆమె ఒంటరిగావున్న సమయంలో దుండగులు యింట్లో ప్రవేశించి హత్యచేసి ఆమె ఒంటిమీద నగలు దొంగిలించుకుపోయారు. అపహరించిన ఆస్తి విలువ యింకా తెలియలేదు. జిల్లా పోలీసు యీ కేసును 302 సెక్షనుక్రింద నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకుల ఉద్యోగుల ప్రదర్శనం

విజయవాడ, జనవరి 21:— స్థానిక బ్యాంకుల ఉద్యోగులు వారి ఆఫీసు ముందు ఈ ఉదయం బోనసు కోరుతూ ప్రదర్శనాలు జరిపారు. రాబోయే నాల్గువారాలపాటు ప్రతి గురువారంనాడు ఇటువంటి ప్రదర్శనాలు జరుపుతారు. "కోరికలు" వ్యక్తపరిచే నినాదాలుగల అట్టలు ప్రదర్శకుల చేతులలో ఉన్నాయి.

మెట్రిక్ తూకాలు, కొలతల పేర్లు

ప్రభుత్వంచే గెజిట్‌లో ప్రకటన

హైదరాబాద్, జనవరి 21— 1958 బరువులు, కొలతల అమలు నిబంధనల క్రింద, మెట్రిక్ తూకాల, కొలతల వివిధ పరిణామాలకు సంక్షిప్తనామాలను ప్రభుత్వం నేడ గెజెట్‌లో ప్రకటించింది.

బందిపోటుదొంగ మాన్‌సింగ్ కాల్చివేత

భోపాల్, జనవరి 20— మోర్నియా జిల్లాలోని ఒక గ్రామంలో గత వారం 18వ తేదీ రాత్రి మాన్‌సింగు కారీ అనే బందిపోటుదొంగను పోలీసులు కాల్చి చంపివేశారు.

ఇతన్ని పట్టుకొన్నవారికి 500 రూపాయల బహుమతి కూడా ఉన్నది. లూటీలమీద లూటీలు సాగించి చాలాకాలంగా ఇతడు తప్పించుకొని తిరుగుతున్నాడు. ఎట్టకేలకు ఇతని ఆచూకీ తెలుసుకొని పోలీసులు గత వారం అతడు సంచరించే ప్రాంతాన్ని చుట్టుముట్టి తుపాకులతో కాల్చివేశారు.

హోత్మా కోవీ అనే గజదొంగ తాలూకుముఠా అంతరించిన తర్వాత స్వయంగా ఇతడు ఒక ముఠాను కూడగట్టి లూటీలు ప్రారంభించాడు.

ఖమ్మంపట్టణ మహిళాసంఘం

ఖమ్మంమెట్టు, జనవరి 21:— ఖమ్మం పట్టణ ఆంధ్ర మహిళా మండలి యీ దిగువ కార్యవర్గంతో స్థాపింపబడినది. అధ్యక్షులు: శ్రీమతి కొమరగిరి లీలావతి, ఉపాధ్యక్షులు: మద్ది కనకరత్నమ్మ, కార్యదర్శి: బి. వీరలక్ష్మి, కోశాధికారి: కె. తాయారమ్మ సభ్యులు: శ్రీమతి లక్ష్మీకాంతమ్మ,(ఎం.ఎల్.ఎ.) వి. ధనమ్మ, వెంకటసుబ్బమ్మ, కె. సీతారామమ్మ, టి. హైమవతమ్మ, మేళ్లచెర్వు దమయంతి, మిస్ వసీంహసన్, వి. పద్మాజీ గారలు యీ మహిళా మండలి కార్యక్రమాలలో స్త్రీ సంక్షేమ శాఖహరి ఆదేశానుసారం స్త్రీలలో కుటుంబ నియంత్రణమును గూర్చి విరివిగా ప్రచారండేయ సంకల్పించినారు.

విద్యా సంస్థలలో క్రమశిక్షణా రాహిత్యం

తొలగించే మార్గాలపై శ్రీ కబీర్ సూచన

కలకత్తా, జనవరి 20:— విద్యాసంస్థలలో విద్యార్థియిలో ప్రమాణాలు పడిపోవటం ప్రస్తుతం దేశంలో ప్రబలంగా వున్న విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యానికి గల ప్రధాన కారణాలలో ఒకటని భారతప్రభుత్వ శాస్త్రీయపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖామంత్రి శ్రీ హుమయూన్ కబీర్ అన్నారు.

విశ్వ విద్యాలయాలలోను, కాలేజీలలోను, విద్యాభ్యాసానికి గాక ఇతర ప్రసంగాలకోసం వుండే అలాంటి విద్యార్థులను కలుపుమొక్కలవలె ఏరిపారేసేందుకు ఏదైనా చర్య తీసుకోవాలని ఆయన అన్నారు.

శ్రీ హుమయూన్‌కబీర్ కలకత్తా విశ విద్యాలయ స్నాతకోపన్యాసం చేస్తూ పైవిధంగా అన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం కొన్ని సంఘటన ఫలితంగా కలుగుతున్నదే గాని, విద్యాభ్యాసంతో దానికి సంబంధం లేనట్లుగా ద్యోతకమౌతున్నదని విద్యావేత్తలు, విద్యాసంస్థల అధిపతులు అభిప్రాయ పడుతున్నారని మంత్రి శ్రీ హుమయూన్‌కబీర్ అన్నారు. కాలేజీలలో అంతరంగిక విషయాలకు బయట పరిస్థితులపై ప్రభావం కలిగించేందుకు ప్రయత్నింప బద్ధులున్న కొన్ని విషయాలనుగూర్చి కొన్ని కళాశాలల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. దీనికి తోడుగా విశ్వవిద్యాలయాలకు, కాలేజీలకు శాశ్వతంగా అదే వృత్తిగా పెటు కొన్న విద్యార్థినాయకు లున్నారు.

ఈ పరిస్థితికి మంత్రిగారు, ఇలాంటి విద్యార్థి నాయకులను, రాజకీయవేత్తలైన ఉపాధ్యాయులను నిందించారు. బయటి రాజకీయ జోక్యానికి సంబంధం లేకుండా వుంటిందుకుగాను, మంత్రిగారు, విద్యార్థి సంఘాలకు కార్యకర్తలు పరిమితమైన కాలానికి యోగ్యులైన విద్యార్థులనుండి ఎన్నుకోబడాలని సూచించారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రేమ వాత్సల్యాలతో జాగ్రత్తగా చూస్తూంటే ఈ సంస్థలలో క్రమశిక్షణారాహిత్యం తొలగిపోతుందని శ్రీ కబీర్ అన్నారు.

కలకత్తా విశ్వవిద్యాలయ సంప్రదాయాలను నిలబెట్టవలసిన బాధ్యతలగూర్చి నూతన పట్టభద్రులకు విశ్వవిద్యాలయాధ్యక్షురాలు పశ్చిమ బెంగాలు గవర్నరు శ్రీమతి పద్మజానాయుడు ఉద్బోధించారు. వారిని తమ జ్ఞానాన్ని దేశసేవకై వినియోగించవలసిందిగా కోరింది.

నగరిలో పశుప్రదర్శన ప్రారంభం

నగరి, జనవరి 18:— ఇద్చట పశువైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేయబడిన పశు ప్రదర్శనానికి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. వెంకటరాజా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సభకు శ్రీ ఆర్. రామకృష్ణనాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ టి. సుబ్రహ్మణ్యంగారు, శ్రీ దొరసామిమొదలిగారు, శ్రీ ఎ. కన్నయ్యనాయుడుగారు, శ్రీ సి. ఎ. పాండురంగంగారు, శ్రీ బలరామయ్యగారు ఉపన్యసించారు.

ఈ ప్రదర్శనంలో పాల్గొన్న మేలురకం జాతికి శ్రీ ఎ. మురుగేశమొదలిగారు బహుమతులు పంచిపెట్టారు.

శ్రీ రామకోటి మహోత్సవాలు

విజయవాడలో 48 రోజులు జరపడానికి నిర్ణయం

విజయవాడ, జనవరి 21:— నవమ శ్రీరామకోటి దీర్ఘసత్రయాగ మహోత్సవాలు ఆడిటోరియం స్థలములో ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి మార్చి 19 వరకు (48 రోజులు) జరుగును. ఈ సందర్భంలో శ్రీ చండీయాగ, రుద్రయాగ, శ్రీరామచంద్ర మహాసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాలు జరుపబడును. ఉపన్యాసాది కార్యక్రమములకు శ్రీ విద్యాశంకర భారతీస్వాములవారు, శ్రీగాయత్రీ పీఠాధిపతులు, (బందరు), మంత్రపురస్సర కార్యవిధానాలకు దేవీ ఉపాసకులు శ్రీ జ్ఞానానందేంద్ర సరస్వతీ స్వాములవారు (నందివెలుగు), మహాసంకీర్తనలకు శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వాములవారు, శ్రీ సీతారామ యతీంద్రులవారు అధ్వర్యం వహిస్తారు. ఉత్తర ప్రదేశ్ బృందావనం వాస్తవ్యులు శ్రీ అఖండానంద సరస్వతీ స్వామిజీ భాగవతోపన్యాసాలిస్తారు.

ఇంకా అనేక ప్రముఖ కవి, పండిత, హరికథక, సంగీత విద్వాంసులచే భాష్య, పురాణ ఉపన్యాస, హరికథా, గానము ఏర్పాటు చేయబడినవి. వివిధ దేవతాకల్యాణ, లక్షనామార్చనలు జరుగును.

కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీ బి. వి. కేస్కర్, కేరళ గవర్నర్ డా. బి. రామకృష్ణారావు మున్నగు ప్రముఖులను నిర్వహణ కమిటీ ఆహ్వానించియున్నది.

"దేశశాంతి, కల్యాణాలకై గావింపబడు ఈ కార్యక్రమ నిర్వహణకు ఉదారులగు భక్తవరులు తమ విరాళాలను ప్రధాన కార్యదర్శి పేర పంపి, ఉత్సవములు ప్రోత్సహింప గోరుచున్నాము" అని ప్రధాన కార్యదర్శి డా. శ్రీ వావిలాల శ్రీనివాసమూర్తిగారు విజయవాడ—2. విజ్ఞప్తి చేస్తున్నారు.

మదనపల్లె, జనవరి 18 :— మదనపల్లెలో రోటరీ క్లబ్బు నొకదానికి క్లబ్ రోటరీ గవర్నరు శ్రీ బి. ఎస్. సిద్వా నిన్న ప్రారంభోత్సవంచేశారు. సభకు శ్రీ ఆర్. కె. సేఫా నట్—కలెక్టరు అధ్యక్షత వహించారు. శ్రీ టి. యస్. రఘునాథరెడ్డిగారు సదస్యుల నాహ్వానించారు. పిమ్మట సందేశములను చదివారు. రెవరెండు బార్టన్‌గారి ప్రార్థనతోపాటు ప్రారంభమయింది. శ్రీ సిద్వాగారు రోటరీ సంస్థ ఆశయములను తెలిపారు. శ్రీ అహ్మద్ గారు వస్యసించారు. శ్రీ రఘునాథరెడ్డిగారి అభివందనాలతో సభముగిసింది.

శ్రీ సిద్వాగారు బెంగుళూరులో జిల్లా రోటరీ కాన్ఫరెన్సు ఫిబ్రవరి 5, 6, 7 తేదీలలో జరుగగలదని చెప్పారు.

దక్షిణ ఆఫ్రికా వస్తువుల బహిష్కరణోద్యమం

బ్రిటన్‌లో విరివిగా వ్యాపిస్తున్నందుకు దక్షిణాఫ్రికా ప్రభుత్వం కలవరపాటు

కేప్‌టౌన్, జనవరి 20: దక్షిణాఫ్రికా వస్తువులకై ఒక నెలరోజుల పాటు అమలు జరుగనున్న అంతర్జాతీయ బహిష్కరణవిషయమై జాతీయ ప్రభుత్వం జరూరుగా సమాలోచనలు జరుపుతున్నది.

జాతీయప్రభుత్వం జాతివివక్షణా విధానాలకు అభ్యంతరం తెలియజేయుటంగా వర్ధిస్తున్న ఈ బహిష్కరణోద్యమం బ్రిటన్‌లో శీఘ్రగతిని వ్యాపిస్తున్నది.

"జాతివివక్షణ దుష్పరిణామానికి వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్నవారికి బాసటగావున్నట్లు సూచిస్తూ, ఈ నిషేధాన్ని బలపరచవలసిందని 65 లక్షలమంది పార్టీసభ్యులను కోరుతూ బ్రిటిష్ లేబరుపార్టీ జాతీయ కార్యవర్గం నిర్ణయించడంతో ఈ ఉద్యమానికి అద్భుతశక్తి వచ్చింది.

ఎనభై లక్షలమంది సభ్యులు (బ్రిటన్‌లోని పనివారిలో సగంమంది) కల బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకూడా ఈ బహిష్కరణను బలపరుస్తున్నది.

బ్రిటిష్ కార్మిక సంస్థలలో ముఖ్యభాగస్వామి అయిన సహకారసంఘం ఒక్కటేమాత్రం ఈ బహిష్కరణోద్యమంలో పాల్గొనడానికి నిరాకరించింది. అయితే దాని ఉపసంఘాలు కొన్ని సంఘపు ఉత్తరువును ఉల్లంఘిస్తున్నాయి. ఉదాహరణకు పన్నెండువేల సభ్యులుకల మాంచెస్టరు సహకారసంఘం తన అంగళ్ళలోనుండి దక్షిణాఫ్రికా సరుకులు అన్నింటినీ ఇప్పటికే తీసివేసింది.

మహిళా సహకారసమాజం, అనేక విద్యార్థి సంఘాలుకూడా ఈ నిషేధాన్ని బలపరుస్తున్నాయి.

లేబర్‌పార్టీ ఆధిపత్యాననున్న స్థానిక సమితులంకలకు దక్షిణ ఆఫ్రికా వస్తువులను కొనవద్దని లేబరుపార్టీ కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

మార్చి 1 నుంచి 31 వరకు ఈ నిషేధం అమలు జరుగుతుంది. దక్షిణ ఆఫ్రికానుంచి బ్రిటన్‌కు పండ్లు సరఫరా అయ్యే సమయాన ఈ ఉద్యమంకూడా కొనసాగేటట్లు కావాలని నిర్ణయం జరిగింది.

ఏ యే వస్తువుల బహిష్కరణ జరుగాలో నాటి జాబితా బ్రిటన్ అంతటా పంచిపెట్టడం జరిగింది. దక్షిణాఫ్రికా సరుకు అన్నింటినీ ముఖ్యముగా పండ్లు, డబ్బాలలో నిల్వచేసిన పండ్లు, పండ్ల రసాలు, పండ్ల గుజ్జు, డబ్బాలలో నిల్వచేసిన చేపలు, మద్యపానీయాలను నిషేధించాలని ఈ ఉద్యమకారులు కోరారు.

శ్రీ అల్లూరికి సన్మానం

పాలకొల్లు కౌన్సిల్ నిర్ణయం

పాలకొల్లు, జనవరి 21:— పాలకొల్లు మున్సిపల్ కవున్సిలు అత్యవసర సమావేశం నిన్న మునిసిపల్ ఆఫీసులో చైర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావు అధ్యక్షతను జరిగింది. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రిగా నియమింపబడిన సందర్భంలో వారిని సన్మానించుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ రాజును ఘనంగా సన్మానించుటకు పాలకొల్లు పట్టణ, తాలూకా కాంగ్రెసు, వివిధవాణిజ్య సంఘాలు, పట్టణప్రముఖులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ దాసరి పెరుమాళ్ళు శ్రీ బోళ్ల వెంకటసుబ్బారావు, డాక్టరు శ్రీ అవంట పెదగోపాలం హరిజన సంఘాలు ఉత్సాహంతో ముందంజ వేస్తున్నారు.

శ్రీ అల్లూరి జనవరి 29, 30 తేదీలలో వస్తారని భావిస్తున్నారు.

రాజభవనం వార్త

హైదరాబాద్, జనవరి 21:— హైదరాబాద్ ఆదాయపు పన్ను కమీషనరు శ్రీ ఎస్. హెచ్. నాక్వీ రాజభవనం విచ్చేశారు.

గవర్నరు, శ్రీమతి లలితా నవార్‌తోనూ, మిలిటరీ కార్యదర్శితోనూ కలిసి పబ్లిక్ గార్డెన్సు సందర్శించారు.

అనంతరం విందుభోజనం ఏర్పాటయింది.

అమ్మకంపన్ను సవరణబిల్లు ఉపసంహరించుకోవాలి

విజయవాడ, జనవరి 21 :— కృష్ణా జిల్లారైస్, ఆయిల్ మిల్లర్ల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం అసోసియేషన్ ఆఫీసులో అధ్యక్షుడు శ్రీ దుగ్గిరాల రావు కోటయ్య అధ్యక్షతన నిన్న జరిగింది.

ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పన్ను సవరణ బిల్లును గురించి విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ అఖిల వర్తక మహాసభ 10—1—60 న ఆమోదించిన తీర్మానాలను బలపరుస్తూ, సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

మదనపల్లె రెడ్‌క్రాస్ సంస్థ

మదనపల్లె, జనవరి 19 :— మదనపల్లె బ్రాంచి ఇండియన్ రెడ్‌క్రాస్ సర్వసభ్య సమావేశం శ్రీ ఆర్. ఎస్. సేఫా నట్ కలెక్టరుగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది. శ్రీ ఎం. ఎస్. నరహరి కార్యదర్శి వార్షిక నివేదిక చదివారు. పిమ్మట శ్రీయుతులు ఆర్. ఎస్. సేఫాగారు అధ్యక్షులుగాను, ఆర్. ఎం. బార్టన్ గారు ఉపాధ్యక్షులుగాను, ఎం. ఎస్. నరహరి కార్యదర్శిగాను, శ్రీయుతులు టి. ఎస్. రఘునాథరెడ్డి, పాపన్ బెంజమిన్, సి. సుబ్బారావు, ఐసెక్ శామ్యూల్ కుమారి అనసూయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. శ్రీ రఘునాథరెడ్డి అభివందనాలతో సభ ముగిసింది.

జంట నగరాల వార్తలు

హైదరాబాదు, జనవరి 21:— లోకసభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ నిన్న అఖిలభారత సారస్వతిక ప్రదర్శనంలోని సూనె, సహజవాయువుల శిబిరాన్ని సందర్శించారు. శిబిరపు నిర్వహణాధికారి శ్రీ జ్ఞాన్‌చంద్ర, శిబిరంలోని వివరాలన్నీ వారికి చూపారు. సూనె, సహజవాయువుల కమీషన్ సాంకేతిక అధికారులు శ్రీయుతులు మదన్‌మోహన్, డి. వార్మికె, ఎస్. ఎల్. గోయల్, వివిధ వస్తుప్రుంను గురించి వివరించి చెప్పారు. పరిశ్రమశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ మహమ్మద్ నిజాముద్దీన్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ వెంట వున్నారు.

హిందీపుస్తకం జప్తు

హైదరాబాదు, జనవరి 21:— 'ఏక్తరపంథీసంత్' చే వ్రాయబడి, సుమతి కార్యాలయంవారిచే ప్రచురింపబడి, ఢిల్లీ కత్రనీల్‌లోని రామకృష్ణ ముద్రణశాలలో ముద్రింపబడిన "అనువ్రత్‌కే పీఛే" అనే హిందీ పుస్తక ప్రతు లన్నింటినీ జప్తుచేస్తూ రాజస్థాన్ ప్రభుత్వము చేసిన ఒక ప్రకటన, ఆంధ్రప్రదేశ్ గెజిటులో కూడా వెలువడింది.

1959—60లో, చెరకుధర

హైదరాబాదు, జనవరి 21:— 1959 — 60 చెరకు ఆడే కాలంలో వాక్యూమ్‌పాన్ పద్ధతిలో పంచదారను ఉత్పత్తి చేసేవారుగాని, వారి ఏజెంట్లుగాని, ఫ్యాక్టరీ గేటు వద్ద లేక రోడ్డుచే కలుపబడిన కొనుగోలు కేంద్ర వద్ద సరసరాచేయబడిన చెరకుకు 1959 అక్టోబరు 25 నుండి చెల్లించవలసిన కనీసధరను ఒక మణుగుకు ఒక రూపాయి 62 నయాపైసలు (క్వింటాల్‌కు నాలుగు రూపాయల 34 నయాపైసలు గాను,) రైలుమార్గంచే కలుపబడిన కొనుగోలు కేంద్రంవద్ద సరఫరా చేయబడిన చెరకుకు, ఒక మణుగుకు ఒక రూపాయి యాభై నయాపైసలు (క్వింటాల్‌కు నాలుగు రూపాయల రెండు నయాపైసలు) గాను, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

* * *

సికింద్రాబాదు 'కింగ్సువే'లో 'స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు'కు ఎదురుగా వున్న, హైదరాబాదు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం సికింద్రాబాదులో సర్దార్ పటేల్ రోడ్డులోని కొత్త భవనంలోకి మార్చ బడింది.

* * *

ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయాల సంఘపు హైదరాబాద్ శాఖను రూపొందించేందుకు నిబంధనలను తయారు చేసేందుకుగాను, శ్రీ అబ్దుల్ హాయ్, శ్రీ ప్రవన్ కుమార్‌లు సమావేశ కర్తలుగా పదకొండుగురు సభ్యులుగల ఎడ్‌హాక్ కమిటీ రూపొందింది.

శ్రీ ఎస్. వి. నాయక్‌అధ్యక్షతన జరిగిన నగర గ్రంథాలయోద్యోగుల సభలో యీ నిర్ణయము జరిగింది.

* * *

సికింద్రాబాదు కార్పొరేషను కార్యదర్శిగా నియామకమైన మచిలీపట్టణం అంచనా వుద్యోగి శ్రీ డి. చెన్నారెడ్డి, శ్రీ గోపాలకృష్ణయ్య స్థానంలో చార్జి పుచ్చుకున్నారు. శ్రీ గోపాలకృష్ణయ్య కార్పొరేషన్ అసిస్టెంటు కమీషనర్గా ప్రమోట్ అయారు.

టెక్కలిలో స్వతంత్ర పార్టీ కార్యకర్తల సభ

టెక్కలి, జనవరి 20:— ఆంధ్రశాసనమండలి సభ్యుడు శ్రీ త్రిపురాన రాఘవదాసు యిలా తెలియజేస్తున్నారు.

"స్వతంత్రపార్టీ అభిమానులు, స్థానికప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, రాబోవు జనవరి ఆఖరువారంలో టెక్కలిలో సమావేశపరుచుటకుగాను కొందరితో గోష్ఠి జరిగినది."

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

నంద్యాల మునిసిపాలిటి

17 వ పిధియందు 150 వ ఇంటినెంబరు నుండి స్టారమ్ వాటరు యొర్తరన్ కాలువవరకు సిమెంటు కాంక్రీటు కాలువ కట్టుటకు రు. 950— ల పనికి సీలువేసిన టెండర్లు తే 27—1—60 ది. సాయంత్రము గం. 4 ల వరకు మునిసిపల్ కమీషనరు గారిచే తీసుకొనబడును. ఇతిమ్మా వివరములు పై ఆఫీసులో అడిగి తెలుసుకొనవచ్చును.

(సం.) పి. సి. లింగం, కమీషనరు.

సేల్ నోటిఫికేషన్

తాడిపత్రి మునిసిపాలిటి

1960—61 సంవత్సరాలకు వారానికి ఒకసారి జరిగే సంతలోను, రోజుకూరగాయల మార్కెట్ లోను, వధ్యశాల వద్ద, బస్సుస్టాండ్లు, బండ్ల స్టాండు దగ్గర, నేతి వ్యాపారం గుత్త, మాంసపు మార్కెట్టు వద్ద రుసుము వసూలు చేసుకొనే హక్కు, రోడ్డు ప్రక్క అంగడులవద్ద రుసుము వసూలు చేసుకొనే హక్కుల విషయంలో 17—2—60 తేది మధ్యాహ్నం 3 గంటలకు ఆ తర్వాతి రోజులలోను తాడిపత్రి మున్సిపల్ ఆఫీసువద్ద బహిరంగంగా వేలం జరుపబడును. మిగతావివరాలుమునిసిపల్ ఆఫీసునుపొందవచ్చును.

(సం.) ఎస్. వి. సుబ్బారావు, కమీషనరు.

ఢిల్లీలో చిత్రకళా ప్రదర్శన

వొరోషిలోవ్ దంపతులచే సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 21:— భారతదేశంలో స్థిరపడిన రష్యన్ చిత్రకారుడు శ్రీ స్వెతస్లావ్ రోరిక్ భారతరాజధానిలో ఏర్పాటుచేసిన స్వీయచిత్రకళా ప్రదర్శనను సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ వొరోషిలోవ్ నేడుచూశారు. భారత రాజధానిలో ఒక్క చిత్రకారుడు ఇంత వరకెన్నడూ ఇంతపెద్ద ప్రదర్శన జరపలేదు.

సోవియట్ ప్రెసిడెంట్ ఈ ప్రదర్శనను అర గంటసేపు చూచి శ్రీ రోరిక్ కృషిని, ప్రతిభను ప్రస్తుతించారు. లోగడ శ్రీ కృశ్చేవ్ భారతదేశానికి వచ్చినప్పుడు ఒకసారి రష్యా వచ్చి చిత్రకళా ప్రదర్శనను ఏర్పాటుచేయవలసిందిగా ఆయన రోరిక్‌కి ఇచ్చిన ఆహ్వానాన్ని మార్షల్ వొరోషిలోవ్ కూడ నేడు పునశ్చరణ చేశారు.

ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసిన అఖిల భారత లలిత కళల సంఘ భవనంవద్ద శ్రీ స్వెతస్లావ్ రోరిక్ అతని భార్య, సినిమా నటి దేవికారాణి వొరోషిలోవ్‌లకుపూలమాలలువేసిస్వాగతమిచ్చారు.

ఈ ప్రదర్శనలో మొత్తం 120 చిత్రాలు ఏర్పాటుచేశారు.

బెవాన్ ఆరోగ్య పరిస్థితి

ఆందోళనకరంగా ఉన్నట్టు వార్త

లండన్, జనవరి 20 :— బ్రిటిష్ లేబర్ పార్టీ ఉపనాయకుడైన శ్రీ ఆన్యూరిన్ బెవాన్ ఆరోగ్య పరిస్థితి ఇంకా [illegible]గానే ఉన్నప్పటికీ నేటిరాత్రి [illegible] "విషమ పరిస్థితి బాగానట్టు కాని నిలకడగానేగా"నని ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్న హాస్పిటల్ ప్రతినిధి ఒకరు అన్నారు.

శ్రీ బెవాన్ వయస్సు 62 సంవత్సరాలు. ఉదర సంబంధమైన ఒక వ్యాధికి సంబంధించి మూడువారాల క్రిందట వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేశారు. దానినుంచి క్రమేణా కోలుకుంటూ ఉండగా ఇంతలో ఈ విషమ పరిస్థితి సంభవించినది.

బెవాన్ పరిస్థితి ఇంకా ఆందోళన కరంగానే ఉన్నదని అయితే ఆయన విషమ పరిస్థితిని ఎదుర్కొని నిల్దొక్కుకో గలుగు తున్నారని హాస్పిటల్ ప్రతినిధి అంటున్నారు.

శ్రీ బెవాన్‌ను ప్రస్తుతం ఒక చిటకగదిలో ఉంచారు. ఆయన స్పృహలోనే ఉన్నారు. మాట్లాడుతున్నాడుకూడ.

బెవాన్ భార్య (శ్రీమతి జెన్నీలీ (పార్లమెంటులో లేబర్‌పార్టీ సభ్యురాలు) నేటిరాత్రి భర్తమంచందగ్గరే ఉన్నది. ఆమె హాస్పిటల్ లోనే నిద్రపోతున్నది.

బోర్డ్ కార్యదర్శి, తాత్కాలిక ప్రధాని అయిన శ్రీ ఆర్. బట్లర్ నేడు కన్సర్వేటివ్ పార్టీ సమావేశంలో "బెవాన్ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదన్నవార్త చాలా విచారం కల్గజేస్తున్నదని" అన్నారు.

బెవాన్ త్వరలోనే ఆరోగ్యం కోలుకోవాలని కాంక్షిస్తూ ఇతరులతోపాటు సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌కూడ ఒక సందేశం పంపినట్లు తెలుస్తున్నది.

రష్యా రాకెట్ ప్రయోగ సాఫల్యం

అనుకున్న విధంగా ప్రయాణించి లక్ష్యానికి 1¼ మైళ్లలో పడినవైనం

మాస్కో, జనవరి 21 :— అంచెలవారీగా వెళ్లే రాకెట్ ప్రయోగాలను పసిఫిక్‌లో రష్యా ప్రారంభించిందనీ, లక్ష్యానికి ఒకటింపావు మైళ్లలోపున సముద్రంలో రాకెట్ పడిందనీ మాస్కో-రేడియో నేడు ప్రకటించింది.

నిర్ణీత సాయంత్రం ప్రయోగించిన ఈ రాకెట్ "అన్ని ఘట్టాలలోను అనుకున్నప్రకారము" ప్రయాణం చేసిందని సోవియట్ అధికారవార్తాసంస్థ 'టాస్' ఒక ప్రకటనలో తెలియజేసింది.

టాస్ ప్రకటనలో ఇలా వుంది : "అంచెలవారీగా ప్రయాణంచేసే రాకెట్ ఒకదానిని జనవరి 20 బుధవారంనాడు సోవియట్ యూనియన్‌లో నుంచి పసిఫిక్ మహాసముద్రంలోనికి ప్రయోగించడం జరిగింది.

"పెద్ద పెద్ద ఉపగ్రహాలను భూమి నుంచి గ్రహమార్గాన ప్రవేశపెట్టేటందుకు, సూర్యమండల గ్రహాలకు రోదసిలో ప్రయాణాలు సాధ్యం చేసేటందుకు మరింత ప్రబలమైన ఘట్టాలవారీ రాకెట్లు సృష్టించే కార్యక్రమంలో వరుసగా జరుగనున్న పరీక్షలలో ఇది మొదటి పరీక్ష."

'రష్యాకుగల సైనికశక్తి మరెవ్వరికీ లేదు'

సోవియెట్ రక్షణ మంత్రి వివరణ

మాస్కో, జనవరి 20— సాయుధ బలాలను తగ్గించటం వలన రష్యా బలంకానీ, శత్రువులను ఎదిరించగల శక్తిగాని మార్షల్ మాలినోవ్‌స్కీ, మాస్కోనగర రక్షణ అధికారులకు చెప్పారని సోవియట్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఏనాడూ ఏ సైన్యానికీ లేని సైనిక తంత్ర నైపుణ్యం, శక్తి తమ సైన్యానికి కలవని శ్రీ మాలినోవ్‌స్కీ చెప్పారు.

తమ దేశంపైగానీ లేక ఇతర సోషలిస్టు దేశాలపైగానీ దాడి జరిపే దేశాల స్వరూపాన్ని నామరూపాలు లేకుండా తుడిచివేయగల అణ్వాయుధాలు, ఆ ఆయుధాలను మోసికొనిపోగల రాకెట్లు, తమకు గలవనికూడ ఆయన చెప్పారు.

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అడెనోవర్‌కీ, సోవియట్ యూనియన్‌ని విధ్వంసం చేయగలమని తరచు అనవసరంగా బెదిరిస్తుండే అతని యుద్ధమంత్రికీ ఉన్నశక్తికంటె తమకు ఈ శక్తి చాల అధికంగా కలదని కూడ శ్రీ మాలినోవ్‌స్కీ చెప్పారట.

సమితిలో కేమరూను సభ్యత్వ

పరిశీలనకై జనవరి 26 న భద్రతా సంఘ సమావేశం

సమితి, జనవరి 21:— పశ్చిమ ఆఫ్రికాలో ఒకదేశంగా క్రొత్తగా రూపొందిన కేమరూను తనకు సమితిలో సభ్యత్వం కావాలంటూ పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించడానికి గాను భద్రతాసంఘం జనవరి 26 న సమావేశమవుతుంది.

హాలెండ్‌లో తుఫాన్

సముద్రపు కట్టలకు గండ్లు

హేగ్, జనవరి 20 :— గత 24 గంటలుగా వీస్తున్న తుఫానుదెబ్బకు సముద్ర ప్రమాదం నుంచి హాలెండ్‌ని రక్షిస్తున్న కట్టలకు మూడు చోట్ల గండ్లుపడినవని నేటిరాత్రి ఇక్కడికి చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది. ఇటీవలె క్రొత్తగానిర్మించిన ఒక కట్టకు సముద్రతరంగాల తాకిడికి ఒకచోట 300 అడుగులగండి పడినదనికూడ తెలుస్తున్నది.

'టెక్సెల్' ద్వీపాన్ని కాపాడుతున్న కట్టకు రెండుచోట్ల గండ్లు పడినవట. యీ ద్వీపంలోని భూమిని సాగుకి లాయకు చేసుకొని జీవిస్తున్న చాలామంది ప్రజలకు దాని మూలంగా ప్రమాదం వాటిల్లవచ్చునని భావిస్తున్నారు.

ఇసుక బస్తాలు, మైనపు పట్టాలు వేసి, గండ్లను తాత్కాలికంగా పూడ్చటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

బీహారు తృతీయ ప్రణాళిక

న్యూఢిల్లీ, జనవరి 21:— బీహారు ప్రభుత్వ ప్రతినిధులు, ప్రణాళికా సంఘాల మధ్య జరిగిన చర్చల పర్యవసానంగా 1960 — 61 ఆర్థిక సంవత్సర ప్రణాళిక వార్షిక ఖర్చును రు 45.6 కోట్లు కేటాయిస్తూ నిర్ణయింపబడింది.

బీహారురాష్ట్ర ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొత్తం ఖర్చుల అంచనా రు 190.2 కోట్లు. నాల్గవ సంవత్సరాంతానికి రాష్ట్రం రు 125.2 కోట్లు ఖర్చుపెట్టి వుంటుందని అంచనా వేయబడింది. ఈ ఆర్థికసంవత్సరంలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు ప్రాధాన్య మీయబడింది. అందుకుగాను రు13కోట్లు కేటాయించబడింది.

మంత్రుల కార్యక్రమాలు

మహబూబాబాదు, జనవరి 21:— ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, వ్యవసాయ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి, నీటిపారుదల మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఫిబ్రవరినెల రెండవవారంలో ఈ పట్టణాన్ని సందర్శిస్తారని ఇటీవలనే రాజధానీనగరంనుంచి తిరిగి వచ్చిన స్థానిక కాంగ్రెస్ కార్యాలయ ప్రతినిధివల్ల తెలిసింది. ఆరోగ్యమంత్రి రావటం అంత నిశ్చయం కాకపోయినా, మంత్రివర్గపు ఇతర అనుచరులతో వీరు వచ్చే అవకాశంకలదని ఈ ప్రతినిధి తెలియజరిచారు.

నేపాలు ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా

బెంగుళూరు, జనవరి 22 :— నేపాలు ప్రధాన మంత్రి శ్రీ బి. పి. కోయిరాలా రెండురోజులపాటు మైసూరు రాష్ట్రాన్ని సందర్శించేందుకుగాను ఇవ్వాళ ఇక్కడకువచ్చారు.

ఉగాండాలో పన్నుల వ్యతిరేకోద్యమవ్యాప్తి

కంపాలా, జనవరి 21 :— ఉగాండాలో "పన్నుల పెరుగుదల వ్యతిరేకంగా జరుగుతున్న కొట్లాటలు గతరాత్రి మధ్య బుగిసా జిల్లాకు కూడా విస్తరించాయి. 97 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

గవర్నరు పర్యటన

హైదరాబాద్, జనవరి 21:— ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ సచార్ జనవరి 27 నుంచి 30 వరకూ మెదక్ జిల్లాలో పర్యటిస్తారు.

భారతదేశంలో జెకోస్లోవేకియా రాయబారిగా నియమింపబడిన డా. లడిస్లావ్‌సిమోలిక్ రాష్ట్రపతిభవనంలో భారత అధ్యక్షుడు డా. రాజేంద్రప్రసాద్‌కు జనవరి 14 తేదీన అధికార పత్రాలు సమర్పిస్తున్న దృశ్యం

అల్జీరియాలో తిరిగి సైనిక విప్లవం

తాత్కాలికంగా తప్పినట్టు వార్తలు

అల్జీర్స్, జనవరి 21:— జనరల్ డిగోల్ అధికారానికి వ్యతిరేకంగా, 1958 మేలో పారిస్ ప్రభుత్వంపై జరిగినమాదిరి తిరుగుబాటు జరిగేపరిస్థితి, ప్రస్తుతానికి సమసిపోయిందని రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.

నిన్నను తారస్థాయిలో నున్న రాజకీయ ఉద్రిక్తత ఇప్పుడు సాధారణస్థితికి దిగజారింది.

జనరల్ జాక్వెస్ మాస్యూ ఒక జర్మనీ పత్రికా విలేఖరితోమాట్లాడుతూ జనరల్‌డిగోల్ స్వయం నిర్ణయవిధానాన్నివిమర్శించినందుకు ఆయనపై క్రమశిక్షణచర్యతీసుకొనడం జరగబోవడం లేదంటూ ఈ మార్పు వచ్చిందని ఇక్కడివారు అంటున్నారు.

అయితే, ఈ ప్రశాంతత తాత్కాలికమైన మాత్రంగానే కనుపిస్తున్నది. "డిగోల్ తన స్వయం నిర్ణయవిధానాన్నిమార్పునిరాకరిస్తున్నా" రంటూ జాతీయవాద పత్రిక లా ఎకో డి ఆల్జీర్ పత్రిక ఇలా హెచ్చరించింది. "స్వయంనిర్ణయ విధానాన్నిపూర్తిగా తల్లక్రిందులుచేయడంకంటె తక్కువదేదీ జరగరాదని ఇక్కడి యూరపియన్ రాజకీయనాయకులు కోరుతున్నారు. స్వయం నిర్ణయ హక్కు విధానం విఫల మయిందనీ, జాతీయవాదులపట్ల (ఫ్రెంచి) ప్రభుత్వ వైఖరి పొరపాటని వీరు భావిస్తున్నారు."

మాజీ సైనికుల సంస్థలకు చెందిన ఒక కమిటీవారు నిన్నరాత్రి ఒకప్రకటనచేస్తూ, ఫ్రెంచి సైన్యం "ఒక విజయం తరువాత మరొక విజయాన్ని" చూరగొంటున్నదని, "భయసందేహాల కారణంగాను, విస్పష్ట లక్ష్యాలు లోపించిన కారణంగాను" ఈ విజయాల సమీకరణకు విఘాతంగా వుందని తెలియజేశారు.

డా. రాధాకృష్ణన్

కోపెన్‌హేగన్, జనవరి 21:— భారత ఉపాధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వచ్చేవారం డెన్మార్కులో నాలుగు రోజుల పాటు జరుపనున్న అధికార పర్యటన సందర్భంలో డెన్మార్కు-రాజు ఫ్రెడరిక్, రాణి ఇంగ్రిడ్‌తో విందు ఆరగిస్తారు.

"యునెస్కో"లోని స్కాండినేవియా ప్రతినిధి ఆహ్వానంపై భారత ఉపాధ్యక్షుడు డెన్మార్క్, నార్వే, స్వీడన్ దేశాలలో పర్యటిస్తున్నారు.

వచ్చే గురువారం యిక్కడికి రావటంతో డాక్టర్ రాధాకృష్ణన్ రాజదంపతులను కలుసుకుని మధ్యాహ్నం వారితో విందు ఆరగిస్తారు. తర్వాత ఆదేరోజురాత్రి ప్రభుత్వం తరుపున జరిగే మంత్రివిందులో ఆయన పాల్గొంటారు.

మర్నాడు శుక్రవారం ఆయన కోపెన్‌హేగన్ విశ్వవిద్యాలయంలో "యునెస్కో"ను గూర్చి ప్రసంగించడానికి ముందు రిసోల్‌లోని డేనిష్ అణు పరిశోధకకేంద్రాన్నిదర్శిస్తారు. ఆదివారం ఆయన స్టాక్‌హోమ్ బయలుదేరి వెళతారు.

సేవాగ్రాంలో ఆయుర్వేద శాఖ

సర్వసేవాసంఘ నిర్ణయం

సేవాగ్రాం (వార్ధా), జనవరి 18 :— సేవాగ్రాంలో అఖిలభారత సర్వసేవాసంఘం వారు గ్రామీణ విశ్వకళా పరిషత్తు ఆయుర్వేద శాఖలను ప్రారంభించటానికి నిర్ణయించారు. డాక్టర్ అచంట లక్ష్మీపతి చేసిన ప్రతిపాదనపై ఈ నిర్ణయం చేశారు. డాక్టరుగారు ఈనెల 12 వ ఇక్కడికి వచ్చారు. ఈ శాఖకు వీరే ఆధిపత్యం వహిస్తారు.

ఈ శాఖకు ఒక కార్యదర్శి ఉద్యోగాన్ని మంజూరు చేశారు. ఈ ఉద్యోగం నిర్వహించే వారికి నెలకు రు. 150 ల వేతనం; ఉచిత వసతి గృహం, రెండువేల రూపాయలను ఈ శాఖకు అడ్వాన్సుగా ఇచ్చారు. ఈ శాఖాభివృద్ధికి ప్రజల వద్దనుంచి చందాలు వసూలు చేసేందుకు డాక్టరుగారికి అధికారం ఇచ్చారు.

రేడియో ప్రసారాల నిరోధం

రద్దుచేయబడాలని సమితి సాంస్కృతిక సంఘం సిఫార్సు

బాంగుకాక్, జనవరి 21:— ఆగ్నేయ ఆశియా దేశాలలో సమాచార సౌకర్యాలను అభివృద్ధి చేసే విషయమై ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న "యునెస్కో" మహాసభలో రేడియో వార్తలను అవరోధించే ఆచారాన్ని రద్దు చేయాలన్న సిఫార్సును తమ నివేదికలో చేర్చడానికి (రష్యా ఇందుకు వ్యతిరేకత వెల్లడించినప్పటికీ,) మహాసభ రేడియో ప్రసారక సంఘంవారు ఆమోదించారు.

వార్తాప్రసారం స్వేచ్ఛగా సాగకుండా మధ్యలో దాన్ని అవరోధించడాన్ని వియత్‌నామ్ ప్రతినిధి తీవ్రంగా ఖండించాడు. సమావేశానికి వచ్చిన ఇండియా, థాయ్‌లాండ్, జపాను ప్రతినిధులుకూడా ఆ విషయాన్ని ఖండించారు. కాని సోవియట్ ప్రతినిధి జోసెఫ్ షైకోవ్ మట్టుకు ఈ విషయం రాజకీయమైనది కనుక ప్రస్తుత సమావేశంలో దాన్ని చర్చించడానికి వీలులేదని అభ్యంతరం ప్రకటించాడు. ప్రస్తుత సమావేశం సాంకేతిక విషయాలకు సంబంధించినదనే అంశాన్ని కూడ దీనికి అతడు కారణంగా చూపెంచాడు.

రేడియో వార్తా ప్రసారాన్ని అవరోధించే ఈ ఆచారాన్ని పాకిస్తాన్ ప్రతినిధి సమావేశం అధ్యక్షుడైన శ్రీ అష్ఫురత్‌బట్ 'అంతర్జాతీయ జోక్యం' అని వర్ణించాడు. కొన్ని దేశాలు కేవలం రణగొణధ్వనిని ప్రసారం చేస్తాయని ఆయన అన్నారు.

తర్వాత ఓటింగు జరిగి (చేతులెత్తడం) సిఫార్సును నివేదికలో చేర్చడానికి అంగీకరించబడింది.

లక్నో విద్యార్థుల ఆందోళన

ఆరురోజుల్లో మొత్తం 126 అరెస్టులు

లక్నో, జనవరి 21:— లక్నో విశ్వవిద్యాలయం, స్థానిక కళాశాలల విద్యార్థుల ఆందోళన సందర్భంలో ఇవ్వాళ అరెస్టు చేయబడిన 16 మంది విద్యార్థులతో కలిసి గత శనివారంనుండి ఇంతవరకు మొత్తం 126 మంది అరెస్టు చేయబడ్డారు.

ఇవ్వాళ జరిగిన ఆందోళనలో విద్యార్థులు తమ కళాశాల వద్దనే నిలిచి పోలీసులపైన, రోడ్డుమీద వెళ్లే బస్సులపైన రాళ్ళు రువ్వుతున్నారు.

విశ్వ విద్యాలయ ఆవరణలో ఒక విద్యార్థి దళం జిల్లా ప్లానింగు ఆఫీసరు జీపుకారును ధ్వంసం చేసింది. పోలీసు ట్రక్కు కారులపైన కూడా రాళ్ళు రువ్వారు. ఆ తర్వాత పోలీసులు వారిని చెదరగొట్టారు. విశ్వవిద్యాలయ ప్రాంతములో అరెస్టు లేమీ జరుగలేదు.

కాలేజీల అధికారుల ఉత్తర్వులకు విరుద్ధంగా విద్యార్థులు తమ క్లాసులకు హాజరయేందుకు నిరాకరించినందువలన రెండు స్థానిక కళాశాలలు మూసివేయవలసివచ్చింది.

డివిజనల్ టెలిగ్రాఫ్ ఆఫీసు దగ్గరలో ఒక టెలిఫోను తీగను లాగి త్రెంచివేయబడుట గాక మరే సంఘటనా జరిగినట్లు నేడు తెలియరాలేదు. ఒక బాలుడు టెలిగ్రాపు స్తంభాన్ని తిట్టుకొని పై కెగబ్రాకి పైనుంచి టెలిఫోను తీగ చేతిలో పట్టుకొని క్రిందికి దూకినట్లు తెలియవచ్చింది.

నిరాయుధీకరణకృషికి చైనాకూడా సిద్ధమే

కాని, సంప్రతింపులలో అగ్రరాజ్యాలతో సమాన ప్రతిపత్తి కావాలని సూచన

పెకింగ్, జనవరి 21 :— ప్రపంచ నిరాయుధీకరణ సంభాషణలు వేటిలోనైనా ఇతర అగ్ర దేశాలతో సరిసమానంగా తన మాట చెల్లుబడికావాలని తాను కోరుతున్నట్లు చైనా ఇవాళ ప్రకటన చేసింది.

చైనా పార్లమెంటు అయిన జాతీయ ప్రజా కాంగ్రెసు స్థాయీ సంఘ సమావేశం ఒక దానిలో చైనా విదేశమంత్రి శ్రీ చెన్ యీ చేసిన ఒక ప్రకటనను గురించి ఇక్కడ చాలా మంది పరిశీలకులు ఈ విధంగా వ్యాఖ్యానించారు.

సోవియట్ యూనియన్ తన సాయుధ బలాలను మూడవ వంతు తగ్గించబోతున్నట్లు చేసిన ప్రతిపాదనను చైనా గట్టిగా బలపరుస్తున్నదని మాట ఇచ్చి, ఇతర దేశాలుకూడా దీనిని అనుసరించాలని విజ్ఞప్తిచేసినమీదట శ్రీ చెన్ యీ ఇలా అన్నారు : "చైనా తను సమ్మతించిన అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి వుండడానికి సిద్ధంగా వుంది.

"అయితే, చైనా ప్రజా రిపబ్లిక్ అధికార పూర్వకంగా పాల్గొనకుండా, దాని ప్రతినిధి సంతకం లేకుండా జరిగిన ఏ నిరాయుధీకరణ ఒప్పందానికీ, చైనాను కట్టుబడి వుండేటట్లు చేసే శక్తి వుండదు."

ఇదే పరిభాషలోవున్న ఒక తీర్మానాన్ని స్థాయీ సంఘం దరిమిలా చేసింది.

సమష్టి రక్షణావ్యవస్థ నెహ్రూ విధానానికి అడ్డురాదు

ఢాకాలో శ్రీ అయూబ్‌ఖాన్ ప్రకటన

ఢాకా, జనవరి 21 :— ఇండో-పాక్ సమష్టి రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటం భారతదేశ ప్రధానమంత్రి అనుసరిస్తున్న తటస్థ విధానానికి విరుద్ధమైనది కాదు అని పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఫీల్డ్‌మార్షల్ అయూబ్‌ఖాన్ నేడిక్కడ పత్రికావిలేఖరులతో అన్నారు. ఇరుదేశాల సుహృద్భావం సానుభూతి సమష్టి రక్షణ ఒప్పందాన్ని ఏర్పాటుచేసుకోవటాన్ని సాధ్యంచేయగలవని ఆయన అన్నారు.

సమష్టి రక్షణ ఒప్పందం ప్రతిపాదన శ్రీ నెహ్రూ తటస్థ విధానానికి విరుద్ధమైనది కాదా అని ఒకపత్రికావిలేఖరి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, పాకిస్తాన్, భారతదేశాలమధ్య అపరిష్కృతంగా నిలిచివున్న వివాదాలు పరిష్కరింపబడినట్లయితే ఉపఖండాన్ని ఉభయదేశాల ప్రజలూ సమష్టిగా రక్షించుకునే విధానం రూపొందించుకోవచ్చునని శ్రీ అయూబ్‌ఖాన్ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ప్రస్తుతం—ఇండియా పాకిస్తాన్ సైనిక బలాలు ఒకరికొకరు అభిముఖంగా శత్రువులవలె నిలిచివున్నాయి. ఉభయదేశాల మధ్య వున్న విభేదాలు సమసిపోయి నట్లయితే ఈ సైనిక బలాలను తమదేశాలను రక్షించుకొనే నిమిత్తం వినియోగించుకో వచ్చును."

శ్రీ అయూబ్‌ఖాన్ శ్రీ నెహ్రూల సమావేశం జరుగవచ్చునని పత్రికలలో వెలువడుతున్న వార్తలను ఆయన దృష్టికి ఒకవిలేఖరి తీసుకొనిరాగా శ్రీ అయూబ్ ఖాన్ ఇలా అన్నారు:

"మా ఇరువురి సమావేశం జరగటానికి ఉద్దేశ్యం అంటూ ఒకటి వుండాలి. ఆ ఉద్దేశ్యం ఏదైనా వివాదానికి సంబంధించినదై వుండాలి. ప్రస్తుతం కాశ్మీర్ సమస్య ఒక్కటే వున్నది. ఇతర అపరిష్కృత సమస్యలు కొన్నిపరిష్కరించబడ్డాయి. మరికొన్ని పరిష్కరింప బడనున్నాయి. శ్రీ నెహ్రూతో భేటీకి నేను సిద్ధంగానే వున్నాను. కాని, ఆయనకూడా తనసంసిద్ధతను తెలియపర్చవలసివుంటుందికదా."

వొరోషిలోవ్‌కు నేపాలులో స్వాగత సన్నాహాలు

ఖాట్మండు, జనవరి 21:— ఫిబ్రవరి 3వ తేదీన ఇక్కడకు రానున్న రష్యా ప్రెసిడెంట్ వొరోషిలోవ్‌కు స్వాగత సన్మానాల సన్నాహం నిమిత్తం ఒక సంఘం ఏర్పాటు చేయబడింది.

సోవియట్ యూనియన్‌లో నేపాల్‌రాజు మహేంద్రకు జరిగిన స్వాగతసన్మానాలను ప్రస్తావిస్తూ ఆట్టి స్వాగతానికి తుల్యమైన సన్మానం శ్రీ వొరోషిలోవ్‌కు చేయాలని ప్రజలకు స్థానిక దినపత్రిక "స్వతంత్ర సమాచార్" విజ్ఞప్తి చేసింది.

స్టాలిన్ హయాంలోను, కృశ్చేవ్ హయాంలోను కూడా శ్రీ వొరోషిలోవ్ ప్రముఖుడుగానే ఉండటం ఒక విశేషమని ఆ పత్రిక వ్రాసింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 21:— ఒకటిగానీ అంతకంటె ఎక్కువగానీ సబ్జక్టులలో తప్పిన విద్యార్థులు తిరిగి పరీక్షలకు హాజరు కాదలచితే, తమ కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలరుకు తెలియపరిచి హాజరు కాదలుస్తున్న పరీక్షలలో క్రిందటిసారి వారికి వచ్చిన మార్కులపట్టికను కూడా జనవరి 30 వ తేదీ లోగా పంపాలి.

మధ్యప్రాచ్యంలో శాంతి పరిరక్షణ

అరబ్ రిపబ్లిక్ నాయకులతో హేమర్‌షెల్డ్ సంభాషణలు

కైరో, జనవరి 21 :— మిత్రరాజ్యసమితికార్యదర్శిడాగ్ హేమర్‌షెల్డ్ నేడుసమైక్యఅరబ్‌రిపబ్లిక్ అధికారులనుకలుసుకుని మధ్యప్రాచ్యంలో శాంతిరక్షణకు సంబంధించిన విషయాలపై వారితో సంభాషణలు జరిపారు. శ్రీ హేమర్‌షెల్డ్ నిన్నరాత్రి యిక్కడకువచ్చారు.

దీనికిముందు ఆయన అరబ్‌రిపబ్లిక్ విదేశాంగ మంత్రి శ్రీ ఫాజీని కలుసుకుని రెండు గంటలపాటు ఆయనతో చర్చలు జరిపారు. అధ్యక్షుడు నాసర్‌ను నేటిరాత్రి ఆయన కలుసుకోవచ్చునని భావించబడుతున్నది.

హేమర్‌షెల్డ్ తన సంభాషణలలో ఇటీవల ఇజ్రాయిల్ సరుకులతో సూయజ్‌కాలువ దాటడానికి ప్రయత్నించి, ప్రస్తుతం యిక్కడ నిర్బంధంలోఉన్న ఒక డేనిష్ నౌకను, గ్రీక్‌నౌకను విడుదలచేసే విషయాన్ని గురించికూడా ప్రస్తావించవచ్చునని వూహించబడుతున్నది.

ఈ సందర్భంలో జోర్డాన్ జలాలను మళ్ళించడానికి ఇజ్రాయిల్ వేస్తున్న ఎత్తుగడల విషయాన్ని అరబ్ రిపబ్లిక్ నాయకులు లేవనెత్తవచ్చునని అధికారవర్గాలవారు అంటున్నారు.

నిన్నరాత్రి యిక్కడకు వచ్చీ రావడంతో శ్రీ హేమర్‌షెల్డ్ మొదట మిత్రరాజ్యసమితి అత్యవసరదళనాయకుడైన జనరల్ జ్యానిని, ఐక్యరాజ్యసమితి ప్రధాన యుద్ధవిరమణసంధి పరిశీలకుడు జనరల్ వాన్‌హారన్‌ను కలుసుకొని వారితో సంభాషణలు జరిపారు.

చర్చలు ప్రధానం గా మధ్యప్రాచ్యంలో శాంతి రక్షణ విషయంపై జరిగాయి.

సహారాలో ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్షలు

విరమింపజేయటానికి ఆసియా, ఆఫ్రికా రాజ్యాల కృషి

మిత్రరాజ్యసమితి న్యూయార్కు, జనవరి 21: సహారాలో ఫ్రెంచిప్రభుత్వం తలపెట్టిన అణ్వస్త్ర ప్రయోగాలను విరమింపచేయడానికి గాను, మిత్రరాజ్యసమితిలోని ఆసియా, ఆఫ్రికా ప్రతినిధులు నేడు తుదిక్షణంలో ప్రయత్నాలు ప్రారంభించారు.

ఫ్రెంచి ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని వీరంతా ఏకగ్రీవంగా ఖండించి, ప్రయోగాలను విరమింపచేయడానికై గల మార్గాలను సాధనాలను అన్వేషించడానికి ఆరుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సుడాన్ అధ్యక్షతన ఏర్పడి ఈ కమిటీ రేపు తొలిసమావేశం జరుపుతుంది.

తృతీయ ప్రణాళికకు పెట్టుబడుల మొత్తం

8,500 కోట్లకు మించరాదని భారత వర్తకమండలి సూచన

బొంబాయి, జనవరి 21— మూడవ ప్రణాళికకు పెట్టుబడుల మొత్తం 8,500 కోట్ల రూపాయలు ఉండాలని, అదైనా వ్యాపారిక, పారిశ్రామిక, వాణిజ్య, కార్మిక విధానాలలో తగు మార్పుల ద్వారా అభివృద్ధికి అనుగుణమైన పరిస్థితులు నెలకొనగలవనే ధైర్యం ఏర్పడగల పక్షంలోనే అంత పెట్టుబడి మొత్తం వుండవచ్చునని, భారత వర్తకమండలి ప్లానింగు కమిషన్‌కు సూచించింది. ద్వితీయ ప్రణాళిక కాలంలో అనుసరించబడిన పెట్టుబడి విధానంవల్ల, సంపదల సమీకరణ పద్ధతులవల్ల లాభించిన అనుభవం ప్రాతిపదికగా చూస్తే, తృతీయ ప్రణాళికకు పెట్టుబడి మొత్తం 7,500 కోట్ల రూపాయలకు మించివుండ నవసరం లేదని సూచితమవుతున్నదని యీ మండలి నియమించిన సంఘం ప్లానింగు కమిషన్‌కు సమర్పించిన మెమోరాండంలో వివరించింది. అయితే అవసరమైన మార్పులను చేయడంద్వారా అభివృద్ధి సాధనకు అనువైన పరిస్థితులు నెలకొనగలవనే ధైర్యం చేకూరగల పక్షంలో యీ మొత్తం మహా అయితే 8,500 కోట్లకు పెంచబడవచ్చునని యీ సంఘం పేర్కొన్నది.

బొగ్గుగనిలో ప్రమాదం

కోల్‌బ్రూక్, జనవరి 22:— ఆరెంజి ఫ్రీ స్టేట్‌లోని సోలంబర్గ్ సమీపాన వున్న కోల్‌బ్రూక్ నార్త్ బొగ్గు గనిలో నేటిరాత్రి జరిగిన ఒక ప్రమాదంలో దాదాపు ఐదువందల ఆఫ్రికావారు, ఏడుగురు తెల్లవారు మంది కార్మికులు చిక్కుకుపోయారు.

హైదరాబాద్, జనవరి 21:— 1959 ఆంధ్రప్రదేశ్ సిటీ పోలీసుల విస్తరణ, సవరణ చట్టం, 1960 జనవరి 11నుంచి అమలులోనికి వస్తుందని గెజెట్‌లో ప్రకటించబడింది.

1959 లో మోటార్ల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జనవరి 21— 1959 వ సంవత్సరంలో భారతదేశంలో కార్లు, ట్రక్కులు, బస్సులు, జీప్‌లు మొత్తం 36,468 నిర్మింపబడినట్లు నేడు అధికారికంగా విడుదల చేయబడిన సంఖ్యావివరాలు తెలియజేస్తున్నాయి.

ప్రకటన

అటవీశాఖ-15 వ తేదీ టెండరు ప్రకటన రద్దుచేయడం

అటవీ శాఖవారు 15 వ తేదీ ఆంధ్రపత్రికలో కొవ్వాడ బ్లాకు II బిళ్ళర్వాలోనుంచి కలపను రవాణా చేయు నిమిత్తం టెండర్లకు కోరుతూ చేసిన ప్రకటనను రద్దుచేయడమైనదని యిందుమూలముగా ఎల్లరకూ తెలియచేయడమైనది.

శ్రీ జె. బెనర్జీ,
పొరెస్టు కన్సర్వేటర్, కాకినాడ.

చిట్ టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి.

గుంటూరుజిల్లా బాపట్ల అగ్రికల్చరల్ కాలేజి రీసెర్చికొరకు లేబరేటరీ బిల్డింగులు కట్టుటకు సీలువేసిన టెండర్లు విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు యింజనీరువారిచే వారి ఆఫీసు వద్ద ది.16—2—60 వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును.

1. టెండరుఫారము ఎల్. ఎస్.
2. టెండరుషెడ్యూలు ఖరీదు రు. 10—20లు.
3. ప్రథమ ధరావతు రు. 2700 లు.
4. అదనపు ధరావతు రు. 2700,
5. టెండరు డాక్యుమెంటులకు దరఖాస్తులు 5—2—60 లోగా అందవలెను.

(సం.)సి. కృష్ణారెడ్డి, సూపరింటెండింగుఇంజనీర్,
విజయవాడ సర్కిల్.

శ్రీ నారసింహా హోమియో ఇన్‌స్టిట్యూట్.
ఉర్లిపాలెం :: గుంటూరు జిల్లా.
సెంట్రల్ హోమియోపతిక్ కాలేజ్ (బీహార్ గవర్నమెంట్ రిజిష్టర్డ్, రికగ్నైజ్డ్ అండ్ ఎయిడెడ్) వారి డిప్లొమా పరీక్షలకు దరఖాస్తులు కోరుతున్నవి. వివరములకు 25 న.పై. స్టాంపులు పంపవలయును.

దగ్గు నివారించబడును

పెప్స్

గొంతు మరియు గుండె దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

గొప్ప ఎడ్ల పందెములు

లక్ష్మీ రాములమ్మగారి ఎడ్లతో పాల్గొంటున్నది.

ప్రసాద్ భుజంగరావుగారి ఎడ్లతో పాల్గొంటున్నాడు.

ఇంకా 200 జతల ఎడ్లు పాల్గొంటున్నాయి.

గెలుపెవరిది?

కంఠు కిరికిక్‌కాని

నమ్మినబంటులో చూడండి.

N.V.K.R.

ఉచితం ! 1960 కాలెండరు ఉచితం !

ఈ తెల్పిన ప్రతి ఒక్క సీసాతోను

క్వీన్స్ గ్రైప్ వాటర్

లేక

క్వీన్స్ నల్ల పళ్ళపొడి

పెద్ద సైజు

దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు :

సి. జె. సేత్, 2, బందరువీధి, మద్రాసు-1.

సి. జె. సేత్ అండ్ కం; జె. 33, అవెన్యూరోడ్డు, బెంగుళూరు-2.

ఎలెక్ట్రిక్ వెల్డింగ్ మెషినులు

అన్ని పనులకు



భారతదేశానికి యుగోస్లావియా సహాయం

4 కోట్ల డాలర్ల మేరకు పరపతి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జనవరి 21:—

ఇండియా, యుగోస్లావియా దేశాలు ఈరోజున ఒక పరపతి ఒప్పందంతోపాటు మూడేళ్ల అమలులో ఉండే ఒక వాణిజ్య ఒడంబడికపై సంతకాలు చేశాయి.

ఉభయదేశాల మధ్య వాణిజ్యాన్ని క్రమబద్ధం చేసి, వ్యాపార సంబంధమైన, వ్యాపార సంబంధం లేని అన్ని లావాదేవీల విషయంలోను ఇండియా రూపాయలలో (నాన్ కన్వర్టబుల్) చెల్లింపుకు అవకాశం కల్పించటానికి ఈ వాణిజ్య ఒడంబడిక ఉద్దేశించబడినది.

ఇక పరపతి ఒప్పందం అన్నది భారత దేశానికి యుగోస్లావియా 40 మిలియన్ల డాలర్ల (అమెరికన్) మేరకు పెట్టుబడిసరుకులు, భారీ విద్యుచ్ఛక్తి ఉపకరణ సంబంధమైన పరికరాలు, తృతీయ ప్రణాళికలో తలపెట్టిన ప్రాజెక్టుల నిమిత్తం ఓడలు మొదలైనవాటిని కొనుక్కోవటానికి నానా అవసరమైన పరపతి సౌకర్యాలు కల్పించటానికి ఉద్దేశించబడినది.

ఒప్పందంపై యుగోస్లావియా ప్రభుత్వం తరఫున విదేశ వ్యవహారాలకు సంబంధించిన మంత్రి శ్రీ పిలోస్ బాలోవిక్ (యుగోస్లేవియా వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడు), భారత ప్రభుత్వం తరఫున వాణిజ్య, పరిశ్రమలశాఖ అదనపు కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ సంతకాలు చేశారు.

1961 జనవరి 1 వ తేదీ మొదలుకొని మూడేళ్లవరకు ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. ఇంతకుముందు 1956 లో చేసుకున్న ఒప్పందం 1956 డిసెంబర్ 31 వ తేదీతో ముగిసినది.

రివాజులో ఉన్న సరుకులతోపాటు భారతదేశం ఈ ఒప్పందంపైన యుగోస్లావియా దేశానికి వస్త్రాలు, ఉప్పుచెక్కలు, లోలు తయారీవస్తువులు, ప్లాస్టిక్ సరుకులు, ఆటలకు సంబంధించిన వస్తువులు, లినోలియమ్, వస్త్రోత్పత్తి పరికరాల సహాయకవస్తువులు, ఫౌంటెన్ కలాలు, కళ్లద్దాల ఫ్రేములు తేలికరకం ఇంజనీరింగు సరుకుల కుట్టు మిషన్లు మొదలైన వాటిని ఎగుమతి చేస్తుంది.

యుగోస్లావియానుంచి ప్రధానంగా ఈ క్రింది దిగుమతులు జరుగుతాయి:

వస్త్రోత్పత్తి యంత్రాలు, స్వయంచాలిత మగ్గాలు, భారీరసాయన వస్తువులు, విద్యుచ్ఛక్తి పరికరాలు, మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సినిమా ప్రొజెక్టర్లు, భూగర్భ విద్యుచ్ఛక్తి, టెలిఫోను కేబుల్స్.

నేడు జరిగిన ఒప్పందం ప్రకారం యుగోస్లేవియా కల్పించే 40 మిలియన్ డాలర్ల పరపతి మొత్తాన్ని భారతదేశం పైన పేర్కొన్న ఎగుమతుల ద్వారా చెల్లుబాటు చెయ్యాలి.

ఆల్జీరియాలో ఫ్రెంచివారి అకృత్యాలు

మానవహక్కుల సంఘ సమావేశంలో చర్చకు యోచన

ఏథెన్స్, జనవరి 22:—

ఆల్జీరియాలో ఫ్రెంచివారు జరుపుతున్న దౌర్జన్యకృత్యాలు జరుపుతున్నారనే ఆరోపణలను మానవహక్కుల సంఘ సమావేశంలో చర్చకు తెచ్చేటందుకుగల అవకాశాలను ఇక్కడి ఆఫ్రికా—ఆసియా వర్గాలవారు పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ మానవహక్కుల సంఘం జెనీవాలో ఫిబ్రవరి 29 న సమావేశం కావాలని తాత్కాలికంగా నిర్ణయం జరిగివుంది.

ఫ్రాన్సు అణ్వాస్త్రం పరీక్ష

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు అనుకున్నదానికంటె ఎక్కువ ప్రమాదం

కైరో, జనవరి 21:—

అల్జీరియన్ సహారాలో ఫ్రాన్సు జరపనున్న అణ్వాస్త్ర పరీక్షలనుంచి వచ్చే మృత్యుధూళివల్ల ఏర్పడతగ్గ ప్రమాదాలనుంచి జాగ్రత్త పడండని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రజలను హెచ్చరించింది.

సహారానుంచి ఉత్తరదిశగా ఇప్పుడు వీస్తున్న గాడ్పులవల్ల, ఇంతకు పూర్వం భయపడినదానికంటె ఎక్కువ హానిని జనానికి కలుగవచ్చునని ఇక్కడి అణునంపన్నవారు ఇప్పటికే హెచ్చరించారు.

ఏర్పడతగ్గ ప్రమాదాలను గురించి సకాలంలో హెచ్చరించడానికిగాను, గాలిలోను, సముద్రంలోను భూమిపైన ఏపాటికాపాటి మృత్యుధూళి కొలవడానికై దేశమంతట చాలా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్షాస్థలం చుట్టూ మున్న భద్రతామండలంపై రేపు విమానాలేవీ ప్రయాణం చేయరాదంటూ చేసిన హెచ్చరికను ఫ్రెంచి పౌర విమానయాన శాఖాధికారులు నేటి రాత్రి రద్దుచేసినట్లు పారిస్ వార్త తెలియజేస్తున్నది.

ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు నాయకులతో శ్రీ మాక్మిలన్

లూసాక్, జనవరి 22—

ఆఫ్రికా జాతీయకాంగ్రెసు నాయకులు హెరాల్డ్ మాక్మిలన్ కలుసుకుని, లండనులో అక్టోబరు చర్చల అనంతరంకూడా రొడీషియా సమాఖ్య అమలులో వుంటూండడం "కల్లోల వినాశనాలకు మాత్రమే దారితీస్తుం"దనీ, సంభాషణలలో దానికి బదులు ఉత్తర రొడీషియా పాల్గొనాలని తాము కోరుతున్నామనీ తెలియజేశారు.

రొడీషియా సమాఖ్యకు, మాలకమ్ [illegible] పాటు "[illegible]" అంటించారు.

ఒక్క కమ్యూనిస్టుని కూడ గెలవనీయరాదు

కేరళ ప్రజలకు సంజీవరెడ్డి విజ్ఞప్తి

తిరువనంతపురం, జనవరి 21:—

ఒకప్రక్క చైనా కమ్యూనిస్టులు భారత దేశంలోని ఉత్తర ప్రాంతాలను ఆక్రమిస్తుండగా మరొకప్రక్క భారత కమ్యూనిస్టులు దక్షిణాదిని ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారనీ వీటి రెండిటినీకూడా నిరోధించాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ చెప్పారు.

కేరళ ఎన్నికల సందర్భంగా కాంగ్రెసుపార్టీ ప్రచారం నిమిత్తం శ్రీ సంజీవరెడ్డి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు.

కమ్యూనిస్టులు విడదుకు అంతమొందించటంద్వారా కేరళ ప్రజలు తమకేగాక మొత్తం దేశానికే పెద్ద సేవచేసినవారు కాగలరని ఆయన అన్నారు.

కాంగ్రెసువారు కేరళలో ఏకకమైన ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారో చెప్పమని శ్రీ నంబూద్రిపాద్ ప్రధాన మంత్రిని అడగటంతో తన పార్టీ పరాజయాన్ని అంగీకరించారని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. అందుచేత శ్రీ నంబూద్రిపాద్ ఇప్పటికైనా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొని వ్యర్థవ్యయాన్ని పరిహరిస్తే ఆధనం ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించవచ్చునికూడా ఆయన అన్నారు.

1955 లో ఆంధ్ర ప్రజలు కమ్యూనిస్టులకు పరాజయం కలిగించిన విషయం ప్రస్తావించి ఆంధ్ర ప్రజలు ఆపని చేయగలిగినప్పుడు అంతకంటె విద్యాసంపన్నులైన కేరళ ప్రజలు ఆపనిని మరింత గట్టిగా చేయగలరని ఆయన అన్నారు.

ఈసారి ఒక్క కమ్యూనిస్టునికూడా గెలవనీయరాదని ఆయన కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నల్గొండజిల్లా పరిషత్తు సమావేశం

హైదరాబాదు, జనవరి 21—

నల్గొండజిల్లాపరిషత్తు నల్గొండలో జనవరి 28, 29 తేదీలలో సమావేశమవుతుంది. జిల్లా అభివృద్ధికి వచ్చే వివిధ సమస్యలను సమావేశం చర్చిస్తుంది.

అమెరికా అధ్యక్షపదవి

డెమొక్రాటిక్ పార్టీలో ముసలం

మిల్వాకీ, జనవరి 20:—

యునైటెడ్ స్టేట్సు ప్రెసిడెంటుపదవికి తమ పార్టీ అభ్యర్థిని నిర్ణయించడానికిగాను జరిగే ప్రాథమిక ఎన్నికలలో విస్కాన్సిన్‌లో సెనెటర్ హ్యూబర్ట్‌కు వ్యతిరేకంగా తాను పోటీచేయదల్చుకున్నానని సెనెటర్ జాన్ ఎఫ్. కన్నెడీ (డెమొక్రాటిక్ పార్టీ) ఇవాళ ప్రకటించారు.

డెమొక్రటిక్ పార్టీ నామినేషనుకుగల ఇద్దరు ప్రముఖవ్యక్తుల మధ్య జరుగుతున్న పోటీలలో ఇది మొట్టమొదటి పోటీ.

ముస్సోరీలో హిమపాతం

ముస్సోరీ, జనవరి 21:—

ముస్సోరీలో నిన్నరాత్రి 22 అంగుళాల మంచు పడింది.

మొదట వడగండ్ల వానతో ప్రారంభమై, తర్వాత రాత్రి 12 గంటలపాటు మంచు కురిసింది.

మధ్యాహ్నంకూడా ఆకాశం మబ్బుగావుండి, ఇంకా మంచు కురుస్తూనే వుంది.

ఈ హిమపాతఫలితంగా విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా ఏర్పాట్లన్నీ దెబ్బతిన్నాయి. నీటి సరఫరా నాళాలు కొన్ని చోట్ల పూర్తిగా ఘనీభవించిపోయాయి.

రోడ్లమీద మంచు పేరుకుని రాకపోకలు కూడా నిలిచిపోయాయి.

ప్రపంచ శాంతికి సమైక్య కృషి

రష్యా భారతదేశాలు కొనసాగిస్తే యుద్ధం అసంభవమని వొరోషిలోవ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 22:—

రష్యా - భారతదేశాల ప్రజలు ప్రపంచశాంతికోసం ఐక్యంగా కృషి సలిపితే యుద్ధం అసంభవంకాగలదని రష్యా ప్రెసిడెంట్ మార్షల్ వొరోషిలోవ్ నేడు పంజాబులోని 'ఆజోండా' గ్రామంలో రైతుల నుద్దేశించి ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

మారిపోతున్న భారత గ్రామసీమలను చూడటము కోసం మార్షల్ వొరోషిలోవ్ నేటి ఉదయం ఇక్కడికి 20 మైళ్లలోగల ఆజోండా గ్రామానికి వెళ్లారు.

శ్రీ వొరోషిలోవ్ వెంట రష్యామంత్రి మండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. ఆర్. కోజ్లోవ్ కూడా ఉన్నారు. నేటి ఉదయం రాష్ట్రపతి భవనాలనుంచి వీరు బయలు దేరినప్పుడు మంచు మంచుగా ఉన్నది. కానిగర్గావ్ జిల్లాలోని ఆజోండా గ్రామానికి చేరేసరికి తెల్లని సూర్యకాంతి ప్రకాశించింది.

మార్షల్ వొరోషిలోవ్ ఆజోండాలో ఉత్తమ జాతికి చెందిన గోధుమ, బార్లీ, బంగాళా దుంపలు పండించటం చూశారు. ఇప్పుడు ఇవి పండిస్తున్న ప్రదేశం ఆరు సంవత్సరాలక్రితం సమాజాభివృద్ధి పథకంలోకి రాక పూర్వం ఇంచుమించు నిరర్థకంగా బంజరుగా ఉండేది.

ఆజోండా గ్రామంలోని వివిధ సహకార సంఘాలు పనిచేస్తున్న తీరుని ఆయన చాల ఆసక్తితో కనుగొన్నారు. భంగ్రా నృత్యాన్ని కూడ తిలకించారు. గ్రామంలో చేరిన 20 వేలమంది గ్రామీణ ప్రజలను ఉద్దేశించి రష్యా భారతదేశాల ప్రజలు ప్రపంచ శాంతికోసం, ఐక్యంగా పోరాడితే యుద్ధం అసంభవం కాగలదని మార్షల్ వొరోషిలోవ్ ఉద్ఘాటించారు.

మార్షల్ వొరోషిలోవ్ ఆజోండా గ్రామానికి రాగానే పంజాబు రెవెన్యూ మంత్రి శ్రీ రావు వీరేంద్రసింగు, సమాజాభివృద్ధి శాఖ మంత్రి సర్దార్ గురుబచనసింగులు ఆయనకు స్వాగతం ఇచ్చారు.

పిమ్మట రావు వీరేంద్రసింగు వివిధ గ్రామోద్యోగులను ఆయనకు పరిచయం చేయగా శ్రీ వొరోషిలోవ్ వారితో కరచాలనం చేస్తూ వారి విధులను గురించి ప్రశ్నించారు.

బంగాళా దుంప పైరువేసిన పర్పుని పంటచేలలో నడుస్తూ ఆ గ్రామంలో ఎకరానికి ఎంత పైరు వస్తున్నదని శ్రీ వొరోషిలోవ్ అడిగారు. ఎకరానికి 300 మణుగులు పండుతుందని చెప్పగా ఆయన అదెంతో పెద్ద పంటగాదని అన్నారు.

పోతూ పోతూ ఒకచోట ప్రక్క నిలబడి "వీటిని చక్కగా బారులు బారులుగా ఎందుకు నాటరు? ఇలా అడ్డదిడ్డంగా నాటటంవలన పంట దెబ్బతింటుంది" అని ఆయన వెంటనున్న రైతులను ప్రశ్నించారు.

అక్కడ పండించే బంగాళా దుంపలు ఎంత పెద్దవిగా ఉంటవో చూపమని ఆయన అడగగా అక్కడ ఉన్న ఒక వ్యక్తి చేలోదిగి ఒక బంగాళా దుంప మొక్కను పీకాడు. వెంటనే శ్రీ వొరోషిలోవ్ ఇలా అన్నారు: "నీవు రైతువి కాదు. నీవు ఆ మొక్కను పీకిన తీరుని బట్టి నీకు బంగాళా దుంపలు తినటం తెలుసుగాని పండించటం తెలియదని చెప్పగలను. రైతు అయినవాడు బంగాళా దుంప మొక్కను ఎప్పుడూ అలా పీకడు."

రాజపుట్ సికిందర్ సింగు ఈ గ్రామాన్ని 60 ఏళ్లక్రితం స్థాపించాడు. ఆజోండా గ్రామ జనాభా 1,320 అక్కడ ఉన్న పొలం 1,332 ఎకరాలు. ఆ గ్రామంలో మొత్తం ఏడు సహకార సంఘాలు ఉన్నవి. వాటిలో ఒకటి 70 ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని నిర్వహిస్తున్నది.

శ్రీ వొరోషిలోవ్ గ్రామంలోని ఒక ఇంటినీ కూడ చూశారు. ఒక సహకార ఫ్యాక్టరీలో రిబ్బన్లు ఉత్పత్తి చేస్తున్న కార్మికులను ఆయన కొన్ని ప్రశ్నలు కూడ వేశారు.

ఆధునిక పద్ధతులద్వారా పంటను పెంచటానికి ప్రయత్నించుకోమ్మని శ్రీ కోజ్లోవ్ గ్రామస్థులకు అనేక సందర్భాలలో హితబోధ చేశారు.

గ్రామ స్త్రీలు పరదాలచాటున ఉండి స్వాగత గీతాలు పాడుతూ, అతిథులపై పూలు చల్లారు. శ్రీ వొరోషిలోవ్, శ్రీ కోజ్లోవ్‌లు చేతులు వూపుతూ తమ అభివందనలు తెలిపారు.

గ్రామ పంచాయతీ సంఘం సమర్పించిన స్వాగతపత్రానికి సమాధానం చెపుతూ భారత దేశంలోని గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి చూడగలిగినందుకు చాల సంతోషిస్తున్నానని శ్రీ వొరోషిలోవ్ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మీదేశం సాగిస్తున్న అభివృద్ధి యాత్రా గమనాన్నిబట్టి గాంధిజీ కలలుగన్న సిరిసంపదలతో తులతూగే భారతదేశం మరొక పదేండ్లలో రూపొందగలదనటంలో నాకు ఎలాంటి సందేహంలేదు.

ప్రపంచంలో యుద్ధప్రమాదం ఇంకా తలచూపుతూనే ఉన్నదనీ, దానిని గురించి ప్రజలు జాగ్రత్తగా ఉండాలనీ ఆయన ప్రజలకు హెచ్చరిక చేశారు. "ఈ ప్రమాదం నుంచి మనం మానవాళిని రక్షించాలి, విపక్షాల సంతోషదాయకమైన సంఘ నిర్మాణానికి మనం చేస్తున్న ప్రయత్నాలన్నీ వ్యర్థమే అవుతాయి." అని ఆయన హెచ్చరించారు.

విజయవాడ కార్యక్రమాలు

విజయవాడ ప్రజాసాహిత్య కళాపీఠం 26న నాగస్వర విద్వాన్ శ్రీ కంచర్ల సుబ్బనారాయణకు సన్మానం ఏర్పాటుచేస్తున్నారు. శ్రీ అప్పవరపు సుబ్బారావు గుప్త అధ్యక్షత వహిస్తారు. శ్రీ బయనవీరరాఘవరావు సభను ప్రారంభిస్తారు.

• • • •

శ్రీ పొట్టి శ్రీరాములు యువజన కాంగ్రెసు గ్రంథాలయం జనవరి 26ఉత్సవాలు మల్లికార్జునపేట శ్రీ బుద్ధా రాములు చౌకులో జరుపుతారు.

కాన్పూరు, జనవరి 21:—

లక్నో యూనివర్సిటీ విద్యార్థులపట్ల యూనివర్సిటీ అధికారులు, పోలీసులు, అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా స్థానిక పాఠశాలల్లు, కళాశాలల విద్యార్థులు నేడు సమ్మె చేశారు.

80 వ జన్మదినోత్సవం జరుపుకొన్న

అసమాన త్యాగధనుడు అయ్యదేవర కాళేశ్వరరావు

అసమాన త్యాగధనులు ఆంధ్రభాషా పోషకులు ఆదర్శప్రాయులు, సంఘ సంస్కారపరాయణులునైన శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారి 80 వ జన్మదినోత్సవం నిన్న 22 వ తేదీని హైదరాబాద్‌లో అతి వైభవంగా జరిగింది.

శ్రీ కాళేశ్వరరావుగారు కృష్ణాజిల్లా నందిగామలో 1881 లో జన్మించారు. మచిలీపట్నం నోబుల్ కళాశాలలో బి. ఏ. చదువుతూ స్వర్గీయ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి మత, సంఘ సంస్కారభావ ప్రభావానికి లోనయ్యారు. అనాటినుంచి సంఘ సంస్కారిగానే కృషి సలుపుతున్నారు పంతులుగారు. ఆ తరువాత శ్రీ కాళేశ్వరరావు ఆ కళాశాలలోనే రెండు సంవత్సరాలు అధ్యాపకులుగా పనిచేశారు. పిమ్మట లా చదివారు.

ఆంధ్రలో మొట్టమొదటిసారిగా 1902 లో మచిలీపట్నంలో శ్రీ కాళేశ్వరరావుగారు మహిళా సంఘాన్ని ప్రారంభించారు. స్త్రీజనోద్ధరణ, అస్పృశ్యతా నివారణలకు అనాటినుంచి ఎంతో కృషిచేశారు. ఆ ఉద్యమాలకు అండగా నిలబడి ప్రోత్సహించారు. ఫలితంగా సంఘ బహిష్కృతులు కూడ అయ్యారు.

పంతులుగారు ఒక హరిజన బాలుని తన గృహంలోనే వుంచుకొని, మెట్రిక్యులేషన్‌వరకు విద్యగరపించి, అతర్వాత గాంధిజీ ద్వారా ఆ బాలుని కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో చేర్పించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేరిన మొట్టమొదటి హరిజన విద్యార్థుడు ఆ బాలుడే. ఆతడక్కడ న్యాయశాస్త్రంలో పట్టభద్రుడై, విజయవాడ తిరిగివచ్చి మద్రాసు మంత్రివర్గంలో మంత్రి కూడ అయ్యాడు. అతడే వేముల కూర్మయ్య.

భాషా సేవ

1906 లో శ్రీ కాళేశ్వరరావుగారు శ్రీ కొమర్రాజు వెంకట లక్ష్మణరావు పంతులు మొదలైన ప్రముఖులతో కలిసి విజ్ఞాన చంద్రికా మండలి స్థాపించారు. ఆ గ్రంథ మండలి ఆధ్వర్యాన చరిత్రలు, విజ్ఞానశాస్త్ర గ్రంథాలు, జీవితచరిత్రలు చారిత్రక నవలలు మొత్తం 42 గ్రంథాలు ప్రచురించారు.

పంతులుగారు స్వయంగా గ్రంథకర్త. అమెరికా సంయుక్తరాష్ట్రములు, ఫ్రెంచి విప్లవం ఈజిప్టు మొదలైన ఉత్తమ గ్రంథాలు వ్రాసి ప్రచురించారు.

విజ్ఞానచంద్రికా మండలి ఆగిపోవటంవలన లోపాన్ని పూరించి తెలుగులో శాస్త్ర చారిత్రకాది గ్రంథాలను వెలువరించటంకోసం తిరిగి ఇటీవలనే వారు హైదరాబాద్‌లో తెలుగు, ఉర్దూ ఎకాడమీని స్థాపించి దానికి లక్ష రూపాయల నిధిని సేకరించటానికి సర్వవిధాల కృషిచేస్తున్నారు. ఇప్పటికి 30 వేల రూపాయలు సేకరించగలిగారు.

కాళేశ్వరరావుగారి ఆంధ్రభాషాభిమానం పలువురిలోవలె మాటలలోకాక చేతలలో కూడ వ్యక్తం అవుతుండటం వారి ప్రత్యేకతకు ఉదాహరణ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, శాసనసభ తెలుగు భాషలో వ్యవహారాలు నడపాలని వారి చిరకాల వాంఛ. ఈనాటికీ వారు ఆ ఆశయంతోనే కృషి చేస్తున్నారు. సహచరులకు అందుగురించి ప్రబోధిస్తున్నారు.

విద్యాభిమాని

శ్రీ కాళేశ్వరరావుగారు 1921 లో విజయవాడలో ఒక జాతీయ ఉన్నత పాఠశాలనుస్థాపించి కొంతకాలం దానికి అధ్యక్షులుగా వున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెట్, సిండికేట్లలో సభ్యులుగా కూడ కొంతకాలం వున్నారు.

ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారమండలికి పంతులుగారు చాలకాలం ఉపాధ్యక్షులుగా వుండి ఆంధ్రలో హిందీభాషాబోధనకు కృషిచేశారు. ఆంధ్రరాష్ట్ర గ్రంథాలయోద్యమ స్థాపకులలో వారుకూడ ఒకరు. గ్రామాలలో గ్రంథాలయాలు నెలకొల్పి విజ్ఞానాలు వెదజల్లటానికి విశేష కృషిచేశారు.

కాంగ్రెసు యోధులు

పంతులుగారు 1905 లో కాంగ్రెసులో చేరారు. అనాటినుంచి నేటివరకు ఆంధ్రలో ఆయన పాల్గొనని స్వాతంత్ర్యోద్యమం లేదంటే అతిశయోక్తి కాదు. 1906 లో విజయవాడలో న్యాయవాదిగా జీవితం ప్రారంభించినకొద్దికాలానికే వృత్తిలో రాణించుటకు వచ్చారు. కాని 1921లో గాంధిజీ పిలుపు అందుకొని వృత్తిని విడనాడి స్వాతంత్ర్యోద్యమంలోకి దూకారు. వందేమాతరం హోంరూలు, సత్యాగ్రహోద్యమాలలో పాల్గొన్నారు. 1940 లో కొద్దికాలం మినహాయించి 1937 నుంచి 1958 వరకు ఆయన ఎ. ఐ. సి. సి. సభ్యులుగా వున్నారు. ఆంధ్ర పి.సి.సి.కి అధ్యక్షులు, కార్యదర్శి, నాలుగు సంవత్సరాలు ఉపాధ్యక్షులు.

1922, 1930, 1932, 1933, 1940 1942 లలో జైలుశిక్ష అనుభవించారు.

1925 నుంచి 1930 వరకు విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులుగా వున్నారు. 1937–39 లలో రాజాజీ మంత్రివర్గంలో పంతులుగారు చీఫ్ విప్‌గా, ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శిగా వున్నారు. 1947 లో ఆయన ప్రవేశపెట్టిన హిందూ బహుభార్యాత్వ నిషేధం బిల్లు, విడాకుల బిల్లులు చట్టాలైనవి.

1935 లో విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర రాజకీయ మహాసభలకు శ్రీ కాళేశ్వరరావుగారు అధ్యక్షతవహించారు. ఆంధ్రోద్యమాన్ని అభిమానించి, ప్రోత్సహించి కృషిచేయటమేకాక ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కూడ పాటుపడ్డారు. 1949 లో విశాలాంధ్ర మహాసభను స్థాపించి ఇప్పటివరకు దానికి అధ్యక్షులుగా వుంటున్నారు. హైదరాబాద్ స్టేట్‌లో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఏర్పరచటానికి అక్కడి ప్రజలు నైజాంకి వ్యతిరేకంగా పోరాటం జరిపిన సందర్భంలో తెలంగాణా ప్రజలకు సహాయంచేయటానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఒకసంఘాన్ని నియమించి దానికి శ్రీ కాళేశ్వరరావుగారిని అధ్యక్షులుగా నియమించింది. ఆ కృషిలో పంతులుగారు తెలంగాణా నాయకులతో సన్నిహిత పరిచయం ఏర్పరచుకొని తద్వారా ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి సహాయం చేశారు.

1956 లో ఆంధ్ర శాసనసభలో పంతులుగారు ప్రవేశపెట్టిన వరకట్నాల నిషేధంబిల్లుని 1957 లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్యాస్ చేసింది.

ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత శ్రీ కాళేశ్వరరావుగారు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చాంగ్‌చెన్‌యూ చైనా పయనం

కలకత్తా, జనవరి 22—

ప్రజాచైనా కాన్సలేట్ జనరల్ కార్యాలయ సిబ్బంది ఉద్యోగి శ్రీ చాంగు చెన్‌యూ నేడిక్కడినుంచి విమానంలో రంగూన్ వెళ్లారు. అక్కడినుంచి ఆయన స్వదేశం పోతారు.

నవంబరు 27 వ తేదీని బొంబాయిలో జరిగిన చైనా అమెరికాల కాన్సలేట్ల సంఘటనలో ఈయన ప్రముఖ వ్యక్తి. ఈయన తనకు రాజకీయాశ్రయం కోరాడని అమెరికావారు అనగా అమెరికా కాన్సలేట్ వారు ఇతనిని ఎత్తుకొని పోయారని చైనా కాన్సలేట్ అన్న విషయం పాఠకులకు తెలిసినదే.

శ్రీ చాంగు నిన్ననే బయలుదేరి పోవలసింది కాని భారత ప్రభుత్వంనుంచి విమానాధికారులకు రావలసిన పత్రాలు చేరటం ఆలస్యం కావటంచేత నేడు బయలుదేరి పోయారు.

ప్రత్యేక పంజాబీ రాష్ట్రం

ఆందోళన కొనసాగిస్తామని తారాసింగ్ పునరుద్ఘాటన

అమృతసర్, జనవరి 21:—

భారత రాజ్యాంగంలో అంతర్భాగంగా పంజాబీ భాషారాష్ట్రంకోసం చట్టబద్ధమైన పద్ధతుల్లో శాంతియుతంగా ఆందోళన సాగించడానికి తన సంఘం నిశ్చయించుకున్నదనేవిషయానికి అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు ఒక ప్రకటనలో పునరుద్ఘాటించారు.

సంతకంచేసి విడుదలచేసిన ఆ ప్రకటనలో శ్రీ తారాసింగు తమ లక్ష్యాన్ని సాధించడానికి అకాలీలు శాంతియుతంగా ఉద్యమం కొనసాగిస్తారనీ, అయితే పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ నిరాశలో మునిగే అకాలీలను రెచ్చగొట్టి వారిని అల్లరిలోకి దించడానికి ప్రయత్నిస్తున్నాడనీ అన్నారు.

ఇటీవలి గురుద్వారా ఎన్నికలలో సంభవించిన ఘోర పరాజయానికి ఉడుకెత్తిపోయి, మానసికంగా విపరీతమైన దెబ్బతిని, అకాలీలను సమర్థించేవారందరినీ విలిపికారణాలపై అరెస్టుచేయ ప్రారంభించినాదానికూడా శ్రీ తారాసింగ్ ఆ ప్రకటనలో ఆరోపించారు.

కేరళలో ఎన్నికల కోలాహలం

ట్రిచూర్, జనవరి 22—

కేరళలో ఎన్నికలు జరగటానికి 10 రోజులే వున్నందున మధ్య కేరళలో రాజకీయపార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణల ఉధృతం హెచ్చుగా వుంది.

కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు పార్టీలు కమ్యూనిస్టుపార్టీ చైనా విషయంలో అనుసరించిన విధానాన్ని విమర్శిస్తే, కమ్యూనిస్టుపార్టీ కేరళ భూసంస్కరణల బిల్లుకు కేంద్రం ఆమోదం తెలుపకపోవటం భూసంస్కరణలు ప్రవేశపెట్టాలనే విధానాన్ని కాంగ్రెస్ చిత్తశుద్ధితో అనుసరించటంలేదని విమర్శిస్తున్నారు.

చైనా దురాక్రమణ విషయంలో కమ్యూనిస్ట్ పార్టీ అవలంబించిన విధానాన్ని విమర్శిస్తూ శ్రీ అశోక్‌మెహతా ఎన్నికల ప్రచార సభలో నిన్న ప్రసంగించారు. ఎర్నాకులంలో శ్రీ నెహ్రూ ఉపన్యసిస్తూ కమ్యూనిస్టులు 'అంతరంగ సంక్షోభానికి' గురియై ఇతికర్తవ్యతా విమూఢులైనారన్న విమర్శను శ్రీ మెహతా పునరుద్ఘాటించారు.

చైనీస్ కమ్యూనిస్టులకు భారతీయ కమ్యూనిస్టులకు మధ్యవున్న సంబంధాల స్వరూపస్వభావాలేమిటో నాకు తెలియదు. కాని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కమ్యూనిస్టులు తమ ఇంటర్నేషనల్ కమ్యూనిజమ్ సిద్ధాంతపు అంశాలను గురించి పునర్విమర్శన జరుపుకోగలరని ఆశిస్తున్నాను" అని శ్రీ మెహత వక్కాణించారు.

భారత — చైనా సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే నెహ్రూ విధానాన్ని భారతదేశంలోని ఏపార్టీ ఐనా పూర్తిగా సమర్థిస్తే అది కమ్యూనిస్ట్ పార్టీయేనని ప్రజలందరకూ తెలుసుననీ, ఇటువంటి విమర్శలవలన ప్రజలను మోసపుచ్చటం అసాధ్యమనీ కమ్యూనిస్ట్ ప్రతినిధి ఒకరు శ్రీ మెహతా విమర్శలకు జవాబిస్తూ అన్నారు.

ప్రెసిడెంట్ నాసర్ హామర్‌షెల్డ్ భేటీ

కైరో, జనవరి 21—

సమితి సెక్రటరీ జనరల్ శ్రీ డాగు హామర్‌షెల్డ్ యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ విదేశమంత్రి డాక్టర్ మహమూద్ ఫాజీతో పశ్చిమ ఆసియాకు సంబంధించిన ప్రధాన సమస్యలపై రెండు దీర్ఘ సంభాషణలు జరిపిన అనంతరం, ప్రెసిడెంట్ నాసర్‌ను కలుసుకున్నారు.

శ్రీ హామర్‌షెల్డ్ డాక్టర్ ఫాజీని కలుసుకున్నప్పుడు, ఇజ్రాయెల్ మళ్లించాలనుకొంటున్న జోర్డాన్ నదిని గురించి, ఇజ్రాయెల్ సరుకులు చేరవేస్తున్నారనే ఆరోపణపై పోర్ట్ సయ్యద్ రేవువద్ద నిలిపివేసిన రెండు నౌకలను గురించి చర్చజరిగినట్లు విదేశశాఖ వర్గాలవారన్నారు.

జోర్డాన్ ప్రవాహ మార్గాన్ని మళ్లించాలనే ఇజ్రాయెల్ యత్నం సమితి తీర్మానాన్ని, యుద్ధవిరమణ ఒప్పందాన్ని దారుణంగా ఉల్లంఘించడం అవుతుందని డాక్టర్ ఫాజీ శ్రీ హామర్‌షెల్డ్‌తో అన్నట్లు పశ్చిమ ఆసియా వార్తా సంస్థ తెలియజేసింది.

శరణార్థుల విషయంలో, పాలస్తీనాను గురించిన సమితి తీర్మానానికి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ తు. చ. తప్పకుండా కట్టుబడి వుంటున్నదనీ, ఈ తీర్మానాన్ని అది ఒకే మొత్తంగా భావిస్తున్నదితప్ప, అందులో కొన్ని ఆమోదించతగ్గవిగాను, అదిభావించడంలేదనీ డాక్టర్ ఫాజీ అన్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర వ్యాప్తంగా నిర్బంధప్రాథమిక విద్య

తృతీయ ప్రణాళికా కాలంలో అమలుకు సన్నాహాలు: 22 కోట్ల రూపాయల ఖర్చు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 21:—

రాష్ట్ర వ్యాప్తంగా మూడవ ప్రణాళికాకాలంలో 6 మొదలు 11 సంవత్సరాల వయస్సుగల దాదాపు 27 లక్షలమంది పిల్లలకు నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం అమలుపరచటానికి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.

తృతీయ ప్రణాళికాకాలంలో విద్యకు ఖర్చుపెట్టటానికి కేటాయించిన రు. 31.25 కోట్లలో 22 కోట్ల రూపాయలు ఈ పథకానికే ఖర్చవుతాయి.

తెలంగాణా ప్రాంతంలో ఉపాధ్యాయులకు శిక్షణనిచ్చే పదికేంద్రాలున్నాయి. రాష్ట్రములో ఉపాధ్యాయులకొరత తీర్చడానికిగాను 25 జట్లు తరిఫీదు పొందుతున్నారు. 1959—60 లో 1,250 మంది ఉపాధ్యాయులు తరిఫీదు పొందారు. ఈసంవత్సరంలో 2,500 మంది తయారవుతా రనుకుంటున్నారు. తెలంగాణాలో 18 శిక్షణనిచ్చు కేంద్రాలను నెలకొల్పాలని ఆలోచిస్తున్నారు. ఆంధ్రప్రాంతంలో ప్రారంభదశలో ఉపాధ్యాయులకొరత కనుపించనందున 1961—62 లో నూతన కేంద్రాలను స్థాపించవచ్చు.

నిర్బంధ ప్రాథమిక విద్యను అమలుపరచటానికి 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరం 2,250, రెండవసంవత్సరం 4,955 మూడవసంవత్సరం 10,250, నాలుగవసంవత్సరం 16,240, ఐదవసంవత్సరం 18,330 మంది ఉపాధ్యాయులు అవసరమవుతారని అంచనావేశారు.

తరిఫీదు పొందడానికివచ్చే అభ్యర్థులను ప్రోత్సాహపరచడానికి ప్రాథమిక ఉపాధ్యాయులకు రు. 35 లు మిడిల్‌స్కూలు ఉపాధ్యాయులకు రు. 30 లు సర్వీసులో ఉన్నవారికి వారికిస్తున్న పూర్తిజీతాలను తరిఫీదుకాలంలో ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

పిల్లలను ఆకర్షించడానికి అనేక మార్గాలు అమలు పరుస్తారు. 6 మొదలు 11 సంవత్సరాల వయస్సు విద్యార్థులకు 100 కి 30 మందికి మధ్యాహ్నం ఉచిత భోజన సౌకర్యం కల్పించేయటానికి రు. 4.47 కోట్లు ఖర్చవుతాయి. బీదపిల్లలకు పుస్తకాలు, కాగితాలు, కలం మొదలగునవి ఇవ్వడానికి రెండుకోట్ల రూపాయలు, బాలికలకు ఉచితంగా దుస్తులు ఇవ్వడానికి ముప్పదిలక్షల రూపాయలు ఖర్చుఅవుతాయి.

విడవకుండా పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు, యోగ్యతగలవారికి బహుమతులక్రింద 10 లక్షల రూపాయలు కేటాయించారు.

ఇదిగాక, ఉన్నతపాఠశాలలో విద్యార్థులసంఖ్య పెరుగుతుంది గనుక వెయ్యిమంది ఉపాధ్యాయులు అదనంగా కావలసివస్తారని అంచనా వేశారు. విద్యార్థులకు చక్కగావిద్యనచ్చేటట్లు చూస్తారు. నగరవరకు ఉన్నత పాఠశాలలను బహుళార్థసాధక పాఠశాలలుగా మారాలనీ, మిగతా నగరం హయ్యర్, సెకండరీ పాఠశాలలుగా మార్చాలనీ అనుకుంటున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి గ్రాంటుల క్రింద యూనివర్సిటీ లక్షల రూపాయలు మిగతా రెండిటికి ఒక్కొక్కదానికి 40 లక్షల రూపాయలు మంజూరుచేస్తారు.

ఆరోగ్య, వైద్య శాఖలద్వారా ప్రజలకు విపుల సౌకర్యాలు

మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) భీమవరం, జనవరి 21:—

"నాకు ఇచ్చిన శాఖలు ఆరోగ్యం, వైద్యం. ఇవి ప్రజలందరికీ ముఖ్యంగా కావలసినవి. వారందరికీ సౌకర్యం కలిగించే అవకాశం ఏర్పడింది" అని వైద్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

వైద్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఇటీవల గర్గపురం (గొరగనమూడి) శ్రీ స్వామి జ్ఞానానందులను సందర్శించడానికి విచ్చేశారు. ఈ సందర్భంలో శ్రీరామజ్ఞానమందిరపబ్లికేషన్‌వారు జ్ఞానానందస్వాముల సాన్నిధ్యంలో మంత్రిగారికి అభినందన సత్కారం చేశారు. శ్రీ చోడవరపు రాధాకృష్ణశాస్త్రి ప్రార్థన చేశారు. శ్రీ మంగిపూడి సుబ్బారావు శాంతివాక్యాలు పఠించారు. శ్రీ భూపతిరాజు పద్మనాభరాజు అభినందన పత్రం ఆంగ్లములో చదివి మంత్రికి సమర్పించారు. సుహృత్‌పరిషత్ సత్కారపత్రిక శ్రీ చేరుకువాడ వెంకటసుబ్బారావు అందించారు.

శ్రీ జ్ఞానానందులు ఆశీర్వదించాక మంత్రి సమాధానమిస్తూ, జ్ఞానానందుల దర్శనార్థం వారి ఆశీస్సులు పొందడానికై వచ్చాను. నాకు ఇచ్చిన శాఖలు ఆరోగ్యం, వైద్యం అన్నారు.

ఇవి ప్రజలందరికీ ముఖ్యముగా కావలసినవి. అందువల్ల ప్రజలలో సన్నిహితం కలుగడమేగాక వారందరికీ సౌకర్యం కలిగించే అవకాశంకూడా ఏర్పడింది. ఎంతవరకూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయగలనో ఇప్పుడు చెప్పడం కష్టం. అయితే సర్వజనోపయుక్తంగా చేయాలని కాంక్షిస్తున్నాను. పరాకులా జరుగకుండా సవ్యంగా జరిగేందుకు స్వామీజీ ఆశీస్సులు ఉండనే ఉన్నాయి. అవి సదా నన్ను సత్పథంలో నడుపగలవని నా విశ్వాసం అన్నారు. శ్రీ భూపతిరాజు కృష్ణంరాజు కృతజ్ఞత చెప్పారు.

ఈసభకు శ్రీ పత్సమాయి వెంకటకృష్ణంరాజు, కుటుంపొంరాజు పద్మనాభరాజు, జి. సుబ్బరాజు, పి. వి. నరసింహరాజు, ఇ. లక్ష్మీనాథరావుగారలు వచ్చారు.

విజయవాడ ఆసుపత్రి నిర్మాణ సమస్య

ఆరోగ్య మంత్రికి శ్రీ రాజారావు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 22—

ఆంధ్ర శాసన మండలి సభ్యులో శ్రీ జి. రాజారావు ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజును, నిన్న హైదరాబాదులో వారి బసలో సందర్శించారు. విజయవాడ పట్టణ జనాభా రెండున్నర లక్షలనీ, ఆంధ్రప్రదేశ్‌లో [illegible] తరవాత రెండవ [illegible] 300 మంచాలతో, ఒక ఆసుపత్రిని విజ[illegible] అవసరమని, ఆరో[illegible] శ్రీ రాజా[illegible] ధారంగా [illegible] మని [illegible] లక్షి [illegible] శ్రీ [illegible] వాసి [illegible] హై[illegible] నిరాశ[illegible] ఆవ[illegible] రిం[illegible] కార[illegible] పా ప[illegible]

'లడాయ్ ముర్దాబాద్'

న్యూఢిల్లీ, జనవరి 22—

సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ వొరోషిలోవ్ నేటి ఉదయం గర్గాన్‌జిల్లాలోని ఆజోండా గ్రామంలో తన ప్రసంగాన్ని ముగిస్తూ 'లడాయ్ (యుద్ధం) ముర్దాబాద్' అన్న నినాదం ఇచ్చారు.

'పీస్ (శాంతి) జిందాబాద్' 'లడాయ్ ముర్దాబాద్' అని ఆయన నినాదంఇయ్యగా హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

ఆర్మీ ఇంజనీరింగ్ శాఖకు కృష్ణమీనన్ ప్రశంస

ఢిల్లీ, జనవరి 22—

ఖాక్రాడామ్ అధికారులకు సహాయం చేయటానికి నియోగించబడిన సైన్యంలోని ఇంజనీరింగు విభాగం చేసిన కృషి భారత సైన్యం అంతటకూ గర్వకారణమైనదని రక్షణమంత్రి కృష్ణమీనన్ నేడు సైన్యంలోని ఇంజనీరింగు విభాగం జవానులను ఉద్బోధిస్తూ అన్నారు.

"ఖాక్రాడామ్‌వంటి జాతీయ ప్రాధాన్యంగల నిర్మాణాలలో అమితోటి సహోదరులుపాల్గొని సాధించిన విజయానికి ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని సామాన్య జవాను మొదలుకొని జమ్ము, కాశ్మీర్ ఇంకా ఇతర మూరుమూల ప్రాంతాలలోని సైనికులుకూడా ఆనందభరితులౌతున్నా"రని కృష్ణమీనన్ అన్నారు.

ఈ ఇంజనీరింగు విభాగం తాము [illegible]గించబడిన పనిని విజయవంతంగా పూర్తిచేసి రేపు ఉదయం ఖాక్రాడామ్ నుంచి తరలివెళ్లనున్నారు.

గత నాలుగు నెలలలోనూ తాము ఖాక్రాడామ్‌కు రాలేకపోయినప్పటికీ ఆకాలంలో సివిలియన్, ఆర్మీ ఇంజనీర్లు సాధించిన విజయాలను గురించి తెలుసుకుంటూనే వున్నానని శ్రీ కృష్ణమీనన్ వక్కాణించారు.

"మీరు సల్పినకృషి ప్రశంసాపాత్రమైనది. భారత సైన్యం సాంప్రదాయాలకు దీక్షానిరతిని మీరు వ్యవహరించారు. మీరెక్కడకు వెళ్లినా దీక్షాపరతిని మీరు వ్యవహరించారు. మీరెక్కడకు పంపబడినాసరే మీరు మీపనిని ఉత్సాహంతో, చిత్తశుద్ధితోచేసి పనిపూర్తి అయ్యేవరకూ విశ్రమించరు" అని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

రష్యా రాకెట్

పడవలసిన ప్రాంతంలో పడిందని అమెరికా ధృవీకరణ

వాషింగ్టన్, జనవరి 22—

సోవియట్ పసిఫిక్ రాకెట్ పరీక్షను గురించి అమెరికా రక్షణశాఖ నిన్నరాత్రి ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో వున్నదల్లా ఒక్క వాక్యం. ఆ వాక్యమిది: "చేతికందిన సమాచారాన్నిబట్టి చూస్తే రష్యా రాకెట్ పడవలసిన ప్రాంతంలో పడినట్లు కనిపిస్తున్నది."

సభాపతులకు విందు

శ్రీ అయ్యంగార్‌చే పబ్లిక్ గార్డెన్స్‌లో ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 21:—

ఇక్కడ సమావేశమవుతున్న సభాపతులందరికీ లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ పబ్లిక్‌గార్డెన్సులో ఒక విందు ఏర్పాటు చేశారు. గవర్నరు భీమసేన్‌సచార్, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఉపముఖ్యమంత్రి శ్రీ [illegible] వి. రంగారెడి, ఇతర మంత్రు[illegible]

రేడియో

జనవరి 24, ఆదివారం

విజయవాడ 357.1 మీ.

ఉ. 6—30 శుభోదయం 6—40 భక్తిరంజని: దేవీస్తుతి 7—00 తె. వా. 7—15 'అమరవాణి' సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 7—30 అపురూప రాగములు ఘంటా, కీర్తనలు 7—45 సంగీత శిక్షణ 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—30 పాలవెల్లి మ. 12—30 సరస్వతుల వెంకటరావు 1—15 బిస్మిల్లాఖాం బృందం: శహనాయ్ 1—30 "రేడియో కళాశాల" ప్రశ్నావళి కార్యక్రమము ఇందు పాల్గొనువారు: ఏ. ఎస్. ఆర్. కళాశాల, గుడివాడ విద్యార్థులు, బృందగానం: ఏ. సి. కళాశాల, గుంటూరు విద్యార్థినులు 1—50 తె. వా. 2—00 వాతావరణ సూచన. సా. 6—0 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 గ్రామస్థుల కార్యక్రమము, నేతాజీ బోస్, బుర్రకథ, జూనియర్ నాజర్: బృందం 7—00 తెలుగులో వార్తలు 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 ఉభయకుశలోపరి (శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7—40 లలిత సంగీతం: వి. బాలాత్రిపురసుందరి 8—00 ఆధార విద్య, ప్రసంగము, డి. వెంకటస్వామి నాయుడు 8—15 సరస్వతుల వెంకటరావు 8—30 ఢిల్లీనుండి రిలే 8—45 పి. జయవంతీదేవి 9—00 ఆం. వా. 9—15 లలిత సంగీతం: వి. బాలాత్రిపురసుందరి 9—30 ఆంధ్రదేశపు జానపద గీతాలు 9—50 వయొలిన్, వీణ: నిలయవిద్వాంసులు 10—00 భక్తిరంజని: ఉపనిషద్ బ్రహ్మ సదాశివబ్రహ్మేంద్ర కీర్తనలు 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉ. 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6—40 భక్తిరంజని 7—00 తె. వా. 7—15 సంస్కృత కార్యక్రమము, మాఫే సంత్రితయో గుణా: ప్రసంగము 7—30 రాగలక్షణం: అహి 7—45 సంగీత శిక్షణ 8—00 ఆం. వా. 8—15 హిం. వా. 8—30 ఇ. సుహోచనాదేవి: భజన్ 8—45 పిల్లలకు కొత్త హిందీ పాటలు 9—00 'బచ్చోంకేలియే' 'పిల్లలకు'మధ్యాహ్నం 12—30 చిత్రజగత్ 1—00 'రంగవల్లి' (స్త్రీల కార్యక్రమము 1—30 'రేడియోకళాశాల (విజయవాడనుండి రిలే) 1—50 తె. వా. 2—0 శాస్త్రీయ సంగీత్ 2—10 ఉ. వా. 2—20 బాలవినోదం 3—00 వాతావరణ సూచన, సా. 6—00 స్థానిక ప్రకటనలు 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 'నగరవాణి' చిలికిచిలికి గాలివాన నాటిక, రచన: ఎస్. ఎల్. శాస్త్రి, లలితసంగీతం 7—00 తె. వా. 7—15 కన్నడ శ్రోతలకు, లలిత్ సంగీత్ 7—30 తూహై జిస్‌కా సహకార్, నాటిక(ఉర్దూ) 8—00 ఆధారవిద్య, ప్రసంగము (విజయవాడనుండి రిలే) 8—15 చిత్రసీమ 8—30 ఢిల్లీనుండి రిలే 8—15 ఎస్. విద్యాసాగర్: గీత్ 9—00 ఆం. వా. 9—15 ఉ. వా. 9—30 జానపదగేయాలు 9—50 ఎస్. విద్యాసాగర్: గీత్ 10—00 భక్తిరంజని పాటలు 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉ. 6—30 హైదరాబాద్ ఎ వలె 8—45 నోరి నాగభూషణం: వయొలిన్ మ. 12—30 హైదరాబాద్ ఎ వలె 2—10 శాస్త్రీయ సంగీతము 2—20 హైదరాబాద్ ఎ వలె 3—00 వాతావరణ సూచన, సా. 6—00 హైదరాబాద్ ఎ వలె 6—15 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా. 7—15 గ్రామస్థుల కార్యక్రమము 7—30 నోరి నాగభూషణం: వయొలిన్ 8—00 హైదరాబాద్ ఎ వలె 9—15 వి. వసంత: లలితసంగీత్ 9—30 హైదరాబాద్ ఎ వలె 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉ. 6—55 మంగళగానం 7—00 తుదిప్పెడల్‌గళ్ 7—15 త.వా. 7—30 ఎ. ముత్తయ్య వీణ 8—00 మధురగీతం 8—15 రుక్మిణీ రాజగోపాలన్, ఆర్. కె. వెంకట్రామశాస్త్రి: వయొలిన్, పాల్ఘాట్ కుంజుమణి: మృదంగం మ. 12—30 కీర్తనమాల 1—00 కమలానాయక్: భజన్ 1—30 గానమంజరి 1—40 హిం. వా. 1—50 గీతమంజరి 2—00 త. వా. 2—45 విరామ సంగీతము 4—35 వాతావరణ సూచన, సా. 5—30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం 7—15 త. వా. 7—30 వి. మీన: వీణ 8—00 సి. ఎస్. రాజలక్ష్మి 8—50 సంగీత మాల 9—00 టి. ఎస్. వేంబులయ్యర్ 9—30 ఆంధ్రదేశపు జానపద గేయాలు 9—50 మధురగీతం 10—00 భక్తిరంజని 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉ. 6—55 మద్రాస్ ఎ వలె 7—00 తె.వా. 7—15 సంగీతమంజరి 7—30 మద్రాస్ ఎ వలె 8—00 ఆం. వా. 8—15 మద్రాస్ ఎ వలె 10—45 ఆటవిడుపు చిన్నపిల్లల కార్యక్రమము నిర్వహణ: పి. ధనలక్ష్మి 11—30 కలారంగం, మలయాళముల కార్యక్రమము 12—00 హవామహల్, వినోద కార్యక్రమము (కన్నడం) 12—30 'సూర్యకాంతి' (తిరుచ్చినుండి రిలే) 1—00 వాద్యగోష్ఠి 1—30 ఆం.వా. 1—40 తిరుప్పుగళ్ 1—50 తె. వా. 2—00 మధుర గీతం 2—10 'పాపామలర్' పిల్లలకు 3—00 తిరుచ్చివలె సా. 5—30 పాశ్చాత్య సంగీతం 5—55 స్థానిక ప్రకటనలు(ఆంగ్లము) 6—00 ఆం. వా. 6—05 మద్రాస్ ఎ వలె 6—15 కదంబం 7—00 తె. వా. 7—15 ముఖవీణ: నిలయ విద్వాంసుడు 7—30 గరుడ గర్వభంగం కథాకాలక్షేపం (తమిళం) తంజావూర్ లక్ష్మీ దేవరాజ భాగవతర్ 8—30 వరహార్ ముత్తుస్వామి అయ్యర్: వయొలిన్ 9—00 ఆం. వా 9—15 మద్రాస్ ఎ వలె 9—30 పాశ్చాత్య సంగీతం 10—30 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభ

జరపటానికి సన్నాహాలు

గుంటూరు, జనవరి 19:— ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ప్రత్యేక మహాసభల ఆహ్వాన సంఘం కొత్తపేటలో నున్న జనతా కాలేజి ఆవరణలో ఆహ్వాన సంఘ అధ్యక్షుడు శ్రీ దివి కోటేశ్వరరావు అధ్యక్షతన జరుపబడింది. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న కూడ హాజరై పై సంఘ చర్చలలో పాల్గొన్నారు.

ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఫిబ్రవరి నెల 6, 7 లలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల ప్రత్యేక మహాసభలు గుంటూరులో భారీ ఎత్తున జరుపుటకు తుది నిర్ణయం చేశారు. పై మహాసభలతోపాటు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల విద్యార్థుల మహాసభలు, వైజ్ఞానిక మహాసభలు, ప్రదర్శనాలు నిర్వహించుటకు తీర్మానించారు. పై మహాసభలను జయప్రదంగా నెరవేర్చుటకు ఈ క్రిందివారితో ఉపసంఘాలను ఏర్పాటు చేశారు: శ్రీ దివి కోటేశ్వరరావు, డాక్టర్ జె. బి. ఎల్. రావు, శ్రీమతి వీరాచారి, శ్రీ డి. పూర్ణచంద్రరావు ఆంధ్రప్రదేశ్‌లో నున్న వెనుకబడిన తరగతులకు చెందిన సినీ కళాకారులైన శ్రీ రేలంగి వెంకట్రామయ్య, మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ ఆదినారాయణరావు, శ్రీమతి అంజలీదేవి తదితర కళాకారులను తగిన రీతిగా వైజ్ఞానిక సభలో సన్మానించుటకు తీర్మానించారు.

క్రింది ఉపసంఘాలను ఏర్పాటుచేశారు: పబ్లిసిటీశాఖ శ్రీ ఎన్. వీరాచారిగారి ఆధిపత్యమున శ్రీ జె. పాండురంగారావు, శ్రీ ఎన్. గురునాథం, శ్రీ డి. వి. రమణయ్య.

ఉత్తరప్రత్యుత్తరాలు నిర్వర్తించుటకు శ్రీ డాక్టర్ జె. బి. ఎన్. రావు, సాంస్కృతిక కార్యక్రమాలను, మహాసభ సదుపాయాలను చేయుటకు శ్రీయుతులు వి. వెంకటేశ్వరరావు, శ్రీ పూర్ణచంద్రరావు, శ్రీ ఎన్. వీరాచారి. వాలంటీరు దళాలకు డాక్టర్ జె. బి. ఎన్. రావు ఆర్థికశాఖ. ఆహ్వాన సంఘఅధ్యక్షులు, ఉపాధ్యక్షులైన శ్రీ దివి కోటేశ్వరరావు, శ్రీ వి. వెంకటేశ్వరరావు, తదితర సభ్యులైన శ్రీ ఉయ్యూరు సుబ్బారావు, శ్రీ తుళ్లూరి వరసింహారావుగార్లను నియమించారు.

ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శులైన డాక్టర్ జె. బి. ఎన్. రావుగారు పై మహాసభలను జయప్రద మొనర్చుటకు ఆంధ్రప్రదేశ్‌లో వున్న వెనుకబడిన తరగతులవారిని, తదితర సానుభూతిపరులను విరివిగా విరాళాలొసంగి జయప్రద మొనర్చుటకు వినయపూర్వకంగా విజ్ఞప్తిచేశారు. విరాళాలు పంపగోరువారు డాక్టర్ జె. బి. ఎన్. రావు గుంటూరు—1 కు పంపాలని తెలియజేస్తున్నారు.

జాతీయ ట్రేడ్‌యూనియన్ ఆంధ్రశాఖ కార్యవర్గ సమావేశం

విజయనగరం, జనవరి 20— భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ వేదుల జగన్నాథరావు ఇలా ప్రకటిస్తున్నారు:

"భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ కార్యవర్గ సమావేశం ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడలో ఆర్. టి. సి. సిబ్బంది, కార్మికుల యూనియన్ భవనంలో జరుగుతుంది. జనరల్ కౌన్సిల్ ఎన్నికలు, జిల్లా ఆఫీసులు తెరుచుట మొదలగు ముఖ్యాంశములు చర్చకు రానున్నవి. కావున అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులూ, కార్యవర్గ సభ్యులూహాజరుకావలసినదిగా విజ్ఞప్తిచేస్తున్నారు

త్యాగరాజ ఉత్సవాలు

రాజమండ్రి, జనవరి 20— శ్రీ త్యాగరాజ, నారాయణదాస, బాపూజీల సేవా సమితి ఆధ్వర్యాన యీ నెల 26 నుండి ఫిబ్రవరి 3వ తారీఖువరకు రాజమండ్రి ఇన్నీసుపేటలో బాలా త్రిపురసుందరీ విశ్వేశ్వరాలయం వద్దనున్న శ్రీ త్యాగరాజ వీధిలో త్యాగరాజ వర్ధంత్యుత్సవాలు జరుగును. శ్రీ నేదునూరి కృష్ణమూర్తి, మహావాది వెంకటప్పయ్య, పి. వి సుబ్బలక్ష్మి ఓ, ఎస్. వరసింహులు (మద్రాసు) రామనాడ్ కృష్ణన్ (మద్రాసు), ఎం. ఎస్. బాలసుబ్రమణ్యశర్మ, ఎం. వి. కళ్యాణకృష్ణ భాగవతార్, టి. ఆర్. సుబ్రమణ్యం మొదలగు ప్రముఖ గాయకులు సంగీతకచేరీలు చేస్తారు. ఇవిగాక హరికథలు బుర్రకథలు, భరతనాట్యములు కూడా కలవు.

మోటారు సైకిల్ ప్రమాదం

ఒక యువకుని మరణం

ప్రొద్దుటూరు, జనవరి 18:— స్థానిక వ్యవసాయశాఖ ఆఫీసులో గుమాస్తాగా పనిచేస్తున్న శ్రీ యు. ఆంజనేయులు (వయస్సు 28) మోటారుసైకిల్ ప్రమాదంలో గాయపడిన ఫలితంగా ఈరోజు ఉదయం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించారు.

నిన్న సాయంకాలం మైదుకూరునుండి మరియొక పిల్లవానితోటి మోటారుసైకిల్‌విూద వస్తూండగా, ఖాదరుపల్లెవద్ద ప్రమాదం సంభవించినట్లు, గాయాలు తగిలి యిరువురును రోడ్డుమీద పడివుండగా, ఆ మార్గాన వచ్చుచుండినబస్సువారిని ఈ పట్టణానికి తీసికొనివచ్చినట్లు తెలియుచున్నది.

గాయాలుతగిలిన మరియొకపిల్లవాడు స్పైతం ఆస్పత్రిలో చేర్చబడినాడు. (వా. వి.)

హోమియో పశువైద్య పరిశోధనా కేంద్రాలు

భీమవరం, జనవరి 19— స్థానిక గ్రామీణ సహకార హోమియో పశువైద్యశాల కమిటీ సమావేశం ఇటీవల శ్రీ టి. వరసింహమూర్తిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు మేకా రామస్వామి, తుమ్మిడి వీరయ్య, వైద్యశాల డాక్టర్ శ్రీ బానంసెట్టి వెంకట్రావు గారి సేవను గురించి, వీరి యీ వృత్తిలోని పరిశోధనలు గురించి, వీరు వ్రాస్తున్న హోమియో వెటర్నరీ రిపర్టరీ గ్రంథ ఉపయోగమును గురించి మాట్లాడారు. శ్రీయుతులు పి. వి. జి. రాజు, జి. ఎస్. రాజు, సంజీవయ్య, మేకా రామస్వామి గార్ల పేరుతో హోమియో పశువైద్య పరిశోధనా కేంద్రాలను స్థాపించుటకు తీర్మానించారు. కేంద్రాభివృద్ధికై ఇంతవరకు సహాయం చేస్తున్న పెద్దలకు డాక్టర్ బానంసెట్టి వెంకట్రావు కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.

శ్రీ కె. సి. పాల్ గౌరవార్థం తేనీటి విందు

భీమవరం, జనవరి 20— శ్రీ కె. సి. పాల్ కృష్ణాజిల్లా అడిషనల్ డిస్ట్రిక్టు, సెషన్సుజడ్జిగా నియమితులైన సందర్భంలో ఇచ్చట అగస్టిన్ అనుపత్రి ఆవరణలో వీరి గౌరవార్థం తేనీటివిందుఏర్పాటుచేశారు. ఆసుపత్రి డాక్టర్ మేరీ మోసెస్, శ్రీ పి. వి. కృష్ణంరాజు అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ నండూరి శేషారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. వి. నరసింహరాజు, నాచు వెంకట్రామయ్య, ఇ. లక్ష్మినాథరావు, గన్నాబత్తుల రంగారావు, జోస్యుల అచ్యుతరామయ్య, డాక్టర్ శర్మ, పోడూరి జోగయ్య మొదలగువారు శ్రీ పాల్‌గారి న్యాయపరిపాలనాదక్షత గురించి, వారి "ప్రతిభా విశేషాలు గురించి మాట్లాడారు. "ప్రజలు—కోర్టులు" అన్నవిషయంమీద కొంతచర్చజరిగింది. శ్రీ పాల్‌గారు తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలిపారు.

డాక్టర్ జీవరత్నం వందనసమర్పణతో సభ ముగిసింది.

స్థానిక న్యాయవాదులసంఘం కూడా శ్రీ పాల్‌గారికి తేనీటివిందు చేశారు.

మధిర తాలూకా కమ్యూనిస్టుల రాజీనామా

మధిర, జనవరి 19:— మధిర తాలూకా ఎర్రుపాలెంఫిర్కా నారాయణపురం వాస్తవ్యులు శ్రీ నున్న నాయుడయ్య, శీలం నాగభూషణరెడ్డి, పొట్టెఉద్దండు రెడ్డి, వేమిరెడ్డి బస్విరెడ్డి, వెంకటాపురం గ్రామవాస్తవ్యులు బూసివల్లి నాగభూషణరెడ్డి, వెన్నపూస నారాయణరెడ్డి, వరసింహాపురం గ్రామస్తులు వేమిరెడ్డి నాగిరెడ్డి, అద్దంకి వెంకటప్పయ్య, మేకపోతుల ప్రసాద్‌గారలు తమ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వమునకు రాజీనామాయిచ్చి కాంగ్రెసు పార్టీలో చేరినటుల శ్రీ సోమయాజుల దర్మరాజు, మధిర పంచాయతి సమితి ఆర్గనైజరు, తెలుపుతున్నారు.

రాజమండ్రిలో త్యాగరాజ ఉత్సవాలు

రాజమండ్రి, జనవరి 19:— శ్రీ లక్ష్మీ గణపతి త్యాగరాజ వర్ధంతి సంఘం ఆధ్వర్యాన త్యాగరాజ ఆరాధన వుత్సవాలు కాకి బ్రహ్మానంద భవనంలో నిన్న ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీయుతులు వీరభద్రరావుగారు అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షుడు శ్రీ జిల్లా సుబ్బయ్య స్వాగతంచెబుతూ, వీరులందరినీ వారిసహకారానికి అభినందించారు. కార్యదర్శి శ్రీ కె. పి. సోమయాజులు వార్షికనివేదికను చదివారు. శ్రీ బచ్చు సత్యానందంగారు ఉత్సవాలను ప్రారంభిస్తూ త్యాగరాజు తమ కృతులను తెలుగులో రచించి తెలుగు భాషకు విశ్వవిఖ్యాతిని ఆర్జించారని చెప్పారు.

శ్రీ భమిడిపాటి సుబ్రహ్మణ్యం త్యాగరాజ జీవిత విశేషాలనుగూర్చి భక్తిప్రవత్తులను గూర్చి వువన్యసించారు.

సహాయ కార్యదర్శి శ్రీ భమిడిపల్లి భీమయ్య వందన సమర్పణ గావించారు. శ్రీ వాసా విశ్వనాథంగారి పిటకచ్చేరి జరిగింది.

మున్సిపల్ కౌన్సిళ్లకు ఎక్కువ అధికారాలు

కొత్తబిల్లుద్వారా త్వరలో ఏర్పడగలవని మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నెల్లూరు, జనవరి 20:— త్వరలో మున్సిపల్ కౌన్సిళ్లకు ఎక్కువఅధికారాలు లభ్యపడునట్లు ఒక కొత్తబిల్లు రూపొందించబడగలదని మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నిన్న ఇక్కడ జరిగిన సన్మానసభలో ప్రకటించారు.

మున్సిపల్ సిబ్బంది యావన్మందికి ప్రత్యేకఅలవెన్సు వర్తించునట్లు చూడగలమని కూడ ప్రకటించారు.

నెల్లూరు, జనవరి 20:— పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గౌరవార్థం నేడు యిక్కడ పురప్రముఖులతరపున ఘనమైన సన్మానసభ జరుపబడినది మున్సిపల్ వాటర్‌వర్క్సు ఆవరణం యీ సందర్భంగా శోభాయమానంగా అలంకరింపబడింది.

శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి యీ సభకు అధ్యక్షత వహిస్తూ, దాదాపు రెండు దశాబ్దాలుగ శ్రీ సుబ్బారెడ్డి చేసిన సేవలకుసముచితఫలితంగా మంత్రిగా నియమించబడినారని పేర్కొంటూ, జిల్లాలక్లి అనేక ప్రాంతాలలో వెనుకబడివున్నవి కాబట్టి నీటిపారుదల స్కీముల విషయంలకి మంత్రి శ్రద్ధవహించాలని కోరారు.

స్థానిక పక్షపత్రిక "మందాకినీ" సంపాదకుడు శ్రీ వారుపూరు కోదండరామరెడ్డి మాట్లాడుతూ, యింతవరకూ శ్రీ సుబ్బారెడ్డి కృషి, కార్యదక్షత, నెల్లూరు పట్టణంవరకూ పరిమితమై వున్నదనీ, యికమీదట వారి ప్రతిభ, సామర్థ్యాలు రాష్ట్రాభివృద్ధికి వినియోగించబడగలవని అన్నారు. శ్రీ సుబ్బారెడ్డి జన్మతా నాయకుడని పేర్కొంటూ, అనుభవం లేకపోయినప్పటికీ వారి గుణవిశేషాలను గుర్తించి పరిశ్రమలశాఖ యివ్వబడినదని అన్నారు. సోమశిల ప్రాజెక్టు సాధనకు మంత్రి తోడ్పడాలని కోరుతూ, ముమ్ముందు శ్రీ సుబ్బారెడ్డికి ఉజ్వలభవిష్యత్తు కలదని పలికారు.

శ్రీయుతులు ముంగమూరు వెంకటసుబ్బారావు, పైడా సుబ్బరామయ్య, వల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పి. బి. రఘునేంద్రరావు, మంత్రికి తమఅభినందనాలుతెలియజేస్తూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు కృషిచేయాలని కోరారు.

సన్మానానికి శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ తనసుగూర్చి చెప్పినమాటలకు కృతజ్ఞత ప్రకటించారు. తాము నాయకుడుగాగాక మామూలు కార్యకర్తగానే ఉండుటను యిష్టపడుతున్నానని అన్నారు. ఆంధ్రదేశం పారిశ్రామికంగా వెనుకబడివున్నమాట నిజమేననీ, యిందుకు అవిభక్త మద్రాసురాష్ట్రం కాలంలోజరిగిన లోపాలు కారణమని చెప్పారు. విద్యుచ్ఛక్తి, బొగ్గు, ముడిపదార్థాలు లభ్యమయినప్పుడే పరిశ్రమల స్థాపనకు అవకాశం వుండగలదని పేర్కొంటూ, పిటస్నింటితో బాటు ఆంధ్రులు, ఓపిక, సహకారం పెంపొందింపుకోవాలని కోరారు. చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పుటకు ధనవంతులు ముందుకు రావాలని విజ్ఞప్తిచేస్తూ, అట్టి ప్రయత్నాలకు ప్రభుత్వ సహకారం ఉండగలదని ప్రకటించారు. రైతు సమస్యలు, అధికవుహారోత్పత్తి, విషయాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, సహకార వ్యవసాయంకన్నా సేవాసహకారసంఘాలు యెంతో అవసరమనీ, ప్రతి బ్లాకు కేంద్రంలోనూ, భూసార పరీక్షకు విత్తనాల పరిశీలనకూ, విజ్ఞాన పరిశోధనాసంస్థలు నెలకొల్పబడాలని సూచించారు.

సభకుముందు గొప్ప తేనీటివిందు జరిగింది చివరన నాట్యప్రదర్శనం, వందన సమర్పణ, తో కార్యక్రమం ముగిసింది.

మునిసిపాలిటీ సన్మానం

మంత్రిపదవిని స్వీకరించిన పిమ్మట తొలిసారి యిచ్చటికి విచ్చేసిన ఛైర్మన్ శ్రీ సుబ్బారెడ్డిని మున్సిపల్ కవున్సిలు సిబ్బంది, తమ ఆఫీసు ఆవరణలో నిన్న సాయంత్రం సన్మానించారు. ఛైర్మన్ శ్రీ మహబూబ్‌ఖాన్ మంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీ తిక్కవరపు రామిరెడ్డి అధ్యక్షత వహిస్తూ శ్రీ సుబ్బారెడ్డి మున్సిపలు ఛైర్మనుగా పట్టణాభివృద్ధికి విశేషంగా కృషిచేశారనీ, మంత్రిగా వారి నియామకంచాలారోజులనుండి ఎదురుచూస్తున్న విషయమనీ చెప్పారు. కవున్సిలులోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. అనంతరామయ్య మాట్లాడుతూ నెల్లూరు మునిసిపాలిటీ శ్రీ సుబ్బారెడ్డి నాయకత్వంక్రింద అనేకవిధాల అభివృద్ధి చెందినదనీ, మంత్రిగా పరిశ్రమలను స్థాపించి, నిరుద్యోగపరిష్కారానికి కృషిచేయాలనీ కోరారు. శ్రీ ఆర్. సి. చెంగయ్యకూడా మంత్రిని అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ సుబ్బారెడ్డి తమ సమాధానంలో పౌరపరిపాలన, పట్టణాభివృద్ధి విషయంలో తనతో సహకరించి, తోడ్పడిన సిబ్బందికీ, కవున్సిలర్లకు, కృతజ్ఞత తెలిపారు. ప్రతిపక్షసభ్యులు నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తూ పరిపాలన సాఫీగా జరుగుటకు సహాయపడాలని కోరారు. త్వరలో మున్సిపలు కవున్సిళ్లకు ఎక్కువ అధికారాలు లభ్యపడునట్లు కొత్తబిల్లు రూపొందించబడగలదనీ, ప్రకటించారు. ప్రస్తుతం ప్రారంభదశలోనున్న నీటిసరఫరా అభివృద్ధి పథకం, డ్రయినేజీస్కీము విరామటంగా, పరిపూర్ణంగా ఆతులు జరుపబడగలవని చెబుతూ, మున్సిపల్ సిబ్బంది యావన్మందికి స్పెషల్ అలవెన్సు వర్తించునట్లు చూడగలమని ప్రకటించారు. తాము విరమిస్తున్న ఛైర్మన్‌పదవికి ఎన్నిక అయినవారు పన్నుల విషయంలోనిర్భీతిగా, నిర్మొహమాటంగా, న్యాయధర్మాలను అనుసరించాలని సలహా యిచ్చారు. శ్రీ ఏ. రాజసింహ వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ మద్దాల రాజారావునాయుడు

భీమవరం, జనవరి 20— వీరవాసరం రైల్వే ప్రయాణీకుల సంఘ కార్యదర్శి, రాజమండ్రి ప్రాంతీయ రైల్వేస్టేషన్ల సౌకర్య సలహాసంఘ సభ్యులైన శ్రీ మద్దాల రాజారావు నాయుడు విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల సలహా సంఘ సభ్యునిగా నియమితులైనారు.

ప్రొద్దుటూరులో లలితకళా ఉత్సవాలు

ప్రొద్దుటూరు, జనవరి 20— స్థానిక పురపాలకోన్నత పాఠశాలలో పంచమ లలితకళా ప్రదర్శనోత్సవాలు ఇటీవల మూడు రోజులపాటు జరిగాయి.

మానవ జీవితమును ఉద్దీపింపజేసే విజ్ఞాన వికాసములు కల్గించుటలో లలితకళల ప్రాధాన్యతను గురించి, వాటిని ప్రతివ్యక్తి పోషించవలసిన అవసరమును గురించి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. జగన్నాథరావు తెలియజేశారు.

శ్రీ మార్కాపురం సుబ్బన్న పతాకావిష్కరణం జరిపారు. "పాఠశాల దినోత్సవాలకు" గవర్నమెంటు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ పి. ఆర్. విశల్‌రావు అధ్యక్షత వహిస్తూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగి, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విద్యను చక్కగ అభ్యసించాలని హితవు చెప్పారు.

లలిత కళోత్సవాలు జరుపబడినవి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సభ్యులు మహాకవి శ్రీ గడియారం వేంకట శేషశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

"పాత విద్యార్థుల సమావేశోత్సవాలు" జరిగినవి. శ్రీ కె. ఎస్. సుబ్బారావు గారు అధ్యక్షత వహించారు.

పురపాలకోన్నత పాఠశాల విద్యార్థులకు పోటీలు జరుపబడినవి. సంగీత నృత్య ప్రదర్శనాలలో శ్రీ వాణీ కళాసమితి ఆర్కెస్ట్రా, శ్రీ నటరాజ నాటకమండలి ఆర్కెస్ట్రా, శ్రీ సర్వోదయ నాటక సమాజము, కళోదయ నాటక సమాజము, వాసవీ నాటక సమాజము, ప్రభాకర్ హైనార్క్సు అసోసియేషన్, పలువురు సభ్యులు, నటీమణులు ఇందులో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికిని, ఉత్తమ నటులకును, నటీమణులకును పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సోమిసెట్టి చిన సుబ్బరాయుడు బహుమతులను పంచిపెట్టారు. పాఠశాల విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. దస్తగిరయ్య అభినందనాలు తెలియజేశారు.

జిల్లాలలో స్వతంత్ర పార్టీల నిర్మాణం

గుంటూరు, జనవరి 20:— కర్నూలు జిల్లాలో స్వతంత్ర పార్టీని ఫిబ్రవరి లోపల స్థాపిస్తామని, అప్పటికి ఆంధ్రలో 12 జిల్లాల్లో పార్టీలు ఏర్పడుతవని, తర్వాత తెలంగాణా జిల్లాల్లో పర్యటిస్తామని ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ తెల్ల కృష్ణమ్మ చెప్పారు.

కర్నూలు జిల్లాలో మాజీమంత్రి శ్రీ ఎన్. శంకరరెడ్డి, బి. వి. సుబ్బారెడ్డి గార్లతో సంప్రదించి పార్టీ స్థాపిస్తామని అన్నారు.

అన్నిచోట్ల ఆంధ్రదేశంలో ప్రజలు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని, దీనిని బట్టి చూస్తే స్వతంత్ర పార్టీ పురోభివృద్ధి బాగా యుంటుందని ఆసిస్తున్నామని శ్రీ కృష్ణమ్మ చెప్పారు.

మహబూబాబాద్ తాలూకాలో పూర్తిగా బకాయిల వసూళ్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) మహబూబాబాద్, జనవరి 21:— ఈ తాలూకాలో బకాయి వసూలుకు రివిన్యూశాఖ ఉద్యోగులు ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారు. తక్కావీ అప్పులబాపతు నూటికి తొంబదిమూడువంతులు, అబ్కారీబాపతు నూటికి అరవైవంతులు, రివిన్యూబకాయి నూటికి నూరువంతులు వసూలుచేయగలిగారని తెలియవస్తున్నది.

ఈ వసూలు చేయటంలో ఒక విశేషం ఉంది. బకాయిదార్ల ఆస్తిపాస్తులను జప్తు చేయకుండానే రివిన్యూ అధికారులు పై వసూళ్ళు చేయగలిగారు.

గత రెండునెలలనుంచీ తాసిల్దార్ శ్రీ టి. సీతారామదాసు రివిన్యూ ఇన్‌స్పెక్టర్ల సాయంతో ఈ వసూలు చేయగలిగారు.

సామర్లకోట బ్లాక్‌లో పొదుపు ఉద్యమం

కాకినాడ, జనవరి 20— నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్ శ్రీ బి. కేశవరావు, శ్రీ సి.ఎన్. ఆర్. ఆంజనేయులు, శ్రీ వి. ఆశీర్వాదం, బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్ కలసి ఇటీవలం మూడు రోజులపాటు సామర్లకోట బ్లాకులోని గ్రామాలలో పొదుపు ఉద్యమ కార్యక్రమం సాగించి అప్పటికప్పుడు రు. 500 వసూలుచేసి, సుమారు రు. 30,000ల మేరకు వాగ్దానాలనుకూడా తీసుకున్నారు. ఈ పొదుపు ఉద్యమ కార్యక్రమం యీ జిల్లాలో ఫిబ్రవరి నెలాఖరు వరకు జరుగుతుంది.

బేసిక్ విద్యా వారోత్సవం

నేటినుంచి ప్రారంభం

హైదరాబాద్, జనవరి 20— ఈనెల 20 వ తేదీనుంచి 26 వ తేదీవరకు దేశమంతటా బేసిక్ విద్యా వారోత్సవం జరుగుతుంది. ఈ వారోత్సవం ప్రతిఏడూ ఇదే తేదీలలో జరుగుతుంటుంది. బేసిక్‌విద్య ఆదర్శాలను ప్రచారం చేయటం, ప్రజాభిప్రాయాన్ని దీనికి అనువుగా మలచటం దీని ఆశయాలు.

తెలంగాణాలో నేటినుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయుల సంఘం ఈ ఉత్సవాన్ని ప్రారంభించింది. ఈ సంఘానికి అనుబంధమైన అనేక పరిషత్తుల, సమితుల శాఖలు ఈ వారోత్సవం జరుపుతాయి.

ప్రభుత్వోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ముత్తురెడ్డి బేసిక్‌విద్యా వారోత్సవాలకు విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటన చేశారు. బేసిక్‌విద్య పేదలవిద్య అనుభావం పోనిదే ఈ బేసిక్ విద్యావిధానం విజయవంతం కాజాలదని ఆ ప్రకటనలో ఆయన అన్నారు.

సారా బట్టీలపై పోలీసుల దాడి

మోటారు ట్యూబులలో దాచిన 50 గాలన్ల సారా స్వాధీనం

మంగళగిరి, జనవరి 20:— మంగళగిరి పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ జె. బలరామకృష్ణగారు సిబ్బందితో వడ్డేశ్వరం, నంబూరు, కురగల్లు గ్రామాదులలో అక్రమంగా సారాకాయు 10 బట్టీలను యిటీవల పట్టుకొన్నారు. కాపుసారా మోటారు ట్యూబులలో నింపి చేరవేయు కారును పట్టుకొని, సుమారు 50 గ్యాలనుల సారా, 100 గ్యాలనుల సారావూట పట్టుకొని, మొత్తం 12 మందిని అరెస్టుచేశారు. సారా లైసెన్సుకలిగి కల్లుతీసి అమ్మువారిని 12 మందిని అరెస్టుచేసి కల్లు స్వాధీనపరుచుకొన్నారు. (వా. వి)

"మధూదయ" గ్రంథగానం

టెక్కలి, జనవరి 18— నిన్న స్థానిక అధికోన్నత పాఠశాల భవనంలో మేజిస్ట్రేటు శ్రీ పి. కృష్ణమూర్తి అధ్యక్షతను జరిగిన పౌర విద్వజ్జన సభలో కాకినాడ ప్రభుత్వ కళాశాలాంధ్ర అధ్యాపకుడు శ్రీ ఉప్పాడ రాజారావు రచన "మధూదయము"ను పండిత శ్రీమాన్ కందాడై వెంకటాచార్యులు గానంచేశారు.

సభకేతెంచిన పురప్రముఖులలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బెండి కూర్మన్న, భారత రెడ్‌క్రాస్‌సంఘం (డివిజనల్) కార్యదర్శి డాక్టరు రామారావు, టెక్కలి పంచాయతీ బోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ శివల సుబ్బారావు కలరు.

గ్రంథమును గూర్చి ప్రసంగ ఉపక్రమణలో కృతికర్త శ్రీ రాజారావు "తెలుగు సాహిత్యంలో ప్రాదేశిక వర్ణనలు శ్రీనాథుడు,రాయలు మాత్రమే గావించిరి.ఉత్తరాంధ్రమును "మధూదయము"న రేఖాచిత్రముగ చిత్రింప ప్రయత్నించితిని. ఉత్తరాంధ్ర ప్రాంత ఆచార సంప్రదాయాములు సంస్కృతులను ప్రదర్శించి కృతికి నూతనత్వము కూర్ప సాహసించితిని. శ్రీకాకుళ మాండలిక పదములును, సామెతలును పోషింప ప్రయత్నిస్తిని. పాతకొత్తల మేలుకలయిక భావసమన్వయము నందును, ఇతివృత్తపోషణ కల్పనమునందును, భాషయందును సమకూర్ప ప్రయత్నించితిని.

"పాశ్చాత్యనాగరికత సమన్వయమున మూర్తిభవించిన పాత్రములే "మధూదయము"న చిత్రింపబడినవి. ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానిక రంగములందు వెనుకబడిన ప్రాంతములందు శ్రీకాకుళం మండలమునకు ఉత్తేజము ప్రసాదించు తలంపుతో "మధూదయము"న వంశధార తీర ప్రాంతము, "ఉద్యానము అనే ఉద్దానము" ప్రాంతమును రంగభూములుగా చిత్రించుట తెలిపి శ్రీ రాజారావుగా రన్నారు:

"ఆంధ్రసారస్వతములో అనువాదములు విశేషమగుట అవాంఛనీయము. ఆంధ్రప్రదేశ్ హద్దులను దాటి ఆంధ్ర సాహిత్యము ప్రసరింపకుండుటకు ఇదియే హేతువు. ఆ హేతువుచే తాను స్వతంత్ర రచనకు ఉపక్రమించుట జరిగిన"దని శ్రీ రాజారావుగారన్నారు.

శ్రీయుతులు డాక్టర్ రామారావు, మంగిపూడి కృష్ణమూర్తిగారలు "మధూదయ" గ్రంథప్రాశస్త్యాన్ని గూర్చి ప్రసంగించారు.

అధ్యక్షుడు శ్రీ పి. కృష్ణమూర్తి "మధూదయము" శ్రీకాకుళమండలమునకు వరప్రసాదమై ఆంధ్ర సాహిత్యమున మహోన్నత స్థానమందగలదని ఆశించారు.

కాకినాడ హిందీప్రేమీమండలి

కాకినాడ, జనవరి 20:— శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షతన 17 వ హిందీ ప్రేమీ మండలి సాధారణ సభ్య సమావేశం జరిగినది. కార్యదర్శి నివేదిక చదివిన తరువాత గత సంవత్సరపు ఆదాయ వ్యయ లెక్కలను ఆమోదించుట, కొత్త కార్యవర్గపు ఎన్నిక జరిగినది. మండలికి శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షులుగాను, శ్రీ దంటు భాస్కరరావు ఉపాధ్యక్షులుగను, శ్రీ ఉప్పలపాటి రామనాథం కార్యదర్శిగను, శ్రీ కస్తూరి సుబ్బారావు, శ్రీ కటారి రామచంద్రరాజు గార్లు సహాయ కార్యదర్శులుగను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

స్వతంత్రవర్తన సర్వత్రా "శ్రీ రామ రక్ష"

హరిజనులకు ఆచార్య భన్సాలీ హితవు

ఇందరు, జనవరి 20:— ఆంధ్రరాష్ట్ర హరిజన సేవక సంఘ యాజమాన్యాన ఆంధ్రరాష్ట్రంలో సంచారం చేస్తున్న ఆచార్య భన్సాలీ ఇక్కడకు వచ్చి, కృష్ణాజిల్లా హరిజన సేవక సంఘ అధ్యక్షుడు శ్రీ కొడాలి ఆంజనేయులు ఇంట, భాస్కరపురంలో మకాంచేశారు. వారికి అతిథులుగా వున్నారు. వీరివెంట శ్రీ చెరుకువాడ వెంకటనరసింహం, శ్రీ ఉటుకూరి వరసింహారావు, వచ్చారు.

నిన్న ఉదయం స్థానిక హరిజన కార్యకర్తలు, శ్రీ గంటసల్లి వెంకట్రామయ్య, శ్రీ వేంపాటి చిరంజీవరావు, సెంటుమేరీ మిడిల్‌స్కూలు హరిజన బాలికా హాస్టలు నిర్వాహకులు శ్రీ జోసెఫ్‌రత్నం ప్రభృతులు శ్రీ భన్సాలీని దర్శించారు.

మనవిశేఖరి దర్శించగా ఆచార్య భన్సాలీ, అంటరాని తనము, హరిజనోద్ధరణ కార్యక్రమాలనుగూర్చి మాట్లాడుతూ, ఆంధ్రదేశం నలుమూలలా సంస్కరణోత్సవం వెల్లివిరియుచున్నదని, నాలుగైదు సంవత్సరాలలో అంటరానితనం పూర్తిగా తుడిచిపెట్ట బడగలదని, యీ ప్రాంత పరిస్థితి తమకు సంతృప్తిని కలిగించిందని, ముందుతరం యీ ప్రాంతాన అంటరాని తనమునేది ఉండేదా? అని ఆశ్చర్య పొగలరని, తెలిపారు. ఆంధ్రదేశావగల అతిథి సత్కారమును వారు మిక్కిలి స్తుతించారు. నిన్న ఉదయం ఆచార్య భన్సాలీ వారిబృందం కిరపండరిక్షేత్రం, చిలకలపూడికి వెళ్లి శ్రీ పాండురంగస్వామి దర్శనం చేసుకున్నారు. క్షేత్రనిర్మాతలు భక్తనరసింహంగారు హరిజనబాలికలనువెంటతీసుకువెళ్లినఆచార్యభన్సాలీకిని వారిఅనుచరులకూ హృదయపూర్వక స్వాగతమిచ్చి, క్షేత్రపురాణం వినిపించి క్షేత్రము నలుమూలలా చూపించి దేవదర్శనం చేయించి తీర్థప్రసాదాలను అందించారు.

సాయంకాలంశ్రీభన్సాలీవారిసహచరులూపైన పేర్కొనిన మాచవరంలోని బాలికా మాధ్యమిక పాఠశాలనూ, దానికి అనుబంధముగా నడుపబడుచున్న హాస్టలునూ దర్శించి తమ సంతృప్తిని వెల్లడించారు. రత్నం దంపతులనూ ఉపాధ్యాయ వర్గమునూ అభినందించారు.

బాలికలను ఉద్దేశించి, హరిజన సమస్యఅనే మచ్చను హిందూ సంఘంనుండి తుడిచివేసే ప్రయత్నాలు హరిజనులైన యువతీ యువకులుకూడ తమవంతు చేయూతనియ్యాలనీ, వారు ముఖ్యముగా తమనడవడికలను తీర్చిదిద్దుకుంటూ, సంఘముతో కలిసి పోగల విధముగా అలవాట్లు మార్చుకోవాలనీ, స్వతంత్రవర్తన సర్వత్రా "శ్రీరామరక్ష"అని హితబోధ చేశారు. రాత్రికి వారు తిరిగి విజయవాడ వెళ్లారు.

తూర్పు గోదావరిజిల్లా చేనేత కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

రాజమండ్రి, జనవరి 20— తూర్పు గోదావరి జిల్లా చేనేత కాంగ్రెసు కార్యవర్గ సమావేశం రాజమహేంద్రవరంలో సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కాద అప్పారావు అధ్యక్షతన 17 వ జరిగింది.

ఆంధ్ర చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఇనుమర్తి వీరభద్రరావు కూడా సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ వీరభద్రరావు సమావేశాన్ని ప్రారంభిస్తూ "చేనేత పరిశ్రమను కష్టపరంపరలు ఎదుర్కొంటున్నాయని, గత సంవత్సరమంతా బట్ట విక్రయం లేక్క పరిశ్రమ మాంద్యాన్ని ఎదుర్కొన్న దనీ ఈ కష్టంనుంచి బైటపడకముందే నూలు ధరల సమస్య నేడు పారిశ్రామికులను నిరుద్యోగులను గావించే తీవ్రరూపాన్ని పొందినదనీ, ఆరుమాసాల క్రిందట 20 నంబరు 40 నంబరు, నూలు ధరలు పెట్టె రు. 16, రు. 23.50 వుండగా నేడు రు. 24 రు. 32 వున్నదనీ, నూలు ఎగుమతులవల్ల దేశంలో నూలుకు ఏర్పడిన కొరత కారణంగా మిల్లువారికిలభించిన అధికలాభాపేక్షయే నేటి ధరల పెరుగుదలకు కారణంగాని వేరే కారణం లేదని, నేటి పత్తి ధరలతో కూడా మిల్లువారికి 20,40 నంబర్ల మాల్లపెట్టె రు. 15.50, రు. 23 కంటె ఎక్కువ కిట్టుబాటు కావని, నూలు ధరలు చుక్కలను చూస్తున్నప్పటికీ చేనేత బట్టకు ఏమాత్రం కూడా ధర పెరగనందున శ్రామికులకు ఈ కఱవురోజుల్లో నెలకు పది రూపాయలు కూడా మజూరీ కిట్టుబాటు కావడం లేదని, పైగా పెద్దధరల నూళ్లతో బట్ట నేయుంచుటకు సహకార సంఘాలూ, మాస్టరు వీవర్లూ జంకుతున్నందున పారిశ్రామికులు నిరుద్యోగులు అగుచున్నా"రని అన్నారు.

"విదేశాలకు నూళ్ల ఎగుమతులను నిషేధించుట, వర్తకులు నూళ్లను నిలువచేయకుండా అత్యవసర చర్యలను గైకొనుట, విదేశాలకు పత్తి ఎగుమతులను నిషేధించుట, నూలు వ్యాపారాన్ని సహకారసంఘాల వరం చేయుట—మున్నగు చర్యలను ప్రభుత్వం సత్వరంగా తీసుకొని నూలు ధరలను అదుపులోనికి తీసుకొనిరావాలనీ, లేనిచో పారిశ్రామికులలో నిరుద్యోగం వ్యాపించి, పరిస్థితులు విషమరూపాన్ని పొందే ప్రమాదం కల"దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కార్యనిర్వాహకవర్గం నూలుధరల పరిస్థితులను, ఇతర సమస్యలను చర్చించారు.

నూలు ధరలు అకారణంగా
శ్రామికులు నిరుద్యోగానికి
నూలు ఎగుమతులను
నూళ్లను నిలువచేసే
వ్యాపారమునున్నం
మున్నగు చర్యలను
లను అదుపులోనికి
కోరుతూ చేనేత
రాష్ట్రపచింది.
లను జరగాలంటే
చేనేత 16 లక్షల
సంఘ ఈ సం
విద్యా ముఖ్యంగా
కార్యక్రమాలకు

బ్రాడీపేట రైలు లైనుమీద వంతెన

ఫిబ్రవరిలో ప్రారంభించే సూచిక

గుంటూరు, జనవరి 20:— స్వర్గీయ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటాన్ని కౌన్సిల్ హాలులో ఆవిష్కరించుటకు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును కోరుతూ, నిన్న రాత్రి డాక్టర్ రావిపూడి సుబ్బారావుగారి అధ్యక్షత జరిగిన పురపాలక సంఘ సభలో తీర్మానించారు.

శ్రీ ప్రకాశం చిత్రపటాన్ని శ్రీ వై. వి. ఎల్. నరసింహారావు పురపాలక సంఘానికి బహూకరించారు.

ఈరోజు గుంటూరులో బ్రాడీపేటవద్ద రైలు లైనుమీద కట్టిన రు. 10 లక్షల వంతెనను ఫిబ్రవరిలో ప్రారంభిస్తారని తెలియవచ్చింది. ఈవంతెన నిర్మాణం పూర్తిఅయినప్పటికి ఏదో ఒక మంత్రిగారికోసంవాయిదావడటంవలనప్రజలు నానా ఇబ్బందులకు గురియగుచున్నారు. వంతెనకు విద్యుద్దీపాలు ప్రక్కన రోడ్లు పూర్తిచేయవలసి యున్నది.

క్యాస్టోఫిన్ (రిజిష్టర్డు)
ప్రతి ప్యాకెట్టు క్యాస్టర్ ఆయిల్ యుక్త చాక్‌లెట్ ప్రతి ప్యాకెట్టు
స్వాదిష్టమైన చాక్‌లెట్ భేదిమందు

డాక్టరుగా వుండండి!
ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిష్టర్డు కాలేజినుండి డిప్లమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్ నకు వ్రాయండి.
INDIAN HOMEOPATHIC COLLEGE,
(APV) Jullundur City.

BCM
ఎలాస్టిక్
మాంటిల్సు
ఉపయోగించండి.

శ్రేష్ఠమైన రకం.
తక్కువధర.
దీర్ఘ కాలం మన్నునది.
గ్యారంటీకలది
తయారుచేయువారు:
బెంగుళూరు కెమికల్
బెంగుళూరు — 12.

VOG means Varieties


రక్తదోషాంతక్
APHALI
నానా కాలములంనుంచి
రక్త పరిశుద్ధతకు
ప్రఖ్యాతిగాంచిన నమ్మికగల ఔషధము
తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ, లి., అహమద్‌నగర్
AYD. 59,3 TE
EVEREST
ఏక్ స్టాకిస్టులు: శ్రీ దుర్గా డ్రగ్ స్టోర్స్, గాంధీనగరం, విజయవాడ-2. ఫోను నెం. 1063

అమ్మకం పన్ను సవరణ బిల్లు

శ్రీ రోశయ్య నిశిత విమర్శ

హైదరాబాదు, జనవరి 18—

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి యజమాన్య పంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ కె. రోశయ్యగారు ఇలా ఒక ప్రకటన చేస్తున్నారు:

అసలు ఈ అమ్మకంపన్ను అనేది 1939 అక్టోబరులో ... రాష్ట్రంలోనూ కలసియుండగా ప్రారంభమైంది. నాటి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారిగారు నాటికి 0—4—0 రూ. కొన్ని వస్తువుల అమ్మకం పన్నులు విధిస్తూ శాసనం ప్రవేశపెట్టారు. దాంతో దక్షిణ భారతంలోని వర్తకలోకం సమాలోచించుకొని అనేక రీతులలో తమ వ్యతిరేకతను వ్యక్తపరిచారు. రాజగోపాలాచారిగారు వర్తకుల వందరను సమావేశపరచి, పన్నులు చెల్లించేది ప్రజానీకం — మిమ్ము అర్థించేది పసూలుపరచిపెట్టమని మాత్రమేనని సమాధానపరచ యత్నించారు. అప్పట్లోనే మేమావు శ్రైవ వణిక్ ప్రముఖులు కొందరు జీతభత్యం లేని ఈ చాకిరి మాకెందుకు? మేము అన వసరంగా నిందలకు లోనుకావలసివస్తుందని భయమందేహాలను వెలిబుచ్చారు. కాని వీరి వ్యతిరేకం పనిచేయలేదు. చట్టం అయిపోయింది. ఉదాహరగా ఈ అమ్మకంపన్ను చట్టం అనేక మార్పులకు చేర్పులకు గురిఅయింది. అమ్మకం పన్ను రేటు 100 కి 4 అ. నుండి రు 2 దనుకను, కొన్నికొన్నింటిలో అనేక పేరులతో నాటికి రు 10 దనుక పెరిగిపోయింది. రేటు ఎంతా అనేది నిజంగా వర్తకులకు సంబంధించిన ప్రశ్నకాదు. అందువలన ఎప్పుడు ఎంత పెంచినా ఎవరూ వ్యతిరేకించలేదు. ...లోని ఏ వర్గం చేయని పనిచేస్తున్నారు. అదే ప్రజానీకంనుండి పన్నులు వసూలు పరచి ప్రభుత్వానికిజమకట్టుటదేశాదాయమునుపసూలు పరచుటలో తోడ్పడి, తద్వారా జరుగు దేశాభివృద్ధిచూచి దీంట్లో మన శ్రమకూడ కలసి వున్నదికదాయని సంతసిద్దామనే కోర్కెతో మాత్రమే పని చేస్తున్నారు. పీరి వి అనేకులు అనేక రీతుల్లో విమర్శిస్తున్నారు. పన్నులు ఎగనామంచేసి తామే దిగమింగుచున్నారని వర్తకులకొన్ని మూకవుమ్మడిగా విమర్శిస్తున్నారు. అలా పన్నులు ప్రభుత్వ ఖాతాన వసూలుచేసి ప్రభుత్వ బొక్కసములలో జమకట్టనివారు ఎవరూ లేరని నేననటంలేదు. వారిని వంచకులని అనవని నాకోర్కెకాదు. అలాంటివారిని వేరుగా చూడండి. మంచివారిని సగౌరవంగా చూడండనిమాత్రమే! అలాంటివారు నిజంగా దేశద్రోహులే. వారు శిక్షార్హులుకూడ. కాని ఒక్క విషయము గమనార్హం. అలాంటివారు నాటికి ఎంతమంది వున్నారు? వారిని కట్టుదిట్టంచేసే దారికి మార్గమేమిటి? అనే విషయాన్ని అన్వేషించాలి. ... ప్రోత్సాహింప ... ఇదిచూచి వారి పంథానార్జుకొని వక్రమార్గంలో నడువ నేమకట్టుగలరు. ఏ శాసనం అమలుజరగాలన్నా ముందు హృదయ పరివర్తన అవసరం. అది లేనినాడు ఏ శాసనం చేసినా నిజంగా నిరుపయోగమే. సూక్ష్మంలో చెప్పాలంటే మేము కోరేది విజాయితీ వర్తకానికి ప్రోత్సాహం మాత్రమే!

ఇలాంటి ప్రోత్సాహం యీరోజు ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది వర్తకజనులలో ఎంతమందికి అందుబాటులో ఉంది. ఈ వ్యాపారుల సంవత్సర టర్నోవరుల నిర్ణయములో వారు (అధికారులు) అనుసరించే విధానాలే వేరు. వ్యాపారులుంచే కొనుగోలు, అమ్మకంగా చూడరు వీరు. అధునాతనమైన సైంటిఫిక్ విధానాలతో లెక్కలు కట్టుతున్నారు. ఇలా విధానం ఆచరణయోగ్యమైనది కాదు. దీంతో వర్తకం చాలావరకు దెబ్బతినిపోవుచున్నది. రాష్ట్రా ద యా భి వృ ద్ధి కి దోహదపరచే ఆలోచనలు ఎపుడు ఎవరినుండివచ్చినా ప్రతిఒక్కరూ హర్షించాల్సిందే. కానీ, ఆ మార్గాలు ఒక వర్తకమును, కనీసం ఒకవ్యక్తిని కూడా దెబ్బతీసేవిగా మాత్రం వుండరాదు. దేశాభివృద్ధిపట్ల ఆసక్తి తెలుగు వర్తకులకు కూడా గాఢంగా వుంది. ఇట్టి దేశాభిమానంలో వారు ఎవ్వరికీ తీసిపోరు.

ప్రభుత్వం ఇటీవల గెజెట్‌లో కొన్ని సవరణలు ప్రజాభిప్రాయం నిమిత్తం ప్రకటించినది. యీ నూతన సవరణలో అతి ముఖ్యమైనవి కొన్ని వున్నవి. వాటిలో నగదు తనిఖీ ఒకటి. నగదు తనిఖీ అంటే అమ్మకం పన్ను శాఖాధికారులు వ్యాపారులవద్ద వుండే నగదు పుస్తకములలో చూపిన ప్రకారం ఉందో లేక హెచ్చు తగ్గులున్నదో తనిఖీ చేయుట అని అర్థం. యీ నూతన సవరణ బిల్లు రూపం దాల్చితే క్రిందనుండి పై అధికారి వరకూ ఈ శాఖలోనివారికి నగదు తనిఖీ అధికారం లభ్యమౌతుంది.

ఇంకొక సవరణతో ప్రభుత్వం యీమధింపు జరిగిన విధానాలలోని మంచి చెడులను గురించి



ంపబడింది.

భారతదేశాన్ని సందర్శించేందుకు సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్ జనవరి 20 న న్యూఢిల్లీ విచ్చేయగా, ఆ రోజు సాయంత్రం భారత ప్రధాని నెహ్రూ ఆయనతో సమావేశం జరిపిన దృశ్యం. చిత్రంలో (కుడిప్రక్కన) శ్రీ వొరోషిలోవ్, (మధ్య) శ్రీ నెహ్రూ, సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ కొజ్లోవ్

ఆచ్ఛిక శబ్దాల కూర్పులో శేషశాస్త్రి అందెవేసిన చెయ్యి

రాయలసీమ సాహిత్య పరిషత్తుసభలో ప్రశంస

ప్రొద్దుటూరు, జనవరి 20: మహాకవి శ్రీ గడియారం వేంకటశేషశాస్త్రి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడుగా నియమించబడిన సందర్భంలో రాయలసీమ సాహిత్య పరిషత్తు ఘనమైన సన్మాన సభను 17 న ఏర్పాటు చేసింది. సన్మానసభ శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో జరిగింది. శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులుగారు అధ్యక్షతవహించారు.

శ్రీ వి. కొండారెడ్డి సభను ప్రారంభిస్తూ, అష్టదిగ్గజాల వంటివారు ఒకచోట సమావేశమగుట పట్ల తమ ఆనందాతిశయాలను వెలిబుచ్చారు. కవులను, పండితులను శాసన సభలకు నియమించుటలో గొప్ప విశిష్టత గలదని, వారి విజ్ఞానం, అనుభవం పురస్కరించుకొని చట్టాలను రూపొందించుటకు యెంతైనా ప్రయోజనముండగలదని, కవులపాత్ర శాసనసభలలో మిక్కిలి ఆవశ్యకమని వడిరారు. పూర్వము సారస్వతపోషణ రాజులపై ఆధారపడి యుండినది కాని నేడు ప్రజల ఆదరాభిమానములకు లోబడి యున్నదని పేర్కొన్నారు. సారస్వత పరిషత్తును నెలకొల్పుటయందు శాస్త్రిగారి ప్రముఖపాత్రను ప్రశంసించారు.

శ్రీ యస్. జగన్నాథరావు, శ్రీయుతులు పి. వి. రంగారెడ్డి, బి. యస్. రాజు, డాక్టరు యం. వి. యస్. శర్మ, డాక్టరు యం.యస్. శర్మ గార్లు శ్రీ శాస్త్రిగారి ప్రతిభను గొనియాడారు.

శ్రీ వేంకటశేషశాస్త్రి సమావేశ కర్తలను అభినందిస్తూ, వారు చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతను తెలియజేశారు. ఒకనాడు రాయలసీమలోని కవులు, పండితులు ఒక పరిషత్తు అవసరమని యేకకంఠముతో కోరగా, ఆ ఆశయాన్ని నెరవేర్చుటకై తాము ప్రముఖపాత్ర వహించినామని, రాయలసీమ సాహిత్య పరిషత్తు నెలకొల్పుటలో ఒకపాత్రధారియై నందున, పరిషత్తు నిర్వాహకులు పుత్సాహంతో యీ కార్యక్రమం యేర్పాటుచేసి యుండుట ముదావహమని, మున్ముందుకూడా యిలాంటి వుత్సాహాన్ని చూపగలరన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

కవి, కవిత్వం రాజకీయాలకు పరస్పరసంబంధము కలదని సెలవిచ్చారు. ఇందులో తాత్కాలిక సత్యం కొంత, శాశ్వతసత్యం కొంత కలదని కూడా స్పష్టీకరించారు. కవులకు, రాజకీయాలకు సంబంధం లేదని అనుకొనవచ్చునని, విశ్వంలో కవికూడా ఒకడుగా వుంటూ, మంచి చెడ్డలను ఆకళింపు చేసుకుంటూ, తన అనుభవాన్ని, అనుభూతిని చెప్పక వుండలేడన్నారు. "కావ్యం యశసేర్థకృతే వ్యవహార విదే...." అని కావ్య ప్రయోజనాన్ని పెద్దలు సెలవిచ్చినారని, తాను ఒక కావ్యమును లోకమున కందజేసినాడని, దానిమంచి చెడ్డలు నిర్ణయించు పని సహృదయ లోకమునకు సంబంధించినదని, ఎవరో ఒకరు "ఇది బాగు" అని చెప్పిన మాట పురస్కరించుకొని పొవలసిన పద్ధతి అక్కర లేదని, శ్రీ శాస్త్రి తాము రచించిన శివభారతమును గురించి పలికిన ప్రశంసావాక్యములకు సమాధానం జెప్పారు.

ప్రజలలో సాహిత్య చైతన్యం కల్గించుటకు విరివిగా పరిషత్తులు స్థాపించి సాహిత్య సేవ చేయాలని పుద్బోధించారు.

శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యులు గారు ఇలా అన్నారు: "ఆంధ్రదేశంలో వెళ్ళిపిళ్ళ శాస్త్రిగారు — తిరుపతి శాస్త్రిగారు ఒక విప్లవమును తెచ్చినారు. కవిత్వం ప్రజల నిత్యజీవిత వస్తువని చాటినారు. తెలుగు భాషకు మహత్తర సేవజేసి, ప్రజా సామాన్యానికి పంచిపెట్టినారు. గత దశాబ్దంలో వారివలెనే కవిసింహ శ్రీ రాజశేఖర శతావధానిగారు, శ్రీ గడియారం శేషశాస్త్రిగారు సాహిత్య ప్రపంచంలో గొప్ప సేవ చేసినారు. వారి కవిత్వంలో అవధాన కవిత్వం లేకపోవడం చాలా చిత్రం. కవికి సాధన సంపత్తి అవసరం. ఇవి వారిలో వారి కవిత్వంలో నిండి నిబిడీకృతమై యున్నవి.

"శ్రీ శాస్త్రిగారు తమదశాబ్దంలో అద్వితీయమైన కవితా రచనా పాకసిద్ధి సాధించినారు. శతావధానులైన తిరుపతికవులు అనాడు ఆంధ్రదేశంలో కవిత్వం సర్వజనీనం గావించారు. కాని వారి కవిత్వం అవధానాదుల యందు విశేషించి భాసించినదేకాని కావ్య సౌందర్యాన్నందు కొనలేదు. శ్రీ శేషశాస్త్రి మరల తిక్కన వలె కావ్యరచన చేసి అనంతకీర్తి గడించారు.

"లోకమున అనేకులు 'తిక్కనకు శిష్యులు' అనబడువారున్నారు. కాని, ఒక్కరుకూడా తిక్కన పరిధి సమీపించినవారు కారు. తెనుగు పదములసేవ, అచ్చిక శబ్దమున సుందరమైన కూర్పు తిక్కనయందు వలె శ్రీ శాస్త్రిగారి రచన యందే గలదు. శాస్త్రిగారు తిక్కనను సమగ్రముగ జీర్ణించుకున్న మహాకవి. తిక్కన భారతం తర్వాత "శివభారతం" అంతటి గ్రంథం. తిక్కనవలెనే కవిత్వాన్ని చక్కగ నడపగల్గిన దిట్ట.

"ఒకనాడు రాజులు కవులనుగౌరవించినారు కారణం రాజులు చదువుకున్నవారు — లేదా కవిత్వమునందు అభిమానం కలవారు. ప్రజాప్రభుత్వము అనుకుంటున్న యీ కాలములో ప్రభుత్వం సభ్యులను యెన్నుకొనడం లాంఛనప్రాయమే. ఈనాడు నేను శాస్త్రిగారిని కవిగా ప్రశంసించుటయేగాని, కౌన్సిలు సభ్యులుగా అయినందుకు గౌరవించడంకాదు.. సాహిత్యానికి యిదివరకే సేవచేసినారు నా దృష్టిలో "శివభారత" గ్రంథముద్వారా చేసిన సాహిత్య సేవను గుర్తించడం అవసరం."

సాహిత్యపరిషత్తు కార్యదర్శి శ్రీ జి. రామచంద్రారెడ్డి శాస్త్రిగారికి శాలువను బహూకరించి సత్కరించారు. డాక్టరు యం. వి. యస్. శర్మగారు కూడా శాస్త్రిగారికి శాలువనిచ్చి గౌరవించారు.

శ్రీ గంగిరెడ్డి అభివందనాలతో కార్యక్రమం సమాప్తమయింది.

ఈ కార్యక్రమంలో బాలకవి శ్రీ యస్. రాజన్న, శ్రీ జి. రామచంద్రారెడ్డిగార్లు యెక్కువ శ్రద్ధాసక్తులు చూపి తోడ్పడ్డారు.

తీర్పు చెప్పే అధికారం న్యాయస్థానాలకు లేకుండా చేయతలపెట్టినది. ఈ ప్రతిపాదన వర్తకుల ప్రాథమికహక్కులకే భంగకరమైనది. ఈ పై ఆలోచనలను ప్రజాసామాన్యం నిశితంగా పరిశీలించి నట్లయితే విజిస్థితిఅర్థం కాగలదు. ప్రభుత్వం పాడికుండవంటి వ్యాపారవర్గమును పమ్ముచేయటం ఏ మాత్రం సమంజసం కాదు. ప్రజాస్వామ్య సూత్రాలకు, మానవుని ప్రాథమిక హక్కులకు భంగకరమైన యీ రకపు ఆలోచనలు ప్రభుత్వం వెంటనే విడనాడి అమ్మకం పన్ను చట్టాన్ని ప్రజారంజకంగా సవరింపగోరుచున్నాను.

కర్నూలు వైద్య కళాశాల

స్థానాలు 75 నుంచి 100 వరకు పెంచబడే సూచన

కర్నూలు, జనవరి 20:— కర్నూలు వైద్య కళాశాలలోని స్థానాలను 1960 జులై నుండి 75 నుంచి 100 కి పెంచే ప్రతిపాదనలను పంపుమని కళాశాల అధికారవర్గానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు పంపిందని కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ సి. వెంకట రామయ్య తెలియబరిచారు.

వైద్య కళాశాలలో విద్యార్థులను నూరు మందిని ప్రవేశ పెట్టుకునేందుకు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ అధికార్లు ఆమోదిస్తారని ఆశిస్తున్నారు.

కళాశాల ఆవరణలో కొన్ని భవనాలను నిర్మించాలనే పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేయవలసి ఉంది.

గుంటూరు హిందూ హైస్కూలు ఉత్సవం

గుంటూరు, జనవరి 19:— శ్రీ ఏకా ఆంజనేయులు హిందూకాలేజీ హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘ దశమ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవంచేస్తూ వచ్చే సంవత్సరంలో ఈ పాఠశాల శతాబ్ది ఉత్సవ సందర్భంగా ఇక్కడ చదివిన పూర్వవిద్యార్థులు కనీసం అయిదు లక్షల రూపాయలు వసూలు చేసి వారి మాతృసంస్థ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు.

ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ రాయప్రోలు లింగన సోమయాజి పాతవిద్యార్థి ఒక్కొక్కరివద్దనుంచి రూ 5 చొప్పున వసూలు చేసే యెడల కనీసం రూ 25, 000 వసూలు చేయుట చాలా సులభమని ఆ ధనం పూర్తి విద్యార్థుల పేరట ఒకబ్లాకు కట్టవచ్చని సూచించారు.

ఇదివరలో పనిచేసిన ప్రధానోపాధ్యాయుల ఛాయాచిత్రాలను ఒకచోట పాఠశాలలో యుంచిన కొత్తగా వచ్చేవారికి ఆదర్శప్రాయంగా యుంటుందని చెప్పారు.

సుమారు 1,000 మంది పూర్వ విద్యార్థులు వార్షికోత్సవానికి హాజరయినారు. సంఘ అధ్యక్షుడు శ్రీ వై. కె. ఎస్. ప్రకాశరావు సభికులకు స్వాగతం చెప్పారు.

సంఘ కార్యదర్శి శ్రీ పి. ఆర్. ఏకా వార్షిక నివేదిక సమర్పిస్తూ ఈ సంఘం 1951 లో స్థాపించారని, అప్పటినుంచి ప్రముఖులైన శ్రీయుతులు వల్లూరి బసవరాజు, టి. టి. కృష్ణమాచారి, కొత్త రఘురామయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి మొదలగువారు ఈ వార్షికోత్సవాలలో పాల్గొన్నారని చెప్పారు.

శ్రీయుతులు కస్తూరి హనుమంతరావు, హిందూకాలేజీ హైస్కూలు హెడ్‌మాస్టరు ఎస్. వెంకటేశ్వరరావు, మాజేటి గురవయ్య హైస్కూలు హెడ్‌మాస్టరు, కుమారి లలిత, బండ్లమూడి హనుమాయమ్మ గరల్స్ హైస్కూలు హెడ్‌మాస్టరు పాతవిద్యార్థులకు స్వాగతంచెప్పారు.

పాలకవర్గం తరపున శ్రీ తూనుగుంట్ల నాగభూషణం స్వాగతం చెబుతూ, ప్రభుత్వం ఒకటినుంచి మూడవఫారం వరకు పరిహారం ఇచ్చినప్పటికీ ప్రతివిద్యార్థిమీద నెలకు 50 నయాపైసలు నష్టపడుతుందని, మొత్తం ఖర్చు ఇవ్వాలని ఇటీవల హైస్కూలులో ప్రారంభించిన ఇంజనీరింగు వ్యవసాయం, సెక్రటేరియల్ కోర్సులవల్ల సంవత్సరానికి రూ 7, 500 బడ్జెటులోటు వస్తున్నదని; ఆది ప్రభుత్వం ఇవ్వాలని, లేనియెడల ప్రత్యేకంగా ఆయావిద్యార్థుల వద్దనుంచి వసూలు చేయుటకు ఉత్తర్వులీయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధ్యాయులవేతనాలు పెంచేవిషయంలో ప్రభుత్వం తగిన సహాయం చేయాలని పాలకవర్గం ఇచ్చేస్థితిలో లేదని అన్నారు.

శ్రీయుతులు కె. వి. రెడ్డి, ఏ. వి. పున్నయ్య శ్రీహరిరావు మొదలయినవారు మాట్లాడారు. నూతన సంవత్సరానికి ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు:

శ్రీ కర్నూరపు రామకృష్ణమూర్తి అధ్యక్షులు, శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఉపాధ్యక్షులు, శ్రీ పి. ఆర్. ఏకా కార్యదర్శి, శ్రీ డి. వి. సత్యనారాయణ సహాయకార్యదర్శి.

డాక్టరు కె. సదాశివరావుగారు శ్రీ హనుమచ్ఛాస్త్రి గారి ఛాయా చిత్రపటమును బహూకరించగా సభాధ్యక్షునిచే ఆవిష్కరించబడినది. శ్రీ బి. శ్రీనివాసరావు ఛాయాచిత్రాన్ని చిత్రించారు.

ఉదయం ఆటలు, పాటలు జరుపబడి, బహుమతులు పంచిపెట్టబడినవి. రాత్రి నాటకాలు ప్రదర్శింపబడినవి.

ఈ సంవత్సరంనుంచి కాలేజీ, హైస్కూలులకు కలిపి హిందూకాలేజీ, హైస్కూళ్ళ పూర్వ విద్యార్థిసంఘాన్ని స్థాపించాలని నిర్ణయించారు.

రేడియో రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమాలు

విజయవాడ, జనవరి 22 :— రిపబ్లిక్ దినోత్సవంనాడు (26 న) విజయవాడ రేడియో కేంద్రం ఈ క్రింది ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నది.

ఉదయం 7—15 బ్యాండు వాయిద్యం— జగ్గయ్యపేట కాశింసాహెబ్ బృందం, మధ్యాహ్నము 1—30 కి, రాత్రి 8కి కోకా సత్యవతి: గాత్రం, రాత్రి 10 గంటలకు నేదునూరి కృష్ణమూర్తి గాత్రం.

సాయంకాలం 6—45 కు పైడిపాటి సుబ్బరామశాస్త్రి సంగీత రూపకం "విజయభారతి": మధ్యాహ్నం 1 గంటకు మహిళా కార్యక్రమం. కె. అన్నపూర్ణ, ఏ. వి.వేకానందదేవి, అల్లాడి అన్నపూర్ణ, వై. దమయంతి" పురోగతి" శీర్షిక క్రింద చర్చ. మధ్యాహ్నం 2 గంటలకు పిల్లలకు ప్రత్యేక కార్యక్రమం: ఏడిద కామేశ్వరరావు, రాత్రి 7—45 ఆంధ్ర జానపద గేయాలు—ప్రయాగ నరసింహశాస్త్రి.

వెనుకబడిన తరగతుల వ్యవహారాల శాఖామంత్రుల సమావేశం

మదరాస్, జనవరి 21 — వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖకు అధ్వర్యం వహించే రాష్ట్ర మంత్రుల సమావేశం ఢిల్లీలో జనవరి 31 వ తేదీన జరుగుతుంది.

వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించిన ద్వితీయ ప్రణాళికా కార్యక్రమాలు, అభివృద్ధి సమస్యల మంత్రులు చర్చిస్తారు.

ఆంధ్ర యాజ్ఞవల్క్య సంఘం, గుంటూరు, వార్షికోత్సవాలం 1960 ఫిబ్రవరి 10, 11, 12 తేదీలలో వరంగల్ జిల్లా సంగెం గ్రామంలో జరుగుతాయి.

చైనా దురాక్రమణ చర్య

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ నిరసన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) రాజమండ్రి, జనవరి 21:— మెక్ మోహన్‌రేఖను భారత-చైనా సరిహద్దుగా అంగీకరిస్తూ, చైనావారు మన భారత భూభాగంలోకి చొచ్చుకురావడాన్ని నిరసిస్తూ భారతదేశ రక్షణ విషయంలోనూ, గౌరవప్రతిష్ఠలను కాపాడడంలోనూ భారతప్రభుత్వం తీసుకునే ప్రతిచర్యను బలపరుస్తూ పురపాలకసంఘం అత్యధికసంఖ్యాకుల ఆమోదంతో ఒక తీర్మానాన్ని చేసింది.

భారత-చైనా సరిహద్దుసమస్యపై చైనా చర్యలు నిరసించుటకు మున్సిపల్ కౌన్సిలులోని నేషనల్ మున్సిపల్ ఫ్రంటు సభ్యులు కోరినప్రకారం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం 19 న సాయంకాలం పురపాలక సంఘాధ్యక్షుడు నిడమర్తి వెంకట నరసింహంగారి అధ్యక్షతను జరిగింది.

బేరి ముత్యాలరెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ క్రింది తీర్మానాన్ని శ్రీ అమ్మిన వీరభద్రుడుగారు బలపరిచారు.

కమ్యూనిస్టుచైనా ఒకవంక పంచశీలసూత్రాలను అంగీకరిస్తూ, భారతదేశమైత్రినికోరుతూ, మరోవంక తమపట్ల సుహృద్భావంతో అత్యంతమైన మైత్రితో మెలగుతూవున్న మన భారతదేశపు భూభాగాలను అక్రమంగా ఆక్రమించుకొనడాన్ని, మన గస్తీ పోలీసుదళాలపై తుపాకులుకాల్చి చనిపోయినవారినీ, మిగిలినవారినీఅపహరించుకొనిపోవడాన్ని, వారి స్వాధీనంలోవున్నప్పుడు మన గస్తీదళాన్ని తీవ్రమైన బాధలకు గురిచేయడాన్ని కౌన్సిలరువారు నిరసిస్తూ భారతప్రధాని ఈ సందర్భంగా తగు చర్యను తీసుకోవాలనీ, వారికి యీ కవున్సిలువారి పూర్తి సహకారం వుంటుందనీ హామీ యిస్తున్నారు.

ఈ తీర్మానంపై తీవ్ర వాదోపవాదాలు జరిగినపిమ్మట వోటింగుకు పెట్టగా, ఈ తీర్మానానికి అనుకూలంగా 13, వ్యతిరేకంగా 17 వోట్లతో వీగిపోయింది.

తరువాత అధికార పార్టీఅయిన పౌరసమితి తరుపున శ్రీ కర్రిరామారావురెడ్డి ప్రతిపాదించగా శ్రీ గొర్రెల అప్పలస్వామి బలపరిచారు. యీ క్రింది సవరించిన తీర్మానం అనుకూలంగా 17 వోట్లు, వ్యతిరేకంగా 13 వోట్లతో నెగ్గింది. రెండువోటింగులలోనూ చైర్మన్ పాల్గొనలేదు.

"మెక్‌మోహన్‌రేఖను భారత చైనా సరిహద్దుగ కౌన్సిలు అంగీకరిస్తూ, చైనావారు మన భారత భూభాగంలోకి చొచ్చుకురావడాన్ని నిరసిస్తూ భారతదేశ రక్షణ విషయంలోనూ, గౌరవ ప్రతిష్ఠలను కాపాడటంలోనూ భారతప్రభుత్వం తీసుకునే ప్రతిచర్యనూ యీ కౌన్సిలు బలపరుస్తున్నది"

శ్రీయుతులు వి.ఎల్. ఎన్. వెంకట్రామయ్య, బేరి ముత్యాలరెడ్డి, అమ్మిన వీరభద్రుడుగార్లు నేషనల్ మున్సిపల్ ఫ్రంటువారు ప్రతిపాదించిన మొదటితీర్మానాన్ని, శ్రీయుతులు జి.ఎస్. బాలాజీదాస్, ఏలూరి సూర్యారావు,చిట్నూరి ప్రభాకర చౌదరి, శ్రీమతి నేదునూరి శేషమ్మగార్లు పౌర సవరణ తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు.

మేదరం జాతరకు 3 లక్షల యాత్రికులు

ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు జరిగే జాతరకు ఏర్పాట్లు

హైదరాబాద్, జనవరి 21:— వరంగల్లు జిల్లాలోని మేదరం గ్రామంలో ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు జరిగే మేదరం జాతరకు సుమారు 3 లక్షల మంది జనం వస్తారు. గత వారం వరంగల్లు కలెక్టరేటులో జరిగిన జిల్లా అధికారుల సభలో యీ యాత్రకు చేయవలసిన ఏర్పాట్లనుగురించి తుదినిర్ణయాలు చేశారు. ఈ సభకు జిల్లా కలెక్టరు మొహసిన్ బిన్ హబీబ్ అధ్యక్షత వహించారు.

యాత్రికుల సౌకర్యార్థం, ప్రస్తుతం వున్న బావులను మరమ్మతు చెయ్యాలనీ, క్రొత్తగా బావులను త్రవ్వించాలనీ నిశ్చయించారు.

ప్రజారోగ్యం, పారిశుధ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటారు. ప్రణాళిక యొక్క వివిధ రీతులను తెలిపే ఈ ప్రదర్శనను కూడా యీ సందర్భంలో ఏర్పాటు చేస్తున్నారు.

నగరి తిరునాళ్ళు

నగరి, జనవరి 18:— ఇచ్చట ప్రతి సంవత్సరం జరిగే కొండచుట్టు తిరునాళ్ళు, అతి వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో చుట్టుపట్లనున్న దేవాలయంలోని ఉత్సవ విగ్రహాలను అలంకరించి మేళవాయిద్యాలతో తీసుకొనివచ్చి, దేవాలయ మర్యాదలతో, కొలువులుతీర్చి ప్రజలకు దర్శనమిచ్చి తీసుకొని వెళ్ళారు.

ముఖ్యంగా ఈ ఉత్సవంలో అగ్రతాంబూలం పుచ్చుకొంటున్న నారాయణవనం గ్రామంలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర్లు పాల్గొనకపోయినందులకు ప్రజలలో తీరని అసంతృప్తిని, నిరుత్సాహాన్ని కలిగించింది.

ఈ ఉత్సవంలో వేలకొలది ప్రజలు పాల్గొన్నారు.

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సభ

జనవరి 23 నుంచీ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 21:— జనవరి 23 నుంచి ఇక్కడ జరిగే అఖిలభారత రాష్ట్ర ఉద్యోగుల మహాసభలో ప్రభుత్వోద్యోగుల కనీసవేతనాలుసుస్థిరపరిచేవిషయమై ఆలోచనలు జరుగుతాయని, ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. సంఘం సాధారణ కార్యదర్శి శ్రీ శ్రీరాములు నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకునే విషయం కూడా చర్చిస్తారని ఆయన తెలిపారు.

మూడురోజుల పాటు ఈ మహాసభ అన్ని రాష్ట్రాలలోని మొత్తం 67 లక్షల ప్రభుత్వోద్యోగుల తరపున 700 మంది ప్రతినిధులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జాతీయ సంస్థను స్థాపించే విషయం, ప్రజాస్వామ్య పద్ధతుల్లో పనిచేసే విధానాలు,హక్కులు, బాధ్యతల పునర్వ్యవస్థీకరణ విషయం కూడా ఆలోచిస్తారు.

ఈ మహాసభ, ఆంధ్రప్రదేశ్ నాన్‌గజిటెడ్ వుద్యోగులలోని 5 వర్గాల ఆధ్వర్యం క్రింద జరుగుతుంది. ఈ సభకు లోక్‌సభ సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రారంభిస్తారు.

ప్రభుత్వం పూనుకున్న జాతీయ ప్రణాళికల దృష్ట్యా ఇప్పటి పరిపాలనా విధానం శక్తివంతంగా లేదనీ, సామర్థ్యాన్ని పెంపొందించేందుకూ, సత్వరం పనులను తెమిల్చేందుకూ యీ విధానాన్ని మార్చవలసిన అవసరం ఎంతైనా వుందనీ శ్రీ శ్రీరాములు తెలిపారు. "ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి గుమాస్తా రోజుకు రెండుగంటలు వ్యక్తిగత రిజిస్టరును నిర్వహించేందుకు వృథా చేస్తున్నారు. ఈ రిజిష్టర్లను వారాని కొకసారి పై వుద్యోగిపరీక్షిస్తాడు. పక్షాని కొకసారి ఇంకా పై వుద్యోగి పరీక్షిస్తాడు. మాసాని కొకసారి శాఖాధికారి పరీక్షిస్తాడు. అధికారి, వుద్యోగి అనే యీ పాత భావం ఇంకా ఇప్పటికీ సమసిపోక, అందరూ భాగస్వాములం అనే భావానికి స్థానం లేకుండా పోతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మనమంతా ఒకటి అనే భావం అత్యవసరం. ప్రస్తుత విధానంలో కృత్రిమమైన అవధులతో వుద్యోగులు 500 తరగతులుగా విభాజ్యమైపోయారు" అన్నారు శ్రీ శ్రీరాములు.

కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా

ఖమ్మం, జనవరి 18— ఖమ్మం తాలూకా చిరుమర్రి గ్రామానికి చెందిన ముగ్గురు కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ పామినేనిభయ్య, పంపెట ఆదెయ్య, కాకేపల్లి అప్పయ్య గారలు ఆ పార్టీకి రాజీనామా విస్తూ కాంగ్రెసు పార్టీ సభ్యత్వం ఇవ్వవలసినదిగా గోకినేపల్లి మండల కాంగ్రెసు అధ్యక్షులకు లేఖ వ్రాశారు.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 22:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	146.25
ఇండియన్ ఇనుము	రు.	22.08
బంగారం (మాఘం)	రు.	133.31
వెండి (మాఘం)	రు.	215.00
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	760.00
ఆముదాలు (మే)	రు.	172.00
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	207.50
లిన్‌సీడ్ (మే)	రు.	34.75
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	151.00
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		22.09

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 22:—

వేరుశనగ (531 సౌనుల బారువ)	
కోరమండల్	205.00 నుండి 206.00
పీనట్	202.00 నుండి 203.00
వేరుసెనగనూనె (500 సౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడి	379.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరుపత్తూరు) ఆముదాలనూనె (500సౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 సౌనుల డబ్బా)	
క్విలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 సౌనుల బస్తా)	26—75

మద్రాసు బులియన్ మార్కెట్టు

మద్రాసు, జనవరి 22:—

సావరిన్ (చిల్లర ధర)	85-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	135-14-0
మూసా బంగారంరెడీ (తులం)	133-0-0
వెండికడ్డీరెడీ (100 తులాలు)	218-0-0
,, (చిల్లరధర 1 తులం)	2-3-6

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 22:—

	రూ. నయాపై.
బంగారం మూసా	132.50
సావరిన్	85.00
వెండి 100 తు.	212.00
వెండి 1 తు.	2.12

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 22:—

బంగారం రెడీ	రు 134—12—0
,, ఫార్వర్డు	133—10—0
వెండి రెడీ	214—11—0
,, ఫార్వర్డు	215—7—0
సావరిన్	83—8—0



THE PREMIER NATIONALIST TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND CHITTOOR

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 24
10 పేజీలు వెల: 13 నయాపైసలు
విజయవాడ: ఆదివారం
24-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

లడఖ్‌లో పురావస్తు పరిశీలన

శ్రీనగర్, జనవరి 23:— కాశ్మీరులో 12 వేల అడుగుల ఎత్తునగల లడఖ్ జిల్లాలో వచ్చే వేసవినుంచి పురావస్తుశాఖ, ప్రాచీన వస్తువులను గురించిన చారిత్రకవిశేషాలను కనుగొనటంతోపాటు భారతదేశంలోని ఈ భాగం చరిత్రను కనుగొనటానికిగాను రాతిపలకలు, శిల్పాలుకూడ సేకరించ నున్నారు.

చైనా ఆహ్వానంపై బర్మా ప్రధాని శ్రీ నెవిన్ పెకింగ్ పయనం

సరిహద్దు పరిష్కారంపై చైనాతో చర్చలు సాగించడమే నెవిన్ ప్రయాణానికి కారణమట

కమ్యూనిస్టు సానుభూతిపరులు బర్మా పార్లమెంటుకు అధికంగా ఎన్నుకోబడేందుకు చైనా పన్నిన పన్నాగం కావచ్చునని ఊహ

రంగూన్, జనవరి 22—

చైనా - బర్మా సరిహద్దు వివాదాన్ని చర్చించడానికిగాను బర్మా ప్రధానమంత్రి జనరల్ నెవిన్, విదేశమంత్రి ఉ చాన్ నేటిరాత్రి పెకింగ్ వెళుతున్నట్లు అధికార ప్రకటన జరిగింది.

బర్మాలో పర్యటిస్తున్న భారత పత్రికా విలేఖరులకు ఈ విషయాన్ని బర్మా యుద్ధతంత్ర కార్యాలయ ఉపాధ్యక్షుడైన బ్రిగేడియర్ ఆంగ్ గ్యీ వెల్లడించారు. ఈయనకూడా బర్మా ప్రధాన మంత్రి వెంట పెకింగ్ వెళుతున్నారు.

బర్మా ప్రధాన మంత్రి వెంట వెళుతున్న ఇతరులలో అటార్నీ—జనరల్, విదేశకార్యదర్శి, కొద్దిమంది ఇతర ఉద్యోగులు వున్నారు.

జాతీయ ఎన్నికలకు పూర్వమే బర్మా ప్రధాన మంత్రి రంగూన్ తిరిగి వస్తాడనుకుంటున్నారు. ఈ ఎన్నికలు ఫిబ్రవరి ఆరవతేదీన జరగాలని నిర్ణయమై వుంది.

సరిహద్దు వివాదంపై బర్మా, చైనాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు చాలా జరిగాయి. బర్మా ప్రధానమంత్రి, తదితరుల ప్రస్తుత పర్యటన చైనా ప్రభుత్వపు ఆహ్వానంపై జరుగుతున్నది.

పార్టీలకు అతీతమైన జనరల్ నెవిన్ ప్రభుత్వము సరిహద్దు వివాద పరిష్కారానికి కృషి చేస్తున్నది. జనరల్ నెవిన్ ఇటీవల చైనా ప్రభుత్వానికి కొన్ని గట్టి సూచనలు చేసినట్లు తెలుస్తున్నది. ఈయన చేసిన సూచనలు ప్రాతిపదికగా ప్రధానులిద్దరి మధ్య చర్చలు జరుగుతాయి.

ఈ సూచనల వివరాలు తెలియకపోయినప్పటికీ, ఇవి చాలావరకు బర్మా మాజీ ప్రధాన మంత్రి ఉ ను మూడు సంవత్సరాల క్రిందట పెకింగ్ వెళ్ళినప్పుడు ఆయనకు, చైనా ప్రధాన మంత్రి శ్రీ చౌ న్—లై కి మధ్య జరిగిన ఒప్పందం పద్ధతిలో వున్నాయని తెలుస్తున్నది.

ఈ రెండు దేశాల మధ్య సరిహద్దు వివాదం నాలుగు మండలాలకు సంబంధించినది. ఉత్తరాన మెక్ మోహన్ రేఖకు, తూర్పున గాలమ్, కాన్గాంగ్, మా అనే మూడు గ్రామాలకు, వీటికి దక్షిణాన వున్న నామాన్ ప్రాంతానికి, యూనాన్ సరిహద్దు షాన్ రాష్ట్రానికి సంబంధించిన ఈ వివాదం.

సరిహద్దు వివాదం విషయంలో బర్మావైఖరి, తాను చిన్నదేశం గనుక బలిష్ఠమైన చైనావంటి దేశంతో తనకు శాంతియుత పరిష్కారం జరగాలన్నట్లు కనిపిస్తున్నది. సరిహద్దు వివాదంవిషయంలో బర్మాపట్ల చైనా సాంత్వన పూర్వకంగా వున్నట్లు బర్మావర్గాలవల్ల తెలుస్తున్నది. బర్మాపట్ల చైనా అవలంబిస్తున్న సాంత్వన వైఖరిని బట్టి చూస్తే, ఇండియాపట్ల చైనా వైఖరికి తాను ఆశ్చర్యపోతున్నానని బర్మా ఉద్యోగి ఒకాయన అన్నారు.

ఉను మూడు సంవత్సరాల క్రిందట చైనా వెళ్ళినప్పుడు, చైనా, బర్మా ప్రభుత్వాలు రెండూ ధ్రువపరిచే షరతులుగాని తాత్కాలిక ఒప్పందం కుదిరింది. అది ఈ దిగువవిధంగా వుంది. (1) దీఫక్ కనుమనుంచి ఇజూరాజీ వరకు మెక్‌మహాన్ రేఖను చైనా ప్రభుత్వం గుర్తిస్తుంది. (2) నువారు ఒకవంద చదరపుమైళ్ళ విస్తీర్ణమున్న నామ్వాన్ నిర్దేశ మండలాన్ని శాశ్వతంగా కవులు కివ్వడం. ఇది భారతో సమీపానవున్నది. ఇది బర్మా స్వాధీనంలో వున్నది. దానిని రద్దు చేయడం. (3) చైనా ప్రభుత్వం తమవని వాదిస్తున్న హిపావ్, గాలం, కాంగుఫాంగు గ్రామాలను చైనాకు తిరిగి అప్పగించడం. చైనా వాదనను బ్రిటిష్ ప్రభుత్వం కూడా కాదనలేదు.

ఈ ఒప్పందాన్ని స్వల్పమైన మార్పులతో పూర్తి పర్చడం ప్రస్తుత సంప్రదింపుల సందర్భాన బహుశా జరుగుతుంది.

సర్దుబాటు నామ్వాంగు విషయంలో బహుశా జరుగుతాయి. ఈ మండలంలో కాచిన్, షాన్ రాష్ట్రాలను కలుపుతూ బర్మా ప్రభుత్వం ఒక రోడ్డును నిర్మించింది. ఈ రెండు స్వపరిపాలిత రాష్ట్రాలమధ్య సంబంధాలకు ఈరోడ్డు అతి ముఖ్యం కావడంవల్ల దానిని స్వాధీనంలో వుంచుకోవాలని బర్మా చాలా అనుకుంటున్నది. ఇది కవులకు పుచ్చుకున్న ఒక భూభాగంలో వున్నది. ఈ కవులుకు పుచ్చుకున్నందుకుగాను బర్మా నామమాత్రపు మూల్యం చెల్లిస్తుంది.

ఇంతకుపూర్వం జరిగిన సంప్రదింపుల సందర్భాన కావ్వాన్ మండలాన్ని శాశ్వతంగా కవులు కివ్వడానికి చైనా ప్రభుత్వం అయిష్టతను చూపింది. స్వతంత్ర చైనా తన భూభాగంలో కొంత భూభాగాన్ని శాశ్వతంగా కవులు కివ్వడం గౌరవప్రదమైన చర్య ఏమీ కాదని చైనా ప్రభుత్వం వాదిస్తున్నది. కాని, యూనాన్‌రాష్ట్రాని అనుకునివున్నషాన్ రాష్ట్రంలో వేరొకచోట

(మిగతా 2 వ పేజీలో)

పార్టీ రాజకీయాలకు అతీతులై కృషి చేయండి

పురపాలక సంఘసభ్యులకు శ్రీ అయ్యంగార్ హితవు

హైదరాబాద్, జనవరి 22—

పరిపాలనా వ్యవహారాలలో పార్టీ రాజకీయాల ప్రమేయంవుండరాదనీ, పురపాలక సంఘసభ్యులు పార్టీ రాజకీయాలకు అతీతులై సమిష్టిగా కృషి చేసినట్లైతే పౌరుల పురోభివృద్ధికి తోడ్పడగలరని లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ వేడుక్కడ అన్నారు.

నేటి సాయంత్రం సికిందరాబాద్ వైహూ గార్డెన్స్‌లో శాసనసభల అధ్యక్షులకు, తనకు జంట నగరాలు చేసిన సన్మానం సందర్భంలో ఆయన పై విధంగా పేర్కొన్నారు.

జిల్లా పరిషత్‌లూ, పురపాలక సంఘాలూ విజయవంతంగా పనిచేయటంమీదనే ప్రజాస్వామ్య విధానం విజయం ఆధారపడివున్నదనీ, జంటనగరాల కార్పొరేషన్‌లు పరస్పరం సహకారం నెరపుకొంటూ సమష్టి ప్రయోజనాభివృద్ధికై కృషి చేయటం తనకు సంతోషాన్ని కలిగిస్తున్నదనీ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

సోవియట్ అధ్యక్షుడు శ్రీ వారోషిలోవ్ 21 న రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మాగాంధి సమాధిమీద పూలగుచ్ఛాన్ని ఉంచారు. ఆ సమీపాన ఒక మొక్కనాటి, నీళ్ళుపోసినప్పటి చిత్రం.

ఆల్జీరియాలో ఫ్రెంచి సేనాని బర్తరఫ్

తాను స్వయంగా ఆల్జీరియా వెళ్లనున్నట్లు డీగోల్ ప్రకటన

మాజీ ప్రధాని బిదా షది రోజులపాటు ఆల్జీరియా పోకుండా నిషేధాజ్ఞ

పారిస్, జనవరి 23 :—

ఆల్జీరియాలో కొందరు మితవాద యూరోపియనులు, సైనికాధికారులు తన అధికారాన్ని సవాలుచేస్తూండడాన్ని ఎదుర్కొనాలని జనరల్ చార్లెస్ డిగోల్ నిన్న నిర్ణయించుకున్నారు. ఆల్జీరియాలో ఫ్రెంచి సేనానాయకుడైన జనరల్ మాసూను ఆ పదవినుంచి తొలగించారు. వచ్చే వారంలో తాను స్వయంగా ఆల్జీరియాకు వెళ్లనున్నాననికూడా ఆయన ప్రకటించారు

ఎన్నీ సభలలో ఉన్నత స్థాయిని సేనానులు మంత్రులు, ఉన్నతోద్యోగులతో జరిగిన సమావేశానంతరం ఫిబ్రవరి 5 వ తేదీ ఆల్జీరియాకు స్వయంగా వెళ్ళనున్నానని ఆయన ప్రకటించారు. ఆయన పర్యటన చాలారోజులపాటు సాగుతుందని అధికారులు అన్నారు.

అక్కడ ఆయన సౌర, ఉద్యోగులను ప్రజాప్రతినిధులను కలుసుకుని ప్రస్తుత పరిస్థితిని గురించి వారితో చర్చలుజరుపుతారు.

ప్రభుత్వాధికారాన్ని తాను పూర్తిగా అమలు జరుపనున్నాననీ, అందుకు ఈ దిగువ చర్యలు తీసుకొననున్నాననీ, ఆయన అన్నారు. తీవ్ర మితవాదులకు నాయకుడు కావాలని ప్రయత్నిస్తున్న మాజీప్రధానమంత్రి ఎం. జార్జిస్‌బిదాను రానున్న పదిరోజులలోనూ ఆల్జీరియాకు పోకుండా నిషేధించడం ఉద్రిక్తతను చల్లబరచడం, ఆర్థికాభివృద్ధి, సాంఘికాభ్యుదయం, ముస్లింల పురోభివృద్ధికై 1960 లో తీవ్రకృషి జరుగుతుందని ఎన్నీసభ సమావేశానంతరం విడుదలచేసిన ప్రకటనలో వుంది.

ఈ ప్రకటనలో యింకా యిలా వుంది.

1959 సెప్టెంబరు 16 వ వ్యయంనిర్ణయ సిద్ధాంతాన్ని ప్రకటించినప్పుడు ప్రాస్తువిధానాన్ని జనరల్ డిగోల్ ఏవిధమైన సంశయానికీ తావులేకుండా ప్రకటించారు. దీనిని ప్రభుత్వం అనుసరించింది. పార్లమెంటు ఆమోదించింది.

ఉద్రిక్తత చల్లబడి, శాంతిభద్రతలు ఏర్పాటుజరిగి, ఆర్థిక పునరుజ్జీవనానికి అవసరమైన కాలాంతరం ఆల్జీరియాప్రజలు స్వేచ్ఛగా తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకోవాలనేది ఈ విధానపు ప్రధాన లక్ష్యం.

ఈ నిర్ణయంలో మార్పు ఉండదు.''

స్థానికసంస్థలకు ఎన్నికలు 1960 లో జరుగుతాయి. ప్రధాన ఆర్థిక, సాంఘిక సమస్యలను పరిశీలించి, ప్రతిపాదనను రూపొందించడానికిగాను పార్లమెంటు సభ్యుల ప్రతినిధులతోనూ, స్థానిక సంస్థల ప్రతినిధులతోనూ పురపాలకసంఘ ప్రతినిధులతోనూ, కూడిన ఒక సంఘసమావేశాన్ని ప్రభుత్వం పారిస్‌లో ఏర్పాటుచేస్తుంది.

''హింసాయుత చర్యలను, దాడులను, పరింత శీఘ్రంగా అణచివేయడానికి గాను పరిస్థితులకు అనుకూలమైన అసాధారణ న్యాయవిధానాన్ని ప్రవేశపెట్టడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం అప్పుడు తీసుకుంటుంది.

ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ఇండియా సాధించిన విజయాలు

సోవియట్ అధ్యక్షుడు వారోషిలోవ్ ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 22:—

భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను, సంస్కృతిని పెంపొందించుకోవడంలో సాధించిన విజయాలను ప్రశంసిస్తూ అంతర్జాతీయ రంగంలో నిర్దిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఇండియా వహిస్తున్న అధికతర పాత్రను సోవియట్ యూనియన్ అమిత సంతృప్తితో గమనిస్తున్నదని ప్రెసిడెంట్ వారోషిలోవ్ నేటిరాత్రి యిక్కడ పేర్కొన్నారు.

భారత దేశాధ్యక్షుని గౌరవార్థం తను ఇక్కడ అశోకా హోటల్‌లో చేసిన విందులో రష్యా అధ్యక్షుడు శ్రీ వారోషిలోవ్ ప్రసంగించారు.

ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ తన సమాధానంలో అంతర్జాతీయ సామరస్యాన్ని, శాంతి శక్తులను పెంపొందించడంద్వారా యుద్ధ నివారణకి సోవియట్ ప్రభుత్వం జరుపుతున్న కృషిని ప్రశంసించారు.

సోవియట్ యూనియన్ తనకు తానై సైనిక శక్తిని తగ్గించుకొనడం ద్వారా శాంతి త్వరలో తన చిత్తశుద్ధిని నిరూపించిందని కూడ ప్రెసిడెంట్ ప్రసాద్ పేర్కొన్నారు.

విజ్ఞాన శాస్త్ర రంగంలో సోవియట్ యూనియన్ సాధించిన విజయం మహాద్భుతమని డాక్టర్ రాజేంద్రప్రసాద్ అభివర్ణిస్తూ ఇలా అన్నారు :

''మీరు విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర రంగాలలో సాధించిన అభ్యుదయాన్ని పారిశ్రామిక, వ్యవసాయిక, విద్యా రంగాలలో, మానవ జీవితానికి సంబంధించిన పెక్కు ఇతర శాఖలలో ఆచరణలోకి తీసికొని వచ్చారు. మీ గొప్పదేశ భౌతిక సంపదను అభివృద్ధిపరచారు. ఇతర దేశాలకు అది ఒరవడి కాగలదు.''

పారిశ్రామిక రంగంలో ఇండో—సోవియట్ సహకారాభివృద్ధి గురించి ఇద్దరు అధ్యక్షులు ప్రస్తావిస్తూ ఉభయదేశాల ప్రజల సంక్షేమార్థం అట్టి సహాయ సహకారాలు మరింత వృద్ధి పొందగలవని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ వారోషిలోవ్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :

''పారిశ్రామిక సంస్కృతి నిర్మాణంలో స్వతంత్ర భారతదేశానికి సోవియట్ యూనియన్ వీలైనంతవరకు సౌహార్దహితంగా సహాయం చేస్తున్నది. విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర రంగాలలో విజయాలను బుద్ధిపూర్వకంగా పంచుకొంటున్నాము. సోవియట్ యూనియన్, ఇండియాల పరస్పర శ్రేయస్సు దృష్ట్యా సాంస్కృతి సంబంధాలు పెంపొందించుకొంటున్నాము.

సోవియట్ యూనియన్ సాధించిన విప్లవాత్మకమైన విజయాలను గురించి, సంస్కరణల గురించి ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ వ్యక్తపరచిన అభిప్రాయాల విషయమై ప్రెసిడెంట్ వారోషిలోవ్ ప్రస్తావిస్తూ ఇలా అన్నారు :

''మీ మాటలు వినడానికి మేము సంతోషిస్తున్నాము. కార్మికవర్గం సంక్షేమం నిరంతరం అభివృద్ధి చెందుతున్నదై మహాశక్తివంతమైన ప్రపంచ దేశాలలో ఒకటిగా మాదేశాన్ని రూపొందించడంలో ధైర్య సాహసాలు గల సోవియట్ ప్రజలు విజయాన్ని పొందారు.

సోవియట్ యూనియన్ నేడు ఉన్నతమైన, నిజమైన మానవతా దృక్పథంగల సంస్కృతితో, అభివృద్ధి చెందిన విజ్ఞాన శాస్త్రాలతో, ప్రపంచ మంతట ప్రసిద్ధికెక్కిన పెక్కుమంది విజ్ఞాన శాస్త్రజ్ఞులతో వర్ధిల్లుతున్నది.

''మా ప్రజలకు తమ శక్తియందు విశ్వాసం కలదు. తాము కోరిన మార్గంలో వారు దృఢ విశ్వాసంతో పురోగమిస్తున్నారు. శాంతియుతమైన కృషిలో నిమగ్నులై వున్న మా ప్రజలు ప్రపంచంలోని ప్రజలందరితో శాంతి స్నేహాలతో జీవించాలని కోరుతున్నారు. స్వేచ్ఛాయుతమైన స్వతంత్ర భారతదేశ పునర్నిర్మాణంలో సోదర భారత ప్రజలు, భారత రిపబ్లిక్ నాయకులు అట్టి విజయ పరంపరను పొందవలెనని మేము హృదయపూర్వకంగా కాంక్షిస్తున్నాము.'

వారోషిలోవ్ తీరని కోరిక

తాజమహల్‌ను సందర్శించి, దాని సౌందర్యానికి ముగ్ధులైన సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ వారోషిలోవ్ ఒకతీరని కోరికతో నేడు ఢిల్లీకి తిరిగి వచ్చారు.

సోవియట్ ప్రెసిడెంట్ తాజమహల్‌ను సందర్శించేటప్పుడు గోపురాలకు వెళ్ళే మెట్ల

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ వారోషిలోవ్‌కు కొలది అస్వస్థత

న్యూఢిల్లీ, జనవరి 23:—

నేటి ఉదయం కొంచెం అస్వస్థత చేసిన సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ వరోషిలోవ్‌కు ఇవ్వాళ సాయంత్రం కొంత స్వస్థత చేకూరినట్లు ఇక్కడ ప్రకటించారు. నేడు విశ్రాంతి తీసుకోవడంతో రేపటికి ఆయనకు పూర్తిగా స్వస్థత చేకూరగలదని భావిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ నేటిమధ్యాహ్నం రాష్ట్రపతి భవనంలోని విడిదికి వెళ్ళి ప్రెసిడెంట్ వరోషిలోవ్‌ను కలుసుకొని కుశలమరసివచ్చారు.

భిలాయ్ ప్రయాణం రద్దు

న్యూఢిల్లీ, జనవరి 23 :—

ఇవ్వాళ భిలాయ్ సందర్శించేందుకు వెళ్ళవలసియున్న సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్ కొలదిఅస్వస్థత కారణంగా తన ప్రయాణాన్ని రద్దుచేసుకొన్నారు.

స్వల్పంగా జ్వరం వలన అస్వస్థత చెందిన శ్రీ వొరోషిలోవ్ రాష్ట్రపతి భవనంలో విశ్రాంతి పుచ్చుకుంటున్నారు.

సోవియట్ అధ్యక్షుని మిగతా పరివారమంతా ఇవ్వాళ ఉదయం విమానంలో భిలాయ్‌కి బయలుదేరి వెళ్ళారు.

పరివారంలో ఒక సభ్యురాలైన శ్రీమతి ఫరుత్సేవా మద్రాసు వెళ్ళింది.

న్యూఢిల్లీ, జనవరి 23—

1960—61 సంవత్సరానికి మద్రాసు రాష్ట్ర ప్రణాళికావ్యయం మొత్తం రు. 37.5 కోట్లుగా ఉంచటానికి ప్లానింగు కమీషన్ ఆమోదించింది.

జిల్లా పరిషత్తులు:

ప్రత్యేక ఇంజనీరింగు శాఖ అనవసరం

రహదార్ల చీఫ్ ఇంజనీరు శ్రీ దురానీ ప్రసంగం

హైదరాబాదు, జనవరి 23:—

పంచాయితీసమితి కార్యక్రమాలను, పరిషత్ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఒక ప్రత్యేక ఇంజనీరింగుశాఖను ఏర్పాటు చేయాలనే సూచనను నేడు రహదార్ల ప్రధాన ఇంజనీరు, ఆంధ్ర ప్రదేశ్ రహదార్ల ఇంజనీర్ల సంఘాధ్యక్షుడు అయిన శ్రీ ఎస్. దురానీ ప్రతిఘటించారు.

ఈ సంఘ నాలుగవ వార్షిక సమావేశం నేడు ఇక్కడ జరుగుతూంది. ఈ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ దురానీ ఆ శాఖ ఒకటి ఏర్పడితే చేసినపనే తిరిగి చేయవలసి వస్తుందన్నారు. అనవసరంగా సిబ్బంది పెరుగుతుందనీ, అంచనాలను మంజూరు చేయటంలో ఇది ఏవిధంగాను ప్రభుత్వానికి సహాయపడదనీ, శ్రీ దురానీ చెప్పారు. రహదార్ల శాఖ ఏర్పడక పూర్వం, ఏర్పడిన పిమ్మట సాంకేతిక సిబ్బంది జిల్లా బోర్డుల పనులను, తాలూకా బోర్డుల పనులను చూస్తూ ఉండిరన్నారు. కార్య నిర్వహణలో ఎట్టి ఇబ్బందీ అపుడు కలుగలేదన్నారు. విడివిడిగా ప్రభుత్వ పనులకు ఒక శాఖ, జిల్లాబోర్డు పనులకు మరొక శాఖ ఏర్పడిన పిమ్మట చేసిన పనే తిరిగి చేయటం, ఆయోమయ స్థితి ఏర్పడటం జరిగాయనీ, ఇది చూచి ప్రభుత్వం శాఖలను తిరిగి వ్యవస్థీకరించిందనీ శ్రీ దురానీ ఉదాహరణ పూర్వకంగా చెప్పారు. అనుభవాన్ని బట్టి చూస్తే మరో ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయటం మంచిది కాదన్నారు.

అంచనాల మంజూరులో జరిగే ఆలస్యం శాఖలలోని ఉద్యోగులకు అధికారాలను బదలాయిస్తే తొలగి పోగలదని శ్రీ దురానీ సూచించారు. పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తుల పనులను రహదార్ల శాఖకు వప్పగిస్తే నిర్వహణ సక్రమంగా సాగిపోగల దన్నారు. పంచాయితీ ఇంజనీరింగు శాఖలో పనిచేసే సిబ్బందిని రహదార్ల శాఖలో కలిపి వేయవచ్చు నన్నారు. దీని వలన ప్రభుత్వానికి రెండు లక్షల రూపాయలు సాలుకు కలిసిరాగల వని శ్రీ దురానీ చెప్పారు.

1957 నుంచి 1959 వ సంవత్సరం లోపల భారతీయపత్రికలలో విజ్ఞానశాస్త్రాలపై భారత ప్రముఖులు వ్రాసిన ఉత్తమ వ్యాసాలకు ఒక్కొక్కదానికి 2,500 రూపాయల చొప్పున బహుమతుల నివ్వడానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించింది.

శాసన సభాపతుల సమావేశం సమాప్తి

హైదరాబాద్, జనవరి 23—

మూడురోజులనుంచి ఇక్కడ జరుగుతున్న శాసనసభాపతుల సమావేశం నేటితో సమాప్తమైంది.

సమావేశానికి లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతవహించారు. ఒక్క కేరళను మినహాయించి దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభాపతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఈసారి సమావేశాన్ని మైసూరులోను, ఆ తర్వాత సమావేశాన్ని ఉత్తరప్రదేశ్‌లోను జరపటానికి నిర్ణయించారు. వచ్చే సంవత్సరం శాసనసభాపతుల సమావేశాన్ని తమ రాష్ట్రంలో జరపవలసిందిగా పై రెండు రాష్ట్రాల శాసన సభాపతులు ఆహ్వానించారు.

శాసనసభా సెక్రటేరియట్ల స్వాతంత్ర్యం గురించి, మాజీ పార్లమెంటు శాసనసభ్యులకు పింఛను ఇవ్వటం గురించి, ప్రతిపక్షాలకు, ప్రతిపక్షాల నాయకులకు శాసనసభలలో ఎలాంటి సౌకర్యాలకు హక్కులుగలవు అనే విషయంగురించి నేటి సమావేశంలో చర్చించారు. శాసనసభల నిర్వహణకు సంబంధించిన పలుసమస్యలను గురించి కూడ వీరు చర్చించారు.

వారోషిలోవ్ పౌరసన్మాన దృశ్యాలకు టెలివిజన్ ప్రసారం

న్యూఢిల్లీ, జనవరి 23 :—

జనవరి 24 వ తేదీ ఆదివారంనాడు లాల్ ఖిల్లాలో సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ వరోషిలోవ్‌కు పౌరసన్మానం జరిగినప్పుడు ఆ మహోత్సవాన్ని ఆలిండియా రేడియో టెలివిజన్ శాఖ ప్రసారం చేస్తుంది. యీ కార్యక్రమ ప్రసారం ఆనాడు సాయంత్రం 5—25 గంటలకు ప్రారంభమవుతుంది.

ఇండియాకు మరొక విమాన నిర్మాణ కేంద్రం

కాన్పూర్‌వద్ద ఎయిర్ మార్షల్ ముఖర్జీచే శంకుస్థాపనోత్సవం

కాన్పూరు, జనవరి 23 :—

ఇక్కడకు 6 మైళ్ల దూరంలోవున్న చాకేరీలో విమానాలను ఉత్పత్తి చేసే డిపోకు భారత వైమానిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు ఎయిర్ మార్షల్ ముఖర్జీ నేడు శంకుస్థాపన చేశారు.

ఈ డిపో 'ఏరో—748' రవాణా విమానాలను ఉత్పత్తి చేస్తుంది. అంచెలవారీగా అమలు చేయబడే రు. 80 కోట్ల ప్రణాళిక పూర్తి అయినట్లయితే ఈ డిపో దేశంలో విమానాలను ఉత్పత్తిచేసే పెద్దకేంద్రాలలో ఒకటి అవుతుంది. సంవత్సరానికి 3 విమానాలు ఈ డిపోలో ఉత్పత్తి అవుతాయి.

ఎయిర్ మార్షల్ ముఖర్జీ ఇక్కడకు రాగానే వారికి ఎయిర్ వైస్ మార్షల్ హరిజిందర్ సింగు స్వాగతమిచ్చారు.

ఆంధ్ర మద్రాస్ సరిహద్దు చట్టం

హైదరాబాద్, జనవరి 23—

ఆంధ్రప్రదేశ్—మద్రాస్ (సరిహద్దు సవరణ) చట్టం 1959, ద్వారా సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని 1960 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ఆచట్టం అమలులోకి వస్తుందనికేంద్రప్రభుత్వంప్రకటించింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి

నరోత్తమరెడ్డి, వి. బి. రాజులపేర్లు

హైదరాబాద్, జనవరి 23 :—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షపదవికి శ్రీ వి. బి. రాజు శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి గారల పేరులు ప్రముఖంగా వినవస్తున్నవి.

ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతం వ్యక్తి కావటంచేత ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవి తెలంగాణా వ్యక్తికి ఇయ్యాలని కాంగ్రెసు హైకమాండు భావిస్తున్నట్లున్నది. శ్రీ వి. బి. రాజు, శ్రీ నరోత్తమరెడ్డి ఇరువురు తెలంగాణా వారే.

పి. సి. సి. అధ్యక్ష ఎన్నికను ఏకగ్రీవంగా జరపడంకోసం శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ డి. సంజీవయ్య గారలు సమాలోచనలు జరుపుతున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నుకోవటం కోసం ప్రదేశ్ కాంగ్రెసు సంఘం సర్వసభ్య సంఘం ఫిబ్రవరి 14 వ తేదీని ఇక్కడ సమావేశం కానున్నది.

గ్రామదాన గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వాల అప్పు

డెవలప్‌మెంట్ కమీషనర్ల సభ

గ్రామదాన గ్రామాలలో స్థిరాస్తులులేని పేదకిని అనువుగా ఆ గ్రామాలలోని గ్రామసభలకు అప్పులు ఇయ్యాలని రాష్ట్రప్రభుత్వాలకు కమీషనర్ల సమావేశం నేడిక్కడ అంగీకరించింది

ప్రభుత్వం అప్పుగా ఇచ్చిన ధనాన్ని గ్రామసభలు ఆయా గ్రామాలలో స్థిరాస్తులులేని పేదలకు అప్పుగా ఇయ్యటంకోసం ఈ సౌకర్యం కలిగించారు.

కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే సమావేశానికి అధ్యక్షతవహించారు. గ్రామదాన గ్రామాలలోని పేదలకు సహాయం చేయవలసిన ప్రత్యేక బాధ్యత ... చట్టి ... లకు కేట ... ఉండాలనీ, తలకొక్క వసతి చేసింది.

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను రూ. నయా పై.	పోష్టుద్వారా రూ. న. పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిషం

ఐదు ప్రశ్నలు వ్రాసి కవరులోవేసి పేరు సీలువేసి పంపిన కవరు విప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరుతోసహా చేర్చి వి. పి. చేయుటకు రు. 2/—
శ్రీ దేవీ ప్రసన్న, బెంగుళూరు—2.

కావలెను

పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రఫిష్టులుగను, వైయర్‌లెస్ ఆపరేటర్లుగను, అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను శిక్షణపొందేనిమిత్తం ఎస్.ఎస్.ఎల్.సి. లేదా హెచ్. ఎస్. సి. ప్యాస్ లేక ఫెయిల్ అయిన స్త్రీ, పురుష అభ్యర్థులు కావలెను.
రిటయిర్ రైల్వే స్టేషన్ మాస్టర్లు ద్వారా శిక్షణ ఇవ్వ బడును.
30 న. పై. తో దరఖాస్తు చేయండి.
Principal, Bharat Technical Training Institute, Tilak Road, Hyderabad.

ఇండియాలో అంతటా ప్రజాదరణ పొందిన "గోయల్" బ్రాండ్, కత్తెరలకు, రేజర్లకు అనుభవము గల డిస్ట్రిబ్యూటర్లు, ట్రావెలింగు ఏజంట్లు కావలెను.
GOEL STEEL WORKS, Railway Road, MEERUT.

శ్రీ రాజా హైస్కూల్ తుని, తూ.గో. జిల్లా. (ఏ) సెకండరీ గ్రేడ్, ట్రెయిండ్ (పూర్తిగా అర్హత కలిగిన) టీచరు, (బి) అర్హత కలిగిన తెలుగు గ్రేడ్,2— పండిట్ — ఈ ఖాళీలు 1959—60 సం. కు, తాత్కాలికము. జీతం మద్రాసు ప్రభుత్వ జీతం స్కేలు — డియర్‌నెస్ అలవెన్సు అదనము. దరఖాస్తులు కరెస్పాండెంటుకు పంపుతూ ఒక కాపీ డి. ఇ. ఒ., తూ.గో. జిల్లా, కాకినాడకు పంపవలెను. కరెస్పాండెంటు.

ప్రకటన

ఉండి పంచాయతీ

ఉండి పంచాయతీ యొక్క సంతబజారు పంత సెంటర్ల [illegible] హీటులు 1960-61 సంవత్సరమునకు ది 1—2—1960 సంవత్సరం తేదీ సోమవారం మధ్యాహ్నము 2 గంటలు లగాయతు పంచాయతీ ఆఫీసులో బహిరంగ వేలముతో పాడబడును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసులో తెలుసుకోవలెను.
[illegible], ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మిసెస్. ఎ. వి. యన్. కళాశాల, విశాఖపట్టణము

ఈ కళాశాల శత వార్షికోత్సవము జూలై 1960 లో వైభవోపేతముగ జరుపుటకు నిశ్చయించబడినది. ఈ యుత్సవములో కళాశాల పూర్వ విద్యార్థి సంఘము ప్రముఖ పాత్ర వహించవలసియున్నది. "కళాశాల — ఉన్నత పాఠశాల" పూర్వ విద్యార్థులు తాము విద్యార్థులుగ నున్న సంవత్సరములు, తమ చిరునామాలను కళాశాల ప్రిన్సిపాలుగారికి 1—2—1960 లోగా పంపగోరుచున్నాను. ఉత్సవ కార్యక్రమ వివరములు తెలియజేయబడును.
పొంత్రంగి నరసింగరావు, పూర్వ విద్యార్థి సంఘం — ఉపాధ్యక్షుడు.

స్టాకిస్టులు ఏజంట్లు కావలెను

ప్రతి నగరంలో అమోర్‌టెక్స్ స్నో, బ్రిలియన్ టైన్, సుగంధ బ్రాహ్మీ కాసర్, కోకోనట్ హెయిరాయిల్స్ — బేబీ ఆయిల్, హిరామోటీ బ్లాక్ టూత్ పౌడర్, పౌంటెన్ పెన్ సిరా, గం, వగైరాలకు కావలెను.
AMORTEX AGENCIES (P.) LTD., 52, Warden Court, Gowalia Tank Rd., BOMBAY-26.

అమ్మకము

జగ్గయ్యపేటవద్ద 4½ ఎకరాల స్థలంలో ఫ్యాక్టరీ రెండు ఎక్స్‌పెల్లర్లు, డికార్టికేటర్ 8 ఎచ్. హెచ్. పి లో కొల్టు [illegible] యిలర్, ట్విన్ సిస్టెమ్ షెడ్లు 90,0, [illegible] ఇంజన్ అమర్చిన రైసుమిల్లు అమ్మబడును.
పోస్టుబాక్స్ నెం. [illegible]

అద్దెకు [illegible]

కృష్ణాటాకీస్, రామా కొత్తగూడా

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్య బహుళ ఏకాదశి
1960 జనవరి 24, ఆదివారం
బహుళ ఏకాదశి రాత్రి 9—2 గం. వరకు
అనూ. పగలు 11—35 గం. వరకు
వర్జ్యం సా.4—48 ను. 6—17 గం. వరకు

ఆంధ్రప్రభ

1960 జనవరి 24, ఆదివారం

భూసార పరిరక్షణ

భారత ప్రభుత్వపు వ్యవసాయ కమిషనరు డాక్టరు కె. సి. పటేల్ అధ్యక్షతను హైద్రాబాద్ లో, భారతదేశ భూసార పరిరక్షణ సంఘ అష్టమ వార్షిక సమావేశం జరుగుతున్నది. దీని ప్రాముఖ్యం మనం విస్మరించరానిది.

భూములు సాగుచేసి పంటలు పండించడం ఎంత ముఖ్యమైనదో, ఏ కారణాలవల్లనైనప్పటికీ భూములు పనికి రాకుండాపోయే ప్రమాదాన్ని నివారించడంకూడా అంత ముఖ్యమైనదే. ఈ రెండవ పనికి శ్రద్ధపట్టకపోవడం 'సంచిలాభం చిల్లి కూడదీసిం' దన్న సామెత చందంగా పరిణమిస్తుంది.

సాగుచేయడంలో వివేకవంతమైన పద్ధతులు అనుసరించక పోవడంవల్ల భూములు దెబ్బతినడం అలా వుండగా, నదీప్రవాహాల కోతలు, వరదలు మొదలైనవానివల్ల ఎన్నెన్నో పంట భూములు నష్టమైపోతూ ఉండడం మనకు అనుభవసిద్ధమే. వృక్ష సంపద లోపించి, గాలిపాటు ఎక్కువైన కారణాన, దేశంలో మరు భూములు విస్తరిస్తూ ఉండడం కూడా లోకవిదితం.

1955 వరదలకు దేశం రు 50 కోట్ల నష్టం పాలైనట్లు అంచనా వేశారని డాక్టరు పటేల్ చెప్పారు. దేశం మొత్తంమీద 20 కోట్ల ఎకరాల భూమికి రక్షణ కల్పించవలసి ఉన్నదని మరొక అంచనా. ఇది యెంత బృహత్కార్యమో తేలికగా ఊహించుకోవచ్చు.

డెహరాడూన్, చండీగర్, ఛత్రా, వసద్, కోటా, ఆగ్రా, జోధపురం, బళ్ళారి, ఉదకమండలం మున్నగు ప్రాంతాలలో వివిధ పరిశోధన కేంద్రాలు వెలసి యీ భూసారపరిరక్షణకు సంబంధించిన సమస్యలనేకం పరిశోధిస్తున్నవి. వీటి ఫలితాలనుగూర్చి ప్రచారం జరగడం చాలా అవసరం.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో రు 145 కోట్లఖర్చుతో 1 కోటి 35 లక్షల ఎకరాల భూమికి రక్షణ కల్పించడంతో పాటు, 1 కోటి 25 లక్షల ఎకరాల అదనపు భూమికి మెట్ట సాగు వసతులు కల్పించ నుద్దేశిస్తున్నారనీ, ఇందువలన, 29 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, 179 లక్షల టన్నుల పశుగ్రాసం అదనంగా ఉత్పత్తి కాగలదనీ ఆశిస్తున్నట్టు డాక్టరు పటేల్ వెల్లడించారు.

...న ముఖ్యమంత్రి శ్రీ
...య్యగారు తమ ఉపక్రమ
...న్యాసంలో, ఆంధ్రి
... ఈ పనికి 2½ కోట్ల
... కేటాయించామని
... కార్యక్రమ నిర్వ
...ల అధ్య
... గుంటూరు
... పరి
...గో ఈ
...గించే
...డం.
...పైన
...గాల
...యే
...ల్లో

చేరినవో వివరాలుకూడా తెలియదగి వున్నాయి.

శ్రీ సంజీవయ్యగారు చెప్పినట్లు, భారతదేశ జనాభా ఏటా 50 లక్షల చొప్పున పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితిలో, భూసార పరిరక్షణకూడా అధికతర ఆహారోత్పత్తి కార్యక్రమంలో ముఖ్యాంగ మనేది నిర్వివాదం. ప్రజ లీ కార్యక్రమంపట్ల శ్రద్ధాసక్తులు చూపడం అవసరం.

'శతమానం భవతి'

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి 80 వ జన్మదినోత్సవం మొన్న హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఆంధ్రదేశానికి ఈనాటికి మిగిలిన వృద్ధనాయకులు కడు కొలది మందిలో వీ రొకరు. దేశసేవా నిరతమైన పావన జీవితం వీరిది.

న్యాయవాద వృత్తిని విడనాడినది మొదలుకొని గడచిన నలభై సంవత్సరాలుగా దేశం కోసం వీరు చేసినసేవ మరవరానిది. ఒక్క రాజకీయాలలోనే కాదు, సంఘ సంస్కరణలో, సాహిత్యరంగంలోకూడా శ్రీ కాళేశ్వరరావుగారి సేవ చిరస్మరణీయం.

శ్రీ పంతులుగారి మాతృభాషాభిమానం మితిలేనిది. అసెంబ్లీ స్పీకర్ పదవిలోవుండి ప్రభుత్వ కార్యకలాపాలలో ప్రజల మాతృభాషకు సముచిత స్థానాన్ని కల్పించడానికై శ్రీ కాళేశ్వరరావుగారు చేస్తున్న కృషి ప్రశంసాపాత్రం.

ఇదేవిధంగా తరుగని శారీరక, మానసిక శక్తులతో నూరేళ్ళు జీవించి శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు ఆంధ్రులకు ఇతోధిక సేవలు అందచేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ప్రజారోగ్యంపట్ల మరింత జాగరూకత అవసరం

—:x:—

గుంటూరు పురపాలక సంఘానికి కలెక్టరు సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) గుంటూరు, జనవరి 22 —

ప్రజారోగ్యం విషయంలో మరింత జాగరూకత అవసరమని కలెక్టరు శ్రీ ఎమ్. ఏ. హలీమ్ ఈ పురపాలకసంఘ పరిపాలనపై తమ నివేదికలో సూచించారు.

శిశు మరణాలు నూటికి 10.71 పెరిగాయనీ, ఎందువల్ల ఇలా సంభవిస్తోందో పరిశీలించి, ఈ విషయంలో అవసర చర్య తీసుకోవాలన్నారు. పట్టణంలోని నాలుగు మాతా, శిశు సంక్షేమ కేంద్రాలుగాక, మరికొన్నిటిని నెలకొల్పాలన్నారు. దోమలబాధ ఏమంత తగ్గలేదనీ, ప్రధాన ప్రదేశాలలో బహిరంగ మురుగుదొడ్లు చాలా అవసరమని పేర్కొన్నారు.

తమ నివేదికలో కలెక్టర్ శ్రీ హలీం ఇంకా ఇలా పేర్కొన్నారు.

లాలాపేట పోలీసుస్టేషను ముందు గలరోడ్డు చాలా ఇరుకునా, గజిబిజిగా ఉందనీ, కొద్దిపాటి వర్షంపడితే నీళ్ళు నిలబడి దుర్గంధం కొడుతూ ఉంటుందనీ, దీనివిషయంలో వెంటనే శ్రద్ధ వహించాలనీ అన్నారు.

నడిచిపోయే బాటసారులకు చాలా ఇబ్బంది కలిగించే విధంగా, రోడ్ల ప్రక్క కాలిబాటలను ఆక్రమించుకోవటం జరిగిందన్నారు. పురపాలకసంఘం రోడ్ల నిర్వహణకు అభివృద్ధికి రు 2,38436 ఖర్చు చేసింది. లెవెల్ క్రాసింగువద్ద వంతెనకు ప్రారంభోత్సవం జరగటంతో ఎంతోకాలంగా ప్రజలకు కలుగుతున్న యిబ్బంది తొలగుతుంది.

పట్టణంలోని విద్యను గురించి పేర్కొంటూ పట్టణంలో బడికిపోయే వయస్సుగల పిల్లలు 42,499 వరకూ ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందనీ,వారికి సగానికిపైగా విద్యాసౌకర్యం కలిగించవలసివుందనీ, అందువల్ల ఇంకా ప్రాథమిక పాఠశాలలు అవసరమనీ, ఈ విషయంలో పురపాలకసంఘం వెంటనే శ్రద్ధవహించాలనీ అన్నారు. మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలన్నింటికీ స్వంత భవనాలను నిర్మించాలన్నారు. కమీషనర్ తరుచు పాఠశాలలు తనిఖీచేస్తూండాలన్నారు. అనేక దాశాలలు, ప్రాథమిక పాఠశాలలు ఉన్నప్పటికీ విద్యాసౌకర్యాలు తగినంతగా లేవన్నారు.

కొళాయిలవిషయం పేర్కొంటూ, రోడ్ల మీద ఉండే కొళాయిల మూలంగా రోడ్ల నీటి మడుగు లవుతున్నాయనీ, సాధ్యమైనంతవరకూ అటువంటి కొళాయిలను రోడ్లమూలలనుండి దూరంగా మార్చే విషయం ఆలోచించవలసివుందనీ అన్నారు.

కమీషనరు మార్కెట్‌కు హఠాత్తుగా వెళ్ళి అక్కడ జరిగే అవకతవకలను నిరోధించడానికి పూనుకోవాలనీ, దుకాణదారులు నడిచేస్థలాన్నికూడ ఆక్రమించకుండా కట్టుబాట్లు చేయాలనీ సూచించారు. బాడీపేట ప్రాంతంలో ఒక పెరుగు అమ్మే మార్కెటు అవసరంఎంతైనా వుందన్నారు,

పట్టణంలో అనేక ప్రదేశాలలో బహిరంగ కొళాయిలు ఏర్పాటు ఎంతైనా అవసరమని ప్రతివారికీ అవసరమైన వీటి విషయంలో శ్రద్ధ వహించి, ఎక్కువ కొళాయిలు ఏర్పాటుచేయాలనీ శ్రీ హలీం పేర్కొన్నారు. పట్టణంలోని కిరసనాయిలు దీపములస్థానే సాధ్యమయిన చోట్లల్లా విద్యుచ్ఛక్తి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

హత్యానేరానికి ఉరిశిక్ష

ఏలూరు సెషన్సుజడ్జి తీర్పు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఏలూరు, జనవరి 21:—

పశ్చిమగోదావరిజిల్లా సెషన్సుజడ్జి శ్రీ యం. రామమూర్తి యివ్వాళ సాయంకాలం ఏలూరు కాపురస్తుడు రవుతు అప్పలస్వామి తన భార్య సత్యవతిని గొంతు పిసికి హత్యచేసిన నేరానికిగాను ఇండియన్ పీనల్‌కోడ్ 302 సెక్షను క్రింద ఉరిశిక్ష విధిస్తూ తీర్పు యిచ్చారు.

ప్రాసిక్యూషనువారి కథనం ప్రకారం ముద్దాయి రవుతు అప్పలస్వామి మొదటిభార్యవలన కలిగిన ఒక కుమారుడున్న సత్యవతి అనే వితంతువును పెళ్ళిచేసుకున్నాడనీ, పెళ్ళిఅయిన రెండు మాసాలలో సత్యవతి కొడుకును వందరూపాయలకు తాడేపల్లిగూడెం కాపురస్తుడు అప్పలస్వామి అనే వ్యక్తికి అమ్మివేశాడని,తదుపరిముద్దాయికీ, అతని భార్యకూ తగవులవస్తూ ముద్దాయి భార్యను తంతూవుండేవాడనీ, చివరికి సత్యవతి ఏలూరు తూర్పులాకులవద్ద కాపురమున్న తన తల్లిదగ్గరకు పోయిందనీ, భార్యా భర్తలకు రాజీ కుదర్చడానికి చాలా ప్రయత్నాలు జరిగాయనీ, కానీ సత్యవతి తన భర్తయింటిని వదలి తల్లియింటికి వచ్చేటప్పుడు రెండువందల రూపాయలను దొంగిలించి తీసుకొని వచ్చిందనీ, తన భర్తచేసిన అపనిందకు చాలానొచ్చుకుని భర్త పెట్టిన నగలనూ, మంగళసూత్రముతోసహా తిరిగి యిచ్చివేసిందనీ, కొంతకాలానికి సత్యవతికి మగపిల్లవాడు కలిగాడనీ, ముద్దాయి ఎట్లాగయినా తన భార్యను తనయింటికి తీసుకుని రావాలని చాలాపర్యాయములు ప్రయత్నాలు చేశాడనీ, చివరికి 15 నవంబరు 59 వ తేదీని సత్యవతిని, రెండుమాసాల పిల్లవాడిని మధ్యవర్తులయిన సూర్యనారాయణ(పి. డబ్ల్యు 6)అశేష్‌రావ్ (పి. డబ్ల్యు 7)లు వెంటబెట్టుకొనివచ్చి ముద్దాయి యింటిలో దిగబెట్టి వెళ్ళినారనీ, ఇంటిలో మరెవ్వరూ లేరనీ, ఆరాత్రి సుమారు నాలుగు గంటలవేళల అమ్మోయ్! బాబోయ్ అనేకేకలు విని ఇరుగునవున్న మంగమ్మ అనే 60 ఏండ్ల వృద్ధురాలు సంగతేమని ముద్దాయిని అడిగిందనీ, ముద్దాయి తన వాటాలోంచే తనభార్య తన్ను పొడవడానికివస్తే త్రోసివేస్తే పడిపోయిందనీ, లాంతరు తీసుకురావలసిందనీ మంగమ్మను కోరాడనీ, కళ్ళు కనబడకపోవడంచేత మంగమ్మ తాను వెళ్ళలేక తనయింటిలో అద్దెకున్న సీతారత్నమ్మ (పి. డబ్ల్యు 4) పంపిందనీ, సదరు సీతారత్నమ్మ లాంతరుతో వెళ్ళిచూడగా సత్యవతి నేలమీద పడియుండనియు, సంగతేమని అడిగితే ముద్దాయి సత్యవతి తను పొడవడానికిరాగా త్రోసివేశానని, ఆమె క్రింద పడిపోయిందనీ, చెప్పినాడనీ, తరువాత ముద్దాయి డాక్టరుగారి(పి. డబ్ల్యు 4)వద్దకువెళ్ళి రెండు మాసాల క్రిందటే ప్రసవించి చాలాబలహీనంగాఉన్న స్త్రీ మూర్ఛపోయి క్రింద పడిపోయింది,వచ్చి చూడవలసిందని కోరాడనీ, డాక్టరుగారు వెళ్ళిచూడగా సత్యవతి చనిపోయి పడియుందనియు, తరువాత పోలీసువారికి రిపోరు చేయగా వారు శవపంచాయితీ జరిపి, వైద్యపరీక్ష కుపంపారని, శవపరీక్ష చేసిన డాక్టరు గొంతు పిసకడం మూలకంగా చనిపోయిందని తెలియజేశాడు. పోలీసువారు ముద్దాయిమీద కేసు పెట్టారు.

ముద్దాయి తాను నేరం చేయలేదనీ, భార్య తను కత్తితోపొడవడానికివస్తే ఆత్మ రక్షణకోసం తాను త్రోసివేశానని క్రిందపడిపోవడంవలన చనిపోయి వుండవచ్చునని వాదించాడు.

సెషన్సుజడ్జి కేసులో సాక్ష్యాన్ని సాకల్యంగా విమర్శించి ముద్దాయి చేసిన ఆత్మరక్షణవాదాన్ని నమ్మదగినది కాదని ప్రాసిక్యూషనువారు నేరాన్ని ఏ అనుమానం లేకుండా రుజువుచేశారనీ, ముద్దాయి శవపరీక్ష చేసిన డాక్టరుగారి అభిప్రాయం ప్రకారం తనభార్య సత్యవతి గొంతు పిసికి హత్యచేసినాడని చెప్పడానికి సందేహం ఎంతమాత్రం లేదని అభిప్రాయపడుతూ ముద్దాయికి పైన చెప్పినప్రకారం శిక్ష విధిస్తూ తీర్పుయిచ్చారు.

ప్రాసిక్యూషను తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ గుత్తా శ్రీరామారావుగారు ముద్దాయి పక్షాన శ్రీ పి. ఈశ్వరరావుగారు వాదించారు.

రిపబ్లిక్ ఉత్సవాలు

భోట్లవల్లూరులో హరిజన, క్రైస్తవ, హరిజనసంఘం ఆధ్వర్యాన 26 న బహిరంగసభ జరుగుతుంది.

రావులపల్లి దొమ్మీ కేసు

—:x:—

కర్నూలు సెషన్సు అడిషనల్ జడ్జి తీర్పు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) కర్నూలు, జనవరి 21:—

రావులపల్లి దొమ్మీకేసులో నిన్న అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ బి. రాఘవయ్య చౌదరి తీర్పుయిస్తూ యీ కేసు దర్యాప్తు విషయంలో పోలీసు యిన్‌స్పెక్టరు శ్రీ కె. ఇల్లయ్య చూపిన నేర్పును మెచ్చుకోవటం జరిగింది.

నంద్యాలవాస్తవ్యుడు పెన్నతోట జాన్‌కు పదేండ్ల విడిఖైదు, నంద్యాల వాస్తవ్యుడు జె. సామ్యూల్‌కు , కర్నూలు వాస్తవ్యుడు కె. సదాశివరెడ్డికి పదేసేండ్లు కఠినశిక్ష హైదరాబాద్ వాస్తవ్యుడు రాముడు, బాలయ్య అనే మాతంగి పాపన్నకు ఏడేసేండ్లు కఠినశిక్ష విధించారు.

కర్నూలువాస్తవ్యుడు కె. రామకృష్ణారెడ్డిని వదిలివేశారు.

ప్రాసిక్యూషను తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ ఎ.అహమ్మద్, ముద్దాయిల తరుపున శ్రీయుతులు బి. ఆర్. బుద్ధకవి సుందరరాజా, ఎం. రామకృష్ణారెడ్డి, సి. సుదర్శనరావు వాదించారు.

విజయభారతి విద్యానిలయం వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, జనవరి 21—

"విజయ భారతి విద్యానిలయం" ప్రథమ వార్షికోత్సవం జుడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ జె. పార్థసారథిప్రసాద్ అధ్యక్షతను జరిగింది. సమితి కార్యదర్శి శ్రీ ఎం.ఆర్. దాసుగారు కార్యదర్శి నివేదికను సమర్పించారు. మునిసిపల్ కమీషనర్, స్పెషల్ ఆఫీసరైన శ్రీ ఎం. ఎస్. వరప్రసాదరావు వివిధ పోటీలలోని విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

(8 వ కాలం తరువాయి)

విరుద్ధమైన చర్యలో పాల్గొంటున్న విద్యార్థులపై చర్యలు తీసికొనగలమని తెలియజేశారు.

లక్నో యూనివర్శిటీ పాతవిద్యార్థుల సమావేశంలో విద్యార్థుల ఆందోళన సందర్భంలో జరిగిన అసభ్యమైన సంఘటనలను నిరసించారు.

విశ్వ విద్యాలయాన్ని పునః ప్రారంభించి, న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ ఆ సమావేశం తీర్మానించింది.

రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ యు. నారాయణశర్మ ఒక ప్రకటనచేస్తూ, రవుడీచర్యలలో పాల్గొనరాదని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. విశ్వ విద్యాలయ వ్యవహారాలను చక్కబరచడానికి తమ అధికారాన్ని వినియోగించాలని వైస్—ఛాన్సలర్‌ను ఆయన అభ్యర్థించారు.

లక్నో విశ్వ విద్యాలయ కార్యవర్గం నేడు సమావేశమై విశ్వ విద్యాలయ ఆస్తిపాస్తులను రక్షించడానికి జిల్లా అధికారుల సహాయాన్ని కోరడంతో వైస్—ఛాన్సలర్ చర్యను పూర్తిగా ఆమోదిస్తూ తీర్మానించింది.

తనకు సంతృప్తికలిగినప్పుడు విశ్వ విద్యాలయాన్ని పునః ప్రారంభించడానికి తగిన చర్యలు తీసికొనే నిమిత్తం కార్యవర్గంవారు వైస్ ఛాన్సలర్‌కు అధికారాలను అప్పగించారు.

ఆర్థిక సాంస్కృతిక రంగాలలో

(1 వ పేజీ తరువాయి)

తలుపులు మూసి వుండడం చూసి పైకివెళ్ళాలన్న కోరికను వెలిబుచ్చారు.

ఆయన వెంట వుండి తాజమహల్‌ను చూపిస్తున్న శ్రీ కె. డి. మాలవీయ కొందరు పిచ్చివాళ్ళు అప్పుడప్పుడు పైకి వెళ్ళి ఆత్మహత్య చేసుకొనడం జరుగుతున్నందున తలుపులు మూసి వేశారని తెలిపారు.

దానికి మార్షల్ వోరషిలోవ్ చమత్కారంగా సమాధానమిస్తూ తననుగూడ అతరగతి ప్రజలలో కలుపరాదని అన్నారు.

శ్రీ మాలవీయ బదులు చెబుతూ భగ్నప్రేమికులు మాత్రమే అప్పుడప్పుడు ఎక్కి క్రిందికి దూకడం ద్వారా జీవితాలను అంతం చేసికొనేవారని, అందుచేత స్థానిక అధికారులు తలుపులు మూసి వేయించినారనీ తెలియజేశారు.

అంతట సోవియట్ అధ్యక్షుడు తన కోరికను విరమించు కున్నారు.

సైనికవిన్యాసాల "ప్రీవ్యూ"

ఈ సంవత్సరం యిక్కడ వారం రోజులపాటు జరుగనున్న రిపబ్లిక్ దినోత్సవాలు పూర్తి అయ్యే రోజున నిర్వహింప బడగల "బీటింగ్ ఆఫ్ ది రిట్రీట్" అను సైనిక ఉత్సవం ప్రత్యేక ప్రదర్శనాన్ని (ప్రీవ్యూ) నేడు ప్రెసిడెంట్ వొరోషిలోవ్ సందర్శించారు.

ఈ ఉత్సవం జరిగేరోజున సోవియట్ అధ్యక్షుడు ఢిల్లీలో వుండని కారణంగా ఈప్రీవ్యూను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

సోవియట్ అధ్యక్షుడు ప్రధాని శ్రీ నెహ్రూ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్, త్రివిధ రక్షణ దళాధిపతుల సరసన కూర్చొని 60 నిమిషాలు సేపు జరిగిన సైనిక విన్యాసాల ప్రదర్శనాన్ని సందర్శించారు.

జింఖానాక్లబ్ విశ్రాంతి గృహం

విజయవాడ, జనవరి 22 :—

ఆంధ్ర జింఖానా క్లబ్‌కు అనుకుని కట్టిన రెండు గదుల గోగినేని విశ్రాంతి గృహానికి నిన్న సాయంకాలం శ్రీ కాకరపర్తి భావనారాయణ ప్రారంభోత్సవం జరిపారు.

దాత శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు కూడా హాజరైనారు. శ్రీ కొంకిమళ్ళ నాగభూషణరావు అధ్యక్షత వహించారు. శ్రీ భావనారాయణ గోగినేని కుటుంబంవారి దాతృత్వాన్ని కొనియాడుతూ, క్లబ్‌కు కావలసిన అవసరాన్ని తీర్చినందుకు అభినందించారు.

చైనా పంచవర్ష ప్రణాళిక

మూడేళ్ళముందుగానే లక్ష్యాలసాధన

హాంకాంగు, జనవరి 22:—

చైనా 1958 — 62 మధ్య చేరుకొన వలసిన ఉత్పత్తి లక్ష్యాలను, పంచవర్ష ప్రణాళికలో మూడేళ్ల ముందుగానే చేరుకున్నదని నవచైనా వార్తాసంస్థ ఇవాళ ప్రకటించింది.

"మితవాద వైఖరులను ప్రతిఘటించడం, సకల ప్రయత్నాలు చేయడం" వల్ల ఈవిజయం చేకూరిందని ప్రకటన తెలియజేస్తున్నది.

ఇలా విజయాలుగా పేర్కొన్నవాటిలో పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తులు కూడా వున్నాయి. ఇవి 1958 తో వాటితో పోల్చి చూస్తే నూటికి 31 పాళ్లు పెరిగాయి. చిల్లర అమ్మకాలు నూటికి 16 వంతులు పెరిగాయి. జాతీయ ఆదాయం నూటికి 21 వంతులు పెరిగింది.

"కొనుగోలుశక్తి శీఘ్రగతిని పెరుగుతూ వుండడంవల్ల కొద్ది వస్తువులు సరఫరా 1959 పూర్వార్థంలో కొరతగావుంది. కాని, కొంతకాలంగా ఈ కొరత తగ్గింది" అని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఇతరవస్తువుల ఉత్పత్తి, పెరుగుదల వివరాలు ఈ ప్రకటనలో ఇలా తెలియజేశారు. ఉక్కు 1,33,57,000 టన్నులు (నూటికి 67 పాళ్ళు పెరుగుదల), దుక్క ఇనుము 2,05,00,000 టన్నులు (నూటికి 115 వంతులు పెరుగుదల), బొగ్గు 34,78,00,000 టన్నులు (నూటికి 29 పాళ్లు పెరుగుదల), క్రూడ్ ఆయిల్ 37,00,000 టన్నులు (నూటికి 63 పాళ్లు పెరుగుదల), సిమెంటు 1,22,70,000 టన్నులు (నూటికి 32పాళ్లు పెరుగుదల), కలప 4,12,00,000 ఘనపు మీటర్లు (నూటికి 18 పాళ్లు పెరుగుదల), రసాయన ఎరువులు 13,33,000 టన్నులు (నూటికి 64 పాళ్లు పెరుగుదల), లోహపువని పరికరాలు 70,000 (నూటికి 40 పాళ్లు పెరుగుదల).

ప్రత్తి ఉత్పత్తి 34,10,000 టన్నులు (నూటికి 14 పాళ్లు పెరుగుదల), నూలువస్త్రాల ఉత్పత్తి 7,50,00,00,000 మీటర్లు (నూటికి 32 పాళ్లు పెరుగుదల),

ఆహారవస్తువుల ఉత్పత్తి, పెరుగుదల చాలా వరకు తక్కువగా ఉన్నది. ఉదాహరణకు, పంచదార 11,30,000 టన్నులు (నూటికి 26 వంతులు పెరుగుదల), ఉప్పు 11,04,000 టన్నులు (నూటికి ఆరువంతులు పెరుగుదల), ధాన్యం 27,50,50,000 టన్నులు (నూటికి 8 పాళ్లు).

భారీపరిశ్రమల నిర్మాణానికి వినియోగించిన మొత్తం 1958 లో వినియోగించిన దానికంటె నూటికి 24 పాళ్లు ఎక్కువ.

ఈ ఫలితాలు జాతీయ ఆర్థికాభివృద్ధి ఒక "పెద్ద ముందంజ" అని ఈ ప్రకటన వర్ణించింది.

చైనా ఆహ్వానంపై శ్రీ నెవిన్ పయనం

(1 వ పేజీ తరువాయి)

కొంత భూభాగాన్ని చైనా కివ్వడానికి బర్మా సిద్ధపడే పక్షంలో చైనా సిద్ధంగా వుంది. ఇక్కడ సరిహద్దును 1941 లో బర్మాప్రభుత్వం నిర్ణయించింది. చైనా తూర్పు రేవులను జపానువారు దిగ్బంధనం చేస్తున్న సమయాన బ్రిటిష్ ప్రభుత్వము చాంగు కై—షేక్‌ను బలవంతపెట్టి, ఈ సరిహద్దును అంగీకరించేటట్లు చేసిందనీ, అందువల్ల దానినిప్పుడు సరిదిద్దాలనీ, చైనా ప్రభుత్వవాదన. షాన్, యునాన్ సరిహద్దుకు 1941 లో రూపొందించిన రేఖనుసరిదిద్దినట్లయితే కావ్వాన్ మండలాన్ని బర్మాకు శాశ్వతంగా కవులుకివ్వడానికి చైనా ప్రభుత్వం సిద్ధంగావున్నట్లు కనుపిస్తున్నది.

బర్మాకు చెందివున్న షాన్ రాష్ట్రంలో యునాన్ రాష్ట్రాన్నుంచి చైనావారు పెద్దపెట్టున చొరబడుతున్నట్లు అధికార వర్గాలవల్ల తెలుస్తున్నది. ఇలా చొరబడటం, చైనాలో కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, కుమింటాంగ్ బలాలు షాన్ రాష్ట్రంలో ప్రవేశించినప్పుడు జరిగింది. బర్మావారికంటె చైనావారు సాధించిన విజయాలు అధికమని షాన్ రాష్ట్రంలో చైనావారు ఇటీవలం తీవ్ర ప్రచారం ప్రారంభించారు. షాన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని కొందరు షాన్‌రాష్ట్ర నాయకులు కోరారు.

చైనా — బర్మా సరిహద్దున ముఖ్యమైన కనుమలవద్దకు వాతావరణం బాగున్నప్పుడు ప్రయాణానికి వీలైన రోడ్డులను చైనావారు నిర్మిస్తున్నట్టు అధికార వర్గాలవారు తెలియజేశారు.

బర్మాలో ఎన్నికలు జరుగబోతున్న ఈ సమయాన, సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనడానికిగాను సంప్రదింపులకై పెకింగుకు రావలసిందని చైనావారు ఆహ్వానించడాన్ని గురించి నేడిక్కడ అధికారవర్గాలు ఏవిధమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చలేదు.

ఉభయదేశాలు శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నాయనీ తప్ప ఈ పర్యటనకు ఏవిధమైన ప్రత్యేక ప్రాధాన్యాన్ని ఇవ్వకూడదని అధికార వర్గాలవారు అంటున్నారు. అయినప్పటికీ, బర్మా ఎన్నికలకు పూర్వం ఇది చైనావారి చాలా తెలివైన ఎత్తుగడ అని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అంటున్నారు. రాబోయే ఎన్నిక ఫలితాలు తనకు అనుకూలంగా వుండేటట్లు చేయడానికి, జాతీయ ఐక్యసంఘటన అభ్యర్థులు (కమ్యూనిస్టు అనుకూలురు) దిగువసభకు చాలా ఎక్కువ సంఖ్యలో ఎన్నికయేటట్లు చేయడానికి, జరిగిన ఒక ప్రయత్నం కావచ్చునని ఒక అభ్యర్థి అన్నారు.

సురభి నాటక కళాసంఘ సప్తతితమ ఉత్సవాలు

సురభి నాటక కళాసంఘ సప్తతితమ వార్షికోత్సవాలు, ఆంధ్ర నాటక కళోద్ధారక శ్రీ వనారస గోవిందరాయ వర్ధంతి, సాహితీ సమితి సమావేశాలు తెనాలిలో 29, 30 తేదీలలో జరుగుతాయని సురభినాటక కళాసంఘం (హైదరాబాద్) ప్రకటిస్తున్నది. విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ స్థానం నరసింహారావు ప్రారంభిస్తారు.

తిరుపతి యూనివర్సిటీ పిహెచ్. డి. డిగ్రీ

నిబంధనల సవరింపుకు అకాడమిక్ కౌన్సిల్ ఆమోదం

తిరుపతి, జనవరి 21 :—

వేదాంత శాస్త్రంలో డాక్టరు డిగ్రీ (పిహెచ్. డి.) సంబంధించిన నిబంధనలకు సవరణలను ఈరోజున ఇక్కడ శ్రీ వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తు అకాడమిక్ కౌన్సిల్ ఆమోదించింది.

యూనివర్సిటీ కళాశాలలోని వివిధ శాఖాధిపతులతోనూ, ఆయా బోర్డ్సు ఆఫ్ స్టడీస్‌తోనూ సంప్రదించినపిమ్మట, యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ సలహా ప్రకారం ఈ సవరణలను చేయుటం జరిగింది.

వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్. గోవిందరాజులు అధ్యక్షత వహించారు.

సవరణలను ఆమోదించవలసిందిగా ప్రతిపాదన చేస్తూ డాక్టరు టి. పి. పురుషోత్తం యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ ఈ విషయంలో ఏకా విధానాన్ని రూపొందించిందని వివరించారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఐరోపా పర్యటన

రాజకీయప్రాముఖ్యంలేదని ప్రకటన

లండన్, జనవరి 23 :—

భారత ఉపాధ్యక్షుడు డాక్టరు రాధాకృష్ణన్, ఇక్కడ శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ బసలో ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.

తాను బ్రిటన్ పర్యటనకు ఏలాంటి రాజకీయోద్దేశం లేదని ఆయన చెప్పారు. జనవరి 24 తో ప్రారంభమయ్యే పదిరోజుల ఉత్తర ఐరోపా రాజ్యాల పర్యటన కేవలం సౌహార్ద పర్యటన మాత్రమేనని ఆయన అన్నారు.

భారత ఉపాధ్యక్షుడు తమ పర్యటనలో డెన్మార్కు, స్వీడన్, నార్వే దేశాల రాజులను, ఫిన్లెండు అధ్యక్షుని కలుసుకుంటారు.

ఆస్లో, కోపెన్‌హేగన్, హెల్సింకీ విశ్వవిద్యాలయాలను సందర్శించి, ఆయన రాజకీయేతర విషయాలపైన, సమితి సాంస్కృతిక వ్యవహారాల సంస్థను గూర్చి, తత్వ శాస్త్రాన్ని గూర్చి ఇంకా అలాంటి పలువిషయాలపైన ఉపన్యాసిస్తారు.

రాజ్యసభ బడ్జెట్టు సమావేశాలకు హాజరయేందుకు వీలుగా ఆయన ఫిబ్రవరి 6 వ తేదీన తిరిగి భారతదేశానికి వెళ్ళవలసి వుంది.

శ్రీ ఈడెన్ జీవిత స్మృతులు

అనేక విషయాలను వెలుగులోకి తెస్తున్నాయి

లండన్, జనవరి 21—

బ్రిటిష్ విదేశ విధానంలో "ఇంతకుపూర్వం అగోచరంగాను, విచిత్రంగాను వుంటూవచ్చిన" అనేక అంశాలు సర్ ఆంథొనీ ఈడెన్ వ్రాసిన జీవిత స్మృతులవల్ల చాలా వెలుగులోకి వచ్చాయి.

మాజీ పార్లమెంటుసభ్యుడు, లేబర్‌పార్టీ ఉపాధ్యక్షుడు అయిన శ్రీ ఇయాన్ మికార్డో అభిప్రాయ మిది.

అమెరికా విధానమూ,ఇండో—చైనా యుద్ధ కాలంలోను, తరువాత అమెరికా చర్యలూ "తృతీయ ప్రపంచయుద్ధాన్ని తెచ్చిపెట్టే స్థితికి ఎంత సన్నిహితంగా వచ్చాయో" తెలియజేయడం ఈ జీవిత స్మృతులలోని అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటని శ్రీ మికార్డో అన్నారు.

"ఎంత మూల్యాన్ని చెల్లించి అయినాసరే, ప్రపంచవ్యాప్తంగా అణ్వస్త్ర ప్రయోగానికి ఒడబడి అయినాసరే అమెరికా ప్రయోజనాలకోసం కృషిచేయాలనీ, ముఖ్యంగా ఆగ్నేయ ఆసియా రక్షణ సంధిని ఏర్పాటుచేయాలనీ డల్లెస్ (కీర్తిశేషుడైన అమెరికా విదేశ మంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్) సంకల్పించుకున్నాడు" అని శ్రీ మికార్డో అన్నారు.

పటమటలో సత్కార సభ

విజయవాడ, జనవరి 19:—

గతవారం సేవాగ్రామంలో వివాహం జరుపుకుని శ్రీ లవణం శ్రీమతి హేమలతలు తిరిగి రాగానే పటమట నాస్తికకేంద్రంలో 7 వ సత్కారసభ జరిగింది. శ్రీ గోరా ఆంధ్రదేశం నలుమూలలనుంచి వచ్చిన అతిథు లందరినీ ఆహ్వానించారు. శ్రీ సాంబశివరావు శుభాకాంక్షలు చదివి వినిపించారు. శుభాకాంక్షలు పంపినవారిలో ఆచార్య వినోబాభావే, జయప్రకాశ్‌నారాయణ్, దాదా ధర్మాధికారి, శ్రీ నవకృష్ణచౌదరి, శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ జకీర్ హుస్సేన్, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ నీలం సంజీవరెడ్డి, హరిజన సేవక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వియోగిహరి, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, స్వామీ రామానందతీర్థ, వివిధ రాష్ట్రాల సర్వోదయ నాయకులు, హరిజన సేవక సంఘ కార్యదర్శులు, వివిధ సేవాసంస్థల నిర్వాహకులు, కవులు, సంస్కర్తలు గలరు. సభకు ఆచార్య భన్సాలీ హాజరయారు.

వధూవరులను, గోరాజీని, వారి సాంఘిక విప్లవ దృష్టిని అభినందిస్తూ శ్రీయుతులు చెరుకువాడ వెంకటనరసింహం, అవుల గోపాలకృష్ణమూర్తి, ప్రభాకర్‌జీ, బోయి భీమన్న, బి. వి. నరసింహారావు, ఏటుకూరి బలరామమూర్తి, డా. అచ్యుతాంబ, కోనాడ సూర్యప్రకాశరావు—మొదలైనవారు ప్రసంగించారు. 'కవికోకిల' శ్రీ జాషువా పద్యాలు చదివారు. ఈ సందర్భంలో గోరాగారి 90 సంవత్సరాల వయస్సుగల తల్లి శ్రీమతి రాజ్యలక్ష్మిగారు వధూవరులను ఆశీర్వదించారు. సదస్యులను నాస్తికకేంద్రం కార్యకర్తలు తేనీటి విందుతో సత్కరించారు.

విజయ ట్యుటోరియల్ కాలేజీలో నూతన వధూవరులకు శ్రీ లోకాల చిరంజీవిరావు విందు నిచ్చారు. శ్రీ జ్ఞానమణి, శ్రీ వెంకట్రాయుడు, శ్రీకృష్ణశర్మ వారిని అభినందిస్తూ ప్రసంగించారు.

లక్నో విద్యార్థుల ఆందోళన

తీవ్రత తగ్గుతున్నదని అధికారుల ప్రకటన

లక్నో, జనవరి 22 :—

లక్నోలో విద్యార్థుల ఆందోళన తీవ్రత నానాటికి తగ్గుతున్నదని అధికారులు తెలియజేశారు. నిన్న 16 మంది విద్యార్థులు అరెస్టు కాగా ఇవ్వాళ సాయంత్రంలోగా ఆరుగురుమాత్రమే అరెస్టు అయ్యారు. గత శనివారంనుంచి ఇప్పటికి అరెస్టు అయినవారి సంఖ్య 132 కు పెరిగింది.

విశ్వ విద్యాలయాన్ని పునఃప్రారంభించి యూనివర్సిటీకి చెందిన ఒక సీనియర్ అధ్యాపకుని అక్రమప్రవర్తన గురించి, అక్రమపరిపాలన గురించి న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ గత డిసెంబరునుంచి విద్యార్థులు ఆందోళన జరుపుతున్నారు.

రెండు, మూడు స్థానిక కళాశాలల ముందు రాళ్ళు రువ్వినారట. యూనివర్సిటీ ప్రాంతంలో ఎట్టి సంఘటనలు జరగలేదు. ఆ ప్రాంతంలో మామూలుగా వుండే ప్రదర్శకుల ఒత్తిడికూడా లేదు.

స్థానిక మహిళా కళాశాల విద్యార్థినులు నేటి ఉదయం పూరేగింపు జరపడానికి విఫల ప్రయత్నం చేశారు. ఇద్దరు విద్యార్థినులు అరెస్టుకావడానికి సిద్ధంకాగా అరెస్టులు జరపలేదు.

పాఠశాలల జిల్లా ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. ఎన్. స్వరూప్ నేడొక ప్రకటన చేస్తూ క్రమశిక్షణ

[మిగతా 3 వ కాలంలో]

సంగ్రహ ప్రకటనలు

నోటిఫికేషన్

రాజమండ్రి మునిసిపాలిటి

దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు రాజమండ్రి మునిసిపాలిటి స్పెషల్ గ్రేడ్ కమీషనరుకు 31—1—60 లోగా అందులాగున కోరబడుతున్నవి.

1. మెడికల్ ఆఫీసర్, ఆయుర్వేదిక్.
షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతులు మాత్రమే.
నేటివరకు సవరింపబడిన11—10—35 తేదీ పి. హెచ్. 2651 నంబరు జి. ఒ.లో నిర్ణయించిన అర్హతలు కలిగి ఉండవలెను.
2. మెడికల్ ఆఫీసరు, హోమియోపతి.
గుడివాడ, ఆంధ్ర ప్రొవిన్షియల్ హోమియోపతిక్ కాలేజి నుంచి అర్హత పొంది, ఆంధ్ర హోమియో బోర్డులో పేరు నమోదు చేయించుకొని ఉండవలెను.
3. టవున్ ప్లానింగు ఆఫీసరు.
షెడ్యూల్డు కులాలు లేదా వెనుకబడిన తరగతులు.
2—11—59 ఎల్.ఏ. 2597నంబరు జి. ఒ. చే సవరింపబడిన 14—10—44 తేదీ పి. హెచ్. 2871 నంబరు జి. ఒ. లో నిర్ణయించిన అర్హతలుకలిగి ఉండవలెను.
4. ఇంజనీరింగు సూపర్‌వైజరు—నేటివరకు సవరింపబడిన 21—9—32 నాటి ఎల్. అండ్ ఎం. 3750 నంబరు జి. ఒ. లో నిర్ణయించిన అర్హతలు కలిగి ఉండవలెను.

(సం.) కె. రామకృష్ణయ్య, [illegible]
స్పెషల్ గ్రేడ్ కమీషనరు.

ప్రకటన

సిటీ టెక్నికల్ కాలేజి, విజయవాడ-2.

యల్. సి. ఇ. పరీక్ష ప్యాసయి కాని, గవర్నమెంట్ టెక్నికల్ పరీక్షలు ప్యాసయికాని రీయిన్ ఫోర్సుడు కాంక్రీటు కట్టడాల నిర్మాణంలో అనుభవమున్న అభ్యర్థులు 125 రూ.ల నుండి 200 వరకు జీతంపై సూపరువైజర్లుగా పని చేయుటకు కావలెను. శరీర దార్ఢ్యముగల రిటైర్డు అయినవారుకూడా అర్హులు. అర్హతలు,వయస్సు, సర్టిఫికెట్ల కాపీలతో దరఖాస్తు చేయాలి.
ప్రిన్సిపాల్.

బాపట్ల మునిసిపాలిటి

బాపట్ల మునిసిపల్ యేరియాలో యున్న ఆస్తి పన్నులపై ది. 1—4—1960 నుండి లైటింగు పన్నును, ప్రయివేటు స్కావెంజింగు పన్నును యీ క్రింది మదారింపబడిన రీతిగా పెంచుటకు కవున్సిలువారు యీ దిగువ చూపిన తీర్మానములతో తీర్మానించి యున్నారు. గాన యిందుపై పురజనులకు ఆక్షేపణలుయున్న యెడల, బాపట్ల మునిసిపల్ కమీషనరుగారికి లిఖితపూర్వకముగా ప్రకటన తేదీ లగాయితూ రెండు వారముల రోజులలోనా తెలియపరచు కొనవలసినదని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

1. లైటింగు పన్ను.
ప్రస్తుతపు పన్ను 1¼%
హెచ్చింపు పన్ను 2¼%
రిజల్యూషన్ 68 ది. 31—7—59.
2. ప్రయివేటు స్కావెంజింగు పన్ను.
ప్రస్తుతపు పన్ను 1¼%
హెచ్చింపు పన్ను 1½%
రిజల్యూషన్ 166 ది. 31—12—59.

కమీషనరు.

రాజమండ్రి మునిసిపాలిటి

ఫల పుష్ప ప్రదర్శనము

రాజమండ్రి మునిసిపల్ కవున్సిలు, ఆంధ్రా హార్టికల్చరల్ ప్రదర్శన కమిటీవారి సంయుక్త ఆధ్వర్యమున, రాజమండ్రి మునిసిపల్ ఆఫీసు ఆవరణలో ది. 6—2—60 సంవత్సరం తేదీ నుండి 3 రోజులవరకు 5 వ ఫల పుష్ప ప్రదర్శనము జరుపబడును. సదరు ప్రదర్శనమునకు వస్తువులు ప్రదర్శింపగోరువారిక్కి 10 అ. X 6అ. ఎ. స్టాల్సు ఉచితముగా ఇచ్చుటకు నిర్ణయింప బడినది. కావలసినవారు ది. 31—1—60తేదీ లోగా ప్రదర్శన కమిటీవారితో ఉత్తర ప్రత్యుత్తరములను జరుపవలసినదిగా కోరడమైనది.

(సం.) పి. వి. వరుడు, స్పెషల్‌గ్రేడు, రాజమండ్రి మునిసిపాలిటీ. ది. 13—1—60.

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

వేంకటపార్వతీశ్వరుల నవనవానంద కవితా వైభవం

రచన: 'శశాంక'

"చుక్కాని వల్లని శారద రాత్రి
చుక్కలు జాబిల్లి శుభలీల మెరయ
మధుర తేజమునుండి మన్ను మిన్నులివి
మధురామృతరసంబు మల్లడిగొలుప
ప్రమదాంకురోద్యాన భవ్యభువ్యనితి
కవిరాజహంసల కలకూజితములు
యుగపుర మేళాంది యుల్లంబు దనియ
కవులలోనే కలకంఠి నైనాను —"

ఈవిధంగా వేంకటపార్వతీశ్వరుల ప్రభావంతో కవులైనవారు ఆ రోజుల్లో చాలామంది వున్నారు. ఈ ప్రభావమే ఆధునికాంధ్రసాహిత్య లోకంలో వసంతోదయానికి అంకురార్పణచేసి, వనముకొక క్రొత్తతియ్యందనముకలుగజేసినది. నూతనశకారంభవేళ వీరివైతాళికగానం ఎందరో కవులకంఠాలలోని కలవరాలను కలరవంగా మార్చివేసినది. వేంకటపార్వతీశ్వరులు వెనుకటి వారివలెకాక విషయంలో, రీతిలో, స్వరంలో మార్పు తీసుకువచ్చారు. ప్రాచ్య పాశ్చాత్య నాగరికతా సమ్మేళనం ఒకహేతువుగా భారతజాతిజీవితంలోనే కొన్నిమార్పులు వచ్చినమాట వాస్తవం. కాని, కవిత్వరంగంలో, ముఖ్యంగా తెలుగుదేశంలో ఈ పరిణామానికి ప్రాతినిధ్యం వహించి దీన్ని కవిత్వంలో ప్రతిబింబించినవారు వేంకట పార్వతీశ్వరులే!

నూతన శకారంభం

అంతవరకూ అష్టాదశ వర్ణనలతో, తలతిరిగిన కల్పనలతో, బంధకవితలతో, ద్వ్యక్షర త్ర్యక్షర ప్రాసలతో నెలవడే పద్య సంప్రదాయానికి వీరు స్వస్తి చెప్పారు. శ్లేషయే కవిత్వమని, పాకము నారికేళమని, సుదీర్ఘ సమాస గ్రథనమే మహాకవిత్వ ఆదర్శమని భావించి ఆరాధించేవారు ఈ కవికులాలంకారుల కవితానవరాపరవశ్యంలో మునిగి తమ అభిప్రాయాలను క్షాళనం చేసుకున్నారు.

"ఆరరు వెన్నెల చందన మలదినట్లు
జనుల కపురంపు కాటుక నునిచినట్లు
శ్రీపుల నమృతరసంబును చేర్చినట్లు
జివ్హపై తేనెసోనల చిలికినట్లు
ఘ్రాణముల కమ్మతావులు క్రమ్మినట్లు"

తెలుగుదేశం నాలుగుచెరగులా వేంకట పార్వతీశ్వర కవుల కావ్య సౌరభము గుబాళించిపోయింది. ప్రకృతి తోడునీడయై పలుకుతూ వుంటే యీ కవిరాజహంసలు స్వచ్ఛచిత్తంతో కావ్యరచనా గీపుణికై వెదుకులాడుకొనకయే అపూర్వకావ్య సృష్టి చేశారు. ఏమనో నవనీత మృదుల శబ్దములలో రమ్యభావ ప్రబోధకార్థములతో, మహితమై మాసితమ్మైన మనస్సుతో, దివ్యమై ధీయుతమ్మైన దృష్టితో రచన కొనసాగించారు. ఎంచగా రాని శబ్ద ప్రపంచంలో వేరువేరు రూపాలలో సాక్షాత్కరించే అక్షరామ్నాయసౌందర్యాన్ని ఉపాసించి నిరంతరాస్వాదమధురములైన కావ్యాలకు విరచించారు.

ఉత్తమ కవిత అవిభాజ్యం

ఏమైనా యీ మాటలు ఈ రోజున అందరికి నచ్చకపోవచ్చును. కాని ఒకతరం కవులంతా దీన్ని విశ్వసించారు. వేంకట పార్వతీశ్వరుల కవితకున్న నవ్యులదృష్టికావి, సర్వకాలీనతకాని, యీ తరానికి చెందిన కొద్దిమందిని మినహాయిస్తే మిగిలినవారి రచనల్లో స్పష్టమై అంతర్గతంగానే నిలిచిపోయి,ఆ తరువాతవచ్చిన అభ్యుదయ కవితా వాహినికి దారినిచ్చి పూరుకొన్నవి. వేంకట పార్వతీశ్వరుల కవిత్వంమాత్రం ప్రత్యేకమైశిష్యంతో ఉప్పెనగా వచ్చిన అభ్యుదయ దృక్పథం సహితం ఉపాంగంగా తాల్చియే వున్నది. నిజానికి ఉత్తమ కవిత్వమైనదాన్ని దేన్ని — ప్రబంధకవిత్వమని, నవ్యకవిత్వమని, అభ్యుదయకవిత్వమని విభాగం చేసి చూడడానికి వలనుపడదు. సర్వలక్షణ సమన్వితమై, సర్వజనామోదవిలసితమై, అవిభాజ్యమై ఉత్తమకవిత ఎప్పుడూ తన సార్వకాలీనతను ప్రకటించుకుంటుంది. అందుకనే వేంకట పార్వతీశ్వరులు ఈ ఉద్యమాలు రెండూ పొంగి వెల్లిరిసి తర్వాతకూడా కవులుగానే నిలిచారు:

"నవకవితా ప్రబంధ శుకంబు నాడన్న
పలికింతు నింతలో పంతమేల
జాతీయ సుకవితా శారిక నాడన్న
చెప్పింతు నింతలో చింతయేల
మధురభావ కవిత్వ మధుపంబు నాడన్న
వినిపింతు నింతలో వింతయేల
అభ్యుదయ కవిత్వ హంసంబు నాడన్న
రప్పింతు నింతలో రంతులేల
లలిత పదకవితా కోకిలంబు నాది
యున్న పాడింతు నింతలో నంతయేల
ఇంత గీర్వాణ మాయని కిప్పుడేమి
సుంత మెలవమ్ము నన్నుమెప్పింతుగాని ప్రభూ!"

అని యీ ఉద్యమాల స్వరూప స్వభావాదులు తమ కవితలో మూర్తిభవించినట్లు చెప్పుకున్నారు.

వెనుకటికి ఒక కవి సమ్రాట్టు "వేంకట పార్వతీశ్వరుల కవిత్వాని కేముంది— అంతా జిలిబిలి పదాల ముద్ద" అని యిష్టగోష్ఠిగా అభిభాషించారు. ఆయన అలా వేళాకోళానికే అన్నా, సంపుటి యా శ్లో ప్ర తి పా ద క శబ్ద సంపత్తి అందులో ధ్వనించి సభాప్రియ అక్షరంగానే మారు ప్రోగింది. ఏమైనా వేంకట పార్వతీశ్వరులు ఆయన అనుకున్నట్లుగా జిలిబిలి పదాలతోనే కవిత్వము వ్రాయలేదు. కేవల సంగీతమాధురికి లొంగిపోయే మత్తుకవిత్వాన్ని వ్రాయలేదు. ఈ రోజున అతి నవ్య కవిత్వంగా గోపు దివ్యకొంటున్న వచన కవితా ధోరణిని సహితం వెన్నతోపులో కాకపోతే రీతిలో ఆనాటి గంథంలో కొంత ప్రవేశించేసి వదిలారు. వారి 'నేను — తాను' వంటి అనేక వచన గీతాలు దీనికి నిదర్శనం.

కవితలో వచనధోరణి— భావసంకీర్తనం

ఆటలు పరిమితమైన భాషయే సంపూర్ణ భావవ్యక్తీకరణానికి ఒక శృంఖల. దీనికి ఛందస్సు మరో స్వర్ణ శృంఖల! అందుకనే కాబోలు తాళ్లపాక పెద తిరుమలాచార్యులవారి వంటి పూర్వులు సహితం అనేకులు వచనగీతాన్ని సాధనంగా చేసుకున్నారు. బహుశః అందుకనే అయివుంటుంది వారి రచనలో అంత వేడిన్నీ—వాడిన్నీ! గానముండు కవిత కవితలో గానమ్ము అంత హాయిగా పాడుకున్న వేంకట పార్వతీశ్వరులు కూడా కవితయందుననే యెక్కువ మక్కువ వుండికాబోలు భావసంకీర్తన రచనలో ప్రయత్నపూర్వకంగా వచనధోరణిని పోసినారు. గట్టిగా పట్టిచూస్తే భావసంకీర్తనం సీస సముచ్చయమైనా వచనధోరణి నాశ్రయించి సువర్ణమయమై పోయింది.

భావసంకీర్తనం ఒక విలక్షణమైన గ్రంథం. శ్రీ శివశంకరశాస్త్రిగా రన్నట్లు మూపుల కొకసోపానం, పఠనానికి ఒక వసంతమూ సంతరించుకున్న ఒకవిమూర్తిసృష్టి. దీనిలో వేంకట పార్వతీశ్వరుల ముగ్ధజీవి భావమురళి ప్రోగి విశ్వపటమేళవించినది. ప్రతిపద్యం ప్రత్యేక సన్నివేశస్ఫూరకమైనదైనా, అనాదిగా వస్తూవున్న జీవుని వేదన పరమాత్మ సాన్నిధ్యంలో మురళిలా వినిపిస్తోంది. కాల క్రకచ దంష్ట్రల్లో చిక్కుకున్న మానవమాత్రుడైన కవిగజేంద్రుడు మొఱ్ఱపెట్టే మొఱ యీ పద్యాల్లో అడుగడుగునా స్పష్టంగా వినిపిస్తుంది.

భావసంకీర్తనంలో జీవుని వేదన

జీవునికి స్వాతంత్ర్యం లేదు. విశ్రాంతి లేదు. జీవితం స్వభావసంపలమై వికలమై వుంది. నాలిలోని దీపంవలె రెపరెపలాడిపోతున్నది. కనుకనే ప్రార్థనాబద్ధులైనారు కవులు. ఆర్తత్రాణ పరాయణుడైన స్వామిపదములలో దోచి తమయాకు దీర్చిన వాలునకున్నారు. మనసులోచొచ్చి తమ వనట దీర్చిన చాలు ననుకున్నారు. ఆయనకు తమవంటి దీనులు లేకపోలేకాన్నీ, తమకుమాత్రము ఆయనవంటిరక్షకులు లేరు. అందుకనే ఆయనను తమకెడ అనువిత్యమూ ఉండిపొమ్మని కోరుకొనరట! ఔను! ఆయన విశ్వవ్యాపకుడుకదా! మరి, ఎన్ని వ్యాపకాల నల్పాపం ఆయనకు— అందుకనే ఆయన కాస్త సుముఖత ప్రకటించేసరికే —

"నా ప్రభూ! విన్నాపమొం! యెన్నాళ్ళుకరుణ
దయసేయగోరితినని తప్పుగా దలపకు,
దాసునిపాపము ధన్యమైనది,
అదియేమోకాని చూడు!
నా బొప్పిబిందుపులే నాకు శత్రువులయి,
నా మంగళాంగుని, నా త్రిభువనసుందర
మూర్తిని,
చూచుకొనీకుండ కన్నార మనసారగాంచకుండ
పదుపు తెరగట్టె పవి.
నా మనంబుకూడ వవశమైనది, వెర్రి జడమయ్యె
నిన్నుగొలిచి, యర్చించి, మెప్పించుకొని నన్ను
నేరుకమాలిన విన్ను క్షమియింపుము ప్రభూ!"

అని తహతహ లాడిపోతారు. తమకు తామే కంగారువడిపోతారు. అలావచ్చిన ఆయనకు ఆనంద బాష్పపాద్యాన్ని సమర్పిస్తారు. మనఃకమలాసనమ్ము పై ఉపవిష్టుల్ని చేస్తారు. విశుద్ధ భక్తిరసప్లుత వాక్సుమములతో పూజచేస్తారు. పుణ్యఫలముల నైవేద్యం పెడతారు. అంతరంగ శుభనిశాంతమందు భావముశయ్య వలపోక పవ్వళింపచేస్తారు. ఈ మహద్భాగ్యానికి మెరపులా మెరసిపోతారు, మిడిసిపడిపోతారు.

ఈ భక్తిప్రపత్తి ఏకాంతసేవలో సారూప్య సాయుజ్య సంబంధాన్ని ప్రకటించుకున్నా భావవ్యక్తీకరణలో క్రొత్త విన్యాసాన్ని పుంజుకున్నది. ఒకవైపు భక్తిమార్గానికి చెందిన వీరి కవితలో ఈ ప్రవృత్తి ద్విగుణీకృతమవడంలో ఆశ్చర్యంలేదు. పోతే, వీరి కవితలో ఇంతకుపూర్వం కనుపించని సరిక్రొత్త పోకడలుకూడా యీ భావసంకీర్తనంలో గోచరిస్తవి.

సరిక్రొత్త పోకడలు

ఒక్కొక్కప్పుడు మనకు మనమే బ్రహ్మాండ నాయకులమని వీర్రవీగుతాం. కూర్చున్నది కుక్కగొడుగు క్రిందనే అయినా ఛత్రాధిపతినని అనుకుంటాం. కుమ్మరిసారెపై నిలిచి ఈ భూచక్రమంతా మన ఆధీనంలోనే వున్నట్లు భావించుకుంటాం. కళ్ళు కనిపించవు. ఒళ్ళూ పంటూ తెలియదు. కాని ఒక్కొక్కప్పుడు ఒకటికి నాటితోడనే యీ అహంకారమంతా నాశనమైపోతుంది. ఈఅహంకారమంతా అణగిపోతుంది. కుక్కగొడుగు ముడుచుకు పోతుంది. కులాలచక్రం తునియలై కూలిపోతుంది. అథపాతమైన మానవులంగా అప్పటికి గుర్తిస్తాం. ఈ మానసికప్రవృత్తి భావసంకీర్తనంలో అద్భుతంగా వర్ణించబడింది.

కవిత్వకళ మిగిలిన లలితకళలన్నింటికన్నా, విశిష్టమైనది, ఒకసౌష్ఠవచిత్రం కలిగించే దివ్యమైన అనుభూతి ఆ చిత్రంలో చూపించిన అప్పటి వరకే పరిమితమై వుంటుంది. అలాగే మధురమైన సంగీతానుభవం విన్నంతసేపూ మాత్రమే వుంటుంది. కాని కవిత్వవిషయం వేరు. కలయుమన్న అన్నిల కళాభిమానులన్ని వెలయజేయు కావ్యానుభూతి శ్రుతియుగమందాక సుశ్రుతి యుగము దాక వ్యాపించుకు పోతుంది. ఆ కారణంచేతనే సృష్టికి ప్రతిసృష్టి చేసే కవిపుంగవుడు మహామునులా ఆ సృష్టికర్త ముందుకొచ్చాడు. కవి మీద వేసిన ఈ దివ్యమైన వూహ ఎంత క్రొత్తగా వుంది? ఇలాంటివెన్నో నూతనకల్పనలు భావసంకీర్తనంపఠించే రసికహృదయాలను యిట్టే ఆకర్షిస్తాయి.

కామినిగాక మోక్షగామి కాని మానవుడు జీవితంలో ఒక దివ్యానుభవాన్ని కోరి ఎన్నోకొన్నాళ్ళు యెదురు తెన్నులు చూస్తాడు. బ్రతుకును పాడిస్తాడు. కాని, ఏమార్పూ లేకుండా గడుస్తున్న జీవితాన్నంతనీ, సహిస్తూంచుకుని యిలా వినిపిస్తాడు.

'నా కంటిలోపలనే కరకర ప్రొద్దుపొడుచున్నది,
క్రుంకిపోవుచున్నది,
నెల తేలుచున్నది, నీట మునుగుచున్నది.
మొక్కతోచుచున్నది, మురిగి పోవుచున్నది,
నంజుపుట్టుచున్నది, సాగిపోవుచున్నది,
దినమును ఘుడివడిన వాని తిరుగుపడినై పోవుచున్నది,
తల తిరిగిపోవుచున్న యిట్టిదినముల్లో నేల?
తిరుగని దినము విచ్చి
దినము నీపాదసేవలో తిరుగనిచ్చి,
నిత్య నిర్మలానంద మందింపుము ప్రభూ!'

అన్న నిత్యజీవితంపై విరక్తిచెందిన ముముక్షుని ఆవేదన ఈ పద్యంలో ఆవేశంతో పరువులిడుతుంది.

లోకంలోని భౌతికసంబంధాలన్నీ త్రెంచుకుని ఒక్క పవిత్రహృదయాన్ని మాత్రమే స్వామి కోసం మిగుల్చుకొన్న పువ్వులంగడివంటి కదనం ఎంత చిత్రంగా చిత్రించబడిందో చూడండి!

"ప్రారబ్ధమగు నా సుకుమావనమ్మున
వాన నాకుసుమమ్ము లనేకములుగ నమ్మినైచితి,
చిత్రమ్ములును, వివిధకర్మదోహదములు
కౌతుకములునైన పుష్పమ్ముల నమ్మినైచితి,
వంచితములు, రసశోభితములు నగు
వ్యదురితాంతముల నమ్మదమున నమ్మినైచితిని,
పరిమ్మలు చిత్రకమ్రకుంభంబులు వంగేల
ఉన్మీలములు వెల్లి
ఒక పవిత్ర హృదబ్జమే యున్న దింక!
విలుమకొనుమయ్య! దీని నా హెందమొసంగి,
వేగ నా యంగడిని నెత్తివేయుడు ప్రభూ!"

ఇట్టి చిత్రకల్పనలూ, కల్పనాచిత్రములూ భావసంకీర్తనం నిండా కొల్లలుగా దొరుకుతాయి. ఇంతకీ ఇవి సీసపద్యాలవెప్పినా కావని వాదించినవా రున్నారని శ్రీ శివశంకరులే సెలవిచ్చారు. పద్యరచనా ప్రవీణులుకూడా ప్రథమవీక్షణంలో అంతర్యం అవగతంచేసుకోలే రన్నారు. ఏమైనా వచనధోరణిలో నూతనహృదయానికి హత్తుకునేట్లుగాచెప్పాలన్న ప్రయత్నమే భావసంకీర్తనంలో అడుగడుగునా కనిపిస్తుంది. అందుకనే భావసంకీర్తనం స్వరూపస్వభావాలను వివరిస్తూ వేంకట పార్వతీశ్వరులు ఇది పదాడంబరమే లేని సుగుణము అనీ, అలంకారవిస్ఫూర్తి కోరని శుభాంగి అనీ చెప్పుకున్నారు.

కవిద్వయ సమన్వయదృష్టి

వేంకట పార్వతీశ్వరుల కన్నులముందే రెండు బ్రహ్మాండమైన సాహిత్య ఉద్యమాలు నడిచిపోయాయి. అందులో ఒక తెగకు చెందిన కవులు మరొక తెగవారికి కవులేకారు. ఇది అన్యాయం! ఇంతంతగొప్ప కవులైనవారూ వున్నారు—మహాకవులైనవారూ వున్నారు. దీన్ని ఎవరూ కాదనలేరు. పోతే, ఒకరిమార్గం మరొకరికి నచ్చడంలేదు, అంతే!

వేంకట పార్వతీశ్వరులకు ఈ ఇరువర్గాల యెడలా సమన్వయదృష్టి వుంది. కనుకనే వారి కవిత మనసుకచ్చిన వసంతపవనంవంటి అభ్యుదయ కవులలో తోకచుక్కవలె ప్రకాశిస్తుంది. అనుయాయుల ఓడ్లలతో చేరి పదములు పాడుకుంటుంది. ఏరువు బొమ్మలవంటి కంటికింపైన అనువాదాలు తెచ్చి విశ్వసాహిత్యోత్సవాలవంటి పెళ్ళిళ్ళలో సుజ్ఞానసంపాళ్ళ ఆడుకుంటూ ప్రొద్దుగొట్టుకుంటుంది. ఎప్పటికో ఒకనాటికి పెరిగి పెద్దదవుతుంది. అప్పుడు ఈ జనమే ఆమెకి బొమ్మరిల్లు! అప్పటికి వేంకట పార్వతీశ్వరులు నిజంగా కవితాపితామహులు అవుతారు. రసైక మూర్తులైన రసికహృదయాల్లో జీవిస్తారు.

నేటి చరిత్రగతి

పోతే, నేటి ఆంధ్రసాహిత్య చరిత్రలు వీరిని పూర్తిగా విస్మరించాయని లేదా అపార్థం చేసుకున్నాయని ఒక బాధవుంది. కాని, ఈబాధ వేంకట పార్వతీశ్వరులకు వున్నట్లు తోచదు. ఏమంటే, అసలు ప్రకృతి నిర్మితచరిత్ర మనే బృహత్తరమైన చరిత్రఒకటి వుంది. అది ఎవ్వరూ ఎరుగని భాషలో వ్రాసివుంది. అట్టి ఉద్గ్రంథంలోని నేటి పుటనే గ్రహించుకోలేక తికమకలుపడతారు. అలాంటిఅప్పుడు రేపటిపుటలలో ఏది ఎలా తెలుసుకోవడం— నిన్నటిది జ్ఞాపకం వుంచుకోవడం ఎలాగ? అట్టి మహాత్మ చరిత్రను కన్నులంగా చదువుకోవాలంటే ఒక్కకాలమే మాత్రంగా ఉపకరిస్తుంది. అందుకనే భవభూతి సహితం,

"కాలో హ్యయం నిరవధిః విపులా చ పృథ్వీ" అన్నాడు. అట్టి కాలపరీక్షకే తమ కవితా కృషినిసహితం వదిలిపెట్టి సంతృప్తులైనారు వేంకటపార్వతీశ్వరులు.

పిల్లకోసం

చిత్రం—శెట్టి అచ్యుతరావు

చిన్నకథ: చిలుక

ఏమోయ్!

ఓహో! పొరపాటే జరిగింది.

ఇప్పట్లు భార్య స్త్రీ లింగిట్నం కనుక ఏమోయ్ అనకూడదు, ఇలా అని చూస్తాను.

ఏమేవ్!

ఎలా అని చూసినా పలికే స్థితిలో లేదామిడ.

ఏమిటో, తానే ఈ భూప్రపంచంలో పెళ్ళికూతురై, శోభనాంగియై, అంతఃపురతన్వియై, సీమంతినియై, బొప్పాయిలు, అక్షరాలా తీర్చుకున్నదై నవమాసం వెళ్ళిన నవమదినాన ప్రసవించినదై, అయినన్న రోజుకి

వ్యాసశ్రీమతి

బాలసారె చేసి పెట్టకున్నట్లు దైవంత నిర్వంచనా ఉంటోంది. పన్నెండు సర్వదినాలే కాలేదుకదా! ఈ సారి తప్పకుండా ఏంలోద్దారకుడే పుడతాడని శ్రీధర వెంకయ్యగారే అనేశారు. అయినా, పిల్లకు ముహూర్తయోగుదునా వెళ్ళకుండా ఎన్నే....

సరే,

ఇప్పట్నుంచి ఆ అంశంమీద విహారాలు దేనికి.

అవేవో అవిటే చెప్పుకుంటుంది.

చెప్పుకోవాలా ఏమిటి?

భోజనం చెయ్యగానే చెయ్యకడుక్కోవడానికి ముందుగా తన్నుడింతా వదనం చేస్తుందుందిదడ. ఆ మాదిన చాలదా, ఈవిడ సాధించుకున్న ఘనకార్యానికి.

అను లీలా పొతున్నదేమిటి అంటారా!

ఇన్నాళ్ళని ఏటిటి ఏదో సాయంకాలం సాగించిన 'రసమయి' కార్యక్రమం నిరసించుకుంటావని కదా విరచలేదు. మధ్యలో ఈ 'సాహిత్య నందిని' సమస్యాప్రదేశం. ఇదేదో ఉపశ్రుతి కాదుకదా!

ఈ కార్యక్రమం ఇంతటితో సమాప్తం.

తరువాయి కార్యక్రమం...

అనేం ఖర్మ.

తరువాయి కార్యక్రమం కాదు.

అసలు కార్యక్రమమే...ముందు జరుగుతున్న కార్యక్రమమే తరువాయికి వచ్చిందన్నమాట. ఎంతటిబుద్ధి! లేకుండా అంతే మరి...

ఏమోయ్...

ఓసే....

పిల్లా.....

పొరపాటు! పిల్లతల్లీ...అనగా పిల్లను కన్న తల్లీ...

అమ్మయ్య!

పిల్చావుకదా!

ఊహో, ఈ రోజునుంచి నిన్ను ఇలా సంబోధించాలనుకుంటూనా. నా పాలమ్మయ్య వేసెత్తు కూతురు మనవరాలుంటేదిలే. అది కడుపులో ఉండగానే పిల్లవాడి తల్లి అని పిలిపించుకోవేమిటి.

ఔనుకాని ఇకుంతలు మళ్ళీ పిల్ల పోను కుందిట. అటువంటి పని నువ్వేమో...

ఆదిగో...నా కక్కడే చిరాకు వస్తుంది.

భార్యాభర్తలు సంభాషణలు పూరానరా స్థాపించ సంకల్పించిన మా గురుదేవులు ఆచార్యం వారుకూడా ఇంత అవివేకంగా భార్యలు ప్రవర్తించాలని చెప్పలేదే.

అందులోనూ నేనేదో...పేడ!... ఎంతో ప్రీతితో ముఖ్యంగాపరిగ విషయం చెప్పించబోతూంటే కృష్ణశాస్త్రి ఫుడుగాలకిమూగానే పత్రికావిలేఖరుల్లా మువ్వుడు, 'నీ కూతురూ అదినా 'మన అమ్మాయిలా' ఇక్కడికు రాకుండా వుండడం ఏం భావ్యమే.

నేను నా ప్రసంగంలో ఉండే ప్రసాదగుణం ఏం బోధపడుతుంది.

మువ్వుమ్మూర్తిగారి గోడునేడే ఎప్పు డీను ఉండవ్, ఆ గోడలు వాలు తెప్పుడునాన్నాదుమా తెలుసుకోవడంలో ఉన్న శ్రద్ధ—కట్టుకున్న భర్తమీద...ఏది...ముహూర్తమున్నా నేను 'నాతి చరామి' అని ప్రమాణంచేసిన, అగ్నిహోత్రుడు సాక్షిగా సప్తపది సాగించిన భర్తయందు, 'ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీ' అని ప్రమాణం చేసిన సాక్షాత్ భర్తయందు లేదుకదే.

పోనీలే...

అమ్మమ్మో...నువ్విలా రావమ్మా...

ఓహోహో...దీనికి నీ లక్షణాలే వస్తున్నాయేమిటో!

ఏమిటో అనుకున్నానింకా...

ఏదో...

పిల్ల తండ్రి పోలికా...తల్లి రంగూ అంటే బాగానేవుంది, పోలికతోపాటు తండ్రి తెలివి తెలుపూ, నెర్వూ, పొట్టా, రాజకీయమూ ఆదిగా సనుసనుక్షణాన్ని వస్తాయనుకున్నాను. రంగుతో పాటు తల్లి హొయలు వస్తాయనుకున్నానా ?

ఇలా అయితే ఇంక దీనికి నేను సౌనులూ, పరికిణీలూ కుట్టించి, జళ్ళేసి, సంగీతం చెప్పించ వద్దు.

దీని జాతకం చూసి తల్లి నెత్తిమీదకెక్కుతుందనుకున్నానే కాని తండ్రి మాట వినిపించుకోని రాలుగాయి అవుతుందనుకోలేదు సుమీ.

అయినా, ఈ ఇప్పగింతలు బైట వేరాక అసలు గ్రహాల ప్రభావం తోసిస్తున్నదో, విపరీతమవుతున్నదో అడగాలి శాస్త్రజ్ఞులను.

ఔనౌను...

ఏడిచేస్తే వున్న మతీ పోయిందిట...

అదిహాడు ఆరునెలలు కలిసి తిరిగితే వారు వీరవుతారుట. ఆరునెలలేమిటి ? మళ్ళీ పురిటికి ఆరేళ్ళవుతుంది ఏనం కలిసివుండి...

అయితేనప్పుడు నీ లక్షణాలు కొన్ని నాకు పట్టవచ్చా ఏమిటి చెప్పుదూ...

పట్టినే వచ్చాయి. ...

ముట్టుకున్నా...అసలు విషయం మొట్టబుగా ఎరాడు మొక్కల్లోవేస్తే అలవాటు నీకు వెయ్యలేక పోయాను. మనిషిని పిల్లలా వాగితే అంటే వినేదానివా ? ఇప్పుడు నీ కూతురూ అంతే. ఆదీ అలానే తయారవుతోంది.

ఆడవానికి మూగనోము ఎందుకు పెట్టారను కున్నావ్. అసలే ఆడువాళ్లు అతివాగుడుపట్టు కనుక, అలా వదిలేస్తే మగవాడు రేడియోలా మార్మోగునని భయపడి ఆ మహానుభావుడెవడో మూగనోము పెట్టించాడు.

ఏం ప్రయోజనం...

దీపావళినుంచి ఒక్కొ పదిహేను రోజులు పాపం నంటాసేపు పెదవులు బిగించి, దానికి పక్కిగా పది హేను రోజులు ఏకధారగా వాగుతున్నారు. దాని వల్ల మూగనోము ఫలం సిద్ధించదని లక్కసార్లు చెప్పాను. అసలు ఆడది ఎంత వింతగా మాట్లాడితే అంత మంచిది. అటువంటి అమ్మాయి అంటే అందరికి గౌరవమే. వాగి, భర్తకు మనిషయ్యైన భార్య కావాలి.

వాగ్మి అంటే వాచాలుడు కాదు సుమీ.

ఔనులే...

నా కెప్పుడూ కాలేజీ పిల్లల ముందు నిలబడి ఉపన్యసిస్తున్నట్లే ఉంటుంది.

ఎంత వేళాకోళమయిందే.

కానియ్యి...నీ ఇష్టంవచ్చినట్టు కానియ్యి.

అన్నట్టు...

మొదుమ్మడూ...

అందాల భరిణీ!

సౌందర్యాల రాణీ!

బంగారు బొమ్మా !

బంగారు పు..ల బొమ్మకు కన్న అమ్మా !

నీకు ప్రేక్షణం పిలాచూ వస్తుంది కాని ఈ ... అతిథులు...సొక్కాలు నారాయణ స్వరూపులు, శివాంశ సంభూతులు విజయంచేస్తున్నారట్టు ఇదిగో...

భారత ప్రభుత్వ తంతి—తపాలా శాఖవారి జ్ఞాపకాలవల్ల మామూలు ఉత్తరాలకంటె ముందుకొచ్చి ఎనిమిది దినపత్రికలు ఆలస్యంగా వచ్చిన ఎక్స్‌ప్రెస్ ఉత్తరాలు.

ఇందులో శివాంశ సంభూతులైన మీ అన్నగారి మేనల్లుడి కొడుకు వ్రాసిన ఉత్తరం నీకు ఏకరువుపరుస్తున్నాను.

మిగిలిన మూడూ...

ఆ...ఇవేం చూస్తావులే...

అదికాక ఇవన్నీ ఇంగ్లీషులో...ఓహో ఇంగ్లీషు నేర్చి నేనే పాడుచేసినట్లున్నాను.

అయినా ఇవి ఉర్దూలో...ఉర్దూ నాకు రాదని నీకు తెలుసుకదా...మరివి ఏ భాషలో వచ్చివుంటే.

ఓహో...ఆవేమిటే అప్పుడే గాయత్రి కొత్త బట్టలు వేసుకు వచ్చేసింది. ఏ వూరు వెడుతున్నానండీ పిల్లరాణిగారూ!

హోహోహో...ఏడవమ్మా...నా కన్నతల్లి ఏదీ... ఒక్క ముద్దు...

ఏదీ...అరరే...అసలు రాణిగారిమీదకే పడిపోయా ఇది...

ఆ...ఎవరో వస్తున్నారేమో అభ్యాగత విన్నవులు. లోపలకు వెళ్లు మరి...

(22—10—58 సంచికలో, గోరవంక తరువాయి)

తృతీయ ప్రణాళిక ద్వారా రాష్ట్రాభ్యుదయానికి మార్గాలు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య

మనం ఆంధ్రులం. ఆంధ్రులం నాలుగు కోట్లుగా వున్నా, మూడుకోట్లమందిమి ఒక ప్రత్యేక రాష్ట్రంగా యేర్పడ్డాము. మొదటి ప్రణాళిక నాటికి ఆంధ్రులం ప్రత్యేకరాష్ట్రంగా లేనే లేము. మద్రాసులో భాగంగా, ఇటు హైదరాబాదులో ప్రాంతంగా వున్నాము. రెండవ ప్రణాళిక నాటికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినా, తెలంగాణ హైదరాబాదులోనే ఉండిపోయింది. విశాలాంధ్ర ఏర్పడనే లేదు. అప్పుడే ఆంధ్రులు తమకై తాము పరిపూర్ణరూపంలో తీర్చిదిద్దుకోగలిగింది తృతీయ ప్రణాళికే. ఇండియా సంపూర్ణస్వాతంత్ర్యం ప్రకటించి 30 సంవత్సరాలైంది. నేడు ఈ వార్షికోత్సవం చేసుకుంటున్నాము.

భారతదేశం మొత్తానికి 10,000 కోట్ల రూపాయలతో మూడవ పంచవర్ష ప్రణాళిక వేద్దామని ఆలోచనలు, అంచనాలు వేస్తున్నాము. మద్రాసు రాష్ట్రంలో జనాభా 2కోట్లు ఉన్నా, 500 కోట్లతో తృతీయ ప్రణాళిక వేయవలెననీ ఆ ప్రభుత్వ ముద్దేశిస్తున్నది. రెండవ ప్రణాళికలో ఆంధ్రప్రాంతానికి 119.87 కోట్లు తెలంగాణా ప్రాంతానికి 50.55 కోట్లు మొత్తంగా 175.37 కోట్ల రూపాయలతో అంచనా వేయబడింది. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఏమాత్రం చాలలేదని తేలిపోయింది. అప్పుడు ఇండియా మొత్తానికి ఉద్దేశించిన 4,800 కోట్లలో తప్పంగా రాష్ట్రాల ప్లాను కుదించబడింది 2,241కోట్లు. అందులో ఆంధ్రప్రదేశ్ 7.8 శాతమే.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకప్రాంతం. పారిశ్రామికంగా చాలా వెనుకబడి వుంది. పారిశ్రామికంగా ఆంధ్ర ప్రదేశ్‌ను అభివృద్ధి పరచాలనే ఉద్దేశం కేంద్రప్రభుత్వానికి ఉన్నట్లే కనిపించటం లేదు. వ్యవసాయదేశంగానే ఉంచదలచిందా అనిపిస్తుంది. అది నిజం. ఆలోచిస్తే అప్పంగా వ్యవసాయప్రాంతగా వుంచదలచినా కూడా ఈనాడు తగిన ప్రోత్సాహం ఇవ్వలేదనక తప్పదు. ఏనాడు కుంటుపడకుండా సాఫీగా పురుకుగా సాగిపోతున్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తగు సొమ్ము ఇవ్వక ఎప్పటికప్పటికి సొమ్ము లేదనే బాధ తప్పటంలేదు. మొదట వేసిన విస్తృతప్రాజెక్టును దశలవారీ అంటూ సంకుచిత పరిచారు. తుంగభద్ర ఎగువ కాలువ ప్రాజెక్టును అటు ఇటు కాకుండా వుంచివేశారు. తెలంగాణాను సస్యశ్యామలం చేయగల పోచంపాడు ప్రాజెక్టు విషయంలో తటపటాయించుతున్నారు. గోదావరికి ధవళేశ్వరంవద్ద షట్టర్ల విషయం చూస్తాము అంటున్నారు. సోమశిలకు 10 కోట్ల రూపాయలు రాష్ట్రప్రభుత్వమే సర్దుబాటు చేసుకోవచ్చు అంటున్నారు. కరువుతో, వరదలతో శ్రీకాకుళంజిల్లాను ముంచివేస్తున్న వంశధార ప్రాజెక్టుకు స్థలనిర్ణయం తేల్చకుండా దశాబ్దాలు గడుపుతున్నారు. ఈ పరిస్థితులలో మనం మూడవ పంచవర్ష ప్రణాళిక వేసుకొనవలసి యున్నది.

మూడవ పంచవర్ష ప్రణాళిక తాత్కాలిక అంచనా 480 కోట్ల రూపాయలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచనలో జరుపుచెప్పింది. ఇది నిజంగా చాల తక్కువే. ఈ ప్రణాళికలో నాగార్జునసాగర్ పూర్తి చేయవలసి వున్నది. 120 కోట్లకు ఇంతవరకు ఖర్చు చేసింది 20 కోట్లు మాత్రమే. అందుకు 100 కోట్లు కావాలి. పని ఉధృతం, పనివారి కొరవ చూస్తే భారతదేశంలోని అన్ని ప్రాజెక్టులలోకి ఇదే త్వరత్వరగా పూర్తి చేయగలం అనిపిస్తున్నది. వంశధార ప్రాజెక్టు ప్రారంభించకపోతే శ్రీకాకుళం జిల్లా ప్రజల విశ్వాసం కోల్పోవడమే అవుతుంది. అది ప్రారంభించక తప్పదు. అటులే పోచంపాడు ప్రాజెక్టును భూస్వామ్యయుగంలో అణిగిమణిగి వుండిన తెలంగాణా ప్రజాస్వామ్య యుగంలో అధికోత్పత్తి చేయగల ప్రాజెక్టు ఇదే. ఎగువ సీలేరు పూర్తి చేసుకోవాలి. రాజుపాదసాగర్, శ్రీశైలం, తుంగభద్ర ఎగువకాలవ పూర్తి చేయాలి. అప్పుడే ఆంధ్ర ప్రదేశ్ ఆహారంలో స్వయంపోషకత్వం అన్నది యథార్థం అవుతుంది.

పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ ఈ విధంగానే వుంటే నిరుద్యోగం విలయతాండవం ఆడటం తప్పదు. ఎరువుల ఫ్యాక్టరీకి 30 కోట్లు కేంద్రప్రభుత్వం ఇవ్వదమే లేదు. అటు మద్రాసులో నెవ్వేలి ప్రాజెక్టు, ఎరువుల ఫ్యాక్టరీ, ఫిల్ము ఫ్యాక్టరీ, కోచ్ బిల్డింగు ఫ్యాక్టరీ, అల్యూమినియం ఫ్యాక్టరీ ప్రభుత్వరంగ క్రింద కేంద్ర ప్రభుత్వం నిర్వహించదలచింది. కాని, ఆంధ్ర విషయంలో వివక్షచూపే. ఆంధ్రులు చూస్తూ కూర్చుంటే లాభం లేదు. ఆంధ్రలో కొత్తగూడెంవద్ద, విజయవాడవద్ద ఎరువుల ఫ్యాక్టరీలు నిర్మించి ఆంధ్ర రైతాంగం అధిక పంటలు పండించేటట్లు చేయాలి. విజయనగరం, హైదరాబాదులలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు యేర్పాటు చేయాలి.

బస్తరు వదలుకోవటం దురదృష్టం. దూరదృష్టి లేకపోవటం. బొంబాయి సమస్యతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటు శిరివంచ, ఇటు బస్తరు సమస్యలను లేవదీసి ఇంద్రావతి సరిహద్దుగా దక్షిణ బస్తరు ఆంధ్రప్రదేశ్ లోకి వచ్చునట్లు కృషి చేసి సాధించాలి. కొత్తగూడెంవద్ద నిజంగా ఆలోచిస్తే ఎరువుల ఫ్యాక్టరీ గాక ఇనుము ఫ్యాక్టరీనే నిర్మించాలి. ఇనుము కొలిములను కొత్తగూడెం, విశాఖలలో కనీసం 20 కోట్లతోనైనా నిర్మించాలి. బస్తరులోని ఎకరేని ఇనుము లభిస్తుంది. ఆంధ్రలో కలుస్తుంది.

పొగాకుకు సంబంధించిన సిగరెట్టు ఫ్యాక్టరీని ఆంధ్రలో ఏర్పరచాలి. లేకపోతే ముడి వస్తువులు పంపే రాష్ట్రంగా తయారవుతుంది.

కోలారు సమస్యను తేల్చవలసిందిగా మద్రాసు ఆంధ్ర సరిహద్దుల బిల్లుపై మన శాసనసభ రాష్ట్రపతిని కోరింది. ఈకోరికను కేంద్రం విస్మరించింది. ఎల్లకాలం ఆహార కరువుతో, వర్షాభావంతో బాధపడే దక్షిణాంధ్రం చిత్తూరు, అనంతపురం జిల్లాలు కోలారు కలయికతో బంగారు గనులు పెంపు చేసినప్పుడే కరువు నివారణ నిరుద్యోగంనుండి రక్షణా ఏర్పడుతుంది.

ప్రతిజిల్లా కొక్కొక్క పాలిటెక్నికల్ సెంటరు ఇండస్ట్రియల్ ఎస్టేటు ఏర్పాటు చేసి పారిశ్రామిక జీవనానికి ప్రజలను మరలచ్చాలి.

ఈ పారిశ్రామిక వృద్ధికి అనువుగా 2 మెట్ల రైల్వేలైను వున్నా, ప్రత్యేక రైల్వే జోను లేకపోవడం తీరని లోటు. ఆంధ్రకు ప్రత్యేక రైల్వేజోనుగా చేసి ప్రయాణీకుల సరావాను, వ్యాపార రహదారులను, ఉద్యోగావకాశాలను పెంపొందించక పోతే ఇప్పటివలెనే అనేక ఇక్కట్లకు లోనుకావలసి వస్తుంది. ఈ విషయంలో ఆంధ్రలో రెండవ అభిప్రాయం లేదు. అట్లే సముద్రపు రేవుల రవాణా పెరిగిపోతున్న దృష్టిని గమనించి, ఇప్పుడున్న రేవుల

(మిగతా 4 వ పేజీలో)

టీకా - టిప్పణం

'నేను చీపురుకట్టవంటి వాణ్ణి'

శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచార్యులుగారు ఉపన్యాసాలిచ్చేటప్పుడు ఉపమానాలు జోడించి చెప్పడంలో, ఉపమానాలు జొప్పించడంలో సిద్ధహస్తుడు. మొన్న ఆయన మధురలో ప్రసంగిస్తూ—"ప్రధాని నెహ్రూ తను 19వ శతాబ్దానికి చెందినవాణ్ణి అంటాడు—నేను మాత్రం క్రీస్తుకు పూర్వకాలానికి చెందినవాణ్ణి. కురల్ జన్మించిన కులంలోవాణ్ణి" అని వర్ణించుకొని చివర కిలా తేల్చివేశారు—"నేను బలమైన కొబ్బరి ఈనెల పాత చీపురువంటివాణ్ణి". అని. వీరిలా చీపురుతో పోల్చుకోవడంలో వున్న అంతరార్థం బోధపడటంలేదు. ఏదో విశిష్టార్థం లేకపోతే విశేషించి తమతో పోల్చుకోరాయన. ఇంత తేలికవస్తువుతో పోల్చుకొన్నారేమా అనుకోనక్కర్లేదు. ఉపమానాల విషయంలోకి వస్తే "గుణప్రధానంగా అవి వాడబడతాయిగాని, వస్తుప్రధానంగా కాదు" అని శాస్త్రకారులు నిర్వచించారు. భక్తిభావం, సేవాభావం మనస్సులో మొలకలెత్తినప్పుడు—మానవు డెంత క్రిందుగా జారి తనను వర్ణించుకొంటే అంత వినయం, విరక్తి స్ఫురిస్తవి.

రాజాజీ కొబ్బరి ఈనెలు 'చీపురు' అనడంలో కూడా ఏదో ప్రత్యేకత వుంటుంది. లేక తాటి ఈనెల, తాటిజవటల చీపురవో, మంచి చీపురనో వాడివుండేవారే! నారికేళం భగవంతునికి ప్రియమైంది గనుక బహుశః పవిత్రతకోసం కొబ్బరి ఈనెలు అని వుండవచ్చు.

పైనుంచి దేవతలు

భూలోకంలో ఏదైనా ధర్మయుద్ధం జరుగుతున్నప్పుడు ఆ విజయం ఎవరిదో చూద్దామనే ఉత్సాహంతో కిన్నెరలు, కింపురుషులు, గంధర్వులు ఆకాశంమీద పూలదోసిళ్లతో సిద్ధంగా వుంటారని పురాణాలు చెపుతాయి.

ప్రస్తుతం కేరళలో జరిగే ధర్మయుద్ధాన్ని చూచి, ఆనందించడానికి పరదేశవాసులు వచ్చి చేరారని తెలుస్తోంది. ఏ రాకెట్లమీద అక్కడకాలం ఉండలేరు. కనుక రెండువారాలు ముందుగానేవచ్చి ఆ రాష్ట్రంలో దిగారు. అటునుంచి ఉగాండ ప్రతినిధులు, ఇటునుంచి మలయా ప్రతినిధులు రాష్ట్రంలో చేరారు. ఇంకా చాలామంది దిగబోతున్నారు. ప్రపంచమంతా కేరళ ఎన్నికల ఫలితాన్ని గమనించడంకోసం ఎదురుచూస్తోంది. భారతదేశ చరిత్రలో కని విని ఎరుగని ఎన్నికల పోటీ ఇది.

కాంగ్రెసు రాష్ట్రపతి దేబర కేరళకు చేరకముందే "ఎన్నికల్లో విజయం మాదే" అని చెప్పేశాడు. సోషలిస్టుపార్టీ నాయకుడు అశోక్ మెహతా రాష్ట్రంలో సంచారంచేసి "విజయం మనదే" అని స్పష్టంగా చెప్పాడు. ఇంచుమించుగా సీట్లుకూడా లెక్కకట్టాడు. కమ్యూనిస్టు నాయకులు సంచారం చేసి "పాతటి ఎన్నికల్లోకన్నా ఎక్కువ సీట్లు మాకు వచ్చితీరాయి. మాదే విజయం" అని ప్రగల్భిస్తున్నారు. వీరిలో ఉత్తరకుమారులు ఎవరో పోటుబర్లు తేల్చాలి.

ఉచితంగా నేత్రాలు

భారతదేశం సకల ప్రపంచానికి విజ్ఞాననేత్రాల ప్రసాదిస్తూ వచ్చిన విన్యాసం. ఆదినుండీ, ఈ నాటంలో భారతదేశానికి అగ్రతాంబూలం.

పరదేశాలవారంతా ఐశ్వర్యాలతో, ఐహిక సంపదలతో విర్రవీగిపోతున్న సమయంలో కూడా భారతదేశం, ఆధ్యాత్మిక ప్రబోధాన్ని అందిస్తూవచ్చింది. త్యాగాన్ని, ధర్మాన్ని బోధిస్తూవచ్చింది. ఒకవిధంగా విదేశస్థులకు క్రొత్తకళ్ళ ఉచితంగా పంచిపెడుతూ వచ్చింది.

ఇప్పుడు అమెరికాలో మరణించినవారి కళ్లు ఇండియాలో ఎవరికో పెట్టడానికి పంపారనేవార్త వచ్చింది. ఇది ఒక గొప్ప పరోపకారమే కావచ్చు. కాని దీనిలో కూడా ఒక భయం వుంది. కేవలం సంపర్కంవల్లనో, చూపులో మార్పువస్తుంది. స్నేహంవల్ల మరింత వస్తుంది. అలాంటిది అచ్చంగా ఆ కళ్లే తెచ్చి తగిలిస్తే — ఎలాంటి మార్పు వస్తుందో వూహించవలసివస్తుంది. ఆధ్యాత్మికచింతనాపరుడుగా వుండి, ఐశ్వర్య ప్రలోభంకల్గించే నేత్రాలు తగిలించుకోవడం ఎలా పరిణమిస్తుందో చూడాలి.

నెహ్రూజీ మారిపోయాడు

మన దేశంలో పర్యటన చేసివెళ్లిన అమెరికా అధ్యక్షుడు చాలాకాలానికి నెహ్రూజీమీద ఒక అభిప్రాయం వెలిబుచ్చాడు. ఆయన్ని వెనుక తను చూచినప్పటికంటె చాలా ప్రాక్టికల్ గా మారిపోయాడన్నాడు.

నెహ్రూజీ అమెరికా వెళ్లినప్పుడు వారిఅతిథి ఇప్పుడుఆహ్వానించేనాయకుడు. కనుకనెహ్రూజీ ప్రవర్తనలో, మాటల్లో అలా కనిపించివుంటారు. అది చూచి ఆయన మారాడనుకొన్నాడు. నెహ్రూ ఎప్పుడూ మారడు. మారబోడు — పరిపూర్ణమైన ఆత్మవిశ్వాసంగల వ్యక్తి ఆయన. ఎట్టి పరిస్థితుల్లో చలితుడు కాని మేటి నాయకుడు. నారికేళ కొంచెం ఐసెన్ హోవర్ మారివుండాలి.

—క్విల్.

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి
రోజంతా
నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!
ఎందు చేతననగా: ఒకసారి తోముకుంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 పంతుల వరకు దంత క్షయము లేకుండా చేసి, దుర్వాసన పోగొడుతుంది.



కాల్గేట్‌తో నిత్యం
✓ దం
✓ దు
✓ ద

సాగుతున్న యాత్ర

రచన: శ్రీ ఆచంట జానకిరామ్

ఐసామేరే నైనవమే నందలాల్.
మోహనీ మూరత సాంవరీ సూరత,
నైనా బనే బిసాల్
అధర సుధారస మురళీ రాజత
ఉర బైజయంతీ మాల్.
క్షుద్ర ఘంటికా కటితట శోభిత
నూపుర శబ్ద రసాల్.
మీరా ప్రభు సంతన సుఖదాయీ
భగత బఛల గోపాల్.

మురళీరవపు గాలి, వానా, కటిక చీకటిలో, ఉన్నట్టుండి ఉరుములూ మెరుపులూను. శ్రీకృష్ణ ప్రేమోన్మాదినిని, వైరినా పరుగెత్తుతోంది, మీరా, యమున వైపు, ఆ చీకటిలో, ఆ హోరు గాలిలో, తళుక్కు తళుక్కుమనే మెరుపులే త్రోవచూపగా, ''ప్రేమోన్మాదినీ మీరా! ప్రేమోన్మాదినీ మీరా! !'' అని పాడుకుంటూ. ''ఆను, మీరా!'', ''ఆను, మీరా! !'' అంటూ వెంబడిస్తున్నాను భర్త, కుంభరాణా. పిలుపు వినిపించినా, ఆమె నిలువదు, ఒక్కసారి పరుగు, యమునవైపు!

మీరా నదితీరాన్ని చేరనే చేరింది, ఫెళఫెళ ఫెళంటూ ఒక ఉరుము ఉరిమి, కళ్ళు మిరుమిట్లుగొలిపే ఒక మెరుపు మెరిసి, మీరా యమునలో లీనమై పోయింది. ఆకస్మిక విద్యుత్ కాంతిలో … రాణా, నదిలో కొట్టుకుపోతున్న మీరా … స్వరూపాన్ని, దూరాన నుంచి యోగీశ్వరుని … ''జ్యోత్ మే జ్యోత్ మిలా!'' అంటూ.

తరువాత కేంద్రమునా నేను ప్రసారము చేస్తున్న మీరాబాయి నాటకము సంపూర్ణమై, ఇంకొక్క నిమిషంలో, ఇంటినుంచి ఫోన్ చేస్తారు డైరెక్టర్ గోపాలన్ : ''నాటకము చాలా బాగానడిచింది, కాని . . .'' అంటూ, నా ప్రదర్శనలోని లోపాలను గురించి చెపుతారు. కాని, చివరకు అంటారు, ఆయన : ''ఏనా, మనము అనుకొనినదానికంటే చాలా బాగున్నది, నాటకము!'' అని. వెంటనే, వచ్చేవారము ఈ రోజు ప్రసారము కానున్న మరిఒక నాటకాన్ని గురించి వివరాలు అడుగుతారు, నన్ను. ఈ నిరంతర యత్నములో విశ్రమించడానికి వ్యవధి ఉండదు. ఉండకూడదు, కూడా.

మీరాబాయి గాథలో నాకు ఆసక్తి వింతగానే కలిగినది. కాలేజీలో ఉన్నప్పుడు, మొదట విన్నాను మీరాను గురించి, ప్రిన్సిపాల్ జేమ్స్ కజిన్స్ రచించిన ఆంగ్ల నాటకద్వారా. ఆతర్వాత, కోలపెల్ల జనార్దనరావు రచించిన తాన్సేన్ నాటకములో మీరాబాయిని గురించి చదివాను. ఇప్పుడు, తిరుచ్చి నిలయానికి బయలుదేరే ముందు, మద్రాసులో నాకు క్రొత్తగా స్నేహితులైన ఒకరింట విన్నాను, జూతికారాయ్ పాడిన ఎన్నో మీరాపాటలు. సమాన అభిరుచులు, స్నేహ కారణమైతే, స్నేహము సమాన అభిరుచులకు త్రోవ చూపుతుంది. వారి సహవాసమువలననే నాకు మీరా సాహిత్యమందు గొప్పఆసక్తి కలిగింది. … మీరాబాయిపాటలపుస్తకం రెండు … ఒకటి వారికి పంపి ఒకటి నావద్ద ఉంచుకున్నాను. వారి జ్ఞాపకంగా. నాకు హిందీ భాష అంతగా రాకపోయినా ఒక్కొక్క అక్షరమూ కూడబలుక్కుంటూ కష్టపడి చదువుకొనేవాడిని ఆపాటలను. నాకు తోచినంతలో అర్థము చేసుకుంటూ.

మా రాజాయి పాటలపున్న ఆసక్తితో ఆమె పది ఒడ్డుకువెళ్ళి తిరిగి వస్తూంటే చటుక్కున తోచినది నాకు, మీరాబాయిగాథ నాటకముగా రేడియోలో ప్రసారము చేయుతలచని. ఆఫీసుకువచ్చి డైరెక్టరుతో చెప్పాను. ఆయన ''ఏం, కానివ్వు'' అన్నారు. వెంటనే పూనుకున్నాను నాటక రచనకు. నాకు చాలా యిష్టమైన ఒకపదిపాటలను ఏరి, వూళ్ళో నేషనల్ కాలేజీలో ప్రొఫెసరుగా వున్న శ్రీరామయ్యర్ వద్దకు వెళ్ళి ఆ పాటలకు అర్థము వ్రాసుకున్నాను. ఈ పాటల పూర్తి అర్థము తెలిసేసరికి ఎంతో ముగ్ధుడను అయిపోయాను. ఆ కవిత గురించీ, ఆ భక్తిపారవశ్యమును గురించీ.

కాని నాటకానికి కథ కావాలి. కథ అల్లడానికి ప్రాతిపదికగా కజిన్స్ యింగ్లీషురచనకోసము వారికి ఉత్తరము వ్రాశాను. తిరుగుటపాలో వారు పంపారు తమ రచనను. సౌజన్యము వెల్లివిరిసే శ్రేష్ఠమైన ఉత్తరము సహా! కథను మరింత రసవంతముగా చేయుటానికి మీరాకు ఒక పెంపుడు కుమార్తెను కల్పించాను నేను. ఆమెపేరు రాధ. మీరా నేర్పిన ప్రతి కొత్తపాటా శ్రావ్యంగా పాడుతూవుంటుంది రాధ. ఈ పాటలు పూర్తిగా … లేని రాధ వానిని ఇలా ఎప్పుడూ పాడుతూవుండటము రాణాకు … కలిగిస్తాయి. … గాథమునా వాంఛించే వ్యక్తిగతమైన … బదులు మీరా తన ఆత్మను పూర్తిగా శ్రీకృష్ణపరముచేసి గోపాలుని గురించి … కొత్తపాట … వుంటుంది. ఈ పాటలు ఆ … టా రాష్ట్ర … వ్యాపించి … ఎక్కడకు … వుంటాయి. … మీరా పాటే … తికులా … ఘు, దరళ్ళుకు

పలో ఒక్క నిమిషమ్ము ఆగి, యోగీశ్వర తాన్సేన్‌ను సందర్శించి ఒక కొంత ఆత్మశాంతిని పొందుతుంది. మీరా, ఈ మీరా, తాన్సేన్‌ల సంభాషణ చాలా చక్కగా కుదిరింది, నా రచనలో.

నాటకములో, మీరా పాటలను అన్నిటినీ హిందీ లోని అసలు పాటలే వుంచాను. ఈ పాటలను చక్కగా అర్థముచేసుకొని భావముతో పాడగల శ్రీమతి సౌందరమును ఇందుకోసము పిలిపించాను, తంజావూరునుంచి. రెండురోజులు ఆమెకునిగా శిక్షణ ఇచ్చాను, వాచకములోనూ, పాటలోనూ.

ఈ నాటకరచన నా కొక క్రొత్త అనుభవము. నాకు సాయముచేస్తున్న కోనార్ పదేపదే ఆశ్చర్యపోయేవారు, తమిళభాషలోకి నేను తెచ్చుచున్న క్రొత్త భావాలనూ, క్రొత్త ప్రయోగాలనూ గురించి. ఒకచోట, కుంభరాణా అంటాడు: ''మీరా ! నేడు నీ పుట్టినరోజు. అంతులేని నా ఆపేక్షకు ఆనవాలుగా ఈ అణిముత్యాలహారాన్ని నీ కంఠసీమ నలంకరించనిమ్ము !'' అని. వినయముతో తలవంచుకుని మెళ్ళో హారము వేయించుకున్న మీరా అంటుంది, భర్తతో, సూటిగా అతని కన్నులలోకి చూస్తూ : ''అంతులేని ఆపేక్షకు ఆనవాలు ఎందుకు ప్రభూ !'' అని. నాటకాంతమున యోగి అంటాడు రాణాతో : ''రాణాజీ! నీ మీరా ఇక లోకపు మీరా కాపోయినది !'' అని. ఇటువంటిభావాలూ, ఇటువంటి మాటలూ తమిళ భాషకు క్రొత్త, కాని నాటకమును వినిన శ్రోతలకు మాత్రము ఇవి ఎప్పుడూ ఇట్టుగా కన్పించలేదు నవీనకథా, వారందరూ నాటకాన్ని ప్రసరమ్ముసహా చాలా మెచ్చుకున్నారు. వారు త్రిచి రేడియోలో వింటాన్ని మీరాబాయి పాటలు తమిళవచనముతో మేళవించి నాటకముగా విని పించడం వారికి చాలా ఆహ్లాదకారణమైనది.

ప్రసంగముల ప్రసారము సందర్భములోను నాకు ఆ ప్రాంతమువారితోమంచిపరిచయము, తద్వారా కొందరు బాగా చదువుకున్నవారితో స్నేహమూ కలిగినవి. వారందరితోనూ తమిళభాషనుగురించీ, తమిళ సంస్కారమును గురించీ ముచ్చటిస్తూ సందర్భానుసారంగా తెలుగుసంస్కృతములనుగురించి వారికి తెలియజెప్పడము సన్నిహిత కారణమైనది. అంతేగాక, ఆ ప్రాంతాలలో అనాయోధ్యము సందర్భంలో గొప్ప కృషిచేసిన మా పినతల్లి రుక్మిణమ్మగారినిబట్టీ, నాకు అనేకులు స్నేహితు లయ్యారు. వీరందరూకూడా నేను తెలుగువాడనైనా తమిళభాషలో చూపుతున్న విరతిపు ఆసక్తీ, నేర్పూ గుర్తించి చాలా సంతోషించేవారు. ముఖ్యంగా పూజ్యులు టి.కె. చిదంబరనాథ ముదలియార్. కంబరామాయణమున గొప్ప కృషి చేశారు ఆయన. వాల్మీకిరామాయణమూ కంబరామాయణమూ ఈ కావ్యములను పరస్పరము పోల్చి చూపుతూ ఎంతో సేపు గడిపేవారు ఆయన, నాతో. ఒక ప్పదు ఆయన … నేను చదువుతూవున్న ''ముత్యాల్యాయిరం'' అనే ప్రబంధములోని ఒక పద్యము ఆయనకు చూపాను. ''దట్టముగా పూచిన ఎర్రతామరపూలతో నిండిన ఈకొలని నీటిపైన జ్వాలలు భగభగలాడుతున్నట్టు వున్నది!'' అని. ఆ పద్యమును చూచి ఆయన విస్తుపోయారు. 'నీ కెలా దొరికినవి ఈ పంక్తులు? మాతో ఎవరికీ గాని తెలియదు, ఇటువంటి కావ్యము ఉన్నట్లు!' అని, నన్ను ప్రశంసించారు, ఆయన. ఇటువంటివే ఎన్నోఎన్నో చక్కని వర్ణనలు చూపేవాడను నేను ప్రాచీన తమిళ సాహిత్యములో. నన్నెచోడుని కుమారసంభవములోని ఒకవర్ణనను జ్ఞాపకము చేసే వర్ణన ఇది అతిప్రాచీన తమిళసాహిత్యములో ఉన్నది:

''కొలకరి వెర్నవుచినుకులు గడ్డి చూచుమంచి క్రిందికి జాలుతూవుండగా, చూపుట్టై వాలిన పిచ్చుకలు తల్లక్రిందులుగా నిలిచి ఆ నీటి చుక్కలను తనివితీర గ్రోలుచున్నవి!'' అని. తొల్కాప్యం అనే మరీ ప్రాచీన కావ్యములో ఈ వర్ణన ఉన్నది:

''ఒంటినిండా పూసుకునే వారికే తెలుస్తుంది మలయ చందన గంధపు సువాసన! చెవియొగ్గి వినేవారికే తెలుస్తుంది శ్రావ్యమైన వీణా సుస్వర మాధుర్యము. సంతోషముతో కంఠసీమను అలంకరించుకునేవారికే తెలుస్తుంది, ఆణిముత్యాల హారాల అందము!!'' — అని.

మరొక ప్రాచీనకావ్యంలో మహారాజ ప్రతిభను ఇలా వర్ణించారు:

''ప్రభువు కాలియందెలకు తాపిన వజ్రవైడూర్యాలు అరిగిపోయినవి, శత్రురాజుల కిరీటములపై తాపిన వజ్రవైడూర్యాలు ఒత్తిడికి!'' అని.

అతిప్రాచీన తమిళసాహిత్యం ఎంత లేదన్నా, ఒక ఏబదిమంది మహిళల కవిత్వము చూడగలము మనము. వీరిలో కొందరిని గురించి చక్కని గాథలున్నా ఉన్నవి. వీరందరూ రచించినవి పెద్ద పెద్ద కావ్యములు గావు. ఈ శతాబ్దపు తొలిరోజులలో తెలుగుభావకవులు రచిస్తూవచ్చిన ఖండ కావ్యములవంటివి ఒక వేయి ఉన్నాయి … ఈ మహిళలు రచించిన రచనలు. వీనిలో భక్తి … ప్రకృతిలోని రామణీయకతను … ంచే రచనలే ఎక్కువ. కొన్ని కొన్ని మనకు … మైన శాలివాహన గాథాసప్తశతిని గేయ … మా ఉంటవి.

… శ్రీరంగములోనూ, తిరుచిరాపల్లిలోనూ … స్నేహమయ్యారు నాకు. నేను తెలుగు … యుడమునలోనే, తామూనాతో తెలుగు … ములుపెట్టేవారు. ఎప్పుడో ఒక … అంతకు ముందు తరమువారికి … గులవారితో ఉన్న పరిచ … ను నాముందు. ఇందరు … నాకు ఒక్క నిమిష … పరాయదేశములో … ములో ఒకసనిగానే … తోచూచేవారు. … కొక క్రొత్త … ఉద్దేశ్యముతో … హితుడు ఒక … స్ఫతినే నడుప … ప్రరు ఆయన. … చుప్పిలోనూ, … న్ని గ్రామా … ఆ గృహస్తు … 'శిల్పశ్రీ''. … అంతట నేన్న

ఇందరు సంస్కారప్రియుల పరిచయము కలుగజేసికొని ఉండలేను'' అని.

ఇప్పటికీ నాకు సంక్రాంతికి శుభాకాంక్షలు వస్తవి కావేరీ తీరమునుంచి ''తమిళ ప్రాంతమునలోనే ఉండి, తాను తెలుగువాడైనా, తమిళ సంస్కృతిని రేడియోద్వారా లోకానికి చాటిన మా తెలుగు సోదరునికి ఆశీస్సులు'' అంటూ.

… ఉదయమూ సాయంత్రమూ చాలా దూరమును నడుస్తూండేవాడను నేను. అప్పుడప్పుడు ఖాళీసమయానే శ్రీరంగము వెళ్ళివస్తూ ఉండేవాడను కూడా. ఈవిధంగా కావేరీతీరాన్ని ఆరు ఋతువులలోనూ చూచే మహాభాగ్యము కలిగినది నాకు. ఏ ఋతువులో ఎంత భయంకరంగా ఉంటుందో ఆ మహానది, వసంతఋతువులో అంత శాంతమూ మనోహరంగానూ ఉంటుంది. కావేరీ తీరాన తొలి వసంత ఋతువు ఒక మరువరాని అనుభవము.

"కమ్యూనిటీ డెవలప్‌మెంటు: దానికార్యక్రమంలో లోటుపాట్లు"

రచన: శ్రీ మాదల వీరభద్రరావు

1952 అక్టోబరు 2న గాంధి జయంతినాడు సమాజవికాసకేంద్రాలు, కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకులు ప్రభుత్వం నెలకొల్పి, అవాది, అభివృద్ధి చేస్తూవుంది. వీటి ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రజల్లో స్వయం సహాయ దృష్టి, పెంపొందటం, పరస్పర సహకారభావం, విజ్ఞానం, చైతన్యం కల్గించడం. గ్రామ పునర్నిర్మాణంలో యీ సమాజ వికాస కేంద్రాలు నేడు ప్రధానపాత్ర వహిస్తున్నవి. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (యం. యల్. ఏ.) గారితో కలిసి నేను ఆంధ్ర ప్రాంతమంతా శ్రీకాకుళం, విశాఖ, ఆరుకులోయు, గుంటూరు జిల్లాలూ, తెలంగాణాయిన నల్లగొండ, మెదక్, నిజామాబాద్ జిల్లాలు, స్వయంగా తిరిగి చూడటం జరిగింది. ప్రభుత్వం ప్రకటించినవీ, అంచనాకమిటీ నివేదికలు, మొదలగువాటిని చదివాను. బ్లాకు పనుల్లోని మంచి — చెడ్డలు కొంతవరకు తెలుసుకున్నాను. అనుభవాలతో కొన్ని సాధారణ విషయాలను యీ వ్యాసరూపంలో వ్రాస్తున్నాను.

గ్రామ ప్రజానీకంయొక్క దృక్పథంలో మార్పు తెప్పించుటకుగాను యీ ప్రణాళికలు తయారు చేయబడినవి. ప్రజలు చొరవతో ముందుకు వచ్చి, వీటిని జయప్రదం చేయుటకు సిద్ధం చేయుటవే యీ పథకాల ముఖ్యోద్దేశం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయం, పశుసంరక్షణ, సహకారం, రవాణా, విద్య, పారిశుద్ధ్యం, సాంఘికవిద్య, మహిళా సంక్షేమం, మున్నగు వివిధాంశాలు గ్రామాల్లో అమలు జరుపుటలో అనేకాంశాలు కలుగజేయుటకు, డబ్బు మంజూరు చేస్తున్నారు. ప్రజలు, ప్రజా సంస్థలు సగం ఖర్చు భరిస్తే, మిగతాది ప్రభుత్వం యిస్తుంది. సాంఘికవిద్యకు సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లున్నారు. రోడ్ల సూపర్‌వైజరు, వ్యవసాయ డెమాన్‌స్ట్రేటరు, పశువైద్య డాక్టర్లు, కుటీర పరిశ్రమల సూపర్‌వైజరు, సహకార యిన్‌స్పెక్టర్లు, పంచాయతీ ఆఫీసరు మున్నగు వారు బ్లాకు పనులు చేయించుటకు అందుబాటులో వుంటున్నారు. ఈవిధంగా ప్రభుత్వ ధనసహాయంతోపాటు, సాంకేతిక సిబ్బందిగూడా వుండడంతో పనులు చురుకుగా సాగుట కవకాశ ముంటున్నది. 5, 6 గ్రామాలకు కలిపి 'గ్రామ సేవకులు' వుంటున్నారు. వీరందరికీ శిక్షణ గరుపుతున్నారు. ఈ పథకాలు ప్రభుత్వోద్యోగులకు — గ్రామీణ ప్రజలకు నడుమ హిత సహకారానికి తోడ్పడుట కుద్దేశింపబడినవి. అధికారులు, అనధికారులు కలిసి మెలిసి కృషిలో భాగస్వాములుగా ప్రవర్తించి, పరస్పర సహకారం, సేవాదృష్టి కల్గి గ్రామాభివృద్ధి ప్రణాళికలను విజయవంతం చేయుటమీదనే భావి భాగ్యోదయం ఆధారపడివుంది. ఇందుచేతనే వీటి ప్రాధాన్యత నానాట యినుమడిస్తున్నది.

ప్రభుత్వం ఈ సమాజ వికాస కేంద్రాల నిర్వహణ కనువైన నిర్మాణ యంత్రాన్ని నెలకొల్పింది. కేంద్రంలో యిదివరకు ఒక కమ్యూనిటీ ప్రాజెక్టు నిర్వహణాధికారి మాత్రమే వుండేవారు. దీనికొక ప్రత్యేక మంత్రిత్వశాఖ నేర్పరిచారు. రాష్ట్రస్థాయిలో ప్లానింగుశాఖ కార్యదర్శి, జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్లు ప్రాజెక్టు పనులను సమన్వయ పరుస్తున్నారు. బ్లాకు ఏర్పాటులో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు, గ్రామాల్లో గ్రామసేవకులు పనులను చూస్తున్నారు.

గ్రామ పంచాయతీలే ప్రజాస్వామిక ప్రభుత్వ యంత్రాంగానికి, కిందస్థాయిలో ప్రధానాంగాలుకదా! శ్రీ బల్వంతరాయి మెహతా సూచనలను పురస్కరించుకొని మన ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలోనూ కొన్ని రాష్ట్రాలలో యిప్పటి కప్పుడే బ్లాకు ఏర్పాట్లలో జరిగే, అభివృద్ధి కార్యకలాపాల నన్నింటిని 'పంచాయతీ సమితులకు' అప్పగింతపెట్టారు. జిల్లా పరిషత్తు లేర్పడినవి.

ఈ సామాజికాభివృద్ధి పథకం 'ఎందరెందరో … ' ఆకర్షించినది. బర్మా, సింహళము, ఆఫ్గనిస్తాన్, ఈజిప్టు, ఫిలిప్పైన్స్ మొ. విదేశాలనుండి బ్లాకు ప్రాంతాల్లో స్వయంగా చూచుటకు వచ్చివెళ్ళారు. ఇలాంటి స్కీములనే ఇండొనేషియా, ఇరాన్ దేశాలలో అమలు జరుపుటకు ఏర్పాట్లు చేసుకున్నారు.

మన ఆర్థికవేత్తలలో నొక్కరైన శ్రీ డాక్టరు ఆర్. వి. రావు అధ్యక్షతన ప్రాజెక్టు కార్యక్రమాల అంచనా కమిటీ నొకదానిని ప్రణాళికా సంఘం నేర్పరిచారు. వీటినిగూర్చి పరిశీలన, పరిశోధనలూ జరుగుచున్నవి. పార్లమెంటు, అసెంబ్లీలనుండి బృందములుగా పర్యటనలు గావిస్తున్నారు. అన్ని స్థాయిల్లోను పుస్తకాలు, సెమినార్లు జరుపబడుతున్నవి. ఈ సందర్భాల్లో జరిగే పెద్దా చిన్నా సమావేశములకు ప్రజా ప్రతినిధులు, అధికార్లు హాజరవుతున్నారు. దీనివలన బ్లాకు పనులలోవచ్చే సాధక బాధకాలు, లోపాలు చర్చించి నిర్ణయాలు తీసుకొనుట కవకాశం గల్గుచున్నది.

ప్రాజెక్టు అధికార్లు చిత్తశుద్ధితో పనిచేసినచోట్ల, అనధికార్లు, సేవాదృష్టిగలవాళ్ళు, ప్రజా ప్రతినిధులు, సక్రమంగా సహకరించిన చోట్ల యీ పథకాలు కొంత ప్రయోజనం గల్గిస్తున్నవి. కార్యక్రమాలు రూపొందించుటలో మార్పులు, చేర్పులు ఒక భాగం. దాన్ని అమలు జరుపుకొనే తీరుల్లో లోటుపాట్లు సవరించుకొనుట యింకొక భాగం. కావుననే వీనిని కేవలం విమర్శనలతో వ్యతిరేకించుట కంటే, వీటియెడల నిర్మాణాత్మక వైఖరి వహించవలసి వుంటుంది. రాజకీయపక్ష భేదభావాలతో నిమిత్తం లేకుండా యీ స్కీములను సద్వినియోగం చేసుకొనవలసిన బాధ్యత అందరిదీ.

బ్లాకు లేర్పడినప్పటినుండీ రోడ్లు వేయటం, మంచినీళ్ల బావులు త్రవ్వకం, అప్పు సౌకర్యాలు కలిగించటం, పాఠశాల భవనములు కట్టటం మొ. ఎక్కువైనవి. ఇవే ముఖ్యమైన ఆర్థికాభివృద్ధి చేకూరలేదు. ప్రజలు స్వయం సహాయం దీక్షతో ముందంజ వేయుటలేదు. అట్టడుగునవున్న బీదప్రజానీకానికి తగిన సౌకర్యములు లభ్యపడుటంలేదు.

ఈ కేంద్రాలలో పలువురు పెద్దలు పర్యటించి, కొన్ని ప్రధాన లోపాలను తమ నివేదికలలో చూపారు. కార్ల్‌మైలరు తన విమర్శనలో ''హరిజనులు ఆయా ప్రాంత పనుల్లో కొంత శారీరక శ్రమ చేస్తున్నప్పటికీ, వారిలో ఆశాభావ పూరిత దృక్పథాన్ని తీసుకరావటంలో యిది విఫలమైనది'' అని వ్రాశారు. పార్లమెంటు మెంబరైన శ్రీ అరుణచంద్రగుహ 'యోజన' లో ఒక వ్యాసం వ్రాస్తూ యీ క్రింది విధంగా ఒక గ్రామంయొక్క లెక్క లిచ్చారు.

అపూర్లో 150 కుటుంబా లున్నాయి. ఇందులో 70 కుటుంబాలు సెద్యాలు, కూలీలు, హరిజనులకు చెందినవాళ్ళే. వీరిలో యిద్దరు ఒక్క ఎకరం లేనివారు. మొత్తం 90 ఎకరానికి … కూలీలు, వృత్తి పనివారు. వీరికేమాత్రం ప్రయోజనం కల్గించలేకపోయినారని వ్రాశారు.

అందుచే బ్లాకు ఏర్పాట్లు సహకార వ్యవసాయ క్షేత్రాలు, కుటీర పరిశ్రమలు నెలకొల్పబడిన ఫీంది. అందువలన సేవ్యానికి లాయక్కైన బంజరు భూములను శిస్తులేకుండ, సహకార సంస్థల నిర్మాణంచలన, కూలీల జీవితం నిరాశలో మార్పు వస్తుంది. హరిజన కుటుంబాలవారు తమ సంక్షేమం నిమిత్తం శ్రమచేయుటకు ముందుకు వస్తారు.

వివిధ శాఖల సమన్వయం

నేటి ప్రణాళికా కాలంతో వివిధ స్థాయిల్లో వివిధములైన కార్యకలాపాలు జరుగుచున్నవి. కాని మొత్తం ప్లానును దృష్టియందుంచుకొని వీటి సమన్వయంలేదు. జాతీయాభివృద్ధి స్కీములు విద్యుత్ సరఫరా, సేద్యపు నీటివనరులు, రవాణా, మొ. అనేక ముఖ్య స్కీములను సద్వినియోగం చేసుకొనజాల కున్నారు. ప్లానింగు కమీషన్‌గాని, డెవలప్‌మెంటు కవున్సిలుగాని, భూసంస్కరణలు, వ్యవసాయ, పారిశ్రామిక విధానాలు రూపొందిస్తున్నవి. యీ నేషనల్ స్కీముల పనులు పరచడానికి బ్లాకు ప్రాంతంలో తీసుకుంటున్న చర్యలేమీలేవు. అందుచే జనరల్ పాలసీకి, రోజువారీగా అక్కడక్కడా జరుగుచున్న అభివృద్ధి స్కీములకు, ఆచరణలో సంబంధంలేకుండా వుంది.

బ్లాకు సిబ్బందికి, రెగ్యులరు వుద్యోగులకు మధ్యగూడా సరైన సమన్వయం లేదు. ఒకరి కొకరు ప్రతిద్వంద్విగా భావించుకొనే చోట్లు గూడా లేకపోలేదు. బ్లాకుల్లో అప్పుదరఖాస్తులు మంజూరు చేయాలంటే, తాలూకా డెవలప్‌మెంట్ ఆఫీసరు ద్వారా జరగవలసిందే. అలానే మంజూరైవచ్చిన తర్వాత ఎరువు లివ్వటం తాలూకా సెంటరుకెళ్లి తెప్పుకోవలసిందే. నెలసరి సమావేశాలకు ఉభయులు హాజరవుతున్నా, పనులలోమాత్రం ఏమీ సమన్వయం లేదు.

ఆ ఏర్పాట్లలోవున్న పరిస్థితులనుబట్టి, ప్రజల అవసరాలననుసరించి స్కీములు వుండాలి. కొన్నిచోట్ల ఆర్థికంగా అభివృద్ధి చెందినస్థితి వుంటుంది. మరికొన్నిచోట్ల చాలా వెనుకబడ్డ ప్రాంతం వుంటుంది. నీటిఎద్దడి వున్న చోట్లతప్ప, మంచినీటి బావులెందుకు ? ఇలానే 'సెప్టిక్ మరుగుదొడ్ల' విషయం. చిన్న చిన్న యిండ్లలో మరుగుదొడ్లు కట్టుకోటానికి సిద్ధపడలేదు. అధికార్లు టార్గెట్ కోటాలు పూర్తిచేయాలి గదా! అందుకని వూరు చుట్టూ ఎక్కడ ఖాళీవుంటే అక్కడ బాటల ప్రక్కన, అనేక దొడ్లు కట్టారు. వీటినెవ్వరూ వుపయోగించడంలేదు. వేలకొలది డబ్బు వృధా అయింది. ఇవి మావూళ్లకు వద్దుబాబో అంటుంటే, పైకి వ్రాసిగాని, పర్మిషన్ తెప్పించడానికి వీలుకాదంటారు. ఇక్కడ రెండు ముఖ్య విషయాలున్నాయి. ఒకటి స్థానిక పరిస్థితులను బట్టి అభివృద్ధి కార్యక్రమం వుండాలి. 2 వది అవసరమయ్యేవాని ప్రజలు గోలపెడుతుంటే పైపుత్తర్వులకోసం వేచివుండక, కిందబ్లాకు స్థాయిలో … ం తీసుకోగలిగివుండాలి. నేటి ప్లానింగులో యీ దృష్టి లోపించినది.

ఉద్యోగుల ధోరణి

ఇది ప్రజలచేత నిర్వహింపబడుతున్న కార్యక్రమం అంటున్నప్పటికీ ముఖ్యంగా ప్రభుత్వాధికార్ల ఆధికారమే హెచ్చుగావుంది. ఈ కమ్యూనిటీ బ్లాకులు కొలదిచోట్లతప్ప పంచాయితీలు, సహకార సంస్థలు ప్రధానపాత్ర వహించడంలేదు. సలహా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులుగూడా తగినంత ఆసక్తి ప్రదర్శించడం లేదనే చెప్పాలి. దీనికి అధికార్ల ప్రవర్తనగూడా కొంత కారణం. ఉద్యోగులు, ముఖ్యంగా రెవిన్యూ శాఖనుండి వచ్చినవారు దీనిని ప్రభుత్వ భాగంగానే పరిగణిస్తున్నారు. ఈ విషయం కార్లెమైలరువంటివారే స్వయంగా చూచివ్రాశారు.

బ్లాకు ఏర్పాటు పర్యటిస్తూ ప్రజలను ప్రశ్నలువేసిన సందర్భాల్లో బీదవాళ్ళు ముకుళిత హస్తాలతో నమస్కరిస్తారు. భాగ్యవంతులు, కంట్రాక్టర్లు, పై మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారే, సమాధానాలు చెపుతూ వుంటారు. వీళ్లే కొద్దో గొప్పో ప్రయోజనం పొందుతున్నది. ఉద్యోగులు ప్రమోషన్ దృష్ట్యానే గాకుండా, సేవాదృష్టితో ప్రజలకు చేదోడు వాదోడుగా వుండేవారు అరుదుగా వున్నారు. బాహ్యాడంబరాలు ఎక్కువ. తను చేస్తున్న పనులపై నమ్మకం, మానవతాదృక్పథం బహు కొలదిమందిలోనే వుంది. అధికారతత్వం ప్రబలంగా పనిచేస్తున్నది. బి. డి. ఒలు, తనతోడి వుద్యోగ బృందాన్ని చూచేతీరుగూడా అధికారతత్వం' తోనే సమకూడివుంది. టీము స్పిరిట్ లేదు. కాకితాలమీద అభివృద్ధి పనులు చూపించే ఆఫీసర్లు అండలువుంటే పైకి పోతున్నారు. నిజాయితీగా, శ్రద్ధగా పనిచేయు అధికార్లు మీద మీదో చెడ్డ రిమార్కులువస్తూనే వుంటున్నవి. దీనివల్లగూడా ఒకరకమైన అసంతృప్తి, కొత్తగా కాలేజీలనుంచి వచ్చినవారిలో జనించింది.

ఈ సి. డి. బ్లాకులలో ఖర్చుపెట్టిన కోట్ల కొలది ధనంలో రోడ్లు, స్కూళ్ళు, బావులు, భవన నిర్మాణాలు మున్నగువాటికి కొంతభాగం ఖర్చు అయినమాట నిజం. ఆవిధంగా కొంత గ్రామాలకు ప్రయోజనం చేకూరింది. కాని కేటాయించిన డబ్బులో సిబ్బంది నెలసరిజీతాల క్రింద, భవననిర్మాణం, కమ్యూనిటీ హాలులకు, తిరుగుళ్లకు, ఎక్కువ మొత్తాలే ఖర్చు అవుతున్నవి.

ఆర్థికాభివృద్ధి కలిగించే అంశములు తక్కువ. కొదిచోట్ల తప్ప వ్యవసాయ, పారిశ్రామికరీత్యా మూలవిధానాల్లో ఏమార్పులు … హెచ్చు ఖర్చుగావటం మానేస్తున్నారు. మరొకవైపు యివి తమ ఆర్థికాభివృద్ధి తోడ్పడటం లేదని గ్రహిస్తున్నారు. దీనివల్ల యివి ప్రభుత్వ పనులుగానే వుండిపోతున్నవి.

ప్రజలు తమ … ముందుకొచ్చి ధన, ధాన్య శ్రమదాన రూపంలో విరాళాలిచ్చి చేసుకొంటున్న పనులు కొలదిచోట్ల లేకపోలేదు. కాని చాలాచోట్ల పని కాంట్రాక్టర్లకో లేక ఏ పెద్దలకో, పని యిప్పటం, వారు … తమ లాభాలు తాము చూచుకోటం జరుగుచున్నవి. బ్లాకు వుద్యోగులకు, సూపర్‌వైజర్లకు పర్సంటేజి వాటాలుకూడా ముట్టుతునే వున్నవి.

ప్రజలలో, ఎక్కువ ప్రయోజనంలేదని అసంతృప్తికోశం, వుద్యోగులను అవినీతిపరులుగా జమకట్టే అనుమానాస్పదంగా … కొంతవరకై, ప్రజలకు — బ్లాకు వుద్యోగులకు వుండవలసిన సుహృద్భావం లోపించింది.

బ్లాకు గ్రామాల్లో ముందు అనుభవజ్ఞులైనవారితో ఏక్కటి సర్వే జరగటంలేదు తమకు తోచిన అభివృద్ధి పనులు వ్రాసుకపోవడంతప్ప ప్రజాభిమతంగా స్కీము రూపొందింపబడుటలేదు. పనులు చివరిభాగంలో కంట్రాక్టర్ల ధోరణిలో జరగటం మూలంగా వృధావ్యయమైతున్నది. చేసిన పనులు, తాము నిర్వహించుకుందామనే దీక్ష ప్రజల్లో రాలేదు. గవర్నమెంటు డబ్బుతోనే చేయించి, దానిలోనే ప్రజల విరాళమనీ, శ్రమదానమనీ నమోదు చేయటం ఎక్కువచోట్ల జరుగుతూవుంది. ఇది ఎల్లరకూ తెలిసిన బహిరంగ రహస్యమే.

బ్లాకు ఏర్పాట్లలో ఏద్దైతే వుద్దేశించారో, ఆ మానసిక పరివర్తన, సహకరించే భావన, యింతవరకు కలుగలేదనే చెప్పాలి. నిత్య జీవిత విధానంలో మార్పు తెచ్చి ఆర్థికాభివృద్ధి కలిగించే ప్రయత్నాలున్నప్పుడే, వీటి ప్రయోజనాలు పొందుటలో, ప్రజలు చొరవతో ముందంజవేసి, కమ్యూనిటీ పనులను తమందరికీ చెందినవిగా భావిస్తారు. నేడలాంటిస్థితి గ్రామస్థులలో రాలేదనే చెప్పాలి.

బ్లాకు ఏర్పాటు చేసినతర్వాతగూడా, గవర్నమెంటుకు అక్కడి అవసరాలనుగూర్చి ఒక నిర్దుష్ట ప్లాను వుండటంలేదు. ఉద్యోగులను నియమిస్తారు. గుమాస్తాలుండరు. బ్లాకు సెంటర్‌కు అనుబంధంగా ఎరువుల డిపో, గోడౌను … వేమీ వుండవు. ప్రదర్శనలంటూ పెడతారు. ఆధునిక పనిముట్లతో వ్యవసాయం చేయాలంటారు. బీదల నివారణ కుపదేశాలు చేస్తారు. వాటి కవసరమైన మందు, పనిముట్లు పైనుండి పంపించరు. ఆచరణలో మని సాగించినుండే రైతులకు పంచి ఇవ్వ … సం గలుగుంది. అవసర పరికరాలు తీసుకునే వుద్యోగులు మాత్రం ఏమీ చేయలేరు ? ఈవిధంగా ఎన్నో గడచిన ఉదాహరణలున్నవి. 'రాబీ' కాంపెయిన్ అని బ్రహ్మాండమైన కార్యక్రమం నిర్వహిస్తారు. కాని … చేయుటకూ విత్తనాలగాని, ఎరువులగాని, వుండవు. కేవలం ప్రచారక సాధనంగానే వుండి పోతున్నది. ఈవిధంగా బ్లాకు ఏర్పాటు చేసేటప్పుడుగాని, స్కీము అమలు జరిపేటప్పుడుగాని, వాటి కవసరమైన సామాగ్రి సిబ్బంది సమకూర్చుకొనుట లేకుండా ఉన్నందు చేతనే ప్రదర్శనలుగాని, సభా సమావేశాలుగాని, ఆసరాతో ప్రయోజనం లేకుండా … న్యాయములుగా వుండిపోతున్నవి.

అంతమాత్రంచేత ఏమీ పనులు జరుగుటలేదనిగాదు నా వుద్దేశం. ప్రతి చిన్న అభివృద్ధి కార్యానికి గ్రామాల్లో చాలెడంత అవకాశం వుంది. పిల్లల పార్కులు, క్లబ్బులు, గ్రంథాలయములు, చిన్నరోడ్ల నిర్మాణం, … అక్కడక్కడా కమ్యూనిటీబ్లాకు చిహ్నాలుగా నిలిచివున్నవి. కొందరు వుదారవంతులైన సదాతలు విరాళము లిస్తున్నారు. కొన్నిచోట్ల సాంఘిక సేవకులు, విద్యార్థులు వలను, పార పట్టి శ్రమదానం చేస్తున్నారు. నూతనోత్సాహంతో పనిచేయు వుద్యోగులు … లేకపోలేదు.

కాని తిండిసమస్య, భూదాన కార్యక్రమం తీర్చలేదు. అంటే ప్రజానీకానికి సంబంధించిన ప్రధాన సమస్యలు పరిష్కరింపబడినవి. ఆర్థికాభివృద్ధి లేనిది వైజ్ఞానిక సాంస్కృతికాభివృద్ధి ఎక్కడనుంచి వస్తుంది ? ఇన్నాళ్ళ జరిగినతర్వాతగూడా ''పోస్టమన్ … బ్లాకులలో, చేసిన పనులనుగూడా … చేసు కొంటూ వీటిని కొనసాగించ గలశక్తి వుందా ?'' అని … అంచనాల సంఘ నివేదిత ముఖ్య సందేహం వెలిబుచ్చారు. దీనినిబట్టి, యీ బ్లాక అభివృద్ధి యొక్క పరిమితిని తెలియజేస్తుంది.

ప్రజాస్వామిక వికేంద్రీకరణ పేరతోనే నేదేర్పడ తన్న బ్లాక సమితులు, జిల్లా పరిషత్తుపైన పేర్కొన్న లోటుపాట్లను సవరించి, గ్రామాభ్యుదయానికి కృషి చేస్తారని ఆశిస్తాను.

తృతీయ ప్రణాళిక

(3 వ పేజీ తరువాయి)

అభివృద్ధితోపాటు వాడరేవు, కృష్ణపురం, నిజాంపట్నం రేవులను కూడా అభివృద్ధి చేయాలి. బందరునుండి గుంటూరుకు బ్రాడ్‌గేజి లైను వేయాలి. ఖాజీపేట నెల్లూరు లైను నాగార్జునసాగర్ మీదుగా వేయాలి.

ఆంధ్రప్రదేశ్ విద్యా విషయం చాలా వెనుకబడింది. చదువదలచిన యువతీ యువకులకు కాలేజీలలోను, హైస్కూళ్ళలోను సీట్లు లభించక సతమత మవుతున్నారు. కళాశాలలను పెంచాలి. హైస్కూళ్ళలో సిబ్బందిని, పరికరాలను పెంచాలి. మూతన ప్రణాళికలో రెండో మూతన విశ్వ విద్యాలయాలను కేంద్రం ఆలోచిస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు 5 వేల కళాశాల విద్యార్థులు గల గుంటూరుకు ప్రత్యేక విశ్వవిద్యాలయం తిక్కన పేరునో, నాగార్జునుని పేరునో ఏర్పరచాలి. అనంతపురం రాజమహేంద్రవరం, వరంగల్లులో కళాశాలానంతర ఉన్నత విద్యావకాశాలు కలిగించాలి. ముఖ్య నగరాలలో సాయంకళాశాలలు ఏర్పాటు చేయాలి. అందుకు పథకాలు వేయాలి.

విద్యార్థులలో ప్రమాణాలు పోయినవని వాపోయినంత మాత్రాన లాభంలేదు. పాఠశాలల్లో, పరికరాలు, సిబ్బంది ఉండేటట్లు చూడాలి. వీటితోపాటు విద్యావిధానానికి పునాది అయిన ప్రాథమిక విద్యాస్థాయి కూడా పెరుగుటకు పసిపిల్లలను ప్రాథమిక పాఠశాలల్లో చేర్పేలోగానే ప్రీ ప్రయిమరీ విద్యా విషయంలో పెద్దిగా వెచ్చించి ఆయువా సరే, గట్టి పునాదులు వేయాలి. పునాది బలహీనం చేసి భవనం నిర్మిస్తే లాభం లేదు గదా? ప్రణాళికలలో, ప్రాథమిక విద్యను కళాశాలానంతర విద్యకు వసతులు కలిగించకపోతే విద్యావంతులను, మేధావంతులను పెంపొందించుకొనలేము ఆంధ్రులంతా గుమస్తా జాతి అనే అప్రతిష్ఠకు పాలు అవుతాము.

తెలుగు సాంస్కృతిక రూపురేఖలు దిద్దేందుకు దేశభాషలందు తెలుగు తెచ్చుకున్న ఖ్యాతిని నిలుపుకునేందుకు రాజభాషగా ఈ రాష్ట్రంలో అమలు జరుపుకోవాలి. ఈ ప్రణాళికా కాలంలో ఒక సమగ్రపు నిఘంటువు ఒకపారిభాషిక పదకోశం, రాజకీయ, సాంఘిక, ఆర్థిక సమగ్రచరిత్ర పూర్తి చేసుకోవాలి. పూర్వార ఉన్నత గ్రంథాలతో కూడిన గ్రంథాలయాలు పెట్టుటమంచి ఆంధ్ర ప్రజల సాంస్కృతిక స్థాయిని, ఆంధ్ర భాషయొక్క స్థాయిని పెంచాలి.

ఇంతవరకు నడచిన రెండు ప్రణాళికలలో జల, విద్యుత్ ప్రాజెక్టులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి రోడ్ల రవాణాను నామమాత్రంగానే ఉంచారు. అందువలన గ్రామసీమలలో రాజకీయ చైతన్యం, ఉత్సాహం పెరిగిన ఇతర ప్రాంతాలతో తెగతెంపులయిపోతున్నవి. వర్షాకాలంలో పూర్తి తెగతెంపులే అయిపోతున్నవి. ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక స్థాయి పెరిగిన కొలది రవాణా స్థాయి పెంపకపోతే అభివృద్ధి గిటకబారిపోతుంది. నిత్యజీవితావసర వస్తువుల రవాణా కదలిక లేక సామాన్య జనం ధరలను భరించలేని దీన దశకు లాగుతుంది. ఆర్థిక, విజ్ఞాన సమన్వయం చేయుటతోపాటు వాటికి అనువగు సమన్వయంచేయుటకు రోడ్లు రవాణా, కాల్వల రవాణా, రైల్వే రవాణా అభివృద్ధి చేయాలి. ఇందుకు ప్లాను వేయాలి.

ఒకటి రెండు ప్రణాళికలలో ఉన్నత వర్గాల వారి గృహనిర్మాణం మాత్రమే ప్రధానంగా ఆలోచింపబడం జరిగింది. అల్ప బీద, మధ్యతరగతి కుటుంబాల గృహ సమస్యల విషయంలో గానీ వారి జీవన స్థాయి నివాసయోగ్యం చేయగల ధరల స్థిరీకరణ ప్రయత్నంగాని జరుగలేదు. ఈవిధంగా కాకుండా వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ ప్లానుల కన్నిటికీ 480 కోట్లు కాక కనీసం రెండింతలు. అంటే వెయ్యి కోట్లకైనా అంచనాలు వేసుకొని ప్రజోత్సాహంతో, దేశభక్తితో భారతాభ్యుదయంలో భాగంగా ఆంధ్రాభ్యుదయం సాధించాలి. జై ఆంధ్ర.

గ్రంథ చౌర్యం కూడా సంప్రదాయమేనా ?

డిశంబరు 13వ తేదీ ఆదివారం ఆంధ్ర సభలో 'శ్రీవాత్సవ' గారు 'కవి,పండితుడు. ఆధ్యాపకుడు — కే. శే. కొప్పర్ల శివకామేశ్వర రావు' అనే శీర్షికతో ఒక వ్యాసం వ్రాశారు. అసంఖ్యాకులకు సారస్వతాభిమానం కలిగించిన ఉత్తమదేశికులైన శివకామేశ్వరరావుగారి ప్రతిభ గురించి ఒక్కసారైనా చక్కని వ్యాసం రావడం, అందునా అనన్య ప్రచారం గల ఆంధ్ర జాతీయ దినపత్రికల్లో ప్రకటితం కావటం శ్రీవారి శిష్యకోటికి చెందిన అస్మదాదు లనేకులందికి ముదావహమైన విషయం.

శ్రీవాత్సవ ఆ వ్యాసంలో సాధ్యమైనంత సమగ్రంగానే శ్రీ కోపల్లెవారి పాండిత్య వైభవాన్ని గురించి వివరించారు. అంతవరకూ ఎవరికీ గాని అభిప్రాయభేదమునకు తావులేదు. కాని ఆదేవ్యాసంలో రెండవకాలములో యిలా అన్నారు:

''........ శివకామేశ్వరరావుగా రొక నాటక రచన గావించారు. రంగస్థలానికి అనుగుణంగా మార్చి రామవిలాససభవారు దానిని ప్రదర్శించి ఆంధ్ర ప్రేక్షకుల ఆదరాభిమానాలు చూరగొన్నారు. అశేష ప్రచారము నందుకున్న ఈ దృశ్య కావ్యమే కొప్పరపు సుబ్బారావుగారి పేరుతో వచ్చిన 'రోషనార' ......'' అన్నారు.

అంటే కే. శే. కొప్పరపు సుబ్బారావు గారి రచనగా ప్రఖ్యాతి గాంచి, అప్పట్లో ప్రభుత్వం వారి నిషేధాజ్ఞలకుకూడ లోనైన 'రోషనార'

శ్రీ సోమసుందర్

అను మహానాటక కర్తృత్వము పదుగురూ తలపోస్తున్నట్లుగా కే. శే. కొప్పరపువారిది గాక కే. శే. కోపల్లెవారిదేనని వీరి ఉద్ఘాటన.

వీ రిరువురూకూడ కీర్తిశేషులే ! సుప్రతిష్ఠులే! ప్రతిభావంతమైన అనేక గ్రంథములు రచించినవారే! పోతే, కొప్పరపు సుబ్బారావుగారు మూడు నాలుగేళ్ళక్రితం కాలధర్మం చెందినవారు. ఇద్దరూ సమకాలీనులే. ఇంచుమించు సమవయస్కులు కూడ. ఇరువురికీ రామవిలాససభతో సంబంధం ఉన్నమాటకూడ సత్యమే. శ్రీ కోపల్లె వారి స్వగ్రామం తెనాలి తాలూకా లోనిదే. ఇవి ఆధారభూతాలైన సత్యాలు. ఈ సత్యాల కనుసంధానంగా శ్రీవాత్సవ ఒక క్రొత్త నేరారోపణచేశారు. అది శ్రీ కొప్పరపు వారిపై గ్రంథచౌర్య దోషం! వీ రిరువురుకూడ కాలధర్మం చెందిన తర్వాత, ఏ ఒక్కరూ సంజాయిషీ యివ్వుకునే అవకాశం లేనిపరిస్థితిలో ఈ ఆరోపణచేయడమే వింతగా ఉన్నది!

శ్రీవాత్సవ గారు సుమారు పది సంవత్సరాల పూర్వంనుంచి సాహిత్య సాంవత్సరిక సమీక్షలను వ్రాస్తున్నారు. చాలాకాలంగా ఆంధ్రపత్రిక ఉగాది సంచికలలోనూ, అక్కణ్ణుంచి … జరిగాక తెలుగు స్వతంత్రంలోనూ, తరువాత స్వతంత్రలోను అనుస్యూతంగా వ్రాస్తూనే ఉన్నారు. ఇవిగాక అసంఖ్యాకమైన సాహిత్య 'విమర్శ' లు కూడా వ్రాస్తూనే వున్నారు. అట్టి గతానేక అవకాశాలలో నా రెప్పుడూ తెల్పని ఈ 'సత్యాన్ని' ఇప్పుడు ఉద్ఘాటించడంలో గల 'నీతి' ఏమిటో అర్థం కాదు.

ఇది యిరువురు కీర్తిశేషులైన గొప్ప వ్యక్తులకు సంబంధించిన ఆరోపణ! ఇలాంటిది కేవలం ఒకే వ్యక్తిముఖతా వచ్చినంతమాత్రాన నిరంజన సత్యాలుగా ప్రకాశింపజాలవు. పైగా వ్యక్తులు మరణించినతర్వాత ఆ వ్యక్తులపై … నేరారోపణలు చేయడం ఇటీవల కొందరు మహావిమర్శకులు వెలకొల్పిన 'సాహిత్య సాంప్రదాయంగా' భాసిల్లుతున్నది. అపూర్వ ఆంధ్రపత్రికవారు … గురజాడ అప్పారావుగారు గాక గోమఠం వారు మాత్రమే 'కన్యాశుల్కం' రచించారనే ఒక కర్తృత్వవ్యాజ్యాన్ని పడిపి, కొన్నేళ్ల … న్యూస్‌ప్రింటును ఖరాబుచేశారు. ఈ రభస యావత్తూ, ఒకానొక జయంతి కుమారస్వామి అనే పద్మవేషి ప్రవేశించిన … పరితమే! 'మహాకవి' అనే శీర్షికతో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు రచించిన 'గుత్తునా యుని జాతి ముత్యాల్ — గుచ్చినాడే మేలి సరములు ఇచ్చినా యని తెలుగుతల్లికి ఇచ్చినాడే భక్తితో!' అని ప్రారంభమై గురజాడ అప్పారాయకవికి నీరాజన మిచ్చిన గీతం వారిది కాదని శ్రీ చింతా దీక్షితులు గారిదని శ్రీ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రిగారి వాదన. వారు 1954 ఫిబ్రవరిలో నాతో స్వయంగా చెప్పారు. శ్రీ చింతా దీక్షితులు గారు తాతోరి … రాసిన ఉత్తరము … కాగితం … ఉన్నదని శ్రీ జలసూత్రం చెప్పారు...... ఎంతో మధురాతిమధురమైన కవిత్వం రచించిన శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు … కోసం … ప్రలోభానికి … అని సందేహించిన నాకు ఆ మాటలన్నా విశ్వాసం కలగలేదు. ఏ వైనా ఇందలి సత్యాసత్యాలు తెలుసుకోవాలనే కుతూహలంతో 1958 మే నెలలో నేను నరసాపురం వెళ్ళి దీక్షితులుగారిని కలుసుకొని, ఈ విషయమై వారి నడిగాను. వారు, జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రిగారు రుద్ఘాటించినది సత్యమేనని బలపరుస్తూ మరికొన్ని వివరణ లందచేశారు. తాము రాజోలులో ఉద్యోగం చేస్తున్న రోజులలో ఈ గేయాన్ని రచించి, అక్కడే వున్న కృష్ణశాస్త్రిగారికి చూపడం తటస్థించిందట. దానిపైవారు కొన్ని మెరుగులు దిద్ది ఉభయుల పేర్లతోనూ ప్రచురించడానికి నిర్ణయం చేసుకున్నారట. కాని, తీరా పత్రికలో ప్రచురితమయ్యేసరికి ఒక్క కృష్ణశాస్త్రిగారి పేరుతో మాత్రమే ఉండుట చూచిన శ్రీ దీక్షితులు గారు ఆశ్చర్యంతో కృష్ణశాస్త్రిగారిని 'ఇలా జరిగిందే మంటి?' అని అడిగారట. ''అన్నగారూ! ఏదో పొరబడ్డారా! మీ రా గేయు మొక లెక్కా?' అంటూ శ్రీ శాస్త్రిగారు చక్కగా సర్ది చెప్పేశారట. దీక్షితులుగారు నిజంగా మొహమాటపడి వూరుకోవలసి వచ్చిందట. శ్రీ దీక్షితులుగారు కేవలం ఆముష్మికచింతనాసక్తులు. ఇంత చిన్న విషయానికి అసత్యం పలికే వ్యక్తి కాదు. అనవసరంగా ప్రఖ్యాత వ్యక్తులైన మనసులకు క్షోభకలిగించే వుద్దేశం లేక, వాంఛనీయం కాని అపధులకు ఈ తాదులాగే ఉద్దేశం లేక, ఈ విషయమై శ్రీ కృష్ణశాస్త్రి గురుపాదుల అభిప్రాయాన్ని నేను కోరలేదు. ఇంతకీ ఈ కథలో ఒక నీతి ఉన్నది. ఏలాంటి ప్రతిభాసంపన్నులైనా ఒక్కొక్కప్పుడు పేలవమైన కీర్తికాముకత్వ, ఏలాంటి లౌల్యాలకైనా, ప్రలోభాలకైనా దిగజారవలసివస్తుందేమో సుమా అని!

పోతే, శ్రీవాత్సవగా రిప్పుడు కొప్పరపు సుబ్బారావు గారిపై తెచ్చిన అభియోగాన్ని వీరికి సమకాలికులైనవారు ధృవపరచడమో ఖండించడమో జరుపవలసిఉన్నది. అలాకాక ఉదాసీన భావంతో ఉపేక్షవహిస్తే శ్రీవాత్సవ చెప్పిందే వేదమై వూరుకుంటుంది. శ్రీరామవిలాస సభకు చెందిన సజీవు లనేకులు కీర్తిశేషులైన ఉభయులకు మిత్రులైనవారు ఉన్నారు. అట్టివారిలో ఆ 'రోషనార' నాటకంలో ప్రముఖ పాత్రధారులైన పద్మశ్రీ స్థానం నరసింహారావుగా రొకరు. వా రీవిషయంపై తమ అమూల్యాభిప్రాయాలను తెల్పి సత్యాసత్యాలను ప్రజల దృష్టికి తేవచ్చును. అట్లే ఆ మహాసంస్థతో సంబంధమున్న కీర్తిమంతులలో శ్రీయుతులు మల్లాది దేవేంద్రుడు, పులిపాటి వెంకటేశ్వర్లు ప్రభృతు లనేకుల కీ సంగతులలో పరిచయం ఉండవచ్చును. అట్టి వారందరూ ఈ విషయానికి సంబంధించిన సత్యాలను పాఠకుల ముందుంచి, శ్రీవాత్సవ చేసిన నేరారోపణక్కు కొంత వెలుగు చేకూర్చవలసి ఉన్నది!

నామటుకు నాకు కీ. శే. కొప్పరపు సుబ్బారావుగారితోను, కీ. శే. కోపల్లె శివకామేశ్వరరావు గారితోను కూడ చెప్పుకోతగిన సాన్నిహిత్యం

(మిగతా 8 వ పేజీలో)



క్యాడ్‌బరీస్ చాక్లెట్ మీకు ఎందుకు మంచిది?


పాలు


చక్కెర

ఎందుచేతననగా దీనిలో తాజా పాలలో నుండునట్టి శక్తి విలువయున్న సహజమైన సంపూర్ణ నాణ్యత యున్ను, శ్రేష్ఠమైన చక్కెర మరియు పుష్టికరమైన కోకో గింజలువున్నవి.

క్యాడ్‌బరీస్ మిల్క్ చాక్లెట్ యువకులకు ముసలివారికి ముఖ్యావసరమైన ఆహారము. ఇది చాలా రుచిగానుండును !



క్యాడ్ బరీ అనగా శ్రేష్ఠమైనది!

తారాబలం-చంద్రబలం

24-1-1960 మొదలు 30-1-1960 వరకు

గ్రహస్థితి

కన్యలో రాహువు, ధనస్సులో కుజ, గురు, శుక్ర, శనులు, మకరంలో సూర్య, బుధులు, మీనంలో కేతువు, చంద్రుడు వృశ్చిక, ధనస్సు, మకర, కుంభాలలో.

బంగారు ధర 26 వ తేదీనుంచి, లోగడ ఉన్న ధరమీద కొంత తేజీగా ఉంటుంది.

వేరుశనగ పప్పు, నూనె, ధరలు 27 వ తేదీ తరువాత కొద్దిగా తగ్గే అవకాశం ఉంది.

మేషం

అశ్వని నాలుగు పాదములు, భరణి నాలుగు పాదములు, కృత్తిక మొదటి పాదము.

గ్రహాలు యీ వారం అనేకవిధాల అనుకూలంగా ఉన్నవి. మీ ఆలోచనలు వివిధములైన ఆటంకములూ లేకుండా కార్యరూపం పొందుతవి. చిక్కులలో పడుతవి అనుకొన్న వ్యవహారాలలో చిక్కులు తొలగుతవి. స్థిమితం ఏర్పడుతుంది. స్థిరాస్తి విషయమై చాలా రోజులుగా ఉంటూ ఉన్న సమస్యలు తీరిపోతవి. అమ్మటం, కొనటం మొదలయిన ప్రయత్నాలు తొందరగా సాగుతవి. ఈ వారం మీ దూరపు ప్రయాణాల సమస్యకూడా ఒక నిర్ణయానికి వస్తుంది. పిల్లల పెండ్లి పేరంటాల ఆలోచనలుకూడా యీ వారాంతంలోగా పరిశుద్ధమైన నిర్ణయానికి వస్తవి. సాగిస్తూ ఉన్న వృత్తిలో గౌరవం, మర్యాద పెరుగుతవి. ఈ సంబంధంలో యింతకు ముందు మీతో వివాదాలకు దిగినవారు యిప్పుడు తిరిగి స్నేహానికి వస్తారు. 25, 26 తేదీలలో ప్రయాణాలు, విజయం.

వృషభం

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి నాలుగు పాదములు, మృగశిర 1, 2 పాదములు.

ఆర్థికంగా యీ సమయం బాగా అనుకూలంగా ఉంటుంది. ఇతరులవద్దనుంచి రావలసిన డబ్బు ధారాళంగా వస్తుంది. తృప్తికరంగా ఆస్తి, విలువగల నగలు, వస్తువాహనాలు సమకూర్చు కొనటం జరుగుతుంది. ఈ వారం ప్రయాణాలు యెక్కువ. పెండ్లి పేరంటాలకోసం, బంధువులకు సహాయం చెయ్యటంకోసం విశ్రాంతి లేకుండా ప్రయాణాలు చెయ్యటం జరుగుతుంది. వారం రెండవ భాగంలో ప్రసిద్ధమైన పుణ్యక్షేత్రాలను దర్శించటం సంభవిస్తుంది. స్థిరాస్తి అభివృద్ధి, యిళ్లుకట్టటం మొదలయినపనులు తృప్తికరంగా నెరవేరుతవి. ఈ వారం విందులు, బంధు సమావేశాలు అధికంగా జరుగుతవి. ఆరోగ్య విషయమై మాత్రం కొంత శ్రద్ధ చూపవలసి ఉంటుంది. వృత్తిలో గత నాలుగైదు వారాలలోకన్నా, యీ వారం అనుకూలంగా ఉంటుంది. 27, 28 తేదీలలో శుభవార్తలు, సజ్జన సహవాసం, డబ్బురాబడి.

మిథునం

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర నాల్గు పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములు.

గౌరవ మర్యాదల విషయంలో యీ వారం కొంత చిక్కు తలయెత్తగల అవకాశాలున్నవి. ఒకప్పుడు మీరు మిత్రులుగా ఉన్నవారే, యీ సమయంలో మీమీద అధికార, దర్పాలు చలాయించటానికి ప్రయత్నిస్తారు. ఆరోగ్యం సరిగా ఉండదు. దీనికి తగినట్లు, కుటుంబంలో కూడా అనేకవిధాలుగా అశాంతి తలయెత్తుతుంది. వివాదాలు, అనారోగ్యంవంటి ఉపద్రవాలు చికాకు పెట్టుతవి. వృత్తి, ఉద్యోగాలలో అభివృద్ధిరాగల సూచనలు కనబడి, తిరిగి అడ్డంకులు వస్తవి. స్త్రీరాస్తిమీద విశేషంగా డబ్బు ఖర్చుచేస్తారు. బంధువుల రాకపోకలు యీ వారం యెక్కువ. 27, 28 తేదీలలో గాయాలు, వివాదాలు, పెద్దఖర్చులు.

కర్కాటకం

పునర్వసు 4 వ పాదం, పుష్యమి నాలుగు పాదములు, ఆశ్లేష నాలుగు పాదములు.

ఈ వారం మీరు అనేక విషయాలలో యెంతో ఓర్పు చూపించవలసి ఉంటుంది. ఈ వారం మీరు పెద్దపెద్ద మొత్తాలలో డబ్బు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. యీ సంబంధంలో కొందరు అప్పుల సహాయం పైన ఆధారపడటం జరుగుతుంది. అసహాయం చేస్తున్నారు వారికుండే కారణాలవల్ల వెంటనే చెల్లించలేనప్పుడు సహాయం చెయ్యలేకపోతారు. కాని, యీవిషయంలో మీరు ఎవరిమీదా దోషం ఆరోపించటానికి అవకాశంలేదు. మీరు మామూలు మైత్రిని నిలబెట్టుకొనదల్చుకుంటే తిరిగి, తగినంత సహాయం పొందగల అవకాశాలువస్తవి. పిల్లల శుభకార్యాలు నెరవేరుతవి. వృత్తివిషయంలో అంత ప్రోత్సాహం కనబడదు. 29, 30 తేదీలలో, బంధుమిత్ర సమావేశం విందులు.

సింహం

మఖ నాలుగు పాదములు, పుబ్బ నాలుగు పాదములు, ఉత్తర మొదటిపాదము.

డబ్బు విషయంలో యీ వారం వివాద, వ్యవహారాలు వస్తవి. ఈ సంబంధంలో మీరు తొందరపాటు చూపవద్దు. ఈ వారం కుటుంబంలో శుభకార్యాలవల్ల శ్రమ, వ్యయం సంభవిస్తవి. అప్తుల సహవాసం విజయవంతమైన ప్రయాణాలు చేస్తారు. కొండలు, అడవులవంటి దుర్గమ ప్రదేశాలకుకూడా పోవటం జరుగుతుంది. లోగడచేసిన అప్పులు, వస్తువుల అరువులు మొదలయినవాటిని యీవారం చాలాభాగం సర్దుబాటు చెయ్యగలుగుతారు. పెద్దస్థితిలో ఉండేవారి స్నేహసంబంధం ఏర్పడుతుంది. జీవితరంగంలో ముందుకు అడుగువేసే సంబంధంలో మీ ప్రయత్నాలు ఫలించేటట్లుగా గ్రహాలు అమరి ఉన్నవి. 27, 28 తేదీలలో అనారోగ్యం, అధికారులవల్ల కార్యానుకూలత, సంతోష ప్రసంగాలు

కన్య

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త నాల్గు పాదములు, చిత్త 1, 2 పాదములు.

గ్రహబలం అనుకూలంగా ఉంది. కొన్ని నియమాలకోసం అధికారాన్ని, డబ్బును వదలుకోవలసి నంతటి ఘట్టాలు వస్తవి. స్వజనంతో విరోధాలుకూడా రావచ్చు. బుద్ధి ప్రతిష్ఠ పెరిగి, సత్య, ధర్మాలమీదికి మొగ్గుతుంది. వ్యవహారరంగంలోను, వృత్తి, వ్యాపారాల విషయంలోను, మీతోకూడా ఉంటూవచ్చిన వారు, మీకు సహాయంచేస్తూ వచ్చినవారూ, యిప్పుడు, ఆ స్నేహభావం, ఆ ఆప్తతపూనరు. అయితే, మీ ధైర్యం, నిబ్బరం మిమ్ములను కాపాడుతవి. స్త్రీరాస్తిమీద యీవారం మీరు చేసే పెద్దఖర్చువల్ల సుఖమూ, లాభమూ లభిస్తవి. సంతోష, ధర్మకార్యాలు తృప్తికరంగా నెరవేరుతవి. 26, 27 తేదీలలో, విజయం, డబ్బు రాబడి.

తుల

చిత్త 3, 4 పాదములు, స్వాతి నాలుగు పాదములు, విశాఖ 1, 2, 3 పాదములు.

ఇది విజయ ప్రదమయిన కాలం. మీరు తలపెట్టే ప్రతిపనీ నిరాటంకంగా ఫలిస్తుంది. మీ పట్టుదల, మొండివక్కం, ఇవే యీసమయంలో మీకు తోడుఅయి, మీచిక్కులను తప్పించి, మీగౌరవ ప్రతిష్ఠలను కాపాడుతవి. ఈవారం డబ్బుఖర్చు చాలాయెక్కువ అవుతుంది ఇళ్లు, యంత్రశాలలు, వాహనాలు—వీటి మీద విశేషంగా ఖర్చుపెట్టటం జరుగుతుంది. ఈఖర్చు మీకుతృప్తిని, సుఖాన్ని యిస్తుంది. ఈ వారం చిన్నచిన్న ప్రయాణాలు యెక్కువ. బంధుమిత్రుల రాకపోకలుకూడా యెక్కువ. కోర్టు వ్యవహారాలలో యీవారం త్రిప్పట, ఖర్చుయెక్కువ. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహకరమయిన అభివృద్ధి వస్తుంది. 28, 29, 30 తేదీలలో విందులు, డబ్బురాబడి, క్రొత్త పెద్దమనుష్యుల మైత్రి.

వృశ్చికం

విశాఖ నాలుగవ పాదము, అనూరాధ నాలుగు పాదములు, జ్యేష్ఠ నాలుగు పాదములు.

వృత్తి, ఉద్యోగాలను గురించి యీవారం మీరు ప్రయాణాలుచేసి, పెద్దహోదాల వారిని స్నేహితులుగా చేసుకొంటారు. స్థితి, దానితోపాటు ధనాదాయంకూడా పెరుగుతవి. శుభకార్యాల ప్రమేయంతో యీ వారం, అప్తుల రాకపోకలు యెక్కువగా జరుగుతవి. మాటల బలంతో యీవారం గొప్పవిజయాలు సాధిస్తారు. పదిమందికి ఉపకారంచేసి, వారి మర్యాదతో నిష్కల్మషమయిన ప్రతిష్ఠ, పొందుటమేగాక సంపాదించుకొంటారు. న్యాయబద్ధమయిన కార్యకలాపాలను, దృఢబుద్ధితో నిర్వహిస్తారు. స్త్రీరాస్తి, అటువంటి స్నేహితాలు ఏర్పడుతవి. మొత్తంమీద శుభకాలం. 27, 28 తేదీలలో సంబంధంలేని బాధ్యతలు, ఖర్చులు హోమాలు.

ధనుస్సు

మూల నాలుగు పాదములు, పూర్వాషాఢ నాలుగు పాదములు, ఉత్తరాషాఢ మొదటి పాదము.

బంధుమిత్రుల సహాయ సంపత్తి యీ వారం యెక్కువగా లభిస్తుంది. మీ రాశికి యీ సమయంలో గ్రహబలం చాలాఅనుకూలంగా అమరి ఉంది. విద్యా, విజ్ఞానాలు, ప్రజ్ఞాస్థైర్యాలు లోటులేకుండా ఫలించే కాలమిది. ప్రజాసమూహాంలో గౌరవం, పలుకుబడి పెరుగుతవి. ఆస్తిని వృద్ధిచేసుకొనడానికి ఇది అనువైన కాలం. విలువగలవస్తు, వాహనాలను సేకరించుకోటానికిన్ని యిప్పుడు అనుకూలత ఉంది. వస్తు, ద్రవ్యం ఒకప్పుడు చేతిలోనుంచి పోయిన డబ్బు దస్కం—లాభానికి గ్రహసూచన ఉంది. దైవబలం ఉన్నకాల మిది. ఉద్యోగ, వ్యాపారాలలో ముందుకు అడుగువెయ్యగలుగుతారు. కోర్టులలో విజయవంతంగా ఉంటుంది. ఆరోగ్య విషయమై విశేషంగా శ్రద్ధచూపండి. 29, 30 తేదీలలో అనారోగ్యం, భయం, ప్రయాణాలకు ఆటంకాలు.

మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం నాలుగు పాదములు, ధనిష్ఠ 1, 2 పాదములు.

కొన్ని పెద్ద లాభాలు రానున్నట్లు కనబడి, చేతికొచ్చే సమయంలో అవి భంగమౌతవి. అయితే, యీ చికాకును కొంతవరకు తగ్గించటానికి ఆయత్నంగా మరికొన్ని లాభఘటాలు కొద్దిపాటివి అందుబాటులోనికి వస్తవి. అధికారులవల్ల గౌరవ మర్యాదలు పెరుగుతవి. ఈ వారం అప్తులకోసం, శుభ, సంతోషాలకోసం, డబ్బు బాగా ఖర్చుచేస్తారు. పిల్లల యోగక్షేమాభివృద్ధి సంఘటనలు జరిగి కుటుంబవిషయంలో, మనస్సుకు ధైర్యం, తృప్తి వస్తవి. స్త్రీరాస్తి, యంత్రాలు మొదలయిన వాటిమీద డబ్బు విశేషంగా ఖర్చుపెట్టుతారు. విరోధాలు పెరగకుండా ఉండేటట్లు చూచుకొనటం మంచిది. 28, 29 తేదీలలో ధనాదాయం, వ్యవహారానుకూలత, పుణ్య కార్యాలు.

కుంభం

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం నాలుగు పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

త్రిప్పట యెక్కువ, డబ్బుఖర్చు యెక్కువ. దేహంలో తొంటి, పిక్కలు—యీ భాగాలలో గాయాలు తగలటంవంటి ఉపద్రవాలు ఏర్పడగల సూచనలున్నవి. కుటుంబంలో అప్పుడప్పుడు, అశాంతి సంఘటనలు తలయెత్తుతూ వుంటాయి. త్రిప్పటయెక్కువకావటంవల్లనూ, యింకా యితర కారణాలవల్లను, భోజనం మొదలయిన ముఖ్య అవసరాలు సమయానికి అమరవు. కుటుంబంలోని దగ్గర అప్తుల యోగక్షేమాల విషయంలో యీ వారం బాగా శ్రద్ధచూపవలసి ఉంటుంది. అధికారాలు, పెద్దహోదాలలో ఉండే యితరులు అన్నివిధాలా ప్రోత్సాహం యిస్తూ ఉంటారు. డబ్బు విషయంలో అనుకూలత యెక్కువ. వృత్తి వ్యాపారాలకు తగినంత ప్రోత్సాహం కనబడుతుంది. 28, 29 తేదీలలో అసౌఖ్యం, యెక్కువ ప్రయాణాలు.

మీనం

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర నాలుగు పాదములు, రేవతి నాలుగు పాదములు.

ఇప్పుడు గురువు ధనస్సుకు రావటంతో మీ జీవిత గమనంలో కొన్నిముఖ్యమయిన మార్పులు వస్తవి. ఆ మార్పుల సూచనలు యిప్పుడు కనబడుతవి. మనశ్శాంతి తక్కువ, ఆవేదన యెక్కువ. మనస్సులో అంతులేకుండా పొంగటంవల్ల ఏ విషయంలోనూ ఒక కార్యక్రమాన్ని నిర్ణయించుకొనే అవకాశం ఉండదు. రాగల కొద్ది వారాలలో అగత్యంగా, కొన్నిమార్పులు వస్తవి. ఆ మార్పులవల్ల మొదట కొంత అశాంతి కనబడినా, ఫలితం అనుకూలంగానే ఉంటుంది. కొత్తవ్యక్తులతో దృఢమయిన స్నేహసంబంధాలు యేర్పడుతవి. శుభకార్యాల విషయంలో అనుకూలత కనబడుతుంది. 29, 30 తేదీలలో సంఘగౌరవం, అధికవ్యయం, సంచారం.

(శ్రీ) పాతూరి సుబ్బరాయశాస్త్రి
147—11 డి, బాలాజీనగర్ మద్రాసు, 14.



"విక్టోరియా మెమోరియల్"
—ఫోటో వై. మదనమోహనరావు

భారత రచనలో వెల్లివిరిసిన నన్నయ కవితా ప్రాభవం

వాఙ్మయమహోద్యమ
వడ్లమూడి
గోపాలకృష్ణయ్య

(గత సంచిక తరువాయి)

కచునికి శుక్రాచార్యులవారివద్దకు వెళ్ళి మృతసంజీవనీవిద్య నేర్చుకుని రావలసిందని ఉద్బోధిస్తారు. శుక్రునికి తన కుమార్తె అంటే చాలా ప్రేమఉన్నదనీ,అందువల్ల ఏదోఒకరూపంగా ఆమె స్నేహం సంపాదించి, ఆమెద్వారా శుక్రుని అభిమానం సంపాదించి, మృతసంజీవనీవిద్యను నేర్చుకుని వచ్చి, దేవతలకు ప్రాణభిక్ష పెట్టవలసిందని వారు కోరుతారు. నీ నేర్పువిధంగా ఆ దేవయాని చిత్తం వడయమనటంలో దేవతలకు "నీ సౌందర్య వ్రతాభావంతో ఆమెను నీవలలో మేకుకున్నానరే" అన్న ఉద్దేశ్యంకూడా వున్నదని స్ఫురిస్తున్నది. ఏదో ఒకవిధంగా నైనా, వారికి కావలసిందిమాత్రం మృతసంజీవనీవిద్య. వారికోరిక ననుసరించి ఆ విద్యను సంపాదించడానికి కచుడు అత్యంతసహృదయత్వంతోనే బయలుదేరతాడు.మామూలువిద్యార్థుయితేతాను శిష్యత్వం దముతోకూడివున్నప్పుడు గురుప్రదమదర్శనార్థం వెళ్ళడు. ఏకాంతంగా, ప్రత్యేకంగా గురుదర్శనం చేద్దామని ఆలోచిస్తాడు. కచుడు ఆ విధంగా చెయ్యలేదు. "వేదాధ్యయనశీలుండై సకల దైత్య, దానవ గణోపాధ్యాయుండై" ఉన్న శుక్రుణ్ణి చూచి నమస్కరిస్తాడు. తానో దేవతలకే గురువు అనిపించుకుంటున్న బృహస్పతికొడుకు. శుక్రుడో తమకు పరమశత్రువులుగావుంటున్న రాక్షసుల గురువు.తనతోసమానస్థాయిలోఉండి,బద్ధవిరోధి అయినవానిపుత్రుడు వచ్చి నమస్కరించడమే శుక్రునికిగొప్ప. తనవ్వంత శిష్యులు అనేకమంది ఉండగా, వారిసమక్షంలోనమస్కరించడం శుక్రుడికిమరీ సంతోషంకలిగించేవిషయం. అందువల్లనే కచుడుతొట్టతొల్తగానే శుక్రునిఅనుగ్రహాన్నిసంపాదించుదామని,తనపట్ల సదభిప్రాయ మేర్పరచుకోవాలని కోరుకొని శిష్యగణ పరివృతుడైన శుక్రుడికి నమస్కరిస్తాడు. నమస్కరించినతర్వాత అతని సంభాషణ కూడా చాలా తెలివితేటలుగా ఉంటుంది. మొదటనే నేను బృహస్పతి కొడుకునని చెప్తే శుక్రుడికి "తన శత్రువు కుమారు" డనే వ్యతిరేకభావం యే లేశమైనా కలుగవచ్చు. ఆవిధంగా కలగకుండా ఉండాలంటే ముందు తనపట్ల సదభిప్రాయం ఏర్పడాలి. అందుకేకచుడనవి ముందు "నేను కచుడు అనే వాణ్ణి,గొప్ప వియమంతో కూడిన జీవితం కలవాడిని" అని చెప్పికాని, బృహస్పతికొడుకుననే విషయం చెప్పడు. శుక్రుని సద్భావంతో కచుడు అతనికి శిష్యుడుగా చేరతాడు. చేరి త్రికరణశుద్ధిగా శుక్రాచార్యునికి అతని కుమార్తెకూ సేవలు చేస్తూ ఉంటాడు. ఈ విధంగా శుక్రుడికికచుడు ప్రియశిష్యుడు కావడం రాక్షసగణానికి యిష్టంలేదు. అకారణంగా హోమ ధేనువులు కాస్తూ అడవిలో ఒంటరిగా ఉన్న కచుణ్ణి చంపివేస్తారు. కచునిసౌందర్యానికి సద్గుణాలకు లొంగిపోయిన దేవయాని అతడు అడవినుంచి తిరిగి రాకపోగా తనతండ్రివద్దకు వెళ్ళి దేవయాని ఈవిధంగా అన్నది:

వాడి మయూఖముల్ కలుగువా డప
రాంబుధి, గ్రుంకె ధేనువుల్
నేడిటవచ్చె నేకతము, నిష్ఠమెయిన్
భవదగ్నిహోత్రముల్
పొడిగ వేల్వగాబడియె బ్రొద్దును
బోయె, గచుండు నేనియున్
రాడు వనంబులోన వృగ
రాక్షస పన్నగ బాధ నొందెనో?

ఈపద్యం వ్రాయుడానికి ముందు "వధియించి విశాల సాల స్కంధంబున బంధించి చనిరంత నాదిత్యుం డస్తగిరిశిఖరగతుం డగుడు మగుడి హోమధేనువు లింటికి వచ్చిన వానితోడన కచుండు రాకున్న దేవయాని తనమనంబున మలవరుంగుచుం బోయి తండ్రి కిట్లనియె" అని మాత్రమే నన్నయ వ్రాశాడు. సూర్యుడు అస్తాద్రి చేరాడు. ధేనువులు యింటికి తిరిగి వచ్చాయి. కాని కచుడు రాలేదు. ధేనువులు వచ్చిన వెంటనే కచుడు రాలేదేమా అని గబగబా తండ్రి దగ్గరకు వెళ్తుందా? ఒకవేళవెళ్తే "వెనుక వస్తున్నాడేమోలేవమ్మా!" అని తండ్రి సమాధానం చెప్తేనో, "ఇంకా బాగా చీకటిపడలేదుగా" అని సరిపుచ్చితేనో? ధేనువులు వచ్చిన వెంటనే తండ్రిదగ్గరకు వెళ్ళిం దనుకోవడం పొరపాటు. నన్నయ చిత్రించిన దేవయాని అంత తెలివితక్కువదికాదు. వాడి మయూఖము అనే పద్యాన్ని రచించదలరూపంగా నన్నయ ఆమె కచుని రాకకై కనీసం రాత్రి యెనిమిది గంటల ప్రాంతంవరకైనా యెదురు చూచినట్లు భంగ్యంతరంగా చెప్పాడు. సూర్యు డస్తగిరికి చేరిన దగ్గరనుంచి అంటే—సుమారు అయిదున్నర గంటల ప్రాంతంనుంచి కూడా ఆమె యెనిమిదిగంటలవరకూ యెదురు చూచింది. ఇంతకాలం ఆమె యెదురుచూచిన సంగతి నన్నయ చెప్పకుండానే చెప్పాడు.ఇటువంటి చోట్లనే నన్నయ అత్యద్భుతమైన కథాకలితార్థ యుక్తి తేటతెల్లమౌతుంది.

సామాన్యంగా ధేనువులను వాటిని కావలాకాచే వాడు కొంచెం ప్రొద్దు ఉండగానే యింటిముఖం పట్టిస్తాడు. కావలాకాచేవాడు నిష్కృత్తికి తీసుకొని యింటిముఖం పట్టించకపోతే సంధ్యాకాలమై చీకటిపడబోయేసమయంవచ్చేవరకూ ధేనువులకు యింటికి వెళ్ళాలనే జ్ఞానం కలుగదు. కచుణ్ణి రాక్షసులు చంపివేశారు కాబట్టి ధేనువుల్ని పెందలకడనే యింటిముఖంపట్టించేవారు లేకపోయారు. కచుడు మామూలుగా రోజూ కొంచెం ప్రొద్దుండగానే ధేనువుల్ని తోలుకొనివచ్చేవాడు. ఈవిషయం అతనికోసమే రోజూ పడిగాపుల కాచే దేవయానికి తెలుసు. కచుణ్ణి చంపిననాడు అతడు మామూలుకన్నా ముందు రాలేదు. అప్పటికే దేవయానిమనస్సు ఆందోళనతో నిండి ఉంటుంది. స్వయంగా తోలుకొనివచ్చే వ్యక్తి లేకపోవడంతో ఆవులు ప్రొద్దుగ్రుంకుతున్నదని తెలుసుకొని యింటిముఖం పట్టాయి. దేవయాని ఆదిత్యుడు అస్తగిరిశిఖరగతు డయ్యేవరకూ యెదురుచూచింది. కచుడూ రాలేదు; ఆవులూ అయిపులేవు. ఇంకా కాస్సేపటికి సూర్యుడూ అస్తమించాడు. కచుడు లేకుండా ధేనువులూ తిరిగివచ్చాయి. ఏమబ్బా! యింకా రాలేదు అనుకొంది. ఏమో వెనుక నెమ్మదిగా వస్తున్నాడేమో! ఎవరితో నైనా మాట్లాడుతూ కాలక్షేపంచేస్తున్నాడేమో అనిఇంకా యెదురుచూచింది. ఆవుల పాలు పితికారు. అయినా రాలేదు. ఇంతలో సమంత్రకంగా అగ్నిహోత్రాలు వేల్చడంకూడా జరిగిపోయింది. చూస్తూచూస్తూ ఉండగానే చాలా పొద్దు పోయింది. అయినా కచుడు రాలేదు. ఇక లాభంలేదు. కచుడేదో అపాయంపాలయ్యాడు నాన్నదగ్గరకు వెళ్లాల్సిందే — అనుకొని యింత జరిగితేనేకాని దేవయాని తండ్రిదగ్గరకు వెళ్లనే లేదు. ఆవు లింటికి చేరడానికి ముందునుంచి రాత్రి పొద్దుపోయేదాకా కూడా ఆమె యెదురు తెన్నులుచూచిం దన్న యింతటైము గతించిం దన్న సంగతి 'వాడి మయూఖము' లనే పద్యంలోనే దేవయానిచేతనే నన్నయ చెప్పించాడు. సూర్యుడస్తమించినతర్వాతనేగదా ఆవులువచ్చింది. అగ్నిహోత్రాలు వేల్చారు అంటే ఆవులపాలు పితుకకుండా అగ్నిహోత్రాలు వేల్చడం జరుగదు. అందువల్ల "భవదగ్నిహోత్రముల్ వేల్వగాబడియె" అన్నదాంట్లోనే ఆవులపాలు పితికారు అన్న సంగతి అంతర్వ్యాప్తమై ఉన్నది. సమంత్రకంగానే గాని అగ్నిహోత్రాలు వేల్చడం జరుగదు. ఇంతా జరిగేసరికి ప్రొద్దుపోక ఏమవుతుంది? అందుకే "ప్రొద్దునుబోయె" అన్నది దేవయాని. ఇక్కడ ప్రొద్దుపోయిందిఅంటే అర్థం సూర్యుడస్తమించాడనికాదు. "బాగా చీకటి పడింది. చీకటిపడి చాలాసేపయింది' అనిఅర్థం. "వాడి మయూఖముల్ గలుగువా డపరాంబుధిగ్రుంకె" అని సూర్యు డస్తమించినట్లు ముందే చెప్పింది గదా! కచునిరాకకై దేవయాని యెదురుచూడడంలో యెంతగా కాలాతిక్రమణం జరిగిందీ ఎంత విచిత్రంగా నన్నయ చెప్పాడో చూడండి. అంతగా కాలాతిక్రమణంజరిగి ప్రొద్దుపోయింది కాబట్టే "వెనుక వస్తున్నాడేమోలే" అనో "యింకాబాగా చీకటిపడలేదుగా" అనో శుక్రుడనడానికి అవకాశం లేకపోయింది.

శుక్రుడు తనదివ్యదృష్టితో కచుని స్థితి తెలిసికొనడం, మృతసంజీవని విద్యన పంపి అతన్ని బ్రతికించడం జరిగింది.

శుక్రుడు కారణంగా "చచ్చినవాడు మళ్లీ బ్రతికివచ్చాడే దీనికిదిమార్గం కా" దనుకొన్న రాక్షసులు ఈసారి కచుణ్ణి చంపి బూడిదచేసి ఆ బూడిదను సురలో కలిపి శుక్రాచార్యులచేత అతనికి తెలియకుండానే త్రాగించివేస్తారు. అప్పుడు మళ్లీ దేవయాని వెళ్ళి కచుడు రాలేదనిచెప్పి యేడుస్తుంది. అతనిమీద శత్రుత్వంతో రాక్షసులు అతన్ని చంపుతున్నారు. చస్తే అతడు స్వర్గంలోకే పోతాడులే నీవు దుఃఖించడం యెందుకు?పూరుకో అంటాడు శుక్రుడు. దేవయాని తాను కచుణ్ణి ప్రేమించానన్న సంగతిచెప్పకుండా అటువంటి సంబంధం కావాలనే అభిప్రాయం తనతో ఉన్నట్టు తండ్రికి ఏమాత్రం అనుమానం కలుగకుండా ఉండాలని అప్పుడెంత తెలివిగా తండ్రికి సమాధానం చెప్తుందో చూడండి.

మతి లోకోత్తరుడైన యంగిరసు
మన్మండు శీతుం డా బృహ
స్పతికిం బుత్రుడు మీకు శిష్యుడు
సురూప బ్రహ్మచర్యాశ్రమ
వ్రతసంపన్ను డకారణంబ
దనుజవ్యాపాదితుండైన న
చ్యుతధర్మజ్ఞు మహాత్ము యుక్కచున
కే శోకింప కెటు లుడుదున్.

బుద్ధిలో లోకోత్తరుడైన అంగీరసుని మనుమడు, పైగా ఆశ్రయించినవాడు. ఆశ్రయించినవారికి ఆపద వస్తే చూస్తూ పూరుకొనడం ధర్మంకాదని సూచిస్తుంది. 'ఆ బృహస్పతికిం బుత్రుడు'అని అశబ్దప్రయోగం చేసింది. ఈ "ఆ" శబ్దంచేత మనకు విరోధి అయిన బృహస్పతి పుత్రుడు. శత్రువు కుమారుణ్ణి చంపినా డనే అప్రతిష్ఠ నీకు వస్తుందనడం. మీకు శిష్యుడు. చదువుకుందామని వచ్చిన కుర్రవాణ్ణి చంపించాడనే మాట వస్తుందనడం. ఆ కుర్రవాడు మామూలువాడా? కాదాయె సురూప బ్రహ్మచర్యాశ్రమ వ్రత సంపన్నుడు. ఇక్కడ బ్రహ్మచర్యాశ్రమ వ్రత సంపన్నత్వాని కున్న గొప్పతనం అంతాకూడా "సురూప" పద ప్రయోగంలోనే ఉన్నది. ఒక పురుషుడు దున్నాడనుకోండి. అతడు అందగాడుకాక కురూపి అయితే సామాన్యముగా అతన్నికోరే స్త్రీ ఉండదు. ఎవ్వరూ కావాలని కోరనప్పుడు ఆ పురుషుడు బ్రహ్మచర్యాశ్రమము గడుపుతున్నా డంటే అందులో గొప్పతనమేమీ లేదు. దీన్నే "అభావే విరక్తిః" అన్నారు పెద్దలు. అదే ఒక సుందరుడే ఉన్నా డనుకోండి. "కన్యావరయతే రూప" మన్నట్లు సామాన్యంగా ఆడవాళ్ల కళ్లన్నీ అతనిసౌందర్యంమీదే ఉంటాయి అతన్ని వివాహం చేసుకోవాలని కోరేవారు చాలా మంది ఉంటారు. అనేకమంది వాంఛిస్తున్న పరిస్థితిలో ఉన్న పురుషుడే బ్రహ్మచర్యాశ్రమంలో ఉంటే అతను ఘనుడన్నమాటే. మరి కచుడు అతిలోకసుందరుడు.అంత సుందరుడూ ఆయ్యుండికూడా అతను బ్రహ్మచర్యాశ్రమవ్రతమే సంపత్తుగా కలవాడయ్యాడు అంటే యెంత నిగ్రహశక్తి ఉన్నవాడన్నమాట! "సురూప" శబ్దప్రయోగంతోనే అతని గొప్పతనం వెల్లడించాడు నన్నయ. ఇతరులకంటే చివరికి కచునికంటే కూడా కచుని బ్రహ్మచర్యాన్ని గురించి దేవయానికే యెక్కువ తెలుసు. ఆమె అతన్ని వాంఛించింది. కాబట్టి ఆమెచూపులు తూపులుగా అనేకసార్లు అనేకవిధాల అతనిపైని ఆమె ప్రయోగించి ఉంటుంది. ఆమెకళ్లలో అతనికళ్లు కలిశాయోలేదో! ఆమెతో దోబూచులాడాయో లేదో ఆమెకే తెలుసు. కచుని అకలంకబ్రహ్మచర్యం దేవయానికి అనుభవపూర్వకంగా అర్థమయ్యిందాయె మరి. అయినప్పుడు "సురూప బ్రహ్మచర్యాశ్రమ వ్రత సంపన్నుడు" అని ఆమె అనడం పూర్తిగా అర్థవంత మనిపిస్తుంది. ఇక్కడ దేవయాని 'మహాత్మా!' అనడంతోపాటు "అచ్యుత ధర్మజ్ఞ!" అనికూడా సంబోధిస్తుంది. ఇక్కడ అచ్యుతశబ్దం పాదపూరణం కోసం వేయబడిందేమీ కాదు. ధర్మాల్లో చ్యుతాలు అచ్యుతాలు అని ద్వివిధాలైన ధర్మాలు ఉన్నాయి. ధర్మాలుకొంతకాలానికిఅధర్మాలు కావచ్చు. అచ్యుత ధర్మాలు ఎప్పటికీ ధర్మాలుగానే ఉంటాయి. అచ్యుతధర్మాల నుద్దేశించే "దేశే కాలే నిమిత్తే చ యో ధర్మో భవతి స ఏవ దేశకాల నిమిత్తాంతరే హ్యధర్మో భవతి" అన్నారు శంకరాచార్యులు.

ఒక దేశమ్మున ఒక్క కాలమున స
ద్ధోత్కృష్టమై యిష్టమై
అకలంకమ్ముగ ధర్మమై నిలిచి
తా నా ధర్మమే కర్మమో
ఒకదేశమ్మున ఒక్కకాలమున స
ద్యోచ్ఛిష్టమై తుచ్ఛమై
సకలంకంబు సధర్మమై నిలచు
శశ్వత్సత్యమై నిత్యమై.
ధర్మములెల్ల మారునొ అధర్మములై
మటుమాయు హోనొ యే
కర్మము ధర్మ మెట్టిదియొకాని
ప్రపంచములో పతివ్రతా
ధర్మము దేశదేశముల తల్లుల
ముల్లెగ సర్వకాల స
ద్ధర్మముగా మహాజనమతంబుగ
నిల్చెను నిత్యసత్యమై.

అన్నాను శంకరాచార్యులను అనుసరించే మానవతిలో—పతివ్రతా ధర్మం ఏనాటికైనా ధర్మమే గదా! పతివ్రతగా ఉండడం అధర్మమనేది యెప్పటికీ సంభవం కాదుగదా! యిటువంటి నిత్యసత్యాలైనధర్మాలనే అచ్యుత ధర్మాలు అంటారుపెద్దలు ఆటువంటి అచ్యుత ధర్మాలన్నీ గుర్తించినవాడవు అని శుక్రుణ్ణి దేవయాని అన్నది. అంతగా సుగుణసంపదతో నిండిఉన్న ఆ కచునికోసం నే దుఃఖించకుండా ఎలా ఉంటాను? అని తండ్రిని ప్రశ్నిస్తుంది దేవయాని. చివరికి కచుణ్ణి చూచేగాని అన్నం తినను అంటుంది. శుక్రుడు కచుణ్ణి బ్రతికించనూ బ్రతికిస్తాడు. ఈవిధంగా ప్రతిఘట్టములోను నన్నయ తన కవితా ప్రాభవాన్ని యెంత ప్రతి పద్య రచనలోనూ చూపించాడో చెప్పాలంటే రోజులతరబడి నెలల తరబడైనా చెప్పవచ్చు. నన్నయపద ప్రయోగశక్తి, కథా కలితార్థ యుక్తి మహోత్తరమైనది.

సంస్కృత మహాభారతం అనేక పాఠాంతరాలతో భిన్న భిన్నాలుగా ఉన్నట్లు అనేకమంది చెప్పారు. దక్షిణాది సంస్కృతభారత ప్రతులకు ఉత్తరాది సంస్కృత ప్రతులకు అనేక విషయాలలో భేదాలున్నట్లు విమర్శకులు పేర్కొన్నారు. మొత్తం భారతదేశంలోనే కాదు, పూర్వకాలంలో ఒక్క ఆంధ్రదేశంలోనే భిన్నభిన్న భారతప్రతులున్నట్లు మన తెలుగు భారతం చూస్తేనే తెలుస్తుంది.నన్నయకులభించినసంస్కృతభారతంవేరే నదిగాను, ఎఱ్ఱాప్రగడకు లభించిన భారతం వేరే నదిగాను కనిపిస్తున్నది. ఉదాహరణకు ఒక్క విషయం చెప్తాను. నన్నయ ఆదిపర్వం పంచమాశ్వాసంలో కర్ణజననం గురించి చెప్తూ "సూర్యుడు దానికి గరుణించి నీకు సద్యోగర్భమున పుత్రుడుద్భవిల్లు నీకన్యాత్వంబుదూషితంబుకాదని వరం బిచ్చిన" అని కుంతికి సూర్యునివల్ల సద్యోగర్భంలోనే కర్ణుడు జన్మించినట్లు పేర్కొన్నాడు. ఎఱ్ఱాప్రగడ అరణ్యపర్వం ఏడవ ఆశ్వాసంలో కర్ణజననం గురించి వ్రాస్తూ, "సూర్యుడు తత్ప్రాగంబునం బ్రీతుండై దానికిం గర్భాధానంబు సేసి గగనంబున కరిగె నంత, బూర్వపక్షంబున చంద్రుడునుంబోలె గర్భంబును గ్రమంబున ప్రవర్ధనంబునందుచునభివ్యక్తంబయ్యును ప్రభాకరమహిమంబునంజేసి లోకవిదితంబు గాకుండె తత్ప్రకారంబు దాదికూతురొక్కతియ యెరుంగు నిట్లు వర్ధిల్లుచుం బదియగు మాసంబున నొక్క నాటి విశాసమయంబున" అని వ్రాసి, కుంతి కర్ణుని పదిమాసములు మోసి కన్నట్లు పేర్కొన్నాడు. పరస్పరవిరుద్ధరగావున్న నన్నయ, ఎఱ్ఱాప్రగడలరచనలు చూస్తే వీ రిద్దరికీ లభించిన మూలప్రతులే భిన్నాలైన వని తెలుస్తుంది.ఎఱ్ఱాప్రగడ, నన్నయసద్యోగర్భంలో కర్ణుడు జన్మించినట్లు వ్రాసిన వాక్యాలు గమనించివుంటే తన రచనను తదనుగుణముగా మార్చుకునేవా డనిపిస్తుంది. "ప్రమాదో ధీమతా మపి" గదా!

(కర్నూలు ఉస్మానియా కళాశాలలో జరిగిన నన్నయ వర్ధంతి సందర్భంగాను, హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయం కళాశాలల ఆధ్వర్యాన జరిగిన దశమాంధ్ర అభ్యుదయవారోత్సవాల సందర్భంగాను నన్నయ భారతరచనపై యిచ్చిన ఉపన్యాస రాసాంశం.)

గుంటూరు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానం కమిటీ

గుంటూరు, జనవరి 19:— శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం కమిటీ అధ్యక్షులుగా, మునిసిపల్ కౌన్సిలరు, శ్రీ కుసుమహరనాథ సేవాసమితి అధ్యక్షులు అయిన శ్రీ తూనుగుంట్ల వెంకటరావుగారు ఎన్నికయినారు.

ఇంతకుపూర్వం, వారిఅన్నగారయిన స్వర్గీయ తూనుగుంట్ల వెంకట కృష్ణయ్య దేవస్థానం కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు. వీరు ఈ పదవిలో గత 18 సంవత్సరాలుగాఉంటూ వచ్చారు.

పుస్తక పరిచయం:

తెనుగు మీరా

రచయిత: రామచంద్ర కౌండిన్య, ప్రకాశకులు: ఆంధ్రహిందీ పరిషత్, హైదరాబాద్, వెల: రూపాయి పావలా.

ఎంతటివ్యక్తి రచన నైనా, ఒకభాషలోంచి మరొకభాషలోకి అనువదించవలసి వచ్చినప్పుడు ఆ మొదటి రచనలోని అందచందాలుఅన్నీ ఈ అనువాదములోకి తీసుకురావడము చాలాకష్టము అవి, మాతృక కవితాప్రధానమైన గ్రంథమైతే కష్టము మరింత అవుతుంది. ఇక, ఆయయి భాషలలో ఏకొంచెంతెలిసినా అందు భాషలో పరిచయము ఉంటే, ఈ రెండవభాష వారి మాతృభాష ఐనా ఈ అనువాదము అనవసరమని అనిపిస్తుంది, అట్టివారికి. మేఘసందేశమును తెలుగుచేశారు నయముగా బహుముఖ. కాని, కాళిదాసు రచనను అందుకోలేవు ఈ అనువాదాలు ఏవీను. జగత్ప్రఖ్యాతిని పొందిన రవీంద్రుని గీతాంజలిని మనము ఇంగ్లీషులో చదువుకొనాలంటే అది మనము యిలమై పోతాము, కాని ప్రక్కనేఉన్న బెంగాలి తెలిసిన ఆయన అంటారు! "ఈ మత్తానికే ఇంత విస్తుపోతున్నారు, అసలు బెంగాలీరచన వింటే మీరేమైపోయేవారో"అని. ఈ తెనుగు మీరా విషయంలోనూ అంతేనేమో! హిందీ రానివారికి వచ్చినంతగా కొద్దోగొప్పో హిందీ వచ్చినవారిని ఆకర్షింపలేదేమో ఈ అనువాద కావ్యము. ఇందుకు కారణము, చాలవరకు భాషలోని తేడాయే! హిందీభాషలో వింత లయను కూర్చేపదాలు ఎన్నోఉన్నాయి. కవి పాడుతూఉంటే పాటంతటవి దొర్లుకుంటూ వచ్చి, గంపెడంత అర్థాన్ని ఇచ్చే చిన్నచిన్న మాటలు. ఆ భావాలకు తగినమాటలు తెలుగులో మనము వెతుక్కోవాలి. హిందీమాతృకలో ఉన్న పడకలీరు, పాందిక, జిగి తెలుగు లోకి రావడము చాలాచాలా కష్టము. ఇందుకు తోడు, మాతృకలోని ఒక గేయముతో మనకు మరీ ఎక్కువ పరిచయముంటుందా, అనువాదము పేలవముగా కన్పింపక తప్పదు హిందీ గేయముముందు.

"బసో మేరే నైననమే నందలాల్"—అనే హిందీకి,

కనులలో కొలువుండురా, గోపాల్!
కనులలో కొలువుండు, నందనందనాదు"

అనేతెలుగు.

వ్యత్యాసము కొట్టవచ్చినట్టు ఉంటుంది.

అదేవిధంగా,

జోగీ మతజా, మతజా, మతజా
పాంయపరూ మై చేరీ తేరీహూ—అంటూ

హృదయాన్ని చీల్చుకుని వచ్చిన ఆర్తనాదానికి తెలుగు:

వలదోయి వలదోయి జోగీ, పోవ
అడుగు దమ్ములబడి యుడుల దాసినిడీ

అంటూ, ఎక్కువ మాటలవలన రసము క్షీణించి పోతుంది. కొంతవరకు, ఇటువంటి అతిఆర్ద్రవంతమైన భావాలను సూటిగా చెప్పగల విశిష్టత ఉన్నది, హిందీలోనే.

మీరాబాయి భజనలలో తెలుగువారు తరుచు వింటూన్న గేయము:

మేరేతో గిరిధర గోపాల్,
దూసరా నకోయీ!
జాకే సిరమోర మకుట, మేరోపతిసోయీ!
తాత మాత భ్రాత బంధు అపనకోయీ

అంటూ నడుస్తుంది.

ఈ భజన కీర్తనకు తెలుగు:

ఎవరే నేనెవరే, గిరిధర గోపాలుడుగా
కెవరే నాకెవరే!!
తాత మాత భ్రాత బంధువెవ్వరు నావా
రెవరే
ఎతని మవులి శోభింపము ఎవయు
నతడే నాపతిగాకెవరే

అంటూ, ఉన్నది.

చిరపరిచితమైన భజనను ఒకసారి చేసి మరువగలిగినా, అసలే ఆ భజనను తెలిసి ఉండకపోయినా ఈ అనువాదము రాణింపవచ్చును హిందీ ఏమాత్రమూ రాని భక్తులు తెలుగులో ఆనందముతో పాడుతూ పొంగిపోవచ్చుకూడా. కాని, మొదటినుంచీకూడా, మనవారికి హిందీలో ప్రేమమెండు. ఒకొక్కప్పుడు, మనవారికి సంస్కృతముకంటే హిందీయందే ప్రేమ యేమో, మనవారికి, అనిపిస్తుంది ఇప్పటికీ హిందూదేశంలోనెల్లా, ఏమైనా, హిందీభక్తి నలో రెండవస్థానాన్ని వహిస్తుంటుంది, వదిహేను ప్రాంతాలలో, తెలుగుప్రాంతము.

ఐతే, సాహిత్యరీత్యాను, భక్తిభావరీత్యాను అత్యుత్తమ స్థాయిని అందుకున్న మీరాగీతలను చక్కగా అర్థము చేసుకోడానికి బాగా పనికివస్తుంది తెనుగుమీరా. రామచంద్ర కౌండిన్య సహజంగాక వి అనిపించుకుని తెనుగు మీరాలోకొన్ని గేయాలు:

విడురన్న నేను మరచితినే, ప్రియుని
ఎదురు తెన్నులుచూడ కడల సాగిన రేలు
చెలులు చెవినిల్లుగా పోరు పెట్టిన వేమి
తెలుపుని గనమేమి యుమ్మలించునె మనము
వవసి సొలసిన తనువు ప్రియుడీరు పేరెలుగు
పొనయు విరహిణి యురివు, తెలియరాని
దయేమొ

జలము బాసిన మీను, జలదార్థి చాతకము,
విరహ కాతరమీరా వివశ చెతన చెలియు

చాలా అందమైన పాట, ఇది.

హిందీలో ఇంటింటా వెలసిన భక్తిమీరా భజనావళికి బదులుగా గాకపోయినా, ఆ గొప్ప గ్రంథానికి తోడుగా ఇంటింటా ఉండదగినది ఈ అనువాదము. అనువాదకులు ఆధ్యాత్మికంగా గొప్పపరిణితిని పొందినారని వారిభక్తిభావము మిక్కిలి మహాపూర్వకమైనదని స్పష్టమవుతుంది వారిరచన చదువుతున్నంతసేపూ. శ్రీరాళ్లపల్లి అనంత కృష్ణశర్మ దయతో సూచించిన రాగతాళ విధులతో అనుసరిస్తూ చక్కని కంఠముతో భక్తులు ఈ పాటలు పాడుతుంటే తప్పక వినాలని ఉంటుంది.

—అచంట జానకిరామ్

భీమవరం లలిత కళాసమితి

భీమవరం, జనవరి 18:

భీమవరం లలిత కళాసమితి నిన్న శ్రీ మళ్ల వెంకటరామారావు అధ్యక్షతన వేడుకలు జరుపుకొంది. శ్రీ మంగిపూడి సూర్యనారాయణ (స్థానిక కళాశాల అధ్యాపకులు) తాను రచించిన 'వరిశిత' అను గాంధీ పద్యాలు గానంచేశారు. సమితి కార్యదర్శి రాజమళ్ళ జగన్నాధరావు ధన్యవాద సమర్పణతో సభ ముగిసింది.

మీ వాత్సల్యము, క్యూటికూరాయూ రెండూ మీ బిడ్డకు కావాలి

మీ పాపాయి చర్మం ఎంతో నాజూకైనది, దానికి ప్రతి రోజు క్యూటికూరా టాల్కం పౌడరు రాసి రక్షణనీయండి. అది చల్లదనమును మరియు సౌఖ్యమును యిస్తుంది. పిల్లవానిని నిద్రపుచ్చేముందు పౌడరును విరివిగా ఒంటిమీద జల్లితే మచ్చ, పొక్కులు మరియు పేలుట లేకుండా ఉంటుంది. ఉపశమనము, ఉత్సాహము మరియు చల్లదనము చేకూర్చే క్యూటికూరాటాల్కం పౌడరు ఎంతో మెత్తగా ఉండి చెమటను పీలుస్తుంది. ఇది ఉండలు కట్టి రాలిపోదు మరియు ఎట్టి అసౌఖ్యమును కలిగించదు. చర్మ రక్షక ఔషధములు చేర్చబడి తెల్లనైన సువాసనగల యీ పౌడరు చెమట వాసన లేకుండా చేస్తుంది. మీ షాపులో నేడే డబ్బాను కొనండి



రూపవాణి

చిత్రజగతి

పెళ్ళికానుక

వీనస్ పిక్చర్సువారి 'పెళ్ళికానుక' త్వరలో విడుదల కాగలదు. తమిళంలో అఖండ విజయం సాధించిన 'కల్యాణం పరిసు' ఆధారంగా యీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రావ్యమైన సంగీతం ద్వారా తమిళంలో రికార్డు పగలకొట్టిన ఏ. ఎం. రాజా యీ చిత్రానికి సంగీతం కూర్చాడు. దర్శకుడు శ్రీధర్.

నటీనటులు నాగేశ్వరరావు, బి. సరోజా దేవి, కృష్ణకుమారి, జగ్గయ్య, రేలంగి, గిరిజ.

దీపావళి

అశ్వరాజ్ ప్రొడక్షన్సువారి 'దీపావళి' చిత్రం ఫిబ్రవరిలో విడుదల కాగలదు. సావిత్రి, ఎన్. టి. రామారావు, యస్. వరలక్ష్మి, గుమ్మడి, కాంతారావు, కృష్ణకుమారి, రమణారెడ్డి, నటిస్తున్నారు. దర్శకుడు రజనీకాంత్.

శ్రీకృష్ణతులాభారం

చంద్రికా ఫిలింస్‌వారి శ్రీ కృష్ణతులాభారం త్వరలో విడుదల కాగలదు. గుమ్మడి, రాజనాల, రఘురామయ్య, కాంతారావు, సంధ్య హేమలత, వల్లంనరసింహారావు, ఎ. వి. సుబ్బారావు నటిస్తున్నారు. దర్శకుడు జగన్నాథ్.

ఋష్యశృంగ

గీతా పిక్చర్సువారి ఋష్యశృంగ ముక్కామల కృష్ణమూర్తి దర్శకత్వంక్రింద వేగంగా సాగుతోంది. హరనాథ్ నాయకుడు. రాజసులోచన, గిరిజ, రఘురామయ్య, గుమ్మడి, సూరిబాబు, రేలంగి మున్నగువారు నటిస్తున్నారు.

కులదైవం

సారథీ స్టూడియోవారు కులదైవం విడుదలకు సిద్ధంగావుంది. దర్శకుడు కబీర్‌దాస్. హిందీచిత్రం 'భాభీ' ఆధారంగా యీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సారథీవారి మరోచిత్రం, ఏక్‌హీ రాస్తా ఆధారంగా తయారు చేస్తున్నారు. నవశక్తి వారు మరో చిత్రం తలపెట్టారు. పేరు యింకా నిర్ణయం కాలేదు. ఇదీ సారథీ స్టూడియోలోనే తయారవుతూంది. దర్శకుడు రామినీడు. 'మాయింటి మహాలక్ష్మి' నిర్మాత పి. గంగాధరరావు హైదరాబాద్ మూవీస్ అనే సంస్థను స్థాపించారు. హిందీలో విజయవంతంగా ఆడిన 'జాల్‌సాజ్' ఆధారంగా 'జల్సారాయుడు' చిత్రాన్నినిర్మిస్తున్నారు. దర్శకత్వం చాణక్య. చిత్రం సారథీస్టూడియోలో సాగుతోంది. ... దర్శకత్వంలో సారథీస్టూడియోలో తయారవ్వ మరో చిత్రం నాగార్జునా ఫిలింస్ 'వైకుంఠపాళి'.

హిందీ చిత్రాలు

బస్‌కండక్టర్

శారదా ఫిలింస్‌వారి 'బస్ కండక్టర్' త్వరలో విడుదల కాబోతోంది. నిర్మాత అశోక్ ఖాంద్రి. దర్శకుడు ద్వారకా ఖోస్లా, సంగీతం బిపిన్‌బాబుల్. శ్యామా, ప్రేమ్‌నాథ్ నాయికానాయకులు. ఇంకా అమర్‌నాథ్, మారుతి, సాధనా, సుజాత, హెలెన్; షీలావాజ్ మున్నగువారు.

మంజిల్

కల్పనా పిక్చర్స్ పేరిట మండీ బర్మన్ నిర్మించిన 'మంజిల్' బొంబాయిలో ఈ వారం విడుదలయింది. ఈ చిత్రానికి దర్శకుడుకూడా అయినే. మూడు సంవత్సరాలపాటు పలు శ్రమల కోర్చి, భారీ ఎత్తున నిర్మించిన ఈ చిత్రం ఈ ఏడాది విపరీతంగా డబ్బు చేసుకోగల చిత్రాలలో ఒకటి అని పలువురు ఆశిస్తున్నారు. సంగీతపు పరమావధిని అందుకునేవరకూ విశ్రాంతి ఎరుగని ఒక మధుర గాయకుని కథ యిది. సంగీత దర్శకుడు ఎస్. డి. బర్మన్ అద్భుతమైన సంగీతం సమకూర్చాడు. పాటలు:మజ్రూ, ఛాయాగ్రహణం: మారిమాన్ ఇరానీ. నాయికానాయకులు: నూతన్, దేవానంద్. ఇంకా కె. ఎన్. సింగ్, అచలా సచ్‌దేవ్, మన్‌మోహన్ కృష్ణ, ప్రతిమాదేవి, ముంతాజ్ బీగం, బద్రీప్రసాద్, డేవిడ్, మహమూద్ మున్నవారు నటిస్తున్నారు.

అప్నా హాత్ జగన్నాథ్

డీలక్స్ ఫిలింస్‌వారి 'అప్నా హాత్ జగన్నాథ్' చిత్రం పూర్తి అయింది. వచ్చేనెల విడుదలకు సిద్ధంకాగలదు. నాయకుడు కిశోర్‌కుమార్. ... మాతనతార సయీదాఖాన్. జి. ముద్దు... వ్రాసిన కథ ఆధారంగా ఈ చిత్ర నిర్మించ... రచయిత రాజేంద్రసింగ్ బేడీ. నిర్మాత, ... మోహన్ సెగల్. పాటలు ...జా. ... ఎస్. డి. బర్మన్. కిశోర్ బర్మన్ ...కోసం పలువురు...

చిత్ర సమీక్ష:

పద్మశ్రీ వారి 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం'

వెంకటేశ్వరమహాత్మ్యం వంటి భారీ పౌరాణిక చిత్రాన్ని నిర్మించటం సామాన్యుల వల్ల నయేది కాదు. డబ్బూ, ఓపిక, సామర్థ్యం అన్నీ కావాలి. 'ఇవన్నీమాకున్నాయి, మేముసామాన్యులం కాము' అని నిరూపించారు యీ చిత్ర నిర్మాత, దర్శకుడూ. వాళాంజులుగా ఎదురుచూస్తూ ఆశ... ప్రజానీకం ఆశించిన దానికన్నా రవంత పుష్కర ప్రమాణంలోనే వుంది చిత్రం.

పౌరాణిక చిత్రం నవ్వులపాలు కాకుండా తీసి మెప్పించటం ఎంత కష్టమో తెలిసినవారికి యీచిత్ర యింతకంటె చక్కగా నిర్మించటం తెలుగు సీమలో ఎవరికీ చేతకాదని తెలుస్తుంది. తెలుగు చిత్రరంగంలో యున్నాన్నుంచీ అనవాయితీగా వస్తున్న పౌరాణిక ధోరణిలోనేవున్నా, కథ అందరికీ సుపరిచితమే అయినా దాన్ని చెప్పటంలో దర్శకుడు చూపిన ప్రతిభవల్ల, చిత్రం ఎంత పొడుగువున్నా చూడక తప్పింది కాదు. చిత్రంలో పౌరాణిక కథ ముగిసిన తరువాత, స్వామివారి పుత్రోత్సవాలు, పూరేగింపులు, తీర్థప్రసాదాలు, స్వామివారి సవ్వళింపుసేవ మున్నగునవి అన్నీ డాక్యుమెంటరీ లా చూపారు.

కథ అంతా అయిన తర్వాత యీ డాక్యుమెంటరీని అతకటం చాలా హాయిగావుందిగానీ దీనికి యింత జాగా యివ్వినందుకు అసలుకథ నిడివి కొంచెం కుదించితే బావుండేదనిపించింది. ఏడుకొండలవాని గురించి మూడుగంటల డాక్యుమెంటరీ తీసినా శతదినోత్సవాలు చేసుకొంటుంది. ఇక అగ్ర నటీనటులతో నిర్మించి యీచిత్రం రజతోత్సవాలు చేసుకున్నా ఆశ్చర్యం వుండదు.

కథ అందరికీ తెలిసిందే. సంక్షిప్తంగా — కలిమాయవల్ల లోకం సంక్షుభితమైపోతూవుంటే శాంతికోసం సప్తఋషులు యజ్ఞం చేస్తూ, హవిర్భోక్తగా త్రిమూర్తులలో ఎవరు అర్హులో తేల్చుకునేందుకు భృగువును పంపుతారు. త్రిమూర్తుల శాంతాన్ని పరీక్షించే సందర్భంలో అతడు విష్ణువు వక్షస్థలాన్ని కాలితో తన్నుతాడు. లక్ష్మి పరాభవంతో వైకుంఠాన్ని ఏడిచి భూలోకానికి వెళ్ళిపోతుంది. లక్ష్మిని వెతుక్కుంటూ నారాయణుడు కూడా భూమికి తరలిపోతాడు. భూలోకంలో విష్ణువు ఆకలి దప్పులతో అల్లాడుతుంటే లక్ష్మి శివుడినీ, బ్రహ్మనీ పిలుస్తుంది. వారు గోవు, దూడా, రూపంలో భూలోకానికి వస్తారు. గోవుపోషా విష్ణువుకు పాలు యిస్తూవుంటుంది. తర్వాత విష్ణువు వకుళ అనేవృద్ధ తాపసి యింటవుంటూ ఆమెకు పుత్రులు లేని లోపాన్ని తీర్చుతాడు. ఆ రాజ్యాన్ని ఏలేరాజు కుమార్తె పద్మావతిని ప్రేమిస్తాడు. విష్ణువువంటి నిర్ధనుడికి పిల్లనివ్వటానికి రాజు సమ్మతించక పోవటంవల్ల ప్రేమికులు విరహపడతారు. తర్వాత నారదుడు వచ్చి అతను సాక్షాత్తూ నారాయణమూర్తి అని తెలిపి వారికి వివాహం చేయిస్తాడు. విష్ణువు, పద్మావతి వినోద విహారం చేస్తూండగా, నారదుడుతోళ్ళి తపస్సు చేసుకొంటున్న లక్ష్మిని పిలుచుకొస్తాడు. సవతులిద్దరికీ ఘర్షణ జరుగుతుండగా విష్ణువు శిలారూపం పొందుతాడు. లక్ష్మి పద్మావతులు కూడా శిలారూపం పొందుతారు. అక్షేత్రమే తిరుపతి.

రచనా, సంగీతం, దర్శకత్వం, ఒక్కొక్కటొక్కటి పీద, చెప్పుకో తగినంత వున్నత ప్రమాణంలో సాగాయి. చిత్రం మొత్తంమీద ఎక్కడా అతి అనిపించే ధోరణి వెతికినా కనిపించదు. చిత్రం చూసి భగవంతుడిమీద విరక్తి పుట్టకుండా వుండేందుకుగానూ, రచయిత, దర్శకుడూ, నటీనటులూ, చాలా చిత్తశుద్ధితో, తొందరపడకుండా సమర్థంగా తమ విధులను నిర్వర్తించారు. రచన యింత హాయిగా యీ మధ్య ఏచిత్రంలోనూ లేదు. అయితే యింత పొడుగు చిత్రానికి హాస్యం తక్కువ కావటం కొంచెం లోపమనే చెప్పవచ్చు. హాస్యపాత్ర ఒక్క రమణారెడ్డిదే. అతను ఎంత చక్కగా చేసినా పాత్ర చిన్నదైపోయింది. సంగీతం చాలా చక్కగా వుంది. మొత్తం 29 పాటలున్నాయి. దాదాపు అన్నీ బావున్నాయి. అరడజను పాటలు మరీ బావున్నాయి.

ఎన్. టి. రామారావు యిదివరకు అన్ని పాత్రలకంటే, యీపాత్రను చాలా శ్రద్ధాభక్తులతో నిర్వహించాడు. సాక్షాత్తూ విష్ణువంతటివాడి పాత్రను ధరించేటప్పుడు, ఎక్కడ విషమత్రం వెకిలి అయినా, వెలితి అయినా, నటుడు నవ్వులపాలయి పోతాడు. అవుతున్నారు కూడా. అందుకే ఎన్. టి. రామారావు కొయ్య శక్తులా శ్రద్ధగా నటించాడు. విందుగా గంభీరంగా వున్నాడు. సావిత్రి, వరలక్ష్మి, శాంతకుమారి, అందరూ చాలా జాగ్రత్తగా నటించారు. ఇంతమంది యింత జాగ్రత్తగా నటించటానికి దర్శకుడే బాధ్యుడని మొదటినుంచీ తెలుస్తూనే వుంటుంది.

దర్శకుడు పి. పుల్లయ్య. రచన ఆత్రేయ, సంగీతం పెండ్యాల. నటీనటులు, రామారావు, సావిత్రి, ఎస్. వరలక్ష్మి, శాంతకుమారి, రమణారెడ్డి, గుమ్మడి, నాగయ్య, యింకా యితరులు.

విశేషాలు

ఆస్కార్ బహుమతికి 'అపూర్ సంసార్' 'నౌరంగ్' చిత్రాలు

ఆస్కార్ బహుమతికి ఇండియా తరఫున పంపే చిత్రాలలో ఒకటిగా, భారత ఫిలిం ఫెడరేషన్‌వారు సత్యజిత్‌రాయ్ నిర్మించిన 'అపూర్ సంసార్'ను సిఫార్సు చేశారు. ఇండియా తరఫున పంపే యితర చిత్రాలలో బెంగాలీ చిత్రం 'హెడ్ మాస్టర్', రాజకమల్ కళామందిర్ పతాక క్రింద వి. శాంతారాం నిర్మించిన 'నౌరంగ్' కూడా వున్నాయి.

చలనచిత్రప్రపంచానికి సత్యజిత్‌రాయ్, శాంతారాంలు యిరువురూ యిరు ధ్రువాలవంటివారు. పూర్తి విభిన్నమైన దృక్పథంతో చిత్రాలు నిర్మించే వారు. సత్యజిత్‌రాయ్ వాస్తవికతకు అభిజ్ఞ. శాంతారామ్ కల్పనాశిల్పానికి సంకేతం. వీరిలో ఎవరి చిత్రానికి బహుమతి వస్తుందో చూడాలని, యావద్భారతంలో వీరి నెరిగిన ప్రతి ప్రేక్షకుడూ తహతహపడతాడు.

శారదావారి 'బస్‌కండక్టర్' చిత్రంలో శ్యామా

ఆదర్శ సంకల్పం

నర్గిస్ వెండితెర జీవితాన్ని కొనసాగించటానికి నిశ్చయించుకున్నట్లు నికరంగా తెలుస్తుంది. అయితే, ఏడాదికి ఒకటి, రెండు చిత్రాలకన్నా ఎక్కువ నటించదట. ఇంత సత్సంకల్పం మిగతా అగ్ర నటీమణులకు కూడా కలుగుగాక! ముఖ్యంగా తెలుగు నటీమణులకు.

...వారి 'రాజమకుటం'లో రాజసులోచన

జాపనీస్ చిత్రంలో దేవానంద్

సింగపూరులో వుంటున్న ప్రసిద్ధ భారతీయ చిత్రనిర్మాత రంజిత్‌సింగు, రంగులలో నిర్మించబోయే జపనీస్ యుద్ధ చిత్రంలో, ఒక ప్రఖ్యాత జపనీస్ నటికి నాయకునిగా నటించేందుకు దేవానంద్‌ను ఆహ్వానించారట. దేవానంద్ కథవిన్నాడట. జపాను వెళ్ళి చిత్రాన్ని గురించిన యితర వివరాలను కూడా తెలుసుకుని, అటు జపనీస్‌కూ, యిటు భారతీయులకూ, కూడా సమ్మతమైన యితివృత్తమయితే, అంగీకరించాలని దేవానంద్ అనుకుంటున్నాడట. ఇది కనుక నిజమైతే మన చిత్ర చరిత్రలో ఒక పండగ అవుతుంది. దీనివల్ల దూరప్రాచ్య దేశాలవారికీ, ముఖ్యంగా జపానుకూ మనకూ మధ్య స్నేహసంబంధాలు గాఢతరమవుతాయి.

మాతృమూర్తి

'వెండితెర దేవత'గా జీవితాన్ని సాగించిన నిరూపరాయ్ యికముందు ఆదర్శమైన మాతృమూర్తిగా జీవితాన్ని సాగించాలనుకుంటోందిట. ఈమె కూడా నర్గీస్‌లా ప్రతిజ్ఞ చేస్తుందో లేదో యింకా తెలీదు.

(ఏదా:— నిరూపరాయ్ తల్లి అయిందన్న సంగతి పాఠకులకు విదితమే.)

జోహార్ చిత్రంలో ఇటాలియన్ తార

నిర్మాత, దర్శకుడు, నటుడు శ్రీ ఐ. ఎస్. జోహార్ స్వంతంగా నిర్మిస్తున్న అంతర్జాతీయ చిత్రం "బేవకూఫ్" (ది ఫూల్) చిత్రంలో బోసానా బ్రాజీ అనే ఇటాలియన్ తార కూడా నటిస్తూవుంది. జోహార్ ఇటీవలే రోమ్ వెళ్ళినప్పుడు ఈమెతో కొన్ని దృశ్యాల చిత్రీకరణ పూర్తి చేసుకు వచ్చాడు.

మద్రాసు వాణీ మహల్లో 8 వ తేదీన జరిగిన ఇండియన్ బాలెట్ సెంటరు చతుర్థవార్షికోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ జగ్గయ్య

ఇండియన్ బాలెట్ సెంటర్ చతుర్థ వార్షికోత్సవం —శ్రీ జగ్గయ్యచే ప్రారంభం

"సంఘ క్షేమానికి పాటుపడుతూ, నైతిక సాంస్కృతిక వికాసానికి తోడ్పడుతూ, సంఘంయొక్క రూపురేఖలను తీర్చిదిద్దగల్గినదే కళ." అని ఇండియన్ బాలెట్ సెంటర్ చతుర్థ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ, ప్రఖ్యాతనటుడు శ్రీ జగ్గయ్య ఉద్ఘాటించారు. ఈ పరమార్థాన్నిస్పష్టం చేస్తూ, భారతీయ నృత్యకళాధిదేవత సేవలో సృజనాత్మక కళాఖండాలను సృష్టిస్తూ, నూతన మార్గాల పురోగమిస్తూ ఇండియన్ బాలెట్ సెంటర్ సాధించిన అభివృద్ధిని జగ్గయ్యగారు ప్రశంసించారు. శ్రీ వేణుగోపాల్, మహదేవ్‌గార్ల నిర్విరామ కృషి ఫలితమైన యీ సంస్థ యికముందు కూడా యిలాగే ప్రజాజీవితాన్ని ప్రతిబింబించే నాట్యప్రదర్శనాలు అనేకంగా ఇవ్వగలరని ఆకాంక్షించారు శ్రీ జగ్గయ్య.

జనవరి 8 వ తేదీ సాయంత్రం ... గంటలకు వాణీ మహల్‌లో జరిగిన ఈ వార్షికోత్సవానికి గౌరవనీయులు శ్రీ పి. వి. రాజమన్నార్ అధ్యక్షతవహించారు. రసజ్ఞులైన ప్రేక్షకులతో కిటకిటలాడుతున్న సభ శ్రీ బి. గోపాలంగారి ప్రార్థనతో ప్రారంభమైంది.

"ఈనాడు, కళాప్రపంచంలో అత్యావశ్యకమైనది, పాతకొత్తల మేలు కలయిక" అని శ్రీ పి. వి. రాజమన్నార్ తమ అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించారు. శ్రీ వేణుగోపాల్ తమ సెంటరు ద్వారా, ఒక వంక శాస్త్రీయ నృత్యాలను సగౌరవంగా ప్రదర్శిస్తూనే, మరో వంక క్రొత్త పంథాలో అభ్యుదయ భావాలతో కళాసృష్టి చేయడము ప్రశంసనీయమని శ్రీ రాజమన్నార్ అన్నారు.

చిరకాలంగా కళాకారుడుగా తమకు పరిచితుడైన శ్రీ వేణుగోపాల్ కృషిని ప్రశంసిస్తూ, పార్లమెంటు సభ్యుడు శ్రీ మోటూరి సత్యనారాయణ "ఇండియన్ బాలెట్ సెంటర్ ఒక్క భారతదేశంలోనేగాక ఖండఖండాంతరాలలో ఇంటర్‌నేషనల్ బాలెట్ సెంటర్‌గా ప్రసిద్ధిపొందా"లని ఆశీర్వదించారు.

తరువాత 75 సంవత్సరాల వృద్ధు, ప్రఖ్యాత నట్టువనార్ వెల్లియప్ప శిష్యురాలు, భరతనాట్య కోవిదురాలు పూజ్య గురువైన శ్రీమతి వెల్లాళ్లూరు జీవమ్మాళ్‌గారికి ఆమె ప్రియశిష్యులు వేణుగోపాల్, మహదేవ్‌గార్లు సన్మానం చేయడం కార్యక్రమంలో ప్రధాన విశేషం.

గత నాలుగు సంవత్సరాలుగా ఇండియన్ బాలెట్ సెంటర్ కార్యకలాపాలను కార్యదర్శి శ్రీ మహదేవ్ వివరించారు. దేశంలోని పలువురు ప్రముఖుల, నాయకుల, మంత్రుల కళాకారుల అమూల్య సందేశాలను చదివారు.

తరువాత శ్రీయుతులు వేణుగోపాల్, మహదేవ్, లక్ష్మీనారాయణ, పార్థసారథి, నంబిరాజన్, చిరంజీవులు శాంత, సరళ, సరోజ వివిధ నృత్యప్రదర్శనలలో పాల్గొన్నారు. ఈ కళాకారులతోపాటు బాలెట్ సెంటర్ డ్యాన్సు స్కూలు విద్యార్థులు, విద్యార్థినులు చిరంజీవులు వేంకటేశ్వరరావు, ఇంద్రాణి, సక్కుబాయి, సత్యవతి, కమలకుమారి, రాణి, ఝాన్సీ, శీలాకుమారి, లీల, లలిత, పాప—మొదలైనవారు నృత్యాలు ప్రదర్శించారు.

"మానవుడు చిరంజీవి"లో శ్రీ మహదేవ్ సామాన్య మానవుని పాత్ర దాల్చి చూపెట్టినహావ భావాలుకళాభిమానుల ప్రశంసలకుగురి అయ్యాయి. అవినీతిగా శ్రీ వేణుగోపాల్ సాత్వికాభినయంలో తన నైపుణ్యాన్ని స్పష్టంచేశారు. మృత్యువుగా శ్రీ లక్ష్మీనారాయణ విలయతాండవంచేసి ఆబాలగోపాలాన్ని భయభ్రాంతులను చేశారు. వేణుగోపాల్‌చే ప్రదర్శించబడ్డ శివతాండవం ద్వారా తన నృత్య కౌశలాన్ని మహోన్నతుడైన చిదంబర నటేశునికి కైంకర్యం చేశారు. నాట్యశాస్త్రము నందలి తాండవ లక్షణానికి ఆయువుపట్టయిన కరణములు, అంగహారములు లయబద్ధంగా ప్రదర్శించారు. మహాకవి శ్రీశ్రీ గేయం "ఆనందం అర్ణవమైతే..."కు శ్రీ వేణుగోపాల్ యిచ్చిన రూపకల్పన ప్రేక్షకుల హర్షధ్వానముల చూరగొన్నది. వేణుగోపాల్ "రిక్షావాలా" నృత్యం ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. "ధనలక్ష్మి ధాన్యలక్ష్మి" అను నృత్యనాటిక ప్రేక్షకులను ఉత్తేజపరచింది. డ్యాన్సు స్కూలు విద్యార్థులచే చేయబడిన "అడుగులు నడిచేచోట, మోహన మురళి, స్వరజతి" ప్రేక్షకులకు ఆహ్లాదకరంగా వున్నాయి. ముఖ్యంగా డ్యాన్సు స్కూలు చిరంజీవులు ముమ్ముందు పేరుగల నర్తకులు కాదగ్గ ఆశాభావాన్ని కనపర్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీ బి. గోపాలం బృందం కమ్మని సంగీతాన్ని యిచ్చారు. సరోజిని, కృష్ణకుమార్, గోవిందరావు శ్రావ్యంగా పాడారు. శ్రీ ఏనుదాను డప్పు, బాలచంద, సుబ్బారావు తబలా వాయిద్యములు మనోరంజకంగా వున్నాయి. శ్రీ రంగనాథన్ లైటింగు, శ్రీ సత్యం మేకప్ మనోహరంగా వున్నాయి.

సినీ రచయిత "శ్రీ ..." ... కార్యక్రమం ముగిసినది.

విదేశ వార్తలు

యంత్రజాలం ఇంద్రజాలం

మామూలు సినిమా బొమ్మ ఫ్రేమును కావలసిన పరిమాణానికి మార్చుకొనేటందుకు రష్యా ఒక కొత్త పరికరాన్ని తయారుచేసింది. ఫిలిమ్ ప్రింట్ చేసేటప్పుడు యీ పరికరాన్ని వుపయోగించితే కావలసినంత పెద్దదిగానూ, లేదా చిన్నదిగానూ బొమ్మను (ఫ్రేమును) మార్చుకోవచ్చును. ఈ యంత్రంలో రెండు లెన్సులుంటాయి. ఫ్రేమును అవసరమైన పరిమాణానికి మార్చుకునేందుకు వీలుగా, యీ లెన్సుల సహాయంతో కదియించటం ఫోకసింగు జరుగుతుంది. ఉదాహరణకు, సినిమాలోని వ్యక్తి ప్రేక్షకునివైపుకు వస్తూంటే ఫ్రేమును కావలసినంత పెద్దది చేయుటవల్లనూ, అలాగే వ్యక్తి ప్రేక్షకునినుంచి దూరంగా వెళ్ళిపోతూంటే ఫ్రేమును చిన్నగా చేయువల్లనూ మంచి 'ఎఫెక్టు' వస్తుంది.

ఈ యంత్రంవల్ల మరో ప్రయోజనం వుంది. మామూలు వేగంతో తీసిన ఫిలింను ప్రింట్‌చేసేటప్పుడు, యీ యంత్రాన్ని ప్రయోగించి అవసరాన్నిబట్టి (కావలసిన ఎఫెక్టునుబట్టి) వేగంగా హెచ్చించవచ్చును. తగ్గించవచ్చును.

చంద్రగోళంగంద్రగోళం

మాస్కో ప్రజా వైజ్ఞానిక ఫిలింస్టూడియో 'భూమి—చంద్రగోళం' అనే చిత్రాన్ని పూర్తి చేసింది. చంద్రగోళానికి నిచ్చెనలు కట్టటానికి మానవుడు పడేపాట్లు అన్నీ యిందులో చిత్రించారు. రష్యా ఎగురవేసిన మూడు వుపగ్రహాలు చంద్రుడికి మూడు సోపానాలు. చంద్రగోళం ప్రక్కగా 10 వేల కిలోమీటర్ల దూరంనుంచి దూసుకొని పోయి, సౌరకుటుంబంలో పదవ గ్రహంగా తయారయిన మొదటి సోవియట్ రోదసీ రాకెట్టును వివిధంగా ఎగురవేశారో యీ చిత్రంలో చూపారు.

చంద్రగోళపు అవలిభాగం ఫోటోలుతీసిన విధం, మూడవ రోదసీ రాకెట్‌లో టెలివిజన్ యంత్రపరికరాలు ఏ సూత్రాల ననుసరించి పనిచేసింది, అంతర్గ్రహయాన పరిస్థితులను గురించిన పరిశోధనలూ మొదలయినవన్నీ, ప్రేక్షకులు జడుసుకునే విధంగా చిత్రించారు. యీ చిత్రంలో.

రోదసీయానంలో విజయం సాధించటానికి అమెరికన్లు చేసే ప్రయత్నాలనుకూడా యిందులో చూపారట.

హాలీవుడ్‌లో బాలల చిత్రాలు

హాలీవుడ్‌లో యిదివరకు ఎన్నడూ లేనంతగా పలువురు నిర్మాతలు పిల్లల చిత్రాలను నిర్మించటానికి పూనుకుంటున్నారు. వీరిలో చాలామంది పిల్లలనవలలను ఆధారంగా తీస్తున్నారు. 'హక్కల్ బెరిఫిన్ సాహస కృత్యాలు' (మార్క్‌ట్వేన్), 'దిడాగ్ ఆఫ్ ఫ్లాండర్స్', 'ది జర్నీ టు ది సెంటర్ ఆఫ్ ది ఎర్త్', 'గలివర్స్ ట్రావెల్స్', 'కిడ్నాప్డ్' 'హెల్యానా', 'టామ్ థంబ్'[?] — మున్నగు కథలు చిత్రాలుగా రూపొందుతున్నాయి. బాలల చిత్రాలను తీయటానికి జంకుతున్న మనదేశపు నిర్మాతలకు యీ వార్త ఏమైనా ధైర్యాన్ని కూరుస్తుందేమో!

జపానులో 70 మి.మి. ఫిలిం తయారీ

70 మిల్లీమీటర్ల ఫిలింను ఉత్పత్తి చేయాలని జపానులో షాపిరో, టోహో, దైయీ—అనేముగ్గురు పరిశోధనలు జరుపుతున్నారు. సాధికా ప్రయోగాలు ఏప్రిల్ నాటికి పూర్తిఅయి, అప్పుడే ఫిలిం వుత్పత్తి ప్రారంభిస్తారట. టోహో ప్రయోగాలన్నీ యిప్పటికే పూర్తి అయాయట. ఫిబ్రవరిలో నెగటివ్‌ఫిలిం తయారు చేస్తారట. దైయీ పథకం వేరేవిధంగా వుంది. ఆప్టికల్ ప్రింటర్ ద్వారా 70 మిల్లీమీటర్ల ఫిలింమీద విస్టావిషన్ నెగటివులను ప్రింట్ చేస్తారట.

సరిక్రొత్త సినీకెమేరా

అతివేగంగా చిత్రాలను తీయటానికి కొత్తరకం సినీకెమేరా రష్యా కనిపెట్టింది. ఈ కెమేరాతో సెకనుకు 33 మిలియన్ల ఫ్రేములను తీయవచ్చునట.

"దిరూట్స్ ఆఫ్ ది హెవెన్"

డారిల్ ఎఫ్. జానక్, సినిమాస్కోప్ డీలక్స్ కలర్‌లో నిర్మించిన 'ది రూట్స్ ఆఫ్ ది హెవెన్' చిత్రం హాలీవుడ్ చిత్రసీమలో ఒక విప్లవం. మహాకావ్యమనీ, అపూర్వ చిత్రమనీ అమెరికా పత్రికలన్నీ ముక్తకంఠంగా ప్రశంసించాయి. కథనం, దర్శకత్వం, ఛాయాగ్రహణం, సంగీతం — అన్నీ అత్యున్నత ప్రమాణంలో మేళవించి అమెరికా ప్రజానీకాన్ని అద్భుతరసంలో ముంచెత్తి ప్రపంచమంతటా జైత్రయాత్రచేస్తూ, యీ చిత్రం విజయవాడ చేరింది. ఈ ఆదివారం లీలామహల్లో ప్రారంభమవుతూంది. ఇదివరకు ఎన్నడూ కెమేరా చొరని ప్రదేశాలలో నగ్నసత్యాలైన ... చెందించేవిధంగా యిందులో చూపారు. ఆఫ్రికాలోని భూమధ్యరేఖాప్రాంతం దీని కథాస్థలం. రోమైన్ గారీ, నవల ఆధారంగా యీ చిత్రాన్ని నిర్మించారు. దర్శకుడు జాన్ హస్టన్. నటీనటులు ఎరాల్ ఫ్లిన్, జూలియట్ గ్రీకో, ట్రెవర్ హోవర్డ్, ఎడ్డీ ఆల్బర్ట్, ఆర్సన్ వెల్లిస్. నవల రచయిత రోమైన్ గారీయే యీ చిత్రానికి స్క్రీన్‌ప్లే వ్రాశాడు.

'ది రూట్స్ ఆఫ్ ది హెవెన్' చిత్రంలో జూలియట్ గ్రీకో, ... హోవర్డ్.

జాంబవంతుడు, కృష్ణుడు మణికోసం ద్వంద్వయుద్ధం

దశమస్కంధము

[ఉత్తరభాగము]

(గత ఆదివారం సంచిక తరువాయి)

శంబరుడు మాయలమారి. యుద్ధానికి [illegible] దేవతలు కూడా జయించలేరు. వీడికి ప్రత్యక్ష యుద్ధం చేతకాదు. కనక [illegible] తోనే మట్టుపెట్టాలి. ఎంత పాపమని చేశాడో [illegible] పసిపాపను నిన్ను ఎత్తుకొని వచ్చాడు. [illegible] నిన్ను కానక చూడనేడవాడినగోవు [illegible] ఎంత విలపించిందో? ఇంకా ఎంత [illegible]? 'సంతతిని ఇచ్చి ఇంతలోనే నాకు [illegible] చేశావా?' అని, విధిని తలచుకొని చింతి[illegible] ఓదార్చి, ఆమెను పుత్రవతిని [illegible]! సర్వశత్రు[illegible] అంతక [illegible] విద్య నీకు ఉపదేశిస్తున్నాను. స్వీకరించు'' అని ప్రద్యుమ్నునికి ఉపదేశించింది. అంతా తెలుసుకొని కొంచెంసేపు విచారించి, ప్రద్యుమ్నుడు వెంటనే తెప్పరిల్లి, కవచకార్ముకాలూ, గదాఖడ్గాలూ ధరించి శంబరుణ్ణి యుద్ధానికి రావలసిం దని హెచ్చరించాడు:

"ఓరీ దుర్మతీ! ఆనాడు పసిబాలుణ్ణి నన్ను తెచ్చి సముద్రంలో ముంచావు. ఈనాడు దానికి బదులుగా నిన్ను రణసముద్రంలో ముంచుతున్నా. కాపాడుకోరా చెడుగా!'' అని పురుడలించాడు.

ప్రద్యుమ్నునిమాటలు శంబరునికి ఈటెల పోటులుగా నాటాయి. తాను తిన్న పాములాగు [illegible] గద విసిరాడు. దానిని ప్రద్యుమ్నుడు [illegible] ముక్కలుచేసి, రాక్షససైన్యం దద్దరిల్లేట్లు సింహనాదంచేసి తనగదతో శంబరుణ్ణి కొట్టాడు. అంతలో వాడు ప్రత్యక్షయుద్ధానికి [illegible] మయుడు చెప్పిన [illegible] నాశనంచేసి ఆకాశానికి ఎగిరి పోయాడు. ప్రద్యుమ్నునిమీద జడివానవలె బాణవర్షం కురుస్తున్నాడు. అంతమాత్రాన ప్రద్యుమ్నుడు చలించక సర్వమాయావినాశినియైన మాయను వాడిమీద ప్రయోగించాడు. దానితో రాక్షసమాయ నాశనంచెయ్యగా శంబరుడు [illegible] విద్యలన్నీ ప్రయోగించాడు. కాని ఫలం లేకపోయింది. ప్రద్యుమ్నుడు ప్రయోగించిన సాత్త్వికమాయ శంబరునిరాక్షసమాయను హతమార్చింది. శంబరుడు [illegible]యాడు. వెంటనే ప్రద్యుమ్నుడు ఒక్క ఉదుటున సింహకిశోరంలాగు లంఘించి తీక్ష్ణ ఖడ్గధారతో శంబరునితల తెగవేశాడు. కుండలకిరీటరత్నాలు జలజల మని రాలుతూండగా శంబరునితల నేలపై దొర్లిపోయింది. కొండలాగు శంబరునిమొండెం క్రిందపడింది. చిగురాకువాలుతో జగాలను జయించే జోదు ఖరాసితో పలాశని పడగొట్టడం ఒక లెక్కా?

ఇదివరకు శంబరుడు పెట్టిన అగచాట్లకు పొగలై కటకటలాడిన దేవతలు మేలుమేలని జయధ్వానాలు చేస్తూ, అదేపనిగా పుష్పబాణునిమీద కల్పక పుష్పవర్షం కురిపించారు.

మాయావతి రతి శత్రుసంహారం చేసి వచ్చిన పతికి మంగళనీరాజన మిచ్చి, తోడ్కొని, ఆకాశగమనంతో ద్వారకానగరానికి పైనుండి వచ్చి చేరింది. మెరుపుతీగలతో మేఘంమీద నంలతో మింటినుండి వచ్చిన ప్రద్యుమ్నుడు స్త్రీలతో [illegible] లోపలిమేడలో ప్రవేశించాడు.

నీలమేఘశరీరుడు, ఆజానుబాహువు, చంద్రాననుడు, నీలవక్రాలకుడు, పీతవాసుడు, పీనవక్షుడు, తామరసాక్షుడు, సింహమధ్యుడు, మందహాస సుందరుడు, సింధురగమన బంధురుడు అయి ఉన్న ప్రద్యుమ్నుని అక్కడ ఉన్న స్త్రీలు పరికించి చూసి కృష్ణుడే వచ్చా డని అటూయిటూ తప్పించుకొని మూలమూలలకు అణిగిపోయారు.

కొందరు 'కృష్ణుడేనే' అని అన్నారు. 'కొన్ని లక్షణాలు చూస్తే కృష్ణు డని అనలే మన్నారు, కొందరు. కొంతసేపయాక ఎవడో ఈయన తెలుస్తుందిలే పూరుకోండి అని అన్నారు కొందరు. కొంత కొంత సమీపానికి వచ్చి కృష్ణుణ్ణి పోలిఉన్నాడేగాని కృష్ణుడు కాడని చూచి చిత్తరపోయారు కొందరు.

అంతలో కృష్ణుని పట్టపురాణి రుక్మిణి వచ్చి ప్రద్యుమ్నుణ్ణి చూచింది. చూడగానే ఆ తల్లికి కొడుకుని చూచినట్టు అయింది. పాలుచేపు వచ్చాయి. ఎడబాటుకలిగింది. కనుదోయి చెమర్చింది. మనస్సు చలించింది. కడుపులో పేగులు తిరిగాయి. చెలికత్తె భుజాన చేయివేసి,

"చెలీ! ఈ కుమారరత్నం ఎక్కడినుండి వచ్చాడో? ఎంత ముద్దుగా ఉన్నాడే? చంద్రబింబంలాగు ఆ మొగం, చేరడేసి కళ్ళు. ఈ కొడుకుని కన్నతల్లి ఎంత అదృష్టవంతురాలు! ఈలాటి శుభలక్షణాల పిల్లవానిని కన్న ఆతండ్రి ఎంత ధన్యుడు!

నాచంటిపాపకు నీళ్ళుపోసి, పాలిచ్చి, పురిటిగదిలో పడుకోబెట్టి, నేను ఒళ్ళు మరిచి నిద్రపోయా నా నాడు. ఏ పాపాత్ముల్లో నాపాలపాపణ్ణి ఎత్తుకుపోయారు. వాడు ఏ తల్లిచేతుల్లో పడ్డాడో? ఏ మైపోయాడో? నాపొత్తిళ్ళలో ఉన్న నాముద్దుకూన, నావరాలమూట పోయిన నాటినుండి యీనాటివరకూ వాడిమాటే తెలియకుండా పోయింది. ఎక్కడున్నాడో, ఏలాగున్నాడో? ఇప్పటివరకూ వాడు బ్రతికిఉంటే ఇంతవాడయి ఉండునుకదా! ఆ రూపురేఖ, తలకట్టు, నడికట్టు అంతా సరిపోయిఉంటాడు.

చెలీ! సందేహంతో అక్కరలేదు. ఆకారం, చాయ, నడక, నవ్వు, చూపులు, కంఠధ్వని, గాంభీర్యం వాడేవీడని చెబుతూంది. ఇం కెవ్వనికీ సాభర్తు పోలికలు లేవు. వీనిలో అవి స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాగా, పిల్లి చూస్తూ ఉంటే నాలో ఏదో తల్లిభావం వెల్లివిరుస్తూందే — ఇదుగో నా ఎడమభుజం అదురుతూంది. కళ్ళంట సంతోషం ధారకట్టుతూంది. నాకు మే లవు తుందని గట్టి నమ్మకం కలుగుతూంది'' అని ఉయ్యాలలా సూగుతూన్న మనస్సుతో ఏమేమో అనేస్తూంది రుక్మిణి. దగ్గరకు వెళ్ళి 'కుమారా! వచ్చావా? బాగున్నావా?' అని అడుగుదా మనుకొన్నది. ఒకవేళ తన కొడుకు కాకపోతే పక్కనున్న సవతులు గేలిచేస్తారని జంకింది. ఏమీ తోచకుండా అయిపోయి కొట్టుకుంటూంది.

అంతలో పిల్లవానిరాక తెలియగానే కావలివారలవల్ల విని శ్రీకృష్ణుడు దేవకీవసుదేవులను, అన్నను తోడ్కొని ప్రద్యుమ్నుడు, రతి ఉన్న మేడకు వచ్చాడు. కొడుకునూ, కోడలినీ చూచి అన్నీ తెలిసినవాడే అయినా ఏమీచెప్పక పూరుకున్నాడు. ఈ సమయంలో నారదుడు వచ్చి శంబరుడు ప్రద్యుమ్నుని ఎత్తుకుపోయినది మొదలు ఆ నాటివరకూ జరిగినవృత్తాంతమంతా వారికి తెలియచెప్పాడు. తనవారిని తాను పొందాడు.

అంతఃపురకాంతలు నిండుమేడుకతో గుంపులు గుంపులుగా తోసుకొనివచ్చి మూగారు. చచ్చిపోయా డని అనుకొన్న బాలుడు చాలాకాలానికి మళ్ళీ బ్రతికిబయటపడ్డా డని మురిసిపోయారు. మనఅదృష్టంవల్ల మనపిల్లవాణ్ణి తిరిగి మన వాణ్ణిగా చూడగలిగాము అని ఆనందించారు.

దేవకీవసుదేవులు మనుమణ్ణీ, మనుమరాలినీ కౌగిలించుకొని దీవించారు. బలరాముడు అంబరాభరణాలిచ్చి కొడుకునీ, కోడలినీ సంతోషపెట్టాడు. రుక్మిణీశ్రీకృష్ణులు తమకుంచి ఒక్కమారే ప్రద్యుమ్నుణ్ణి ఆలింగనంచేసుకొన్నారు. రుక్మిణి కోడలిని ప్రత్యేకంగా ఎత్తి కౌగిలించుకొని—

'బాలా! నీతపస్సేకాక నానోములుకూడ ఫలించాయి. నిన్ను ఏమని పొగడాలో తెలియదు. నీ భర్తను కాపాడి నాకంట పెట్టావు. ఈనాడు కొడుకునికన్న తల్లి నయాను, అని మరి మరి, మెచ్చి దీవించింది.

కొడుకుని చేరతీసుకొని బుగ్గలు ముద్దాడి ముంగురులు సవరిస్తూ

'నాచిట్టితండ్రీ! నిన్ను రాక్షసుడు సముద్రంలో పడవేశాడా? నాముద్దులకూనా! నిన్ను చేప మ్రింగివేసిందిరా! బాబూ! అప్పుడు ఎంత ఏడిచావోకదా! శత్రువుని చంపి మళ్ళీ నా కంటబడ్డావా బిడ్డా! ఎంత అదృష్టవంతురాలను!'అని పుత్రప్రేమను ఆనందాశ్రువులతో వర్షించి కొడుకుతల తడిపివేసింది.

చూడవచ్చిన కాంతలూ, రాజపురుషులూ, ద్వారకావాసులూ ఈ వృత్తాంతం తెలుసుకొని హర్షించారు. వారిలో సుందరాంగులు ప్రద్యుమ్నున్ని చూచి పరవశ లయ్యారు. అవును.

నారాయణుని కుమారుణ్ణి జగన్మోహనుణ్ణి ప్రద్యుమ్నుణ్ణి చూచి తల్లులే చలించారు. పరకాంతలు మోహాంధకారంలో పడి పరవశ లవడం వింతా? అని ప్రద్యుమ్నవృత్తాంతం చెప్పి శ్రీశుకులు తరువాతకథ ఈవిధంగా చెబుతున్నారు:

స్యమంతకోపాఖ్యానము

'రాజా! సత్రాజిత్తు అనే రాజోత్తము శ్రీకృష్ణునిపై అపనిందవేసి, తరవాత బుద్ధి తెలిసి, తనకూతురు, స్యమంతకమణిని తెచ్చి కృష్ణునకు సమర్పించుకొని ఆప్తు డయ్యాడు' అని చెప్పగా, పరీక్షిత్తు 'శుకమునీంద్రా! సత్రాజిత్తు కృష్ణునిపై వేసిన నింద యేమి? కోరి కోరి మణినీ, కూతురినీ ఇచ్చుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? స్యమంతకమణి అతనికి ఏలాగు వచ్చింది? నాకు విస్తరించి ఆ వృత్తాంతం సెలవీయవే' అని అన్నాడు. ఆ ప్రశ్నకు బదులుగా శ్రీశుకులు చెప్ప నారంభించారు:

సత్రాజిత్తు అనే వాడు సూర్యుని భక్తుడు. తన భక్తితో సూర్యునికి మెప్పు కలిగించాడు. దానికి సంతోషించి సూర్యుడు స్యమంతకమణిని సత్రాజిత్తునకు ఇచ్చాడు. ఆ మణిని ధరించి సత్రాజిత్తు ద్వారకానగరానికి వచ్చాడు. అల్లంత దూరంలో ప్రజలు అతనిని చూసి మణికాంతులకు చూపులు నిలుపుకోలేక సూర్యుడేం వస్తున్నాడని అనుమానించి కృష్ణుని చూసి అన్నారు

'నారాయణా! నమస్కారం. దామోదరా! దండప్రణామాలు. నిత్యకళ్యాణమూర్తీ! నీ కిదే జోహారు. ఇంద్రాదిదేవతలుకూడ నిన్ను దర్శించడానికి తహతహలాడుతూ ఉంటా రనడానికి ఇదే తార్కాణం. జగద్రక్షకై మానురూపాన్ని తో యదువంశంలో పుట్టిన ఆదినారాయణుడవు నీవు. నిన్ను చూడగోరి సూర్యుడో, సృష్టికర్త యో వస్తున్నాడు. తనకాంతులతో దిక్కులను నింపి అతుకో ఎవడో ఒక దేవతామూర్తి!...'

అని పలికగా కృష్ణుడు వారినిచూచి చల్లని నవ్వు—

'వాడే దేవుడు కాడయ్యా! మణిని ధరించి సత్రాజిత్తు వస్తున్నాడు. సూర్యుడు కాడు చంద్రుడసలేకాడు' అన్నాడు. 'ఆహా! ఏమి సత్రాజిత్తేనా?' అని వారు నవ్వి, ఆశ్చర్యం వెలిబుచ్చుకుంటూ వెడలారు.

సత్రాజిత్తు పరిశుద్ధుడై, శ్రీవిష్ణుస్థానం అయిన తనయింటికి చేరుకొని వేదవిజ్ఞాన భాసురులైన భూసురులను రావించి పుణ్యాహవాచనపూర్వకంగా తనపూజా గృహంలో ఆ మణిని స్థాపించు కున్నాడు. ఆ స్యమంతక మణి మహత్తు తెలుసునా రాజా! ప్రతిదినమూ ఎనిమిది బారువుల బంగారాన్ని ఇస్తూ ఉంటుంది. అంతేకాదు అది ఉన్న రాష్ట్రంలో రోగాలూ, అరిష్టాలూ, చిల్లంగి, పీటకం, మారి, కరువు, కాటకం ఉండవు.

దానిసత్తా కృష్ణునకు తెలుసును. కనక దానిని యాదవరాజుకు ఇస్తే మంచిదని కృష్ణుడు సత్రాజిత్తుకి కబురు పంపాడు. ధనాశకు లొంగిపున్న సత్రాజిత్తు ప్రతిదినము ఎనిమిది బారువుల బంగారాన్ని కళ్ళ చూస్తున్నవాడు చేజేతులా వదులుకుంటాడా? ఈయకపోతే ఈ కృష్ణుడు నన్నేం చేస్తాడు? పో నేనివ్వనని బదులు చెప్పాడు.

అలా గుండగా ఒకనాడు వానితమ్ముడు ప్రసేనజిత్తు అనేవాడు ఆ మణిని ఉత్సాహంగా మెడలో వేసుకొని ఉల్లాసంగా వేటకు వెళ్ళాడొక అడవికి. ఆ అడవిలో ఒకసింహం వాణ్ణి చంపి ఆ మణిని తీసుకొని పోతూండగా జాంబవంతుడు దానిని చంపి ప్రభాభరితమైన స్యమంతకమణిని తీసుకొని పోయాడు. జాంబవంతుడు ఆ అడవికి దగ్గరగా ఒక కొండగుహలో తన ఏకైక పుత్రి, జాంబవతితో నివసిస్తున్నాడు. మణి నెత్తుకొనిపోయి జాంబవంతుడు తన కూతురు ఆడుకునే వస్తువుగా ఇచ్చాడు. ధగధగ మెరుస్తూ ఉన్న ఆమణితో జాంబవతి ఆడుకుంటూ ఉండేది.

తన తమ్ముడు వేటకు వెళ్ళి యింకా రాలేదేమని యింటిదగ్గర సత్రాజిత్తు గాభరాపడి పోయాడు. ఏవార్తా తెలియలేదు. ఇంకేముంది? 'మావాడిని అడవిలో చంపి కృష్ణుడు మణిని తీసుకున్నాడు. గొల్లలకు మర్యాద ఎక్కడ వస్తుంది' అని తిట్టి పోశాడు. ఆనోటా ఈనోటా వాని మాట శ్రీకృష్ణునకు శూలంపోటుగా తగిలింది. ఔరా! ఎంతమాటన్నాడు? నేనే తప్పూ ఎరగనే! నిష్కారణంగా నామీద నీలాపనింద వేశాడే? ఇక దీనిని పోగొట్టుకోడం ఏవిధంగా?' అని ఎంతో నొచ్చుకున్నాడు కృష్ణుడు. ఎంతో ఆలోచించాడు. చారుల వలన ప్రసేనుడు అడవికి వెళ్ళినదారి తెలుసుకున్నాడు. వెంటనే అడవికి వెళ్ళాడు. వెళ్ళగా వెళ్ళగా చచ్చిపడివున్న గుర్రం కనిపించింది. మరికొంత దూరం వెళ్ళగా ప్రసేనుని కళేబరం,

దానికి అల్లంత దూరంలో నేలకూలియున్న సింహం కనిపించాయి. అక్కడనుండి పెద్ద పెద్ద అడుగుల ఆనవాలునుబట్టి వెళ్ళాడు. అది తిన్నగా కొండగుహకు తీసుకొని వెళ్ళింది. గుహదగ్గరకు చేరగానే తనతో వచ్చిన ప్రజలను మీరు ఇక్కడే ఉండండని తానొక్కడే లోపలకువెళ్ళాడు. కటికచీకట్లతో గుహ దారితెన్నూ లేకఉన్నా విశాలంగా ఉన్నందువల్ల చరచర సాగి వెళ్ళాడు, కృష్ణుడు. లోపలకు సరాసరి పోగా ఒక బాలిక, ఆబాలికకు ఎదురుగా వ్రేలాడగట్టిన మణి ఉన్నాయి. చూశాడు. వడి చప్పుడూ కాకుండా ఆ మణిని అంకించుకోవాలని అనుకొనిమెల్ల మెల్లగా అడుగులువేస్తూ, మునివ్రేళ్ళమీద నడిచి వెళ్ళి బాలికను చేరాడు. ప్రక్కనే ఉన్న దాది నల్లగా ఉన్న శ్రీకృష్ణుని చూచింది. దాని గుండెలు జల్లుమన్నాయి. ఏ మనుకొన్నదో మరి, గడగడ వణికిపోతూ చప్పున కళ్ళు మూసుకుని కెవ్వున కేకవేసింది.

గుహలోనే ఇంకోచోట నిద్రపోతూన్న జాంబవంతుణ్ణి దాదికేక కొట్టిలేపి నట్లయింది. దిగ్గున లేచి నాలుగైదు అంగలు వేసి వచ్చి ముందూవెనకా చూడక ఎవడో సామాన్యుడయిన దొంగ అనుకొని శ్రీకృష్ణునిమీద పడి పట్టుకున్నాడు. అది భల్లూకపు పట్టు. వెంటనే కృష్ణుడు అటునుండి ఇటుతిరిగి హేలగా ఆ పట్టు విడిపించుకుని ముందుకి నెట్టి వేశాడు. ఆనెట్టడంతో అల్లంతదూరం దబ్బునతుళ్ళిపడి, దెబ్బపాటుకాలంలో తేరుకొని, పళ్ళు కొరికి, హెచ్చిన కోపంతో కృష్ణుని అదిమిపట్టాడు. మళ్ళీ కృష్ణుడు పట్టు తప్పించుకొని ఒక గుద్దు గుద్ది పడకొట్టాడు. జాంబవంతు డాగుద్దుతో కుద్దుడై కృష్ణుణ్ణి పట్టుకొని భాభాకారాలు చేస్తూ పిడుగులుపడినట్టు పిడికిళ్ళు పట్టి పొడిచాడు.

ఎవరు గెలిచేదీ తెలియకుండా సాగుతూంది పోరు. అంతకంతకు ఘోరం అయింది. ఆమణి కోసం రెండు దెగలు పోట్లాడినట్లుగా జగడం. ఆ విధంగా ఇరవై యెనిమిది దినాలు జరిగింది. క్రమక్రమంగా శ్రీకృష్ణునిబలం హెచ్చింది. జాంబవంతుడుదిగజారిపోయాడు. కృష్ణుని దెబ్బలను కాచుకోలేనిపరిస్థితి వానిది. మరి తిరిగి కొట్టడం సాధ్యంకాలేదు. కాచుకోడం కూడా సాధ్యంకాలేదు. కృష్ణుని పిడికిటిపోట్లకు శరీరం అంతా నుగ్గుపిండయి పోయింది. ప్రాణం నిలవడం మాట కేమి? మేను నిలవడం కష్టమయిపోయింది. తూలిపోతూ ఎంతో శ్రమపడి కాలానుకున్నాడు. కంపించిపోయాడు. భయం ముమ్మురించింది. ఏదో తెలివివచ్చినట్లయి చేతులు జోడించాడు.

దేవా! నీవు పురాణ పురుషుడవు. జగదీశ్వరుడవు. ఆదినారాయణుడవు. తెలుసుకున్నాను. జీవకోటికి ప్రాణము, సత్యము, ధైర్యం సారము నీవే. సృష్టి స్థితిలయములు చేసేవారికి అధిపతివి నీవు. ఈ ప్రకృతికి పురుషుడవు నీవు నీవే పురుషోత్తముడవు. తెలుసుకున్నాను, శుభాసుధావా!

అగ్నిబాణంతో సముద్రాన్ని ఇంకించి బంధించిన సేతు బంధనుడవు నీవు. ప్రతాప ప్రభలతో రాక్షస గర్వాంధకారాన్ని పటాపంచలు చేసిన రాక్షసాంతకుడవు. ఏనుగు తామరపువ్వులను తెంపినట్టు రావణ శిరఃకమలాలను ఖండించి భూమికి కంటకమాలగా వేసిన రాముడవు నీవే. ఆ చంద్రతారార్కంగా లంకారాజ్యానికి రాజుగా విభీషణుని నిలిపినవాడవూ, నన్నేలిన పనిచేసిన వాడవూ నీవు. కరుణానిధీ! మతిమాలిన పనిచేసిన ధూర్తుడను. నా తప్పు మరిచిపోయి అభయమిచ్చి నీ బిరుదు నిల్పుకో, దాసపాలా!''

అని దీనంగానూ, భక్తితోనూ వేడుకున్నాడు. శ్రీకృష్ణుడు జాంబవంతుని భక్తికి తనిసి దగ్గరకు చేరదీసుకుని శరీరమంతా ఎంతో హాయిగా నిమిరాడు.

"జాంబవంతా! ఇటు విను. మాపై అవివేకులు నిందవేశారు. ఈ మణిని మేము తీసుకున్నా మని అన్నారు. ఆ నింద తప్పించుకొనే ఉద్దేశంతో నీవున్న గుహకు మేము రావలసి వచ్చింది. ఏమంటావు?' అని గంభీరంగా అన్నాడు కృష్ణుడు.

వెంటనే జాంబవంతుడు మణినీ, తన కూతురు జాంబవతి అనే కన్యకామణిని తెచ్చి 'ప్రభూ! దాసుణ్ణి' ఈవిధంగా అనుగ్రహించవలసిందని వేడుకుంటున్నాను, అని చేతులు జోడించి నిల్చున్నాడు. 'సరే అలాగే! నీ ఇష్టం వచ్చినట్టే చేస్తాము' అని మణినీ, కన్యకామణినీ స్వీకరించాడు కృష్ణుడు.

అంతకుముందు గుహాద్వారంవద్ద ఉన్న కృష్ణుని పరిజనం పన్నెండుదినాలు ఉండి, విసిగి, విచారించి కృష్ణునిరాక కానక దిగులుతో ద్వారకకు పోయారు. దేవకీవసుదేవులూ, రుక్మిణీదేవి, బంధుమిత్రులూ దుఃఖించారు. కృష్ణుడు ఏ బాధాలేక యీనాడు సుఖంగా గుహనుండి బయటపడి ద్వారకకువచ్చేట్టు చేయవలసిందని దుర్గను వేడుకున్నారు. ఉయ్యాలలాగు ఊగులాడుతూన్న వారిమనస్సులు గుర్తించి దుర్గాదేవి జాలిపడి.

'విచారింపవద్దు. మణితో ఒకబాలామణిని కూడా వెంటబెట్టుకొని సుఖంగా, శుభంగా కృష్ణుడు వస్తున్నాడు' అని పలికింది. అంతలోనే శ్రీకృష్ణుడు రత్నమునూ, వధూరత్నమునూ తీసుకుని ద్వారక చేరాడు. 'ఇంక కృష్ణుడు మనలో లేడు. మనవాడు కాడు' అని దుఃఖిస్తూన్న నగరవాసులు కృష్ణుని చూచి పండుగ చేసుకున్నారు. ఎక్కడకు వెళ్ళినా కృష్ణుడు ఒంటరిగా రాడని చమత్కరించి పలికారు కొందరు. వధువుని చూచి చాలా బాగున్నదని మెచ్చుకున్నారు. తమకు ఇంకొక సవతి వచ్చిందని కృష్ణుని భార్యలు కొందరు పతినీ, సవతినీ చూసి మురిసి, ముఖాలు ముడుచుకున్నారు.

కృష్ణుడు ఇంటికి వచ్చిన వెంటనే కొలువు తీర్చి సత్రాజిత్తుని పిలిపించాడు. రాకతప్ప దన్నట్లు సత్రాజిత్తు వచ్చాడు. కథ అంతా చెప్పి కృష్ణుడు స్యమంతక మణిని వానికి ఇచ్చివేశాడు. సత్రాజిత్తు మణిని తీసుకున్నాడు. చాలా సిగ్గుపడి ఇంటికి వెళ్ళాడు. మణి వచ్చిం దనే సంతోషంకన్న బలవంతునితో విరోధం వచ్చిం దని బెదిరిపోయాడు.

'అహో! ఏలాటి పాపాత్ముల పాలుపడ్డా నా! పొగొట్టి పురుషోత్తముడు కృష్ణుడు. అతడు పాపకార్యం చేశాడని నిందవేశాను. వాడంటే పాపి ఉంటాడా?

అయిన దేదో అయిపోయిందని నోరుమూసుకొని పూరుకోక కృష్ణునిపై ఈ నీలాపనింద వేశాను. ఎంత తప్పుచేశాను. నా ధనకాంక్ష ఇంతదోపిడిగా చేసింది. ధనకాంక్ష కలవానికి దూరాలోచన, దుర్గర్వం ఉండడం సహజం.

....ఎంత మతిమాలిన పని! ఇంత దుష్టుడను, దుర్మతిని, మత్తుడను బ్రతికి ఉండి ఏం లాభం! ఈ పాపం పోవాలంటే చేయవలసిన పని యేమి? నామీదమళ్ళీ కంసారికి జాలి కలగాలంటే, నాయందా పురుషోత్తముడు అనుగ్రహించాలంటే ఏం చేయాలి?

ఆ! దీని కొక్కటే త్రోవ! సింహాన్ని చంపి మణిని నెత్తుకొనిపోయిన జాంబవంతుడు మణినీ, తన కూతురునూ ఇచ్చి తరించాడు. ఆదారినే నేనూ నడుస్తాను. మణినీ, నాకూతురునూ శ్రీకృష్ణునకు సమర్పించి క్షమించు ప్రభూ! అని కాళ్ళుపట్టుకుంటాను. దీనికి మించి నిశ్చింతగా, నలుగురిలో మర్యాదగా తలయెత్తుకొని నాలుగుకాలాలపాటు బ్రతకడానికి తగిన ఉపాయం మరి లేదు. ఈలాగ్గ చేస్తే ఆయన సంతోషిస్తాడు. ఇదే మంచిపని..' అని సత్రాజిత్తు ఏకాంతంగా కూర్చుని అనేకవిధాల ఆలోచించుకున్నాడు. ఒక నిర్ణయానికి వచ్చాడు. సమృద్ధిగా కట్నాలూ, కానుకలూ పట్టించుకుని కూతురునీ, స్యమంతకమణినీ తెచ్చి శ్రీకృష్ణునికి కానుకగా సమర్పించుకున్నాడు.

సత్రాజిత్తు మనస్సు శ్రీకృష్ణునికి తెలిసింది. సరే కానీ, అనుకున్నాడు. చూశాడు. పెళ్ళికూతురు పేరుకి సత్యభామ. సౌభాగ్య లక్షణాలన్నీ రాశిపోసినట్టు కళా కాంతి సముచితంగా ఉన్నాయి. సత్యభామకంటె అందకత్తె, ఒయ్యారి ఇక ఎక్కడా ఉండదని తానే మురిసిపోయాడు. పగలూ, రాత్రీకూడా సత్యభామముఖం సంపూర్ణ కళాధామంగా ఉన్నందువల్ల ఆమెముఖంతో పోటికానని చంద్రుడు ఈనాడో ఒప్పుకున్నట్టుంది. సలక్షణంగా సత్యభామను పెండ్లి చేసుకొన్నాడు శ్రీకృష్ణుడు. మామనుమామని—

"అయ్యా! దినమణి ఎంతో అభిమానంగా విభక్తికి మెచ్చి నీ కీ స్యమంతకమణి ఇచ్చాడు. మా కీలాంటిమణులు చాలా ఉన్నాయి. మేము కోరకుండా మనసారా కోరి నీవిచ్చిన యీ భామామణే మాకు చాలు. మణిని నీవే ఉంచుకో' అని సాదరంగా సత్రాజిత్తుకి స్యమంతకమణి ఇచ్చివేశాడు.

శ్రీకృష్ణునకు అనుగ్రహం వచ్చినట్టే అనే నమ్మకంతో, పూరక వేసిన నింద తీర్చుకున్నాననే సంతృప్తితో స్యమంతక రత్నం తీసుకొని సత్రాజిత్తు ఇంటికి పోయాడు.

తరువాత అక్కడ కుంతీసహితులైన పాండవులు లక్కయింటిలో కాలిపోయారని విని, అన్నివిషయాలూ తనంత తానే కనిపెట్టి నిగ్రహించేవాడేఅయినా కృష్ణుడు బలభద్రునితో కూడి హస్తినకు వెళ్ళాడు. అక్కడ కృపవిదురులను, భీష్మ ద్రోణులను, గాంధారీ ధృతరాష్ట్రులను చూచి వారిని ఓదార్పు మాటలాడుతూ దుఃఖింపజేసుకొన్నాడు. ఇది యిలా ఉండగా,

అక్రూర కృతవర్మలు శతధన్వుని చేరి, స్నేహం ఉప్పొంగేవిధంగా మాటాడుతూ చూడు! నీచుడు సత్రాజిత్తు ఏమిచేశాడో? మన కిస్తానని చెప్పి తనకూతుర్ని కృష్ణునకు ఇచ్చి పెండ్లి చేశాడు. ఇది తగవుమాలిన పని కాదూ! దీనికి తగిన పని ఒకటే. ఏమిచేసిఅయినా సరే స్యమంతక మణిని నీవు సంపాదించాలి' అని వాణ్ణి పురికొల్పారు.

సరే అని శతధన్వుడు ఒకనాటిరాత్రి గాఢనిద్రలో వున్న సత్రాజిత్తును, కటికివాడు పశువుని చంపినట్టు హతమార్చి వానిభార్యలు గోలుగోలున ఏడుస్తూ ఉండగా పేరాశతో మణి తీసుకొని పారిపోయాడు.

తండ్రి దుర్మరణం విని, సత్యభామ విలవిలలాడి, యేడ్చి, ఆ కళేబరాన్ని నూనెకుండలో పెట్టించి హస్తిపురానికి వెళ్ళింది. భర్తకు తన తండ్రి మృతవార్త చెప్పి ఏడిచింది. ఆ వార్త విని ఈశ్వరావతారులైనప్పటికీ బలరామ కృష్ణులు మనుష్యభావంతో దుఃఖించారు. తరువాత కృష్ణుడు సత్యా బలభద్రులతో కలిసి ద్వారకకు వచ్చాడు. శతధన్వుని పట్టి వధిస్తానని ప్రతిజ్ఞ పట్టాడు. ఆ శపథం తెలుసుకొని శతధన్వుడు ప్రాణభయంతో బెదిరి కృతవర్మదగ్గరకువెళ్ళి 'నాకు సహాయంచెయ్యవా' అని ప్రార్థించాడు. ఆమాటలకు కృతవర్మ ఉలికిపడి—

'శతధన్వా! ఏమిమాట యిది! రామకృష్ణులు సామాన్యులా? కంసుడు చుట్టపక్కాలతో వాళ్ళచేతుల్లోపడి చచ్చాడు. వాళ్ళ [illegible] జరాసంధుడు దండెత్తివచ్చి పదిహేడు మార్లు పలాయనమంత్రం పఠించాడు. మరం కల్పారా ఇది చూసినదే. వారిని ఎదిరించి బ్రతికి బయటపడేవాడెవడయ్యా? నావల్లకాదు. చూస్తూ నువ్వు పీడ చెయ్యివెయ్యడమా?' అని బెదరగొట్టాడు.

శతధన్వుడు ఆ పూటున అక్రూరునిదగ్గరకు వెళ్ళి 'ఈ ఆపదకు అడ్డుపడవా?' అని అడిగాడు. అక్రూరుడు వాణ్ణి చూసి జాలిపడి కృష్ణుని బలపరాక్రమాలు వానికి విశదంచేసి యింకా యిలా అన్నాడు:

'ఈ విశ్వమంతటినీ లీలగా సృష్టించి, పెంచి, నశించచేసే ఈశ్వరుడు, కృష్ణుడు. బ్రహ్మాదులుకూడా వానిచేష్టలు తెలుసుకోలేరు. జీవులకొన్ని ఆవరించి ఉంటూన్న మాయ వాని ఆజ్ఞననుసరించి ఉంటుంది. ఏడేండ్ల బాలుడు గోసంరక్షణకోసం చిటికెన వ్రేలితో కొండ యెత్తడం నీవు వినలేదా? కృష్ణుడంటే సామాన్యుడని అనుకోకు. ఆయన సృష్టికి మూలపురుషుడు. ఆత్మయైన ఈశ్వరుడు, అద్భుత కర్ముడు, ఆద్యంతాలు లేనివాడు. జీవులు చేసే కర్మకు సాక్షి ఆయన. ఆలాటి మహానుభావునకు సర్వేశ్వరు డని సంభావించి నమస్కరిస్తామేగాని మేము ఎదిరించలేము. ఎదిరించడానికి ఒప్పుకోముకూడా 'నీస్నేహంతో మాకు కలిసివచ్చేది యిది. చాలు చాలు. ఇంకెక్కడికేనా పో' అని తెగించి చెప్పేడు.

'ఏమి చేయుడమో' శతధన్వునికి తోచలేదు. క్షణం ఆలోచించాడు. సరే,కానీ అన్నాడు. ఆ మణి అక్రూరునిదగ్గర వదలి బెదురుతూ తురగారూఢుడై ముందూ, వెనకా చూడక మహావేగంతో నూరుయోజనాలదూరం హుటాహుటిగా ప్రయాణం సాగించాడు.

శతధన్వుడు పారిపోయి పోతున్నా డని తెలిసి రామకృష్ణులు రథారూఢులై వెంట తరిమారు. గాలిలో రెపరెపలాడుతూ గరుడ ధ్వజం రివ్వురివ్వున ధ్వనిస్తూంది. మనోవేగంతో రథాన్ని లాగుతూ గుర్రాలు ఉరకలు వేస్తున్నాయి. శతధన్వుడు కృష్ణునిరథం చూసి మిథిలా నగరి చేరుకొని గుర్రాన్ని విడిచి కాలినడకతో పరువెత్తుతున్నాడు. వెంటనే రథం దిగి శ్రీకృష్ణుడు పరువెత్తి 'ఎక్కడకు పోతావు. దొంగా!' అని చక్రం విడిచిపెట్టాడు. చక్రధారకు గురియై శతధన్వుడు నేలపై కూలిపోయాడు. కృష్ణుడు ఆ శవాన్ని బట్టలు వెదికి చూశాడు. స్యమంతక మణి దొరకలేదు. వెనకకు వచ్చి అన్నను చేరి—

'అన్నా! ఉత్తనే చంపేశాను' శతధన్వుణ్ణి. వాడిదగ్గర స్యమంతకం లేదు, అని విచారించాడు. తమ్ముని మాటలు విని బలరాముడు,

'కావచ్చు. మణిని దొంగిలించిన వాడు శతధన్వుడే. సందేహం లేదు. ద్వారకలోనే ఎవని చేతికో దాచినిచ్చి ఉంటాడు. నువ్వు వెళ్ళి వెతుకు. నా కీ విదేహరాజుని చూడాలని కోర్కె కలిగింది. తరువాత వస్తాను. నువ్వు వెళ్ళు' అన్నాడు.

సరే! అని కృష్ణుడు ద్వారకకు ప్రయాణం అయ్యాడు.

బలరాముడు కృష్ణుని పంపి తాను మిథిలలో ప్రవేశించాడు. బలరాముడు పూరిలోకి వచ్చాడన్న కబురు తెలిసి జనకుడు అపరిమితంగా ఆనందించి ఎదురువచ్చాడు. ప్రేమతో పలకరించాడు. తోడ్కొని తన నగరికి వెళ్ళి అర్ఘ్యపాద్యాలు ఇచ్చి సంభావించాడు. కోరినవన్నీ యిచ్చాడు. సకల సదుపాయాలూ చేశాడు. కొంతకాలం ఉండుమని కోరాడు. జనకుని సత్కారానికి సంతోషించి బలరాముడుమిథిలలో ఉండిపోయాడు. ఆ సమయంలో

మిథిలా నగరానికి వచ్చాడు. వానికి

చేసి జనకుడు విడిది యిచ్చి

దుర్యోధనుడు అలా ఉ

గదాయుద్ధరహస్యాలన్నీ

కున్నాడు.

లకు

కొన్నాళ్ళు

దుర్యోధనుడు

తగిన మర్యాదలు

ఉండు మన్నాడు.

బలరామునివద్ద

కృష్ణుడు

వచ్చాడు. శత

లేక పోవడ

పారలా

చేం:

కొందరు పెద్దలు శ్రీకృష్ణుని దర్శించి ఇలా అన్నారు:

"కృష్ణా! ఒకప్పుడు కాశీరాజు దేశంలో అనావృష్టి బాధ కలిగింది. అప్పుడు కాశీరాజు అక్రూరుని తండ్రిని శ్వఫల్కుణ్ణి తీసుకొని పోయి గాందిని అనే పిల్లనిచ్చి పెళ్లి చేశాడు. వివిధసత్కారాలతో గౌరవించి తనవద్దనే ఉంచుకున్నాడు. ఆ తరువాత సమృద్ధిగా వానలు కురిశాయి. చెప్పవచ్చే దేమంటే—అతని కొడుకు అక్రూరుడుకూడా తండ్రినిపోలిన మహాత్ముడు. తపస్వి. సజ్జనుడు. ఆయన మళ్ళీ వస్తే యీ ఉత్పాతాలన్నీ పోతాయి. మేఘాలు వర్షిస్తాయి. దేశం సుభిక్షం అవుతుంది. ఆయనను రప్పించు. మన్నించు. మానవులకు ఆకస్మికంగా వచ్చిన యీ పీడ పోయేటట్టు చెయ్యి—అని విన్నపించారు.

పెద్దల మాటలు విని కృష్ణుడు తగిన దూతలను పంపించి అక్రూరుణ్ణి రప్పించాడు. యథావిధిగా పూజించాడు. అప్పుడుగా మంచిమాటలాడి సర్వజ్ఞుడు కనక మృదువుగా మధురంగా ఇలా అన్నాడు.

అక్రూరా! నీవు సార్థక నాముడవు. నాకు తెలుసు. శతధన్వుడు వెళ్లిపోతూ స్యమంతకమణి నీ యింట్లో ఉంచి వెళ్ళిపోయాడు. అంతవరకూ నిజం. సత్రాజిత్తుకి మగసంతతి లేదన్నది నీకు తెలుసు. అతనితరువాత ఆస్తి, అప్పు, అతనిఆడపిల్లలు పంచుకోవడం ధర్మం. ఇంతకీ సత్రాజిత్తు చావు మానవస్వభావానికి విరుద్ధంగా జరిగింది. అలాటివానికి ఉత్తరక్రియలు యథాయోగ్యంగా జరపాలి. నామాట ఏమంటుంటే ఆ మణి నీవే ఉంచుకో! మాఅన్నగారి భావం నీ వెరగవా? మాటలతో నన్ను నమ్మడు. కనక మణిని తెచ్చి యీ మనబంధువుల కందరకూ చూపు. నీ కొకవరం ఇస్తున్నాను, ఇటుపైని యింట బంగారువేదికలమీద యజ్ఞయాగాదులు ఎల్లప్పుడూ జరుగుతూ ఉండుగాక!'' అని నయంగా చెప్పాడు.

వెంటనే అక్రూరుడు ఉత్తరీయంలో నద్ధంగా కట్టిదాచిన మణిని బయటికి తీసి, కృష్ణునకు అందించాడు.

ఆ మణిని కృష్ణుడు బంధువుల కందరకూ చూపి మళ్లీ అక్రూరునకే యిచ్చివేశాడు.

ఈశ్వరాంశతో భూమికి అవతరించిన శ్రీకృష్ణుడు మణిని యీ విధంగా సంపాదించిన కథ విన్నా, చదివినా, స్మరించినా అపవాదు పోతుంది. పాపాలు పటాపంచ లవుతాయి.

కొంతకాలం అయిన తరువాత శ్రీకృష్ణునకు పాండవులను చూడాలని కోరిక కలిగింది. సాత్యకి మొదలయిన యాదవులు వెంటరాగా ఇంద్రప్రస్థపురానికి వెళ్లాడు. కృష్ణుని చూడగానే పాండవులు ప్రాణసంయోగం కలిగిన ఇంద్రియాలవలె అయి సంతోషితస్వాంతులై వారు అమాంతం కృష్ణుని కౌగలించుకున్నారు. కృష్ణ దేహస్పర్శతో పాపంపోయి కృతార్థులైనారు. అనురాగరసం తొణికిసలాడే చిరునవ్వు వెన్నెలతో కలకలలాడుతున్న శ్రీకృష్ణుని ముఖపద్మాన్ని తనివితీరా కళ్లారా చూచి, అమందానందం పొందారు. శ్రీకృష్ణుడు వయస్సులో తనకంటె పెద్దవారైన ధర్మజ భీమసేనుల పాదాలకు నమస్కరించాడు. అర్జునుణ్ణి ఆలింగనం చేసుకున్నాడు. నమస్కరించిన నకుల సహదేవులను లేవనెత్తి ఆశీర్వదించాడు. సగౌరవంగా వారిచ్చిన ఉత్తమ పీఠంమీద కూర్చున్నాడు.

అంతలో పలకబారిన యౌవనంతో నిండుకుండలా ఉన్న ద్రౌపది క్రొత్తపెళ్లికూతురు కనక అంతంతసిగ్గుతో అల్లల్లన నడుస్తూ వచ్చి కృష్ణునికి నమస్కరించింది.

పాండవులు సాత్యకిని యథోచితంగా సంభావించారు. అదేవిధంగా యాదవులను మన్నించి గౌరవించారు. తరువాత కృష్ణుడు కుంతీదేవిని దర్శించి నమస్కరించాడు.

"అత్తా! కొడుకులు, కోడళ్ళు, నచ్చినట్టు సేవిస్తూ ఉండగా, ఆజ్ఞాపిస్తూ, పెత్తనంచేస్తూ సుఖంగా ఇల్లు వెళ్లిస్తున్నావు కదా!'' అని కుశలప్రశ్న వేశాడు.

కృష్ణునిప్రశ్నకు కుంతికళ్లంట నీళ్ళు గిర్రున తిరిగాయి. ప్రేమ హద్దుమీరి గొంతుక బొంగురుపోయింది. దుర్యోధనుడు తనకొడుకులకు కలిగించిన అగచాట్లు తలంపుకి వచ్చాయి. అవన్నీ [illegible] కృష్ణునితో చెప్పి యిలా అన్నది:

"కృష్ణా! ఏమని చెప్పేది? నీకు తెలియనిది యేమున్నది నీకు. కావలసినవారిని నీవు ఎప్పుడూ ంటకుండి కనిపెట్టుతూ ఉంటావు. 'పంపిన ప్రకారం వ

ఆ మధ్య వాసిపెళ్ళాడు. ఇంతకీ

వల్లనే సేమ

ఇండొనీసియా ప్రెసిడెంట్ చే సైన్యంపై సర్వాధికారస్వీకారం

యుద్ధతంత్ర కార్యాలయాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వు

జకార్తా, జనవరి 22 :— **ఇండొనీసియా సైనిక, నౌకా, వైమానిక బలాలపై సర్వాధికారాలను ప్రెసిడెంట్ సుకర్నో స్వాధీనం చేసుకున్నట్లు అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.**

సైన్యంలోని ఈ మూడు విభాగాలనుగూర్చి ముఖ్యసేనానుల కార్యాలయాన్ని రద్దుచేస్తూ ప్రెసిడెంట్ ఉత్తర్వు నిచ్చారు కూడాను.

తాము నాయకత్వం వహించే శాఖలకు స్వంత ఉత్తర్వులను జారీచేసే అధికారం కూడా ఈ ముగ్గురు ముఖ్యసేనానులు కోల్పోతున్నారు.

అయితే ప్రెసిడెంట్ సుకర్నో తన సైనిక విధులను నిర్వహించడానికిగాను తనకు తోడ్పడడానికి సైనికాధికారులతో సహా చాలామంది డిప్యూటీలను నియమించుకుంటారు.

సైన్యపు అత్యున్నతాధికారిగా ఆయన రోజువారీ విధులను ప్రధానమంత్రి డాక్టరు జువాండా, రక్షణమంత్రి జెనరల్ హెచ్. నసూషన్ నిర్వహిస్తారనికూడా ప్రెసిడెంట్ ఉత్తర్వు తెలియజేస్తున్నది.

ఉన్నత ముఖ్యసేనానులవిధులేమిటో ప్రెసిడెంటు ఉత్తర్వు స్పష్టంగా నిర్వచించలేదు. కానీ, అత్యున్నత సైనికాధిక ఆయనకు తోడ్పడే సిబ్బందిలో సైనిక, నౌకా, వైమానిక బలాలకు చెందిన ఉన్నతోద్యోగు లుంటారని ఆ ఉత్తర్వులో ఉంది.

ఇండొనేసియాలోని అన్ని రాజకీయ పక్షాలపైనా పూర్తి అధికారాన్ని ప్రెసిడెంట్ సుకర్నో ఇటీవలనే స్వాధీనం చేసుకున్నారు.

ఫుట్ బాల్ తగువులో 4 గురి మరణం

పోర్ట్ సయ్యద్ వద్ద సంఘటన

కైరో, జనవరి 22:— పోర్ట్ సయ్యద్ వద్ద పోర్ట్ సయ్యద్, పోర్టు సౌయజ్ ఫుట్‌బాల్ టీములు మాచ్‌లో నేడు జరిగిన కొట్లాటలో నలుగురు మరణించారు. మరొక 100 మందికి గాయాలు తగులగా ఆసుపత్రిలో చేర్చారు.

పోర్ట్ సయ్యద్ జట్టు ఓడిపోయిన తరువాత ఆటకాలాన్ని మరొక 3 నిముషాలు పొడిగించడానికి రిఫరీ నిరాకరించడంతో ఈ తగువుప్రారంభమయినది.

నిరాయుధీకరణ సంఘంలో చైనా చేరిక

అమెరికా అభిప్రాయానికి బ్రిటన్ తోడ్పాటు

లండన్, జనవరి 22:— "నిరాయుధీకరణ కార్యక్రమం" ఏదైనా ఒకటి రూపొందితే దానిలో చైనాను చేర్చడం "సహేతుకం"అంటూ యునైటెడ్ స్టేట్సు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని బ్రిటన్ బలపరుస్తున్నదని బ్రిటిష్ విదేశకార్యాలయప్రతినిధి ఒకరు తెలియజేశారు.

చైనా అధికారపూర్వకంగా పాల్గొనకుండ జరిగిన ఏ ఒప్పందానికీ తాను కట్టుబడి వుండవలసినట్లు పెకింగుప్రభుత్వం భావించదంటూ విదేశమంత్రి మార్షల్ చెన్ యీ చేసిన ప్రకటనపై ఇంకావ్యాఖ్యానించడానికి ఈప్రతినిధినిరాకరించారు.

ఫ్రెంచి అభిప్రాయం

నిరాయుధీకరణ ఒప్పందం చైనా బలాలకు కూడా అనువర్తించాలని ఫ్రెంచి ప్రభుత్వం ఎల్లప్పుడూ భావిస్తున్నదని ఫ్రెంచి విదేశశాఖ ప్రతినిధి ఒకరన్నారు.

చైనావిదేశమంత్రి,ఉపప్రధాని అయిన మార్షల్ చెన్ యీ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ విధంగా అన్నారు.

గ్రంథచౌర్యం కూడా సంప్రదాయమేనా?

(4 వ పేజీ తరువాయి)

ఉన్నది. మొదటివారితో 1947 నుంచీ ఆ పరిచయమూ నాకు స్నేహమున్నది. రెండవవారితో 1944 లో నేను కాకినాడ కాలేజీలో చదువుతున్నప్పటినుంచి అక్టోబరు 59 వరకూ సన్నిహిత సంబంధమున్నది. అనేక దఫాలు వీరిద్దరితోను కలసిమెలిసి గడపిన సందర్భాలెన్నో వున్నాయి. కాని, మాటవరుసకైనా రోషనార విద్యుత్సమస్యపై శ్రీ కోపల్లెవారు నాతో ప్రస్తావించివుండలేదు. కొప్పరపు సుబ్బారావుగారు ప్రసక్తానుసారంగా కూడ ఈ సమస్యను స్పృశించలేదు. వారిరువురిద్వారా ఆ కాలపు విశేషాలెన్నో నేను విన్నాను. కాని 'శ్రీవాత్సవ' ఆలోచించే పర్యంతం రోషనార కర్తృత్వంపైకూడ ఒక వివాదమున్నదనే అనుమానం కూడా అస్మదాదులకు కలుగలేదు.

ఏమైనా ఆంధ్రసాహిత్యంలో ఈ గ్రంథచౌర్యమనేది అనుమానంగా సంక్రమిస్తున్న ఒకదుస్సంప్రదాయంగా కనిపిస్తోంది. ఈ కుహనా సంప్రదాయాన్ని ఇప్పటికైనా అరికట్టకపోతే మన జాతికి ఆరోగ్యం చేకూరదు.

ఆధునికులు కొందరిలో కూడ ఈ దుస్సంప్రదాయం విషబీజాలు నాటుతూవున్నది. అట్టివానిని గురించి కూడా యిక్కడ చెప్పుకోవడం అసందర్భం కాదు.

ఆమధ్య శ్రీవాత్సవగారొక నాటకంరచించారు. దాని పేరు 'తీరని కోరికలు'. అందలి యితివృత్తం ప్రేమకు సంబంధించినది. తర్వాత అది గ్రంథరూపాన దేశికవితా ప్రచురణగా వెలువడింది. ఇంచుమించుగా అదేకాలంలో 'గాలిమేడలు' అనే పేరుతో శ్రీ అనిసెట్టి సుబ్బారావుగారొక నాటకం వ్రాశారు. దాని ఇతివృత్తంఆర్థిక విషమసమస్యలకు సంబంధించిన ఆ నాటకం కూడా దేశికవితా ప్రచురణగానే గ్రంథస్థమైంది. కాని, విచిత్రమేమిటంటే పైన తెల్పిన ఇతివృత్త విభేదం తప్పితే నాటకాలకూ సంవిధానములకుగాని, కథాగమనంగాని పతాకాస్మాదుల పతితనంలోగాని, అన్నింటా ముమ్మూర్తులాకవలబిడ్డల పోలికలున్నవి. అంటే ఈ రెండు రచనలకు కూడ ఆంగ్లనాటక మాతృక ఒకటున్నదన్న విషయం ఈ రచయిత లిద్దరూ తెల్పకపోయినా అతిస్పష్టంగా గోచరిస్తూనేవుంది.

ఇతర భాషలనుంచి ముఖ్యంగా ఆంగ్లసాహిత్యం నుంచి మూలకర్త పేరైనా తెల్పకుండా స్వంతం చేసుకున్నరచనలు మన సాహిత్యంలో కోకొల్లలుగా పొదుకొని వున్నవి. ఆస్కార్‌వైల్డు రచించిన సుప్రసిద్ధ నాటకము శలోమీ'కి మూలకర్తపేరు తెల్పని అనువాదమే డాక్టర్ జి. వి. కృష్ణారావుగారి 'సునిధ'.

ఇలాంటి వెన్ని వున్నవో, వరి ఏరువనకు మాతృకయేదో సమగ్రంగా పరిశోధించి నిర్ణయించడానికి ప్రభుత్వంవారొక ఉపసంఘాన్ని ఏర్పరిస్తే నప్పుడు [illegible] ండును! లేదా, ముఖ్యంగా(ధులకు [illegible] విశ్వవిద్యాలయాలున్నాయనక ఏ విశ్వ [illegible] సంవారైనా డాక్టరేట్లకుశోధనాంశం [illegible]

బల్వంతరాయ్ మెహతాకు కారు ప్రమాదం

అల్లెప్పీ, జనవరి 22:— కేరళరాష్ట్రంలో ఎన్నికల పర్యవేక్షణ నిమిత్తం అల్లెప్పీలో ఉంటున్న అఖిలభారత కాంగ్రెసుకమిటీ సభ్యుడు శ్రీ బల్వంతరాయ్‌మెహతా కారులో ప్రయాణంచేస్తూ ఇవాళ మధ్యాహ్నం ఇక్కడికి 15 మైళ్ళ దూరంలో ఒకబస్సులో నారికారు ఢీ కొట్టుకున్నందువల్ల ప్రమాదానికిగురియైనారు. కుడికాలి తొడయెముక విరిగినది. కారులోని మరి యిద్దరికి కొద్దిపాటి దెబ్బలు తగిలాయి.

శ్రీ మెహతాగారిని మొదట అలెప్పిజిల్లా ఆసుపత్రికిచేర్చి, యెక్సురేఫోటో తీసిన అనంతరం తిరువనంతపురం మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తీసుకుని పోయారు. శ్రీ మెహతాగారికి మూడు, నాలుగు నెలలు పూర్తివిశ్రాంతికావలసివుంటుందని ఆయిటీ సర్జన్ అన్నారు.

కాలిలో బాధతప్పితే తన కక్కడ సుఖంగానే వున్నదని డాక్టర్లు అనుమతిస్తే బొంబాయి వెళ్ళిపోదలిచానని అన్నారు. శ్రీ మెహతా

ఇండో - పాక్ సత్సంబంధాలకై కృషి

జాతీయ ప్రయోజనాలకు భంగంలేకుండా జరగాలని జనసంఘ కార్యవర్గం సూచన

నాగపూర్, జనవరి 22:— ఇండియా,పాకిస్తాన్‌సంబంధాలను అభివృద్ధిచేయడానికై జరుగుతున్న ప్రయత్నాలకు భారతీయజనసంఘకార్యవర్గంనేడు హర్షం వెల్లడించింది. అయితే అటువంటి ప్రయత్నాలుగాని, పరిష్కారాలుగాని, సరిహద్దు వివాదాల పరిష్కార సందర్భంలో జరిగినట్లు ప్రాంతాలను ధారాదత్తం చేయటం అనే ధోరణిలో జాతీయప్రయోజనాలకు భంగంకలిగించేవిగా వుండకూడదని ఇండియా, పాకిస్తాన్‌లకు సంబంధించిన చిత్తుతీర్మానంలో కార్యవర్గం పేర్కొన్నది.

వార్షికసభ ప్రారంభానికిముందు ఏర్పాటైన కమిటీ మూడురోజులుగా ఇక్కడ సమావేశమవుతున్నది.

పాకిస్తాన్ ఆక్రమించుకున్న తుకేర్‌గ్రాం ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం లో అస్సాం లోని 17 చదరపుమైళ్ళ చాలా విలువగలిగిన రిజర్వుఫారెస్టు ప్రాంతాన్ని భారతదేశం కోల్పోతున్నదని ఇదేమాదిరి పశ్చిమ సరిహద్దు వివాదాల పరిష్కారంలో సులేమాన్ కాలువ హెడ్‌వర్క్సు వద్ద ఉన్న ప్రాంతాలను మూడు గ్రామాలను భారతదేశం కోల్పోతున్నదనీ,జనసంఘ కార్యవర్గం ఆతీర్మానంలో విమర్శించినది. పాకిస్తాన్‌లో హిందువులు హక్కులను రక్షించడానికి సరిదిండి, భారతప్రభుత్వం తాన గట్టి చర్యలు తీసుకోవాలని కమిటీ ఆ తీర్మానంలో కోరింది.

విద్య, అంతర్జాతీయ వ్యవహారాలు, ఉత్తరసరిహద్దు సంస్థితికి సంబంధించిన మరి రెండుచిత్తు తీర్మానాలనుకూడా కార్యవర్గం ఆమోదించింది.

'అపార త్యాగధనుడు బహుముఖ ప్రజ్ఞాశాలి'

సుభాస్ చంద్రబోస్ 64 వ జన్మదినోత్సవంలో కేంద్రమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ జోహార్లు

కలకత్తా, జనవరి 23— **నేతాజీసుభాస్‌చంద్రబోస్ బహుముఖప్రజ్ఞాశాలిఅనీ,దేశస్వాతంత్ర్యం కోసం అత్యున్నతత్యాగంచేసినవారనీ, భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ప్రముఖనాయకులలో ఆయననామం చిరకాలం సువర్ణాక్షరాలతో వెలుగొందగలదనీ కేంద్రమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ నేడిక్కడ జరిగిన నేతాజీ 64వ జన్మదినోత్సవాలలో ప్రసంగిస్తూ జోహారు లర్పించారు.**

కలకత్తానగరంలో నేడు సుభాస్‌బోసు జన్మదినోత్సవం చాలా పెద్దయెత్తున అతివైభవంగా జరిపారు.

జాతీయ జండాలను ఎగురవేశారు. ప్రభాతభేరీ లతో, నేతాజీ ఏర్పరచిన భారత జాతీయ సైనికగీతాలతో కదంత్రొక్కుతూ వేలాది విద్యార్థులు నగరంలో పలుచోట్ల ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

పశ్చిమబెంగాల్ అంతటా నేడు సెలవుదినంగా ప్రకటించారు. శాస్త్రీయ పరిశోధన, సంస్కృతి వ్యవహారాలకేంద్రమంత్రి ప్రొఫెసర్ హుమయూన్‌కబీర్ నేతాజీభవనంలో వారంరోజులపాటు జరుగనున్న ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. రెండవ ప్రపంచయుద్ధం కాలంలో సుభాస్‌చంద్రబోసు ఈ ఇంట్లోనుంచే ఎవరికీ తెలియకుండా వెళ్ళిపోయారు. నేతాజీ నివసించిన ఈ ఇంటిని అందలి గదులను నేడు ప్రజలు చూడడానికి అనువుగా పూర్తిగా తెరిచివుంచారు.

ఈ నేతాజీభవనం ప్రక్కనే సుభాస్‌బోసు పేరుతో మహాభవనాన్ని హాలును నిర్మించటంకోసం ప్రొఫెసరుకబీర్ వెయ్యిన్నూట పదకొండు రూపాయలు ఇచ్చి ఒకనిధికికూడా ప్రారంభోత్సవం చేశారు. ఈ భవన నిర్మాణనిధిని వసూలుచేయటం కోసం కలకత్తా మేయరు శ్రీ విజయకుమార్ బెనర్జీతో ఒక సంఘంకూడా ఏర్పాటైంది.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ, శ్రీ బోస్ బహుముఖ ప్రజ్ఞానిధిఅనీ, దేశస్వాతంత్ర్యంకోసం మహాత్యాగం చేసినవారనీ, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని వచ్చిన ప్రముఖ నాయకులలో ఆయన పేరు చిరస్థాయిగా సువర్ణాక్షరాలతో వెలుగొందగలదని శ్రీ కబీర్ జోహారు లర్పించారు.

నేతాజీ ఒక్క బెంగాలుకే, భారతదేశానికి మాత్రమే సంబంధించినవారు కాదనీ, ఆయన యావత్ప్రపంచానికే చెందినవారనీ ఆ మహనీయుడు ప్రారంభించిన కార్యభారాన్ని కొనసాగించడంద్వారానే భారతప్రజలు ఆయనకు తమ జోహారులు తెల్పగలరని శ్రీ కబీర్ ఉద్బోధించారు. నేతాజీ ఆదర్శం ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం. మాత్రమే కాదనీ, అది అంతకంటే ఉన్నతమైనదనీ, ఆయన అన్నారు. భిన్నభిన్న కులాలకు, మతాలకు చెందిన ప్రజలు మానవ కల్యాణంకోసం పరస్పర సహకారంతో కృషిచేయగల ఆత్మస్వాతంత్ర్యమే శ్రీ సుభాస్‌బాబు ఆశయమనీ ప్రొఫెసర్ కబీర్ వివరించారు.

కలకత్తాలోని జపాన్‌కాన్సల్‌జనరల్ శ్రీ టి.బాన్ ప్రసంగిస్తూ తన 20 సంవత్సరాల రాజకీయ దౌత్యజీవితంలో తనపై సుభాస్ చంద్రబోసు ప్రసరింపజేసినంతటి పెద్దప్రభావాన్ని మరెవ్వరూ ప్రసరింపజేయలేదని చెప్పారు.

ఉపన్యాసం చేయటంలో నేతాజీకి ఒక చిత్రమైనశక్తి ఉండేదనీ, ఆయన హృదయంనుంచి మాట్లాడుతూ తన శ్రోతలను ఎంతటి త్యాగానికైనా సిద్ధంచేసేవారనీ, కూడా శ్రీ బాన్ చెప్పారు.

నేతాజీ జన్మదినోత్సవ సంఘంవారు ఒకపెద్ద పూరేగింపు జరుపనున్నారు. ఉత్తరంనుంచీ, ఒక పూరేగింపు, దక్షిణంనుంచి ఒక పూరేగింపు, బయలుదేరి రెండూకూడా మైదానంలకి కలిసిపోతాయి. అక్కడే ఒకపెద్ద బహిరంగసభకూడా. జరుగుతుంది. సభకు కలకత్తా మేయర్ శ్రీ బి. కె. బెనర్జి అధ్యక్షత వహిస్తారు.

మద్రాసులో శ్రీమతి ఫరుత్సేవా

విమానాశ్రయంవద్ద ఘనస్వాగతం

మద్రాస్, జనవరి 23 :— సుప్రీం సోవియట్‌లోని డిప్యూటీలలో ఒకరైన శ్రీమతి ఎకతేరీనా అలెక్సెయ్‌వ్నా ఫరుత్సేవా ఢిల్లీనుంచి ఇవ్వాళ రష్యన్ విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆమెకు మీనంబాకం విమానాశ్రయం వద్ద వివిధ మహిళా, సాంఘిక సేవా సంస్థల ప్రతినిధులు ఘనమైన స్వాగతం చెప్పారు.

శ్రీమతి ఫరుత్సేవా భారతదేశంలో ప్రస్తుతం సౌహార్ద పర్యటన జరుపుతున్న సోవియట్ అధ్యక్షుడు శ్రీ వోరొషిలోవ్ పరివారంలో సభ్యురాలు. ఆమె అఖిలభారత మహిళా మహాసభ 29 వ సమావేశంలో పాల్గొంటారు.

ఆమె మద్రాసు నగరంలో వున్న సమయంలో, ఇక్కడ ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, ఇంకా తదితర సంస్థలను సందర్శిస్తారు.

ఆమె జనవరి 25 వ తేదీన ఇక్కడనుంచి ఢిల్లీకి బయలుదేరుతారు.

ప్రొద్దుటూరులో హర్తాళ్

ప్రొద్దుటూరు, జనవరి 23— కాఫీ హోటళ్లు తప్ప మిగిలిన దుకాణాలన్నింటిని రేపటి నుంచి మూడు రోజులుమూసివేయాలని ఇక్కడి వర్తకులు నిర్ణయం చేసుకున్నారు. అమ్మకం పన్ను చట్టం సవరణ బిల్లుకి నిరసనగా యీ హర్తాల్ జరుగనున్నది.

హైదరాబాద్ కార్పొరేషన్ మాజీ గుమాస్తా పిటీషన్

అంగీకరిస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, జనవరి 22:— పిరేశ్వరరావు అనే హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ మాజీ ఉద్యోగి పెట్టుకున్న అర్జీని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచిలో న్యాయమూర్తులు శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ హెచ్. ఏ. ఆయ్యర్ నేడు అంగీకరిస్తూ తీర్పు చెప్పారు. తన నౌకరిని రద్దుచేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు చెల్లనేరదని పిరేశ్వరరావు హైకోర్టులో అర్జీపెట్టుకున్నాడు.

కార్పొరేషన్‌లో మూడవ తరగతి టైపిస్టుగా ఖాయపు ఉద్యోగంలో అర్జీదారుని నియమించారు. సరసరా, వ్యవసాయశాఖ ఉపమంత్రి స్వకీయ కార్యాలయంలో అర్జీదారుని ప్రభుత్వం గుమాస్తాగా నియమించింది. అర్జీదారు కార్పొరేషన్‌లో టైపిస్టుగా పనిచేస్తుండగానే ఈ నియామకం జరిగింది. ఉపమంత్రి కార్యాలయాన్ని రద్దుచేయటంతో కార్పొరేషన్‌లో వెనకటి ఉద్యోగం అర్జీదారుకి ఇవ్వటానికి ఏర్పాటు జరిగింది. కాని నౌకరీ రద్దుచేస్తూ ప్రభుత్వం అర్జీదారుకి నోటీసు జారీచేసింది. మునిసిపల్ కార్పొరేషన్‌లోతిరిగితన ఉద్యోగంలో నియమించమని ప్రభుత్వానికి అర్జీదారు పెట్టుకున్న దరఖాస్తును ప్రభుత్వం నిరాకరించింది. ఉద్యోగంలో తిరిగి ప్రవేశపెట్టుకోవలసిందిగా ప్రభుత్వానికి ఆదేశాన్ని యివ్వవలని అర్జీదారు హైకోర్టులో రిట్ పిటిషన్ పెట్టుకున్నాడు.

అర్జీదారు నియామకం క్రమబద్ధంగా లేదనీ, ప్రభుత్వ నౌకరీకి కావలసిన కనీస యోగ్యతలు అర్జీదారుకు లేవనీ, కార్యదర్శి శాఖలో అర్జీదారుని ప్రవేశపెట్టుకునేందుకు హైదరాబాదు పబ్లిక్ సర్వీస్ కమిషన్ అంగీకరించలేదనీ ప్రభుత్వం తరఫున వాదన జరిగింది.

ఉపమంత్రి కార్యాలయంలోకి ప్రభుత్వం బదలాయించక పూర్వం హైదరాబాదు కార్పొరేషన్‌లో అర్జీదారు ఖాయపు ఉద్యోగంలో ఉన్నాడనీ, ప్రస్తుతం శాఖలో ఖాయపు ఉద్యోగం చేయటానికి అతనికి హక్కు కలదనీ, ఖాయపు ఉద్యోగం చేసినశాఖ రద్దయినందువల్ల అర్జీదారు నౌకరీ రద్దుచేయలేదు గనుకను, క్రమవిరుద్ధంగా అర్జీదారు ప్రవర్తించినందున నౌకరీనుండి తొలగించలేదు గనుకనూ, తిరిగి అర్జీదారుని నౌకరీలో చేర్చుకోవాలని న్యాయమూర్తులు తీర్పుచెప్పారు. దీనికి తగిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేసి హైదరాబాదు కార్పొరేషన్‌లో అర్జీదారు చేరేటట్లు చూడాలనీ, అర్జీదారు నౌకరీలో ఉన్నట్లుగాఎంచి ఇప్పటివరకు వచ్చే సౌకర్యాల నన్నిటినీ కలుగజేయాలని న్యాయమూర్తులు తీర్పు యిచ్చారు. శ్రీ గోపాలరావు ఎక్బోటే, తదితరులు అర్జీదారు తరఫున, ప్రభుత్వప్లీడరు ప్రభుత్వం తరఫున కోర్టులో వాదించారు.

ప్రభుత్వ విధానాలపై జనసంఘ తీవ్ర విమర్శ

జాతీయకరణ, సహకార సేద్యాలను వ్యతిరేకిస్తూ విషయనిర్ణయసభ తీర్మానం

నాగపూరు, జనవరి 23 :— **కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న జాతీయకరణ, సహకార వ్యవసాయం మొదలైన విధానాలు కార్యక్రమాలు భారత దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నవని భారతీయ జనసంఘ విషయ నిర్ణయసంఘం నేడిక్కడ చెప్పింది.**

భారతదేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్నే అనుసరిస్తున్నదనటానికి గత పది సంవత్సరాలలో అనేక సాక్ష్యాలు కానవస్తున్నప్పటికీ ఆసియాలోని అనేక దేశాలలో నియంతృత్వం ప్రజాస్వామ్యాన్ని కూలద్రోయటం దృష్ట్యా భారతదేశానికి అలాంటి ప్రమాదం లేదని భావించటం పొరపాటు కాగలదని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చేసిన తీర్మానంలో హెచ్చరించారు.

కాంగ్రెసు ప్రజాస్వామ్యాన్నే వాంఛిస్తున్నట్లు ప్రకటించుకొంటున్నప్పటికీ ఆచరణలో మాత్రం నానాటికి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా తయారవుతున్నదనికూడ ఈ తీర్మానం విమర్శించింది.

కాంగ్రెసుపార్టీ అనుసరిస్తున్న జాతీయకరణ, సహకార వ్యవసాయ విధానాలు మరింత మంది ప్రజలను ప్రభుత్వపు కంట్రోలు క్రిందికి తేవటానికి మార్గాలని ఈ తీర్మానం ప్రకటించింది.

విద్యారంగంలోకూడ ప్రభుత్వం లతిగా జోక్యం కలిగించుకొంటున్నదనీ, కార్మిక విషయాలలో ఒక్క ఐ. ఎన్. టి. యు. సి. తప్ప మరొక సంఘం ఉండేవీలులేనివిధంగా కార్మిక శాసనాలు తయారౌతున్నాయని ఈ తీర్మానంలో విమర్శించారు.

ఏకపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికే ఇవన్నీ చేయబడుతున్నాయనికూడ ఈ తీర్మానం విమర్శించింది.

కమ్యూనిస్టుపార్టీ మూలంగా కూడ దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాద మున్నదనీ, కమ్యూనిస్టుల స్వరూపం కేరళలో తెలిసిపోయిందనీ ఈ తీర్మానం వివరించింది.

భారతదేశ సంప్రదాయాలద్వారా, సహజ సిద్ధమైన ప్రతిభద్వారా,మాత్రమే రాజకీయాలు దేశభక్తను పెంపను, ప్రజాస్వామ్యాన్ని రక్షించి భారత ప్రజలకు సుఖశాంతుల్ని సమకూర్చగలవని జనసంఘ్ పూర్తిగా విశ్వసిస్తున్నట్లు ఈ తీర్మానం ఉద్ఘాటిస్తున్నది.

విదేశాంగ విధానం విషయాన్ని ప్రస్తావించి "తటస్థ విధాన సిద్ధాంతాన్ని తనపార్టీ మొండిగా ప్రబోధించకపోతున్నప్పటికీ ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి దృష్ట్యా భారతదేశానికి అదే అన్నివిధాలా తగిన విధానం" అని ఆయన అన్నారు. అయితే ఈ విధానం సరియైన మార్గంలో అనుసరించబడలేని ఆయనఅన్నారు.

పాకిస్తాన్ విషయంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న 'సాంత్వన విధానాన్ని' కూడా ఆయన విమర్శించారు. తూర్పు పశ్చిమ సరిహద్దులకు సంబంధించి ఇటీవల పాకిస్తాన్‌తో చేసుకున్న ఒప్పందాల సందర్భంలో భారత ప్రభుత్వం వివాదగ్రస్తమైన విషయాలను సహేతుకంగా, జాతిప్రయోజనాల దృష్ట్యా పరిష్కరించుకోవటానికి బదులు పాకిస్తాన్ మెప్పుకోసం చాలా తాపత్రయాన్ని వ్యక్తపరచిందని ఆయన అన్నారు.

ఈ విషయంలో ఇటు ప్రజలనుగాని, పార్లమెంటునుగాని నమ్మకంలోకి తీసుకోకపోవటం చాలా విచారించదగ్గ విషయం. స్నేహసంబంధాలకోసం తాపత్రయపడటం మంచిదే. కాని, వాటిపేరుతో జాతిప్రయోజనాలను బలిచేయటంమట్టుకు జనసంఘం హర్షించదు" అని అన్నారు ఆయన.

అధ్యక్షుని ప్రసంగం

హైదరాబాద్, జనవరి 23 :— చైనా విషయంలో కట్టుదిట్టమైన, ప్రతిష్ఠాకరమైన వాస్తవిక విధానం అవలంబించి భారత భూభాగాన్ని వెంటనే ఖాళీచేసి వెళ్ళిపోవలసినదిగా భారత ప్రభుత్వం చైనావారికి 'అంతిమ హెచ్చరిక' జారీ చేయ్యాలని భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ పీతాంబర దాస్ నేడు విజ్ఞప్తి చేశారు.

భారతీయ జనసంఘం 8 వ వార్షికసభలో అధ్యక్ష ప్రసంగంచేస్తూ 'చైనా దురాక్రమణవిషయానికి సంబంధించి భారతప్రభుత్వం తనబాధ్యతలను చెల్లించటంలో పూర్తిగా విఫలమయిం'దని ఆయన అన్నారు. దేశ శ్రేయస్సు, గౌరవ ప్రతిష్ఠలదృష్ట్యా చైనా దురాక్రమణనుంచి భారతభూభాగాన్ని కాపాడటానికి ఇంతకుముందే తగినచర్యలు గైకొనటం జరిగి ఉండవల్సిం దని ఆయన అన్నారు.

'భారతభూభాగంనుంచి చైనావారు ఒక నిర్ణీతమైన కాలంలో తప్పుకోకపోయినట్టయితే వారిని బలవంతంగా అక్కడనుంచి నెట్టివేయటానికి అవసరమైన చర్యలన్నీ గైకొనాలి'' అని అన్నారు శ్రీ పీతాంబర్‌దాస్.

సరిహద్దు ఏర్పాట్లను (రక్షణ రవాణా, కమ్యూనికేషన్ల విషయంలో) కట్టుదిట్టం చేసి వాటిని త్వరితగతిని అభివృద్ధి చేయవలసిన అవసరాన్నిగూర్చి కూడా ఆయన పదే పదే ఉద్ఘాటించారు.

అత్యంత క్లిష్టమైన ఈసమస్యపై భారత ప్రజలకు శ్రీ నెహ్రూ ఒక విజ్ఞప్తి జారీ చేయాలని కోరుతూ ఆయన ఇలా అన్నారు. "ప్రధానిని ఒక విజ్ఞప్తి చేయుమనండి. మొత్తం దేశం అంతా దాన్ని శిరసావహించి ముందుకు కదులుతుందనటంలో సందేహం లేదు. ఊగిసలాట సంభాషణలు ఇక పనికిరావు. కార్యరంగంలోకి దూకటానికి అవసరమైన సన్నాహాలు చేసుకొని సర్వసన్నద్ధులం కావాలి.''

చైనా విషయంలో భారతప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ "ఒకవైపు దురాక్రమణ జరిగినప్పటికీ ప్రభుత్వం ఆవిషయాన్ని ప్రజలకుగాని, పార్లమెంటుకుగాని తెలియకుండా చాలాకాలం వారిని అజ్ఞానంలో ఉంచటం జరిగిందని ఆయన అన్నారు. ఆక్రమితప్రాంతాలలో శత్రువు ఇప్పుడు తనఉనికిని కట్టుదిట్టంచేసుకుంటూ ఉంటే ప్రభుత్వం ఇప్పుడు నిరాశతో దిక్కులు చూస్తున్నది.

"శాంతియుత సంప్రదింపులను గూర్చి పదేపదే ఘోషించటం చూస్తూఉంటే మన చేతకాని తనానికి ముసుగు కప్పుకుంటున్నట్టుగా ఉన్నది. జరిగినది దురాక్రమణ. ఈ విషయాన్ని ప్రధాని తనంతట తనే ప్రకటించారు. సరిహద్దులను రక్షించుకోవాలిగాని, వాటిపై సంప్రదింపులు జరపటంకాదు చెయ్యవలసినపని'' అని అన్నారు ఆయన.

"చైనావారు దాడిజరిపిన లడక్, తదితర సరిహద్దు ప్రాంతాలు కేవలం గొడ్డుబారిన ప్రాంతాలనీ, అక్కడ గడ్డిపోచకూడా మొలవదనీ'' శ్రీ నెహ్రూ చాలాసార్లు అన్నమాటలను ప్రస్తావించి, సరిహద్దు ప్రాంతాల విషయంలో ప్రభుత్వ అలక్ష్య వైఖరిని వెడ అని రుజువుపరుస్తున్నాయని శ్రీ పీతాంబర్ దాస్ అన్నారు.

కళల అభివృద్ధికి ప్రజా ప్రోత్సాహం

శ్రీ అనంతశయనం అయ్యంగార్ వివరణ

హైదరాబాద్, జనవరి 21— దేశంలో సంగీతాది లలితకళల పురోభివృద్ధికి ప్రజాప్రోత్సాహం వుండాలని, శ్రీ పుచ్చా వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారిని సన్మానించేనిమిత్తం శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

నాట్యశాస్త్రంలోను, సంగీతశాస్త్రంలోను శ్రీ శాస్త్రిగారు చేసిన పరిశోధనను ప్రశంసిస్తూ, సన్మాన సమితి తరపున దుశ్శాలువను, ధనాన్ని ఆయనకు శ్రీ అయ్యంగార్ బహూకరించారు.

శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ బి. రామరాజు ప్రభృతులు శ్రీ పుచ్చా వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగార్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

సన్మానానికి, వక్తల ప్రశంసావాక్యాలకు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి తన కృతజ్ఞత తెలియపరిచారు.

కీన్యా ప్రతిష్టంభన నివారణకు మాక్లియాడ్ పథకం

ఆఫ్రికా వారి ఆమోదం; యూరోపియనుల నిరాకరణ

లండన్ జనవరి 22:— **బ్రిటిష్ వలస వ్యవహారాలమంత్రి శ్రీ ఇయాన్ మాక్లియాన్, ఇక్కడ జరుగుతున్న కీన్యా రాజ్యాంగ సమావేశ ప్రతిష్టంభనను తొలగించడానికిగాను ఒక పరిష్కారమార్గాన్ని సూచించారు. తన సూచనవల్ల ప్రతిష్టంభన తొలగగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.**

ఆసియా, ఆఫ్రికా, యూరపియన్ వర్గాలచే నియమితులైన ప్రత్యేకసలహాదారులు ముగ్గురూ అన్ని సమావేశాలకూ హాజరవుతారని ఆయన అనా రు.

అదనపు సలహాదారు కావాలని కోరుకుంటున్న ప్రతి వర్గానికి ప్రవేశానుమతిపత్రం ఇస్తారు. లంకాస్టర్ హౌస్‌లోని ఆయా బందాల కార్యాలయాలకు వీరు వెళ్లడానికి ఇది వీలు కల్పిస్తుంది. కీన్యా రాజ్యాంగ సమావేశం ఇక్కడే జరుగుతున్నది.

ఆఫ్రికావర్గం తన బహిష్కరణోద్యమాన్ని నిలుపుచేయడానికి, సోమవారంనాడు జరుగనున సమావేశానికి హాజరుకావడానికి సమ్మతించిందని, ఈ వర్గానికి సన్నిహితులైనవారన్నారు.

అయితే, యూరపియనువర్గం ఈ సమావేశాన్ని బహిష్కరించే అవకాశమున్నది.

గత సోమవారంనాడు సమావేశం ప్రారంభమై ఆఫ్రికావారు దీనిని బహిష్కరించడం [illegible] ంది. రెండో ప్రత్యేక సలహాదారు [illegible] నాంగును రప్పించుకొనడానికి శ్రీ [illegible] నిరాకరించడంతో ఈ [illegible] ంభమైంది.

[illegible] క్రిందట కీన్యాలో మావ్ మావ్ [illegible] నచివేసేటందుకై అత్యవ [illegible] చడానికి దారితీసిన సంసుట [illegible] ప్రత్యేకబాధ్యతవున్నట్టు [illegible] శ్రీ మాక్లియాన్ [illegible]

మద్రాసులో చేతి వృత్తుల ప్రదర్శనం

ఆంధ్రమంత్రి శ్రీమతి మసూమాబేగంచే ప్రారంభోత్సవం

మద్రాసు, జనవరి 23:— భారతదేశంలోని వివిధ ప్రాంతాలలోని మహిళాసంస్థలు శిక్షణాకేంద్రాలలో తయారు చేయబడిన చేతివస్తువులు ప్రదర్శనానికి ఇవ్వాళ ఉదయం ఇక్కడఆంధ్రప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి మసూమాబేగం ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ప్రదర్శనం అఖిలభారత మహిళామహాసభ 29 వ వార్షిక సభల సందర్భంలో ఏర్పాటుచేయబడింది.

ప్రదర్శింపబడిన వస్తువులలో అల్లికపనివి, [illegible]న్ని, అలంకార విశేషాన్ని, చర్మకార పనితనాన్ని సూచించే వివిధ వస్తువులుకూడా వున్నాయి.

చేతివస్తువుల పరిశ్రమను అభివృద్ధిచేసుకునేందుకుమహిళలకుసరియైనశిక్షణ నీయవలసిన అవసరకతనుగూర్చి మంత్రిగారు పేర్కొన్నారు. వారిలో రసజ్ఞతను, ప్రావీణ్యాన్ని పెంపొందిస్తే, అది వారు తయారుచేసే వస్తువులలో ప్రతిబింబిస్తుందని ఆమె అన్నారు.

భారతదేశంలో చేతివృత్తులను ప్రోత్సహించేందుకు పునరుద్ధరించేందుకు సర్వవిధములైన ప్రయత్నాలు చేయాలనీ, ఈ సందర్భంలో అధ్యక్షత వహించిన అఖిలభారత చేతిపరిశ్రమల బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయఉద్ఘాటించారు

విదేశీల నమూనాలపై ఆధారపడరాదనీ, ఆమె అన్నారు. ప్రస్తుత మార్కెట్టులో పోటీలకు నిలువదగిన రీతిగా వస్తూత్పత్తి జరుగవలసిన ఆవశ్యకతనుగూర్చి కూడా ఆమె పేర్కొన్నారు.

ప్రస్తుతంలోవలెనాక, ఇంకా విస్తృత ప్రాతిపదికపై అఖిల భారత మహిళా మహాసభ చేతివృత్తులలో మహిళలకు శిక్షణయిచ్చేందుకు శ్రద్ధవహించగలదని ఆశిస్తున్నానని శ్రీమతి కమలాదేవి అన్నారు.

నేపాలుపై చైనా దురాక్రమణ?

ప్రభుత్వ వైఖరిపై విమర్శ

ఖాట్మండు, జనవరి 23 :— నేపాల్ ప్రాంతంలోకి చైనీస్ అక్రమంగా చొచ్చుకువస్తున్నారనే వార్తల నిజానిజాల విషయమై ఇక్కడ తీవ్రంగా తర్జనభర్జనలు చెలరేగాయి.

టిబెట్ సరిహద్దు పొడవునా చైనాసేనలు కేంద్రీకరించ బడుతునాయనే వార్తలను ప్రభుత్వ ప్రతినిధులు ధ్రువపర్చినప్పటికీ, నేపాలు సరిహద్దులో అట్టి సంఘటనలు జరిగాయన్న వార్తలనుమాత్రం వారు ఖండిస్తున్నారు. నేపాలుల చైనీస్‌విధ్వంసకర చర్యలును గురించి, కొన్నికొన్ని ప్రాంతాలగ్గిక్కి చైనీస్ చొచ్చుకురావటాన్ని గురించి నేపాల్‌లోని వార్తాపత్రికలు, రాజకీయనాయకులు ఉదాహరణలను పేర్కొంటున్నారు.

ఉత్తర సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి అక్కడ యధార్థపరిస్థితులను పరిశీలించేనిమిత్తం ఒక కమిటీని నియమించాలని గూర్ఖా పరిషత్ నాయకుడు శ్రీ భారత్ షంషేర్ నేడొక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

చైనీస్ దురాక్రమణ జరిపిన సంఘటనలను పేర్కొంటూ శ్రీ షంషేర్ చేసిన ప్రకటనను నేపాల్ హోంమంత్రి శ్రీ సూర్యప్రసాద్ ఉపాధ్యాయ గత బుధవారంనాడు ఖండించారు. దానికి జవాబుగా పై ప్రకటనను శ్రీ షంషేర్ నేడు చేశారు.

పరిస్థితులను విశదీకరించటానికి హోంమంత్రి ప్రయత్నించినప్పటికీ, ఆ ప్రయత్నంలో ఆయన సఫలీకృతులు కాలేకపోయారనీ, ఉత్తర సరిహద్దు ప్రాంత సంఘటనల వివరాలన్నీ ప్రభుత్వానికి అందినప్పటికీ ఆ వివరాలను ప్రజలకు తెలియజేయటానికి ప్రభుత్వం భయపడుతున్నదనీ ప్రజలు అనుమానించటానికి తావిస్తున్నదనీ స్థానిక ఇంగ్లీషు దినపత్రిక 'కామనర్' వ్యాఖ్యానించింది.

రాష్ట్రం మూడవ ప్రణాళికలో రోడ్ల అభివృద్ధికి రు. 35 కోట్లు

హైదరాబాద్,జనవరి 23:— **రాష్ట్ర మూడవ పంచవర్ష ప్రణాళికలో రోడ్లకు రు. 35 కోట్లు ప్రత్యేకించబడుతుందని హైవేస్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. దురానీ నేడు వెల్లడించారు.**

ఈ మొత్తంలో నేషనల్ హైవేస్‌కి రు. 20 కోట్లు ఖర్చుపెట్టబడగలదనీ, మొత్తం రాష్ట్ర ప్రభుత్వపు రోడ్లకి ఖర్చుచేయబడుతుందనీ కూడ ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఇంజనీరింగు సమావేశంలో ప్రసంగిస్తూ దేశం మొత్తంలో రోడ్ల అభివృద్ధికిగాను రు. 5,200 కోట్లతో ఒక పథకం రూపొందించబడినదనీ, దీనిలో ఆంధ్రప్రదేశ్ వాటా రు. 477 కోట్లు ఉన్నదనీ, ఇది రానున్న 20 సంవత్సరాలలో సంవత్సరానికి రు.20 కోట్ల చొప్పున ఖర్చు చేయబడుతుందనీ, ఈ పథకం 1961 ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతుందనీ శ్రీ దురానీ వివరించారు.

సామాన్య ప్రజలకు ఇది అతిఆశతోకూడిన పెద్దమొత్తంగా కానవచ్చినా ఇండియావంటి పెద్ద దేశానికి ఇదేమంత పెద్దమొత్తంకాదనీ, ప్రస్తుతం ఇండియాలోగల రోడ్ల విస్తీర్ణం చాలాస్వల్పమేననీ, ఈ రోడ్ల అభివృద్ధి పథకం మూలంగా ఈ విస్తీర్ణం రెట్టింపు అవుతుందనీ, అప్పటికీ మనదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఇంకా చాల వెనుకడే ఉంటుందనీ ఆయన చెప్పారు.

సుదీర్ఘ పరిశీలన అనంతరం ప్రవీణులు యీ బృహత్ పథకాన్ని తయారు చేశారనీ యీ పథకం రూపొందించడంలో భిన్న భిన్న ఆలోచనలు భావాలు పరిశీలించటం జరిగిందనీ యీ పథకాన్ని ప్రభుత్వానికి సమర్పిస్తారనీ శ్రీ దురానీ చెప్పారు. యీ పథకాన్ని పూర్తిగా అమలు చేయుడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేయగలదని ఆసిస్తున్నట్లు చెబుతూ యీ బృహత్ పథకాన్ని అమలు పరచడంలో ఇంజనీర్లు పూర్తి ఉత్సాహంతో పాల్గొని శక్తిసంతా ధారపోసి కార్యభారాన్ని తమ భుజస్కంధాలమీద వేసికొన గలరని ఆయన హామీ యిచ్చారు.

ఉగాండాలో ఇండియా వస్తు ప్రదర్శన

నైరోబి, జనవరి 23 — తూర్పు ఆఫ్రికాలో భారత దేశ ఏర్పాటుచేస్తున్న భారతీయోత్పత్తుల నాలుగు ఎగ్జిబిషన్లలో మూడవ దానికి ఉగాండా రాజధాని కంపాలాలో తాత్కాలిక గవర్నరు శ్రీ చార్లెస్ హార్ట్‌వెల్ ప్రారంభోత్సవం చేశారు.

ఇండియా హైకమిషనర్ శ్రీ ఐ. జె.బహద్దూర్ సింగు గవర్నరుకుస్వాగతం చెబుతూ ఇండియా, ఉగాండాల మధ్య చిరకాలంగా స్నేహసంబంధాలు కలవనీ, ఈ శతాబ్ది ప్రారంభం నుంచి భారతీయులు ఉగాండాలో వ్యాపార వాణిజ్యాలలో అధికంగా పాల్గొని ఉగాండా ఆర్థికాభివృద్ధిలో ప్రధానపాత్ర వహించారనీ చెప్పారు.

ఉగాండా ఎగుమతులను, ముఖ్యంగా ప్రత్తిని కొనే దేశాలలో భారత దేశం మొదటిదనీ గత మూడు సంవత్సరాలలో ఉగాండా ఎగుమతి చేసిన వస్తువులలో నూటికి 10 నుండి 28 వంతుల వరకు భారతదేశం దిగుమతి చేసుకుపుడనీ శ్రీ హార్ట్‌వెల్ చెప్పారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 23— పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు పశ్చిమ గోదావరి జిల్లానుటోఐదు రోజులపాటు పర్యటించే నిమిత్తంహైదరాబాద్‌లో జనవరి 26వ తేదీన బయలుదేరుతారు.

జనవరి 27వ తేదీన ఏలూరు వస్తారు. కృష్ణా,ఏలూరుకాల్వను తనిఖీచేస్తారు. మధ్యాహ్నం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. ఏలూరు పురపాలక సంఘం శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి సన్మానం జరుపుతుంది.

జనవరి 28వ తేదీన భీమవరంలో జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు సాయంత్రం పాలకొల్లు పురపాలక సంఘం ఆయనకు సన్మానంచేస్తుంది. జనవరి 29వ తేదీన జిన్నూరులో విశ్రాంతితీసుకుంటారు. తరువాత పెనుమంట్ర వెడతారు. జనవరి 30వ తేదీ సాయంత్రం ఇల్లిందలపర్రును సందర్శిస్తారు. అదేరోజ సాయంత్రం పెనుమంట్ర పంచాయితీ బోర్డువారికి సన్మానం చేస్తుంది. తరువాత ఆయన ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తారు. ఆరోజు రాత్రి ఆయన తాడేపలి గూడెంనుండి హవుఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ పయనమై వెడతారు.

సభ్యత్వకాలం ముగియనున్న రాజ్యసభ సభ్యులు

హైదరాబాద్, జనవరి 23— రాజ్యసభ్యులు, కేంద్ర పౌరవ్యయ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ (కాం.), శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు(కాం.) శ్రీ ఎం. బసవపున్నయ్య(కమ్యూనిస్ట్), శ్రీ వి. ప్రసాదరావు, శ్రీ వి. కె. పల్లిభిరావుగార్ల సభ్యత్వకాలం 1960 ఏప్రిల్ నాలుగవ తేదీతో పూర్తి అవుతుంది. ఈ స్థానాలకు పోటీచేసే కాంగ్రెస్ సభ్యులలో శ్రీ బి. గోపాలరెడ్డి ఒకరు. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను తుదిరూపమిచ్చేందుకుగాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల సంఘం త్వరలోనే సమావేశమవుతుంది.

హైదరాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైదరాబాద్, జనవరి 23:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	18.65
క్లోజింగ్	18.95
వేరుశనగనూనె ఏప్రిల్ కాంట్రాక్టు	
ఓపెనింగ్	19.15
క్లోజింగ్	19.35
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	72.00
ఆముదాలనూనె రెడీ	16.00
వేరుసెనగ రెడీ (బోల్డు)	68.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	72.00
వేరుసెనగరెడీ మద్రాసు	70.00
వేరుసెనగ నూనె రెడీ	18.88
వేరుసెనగ పిట్టు	24.88
అవిసె విత్తనాలు	54.00
ప్రత్తి విత్తనాలు	47.00
,, (లక్ష్మి)	42.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 23:—

వెండి	
ఓపెనింగ్	212—8—0
క్లోజింగ్	213—0—0
బంగారం	
ఓపెనింగ్	132—12—0
క్లోజింగ్	133—2—0

హైదరాబాద్ - ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 23:—

సన్న బియ్యం(పాతవి)	74.00 నుండి 88.00
,, (కొత్తవి)	64.00 నుండి 70.00
ముతకబియ్యం	59.50 నుండి 60.50
అక్కుళ్లు బియ్యం	59.37 నుండి 61.25
19 నెం. బియ్యం	59.00 నుండి 62.50
గోధుమ (బన్సీ)	85.00 నుండి 95.00
జవార్ (గుండు)	52.00 నుండి 57.00
జవార్ (బద్ద)	40.00 నుండి 43.50
జవార్ (ఎరుపు)	42.00 నుండి 44.00
సెనలు	49.00 నుండి 50.00
సెనగపప్పు	70.00
కందిపప్పు (చిన్నది)	66.00 నుండి 68.00
కందిపప్పు (పెద్దది)	30.00 నుండి [illegible]
మినుములు	50.00 నుండి 53.37
మినపప్పు	70.00 నుండి 72.00
పెసలు	48.00 నుండి 50.00
బెల్లం	56.25 నుండి 65.00
సెనగపప్పు	50.00 నుండి 55.00

శ్రీనగర్ - ఢిల్లీ విమాన సర్వీసు

శ్రీనగర్, జనవరి 22:- గత మూడు రోజులుగా తీవ్ర హిమపాతం వలన నిలిచిపోయిన విమాన సర్వీసులు ఇవ్వాళ శ్రీనగర్—కాశ్మీరు— అమృతసర్—న్యూఢిల్లీల మధ్య మళ్లీ ప్రారంభించబడ్డాయి.

శ్రీనగర్‌లో వాతావరణ పరిస్థితి ఇప్పుడు మెరుగుగా వుంది. బయటా సూర్య కాంతి ప్రసరిస్తున్నది.

ప్రకటన

అటవీశాఖ-15 వ తేదీ టెండరు ప్రకటన రద్దుచేయడం

ఆటవీ శాఖవారు 15 వ తేదీ ఆంధ్రప్రభ డైలీలో కొవ్వాడ బ్లాకు II రిజర్వులోనుంచి కలపను రవాణా చేయు నిమిత్తం టెండర్లను కోరుతూ చేసిన ప్రకటనను రద్దుచేయడమైనదని యిందుమూలముగా ఎల్లరకూ తెలియ జేయడమైనది.

శ్రీ జె. బెనర్జీ,
పారెస్టు కన్సరువేటర్, కాకినాడ.

శాకాహారులనుగా మార్పటానికి ఏనుగుతో ప్రచారం

బొంబాయి, జనవరి 21— ఒక ఏనుగు మీద శాకాహారం మంచి దని ప్రచారంచేసే నిమిత్తం మైసూరులో ఒక ఏనుగును వినియోగించబోతున్నారు.

అంతర్జాతీయ శాకాహార సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఒల్గా కాప్లార్ ఈ ఏనుగును తనతోపాటు ఇతరదేశాలకు తీసుకుపోయి ప్రముఖ నగరాలన్నీ చూపిస్తూ, "చూడండి, శాకాహారులలో బలవత్తరమైన జంతువు" అని అంటారుట.

ఈవిధంగా ప్రచారం చేయుటంవలన చాలమందిని శాకాహారులుగా మార్చగలనని ఆమె విశ్వసిస్తున్నారు.

ప్రచారంలో వినియోగించబడే గున్నఏనుగును మైసూరులో రు 3,000 కు కొన్నామనీ, 'దానికి భాగ్యలక్ష్మి' అని పేరు పెట్టామనీ శ్రీమతి కాప్లార్ తెలియజేశారు.

నవ భారత నిర్మాణానికి సముత్సాహంతో కృషి

: x :

ప్రజలు, ఉద్యోగులు సహకరించాలని ప్రణాళికా మంత్రి శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 23:— నవ భారత నిర్మాణానికి, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రకటించిన ఉత్సాహంతో, ఉద్యోగులు, ప్రజలు పాటు పడాలని ప్రణాళిక, సమాచారశాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి విజ్ఞాపన చేశారు.

రాజేంద్రనగర్‌లో బి. ఎ. ఎస్. ప్రొబేషనర్ల తరిఫీదు కేంద్రంలో తరిఫీదు కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ పిడతల రంగారెడ్డి గ్రామసీమ అభివృద్ధి దేశాభివృద్ధితో జతపడి వుందన్నారు. గ్రామాలలో నివసించే 100 కి 80 వంతుల జనాభాలో రాజకీయచైతన్యం రావాలన్నారు. ఉద్యోగులు కార్యక్రమాలను అమలు పరచటంలో నిపుణులనీ, కార్యక్రమాల నిర్వహణ బాధ్యత ప్రజలు వహిస్తే, కార్యక్రమాలు ఎక్కువ చురుకుగా సాగగలవని శ్రీ రంగారెడ్డి వివరించారు. ఈ దృష్టితోనే పరిపాలనా వికేంద్రీకరణాన్ని ప్రభుత్వం అమలు పరుస్తూ ఉన్నారు. గ్రామాల స్థాయిలో పంచాయతీలు, సహకారసంఘాలు గ్రామాభివృద్ధి పథకాలను అమలుపరచాలని మంత్రి వివరించారు.

'ఖర్చుపెట్టే ప్రతిపయసాపై ప్రజాద్రవ్యమని గుర్తుంచుకోవాలి. కాబట్టి, విద్యకు, ఆరోగ్యానికీ, రహదార్లకు, ప్రజాసంక్షేమానికీ, ఖర్చుపెట్టేడబ్బు ప్రజల సంపత్తిని అభివృద్ధిచేయాలి. అందుచేతనే ప్రణాళికాసంఘం ప్రజలతో సంప్రదించి, పథకాలను రూపొందించింది. ఆ పథకాలను అమలుపరిచే బాధ్యతను ప్రజలు వహించవలసిన సమయం ఆసన్నమయింది.'' అని శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

నవభారత నిర్మాణంఅంటే, పైనున్న పెద్దలు నలుగురూ లాభాలను పొందటం కాదన్నారు. ప్రతివ్యక్తికీ న్యాయమైన నవనావ అవకాశం లభించా లన్నారు. నేడు జాతికి అంతకూ పునాదులైన రైతులు ఆర్థికంగా అభివృద్ధిపొందా లన్నారు.

ప్రజలకు తృప్తికరంగా ఆహారం లభించాలనీ, పారిశ్రామికంగా ప్రజలు అభివృద్ధి పొందాలనీ, శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఉద్యోగులనుగూర్చి మాట్లాడుతూ, ఒకపనిని ఎలా నిర్వహించాలో ఉద్యోగులకు తరిఫీదు యిస్తారనీ, ఆటుపిమ్మట ఎక్కువ భాధ్యతతో నిర్వహించవలసిన పనులను వీరికివప్పగిస్తారని శ్రీ రంగారెడ్డి చెప్పారు. అధికారదర్పం చూపించాలనే ఉద్యోగికి ప్రజల సహకారం లభించదన్నారు. కాబట్టి మంచి ఉద్యోగి సమపాయాలో ప్రజలతో కలిసి పనిచేయాలని శ్రీ రంగారెడ్డి సలహా యిచ్చారు. "పరిపాలకుడు, పరిపాలితులు'' అనే రోజులు గడచిపోయాయనీ, ఆ విచక్షణను విడిచిపెట్టి ఉద్యోగులు తమ కర్తవ్యాలను నిర్వహించాలని శ్రీ రంగారెడ్డి వివరించి చెప్పారు. స్వార్థరహితులై ఆదర్శప్రాయంగా ఉద్యోగులు పాటుపడా లన్నారు.

ఈ కేంద్ర ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎల్. మూలకొండయ్య మంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీ బి. యం. పన్సారే వందనా ర్పించారు.

నిజామ్ ధర్మకర్తృత్వ నిధి

పాలకవర్గంలో ప్రిన్స్ ముకర్రంజా నియామకం

హైదరాబాద్, జనవరి 22:— నిజామ్ ధర్మకర్తృత్వనిధి (రూ. 5.11 కోట్లు) ధర్మకర్తలలో ఒకరిగా నిజామ్‌నవాబు యువరాజు తన మనుమడైన ప్రిన్స్ ముకర్రంజాను నియమించాడు.

ధర్మనిధి పరిపాలకవర్గంలో యువకుడైన ముంకర్రంజానుకూడా చేర్చాలని ప్రధానినెహ్రూ నిజామ్ నవాబుకు సూచించారు.

ప్రిన్స్ ముకర్రంజా ప్రస్తుతం భార్యతో కలిసి లండన్‌లో ఉన్నాడు.

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరుకు వీడ్కోలు

హైదరాబాదు, జనవరి 22— శ్రీ బి. వెంకటరత్నం వీడ్కోలు సందర్భంగా కలెక్టరేటు వుద్యోగులూ, జిల్లా పరిషత్తు సభ్యులూ, జనవరి 20 వ తేదీన వీడ్కోలువిందు ఏర్పాటుచేశారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి, కలెక్టరు శ్రీ వెంకటరత్నంకు వీడ్కోలు చెప్తూ, ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ కలెక్టరుగా నియామకమయిన శ్రీ శంకరగురుస్వామి,(ఐ.ఏ.ఎస్)కు స్వాగతం చెప్పారు.

జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ పి. రాజగోపాలరావు, ఉపాధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి, శ్రీ క్రోవి రామారావు మున్నగువారు ప్రసంగించారు.

నడుస్తున్న రైలులో దొంగతనం

సికింద్రాబాద్ రైల్వే మేజస్ట్రేట్ కోర్టులో ముగ్గురు స్త్రీలపై కేసు విచారణ

హైదరాబాద్, జనవరి 22— నడుస్తున్న రైలులో దొంగతనం చేశారన్న నేరంపై లక్ష్మి, ఎల్లమ్మ, భీకమ్మ అనే ముగ్గురు స్త్రీలపై పెట్టబడిన కేసు సికింద్రాబాదులోని మేజస్ట్రేటు కోర్టులో నిన్నటిదినం విచారణకు వచ్చింది.

పై ముగ్గురు స్త్రీలు శ్రీమతి లలితాదేవి ఉపాపతిరావు అనే ప్రయాణీకురాలికి మోసగించి 1,200 రూపాయలు విలువచేసే వస్తువు లపహరించారట.

ముద్దాయిలు తాము ఏ నేరం చేయలేదని వాదించారు. రైలులో ప్రయాణం చేస్తూండగా, మహబూబ్‌నగర్ స్టేషనువద్ద పోలీసులు తమని హఠాత్తుగా దించివేశారనీ, కారణం తెలియక ఆశ్చర్యపోయామనీ వారు అన్నారు. నిర్బంధంలో పోలీసులు తమని కొట్టి హింసించారని కూడా వారు అన్నారు.

ముద్దాయిలను పోలీసులు తరువాతకాచిగూడా స్టేషనుకు తీసుకువెళ్ళారు. పోలీసులు తమనుంచి అపహరించబడిన వస్తువులను వశపర్చుకున్నారన్న విషయాన్ని కూడా ముద్దాయిలు ఖండించారు.

రైలు ప్రయాణానికి ఆటంకం

సెంట్రల్ రైల్వేలో దుండగుల చర్య

హైదరాబాద్, జనవరి 22:— రైలుపట్టాలపై ఎవరో ఆచూకీ తెలియని వ్యక్తులు దానికి అడ్డంగా ఒక పైలురాయిని పడవేసిన ఫలితంగా సెంట్రల్‌రైల్వేలో ఛరోళ, షారామండ్ స్టేషనులమధ్య ఒక ప్యాసింజరు ట్రెయిన్ ప్రయాణానికి ఆటంకం కలిగి అది చాలా ఆలస్యంగా వచ్చినట్లు సికింద్రాబాద్ స్టేషనుకు నేడు చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. ఆవరోధన్ని తొలగించిన తరువాత ట్రెయిన్ ముందుకు కదిలింది. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గం

గుడివాడ, జనవరి 22— ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గం అత్యవసర సమావేశం జనవరి 27 న మధ్యాహ్నం 2 గంటలకు తాడేపల్లి గూడెంలో శ్రీ నాగరత్నమాంబ భవనంలో జరుగుతుందని ప్రధానకార్యదర్శి శ్రీ పసల సూర్యచంద్రరావు తెలియజేస్తున్నారు.

భీమునిపట్నం ఉపఎన్నిక

నియోజకవర్గం అంతటా జనవరి 28 వ తేదీ శెలవు

హైదరాబాద్, జనవరి 22:— భీమునిపట్నం ఉప ఎన్నిక సందర్భంగా విశాఖపట్నం జిల్లాలోని భీమునిపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతం అంతటా—భీమునిపట్నం తాలూకాలోని భీమునిపట్నం ఫిర్కా, శృంగవరపుకోట తాలూకాలోని కొత్తవలస ఫిర్కా — జనవరి 28 వ తేదీ శెలవుదినంగా ప్రకటించబడినది.

కేరళ ఎన్నికల ప్రాముఖ్యం

శ్రీ సంజీవరెడ్డి ఉద్బోధ

త్రివేండ్రం, జనవరి 22— వచ్చే కేరళ ఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలు సాగించే పోరాటం విదేశాల ఏజెంట్లకూ, దుష్టత్వానికీ వ్యతిరేకంగా సాగించే పోరాటమని శ్రీ సంజీవరెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

చైనా, భారతదేశ భూభాగంలో కొన్నివేల చదరపుమైళ్ళు ప్రాంతాన్ని ఆక్రమించుకొంటే భారతదేశంలోని కమ్యూనిస్టులు ఒక రాష్ట్ర ంలో ప్రభుత్వాన్నే హస్తగతం చేసుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :

"దురదృష్టవశాత్తూ సముద్రతీరానవున్న ఈ రాష్ట్రాన్ని కమ్యూనిస్టులు చేజిక్కించుకుంటే వాళ్ళు ఏమిచేస్తారో వూహించడం కష్టం. దేశరక్షణకు ప్రమాదకరమైన పనులు వాళ్ళు చేయగలరు. అవిధంగానే సంభవించినట్టయితే భారతజాతికి తీరని నష్టం వాటిల్లుతుంది."

దౌర్జన్యాలకు దిగవద్దు

కేరళ కమ్యూనిస్టులకు శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

తిరువనంతపురం, జనవరి 22— కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిగారు ఇచట పత్రికావిలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ కమ్యూనిస్టులుగాని, వారి మద్దతుదారులుగాని రెండు మూడుచోట్ల దౌర్జన్యాలకు దిగిన సమాచారం తమ మూడురోజుల పర్యటన సందర్భంలోనూ తెలియవచ్చిందని అన్నారు.

"కమ్యూనిస్టులు దౌర్జన్యాలకు దిగడం వారి బలహీనతను సూచిస్తుంది. కమ్యూనిస్టు నాయకులు ఇలాంటివి జరగకుండా తగు కట్టుదిట్టాలు చేస్తారని ఆశిస్తున్నాను'' అన్నా రాయన.

కేరళ కాంగ్రెసు అధ్యక్షునికి కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యమ్. యన్. గోవిందనాయర్ వ్రాసిన ఒకలేఖలో, తమకారను కొన్నిచోట్ల ఎవరో కొందరు అడ్డగించి వ్యతిరేక నినాదాలుచేసినట్లు ఆరోపించారనే, అలాంటి పనులు జరగడం 'అనవసరమే'గాని, కమ్యూనిస్టు మద్దతుదార్ల ఘాతుక కృత్యాలతో పోల్చి చూస్తే ఇవి ఏమంత ఎక్కువైనవి కావని అన్నారు.

పోలింగు తేదీన కమ్యూనిస్టులు బరిదెగి దౌర్జన్యాలకు దిగుతూరనే భయం రాష్ట్రవాసులకున్నదని ఒక విలేఖరి ప్రస్తావించగా, శ్రీ సంజీవరెడ్డి అలాంటి భయమేమీ రాష్ట్ర ప్రజలు పడవలసిన పనిలేదనీ, ఎలాంటి ప్రమాదాన్నయినాఎదుర్కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన సన్నాహాలు చేస్తున్నదనీ వాకుచ్చారు.

ఆంధ్రునికి రాష్ట్రపతి పోలీసు మెడల్స్

న్యూఢిల్లీ, జనవరి 22— ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు, విధి నిర్వహణలో అత్యంత అభినివేశాన్ని నిరతినీ కనుపరచినందులకుగాను రాష్ట్రపతి ప్రసాదించిన పోలీస్ మెడల్స్ వివరాలు నేడు భారత ప్రభుత్వ అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసుకు చెందిన జమేదార్ జవన్‌సింగ్ ఆ మెడల్ గ్రహీతలలో ఒకరు. మరొకరు సరిహద్దు రక్షణ సిబ్బంది (బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్)కి చెందిన కుమార్ చక్రవర్తి.

హైదరాబాద్ రేడియో ప్రత్యేక ప్రసారం

హైదరాబాద్, జనవరి 22 :— లాలా లజపత్‌రాయి జన్మ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రేడియో కేంద్రం వారు జనవరి 27 వ తేదీరాత్రి 8—30 గంటలకు శ్రీ డి. కె. సేన్‌గుప్తా రచించిన ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఢిల్లీనుంచి రిలే చేస్తారు.

పొగాకు కార్మికుల పరిస్థితిపై దర్యాప్తు

: x :

ఆంధ్ర ప్రభుత్వంచే విచారణ సంఘ నియామకం

హైదరాబాద్, జనవరి 22:— రాష్ట్రం మొత్తంపై పొగాకు పరిశ్రమలలోని (బీడీ పరిశ్రమలతో సహా) పనివారి పరిస్థితులనుగూర్చి దర్యాప్తు చేసేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించినది.

కమిటీ సభ్యులు ఈ దిగువ విషయాలపై ప్రభుత్వానికి అవసరమైన సలహాలు ఇస్తారు.

ప్రస్తుతం అమలులో ఉన్న కూలిరేట్లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించిన అనంతరం నిర్ణయించబడిన రేట్లలో మార్పు చేయవలసిన అవసరం ఉంటే ఆ విషయాన్ని సూచించటం, (2) నిర్ణయించబడి ఉన్న రేట్లను ఎంతవరకు సవరించాలనే విషయంతో పాటు కార్మికులలో ఎవరికి ఆ సవరణరేట్లు వర్తింపచేయాలనే విషయాన్ని సూచించటం, (3) కార్మికుల వర్గీకరణ పద్ధతిని సవరించవలసిన అవసరాన్ని, లేదా కొత్త వర్గాలను చేర్చటం, లేదా కార్మికులలో కొన్ని వర్గాలవారిని 'ప్రమోట్' చేయవలసిన అవసరాన్ని గూర్చి సూచించటం, (4) రేట్ల సవరణకు సంబంధించిన ఇతర విషయాలు ఏవైనా ఉంటే వాటిని సూచించటం.

అర్థిక, గణాంక శాఖా డైరెక్టర్ అధ్యక్షతన ఏర్పరచబడిన ఈ కమిటీలో ప్రభుత్వ ప్రతినిధులతోపాటు పొగాకు పరిశ్రమకు సంబంధించిన యజమానులు, కార్మికుల ప్రతినిధులు కూడ ఉన్నారు.

కమిటీ తన రిపోర్టును రెండు నెలల్లో సమర్పించగలదు.

అఖిలభారత రాష్ట్ర ఉద్యోగుల గోష్ఠి

మంత్రి లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతను జనవరి 24 న

హైదరాబాదు, జనవరి 20:— అఖిలభారత రాష్ట్ర ఉద్యోగుల మహాసభ సందర్భంగా జనవరి 24 వ తేదీన గాంధీ భవనంలో సాయంత్రం 5 గంటలకు జరిగే గోష్ఠికి లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారు. ప్రభుత్వోద్యోగులు, ప్రాథమిక హక్కులు అనే విషయాలపై సమాలోచన సాగుతుంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. వి. సుబ్బారావు, శాసనసభ సభ్యుడు శ్రీ గోపాలరావు ఎక్బోటే, శ్రీ. టి. లక్ష్మయ్య, శ్రీ ఎస్. వి. కొండపి—మొదలైనవారు సమాలోచనలో పాల్గొంటారు.

మూడురోజులపాటు జరిగే యీ సభా కార్యక్రమంలో మూడు ప్రతినిధి సమావేశాలూ, ప్రతిరోజూ సాయంత్రం వినోద కార్యక్రమాలూ కూడా వుంటాయి. మొదటిరోజు (23 వ తేదీ) కార్యక్రమంలో శ్రీ నటరాజ రామకృష్ణ శిష్యురాండ్రు కుమారి సుమతి, కుమారి ఉమల భరత నాట్యం కూడా వుంటుంది.

నర్సరావుపేట నూనెమిల్లులో కార్మికుల సమ్మె

హైదరాబాద్, జనవరి 22:— గుంటూరు జిల్లాలో నర్సరావుపేటలోని ఒక నూనెమిల్లులో పనిచేస్తున్న 37 మంది కార్మికులు బన్నం రాఘవులు మేస్త్రీ అనే తోటి కార్మికుని ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేసినందుకు నిరసనగా నిన్నటి దినం సమ్మెచేసినట్టు తెలుస్తున్నది.

కాళహస్తీశ్వరాలయ గోపురం మరమ్మతు పని ప్రారంభం

కాళహస్తి, జనవరి 20:— శ్రీ కాళహస్తీశ్వరాలయ పెద్దగోపురానికి మరమ్మతు పనిని ప్రభుత్వం మంజూరు చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఏ. బలరాంరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

పెద్దాపురం ఆర్యవైశ్య సేవాసంఘం

పెద్దాపురం, జనవరి 21— పెద్దాపురం ఆర్యవైశ్య సేవాసంఘం కార్యనిర్వాహక వర్గం 17 న సమావేశమై అమ్మకం పన్ను చట్టానికి ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టిన సవరణ బిల్లు వెంటనే ఉపసంహరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

రైలు క్రింద పడి దుర్మరణం

వనపర్తి సమీపంలో సంఘటన

హైదరాబాద్, జనవరి 22:— వనపర్తి స్టేషను ప్రాంతంలో మొన్న బుధవారం సాయంత్రం 50 సంవత్సరాల వయసు కలిగిన గుర్తుతెలియని ఒకవ్యక్తి ప్యాసింజరు ట్రెయిను క్రింద పడి దుర్మరణం పాలైనాడు. అతడు బధిరుడేకాక, పిచ్చివాడని కూడాతెలుస్తున్నదిరైలుపట్టాలవిగాదనడుస్తూవచ్చే ట్రెయిన్‌నువానక దాని చక్రాలక్రింద పడి వెంటనే మరణించాడు.

ఈ సంఘటన ఫలితంగా ట్రెయిను కొంతసేపు నిలిపివేయబడింది.

కాజీపేట, వరంగల్ స్టేషనుల మధ్యకూడా జనవరి 19 వ తేదీ రాత్రి ఇదేపరిస్థితుల్లో పడి వయస్సుద్దైన ఒకవ్యక్తి ట్రెయిను క్రింద పడి చనిపోయినట్టు వార్తలు వచ్చాయి.

పోలీసులు ఈ సంఘటనలపై దర్యాప్తు జరుపుతున్నారు.

హైదరాబాదులో తెలుగు సినిమాలు

పెంపొందించాలని ఆంధ్ర ఫిలిం ఛేంబర్ నివేదిక

మద్రాసు/ జనవరి 22:— 1959 లో విడుదలైన తెలుగు చిత్రాల మొత్తం 44 అనీ, వాటిలో 10 పౌరాణికాలు, 15 సాంఘికాలు, 2 అనుసరణలూ, 15 జానపదాలూ, 2 సమస్యాచిత్రాలూ అని ఆంధ్రా ఫిలిం ఛేంబర్ నివేదికలో పేర్కొనబడింది.

హైదరాబాద్ ప్రాంతంలో తెలుగు చిత్రాలకంటె హిందీ చిత్రాలకు ఎక్కువ ఆదాయం వస్తోందనీ, హైదరాబాద్ థియేటర్లు సంవత్సరం పొడుగునా హిందీచిత్రాలతో నిండివుండుటచేత, బొంబాయిలోవలె, ఇక్కడ కూడా ఏడాదిలో మూడోవంతు రోజులు తప్పనిసరిగా ప్రాంతీయభాషా చిత్రాలే ప్రదర్శించే నిర్బంధం ప్రవేశపెట్టవలసిన అవసరం వుందని ఈ నివేదిక సూచించింది.

బాపట్ల సర్కిల్‌లో 707 స్కూళ్లు ప్రభుత్వ పరం

బాపట్ల, జనవరి 21:— బాపట్ల సర్కిల్‌లోగల 893 ప్రాథమిక పాఠశాలలలో (ప్రయివేటు మేనేజిమెంటులోనున్న) 707 పాఠశాలలు యిప్పటికి అప్పగించబడినవి. మరి 44 స్కూళ్ల మేనేజర్లు ప్రభుత్వానికి స్కూళ్లను అప్పగించుటకు ఒప్పుకొని యున్నారు. వాటిని ప్రభుత్వం తీసికొనుచున్నది. ఈ సంవత్సరం, ఫిబ్రవరి ఆఖరుకు మరి 60 స్కూళ్లు ప్రభుత్వానికి స్వాధీనం చేయబడగలవని అధికారులు భావిస్తున్నారు.

ప్రత్యేక టెలిఫోను నంబరు 36

కలకత్తా క్రికెట్ స్కోరును తెలిసికొనేందుకు ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 21— శనివారంనుంచి ప్రారంభమయ్యే కలకత్తా క్రికెట్, స్కోర్‌ను తెలుసుకొనేందుకుగాను టెలిఫోనుగలవారి సౌకర్యార్థం, టెలిఫోను డివిజనల్ ఇంజనీరు శ్రీ టి. వి. బాలసుబ్రహ్మణ్యన్ ఒక ప్రత్యేక సంఖ్య '36' ను ప్రవేశపెట్టారు. టెస్టుపోటీ కాలంలో ఈ సంఖకు ఫోనుచేసి క్రికెట్ స్కోరును తెలిసికోవచ్చును.

రేడియో

జనవరి 25, సోమవారం

విజయవాడ 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ ఎ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా. మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 అందుకూరి యజ్ఞనారాయణ శాస్త్రి: వయొలిన్, 1—30 లలిత సంగీతం, ఆర్. బాలసరస్వతి, 1—50 తె. వా., 3—30 శ్రోతలు కోరిన పాటలు, 4—15 వాతావరణ సూచన. సాయంత్రము : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రిలే), 7—45 హైదరాబాద్ వలె, 9—00 ఆం. వా., 9—30 'జాతీయ కవి సమ్మేళనము', 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం : 6—30 సుప్రభాత్, 6—35 కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 జియా ఉల్‌హసన్: సితార్, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందుస్థానీ సంగీతపాఠం. మధ్యాహ్నము : 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1—00 పి. సోమేశ్వరరావు: వీణ, 1—30 జియా ఉల్‌హసన్ : సితార్, 1—50 తె. వా., 2—00 వేణువు : నిలయ విద్వాంసుడు, 2—10 ఉ. వా., 2—20 పిల్లలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన. సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో వినోద కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 ఘజల్, 7—45 హైదరాబాద్ బి వలె, 8—30 ఢిల్లీనుండి రిలే, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 జాతీయ కవిసమ్మేళనము, 11—00 వాతావరణ సూచన.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వలె, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వేణువు: నిలయ విద్వాంసుడు, 2—20 పి. సోమేశ్వరరావు: వీణ, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం : 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 7—45 టి. టి. సీత, నేతి శ్రీరామశర్మ: వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం, 9—00 హైదరాబాద్ ఎ వలె, 9—15 ఎస్. వెంకట గోపాలం: లలిత్ సంగీత్, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయము : 6—55 మంగళవాద్యము 7—15 త. వా., 7—30 సి. సరోజ, సి., లలిత, 8—00 మధుర గీతం. మధ్యాహ్నం 1—30 గానమంజరి, 1—40 హి. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా., 2—40 వాతావరణ సూచన. సాయంత్రం : 5—30 తంజావూర్ సి. లక్ష్మన్: వీణ, 7—15 త. వా., 7—50 వాద్య సంగీతం, 8—00 తిరువారూర్ ఎస్. కాంతిమతి, 9—00 కదంబం, 9—15 హిందీ పాఠం, నిర్వహణ: పి. జయరామన్, 9—30 'జాతీయ కవి సమ్మేళనము' రేడియో నివేదిక, వివిధకవుల రచనల తమిళ అనువాదం, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం : 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 త. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 అం. వా.. మధ్యాహ్నము : 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—30 ఆం: వా., 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, 2—10మద్రాస్ ఎ వలె. సాయంత్రము: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లము) 6—00 అం. వా., 6—05 మద్రాస్ ఎ వలె, 6—15 'పళరుం తమిళగం' రూపకం (తమిళం) రచన: ఉమా చంద్రన్, 6—30 ఎ. ఎస్. అనంత గోపాలన్, మాకేలరా విచారము— రవి చంద్రిక (ఆది) ఎందుకు దయరాదు—తోడి (మిశ్రచాపు) సదాపాలయ—మోహన (ఆది), 7—00 త. వా., 7—15 సంగీత మాల. 7—30 సుబ్రహ్మణ్య భారతి కీర్తనలు: కె. శ్రీనివాసన్, 7—50 'నమదు తపాల్‌పెట్టి' 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—మద్రాస్ ఎ వలె, 9—00 అం. వా., 9 అక్కా—చెల్లెలు, నాటిక,, తమిళ ఎన్. బి. బాబు, అనుసరణ: జి. 9—30 జాతీయ కవి సమ్మేళనము నివేదిక వివిధ ప్రాంతాల కవుల రచనల అనువాదం, 11—00

హిందూస్తానీ

హై హైదరాబాద్ రాత్రి 9—30 వస్త సంగీతకచేరీ కార్య బసవరాజగురు (గా జి. ఎస్. ఖాన్. ఎ గార్డెన్సులోని జ టుచేస్తారు.

కృ

కృష్ణానది గంటలకు 4.5

మా 77 వ బ్రాంచి
చామరాజ్ పేట-బెంగుళూరు బ్రాంచి
భారతప్రభుత్వ ఆర్థికమంత్రి
గౌ॥ శ్రీ మొరార్జీ ఆర్. దేశాయ్
గారిచే
16—1—60 తేదీ ప్రారంభింపబడింది
భద్రతకు, సర్వీసుకు మరొక కేంద్రం బెంగుళూరు సిటీలో 6 వ బ్రాంచి
ఈబ్రాంచిలో సేఫ్ డిపాజిట్ లాకర్లు లభించును
కెనరా బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితము 1906)
—:ఇంకను ఎక్కువమందికి సేవచేయడానికి ఎక్కువ బ్రాంచీలు:—

ఇపుడు ఇండియాలో చేయబడుతున్నది

ప్రింటెడ్ సర్క్యూట్‌తో
పశ్చిమ జర్మనీ Metz సహకార సహాయముతో
హెచ్‌ఐ - ఎఫ్ఐ శ్రీపొడక్షనుకు డిజైను చేయబడింది.
వివిధ బాస్ అండ్ ట్రిబుల్ కంట్రోల్స్‌తో అనేక రకాల సౌండ్ కరక్షన్
టేప్ రికార్డరుకు డయోడ్ కనెక్షన్
ఫాన్‌షైప్ ట్యూనింగ్ ఇండికేటరు
6 వాల్వులు - 5 స్ప్రెడ్ బాండ్స్
పూర్తిగా క్లైమెటైజ్ చేయబడింది.
Trade Enquiries Solicited
Sole Distributors METRO MUSICS
545, Kalbadevi Road, Bombay-2. GRAM. METMUSICS, Bombay-2.

చంద్రికా సబ్బు
(ఔషధీకృతము అండ్ టాయిలెట్)
ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు
అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎర్రిమచ్చా, చుండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. ప్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.
పెద్దస్టోరు లన్నిటిలోనూ దొరకును.
తయారుచేసినవారు:—
ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.

నూవో షర్ట్

ఇంటర్‌లాక్ బనియనులు
కిమా నిటింగ్ కంపెనీ తిరుపూర్.
విజయవాడలో మా స్టాకిస్టు : శ్రీ కొప్పురావూరి శోభనాచలం, విజయవాడ.



ఈరోడ్ చేనేత పారిశ్రామికుల కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
(శే. 1216) ఈరోడ్డు.
శ్రీ ఎస్. జగన్నాథన్, ప్రెసిడెంటు

నరాలుబలహీనమైతే అంతానశించినట్టే
* దురదృష్టం
* విచారం
* యెక్కువ పని
* దీర్ఘకాలపు అజీర్ణం
ఇవి నరముల బలహీనతకు సాధారణ కారణములు
* మతిమరుపు
* భయోత్పాతం
* భ్రమ
* ఆత్మహత్యా ఆలోచనలు
* విభ్రాంతి
దాని భయంకర ఫలితాలు.
మీరు బలహీనతతో బాధపడుతుంటే స్వయముగా గాని పోస్టుద్వారా గాని వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి
NAVRATNA KALPA PHARMACY, Jullundur City (India). 66.

డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి
1. భారతీయ తత్వశాస్త్రము 5 భాగాలు సెట్టు రు. 25/—
2. భగవద్గీత 500 పుటలు రు. 5/—
3. నా సత్యాన్వేషణ రు. 2/—
బి. వి. అండ్ సన్సు
రామారావుపేట, కాకినాడ.

కడపజిల్లా పశు ప్రదర్శనము

ఆంధ్ర ప్రదేశ్ పశుపోషణ శాఖవారి ఆధ్వర్యమున 1960 జనవరి 30, 31 వ తేదీలలో ఖాజీపేటలో జరుగును.

అన్ని జాతుల పశుగణములును ప్రదర్శనములో పాల్గొనవచ్చును.

డాక్టరు పఠాన్‌షా అలమ్‌ఖాన్
జి. యం. వి. సి.
పశు ప్రదర్శన కమిటీ తరపున
జిల్లా వెటరెనరి ఆఫీసరు, కడప.

సౌఖ్యానికి చౌతండి
ఛాంపియన్ బనియన్‌లు

ఐరన్ పైపులు 6''
జపానీస్-బ్లాక్ 'బి' క్లాసు (తెడ్స్), కప్లింగ్సు - సీంలెస్ - బి. ఎస్. ఎస్. 1387/47 - తో లభించును. కొత్త స్టాకు. అడుగు రు 8-25.
KAILASH AGENCIES,
1/9, Murugappa Achari Street,
Triplicane, MADRAS-5.
Phone: 21904. Grams: Summerland.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 23:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు. 145.00
ఇండియన్ ఇనుము	రు. 22.04
బంగారం (వాయిదా)	రు. 132.81
వెండి (వాయిదా)	రు. 214.69
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు. 757.00
ఆముదాలు (మే)	రు. 144.12
వేరుశనగ (ఫిబ్రవరి)	రు. 209.25
లిన్‌సీడ్ (మే)	రు. 34.69
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు. 150.50
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)	22.31

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 23:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	205.00 నుండి 206.00
పీనట్	201.00 నుండి 202.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్	
3% ఎస్. ఎస్. ఏ. రెడీ	378.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలునూనె	
(500పౌనులబారువ)	320-00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్రిలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోన్	41—00
వేరుసెనగపిట్టు (160 పౌనుల బస్తా)	26—75

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 23:—

సావరిన్ (చిల్లర ధర)	86-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	136-6-0
మూసా బంగారంరెడీ (తులం)	134-8-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	217-8-0
,, (చిల్లర ధర 1 తులం)	2-3-6

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 23:—

	రూ. న.పై.
బంగారం మూసా	132.83
సావరిన్	85.00
వెండి 100 తు.	212.00
వెండి 1 తు.	2.15

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 23:—

బంగారం రెడీ	రు 134—0—0
,, ఫ్యార్డు	132—12—0
వెండి రెడీ	214—10—0
,, ఫ్యార్డు	215—0—0
సావరిన్	83—4—0

మద్రాసు, జనవరి 22:—

రైల్వే కార్మికుల హర్షధ్వానాలమధ్య పెరంబూరు ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో నిర్మింపబడిన 1,000 వ రైలుపెట్టెకు కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కాళేశ్వరరావుగారి బహుముఖ సేవ

హైదరాబాద్‌లో జరిగిన 80 వ జన్మదినోత్సవ సభలో పలువురు ప్రముఖుల ప్రశంస

హైదరాబాద్, జనవరి 22:—

ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి 80 వ జన్మదినోత్సవ సందర్భంలో నేడు యిక్కడ జరిగిన సభలో లోక్‌సభ స్పీకర్ శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్, ఇతర నాయకులు శ్రీ కాళేశ్వరరావుగారు దేశానికి చేసిన సేవలను, త్యాగాలను కీర్తిస్తూ దీర్ఘ ఆయురారోగ్యాలను పొందాలని తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

ఈ ఉత్సవాన్ని అంజుమాన్ తరాకీ ఉర్దూ, ఇతర అనుబంధ సంస్థల తరఫున యిక్కడ ఉర్దూ హాలులో ఏర్పాటు చేశారు.

శ్రీ అయ్యంగార్ ఈ ఉత్సవం సందర్భంలో రెండు గ్రంథాలకు ఆవిష్కరణోత్సవం జరిపారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్ తన ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు:

"ఆంధ్ర నాయకులలో శ్రీ కాళేశ్వరరావుగారితో సాటిరాగలవారు చాల కొద్దిమందిమాత్రమే వున్నారు. ఆయన 1921 లో మహాత్మాగాంధీ పిలుపు నందుకుని విశేషంగా ధనాన్ని ఆర్జిస్తున్న న్యాయవాద వృత్తిని పరిత్యజించి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రవేశించారు. అనాటినుంచి ఆయన దేశానికి సేవ చేస్తున్నారు. స్వాతంత్ర్య సమరం జరిగిన రోజులలో ఆయన చరిత్రాత్మకమైన సంఘటనల నన్నింటిలో పాల్గొన్నారు. పెక్కుసార్లు జెయిలుకు వెళ్లారు. హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణంలో ఆయన కృషి అనన్యం.

"సాంఘిక సంస్కరణోద్యమంలో, సాహిత్య రంగంలో శ్రీ కాళేశ్వరరావుగారు గొప్ప సేవ చేశారు. ఆయన పండితులు. పెక్కు గ్రంథాలను రచించారు. ఉర్దూ భాషకు సముచితస్థానాన్ని కల్పించే విషయమై ముస్లింలలోగల భయ సందేహాలను తొలగిం ఉర్దూ అభివృద్ధికి ఆయన నిరుపమాన కృషి చేశారు."

పిమ్మట శ్రీ అయ్యంగార్ తెలుగులో డాక్టర్ ఎస్. బాలకృష్ణ రచించిన "ఏర్త్", అడ్వకేట్ శ్రీ కె.రంగాచార్యులు వ్రాసిన "శ్రీకృష్ణదేవరాయలు" అను గ్రంథాలకు ఆవిష్కరణోత్సవం జరిపారు.

ఈ గ్రంథాలు రెండింటిని తెలుగు ఉర్దూ చరిత్ర, విజ్ఞానశాస్త్ర పరిషత్తువారు ప్రచురించారు.

తెలుగు, ఉర్దూ చరిత్ర, విజ్ఞానశాస్త్ర పరిషత్తు నిర్మాణాన్ని శ్రీ అయ్యంగార్ ప్రశంసించారు.

రెండుభాషల ప్రజలను సమైక్య పరచడానికి ఈ సంస్థ తోడ్పడగలదని ఆశిస్తున్నానని ఆయన చెప్పారు. హిందూస్థానీ విషయమై అనవసరమైన వివాదాలను తొలగించడానికి దోహదమివ్వగలదని కూడ ఆయన అన్నారు. హిందీ, ఉర్దూలు రెండూ దాదాపు ఒక్కటేననీ, లిపి వివాదంకూడ పరిష్కారం కావాలని ఆయన పేర్కొన్నారు.

ఉర్దూను అభివృద్ధి పరచడం ద్వారా, ముస్లిం సోదరులతో మైత్రీ భావాన్ని పెంపొందించడం ద్వారా ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య సన్నిహిత సంబంధాలు అభివృద్ధి కావడానికి తోడ్పడినారని ఆయన అన్నారు.

ఈ ఉత్సవం సందర్భంలో శ్రీ కాళేశ్వరరావుగారికి చందనపు చేతికర్రను శ్రీ అయ్యంగార్ బహూకరించారు.

గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, లెజిస్లేటివ్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు, నవాబ్ మెహదీ నవాజ్‌జంగ్,తదితరులు శ్రీ కాళేశ్వరరావుగారు దేశానికి చేసిన సేవలను, త్యాగాలను కీర్తిస్తూ ఆయన దీర్ఘ ఆయురారోగ్యాలను పొందాలని తమ శుభాకాంక్షలను అందజేశారు.

శ్రీ కాళేశ్వరరావుగారు తనకు జరిగిన సన్మానానికి సమాధాన మిస్తూ ఉర్దూ మాట్లాడే ప్రజలు ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేయడం అమిత సంతోషదాయకమని పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ ప్రజలకు సహజీవనం జరపడం సముచితమనీ, హైదరాబాద్ రాజధానిగా ఐక్య ఆంధ్రరాష్ట్రం అవతరణతో ఆంధ్రను, దక్కన్‌ను పరిపాలించిన హిందూ, ముస్లిం రాజులు ఉభయుల గుణగణాలకు, సంస్కృతికి తాము వారసుల మైనామని శ్రీ కాళేశ్వరరావుగారు పేర్కొన్నారు.

తన జీవితంలో మిగిలిన భాగాన్ని తెలుగు, ఉర్దూ భాషలకు సేవచేయడానికి వినియోగించగలననీ, తెలుగు చరిత్ర, విజ్ఞానశాస్త్ర పరిషత్తును తెలుగు—ఉర్దూ చరిత్ర, విజ్ఞానశాస్త్ర పరిషత్తుగా ఇటీవల మార్చడం అత్యంత ముదావహమనీ శ్రీ కాళేశ్వరరావుగారు తెలిపారు.

ఉర్దూ మహాకవి ఇక్బాల్ రచించిన తరానా అనే ప్రసిద్ధ గేయాన్ని శ్రీ ఎం. ఏ. రవూఫ్ గానం చేయడంతో ఉత్సవం ప్రారంభమైంది. కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసాచారి పరిషత్తు గురించి నివేదికను సమర్పించారు. శ్రీ అబిద్‌హసన్ వందన సమర్పణ కావించారు.

జనవరి 20 వ తేదీన సోవియట్ అధ్యక్షుడు శ్రీ క్లిమెంట్ ఎఫమోవిచ్ వోరొషిలోవ్ భారతదేశాన్ని సందర్శించేందుకు న్యూ ఢిల్లీ విచ్చేసిన సందర్భంలో విమానాశ్రయంనుండి రాష్ట్రపతి భవనంవరకూ మార్గంలో ప్రజల అభినందనలు స్వీకరిస్తున్న దృశ్యం

సంస్కృత విశ్వ విద్యాలయం 1963 నాటికి ప్రారంభం

రాజమండ్రిలో స్వామి వివేకానంద జన్మదినోత్సవంలో స్వామి జైత్రానంద వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) రాజమండ్రి, జనవరి, 22:—

స్వామి వివేకానంద మహాదాశయాలలో ఒకటైన సంస్కృత విశ్వవిద్యాలయం 1963 సంవత్సరంనాటికి ప్రారంభించుటకు పనులన్నీ పూర్తి అయాయని స్వామి జైత్రానంద ఇక్కడ వివేకానంద జన్మదినోత్సవంలో వెల్లడి చేశారు.

స్వామి వివేకానందుని 98 వ జన్మదినోత్సవం యిక్కడ రామకృష్ణమఠం ఆధ్వర్యాన నిన్న జయప్రదంగా జరిగింది. ఉదయం రామకృష్ణ మఠములో స్వామి నిర్వికల్పానంద మఠ సాంప్రదాయానుసారం పూజలు, హోమాలు, ఆరాత్రికము జరిపారు. రామకృష్ణ సేవాసమితివారుకూడా పుదయము పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.

ఈ సందర్భంగా సాయంకాలం రామకృష్ణ సేవా సమితిలో లోకసభా సభ్యుడు డాక్టరు డి. యస్. రాజుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. డాక్టరు రాజుగారు ప్రసంగిస్తూ వివేకానందులు మహాపురుషుడని, పూర్ణపురుషుడని వారు స్థాపించిన రామకృష్ణ మఠం ఒక్క భారత దేశంలోనే గాక దేశదేశాంతరాలలో క్రమాభివృద్ధి గాంచుతూ ఆధ్యాత్మిక చింతనా పరులకు ఆత్మజ్ఞానాన్ని, పీడిత ప్రజలకు అవసరమైన సేవను చేస్తున్నదని చెప్పారు.

స్వామి జైత్రానంద తమ పుపన్యాసంలో వివేకానందుని జీవిత విశేషాలను, ఆదర్శాలను గూర్చి విపులంగా చెబుతూ వారి మహదాశయాలలో ఒకటైన స్త్రీలకు ప్రత్యేకమఠం ఆచరణలోకి వచ్చిందని, మరొక ఆశయమైన సంస్కృత విశ్వవిద్యాలయం 1963 సంవత్సరంనాటికి ప్రారంభించుటకు పనులన్నీ పూర్తి అయ్యాయని చెప్పారు.

ప్రభుత్వ కళాశాల ఆంగ్ల పుపన్యాసకుడు శ్రీ ఏ. వి. చలపతిరావు ప్రసంగిస్తూ శాస్త్రం, విజ్ఞానం యీ రోజుల్లో యెంత పురోగమించినా పరిశోధనలు యెన్ని జరిగినా భగవంతుడున్నాడనే విషయాన్ని కాదని యే శాస్త్రవేత్తా అనలేదని ప్రపంచంలో మనం యెదుర్కొనే అనేక కష్టాలలో రామకృష్ణ పరమహంస, వివేకానందుల దివ్య సందేశాలను స్మరిస్తే మనస్సుకు సాంత్వన కలుగుతుందని చెప్పారు. స్వామి వివేకానంద వాజ్మయాన్నిలంగీకరించకకష్టదశలోనున్న మానవుని సేవించుట ద్వారానే ముక్తి కలుగుతుందని చెప్పారని కూడా శ్రీ చలపతిరావు అన్నారు. డాక్టరు పిలకా దీక్షితులుగారు పై రెండు పుపన్యాసాలను తెలుగులోకి అనువదించారు.

మహాభారత వ్యాఖ్యాత శ్రీ పురాణంపండ రామమూర్తి తను ప్రసంగంలో సత్యనిష్ఠ, ధర్మమార్గానుసరణ, నీతి తమ నిత్య జీవితంలో లేని వారు యెంత పరమేశ్వర ధ్యానం చేసినా ప్రయోజనం లేదనే సంగతి వివేకానందుని దివ్య సందేశంలో స్పష్టమవుతుందని అన్నారు.

శ్రీ ఏళ్లబండి తాతారావు శ్రీకృష్ణుని లీలలను గురించి హరికథా కాలక్షేపం చేశారు.

రక్షక భటునిపై దండెత్తిన మహిళ

వికారాబాదులో సంఘటన

హైదరాబాద్, జనవరి 22:—

వికారాబాద్‌లో ఇటీవల మణెమ్మ అనే ఒక నడివయస్కురాలు రాత్రివేళ కాపలా డ్యూటీలో ఉన్న ఒక పోలీసుపై తిరగబడి అతన్ని కొట్టి హింసించినట్లు నేటిదినం ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి ఒక వార్త తెలియవచ్చినది.

మాజీ నేరస్తురాలుగా చెప్పబడుతున్న ఆ స్త్రీ పోలీసుపై తిరగబడిన సమయంలో బాగా త్రప్ప త్రాగి ఉన్నదట. పోలీసు ఆమెను అటకాయించగా ఇద్దరిమధ్యా ఘర్షణ జరిగి ఆ సందర్భంలో అతనికి గాయాలు తగిలినట్లు కూడా తెలుస్తున్నది.

స్థానిక పోలీసులు ఆమెపై కేసు రిజిస్టర్ చేసి విచారణ ప్రారంభించారు.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం

నల్లగొండ జిల్లానుంచి 64 మంది రైతుల యాత్ర

హైదరాబాద్, జనవరి 22—

ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనానికి పంపడానికిగాను నల్లగొండజిల్లాపరిషత్తువారు 64 మంది రైతులను ఎన్నిక చేశారు. జిల్లాలోని వివిధ సంచాయత్ సమితుల నుంచి నాన్‌బ్లాక్ ప్రాంతాలనుంచి వారిని ఎన్నుకొనటం జరిగింది.

వారితోపాటు ఒక బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి, వ్యవసాయవిస్తరణాధికారి, ఐదుగురు సమాజవికాస కార్యకర్తలుకూడాఎన్నుకొనబడ్డారు. నారాయణపూర్ బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ జి. ఎన్. ఎస్. స్వామి,హుజూర్‌నగర్ వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ వి. రాఘవరెడ్డి గార్లు రైతులకు నాయకత్వం వహించి, వారిని తమవెంట తీసుకు వెడతారు ఫిబ్రవరి మొదటివారంలో వారు ఢిల్లీ బయలుదేరుతారు అని తెలుస్తోంది.

అమ్మకపుపన్ను విధింపు

హైకోర్టులో అర్జీదాఖలు

హైదరాబాద్, జనవరి 11:—

హైదరాబాద్ నివాసి ద్వారకదాస్ ముకుందదాస్ పెట్టుకున్న అర్జీనిఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీశేషాచలపతి నేడు దాఖలుచేసుకున్నారు. హైదరాబాదు సాధారణ అమ్మకపు పన్నుచట్టంక్రింద అమ్మకపుపన్ను ఉద్యోగులు ఇచ్చిన ఉత్తర్వుపైన యీఅర్జీ పెట్టుకున్నారు.

నిజాంవద్దనుంచి నగలను కొనవానికిగాను ఏర్పడిన మురళీలాల్ ద్వారకదాస్ కంపెనీలో అర్జీదారు ఒక సభ్యుడు. దాదాపు తొమ్మిదిలక్షల రూపాయల విలువగల నగలను నిజాంవద్దనుంచి ఈ కంపెనీ కొనుక్కుంది. ఈ కంపెనీ రద్దయిన పిమ్మట నగలను కంపెనీసభ్యులు పంచుకున్నారు. ఈ కంపెనీ మొత్తపు కొనుగోలుపైన అర్జీదారు అమ్మకపుపన్ను చెల్లించాలని అధికారులునిర్ణయించి ఉత్తర్వు జారీ చేశారు.

హైదరాబాద్ సాధారణ అమ్మకపుపన్నుచట్టంక్రింద తనకు భాగంక్రింద వచ్చిన నగలు చేరవనీ, అదీగాక, కంపెనీకొన్న మొత్తపు కొనుగోలుపై పన్ను విధించటం చట్టవిరుద్ధమనీ అర్జీదారు వాదం.

న్యాయమూర్తి అర్జీ దాఖలుచేసుకుని, ప్రతివాదికి నోటీసు జారీచేయవలసిందిగా ఉత్తర్వు యిచ్చారు.

శ్రీయుతులు గోపాలరావు ఎక్బోటే, తేజ్‌రాజ్ కపూర్, లక్ష్మీదేవి, అర్జీదారు తరుపున వాదించారు.

కామారెడ్డివద్ద జరిగిన విమాన ప్రమాదం

అధికారికంగా చేరిన వివరాలు

హైదరాబాద్, జనవరి 23:—

నిన్న హైదరాబాదు బేగంపేట విమానాశ్రయంనుండి నాగపూరుకు బయలుదేరిన భారత ఎయిర్ సర్వేవారి డూమిని విమానానికి సంభవించిన ప్రమాదంలో విమానంలో వున్న ముగ్గురు మరణించారు. ఇంకెవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదని అధికారికంగా జారీ చేయబడిన సమాచారాన్ని అనుసరించి తెలుస్తోంది.

మరణించిన ముగ్గురు, పైలట్ శ్రీ ఉమీద్ సింగు, కెమెరామన్, శ్రీ దత్తాచౌదరీ, మెకానిక్, శ్రీ అబిద్ హుస్సేన్. వారి అవశేషాలను శవ పరీక్షలకు దహన సంస్కారాలకు ఇవ్వాళ ఉదయం కామారెడ్డికి తీసుకొని వచ్చారు. దహనసంస్కారాలకుగాను పైలట్ శ్రీ ఉమీద్‌సింగు శవాన్ని హైదరాబాదుకు తీసుకువస్తారు.

నిన్న బేగంపేట విమానాశ్రయంనుండి నాగపూరుకు బయలుదేరిన ఈ సర్వే విమానానికి 80 మైళ్ల లోపుననే ప్రమాదం సంభవించింది. ఈ విమానం కామారెడ్డికి 27 మైళ్ల దూరంలో గల సోమవారంపేట ప్రాంతంలోని దట్టమైన అడవులలో కూలిపోయింది.

ఆ అరణ్యప్రాంతాల సమీపంలో నివసిస్తున్న లంబాడీ తండావలన ఈ ప్రమాదానికి సంబంధించిన ప్రథమవార్తలు అందాయి.

ఈ ప్రమాదానికి సంబంధించిన సమాచారం నిన్న మధ్యాహ్నం తనకు చేరిన వెంటనే బేగంపేట విమానాశ్రయ అధికారి అవసరమైన వైద్య సహాయాన్ని తీసుకొని ఆప్రదేశానికి బయలుదేరి వెళ్లారు.

బోధన్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు కామారెడ్డి సబిన్‌స్పెక్టరు తదితర పోలీసు అధికారులు ఆప్రదేశానికి వెళ్లారు.

ప్రమాదం సంభవించిన ప్రదేశాన్ని చేరేందుకుగాను, సహాయకదళాలు ఏడుమైళ్ళ దూరం దట్టమైన అడవులగుండా ప్రయాణించవలసి వచ్చింది. విమానం పూర్తిగా చిన్నాభిన్నమై భస్మీపటలమైపోయింది. ఈ ప్రమాదంలో, విమానంలో వున్న ముగ్గురూ మరణించారు. పైలట్ శవం ఒక్కటిమాత్రం చెక్కు చెదరకుండాపుంది.

సహాయకదళం ఈ శవాలను, విమాన అవశేషాలను తీసుకొని ఇవ్వాళ ఉదయం కామారెడ్డికి చేరారు.

మరణించిన ముగ్గురు తప్ప ఈ ప్రమాదంలో మరెవరూ చిక్కుకొనలేదని పోలీసువారు తెలియజేశారు.

ఈ ప్రమాదంలో మరి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని వచ్చిన ప్రథమ సమాచారం సరియైనది కాదని తెలిసింది.

కొత్తపేట ప్రాంతంలో 144 సెక్షన్

విజయవాడ, జనవరి 22:—

ఒక పౌరుని హక్కుల సంరక్షణకుగాను ఈ పట్టణంలోని కొత్తపేట ప్రాంతంలో తాలూకా జాడిషియరీ రెండవతరగతి మేజిస్ట్రేటు శ్రీ జి. వెంకటేశ్వరరావు ఈరోజున 144 వ సెక్షన్ ప్రకటించారు.

కొత్తపేట ఆంజనేయవాగులో 150 చ. గ. స్థలం "బి" ఫారముక్రింద దాదాపు ఒక ఏడాదిక్రితం పౌతిన రాఘవులుకు మంజూరయింది. అక్కడ ఒకచిన్న గుడిసె వేసుకోవటం జరిగింది.

నిన్న రాఘవులు తనగుడిసె పైకప్పు తిరిగి వేసుకోబోతుండగా ఇరుగుపొరుగువారు కొందరు అటకాయించారని చెబుతున్నారు.

పోలీసులు ఈ సందర్భంగా రాజగిరి గురువులు నాగోతి పాపారావు, పామర్తి ఆదిశేషులు, ఓ. నరసింహం, గండు పాండురంగారావులను అరెస్టు చేశారు. ఈ ఉదయం బెయిలుమీద వారిని విముదల చేశారు.

రాఘవులు దాఖలుచేసిన అర్జీని పురస్కరించుకుని మేజిస్ట్రేటు 144 వ సెక్షన్ ఈఉదయం ప్రకటించారు. గురువులుకు, మరి 11 ప్రతివాదులకు నోటీసులు జారీచేశారు.

పోలీసు డిప్యూటీ సూపరెండెంటు శ్రీ టి. వెంకటరమణారెడ్డి, ఇనస్పెక్టరు శ్రీ ఎం. లక్ష్మయ్య, ఆ ప్రదేశానికి వెళ్ళినప్పుడు శ్రీ తమ్మిన పోతరాజు, శ్రీ బూరాడ సీతారాం అనేకమంది అనుయాయులతో ఉద్యోగులను చుట్టుముట్టారు. మున్సిపాలిటీ ఒక స్కూలుకు కేటాయించిన స్థలాన్ని రాఘవులు ఆక్రమించటం జరిగిందని శ్రీ పోతరాజు వివరించారు.

ఉల్చి పంచాయతీ ఉపఎన్నిక

అమ్మనబ్రోలు, జనవరి 21—

ఒంగోలు తాలూకా ఉల్చి పంచాయతీ రెండవవార్డు ఉపఎన్నిక 20—1—60 న జరిగినది. శ్రీ చుండు వెంకటశేషయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఆరంజి ఫ్రీస్టేట్ బొగ్గుగని ప్రమాదం

అందులో చిక్కుకున్నవారికై రక్షణ చర్యలు

కోలోబ్రూక్, జనవరి 22—

ఒక పెద్దరాయి విరిగిపడి ఇక్కడ ఒక బొగ్గుగని ద్వారం మూసుకుని పోగా ఆ బొగ్గుగనిలో గత 24 గంటలుగా చిక్కుకునివున్న నాలుగువందలమందిని సంరక్షించడంకోసం విశ్వప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ రాయి ప్రక్కనుంచి గనిలో ప్రవేశించి లోనున్నవారిని చేరడానికి రక్షణచర్యలు నిర్వహిస్తున్నారు. చేస్తున్న ప్రయత్నాలు యింతవరకు ఫలించలేదు.

గనిలో ఆరువందల అడుగుల లోతున నాలుగువందలమంది ఆఫ్రికావారు, ఆరుగురు యూరపియనులు చిక్కుకుని వున్నట్లు తాజా లెక్కలు తెలియచేస్తున్నాయి.

గనిలోనున్న తెల్లవారి కుటుంబీకులు తమవారు తమకు దక్కాలని ప్రార్థనలు చేస్తున్నారు. అక్కడ గుమికూడిన చాలామంది ఆఫ్రికావారు మాట్లాడేశాహాతుకూడాలేక కొయ్యబారిపోయినట్లు నిలబడి వున్నారు.

గనిలో చిక్కుబడివున్నవారిని రక్షించే ఆశ దాదాపు మృగ్యమని రక్షణచర్యలు నిర్వహిస్తున్నవారిలో చాలామంది విశ్వసిస్తున్నారు.

"వెంటిలేషన్"పంకా నొకదానిని ఇవాళ ప్రొద్దుపోయినవేళ తిరిగి ప్రారంభించడంతో గనిలో చిక్కుపడినవారినికాపాడడానికి కొత్తప్రయత్నాలు చేయ వీలుకలిగింది.

ఖమ్మం మార్కెట్టు

ఖమ్మం, జనవరి 18—

ఇటీవల ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు గారు స్థానిక మార్కెట్టు స్థల శాశ్వత అవరణ నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. యీ కార్యక్రమంలో నగరంలోని వర్తక ప్రముఖులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. యీ ప్రహరీ నిర్మాణానికి ఇరవైమూడు వేల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయబడుచున్నది.

అఖిలభారత మహిళా మండలి సమావేశం

మద్రాస్, జనవరి 22 —

బాలురు, బాలికలు విద్యలో ఉన్న విభేదాన్ని గురించి, తృతీయ పంచవర్ష ప్రణాళికలో స్త్రీలు పాల్గొనే విధానాలగురించి రేపు సమావేశమనున్న అఖిల భారత మహిళా మండలి 29 వ సమావేశం ప్రధానంగా చర్చించగలదని తెలుస్తున్నది.

శ్రీమతి రక్షాశరణ్ అధ్యక్షత వహిస్తారు. రాజాజీ హాలులో జరుగనున్న యీ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం దేశం నలుమూలల నుంచి 200 మంది ప్రతినిధులు అప్పుడే ఇక్కడకు వచ్చారు.

విదేశ ప్రముఖులు యీ సమావేశంలో పాల్గొంటారు. సుప్రీం సోవియట్ డిప్యూటీ చైర్మన్ మడామ్ ఫర్ట్‌సేవా, ఇంగ్లండునుంచి శ్రీమతి ఓస్‌ఫర్డ్, సింహళంనుంచి కుమారి విక్రమనార్తనే, అమెరికా నుంచి శ్రీమతి జంకర్ ఆ విదేశీయ ప్రతినిధులలో ప్రముఖులు.

ప్రథమ దినం సమావేశంలో రాష్ట్ర గవర్నరు శ్రీ విష్ణు రాం మేధి ప్రసంగిస్తారు.

జంటనగరాలలో సినిమాలు

సాగర్, రాజేశ్వర్	: శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం
రాయల్, అజంతా	: శాంతినివాసం
దిల్షాద్, ప్యారడైజ్	: నమ్మిన బంటు
చిత్రా	: భక్త అంబరీష
జమ్రుద్	: పైగాం (హిందీ)
అశోక్, మనోహర్	: గెస్ట్‌హవుస్ ,,
ప్యాలెస్	: దిల్ దేకేదేఖో ,,
లిబర్టీ, మినర్వా, కమల్	: దీదీ ,,
ప్రభాత్, అలంకార్	: బర్సా
దీపక్‌మహల్	: ది టెన్ కమాండ్‌మెంట్స్
డ్రీంలాండ్	: థండర్ ఇన్ ది సన్
ప్లాజా	: ది పర్ఫెక్ట్ ఫర్లోన్
టివోలీ	: రోబ్రోవ్

నేడే చూడండి!

క్రిక్కిరిసిన ప్రేక్షకులకు జయప్రదంగా ప్రదర్శింపబడుతున్నది.

శ్రీ ప్రొడక్షన్స్

శాంతినివాసం

(యదార్థ కుటుంబ గాథ)

నాగేశ్వరరావు, రేలంగి కాంతారావు. దేవిక, రాజసులోచన, సూర్యకాంతం మున్నగువారు





ఉపరి భాగమును బట్ట మానవుని గ్రహించుట. ఆతడు ధరించు దుస్తుల ధరించుటకు శ్రద్ధ వహించును. ఎందుచేతననగా మంచి దుస్తులు టీవిని గలిగించును. మంచి దుస్తులకు విదర్శనము మంచి షర్టు .... న్యూ షర్రాక్ పాప్లిన్ షర్టు. శ్రేష్ఠతలో, పాటిలేని ఉత్తమ తరగతికి చెందినట్టిది.

న్యూ షర్రాక్ పాప్లిన్‌లు

తెల్లని, రంగుని, చారలవి

MAFATLAL GROUP

ప్లాటిగ్నమ్ టచ్ • నల్వార్ టచ్ • డిసర్ట్ మధుకుంజ్ • మంజలిన్

పైన మరియు సూపర్‌ఫైన్ రకములు.

Look for SANFORIZED on the label

న్యూ షర్రాక్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లి.

SISTA'S-NS-23

సిమ్లాలో తీవ్ర హిమపాతం

ఉష్ణోగ్రత 19 7 డిగ్రీలు

సిమ్లా, జనవరి 23:—

సిమ్లా, దాని పరిసర ప్రాంతాలు దాదాపు 40 గంటల తీవ్ర హిమపాతానికి గురి అయిన తరువాత నిన్నటినుంచి తీవ్ర శీతలానికి లోనయింది. నిన్న నమోదు చేయబడిన అతి తక్కువ ఉష్ణోగ్రత 19.7డి.(ఫారెన్‌హీట్) అనగా నీరు గడ్డగట్టేందుకు 12.3 డిగ్రీలు తక్కువ. ఇంత తక్కువ ఉష్ణోగ్రత ఈ సంవత్సరంలో ఇదివరలో ఎన్నడూ సంభవించలేదు.

శాసన సభాధ్యక్షుల సమావేశం

వివిధ విషయాలపై చర్చ

హైదరాబాద్, జనవరి 22:—

శాసన సభ్యులు, బడ్జెట్, చర్చలు, సభాపతులు గవర్నరు ప్రసంగం, అభ్యంతరాలు మొదలగు అనేక విషయాలపై శాసనసభాధ్యక్షుల రెండవ రోజు సమావేశంలో ఇక్కడ చర్చలు జరిగాయి.

ఈ విషయంలో చాలావరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రవేశపెట్టింది.

పరిశీలకసంఘం తయారుచేసిన బిల్లులు, బిల్లు అమలుజరుగకపూర్వమే శాసనసభ రద్దయినప్పుడు ఈ బిల్లులోని విషయాలను గవర్నరు ఆర్డినెన్సు రూపంలో ప్రవేశపెట్టవచ్చా, ఒక క్లాజుకు సవరణను ఆమోదించి, శాసనసభ తన ఉత్తరువును అమలుపరచి, సవరణ జరుగనటుల ఉండగలదా అనే విషయాలనుగూర్చి చర్చించారు.

పరిశీలకసంఘం అధ్యక్షుని శాసనసభలో నామినేటు చేయవచ్చా, గవర్నరుకు సుస్తీచేసి నపుడు, లేక, మరోరీతిగా అశక్తుడైనప్పుడు రాజ్యాంగంలోని 176 వ సూత్రం ప్రకారం శాసనసభ సమావేశమవ్వాలని తేదీనిర్ణయించినప్పుడు, శాసనసభలో ప్రసంగించేందుకు మరొకరికి తన హక్కును బదలాయించవచ్చా, స్పీకరుగానీ, అధ్యక్షుడుగానీ గవర్నరుకు బదులు సభలో ప్రసంగించేయవచ్చా, ప్రసంగించేస్తే, స్పీకరు చేయాలా, లేక అధ్యక్షుడు (మండలి) చేయాలా, శాసనసభలో ఉండగా మంత్రులు, ప్రభుత్వం ఫైళ్ళను, పత్రాలను అప్పుడు శాసనసభలో చర్చించే విషయానికి అవి సంబంధించినప్పుడు చూడవచ్చా, డిప్యూటీ స్పీకరుగానీ, సభకు అధ్యక్షత వహించినప్పుడు ఒక నిర్ణయం చేసివుంటే, ఆ నిర్ణయాన్ని స్పీకరు మార్చటంగానీ, సవరించటంగానీ, ఎంతవరకు సమంజసం, సభలో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూండగా అధ్యక్షుని ఆదేశాలను వినకుండా ప్రతిపక్ష సభ్యులందరూ కలిసి పనిసాగకుండా గల్లంతుచేస్తే, వారి నందరినీ స్పీకరు బయటికి పంపవచ్చా, క్రమభంగం, తీవ్రంగా జరిగిన సందర్భాలలో స్పీకరు సభను వాయిదా వేయవచ్చా, మొదలగు ప్రశ్నలనుగూర్చి రెండవ రోజు సమావేశంలో చర్చించారు.

లారీ కార్మికుల అరెస్టు

విజయవాడ, జనవరి 22:—

లారీ ముఠా కార్మికులకు, మిల్లు కార్మికులకు వారి వారి పనికి సంబంధించిన విషయంలో తలెత్తిన తగాదా ఇంకా పరిష్కారం కాలేదు.

అబ్బిపేటలో రుక్మిణీ కృష్ణ ఉప్పుడు బియ్యం మిల్లు ఆవరణలో ఒక లారీ నుండి ధాన్యం దింపే పనిని అటకాయించినప్పుడు ఐదుగురు లారీ కార్మికులను ఈరోజున అరెస్టు చేశారు.

పోలీసులు ఆ ప్రదేశానికి రాకపూర్వం,మిల్లు కార్మికులకు, లారీ కార్మికులకు మధ్య పోట్లాట జరిగింది. కొంతమంది మిల్లు కార్మికులకు చిన్న గాయాలు పడ్డాయి.

విజయవాడ పట్టణ డి. ఎస్. పి. శ్రీ టి. వెంకట రమణారెడ్డి ఆ ప్రదేశానికి వెళ్లారు. మామూలు పరిస్థితి ఏర్పడిన తర్వాత, మధ్యాహ్నము ధాన్యం బస్తాలు దింపటం జరిగింది.

విజయవాడ శ్రీ శివాజీ సేవాదళం

విజయవాడ, జనవరి 20—

నటరాజశేఖర శ్రీ డి. వి. సుబ్బారావుగారి అకాలమరణానికి చింతిస్తూ శ్రీ శివాజీ సేవాదళం ఆధ్వర్యాన సంతాప సభ జరిపినారు. సేవాదళం అధ్యక్షుడు పిసా సింహాచలంగారు అధ్యక్షత వహించారు. పిన్ని రామానుజరావు, గద్దే అప్పారావు, కిల్లాన బుచ్చిరాజు, వ్యాపల్లి సూర్యనారాయణ గార్లు మాట్లాడారు.

Printed and Published by S. V.Swami, B.A., at The Andhra Prabha Press. Gandhinagar, VIJAYA-WADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఉదయం

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND CHITTOOR

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 25
6 పేజీలు వెల : ఏడు నయాపైసలు
విజయవాడ: సోమవారం
25-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801576

బుణవిముక్తికి 'నేత్రవిక్రయం'

సిడ్నీ, జనవరి 23.—

39 సంవత్సరాల వయస్సు కలిగిన రూబీ ప్రేమీ కార్మెల్ పామర్ అనే ... బిడ్డల తల్లి తన రెండు కన్నుల్లో ఒకదాన్ని ఆంగ్లేయ వెయ్యి రూపాయలకు అమ్మకానికి పెట్టింది. "అప్పుల ఋణదాతల బాధ భరించలేక పోతున్నాను. పిల్లలకు అమ్మి తీర్చాలంటే ఇదితప్ప నాకు మరోమార్గం తోచటంలేదు" అని ఆమె దామె ఒక పత్రికా విలేఖరితో. ఇక్కడికి 150 మైళ్ళ దూరంలో ... విస్తారంగా ఒక ప్రాంతంనుంచి వెలువడుతున్న ఒక స్థానికపత్రికలో వ్యాపార ప్రకటన క్రింద ఈ అమ్మకంవార్త ప్రచురింపబడింది.

'అన్యరాజ్యాలన్నీ కలిసివస్తే అణ్వస్త్రత్యాగానికి రష్యా సిద్ధం'

—:x:—

సమగ్ర ఆయుధ విసర్జనకు అవి సమ్మతిస్తే, తమ సైన్యాలను రద్దు చేసుకొనగలమని ప్రెసిడెంట్ వొరోషిలోవ్ ఉద్ఘాటన

—:x:—

ఢిల్లీ లాల్‌ఖిల్లాలో సోవియట్ ప్రెసిడెంట్‌కు పౌరసన్మానం

న్యూఢిల్లీ, జనవరి 24.—

ప్రపంచమంతటా సమగ్ర నిరాధీకరణకు సమస్తదేశాలు అంగీకరిస్తే, ఇతర దేశాలతోపాటు సోవియట్ యూనియన్ తన సైన్యాలను రద్దుచేసి, రాకెట్లను, అణ్వస్త్రాలను, ఇతర ఆయుధాలను నాశనం చేసి వేస్తుందని సోవియట్ అధ్యక్షుడు శ్రీ క్లిమెంట్ వొరోషిలోవ్ ప్రకటించారు.

ఢిల్లీ లాల్‌ఖిల్లాలో పురపాలకసంఘంవారు చేసిన సన్మానానికి సమాధానమిస్తూ శ్రీ వొరోషిలోవ్ పై విధంగా అన్నారు.

శాంతి సంరక్షణకై అవిరళకృషివల్లను, శాంతియుత సహజీవన సిద్ధాంతంవల్లను శ్రీ నెహ్రూ యావత్ ప్రపంచపు ఘన గౌరవాన్ని చూరగొన్నారని ఆయన ప్రశంసించారు.

సోవియట్ యూనియన్ ఏదేశంమీదనూ ఎన్నడూ దాడి చేయలేదని, ఇకముందుకూడా అలా చేయదని ఆయన అన్నారు. "మాదేశ విధానాలను ఇతరులమీదైనా రుద్దాలని మేము వాంఛించడంలేదు. మేము కోరేదల్లా యుద్ధ మార్గాన్ని బందు చేయ చేయగా లనివార్యతమే."

ఒరోషిలోవ్ ప్రసంగానంతరం ప్రధానమంత్రి నెహ్రూ మాట్లాడారు. మహా నిర్మాణాలను సృష్టించిన సోవియట్ యూనియన్ ఈనాడు శాంతి పతాకాన్ని ఎగు వేసిందని, ఇది గమనార్హమైన విశేషమని శ్రీ నెహ్రూ అన్నారు. మహాత్మాగాంధి నాయకత్వాన శాంతియుతపద్ధతుల ద్వారా తన స్వాతంత్ర్యానికై పోరాడిన ఇండియావంటి దేశం సోవియట్ యూనియన్ చేస్తున్న నిరాయుధీకరణ ప్రతిపాదనను, శాశ్వత శాంతిస్థాపనకై అది చేస్తున్న కృషిని హర్షించకుండా వుండలేదనికూడా శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఎనభైయేళ్ల వయో వృద్ధుడైన సోవియట్ ప్రెసిడెంట్ నిన్న కొంచెం అనారోగ్యంగా వున్నప్పటికీ ఇవాళ ఉత్సాహంగా, బాగా విశ్రాంతి తీసుకొన్నవానివలె కపించారు. పౌర సన్మానానికి తన సమాధానాన్ని ఆయనలేచి నిలబడి చదివారు. ఈ సమాధానం ఎనిమిది పుటలున్నది.

"... తన ప్రజలతోను శాంతి, స్నేహపూర్వకంగా జీవించగోరడం వల్లనే సోవియట్ యూనియన్ నిరాయుధీకరణ కృషికి విజయంతో, హృదయపూర్వకంగా కొనసాగిస్తున్నదని ప్రెసిడెంట్ ఒరోషిలోవ్ అన్నారు. "మా ప్రజలు తమ తేజోమయ, సుఖమయ జీవన నిర్మాణాన్ని కొనసాగించుకుంటున్నారు. నూతన కమ్యూనిస్టు జీవన విధానాన్ని రూపొందించు కుంటున్నారు. అయితే, ఇతర ప్రజల వ్యవహారాల్లో జోక్యం కల్పించుకొన కూడదనే సిద్ధాంతాన్ని మేము గట్టిగా ఆచరిస్తున్నాము. ప్రతివారూ తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకోవాలని మేము విశ్వసిస్తున్నాము."

సోవియట్ యూనియన్ తనకు తానుగా సాయుధ బలాలను తగ్గించు కుంటున్నప్పటికీ, ఒక పక్ష నిర్ణయంతో శాంతి నెలకొనదని సోవియట్ యూనియన్‌కు తెలుసునని ఆయన అన్నారు. అన్ని దేశాలవల్ల, ప్రపంచంలోని సకల మానవులకోసం శాంతి సమన్వయం జరగాలి.

సోవియట్ యూనియన్ తన సాయుధ బలాలను తగ్గించడంవల్ల కొన్ని వర్గాలలో కలవరం, భీతావహం బయలు దేరిందని ప్రెసిడెంట్ ఒరోషిలోవ్ అన్నారు. "రాకెట్‌లతో సమాయత్తమైన బలీయమైన సైన్యాన్ని సోవియట్ యూనియన్ ఇప్పటికీ కలిగి వున్నదని పశ్చిమ దేశాలలోని ఆయుధాల పోటీని మొండిగా బలపరిచేవారు కొందరు గోల చేస్తున్నారు. కాని, మా మాతృదేశ సంరక్షణార్థం అవసరమైన సాయుధ బలాలను ప్రస్తుతం వుంచుకోవలసివస్తున్నదన్న విషయం పట్ల మాత్రంవారు మౌనం వహిస్తున్నారు".

భారత దేశం శాంతి విధానాన్ని కొన సాగిస్తున్నందుకుగాను ప్రధానమంత్రి నెహ్రూను వొరోషిలోవ్ స్వయంగా ప్రశంసించారు. శాంతి సంరక్షణార్థం శ్రీ నెహ్రూ తను జరుపుతున్న అవిరామకృషి వల్లను శాంతియుత సహజీవన సిద్ధాంతంవల్లను యావత్ ప్రపంచంలోనూ ఘన గౌరవాన్ని చూరగొన్నారని కూడా ఆయన అన్నారు.

"మంకుపట్టు విడని శ్రీ నెహ్రూ"

న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్ సంపాదకీయం

న్యూయార్క్, జనవరి 23:—

"మంకుపట్టు విడని శ్రీ నెహ్రూ" అనే శీర్షికను న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక సంపాదకీయం ఇలా వ్రాసింది.

భారత ప్రధాని నెహ్రూ తాటస్థ్య సిద్ధాంతం పై తనపక్షంవారిలో బయలుదేరిన చాలా స్వల్పమైన ఒక తిరుగుబాటును అణిచి వేశారు. ఈ తాటస్థ్య సిద్ధాంతం శ్రీ నెహ్రూ మాటలో చెప్పాలంటే — "మన విదేశవిధానం యావత్తుకు ప్రాతిపదిక."

తిరుగు బాటు చాలా స్వల్పమైనది: తిరుగుబాటు దారుల సంఖ్య చాలా తక్కువ. దీనితో పోల్చిచూస్తే ఈవిషయంలో ఆయన ప్రదర్శించిన ఆగ్రహావేశాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. విదేశ సహాయాన్ని ఇష్టంవచ్చినట్లు తీసుకోవడంకూడా కలతచెందించేదిగా వుంది. పరిణామాలు వివిధంగా వుండబోయినప్పటికీ భారతదేశం ఈ గడ్డపై విదేశసైన్యాలను వుంచుకోదు. భారత సైన్యం దేశాన్ని సంరక్షించలేనప్పుడు భారతస్వాతంత్ర్య భంగమౌతుంది!" ... న అన్నారు.

పారిస్, జనవరి 23:—

సహారా ఎడారిలో జరుగనున్న అణ్వస్త్ర పరీక్షలకు వ్యతిరేకంగా మొరాకో ప్రభుత్వం నేడు లాంఛనంగా ఫ్రెంచి ప్రభుత్వానికి నిరసన తెలియ జేసింది.

దీన్ని సూచించే ఒక పత్రాన్ని పారిస్‌లోని మొరాకో రాయబారి నేడు ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్‌కోవ్‌డి మూర్‌విల్లీకి అందజేశారు.

పెకింగ్‌కు బర్మా ప్రధాని నేవిన్ ఆగమనం

—:x:—

విమానాశ్రయంలో చైనా ప్రధాని విదేశాంగమంత్రుల స్వాగతం

పెకింగ్, జనవరి 24.—

బర్మా ప్రధానమంత్రి జనరల్ నేవిన్ నేడిక్కడకు విమానంలో వచ్చారు. ఈయన ఇక్కడ వుండే కొద్దిరోజులలోను, చైనా-బర్మా సరిహద్దు సమస్యల విషయమై చైనా నాయకులతో సంభాషణలు జరుపుతారని భావిస్తున్నారు.

జనరల్ నేవిన్ వెంట విదేశమంత్రి ఉచాన్ టన్ ఆంగు, మరి పన్నెండుమంది ఉన్నత పౌర సైనికోద్యోగులు కూడా వచ్చారు. విమానాశ్రయంలో వారికి చైనా ప్రధానమంత్రి శ్రీ చౌ ఎన్—లై, విదేశాంగమంత్రి మార్షల్ చెన్—స్వాగతం చెప్పారు.

బర్మా రాజకీయ వర్గాలలో ఊహాగానాలు

రంగూన్, జనవరి 23—

చైనా — బర్మా సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవడానికి గాను జనరల్ నేవిన్ పెకింగ్ బయల్దేరి వెళ్లిన వార్తను బర్మా పత్రికలు నేడు మొదటి పేజీల్లో చాలా ప్రముఖంగా ప్రకటించాయని బర్మాలోని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి తెలియ జేస్తున్నాడు.

పర్యటన ఫలితం ఎలా ఉండేదీ కొంతవరకు ఆశావంతంగానే చెప్పుకొంటున్నారు. దానికి చాలా కారణాలున్నాయి. మొదటిది ఏమిటంటే బర్మా — చైనా సరిహద్దు వివాదం, ఇండియా చైనా సరిహద్దు వివాదం అంత క్లిష్టతరమైనది కాదు. రెండవది: లడక్‌లో మాదిరి భారతభూభాగాన్ని ఆక్రమించుకున్నట్టు బర్మాలోని భాగాన్ని చైనావారు ఆక్రమించుకోలేదు. మూడవది: నాటి ప్రధాని శ్రీ యునూ 1950లో చైనా వెళ్లినపుడు ఉభయదేశాలమధ్య, తాత్కాలికంగా ఒక ఒడంబడిక కుదిరి ఉన్నది. కాకపోతే, బర్మా ఇప్పుడు శాశ్వతంగా కొలు... స్థితిలో ఉన్న నామ్‌క్వాన్ ప్రాంతాన్ని తన అధీనంలో ఉంచుకోవటానికి వీలుగా ఒడంబడిక సవరింపబడాలని కోరుతున్నది.

బర్మాలో ఎన్నికలు చాలా దగ్గిర పడ్డాయి. సరిగ్గా ఇదే సమయంలో జనరల్ నేవిన్ పెకింగ్ వెళ్లడానికి నిశ్చయించుకోవడంబట్టి చూస్తే, సరిహద్దు వివాదానికి అతడు చాలా ప్రాముఖ్యం ఇవ్వటమేగాక, పదవినుంచి తప్పుకునే లోగా ఆ సమస్యను తొలుత పరిష్కరించడానికి కూడ నిశ్చయించుకున్నట్లు తోస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు అన్నారు. ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం ఏప్రిల్ ప్రారంభంలో అధికారం స్వీకరించవచ్చు.

జనరల్ నేవిన్‌ను ఆహ్వానించటం ద్వారా ప్రపంచ ప్రజల దృష్టిలో, ప్రత్యేకించి ఇండియాపై దురాక్రమణ అనంతరం ఆసియా రాజ్యాల దృష్టిలో తన మంచితనాన్ని కాస్త ప్రదర్శించు కొనటానికి చైనా ఎత్తుగడ వేసినట్టు ఇక్కడ దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు. బర్మాలాంటి చిన్నదేశంలో సైతం సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవటానికి చైనా శ్రద్ధ కనపరుస్తున్నదని, అదేమాదిరి ఇండియా—చైనా ప్రధానులమధ్య కూడా సమావేశం జరిగితే అది మంచి ఫలితాలను కలిగించవచ్చుననే అభిప్రాయాన్ని ప్రపంచప్రజలలో కలిగించటంకూడా చైనా వేసిన ఈ ఎత్తుగడలో ఉద్దేశం కావచ్చునని అనుకుంటున్నారు.

పంజాబీ పట్టు తలపాగాలు ధరించిన సోవియట్ ప్రెసిడెంట్ వొరోషిలోవ్ (చిత్రంలో మధ్యనున్నవారు) శ్రీ కోజ్లోవ్ (ప్రెసిడెంట్‌కు వెనుకవున్నవారు.) న్యూఢిల్లీ సమీపంలోవున్న ఒక గ్రామాన్ని సందర్శించినప్పుడు వీరికి ఈ తలపాగాలను బహూకరించారు

కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల స్కేళ్లలో తేడాలు సమర్థనీయం కాదు

—:x:—

అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మహాసభలో లోక్‌సభ స్పీకరు శ్రీ అనంతశయనం ఉద్ఘాటన

హైదరాబాద్, జనవరి 23:—

సోషలిస్టు పద్ధతిలో రూపొందిన సమాజంలో ప్రభుత్వోద్యోగులు ఒక ప్రత్యేక పాత్రను నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి అఖిలభారత రాష్ట్రాల ప్రభుత్వశాఖల ప్రథమ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు.

ప్రభుత్వోద్యోగులు తమపాత్రను సక్రమంగా నిర్వహించడంలో సహజంగా వారు కొన్ని ధర్మాలు, విధులు పాటించవలసివుంటుందన్నారు, ప్రభుత్వోద్యోగుల్ల బాగోగులను ప్రభుత్వం చూడవలసివుంటుందని, నౌకరీపరిస్థితులనుగూర్చి, ఇతర సౌకర్యాలనుగూర్చి ప్రభుత్వం శ్రద్ధతీసుకోవలసి వుంటుందని శ్రీ రంగారెడ్డి వివరించారు.

"అఖిలభారత రాష్ట్రాల ప్రభుత్వ శాఖల ప్రథమ సమావేశం నేడు జరుగుతూంది కాబట్టి ఇటు ప్రభుత్వోద్యోగులకు, సహాయపడే ఆచరణయోగ్యమయిన సూచనలను, అటు ప్రభుత్వం అమలుపరిచేందుకు వీలైన ప్రతిపాదనలను ఈ సమావేశంలో చర్చించాలని సలహాయిస్తున్నారు. ఎవరు ఏది చెప్పినా నేటి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. ఇది మీ ప్రభుత్వం. ప్రజాసంక్షేమానికే అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం. అందుచేత ఆర్థికంగానూ, మరోరీత్యానూ, ప్రభుత్వోద్యోగుల ప్రభుత్వానికి వత్తిడి కలుగజేయటం అన్యాయం. అక్రమం. బయటపరిస్థితికి తగిన కార్యాచరణం" అని శ్రీ రంగారెడ్డి ఉద్ఘాటించారు.

కేంద్రప్రభుత్వోద్యోగులకు, రాష్ట్రప్రభుత్వోద్యోగులకు మధ్యవున్న నౌకరీ తేడాలను తొలగించాలనే వాంఛ గోపురిస్తూందని శ్రీ రంగారెడ్డి చెప్పారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూ పరిపాలన యంత్రాంగంలో మార్పులు తీసుకు రావాలనుకుంటున్నాయన్నారు.

అందుచేత ఈ సమావేశంలో తరిచి, తరిచి చర్చించి రూపొందించిన అభిప్రాయాలు ఎక్కువ ఉపయోగంగా వుంటాయి. అదిన్నీగాక, మనది ప్రజాస్వామ్య ప్రభుత్వం. ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం సందర్భంలో ప్రభుత్వోద్యోగులతో సంప్రదించటం సముచితం. దేశ సమైక్యతను, వివిధరాష్ట్రాల సమన్వయాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని మీకు సలహా యిస్తున్నాను అని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీయోరాజ్యంలో సాంకేతిక సిబ్బంది, ప్రభుత్వోద్యోగులు సమామే అనే విషయాన్నిగూర్చి శ్రీ రంగారెడ్డి నొక్కిచెప్పారు.

పౌర సైనికులు

లోక్‌సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు ఈ సమావేశంలో ఉపన్యసించారు.

"యజమాని, నౌకరు" అనే విభేదం ఏనాడో గతించిందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించినరోజున ఈ తేడా అంతరించి ఉన్నారు.

"మనమందరం భారతమాత సేవకులం. ప్రధానమంత్రి లోక్‌సభాపతి మొదలగువారంతా భారతదేశ త్యాగిక నౌకర్లు. ప్రభుత్వశాఖలలో పనిచేసేవారు భారతమాతకు శాశ్వతసేవకులు. మీరు పౌర సైనికులు. సైన్యం, ఇతరత సరిహద్దులను రక్షిస్తాయి. ప్రభుత్వోద్యోగులు దేశాన్ని నిర్మిస్తారు. దేశమందిన పరిపాలనా కార్యకలాపాలను నిర్వహిస్తారు. ఈ కార్యకలాపాన్నే దేశ భాగ్యభోగాలు, భద్రత, ఆధారపడి వుంటాయి" అని శ్రీ అయ్యంగారు చెప్పారు.

వేతననిర్ణాయక సంఘం

జీతాల స్కేళ్ళను సవరించడానికి పదినంవత్సరాల కొకసారి వేతన నిర్ణాయక సంఘాన్ని ఏర్పాటు చేయడం తమకు అంగీకారమేనని శ్రీ అయ్యంగారు చెప్పారు. కేంద్ర జీతాల స్కేళ్ళకు రాష్ట్ర స్కేళ్ళకుమధ్య పెద్ద అగాథం కలదన్నారు. జీతాల స్కేళ్ళలో తేడాఉంచటం ఎంతమాత్రం సమర్థనీయం కా దన్నారు.

ఈ విభేదాన్ని తొలగించడానికి అప్పటి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రాష్ట్రాలకయ్యేఖర్చులో మూటికి యాభై వంతులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగతా యాభై వంతులు రాష్ట్రప్రభుత్వాలు భరించాలనీ సూచించారు. ఈ సూచనలోని భావాన్ని నేను గ్రహించాను. రాష్ట్రప్రభుత్వాలుసగంఖర్చు భరిస్తామని ముందుకు రావాలి. ఏదిఏమైనప్పటికీ, వచ్చే అయిదు సంవత్సరాలలో ఈ తేడా తొలగిపోగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ అయ్యంగారు చెప్పారు.

క్రమశిక్షణ ముఖ్యం

"ప్రభుత్వ వుద్యోగులలో క్రమశిక్షణ ముఖ్యం. కొన్ని నిబంధనలను వీరు పాటించాలి. ఇతరరంగాలలో వ్యక్తుల వలెనే ప్రభుత్వోద్యోగులందరూ మంచివారు కాదు. కాబట్టి ఈసమావేశంలోవీరారు పక్షపాతరహితంగా ఆలోచించి, చెడ్డవారిని బలపరచడానికి నిరాకరించాలి' అని శ్రీ అయ్యంగారు హితవాక్యం పలికారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు ఆహ్వానసంఘాధ్యక్షుడు అయిన శ్రీ జి రామచంద్రరావు మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న కృత్తిను ఆక్షంకులను తొలగించి, ఎన్.జి.వో.లు ఉపాధ్యాయులు, నాలుగవతరగతి ఉద్యోగులు,

(మిగతా 2 వ పేజీలో)

'ఇండియా మైత్రిని పాకిస్తాన్ వాంఛిస్తున్నది'

—:x:—

గతాన్ని విస్మరించాలని పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఉద్ఘాటన

చిటగాంగ్, జనవరి 23.—

భౌగోళికపరిస్థితిదృష్ట్యానూ, రక్షణావసరాలదృష్ట్యానూ పాకిస్తాన్, భారత దేశాలు మిత్రులులా మెలగవలసిన అవసరం ఎంతైనా వున్నదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ అయూబ్‌ఖాన్ నేడిక్కడ ఒక నూతన పట్టణానికి శంకుస్థాపనోత్సవంచేస్తూ అన్నారు.

భారతదేశంఅంటే భయంతో ఆయా స్నేహాన్ని వాంఛించడంలేదనీ, భౌగోళికంగానూ, యుద్ధతంత్రదృష్ట్యాను ఈ మైత్రి ఉభయులకూ శ్రేయస్కరమనీ భారతదేశం ఈ విషయాన్ని గుర్తించటం—మేలు చేకూర్చగలదనీ శ్రీ అయూబ్ అన్నారు.

ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ "పాకిస్తాన్‌కు ప్రమాదాన్ని తెచ్చిపెట్టేదేశాలు" అని శ్రీ అయూబ్‌ఖాన్ అన్న మాటలను ప్రస్తావించి, మీ ఉద్దేశ్యంలో భారతదేశమా, లేక చైనాదేశమా ప్రమాదాన్ని తెచ్చిపెట్టేది అని ఒక భారతీయ పత్రికా విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పాకిస్తాన్ ప్రెసిడెంట్ యిలా అన్నారు.

"పాకిస్తాన్‌కు మిత్రదేశంకాని ఏ దేశాన్ని తెనా ఆ ప్రస్తావన ఉద్దేశించబడినది. దేశవిభజన సందర్భంగా కలిగిన గాయాలు యిప్పుడు మానుపడుతున్నాయి. గతాన్ని స్మరిస్తే వచ్చేలాభమేముంది? గతాన్ని విస్మరించి భవిష్యత్‌లోకి దృష్టి సారిద్దాం. తప్పిదాలను స్మరించకపోవడం క్షమించటం అనే సిద్ధాంత ప్రాతిపదికమీద ఉపఖండంలోని మన ఉభయదేశాల సంబంధాలు నిర్మించబడాలి.

అణ్వస్త్రోత్పత్తి చేయగల దేశాలు

వాషింగ్టన్, జనవరి 23—

ఇండియా, చైనా, జపాను, ఇటలీ, పశ్చిమ జర్మనీలతో సహా ఒక డజను దేశాలు సమీప భవిష్యత్తులో అణ్వస్త్ర నిర్మాణానికి పూనుకొనగల స్థితిలో ఉన్నాయని జాతీయ పరిశోధక సంఘం నేడు ప్రకటించింది.

ఫ్రెంచి అణ్వస్త్ర ప్రయోగ

ఫిబ్రవరి మధ్యభాగంలో జరుగవచ్చు

పారిస్, జనవరి 23:—

ఫ్రెంచి ప్రభుత్వం తలపెట్టిన మొట్టమొదటి అణ్వస్త్ర ప్రయోగం యెప్పుడు జరిపేదీ వాతావరణాన్నిబట్టి ఇక ముహూర్తం నిర్ణయించుకొనటంతప్ప మిగతా సన్నాహాలన్నీ పూర్తి అయినాయి. తాజాసూచనలను బట్టిచూస్తే, ఫిబ్రవరి మధ్యభాగంలో ప్రయోగం జరుగవచ్చు.

సహారాయెడారిలో ప్రయోగానికి నిర్దేశింపబడిన స్థలంచుట్టూ చాలా సుదూరమైన సమీప రక్షితప్రాంతంపై విమానాలేవీ ప్రయాణం చేయరాదని ఫ్రెంచిప్రభుత్వం గత వారం చేసిన హెచ్చరికనుబట్టి ప్రయోగానికి సంబంధించిన సన్నాహాలన్నీ పూర్తి అయిపోయినట్లు దృఢంగా విశ్వసించవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

32 అడుగుల ఎత్తులో నిర్మింపబడిన ఉక్కు శిఖరం పైనుంచి బాంబు ప్రయోగించటం జరుగుతుందట.

"పార్లమెంటును తిరిగి సమావేశపర్చాలి"

లంక గవర్నర్ — జనరల్‌కు ప్రతిపక్షాల నాయకుల విజ్ఞప్తి

కొలంబో, జనవరి 24—

సింహళంలో ఆపద్ధర్మ ప్రభుత్వంఅనుసరించదగిన విధానాలను నిర్దేశించాలని, రద్దుచేయబడిన పార్లమెంటును తిరిగి సమావేశపరచాలనీ, ప్రతినిధుల సభనూ, సెనేటునూ తిరిగి సమావేశపర్చాలని గవర్నర్ జనరల్‌ను అభ్యర్థించే విధిత్వం ఒక తీర్మానాన్ని ఆమోదించడే విషయమై చర్చలు జరపటానికిగాను శ్రీ విజయానంద దహనాయకే మినహా ప్రతిపక్షాల నాయకులు నిన్న సమావేశ మయ్యారు.

ఢిల్లీకి శ్రీ కుజ్నెట్సోవ్ పునరాగమనం

న్యూఢిల్లీ, జనవరి 24:—

భిలాయ్‌ని సందర్శించిన అనంతరం రష్యా ఉపప్రధాని శ్రీ కొజ్లోవ్, రష్యా విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ వి. వి. కుజ్నెట్సోవ్ నేటి మధ్యాహ్నం ఢిల్లీకి తిరిగి వచ్చారు.

నేపాల్ ప్రధానమంత్రికి ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 24 —

నేపాలు ప్రధాన మంత్రి శ్రీ బి. పి. కోయిరాలా, ఐదురోజుల పాటు ఢిల్లీ సందర్శించేందుకు విచ్చేసిన సందర్భంలో ఆయనకు పాలం విమానాశ్రయంవద్ద ఘనంగా స్వాగత మొసంగబడింది.

విమానాశ్రయం వద్ద ఆయనకు భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఢిల్లీ మేయరు, కేంద్ర మంత్రిమండలి సభ్యులు, దౌత్య ప్రతినిధులు స్వాగతం చెప్పారు.

నేపాలు ప్రధానమంత్రి పరివారంలో ఆయన సతీమణి, హోంమంత్రి శ్రీ ఎస్.పి. ఉపాధ్యాయాలతో సహా 12 మంది ఉన్నారు.

నేపాలు ప్రధానమంత్రి సైనిక వందనం స్వీకరించిన తరువాత పత్రికావిలేఖరులు ప్రశ్నలు వేయగా వారిని కలిసే అవకాశం తనకు మరల కలుగగలదని అన్నారు.

ప్రధాని నెహ్రూతోపాటు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ కె. డి. మాలవియా, ఎస్.యన్.మిశ్రా, దౌత్య ప్రతినిధులు, ఇతర కేంద్ర మంత్రిమండలి సభ్యులు

(మిగతా 4 వ పేజీలో)

ఆంధ్రప్రభ

సచిత్ర వారపత్రిక

64 పేజీలు 25 న. పై.

27-1-60 సంచికలో

గేయాలు

కొనకళ్ల వెంకటరత్నం; కీ॥ శే॥ అడవి బాపిరాజు; మోచర్ల రాజారావ్

అమెరికా జెట్ రాకెట్ విమాన విజయ యాత్ర

ఎడ్వర్డ్స్ విమానాశ్రయస్థావరం, కాలిఫోర్నియా, జనవరి 23 —

ఎక్స్ - 15 అనే రాకెట్ విమానం ఒకటి దాని స్థావరాన్నుంచి ప్రయాణం ప్రారంభించి విజయవంతంగా నేడు తిరిగి వచ్చింది. దానిని నడిపిన వ్యక్తి పేరు స్కాట్ క్రాస్‌ఫీల్డ్.

శబ్దవేగాన్ని మించి ప్రయాణించేటు ఈ విమానం బయల్దేరిన క్రాస్‌ఫీల్డ్ అన్నారు. ... అరవై వేలఅడుగులకుపైగా ఎత్తున గంటకు 14 వందలమైళ్ళకు పైగా వేగంతో ప్రయాణం చేసింది.

ఈ ఎక్స్ 15 రాకెట్‌విమానంలో ... ఈ రకం విమానాన్ని పరీక్షార్థం ఇంతకుపూర్వం నడిపినప్పుడు దానికికూడా క్రాస్‌ఫీల్డ్ పైలట్‌గా వున్నారు. అయితే ఆ విమానయంత్రంలో మంటలు బయలుదేరినందున ఆ ప్రయత్నం చెడిపోయింది. "మళ్ళీ విమానాన్ని నడపటం బాగుంది" అని ప్రస్తుత విమానచోదకుడు

ఈ ఎక్స్ 15 రాకెట్ విమానాన్ని 52 రకం రాకాసి జెట్‌బాంబర్ రెక్కఅడుగున ఏర్పాటుచేసి 45 వేల అడుగుల ఎత్తుకు తీసుకుపోవటంగా, అది స్వశక్తితో తొమ్మిది నిమిషాలపాటు ప్రయాణంచేసి నేల వాలింది.

బాహ్యాకాశంలోకి ఈ రాకెట్ విమానాన్ని ... ఎత్తుదాకా చేర్చుకుని గంటకు ... మైళ్ళకుపైగా వేగ ప్రయాణం చేయటంకూడా ఏలినా రూపొందించారు.

బాపూజీ :

"అయితే, మీరు కుంభమేళాకు వెళ్లరూ మరి

"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను	పోస్టుద్వారా
	రూ. నయా పై.	రూ. న. పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 60
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

బ్లడ్ ప్యూర్

రక్తము తగ్గుట, రక్తము చెడుట, దురదలు, బలహీనత, మొదలగునవి బాగుపడి, రక్త శుద్ధిచేసి, రక్త వృద్ధికలిగి బలము, ఆరోగ్యము ఎను. ప్యాకెట్టు రూ. 4—లు.

ఆర్. ఎ. అప్పారావు, కవస, కాకినాడ.

కావలెను

తామరపల్లి పంచాయితీ

పై పంచాయితీకి పర్మనెంటు గుమాస్తా, జిల్లాకలెక్టరు ఉద్యోగమునకు దరఖాస్తులు ది. 1—4—60 వరకు స్వీకరించబడును.

అర్హతలు : తెలుగు బాగా చదువను, వ్రాయను గలిగివుండి ఇంగ్లీషులో ప్రవేశముండవలెను.

2. రు. 200 ల డిపాజిట్టుగాని, సెక్యూరిటీగాని జామీనుగాని ఉద్యోగము ఖాయపరిచినతరువాత యివ్వవలసి యుండును.

4. నెల 1 కి. రు. 20 లు చొప్పున ఆమలులో నున్న జీతములు యివ్వబడును. పంచాయితీ ఆదాయము వృద్ధినిబట్టి, పనులనుబట్టి స్కేలు పెంచబడును.

5. పంచాయితీకి, లేక తనిఖీ అధికారులకు అసంతృప్తి కలిగిన పక్షమున అంతవరకు ఉద్యోగము టెంపరరీగా అని యెంచబడును.

6. పంచాయితీవారు నిర్ణయించిన షరతుల ప్రకారం బాధ్యతపై పంచాయితీకి కాంట్రాక్టు వ్రాసి యివ్వవలెను.

కొరిపెల్ల వెంకట్రామయ్య
తామరపల్లి, పంచాయతీ ప్రెసిడెంటు, సత్యవాడపోస్టు, రామచంద్రాపురంతాలూకా, తూ.గో.

టెండరు నోటీసులు

మాచర్ల పంచాయితీ

గుంటూరు జిల్లా, పల్నాడు తాలూకా మాచర్ల పంచాయతీ యొక్క ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే యీ క్రింది చూపిన పనులు చేయుటకున్నూ, వస్తువులు సప్లయి చేయుటకున్ను సీలువేసిన టెండర్లు ది 5—2—60 తేదీన సాయంత్రం 4 గంటలకు వారి ఆఫీసులో తీసుకొనబడును. దాఖలు అయిన టెండర్లు సదరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ఆదేరోజు ఆనగా ది 5—2—60 సాయంత్రం 4 గం. 15 ని. లకు తెరువబడును. ఆ యా ఆయిటములకు చూపిన టెండరు డిపాజిట్టు రశీదు టెండరుతో జతపరచవలెను. ఇతర వివరములు మాచర్ల పంచాయతీ ఆఫీసు పనిచేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

1. మాచర్ల పంచాయతీ ఏరియాలోని వివిధ రోడ్ల పనులు చేయుట.
   ఎస్టిమేటు రూ. 6590— లు.
   డిపాజిట్టు రూ. 330— లు.
2. మాచర్ల పంచాయతీ ఏరియాలోని వివిధమైన సైడు కాల్వలు
   ఎస్టిమేటు రూ. 2050— లు.
   డిపాజిట్టు రూ. 105— లు.
3. మాచర్ల పంచాయతీ ఆఫీసుకు రెండు చత్తబండ్లు సప్లయిచేయుట.
   డిపాజిట్టు రూ. 50— లు.
4. మాచర్ల పంచాయతీ ఆఫీసుకు ఆఫీసు టేబిల్‌ఫేన్ ఒకటి సప్లయిచేయుట.
   డిపాజిట్టు రూ. 15— లు.

ఏ ఒక టెండరునుగాని లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు మాచర్ల పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

(సం.) జి. అమరారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నర్సరావుపేట మున్సిపాలిటీ

కోటప్ప కొండ రోడ్డు మరమ్మత్తులకు గాను రూ 4,000— ల పనికి సీల్డు టెండర్లు ది 27—1—1960 తేదీ సాయంత్రం 4 గంటలకు మున్సిపల్ కంట్రాక్టర్ల వద్దనుండి యీ క్రింది సంతకము చేసినవారు తీసికొందురు. రూ. 200— లు. టెండరు డిపాజిట్టు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు ఫారములు, తదితర వివరములకు మున్సిపల్ ఆఫీసు పనిచేయు కాలములో విచారించి తెలుసుకోవలెను. టెండర్లు ఆదేరోజు సాయంత్రం 4—30

జంట నగరాల వార్తలు

హైదరాబాద్, జనవరి 22—

ఎం. ఎన్. రాయ్ ఆరవ వర్ధంతి 25 న హైదరాబాద్, సికింద్రాబాద్ దేశసర్విస్ ఆసోసియేషను ఆధ్వర్యాన హైదరాబాద్ హనుమాన్ టెకిడీలోని దివ్యజ్ఞాన సమాజ మందిరంలో సాయంకాలం 5—30 కు జరుగుతుంది. దేవులపల్లి కృష్ణశాస్త్రి, వి. బి. రాజు, బుర్రా వెంకటసుబ్రహ్మణ్యం, ఎం. శేషగ్‌ఆలీ, టి. గోపీచంద్, ఎ. ఎల్. నరసింహారావుగారలు మాట్లాడుతారని అధ్యక్షుడు శ్రీ ఎ. సాంబశివరావు ప్రకటించారు.

కార్మికుల ఉద్యోగ వయఃపరిమితి

విద్యుచ్ఛక్తిశాఖ కార్మికులయూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. గోవిందాచారి నేడు చీఫ్ ఇంజనీరును కలుసుకుని ప్రస్తుతం అమలులోనున్నట్లు 55 సంవత్సరాలుదాకా కాక, కార్మికులను 60 సంవత్సరాల వయస్సువరకు ఉద్యోగులను ఉంచాలని అభ్యర్థించారు. చీఫ్ ఇంజనీరు ఈ అభ్యర్థనను అంగీకరించినట్లు చెప్పబడుతున్నది. విద్యుచ్ఛక్తిశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు ఇటీవల పవర్‌హౌసులో పనిచేస్తున్న 9 మంది కార్మికులను 55 సంవత్సరాలు పూర్తి అయినాయన్న కారణంపై తొలగించారు. ఇదే కారణంపై మరికొందరికికూడా రిట్రెంచ్‌మెంటు నోటీసులు సిద్ధంచేయబడుతున్నాయి. ఈ విషయాన్ని పురస్కరించుకుని యూనియన్ కార్యదర్శి శ్రీ గోవిందాచారి చీఫ్ ఇంజనీరువద్దకు రాయబారం వెళ్లారు.

శ్రీ ఆర్. ఎ. రామారావు షష్ఠిపూర్తి

రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆర్. ఎ. రామారావుగారి షష్ఠిపూర్తి సందర్భంగా లేడీహైదరీ క్లబ్బులో నిన్నటిదినం ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులువిందు జరిపారు. సాయంకాలం గానకచేరీకూడా జరిగింది. రామారావుగారిని పూలమాలాలంకృతులను చేసి, అతిథులు శుభాకాంక్షలు అందజేశారు.

విందుకు వచ్చినవారిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, హైకోర్టు న్యాయమూర్తులు న్యాయవాదులు తదితర ప్రముఖులు అనేకమంది ఉన్నారు.

* * *

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జనవరి 26 వ తేదీ సాయంత్రం 7—30 గంటలకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేనసచార్ హైదరాబాద్ రేడియోలో రాష్ట్రప్రజలను ఉద్దేశించి ఉరుదుభాషలో ప్రసంగిస్తారు. అనంతరం తెలుగు అనువాదం వెంటనే ప్రసారం చేయబడుతుంది.

* * *

పూర్వం ఆంధ్రరాష్ట్రంలో కొన్ని ప్రాంతాలను 'నిషిద్ధ ప్రాంతాలుగా' ప్రకటిస్తూ లోగడ 1954 జూన్ 16 వ తేదీన జారీచేయబడిన ఉత్తర్వును రాష్ట్ర ప్రభుత్వం నేడు రద్దుచేసింది.

* * *

దేశ రాజకీయ జీవితంలో న్యాయవాదులు ప్రముఖమయిన పాత్ర వహించి తద్వారా స్వాతంత్ర్యాన్ని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచటానికి సహాయపడాలని లోక్‌సభ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సభలో ఉద్బోధించారు. పార్లమెంటులో నూ, రాష్ట్ర శాసనసభల్లోనూ న్యాయవాదులు చాలా తక్కువమంది మాత్రమే కానవస్తున్నందుకు ఆయన విచారం వెల్లడించారు. స్వాతంత్ర్య సమరంలో న్యాయవాదులు ముందుండి పాల్గొన్నారనీ, స్వాతంత్ర్యాన్ని పటిష్టంచేసే దేశంలో ఆరోగ్యకరమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను నెలకొనేటట్లు చేయడానికి వారు ఇప్పుడు కూడా ప్రముఖమైనపాత్ర వహించాలని ఆయన అన్నారు.

* * *

సిమెంటు పరిశ్రమ ప్రజోపయోగకరమైన పరిశ్రమగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన ఈ పరిశ్రమకు ఆరునెలలపాటు వర్తిస్తుంది.

* * *

ఆంధ్రప్రదేశ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజి ఆఫీసులలో 1959 డిశంబరు నెలలో 17,594 మంది ఉద్యోగాల కొరకు తమపేర్లను రిజిస్టరు చేయించుకున్నారు. వీరిలో స్త్రీలు కూడా ఉన్నారు.

* * *

ఫిబ్రవరి నెల రెండవవారంలో జరుగనున్న అఖిల భారత నిజాం గోల్డుకప్పు ఫుట్‌బాల్ పోటీలో ప్రఖ్యాత మద్రాస్ రెజిమెంటల్ సెంటర్, బెంగుళూరు ×1, ఇ. యం. ఇ. బెంగుళూరు, ఆంధ్రా ×1 జట్లు పాల్గొంటాయి.

* * *

జెంషెడ్‌పూర్‌లో జరిగిన అఖిల భారత వాలీబాల్ రిఫరీ పరీక్షలలో శ్రీయుతులు ఎకీక్ మహమ్మద్, రామచంద్రారెడ్డి, ఆర్. యస్. ఎల్లారావు, మహమ్మద్ ఇబ్రాహీం, పి. యస్. నాయుడు ఉత్తీర్ణులయ్యారని హైదరాబాద్ కేంద్ర వాలీబాల్ గౌరవకార్యదర్శి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్ ప్రకటించారు.

* * *

ఫతేమైదాన్‌లో ఆడిన అంతర్ కళాశాల ఫుట్‌బాల్ పోటీ ఆటలో ప్రభుత్వ వ్యాయామ కళాశాల జట్టును ఓడించి, నాంపల్లి బహుళార్థక ప్రభుత్వ ఉన్నతపాఠశాల జట్టు ... ఆటకు నిలబడింది. నిజాం ... ఈ జట్టు సెమీఫైన...

*

గోషామహాల్ ... థాన్‌చంద్ ... యం. ఇ. ... శ్రీ ... గుతుందని ... సమాలకు ... అమలు ... క్యూటివ్ ... రిచారు. ... మయిన ... 100 ... ంచారని ... ర్యం ఇదే

ప్రాజెక్టుల నిర్వహణలో ప్రజల సహకారం

ఆవశ్యకతపై రాష్ట్ర ఇంజనీర్లకు పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 23:—

భావి భారత నిర్మాతలైన ఇంజనీర్లు చిత్తశుద్ధితో దేశ సౌభాగ్యానికి కష్టపడి కృషిచేయాలని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు నేడు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్ రహదారి ఇంజనీర్ల నాల్గవ వార్షిక సమావేశానికి శ్రీ సత్యనారాయణరాజుగారు నేడు ఇక్కడ వై. ఎమ్. సి. ఎ. భవనంలో ప్రారంభోత్సవం జరిపారు.

దేశాభివృద్ధి కృషిలో ఇంజనీర్లు చాలా ప్రముఖమైన పాత్ర వహించవలసివున్నదని అన్నారు శ్రీ రాజుగారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల సహకారం కూడా వున్నప్పుడే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుంది. కనుక, ఈ కర్తవ్యాన్ని నిర్వహించటంలో ఇంజనీర్లు ప్రజలతో—ప్రత్యేకించి గ్రామీణ ప్రజలతో ఎక్కువ సంబంధాలు పెట్టుకోవాలని శ్రీ రాజుగారు ఉద్బోధించారు.

పబ్లిక్ వర్క్సు మంత్రిగా పదవిని స్వీకరించిన తర్వాత తొలిసారిగా తన ప్రసంగం ఇంజనీర్ల సభలో జరుగుతున్నందుకు ఆయన ఆనందాన్ని వెల్లడించారు. ఇంజనీర్ల సంఘం చాలా మంచిపని చేస్తున్నది. ఉభయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవటంలో ఇటు ఇంజనీర్లకే ఆటు ప్రభుత్వానికీకూడా అనేకవిధాల తోడ్పడుతున్నది.

శ్రీ రాజుగారు తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :

యూరోపు దేశాలతో పోల్చి చూసినట్టయితే భారతదేశం అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అన్ని రంగాలలో చాలా వెనుకబడివున్నది. పార్లమెంటరీ ప్రతినిధివర్గ సభ్యుడుగా తాను యూరపు దేశాలలో ఇటీవల తన పర్యటనను గూర్చి ప్రస్తావించి ఆ దేశాలవారు సాధించిన అభ్యుదయం ఎంతో గణనీయమైనదని శ్రీ రాజుగారు అన్నారు. సాంకేతిక రంగాలలోను, ఇంజనీరింగు ప్రావీణ్యంలోను వారు చాలా ఉన్నత ప్రమాణాలను సాధించారు. ఆ దేశాలతో పోల్చిచూస్తే ఇండియా ఇంకా ఎక్కడో ఒక శతాబ్దం వెనకవుందనే అభిప్రాయం కలిగేనమాట నిజమే. కాని దీనికి మనం నిరుత్సాహపడవలసిన అవసరంలేదు. అభివృద్ధి కార్యకలాపాలను శీఘ్రగతిని సాగించి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందించాలని శ్రీ రాజుగారు అన్నారు.

మన ఇంజనీర్లు యూరప్ దేశాలకు వెళ్లి అక్కడివారు సాధించిన అభివృద్ధిని సాంకేతిక ప్రావీణ్యాన్ని స్వయంగా ఒకసారి చూసిరావటం మంచిదని కూడా శ్రీ రాజుగారు ఈ సందర్భంలో అన్నారు.

అనుభవజ్ఞులైన ఇంజనీర్లను విదేశాలకు పంపే ఆచారాన్ని వెనుకటి ప్రభుత్వాలు పాటించాయో లేదో నాకు తెలియదు. అయినప్పటికీ యిది చాలా మంచి ఆలోచన అని, జ్ఞానసంపన్న కలిగిన ఇంజనీర్లను అనుభవం కొందర్ని విదేశాలకు పంపవచ్చునని శ్రీ రాజుగారు అన్నారు.

ఒక రాష్ట్రం సాధించిన అభివృద్ధినిగాని, అభ్యుదయాన్నిగాని ఆ రోజుల్లో అక్కడి రోడ్ల పరిస్థితినిబట్టి నిర్ణయించాలి. కాబట్టి రాష్ట్ర సభ్యులు రోడ్ల అభివృద్ధికై ఎక్కువగా కృషి జరపాలి. కొత్త రోడ్లనిర్మాణం పథకాలు వేయటంతోపాటు ప్రస్తుతం వున్న రోడ్లను పరిరక్షించటానికి ప్రధానంగా కృషి జరగాలని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో రాకపోకల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్న విషయాన్ని ప్రస్తావించి ఈ సమస్యను శీఘ్రంగా పరిష్కరించుకోవాలని శ్రీ రాజుగారు అన్నారు. వ్యవసాయప్రధానమైన మన దేశంలో గ్రామాలన్నిటికీ మంచి రోడ్లు చాలా అవసరం. గ్రామీణ ప్రాంతాలలో రాకపోకల సౌకర్యాలను అభివృద్ధిచేసినప్పుడే అక్కడ తయారయ్యే వ్యవసాయోత్పత్తులకు గిరాకీ కలిగి గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందని ఆయన అన్నారు.

ప్రత్యేక ఇంజనీరింగు శాఖను ఏర్పాటుచేయాలన్నదానికి విరుద్ధమైన ప్రతిపాదనను గూర్చి ప్రస్తావించి, 'ఇది శ్రద్ధగా ఆలోచించవలసిన విషయం' అని శ్రీ రాజుగారు అన్నారు. ప్రజాస్వామ్యం ప్రణాళిక నెమ్మదిగా నాటుకుంటున్నది కనుక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు ఎక్కువ సంబంధాలు కలిగివుండేటట్లు చేయటం అవసరం. అభివృద్ధి కార్యక్రమాలన్నీ తమ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దటానికి జరుగుతున్నాయన్న భావాన్ని ప్రజలలో కలిగించి, కార్యక్రమాల ఆచరణలో వారినుంచి ఎక్కువ సహకారాన్ని పొందాలి. పరిపాలనావికేంద్రీకరణ గరిష్ట ప్రమాణంవరకు జరగాలి. ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విజ్ఞానం ఇదే కనుక బాధ్యతలన్నీ ప్రజలకే అప్పగించటం మంచిది. సాంకేతిక విషయాలలో సలహాలు, అవసరమైతే మాత్రమే పైనుంచి జరగాలని శ్రీ అల్లూరి అన్నారు.

పబ్లిక్ వర్క్సు మంత్రిగా సమస్తబాధ్యతలను స్వీకరించి వారంరోజులు మాత్రమే అయిందనీ, సమస్యలను ఇంకా అర్థంచేసుకోవాలనీ శ్రీ రాజుగారు అన్నారు.

"పైళ్లన్నీ వరసగా ఇప్పుడిప్పుడే చూస్తున్నాను. పరిస్థితిని అర్థంచేసుకోవటానికి ఇంకా కొంతకాలం పడుతుంది. అయితే ఒక విషయం మాత్రం హామీ ఇవ్వగలను. ఏది చేసినా న్యాయమార్గంలో చేస్తాను. 'మాటలు తగ్గించి, పని ఎక్కువ చెయ్యి.' అదే ప్రస్తుతం నేను అనుసరిస్తున్న విధానం'' అని అన్నారు శ్రీ రాజుగారు.

ఇది అందరికీ ప్రయోజనం కలిగించే సిద్ధాంతం కనుక ఇంజనీర్లు కూడా దీన్ని అనుసరిస్తారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

'విదేశీయులనుంచి పాఠాలు నేర్చుకోవటంలో అది మనకే లాభకరం అయినప్పుడు — తప్పులేదు. సాంకేతిక విషయాలలో సలహా అప్పుడు ఏ వర్గంనుంచి వచ్చినా దాన్ని ఆహ్వానించేవాళ్లలో 'నేను ఒకడిని' అని అన్నారు శ్రీ రాజుగారు.

చిట్టచివర ఇంజనీర్లకు హెచ్చరికగా శ్రీ రాజుగారు ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానిదే ఎప్పటికీ పై చెయ్యి అనీ, ఇంజనీర్లు దాన్ని గమనించి నడుచుకోవాలనీ అన్నారు. ప్రతి సమాజంలోనూ కొందరు మంచివాళ్లు వుంటారు. కొందరు చెడ్డవాళ్లు వుంటారు. కాని, ఒక ప్రభుత్వ తీసుకురావటానికి ఒక చెడ్డమనిషి చాలు. ఇంజనీర్లు ఈ విషయంలో చాలా శ్రద్ధగా వుండాలి. న్యాయమార్గంలో నడుస్తున్నట్టు తమ హృదయాలకు తోచినప్పుడే ఎటువంటి విమర్శలనైనా వారు ఎదుర్కొనగలరని శ్రీ అల్లూరి ఉద్బోధించారు.

ఇంజనీర్ల సభలో శ్రీ అల్లూరి ప్రసంగానికి సంబంధించి పి. టి. ఐ. విలేఖరి ఇంకా ఈ క్రింది వివరాలు తెలియజేస్తున్నాడు :

ప్రజల ప్రయోజనం నిమిత్తం తృతీయ ప్రణాళికలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు అనేకం తలపెట్టబడ్డాయి. వాటిని నిర్వహించడంలో ఇంజనీర్లు ప్రజల సహకారాన్ని ఎక్కువగా పొందటానికి కృషిచేయాలని శ్రీ రాజుగారు అన్నారు. తలపెట్టబడిన ప్రాజెక్టు రోడ్డు కావచ్చు, వంతెన కావచ్చు, భవనం కావచ్చు మరేదైనా కావచ్చు. అది ప్రజలకుమేలుచేయటంకోసమేనిర్మించబడుతున్నదన్నభావాన్ని వారిలో కలుగజేసినట్లయితే ప్రజలు ఉత్సాహంతో ముందుకు వచ్చి సహకరిస్తారని ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలలో రోడ్లనిర్మాణానికి అధికప్రాధాన్యం ఇవ్వాలి. ప్రాజెక్టుల నిర్వహణలో జరిగే ఆలస్యాన్ని నివారించటానికి మార్గాలు వెతకాలని కూడ శ్రీ రాజుగారు ఇంజనీర్లను కోరారు.

రోడ్లనిర్మాణం విషయంలో ఇంజనీర్లు పంచాయతీ సంఘాలతో ప్రత్యక్షసంబంధాలు పెట్టుకోవాలి.

ఇంజనీర్ల సమస్యలకు సంబంధించిన అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ దురానీ తన ప్రసంగంలో సూచించిన విషయాలను ప్రస్తావించి ప్రభుత్వం వాటిని సానుభూతితో పరిశీలిస్తుందని శ్రీ రాజుగారు అన్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రసంగం

సమావేశానికి అధ్యక్షత వహించిన ప్లానింగు మంత్రి శ్రీ పి. రంగారెడ్డిగారు రహదారిశాఖ ఎదుర్కొంటున్న విమర్శలను గూర్చి ప్రస్తావించి ''దీనికి అసలు కారణం ఏమిటో కనుక్కొని పరిస్థితిని చక్కదిద్దటానికిదర్యాప్తు జరపవలసినా''లని అన్నారు. కార్యక్రమాల నిర్వహణలో ఆలస్యాన్ని గూర్చి ప్రధానంగా ఫిర్యాదులు వినవస్తున్నాయి. సాంకేతికమైన ఇబ్బందులనుగూర్చి తనకు తెలియదనీ, కాని ఒక మానవుడు మనిషిగా ఇటువంటి ఫిర్యాదులు ఇక రాకుండా చేసుకోవాలని సలహా ఇస్తున్నాననీ శ్రీ రంగారెడ్డి అన్నారు.

ఆంధ్ర ఇంజనీర్ల ప్రతిభావిశేషాలను శ్రీ రంగారెడ్డి ప్రశంసించారు. ఇతర రాష్ట్రాలలోని ఇంజనీర్లతోనేకాక, అభివృద్ధి పొందిన కొన్ని దేశాల లోని ఇంజనీర్లతో కూడా వారు సరిసమానంగా తూగగలరని ఆయన అన్నారు. ఆంధ్ర ఇంజనీర్లు చాలా క్లిష్టమైన ప్రాజెక్టులను అనేకం నిర్మించి ఆతిశయంతో తాము ఏమాత్రం తీసిపోమని నిరూపించుకున్నారు. తద్వారా ప్రజల విశ్వాసాన్ని కూడా చూరగొన్నారు. ఆంధ్ర ఇంజనీర్ల ప్రతిభావిశేషాలను దేశంలో నలుమూలలనుంచి ఇక్కడి ప్రాజెక్టులను చూడటానికి వచ్చినవారు ప్రశంసించారు. ఈ ఉన్నత ప్రమాణాన్ని యథాప్రకారం నిలుపుకొని రాష్ట్ర సౌభాగ్యానికి ఇంజనీర్లు కృషిసల్పగలరని ఆశిస్తున్నానని శ్రీ రంగారెడ్డి అన్నారు.

వికేంద్రీకరణ విధానానికి ప్రాధాన్యం యివ్వబడుతున్న మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి వ్యక్తీ సమానంగా పరిగణించబడాలి. ఇంజనీర్లుగాని, ఇతర పరిపాలకులుగాని తాము వేరే మరో వర్గంగా భావించటానికి వీలులేదు. అంతా ఒక కుటుంబానికి చెందిన సభ్యులం అనే భావంతో ఏరమరికలు లేకుండా పనిచేయ్యాలి. ప్రజలలో సహకారాన్ని కూడా పెంపొందించుకోవాలి.

చిన్నరకం ప్రాజెక్టులనిర్వహణంలో జూనియర్ ఇంజనీర్లకు ప్రాధాన్యం ఇవ్వబడాలన్న విషయాన్ని శ్రీ రంగారెడ్డి అంగీకరించారు. దీనివల్ల నిర్వహణలో ప్రస్తుతం జరుగుతున్న ఆలస్యాన్ని నివారించుకోవచ్చునని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రహదార్లశాఖ గడచిన కొద్ది సంవత్సరాలలోను మంచి అభ్యుదయాన్ని సాధించినదనీ, ముందు కూడా ఇదే స్థాయిలో వారు పని సాగిస్తారని ఆశిస్తున్నాననీ శ్రీ రంగారెడ్డి అన్నారు.

కాలంలో 25, 35, 800 ఎకరాలలో ఈ పంట పండించారు.

* * *

అవినీతి నేరానికి ఖమ్మంమెట్టు అసిస్టెంటు స్టేషన్ మాస్టరు సి. హెచ్. అప్పలనరసయ్యకు సికింద్రాబాద్ ప్రత్యేక జడ్జి ఒకనెల విడిఖైదు శిక్ష విధించారు.

* * *

1959 జనవరి నుంచి నవంబరు నెలాఖరువరకు హైదరాబాదు మునిసిపాలిటీ అధికారవర్గాలు 19, 109 కుక్కలను చంపారని మునిసిపల్ కమిషనర్ తెలియజేస్తున్నారు.

బెంగుళూరు, జనవరి 24—

నేపాళ ప్రధానమంత్రి శ్రీ బి. పి. కోయిరాలా రెండు రోజులు మైసూరు, బెంగుళూరులు సందర్శించి ఒక ప్రత్యేక భారత వైమానిక దళానికి చెందిన 'పుష్పక' విమానంలో ఇవాళ ఉదయం బయలుదేరి ఇక్కడనుండి ఢిల్లీ వెళ్లారు.

రిపబ్లిక్ దినోత్సవం

రాజధాని నగరంలో కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 2—

1960 జనవరి 26 వ తేదీ మంగళవారం నాడు రిపబ్లిక్ దినోత్సవం జరుగుతుంది. మన రాజ్యాంగం ఆచరణలోకివచ్చి ఆరోజుతో ఒక దశాబ్దం పూర్తవుతుంది.

ఆనాడు రాజధానీనగరంలో సైనిక, పోలీసు దళాల విన్యాసం, ఉంటాయి. సికింద్రాబాదు పెరేడ్ మైదానంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ విన్యాసంలో సైనిక, వైమానిక దళాలు, రాష్ట్ర పోలీసు దళం, అగ్నిమాపక దళం, ఎన్. సి. సి. పాల్గొంటాయి. భారత వైమానిక దళానికి చెందిన విమానాలు గౌరవవందనం చేస్తాయి. రాష్ట్ర గవర్నరు వందన స్వీకారం చేస్తారు.

ఆరోజు రాత్రి 7—30 గంటలకు ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రంనుంచి గవర్నరు తమ సందేశాన్ని ప్రసారం చేస్తారు.

అన్నిజిల్లాల ముఖ్య కార్యస్థానాలలోను పోలీసు దళాల విన్యాసాలు జరుగుతాయి. జిల్లాకలెక్టర్లు గౌరవవందనం స్వీకరిస్తారు. పాఠశాలలు, కళాశాలలు తదితర విద్యాసంస్థలు ఆనాడు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుంటాయి. గ్రామాలలో ప్రముఖస్థలాలలో జాతీయ పతాకాలు ఎగురవేయబడతాయి. పాఠశాలల పిల్లలు జాతీయగీతాన్ని బృందగానం చేస్తారు.

ప్రభుత్వ భవనాలలో దీపాలంకరణ చేయబడును. అయితే యీసందర్భాన్ని పురస్కరించుకొని ప్రజలు తమ భవనాలను దీపాలతో అలంకరించడాన్ని ప్రోత్సహించే తలంపుతో హైద్రాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో ఆరోజున అత్యంతసుందరంగా దీపాలంకరణ చేయబడిన రెండు భవనాలకు ఒక్కొక్కదానికి రూ. 150 ల చొప్పున బహుమానాలు యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఆరోజున జాతీయ పతాకాలు ఎగురవేయుటంలో ఎట్టి నిర్బంధం ఉండదు.

విజయవాడ పట్టణ కాంగ్రెసు కార్యక్రమం

విజయవాడ, జనవరి 23:—

విజయవాడ పట్టణ కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సమావేశం శ్రీ మరుపిళ్ల చిట్టి అధ్యక్షతన పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో నిన్న జరిగింది. ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. యావద్భారత దేశానికి ఆదర్శవంతంగా మహాత్మా గాంధీజీ కనిన కలల ఫలితంగా విజ్ఞానవేత్త, పరిపాలనాదక్షుడు యువకుడు, ముఖ్యంగా హరిజనుడు శ్రీ దామోదరం సంజీవయ్య ప్రప్రథమ ఆంధ్రప్రదేశమునకు ముఖ్యమంత్రిగా ఎన్నికైనందుకు తమ హర్షామోదములను వెలిబుచ్చి, వారికి శుభాభినందనలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభాకాంగ్రెసుసభ్యులు ఏకగ్రీవంగా తమనాయకునిగా వారిని ఎన్నుకున్నందులకై తమ హృదయపూర్వక అభినందనలను తెలియజేశారు.

జనవరి 26 న భారత రిపబ్లిక్ దినోత్సవాన్ని జరుపుటకు పట్టణంలోని 10 మండల కాంగ్రెసు సంఘాలవారు తమతమ మండల కార్యస్థానాలలో ఉదయం 7—30 గంటలకు జాతీయజెండాలు ప్రతిష్ఠించుకొని, అచ్చటగల ప్రాంతీయులతో సమావేశాలు జరుపుకొనుటకు మధ్యాహ్నం నాల్గుగంటల నుంచి పట్టణ కాంగ్రెసు కార్యాలయంవద్ద జరుగనున్న యీ దిగువ కార్యక్రమాలలో అన్ని మండల కాంగ్రెసు కార్యకర్తలు సభ్యులు పాల్గొనగలందులకు కోరుతూ తీర్మానించారు.

కార్యక్రమం : 26—1—1960 మంగళవారం ఉదయం గం. 7—30 లకు పట్టణంలోని 10 మండల కాంగ్రెసు కార్యాలయముల వద్ద పట్టణ కాంగ్రెసు కార్యాలయమువద్ద జాతీయ పతాకముల ఆవిష్కరణ — ప్రాంతీయ సమావేశములు ఏర్పాటు చేయుట. మధ్యాహ్నం : గం. 4 నుండి 6 వరకు పట్టణ కాంగ్రెసు కార్యాలయం (కొత్తపేట చౌకు వద్ద) వినోద ప్రదర్శనములు, రాత్రి 7 గంటలకు రిపబ్లిక్ దినోత్సవచిహ్నంగా 11 జ్యోతులను వెలిగించుట, 11 పావురములను విడిపించుట, వివిధరంగులుగల విద్యుద్దీపాల అలంకరణలు, చిత్ర విచిత్ర బాణా సంచా కాల్చుట. గం. 9 లకు విచిత్ర వేషధారణలు, భరతనాట్యము, ''నవభారతి'' నాటకప్రదర్శనములు జరుగును.

తాడికొండ సమితి స్థాయీసంఘాలు

తాడికొండ, జనవరి 20—

నిన్న యిక్కడ తాడికొండ పంచాయితీ సమితి సభ్యులు, సమితి అధ్యక్షులు, శ్రీ గోగినేని కనకయ్యగారి అధిపత్యమున సమావేశమై ఆర్థిక, రహదారి శాఖలకు సభ్యులను ఎన్నుకున్నారు. 37 మంది సభ్యులకు 36 మంది సభకు హాజరైనారు. గత డిశంబరులో మొదటి మూడు శాఖలకు సభ్యులను ఎన్నుకున్నారు.

పశుపోషణ, వ్యవసాయం : శ్రీ జె. వెంకటేశ్వరరావు, శ్రీ యస్. నాగభూషణరావు, శ్రీ పి. కేశవరావు, శ్రీ కె. కోటేశ్వరరావు, శ్రీ టి. గురునాథం, శ్రీ ఎ. నరసింహారావు.

సహకారం, కుటీర పరిశ్రమలు : శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ దా. వెంకటేశ్వరరావు, శ్రీ కా. హనుమంతరావు, శ్రీ కం. కోదండరామయ్య, శ్రీ బి. రత్తయ్య, శ్రీ నే. సీరయ్య.

సాంఘికసేవ, వైద్యం : శ్రీ కు. చిల్లప్పయ్య, శ్రీ బొ. వెంకయ్య, శ్రీ కా. వెంకటేశ్వరరావు, శ్రీ గో. శివశంకరప్రసాదరావు, శ్రీ చిం. చినపిచయ్య, శ్రీమతి బండ్ల మాణిక్యమ్మ.

పనులు, రహదారులు : శ్రీ ఆ. శ్రీహరిరావు, శ్రీ క. లక్ష్మయ్య, శ్రీ కా. కోటేశ్వరరావు, శ్రీమతి ఆ. రామమ్మ, (యితరులు) శ్రీ వే. రామచంద్రయ్య, శ్రీ చ. లక్ష్మయ్య.

పన్నులు, ద్రవ్యం : శ్రీ కం. మధుసూదనరావు, శ్రీ దా. వెం. సుబ్బారావు, శ్రీ త. గోపాలకృష్ణయ్య, శ్రీ మ. వెంకటప్పయ్య, శ్రీ పం. రామారావు,(యితరులు), శ్రీ కొ. కుటుంబరావు. ప్రతిశాఖ సమావేశం అధ్యక్షుని ఆధిపత్యమున జరుగుతుంది.

ప్రపంచ యుద్ధ నివారణకు మహిళాజన సమైక్యత

భారత వనితలు సాధించిన విజయాలకు శ్రీమతి ఫరుత్సేవా ప్రస్తుతి

మద్రాసు, జనవరి 24 —

ప్రపంచ జనాభాలో సగభాగమైన స్త్రీలు శాంతి పతాకాలు ధరించి నడిస్తే ప్రపంచంలో అసలు యుద్ధప్రసక్తే ఉండదని సోవియట్ అధ్యక్షుడు మార్షల్ శ్రీ వోరోషిలోవ్ పరివారంలో సభ్యురాలు, శ్రీమతి ఫరుత్సేవా ఉద్ఘాటించారు.

అఖిలభారతమహిళా సమావేశంలో శ్రీమతి ఫరుత్సేవా నేటి ఉదయం ఉపన్యసించారు.

''సోవియట్ స్త్రీలు యుద్ధానికి వ్యతిరేకులు. గత యుద్ధం వారికి ఎన్నో కష్టాలను కలుగజేసింది. అంతులేని దుఃఖసాగరంలో ముంచింది. ఆ యుద్ధంలో సోవియట్ స్త్రీలు తమకు మారులను, సోదరులను, భర్తలనుకోల్పోయారు. అందువలన సోవియట్ స్త్రీలు యుద్ధం అంటే అసహ్యించుకుంటారు'' అని ఆమె వివరించారు.

సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ అమెరికా సందర్శించటం, మిత్రరాజ్యసమితిలో సంపూర్ణ నిరాయుధీకరణ కార్యక్రమాన్ని సూచిస్తూ మాట్లాడటం, దీనివలన అంతర్జాతీయ సంబంధాలలో కొంత సౌహార్దసస్యం గోచరించటం, ఈ పరిస్థితి సోవియట్ స్త్రీలకు కొంత ఆనందం కలిగించిందన్నారు. దీనికి భారత స్త్రీలకుకూడా తప్పక ఆనందం కలుగుతుందని విశ్వసిస్తున్నానని శ్రీమతి ఫరుత్సేవా వివరించారు.

యుద్ధం, దురాక్రమణ, పీడించటం ఇవి సామ్రాజ్యవాదుల లక్షణాలు. స్పుత్నిక్, లూనిక్‌లను సృష్టించిన దేశం, ప్రపంచంలోకి పెద్ద పెట్టుబడిదారీదేశమైన అమెరికాతో శాంతియుత పోటీకి దిగినప్పుడు సుస్థిర శాంతినిగాక మరొక విషయాన్ని ఆ దేశం తలపెట్టగలదా ?'' అని శ్రీమతి ఫరుత్సేవా ప్రశ్నించారు.

స్వాతంత్ర్య పోరాటంలోను, జాతీయ సమైక్యతకు జరిగిన కృషిలోను తమ తండ్రులతో భర్తలతో, సోదరులతో భాగస్వాములుగా పాల్గొనిన భారత నారీమణులపట్ల సోవియట్ స్త్రీలు సానుభూతిని ప్రకటిస్తున్నారని ఆమె చెప్పారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినపిమ్మట భారత నారీలోకం సాధించిన విజయాలకు ఆమె మెచ్చుకున్నారు. ప్రత్యేకించి మిత్రరాజ్య సమితిలో భారత స్త్రీలు చేసిన కృషిని కొనియాడారు.

1917 నుంచి సోవియట్ రష్యాలో కలిగిన పెద్దపెద్ద మార్పుల చరిత్రను శ్రీమతి ఫరుత్సేవా సంగ్రహంగా సమీక్షించారు.

''సోవియట్ యూనియన్‌లో స్త్రీలు సమాజంలో స్వతంత్ర సభ్యులు, వారికి సమానమైన హక్కులున్నాయి. పరిశ్రమలో, వ్యవసాయంలో శాస్త్ర విజ్ఞానరంగంలో, లేక ప్రజారంగంలో స్త్రీలు పాల్గొనని ఏ కార్యక్రమాన్ని అయినా వూహించడం కష్టం. పరిశ్రమలో, వ్యవసాయంలో స్త్రీలు తమ పాత్రను ఇకముందు కూడా నిర్వహించేటటుల సోవియట్ ప్రభుత్వం చూస్తుంది. స్త్రీలకు అవసరమైన ప్రశాంత వాతావరణాన్ని సోవియట్ ప్రభుత్వం ఇకముందు కూడా కల్పిస్తుంది. పిల్లలను సాకటం, గృహాన్ని తీర్చిదిద్దటం, కుటుంబాన్ని సంరక్షించటం—ఈ కార్యకలాపాలకు స్త్రీలకు ప్రశాంత వాతావరణాన్ని ప్రభుత్వం కలుగజేస్తుంది'' అని శ్రీమతి ఫరుత్సేవా చెప్పారు.

గుంటూరు కెమెరాక్లబ్ సమావేశం

గుంటూరు, జనవరి 19 :—

గుంటూరు కెమెరాక్లబ్ ఆరవ సర్వసభ్య సమావేశం శ్రీ డి. సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిపి, ఇటీవలివరకు అధ్యక్షులుగా యున్న శ్రీ ఎల్. వాలకొండయ్యకు గౌరవ జీవిత సభ్యత్వం ఇచ్చారు. వారి సేవను అనేకమంది కొనియాడారు.

ప్రతినెలా జరిగే ఛాయాచిత్ర పోటీలో శ్రీయుతులు కె. భాస్కరరావు, పి. వీరరాజు, కె. ఎస్. ఆర్. ఆంజనేయులుగార్లు గెలిచారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ వారణాశి సుబ్రహ్మణ్యం వార్షిక నివేదిక సమర్పిస్తూ, ఈ సంస్థ కార్యక్రమాలు ప్రముఖులైన శ్రీయుతులు వి. కె. కృష్ణమీనన్, బెజవాడ గోపాలరెడ్డి, భీమసేన్ సచార్, అయ్యదేవర కాళేశ్వరరావు, జి. ఎస్. రాజు, వి. వి. వి. రాజన్‌గార్లకు నివేదించగా, వారు చాలా ప్రశంసించి క్లబ్ అభివృద్ధికి రావాలని కోరారన్నారు. ఈ సంవత్సరం సుమారు 100 మంది సభ్యులు చేరారని, ఈ సంవత్సరం నుంచి కొత్తగా 10 మంది సభ్యులను చేర్చిన వారికి ''ఉత్సాహ బహుమతి'' ఇవ్వదానికి నిశ్చయించారని, అందుకు సభ్యులందరు పోటీతో పనిచేయాలని కోరారు.

1959 వ సంవత్సరంలో జరిగిన ఛాయాచిత్ర పోటీలలో ఈ క్రిందివారికి బహుమతులు వచ్చినవి :—

1. శ్రీ కె. ఎస్. ఆర్. ఆంజనేయులు, 2. శ్రీ పి. వీరరాజు, 3. శ్రీ కె. భాస్కరరావు, 4. శ్రీ ఇ.డి. సెబాస్టిన్ 5. శ్రీ ఎల్. వాలకొండయ్య, 6. శ్రీ సి. వి. పూర్ణానందం.

సర్టిఫికేట్లు : శ్రీయుతులు చోడి వాసుదేవరావు, లింగుట్ల సుబ్బారావు, డి. బాపయ్య చౌదరి, వై. వాసుదేవరావు.

నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

శ్రీ టి. పొన్నయ్య: అధ్యక్షులు, శ్రీ పి. నృసింహజరావు: ఉపాధ్యక్షులు, శ్రీ వారణాశి సుబ్రహ్మణ్యం: కార్యదర్శి, శ్రీ పి. వీరరాజు: సహాయ కార్యదర్శి, శ్రీ వి. వి. వెంకటేశ్వర్లు: కోశాధికారి, శ్రీయుతులు డి. సత్యనారాయణ మూర్తి, మద్ది ప్రహ్లాదసుదర్శనం, కె. ఎస్. ఆర్. ఆంజనేయులు, కె. భాస్కరరావు, గుడివాడ పుల్లారావు, ఐ. ఆలెగ్జాండర్, బి. వెంకటేశ్వరరావు, వై. రాజేంద్రబాబు, వి. కృష్ణమూర్తి, ఐ. డి. సెబాస్టిన్,—కార్యవర్గ సభ్యులు.

శ్రీ పొన్నయ్య మాట్లాడుతూ క్లబ్ కార్యకలాపాలు ఉత్సాహంగా జరిపి, అనేకమంది సభ్యులను చేర్పించవలెనని, కాలేజి విద్యార్థులకు ఫోటోగ్రఫీమీద వాగ్వివాద పోటీలు జరిపి, బహుమతులు పంచిపెట్టాలని సలహానిచ్చారు.

శ్రీ గణపతి అభ్యర్థిత్వం ఉపసంహరణ

కాంగ్రెసు, పి. యస్. పి. అభ్యర్థులను బలపరచవలసిందిగా విజ్ఞప్తి

ఎర్నాకులం, జనవరి 24—

కేరళ శాసనసభకు స్వతంత్ర అభ్యర్థిగా దేవికుళం ద్విసభ్యనియోజకవర్గంలో నామినేషన్ దాఖలుచేసిన శ్రీ ఎన్. గణపతి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నట్లుగా ఇవ్వాళ తెలియజేయబడ్డది.

తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటూ చేవ్రాలుతో ఇచ్చిన ప్రకటనను జిల్లా కాంగ్రెసు కమిటీ ఇవాళ ఇక్కడ విడుదల చేసింది.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థులను బలపరచవలసిందిగా తన అనుచరులను ఈ ప్రకటనలో శ్రీ గణపతి విజ్ఞప్తి చేశాడు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. మురుగేశన్, ప్రజాసోషలిస్టు అభ్యర్థి శ్రీ ఎ. సుబ్బయ్య ఈ ఎన్నికలలో వరుసగా రిజర్వుడు స్థానానికి పోటీ చేస్తున్నారు.

రద్దుచేయబడిన కేరళ శాసనసభలో శ్రీ గణపతి కాంగ్రెసు సభ్యుడు. ఈ ఎన్నికలలో ఆయనకు కాంగ్రెసుపార్టీ టిక్కెట్టు ఇవ్వలేదు.

శ్రీ గణపతి చేసిన ప్రకటనలో, తాను కాంగ్రెసు టిక్కెట్టుకోసం పార్లమెంటరీ బోర్డు అనుమతికోసం ప్రయత్నిస్తుండే లోపునే ఉపసంహరణల తేదీ ముగిసిందనీ, నా నియోజకవర్గంలోని వోటర్లందరూ కాంగ్రెసు స్థాపించిన కార్మిక యూనియన్‌కుచెందినవారనీఅందుచేత కాంగ్రెసు అనుమతిలేకుండా తాను పోటీచేసే ప్రశ్నేలేదని తెలియజేస్తూ, తన అనుచరులందరను కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు అభ్యర్థులను బలపరచవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల స్కేళ్లలో

(1 వ పేజీ తరువాయి)

అందరూ ఈ సమావేశంలో పాల్గొంటున్నారని శ్రీ రామచంద్రరావు చెప్పారు.

పరిపాలనా సంస్కరణ

''ప్రణాళికలలో ముఖ్యభాగం అమలు. ఈ అమలు పరిపాలనాయంత్రాంగంపై ఆధారపడి ఉంటుంది. బాధ్యతలను వహించడానికి నడుం కట్టుకున్న సిబ్బందిపై ఆధారపడివుంటుంది. విధానాలను,కార్యక్రమాలనుఅమలుకునుమధ్యఎంతో వ్యత్యాసం కలదు. ఇచట సంస్కరణ అవసరం. బ్రిటీషు పరిపాలనలోని యంత్రాంగమే యిప్పుడు ఉంది. ప్రస్తుతవిభజన సమన్వయం లేక పోవడం కనుపిస్తూంది. దీనికి విరుగుడు కనిపెట్టాలి.

నౌకరీ షరతులు, జీతాల స్కేళ్ళు, పనిపద్ధతులు,వ్యక్తిగతనిర్వహణ,వీటిలో రాష్ట్ర రాష్ట్రానికీ మధ్య తేడాలున్నాయి. కనీసం జాతీయచేతన మంటూ కనుపించటంలేదు. ఉపాధ్యాయులకు సంఘంలో గౌరవం పెరగాలి.

నిర్మాణాత్మకమయిన సూచనలను సమావేశం ప్రతిపాదిస్తుందని ఆశిస్తున్నాను. అప్పుడే ఆ సూచనలు అందరికీ నచ్చగలవు'' అని శ్రీ రామచంద్రరావు చెప్పారు.

ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, ఉత్తరప్రదేశ్ గవర్నరు శ్రీ వి. వి. గిరి, కేంద్ర హోంమంత్రి పండిట్‌పంత్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జట్టి తదితరులు సందేశాలు పంపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ రామానుజాచారి సమావేశానికి అధ్యక్షత వహించారు.

సమ్మె దేశానికి నష్టం

శ్రీ అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ, కష్టపడి సముపార్జించిన స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వోద్యోగులు గౌరవించాలన్నారు. సమ్మెకు దిగటం సమంజసం కాదనీ, సమ్మెవలన ఎట్టి మంచీ కలుగకపోగా దేశానికి నష్టంకలుగుతుందని చెప్పారు.

ఉపాధ్యాయులను గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ అయ్యంగారు ప్రజాస్వామ్యపద్ధతికి తగిన పౌరులను ఉపాధ్యాయులు సృష్టించా లన్నారు. నేటి ఉపాధ్యాయులకు అధికారంగాని, భాగ్యంగాని సంఘగౌరవం కాని లేవన్నారు. ఉపాధ్యాయులనే సమాజంలో అధికంగా గౌరవించా లన్నారు. సమర్థులైన వారినిఆకర్షించేటటుల ఉపాధ్యాయ వృత్తిని ఆకర్షణీయంగా చేయాలన్నారు.

ప్రజాస్వామ్యపద్ధతులను నిలబెట్టి దేశసమైక్యతకు ప్రతిఒక్కరూ పాటుపడా లన్నారు.

బ్రిటీషుయుగంలో ప్రవేశపెట్టిన జీతాల స్కేళ్ళలో వ్యత్యాసాలను తొలగించా లన్నారు.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వ ఆదాయం 60 కోట్ల రూపాయి లలో మున్నదికోట్ల రూపాయలను ప్రభుత్వం ఉద్యోగులకు ఖర్చు పెడుతూం దన్నారు. సమావేశం చేయనున్న సూచనలు ఆచరణయోగ్యంగా ఉండా లన్నారు.

ఫాండ్రీలకు అవసరమయే దుక్క ఇనుము

సర్దార్ స్వర్ణసింగ్ హామీ

కలకత్తా, జనవరి 22—

దేశంలోని ఫాండ్రీలకు ఏటా అవసరమయ్యే 400,000 టన్నుల దుక్క ఇనుము భిలాయ్, దుర్గాపూర్ ఫ్యాక్టరీలనుంచి ఉత్పత్తియ్యేవిధంగాఇకనుము నుంచి పూర్తిగా అందజేయటానికి వీలవుతుందని ఉక్కు, ఇంధన శాఖామంత్రి సర్దార్ స్వర్ణసింగు నేడు ఫాండ్రీ పరిశ్రమలవారికి హామీ ఇచ్చారు.

భారత ఫాండ్రీ అసోసియేషన్ 8వ వార్షికోత్సవానికి సర్దార్ స్వర్ణసింగు నేడు ఇక్కడ ప్రారంభోత్సవం జరిపారు.

స్థానిక సంస్థల ఉద్యోగుల అక్కౌంట్ టెస్టు ఫలితాలు

హైదరాబాద్, జనవరి 24:—

స్థానిక సంస్థల ఉద్యోగులకై 1959 అక్టోబరు నెలలో జరుపబడిన అకౌంట్ టెస్టులో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు దిగువ ఇవ్వబడినవి :—

మొదటి తరగతి :— ఎవ్వరూ లేరు.

రెండవ తరగతి :— 3, 4, 10, 14, 17, 20, 23, 24, 27, 28, 29, 32, 35, 36, 37, 39, 40, 44, 46, 47, 50, 51, 54, 56, 59, 61, 63, 65, 67, 68, 69, 70, 71, 74, 81, 84, 95, 100, 101, 102, 103, 104, 105, 109, 114, 116, 119, 124, 129, 135, 141, 142, 145, 148, 159, 161, 162, 163, 165, 170, 171, 174.

మీకు కావలసినవి

జీవితరహస్యాలు : ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు వెంటనే తెలుసుకోవలసిన అనేక కొత్త రహస్యా లున్నాయి. వెల రు. 3—50.

యువతి : యువతులను గురించి మీరెప్పుడూ కనివినియెరుగని అనేక కుతూహల విషయాల మయం. వెల రు. 3—50.

సంతానం : దాంపత్య జీవితాన్ని గడుపుతూ కూడా సంతాన నిరోధానికి 22 [illegible]. వెల రు. 3—50.

చేతిపనులు: వినాయకుపయోగించే అనేక ఆయుర్వేదమందులు, అనేక యితరసరుకులు, స్వతంత్రంగా చేసుకునే మార్గాలు. రు. 3—50.

ఆత్మజ్ఞానము: శరీరానంతరం ఆత్మకు గలగతి యిదివరకు కెవ్వరికీ తెలియనిది [illegible] కొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల రు. 2—50.

ఉద్యోగదర్శిని: మనదేశంలోగలఅన్నిరకాల ఉద్యోగాలు, వాటికి కావలసిన అర్హతలు, పొందే మార్గములు. వెల రు. 5—00.

విద్యాదర్శిని: మనదేశంలోచెప్పే200రకాల చదువులు, వాటివల్లవచ్చే ఉద్యోగాలు, లాభాలు, అవిచెప్పేచోట్లు మొదలైన సర్వవిద్యా వివరాలు. వెల రు. 5—0.

పైవాటి రచన ఎ. ఎస్. మూర్తి, ఎం. ఏ. డబ్బు ముందుగా పంపనవసరంలేదు. పోస్టుఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు (ఆంధ్రకు) ఉత్తరంవ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీ యింటికి పంపబడుతుంది.

SWASTIK

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

ఈ తేదీవరకు అనగా 15—1—60వరకు రాజమండ్రిలో కాలెపు సముద్రం అండ్ సన్సు అనుపేరుతో జరుగుచున్న ఇత్తడి వ్యాపారమున్ను, శ్రీ విజయాభవ (కూరపాటి వర్క్సు) అనుపేరుతో జరుగుచున్న మూసల కంపెనీ వ్యాపారమున్నూ జాయింటు కుటుంబము విడిపోయి రిజిష్టరు ఫారం క్రింద యేర్పడి ఈ తేదీ నుంచిన్నీ యీ క్రింద తెలియపర్చిన ఆసాములు భాగస్వాములుగా వుండి వ్యాపారము సాగించుచున్నారనిన్నీ జాయింటు కుటుంబ వ్యాపారముల తాలూకు ప్రజలవల్ల రావలసిన బాకీలు ఇవ్వవలసిన బాకీలు నిల్వ సరుకులు వగైరా యావత్తుయీ ఫారం వారు తీసుకొన్నారనిన్నీ ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడమైనది.

(1) కాలెపు సముద్రం, (2) కాలెపు మల్లికార్జునరావు, (3) కాలెపు సత్యనారాయణమూర్తి, (4) కాలెపు రామమోహనరావు.

(సం.) కాలెపు సముద్రం,
మేనేజింగు పార్ట్‌నర్
రాజమండ్రి, 15—1—60.

బి. ఎస్. రావుగారికి — బెడ్డింగు దొరకలేదు. మీది, ప్రొఫెసరు మూర్తిగారిని ఆశ్రయించి వ్రాయు కోరిక. బెడ్డింగు తెచ్చిన బహుమతి ఇవ్వగలను.
శివుడు రామయ్య, కొవ్వూరు. ప. గో.

వంగనారు అమ్మకం

నాణ్యమైన వంగవిత్తులు, నాటుటకు సిద్ధముగాఉన్న వంగనారు మావద్ద అమ్మకమునకు వున్నవి. వలయువారు నన్ను కలుసుకోవచ్చును. అచ్చయ్యగారి వెంకయ్య, పోరంకి పోస్టు, కృష్ణా.

రేడియో

జనవరి 26, మంగళవారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 వందేమాతరం: 'ఉదయ ప్రభాత' పద్యావళి, రచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి, కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—0 తె. వా., 7—15 విజయవాడ వలె, 8—00 అం. వా., 8—15 హిం. వా., 8—30 బెంగాలీబాయ్ ఖయాల్, 9—15 ఢిల్లీనుండి రిలే, మధ్యాహ్నం: 12—00 దేశనిర్మాతల స్మృతిగీతావళి (ఢిల్లీనుండి రిలే), 12—45 ఇంద్రధనస్సు: వినోదకార్యక్రమం, 1—00 బెంగాలీబాయ్ ఖయాల్, 1—25 సంయుక్త హిందుస్థాన్ రూపకం (ఉర్దూ), 1—30 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—10 ఉ. వా., 2—20 చీకటిలో వెలుగు 3—0 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కన్నడ శ్రోతలకు, 7—00 తె. వా., 7—15 మరాఠీ శ్రోతలకు, 7—50 గణతంత్రంకై దస్ వర్ష్: ప్రసంగము (హిందీ), వి. కె. కొరాట్కర్, 8—00 నేను ఒక్కడనేకాను నాటిక: రచన దాశరథి, 8—30 ఢిల్లీనుండి రిలే 8—00 అం. వా., 9—15 ఉ. వా., 9—30 విజయవాడ వలె, 10—00 విజయవాడ వలె, 11—00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం, 12—00 హైదరాబాద్ ఎ వలె, 1—00 విజయవాడ వలె, 1—30 వాద్యగోష్ఠి విలయావిద్వాంసుడు, 1—50 హైదరాబాద్ ఎ వలె, 2—00 సాహిత్య గీతాలు, 2—20 హైదరాబాద్ ఎ వలె, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 1—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 రిపబ్లిక్ దినోత్సవ రేడియోవార్తావాహిని, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, వందేమాతరం, 6—40 వందనం, అభివందనం: బృందగానం: విజయవిద్వాంసులు, 7—00 తె. వా., 7—15 జగ్గయ్యపేట ఖాశింసాహెబ్ బృందం: బ్యాండు వాయిద్యం, 8—00 అం. వా., 8—15 హిం. వా, 8—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 ఢిల్లీనుండి రిలే, మధ్యాహ్నం: 12—00 దేశనిర్మాతల స్మృతిగీతావళి, 12—45 హైదరాబాద్ వలె, 1—00 పేరంటము, స్త్రీల కార్యక్రమం, 1—30 కోకా సత్యవతి, 1—50 తె. వా., 2—00 బొమ్మరిల్లు, పిల్లల ప్రత్యేక కార్యక్రమం, 3—00 వాతావరణ సూచన, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, గ్రామస్థుల రేడియో గోష్ఠి 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 ఆంధ్రదేశపు జానపదగేయాల సమర్పణ: ప్రయాగ నరసింహశాస్త్రి, 8—0 కోకా సత్యవతి, 8—30 ఢిల్లీనుండి రిలే, 9—00 అం. వా., 9—15 హైదరాబాద్ ఎ వలె, 9—30 ఢిల్లీనుండి రిలే, 9—30 జాతీయ శిక్షణ, రూపకము, 10—00 వేదుమూరి కృష్ణమూర్తి 11—00 జనగణమన, వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం 6—55 వందేమాతరం, మంగళగానం, 7—00 తాయే వందనం 7—16 త.వా., 7—30 తిరువిళిమిళళై, గోవిందరాజపిళ్లే నాదస్వరం, నాదస్వరం, మధ్యాహ్నం: 12—15 వీణ, నిలయ విద్వాంసుడు, 1—00 భక్తిగీతావళి, 1—15 వాద్యగోష్ఠి, 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా. 2—45 విరామసంగీతం, 4—35 వాతావరణ సూచన, సాయంత్రం 5—30 టి. కె. రామచంద్రన్: వయొలిన్, 6—05 ప్రాంతీయ సెయిదిగళ్, 6—15 గ్రామస్థులకు (తమిళము) తిరుచ్చినుండి రిలే) 7—15 త. వా., 7—40 విరామసంగీతం, 7—45 మద్రాసు బి వలె, 9—00 సంగీతవాద్యం ఎస్. పి. వసంతకోకిలం, ఎస్. జి. కిట్టప్ప, 9—15 రేడియో శెయిదిమలర్, నగరములో రిపబ్లిక్‌దినోత్సవ విశేషాలు, 9—30 సంగీతామృతం: డి.కె. పట్టమ్మాళ్, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాసు ఎ వలె, 8—00 అం. వా., 8—15 మద్రాసు ఎ వలె, మధ్యాహ్నం: 9—15 మద్రాసు ఎ వలె, 11—00 స్వేచ్ఛావాళ్: రూపకం, 12—30 పాటకాలంకు రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమము, 1—00 పుల్లాంకుళ్, స్వాతంత్ర్య గీతములతో కూర్చిన రూపకం, 1—30 అం. వా., 1—40 గానమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాసు ఎ వలె, 2—30 కొడివిళక్: పిల్లల ప్రత్యేక కార్యక్రమము, 3—00 టి.పి. రత్నం, వీరస్వామి గోపాలస్వామి, వమోలిన్, తంజావూర్ నారాయణస్వామి మృదంగం, సాయంత్రము, 5—30 హిందూస్థానీ సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 అం. వా. 6—05 మద్రాసు ఎ వలె, 6—15 కల్యాణీ పద్మనాభన్, 7—00 తె. వా., 7—15 గోటు వాద్యం: నిలయవిద్వాంసుడు, 7—45 తిరుచ్చి వలె 9—00 అం. వా., 10—00 మద్రాసు ఎ వలె, 10—30 ప్రసార సమాప్తి.

బొంబాయి, జనవరి 22:—

బొంబాయి హార్బరులో లంగరు వేసుకునియున్న క్లైవ్ లీవియాపెళకు సరుకుకుడ వొరకడానిని బొంబాయి హైకోర్టు ఉత్తరువు వసుసరించి అధికారులు ఈరోజు అరెస్టుచేశారు.

యువజన కాంగ్రెసు కార్యకర్తల కర్తవ్యం

డాక్టర్ అచ్చమాంబ సూచన

విజయవాడ, జనవరి 21—

"యువజ్వార ప్రజలలో నిజసెల్లి మన విజయవాడ పట్టణంలో యువజనులవల నిర్మాణం పురోభివృద్ధి సాగె ఆ వృద్ధి ం కనుపించుట లేదు. ఆ యువజనులో శేని కార్యక్రమం ఎన్నో ఉన్నయినా ఒక్కబవుపులు. ఇందుకోసం ఒక సమగ్ర పథకాన్ని రూపొందించింది. యీ రెండవ పంచవర్ష ప్రణాళికలో పూర్తి ఆయు మార్గాన్ని అవలంభించవలసి వుంది. అందుకు పట్టణ యోగక్షేమాభిలాషులైన యువజన కాంగ్రెసు ఎంతో కార్యభారాన్ని వహించవలసి యున్నది. ఇదేకాకుండా కుంచిసిటి సదుపాయం ప్రజలకు కల్పించడానికి ఒక పథకం ఆలోచనలో యున్నది. యీ కార్యకర్తలంతా ప్రజలలో ప్రచారంచేసి, ప్రతి గృహాన్ని ఒక్క ఆరోగ్యకేంద్రపు శిక్షణ శిబిరంగా తయారు చేయాలి.

"అందుకోసం మహిళలనుకూడా యీ సంఘంలోనికి ఆకర్షించి, దేశ కార్యకలాపాలలో వారిని కూడా సైనికులుగా తయారుచేయాలి."

అంటూ ప్రధాన కార్యదర్శి శ్రీ గ్రంధి రఘునందనరావు గారి భవనంలో శ్రీ గెద్దా మల్లికార్జునరావు అధ్యక్షతను జరిగిన విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశిస్తూ డాక్టర్ కె. అచ్చమాంబ గారు అన్నారు. యీ నెల 19 న ఉపాధ్యక్షుడు శ్రీ తాడికొండ వెంకట సుబ్బారావు భవనంలో శ్రీ కాకరపర్తి వెంకటరత్నం అధ్యక్షతను జరిగిన ఆర్థిక కమిటీ సూచనలను శ్రీ రఘునందనరావు కార్యవర్గానికి నివేదించిన మీదట కార్యవర్గం వారు ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీ గ్రాంధి పోతన్న భారత రిపబ్లిక్ దినోత్సవం అతివైభవంగా జరుపుటకు గుర్తి తెచ్చిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

డా. కె. అచ్చమాంబగారి సూచనలను సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టి, వార్డు కమిటీలు నేర్పరచి ఆచరణలో పెట్టబడుతుందని శ్రీ పిళ్లా వెంకటరత్న కవి అన్నారు.

మరొక సహాయ కార్యదర్శిగా శ్రీ కాకరపర్తి వెంకటరత్నం పేరు ఆమోదించారు.

ఆకివీడులో భీమాఏజెంట్ల సమావేశం

ఆకివీడు, జనవరి 22—

శ్రీ ఎస్. వెంకటలక్ష్మీనారాయణమూర్తి భవనంలో ఆకివీడు ప్రాంత ఫీల్డు ఆఫీసరు శ్రీ నందిగాము రామశేషగిరిరావు గారు (లైఫ్ యిన్సూరెన్సు కార్పొరేషన్) ఆకివీడు ఏజంట్ల సమావేశం జరిపారు. మచిలీపట్టణం డివిజనల్ మేనేజరు శ్రీ ఆర్. కామన్న, అసిస్టెంటు డివిజనల్ మేనేజరు శ్రీ టి. రామారావు, భీమవరం, భీమవరం బ్రాంచి మేనేజరు శ్రీ టి. డి. నాగేశ్వరావుగార్లు హాజరైనారు.

శ్రీ భాస్కర్ల గోపాలకృష్ణమూర్తిగారిని ఆకివీడు ఫీల్డు ఆఫీసరు శ్రీ నందిగాము రామశేషగిరిరావుగారు సన్మానించి, ఖద్దరు నూతన వస్త్రాలతో బహూకరించారు. శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు తనకుచేసిన సన్మానానికి, శ్రీ రామశేషగిరిరావుగారికి అభివందనాలు తెలియచేశారు. ఆకివీడు ప్రాంతంలో హెచ్చు వ్యాపారంచేసిన ఆకివీడు ఏజంటు శ్రీ బొమ్మారెడ్డి రామకోటిరెడ్డిగారికి శ్రీ రామశేషగిరిరావుగారు ఖద్దరు నూతన వస్త్రాలు బహూకరించి సన్మానించారు.

మచిలీపట్టణం డివిజనల్ మేనేజరు శ్రీ ఆర్. కామన్నగారు మాట్లాడుతూ ఏజంట్లుగా, తోటి మానవులకు వారి భావిరక్షణ కల్పించుటద్వారా, మానవసేవ చేస్తున్నారని, ఆభావంతోనే, ఈ వ్యాపారంచేసి అభివృద్ధికి రావాలని, పల్లెలలో ప్రజానీకమునకు భీమా చేయుటవల్ల పొందే ప్రయోజనాన్ని ప్రచారం చేయాలని, యిది బహుగౌరవనీయమైన వృత్తిగా భావించాలని, వయస్సు నిర్ధారణ చేయుటలో యిప్పుడు పాలిసీదార్లకు తగు సౌకర్యాలు కల్పించబడ్డాయని, అందు విషయంలోగల సందేహాలు నివృత్తి కాబడవచ్చని, ఏజంట్లు అందరు 1960 సంవత్సరంలో కృషిచేసి హెచ్చు వ్యాపారం చేయాలని అనేకులకు భీమారక్షణ కల్పించాలని సలహాలు యిచ్చారు. ఆకివీడు ఏరియా ఫీల్డు ఆఫీసరు శ్రీ నందిగామ రామశేషగిరిరావుగారు, వచ్చిన పెద్దలకు అల్పాహారవిందు ఏర్పాటు చేశారు.

తాడేపల్లిగూడెం కౌన్సిల్ ఎన్నికల కార్యక్రమం

తాడేపల్లి గూడెం, జనవరి 20—

తాడేపల్లిగూడెం మునిసిపల్ కమీషనర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎం. ఎస్. వరప్రసాదరావుగారు యీ దిగువ మునిసిపల్ ఎన్నికల కార్యక్రమం ప్రకటించుచున్నారు. నోటీసు ప్రచురణ: 2—2—1960, నామినేషన్ దాఖలు 10—2—1960 నుండి 12—2—1960, పరిశీలన 13—2—1960, డిపాజిటు పొందుటకు నామినేషన్లు ఉపసంహరణ 15—2—1960 (మధ్యాహ్నం 3గంటలలోపు), డిపాజిటు పోగొట్టుకొని నామినేషన్లు ఉపసంహరణ 23—2—1960 (సాయంత్రం 5 గంటల లోపు), సికర నామినేషన్లు ప్రచురణ: అప్పీళ్లు తేదీ 17—2—1960, అప్పీళ్లు ఉపసంహరణ 22—2—1960, పోలింగు — 7—3—1960, ఓట్లలెక్కింపు 8—3—60.

తిరుపతి విశ్వకళా పరిషత్ సిండికేట్‌కు ఎన్నిక

తిరుపతి, జనవరి 21—

తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సిండికేటుకి ఆకడమిక్ కౌన్సిలునుండి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ ఆర్.వి. రామకృష్ణరాజు, ఆంధ్ర పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. గోవిందశాస్త్రిగార్లు ఎన్నుకోబడ్డారు.

ఖమ్మంలో రామనామ సప్తాహం

ఖమ్మంమెట్టు, జనవరి 22—

ఖమ్మంమెట్టు శ్రీ మహాత్మా గాంధిజీవర్ధంతి సందర్భంగా 24—1—60 నుండి 30—1—60 వరకు శ్రీ గాంధిజీ రామనామ సప్తాహం జరుగుతుంది



ఈమధ్య గొల్లప్రోలులో జరిగిన శ్రీ కొప్పరపు సుబ్బారావు నాటక పోటీలలో దుర్యోధన పాత్రకు ప్రథమబహుమతి పొందిన శ్రీ డి. శివరామరాజుతో అరుణోదయ సంగీత నాట్యమండలి (విజయవాడ) కార్యవర్గసభ్యులు ఈ చిత్రంలో వున్నారు. ఆయన మండలి తరపున పోటీలో పాల్గొన్నారు

ఆంధ్ర నలందా సాహిత్య సభలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గుడివాడ, జనవరి 20—

ఆంధ్ర నలందా వికారి మకరసంక్రమణోత్సవ సాహిత్య సభలు ఇక్కడ జయప్రదంగా జరిగాయి.

శ్రీ కన్నెగంటి వీరభద్రాచార్యులు సన్మాన సభ శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షతన జరిగింది. శ్రీ కాకాని నరసింహారావు స్వాగత పద్యాలతో సభ ప్రారంభమైనది. సభాధ్యక్షులు ప్రారంభోపన్యాసం చేస్తూ కవి, కావ్యం, రసం—మొదలగు విషయాన్ని చర్చించి కవిగారి "పేదరాలు", "నవభారతం" మొదలగు కావ్యములను ప్రశంసించారు. పార్వతీ తపోవిధాన ఘట్టాన్ని ప్రస్తుత కావ్యంనుండి, కాళిదాసు ప్రణీత కుమార సంభవంనుండి చదివి వినిపించారు. శ్రీ కన్నెగంటి చినలింగాచార్యులవారు తాము రచించిన "సీతాలోహిత" శతకమునుండి కొన్ని పద్యాలు చదివి, పిమ్మట తన యనుజుడైన వీరభద్రాచార్యుల వారిని ఆశీర్వదించారు. ఆంధ్ర నలందాధ్యక్షుడు డాక్టర్ అడుసుమిల్లి నారాయణరావు గారు తాము రచించిన పద్యమాలతో కవిగారికి సువర్ణ సన్మాన పత్రాన్ని, పీతాంబరాలను ఇచ్చి సత్కరించారు. మందలపర్తి ఉపేంద్రశర్మగారు కవిగారి కవితా విశేషాలను ప్రస్తుతించారు. శ్రీ నూతులపాటి రాఘవరావుగారు వీరభద్రాచార్యులగారి "నవభారతమును" గూర్చి విపులముగా ప్రసంగించి, అందలి కథావస్తువు రసపుష్టి, కవితావేశము, కావ్య ప్రయోజనము, భావప్రకటన, హితోపదేశము, కల్పనా చాతుర్యము—మొదలగు విషయములను సవిస్తరంగా ప్రశంసించారు. శ్రీ దుగ్గిసేటి వేంకట రామాచార్యులవారు కవిగారు రచించిన "నవ భారతము" మహాకావ్యమని వక్కాణించారు. శ్రీ కృష్ణమూర్తి పల్నాటి కవుల ను ప్రశంసించి, శ్రీ వీరభద్రాచార్యుల వారి జాతీయ కవితా విశేషములను ప్రస్తుతించి వారి పదముగాడు కావ్యములనుండి ఒక్కొక్క పద్యమును చదివి వినిపించారు. శ్రీ తుమ్మల సీతారామమూర్తి పంపిన పద్య సందేశం శ్రీ కాకాని నరసింహమూర్తి చదివారు. శ్రీ వీరభద్రాచార్యులు సమాధానం చెప్పారు.

కావ్యావిష్కరణ

మొన్న సాయంకాలం జరిగిన కావ్యావిష్కరణ మహాసభ శ్రీ చిట్టా బాలకృష్ణ శాస్త్రి అధ్యక్షతను జరిగినది. మహోపాధ్యాయ శ్రీ వెంపరాల చినరామస్వామి సభా ప్రారంభం గావించారు. ఆంధ్ర నలందా శతక కర్తలైన శ్రీ నిడుదవోలు వేంకటరావు గారి ఆంధ్ర భాషా సాహిత్య పరిశోధనను, వారు పరిష్కరించిన శతాధిక గ్రంథములను వివరించారు. ప్రాంతీయ సాహిత్య రచనలు అనువదించుటలో గల ప్రాశస్త్యాన్ని ఉగ్గడించారు. కవిహంసాది బిరుదాంకితులు. శ్రీ ప్రత్తిగోడుగు రాఘవరాజు రచించిన 'రాఘవ కర్ణప్రభ' అను కావ్యమును ప్రశంసించుచు శ్రీ రామస్వామి కథానాయకుని కవిగారు ఎట్లు పరిశీలన చేసిరో సభాధ్యక్షులు శ్రీ బాలకృష్ణశాస్త్రి వివరించారు. ప్రాచీనమైన భారతీయ సంస్కృతీ ప్రాశస్త్యమును వివరించారు. మన ప్రాచీన విశ్వవిద్యాలయముల ప్రస్తావించి శ్రీ శాస్త్రి బౌద్ధ సిద్ధాంతముల గొప్పతనమును, ఆ సంస్కృతిని సరిశీలిస్తూ బౌద్ధమత సంప్రదాయములు భారతీయ సంస్కృతికి పరిపుష్టిని కూర్చినవన్నారు. తద్వారా మన లలితకళలు ఎట్లు విరాజిల్లినదీ స్పష్టం చేశారు.

శ్రీ శాస్త్రిగారు అనంతరం నలందాశతక, కర్ణప్రభలను ఆవిష్కరిస్తూ ఆ గ్రంథద్వయ ప్రాశస్త్యాన్ని ఉగ్గడించారు. శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు తమ రచనలోని కొన్ని భాగములను వినిపించి తమ రచనాపద్ధతిని, రచనావిశేషములను సభ్యులకు విశదపరచారు.

రాఘవరాజుగారు తమ 'రాఘవకర్ణప్రభ'లోని కొన్ని ఘట్టాలను వినిపించి సభ్యులను ఆనందపరవశులను చేశారు. శ్రీ కన్నెగంటి వీరలింగాచార్యులు గారు తమ రచనలను కొన్నింటిని గానంచేసి సహృదయ సభ్యులను ఆనందింపచేశారు. ఆంధ్ర నలందా అధ్యక్షుడు శ్రీ అడుసుమిల్లి నారాయణరావుగారు ఇద్దరు కవులనూ సన్మానించారు.

శ్రీ కొత్త భావయ్య చౌదరి సన్మానం

శ్రీ కొత్త భావయ్య చౌదరిగారి సన్మానసభ 18న శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. కవిశేఖర శ్రీ కాకాని నరసింహారావు స్వాగత పద్యాలతో సభ ప్రారంభమైనది. శ్రీ టి. వీరరాఘవశర్మగారు ప్రారంభోపన్యాసంచేస్తూ కవిని ప్రశంసించి డాక్టర్ నారాయణరావుగారి సాహిత్యకృషిని ప్రశంసించారు. అధ్యక్షులు మహాకవి, విమర్శకాగ్రేసరుడు, పరిశోధకాగ్రగణ్యులు నగు శ్రీ కొత్త భావయ్య చౌదరిగారి ప్రతిభా విశేషాలను, కావ్యవిశిష్టతను ప్రశంసించారు. ఆంధ్ర నలందాధ్యక్షుడు డాక్టర్ నారాయణరావుగారు శ్రీ భావయ్య చౌదరిగారికి సన్మానపత్రమును సమర్పించి పీతాంబరాలతో సత్కరించారు. సువర్ణపత్ర శిల్పాచార్యులగు శ్రీ నలనాగు శంకర సుబ్రహ్మణ్యంగారికి నూతన వస్త్రాలను, అర్ఘనూటపదహారులను ఇచ్చి సన్మానించారు. శ్రీ మండలపర్తి ఉపేంద్రశర్మగారు కవిగారి కావ్యవిశేషాలను పరిశోధనావిశిష్టతను ప్రశంసించి వారి కావ్యములనుండి కొన్ని పద్యాలను చదివివినిపించారు. పరిశోధనాగ్రేసరులగు శ్రీ వేదం రామప్రభువుగారు నలందా విశ్వవిద్యాలయపు ప్రాచీనచరిత్రను, దాని ప్రాముఖ్యాన్ని విశదపరచి, శ్రీ భావయ్య చౌదరిగారి చారిత్రక పరిశోధనావిశిష్టతను, నవీన దృక్పథాన్ని ప్రశంసించారు. "దేవరహస్యము" అను గ్రంథ ప్రాశస్త్యమును ప్రశంసించారు. శ్రీ కోగంటి తిరువేంగళాచార్యులుగారు కవిగారి కావ్యవిశేషాలను, వాని పఠనావశ్యకతను వివరించి, కవిగారిపై పద్యరత్నాలను పఠించారు. శ్రీ శిరాం వీరబ్రహ్మం కవిగారు శ్రీ భావయ్య చౌదరిగారి "దేవరహస్యము", "కాకతీయ సామ్రాజ్యము" మొదలగు కావ్యముల ప్రాముఖ్యతను వక్కాణించారు. శ్రీ వేదం రామప్రభువుగారు తమ గ్రంథమును ఆంధ్ర నలందా గ్రంథాలయమునకు బహూకరించారు. శ్రీ భావయ్య చౌదరిగారి జీవితవిశేషాలను వివరించారు. శ్రీ కొత్త సత్యనారాయణ చౌదరిగారి సందేశాన్ని శ్రీ బండ్ల మూడి అంజనేయులుగారు చదివారు. పరిశోధకాగ్రేసర, ఇతిహాసిక సామ్రాట్ బహుగ్రంథకర్తయునగు కవిగారి భాషాసేవను ప్రశంసించారు. శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు కవిగారి ప్రతిభావిశేషాలను కొనియాడారు. శ్రీ భావయ్య చౌదరిగారి సమాధానమైన పిమ్మట శ్రీ నూతులపాటి రాఘవరావుగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డికి గూడూరులో స్వాగతం

గూడూరు, జనవరి 19—

ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గంలో పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి బెంగుళూరు కాంగ్రెసు మహాసభలో పాల్గొని నెల్లూరుకు పోవు సందర్భంలో యీ దినం మధ్యాహ్నం ఇక్కడకు చేరగానే శ్రీ పిన్నలవారు వీరరాఘవరెడ్డి స్వాగతమిస్తూ పుష్పమాలాలంకృతుని గావించారు. శ్రీ పి. చెంగల్రాయ్‌గారు కూడా స్వాగతమిచ్చారు.

శ్రీ పిన్నలవారు వీరరాఘవరెడ్డి మంత్రి గౌరవార్థం వారి భవనంలో పెద్దవిందు ఏర్పాటు చేశారు. అందులో పాల్గొన్న ప్రముఖులలో పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల లక్ష్మీ నరసారెడ్డి, నెల్లూరు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డి, వాకాడు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడు, మునిసిపల్ ఛైర్మన్ శ్రీ పిన్నలవారు కోటారెడ్డి, వైస్—ఛైర్మన్ శ్రీ సిద్దారెడ్డి గార్లు తదితర్లు ఉన్నారు. మంత్రి కారులో నెల్లూరుకు వెళ్లారు.

ఒంగోలు పట్టణ హిందీ ప్రచారక సంఘం

ఒంగోలు, జనవరి 19 —

ఒంగోలు పట్టణ హిందీ ప్రచారక సంఘం కార్యవర్గం సరస్వతీ గ్రంథాలయంలో శ్రీ భారతుల సూర్యనారాయణ శర్మ అధ్యక్షతను జరిగినది. యీ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు:

కీ. శే. కురుగంటి సీతారామశాస్త్రి, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, వేదకొండ సుబ్బారావు గారల ఆకాలమృతికి యీ సంఘం నారు సంతాపాన్ని వెలిబుచ్చారు. సంఘం వార్షికోత్సవాలు ఫిబ్రవరి నెల 26, 27, 28 తేదీలలో జరుపుటకు తీర్మానించారు.

'ఆంధ్రప్రభ' సంపాదకుడు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య, శ్రీ వేలూరి శివరామశాస్త్రి, శ్రీ పళ్లె పూర్ణప్రజ్ఞాచార్యులు, శ్రీ శివశంకర స్వామి, శ్రీ పురిపండ అప్పలస్వామి, జనాబ్ ఖాసింఖాన్ ప్రభృతులను పై వార్షిక సమావేశాలకు ఆహ్వానించుటకు తీర్మానించారు.

కార్యదర్శి శ్రీ పంచాగ్నుల సీతారామశాస్త్రి వందన సమర్పణతో సభ ముగిసినది.

'చేనేత యాత్రలు'

పశ్చిమగోదావరి చేనేత కార్యకర్తల నిర్ణయం

పాలకొల్లు, జనవరి 20—

పశ్చిమ గోదావరి జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుల, కార్యకర్తల సంయుక్త సమావేశం భీమవరం పద్మశాలీ సంఘ భవనంలో శ్రీ తాళ్లకోటి వీరయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది. శ్రీయుతులు సమితం వీరకోటయ్య, నీలి రామారావు, తాళ్ల గంగాధరుడు, తాడిసెట్టి వీరన్న, భూప్పె సుబ్బారాయుడు, సిద్దాని కోటేశ్వరరావు, కర్నాం తేజోమూర్తి, శీలా సుబ్బారావు, విశ్వనాథం పెద లక్ష్మయ్య, జడగం సూర్యారావు యింకా పలువురు కార్యకర్తలు హాజరు అయినారు.

ప్రస్తుతం నూల్ల ధరలు విపరీతంగా పెరిగినందున చేనేత పరిశ్రమకు చాలా హాని కలిగిందని, నూల్ల ధరలు హెచ్చుటతో ఆ మేరకు బట్ట ధర జాస్తి కానందున మజూరీలు పూర్తిగా పడిపోయినవని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని నూల్ల ధరలను అదుపులో పెట్టాలని, లేనిచో చేనేతవారి బ్రతుకు దుర్భరమై విషమ పరిస్థితులు ఏర్పడునని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

చేనేతవారి స్థితిగతులను ప్రభుత్వదృష్టికి తీసుకొని రావటానికి ఏలూరు, భీమవరం, తణుకు, నర్సాపురం తాలూకా కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలకు, "చేనేతయాత్రలు" జరుపు త్వరలోనే నడిపించుటకు మరొక తీర్మానం ఆమోదించారు. యీ పరిస్థితులలో చౌకడిపోలను ఏర్పాటుచేసి ఆహార ధాన్యాలను చేనేత పారిశ్రామికులకు సరఫరా చేయించవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర చేనేత సహకార సంఘం యొక్క డిపోద్వారా సప్లయి చేయుబడుచున్న నూల్ల ధరలు ఎప్పటికప్పుడు లోకల్ మార్కెట్ ధరలకంటె చాల హెచ్చుగా ఉంటుండుటవలన ప్రాథమిక సంఘాలు నష్టములకు గురియగుచున్నవి. కనుక కనీసం మార్కెట్ ధరలకైనా సరఫరా అయ్యేటట్టు చూడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘపాలకవర్గాన్ని కోరారు.

జాతీయ నాయకులు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి మరణమునకు సంతాపం వెల్లడించి వారి ఆత్మకు శాంతిని చేకూర్చవలెనని భగవంతుని కోరుతూ ప్రారంభంలో యీ సమావేశం తీర్మానించింది.

అనంతపురంజిల్లా పశు ప్రదర్శనం

కల్యాణదుర్గం, జనవరి 20—

అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో శ్రీ పట్టాభిరామస్వామి రథోత్సవం, యొద్దుల పరుష 12—2—60 నుండి 19—2—60 వరకు ప్రతిఏడు మహావైభవంగా జరుపబడును. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ పశుపోషణశాఖ ఆధ్వర్యమున జిల్లా పశు ప్రదర్శనమును 17—2—60, 18—2—60 తేదీలలో జరుపుటకు నిర్ణయించడమైనది. పై ప్రదర్శనమును విజయవంతముగా జేయుటకుగాను విరాళాలు వసూలు చేయుటకు తీర్మానించారు. అందుకుగాను తాలూకా తాసిల్‌దారు అధ్యక్షతను యీ క్రింద కమిటీని యెన్నుకున్నారు.

జిల్లా వెటర్నరీ ఆఫీసరుగారు సలహాదారుడుగా ఉంటారు: శ్రీ కరణం విరుపాక్షప్ప, ప్రెసిడెంటు వి. ఏకాంతప్పసెట్టి, వైస్ ప్రెసిడెంటు, యస్. బషీర్ అహమద్ కార్యదర్శి, బంగీ రామప్ప కార్యదర్శి, జి. యిమాంఖాన్ సాహెబ్ కోశాధికారి, ఆర్. క్రిష్ణశింగ్, బి. ఎర్రిస్వామి, కె. వీరారెడ్డి, బి. హొన్నూరప్ప, ఎ. జి. వెంకటనారప్ప, హెచ్. బి. రామప్ప గారలు.

మహబూబాబాద్‌లో వీడ్కోలు సభ

మహబూబాబాద్, జనవరి 21—

మహబూబాబాద్ బ్లాక్ వ్యవసాయ ఎక్స్టెన్షన్ ఆఫీసరు శ్రీ యం. కృష్ణమూర్తి అబ్బాయిపాలెం బ్లాక్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు శ్రీ ఎ. యస్. రామచంద్రమూర్తి, ఆయా బ్లాకులనుండి బదిలీ అయిన సందర్భంలో మహబూబాబాద్ క్లబ్బువారు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు. క్లబ్ అధ్యక్షుడు, డిప్యూటీ కలెక్టరు అయిన శ్రీ నిజాంయార్ ఖాన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. మునసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ యం. కృష్ణమోహనరావు, మహబూబాబాద్ బి. డి. ఓ. శ్రీ వై. పి. రెడ్డి, వ్యవసాయ సహాయోద్యోగి శ్రీ సర్దార్ హుస్సేన్ సమావేశంలో మాట్లాడారు.

క్లబ్బు అభివృద్ధి పొందాలంటే సభ్యులు సహకరించాలని అధ్యక్షుడు పేర్కొన్నారు. కార్యదర్శి శ్రీ హరికృష్ణ జవహర్ అభినందనలు తెలిపారు.

కాకినాడ ఏటిమొగవద్ద మరనావల ప్రారంభోత్సవం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కాకినాడ, జనవరి 22:—

ఇక్కడ జాలరుల శిక్షణ కేంద్రంలో తరిఫీదు పొందిన మత్స్య పారిశ్రామికులకు తగ్గింపుధరలకు మరనావలు నిచ్చు సందర్భంలో ఏటిమొగవద్ద యిటీవల ప్రారంభోత్సవం జయప్రదంగా జరిగినది.

ఈ సభకు ఛైర్మన్ శ్రీ ముంకర అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీ పల్లాడి సత్యలింగ నాయకర్, ఫిషరీస్ ట్రెయినింగ్ సెంటర్ సూపరింటెండెంటు శ్రీ నగరాజారావు, అసిస్టెంటు డైరెక్టరు శ్రీ వెంకటేశ్వరరావు వగైరా ప్రముఖులు హాజరైనారు. మత్స్య పారిశ్రామికుల తరపున వారి ప్రతినిధి, మునిసిపల్ కవున్సిలరు శ్రీ పొన్నమండ భావచంద్రరావు ఆహ్వానితులకు స్వాగతం చెప్పి సభికులకు పరిచయం చేశారు.

అధ్యక్షుడు మాట్లాడుతూ కోస్తా జిల్లాలలో మత్స్య పరిశ్రమను అభివృద్ధిపరచు ఆవసరాన్ని గురించి వక్కాణించారు. శ్రీ నగరాజారావు మాట్లాడుతూ శిక్షణ కేంద్రంలో తరిఫీదుపొంది మత్స్య పరిశ్రమ ఆధునిక పద్ధతులలో శిక్షణ గరపిన యెడల వారి ఆదాయం పెంచుకొనుటకున్న అవకాశాలను వివరించారు. ఇతరదేశాలందు మత్స్య పరిశ్రమ చాలాఅభివృద్ధిలో నున్నదనీ, మనంకూడ ఆ స్థాయికి చేరవలసి ఉన్నదనిచెప్పారు. ఈ సందర్భంలో శ్రీయుతులు నాయకర్, అక్బర్‌కూడ ప్రసంగించారు. చాలాకాలంనుండి పంపకంగాక నిల్వ ఉండిపోయిన మరనావలను, క్రొత్తగా నియమితులైన ఫిషరీస్ డైరెక్టరు వెంటవెంటనే పారిశ్రామికులకు ఇచ్చుటకు ఉత్తర్వు జారీచేసినందుకు వారిని ముందుగా శ్రీ పి. రామచంద్రరావు అభినందించారు. మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఆంధ్రలో మత్స్య పరిశ్రమకు కేటాయించిన రు 21 లక్షలలో 5 లక్షలు మాత్రమే ఖర్చు పెట్ట బడినవని, అదికూడా ఫలితాలు చూపవేదని, యితర శాఖలకు కేటాయించిన మొత్తాలు ఖర్చుకాగా ఈశాఖకు కేటాయించిన స్వల్పంకూడా మురిగిపోవుట దురదృష్టమన్నారు. రెండవ ప్రణాళికలో కేటాయించిన మొత్తమైనా పూర్తిగా వినియోగించుకొనుటకు ప్రభుత్వాన్ని వత్తిడి చేయవలసి ఉన్నదని చెప్పారు. అనంతరం ముగ్గురికి తరిఫీదుపొందిన నావికులకు ఐదు మరనావలను వేటకు సముద్రంలోనికి పంపారు.

వనితనానికి ప్రోత్సాహం

బందరు, జనవరి 22:—

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ఆవరణలో ఇటీవల స్థానిక రోటరీ క్లబ్ సమావేశం జరిగింది. అధ్యక్షుడు శ్రీ ఇ.యల్. పతి అధ్యక్షతవహించి తాను రోటరీక్లబ్ ద్వారా ఒక వికలాంగియగు యువతికి కుట్టుమిషన్ బహూకరించవలచితినంటూ ఆమెకా బహుమతిని అందజేయవలసిందిగా జిల్లా కలక్టరు శ్రీ బి. సి. గంగోపాధ్యాయను కోరారు.

బహుమతినిగూర్చి, దానిని పొందనున్న కుమారి వెంపటి గూర్చి శ్రీ లక్ష్మీపతిగారు వివిధంగా తెల్పారు. "యీ అమ్మాయి మా పిల్లలతో ఆడుకోటానికి వస్తూవుండేది. గౌరవ కుటుంబానికి చెందినది. ఒక కాలు సాఫీగా రాక కుంటినడక ఏర్పడ్డది. ఆమె చాలా చురుకైనది. ఏదైనా వృత్తిని నేర్చుకోటానికి ఆమె సిద్ధపడ్డది. మాయింట్లో ఖాళీగావున్న ఒక కుట్టుమిషన్‌మీద ఒక దర్జీని నియమించి ఆమెకు కుట్టుపని నేర్పించాను. పనిలో ప్రవీణత చూపి ఆమె అచిరకాలంలో నేర్చుకున్నది. ఇంత ఉత్సాహం చూపిన యీమెను యింతతో విడువరాదనిపించింది. యీ బహుమతిని శ్రీ గంగోపాధ్యాయ తమ హస్తములతో యివ్వగలందులకు కోరుచున్నాను."

శ్రీ గంగోపాధ్యాయ కుట్టుమిషనును అందించారు. ఆమె కృతజ్ఞతతో స్వీకరించారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మానవశక్తి

శ్రీ ప్రగడ కోటయ్య వివరణ

నిడుబ్రోలు, జనవరి 21:—

"మనకున్న మానవ శక్తిని మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో యేవిధంగా యిముడ్చటం అన్నవిషయాన్ని పరిశీలించి, దీనినే మన ప్రణాళికా రచనకు మూలసిద్ధాంతంగా అంగీకరించి ఇందుకొకనిర్దుష్టమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి, భారీకుటీరపరిశ్రమలమధ్య సమన్వయాన్ని కుదర్చనంతకాలం ఎన్ని బేసిక్ వారోత్సవాలు జరుపుకున్నా ప్రజలకు చేకూరే ప్రయోజనం మాత్రం శూన్యం" అని స్థానిక ప్రభుత్వ యూనియన్ స్త్రీల బేసిక్ ట్రైనింగుస్కూలులో నిన్న ప్రారంభమయిన బేసిక్ వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ శ్రీ ప్రగడ కోటయ్య అన్నారు.

ఈ ఉత్సవానికి స్థానిక హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. రామరెడ్డి అధ్యక్షత వహించారు. ట్రైనింగుస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎం. వి. కమలాదేవి స్వాగతం చెప్పారు. శ్రీ ఎం.వి.అప్పారావు (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు) బేసిక్ వారోత్సవ ప్రాముఖ్యాన్ని, అవసరాన్ని గురించి ఉపన్యసించారు. ఈ ఉత్సవానికి పరిసర గ్రామాలు, నిడుబ్రోలు పట్టణముల ప్రముఖులు, పెద్దలు పెక్కుమంది విచ్చేశారు.

ఈ వారోత్సవాన్ని ప్రారంభిస్తూ శ్రీ ప్రగడ కోటయ్య ఇంకా యిలా అన్నారు:

"స్వావలంబన సిద్ధాంతాన్ని ఆదరచి, ప్రజలను విద్యాబుద్ధులకు కర్తలుగా చేయాలనే మహదాశయంతో ఈ విద్యావిధానం పూజ్య బాపూజీ ప్రబోధంతో ప్రారంభింపబడినది. అయితే, ఈ స్వావలంబన విధానంపై ప్రజలకు, విద్యార్థులకు, విద్యార్థినులకు అభిరుచి కలుగక పోవుటకుగల కారణములను పరిశీలించవలసినఅవసరం ఎంతైనా ఉన్నది. దేశంలో నేడు చేతివృత్తులన్నా, వాటిపై ఆధారపడి బ్రతుకుతున్న ప్రజలన్నా ఒకవిధమైన నిరాదరణ యేర్పడి వున్నది. అంతేకాక, చేతివృత్తుల ప్రజలు సమాజంలో పొందవలసిన ఉచితమర్యాదలనుకూడా నోచుకోలేకఉన్నారు. ఏకొంచెమో చదువుకొని, ప్రతినెలా ఒక నిర్ణీతమయిన నికరాదాయాన్ని తెచ్చుకుని ఒక అటెండరు, ఒక జవాను, ఒక గుమాస్తా పాటి గౌరవానికికూడా చేతివృత్తులవారు నోచుకోక పోవడానికి కారణం చేతివృత్తులపై ఎంతశ్రమించి పనిచేసినా నిర్ణీతమైన నికరాదాయం రాక, దుర్భరమైన జీవితం గడపడమే. కాబట్టి చేతివృత్తులపై ఆధారపడినవారుకూడా గౌరవంగా బ్రతికేటట్లు చేతివృత్తులను పెంపొందించవలసిన బాధ్యత ప్రభుత్వానిది కుండికూడా అందుకై ప్రభుత్వం బాధ్యత పూనుకొనకపోవడం విచారకరం. అంతేకాదు, నానాటికీ నిరుద్యోగుల సంఖ్యను పెంచుతున్న నేటి విద్యావిధానాన్ని సంస్కరించవలసిన అవసరాన్ని మన ప్రభుత్వం గుర్తించాలి. ఈ ఒక్కజిల్లాలోనేనూరుకుపైగా హైస్కూళ్ళు ఉన్నవి. సాలుకు 7లేక 8వేలమంది స్కూలుఫైనలువరకు చదివి తరువాత తమకు వృత్తిని చేబట్టడం న్యూనతగా భావించి, వారాశించిన ఏ ఉద్యోగం లభించక దేశానికి మించిన భారంగాతయారవుతున్నారు. ఈభారాన్నితొలగించడానికి ప్రభుత్వం విశాలదృష్టితో భారీ కుటీర పరిశ్రమల మధ్య సమన్వయం సాధించి, ఒక సిద్ధాంతం ప్రకారం ఆచరణలో పెట్టకపోతే, దేశంలో ఈ ఎగుడు దిగుడులు తప్పవు. మన సంతృప్తి కోసం ఇలాఎన్ని బేసిక్ వారోత్సవాలు జరుపుకున్నా ప్రజలకు చేకూరగల ప్రయోజనం మాత్రం ఉండదు."

అభివృద్ధికి అవిరళకృషి అవసరం

శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి

తాడిపత్రి, జనవరి 20 —

మన ప్రజల జీవనశక్తి కృంగదీసిన దారిద్ర్యం, అనారోగ్యం, అవిద్యా నిర్మూలనానికి ప్రజలు ప్రణాళికద్వారా లభ్యమయ్యే పూర్తి సౌకర్యాలను వినియోగించుకోవాలనీ, ఫిబ్రవరి మాసంలో జరిగే శాసన సభలో పంచాయతీ ఎన్నికలు 3 సంవత్సరముల నుండి 5 సంవత్సరముల వరకు పొడిగింప నున్నారనీ, 5, లేక 6 చిన్న చిన్న పంచాయతీలు కలసిన న్యాయపంచాయతీలకు కొన్ని అధికారాలు ఇవ్వబోతున్నారని, ప్రజలు అక్రమంగా చిక్కులు పెట్టకోకుండా అందరినీ ఒకే కంటితో చూచుకోవాలని, పరిపాలన క్రమంగా జరగాలంటే ప్రజల సహకారం అవసరం అంటూ విన్న కడప జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి తాళ్ల ప్రొద్దుటూరు పంచాయతీ బోర్డు వన్మానించిన సభలో విజ్ఞప్తి చేశారు. యీ సన్మాన సభకు శాసన సభ్యుడు శ్రీ కుందా రామయ్య అధ్యక్షత వహించారు. అంతకుముందు పరిషత్ అధ్యక్షుని మేళతాళాలతో గ్రామములో వూరేగింపుచేసి సభావేదిక వద్దకు గొని వచ్చారు. తర్వాత పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ చిన్నమల్లారెడ్డి స్వాగతం చెప్పారు.

ముద్దనూరు బ్లాకు పనిలో అధ్యక్షుడు శ్రీ జయరామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వంవారు 10 గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసినారని, బావుల క్రింద పంటలు బీడ రైతులకు విద్యుచ్ఛక్తి పరికరాలు కొనుటకు రు. 10,000 అప్పుగా ఇవ్వబోతున్నామని చెప్పారు.

శ్రీ పూటుకూరి రామిరెడ్డి, ఓబులరెడ్డి గార్లు మాట్లాడుతూ, ఆవడి, నాగపూరు కాంగ్రెసు తీర్మానాలు కాంగ్రెసు ఆచరణలో పెట్టుటకు నిశ్చయించిరని, యీ అదును చూచుకొని శ్రీ రాజగోపాలాచారి, మరికొందరు భూస్వాములు, ధనికులు స్వతంత్రపార్టీ లేవదీసినారని, దేనికి విరుద్ధమైన కార్యక్రమం ఒక్కటే లేదు, సహకార సంఘ సభ్యులుగా చేరి ఉమ్మడి వ్యవసాయం చేస్తే, ఎక్కువ పండించగలుగుతారని, రైతులకు గిట్టుబాటు లేకపోతే ఆతను విడిపోవచ్చునని మన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నియో అభివృద్ధి కార్యాలు చేయుగలిగిందనీ, మీరందరూ ప్రభుత్వంతో సహకరించి అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ప్రొద్దుటూరు శాసన సభ్యుడు శ్రీ చంద్రా ఓబులరెడ్డి, శాసన పరిషత్ సభ్యుడు శ్రీ డి. నారాయణ రెడ్డిగార్లు ప్రజాస్వామిక వికేంద్రీకరణ గురించి ముచ్చటించారు. అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో ప్రణాళికద్వారా లభ్యమయ్యే పూర్తి సౌకర్యాలు అనుభవించాలని కోరారు. భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి మరణానికి సంతాపం తెలియజేస్తూ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. రాత్రి పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ చిన్న మల్లారెడ్డి విందు ఏర్పాటు చేశారు.

యస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. కళాశాల పూర్వవిద్యార్థిసంఘ వార్షికోత్సవం

విజయవాడ, జనవరి 24:—

ఎస్. ఆర్. ఆర్., సి. వి. ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం ఈనెల 26 వ తేదీ రిపబ్లిక్ రోజున కళాశాల ఆవరణలో జరుపుటకు నిశ్చయించారు. కళాశాల పూర్వ విద్యార్థులు అందరు సభలో పాల్గొని సభను జయప్రద మొనర్చవలసిందిగా కార్యదర్శి శ్రీ నేరెళ్ల లక్ష్మణరావుగారు కోరుతున్నారు.

దేశ పునర్నిర్మాణంలో మహిళల బాధ్యత

: x :

అఖిల భారత మహిళా సభలో శ్రీమతి రక్షా శరణ్ ఉద్బోధ

మద్రాసు, జనవరి 23:— భారతదేశం, సాంఘిక ఆర్థిక రాజకీయ సంక్షోభదశను దాటుతున్న ప్రస్తుత తరుణంలో భారత మహిళలు, న్యాయసమ్మతమైన తమవంతు బాధ్యతలను నిర్వర్తించ వలసిన ఆవశ్యకత మరింతగా, కలదని, నేడిక్కడ జరిగిన శరన్మేయన, అఖిల భారత మహిళా సభకు అధ్యక్షత వహిస్తూ, శ్రీమతి రక్షా శరణ్ తమ ప్రసంగంలో, ఉద్ఘాటించారు.

శ్రీమతి రక్షాశరణ్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ యింకా యిలాఅన్నారు:

దేశ పునర్నిర్మాణానికై తమ శక్తియుక్తులను ధారపోసి పనిచేయగల్గ నవకాశాలను భారత మహిళలకు కల్గించాలి. పురుషులవలె, స్త్రీలుసైతం, నేటి సవాలును ప్రమాదాన్ని ధైర్యసాహసాలతో ఎదుర్కోవాలి. దీన్ని విజయవంతంగా ఎదుర్కోవాలంటే, మనం మనశక్తిని భౌతికంగా, ఆర్థికంగా, నైతికంగా, ఆధ్యాత్మికంగా పెంపొందించుకోవాలి. భారత మహిళలు దేశ పునర్నిర్మాణంవల్ల, విశేషించి, పంచవర్ష ప్రణాళికను అమలు పరచేటప్పుడు అమిత శ్రద్ధాసక్తులను కనబరుస్తున్నారు. కాని దురదృష్టవశాత్తు, భారతదేశంలోవున్న మహిళలకు, వృత్తి ఉద్యోగాలలో, సాంకేతిక విద్యారంగంలో, తగుశిక్షణపొందే అవకాశాలు లభించడంలేదు. మహిళలు చేయతగిన ఉద్యోగాలెన్నో వున్నప్పటికీ, తగిన తర్ఫీదు పొందిన మహిళలు లేనందువల్ల, ఆ ఉద్యోగాలు అలాగే భర్తీకాకుండా వుండిపోతున్నాయి. వందలాది వివాహితస్త్రీలు, తమ తీరిక సమయాలలో, పనిచేయడానికి ఉత్సాహపడు తున్నప్పటికీ, సరియైన శిక్షణ లేనందువల్ల, వారికా అవకాశం లభించడంలేదు. విద్యార్హతలున్న మహిళలపట్లసైతం ప్రభుత్వం ఉద్యోగాలీయడంలో అలసత్వం వహిస్తున్నదని, స్త్రీలపట్లసాధారణంగా వుండే చులకనభావం యింకా అలాగే వున్నదని అనేక ఫిర్యాదులు, చేరుతున్నాయి."

విద్యావిధానాని గురించి ప్రస్తావిస్తూ ఒకనిర్దిష్ట ప్రయోజనాన్ని దృష్టిలో వుంచుకొని భారతదేశంలోని మహిళలు విద్యను అలవర్చుకోవడంలేదని, బాలబాలికల విద్యావిధానంలోగల, తారతమ్యాన్ని అన్నివిధాలా, పోగొట్టాలని, సాధారణ విద్యతోపాటు-వృత్తులకు సంబంధించిన సాంకేతిక విద్యలను బాలికలు అలవర్చుకొనేటట్లు చేయాలని, ఈ విషయంలో, బాలికల తల్లిదండ్రులకు నచ్చచెప్పాలని, తమ ఉపన్యాసంలో శ్రీమతి రక్షా శరణ్, ఉద్బోధించారు. వృత్తి సాంకేతిక విద్యాసంస్థలలోసహ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం వాంఛనీయమని, అందువల్ల స్త్రీ పురుషులు కలసిమెలసి పనిచేసే వాతావరణం నెలకొనగలదని ఆమె వక్కాణించారు. వైద్య విద్యా సాంఘిక సంక్షేమ రంగాలలోనేకాక, మహిళలు కృషిచేయదగిన తదితరనేక రంగాలు కలవని చెబుతూ, శ్రీమతి రక్షాశరణ్ యింకా యిలా అనారు:

"ఇందుకుగాను, ప్రత్యేకంగా బహువిధ సాంకేతిక విద్యాసంస్థలను నెలకొల్పి మహిళలకు శిక్షణనివ్వాలి. వ్యాపారసంస్థలలో, సచివాలయాలలో, వటనాలయాలలో, పరిపాలనా నిర్వహణలో, దక్షతతో పనిచేయడానికి అనువైన శిక్షణాలయాలను నెలకొల్పడమెంతో అవసరం. ఉద్యోగంలోవున్నా, లేదా, శిక్షణ పొందుతున్నా స్త్రీలకు ప్రస్తుతం గృహసౌకర్యాలు లభించడము లేదు. స్త్రీల ఆర్థిక జీవితాన్ని బాగుపరచడానికి, వారికి చౌకగా గృహాలను నిర్మించి ఇవ్వాలి. ఈ విధమైన గృహవసతులు ప్రస్తుతం, పారిశ్రామిక ప్రాంతాలలోవున్న కార్మికులకు మాత్రమే లభిస్తున్నాయి. ఈ ప్రణాళిక కార్మికులకు మాత్రమేకాక ఉద్యోగాలలోవున్న స్త్రీలకుసైతం అనువర్తింపచేయాలి. స్త్రీలు పురుషులతో పాటు పౌరజీవితరంగంలో సరిసమానంగా తమ ప్రధాన పాత్రను తాము నిర్వహించగలరు. భారతదేశ చరిత్రలో ప్రస్తుతదశ అత్యంత క్లిష్ట తరమైనది. ఈ దశలో, తమతమ బాధ్యతలను నిర్వర్తించడానికి స్త్రీపురుషులనందరినీ, ఏదోఒకవిధంగా ఒక నిర్దిష్టమార్గానికి సమీకరించవలసివుంటుంది. మనమిప్పుడు నిద్రపోతిగిన పరిస్థితులలో జీవించడం లేదు. మనం ఎన్నో గురుతరమైన బాధ్యతలను నిర్వర్తించవలసివుంది. పరిస్థితులు ప్రశాంతంగా లేవు. ప్రస్తుతం మనం జీవిస్తున్న యీ దశ భారతదేశ చరిత్రలో అత్యంత చైతన్యవంతమైనది. ఈ దశలో మానవజాతి పురోభివృద్ధి చెందడానికి అనేక అవకాశాలున్నమాట నిజం. అయితే అంతర్మాత్రావ సంఘర్షణకు, వినాశనానికి పూహాతీతమైన బాధలకు ఈ దశ ఆస్పదంకాదని చెప్పజాలము. కనుక మానవజాతి మనుగడకు మహిళలు చరిత్రలో తమ పాత్రను తాము సముచిత రీతిని నిర్వర్తించవలసివుంటుంది. గృహ, పౌర, జీవిత రంగాలలో వారు ఎంతో కృషికావించవలసి వుంటుంది. ప్రజలకు సాంఘిక చైతన్యాని కలిగించడంలో మహిళల ఉత్తేజపరచడంలో అఖిల భారత మహిళా సంస్థ నిరవధికమైన కృషి కావించింది. అదృష్టమున్నది వుంటే స్త్రీలు దేశభవిష్యత్‌ను రూపుదిద్దగలరు. స్త్రీలు ముందంజవేస్తే, వారితోపాటు గ్రామసీమలు, దేశం ఉత్సాహంతో పురోగమిస్తాయి. భావి సంతతివారు వారివల్లనే దేశభవిష్యత్‌కు తోడ్పడగలుగుతారు."

నేడిక్కడ రాజాజీ హాలులో జరిగిన అఖిల భారత మహిళా సభకు దేశ వివిధ ప్రాంతాల నుండి 250 మంది ప్రతినిధులవరకూ హాజరైనారు. పెక్కు విదేశాలనుండి అనేకమంది సౌహార్ద ప్రతినిధులు మహాసభకు విచ్చేశారు. సోవియట్ రష్యా, సుప్రీం సోవియట్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఫరుత్సేవా, సోవియట్ రష్యా అధ్యక్షులు, ప్రధానుల శుభాకాంక్షలను మహాసభ వారికి అందచేశారు. భారత దేశంలోని రుమేనియా రాయబారి సతీమణి శ్రీమతి చిరిమెకా, ఇంగ్లండ్, సింహళం దేశాలనుంచి విచ్చేసిన శ్రీమతి ఫెక్‌హోవ్స్ విక్‌రామ్‌కత్నే, యుగోస్లావియా ప్రతినిధులు తమ తమ దేశాల శుభాకాంక్షలను తెలియజేశారు. భారత దేశంలోని అమెరికా రాయబారి సతీమణి శ్రీమతి ఎల్స్‌వర్తు బంకర్ అనివార్య కారణాలవల్ల తాను మహాసభకు హాజరు కాలేకపోయినందుకు విచారిస్తూ తమ సందేశాన్ని పంపించారు.

మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురాం మేధి మహాసభలో ఉపన్యసిస్తూ దేశ పునర్నిర్మాణాభివృద్ధికై, మహిళలు వహించగల పాత్ర గురుతరమైనదనీ, భారత మహిళల తోడ్పాటు లేనిదే, దేశపునర్నిర్మాణకార్యకలాపాలు సరిపుష్టిచెందడం అసాధ్యమని కృతనిశ్చయులు శీలవంతులూ అయిన స్త్రీ పురుషులు ఏకైక లక్ష్యంతో దేశానికి సేవచేయడానికి సమాయత్తం కావాలని ఉద్బోధించారు. పిమ్మట మద్రాసు ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉపన్యసిస్తూ ఇలా అన్నారు. పురుషులతో సరిపోల్చిచూస్తే మహిళలలో విద్యాపరివ్యాప్తి తక్కువగానే ఉంది. స్త్రీ విద్య బహుళంగా వ్యాప్తి చెందకపోవడానికి, అనాదిగా వస్తున్న మూఢాచారాలు, నమ్మకాలు కొంతవరకు కారణం. పాఠశాలలకు తగినంత మంది ఆడపిల్లలు హాజరు కావడంలేదు. అఖిలభారత మహిళా సంఘంవంటి సంస్థలు, యీ మూఢనమ్మకాలను తొలగించడానికి గ్రామాలలో ప్రచారం జేయాలి; తల్లిదండ్రులు తమబిడ్డలను పాఠశాలలకు పంపేటట్లుగా చెయ్యాలి. పిల్లలను పాఠశాలలను విధిగా పంపించి తీరాలనే నియమాన్ని అమలు పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదికాని, అలాగకాక, తల్లిదండ్రులు తమ పిల్లలను యదేచ్ఛగా పాఠశాలలకు పంపించేటట్లు ఉద్బోధించడం ఎంతో మంచిది. ఆడపిల్లలు అధిక సంఖ్యాకులుగా విద్యను అభ్యసించే మార్గాలను అన్వేషిస్తూ, అఖిలభారత మహిళా సంఘం వారు ఒక కార్యక్రమాన్ని రూపొందించగలరని నేనాశిస్తున్నాను. తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో మహిళలు విద్యకు అధిక తర ప్రాముఖ్య మొసంగబడగలదు. తగిన నిధులు మంజూరు కాబడతాయి. అయితే ద్రవ్యాన్ని మంజూరు చేసినంత మాత్రాన నత్ఫలితాలను సాధించవచ్చుననుకోరాదు.

దేశపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మహిళలు స్త్రీ విద్య పరివ్యాప్తికి ముందంజ వేస్తారని ఆశిస్తున్నాను."

అఖిల భారత మహిళల సభ గత సంవత్సరం కావించిన కృషిని వివరిస్తూ శ్రీమతి సరోజిని వరదప్పన్, ఒక నివేదికను అందజేస్తూ ప్రస్తుతం మహిళా సంఘంలో ఆరువేలకు పైగా సభ్యులు కలరని తెలియ జేశారు.

శ్రీకాకుళం, జనవరి 20:— శ్రీకాకుళం మ్యునిసిపల్ సాధారణ సమావేశం ఈ రోజున చైర్మన్ శ్రీ పి. సూర్యనారాయణ అధ్యక్షతను జరిగినది. మొత్తం 20 మంది కౌన్సిలర్లలో 13 మందిమాత్రం హాజరైనారు. చైర్మన్ వర్గంవారు యిద్దరు, మ్యునిసిపల్ కాంగ్రెసుపార్టీవారు పదకొండు మంది హాజరైనారు.

తప్పిపోయిన కుఱ్ఱవాడు

వా-అన్నవారు లేని పసిపాప బజారులో
కలిసేస్తే మీరేం చేస్తారు ?
పసిపిల్లల గుణం ఎవరికి బాగా తెలుస్తుంది ?
కన్నవారికా లేక పెంచి పెద్దచేసిన వారికా ?

అబ్దుల్ బాబా ఏం చేస్తాడో
బి. ఆర్. ఫిలింసు వారి
ధూల్-కా-ఫూల్ (హిందీ)
లో తప్పక చూడండి.
త్వరలో: శ్రీనివాస మహల్—విజయవాడ
లీలా మహల్—వైజాగ్

—నవయుగ.

NVKR's

దక్షిణభారత నటీనట సమాఖ్యవారు ఇటీవల న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన తెలుగు నాటకోత్సవాలకు భారత ఉపాధ్యక్షుడు డా. రాధాకృష్ణన్ అధ్యక్షత వహించారు. సమాఖ్యవారు శ్రీ గొల్లపూడి మారుతీరావు రచించిన "రాగ రాగిణి" ప్రదర్శించిన సందర్భంలో డా. రాధాకృష్ణన్, నటీనటవర్గం

ఒంగోలు కళాశాల విద్యార్థుల సమ్మె

: x :

కళాశాల మూసివేస్తూ ప్రిన్సిపాల్ ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఒంగోలు, జనవరి 23— ఒంగోలు సి. యస్. ఆర్. శర్మ కళాశాల విద్యార్థులు సుమారు 382 మంది నిన్నటినుండి సమ్మె చేస్తున్నారు. నవంబరులో జరిగిన పరీక్షలలో విద్యార్థులు కొన్ని పరీక్షలకు హాజరు కానందున, వారికి ఒక్కొక్క ప్రశ్న పత్రానికి ఒక రూపాయి జరిమానా విధించబడినదని, ఆ జరిమానాలు రద్దుచేయవలసినదిగా విద్యార్థులు కాలేజీ అధికారులతో జరిపిన సంప్రదింపులు విఫలమైనందున యీసమ్మె ప్రారంభింపబడినదని విద్యార్థులు చెబుతున్నారు.

సాయంకాలం కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. ముత్తుఅయ్యార్ కాలేజిని మూసివేసినట్లు ప్రకటించారు.

కాళహస్తి సత్రం

విరాళాలకై విజ్ఞప్తి

కాళహస్తి, జనవరి 21:— కాళహస్తిలో సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ ఒకలక్ష రూపాయలు మంజూరు చేసింది. బాగానిధులు లభించే పక్షంలో, ఆ సత్రం కట్టే ఆవరణలో అదనంగా ఎన్నిగదులైనా నిర్మించ వీలున్నది.

కాళహస్తీశ్వర దేవస్థానం కమిటీ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు, శ్రీ ఎ. బలరామిరెడ్డి ఒక విజ్ఞప్తిని చేశారు. ధర్మశాల ఆవరణలోగాని, దాన్ని అనుకొనిగాని ఎవరైనా ఒకగదికి రు 1250 విరాళం ఇవ్వదలిస్తే, దాతపేరు నిర్మించటం జరుగుతుందన్నారు. విరాళాలు "శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం కమిటీ అధ్యక్షుడు, కాళహస్తి" పేరపంపాలి.

గుంటూరులో వైజ్ఞానికోత్సవాలు

గుంటూరు, జనవరి 18:— ఆంధ్ర యువజనుల మధ్య స్నేహ సౌభ్రాత్వాలను, వైజ్ఞానిక, కళాక్రీడాభిరుచులను పెంపొందించే ప్రథమ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజనోత్సవాలు గుంటూరులో ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జరుపబడుతవి. ఆ ఉత్సవాల సందర్భంలో వివిధ ఆటలలో, రచనలలో పోటీలు నిర్వహించటంతోపాటు, ఐదు రోజులూ రాత్రివేళల ఆంధ్రదేశంలో పేరొందిన జానపద శాస్త్రీయ కళారూపాల ప్రదర్శనలు. ఆయా కళారూపాలలో ప్రసిద్ధి గాంచినవారిచే ఏర్పాటుచేయబడుతున్నవి.

సినీమా నటీనటులచే నాటిక, నాటకం, జముకుల కథ, హాస్యనటుడు శ్రీ రమణారెడ్డిగారి మ్యాజిక్,సినీమాలద్వారా ఆంధ్రప్రజానీకానికి సుపరిచితులైన అప్పుతయ్య,ఏసుదాసుగార్లచే డప్పుల వాయిద్యం, ప్రసిద్ధ నాదస్వర విద్వాంసులచే నాదస్వరం, ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ టి. చలపతిరావుగారి ఆధ్వర్యాన నేపథ్య గాయకులు శ్రీమతి జానకి, శ్రీ మాధవపెద్ది, శ్రీ శ్రీనివాస్, శ్రీ గోపాలంగార్లచే లలిత సంగీతం, జానపద గీతాలు, ప్రభాత డ్యాన్సు డైరెక్టరు శ్రీ వేణుగోపాల్ బృందంచే "మానవుడు చిరంజీవి", 'తిక్కావాలా', 'అద్వైతం' నృత్యాలు, బుర్రకథసామ్రాట్ శ్రీ నాజరు దళంవారిచే బుర్రకథ, ప్రసిద్ధిగాంచిన పాలకొల్లు బాలికల దళంచే 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ' బుర్రకథ, శ్రీ కోసూరి పున్నయ్యగారి హరికథ, నావిపూడివారి భాగవతం, శ్రీ సంపత్కుమార్‌గారి జావళి నృత్యం, శ్రీ శ్రీ గేయ నృత్యం, సుప్రసిద్ధ కళాకారులచే భరతనాట్యం, తెలంగాణాలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామిరెడ్డి దళంవారిచే నుద్దులు, శ్రీ వేణుమాధవ్ ఏకపాత్రాభినయం, లంబాడి లాట, హైదరాబాద్ దళంవారిచే బతకమ్మ నృత్యం, లంబాడినృత్యం—మొదలవి ప్రదర్శన లుంటవి.

వెయిట్ లిఫ్టింగ్, కుస్తీ ప్రదర్శన, చిత్రలేఖనం, అల్లిక, కుట్టుపని ప్రదర్శనలు కూడా ఏర్పాటుచేయబడుతున్నవి.

'ఆంధ్రప్రదేశ్ మూల పురుషులలో ఒకరు'

శ్రీ కాశేశ్వరరావుగారికి లోక్‌సభ స్పీకర్ జోహార్లు

హైదరాబాద్, జనవరి 22:— ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారి 80 వ జన్మదినోత్సవం సందర్భముగా పార్లమెంటుస్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు ఒక వెండి పళ్లెరాన్ని బహూకరించారు. దానిపై దేశంలోని శాసనసభాపతులందరి సంతకాలు చెక్కబడి ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ నిర్మాతలలో ఒకరుగా శ్రీ కాశేశ్వరరావుగారి ఘనతనుగూర్చి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇలా శ్లాఘించారు.

"శ్రీ కాశేశ్వరరావుగారు ఆంధ్రప్రదేశ్‌మూలపురుషులలో ఒకరు. ఆంధ్రప్రదేశానికి సంబంధించిన ఆలోచనలు మొలకెత్తటానికి ముందు మంచి స్వాతంత్ర్యంకోసం పోరాటంసాగిస్తున్న మహాయోధుడు. దక్షిణ భారతదేశంలో ఉద్భవించిన మహావక్తలలో ఒకరు. గాంధి మహాత్ముని ఆదేశంపై న్యాయవాదవృత్తిని వదులుకొని స్వాతంత్ర్యరంగంలో ప్రవేశించారు. తిరిగి మళ్లీ ఆయన ఆవృత్తిని స్వీకరించలేదు. భగవంతుడు ఆయనను నిండా నూరేళ్లు వర్ధిల్ల చేస్తాడని ఆశిస్తున్నాను."

వెండిపళ్లెం బహూకరణ

ప్రశంసా వాక్యాల అనంతరం శ్రీ కాశేశ్వరరావుగారికి ఆయన వెండి పళ్లెరాన్ని బహూకరించారు.

రాజధానిలో అఖిలభారతశాసనసభాపతుల సమావేశం జరుగుతున్న సమయంలోనే తన పుట్టినరోజు రావటం చాలా అదృష్టకరమైన విషయంగా భావిస్తున్నానని శ్రీ కాశేశ్వరరావుగారు ఆనందం వెల్లడించారు.

జన్మదినం సందర్భంగా తనకు శుభాకాంక్షలు అందజేసినవారందరికీ, ప్రత్యేకించి మైనారిటీ వర్గాలవారికి శ్రీ కాశేశ్వరరావుగారు కృతజ్ఞత తెలియజేశారు.

బాపట్ల రోటరీ క్లబ్బు

మహిళల కార్యక్రమం

బాపట్ల, జనవరి 20:— బాపట్లరోటరీక్లబ్బువారు నిన్న మహిళల ఉత్సవాన్ని ప్రభుత్వ సరస్వతీ మెమోరియల్ బాలికా ఉన్నత పాఠశాలలో జరిపారు. ఈ ఉత్సవానికి పట్టణంలోని స్త్రీపురుషులు ఎందరో హాజరయ్యారు. రోటరీక్లబ్బు అధ్యక్షుడు శ్రీ జి. గజపతిరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డాక్టర్ కొమరాజు అచ్చమాంబ ఉపన్యసించారు.

కుమారి యస్. విజయలక్ష్మి,కుమారి యం. కనకవల్లి కోలాట ప్రదర్శనతో సభా కార్యక్రమం ప్రారంభమయింది. కుమారి బి. లత, శాంత, కొమరవోలు శ్రీలక్ష్మి, ఉషా నృత్యగానాలుచేశారు. కుమారి పి. అనసూయ వీణ వాయించారు.

డాక్టర్ కె. సత్యనారాయణ ఈ ఉత్సవ ప్రాముఖ్యాన్నిగూర్చి చెప్పారు. శ్రీమతి కె. కమలాదేవి డాక్టర్ అచ్చమాంబను సభికులకు ఎరుకపరిచారు.

సమాజంలో మహిళలు నిర్వహించవలసిన ప్రముఖ పాత్రనుగూర్చి డాక్టర్ అచ్చమాంబ ఉపన్యసించారు. ప్రదర్శనలలో పాల్గొన్నవారికి రోటరీక్లబ్బువారు యిచ్చిన బహుమతులను డాక్టరు అచ్చమాంబ పంచిపెట్టారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ వై. దక్షిణామూర్తి సభికులకు కృతజ్ఞత తెలిపారు.

వరంగల్‌లో హర్తాళ్

వరంగల్, జనవరి 22:— అమ్మకంపన్ను సవరణ బిల్లుపట్ల నిరసన సూచకంగా, వరంగల్ వాణిజ్య మండలి ఆదేశప్రకారం ఈ రోజున పూర్తిహర్తాళ్ జరిగింది. మండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. రామనాథన్ అధ్యక్షతన సభ జరిగింది. బిల్లును విమర్శిస్తూ డాక్టరు టి. ఎస్. మూర్తి, ఆర్. మృత్యుంజయ లింగం, పి. కృష్ణమూర్తి, పి. శర్మయ్యగారలు మాట్లాడారు. బిల్లును వ్యతిరేకిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ఒంగోలు - కొత్తపట్నం మధ్య బస్సు ప్రమాదం

: x :

14 మంది ప్రయాణీకులకు గాయాలు

(ఆంధ్రప్రభ ప్రతినిధి) ఒంగోలు, జనవరి, 23:— ఒంగోలు - కొత్తపట్నం మధ్య బకింగ్‌హామ్ కాలువ సమీపాన ప్రయాణీకులను తీసుకొనివస్తున్న బస్సు బోల్తా కొట్టినందువల్ల 14 మందికి గాయాలు తగిలాయి. 10 మందిని యీ పుదయం ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. వీరిలో 9 మంది స్త్రీలు.

బస్సుకు ఎదురుగా రెండెడ్లబండి వచ్చుచున్నదనీ, బస్సును ప్రక్కకు త్రిప్పుకొనబోగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలియుచున్నది. ఈ సంఘటన యీ పుదయం జరిగింది.

పోలీసు యినస్పెక్టరు శ్రీ త్రినాధ్‌హోత్రో దర్యాప్తు చేస్తున్నారు.

ఒంగోలులో త్యాగరాజ ఉత్సవాలు

ఒంగోలు త్యాగరాజస్వామి 22 వ ఆరాధనా మహోత్సవాలు త్యాగరాజ మందిరంలో 16నుండి 23 వ తేదీ వరకు జరిగాయి. శ్రీ కొమ్మరాజు లక్ష్మీకాంతానంద యోగివర్యులు ఆనందాశ్రమ వేదోత్తముగారు యాజమాన్యం వహించారు. సంగీత కచ్చేరీలు, హరికథలు, త్యాగబ్రహ్మ రసప్రభావంను గురించి యుపన్యాసాలు జరిగాయి. శ్రీ కె. హెచ్. భూషణరావు (సబ్‌జడ్జి) యోగివర్యుల ఛాయాచిత్రాన్ని త్యాగరాజ మందిరంలో ఆవిష్కరించారు. యోగివర్యులు ధర్మ సత్య, శాంతి స్థాపనలకు చేయుచున్నకృషిని ప్రశంసించారు.

శ్రీ చిలుర భవానీశంకరరావుగారు ఉపన్యసిస్తూ వారి ఛాయాచిత్రమును ఆవిష్కరించినందులకు ఆనందాన్ని వెలిబుచ్చారు.

యోగివర్యులు సమాధానమిస్తూ తమకు కీ గౌరవం చేసినందుకు కృతజ్ఞత తెలుపుతూ, త్యాగబ్రహ్మ ఆరాధనోత్సవాలు జయప్రదంగా జరుపుటకు ప్రజలు తోడ్పడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఒంగోలు పాఠశాలలు

ఒంగోలు, జనవరి 23:— ఒంగోలు మున్సిపల్‌కౌన్సిలు అత్యవసర సమావేశం నిన్న సాయంకాలం చేర్మన్ శ్రీ వరదా నారాయణరావు అధ్యక్షతను జరిగింది.

గద్దలగుంట, భీమురాజువారివీధి స్కూలు. ఎ. బి. ఎం. ఫీడరు పాఠశాల పోతురాజుపాలెం పాఠశాల,దూదేకులపాలెం పాఠశాలలను మున్సిపల్ మేనేజిమెంటుక్రిందకు తీసుకొనుటకు తీర్మానించారు. ఈరోజు జరిగిన మరొక అత్యవసర తీర్మానములో రంగమ్మ మఠం పాఠశాలను మునిసిపల్ మేనేజిమెంటు క్రిందకు తీసుకొనుటకు నిర్ణయించారు.

"చుక్కాని" వార్షికోత్సవం

బందరు, జనవరి 18:— గత సంవత్సరం బందరులో వారపత్రికగా ప్రారంభమై ఆవాంతర పరిస్థితులలో యువకుడు, ఉత్సాహవంతుడునైన శ్రీ కంచి వాసుదేవరావుగారిపరమై, జయప్రదంగా నిర్వహింపబడుచున్న 'చుక్కాని' ప్రథమవార్షికోత్సవం నిన్నసాయంకాలం పురమందిరంలో జరిగింది. ఆంధ్రజాతీయ కళాశాల ప్రధానాచార్యులు శ్రీ మొదలి శివకామయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీవత్సవ పత్రికా నిర్వహణ అసిధారా వ్రతమంటూ, దానిని దీక్షతో యిన్నినెలలూ నిర్వహించిన వాసుదేవరావుగారిని అభినందించారు. ఇకముందు పెద్దల, ప్రజల ప్రోత్సాహంతో 'చుక్కాని' యితోధికంగా ఆకర్షణీయంగా వెలువడగలదని ఆశించారు.

బందరు 19 వ శతాబ్ద ప్రారంభంనుండీ ఆంధ్రదేశాని కంతకూ ముందంజవేస్తూ సాహిత్య రంగములో ఖ్యాతిగాంచిందనీ, 1814 ప్రాంతాల బందరులో 'వర్తమాన', 'తరంగిణి', 'రత్నాకర', 'తత్వబోధిని'—అనే పత్రికలు ప్రచురింపబడేవన్నారు. శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి ప్రభావము, వంగవిభజన, స్వదేశ ఉద్యమాలు యీ పూరునుండి మేరికల వంటి జాతీయ నాయకులను ఉద్భవిల్ల జేసినవంటూ, ఆ పరిణామాల పర్యవసానమే కృష్ణాపత్రిక అన్నారు. కృష్ణాపత్రిక స్థలాంతరాలకు వెళ్లిన ఖాళీని 'చుక్కాని' భర్తీచేయ చూస్తున్నదంటూ, నేడు వ్యాపార సరళిలో పత్రికలు నడుస్తున్న రోజులలో విభిన్న దృక్పథాలకు, అభిరుచులకు అనువుగా వివిధ శీర్షికలు కల్పించి పత్రికను ఆకర్షవంతంగా చేస్తున్న సంపాదకులను మరీ అభినందించారు.

డా. కుప్పా వెంకటరామశాస్త్రిగారు లోగడ తాను 'బృందావని'ని నడిపిన అనుభవాన్ని పురస్కరించుకొని, 'చుక్కాని' మనుగడకు అవసరమైన సలహాలనిచ్చారు. దీనిని ఎక్కువగా స్థానిక పత్రికగా రూపొందించి స్థానిక వార్తలకు ప్రాముఖ్యమిస్తే బాగుంటుందేమో యోచించవన్నారు. శ్రీ జి. వి. జోగారావు గారు 'చిన్నకథలు' వాని ఉపయోగము—రూపు మున్నగు విషయములనుగూర్చి చర్చించారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో, ఉత్సాహమే మూలధనంగా గలిగి పనిచేస్తున్న సంపాదకుడు శ్రీ వాసుదేవరావుగారిని పెద్దలు చెప్పిన సలహాలను పాటించి ఇతోధికోత్సాహంతో కృషిచేసి 'చుక్కాని' పత్రికను జయప్రదంగా నిర్వహించవలసిందిగా ఆశీర్వదించారు.

శ్రీ వాసుదేవరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

రష్యన్ ఉపాధ్యాయినిచే డాక్టర్ మోడీకి అభినందన

తిరుపతి, జనవరి 22:— గత సంవత్సరం మాస్కోకు వెళ్లినప్పుడు డాక్టరు ఎమ్. సి. మోడీ మాస్కోలో ఒక ఉపాధ్యాయిని శ్రీమతి తావారా స్పిరిడొనోవా కన్ను శస్త్రచికిత్స చేయుటం జరిగింది. అందుకు కృతజ్ఞత తెలుపుతూ ఆమెనుండి ఒకలేఖ నిన్న ఇక్కడ ఉచిత నేత్రవైద్య శిబిరం నడుపుతున్న డాక్టరు మోడీకి చేరింది. (మ. వి)

నేతాజీ జన్మదినోత్సవం

విజయవాడ, జనవరి 23:— నేతాజీ సుభాష్ చంద్రబోసు జన్మదినోత్సవ సందర్భంగా ఈ రోజున నగర ప్రధాన రాజవీధులగుండా పూరేగింపు జరిగింది. బోసు విగ్రహం వద్ద డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావుగారు జెండా ప్రతిష్ఠాపన జరిపారు. నేతాజీ విగ్రహానికి పూలమాల వేశారు. సాయంకాలం నేతాజీ జీవితం బుర్రకథ చెప్పారు.

భారత మహిళలకు రష్యా శుభాకాంక్షలు

శ్రీమతి ఫర్ట్‌సేవా ప్రసంగం

మద్రాస్, జనవరి 23 — స్వాతంత్ర్యం సిద్ధించినదాది భారతీయ ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధనలో జరుపుతున్న అవిరళకృషిని రష్యాప్రజలు సహానుభూతితోనూ ఉత్సుకతతోనూ పరిశీలిస్తున్నారని రష్యా సుప్రీం సోవియట్ డిప్యూటీ శ్రీమతి ఎకతెరీనా అలెక్జెవియానా ఫర్ట్‌సేవా నేడు అఖిలభారత మహిళా మండలి 29 వ వార్షిక మహాసభ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

రష్యా భారతదేశ ప్రజల మైత్రి దినదినాభివృద్ధి నొంది క్రమక్రమేణ మరింత సన్నిహితమవుతూ వుండగలదని, వా రెప్పుడూ మిత్రులుగానే వ్యవహరించగలరనీ ఆశిస్తున్నానని మదామ్ ఫర్ట్‌సేవా అన్నారు.

ఆమె ఇంకా ఇలా అన్నారు:

"సోవియట్ రష్యాలో స్త్రీలు పురుషులూ చిత్తశుద్ధితో ప్రపంచశాంతిని కాంక్షిస్తున్నారు. యుద్ధం దారుణఫలితాలను గురించి రష్యా స్త్రీలకు తెలుసు. అందుచేతనే వారు యుద్ధాన్ని నివారించే పద్ధతులను అవలంబించటానికి కృతనిశ్చయులై వున్నారు. భారతీయ మహిళలుకూడా ప్రపంచశాంతిని కాంక్షిస్తున్నారనే అంశం రష్యావనితలకు ఎంతో ఆనందదాయకమైన విషయం. రష్యా స్త్రీల శుభాభినందనలను భారతీయమహిళలకు అందజేస్తున్నాను. సోవియట్ యూనియన్ ప్రెసిడెంట్, ప్రధానమంత్రుల శుభాభినందనలనుకూడా మీకు అందజేస్తున్నాను."



...bhaPress, Gandhinagar, VIJAYA-

THE PREMIER NATIONALIST TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND CHITTOOR

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 26
10 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: మంగళవారం
26-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

'విదేశీ డిగ్రీలపై మోజు'

న్యూఢిల్లీ, జనవరి 25 — విదేశీ డిగ్రీలకు ... భారతీయ విద్యార్థులకు కేవలం ... విదేశాలకు వెళ్ళటాన్ని ... విద్యార్థుల ... భారతీయ ... అభ్యంతరకరమని ఆయన స్పష్టం చేశారు.

చైనా చర్యలదృష్ట్యా ప్రజలలో సమైక్యత, అప్రమత్తత అవసరం

ఆగ్రహకారణాలున్నా భారతజాతి శాంతియుత పరిష్కారాన్నే ఆశిస్తుందని రాష్ట్రపతి ప్రకటన

రిపబ్లిక్ దినోత్సవ సందేశంలో భారత ప్రజలకు ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్బోధ

ఢిల్లీ, జనవరి 26 —

ఉత్తర సరిహద్దువెంట చైనా అలజడికారణంగా దేశంలో సమైక్యత, అప్రమత్తత అత్యవసరమని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు ఆల్ఇండియా రేడియో ఢిల్లీ కేంద్రంనుంచి రిపబ్లిక్ దినోత్సవ సందేశంలో భారత ప్రజానీకానికి విజ్ఞాపన చేశారు.

ఒకవైపున అలజడి, మరొకవైపున తీవ్ర ప్రజాందోళన—ఈ రెంటి మధ్య ప్రతి తగాదా శాంతియుత పద్ధతిలో, మిత్రభావములో సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలనే విశ్వసిస్తాము'' అని డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటించారు.

శాంతిమార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని భారతదేశం ఎంత ఆదుర్దా పడుతున్నా ప్రతిపక్షానికి ఈషణ్మాత్రమైనా సంచలనం కలుగలేదని రాష్ట్రపతి వివరించారు. అందువలన దేశంలో సమైక్యత, అప్రమత్తత మరీ అవసరమైందన్నారు.

తమ సందేశంలో మొదటినుంచి చివరివరకు చైనాను గూర్చి ''మన పొరుగుదేశం'' అనే రాష్ట్రపతి పేర్కొన్నారు. సందేశంలో ఒక ఘట్టానికి వచ్చేసరికి రాష్ట్రపతి చైనా చర్య పంచశీలతో భారతదేశ నమ్మకాన్ని చెదరగొడుతూందన్నారు. ఆ తరువాత సహజీవన—పంచ సూత్రాలలో భారత దేశానికి అచంచల విశ్వాసం కలదని పునరుద్ఘాటించారు.

ఆటుపిమ్మట రాష్ట్రపతి దేశంలోని సమస్యలను గూర్చి ప్రస్తావిస్తూ ప్రజాస్వామ్యంలో జాతీయ సమస్యలను చర్చించటానికి ప్రతి పౌరునకు హక్కు కలదన్నారు. ప్రతి స్త్రీ, ప్రతి పురుషుడు యీ సమస్యలను గూర్చి బాగా ఆలోచించాలన్నారు. దేశాన్ని ముందుకు నడపగల ప్రముఖ సమస్యల పరిష్కారానికి నాయకులు ఉత్సాహంతో పనిచేయాలని ... ప్రజలు ఈ సమస్యలను గూర్చి బాగా అలోచిస్తూ వుండాలని చెప్పారు.

వీటిపారుదల, విద్యుచ్ఛక్తి, ఉక్కు పరిశ్రమ—మొదలగు రంగాలలో దేశం సాధించిన విజయాలను రాష్ట్రపతి సంగ్రహంగా సమీక్షించారు.

ఆహార రంగంలో సాధించిన అభివృద్ధికి రాష్ట్రపతి సంతృప్తిని వెల్లడించారు. ఎందుచేతనంటే, దేశంలో పంట పరిస్థితి బాగా ఉంది. అదిగాక విదేశాలనుంచి పెద్దమొత్తంలో ఆహార ధాన్యాల దిగుమతికి ఏర్పాటు జరిగాయి. కావలసినంత ధాన్యం గిడ్డంగులలో నిల్వ ఉండడానికి ఏర్పాట్లు జరిగాయని రాష్ట్రపతి ప్రకటించారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి ప్రజలకు తమ శుభాకాంక్షలను సందేశపు చివరి భాగంలో తెలియబరిచారు. భారతీయులకు సుఖసంతోషాలు పెంపొందాలన్నారు.

సందేశం పూర్తిపాఠం

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ తన సందేశంలో ఇలా అన్నారు :

10 వ రిపబ్లిక్ దినం సందర్భంగా నా దేశప్రజలందరికీ శుభాకాంక్షలు అందజేస్తున్నాను. ... సంవత్సరంలో వారికి సుఖాన్ని, అదృష్టాన్ని అభిలషిస్తున్నాను. సంతోషదాయకమైన ఈరోజున ప్రతి సంవత్సరం ఒకరికొకరు శుభాకాంక్షలు అందజేసుకొని, దానితోపాటు మనదేశ పరిస్థితి ఎలా ఉన్నదీ, అభివృద్ధి చెందుతున్న మన ఆర్థిక వ్యవస్థ, శీఘ్రగతిని వృద్ధి చెందుతున్న మన సాధనసంపత్తి వీనిగూర్చి ఒకసారి పర్యాలోకించుకోవటం పరిపాటిగా వస్తున్నది.

దేశంలోని ప్రతివ్యక్తి జీవనావసర వస్తువులు లభించి అతడు సుఖప్రదమైన జీవితాన్ని గడుపగలిగేటట్లు, వెనుకబడిఉన్న కోట్లాది ప్రజలతోకూడిన మన దేశాన్ని సౌభాగ్యవంతమైన దేశంగా వర్ధిల్లజేయాలనే స్వప్నాలమధ్య దీర్ఘకాలికమైన పథకాలను రూపొందించుకొని ఈ అభివృద్ధి కార్యక్రమాలను సాగిస్తున్నాం. దేశంలోని సాధనసంపత్తి సమస్తం ఈ మన ఆశ్యానికి ఒక ఆకారం ఇవ్వడంకోసం సమీకరించబడుతున్నది.

శాంతియుత సహకార జీవనం

స్వాతంత్ర్యాన్ని పొంది, దేశ పరిపాలనాధికారాన్ని హస్తగతం చేసుకున్ననాటినుంచి మనం ప్రధానంగా మన ఇంటిని చక్కబెట్టుకునే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నాం. భారతదేశానికి ఏది మంచిదని తోచిందో ఆ ప్రకారం ఒక విదేశాంగ విధానాన్ని రూపొందించుకొని మొదటనుంచి దాన్నే అనుసరిస్తున్నప్పటికీ ఎక్కువభాగం మనం మన ఆంతరంగిక సమస్యలను పరిష్కరించుకోవటంలోనే నిమగ్నమై ఉన్నాం. ఇతరదేశాల స్వాతంత్ర్యాన్ని గౌరవించటం, ప్రపంచ ప్రజలందరితో స్నేహసంబంధాలు, దేశానికి స్వాతంత్ర్యం ఉన్నదనే విషయాన్ని విశ్వసించటం, హింసను, దురాక్రమణను వ్యతిరేకించటం, ప్రపంచశాంతి పరిరక్షణకు కృషి చేయటం — ఇవి మన విదేశాంగ విధానంలోని ముఖ్యాంశాలు. శాంతియుత సహజీవన విధానంగా ప్రసిద్ధి పొందిన ఈ విధానాన్ని ప్రపంచంలోని అనేకదేశాలవారు ఆమోదిస్తున్నారు, అనుసరిస్తున్నారు.

శాశ్వత జాగరూకత

ఇది ఇలాఉండగా ఈ సిద్ధాంతాలపట్ల మన విశ్వాసాన్ని చలింపజేయటానికి అన్నట్లుగా ఇటీవల ఒక సంఘటన జరిగినది. ఆదినుంచీ మనతో స్నేహసంబంధాలు పెట్టుకొని, పంచశీల సిద్ధాంతాలను ప్రబోధించటంలో మనతోపాటునిలబడిన మనపొరుగుదేశాల వారిలో ఒకరు మన సరిహద్దులను అతిక్రమించి భారత భూభాగంలో జేరిఉన్న కొన్ని సరిహద్దు ప్రాంతాలను ఆక్రమించుకోవటం మంచిదిగా భావించారు. ఒకవైపు ప్రజల ఆగ్రహం, మరో ...

ప్రతిభా ప్రదర్శనం

ఠీవిగా, అందంగా వుండే ఈ సెట్ గ్రాహ్యంగా పనిచేస్తుంది. 6 వాల్వులు, 4 బ్యాండ్‌లు. 25, 30 మీటర్లపై బ్యాండ్ స్ప్రెడ్‌తో విశిష్టమైనది సెట్. పెద్ద ఫిలిప్స్ కాబినెట్ వల్లను, అందానికి తోడు ... కలిగి వుండటమే ... ప్రత్యేకంగా తయారు చేయబడింది.

కళలో కొత్త ప్రపంచం



ఫిలిప్స్
నోవోసోనిక్
రేడియో

B4సి0 67ఎ
ధర: రు. 475/-లు
(అన్ని పన్నులూ అదనంగా)

PHILIPS

అనుమతి పొందిన ఫిలిప్స్ డీలర్

సిటీ ఎంపోరియం
తణుకు

PSPD 4

సెలవు

రిపబ్లిక్ దినోత్సవం కారణంగా జనవరి 26 తేదీ మంగళవారం మా కార్యాలయానికి సెలవు. జనవరి 27వ తేదీ ఆంధ్రప్రభ వెలువడదు. పునర్దర్శనం జనవరి 28వతేదీ గురువారం.

మేనేజర్.

వొరోషిలోవ్ చండీఘర్ రాక

పౌరులచే ఘనస్వాగతం

చండీఘర్, జనవరి 25—

ఇవాళ ఉదయం ఢిల్లీనుంచి విమానంలో వచ్చిన మార్షల్ వొరోషిలోవ్‌కు చండీఘర్ పౌరులు ఘన స్వాగతం చేశారు. పంజాబ్ గవర్నరు శ్రీ వి. గాడ్గిల్, ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్, విమానాశ్రయంవద్ద మార్షల్ వొరోషిలోవ్‌కు అభివాదం చేసి పూలమాలలు వేశారు.

జాట్ రెజిమెంటు రెండవ పటాలం ప్రదర్శించిన గౌరవాభివందనం మార్షల్ వొరోషిలోవ్ తిలకించారు. వివిధరకాల గూర్ఖా సాయుధ దళపు బ్యాండు మేళం రష్యా భారత దేశాల జాతీయ గీతాలు వాయించింది.

... వైపు ఆకారణంగా రెచ్చగొట్టబడటం నానాటికి శృతి మించినప్పటికీ సమస్యను శాంతియుతంగా, స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవటానికే కృషి సల్పుతున్నాం.

కాని, బలప్రయోగానికి దిగకుండా మనం, ఇలా స్నేహపూర్వకంగా వ్యవహరించటం, అవతలి పక్షంలోనుంచి మనం ఆశించిన ఫలితాన్ని ఇంతవరకు తీసుకురాలేకపోయినది. కాబట్టి మనం అంతా ఐక్యంగా ఉండి జాగరూకతతో వ్యవహరించాలి. శాంతియుత సహజీవన విధానంపట్ల మన విశ్వాసం అచంచలమైనదే అయినప్పటికీ ఒక దేశం తన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవటంకోసం శాశ్వత జాగరూకత అవసరమనే విషయాన్ని మనం అలక్ష్యం చేయలేము.

జాతీయాభివృద్ధి ప్రాజెక్టులు

ఇటీవలి సంఘటనల దృష్ట్యా దేశరక్షణకు సంబంధించిన అవసరాలన్నీ నెరవేర్చుకోవటంతోపాటు దేశాభివృద్ధికై తలపెట్టిన బృహత్తరమైన ప్రాజెక్టులన్నిటినీ ఆచరణలో పెట్టటానికి దృఢసంకల్పం చేసుకున్నాం. ఇందులో ఎక్కడా కృషిలోపం జరుగకూడదని పట్టుదలతో వ్యవహరిస్తున్నాం. కొన్ని ప్రాజెక్టులు పూర్తి అయినవి, లేదా పూర్తిఅయ్యే దశలో ఉన్నవి మిగిలిన ప్రాజెక్టులపై పని నిర్ణయించుకున్నప్రకారం సాగిపోతున్నది. ఈ సంవత్సరంలో మనం గంగానదిపై వంతెన నిర్మించుకొన్నాం. ఉత్తర బీహార్, అస్సాం, దక్షిణ బీహార్, బెంగాల్ ప్రాంతాలను కలుపుతున్న బ్రహ్మాండమైన ఈ వంతెన ఇంజనీరింగులో అద్భుత ప్రావీణ్యానికి చిహ్నంగా భావింపబడుతున్నది. ఈ ఉత్సాహాన్ని పురస్కరించుకొని బ్రహ్మాండమైన బ్రహ్మపుత్రానదిపై గౌహతి సమీపంగా మరో వంతెన నిర్మించటానికి సంకల్పించుకున్నాం. ఈ కొత్త వంతెనకు మన ప్రధాని ఈ నెలలోనే శంకుస్థాపన చేశారు. భాక్రా, నాగార్జునసాగర్, ఛాంబల్, నైవేలీ, కుండ్ ... విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులపై పని గురుకుగా సాగుతున్నది. రూర్కేలా, భిలాయ్, దుర్గాపూర్‌లవద్దవున్న ప్రధానమైన ఉక్కు ఫ్యాక్టరీలు ఈ సంవత్సరం కొంతవని ప్రారంభించాయి. మన ప్రస్తుత అవసరాలను మించి ఇవి ఉక్కు ఉత్పత్తి చేస్తాయి.

గడచిన ఏడాదిలో ఒక సమయంలో ఆహార పరిస్థితి విస్మయించే పరిస్థితి ఏర్పడినది. కాని వెంటనే సరఫరా పరిస్థితిని సడలించటానికి ప్రయత్నాలు జరిగి దేశం అంతటా ఆహార ధాన్య దుకాణాలు తెరవబడటంద్వారా ధరల పరిస్థితి శీఘ్రకాలంలోనే అదుపులోకి వచ్చినది. అప్పటినుంచి పరిస్థితి బాగుపడే సూచనలు కానవచ్చాయి. ప్రస్తుత పంటపరిస్థితి ఆశాజనకంగా ఉండటంవల్లనూ, అవసరమైన నిల్వలు సర్దిచేసుకోవటానికి విదేశ ఏర్పాటులు చేయటంవల్లను పరిస్థితి ఇంకా మెరుగుపడుతుందని విశ్వసించటానికి కారణాలు చాలా కానవస్తున్నాయి.

సోదర, సోదరీమణులారా మనదేశాన్ని ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఈ సమస్యలన్నిటిని గూర్చి మీరు కొంత ఆలోచించాలని కోరుతున్నాను. దేశ బాధ్యతలను మీరు ఏవిధంగా అప్పగించారో ఆ నాయకులు ఎంతో శ్రద్ధగా పరిశీలిస్తున్నారని మీకు చెప్పవలసిన అవసరంలేదు. అయితే, ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ సమస్యలన్నీ ప్రతి వ్యక్తికీ ...



యుద్ధ సన్నాహం

''భారత-చైనా వివాదానికి ఒండొరుల అపోహ కారణం''

భారతీయ పత్రికా విలేకరితో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ విశదీకరణ

న్యూఢిల్లీ, జనవరి 24—

ఇండియా, చైనా సరిహద్దు వివాదం ''ఒకరి నొకరు అపార్థం చేసుకోవటంమూలంగా'' ఏర్పడిన సమస్య అనీ, ఏ విషయంలో అపార్థం జరిగినప్పటికీ దాన్ని తొలగించటానికి ప్రయత్నాలు కొనసాగి ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలను పునరుద్ధరించుకోవటం అవసరమని సోవియట్ ప్రధాని శ్రీ యన్. ఎస్. కృశ్చేవ్ నేడు అన్నారు.

భారతీయ పత్రికా విలేకరి శ్రీ ఖ్వాజా అహ్మద్ అబ్బాస్‌తో జరిగిన గోష్ఠిలో శ్రీ కృశ్చేవ్ ఆవిధంగా అన్నట్టు కమ్యూనిస్టుపార్టీ వారపత్రిక 'న్యూ ఏజ్' కార్యాలయానికిచేరిన కేబుల్‌నుబట్టి తెలుస్తున్నది.

ఇండియాగాని, చైనాగాని దురాక్రమణ లక్ష్యాలు కలిగివున్నట్లు, ఒక భూభాగాన్ని కబళించాలని చూస్తున్నట్లు భావించటానికిలేదనే తను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారట.

ఇండియా, చైనా దేశాల మధ్య ఒక పరిష్కారంకుదరటాన్ని సోవియట్ ప్రజలంతాహర్షిస్తారు. ఎందువల్లనంటే చైనా ప్రజలతో మేము అవిచ్ఛేద్యమైన సోదర సంబంధాలు కలిగివున్నాం. భారతదేశంతో మా స్నేహసంబంధాలు దినదినాభివృద్ధి చెందుతున్నవి'' అని అన్నారు శ్రీ కృశ్చేవ్.

భారతదేశానికి రానున్న తన పర్యటనను గూర్చి ప్రస్తావించి ''ప్రధాని నెహ్రూను కలుసుకొని భారతదేశాన్ని తిరిగి మరొకసారి దర్శించడం ఎంతో ఆనందం కలిగిస్తుంది'' అని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

''గతపర్యటననాటి జ్ఞాపకాలు ఇంకా ఇప్పటికీ నా మనస్సులో మెదులుతున్నాయి. కొత్తజ్ఞాపకాలను జేర్చుకోవాలని చూస్తున్నాను'' అని అన్నారు శ్రీ కృశ్చేవ్.

కమ్యూనిస్టు సమాజ స్థాయిని జేరుకోవటానికి సోవియట్ యూనియన్‌కు ఇంకా ఎంతకాలం పడుతుందని ప్రశ్నించగా శ్రీ కృశ్చేవ్ ఇలా ఎదురు ప్రశ్న వేశారు :

''అసలు మానవజాతి ఆ లక్ష్యాన్ని జేరుకోగలదా అని ? అయితే, సోవియట్ సమాజానికి సంబంధించినంతవరకు అదెక అట్టే దూరంలో లేదు.''

ఈ విషయాన్ని ఇంకా వివరిస్తూ శ్రీ కృశ్చేవ్ ఇలా అన్నారు :

''ప్రస్తుతం మేము ఆ సమస్యను దృష్టితో వుంచుకొనే పని చేస్తున్నాం. మా ప్రజల జీవన ప్రమాణాన్ని అత్యంతవున్నతస్థాయికి తీసుకువెళ్ళటానికి అవసరమయ్యే సాధనసంపత్తితో చాలా భాగం (యుద్ధం లేకపోతేనుమా!) 1975—80 ప్రాంతానికి సమకూరగలదని నా అభిప్రాయం.''

''అయితే, ప్రభుత్వవ్యవస్థ పూర్తిగా అంతరించిపోవటం అన్నది మొత్తం మానవ జాతిలంతా ఒకేఒక విశ్వకుటుంబంగా ఏర్పడినప్పుడుగాని సంభవించదు.''

సంబంధించిన సమస్యలు. ప్రతి వ్యక్తికూడా ఆలోచించి, అతడుగాని వాటినిగూర్చి ఆలోచించి వాటికి అంకితంకావాలి.

తిరిగి మరోసారి మీకందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తున్నాను. ఈ రోజున మీరందరూ కీర్తిప్రతిష్ఠలందుకు అనేకవిధాల సంతోషపడుతున్నాను.''

చౌ ఎన్-లై శుభాకాంక్షలు

హాంకాంగ్, జనవరి 25 —

భారత, చైనాల స్నేహం, ఆ రెండుదేశాల ప్రజల శ్రేయస్సుకు, ఆసియాప్రజల శ్రేయస్సుకు, మొత్తం ప్రపంచ శాంతికి అవసరమని చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్-లై ఇండియా రిపబ్లిక్ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ నెహ్రూకు పంపిన శుభాకాంక్షలలో తెలియజేశారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

స్కూళ్ల డిప్యూటీ ఇనస్పెక్టర్ల ఆఫీసులు

కర్నూలు, జనవరి 22—

ప్రతి పంచాయతీ సమితికి ఒక స్కూళ్ల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఉండటానికి వీలుగా రాష్ట్రంలో 9 స్కూళ్ల డిప్యూటీఇన్‌స్పెక్టరుల ఆఫీసులు ఆయా పంచాయతీ సమితి ఆఫీసు ఆవరణలోకి తరలించాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

సామాజికాభివృద్ధి బ్లాకులు విద్యాభివృద్ధికి ప్రాథమిక కేంద్రాలుగా రూపొందించాలనే అఖిలభారత ప్రాథమిక విద్యామండలి సిఫారసుకు అనుగుణంగా పై ఉత్తరువు చేయటం జరిగింది. (పి. టి.)

బాబూజీ :

''రిపబ్లిక్ దినోత్సవం పేరేడ్‌కు వెళ్ళాలనిపుంటే పదండి, మీ అమ్మకి పనిలో కొంచెం సాయం చెయ్యండి ముందు!''

కేరళ లారీప్రమాదంలో 7 గురి మరణం

కమ్యూనిస్టుపార్టీ విన్యాసాలకు హాజరై ఇంటికి వెళుతూండగా సంఘటన

త్రివేండ్రం, జనవరి 25—

ఇక్కడకు 20 మైళ్ల దూరంలో ఉన్న పలక్కాడివద్ద రోడ్డుపై ప్రయాణిస్తున్న ఒక లారీ ఇవ్వాళ ఉదయం ఎలక్ట్రిక్ స్తంభానికి ఢీకొని ప్రక్కనే ఉన్న పంటపొలాలలోకి పడిపోగా అందులో ప్రయాణం చేస్తున్న ఏడుగురు మరణించారు. మరొక ఆరుగురు గాయపడ్డారు.

కమ్యూనిస్టు పార్టీవారు గత సాయంత్రం పలక్కాడిలో ఏర్పాటు చేసిన విన్యాసాలలో పాల్గొనేందుకు గొనిరాబడిన హరిజనులు ఈ లారీలో తీసుకు పోబడుతున్నారని పోలీసువారు అందజేసిన సమాచారం వలన తెలుస్తోంది.

ఈ లారీ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మరణించారు. మరొక ఇద్దరు ఆసుపత్రిలో చేర్చబడిన తర్వాత మరణించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా వుందని తెలియజేయబడింది.

ఈ ప్రమాదాన్ని గూర్చి పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడ రోటరీ క్లబ్‌లో సమావేశం

విజయవాడ, జనవరి 25—

శ్రీ బందా కనకలింగేశ్వరరావు రోటరీ క్లబ్‌లో ఇటీవల ''నటుడు — ప్రేక్షకుడు'' అనే విషయంపై మాట్లాడారు. శ్రీ ఆర్. వి. రాఘవరావు అధ్యక్షత వహించారు. నటుడు తన భావాలను ఆవాహన చేసుకుని, తన నటన ద్వారా ప్రేక్షకునికి ఆ భావాలను అందజేయ ప్రయత్నించాలని శ్రీ కనకలింగేశ్వరరావు చెప్పారు.

డాక్టర్ పి. ఎస్. గిరి గారు ... చేశారు.

సాంఘిక వ్యవస్థను నిష్కళంకంగా పునర్నిర్మించండి

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సచార్ రిపబ్లిక్ దినోత్సవ సందేశం

హైదరాబాద్, జనవరి 26 —

''స్వామిత్వం, స్వార్థపరత్వం, నిజాయితీరాహిత్యం అనే దుర్లక్షణాలులేకుండా మనసాంఘిక వ్యవస్థనంతనూ నిష్కళంకం చేసుకోవాలి'' అని రిపబ్లిక్‌దినోత్సవం సందర్భంలో ఇచ్చిన సందేశంలో రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్‌సచార్ పేర్కొన్నారు.

ఆంధ్ర గవర్నరు తమ సందేశంలో యిలా అన్నారు : ''మనకు రిపబ్లిక్ ఏర్పడి యీనాటికి పదకొండు సంవత్సరాలయింది. — 1950 తో ఆరంభమైన దశాబ్దం ఇప్పుడే ముగిసింది. ఈకాలంలో మన దేశం స్వతంత్రులైన ప్రజలు నిర్వర్తింప వలసిన విధులను నిర్వర్తించడానికి బృహత్తరమైన కృషిచేసింది. బహుముఖాల బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించబడినది. ఇది, మన ఆర్థిక వ్యవస్థ దినదినాభివృద్ధి విషయంలో మన కృత నిశ్చయతను వెల్లడిస్తుంది. మన ఎగుమతులు హెచ్చినవి. దేశ వ్యవహారాల రంగంలో సర్వతో ముఖమైన దినదినాభివృద్ధి సాధించబడుతున్నది. మనకు ఉజ్జ్వలమైన భవిష్యత్తు దృగ్గోచరమవుతున్నది. మనం ధైర్యంతో, ఆశతో ముందుకు సాగిపోతున్నాం.

''ఒడుదుడుకులు లేకుండా మనం సాధించుకునే అభివృద్ధి, కనీసం కొంతవరకు మన సరిహద్దులలో చైనా జరిపే సంఘటనల వల్ల, కలత జారుతున్నది. చైనీయులు మనకు ఎంత తీవ్రమైన ఆఘాతాన్ని కలిగించినా వారు దానికి వన్నెరని వివిధ దేశాలు పరస్పరం చక్కగా అర్థం చేసుకొని, చెదరని శాంతిని నెలకొల్పడానికి ప్రపంచంలో పెద్ద దేశాలు చేసే కృషికి భంగం కలుగదని ఆశిస్తున్నాం. కాని, ఒకవేళ చైనీయులు వివక్షణా రహితంగా ప్రవర్తించి మన దేశం బంధ ప్రయోగాన్ని ఎదుర్కొనే వలసి వస్తే, స్వాతంత్ర్య కృతనిశ్చయమైన మన మహాదేశం సందర్భోచితంగా ప్రవర్తించి ఏక మనిషిగా, బహుశా ఇదివరకెన్నడూ లేని ఐక్యతతో, వ్యవహరిస్తుంది. యీ చైతన్యం గర్వించదగినది.

ఆత్మపరిశీలన

''ఈ పది సంవత్సరాలలోను మనం ఎంతో సాధించినా మన ఆశయాలు, ఆశలు ఫలించడానికి ఇంకా ఎంతో కృషి చేయవలసివుంది. దేశానికి అదనపు బలాన్ని, పటిష్ఠతను ప్రసాదించడానికి మనలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి. ఇది మనకు శుభ సమయం. చేసిన కృషిని సింహావలోకనం చేసుకునే సమయంకూడా. కాబట్టి ఇప్పుడు ప్రజానీకం కొంత ఆత్మ పరిశీలన చేసుకొని మాతృదేశానికి అర్పించవలసిన దానినంతా అమె పొందలకడ ఉందారో లేదో తెలుసుకోవటం మంచిది. మన భవిష్యత్తు అభివృద్ధికై మనం చేసే సహకార కృషిపై ఆధారపడి ఉంటుంది. సహకార కృషి అంటే దేశంలోని ప్రతి సాంఘిక, ఆర్థిక పరిపాలనా యూనిట్ల కృషి అని అర్థం. ప్రభుత్వోద్యోగులు, రాజకీయ వేత్తలు, ఇంజనీర్లు, కంట్రాక్టర్లు, వ్యాపారస్థులు, వణిజులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైతులు, కార్మికులు—వారు వీరనేల జాతీయ జీవితంలో భాగమైన ప్రతిఒక్కరూ వ్యక్తిగా కాని, ఒక వర్గం సభ్యుడుగా గాని వహిస్తూ దేశ వస్తు సంపద అభివృద్ధికే గాక నైతిక, ఆధ్యాత్మిక సంపదల అభివృద్ధికి కూడా సర్వశక్తిని ధారపోయవలసి ఉంది. ఇది దేశం పరంగానే గాక వ్యక్తి పరంగాకూడా పాటించవలసిన బాధ్యత. మన జాతీయ జీవిత పునరుద్ధరణకు మన మెంతవరకు తోడ్పడ్డామో తెలుసుకునేందుకు ప్రతివారు దిగువ ప్రశ్నలకు జవాబు చెప్పుకోవాలి.

1. నాకు అప్పగించిన పనిని నా శక్తిమేరకు లోపం లేకుండా చేశానా? నా సామర్థ్యం పెంపుకు ఇంతకంటె ఎక్కువగా, క్రమశిక్షణా పూర్వకంగా పనిచేయలేనా ?

2. నా ఆశయాల సిద్ధికై నేను ఉపయోగించే సాధనాలు మంచివేనా?

''ఒకదేశం గొప్పతనం కష్టించి పనిచేయటానికి దానికిగల శక్తిని, సత్యసంధత, స్వార్థరాహిత్యం మున్నగు వాటిలో అంగీకరించబడిన ప్రమాణాలకు కట్టుబడి ఉండటానికి చూపే సంసిద్ధత—వీటిపై ఆధారపడి వుంటుంది. కాబట్టి నేను యీ ప్రశ్నలను సూచిస్తున్నాను. యీ సద్గుణాలను ఆచరణలో పెట్టే బాధ్యత అగ్ర స్థానంలో ఉన్న ఏ కొందరిపైనో కాని, సమాజం క్రింద మెట్టులోఉన్న మరికొందరిపైనో కాని ఉండదు. ప్రతి ఒక్కరు సాంఘిక జీవితంలో ప్రతిస్థాయిలోను వాటిని ఆచరించాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మన సాంఘిక వ్యవస్థ ప్రతిభాగం, స్వామిత్వం, స్వార్థపరత్వం, నిజాయితీ రాహిత్యం అనే దుర్లక్షణాలను లేకుండా నిష్కళంకంగా ఉండాలి. కాబట్టి వీటిని దూరం చేసుకొనుటకు ఒక్కొక్కప్పుడు కష్టమైనా ధర్మమార్గాన్ని అవలంబించుటకు తగిన వివేకాన్ని, శక్తిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థింతుదాం. దేశం బలసంపన్నం కావడానికి ఇదొక్కటేమార్గం.

విజయవాడ, జనవరి 25 —

మార్దంగికాచార్య శ్రీ దేవులపల్లి గోవిందాచార్యులుగారికి విజయవాడ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వైశ్య కళ్యాణ మందిరంలో 26 న శ్రీ పిచ్చయ్యను వెంకట సుబ్బారావు అధ్యక్షతన సన్మాన సభ జరుగుతుంది.



"ఆంధ్రప్రభ"

చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లున్నగల ప్రదేశాలలోను		పోస్టుద్వారా
	రూ. నప్తె.	రూ. నప్తె.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

విశాఖపట్నం డిస్ట్రిక్టు గెజిట్ అసాధారణ సప్లిమెంటు విశాఖపట్నం 18వ తేదీ జనవరి 1960 సం.రం

మునిసిపల్ షీటు

విశాఖపట్నం.

సవరగా బడిన 1920 సం. రం. మద్రాసు మునిసిపాలిటీల చట్టంలోని 78 వ క్షను ననుసరించిన నోటీసు.

1. భవనములకు హత్తియుండనట్టియు మరియు ఆవరింపబడియుండనట్టియు లేక కేవలము వ్యవసాయ పనుల నిమిత్తము ఉపయోగించు స్త్రీయు భూములపై అస్తి పన్ను, ప్రస్తుతము విస్తీర్ణము ననుసరించి అమలులో నున్న రేట్లకు బదులు ప్రభుత్వమువారి అనుమతి పొందిన పిదప తే. 1—4—1960నుండి, సవరణ కాబడిన 1920 సం. రపు మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టంలోని 81 (3) (a) సెక్షను ప్రకారం సదరు భూములపై మదింపు విలువపైన యీ దిగువ నుదహరించిన శాతముల ప్రకారము, విధింప నుద్దేశించి, విశాఖపట్నం, పురపాలక సంఘం వారు తే 15—10—59 దీని నెం. 387 రు తీర్మానంలో తీర్మానించియున్నందున, సదరు చట్టము లోని78 వ సెక్షను ప్రకారం యీ నోటీసును ప్రచురించడమైనది.

సాధారణ పనుల నిమిత్తమైన తలుపు పన్ను: అర్ధ సంవత్సరం ఒకటికి మదింపు విలువపైన నూటికి, రు. ½% (శాతం)

మంచినీటి మరియు మురుగునీటి పన్ను: అర్ధ సంవత్సరం ఒకటికి మదింపు విలువపైన నూటికి, రు. ½% (శాతం)

స్కావెంజింగు పన్ను: అర్ధసంవత్సరం ఒకటికి మదింపు విలువపైన నూటికి రు. 1/16% (శాతం)

గమనిక :—

(1) రు. 400— లు మదింపు విలువకు మించని భూములపై పన్ను విధించబడదు.

(2) పై నుదహరించబడిన రీతిగా విధింపబడిన మంచినీటి మరియు మురుగునీటి పన్నులో 3 3/8%(శాతం)నీటిపన్నుడ ముల విషయమై విధించిన భాగముగా పురపాలకసంఘమువారిచే ప్రకటింపడమైనది.

3. పై నుదహరించిన రీతిగా పన్ను విధింపుటకు అక్షేపణ లేమైనా యున్నయెడల యీ నోటీసు ప్రచురణ కాబడిన తేదీ నుండి ఒక నెలరోజులలో దాఖలుచేయబడవలెను, అట్టి ఆక్షేపణలు పురపాలకసంఘమువారిచే ఆలోచింపబడును.

(సం.) కె. సురరెడ్డి, స్పెషల్ ఆఫీసరు. మునిసిపల్ ఆఫీసు, విశాఖపట్నం.

టెండరు

కోటిపల్లి పంచాయితీ, భీమవరం తాలూకా

ఈ క్రింద నుదహరించిన పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు కోటిపల్లి పంచాయితీ (ప్రెసిడెంటు గారివల్ల) ది. 8—2—1960 సం. తేదీ సాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు 3 గంటలకు దాఖలైన టెండర్లు తెరువబడును. వివరములు, షరతులు ఆఫీసు పనివేళలు కాలమున తెలుసుకొనవచ్చును.

1. కాపుల వీధికి మెటలువేయుట. ఎస్టిమేటు రూ. 950— లు. డిపాజిటు రూ. 47—50 న. పై.

2. వెంకట్రాజుగారి వీధికి రబ్బిష్ వేయుట. ఎస్టిమేటు రూ. 940— లు. డిపాజిటు రూ. 47— లు.

3. గవరపాలెం మెటలురోడ్డు రిపేరుచేయుట. ఎస్టిమేటు రూ. 1950— లు. డిపాజిట్టు రూ. 97—50 న. పై.

ప్రెసిడెంటు.

ప్రకటన

విజయనగరం మ్యునిసిపాలిటి

1960—61 సం. నకు చెందిన మ్యునిసిపల్ కౌన్సిల్ తాలూకా కమేలాలు, బస్సు కార్లు, కొత్తపేట గౌరి వీధి, దాసన్నపేట, వాసులపై

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్య బహుళ త్రయోదశి

1960 జనవరి 26, మంగళవారం

బహుళ త్రయోదశి సా. 4—20 గం. వరకు

మూల ఉదయం 8—15 గం. వరకు

వర్జ్యం ఉ. 6—46 ను. 8—15 గం. వరకు

సాయంత్రం 5—13 ను. 6—43 గం. వరకు

ఆంధ్రప్రభ

1960 జనవరి 26, మంగళవారం

పదిలంగా ముందడుగు

నేడు భారతదేశమంతటా రిపబ్లిక్ మహోత్సవం జరుగుతున్నది. రిపబ్లిక్ అయినది మొదలుకొని, కడచిన పదేండ్లలోనూ దేశం సాధించిన అభివృద్ధిని సింహావలోకనం చేసి చూచుకుంటే, ఈ నాటి ఉత్సవం నిజంగా సార్థకమైనదే అన్న సంతృప్తి కలుగక మానదు.

ఇతోధికమైన దీక్షాపరత్వా వశ్యకత దృష్ట్యా, మనం ఎంచి చూచుకోదగిన లోపాలు ఎన్ని ఉన్నప్పటికీ, అవి మనం సాధించిన విజయాలను మరుగు పరచునవి కానేరవు. లోపాలను సవరించుకుంటూ మహోత్సాహంతో ముందుకు సాగడానికి మన కీ విజయాలు ఆలంబనాలు.

జాతీయ, అంతర్జాతీయ రంగాలలో మనం సాధించిన విజయాలు రష్యా, అమెరికా కెంటి మన్ననలను పొందడమే చాలు, మన విజయాలు మనకు గర్వకారణాలు కావడానికి. అంతర్జాతీయ వ్యవహారాలలో మనం ఉద్ఘాటించిన ధర్మాల ధోరణిలో రాజీ పడడంకోసమే రష్యా అమెరికాలు నేడు తంటాలు పడుతున్నవి. అందు చేతనే మన విధానానికి ఈగణ్యత. అకారణంగానే మన దేశంతో మైత్రిని ఆ ఉభయ దేశాలూ గాఢంగా వాంఛిస్తున్నవి.

మన ఆర్థిక ప్రణాళికలకు తోడ్పడి, వాటిని విజయవంతం చేయ్యడానికి కూడా రష్యా అమెరికాలు ఉత్సాహంతో ముందుకు వస్తూండడం గమనించతగ్గది. మన పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన వివిధ యంత్రోత్పత్తికి, యంత్రాలయ నిర్మాణానికి, సాంకేతిక విద్యా శిక్షణకు పైరెండు దేశాలూ మనకెంతో సహాయపడుతూ, మున్ముందు ఆ సహాయ మింకా హెచ్చించడానికి సైతం సంసిద్ధతను చూపుతున్నవి. ఇండియాకు తోడ్పడడానికి ఒక విధంగా ఈ రెండుదేశాలూ పరస్పరం పోటీపడుతున్నవన్నా అతిశయోక్తి కాదేమో.

రష్యా, అమెరికాల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం అంతరించి, ప్రపంచం శాంతిమార్గాన పయనించే సుపరిణామమే కలగాలి గాని, ఈ విదేశీ సహాయం మన కింకాఎంతగానైనా అందే అవకాశాలున్నాయి. అయితే, ఈ సాహాయ్యం మనకు ప్రయోజనకరమై, మన అభివృద్ధిని త్వరితపరచేదిగా ఉండవలసే గాని మనకు గుదిబండగా తయారు కాగూడదనేది నిర్వివాదం. ప్రణాళికలు పెద్ద నిర్వహించాలనే ప్రభుత్వం ఈ శమాత్రమూ

కేవలం ...కికి నక ...మనం దేశ మన మన రుగా కేపిట ...టు ...క, ...గం'

మనం అవలంబిస్తున్నాము. ఇదే మనకు నిశ్చయంగా శ్రేయోదాయకం.

అయితే, ఇక్కడ మనం ఒక ముఖ్యమైన జాగ్రత్త పడవలసి వుంటుంది. ప్రణాళికలను భారీ యెత్తున సంకల్పించుకోడంలో లోటుబడ్జెట్ల విధానానికి మితి మీరిన ప్రాధాన్యమిచ్చి తత్ఫలితంగా దేశంలో ధరలు మరింత పెరగకుండా జాగరూకత వహించడం అవసరం. ధరల పెరుగుదలలను అరికట్టలేకపోతే క్రొత్తసమస్య ఉత్పన్నమై మన అభివృద్ధినివిషమింపజేయవచ్చు.

దేశంలో పనిచేసే శక్తిగల వారందరికీ పనుల అవకాశాలు ఇతోధికంగా విస్తరింపచెయ్యడం చాలా అవసరం. ఎన్ని కోట్లఖర్చుతో, ఎన్ని బృహత్ప్రణాళికలు అమలుజరగగలవనే దానికంటె, ఎన్ని కోట్ల మందికి జీవనోపాధులు కల్పన అయిన వనేది అభ్యుదయానికి ముఖ్యమైన తార్కాణంగా నిలువగలుగుతుంది. ఈ జీవనోపాధి కల్పన స్త్రీలకూ పురుషులకూ గూడ విరివిగా జరగాలి.

దేశంలో కడచిన రెండు మూడు సంవత్సరాల్లో ఉద్ధృతంగా పెరిగిన ధరలు నిలుకడ ఆదాయాలు గల మధ్యతరగతుల కుటుంబాలను పెక్కు అగచాట్లపాలు చేశాయి. ఉన్నట్లుండి, కుటుంబాల ఖర్చు లెక్కువైపోవడం, దీని పరిహారం ఏదీ కనిపించకపోవడం కాంగ్రెసు ప్రభుత్వాన్ని తీవ్ర విమర్శల కగ్గం చేశాయి. ఈ తరగతులవారు నోరుగలవాళ్లు కావడంతో వీరి విమర్శలు పత్రికల్లో మరింతగా ప్రతిబింబితం కావడం సహజం.

స్త్రీలూ పురుషులూ ఇంటా బయటా కూడా జీవనోపాధికై అవలంబించదగిన వృత్తులకు సంబంధించి వివిధ ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించగలిగిన కొలదీ, ఈ విమర్శలకు అవకాశం సన్నగిల్లి దేశప్రజ సుఖంగా జీవించడం జరుగగలదు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో లఘు పరిశ్రమలకూ, కుటీర పరిశ్రమలకూ విశేష ప్రాధాన్యమిచ్చి సర్వతోముఖంగా వీటిని అభివృద్ధి చెందించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

కాంగ్రెసు ప్రభుత్వం ఈ ఆవశ్యకతను బాగా గుర్తించినదనే మా విశ్వాసం. భారత రిపబ్లిక్ ఇంతవరకూ విజయవంతంగానే పురోగమించింది. ఇక ముందుకూడా పురోగతి మరింత జవసత్వాల నందుకోగలదనడానికి సందేహం లేదు.

కార్యశూరుడు శ్రీ అల్లూరి

శ్రీమహాలే వెంకట నారాయణ

1913 జనవరి 25 న, పశ్చిమ గోదావరి జిల్లా, వాలమర్రు అనే కుగ్రామంలో జన్మించారు. తండ్రి సోమరాజుగారు. తల్లి సూరమ్మగారు. బాల్యమునుండి జాతీయ భావాలుకలిగి, చదువుసంధ్యలయందు ఆసక్తి గలవారు. ఆటలో, పాటలో, మాటలో, చేతలో చురుకు, చొరవలు గలవారు. కాని, కుటుంబం అతి సామాన్య రైతుకుటుంబము కావడంవలన ఆర్థిక యిబ్బందులు వీరిని ఎల్లప్పుడు వెన్నాడుతూ వుండేవి. కాని, పట్టుదల, దీక్ష, కార్యదక్షత గలవాడు. చదువు సంధ్యలయందు ఆసక్తి మెండుగ వుండేదిగనుక ఆర్థిక యిబ్బందులను లెక్కచేయక నే రాయకుదురు హైయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో ఎనిమిదవ తరగతివరకు చదువగలిగారు.

అప్పటికి ఆయనకు 17 సంవత్సరాల వయసు. అంటే 1930 ఉప్పుసత్యాగ్రహం రోజులు. సర్దార్ దండు నారాయణరాజుగారి నాయకత్వాన పశ్చిమగోదావరి జిల్లాలో ఉప్పుసత్యాగ్రహం మహోద్ధృతంగ సాగిపోతూంది. వందలు, వేలాది స్త్రీలు — పురుషులు ఆ మహోద్యమంలో చేరిపోతున్నారు. రోజురోజుకు ఉద్యమం ఉద్ధృతమైన ఉరకలు వేస్తూంది. ఇది చూచిన యువకుడు, ఉత్సాహవంతుడగు 'శ్రీ అల్లూరి' ఎలా పూరుకొనగలడు? తన తల్లిదండ్రులకు తాను ఏకైక పుత్రుడు. అందులోను అంతంతమాత్రమైన కుటుంబ పరిస్థితి ఒకవైపు బాధించగా, మాతృభూమి బానిస సంకెళ్ళతో మరొకవైపు ఆహ్వానించుతోంది. "కింకర్తవ్య" మని ఎంతో మధనపడ్డారు. ఏమైనాగాని, సత్యాగ్రహంలో పాల్గొనే తీరాలనే నిర్ణయానికి వచ్చారు. సాహసించారు. అమ్మ సూరమ్మగారిని సమీపించారు. భిక్షుమొగంతో ఖద్దరు బట్టలు కావాలని అర్థించారు. కన్నకడుపుతీపితో తల్లి సూరమ్మగారు యిచ్చిన పైకం తీసుకున్నారు. సరాసరి పాలకొల్లు వెళ్లి ఖద్దరుదుస్తులు కుట్టించుకున్నారు. తల్లిదండ్రులతో చెబితే పోనీయరేమోనని, చెప్పకుండానే శాంతి సైనికుడుగా సత్యాగ్రహోద్యమ నేత (కీ. శే.) దండు నారాయణరాజుగారిని కలుసుకొని సత్యాగ్రహదళంలో చేరిపోయారు.

కాని, తల్లిదండ్రులు పూరుకుంటారా? వెదకి వెదకి చివరకు భీమవరంలో పట్టుకొని యింటికి తీసుకొనిపోయారు. ఇల్లు చేరిన అల్లూరికి శాంతి, సౌఖ్యంలేవు. ఒకవైపున తల్లిదండ్రులు! రెండోవైపున బానిస భారతమాత! ఎవరిని కాదనగలడు? చివరకు భారతమాతయే ప్రాణప్రదమనుకున్నాడు. స్వంతజిల్లాలో వుంటే తల్లిదండ్రులు తిరిగి పట్టుకొనిపోతారనే భయంతో ప్రక్కనే వున్న తూర్పుగోదావరిజిల్లాకు చేరుకున్నారు. అక్కడ మహర్షి సాంబమూర్తిగారు నడుపుతున్న సత్యాగ్రహదళంలో చేరిపోయారు. ఉద్యమం ఉద్ధృతమవుతున్నకొలది నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధ విధానం హెచ్చిపోయింది. మహర్షి సాంబమూర్తిగారిని అరెస్టు చేసివేశారు. అప్పుడే మన శ్రీ అల్లూరినికూడా ఓంప్రథమంగా అరెస్టు చేసి, నెలరోజుల తర్వాత విడుదలచేశారు. విడుదలైన వెంటనే తిరిగి 144 సెక్షన్‌ను ఉల్లంఘించారు. ఈ సందర్భంలోనే యీయన మొట్టమొదటిసారిగా తీవ్రమైన లాఠీఛార్జికి గురైనారు.

తర్వాత విడుదలైన శ్రీ అల్లూరి రాజమండ్రి చేరుకున్నారు. అక్కడ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారి అధ్వర్యాన నడుపబడుచున్న సీతానగరం ఆశ్రమంలో చేరారు. అక్కడే విప్లవవీరుడు, ఆంధ్ర జాతీయోద్యమ మహానాయకుడు శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి ప్రథమ పరిచయం కలిగింది.

"వీరభారతి" రహస్యోద్యమం

ఇంతలో శ్రీ కాశీపట్నపు కొండయ్యనాయకత్వాన రహస్య జాతీయోద్యమం ప్రారంభించబడి "వీరభారతి" అనే వ్రాతపత్రిక ద్వారా ప్రజలలో బ్రహ్మాండమైన బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం గావించబడుచున్నది. "వీరభారతి" పేరు చెబితేనే బ్రిటిష్ ప్రభుత్వానికి హడలుపుట్టింది. ఇట్టి "వీరభారతిని" నడుపుటలోను, ప్రచారమొనర్చడంలోను శ్రీ అల్లూరి నేత నేర్పుగా పనిచేయ మొదలుపెట్టారు. ఈ పత్రిక ఎక్కడ, ఏవిధంగా, ఎవరివలన వ్రాయబడుచున్నదీ, పంచిపెట్టబడుచున్నదీ తెలుసుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం తీవ్రమైన అన్వేషణ ప్రారంభించింది. ఇందుకు సి. ఐ. డీ. లను నియమించింది. ఎలాగైతేనేమి చివరకు శ్రీ అల్లూరిపై గల అనుమానంతో అరెస్టు చేసి వీరవాసరం జైలులో బంధించింది. "వీరభారతి" రహస్యాలు చెప్పవలసిందిగా హింసపెట్టింది. గంట గంటకు చావుదెబ్బలు కొట్టి స్పృహతప్పేటట్లు చేశారు. అయినప్పటికీ "శ్రీ అల్లూరి" నిజమైన విప్లవమూర్తిగానే సహించి పూరుకున్నారు గాని, రహస్యోద్యమాన్ని గురించి ఒక్కమాటైనా చెప్పలేదు. శ్రీ అల్లూరిపై జరిపిన ఈ హింసాకాండ బ్రిటిష్ పార్లమెంటులోకూడా పెద్ద రభసగా ప్రశ్నలవర్షం కురిసింది. ఫలితంగా ఒక విచారణ కమిటీ కూడా వేశారు. కాని, ఫలితం మామూలుగానే జరిగిపోయింది.

వీరవాసరం జైలులో జరిగిన హింసాకాండకు చచ్చిబ్రతికిన శ్రీ అల్లూరి ఆసుపత్రి నుండి విడుదలైనాడు. కాని, శ్రీ అల్లూరిపేరు వింటేనే హడలిపోతున్న బ్రిటిష్ ప్రభుత్వం వెంటనే తిరిగి అల్లూరిని అరెస్టుచేసి 19 మాసాల కఠినకారాగారశిక్షవేసి రాజమండ్రి జైలుకు పంపివేసింది. "లాహోరు కుట్రకేసు" పేరుతో ప్రపంచ విఖ్యాతిజెందిన విప్లవమహార్థులు శ్రీ విజయకుమార్‌సిన్హా, శివవర్మ, మున్నగు విప్లవవీరులుకూడా అక్కడే వున్నారు. వారితోమన శ్రీ అల్లూరికి పరిచయం కలిగింది. ఇది మామూలు పరిచయం మాత్రమే కాలేదు. అంతవరకు అహింసా వుద్యమంతో మాత్రమే సంబంధ మున్న శ్రీ అల్లూరి బ్రిటిష్ ప్రభుత్వాన్ని పార ద్రోలుటకు "సత్యాగ్రహమేకాదు— "సాయుధ పోరాటం" కూడా కావాలనే సిద్ధాంతానికి అంకితమైపోయారు. నాటికి నేటికి కాంగ్రెసులో మన శ్రీ అల్లూరి అతివాదిగానే వుండిపోయారు.

కారాగారాలలో విద్యాభ్యాసం

పాఠశాలల్లోను, కళాశాలల్లోను చదివింది తక్కువే. అయినా, కారాగారాలే వీరికి విశ్వవిద్యాలయాలుగా రూపొందినాయి. దామోదరావతి, రాజమండ్రి, మున్నగు జైలుగోడల మధ్యనే వీరు ఇంగ్లీషు, హిందీ, విద్యాభ్యాసం చేశారు. మహాత్ములు, మహానాయకుల జీవిత చరిత్రలు, విప్లవ వీరుల జీవితగాథలు, దేశ, విదేశాల చరిత్రలు వీరు పాఠ్యగ్రంథాలుగ పఠనం చేశారు.

మహాకవి, రాహుల్ సాంకృత్యాయన్ హిందీలో వ్రాసిన "వోల్గా సే గంగాతక్" అనే మహాగ్రంథాన్ని తెలుగులోకి తర్జుమాచేసి మహా పండితుల, పెద్ద పెద్ద పత్రికల ప్రశంసల నందుకున్నారు.

కమ్యూనిస్టుపార్టీతో సంబంధం

కమ్యూనిస్టు, సోషలిస్టు అతివాద పార్టీలు కాంగ్రెసులో సంలీనమై వున్నంతకాలం కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగా వున్నారు. కాని, 1939 లో ప్రారంభమైన ప్రపంచయుద్ధాన్ని "ప్రజా యుద్ధమని" కమ్యూనిస్టుపార్టీ నినాదమిచ్చి బ్రిటిష్ ప్రభుత్వానికి ఏజెంటుగ తయారు కావడంతో వీరు కమ్యూనిస్టుపార్టీతో పూర్తిగ తెగతెంపులు చేసుకున్నారు. నాటినుండి నేటి వరకు మాతృసంస్థయగు కాంగ్రెసులోనే సామ్యవాదనేతగా మిగిలిపోయారు.

1936 లో ప. గో. జిల్లా కాంగ్రెసుసంఘంలోని అతివాదవర్గాలన్నీ కలిసి శ్రీ అల్లూరిని అధ్యక్షులుగ ఎన్నుకున్నారు.

1938 లో కాళీపట్నం రైతులకు, జమీందారులకుమధ్య జరిగిన పోరాటంలో శ్రీ అల్లూరి రైతులపక్షాన పోరాడి అరెస్టుకాబడ్డారు. ఈసారి శ్రీ అల్లూరి మాత్రమేగాక సతీమణి, అన్నపూర్ణమ్మకూడా పాల్గొని అరెస్టుకాబడ్డారు. పతికి తగిన సతిగా శ్రీమతి అన్నపూర్ణమ్మ తనభర్తకు చేదోడువాదోడుగ అన్ని ఉద్యమాలలోను, పాల్గొన్నారు.

1945 లో దేశమంతటా జనరల్ ఎన్నికలు వచ్చాయి. కమ్యూనిస్టులకు — కాంగ్రెసువారికి అతితీవ్రమైన పోటీలు జరిగాయి. నరసాపురం నియోజకవర్గంలో శ్రీ అల్లూరిని అభ్యర్థిగ పోటీచేయుమని శ్రీ ప్రకాశం, సంజీవరెడ్డిగార్లు ఆదేశించారు. శ్రీ ఉద్దరాజు రామం అనాటి శ్రీ అల్లూరికి ప్రత్యర్థి. పోటీ అతితీవ్రంగా జరిగింది. అసాధారణమైన ప్రచారం జరిగిపోయింది. ఫలితం శ్రీ అల్లూరి 40 వేల ఓట్ల మెజారిటీతో శ్రీ రామంను ఓడించి ఘనవిజయం సాధించారు.

1951 లో కాంగ్రెసు ఎన్నికలు జరిగాయి. శ్రీ సంజీవరెడ్డి శ్రీ ఆచార్యరంగాగారిని ఓడించి అధ్యక్షులయ్యారు. శ్రీ సంజీవరెడ్డిగారి విజయానికి తీవ్రమైన కృషిచేసి విజయాన్ని సాధించినవారిలో శ్రీ అల్లూరి అగ్రగణ్యుడు. ఫలితం శ్రీ సంజీవరెడ్డిగారు శ్రీ అల్లూరిని ప్రధాన కార్యదర్శిగ నియమించుకున్నారు.

1955 జూన్‌లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఎన్నికలు జరిగాయి. ఈసారి ఆచార్య రంగాగారితో శ్రీ అల్లూరి పోటీచేయడానికి నిశ్చయించారు. తీవ్రమైన పోటీ జరిగింది. చివరకు శ్రీ అల్లూరి ఘనవిజయం సాధించి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులయ్యారు.

ఆంధ్రరాష్ట్రంతోపాటు విశాలాంధ్ర సాధించడం ముక్కోటి ఆంధ్రుల చిరకాల వాంఛను తీర్చ శ్రీ అల్లూరి విశేషకృషి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడగానే ఆంధ్ర—హైదరాబాద్ కాంగ్రెసు సంఘాలు విలీనంచెంది ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఏర్పడింది. ఏకగ్రీవంగా శ్రీ అల్లూరినే అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. శ్రీ అల్లూరి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షులుగా ఆంధ్ర—తెలంగాణాల సత్సంబంధములు మరింత బలపడ్డాయి. ఇందుకు కారకుడైన శ్రీ అల్లూరినే తిరిగి 1958 జనవరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలో మరల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీనితో మువ్మారు శ్రీ అల్లూరి ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షపదవి నలంకరించారు.

1958 జనవరిలో గౌహతిలో కాంగ్రెస్ మహాసభలు జరిగాయి. యువకుడు, ఉత్సాహవంతుడు నిర్భయత్వం, నిర్మాణాత్మకశక్తిగల యిట్టి యువకుని వేజారిపోనివ్వకుండా నవభారత నిర్మాణమునకు ఉపయోగించుకోవాలని అగ్రనాయకులు అనుకున్నారు. శ్రీ అల్లూరి అ.భా. కాంగ్రెసు కార్యదర్శిగా నియమించబడటం ఆయనకేగాక ఆంధ్రజాతికే గర్వకారణం. దురదృష్టవశాత్తు ప్రధాన కార్యదర్శిపదవి స్వీకరించిన వెంటనే శ్రీ అల్లూరి అనారోగ్యానికి గురైనారు. అదృష్టవశాత్తు, కాశ్మీర్ వెళ్ళివచ్చిన తరువాత వివిధదేశాల పర్యటనలో వారి ఆరోగ్యం చక్కబడింది.

ఇట్టి ఆదర్శమూర్తి దేశాభ్యుదయసాధనకై ఆయురారోగ్యములతో మరింత ఉన్నతపదవుల నధిష్టించి శతాయువులుగా వర్ధిల్లుగాక!

48 వ జన్మదినోత్సవ సందర్భంలో వారికి శుభాకాంక్షలు.

నార్వేకు రాధాకృష్ణన్ ఆగమనం

విమానాశ్రయంలో విదేశాంగమంత్రి ప్రభృతుల స్వాగతం

ఆస్లో, జనవరి 24:— ఇండియా వైస్— ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ లండన్ నుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు.

ఆయన నార్వేలో నాలుగు రోజుల పాటు అధికార హోదాలో గడుపుతారు.

డాక్టర్ రాధాకృష్ణన్‌కు నార్వే విదేశమంత్రి శ్రీ హెచ్. లాంగ్, సమితి సాంస్కృతిక సంఘం పర్యటన నాటి నుంచీ దానిలో సంబంధం కలిగివున్న ప్రొఫెసర్ ఆల్ఫ్ సోమర్ ఫెల్ట్‌లు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

నార్వే, డెన్మార్క్, స్వీడెన్, ఫిన్లాండ్ దేశాలలో పర్యటించవలసిందిగా డాక్టర్ రాధాకృష్ణన్‌కు సమితి సాంస్కృతిక సంఘంవారిక్ ఉపసంఘంవారు ఆహ్వానించారు.

విమానాశ్రయంలో పత్రికా విలేఖరుల సమావేశంలో డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ, వారు ఇంతకు పూర్వం ఎన్నడూనార్వే రాలేదనీ, ఇక్కడకు వచ్చినందుకు తాను ఎంతో సంతోషిస్తున్నాననీ అన్నారు.

రెండు దేశాల మధ్య సహకారాన్నిగురించి, ముఖ్యంగా కేరళలో చేపల పరిశ్రమకు నార్వే చేస్తూన్న సహాయాన్ని గురించి ఆయన ప్రస్తావించారు.

అటువంటి సహాయం "తాము ఎంతో మెచ్చుకునే స్నే సద్భావ చిహ్నం"అని ఆయన అన్నారు.

రాబోయే కాలంలో ఈ రెండు దేశాల మధ్య స్నేహం "ఇంకా, ఇంకా బలపడుతుందనడానికి తనకేమీ "సందేహంలే"దనికూడా ఆయన అన్నారు.

ఆసియాలో సమితి సాంస్కృతిక సంఘం కృషినిగురించి అడుగగా, అక్కడ నిరక్షరాశ్యతా నిర్మూలనానికి జరుగుతున్న కృషి ఆయన పేర్కొన్నారు.

అస్వాన్‌డాము పథకంవల్ల పురావస్తు విశేషాలు నీట గలిసి పోకుండా చూచేటందుకు సమితి సాంస్కృతిక సంఘం రూపొందించిన పథక విషయంలో సహకరించ వలసిందిగా భారత పురావస్తు శాఖను కోరడం జరిగిందని ఆయన తెలియజేశారు.

అల్జీరియాలో డిగోల్ వ్యతిరేక ప్రదర్శనలు

అల్జీర్స్, జనవరి 24:— సుమారు ఒక వెయ్యిమంది విద్యార్థులు "ఫ్రెంచి అల్జీరియా" అని బనిస్తూ ప్రెసిడెంట్ డిగోల్‌కు వ్యతిరేకంగా బర్తరప్ అయిన అల్జీరియా పారా సైనిక నాయకుడు జనరల్ జెక్విస్‌ను ప్రశంసిస్తూ ప్రదర్శనలు జరిపారు.

ట్రాములను, ట్రాలీలను నిలిపివేస్తూ, తంతితపాలా స్తంభాలను ఎలెక్ట్రిక్ స్తంభాలను తిగెలను లాగివేస్తూ రాకపోకలను దాదాపు స్తంభింప చేశారు. కార్లలో పోతున్న వారిని ఆపి, వారిచేత హారన్ మ్రోయించి, "ఫ్రెంచి అల్జీరియా" అంటూ బలవంతాన అరుపులు అరిపించారు.

నాజీ అనుకూలసంస్థల నిషేధం

పశ్చిమ జర్మనీ ప్రభుత్వ చర్య

బెర్లిన్, జనవరి 24— నాజీ శకాన్ని గురించి వాస్తవిక, చారిత్రక విషయాలను విద్యార్థులకు, ఉపాధ్యాయుల బోధిస్తున్నదీ, లేనిదీ కనుగొనేటందుకై, పశ్చిమ జర్మనీలోని విద్యాధికారులు నేడొక ప్రత్యేక ఉపసంఘాన్ని నియమించారు.

ఇటీవల తలయెత్తిన నాజీ అనుకూల ప్రదర్శనలలో చాలమంది బాలబాలికల పాల్గొన్నారు. కాని వారిలో చాలామందికి హిట్లరు ఎలాగ ఉంటాడో తెలియనే తెలియదు. ద్వితీయ ప్రపంచయుద్ధం ముగిసే నాటికి వీరు పసిపిల్లలు.

పాఠశాలలో పదిహేను సంవత్సరాల వయస్సుగల బాలబాలికలకు నాజీ శకాన్ని గురించి ఏడాదికి నాలుగు పాఠాలుబోధనవిషయాలుగా నిర్ణయించినట్లు తెలియవస్తోంది. అయితే వీటిని బోధించడానికి ఉపాధ్యాయులు, ఔదాసీన్యం వహిస్తున్నారు. పాఠశాలలో బోధింపబడుతున్న యీ పాఠ్యగ్రంథాలను యీ మధ్యనే ఒక ఉప సంఘంవారు పరిశీలించి చూశారు. నాజీ శకాన్ని గురించి యీ పాఠాలలో చాలా సంక్షిప్తంగా వ్రాయబడి వుందనీ, ఉపయోగంలోవున్న యీ పందొమ్మిది గ్రంథాలలోనూ మూడు ప్రశస్తంగా ఉన్నవనీ, పదమూడు పుస్తకాలు సందేహాస్పదంగా ఉన్నాయనీ, మిగిలిన మూడు గ్రంథాలను విద్యాధికారులు ఉపసంహరించుకోవాలని ప్రత్యేక విచారణ సంఘంవారు తెలియజేశారు.

పశ్చిమ జర్మనీలో ఉన్న నాజీ అనుకూల సంస్థలైన జాతీయ జర్మన్ యువ సమాఖ్యను, జాతీయ విద్యార్థి సమాఖ్యను ప్రభుత్వం నిషేధించింది. యీ సంస్థలు ఏర్పాటు చేస్తున్న ప్రదర్శనలకు యువకులు, విద్యార్థులు హాజరవుతూ, నాజీ గేయాలనుపాడుతూ నాజీ పతాకాలను ధరించేవారు.

శ్రీ గోపాలరెడ్డి పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 24— కేంద్ర ప్రభుత్వ ఆదాయ, శౌరవ్యయ శాఖామంత్రి డాక్టరు బి. గోపాలరెడ్డి గారి పర్యటన కార్యక్రమం ఇలా ప్రకటించారు.

జనవరి 30 న విమానంలో బయలుదేరి సాయంకాలం 4—20 కు మద్రాసుకు చేరుతారు. ఆ సాయంకాలానికి తిరుత్తని చేరి, ఆరాత్రి అక్కడే గడుపుతారు. 31 వ తేదీన ఉదయం 8 కి కారులో బయలుదేరి, పుత్తూరువద్ద ఆగి 10 కల్లా తిరుపతికి చేరుతారు. అక్కడనుండి ఫిబ్రవరి 1న ఉదయం 9 గంటలకు కారులో బయలుదేరి మద్రాసుకు మధ్యాహ్నం 12 కు చేరుతారు. అక్కడనుండి రాత్రి మెయిలులో బయలుదేరి 2 వ తేదీ ఉదయం 10—35 కు రాజమండ్రికి చేరుతారు. అక్కడనుండి 3 ఉదయం రామచంద్రపురం, చెల్లూరు వెడతారు. రాజమండ్రికి తిరిగివచ్చి రాత్రికి 9—20 హైదరాబాద్ ఎక్సుప్రెసులో ఎక్కి 4 వ తేదీ ఉదయం 10—52 కి సికిందరాబాద్‌కు చేరుతారు. ఆరోజున అక్కడ ఉండి 5 వ తేదీ మధ్యాహ్నం 2—35 విమానంలో బయలుదేరి సాయంకాలం 5—50 కు తిరిగి ఢిల్లీకి చేరుకుంటారు.

అల్జీరియాలో సైనిక పరిపాలన

—:x:—

ఫ్రాన్సు అంతటా నిషేధాజ్ఞ

—:x:—

ఫ్రెంచిఅధ్యక్షుడు డిగోల్ ప్రకటన

అల్జీర్స్, జనవరి 25— అల్జీర్స్‌లో "ముట్టడి" పరిస్థితి ఏర్పడిందని ప్రకటింపబడింది.

ఫ్రాన్సు అంతటా సభలు, సమావేశాలు నిషేధింపబడ్డాయని పారిస్ వార్తవలన తెలుస్తోంది.

నేడిక్కడ డిగోల్ ప్రతికూల ప్రదర్శకులకు, పోలీసులకు మధ్య జరిగిన భీషణ పోరాటంలో ఎనిమిది మంది మరణించారు. పోరాటానంతరం సైనికాధికారులు, అల్జీర్సును తమ అదుపులోనికి తెచ్చుకున్నారు. అల్జీర్సునుండి వెలువడే పత్రికా వార్తలపై అధికారులు ఆంక్ష విధించారు.

ఈ వార్తవిని చార్లెస్ డిగోల్ ఆయన ప్రధానమంత్రి మైకేల్ డెబిర్‌లు తమ గ్రామ సీమల పర్యటనను నిలిపివేసి, హుటాహుటిగా పారిస్‌కు చేరుకున్నారు.

అల్జీర్సు పోరాటంలో ముగ్గురు పోలీసులు మరణించారని, వందమంది గాయపడ్డారని అనధికార వార్తలు తెల్పుతున్నాయి. కాని అధికారుల ప్రకటన ప్రకారం ఎనిమిది మంది మరణించినట్లు సుమారు వందమంది గాయపడినట్లు తెలియవస్తున్నది. మరణించిన వారిలో ముగ్గురు పౌరులు, ముగ్గురు పౌర రక్షణ దళసభ్యులు, ఇద్దరు పోలీసులు కలరు.

డిగోల్ వ్యతిరేక ప్రదర్శనలో రిజర్వు దళాలకు చెందిన సైనికులు సైతం పాల్గొన్నారు. అల్జీర్సు ప్రాంత సైన్యాధిపతి మాసూను గతశుక్రవారం నాడు బర్తరఫ్ చేసినందుకు నిరసనగా, రిజర్వు దళాలకు చెందిన సైనికులు, నగర వీధులలో అడ్డుగోడలను నిర్మించి శతఘ్నులు, తదితర ఆయుధాలతో పోరాడారు. యీ ప్రాంతంలో ఫ్రెంచి అధికారం కోసం పోరాడుతున్న జాతీయముస్లింలకు కొన్ని సౌకర్యాలు కలిగించడానికి జనరల్ డిగోల్ నిశ్చయించుకున్నందువల్ల ఇక్కడి స్థిరనివాసితులకు తీవ్రమైన అసంతృప్తి ఏర్పడింది. తత్ఫలితంగా, అల్జీర్స్‌లో నేడు పోరాటం తల ఎత్తింది. పోరాటంలో ఇరవై వేలమంది ప్రదర్శకులు పాల్గొన్నారు. నగర మధ్య భాగంలోని పెక్కు వీధులను తమ కైవసం చేసుకున్నారు. అల్జీరియా సర్వసేనాధిపతి నగరమంతటా కర్ఫ్యూ ఉత్తరువును విధించాడు. సైనిక దళాలు అల్జీర్సుకు హుటాహుటి తరలి వెళ్లడానికి ఆజ్ఞలను తాను జారీ చేశాననీ, ఫ్రెంచి సైనికులు ప్రదర్శకులను ఓడించజాలరని ఆయన తన బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో తెలియచేశారు.

నగరంలో నెలకొల్పబడిన యుద్ధస్మారక చిహ్నం వద్ద యీ సంఘర్షణ సాయంకాలం ఐదు గంటలకే ప్రారంభమైంది. స్థిరనివాసితులైన శ్వేతజాతివారు అధిక సంఖ్యాకులుగా యీ ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రభుత్వ భవనం చెంత వీధులలో ప్రదర్శకులు అడ్డుగోడలను నిర్మించారు. ప్రభుత్వ భవనాన్ని చుట్టుముట్టుతున్న ప్రదర్శకులను పోలీసులు తుపాకులను ప్రేల్చి బెదరగొట్టారు. పిమ్మట విశ్వవిద్యాలయ ప్రాంగణం వద్ద కాల్పులు జరిగాయి. ప్రభుత్వ సైనికులపై ప్రదర్శకులు తిరిగి కాల్పులు జరిపారు.

ప్రభుత్వ విమానాలు, ఆకాశంలో విహరిస్తూ నగర మధ్య భాగంలో బాష్పవాయువు గుండ్లను ఎడతెరపి లేకుండా వర్షిస్తూనే వున్నాయి. రాత్రి ఏడుగంటలకు నగర మంతటా కర్ఫ్యూ విధింపబడింది. ప్రభుత్వ భవనంవద్ద ప్రదర్శకులు కోటవంటి అడ్డుగోడను నిర్మించుకొని ప్రభుత్వాధికారాన్ని సవాల్ చేయడ మారంభించారు. ఆ రాత్రల్లా అక్కడే వుండి పోరాడుతూ, ప్రభుత్వ సైనికులను పారద్రోలాలని ప్రదర్శకులు భావిస్తున్నట్లు తెలియవస్తోంది. ప్రదర్శకులను ప్రశాంతంగా ఇండ్లకు తిరిగివెళ్లి పోవలసినదిగా ఫ్రెంచిసైన్యాధికారి పాల్‌డిలోవ్రియర్, రేడియో ద్వారా చేసిన విజ్ఞప్తిని ప్రదర్శకులు పాటించలేదు. అల్జీర్స్ నగర ప్రధాన చౌకువద్ద పోరాడుతున్న ప్రదర్శకులకు వారి మిత్రులు ఆయుధాలను, మందుగుండు సామగ్రిని అందజేస్తున్నారు. యీ చౌకు అయిదు వందల గజాల విస్తీర్ణం కలది. ఇది ప్రభుత్వ భవనానికి అట్టే దూరంలేదు. ఇండ్ల పై కప్పులనుంచి ప్రదర్శకులు పోలీసులపై తుపాకులు కాలుస్తూ, ఇక్కడనుంచే అల్లరి ప్రారంభించారని అధికారులు అంటున్నారు. ప్రభుత్వ సైనికులనులు ప్రాంతాల నుంచి విమానాలలో అల్జీర్స్ చేరుకున్నారు. అల్జీర్స్ నగరం చుట్టు అన్ని ప్రాంతాలలోనూ గట్టి గస్తీదళాలు ఏర్పాటు చేయబడ్డాయి.

అల్జీర్స్‌లకి నేడు వాటిల్లిన యీ సంఘర్షణ జనరల్ డిగోల్‌కు అత్యంత విషమసమస్యగా పరిణమించగలదని అభిజ్ఞవర్గాల అంచనా. అల్జీర్స్‌లో విధించబడిన నిషేధాజ్ఞలను ప్రదర్శకులు పాటించడం లేదు. అల్జీర్సులో స్థిరనివాసితులైన శ్వేతజాతి పౌరుల నగరంలో తమ స్వంత రక్షణ కేంద్రాలను అడ్డుగోడలను సంరక్షించుకుంటూ పోరాటానికి సన్నద్ధులవుతున్నారు. ప్రభుత్వ సైనికులు నగరమంతటా గస్తీ తిరుగు తున్నారు. రేపు ఏమవుతుందో తెలియని పరిస్థితులు నగరంలో తలఎత్తాయి.

తొలివార్తలిలా వుండగా — తాజావార్తల ప్రకారం సంఘర్షణలో మరణించిన వారి సంఖ్య పందొమ్మిది వరకు పెరిగినట్లు తెలియవస్తోంది.

జనరల్ డిగోల్ ప్రకటన

పారిస్, జనవరి 25 — ఫ్రాన్సులో ఎప్పుటా బహిరంగ సభలనూ, సమావేశాలనూ, ప్రదర్శనలనూ, విన్యాసాలనూ జరుపకూడదని శాసిస్తూ ఫ్రెంచి ప్రభుత్వం నేడు నిషేధాజ్ఞలను జారీచేసింది. యీ నిషేధపుటాజ్ఞలు తిరిగి ప్రభుత్వం రద్దుచేసేవరకూ అమలులో ఉంటాయి. పారిస్

[మిగతా 3 వ కాలంలో]

(7 వ కాలం తరువాయి)

నగరంలో పోలీసు దళాల సంఖ్య హెచ్చింపబడింది. ప్రభుత్వ భవనాలను అధ్యక్షుని మందిరాన్ని, నగరంలోని వంతెనలను ప్రభుత్వ ఆదనపు సంరక్షక దళాలు రక్షిస్తున్నవి.

నేటి ప్రాతఃకాలం జనరల్ డిగోల్ రేడియోలో ఉపన్యసిస్తూ, అల్జీర్సులోని ప్రదర్శకులను దేశంలో ప్రశాంత పరిస్థితులను నెలకొల్పవలసిందిగా విజప్తి చేశారు.

జనరల్ డి గోల్ తన ఉపన్యాసంలో ఇంకా ఇలాగ అన్నారు: "ఇప్పుడు అల్జీర్సులో ప్రారంభింపబడిన సంఘర్షణ, అల్జీరియాలో ఫ్రెంచి అధికారానికి, ఫ్రాన్సు, దేశానికి ఒక వెన్నుపోటు వంటిది. అల్జీర్సులో తమ మాతృదేశానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రదర్శకులు తప్పుత్రోవతొక్కినప్పటికీ, ఇప్పటికైనా ప్రశాంత పరిస్థితులను నెలకొల్ప వలసిందిగా అభ్యర్థిస్తున్నాను. అల్జీరియా సర్వసేనాధిపతి ఛాల్ చలేపట్ల డెలిగేట్ జనరల్ డిలోవ్ పట్ల, వారిక్రింద పనిచేస్తున్న సైనికుల పట్ల, నాకు గల సంపూర్ణ విశ్వాసాన్ని నేను ప్రకటిస్తున్నాను. వారు అల్జీరియా ప్రజలకు, ఫ్రాన్సు దేశానికి సేవజేయగలరు. ఏతు నా విధిని నెరవేరుస్తాను. మన దేశాన్ని సురక్షితం చేసేటందుకు సంకుచిత అల్జీరియాలోని అన్ని తెగల, జాతుల ప్రజలను సమైక్యపరచి అల్జీరియాలో ఫ్రెంచివారి విజయాన్ని సాధించేటందుకు నేను ప్రభుత్వ పార్లమెంటుల అధికారాను సారంగా దేశ ప్రజల తోడ్పాటుతో ప్రభుత్వానికి నాయకత్వం వహించాను. నేను నా కర్తవ్యాన్ని ...నెరవేర్చడంలో విఫలుడనైతే నట్లయితే ఫ్రాన్సు దేశ సమైక్యతకు, గౌరవ ప్రతిష్ఠలకు, భవిష్యత్తుకు భంగం వాటిల్లుతుంది. యీ విషయాన్ని నేనతి స్పష్టంగా ముక్కుసూటిగా చెబుతున్నాను.

ఉబ్బసపు తెమడను సడలించును

ఊపిరి బిగబట్టుట, దగ్గు, శ్లేష్మము, గొంతు కొట్టు, ఉబ్బసము, బ్రాంకై టిస్ మొదలగు వ్యాధులలో కఫ మరియు తాపజ్వరము మొదలగు వ్యాధులలో కఫము పేరుకొంది రోగులు యిక వీటికి భయపడనక్కరలేదు. అమెరికా దేశపు ఆధునిక శాస్త్రీయ ఔషధ మంతో శాస్త్రోక్తముగా తయారైన ఈ మందు, గొంతె, ముక్కు మొదలగు భాగములకు రక్తము ద్వారా వ్యాపించి శ్లేష్మమును హరించును. మీకు వెంటనే ఊపిరి బాగుగానాడునట్లును, దగ్గు శ్లేష్మము తగ్గి నిద్రపట్టును. పూర్తిగా తృప్తి నిచ్చుటకు గ్యారంటీ యివ్వబడిన మెండకో (MENDACO)ను మీ కెమిస్టువద్ద కొనండి.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసులు

ది గుంటూరు మార్కెట్ కమిటీ గుంటూరు

ది 5—2—1960 సాయంత్రం 4 గంటలకు ది గుంటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ వారి ఆఫీసులో ఈ దిగువ ఉదహరించిన పనులకు సీలు టెండర్లు తీసుకొనబడును.

టెండరు షెడ్యూలు, స్పెసిఫికేషన్‌లు, డాయింగులు 1—2—1960 నుండి 4—2—1960 వరకు ఈ క్రింద ఉదహరించిన టెండరు ఖరీదు ఆఫీసులో కట్టినవారికి ఇవ్వబడును. ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు.

1. గుంటూరు జిల్లా పరుచూరులో వేలం గిడ్డంగి కట్టడము. టెండరు షెడ్యూలు ఖరీదు రు. 10—20 ప్రథమ ధరావత్తు రు. 2010. పని పూర్తిచేయుకాలము 10 నెలలు.

2. గుంటూరు జిల్లా పరుచూరులో గోడౌన్ కట్టడము. టెండరు షెడ్యూలు ఖరీదు రు 10—20. ప్రథమ ధరావత్తు రు. 1400.— పని పూర్తిచేయు కాలము 10 నెలలు.

3. గుంటూరు జిల్లా పరుచూరు గ్రామములో ప్లాటుఫారం కట్టడమునకు. టెండరు షెడ్యూలు ఖరీదు రు. 5—10 ప్రథమ ధరావత్తు రు. 300. పని పూర్తిచేయు కాలము 10 నెలలు

షరా: 1. పి. డబ్ల్యు. డి. లేక హైవేస్, మ్యునిసిపాలిటీ శాఖలలో రిజిష్టరయ్యి 'ఏ' లేక 'బి' తరగతి కంట్రాక్టర్లు మాత్రం టెండరు పెట్ట వచ్చును.

2. కంట్రాక్టు పద్ధతి — కె. 2

3. టెండరు ఫారములు గుంటూరు మార్కెటు కమిటీ ఆఫీసులో 1—2—1960 తరువాత లభింపగలవు.

(సం.) ఆరె వీరారెడ్డి, చైర్మన్.

పెదపాడు పంచాయితీ

పశ్చిమ గోదావరి జిల్లా పెదపాడు పంచాయతీ తాలూకా అయిదురోడ్ల పనులు (విలువ రూ 5350/—లు) చేయుటకు ఈ దిగువ సంతకము చేసినవారిచే ది 2—2—1960 వ తేదీ మంగళవారం సా. గం. 3—0 ల వరకు సీల్డు పెర్సెంటేజి టెండర్లు, పంచాయతీ ఆఫీసులో అందుకొనబడును. 5% టెండరు డిపాజిటు కట్టనేగాని టెండర్లు అంగీకరించబడవు. పనుల వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం.) శ్రీ రామారావు, ఎగ్జిక్యూటివుఆఫీసర్

బ్లడ్ ప్యూర్

రక్తము తగ్గుట, రక్తము చెడుట, దురదలు, బలహీనత, మొదలగునవి బాగుపడి, రక్తశుద్ధిచేసి, రక్త వృద్ధికలిగి బలము, ఆరోగ్యమునకు. ప్యాకెట్టు రూ. 4—లు.

ఆర్. ఎ. ఆస్పత్రి, కరప, కాకినాడ.

వ్యాపారము

రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున మా ఖాతాదార్లకు శుభాకాంక్షలు.

వివాహములకు, శుభకార్యములకు కావలసిన బట్టలకు మా షోరూముకు దయచేయుడు.

ఫేషన్సు సెంటర్,

ఫోను నెం: 282, కాకినాడ.

టెరిలిన్, మరియు ఇంగ్లీషు వాయిల్సుకు మా ప్రత్యేకత.

రిపబ్లిక్‌దినోత్సవ సందర్భమున మా ఖాతాదార్లకు శుభాకాంక్షలు.

నమ్మకమైన బంగారు, వెండి, సామానులకు మా కొట్టుకు దయచేయుడు.

ప్రొప్రయిటర్సు,

పట్నాల చిట్టెయ్య అండ్ సన్స్.

బంగారు వెండినగల వ్యాపారస్తులు, కాకినాడ.

జయలక్ష్మీ ఎంపోరియం, స్టెయిన్‌లెస్‌స్టీలు వ్యాపారము, పబ్లిషర్సు "అలంకార్" జ్యూలరీ క్యాటలాగు.


అన్ని సమయాలకూ తగిన విలువైన బహుమానం
విల్సన్ కమాండర్
మెరిసే బంగారపు మూతగలది అపూర్వ గుణము అమర్చబడినది
పిస్టను నొక్కితే సిరాతో నిండే పద్ధతి
కుప్పి ఇరిడియమ్ మొనతోనున్న పాళీగలది
అనేక ఆకర్షణీయమైన విల్సన్ రకములు, రు. 3/75 న.పై. మొదలు రు. 25/- వరకు వివిధ ధరలలో లభించుచున్నవి
రు. 6/75 న.పై.
క్షణంలో నిండుతుంది !
నిర్మాతలు
రీరక్ పెన్ మేన్యుఫేక్చరింగ్ కొ., ప్రైవేట్ లి.
అంధేరి, బొంబాయి
భారతదేశానికి సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
కిరన్ అండ్ కొ.
బొంబాయి - కలకత్తా - మద్రాసు
ఢిల్లీ - లక్నో - అహమదాబాద్
Wilson

Tropical

ట్రాపికల్ డీలక్సు
సీ ఫ్యాన్
భారత ప్రభుత్వంలో రేటు కంట్రాక్టు పీరర
ఏజంట్లు : ది ఓరియంటల్ మర్కంటైల్ కంపెనీ లిమిటెడ్,
కలకత్తా—బొంబాయి—ఢిల్లీ—కాన్పూరు—మద్రాసు
T-2

Jaga BUTTONS
REGD TRADE MARK No 162408
"జగా" నట్ & ప్లాస్టిక్ గుండీలు
* అందము * ఆకర్షణ * మన్నిక
విశిష్టమైన ఈమూడు లక్షణాలు కలిగినవి—అందువల్ల అవి మార్కెట్టులో ప్రశస్తమైనవి. మీకు కావలసిన అవసరాలకు వ్రాయండి :
ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు :
మెసెర్స్ విజయాఏజన్సీస్, పో.బా.నం.109,నందిపాటివారివీధి,విజయవాడ
ది జగా బటన్ ఇండస్ట్రీస్, లిమిటెడ్.
మేట్టుపాళయం రోడ్డు - కోయంబత్తూరు ...
ఫోన్: 232 పోస్టు బ్యాగ్ నం. 519

రిపబ్లిక్ దిన అభినందనలు !
మద్రాసు ఫ్లోర్ మిల్స్,

రిక్షా బ్రాండ్
రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు
నం. 184603
తయారుచేయునవి
శ్రేష్ఠమైన రకములు
మైదా, సూజి, ఆట్టా
ఆఫీసు : 196, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు - 1. ఫోన్ : 55905.
మిల్లులు : 29, సెనియమ్మన్‌కోయిల్ వీధి, వ్యాసర్పాడి, మద్రాసు—21. ఫోన్ : 21930.
Telegrams : 'RIMJHIM'
M.F.M. 5 L. R. SWAMI.

ప్రణాళికల సాఫల్యానికి వ్యవసాయోత్పత్తిని పెంచాలి

శ్రీ వి. టి. కృష్ణమాచారి

సాంఘిక ఆర్థికాభివృద్ధి కోసం రూపొందించే ఏ భారీ ప్రణాళికఅయినా ఫలప్రదం కావాలంటే ముందుగా వ్యవసాయోత్పత్తిని పెంచడం అత్యవసరం. ఈనాడు పారిశ్రామికంగా పురోగమించిన ఎన్నో దేశాల అనుభవం కూడా యీ విషయాన్ని ధ్రువపరుస్తోంది. భారతదేశంవంటి బడుగుదేశాల విషయంలో ఈ సూత్రం మరింత గాఢంగా అన్వయిస్తుంది. ద్వితీయ ప్రణాళికను తయారుచేస్తున్నప్పుడే రాబోయే వ్యవసాయోత్పత్తిని 10 ఏళ్లలో ద్విగుణీకరించాలనేలక్ష్యాన్ని ప్లానింగ్ కమిషను దేశం ముందు వుంచింది. 1976 నాటికి తలసరి జాతీయాదాయాన్ని రెట్టింపువేయాలనే ఆశయాన్ని మనసున్లో పెట్టుకునే వ్యవసాయోత్పత్తి లక్ష్యాన్ని యీవిధంగా నిర్ణయించడం జరిగింది. గ్రామీణ, పట్టణ ఆదాయాలమధ్య ప్రస్తుతం వున్న తేడా మరింతగా పెరిగిపోకుండా వుండాలంటే, గ్రామీణ ప్రాంతాలలో తలసరి ఆదాయం 1976 నాటికి కనీసం రెట్టింపు కావలసి వుంటుంది. అలా చేయగలిగినప్పుడే, మనం ఆశించినంత పారిశ్రామికాభివృద్ధినికూడా సాధించడానికి వీలు అవుతుంది.

ఈ వ్యాసం ప్రధానంగా రెండు ప్రశ్నలకు జవాబివ్వడానికి నిర్దేశించబడింది. ఒకటి — 1976 నాటికి తలసరి గ్రామీణ ఆదాయాన్ని అనుకున్న ప్రకారం ద్విగుణీకృతంచేయడం సాధ్యమా అనేది రెండు—ఈ లక్ష్యం నెరవేరాలంటే అందుకు తీసుకోవలసిన చర్యలు ఏమిటి ?

లక్ష్యం ఆచరణసాధ్యమేనన్న విషయంలో సందేహం వుండనవసరంలేదు. ఈ విషయమై ప్రపంచ బ్యాంకు నివేదికలో ఇలా వుంది : "ఒక వంక ఇరిగేషను సౌకర్యాలను పెంచి, అదనంగా భూమిని సాగులోకి తెస్తూ, మరోవంక మేలిరకం వ్యవసాయవిధానాలను గనుక అమలు జరిపినట్లయితే, భారతదేశంలో వ్యవసాయోత్పత్తి తేలిగ్గా నాలుగైదురెట్లు పెరుగుతుంది. ఈ లక్ష్యం సిద్ధించేలోగా ఇంకా ఆధునికమైన విధానాలను, ఇంకా మేలిరకమైన విధానాలు కొన్నింటిని ఎలాగూ కనిపెట్టడం జరుగుతుంది. కనుకఅధికతరమైన అభివృద్ధికి తిరిగిఅప్పుడు కొత్తమార్గాలు ఏర్పడుతాయి." గడచిన కొలది సంవత్సరాలలో రాష్ట్రాలలో ఏర్పాటుచేసిన పంటలపోటీలలో సాధించిన గరిష్ఠ ఉత్పత్తులు స్థానికంగాపండే సగటు పంటకంటే ఎన్నోరెట్లు అధికంగా వున్నాయి. సగటు పంట ఎక్కువగా వున్న రాష్ట్రాలలో కూడా (ఆంధ్రలో బియ్యంపంట ఇందుకు ఉదాహరణం) పంటల పోటీలలో సాధించిన గరిష్ఠ ఉత్పత్తులు సగటు ఉత్పత్తికంటే దాదాపు 6 రెట్లుగాను, సగటు పంటతక్కువగా వున్న రాష్ట్రాలలో (ఉదా: ఒరిస్సాలో బియ్యం పంట గరిష్ఠ ఉత్పత్తి సగటు పంటకంటె 13 లేక 14 రెట్లుగాను వుంది. బియ్యంవిషయంలోనేకాక గోధుమపంట విషయంలో కూడా ఈ మాట చెప్పవచ్చును. అన్ని రాష్ట్రాలలోనూ సగటు గోధుమపంటకంటే అయిదారురెట్లు ఎక్కువగా పండించినరైతులు పెక్కుమంది వున్నారు. కాబట్టి అధికోత్పత్తికి ఎంతైనా అవకాశం వుందని దీనివల్ల తెలుస్తోంది. కనీసం ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో పండుతున్నంత పంటైనా పండించగల రైతులు ప్రతిప్రాంతంలో కొంతమంది వున్నారనే విషయం అందరెరిగిందే.

మనరైతాంగంపూర్వాచారపరాయణమైందనీ, వారికి కొత్తవ్యవసాయపద్ధతులు గిట్టవనీ అనుకోడానికి ఆస్కారమేమీ కన్పించదు. వ్యవసాయరంగంలో సాధించవలసిన అభివృద్ధిని గురించి నివేదిక తయారుచేయడానికి 1892 లో భారత ప్రభుత్వం నాటి వ్యవసాయనిపుణాగ్రగణులలో ఒకరైన డాక్టరు వోయెల్కర్‌ను ఆహ్వానించింది. దేశంలోని అనేకప్రాంతాలను సందర్శించిన పిదప ఆయన ఇలా వ్రాశారు : "భారతదేశంలోని మేలిరకం రైతులు బ్రిటన్‌లోని సాధారణరైతుకు ఏమాత్రం తీసిపోరు సరిగదా, కొన్ని విషయాలలో వారే వీరికంటే చాలా మెరుగని చెప్పవలసి వుంటుంది. ఇక తక్కువరకం రైతులు వున్నారంటే ఆ తక్కువరకం వారివరకు అభివృద్ధి సౌకర్యాలు లేకపోవడంవల్ల ఏర్పడిందే. ఇంతపనితులులేని దేశం ప్రపంచంలో బహుశా మరోటి లేదు. భారతదేశంలోని రైతాంగం తమకు ఎన్నిచిక్కులు ఎదురైనప్పటికీ, ప్రపంచంలో ఏ రైతు చూపనంత ఓర్మితో మూగగా వాటిని సహిస్తూ అభివృద్ధికోసం పెనుగులాడుతారు. ఇంగ్లండులో గోధుమ సేద్యం అంటూ ప్రారంభం కావడానికి అనేకశతాబ్దాలకు పూర్వమే భారతదేశీయులు గోధుమ సాగుచేయడం ప్రారంభించారని మనం గుర్తుంచుకోవాలి. కాబట్టి వారి వ్యవసాయ విధానాన్ని ప్రస్తుతపరిస్థితులలో ఎక్కువగా అభివృద్ధిపరచడానికి అవకాశం లేకపోవచ్చును. వారికి వున్న ఆటంకాలల్లా, తగినన్ని నీటివసతులు లేకపోవడం, వలసినంత ఎరువు లభించకపోవడం. భారతదేశపు రైతు కొత్తపద్ధతులను వెంటనే చేపట్టకపోయినా, ఆ పద్ధతి తాను అవలంబించేదానికన్నా మంచిదనీ, అందువల్ల తనకు మేలులభిస్తుందనీ నమ్మకంకల్గినట్లయితే దానిని స్వీకరించడానికి వెనుకాడడు."

పై మాటలు యీనాడు మరింత అన్వర్థమైనవిగా, యథార్థమైనవిగా కన్పించకమానవు. శాస్త్రీయవ్యవసాయ విధానాన్ని అవలంబించడానికి తగిన వీలు కనుక వారికి కల్పించినట్లయితే, మన రైతులు వాటిని ఉత్సాహంతో చేపడతారు.

ప్రథమ ద్వితీయ ప్రణాళికల క్రింద వ్యవసాయాభివృద్ధికి సమగ్రమైనకార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. భవిష్యత్ప్రణాళికలలో వీటిని క్రమంగా పెంపొందించి 1976 నాటికల్లా ప్రతి గ్రామీణ కుటుంబమూ తన భూఖండాన్ని శాస్త్రీయవిధానాలలో సాగుచేసి గరిష్ఠ ఉత్పత్తిని సాధించడానికి అవకాశంకల్పించాలి. తనంత తాను అభివృద్ధిచెందగల్గి సమృద్ధిమంతమైన్ని, స్థైర్యంతో కూడినట్టి వ్యవసాయవ్యవస్థను రూపొందించడమే దీని లక్ష్యం.

చతుర్విధ కార్యక్రమాలు

ఈ కార్యక్రమాలను నాలుగు రకాలుగా గడించవచ్చును.

ఒకటి:—శాశ్వతాభివృద్ధిని సాధించే కార్యక్రమాలు అంటే, ఇరిగేషను, కట్టలుపోయడం, భూసార సంరక్షణ, అడవుల అభివృద్ధి ఇత్యాదులు.

రెండు:—మేలిరకం విత్తనాలు, ఎరువులు, ఆధునిక పరికరాలు, వ్యవసాయ విధానాలు వంటి కార్యక్రమాలు.

మూడు:—గ్రామీణ ప్రాంతాలలో పనిలేని పాటకపుజనం సమయంతో సముదాయానికి అంతకూ ఉపయోగించే ఉమ్మడి ఆస్తులను నిర్మించే కార్యక్రమాలు.

నాలుగు:—గ్రామీణ ప్రాంతాలలో కుటీర లఘు పరిశ్రమలు, ప్రాసెసింగు పరిశ్రమలు మొదలైన వ్యవసాయేతర వృత్తులను నెలకొల్పే కార్యక్రమాలు.

మొదటి తరహా కార్యక్రమాల క్రింద బహుళార్థసాధకమైన ప్రాజెక్టుల ద్వారానూ భారీ, మధ్యరకం, చిన్నరకం ప్రాజెక్టుల ద్వారాను, ఇరిగేషన్ సౌకర్యాలను పెంపొందించడానికి ప్రథమ ప్రాధాన్యం ఇచ్చి, కృషిచేయవలసివుంటుంది. మొదటి రెండు ప్రణాళికలలో చేర్చిన బహుళార్థసాధక, భారీ, మధ్యరకం ప్రాజెక్టులకు మొత్తం రు 1,330 కోట్లు అవుతుందని అంచనావేశారు. ఇవి పూర్తి అయితే అదనంగా 380 లక్షల ఎకరాలుసాగులోకి వస్తాయి. దేశవిభజన సమయంలో యీ రకం ప్రాజెక్టుల క్రింద 265 లక్షలఎకరాలుమాత్రమే సాగులవుతూ వుండేది. ఇంత స్వల్ప వ్యవధిలో ఇంత బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన దేశాలు ప్రపంచంలో బహుకొద్ది మాత్రమే వున్నాయి. 1976 లోగా యీ రకం ప్రాజెక్టుల క్రింద సాగులయే భూమి విస్తీర్ణాన్ని 1050 లేక 1100 లక్షల ఎకరాలకు పెంచడానికి వీలు అవుతుందని అంచనావేశారు. ఏ దశకు ఆ దశలో సరఫరా అయేసాగునీరు వెన్వెంటనేపూర్తిగానద్వినియోగం అయేట్లు చూసుకుంటూ, యీ ప్రాజెక్టుల నిర్మాణం క్రమబద్ధంగా సాగించాలి.

ఇక చిన్న నీటివసతుల క్రింద మొత్తం 900 లేక 1,000 లక్షల ఎకరాలను సాగులోకి తేవచ్చునని అంచనావేయబడింది. ఈ లక్ష్యాన్ని 1976 లోగా తప్పక సాధించడానికి వీలుఅవుతుందనుకుంటున్నారు. అంటే 1976 నాటికి సాగులయే మొత్తం భూమి విస్తీర్ణం దాదాపు 2,000లక్షల ఎకరాలవరకు వుంటుందన్నమాట. ఇలా ఇరిగేషన్ సౌకర్యాలను వీలైనంత ఎక్కువ ప్రాంతానికి విస్తరింపజేసిన తర్వాత కూడా 1,500 లక్షల ఎకరాల పైచిల్లు వ్యవసాయభూమి మిగిలిపోతుంది. ఈ భూమిలో కట్టలుపోయడం, భూసార సంరక్షణ, ఇతర మెట్టసాగు విధానాలను అవలంబించడంద్వారా అధికోత్పత్తిని సాధించవలసివుంటుంది. ఈ కార్యక్రమం అంతా ఈ భూమిలో 1966 నాటికల్లా పూర్తిచేయవలసి ఉంటుంది. నమలి అరగాణి ప్రాంతాలలో అడవులను పెంచడం, కలపగా ఉపయోగించుకోడానికి అనువైన చెట్లను వేయడం యీ కార్యక్రమంలో ఒక ముఖ్యాంశం. ద్వితీయ ప్రణాళికలో శాస్త్రీయ వ్యవసాయ విధానాలకు చాలా ప్రాధాన్యం యివ్వబడింది. ఈ కార్యక్రమాన్ని ఇకముందుకూడా కొనసాగిస్తూ, యీపద్ధతులకు వాటిని విస్తరింపచేయవలసి ఉంటుంది. కొత్త ఎరువుల ఫ్యాక్టరీలనేకం నెలకొల్పవలసి ఉంటుంది. రైతులు పశువులపేడను పొలాలలో ఎరువుగా ఉపయోగించకుండా పొయ్యిక్రిందికి వంటచెరుకుగా వాడడంవల్ల దేశానికి ఎంతో నష్టం సంభవిస్తున్నది. వంట చెరుకుగా ఉపయోగించదగిన సాఫ్ట్‌కోక్ (ఒకరకం రాతి బొగ్గు) వుంది. ఇతర రకాల ఇంధనాలను రైతులకు సరఫరాచేసి యీ నష్టాన్ని అరికట్టవలసి ఉంటుంది. మేలిరకం వ్యవసాయ పరికరాలను రైతాంగానికి సరఫరా చేయాలి. తృతీయ ప్రణాళిక పూర్తి అయేలోగా దేశం అంతటా పైర్ల తెగుళ్లను నివారించడానికి తట్టుదిట్టమైన కార్యక్రమాలను అమలు జరపాలి.

వ్యవసాయేతర వృత్తులద్వారా గ్రామీణులకు ఎక్కువ వరుమానం కల్పించవలసి ఉంటుంది. ఈ రకం అనుబంధపరిశ్రమలను నెలకొల్పే కార్యక్రమం ఇంతవరకు సంతృప్తికరంగా సాగలేదు. కుటీర, చిన్నరకం పరిశ్రమలను ప్రోత్సహించు పరిశ్రమలను నెలకొల్పడంలో అనుభవం సంపాదించే నిమిత్తం 26 బ్లాకులలో ప్రస్తుతం నమూనా ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులవల్ల సంపాదించిన అనుభవంతో యీ ఉద్యమాన్ని దేశం అంతటా వీలైనంతవరకు విస్తరింపజేయాలి.

1976 నాటికి తలసరిగ్రామీణఆదాయాన్ని ద్విగుణీకృతం చేయాలంటే, గ్రామీణప్రాంతాలలో ఏమి కార్యక్రమాలను ఎలా అమలు జరపాలో దిజ్మాత్రంగా పైన సూచించాను. తొలిప్రణాళికలో గ్రామీణ కార్యక్రమాలకోసం షుమారు 170 కోట్లు కేటాయించడం జరిగింది. ద్వితీయ ప్రణాళికలో ఇందునిమిత్తం ఏటా రు 220 కోట్లు పైచిల్లు కేటాయించారు. పరపతి, గ్రామీణ విద్యుత్సరఫరా, ఎరువుల ఫ్యాక్టరీలు గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమల స్థాపన మొదలైన పద్దుల క్రింద అయ్యేవ్యయం ఇందులో చేరలేదు. తృతీయప్రణాళికలోను తదనంతర ప్రణాళికలలోను యీ కేటాయింపులను ఇంకా బాగా పెంచవలసి ఉంటుంది. వ్యవసాయరంగంలోని ఆయాశాఖలలో సాధించవలసిన ఉత్పత్తిలక్ష్యాలకనుగుణంగా నిర్ణయించడం జరిగింది. తృతీయప్రణాళికలోకూడా తృణధాన్యాల ఉత్పత్తికి అధికప్రాధాన్యం ఇవ్వబడుతుంది. నాల్గవ, ఐదవ ప్రణాళికలలో నూనెగింజలు, కాఫీ, తేయాకు, రబ్బరు వంటి తోటల ఉత్పత్తులు, పాడుగుపెంపు పత్తి, జనుము, మొదలైన పారిశ్రామిక ముడి పదార్థాలు, రక్షకాల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ప్రజలు వహించవలసిన పాత్ర

మనం పెట్టుకున్న యీ లక్ష్యాలు ఆశ్చర్యకరాలు పూరితమైనవిగా పైకి కన్పించవచ్చును. కాని ఏటేటా పెరిగిపోతున్న మన జనాభా దృష్ట్యా చూస్తే, ఇవి కావలసినదానికన్న అధికం అయినవి ఏమాత్రం కావు. రెండు ముఖ్యమైన షరతులను గనుక మనం నెరవేర్చగల్గితే యీ లక్ష్యాలను సాధించడం అంతకష్టం ఏమీ కాబోదు. మొదటిది పరిపాలనా వ్యవస్థ పటిష్ఠం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలి. ఏ దశకు ఆ దశలో పెట్టిన ఖర్చుకు తగినంత ఫలితాన్ని సాధించడానికి వీలుగా ప్రాజెక్టులకు సమగ్రంగా సవివరంగా ప్లాన్లు తయారు చేయాలి. కార్యక్రమాలను అనవసరకాలహరణం లేకుండా వెంటవెంటనే అమలు జరుపుకుంటూ పోవాలి. జాప్యానికి దారితీసే వ్యవహారపద్ధతులను పూడ్చుమట్టుపెట్టి సంస్కరించాలి. 7 కోట్ల గ్రామీణ కుటుంబాలకు అదనులో అవసరమైనచోట అవసరమైన వెంటనే సామగ్రి పరపతి, సేవా సౌకర్యాలు లభ్యంఅయేట్టు, జిల్లా పాలక సంస్థలు, పంచాయతీ పద్ధతినే వ్యవస్థను సవరించాలి.

ఇక రెండవది, అన్నిస్థాయిలలోనూ అధికార అనధికారనాయకులుసహకరించినవిచెప్పొ, ప్రణాళికారచనలో సర్వసర్వత్ర ప్రజలు పాల్గొనేట్టు చూస్తూ, అవి తమ స్వంతప్రణాళికలన్న భావాన్ని ప్రజలలో పెంపొందించాలి. ఇలాచేసేట్లయితేనే ప్రజలు వాటిని చిత్తశుద్ధితో సర్వశక్తులా అమలుజరపడానికి ప్రణాళికలు జయప్రదం అవడానికి అవకాశం ఏర్పడుతుంది. అన్నిటిని మించి, పంచాయితీలూ, సహకార సంఘాలు వంటి స్వయంపరిపాలితమైన గ్రామీణ సంస్థలు, సాంద్ర వ్యవసాయ కార్యక్రమాలు సాధ్యం కానప్పుడు, సమాజ శ్రేయస్సుకు ఉపకరించే ప్రతిఫల దాయకమైన పెట్టుబడి ఆస్తులను నిర్మించవలసి ఉంటుంది. బడుగుదేశాలు సామాజికార్థిక అభివృద్ధిని స్వయం కృషిద్వారా సాధించడానికి ఇది చక్కని మార్గం.

తృతీయ ప్రణాళికలో ఏటా రు 500 కోట్ల వరుమానం ఇవ్వగల ఆస్తులకు నిర్మించడానికి మనం కృషిచేయాలని నా అభిప్రాయం. దీనిని సగటు కడితే, గ్రామీణ శ్రామికజనంలోని ప్రతి వ్యక్తికీ షుమారు రు 50 వంతున లెక్క తేలుతుంది. దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి కలిసి పాటుపడే పురుషులూ, స్త్రీలూ సంఘీభావాన్నీ, సమైక్యతను సాధించగల్గుతారు. ఇదే ప్రజాస్వామిక ప్రణాళికా రచనకు కీలకం. భారతదేశం క్లిష్టపరిస్థితిని ఎదుర్కొంటున్న యీ ప్రస్తుతతరుణంలో ఆటువంటి కృషి అత్యవసరం, అమూల్యం.

జనవరి 26

ఆనందము వెల్లివిరిసె ఎల్లెడలా నేడు
జనతంత్ర మహోత్సవ శుభదివస మ్మీనాడు
కన్నీరే పన్నీరై వర్షించెను నేడు
ఎన్నోకష్టాల ఫలము ఇలచేరిన దీనాడు
వెన్నులపై చెన్నుమీరె పిచుకల నాట్యాలు
కన్నుల పండువుచేసే చిలుకల లాస్యాలు ;
విద్యుద్వల్లిక లల్లిన పల్లెలవాకిళ్ళు
వింతద్యుతులు వెల్లివిరియ చల్లని ముంగిళ్ళు
స్వాతంత్ర్యం కొనివచ్చిన దెన్నో కానుకలు
పీధి కొక్కరితిగ నే డెన్నో వేడుకలు
బోసినోటి తాతయ్యకి కుంకుమతిలకాన్ని
ముసిముసినగవుల రాముల నుదుటను దిద్దారు
ఒప్పులకుప్పల నాడే ఒయారంపు భామలు
కర్పూరపుహారతులను కొనివచ్చిరి లేమలు ;
భారతభువి దివియై ఇక వర్ధిల్లనటంచు
బాపూ తన హర్షాక్షత లల్లన చల్లాడు ;

—పి. ఎస్. గోపాల్.

భారతదేశంలో భూగర్భంలోనుంచి జలాన్ని పొందేందుకు చేయబడుతున్న ప్రయత్నాలలో ప్రథమదశ విజయవంతంగా ముగిసింది. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ లలో ఫలితాలు తృప్తికరంగా లభించాయి. కేరళ, పంజాబు, అస్సాం, రాజస్థాన్‌లలో కొంతవరకు మాత్రమే ఈ ప్రయత్నంలో విజయం సాధించబడింది
ఉత్తరప్రదేశ్ లోని నైనిటాల్ వద్ద తిరాయ్ ప్రాంతంలో భూగర్భజలం పైకి ప్రవహిస్తున్న దృశ్యం

భూసార రక్షణ ప్రయోజనాలు

ప్రజల ఆహారం, పశు గ్రాసం, ఇంధనం, సంపద, నారలు మొదలైనవన్నీ భూమినుంచే ఉత్పత్తి అవుతున్నాయి. అందువల్లనే నాగరికత యొక్క బీజం భూమిలో ఉన్నది" అన్న నానుడిపుట్టింది. భూమాతయొక్క నిరాదరణకు గురయ్యే వినాశనాన్ని పైకి వస్తుంది. భూమాతను నిర్లక్ష్యం చేయడంవల్లనే లోగడ ఎన్నో నాగరికతలు పతనం చెందాయి. కాగా, భూసార రక్షణ జాతియొక్క విధ్యుక్త ధర్మం.

భారతీయ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయంమీదే ఆధారపడి వుంది. జాతీయాదాయంలో నూటికి 50 వంతులు భూమినుంచే లభిస్తున్నది. జనాభాలో నూటికి 70 మందికి వ్యవసాయమే జీవనాధారం. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితేనే పరిశ్రమలు, వ్యాపారం పెంపొంది దేశానికి ఆర్థిక సుస్థిరత చేకూరగలదు. అందువల్ల భూమినుంచి ఉత్పత్తులు పెంపొందించడం అతి ముఖ్యం. ప్రజలు భోగభాగ్యాలతో వర్ధిల్లాలంటే వ్యవసాయోత్పత్తులు బాగా అభివృద్ధి చెందాలి.

వ్యవసాయ పంటల ఉత్పత్తి సన్నగిల డానికి కారణం వానలవల్ల, గాలివల్ల భూసారం కొట్టుకుపోవడమే ముఖ్యకారణం. పంటచేలను, మొక్కలకు ఆహారంపంటద్దె న ఆ భూసారం కొట్టుకుపోతున్నది. ఫలితంగా భూమిలోనీటి బలం ఇంకిపోవడం, పంట కాలువలు మట్టితో పూడిపోవడం, భూమియొక్క ఉత్పత్తిశక్తి క్షీణించడం జరుగుతున్నాయి. దీనికి నిర్విరామంగా అఖిల దేశస్థాయిలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారి పోతున్నాయి.

రక్షణలేని పంటచేలలో పై పిడు అంగుళాల భూమిలో 27 సంవత్సరాలలో భూసారం పూర్తిగా తగ్గిపోతుంది. ఆ లోతును పూడ్చడానికి ప్రకృతికి 500 లేక 1000 సంవత్సరాలు పట్టవచ్చును. భూసారం కనుక క్షీణించిపోతే, ఎన్ని రసాయనిక ఎరువులు వేసినా, ఎంత సందిరకం విత్తనాలు ఉపయోగించినా, పంటల రక్షణ చర్యలు అమలు జరిపినా ఏమాత్రం ఉపయోగం ఉండదు. మన వ్యవసాయోత్పత్తులను పెంపొందించాలంటే — భూమిని కాపాడుకోవడం అత్యవసరం.

భూసార రక్షణ ప్రయోజనాలు

భూమిని నిర్లక్ష్యం చేయడం, దుర్వినియోగం చేయడం దశాబ్దాలుగా జరుగుతున్నది. ఈనాడు చవుడు చేసుకుపోయిన భూములు అనేకం ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాలలో ఉత్పత్తిశక్తి క్షీణించిపోయింది. తక్షణమే సముద్ధరించవలసిన ప్రాంతం 20 కోట్ల ఎకరాల పైగా ఉన్నది. అందులో 10 కోట్ల ఎకరాలు వ్యవసాయ భూమి, 5 కోట్ల ఎకరాలు బంజరు భూమి, మరో 5 కోట్ల ఎకరాలు కేవలం ఎడారి ప్రాంతం.

భూసార రక్షణ భూ సంరక్షణ చర్యలలో అతిముఖ్యమయినది. అందువల్ల పంటల ఉత్పత్తి నూటికి 50 వంతులు పెరుగుతుంది. అంటే వ్యవసాయ ఉత్పత్తులలోని పోషక పస్తువుల నిష్పత్తి కూడా పెరుగుతుంది.

లోగడ భారత దేశంలో భూసార రక్షణకు ఎక్కువ శ్రద్ధ తీసుకోలేదు. భూమి పుష్కలంగా ఉన్నంతవరకూ యీ సంగతిని ఎవరూ పట్టించుకోలేదు. కొద్దిమందిరైతులు మాత్రమే భూమి విషయంలో శ్రద్ధ తీసుకునే వారు. అనేక మంది తమ భూములపండటం మానేసేవరకూ వూరుకొని ఆ తర్వాత వాటిని వదిలేసి కొత్త భూములలో వ్యవసాయం సాగించేవారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చేవరకూ భూసార రక్షణకు జాతీయ కార్యక్రమమంటూ లేనేలేదు.

అత్యవసర పరిష్కారం

భూసారం తగ్గిపోయి భూములు పంట పండకుండా పోతున్న పరిస్థితిని ప్రణాళికా రచనా సంఘం గుర్తించింది. ఆసంఘం సిఫార్సు పైనే 1953 డిసెంబరులో కేంద్ర భూసార రక్షణ బోర్డు నెలకొల్పబడింది. భూసార రక్షణ విషయమై పరిశోధనలు జరిపి వాటిని సమన్వయ పరచడానికి భూసార రక్షణ పథకాల నిర్వహణకు అవసరమైన సిబ్బందికి శిక్షణ ఇవ్వటానికి, రాష్ట్రాలకూ, నదీలోయ ప్రాజెక్టులకూ సాంకేతిక, ఆర్థికసహాయాలనుచేసి భూసార రక్షణ కార్యక్రమాలను నిర్వహించేట్లు చేయడానికే ఆబోర్డు నెలకొల్పారు.

ఆ కేంద్ర సంస్థ సర్వే చేయడానికే, పరిశోధనలు జరపడానికి, ప్రదర్శన లివ్వడానికి శిక్షణ, అభివృద్ధి కృషికి ఒక సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించింది. ప్రాంతీయ భూసార రక్షణ సమస్యలను పరిశీలించడానికి ఆ సంస్థ 9 ప్రాంతీయ పరిశోధన ప్రదర్శన కేంద్రాలను నెలకొల్పింది. ఆ కేంద్రాలు డెహ్రాడూన్, చండీఘర్, ఛాత్రా, కోటా, వాసద్, ఆగ్రా, బళ్లారి, ఉదకమండలం, జోధ్‌పూర్‌లలో ఉన్నాయి. ఎర్రభూమి ప్రాంతాలలో పరిశీలనలు జరపడానికి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఒరిస్సాలోనూ ఒక్కొక్క కేంద్రం నెలకొల్పనున్నారు. జోధ్‌పూర్ కేంద్రంయొక్క ప్రతిపత్తిని పెంచి కేంద్ర అనావృష్టి మండలి పరిశోధన సంస్థగా— రూపొందించింది. అనావృష్టి మండలానికి సంబంధించిన సమస్యల విషయాలలో పరిశోధనలు జరుపుతున్నారు. రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో పచ్చిక బయళ్ల అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు.

భూసార రక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన సీనియర్ ఉద్యోగులకూ జూనియర్ ఉద్యోగులకూ కేంద్ర సంస్థ శిక్షణ ఏర్పాటు చేశారు. సమాజ వికాస కార్యక్రమ సిబ్బందికీ, వ్యవసాయ ఇంజనీర్లకు స్వల్పకాలిక తీవ్రతరశిక్షణ కార్యక్రమాన్ని కూడా వారు ప్రారంభించారు.

1958 మే నెలలో అఖిల భారత భూమి సర్వే ప్రారంభించబడింది. ఇప్పటికి 50 లక్షల ఎకరాల ప్రాంతంలో సర్వే పూర్తి అయింది.

భూసార రక్షణ విషయాలను ప్రజలు గుర్తించి హృదయపూర్వకంగా సహకరిస్తేనే యీ కార్యక్రమం జయప్రదమౌతుంది. భూమిలో పోడుగుపాటీ, లోతైనా వాళ్ళున్నచోట భూసారం కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. అందువల్ల సహజమైన మొక్కలను జాగ్రత్తగా పరిరక్షించాలి. వాటిని సాగుకోసం తీసివేస్తే పంటచేలకు దెబ్బతగుల్తుంది. అడవుల పెంపకం, పచ్చిక బయళ్ల అభివృద్ధి భూసార రక్షణకు ముఖ్యమైనవి. వాళ్ళ [illegible] భూములను సాగులోకి తెచ్చేము [illegible] ఆ చెమ్మను [illegible] గా ఉన్న ప్రాం [illegible] ఆ చెమ్మను భూమిని పడే [illegible] ణకు కేం [illegible]

భూములలోనూ 10 లక్షల ఎకరాల ఇతర ప్రాంతాలలోనూ అమలు జరుపుతారు. అందుకు 20.5 కోట్ల రు.లు వ్యయం కాగలదు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో భూసార రక్షణ కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువగా పాల్గొనేట్లు చేసి ఆ పద్ధతులను రైతులే, స్వయంగా అమలు జరిపేట్లు చేయడానికి కృషి జరుగుతుంది.

కాశ్మీరు శాలువ
రు. 6/—మాత్రమే
100"×50" కొలతలో మీకు యిష్టమైన రంగులో కాశ్మీరు శాలువను 6/— కే పొందను. పోస్టేజి రు 1/50 అదనం. 2 శాలువలు ఆర్డరిస్తే పోస్టేజి ఉచితం. 3 శాలువలు ఆర్డరిస్తే ఒక కొయ ఉచితం.
INDIA SHAWL HOUSE (A.P.M.), Karolbagh, New Delhi-5.

ఉబ్బసము, గుండె జబ్బు క్షయపులో పుండు, నొప్పి మధుమేహాముల ఆస్పత్రి
పై కఠినవ్యాధులు 4 వారములలో తప్పక తప్పక నయమొనర్పు సిద్ధౌషధ చికిత్సకు
డా॥ పి. భీమారావును
సంప్రదించండి.
గుంటూరు: 10-2-60 వరకు
ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్డు.

నున్నగా
నున్నగా
నున్నగా
పిలిపించి అనుకుంటున్నావా ?
తడిమి చూడు.
ఏమిటి ?
నా గడ్డము.
ఓహో !
నున్నగా వుంది.
ఎందువల్ల ?
ఆ ! ఆ !
కొత్త లోషన ?
కాదు.
ఇంకేమిటి ?
వహ్వా !
దేని వల్ల ?
అపోల్లో బ్లేడు, అయ్యా,
అపోల్లో బ్లేడ్లు.

Apollo
Manufactured in India under licence from Apollo-Werke, Solingen, Germany.
Aiyers A-9

భారత ఆర్థిక వ్యవస్థ: పరిశ్రమల క్రమాభివృద్ధి

సర్దార్ స్వరణ్ సింగ్
కేంద్ర ఉక్కు, గనుల శాఖలమంత్రి

భారతదేశ ఆర్థిక, పారిశ్రామిక పురోభివృద్ధి కృషిలో యీనాడు ఒక ముఖ్యదశ కలిగిస్తున్నది. ప్రధానంగా ఉన్న వ్యవసాయార్థిక వ్యవస్థను పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థగా మార్చి తద్వారా నేటి శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనల ఫలితాలను ప్రజల జీవనప్రమాణాల పెంపుదలకు సద్వినియోగం చేయాలన్న లక్ష్యంతో మనం ప్రణాళికలు వేసుకుని వాటిని అమలుజరుపుతున్నాము.

ఈ పారిశ్రామిక పురోభివృద్ధి లక్ష్యాన్ని సాధించడానికి ఎట్టిపునాదులు వేయాలో ఎంతో జాగ్రత్తగా ఆలోచించుకోవాలి.

ఖనిజ పరిశ్రమలు—ఇనుము కలియని, ఇనుము కలిసిన లోహాలతో—అభివృద్ధి, విద్యుచ్ఛక్తి, ఆనవ పరిశ్రమల పెంపుదల, యంత్రాల ఉత్పత్తి పరిశ్రమలస్థాపన పారిశ్రామిక పురోభివృద్ధికి మూడు ముఖ్యమైన పునాదులని అందరంగీకరించిన విషయమే. ఆర్థిక వ్యవస్థకు అతిముఖ్యమైన పై మూడింటిని విజయవంతంగా నిర్వహించడానికి ఆప్రాతిపదిక పరిశ్రమలద్వారా వాడకందార్లకు అవసరమైన సరుకులను అందజేయడానికి అంగబలాన్ని సమకూర్చి వాటికి మంచి శిక్షణ యివ్వడమన్నది అత్యంత ప్రధానమైన విషయం.

పైని పేర్కొన్న నాలుగు పునాదులుగట్టిగా పడితే, పారిశ్రామిక పురోభివృద్ధి తీవ్రతరంగా కొనసాగుతుంది. అన్నింటిలో ఏకకాలంలో సక్రమంగా లేకపోయినా ఆర్థికపురోభివృద్ధి కృషి కుంటుపడుతుంది. అందువల్ల స్వయంశక్తి, స్వీయ ఉత్పత్తిశక్తిగల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పాలి.

ఈనాటి అభ్యుదయదేశాలలో పారిశ్రామిక అభివృద్ధి కృషి 150—200 సంవత్సరాలపాటు జరిగింది. కాని, మనం అంత దీర్ఘకాలం వుండజాలము. అకారణంగా ఆపునాదులు వేయడానికి అతిసత్వరచర్యలు తీసుకోవలసిన అవసరం ఏర్పడింది. ఈ లక్ష్య సాధనకు మహత్తర కృషి, నిస్వార్థత్యాగం, నిరంతర శ్రమ అవసరం. ఈతరం వారు ఆత్మవిశ్వాసంతో, అత్యంత ఉత్సాహంతో తమ కర్తవ్యాలను నెరవేర్చాలి.

ఉక్కు ఉత్పత్తి

ద్వితీయ ప్రణాళికలో పరిశ్రమల అభివృద్ధికి ముఖ్యంగా ఉక్కుఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. ఈ విషయంలో ప్రైవేటు రంగంలో జరుగుతున్న కృషిగాక ప్రభుత్వం 10 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగల మూడు ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి కృషి చేస్తున్నది.

ఈ పథకాల కార్యక్రమం 1956 లో ప్రారంభమైంది. అనేక ఒడుదుడుకులను ఎదుర్కొంటూనే, మానవసాధ్యమైన పొరపాట్లు చేస్తూనే మనం సాగిస్తున్న కృషిమేరకు ద్వితీయ సంవత్సర ప్రణాళికాకాలం ముగిసేనాటికి ఉక్కు ఉత్పత్తి విషయంలో మన లక్ష్యాలను సాధించగల్గుతాము. రూర్కేలా, భిలాయ్‌లోని ఫ్యాక్టరీలు కొంతకాలంగా దుక్కఇనుము ఉత్పత్తి చేస్తున్నాయి. ఫలితంగా దేశంలో దుక్కఇనుము కొరత కొంతవరకూ తీరింది. గడచిన డిసెంబరు 29 వ తారీఖున దుర్గాపూరు ఫ్యాక్టరీ ఉత్పత్తి కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. 1960 మధ్యనాటికి రూర్కేలా, దుర్గాపూర్ ఫ్యాక్టరీలు, అభ్యాసత మూడు నెలకు భిలాయ్ ఫ్యాక్టరీలు పూర్తి ఉత్పత్తిని ప్రారంభించగలవు. ఉక్కు ఉత్పత్తి విషయంలో 1960 లో ఉత్పత్తి అభివృద్ధి చెందగలదు. 1961 లో స్వయం సమృద్ధిని సాధించగలుగుతాం.

తృతీయ ప్రణాళికా లక్ష్యం

ఉక్కు పరిశ్రమను పదిమిలియనుల టన్నుల ఉక్కు కడ్డీలను ఉత్పత్తి చేయగలిగేటట్లుగా విస్తరింపజేయాలన్నది తృతీయ ప్రణాళికాలక్ష్యం అయితే, యీలక్ష్యం మార్పు చెందవచ్చు. విదేశ మారకపు ద్రవ్యం ఖర్చు కాకుండా అవసరమైన ఉక్కు ఉత్పత్తి చేయడానికి కృషి జరుగుతున్నది.

ఇనుము కలియని లోహాలు, ఇనుము కలిసిన లోహం పరిశ్రమలు ముఖ్యమైనవని పైన పేర్కొన్నాను. ఇనుము కలియని ఖనిజ పరిశ్రమలను పటిష్ఠం చేయడానికి అన్వేషణ, ఉత్పత్తి కార్యక్రమాల నిర్వహణ విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది. ఈ విషయంలో భారతదేశ భూగర్భ పరిశోధన శాఖ ... [illegible] ... కృషిని జరుపుతున్నాయి. కొత్త అల్యూమినియం ఫ్యాక్టరీల స్థాపన పథకం ... [illegible] ... యంత్రాగారాలను త్వరలోనే నెలకొల్పుతారు.

భారీయంత్రాల ఉత్పత్తి ఫ్యాక్టరీల స్థాపనకు చర్యలు తీసుకొన్నాము. రాంచీలో భారీయంత్రాల ఫ్యాక్టరీ, భారీవిద్యుత్ యంత్రాల ఫ్యాక్టరీ, గనుల యంత్రాల ఫ్యాక్టరీ, ... [illegible]

బొగ్గు దిగ్గుబడుల ద్రవ్యకం, చమురుగనుల అభివృద్ధి, అణుశక్తి ఉత్పత్తులపై మన దృష్టిని కేంద్రీకరించాలి.

చమురు, సహజ వాయువుల అన్వేషణ, అభివృద్ధికృషి సర్వతోముఖంగా జరగాలి. ఆవిషయాలలో మాత్రం కొరత ఏర్పడినా పారిశ్రామిక పురోభివృద్ధి పరిమితంగావడం తథ్యం. కాంబేలో జ్వాలాముఖివద్ద చమురు, సహజ వాయువుల అభివృద్ధికి జరుగుతున్న కృషి సర్వజన విదితమే. యింకా జరుగవలసినది ఎంతో వుంది.

భారీయంత్రాల దిగుమతికి మరికొన్ని సంవత్సరాలవరకూ మనం విదేశద్రవ్యాన్ని హెచ్చుగా ఖర్చుపెట్టక తప్పదు. దానికితోడు పెట్రోలియం వస్తువులకుకూడ ఎక్కువ విదేశద్రవ్యం వినియోగం చేయవలసి వస్తే మనం గడ్డు పరిస్థితిని ఎదుర్కోవలసివస్తుంది. చమురు, సహజ వాయువుల సంఘం తనకృషిని విస్తరింపజేయనున్నది. చమురుగనుల అన్వేషణ కృషిలో ప్రైవేటుకంపెనీలుకూడ పాల్గొనేందుకు వాటిని ప్రోత్సహించాలని నిర్ణయించబడింది.

అణుశక్తినుంచి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి జరుగుతున్న కృషి అనతికాలంలోనే ఫలించగలదు.

సాంకేతిక సిబ్బంది

పెరుగుతున్న మన పరిశ్రమలను నిర్వహించడానికి సుశిక్షితులైన సాంకేతిక సిబ్బందిని సమకూర్చుకోడానికి శిక్షణ సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. మన అంగబల అవసరాలను గురించి ప్రణాళికారచనా సంఘంతోపాటు అంగబల వ్యవహారాల డైరెక్టరు కార్యాలయం, సాంకేతిక విద్యా, వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వశాఖ అంకెలు తయారు చేశారు. మనకు అంగబలం అపారంగా అవసరమై వున్నది. కేంద్రప్రభుత్వం ధనసహాయంతో కేంద్ర ప్రాంతీయ సాంకేతిక విద్యాసంస్థలూ, ఇంజనీరింగు కళాశాలస్థాపనకు తగిన ప్రోత్సాహం కలిగించుతున్నది.

సాంకేతిక విద్యాసంస్థల స్థాపనకు ప్రవీణులను పంపి మన మిత్రదేశాలు మనకు సహాయం చేస్తున్నాయి. ఉక్కు, యంత్రాల ఉత్పత్తి, చమురు పరిశ్రమల విషయంలో మన సిబ్బందికి శిక్షణ యివ్వడానికి అనేకదేశాలు సౌకర్యాలు కల్పించాయి. విదేశాలకు పంపబడిన భారతీయ యువకులనేకుల్లో విదేశీయుల ప్రశంసలు పొందారు.

సాంకేతిక సిబ్బందికి శిక్షణ సౌకర్యాల కల్పన అత్యవసరం. దేశంలోని అనేక పారిశ్రామిక సంస్థలు అట్టిశిక్షణ సౌకర్యాలను కల్పించి ప్రభుత్వంతో సహకరిస్తున్నాయి. ముందు ముందు యీకృషి మరింత విస్తరింపగలదని ఆశిస్తున్నాను.

అభివృద్ధి ప్రణాళికలనేవి మనకు కొత్తవి కాకపోయినా వెనుకబడ్డ దేశమైన మన భారతదేశానికి అవి ఎంతో అవసరం. సాధన సంపత్తి పరిమితమై, బాధ్యతలు గురుతరమైనవి అయినప్పుడు ప్రాధాన్యక్రమాన్ని నిర్ణయించి పురోగమించడం ఏదేశానికైనా తప్పదు. ఆకారణం వల్లనే మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ ప్రణాళికల రచనకు పూనుకున్నాము.

మనం తొలిప్రణాళికను విజయవంతంగా అమలు జరిపాము. ద్వితీయ ప్రణాళిక అమలు జరుగుతోంది. గత 10 సంవత్సరాలలోనూ మనం పెద్దదగిన కృషిని నిర్వహించాము.

రమణక్కపేటలో చిత్రపటావిష్కరణ

రమణక్కపేట యువజన క్లబ్ కార్యాలయములో శ్రీ డాక్టర్ పోగుల శంకరరావు (ప్రెసిడెంటు రమణక్కపేట పంచాయితీ) వారి చిత్రపటాన్ని శ్రీ అమిరిశెట్టి శోభనాచలంగారు (యువజన క్లబ్ ప్రెసిడెంటు) ఆవిష్కరించారు. శ్రీ నాగోజు రామమోహన రావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ తుమ్మోజు పురుషోత్తమాచార్యులుగారు అల్పాహారవిందు చేశారు. శ్రీ ఎ. ఎస్. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

పైవరుస (ఎడమవైపున) యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో దక్షిణాది మధుర దేవాలయాన్ని దర్శించినప్పటి చిత్రం. (కుడివైపున) అమెరికా ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ న్యూఢిల్లీలో మహాత్మాగాంధీ సమాధిమీద పూలగుచ్ఛం ఉంచినప్పటి చిత్రం మధ్యవరుస (ఎడమవైపున) కాశ్మీర్ విక్రయశాలను ఎథియోపియా రాజదంపతులు సందర్శించినప్పటి చిత్రం. (కుడివైపున) పాలం విమానాశ్రయంలో పాకిస్తాన్ అధ్యక్షుడు జెనరల్ అయూబ్‌ఖాన్, ప్రధాని నెహ్రూ కలుసుకొన్నప్పటి చిత్రం. క్రిందివరుస : డ్యూక్ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌కు కెనడా-ఇండియా అటమిక్ రియాక్టర్‌నుగురించి అటమిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్ డాక్టర్ భాభా వివరించి చెప్పినప్పటి చిత్రం.

భాషకు, అక్షరమాలకు, లిపికి అన్యోన్య సంబంధమా?

హుమయూన్ కబీర్

భాషకూ, అక్షరమాలకూ, లిపికిగల అన్యోన్య సంబంధాన్నిగురించి, ప్రజాసామాన్యంలో విభిన్నమైన అభిప్రాయాలు యింకాఏర్పడినట్లు కన్పించదు. ఒక భాషను ఒక ప్రత్యేక అక్షరమాలతోనే వ్రాయడానికి వీలు అవుతుందని నేటికీ కొందరు వాదించడం కద్దు. ఈ వాదాన్నే మరి కొంతదూరం సాగించి, కేవలం అక్షరమాలే కాక లిపికూడా భాషలో అవినాభావ సంబంధం కల అంతర్భాగం అని ఉద్ఘాటించేవారూ ఉన్నారు. భాషకు సంబంధించి వాదోపవాదాలు సాధారణంగా అమితమైన ఉద్రేకానికి దారితీస్తాయి. అందువల్ల ఈ ఉద్రేకం కొంతవరకు అక్షరమాల, లిపికి సంబంధించిన చర్చలోకి కూడా తరుచు దిగుమతి అవుతూ ఉంటుంది.

అసలు ఈవిషయాన్నిగురించి ఏమాత్రం స్థూలంగా ఆలోచించి, భాష, అక్షరమాల, లిపి అనేవాటికి అన్యోన్యసంబంధం ఏంతమాత్రం లేదని, ఇవి మూడూ మూడు వేర్వేరు విషయాలని తేలుతుంది. ప్రపంచంలో స్వంత అక్షరమాలగాని లిపిగాని లేని భాషలు అసంఖ్యాకంగా ఉన్నాయి. మన భారతదేశంలోనే అనేక ఆదిమజాతులకు కొంతవరకు పరిపుష్టమైన కవితాభావాలనుసైతం వ్యక్తం చేయగల భాషలు ఉన్నాయి. కాని అయితే వీటికి అక్షరమాలగాని లిపిగాని లేవు.

బాగా అభివృద్ధిచెందిన ఏభాషకైనా అక్షరమాల, లిపి ఉంటాయని సామాన్యంగా అంగీకరించవచ్చును. భాష అభివృద్ధి చెందిందంటే ఆభాషాభాషుల నాగరకతకూడా బాగా అభివృద్ధి చెందిందన్నమాట. ఆజాతి సాధించిన సర్వవిజ్ఞానాన్ని సర్వసంస్కృతినీ కేవలం జ్ఞాపకశక్తిద్వారా నోటిమాటలద్వారా ముందుతరాలవారికి అందజేయడం సాధ్యంకాదుగనుక వారు అనివార్యంగా ఒక అక్షరమాలను లిపినీ రూపొందించుకోవడం జరుగుతుంది. అయితే యుగయుగాలుగా మానవుడు తనసాంస్కృతిక వారసత్వాన్ని విధితమైన అక్షరాలద్వారా కాక కేవలం ధారణద్వారా మౌఖికంగానే తన తదనంతరం తరాలవారికి అందజేస్తూ వచ్చాడని, చరిత్ర విద్యార్థులు సర్వసాధారణంగా ఎరిగిన విషయమే. వేదాలు ఉపనిషత్తులు కొన్నివేల సంవత్సరాల తర్వాతనే గ్రంథాలు శాస్త్రీయ విజ్ఞాన ప్రచారానికి సాధనాలుగా రూపొందాయి.

భాష అనేది మానవుని ఆత్మీయమైన స్వంత ఆస్తి. అతని వ్యక్తిత్వానికీ అతని భాషకూ అవినాభావ సంబంధం ఉంది. ఒక మనిషివాడే భాషకు భంగం వాటిల్లితే అతని వ్యక్తిత్వానికే ముప్పు వాటిల్లుతుంది. భాష అనేది కృతకమైనదని ... [illegible] ... యుతేన్వాదుసారం తనార్జవమ్మనవి, వాదించేవారు కొందరు లేకపోలేదు. కాని కృత్రిమ భాషలను నిర్మించడానికి ప్రయత్నించి, చాలా మంది విఫలులైనారు.

మానవునిభాష భావాలతోపాటు పెరుగుతూ వచ్చిందనీ, దానికి దీనికీ సన్నిహిత సంబంధం ఉందనే సిద్ధాంతం సమర్థనీయమై పదిగా కనబడుతుంది. భాష మాతాశిశువులమధ్య అనుభవ వినిమయానికే మొదట ఏర్పడింది. మాతాశిశువుల మధ్యఉండే సంబంధం మానసికమైంది కాదు, హార్దికమైంది. తల్లి శిశువును తిట్టినప్పుడు కొట్టినప్పుడుకూడ ఆ హార్దికత లోపించదు. ఆకలివేసినప్పుడు ఇతర సమయాలలోగాని శిశువు చేసే ధ్వనులు కూడా ఆవేశభరితమై హార్దికమైనవే. మాతాశిశువుల హృదయావేశాలలోంచి భాష పుట్టింది. మాతృభాష అనేపదం ఈవిధంగా స్వంతభాషకు పర్యాయపదం అయింది.

భాష, భావం

జంతువులు చేసేధ్వనులు కొన్ని ప్రాథమికమైన ఉద్వేగాలనుమాత్రం వ్యక్తం చేస్తాయి. కాగా మానవునిభాష, అతనికల వివిధావేశమైన భావాలను ప్రస్ఫుటంగా వెల్లడించేయగలదు. ఈ భావాలనేవి అనుభవాన్ని విశేషించడం, సంశ్లేషించడంద్వారా మానవుడు సంతరించుకుంటాడు. భావాభివృద్ధితోపాటు భాషాభివృద్ధి కూడా జరుగుతుంది. జంతువులకంటే మనుష్యులకు గల ఈ ఆధిక్యతకు భాష ప్రధాన సంకేతం. ఒక భాష ఎంత అభివృద్ధిచెందింది అనేదాన్నిబట్టి, ఆభాషాభాషుల నాగరకత ఏదశలోఉన్నదీ చెప్పవచ్చును. భాష హృదయావేశాలమీద ప్రతిష్ఠితమై భావాభివృద్ధితోపాటు విరిసిస్తుంది. భాష తుదకు భావాన్నీ ఉద్వేగాన్నీ కూడా అధిగమించి, ఆధ్యాత్మికదశకు పురోగమిస్తుంది. అందువల్ల భాషఅనేది మానవుని ఆధ్యాత్మిక సంపదకు ప్రతీకం. తన ఆధ్యాత్మికతను వ్యక్తం చేసుకొనే పరమసాధనం.

అందువల్ల భాష మానవుని వ్యక్తిత్వంలో ఒక ప్రధానాంశంఅని, భాషకు భంగం వాటిల్లితే, అతని వ్యక్తిత్వానికే భంగం వాటిల్లుతుందని, దీనివల్ల తేలుతుంది. మానవుడు తన ఐహిక మానసిక సంపదలన్నిటినీ పోగొట్టుకున్నా, అతని వ్యక్తిత్వం తాదాత్మ్యం యథాతథంగానే నిలిచి ఉంటుంది. పేద దేశవాసి అయినా అతని వ్యక్తిత్వం చెడదు. మతం మార్చుకునే అతని వ్యక్తిత్వానికి భంగంపోయినట్లు. కాని భాష మారిందంటే, మనిషికూడా మారిపోతాడు. విజ్ఞానికి భాష మార్చుకోవడం అసంభవం. ఒకవేళ ఏదైనా కొత్తభాష నేర్చుకున్నా, అతని మాతృభాషలోని భావావేశం అతన్ని వెన్నంటే ఉంటుంది. యూరపియదేశాల చరిత్రను గమనిస్తే, ఆయాదేశాల రాజకీయ సరిహద్దులమారినా, సంప్రదాయాలు మతాలూ కాలక్రమేణా పరిణతి చెందినా, భాషాప్రాంతాల సరిహద్దులు మాత్రం యించుమించు చెక్కు చెదరకుండా యుగయుగాలుగా నిలిచిఉన్నాయని తేలుతుంది. ఆయాభాషలు అణచివేయడానికి జరిగిన బహుప్రయత్నాలు విఫలమైనాయి. కేవలం రాజకీయ ఆర్థిక కష్టాలవల్ల భాషకు భంగం వాటిల్లదు. ఇలా అయేట్లయితే పోలిష్ భాషఅనేక శతాబ్దాలక్రిందటనే అంతరించిపోవలసింది. భాషయొక్క చిరంజీవత్వానికి హెబ్రూ భాషకూడా చక్కని ఉదాహరణం.

అక్షరమాల

కాబట్టి భాష అనేది మానవుల మజ్జాగతమైన ఆత్మీయవస్తువు. కాని అక్షరమాల అలా కాదు. భాషను శక్తిమంతంగా ఉపయోగించగల్గేకూడా ఒక భాషకు ఒక ప్రత్యేక అక్షరమాల ఉంటుందనే విషయం తెలియని ప్రజలు ప్రపంచంలో, అక్షరాలుగా ఉన్నారు. ప్రపంచంలోని మహాకవులనేకమంది నిరక్షరాస్యులే. తమ కవిత్వసృష్టికి వర్ణమాల అనేది ఒకటి అవసరం అని వారికి తెలియదు. ఒక భాషలో ఉపయోగించే ధ్వనులను విశ్లేషించి, కొన్ని సూత్రాల ప్రకారం చేసిన వర్గీకరణే అక్షరమాల అని నిర్వచించవచ్చును. అయితే ఈ విశ్లేషణ, వర్గీకరణ సూత్రాలు అన్ని భాషలలోను ఒకటిగా ఉండవు. కొన్ని భాషలలో ఈ సూత్రాలు కొన్ని ఇతర భాషలలోకంటే శాస్త్రబద్ధంగా ఉంటాయి. ఈ అక్షరమాలలో సామాన్యమానవునికి అట్టిసంబంధం ఉండదు. అక్షరమాల భాషపై ఆధారపడినా, అది అంతమాలో అంతర్భాగంకాదు. ఒకే భాషను వేర్వేరు అక్షరమాలల్లో వ్రాయవచ్చును. గ్రీకు అక్షరమాలకు అరబ్బీ లేదా సంస్కృత వర్ణమాలకూ చాలా తేడాఉంది. కాని ఏభాషనైనా ఈ మూడురకాల వర్ణమాలల్లోను వ్రాయవచ్చును. ఏనాటికి జర్మన్‌భాష యిరుక్కా యింకం ఎరగని ఒక భారతీయ రాజకీయవేత్త ఒక జర్మన్ ప్రసంగాన్ని గుజరాతీ లిపిలో వ్రాసుకొనివెళ్లి చదివిన ఉదంతం పాఠకులకు తెలిసేఉండవచ్చును. సంస్కృతంలో ఒక ధ్వనికి ఒక అక్షరాన్ని వాడతారు. అందువల్ల సంస్కృత అక్షరమాల ఇతర అక్షరమాలలకంటే కట్టుదిట్టమైంది. వేరే సూత్రాలమీద ఏర్పరచిన కొన్ని ఇతర అక్షరమాలలుకూడా బాగా ఉపయోగకరమైనవి ఉన్నాయి. శబ్దోచ్చారణచేసే నోటిలోని ఆయాభాగాలను బట్టిసంస్కృతంలో ధ్వనులను వర్గీకరించడం జరిగింది.

సంస్కృత అక్షరమాలను ఉపయోగిస్తే శబ్దాలను మరింత స్ఫుటంగా ఉచ్చరించడానికి వీలుఅవుతుందనికూడ కొందరి అభిప్రాయం. ఇది కొంతవరకు నిజమే అయినా, యీ విషయమై కొందరు అతివాదులు చెప్పేమాటలు అత్యుక్తులనకతప్పదు. మానవుడుచేసే ధ్వనులలో, సంస్కృత అక్షరమాలలోగాని మరే అక్షరమాలలోగాని వ్యక్తం చేయడానికి వీలులేనివి కొన్ని ఉన్నాయి.

ఉదాహరణకు "మాన్" లోని "ఏ" అనే ధ్వనిని సంస్కృత అక్షరమాలలో వ్యక్తం చేయడానికి సాధ్యంకాదు. అలాగే కొన్ని ఆమెరికన్ పదాల చివరవచ్చే పొట్టి "ఎ" కి పరిమాయిన అక్షరం సంస్కృత వర్ణమాలలో కనిపించదు. అదీగాక ఒకేధ్వనిని వేర్వేరు మనుష్యులు కొద్ది తేడాతో ఉచ్చరించటం కద్దు. ఈతేడాలు అనంతమైనవి గనుక ఏ వర్ణమాలా సర్వశబ్ద కాకమావ్వారణ దక్షమైందికాదు. అయితే పైన సూచించినట్లు, భాషకూ అక్షరమాలకూ కొంత సంబంధం వున్నా యీ సంబంధం విడదీయనంత అవిచ్ఛిన్నమైందికాదు. లిపికీ భాషకూ ఉన్న సంబంధం ఇంకా దూరమైంది. భాషకూ, దానిలోని ధ్వనులకూ లిపిలో ఏమాత్రం సంబంధంలేదు. వర్ణమాల అనేది ఒకభాషలో వాడే ప్రాథమిక ధ్వనుల వర్గీకరణం. కాగా లిపి ఆధ్వనులకు దృశ్యమానమైన సంకేతాల సముదాయం. ఒకే ధ్వని ఎన్నిసంకేతాలద్వారానైనా వ్యక్తం చేయవచ్చును. ఉదాహరణకు అనేక యూరోపియు భాషలలో వాడే రోమన్ లిపిలో ఒకే ధ్వనిని సూచించడానికి పెద్ద అక్షరం, చిన్నఅక్షరం అని రెండు వేర్వేరు రకాల అక్షరాలు వాడుతారు. ఏరెండు రకాల అక్షరాలలో ఏది ఒకదానికంటే ఒకటి మిన్న అనడానికి వీలులేదు.

వర్ణాలు : లిపి

భారతదేశంలో వర్ణాలు, లిపిగురించి స్పష్టమైన అభిప్రాయాలు అంటూ యింకా ఏర్పడకపోవడం వింతలలోకెల్లా వింత. సంస్కృత వర్ణమాల వేలాది శతాబ్దాలుగా అభివృద్ధిచెంది సుమారు రెండువేల ఏళ్లక్రింద సుస్థిరమైన శాశ్వతమైన రూపుదాల్చింది. దాని లిపిలాకాదు. ఒకప్పుడు యీఆర్యభాషలను బ్రాహ్మీలిపిలో వ్రాసేవారు. ఆతర్వాత కొద్దికాలానికి ఖరోష్ఠీలిపి బయలుదేరింది. దాదాపు 1000 సంవత్సరాలపాటు, బ్రాహ్మీ, ఖరోష్ఠీ లిపులు రెండూ వాడుకలో ఉంటూవచ్చాయి. ఆయా సంస్కృత ధ్వనులకు సరియైన సంకేతాలతోకూడిన యితర లిపులుకూడా అనేక వెలిశాయి. అశోకలిపి, గుప్తలిపి, శారదలిపి, సిద్ధమాతృకా లిపి, నాగరిలిపి మొదలగునవి ఉదాహరణలు. నేటికీ ఉత్తరాదిక భాషలన్నిటిలో ఒకే విధం సంస్కృత ధ్వనులున్నాయి. కాని లిపులు మాత్రం వేరు. అస్సామీస్, బెంగాలీ, హిందీ,

(మిగతా 2 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

ఒరియా భాషా ధ్వనులు ఒకటే అయినా లిపులు భిన్నం. కాబట్టి ఒక ధ్వనిమాలను వ్యక్తం చేయడానికి ఒకే లిపిని వాడాలి, లిపికీ ధ్వనిమాలకు ఉల్లంఘనీయమైన సన్నిహిత సంబంధం వుందనీ వాదించడం వ్యర్థం. అందువల్ల భారతదేశంలోనేమి, ఇతరత్రానేమి లిపిని గురించి ఇంత ఉద్రేకపడవాడాలోవడంలో అర్థం కన్పించదు. లిపి అన్నది పిల్లలు ఉపాధ్యాయులచెంతిడివల్ల బలవంతాన నేర్చుకొనేదీ, భాష పిల్లలకుగ్గుతో వచ్చేదీ అయితే, వర్ణమాల శిక్షణద్వారా వస్తుంది. లిపి ఎందుకింత కష్టపడి నేర్చుకోవలసివుంటుంది ? ఏసంకేతం ఏప్రత్యేక ధ్వనిని సూచిస్తుందో తెలుసుకోవడానికి శిశువుకు చాలాకాలంపడుతుంది. కాబట్టి నేర్చుకోవడంవల్ల ఎంత ప్రయోజనం ... [illegible] ... బహుక్లిష్టతరమయినది ... [illegible]

భావి పౌరులు

బాలురను బాలికలు రాచబాటలందు
బారులను తీర్చి సాగుచున్నారు నేడు
మానవదనమ్ములందు తుంపెసల నాడు
నవనవోన్మేష శక్తి చిహ్నములు చూడు.

కేతనము నిల్పి భక్తితో చేతమందు
తల్లిదేశమ్మునకును వందనముచేసి
నిశ్చలమ్ముగ నొకసారి నిలచినారు
నికరమైనట్టి దేశరక్షకులు వీరు.

రాచరికమందు నుండు కల్మషముకాని
రాచరికమైన పనుల భారమ్ముకాని
ఎఱుగ రింతకు క్రొత్తగా మెఱయునట్టి
బాలరాజులు రాణులు భారతమున.

"పెతపెతీ"లను లాఠీల తీకరంపు
ఘాతములకోర్చి చెఱసాల క్రాగి క్రాగి
గుండుదెబ్బల కెదురొడ్డి గుండె నిచ్చు
దృశ్యములు వీరి కపుడె చారిత్ర్యమయ్యె.

గాంధి నెఱుగరు కాని ప్రగాఢభక్తి
నంజలింతురు మా దేవతాత్మ యనుచు
పారతంత్ర్య మెఱుంగనివారు వీరు
ప్రభవమందుట స్వాతంత్ర్య భారతమున.

మోసులెత్తిన అపరంజి మొగ్గలార!
భరతదేశంపు మా భావి పౌరులార!
కీర్తి వెలుగొందు మేటి సంస్కృతికి మీరు
వారసులు — రండహో! మీకు స్వాగతమ్ము.

—పైడిపాటి సుబ్బరామ శాస్త్రి.





ఆంధ్రప్రదేశ్‌లో మా అభిమానులకు డీలర్లకు రిపబ్లిక్‌దిన అభినందనలు



యంత్రపరికరాల ఉత్పత్తి

ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి తోడ్పడుతున్న సాధన సామగ్రిని ఉత్పత్తి, తదితర సౌకర్యాల ఏర్పాటుకూ యంత్ర పరికరాలు చాలా అవసరం.

రవాణా కమ్యూనికేషను పరికరాలవంటి అత్యావశ్యంగా కావలసిన పలురకాల సామగ్రిని ఉత్పత్తి చేయడానికి ఈ యంత్ర పరికరాలను వినియోగిస్తారు. యంత్రాలను ఉత్పత్తి చేసే యంత్రాలు ఇవేనని, మనం దైనందినంగా వాడే వస్తువుల తయారీ అంతా పరోక్షంగా వీటిపైనే ఆధారపడి ఉంటుంది. అభివృద్ధిని సాధించగోరే ప్రతిదేశమూ ఈ పరిశ్రమకు అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వవలసి ఉంటుంది. అభివృద్ధి చెందిన దేశాలుకూడా ఈ పరిశ్రమవిషయంలో నిరంతరాయంగా శ్రద్ధవహించి, కొత్తరకం డిజైన్లను ప్రక్రియలను ప్రవేశపెట్టవలసి ఉంటుంది. ఇలాచేసినప్పుడే ఉత్పత్తి సామర్థ్యం దినదిన ప్రవర్ధమానమవుతుంది. ద్వితీయ

శ్రీ కె. వ్యాసులు

ప్రపంచ సంగ్రామానికి పూర్వం మనదేశంలో యంత్ర పరికరాల పరిశ్రమ లేనే లేదని చెప్పవచ్చును. యుద్ధానికి పూర్వపు సంవత్సరాలలో ఏటా 2 కోట్ల రూ.ల యంత్రపరికరాలు దిగుమతి అవుతూ ఉండేవి. కోన్ పుల్లీహెడ్ లేత్‌లు, షేపింగ్ యంత్రాలు, పైపులు హాక్సాయంత్రాలవంటి సులభమైన పరికరాలను తయారు చేసే కంపెనీలు కొన్ని దేశంలో అప్పటికి ఉండి ఉన్నా, అవి నెలకు ఏరెండో మూడో యంత్రాలను మాత్రమే తయారు చేస్తూ ఉండేవి.

ద్వితీయ ప్రపంచసంగ్రామ కాలంలో యంత్ర పరికరాలను దిగుమతి చేసుకోవటం కష్టసాధ్యమై, భారతదేశం విధిగా స్వావలంబన పాటించవలసి వచ్చినరోజుల్లో, ప్రభుత్వం ప్రథమపర్యాయంగా ఈ పరిశ్రమను పెంపొందించడానికి కృషి ప్రారంభించింది. యంత్రాలను సాంకేతికులను పంపడమేగాక, ప్రభుత్వం సహాయం చేయటంవల్ల, యుద్ధకాలంలో యంత్ర పరికరాల ఉత్పత్తి గణనీయంగా అభివృద్ధి చెందింది. 1942 లో 100 యంత్రపరికరాలు ఉత్పత్తి కాగా, 1945 లో రూ. 150 లక్షలు చేసే 11,000 యంత్రపరికరాలు తయారయ్యాయి. యుద్ధం పాటి 6 ఏళ్లలో (1939 సెప్టెంబరు నుంచి 1945 సెప్టెంబరు వరకు) 6 కోట్ల రూ.ల విలువగల 20,000 యంత్రపరికరాలు దిగుమతి అయ్యాయి.

ఇలా కొంత అభివృద్ధి జరిగినప్పటికీ, దేశంలో చాలావరకు సులభమైన పాతనమూనా పరికరాలు మాత్రమే ఉత్పత్తి అవుతూ వచ్చాయి. ప్రమాణాలు పరిగణించని; ఉత్పత్తి ఎక్కువగా చేయాలని చిన్నతరహా పారిశ్రామికులు మాత్రమే ఈ యంత్రపరికరాలు ఉపయోగించేవి. ఒకటవ తరగతి రైల్వే వర్కుషాపులలోను, ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలోను ఇతర కీలక పరిశ్రమలలోను ఈ యంత్రపరికరాలను వాడేవారు కారు. దరిమిలాను యంత్రపరికరాల పరిశ్రమ పరిశీలక బృందం, ఈ పరిశ్రమ బాగోగులను దానిఅభివృద్ధికిగల అవకాశాలను పరిశీలించి, 1947—48 లో 7,325 యంత్రపరికరాలను ఉత్పత్తి చేయగా, ఏటా 20 శాతంచొప్పున ఉత్పత్తిని పెంచుతూ 1953 మార్చినాటికి దీనిని ద్విగుణీకృతం చేయాలని, ఒక లక్ష్యం నిర్దేశించింది. కాని తర్వాత వ్యాపార పరిస్థితులలో కొన్ని మార్పులు రావటంవల్ల, విభజనానంతరం దేశంలో ఈ రకం పరికరాలకు గిరాకీ కొంత తగ్గడంవల్ల ఈ లక్ష్యాలను సవరించవలసి వచ్చింది. 1952—53 నాటికి సున్నితమైన యంత్ర పరికరాలు, భారీయంత్రపరికరాలు కాక ఇతరరకాల యంత్రపరికరాలను 6 లక్షల రూ. విలువచేసేవాటిని 2,170 వరకు ఉత్పత్తి చేయాలని, 1955—56 నాటికి ఉత్పత్తిని 100 లక్షల రూ. చేసే 3300 యంత్రపరికరాలకు పెంచాలని, తొలి ప్రణాళికలో నిర్దేశించారు. పరిశ్రమల విషయంలో తొలి ప్రణాళిక లక్ష్యం దేశంలో ఇదివరకున్న పరిశ్రమలను పటిష్ఠపరచి భవిష్యదభివృద్ధికి పునాదివేయడమే గనుక, యంత్రపరికరాల ఉత్పత్తి 1955—56వరకు మితంగానే సాగుతూవచ్చింది.

హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ

ఇలాఉండగా ఆధునికమైన సున్నితమైన యంత్రపరికరాలను ఉత్పత్తి చేయడానికి బెంగుళూరువద్ద జలహళ్లిలో హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ స్థాపించారు. ఈ ఫ్యాక్టరీస్థాపనతో స్వతంత్ర భారతదేశం పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో ప్రధానఘట్టం ప్రారంభమైంది. ప్రభుత్వరంగంలోని భారీపరిశ్రమల అభివృద్ధి కార్యక్రమంలోకూడా దీనికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. హిందూస్థాన్ యంత్రపరికరాలఫ్యాక్టరీని నెలకొల్పడంవల్ల స్వదేశంలో సున్నితమైన యంత్ర పరికరాలు ఉత్పత్తి అయి విదేశీ ద్రవ్యం ఆదా అవడమేగాక, యంత్రోత్పాదకపరిశ్రమను స్థాపించి దానిని నిర్వహించడానికి ఎన్నివిధాల ఎంతగా కృషి చేయాల్సింది మనకు స్పష్టంగా తెలిసివచ్చింది. ఇతరపరిశ్రమల నిర్వహణతీరు వేరు. ఈ పరిశ్రమ నిర్వహణతీరు వేరు. ద్వితీయ ప్రణాళికలో నిర్మించదలచిన కొత్త యంత్రపరికరాల ఫ్యాక్టరీలకు ఈయంత్ర పరికరాలఫ్యాక్టరీ ఒక్కటే మాతృక వంటిది.

1951 నుంచీ దేశంలో యంత్రపరికరాల పరిశ్రమ ప్రగతికి, హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ ప్రగతికి అవినాభావసంబంధం ఏర్పడిపోయింది. ఈ ఫ్యాక్టరీని స్థాపించడంలో అనుకోకుండా కొంత జాప్యం జరిగినా, 1956 మే నుంచి ఇదిచేసిన కృషిచూస్తే, ఈ యంత్రాగారం తన ఉనికిని అన్నివిధాలా సార్థకపరుచుకొన్నదని చెప్పవచ్చును. ప్రభుత్వరంగంలో ఎటువంటి విధాననిర్ణేతలు పెట్టుకొన్న గాఢవిశ్వాసంకూడా సహేతుకమైనదేనని దీనివల్ల రుజువైంది. ప్రైవేటు కంపెనీలు అవలంబించే విధానాలను ప్రక్రియలను అవలంబించి, ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని అధికం చేయడమేకాక, యంత్ర పరికరాల అమ్మకం ధరను తగ్గించి, పరిమాణాన్ని క్రమంగా పెంచుకుంటూ వచ్చారు. రకరకాల సామగ్రిని ఉత్పత్తి చేయడం ప్రారంభించారు. షిఫ్టుపద్ధతిని ప్రవేశపెట్టారు. ప్రోత్సాహకబోనసులు ఇవ్వడం ప్రారంభించారు. ఫ్యాక్టరీని అభివృద్ధి పరచడానికి వ్యాపారాన్ని పెంచడానికి కృషిచేస్తున్నారు.

రెండో ప్రణాళికను ప్రారంభించిననాటి నుండి హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఇలా పెరుగుతూ వచ్చింది.

సంవత్సరం	ఉత్పత్తి అయిన పరికరాల సంఖ్య	ఉత్పత్తి విలువ (కో. రూ.)	[illegible] (కో. రూ.)
1956-57	1.35	0.47	1.08
1957-58	402	1.55	2.35
1958-59	552	2.00	3.04
1959-60	700	2.5	3.82

1956—57లో ఈ ఫ్యాక్టరీలో ఓక్లిస్టాన్ లేత్‌లుమాత్రమే తయారుచేయగా, 1957—58 లో అదనంగా 6 రకాల మిల్లింగు యంత్రాల ఉత్పత్తి ప్రారంభించారు. 1958—59 లో మరో 108 రకాల రేడియల్ డ్రిల్లు, 44 బాటిగ్నోల్స్ రకాల లేత్‌లు తయారుచేయడానికి ఉపక్రమించారు. అసలు ఇక్కడ ఉత్పత్తి మొదలుపెట్టినప్పటినుంచీకూడా విదేశీభాగాలను బహుకొద్దిగా మాత్రమే వాడుతూవచ్చారు. మొదటి సంవత్సరంలో స్వదేశీ విడిభాగాలు లేత్‌లలో 10 శాతం, రేడియల్ డ్రిల్లులలో 20 శాతం ఉపయోగించారు. ద్వితీయ సంవత్సరంలో మిల్లింగు యంత్రాలలో 20 శాతం విడిభాగాలు వాడారు.

నాణ్యమైన పోతకడ్డీలు మొదలైనవి సరసమైన ధరకు దొరకడం కష్టంగా ఉన్నందువల్ల, ఫ్యాక్టరీవద్ద 60 లక్షల రూ. ఖర్చుపెట్టి ఒక ఫౌండ్రీని స్థాపించారు. దీనితో ఉత్పత్తి అభివృద్ధికిగల ఒకపెద్ద ఆటంకం తీరిపోయింది.

హిందూస్థాన్ యంత్రపరికరాలఫ్యాక్టరీ అమ్మకంధరలను క్రమంగా ఇలా తగ్గించుకుంటూ వచ్చింది:—హిందూస్థాన్ లేత్—మొదట అమ్మినధర రు 30,000., 1957 జూన్ 1 వ ధర రు 3000 తగ్గించారు. 1958 జూన్ 1 వ మరో రు 3,500 తగ్గించారు. నం. 2 వెర్టికల్ మిల్లింగుయంత్రం మొదట అమ్మినధర రు. 40,500. 1958 జూన్ 1 వ ధర రు 1,500 తగ్గించారు. నం. 3 హారిజాంటల్ మిల్లింగు యంత్రం మొదట అమ్మినధర రు 55,500. 1958 జూన్ 1 వ ధర రు 2,000 తగ్గించారు.

హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ మొత్తం స్థిరాస్తుల విలువ 1956 మార్చిలో రు. 2.82 కోట్లనుంచి, 1959 మార్చి 31 వ రు 3.93 కోట్లకు పెరిగింది. గతంలో సాధించిన విజయాలను భవిష్యత్తులో ఏర్పడే గిరాకీని దృష్టిలో పెట్టుకుని ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని 1960—61లో 1000 యంత్రపరికరాలనుంచి తృతీయ ప్రణాళికలో తుది సంవత్సరంలో 2,000 కు పెంచడానికి కార్యక్రమం తయారుచేశారు.

గిరాకీ పెరుగుదల

ద్వితీయ ప్రణాళికా కాలంలో పరిశ్రమలు, గనులు, విద్యుత్తు, రవాణా మొదలైన వాటి అభివృద్ధికి బాగా కృషిజరగడంవల్ల, యంత్ర పరికరాలకు గిరాకీ బాగా పెరిగింది.

ఈ అవసరాలను తీర్చడానికి ఈ క్రింది విధంగా విదేశాలనుంచి యంత్రపరికరాలను దిగుమతి చేయవలసి వచ్చింది.

సంవత్సరం	యంత్రపరికరాలదిగుమతులు కోట్లరూపాయలలో
1954	3.86
1955	5.29
1956	8.37
1957	14.64
1958	15.31
1959 జనవరి,అక్టోబరు	8.56

భవిష్యత్కార్యక్రమం

గిరాకీ అమితంగా పెరగడంవల్ల విదేశద్రవ్యం కొరతగా ఉండడంవల్ల అనేకమంది ప్రైవేటు పారిశ్రామికులు యంత్ర పరికరాల ఉత్పత్తికి పూనుకున్నారు. తృతీయ ప్రణాళిక క్రింద ఈ పరిశ్రమను ఎలా అభివృద్ధిపరచాలి అనే విషయమై 1959 లో పరిశీలన ప్రారంభమైంది. 1965—66 నాటికి ఈ పరిశ్రమలో ఏటా రు 30 కోట్ల విలువగల యంత్ర పరికరాలను ఉత్పత్తి చేయడం అవసరం కాగలదని అంచనా వేశారు. ఈపరిశ్రమ అభివృద్ధిని ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో దీనికి సంబంధించిన కార్యక్రమాలను పరిశీలించి, స్వయంపోషకమైన పద్ధతిలో రకరకాల యంత్ర పరికరాలను తయారుచేసే ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి తగు పద్ధతులను సూచించగలందులకై ఒక సాంకేతిక నిపుణుల ప్రతినిధివర్గాన్ని త్వరలో నియమించాలని కొందరు భావిస్తున్నారు.

పారిశ్రామికాభివృద్ధినీ, ఆర్థికాభివృద్ధినీ సాధించడంతో యంత్రపరికరాలు వహించగల ప్రముఖపాత్రను అందరూ గుర్తించారు. ఈ పరిశ్రమలోకి ఇతోధికంగా ధనాన్నీ అంగబలాన్నీ మళ్లించవలసిన ఆవశ్యకతనుకూడా సర్వేసర్వత్ర గ్రహించారు. ఈ బాధ్యతను ప్రైవేటు పారిశ్రామికులూ ప్రభుత్వమూకూడా సంయుక్తంగా వహించవలసి ఉంటుంది. త్వరితగతిని తగు అభివృద్ధిని సాధించగలందులకై సమన్వితపద్ధతిలో కార్యక్రమాలను సాగించవలసి ఉంటుంది. ఇటువంటి సంయుక్త సమన్విత కృషిని సాధించడానికి వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖక్రిందపనిచేస్తున్న యంత్రపరికరాల అభివృద్ధి మండలి ఎంతైనా తోడ్పడగలదు.

('యోజన' సౌజన్యంతో)

(1) యుగోస్లావ్ సుహృద్భావ ప్రతినిధివర్గం న్యూఢిల్లీకి రాగానే తీసిన చిత్రం. (2) సోవియట్ సుహృద్భావ ప్రతినిధివర్గం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నప్పటి చిత్రం. (3) సుప్రీమ్ సోవియట్ కౌన్సిల్ అఫ్ నేషనాలిటీస్‌కు విదేశవ్యవహారాల కమిషన్ చైర్మన్ శ్రీ ముఖిటిడినోవ్ న్యూఢిల్లీలో ప్రధాని నెహ్రూతో కరచాలనం చేసినప్పటిచిత్రం. (4) పాకిస్తాన్ ఆర్థికమంత్రి, భారత ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ను న్యూఢిల్లీలో కలిసినప్పటి చిత్రం. (5) బ్రిటిష్ కామన్‌వెల్తు రిలేషన్సు స్టేట్ సెక్రటరీ న్యూఢిల్లీలో రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను కలిసినప్పటి చిత్రం.

బ్రిటన్‌లోని అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ సంస్థ అధ్యక్షుడు లార్డ్ చాండోస్, ఆయన సతీమణి ఢిల్లీ విచ్చేసిన సందర్భంలో భారత రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ కె. బి. మాథుర్ స్వాగతం చెప్పిన దృశ్యం

రాష్ట్రపతిచే విదేశ రాయబారులకు విందు

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా

న్యూఢిల్లీ, జనవరి 23:— రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ రాజధానిలోని విదేశాల రాయబారులకు రాష్ట్రపతి భవనంలో ఈరోజు విందు చేశారు.

ఇంటా— బయటా భారతదేశం సాధించిన విజయాలను అభినందిస్తూ ఈసందర్భాన ఫ్రెంచి రాయబారి ప్రసంగించారు. ఈయన దౌత్య ప్రతినిధుల 'డీన్.'

న్యూఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమంలో ఒక భాగంగా ఏటేటా ఇలా విందుజరుగుతూ వుంటుంది.



సముద్రాయానకు సరికొత్తగా చేర్చిన G.E.C. ఇది నిజంగా ప్రశస్తమైన రేడియో
7 వాల్వు 5 వేవ్ బ్యాండు మోడల్ బి సి 5746 ఎ సి మెయిన్సుకు
బి సి 6745 డి సి లేదా ఏ సి మెయిన్సుకు
ధర రు. 675
ఇతర నమూనాలుకూడా లభించును. నెలసరి వాయిదాలపై సైతం అమ్మబడును
ది వైర్‌లెస్ సేల్సు & సర్వీసు కంపెనీ,
1/11—ఎ, మౌంట్ రోడ్, మద్రాసు—2
ఫోన్ 86506. తంతి: "RADSALES"
బ్రాంచీలు 18-191, బెసెంటు రోడ్ గాంధీనగర్, విజయవాడ-2
చెర్రీరోడ్, మునిసిపల్ కార్యాలయం ఎదుట, సేలం.
28, గవర్నమెంటు హాస్పిటల్ రోడ్డు, వేలూరు

ప్రతి కట్టడపు పనికి
భవనాల నిర్మాణానికి
పరిశ్రమలకేమి
వంతెనల నిర్మాణానికి
ఎన్నుకొనదగిన సిమెంట్



డాల్మియా సిమెంట్
కట్టడాలకు గట్టితనం చేకూర్చుది
డాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్
డాల్మియాపురం (తిరుచిరాపల్లి)
DC.I 78

మద్రాసులో స్టాకిస్టులు.
గోవర్ధన్ సిమెంట్ ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్, 6, ఎగ్మూర్ హైరోడ్, మద్రాసు—8.
సత్యనారాయణ బ్రదర్స్, "మందార" 25, ఎడ్వర్డ్ ఇలియట్స్‌రోడ్, మైలాపూర్, మద్రాసు—4.
ఈశ్వరన్ ట్రేడర్స్, 109, నేతాజీబోస్‌రోడ్డు, మద్రాసు—1.
శ్రీ సి టి. సేతురామన్, పారంప్యూ, పెరంబూర్, మద్రాసు—11.
శ్రీ జి బి ఆదినారాయణ, 28, గోడౌన్‌వీధి, మద్రాసు—1.
ఎ. హెచ్ టావర్ అండ్ కంపెనీ, 4/153—ఎ, బ్రాడ్వే మద్రాసు—1.
మద్రాస్ సిమెంట్ మార్ట్, 11, సెంబుదాస్‌వీధి, మద్రాసు—1
వి ఎ ఎం రత్నం అండ్ బ్రదర్స్, హార్డ్‌వేర్ అండ్ పెయింట్ మర్చంట్సు, స్ట్రింగర్‌వీధి, మద్రాసు—3.
స్టీల్ అండ్ జనరల్ ట్రేడర్స్ 19, సెంబుదాస్ వీధి, మద్రాసు—1.
ఎస్ వి భాష్యం రెడ్డియార్, 18 మూకర్ నల్లముత్తు వీధి, మద్రాసు—1.



CPC PRODUCTS
PREMIER
ప్రెమీర్ ఎలెక్ట్రిక్ మోటార్సు
3 ఫేజ్ 1 నుంచి 20 హెచ్. పి.
సింగిల్ ఫేజ్ 1/2, 3/4 & 1 హా. ప.
స్టార్టర్సు అండ్ స్విచ్చీలు కూడ దొరుకును.
దేశ అభివృద్ధి కార్యక్రమంలో తనపాత్ర వహిస్తున్న జాతీయ పరిశ్రమ.
కోయంబత్తూరు ప్రెమీర్ కార్పొరేషన్ ప్రైవేట్ లి.
34, అవనాశి రోడ్డు, కోయంబత్తూరు-1.
PHONE 2630
GRAMS "PREMIERCO"

10 సంవత్సరాల విశిష్టమైన సేవ
విజయ్ సినె లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్,
ఫిలిం సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్,
ఆంకో స్టుడియోస్,
మజిద్ బ్రదర్సు,
ఫిలిం పరిశ్రమలో సేవచేయ గల ఈ పది మాకు తో కృతజ్ఞతా,

ద్వితీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

—:x:—

విద్యాభివృద్ధి

అభ్యుదయానికి మూలాధార మైనది విద్య. లక్షరాస్యుల శాతం మరీ అల్పమైన దేశంలో అభ్యుదయానికి, సౌభాగ్యానికి సత్వర విద్యాభివృద్ధి ముఖ్యావశ్యకము.

సర్వసాధారణ విద్యానిమిత్తం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మొట్టమొదట ఉద్దేశించింది రు 1043.13 లక్షలు. ఇది రు 825.14 లక్షలకు మార్చబడింది. ఈ ప్రణాళిక తొలి నాలుగు సంవత్సరాలలో రు 626.87 లక్షలు వ్యయం చేయబడుతుంది. మిగిలిన 198.27 లక్షలు 1960—61లో వినియోగించబడతాయి. అయినా పూర్తిగా లక్ష్యం సాధించే నిమిత్తం ఆఖరి సంవత్సరంలో రు 250.00 లక్షలు కేటాయించడానికి ఉద్దేశింపబడింది.

ఈ కార్యక్రమం క్రింద ప్రణాళిక సంవత్సరాల అంతంలో మొత్తం 2795 ఏక పాఠశాలలకు 2864 ఉన్నా, 132 మిడిల్ పాఠశాలలకు 474న్నా, 30 ఉన్నత పాఠశాలలకు 322 న్నా 500 జూనియర్ బేసిక్ స్కూళ్లకు 397 న్నా 1959—60 లోగా ప్రారంభింప బడతాయి.

ఈ కార్యక్రమ అవసరాలు నెరవడానికి పరిపాలన దృష్ట్యా కావలసిన అవసరాలను గమనించి రు0.92 లక్షల వ్యయంతో అదనపు సిబ్బంది నియామకానికి యిదివరకే తలపెట్టబడింది.

సాంకేతిక విద్యాభివృద్ధి నిమిత్తం ప్లానులో వివిధ స్కీముల క్రింద రు 205.73 లక్షలు కేటాయింప బడింది. ఇందుకుగాను ప్లాను నాలుగవ సంవత్సరం అంతంలో మొత్తం రు 187.86 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది. 1960—61 సంవత్సరానికి సాలీనా ప్లానులో రు. 62.00 లక్షలు ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమం క్రింద లక్ష్యంగా పెట్టుకున్న మూడు ఇంజనీరింగు కాలేజీలకు ఒకటిన్నీ, పన్నెండు పాలిటెక్నిక్కులకు తొమ్మిదిన్నీ మొదటి నాలుగు సంవత్సరాలలో నెలకొల్ప బడ్డాయి. మిగతా అయిదు 1960—61 లో పూర్తి కాగలవని ఆశింపబడుతున్నది.

పంచవర్ష ప్రణాళికలో లక్ష్యంగా పెట్టుకున్న 1320 మంది ఇంజనీరింగు పట్టభద్రులలో 830 మందిన్నీ, 5110 మంది డిప్లమో హోల్డర్లకు 3650 మందిన్నీ నాలుగవ సంవత్సరం అంతానికి సిద్ధం కాగలరు.

తొలి నాలుగు సంవత్సరాలలో మెడికల్ కాలేజీల, అనుబంధంగా చేర్చబడిన టీచింగు యూనిట్ల విషయంలో అభివృద్ధి కార్యక్రమం నిరాఘాటంగా కొనసాగింది. అయితే ఉక్కు కొరతవల్ల భవన నిర్మాణముల కార్యక్రమం కొంతవరకు తగ్గుముఖం పట్టింది. ఈ సంస్థలలో సాలీనా విద్యార్థి ప్రవేశములు 290 నుంచి 530కు పెరిగినవి. ఒక్కొక్క దానిలో 100 మందిని చేర్చుకునేట్టు ప్రయివేటు మేనేజిమెంటు క్రింద యింకను రెండు మెడికల్ కాలేజీలు నెలకొల్పడానికి సౌకర్యములు కల్పింప బడ్డాయి. హైదరాబాదు కొత్త ఉస్మానియా మెడికల్ కాలేజి నిర్మాణము చురుకుగా జరుగుతున్నది.

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ

అభివృద్ధి ప్రణాళికల సంబంధించి బల్వంతరాయ్ మెహతా సంఘ నివేదికలోని ముఖ్య సిఫారసులలో ఒకటైన పంచాయత్ రాజ్య స్కీమును అమలు పరచడంలో తొలిరాష్ట్రం కావటం ఆంధ్రప్రదేశ్ ముందంజ వేసిన ఘనత సంపాదించింది. ప్లానుస్కీముల నిర్మాణము, అమలు చేబట్టడానికి, 1959 నవంబరు డిశంబరు నెలలో చట్టరీత్యా పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తులు ఆంధ్రస్టేటులో అవతరించినవి.

ఒక్కొక్క జిల్లా డెవలప్‌మెంటు బ్లాకులుగా విభజింప బడింది. ఒక్కొక్క బ్లాకుకు సగటున సుమారు అరవై గ్రామాలు ఉంటవి. అన్ని 235 బ్లాకులకు పంచాయత్ సమితులు కలవు. ఇవి బ్లాకుస్థాయిలో ప్రజల సంస్థలు. ఒక బ్లాకులో అన్ని పంచాయతీల ప్రెసిడెంట్లు పంచాయత్ సమితి సభ్యులుగా ఉంటారు. వారు ఒక మహిళను, షెడ్యూల్డు కులాలనుంచి ఒక ప్రతినిధిని, షెడ్యూల్డు జాతులనుంచి ఒక ప్రతినిధిని కోఆపరేటివ్ సొసైటీ నుంచి ఒక సభ్యుని, పరిపాలన, ప్రజాహిత జీవనం, గ్రామాభివృద్ధిలేక సాంఘిక సేవలో అనుభవమున్న యిద్దరిని (వీరిలో ఒకరు మహిళ అయి వుండవలెను) కోఆప్టు చేసుకుంటారు.

ఇపుడు ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 235 పంచాయత్ సమితులున్నవి. ఇవి పూర్తిగా బ్లాకు పరిపాలనా నిర్వహణను వహిస్తవి. ...టిలో ముఖ్యంగా (1) సమాజ వికాస క్రమం (2) గవర్నమెంటు నార్మల్ ...శము,

(1) సి. డి. ఫండ్సు (2) పంచాయత్ సమితులకు బదిలీచేయబడిన నార్మల్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటుల సమితులకు సంబంధించిన ఫండ్సు (3) పంచాయత్ సమితులకు బదిలీ చేయబడిన అన్ని ఎలిమెంటరీ, జూనియర్ బేసిక్ స్కూల్సుకు సంబంధించిన ప్రాథమిక విద్యానిధులు (4) 1959—60 ప్రస్తుతం సాలీనుంచి, గ్రాండు రివిజన్లోనుంచి ఒక్కొక్క పంచాయతీ సమితికి, నిత జనాభా లెక్కలననుసరించి పంచాయత్ సమితి జనసంఖ్యలో అంకు 25 న. పై వంతున యివ్వవలెను ఖర్చు మేహరు రు 65 లక్షలు ఉంటుందని అంచనా వేయబడింది. ఈ సంవత్సరంలో పంచాయతీ సమితులకు రు 19, 50, 365 మంజూరు చేయబడింది.

(5) ఆంధ్రలో ఇప్పుడు డిస్ట్రిక్టుబోర్డులకు యివ్వబడుతున్న లైసెన్సు రుసుములు టోల్ పరిహారం నష్టం క్రింద, కమ్యూనికేషన్సు క్రింద, ప్రతి పంచాయత్ సమితికి, జనసంఖ్యలో అంకు 30 న. పై వంతున మంజూరు చేయడానికికూడా నిర్ణయింప బడింది. దీనికి సాలీనా రు 78 లక్షలు ఖర్చుకాగలదని అంచనా వేయబడింది. ఈ సంవత్సరంలో కేవలం రహదారుల నిమిత్తం వ్యయంపరిచే నిమిత్తం రు 23 లక్షలు యివ్వడానికి ఉద్దేశింపబడింది.

(6) ఆంధ్రలో ఇప్పుడు డిస్ట్రిక్టుబోర్డులచే [illegible]తున్న స్టాంపు డ్యూటీమీద సర్చార్జి, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు సరి సమానంగా పంచుకొనవలెను.

(7) ఇప్పుడు డిస్ట్రిక్టు బోర్డులకు చెల్లించబడుతున్న ల్యాండు సెస్సు, లోకల్ సెస్సు, పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తులు సరి సమానంగా పంచుకొనవలెను.

డిస్ట్రిక్టు స్థాయిలో ఇప్పుడు స్టేటులో ఒక్కొక్క జిల్లాకు ఒకజిల్లా పరిషత్ వంతున 20 పరిషత్తులు కలవు. అనధికార సభ్యులలో నుంచి పరిషత్ సభ్యులచే ఒక చేర్మన్, వైస్ చేర్మన్ ఎన్నుకోబడ్డారు.

జిల్లా పరిషత్తుకు జిల్లా పరిషత్తుల ఆయా విషయాలకు సంబంధించిన గ్రూపులకు ఒక్కొక్కటి వంతున అయిదు స్థాయీ సంఘాలు ఉంటవి. ఒక్కొక్క కమిటీ సభ్యులు కొద్దిమంది కో ఆప్టెడ్ మెంబర్లతో పరిషత్ సభ్యులలో నుంచి ఎన్నుకొనబడతారు. పరిషత్ ప్రతిస్థాయి లేదా స్టాండింగుకమిటీకి జిల్లా కలెక్టర్ ఎక్స్—అఫిషియో మెంబరుగాను, చైర్మన్‌గాను ఉంటారు. పనులు, స్కీములు, గ్రాంట్సు — ఇన్ — ఎయిడ్ మంజూరు చేయడానికి స్టాండింగు కమిటీలకు స్వతంత్రాధికారం ఉంటుంది.

జిల్లా పరిషత్తుల నిర్మాణం కారణంగా పాత డిస్ట్రిక్టు బోర్డులు రద్దు చేయబడినవి. వాటి పనులు, సిబ్బంది, ఆస్తులు, అప్పులు, పంచాయత్ సమితులకు జిల్లా పరిషత్తులకు బదిలీ చేయబడతాయి. స్థూలంగా చూస్తే, ప్రాథమిక విద్య, రహదారులు, వైద్య, ప్రజారోగ్య శాఖలకు సంబంధించిన పనులు సమితులకు, సెకండరీ ఎడ్యుకేషనుకు సంబంధించిన పనులు పరిషత్తులకు బదిలీ చేయబడినవి.

ప్రజల మూడు సంస్థలు అనగా పంచాయత్, పంచాయత్ సమితి, జిల్లా పరిషత్ ప్రజల అభీష్టాన్ని వ్యక్తపరచి, వారి శక్తి సామర్థ్యాలు అభివృద్ధి కార్యకలాపాలకు కేంద్రీకరింప బడతాయి. ఈ విధంగా అవి స్టేట్ లెజిస్లేచర్, పార్లమెంటు అనే ఉపరికట్టడాలకు అండగా వుండి, ప్రజాస్వామ్యానికి మూడు స్తంభాలుగ వ్యవహరిస్తవి.

వ్యవసాయాభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం. ఈ రాష్ట్రం ప్రజలలో నూటికి 82 మంది వ్యవసాయంమీదనే జీవిస్తున్నారు. అందువల్ల వ్యవసాయ రంగంలో సర్వతోముఖంగా అభివృద్ధి జరిగే నిమిత్తం ద్వితీయ ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యత యివ్వబడింది.

వ్యవసాయ ఉత్పత్తికి, మైనర్ యిరిగేషనుకు, భూమి అభివృద్ధికి, భూసార రక్షణకు, గిడ్డంగి కార్పొరేషనుకు సంబంధించిన వివిధ స్కీముల నిమిత్తం రెండవ ప్రణాళికలో రు 461.19 లక్షలు వ్యయం చేయడానికి ఏర్పాటు చేయబడింది. 1960—61 సంవత్సరానికి రు 295.77 లక్షలు ఏర్పాటు చేయబడింది.

రెండవ ప్రణాళికలో లక్ష్యించిన 447 విత్తనాల ఫారములు సాధింపబడతాయి. తొలినాలుగు సంవత్సరాలలో 447 విత్తనాల స్టోరులలో 1959—60 లోగా 381 సిద్ధం కాగలవు. 375 ట్రాక్టర్లను పంపకం చేయడానికి రెండవ ప్రణాళికలో ఉద్దేశింపబడింది. నాలుగవ సంవత్సరాంతంలోగా 160 ట్రాక్టర్లు/ సప్లయి ...బడతాయి.

...స్కీముల క్రింద, ప్లాను 1060 ఆయిల్ యిం...న్నను, 710 ఎత ...మోటార్లన్ను, ...ంచిన 912 ...70 బావు ...సంవత్స... అభి... సంవ... ...యి. ...లో ...ండవ ...గామి ...కు ...కు ...31 ...ప ...ంది:

పొమ్మవరంలో వరికుప్పల దగ్ధం

రు. 4500 లు నష్టంవచ్చినట్లు వార్త

యిలమంచిలి, జనవరి 23 — ఇక్కడ 8 మైళ్ళ దూరానగల పొమ్మవరం గ్రామంలో యీ నెల 20 న అర్థరాత్రి శింగంశెట్టి కొండబ్బాయి అను నాతనని వరికుప్పలను కాల్చివేసినట్లు, రు. 4500 నష్టంసంభవించినట్లు, ఇందువిషయమై దర్యాప్తు జరుగుతున్నట్లు తెలియుచున్నది. (వ. వి.)

రాజమండ్రి సంక్రాంతి ఆటల ఫలితాలు

రాజమండ్రి, జనవరి 20:— సంక్రాంతిపండుగ సందర్భంగా రాజమండ్రిలో యువజనసంఘం జనవరి ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానసందర్భంగా ఈ నెల 18న జరిగిన బహిరంగసభకు డాక్టరు ఎ. బి. నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ రాజకీయ ప్రమేయం లేకుండా యువజను లందరూ క్రీడారంగంలో ప్రావీణ్యత సంపాదించా లన్నారు. శ్రీయుతులు బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి, శ్రీకాకోళపు సత్యానందం, లొల్లుగు లక్ష్మణరావుగార్లు ప్రసంగిస్తూ క్రీడలు కేవలం శరీరదార్ఢ్యాన్ని పెంపొందించుటకేగాక, అవి వినోదాన్ని, మనోవికాసాన్ని, ఐకమత్యాన్ని అభివృద్ధిపరుస్తాయని చెప్పారు. పోటీలలో గెలుపొందిన ఈ క్రిందివారికి డాక్టరు కె. రుక్మిణీబాయి బహుమతిప్రదానం చేశారు.

చెడుగుడు :— మృత్యుంజయ టీము,
బాడ్మింటన్ సైన్సు :— వై. జింగసన్ (కంబాలపేట)
బాడ్మింటన్ డబుల్సు—వాగింటి (బదర్స్)
వాలీబాల్ :— నాళం గంగరాజు టీము,
రింగ్ టెన్నిస్ డబుల్సు :— ఎస్. బాలకృష్ణ అండ్ అప్పారావ్,
రింగు టెన్నిస్ సింగిల్సు :— ఎస్. బాలకృష్ణ,
కేరం డబుల్స్ :— టి. సుబ్బారావు (బదర్స్),
కేరమ్ సింగిల్స్ :— ఎం. రామమోహనరావ్,
స్పోర్ట్సు:—
సైకిల్‌స్లీడ్ :— గొందేశి గురుమూర్తి రెడ్డి (అల్‌కట్ తోట),
సైకిల్ స్లోరేస్ :— ఆర్. అప్పారావు, (కొత్తపేట),
100 గజాల పరుగు :— ఎల్. పుల్లయ్య, (రంగ్రేజపేట),
1 మైల్ రేస్ :— జయరాం,
త్రాడులాగుట:— పొట్టిశ్రీరాములు మెమోరియల్ క్లబ్, తువ్వలావ.
సంచిపరుగు :— టి. ఎం. ప్రసాద్.
మ్యూజికల్‌చైర్ :— లక్ష్మీనూరి అప్పారావ్.
ముక్కాలిపరుగు :— ఎల్. పుల్లయ్య అండ్ పార్టనర్.

బహుమతి ప్రదానం అనంతరం యువజన సంఘ కార్యదర్శి శ్రీ కె. వీరభద్రస్వామి వందన సమర్పణ గావించారు.

కనుమూరులో చెడుగుడు పోటీలు

కనుమూరు, జనవరి 20— కృష్ణా జిల్లా, కనుమూరు గ్రామంలో శోభనాద్రి ద్వితీయ స్మారక దినోత్సవ సందర్భాన జనవరి 11 నుంచి 14 వరకు చెడుగుడు పోటీలు నిర్వహింపబడినవి.

కొడాలి కోటేశ్వరరావుగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరుపబడినది.

సీనియర్సు విన్నర్సు — గురు శిష్యులు — కాటూరు. సీనియర్సు రన్నర్సు :— వై. వి. కె. మెమోరియల్ టీమ్ — కనుమూరు. జూనియర్సు విన్నర్సు :— శోభనాచలపతి మెమోరియల్—కనుమూరు. జూనియర్సు రన్నర్సు:— కిసాన్ క్లబ్ — జమీగొల్వేపల్లి. వారలకు కోటేశ్వరరావుగారిచే రజతపాత్రలు బహూకరింపబడినవి.

ప్రభుత్వ సిబ్బంది తన బాధ్యతలను గుర్తించాలి

—:x:—

లఘు పరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మణ్ అభిభాషణ

"భారతదేశంలో ప్రభుత్వోద్యోగులు గురుతమ బాధ్యతలను వహించాలి. దైనందిన విధులను నిర్వహిస్తూ ఈ అదనపు బాధ్యతలను వహించాలి. కోటానుకోట్ల భారతీయులు నిరక్షరాస్యులు. మీరు వారికి మంచి సలహా ఇస్తారని ఆశిస్తారు. వారి ఆశలకు తగినటుల మీరు నడుచుకోవాలి" అని లఘుపరిశ్రమలమంత్రి శ్రీ కె. లక్ష్మణ్ వక్కాణించారు.

హైదరాబాద్, జనవరి 24 — భారత రాష్ట్రాల ప్రభుత్వోద్యోగుల సమావేశ సందర్భంలో గోష్ఠి జరిగింది. ఈ గోష్ఠికి శ్రీ లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఆధునిక ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ సిబ్బంది ప్రముఖపాత్ర వహించాలని ఈ గోష్ఠిలో నొక్కివక్కాణించారు.

"మంత్రులు వస్తారు. మంత్రులు తొలగిపోతారు. కాని ప్రభుత్వోద్యోగులు మాత్రం వుంటూనేవుంటారు. ప్రభుత్వోద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించనిచో ప్రజాస్వామ్యానికే దెబ్బతగులుతుంది. ప్రజాస్వామ్యపరిపాలన దెబ్బతినాలని మీలో ఎవ్వరూ కోరరని నేను విశ్వసిస్తున్నాను" అని లఘుపరిశ్రమల మంత్రి వివరించారు.

తగిన జీతభత్యాలకు, నౌకరీ షరతులకు ప్రభుత్వోద్యోగులు పోరాటం సాగించేందుకు హక్కు కలదనీ, అయితే జనసామాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని తమ హక్కులకోసం పోరాడాలనీ యథార్థానికి జనసామాన్యానికి, ప్రభుత్వోద్యోగులకున్న సౌకర్యాలు కూడా లేవనీ, సమాజంలో ప్రభుత్వోద్యోగులు ఒక ప్రత్యేక వర్గమని భావించకూడదనీ శ్రీ లక్ష్మణ్ వివరంగా చెప్పారు.

శ్రీ గోపాలరావు ఎక్బోటే గోష్ఠిలో పాల్గొన్నారు. నేటి భారతదేశ ప్రభుత్వోద్యోగం అవసరాలను గురించి శాస్త్రీయ పరిశోధన జరపాలన్నారు. కేంద్రప్రభుత్వ వ్యవహారాలలోనూ, రాష్ట్రప్రభుత్వ వ్యవహారాలలోను చాలా వ్యత్యాసాలున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఈ వ్యత్యాసాలు త్వరలో తొలగిపోవాలన్నారు.

స్వాతంత్ర్యం రాకముందు ప్రభుత్వోద్యోగుల దృక్పథంలో మార్పురావటం అవసరమని శ్రీ ఎక్బోటే చెప్పారు. రాజకీయంగా తటస్థభావం వహించి ప్రభుత్వోద్యోగులు తమ సమస్యలను స్వతంత్ర దృక్పథంతో పరిష్కరించుకోవాలని ఉద్బోధించారు. దీనినిబట్టి ప్రభుత్వోద్యోగులకు అసలు రాజకీయ ఆలోచనలే వుండకూడదని అర్థం చేసుకోకూడదన్నారు.

శ్రీ ఆంజనేయశాస్త్రి వర్ధంతి

తెనాలి, జనవరి 22 :— కీ. శే. బ్రహ్మర్షి, శ్రీ యిలపర్తి ఆంజనేయశాస్త్రి వర్ధంతి తెనాలిలోని వారి సంస్కృత పాఠశాలలో 14 వ తేదీన జరిగినది. ఉదయము శ్రీ శాస్త్రి చిత్రపటమునకు వేదోక్తంగా పూజా పురస్కారాలు జరిగినవి.

సాయంకాలం సభకు ఆ పాఠశాలాధ్యాపకులు శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు అధ్యక్షత వహించారు. పాఠశాల విద్యార్థులు వేదమంత్రాలతో భగవత్ప్రార్థన చేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ కఠోపనిషత్తు చెప్పినట్లు శ్రీ శాస్త్రిగారు అపునర్భవ చక్షువులై అంతరాత్మావలోకనం చేసికొనుటకే జీవితకాలమునంతా వెచ్చించిన ధీరులనీ, వారు ఇంద్రియారాములు కాక ఆత్మారాములై ప్రకాశించి, దానికి తగినట్లే ఇహపర సాధకమయిన సంస్కృతవిద్యను ప్రోత్సహించుటకై తమ గృహారామ క్షేత్రాది సర్వస్వము సంస్కృత పాఠశాలకే సర్వస్వదక్షిణగా సమర్పించిన మహా త్యాగధనులని" నుడివారు.

శ్రీ ఆంజనేయశాస్త్రి జీవిత విశేషాలనుగూర్చి పాఠశాలాభివృద్ధి మార్గములను గూర్చి, శ్రీ దురిసేటి వెంకట రామాచార్యులు, రాచకుళ్ల చెంచయ్య, అత్తలూరి వీరభద్రాచార్యులు, గుంటిమెడ విశ్వనాథశాస్త్రి, కోమ్మూరు వెంకటరత్నశాస్త్రి, పామర్తి నాగభూషణశర్మ, వోపర్తి కోటేశ్వరశర్మ, పొతకమూరి సుబ్రహ్మణ్యం మున్నగు ప్రముఖులు ముచ్చటించారు. బొంబాయి విశ్వసంస్కృత పరిషత్తు ప్రారంభపరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు శ్రీ దురిసేటి వెంకట రామాచార్యుల యోగ్యతాపత్రాల నొసంగారు. పాలకవర్గ కార్యదర్శి శ్రీ కొండూరు నాగాచార్యులు వందన సమర్పణతో సభ ముగిసింది.

బాస్కెట్‌బాల్ పోటీలు

గుంటూరు, జనవరి 19 :— ఆరవ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 15 నుంచి 17 వరకు హిందూకాలేజీ ఆవరణలో జరిగినవి. ఈ పోటీలలో విజయనగరం, కాకినాడ, ఏలూరు, నెల్లూరు, విజయవాడ, గుంటూరు నుంచి మొత్తము 20 టీములు పాల్గొన్నవి. శ్రీయుతులు పి. ఎస్. ఎన్. మూర్తి, పి. వేణుగోపాల్ గారలు రిఫరీలుగా వ్యవహరించారు.

సైనల్సు (పెద్దలు): బ్యాస్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్, గుంటూరువారు, యూత్‌లీగ్ గుంటూరు వారిని ఓడించారు.

గౌరవ కార్యదర్శి శ్రీ పి. వేణుగోపాల్ పోటీలను ప్రారంభోత్సవం గావించారు.

రాష్ట్ర ఆటగాడు శ్రీ వెంకటేశ్వర్లు 43 పాయింట్లు పొందారు.

పిల్లలు: యూత్‌లీగ్ క్లబ్‌వారు, ఎమెచ్యూర్ ఎథ్లెటిక్ అసోసియేషన్, గుంటూరువారిని ఓడించారు.

బహుమతి ప్రదానోత్సవం జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి.పొన్నయ్య అధ్యక్షతన జరిగింది. వారి సతీమణి శ్రీమతి సెల్వరాణి పొన్నయ్య విజయం పొందిన వారికి బహుమతులను అందజేశారు.

శ్రీ వై. బాలకృష్ణమూర్తి స్వాగత వచనాలు పలికారు. రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. వేణుగోపాల్, సంఘ కార్యకలాపాలను వివరించారు. హిందూకాలేజి ఫిజికల్ డైరక్టరు శ్రీ జి. వి. నరసింహారావు, వందన సమర్పణ గావించారు.

శ్రీ దాసాంజనేయ బాలభక్త సమాజం

విజయవాడ, జనవరి 24 :— మల్లికార్జునపేట శంకరమఠంలో శ్రీ కొంపల్లి దుర్గయ్యగారి అధ్యక్షతను జరిగిన శ్రీ దాసాంజనేయ బాలభక్త సమాజం ఎన్నికల సభలో కార్యకర్తలను అభినందిస్తూ ఇటీవల శ్రీ పీశ్యా వెంకటరత్నకవి మాట్లాడారు. పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వాడ్రాతి పోతన్నగారు యీ సమాజ సహాయ కార్యదర్శి శ్రీ బుద్ధారాములుగారి సంఘ సేవను కొనియాడుతూ యీ సమాజము పట్టణ యువజన కాంగ్రెస్ అనుబంధసంస్థగా కొనసాగించిన ప్రజాహిత కార్యక్రమాలను పేర్కొని 27 సంవత్సరములనుండి యీ సంస్థను జయప్రదముగా నిర్వహించినపెద్దల నభినందించారు. ఈ క్రిందికార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకొనబడింది.

అధ్యక్షుడు: శ్రీ కొంపల్లి దుర్గయ్య గారు ప్రధానకార్యదర్శి: శ్రీ దంగేటి వెంకటేశ్వర్లు, సహాయకార్యదర్శులు: శ్రీ పాలపురసెట్టి వెంకటేశ్వరరావు, శ్రీ మొప్పిడి అప్పారావుగార్లు, ఉపాధ్యక్షులు: శ్రీ బుద్ధాజగన్నాథంగారు, కోశాధికారి: మాడెంవెంకటేశ్వర్లుగారు, చీఫ్ ఆర్గనైజరు: శ్రీకొంపల్లిఅప్పలనర్సయ్య గారు, ఆర్గనైజర్లు: శ్రీ పిరుగుడు కొండలరావు, కర్రి తాతారావుగార్లు. కార్యవర్గసభ్యులు: శ్రీ సంపరసనకయ్యగారు, కొర్లపాటి వెంకటేశ్వరరావుగారు, శ్రీ గుర్రాల దుర్గారావు, సూరావఝ్ఝల నరసింహమూర్తి, శ్రీ రావుల భద్రయ్య, శ్రీ వంగిమూడి సత్యనారాయణ, శ్రీ రాపాటి ఆంజనేయులు కార్య సైదారావు, గండికోట రామచంద్రరావు గారు, వాడా నారాయణరావు గారలు. సలహాసంఘం: శ్రీ గెద్దా మల్లికార్జునరావు, శ్రీ గుండు వెంకటేశ్వరరావు, శ్రీ ఇనుకుర్తి గడ్డియ్య శ్రీ ఆపారావులు, శ్రీ కొరపల్లి శ్రీరామమూర్తి.

విజయవాడలో రిపబ్లిక్ కార్యక్రమాలు

రిపబ్లిక్ దినోత్సవం నాడు ఉదయం 9 గంటలనుండి ఆయుర్వేద పరిషత్ కార్యాలయము పతాకవందనం జరుగుతుందని శ్రీ కం. విష్ణువర్ధనరావు వ్రాస్తున్నారు.

శ్రీ పాలపురసెట్టి వెంకటేశ్వరరావు, వంగమూడి సత్యనారాయణ, దంగేటి వెంకటేశ్వర్లు, సంపరసనకయ్య, కొర్లపాటి వెంకటేశ్వర్లుగారలు కార్యవర్గమును అభినందిస్తూ తమ తమ సలహాలను వివరించారు.

శ్రీ బెవాన్ ఆరోగ్యం

"ఆలాగేవుం"దని ప్రకటన

లేబర్‌పార్టీ ఉప నాయకుడు శ్రీ అనెరిన్ బెవాన్ (62) పరిస్థితి "అలాగేవుంది" అని నేడు ప్రకటన జరిగింది.

"శ్రీ బెవాన్ పరిస్థితి నిన్నటిలాగేవుందని" ట్రాన్స్‌పోర్ట్‌హౌస్ నుంచి విడుదల అయిన ప్రకటన తెలియజేస్తున్నది.

ఆయన పరిస్థితిలో నిన్న వచ్చిన కొద్దిపాటి అభివృద్ధి అలాగే వుందనికూడా ఈ ప్రకటన తెలియ జేస్తున్నది.

నెమలి మార్కు పుగాకు

తయారుచేసినవారు :
జగన్నాధ్ దలిప్ సింహ జైసావాల్
నయాబాన్స్, ఢిల్లీ.

మేలైన సిగరెట్టు

ఒక సిగరెట్టు తృప్తిని, కమ్మదనమును యివ్వాలంటే,
ఒక సిగరెట్టు ఆహ్లాదమైన వాసనను, రుచిని కలిగివుండాలంటే,
ఒక సిగరెట్టు ధారాళమైన పొగ యిచ్చేదిగా వుండాలంటే,
ఆ సిగరెట్టులోని పొగాకు సమమైన పదును కలిగి వుండాలి.
అటువంటి సిగరెట్టు విల్సన్ బర్కిలి —
పదునైన సిగరెట్టు

బలమునకు
ఉత్సాహమునకు
ఆనందమునకు
మరలయవ్వన సౌఖ్యమునకు

మీరు యవ్వన జీవితపు సౌఖ్యమును అనుభవించలేక విసుగుచెందారా. అయితే, మీ ఆశలు నెరవేర్చుకొనలేక, వృద్ధాప్య లక్షణములను కలిగియున్నారా. నేడే మీ కెమిస్టు వద్దకు వెళ్ళి వై-టాబ్స్ (VITABS) కొనండి. ఆధునిక జ్ఞానములతో తయారైన యీ బిళ్ళలను సేవించినచో మీ ఉత్సాహము మరల కలిగియుండగలదు. మీ కెమిస్టు వద్ద నేడే వై-టాబ్స్ (VITABS) కొనండి.



కొత్త
రీసా
పాపులర్
మాడల్ P 59-8

* 6 వాల్వు ఏ. సి. ఆల్ వేవ్ మాడల్
* పికప్ అండ్ ఎక్స్ట్రా లౌడ్‌స్పీకర్ కనెక్షన్లు పాలిష్డ్ వుడన్ కాబినెట్
* ఫ్లడ్ లిట్ డయల్
* ట్రాపికలైజ్డ్ భాగములు
* ఒక యేడు పూచీ.

రీసా రేడియో షో-రూమ్
"మ్యూసీమ్యూజికల్"

ఫోన్. 84380 | P. B. No. 3755 3/16, మౌంట్‌రోడ్, మద్రాసు—2. | తంతి. "ASSEMBLER"

మా ఖాతాదారులందరికీ రిపబ్లిక్ దిన అభినందనలు



మీ కుట్టు పనులన్నీ హీరా కుట్టు మెషినులో మాత్రమే చేసుకోనండి.

అమ్మకం తర్వాత గ్యారంటీ సర్వీసు
పూర్తి వివరములకు వ్రాయండి.
LYALLPUR MECHANICAL WORKS (Regd.),
Shahpur Road, Ludhiana.



SIM-SIM

సిం-సిం

దొంగలకు అలవికాని కప్పుతాళం

ప్రత్యేక డబుల్ లాకింగ్ ఏర్పాటు!
దృఢమైనది, గట్టిది!!
మాస్టర్ తాళపు చెవికికూడ అలవికాదు!!!
అతుకులులేని, తుప్పుపట్టని తాళం!!!!



ఓరియంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్
13 ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఓఖ్లా, న్యూఢిల్లీ.
అన్ని ముఖ్య కేంద్రాలలో రిజనల్ స్టాకిస్టుల నియామకమునకు దిగువవారికి వ్రాయండి.
దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
అమూర్ ఏజన్సీస్, 2 మల్లిపెరుమాళ్ వీధి, మద్రాసు-1.

DEGREE COURSES

Our Classes Commence from 5—2—1960.
Without College Attendance! No Age Limit!! No Second Language! Join at once!

1. Poona-B.A. & B.Com.-1961.
Private Candidates Inter. Passed are allowed.

2. Poona-Pre-Degree -'61
Private Candidates S. S. L. C. or Matric or S. S. C. Passed are allowed.

3 Gwalior-I.A. & I.Com.-'61
Private Candidates S. S. L. C. or Matric or S. S. C. Passed are allowed.

4 Banaras Matric.-'61.
Private Candidates are allowed. No. Previous study required

5 M. Sc. & Homoepaths-'60.
No Previous Study-Private Candidates allowed

The above are statutory Universities.
Guarantee Certificates Will Be Issued.
EFFICIENT POSTAL TUITION! VERY LOW FEES!!
Lessons will be sent thrice a month by post.
Popular & Efficient Institute In The World.
OUR HEAD OFFICE & BRANCH OFFICES:—
Rishinandiyam, Madras, Nagercoil, Ceylon, Malaya & S. Africa.
For full particulars please apply with 15 N.P. stamps
Sri Murugan Tutorial Institute
(Estd. 21-3-1952 Govt. Regd. No. 3072.)
మద్రాసు బ్రాంచి: పో. బా. 392 మద్రాసు—2.

— మోటార్లకు —
ఎక్టర్ రేడియో అండ్ సౌండ్ కార్పొరేషన్
(ప్రొప్రైటర్లు: పైండా విశ్వనాథం అండ్ బ్రదర్స్).
(Founded in 1946) కాకినాడ.
(గ్రామ్స్)—విక్టోరేడియో. ఫోన్—240.
మావద్ద అన్ని స్పెషాలిటీలను, క్రాంప్టన్, జి. ఇ. పి. మోటార్లు, విజయా, డి. పి. ఎస్. నీటి పంపులు అన్ని రంజాలలో రెడీగా సరుకు దొరకును.
గవర్నమెంటువారి లోను పద్ధతులు అంగీకరింపబడును.
ఎలక్ట్రిక్ సామాన్లు, పంకాలు, బుష్ రేడియోలు, ఎక్సైడు బ్యాటరీలుకూడ దొరకును.

యుగోస్లావియా ఇండియా వాణిజ్యపు ఒడంబడిక

శ్రీ లాలోవిక్ సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 23—

యుగోస్లావియా వాణిజ్య ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎం. లాలోవిక్ నేడిక్కడ మాట్లాడుతూ తన దేశానికి, ఇండియాకు మధ్య ఈ వారంలో జరిగిన వాణిజ్య, పరపతి ఒడంబడికలపట్ల సంతృప్తిని ప్రకటించారు. ఇక్కడ నుంచి కరాచీ బయలుదేరి వెళ్ళబోయే ముందు విమానాశ్రయంలో మాట్లాడుతూ రూపాయలలో చెల్లింపులు జరిపే పద్ధతి ఫలితంగా ఉభయదేశాలు అధికస్థాయిని సమస్థితితో వాణిజ్యాన్ని జరుపుకోడానికి అవకాశాలు కలిగినవని ఆయన అన్నారు.

ఇటీవల కుదుర్చుకొన్న ఒడంబడికలు ఇరుపైపులగల అవకాశాలకు తగినట్టివి కావని, తమ ఆర్థిక సంబంధాలను పెంపొందించుకొనడానికి ఉభయదేశాలు ప్రయత్నించాలని ఆయన పేర్కొన్నారు.

ఈ ఒడంబడికల ప్రకారం పెట్టుబడి వస్తువులను దిగుమతి చేసుకొనేనిమిత్తం, సాంకేతిక సహాయాన్ని పొందేనిమిత్తం ఇండియాకు 40 మిలియన్ డాలర్ల పరపతి సౌకర్యాలను కల్పించడానికి యుగోస్లేవియా సంసిద్ధతను ప్రకటించింది.

దీర్ఘకాలిక సహకారానికి చేసుకొనదగు ఏర్పాట్లకు తుదిరూపమిచ్చే నిమిత్తం ఈ సంవత్సరం మధ్యలో భారతప్రతినిధివర్గం తమ దేశాన్ని సందర్శించగలదని ఆయన వెల్లడించారు.

లోక్‌సభ స్పీకరుకు స్వతంత్రపార్టీ దరఖాస్తు

ప్రతిపక్షంగా గుర్తింపవలసిందని

హైదరాబాద్, జనవరి 23:—

లోక్‌సభలో స్వతంత్ర పార్టీని ప్రతిపక్షంగా గుర్తింపవలసిందని ఒకదరఖాస్తు తనకుచేరిందని శ్రీ అనంతశయనం అయ్యంగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇక్కడ విద్యార్థుల సమావేశంలో చెప్పారు.

లోక్‌సభ దృష్టిలోనే స్వతంత్రపార్టీ మంచిదో కాదో చెప్పవలసి ఉంటుందని ఒక ప్రశ్నకు శ్రీ అయ్యంగారు సమాధానమిచ్చారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యములో ఏ ఒక్కరైనా ఒకపార్టీని ఏర్పాటుచేయవచ్చు నన్నారు. దేశానికిసేవచేయాలనే సదుద్దేశంతో ఎన్ని నూతనపక్షాలు వెలసినా మంచిదే నన్నారు. బలీయమైన ప్రతిపక్షం ప్రజాస్వామ్యంలో ఎల్లప్పుడూ అవసరమే నన్నారు.

జనసంఘ మహాసభ

తీర్మానాల ఆమోదం

రఘునాథనగర్, జనవరి 24—

'ఆర్థిక విధానాలు', 'అంతర్జాతీయ వ్యవహారాలు' విషయమై జనవరి 21, 22 తేదీలలో తమ కార్యవర్గం ఆమోదించిన రెండు తీర్మానాలు నేడు జనసంఘం విషయ నిర్ణయసభలో ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

శ్రీ పీతాంబరదాస్ అధ్యక్షత క్రింద ఈ సమావేశం పై తీర్మానాలపై రెండుగంటలసేపు చర్చించింది.

'ఆర్థిక విధానాలు' తీర్మానాన్ని కర్ణాటక ప్రదేశ జనసంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటరావు ప్రతిపాదించారు. రాజస్థాన్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ బారాన్‌సింగు బలపర్చారు.

'అంతర్జాతీయ వ్యవహారాల' విషయమై ఆమోదించబడిన తీర్మానాన్ని ప్రాంతీయ జనసంఘం కార్యదర్శి శ్రీ బల్‌రాజ మదోక్ ప్రతిపాదించారు. ఉత్తరప్రదేశ్ విధానసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ యాదవేంద్ర దత్తు దూబే బలపర్చారు.

స్వతంత్రపార్టీ నిర్మాత శ్రీ సి. రాజగోపాలాచారి నేడు భారతీయ జనసంఘ మహాసభ సందర్భంలో ఒక సందేశం పంపించారు. ఆ సందేశంలో ఇలా వుంది: "వ్యక్తిస్వాతంత్ర్య పరిరక్షణలో మా కాంగ్రెస్‌సంస్థ విధానాలను వ్యతిరేకించటంలో మాతో సహాయాన్ని అందిస్తున్న మీకు నా శుభాభినందనలు. మనం మన సమిష్టిప్రయోజన సాఫల్యతకోసం కలిసిపనిచేదాం" నేడు మాజీ అధ్యక్షుని, ఎన్నుకొనబడిన నూతన అధ్యక్షుని శోభాయమానంగా అలంకరించబడిన గుర్రపుబగ్గీలో పూరేగించిన సందర్భంలో నాలుగువేలమంది ప్రతినిధులతోపాటు పదివేలమంది ప్రజలు పాల్గొన్నారు.

నూతనఅధ్యక్షుడు శ్రీ పీతాంబర్‌దాస్ పవిత్ర నదీతోయాలు నింపబడిన ఘటానికి పూజచేయటంతో మహాసభ నేటిసాయంత్రం ప్రారంభమైంది.

జనసంఘం ప్రజాస్వామిక విధానాలలో విశ్వాసముంచి పనిచేస్తున్నదని, కీర్తిశేషుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆదర్శాల కనుగుణ్యంగా వ్యవహరిస్తున్నదని ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ నారాయణ్‌దాస్ భాటియా ప్రతినిధులకూ, సదస్యులకూ స్వాగతమిస్తూ అన్నారు. చైనా దురాక్రమణను ప్రస్తావిస్తూ భారతీయులందరూ ధైర్యసాహసాలతో ఆ క్లిష్టపరిస్థితిని ఎదుర్కోవలసిన తరుణమాసన్నమైనదని శ్రీ భాటియా అన్నారు.

మాజీ అధ్యక్షుని ప్రసంగంతో విషయనిర్ణయసభ సమావేశం ప్రారంభమయింది.

నేతాజీ జన్మదినోత్సవంనాడు అధికారాన్ని స్వీకరించటం తన కెంతో ఆనందాన్ని సమకూరుస్తున్నదని నూతనాధ్యక్షుడు శ్రీపీతాంబరదాస్ అన్నారు. "మీరు రక్తం దానం చెయ్యండి. నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అన్న నేతాజీ నినాదాన్ని ప్రస్తావిస్తూ, స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం నేడు మరల ఆ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనే నిమిత్తం రక్తంధారపోయవలసిన తరుణమాసన్నమైనదని ఆయన అన్నారు.

సాంప్రదాయకానుగుణ్యంగా ఒక పెద్దచమురు దీపం సభావేదికవద్ద వుంచబడింది.

పంజాబులోని జనసంఘం నాయకుడు కెప్టెన్ కేశవచంద్రం ఉదయం పతాకోత్సవం జరిపారు.

సోవియట్ రష్యా అధ్యక్షుడు శ్రీ వొరోషిలోవ్ 20 న న్యూఢిల్లీకి రాగానే, విమానాశ్రయంలో గౌరవ వందనాన్ని స్వీకరించినప్పటి చిత్రం.

ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం

101 మందిపై నేరాల బహిరంగ విచారణ
నవంబర్‌లో జరగగలదని హోంశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 24 —

వచ్చే నవంబర్ నెలలో 101 మంది అవినీతిపరులైన ప్రభుత్వోద్యోగులపై కేసులవిచారణ బహిరంగంగా జరగగలదనీ, వారిలో 27 మంది గెజెటెడ్ ఆఫీసర్‌లు వున్నారనీ కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చెందిన ప్రత్యేకపోలీస్‌విభాగం—వారి మాసవారీ నివేదిక తెలియ జేస్తున్నది.

27 మంది గెజెటెడ్ ఆఫీసర్‌ల వివరాలు ఈ క్రిందివిధంగా వున్నాయి. రైల్వేలు—5 గురు, భిలాయ్ ఉక్కు కర్మాగారం—4 గురు, మిలటరీ—4 గురు, వాణిజ్య మంత్రిత్వశాఖ—ఇద్దరు, పరిశ్రమల మంత్రిత్వశాఖ—ఇద్దరు, హోం మంత్రిత్వశాఖ—ఒకరు, ఉక్కు గనులు ఇంధనాల మంత్రిత్వ శాఖ— ఒకరు, కలకత్తా పోర్టు— ఒకరు, ఢిల్లీ పురపాలక సంఘం—ఒకరు, కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ—ఇద్దరు.

లంచగొండితనం, మోసం, నమ్మకద్రోహం చేశారన్న అంశాలపై ప్రాథమిక పరిశీలనలు పూర్తి అయి 15 మంది నాన్ గెజెటెడ్ ఆఫీసర్‌ల మీద నేరారోపణ చేయడం పూర్తి అయింది.

తరచు లంచాలు పుచ్చుకునే సెంట్రల్ ఎక్సైజు ఇన్‌స్పెక్టర్‌మీద, రికార్డులు అకౌంట్లు తారుమారు చేసిన ఇద్దరు సబ్‌పోస్టుమాస్టర్ల మీద కేసులు బనాయించడం జరిగింది.

95 మంది ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన 36 కేసుల వివరాలు వారివారి ప్రభుత్వ శాఖల దృష్టికి తేబడ్డాయి.

2 సంవత్సరాలలో, అంతకు కొద్దితక్కువగానో కఠిన వరకం శిక్షలు 12 మంది ప్రభుత్వోద్యోగులకు విధించడం జరిగింది.

దిగుమతి లైసెన్సు మంజూరి చేసే సందర్భంలో ఒక కారును లంచంగాస్వీకరించిన ఎగుమతి దిగుమతుల కంట్రోలర్‌కు ఒక సంవత్సరం కఠిన వరకం విధించబడింది. ఒక కేసులో ఈశాన్య రైల్వేకు చెందిన ఒక ఉద్యోగికి రెండుసంవత్సరాల కఠినవరకం విధించబడింది. ఆ ఉద్యోగి 50 రూపాయల లంచంతీసుకుంటూండగా పట్టుబడ్డాడు.

36 మంది ఉద్యోగులమీద వారివారి ప్రభుత్వశాఖలు చర్యలు తీసుకొన్నాయి. ఒక గెజెటెడ్ ఆఫీసర్‌నుఉద్యోగంనుంచితొలగించారు. మరొకరి ఉద్యోగహోదా తగ్గించివేయబడింది. ఒకరు రాజీనామా పత్రాన్ని సమర్పించగా అంగీకరించబడింది, ఇంకొకరిని నిర్బంధంలో వుంచారు. మరొకరిని ఉద్యోగానికి అనర్హుల్నిచేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

నాన్ గెజెటెడ్ ఉద్యోగులలో ఇద్దరిని డిస్మిస్ చేశారు. ఐదుగురిని ఉద్యోగంనుంచి తొలగించివేశారు. 14 మందికిజీతాలలో ఉద్యోగహోదాలో తగ్గించివేయబడ్డారు, 11 మందికి ఇతరమైన శిక్షలు విధించడం జరిగింది.

'ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేను'

అశక్తతకు విచారాన్ని తెలుపుతూ శ్రీ బల్వంతరాయ్ మెహతా ప్రకటన

అలెప్పీ, జనవరి 23:—

విధ్వంసకరశక్తులకూ, దుష్టశక్తులకూ వ్యతిరేకంగా జరుగుతున్న మహత్తరపోరాటంలో తాను పాల్గొనలేకపోతున్నాననీ, ఆ పోరాటం విజయవంతమై, కేరళరాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలని భగవంతుని ప్రార్థిస్తున్నాననీ, విన్నటి కారుప్రమాదంలో గాయాలుతగిలి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న శ్రీ బల్వంతరాయ్‌మెహతా నేడొక ప్రకటన చేశారు.

మాజీ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ఢేబర్ కేరళ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు బల్వంతరాయ్ మెహతాను ఆసుపత్రిలో చూచి వచ్చారు.

ఢిల్లీలో కళాకారులతో ప్రధాని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, జనవరి 23—

భారతరాజధానిలో జరుగుతున్న జానపద నృత్య కళోత్సవంలో, సాంస్కృతిక ప్రదర్శనాలలో పాల్గొనడానికి దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి ఇక్కడికి వచ్చి టాకటోరా గార్డెన్స్‌లో బస చేస్తున్న దాదాపు 600 మంది జానపద కళాకారులతో ప్రధాని శ్రీ నెహ్రూ నేటి సాయంకాలం ఒక గంటసేపు ఉల్లాసంగా గడిపారు. శ్రీ నెహ్రూ సంతోషంతో శిబిరం చుట్టూ తిరిగి ప్రతి దళాన్నీ కలుసుకున్నారు.

కరాచీ, లండన్ మధ్య రేడియో టెలిగ్రాఫ్ సంబంధాలు

శక్తివంతమైన కేంద్రం నిర్మిస్తారట

కరాచీ, జనవరి 23—

కరాచీ పట్టణానికి ఉత్తరంగా 35 మైళ్ల దూరంలో 'ఘారో' అనే ప్రాంతంవద్ద కరాచీ నగరాన్ని లండన్‌తోకలిపే అత్యంతశక్తివంతమైన ఒక రేడియో టెలిఫోన్, రేడియో టెలిగ్రాఫ్ కేంద్రం ఒకటి నిర్మింపబడనున్నది.

'సెంటో' అభివృద్ధి పథకం క్రింద బ్రిటిష్ ప్రభుత్వం దీనికి 80 వేల పౌండ్లవరకు సహాయం చేయటానికి అంగీకరించినది. ఇదేమాదిరి తూర్పు పాకిస్తాన్‌లో ఢక్కా నగరాన్ని లండన్‌తోపాటు టెహరాన్, అంకారా నగరాలతో కలిపే రేడియో టెలిగ్రాఫ్ కేంద్రం కూడా మరొకదాన్ని నిర్మిస్తారు.

టెహరాన్, అంకారా నగరాలలో నిర్మించబడిన ఇటువంటి కేంద్రాలు అప్పుడే పని ప్రారంభించినట్లు కూడ తెలుస్తున్నది.

కటక్‌లో నేతాజీ జన్మదినోత్సవం

కటక్, జనవరి 23:—

నేతాజీ జన్మస్థానమైన కటక్‌లో నేడు ఆయన 64 వ జన్మదినోత్సవం జరుప బడింది. నేతాజీ జయంతి సంఘం ఈ ఉత్సవాలను ఏర్పాటుచేసింది. స్కూలు పిల్లలు, భారతజాతీయ సైన్యంలో పనిచేసినవారు పాల్గొన్న ప్రభాత భేరీలతో ఉత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి.

నేతాజీ సహచరుడైన శ్రీ అతుల్‌బిహారీ నేటి ఉదయం నేతాజీ జన్మించిన జానకీనాథ్ భవనం వద్ద ఎనిమిదిగంటలకు పతాకోత్సవం జరిపారు. నేతాజీ జన్మించినకాలం 12—15 నిముషములకు బాణాసంచా కాల్చబడింది. నేతాజీకి 63 వసంతాలు గడిచాయని సూచించటానికిగాను ఆయన జన్మించిన గదిలో 63 మట్టి ప్రమిదలు వెలిగించ బడ్డాయి.

బొంబాయిలో

బొంబాయి, జనవరి 23:—

నేతాజీ 64వ జన్మదినోత్సవం సందర్భంగా నేడు ఏర్పాటుచేయ బడిన బ్రహ్మాండమైన బహిరంగసభలో బొంబాయి గవర్నర్, బొంబాయి మేయర్ నేతాజీకి నివాళు లర్పించారు.

నేతాజీ దేశానికి చేసిన సేవను భారతీయులు విస్మరించలేరనీ, ఆయన జీవితం భారతీయులను ఉత్తేజపరచగలదనీ, సాహసంతో ముందడుగువేయుటాన్నీ, క్రమశిక్షణనూ నేతాజీ వాంఛించేవారనీ బొంబాయి గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ్ అన్నారు.

భారతీయ స్వాతంత్ర్యసిద్ధికి కారకులైన మేటినాయకులలో నేతాజీ ఒకరని సమావేశానికి అధ్యక్షత వహించిన బొంబాయి మేయర్ శ్రీ టి. బోరేల్ అన్నారు.

యువకులకు సైనిక శిక్షణ నివ్వాలనే అంశానికి నేతాజీ అధికప్రాముఖ్యతను యిచ్చేవారనీ, భారత చైనా సరిహద్దు వివాదం దృష్ట్యా యీ నేతాజీ బోధనను భారతీయులు మరువరాదనీ, సుభాస్ చంద్రబోస్ అనుజుడు శ్రీ శైలేశ్‌బోస్ అన్నారు.

నేతాజీ స్మృతిచిహ్నన్ని నిర్మించే నిమిత్తం నిధిని ప్రోగుచేయుటానికి ఏర్పడిన కార్యసంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. వి. దొండే నేతాజీ జీవితచరిత్రను సంగ్రహంగా వివరించి చెప్పారు.

బొంబాయిలో సోవియట్ అధ్యక్షుని కార్యక్రమం

27 వ తేదీన ఆగమనం

బొంబాయి, జనవరి 23:—

సోవియట్‌రష్యా అధ్యక్షుడు వొరోషిలోవ్ రెండురోజుల పర్యటనకుగాను సపరివారంగా న్యూఢిల్లీనుంచి ఈ నెల 27 వ తేదీన బొంబాయికి చేరుకుంటారు. సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ కోజ్లోవ్, సుప్రీం సోవియట్ డిప్యూటి శ్రీమతి ఫరుత్సేవా, వొరోషిలోవ్‌లు బొంబాయి రాజభవన్‌లో అతిథులుగావుంటారు. వీరిముగ్గురికీ ప్రత్యేకమైన కార్యక్రమాలు సిద్ధపరుచబడినవని బొంబాయిలో వున్న సోవియట్‌రష్యారాయబార ప్రతినిధి నేడిక్కడ పత్రికాప్రతినిధులకు తెలియచేశారు.

ఈ నెల 27 వ తేదీన సోవియట్‌రష్యా అధ్యక్షునికి బొంబాయి శాంతాక్రుజ్ విమానాశ్రయం వద్ద స్వాగత మీయబడుతుంది. ఆదేరోజున శ్రీ వొరోషిలోవ్ నాగంవద్దనున్న కర్మాగారాన్ని హాకిన్‌సంస్థను సందర్శిస్తారు. ఆయన గౌరవార్థం బొంబాయి గవర్నరు విందు ఏర్పాటు చేస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఆ మర్నాడు సోవియట్‌అధ్యక్షుడు ట్రాంబేవద్దనున్న అణుశక్తికేంద్రాన్ని, పాలసరఫరా కేంద్రాన్ని సందర్శిస్తారు. ఆదేరోజున బొంబాయిపురపాలకసంఘంవారు ఆయనకు పౌరసన్మానం జరుపుతారు. నాటిరాత్రి భారత, సోవియట్‌సాంస్కృతికసంఘంవారు శ్రీ వొరోషిలోవ్ గౌరవార్థం విందు ఏర్పాటుచేస్తారు.

ఆమర్నాటి ఉదయం సోవియట్ అధ్యక్షుడు వొరోషిలోవ్ తనపరివారంతో బొంబాయినుంచి బెంగుళూరుకు ప్రత్యేకవిమానంలో బయలుదేరి వెడతారు.

ఆదాయపు పన్నుల మదింపు

శ్రీ త్యాగికమిటీ సిఫార్సుల పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 25:—

ఆదాయపుపన్నుల మదింపుకు తుది స్వరూపమీయడానికి భారతప్రభుత్వం కొన్ని నెలల క్రితం కావించిన నిర్ణయానుసారంగా తయారుకాబడిన ప్రభుత్వ పత్రం యిటీవల బెంగుళూరు కాంగ్రెసుమహాసభలో ప్రధానమంత్రివెలిబుచ్చిన అభిప్రాయాలదృష్ట్యా, ఇప్పుడు ప్రాధాన్యతవహించింది.

ప్రత్యక్షపన్నుల విధింపుకు సంబంధించిన ప్రతిపాదనపై త్యాగికమిటీపరిశీలనలో ఉండుటవల్ల వారిఅభిప్రాయం తెలుపుదేవరకూ ప్రభుత్వం తన నిర్ణయాన్ని అమలుజరుపకుండా వేచివుంది. ఇప్పుడిక త్యాగికమిటీకూడా ఆదే అభిప్రాయాన్ని కలిగివుండటంవల్ల, ప్రభుత్వం తన తొలినిర్ణయాన్ని అమలుపరచ నిశ్చయించింది. ఈ నిర్ణయాన్ని అమలుజరుపడానికి ఆదాయపు పన్నుల చట్టం సవరింపబడవచ్చును. ఈ సవరణ ఫిబ్రవరి 8 వ తేదీన జరుగబోయే పార్లమెంటు బడ్జెట్టు సమావేశంలో చర్చకు రావచ్చును.

ఈవిషయమై రెండు ప్రతిపాదనలు పరిశీలనలో కలవని చెప్పబడుతున్నది. ఆదాయపుపన్ను తుదిమదింపును ఏ పౌరుడైనా నామమాత్రమైన రుసుము చెల్లించి తెలుసుకోవచ్చును. దిగుమతుల ఎగుమతుల లైసెన్సులనుగురించి వాణిజ్యపరిశ్రమల శాఖామంత్రి అప్పుడప్పుడూ జారీచేస్తున్నరీతిగానే ఈఆదాయపు పన్నులనుగురించి అప్పుడప్పుడు జారీచేస్తున్న రీతిగానే యీ ఆదాయపు పన్నులను గురించి అప్పుడప్పుడు ప్రకటనలను జారీచేస్తువుంటారు.

ఆదాయపుపన్నుల ఎగవేతను అరికట్టడానికి త్యాగికమిటీకావించిన సిఫార్సులను ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తోంది. పన్నులను ఎగవేసేవారి పేర్లను ప్రకటించాలనిప్పుడు లెక్కలను యిచ్చేవారికి,పన్నులనెగవేసేవారికి జైలు మొదలగు కఠిన శిక్షలను విధించాలని త్యాగికమిటీ సిఫార్సుచేసింది.

జగ్గయ్యపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్

జగ్గయ్యపేట, జనవరి 23: —

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో, వర్తకసంఘాలన్నియు, సంయుక్తముగా శ్రీ కొప్పుల సదాశివమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై, "జగ్గయ్యపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్" అను ఏకైక సంస్థగా ఏర్పాటు గాబడి యీ దిగువ కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ గోనుగుంట్ల నాగేశ్వరరావు ఉపాధ్యక్షుడు: శ్రీరాం అప్పన్నగారు, సెక్రటరీ కలవకుంట్ల మల్లికార్జునరావుగారు, జాయింటు సెక్రటరీ నాగళ్ళ లక్ష్మీనరసింహరావు గారు, కార్యవర్గమువారు అన్నిసంఘములనుంచి ఆయా ప్రెసిడెంటు సెక్రటరీలను యిందులో అప్పు చేసుకొనుటకు తీర్మానించారు.

ఖమ్మంజిల్లా పరిషత్తు పనులు

కార్యదర్శి వివరణ

ఖమ్మంమెట్టు, జనవరి 21—

ఖమ్మం జిల్లా పరిషత్తు సెక్రటరీ శ్రీ ఎన్. వి. సుబ్బారావుగారు యీమధ్య హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ జిల్లాపరిషత్తుల కార్యదర్శుల గోష్ఠిలో జిల్లా పరిషత్తు అధికారంలోగల స్థానికాభివృద్ధి కార్యక్రమాలు ప్లానింగుకు సంబంధించిన కొన్ని పనులు జిల్లా కలెక్టరు పర్యవేక్షణ క్రిందకుబదలాయించుటకు నిర్ణయించారని, అదే మాదిరిగా జిల్లా పరిషత్తు అధీనంలోగల మాధ్యమిక,ఉన్నతపాఠశాలల సిబ్బందికి జీతాలు బట్వాడా చేయుటవగైరా పనులు జిల్లావిద్యాశాఖాధికారికి మార్చి 1960 వరకు అప్పగింపబడినవని తెలియజేశారు.

ఖమ్మం జిల్లా పరిషత్తులో డబ్బులేని కారణంగా రోడ్ల జిల్లా బోర్డుల పెండింగ్ కార్యక్రమాలు రద్దుచెయ్యబడినవని తెలిపారు. (మా.వి.)

గుంటూరులో శ్రీ రామ సప్తాహం ఏర్పాట్లు

గుంటూరు, జనవరి 24:—

ఏకాదశ శ్రీరామనామ సప్తాహము బృందావనక్షేత్రమునందు జనవరి 30 వ తేదీనుంచి ఫిబ్రవరి 5 వ తేదీ వరకు శ్రీ సీతారామనామ నగర సంకీర్తనసంఘం ఆధ్వర్యాన జరుపుటకు నిశ్చయించారు.

ఈ వారంరోజులు జరిగే ఉత్సవములలో నగర సంకీర్తన, అఖండ దీపారాధన, శ్రీరామ సహస్ర తులసీపూజ, ఆంజనేయస్వామికి ఆకుపూజ, సంఘ వార్షికోత్సవం, గోపూజలు, సత్యనారాయణవ్రతం, సీతా అమ్మవారికి ప్రత్యేకకుంకుమపూజ, శ్రీరామ పట్టాభిషేకం, [illegible] లింగార్చన, బిల్వపూజ, [illegible] పుష్పార్చన, హరికథలు, పురాణం, పాటకచ్చేరి, ఉపన్యాసములు, పూర్ణాహుతి మొదలయిన అనేక కార్యక్రమములు ఏర్పాటు చేయబడినాయి.

ఆఖరురోజున వికలాంగులకు అనేక సంస్థలు, వ్యక్తులు అన్నదానముచేయుచున్నారు. (మా.వి.)

సత్తెనపల్లిలో ఆచార్యభన్సాలీ

సత్తెనపల్లి, జనవరి 22:—

ఆంధ్రప్రదేశ్ హరిజనసేవకసంఘం తరఫున హరిజనోద్ధరణ ప్రచారం నిమిత్తం ఆచార్య భన్సాలీ చెరుకువాడ నరసింహం పంతులు, మురుకుట్ల వెంకటప్పయ్య, లంకపల్లి వెంకట్రామయ్య, పాండురంగ కుకుడే గార్లతో కలిసి ఇచటికి వచ్చారు. సాధుపమ్మ సేవాసదనంలోని ఉపాధ్యాయులు, బాలికలు, ప్రముఖులు ఘనస్వాగత మిచ్చారు. శ్రీ భన్సాలీ సేవాసదనంలోని వివిధ కార్యక్రమాలను తిలకించి శ్రీ సాధుపమ్మ [illegible] ఆతిథ్యం స్వీకరించారు. సేవాసదనంలో మహిళా సమావేశంలో శ్రీ భన్సాలీ అస్పృశ్యతా నివారణ, ఖాదీకుటీరపరిశ్రమలు, మద్యపాననిషేధ సేవాకార్యక్రమంలో మహిళా కర్తవ్యం గురించి ప్రబోధించారు. శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు [illegible] సిద్ధాంతాలకు, [illegible] వివరించారు. శ్రీ [illegible] హిందూ హైస్కూలులో స్థానిక హిందీ ప్రేమీ మండలి యేర్పాటుచేసిన సభకు శ్రీ చెరుకువాడ నరసింహం పంతులు అధ్యక్షత వహించారు. హిందీ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి శ్రీ భన్సాలీ యోగ్యతాపత్రము లిచ్చారు. సేవాసదనం ఆవరణలో విద్యార్థినులు, భరతనాట్యం, వీధిభాగవతం, అస్పృశ్యతా నివారణ సంబంధ ప్రహసనం బుర్రకథలు మొదలగు వైజ్ఞానిక ప్రదర్శనాలు ఇచ్చారు. శ్రీ ఆచార్య భన్సాలీ జీవితచరిత్రను శ్రీ [illegible] నరసింహారావుగారు వివరించారు. స్థానిక హరిజనులు తమ వాడలో నివేశనస్థలములు, మంచినీటి వసతి మొదలు సౌకర్యాలను ప్రభుత్వానికి సిఫార్సుచేయాలని శ్రీ భన్సాలీకి వినతిపత్రం సమర్పించారు, హరిజనవాడలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆచార్య భన్సాలీ, చెరుకువాడ నరసింహం పంతులు, లంకపల్లి వెంకట్రామయ్య,వావిలాల గోపాలకృష్ణయ్యగారలు హరిజనుల కర్తవ్యాలను గురించి ఉపన్యసించారు.

ఆచార్య భన్సాలీ పరివారంతోనూ, స్థానిక హరిజనులతోనూ శ్రీవేణుగోపాలస్వామివారి దేవాలయానికివెళ్ళి,పూజలు జరిపించి,తీర్థప్రసాదములు స్వీకరించి, అచట చేరిన ప్రజల నుద్దేశించి, అస్పృశ్యతా నివారణ ప్రాధాన్యం గురించి వివరించారు. హరిజనబాలికల హాస్టలులో శ్రీ సాధుపమ్మ యేర్పాటుచేసిన విందులో పాల్గొని సపరివారంగా వెళ్ళిపోయారు.

శీతనపల్లి గ్రంథాలయ వార్షికోత్సవం

శీతనపల్లి, జనవరి 20:—

కైకలూరు తాలూకా శీతనపల్లిలో శ్రీ సరస్వతి గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవం జరిగినది. శ్రీ సరస్వతీపూజ జరిగినది. శ్రీ కె. నారాయణరావు జాతీయపతాక ప్రతిష్ఠాపన జరిపారు. [illegible] ప్రాథమిక [illegible] బాల బాలికలు "వందేమాతరం", [illegible] సమాజం కోలాట ప్రదర్శనాలు జరిగినవి.

బహిరంగసభ శ్రీ కాజా రామమోహనరావు అధ్యక్షతను జరిగినది. శ్రీ నంబూరి వెంకట నరసింహరాజు (కైకలూరు [illegible] అధ్యక్షుడు), శ్రీ కె. నా[illegible] ఉపన్యసించారు. గ్రంథ[illegible] వేముంపల్లి వెంక[illegible] కమిటీ సభ్యుల గార్లు [illegible] వివరించి [illegible] వాలు తెల్ప[illegible] యువజన[illegible] "సెట్టు[illegible]" అనే నాట[illegible]

శ్రీకుక్క[illegible]

కాళ[illegible] గిరి స్వా[illegible] వార్షికో[illegible] ఉదయ[illegible] గీతాపారా[illegible] య్యానం, ర[illegible]

రేడియో

జనవరి 27, బుధవారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తెలుగులో వార్తలు, 7—15 బి. లక్ష్మీనారాయణ 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆంగ్లమున వార్తలు, 8—15 హిందీలోవార్తలు, 8—30 హిందూస్థానీ సంగీత పాఠము, మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే), 1—00 కె. అనంతరామారావు : వయొలిన్, 1—50 తెలుగులో వార్తలు, 2—00 హైదరాబాద్ బి వలె, 2—10 ఉర్దూలో వార్తలు, 2—20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు [illegible]తం 6—00 స్థానిక ప్రకటనలు 6—[illegible] ప్రాంతీయ వార్తలు, 6—15 [illegible] గాయకుడు (ఉర్దూ), 7—00 తెలుగులో వార్తలు, 7—15 అదాన్‌ప్రదాన్ (విభిన్న హిందీ రచయితలు : భారతేందు హరిశ్చంద్ర ప్రసంగము), 7—30 రేడియో వార్తావాహిని 7—40 వివిధ సంగీతం, 7—45 సుగమ సంగీత్, 8—00 మద్రాస్ వలె, 8—30 ఢిల్లీనుండి రిలే, 8—50 సుగమ్ సంగీత్ 9—00 ఆంగ్లమున వార్తలు, 9[illegible] ఉర్దూలో వార్తలు, 9—30 [illegible] రాజగురు : హిందూస్థానీ గాత్రసంగీతం (ఆహ్వా[illegible] (పెక్కుకుల సమక్షమున), 11—0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె 2—00 కె. అనంతరామా రావు : వయొలిన్, 2—20 బి. లక్ష్మీనాయుడు, 2—50 వాతావరణసూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, దీక్షాకంకణం రూపకము రచన: పింజమూరి శివరామారావు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—15 లలితసంగీత్ (విజయవాడనుండి రిలే), 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం 6—55 మంగళగానం, 7—00 ఆధిప్పాడల్‌గల్, 7—10 తమిళములోవార్తలు 7—30 టి. చౌడయ్య : వయొలిన్, 8—0 మధురగీతం, మధ్యాహ్నం 1—30 గానమంజరి 1—40 హిందీలో వార్తలు, 1—50 గీతమంజరి, 2—00 తమిళమున వార్తలు, [illegible]—35 [illegible] సంగీతం, 4—35 వాతావరణ సూచన, సాయంత్రం 6—30 స్వామిరాజు : గోటువాద్యం, 7—15 తమిళమున వార్తలు, 7—30 తిరుప్పావై 7—45 [illegible] ప్రసంగం, 8—00 వి. వంజుళం, 8—50 వాద్యసంగీతం, 9—0 ఎస్. ఎస్. కృష్ణస్వామి, 9—10 పదం, జావళీ, బృంద,ముక్క, 9—45 నాదస్వరం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం 6—55 మద్రాస్ ఎ వలె, 7—00 తెలుగులో వార్తలు, 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆంగ్లమున వార్తలు, 12—30 మద్రాస్ ఎవలె, 1—00 కదంబం, 1—30 ఆంగ్లములో వార్తలు 1—40 గాత్రసంగీతం, 1—50 తెలుగు వార్తలు, 2—00 లలిత సంగీతం, సాయంత్రం 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లము), 6—00 ఆంగ్లమున వార్తలు, 6—05 మద్రాస్ ఎవలె, 6—25 కదంబం, 7—00 తెలుగులో వార్తలు, 7—15 బృందగానం, 7—30 పంజాబ్ సింహము లాలాలజపతిరాయ్ ప్రసంగము, ఎ. వెన్నపుంటమ్మాకృష్ణారావు, 7—45 రాగవిశిష్టం : మణిరంగు, 8—00 విశ్వనాథగాయకుడు చారిత్రక నాటిక, రచన : రూపాబాయ్ మోతీలాల్, నిర్వహణ : ఉమ', 8—30 లాల్‌గుడి డి. హాలాస్యమ్, 9—00 ఆంగ్లమున వార్తలు, 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్య సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7—0 తెలుగులో వార్తలు, 7—15 హైదరాబాద్ వలె, 7—45 సంగీత శిక్షణ, 8—00 [illegible]



ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ సర్వసభ్యసమావేశం జనవరి 11, 12 తేదీలలో జరిగినప్పుడు హాజరైన సభ్యులు: (ముందువరస ఎడమనుండి) తుమ్మల సీతారామమూర్తి చౌదరి, శివశంకర స్వామి, కుప్పా ఆంజనేయశాస్త్రి, ఎమ్. ఏ. అబ్బాస్, నేలటూరి వెంకటరమణయ్య, దేవులపల్లి రామానుజరావు, తాపీ ధర్మారావు, అబ్బూరి రామకృష్ణరావు. విశ్వనాథ సత్యనారాయణ, బెజవాడ గోపాలరెడ్డి, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, గిడుగు సీతాపతి, పి. రామస్వామి నాయుడు, పూండ్లపట్టు శ్రీరాములురెడ్డి, గడియారం వెంకట శేషశాస్త్రి, విద్వాన్ విశ్వం, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, రాయప్రోలు సుబ్బారావుగారలు
వెనుక వరుస — ఎడమ కుడికి : వెంపరాల సూర్యనారాయణశాస్త్రి, డాక్టరు జె. వి. కృష్ణారావు, డాక్టరు బి. కృష్ణమూర్తి, సి. నారాయణరెడ్డి, నార్ల వెంకటేశ్వరరావు, కప్పగంతుల సత్యనారాయణ, వేమల సత్యనారాయణశాస్త్రి, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని, జమ్ములమడక మాధవరాయశర్మ, పెనుమత్స సత్యనారాయణరాజు, బోయి భీమన్న, ఆదిరాజు వీరభద్రరావుగారలు



ఇటీవల వైద్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు భీమవరం తాలూకా గర్గపురం (గొరగనమూడి) స్వామి జ్ఞానానందను దర్శించినప్పటి చిత్రం



ఆకివీడు పార్టీశాఖ ఫీల్డు ఏజంట్ల సమావేశపు ఛాయాచిత్రం

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలోని ఇండియన్ పెవిలియన్ విభాగంలో శ్రీ వొరోషిలోవ్, కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ పంజాబ్ రావ్ దేశముఖ్



రాజఘాట్ లో సోవియెట్ ప్రెసిడెంట్ వొరోషిలోవ్ గాంధీమహాత్ముని సమాధిపై గౌరవ పురస్సరంగా పుష్పదామమును వుంచుతున్నప్పటి ఫొటో

నేపాల్, ఇండియాల అభేద్యమైన మైత్రి

—:x:—

ఉభయదేశాల భావిభాగ్యోదయానికి అత్యవసరమని శ్రీ కొయిరాలా అభిభాషణ

న్యూ ఢిల్లీ, జనవరి 24 —

"హిమాలయాలు భారత, నేపాల్ దేశాల మధ్య మైత్రికి చిహ్నం. ఈ రెండు దేశాల ప్రజలు శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లేందుకు ఉభయదేశాల మధ్య అజేయము, అవిచ్ఛిన్నము, శాశ్వతమునైన, మైత్రీ పూర్వక సంబంధాలు నిరాఘాటంగా కొనసాగగలవని నా విశ్వాసం" అని నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాల నేటిరాత్రి యిక్కడ ఉద్ఘాటించారు.

జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు

ఢిల్లీలో రోరిక్ చిత్రకళాప్రదర్శనంలో చిత్రకారుడు రోరిక్ ప్రధాని నెహ్రూకు తాను రచించిన చిత్రాలను చూపి వివరిస్తున్న దృశ్యం

రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనడానికి పుదుచ్చేరి నుంచి వచ్చిన జానపద నృత్య నిపుణుల జట్టు ఢిల్లీలో టాల్కటోరా తోటలో రిహార్సల్సు చేస్తున్న దృశ్యాన్ని పై చిత్రంలో చూడవచ్చు

క్రుశ్చేవ్ ఉవాచ:

"సంగ్రామం సమష్టి ఆత్మహత్య"

—:x:—

సంపూర్ణ నిరాయుధీకరణకు సోవియెట్ ప్రధాని ఇష్టుడని బెల్జియన్ నాయకుని ప్రకటన

బ్రెసెల్సు, జనవరి 24.

యుద్ధమే సంభవిస్తే జర్మనినిగాని, బ్రిటన్‌నుగాని, ఫ్రాన్సును గాని నాశనంచేసేందుకు రష్యాకు ముప్పది అటంబాంబులు అవసరమౌతాయనీ, సోవియట్ సేనానులు క్రుశ్చేవ్‌కు తెలియజేసినట్లు, రష్యాను నాశనంజేసేందుకు పాశ్చాత్య రాజ్యాలకుకూడా తగిన సాధనా లున్నాయని సోవియట్ ప్రధాని తనకు తెలియునని వివరం చేస్తూ, అందుచేత యుద్ధం అందరికీ ఆత్మహత్యా సదృశమే కాగలదని తనకు చెప్పారని బెల్జియన్ నాయకుడు శ్రీ బారన్ పాత్ నేటి రాత్రి అన్నారు.

హైద్రాబాద్ ఫార్వర్డు మార్కెట్

హైద్రాబాద్, జనవరి 25:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	19.12
క్లోజింగ్	19.28
వేరుశనగనూనె ఏప్రిల్ కాంట్రాక్టు	
ఓపెనింగ్	19.53
క్లోజింగ్	19.68
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	73.00
ఆముదాలనూనె రెడీ	16.25
వేరుసెనగ రెడీ (పోల్డు)	70.00
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	74.00
వేరుసెనగరెడీ మద్రాసు	72.00
వేరుసెనగ నూనె రెడీ	19.12
వేరుసెనగ పిట్టు	25.00
అవిసె విత్తనాలు	55.00
ప్రత్తి విత్తనాలు	48.00
,, (లక్ష్మి)	43.00

హైద్రాబాద్ బులియన్ మార్కెట్

హైద్రాబాద్, జనవరి 25:—

వెండి	
ఓపెనింగ్	215—0—0
క్లోజింగ్	215—0—0
బంగారం	
ఓపెనింగ్	133—0—0
క్లోజింగ్	132—4—0

హైద్రాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 25:—

సన్న బియ్యం(పాతవి)	74.00	నుండి	88.00
,, (కొత్తవి)	65.00	నుండి	70.00
ముతకబియ్యం	60.00	నుండి	61.00
అక్కుళ్ల బియ్యం	59.50	నుండి	61.50
19 నెం. బియ్యం	60.00	నుండి	62.50
గోధుమ (బన్సీ)	85.00	నుండి	95.00
జవార్ (గుండు)	52.50	నుండి	55.00
జవార్ (బద్ద)	41.25	నుండి	42.50
జవార్ (పసుపు)	42.00	నుండి	44.00
పెసలు	45.00	నుండి	50.00
పెసరపప్పు			70.00
కందిపప్పు (చిన్నది)	66.00	నుండి	67.00
కందిపప్పు (పెద్దది)	80.00	నుండి	81.00
మినుములు	50.00	నుండి	53.06
మినపప్పు	70.00	నుండి	72.00
సెనగలు	40.00	నుండి	50.00
సెనగపప్పు	50.00	నుండి	55,00
బెల్లం	55.00	నుండి	68.00

ప్రొద్దుటూరులో హర్తాళ్

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, జనవరి 25—

అమ్మకం పన్ను సవరణ బిల్లుకు నిరసనగా హర్తాళ్ ఇక్కడ నిన్న ప్రారంభమైంది. హోటళ్లతో సహా, అన్ని వ్యాపార దుకాణాలు పూర్తిగా మూసివేశారు. రేపుకూడా హర్తాళ్ కొనసాగుతుందంటున్నారు. నిన్నపెద్ద ఊరేగింపు జరిగింది. శ్రీ ఆర్. సీతారామయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. అనేకమంది వర్తకులు, ప్రభుత్వం సంకల్పించిన సవరణ బిల్లును విమర్శిస్తూ ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని కోరారు. హర్తాళ్ శాంతియుతంగా, జయప్రదంగా జరిగింది.

తృతీయ ప్రణాళికకు రు 9,300 కోట్లు అంచనా

—:x:—

ప్రభుత్వ రంగానికి రు 7,000 కోట్లు, ప్రయివేటు రంగానికి రు 2,300 కోట్లు

న్యూ ఢిల్లీ, జనవరి 24 —

తృతీయ ప్రణాళికకు 9,300 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాలని ప్రణాళికా సంఘం నిర్ణయించవచ్చు. వివిధ పరిశీలక సంఘాలు చేసిన సూచనలను ఆధారం చేసుకుని, ప్రణాళికా సంఘం వివిధ రంగాలకు ఎంతఎంత మొత్తాన్ని కేటాయించాలనే విషయాన్నిగూర్చి ఆలోచిస్తుంది.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
64 పేజీలు 25 న. పై.
27-1-60 సంచికలో
గేయాలు
కొనకళ్ల వెంకటరత్నం; కీ. శే. అడవి బాపిరాజు; మోచర్ల రాజారామ్,
కథలు
రజని మండపాక రాజేశ్వరశాస్త్రి, పి. యస్. శాస్త్రి; అందే నారాయణస్వామి, పువ్వాడ రామారావు
వివిధ రచనలు
రాబోయేది, వేనవికాంగ్రెసుకు: కావడిచిందులు, మహాలు వార్తాలహరి: మార్నింగ్ షికార్ మల్లినాధపురాణం, కళాపూర్ణోదయం, ఉత్తరాలు: చిరునవ్వులు, ఊహాగానం, తిరుపతినిదర్శనాలు
సీరియల్స్
సహృదయులు (నవల), పంకజాక్షి (నాటకం)
ప్రమదావనం
నిలవపచ్చళ్లు, అన్నవరక్షేత్రం, జవాబులు.
సినిమాలు
నటరాజశేఖరుడు; శాంతినివాసం

తెలుగునాడు

మంగళగిరి

స్థానిక ఐ. ఎల్. టి. డి. కంపెనీవారు ఈ సంవత్సరం పొగాకు కొనుగోలు అపుడుచేసినట్లు యిచ్చటి గ్రేడింగుపనిఅపుడు వేయుదున్నట్లు, తెలియజేశారు. ఇందువల్ల సుమారు 700 మంది స్త్రీ, పురుష కూలీలకు పనిపోయి నిరుద్యోగులైనట్లు కార్మికులు చెప్పారు.

బి. ఐ. టి. నేషనల్ టుబాకో కంపెనీ,యితర కంపెనీలు మామూలుగా పనిచేయునని తెలుస్తున్నది. ఐ. ఎల్. టి. డి. వారు కొనుగోలు గ్రేడింగులు ప్రారంభించి, కార్మికులకు పనిచూపించునని కంపెనీ అధికారులను మండలి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ గోలి వీరాంజనేయులు కోరారు.

* * *

మంగళగిరి హిందీ ప్రేమీమండలి సమావేశం శ్రీ మల్లెల నరసింహమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. ఈదిగువవారిని కార్యనిర్వాహకవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ బి. నరసింహారెడ్డి, కార్యదర్శి: శ్రీ బి. హనుమంతరావు, ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఆర్. రామానుజాచార్యులు, సహాయకార్యదర్శి: శ్రీ ఎ. శటగోపాచార్యులు, కోశాధికారి: శ్రీ పొట్ల సుబ్రహ్మణ్యం గార్లు, మరి 10 మంది సభ్యులు. (మ. వి.)

మచిలీపట్టణం

మచిలీపట్నం శ్రీ సరస్వతీ కళాసమితి కార్యవర్గం సభ్యులు సమావేశమై ప్రముఖాంధ్రనటకులైన శ్రీ డి. వి. సుబ్బారావుగారి మృతికి తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ, వారిఆత్మకు శాంతి చేకూరుగాక యని ప్రార్థిస్తూ తీర్మానించారు.

మొగల్తూరు

మొగల్తూరు పంచాయితీసమితిసాధారణసమావేశం 23 వ జరిగింది. కీ. శే. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి మరణానికి సామభూతి తెలియజేశారు.

ఆత్రేయపురం

కొత్తపేట తలూకా ఆత్రేయపురం మండలి కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశములో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారు ఏకగ్రీవంగా ఎన్నుకో బడినందులకు 'సంజీవయ్య' గారికి శాసన సభ్యులకు మండలి కాంగ్రెస్ సభ్యులు ప్రజలు ధన్యవాదాలు తెలియ పరుస్తూ తీర్మానించారు.

నాగాయలంక

నాగాయలంక యూత్‌క్లబ్, లైబ్రరీ ఆవరణలో డా: కె. ఎ. పి. వి. ప్రసాదరావుగారి అధ్యక్షతన సభ జరిగింది. యూత్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీ పుప్పాల ప్రసాద్ చౌదరి సభికులకు స్వాగతం చెప్పారు. కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ తమ్మాబత్తుల లక్ష్మీనరసయ్యగారు, పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారు. గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు. శ్రీ మండవ శ్రీ రామమూర్తి,బి. ఎ. గారువందన సమర్పణ చేశారు. ఈసభను నిర్వహించుటకు కృషిసల్పిన శ్రీ మండవ గోపాలరావుగారు అభివందనీయులు.

* * *

జె యంస్‌పాన్ నాట్య కళా సమితి శ్రీపుప్పల ప్రసాద్ చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్ర నాటక రంగంలో 'హరిశ్చంద్ర' కుపన్నె తెచ్చిన, నటరాజ శేఖర శ్రీ డి. వి. సుబ్బారావు గారి ఆకాల మరణానికి తమ గాఢ సంతాపాన్ని వెలి బుచ్చారు.

విజయవాడ

విజయవాడ సైరంపేటలో ఆర్. సి. యం. స్కూలులో శ్రీ మేదర చింతయ్య అధ్యక్షతను హరిజనకాంగ్రెస్ సేవాదళ సమావేశం జరిగింది. శ్రీ అవుడాల పిచ్చియ్యగారు, శ్రీమేదర చిన్ని కోటయ్యగారు, శ్రీ దండాబత్తిన శ్రీనివాసరావు, గార్లు పేటలోని సేవాదళనిర్మాణ అవశ్యకతను వివరించారు. ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు శ్రీ మేసుమాక దేవదాసు కార్యదర్శి శ్రీ అవుడాల పిచ్చియ్యగారు, కోశాధికారి శ్రీజక్కి ఆనందరావుగారు,కార్యవర్గ సభ్యులు శ్రీమేదర చింతయ్యగారు,మేదర ముత్యాలయ్యగారు మేదర చినకోటయ్యగారు, దండాబత్తిన శ్రీనివాసరావుగారు, మేడికొండ గోపాలంగారు, శ్రీ జలమాల వీరయ్యగారు.

* * *

గత మాసం రోజులగా విజయవాడగాంధి నగరంలో ముదునూరువారి వీధిలో వేంచేసియున్న శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయఆవరణలో ప్రతి రోజూ రాత్రి8 గం. నుండి 10 గం.లవరకు సుప్రసిద్ధులగు హరికథా కేసరి బ్రహ్మశ్రీ నేతి లక్ష్మీ నారాయణ శాస్త్రి ప్రియ శిష్యులగు భరత కళా ప్రవీణ శ్రీ రావి రామచంద్రరావు భాగవతులుంగారిచే శ్రీరామభక్త సమాజ కన్వీనరు శ్రీముదునూరు కృష్ణ మూర్తిగారి ఆధ్వర్యమున శ్రీ నారాయణదాసుగారిచే రచింపబడిన శ్రీ పుత్సం పూర్ణ యథార్థ రామాయణ హరికథా కాలక్షేపం జరుగుచున్నది.

శ్రీ ఎమ్. ఎస్. చలంగారు సీతాకల్యాణం విభీషణ పట్టాభిషేకం, శ్రీ పాటిబండ్ల భద్రాచలంగారు పాదుకా పట్టాభిషేకం, శ్రీ గుంటూరు ఆంకదాసుగారు సుగ్రీవ పట్టాభిషేకంన్నూ జరిపారు. శ్రీ పాడిచేటి గోపాల కృష్ణమూర్తిగారు శ్రీరామముద్రతో కూడియున్న అంగుళికము, శ్రీ సూరెడ్డి సత్యనారాయణగారు చూడామణి ప్రధానమును, జరిపి తమకు గల భక్తి ప్రపత్తులను ప్రకటించారు.

ఈ కథాకాలక్షేప సందర్భంలో శ్రీయుతులు దిట్టకవి వీరరాఘవయ్య పంతులుగారు, శ్రీ దిగవల్లి శేషగిరిరావుగారు, శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రిగారు, శ్రీ లక్కావఝుల వెంకట కృష్ణశాస్త్రిగారు సుంకర కనకారావు గారలు శ్రీరామనామ ప్రభావం శ్రీ వఝ్రదా మాయణ మహిమ ఏశిష్టతలను గురించి ఉపన్యసించారు.

రమణక్కపేట

రమణక్కపేట పంచాయితీ గ్రంథాలయములో గాంధీజీ చిత్రపటాన్ని శ్రీ పంకదాటు మల్లి ఖార్జునరావు (రమణక్కపేట యువజనసంఘ అధ్యక్షులు) ఆవిష్కరించారు శ్రీ డాక్టర్ పోగుల శంకరరావు (రమణక్కపేట పంచాయితీ అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు. శ్రీ షేక్. సిలార్ వందన సమర్పణ చేశారు.

సాలూరు

సాలూరు పురపాలకసంఘ సిబ్బందికి ఇవ్వాళ శ్రీ లక్ష్మీనరసింహరాజా సంక్రాంతి సందర్భంలో నూతన వస్త్రాలు బహూకరించారు.

పామర్రు

శ్రీ భారతి సమితి అధ్వర్యమున ఇటీవల వయోజన విద్యాలయములో జరిగిన సభకు శ్రీ కోగంటి దుర్గామల్లికార్జున రావుగారు అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా పరిషత్తుకు చల్లపల్లిరాజా శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్ గారు అధ్యక్షులుగా ఎన్నికొన బడినందులకు శ్రీయుతులు టి. వీరాంజనేయులు చాగంటి శరభయ్య, తుర్లపాటి తిరుమలరావు గార్లు రాజాగారిని కొనియాడుచు జోహార్లర్పించారు.

ఆళ్లగడ్డ

శ్రీ వాసవీ యువజన సంఘ పంచమవార్షికోత్సవం స్థానిక ఆర్యవైశ్య భవనమునందు నంద్యాల మునిసిపల్ చైర్మన్ ఆత్మకూరు నాగభూషణశ్రేష్ఠిగారి అధ్యక్షతన జరిగింది. తర్వాత కె. ప్రహ్లాదగుప్త కార్యదర్శి వార్షిక నివేదికను చదివి వినిపించారు శ్రీ టి. సి. వీరయ్య, సన్నుతి ఈశ్వరయ్యగారు శ్రీ టి. బాలయ్యగారు సంఘ అవశ్యకతను గురించి వలునిధములుగా అభివృద్ధిని గురించి ఉపన్యసించారు.

కార్యదర్శి. కె. ప్రహ్లాదగుప్త గారిచేపెంట సమర్పణానంతరం అల్పాహార విందుతో సభ ముగిసింది.

కాకినాడ

కాకినాడ తాలూకా గీత పనివారల సంఘం సమావేశం కాకినాడలో పిల్లి నారాయణ వార్తిగారి అధ్యక్షతన సమావేశమైంది. ఈక్రింది తీర్మానములు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్య గారిని ఎన్నుకొన్నందులకు,ఆంధ్రప్రదేశ్ శ్రీ యన్. సంజీవరెడ్డి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, కె. వి. రంగారెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆదితర అగ్రనాయకులను అభినందిస్తూ తీర్మానించారు. పల్లంరాజుగారిని మంత్రివర్గంలోతీసుకున్నందుకు శ్రీసంజీవయ్యగారిని అభినందిస్తూ తీర్మానించారు వెనుకబడిన వర్గాలకు చెందిన శ్రీ కొండా లక్ష్మణబాబూజీని మంత్రివర్గములో తీసుకొన్నందుకు సంతోషం వెల్లడి చేశారు.

నర్సాపురం బ్లాక్ వ్యవసాయకూలీ కాంగ్రెస్

పాలకొల్లు, జనవరి 21—

పాలకొల్లుకు సమీపాన వున్న కాజ గ్రామంలో జిల్లా వ్యవసాయకూలీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డేనియల్ స్మిత్ అధ్యక్షతను కూలీ కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. సుమారు 200 కార్యకర్తలు హాజరైనారు.

శ్రీయుతులు ఒంటి సుబ్బారావు, యం. ...వాజ, పీకట్ల నరసింహమూర్తి వ్యవసాయకూలీలు కలిసిన కోర్కెలను గురించి మాట్లాడారు.

శ్రీ గుబ్బల రంగనాయకులు అధ్యక్షుడుగా సంఘం ఏర్పడినది.

మున్నూరు కాపు మహాసభ

శ్రీ శీలం ప్రసంగం

హైదరాబాద్, జనవరి 2?:

అఖిలభారత కాపుసంఘాలను ఏర్పాటుచేయాలని బొంబాయి శాసనసభాసభ్యుడు శ్రీ ఎస్. ఎల్. శీలం సూచించారు.

అఖిల హైదరాబాదు మున్నూరు కాపు మహాసభ ఆయిదవ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ శీలం పై సూచన చేశారు. తెలంగాణాలోని వివిధప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు. ప్రతాపగిరి కాశీనాథ్ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

వివిధప్రాంతాలలోని కాపులను వివిధ నామాలతో పిలుస్తున్నారనీ, కాపు, బలిజకాపు, తెలగ, కుంబి మొదలుగుపేర్లు వీరికి కలవనీ, వీరందరికీ ఒకేనామం ఉండటం మంచిదనీ, అందరికీ కాపు అనేదనే బాగుంటుందనీ శ్రీ శీలం సూచించారు.

అఖిలభారత కాపుమహాసభ మొట్టమొదట బొంబాయిలో జరిగిం ఉన్నారు. నాగపూరులో ఒక సమావేశం, హైదరాబాదులో మరొక సమావేశం జరిగా యున్నారు. 1946 నుంచి అఖిల భారత స్థాయిలో కాపు మహాసభలు జరపడానికి ప్రయత్నాలే జరగలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కాపులే వివిధప్రదేశాలకు వలసపోయారని చెప్పారు. ఇప్పటికీ ఇతరచోట్లకు వలసపోయిన కాపులు మాతృభాష అయిన తెలుగుభాషలోనే మాట్లాడుతున్నారని శ్రీ శీలం చెప్పారు. వివిధ ప్రాంతాలలోని కాపులు అంతర్వివాహాలనుచేసుకుని విడిపోయినవారు తిరిగి కలవటం మంచిదని సూచించారు.

కాపుసంఘానికి సేవచేసేందుకు నిధులనుఏర్పాటుచేయాలనీ, వాటిని నిర్వహించాలనీ, శ్రీ శీలం సభలో చెప్పారు. సాంఘికసేవకు ఏర్పడే సంస్థలు మతైక సంస్థలు కావన్నారు.

శ్రీ శీలం బొంబాయిలో నివాసం ఏర్పరచుకున్నారు. తెలుగులోమాట్లాడగల వన్నారు. అయినే, జాతీయభాషఅయిన హిందీలో సమావేశంలో మాట్లాడుతూ వన్నారు.

మధిరతాలూకాలో శేత్ సందీల జీతాల సమస్య

మధిర, జనవరి 23—

మధిరతాలూకాలో దాదాపు 175 గ్రామాలు కలవు. యీ గ్రామాలలోగల కరణం, మునసబ్ ఆఫీసులలో దాదాపు 200 మంది మోతాదులు అనగా శేత్ సందీలు గలరు. వీరికి ప్రభుత్వం ఒక సంవత్సరం నుంచి నెల ఒకటింటికి ఆరు రూపాయల జీతం నిర్ణయించినది. వీరికి అలవెన్సులు గాని కరువు భత్యములు గాని ప్రయాణ భత్యాలు గాని ఏమీ ఇవ్వరు. వీరికి జీతాలు ఆరు నెలలకు ఒక పర్యాయం తాలూకాఫీసు చెల్లిస్తున్నందట. యీ మోతాదులు వెళ్ళి కొన్ని రోజులు పడిగాపులు కాచి ముడుపులు చెల్లించనిదే వీరిమొఖం చూడరు. అనల్పమవ్వు జీతంకన్నా ప్రయాణపు ఖర్చులు, భత్యం ఖర్చులు, ఎక్కువగుటచే ఇంతవరకు జీతాలు పుచ్చుకోవని వారనేకులు కలరు. వీరందరు త్వరలో సమావేశమై సమ్మె చేయుటకు నిర్ణయించు కొనుచున్నారని వీరి సంఘ ప్రతినిధి శ్రీ శీలం వెరికటరెడ్డి తెల్పుచున్నారు. ఈ తాలూకాలో వెంకటాపురం గ్రామం,కందుకూరు గ్రామాలనుండి వీరిగోడు చెప్పుకొనుటకు తాలూకా ఆఫీసుకు వచ్చుటకు రానుపోను 160 మైళ్ళు ప్రయాణం చేయవలసి యుంటుంది. ఇంచుమించు జిల్లాలోగల యితర తాలూకాలలోని పరిస్థితి గూడా ఇదేవిధంగా నున్నదనీ, అధికారులు వీరిగోడు ఏమాత్రం ఆలకించుటలేదనీ శ్రీ వెంకటరెడ్డి తెల్పారు.

అమెరికాలోని వ్యవసాయ పద్ధతులు

నెల్లూరు, జనవరి 20—

అమెరికా దేశంలోని వ్యవసాయాభివృద్ధిని గూర్చి యూనెం 16 నుండి 19 వరకూ యీ పట్టణంలో జరిగిన వివిధ సంస్థల సభల్లో శ్రీ థామస్ సి. డేస్ (అమెరికా సమాచార కార్యాలయం ప్రజాసంబంధ ఉద్యోగి, మద్రాసు) ప్రసంగించారు.

శనివారం శ్రీ డేస్ స్థానిక పత్రికా ప్రతినిధులు, విలేఖరుల గౌరవార్థం "సోమాటేల్ గోకుల్ బృందావనంలో తేనీటివిందు చేశారు. తరువాత యుష్మాదృశ్యంగా లతీయటతో ముచ్చటిస్తూ, అమెరికాలో సూకార వ్యవసాయం కేవలం రైతుల యిష్టాయిష్టాలపై ఆధారపడి ఉన్నదని, ప్రభుత్వ నిర్బంధం యేమీలేదని అన్నారు.

పురమందిరంలో ఇండో—అమెరికన్ స్నేహమండలి, నెల్లూరు యాజమాన్యముక్రింద 'అమెరికా వ్యవసాయ' ప్రదర్శన యేర్పాటు చేయబడిన వి. శ్రీ బి. బాలిరెడ్డి యీసందర్భంలో అధ్యక్షతవహిస్తూ, అమెరికాలో వ్యవసాయము సమగ్రం, పరిపూర్ణమైన వృత్తిగా రూపొందించబడినదని, భారతదేశం ఆహార స్వయంసమృద్ధిని సాధించుటకు యిట్టి ప్రదర్శనలు, ఆధునిక పద్ధతులు విశేషంగా తోడ్పడగలవని అన్నారు.

శ్రీ డేస్ తమ ప్రారంభోపన్యాసంలో, అమెరికన్ రైతు యీనాడు తనకుగాక మరి 22 మందికి సరిపోయే ఆహారం పండించకలుగుతున్నాడని పేర్కొన్నారు. ఇట్టి మహత్తర అభివృద్ధికి అచ్చట విద్యావిధానం, వ్యవసాయ పరిశోధనలు, ఆధునిక యంత్రాలు, పద్ధతులు కారణమని వివరించారు. అమెరికా సాంకేతిక సహకార కార్యాలయంవారు భారతదేశంలోని 45 వ్యవసాయ కళాశాలలకు అమెరికన్ ప్రొఫెసర్లను పంపుటకు నిర్ణయించినట్లు వెల్లడిచేశారు. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి వందన సమర్పణ చేశారు.

వి. ఆర్. కాలేజి విద్యార్థుల సమావేశంలో శ్రీ డేస్ అమెరికాలని రైతు హొరవ, నేర్పు, కలిగి కష్టపడి పనిచేయుట ద్వారా ప్రత్యేకత సాధించినాడని, అచ్చట వ్యవసాయరంగంలో కుటుంబ కమతములు ఎక్కువ వివరించారు. నేడు అమెరికన్ రైతులు పట్టణవాసులకన్నా వెనుకబడిలేరని అన్నారు. అణుశక్తి సహాయంతో ప్రపంచంలోని ఆహార ధాన్యముల కొరతను తీర్చగల సహాయం ఏర్పడగలదని వివరించారు.

నెల్లూరు రోటరీ క్లబ్బులో శ్రీ డేస్ ప్రసంగించారు. ఈ సందర్భంలో వారు గత నూరుఏండ్లలో అమెరికా వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చినవని, నేడు అమెరికన్ రైతు సంపూర్ణమైన పౌరుడుగా ఆర్థిక, సాంఘిక, రాజకీయ స్వాతంత్ర్యములు అనుభవిస్తున్నాడని చెప్పారు. క్లబ్ ప్రెసిడెంటు డా. జె. ప్రకాశరావుగారు ముఖ్య అతిథిని పరిచయం చేశారు. శ్రీ గురుమూర్తిగారు వందన సమర్పణ చేశారు.

అమెరికా వార్తాచిత్రాలుకూడా ప్రదర్శించారు.

భీమవరంలో త్యాగరాజ ఉత్సవాలు

భీమవరం, జనవరి 23:—

ఇచ్చట జరుగుచున్న త్యాగరాజ ఆరాధనోత్సవముల సందర్భంలో శ్రీయుతులు బళ్ల బసవలింగభాగవతార్, జలధి నారాయణ మూర్తి, పాతూరి మధుసూదనరావు, పండితారాధ్యుల సాంబమూర్తి గార్లకు—శ్రీయుతులు చల్లా బుచ్చియ్య, కారుమూరి శ్రీరామమూర్తి, బొండా నాగేశ్వరరావు కాశ్మీరపండితశాలువాలు, వెండి కానుకలు బహూకరించి సన్మానించారు. సన్మానితులు కృతజ్ఞత చెప్పారు. ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుచున్నవి. ప్రజలు విశేషంగా పాల్గొంటున్నారు.

కుమారి కరాటం సత్యవతి నిన్న తన గాన మాధుర్యంచే ప్రేక్షకులను ముగ్ధులను గావించినది. శ్రీ త్యాగరాజభక్త సమాజంవారు, శ్రీ సాగి సత్యనారాయణరాజు రజితపాత్రలు ఆమెకు బహూకరించి సన్మానించారు.

తిరుపతి యూనివర్సిటీ

శ్రీగోవిందరాజులు నాయుడు సమీక్ష

తిరుపతి, జనవరి 22—

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రారంభించి, ఐదు సంవత్సరాలయిందో ఆయిదేళ్లలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించటం జరిగిందని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేట్ ప్రథమ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. గోవిందరాజులునాయుడు నిన్న ఇక్కడ అన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ కేంద్ర ప్రభుత్వం — చాలవరకు సహాయమందించిన స్కీముంకే ఒక కోటి రూపాయల ఖర్చు అయిందనీ, పోస్టుగ్రాడ్యుయేట్ శాఖలను తెరవటం జరిగినప్పటికీ యోగ్యతగల వ్యక్తులు లభ్యంకానందువల్లపూర్తిగా ఆశాఖలు పనిచేయటం లేదని అన్నారు.

ప్రశ్నలకు సమాధానంగా యూనివర్సిటీ ఇంజినీరింగు కళాశాలలో విశ్వవిద్యాలయ ప్రాంతంనుండి 114 మందిని, ఇతర ప్రాంతాలనుండి అయిదుగురిని చేర్చుకోవటం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయంలో డిప్లొమా కోర్సులు ప్రారంభించే ప్రతిపాదన ఏమీ లేదన్నారు.

అనుబంధ కళాశాలలలో పనిచేసే అధ్యాపకులకు యూనివర్సిటీ స్కేళ్ళు ఇవ్వాలని యూనివర్సిటీ పట్టుపడుతోందనీ, ప్రభుత్వాన్ని అమలుపర్చమని ఒత్తిడిచేయు వీలుకాదన్నారు. దేవస్థానం నిర్వహించే కళాశాలలుమినహా,మిగతాప్రయివేటు కళాశాలలన్నీ యూనివర్సిటీ స్కేళ్ళు ఇస్తున్నాయన్నారు. ఇతర కళాశాలలు అనుసరించిన విధానాన్ని అమలుజరపాలని దేవస్థానం అధికారులను యూనివర్సిటీ కోరుతూనేవుంది.

రెండేండ్లకు తక్కువైన ఎమ్ఏకోర్సు చదివినవారికి ఎం. ఎస్. సి. డిగ్రీ యివ్వటానికి సుముఖంగాలేదని అంతరవిశ్వవిద్యాలయ బోర్డు సూచించినదని శ్రీ గోవిందరాజులు నాయుడు శ్రీ జి. ఎస్. శ్రీరామమూర్తికి తెలియజేశారు.

రాయలసీమ ప్రాంత స్కూళ్ల అసిస్టెంటు స్టేట్ కమిషనరను సెనేట్ ఎక్స్—ఆఫీషియో సభ్యునిగా చేర్చాలని సిండికేట్‌ను, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్‌ను కోరే ఒక తీర్మానాన్ని, యూనివర్సిటీకి అనుబంధంగా వున్న కళాశాలలలో "రోవర్ క్రూవ్" ఏర్పాటుచేస్తూ, అందుకు కొందరు అధ్యాపకులకు శిక్షణ యివ్వాలనిసూచిస్తూ మరొక తీర్మానాన్ని శ్రీ ఎ. కె. రాజగోపాల అయ్యంగార్ ప్రతిపాదించారు. ఈ తీర్మానాలను శ్రీ ఎమ్. సింగరాచారియర్ బలపరిచారు. మొదటి తీర్మానాన్ని చర్చించే అధికారం సెనేట్‌కు లేదంటూ, ఆ తీర్మానాన్ని ఉపాధ్యక్షుడు త్రోసివేశారు. డాక్టర్ టి. పి. పురుషోత్తంగారి సూచనమీద ఈ తీర్మానాన్ని అకాడమిక్ కౌన్సిల్‌కు పంపటం జరిగింది.

తన రెండవ తీర్మానాన్ని ఆమోదించమంటూ కోరుతూ శ్రీ రాజగోపాల అయ్యంగార్ విద్యార్థులలో అతిత్వర క్రమశిక్షణారాహిత్యాన్ని నిరోధించటానికి ఈ దళాలు వినియోగపడతాయన్నారు.

డాక్టర్ ఎస్. గోపాలకృష్ణమూర్తిగారు ఎన్. సి. సి. లో బాలభట కార్యకలాపాలు ఇమిడివున్నందున ఈ దళాలు ప్రవేశపెట్టవలసిన అవసరం లేదన్నారు.

సెనేట్‌నుండి సిండికేటుకు ఎన్నిక కావలసిన నలుగురు సభ్యుల విషయంలో శ్రీ బలరామరెడ్డి ఒక పాయింట్‌ఆవ్‌ఆర్డరులేవనెత్తి చట్టప్రకారం యూనివర్సిటీ తాలూకు అన్ని అధికారసంస్థలు 1960 జనవరి 1 లోగా నిర్మాణం కావలసివున్నందున, సెనేట్‌కు సభ్యులను ఎన్నుకునే అధికారం లేదన్నారు.శాసనంప్రకారం అన్ని అధికారసంస్థలు 1960 జనవరి 1 లోగానే నిర్మాణమైవున్నవనీ, ప్రస్తుతమల్లా ఖాళీలను పూరించటమేననీ, అందువల్ల చట్టవ్యతిరేకతఅనేది ఏమీలేదని వైస్ ఛాన్సలర్ చెప్పారు.

ఈ క్రిందివారిని సిండికేటుకు ఎన్నుకున్నారు శ్రీ ఆర్. సి. ఎస్. రామయ్య, అడ్వొకేట్, తిరుపతి., శ్రీ కె. సుబ్బరామయ్య, అడ్వొకేట్, చిత్తూరు., శ్రీ పి. సూర్యనారాయణ, మేనేజింగు డైరెక్టర్ తిరుపతి కాటన్ మిల్సు, రేణిగుంట, శ్రీ కె. బి. నరసప్ప, అడ్వొకేట్, కర్నూలు — ఈ ఎన్నికలలో సెనేట్ సభ్యుడుగా శ్రీ రేలంగి వెంకట్రామయ్య కూడా పాల్గొన్నారు

సిండికేట్, సెనేట్ సభ్యుడైన శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మంత్రి అయినందుకు అభినందనలు తెలిపారు. శ్రీ ఎం. జలరాఘురెడ్డి తీర్మానం ప్రతిపాదించారు.

కాకినాడలో ఉపాధ్యాయుల ఏకైక యూనియన్‌కు ప్రయత్నం

కాకినాడ, జనవరి 19—

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయపరిషదధ్యక్షుడు శ్రీ డి. సనత్కుమార శర్మ ఇక్కడకు విచ్చేసిన సందర్భంలో జిల్లా యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. వీరన్న చౌదరి యాజమాన్యాన అన్నదాన సమాజంలో ఇటీవల ప్రత్యేక సమావేశం జరిగినది. శ్రీ యు. సూర్యనారాయణమూర్తి,రాష్ట్ర జిల్లా కార్యకర్తలను పరిచయం చేశారు. శ్రీ డి. సనత్కుమార శర్మ సమితి యూనియన్ల స్థాపితావసరాలను గూర్చి ప్రసంగించారు. శ్రీ ఎస్. భానుమూర్తి గారు సమితి యూనియన్ల స్థాపనావసరాలను గూర్చి మాట్లాడుతూ కాకినాడలోని ఎయిడెడ్‌స్కూళ్లు మున్సిపల్ అధీనం కాబడినవిగాన, పట్టణంలో రెండు యూనియన్లు ఉండుట సమంజసం కాదని, రెండూ కలిపి ఒకే యూనియన్‌గా ఉండుట ఉచితమని సూచించారు. శ్రీ జి. బసవయ్య యీ సభా కార్యక్రమంలో ... పల్ కార్యకర్తలలో సంప్రదించి ... రని చెప్పారు. శ్రీ వై. సూరయ్య యూనియన్ దృష్టి వివిధ సమస్యలపై కేంద్రీకరించ జేసి వ్యక్తిగత సమస్యలపై కూడా కేంద్రీకరిస్తే శక్తివంచన లేకుండా సహకరిస్తామని హామీ యిచ్చారు. శ్రీ బి. సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలు ఉండుటకు ప్రభుత్వామోదం పొందుటకై ప్రయత్నించాలన్నారు. అధ్యక్షులు, కార్యదర్శులు యూనియన్‌కు పరిపూర్ణ సహకారమిచ్చు ... , డైరెక్టరుకు సమర్పించిన విజ్ఞప్తిని సభికులకు చదివి వినిపించారు. శ్రీ పర్వ అప్పయ్య శాస్త్రి వందన సమర్పణ చేశారు.

సూర్యకిరణ చికిత్స

ప్రాధాన్యంపై గుంటూరుసభలో వివరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గుంటూరు, జనవరి 24—

సూర్యకిరణాల శక్తివలన అనేకరకాలజబ్బులు నయంగావటం, సూర్యరశ్మి సోకనిచో సకలానేకాలు మొక్కలు, పుష్పాలు, అంతేగాక జీవజంతువులు కూడా వికసించలేకపోవటం ... రెండంతరెండు అంశాలద్వారా గృహాలకు భూమికి గల సంబంధ బాంధవ్యాలు ద్యోతకమవుతవనీ, సూర్యోదయం, సూర్యాస్తమయం — వీని ప్రభావం అద్వితీయ మైనదనీ, హిందూ కళాశాల ఆంధ్రభాషోపన్యాసకులు శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్యులు, రోటరీక్లబ్ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

సమావేశానికి శ్రీ పి. మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు.

చంద్రగమనం, చంద్రకిరణాలు వానిని గురించి ప్రసంగిస్తూ చంద్రునికి ఓషధీశుడు అను పేరుగలదనీ, చంద్రగమనాన్ని బట్టే సముద్రంలో ఆటు పోటు అనేవి గల్గుతున్నవనీ, దాన్నిబట్టి భూమిఉండే ద్రవపదార్థాలను కదిలించగల శక్తి సామర్థ్యాలు చంద్రునికి గలవనే సత్యం వ్యక్తం అవుతున్నదనీ ఉపన్యాసకులంటూ శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్యులు అన్నారు.

శ్రీ గుడివాడ పుల్లారావు వందన సమర్పణ చేశారు.

విద్యుచ్ఛక్తి ఏర్పాట్లు

భీమవరం కాంగ్రెసుఅధ్యక్షుని విజ్ఞప్తి

భీమవరం, జనవరి 23:—

భీమవరం మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గన్నాబత్తుల వాగేశ్వరరావు యిలా తెలియజేస్తున్నారు:

భీమవరం— గుడివాడ రైలు మార్గానికి ఉత్తరదిశగా ఉన్న వీధులకు విద్యుత్ స్తంభాలు, తీగెలు వేసి ఇప్పటికి సుమారు మూడు సంవత్సరాలు కావచ్చు చున్నది. అయినప్పటికీ ఆవీధులకు ఇంత వరకు కనెక్షన్ యివ్వబడలేదు. ఈ విషయంమీద, అధికారులకు విచారించగా రైల్వేలైనుపై నుండిలైను వేయవలసి ఉన్నందున, రైల్వే అధికారులకు విద్యుత్ శాఖాధికారులకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగు చున్నందున యీ జాప్యానికి కారణమైనట్లు తెలుస్తుంది. ఈ చిన్న విషయానికి ఇంతకాలం జాప్యమా?

ఈ ప్రాంతపువీధులు సన్నివిగా నుండుట వలనను, దొంగల భయం కూడా ఉండుట వలనను, రాక పోకలకు వీలుగా లేనందునను ప్రమాదాలుకూడా జరుగుచున్నందునను, ఈ వీధులకు విద్యుత్‌చ్ఛక్తి సరఫరా ముఖ్యావసరమైంది. గాన అధికారులు యీ ప్రజావసరం గుర్తించి, ఈ వీధులకు వెంటనే విద్యుచ్ఛక్తి సరఫరాకు తక్షణ ఏర్పాట్లు చేయించవలసిందిగా కోరుతున్నారు.

రిపబ్లిక్ దినోత్సవం

శ్రీ లుకులాపు లక్ష్మణస్వామి విజ్ఞప్తి

తిరుమల, జనవరి 23:—

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లుకులాపు లక్ష్మణస్వామి ఇలా ఒక విజ్ఞప్తి చేస్తున్నారు.

"శ్రీకాకుళంజిల్లాలోని కాంగ్రెసువారు అందరూ జనవరి 26 న రిపబ్లిక్‌దినోత్సవం జయప్రదంగా జరుపాలి. ఈ సంవత్సరం అత్యంత ప్రధానమయినది. చైనాదురాక్రమణ నుండి మన సరిహద్దులను రక్షించుకోవలసి వున్నది. మన తృతీయ ప్రణాళికను రూపొందించుకోవలసి వుంది రిపబ్లిక్ దినోత్సవంనాడు గ్రామగ్రామాన సభలు జరిపి, ఈ రెండు ప్రధానవిషయాలు ప్రజలకు బాగా అవగాహన అయ్యేటట్లు చెప్పవలసినదిగా కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సూర్యాపేట వర్తకుల సభ

సూర్యాపేట, జనవరి 20—

సూర్యాపేట వర్తకులందరూ 18 న అమ్మకపు పన్ను పట్టంలో ప్రభుత్వం సవరణలు చేయు సందర్భంలో దానిని నిరసించాలనీ సూర్యాపేట వర్తక సంఘంవారి ఆధిపత్యమున గాంధీపార్కునందు శ్రీ ఉప్పల వెంకప్ప అధ్యక్షతను బహిరంగసభ ఏర్పాటుచేసియున్నారు. శ్రీ వీరవల్లి నారాయణగారు, శ్రీ పోతుగంటి లక్ష్మీ నారాయణగారు, శ్రీ గుండా పాపయ్యగారు, శ్రీ మిలా లక్ష్మీనర్సయ్యగారు, శ్రీ తోట లక్ష్మీ నర్సయ్యగారు, శ్రీ మిలా సత్యన్నారాయణగారు, శ్రీ బి. వరసింహారెడ్డిగారు, శ్రీ కొనాజీగారు, శ్రీ మట్టా రెడ్డిగారు బ్యాంకు సమితి వైస్—ప్రెసిడెంటు,—ఈ సభలో మాట్లాడారు. కార్యదర్శి శ్రీ పోరుగంటి రామనర్సయ్య ప్రభుత్వం వర్తకులయొక్క కష్టాలు పూర్తిగా తెలుసుకొని, బిల్లును తప్పక విరమిస్తారని తలంచుచున్నామని తెలిపారు. సభను జయప్రదంగా జరిపినందులకు శ్రీ రామనర్సయ్య వందనాలతో సభ సమాప్తి అయింది.

గండిగుంటలో కళాకారుల సన్మానం

ఉయ్యూరు, జనవరి 22:—

ఉయ్యూరు శివారు గండిగుంట గ్రామంలో శ్రీలలితకళా సమితి తెల్లాకుల వెంకటేశ్వరగుప్త సట్నాల మల్లేశ్వరరావు, కొండిపర్రు పాండురంగాచారి, చేవూరి కనకరత్నం, భీమవరం చిరంజీవి రామకృష్ణగార్లకు డాక్టర్ యం. సాంబశివరావుగారి అధ్యక్షతన సన్మానసభ ఏర్పాటుచేసింది. శ్రీయుతుల వెంపటి రాధాకృష్ణమూర్తి పి. యస్. శర్మగార్లు హరికథా బుర్రకథలు, నాటకాలు, మొదలగు లలితకళల ఆవశ్యకతలనుగూర్చి ఉపన్యసించారు. ఉయ్యూరు శ్రీ లలితకళాసమితి కార్యదర్శి శ్రీ శివరావు మన్నే తమ స్వగృహంలో తేనేటివిందు యిచ్చి పండితశాలువలను బహూకరించారు.

ఇంజనీరింగు విద్య ప్రాధాన్యం

గుంటూరు సభలో ఒరిస్సా డిప్యూటీ స్పీకరు ఉద్బోధ

గుంటూరు, జనవరి 24:—

ఒరిస్సా శాసనసభ ఉపాధ్యక్షుడు శ్రీ జదుమోహని సంగరాజు గుంటూరు ఇంజనీరింగు కళాశాల విద్యార్థులసభలో ఉపన్యసిస్తూ దేశ పురోభివృద్ధి ఇంజనీరింగు విద్యార్థులమీద ఆధారపడి యున్నదని, అందువల్లవారు తమ విద్యాభ్యాసంలో నిక్కువ శ్రద్ధ తీసుకొని అభివృద్ధికి రావాలని ఉద్బోధించారు.

కళాశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. సూర్యనారాయణ స్వాగతం చెబుతూ దేశాభివృద్ధి ఇంజనీరులమీద ... ఉన్నందున వారు ఒక్క దమ్మిడీ ... వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత వారిమీద యున్నదని , ఎవరైన ప్రజాద్రవ్యాన్ని దుబారా చేసిన దేశద్రోహులుగా పరిగణించబడుతారని అన్నారు.

సంగరాజు మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో ముందంజవేసి ఇతర దేశాలతో బాటు అభివృద్ధికి రావాలని కోరారు. మన నాయకులైన ఠాకూర్ రాజేంద్రప్రసాద్, శ్రీ నెహ్రూ, శ్రీ రాధాకృష్ణన్‌లు ప్రపంచంలో అందరిచేత పూజించబడుచున్నారని,అందుకు కారణం వారి ఆస్తిపాస్తులు కావని, వారు ప్రపంచశాంతికి చేసిన త్యాగశక్తి ఫలితమేనని అన్నారు. నాయకులు ప్రపంచంలో నైనా సామరనం నరిచెయుగలరని అన్నారు.

విద్యార్థిసంఘకార్యదర్శి శ్రీ ఘనా వందన సమర్పణ చేశారు.

ఉపాధ్యాయ పరిషత్తు అధ్యక్షుని పర్యటన

రాజమండ్రి, జనవరి 20—

రాష్ట్ర ఉపాధ్యాయ పరిషత్తు అధ్యక్షులైన శ్రీ డి. సనత్కుమారశర్మ ద్రాక్షారామ, అమలాపురం, కొత్తపేట, కాకినాడ తాలూకాలలో ఇటీవల పర్యటించి ఉపాధ్యాయులు యీనాడు ఎదుర్కొను సమస్యలపై ఉపాధ్యాయ యూనియన్ కార్యకర్తల సమావేశాలలోనూ, బహిరంగ సభలలోనూ ఉపన్యసిస్తూ రాష్ట్ర పరిషత్తును బలపర్చవలసిన అవసరాన్ని వివరించారు.

జిల్లా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి గత నెలలో హైదరాబాద్‌లో మంత్రులను, ప్రజాప్రతినిధులను కలుసుకొని, నూతన స్కేళ్లను వెంటనే అమలు జరిపించాలని, పెన్షన్, భీమా ప్రావిడెంట్‌ఫండు సౌకర్యాలు కలిగించాలని—మొదలైన విషయాలపై జరిపిన రాయబార వివరాలను తెలిపారు.

కాకినాడలో జిల్లా ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షులైన శ్రీ కొరిపెల్ల వీరన్నచౌదరి గారితో కలిసి విద్యాశాఖ డైరెక్టరును కలిసి పై విషయాలపై విజ్ఞప్తి సమర్పించారు.

మా ఉత్పత్తులు

రోడ్ బండ్లకు, ట్రాక్టరకు, పారిశ్రామిక పనులకు పెర్కిన్స్ యింజన్లు.

ఆల్ మెటల్ ప్యాసెంజర్ అండ్ లోడ్ బాడీలు.

ప్రీ ఫాబ్రికేటెడ్ ... అగ్నిమాపకపు బండ్లు.

మోబైల్ వర్క్‌షాపులు అంబ్యులెన్స్, ప్రొపగాండ, కాష్‌వానులు వగైరా.

ఆర్టిక్యులేటెడ్ టాంక్ ట్రెయిలర్స్.

ఆల్ వెల్డెడ్ స్టోరేజి ట్యాంకులు, గరాజ్ ఎక్విప్‌మెంట్, ఇతర యింజనీరింగ్ స్పెషలిటీస్ వగైరా వగైరా

చిరస్మరణీయమైన ఈ దినమున ప్రతిజ్ఞ-వాగ్దానము

ఆటోమోటివ్ రంగంలో మా శక్తి వంచన లేకుండ ఇండియన్ రిపబ్లిక్ కు సేవ చేయడానికి మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము.

దేశీయ ఉత్పత్తులను వృద్ధి పరచుట ద్వారాను, ఉత్తమమైన ఉత్పత్తులను సప్లయి చేయుటద్వారాను, విదేశ మారకం నిలవ చేయడంద్వారాను, ఈ ప్రతిజ్ఞను నెరవేర్చెదమని వాగ్దానం చేస్తున్నాము.

Simpson & Co. Ltd.

మదరాసు-2.

బ్రాంచిలు:

బెంగుళూరు, ఉదకమండలం, తిరుచిరాపల్లి, సికింద్రాబాద్.

ప్రశంసనీయంగా వుండగోరెదరా?

గోద్రెజ్ సబ్బు స్టిక్ లేక రౌండ్—క్షౌరమునకు కూడా వాడి, ప్రసిద్ధయిన గోద్రెజ్ టాయిలెట్ సబ్బులతో మీ చర్మమును పరిశుభ్రముగాను ఆరోగ్యవంతముగాను వుంచుకొను చున్నట్లే, మీ ముఖమును చాలానొగసుగాను మృదువుగాను వుంచుకోండి.

శుద్ధమైన, శమనకరమగు కొయగూరం నూనెతో తయారుచేయబడినట్టి, హాయిగొలిపే లావెండర్ పరిమళముగల గోద్రెజ్ క్షౌరపు సబ్బు చాలాసేపు నిలవుండే, మీగడవంటి నురుగు కూర్చును—త్వరితంగా నున్నని క్షౌరము కూడిగా కలిగించును, మీ గడ్డము ఎంత బిరుసున్నాసరే

గోద్రెజ్ క్షౌరపు స్టిక్ లేక రౌండ్ తో దిన దినమునకొంలే ఆనందంగా క్షౌరము చేసు...



ఇంకా లభించేవి: శమనకరంగాను వుం... టాయిలెట్ పౌడర్

గోద్రెజ్ శ్రేష్ఠమైన సబ్బు

శుభ్రంగా ఉండండి.

మా ఖాతాదారులకు రిపబ్లిక్ దిన అభినందనములు.









గుంటూరు మునిసిపల్ చైర్మన్ డా. రాచపూడి సుబ్బారావుగారికి ఇటీవల విజయవాడలో బెల్లంవర్తక సంఘంవారు జూబిలీహాలులో సన్మానం జరిపిన సందర్భంలో తీయబడిన చిత్రం.



మద్రాసులోని రిజర్వుబ్యాంకు నూతన భవనం

మద్రాసులోని రిజర్వుబ్యాంకు మేనేజరు శ్రీ జి. బాలసుబ్రహ్మణ్యం



మద్రాసులోని రిజర్వుబ్యాంకు భవనంలోని బాంకింగు హాలు

వైజ్ఞానిక, సాంకేతిక పదాల తర్జుమా

: x :

దేశభాషల ప్రతినిధులతో సంఘనియామకం; రాజ్యసభ ఉపాధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, జనవరి 24:— వివిధ దేశభాషలనుండి వైజ్ఞానిక, సాంకేతిక శబ్దాలను రూపొందించటానికి భారతప్రభుత్వం కొద్దిరోజులలో ఒక సంఘాన్ని నియమిస్తుంది. భారతీ దేశీయ భాషల ప్రతినిధులందరినీ ఈ సంఘసభ్యులుగా ప్రభుత్వం నియమిస్తుంది.

రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు ఈ విషయాన్ని నేడు హిందీ విద్యార్థుల ప్రతినిధివర్గానికి తెలియబరిచారు.

దేశీయభాషలన్నిటికీ ఒకే లిపిని ఏర్పాటు చేయుటం సంభవమా అని శ్రీ కృష్ణమూర్తిరావు ఆశ్చర్యపడ్డారు. అటువంటి సమాన లిపిని ప్రవేశపెట్టటానికి చాలా అంతరాయాలున్నాయని చెప్పారు.

హిందీ విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ శంకరరావు ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. శ్రీయుతులు రాంవిలాస్ మదానీ, కిషన్ లాల్ దాగా, కలాంత్రి ఈ ప్రతినిధివర్గ సభ్యులు లోక్‌సభ ఉపాధ్యక్షుడు సర్దార్ హుకుం సింగును, ఉత్తరప్రదేశ్ శాసనమండలి అధ్యక్షుడు శ్రీ ధురేకర్‌ను కూడా ఈ ప్రతినిధివర్గం సందర్శించారు.

వైజ్ఞానిక, సాంకేతిక పదాలు హిందీభాషలోకి ఇతర భాషలలోకి తర్జుమాచేస్తే విశ్వకళాపరిషత్ స్థాయిలో విద్యాబోధన హిందీలోను, దేశభాషలలోను చేయుటం జరుగుతుందని ప్రతినిధివర్గానికి సర్దార్ హుకుంసింగు హామీ ఇచ్చారు.

సాంకేతిక, వైజ్ఞానికపదాల తర్జుమా త్వరగతిలో జరగటానికి భారత ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తూందని సర్దార్ హుకుంసింగు చెప్పారు. ఈ సందర్భంలో అనేక సంఘాలు పనిచేస్తున్నాయన్నారు.

దేశభాషలన్నిటికీ ఒకేఒక లిపి వుండాలనే సూచనను హిందీరాని ఇతర ప్రజలు ఎంతవరకు ఆమోదిస్తారని సర్దార్ హుకుంసింగు ఆశ్చర్యపడుతున్నారని ప్రతినిధివర్గానికి తెలియబరిచారు. ఒకే లిపిని ఆమోదిస్తే హిందీని మినహాయించి, ఇతర దేశభాషలన్నీ అడుగంటిపోతాయనే భయం దేశంలో కనుపిస్తూందని సర్దార్ హుకుంసింగు చెప్పారు.

ఉన్నత పాఠశాలలవరకు హిందీ నిర్బంధవిద్యగా అభ్యసించేటట్లుల దక్షిణ రాష్ట్రాలు చేసినందుకు సర్దార్ హుకుంసింగు అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు.

విజయవాడ, జనవరి 23:— కొత్తపేట, హిందూ హైస్కూలు సమీపాన గాంధీ హిందీ మహావిద్యాలయం అను పేరుతో మహావిద్యాలయం సెంట్రల్ బోర్డు ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, అనుబంధ సంస్థ 1—1—1960 నుండి నడుపబడుచున్నది. విద్యాలయమందు హిందీలో తెలుగులో 1 నుండి 8 వ తరగతి వరకు శిక్షణ ఇవ్వబడును. బోర్డువారి జె. హెచ్. సి., హెచ్. ఎస్. సి. ఇంటరు మీడియటు పరీక్షలకు, ఇతర హిందీ విద్యాపీఠముల వారి పరీక్షలకు, శిక్షణ, పరీక్షలు జరుపబడును. విద్యాలయమందు అధ్యయనం చేయగోరువారు, స్వయంగా సభ్యసించి పరీక్షలందు పాల్గొనువారు ఉచిత పఠన శాలను ఉపయోగించుకొనగోరుచున్నామని ప్రిన్సిపాల్ వ్రాస్తున్నారు. పరీక్షాకేంద్రము లను స్థాపించగోరువారు రూపాయిలున్న తపాలా బిళ్లలు పంపి నియమావళిని తెప్పించుకొనవచ్చును. లేదా విద్యాలయమునకు వచ్చి పొందవచ్చును.

విపణివీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 25:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు. 144.75
ఇండియన్ ఇనుము	రు. 22.04
బంగారం (వాయిదా)	రు. 132.37
వెండి (వాయిదా)	రు. 214.12
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు. 753.50
ఆముదాలు (మే)	రు. 175.37
వేరుశనగ (ఫిబ్రవరి)	రు. 211.25
లిన్‌సీడ్ (మే)	రు. 34.87
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు. 151.00
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)	22.37

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 25:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కొరమండల్	205.00 నుండి 206.00
పీనట్	200.00 నుండి 202.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడీ	380.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్వీలన్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	27 నుండి 27—25

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 25:—

సావరన్ (చిల్లర ధర)	86-0-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	135-8-0
మూసా బంగారంరెడీ (తులం)	133-8-0
వెండికడ్డీరెడీ (100 తులాలు)	217—00
,, (చిల్లరధర 1 తులం)	2-3-6

వినుకొండ, జనవరి 23— వినుకొండ తాలూకా సంఘ కార్యాలయమునకు చేరినటువంటి గ్రామోద్యోగుల నౌకర్ల సెలవు దరఖాస్తులు ఇకా రోజు సాయంకాలం స్థానిక తాసిల్దారుకు అందచేసినట్లు అధ్యక్షుడు పి. కోటేశ్వరరావుగారు వ్రాస్తున్నారు.



Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2. Editor: Neelamraju Venkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY

ఉదయం

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND CHITTOOR

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 23 — సంచిక : 27
6 పేజీలు వెల: ఏడు నయాపైసలు
విజయవాడ: గురువారం
28-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య 801578

'అంగుళానికి ఎన్ని మైళ్ళు!'

జనసంఘం ప్రాంతీయ కార్యదర్శి శ్రీ జగన్నాథరావ్ జోషి నాగపూరులో ప్రసంగిస్తూ, భారత భూభాగంలో ఒక్క అంగుళం మేరలోనైనా విదేశ సైనిక బలాలు వుండటాన్ని అంగీకరించనని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించి వున్నారనీ, లడక్ ప్రాంతాన్ని చైనీస్ ఆక్రమించుకున్న ప్రస్తుత పరిస్థితిలో 'ఎన్ని మైళ్ల అయితే ఒక అంగుళం అవుతుంది' అని శ్రీ నెహ్రూను ప్రశ్నించవలసిన అవసరం లేదా అని అన్నారు.

'కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సూచన లేమీ కన్పించటంలేదు'

అయితే, భారతదేశం ఏ పరిస్థితుల్లోనూ పాకిస్తాన్‌పై సైనికచర్య జరపదని నెహ్రూ ప్రకటన

—: x :—

కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకుండా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య రక్షణ ఒడంబడిక సాధ్యపడదని పాక్ అధ్యక్షుని హెచ్చరిక

లండను, జనవరి 25 :—

ఈవాళ రాత్రి ఇక్కడ ఫిలింగా చూపిన టెలివిజన్ ప్రసంగంలో, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఇండియా, పాకిస్తానుల కాశ్మీరు వివాదం పరిష్కారమయ్యే సూచన లెక్కడా కనిపించడంలేదనీ, అయితే ఇండియా ఏ విధంగానూ పాకిస్తాన్‌పై మిలిటరీ చర్యలు తీసుకోబోదనీ, అన్నారు.

కాశ్మీరు వివాదం పరిష్కారం అయ్యే అవకాశాలున్నాయని ప్రధాని నెహ్రూనూ, పాకిస్తాను ప్రెసిడెంటు ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖానునూ ఈ టెలివిజన్ కార్యక్రమంలో ప్రశ్నలు వేశారు.

ఈ వివాదంలో ఉభయపక్షాలవారూ ఏమి శిక్షించారు తమవాదమే న్యాయమైనదని దృఢంగా నమ్ముతున్నారు, వివాదం ఏవోవిధంగా పరిష్కారం కావాల నిర్వాలెంతమాత్రమూ కనిపించడంలేదు' — అన్నారు శ్రీ నెహ్రూ.

ఇండియాతో కలియడమో, పాకిస్తానుతో కలియడమో నిర్ణయించుకునే హక్కు కాశ్మీరు ప్రజల కివ్వవలసివుంటే వారు పాకిస్తానుతో కలియడానికే ఇష్టపడ్తారా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ 'నాకు తెలియ'దని సమాధానం చెప్పారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, రష్యానుండి భారతదేశానికి సహాయం లభించే అవకాశం, చైనా వలన పాకిస్తానుకు వచ్చే ప్రమాదం ... తాను భావిస్తున్నట్టు తెలిపారు.

'ఇటువంటి విషయాలు ఎంతవరకు వస్తాయో నేను చెప్పలేను. కాని, పాకిస్తానును ఏ కొద్దిపాటి సహాయం ... బలవంతంగా తీసుకోవడం ఎంత అవసరమో, అంత బలమైన పుష్టి చేకూర్చడం మంచిదని నేను భావిస్తున్నాను,'— అన్నారాయన.

ఇక, ఫీల్డ్ మార్షల్ అయూబ్‌ఖాన్ తన ప్రసంగంలో, కాశ్మీరు వివాదానికి పరిష్కారం కుదిరితేతప్ప భారతదేశంతో రక్షణ ఒడంబడిక సాధ్యపడుతుందని తోచదు,' — అని అన్నారు.

'టిబెట్‌లో ఇప్పటి చీనా చర్యలమూలంగా పాకిస్తానుకు వచ్చిన పెద్ద ప్రమాదం కూడా ఏమీలేదు', — అన్నారాయన.

ఇంకా ఆయన ఇలా అన్నారు : 'చీనా ఆగ్నేయాసియాలో విజృంభింపదలచినప్పుడు, రష్యాతో కూడబలుక్కొనియే ఆపని తలపెట్టుతుంది. ఉభయులూ కూడబలుక్కొన్నప్పుడు, రష్యా పాకిస్తాన్‌మీదుగా పర్షియన్ సింధుశాఖవరకూ విజృంభింపవచ్చును, చీనా బర్మామీదుగా విజృంభింపదలపెట్టుతుంది.

కాశ్మీరు వివాదం విషయంలో ఎక్కువగా లొంగిరావలసిన బాధ్యత భారత దేశానిదే నన్నారు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్.

శ్రీ నెహ్రూ వాస్తవిక పరిస్థితులను గుర్తించడంలేదనీ, తన మిలిటరీ సలహాదారు సలహాలే వినిపించుకోడంలేదనీ అన్నారు.

'భారతదేశం అవసరం పాకిస్తానుకుంది. పాకిస్తాను అవసరం భారతదేశానికుంది. కాని, ఏపరిస్థితుల్లోనుకూడా, పాకిస్తాను ఇప్పటి యుద్ధవిరమణరేఖ హద్దుగా ... కాశ్మీరు వివాదం సమసిపోయినట్టు పరిగణించరాదు,' — అన్నారు ప్రెసిడెంటు అయూబ్ ఖాన్.

యుద్ధవిరమణ రేఖ సవరణ

వాగోళిక ప్రమాణంతో సవరించాలని అమెరికన్ పత్రికల సూచన

యునైటెడు నేషన్సు, జనవరి 26—

కాశ్మీరు వ్యవహారంలో పాకిస్తానుకు దురదృష్టకరమైన దారుణావేచి ... గత అక్టోబరు 12 న భారత ప్రభుత్వం పంపిన లేఖకు ఇవాళటివరకూ పాకిస్తాన్ ప్రభుత్వం ప్రత్యుత్తరం పంపలేదు. ఇటీవల పంపిన లేఖ ఇక్కడ ఎవ్వరినీ అంతగా ఆకర్షించలేదు. ఉభయపక్షాలూ ఇప్పుడు తమ తమ వాదాలకు ఎలాగోలా స్థాపితిపోయినట్టే ఎగిరా పెట్టుకొన్నట్టు కనిపిస్తున్నాయని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా అమెరికన్ వార్తాపత్రికల ధోరణిలో ఒకమార్పు కనిపించింది. ఈ వివాదంలో అవి ఇంకా పాకిస్తానుపై సానుభూతి ప్రకటిస్తున్నా, యుద్ధవిరమణ రేఖను 'ప్రకృతిసిద్ధమైన భౌగోళిక ప్రకారం సవరించడం బాగుంటుందన్న సూచనను చేయ వారంభించాయి.

ఈ సూచన కిప్పటి భారతీయుల్లా లేదా ప్రతిపాదన స్వాగతం లభించలేదు. వాస్తవిక సిద్ధమైన భౌగోళిక పరిస్థితులనే సరిహద్దుగా నిర్ణయించేటట్లయితే, అసలు భారతదేశ విభజనే జరిగి ఉండేదికాదు', — అని వారి వాదం.

రాష్ట్రపతికి సుకర్నో శుభాకాంక్షలు

ఢిల్లీ, జనవరి 26 —

రిపబ్లిక్ దిన సందర్భంగా రాష్ట్రపతికి పలువురు శుభాకాంక్షలు పంపారు. ఇండొనేసియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో సందేశం ఇలా ఉంది. "భారత రిపబ్లిక్ దిన సందర్భంగా నేను మా ఇండొనేసియా ప్రజలు, మీకూ, మీద్వారా మీ ప్రజలకూ హృదయపూర్వక అభినందనలూ, శుభాకాంక్షలూ అందజేస్తున్నాను."

బర్మా అధ్యక్షుని శుభాకాంక్షలు

బర్మా అధ్యక్షుడు శ్రీ ఊవిన్ మాంగ్ సందేశం : "భారత రిపబ్లిక్ దినోత్సవ శుభ సమయంలో నేను బర్మా ప్రజల తరపునా, ప్రభుత్వం తరపునా మీకూ, మీ ప్రభుత్వానికీ, ప్రజలకూ సౌహార్దిక అభినందనలు తెలుపుతున్నాను. భారత రిపబ్లిక్ పురోభివృద్ధి సౌభాగ్యం వర్ధిల్లాలని కాంక్షిస్తున్నాను."

ఇరాక్ అధ్యక్షుని సందేశం

ఇరాక్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ నజీబ్ అల్—రుబి సందేశం:

"భారత రిపబ్లిక్ జాతీయ దిన సందర్భంగా మా అభినందనలు, స్నేహపూర్వక భారత ప్రజల క్షేమ సౌభాగ్యాలూ వర్ధిల్లాలని. హార్దిక శుభాకాంక్షలు అందజేయగల్గుతున్నందుకు చాల సంతోషంగా వుంది."

చైనా సందేశం

చైనా ఛైర్మన్ శ్రీలియూ షావోచీ పంపిన సందేశం యిలా వుంది:

"భారత రిపబ్లిక్ దశమ వార్షికోత్సవ శుభసమయంలో చైనా ప్రజల తరపునా, నా తరపునా, మీకూ, భారత ప్రజలకూ అభినందనలు తెలుపుతున్నాను. సాంప్రదాయకమైన చైనా, భారత ప్రజల స్నేహ సంబంధాలు గాఢతరం కాగలవని హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను. భారత ప్రజలక్షేమసౌభాగ్యాలువర్ధిల్లాలనికాంక్షిస్తున్నాం.

లండన్‌లో రిపబ్లిక్ దినోత్సవాలు

శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ చే పలువురు రాయబారులకు ఆతిథ్యం

లండన్, జనవరి 26:—

లండన్‌లోని భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, భారత రిపబ్లిక్ దశమ వార్షికోత్సవ సందర్భంగా లండన్‌లో వివిధ దేశాల రాయబారులకూ, ప్రముఖులకూ ఆతిథ్య మిచ్చారు. ఈ ఆతిథ్యం చాలా పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు మంత్రులందరూ వచ్చారు. ఆతిథ్యానికి చైనా ప్రతినిధి రాక పోవటాన్ని గురించి, రాయబారులు, పత్రికోద్యోగులు మాట్లాడుకున్నారు.

అదే సమయంలో, ఇండియాలీగు ఆధ్వర్యం క్రింద మరొక రిపబ్లిక్ దినోత్సవం కాక్స్‌టన్ హాలులో జరిగింది. భారత స్వాతంత్ర్యోద్యమాన్ని బలపరిచినవారూ, లండన్‌లో వారి నాయకుడు శ్రీ. వి. కె. కృష్ణమీనన్ యీ వుత్సవానికి హాజరయ్యారు. అతిథులకు కొన్ని భారతీయ వార్తా చిత్రాలను (డాక్యుమెంటరీలు) చూపారు.

"అమ్మకం పన్నును ఎక్సైజు సుంకాలతో చేర్చాలి"

—: x :—

వ్యాపారానికి సంబంధించి ఇక శాసన నిర్మాణం ఆపుచేయాలని భారత వాణిజ్య పారిశ్రామిక సమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 25 —

వర్తక వాణిజ్యాలకు సంబంధించి నంతవరకూ ఇకముందు చట్టాలను చేయవాన్ని నిలుపుగల ఫేయాలనీ, రాష్ట్రాలలో అమ్మకం పన్నును ఎక్సైజ్ డ్యూటీతో కలిపి వేయాలనీ, రెండురోజులనుంచీ జరుగుతున్న అఖిలభారత వర్తక, వాణిజ్య సమాఖ్య సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశాన్ని ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారు ఏర్పాటు చేశారు రాష్ట్రాలలో అనుసరించబడుతున్న అమ్మకం పన్ను విధానాలను సమావేశం విమర్శించింది. చౌకధరల దుకాణాలు, సహకార సంస్థలు, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ల ద్వారా ప్రభుత్వం వర్తక వాణిజ్యాలలో జోక్యం కల్పించుకుంటున్న దని సమావేశం విమర్శించింది. పత్తి, ఇనుము, ఉక్కు వస్తువులపై కంట్రోల్ అనవసరం లేదని పేర్కొన్నది.

దేశంలో వున్న వివిధ ఛేంబర్లు వాణిజ్య పారిశ్రామిక సంస్థల ప్రయోజనాన్ని ప్రభుత్వం గుర్తించాలనీ, ఆర్థిక విధానాలలోని క్లిష్టతను సాధ్యమైనంత తగ్గించి జేయాలని సమావేశం అభ్యర్థించింది.

సమావేశ నిర్ణయాలను కేంద్రంలోని అధికారులతోనూ, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతోనూ చర్చించడం జరుగుతుందని సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ రుయా అన్నారు.



బాపూజీ : "మరికొంచెం సేపు అలా గా ఓపికపట్టి పదిలంగా కూర్చుని చూస్తూ వుండండి—ఇక ఏ క్షణంలో నైనా 'పరేడ్' దళాలు ఇక్కడకు రావచ్చు!"

హైదరాబాద్, జనవరి 24—

ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సిల్ పరీక్ష సిటీ కాలేజి హాలులో హైకోర్టువారు ఆలోచించి ఉన్న మార్చి 4, 5 తేదీల జరుగుతాయి. ఏటు చేయదల్చిన అభ్యర్థులకు మార్చి 10లోపు బార్ కౌన్సిల్ ఆఫీసులో ఇస్తారు బార్‌కౌన్సిల్ కార్యదర్శి తెలియజేస్తున్నారు.

శ్రీ కాశేశ్వరరావుకు "పద్మభూషణ్"

—: x :—

'అప్సర' నిర్మాతలు అయ్యగారి సాంబశివ రావు, నూతక్కి భానుప్రసాద్‌గార్లకు 'పద్మశ్రీ'

న్యూఢిల్లీ, జనవరి 26 —

పదకొండవ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో పరిపాలన, విద్య, విజ్ఞానశాస్త్రం, సంగీతము, క్రీడలు, సంఘసేవ, లలితకళలు, సాహిత్యాది రంగాలలో అనన్య సామాన్యమైన కృషిచేసిన 31 మంది ప్రముఖులకు భారత రాష్ట్రపతి అవార్డులిచ్చి సత్కరించారు.

మొత్తం పదిమంది "పద్మభూషణ్" గ్రహీతలలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఒకరు.

భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రిత్వంశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ రాఘవన్‌పిళ్లే "పద్మవిభూషణ" అవార్డును పొందారు. ఈ సంవత్సరం ఈ అవార్డును పొందినవారు ఈయన ఒక్కరే. ఆయన 1922 లో సివిల్ సర్వీసులో ప్రవేశించి నాటినుంచి ప్రతిభావంతంగా సేవచేశారు.

మొత్తం 10 మంది "పద్మభూషణ్" గ్రహీతలలో ఇద్దరు కవులు, ఇద్దరు రాష్ట్ర శాసనసభల స్పీకర్లు, ఇద్దరు సంస్కృత పండితులు, ఇద్దరు శాస్త్రజ్ఞులు వున్నారు.

"పద్మశ్రీ" అవార్డును పొందిన మొత్తం 20 మంది ప్రముఖులలో క్రీడలలో, సాంఘికసేవలో పేరుపొందినవారు ... శ్రీ లంకకర్ ...

... సాహిత్యరంగంలో కూడ అనన్యసామాన్యమైన కృషిచేసినందుకు 78 యేళ్ళ వయస్సుగల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, 76 యేండ్ల వయస్సుగల ఒరిస్సా అసెంబ్లీ స్పీకరు డాక్టరు నీలకంఠదాసుకూడా "పద్మభూషణ్" అవార్డును పొందారు

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ నెహ్రూకు కృశ్చేవ్ అభినందన సందేశం

మాస్కో, జనవరి 25:—

సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్, భారతప్రధాని శ్రీ నెహ్రూకు ఈ క్రింది విధంగా సందేశం పంపినట్లు 'టాస్' ప్రకటించింది.

"భారత రిపబ్లిక్ దశమ వార్షికోత్సవ సందర్భంగా స్వాతంత్ర్య ప్రేమికులు భారత ప్రజలకు హృదయపూర్వక అభినందనలు, శుభా కాంక్షలు తెలుపుతున్నాను. ఉభయ దేశాల మధ్య విడదీయరాని స్నేహ బంధాలు, సహకారం వర్ధిల్లగలవని ఆశిస్తున్నాను. గత దశాబ్దంలో భారతదేశం రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో విస్పష్ట అభివృద్ధిని సాధించింది. దాస్యశృంఖలాలనుంచి విముక్తి పొందిన ఏ దేశమైనా చేయగలిగిందేమిటో చూపించింది. భారతదేశం సాధిస్తున్న యీ అభివృద్ధికి సోవియట్ ప్రజలు ఎంతగానో సంతోషిస్తున్నారు. ... శాంతిని పరిరక్షించేందుకూ, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించేందుకూ భారతదేశం చేస్తున్న సేవను సోవియట్ ప్రజలు అమూల్యమైనదిగా భావిస్తున్నారు. అంతర్జాతీయ వాతావరణాన్ని చక్కబరిచేందుకూ, ప్రపంచ యుద్ధాన్ని అరికట్టేందుకూ, ఎంతో ప్రాముఖ్యమైన, భారత—సోవియట్ స్నేహ సమున్నతాభివృద్ధులు యీ దశాబ్దంలో సాధించగలిగి నందుకు మా కెంతో సంతోషంగా వుంది."

రాష్ట్ర పురోభివృద్ధికి ప్రజా సహకారం

—: x :—

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉద్బోధ

(మన కార్యాలయం నుంచి) హైదరాబాద్, జనవరి 26

ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ ప్రణాళికకు కేటాయించిన మొత్తం 175.37 కోట్ల రూపాయలను పూర్తిగా సద్వినియోగ పర్చ సాధ్యం కాగలదన్న విశ్వాసాన్ని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు ప్రకటించారు.

భారత రిపబ్లిక్ దశమ వార్షికోత్సవం సందర్భంలో సందేశమిస్తూ శ్రీ సంజీవయ్యగారు ఇలా పేర్కొన్నారు :—

"పదేళ్ళక్రితం భారత రిపబ్లిక్ అవతరించింది. అప్పటినుంచి మనదేశం అంతర్జాతీయ రంగంలో అనుసరిస్తున్న ... శాంతి ... విధానాల ఫలితంగా మన్ననలను పొందడమే కాక ప్రపంచశాంతిని పటిష్ఠం చెయ్యడానికి, వివిధ జాతులమధ్య మైత్రిని, సహాయ సహకారాలను పెంపొందించడానికికూడ విశేషంగా దోహదమిచ్చినవి. అమెరికా, సోవియట్ రష్యా అధ్యక్షుల సమేతంగా ప్రపంచ అగ్రరాజనీతిజ్ఞులు పారంపర్యంగా భారతదేశాన్ని సందర్శించడం అంతర్జాతీయ రంగంలో మనదేశం నిర్వహిస్తున్న పాత్రను, మన రిపబ్లిక్ పొందుతున్న గౌరవాభిమానాలకు, కీర్తిప్రతిష్ఠలకు నిదర్శనం.

జాతీయరంగంలో ప్రథమ పంచవర్ష ప్రణాళికను విజయవంతంచేసి, ద్వితీయ ప్రణాళికను పూర్తిచేసేస్థితిలోకి రావడంతో మన జాతీయ ఆదాయం విశేషంగా పెరిగి, ప్రజలందరు సిరిసంపదలతో వర్ధిల్లగల నూతన శకానికి పునాదులు వెయ్యబడుతున్నవి. పెక్కు ప్రాజెక్టులు పూర్తి ఆయ్యాయి. మరికొన్ని దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్మాణంలో వున్నవి. ఈ రెండు ప్రణాళికలద్వారా తీవ్రతరం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత హెచ్చు పెట్టబడి వుండగల తృతీయ ప్రణాళికద్వారా తీవ్రతరం చేయడం సాధ్యంకాగలదని విశ్వసిస్తున్నాను.

మూడేళ్ళక్రితం ఏర్పడిన మన రాష్ట్రం ప్రణాళిక పథకాల నిర్వహణలో ప్రశంసార్హమైన విజయాలను సాధించింది. ద్వితీయ ప్రణాళికకు కేటాయించిన మొత్తం 175.37 కోట్ల రూపాయల పెట్టుబడిని పూర్తిగా వినియోగపరచడం సాధ్యంకాగలదని విశ్వసిస్తున్నాను. సమాజాభ్యుదయ కృషివంటి కొన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకం కాగలిగినది. ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ పద్ధతిని విజయవంతంగా అమలుపరచడానికి మనం అనుసరించిన పద్ధతిని ఇతరులు ఒరవడిగా ఎంచుకొన్నారు. దక్షిణాది ధాన్యాగారంగా ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తిని సాధించి దేశంలో సముచితపాత్ర నిర్వహించడానికి కావలసిన శక్తి సామర్థ్యాలను పెంపొందించుకొనేందుకు యావచ్ఛక్తిని వినియోగిస్తున్నది.

మన రాష్ట్రానికి అపారమైన సాధన సంపత్తి కలదు. కావున వ్యవసాయంలోనేకాక పరిశ్రమలు, ఇతర ఉత్పత్తి రంగాలలో మన రాష్ట్రం ఉన్నతస్థానాన్ని పొందడానికి వీలుగా మనకుగల సాధన సంపత్తిని సద్వినియోగపరచడం మన విధ్యుక్తధర్మం. ఇప్పుడు అధికారంలో వున్న ప్రభుత్వం ప్రజాప్రభుత్వమే. వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ప్రజల సంపూర్ణ సహకారం లభించినప్పుడుమాత్రమే ప్రభుత్వం తన లక్ష్యాన్ని సాధించగలదు. అందుచేత ఈ పర్వదినాన జాతిపునర్నిర్మాణానికి జరుగుతున్న మహత్తర కృషిలో ప్రభుత్వంతో సహకరింపవలసిందిగా రాష్ట్రంలోని అన్ని ప్రజలకు నేను హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను."

రాష్ట్రపతికి టిటో సందేశం

బెల్‌గ్రేడ్, జనవరి 25:—

భారత రిపబ్లిక్ దశమ వార్షికోత్సవ సందర్భంగా ప్రెసిడెంట్ టిటో శ్రీ రాజేంద్రప్రసాద్‌కు సౌహార్దిక అభినందనలూ, శుభాకాంక్షలూ తెలిపారు.

భారత దేశ అభివృద్ధికీ, భారత దేశపు సౌభాగ్యాభివృద్ధికీ, యుగోస్లావియా వలెనే శాంతి విధానాన్నీ, సహజీవన సూత్రాన్నీ అవలంబిస్తున్నందుకు అభినందిస్తున్నామని శ్రీ టిటో పంపిన టెలిగ్రాములో వున్నది.

చైనా, బర్మా ప్రధానుల పునస్సమావేశం

ఇది చాలా ప్రధాన మైనదని పరిశీలకుల వ్యాఖ్య

పెకింగ్, జనవరి 26

ఇక్కడకు వచ్చిన బర్మా ప్రధానమంత్రి జనరల్ నెవిన్, చైనా ప్రధానమంత్రి శ్రీ చౌ ఎన్ లై ఇవాళ మళ్ళీ కలుసుకున్నారు. వారు జరుపుతున్న సంభాషణలో ఇది చాలా ముఖ్యమైన సమావేశం లాగా కనిపిస్తున్నదని పరిశీలకులు అన్నారు.

జనరల్ నెవిన్ వెంటవచ్చిన బర్మా బృందంలో ముఖ్యులందరూ ఈ సమావేశంలో వున్నారు. వీరిలో బర్మా విదేశమంత్రి ఊ ఆంగ్ యుద్ధతంత్ర కార్యాలయ బ్రిగేడియర్ ఆంగ్‌గ్యీకూడా.

ఈ సమావేశంలో చైనా విదేశమంత్రి చెన్‌యిలో ఒకరైన చాంగ్‌ ...

తనకు జరిపిన ... శ్రీ సంజీవయ్య ... ద్వారా ... నైనా కావడ ...

భారత రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవ సంరంభం

—: x :—

కన్నులపండువగా భారీయెత్తున సైనిక విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు

న్యూఢిల్లీ, జనవరి 26 —

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా నేడు ఇక్కడ బ్రహ్మాండమైన స్థాయిలో సైనిక విన్యాసాలు, సాంస్కృతిక ఉత్సవాలు, ఊరేగింపు జరిగినవి. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సైనికవందనం స్వీకరించారు

ఉత్సవం ఢిల్లీ పురవీధులగుండా సాగుతున్నపుడు దాదాపు 20 లక్షలమంది ప్రజలు అత్యంత ఆసక్తితో దాన్ని తిలకించారు.

రాష్ట్రపతి భవనానికి సమీపంగా విజయ్ చౌక్ ప్రాంతంనుంచి 'పెరేడ్' ప్రారంభమై కన్నాట్‌ప్లేస్, అజ్మీర్‌గేట్, చాందినిచౌక్ ప్రాంతాలగుండా ముందుకు సాగినది. అనుమైళ్ళ పొడవుగల ఈదారి పొడుగునా జాతీయ జెండాలు అలంకరించబడి, మధ్యమధ్య రంగు రంగుల ద్వారాలతో మొత్తం ప్రాంతమంతా అత్యంత మనోజ్ఞంగా ఉన్నది. ఉత్సవం ఈ ప్రాంతం అంతటినీ దాటివెళ్లటానికి దాదాపు నాలుగుగంటలకాలం పట్టినది.

రాజభవనంవద్ద దాదాపు 5 లక్షలమంది ప్రజలు ఉత్సవాన్ని తిలకించారు. అక్కడే ఎత్తుగా నిర్మించబడిన వేదికపై నుంచుని సర్వసైన్యాధ్యక్షుని హోదాలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సైనిక వందనం స్వీకరించారు

వందనస్వీకార వేదికచుట్టూరా విదేశాలనుంచి వచ్చిన ప్రముఖ అతిథులు శ్రీ వొరోషిలోవ్, నేపాల్ ప్రధాని బి. పి. కొయిరాలా తదితరులు క్రిందసోఫాలమీద కూర్చుని ఉత్సవాన్ని తిలకించారు. సోవియట్ ఉపప్రధాని శ్రీ కోజ్లోవ్, మంత్రామే ఫురుట్సెవా, శ్రీ కుబున్ ట్సోవ్ తదితర సోవియట్ నాయకులుకూడా ఉత్సవాన్ని తిలకించారు.

మొత్తం ఢిల్లీలోని ప్రజలంతా ఉత్సవాన్ని చూడటానికి తరలివచ్చారు. ఇరుగుపొరుగు గ్రామాలు, పట్టణాలనుంచికూడా వేలకొలది ప్రజలు తరలివచ్చారు.

టెలివిజన్‌ల ఏర్పాటు

రాజధానీ నగరంఅంతా కన్నుల పండువుగా అలంకరింపబడినది. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా జనసమూహాలు, కిలకిల్లాడాలన్ని చెట్లో క్కిక్కిరిసి నిలబడ్డారు. కొందరు ఇళ్ల పైకప్పులమీదనుంచుని ఉత్సవాన్ని తిలకించారు. కొందరు "బాల్కానీ"మీద నిలబడ్డారు. 'పెరేడ్'ను చూడటానికి రాలేనివారు 'టెలివిజన్' గుండా ఉత్సవ సన్నివేశాలన్నీ తిలకించారు. ఆల్‌ఇండియా రేడియోవారు ఇందునిమిత్తం నగరంలోని వివిధ ప్రాంతాలలో 20 టెలివిజన్ సెట్లు ఏర్పాటు చేశారు.

ఉత్సవాన్ని చూడటానికి ఉదయంనుంచే ప్రజలు తండోపతండాలుగా రావటం ప్రారంభించారు. ప్రతి ఇంటిమీదా, దుకాణాలు, ప్రభుత్వ భవనాలమీద త్రివర్ణ పతాకాలు ఎగురవేయబడ్డాయి.

'పెరేడ్' పూర్తి అయిన తర్వాత దానినిచూడటానికై వచ్చిన లక్షలాది ప్రజలు పార్కులలో చేరి వనభోజనాలు, తదితర వేడుకలు వినోదాలతో రిపబ్లిక్ పండుగదినాన్ని అత్యంత సంతోషంతో జరుపుకున్నారు. ప్రధాన వీథుల్లోని పేవ్‌మెంట్లన్నీ పళ్ళు, తినుబండారాలు అమ్మేవాళ్లతో కిటకిటలాడిపోయాయి.

విమానదళ విన్యాసాలు

పెరేడ్‌లో అత్యంత ప్రధానంగా చెప్పుకోదగినది విమాన దళాలవారు జరిపిన విన్యాసాలు. మొత్తం 70 జెట్ విమానాలు ఈ విన్యాసాలలో పాల్గొన్నాయి. మొదటి మంజూషాకారంలో 12 కాన్‌బెర్రా బాంబర్ విమానాలు (విడివిడిగా నాలుగుచొప్పున) ముందుకు కదిలాయి. వాటివెంట మూడు దళాలుగా పెద్ద పెద్ద ధ్వనులతో వాంపైర్ విమానాలు, తుఫానీ విమానాలు అనుసరించాయి. విటవెంట ధ్వనికంటె ఎక్కువ వేగంతో ట్రాన్సోనిక్ హంటర్ విమానాలు, ఫొలాట్ విమానాలు మహా కోలాహలంగా వందనస్వీకార వేదికపైనుంచి దూసుకుని వెళ్ళినపుడు ప్రజలు సంతోషాతిరేకంతో పెద్దపెట్టున కరతాళ ధ్వనులుచేశారు.

గగనమార్గంలో త్రివర్ణపతాక చిత్రీకరణ

తెలుపు, ఆకుపచ్చ, నారింజరంగులలో పొగ వెదజల్లుతూ మూడు తుఫానీ విమానాలు ఆకాశానికి ఎగిరంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని చిత్రించటం ఈ ఉత్సవానికి ఒక సిరాకన్ను.

హెలికాప్టరులతో మూడు తుఫానీ విమానాలు మొదట ఎయ్యారంగా వందన స్వీకార వేదిక ఉపరితలానికి ఏటవాలుగా క్రిందికి దూసుకువచ్చి తర్వాత వెంటనే నిటారుగా పైకి ఎగిరిపోయి అంతరిక్షంలో అదృశ్యమైపోయాయి

పూలరేకుల వర్షం

రాష్ట్రపతి రావటానికిముందు రెండు హెలికాప్టర్ విమానాలు రాజవీధి పొడుగునా పైనుంచి పూలరేకులు వర్షించాయి. ఉత్సవాన్ని చూడటానికి వచ్చిన పిల్లలకు ఈ దృశ్యం ఎంతో ఆనందాన్ని కలిగించినది.

రాష్ట్రపతి భవనంనుంచి వివిధ రాజలాంఛనాలతో డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆరుగుర్రాల వాహనం ఎక్కి, ఎరుపు, బంగారు రంగుదుస్తులు ధరించిన అంగరక్షకులు అశ్వారూఢులై వెంటరాగా 'పెరేడ్' ప్రాంతానికి తరలివచ్చారు.

వందన స్వీకార వేదికవద్ద ప్రధాని నెహ్రూ ఆయనని ఆహ్వానించారు. జాతీయ పతాకం ఆవిష్కరించబడి ఆవెనువెంటనే రాష్ట్రపతి అంగరక్షకులు, మిలటరీ వాద్యకులు జాతీయ గీతాన్ని ఆలపించారు. రాష్ట్రపతి సైనికవందనం స్వీకరిస్తుండగా కొద్దిదూరంలో 30 తుపాకులు ప్రేల్చబడ్డాయి.

ప్రధాని అప్పుడు రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను, ఇద్దరు డిప్యూటీ రక్షణ మంత్రులను, రక్షణదళాలకుచెందిన ముగ్గురు అధిపతులను రాష్ట్రపతికి పరిచయం చేశారు. తర్వాత శ్రీ నెహ్రూ రాష్ట్రపతిని వందనస్వీకార వేదిక దగ్గరికి తోడ్కొనివెళ్లారు.

ఢిల్లీ రాజస్థాన్ ప్రాంతీయ సైనికాధికారి మేజర్ జనరల్ విక్రమ్‌సింగు రాష్ట్రపతికి వందనం చేస్తూ 'జీప్'లో నుంచుని ముందుకు సాగటంతో 'పెరేడ్' ప్రారంభమైనది.

ఎరుపు రంగుతో అలరారుతున్న వేదికపై రాష్ట్రపతి బంగారు, నేరేడు రంగు ఛత్రం క్రింద నుంచుని తన కుడిచేతిని పైకెత్తి సైనిక వందనాన్ని స్వీకరించారు. సైనిక, నౌకా, వైమానిక శాఖలకు చెందిన వివిధ దళాలు కవాతుచేస్తూ ముందుకు కదిలాయి.

'పెరేడ్' వెంట ఆయుధ సామగ్రి ప్రదర్శనానికి ఈ యేడాది అంత ప్రాధాన్యం ఇవ్వబడలేదు. సాంస్కృతిక ప్రదర్శనలకు, విద్యార్థుల, విద్యార్థినుల ఊరేగింపులకు ఘన ప్రాధాన్యం ఇవ్వబడినది.

మొదట మూడు తేలికరకం ఎ. ఎమ్. ఎక్స్ టాంకులు, వాటివెంట మూడు భారీసెంచూరియన్ టాంకులు, పెద్దపెద్ద ఫిరంగి గొట్టాలు ...

(మిగతా 2 వ పేజీలో)

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

నా క్లయింటు అయిన్న శ్రీకాకుళం జిల్లా సాలూరు తా. శంబర గ్రామం కా. గంజిశెట్టు రామినాయుడు కుమార్తె కూర్మినాయుడు పెనైనరు కుమార్లు అయిన శ్రీష్టమ్మ మరి ఒక కుమారుడు పైనరు కుమార్తె గంగమ్మ, యీ 3 గ్గురు పై. సొ. తల్లి గంజిరాములు సదరు కూర్మినాయుడు భార్య సదరు గంజిరాములు జ్జ 4 గురు నాకు యిప్పించిన్ని ఫోగట్టా అధికారంబ్లుబట్టి ఎల్లరకు యిందు మూలంగా తెలియజేసేదేమనగా :— నా క్లయింట్లను సదరు గంజి కూర్మినాయుడు తన యింటినుండి యిప్పట్కి నాలుగు నెలలు క్రిందట తగిలివేసినాడు. నా క్లయింట్లకుగల హక్కులలో నిమిత్తం లేకుండా సదర్లకు నష్టపుచ్చే దురుద్దేశంతో కుటుంబాస్తుల్ను అన్యాక్రాంతంలు చేయుటకు వ్యవహారపు మూటలు జర్పుచున్నాడు. గాన అట్టి అన్యాక్రాంతంలు సదరు కూర్మినాయుడు వల్ల ఎవరు పొందినా నా క్లయింట్లయొక్క హక్కుల్కు సంబంధించినంతమట్టుకు బంధించ నేరవని యిందుమూలంగా ఎల్లరకు తెలియగలందులకు ప్రకటించడమైనది.

యం. సభాపతి, పెక్లయింట్ల తరఫు ప్లీడరు, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా.

టెండర్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

బాటనీ డిపార్టుమెంటుకు ఒక బిల్డింగు నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే 12—2—60 సా. 4 గం. వరకు తీసుకొనబడును. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లు వాటి ఖరీదు క్రింద రు. 150— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును.

వి. సింహాద్రిరావు, ఇన్‌చార్జి రిజిస్ట్రారు, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము వాల్తేరు

ఫిజిక్సు డిపార్టుమెంటుకు ఇనోర్గానిక్ రీసర్చి లేబరేటరి నిర్మించే నిమిత్తం సీల్డు టెండర్లు ~~వాల్తేరులోని~~ ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే 12—2—60 సా. 4 గం. వరకు తీసుకొనబడును. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 20— చెల్లించి, దరఖాస్తు మీద రిజిస్ట్రారు నుండి పొందవచ్చును.

వి. సింహాద్రిరావు, ఇన్‌చార్జి రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

వేలం నోటీసు

కర్నూలుజిల్లా, పాణ్యం పంచాయితీయొక్క బస్‌స్టాండు, సంతమార్కెట్టు, కమేలా, మరియు బండ్లమెట్టులోని రుసుములు 1960—61 సం.నకు వసూలు చేసికొను హక్కు 4—2—60 తేదీ పాణ్యం పంచాయితీ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడును. పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి యీలముతో పాల్గొనవచ్చును. తదితర విషయములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎ. సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

అదృష్టదేవత మీ తలుపు తట్టుతున్నది సమర్థులైన స్త్రీ పురుషులకు మంచి అవకాశము. పేరొందిన మా చేనేతవస్త్రములు సిల్కు, చీరెలు, షర్టింగులు దోవతులు, జంపకానాలు, దుప్పట్లు వగైరాలకు ఆర్డర్లుసంపాదించి మీరు కునుబంధంగా రు 500 పైగా సంపాదించు ...ను.

...మైన షరతులు, వివరములకు ...నాని (వయా) ఈరోడ్డు ద.ఇం.

...రిశమలు

...ష్టి పుస్తకం. దీనిలో ...గి సాధన సంపత్తితో ...శమల వివరములు ... ...కం ... తక్కు... ...సమా... ...పార్టి... ...దర్లు ...ఎవరను ...యుకాల ...తెం పుత్త ...రియుపుకు ...1050లు,

శ్రీ వికారినామ సంవత్సరం

పుష్య బహుళ అమావాస్య

1960 జనవరి 28, గురువారం

బహుళ అమావాస్య ఎ. 11—3 గం. వరకు శ్రవణం తె. 4—00 గం. వరకు వర్జ్యం ఉ. 8—58ము. 10—38 గం. వరకు

ఆంధ్రప్రభ

1960 జనవరి 28, గురువారం

'శేషం కోపేన...'

ఫిబ్రవరి 1 తేదీన జరగనున్న కేరళ ఎన్నికలలో కమ్యూనిస్టులకు ఈ సారి విజయావకాశం మృగ్యమనే చెప్పవచ్చు.

ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ పోటీచేస్తున్న పార్టీల ప్రచారకోలాహలం తీవ్రతరం కావడం సహజమే. కాని, తమ ప్రతిపక్షులు దౌర్జన్య చర్యలకు దిగుతున్నారనీ, ప్రధాని నెహ్రూ వెంటనే కలగజేసుకొనని పక్షంలో అసలు ఎన్నికలే ఆగిపోవలసిన పరిస్థితు లేర్పడ గలవనీ కమ్యూనిస్టులు నినాదాలను లేవదియ్యడంచూస్తే, తప్పని సరిగా జరుగనున్న తమ పరాజయానికి కారణాలను వెతుక్కోవలసిన పని లేకుండా ముందుగానేవారు సంజాయిషీని సిద్ధంచేసి పెట్టుకుంటున్నారేమో నన్న సందేహం కలిగితీరుతుంది.

లేదా, ఎన్నికలు ఆగిపోదగినంత పెద్దయెత్తున దౌర్జన్యకాండకు కమ్యూనిస్టుపార్టీయే ఆయత్త మౌతున్నదనే అనుమానానికి సయితం అవకాశ మేర్పడుతున్నది. అట్టి అవాంతర పరిస్థితిని వారించడానికి ప్రభుత్వం సర్వవిధాలా జాగ్రత్త పడగలదనే నమ్ముతున్నాము.

లోగడ. ఆంధ్రరాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలకువలె నేడు కేరళప్రజల నిర్ణయంకోసం యావద్భారతి మే కాదు, నిఖిల ప్రపంచం అత్యాతురతతో ఎదురు చూస్తున్నదనడం అతిశయోక్తి కాజాలదు. కమ్యూనిస్టుల (దుష్) పరిపాలనానుభవం నసాళమంటిన కేరళ ప్రజలు ఈసారికూడా తిరిగి కమ్యూనిస్టుల వలలో చిక్కి నెత్తికి చేతులు తెచ్చుకొనరని గాఢంగా విశ్వసిస్తున్నాము.

అధికారాన్ని చలాయించిన కొలదికాలంలోనే కేరళ కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యాన్ని పదటగలిపి, చేజిక్కిన ప్రభుత్వయంత్రాంగాన్ని స్వీయ పార్టీ ప్రయోజనాలకు వినియోగపరచు...కొని, తిరిగి ఎన్నిక కాదగిన యోగ్యతను ఏనాడో కోల్పోయారు.

తమ పాతధోరణులను మాను కుని ఇకమీదట పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిలోనే పని చేయదలచినామనీ, అహింసా విధానానికి కట్టుబడి నడుచుకో గలమనీ అమృతసర్ తీర్మానంలో వారు చెప్పుకొన్నమాట లోకాన్ని వంచించడానికి ఆడిన ఆటేకాని వేరొకటి కాదని దాదాపు రెండేళ్లు నడిచిన కమ్యూనిస్టుల కేరళ పరిపాలన ...నపరిచింది. వారి ప్రాస్వ...తుదకు వారికి పెడిసి...

...న్యూనిస్టుపార్టీ గుట్టు ... తెలిసిన కేరళ ...జీ అసెంబ్లీ ...శివదాసన్ ...వికృత ...బ ...వరి

ముప్ఫైవేలు ముట్టిందన్నారు. బియ్యం కొనుగోలు బేరంలో ఆరువేలు గిట్టాయన్నారు. రాష్ట్ర రవాణా వ్యవహారంలో తిరువనంతపురంజిల్లా పార్టీ ఆర్థిక సంఘాధ్యక్షుడుగా పార్టీ తరఫున తన చేతితో తాను పదకొండువేలు పుచ్చుకొన్నా నన్నారు. కమ్యూనిస్టుల పరిపాలనలో మంత్రులు నామ మాత్రులేననీ, పార్టీ కార్యదర్శిదే సర్వాధికారమనీ ఆయన ఆరోపించారు.

పై ఆరోపణలు నిరాధారాలని రుజువు చెయ్యడానికి కేరళ కమ్యూనిస్టులు తగిన ప్రమాణాలను చూపించి, తమ నిర్దోషిత్వాన్ని స్థాపించుకోవలసింది. కాని, అందుకు బదులు వారు శ్రీ శివదాసన్ చేసిన ఆరోపణలన్నీ సత్యేతరాలనడంతోనే సంతృప్తి చెందారు. పైపెచ్చు తనకు శాసనసభ అభ్యర్థిత్వాన్ని నిరాకరించినందుకుగాను పార్టీపై ఇట్టి అభాండాలను సృష్టించాడని శ్రీ శివదాసన్ పైనే విరుచుకపడ్డారు. "శేషం కోపేన పూరయేత్" అని కదా న్యాయం!

అంతర్జాతీయ న్యాయవేత్తల సంఘం భారతశాఖ ఆదేశాన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎన్. హెచ్. భగవతి అధ్యక్షుడుగా నియమితమైన న్యాయవేత్తల సంఘం రెండువారాలపాటు కేరళ రాష్ట్రంలో పర్యటించి, విచారణ వలిపి తేల్చిన సారాంశాలు ఈ సందర్భంలో గమనించదగినవి.

చట్టం దృష్టిలో ప్రజలంతా సమానమే అయినా, అందరికీ సమాన రక్షణను ప్రభుత్వం కల్పించవలసి వున్నా, కేరళ కమ్యూనిస్టులు పై ధర్మాన్ని పూర్తిగా ఉల్లంఘించి చట్ట వ్యతిరేకంగా పరిపాలనను నిర్వహించడమే కాక, తమ పార్టీ ప్రయోజనాలను నెరవేర్చుకున్నారని వీరు నిర్ధారణ చేశారు.

దీనినిబట్టి, అధికారం చేజిక్కిన పక్షాన కమ్యూనిస్టుపార్టీ ఎంతటి అత్యాచారాలకైనా వెనుదీయదని స్పష్టపడింది. కమ్యూనిస్టుపార్టీ ప్రజాభిమానానికి ఎంత మాత్రం పాత్రం కాదనడానికి ఇంత కంటె నిదర్శన మక్కరలేదు.

చట్టవిచ్ఛిన్న కారులపై తీవ్ర చర్యలు

కేరళ గవర్నర్ హెచ్చరిక

త్రివేంద్రం, జనవరి 24 — ఎన్నికలతేదీ సమీపంలో పడుతున్నకొద్దీ కేరళలో వివిధపార్టీలకు సంబంధించిన కార్యకర్తల మధ్య రాను రాను సంఘర్షణలు ఎక్కువవుతున్నాయనీ, పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే చట్టవిచ్ఛిన్న కారులను అదుపులో పెట్టటానికిగాను ప్రభుత్వం తీవ్రచర్యలు గైకొనవలసి ఉంటుందనీ కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

అయితే, శాంతికి భంగం కలుగకుండా ఎన్నికలు శాంతియుతంగానే జరిగిపోతాయని ఆయన ఆశాభావాన్ని వెల్లడించారు.

అన్ని ప్రాంతాలలోను, ప్రత్యేకించి అల్లరి ప్రాంతాలలో ప్రభుత్వం సంచారక పోలీసుదళాలను ఏర్పాటుచేసిందని ఆయన అన్నారు.

కొత్త మంత్రివర్గం ఎప్పుడు అధికారాన్ని స్వీకరిస్తుందని ప్రశ్నించగా ఫిబ్రవరి 5 వ తేదీ నాటికి ఎన్నికల ఫలితాలన్నీ ప్రకటించబడతాయనీ, ఆ తర్వాత వారం, పదిరోజులలో కొత్తమంత్రి వర్గ నిర్మాణం జరుగవచ్చునని ఆయన అన్నారు.

యూనివర్సిటీ కళాశాలలన్నిటినీ వశపరచుకోవటానికి కమ్యూనిస్టు ప్రభుత్వం చేసిన నిర్ణయం దురదృష్టకరమైనదని ఇటీవల తను చేసిన ప్రకటనను వివరించమని కోరగా "కేరళ యూనివర్సిటీ చట్టం అమలును గూర్చి తన ప్రకటనలో ప్రస్తావించలే" దని శ్రీ రామకృష్ణరావుగారు అన్నారు.

"నిజానికి యూనివర్సిటీ చట్టం ముసాయిదా కమ్యూనిస్టు మంత్రివర్గం అధికారాన్ని స్వీకరించటానికి ముందే 1957 ఏప్రిల్‌లో సిద్ధంచేయబడినది. చట్టంపైగాని, అందులోని అంశాల్లో దేనిపైగాని ప్రభుత్వంతో తన భేదాభిప్రాయం లేదని శ్రీ రావుగారు అన్నారు.

అయితే, యూనివర్సిటీకి సంబంధించిన అన్ని కళాశాలలను 'ఒక్కదాన్ని కూడా మిగల్చకుండ' స్వాధీనంచేసుకోవాలన్న నిర్ణయంపట్లకు మంచిదికాదు. యూనివర్సిటీ కళాశాలను, మరో రెండు కళాశాలలను యూనివర్సిటీ ఆధీనంలో వుంచాలని మంత్రివర్గానికి నేను సూచించాను. కాని, అలా చేయకుండా మొత్తం అన్ని కళాశాలలను వశపరచుకోవటానికి ప్రభుత్వం నిర్ణయించినది. దానికి నేను వ్యతిరేకినే. యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్‌గానాతి (హోదాల్లో) ప్రభుత్వానికి అది వ్యతిరేకమైనదైనప్పటికీ వెల్లడించటానికి నాకు అన్ని హక్కులు వున్నాయి. ఇందులో రాజ్యాంగ మర్యాదల్ని అతిక్రమించటం అన్నది ఏమీలేదు" అని అన్నారు శ్రీ రామకృష్ణరావుగారు.

కేరళ యూనివర్సిటీ యూనియన్ ప్రారంభోత్సవ సమయంలో శ్రీ రామకృష్ణరావుగారు ఇటీవల పై విషయాలను గూర్చి మాట్లాడినందుకు పార్లమెంటు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా అభ్యంతరం ప్రకటించారు. గవర్నర్ అలా మాట్లాడినందుకు ఆ విషయంపై సముచితమైన చర్య గైకొనాలని కూడా రాష్ట్రపతిని ఆయన అభ్యర్థించారు.

కృప్లానీ, సుశీలానయ్యర్, కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీమతులు రేణూ చక్రవర్తి, హాజ్రా బీగమ్ మొదలైనవారు రాష్ట్రంలో పర్యటించి అనేక సభలలో ప్రసంగించారు. వీరుగాక యునైటెడ్ ఫ్రంట్ తరఫున శ్రీమతి మన్నాత్ పద్మనాభన్, కమ్యూనిస్టుపార్టీ తరఫున శ్రీమతి సుశీలా గోపాలన్ (శ్రీ ఎ. కె. గోపాలన్ భార్య), తదితర ప్రముఖ మహిళామణులు కూడా పర్యటనలు సాగిస్తున్నారు.

నూతన అధ్యాయం

అలెప్పీ, జనవరి 24:— యునైటెడ్ ఫ్రంట్, కమ్యూనిస్టుపార్టీలకు చెందిన వందలకొలది వలంటీర్లు దళాలుదళాలుగా అలెప్పీజిల్లాలోని గ్రామీణ నియోజకవర్గ ప్రాంతాలకు వెళ్లి భారీ ఎత్తున ప్రచారం సాగిస్తున్నారు. వలంటీర్లు తాముకూడా కృత్రిమ బ్యాలెట్ కాగితాలను, వాటిపై గుర్తువేసే సిరా మొదలైన సరంజామా అంతా పట్టుకునివెళ్లి మాక్ 'వోటింగు' పద్ధతిని గూర్చి వారికి తెలియజేస్తున్నారు.

ఇరుపక్షాలకు చెందిన వలంటీర్లు ఎన్నికల ఉద్యమంలో ఇది అంతిమ ఘట్టానికి ముందు ఘట్టం అని అంటున్నారు. అంతిమ ఘట్టం ఫిబ్రవరి 1వ తేదీన వోటర్లను పోలింగు కేంద్రాలకు తీసుకువెళ్లటం.

వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కొత్త వోటింగు విధానాన్ని గూర్చి వోటర్లకు బోధచేస్తున్నారు. పది, పదిహేనుఇళ్లకు ఇద్దరు మగ వలంటీర్లు, ఇద్దరుఆడవలంటీర్లు చొప్పునయునైటెడ్ ఫ్రంట్ మొత్తం జిల్లా అంతటికీ వలంటీర్లను పంపి ప్రచారం సాగిస్తున్నది. ఎన్నికల ప్రచారంలో యునైటెడ్ ఫ్రంట్‌వారు కమ్యూనిస్టులను మించిపోయి చాలా వకట్బందీగా కార్యక్రమాన్ని సాగిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్‌వారు దాదాపు 4 వేలమంది వలంటీర్ల చేత ప్రచారం సాగిస్తున్నారట.

మెహతా ఉద్ఘాటన

అలెప్పీ, జనవరి 24— రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించటంకోసం జరుగుతున్న కృషిలో కేరళ మహిళలు ధరిస్తున్న పాత్ర స్వాతంత్ర్య సమరాంగణంలో ఝాన్సీ మహారాణి ప్రదర్శించినధైర్యసాహసాలను, ఆత్మబలిదానాన్ని గుర్తుకు తెస్తున్నదని ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేడు ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన మహిళల సభలో అన్నారు. అనంతరామపురం మైదానంలో జరిగిన ఈ బహిరంగసభలో వేలకొలది మహిళలు పాల్గొన్నారు. సభకు ముందు నగరం అంతా మహిళల వూరేగింపు జరిగినది.

ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలకు కత్తిపోట్లు

త్రిచూర్, జనవరి 24— ఇక్కడికి 20 మైళ్ల దూరంలో చలక్కుడి వద్ద కత్తిపోట్లు తగిలి ఇద్దరు వ్యక్తులు నేడు హాస్పిటల్‌లో చేర్పబడ్డారు.

కత్తిపోట్లు తగిలిన ఇద్దరు వ్యక్తులు కాంగ్రెస్ కార్యకర్తలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి.గోవింద మీనన్ చలక్కుడిలో జరిగిన బహిరంగసభలో ప్రకటించారు. ఈ ఘాతుకత్వానికి కమ్యూనిస్టులే కారకులని కూడా ఆయన అన్నారు.

భారీయెత్తున ఎన్నికల ఊరేగింపు

ఎర్నాకులం, జనవరి 24— ఎన్నికల ప్రచార సందర్భంగా కాంగ్రెస్, పి. ఎస్. పి., ముస్లింలీగు యునైటెడ్‌ఫ్రంట్ ఒకవైపున, కమ్యూనిస్టులు మరోవైపున విడివిడిగా వూరేగింపులు జరిపారు.

యునైటెడ్ ఫ్రంట్ ప్రదర్శనల్లో స్త్రీలు చాలా ఎక్కువమంది పాల్గొన్నారు. ప్రదర్శనలు చాలా భారీ ఎత్తున ఎంతో హడావిడిగా జరిగాయి.

కమ్యూనిస్టుల పరిపాలనలో జరిగిన 'ఘాతుక చర్యలు' అతర్వాత ప్రభుత్వాన్ని కూలద్రోయటానికిగాను ప్రజలలో లేచిన 'విప్లవ' సన్నివేశాలను చిత్రిస్తున్న పెద్ద పెద్ద ప్రభలు అనేకం వూరేగింపులో ఉపయోగించబడ్డాయి. మూడు పార్టీలకుచెందిన కార్యకర్తలు తమ తమ జెండాలను ...

స్త్రీల ప్రముఖపాత్ర

త్రివేంద్రం, జనవరి 24— కేరళ వోటర్లలో (80.3 లక్షలు) ఇంచుమించు సహాందాకా వున్న స్త్రీలు వివిధ పార్టీలు సాగిస్తున్న ఎన్నికల ప్రచారంలో ప్రముఖ పాత్ర ధరిస్తున్నారు.

పోలింగు రోజున ఎక్కువమంది స్త్రీలు వోటు వేసేటట్టు చేయుటానికి అన్ని పార్టీల తరఫున ప్రత్యేకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోలింగు తేదీ ఫిబ్రవరి 1.

1957 ఎన్నికల్లో మొత్తం 43.68 లక్షల స్త్రీ వోటర్లలోను 28.22 లక్షలమంది స్త్రీలు వోటింగులో పాల్గొన్నారు. మగవాళ్ల పోలింగు శాతం 68.8 వుంటే ఆడవాళ్ల పోలింగు శాతం 64.6 మాత్రమే.

అన్ని నియోజకవర్గాలలోను స్త్రీలనిమిత్తం ప్రత్యేక ఎన్నికలకమిటీలు ఏర్పాటుచేయబడ్డాయి. వివిధ పార్టీలకు చెందిన మహిళా కార్యకర్తలు దళాలు దళాలుగా ఇంటింటికి వెళ్లివారి వారి అభ్యర్థుల తరఫున ప్రచారంసాగిస్తున్నారు. వివిధ పార్టీల తరఫున స్త్రీవోటర్లను ఆకర్షించటానికిగాను అనేక ప్రాంతాలలో మహిళల వూరేగింపులు జరిగాయి.

యునైటెడ్ ఫ్రంట్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన మహిళా నాయకురాలు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు వెళ్లి పర్యటనకూడా సాగిస్తున్నారు. కాంగ్రెస్ తరఫున శ్రీమతులు సుచేతా ...

ముగ్గురు ఆంధ్రపోలీస్ ఆఫీసర్లకు పతకాలు

న్యూఢిల్లీ, జనవరి 26 — పదకొండవ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ప్రతిభావంతంగా సేవచేసినందుకు 61 మంది పోలీసు ఉద్యోగులకు భారత రాష్ట్రపతి పతకాలను బహూకరించారు.

అయిదుగురు ఆఫీసర్లకు ప్రెసిడెంటు, పోలీసు ఫైర్ సర్వీసెస్ పతకం ఇచ్చారు. మిగిలిన 56 మంది పోలీసు ఆఫీసర్లకుపోలీస్ పతకం, బహూకరించారు.

భారత సాయుధ దళాలకు ఆరు కొత్త పతకాలను "నాగాహిల్స్" అను ప్రత్యేకచిహ్నాన్ని ఏర్పాటు చేశారు.

ఈ యేడు పోలీసుపతకాలను పొందిన వారిలో ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు పోలీసుఆఫీసర్లు కలరు. వారిపేర్లు ఇవి :— శ్రీ మాడభూషి శ్రీనివాసాచార్య, సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్, విజయవాడ, శ్రీ వెంపల్లి వెంకటరమణ, పోలీస్ ఇన్‌స్పెక్టర్, స్పెషల్ బ్రాంచి, సి. ఐ. డి. హైదరాబాద్ శ్రీ మక్కెల సత్యనారాయణ, పోలీసు ఇన్‌స్పెక్టరు స్పెషల్ బ్రాంచి, సి. ఐ. డి. హైదరాబాద్.

సంయుక్త సెలక్టు కమిటీవారి పర్యటన

హైదరాబాద్, జనవరి 25— 1958 వ సం.పు హైదరాబాద్ భూఖండాల నిరోధన, కమతాల ఏకీకరణ బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలెక్టు కమిటీవారు సిద్దిపేట ప్రాంతంలోని రెండు కమతాల ఏకీకరణ కేంద్రాలైన కొండపాక, విశ్వనాధపల్లెలను 1960 ఫిబ్రవరి 14 వ తేదీన సందర్శిస్తారు. వీరు హైదరాబాద్‌లో శాసన సభ భవనాలవద్ద ఫిబ్రవరి 14 వ తేదీ ఉదయం 7—30 గంటలకు బస్సులో బయలుదేరి సుమారు ఉ. 10 గంటలకు కొండపాక చేరుకుంటారు. అచ్చట పనిచూచుకున్న తరువాత బయలుదేరి సుమారు సా. 3 గంటలకు విశ్వనాథపల్లి చేరుతారు. అచ్చట పని ముగించుకున్న తరువాత బయలుదేరి అదేరోజు సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

నిడుబ్రోలు ప్రాంతంలో పంటకు దెబ్బ

యకరాకు 5; లేక 6 బస్తాలు రాలుతున్నట్లు వార్త

(ఆంధ్రప్రభ ప్రతినిధి) నిడుబ్రోలు, జనవరి 26 — గతంలో యకరాకు 18 బస్తాల ధాన్యం పండినభూములు ఈ ప్రాంతంలో అననుకూల వాతావరణ ఫలితంగా యకరాకు 5 లేక 6 బస్తాల వంతున పండినవి.

ఈ సంవత్సరం వరికుప్పల నూర్పిడి దాదాపు పూర్తిఅయినట్లే భావించవచ్చును.

1959 వ సంవత్సరం అక్టోబరు నెలలో కురిసిన వానలలో యెన్నడూ వీచనంతటి విష వాయువు వీచింది. ఆ గాలివల్ల అప్పుడే పాలు పోసుకుంటున్న వరిపొట్టలు పగిలిపోవడం, పాలు పోసకుని విడిచిన కంకెలు తెల్లబడటం జరిగింది. అందువల్ల ఆసించినంతగా పంటలు పండవేమోనని ఆనాడే భయపడ్డారు. ఇటువంటి అనేక కారణాల ఫలితంగా గతంలో యకరాకు 18 బస్తాల ధాన్యం పండిన భూములు యీ ప్రాంతంలో ఈ సంవత్సరం యకరాకు 5 లేక 6 బస్తాలచొప్పున పంటమాత్రమే పండింది. కొంచెం ఎక్కువగా పండిన భూములులేకపోలేదు. కానీ బావట్లతాలూకాలో పూర్వం మాదిరిగా పంట పండలేదనేది నిర్వివాదాంశం.

కవుల భూములకు చాలాచోట్ల కవుళ్ళు చెల్లలేదు. ఇది ఒకసమస్యగా పరిణమించినది. వ్యవసాయంఖర్చులు ఎలా పూడుతాయా అనేది రెండో సమస్య. గతం నుండి చెల్లించవలసిన రివిన్యూ శిస్తుబకాయిలు యెలా చెల్లించడమా అనేది మూడో సమస్య. వీటిమధ్య ఆహారసమస్య నాలుగోదిగా వుంది. ఇప్పటికే ధాన్యంధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటిని చక్కదిద్దడానికి ప్రభుత్వమే కర్తవ్యం ఆలోచించవలసివుందని ప్రజలు భావిస్తున్నారు.

హైదరాబాద్, జనవరి 25— రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో 1959 నవంబరు నెలలో మొత్తం 238 సాముదాయక రేడియో సెట్లులు నెలకొల్పబడినవి. అంతటికంటే ఎక్కువ సెట్టులు నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయబడినవి. యీ జిల్లాలో స్థాపించబడిన సెట్టుల సంఖ్య 45.

తూర్పు గోదావరిలో లైబ్రేరీల సిబ్బంది

డిశెంబరు జీతాలు ఇంకా ముట్టలేదట

భద్రాచలం, జనవరి 22— తూర్పు గోదావరి జిల్లాలో లోకల్ లైబ్రరీ అథారిటీ క్రింద పనిచేయుచున్న బ్రాంచి లైబ్రేరియన్‌లకు, తదితర సిబ్బందికి డిసెంబరు మాసం జీతాలు నేటివరకూ ముట్టలేదని చెబుతున్నారు.

లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యదర్శికి చైర్మన్ నుండి జీతాలు బట్వాడా చేయు అధికారం దత్తం కావటంలో జరిగిన ఆలస్యమే ఇందులకు కారణమని రూఢిగా తెలియుచున్నది.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు సరిహద్దుల చట్టం

హైదరాబాద్, జనవరి 25— 1959 వ సం.పు ఆంధ్ర ప్రదేశ్, మద్రాస్ సరిహద్దుల మార్పిడి చట్ట నిబంధనల క్రింద యీ చట్టం అమలులోనికి వచ్చేదినంగా 1960 ఏప్రిల్ 1 వ తేదీని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కృశ్చేవ్ ఉవాచ :

సంగ్రామం వస్తే సమిష్టి ఆత్మహత్య

బెల్జియన్ నాయకుని ప్రకటన

బ్రసెల్సు, జనవరి 24— జర్మనీని సర్వనాశనం చేసేందుకు రష్యాకు మున్పది అణుబాంబులు అవసర మవుతాయనీ, యుద్ధమే సంభవిస్తే, బ్రిటన్, ఫ్రాన్సులగతి కూడా అంతేకాగలదనీ, సోవియట్ సేనానులు భావిస్తున్నట్లు ఇవ్వాళరాత్రి యిక్కడకు తెలియజేయబడింది.

ఈనెల ప్రారంభంలో తాను మాస్కో సందర్శించినసందర్భంలో రష్యాసేనానులు తనకుతెలియచేసిన ఈ విషయాన్ని గూర్చి సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ తనకు వెల్లడించారని బెల్జియన్ శాసనసభాధ్యక్షుడు శ్రీ జేవన్‌పాల్ క్రోనేకర్ ఇవ్వాళరాత్రి లోవియన్‌వద్ద జరిగిన లిబరల్‌పార్టీ సమావేశంలో తెలియజేశారు.

సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ తనతో ఇంకా ఇలా తెలియజేశారనికూడా అన్నారు:

"మరొకవైపున పశ్చిమరాజ్యాలవారికికూడా మమ్మల్ని నాశనం చేసేందుకు సాధనా లున్నాయని తెలుసును. అందుచేత, యుద్ధం అందరికీ ఆత్మహత్యా సదృశమే కాగలదు."

సోవియట్ నాయకులు తాను చెప్పినట్లు తుచ తప్పకుండా తెలియజేసే విషయంపై మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు:

కమ్యూనిజం ప్రపంచాన్ని జయిస్తుందని నే నెప్పుడూ చెప్పలేదు. కమ్యూనిజం మంచి విధానమైనందువలన అది జయిస్తుంది"

ఆయన నిరాయుధీకరణనుగురించి అడుగగా, కృశ్చేవ్ పూర్తిగా అదుపుచేయబడిన నిరాయుధీకరణ తనకు సమ్మతమేనని దానిస్థానే సామాన్య ఆయుధాలతో ఒక పోలీసుదళం వుండవచ్చుననీ, ఆయన అన్నారు.

నెల్లూరు కౌన్సిల్ చైర్మన్ పదవి

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి రాజీనామా

నెల్లూరు, జనవరి 25:— ఈ సాయంత్రం జరిగిన మున్సిపల్ కవున్సిలు సమావేశంలో శ్రీ ఏ. సుబ్బారెడ్డి చేర్మెన్‌పదవికి కవున్సిలు స్థానానికి యిచ్చిన రాజీనామాను ఆమోదించారు. ఈ సందర్భంలో శ్రీ సుబ్బారెడ్డి అమోఘమైన సేవను ప్లాఘిస్తూ తీర్మానించారు.

వైస్‌చేర్మన్ శ్రీ యస్. మహబూబ్‌ఖాన్ అధ్యక్షత వహించారు.

కొత్త చేర్మనుగా ఎన్నుకొనటకుగాను ఫిబ్రవరి మొదటివారంలో కౌన్సిలు ప్రత్యేక సమావేశం జరుగుతుందని తెలుస్తూంది శ్రీ మహబూబ్‌ఖాన్ చేర్మెన్‌గాఎన్నుకొనడం అత్యంత సంభవమని భావించబడుతున్నది.

నిడదవోలులో అధిక ధరలు

నిడదవోలు, జనవరి 26:— కొత్తపంటలు వచ్చినా నిడదవోలులో నిత్య జీవిత వస్తువులధరలు ఏమీ తగ్గలేదు. బియ్యం చింతపండు, ఎండుమిర్చి, మొదలగువాటిధరలు మామూలుగానే సామాన్య మానవులకు అందుబాటులో లేకుండా ఉన్నాయి.

అఖిల భారత ప్రభుత్వోద్యోగుల సమాఖ్య సంస్థాపన

వివిధ రాష్ట్రప్రభుత్వోద్యోగుల మహాసభ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 25— మూడు రోజుల నుంచి ఇక్కడ జరుగుతున్న వివిధ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల అఖిల భారత మహాసభ నేటితో ముగిసింది. మహాసభకు ఆంధ్ర ప్రదేశ్‌నుంచి వెయ్యిమంది, ఇతర రాష్ట్రాలనుండి అయిదువందలమంది ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలకు వేరోడువాడుగా ఉంటూ ఉద్యోగులను ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిశీలించి పరిష్కరించేటందుకై మే నెల 15 వ తేదీలోపున అఖిలభారత ప్రభుత్వోద్యోగుల సమాఖ్యను నెల్పాలని, మహాసభ నేటి సమావేశంలో నిర్ణయించింది. అఖిల భారత సమాఖ్య నియమావళిని రూపొందించడానికై ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, బొంబాయి, బీహార్, మధ్యప్రదేశ్, మైసూర్, ఉత్కళ రాష్ట్రాలనుంచి ఏడుగురు సభ్యులను మహాసభవారు ఎన్నుకున్నారు. వీరు, సమాఖ్య నియమావళి మే 15 వ తేదీ లోపున రూపొందిస్తారు. నూతన సమాఖ్య కార్యవర్గ సభ్యులు యీలోపునే ఎన్నుకోబడగలరు.

మూడు రోజులపాటు జరిగిన యీ మహాసభ మొత్తం పన్నెండు తీర్మానాలను ఆమోదించింది. ముఖ్యమైన ఆహార పదార్థాల ధరలను బట్టి ప్రభుత్వోద్యోగులకు అనువైన కనిష్ఠ జీవనభృతులను దేశమంతటా అమలు జరపాలని మహాసభ ఒక తీర్మానంలో కోరింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఇస్లింగ్టన్ కమిషన్(1912—13) లీకమిషన్ (1923—24) వరదాచారి కమిషన్‌లు —— (1946—47) వెలిబుచ్చిన అభిప్రాయాలతో మహాసభ ఏకీభవించింది. తక్కువ జీతాలు పుచ్చుకుంటున్న ప్రభుత్వోద్యోగుల వేతనాలు హెచ్చించాలని యీ కమిషన్లు అభిప్రాయపడ్డాయి. భారతదేశ జాతీయాదర్శమైన సామ్యవాద సమాజ నిర్మాణానికి అనుగుణమైన నవీన విద్యావిధానాన్ని అమలు జరపాలని, ఇది అధికారక సంస్థల సహకారంవల్ల సాధ్యపడగలదని మహాసభ మరొక తీర్మానం గావించింది.

దేశ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ పాత్రను గురించి ఇటీవల ప్రధాని నెహ్రూ కావించిన ప్రకటనను, దృష్టిలో ఉంచుకొని మహాసభవారు మరొక తీర్మానాన్ని ఆమోదించారు. నిర్మాణ కార్యక్రమాల జయప్రద నిర్వహణకు తాము, తమ శాయశక్తులతో తోడ్పడగలమని, పరిపాలన యంత్రాంగ ప్రాతిపదికలలో ఉన్నప్పటికీ కొంత దోషభూయిష్టంగా ఉన్నదని, విధులు, బాధ్యతలు ... పద్ధతులు, దేశ లక్ష్యాల కనుగుణంగా పూర్తిగా మారిపోవలసి ఉంటుందని మహాసభ తన అభిప్రాయాన్ని వ్యక్తపరచింది.

దేశంలోవున్న వివిధ ప్రాజెక్టులను పరిశీలించి సరియైన దృక్పథాన్ని ఏర్పరచుకునేందుకు ఉద్యోగులు రెండేళ్ల కొక నెలరోజులపాటు ఆయా ప్రాంతాలను సందర్శించే వీలును కల్పిస్తూ ప్రభుత్వం ఖర్చులు భరించాలని మహాసభ యింకొక తీర్మానంలో అభ్యర్థించింది.

ఎన్. జి. ఓ.ల పట్ల ఆంధ్ర ప్రదేశ్ బెంగాల్,మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కఠినతర విధానానికి మహాసభ తన విచారాన్ని ప్రకటించింది. ఉద్యోగుల సంఘాల గుర్తింపును ఉపసంహరించుకొన్నచోట్ల ఆయా ప్రభుత్వాలు వాటిని గుర్తించాలని, ఉద్యోగులను తాత్కాలికంగా తొలగిస్తూ, బర్తరఫ్ చేస్తూ కావించిన ఉత్తరువులను ఉపసంహరించుకొని సుహృద్భావ పూర్వక వాతావరణాన్ని నెలకొల్పాలని మహాసభ కోరింది. ప్రజలకు తమ కోరికలను ఎరుకపరచే ఉద్యోగులకు గల ప్రాథమిక హక్కులను తిరస్కరించిన మధ్య ప్రదేశ్ ప్రభుత్వ చర్యపట్ల మహాసభవారు తమ ఆందోళనను వెలిబుచ్చారు. సామ్యవాద సమాజ మూల స్వభావాని కనురూపంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాల ఎన్. జి. ఓ.ల సంఘాలకు ట్రేడ్ యూనియన్ హక్కులను మంజూరు చేయాలని మహాసభవారు కోరారు.

కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖలో శాస్త్రజ్ఞుడుగా పనిచేస్తున్న డాక్టరు జోసెఫ్ ఆత్మహత్యపట్ల మహాసభ తన ఆందోళనను వెలిబుచ్చుతూ యీ విషయమై దర్యాప్తు చేస్తున్న కమిటీ నివేదికను త్వరలో ప్రకటించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఆంధ్ర మంత్రివర్గం

శ్రీమోలే వెంకటనారాయణ హర్షం

ఏలూరు, జనవరి 23— శ్రీ మోలే వెంకటనారాయణ ఇలా వ్రాస్తున్నారు. "భారత జాతిపిత పూజ్య బాపూజీ ఆశించిన విధంగా ఒక సామాన్య హరిజనుడు మనకు ముఖ్యమంత్రి కావడం నిజంగా మనం గర్వపడవలసిన విషయం. అందులోను మొత్తం భారత దేశంలో ఆంధ్ర ప్రదేశ్‌కే అట్టి గౌరవం కలుగుట మన భాగ్య విశేషం.

అంతేగాక అట్టి హరిజన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మంత్రి మండలిలో అ. భా. కాంగ్రెసు కార్యదర్శి పనిచేసిన అనుభవం, కార్యదీక్షా దక్షత గల శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు సామ్యవాద సమాజమునకై తన సర్వస్వమును త్యాగమొనరించిన శ్రీ పి.వి.జి. రాజు, సుప్రసిద్ధ దేశభక్తుడు, పరిపాలనాదక్షుడగు శ్రీ మల్లిపూడి పళ్లంరాజు మున్నగువారు సభ్యులై యుండుట ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు వాదులకు ప్రజలకు గర్వకారణం.

రాజనీతి దురంధరులగు వీరి నాయకత్వమున "ఆంధ్ర ప్రదేశ్" అఖిలభారతంలోనూ అభ్యుదయ సాధనలో ఆదర్శప్రాయముగు, కృషి చేయునని మిక్కిలి ఆశిస్తూ అభినందిస్తున్నాను"

ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలు

(1 వ పేజీ తరువాయి)

లను రాష్ట్రపతికి వందన సూచకంగా పైకెత్తి ముందుకు కదిలాయి. తర్వాత ఫిరంగి దళాలకు సంబంధించిన కొన్ని ఫిరంగులు, విమాన విధ్వంసక తుపాకులు, మోర్టార్లు వాటిని అనుసరించాయి.

సాంస్కృతిక ప్రదర్శనలు

సైనికదళాల విన్యాసాలు పూర్తిఅయి వరుసగా ఒక్కొక్కదళం ముందుకు కదిలినతర్వాత సాంస్కృతిక ప్రదర్శనలు ప్రారంభమైనాయి. మొదట బంగారు, నేరేడు రంగు దుస్తులతో ఎంతో శోభాయమానంగా అలంకరించబడిన 14 ఏనుగులు శీఘ్రంగా ముందుకు వచ్చాయి వందనస్వీకార వేదికవద్ద అవి తొండాలను పైకెత్తి రాష్ట్రపతికి వందనం చేస్తున్నపుడు ప్రజలు సంతోషంతో కరతాళధ్వనులు చేశారు. ఏనుగులు నెమ్మది నెమ్మదిగా ముందుకు కదులుతూడంటే వాటి మెడలకుకట్టిన గంటలు గణగణ మ్రోగాయి. వాటిలో ఒకటి పిల్ల ఏనుగు. పెల్లనగ్రోవి పట్టుకుని ఒక చిన్న బాలుడు దాని మీద కూర్చున్నాడు.

ఢిల్లీలోని ప్రసిద్ధికెక్కిన సన్నాయి వాద్యకులు ఏనుగుల వీపులపై కూర్చుని మృదుమధురమైన మంగళ రాగాలతో ప్రేక్షకుల్ని ముగ్ధులుచేశారు.

తర్వాత వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, విద్యార్థినులు తమతమ ప్రత్యేక దుస్తులతో ఎరుపు, ఆకుపచ్చ, నీలి, పసుపురంగు జెండాలు పట్టుకొని జాతీయ గీతాలాపన, జైహింద్ నినాదాలతో దళాలు దళాలుగా ముందుకు వచ్చారు.

రంగురంగుల ప్రభలు

తర్వాత సాంస్కృతిక ప్రదర్శనలు ప్రారంభమైనాయి. తెరిచివున్న ట్రక్కులలో వివిధ రాష్ట్రాల తరఫున రంగురంగుల ప్రభలు ముందుకు కదిలాయి.

మొదటిప్రభ శాంతికి చిహ్నంగా రథాకారంలో మొత్తం పువ్వులతో తయారుచేయబడి ఉన్నది. కేంద్ర ప్రజాకార్యక్రమాలశాఖవారు దీనిని తయారుచేశారు. దాదాపు 150 రకాల పువ్వులతో అది తయారు చేయబడింది. మంచులా, తెల్లగావున్న రెండు ... పావురాలు దానిని లాక్కొనివచ్చాయి.

అండమాన్, నికోబార్ దీవులకు చెందిన ప్రభ ఆ ప్రాంతంలోని అటవీ సంపత్తిని సూచిస్తున్నది. చెట్లను పడద్రోసి మ్రానులను లాక్కువెళుతున్న భంగిమలకి మట్టి ఏనుగులు కొన్ని దానిపై అలంకరించబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ తరఫున నాగార్జునసాగర్ ప్రాజెక్టు నమూనా ప్రదర్శింపబడినది.

బీహార్ రాష్ట్రం ప్రదర్శించిన ప్రభ యువతుల నృత్యం చేస్తున్న ఒక సన్నివేశాన్ని సూచిస్తున్నది. వరుణదేవుడైన ఇంద్రుడిని ప్రార్థించటం ప్రధాన ఇతివృత్తం.

కేరళరాష్ట్రంకూడా ఇదేమాదిరి ప్రభను ప్రదర్శించినది ... ప్రార్థిస్తున్న భంగిమలో కొందరు యువతులు నృత్యాన్ని అది సూచిస్తున్నది.

మద్రాస్, బొంబాయి, ఉత్తర ప్రదేశ్, మైసూరు, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, అస్సాం, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాలుకూడా వివిధ రకాలైన ప్రభలను ప్రదర్శించాయి.

రాష్ట్రపతి విందు

రిపబ్లిక్ దినోత్సవం తనసందర్భంగా భారతాధ్యక్షుడు నేటి సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో విందు జరిపారు. ప్రస్తుతం రాజధానిలోఉన్న ప్రముఖ విదేశ అతిథులతోసహా అనేకమంది అతిథులు విందుకు వచ్చారు.

రాష్ట్రపతి భవనం, రాజధానిలోని ఇతర ప్రభుత్వ భవనాలు, పురమందిరాలనీ దీపాలతో చాలా అందంగా అలంకరించబడ్డాయి. రాత్రి వేళ ప్రజలు తండోపతండాలుగావచ్చి దీపాలంకరణలన్నీ ఆసక్తితో తిలకించారు.

రాష్ట్ర రాజధానులలో ఉత్సవాలు

ఇదేమాదిరి రాష్ట్ర రాజధానులన్నిటిలో కూడా ఉత్సవాలు, సైనిక విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. గవర్నర్లు సైనిక వందనం స్వీకరించారు.

లక్నోలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనల్లో రాష్ట్ర సైనికదళాలవారు ఉత్తరప్రదేశ్ సరిహద్దును ఏవిధంగా రక్షిస్తున్నదీ సూచిస్తున్న ప్రభఒకటి ప్రదర్శింపబడినది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం రిపబ్లిక్ కానుకగా రాష్ట్రం అంతటా 25 గ్రామాల ప్రజలకు విద్యుచ్ఛక్తి సదుపాయాన్ని కలిగించటానికి తన నిర్ణయాన్ని ప్రకటించినది.

కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు కేరళలో జరుగనున్న ఎన్నికలు ప్రశాంతంగాజరిగి, ప్రజలుశాంతియుతంగా,ఎన్నికల్లోపాల్గొనినూతన ప్రభుత్వాన్నినిర్ణయించాలనీ రిపబ్లిక్ దినంనాడు ఒక ప్రత్యేక సందేశంలకి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ రిపబ్లిక్ దినం జమ్మూ, కాశ్మీర్ రాష్ట్ర చరిత్రలో మరొక నూతన అధ్యాయాన్ని తెరుస్తున్నది. సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ విషయానికి సంబంధించి భారత రాజ్యాంగంలో కల్పించబడిన ఏర్పాట్లను జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రానికి విస్తరింపజేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తరువు నేటినుంచీ అమలుకు వస్తున్నది.

మద్రాస్, జనవరి 25:— కోటిరూపాయలు విలువచేసే రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి నూతన భవనానికి మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

"మేన్యూరిన్"

(MANURIN)

(ప్లాంట్ ఫెర్టిలైజర్ బిళ్ళలు)

తయారుచేయువారు, ఇండియా ఆల్కాలిస్ లిమిటెడ్,కలకత్తా.

తోటమొక్కలకు, కూరగాయల పాళ్ళకు, పండ్లవృక్షములకు, అవసరమైన ఎరువు.

దక్షిణ ఇండియాలో సోల్ ఏజంట్లు :— ఏ. వి. థామస్ అండ్ కంపెని (ఇండియా) లిమిటెడ్, 2/21 ఫస్ట్‌లైన్‌బీచి, మద్రాసు 1.

"ఆత్మ సౌందర్యం దర్శించండి"

స్వామి శాంతానందగారి సందేశం

..., జనవరి 26 :—

రిపబ్లిక్ దినోత్సవ సందర్భాన స్వామి శాంతానంద, లక్ష్మీనారాయణ్ మందిర్ యీ దిగువ సందేశాన్ని ఇచ్చారు :

"విముక్తి పొందినప్పుడే సౌఖ్యం లభిస్తుంది. కర్మ (విధి, విశ్వాసము) బంధాలను త్రెంచుకున్న ఆత్మజ్ఞానము మాత్రమే మనల్ని విముక్తి చేసి భగవంతుని సాన్నిధ్యాన చేరుస్తుంది" అని శ్రీ స్వామి శాంతానంద్ లక్ష్మీనారాయణ్ మందిర్" రిపబ్లిక్ దినోత్సవ సందేశంలో అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఓం"కార శబ్దం — వినూతనమైనది. ఈ పదమే మన హృదయాన్ని దైవోన్ముఖంగా త్రిప్పుతుంది.

ఆత్మను దర్శించడానికి మనం అంతర్ముఖులమవటమే కాక, మనస్సుకు వ్యామోహాలనుంచి తప్పించి ఏకాగ్రతకు సాన్నిధ్యం చెయ్యాలి. మన దృష్టిని అంధకారం చేస్తున్నది అజ్ఞానమేగాదు, కోరికలు, బంధాలునూ, జ్ఞానమార్గము, భక్తిమార్గము, సత్కార్యాచరణ అన్నీ ఒకటే శరీరానికి భిన్నమైన ఆత్మ సౌందర్యాన్ని సన్నిహితం చేసుకోవటానికి మనస్సును, ఇంద్రియాలను సక్రమంగా అదుపులో పెట్టుకోవాలి.

యోగమార్గము నిరంతర యత్నము, విశ్వంమైన అప్రమత్తత ద్వారా సాధించబడుతుంది. అదిలేకపోతే వెనుకబడి పోవటమే గాక ఆత్మనూ, శరీరాన్ని వేరుగా గ్రహించక ఇదివరకు మాదిరే ఒకదానికి బదులు ఇంకొకటి అర్థం చేసుకుంటాం. ఈ ప్రపంచంలో దృశ్యమానమవుతున్నదంతా "సత్" అనే పదంలో ఇమిడివుంది. "తత్వమసి" అనే మహావాక్యాన్ని నిరంతరం మననం చేసుకోవటం ముఖ్యం.

ఈ ప్రపంచమంతా ఆ ఆదిశక్తి నుండి వికసించిన ఒక భాగమే.

అజ్ఞానాంధకార బంధాల్ని త్రెంచుకొని, అది భూతాన్ని గ్రహించు సర్వాంతర్యామియైన "పరమాత్మ" అన్ని ఆత్మలకు ఆధారభూతంగా ఉంటాడు. జీవితం నిత్యం, అచంచలం. మనస్సుకు ఏకాగ్రతకు తెచ్చి ఇంద్రియాలను అదుపులోపెట్టి హృదయాన్ని బాహ్య జగత్తుకు దూరంగా చేసినప్పుడు మనం ఆత్మను శరీరానికి భిన్నమైనదిగాను, నిత్యమైనదిగాను చూడగలుగుతాం. అంతేగాదు, ఆత్మలో విస్తరించిన పరమాత్మను కూడా దర్శించవచ్చు. అదే అంతటా వ్యాపించి శాసించే పరమాత్మ. అప్పుడే సుఖదుఃఖాలు అంతరించి పోతాయి.

రాత్రివేళల నిద్రావస్థలయందు పంచేంద్రియాలు ఆత్మలో ఏ రకంగా ఐక్యమై అదృశ్యమవుతాయో, మోక్షగామియైన ఆత్మకూడా పరమాత్మలో ఐక్యమై లీనమై — పోతుంది. ప్రపంచాపర్యావసమైన ఏకత్వాన్ని గ్రహించడానికి చేయగల మన మానసిక శక్తి మన ఇంద్రియాలను, క్రియలను అదుపులో పెట్టి ఉగ్రగాములను చేస్తుంది.

విజయం తథ్యం, భక్తి తప్పకుండా ఫలిస్తుంది. మన ఆత్మ సౌందర్య దర్శనాపేక్ష నెరవేరుతుంది.

పరమ సత్యం భాసించి ఏకాగ్రత ద్వారా మునులను యోగ సమాధికి చేరుస్తుంది. ఓం శాంతి! ఓం శాంతి!! ఓం శాంతి!!!

బడిపంతుళ్ల వేతనాలు హెచ్చింపు చర్యలు

సంతృప్తికరంగా లేవని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ విశదీకరణ

న్యూఢిల్లీ, జనవరి 25 :—

ఉపాధ్యాయుల వేతనాలను పెంచటానికి ఇంతవరకు తీసుకున్న చర్యలు సమర్థమైనవని కానీ, లేక పూర్తిగా సంతృప్తికరమైనవని గానీ భావించగల అవకాశంలేదని ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడిక్కడ 71 మంది ఉపాధ్యాయులకు జాతీయబహుమతి ప్రధానం చేస్తూ అన్నారు.

ఈ జాతీయ బహుమతులు తీసికొన్న 71 మందిలో 4 గురు స్త్రీలుకూడ ఉన్నారు. ఉపాధ్యాయులుగా వీరు జాతికి చేసిన అమూల్యమైన సేవను సత్కరిస్తూ దానికి చిహ్నంగా ఈ బహుమతులు ఇచ్చారు.

ఈ 71 మందిలోను 38 మంది ప్రాథమికోపాధ్యాయులు, 33 మంది హైస్కూలు ఉపాధ్యాయులు ఉన్నారు. వీరందరూ 20 సంవత్సరాలు పైగా ఉపాధ్యాయవృత్తిలో ఉండి సేవ చేస్తున్నారు.

విజ్ఞానభవనంలోని ప్రధానహాలులో ఈ బహుమతి ప్రధానోత్సవం ఏర్పాటుచేశారు. ఉత్సవానికి కేంద్ర మంత్రులు, అధ్యాపకులు, అధికారులు, పలువురు పౌరులు హాజరయ్యారు.

ఈ 71మంది ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రు 500 నగదు, ఒక సర్టిఫికెట్ బహూకరించారు.

వీరిలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులు 5గురు ఉన్న విషయం 'ఆంధ్ర ప్రభ' పాఠకులకు విదితమే.

దేశంలోని ఉపాధ్యాయుల వేతనాలను పెంచటానికి ఇంతవరకు తీసికొన్న చర్యలు సమర్థవంతమైనవని కానీ, సంతృప్తికరమైనవనిగాని భావించగల అవకాశం లేదని డాక్టర్ ప్రసాద్ బహుమతి ప్రధానంచేస్తూ అన్నారు. జాతియుధనాన్ని విద్యకు కేటాయించటంలో ఎప్పుడూ ఉదారంగా ఉండలేమని కూడ ఆయన నొక్కి వక్కాణించారు.

జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రను ప్రస్తావించి ఆయన ఇలా చెప్పారు :

"తగిన వసతులు లేక, తగినంత శక్తి సామర్థ్యాలు లేక చాలీచాలని వేతనాలతో సతమతమవుతూ అసంతృప్తిని వెల్లడిస్తున్న ఉపాధ్యాయులు విద్యాబోధన అనే మహత్తర జాతీయ బాధ్యతను నిర్వహించగలరనుకోవటం మూఢవునుంచి అతిగా ఆశించటమే అవుతుంది. ఉపాధ్యాయుల జీవిత స్థితి గతులను, వేతనాలను అభివృద్ధిచేయటానికి ప్రయత్నించకుండా, సంఘములో వారికి ఉండవలసిన గౌరవస్థానాన్ని ఇవ్వదలచకుండా వారివృత్తి ఘనమైనదనీ, ఉదాత్తమైనదని అందుచేత ఉన్నతచిత్తంతో దేశభక్తితో త్యాగబుద్ధితో పనిచేయవలసిందిగా విజ్ఞప్తిచేయటం హాస్యాస్పదంగా ఉంటుంది.

"అందుచేతనే ప్రభుత్వం, అందునా ముఖ్యముగా కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ, మన భవిష్యత్తుని మనం రూపొందించుకొనగల స్వేచ్ఛ లభించినప్పటినుంచి ఈవిషయానికి చాల ప్రాధాన్యం ఇచ్చి ఆలోచిస్తున్నది.

అయితే చివరకు ఇదంతా మనకున్న ధనం మీదనే ఆధారపడుతుంది. ప్రతిసంవత్సరం విద్యారంగం అంతకంతకు విస్తృతమై ఉపాధ్యాయుల సంఖ్యపెరుగుతున్నది. వీరికందరకు బాగా వేతనాలుఇయ్యవలెనంటే అందుకు తగిన ధనం మన వద్ద ఉండాలి."

వేతనాలు పెంచటమే కాక ఉపాధ్యాయులకు ఇతరవిధాల చేయవలసిన సహాయం సమకూర్చవలసిన సదుపాయాలను గురించి నొక్కిచెపుతూ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు :

"ఉపాధ్యాయులకు తమ బిడ్డల విద్య విషయంలో కొన్ని కన్సెషన్స్ ఇయ్యాలనీ, వైద్య సౌకర్యాలు గృహవసతికూడ ఏర్పాటు చేయాలని నా ఉద్దేశం. ఇదికాక నిర్బంధంగా ప్రావిడెంట్ ఫండ్ని ఏర్పాటుచేయటం, భీమా సౌకర్యాలు కలిగించటం మొదలైనవాటిని గురించికూడ ఆలోచించాలి. ప్రభుత్వోద్యోగులకు సాధారణంగా లభిస్తున్న సదుపాయాలన్నీ ఉపాధ్యాయులకుకూడ ఇయ్యవచ్చు."

దేశంలో పాఠశాలలకు తగిన వసతులు, భవనాలు లేకపోవటం ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు : "పాఠశాలలలో, కళాశాలలలో విద్యార్థులకు ప్రవేశం కల్పించటం గురించి ఢిల్లీ ప్రజలు నానాటికి ప్రతి సంవత్సరం ఎంతో ఆందోళన చేస్తున్నారు. బహుశా ఢిల్లీ నగరంలో ఈ విషయం పై సాగుతున్నంత ఆందోళన మరే విషయంపైన లేదేమో! ఎన్నో పాఠశాలలు ఇంకా పూరిపాకలలోనే ఉంటున్నాయి. భారతదేశ రాజధానీ నగరంలోనే పాఠశాలల పరిస్థితులు ఇలా ఉంటే, ఇక ఇతరచోట్ల పాఠశాలల పరిస్థితి ఎలా ఉంటుందో తేలికగా ఊహించుకోవచ్చు."

సిక్కు గురుద్వారాలు

అమృతసర్, జనవరి 24—

శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీకి కొత్తగా ఎన్నికైన 126 మంది అకాలీదళ సభ్యులు నేడు శిక్కుల ఉన్నత మత పీఠమైన అకాలీతక్ ముందు ప్రమాణ స్వీకారంచేసి అకాలీ దళానికి మాస్టర్ తారాసింగు పట్ల తమ విధేయతను ప్రకటించారు.

మాస్టర్ తారాసింగు సభ్యులందరిచే ప్రమాణ స్వీకారం చేయించారు.

లడఖ్ లో రోడ్ల నిర్మాణం

శ్రీనగర్, జనవరి 24:—

దుర్గమంగా సరిహద్దు ప్రాంతంలోగల లడక్ జిల్లాలోని ముఖ్యమైన ప్రదేశాలన్నింటిని కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే 500 మైళ్ల పొడవు ఉండే ఒకరోడ్డునిర్మాణాన్ని ప్రారంభించగలదని, సరిహద్దుల రక్షణ దృష్ట్యా ఈ రోడ్డు చాల కీలకమార్గం కాగలదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

హిమాలయ సరిహద్దులో ఇటీవల ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ఈ రోడ్డునిర్మాణ పథకం ప్రారంభిస్తున్నారు.

నిర్మాణ కార్యక్రమం వచ్చే వేసవిలో ప్రారంభమవుతుందని తెలుస్తున్నది. ఈరోడ్డు ముందుగా లే—దుసుల్ మార్గంమీద ప్రారంభ మవుతుంది. లడక్ జిల్లాలో ప్రధాన పట్టణమైన లే పట్టణాన్ని దుసుల్ తోను ఇతర సరిహద్దు ప్రాంతాలతోను కలిపే చీలికరోడ్లుకూడ వేస్తారు.

'లే' నుంచి నేరుగా దుసుల్ కి వేసే రోడ్డు 125 మైళ్ల పొడవు ఉంటుంది.

హిమాచల ప్రదేశ్ లోని కులు లోయలు లడక్ డివిజన్ లోని జనస్కార్ మీదుగా లడక్ తో కలపాలని కూడ కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఈ రోడ్డుకి సంబంధించిన పరిశీలన, సర్వే 1956 లోనే పూర్తి అయినది కాని ఇంతవరకు పని మాత్రం ఏమీ జరగలేదు.

శ్రీనగర్ ని 'లే' తో కలిపే కార్గిల్ — లే రోడ్డు నిర్మాణం కూడ ఈ పథకంలోనే ఉన్నది. ఈ పథకం అమలులో ఈ విభాగాన్ని పూర్తిచేయుటానికి మరింత ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ రోడ్డు పొడవు 150 మైళ్లు ఉంటుంది. దీని నిర్మాణం 1954 లో ప్రారంభమైంది. చైనావారు ఆ తర్వాత రెండు సంవత్సరాలకు ప్రారంభించిన సింకియాంగు — టిబెట్ మార్గం భారతదేశానికి చెందిన అక్సాయ్ చిన్ మీదుగా 1957 లోనే పూర్తి అయింది. ఈ అక్సాయ్ చిన్ ప్రస్తుతం చైనా ఆక్రమణలో ఉన్నది. పైగా చైనావారు ఈరోడ్డుకి టిబెట్ నుంచి, తాము ఆక్రమించుకొన్న భారత భూభాగాలనుంచి అనేకమార్గాలు రోడ్లు నిర్మించారు.

కార్గిల్ — లే మార్గంలో వచ్చే జులై నుంచి జీప్ లు పోవచ్చునని తెలుస్తున్నది.

గత అక్టోబరు వరకు రెండు సంవత్సరాలపాటు ఈ రోడ్డు నిర్మాణంపని ఆపివేయబడింది. కార్మికుల కొరతచేత, చలికి భరించలేక, సంవత్సరంలో ఆరుమాసాలు పనిచేసే వీలులేకపోవటంచేత జరిగిన పనికూడ చాలనెమ్మదిగా జరగవలసివచ్చింది. లడక్ లోని మొత్తం బౌద్ధుల జనాభా 40 వేలు కూడ లేదు.

ఇన్ని ఇబ్బందులున్నా కార్గిల్ — లే రోడ్డు ఇంచుమించు సిద్ధమైంది.

7 గురు కమ్యూనిస్టులకు కారాగార శిక్షలు

ఒక హత్యానేరం సందర్భంగా క్విలన్ జిల్లా సెషన్స్ జడ్జి తీర్పు

క్విలన్, జనవరి 25 :—

ఒక హత్యానేరం సందర్భంగా కమ్యూనిస్టులో, లేక కమ్యూనిస్టు సానుభూతిపరులో అని భావించబడుతున్న 7 గురికి క్విలన్ జిల్లా సెషన్సు జడ్జి నేడు కఠిన కారాగారవాస శిక్షలు విధించారు.

ఈ కేసులో నేరారోపణ చేయబడిన మరొక 18 మందిని వదిలివేశారు.

ఇటీవల కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంపై ఆందోళన జరిపిన విమోచన సమర సమితి అనుకూలురకు, ప్రతికూలురకు గత జులై 6వ తేదీని క్విలన్ సమీపంలో జరిగిన ఘర్షణ ఈహత్యకు దారితీసింది.

సంఘజీవి కృశ్చేవ్

అమెరికా సెనేట్ నివేదిక వర్ణన

వాషింగ్టన్, జనవరి 24 :—

సోవియట్ యూనియన్ ప్రధానమంత్రి శ్రీ కృశ్చేవ్ బహుభాషి, సంఘ జీవి, బహిర్ముఖుడు అని అమెరికా సెనేటు నివేదిక అభివర్ణించింది.

స్టాలిన్ వలె గర్వంగానూ, అక్రమంగానూ శ్రీ కృశ్చేవ్ వ్యవహరించరు. అయినాగాని ప్రముఖ ప్రభుత్వ విధానాల నిర్ణేతలు (పాలిసీ మేకర్స్) సహాయంతో ఆయన రష్యాను పరిపాలిస్తారని అంటూ ఆ నివేదిక ఇంకా ఇలా పేర్కొంది.

శ్రీ కృశ్చేవ్ తన క్రింది ఉద్యోగులకు అనేక బాధ్యతలను అప్పగించి, వారంతే నిర్ణాసంకలిగి, వారి అభిప్రాయాలకు విలువనిస్తూ వుంటారు. ఆ విధంగా శ్రీ కృశ్చేవ్ అవధులులేని అధికారాన్ని కలిగివున్నాకూడా ఆయన క్రింది అధికారులు ప్రభుత్వ విధానాలను నిర్ణయించటంలోనూ, పరిపాలనా వ్యవస్థలో పాల్గొనటంలోనూ ప్రముఖ పాత్రలను వహిస్తూ వుంటారు.

విదేశ ప్రభుత్వాల పరిపాలనా విధానాల కీర్తికలో రష్యా ఏవిధంగా పరిపాలించబడుతున్నది అనే అంశంపై తయారు చేయబడిన నివేదిక నిన్న ప్రకటించబడింది.

హైద్రాబాద్ కు ఆచార్య భన్సాలి రాక

హైదరాబాద్, జనవరి 24 :—

ఆచార్య భన్సాలీ ఆంధ్ర జిల్లాలలో అస్పృశ్యతా నివారణ పర్యటన ముగించుకొని నిన్న శ్రీ పూటుకూరి నరసింహారావు శ్రీ పొందురంగ కుల్కర్ణిలతో ఇక్కడికి వచ్చారు. సికింద్రాబాద్ రైలు స్టేషనులో హరిజన సేవక్ సంఘం తరపున శ్రీ ఎం. బి. గౌతమ డా. బాలకృష్ణ మున్నగు వారు భన్సాలిగారికి స్వాగతం ఇచ్చారు.

భన్సాలి చిక్కడపల్లిలో డాక్టరు బాలకృష్ణ గారివద్ద 15 రోజులు ఉండి చికిత్స, విశ్రాంతి తీసుకొని మరల తన ప్రచారాన్ని ఆంధ్ర ప్రదేశ్ లో సాగిస్తారు.

హైదరాబాద్ లో రిపబ్లిక్ దినోత్సవం

గవర్నర్ సచార్ రేడియో సందేశం

హైదరాబాద్, జనవరి 26—

హైదరాబాదులో భారత రిపబ్లిక్ దినోత్సవం మిక్కిలి వైభవోపేతంగా జరిగింది.

గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ కవాతుమైదానంలో సైనిక వందనాన్ని నేడు స్వీకరించారు. సికింద్రాబాద్ ఉపమండలమునకు చెందిన పదాతి సైనికదళాలు భారతీయ విమానబలంవారు పోలీసులు జాతీయ విద్యార్థి సైనికదళంవారు అగ్నిమాపక దళంవారు విన్యాసం జరిపి, సైనిక వందనసమర్పణ చేశారు. కార్యక్రమమంతా కన్నుల పండువుగా జరిగింది.

సైనికవిన్యాసానికి లెఫ్టినెంట్ కర్నల్ పి. ఎస్. బజ్వా నాయకత్వం వహించారు.

ఎ. ఒ. సి., ఇ. ఎం. ఇ. విమానబలం పోలీసు దళాల బ్యాండువాద్యంతో సైనిక వందన సమర్పణ జరిగింది.

గవర్నరుకు ముఖ్యమంత్రి స్వాగతంచెప్పి, ఆయనను ముఖ్యకార్యదర్శి, పోలీసు ఇనస్పెక్టరుజనరల్ సికిందరాబాద్ స్థానికసేనాని, హైదరాబాద్ కలెక్టరు, అడిషనల్ పోలీసు యినస్పెక్టర్ జనరల్, భారత విమానబల స్థానికసేనాని పోలీసు కమీషనర్లకు పరిచయం చేశారు.

కవాతు పరీక్షానంతరం వివిధదళాలు గవర్నరుకు వందన సమర్పణ చేశాయి.

గవర్నరు ఈ దిగువ వారికి పతాకాలను బహూకరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు ప్రథమదళానికిచెందిన లాన్స్ నాయక్ శ్రీ జంగ్లీరాం (ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకుగాను రాష్ట్రపతి పోలీసు పతకం), లాన్స్ నాయక్ జంగ్లీరాం, "కాశ్మీరుయుద్ధ విరమణరేఖవద్ద 1959జనవరి 7న ఒకానొక సంఘటనలో తీవ్రముగాగాయపడినప్పటికీ శక్తికిమించిన ప్రతిఘటన నెదుర్కొంటూ పోరాడి మహమ్మద్ ఫయాజు అనేవ్యక్తిని పట్టుకొనడానికి కారణభూతు డయ్యాడు. ఈ మహమ్మద్ ఫయాజు సాయుధగుండాలముఠాను ఒకదానిని ఏర్పాటుచేసి అవతలివైపువారి తోడ్పాటును పొందుతున్నట్టి" వ్యక్తి.' అని ఈ పతక బహూకరణసందర్భాన యిచ్చిన ప్రశంసాపత్రంలో తెలియజేయబడింది.

రిజర్వ్డ్ అసిస్టెంటు పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. కృష్ణమూర్తి ఐ. పి. ఎస్. హైదరాబాద్ సి.ఐ.డి. క్రైం బ్రాంచి రిజర్వ్డు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. శోభనాద్రి నాయుడు ఐ. పి. ఎస్. (ప్రశంసనీయ సేవాపారీణతకుగాను రాష్ట్రపతి పోలీసు పతకం),

పోలీసు కమీషనర్ శ్రీ బి. ఎస్. కళ్యాణరావు ఐ. పి.ఎస్. హైదరాబాద్ సి. ఐ. డి. ఎక్స్ బ్రాంచి అఫీషియేటింగు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ మహమ్మద్ బదియుద్దీన్, రిజర్వ్డ్ అఫీషియేటింగు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ దుర్గారావు, అనంతపురం, జిల్లా హిందూపూర్ సర్కిల్ పోలీసు యినస్పెక్టర్ శ్రీ ఇ. వెంకటపతిరావు (ఇప్పుడు గూటీ అఫీషియేటింగు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్) హైదరాబాద్. సి. ఐ. డి. క్రైం బ్రాంచి పోలీసు ఇనస్పెక్టర్ శ్రీ వి. దుర్గారావు (ఇప్పుడు భోంగీరు అఫీషియేటింగు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్).

ఈ ఉత్సవ సమయాన గవర్నరు ప్రసంగిస్తూ సైనికులు పౌరవర్గాలవారు, హాజరైన తీరుకు మెచ్చుకునారు. అత్యవసర పరిస్థితులలోనూ, జాతి రక్షణ సందర్భాన సైనికులు ప్రముఖపాత్రను నిర్వహిస్తారు. అలాగే, వరదలు, కాటకాలవంటి జాతివిపత్కర సమయాలలోకూడా వారు ప్రశంసనీయకృషి చేస్తారు. భారతీయులలో అత్యుత్తమ శౌర్యసాహసాలు కలవారు సైన్యంలోచేరి సేవాధర్మాని నిర్వహిస్తారు. సైనికుల అచంచలదీక్ష, వారి అప్రమత్తత, అంతరిక శాంతిభద్రతలకు శ్రీరామరక్ష.

ఆధునికయుద్ధం సర్వతోముఖమైనదనీ, దీని నెదుర్కొనడానికి రక్షణబలాలతో పౌరులు యావన్మందీ సహకరించాలనీ, గవర్నరు ఉద్బోధించారు. సరిహద్దు సంఘటనలను భారతచైనా మహాదేశాల రెండింటిమధ్య సంబంధాలు గత సంవత్సరంలో దెబ్బతినడానికి కారణభూతమయిన చైనా దురాక్రమణను గురించి ఆయన ప్రస్తావించారు.

ఇండియాకు మిత్రదేశంగా భావించబడుతున్న చైనా కోసమై సమితిలో అవిరామపోరాటం సాగిస్తున్న భారతదేశంపై అకారణంగా దురాక్రమణ జరిపి నందుకు ఆయన మరింత ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. మిత్రద్రోహాన్ని ఎవ్వరూ సహించలేరనికూడా గవర్నరు అన్నారు.

భారతవిధానాన్ని సమర్థిస్తూ ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ప్రధానమంత్రి నెహ్రూ నాలుగు సంవత్సరాలక్రిందట ప్రతిపాదించిన శాంతివిధానాన్ని ఎలా ప్రతిధ్వనిస్తున్నాయో జ్ఞాపకంచేశారు ప్రపంచపు అగ్రదేశాలపై ఖరిలో వచ్చినమార్పులకు ప్రాతిపదిక భారత విధానమని ఇప్పుడు ప్రశంసించడం జరుగుతున్నదని ఆయన ఉద్ఘాటించారు.

అయితే దేశం దారిద్ర్యానికి వ్యతిరేకంగా పోరాటాన్ని జరుపవలసివుంది. నాగరికతా సంపత్తి అతి ప్రాచీన చరిత్రగల భారతదేశం సుదీర్ఘ పురోగమనం జరుపవలసివుంది. ప్రధానమంత్రి నెహ్రూ చైతన్యపూరిత నాయకత్వానదేశం అభ్యుదయాన్ని సాధించగలదనే దృఢవిశ్వాసాన్ని ఆయన ప్రకటించారు.

చైనా ఏవిధంగా రెచ్చగొట్టినప్పటికీ, భారతదేశం తనవిధానాన్ని వదులుకోజాలదు. శాంతిసద్భావ వాతావరణాన్ని కల్పించడానికి అది కృషిచేయాలి. అకారణంగా చైనా దురాక్రమణ జరిపినప్పటికీ, ఎంతో ప్రశంసనీయంగా శాంతినావాలను ప్రదర్శిస్తున్నందుకుగాను ఈనాడు భారతదేశం పక్షాన అన్ని అగ్రదేశాలు ఉన్నాయి.

ప్రస్తుత పరిస్థితులను అవకాశంగా దీసుకొంగోరే సంఘవ్యతిరేక వర్గాలను గవర్నరు హెచ్చరించారు. ప్రతివారూ దేశగౌరవ ప్రతిష్ఠలవిషయమై ఆలోచించాలనీ, వ్యక్తిగత లాభాలకు, జాతిప్రయోజనాలను లోనుచేయరాదని ఆయన అన్నారు.

గవర్నరు ప్రసంగాన్ని అభినందిస్తూ సైనికలు వాల్యూటీలు జరిపారు, హర్షధ్వానాలు చేశారు.

రేడియో సందేశం

ఆంధ్ర గవర్నరు శ్రీ సచార్ తమ రేడియో ఉపన్యాసంలో ఇలా అన్నారు :

"రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో నేను చెప్పిన మాటలను యీనాటి వార్తాపత్రికలలో మీరు చూసి వుండవచ్చు. గడచిన పది సంవత్సరాలలోను మన దేశ ఆర్థిక రంగంలో గమనార్హమైన అభివృద్ధి సాధించబడిందని ఆ సందర్భంలో నేను చెప్పాను. మనం నదుల వల్ల కలిగిన నష్టాలను అరికట్టుకొనటమే కాక నదులపై ఆనకట్టలను జలాశయాలను నిర్మించి వాటి జలాలను వినియోగానికి కూడా తెచ్చుకుంటున్నాం. యీ ప్రాజెక్టులవల్ల యింత వరకు బీళ్లుగా ఉన్న ప్రదేశాలు ఇప్పుడు సస్యశ్యామలమై అలరారుతున్నాయి. మన వ్యవసాయాభివృద్ధికై రసాయన ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పుకున్నాం. పరిశోధనా రంగంలో కూడా గమనార్హమైన అభివృద్ధిని సాధించాం. కర్షకులకు నూతన జీవిత విధానం దృగ్గోచరమవుతున్నది. దేశంలో ఇనుము, ఉక్కు యంత్రాగారాలు, మెషిన్ టూల్స్, వర్క్ షాపులు, నూనెశుద్ధి కర్మాగారాలు, పెక్కు ఇతర సంస్థలు, నెలకొల్పబడినవి. ఇవి మనం సాధించిన అభివృద్ధికి ప్రత్యక్ష నిదర్శనాలు. మన దేశంలో సాధించబడిన అభివృద్ధిని దర్శించిన విదేశ నిపుణులు మనవారి కృషిని ఎంతో మెచ్చుకుంటున్నారు. పూర్తిగా అభివృద్ధి చెందని భారత దేశం వంటి దేశం యింత వేగంగా అభివృద్ధిని సాధించడం వారి కెంతో ప్రశంసనీయంగా కనబడుతున్నది. మనం ధైర్యంతో, కృత నిశ్చయంతో అభ్యుదయ పథంలో పురోగమిస్తున్నాం. పేదరికాన్ని, నిరుద్యోగాన్ని తొలగించుకోగల సమయం ఆసన్నమైనది. ఇంకా ఎక్కువ కృషిచేసి ఇంకా ముందుగానే వాటిని తొలగించుకోవాలి. గొప్పవారు, సామాన్యులు, ప్రభుత్వోద్యోగులు, కానివారు అనే భేదంలేకుండా దేశంలో ప్రతివారూ వారి జీవిత రంగం ఏదైనా దానితో నిమిత్తంలేకుండా దేశ సంపద అభివృద్ధికై పాటుపడాలి. బాధ అన్నిటికీ మూలం పేదరికం. యీ పేదరికాన్ని నిర్మూలించేవరకూ మనం అభివృద్ధి చెందలేకపోవచ్చు. ప్రతి స్త్రీ, పురుషుడు తమ తమ విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలి. ఆరంభంలో కష్టాలు లేక అపజయాలు కలుగవచ్చు కాని ఓరిమితో కృత నిశ్చయులై పనిచేస్తే ఆటంకాలన్నీ వాటంతట అవే తొలగిపోతాయి.

ఎక్కువ డబ్బును సంపాదించాలన్న కోరికకు హద్దులేకుండా ఉండకూడదని నేను జ్ఞాపకం చేయవలసిన అవసరం లేదు. స్వసంపద అభివృద్ధికి కృషి చేసుకోవలసినదే. మన మటువంటి ప్రయత్నం చేయాలి. కాని మన వనరులను మనకేవిధమైన అవమానం రానివిధంగా వాడుకోవాలి. ధన సంపాదనకు మనం అవలంబించే పద్ధతులు, సాధనాలు స్వచ్ఛమైనవై, మంచివై ఉండాలి. అభ్యంతరకరమైన పద్ధతుల ద్వారా ధనం సంపాదించడం కంటే నిరుపేదలుగా మిగిలిపోవటం మంచిది. ధనవస్తు సంపదను మాత్రం కలిగివుండి వాస్తవమైన సంపద అయిన నిజాయితీ, న్యాయవర్తనమూ లేనివారికంటె నిజాయితీకల పేదవారు ఎంతో యెక్కువ వారు. దొంగలకు, బందిపోటు దొంగలకు, డబ్బులేదా? సరకును దొంగరవాణా చేసే వారికి, చీకటి బజారులో అమ్మేవారికి లేక మోసబుద్ధులకు డబ్బు కొరత ఉందా? మానవాళి అభివృద్ధికి ఎన్నడూ డబ్బే ప్రధానంగా లేదు. ఇకముందు అలా ఉండబోదు కూడా.

మానవజాతి అభివృద్ధికి కావలసిన సత్యనిష్ఠ, నిజాయితీ, సహనమూను. మనం ధనదాహంలో పడి మానవత్వాన్ని కోల్పోకుండా, జాగ్రత్తపడాలి. మానవత్వం పోయిన ధనాన్ని తిరిగి తేగలదు. కాని, మానవత్వం నశించిందంటే సంపద మాత్రం దానిని మళ్లీ తేలేదు. ఎందువల్లనంటే మానవత్వం సంపదకు, ధనానికి అతీతమైనది. కాబట్టి ధనార్జనలో సత్యనిష్ఠ, నిజాయితీ, ఔదార్యం ఉండాలి. యీరోజున మనం ఆత్మ పరిశీలన చేసుకొనటం మిక్కిలి సమంజసం. నేను సంఘంలో ప్రతి విభాగాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్నాను. దేశం కీర్త్యపకీర్తులు ఒక్క రాజకీయ నేతలపైన, ప్రభుత్వోద్యోగులపైనే ఆధారపడి లేవు. సంఘంలోని ప్రతివ్యక్తి చర్యా దేశం మంచి చెడ్డలకు కారకమవుతుంది. రాజకీయ నేతలు, ప్రభుత్వోద్యోగుల కార్యరంగం కూడా బాగా విస్తృతమైనమాట నిజమే. కాని అంతమాత్రం చేత ఒక్క వారే నిజాయితీపరులై, న్యాయపరులై ఉండాలని అర్థంకాదు. వారు తప్పుచేస్తే శిక్షించవలసినదే. కాని సంఘంలో ఇతరులు చేసే (సరుకు) దొంగరవాణా, చీకటి బజారు అమ్మకం, కల్తీ, నీతిబాహ్యమైన పనులు, జూదం, త్రాగుడు మున్నగువాటిని సహించటమెలాగా! వాటిని సహిస్తే మనదేశం ఉత్తమమైనవీరుల దేశంగా రూపొందదు. కాబట్టి తమ తమ సభ్యులు చేసిన తప్పులను, అభ్యంతరకరమైన చర్యలను బహిరంగంగా అభిశంసించమని వృత్తి సంబంధమైన ప్రతి సంస్థను, సాంఘిక సంస్థలను కోరుతున్నాను. లేకపోతే మన దేశ భవిష్యత్తు పునాదులను యిసుకపై నిర్మించిన వారమవుతాము. యీ పునాదిపై గొప్పభవంతి కారుకదా అఖరికి మట్టి ఇంటిని కూడా నిర్మించుట సాధ్యంకాదు. కాబట్టి వ్యాపారస్థులు, కార్మికులు, వారి సంస్థలు, ఇతర సమితులు, మండలులు, సంస్థలు తమ తమ వృత్తి గౌరవాన్ని పెంపొందించి, తద్వారా ప్రపంచ దేశాలలో మన దేశం ఔన్నత్యం అధికం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. యీ శుభ సమయంలో నా ఆలోచనలు మీ ముందుంచుతున్నాను. మీరు వాటిని ఆమోదించటం యుక్తం."

బందరు పట్టణ మూడవమండలి కాంగ్రెస్ అధ్యక్షులు ఈ క్రింది సభ్యులను కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులుగా నిర్ణయించారు. కార్యదర్శి: గోపిసెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు: మొగంటి కొండయ్య, కార్యవర్గ సభ్యులు: చిలంకుర్తి రాఘవరావు, మేకా నాగేశ్వరరావు, వెంకట రమణారావుగారలు.

రాష్ట్రపతి సోదరి శ్రీమతి భగవతీదేవి కాలధర్మం

ఢిల్లీ, జనవరి 26 —

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ అక్కగారు శ్రీమతి భగవతీ దేవి గతరాత్రి 11—30 నిమిషాలకు స్వర్గస్థురాలయారు. ఆమెకు 90 సంవత్సరాలు. జబ్బుపడి, వారం రోజులుగా స్పృహలేకుండా ఉన్నారు. ఆతర్వాత ఆమెకు స్పృహరాలేదు. పిన్నవయసులోనే పతినికోల్పోయారామె. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని రెండు పర్యాయాలు జైలుకు వెళ్లారు. తర్వాతను కొన్నాళ్లు బీహారు శాసనసభ సభ్యురాలుగా ఉన్నారు.

సోవియట్ అధ్యక్షుడు వొరోషిలోవ్, ప్రధాని నెహ్రూ యీరోజు ఉదయమే శ్రీ రాజేంద్రప్రసాద్ను కలుసుకొని సంతాపం వెలిబుచ్చారు.

కేరళ ఎన్నికల కొట్లాట

ఒకని మరణం : 4 మందికి గాయాలు

త్రిచూర్, జనవరి 25 :—

కమ్యూనిస్టు పార్టీ, యునైటెడ్ ఫ్రంటు పార్టీలవారు ఊరేగింపులు తలపడిన సందర్భంలో జరిగిన సంఘర్షణలో ఒకరు మరణించారు. నలుగురు గాయపడ్డారు. వీరందరూ కమ్యూనిస్టు పార్టీకి చెందినవారే.

తిరునెల్లూరు గ్రామానికి కమ్యూనిస్టు పార్టీ ఊరేగింపు చేరే సమయానికి అక్కడ యునైటెడ్ ఫ్రంటువారి సభ జరుగుతుండగా ఇరువర్గాలవారి మధ్య వాగ్వివాదం ప్రారంభమై చివరకు అది కొట్లాటక్రింద మారింది, ఒకరు అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన ఒకరిని జిల్లా ఆసుపత్రిలో చేర్చారు. మరి ముగ్గురుగాయపడిన వారిని తోజఘాట్ ఆసుపత్రిలో చేర్చారు. అని అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి.

కమ్యూనిస్టుల ఊరేగింపు మా సభలోకి చొచ్చుకు వచ్చేందుకు ప్రయత్నించగా వాగ్వివాదం, కొట్లాట జరిగిందని జిల్లా కాంగ్రెసు సంఘం వారివలన తెలుస్తోంది.

మరణించిన అతను, గాయపడిన నలుగురు తమ పార్టీకి చెందిన వారేనని కమ్యూనిస్టు పార్టీ తెలుపుతోంది. పోలీసువారు [illegible] సాయుధ పోలీసు దళం ఒకటి ఆ ప్రదేశానికి బయలుదేరి వెళ్లారు.

మంచు మనిషి కోసం శ్రీ ఎడ్మండ్ ప్రయత్నం

శాన్ఫ్రాన్సిస్కో, జనవరి 24:—

హిమాలయ పర్వతాలను అధిరోహించి, అక్కడమంచుమనిషినికనుగొనడానికి శ్రీ ఎడ్మండ్ హిల్లరీ ప్రయత్నిస్తున్నారు. తనతోపాటు హిమాలయ పర్వతాలను అధిరోహించగల వ్యక్తులను కూడగట్టుకుందుకు ఆయన నేడిక్కడికి వచ్చారు.

సెప్టెంబరు నెలలో ఎడ్మండ్ హిల్లరీ హిమాలయ పర్వతాధిరోహకునితో తన కృషిని ప్రారంభిస్తారు. అత్యున్నత పర్వతశిఖరాల వాతావరణములో మానవుడు నిలావుండగలడో పరిశీలించేటందుకు హిమాలయసర్వతాలపై సంచరిస్తున్న మంచుమనిషిని కనుగొనడానికి తాను తన శాయశక్తులా ప్రయత్నించగలనని ఆయన తెలియజేశారు. మంచుమనిషిని తాను ఫోటో తీస్తానని, వీలైతే అతన్ని పట్టుకొని జంతుప్రదర్శనశాలలోనికో, లేదా ఒక హోటలులోనికో తీసుకురాగలనని ఆయన అన్నారు.

కేరళ ఎన్నికలకు పొరుగు రాష్ట్రాల నుంచి పోలీసులు

కాలికట్, జనవరి 25 :—

త్వరలో కేరళలో జరగనున్న మధ్యంతర ఎన్నికలలో అక్కడ పోలీసులకు సహాయపడటంకోసం మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్ నుంచి 5 వేల మంది పోలీసులను కేరళ పంపి పోలీసు ఉన్నతవర్గాల ద్వారా తెలిసింది.

వీరు జనవరి 28, 29 తేదీలలో కేరళలోని జిల్లా ముఖ్య పట్టణాలకు చేరతారట. ఎన్నికలకు రెండుమూడురోజులుముందే వెళ్లి, పోలింగు జరిగిన తరువాతకూడా రెండు మూడు రోజుల వరకు అక్కడ ఉంటారని తెలిసింది.

బిరుద ప్రదానాలు

(1 వ పేజీ తరువాయి)

"పద్మభూషణ్" అవార్డును పొందినవారిలో తప్పిపోయినవారి పేర్లు యివి:

శ్రీయుతులు పండిత బాలకృష్ణ శర్మ, ఉస్తాద్ హాఫీజలీఖాన్, హరిదాస్ సిద్ధాంతవాగీశ్, [illegible] ఇస్లాం, డాక్టర్ [illegible] రవీంద్రనాథ్ [illegible] పండిత రాజరాజేశ్వరదత్ శాస్త్రి [illegible] సాహెబ్, డాక్టర్ [illegible]

"పద్మశ్రీ" అవార్డును [illegible]

యివి:—

శ్రీయుతులు డాక్టర్ అనిల్ కుమార్ దాస్, ఎ. మహారతి, అయ్యా శాయన్న, కేశవ్ [illegible] భాయ్ జీవన్ [illegible] హంపు [illegible]

కాఫీబోర్డు బెంగుళూరు

1960 ఫిబ్రవరిలో పూల్ కాఫీ సేల్సు లోకల్ కాఫీ సేల్సు, [illegible]

పూల్ కాఫీ వేలం

పూల్ కాఫీ అమ్మకములు, లోకల్ కాఫీ అమ్మకములు, ఓపెన్ పూల్ కాఫీ వేలం దిగువ తెల్పిన తేదీలలో ఆయాచోట్ల జరుపబడును :—

కోయంబత్తూరు 9—2—60 మంగళవారం.

మైసూరు 24—2—60 బుధవారం.

పూల్ సేల్సు

కోయంబత్తూరు పూల్ అమ్మకముల ఫలితములు ఆ చోటనే 11—2—60 సా. 3 గం. లోగానున్ను, మైసూరులోని పూల్ అమ్మకముల ఫలితములు 26—2—60 సా. 3 గం.లోగానున్ను ప్రకటించబడును. 50 కిలోలు 1 కి రు. 20 డిపాజిటు చెల్లించే నిమిత్తం 48 గంటలకాలం కోయంబత్తూరు అమ్మకముల విషయములో 11—2—60 సా.3.గం. నుంచిన్ని మైసూరు పూల్ అమ్మకముల విషయములో 26—2—60 సా. 3 గం. నుంచిన్ని ప్రారంభమగును. అమ్మకము షరతుల ప్రకారం సొమ్ము చెల్లించే నిమిత్తం గడువుతేదీ నిర్ణయించడానికి అమ్మకం తేదీ కోయంబత్తూరు పూల్ అమ్మకం విషయంలో 13—2—60 తేదీయున్నూ, మైసూరు పూల్ అమ్మకం విషయంలో 29—2—60 తేదీయున్నూ అవుతుంది.

ఓపెన్ పూల్ కాఫీ వేలం

కోయంబత్తూరు 10—2—60 బుధవారం లాటు పాటలో కొట్టివేయబడిన వెంటనే ఫలితము ప్రకటించబడును. ఒక్కొక్క లాటు విషయంలో 50 కిలోలు 1కి రు. 20 వంతున డిపాజిట్టు 12—2—60 సా. 3 గం.ల లోగా ఓపెన్ పూల్ కాఫీ వేలం చెల్లించవలెను. సొమ్ము చెల్లింపుకు తేది నిర్ణయించే నిమిత్తం అమ్మకం తేదీ 12—2—60 అవుతుంది.

1 మైసూరు, 2 కొట్టాయం, 3 [illegible], 4 బళ్లారి	16—2—60 మంగళవారం.
5 మధురై, 6 మద్రాసు, 7 తిరుచినాపల్లి, 8 తిరువేంద్రం	24—2—60 బుధవారం.
9 గుంటూరు, 10 పాలంకోట, 11 తంజావూరు	26—2—60 శుక్రవారం.

లోకల్ అమ్మకముల ఫలితములు సాధ్యమైనంత ఆదేరోజునగాని లేదా మరునాడుగాని అమ్మకం కేంద్రంవద్ద ప్రకటించబడును.

నాణెకం గ్రేడులు మినహా ఫిబ్రవరి లో పూల్ అమ్మకములకు విడుదల చేయడానికి నిర్దేశించబడిన అన్ని ప్లాంటేషన్ కాఫీలు మైసూరులో అమ్మకములలో అమ్మబడును. అందువల్ల 9—2—60 తేదీ కోయంబత్తూరు పూల్ అమ్మకములో ఎట్టి ప్లాంటేషన్ కాఫీలు అమ్మబడవు.

జి. యస్. శ్రీనివాసన్, ఐ.ఏ.యస్.
చీఫ్ కాఫీ మార్కెటింగు ఆఫీసర్.
బెంగుళూరు, 19—1—60.

శ్రేష్టమైన రకం ఆసిడ్
స్లగ్ ఆయి...
మా కు...
A. J,
138, Ba...
Maza...

గొప్ప పనితనము....
సరిక్రొత్త స్టైలు...
నేషనల్ ఎక్కో వారి
క్రొత్త మోడలు ఎ-744



నేషనల్-ఎక్కో-వారి ఘనమైన క్రొత్త మోడలు ఎ-744 రేడియోను సంగీతప్రియులు ఎంతో మెచ్చుకొంటారు. దాని మేటియైన డిజైను పనితనము మరియు ఫినిష్ వలన అది చూడ సొంపుగా ఉంటుంది మరియు వినుటకు యింపుగా ఉంటుంది. దానిమీద ప్రోగ్రాములు ఎంతో శ్రావ్యముగా కూడ ఉంటాయి.

మోడలు ఎ-744 రేడియోను కొన్నట్లయితే మీ యింటికి క్రొత్త శోభ చేకూరుతుంది. మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో వ్యాపారి వద్దనైనా దానిని ఉచితముగా పెట్టమని వినండి.

అధికారము పొందిన నేషనల్-ఎక్కో డీలరుల వద్దనే కొనండి

మోడలు ఎ-744: సొగసైన క్యాబినెట్ గల ఎసి రేడియో. 4 బ్యాండులు, 8 విధములుగా పనిచేసే 8 'నోవల్' వాల్వులు. ప్రపంచములో అన్ని ప్రోగ్రాములను వినవచ్చును. సియాస్-కీ బ్యాండ్ సెలెక్షన్; మేజిక్ ఐ; గ్రామఫోను, అదనపు లౌడ్ స్పీకరు మరియు టేప్ రికార్డరుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు ఒక సంవత్సరము గ్యారంటీ.

రు. 385/- నెట్
స్థానిక పన్నులు అదనము

NE నేషనల్ ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి — అవి మాన్ సూనైజ్ చేయబడినవి
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ GRA
బొంబాయి - కలకత్తా - పాట్నా - మద్రాసు - బెంగుళూరు - ఢిల్లీ - సికిందరాబాదు
JWT. GRA. 122

సూరత్ ఘర్ వ్యవసాయ క్షేత్రం

భారతీయులు సాధించిన ఘనకార్యంపట్ల శ్రీ కోజ్లోవ్ ఆనందం

సూరత్‌ఘర్, జనవరి 25 —

రాజస్థాన్‌లోని సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన సోవియట్ ఉపప్రధాని శ్రీ యఫ్. ఆర్. కోజ్లోవ్, దానిని "అత్యద్భుతం"గా పేర్కొని, సాంకేతిక విజ్ఞానంద్వారాను, ఆధునిక వ్యవసాయ పద్ధతులద్వారాను రాజస్థాన్ ఎడారి ప్రాంత స్వభావాన్ని మార్చవచ్చునని తెలుసుకునేందుకు ఇది నిదర్శనమన్నారు.

"మా విశాలదేశమైన భారతదేశంలో ప్రజలు సాంకేతికపద్ధతులను అనుసరించడంవలన బంజరు భూములను ఏరీతిగా వ్యవసాయ క్షేత్రాలుగా రూపొందించుకుంటూ, ఎలాంటి ప్రయోజనకర వస్తువు, ఏలాంటి అద్భుతాలను పొందుతున్నారో మేము 'మా కనులారా చూచాము'' అని శ్రీ కోజ్లోవ్ అన్నారు.

"ఇలాంటి అపూర్వమైన ఇలాంటి పనిని సూరత్‌ఘర్‌లో మనుష్యులు సాధించాలంటే మాకు సైబీరియాలో సంవత్సరాల తరబడిగా నేలాది పరిచేస్తా సాధ్యపడుతుందా?'' అని శ్రీ కోజ్లోవ్ అన్నారు.

శ్రీ కోజ్లోవ్ వెంట ఉపవిదేశాంగమంత్రి శ్రీ కుజునెత్సోవ్, సోవియట్ రాయబారి శ్రీ బెనెడిక్టోవ్, భారత ప్రభుత్వమంత్రి శ్రీ కె. డి. మాలవియా వున్నారు. సోవియట్ యూనియన్ సహాయంతో సాంకేతిక యంత్రపరికరాల సహాయముతో నెలకొల్పబడిన ఈ వ్యవసాయక్షేత్రం ఆసియాలోకెల్లా పెద్దది.

ఈ క్షేత్రం ఉత్తరదిశను భారత— పాకిస్తాన్ సరిహద్దులలో రాజస్థాన్‌లోని ఎడారి ప్రాంతానికి సమీపంలోగల 46 చదరపుమైళ్ళ విస్తీర్ణం కలది. వ్యవసాయానికీ, పశుసంవర్ధాభివృద్ధికీ, ఇందులో 36,000 ఎకరాలు కేటాయించబడింది.

ఇటీవలలో శ్రీ క్రుశ్చేవ్ భారతదేశం సందర్శించిన తరువాత ఈ క్షేత్రానికి అవసరమైన కోటి రూపాయల విలువచేసే యంత్రపరికరాలను బహుమతిగా పంపించారు. ఈ యంత్ర పరికరాలు అమర్చడంలోను, వాటిని పనిచేయించడంలోనూ సోవియట్ నిపుణులు భారతీయులకు శిక్షణ నిచ్చారు.

భారత ప్రభుత్వంకూడా దాదాపు అంతే మొత్తాన్ని వెచ్చించింది.

ఈ సంవత్సరం 22,000 ఎకరాల భూమి సాగులోకి గొనిరాబడింది.

సూయజ్ సంఘటన

ఈడెన్ విమర్శలపై ఐసెన్‌హోవర్ వ్యాఖ్య

వాషింగ్టన్, జనవరి 26 :—

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో, పత్రికలలో ధారావాహికగా వెలువడుతున్న సర్ ఆంథోనీ ఈడెన్ జీవిత స్మృతులపై వ్యాఖ్యానిస్తూ, 56 అక్టోబరులో సూయజ్ దాడికి రెండు రోజుల ముందు వాషింగ్టన్‌కు బ్రిటన్ అధికార సమాచారం చేయటం పంపడం మానివేసిందని ఆరోపించారు.

అమెరికా మాజీ విదేశాంగ మంత్రి, కీర్తిశేషులు శ్రీ జాన్‌ఫాస్టర్ డల్లెస్ సూయజ సంఘటన విమర్శించినట్లు ఈడెన్ జీవిత ... జరిగిన మొదటి వ్యాఖ్య

... బ్రిటిష్ విదేశ ... ప్రధానం కూడా ... న్నాడని ప్రెసి... కారు.

... అంటూ ... గునఅన్నారు. ... యుం ... లేదు.

సింధునది ప్రాజెక్టుకు అమెరికా ఋణం

దానితో అమెరికా వస్తువులే కొనాలనే షరతు లేక పోవచ్చు

వాషింగ్టన్, జనవరి 26:—

అమెరికా ఇచ్చే ఋణాలతో "అమెరికా వస్తువులే కొనాలి" అనే విధానాన్ని సింధునది జలాల సద్వినియోగానికై ఇండియా పాకిస్తానులకు ఆ దేశం ఇవ్వనున్న అప్పుల విషయంలో సడలించవలసిందని కోరడం జరిగినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా నేడిక్కడ తెలియ వచ్చింది.

(ఈ కోర్కెను యునైటెడ్‌స్టేట్స్ "ఒప్పుకునేటట్లు కనుపిస్తున్నది" అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్రాసింది).

ప్రపంచ బ్యాంకి, బ్రిటన్, కెనడా, పశ్చిమ జర్మనీ, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ సహా ఇచ్చేటట్లుగా నూరుకోట్ల డాలర్ల ఋణం ఇచ్చే పథకంలో అమెరికాకూడా చేరివుంది.

సింధునదీ జలాన్ని సద్వినియోగ పరిచే ప్రధాన నిర్మాణాలను కొనసాగించడానికి, జలవిద్యుదుత్పత్తి కేంద్రాలను నిర్మించడానికి ఈ ధనవినియోగం జరుగుతుంది.

సింధునదీజల వాటాల ఒప్పందం ఒకదానిపై భారత పాకిస్తానులు సంతకాలుచేసి, ఆ సంధిని ఉభయదేశాలు ధృవపరచిన మీదట నే అమలులోనికి రావడం ప్రారంభ మౌతుంది అని ఇక్కడి వర్గాలవారు అన్నారు.

సింధునది జలాలు భారత పాకిస్తానులకు సద్వినియోగ పడేటట్లు నిర్మాణాలకుగాను ఇవ్వ తల పెట్టిన ఋణ విషయంలో, అమెరికా అప్పుతో "అమెరికా వస్తువులే కొనా" అనే నూతన విధానాన్ని అమెరికా వదులుకోవాలా అక్కరలేదా అనే దాన్నిగురించి ఇంకా ఏ నిర్ణయమూ జరగలేదని విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది.

ఇలా ప్రకటిస్తూ, దక్షిణాసియాను "సింధునది జల సమస్యను విజయవంతంగా పరిష్కరించడం ఎంతో ముఖ్యం అని అమెరికా భావిస్తున్న" దని కూడా ఆశాఖ తెలియజేసింది.

నూరుకోట్ల డాలర్ల పథకానికి ధనాన్ని సమకూర్చుతున్న ఇతర దేశాలు — బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్, కెనడా, పశ్చిమ జర్మనీ తమవంతు ధనాన్ని గ్రాంట్లు రూపంలో సరఫరా చేయుటానికి సమ్మతించారని కూడా న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రకటించింది.

ఈ రెండువిషయాలనుగురించి యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం శ్రద్ధగా విచారిస్తున్నదని అయితే వీటిపైన "తుది నిర్ణయం" ఏదీ జరగలేదని విదేశాంగ ప్రతినిధి శ్రీ లింకన్ వైట్ తెలియజేశారు.

పండుగ సందడిలో దొంగల హడావిడి

న్యూఢిల్లీ, జనవరి 26:—

నగరం అంతా ఒకవైపు రిపబ్లిక్ సంబరంలో మునిగిఉండగా ఢిల్లీలో నేడు ఒకటి రెండుచోట్ల దొంగల హడావిడి జరిగినట్లు పోలీసు కార్యాలయానికి వార్తలు వచ్చాయి.

రెండు ఇళ్ళలో దొంగలుపడి నగదూ, నగ ఎత్తుకు పోయారట. ఇంట్లోవారు ఆ సమయంలో రిపబ్లిక్ ఉత్సవాలను చూడటానికి బయటికి వెళ్లి వున్నారు.

పిల్లలు తప్పిపోయినట్లు, నూరా పోలీసులకు ఫిర్యాదులు చేయబడ్డాయి.

"పెరేడ్"ను తిలకిస్తున్న సందర్భంలో జన సమ్మర్దంలో నలిగి చాలామందికి గాయాలు తగిలాయి.

జపాన్ ప్రధాని స్వదేశాగమనం

విమానాశ్రయంవద్ద ఘనస్వాగతం

టోకియో, జనవరి 24:—

జపాన్ ప్రధానమంత్రి శ్రీ నొబుసుకెకిషి అమెరికా, కెనడాలలో తన పదిరోజుల పర్యటనను ముగించుకుని నేడిక్కడకు విమానంలో చేరుకున్నారు. విమానాశ్రయంవద్ద ప్రభుత్వ నాయకులు, లిబరల్ డెమోక్రటిక్‌పార్టీ నాయకులు, ఘనంగా స్వాగత మిచ్చారు. 15 వేలమంది ప్రజలు పతాకాలు వూపుతూ, ఉత్సాహంతో విమానాశ్రయంవద్ద కేరింతారు. అమెరికా, జపాను పరస్పర రక్షణసంధినికుదుర్చుకున్నందుకు, తమ అసమ్మతిని తెలియజేయడానికై లెఫ్టిస్టు అతివాదవర్గానికిచెందిన విద్యార్థులు విమానాశ్రయం వద్ద జపాన్ ప్రధానికి ఒక పత్రాన్ని సమర్పించబోయారు. కానీ వారిని లోనికి రానీయకుండా పోలీసులు నిరోధించారు.

జపాన్ప్రధాని శ్రీ నొబుసుకెకిషి, తాను వాషింగ్టనులో సంతకంచేసి కుదుర్చుకున్న జపాన్ అమెరికారక్షణసంధి, ఉభయదేశాల శాంతి స్వాతంత్ర్యాలకు సంరక్షణకు ఒక చిహ్నమని వక్కాణించారు.

మదామ్ ఫరుత్సేవా

మహాబలిపురం సందర్శన

మద్రాస్, జనవరి 24—

అఖిల భారత మహిళా సభలో పాల్గొనటానికి నిన్నటిదినకు ఇక్కడికి వచ్చిన సుప్రీం సోవియట్ సభ్యురాలు మదామ్ ఫరుత్సేవా అవిడ వెంట వచ్చిన ఇతరులు నేటి మధ్యాహ్నం మహాబలిపురం వెళ్లి అక్కడి రాతి రథాలను, కొండలను తొలిచినిర్మించిన దేవాలయాల శిల్ప సంపత్తిని చూసివచ్చారు. దానికి తిరిగి మద్రాసు చేరుకుని అడయారులోని కాన్సరు చికిత్సాలయం చూశారు.

నావకు ఢీకొని వేపలబోటు మునక

మద్రాసు, జనవరి 25:—

మద్రాసుకుడొరేవుకు నాలుగుమైళ్లదూరంలో చేపలను పట్టే ఒక బోటు ప్రయాణీకుల నౌకకు గుద్దుకొని సముద్రంలో మునిగిపోయింది. ఈ దుస్సంఘటన గత శనివారం రాత్రి జరిగింది.

బోటులో ఉన్న ముగ్గురు జాలరులు ఆ ... నోవే సముద్రాన్ని ఈదుకొంటూ సంఘ... కోటికి ఆరుమైళ్లదూరంలోగల అడ... కిచేరుకొన్నారు. వీరిలో ఒకరికి ... ఆగలిగా రాయపేట ఆస్ప...

...కాదు"

...ి 26:— ... మాక్మి ... టూ ... ం

ఆల్జీరియా విధానంపై ఫ్రెంచిప్రభుత్వంలో సంక్షోభం

సర్వాధికారాలు ధారాదత్తం చేయుమని జనరల్ డిగోల్ కోరవచ్చునట

పారిస్, జనవరి 27 —

ఆల్జీరియాలో పోరాడుతున్న డిగోల్ ప్రతికూలురకు విశ్వాసాన్ని కలిగించి, ఆల్జీరియా సంక్షోభాన్ని తట్టుకునే విషయంలో, ఫ్రెంచి ప్రభుత్వ మంత్రివర్గంలో నేటిరాత్రి చీలికలు పొడచూపాయి. ఫ్రెంచి ప్రభుత్వాధ్యక్షుడు డిగోల్. ఆల్జీరియాలోని ప్రదర్శకులపై కఠిన చర్యలు గైకొనాలని ఉద్దేశిస్తున్నాడు; కాని ఇట్టిచర్యలకు ప్రధాన మంత్రి మైకేల్ డెబిర్, ఏమాత్రం సుముఖంగాలేడు. ప్రధానమంత్రిని పదవినుంచి తొలగించే అభిప్రాయం జనరల్ డిగోల్‌కు లేదని, కానైతే మూడేండ్లపాటు తానొక్కడే, దేశాన్ని పరిపాలించగల సర్వహక్కులను ధారాదత్తం చేయవలసినదిగా, డిగోల్, ఫ్రెంచి ప్రజలకు విజ్ఞప్తిచేయగలడని, ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

మంత్రివర్గంలో పొడసూపిన భేదాభిప్రాయాలవల్ల ఫ్రెంచి ప్రభుత్వం తాను అల్జీరియా సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఏ మార్గాన్ని అనుసరించవలసి ఉంటుందో సూచించలేక పోయింది.

డిగోల్ కార్యాలయ ఉన్నతోద్యోగులు ప్రధానమంత్రి డెబిర్‌ను కలుసుకొని ఆయనను పదవీ పరిత్యాగం చేయవలదని డిగోల్‌ను సమర్థించవలని అభ్యర్థించినట్లు విశ్వసనీయముగా తెలియవచ్చింది. ఫ్రెంచి ప్రభుత్వ ఉప ప్రధాని స్టాక్‌స్టిక్లీ తన రాజీనామాను అంగీకరించవలసినదిగా ప్రధానమంత్రినికోరాడు. కాని ప్రధానమంత్రి అభ్యర్థనపై లాను ఇంకొక రోజువరకు వేచివుండడానికి ఆయన అంగీకరించాడు. శ్రీ స్టాక్‌స్టిక్లీ ఆల్జీరియా స్థిరనివాసితుల పొంపెలకు సుముఖుడు.

ఫ్రాన్సులోగి పరిస్థితులు ఇలావుండగా ఆల్జీరియాలో డిగోల్ ప్రతికూలుర పోరాటం రానురాను పరాకాష్ఠను అందుకొంటున్నది రెండు రోజుల క్రితం ప్రారంభమైన యీ తిరుగుబాటు ఎప్పుడు పరిసమాప్తి ధరిస్తుందో ఎవరూ ఊహించలేక పోతున్నారు. ఆల్జీర్సులో పొడసూపిన పోరాటం క్రమక్రమంగా ఆల్జీరియా ఇతర నగరాలకు ప్రాకుతోంది ఆల్జీర్సులో రెండువేల అయిదువందలమంది సాయుధులైన స్థిరనివాసితులు కందకాలను ఏర్పరచుకొని ప్రభుత్వ సైనికులకు ముఖాముఖి నిలుచున్నారు. ఆల్జీరియాలోని ఇతర ప్రాంతాలనుండి సైనికులు హుటాహుటి రావడంతో ప్రదర్శకుల క్రోధాన్ని ఆజ్యం పోసినట్లయింది. ప్రభుత్వ సైనికులు నగర పురోభాగాన్ని ఆక్రమించి, కాపలా కాస్తున్నారు. కర్ఫ్యూ ఉత్తరువు విధింపబడినా దానిని లెక్కచేయక స్త్రీలు, వీధులంగి సంచరిస్తున్నారు. రాత్రివేళల ప్రభుత్వ గస్తీదళాలు వాహనాలపై నగరంలో గస్తీ తిరుగుతున్నారు. ఏదిఏమైనా పరిస్థితి చెయ్యిదాటి పోదని ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. కాని ప్రదర్శకులు, యింకా అలాగే తమ తమ స్థావరాలలో నిలబడి ఉండగలిగినట్లయితే కాలం, వారికి కలిసివస్తుందని పరిశీలకులు తెలుపుతున్నారు.

తిరుగుబాటు దారులు ప్రభుత్వ భవనం ఆవలనున్న పర్వత శిఖరాలను అధిరోహించడానికి ప్రభుత్వ భవనాల చుట్టు ముట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. ఆదివారంనాటి పోరాటంలో ఇరవై ఏడుగురు మరణించారు.

మొన్నరాత్రి ఫ్రెంచి ప్రధాని మైకేల్ డెబిర్ పారిస్‌నుంచి విమానంలో ఆల్జీర్సుకు పయనమై వెళ్లాడు. ఆల్జీరియాలో ప్రశాంత పరిస్థితులను నెలకొల్పవలసిందిగా ఆయన ప్రదర్శకులకు విజ్ఞప్తి చేశాడు. ఆయన ప్రకటనలో యిలాగవుంది. "ప్రభుత్వాధినేత, ఫ్రాన్సు విధానాన్ని సుస్పష్టంగా నిర్వచించాడు ఆయన విధానాన్ని పార్లమెంటు సమర్థిస్తున్నది ప్రజలు ఆమోదిస్తున్నారు. ఆల్జీరియాలోని పరిస్థితిని జనరల్ డిగోల్‌కు నేను నివేదించాను ఆల్జీర్సులో తల ఎత్తిన తిరుగుబాటు ఇప్పటికే ఫ్రాన్సుకు ఎంతో హానిని చేకూర్చింది. ఆల్జీరియా ప్రజల స్వాతంత్ర్యంకోసమే ఫ్రాన్సు పోరాడుతోంది. అయితే దీనికి ముందుగా మొట్టమొదట ఆల్జీరియాలో శాంతిని నెలకొల్పవలసి ఉంటుంది. యీ లక్ష్యంతోనే ఆల్జీరియాలో ఫ్రెంచి సైనిక దళాలు కృషి చేస్తున్నాయి ఫ్రెంచి ప్రభుత్వ విధానం విఫలం కారాదన్న ఆశయంతో ఆల్జీరియాలోని ప్రజలు ఫ్రెంచి ప్రభుత్వానికి తమ సహాయ సంపత్తు అందజేస్తున్నారు. యీ సహాయ సంపత్తులకు ఇంకొక కారణంకూడా ఉంది. ఫ్రాన్సు నిలబడి ఉండగలదని ఆల్జీరియా ప్రజలకు మనం ధృవపరచాలి. ఆల్జీరియా ప్రజల అభివృద్ధికి ముస్లిముల పురోగతికి సామాజిక ప్రగతికి ఫ్రాన్సు కృతనిశ్చయంతో పాటుబడగలదు ఆల్జీరియాలో ఇప్పుడు చెలరేగిన పోరాటం, ఇకముందుకూడా ఇలాగే కొనసాగినట్లయితే, ఆల్జీరియాలోని వివిధ తెగల మనుష్యుల మధ్య చీలికలు ఉత్పన్నమవుతాయి. ఫ్రాన్సులో విభేదాలు పొడసూపుతాయి. మన సమష్టి ప్రయోజనాలకు భంగం వాటిల్లుతుంది''

ప్రధానమంత్రి మైకేల్ డెబిర్ ఆల్జీర్సను సందర్శించి పారిస్‌కు తిరిగి చేరుకోగానే, యీ ప్రకటన పత్రికలకు విడుదల చేయబడినది. యీ ప్రకటన ప్రతులు ఆల్జీర్సులోని ప్రదర్శకులకు చేరేటట్లుగా విమానాలనుంచి వెదజల్లబడ్డాయి. ప్రదర్శకులు, యీ కరపత్రాలను అందుకొని చించివేస్తున్నారు.

ప్రధానమంత్రి డెబిర్ ఆల్జీర్స్‌కు విచ్చేసిన సందర్భంలో ఆల్జీరియాలోని ఫ్రెంచి ప్రభుత్వ సర్వసేనాధిపతి మారిస్ చాలే పితూరిదారులపై కాల్పులు జరపడానికి తన ఉద్యోగులెవరూ ఇష్టపడడం లేదని ప్రధానమంత్రికి తెలియజేశాడట.

నేటిరాత్రి పారిస్‌కు చేరిన ఆల్జీరియా ప్రతినిధివర్గ సభ్యులు ఆల్జీరియా పరిస్థితిని పత్రికా విలేఖరులకు వివరిస్తూ ఇలాగ అన్నారు "మేమిక్కడికి రాయబారాన్ని నెరపడానికిరాలేదు ప్రభుత్వం తన దమన నీతిని యింకా కొనసాగించ దలచుకుంటే వేలాది ప్రజలు మరణించడానికి సంసిద్ధంగా ఉన్నారు. ఆల్జీరియాలో ఇంకొక బుడాపెస్టు అవతరిస్తుంది. అధ్యక్షుడు డిగోల్ అనుసరిస్తున్న విధానం న్యాయవిరుద్ధమైనది. ఇట్టి విధానాన్ని ఆయన అనుసరించడం అసంగతం, అసంబద్ధం.''

కాశ్మీరుపై పాక్‌లేఖకు సమితిలో ఖాతరేలేదు

సమితి, జనవరి 26:—

కాశ్మీరు విషయం భద్రతా సంఘానికి పాకిస్తాను పంపిన తాజా పత్రమానంపట్ల సమితి కార్యాలయంలో శ్రద్ధవహించినవారు దాదాపు ఎవరూ లేరు. కాశ్మీరులో పాకిస్తానుది దురాక్రమణదారు ప్రతిపత్తి మాత్రమే నంటూ భారతదేశం అక్టోబరు 12 న పంపిన లేఖకు సమాధానమే యిది.

ఉభయ ప్రతినిధి వర్గాలనుండి వచ్చే ఉత్తరాలు, వారివారి వైఖరులను ఇతరులు విస్మరించకుండా వుండేటందుకు పనిస్తున్నట్టేగా కనుపించే పరిస్థితి ఇప్పుడు వచ్చిందని పరిశీలకులు అంటున్నారు.

ఇది ఇలా వుండగా, ప్రముఖ అమెరికా వార్తాపత్రికల వైఖరిలో గమనార్హమైన మార్పు కనిపిస్తున్నది. ఈ వివాదంలో అవి పాకిస్తాన్‌పట్ల సానుభూతిని ఇప్పటికీ ప్రకటిస్తున్నప్పటికీ, "సహజ సరిహద్దుల" వెంట యుద్ధవిరమణరేఖను తిరుగ నిర్ణయించడం జరగాలని సూచించడం మొదలు పెడుతున్నాయి.

అయితే, ఈ వాదన ఇక్కడి భారతీయులకేమీ నచ్చలేదు. సరిహద్దుల నిర్ణయం సైనికశిక పరిస్థితుల దృష్ట్యా జరగాలని గనుక అన్నట్లయితే, భారతదేశ విభజనే జరిగివుండేది కాదని వీరు వాదిస్తున్నారు.

చెకోస్లోవాకియా పత్రికల ప్రశంసలు

భారత రిపబ్లిక్ సందర్భంగా

ప్రేగ్ జనవరి 27:—

భారత రిపబ్లిక్ పదవ వార్షికోత్సవ సందర్భంగా చెకొస్లోవాకియా వార్తా పత్రికలు వ్యాసాలు, వ్యాఖ్యానాలు ప్రకటించాయని చెకోస్లోవాకియా వార్తా సంస్థ 'సెటికా' తెలిపింది.

కమ్యూనిస్టుపార్టీ వార్తా పత్రిక 'ప్రావ్దా' సాధించిందనీ, ప్రథమ పంచవర్ష ప్రణాళిక, భారతదేశ ఆర్థికాభివృద్ధికి ఎంతో సాధించిందనీ, ప్రపంచశాంతికీ, భద్రతకూ వుమ్మడిగా పాటుపడటం ప్రాతిపదికగా సోవియట్, భారత దేశాల స్నేహ సంబంధాల చరిత్ర సుదీర్ఘమైనదనీ పేర్కొన్నది. "భారత ప్రజల అభివృద్ధికి చెకోస్లోవాకియా ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారు. ముందు ముందు భారత దేశంతో యింకా గాఢతరమైన ఆర్థిక సహకార సంబంధాలను నెలకొల్పేందుకు పాటుపడగలరు" అని 'ప్రావ్దా' ప్రకటించినట్లు చెకోస్లోవాకియా వార్తా సంస్థ 'సెటిక్' తెలిపింది.

ఒక ట్రేడ్ యూనియన్ దినపత్రిక యిలా ప్రకటించింది. "భారతదేశం స్వాతంత్ర్యం పొందినదిలగాయితూ అంతర్జాతీయ రంగంలో ఎంతో ప్రముఖ పాత్రను నిర్వహించింది. ఆగ్నేయాసియాలో స్థిరమైన దేశంగా జాతుల మధ్య శాంతికీ, సహజీవనానికి కంకణం కట్టుకున్న న్యాయవాదిగా భారతదేశం వ్యవహరించింది.''

కామెరూన్సుకు సమితి సభ్యత్వం

భద్రతాసంఘ ఏకగ్రీవామోదం

సమితి, జనవరి 26:—

సమితిలో 83 వ సభ్యత్వ దేశంగా నూతన పశ్చిమ ఆఫ్రికా దేశమైన కామెరూనులకు తుట్ట తుదకు ప్రవేశ మివ్వాలన్న విషయాన్ని భద్రతా సంఘం నేడు ఏకగ్రీవంగా ధృవపరచింది.

భారత రాజధానిలో వొరోషిలోవ్

వార్తాచిత్రం విడుదల

ఢిల్లీ, జనవరి 26:—

ప్రెసిడెంట్ వొరోషిలోవ్, మేడమ్ ఫరుత్సేవా, నేటి సాయంత్రం రాష్ట్రపతి భవనంలో రాజధానికి తాము విచ్చేసిన సందర్భంలో చిత్రించిన, ప్రత్యేక వార్తా చిత్రాన్ని సందర్శించారు. ఈ చిత్రాన్ని భారతదేశపు ఫిలిము డివిజన్‌వారు, సోవియట్ అధ్యక్షుని రాక సందర్భంగా 48 గంటలలో ముగించి, దేశంలోని సినిమాహాలు అన్నింటిలోనూ విడుదల చేశారు.

ప్రభుత్వోద్యోగాలలో స్త్రీలకు సమానావకాశాలు

అఖిలభారత మహిళా మండలి సమావేశం విజ్ఞప్తి

మద్రాస్, జనవరి 25 :—

స్త్రీ విద్యకు సంబంధించి కేంద్రప్రభుత్వ నేషనల్ కమిటీ సూచించిన కార్యక్రమాల అమలుతో హృదయపూర్వకంగా సహకరించటానికి అఖిలభారత మహిళామండలి సమావేశం నేడు నిర్ణయించింది. ఉపాధ్యాయినులుగా పనిచేసే స్త్రీల వయోపరిమితినిబంధన ననుసరించి 35 సంవత్సరాలుగా నిర్ణయించాలని సమావేశం సూచించింది.

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అధ్యక్షతను ఏర్పాటైన నేషనల్ కమిటీ తన నివేదికను గతసంవత్సరం సమర్పించింది. అనివేదికలోని కొన్ని ముఖ్యమైన సూచనలు ఈ క్రింది విధంగా వున్నాయి.

1. స్త్రీ విద్య సమస్యను బృహత్తర సమస్యగా గుర్తించి, స్త్రీ విద్యకు సంబంధించిన పథకాల అమలుకు అధిక ప్రాముఖ్యతనివ్వాలి. అందుకై ప్రత్యేకంగా నిధులను ఏర్పాటు చేయాలి.

2. స్త్రీ విద్యను సంబంధించిన శాఖకు ఒక స్త్రీ సలహాదారు ఆధ్వర్యంక్రింద కేంద్రములో ఏర్పరచాలి.

3. ప్రతి రాష్ట్రంలోనూ ఒక స్త్రీని విద్యాశాఖలో జాయింట్ డైరెక్టర్‌గా నియమించాలి. స్త్రీలలో ఉన్నత విద్యావ్యాప్తికీ, స్త్రీ విద్యకు సంబంధించిన పథకాలను రూపొందించటానికి, అమలుచేయటానికి ఆ అధికారిణి బాధ్యత వహించాలి.

4. బాలికల ఉన్నత విద్యావ్యాప్తికి తృతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రత్యేక పథకాన్ని రూపొందించాలి.

5. ఇంతవరకూ కేటాయించబడిన ధనానికి అదనంగా రు. 10 కోట్లను మంజూరుచేయాలి. ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో ఆ ధనం బాలికలకు శిక్షణా కేంద్రాలు, హాస్టళ్ళను ఏర్పాటుచేయటానికీ, బాలికలలో సెకండరీవిద్యను విస్తృతపర్చటానికీ వినియోగించాలి.

విశ్వవిద్యాలయాలు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కోటి రూపాయల నిధిని ప్రత్యేకంగా ఏర్పరచాలనీ, ద్వితీయ ప్రణాళికా కాలంలో బాలికల వసతిగృహాల నిర్మాణానికీ, కళాశాలలకు గ్రాంట్ల రూపేణా సహాయం చేయుటానికీ, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయటానికీ ఆ ధనాన్ని వినియోగించాలని నివేదిక సూచించింది.

స్త్రీలలో ఉన్నత విద్యావ్యాప్తి విషయమై అఖిలభారత మహిళామండలి ఏర్పాటు చేసిన సెమినార్ సూచనలనుకూడా సమావేశం ఆమోదించింది.

ప్రాథమిక, మాధ్యమిక పాటశాలలో పనిచేసే ఉపాధ్యాయినులకు శిక్షణ వసతులను విస్తృతపర్చాలనీ, ప్రభుత్వ శాఖలలోనే కాక నర్సులుగా, శిల్పులుగా, పాత్రికేయులుగా, నటీమణులుగా, వర్తకులుగా స్త్రీలు పనిచేయగలిగే ఉద్యోగ వసతుల పరిశీలన జరపాలనీ ఆ సెమినార్ విన్న మహాసభకు సమర్పించిన నివేదికలో సూచించింది.

కావలసిన అర్హతలు వున్న స్త్రీలను ఉద్యోగాలలో వేసుకొనే విషయంలో ప్రభుత్వ వర్గాల విచక్షణను కనపరుస్తున్నాయనీ, ప్రభుత్వోద్యోగులను నియమించటంలో పురుషులతో సమాన స్థాయిని స్త్రీలకు కల్పించాలనీ ఆ నివేదిక సూచించింది.

ప్రధాని మెచ్చే బాలలు

న్యూఢిల్లీ, జనవరి 27 :—

ప్రధాని నెహ్రూ ఇచట యన్.సి.సి., ఏ. సి. సి. దళాల విన్యాసం సందర్భంలో ప్రసంగిస్తూ, 'పిల్లలంటే నాకు చాలా ఇష్టం. అయితే, ఉత్సాహంతో ఎప్పుడూ కేరింతలు కొట్టె పిల్లలంటేనే నాకిష్టం గాని, ఏడుపుగొట్టు పిల్లలంటే నాకెంత మాత్రం ఇష్టంలేదు, అని వక్కాణించారు. 'నీవు నవ్వితే,' నీతోపాటు ప్రపంచం నవ్వుతుంది. నీవు ఏడ్చేటట్లయితే, ఒంటరిగానే ఏడ్వవలసివస్తుంది' అనే ఆర్యోక్తిని పిల్లలు జీర్ణం చేసుకోవాలని హెచ్చరించారు.

భారత - నేపాల్ దేశాల దృఢమైత్రీ సంబంధాలు

నెహ్రూ-కోయిరాలా సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, జనవరి 27—

భారత—నేపాలు ప్రధానమంత్రులు ఇరువురూ నిన్న సాయంకాలం రెండు గంటలసేపు పైగా సమావేశం జరిపి గత ఆదివారంనాడు జరిగిన విందు సందర్భంలో ఇరువురు వ్యక్త పరచిన ఇరుదేశాల గాఢమైత్రి సంబంధాలను పెంపొందించుకొనే విషయమై చర్చించారు.

1950 మైత్రీ సంబంధాల ఒడంబడిని అమలు పరచటంలో అనుసరించ వలసిన విధానాన్నిగూర్చి, భారత—నేపాలు వాణిజ్య ఒడంబడికను పునఃపరిశీలించే విషయం, నేపాలుకు భారత దేశం నుండి లభించగల ఆర్థిక సహాయం విషయం కూడ చర్చించిన అంశాలలో ఉన్నాయి. భారత—చైనా వివాదం దృష్ట్యా కల్గిన పరిస్థితులను గూర్చి, అంతర్జాతీయ పరిస్థితిని గూర్చి వీరిరువురు కూలంకషంగా చర్చించారు.

వచ్చే మార్చిలో తాను పెకింగు సందర్శించదల్చిన్న గూర్చి నేపాలు ప్రధాని నెహ్రూతో చర్చించినట్లు తెలుస్తోంది.

ఇరువురి మధ్య సమావేశం ప్రారంభంకాగానే నెహ్రూ నేపాల్ పరిస్థితిని గూర్చి తెలుసుకున్నారు. భారత వ్యతిరేక శక్తులు కొన్నినేపాలుకు పనిగట్టుకొని రెచ్చగొట్టించ కృషి చేస్తున్నప్పటికీ నేపాలులో జరిగిన గత సాధారణ ఎన్నిక నేపాలు—భారత దేశాల మైత్రికి గొప్ప నిదర్శనమని శ్రీ కోయిరాలా తెలియజేశారు. గత ఎన్నికలలో కమ్యూనిస్టులకు కొద్ది స్థానాలు మాత్రమే లభించినప్పటికీ వారు కొన్ని గ్రామీణ ప్రాంతాలలకి ఇంకా కొంత పలుకుబడి గలిగివున్నారని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

శ్రీ నెహ్రూ నేపాలు ప్రధానికి పెకింగ్ ఆహ్వానాన్ని ఆమోదించేందుకు వీలులేని పరిస్థితులను సవివరంగా తెలియజేసినట్లు భావింపబడుతోంది. అయితే, చౌ—ఎన్—లైతో సమావేశం ఫలప్రదమయ్యే సందర్భంలో ఎప్పుడైనా ఆయనతో సమావేశం జరుపటానికి తన కెట్టి అభ్యంతరం లేదని నెహ్రూ, నేపాల్ ప్రధానికి తెలియజేసినట్లు తెలుస్తోంది.

నేపాల్‌కు లభించిన విదేశ సహాయాన్ని దేశ ప్రయోజనాలకు వినియోగించుకునే విషయమై భారత ప్రభుత్వ ప్రణాళికా సంఘ సలహాను శ్రీ కోయిరాలా అర్థించినట్లు తెలుస్తోంది. ఆయన భారతదేశం నుండి లభించే ఆర్థిక సహాయం వినియోగింపబడే పథకాలను వివరించారని కూడా తెలుస్తోంది.

శ్రీ కోయిరాలా ఖాట్మాండుకు ప్రయాణమయ్యే లోపున ఇరువురు ప్రధానులు మరల సమావేశం జరుపుతారని భావింపబడుతోంది.

ఇవ్వాళ ఉదయం నేపాల్ ప్రధాని రాజఘాట్ సందర్శించి, గాంధి మహాత్ముని సమాధిపైన పుష్పమాలను సమర్పించారు.

ఎ. ఎ. ఎస్. ఆట స్థలంలో జరిగిన ఎన్. సి. సి. ల సమావేశానికి హాజరై అచ్చట ఆయన వారికి బహుమతుల ప్రదానం గావించారు.

ఆ తరువాత విదేశ వ్యవహారాల విద్యాసంస్థను సందర్శించారు.

ప్రధాని నెహ్రూ ఇసలో ఇవాళ ఉదయం మరల భారత—నేపాల్ ప్రధానమంత్రుల సమావేశం జరిగింది. యీ సమావేశంలవారు ఇరు దేశాలకు ఆసక్తిగల వివిధ విషయాలపై చర్చలు కొనసాగించారని, దాదాపు వారి సంభాషణలు పూర్తి అయాయని భావించబడుతోంది. వీరిరువురిమధ్య ఇంక సమావేశమేదీ నిర్ణయింపబడలేదు. సంయుక్త ప్రకటన వచ్చే కొలది రోజులలో జారీ కాగలదని భావించబడుతోంది.

నేపాల్ ప్రధానమంత్రి రాజధాని సందడిలో కార్యక్రమం ఐదురోజులు పూర్తి చేసుకొని, నేపాల్‌కు పయనం కాబోయేముందు రేపు పత్రికా విలేఖరులతో సమావేశం జరుపుతారు.

నేపాల్ ప్రధాని శ్రీ కోయిరాలా నేపాల్ హోం మంత్రి శ్రీ ఎస్. పి. ఉపాధ్యాయ ఇవాళ మధ్యాహ్నం భారత హోం మంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్‌ను కలుసుకొని 45 నిమిషాలు సంప్రదించారు.

పెకింగ్‌తో చర్చలకు జకార్తా తిరస్కృతి

ఇండొనేసియాలోని చైనీయుల ప్రవర్తనపై ప్రభుత్వం హెచ్చరిక

జకార్తా, జనవరి 27 :—

ఇండొనేసియాలో స్థిరనివాసం ఏర్పరచుకొన్న చైనీయుల హక్కులను, ప్రయోజనాలను గురించి చైనాతో సంప్రదింపులు జరపటానికి తిరస్కరిస్తూ ఇండొనేసియా పెకింగ్‌కు ఒక లేఖ పంపింది.

ఇండొనేసియాలో స్థిరపడిన చైనీయులు తమనురెచ్చగొట్టే తావ్యాపత్తిడులకు, సూచనలక్కు లోబడుతున్నారనీ, ఇండొనేసియా ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయుటానికి ప్రయత్నిస్తున్నారనీ, నేడిక్కడ ప్రకటించిన ఈ లేఖలో విమర్శించారు.

డిసెంబరు 24వ తేదీని చైనా పంపినలేఖకు సమాధానంగా ఈ లేఖ పంపబడింది. ఇండొనేసియాలో స్థిరపడిన చైనీయుల సమస్య పరిష్కారానికి సంప్రదింపులు జరగాలనీ, ఇండొనేసియా వ్యవహారాలలో చైనా జోక్యం లేదనీ చైనా తన లేఖలో వ్రాసింది. ఇండొనేసియాలోని చైనా రాజకీయయోద్యోగుల ప్రయాణాలపై నిర్బంధాలను ఎత్తివేయవలసిందిగాకూడ చైనా ఆలేఖలో కోరింది.

ఈ విషయంలో ఇండొనేసియా అంతర్జాతీయ న్యాయచట్టాన్ని ఉల్లంఘించటం జరగలేదనీ, అందుచేత ఇండొనేసియాలోని చైనీయుల సమస్యపై చైనాతో సంప్రదింపులు జరపవలసిన అవసరం ఏమీలేదనీ నేడు ప్రకటించిన లేఖలో ఇండొనేసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో వివరించారు. అయితే చైనీయుల పునరావాస విషయానికి సంబంధించిన కొన్ని ప్రత్యేక సమస్యలనుగురించి చైనా రాయబార కార్యాలయం ఇండొనేసియాతో చర్చించవచ్చునని ఈ లేఖలో సూచించారు.

ఇండొనేసియాలోని చైనీయులు ఎంత ధర అయినా చెల్లించి వస్తువులను దాచివేస్తూ విలక్షణంగా వ్యవహరిస్తున్నారని డాక్టర్ సుబాంద్రియో విమర్శించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు : "పేరు ఇదేవిధంగా వ్యవహరిస్తే ప్రజల ప్రయోజనాలను రక్షించటం కోసం ఇండొనేసియా ప్రభుత్వం తగిన తీవ్ర చర్యలు గైకొనటం తప్పనిసరి అవుతుంది. ఇండొనేసియాలోని చైనీయులను చైనా ప్రజాప్రభుత్వానికి అప్పగించటంలో జాగు కూడ జరిగవచ్చు.''

కేరళలో సుస్థిర ప్రభుత్వం నెలకొన గలదు

పత్రికా విలేఖరుల గోష్ఠిలో శ్రీ యస్.కె. పాటిల్ అభిభాషణ

త్రివేండ్రం, జనవరి 26:—

కాంగ్రెస్, ముస్లింలీగు ప్రజా, సోషలిస్టులతో ఏర్పడిన ఐక్యకూటమి కేరళ ఎన్నికలలో విజయం పొందినట్లయితే, ఈ మూడు రాజకీయ పక్షాలతో కూడిన సుస్థిర ప్రభుత్వం రాష్ట్రంలో నెలకొనగలదని, కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, పేర్కొన్నారు.

సమైక్య సంఘటనలలో భాగస్వామిగా వుంటున్న కాంగ్రెసు, అందులోనుండి వేరుపడిపోతుందని తలచడం సమంజసంకాదని, ఐక్య సంఘటనలలో పెద్ద రాజకీయ పక్షంగావుంటున్న కాంగ్రెస్, రాష్ట్ర ప్రభుత్వంలో హెచ్చు మంత్రివర్గ స్థానాలను తనవంతుగా స్వీకరించగలదని ఆయన అన్నారు. అట్టి మంత్రివర్గానికి అనుగుణమైన, సమష్టి కార్యక్రమ విధానాలను తాము రూపొందించగలమని, రూపొందింపనున్న కార్యక్రమ విషయమై ఇప్పుడు పెనుగులాడుకోనవసరంలేదని, కేరళ రాష్ట్రాభివృద్ధికై చేయవలసిన పనులు ఎన్నెన్నో కలవని ఆయన తెలియచేశారు. "ముస్లిమ్‌లీగుతో, మంత్రివర్గాన్ని ఏర్పర్చడం ఒకనూతన ప్రయోగంవంటిది కాదా?'' అనిన పత్రికా విలేఖరుల ప్రశ్నకు, శ్రీ ఎస్. కె. పాటిల్ అసలు మా ప్రయోగమే వినూత్నమైనది''ని సమాధానమిచ్చారు. కేరళలో అనుసరిస్తున్న ఎన్నికల విధానాన్ని బొంబాయివంటి రాష్ట్రాలలో అనుసరించవలసినదిగా మీరు సూచిస్తారా?'' అని విలేఖరులు ప్రశ్నించగా ఆయన యిలాగ అన్నారు : "పరిస్థితులు ఒత్తిడి చేయకపోయి వుండినట్లయితే, కేరళలోనైతం, నేను ఈ ఎన్నికల పద్ధతిని వాంఛించివుండేవాడిని కాను.''

మద్రాసుకు సంజీవరెడ్డి రాక

మద్రాసు, జనవరి 27 —

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి కేరళలో ఎన్నికలప్రచార పర్యటన ముగించుకొని కొచ్చిన్‌నుంచి నేటి సాయంత్రం విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆయన రేపు ఇక్కడనుంచి ఢిల్లీకి బయలుదేరి వెడతారు.

ఇండో-పాక్ ఉమ్మడి రక్షణ

అయూబ్‌ఖాన్ వివరణ

చిట్టగాంగు, జనవరి 25:—

ఇండియా పాకిస్తాన్లకు ఉమ్మడి రక్షణ ప్రతిపాదన తమదేశ ప్రయోజనాలకు వివిధంగానూ అభ్యంతరం కాజాలదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

ఇండియా పాకిస్తాన్ల మధ్య ఉమ్మడి రక్షణ ఏర్పాట్లు జరిగితే రాజకీయంగా ఈ దేశాలకు కాన్ఫెడరేషన్ కావాలని అంటున్నవారికి ప్రోత్సాహము ఇచ్చినట్లుకాదా అని ప్రశ్నించగా శ్రీ అయూబ్‌ఖాన్ పై విధంగా చెప్పారు.

ప్రజలను కలిసికొనే కార్యక్రమంతో పర్యటిస్తున్న శ్రీ అయూబ్ ప్రసంగాలలో ఉమ్మడి రక్షణ ప్రస్తావన రావటం ఇది మూడవరోజు.

ఒక సంధిద్వారాగానీ, లేక ఇరుదేశాల మధ్య ఒక ఒప్పందం కుదుర్చుకోవటంద్వారా గానీ ఉమ్మడి రక్షణ ఏర్పాట్లు చేసికొనవచ్చుననీ, వీటిలో ఏ పద్ధతి కైనా తాను సిద్ధమేనని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 27:—

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఫిబ్రవరి రెండవ తేదీని ఇక్కడ నుంచి కర్నూలుకు బయలుదేరి వెడతారు. అక్కడ నుంచి ఆయన శ్రీశైలం, పెద్దపాడు, యెమ్మిగనూరు, ఆదోని వెళ్లి రాజధానికి తిరిగి వస్తారు.

* * *

ఆర్థిక శాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఇక్కడ నుంచి జనవరి31వ తేదీని బయలుదేరి జనగాం, కాంచనపల్లి వెళ్లి ఆనాటి సాయంత్రానికే రాజధానికి తిరిగి వస్తారు.

తూర్పు, పశ్చిమ పాకిస్తానల మధ్య దారి

ఇండియాగుండా వుండాలని సూచన

సర్పటీపూర్ (తూర్పుపాకిస్తాన్), జనవరి26:— తూర్పు, పశ్చిమ పాకిస్తానులమధ్య రాకపోకలకు వీలు కల్పించడానికిగాను భారత భూభాగం గుండా ఒక నడవను సంపాదించే విషయమై ప్రాథమిక ప్రజాస్వామిక విభాగపు ఒక స్థానిక సభ్యుడు ఇక్కడ ...గిన ఒక సమావేశంలో ప్రస్తావించాడు. పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఫీల్డ్‌మార్షల్ అయూబ్‌ఖాన్ ...ంచిన సమావేశ మిది.

...ం నిర్వహణ చాలా కష్టమనీ, అయితే, — పాకిస్తానుల మధ్య ఇంకా ఎక్కువగా ...నా సౌకర్యా లుండాలనీ ఫీల్డ్‌మార్షల్ ...బ్‌ఖాన్ అన్నారు. "జెస్సూర్, లాహోర్ మధ్య సరాసరి రైళ్ల రాకపోకలకు మేము కృషి ...ం. ఇందుకు బదులుగా భారతదేశం కల...సూరి మధ్య సరాసరి రైళ్ల రాక ...కపోవచ్చు.

రేడియో

జనవరి 29, శుక్రవారం

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా. 7—15 జి. షేక్ హుసన్‌సాహెబ్: నాదస్వరం: 7—40 గాంధీచర్చ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 భజన్, మధ్యాహ్నం: 12—30 కార్మికులకార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1—00 స్త్రీసంసార్ (హిందీ) 1—30 శోభనా చటోపాధ్యాయ: భజన్, గీత్, 1—50 తె. వా., 2—00 వీణ: నిలయ విద్వాంసుడు, 2—10 ఉ.వా., 2—20 మాధ్యమిక పాఠశాలలకు, (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 ఉర్దూలో కార్యక్రమము, 6—45 ప్రసార్‌గీత్, 7—00 తె. వా., 7—15 గాంధీ చర్చ, (ఉర్దూ), 7—30 మద్రాస్‌వలె, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 దండయాత్ర (రూపకము), గుజరాతీ పూర్ణిక: సి. సి. మెహతా, 10—00 శ్యామలాదేవి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి 42.02 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 ఎస్. శానుమతి, 1—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 వీణ: నిలయ విద్వాంసుడు, 2—20 జి. షేక్. హుసన్‌సాహెబ్, 2—50 వాతావరణ సూచన, 3—45 హైదరాబాద్ ఎ వలె సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వలె, 9—00 ఆం.వా 9—15 ఎస్. వి. నిటల్: లలితసంగీత్ 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—35 శుభోదయం, 6—40 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వలె, 7—40 గాంధీచర్చ, (హైదరాబాద్‌నుండి రిలే) 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, 1—50 తె. వా., 3—30 శ్రోతలుకోరిన పాటలు, 3—45 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 4—15 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 మద్రాసు ఎవలె, 9—00 ఆం. వా., 9—15 వాద్యబృందం, 9—30 హైదరాబాద్ … 45 బలిజేపల్లి రామకృష్ణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం: 6—55 మంగళగానం, 7—15 త వా., 7—30 తిరుచ్చివలె, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 1—50 గీతమంజరి, 2—00 త. వా 2—40 వాతావరణ సూచన, సాయంత్రము: 5—30 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 5—40 గాంధీచర్చ (తిరుచ్చినుండి రిలే), 6—00 భజన్, 7—15 త. వా., 7—30 ఇంజిక్కుడి పిచ్చై కణ్ణుసోదరులు: నాదస్వరం, నాచియార్‌కోయిల్ రాఘవపిళ్లై: డోలు, 9—00 కదంబం, 9—15 వాద్యగోష్ఠి, 9—30 లలితసంగీతం, 9—45 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం: 6—55 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం 12—30 మద్రాసు ఎ వలె, 1—00 కదంబం 1—30 ఆం. వా., 1—40 గానమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాసు ఎ వలె, సాయంత్రం: 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున), 6—00 ఆం. వా., 6—05 మద్రాసు ఎ వలె, 6—15 అలమేలు పట్టాభిరామన్, 7—00 తె.వా., 7—15 సంగీతమాల, 7—30 మద్రాస్ ఎ వలె, 9—00 ఆం. వా., 9—25 వాద్య సంగీతం, 9—30 పాశ్చాత్యసంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

"పార్టీరహిత ప్రజాస్వామ్యం"

గోరాగారి కొత్త ఉద్యమం

విజయవాడ, జనవరి 26:— పార్టీలను రద్దుచేయాలని కోరడానికి శ్రీ గోపరాజు రామచంద్రరావు నేడు ఇక్కడ హైదరాబాద్‌కు పాదయాత్ర ప్రారంభిస్తారు.

నిరుద్యోగం, ధరలు పెరుగుదల, లంచగొండితనం, వంటి సమస్యలను పార్టీప్రాతిపదికగా ఏర్పడే ప్రభుత్వాలు పరిష్కరించలేవనీ, పార్టీ రహిత ప్రజాస్వామ్యం స్థాపించాలనీ వారు వాదిస్తున్నారు.

గోరాజీ, వారి అనుయాయులు "పార్టీరహిత" చిహ్నంగా అన్నిపార్టీల పతాకాలను పుచ్చుకుని పాదయాత్ర సాగిస్తున్నారు. ఇంకా జెండాను రూపొందించుకొని స్వతంత్రపార్టీకి చిహ్నంగా జెండాలేని కర్రను ధరిస్తారు.

రాష్ట్రరాజధానికి చేరేలోగా గోరాజీబృందం 34 గ్రామాలను సందర్శించి, ఫిబ్రవరి 28 కి హైదరాబాద్‌కు చేరుతారు.

విజయవాడ పన్నుల వసూళ్ళు

విజయవాడ, జనవరి 25— మున్సిపలు బిల్లుకలెక్టరుల వసూళ్ళ పరిశోధన మున్సిపల్‌నిధుల దుర్వినియోగం, ఏమైనా జరిగిందేమోననే విషయాన్ని వ్యక్తరచగలదు.

మున్సిపల్ నిధులలో కొన్ని వేలరూపాయల దాకా లెక్కకురాని కొరత ఉన్నదనే అనుమానం ఫలితంగా ఈపరిశోధన ప్రారంభించడం జరిగింది.

ఈ మునిసిపాలిటీలో రు. 40 లక్షలకుపైగా పన్నులు బకాయీలు ఉన్నట్లు యిటీవల తెలియవచ్చింది. వసూళ్ళకొరతఉన్నట్లు కలిగిన అనుమానం మూలంగా పరిపాలనా అసమర్థతకు మించిన తీవ్రరూపం వహించేస్థితికి యీ సమస్య వచ్చింది.

సరైన లెక్కలు సమర్పించని కొంతమంది బిల్లుకలెక్టరులకు కొరతలభర్తీకి అవకాశంయివ్వటం జరిగిందనీ, కొంతమంది వ్యవధికోరారనీ చెబుతున్నారు.

తన సహాయార్థం ఒక నాటకాన్ని వేయించుకునే వ్యవధి ఇవ్వాలని ఒకతను కోరినట్లు తెలియవచ్చింది.

"సరిచేయుటకు శక్యం" కావని భావించిన కేసులవిషయం స్థానిక పరిపాలనాశాఖ యినస్పెక్టరు జెనరల్‌కు తెలియజేసినట్లు చెబుతున్నారు.

కమిషనర్, స్పెషల్‌ఆఫీసర్ శ్రీ అజిత్‌సింగ్ ఈ విషయాలపై వ్యాఖ్యానించుటకు నిరాకరించారు.

ఇనస్పెక్టరు జనరల్ శ్రీ జి. సింహాద్రి ఏలూరునుండి హైదరాబాద్ వెడుతూ ఇక్కడ ఆగారు.

అనంతపురంలో కంబళ్ళ విక్రయశాల

అనంతపురం, జనవరి 23:— వెలుగుప్ప కంబళ్ళ చేనేత సహకార సంఘం సెస్‌నిధి క్రింద మంజూరు కాబడిన కంబళ్ళ అమ్మకపు శాలను ఇటీవల అనంతపురం సర్కిల్ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. అప్పారావు ప్రారంభించారు. ఆంధ్ర స్టేట్ హేండ్లూమ్ వీవర్సు సొసైటీ డైరెక్టరు శ్రీ చిట్టా పెద్ద వెంకటస్వామి అధ్యక్షతన అనంతపురం జిల్లా బ్యాంకు జూబిలీ హాలులో ప్రాంతీయ ఉన్ని పారిశ్రామిక సంఘాల అధ్యక్షుల సమావేశం జరుపబడింది. అధికారులు, అనధికారులు ఉన్ని పరిశ్రమకు తోడ్పడవలసిందిగా కోరారు. తేనేటివిందుతో సభ ముగిసింది.

కేరళలో ప్రజాస్వామిక శక్తులను గెలిపించండి

:x:

ఐ.ఎన్.టి.యు.సి. ఆంధ్రశాఖ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 25:— కేరళ ఎన్నికలలో ప్రజాస్వామిక శక్తులకు ఓటుచేయటం ద్వారా, జాతీయ వ్యతిరేక కమ్యూనిస్టులను తుడిచిపెట్టాలని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ కార్యవర్గం కేరళప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఇక్కడ కార్యవర్గం శ్రీ వి. వి. జగన్నాథరావు అధ్యక్షతన సమావేశమయింది. ఉదయపు సమావేశంలో డాక్టర్ ఆర్. అచ్యుతరామయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ జగన్నాథరావు గత రెండునెలలుగా జరిగిన యూనియన్ కార్యకలాపాలను వివరిస్తూ, విజయవాడ లారీకార్మికులను మిల్లుకార్మికులపై హింసాచర్యకు కమ్యూనిస్టులు ప్రోత్సహించారని వెలువడిన వార్తలను పురస్కరించుకుని వారి చర్యలను ఖండించారు. అనుబంధసంఘాలన్నీ సిటీ కన్వేయన్సు లేబర్‌యూనియన్‌కు తమతమ తోడ్పాటును ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

సోషలిస్టుపార్టీ ట్రేడ్‌యూనియనిస్టులు ఐ. ఎన్. టి. యు. సి. లో చేరి, వారి యూనియను ఐ. ఎన్. టి. యు. సి. కి అనుబంధించాలని విజప్తి చేశారు. జాతీయ ట్రేడ్‌యూనియన్ ఉద్యమం విస్తరిస్తూన్నందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ, ట్రేడ్‌యూనియనులలో కమ్యూనిస్టులకు త్వరలో ఆస్కారం లేకుండా పోగలదని జోస్యం చెప్పారు.

ఆంధ్రలోని అనుబంధ మోటారు కార్మికుల యూనియనులతో ఒక సమాఖ్య ఏర్పాటుకు కార్యవర్గం నిర్ణయించింది. బహిరంగ విచారణ జరిపిన తరువాత, విశాఖపట్టణం కాల్‌టెక్సు రిఫైనరీలోని పరిష్కారంకాని తగాదాలను పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

ముద్రణాలయాల, హోటలు పనివారల కనీస వేతనాలను నిర్ణయించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలనీ, మ్యునిసిపాలిటీలలోని శానిటరీమేస్త్రీలస్థాయి పెంచాలనీ, ఎలక్ట్రిసిటీ శాఖలోని వర్కుచార్జ్‌డ్ సిబ్బంది ఉద్యోగాలు రాష్ట్రీయం చేయాలనీ, స్థానిక సంస్థల సిబ్బందికి కొత్తస్కేళ్ళను 1958 నవంబరు ఒకటినుండిఅమలు జరపాలనీ త్వరితంగా తగాదాల పరిష్కారానికి అత్యవసర చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వాన్ని కార్యవర్గం కోరింది.

పొగాకు కనీసవేతనాల విచారణసంఘంలో కార్మికులకు మరింతగా ప్రాతినిధ్యం పెంచాలని కోరారు.

మోటారు కార్మికుల మహాసభతోపాటు, ఆంధ్రశాఖా సాధారణమండలి సమావేశం ఫిబ్రవరి 27, 28 లలో విజయవాడలో జరుపడానికి నిర్ణయించారు.

శ్రీ కె. హనుమంతప్పను సంయుక్త కార్యదర్శిగా కో—ఆప్టు చేసుకున్నారు.

విజయవాడలో త్యాగరాజ ఉత్సవాలు

విజయవాడ, జనవరి 24:— ఆమెచ్యూర్స్ లలిత కళా (ఆంధ్ర) సమితి సంగీత జగద్గురు శ్రీ త్యాగరాజ యారాధనోత్సవం జరుపుకున్నది.

శ్రీ కంచర్ల సుబ్బనారాయణ బృందం నాదస్వర కచేరి, శ్రీ త్యాగరాజ స్వామివారికి యభిషేకం, సహస్రనామార్చ, పంచరత్న స్తోత్ర బృందగానం జరిగాయి.

సమితి సంస్థాపకులు, నిర్వాహకులైన శ్రీ నిడుముక్కల శ్రీరామమూర్తి సదస్యులను యాహ్వానిస్తూ సమితి స్థాపించిన లగాయతు ఇప్పటివరకు ప్రతియేడు నెలసరి సంగీత సభలతో బాటు త్యాగరాజ యారాధనోత్సవాలు జరుపుకొనుచున్నదనియు, యెప్పటి కప్పుడ ఇవ్విధముగ జరుపుటవలన సంగీతాభిరుచి, యభిమానము పెంపొంది కళోపాసనచే జీవన్ముక్తులు గాగలరన్నారు. గాన కళాభిమానులు, కళాకారులు నైతికంగా ఆర్థికంగా యిలాంటి సంస్కృతి సభలు, సమావేశాలు జరుపుకొనుచున్న యీ సమితికి సర్వవిధముల సహకారసహాయములు చేయవలసిన బాధ్యతలు గలిగి యున్నారని, భాగవత, పారమార్థిక చింతనతో జరుపు ఇలాంటి సంస్కృతి సభలకు వినియోగించు వ్యయ, ప్రయాసలు ఉన్నతమైనవన్నారు.

సంగీత కచేరీ, త్యాగరాజ చరిత్ర హరికథ జరిగింది. అందు పాల్గొన్న విద్వాంసులు శ్రీయుతులు ఎస్. సి. జగన్నాథాచార్యులు, కూచిభొట్ల కోటేశ్వరరావు, అందుకూరి యజ్ఞనారాయణ శాస్త్రి, మానికొండ వెంకట సుబ్బారావుగార్లను శ్రీయుతులు గుడివాడ పేర్రాజు, పసుమాల లక్ష్మీనరసింహారావుగారలు నూతన వస్త్రాలతో సత్కరించారు.

శ్రీ అంబటిపూడి రామచంద్రశర్మ వందన సమర్పణ జేశారు.

నాగాయలంక యూత్‌క్లబ్ సభ

నాగాయలంక, జనవరి 22:— నాగాయలంక యూత్‌క్లబ్, లైబ్రరీ ఆధ్వర్యాన ఇటీవల సభ జరిగింది. యూత్‌క్లబ్ కార్యదర్శి శ్రీ పుప్పాల ప్రసాద్ చౌదరి సభికులకు స్వాగతం చెప్పారు. డా. కె. ఎ. పి. వి. ప్రసాదరావుగారి ఆధ్యక్షతన జరిగినసభలో పార్లమెంటు సభ్యుడు శ్రీ మండలివెంకట కృష్ణారావు కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీనరసయ్య గారలు పుపన్యసించారు. శ్రీ మండవ శ్రీరామమూర్తిగారి అభినందనాలతో సభముగిసింది.

సభానంతరం తేనీటు విందు ఏర్పాటుచేశారు.

నారాయణదాసు వర్ధంతి

పెదకళ్లేపల్లి, జనవరి 21:— శ్రీ మదజ్జాడ నారాయణదాసు వర్ధంతి సందర్భమున శ్రీ దుర్గానాగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ యమేశ్వరపు వెంకటరామావధాన్ల ఆధ్యక్షతను సంస్కారణసభ నొకటి ఏర్పాటుచేశారు. జీవిత విశేషాలనుగూర్చి శ్రీ కొడాలి వెంకటబలరామరావు, శ్రీ ముట్నూరి కుటుంబరాయుభాగవతార్ ప్రభృతులు విపులంగా చెప్పారు. శ్రీ రొంపిచర్ల నరసింహాచార్యులు హరికథా కాలక్షేపంతో సభముగిసింది.

అక్టోబరునుండి మేజిస్ట్రేటులేని కోర్టు

బందరులో సంఘటన

బందరు, జనవరి 22:— ఈ నెలారంభంలో కొండపల్లి, సెషన్సు కేసు విచారిస్తుండగా, తన బందువు లొకరు పోవుటచే, కృష్ణాజిల్లా సెషన్సు జడ్జి శ్రీ జె. ఎన్—వ్యాఘే నెలదినాలు సెలవుపెట్టి స్వస్థానానికి వెళ్లారు.

ఈ వారం ప్రభుత్వ ఉత్తర్వులపై అడిషనల్ సెషన్సు జడ్జికి చార్జీ వప్పగించారు. అయినా అడిషనల్ జడ్జికి పూర్తి అధికారాలులేవని తెలుస్తున్నది. ఈ కారణంగా సెక్కు అపీళ్లలో ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు.

మరొకరు జుడిషియల్ సెకండుక్లాసు మేజస్ట్రేటు కోర్టులో గత అక్టోబరునుండి మేజస్ట్రేటులేక వందలాది కేసులు వాయిదాలుపడి వుంటున్నవి.

గుడివాడలో త్యాగరాజు వర్ధంతి

గుడివాడ, జనవరి 24:— శ్రీరామ విలాస సభ ఆహ్వాన త్యాగరాజస్వామి వర్ధంత్యుత్సవాలు శ్రీ వీరాంజనేయ తుమ్మలపల్లి కామేశ్వరరావుగారి సంపూర్ణ ఆర్థిక సహాయముతో ప్రారంభింపబడినవి. ఆంధ్ర సంగీత అకాడమీ సభ్యులు లలితకళా పోషకులు ఆంధ్ర నాటక కళాపరిషత్ సభ్యులు శ్రీ కాజ వెంకట్రామయ్యగారు అధ్యక్షత వహించారు. ఆంధ్ర సంగీత నాటక ఎకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు సభ ప్రారంభం చేశారు.

ప్రథమమున శ్రీరామ విలాససభ అధ్యక్షుడు శ్రీ త్రిపురనేని శివప్రసాదరావు శ్రీ రాజుగారికి స్వాగతం చెప్పినమీదట గత కొద్దికాలంలో స్వర్గస్థులైన ఆంధ్ర రత్నములు శ్రీ హరి నాగభూషణం, శ్రీ పట్టాభి సీతారామయ్య, శ్రీ డి. వి. సుబ్బారావుగార్ల మృతికి సంతాపము తెల్పి వారి ఆత్మలకు శాంతి కోరారు.

శ్రీ రాజుగారు సభ ప్రారంభిస్తూ గుడివాడ తోను, శ్రీ రామ విలాస సభతోను తనకు గల సాన్నిహిత్యమునుగూర్చి తెలుపుతూ కీర్తిశేషులైన ఆంధ్రరత్నాలను స్మరించి ఈ విధంగా చెప్పారు.

స్వతంత్ర భారతంలో ఇట్టి కళల ప్రోత్సాహ ప్రయత్నం విప్లవాత్మకం. శుభసూచకం అన్నారు.

తమ విద్యార్థి దశనాడు విద్యార్థులకు కూడ శాస్త్రీయ సంగీతమందుగల ఆసక్తిపోయి, నేటి సుగము, లలితసంగీతాల ఆదరించుట మన దురదృష్టమన్నారు. ప్రముఖ సభలను గురించి ప్రస్తుతించారు.

గురుకుల సాంప్రదాయంగా వచ్చిన పూర్వ సంపూర్ణ సాధన స్థానే నేటి పరీక్షలు, అసంపూర్ణ పాండిత్యం గర్హించారు. శ్రీ పారుపల్లి వారినాటి ఔదార్యాన్ని కొనియాడి, ప్రస్తుతం తాము విజయవాడలో శ్రీ చింతలపూడి వెంకటేశ్వరశర్మ గారిని గాత్రమునకు, గుంటూరులో వీణకు శ్రీ నారాయణాచార్యులవారిని అకాడమి తరఫున గురుకులములు జరుప ఏర్పాటు చేశామని వివరించారు.

కూచిపూడివారి నాట్యాన్నిప్రస్తుతిస్తూ త్వరలోనే కూచిపూడి యందు నాట్య స్కూలు, హైదరాబాద్‌నందు నాట్యకళాశాల ఎటుల స్థాపింపనున్నది తెలిపారు.

జానపద గీతాల నవ్వువేయు అకాడమీవారి నిర్ణయాన్ని వెలిబుచ్చారు.

శ్రీ దేవరకొండ రామారావుగారు మాట్లాడుతూ తాము శ్రీ కోడూరి శ్రీరాములుగారి సహాయమున ఎటుల శ్రీరామ విలాససభ స్థాపించి రిజిష్టరు చేయించినది, నాటి ఉన్నతోద్యోగు లెటుల వాటి నటకుల కష్టసుఖముల ననుగొని పోషించినది, ఇంతవరకు తమ సభవాగ పొందిన 200 రు ల సర్కారు గ్రాంటును గురించి, శ్రీ కాజ వెంకట్రామయ్యగారు త్యాగరాజ మందిరమున కొసగదలచిన స్థలమును గూర్చి వివరించారు. శ్రీ పట్టాభి రామారావు గారితో ఆలోచించి తమ సభకు పూర్తి సహాయం ఇప్పించవలసినదిగా శ్రీ రామకృష్ణరాజు గారిని కోరారు.

శ్రీరామ విలాస సభ కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులుగారు అతిథికి, సభికులకు వందన సమర్పణ చేశారు. శ్రీ నింజమూరి వరదరాజ అయ్యంగారి గానసభ జరిగింది.

పుట్టగుంటలో పోష్టాఫీసు

గుడివాడ, జనవరి 22:— గుడివాడ తాలూకా పుట్టగుంట గ్రామంలో బ్రాంచి పోష్టాఫీసుకు పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. భద్రంగారు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో పోష్టాఫీసు ఆవశ్యకత గురించి పలువురు ప్రసంగించారు.

శ్రీకాకుళం, జనవరి 23:— శ్రీకాకుళం పట్టణంనుండి "వంశధార" అను వారపత్రికను నడుపుటకు, శ్రీకాకుళం జిల్లా మేజస్ట్రేటువద్ద శ్రీ పోతాకి సూర్యనారాయణ ప్రచురణకర్తగాను శ్రీ కొమర శంకరనారాయణ సంపాదకులుగాను డిక్లరేషను దాఖలుచేశారు. జీవనదియైన వంశధారానది పేరుతో నపత్రిక ఉభయ విశాఖజిల్లాల అభివృద్ధికి పాటుపడుతుందని తెలియజేస్తున్నారు.

ఉత్తమ రచనలపట్ల విద్యార్థుల ఆసక్తి

పెరిగే ప్రయత్నం జరగాలని విద్యాశాఖాధికారి సూచన

మదనపల్లె, జనవరి 24:— మదనపల్లె పట్టణ లైబ్రరీ ఆధ్వర్యంక్రింద సాంస్కృతిక మహాసభ బిసెంటు భవనమున శ్రీ టి. ఆర్. దీనదయాల్ నాయుడు రీజనల్ డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ అనంతపురంగారి అధ్యక్షతక్రింద జరిగింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ డి. రామమూర్తిగారు సదస్యుల నాహ్వానించారు. నాట్యాచార్య బి. వి. నరసింహం పంతులుగారు పిల్లల సాహిత్యము, నాటకములు, గేయములను గురించి విపులంగా ఉపన్యసిస్తూ, పిల్లలను రాజకీయాలలో దించడం గాని ఉపాధ్యాయులు పాల్గొనడంగాని మంచిది గాదన్నారు. అధ్యక్షులు ఉపన్యసిస్తూ విద్యార్థులు ఎందులకు చౌకబారు పుస్తకాలకై ప్రాకులాడుచున్నారోననే విషయాన్ని పరిశీలించాలనీ, వారి అలవాటు తప్పించుటకై వారికి మంచి పుస్తకాలను పుస్తక బాండాగారములు, పాఠశాలలవారు సరఫరా చేయాలని కోరారు. శ్రీ రాజేంద్రగారి అభివందనములతో సభ ముగిసింది.

గుంటూరుజిల్లా వెనుకబడినజాతుల మహాసభలు

గుంటూరు, జనవరి 23— గుంటూరు జిల్లా వెనుకబడిన జాతులమహాసభలు గుంటూరులో "ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక మహాసభలు"తోపాటు ఫిబ్రవరి నెల 13,14 తేదీలలో శ్రీ గౌతు లచ్చన్న అధ్యక్షతన జరుపుటకు జిల్లా కార్యవర్గ సంఘం గుంటూరు జనతా కాలేజీలో సమావేశమై నిర్ణయించింది ఈ మహా సభలను ఆంధ్ర ప్రఖ్యాత హాస్య నటనా చక్రవర్తి యైన శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారు ప్రారంభించుటకు దయతో అంగీకరించారు. ఈ మహా సభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘ అధ్యక్షుడు శ్రీ గౌతులచ్చన్న గారు గుంటూరు జిల్లాలలో ఫిబ్రవరి 2నుండి 5 వరకూ పర్యటిస్తారు.

3—2—60 సాయంత్రం. తెనాలి. దోనేపూడి, రేపల్లె.
4—2—60 వేమూరు కొల్లూరు
5—2—60 బాపట్ల, చీరాల.
6—2—60 —హైదరాబాద్ పేట

ఈ మహాసభలు జయప్రద మొనర్చుటకు జిల్లా కార్యకర్తలందరూ తదితర సానుభూతిపరులు విరివిగా విరాళాలివ్వాలని సంఘకార్యదర్శి డాక్టర్ జె. బి. యన్. రావుగారు కోరుచున్నారు.

పానకాలపాలెం గ్రామసహాయక శిక్షణశిబిరం

అమ్మనబ్రోలు, జనవరి 22:— ఒంగోలు తాలూకాచెర్ల సిహారు పానకాలపాలెంలో అమ్మనబ్రోలు పంచాయతీ సమితి ఆధ్వర్యమున యిటీవల గ్రామ సహాయక శిక్షణ శిబిరం నిర్వహింప బడినది. మూడు రోజుల పాటు జరుప బడిన ఈ శిబిరంలో ఉప్పి, దేవరంపాడు, చేజెర్ల, ఆలూరు పానకాలపాలెం గ్రామములకు చెందినవారు 50 మంది శిక్షణ పొందినారు. శ్రీ ఓగూరి వీరయ్య పంచాయతీ సమితి (అధ్యక్షుడు) జాతీయపతాకమును ఎగుర వేశారు. శిబిరమున్న ఎగుర వేశారు. శ్రీ తాటికుర్తి జయరామరెడ్డి (పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు) ప్రారంభించారు. నాటి సభకు శ్రీ చాగంటి శ్రీరాములు రెడ్డి (గ్రామ పంచాయతీ అధ్యక్షుడు) అధ్యక్షతవహించారు.

శ్రీ ఎం. గోపాల కృష్ణారెడ్డి (బ్లాకుఆఫీసరు) మాట్లాడినారు. పంచాయతీ సమితిలోని వివిధ శాఖల విస్తరణాధికారులు పాల్గొన్నారు శిబిరమును సాంఘిక విద్య వ్యవహర్త శ్రీ ఎస్. శ్రీ రామమూర్తిగారు నిర్వహించారు. శిబిరములో శ్రమదానము, పారిశుధ్యము, వైజ్ఞానిక ప్రదర్శనములు నిర్వహింప బడినవి.

ఈ సందర్భంలో గ్రామ సహకారసంఘాన్ని ఏర్పరుచుటకు గాను షేరు ధనం వసూలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడినతరగతుల ప్రత్యేక మహాసభలు

గుంటూరు, జనవరి 23:— ఆంధ్ర ప్రదేశ్ వెనుక బడిన తరగతుల ప్రత్యేక మహా సభలు గుంటూరులో ఫిబ్రవరి నెల 6, 7 తేదీలలో జరుప మొదట నిర్ణయం చేశారు. కాని కొంత మందియుత్సాహ పరులైన కార్యకర్తలు చేసిన సూచనను అంగీకరించి ఆహ్వాన సంఘం తిరిగి సమావేశమై మహా సభలు ఫిబ్రవరి నెలలో 12, 13, 14 తేదీలలో జరుపుటకు తుది నిర్ణయం చేసింది. ప్రత్యేకమహాసభలు పురస్కరించుకొని గుంటూరు కొత్తపేటలో ఆహ్వానసంఘం ఆఫీసు తెరవబడినది. కాన వెనుక బడిన తరగతులకు చెందిన కార్యకర్తలు తదితర సానుభూతి పరులు విరివిగా ఆర్థిక సహాయం జేసి మహా సభలను జయప్రదంచేయాలని విజ్ఞప్తిచేస్తూ విరాళాలుఇచ్చేవారు, ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాయువారు ఆహ్వాన సంఘ కార్యదర్శి వారిపేరపై చిరునామాకు పంపాలని కార్యదర్శి డాక్టర్ జె. బి. యన్. రావు గారు కోరు చున్నారు.

రేపల్లెతాలూకా పంచాయతీల గుమాస్తాల యూనియన్

రేపల్లె, జనవరి 23:— రేపల్లె తాలూకా పంచాయతీల యూనియన్ గుమస్తాల సర్వ సభ్య సమావేశం ఇటీవల శ్రీ పూషడపు వీరరాఘవయ్య అధ్యక్షతను జరిగింది. పంచాయతీలగుమస్తాల సాధక బాధకాలను గురించి సంఘ ఆవశ్యకతను గూర్చి శ్రీ తోట సుబ్బారావు, శ్రీ కొల్లి జగన్మోహనరావు, ఉపన్యసించారు. కార్యవర్గమునకు ఈ విధంగా ఎన్నికలు జరిగినవి. శ్రీ తోట సుబ్బారావు అధ్యక్షులు, శ్రీపూషడపు వీరరాఘవయ్య కార్యదర్శి, సభ్యులు: శ్రీ కొల్లి జగన్మోహనరావు, శ్రీదండమూడి సత్యనారాయణ, శ్రీ పులిపాక ఆంజనేయశర్మ, శ్రీ కాటూరి హనుమంతరావు, శ్రీ ఆలపాటి సుబ్బారావు.

'వైరా' మంచి నీటి పథకం

పంచాయతీ కమిటీ అధ్యక్షుని విజ్ఞప్తి

ఖమ్మంమెట్టు, జనవరి 24:— ఒక లక్షరూపాయల వ్యయంతో సిద్ధమయ్యే విధంగా అంచనాల వివరాల నిస్తూ 'వైరా' మంచి నీటిసరఫరా పథకం మంజూరికి సిఫారసు చేయవలసిందిగాఅర్థిస్తూ, ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారికి, వైరా పంచాయతీ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. సంపత్కుమార్ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ఒక పంచాయతీ సమితికి ప్రధాన కార్యస్థానమైన వైరా క్రమంగా అభివృద్ధి చెందుతూవున్న కారణంగా మంచినీటి సౌకర్యం ఎంతైనా ఆవసరమనీ, పై వ్యయంలో నుంచి పంచాయతీ తన వక్షంగా పదిహేనువేల రూపాయలు భరించడానికి సిద్ధంగా వుందని నిగతాది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్పుగానూ, విరాళంగానూ మంజూరి యివ్వాలని శ్రీ సంపత్ అర్థించారు.

గూడూరులో అగ్నిమాపకదళ కేంద్రం

నెల్లూరు, జనవరి 22:— గూడూరులో క్రొత్తగా నెలకొల్పబడిన అగ్నిమాపకదళ కేంద్రానికి యీనెల 19 న మున్సిపల్ చైర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రాంతీయ అగ్నిమాపక శాఖోద్యోగి శ్రీ బి. బి. శాస్త్రి (అనంతపురం) అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. సిద్దయ్యనాయుడు సి. వి. కృష్ణయ్యగారలు గూడూరు పౌరుల కోర్కె సిద్ధించినందుకు హర్షం. వెలిబుస్తూ ప్రసంగించారు. నెల్లూరుజిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ శ్రీ పి. నరసింహంగారు తొలుత స్వాగతం చెప్పారు. అతిథులకు తేనీటివిందు ఇచ్చారు. శ్రీ శాస్త్రి వందనసమర్పణ చేశారు.

యానాది కాలనీల పరిశీలన

భారతీయ ఆదిమజాతి సేవకసంఘ కార్యదర్శి శ్రీ కె. జె. నాయక్ ఇంవారంలో మూడురోజుల పాటు యీ జిల్లాలోని ఎనిమిది యానాది కాలనీలను సందర్శించి అప్పటి పరిస్థితులను పరిశీలించారు. పర్యటన చివరన శ్రీ నాయక్ కాలనీల అభివృద్ధిపట్ల సంతృప్తి ప్రకటిస్తూ, యానాదులు మొదలగుఆదిమజాతుల సంక్షేమ కార్యక్రమంలో నిర్విరామకృషి సల్పుతున్న శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యను అభినందించారు. శ్రీ నాయక్ నెల్లూరు ప్రాంతంలో పర్యటించుటకు వెళ్లారు.

శ్రీ సంజీవయ్యను బలపర్చండి

చీరాల, జనవరి 23:— హరిజన ప్రతినిధుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, హరిజనులు, తదితర వెనుకబడిన తరగతులవారు అహర్నాన్ని ప్రకటించి, వారి మంత్రివర్గం ప్రశాంతంగాను, సమర్థనీయంగాను పని చేయుటకు, సర్వ విధాల తోడు పడ వలసినే దానికి బదులు, మరొక హరిజన ప్రతినిధికి మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించ లేదంటూ పెద్దలు హరిజన శాసనసభ్యులు పత్రికలకు ఎక్కటం విచారించతగ్గ విషయం అంటూ ఆంధ్రరాష్ట్ర హరిజన సేవాసంఘ ప్రధానకార్యదర్శి, సాంఘిక సంక్షేమ సలహా సంఘ సభ్యుడు శ్రీవేమవరపు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. వారింకా ఇలా వివరించారు.

"శ్రీ కూర్మయ్య లాంటి పెద్దలు, తదితర మిత్రులు కనపరచినవిషయాలు యదార్థములు కావని ఎవ్వరూ అనలేరు. ఈ సందర్భంలో శ్రీ సంజీవయ్యగారి బలహీనతగాని ప్రయత్నలోపం గాని ఉన్నదని మనం భావించుటం పొరపాటే అవుతుంది. ఇప్పటికే పాత అలవాటుపోయి, బండిగాడితప్పి శ్రీ సంజీవయ్యగారు నాయకుడు కావడమే మన అదృష్టమని సంతోష పడాలి. సమర్థనీయుడు, అనుభవశాలి, అందరి మన్ననల నందుకున్న పేదల పెన్నిధి నేడు మన ముఖ్య మంత్రి కావటమే మన భాగ్యంగా భావించి ఒడుదుడుకులు లేకుండా శ్రీ సంజీవయ్యగారి మంత్రి వర్గంముందు కుసాగి పటిష్ఠంగా పరిపాలన కొనసాగించుటకు దోహద మివ్వ వలసిందిగా శ్రీ కూర్మయ్యగారికి తదితర మిత్రబృందానికి విజ్ఞప్తి చేస్తున్నాను''.

పట్టణ పదవీమండల కాంగ్రెసు సంఘం

విజయవాడ, జనవరి 24:— విజయవాడ పట్టణ కాంగ్రెసుకు చెందిన, 10 వ మండల కాంగ్రెసు కార్యకర్తలు భవరాంబపురంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మరుపిళ్ల చిట్టి ఆధ్యక్షతన సమావేశమై ఈ క్రింది తీర్మానాలు చేశారు.

మండల ఆధ్యక్షుడు శ్రీ నందిగం కనక సీతారామయ్యగారు స్వాగతంచెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హరిజనుడైన శ్రీ దామోదరం సంజీవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆంధ్రకాంగ్రెసు శాసన సభ్యులను, ఇతర కాంగ్రెసు నాయకులను, ముఖ్యంగా అఖిలభారత కాంగ్రెసు సంఘ అధ్యక్షులైన శ్రీ నీలం సంజీవరెడ్డికి కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. శ్రీ దామోదరం సంజీవయ్యకు అభినందనలు తెల్పుతూ వేరొకతీర్మానం చేశారు.

కాంగ్రెసు కార్యక్రమాలను ప్రచారం చేయుటకు, మండల కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేయుటకు యీ సమావేశం నిర్ణయించింది.

కార్యదర్శి శ్రీ గద్దం జోనాతాన్ అభివందనలతో సభ ముగిసింది.

నేతాజీ జయంతి

పామర్రు, జనవరి 24:— జనవరి 23 వ తేదీన శ్రీ భారతీసమితి ఆధ్వర్యమున నేతాజీ శ్రీ సుభాసుచంద్రబోసు దినోత్సవం జరిగింది. సభకు శ్రీ టి. వీరాస్వాములు ఆధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, చాగంటి భయ్య, తుర్లపాటి తిరుమలరావుగార్లు శ్రీ సుభచంద్రబోసు ధైర్య సాహసాలను, దేశసేవను యాడి జోహారు లర్పించారు.

ఒంగోలు కళాశాల విద్యార్థుల సమ్మె

ప్రిన్సిపాల్ వివరణ

ఒంగోలు, జనవరి 26:— ఈనెల 22 వ తేదీనుండి కళాశాల విద్యార్థులు నడుపుతున్న సమ్మె సందర్భంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. ముత్తయ్యర్ విద్యార్థులను సమ్మె ప్రారంభించుటకుముందు ఎట్టి నోటీసూ యివ్వలేదనీ, తాను 23 న కళాశాల మూసివేయలేదనీ విద్యార్థులు శాంతియుతంగా సమ్మె సాగించుట లేదనీ తెలియజేశారు.

విద్యార్థులు కళాశాల తరగతులకు హాజరుకావటంలేదని చెబుతూ, విద్యార్థులు సమ్మె విరమించి తరగతులకు హాజరైతేతప్ప వారికోర్కెలు ఆలోచింపబడ వన్నారు.

కాలేజీ విద్యార్థులసంఖ్య 365 అనీ, అందులో 25 మంది విద్యార్థినులు గలరని చెప్పారు. నిన్న కూడా సమ్మె జరుగుతున్నది. విద్యార్థులెవ్వరూ తరగతులకు హాజరు కాలేదు. (న. వి.)

బెజవాడ మెటల్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
విజయవాడ—2.

1956 కంపెనీస్ ఆక్టు 412 సెక్షన్ క్రింద షేరుహోల్డర్లకు నోటీసు

ఇందుమూలముగ తెలియపరచునది యేమనగా, లాభములు లేకపోయినగాని చాలినయెడల గాని సాలుకు కనీసము రు. 9000— పారితోషికమునకు లోబడి, కంపెనీ నికర లాభములలో 10% పారితోషికం మీద, 16—8—60 నుంచి 10 సంవత్సరముల వరకు కంపెనీ మేనేజింగు ఏజంట్లుగా మెసర్సు బెజవాడ కమర్షియల్ కార్పొరేషన్ వారిని తిరిగి నియమించుటకు మంజూరు చేయవలసినదిగా కోరుతూ, కేంద్రప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టుకొనుటకు కంపెనీ ఉద్దేశించి యున్నది.

బోర్డు అనుమతిని
for బెజవాడ మెటల్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
బెజవాడ కమర్షియల్ కార్పొరేషన్,
మేనేజింగు ఏజంట్లు
విజయవాడ, 17—1—60.

SISTA'S-TRW-1-TEL

TRW సైకిల్ టైర్లు

ఎక్కువ మైళ్లు ప్రయాణించేసి మీ ఖర్చులు తగ్గించగలవు

టైర్లతోపాటు TRW సూపర్ ట్యూబ్‌లు కూడా కొనండి.



పరిశ్రమలకు ఇతరత్రాను ఉపయోగించగల మేలిరకం రబ్బరు వస్తువులుకూడా కలవు.

షీటింగ్స్, ఫ్యూర్ & ఇన్సర్షన్, స్పాంజ్ షీట్, ఎబొనైట్ (రాడ్‌లు & షీటు) అన్నిపనులకు పనికివచ్చే (సక్షన్ & డెలివరీ) హోసులు, గ్లోవ్‌లు, బాండ్‌లు, థ్రెడ్స్, కుషన్స్, ఆటోమొబైల్ ఆసెసరీస్, బెంట్ హోసులు, మూరి సైర్లు మున్నగునవి, ట్యూబింగ్స్, కార్డ్స్, కార్క్స్, మౌల్డ్ చేయబడిన అనేక ఇతర పరికరాలు. (చెప్పుల మడమలు, హీల్స్ మున్నగునవి.)

ప్రతి ఒక్కరికి కావలసినవాటిని శ్రద్ధతో తయారుచేయగలవు

ది తిరువాన్కూర్ రబ్బర్ వర్క్స్
తిరువేంద్ర
(కేరళ ప్రదేశ్)

ఆంధ్రప్రదేశ్‌కు అధికారపు
మర్కంటైల్ డిస్ట్రిబ్యు

కాల్గేట్ టూ
మీ దంతములను
శుభ్రపరుచునట్లుగా శక్తివం
తయారైనది!

4 సైజులు: ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లల
★ గట్టివి ★ ఓమాదిరివి ★ మెత్తనివి
అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును

TB/G/13 T

చంద్రికా సబ్బు

(ఔషధీకృతము అండ్ టాయిలెట్)

ఇది అందవికారంగా ఉన్నవారికి అందం చేకూర్చదు

అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, ఎగ్జిమా, ముండు, మొటిమలు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా ఈ సబ్బును వాడుతుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికకంటె ఉత్తమమైనది మరొకటి లేదని మీరు గ్రహిస్తారు.

పెద్దస్టోరు లన్నిటిలోనూ దొరకును.

తయారుచేసినవారు:—
ఎస్. వి. ప్రొడక్ట్సు ఇరింజలకూడ—కేరళస్టేట్.

ప్రకటన

సిండికేట్ బ్యాంకు

కొత్త బ్రాంచి

రాజమండ్రిలో

(నం. 16/332, హాస్పిటల్ రోడ్డు, రాజమండ్రి)

1—2—60 తేదీ ప్రారంభింపబడును.

కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లి.

హెడ్డాఫీసు: ఉడిపి.

తామర?

కెంప్ కంపెనీవారి రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్ వాడండి
కెంప్ & కం. లిమిటెడ్
బొంబాయి - కలకత్తా ఢిల్లీ - మద్రాసు
KC-R/7 TEL


ఆల్ ప్రూఫ్ క్రోం స్టీల్
కాలెండర్ వాచి
నెం. 103
5 సం. గ్యారంటీ
17 జా. రు 75/-
21 జా. రు 60/-
TIMA WATCH CO.
JAMBLI NAKA, THANA

అమర్‌కోస్
శక్తికి, పుష్టికి
అమర్‌చంద్ శోభాచంద్

ఉబ్బసం నివారణకు
బ్రోవోన్
పీల్చు మందు వాడండి
బిడిల్ సాయర్ అండ్ కో. (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. షేక్—మెమన్ వీధి, బొంబాయి.


డాక్టరుగా వుండండి!
ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజినుండి డిప్లమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.
INDIAN HOMEOPATHIC COLLEGE, (APV) Jullundur City.

ఆర్థికాభివృద్ధి సాధనకు భారీ పరిశ్రమల అగత్యం

దేశభద్రత, ప్రజల జీవనప్రమాణాభివృద్ధి వాటిపై ఆధారపడివున్నవని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 25 —

భారీ పరిశ్రమల ప్రాతిపదికమీద ఆర్థిక వ్యవస్థ నిర్మాణం జరగనిదే దేశస్వాతంత్ర్య పరిరక్షణగాని, పారిశ్రామికంగా, ఆర్థికంగా సాంకేతికంగా, వైజ్ఞానికంగా దేశం పురోగమించటంగాని అసాధ్యమని ప్రధాని నెహ్రూ నేడు రామలీలామైదానంలో అఖిలభారత వాణిజ్య, పారిశ్రామిక సమాఖ్య సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

పారిశ్రామిక విప్లవంవైపు పురోగమించేటప్పుడు, ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచేటప్పుడు, జాతీయోత్పత్తి వైపు పురోగమించటానికి పారిశ్రామిక విప్లవం ఏర్పడుతున్న ఆటంకాలను ప్రజలందరూ ఎదుర్కొని ఎక్కువ యుక్తులను ఉపయోగించాలని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు.

ప్రస్తుత కాలంలో కంట్రోళ్లను విధించటం అనివార్యమైనదని, ఎగుమతి వ్యాపారాలపై నిర్బంధాలను విధించటం అభిలషణీయం కాకపోయినా కంట్రోళ్లు అనేక దేశాలలో జరుగుతూ వున్నదని, అందులోనూ నిత్యావసర వస్తువుల కొరత విపరీతంగా వున్న దేశాలలో నిర్బంధాలను విధించటం తప్పనిసరి అని శ్రీ నెహ్రూ అన్నారు.

బలహీనమైన ఆర్థిక వ్యవస్థనుంచి పారిశ్రామిక విప్లవం వైపు పురోగమిస్తున్న సంధియుగంలో ఏ దేశమైనా ఎదుర్కోవలసిన ప్రాథమిక సమస్యలను గురించి శ్రీ నెహ్రూ తన 60 నిముషాల ఉపన్యాసంలోనూ ఎక్కువసేపు మాట్లాడారు.

సమావేశంలో వ్యక్తులు వెలిబుచ్చిన అనేక ఇబ్బందులలోనూ, ప్రభుత్వ కంట్రోళ్లు, ప్రభుత్వ వ్యాపారం, సహకార సేద్యం అంశాలను మాత్రమే శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

సాంఘిక వ్యవస్థ అతి క్లిష్టంగా తయారైనందున కంట్రోళ్లను విధించడం అనివార్యమైపోయిందని, ఎక్కువ ఉత్పత్తి ఉన్నప్పుడూ జరిగే వస్తు వినిమయం విపరీతంగా జరిగే దేశాలలో కూడా నిర్బంధాలను అమలుచేయటం ప్రభుత్వాలకు తప్పనిసరియైనదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. అమెరికాలో కంట్రోళ్లు అధికంగా వున్నాయని తనకు ఒక అమెరికా నాయకుడు తెలియజేశాడని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

ఆహార పదార్థాలను ఉదాహరణగా పేర్కొని, ఆహార పదార్థాల ధరలు పెరగటం ప్రారంభించగానే ఆహార పదార్థాల డిమాండ్ పెరిగి ఉత్పత్తి పడిపోయిందని, సామాన్య మానవుని అవసరాలను దృష్టిలో వుంచుకొని కంట్రోళ్లు అమలు చేయబడవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ఆహార పదార్థాలలో ప్రభుత్వ వ్యాపార నిర్ణయం గురించి ప్రస్తావించి, పెట్టుబడిదారీ దేశాలలో కూడా అట్టి విధానం సామాన్యంగా అమలుచేయబడే విధానమని, ఆహార ధాన్యాల వర్తకులను నిరుద్యోగులను చేయుటం తమ ఉద్దేశ్యంకాదనీ, సంధియుగంలో దేశానికి మేలును చేకూర్చే విధానాన్ని సమాజంలోని ఒక వర్గంవారికి తాత్కాలికంగా ఘటిల్లే ఇబ్బందులను నివారించటానికి మార్పుచేయడం జరగకూడదని అన్నారు.

ఒక టెక్స్టైల్స్ మిల్లును స్థాపించటం ద్వారా వందలాది చేనేతకార్మికులు నిరుద్యోగులు అవటంలేదా అని పారిశ్రామికులను శ్రీ నెహ్రూ ప్రశ్నించారు.

సహకారపద్ధతిలో తనవిశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ, వ్యావసాయిక సమస్యలు సహకార విధానంలోనే పరిష్కరించబడగలవని ఆయన అన్నారు. సేవా సహకార సంఘాల విధానాన్ని సమర్థించారు. సహకార సేద్యంకానీ, సమష్టి వ్యవసాయంకాని ప్రజలు అందుకు సిద్ధపడి శిక్షణ పొందిన అనంతరమే జరగాలనీ అన్నారు. పారిశ్రామిక ఉత్పత్తిని, వ్యావసాయిక ఉత్పత్తిని అధికంచేయాలనీ, అసమతలను వీలైనంత తక్కువ చేస్తూ జాతీయసంపదను అందరకూ సమానంగా న్యాయసమ్మతంగా పంచిపెట్టాలనీ, పారిశ్రామిక పురోగతి మందగమనంతో జరగటానికి వీలులేదనీ శ్రీ నెహ్రూ పారిశ్రామికులకు, వర్తకులకు ఉద్బోధించారు. ఆయన ఇలా అన్నారు:

"సిద్ధాంత సంబంధమైన పోరాటంలో మీరు జోక్యం కల్పించుకోకూడదు. మనకు కావలసినది గమ్యాన్ని త్వరితగతిని జేరటమే. కమ్యూనిస్టు సిద్ధాంతాలు పురాతనమైనవి. అవి భారతదేశంలో అమలు చేయదగినట్టివి కావు. ఒకరు సమాజాన్ని ఇదురకాలుగా విభాగించారు. ఒకటి సాంప్రదాయ సిద్ధమైన సమాజం, రెండవది — సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల పురోగతి చేత ప్రభావితమైన సమాజం, మూడవది — తనశక్తిమీద ఆధారపడి ముందుకు ... పారిశ్రామిక ప్రగతిని సాధించిన ... నాలుగవది — శాస్త్ర సాంకేతిక ... సామర్థ్యాన్ని గడించుకొన్న ... వస్తు వినిమయం విప... సమాజం. భారతదేశంపై ... సమాజాన్ని దాటుతూ ... గణంలో అడుగిడ ... నిర్మించటం ... వ్యం."

భారత రాజధానికి కొండజాతి నాయకుల ఆగమనం

రిపబ్లిక్ దినోత్సవాలను దర్శించటానికి

న్యూఢిల్లీ, జనవరి 24 —

భారత రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవాలను చూడడానికి నాగా లుండపాన్, నెఫా దీవులనుంచి 17 మంది కొండజాతి నాయకులు నేడు ఢిల్లీ వచ్చారు. వారిలో శ్రీమతి తొప్పే అనే కొండజాతి నాయకురాలు కూడా ఉన్నారు. అండమాన్లలోని జార్వాతెగకు ఈమె నాయకురాలు.

ఆ ప్రాంతాలను విడిచి బహిఃప్రపంచంలో వీరు అడుగు పెట్టడం ఇదే ప్రథమం. ఢిల్లీలో ఉన్న వారం రోజులలోను వివిధ చారిత్రక స్థలాలను వీరు దర్శిస్తారు. ఆగ్రా వెళ్లి తాజమహల్ కూడా చూస్తారు. రాష్ట్రపతిని, ప్రధాని నెహ్రూను, రక్షణ మంత్రిని కలుసుకుంటారు.

వీరుగాక లడక్, జమ్మూ, కాశ్మీర్, త్రిపుర ప్రాంతాలనుంచి మరో 16 మంది కొండజాతి నాయకులు రేపు ఢిల్లీ చేరుతున్నారు.

"నేతాజీ సజీవుడే"

సురేష్ చంద్రబోస్ పునరుద్ఘాటన

సిల్చార్ (అస్సాం), జనవరి 24 —

1945 లో ఫార్మోజా వద్ద జరిగినట్లుగా చెప్పబడుతున్న విమాన ప్రమాదంలో నేతాజీ సుభాస్‌చంద్రబోస్ మరణించలేదని ఇప్పటికీ తన విశ్వాసం అని సుభాస్‌బోస్ సోదరుడు శ్రీ సురేష్‌చంద్రబోస్ నిన్నటి దినం ఇక్కడ ఒక బహిరంగ సభలో తిరిగి తన వెనుకటి అభిప్రాయాన్ని వెల్లడించారు.

శ్రీ షానవాజ్ ఖాన్ అధ్యక్షతన బోస్ మరణ వృత్తాంతంపై విచారణ జరిపిన అధికార కమిటీలో శ్రీ సురేష్ చంద్రబోస్ కూడా ఒక సభ్యుడు. కమిటీ సమర్పించిన నివేదికవిడిగా ఆయన తన భిన్నాభిప్రాయాన్ని కూడా ప్రకటించి ఉన్నాడు.

నేతాజీ జన్మదినోత్సవ కమిటీ అధ్వర్యాన నిన్నటిదినం దక్షిణ సిల్చార్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ సురేష్ చంద్రబోస్ పై విధంగా అనటం జరిగింది.

విపణి వీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 27:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు. 144.00
ఇండియన్ ఇనుము	రు. 21.92
వెండి (హాజరు)	రు. 214.43
బంగారం (హాజరు)	రు. 132.37
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు. 745.75
ఆముదాలు (మే)	రు. 176.50
వేరుశనగ (ఫిబ్రవరి)	రు. 214.00
లిన్‌సీడ్ (మే)	రు. 34.87
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు. 15.000
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)	22.81

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 27:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	206.00
పీనట్	202.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 3% ఎస్. ఎస్. ఏ. రెడీ	385.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరుపత్తూరు) ఆముదాలునూనె (500పౌనులబారువ)	320—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్లైస్ ఎం. ఎస్.	42—50
రాజా ఆరోస్	41—00
వేరుసెనగపిణ్ణు (160 పౌనుల బస్తా)	28—25

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 27:—

సావరిన్ (చిల్లర ధర)	85-8-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	134-24-0
మూసా బంగారంరెడీ (తులం)	132-8-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	216-8-0
,, (చిల్లరధర 1 తులం)	2-3-3

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 27:—

	రూ. నపై.
బంగారం మూసా	133.00
సావరిన్	86.50
వెండి 100 తు.	214.00
వెండి 1 తు.	2.15

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 27:—

బంగారం రెడీ	రు 133—1—0
,, ఫార్వార్డు	132—8—6
వెండి రెడీ	214—7—0
,, ఫార్వర్డు	214—8—0
సావరిన్	82—12—0

వ్యవసాయకమతాల గరిష్ఠ పరిమితి బిల్లు

హైదరాబాద్, జనవరి 25

1958 సం.పు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి బిల్లుకు సంబంధించిన సంయుక్త సెలెక్టు కమిటీ వారి మరుసటి సమావేశం నిజామాబాద్ కలెక్టరు కార్యాలయములో 1960 ఫిబ్రవరి 11 వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది. వీరు ఆనాడు ఉ 9 గంటలనుంచి మ. 12—30 గంటలవరకు తిరిగి మ. 2—30 గంటలనుంచి సా. 5 గంటలవరకు వివిధ వ్యక్తులనుంచి సంస్థలనుంచి విజ్ఞాపనా పత్రాలను తీసుకుంటారు. వీరు ఫిబ్రవరి 12 వ తేదీన బోధన్‌కి కూడా వెళ్తారు.

అత్యుత్తమమైన పనితనమునకు
ఇండియా సూపర్
"ఆల్ పర్‌పస్' టయర్లు పేరుగాంచేయి!
ప్రత్యేకముగ డిజైనుచేయబడి రేయాన్ కేసింగుతో ఉన్న ఇండియా సూపర్ 'ఆల్ పర్‌పస్' టయరు అన్ని రోడ్లమీద ఉపయోగమునకు దివ్యమైనదని నిరూపించబడినది.
దాని బరువైన షోల్డర్లు కారణముగా అది గతుకుల రోడ్లమీద సున్నితముగ వెడుతుంది మరియు దాని సెంటర్ రైడింగ్ రిబ్ ఫలితముగా అది మంచి రోడ్లమీద చాల కాలము మన్నుతుంది.
ఇండియా టైర్ అండ్ రబ్బర్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.


అభినందనలు
సంతోషప్రదమైన రిపబ్లిక్ దిన సందర్భమున మా ఖాతా దారులకు, హితైషులకు అభినందనలు.
MOHAN CHITRA SALA
BEST Cinema Slides Producers,
East Avanimoola Street, Madurai.



N.V.K.R.
NAVAYUGA

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra PrabhaPress, Gandhinagar, VIJAYA-WADA-2. Editor. NeelamrajuVenkata Seshaiah.

THE PREMIER NATIONALIST TELUGU DAILY   ఉదయం   SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND C

Regd. No. A-342
ANDHRA PRABHA, VIJAYAWADA.
సంపుటి : 28 — సంచిక : 30
10 పేజీలు వెల: 13 నయాపైసలు
విజయవాడ: ఆదివారం
31-1-1960

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య   80/579

జలుబుకు మందు

లండన్, జనవరి 29:— మామూలు జలుబును కలిగించే సూక్ష్మజీవులను ప్రత్యేకించి ప్రయోగనాళికలతో పెంచగలిగామని ఇక్కడి వైద్యులు తెలియజేశారు. ఇకమీదట జరుగవలసిన పని జలుబును నివారించే టీకాల మందును వీటినుండి తయారు చేయడమేనట.

"తిరుగుబాటుదార్ల ఒత్తిడికి ఒక్కనాటికీ తల వొగ్గబోను"

ప్రెసిడెంట్ జనరల్ డీగోల్ హెచ్చరిక

అల్జీరియాకు స్వయం నిర్ణయాధికార ప్రదాన పథకాన్ని ఉపసంహరించుకొనబోనని స్పష్టీకరణ

పారిస్, జనవరి 30 —

అల్జీర్సులో తిరుగుబాటు జరుపుతున్న ఫ్రెంచివారి ఒత్తిడికి తాను ఎన్నటికీ తలవొగ్గబోనని ఫ్రాన్సు ప్రెసిడెంట్ చార్లెస్ డిగోల్ నిన్నరాత్రి రేడియో ద్వారా ఒక ప్రకటన చేస్తూ ఉద్ఘాటించారు.

ఫ్రెంచి సాయుధబలాలకు సర్వాధిపతికూడా అయిన జనరల్ డిగోల్ ఇంకా యిలా స్పష్టంచేశారు: "నేను సర్వాధికారిని. గత ఇరవై సంవత్సరాలుగా జాతిధర్మం నాలో మూర్తీభవించి వున్నది. నా ఆదేశాన్ని శిరసావహించవలసిందిగా సైన్యాన్ని ఆజ్ఞాపిస్తున్నాను."

ఆయన ఇంకా ఈ క్రిందివిధంగా హెచ్చరించారు. "అల్జీరియాలోని ఫ్రెంచి తిరుగుబాటుదార్లతో బహిరంగంగాగాని, లోపాయికారీగా గాని ఎవరైనా ఫ్రెంచి సైనికులు సంబంధం పెట్టుకుంటే, ఆయువంటివారు "తీవ్రనేరం చేసినట్లు భావించబడే ప్రమాదం వుం"దని ఆయన పదేపదే హెచ్చరించారు.

ప్రెసిడెంట్ డిగోల్ తన బల్లముందుకూర్చుని మాట్లాడారు. ఫ్రెంచి జనరల్‌పూర్తి యూనిఫారాన్ని ధరించివున్న ఆయన, తాను "జనరల్ డిగోల్‌గాను, దేశాధినేతగాను కూడా" మాట్లాడుతున్నానని గట్టిగా తెలియచేయడానికిగాను ఈ యూనిఫారం ధరించానని అన్నారు.

"ఏమిజరిగినప్పటికీ నన్ను అనుసరించండి" అని ఆయన ఉద్బోధించారు.

"ఆయన తన ... తిరుగుబాటును ... తన అధికారాన్ని పునస్థాపించడానికి తాము కృతనిశ్చయులమై వున్నామని ఆయన గట్టిగా అన్నారు.

"అల్జీర్సులోని కొందరు తమ అహంకారాన్ని జాతిపైన, దేశంపైన, వారిపైన రుద్దాలనే ఉద్దేశంతో తిరుగుబాటులో చేరారు.

"వారు పోలీసులపైన కాల్పులు జరిపారు. ... మంది సైనికులను చంపారు, ఫ్రాన్సు అధికారానికి వ్యతిరేకంగా సాయుధులై తిరుగబడ్డారు" అని ఆయన ప్రకటించారు.

ఫ్రాన్సులో అల్జీరియా పూర్తిగా ... అల్జీరియా ఫ్రెంచివారి సద్దేశించి, అల్జీరియా ప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలనే తన కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవనికూడా ప్రకటించారు.

అల్జీరియా ఫ్రెంచివారి తిరుగుబాటును తన పథకం "ఒకసారి" మాత్రమేనని ఆయన అన్నారు. "ఈ విషయమై ఈ పరిస్థితులలో తలవొగ్గడం అల్జీరియా విషయంలో మన కున్న బాధ్యతను ... కాలదోయడం కాగలదు. దేశానికి వ్యతిరేకంగా జరిగిన దురన్యాయాన్ని, దానివల్ల జరిగిన తిరుగుబాటు ... తప్పిపోతే, ఇలా చేయడం దేశాన్ని బలహీనపరుస్తుంది కూడాను."

తిరుగుబాటుకు తను లొంగితే సాహసికుల చేతులలో ఒక కీలుబొమ్మమాత్రమే అయిపోగలదు." అని ఆయన అన్నారు. తాను దానివల్ల, అంతర్యుద్ధం రావచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

ప్రెసిడెంట్ డిగోల్ ఉపన్యాసం రేడియో, టెలివిజన్‌ల ద్వారా ప్రసారమయింది. బ్రిటన్ లోను, పశ్చిమ యూరపులోని చాలా దేశాలలోను శ్రోతలు ఈ ఉపన్యాసాన్ని వినడానికి సదుపాయాలు కల్పించడం జరిగింది.

డిగోల్ ఉపన్యాసంలోని ముఖ్యాంశాలు ఇవి:

అల్జీరియాలోని ఫ్రెంచి ప్రజలారా, అల్జీరియావారికి స్వయం నిర్ణయావకాశాన్నివ్వడం అంటే, తిరుగుబాటుకు దారితీయనవసరమని, అల్జీరియాను దానిమూలాన దానిని వదిలి, ఉపసంహరించుకోవాలని ఫ్రాన్సు, డిగోల్ కోరుతున్నారని అబద్ధీకులు, కుట్రదారులు చెపుతూంటే ఆమాటలను మీరెలా చెవినిపెట్టగలరు ?

నేనిప్పుడు సైనికులతో ప్రస్తావిస్తున్నాను. మీరు నిర్వహించవలసిన కృషిలో సందిగ్ధ విషయంకాని, వ్యాఖ్యానం అవసరమైన విషయం కాని ఏమీలేదు. అల్జీరియానుంచి ఫ్రాన్సును తరిమివేసి, ఈ దేశంపై తన దారిద్ర్య, వ్యర్థ నియంతృత్వాలను బలవంతాన ఏర్పాటు చేయాలని కోరుతున్న తిరుగుబాటు బలాన్ని మీరు నిర్మూలించవలసివుంది.

ఫ్రెంచి సైన్యంకాని, అందులో కొంత భాగంకాని తాము విధేయతను ప్రదర్శించడానికి షరతులు విధిస్తే ఏమవుతుంది ? సైన్యానికి) నేను సర్వాధికారినని మీకు తెలుసు. దేశ భవిష్యత్తు నాభుజస్కంధాలపైన వున్నది. ఫ్రెంచి సైనికులు శిరసావహించవలసింది నా ఆజ్ఞలను. మీరునాకు తెలుసు. మీపట్ల నాకు గౌరవభావమున్నది. మిమ్మల్ని నేను ప్రేమిస్తున్నాను. జనరల్ చాలీపట్ల నాకు విశ్వాసమున్నది. ఫ్రాన్సుకోసం మీ అవసరం నాకున్నది. అందువల్ల మీరు నా ఆజ్ఞలను శిరసావహిస్తారని నేను విశ్వసిస్తున్నాను.

గత ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న తిరుగుబాటును ఒడించడానికి అవసరమయిన కృషిని ఫ్రాన్సు సాహసోపేతంగా కొనసాగిస్తున్నది. శాంతి గావుండి, శాంతవాలాని, ... పునరావృతం కాకుండా వుండడానికి గాను ఏమి చేయాలో అవి చేయాలని, మనకూ, పశ్చిమదేశాలకూ ... కాని అల్జీరియాను ... చేయాలని ఫ్రాన్సు కోరుకుంటున్నది.

తిరుగుబాటుదారుల పై ఖరి

అల్జీరియాలోని ఫ్రెంచి తిరుగుబాటుదారులు తిరిగి పట్టుబిడ్డారు ... [illegible]

మరో ... పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌర సమాచారశాఖవారి ప్రవర్తన మందిరంలో ఏర్పాటు చేయబడిన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిగిన దృశ్యం. మధ్యకూర్చున్నవారు ప్రణాళిక, సమాచారశాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, సమాచారశాఖ డైరెక్టరు ప్రసంగిస్తున్నారు. "గృహప్రవేశం" నాటకకర్త శ్రీ మునిమాణిక్యం నరసింహారావు మంత్రిగారి ప్రక్కన కూర్చున్నారు.

జాతిపిత బాపూజీకి భారతావని జోహార్లు

దేశం నలుమూలలా ఆబాలగోపాలం స్వాతంత్ర్య యోధుల సంస్మరణ

న్యూఢిల్లీ, జనవరి 30:—

భారతజాతి జనకుడు గాంధిమహాత్మునివర్ధంతిని నేడు దేశమంతటా ప్రజలు అత్యంత భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు.

ఈ సందర్భంలోనే నేను స్వాతంత్ర్య సమరంలో ప్రాణాలు కోల్పోయిన ... జాతి జోహారులర్పించింది.

... సంవత్సరాల క్రితం ఇదేరోజున నిర్యాణం చెందిన మహాత్మా గాంధి సమాధిపై ... ప్రెసిడెంటు బాబూ రాజేంద్ర ప్రసాద్ ... [illegible]

స్వాతంత్ర్యయోధుల ... కార్యక్రమాలకు రాజఘాట్ సమాధి కేంద్రం అయింది. పుష్పమాలలు ... గంటలు కొట్టగానే ... భారత రాజధాని మౌనం పాటించింది. ... [illegible]

... ప్రధాని శ్రీ నెహ్రూ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో గాంధీజీకి ప్రేమపాత్రమైన భజన గీతాలు పాడారు.

పశ్చిమ బెంగాల్‌లో

... ప్రజలు ... ద్వారా రాష్ట్రమంతటా వివిధ ప్రదేశాలలో సభలు ... మహాత్మా గాంధి జీవిత విశేషాలపై నిర్వహించబడిన ... ద్వారా పశ్చిమ బెంగాల్ నేడు మహాత్మా గాంధీ వర్ధంతిని జరిపింది.

పాట్నాలో

1948లో గాంధీజీ అస్థికలు నిక్షేపించిన గాంధీ ఘాట్‌లోని గాంధీవేదిక వద్ద నేటి ఉదయం గవర్నర్ శ్రద్ధాంజలులు సమర్పించారు.

జంటనగరాలలో

హైదరాబాద్, జనవరి 30:—

భారత స్వాతంత్ర్యోద్యమంలో అమరజీవులైనవారి సంస్మరణార్థం నేడు ఉదయం 11 గంటలకు హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో రెండు నిముషాలు మౌనం పాటించబడింది.

ఆసమయంలో ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్య గారితో ప్రభుత్వ సెక్రటేరియట్‌లో వున్న హైకోర్టు న్యాయవేత్తలు ... శ్రీ సంజీవయ్య గారితోపాటు మౌనం పాటించారు.

ఆ రెండు నిముషాలలో జంటనగరాలలో రాక పోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. ప్రభుత్వ కార్యాలయాలలోను, వివిధ కర్మాగారాలలోను, విద్యా సంస్థలలోను పని చేసే సిబ్బంది యావత్తు ఈమౌనాన్ని పాటించారు.

ఈసంస్మరణదినోత్సవంతో పాటు మహాత్మా గాంధి వర్ధంతిని అయిన నేడు జంట నగరాలలో సామూహిక ప్రార్థనలు, నూలువడకుట పాటింపబడుతోంది.

బొంబాయిలో

దేశమంతటితో పాటు నేడు బొంబాయి కూడా రెండు నిముషాలపాటు మౌనం పాటించడం ద్వారా స్వాతంత్ర్య యోధులకు జోహారు లర్పించింది.

నేటి ఉదయం 11 గంటలకు ఆఫీసులలోను ఫ్యాక్టరీలలోను, పాఠశాలలోను, కళాశాల ...

శ్రీ జె. సి. కుమారప్ప అస్తమయం

మద్రాసు, జనవరి 30:— ప్రఖ్యాత గాంధీ ఆర్థిక శాస్త్రవేత్త జె.సి. కుమారప్ప నేటి రాత్రి 9—25 గంటలకు వ్యాధిగ్రస్తులై కాలధర్మం చెందారని తెలియచేయడానికి చాలా విచారిస్తున్నాం. వారి వయసు 69 సంవత్సరాలు. మద్రాసు హాస్పిటల్‌లో వారు కొంతకాలంగా చికిత్స పొందుతున్నారు.

ధాన్యంధరల అదుపుకు ఆంధ్ర ప్రభుత్వ చర్య

50,000 టన్నుల బియ్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయం

హైదరాబాదు, జనవరి 30—

రాష్ట్రంలోని కొరత ప్రాంతాలలో, ఈ సంవత్సరం గడ్డు కాలంలో చౌక డిపోలద్వారా అమ్మకానికి విడుదల చేసేందుకుగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంవత్సరం పంటలనుండి ఏబదివేలటన్నుల బియ్యాన్ని కొని నిల్వచేసేందుకు నిర్ణయించింది.

ఇవ్వాళ ఇక్కడ విడుదల చేయబడిన ఒక పత్రికా ప్రకటనలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని పరిశీలించి, రాష్ట్రంలో రెండవ రకం బియ్యం ధరలు ఈ సమయంలో గత సంవత్సరం, వున్న ధరల కంటె హెచ్చుగా వుండటంపట్ల ఆందోళనను వెల్లడించింది. ఈ సంవత్సరం కొరత రోజులకి ఈధరలు ఇంకా పెరిగి పోవచ్చునని భయాందోళనను చెందుతున్నారు. ఆహార ధరలు ఏవరీతిగా పెరిగి పోకుండా ధరల స్థిరీకరణకు తగు చర్య తీసుకొనే దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలకు కొంత కాలంలో చౌక డిపోలద్వారా విడుదల చేసేందుకుగాను ప్రభుత్వం తనస్వంత ఖాతా క్రింద తగినంతగా బియ్యం నిల్వలను ఏర్పాటు చేయ వలసిన అత్యంతావశ్యకతను ప్రభుత్వం గుర్తించిందని ఈ పత్రికా ప్రకటనలో తెలియజేయ బడింది.

ఈ ఏబదివేలటన్నుల బియ్యాన్ని పొందేందుకు అవసరమైన ధాన్యాన్ని 1959—06 పంటల నుండి మిల్లర్ల నుండి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈపత్రికా ప్రకటన తెలియజేస్తోంది. ఈకొనుగోలు మిగులు జిల్లాలైన ఉభయ గోదావరులు కృష్ణా,గుంటూరు,నెల్లూరులలో చేసి, ఆధాన్యం నిల్వలను తరుగు ప్రాంతాలలో కొంతకాలంలో ప్రభుత్వం బియ్యం విడుదల చేయవలసిన సమయం వచ్చేవరకు, ప్రభుత్వం తరపున భద్రపరచేందుకు గాను మిల్లర్ల వద్దనే వుంచబడతాయి.

ప్రభుత్వం కొనుగోలు చేసే ఏబదివేల టన్నుల బియ్యంలో సాంబావరం రెండు, ... రకాలకు చెందినవనే ... కె. కె. నాని మరే కారిగం చేతనైనా ... కమీషనర్ నిర్ణయించే ఇతర రకాలుగాని కొనుగోలు చేయబడతాయని ఈ పత్రికా ప్రకటనలో తెలుపబడింది.

ఈ నిల్వలను పైన పేర్కొనబడిన ఐదు జిల్లాలలో అమలులోవున్న ధరలకుగాని, ఈ ప్రభుత్వం నిర్ణయించిన ధరలనుగాని కొనుగోలు చేసి, తగిన సమయంలో, ప్రభుత్వానికి నష్టంలేని ధరలకు ఎంతతక్కువ ధరలకు ఇవ్వగలిగితే అంత తక్కువ ధరలకు అమ్మకానికి విడుదల చేస్తుంది. అయితే పౌనా వ్యయంకూడా వీటికి చేర్చబడుతుంది.

రాష్ట్రంలో ... కొరత ప్రాంతాలలోను ఇతర కొరత ప్రాంతాలలోను కొరత కాలంలో పంపిణీ చేసేందుకుగాను ఈ సంవత్సరం పంటలలో నుంచి ఒక లక్ష టన్నుల బియ్యం నిల్వలను కొనుగోలు చేయుటకుగాను ప్రభుత్వం ఈసంవత్సరం రెండుకోట్ల రూపాయల పథకాన్నొక దానిని మంజూరుచేసిన సంగతి ఎల్లరకు విదితమే. అయితే దీనికు పరిమితంగానే లభించిన కారణంచేత కొనుగోలుచేయవలసిన లక్ష టన్నులకు గాను కేవలం 9165.75 టన్నుల బియ్యంమాత్రమే కొనుగోలుచేసి చౌక డిపోలద్వారా పంపిణీ చేయించే పథకం హైదరాబాదు సికిందరాబాదు జంట నగరాలకు మాత్రమే పరిమితం చేయవలసి వచ్చింది.

ప్రభుత్వం ఇపు డుపరిస్థితి ... తిరిగి పరిశీలించి, ప్రస్తుతం ... ఆహార పరిస్థితి దృష్ట్యా పై నిర్ణయం తీసుకున్నది.

'అరచేతిలో కమ్యూనిస్టు స్వర్గవద్దు'

పాలకొల్లులో జరిగిన సన్మానసభలో శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి) పాలకొల్లు, జనవరి 29:

"అరచేతిలో స్వర్గం చూపించే కమ్యూనిస్టులను నమ్మవద్దు. మన దేశాన్ని చైనా ఆక్రమిస్తూఉండే సంతోషించిన కమ్యూనిస్టులకు మన దేశంలో స్థానంలేదు. చైనా విధానాన్ని ప్రపంచంలో అన్ని దేశాలు విమర్శిస్తూంటే, భారత కమ్యూనిస్టులు నోరు మెదపరు" అని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడ సన్మానసభలో నిశితంగా విమర్శించారు.

పట్టణ కాంగ్రెసు, తాలూకా కాంగ్రెసు, యింకా అనేక సంఘాలు మున్సిపల్ కౌన్సిల్ 20 వేల ప్రజల సమక్షాన పబ్లిక్ పార్కులో శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుకు నిన్న ఇక్కడ అఖండ సన్మానం కనకాభిషేకంతో జరిగింది.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి, శ్రీ దాసరి పెరుమాళ్ళు, చైర్మన్ శ్రీ చోడిసెట్టి సూర్యారావు, శ్రీచింతల పెదగోపాలం, శ్రీ బొళ్ల వెంకట సుబ్బారావు గార్ల ఆధ్వర్యాన సన్మాన ఏర్పాట్లు ఘనంగా జరిగినవి.

ప్రత్యేకంగా అమర్చిన రథంలో 48 జతల ఎడ్లతో ఊరేగింపు బ్రాడీపేటనుండి బయలు దేరింది. ఈ ఊరేగింపు చూచుటకు జనులు పండువుగా యున్నది. నర్సాపురం తాలూకాలో అనేక గ్రామాలనుండి స్త్రీ, పురుషులు— రైతులు, విద్యార్థులు, కార్మికులు వచ్చి యీ ఊరేగింపులో పాల్గొన్నారు. బ్యాండు వాయిద్యాలతో బాణ సంచాతో కార్యక్రమం నడిచింది. ఈ ఊరేగింపు రథంపై మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, వారి ధర్మపత్ని శ్రీమతి అన్నపూర్ణమ్మ ఆశీనులై యున్నారు. ఈ రథంపై శ్రీమతి ... శ్రీ బి. ఎస్. రాజు, శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి, శ్రీ దాసరి పెరుమాళ్ళు, కలిదిండి విజయ నరసింహరాజు గార్లుకూడా కూర్చున్నారు.

బ్రాడీపేటనుండి ఊరేగింపు బహిరంగ సభ ఏర్పాటు చేసిన బుధవారపు వీధికి చేరుకొనేసరికి రెండు గంటలు పట్టింది. దారి పొడుగునా శ్రీ అల్లూరి దంపతులకు హారతులు ఇవ్వటం, పుష్పమాలలు వేయుటం, లెక్కలేనంతగా జరిగింది. మార్గ మధ్యంలో శ్రీ కోటికలపూడి వెంకటేశ్వరరావు బదర్సు రత్నం టాకీసువద్ద శ్రీ అల్లూరి దంపతులను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపైకి తోడ్కొని వెళ్లారు. అక్కడ వేద పండితుల సమక్షాన వేదఘోషతో శ్రీ కోటికలపూడి వెంకటేశ్వరరావు కనకాభిషేకం గావించారు. నూతన వస్త్రాలు బహూకరించారు. యీ సందర్భంలో పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

మున్ మాహాల్ భవనం వద్ద శ్రీమతి బంగారు కరుణారావు, శ్రీగారు నరసింహారావు గార్లు శ్రీ అల్లూరి దంపతులకు పుష్పమాలలు వేశారు.

బుధవారపు వీధిలో సుందరంగా అలంకరించిన వేదికవద్దకు ఊరేగింపు సాగింది. ఈ ఊరేగింపులో దృశ్యాలు చాలా వింతగా వున్నవి. శ్రీ పెయ్యవరాజా వెంకటగోపాల కృష్ణంరాజా (వస్తాద్‌రాజా అంటంటోరు) సైనికునివలె దుస్తులు వేసి, రిక్షాపై నిలబడ్డారు. ఏకరు యీ దుస్తులలో గాంధిజీ ఆంధ్ర పర్యటన గావించినప్పుడు ధరించి వారివెంట యున్నారు.

(మిగతా 2 వ పేజీలో)

కేరళలో 22 మంది ఉద్యోగుల తొలగింపు

త్రివేండ్రం, జనవరి 30.—

రాజకీయపార్టీల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకుగాను 22 మంది ప్రభుత్వోద్యోగులు సస్పెండ్ చేయబడ్డారు.

ఇవ్వాళ పత్రికా విలేఖరుల సమావేశంలో కేరళ గవర్నరు సలహాదారు శ్రీ పి. వి. ఆర్. రావు ఈ విషయం వెల్లడించారు.

వంజిమలలో పోలీసు కాల్పులు

హైదరాబాద్, జనవరి 30—

కర్నూలుజిల్లాలోని వంజిమల పోలీసుస్టేషన్ ఆవరణలో పోలీసులు ఉద్రేకపూరితమైన ప్రజాసమూహంపైన నిన్న కాల్పులు జరిపారని ఇక్కడి పోలీసు హెడ్‌క్వార్టర్సులో చెప్పారు.

ఈ కాల్పులలో ఒకవ్యక్తి గాయపడ్డాడని, ఇంతకుమించి వివరాలేమీ తెలియలేదనికూడా చెప్పారు.

గుంటూరు జిల్లా అఖిల వర్తక మహాసభ
తెనాలిలో 7-2-60 ఆదివారం
మహాసభాధ్యక్షులు: శ్రీ జి. యస్. రాజు యం. యస్. (కాలిఫోర్నియా)
లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు
ప్రారంభకులు: శ్రీ కొత్తూరి సీతయ్య గుప్త ఎం. ఎల్. ఎ.
కార్యక్రమం:
7-2-60 ఉ. 8—30 నుండి 12—30 వరకు గోటేటి థియేటరులో ప్రతినిధుల సభ
సా. 4—30 నుండి బహిరంగ సభ.
జిల్లాలోని వేలాది వర్తకులు మహాసభలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.
మహాసభలో ప్రవేశపెట్టగోరు తీర్మానములు 4-2-60 తే ఆహ్వానసంఘానికి చేర్చవలెను.
కె. కోటయ్య, ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

'దౌర్జన్యానికి ఒడిగట్టేవారి కఠినచర్యలు తీసుకుంటాం'

కేరళ గవర్నరు సలహాదారు హెచ్చరిక

త్రివేండ్రం, జనవరి, 30 —

ఎన్నికలరోజున, ఏ రాజకీయపక్షమైనా, ఎట్టి దౌర్జన్య చర్యలకు ఒడిగట్టినా, ప్రభుత్వం కఠినచర్యలు గైకొని, వాటిని నిలువరించ గలిగేటంత తగిన బందోబస్తుతో వున్నదని, ప్రజలు ఎంతమాత్రం ... ప్రశాంత పరిస్థితులలో పోలింగ్ జరిగేటట్లు ప్రభుత్వం చూడగలదని నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, కేరళ రాష్ట్ర గవర్నర్ సలహాదారుడైన శ్రీ పి. వి. ఆర్. రావు ప్రకటించారు.

ప్రభుత్వం ఎన్నికలలో ఎంతమాత్రం జోక్యం కలిగించుకోదనీ, కాన్తైతే, ఏ రాజకీయపక్షమైనా విపరీతపరిస్థితిని సృష్టించినట్లయితే, తత్ఫలితాలను అది అనుభవించవలసి వుంటుందనీ, అభ్యర్థులను స్వీకరించవలసి వుంటుందనీ, శ్రీ పి.వి. ఆర్. రావు తన ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు.

ఎన్నికలరోజున ప్రశాంతవాతావరణం భగ్నం కాకుండావుండేటందుకై ఇరవైవేలమంది పోలీసులను సమాయత్తపరచామనీ, రెవెన్యూబోర్డు సభ్యులు ప్రభుత్వ ఉన్నతోద్యోగులు ప్రధానకార్యదర్శి, ఆయా జిల్లాలలోవుంటూ శాంతిపరిస్థితుల ఉనికికి ఎన్నికల ప్రశాంత నిర్వహణకు తోడ్పడగలరని ఆయన తెలియజేశారు.

ఎన్నికల అనంతరం విజయోత్సాహ ప్రదర్శనల సందర్భంలో ఏమైనా అల్లర్లు జరుగుతాయని ప్రభుత్వం వూహిస్తున్నదా అనే విలేఖరుల ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, పరాజిత అభ్యర్థుల చిత్తరువులను తగలబెడుతూ ఎవరైనా ప్రదర్శనలు జరిపితే, అల్లర్లు తలయెత్తవచ్చునని అన్నారు. అందుకే, అలాంటి ప్రదర్శనలు జరుపకుండా వుండేటట్లు రాజకీయపక్షాల నాయకులకు సలహా యివ్వవలసిందిగా ప్రభుత్వం తన ఉన్నతోద్యోగులకు ఆదేశించిందని తెలియజేశారు.

జనవరి నెలలో 92 హింసాపూర్వక చర్యలు జరిగాయనీ, ఈ సందర్భంలో 371 మందిపై దోషారోపణ గావించబడిందనీ, స్వల్పాయుధాల ... హత్యకు సంబంధించిన సంఘటనలు 15 మాత్రమే కావచ్చునని ఏమంత చెప్పుకోదగ్గ ... దాడుల ఖర్చు, జనవరి నెల్లో చెదురుమదురుగా దాడిసిర్వ ఇద్దరు మరణించారని ... కోల్పోయాంగా మరొక యువకుడు ... చేశారు. ఈ కేసులలో నిందితులుగా తెలియవచ్చినవారు ఏ పక్షానికి చెందినవారో ఆయన వెల్లడించలేదు.

విలేఖరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ పి. వి. ఆర్. రావు పరిస్థితులు ఎంతమాత్రం సాధారణ స్థాయిలో లేవు. అంతేకాదు, అంతమాత్రంచేత గాభరాపడవలసిన అగత్యంలేదు అన్నారు.

ఎన్నికలరోజున గడబిడ లేవదీయవలసినదిగా కమ్యూనిస్టుపార్టీ తన శాఖలకు ఆదేశాలు పంపించినదని చెప్పబడుతున్న రహస్యపత్రాన్ని గురించి ప్రస్తావిస్తూ, శ్రీ పి. వి. ఆర్. రావు ఆ పత్రం పత్రికలలో ప్రకటింపబడడానికి పూర్వమే ప్రభుత్వానికి చేరిందనీ, తన కోరికపై రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ గోవిందనాయర్ తనను కలుసుకున్నారనీ, అలాంటి పత్రాన్ని దేన్నీ తాము తమ పార్టీ శాఖలకు పంపించలేదని తెలియజేశారనీ, ప్రశాంతముగా జరుగుటానికి ప్రభుత్వ ... సర్వ పార్టీల సహకరించాలనీ వాగ్దానం చేశారని, చెప్పారు.

మరొక ప్రశ్నకు జవాబిస్తూ, ఈ రహస్య పత్రంవల్ల ఏవిధమైన పరిస్థితులు ఉత్పన్నమైనా వాటిని తన ప్రత్యేకచర్యలద్వారా అరికట్టగలనని వక్కాణించారు.

నప్తమ చేనేత
చేనేత వ...
31-1...
ఆంధ్ర...

ప్రకటనలు

వధువు కావలెను

వైద్యకుటుంబమునకు చెందిన [illegible]న ఒక గ్రాడ్యుయేటు బాలికకు 26 సం॥పై వయసుగల ధనికుడైన బ్రాహ్మణ యువకుడు కావలెను. వివరములకు : 113, పన్ను తాతాపారం, బెంగుళూరు—4.

దీర్ఘరోగ చికిత్సాసారము

వీయందులూ తప్పక, ప్రాణము విసిగి వేసారి యున్న దీర్ఘ రోగులకు ప్రకృతి వైద్యము ఒక్కటే శరణోపాయము. సమస్త రోగు లీ గ్రంథసహాయమున స్వయముగ చికిత్స పొంది ఆరోగ్యవంతులు కావచ్చును. రు. 4—

పి. నరసింహారావు, ప్రకృతి వైద్యులు, వేటపాలెం, గుంటూరు జిల్లా.

అమ్మకము

మద్రాసు సిటీ వాషర్‌మన్ పేటలో ఆరు గ్రౌండ్ల స్థలం మీద నిర్మించిన ఫ్యాక్టరీ బిల్డింగు అమ్మబడును. 70 హా. ప. కు ఎలెక్ట్రిసిటీ సప్లయి — రైస్‌మిల్ హల్లరు, సెల్లర్‌కు తైసెన్సు లభించును. వివరములకు : బాక్సు నం.23కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ.

నోటిఫికేషన్

హెూతా వెంకట సూర్య పార్థసారధి శాస్త్రి గారు తమ జీవితంపై లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా — యూనిట్ ప్రూడెన్షియల్ ఇన్సూరెన్సు కంపెనీవారు ఇష్యూచేసిన నెం. 5712042 ట గం పోలిసీ పోయినదని తెలిసినందున డుప్లికేటు పొలసీ ఇష్యూ చేయుటకు అక్షేపణ వున్నయెడల ఒకాతేది లగాయతు నెలరోజులలోగా తెలుపవలెను. లేనియెడల డుప్లికేటు పొలసీ ఇష్యూ చేయబడును.

ఎ. యల్. వర్మ, బ్రాంచ్ మేనేజరు (ఇన్‌ఛార్జ్)తేదీ31—1—60

ప్రకటన

ఇంటుమిల్లి పంచాయితీ సమితి

ఇంటుమిల్లి పంచాయితీ సమితిచే నడుపబడుచున్న కుట్టుశిక్షణ కేంద్రములో ట్యూటరుగా, నెల 1 కి అలవెన్సులు కాక రు. 50 — జీతముపై పనిచేయుటకు అర్హతలు గలవారు 10—2—60 వ తేదీ దినసు సంతకము చేసిన వారి తెలుపుట ఇంటుమిల్లి పంచాయితీ సమితి కార్యాలయమునకు ఫుల్ యోగ్యతా పత్రములతో, స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూ కు హాజరు కావలయును.

ప్రస్తుతమునకు ఈ శిక్షణ కేంద్రము ఒక సంవత్సర కాలము నడుపబడును.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఇంటుమిల్లి.

ప్రకటన

శ్రీరామా సుగర్సు అండ్ ఇండస్ట్రీసు లిమిటెడ్, బొబ్బిలి

(కంపెనీల చట్టము 412 సెక్షను ప్రకారం)

ఈ ప్రకటన మూలముగా అందరికి తెలియజేయునది ఏమనగా [illegible] ఫ్యాక్టరీ డైరెక్టరుగారగు శ్రీ ఆర్. [illegible]

శ్రీ వికారినామ సంవత్సరం

మాఘ శుద్ధ తదియ

1960 జనవరి 31, ఆదివారం

శుద్ధ తదియ ఉ. 7—49 గం. వరకు
పూర్వాభాద్ర రాత్రి 2—34 గం. వరకు
వర్జ్యంర. 9—0 మొ. 10—36 గం.వరకు

ఆంధ్రప్రభ

1960 జనవరి 31, ఆదివారం

జనరల్ డిగోల్ విషమస్థితి

అల్జీరియాలోని ఇటీవలి పరిణామాలు ప్రెసిడెంటు డిగోల్ ను చాల విషమస్థితిలో పెట్టాయి. ఇది అతనికే కాదు, మొత్తం ఫ్రాంసుకే విషమపరీక్ష అని చెప్పక తప్పదు.

1958 లో ఫ్రాంసు సరిగా ఇటువంటి విషమస్థితిలోనే రక్షకునిగా జనరల్ డిగోల్ ను వరించి తెచ్చుకొని విశిష్టాధికారాలతో ప్రెసిడెంటు స్థానంలో నిలిపింది. ఇప్పుడా రక్షకుడే తిరిగి అదేపరిస్థితిలో పడ్డప్పుడు, కర్మంచాలక ఒకవేళ అతడది చక్కదిద్దుకోలేకపోతే, ఫ్రాంసుకిక రక్షకులెవ్వరనేది అయోమయ ప్రశ్నే!

ప్రపంచంలోని అగ్రరాజ్యాలలో ఫ్రాంసు ప్రతిష్ఠను తిరిగి కూడగట్టుకురావాలని ఆరాటపడే డిగోల్ ఫాసిస్టు లక్షణాలు కలవాడుగ లోకం అనుమానిస్తూ ఉండేది. కాని, ఫ్రాంసు అధ్యక్షుడు కాగానే అతడు కొన్ని విశాలభావాలు ఆచరణలో పెట్టాడు. ఫ్రాంసు ఆధీనంలోని విదేశప్రాంతాలకు స్వయం నిర్ణయాధికారం ఇచ్చాడు. అంటే, ఫ్రాంసునుండి పూర్తిగా విడిపోయి స్వతంత్రంగా ఉండడానికిగాని, ఫ్రాంసులో అంతర్భాగంగా ఉంటూ స్వపరిపాలనాధికారం అనుభవించడానికి గాని, ఫ్రాంసులో పూర్తిగా లీనమైపోవడానికిగాని వీటికి [illegible]డం జరిగింది.

ఏర్పవసానంగా నే, [illegible]ఖండంలో గినీ అనే దేశం [illegible]తను వరించగా, సోమా[illegible] ఫ్రాంసులో లీనం [illegible]ది, కొన్ని స్వపరిపాలనం మాత్రమే కోరాయి. [illegible]మూడాన్, సెనిగాల్ [illegible]మాలీ ఫెడరేషన్ అనే [illegible]మై స్వతంత్రింగా ఫ్రాంసుతో ఒకవిధమైన [illegible] విలుపుకో వభిలషిస్తు[illegible]

[illegible]స్పి. అల్జీరియా విష[illegible] పెద్ద చిక్కు వచ్చి[illegible] [illegible]టి జనాభా గల యీ [illegible] నూటికి తొంబదిమంది [illegible] లైతే, పదిమంది [illegible] ఫ్రెంచివారు. అల్జీరి[illegible] స్వయంనిర్ణయాధికారం [illegible] జరిపితే ముస్లిములు [illegible] స్వతంత్ర్యమే కోరుకునే [illegible] నిశ్చయం. ఇది జరగ[illegible] అచటి ఫ్రెంచివారి [illegible] అల్జీరియాను ఫ్రాంసులో [illegible]య్యాలని వీరి పట్టుదల. [illegible]ంకారం కరుడుకట్టిన [illegible]ర్దుస్తీగా ఈ తిమ [illegible] నెరవేర్చుకోవాలని [illegible]రు.

[illegible] ముస్లిములలో [illegible] ఏనాటినుంచో [illegible]న్నది. [illegible] ఇప్ప[illegible] ఉంది. [illegible] ఫ్రెంచి [illegible]

మాని అల్జీరియన్ నాయకులు దేశంలో ప్రశాంత పరిస్థితులు కల్పిస్తే తప్ప. ఏమిచెయ్యడానికీ వీలులేదన్నాడు. దేపరతుగా తిరుగుబాటు నుపసంహారించడం అల్జీరియన్‌నాయకులకు సమ్మతం కాలేదు. అల్జీరియాకు వెలుపల, స్వతంత్రి అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ మేర్పడి పోరాటం తీవ్రగతిని కొనసాగిస్తూనే ఉంది. ఈ నాయకులతో సంప్రదింపులు జరపడానికి ప్రెసిడెంటు డిగోల్ కొన్ని ప్రయత్నాలు చేశారు గాని అవి ఫలప్రదం కాలేదు. తిరుగుబాటుదార్లను అణచే ప్రయత్నమే ఒకప్రక్క చేస్తున్నాడు డిగోల్.

ఈ పరిస్థితిలో మరొక తిరుగుబాటును అత డెదుర్కొనవలసి వచ్చింది. అల్జీరియాకు స్వయం నిర్ణయాధికారం ప్రకటించ వీలులేదనీ, ఫ్రాంసుతో దానిని లీనంచేసే పథకమే అమలు జరగాలనీ అంటూ అచటి ఫ్రెంచివారు తిరగబడ్డారు. సైనికదళాధికారులు సైతం ఇందు చేరడంతో, పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చింది.

ఏది ఏమైనప్పటికీ, ముందీ తిరుగుబాటు నణచి తన అధికారాన్ని సుప్రతిష్ఠితం చేసుకోవలసిన అవసరం డిగోల్ గమనించాడు. తిరుగుబాటు సేనాని జనరల్ మాసూను పారిసుకు పిలిపించి బదరఫ్ చేశాడు. ప్రధాని దెబ్రె డిగోల్‌కు ఎదురుతిరుగుతాడను కొన్నారుగాని, అట్టిదేమీ జరగలేదు. ఫ్రాంసులోని సైన్యాధికారులు కూడా డిగోల్ కు విధేయులో కారా లేదా అన్న సంశయం మొదట పొడసూపింది గాని, ఇప్పుడా ప్రమాదం ఉన్నట్లులేదు. అయితే, అల్జీరియా ముఖ్యపట్టణమైన అల్జియర్సు తిరుగుబాటుదారుల స్వాధీనమయింది. ఫ్రెంచి ప్రభుత్వం తన సైనిక శిబిరాన్ని నగరం వెలుపల ఎక్కడనో ఏర్పాటుచేసుకోవలసిన పరిస్థితి యేర్పడ్డది. డిగోల్‌ను శపిస్తూ తిరుగుబాటుదారులు విజృంభిస్తున్నారు.

డిగోల్ ఏమాత్రమూ జంకే మనిషి కాదు. అవసరమైతే సర్వాధికారాలూ స్వీకరించగల అవకాశం అతడు రూపొందించిన రాజ్యాంగచట్టం అతనికిస్తున్నది. అప్పుడే అతడా అధికారాలతో వ్యవహరింప బూనినట్లుకూడ ఫ్రెంచి జాతినుద్దేశించి ఆయన చేసిన రేడియో - టెలివిజన్ ప్రసంగం వ్యక్తంచేస్తున్నది. అల్జీరియాకు తాను ప్రకటించిన స్వయం నిర్ణయసూత్రం అమలుజరిగి తీరవలసినదేనని అతడు ఉద్ఘాటించాడు. తన ప్రయత్నం కొనసాగనివ్వకపోతే ఫ్రాంసు ఛిన్నాభిన్నమై పోగలదనికూడ హెచ్చరించాడు. డిగోల్ విఫలుడైతే, ఫ్రాంసుకు అంత ప్రమాదము ఉన్నమాట నిశ్చయం.

భారత్, నేపాల్ ప్రధానుల ప్రకటన

నేపాల్ ప్రతిపక్షనాయకు[illegible] [illegible] 29:—

[illegible]ట్మాండు[illegible], భారత నేపాలు ప్రధాని యీరోజు ఉదయం ప్రధాని శ్రీ [illegible]ంగా చేసిన ప్రకటనపట్ల [illegible] పార్లమెంటులో ముఖ్య ప్రతిపక్ష గూర్కా పరిషత్ నాయకుడు శ్రీ భరత్‌షంషేర్ హర్షం వెలి[illegible]బుచ్చాడు.

ముఖ్యంగా ఉభయ దేశాలమధ్య పరస్పరం ఒకరి స్వాతంత్ర్యం, గౌరవ ప్రతిష్ఠలు, భద్రత, పురోభివృద్ధులపట్ల మరొకరికి ఆసక్తి వాంఛ ఉన్నాయని ఉభయ ప్రధానులూ గుర్తించటం, ఉభయులకూ సంబంధించిన యీ విషయాలపై గాఢతరమైన సంప్రదింపులు, సలహాలూ జరుపుకుంటూ వుండాలని ఉభయ ప్రధానులూ ఒడంబడిక చేసుకోవటం ఎంతో హర్షించదగిందని శ్రీ భరత్ షంషేర్ అన్నారు. భారత నేపాలు దేశాలమధ్య వాణిజ్య ఒడంబడిక ప్రాథమిక సూత్రాలపై జరిగిన [illegible] కూడా ప్రధానుల ప్రకటన [illegible] నేపాలు ప్రతిపక్ష పరిషత్ [illegible] శ్రీ భరత్ అన్నారు.

గోదావరి షట్టర్ల అభివృద్ధి పని

పూర్తిచేయటానికి పూనుకుంటామని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) పాలకొల్లు, జనవరి 29 —

శ్రీ కళా వెంకటరావు తలపెట్టిన గోదావరి షట్టర్లను అభివృద్ధి చేసేపనిని పూర్తిచేయటంద్వారా వ్యవసాయాభివృద్ధికి కృషిచేస్తాము. ప్రభుత్వం కోరినప్పుడు రైతాంగం న్యాయమైన వడ్డీకి ఋణాలు ఇచ్చి సహాయపడాలని పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇక్కడ ఉద్ఘాటించారు.

పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వారిబృందం నిన్నరాత్రి మారుతీ సినిమా దర్శించారు. అక్కడ శ్రీ చుండూరి వెంకటనారాయణరావు స్వాగతంచెప్పారు. శ్రీ చుండూరి వెంకటనారాయణరావు అక్కడగల 25 సెంట్ల భూమి తనతండ్రి రెడ్డియ్యగారి పేర మున్సిపాలిటీకి స్కూలుభవనం నిర్మించుకొనుటకు ఉచితంగా యిచ్చారు. దానిఖరీదు దాదాపు రు3,500. అది స్వీకరించి, మంత్రిబృందం అక్కడినుండి మున్సిపల్ ఆఫీసువద్దకు విచ్చేశారు. మంత్రి బృందానికి చైర్మన్ శ్రీ చాడిసెట్టి సూర్యారావు, శ్రీ బోళ్ళ వెంకటసుబ్బారావు, కమీషనర్ శ్రీ ఆర్. రామానుజులునాయుడు, మున్సిపల్ ఇంజనీర్ శ్రీ ఎ. బంగార్రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు స్వాగతం ఘనంగా యిచ్చారు.

మున్సిపల్‌ఆఫీసు విద్యుచ్ఛక్తితో, రంగురంగు లైట్లతో శోభాయమానంగా అలంకరించారు. సుమారు మూడువేలమంది ప్రజలు సన్మానసభకు విచ్చేశారు. మున్సిపల్ ఎ.సి. పి., యస్. పి. సి. బాలురు బాలికలు కస్తూరిబాయి హరిజనహాస్టలు బాలికలు గౌరవవందనం చేశారు.

చైర్మన్ సూర్యారావు మున్సిపల్‌ఆఫీసువెనుక తోటలో అల్పాహారవిందు చేశారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు చైర్మన్ సూర్యారావు, కౌన్సిలర్లను పరిచయం చేశారు. శ్రీ సూర్యారావు అల్లూరి దంపతులను నూతన వస్త్రములతో సన్మానించారు. సన్మానపత్రం సమర్పించారు. శ్రీ అల్లూరి సేవలను కొనియాడుతూ వారి పట్టుదలను మెచ్చుకున్నారు. పాలకొల్లు పట్టణానికి మురుగు పారుదలపథకం మంజూరు చేయాలని. మున్సిపల్ ప్రాంతంలోగల పెద్దరోడ్లను సిమెంటురోడ్లుగా మార్చాలని, లాకువద్ద బ్రిడ్జి వెడల్పుచేయాలని, సిబ్బంది గృహనిర్మాణ పథకం మంజూరు చేయాలనీ, కోరారు.

శ్రీ బోళ్ళ వెంకటసుబ్బారావు శ్రీ అల్లూరి పాలకొల్లు పట్టణానికి పైపథకాలకు గ్రాంట్లు మంజూరుచేయా లన్నారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ, కోరిన కోరికలను పరిశీలించి తగు సహాయం చేస్తానని వాగ్దానం చేశారు.

శ్రీ రాజు పట్టణప్రజలను ఉద్దేశించి, దేశం చెందుతున్న పురోభివృద్ధి విమాలి, యిచ్చుటకూడ పరిశ్రమలు నెలకొల్పవలసిన అవసరాన్ని వాక్కిచెప్పారు.

ముఖ్యంగా ముడిసరుకులు లభించే ఈ ప్రాంతములో ధనవంతులు ముందుకువచ్చి పరిశ్రమలను స్థాపించి, పట్టణ అభివృద్ధికి పాటుపడ అన్నారు. ముఖ్యంగా ధనవంతులు వ్యక్తియే పర్యాకంగా చూడక, అనేక అభివృద్ధికరమైన పరిశ్రమలు స్థాపించిన ప్రభుత్వం తప్పక సహాయం చేస్తుందని వాగ్దానం చేశారు. ఈ సందర్భంలో శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్‌నుఉదాహరణగాపేర్కొన్నారు.

శ్రీ కళా వెంకట్రావు తలపెట్టిన గోదావరికి షట్టర్లు అభివృద్ధిచేసి, వ్యవసాయ అభివృద్ధి కృషిచేస్తానని రైతాంగం ప్రభుత్వానికి సహాయంగా కోరినప్పుడు న్యాయమైన వడ్డీకి ఋణాలు యివ్వాలన్నారు.

ఉపాధ్యక్షుడు శ్రీ బొండాడ వెంకటరాజు గుప్త వందన సమర్పణతో సభసమాప్తమయింది.

జమ్మలమడుగు పార్టీలమధ్య రాజీ

15 సంవత్సరాలనాటి తగాదాకు స్వస్తి

ప్రొద్దుటూరు, జనవరి 29—

ఈసారి రిపబ్లిక్ దినం జమ్మలమడుగు చరిత్రలో ఒక శుభదినమైంది.

జమ్మలమడుగు పంచు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయం, ఆర్యవైశ్య సంఘం, మేనేజిమెంటు విషయమై వైశ్యుల మధ్య గత 15 సంవత్సరాలుగా ఏర్పడిన తగాదా రిపబ్లిక్ దినం[illegible] [illegible]వారు పరిష్కారమైనట్లు తెలియ[illegible] ఉభయపార్టీలు [illegible] వారి [illegible] పరిష్కారం కొరకు [illegible] [illegible] శ్రీ [illegible] సుబ్బారావు, శ్రీ జూటూరు [illegible] ఉభయ పార్టీలతో చర్చలు జరిపి [illegible] రాజీ కుదిర్చారు.

1944 సంవత్సరంలో ప్రారంభమైన వివాదాలు ఇంతటితో సమాప్తమైనవి. ఉభయ పార్టీల సమ్మతిపై శ్రీ జూటూరు వేమయ్య జమ్మలమడుగు ఆర్యవైశ్య సంఘాధ్యక్షులుగా ఎన్నుకొన బడినారు. (మ. వి.)

రాష్ట్రపతికి లడక్ గిరిజనుల కానుకలు

ఢిల్లీ, జనవరి 29:—

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా యిక్కడికి వచ్చిన పర్వతప్రాంత నాయకులను రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ కలుసుకున్నారు. వీరు రాష్ట్రపతికి కానుకలుసమర్పించారు. రాజకుమారి పార్వతీదేవి యిచ్చిన లడక్‌దుస్తులు త్రిపురకు చెందిన చేనేత శాలువకూడా వారు తెచ్చిన కానుకలలో వున్నాయి. పర్వతప్రాంతాలవారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తప్పక సహాయం చేస్తుందని శ్రీ రాజేంద్రప్రసాద్ వారికి హామీ యిచ్చారు. తర్వాత వీరు రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను కూడా కలుసుకుని కానుకలు సమర్పించారు.

శ్రీ అల్లూరి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వన్నె వెంకట నారాయణ (దిగమర్రు) ఆశ్వారూఢుడై ముందు నడిచారు.

మంత్రి వెంట శ్రీ రుద్రరాజు రామలింగరాజు శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, శ్రీ అల్లూరి బాపినీడు, శ్రీ గోకరాజు రంగరాజు, శ్రీ నాచు వెంకట్రామయ్య పెక్కుమంది అధికారులు ఉన్నారు.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీ దాసరి పెరుమాళ్లు జెండా ప్రతిష్ఠించారు. శ్రీ ఆచంట పెదగోపాలం సభను ప్రారంభిస్తూ శ్రీ అల్లూరి ప్రతిభను గొనియాడారు. వారి నిస్వార్థ సేవను వారు హరిజనునికి ముఖ్యమంత్రి యిచ్చిన త్యాగాన్ని ఆంధ్రులు మరువలేరన్నారు. శ్రీమతి మోతే వేదకుమారి శ్రీ అల్లూరి సేవను, వారి ధైర్య స్థైర్యాలను గొనియాడి యీ రోజున పాలకొల్లువాసులు యిచ్చిన సన్మానాన్ని చూచే అవకాశం లభించినందుకు సంతోషాన్ని వెల్లడించారు. శ్రీ రాజుగారి కోరికపై మా తెలుగు తల్లికి గేయం ఆలాపించారు.

శ్రీ పరికాల శేషావతారం శ్రీ అల్లూరికి ప్రజలు సహకరించాలన్నారు. శ్రీ చేబోలు వెంకట సుబ్బారావు ప్రసంగించారు. పెక్కుమంది స్వాగతపత్రాలు సమర్పించారు. అందు పాలకొల్లు పట్టణ కాంగ్రెసు పౌకల నరసింహారావు, పాలకొల్లు సర్వోదయ పురవాసులు, సువర్ణ రజత సంఘం, తెలరుమాళ్ళ సంఘం, రాజకీయ బాధితుల సంఘం, పాలకొల్లు బట్టలు నూలు వర్తక సంఘం, వెనుకబడిన హరిజన క్రైస్తవ సంఘం గలవు.

శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుని వేదపండితుల సమక్షాన కనకాభిషేకం గావించారు. నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత వెల్లడించారు. 44 నిమిషాలు సభ ఆలస్యమైనందుకు ప్రజలను క్షమించమన్నారు. తనకు పాలకొల్లులో జరిగిన సన్మానం మరువలేనన్నారు. ప్రజలు చూపించిన ప్రేమకు చాలా సంతోషాన్ని వెల్లడించారు. శ్రీ రాజు యిలా అన్నారు. నేను యీ గ్రామంలో కాంగ్రెసు వలంటీర్లగా నుండి నప్పటినుండి నాకు సహాయపడుతున్న [illegible] [illegible]యొకసారి కృతజ్ఞత వెల్లడిస్తున్నాను. [illegible] జరిగిన యీ సన్మానం స్థా[illegible]లో అపూర్వ లభించిన, [illegible] త్యాగం చేసిన నాయకుల[illegible]

[illegible] మన నాయకులు [illegible]ట్టాభి[illegible]య్య, [illegible] పొట్టి శ్రీరాములు, కళావెంకటరావు గార్ల [illegible]జాలం. వారికి ఆం[illegible] వుంది. ఆంధ్ర ఆంధ్ర ప్రదేశ్ [illegible] లకు మనమేభారమూ [illegible] చూపాం. ఆంధ్రప్రదే[illegible] ప్రకాశం, గోపాలరెడ్డిగార్ల మరువలేం. ముఖ్య[illegible] ములో మంది [illegible] [illegible] వార్మికులు, కర్షకు[illegible] పూర్తిగా ప్ర[illegible] [illegible]శాంతంగా [illegible] వాతావరణం [illegible] సమ్మెలు, వ్యతి[illegible] ఏవిధమైన [illegible] [illegible] ఆంధ్ర ప్రజలను [illegible] దుక్క[illegible] [illegible]మైన నాగార్జు[illegible] 47 [illegible] [illegible]పనులు సన్యాశ్యము [illegible]ంటున్నది. వేలాది [illegible] [illegible]న్నారు.

[illegible] పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల [illegible] ఇంకా అనేక చిన్నతరహా పథకాలు తయారౌతున్నాయి. రోడ్లు సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి సదుపాయాలు మరుమంగా సాగుతున్నవి. ప్రజలు సహకరిస్తే అన్ని పనులు త్వరితగతిని పూర్తి అవుతాయి.

మంత్రిగా కాకుండా బయటయుండి ప్రజలకు సేవ చేయాలనుకున్నాను. కాని, పరిస్థితులు అనుకూలించలేదు. మిత్రులు అందరూ పట్టుపట్టారు. నాభార్య మాత్రం పాసులో బయట యుండే ప్రజలకు సేవ చేయమని కోరింది. కాని మిత్రుల, శ్రేయోభిలాషుల అభిప్రాయం ప్రకారం మంత్రి పదవి స్వీకరించవలసి వచ్చింది. స్వరాజ్యం పొంది పండ్రెండు ఏళ్లు గడచింది. ఇంకా పూర్తిగా ప్రజాకార్యాలు సాధించలేదు. త్వరితగతిని మన నెహ్రూజీ నాయకత్వాన దేశం ముందుకు సాగుతూంది.

భారత కమ్యూనిస్టుల పంథాను నిశితంగా విమర్శించారు. (సభలో కరతాళధ్వనులు అనేక సార్లు వినిపించాయి).

శ్రీ అల్లూరి అంత్యంలో మరియొకసారి పాలకొల్లు ప్రజలు చూపిన ఆదరణకు తన కృతజ్ఞత వెల్లడించారు.

కుమారి ఎస్. వి. కనకదుర్గ పార్టీ గీతంతో సభ సమాప్తమైంది. రాత్రి శ్రీ అద్దేపల్లి మంత్రి గౌరవార్థం విందు చేశారు.

విజయవాడ, జనవరి 30 :— కృష్ణానది ఆనకట్టమీద ఈ ఉదయం 6 గంటలకు 5. 1 అడుగుల నీరు ప్రవహిస్తున్నది.

అపూర్వ రక్తదానం

హైదరాబాద్, జనవరి 28—

హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో తమ రక్తాన్ని 34 వ పర్యాయం దానంగా ఈరోజున ఇచ్చామని రక్తదాత శ్రీ ఎస్. వి. నరసింహారావు (గూడూరు) వ్రాస్తున్నారు.

విశ్వవిద్యాలయాల గ్రాంటుల కమీషన్

సభ్యుల నియామకం

న్యూఢిల్లీ, జనవరి 29:—

భారతప్రభుత్వం యీ క్రిందివారిని విశ్వవిద్యాలయాల గ్రాంటుల కమీషన్‌కు సభ్యులుగా నియమించారు.

కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. కె. సిద్ధాంత, పంజాబ్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. సి. జోషి, డాక్టర్ ఎ. ఎల్. మొదలియార్, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ వి. ఎస్. కృష్ణ, శ్రీ జి. సి. చటర్జీ.

కేంద్రప్రభుత్వం యీ గ్రాంటుల కమీషనుకు నియమించే 9 మందిలోనూ, ముగ్గురికి మించకుండా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులనుంచి యిద్దరు కేంద్రప్రభుత్వ అధికారులనుంచి, మిగిలినవారు విద్యాధికులు,విజ్ఞానవేత్తలు అయినవారి నుంచీ ఎన్నుకొనబడతారు. సభ్యుల ఉద్యోగకాలం 6 సంవత్సరాలు. చైర్మన్ ప్రభుత్వ ప్రతినిధులూ కాక, తొలిసారిగా నియామకమయిన సభ్యులవిషయంలో ఒక మినహాయింపు వుంది. వీరిలో సగంమందికి 3 సంవత్సరాలతోనే ఉద్యోగకాలం అంతమవుతుంది.

కొత్త పద్ధతి రేడియో ప్రసారాలు

వాషింగ్టన్, జనవరి 28—

యునైటెడ్ స్టేట్స్ నౌకాశాఖవారు ఇక్కడినుంచి హవాయికి రేడియో సందేశాలను, ఒక ఫోటోగ్రాఫును చంద్రుని తాకి తిరిగి వచ్చేటట్లు ప్రసారం చేశారు. అంటే ఇవి మూడు సెకండ్లలో దాదాపు ఐదులక్షలమైళ్లు ప్రయాణం చేశాయన్నమాట.

ఈ నూతన పద్ధతివల్ల రేడియోలో వార్తలు మధ్యరద్దులు లేకుండా స్పష్టంగా వినిపిస్తాయి.

దేశాభ్యుదయ కృషిలో సర్వోదయ సేవకుల పాత్ర

హైదరాబాదు సన్మానసభలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జనవరి 29 —

అందరి సహకారంతో గురుతమ బాధ్యతలను అందరూ సంతృప్తి పడేటటుల నిర్వహించగలనని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

ముఖ్యమంత్రి గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి, తదితర నిర్మాణ కార్యక్రమ సంస్థలు ఏర్పాటుచేసిన సభలో శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ, హరిజనుడు ముఖ్యమంత్రి అయినందుకు అందరూ హర్షిస్తున్నారనీ, ఈ హర్షాన్ని సూత్రప్రాయంగా ఎంచుకోవాలేగాని, వ్యక్తిగతంగా ఎంచకూడదనీ చెప్పారు. ప్రజల శ్రేయస్సునే దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంలో సర్వోదయ కార్యకర్తలు గొప్ప బాధ్యతలను నిర్వహించాలన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర భూదాన నాయకుడు శ్రీ యు. కేశవరావు అధ్యక్షతవహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన వారందరూ, శ్రీ ప్రభాకర్‌జీతోసహా, హరిజనుడు ముఖ్యమంత్రిగా ఎన్నిక అయినందుకు ఆనందాన్ని వెలిబుచ్చారు.

మహిళా కళాశాలలో ప్రసంగం

స్త్రీలు తమకున్న అవకాశాలను వినియోగించుకుని ఆధునిక సమాజంలో పురుషునితోపాటు తమ విధులను నిర్వహించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రాజబహదూర్ వెంకటరామరెడ్డి మహిళల కళాశాలలో కళాశాల దినోత్సవానికి అధ్యక్షతవహిస్తూ చెప్పారు.

స్వాతంత్ర్యం సిద్ధించటంతో స్త్రీలకు విద్యగరపాలనే విషయానికి అధిక ప్రాముఖ్యం వచ్చిందన్నారు. మహిళల కళాశాల స్థాపకులను ముఖ్యమంత్రి ప్రశంసించారు. దేశనిర్మాణంలో స్త్రీలు తగిన పాత్రను నిర్వహించాలన్నారు.

ఉపముఖ్యమంత్రి, మేనేజింగు కమిటీ అధ్యక్షుడు అయిన శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రధాన అతిథికి స్వాగతం చెప్పారు.

కళాశాల - ప్రధానాధ్యాపకురాలు శ్రీమతి జి. పి. ఇందిర వార్షిక నివేదికను చదివారు.

శ్రీ సంజీవయ్య విద్యార్థినులకు బహుమతులను పంచిపెట్టారు.

అల్జీరియా సమస్య

(1 వ పేజీ తరువాయి)

డిగోల్ చేసిన రేడియో ప్రకటనను వారి నాయకులునేడు పరిశీలిస్తున్నట్లు అల్జీర్సునుంచి వచ్చిన వార్త తెలియచేస్తున్నది. తిరుగుబాటుదారులు తా మున్నచోటుకు బయటినుంచి వున్న దారులకు అవరోధంగా నిర్మించుకున్న రక్షణ శ్రేణులవద్ద ఈనాడు సందడి ఏమీ లేదు. పైగా యిప్పుడక్కడ బాగా వర్షాలు పడుతున్నాయి కూడాను.

ప్రెసిడెంట్ డిగోల్ ప్రసంగం పూర్తి అయ్యే వేళకు వెలువడిన మొట్టమొదటి ధిక్కారసూచన "డిగోల్‌ను ఉరితీయాలి" అనే అరుపులు. తిరుగుబాటుదారులు తమ కార్యాలయాన్నుంచి వీధుల్లోకి బెలబెలా వస్తూ ఇలా అరిచారు.

అల్జీరియాలో సర్వసేనాని రాక

అల్జీరియాలో సర్వసేనాని జనరల్ మారిస్ చాలీ సివిల్ అధికార ప్రతినిధి ఎం. పాల్‌డిల్రవీర్ తోబాటు అల్జీర్సుకు నేటిరాత్రి వచ్చినట్లు అల్జీర్సునుండి పారిస్‌చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అల్జీరియా వ్యవహారాల కార్యాలయ ప్రతినిధి మాత్రం ఈ సమాచారాన్ని తాను ధృవపరచలేకుండా వున్నానని అన్నారు.

అల్జీరియా తిరుగుబాటుదారులకు వ్యతిరేకంగా పోరాటం అంతటా కొనసాగుతున్నదనీ, "అల్జీర్స్ పరిస్థితిలో మార్పు ఏమీ లేదు, దేశవ్యాప్తమైన సమ్మె దిగజారిపోయిందని అల్జీరియా సర్వసేనాని కార్యాలయాన్నుంచి విడుదలచేసిన ప్రకటన తెలియజేస్తున్నది.

పారాచూట్ సైనికులు వరకుపోకల పుప్పుకుని, ఫోరమ్‌వద్ద కాపలాకాస్తున్నారు. 1958 మే 13 న ప్రభుత్వ భవనాలముందు తిరుగుబాటు చెలరేగింది ఈ చౌకువద్దనే.

అక్కడ ప్రభుత్వ భవనంలో వారు రేడియో వార్తలు వినడానికి, ప్రసారం చేయడానికి కూడా సాధనాలను ఏర్పాటు చేసుకున్నారు.

అల్జీర్సులో ఆహారపదార్థాలు అమ్మే అంగళ్లు తప్ప మిగిలినవన్నీ మూసివున్నాయి. అయితే పువ్వులు అమ్మేవాళ్లు, చెప్పులకు మెరుగు పెట్టే ముస్లిములు తమ వ్యాపారం సాగిస్తున్నారు. రహదారులవక్కన ముస్లిములు కొండ్రేలు, బీరు అమ్ముతూనే వున్నారు. వీరి విషయంలో తిరుగుబాటుదారులు దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతము అవ్వ[illegible] హోటళ్లు మూసివున్నాయి.

బ్యాంకులు తెరుస్తారనే ఆశతో గుమ్మాలవద్ద జనం బారులుతీరి నిలబడివున్నారు. జనం చేతిలో డబ్బు తక్కువగావుంది. వీరోజుకూరోజు కాస్త సంపాదించుకుని బ్రతికే ముస్లిముల పరిస్థితి దుర్భరంగా మారుతున్నది.

పారాచూట్ సైనికుల సాయంతో బస్సులు ప్రయాణం చేయాలని ప్రయత్నం జరిగింది కాని, వాటిని తిరుగుబాటుదారులు తిప్పి షెడ్లలోకి పంపారు.

పారిస్‌లో పరిస్థితి

అల్జీరియాలో పరిస్థితి కారణంగా పారిస్ షేరుమార్కెట్టులో వ్యాపారం పడిపోతుందని ఆర్థిక వర్గాలవారనుకుంటే ఒడుదుడుకులు లేకుండా ఆలాగేవుంది. ఇందుకు వారు ఆశ్చర్యపోయారు.

కొన్ని ప్రముఖ వ్యాపారసంస్థల వస్తువుల ధరలు పెరిగాయి. వీటిలో కొన్ని విదేశాలనుంచి కొన్నట్టివి.

తిరుగుబాటుదారుల ప్రతినిధులలో ఒకరు, కార్సికానుంచి పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికైన ప్రముఖ వ్యక్తిఅయిన ఎమ్. పాస్కల్ ఆర్రిగి నేడు అల్జీరియాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడవచ్చునని జోస్యం చెప్పారు.

మితవాదపక్షపు డిప్యూటీ అయిన జీన్—మేరీ లిపెన్‌ను వరి 24 మందిని ప్రభుత్వం ఇంకా 24 గంటలపాటు అరెస్టుచేసి వుంచడానికి పారిస్ మేజిస్ట్రేటు అధికారాన్ని పొడిగించారు. పోలీసులు నిన్న అరెస్టుచేసిన చలామంది మితవాదులు నేటిరాత్రి విడుదల చేయబడ్డారు.

తిరుగుబాటులో ముస్లిముల చేరిక

అల్జీర్సునగరంలో తిరుగుబాటుదార్లు ఆత్మరక్షణార్థం బయటినుంచి వున్న దారులన్నీ టిక్కీ అడ్డకట్టలు నిర్మించుకున్న రూవార్డస్ సెక్సీ ప్రాంతంలోని ముస్లింలు, ముఖ్యంగా వృద్ధులు స్త్రీలు పిల్లలు, తిరుగుబాటుదార్లకు అనుకూలంగా ప్రదర్శనలు జరిపారు.

ప్రెసిడెంట్ డిగోల్ విధానానికి వ్యతిరేకంగా ప్రదర్శన జరుపడానికిగాను నగర మధ్యప్రాంతానికి నడువవలసిందిగా ముస్లింమాజీసైనికులను ప్రోత్సహిస్తూ, మాజీసైనికుల కేంద్రసంఘం ప్రతినిధివర్గంవారు కస్బా (అరబ్బులు వుండేప్రాంతం)లో పర్యటించిన మీదట ఇది జరిగింది.

ఓరాన్‌లో పరిస్థితి

సాయుధులయిన తిరుగుబాటుదారులు నిన్న ఉదయం యిక్కడి పురమందిరంలో ప్రవేశించి, మున్సిపల్ ఉద్యోగులందరిచేత బలవంతాన పని మానిపించారు.

డిగోల్ అనుకూలవర్గాలు

జనరల్ డిగోల్‌సహాయార్థం బుధవారంనాడు ఏర్పాటైన సంఘంవారు తమకు ఏ పార్టీతోనూ అనుబంధంలేదని, ప్రస్తుత అత్యవసర పరిస్థితి ముగియగానే, ఈసంఘం రద్దు అవుతుందని నిన్న ప్రకటించారు. ఇటువంటి సంఘాలు ప్రాన్సులంతటా ఏర్పాటుకావాలనికూడా వారు కోరారు.

ప్రమాణాలకు తగిన ఆయుర్వేద ఔషధాలు

తయారీకి కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెడుతుందని ద్వారకనాథ్ ప్రకటన

విజయవాడ, జనవరి 30 —

ఆయుర్వేదమం[illegible]ణాలకుతగినటులతయారు చేసేందుకు ఒక బిల్లును రూ[illegible] ఆయుర్వేదమందుల ఉత్పత్తిని అదుపులోఉంచటానికి [illegible]ంత్రిత్వశాఖనిర్ణయించిందనీ, దీనికి ప్రాథమ చర్యగా [illegible] [illegible]నటుల మందులను తయారు చేసే ఒక కళాశాలను తొ[illegible]దన [illegible]స్పుతారనీ భారతప్రభుత్వ ఆరోగ్యశాఖ దేశీయ వైద్య[illegible] డాక్టర్ సి. ద్వారకనాథ్ వెల్లడిచేశారు.

ఆయుర్వేద పరిశోధనసంస్థకు నిన్న సాయంకాలం [illegible] సంగించిన ప్రస్తూలం డాక్టర్ ద్వారకనాథ్ ప్రారంభోత్సవం [illegible] ప్రారంభించారు. డైరెక్టర్ డాక్టర్ యస్. హనుమంతరావు [illegible] వ్యవహారా కారా అతిథికి తదితర సభ్యులకు స్వాగతం [illegible]ంచడమే కేరళ కేంద్ర ఆయుర్వేద పరిశోధనసంఘ ఆయువ పత్రి శ్రీ కె. పరమేశ్వరన్‌పిళ్లే ఈ సమా[illegible]శంసిం అధ్యక్షత వహించారు. ఈ సంఘంలో [illegible]శీ[illegible]న్యులైన డాక్టర్ యం. వి. వెంకట [illegible] కార్తీ ఈ సమావేశానికి హాజరయ్యారు.

[illegible]సంగంలో [illegible] ప్రచుటీత తన్మాత్రంటలో ఆయుర్వేద మం[illegible]జయాలను [illegible]లను తయారుచేయాలనీ, ఆధునిక శాస్త్రీయ వివిధవర్గ[illegible] పద్ధతి [illegible] [illegible]దజాలం అన్వయించవలసి శ్రీ ద్వారకనాథ్ చెప్పారు.

డాక్టర్ హనుమంతరావ్ సభికులకు అభినందనలు తెలిపారు.

హిమాచల్ ప్రదేశ్‌లో శ్రీ కొయిరాలా

నహన్ (హిమాచల్ ప్రదేశ్) జనవరి 29:—

నేపాలు ప్రధాని యీ సాయంకాలం, రెండు రోజులుండే నిమిత్తం నహన్ (హిమాచల్ ప్రదేశ్) వెళ్ళారు. నహన్ పురపాలక సంఘం వారు చేసిన సౌరసన్మానంలో ఆయన ప్రసంగించారు. వివిధ రంగాలలో భారత దేశం సాధించిన అభివృద్ధిని గురించి భారత నేపాల్ స్నేహ సంబంధాలను గురించి ఆయన ప్రసంగించారు. నహన్ చేరగానే ఆయన ప్రభుత్వ యాజమాన్యంలో వున్న ఫౌండ్రీని రోసిన్ కర్మాగారాన్ని మత్స్య కేంద్రాన్ని సందర్శించారు. ఫౌండ్రీలో ఉత్పత్తి అయిన వ్యవసాయ పనిముట్లను ఆయన మెచ్చుకున్నారు. రవాణాలకు రోడ్ల సౌకర్యాలు బాగాలేని యీ పర్వత ప్రాంతంలో ఇంత పెద్ద యంత్రాలను నెలకొల్పటం చాలా కష్టమైన పని అని ఆయన అన్నారు.

మాచర్లపంచాయితీ అధ్యక్షునిఎన్నిక

మాచర్ల, జనవరి 29:—

మాచర్ల మేజరు పంచాయితీకి జనాబ్ తైనాతి ఫకురుద్దీన్ సాహెబ్‌గారిని అధ్యక్షునిగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. హాజరైన సభ్యులు: తైనాతి ఫకురుద్దీన్, పి. యూసఫ్‌ఖాన్, సి. రామరాజు, కొసరి కిష్టయ్య,మూరాబత్తుల చిన అనంతమ్మ వారలు.

జాతీయ మోటారు కార్మిక మహాసభ సన్నాహాలు

విజయవాడ,జనవరి 24 :—

విజయవాడ ఆర్. టి. సి. సిబ్బంది, పనివారి యూనియన్ కార్యాలయంలో జరిగిన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్.(ఆంధ్రశాఖ) కార్య వర్గ సమావేశంలో, మోటారు ట్రాన్సుపోర్టు పనివారల యూనియన్, కృష్ణా మోటారు వర్కర్సు యూనియన్ మొదలైన సంస్థల ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ జాతీయమోటారు ట్రాన్సుపోర్టు కార్మికుల రాష్ట్ర సంఘం ఏర్పాటుచేయ వలసిన ఆవశ్యకతను వివరించారు. అన్ని స్థానిక సంస్థలకు నిజమైన ప్రాతినిధ్యం వహించే కేంద్ర సంస్థ లేకపోవుటవల్ల కార్మికులు చాల యిబ్బందులకు గురి కావలసివస్తున్నందునను, నేడు ముఖ్యంగా జాతీయ అవసరాల దృష్ట్యా రోడ్డు రవాణా జాతీయకరణ పథకం దృష్ట్యా మరింత అవసరమైనందునను ఫిబ్రవరి 28వ తేదీన రాష్ట్ర మహాసభలు జరుపుటకు ఈ సమయంలో నిర్ణయించారు. శాసన సభ్యుడు డా. రాళ్లపల్లి అచ్యుతరామయ్య అధ్యక్షులుగాను, శాసన సభ్యుడు శ్రీ మరుపిళ్ల చిట్టి, శ్రీ కె.రాఘవరావు ఉపాధ్యక్షులుగాను ఆహ్వాన సంఘంవారు ఏర్పాటు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, విద్యా రవాణా శాఖా మంత్రి శ్రీ పట్టాభి రామారావు పి. డబ్ల్యు. డి. శాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గార్లను ఆహ్వానించుటకు తీర్మానించారు. భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వాసవదాను కూడా ఆహ్వానించుటకు నిర్ణయించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో పలుచోట్ల వున్న స్థానిక మోటారు కార్మిక సంఘాలు ఆహ్వాన సంఘం కార్యాలయానికి వివరాల కొరకు ఈ క్రింది చిరునామాకు వ్రాయాలి. "ఆంధ్ర ప్రదేశ్ జాతీయ మోటారు ట్రాన్సుపోర్టు కార్మిక మహాసభ ఆహ్వాన సంఘం, కృష్ణా మోటారు ఎంప్లాయీస్ ఆఫీసు, కాంగ్రెస్‌ఆఫీసు రోడ్డు, విజయవాడ—2.

వివిధవ్యాసానుబంధం

ఉత్తమ సాహిత్యానికి
నీరసమైన సాహిత్యానికి
తారతమ్యం ఎప్పటికీ ఉంటుంది....
శాశ్వతపు విలువలను పాటించేదే

సాహిత్యంలో రసన

—:x:—

శ్రీ పి. వి. రాజమన్నార్‌తో ఆచంట జానకిరామ్ గోష్ఠి

జానకిరామ్: ఇంగ్లీషులో ''టేస్ట్'' అంటారు. ఆమాటకుసమీపమైన అర్థంతో ''రసన'' అనే మాటమనకిదేమనకు సాహిత్యంలో కలిగే ఈ రసన మనాడు మెల్లగా అభివృద్ధి అవుతుంది అనుకుంటాను. అభిరుచి, పరిచయం, విచక్షణ.

రాజమన్నార్: అవును. అభిరుచి కొంతవరకు పుట్టుకతోనే వస్తుంది. సాధారణంగా, తల్లిదండ్రులూ, దగ్గరవారూ సాహిత్యపరులైతే పిల్లలూ ఆ ధోరణినే పెరుగుతూ వస్తారు. పుట్టుకతోనే వచ్చిన ఈ సంస్కారము వల్ల అభిరుచి ఏర్పడుతుంది. పూర్వకవుల రచనల లోనూ, ఏమకాలిక సాహిత్యంలోనూ ఉన్న ఏదుపడగిని ఎన్నో చదవాలని ఆశ ఏర్పడుతుంది. ఆ రచనలను తాము చదువుతున్నా, దగ్గరివారు చదువుతూండగా వింటున్నా కలిగే ఆనందం ఇంకా ఇంకా చదవాలని, ఇంకా వినాలని అనే ఆసక్తిని కలుగజేస్తుంది. ఈ ఆసక్తివల్లనే పరిచయమూ ఏర్పడుతుంది. కనబడిన పుస్తకమల్లా పేజీలు తిరుగవెయ్యడము, అప్పర్గంలోవారు, స్నేహితులు సాహిత్య విషయ లను గురించి చర్చిస్తున్నప్పుడు —

జానకిరామ్: క్షమించండి, రాజమన్నార్! ఇలా సాహిత్య విషయాలను గురించి చర్చించడము మన అందరి ఇళ్ళలోను జరుగుతూంది అంటారా? నేను అనుకోవడం —

రాజమన్నార్: అందరి ఇళ్ళలోను సాహిత్య విషయాలను గురించిన చర్చ జరుగకపోయినా చదువుకున్నవారి ఇళ్ళలో తరుచు, ఏదో ఒక సందర్భంలో క్రొత్తగా వచ్చిన ఒక పుస్తకం గురించో, ఆ రోజు పత్రికలో వచ్చిన ఒక విశేష వ్యాసం గురించో, ఆ ఆదివారపు వారపత్రికలలో కనిపించిన కథానికలలోని తారతమ్యాలను గురించో కొంత ప్రస్తావన ఉంటుంది అనుకుంటాను. మీ ఉద్దేశంలో ఉండవలసినంతగా అంత విపులంగా, అంత తరుచుగా ఉండకపోవచ్చు సాహిత్య ప్రస్తావన — అవా, కొంతైనా ఉంటుంది, తప్పకుండా ..... ఇళ్ళల్లోనే కాదు — క్లబ్బుల్లో, సంఘాల్లో — సాహిత్యప్రియులైన స్నేహితులతో........

జానకిరామ్: అల్లాగైతే సంతోషమే. అవే, ఈవిధంగా సాహిత్య రీతులతో పరిచయం ఏర్పడుతుందన్నమాట. ఈ పరిచయం స్వయం కృషివల్లనూ, నానాటికీ ఎక్కువ జేసుకోవచ్చు ననుకుంటాను.

రాజమన్నార్: ఇతర విషయాలలో లాగే ఇక్కడా స్వయంకృషివల్ల ఎంతో పరిచయం సంపాదించవచ్చు. ఈ పరిచయం విషయంలో రేడియో చాలా ఉపకరిస్తుంది. ఇదిగాక, కవులు, చదువుకున్నవారూ ఒకవిధిగాతమకు తెలిసిన విషయాలను జనుల కందరికీ తెలియ జెప్పుతూ ఉండాలి — అవకాశం కలిగినప్పుడల్లా.

జానకిరామ్: అవకాశం లేకపోయినా అవకాశము కల్పించుకోవాలి అనుకుంటాను. నాకు బాగా జ్ఞాపకముంది — ఒక ముప్పై ఏళ్ళ కితము సాహితీసమితి సభ్యులు కొందరు ఆంధ్రదేశము యావత్ప్రదేశమూ నేలనాలుగు వరాలలా పర్యటించి ఊరూరా సభలు, ఇష్టాగోష్ఠి జరిపి, ప్రాచీన సాహిత్యంలోనూ, ఆధునిక సాహిత్య రీతులతోనూ పరిచయము కలిగించారు, జనులకు — ఆదొక కెరటములా వచ్చింది. మళ్ళా కెరటములాగే, ఆ పూపు —

రాజమన్నార్: ఆ పూపు కెరటములాగానే విరిగిపడి వర్దుకుంది అంటారు మీరు. నిజమే. కాని, మళ్ళా ఒక పది పదిహేను ఏండ్ల తర్వాత ప్రజా సాహిత్యమంటూ ఒక విపరీతమైన, ఒక మహాశక్తివంతమైన ఉద్యమం బయలుదేరి, దేశమంతటా, వాడవాడలా ఇదివరకు ఎప్పుడూ లేని విద్యాబోధ జరిగింది — మీకు తెలుసు. అత్వరితంగా గురుజాడ అప్పారాయ కవి, వీరేశలింగం పంటివారిని గురించీ, ఆధునిక రచయిత లెందరినో గురించి పల్లెసీమలలో వారికిసైతము—నిజానికి ఎక్కువగా పల్లెసీమలవారికే మంచి పరిచయము కలిగింది. —

జానకిరామ్: నేను కాదనడములేదు. కాని, ఆ పరిచయము చాలదని, అది మన సాహిత్యంలో ఒక చిన్ని భాగాన్ని గురించే. అసలు మన భారతీయ సంస్కృతికి ఆయువుపట్టు అన తగిన వేదసాహిత్యం గురించీ, తదుపరి ప్రపంచపు దృష్టినే ఆకర్షించిన సుకావ్యాలను గురించీ యీ రోజులలో జనానీకానికి ఏమైనా పరిచయముండంటారా. జనానీకపు మాట అటు ఉంచి, చదువుకున్నవారు అన తగినవారిలో ఎందరికి తెలుసు — మాట వరసకు, వాల్మీకి ఆదికావ్యమును గురించీ, భవభూతి ఉత్తరరామచరితము గురించీ, బాణుని కాదంబరిని గురించీ — నామటుకు నేను, ఈమధ్యనే చదివాను; చదివించుకున్నాము, అనాలి, ఉత్తర రామచరిత. నిజంగా మెచ్చుకోయాను నేను. ఇన్నాళ్ళూ ఎల్లా ఉన్నాము, నేను భవభూతి ఉత్తరరామచరిత చదువకుండా అని.

రాజమన్నార్: నిజమే. మీరు, నేను మనమందరమూ పొందిన విద్యా విధానములో లోపమే అది. ఏదో పద్ధతి ఆలోచించి, జనులలో ఈ గొప్ప సాహిత్యాన్ని గురించి పరిచయము చేయుడము మిక్కిలి అవసరము.

జానకిరామ్: ప్రభుత్వము —

రాజమన్నార్: ప్రతిదానికీ ప్రభుత్వముమీద ఆధార పడి లాభంలేదు. ప్రభుత్వ అధ్వర్యాన, ప్రభుత్వ సహాయంతోనూ జరిగేది జరుగుతూనే ఉంది. దీనికితోడు, సమాజము దీక్ష వహించాలి. చదువుకున్నవారు తమ చదువును పంచి పెట్టాలి. మీరూ మారాటి ఉన్నవారికి, స్కూలులో చదువు చాలదు. ఆయా గ్రామాలలో, పట్టణాలలో పదిమందిని, ఏభైమందిని, వందమందిని జేర్చి, వారికి పరిచయం చెయ్యాలి సులభశైలిని, ముచ్చటగా, మన కావ్యాలనూ, మన ప్రబంధాలనూ, తదుపరి వెలసిన మన ఆధునిక సాహిత్యాన్నీ.

జానకిరామ్: నన్ను చాలా బాధించే విషయమేమిటంటే ప్రస్తుతం చాలామంది చదువుతున్నారు. పిల్లలు, స్త్రీలుకూడా. కాని వీరికి అందుబాటులోకి వచ్చేది అతి పేలవమైన కథానిక రచనా, అపరాధ పరిశోధనా రచనా, ఇతరుల లోపాలను గురించే వివరాలతో వర్ణించే అసహ్యపు వ్రాతలూను —

రాజమన్నార్: మీ జగుప్స సకారణమైనదే. కాని, ఇక్కడే, ఇందాక మీరు చెప్పారే, విచక్షణ, ఆ విచక్షణ పని చెయ్యాలి. విశేష పరిచయము కలిగినా విచక్షణ ఉంటేనే గాని ఆ పరిచయము లాభించదు. ఈ విచక్షణ ఒక రోజులో రాదు, కొన్ని ఏండ్లలో కూడా రాదు. నిరంతర ప్రయత్నంతో ఎంతో అనుభవంతో వస్తుంది. ఇక్కడా ప్రాజ్ఞుల సహకారము అత్యవసరము.

జానకిరామ్: రచయితల బాధ్యతా ఉన్నది, కాదండీ. చిరుతిండి తినాలి అనే యావ ఆ చిరుతిండి లభిస్తున్నంతసేపూ ఉంటూనే ఉంటుంది. రచయితలు కష్టంగట్టి మేమం ఉదాత్తమైన విషయాలనుగురించే వ్రాస్తాము. మా ప్రజల ఉత్తమ సంస్కారానికి మేము బాధ్యులము, కాబట్టి మన సాహిత్యంలో విలువగల వానికే ప్రచారము కలుగ జేస్తాము—అనాలేరూ, రచయితలు.

రాజమన్నార్: క్షమిస్తే మీరు పట్టే ఆశావాదులలా మాట్లాడుతున్నారు. నేనూ కొంతవరకు ఆశావాదినే అనుకోండి. కాని, రచయితలు ఏటువంటి రచనలకు ప్రాధాన్యమియ్యాలో ఇక్కడ శాసించలేము. ఆర్థిక సమస్య మనం లక్ష్యపెట్టక తప్పదు. ప్రతి తరములోనూ, ఏ కొండంలో ఆర్థిక పూహలేకుండానే, పరస్పరత్యకాకుములల్ల తమలో అవతరించిన కవితనో, కథానికా రచనన్నో, నవలనో, ఆత్మకథనో ప్రజల ముందు ఉంచుతారు. వారి అదృష్టంకొద్దీ, నిజానికి ప్రజల అదృష్టంకొద్దీ ఆ సాహిత్యానికి కొంత ప్రచారము కలుగుతుంది. ఉత్తమ శ్రేణికి చెందినదైనా చాలామందిని ఆకర్షించి, ఆ కవికీ, ఆ రచయితకూ లక్ష్మీకటాక్షముకూడా కలుగుతుంది.

జానకిరామ్: ఇది చాలా అరుదు.

రాజమన్నార్: అరుదైనా అసంభవముకాదు. ఈ ఉత్తమరచనలే ప్రజలలో ఇంకా ఇంకా వ్యాప్తిని చెంది, మంచి ముత్తైదేనా వారు గ్రహించే శక్తి కలుగుతుంది వారికి. అని ఆశించాలి మనము. ఇందాక చెప్పిందే మళ్ళా ఒకసారి చెప్తున్నాను. జనులలో యీ సాహిత్యపు విలువలను పెంపొందింపజేయాలి అంటే సాహిత్యపరులు, ఎందరో, ఎందరో, మడిగట్టుకొని ఒక మూల కూర్చోకుండా జనులలో కలిసిపోయి విధి విరామంలేకుండా ఉత్తమ సాహిత్య రీతులనుగురించి వారికి నచ్చజెప్పాలి. జనాన్ని తమలోకూడా తీసుకు వెళ్ళాలి గాని తాము గిట్టుమీదకూర్చుని చూస్తూ ఉంటాము, పిలిచినప్పుడే వస్తాము అంటే, వీరు పిలువరు: వారు రారు.

జానకిరామ్: ఏతేమరి, విచక్షణ విషయంలో ప్రాజ్ఞులనతగినవారు అందరూ సాహిత్య రీతులలోని హెచ్చుతగ్గులను గురించి ఏకాభిప్రాయంతో ఉంటారా?

రాజమన్నార్: ఎందుకుంటారు? ఉండరు. కాని, ఒకమోస్తరు ఉచ్చస్థితిని అందుకున్న సాహిత్యాన్ని గురించి అంతటి భేదాభిప్రాయానికి అవకాశము ఉంటుంది అనుకోను నేను. వ్యక్తిగతమైన కొన్ని పక్షపాతపు దృక్పథాలు ఉన్నా, సగటున ఉత్తమ సాహిత్యము ఎప్పుడూ ఒకస్థాయిని సాహిత్య పరులు ఆమోదిస్తూనే ఉంటారు. కొన్ని రచనలను గురించి మాత్రము, తాత్కాలికంగా వానిలోని విలువ వెంటనే కనుపించక పోవచ్చు. కాని, రోజులు గడచినకొద్దీ వాని గొప్పతనము ప్రస్ఫుటముగాక తప్పదు. ఇంకో విషయం—కొన్ని గొప్పరచనల పూర్తి విలువను గురించి ఒక మోస్తరు అభిరుచున్నా కావాలి. ఆ అభిరుచిను, పొందినవారు ఆ రచనలోని గొప్పతనాన్ని ఇక్కట్టే వ్యక్తం చెయ్యకలరు మనకు. ఇక్కడ ఇంకో విషయం గమనించాలి మనము. సాహిత్యంలో హెచ్చుతగ్గులను విమర్శించడానికి, ఒక అర్హత ఉండాలి. భౌతిక శాస్త్రముగురించి చర్చించడానికి శాస్త్రములో ఆరితేరినవారే పనికివస్తారు. అలాగే న్యాయశాస్త్రమూను. సాహిత్యవిషయాలూ,కళావిషయాలూ వచ్చేసరికి ప్రతివారు తమకు విమర్శించే అర్హత ఉన్నది అనుకుంటారు. కొంతఅభిరుచీ అవసరమనితోచదు వారికి. సాహిత్యసృష్టి కళాసృష్టి మలుపుగా వారియెదుట కనిపిస్తూంటాయి కాబట్టి. కనుక తాహతుగల విమర్శకులు తూచి చూచి విలువ కట్టినదే గొప్పగా నిలుస్తుంది. పేలవమైనది, తాత్కాలికంగా ఏవోకొన్ని విశేష కారణాలవలన మన దృష్టిని ఆరికట్టినా స్థూలంగా దానిలో విలువలేకపోతే కాలప్రవాహంలో కొట్టుకు పోవలసినదే.విశిష్టమైన పరీక్షను ఆగి ఎదురునిలను ఒకమెట్టు పైకి తీసుకు వెళ్ళగలిగిన సాహిత్యాన్నే సాహితీపరులు చివరకు ఆదరిస్తారు. ఇక్కట వారి విచక్షణ రాణించినదీ అన్నమాట.

జానకిరామ్: ఇటువంటి విచక్షణను అలవరచుకొకలిగినవారు తమ రసనను అభివృద్ధి చేసుకుంటారన్నమాట. వీరు ఇంచుమించు మనం చదువుకున్న రాజహంసలలా ఉండాలి అన్నమాట. పాలూ, నీరూ కలసి ఉన్నా పాలుమాత్రం త్రాగి ఆనందించే నేర్పును అలవరచుకోవాలన్నమాట.

రాజమన్నార్: మీ రిచ్చిన ఉపమానం మంచిదే గాని, అంత ఎక్కువగా కష్టపడనక్కర లేదనుకుంటాను. మొదట మీరు సూచించినట్లు తగిన అభిరుచి, తగినంత పరిచయమూ ఉంటే ఎప్పటికైనా విచక్షణ రాకమానదు—ఇందుకు ప్రాజ్ఞులు సహవాసము అత్యవసరమని మాత్రము మనం గుర్తించాలి. ఆ విచక్షణ బలమైనదైతే అప్పుడే వివక్షణతోనే వస్తుంది, రసన.

జానకిరామ్: అంతే అనుకుంటాను. ఇంక ఒక్కమాట. సాహిత్యంలో రసన కాలానుగుణంగా మారదంటారా?

రాజమన్నార్: మారకుండా ఉండదనడం అనుభవానికి విరుద్ధం. మార్పు మానవ ప్రకృతికి సహజం. ఆహారపదార్థాల్లో, పోకరీతుల్లో రుచులు మారుతున్నట్లు సాహిత్యంలో కూడా రుచులు మారుతవి... భిన్న సంస్కృతి సంపర్కంవల్ల కొత్త రుచులు అలవడుతవి.

జానకిరామ్: అయితే, రసనకు స్థాయిలేదనా మీ అభిప్రాయం?

రాజమన్నార్: కాదు...ఉత్తమ సాహిత్యానికి, నీరసమైన నీచ సాహిత్యానికీ ఉన్న తారతమ్యం ఎప్పటికీ ఉంటుంది...తీపు తీపే —చేదు చేదే.

జానకిరామ్: నిజం...పురాణాలమీద అభిమానం తగ్గినా తిక్కన కవిత్వంలోని గాంభీర్యం, పోతన్న కవిత్వంలోని మాధుర్యం ఎన్నటికీ శాశ్వతమే...అంటారు.

రాజమన్నార్: అవును...ఇటువంటి శాశ్వతపు విలువల్ని పాటించడమే సాహిత్యంలో రసన....

(ఇటీవల ప్రసారము. ఆల్ ఇండియా రేడియో సౌజన్యముతో ప్రచురణ)

• వారణాసి, జనవరి 28—

మౌని అమావాస్య సందర్భంగా కాశీలో ఈ రోజున లక్షమంది యాత్రికులు పవిత్ర గంగా జలాలలో స్నానాలు చేశారు.

ప్రమాదాలు సంభవించకుండా ప్రతి స్నాన ఘట్టంవద్ద పోలీసు ఏర్పాట్లు చేయబడ్డాయి.

గౌతమ మహర్షిచే ప్రతిష్ఠ కాబడిన వరద వేణుగోపాలస్వామివారి ఆలయ చిత్రం

గోపద క్షేత్రం

శ్రీ పాలకోడేటి రామలింగేశ్వరరావు

శ్లో. రేవా తీరే తపః కుర్యాత్
మరణం జాహ్నవీ తటే
దానం దద్యాత్ కురుక్షేత్రే
గౌతమ్యాం త్రితయం వరం.

అనగా తపస్సుచేసిన రేవానది తీరంబున టపసిన సిద్ధించును. కాశియందు గంగాతీరమున మరణించిన ముక్తి చేకూరును. ధర్మక్షేత్రమగు కురుక్షేత్రమున చేసిన దానము కోటి గుణిత మగును. గౌతమమహర్షి యీ అఖండ గోదావరి ఈ శ్వర వరము న అవతరింపజేసినపుడు ఈశ్వరునివలన పైమూడు వరములను పొందినాడు. రేవాతీరమున చేసిన తపస్సు సిద్ధి, కాశిలో మరణించిన ఫలప్రాప్తి, కురుక్షేత్రమున కావించిన ధర్మఫలము ఈ క్షేత్రమునకు సరిసమపొందియున్నాడు. గోదావరీతీరవాసులెల్లరు ధన్యులు. పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరను నామాంతరముగల గ్రామమున యీ గోపద క్షేత్రము లేక గోష్పదక్షేత్రము వెలసియున్నది. దీని మహత్యము వర్ణింప ఆదిశేషునికైన అలవి కాదని పురాణములు ఘోషించుచుండ నాబోటి అల్పజ్ఞుడు ఎట్లు వర్ణించగలడు? అయినను నేను గ్రంథముల సేకరించినంతవరకు యీ పవిత్ర క్షేత్రమహాత్మ్యము వెల్లడించిన భక్తలోకము క్షేత్రప్రత్యేకవిశిష్టతను గుర్తించెదరనెడి కుతూహలమే నన్ను పురికొల్పినది.

పూర్వము నారదమహర్షి సత్యలోకమునకు వెళ్ళి అప్పుట శతానందుని గాంచి పితామహుని తాను ఒక్క నదీతీరమున గోపాల దివ్యాలయ విరాజితమయిన గోష్పక్షేత్రమును పుణ్యస్థలమును దర్శించితిని గాన దాని మాహాత్మ్యము వెల్లడించుమని, తనను కృతార్థుని చేయుము కోరెనట. అట్లు ప్రార్థించగా ఆ శారదా మనోహరుడు "ఓ నారదా! నీ వడిగిన గోపద క్షేత్ర మాహాత్మ్యము వర్ణింప శతవత్సరంబులయిన చాలవు." కాని, సంగ్రహ రూపంబున తెల్పెదనని ఈ దిగువ విధమున చెప్పెనట.

పూర్వకాలమున కశ్యప, అత్రి, భరద్వాజ, విశ్వామిత్ర, గౌతమ, అగస్త్య, వసిష్ఠ, కౌండిన్య జామదగ్ని,శైభ్య,భార్గవ,కవి,గురు,వ్యాస,పరాశర, మైత్రేయ, కణ్వ, భృగు, అంగీరస ప్రముఖులయిన మునులుయింకొక్కక్షేత్రమున వసియించి తపోనియమములను ఆచరింపుచుండిరి. అంత యీ మహామునులందరు లోక కల్యాణార్థమై ఒక్క పుణ్యనదిని ప్రవహింప పరకట్టేరి. అట్లూహించి వార్లయొక్క విజయిహిమాలి శయనముచే ఒక్క గోవును సవత్సంబుగా సృష్టియించిరి. దానిని గౌతమమునిహోమ సస్యముపై విడిచిరి. ఆ గోవు సస్యమును మేయుచు విచ్చలవిడిగా సంచరించుచుండగా గౌతమ మునిపట్టరాని కోపముతో ఆ గోవును కుశ(దర్భ) యుక్తమై వారించెనట. ఆ మాయ గోవు దర్భ గడ్డితో వారించినమాత్రమున మృతిచెందెను. అంత ఆగోవు శరీరమునుండి చూచువారలకు అద్భుతము తోచునట్లు ఒక్క దివ్య తేజస్సు వెడలి పూర్ణ బింబమున గలసెను. దానిని చూచి గౌతమ మహర్షి భయ విస్మయములు చెంది గోవును వధించిన పాపమునకు మిక్కిలి విచారించి, దైన్యముతో మునులందరికి వృత్తాంతము తెల్పెను. మునులతో యీ పాప పరిహారమునకు మార్గము తెలుపుమనెను. అంతట అందరి మునిగణము అనుమతిని వహిస్తూ మహర్షి గౌతమముని ఈశ్వరుని జటాజూటమున నివసించెడి గంగ యీ గోవుయొక్క కళేబరముపై ప్రవహింపచేసి యీ తీరమున గోపాలమూర్తిని ప్రతిష్ఠచేసిన పాపరాశి వినాశ మగునని తెలిపెను. అంతట గౌతముడు ఉత్తరాభిముఖుడై చని చని తపోధనశ్రీయుమానముయిన త్ర్యంబకమను పుణ్యక్షేత్రమునకు వచ్చి అప్పుట ఆదివసించి ఈశ్వరుని గూర్చి ఉగ్రతపం బొనర్చెను. అంతట గౌతముని తపస్సుకు మెచ్చి ఈశ్వరుడు సాక్షాత్కరించి నీ ఇష్టమువచ్చిన వరములు వేడుకొనుమనెను. అంత గౌతముడు ఈశ్వరుని జటాంతర్గతయగు గంగ ఒసగి తనచే హతమయిన గోవుపై ప్రవహింపచేసి తన్ను పాపదూరునిగా చేయుమని ప్రార్థించెను. అట్లు పన్నగాభరణుడు వరంబు లొసగి అంతర్ధానుడయ్యెను. అంతట గౌతముడు తన నిజమందిరముగూర్చి వెడలుచుండగా గంగ శివునిజటాజూటమునుంచి వెల్లువలై వెనువెంటనే ఏతెంచెనట. అట్లు ఆ నది బహుదేశములు దాటుచు గోవుయొక్క మృతకళేబరముపై ప్రవహించెను. అంతట దేవతలు పుష్పవృష్టి గురిపించిరి. గౌతమ మహర్షి భాగ్యము గురించి మునులందరూ పొగడిరి. ఆనంద పరవశుడైన గౌతమముని కోరి కశ్యప, అత్రి భరద్వాజ విశ్వామిత్ర వశిష్ఠ గస్త్య కౌండిన్యాది మహామునులు ఆ మహానదిని సప్తఖండంబులుగా చీల్చి తమ తమ నామధేయములతో గానిపోయి సాగరమున కలిపి కృతార్థులైరి.

ఆ వెనువెంటనే గౌతమ మహర్షి ఈశ్వరాదేశానుసారము అప్పుట శ్రీకృష్ణుని గూర్చి తపము చేయగా ఆ భక్తవత్సలుడు గౌతమునితపస్సుకు మెచ్చి రుక్మిణీ సత్యభామా సమేతుడునూ గోపాల విద్యాపతితో గౌతమ మహర్షికి సాక్షాత్కరించెను. అంతట గౌతముడు "ఓ దేవా! యీ నదీతీరమున నాచే ప్రతిష్ఠింపబడి నన్ను కృతార్థుని చేయుము"మని వేడుకొనెను. ఆ వాసుదేవుడు "గౌతమా! నీవు కోరిన తెరంగున అర్చారూపసరిగ్రహుండనై ఆ చంద్రతారార్కముగ వరద గోపాలుండును నామముతో నే నిప్పటనే వసియించి కలకాలము వైఖానస ఆగమ నీ గోత్రజులచే పూజింపబడెదనని ఆనతిచ్చెను." మరియు గోపదాంకితమయిన స్థలము అప్పటినుంచి గోపదక్షేత్రమనిన్నీ,గౌతమ మహర్షిచే గంగ భూమండలమునకు తేబడుటచే గౌతమి అనియు, గోదావరి అనియు, పుణ్య నామములచే విఖ్యాతి నొందునని విష్ణువు ఆనతిచ్చి అంతర్ధానమొందెను. మరియు ఈ పవిత్ర గోపద క్షేత్రమున యీ అఖండ గోదావరి స్నానమొనర్చి వరదవేణుగోపాలస్వామిని అర్చించువారలకు సర్వ ఐశ్వర్యములు ప్రసాదించి స్వర్గస్థ్యేయు మరాపాన గురునారీగమన బ్రహ్మహత్యాది మహాదురితములన్నింటిని హరియించి తుదిని విష్ణులోకఫలప్రాప్తి ఒసంగెదనని పురుషోత్తముడు ఆనతిచ్చెను. అంత ఆ గౌతమ మహర్షి అతి ఆనందమున ఆ వరద గోపాలమూర్తిని వైఖానస ఆగమోక్త ప్రకారముగ నిఖిల మునీంద్ర సహాయమున శుచి ప్రదేశమున ప్రతిష్ఠ గావించి దివ్య ఉదకముచే స్వామిని అభిషిక్తుని కావించెను.

ఈ పుణ్య స్థలమున గోవుయొక్క పాదచిహ్నములు ఎప్పుడు గోపాదములు అగుపడుచుండును. ఈనాటికి యీపవిత్ర స్థలమునరలపు.గోపురాంబ (కొవ్వూరమ్మ) అను నామములో అంచితాదేవి బాగ భక్తులను అనుగ్రహించుచు వెలసియున్నది. ఈ విధమున బ్రహ్మ గోపదక్షేత్ర మహత్యము నారద మహర్షికి తెలిపెనని స్కాందపురాణమున కలదు.

శ్రీ మదనగోపాల భక్తులు పూజ్యులయిన శ్రీమాన్ గోష్ఠం శ్రీ రంగాచార్యులుగారు తాళ్ళపూడి వాస్తవ్యులు యీ క్షేత్రమును యీ దిగువపద్యమున చక్కగా కీర్తించినారు:—

తే. గీ. గోపద క్షేత్రమందున గాపురంబు
గౌతమీ దివ్యతోయాన గాహనంబు
ఋద్ధిని వరద గోపాలుని దర్శనంబు
దురితదూరులకేగాని దుర్లభంబు.

అని బ్రహ్మ నారదునకు తెల్పిన వాక్యములు వారి చక్కటికవితా ధోరణిని వర్ణించియున్నారు. ఇట్టి మహాగోపద క్షేత్రము (కొవ్వూరు) అని ప్రస్తుతము పిలవబడే గ్రామమున వుండియున్నది. ఈ వరద వేణుగోపాలస్వామి గుడియందు చూడదగును. ఇంకను యీ క్షేత్రమున శ్రీ చౌడేశ్వర సుప్రసిద్ధ ఆలయము చోళ మహారాజులనాటి ప్రతిష్ఠ జరిగిన దివ్య ఆలయమున్నూ, గోపద క్షేత్రమున శివపూజాధురంధర శ్రీ తిరుమలయ్యగారిచే సంస్థాపించబడిన ఈశ్వరాలయము, వాటికి చేర్చి పెక్కు ఆలయములు, బ్రహ్మంగారి ఆలయము, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయము కలవు. మరిన్నీ యీ దివ్య క్షేత్రమున అవతారమూర్తి అయిన శ్రీ చైతన్య మహాప్రభువు అప్పటి గవర్నరు రాయి రామానందును కల్సుకున్న దివ్య క్షేత్రమగుటచే శ్రీ చైతన్య మహాప్రభువుయొక్క పాద చిహ్నాలు ప్రతిష్ఠింపబడిన శ్రీ రామానంద గౌడీయ మఠము వెలసియున్నది. మరిన్నీ వరద వేణుగోపాలస్వామి చెంతనే సామీప్యమున శ్రీ జగద్గురు శంకరాచార్య సాంప్రదాయ మఠము యిచ్చట క్షేత్రము సందర్శింపు సాధువులకు ఆలవాలమై వెలయుచున్నది.

వర్తమానయుగమున యీ క్షేత్రమునను తమ భారతదేశ పర్యటనలో మా గురుపుంగవులు అపరశంకరులయిన మహామండలేశ్వర శ్రీ శివానంద మహర్షి హిమాలయమునుంచి ప్రత్యేకముగా విచ్చేసి పెక్కుమందిని తరింపచేసిరి. మరిన్నీ అవతారమూర్తిగా పెక్కు బుధులచే కొనియాడబడి శ్రీ సాయిబాబా, హజరత్ బాబా జాన్, టాజుద్దీన్ బాబా, నారాయణ మహరాజ్, ఉపాసినీ మహరాజ్ ఆదిగాగల ఏంసద్గురువులచే ఆదిపురుషునిగా కొనియాడబడిన శ్రీ అవతార్ మెహెర్ బాబావారు రెండుపర్యాయములు యీ గోపదక్షేత్రము యీ వర్తమాన అవతారమున కూడా సందర్శించి పునీతముచేసిన యీ దివ్యస్థలిని శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ నిర్మాణము చరిత్రాత్మకముగా త్వరలో జరుగగలదై యున్నది. ఇట్టి దివ్యక్షేత్రమునకు అవతలి ఒడ్డున కోటిలింగ మహాక్షేత్రము శ్రీ మార్కండేయ ఆలయము గలదు. కాశీనుంచి గంగ తెచ్చిన భక్తులెల్లరు కోటిలింగ క్షేత్రము, గోపద క్షేత్రము సందర్శించెదరు. ఈ క్షేత్ర రాజమునుండియే యీ కొవ్వూరు పురమునుంచి ఆపతిదూరములో పట్టిసీమ మహాక్షేత్రము కలదు. ఈ క్షేత్రమున వేద విద్య జరుపు ఆంధ్ర గీర్వాణ విద్యా పీఠము వెలసి యున్నది.

ఇట్టి మహాక్షేత్రము భక్తులు మాహాత్మ్యము గుర్తించి తరించెదరనిన్నీ భక్తులకు లక్షలాది యాత్రికులకు వలయు సౌకర్యములు యీ క్షేత్రమున మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారు పూనుకొనెదరని విశదీకరించి ప్రార్థించుచున్నాను.

సాహితీ రంగానికి అంకితమైన శాస్త్రజ్ఞులు

శ్రీ గొల్లపూడి మారుతీరావు

సాహిత్య అభిలాషతో ఇతర జీవిత లక్ష్యాల్ని, సంతోషాలను, భౌతిక చింతలను వదులుకోవడం చాలా మందికి అసాధ్యం. అయినా ప్రపంచంలో అలాంటి వారు లేకపోలేదు. వారిలో ఒకరిద్దరినైనా స్మరించుకోవడం సాహిత్యంకోసం వదులుకున్నారు. ప్రముఖ గాలాపంది ఈ తరహా త్యాగాలు చేస్తూ వచ్చారు. మనతరంలో ఎక్కువ కాదు. ఉదాహరణకు డాక్టర్ ఏ. జె. క్రోనిన్, సోమర్‌సెట్ మామ్ ఈ కోవకు చెందుతారు.

జీవిత పరమావధిగా, లక్ష్యంగా ఎన్నుకొని శాస్త్రీయ కృషి జరిపిన ఆయా మార్గాలను వదిలి మరొక త్రోవ పట్టగలగడానికి కారణమేమిటా అని చాలామంది మనస్తత్వ శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరిపారు. కాని సృష్టి విచిత్రమది ఎవ్వరికీ అంతుచిక్కకపోవడం ఆశ్చర్యం. వైద్యశాస్త్రం చదివిన వ్యక్తి కవి అవుతాడు. కవి చిత్రకారుడు అవుతాడు. సంగీత నిపుణుడు సంగీత శాస్త్రజ్ఞుడు అవుతాడు. వీటికి వేటికీ వివరణలు లేవు. అన్యోన్యమైన ప్రేరణతో ప్రపంచం అలా ముందుకు పోతూనే వుంటుంది.

వైద్యులు రచయితలు

మానవుడి శారీరక, భౌతిక దుఃఖాలకు, రోషాలకు పరిష్కారాన్ని ఆలోచించే, వారి రోగాలపై బతికేకంటే, వారి సౌహార్దంతో,వారి భావనా పటిమకు దోహదం చేసి, తాత్విక శక్తులను ప్రేరేపించడమన్నదే బహుశా వారి లక్ష్యమై వుంటుంది. మహత్తర మతనువార్తను సృష్టించగల సెంట్‌లూక్‌ను గుర్తుతెచ్చుకుంటే వారి చిరంతన లక్ష్యం మనల్ని విస్మయుల్ని చేస్తుంది. ఎంత ఉదాత్తమైన కుశలురు, జ్ఞానులు కాకపోతే కొన్ని శతాబ్దాలకు పాలించగల రచనను చేసి వుంటాడాయన ! ఆశ్చర్యమేమిటంటే ఆయన మొదట భౌతిక శాస్త్రవేత్త !

'ఎపోస్టిల్ కార్యకలాపాలు' అన్న గ్రంథం కూడా వ్రాశాడాయన.

ఏ మ్యాటర్స్‌మెంట్ చూస్తే సెంట్‌లూకా భౌతిక శాస్త్రవేత్తని బుజువవుతుంది. కొన్ని చోట్ల రోగాల విషయమై అతను విపులీకరించిన తీరునుబట్టి సమర్థుడయిన శాస్త్రవేత్తగా కూడా గుర్తించగలం. మరొక విషయం. ఆయన చిత్రకారుడు కూడాను !

బైబిలు అంతటిలోనూ లూకసువార్త ఇతివృత్తం దృష్ట్యా సాహిత్య దృష్ట్యా చూస్తే ప్రత్యేకమైన స్థాయి కలిగివుంటుంది.

ఒక వ్యక్తి అన్నివిధాలా పరిపూర్ణుడైతేనే తప్ప సాహిత్యరంగంలో పరాకాష్ఠ పొందలేడు.

ఇందుకు సెంట్‌లూక్ జవాబు:

లూకసువార్త సుమారు అన్ని ప్రపంచ భాషల్లోనూ అనువదించబడింది. అన్ని దేశాల్లో, ఖండాల్లో అతనూ, అతని సువార్త కీర్తినార్జించుకున్నాయి.

నిరామయం, అనంతమయిన ప్రపంచం మట్టున్న అరవై తరాలుగా అతని కీర్తి వర్ధిల్లింది.

బాధక విత్వానికి పర్యాయపదం

పై వాక్యం సర్వవిధాలా నిజం! తనకీ, ప్రపంచానికీ సామరస్యం కుదిరేదాకా కవి లోపల అంతర్ బహిర్ యుద్ధరావమే ... అంటాడు చలం.

ఉదాహరణకు ప్రఖ్యాత గేయ రచయిత ఫ్రాన్సిస్ థాంప్సన్‌ను తీసుకుందాం. తనకు కావలసిన వాతావరణం చిన్నతనంనుంచీ తనకు లభ్యం కాలేదు. జీవితానికి అదో పెద్ద ఎత్తిడి తనకు కావలసినది. జీవితంనుంచి పొందలేనంత విషాదం మరొకటి ఉండదు.

థాంప్సన్ తండ్రి డాక్టరు. కొడుకు కూడా డాక్టరు కావాలని ఆయన అభిలాష, ఆశయం కూడాను. అందుకే మొదటు వానినా, ప్రయోగశాలల వాతావరణ కొడుకుని ఒప్పించలేక పోయాయి. మూడుసార్లు పరాజయంపొందేడు థాంప్సన్. అప్పుడతన్ని వెడుకొంటుదు అందుకు పలువురు యోచించాడు. అయితే బరువు వేదిస్తుంటే ఎప్పుడు, బజార్లో కూడుకొనేది కాదు అదృష్టం. అందుకే అతి నికృష్టమైన జీవితంలో పెనుగులాడి జోళ్ళ షాపులో పనివాడుగా చేరాడు. తైపో పరాతుడతడు.

రోగం ఆకురించివ్యాధి గ్రస్తుడవడంతో జవసత్త్వాలు క్షీణించి నీరసించిపోయేడు. ఆకాలంలోనే అతనికి నల్లమందు అలవాటయింది. ఈనిరాశల, నిస్పృహల మధ్య నిర్లిప్తుడై జీవితంలో మొదటి సారిగా కలంపట్టాడు థాంప్సన్. పద్యం ఎత్తుకున్నాడు. అయితే క్షణికమైన అసంకల్పిత ప్రోద్బలం తప్పిస్తే రచన సాగించవలనే ఆలోచన ఆయనకు ఏకోశానాలేదు. వ్రాశాడు మొదటి పద్యాన్ని. బాధ అక్షరాలుగా రూపొంది, కత్తులూ, మంటలూ అయి ఉద్వేగం, ఉద్రేకం పైకి చిమ్మింది.

ఆ రచన మందులషాపులోనే పనిలేని పోయాడాయన. ప్రఖ్యాత రచయిత శ్రీ విల్‌ఫ్రెడ్ మేనల్ దానిని చూడడం తటస్థించింది. వెంటనే ఆ రచన విశిష్టతను గుర్తించి రచయితని వెదికి పట్టుకున్నాడాయన.

మంచి ఎన్నటికీ దాగదు. థాంప్సన్‌లోని ప్రజ్ఞ గుర్తింపబడింది.

విల్‌ఫ్రెడ్, ఆయన భార్య ఆయనను కలుసుకోడానికి వెళ్ళి కృంగి కృశించిన రోగిని చూసి విస్తుపోయారు. వెంటనే ఆయన్ని ఆసుపత్రిలో చేర్చారు. ఈ సౌహార్దుల దయాదాక్షిణ్యాలు థాంప్సన్ జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి. ఎన్నడూ ఆదరణ ఎరుగని అతని హృదయం నవనవోన్మేషమై పుష్పించింది. మూడు పువ్వులూ—ఆరు కాయలూ అయింది అతని బ్రతుకు. 1893 లో అతని రచనల మొదటి గ్రంథం వెలువడింది. థాంప్సన్ ప్రశంసలకూ, కీర్తికీ అది నాంది.

"స్వర్గద్వారం దగ్గర జాగిలం"అనే ఆయన రచన ప్రపంచ సాహిత్యంలో స్థానం సంపాదించుకుంది.

ఇక "హంఫెరీ క్లింకర్", "పెరిగ్రీన్ పికెల్" అనే రచనలు ప్రతి విద్యార్థికీ పరిచయాలు. వాటి రచయిత టోబియస్ జార్జి స్మాలెట్ కూడా వైద్య శాస్త్రజ్ఞుడే.

ఎందరి కృషి సమైక్యమైనా సాహిత్య రంగానికి యింకా కొరత ఉంటూనే వుంటుంది. సాహిత్యం మహా సముద్రం. వ్యక్తిగత కృషి ఫలితాలు వాన చినుకులు.

18 ఏళ్ళ స్మాలెట్ "రెజిసైడ్" అనే విషాదనాటకాన్ని తీసుకుని లండన్ నుంచి స్కాట్లెండ్‌కు బయలుదేరాడు. గారిక్ థియేటర్ ఆ నాటకాన్ని తిరస్కరించింది.

అప్పుడిక స్మాలెట్ నిస్పృహతో ఒక వైద్యుని నక్షల పేట కార్యక్రమంలో సహాయకుడుగా చేరాడు. సిటిమీద బోటులో ప్రయాణం సాగించి వేట జరపడం కార్యక్రమం. అంతా అపాయం, ఆందోళన. ఆ విధంగా స్మాలెట్ ఉత్తర అమెరికా నుంచి "వెస్ట్ఇండీస్" పయనించి జీవితంలో రెండో అధ్యాయంలో కాలు పెట్టాడు.

ఆరోజులోనే అతనికి వివాహం జరిగింది. లండన్ తిరిగివచ్చి ఇటు వైద్యంలోనూ, అటు సాహిత్యంలోనూ కృషి సాగించాడు. కాని క్రమేణా ఆ విద్యలలో విసుగు కలిగి, సాహిత్యరంగంలో ఉత్సుకత ఇనుమడించి రోగుల బారి నుంచి బయట పడ్డాడు. సాహిత్యం, కళాత్మకమైన కృషీ— అవి ఆయన అప్పటి లక్ష్యాలు.

జీవిత చిత్రణా నిపుణుడు, వ్యాస రచయిత శామ్యూల్ స్మైల్స్ హేడింగ్టన్‌లో కొన్ని సంవత్సరాలు వైద్యవృత్తి నెరపి, తర్వాత లీడ్స్‌కు రావడంతో ఆ పని విరమించి "లీడ్స్ టైమ్స్"కు సంపాదకుడుగా చేరాడు!

ఇక పోతే, వైద్యవృత్తి నుంచి రచనా వ్యాసంగానికి బదిలీ అయిన విజ్ఞుల విషయంలో ముఖ్యంగా మరొక ప్రఖ్యాత వ్యక్తిని చెప్పాల్సి వుంది. శాస్త్రవేత్తగా జీవితంలో అడుగుపెట్టి, విశ్వవిఖ్యాత రచయితగా పేరు పొందిన రచయిత షెర్లాక్ హోమ్స్ "సృష్టించిన ఆర్థర్ కోనన్‌డాయల్. డాక్టర్ వృత్తిలో వుంటూనే 1891 ప్రాంతంలో రచించిన ఆయన గ్రంథాలు పెద్ద. చిన్నా తారతమ్యం లేకుండా యిప్పటికీ అందరినీ ఆకర్షిస్తూనే ఉన్నవి. కోనన్‌డాయల్‌కు ఎక్కువకీర్తి ఉన్నదా, షెర్లాక్ హోమ్స్‌కు ఎక్కువకీర్తి ఉన్నదా అన్న ప్రశ్నకు జవాబు దొరకదు. షెర్లాక్‌హోమ్సు లాంటి పాత్ర ప్రపంచ సాహిత్యంలో అరుదు.

స్థిమితంగా, నిర్లిప్తంగా, స్థాణువుగా ఉంటూ బహుముఖ ప్రజ్ఞను చూపే దీర్ఘకాలిగా షెర్లాక్ హోమ్సును తయారుచేసి మొదటిసారిగా 'ఎ స్టడీ ఆఫ్ స్కార్లెట్'లో ప్రపంచానికిచూపాడు డాయల్. అక్కడితో అతని కీర్తి దిగంతాలు దాటి 1893లో "షెర్లాక్ హోమ్స్ సాహస కృత్యాలు" 1895 లో "షెర్లాక్‌హోమ్స్ పునరాగమనం"తో పరాకాష్ఠ నందుకొంది."

సాహిత్య రంగంలో అతని కృషి, సాధన ముందు శాస్త్రవేత్తగా ఆయన్ని ప్రపంచం మరచి పోయింది.— షెర్లాక్ హోమ్స్ కృష్టికర్తగానే ఆయన ప్రపంచానికి పరిచితుడు.

ఆస్ట్రేలియా రచయిత డాక్టర్ రాబర్ట్ బ్రిడ్జెస్ 1882 వరకూ భౌతికశాస్త్ర పరిశోధకునిగా సేవచేశారు. 38 వ యేట రచన ప్రారంభించి మంచి ఫలితాలు సాధించారు. అతని చిన్న ఖండికలు చదివితే "ఈ శాస్త్రాన్ని జీర్ణించుకుంటుంది. శాస్త్రానికి అవతలిగట్టు కవి విజ్ఞుడు కవిని సాధారణంగాకాకుండా ఉద్వేగపూరితం, ఉద్దేశపూరితం చేయగలదు" అని విన్నది.

"అందం ఆత్మకథ" అనే పేరుతో 1930లో ఆతను రచించిన చివరి పద్య రచనలో శాస్త్రవు పోకడలు,,సంప్రదాయపు నడకలు తోసి సాహిత్యవిమర్శలో కూడా అతనికి పేరు తెచ్చి పెట్టింది.

ఉత్తమ నవల ఉగ్గవు రాబర్ట్ చరిత్ర లక్ష్యం కాని బ్రిటన్ వైద్య చరిత్రలో డాక్టర్ ఏక్సెల్ ముందే మైళ్లు రాయని 1929 లో పోతాడు. అతని 1929లో వ్రాసిన ఉత్తమ అక్టోబరు 1931 నాటికి 2 లక్షల కాపీలు అమ్ముడుపోయింది.

జీవితం బహు చిత్రమైంది. ముఖ్యంగా రచయిత జీవితం. వైద్యవృత్తి అన్న మాటేమిటి? ఆ ఆవేశం, ఆవేశంగల ఏ వ్యక్తయినా జీవితంలో ఏదో ఒక క్షణంలో యిటు మారిపోతాడు. ప్రపంచం ఎందరో రచయితల్ని మలచింది. ఇంకా మలచుతూనే వుంటుంది.

సంగీత విద్వాంసుడు, సారంగి వాద్యప్రవీణుడు కీ. శే. ప్రథమ సత్యనారాయణ

మనస్సు
పాదులోనుంచి తప్పితే
ఉన్మాదం అవుతుంది

*వింత వేషం, వింత అలవాట్లు
*పిచ్చిగా చూడడం
*చింత, విచారం
*జ్ఞాపకశక్తి నశించుట
*భయోమయపు ఆలోచన
*ఆత్మనిగ్రహ రాహిత్యం
*భ్రాంతి, మతి విభ్రమం
ఇవన్నీ ఉన్మాద లక్షణాలు
వాటిని ప్రారంభంలోనే
అంతమొందించండి
ప్రయముగా గాని పోస్టుద్వారా
గాని వీరిని సంప్రదించండి



కవిరాజ్
పండిత్
దుర్గాదత్తశర్మ,
వైద్యవాచస్పతి

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City (India).
67.



చంద్రికా
(ఔషధీకృతము అండ్)
ఇది అందవికారంగా ఉన్నవారికి
అయితే చర్మాన్ని మృదువుగానుంచి నానా రంగులు, పొక్కు మొదలైన చర్మవ్యాధులనుండి కాపాడును. క్రమంతప్పకుండా తుంటే, టాయిలెట్ సబ్బుగాను, ఔషధపు సబ్బుగాను, చంద్రికాని వీరు గ్రహిస్తారు.
చద ఎంత చక్కగా ఉపయోగ్యాలన్నిటిలోనూ ... పొందవలసినవాలు ఉచితంగా మేము పంపుతాము
అమృతాంజనం

కుటుంబ నియంత్రణం

పొరాజుకి సీతారాళ్ళు లోతులు తీస్తూ మిత్రత్రయం గాంధీ పార్కులోకి కాలెట్టే సరికి టవర్ క్లాక్ టకీమని ఆరుగంటలు కొట్టింది. నిదానంగా చూసేసరికి మైదానం అంతా జాదావుడిగా అవుపించింది. అందమైన రంగుల పొస్టర్లు అంటించబడి వేదిక సుందరంగా వుంది. అది టికి కాని వారికి మతికిరాలేదు ఆరోజు డిసెంబరు 18వ తేదీ అని. 'తల్లుల ఆరోగ్యంకోసం తక్కువ పిల్లలు, కుటుంబ నియంత్రణం — సాఫీ సంసారం'.... నినాదాలు చూస్తూ 'తక్కువ సాహసం — ఎక్కువ సౌకర్యం' అని వేళాకోళంచేశాడు వెంగళ్రాయుడు.

శాడు స్పీకరు నుండి వినవస్తున్న సంగీత ప్రవంతి ఆగిపోయింది. సభా ప్రారంభ సంరంభం ఆరంభమయింది. సభాధ్యక్షులు, ప్రధానోపన్యాసకులు వేదికను అలంకరించారు. ఒకరికి అరడజను, మరొకరికి తొమ్మందుగురు పిల్లలు. అందరకూ ఆశ్చర్యంగానే వున్నది వీరిని మేలా ఆహ్వానించారు అని. స్వాగతోపన్యాసం స్వాదరాక్షులతో చలోక్తులతో సాగిపోయింది. అధ్యక్షులో ఆవేశములు పొందిన స్త్రీ పురుషుల సంఖ్య, సమాచారం తెలుసుకొన్న వ్యక్తుల సంఖ్య చెబుతూ వీళ్ళ సంఖ్య దినదినాభివృద్ధి చెందుతూన్న జన సంఖ్యలోపాటు పెరిగిపోవాలని ఆకాంక్షిస్తూ ఆపేసాయుల్కాన్యసంఘావక్కులు.మన ఆహారోత్పత్తి తగ్గుతున్నది. మనుష్యుల ఉత్పత్తి

శ్రీ పి. వి. యల్. నరసింహారావు

పెరుగుతున్నది. ఇది ప్రమాదకరం. అందరూ కుటుంబ నియంత్రణం నేర్చుకోండి' అంటూ ముగించాడు అధ్యక్షుడు. తర్వాత కుటుంబ నియంత్రణాన్ని గురించిన చలన చిత్రము, విచిత్ర వేషధారణలు, నాటికలు ప్రదర్శింపబడ్డాయి.

కుటుంబ నియంత్రణ దినోత్సవం అయిపోయింది. మిత్రత్రయం బైటపడ్డారు. వెంగళ్రాయుడు ... నవ్వుతూవున్నాడు. "ఏమి ... నవ్వుతున్నా" పలన్నాడు ... "అదేమీ, మా మిత్రుడు ఒక ... గేండ్లు అదియిది ... అయిదవయేడు ఏమి అజాగ్రత్త వద్దాడో టపీమని కవలలు తయారయ్యారు గుండె ఆగిపోయేటట్టు. అలాటప్పుడు యీ దినోత్సవాలు యెందుకా అని ఆలోచిస్తున్నా" అని జవాబు ఇచ్చాడు వెంగళ్రాయుడు. "ఛీ, ఛీ. అంతేనా ? ఇది వినలేదేమిటి ? జబల్పూర్ దగ్గర బగ్రాత్ గ్రామంలో ఒక యిల్లాలు పంచపాండవులను ఒకేసారి ప్రసవించిందట. జారిపోయుంటావు ?'' అన్నాడు సుబ్బారాయుడు. "జబల్పూర్‌దాకా ఎందుకు బ్రదర్ ? రాజమండ్రి దగ్గర కోరుకొండలో మరొక ఆవిడ ఒకేసారి త్రిమూర్తులను కన్నదట'' అంటూ చతురోక్తి పొడాడు నారాయుడు. "అదే బ్రదర్. మన జవాబ్ అలాగా ఆర్డమెటిక్ ప్రోగ్రెషన్లో ప్రొగ్రెసు అవుతున్నది కాబట్టే ముఖ్యంగా మనలాంటి మధ్య తరగతి మానవులను కుటుంబ నియంత్రణం అనుష్ఠించమని వాళ్ళ ప్రబోధించింది''అని టూకీగా సారాంశం వివరించాడు సుబ్బారాయుడు.

వెంగళ్రాయుడు వైపు చూస్తూ ... రావటంతో మిత్రత్రయం ... తోవన వాళ్ళు వెళ్ళిపోయారు. ... వచ్చిన మనస్తాప ... కంటికి ... కష్టాన్ని అంతా మరిచి ... వచ్చిరాని వసిడి పలుకులకు మురిసిపోతుంది. కార్యాలయు కార్య మోసి మోసి గడపలోకి అడుగిడుట కాళ్ళ చుట్టుకొనే చిన్నారి చిట్టితండ్రిని చూసి శ్రమ విడిచి విశ్రమిస్తాడు ఇంటి యజమాన్ని. భార్యా భర్తలకు ఒక విధమైన అనుబంధం విడ్డడు. అందువల్లనే పిల్లలు లేని ఇల్లు పల్లెకాడని అన్నది మనపూర్వీకులు. అయితే ప్రతిదానికి మితి అనేది ఆవశ్యకం. కుచేలుడికి కృష్ణుడు సాయం చేశాడు ఇప్పుడు ఒకరికొకరు యెవరూ సాయం చేయరు. పిల్లలు కొల్లలు పెరుగుతే కొండొకచో కొండంత కష్టం ఆగుముందును. అన్నివేళలా తల్లుల ఆరోగ్యం ...ను. గత పదియేండ్లలో మన జనాభా ... పెరిగింది. తృతీయ ప్రణాళికా పాలుకు మూరు లక్షలు పెరుగు ... లాహించలేని స్థానం, తిండి ... యీ పరిసి ఎల్లను

కొన్నిరోజులు గర్భధారణకు అనుకూలమైనవి విభజింపబడినవి. గర్భధారణకు వీలులేని రోజులనే క్షేమకాలం (సేఫ్‌పీరియడ్) అని అంటారు. 'భావ ప్రకాశిక' అనే ప్రాచీన భారతీయ వైద్య గ్రంథంలో స్త్రీ బహిష్టు అయిన మొదటిరోజునుండి పదహారవ రోజువరకు గర్భధారణకు అనుకూలమైన రోజులు అని చెప్పబడి వున్నది. డాక్టర్ స్టోన్ అనే అమెరికన్ శాస్త్రజ్ఞుడు బహిష్టు అయిన మొదటి పదిరోజులు తుది పది దినాలు కూడా క్షేమ కాలమేనని నిర్ణయించాడు. ఆగినో (జపాన్) నాయిస్ (ఆస్ట్రియా) అనే ఇరువురు శాస్త్రజ్ఞులు విడివిడిగా పరిశోధనలు జరిపి చివరకు ఒకే ఫలితాన్ని కనుగొన్నారు.వారి సిద్ధాంతప్రకారం స్త్రీ బహిష్టు అయిన పన్నెండెవ రోజునుండి పదహేడవ రోజువరకు సంయోగం చేస్తే గర్భధారణ జరుగుతూవుండని తేలింది. అనగా బహిష్టు అయిన నాటినుండి 1 నుండి 11 వరకు, 20 నుండి 30 రోజువరకు క్షేమకాలం అని వారి నిర్ణయం. కాని మొదటి వారం అంత క్షేమంకాదని కొందరు వైద్యుల అభిప్రాయం. ఏదేమైనా, దీంట్లో ఇదమిద్ధమని యెవరూ నిర్ణయించలేరు. ఏకీభావమూ కుదరలేదు. ఈ క్షేమకాలంలో ఎంత క్షేమం వున్నదీ అంత నిర్దిష్టంగా చెప్పలేకపోయినా తదితర పద్ధతులతో కలిపి దీన్ని ఆచరిస్తే కొంత ఫలితం వుండవచ్చు. కొందరు స్త్రీలు పిల్లలకు పాలు ఇచ్చే కాలమంతా క్షేమకాలం'గానే భావిస్తారనీ అది వాస్తవం కాదని డాక్టరు సత్యవతి తన గ్రంథంలో వ్రాసింది. స్త్రీ పురుషులకు అనేకమైన బాహ్య సాధనాలు ఇప్పుడు ప్రచారంలోవున్నాయి. కొన్ని రసాయనిక పదార్థాలు కూడా డాక్టరు వాడమని సలహా యిస్తారు.

నోటితో లోపలకు పుచ్చుకొంటే గర్భధారణ జరగకుండా వుండే మందులు మన ప్రాచీన శాస్త్రాలలో కూడా కొన్ని చెప్పబడివున్నాయి. అందులో ఒకటి — మల్లెచెట్టు వేరును గులాబి పుష్పపు విత్తనాలను సమపాళ్ళలో తీసి కొని పొడిచేసి దానికి నాలుగవవంతు ముత్యపు పొడిని కలిపి స్త్రీ బహిష్టు అయిన మూడు రోజులు మంచినీటితో తీసికొనిన గర్భధారణ జరగదని వున్నది.

ఇవి అన్నీ గాక స్త్రీ పురుషులకు సంతానము కలుగకుండా ఆపరేషన్లు, ఇంజెక్షనులు అనేకం వున్నాయి. మగవారికి చేయు ఆపరేషన్ 'వేసెక్టమీ' ... ఇది సమర్థులైన డాక్టర్లచేత చేయించుకొంటే చాలా ... మన్నాద

రహితమయింది మాదాను. ఓసేమి ... లేదు. ఐయితే, స్త్రీలైనా సంతానాన్ని నిరోధించదలచుకొంటే ... ఆపరేషన్ ఉపయోగిస్తుంది. ఇదివరకు ... అంతగా అంగీకారం ... కలిగిన అర్హత ఇస్తుంది. వారి సంతానాన్ని ... అనుకొనే వారికి ఇది మిగిలిన అన్ని పద్ధతులకన్నా చాలా ఉపయోగమయినది. ఇదేవిధంగా స్త్రీలకు కూడా ఆపరేషన్ వున్నది. ప్రసవించిన ఒకటి రెండురోజులు యీ ఆపరేషన్‌కు చాలా అనుకూలమైన కాలం.

సంతాన నిరోధానికి కొన్ని ఇంజెక్షనులు కూడా కనుగొనబడ్డాయి. ఆదేవిధంగా రేడియం, ——రే ద్వారా కూడా యీ కార్యాన్ని సాధించవచ్చు.

అన్నిటికన్నా ముఖ్యమయింది మున్ముందుగా యీ సంతాన నిరోధపు అవసరాన్ని గురించి విరివిగా ప్రచారం జరగాలి. మనది పల్లెలదేశం. చాలామందికి చదువురాదు. మూఢ ఆచారాలు ప్రబలంగా వున్నాయి. ఈ ఇంజెక్షనులు, ఆపరేషన్లు అందరికీ అందుబాటులో వుండేవి కావు. మన ప్రజల అవసరాలకు అనుగుణ్యమైన చవుక మందును కనిపెట్టేందుకు శాస్త్రజ్ఞులు ప్రయత్నించాలి. పథకాల పురోగతి ఇప్పటికి దేశం మొత్తంమీద 1000 కుటుంబ నియంత్రణ వైద్యశాలలు నెలకొల్పబడ్డాయి. అందులో 691 గ్రామ ప్రాంతాలలోను 309 నగరాలలో వున్నాయి. వర్తమాన సంవత్సరానికి యీ పథకానికి రు. 30 లక్షలు కేటాయింపబడింది. సుమారు 40 లక్షల మందికి కుటుంబ నియంత్రణా పథకాన్ని గురించి సమాచారం అందజేయబడింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో దాదాపు 6 లక్షల మందికి గర్భ నిరోధక ఆపరేషన్లు చేయబడ్డాయి. జనాభా పెరుగుదల సంఘం మీద కలిగించే ఆర్థిక సాంఘిక ప్రభావాన్ని పరిశీలించేందుకు ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులైన డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు గారి అధ్యక్షతన ఒక సలహా సంఘాన్ని ప్రభుత్వం నియమించింది.

అందరికీ అందుబాటులో వుండే సులభోపాయాలు తక్కువ ఖర్చుతో జరిగేవి కనుగొనబడుటే యీ కార్యక్రమం త్వరగా బహుళ ప్రచారాన్ని బొంది విజయవంతం కావచ్చుననే దానికి యేమీ అనుమానం లేదు. ఇప్పుడిప్పుడే దీని ఆవశ్యకత అందరికీ అర్థం అవుతూన్నది. చాలామంది ఆచరణలో పెడుతూన్నారుకూడాను.

శ్రీ భాను ప్రసాద్

రిపబ్లిక్ దినోత్సవ గౌరవ బిరుదుల ప్రదానంలో "పద్మశ్రీ" గౌరవాన్ని పొందిన శ్రీ నూతక్కి భానుప్రసాద్ ఒరిస్సా-కోరాపుట్ జిల్లా, రాయగడలోని శ్రీ ఎన్. రామకృష్ణయ్య రెండవ కుమారులు. శ్రీ ప్రసాద్ ప్రస్తుతం డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఆటమిక్ ఎనర్జీ కమిషన్ ప్రాజెక్టు మేనేజరుగా వున్నారు.

ఇండియా — కెనడా అటామిక్ రియాక్టర్ ట్రాంబేవద్ద ఏర్పాటుచేసేపనిని నిర్వహిస్తున్నారు. మొదటి రియాక్టర్ "అప్సర" ప్రారంభోత్సవం జరిగినప్పుడు డాక్టర్ బాబా శ్రీ ప్రసాద్ పేరును ప్రత్యేకంగా పేర్కొన్నారు. వీరి వయస్సు 31 ఏళ్ళు. అమెరికాలో ఉన్నతవిద్య నభ్యసించారు.



శ్రీశైల శిఖరం —ఫొటో: శ్రీ వి. లోకనాథం

శిల్పకారులు- చేతి వృత్తులు

ప్రాచీనంగా భారతదేశం శిల్పనిపుణులకు నిలయమై పేరుపొందింది. యావత్ ప్రపంచము అనాగరికంగా యున్ననాడు భారతదేశం నాగరికతాయుతమై విదేశాలతో వ్యాపారాలు వగైరా కొనసాగించింది. అంతటి కళా విజ్ఞత, నాగరికతా గరిమకు నిలయమై యున్నది గనుకనే ఆనాడు విదేశీ యాత్రికులను సైతం భారత దేశం ఆకర్షించి వారివారి ప్రశంసలందుకొన్నది.

భారత దేశం అనేకసంస్థానాలుగా యున్ననాడు శిల్పకారులు ప్రత్యేక స్థానం గడించి యుండేవారు. వారికి సంస్థానాధీశుల ఆదరాభిమానాలు అపారంగా యుండేవి. తదనుగుణంగా శిల్పకారులు సంస్థానాధీశులు సర్వతోముఖాభివృద్ధి నాకాంక్షిస్తూ అనుపమాన త్యాగమయ

శ్రీ లక్కోజు వీరాచారి

సేవ చేస్తూ యుండేవారు. తమతమ శిల్పకళానైపుణ్యం వెల్లడించి ప్రదర్శిస్తూ పరిపాలకులను రంజింపచేస్తూ యుండేవారు. వారి స్వార్థ సేవలో జీవితభవిష్యత్తును గురించి ఆలోచనే లేదు. త్యాగమయ జీవితాలలో ప్రభుభక్తి, ప్రజాభ్యుదయాలు, కళారాధనే తప్ప స్వజాతి సంరక్షణము, మభిక్ష మనుగడకు మార్గాలోచనే లేదు. ఇంకను ఆత్మసంతృప్తి లేని శిల్పాలు దేశంనలుమూలలా పోయి దుర్భేద్యమైన అరణ్యాలు, పర్వతాలు మధ్య యే దేవస్థానాలో, పేటికట్టడాలో నిర్మించి తమ తమ జీవిత శేషాలు శిల్పకళకు అంకితం చేసుకున్నారు. ఏనాటి చిహ్నాలుగా వారివారి కళా ఖండాలు మన స్మృతిపథంలో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

ఆనాడు సంస్థానములందు దారు, శిల్పకారులకు కూడా ప్రత్యేక ఆదరాభిమానములుండేవి. వారి ప్రోత్సాహంతో శిల్పకారులు అభిరుచులకనుగుణంగా వస్తుసామగ్రి, సాధనములు అమర్చి పెట్టేవారు. సామాన్య ... సేపట మొదలు నవరత్నఖచితసింహాసనముల ... మకుటములవరకు—జీవిత ... కానవాలైన మాంగల్యము మొదలు ... సుందరాభరణాది ... ప్రణయ చిహ్నముల వరకు— సామాన్య ప్రజా ప్రయోజనమైన కొడవలి, నాగలి మొదలు రణరంగావసరమైన యంత్ర, అస్త్ర, శస్త్రాది రణాయుధాల వరకు తమ తమ కళాప్రాధి ... చూపించి ప్రజా, దేశ క్షేమం, సౌభాగ్యాల కొరకు పాటుపడుతుండేవారు. లోహ శిల్పకారులు కేవలము శిల్పమే కాక సాంకేతికవిద్యయందు గూడ తమ విశిష్టతను గణింపజేసినారు. కుతుబ్‌మినార్ మొదలుగా గల స్తంభములు నేటికిని వారి శిల్పసాంకేతిక ప్రోడిమను చాటుచున్నవి. ఈ రీతిగా తమ ప్రోత్సాహమున్న యావత్ దేశాన్ని యొక్క కళాఖండంగా రూపొందింపజేసిన వేర్వేరులుగా శిల్పకారులు రుజువు పరచుకొనాయి. స్వాతంత్ర్యం సిద్ధించిన ...

కోవలసిన దేశాభ్యుదయకార్యాలు ప్రజాహిత సంస్కరణలదృష్ట్యా ప్రజల జీవిత పరిమాణం యెన్నోరెట్లుగా పెరిగిపోయింది. ప్రజల్లో కొనుగోలు శక్తి సన్నగిల్లింది. వ్యవసాయం, కాయకష్టం వృత్తిగాగల కోట్లాది ప్రజలు తమకు గిట్టుబాటైన ధర, పరిమైన ఆర్జన లేని కారణాన చేతివృత్తులకు, శిల్పపరిశ్రమలకు ప్రజలు ముఖములు కాలేక పోవుచున్నారు. ఇది ఆదునుగా పెట్టుబడిదార్లు పెద్ద పెద్ద కర్మాగారములు, తయారు వస్తువిక్రయశాలలు పెట్టి అధికలాభముల నార్జించుచున్నారు. ఇందువల్ల వృత్తులు కొంతవరకు పరాధీనత చెందుచున్నవి. గత్యంతరములేని శిల్పకారులు జీవనోపాధికై వారి అండదండల చేరి దినానుక్రమంగా కేవలం కూలీలుగా మారిపోవుచున్నారు.

ఇట్టి తరుణంలో మన జాతీయప్రభుత్వం ప్రణాళికలను ప్రవేశపెట్టింది. యావత్తు చేతి వృత్తులవారికి సహకారపద్ధతిపై సహాయపడుతూ వారి వారి ఔన్నత్యానికి దోహదకారిగా నిలిచింది. ఈ విషయమున మన ప్రభుత్వము శ్లాఘనీయమైన దైనను కొద్ది లోపములు లేకపోలేదు. చేతివృత్తుల బోర్డునందు శిల్పకారులకు ప్రాతినిధ్యము లేకపోవుటచే యీ వృత్తులవారి కంతగా ప్రభుత్వంతోడ్పాటు లభించుట లేదు. జీర్ణదేవాలయముల పునరుద్ధరణకు, శిల్పసంపద భద్రతకు, తద్ వృత్తివారి రక్షణకు సలహా లొసంగుటకై రాష్ట్ర ప్రభుత్వం దేవశిల్పాచార్యుని నియమించవలసియున్న వారికోర్కె అలాగేయున్నది. మరియు రజిత, స్వర్ణ శిల్పకారులకు (వెండి, బంగారు పనివారు) యొక్కనా చేటివరకు సహకార పద్ధతిపై ప్రభుత్వసహాయము లభించినట్లు కనబడదు. ఆ ఆలోచనే ప్రభుత్వదృష్టికి యున్నట్లుగ లేదు. ఈవిషయమునపై వృత్తులవారు యొక్కువగా తమతమ అవసరములను ప్రభుత్వదృష్టికి తెచ్చుచూ సహకారసంస్థలు నెలకొల్పుకొని వృత్తికి రక్షణకల్పించుకొనవలసి యున్నది. ఈ విషయమున ప్రభుత్వము కూడ తగు శ్రద్ధ వహించనిచో దుర్భర జీవయాత్ర కొనసాగించుచున్న వీరి పరిస్థితి కడుంగడు శోచనీయముగా పరిణమించును. కాన చేతివృత్తులకు ప్రభుత్వము చూపుచున్న ఆదరాభిమానములు, సహకారము, వెండి, బంగారు వృత్తులవారికి గూడ ఉపకరించిన చనుకూరినగాని యీవృత్తివారికి యుక్కమైమనుగడలేదు. కాన యీవృత్తులవారందరు తమ ఐక్యతను సంఘటితపరుచుకొని ప్రభుత్వమునకు అండదండగా యుంటూ వృత్తికి తగు రక్షణ కల్పించుకొని కాల్రకమమున పూర్వవైభవముము పొందుటకై పరిసాధిగా పని చేయవలసిన అవసరమెంతేని గలదు.

(6 వ కాలం తరువాయి)

గోండ్ల భాషలోని 'తుపాన్ని'నుంచే పుట్టింది.

(9) ముదుర :— పేగు, ముదరలని కూడా అంటారు. ఇదికూడా గోండ్లభాషలోని 'ముదర'నుండి పుట్టింది.

(10) కొద్దినాటు:— పందెం గెట్టుకొని బెరిబెరా బెర్పేటలు.

(11) నిన్ను:— ముఖకర్పూరము.

(12) కన్నెలల్లో:— కొండకు కొండకు మధ్య ... లో జారా పెరిగిన ఎర్రిగడ్డి. మదరల్లో గడ్డి కన్నెలయ్యాకే దిర్పించేనాడు. రాయలసీమ ప్రాంతాలలో వాడుకే.

దేశ సౌరభం-2

మోపూరు జోగుల్ల పదాలు

కడప జిల్లాలో ఇసగూరి దుర్వపోతు—కసువు నూరి బోడిద్దు —వెల్లాల ఆంజనేయులు — గండికోట — దుర్మేల రూడ — కోసినూరు వంగ — ఇల్లూరి ఇల్లాలోండ్లు — పాలూరు కోళ్ళు — రాజోలి కల్లు — పుత్తర్తి — దాండ్లపాటి దేవుడు — గోవిగనూరు కోడిపుంజ — దేవగుడి తలకంటమ్మ — జొన్నారం ముండ — లానవూరి అంజ — పొట్లదుర్తి పాట్లే మొదలైన గ్రామాలు వేటికవి ప్రత్యేకించి ప్రసిద్ధి చెందినవో ఆలాగే మోపూరి జోగుల్లకు నివాసస్థలం. ఈ గ్రామం కమలాపురం తాలూకాకు పడుమైదుమ్మెళ్ళదూరమునందున్నది. చాలా మంది మాటవరుసన ''పోయే! మోపూరి జోగి'' అని అనటం వాడకయుసోయుంది. ఈ గ్రామ నివాసియే క్రీడాభిరామమును రచించిన వల్లభామాత్యుడు. ఇది ఒకరికి నాటికి కొద్దికాలము రాజధానికూడా యుట. ఈ గ్రామంలో ఎందుచేతనో జోగుల్లెక్కువ పిరినిగూర్చిన వింతదనమేమన సాయంకాలమే వేళకు అందరూ ఒకచోట గుమికూడి వారి వారి అభిప్రాయాలను ఒకరి కొకరు చెలిబుచ్చుకొనటం అలవాటు. అప్పై వారిలోనే వారు ఆకే! రేపటిరోజు వేంపల్లె గండి కొల్లగొట్టి గండికోటంతటి దానిని కట్టాలని ఒకరు. ఒరే! అలావద్దు గోల్కొండ నవాబు కావాలంటే పెనుకొండ బాబయ్య గోరిని పెకలించుతేదెస్తా ఆదృష్టవంతుడయ్యే దానికి పిలులేదని మరొకరూ. ఛా! ఛా! ఛా! తిరుపతి గుడికొను నుండే బంగారు గాలిగోపుర్ని చేధించి మోపూరు ఎల్లారమ్మ గుడికి తొడిగించాలని యింకొకరూ గొంతెమ్మ కోరికలు కోరుకోవటం మామూలే. ఏదెట్టున్నా తెల్లవారే వేళకే ఒకరితో మరొకరు చెప్పుకోకుండానే వారి వారి జోలెలు వాళ్ళ పంకనెట్టి ప్రక్క గ్రామాలకు భిక్షాటనకై పరుగెత్తి వెళ్ళిపోవటం సహజం. వారినిగూర్చి వ్రాయటం అంత బాగుండదేమో కాని వారితో సంబంధ బాంధవ్యాలు నెరపుకొని వారిలోనే కలిసి మెలిసి అన్నదమ్ముల మాదిరున్నచో నిత్యజీవితంలో వారు చేసే ఆచార వ్యవహారాలన్ని మనకు పొరక పుల్లంతపోవనే కంటికగుపించును. వీరు అంత తేలికగా యితర జాతులవారి రిని— కులాల వారిని నమ్మేవారు కారు. అసలు ఏమైనా రహస్య విషయాలున్నచో తమ కడుపున పుట్టిన బిడ్డలకే వ్యక్తపరచరు. ఈ మోపూరి జోగుల్లపై చాలామంది రేనాటి ప్రాంతములందలి మునలవ్వలు — తాతలు ప్రొద్దుబోని వేళల్లో పదాలను పాడుకొందురు. వాటిలో ముఖ్యమైనవి కొన్నిటిని మీకు వినిపింతును. ఆడవారు పనిపాటలకు బోలతో పరుండబెట్టి జోల పాడుచుకూ —.

''అక్కారో! మాయక్కారో! జో! జో!
అక్కారో! మాయక్కరో! జో! జో!
మోపూరు జోగుల్లు ముత్యాలు తేగానె
గోపాల కృష్ణుండు గొండారనేర్తారు.
''అక్కారో ''
మోపూరు జోగుల్లు ముద్దుబిలా తేగానె
ముక్కంటి స్వామయా ముద్దాడ వస్తారు.
..అక్కారో ..
మోపూరు జోగుల్లు ముల్లెలాడు తేగానె
సాటిల్ల గణపతే సవరించ నెత్తారు.
..అక్కారో...
మోపూరు జోగుల్లు (1) ముగిడిసే,తేగానె
మనాకట్ల అప్పయ్య ముడిపెట్టుకుంటాడు.
..అక్కారో...

అంటూ ముద్దు ముద్దుగా ఎంతో ఆప్యాయతతో తమ మృదు మధురమైన కంఠస్వరముతెత్తి పాడెదరు. ఇంకనూ మామగారుష్ణ పల్లెటూళ్ళయందలి రైతులు అమనికాల

సేకరణ, పరిశోధన: మల్లెల నారాయణ

ముద్దు వేళకు తమకున్నట్టి పప్పుని పంటపైరు పొలముల కెళ్ళినప్పుడు అక్కడగల చేలగట్లయందు నిలిచి వారు —

''వదినా వదినా మోపూరు జోగి
వదరాకుండా అదుముకోవే!
బొంతాల బొక్కా మోపూరి జోగి
ఇంతవాల బంతిలో వడ్డించబోవే!
చంకా జోలెమోపూరి జోగి
సల్లంగదిర్చి సల్లి విడవే!
జోలెపళ్లెం మోపూరి జోగి
పొరబుద్ధి చేతికివ్వే!
''కుండపోతా వాన కురిపించుతాడే
ఎవరే! ఎవరే!
ఎవరో కాదే మోపూరి జోగే!
మరదల్లే పెళ్ళిళ్ళు మడెగాని చేద్దాడె
ఎవరే! ఎవరే!
ఎవరో కాదే మోపూరి జోగే!
గీలకా బావికి కుచ్చూలు వేత్తాడె
ఎవరే! ఎవరే!
ఎవరో కాదే మోపూరి జోగే!
వేసేనదానికి కొసురరాతాడే
ఎవరే! ఎవరే!
ఎవరో కాదే మోపూరి జోగే!
ఏమిటో కొసిరేది ఎరిగింపరేమె
ఎవరే! ఎవరే!
ఎవరో కాదే మోపూరి జోగే!

అని పరిహాసాలు తెవుల్లకొక ఎగతాలిగా కొంత అపహాస్యకరమైన ధోరణిలో పాడుట విదితమే. వర్షము లేక పైరు ఎండిపోయి పంటలు పండక కరువు సంభవించినరోజుల్లో కొందరు ఆడువారు పాపము నిర్వేష్ణులై కూర్చుండి—

''శ్రీరంగపట్నాము' చేరువె వుందా!
జోగా! హో మోపూరి జోగా
చేరువె ఉంటె చెరువులోని నీళ్ళు
చెరుగూలో పట్టి చెవిసైనా బోయారో! నా
చెవిసైనా బోయారో!
'కాశీక్షేత్రం' కనుమాకటుందా
జోగా! హో మోపూరి జోగా!
కనుమాకటుండె(6) 'కరినా' నీళ్ళు
(7) 'తానిదొప్ప' గట్టి (8) 'తుళ్ళల్లొ'
బోయూరోనా తుళ్ళల్లొ బోయారో!
'మధుర' 'గయా' మడికొదలుందా
జోగా! హో మోపూరి జోగా!
మడికొదలుంటే మంత్రాపు నీళ్ళు
(9) 'ముదురల్లొ' తోడి ముకుల్లా..
బోయారో — నా
ముక్కూనా బోయారో!''

సంటూ డొక్కలను చేతులతో కుదిపిపట్టుకొని ఆకలిబాధచేత పొలముల మాడుచూ, ఎండిపోయిన సస్యములంతస్వరమెత్తి, వచ్చిరాని కూనిరాగాలు దీయుదురు. ఏ దేట్టున్నవూ ఈ మోపూరి జోగుల్లను గూర్చిన పదాలు అనేక రకాలుగా రాయలసీమలో ప్రచారమునందున్నవి. ఈ జాతి వారికి అనేక విధములైన ఆటలు ఆడటం వచ్చేవట. మాడుడు—

''తందనేలే' బొంగరాలాటరా
మోపూరిజోగిదే!
కాసర్ల తంతాలె కత్తరించే ఆటరా
మోపూరిజోగిదే!
బిద్దల్లో బిత్తాలు బేర్పేటి ఆటరా
మోపూరిజోగిదే!
కొంపకి కొంపగట్ట(10)కొద్దిలాటరా
మోపూరిజోగిదే!
సొరుసుక్క(11)'నిన్ను'లేక పక్కచెట్టునాటరా
మోపూరిజోగిదే!
పొద్దుపేలాపొల్లో సుడిగివేర నాటరా
మోపూరిజోగిదే!
(12)'కన్నెల్లో' గడ్డికోసి కట్టిపెట్టే నాటరా
మోపూరిజోగిదే!
ఉద్దెర్లు పత్తికంటి పూసేసి జొట్టెనాటరా
మోపూరిజోగిదే!

పై ఆటలు ఈనాడు ఓర్పులేనివారి కెవ్వరిచేతనూ కావు. ఇటువంటి పాటలు అనేకచోట్ల అనేకులు తిరులుగా—అనేకరకాలుగా ఏకరువు పెట్టుకోవటం అలవాటైపోయింది. ఈ లాంటి పదాలను సేకరించి (జానపద వాఙ్మయంతోపాటు) తెలుగు భాషా నిజస్వరూపాన్ని పునఃప్రతిష్ఠింపజేయ ప్రయత్నింతునని ఆశిస్తున్నాను. సెలవు.

(1) ముగిడిన :— బొందెలుగల చొక్కా, పర్షియన్ భాషలోని ముగడ్ అన్న శబ్దంనుండి పుట్టిందనుకొంటాను. ఆభాషలో ముగడ్ అంటే బొందెలుగల పొట్టిచొక్కా అనే అర్థం.
మెడనా రుద్రాక్ష మోపూరి జోగె
రుద్రాక్షకోట రుద్దేసిరావే!
కనిరెప్ప లూడిన మోపూరి జోగె
మునిమాపు వేళల్లో (2) కొనిడినా పెట్టె!
నొసటా ఈటబూది మోపూరి జోగె
రాగాన తలదించి (3) ''రంగినా'' పెట్టె!
చెవులా పట్కేల్ మోపూరి జోగె
చీపూరుసెత్తె జిప్పి దుడవే!
చేతుల్లో కడియాల్ మోపూరి జోగె
కడియాల్ కంసాలి (4) కాగట్లో వేయే!
మోకాట్లపై పంచె మోపూరి జోగె
కాటికికాసేమొ కరుణించి విసరే!
గుబురా జడలా మోపూరి జోగె
అబనా గుబనా! అల్లాడదన్నె
బండా రొమ్ముల్ మోపూరి జోగె
రొమ్మూలెత్తి (5) కొమ్మెనా పట్టె ,,
అన్న ఆవేశపూరితమైన భావాలతో కూడు కొన్న పదాలను తమ హృదయం నుండి ఉప్పొంగెడి ఆవేదనతో వినిపింతురు. ఇంకనూ, రేనాటి కాపు పడుచులు తమ యిండ్లముంగిట గల బావులవద్ద గుమికూడి నీరు చేదుచూ

(2) కొనిడిన:—ఎల్లని కండ్లకాటుక, కుని తాకునుండి తయారుచేయబడినది. ఎలుగుకాళ్ల పల్లి పాపతమ్మని శాసనంలో—
''కునితకాటుక రాచి కొంపజేరని పిల్ల
రాదవాల్లిగట్టు ఊచి తన్నె...''
(3) రంగినా:— ఎర్రదూపం, పర్షియన్ భాషలోని రంగిన్ అన్న శబ్దంనుండి పుట్టిందనుకొంటాను.
(4) కాగటి:—పెద్దకుంపటి
(5) కొమ్మెన:—శిఖము.
(6) కరిన:— పెంకాయ, నేపాల్ భాషలోని కరిన్‌నుండి పుట్టిందనుకొంటాను.
(7) తానిదొప్ప:— తామరాకుల దొన్నె.
(8) తుళ్ళల్లొ:— ముక్కురంధ్రములలో

[మిగతా 3 వ కాలంలో]

టీకా-టిప్పణం

'నన్ను పెండ్లాడవే చెంచీతా'

ఎన్నికల ప్రచారాన్నిగూర్చి ఆలోచిస్తే — ప్రజాభిప్రాయం ... ఇటీవలల్లో ... నాథులు, కథలు జ్ఞాపకం వస్తాయి.

'పోటు' అంటే వ్యక్తిగతమైన అభిప్రాయం అని అర్థం. అంతవరకు వారివారి హృదయాల్లో పొత్తుకుపోయిన అభిమానాన్ని పురస్కరించుకొని, ఆయా వ్యక్తులకు 'పోట్ల' సమర్పించవలసి వుంటుంది. 'ప్రజాభిప్రాయం' అనేదానికి 'ప్రజాస్వామ్యం' అనేదానికీ అదే గీటురాయి అవుతుంది.

అలా నూటికి, ధాటిగా ప్రజాభిప్రాయాన్ని వ్యక్తం చెయ్యనియ్యకుండా ఆయా పార్టీలవారు వెంటబడి, ఇంటింటికీ తిరిగి, గంటకొట్టినట్టు తమ ఘనత నుద్ఘోషించి, తమ పార్టీ ప్రాధాన్యాన్ని పొదలాగా చెప్పుకుంటూ— వద్దన్నకొద్దీ వాగ్దానాలు చేస్తూ 'నన్ను పెళ్ళాడవే చెంచీతా నా సొగసు చూడవే చెంచీతా' అన్న ధోరణిలో, విజయలక్ష్మితో, ప్రణయ సల్లాపాలు జరుపుతూ వుంటారు.

ప్రస్తుతం కేరళ రాష్ట్రంలో ఎన్నికల సంరంభము ఎంతో కోలాహలంగా జరుగుతోంది. ఒక ప్రక్క కమ్యూనిస్టులు, మరోప్రక్క కాంగ్రెసు— ఈ రెండూ పెద్దపార్టీలు. ఇవిగాక కొన్ని పిల్లపార్టీలున్నాయి.ఇవన్నీ ఇంచుమించుగా కాంగ్రెసు పక్షాన్నే నిలుస్తున్నాయి.మొత్తంకేరళలో 126 సీట్లున్నాయి. ఏనభైదిలక్షల యుకతైదేల వోట్లున్నాయి.

ఇక పోటీచేసేవారి వివరాలు చూడండి: కాంగ్రెసు 81 సీట్లకు, ప్రజా—సోషలిస్టుపార్టీ 33 సీట్లకు, ముస్లింలీగు 12 సీట్లకు పోటీచేస్తోంది. కమ్యూనిస్టులు వారి సహాయం సంపాదించదలిగిన స్వతంత్రులనాకలిసి మొత్తం అన్నిసీట్లకూ పోటీచేస్తున్నారు. వీరుగాక రివల్యూషనరీ సోషలిస్టులు 8 సీట్లకు, కేంద్ర సోషలిస్టులు 13 సీట్లకు, లోహియా సోషలిస్టులు 4 సీట్లకు, జనసంఘం 3 సీట్లకు అభ్యర్థుల్ని నిలబెట్టారు.కనుక ఈచిన్నచిన్నపార్టీలన్నీ చెప్పుకోవడానికి పనికివచ్చేవేగాని, చేయుగలదేమీ వుండదు.

ఎడబాటులో తడబాటు

పోతే, అసలు సంఘర్షణ కమ్యూనిస్టులకూ— కమ్యూనిస్టు వ్యతిరేకులకూ మాత్రమే అయింది. ఈ రెండుపార్టీలు విజయం మాదేనంటే, మాదే నంటున్నారు. రేపే కేరళ రాజ్యలక్ష్మి మమ్మల్నే వలచింది,మమ్మల్నే పిలిచిందంటున్నారు. కమ్యూనిస్టు లిదివరలో ఏదో తెలియక వలచింది — వారితో అనేక కష్టాలు పడింది. అందువల్లనే హఠాత్తుగా వారికి విడాకు లిచ్చింది — ఇక ఆ జోలికి పోదు—'' అంటున్నారు కాంగ్రెసువారు. రాజ్యలక్ష్మిని చెట్టబట్టి, పట్టాభిషిక్తులమై సుఖంగా కాపురంచేస్తున్నసమయంలో,ప్రభుత్వం మమ్మల్ని వేరుచేసింది— విరహాగ్నిపాలు చేసింది. ''మళ్లీ మా ప్రేయసి మావద్దకే వస్తుంది''— వెనుకటికంటె ఉత్సాహంతో, ఉద్రేకంతో వస్తుంది, ఎవరడ్డునుంచున్నా ఎగిరి మావద్దే వాలుతుంది'' ఎడబాటులో వచ్చిన తడబాటు అంతా సర్దుకొని, సగర్వంగా మాతో నిలుస్తుంది' అంటున్నారు కమ్యూనిస్టులు.

ఎవరిపల్లకి ఎక్కుతుందో

విజయలక్ష్మిని కమ్యూనిస్టు హింసనుంచి తప్పించాం. రక్షకదళంక్రింద నిలచి మాత్యాగాన్ని ప్రదర్శించాం. కనుక ఆ అభిమానంతో మమ్మల్నే వరిస్తుంది—పైపెచ్చు మమ్మల్ని పూజిస్తుంది. మధుర వసంతంలాటి మలబారు సీమలో కాంగ్రెస్ పతాకన్నెగరవేసి నగర్వంగా నిలుస్తుంది'' అంటున్నారు కాంగ్రెసు వాదులు.

వీరిలో ఎవరిమాటలు విశ్వసించాలో సామాన్య ప్రజానీకానికి తెలియడం కష్టం. వివిధ పార్టీల మ్యానిఫెస్టోల మధ్య విడిదిఏర్పరుచుకొని కూర్చున్న విజయలక్ష్మి దిగివచ్చి'ఎవరిపల్లకీ ఎక్కుతుందో' ఎన్నికల ఫలితాల తర్వాతగాని తెలియదు. అంతవరకు గాలి మూటకట్టడం,పూహాలపేరిటి గాలిపటాలు ఎగరవేయడంవంటివే ఈ వినాదాలు.

కాని, కమ్యూనిస్టులు బైటికి ఎంతధైర్యంగా మాట్లాడుతున్నా లోపల కొంచెం సందేహంగానే వున్నారన్నవిషయం బయటపడుతోంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక విలేఖరి వ్రాసిన వ్యాసంలో ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు—

దిచ్చేవ దిగుతున్నారు

బయట ఎలా చెప్పినా, చాటుగా సంప్రదించినప్పుడు, అన్నివర్గాలవారూ తమ ఆర్భాటం కొంత తగ్గించి మాట్లాడుతున్నారు.కమ్యూనిస్టుల విషయంలోకివస్తే ''ఈసారి నూటికియవలైవంతుల సీట్లు మావే — అంతకు తగ్గవు. తగ్గడానికి వీలులేదు.''అంటున్నారు. ఇంకా కొంచెంసేపు ఓపిగ్గా కూర్చుని, పరిస్థితుల్ని సింహావలోకనంలోకి తెచ్చి, అప్పుడు మళ్లీ అడిగితే — ''ఎంత తీసివేసినా 65సీట్లు ఖాయం. వీటిని తగ్గించడానికి వీల్లేదు'' అంటున్నారు. (65 సీట్లువుంటే మంత్రివర్గం స్థాపించడానికి అవకాశం వుంది).

అప్పటికీ వదిలిపెట్టకుండా, ఇంకా కొన్ని విషయాలు ... సాధకబాధకాలు చర్చించి, మళ్లీ ప్రశ్నిస్తే ''అరవై అయిదు కాకపోయినా అరవైమాట ఖాయం'' మేం వద్దు అనుకొన్నా అరవై వచ్చితీర్తాయి'' అంటున్నారు. ''అరవై అని అంత గట్టిగా ఎలాచెప్పడం?'' అని ప్రశ్నిస్తే ''అరవై కాకపోతే కావచ్చుగాని, యాభై పైనే వుంటాయిగాని తగ్గడానికి వీల్లేదు'' అని చెపుతున్నారు. దీన్నిబట్టి చూస్తే వారికి ఇదమిత్థమని తేల్చిచెప్పే ధైర్యం లేదనే విషయం స్పష్టమవుతోంది.

ఈ విషయంలోకి వస్తే కాంగ్రెసువారేమీ తక్కువ తినలేదు! ఈసారి నూటికి నూరుసీట్లు మావేనని చెప్పేమాటలు, చాటున కొంచెంతగ్గి ''మాకు 65 సీట్లు తప్పవు. అది వ్రాసిపెట్టి వుంది. కనుక మంత్రివర్గాన్ని స్థాపించే అవకాశం మాదేగాని ఇతరులది ఎంతమాత్రం కాదు'' అంటున్నారు. ఇంకా కొంచెం తర్కించిఅడిగితే ''యాభై తప్పవు'' అంటున్నారు.

ఇలావుంది కేరళలో వివిధ నాయకుల విచిత్ర భావన. చివరికి ఎవరికి విజయమో ఓటర్లే తేలుస్తారు! ఎన్నికలంటా తెగరసేసేవా, ఎన్ని రంగాలు మోగినా, ఆత్మల్ని ఆరికట్టినప్పుడే అసలు విజయం లభించేది. కనుక ఎన్నికల సమయంలో వివిధ నాయకులు ఆత్మపరిశోధన చేసుకోవలసిన అద్భుతమైన అవకాశం ఇస్తుంది. చివరకు ఆత్మశక్తే జయిస్తుంది. ప్రజావారి వాణి ప్రక్కనే చేరి వీణ మీటుతుంది.



వరదబాధితుల సహాయార్థం

చలనచిత్ర కళాకారుల ప్రదర్శనలు

పశ్చిమ బెంగాలులో ఈమధ్య వరదలమూలంగా నిలవ నీడలేకుండాపోయిన వేలాది ప్రజలకు పునరావాసం కల్పించేందుకుగాను బొంబాయి, కలకత్తా చలనచిత్ర రంగాలలోని ప్రసిద్ధ నటులు, గాయకులు పూనుకొని కలకత్తాలో జనవరి 8 నుంచి 12 వరకూ ప్రదర్శనలు జరిపారు.

శ్రీ మన్మథ్ ఎన్. ఘోష్ అధ్యక్షుడుగా, శ్రీయుతులు స్వామి ప్రజ్ఞానంద, ఆర్. సి. బోరల్, హిరెన్ గంగూలీ, కె. సి. డే (అంధ గాయకుడు), ధనంజయ భట్టాచార్య, నిర్మల్ భట్టాచార్య, నిర్మల్ కె. ఘోష్‌లు సభ్యులుగా వరదబాధితుల సహాయనిధి సంఘం రూపొందింది.

సుమారు వాళ్ళు వేలమందికి పరిపోయే విశాలమైన పందిళ్ళు వేశారు. మొదటిరోజు అభినేత్రి సంఘంవారు తారాశంకర్ బెనర్జీ వ్రాసిన 'దుయ్ పురుష్' ఆధారంగా ఒక నాటకం ప్రదర్శించారు. ఛబీ బిస్వాస్, జొహర్ గంగూలీ, సరజు బాల, తులసీ చక్రవర్తి, అపర్ణాదేవి పాల్గొన్నారు. రెండవరోజు అన్నీ సంగీత కచ్చేరీలు. హేమంత్ కుమార్, ధనంజయ భట్టాచార్య, పటీనాథ్ ముఖర్జీ, కె. సి. డే, ద్విజేన్ ముఖర్జీ, ఉత్పలా సేన్, వి. బల్సారా మున్నగు హేమాహేమీలు శ్రోతలను ముగ్ధులను చేశారు.

మూడవరోజు నృత్యాలకు కేటాయించారు. అనూరాధా గుహా, బందనాసేన్‌లు శాస్త్రీయ నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. ఇక

హిట్లర్ జీవిత చరిత్ర డాక్యుమెంటరీ

హిట్లర్ జీవిత చరిత్రను సమగ్రంగా చిత్రించిన ప్రప్రథమ చిత్రమని జర్మనీ డాక్యుమెంటరీ త్వరలో ఆ దేశమంతో విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని హాంబర్గ్ ప్రొడక్షన్సువారు నిర్మించారు. పాత జర్మనీ వార్తాచిత్రాలలో హిట్లర్‌కు సంబంధించిన భాగాలన్నింటినీ ఒకచోటచేర్చి యీచిత్రాన్ని తయారుచేశారు. చరిత్రలో హిట్లరుకుగల స్థానం, జర్మనీపై అతని ప్రభావం చిత్రించడం దీని లక్ష్యం.

నాల్గవరోజు బొంబాయి చిత్రసీమలోని అగ్రగణ్యులైన నటీనటులు, గాయకులు పాల్గొన్నారు. అన్నిటికంటే విశేషం దిలీప్‌కుమార్ హాజరు కావటం. ఆయనకోసం జనం విరగబడ్డారు. బిమల్‌రాయ్ కూడా హాజరయ్యారు. ఆనాటి సంగీత కచ్చేరీలలో మన్నా డే, తలత్ మహమ్మద్, సలీల్ చౌధురీ, సబితా బెనర్జీ, సంధ్యాముఖర్జీలు పాల్గొన్నారు. ప్రదర్శనలకు ప్రముఖ బెంగాలీ తారలు సంధ్యారాయ్, సబితా సిన్హాకూడా హాజరయ్యారు.

ఐదవరోజు సంగీత కార్యక్రమంలో బెంగాలీ ప్రముఖులు పంకజ్ మల్లిక్, తుచిత్రా మిత్రా, శరుడ్ బెనర్జీ, నిర్మల్ చౌధురీ, గాయత్రీబోస్, ఇళాబోస్, నిర్మల మిశ్రా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కనన్‌దేవి హాజరుకావటం మరొక విశేషం.

కళాకారులంతా సాంఘికసేవాపరాయణులై హృదయపూర్వకంగా యింత గొప్ప కార్యానికి పూనుకోవటం ఎంతైనా హర్షించదగినది.

SIM-SIM

సిం-సిం
దొంగలకు అలవికాని
తప్పతాళం



ప్రత్యేక డబుల్ లాకింగ్ ఏర్పాటు
దృఢమైనది, గట్టిది!!
మాస్టర్ తాళపు చెవికికూడ అలవికాదు!!!
అతుకులులేని, తుప్పుపట్టని తాళం!!!!

ఓరియంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్
13 ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఒఖ్లా, న్యూఢిల్లీ.
అన్ని ముఖ్య కేంద్రాలలో రీజనల్ స్టాకిస్టుల నియామకమునకు దరఖాస్తులు వ్రాయండి:
దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
అమూర్ ఏజన్సీస్, 3 మల్లైపెరుమాళ్ వీధి, మద్రాసు-1.

తారాబలం-చంద్రబలం

31-1-1960 మొదలు 6-2-1960 వరకు

గ్రహస్థితి

కన్యలో రాహువు, ధనుస్సులో కుజ,గురు, శుక్ర, శనులు, మకరంలో సూర్యుడు, బుధుడు 5 వ తేదీ, రాత్రి 8—0 గంటల వరకు మకరంలో తర్వాత కుంభంలో. మీనంలో కేతువు.

బంగారుధర యీ వారం కొద్దిగా తగ్గి నిలకడగా ఉంటుంది.

వేరుశనగ పప్పు, నూనె ధరలు వారం మొదటి సగంలో కొద్దిగా తగ్గినట్టు కనబడినా రెండవ సగంలో తిరిగి కోలుకొంటవి.

మేషం

అశ్వని నాలుగు పాదములు, భరణి నాలుగు పాదములు, కృత్తిక మొదటి పాదము.

గ్రహబలం బాగా అనుకూలంగా ఉన్నది. గత వారంకన్నా యీ వారం మరికొంత ప్రోత్సాహం లభిస్తుంది. మనస్సుకు బరువు తగ్గుతుంది. అనేక విషయాలలో గతవారం వరకు ఉంటూవచ్చిన లోటు పాటులు యీ వారం ప్రారంభంనుంచి సర్దుబాటు అవుతవి. నిండుదనం వస్తుంది. వంచనా స్వభావంగలవారి కుతంత్రాలలోనుంచి బయటపడతారు. బంధువుల విషయములో గతవారంలో ఏర్పడిన ఆందోళన తగ్గుతుంది. భూములు, ఇళ్ళు విలువగల వాహనాలు మొదలయినవి కొనటం, అమ్మటం విషయాలలో సరియైన నిర్ణయానికి వచ్చి కార్యరంగంలోకి దిగటం జరుగుతుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలం అవుతవి. పిల్లలవల్ల సుఖ సంతోషాలు లభిస్తవి. వృత్తిలో లాభ, గౌరవాలు పెరుగుతవి. 3, 4 తేదీలలో డబ్బు రాబడి, స్నేహస్తుల్ల లాభం, విందులు.

వృషభం

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి నాలుగు పాదములు, మృగశిర 1, 2 పాదములు.

గడచిన రెండు మూడు నెలలకన్నా యీ వారం అనేకవిధాల ధైర్య ఉత్సాహాలను, యిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో లోగడ ఉన్న స్థితినుంచి యింకొక మెట్టు పైకి పోవటానికి అవకాశం వస్తుంది. కుటుంబంలో స్వజనం మధ్య అభిప్రాయభేదాలు పెరిగి, తీవ్రమయిన పరిణామాలకు దారితీసేటట్టు కనబడుతుంది, కాని, ఒక సమర్థుని జోక్యంతో పరిస్థితులు చక్కబడుతవి. గౌరవం, పదవి—వీటికి సంబంధించిన రాజకార్యాల సంబంధంలో మీరు చేసే, ప్రయాణాలు ఫలవంతం అవుతవి. గాయాలు మొదలయిన ఉపద్రవాలు రాకుండా వీలయినట్టు జాగ్రత్తగా ఉండటం అవసరం. మాట నిండుదనంతో కొత్త స్నేహితులను సమకూర్చుకుంటారు. 1, 2, 3 తేదీలలో ప్రయాణాలు, పుణ్య ప్రసంగాలు, 4, 5 తేదీలలో డబ్బు రాబడి, విజయం.

మిథునం

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర నాలుగు పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములు.

మీకు యిది యోగకాలమే. వెనకటికన్నా పరిస్థితి బాగుపడుతుంది. ధనాదాయం విషయంలో, గౌరవ మర్యాదల విషయంలో యిది వరకు ఉంటూవచ్చిన భయానికి యిప్పుడు అవకాశం ఉండదు. మనస్సుకు విబ్బరంవస్తుంది. మీరు ఉత్సాహంతో ఒక ప్రయత్నంలో దిగబోతూ ఉంటే, స్వంత మనుష్యులే కొందరు పుల్ల విరుపు మాటలతో మీ మనస్సును విరగ గొడుతూ, కలతపెడుతూ ఉంటారు. వీటిని విగ్రహించుకొనే బలం కావాలి. మీరు మీ మనస్సులోని కోపాన్ని మాటలలో చూపించవద్దు. ఎదుటివారికి మీ మాటలు తెలుస్తవిగాని, మీ మనస్సులోని బాధ తెలియదు. స్థిరాస్తి మీద విశేషంగా డబ్బు ఖర్చు చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో యీ వారం కొంత హుషారుగా వ్యవహరిస్తే లాభం పొందగలుగుతారు. 1, 2 తేదీలలో నిర్నిమిత్తమయిన వివాదాలు, ధనహాని, నిందలు.

కర్కాటకం

పునర్వసు 4 వ పాదం, పుష్యమి నాలుగు పాదములు, ఆశ్లేష నాలుగు పాదములు.

'మరువవలె పరుల నేరము, మరువంగా వలదు మేలు మహిలో' అన్న మహాయోగి పలుకులు మీరు మరువరాదు. ఈసమయంలో మీ పాతమిత్రులు కొందరు మీకు అవసరమయినంత సహాయం చెయ్యలేకపోవచ్చు. మరికొందరు, మీ మనస్సుతో వారిమనస్సు ఏకం చెయ్యలేకపోవచ్చు. అంతమాత్రం చేత వారిపైన మీరు నేరం ఆరోపించరాదు. లోగడ వారు చేసిన సహాయం మరువరాదు. ఈ వారం డబ్బువిషయంలో కొంత కటకట ఏర్పడుతుంది కాని, యీ చిక్కు సమయంలో మీరు బెంబేలు కాకుండా గంభీరంగా కాలం గడపాలి. వచ్చేవారం తిరిగి దారి చిక్కబడుతుంది. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు యీ వారం చురుకుగా సాగవు. ఆరోగ్యం తృప్తికరంగా ఉండదు. సూర్యనమస్కారాలు చేస్తే మనశ్శాంతి ఏర్పడుతుంది. 4, 5 తేదీలలో అప్రయత్నంగా శుభం, గౌరవం, విజయం.

సింహం

మఖ నాలుగు పాదములు, పుబ్బ నాలుగు పాదములు, ఉత్తర మొదటిపాదము.

గ్రహబలం అనుకూలతవల్ల యే విషయంలోను చిక్కు ఉండదు. డబ్బు రాబడి తృప్తికరంగా ఉంటుంది. మాటల పొంకంతో మీ విరోధులను బోల్తాకొట్టించి వ్యవహారాలను అనుకూలం చేసుకొనగలుగుతారు. కుటుంబంలో శుభ, పుణ్య కార్యాలు జరుగుతవి. వీటివల్ల అనేకమంది కొత్త పెద్ద మనుష్యులు మిత్రులు అవుతారు. భూములు, యిళ్ళు మొదలయిన విలువగల ఆస్తి మొదలయినవి పెంపు చేసుకొనటం జరుగుతుంది. పిల్లల ఆరోగ్యం విషయమై మాత్రం యీవారం బాగా జాగ్రత్తతో ఉండటం అవసరం. వారం మొదటి సగంలో ఇతరుల మోసపు మాటలకు లొంగకుండా చాకచక్యంతో తప్పించుకొనాలి. వృత్తి వ్యాపారాలలో యీ వారం బాగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. 2, 3 తేదీలలో విజయం, సంఘంలో గౌరవం, నాయాలు.

కన్య

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త నాల్గు పాదములు, చిత్త 1, 2 పాదములు.

ఈ వారం కూడా డబ్బును గురించిన అశాంతి యెక్కువ అవుతుంది. ఎంత జాగ్రత్తగా కాలం గడుపుదా మనుకొన్నా, మీ ప్రయత్నం లేకుండా, పెద్ద పెద్ద ఖర్చులు చాలా వచ్చి పడుతవి. బంధువుల యిబ్బందులను పైన వేసుకొని శ్రమపడవలసి వస్తుంది. దీనితో పాటు, ఆయినవారితో విరోధాలు కూడా వస్తవి. ఈ సమయంలో వ్యవహార రంగంలో కూడా కొన్ని హెచ్చు తగ్గులు ఏర్పడుతవి. అవసరం లేకుండా డబ్బును వ్యవహార విషయాలలో ఖర్చుపెట్టటం సంభవిస్తుంది. పిల్లల క్షేమారోగ్యాల విషయంలో కలవర పడవలసిన సంఘటనలు కొన్ని జరుగుతవి. డబ్బు హరింపు యెక్కువ. వృత్తి, ఉద్యోగాలలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతవి. సుఖానికి అడ్డు పుల్లలు పడుతవి. 5, 6 తేదీలలో శుభవార్తలు విందులు: మిత్ర సమావేశం.

తుల

చిత్త 3, 4 పాదములు, స్వాతి నాలుగు పాదములు, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ సమయంలో డబ్బు యిబ్బంది యెక్కువగా కనబడుతుంది. ఎంత డబ్బు వచ్చినా చాలనంతటి పెద్ద ఖర్చులు వచ్చిపడుతూ ఉంటవి. అయితే, మీ పట్టుదల, సాహసము మిమ్మలను కుంగిపోకుండా నిలబెట్టుతవి. ప్రతి చిక్కులోను మీకు ఒక చిన్నతోవ ఉండటంవల్ల నిండుదనం చెడకుండా, కార్యక్రమం ముందుకు సాగించగలుగుతారు. "ధైర్యేణ ప్రాప్యతే లక్ష్మీః, ధైర్యేణా పన్ని వార్యతే" అన్న సూక్తి ఆలంబనం అవుతుంది. స్థిరాస్తి మీద డబ్బు వ్యయపరుస్తారు. ఆరోగ్యం విషయంలో అశ్రద్ధగా ఉండవద్దు. నిలకడ లేకుండా అనేకరకాల చిన చిన్న అనారోగ్యాలు చికాకు కలిగిస్తూ ఉంటవి. శుభ కార్యాల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం కనబడదు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సూచనలుకనబడుతవి. 3, 4, 5 తేదీలలో వివాదాలు, ధనాదాయం, అనారోగ్యం.

వృశ్చికం

విశాఖ నాలుగవ పాదము, అనూరాధ నాలుగు పాదములు, జ్యేష్ఠ నాలుగు పాదములు.

వృత్తి ఉద్యోగాల సంబంధంలో కొన్ని విషమ సమస్యలు తలయెత్తుతవి. పట్టుదల, పోటా పోటీలు ముఖ్యం కావటంవల్ల తీవ్రమయిన ఆందోళనకు, అవకాశా లున్నవి. కాని, పాకం చెడకుండా, పరిస్థితులు విషమించక ముందు సమర్థులయిన ఆప్తులు కొందరు సహాయపడి, సామరస్యం కుదురుస్తారు. భూములు, వాహనాలు, నగలు, విలువగల వస్త్రాలు మొదలయినవి సమకూరుతవి. సాంగత్యం లభిస్తుంది. శుభ కార్యాలు నెరవేర్చగలుగుతారు. ఈ వారం మీరు ధర్మ పుణ్య కార్యాలు చేస్తారు. అంతేగాకుండా, మీ జీవిత పురోభివృద్ధికి అవసరమయిన కొత్త ప్రయత్నాలు సాగించటానికి అవసరమయిన అవకాశాలు, మనుష్య బలము అమరుతవి. సందేహాలు వదలి, ధైర్యంతో ముందుకు అడుగు వెయ్యటం అవసరం. 1, 2 తేదీలలో వ్యవహారానుకూలత, ప్రయాణాలు.

ధనుస్సు

మూల నాలుగు పాదములు, పూర్వాషాఢ నాలుగు పాదములు, ఉత్తరాషాఢ మొదటి పాదము.

ఇది బాగా అనుకూలమయిన కాలం. మీ బుద్ధిలో తోచే మంచి ఆలోచనలు కార్యరూపం పొందటానికి అవసరమయిన అన్ని హంగులు శ్రమలేకుండా అమరుతవి. మీకు మీ మిత్రులు, బంధువులు బాగా సహాయం చేస్తారు. వృత్తి వ్యాపారాలలో కొంత అభివృద్ధి కనబడుతుంది కాని, పై హంగులకు సమానమయిన లాభ ఫలితం ఉండదు. గౌరవం మాత్రం విశేషం. దైవ చింతనకు ప్రాధాన్య మివ్వ వలసిన కాల మిది. కేవలం లౌకిక హడావిడి పనులకు ప్రాధాన్యమిచ్చి, దైవాన్ని ఉపేక్ష్యం చెయ్యవద్దు. శుభకార్యాల విషయంలో యిప్పుడు అను కూలత తక్కువ. ఈ సమయంలో కోర్టు వ్యవహారాలు పరిష్కార మవుతవి. 3, 4, 5 తేదీలలో గౌరవ వృద్ధి, విజయం, ధనలాభం.

మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం నాలుగు పాదములు, ధనిష్ఠ 1, 2 పాదములు.

డబ్బు ఖర్చు బాగా అవుతుంది. చుట్టాలు పక్కాలు మీ డబ్బుతో, మీ శ్రమతో తగినంత సుఖం అనుభవిస్తారు. పైపెచ్చు మీమీద నిందలు, నిష్ఠూరాలు కూడా మోపుతారు. మీరు న్యాయానికి కట్టుబడి, లోకానికి వెరచి, అన్ని శ్రమలను, భరించటం జరుగుతుంది. ఇంత వరకు మీతో ఉండి, మీవల్ల కార్యసఫలం చెసుకొన్న పెద్ద మనిషి మీవంక తిరిగి చూడడు. ఈ వారం మొదటి రెండు మూడు రోజులలో త్రిప్పట యెక్కువ. ఎక్కడికిపోయినా ఏ పని నెరవేరదు. బంధువుల కష్ట సుఖాలను గురించి శ్రమపడటం జరుగుతుంది. స్థిరాస్తి విలువగల వస్తు వాహనాలు— వీటివల్ల అశాంతి, చింత ఏర్పడుతవి. శ్రీ సుబ్రహ్మణ్య ధ్యానం నిరంతరం చెయ్యండి, చిక్కులలో నుంచి బయట పడతారు. 4, 5, 6 తేదీలలో వృత్తిలో వివాదాలు, చోరభయం, కార్యభంగం.

కుంభం

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం నాలుగు పాదములు, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈ వారం అనేక ముఖ్య విషయాలలో మనశ్శాంతి ఏర్పడుతుంది. వెతకబోయిన తీగ కాళ్ళకే తగులుతుంది. ఈ వారం డబ్బు పరిస్థితి బాగా తృప్తి కరంగా ఉంటుంది. మీకు అవసరమయినంత డబ్బు శ్రమ లేకుండా సమకూరుతుంది. దూరదేశాలనుంచి ఆప్తులు మీకు అవసరమయిన సహాయం అంతా చేస్తారు. పెద్ద స్థితిలో ఉండే అధికారులు మొదలయిన వారివల్ల లౌకిక కార్యకలాపాలు ఫలితానికి వస్తవి. వివాదగ్రస్తంగా ఉన్న విషయాలు విజయవంతంగా పరిష్కారం అవుతవి. కుటుంబంలోని అశాంతి తగ్గుతుంది. ఆప్తుల శుభ కార్యాలు ఒక రూపానికి వస్తవి. స్థిరాస్తి కొనటం, సౌఖ్యోపకరణాలు కొనటం జరుగుతుంది, 3, 4, 5 తేదీలలో భయం తొలగటం ప్రయాణాలు.

మీనం

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర నాలుగు పాదములు, రేవతి నాలుగు పాదములు.

అతి విశ్వాసంవల్ల ఎంత నష్టమో, అతి అవిశ్వాసం వల్ల అక్కడా అంత నష్టం వస్తుంది. ఎప్పుడూ మీకు అంతరంగికులుగా ఉండే వారు కొందరు ఉండాలి. చిక్కు సమయాలలో వారు మీకు వెనకా ముందూ లేకుండా సహాయం చేయగలుగుతారు. ఈ వారం మొదటి సగం ఏమీ ప్రోత్సాహకంగా ఉండదు. కాని, రెండవ సగంలో గ్రహబలం అనుకూలంగా ఉంది. వృత్తి, వ్యాపార విషయాలలో యింతవరకు ఉంటున్న సమస్యలు తొలగుతవి. వృద్ధికీ, మార్పుకూ సూచనలు కనబడుతవి. విద్యా, బుద్ధిబలాలవల్ల సంఘంలో ఉన్నతమయిన గౌరవ, ప్రతిష్ఠలు పొందగలుగుతారు. ఇతరులకు హామీ ఉండటం వంటిబాధ్యతలు పెట్టుకోవద్దు. 2, 3, 4 తేదీలలో శుభ వార్తలు, డబ్బు రాబడి, శుభ కార్యాలు.

శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి
147—11 ఉ., బాలాజీనగర్ మద్రాసు, 14.

ఢిల్లీ వ్యవసాయ ప్రదర్శనంలో 'అమెరికా మేళా'లో: ఒక డిమాన్‌స్ట్రేటర్ వ్యవసాయరంగంలో పశువులకు, మేకలకు చౌకగా ఉత్తమ ఆహారాన్ని ఉత్పత్తి చేయడంలో అణువుల వినియోగాన్ని గురించి ప్రేక్షకులకు వివరిస్తున్న దృశ్యం. ఈ శాలలో ఒక మైక్రోగా అణుశక్తి రియాక్టర్, ఒక 'గామా' కిరణ ప్రసారయంత్రం వున్నవి

సాగుతున్న యాత్ర

రచన: శ్రీ ఆచంట జానకిరామ్

"దేవుడు ఎంత ఒంటరితనమును అనుభవిస్తుంటాడు!" అన్నారు, హరీంద్రనాద్ చటోపాధ్యాయ, ఎన్నోఏండ్లక్రితము, ఒకనాడు, బెంగుళూరులో, నాతో. నేను నవ్వాను, ఆ మాట విని, అప్పుడు.

1940 లో, తిరుచినాపల్లిలో, హరీన్ మాట మళ్ళా జ్ఞప్తికి వచ్చింది, మరీ మరీ! నిజమే! ఎంత ఒంటరి బ్రతుకు దేవుని బ్రతుకు అద్భుతమైన ఒకానొక సృష్టి విశేషము పూర్తి కాగానే, దేవుని మనస్సు ఆహ్లాదముతో నిండిపోతుంది, గర్వముతోనూ. కాని, ఆ ఆహ్లాదమూ, ఆ గర్వమూ ఎవరితో పంచుకుంటాడు, దేవుడు, పాపము!

మన బ్రతుకూ అంతేలా కనిపిస్తుంది. అప్పుడప్పుడు, మనతో కలసి కులాసాగా కాలము పుచ్చేవారున్నా, విశంగా, మనది ఒంటరి బ్రతుకే! ముఖ్యంగా అద్భుతమైన ఒకానొక సూర్యోదయమో, అతి ప్రశాంతమైన ఒకానొక సూర్యాస్తమయ దృశ్యమో ఎంతటి బెంగతో నింపివేస్తుంది, మన మనస్సును! ఎవరితో చెప్పుకోము, అప్పటి మన ఆత్మపరివేదనను! దేవునితో, చెప్పినా, అతనూ అంటాడేమో "నాదీ నీవంటి ఒంటరి బ్రతుకే సుమా!" అని.

... తిరుచినాపల్లిలోనూ ఆప్రాంతాలలోనూ మిక్కిలి గొప్పపేరు, డాక్టర్ రామూ పేరు వైద్యునిగా, వట్టి మంచిమనిషిగా. రోజూ, ఎందరికి వైద్యం చేసేవారో, ఆయన! ఎందరెందరు, ఆయనపేరు చెప్పుకుంటూండేవారు. "అమహారాజ దయవల్ల ఒళ్ళు నయమైంది, ధర్మాత్ముడు — పూరికే, మందిచ్చాడు నాకు!" అంటూ. కాని, చేతినిండ పనీ, ఇంట్లో భార్యాపిల్లలూ, ఉన్నా, ఒక్కొక్కప్పుడు, రాత్రి పది గంటలకు, ఆసుపత్రినుంచి తిన్నగా, స్నేహితుడైన నావద్దకు వచ్చేవారు తన కార్లో, డాక్టర్ రామూ. "ఏమీ తోచడములేదోయ్! ఎక్కడ కన్నా పోదాము, పద — ఫలానాచోట, వేడి వేడి పొటా పూరీలుదొరుకుతవి—అని అరగించి, అల్లా, కార్లో తిరిగివద్దాము, నది ఒడ్డున," అంటూ, కార్‌స్విచ్ నా చేతికిచ్చి, తాను అవతలకు జరిగి కూర్చునేవారు. కార్ డ్రైవ్‌చేస్తూన్న నన్ను అడిగేవారు "ఏమైనా చెప్పు! నీవు మాట్లాడుతూంటే వినాలని ఉంది"—అని. ఎలా వచ్చేదో, ఆ ప్రసక్తి, నా గత జీవితవిశేషాలన్నీ, జరిగిన మహానాటకములోని వివిధ రంగాలను గురించి వివరంగా తెలుసుకునేవారు, ఆయన, కొంత అడిగి, కొంత నా అంతట నేనే చెప్పేటట్లు చేసి. ఆయన కండ్లుమూసుకుని వింటూ ఉండేవారు. ఆసుపత్రిలో ఎక్కువ పనివలన డస్సిఉన్నారో ఏమో, కునుకు పట్టినదో ఏమో, అని, నేను ఒక్కొక్కప్పుడు నా మాటల ధోరణిని ఆపగా కండ్లుమూసుకుని ఉండే అనేవారు ఆయన: "చెప్పు! వింటున్నాను!" అని .... ఎక్కడో గాని లభింపదు ఇటువంటి స్నేహము. నా కష్టాలన్నీ తను పడిన కష్టాలుగా భావించేవారు ఆయన. నా ఆశయాలు తన ఆశయాలుగా భావించేవారు ఆయన. లోకమంతా ఆయనకు స్నేహమేఐనా నా కొక ప్రత్యేకస్థానము వారి హృదయంలో! కాని పాపము! ఎంత ఒంటరి జీవితము ఆయనది! ధర్మాత్ముడూ, మంచి మనిషి, గొప్పవైద్యుడూ, దేశాభిమానీ అని పేరుపొందిన డాక్టర్ రామూ, కొన్నేళ్ళతర్వాత, ఆత్మహత్య చేసుకున్నాడని తెలియవచ్చింది. లోకుల దృష్టిలో, మనిషికి సంతోషపూరిత జీవితానికి కావలసినవి అని ఉన్నా, ఏమిలోపించినదోమరి, ఆయన జీవితంలో. ఎంతటి తీరని వ్యథతో కుమిలిపోయి ఉండాలో ఆయన. అంతమందికి ప్రాణదానము చేసిన ఆయన, చేతులారా తన ప్రాణాలను తీసుకోడానికి!

స్నేహాన్నిగురించి ఒకరమ్యమైన కథ ఉన్నది, అతి ప్రాచీన తమిళ సాహిత్యములో, 'పిసిరాంతియర్' అనే ఒక కవిపుంగవుని గురించినకథ. ఆ కవి, ఆ దేశపురాజూ చిన్నతనములోకలసిచదువుకున్నారు. ఇద్దరూ ప్రాణస్నేహితులు. ఇద్దరూ కలసి పెరిగారు. రాజకుమారుడు పట్టాభిషిక్తుడైనాక, కవి దేశాటనమునకై వెళ్ళి, ఎన్నోఏండ్లు విదేశాలలోనే ఉండిపోతాడు. ఎన్నోఏండ్ల తర్వాత, యువరాజు పెద్దవాడై, ముసలివాడగుచున్న తన తండ్రిని రాజ్యమును తనకు ఇచ్చివేయమంటాడు. పెద్దరాజు నిరాకరింపగా, యువరాజు సైన్యాన్ని కూడబెట్టుకుని, తండ్రిమీదికి దండెత్తివస్తాడు. తండ్రికి ఏమిచెయ్యాలో తెలియదు; ఏమీ పాలుపోక, అనుకుంటాడు: "అయ్యో! ఈ సమయంలో నా ప్రాణస్నేహితుడు పిసిరాందియరే నాతో ఉంటేనా!" అని. అలా యోచిస్తూ, తలయెత్తి ఆకాశమువైపు జూస్తూ, వినువీధిని ఉత్తరాభిముఖియై ఎగిరిపోతూన్న హంసగములను చూచి, ఆ హంసలను అర్థిస్తాడు: "మిత్రైనా వెళ్ళి, నా ప్రాణస్నేహితుని వెంటనే నావద్దకు పంపండి, నాపై దయతలచి!"—అని.

అతడు కోరినట్లుగానే, కొద్దిరోజులలో కవి వచ్చి, రాజును కల్లుసుకుంటాడు. పిసిరాందియర్ ఆయుద్ధ సన్నాహమంతా చూచి, ఇదేమిటని అడిగి, విషయం తెలుసుకుని రాజుకు బుద్ధి చెపుతాడు: "వెర్రిరాజా! యువరాజు నీకు శత్రువుకాడు పరమ మిత్రుడు! ఐహిక బంధములనుండి నీవు తప్పుకోడానికి మంచి మార్గమిది. వెంటనే అతనికి పట్టముగట్టి, ఆధ్యాత్మికచింతతో, నీవు తరించే మార్గమును వెతుక్కో!" అని. స్నేహితుని మాటలు అంతవరకు తన బుద్ధిని మరుగుపరచిన తెరను తొలగింపగా, రాజు యువరాజును పిలిపించి అతనిని పట్టాభిషిక్తునిగా చేసి, కవితో కలసి ఆశ్రమవాసి అవుతాడు. కొంతకాలమైనపిదప, కవి మళ్ళా దేశాటనమునకై బయలు దేరుతాడు. మరి కొన్నేళ్ళు గడిచాక, చిన్నరాజా రాజ్యపాలనాదక్షుడయ్యాడని స్థిరమయ్యాక, వయోవృద్ధుడైన రాజర్షి ఏ కోరికలూ లేనివాడై, జీవయాత్రను చాలింపనెంచి, ప్రాయోపవిష్టుడవుతాడు—కాని, అతనికి ఒక్కటే కోరిక ఉన్నది: "ఈ సమయంలో నా ప్రాణస్నేహితుడు కవి నా చెంతను ఉండాలి. అతని చేతిలోనే చేయుంచి నేను ఆనందంతో కన్నులు మూసుకోకలిగితే ఎంతటి ధన్యత" అనుకుంటాడు. మళ్ళా ఈసారి దక్షిణపు దిక్కుకు, ఆకాశంలో ఎగిరిపోతున్న హంసబారులను తిలకిస్తూ, మళ్ళా అర్థిస్తాడు, ముసలి రాజు: "ఎల్లాగైనా నా స్నేహితుని నావద్దకు పంపండి, పక్షుల్లారా!" అని. ప్రాయోపవేశమున ఉన్నరాజు రోజులు, గడియలు లెక్కపెట్టుకుంటూ కవికోసము నిరీక్షిస్తూంటాడు. ఏడవనాటి ఉదయాన, కవి అవతరిస్తాడు, స్నేహితుని కట్టెదుట. ఒకరి నొకరు గాఢంగా కవుగిలించుకుంటారు. కవి అంటాడు: "రాజా! నన్ను విడచి ఒక్కడవూ వెళ్ళవలెననుకున్నావా? అదెల్లావీలు! ఈ ప్రయాణము మనము కలసి చేయవలసిన ప్రయాణము!" అని రాజు ప్రక్కనే కవి పరుంటాడు ఉత్తరపుదిశగా తల పెట్టి. ఒకరి చేయి ఒకరు గట్టిగా పట్టుకుని పరమానందముతో, ఒకేనిమిషాన, కండ్లుమూస్తారు ఇద్దరూను.

ఈ చక్కని కథను నా స్నేహితుడు అయ్యంపెరుమాళ్‌కోనార్ సహాయంతో రేడియో నాటికగా వ్రాసి ప్రసారము చేశాము. అధునిక తమిళ ప్రపంచానికి తెలియనే తెలియదు, అంతవరకూ, తమ భాషలో ఒంతటి అందమైన కథ ఉన్నదని! సంభాషణలూ మిక్కిలి సొంపుగా సాగినవి. ప్రతిమాటూ, ఎంతో ఆర్ద్రతను కలిగించినది. స్నేహపు విలువను గొప్పగా నిరూపించినది, నాటిక. ఈ నాటిక కలసి వ్రాయడము వలన, కోనారూ నేనూ మరింత సన్నిహితుల మయ్యాము. మనకు కొంత తెలిసీ, కొంత తెలియకా, మన రచనలోని ఏదో ఒక పాత్రతో తాదాత్మ్యమును పొందుతాము, మనము. రాజుకు ఉండవలసిన లక్షణాలు నాలో లేకపోయినా కోనార్ తాను "కవి"గానూ, నేను అతని ప్రాణస్నేహితుడైన రాజుగానూ, భావించుకున్నారు. ఆ ఆప్యాయతా నానాటికీ అభివృద్ధి ఐనది, మా ఇద్దరిమధ్య. కన్నులు చెమ్మగిలేటంతటి ఆర్ద్రతతో జ్ఞాపకం చేసుకోతగ్గది మా ఇద్దరి స్నేహమూను.

.... కాదంబరి మహాకావ్యములో పరిచయము నా జీవితములో ఒకానొక మరువరాని అనుభవము. ఆ రచననుగురించీ, నిరుపమానమైన బాణుని ప్రతిభను గురించీ వినడమేగాని, ఒకానొక తమిళ నాటక రచయిత కాదంబరీ మహాకావ్యము నాధారంగా, తాను రచించిన చిన్న రేడియో నాటకను ప్రసారము నిమిత్తము పంపినది చూచేవరకూ నాకు తెలియలేదు, కాదంబరి అంతటి మహనీయమైన రచన అని. వెంటనే, పూర్ణోకివెళ్ళి, గొప్పసంస్కృతాభిమాని ఐన శ్రీ వాసుదేవశర్మను కలసికొని, వారిచేత చదివించుకున్నాను కాదంబరిలోని మహాశ్వేత వృత్తాంతాన్ని.

మొదటసారి, నేను మహాశ్వేతకథ వింటూండగా అడుగడుగునకూ నాకన్నులు బాష్పపూరితములయినవి అనడము మాత్రమూ అతిశయోక్తికాదు. ఆయన చదివి చెప్పడమూ, అంత బాగున్నది. ఎన్నిసార్లు ఆపేవాడనో, మధ్య మధ్య, చదివిన సమాసాలే మళ్ళా మళ్ళా చదువమని. ఒక్కొక్కప్పుడు, పూర్తిగా పరవశుడనై పోయేవాడను, ఆ పదజాల మాధుర్యానికీ, ఆభావసంపదకూను. ఇప్పుడున్నూ, కొన్ని కొన్ని వర్ణనలు జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఉంటే, ఒళ్ళు జలదరిస్తుంది. కొన్నికొన్ని సంభాషణలను మనోవీధిని నెమరువేసుకుంటూ ఉంటే కన్నులు నీరుగ్రమ్ముతవి. మహాశ్వేతలో నేనెంతగాలీనమైపోయానంటే, నేను రచించిన "మహాశ్వేత" నాటకము రేడియోలో ప్రసారమైనప్పటినుంచీ తరువాత నేను రచించి ప్రసారముచేసిన ప్రతి నాటకమూ, ప్రతి ప్రసంగమూ, "మహాశ్వేత రచన" అని ప్రకటించేవాడను. జీవితంలోనూ, మా ఇద్దరి ప్రేమలోనూ సమాన అనుభవము చాలాఉన్నది కాబట్టి, నేనే ఆ మహాశ్వేతను అనీ, ఇప్పటికీ ఆ అచ్ఛోద సరోవరతీరాన జన్మాంతరప్రేమ ఫలసిద్ధికొరకు తపస్సు చేస్తున్నాను అనీ, అనుకుంటూ, ఉంటాను, ఇప్పటికీని. ఎటోచ్చీ, ఆ రోజులలో తపఃప్రభావము ఫలించేది, ఈ రోజులలో—మన సాధనా లోపమేమో — మన తపస్సు ఫలించడములేదు, అంతే.

నాకు నిమిష నిమిషమూ మిక్కిలి ఆశ్చర్యాన్ని గొలిపే విషయ మేమిటంటే, అతిప్రాచీనమైన ఈ సంస్కృత కావ్యంలో ఈనాడు మనకు మిక్కిలి అధునికంగా కనిపించే భావకవిత్వపు రీతులూ, మానవ మనస్తత్వ నిరూపణా ఇమిడి ఉండడము. ఈ రెండూ నేను ఇంతగొప్పగా చూడలేదు, మరి ఏ ప్రాచీన రచనలోనూ. ఇక, అందము. కాదంబరి మహాకావ్యము అందానికి పుట్టినిల్లు, ఒక్కొక్కప్పుడు మరీ తీపివలన కొంత విశ్రాంతి తీసుకోవలసి వస్తుంది, ఆ తరువాత వచ్చే వర్ణనను ఆస్వాదించే ముందు. కాని, ఎంత మాధుర్యాన్ని రుచిచూచినా, ఇంకా ఇంకా రుచి చూడాలనే ఉంటుంది.

నా "మహాశ్వేత" తమిళ నాటకము ఉత్తర దిగ్విజయయాత్రలో ఉన్న ఉజ్జయినీ రాజకుమారుడు, చంద్రాపీడుడు, తన స్నేహితుడు వైశంపాయనునితో కైలాస ప్రాంతంలో, అపూర్వ కిన్నరీసంగీతాన్ని వింటూ ఆ సంగీతము వినిపించిన వారికోసము వెతుక్కోవడముతో ప్రారంభిస్తుంది. ఈ అన్వేషణలో స్నేహితులిద్దరూ విడిపోతారు. చంద్రాపీడుడు తిరిగి, తిరిగి, అచ్ఛోద సరోవరము వద్దకువస్తాడు. ఆ దివ్య కాసారమును కన్నులార చూస్తూండగా, అతనికి ఒక కొండగుహముందు శివాలయప్రాంగణములో తపస్సుచేస్తూన్న మహాశ్వేత కనిపిస్తుంది.

ఇప్పట, బాణునివర్ణన అద్భుతంగా ఉంటుంది. మహాశ్వేత తెల్లని దేహచ్ఛాయ ఎదుటను ఉన్న కైలాస పర్వతానికే తెల్లదనమును అరువిచ్చిందట! శుక్లపక్ష పరంపరలలా ఉన్న ఆ తెలుపువలన ఆ పర్వతారణ్య ప్రదేశమంతా అచటి చరాచర వస్తుచయము సర్వమూ, తెల్లనైనవట! అంతేకాదు: లోకములోని హంసలన్నీ తమ తెల్లదనాన్ని ఆమెకు తెచ్చి ఇచ్చినట్లు, అతి పవిత్రమైన ధర్మహృదయపు తెల్లదనముపై కుబికి వచ్చినట్లు, దివ్యశంఖము నుండే మలచిన రూపమట్లు, ఆణిముత్యమే స్త్రీరూపము దాల్చినట్లు, పలువని ఏనుగు దంతపు చెక్కాలు అమర్చినట్లు, పున్నమచంద్రుని కిరణజాలముల "పరపాలకట్టె"తో పరిశుభ్రపరచినట్లు, అమృత ఫేనముతో పూత పూసినట్లు, — ఇంత ఎందుకు, చంద్రబింబాన్నే ఆడబొమ్మగాచేసి ఒళ్ళంతా కుటజ కుందసింధువార కుసుమాలతో అలంకరించినట్లు, తెల్లదనము పరమావధి నందుకొన్నదట, మహాశ్వేత దేహచ్ఛాయగా!

వీణవాయిస్తూ, మహాశివుని దివ్యనామ సంకీర్తనము చేస్తూన్న మహాశ్వేత పూజముగించగానే వీణానుస్వనములు టక్కున నిలిచిపోగా, కుముదములతో నిండిన సరస్సుపైన విజృంభించిన సహస్రానేక మధుకరముల మధురరవము చటుక్కున నిలిచిపోయినట్లనిపించినదట! శివవిగ్రహము చుట్టూ ప్రదక్షిణముచేసివచ్చి, మహాశ్వేత తనయెదుట నిలచిన చంద్రాపీడుని చూస్తుంది. ఆమె తపోమహిమను ప్రకటిస్తూ, స్వభావ ధవళములైన ఆమెచూపులు చంద్రాపీడునిపై దివ్యోదకములను చల్లి, అతనికి అపూర్వమైన తపఃఫలము నందజేస్తవి. ఆమెకు శ్రమ కలిగిస్తున్నానని సందేహిస్తూనే, ఆమెచేయు అతిథి సత్కారాలను కృతజ్ఞతతో అందుకుంటాడు, చంద్రాపీడుడు. తరువాత, ఆమె ఎవరో తెలుసుకోవాలనే ఉత్సుకతతో ఆమెను ప్రశ్నిస్తాడు, ఆమెను గురించి అతను. అతని ప్రశ్నకు వెంటనే సమాధానమియ్యదు, ఆమె. కాని, దీర్ఘాలోచనా నిమగ్నమైన ఆమె నేత్రముల నుండి సంతత ధారా ప్రవాహంగా కన్నీరు కారుతుంది. తెగిన ముత్యాల హారమునుంచి రాలే ముత్యపుసరులవంటి ఆ కన్నీటి ధారను చూచి చంద్రాపీడుడు ఆమె కంత బాధకలిగించినందులకు పశ్చాత్తాపపడుతూ ఒక్క పరుగున సరస్సు వద్దకు వెళ్ళి తన దోసిలినిండా సరోవర నిర్మలోదకాని తెచ్చి ఆమెను ముఖప్రక్షాళనము చేసుకొనమని ప్రార్థిస్తాడు. ఆ నీటితో ఆమె తన ముఖమును కడుగుకొని తన నారచీర కొంగుతో తుడుచుకుంటుంది. కాని, కన్నీరు కారుతూనే ఉంటుంది. దీర్ఘనిశ్వాసమును విడిచి ఆమె మెల్లగా తన కథ చెపుతుంది.

పూర్వజన్మములో ఒకానొక గంధర్వరాజ కూరిమిబిడ్డ మహాశ్వేత. అతి రూప లావణ్యయైన ఆమె ఒకానొక వసంతాగమువేళ చెలులతో గూడి అచ్ఛోద సరోవర ప్రాంతమున విహరింప వచ్చి ఎల్లెడల గ్రమ్మిన ఏదో దివ్య కుసుమపు పరిమళముచేత ఆకర్షింపబడి పువ్వును వెతుక్కుంటూ వెళ్ళి పావన పారిజాతాన్ని కర్ణభూషణముగా గల మిక్కిలి రూపవంతుడైన మునికుమారుని చూస్తుంది. శ్వేతకేతు కుమారుడు పుండరీకుడు నవమన్మథునిలా ఆమెకు కనిపింపగా మొదటి చూపులోనే ఆమె తన సర్వమూ అతనికర్పించుకుంటుంది. అప్పుడామె అనుకుంటుందట: "ఎక్కడిదీ తనూవైభవము! ఈ ముఖమును సృష్టించే నేర్పును అలవరచుకోవడముకోసమే కాబోలు బ్రహ్మ మొదట మొదట సకల జగ నయనానందకరమైన శశిబింబాన్ని నిర్మించడమూ, శ్రీలక్ష్మి నివాసముకొరకు తెల్లతామరలను సృష్టించడమూను!" అని. పుండరీకుని వింతసోయగము చూచి కుసుమాసవమాని మైమరచిన మధుకరంలా పరవశురాలైపోతుంది, మహాశ్వేత. కాని, అంతలో కొంత దిటవుతెచ్చుకుని అతడు తపసంపన్నుడైన మునికుమారుడు కాబట్టి యథోచిత రీతిని అతనికి ప్రణమిల్లుతుంది, ఆమె. నిష్కామపరుడైనా, మునికుమారుడు ఆమె అతి రూప లావణ్యమువల్ల చకితుడవుతాడు. ప్రణమిల్లిన ఆమెను ఆదరింపవెళ్ళిన్నాడు, మునికుమారుడు. కాని, అతనూ మోహపరవశుడైపోతాడు. అతని వైఖరిని గమనించిన మహాశ్వేత ప్రేమ మరింతవుతుంది. ఐనా, కొంత ధైర్యమును తెచ్చుకుని మునికుమారుని సహచరుడైన కపింజలుని ప్రశ్నించి, మునికుమారుని కర్ణభూషణమైన పారిజాతపువ్వు వృత్తాంతమును తెలుసుకుంటుంది. మునికుమారుడు శ్వేతకేతుమహర్షి పుత్రుడైన పుండరీకుడని తెలుసుకుంటుంది. పుండరీకుడు ఆమెను సమీపించి, "నిస్సంతగా అలరించిన ఈ దివ్య కుసుమము నీవద్దనే ఉండతగినది" అంటూ పారిజాతాన్నితీసి ఆమె చెవినలంకరిస్తాడు. అట్లని చేయు ఆమె చెక్కిలిని తాకేవేళ. పరవశుడైపోయిన అతను వణికే తన చేతినుండి తన జపమాల జారిపోవడమును గమనింపడు. మహాశ్వేత మాత్రము జపమాల భూమిపై పడకుండా అందుకుని, విలాసముగా తన మెళ్ళో వేసుకుంటుంది. ఇంతట్లోకే, చెలికత్తెలందరూ సమీపింపగా ఆమె వెళ్ళిపోతుంది.

పుండరీకుని మనస్సు చలించడము చూచి కపింజలుడు అతనిని గట్టిగా మందలిస్తాడు. అతని మాటలు సూటిగా తాకి, పుండరీకుడు మహాశ్వేతను ఆపి తన జపమాల తనకు ఇచ్చివేయమంటాడు. ఆమె ఇచ్చివేస్తుంది. కాని, మహాప్రేమ పరవశులైన ఇద్దరికీ తెలియదు జపమాల బదులు ఆమె తనమెడలోని ముత్యాలహారాన్ని అతని చేతనుంచినట్లు!

తర్వాత, కపింజలునికి తెలియకుండా, పుండరీకుడు మహాశ్వేత చెలికత్తె తరళికను కలుసుకుని, ఆమెవల్ల మహాశ్వేత జన్మవృత్తాంతమును తెలుసుకుని, తన నారఉత్తరీయము నుండి ఒక పేలికను చింపి, దానిపైన తమాలరసముతో లిఖించి పంపుతాడు ఈ మాటలను:

"మానస సరోవర నిర్మలోదకమున విహరిస్తూన్న రాజహంస
తామరతూడని భ్రమసి, నీటిలోని తీగల
ఇరుక్కుపోయింది,
నీ ముత్యాలహారమూ నన్నదేవిధంగా బంధించి వేస్తోంది,
నీ దెస." — అని.

పుండరీకుడున్నూ తన్ను విపరీతముగా ప్రేమిస్తున్నాడని తెలిసి మహాశ్వేత పరమానందభరితురాలవుతుంది. కాని, రాత్రికాకముందు, కపింజలుడు ఆమెవద్దకు ఆతురతతో వచ్చి, పుండరీకుడు ఆమె దెస బద్ధమానసుడై ఉన్నాడనీ, ఆ విపరీతపు ప్రేమవల్ల అతనికి ప్రాణహాని కావచ్చుననీ, తన ప్రాణమిత్రుని ఆదరించి అతని ప్రాణమును కాపాడమనీ అర్థిస్తాడు. మహాశ్వేత ప్రత్యుత్తరము చెప్పేలోపుగా ఆమె తల్లి మహారాణి సపరివారంగా అక్కడకు విచ్చేస్తున్నారని తెలియడంవల్ల కపింజలుడు "నీవెట్లాగైనా పుండరీకుని ప్రాణములను దక్కించవలెనుసుమా!" అని చెప్పి వెళ్ళిపోతాడు.

అర్ధరాత్రి, పండువెన్నెలలో, తరళి యైన మహాశ్వేత పుండరీకుడున్నచోటికి వస్తుంది. కాని, అప్పటికే వేళమించిపోతుంది. సంకేతస్థలాన్ని చేరేసరికి, వారికి హృదయవిదారకమైన కపింజలుని రోదనధ్వని వినిపిస్తుంది. మహాశ్వేతకై పరితపించి పరితపించి విగతజీవుడైపోయాడు, పుండరీకుడని తెలుస్తుంది మహాశ్వేతకు. అతనికొరకు గుండె పగిలిపోయేటట్టు విలపిస్తుంది ఆమె.

కాని, సహగమన ఉద్యుక్తురాలైన మహాశ్వేత కట్టెదుట ఒకానొక మహాపురుషుడు ప్రత్యక్షమై: "బిడ్డా! ధైర్యమును చిక్కబట్టుకో! ఓపికతో నీ ప్రాణములను కాపాడుకో! ఎప్పటికైనా, తప్పక, నీకు నీ మనోనాథునితో పునస్సమాగము జరుగనేవున్నది. ఇది తథ్యము!" అని చెప్పి, ఒక గొప్ప వెలుగులో పుండరీకుని భౌతికదేహాన్ని నక్షత్రమండలములోకి తీసుకుపోతాడు. కపింజలుడున్నూ తన మహిమవల్ల వారిలో కలిసిపోతాడు.

.... ఈ తన వృత్తాంతమును చెప్పి మహాశ్వేత మరింత దుఃఖిస్తుంది, చంద్రాపీడుని ముందు. "అప్పటినుండి ఇప్పటివరకూ అతని సమాగమమును నిరీక్షిస్తూ, ఈ తపస్సును భరిస్తున్నాను — అతని పేరే జపించుకుంటూ, అశ్రుతర్పణముచేస్తూ!" అంటుంది. మళ్ళీ, దుఃఖసముద్రములో మునిగిపోతుంది. అతడామెను అనేకవిధాల ఊరడింపచూస్తాడు. ఎంతో సేపటికి, అతని విపరీతపు సానుభూతి ఆమెను ఒకకొంత ఓదార్చగలుగుతుంది. మరొక పర్యాయము, అతను సెలయేటినుండి దోసిలితో తెచ్చిన చల్లని ఉదకముతో మహాశ్వేత తన ముఖమును కడుక్కుంటుంది.

ఆతర్వాత, తన ప్రాణస్నేహితురాలైన కాదంబరిని చూడడానికి వెళుతూ మహాశ్వేత చంద్రాపీడుని తనతోకూడా హేమకూటమునకు తీసుకు వెళుతుంది. కాదంబరీ మహాశ్వేతా బాల్యస్నేహితులు. తన స్నేహితురాలికి కలిగిన వియోగమును తెలిసి, కాదంబరి తానున్నూ అవివాహితయై ఉన్నది — ఎవరెన్ని చెప్పినా వినక.

కాని, చంద్రాపీడుని చూసి చూడడముతోనే ఆమె అతనియెడల బద్ధమానురాలవుతుంది. అతడున్నూ ఆమెను అపరిమితంగా ప్రేమిస్తాడు. వీరి పరస్పర ప్రేమనుగురించి తెలుసుకున్న మహాశ్వేత చాలానంతోషిస్తుంది.

... రేడియోనాటకముకోసము మేము కథను చాలా కుదిపరచాము. తరువాత కథ:

చంద్రాపీడుని కొరకు వెతుక్కుంటూ వచ్చి వైశంపాయనుడు అచ్ఛోద సరోవర ప్రాంతము చేరి, అక్కడనుంచి హేమకూటమునకు బయలుదేరుతాడు. చంద్రాపీడుడు కాదంబరిని విడువలేక విడువలేక విడిచి, అచ్ఛోదవద్ద వైశంపాయనుని కలుసుకుంటాడు. ఇంతట్లోకే, ఉజ్జయినినుంచి తండ్రి కబురు పంపగా వైశంపాయనునీ తన సైన్యాన్నీ అక్కడఉంచి తాను రాజనగరు చేరుతాడు. కాని, కొంతకాలానికి అతనికి కబురు వస్తుంది అచ్ఛోద సరోవర ప్రాంతమున తిరుగుతూ వైశంపాయనుడు ఒకానొక లతామంటపాన్ని దరిసి, చటుక్కున ఏదో పూర్వస్మృతి కలుగనవునువల్ల, తా నక్కడే ఉండిపోయాడనీ, ఎంత పిలిచినా లతామంటపమును విడిచి రాననుచున్నాడనీ. స్నేహితుని గురించిన బెంగతో చంద్రాపీడుడు వెంటనే అచ్ఛోద సరోవర ప్రాంతమును చేరుతాడు. అప్పటికే మహాశ్వేత అచటికి వచ్చి ఉంటుంది. కాని, అతనిని చూడడములోనే మొదటిసారి వారు కలుసుకొన్నప్పటికంటె ఎక్కువగా దుఃఖిస్తూ, జరిగిన వృత్తాంతము చెపుతుంది: ఏదో పూర్వస్మృతి వచ్చి పొదరింటిలోనే ఉండిపోయిన వైశంపాయనుడు మహాశ్వేతను చూచి చూడడముతోనే ప్రేమోన్మాదుడై తన విశేష ప్రేమను ప్రకటిస్తాడు. ఈ ప్రలాపము మహాశ్వేతకు విపరీతపు బాధకలిగించి "అజన్మాంతమూ నేను పుండరీకునికి చెందినదానను. నన్ను గురించి నీవు చిలుకలా ప్రేలుతున్నావేమి?" అని అరిచే సరికి ఆమె మాటలు అమోఘములు కాబట్టి, వైశంపాయనుడు చిలుకగా మారిపోతాడు.

చిలుకగా మారిన తన స్నేహితునిగురించి చంద్రాపీడుడు దుఃఖిస్తుండగా, కాదంబరి అక్కడకు వస్తుంది. వారందరూ చాలా బాధ

(మిగతా 6 వ పేజీలో)



ఉ చి త క

వెజిటబుల్

కా లి

పేరొందిన తమ టాయిలెట్ సబ్బు
బహుమతి స్కీమును

మేలిరకం టాయిలెట్ సబ్బు
మూడు మలబార్ గ్లోరీ బిళ్ల
ఆరు మలబార్ లిండా
కలిగిన ప్రతి క్యాలెండర్
ఉచితంగా మేము పంపుతాము
చురణాలయం

రూపవాణి

'స్వరదేవ్' సచ్ దేవ్ బర్మన్

బహుముఖాలుగా కాంతులు ఈనరా యుముడుచుకొని చిత్ర విచిత్ర వర్ణాంతో ప్రకాశించే స్ఫటికంలా సచిన్‌దేవ్‌బర్మన్ ప్రతిభ సంగీత ప్రపంచంలో బహుముఖాలుగా ప్రకాశిస్తోంది. చలనచిత్ర సంగీతంలో ఎన్ని రకాల అభిరుచులు వుండటానికి సాధ్యమో, అన్నిరకాల సంగీతాన్ని విరజిమ్మగల ఫౌంటైన్ బర్మన్. బర్మన్ సంగీతం అందమైన పెంకి పిల్ల లాంటిది. ఏలాకీగా అమాయికంగా, అడవుల్లో సెలయేళ్ళవెంట చెంగు చెంగున గంతులు వేస్తూ, కిలకిల నవ్వుతూ పరిగెత్తుతుంది. అంతలో అల్లరిచేస్తూ, కాలికందినదంతా తన్నేస్తూ, హాహాముచేస్తూ గుణుస్తుంది. కాసేపటికి మున్నుగా వింతహాయిలు ప్రసర్పిస్తుంది. నెరజాణలా నయనాలు ఊపుతుంది. ప్రేయసిగా విరహపడుతుంది. ప్రేమ చూపుతుంది. శరత్ వర్ణించే స్త్రీలా వినయమూ, భక్తీ, కరుణ, వాత్సల్యమూ ప్రదర్శిస్తుంది. మాతృమూర్తిగా జోలపాడుతుంది. పల్లెపడుచుగా చేలగట్ల పై అమాయికంగా పాటలు పాడుకుంటుంది. ఆంగ్లోయిండియన్ పిల్లలా రాక్‌ఎన్‌రోల్ చేస్తుంది.

బర్మన్ సృష్టించలేనిది లేదు. ఆయన సాహసానికి అంతులేదు. ప్రయోగాలు చెయ్యటం ఆయనకి ఆదర్శం, అలవాటు. నిలకడ నీటిలా పాచిపట్టకూడదు సినిమా సంగీతం. క్షణ క్షణం మార్పుకు లోనవుతూ వుండాలి. సంగీతమేకాదు. ప్రపంచంలో ఏదైనా అంతే. మార్పులేనిదే మానవుడు జీవించలేడు. ఈ సత్యాన్ని గ్రహించే బర్మన్, సంగీత ప్రపంచంలో విధివిరామం లేకుండా, మూలమూలలనీ, వెతుకుతూ, కొత్తకొత్త తీరు తెన్నులు పరిశోధిస్తూ, పరిచయం చేస్తూన్నాడు. ఈ అన్వేషణలో ఆయనకు తృప్తి లేదు. గమ్యం లేదు. పురోగమిస్తున్నకొద్దీ దిక్చక్రంలా, మృగతృష్ణలా దూరమవుతూంటుంది. ఈఅన్వేషణలో ఆయన ఒక్కసారైనా వినువుతో వుస్సురని నిట్టూర్చడు. 'జీవుని వేదన'ను సంతోషంగా స్వీకరిస్తాడు. ఎందరు ఎన్నివిధాల విమర్శించినా ఆయన విశ్వాసం కొంచమైనా పట్టుసడలదు. తను ఏది సృష్టించినా అమృతం కాగలదనే నమ్మకంవుంది. సాంప్రదాయపు నేలను విడచి సాముచెయ్యగల్గటం ఆయన కొక్కడికే చెల్లింది. అయినా, అవసరమనుకున్నప్పుడు స్వచ్ఛమైన శాస్త్రీయ సంగీతం చేపట్టుతాడు.

చిత్రాలలో నేపథ్య సంగీతంపట్ల శ్రద్ధా భక్తులుచూపే బహుకొద్దిమందిలో ఆయన ఒకరు. చిత్రం స్థాయి దిగజారి పోతున్నప్పుడు, దర్శకుడికి అండగా నిలబడి, ఆతడు చెప్పలేక పోయినదాన్ని, తాను వ్యాఖ్యానించేసి, దర్శకుని రచయితల పరువు కాపాడటం ఆయనకెన్నోసార్లు తప్పనిసరైపోయింది. నేపథ్య సంగీతానికి ఆయనకి కావలసినవి కొన్నిశబ్దాలు. రాగాలు, తాళాలు, శృతులు- యివేవీ అక్కర్లేదు. తెర మీద ప్రేక్షకులుచూసే విషయాలు మరింత స్థిరంగా వారిమనస్సుల్లో నిలచిపోయేందుకు తగిన శబ్దాలు, దృశ్యానికి ఉపశ్రుతిగా ఆయన వుపయోగిస్తాడు. ఆశబ్దాలు, సితార్, వాయులీనం మొదలయిన వాద్యాల ద్వారా వుత్పత్తి అయినవికావచ్చు, శేడా పిట్టల అరుపులు, రైళ్ళు పోతున్న శబ్దాలు కావచ్చు. తలుపు చెక్కల చప్పుడు కావచ్చు. శబ్దం, దృశ్యానికి ఆలంబ...గా వుండి మరింత ఆహ్లాదకరంగా చేసే...గా వుండాలిగానీ, మొత్తం దృశ్యాన్నే ... కూడదని తెలుసుకున్న కొద్ది... ఆయన ఒకరు. చాలా లలితంగా, ...రాయన.

...ప్రొడక్షన్స్‌కూ, నవకేతన్ ...కు ఆస్థాన సంగీత దర్శకుడు. ...స్వర్ణకు పతీల్ చౌధురీ కూడా

అన్నారు ...) బర్మన్ సంగీతాన్ని స్థూలంగా రెండు విభాగాలుచేస్తే, ఒకరకం— బిమల్‌రాయ్ చిత్రాలకు ఆయన సమకూర్చే సంగీతం, రెండవరకం—నవకేతన్‌వారికి సరఫరా చేసే సంగీతం.

మొదటిరకం సంగీతంలో ఆయన అతి లలితమైన స్వరాలూ, శబ్దాలూ ప్రయోగిస్తాడు. సితార్, వేణువు, జలతరంగిణీ, సరోద్‌లను యీ రకంలో వుపయోగించుకుంటాడు. లలిత రసాన్ని ఎప్పుడు తెచ్చుకుంటాడు. సుజాత చిత్రంలో యీరకం సంగీతపు పరమావధిని ప్రదర్శించాడు. సుడులు తిరిగిపోయే సెగలెత్తు పొగలాగా, ప్రశాంతంగావున్న నీళ్ళలో చిన్నని చిన్న రాయి వేస్తే వచ్చే అలలచక్రాలలాగా ఆయన సంగీతం ఎంత హాయిగావుంది ఆచిత్రంలో. ప్రథమ పురుషస్పర్శకు కన్యదేహంపై లేచే పులకలు, మనస్సులో కలిగే మధురోహలూ, సిగ్గుతో కుంచించుకుపోయే కన్యమున్న ప్రణయం, సుజాతచిత్రంలో ఆయన ఎంత గొప్పగా వర్ణించాడో ఒక్కసారి చిత్రంచూసిన వారెవరూ ఎన్నటికీ మరువలేరు. ముఖ్యంగా (కన్యలు)

రెండవరకం సంగీతం నవకేతనవారికి సరఫరా చేసేది. యాభైయ్యేళ్ళవయసులో ప్రవేశించినా ఆయనలో యిప్పటికీ చల్లారని ఆకతాయితనం, పొగరు మోతుతనం, యవ్వనం సాహసం—యీ చిత్రాలలో విశ్వరూపం దాల్చుతాయి. ఆయనలోని ఆత్మవిశ్వాసం, గర్వం, యీ రకం సంగీతంలో గుబాళిస్తాయి. ట్రంపెట్‌లూ, ఏకార్డియనులూ, పియానోలూ, గిటార్‌లూ, మొరాకోసులూ యీ రకం సంగీతంలో వుపయోగిస్తాడు. ఇంకా శివం ఎత్తినప్పుడు, కారు హారన్‌లూ, పళ్ళాలూ, గిన్నెలూ, చెంబులూ, తలుపు చెక్కలూ, చేతికి కాలికి అందిన ప్రతిఅడ్డమైనదాన్నీ వుపయోగించిపారేస్తారేమో ననిపిస్తుంది. అటువంటి శబ్దాలను వుత్పత్తి చేస్తాడు.

ఆయన స్వరమాత్రానికే గిన్నెల్లోంచీ, చెంబుల్లోంచి, తలుపు చెక్కల్లోంచీ, సంగీతం చిమ్ముకుంటూ వస్తుంది. ఆయన తాకిందంతా సంగీతమే. రాగాలనూ, స్వరాలనూ శాస్త్రాన్ని ఎడంకాలితో తన్నేయగల సాహసం వస్తుందిఆ వుధృతంలో. స్వరాలను కంకర రాళ్ళలా పోగేసుకుని చేతికొచ్చినట్లల్లా విసురుతాడాయన. ఆయన ఎల్లావిసిరినా అవి పొందికగా అతుక్కుంటాయి. కళ్ళుమూసుకుని సవ్యసాచిలా స్వరాలను వదులుతుంటాడు. ఈ విద్యలో యీ సవ్యసాచికి ఎదురు నిలవగల ధీమా ఎవరికీ లేదనిపిస్తుంది. ఇంత అందమైన అల్లరీ ఆగంచేసేందుకూ, చేయించు కొనేందుకూ, ఆయనకు కిశోర్‌కుమార్, ఆశాభోన్‌స్లేలు కుడీ ఎడమ భుజాలుగా చేరతారు.

కొన్ని కొన్ని పాటలలో రాగం అసలువుండదు. వచనం స్థాయికి దిగజారిపోతుంది. తప్పతాగిన వాడి కూనిరాగంలాగా, జోరీగ గీపెట్టినట్లుగా వుంటాయి.

ఒక గాయకుడు గొణుగుతూంటాడు, వాద్యాలు మూలుగుతూ వుంటాయి. తాళం పడుతూ వుంటుంది. అయినా ఎంతో హాయిగా వుంటాయి. బర్మన్‌లోని యీ గర్వం, సాహసం, పొగరుమోతుతనం 'చల్తీకానామ్ గాడి' చిత్రంలో విశ్వరూపందాల్చి, శ్రోతలందరికీ మత్తుజల్లి, వెర్రిపుల్లాయిలని చేసేశాయి. సినిమా అయిపోయింతర్వాత 'తమాషాగా వుందే' అని శ్రోతలు బుర్రగోకించు కుంటారు. (చాదస్తుల తోసహా)

'శాస్త్రీయ సంగీతం 'ఓనామా'లు రాని ప్రతివాడూ చేసేదే యిది,' అని కొందరు ఆక్షేపిస్తారుగానీ, బర్మన్ గొప్ప సంగీత విద్వాంసుడు. స్వయంగా గొప్పగాయకుడు. సుజాత చిత్రంలో ఆయన పాడిన పడవపాట, చలనచిత్ర సంగీతంలో అపూర్వం అంటే అతిశయోక్తి కాదు. ఆ జానపద గీతానికి, లేశమైనా సినిమా రంగువెయ్యకుండా, కరుణ, వేదన, బ్రతుకు బరువూ, కంఠపు ప్రతిధ్వనిలో తొణికిసలాడించాడు ఆయన. అవకాశం దొరికినపుడల్లా జానపద సంగీతాన్ని సినిమాల్లో వుపయోగించుకునేందుకు ఆత్రుతపడే, యిద్దరు ముగ్గురిలో యీయన ఒకడు.

బెంగాల్ సమీపంలోని త్రిపుర యీయన పుట్టిపెరిగిన స్థలం కావటంవల్ల, యీయన ఎన్నిరకాల సంగీతం సృష్టించినా, అన్నింటిలోనూ బెంగాలీ జానపద సంగీతచ్ఛాయలు పడుతూనే వుంటాయి.

గాంభీర్యం, చిలిపితనం, కరుణ, సాహసం, అనుభవం, పసితనం, ప్రౌఢత్వం, ముగ్ధత్వం— అన్నీ ఒక్కుమ్మడిగా వెంటబెట్టించుకున్న స్వరదేవ్ సచిన్‌దేవ్ బర్మన్.

—సారథి



ఎస్. డి. బర్మన్

చంద్రికా పిక్చర్స్‌వారి 'శ్రీ కృష్ణ రాయబారం'లో సంధ్య, ఎ. వి. సుబ్బారావు, రఘురామయ్య

నాట్యం



శ్రీ కోరాడ నరసింహారావు

భారతప్రభుత్వంచే స్కాల... (కళాకారుల)

రు ... న్య ప్రవీ... వెంకట ... ప్రకుపర్తి...రై.

పూర్తయిన చిత్రంలో కొత్తపాటకు జాగా

చిత్రం అంతాపూర్తయి సెన్సారుకు సిద్ధంగా వున్నా, అత్యవసరం అనిపించేటంత అందమైన పాటగానీ, నృత్యంగానీ దొరికితే వాటికి ఆచిత్రంలో జాగా కల్పించటం అసాధ్యమూ, అపూర్వమూ కాదు.

ఒకరోజు సంగీత దర్శకుడు బర్మన్ ఆయన యింటిల్లో తన్మయత్వంలో కూనిరాగం తీస్తున్నాడు. 'బొంబాయ్ కా బాబూ' నిర్మాతలు జాల్ మిస్త్రీ, రాజ్‌ఖోస్లా ఆయనింటికివచ్చి ఆ కూనిరాగం విని ముగ్ధులై, ఈ రాగాన్ని ఎలాగైనా తమ చిత్రంలో ఉపయోగించమని కోరారు. కాని చిత్రం దాదాపు పూర్తయిపోయింది అప్పటికే. వెంటనే కవి మజ్రూని పిలిపించి ఒక పాట రాయించారు. ఆ పాటకి యీ రాగాన్ని తొడిగారు. ఫిలింని సాగదీసి అందులో యీ పాటకి జాగా చేశారు. ఈ పాటను దర్శకుడు రాజ్‌ఖోస్లా షూట్‌చేస్తాడు. మన్నాడే పాడాడు. కథానాయిక సుచిత్రాసేన్ బొంబాయి రావటంతో నిర్మాణం ఆఖరుఘట్టంలోపడింది. నాయకుడు దేవానంద్. నజీర్ హుస్సేన్, అచలాసచ్‌దేవ్, ధుమాల్, జగదీష్ మున్నగువారు కూడా నటిస్తున్నారు. సంభాషణలు రాజేంద్రసింగ్ బేడీ వ్రాశాడు. సంగీతం బర్మన్.

పృధ్వీరాజ్

ఎస్.సి.ఫిలింస్‌వారు నిర్మించనున్న సికిందర్—ఆజం' చారిత్రకచిత్రంలో పురుషోత్తముని పాత్రకు పృధ్వీరాజ్‌కపూర్‌నువన్నుకున్నారు. సికిందర్ పాత్రను అజిత్ నిర్వహిస్తాడు. దర్శకుడు హర్సుఖ్, స్క్రీన్‌ప్లే తక్వాపూర్ జలాలాబాదీ, సంగీతం హన్స్‌రాజ్‌బేడీ, నిర్మాత గుల్షాన్ జేడీ. (పూర్వకాలంలో సికిందర్ పాత్రను పృధ్వీరాజ్ ధరించి అఖిల భారతంలో అఖండ ఖ్యాతినార్జించాడనీ, పురుషోత్తముని పాత్రను సొహ్రాబ్ మోడీ ధరించాడనీ పాఠకులకు విదితమే.)

రాజ్ కపూర్ సరోజాదేవి జోడీ

'కల్యాణ పరిసు' తమిళ చిత్రంతో అఖండంగా కీర్తి, ధనం ఆర్జించుకున్న వీనస్ పిక్చర్స్‌వారు, ఆ చిత్రాన్ని హిందీలో కూడా నిర్మిస్తున్నారు. 1959 డిసెంబరు 31 న చిత్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఇంకా పేరుపెట్టలేదు. నాయకుడు రాజ్‌కపూర్. తమిళ చిత్రంలో నాయికగా నటించి ప్రేక్షకుల మన్ననలను దోచుకున్న బి. సరోజాదేవి యీ చిత్రంలో నాయికగా నటిస్తోంది. ఈ చిత్రం 'పెళ్లి కానుక' అనే పేరిట తెలుగులో త్వరలో విడుదలకానున్నదనీ, నాయికా నాయకులు సరోజాదేవి, నాగేశ్వరరావు అనీ పాఠకులకు విదితమే.

అనుపమ చిత్రవారి "ప్యార్‌కి ప్యాస్"

మహేష్‌కౌల్ దర్శకత్వంక్రింద మహబూబ్ స్టూడియోలో తయారౌతున్న అనుపమ చిత్రవారి 'ప్యార్ కి ప్యాస్' చిత్రానికి కళాదర్శకుడు బీరేన్ నాగ్ యీమధ్య మనోక బ్రహ్మాండమైన సెట్టును నిర్మించాడు. ఈ సెట్టుపై ఎనిమిది షూటింగు విభాగాలున్నాయి. సెట్టుప్లానులోనూ, నిర్మాణంలోనూ, అలంకరణలోనూ, అపూర్వమైన తగ్గ కౌశలం ప్రదర్శించాడు బీరేన్ నాగ్.

ఈ చిత్రాన్ని గేవాకలర్ సినిమాస్కోప్‌లో నిర్మిస్తున్నారు. ఇప్పటికి 5 రీళ్ళు పూర్తయినాయి. నటీనటులు నిమీ, శ్రీకాంత్ గౌరబ్, హనీ ఇరానీ, మనోరమ, లాల్‌బహదూర్ మున్నగువారు. ఛాయాగ్రహణం సాజా నాయక్, సంగీతం వసంత్ దేశాయ్, రచన పండిట్ ముఖ్‌రాం శర్మ, పాటలు భరత్‌వ్యాస్. ఇంత వరకూ రెండు పాటలను చిత్రీకరించారు. ఫిబ్రవరి మధ్యంలో షూటింగు తిరిగిప్రారంభిస్తారు.

నికత్సు అనే జాపనీస్ ఫిల్ముకంపెనీ రెండు చిత్రాలను విదేశాలలో చిత్రించాలనుకుంటోంది. "ది డ్యూయెల్ ఆఫ్ నెరుయాగరా" చిత్రాన్ని కెనడాలోనూ, మరోచిత్రాన్ని స్విట్జర్లాండ్, ఇటలీలలోనూ, చిత్రిస్తారు. ఏప్రియల్ నెలనుంచి నెలకు నాలుగేసి వర్ణచిత్రాలను కూడా నిర్మించాలని యీ కంపెనీ సంకల్పం.

"రాధాకృష్ణ"

ఢిల్లీ, జనవరి 27— చిలీ విశ్వవిద్యాలయంవారు జనవరి 25 న నిర్వహించిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో భారతీయ చిత్రం 'రాధాకృష్ణ' ఉత్తమ చిత్రంగా ఎన్నికయింది.

విశేషాలు

ఉత్తమ తెలుగు చిత్రం ఎన్నికకు 17 చిత్రాలు

ఫిలింఫాన్స్ కార్యవర్గంచే ఆమోదం

మద్రాసు ఫిలిం ఫాన్స్ సంఘ కార్యవర్గం శ్రీ శివరావు కస్తూరిస్వామి అధ్యక్షతన 11వ తేదీన సమావేశమైంది. 1959 లో విడుదలైన తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ చిత్రాలలో ఉత్తమ చిత్రాల ఎన్నికకై ప్రతి భాష నుంచి కొన్ని చిత్రాలను ఎంచుకున్నారు. వీటిని ఆయా భాషాచిత్రాలకు నియమించబడిన న్యాయమూర్తులు పరిశీలించి, ఒక్కొక్క భాషకూ ఒక్కొక్క ఉత్తమ చిత్రాన్ని నిర్ణయిస్తారు. 1959లో తెలుగులో విడుదలైన 45 చిత్రాలలోనూ యీ క్రింది 17 చిత్రాలను పోటీకి ఎంచుకున్నారు:

ఆలుమగలు, అప్పుచేసి పప్పుకూడు, బాలనాగమ్మ, భాగ్యదేవత, భక్త అంబరీష, ఇల్లరికం, జయభేరి, కృష్ణలీలలు, మాయింటి మహాలక్ష్మి, మనోరమ, మాంగల్యబలం, పెళ్లిమీద పెళ్లి, రేచుక్క పగటిచుక్క, శభాష్ రాముడు, సిపాయి కూతురు, వచ్చిన కోడలు నచ్చింది, వీరభాస్కరుడు.

తెలుగు చిత్రాలను పరిశీలించే న్యాయమూర్తులు శ్రీయుతులు యు. కృష్ణారావు, జి. వి. ఎస్. రావు, ఎం. ఎ. దీనదయాళు, టి. రామప్రసాదరావు, నారాయణమూర్తి, శ్రీమతులు టి. వేణుగోపాలరావు, రుక్మిణి భూపతి, వి. వి. రామాదురై.

నూతన కార్యవర్గం

జనవరి 17 వ తేదీన జరిగిన దక్షిణభారత ఫిలిం జర్నలిస్టుల సంఘంవార్షిక సర్వసభ్య సమావేశంలో 1960 వ సంవత్సరానికి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ టి. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు శ్రీకె.ఎ. గణేష్, కార్యదర్శి పి.జి. ఆనంద్, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. ఎన్. పార్థసారథి, కోశాధికారి కె. నటరాజన్, సభ్యులు శ్రీ యుతులు కె. ఆర్. బాలన్, మధుమూర్తి, ఆర్. రంగరాజన్, జి. సదాశివం, కె. వాసుదేవన్.

మద్రాసు స్టుడియోలో తిరిగి మూడు షిఫ్టులు

ఫిలిం ఛేంబరు నిర్మాతల సమావేశంలో స్టుడియోలలో షిఫ్టుల పద్ధతిని గురించి పలువురు పలువిధాలుగా అభిప్రాయాలను వెలిబుచ్చారు. చివరికి మూడు షిఫ్టుల వాదమే నెగ్గింది. ఫలితంగా రెండు షిఫ్టులు అమలులోవున్న స్టుడియో లన్నిటిలోనూ యిప్పుడు మూడు షిఫ్టులు ప్రవేశపెట్టారు.

సత్యజిత్‌రాయ్ కొత్తచిత్రం 'దేవి'

ప్రభాత్‌కుమార్ ముఖర్జీ కథ ఆధారంగా సత్యజిత్‌రాయ్ దేవి అనే చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. దర్శకత్వం ఆయనే నిర్వహిస్తున్నాడు. కోడలిని దేవతగా భావించి, ఇంటిలోవారంతా ఆమెను పువ్వులలోపెట్టి పూజిస్తూ వుంటారు ఈ కథలో శర్మిళాటాగూర్ యీ 'దేవి' గా నటించింది. ఇంకా ఛబీబిస్వాస్, సౌమిత్రా చటర్జీ, కరుణా బెనర్జి (పథేర్ పాంచాలి) మున్నగువారు నటిస్తున్నారు. ఈ "దేవి" ని భారతీయులేకాక, ప్రపంచమంతా ఆరాధించగలదనీ, సత్యజిత్‌రాయ్ కి మరో అంతర్జాతీయ బహుమతి తప్పదనీ పలువురు విశ్వసిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం సరోద్ వాద్య ప్రవీణుడు ఉస్తాద్ ఆలీ అక్బర్‌ఖాన్.

వెండి తెరకు టాగూరు నవల

రవీంద్రుని 'ఘరేబైరే'ను హరిసాదన్ దాస్ గుప్త, ఎ. సి. గంగూలీలు యిరువురు కలసి వెండితెరమీది కెక్కిస్తున్నారు. నాయికగా సుమిత్రాదేవిని ఎంచుకున్నారు. రవీంద్రుని ఈ నవలను లోగడ సత్యజిత్‌రాయ్ నిర్మించాలని సంకల్పించినట్లు వార్తలువచ్చాయి. అయితే ఆ ప్రస్తావన తిరిగి రాలేదు.

ధనలక్ష్మీవారి 'మహారథి కర్ణ'

పురోగమిస్తున్న లఘు పరిశ్రమలలో డబ్బింగు పరిశ్రమ ముఖ్యమైనది. చిత్రాలను డబ్బు నేయడానికి డబ్బు ఆట్టే అక్కరేదు. అయినా డబ్బు బాగానే చేసుకుంటాయి. ఈ పరిశ్రమలో శ్రమ తక్కువ. ముడి ఫిలిం వ్యయం బొత్తిగా ఉండదు. యీ కరువు కాలంలో.

పై విషయాల దృష్ట్యా ధనలక్ష్మీవారు పూర్వకాలంలో (సుమారు ఒకటిన్నర దశాబ్దాల క్రితం) ఉత్పత్తి అయిన "మహారథి కర్ణ" హిందీ చిత్రాన్ని యిప్పుడు తెలుగులోకి అనువదించారు. మహాభారత గాథలు యెన్నిసార్లు విన్నా, కన్నా, పాతపడవనీ, అవి అమర గాథలనీ వేడివేడి గారెల్లా ఉంటాయనీ నిర్మాతల భావం. వ్యాసుని భారతాన్ని యిప్పటికీ చాలామంది అనువదిస్తున్నారు కదా. 15 ఏళ్ళు దాటితేనేం అనువదించడానికి, అని వారు యీ చిత్రాని డబ్బు చేసుకోవాలనుకున్నారు.

కర్ణుడుగా పృధ్వీరాజకపూర్ ఎంతో హుందాగా, అందంగా ఉన్నాడు. అయితే ఆయన పాత్ర చిన్నది. పెద్ద పాత్ర కృష్ణుడిది. దాన్ని సాహు మోడక్ ధరించాడు. దుర్యోధనుడిగా కె. ఎన్. సింగ్, కుంతిగా దుర్గాఖోటే నటించారు.

ఈ నటుల చిన్నతనపు రోజులవి. వారిని ఇప్పుడు పోల్చుకోవటం కష్టం. పదిహేనేళ్ల పాత దృశ్యాలకు, ఇప్పటి సరికొత్త శబ్దానికీ, పాత క్రొత్త సంప్రదాయాలకువలెనే పొత్తు కుదరలేదు. ఘంటసాల పాడిన రెండు పద్యాలు బావున్నాయి. 'పాత'ను మెచ్చుకునే అలవాటున్నవారికి యీ చిత్రం బాగుంటుందేమో! యీ చిత్రానికి, సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణాచార్యులు గారు సాహిత్య పర్యవేక్షణ చేయుటం, కొని పాటలు, పద్యాలు, జాషువా, కరుణశ్రీ గార్లు అందజేయ్యటం విశేషం.

ఫిల్మిస్తాన్‌వారి 'మైనే జీనా సీఖ్‌లియా' చిత్రంలో రవీంద్ర కపూర్, అమితా

చిత్ర సమీక్ష: ఫిల్మిస్తాన్ వారి "మైనే జీనా సీఖ్ లియా"

ఏజన్నకొద్దీ చిత్రాలు నిర్మించి, ప్రభుత్వ ఆదాయాన్నీ, ముడిఫిలిం పరిశ్రమనూ పోషించటం ఫిల్మిస్తాన్‌వారి ఆదర్శం. ఆ వజన్నలో కొన్నిచిత్రాలు (పా) తాళప్రమాణాన వుంటాయి. అటు మరాఠీలోనూ, యిటు హిందీలోనూ బహుపురాతన కాలంనుంచి ఆర్థిక సంఖ్యలో ఫిల్ములను వుత్పత్తిచేసిన ఉభయ భాషా ప్రవీణులు ఫిల్మిస్తాన్‌వారు. ఫిల్మిస్తాన్‌లో పనిచెయ్యని దర్శకుడూ, నటించని తార, తెరకెక్కని కథ లేదని కొందరు -మాటవరసకి అంటుంటారు. ఆర్థికంగా దెబ్బతిన్న ఫిల్మిస్తాన్ చిత్రాలను వ్రేళ్లమీద లెక్కించవచ్చును.

కథా సంగ్రహం:

ధర్మాపురం క్వారీ (గనులు (తవ్వే కంపెనీ) యజమానురాలు ఒకావిడ వుంటుంది. (దుర్గా ఖోటే) ఆవిడ భర్త కథ మొదట్లు కాకముందే చనిపోయి, గోడమీద ఫోటోలో నివసిస్తూ వుంటాడు.

ముసలి పీడనౌకరు (బద్రీప్రసాద్) ఆడవిలో, అందమైన బంగళాలో కాపురం వున్నాడు. అతనికి, హంటర్‌వాలీ లేక జంగిల్‌గర్ల్ నమూనాలో ఒకకూతురు (అమితా) వుంది. వీడవాళ్ళ కావటంచేత, ఆమె ఎప్పుడూ బిగుతు పాంట్లూ, బుష్‌కోట్లూ, బూట్లూవేసుకుంటూ వుంటుంది. వేటకుక్కని వెంటవేసుకొని సరదాగా తుపాకితో సింహాలూ మొదలయిన వాటిని చంపుకుంటూ ఆడుకుంటూ వుంటుంది. శిష్టరక్షణ, దుష్టశిక్షణా ఆమె ఆదర్శం. రవుడీలను తుపాకీతో బెదిరిస్తూంటుంది. ఇలావుండగా కొన్నాళ్లకి క్వారీయజమానురాలు కొడుకు కైలాష్‌బాబు (రవీంద్రకపూర్) అనే హంటర్‌వాలా విదేశాలలో చదువు ముగించుకుని వచ్చి, అడవిలో తిరుగుతూ, యీ అమ్మాయి దగ్గర తుపాకీ పేల్చటం నేర్చుకుని, బదులుగా జీపు నడపటం నేర్పుతాడు. తర్వాత డ్యూయెట్ పాడి, గుట్లో పెళ్ళి చెసుకుంటారు.

క్వారీ మేనేజరు చమన్‌లాల్ దుష్టుడు. (కైలాస్) అతడు ఉక్రోషంతో యజమానురాలికి ఫిర్యాదుచేసి, కథానాయకుణ్ణి విదేశాలకు పంపిస్తాడు.తర్వాత ఆఅమ్మాయితల్లి అవుతుంది. పిల్లవాడిని దుష్టుడు దొంగిలించుకువస్తాడు. ఆమె గుడిసె తగులబడి పోతుంది. తల్లి అంతకు ముందే పోతాడు. అంతా ఆమె చనిపోయిందను కుంటారు. విదేశాలనుంచి తిరిగి వచ్చిన కైలాష్ రెండోపెళ్ళి చేసుకుంటాడు. పిల్లాడు అనాథ శరణాలయంలో పెరుగుతుంటాడు. కథానాయిక యీలోగా రెండు మూడు ఆశ్రమాలు మారుతుంది. దుష్టుని వన్నాగంలో చిక్కుకున్న పిల్లవాడిని ఆమె రక్షిస్తుంది. ఆమెకు విపరీతంగా గాయాలు తగులుతాయి. నాయికా నాయకులూ, వారి పిల్లవాడూ కలుసుకుంటారు. ఇక్కడ దర్శకుడు కొత్త తటపటాయించాడు, ఆమెను చంపాలా బ్రతికించాలా అని. బ్రతికిస్తే సినిమా పండితులు దుమ్మెత్తి పోస్తారు.

కథ యిక్కడివరకూ హుషారుగానే వుంది గనుక, యీ కాస్త విషాదం చేసినంతలో పోయిందేమీలేదు. గ్రహించి, పండితుల ఆత్మ శాంతికోసం ఆమెను కథకు బలిపెట్టారు.

ఇందులో నూతన నటుడు రవీంద్రకపూర్, రాజకపూర్, దిలీప్‌కుమార్, దేవానంద్ మొదలయిన వారి నటనలను నమపాళంలో రంగరించి వంటబట్టించుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించాడు. అమితా చాలా అందంగా వుంది. చక్కగా నటించింది. హంటర్‌వాలీగా కంటే తల్లిగా బాగా నప్పింది.

రోషన్ సంగీతం బాగానే వుంది. రెండు పాటలు చాలాచక్కగా వున్నాయి. వాటిలో ముఖేష్‌పాడిన విషాదగీతంలో కొంతవిశేషంవుంది. రోషన్ ఆ పాటలో చక్కని ప్రయోగాలు చేశాడు. పాట ఎక్కడ మంద్రంలోకి వస్తుందో ఎక్కడ మధ్యమంలోకి పోతుందో శ్రోతలు ముందుగా వూహించలేని విధంగా, స్వరాల ఎగుడు దిగుడు కూర్పుతో చక్కని చమత్కారాలు చేశాడు. దర్శకుడు సతీష్‌నిగాం.

అందమైన అమితా, ప్రకృతి దృశ్యాలూ వున్నాయి. వినోదంకోసం తప్పక ఒకసారి చూడవచ్చును.

కేదార్‌శర్మ నిర్మించిన "గంగాకి లహరే" అనే బాలల చిత్రాన్ని, బాలల చిత్ర సంఘం తరపున దర్శకుడు కె. సుబ్రహ్మణ్యం తమిళంలోనికి డబ్ చేశారు.

ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 'వర్టిగో' చిత్రంలో జేమ్స్ స్టివర్ట్

లారెన్స్ ఒలీవియర్ చిత్రంలో హెస్టన్

టెన్ కమాండ్‌మెంట్సులో మోసెస్ పాత్రధారి చార్ల్‌టన్ హెస్టన్‌కు 'ది బిలియనీర్' అనే చిత్రం మేరిలిన్‌మన్రోకు నాయకునిగా నటించేందుకు ఆహ్వానం వచ్చింది. ఆదే సమయంలో లారెన్స్ ఒలీవియర్ (హామ్లెట్ పాత్రధారి, నిర్మాత) నిర్మించే 'ది టెంప్లర్' చిత్రంనుంచి కూడా ఆహ్వానం రావడంతో పై చిత్రాన్ని నిరాకరించాడు. లారెన్సు ఒలీవియర్ దర్శకత్వంక్రింద నటించే నదవకాశాన్ని జారవిడుచుకోవటం హెస్టన్‌కు యిష్టంలేదట.

మాస్కోలో ఇటాలియన్ చలన చిత్రోత్సవం

జనవరి 18 నుండి మాస్కోలో ఇటాలియన్ చలనచిత్రోత్సవం ప్రారంభమయింది. "బ్రెడ్, లవ్, ఫాంటసీ" "రోమ్ ఎట్ టు ఎ యం" "ఫ్రెండ్ ఎ హస్బెండ్ ఫర్ అన్నాసాకా", "వన్ హండ్రెడ్ సెరినేడ్స్" యింకా యితర చిత్రాలు ప్రదర్శితమైనాయి.

న్యూయార్క్ ఫిలిం విమర్శకుల 25 వ వార్షిక ఎన్నికలలో మెట్రోగోల్డ్విన్ మేయర్‌వారి "బెన్‌హర్" ఉత్తమ చిత్రంగా ఎన్నికయింది.

బాలల చిత్రాలకు యునెస్కో సహాయం

భారతదేశపు బాలల చిత్ర సంఘం కృషిని అభినందిస్తూ, మిత్రరాజ్యసమితి విద్యా, సాంఘిక, వైజ్ఞానిక సంఘం 1,000 డాలర్లు లాంఛనప్రాయంగా మంజూరుచేసింది. గత వారం ఢిల్లీలో యునెస్కో ప్రజాసమాచారశాఖ డైరెక్టరు శ్రీ టార్‌జెన్డల్ బాలల చిత్రసంఘ సభ్యులను కలుసుకొన్న సందర్భంలో పై విషయం తెలిపారు. ప్రపంచంలో వివిధ దేశాల బాలల కార్యకలాపాలను చిత్రిస్తూ, ఒక అంతర్జాతీయ వార్తాచిత్రాన్ని నిర్మించాలని, బాలల చిత్రసంఘ కార్యదర్శి శ్రీ మహేంద్రనాథ్ సూచించినపథకం వల్ల, వివిధ దేశాల పిల్లలను ఒకచోట చేర్చేందుకు అవకాశం కల్గుతుందని ఆయన చెప్పారు. అంతర్జాతీయ బాలల చిత్ర ప్రదర్శనోత్సవం, ఢిల్లీ, బొంబాయి నగరాలలో అక్టోబరునెలలో జరపాలని నిశ్చయమైందని కూడా శ్రీ జెన్డల్ తెలియజేశారు. మంచి చిత్రాలపై విద్యార్థులకు ఆసక్తి పెరిగేందుకు పాఠశాలలో తగిన శిక్షణ యివ్వాలని ఆయన సూచించాడు.

సాగుతున్న యాత్ర

(౨ వ పేజీ తరువాయి)

పడుతూండగా, ఆకాశమున వింత వెలుగు ఒకటి పించి గంభీర వదనములతో ఆకాశవాణి చెప్పుతుంది, ఇది అంతా శాపకారణమున జరిగినదనీ, శాపకాలము తీరినదిగనుక, వారు చిలుకతోసహా అచ్ఛోదసరస్సులో స్నానముచేస్తే శుభము చేకూరుననీ. అచ్ఛోద సరోవర పవిత్రజలములు తాకినంతనే, చిలుక పుండరీకునిగా మారిపోతుంది. మహాశ్వేత ఘోరతపము ఫలిస్తుంది. చంద్రాపీడుడూ కాదంబరి, మహాశ్వేతా పుండరీకుడూ శాశ్వతానందమును పొందుతారు.

మా రేడియో నాటకము చాలా ఆకర్షణీయముగా ప్రసారమైనది. తరువాత కొన్ని వారాలవరకూకూడా శ్రోతలు నాటకములోని అద్భుత సన్నివేశాలనుగురించీ, సంభాషణలలోని అందములనుగురించీ ప్రశంసిస్తూనే వచ్చారు.

ఆ అనుభవము అలాగే ఉండిపోయినది, నా నివితములో. జన్మ జన్మాలను దాటి సజీవమై జీలువకలిగిన మహాశ్వేత ప్రేమ నా కెంతో ఆదర్శప్రాయమైనది.

నరకాసురునితో సత్యభామ యుద్ధం

దశమస్కంధము

[ఉత్తరభాగము]

(గత ఆదివారం సంచిక తరువాయి)

ఆ మాటలు విని అల్లుడు కృష్ణుడు చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు. తల్లిమాట అయిన వెంటనే ధర్మరాజు :

"శ్రీకృష్ణా! సనకాదుల భావనకుకూడా అందని గుణశీలుడవు నీవు. సామాన్యులమైన మమ్మల్ని చుట్టాలమని ప్రేమించి చుట్టమై చూడడానికి వస్తూ ఉంటావు. పూర్వజన్మలలో మేము ఎంత తపస్సుచేశామో—" అని భక్తిభావంతో అన్నాడు. కృష్ణుడు చిరునవ్వునవ్వుతూ ధర్మరాజును కౌగిలించుకున్నాడు.

ఆలా పాండవులతో కలిసి ఇంద్రప్రస్థపురంలో కృష్ణుడు వారికందరికూ ఆనందంకలిగిస్తూ, పౌరులకు దర్శనమిస్తూ కొన్నినెల లున్నాడు. ఒకనాడు—

కృష్ణార్జునులు వేటకై అడవికి పయనమై వెళ్లారు. ఆ వేటలో అర్జునుడు రకరకాల మృగాలను అవలీలగా చంపి ప్రోవులు పెట్టాడు. వెంటవచ్చిన వేటకాండ్రు ఆ చచ్చిన మృగాలలో ఎంచి మంచివాటిని అర్జునునకు అప్పగించారు. తరువాత అర్జునుడు దాహం వేస్తూందని కృష్ణునితో అన్నాడు. వారిద్దరూ వెంటనే యమునానదికి వెళ్లి స్నానంచేసి, సంధ్య వార్చి, దాహం తీర్చుకుని, ఒక ఇసుకనేలమీద కూర్చున్నారు. కూర్చున్న ఆ యిద్దరికీ యమునాతీరంగాలిలో ఒకబాలిక కనిపించింది. తుమ్మెదలను పోలిన ముంగురులు, నెలబాలుని బోలిన నెన్నొసలు, మన్మథుని అద్దానికి ఉద్దియ్యైన చెక్కిళ్లు కల ఆ బాలిక అందాలబరిణలా ఉన్నది. వెంటనే కృష్ణుడు అర్జునుణ్ణి చూచి వెళ్లి తెలుసుకొని రా అన్నాడు.

అర్జును డామెను చేరి—

"ఇంతీ! నీ తల్లిదండ్రులెవరు? ఇక్కడఎందుకు ఉంటున్నావు? నీ పేరేమిటి? నీ వైఖరి చూస్తే వివాహాకాంక్షతో ఉన్నట్టు తోస్తూంది నాకు. ఇంచుమించు నీ కోరిక ఫలించినట్టే అనుకో! నీ పుట్టుపూర్వోత్తరాలు చెపుతావా?" అని అడిగాడు.

అప్పు డా బాలిక :

"అయ్యా! నేను సూర్యనందనను. నా పేరు కాళింది. నేను విష్ణువును పెండ్లాడాలనేకోర్కెతో ఇక్కడ తపస్సు చేస్తున్నాను. ఈ నదిలో నేను ఉండడానికి మానాయన ఇల్లుకల్పించాడు. కొంత కాలానికి వేటమిషతో కృష్ణుడు ఇక్కడకువస్తాడని మాతండ్రి చెప్పి ఉన్నాడు. ఇది నా చరిత్ర"— అన్నది.

అర్జునుడు కృష్ణునిదగ్గరకు వచ్చి కాళింది మాటలు చెప్పాడు. అన్నీ తెలిసిన కృష్ణు డామెను రథ మెక్కించి ఇంద్రప్రస్థానికి వచ్చాడు.

తరువాత పాండవులకోరిక తెలుసుకొని విశ్వకర్మను రప్పించి పాండవులపట్టణాన్ని అతివిచిత్రంగా చేయించాడు. కొంతకాలమయాక అర్జునునకు సారథియై అగ్నిచేత ఖాండవవనం కాల్పించాడు. నరనారాయణాంశలతో పుట్టిన ఆ మహనీయులు అర్జునుడు, కృష్ణుడు సహాయులై ఉండగా అగ్నిఖాండవవనం దగ్ధంచేసి,సంతోషించి, అర్జునునకు అక్షయతూణీరాలు, అభేద్య కవచం, గాండీవ మనేవిల్లు, దివ్యరథం, శ్వేతాశ్వాలు కానుగా ఇచ్చాడు. ఆదేసమయంలో మయుడు అద్భుతమైన సభ ఒకటి అర్జునునకు సమర్పించాడు. ఆసభలోనే దుర్యోధనుడు జలస్థలనిర్ణయ తెలియనివాడై అవమానం పొందాడు.

తరువాత కృష్ణుడు ధర్మజునిదగ్గర సెలవు తీసుకొని సాత్యకి మొదలైన తనవారి నందరినీ వెంటపెట్టుకొని ద్వారకకు చేరుకున్నాడు. ఒక శుభ ముహూర్తాన కాళిందిని పెళ్లిచేసుకున్నాడు. ఆపిమ్మట,

అవంతిదేశపురాజులైన విందుడు, అనువిందుడు అనేవారు దుర్యోధనునితో స్నేహంచేసి హరికి మేనత్త అయిన రాజాధిదేవి కూతురు,తమ చెల్లెలు అయిన మిత్రవిందకు స్వయంవరం చాటించారు. ఆ స్వయంవరానికి కృష్ణుడు వెళ్లి రాజులను జయించి మిత్రవిందను తెచ్చి పెండ్లి చేసుకొన్నాడు.

అని శ్రీకృష్ణుని పెండ్లి కథలు చెప్పుతూ శ్రీశుకులు ఇంకా ఇలా చెపుతున్నారు:

రాజా! ఇటు విను. ఆ దినాలలో నగ్నజిత్తు అనే రాజు కోసలదేశాన్ని పాలిస్తున్నాడు. ఆయన బుద్ధిమంతుడు, ధర్మపరుడున్నూ. వానికి నాగ్నజితి అని బుద్ధిమంతురాలు, గుణవతి అయిన ఒక కూతు రున్నది. ఆ పిల్లకు పెండ్లి చేయాలని ఆ రాజు తలపెట్టి చాటించాడు. యువకులు వీరరాజులు వచ్చేసరికి ఏడు ఎద్దులను విడిచిపెట్టేవాడు. వాడికొమ్ములు ఒడ్డుతూ, కాళ్ల గిట్టలతో నేలతవ్వుతూ పోతరించి పైన పడే వవి. వాటిని పట్టుకొని కట్టినవానికి పిల్లనిచ్చి పెండ్లి చేస్తా ననేవాడు. వాటిని చూడగానే కొందరు బెదిరిపోయేవారు. వాటిదాకకు తట్టుకొని నిలిచేవా డొక్కడూ లేకపోయాడు.

కృష్ణుని కీ సమాచారం అందింది. తగిన సైన్యాన్ని వెంట ఉంచుకొని కోసలకు వెళ్లాడు. కృష్ణునిరాక తెలిసి కోసలరాజు ఎదురువచ్చి సముచితమర్యాదలతో తోడ్కొని వెళ్లి అర్ఘ్యపాద్యాదులతో ఆదరించాడు. ఉత్తమాసనం ఇచ్చాడు. వెంట వచ్చిన పరివారానికి తారతమ్యం గుర్తించి సత్కారాలు చేశాడు.

నాగ్నజితి చాటుగా కృష్ణుణ్ణి చూసింది. భువనమోహనమైన కృష్ణుని ఆకారం చూసి ఆ జవ్వని పరవశురాలైంది. పద్మాల నెకసక్కెమాడే కృష్ణుని కనుదోయికి కళ్లప్పగించి ఆ ఒప్పులకుప్ప అనిమిషభావ అయిపోయింది. "ఈ మోహనాంగుడు భర్త అయితే నా జన్మ ధన్యమని" అనుకున్నది. విష్ణువు నాపతి కావాలని నోచిన తొలి నోములు ఫలించి. కృష్ణుడు తప్పక పతికావా లని మురిసి ముచ్చటపడింది. ఇంతకూ తన ఆశ సఫలమవుతుందో, అడియాస అవుతుందో అని విచారించింది కొంతసేపు.

అంతలో మేఘం గర్జించిన ధ్వని వినవచ్చింది. అది కృష్ణుని కంఠస్వరం. కృష్ణుడు కోసలరాజును చూచి—

"రాజా! రాజులు ఇంకొకరిని చేయిచాచి యాచించరు. మేము కన్యాశుల్కం ఇచ్చేవారము కాము. కేవలం సౌజన్యం కోరి వచ్చాము. మీ పిల్లను మా కీయవలసిందని కోరుతున్నాము" అని అన్నాడు.

"రాజు కృష్ణునిమాటలు విని— కృష్ణా! మా పిల్లను చేపట్టడానికి నిన్ను మించిన వరుడు లేడని మాకు తెలుసు. నీ గుణాలకు ముగ్ధయై మహాలక్ష్మి నిన్నుచేరి విడువని సంబంధంతో ధన్యాత్మురాలైన ఇల్లాలయింది. కాని, నేను లోకంలో చాటించిన విషయం నీకు తెలి సినదే.

మా ఇంట వున్న ఏడెద్దులనూ పట్టుకొని కట్టినవానికి పిల్లనిస్తానని చాటించాను. ఎందరో రాచకొమరులు దర్పించి వాటిని ఎదిరించి ఇళ్ల త్రోవ చూసుకొన్నారు. రానే వచ్చావు. నా మాట నిలబెట్టి,వాటిని కట్టి, మా బొట్టెను చేపట్టవలసిందని వేడుకుంటున్నాను"—అని సవినయంగా విన్నవించుకున్నాడు.

కృష్ణుడు పీఠంనుండి దిగివచ్చాడు. పట్టు పంచె బిగించి కట్టుకుని వెమళిపించెం నర్తుకున్నాడు. హేలగా మురలిని తీసి కోకలో దోపుకున్నాడు. రంగంమీద పొంగి పొగరెక్కి జేవురించిన కళ్లతో కోడెత్రాచుల్లా బుసకొట్టుతూ, డెక్కలతో నేలను దట్టిస్తూ కయ్యానికి కాళ్లు దువ్వుతూన్న ఏడెద్దులనూ చూశాడు. కృష్ణుణ్ణి చూడగానే చెంగున దాటి రంకెవేసి మోరలు వోరగా పెట్టి కొమ్ములొడ్డి దుమకబోయాయి అవి.

వాటి తెంపరితనం చూసి కృష్ణుడు రెప్పపాటుకాలంలో చిత్రవిచిత్రగమనంతో వాటిని త్రిప్పి అలియబెట్టాడు. చూసేసరికి ఒక్క కృష్ణుడేగాని ఏడెద్దులకూ ఏడుగురు కృష్ణులయాడు. బాలుడు కర్రబొమ్మలను ఆడించినట్టు వాటిని క్షణకాలం ఆటూ ఇటూ ఆడించి, పులిలా గాండ్రించి, ఒక్కొక్కదానిపై దుమికి, ఒక్కొక్క గుద్దుకి రెప్పలాడిస్తూ నేలపై పడేట్టు చేసి, ఏడింటినీ పడగ్రుద్ది ఒక్కమారే ఏడింటినీ ఈడ్చిపెట్టి ఒక్క త్రాటితో ముడిపెట్టాడు. కొండలలా పడిపోయాయి ఆఎద్దులు. ఏడు కులపర్వతాలు కొమ్ములు విరిగి తలక్రిందుగా పడిపోయాయా అని చూస్తున్న రాజు లందరూ విస్తుపోయారు.

నగ్నజిత్తు తన ప్రకటన ఫలించిందనీ, నాగ్నజితి తననోములు ఫలించాయనీ ఆనంద రూపాలు ధరించారు. నాగ్నజితీకృష్ణులకు యథావిధి కల్యాణం జరిగింది. చూచేవాళ్లలో సుందరులైన రాజనందనలు జగత్కల్యాణమూర్తియైన శ్రీ కృష్ణుని కల్యాణరూపం చూచి సంభ్రమాశ్చర్య సంతోషాలతో చుట్టుకపోయారు. బ్రాహ్మణుల ఆశీర్వాద ఘోష నింగిని దాకగానే మింటినుండి వేల్పులు తలముస్కలుగా పువ్వులవాన కురిశారు. మంగళవాద్యాలు సమ్మర్దధ్వనులను జ్ఞప్తిచేశాయి.

నగ్నజిత్తు కూతురుకూ, అల్లునికీ యథాలాంఛనంగా కోరినవస్తువులు కానుకలిచ్చి, దాసదాసీజనాన్ని అరణమిచ్చి, ధన కనక వస్తు వాహన సమృద్ధిగా కట్నాలిచ్చి పంపించాడు.

క్రొత్త భార్యతో సవిలాసంగా రథంపై కూర్చుని వస్తున్నాడు కృష్ణుడు. నాగ్నజితిని పెండ్లాడాలని గంపెడాశతో వచ్చి ఎద్దులను పట్టలేక వెళ్లిపోయిన రాజులకు నాగ్నజితి పెండ్లికథ చారులవల్ల తెలిసింది. వారికి మచ్చరం హెచ్చింది. అందరూ కృష్ణుని ఎదిరించడానికి దారి కాచారు. వీరి దుష్కార్యం అర్జునునికి తెలిసింది. చప్పున రథమెక్కి గాండీవం సారించి అడ్డుపడ్డాడు. ఆ రాజులకూ, అర్జునుడికీ పోరు ఘోరంగా జరిగింది. దివ్యరథారూఢుడైన అర్జునుడు ప్రయోగించే బాణాలకు ఎదురైన పగవారందరూ పాదులో పడి చచ్చారు. వారిపాటు సింహాన్ని ఎదిరించిన చెవులపిల్లుల బ్రతుకైంది. శ్రీకృష్ణుడు ముక్కుని చెమట పట్టకుండా నాగ్నజితితో కులాసాగా ద్వారక ప్రవేశించి సుఖంగా ఉన్నాడు.

ఈలాగే మేనమరదలు, సుభద్ర అయిన భద్రను, మద్రరాజకూతురు శుభలక్షణను లక్షణను పెండ్లాడాడు. మొత్తం—ఈరాణులందరూ ఎనమండుగురు. వారు వరుసగా జాంబవతి, సత్యభామ, కాళింది, మిత్రవింద, నాగ్నజితి, భద్ర, లక్షణ—వీరు కృష్ణునకు అష్టమహిషులు. తరువాత నరకాసురుణ్ణి చంపి వాడు చెరలో వుంచిన రోహిణి మొదలుగా గల పదహారువేలమంది కన్యకలను పరిగ్రహించాడు—అని చెప్పగా పరీక్షిత్తు విని కుతూహలంతో "యోగీంద్రా! భూమికి ప్రియపుత్రుడైన నరకుణ్ణి కృష్ణుడు చంపడానికి కారణ మేమిటి? వాడా కన్యలను చెరలో ఎందుకు పెట్టాడు? అది వివరించి చెప్ప వేడుతున్నా" నని అన్నాడు.

అప్పుడు శుకయోగీంద్రుడు నరకాసురవధను ఆ రాజేంద్రున కిలా చెపుతున్నాడు :

నరకాసుర వధ.

"రాజా! నరకుడు చేసిన దుర్మార్గప్పనులలో దేవమాత అదితి కర్ణకుండలాలు అపహరించడం, వరుణుని తెల్లగొడుగు లాక్కోవడం, మేరుపర్వతంలో ఒక భాగం మణిపర్వతం ఆక్రమించడం మరీ దారుణం. ఇంద్రుడు చేసేదిలేక శ్రీకృష్ణునకు విన్నవించుకున్నాడు. నరకాసురుడు భూమికి గారాబుకొడుకే అయినా కృష్ణుని చేత చావడానికి ఇవి ముఖ్యమైన కారణాలు. ఇక వివరిస్తున్నాను, విను :

నరకుణ్ణి చంపాలని శ్రీకృష్ణుడు గరుడవాహనం ఎక్కి బయలుదేరాడు. ఆ సమయంలో సత్యభామ కృష్ణుణ్ణి చూసి ఉల్లాసంగా అన్నది :

"ప్రాణేశ్వరా! నీవు రాక్షసవీరులను చంపడంలో చూపే నేర్పు చూడా లని ఎన్నోమార్లు చెప్పేవున్నాను. దయచేసి యీ ప్రయాణంలో నన్నుకూడా తీసుకొని వెళ్లు. నీ యుద్ధకౌశలం కళ్లారా చూసివచ్చి మా అక్కచెల్లెండ్రకు నీ ప్రతాపం చెప్తాను. ఇది నా కోరిక" అని.

ఆ మాటలకు కృష్ణుడు నవ్వి "భామా! పూలతోటలో ఉయ్యాల లూగడమా? పద్మసరస్సులో జలక్రీడ లాడడమా? చెలులతో బంతులాడడమా? యుద్ధమంటే, అదికాక లోకభీకరులైన నిశాచరులు మూకమూకలుగావచ్చి మీదపడి యుద్ధరంగంలో ఎటుపోవాలో ఎటుపోవాలో తోచదు! నీ కెందుకీ శ్రమ? రావద్దు"—అని బుజ్జగిస్తున్నట్టన్నాడు. కాని, సత్యభామ వెనుకంజ వేయలేదు. ధైర్యంతో ముందుకి వచ్చి—

"నాథా! నీనీడనున్న నాకు దానవులవల్ల ప్రమాదం ఏమి వస్తుంది? నీతో వుండడంవల్ల నాకు వినోదమే కాని, విషాదం లేశమైనా వుండదు. ఈ నా చిన్నకోరికతీర్చా" అని సమస్కరిస్తూ పలికింది. కృష్ణుడు మరి బదులు చెప్పలేక చేయిపట్టుకొని లాలించి గరుడవాహనం ఎక్కాడు. వాయువేగమనోవేగాలను మించి గరుడుడు ఆకాశంమీద సత్యాకృష్ణులను వహించి హేలగా పోతున్నాడు.

నరకుని నగరం పేరు ప్రాగ్జ్యోతిషం. గరుడుడు అత్యల్పకాలంలో ఆ పట్టణాన్ని చేరుకున్నాడు. ఆ పట్టణానికి చుట్టూ కొండలు పెట్టని గోడలు. వివిధములైన ఆయుధాలు, అగ్నికణాలు చిమ్ముతూ అడుగుపెట్టడానికి వీలీయవు. కెరటాలలో నింగినిదాకే నీరు, మంటల నాలుకలతో పెటపెటలాడుతూన్ననిప్పు, సుడులు తిరుగుతూ విసురుతూన్న గాలి ఆ నగరానికి అన్నివేళలా అమరివుంటాయి. పైగా మురాసురుడు అల్లిన చిక్కని పాశాలు ఈగ కాలు కూడా దూరడానికి సందీయవు. అంత దుర్గమమైన దుర్గం అది. దానిని సమీపించగానే కృష్ణుడు గదతో కొండలన్నిటినీ పిండిచేశాడు. బాణాలువేసిఆయుధాలన్నిటినీ తెగగొట్టాడు. చక్రంతో జలాగ్నివాయుదుర్గాలు రూపుమాపాడు. మురాసురుడు పన్నిన పాశాలవలనువాడి ఖడ్గంతోతునాతునకలుచేశాడు. ప్రాకారాన్నిగదతోనుగ్గునుగ్గుగాకొట్టి,యంత్రాలనన్నిటిని ఉఫ్న పూదినట్టు చెదరగొట్టాడు. యుద్ధానికి వచ్చానని రాక్షసబలాన్ని మేలుకొల్పినట్టు దిగంతాలు మారుమ్రోగేట్టు పాంచజన్యం పూరించాడు. పాంచజన్య ధ్వని క్షణకాలంలో ఆ ప్రాంతమంతటా ప్రళయకాలమేఘం ఉరిమినట్టు వ్యాపించింది. ఆ మోతకు గాఢనిద్రలో వున్న మురాసురుడు తటాలున తెలివితెచ్చుకొని ఆవులించి, ఒళ్లు విరుచుకొని చింతగా ఇటూ అటూ చూసి లేచాడు. ఇంతలకు నిప్పు విసాశాడు. తాను అల్లిన త్రాళ్లన్నీ ఇంతింత లేసి ముక్కలై పడివున్నాయి. ఏమిటిది అని ఎదురుగా చూశాడు. గరుడవాహనుడై కారుమేఘంలా మెరుస్తూన్న కృష్ణుడు కనిపించాడు. వాడి ఒళ్లు కోపంతో పొంగిపోయింది. పది కళ్లలోంచి నిప్పు తునకలు త్రుళ్లిపడుతున్నాయి. ఐదు నోళ్లూ తెరిచి అప్పళిస్తూ లోకాన్ని మింగేస్తా నన్నంత మంటతో సింహగర్జనచేశాడు. మంటలు గ్రక్కుతూన్న శూలం అందుకొని గరుత్మంతుని మీదికివిసిరి,కృష్ణునుద్దేశించి 'వచ్చావా!ఇన్నాళ్లకు కంటపడ్డావా? నీకోసమే కాచుకొనివున్నాను. నీ పని యీనాటితో ముగించేస్తాను వుండు' అని ఒక బొబ్బపెట్టాడు. 'అందుకే వచ్చాను. నీ పొగరు ఇనాళతో నిపురు అయిపోతుందిలే మూర్ఖా! ఇక దేవతలు నీ బాధలేక సుఖంగా బ్రతుకుతారు. కారుకూతలు కూయకు' అని కృష్ణుడు గరుత్మంతునిమీదికి వస్తూన్న శూలాన్ని ఒడుపుగా పట్టుకొని మూడుముక్కలు చేసి వెంటనే వాడిబాణాలతో మురాసురుని అయిదు ముఖాలనుండి రక్తధారలు వోడేట్టు చావకొట్టాడు. ఆ బాణపాతం లెక్కచేయక వాడు ఒక గద తీసి కృష్ణునిపై విసిరాడు. దానిని తన గదతో కృష్ణుడు వేయిఖండాలుగా తెగకొట్టాడు. అంతలో మురుడు చేతులెత్తి ముందు కురికాడు. అదే సమయం అని కంసారి లీలగా చక్రం ప్రయోగించి, మురదానవుని తలలు అయిదూ తాటిపళ్లలా డుల్లిప ట్టు ఖండించాడు. తల లయిదూ రెప్పపాటుకాలంలో తెగి మురాసురుడు శిఖరం తెగిన కొండలా నేలగూలాడు. తండ్రి చావు తెలిసి వాని కొడుకులు నరకాసురుని సెలవు పొంది తామ్రుడు, అంతరిక్షుడు, శ్రవణుడు, విభావసుడు, వసుడు, నభస్వంతుడు, అరుణుడు అనే ఏడుగురున్నూ కృష్ణుణ్ణి చంపితీరుతా మని అరుస్తూ, పీఠు డనేవాణ్ణి సైన్యాధిపతిగా తీసుకొని,కృష్ణునిపై యుద్ధానికివచ్చారు.వచ్చి పెద్ద రేగి బాణాలు, శక్తులు, గదలు, కత్తులు, ఇవీ అవీ యేమిటి చేతికివచ్చిన ఆయుధాలన్నీ కుప్పలు తెప్పలుగా కృష్ణునిమీద గుప్పించారు. వాళ్లు వేసిన మారణాయుధాల నన్నిటినీ అవలీలగా బాణాలు ప్రయోగించి మధ్యేమార్గంలోనే అడచివేసి శ్రీకృష్ణుడు వాళ్ల చేతులు, భుజాలు, ముఖాలు, కంఠాలు, మోకాళ్లు వేరువేరుగా నూగింజలంతలేసిగా తెగిపడేట్టు చిత్రవధ చేశాడు.

కృష్ణుని బాణప్రహారాలకు, చక్రధారలకు తనవాళ్లు దుర్మరణం పొందడం విని నరకుడు ఆశ్చర్యపడ్డాడు. అంతలోనే పౌరుషంతో మండిపడి కృష్ణుణ్ణి పడతిట్టి, తన గొప్ప చెప్పుకుంటూ 'మనముం దీగొల్లవా డేపాటివా'డని బింకాలు పలుకుతూ, యుద్ధసన్నద్ధ. డయం వీడత కాంతులతో చకచకలాడుతూన్న మకర కుండలాలు ధరించి మత్తదంతావళబృందంతో యుద్ధభూమికి వచ్చాడు. వచ్చి గరుడవాహనంపై సత్యభామతో ఏవో యుద్ధకథలు ముచ్చటిస్తున్న శ్రీకృష్ణుణ్ణి చూచాడు. యుద్ధానికి తలపడ్డాడు. వాని ఔద్ధత్యంచూసి తటాలున సత్యభామ నిడుపాటిజడను చుట్టగా చుట్టుకుని కట్టుకొంగుముడి గట్టిగా బిగించుకున్నది. ధగధగలాడే మణిభూషణాల నిగనిగలతో మెరిసిపోతూ, చిరునవ్వులు చిందిస్తూ పయట సర్దుకుని తిర్చి నడుముకి చుట్టుకున్నది. క్షణకాలంలో వీరరసమూర్తియై మగనికి ముందుగా లేచి నిల్చున్నది. ఆమె ఉత్సాహం, ఉద్రేకంచూసి కృష్ణుడు బుజ్జగిస్తూ,

'భామా! నీ కెందు కీ తొందర? వీణ్ణి గెలవడం నా కంత కష్టమా? ఇటు రా! యుద్ధప్రయత్నం విడువు' అని అన్నాడు. ఆమె ఆ మాటలు విననట్టు నటించి, ఎదురుగా ఉన్న నరకుణ్ణి వీరావేశంతో చూస్తుంది. 'సరే! వి ల్లదిగో తీసుకో' అని కృష్ణుడు ధనుస్సును ఆమెచేతి కిచ్చాడు.

కృష్ణుని చేతిలోంచి విల్లు తీసుకున్న సత్యభామ చూడ శక్యంకాని తేజోమూర్తి అయిపోయింది. నరకునికళ్లు హఠాత్తుగా ఒక్కమారు మూసుకొనిపోయాయి. సత్యభామ వింటిత్రాడును కొలికికిచేర్చి కట్టింది. రాక్షస కాంతల కుతికత్రాళ్లు ఇక తెగిపోతాయని దేవతలు పొంగిపోయారు. అల్లెత్రాడును ఆమె ఒకసారి మ్రోగించింది. ఆధ్వనికి నరకుని యేనుగులమందగుండెలు జల్లుమని తల్లడిల్లి తెలివితప్పింది. వింటినిసారించి ఆ కలువకంటి ముసిపంటితో పెదవి నొక్కిపట్టి బాణప్రయోగం ఆరంభించింది. ఆమెచేతి సువర్ణకంకణాల ఝణఝణధ్వనితో వింటిత్రాడు చప్పుడు నేస్తం కలుపుతూంది. రవలకమ్మల పూగులాటతో చెక్కులు ధగధగకాంతులతో మెరిసిపోతున్నాయి. కడకన్నుల తెలిమెప్పు వన్నెలు బాణాల తేజస్సుని మించిపోతున్నాయి. శరపాతంవల్ల పుట్టిన ఘుమఘుమారావం శత్రుసైనికుల కరకరధ్వనిని వినిపించకుండా చేస్తూంది. వీరము, శృంగారము, భయానకము, రౌద్రము, అద్భుతము అనే రసాలు మూర్తీభవించిన ట్టున్న సత్యభామ బాణం వింటికి కూర్చడం, ఆకర్షించడం, వేయడం తెలియడానికి శక్యంకాకుండా యుద్ధంచేస్తూంది. ఆమెచూపులు నరకునిపై కోపం, నాథునిపై అనురాగం చిమ్ముతున్నాయి. బొమముడితో పరుణ్ణి, చిరునవ్వుతో వరుణ్ణి చూస్తూం దామె. నరకుని చూసినప్పుడు ఆమె కనుదోయి కెంపై, కృష్ణుని చూసినప్పుడు సొంపై ఉంటూంది. తీవ్రాస్త్రంతో పగవానినీ, సరసవీక్షణాలతో మగనినీ కూడగట్టుతూంది. ఆమె యుద్ధం ఈ విధంగా వీరశృంగారరసాలకు ప్రయోగశాల అయింది.

ఆ అళిచికుర కుడికాలు ఏముండంచి నిర్భి చేస్తున్న యుద్ధం శత్రుభీకరంగా సాగుతూంది. చూపులు నరకుణ్ణి దగ్ధం చేద్దామా అన్నట్టు వింటికొనలు రెండూ కలిసిపోయాయి. చిత్తజల్లుగా పడుతూన్న అంపవానలో పగవానిసైన్యం మునిగి మరి తేలలేదు.

సత్యభామ ఇంత తీరుగా ఉద్రేకరంగా, యుద్ధంచేయడం అద్భుతమే. వీణ సరిగా పట్టుకోవడం తెలియనిది విల్లుపట్టుకోవడం ఎలా సాధ్యమైంది? ఉద్యానవనంలో చెట్టుకి తీగను కూర్చడం చేతగానిది వింటిత్రాడు వింటికొప్పున కెలా కూర్చ గలిగింది? తీరుగా ముత్యాల హారం గుచ్చ లేనిది అంత నేర్పుగా బాణాలు ఎలా కూరుస్తూంది? పెంపుడు చిలుకకు పద్యం చెప్పలేనిది అస్త్రమంత్రా లెప్పుడు నేర్చుకున్నదో? పట్టుమని పదిమాట లాడలేనిది దిగ్గజాలు కూడా బెగ్గడిల్లేట్టు సింహగర్జన ఎలా చేస్తూంది? అంతటి అబల, సుకుమారి, ముద్దరాలు దేవాంతకుడైన నరకుని కెదురుగా సవాలు చేస్తూన్నట్టు నిలిచి ఘోరరణం చేస్తూందే? అని ఆయుద్ధం చూస్తున్న వారు అబ్బురపడుతున్నారు.

అంతేకాక సత్యభామ సాగించిన బాణయుద్ధం కొత్త వావకాలన్ని సృష్టించింది. విల్లుత్రాడు మ్రోత ఉరుములా ఉంది. పైనుండి చూస్తున్న దేవతలు వానకోయిలలవలె ఆనందంగా తిరుగుతున్నారు. ఆమె చేతనున్న విల్లు హరివిల్లయింది. ప్రక్కనున్న శ్రీ కృష్ణుడు కారుమేఘం కాగా తాను మెరుపు తీగ అయింది. ఆ బాణవర్షానికి రాక్షసు లనే కార్చిచ్చు చప్పున చల్లారి పోతూంది.

ఆ దారుణబాణయుద్ధానికి తట్టుకోలేక చావగా మిగిలిన రాక్షసులు కుయ్యో మొర్రో అంటూ నరకుని వెనుక చేరుకున్నారు. సైన్యం బాగా పల్చనైపోయింది. అప్పుడు కృష్ణుడు

"కొమ్మా! రాక్షస సైన్యం చెల్లాచెదరైపోయింది. నీధాటికిఆగలేక పోతుంది మెచ్చాను. నీవు కోరిన కొత్తనగలన్నీ కానుక ఇస్తాను. ఏదీ ధనుస్సు! ఇస్తావా?" అని ప్రియంగా పలికి విల్లు తీసుకున్నాడు. అప్పటికి తెప్పరిల్లుకొని నరకుడు కృష్ణునితో—

"ఆడుది మగవాడిఎదుట మగవాడిలా ప్రవర్తించడం ఒప్పుకొని తప్పుకున్నావు. ఏం మగవాడవు? రాక్షసులు గండర గండలు కనుక ఆడవాళ్లమీద చెయ్యిచేసుకోరురా! ఇంత వరకు నేను ఉపేక్షించడానికి కారణం తెలిసిందా? ఇక చూడు మా వాడి" అని హెచ్చరించాడు. ఆ మాటకు కృష్ణుడు :

"నరకా! వూరక ప్రేలడం ఎందుకు? ఇదిగో ఇక నేనే సిద్ధమయ్యాను యుద్ధానికి. నీవు బాధపెట్టిన సురకాంతలందరూ సంతోషించేట్టు, అసురకాంతలు గోలుగోలున ఏడ్చేట్టు నా విశిఖాలతో నీతల పగలవేస్తా చూడు" అని శతఘ్ని అనే దివ్యాస్త్రం రాక్షససైన్యం మీద ప్రయోగించాడు. దాని దెబ్బకు వారందరూ భరించరాని హింసపాలయ్యారు. గుర్రాలు నగానికి తెగిపోయిన శరీరాలతో పడిపోయాయి కృష్ణుని బాణ ప్రహారానికి. వెంటనే గద ప్రయోగించాడు కృష్ణుడు. ఆ దెబ్బకు కుంభస్థలాలు పగిలి ఏనుగులు గిరగిర తిరిగి పడిపోయాయి. చక్రం విడిచి పెట్టాడు. దాని దాడికి రాక్షసవీరులు నడుములు తెగి కొందరు, చేతులు విరిగి మరి కొందరు, తలలు తెగి ఇంకా కొందరు పడిపోయారు. సైన్యం అంతా ఛిన్నాభిన్నం అయిపోయింది. కృష్ణుని ఎదుట నిలువలేక హతశేషులు చెల్లాచెదరైపోయారు. చావుకు తెగించి నిల్చిన కొ... ముఖ్యులు మూకమూకలుగాకలిసి శరవర... శౌరు కృష్ణునిమీద. వారి బాణా లన్నీ... వసే కృష్ణుడు వాడేసి మూడేసి కోలలు ఏసి పిండిపిండిగా చేశాడు.

ఆ యుద్ధంలో సత్యాకృష్ణులను మోస్తూనే గరుడుడుకూడా కొంతపని చేశాడు. కాళ్లతో, గోళ్లతో, ముక్కుతో, రెక్కల జాడింపుతో మిగిలిఉన్న గజసైన్యాన్ని చీల్చి చెండాడేడు. గరుత్మంతుని రెక్కల గాలికి పూపిరాడక హతశేషులైన సైనికులు బ్రతుకుదారి చూసుకొని పట్టణంలోకి పారిపోయారు. అక్కడ నరకు డొక్కడే ఏనుగుమీద కూర్చుని మిగిలాడు. సైన్యం దుర్దశ చూశాడు. వీరావేశంతో మునుపు వజ్రాయుధాన్ని తృణీకరించిన తన శక్తి అనే ఆయుధాన్ని తీసి గరుత్మంతునిమీదవేసి కొట్టాడు. ఆ శక్తి దెబ్బకు గరుత్మంతుడు పువ్వులదండతో కొట్టిన ఏనుగులాగు చలింపక మరీ ఉక్కుమిగిలాడు.

ఇక నరకునికి మిగిలిన ఆయుధం శూలం ఒక్కటే. దానిని కృష్ణునిమీద ప్రయోగించాడు. తనకు జయం తప్పదని కొండంతగా ఆశతో చూస్తున్నాడు. శూలం అతిలంగా వస్తూంది. కృష్ణుడు చక్రం అందుకున్నాడు. అది కాంతిచక్రాలు సృష్టిస్తూ మహోద్దండ వేగంతో వెళ్లి శూలాన్ని మ్రింగివేసి రత్నకుండల సమేతమైన నరకుని తలను పుటుక్కున త్రెంచి పడగొట్టింది. దారుణ చక్రధారకు తలతెగి నరకుడు—

"తల్లీ! వరాహావతారకాలంలో నేను భార్యనయానని ఘోషపెట్టుతూ ఉంటావు. నీమీది ప్రేమతోనైనా నన్ను కనికరించక తలతెగవేశాడు చూడు, విష్ణువు, ఇంతేగా నీ గొప్ప" అని భూమిని ఆక్షేపిస్తున్నట్టు ఘోషిస్తూ నేలపై పడిపోయాడు.

నరకుని మరణం చూసి సురలు, మునులున్నూ ఇన్నాళ్లకు నరకుని చావు చూశాము. బ్రతికిపోయామని సంతోషంతో కలకలలాడారు. పుష్పవర్షం కురిసి దేవతలు కృతజ్ఞత తెలుపుకొన్నారు. శ్రీకృష్ణుణ్ణి అనేకవిధాల ప్రస్తుతించారు.

నరకుని వధ అయింది. వెంటనే భూదేవి శ్రీకృష్ణునిదగ్గరకు వచ్చింది. రత్నఖచితములైన పసిడి కుండలాలు, వైజయంతి అనే వనమాల, వరుణు డిచ్చిన తెల్లగుబ్బగొడుగు, ఒక మహారత్నమున్నూ కృష్ణునకు సమర్పించి నమస్కరించింది. భక్తిప్రపత్తులు ప్రకటిస్తూ చేతులు జోడించి దేవదేవుడైన కృష్ణుణ్ణి ఇలా స్తోత్రం చేసింది.

'పద్మనాభా! పద్మనేత్రా! పద్మమాలాభూషణా! పద్మపాదా! అనంతా! అనంతనామా! విశ్వంభరా! విశ్వోదరా! విశ్వరూపా! దేవా! దేవదేవా! వాసుదేవా! భక్తానురూపానురూపా! ఆదిపురుషా! జయ జయ!

సకల కారణా! సకలలోక వందితా! సకల జగత్పతీ! శరణు శరణు!

పరమాత్మా! పరమవిజ్ఞాననిధీ! పరమపురుషా! జోహారు!

విశ్వవిధాతా! విధాతృ తాతా! భక్త భాగ్యప్రదాతా! ప్రణతులు!

నాథా! నీవు లేనిది, నీకు కానిది లేదు. లోకసృష్టికీ, పుష్టికీ, నష్టికీ నీవు గుణత్రయమునూ ఆధారం చేసుకునే మూలపురుషుడవు. ప్రకృతితోపాటు నేను నిన్ను ఎప్పుడూ అనుసరించి ఉండేదాననే. పంచభూతాలూ, ఇంద్రియాలూ, వేల్పులూ, మనస్సు, కర్త, తత్త్వము, చరాచరమైన యీ విశ్వము అద్వితీయుడవైన నియందు ఆవిర్భవిస్తూ ఉంటుంది.

దేవా! ఇక నా ముద్దు చెల్లించు. దేవముని ద్రోహియై నరకుడు చెడిపోయాడు. వీడు వానికొడుకు, భగదత్తుడు, పసివాడు. నీవైపు బెంగతో చూస్తున్నాడు. తన కేమి ప్రమాదం వస్తుందో అని క్రిందుమీదవుతున్నాడు. నీకంటె దిక్కులేనివాడు. ఆపదలో ఉన్నవాడు. తండ్రి వంటి దుర్మార్గుడు కాడు. నీపాదాలు పట్టుకొంటున్నాడు. దీనమందారా! వీనిని దయతో చూచి కాపాడే భారం నీది" అని మళ్లీ అభివందనం చేసింది.

కృష్ణుడు భూదేవి ప్రార్థనకు మెచ్చి, భగదత్తునకు అభయమిచ్చి, వాని సంపదలకు అధికారిగా అనుగ్రహించాడు. సరాసరి నరకుని భవనానికి వెళ్లాడు. వాని యింటిలో పదారువేల మంది రాజకన్యలు చెరపాలై ఉన్నారు. రాజుల నందరనూ చావగొట్టి వారికన్యలను బందీలుగా తెచ్చి నరకుడు తన యింట ఉంచాడు. మనోహరుడై, కాంతాకుసుమశరుడైన గో... వరుణ్ణి వారందరూ తనివితీరా చూశారు. కృష్ణుణ్ణి చూడగానే అందరికీ మనస్సు మారి పోయింది. సిగ్గు జారిపోయింది. తమకు కృష్ణుడే నాథుడు ఆవాలని మనసా దైవాన్ని వేడుకున్నారు. పాపపు రాక్షసుడు తెచ్చి తమ్ము బంధించి ఉంచడం మంచిదే అయిందనీ, ఆ మూలంగా గోపికామనోహరుణ్ణి చూచే అదృష్టం పట్టిందనీ సంతోషించారు.

'ఆహా! ఇంత చక్కదనం, శీలి, శౌర్యం, గాంభీర్యం ఎవనికైనా ఉన్నాయని విన్నామా?' అని అనుకున్నారు. నోరు జారి ఒకతెతో ఒకతె అంటూంది.

ఓసీ! నేనే వనమాలనైతే విడవకుండా యీ సుందరాంగుని కంఠం కౌగిలించుకుని ఉంటూ ఉంటానుకదా!

నేనే పీతాంబరం అయితే యీ మోహనాకారుని శరీరం అంతాకప్పి ఎప్పుడూ తప్పకుండా ఉండేదానను సుమా!

నేనేగాని కౌస్తుభం అయితే ఆ వక్షస్థలం మీద ఎంత చక్కగా ఉండేదాన్నో!

[illegible]

రంగుల వన్నెలు విరపుతూ మెరుస్తూ ఉంటాను నాదే—అని వారిలోవారు ఏవో వింతమాటలాడుతున్నారు. అంతేకాక వారిలో వారికి వంతాలు కూడా వచ్చాయి.

ఒకతె పద్మలోచనుడు నన్ను చూసే నవ్వేడని అంటే, నన్ను ఎంత చక్కగా చూసేడో నీకేం తెలుసు? అంటుంది ఇంకొకతె. వాడగ్గరకే మొదట వచ్చా డన్నది ఒక రాచకన్నె. వస్తే వచ్చాడేమోగాని, నన్ను ఎంతో మెచ్చుకున్నా డని నీవు ఒప్పుకో అంటూంది ఒక రాజపుత్రి. కావచ్చు. పే రేమిటని నన్ను చూపుతూ ప్రక్కనున్న వారి నడిగాడు. నా దెంత భాగ్యం అన్నది ఒకతె. అంతతో అయిపోయిందా? నన్నే పెళ్లాడుతాడు. చూడండి. ఆయనకు నేను పట్టపురాణిని అయితీరుతాను—అని వేరొకతె గద్దిస్తూ అన్నది.

సర్వజ్ఞుడైన కృష్ణుడు వారినందరినీ అంబరాభరణాదు లిచ్చి సమంగానే ఆదరించాడు. వేర్వేరుగా అందలాలిచ్చి ద్వారకకు పంపివేశాడు. వారితోకూడా నరకాసురుని ధనాగారంలో ఉన్న వివిధ ధనరాశిని, దిట్టములైన రథాలనూ, ఉత్తమములైన గుర్రాలనూ, ఐరావత కులంలో పుట్టి నడకొండల్లా ఉన్న నాలుగేసి దంతాలు గల దంతావళాలనూ పంపించాడు.

ఇక్కడినుండి సురలోకానికి సత్యభామతో గరుడవాహనంమీద త్రుటితో వెళ్లాడు. తిన్నగా అదితి మహామాత భవనానికి వెళ్లి మణికుండలాలను ఆతల్లికి సమర్పించి, ముద్దుముచ్చటలు చూపి ఆమెను సంతోషపెట్టాడు. సురాధిపతి యింద్రుడు శచీదేవితో వచ్చి సత్యాకృష్ణులను సముచితంగా పూజించాడు. ఆపైన సత్యభామకోరిక తెలుసుకొని కృష్ణుడు నందనవనానికి వెళ్లాడు. అక్కడ, అవలీలగా స్వయంగా పెల్లగించి పారిజాతవృక్షాన్ని గరుత్మంతుని స్కంధంమీద ఉంచాడు. వచ్చినపని అయిపోయింది. ద్వారకకు పోదామన్నాడు. రెక్కలాడించాడు గరుత్మంతుడు. పారిజాతపువ్వులు ఒక్కసారి సత్యాకృష్ణులపై మధుర వాసనలు వ్యాపిస్తూ వర్షం కురిసినట్టు జలజల రాలాయి. పువ్వుల తేనెలకు ముసిరిన గండు తుమ్మెదలు ఝంఝమ్మని మ్రోశాయి. మహానందంగా సత్యభామ నయనపద్మాలు మెరిశాయి.

కృష్ణుడు పారిజాతవృక్షాన్ని ఎత్తుకపోతున్నాడని వనపాలకులవల్ల ఇంద్రుడు తెలుసుకున్నాడు. కృష్ణునివల్ల తనకూ, దేవలోకానికీ జరిగిన మహోపకారం మాట మరిచిపోయాడు. నరకాసురుడు తనతల్లి కుండలాలు బలాత్కరించి ఎత్తుకపోతూన్నప్పుడు చూస్తూ తాను నీళ్లు నములుతూ వూరుకున్నాడేగాని, అడ్డుకో లేకపోయాడు. మితిమీరిపోతూన్న వాడి బాధ పడలేక తానుగా వెళ్లి ద్వారకలో కృష్ణుని పాదాలమీద పడ్డాడు. నీవుతప్ప యీ రాక్షసబాధ ల్లోంచి మమ్మల్ని గట్టెక్కించేవాడు లేడని కిరీటకాంతులతో కృష్ణునిపాదాలకు నీరాజనాలు పట్టి ఎదురుగా చేతులు కట్టుకుని బతిమాలుకున్నాడు. తనమాట త్రోసివేయక కృష్ణుడు నరకాసురునిమీద దండెత్తి వాని పొగరణచి తల్లి కర్ణాభరణాలు తెచ్చి తనముందు ఆమెకు సమర్పించాడు. తాను సంభావించి పంపించాడు. కావాలని చూచిస్తే పారిజాతం ఒకటేమిటి? కల్పవృక్షాలు అయిదూ శ్రీకృష్ణునకు కానుకగా ఇచ్చుకున్నా ఋణం తీరే లేదు. ఆ దూరాలోచనలేక దుర్బుద్ధి పారిజాతంకోసం కృష్ణుని ఎదిరించాడు దేవతల రాజననే పొగరుమరి,— వెంటపడి,

'ఓయ్ వెన్నదొంగా! ఎక్కడికి పోతావు నన్ను తప్పించుకొని. నిలు నిలు. లేదా పారిజాతం విడిచిపెట్టిపో' అని గద్దిస్తూ యుద్ధానికి సిద్ధపడ్డాడు. ఇంద్రుని అవివేకానికి కృష్ణుడు నన్నగా నవ్వి అడ్డువచ్చిన దేవతలకూ, ఇంద్రునకూ తలా ఒక బాణంగా చురుకు చురుక్కున నాటించాడు. రెప్పపాటుకాలంలో రెప్పపాటులేని ఆదేవతలందరూ ఇళ్లత్రోవపట్టారు. దేవతల ధైర్య స్థైర్యాలు చూసి సత్యభామ చిలకలా కిలకిల నవ్వింది. ఆమె నవ్వును కృష్ణుడు ఓర... లతో వారించాడు. ఆ దివ్యదంపతులు ... గరుడవాహనారూఢులై ద్వారక చేర... దేవతలు పారిపోయినా సత్యాకృష్ణు... తుంటరితనంగా పారిజాతాన్ని వి... దేవలోక... తుమ్మెదలు మా... ద్వారక...

[illegible]

ఆధ్యాత్మికోన్నతి, శీల సంపద పెంపొందించండి

కథాకరులకు నందా విజ్ఞప్తి

అలహాబాద్, జనవరి 29:— కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అర్ధకుంభ నగర్‌లో నిన్న ప్రథమ అఖిలభారత వ్యాసమ్మేళన్‌కి ప్రారంభోత్సవం చేశారు.

కీర్తనకరుల, కథాకరుల వ్యాస సమ్మేళన్‌ని భారతసేవక్‌సమాజ్ ఏర్పాటుచేసింది.

దేశం మంచికోసం గ్రామాలలో ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్దగల ప్రచారకులను, ప్రజాసేవకులను ఒకచోటచేర్చి పరస్పరం అర్థంచేసికోవటం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

ఆంధ్ర, బీహార్, హిమాచలప్రదేశ్, మధ్యప్రదేశ్, మరి ఇతరరాష్ట్రాలనుంచి ప్రసిద్ధ కీర్తనకరులు, కథాకరులు హాజరైన ఈ సమావేశానికి కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖాఉపమంత్రి శ్రీ జై సుఖలాల్ హాతి అధ్యక్షత వహించారు.

శ్రీ గుల్జారీలాల్ నందా ప్రసంగిస్తూ ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్ది ప్రజలలో ఉత్సాహం కలిగించటానికి ఎంత మంచి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఎక్కడో ఏదో లోపించినట్టే కనిపిస్తున్నదనీ, దేశాభివృద్ధికి మన నాయకులు తయారుచేయ సంకల్పించిన వాతావరణం సృష్టించ వీలు లేకపోయినదనీ అన్నారు.

ప్రచార పద్ధతులు చాలవిధాలుగా ఉన్నా యనటంలో సందేహంలేదనీ, రేడియో టెలివిజన్‌ల యుగంలో కీర్తనకరులు, కథాకరుల ప్రచారావశ్యకతను గురించిఎవరైనా ప్రశ్నించవచ్చునని అంటూ ఈ కీర్తనకరులు, కథాకరులు దేశమంతట విస్తరించి ఉన్నారనీ, పైగా వారంటే ప్రజలకు ఆసక్తి సానుభూతి ఉన్నాయనీ, ఈ సానుభూతి కులంమీద ఆధారపడినదే అయినప్పటికీ వీరు మానవుని నైతిక విలువలలో శక్తివంతమైన మార్పులు తీసికొని రాగలరనీ శ్రీ నందా చెప్పారు.

ఎంత బాగా ప్రయత్నిస్తున్నప్పటికీ దేశం సరైన మార్గంలో పయనించటంలేదని ఆయన అన్నారు. ఒకప్పుడు విద్యార్థుల సమస్యలు, ఇంకొకప్పుడు రాజకీయంగా ఇబ్బందులు ఇలా ఎప్పుడూ ఏవో ఉంటూనే ఉన్నవని ఆయన అన్నారు. దేశములో ఐక్యతను, ఆర్థికాభివృద్ధిని సాధించాలని ప్రభుత్వం వాంఛిస్తున్నదనీ, సర్వతోముఖాభివృద్ధికి అనువైన వాతావరణం కలిగించటానికి ప్రభుత్వం ఎంతోధనం వెచ్చిస్తున్నదనీ శ్రీ నందా చెప్పారు.

కీర్తనకరులు, కథాకరులు ప్రచారం ప్రజలను సక్రమ మార్గంలోపెట్టి దేశానికి ఉపకరించేదిగా ఉండాలని ఆయన సలహా ఇచ్చారు. దేవుడంటే అమిత విశ్వాసంగల భారత ప్రజల ఆధ్యాత్మిక నైతిక దృక్పథాలలో కథాకరులు చాల గొప్పమార్పులు తీసికొనిరాగల అవకాశం ఉన్నదని ఆయన అన్నారు.

అమెరికా భాగ్యవంతమైన దేశం అయినప్పటికీ అక్కడి ప్రజలకు ఆధ్యాత్మికశాంతి లభించటంలేదనీ, దారిద్ర్యాన్ని నిర్మూలించి సౌభాగ్యాభివృద్ధును సాధించవలసిన దేశానికి ఇవిరెండు ముఖ్యమేననీ, చెపుతూ కీర్తనకరులు కథాకరులు ప్రజల ఆధ్యాత్మికోన్నతికీ, శీలసంపదకూ కృషిచేయాలని శ్రీనందా విజ్ఞప్తి చేశారు.

శ్రీ వొరోషిలోవ్

ట్రాంబేలో అణుశక్తిసంస్థ సందర్శన

బొంబాయి, జనవరి 28:— సోవియట్ ప్రెసిడెంట్ మార్షల్ ఒరోషిలోవ్ ఇక్కడ అణుశక్తి సంస్థను సందర్శించారు. ఇండియా అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ హెచ్. జె. భాభా ఆయనకు స్వాగతమిచ్చి అణుశక్తి రియాక్టర్లను చూపించి అందలి వివిధ భాగాలను దాని నిర్మాణ వివరాలను వివరించి చెప్పారు. భారతీయ శాస్త్రజ్ఞులు నిర్మించిన రియాక్టర్ 'అప్సర'ను కూడ మార్షల్ ఒరోషిలోవ్ చూశారు.

అణుశక్తిలో భారతదేశం చేసిన కృషిని, ప్రస్తుతము చేస్తున్న ప్రయత్నాలను డాక్టర్ భాభా ఆయనకు వివరించారు.

అణుశక్తి సంస్థలకి డాక్టర్ భాభా చేసిన [illegible] ప్రశంసిస్తూ మార్షల్ ఒరోషిలోవ్ ఆయు[illegible]ందించారు. అణుశక్తిని శాంతియుత [illegible]లకు వినియోగించుకొనగల్గటం [illegible] దేశ సాంకేతికాభివృద్ధి ఆధారపడి [illegible]ల్ ఒరోషిలోవ్ అన్నారు.

[illegible] మార్షల్ ఒరోషిలోవ్ తమకూడా [illegible] అరే పాల్గొన్న [illegible]

శాంతి అవసరాలకు విజ్ఞానశాస్త్రవినియోగం

బెంగుళూరు సభలో వొరోషిలోవ్ విజ్ఞప్తి

బెంగుళూరు, జనవరి 29 — విజ్ఞానశాస్త్రం విజయాలను సాధించినప్పటికీ యుద్ధప్రమాదం ఇంకా మిగిలివున్నదనీ, యుద్ధనివారణకు కావలసినంత శక్తిని నేడు శాస్త్రజ్ఞులు కలిగి వుండలేదనీ సోవియెట్ అధ్యక్షుడు మార్షల్ వొరోషిలోవ్ నేడిక్కడ పేర్కొన్నారు.

ఒక నగరాన్నిమాత్రమేకాక మొత్తం మానవకోటినే నాశనం చేయడానికి ఒక్క చిన్న బాంబు చాలుననీ, కావున కార్మికులు శాంతిని కోరుతున్నారనీ, యుద్ధాన్ని శాశ్వతంగా నిషేధించాలని ఆకాంక్షిస్తున్నారనీ మార్షల్ వొరోషిలోవ్ అభిభాషించారు.

సోవియట్ అధ్యక్షుడు నేడు ఇక్కడ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సును సందర్శించినప్పుడు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. భగవంతం చెప్పిన స్వాగతానికి సమాధానమిస్తూ పై విధంగా పేర్కొన్నారు.

మార్షల్ వొరోషిలోవ్ తన ప్రసంగంలో విజ్ఞాన శాస్త్రజ్ఞులకు ఒక విజ్ఞప్తిచేస్తూ ఇలా అన్నారు :—

మానవకోటి సంక్షేమానికి కృషిచేయాలని శాంతియుతమైన అవసరాలకు విజ్ఞానశాస్త్రాన్ని వినియోగించాలని ప్రపంచంలోని, ప్రత్యేకించి సోవియట్ యూనియన్, ఇండియా, ఇండోనేసియా, చైనా దేశాలలోని శాస్త్రజ్ఞులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అంగారక, శుక్ర తదితర గ్రహాలనుంచి ఎవ్వరైనా కొత్తవ్యక్తి వస్తే హృదయపూర్వకంగా స్వాగతం చెప్పగల స్థితిలో మనము వుండాలి.

భారతీయ శాస్త్రజ్ఞులకు సోవియట్ శాస్త్రజ్ఞుల, పౌరుల శుభాకాంక్షలను అందజేస్తూ భారత ప్రజలు ఆర్థికంగా, సాంస్కృతికంగా ఉన్నతస్థితిని పొందడానికి వీలుగా కృషిచేయుటంలో భారతీయ శాస్త్రజ్ఞులు విజయపరంపరలను పొందాలని తాము ఆకాంక్షిస్తున్నామని మార్షల్ ఒరోషిలోవ్ తెలిపారు.

సోవియట్, భారత శాస్త్రజ్ఞులు వ్యక్తిగతమైన సంబంధాలను ఏర్పరచుకొని విజ్ఞానశాస్త్ర విషయాలపై కొన్ని పరిశోధక వ్యాసాలను పరిచయం చేసుకున్నందుకు తన సంతృప్తిని ప్రకటిస్తూ, అట్టి ఏర్పాట్లు అత్యంత ప్రధానమూ, అవసరమూనైనవని మార్షల్ ఒరోషిలోవ్ పేర్కొన్నారు.

మార్షల్ ఒరోషిలోవ్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :—

,,విజ్ఞాన శాస్త్రానికి అవధులులేవనీ, అది అంతర్జాతీయమైనదనీ డైరెక్టర్ డాక్టర్ భగవంతం చెప్పిన మాటలతో సోవియట్ ప్రజలమైన మేము పూర్తిగా ఏకీభవిస్తాము. మేము ఎంత ఎక్కువగా పరిశోధనచేస్తే అంత ఎక్కువగా సోవియట్ శాస్త్రజ్ఞుల, ఇతర అన్ని జాతుల శాస్త్రజ్ఞులమధ్య సంబంధాలు పెంపొందగలవు. అంతేకాదు. మానవకోటికూడ శాంతి మొదలైన వాతావరణంలో అభ్యుదయ పథాన మరింతవేగంతో పురోగమించగలదు.

"మానవకోటి విజ్ఞానశాస్త్ర ప్రయోజనాలను పొందడానికివీలుగా శాంతికోసం ప్రపంచ శాస్త్రజ్ఞులు, ప్రజలు పాటుపడాలని నేను హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రారంభంలో డాక్టర్ భగవంతం సోవియట్ అధ్యక్షునికి స్వాగతం చెబుతూ, విజ్ఞానశాస్త్రరంగంలో సోవియట్ రష్యా ఘనతర విజయాలను సాధించిందని, భారత విజ్ఞాన శాస్త్రజ్ఞులు సోవియట్ యూనియన్‌లోని శాస్త్రజ్ఞులతో వ్యక్తిగత సంబంధాలను ఏర్పరచుకొన్నారనీ తెలియజేశారు.

సమ్మేట సోవియెట్ అధ్యక్ష బృందంవారు శతాబ్దిగా ప్రసిద్ధికెక్కిన లాల్‌బాగ్ గార్డెన్స్‌ను సందర్శించారు.

ప్రణాళికకా ప్రచారంలో విద్యార్థుల పాత్ర

నల్గొండ, జనవరి 30:— వివిధ విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయుల సమావేశం నల్గొండలో జనవరి 27న జరిగింది. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రణాళికను గురించి విద్యార్థులందరూ తెలుసుకొనేందుకుగాను, ప్రతి పాఠశాల గ్రంథాలయంలోనూ 'ప్రణాళికావిభాగం' ప్రారంభించాలని యీ సమావేశం సూచించింది.

విద్యార్థులలో అణగివున్న వటనా ప్రతిభను ప్రకాశింప జేసేందుకూ, ప్రణాళికా ప్రచారాన్ని ప్రజలలో మరింత చురుకుగా వ్యాపింపజేసేందుకు వారానికొకసారి సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించాలని కూడా సూచించబడింది. ప్రణాళికా ప్రచార కార్య క్రమాల నిర్వహణకు 16 గురు ఉపాధ్యాయులు ఎంచుకోబడ్డారు.

(7 వ కాలం తరువాయి)

అన్నారు:"ఈ దేశంలో ఎలాంటి పారిశ్రామికాభివృద్ధిజరిగినప్పటికీ చేతి పరిశ్రమలు మన ప్రజలకుజీవనాధారంగా,మన ఆత్మలవ్యక్తీకరణగా కొనసాగుతూనే ఉంటాయి."

శ్రీ మొరార్జీ దేశాయ్ తన సందేశంలో ఇలా అన్నారు : "7 వ చేనేత వారోత్సవం జరుపుతున్నందుకు చాల సంతోషిస్తున్నాను. మనదేశంలోను, విదేశాలలోను చేనేత వస్త్రాలను వాడుతున్న వారి అభివృద్ధులకు తగినట్లుగా మంచి మంచి రకాల నాణ్యంగల చేనేత వస్త్రాలను తయారు చేయుటావికి కృషిచేయగలరని విశ్వసిస్తున్నాను."

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పంపినసందేశంలో ఇలా అన్నారు : "మన చేనేత వస్త్రాలను కోరుతున్న విదేశీయుల అభిరుచులను మరచిపోకుండా ఉత్పత్తిని అధికం చేసుకోవాలి. [illegible]సా ఉత్పాదనలు, డిజైనులు, ఆకర్షణలకు [illegible]ం ద్వారా మన [illegible]

ఫ్రెంచి సైన్యాన్ని విడనాడండి

ఫ్రెంచి సైన్యంలోని అల్జీరియన్‌లకు జాతీయవాదుల విజ్ఞప్తి

కైరో, జనవరి 29:— ఫ్రెంచిసైన్యంలో సమీకరణ జరిగిన అల్జీరియావారందరూ సాధ్యమైనంత త్వరలో ఆ సైన్యాన్ని విడనాడి, జాతీయవిముక్తి సైన్యంలో తిరిగి చేరవలసిందని అల్జీరియా జాతీయవాదుల తాత్కాలిక ప్రభుత్వం ఇవాళ విజ్ఞప్తి చేసింది.

అయితేటూనిస్‌నుంచిగానీ, పారిస్‌నుంచి వెలువడిన వార్తలలో ఈవిజ్ఞప్తి లేదని ఇక్కడి అల్జీరియా అధికార వర్గాలవారు అన్నారు.

పరిస్థితి విషమించినట్లయితే, అల్జీర్సులోకి నడవడానికి అల్జీరియా జాతీయవాదుల సైన్యాలు సంసిద్ధంగా వున్నాయని టూనిస్ రేడియోనుంచి తాత్కాలిక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిలో వుంది.

పరిస్థితి చాలా ప్రమాద భరితంగావున్నదనీ అల్జీరియాలోని ఫ్రెంచి తీవ్రవాదులు పౌరులను పురికొల్పి కొత్త ప్రమాదం ఉన్నదనీ, ఆ విజ్ఞప్తిలో తెలియజేశారు.

అల్జీరియాలోని ఫ్రెంచి తీవ్రవాదులు అల్జీరియా ఫ్రాన్సులో అంతర్భాగం అనే తమ విధానాన్ని కొనసాగించడానికై పోరాటం జరపడానికి సిద్ధపడి, అల్జీర్సులో రక్షణశిబిరాలు నిర్మిస్తుండగా జాతీయవాదుల అధిష్ఠాన వర్గం ప్రకటన ప్రకటించిన ప్రకటనపర్య ఇది.

ఆస్ట్రియాలో ఫ్రెంచివారితో పోరాడటానికి గాను ఆసియావారు, ఆఫ్రికావారు, అరబ్బులు, మైనారిటీలతో అంతర్జాతీయ దళాన్ని ఒకదానిని ఏర్పాటుచేయడానికి జాతీయవాదులు ఇప్పటికే పూనుకున్నారని అభిజ్ఞవర్గాలవారు నిన్న తెలియజేశారు.

పతితలకు భవ్యజీవనోపాధి

అలహాబాద్, జనవరి 29— పడుపువృత్తితో జీవితం గడిపిన అలహాబాద్‌లోని 50 మంది పతితలు తమ వృత్తిని మానివేసి ఇప్పుడు అంబర్ చరఖా త్రిప్పుకొంటూ జీవిక సంపాదించుకొంటున్నారు.

వీరిలో 18 ఏండ్లనుంచి 35 ఏండ్ల వరకు వయస్సుగలవారు ఉన్నారు. అంబర్ చరఖామీద వీరు ఒక్కొక్కరు నెలకు సుమారు రు. 40. సంపాదించుకొంటున్నారు.

తెలంగాణా అభివృద్ధికి ఎక్కువ డబ్బు అవసరం

ద్వితీయ ప్రణాళిక అంచనాలను సమీక్షిస్తూ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రకటన

హైదరాబాదు, జనవరి 30 — తెలంగాణా ప్రాంతీయ కార్యక్రమాలకు, ద్వితీయ ప్రణాళికలోని ఆఖరి సంవత్సరపు ఖర్చును బాగా పెంచవలసిన అవసరం ఉందని ప్రణాళిక, సమాచారమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

ద్వితీయ ప్రణాళికకు ఇంతవరకు అయిన ఖర్చును శ్రీ రంగారెడ్డి వివరించారు. ఈ ప్రణాళికలో నాలుగవ సంవత్సరానికి (1959—60) తుదకు కేటాయించిన మొత్తాన్ని తెలియ బరిచారు.

"క్రిందటి సంవత్సరం ప్రణాళికకు 39.89 కోట్ల రూపాయలు మిగిలాయి. ఇందులో 28. 30 కోట్లు ఆంధ్రప్రాంతానికి, 11.59 కోట్లు తెలంగాణా ప్రాంతానికి కేటాయించారు. 1959—60 బడ్జెట్‌లో సూచించిన మొత్తానికి పైనఉదహరించిన మొత్తం చాలాతక్కువ. ప్రణాళికా కార్యక్రమాలు త్వరితగతిలో సాగిపోతున్నాయి. కాబట్టి ఏసంవత్సరానికి ఆసంవత్సరం ఎక్కువ మొత్తాన్ని కార్యక్రమాల ఖర్చుక్రింద కేటాయించాలి. అందుచేత 1959—60 కి తుదకు కేటాయించిన మొత్తానికి మించి 1960—61 కి కేటాయించవలసి ఉంటుంది. ఈ తేడా ముఖ్యంగా తెలంగాణాకు కేటాయించిన మొత్తంలో కనుపిస్తుంది. క్రిందటి సంవత్సరం తెలంగాణా కార్యక్రమాలకు 11.59 కోట్లరూపాయలు మాత్రం మిగిలాయి. ఈ ప్రాంతంలో ఖర్చుకి నాలుగవ సంవత్సరంలో ఖర్చు 17.43 కోట్లరూపాయలు ఉంటుందను కుంటున్నారు.

కాబట్టి ఎక్కువ మొత్తాన్ని ఈ ప్రాంతానికి కేటాయించ వలసిన అవసరం ఉంది," అని శ్రీ రంగారెడ్డి వివరించారు.

కనీసం ఈ సంవత్సరంలో ఖర్చుపెట్టినంతైనా అయిదవ సంవత్సరంలో ఖర్చుపెట్ట కపోతే తెలంగాణా ప్రాంతపుఅభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయన్నారు.

క్రిందటి సంవత్సరం వ్యవసాయాభివృద్ధికి ప్రముఖ స్థానం రాష్ట్రకార్యక్రమాలలో కలుగజేశామన్నారు. 1960—61 కి 1760 లక్షల రూపాయలను ఒక్క వ్యవసాయాభివృద్ధికి కేటాయించామన్నారు. క్రిందటి సంవత్సరం 5.5 లక్షల టన్నులు అధికంగా ఆహారధాన్యాలు పండుతాయని అంచనా వేశారనీ, ద్వితీయ ప్రణాళిక అంతమయేసరికి 16. 43 లక్షల టన్నుల అదనపు పంట పండించాలనే లక్ష్యాన్ని సాధించిన వారమవుతామని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

రిపబ్లిక్ దినోత్సవ సంస్కృతీ ప్రదర్శనలు

మధ్య ప్రదేశ్‌కి ప్రథమ బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 28 :— ఈయేటి రిపబ్లిక్ ఉత్సవాలలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల జానపద నృత్యబృందాలలో మధ్యప్రదేశ్ గౌర్ నృత్యబృందానికి ప్రథమ బహుమతి లభించింది. మణిపూర్ బృందానికి ఒక ప్రత్యేక బహుమతి ఇచ్చారు. హిమాచల ప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ అస్సాం జానపద నృత్యబృందాలకు కూడా బహుమతులు లభించాయి.

నేటి సాయంకాలం నేషనల్ స్టేడియంలో జరిగిన జానపద నృత్యోత్సవాల తుదిసభలో ప్రధాని శ్రీ నెహ్రూ ఈ బహుమతులు ప్రదానం గావించారు.

మధ్యప్రదేశ్‌లోని బస్తర్ జిల్లాలోగల అడవులలో నివసించే గౌర్‌అన్న ఒకక్రూరమైన గోవునుబట్టి ఆ నృత్యానికి ఆ పేరువచ్చింది. రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో వివిధ రాష్ట్రాలు నిర్వహించిన సంస్కృతీ విన్యాస ప్రదర్శనంలోగూడ మధ్యప్రదేశ్ ప్రదర్శనకే ప్రథమ బహుమతి లభించింది. మధ్యప్రదేశ్ ప్రదర్శనలో వర్ణనార్పిడి దృశ్యాన్ని చిత్రించారు.

ఈ బహుమతులుకాక రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జరిగిన జానపద నృత్యాలలో, సంస్కృతీ ప్రదర్శనలలో పాల్గొన్న ప్రతివారికి రక్షణశాఖ రజత పతకాలను బహూకరించింది.

ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గ సమావేశం

సిరిపూర్‌లో జరిగిన హింసాకాండపై దర్యాప్తుకు అభ్యర్థన

హైదరాబాదు, జనవరి 30: భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హైదరాబాదు శాఖ కార్యవర్గం శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షతను యీరోజు సమావేశమై, ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 11వ అఖిలభారత వార్షిక సమావేశం, యిక్కడ ఏప్రిల్ 23, 24, 25 తారీకుల్లో జరపాలని నిశ్చయించింది.

సిరిపూర్‌లో కార్మికుల ఎన్నికలను గురించి ఆలోచించి, యీమధ్య అక్కడ జరిగిన కాండను గురించి దర్యాప్తు జరపాలని తీర్మానించింది.

మూడవ ప్రణాళిక క్రింద రాష్ట్రంలో పాల కేంద్రాలు

8 పట్టణాలలో కొత్తగా నెలకొల్పడానికి రు 1.5 కోట్లు ప్రత్యేకిస్తూ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 30— ఆంధ్ర ప్రదేశ్ మూడవ పంచవర్షప్రణాళికలో పాలపరిశ్రమ కేంద్రాలకు కేటాయించిన మొత్తం రు. 2 కోట్లలోను సహకార రంగంలో పాలపరిశ్రమల కేంద్రాల స్థాపనకు రు. 1½ కోట్లు ప్రత్యేకించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

మత్స్య, పశు సంక్షేమశాఖల మంత్రి శ్రీ ఎం. పళ్ళంరాజు దీనికి సంబంధించిన వివిధశాఖల ఉద్యోగులతో సెక్రటేరియట్‌లో నిన్న జరిపిన సమావేశంలో ఈ నిర్ణయం తీసికొన్నారు.

కర్నూల్‌లోని కేంద్ర పాల పరిశోధన డైరెక్టర్ డాక్టర్ ఇయ్యా కూడా ఈసమావేశానికి హాజరయ్యారు.

ప్రతి పట్టణంలోను సహకార పాలకేంద్రాలను నెలకొల్పి, వాటికి పచ్చికబీళ్ళనుకూడా సమకూర్చి పట్టణంలోని పాలసమస్యను పరిష్కరించడానికి ఉన్నవర్యలు తైకొనాలని మంత్రి తన అభిప్రాయం తెలియజేశారు.

కాకినాడ, తాడేపల్లిగూడెం, ఏలూరు పట్టణాలకు వెళ్ళి, ఆప్రాంతాలలో లభించగల పాడిపశువులను గురించి వట్టణాలచుట్టూ లభ్యంకాగల పచ్చిక బీళ్లను గురించి పరిశీలించి రావలసిందిగా మంత్రి శ్రీ పళ్ళంరాజు పశుపోషణ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ సి. కృష్ణారావు, డాక్టర్ దేవదానంలకు ఉత్తరువు లిచ్చారు.

ప్రస్తుతం గుంటూరు, కర్నూలులలో రెండు పాల కేంద్రాల సమూనా పథకాలు పనిచేస్తున్నవి. ఇవికాక ఒక్కొక్కటి రు. లక్షలు ఖర్చుగల అన్ని హంగులుగల సహకార పాల పథకాలు నెల్లూరు, చిత్తూరు, వరంగల్‌లలో ప్రస్తుతం తయారవుతున్నవి. నెల్లూరులో ఇందుకోసం 10 ఎకరాల భూమి కొన్నారు. భవన నిర్మాణం, యంత్రాలు అమర్చటం ఈ సంవత్సరంలోపూర్తి అవుతాయి. ఇందుకు రు. 51.5 లక్షలు వ్యయం అవుతుంది. చిత్తూరు, వరంగల్ పథకాలు మూడవ ప్రణాళికలో కొనసాగించబడతాయి.

మూడవ ప్రణాళికలో సహకార రంగాలలో పాల పరిశ్రమ కేంద్రాలకు ప్రత్యేకించిన రు. 1½ కోట్లలోను 8 పట్టణాలలో పాల పరిశ్రమ పథకాలు ప్రారంభించటానికి ఒక్కొక్కదానికి రు. 8 లక్షలు ఖర్చు చేస్తారు. పాడి పశువులను కొనుక్కోవటానికి రు. 30 లక్షలు ఋణాలుగా ఇస్తారు. మిగిలిన ధనం సబ్సిడీలుగా ఇస్తారు.

ఆంగ్లభాషకు బదులు హిందీ

ఉప ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, జనవరి 29 :— ఆంగ్ల భాషకు బదులు హిందీని సత్వరంగా ప్రవేశ పెట్టటంలో ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి విజ్ఞాపనచేశారు. ఎవరో కొద్దిమంది హిందీకి వ్యతిరేక ప్రచారం చేస్తున్నందుకు ఆశ్చర్యపడు తున్నానని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హిందీ విద్యార్థి సంఘ సికింద్రాబాదు శాఖకు మహబూబ్ కళాశాల ఉన్నత పాఠశాలలో శ్రీ రంగారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఈ సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ హిందీశాఖ అధిపతి శ్రీ వి. విద్యాలంకార్ అధ్యక్షత వహించారు.

భారతదేశానికి జాతీయ భాషలేనందున గతకాలంలో ఎంతోబాధ కలిగిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు. హిందీని జాతీయ భాషగా ప్రజలు అంగీకరించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు దీనిఉపయోగాన్ని వివరించి చెప్పాలన్నారు.

అధికారపక్షంపై నిందలువేసే స్వతంత్రపార్టీ విధానం

ప్రజాస్వామ్య పురోభివృద్ధికి ఉపకరించదని శ్రీ సి. పి. రామస్వామి అయ్యర్ ఉద్ఘాటన

ఉదకమండలం, జనవరి 27— అధికారంలో ఉన్న రాజకీయపార్టీపై అవినీతి, అక్రమ పరిపాలన నేరారోపణలు చేస్తూ, నిందిస్తూస్వతంత్రపార్టీ చేస్తున్న ప్రచారం భారత ప్రజాస్వామ్య పురోభివృద్ధికి ఉపకరించని అత్యంత అవాంఛనీయమైన విధానమని డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ గతరాత్రి ఇక్కడ ఉద్ఘాటించారు.

కాంగ్రెస్‌కు ఒక శక్తివంతమైన, సమర్థవంతమైన,రాజ్యాంగబద్ధమైన ప్రతిపక్షంగారూపొందగలదని ప్రజలు హర్షించిన ఈ స్వతంత్రపార్టీ శైశవావస్థలోని ప్రజాస్వామ్యశ్రేయస్సుదృష్ట్యా ఇటువంటి అసమంజస ప్రచారాన్ని విరమించాలని తా మాసిస్తున్నా మన్నారు.

దశమ రిపబ్లిక్ వార్షికోత్సవాల సందర్భంగా లాలే ఇన్‌స్టిట్యూట్‌లో ఇక్కడ జరిగిన ఒక విందులో శ్రీ రామస్వామి అయ్యర్ మాట్లాడారు.

ఇండియా—చైనా సరిహద్దు వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ ఏదో ఒక మార్గంద్వారా ఇండియాను కమ్యూనిస్టు బలగంలోకి చేర్చుకోవాలని చైనా భావమైనట్లు వ్యక్తమవుతుందన్నారు.

పంచశీలలో ఇంకా ఇండియా విశ్వాసంతోఉన్న చైనాకు సంబంధించినంతవరకు పంచశీల దానికి ఎంతోకాలానికిపూర్వమే విస్మరించినవిషయమైందన్నారు. ఈనాడు యిండియాలోవున్న వేలాది టిబెట్టు కాందిశీకులు ఇండియా—చైనాలమధ్య ఘర్షణకు తగినంతకారణమయిందనీ, ఈ సమస్య ఎలా పరిష్కారమవుతుందో ఎవరూ జోస్యంచెప్పటానికి వీలుకాదనీ వివరించారు.

అయితే, ఈ పరిస్థితిలో ఈ ఉభయదేశాలమధ్య పొడచూపిన అపార్థాలను తొలగించి, సామరస్య సంబంధాలునెలకొల్పడానికి ప్రయత్నాలుచెయటం అవసరమని ఒక భారతపత్రికా రచయితతో ఒక ఇంటర్వ్యూలో శ్రీ కృశ్చేవ్ వెల్లడించినట్లు వెలువడిన ప్రకటన ఆశాజనకంగా వుందన్నారు.

1950 లో రిపబ్లిక్ ప్రతిపత్తిని ఇండియా పొందినదాదిగా సాధించిన అభివృద్ధి నిజంగా అద్భుతమైనదని శ్రీ రామస్వామి అయ్యర్ ప్రస్తుతించారు.

ఆంధ్రప్రదేశ్ కాడెట్లకు ద్వితీయ బహుమతి

హైదరాబాదు, జనవరి 30: రిపబ్లిక్ దిన సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఎన్. సి. సి. కాడెట్ల ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు రెండవ ఛాంపియన్ బహుమతి లభించింది.

అండర్ ఆఫీసర్ కుమారి సుమిత్రా లక్ష్మణ్ (ఆంధ్ర వైద్యకళాశాల వాల్తేరు) ఉత్తమ సీనియర్ బాలికల కాడెట్‌గానూ, సార్జెంటు కుమారి థన్ పోస్టాంజి (సెయింట్ ఆన్స్ హైస్కూలు, సికింద్రాబాదు) ఉత్తమ జూనియర్ బాలికా కాడెట్‌గానూ ఎన్నుకోబడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ ఎన్. సి. సి. బహుమతులు గెల్చుకోవడం యిది మూడవ సంవత్సరం మొదటి సంవత్సరం ప్రథమ బహుమతి సంపాదించింది.

దేశమంతటా చేనేత వారోత్సవాలు

ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్, ప్రధాని నెహ్రూల సందేశాలు

న్యూ ఢిల్లీ, జనవరి 30— భారత దేశమంతట రేపటినుంచి చేనేత సప్తాహం జరుగనున్నది. బహిరంగసభలు, ఎగ్జిబిషను, చేనేత వస్త్రాల అమ్మకం, మంచి మంచి నూతన పద్ధానాల ప్రదర్శనలు ఈ సప్తాహంలో ప్రధానాంశాలుగా ఏర్పాటు చేయబడుతవి.

దేశంలోని అన్ని ప్రాంతాలలో చేనేత వస్త్రాల చిల్లర అమ్మకంపై ఈ వారం రోజులు కేంద్ర ప్రభుత్వం రూపాయికి 4 నయాపైసలు ప్రత్యేకంగా రిబేట్ ఇస్తుందని నేడు వెలువడిన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేయబడింది. కేరళ, మద్రాసు రాష్ట్రాలకు మాత్రం ఈ రిబేట్ సౌకర్యం ఇప్పుడు ఇయ్యరు. మద్రాసు రాష్ట్రానికి పొంగల్ వారంలో ఇచ్చారు. కేరళలో చేనేత సప్తాహం ఫిబ్రవరిలో జరుగనున్నది కనుక అపుడు ఇస్తారు.

ఢిల్లీలో చేనేత సప్తాహానికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రారంభోత్సవం చేస్తారు. చేనేత పారిశ్రామికులను ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక గోష్ఠి జరుపుతారు. నేతలో పోటీ, మంచి డిజైన్లకు బహుమతులు కూడ ఏర్పాటుచేశారు.

చేనేత వారోత్సవ సందర్భంగా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రధాని శ్రీ నెహ్రూ శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపించారు. ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ తమ సందేశంలో ఇలా అన్నారు:

"భారతీయ చేనేత వస్త్రాలు చాల త్వరగా అభివృద్ధి చెందుతుండటం సంతోషంగా ఉన్నది. మన చేనేత వస్త్రాలు ఒక్క భారతదేశంలోనేకాక కొన్ని విదేశాలలో కూడ ప్రచారం పొందుతున్నవి. వస్త్రాల మన్నికను, అందాన్ని, కళను పెంపొందించటానికి ఈ ప్రచారంద్వారా మనం కృషిచేయాలి. మన్నికతోడు వస్త్రాలను ఆకర్షవంతంగా చేయగలిగితే చేనేత పరిశ్రమను గట్టి పునాదులపై నిలబెట్టుకోవచ్చు. ఈ చేనేత వారోత్సవంలో ఈ విషయాలకు ప్రాధాన్యము ఇస్తారనీ, ఈ పరిశ్రమకు మరింత ఆదరం లభిస్తుందనీ ఆశిస్తున్నాను."

వైస్—ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కూడ చేనేత వారోత్సవం విజయం కావాలని కోరుతూ సందేశాలు పంపారు.

డాక్టర్ రాధాకృష్ణన్ తమ సందేశంలో ఇలా

(మిగతా 2 వ కాలంలో)

మోటారుకార్ల ఉత్పత్తి తగ్గుదల శోచనీయం

రోడ్డురవాణా సాధనాలకు ఇతోధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి రాజ్‌బహదూర్ ప్రకటన

బెంగుళూరు, జనవరి 29 — మోటార్ల ఉత్పత్తి అంచనాలమేరకు తగ్గినందున, ఆ విషయమై తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఇతోధికంగా శ్రద్ధతీసుకోవలసిన అగత్యం వుందని కేంద్రరవాణాసమాచారశాఖ స్టేట్‌మంత్రి శ్రీ రాజ్‌బహద్దూర్ భారతీయ రోడ్‌కాంగ్రెస్ రజతోత్సవ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

"మరే పరిశ్రమలోనైనా అనుకున్నమేరకు సగమే ఉత్పత్తి అయితే యింత విచారించ నక్కరలేదు. కానీ మోటార్ల ఉత్పత్తి తగ్గటంవల్ల దేశంలోని రవాణాపరిస్థితి ఏలే అధ్వాన్నమవుతాయి'' అని ఆయన అన్నారు. ఈ సమస్యను గురించి వివరంగా ఆలోచించి, చర్చించి, నిర్భయంగా, నిర్మొహమాటంగా ప్రభుత్వానికి తమ అభిప్రాయాలనూ, సూచనలను తెలియజేయవలసిందని ఆయన రోడ్ కాంగ్రెస్‌వారిని కోరారు. వీరి అభిప్రాయాలను ప్రభుత్వం సానుభూతితోపరిశీలించి, తప్పక చేయగల సహాయం చేస్తుందని ఆయన అన్నారు.

చీఫ్ ఇంజనీర్లు తయారుచేసిన 20 సంవత్సరాల రోడ్ల ప్రణాళికను గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వం యింకా యీ ప్రణాళికను ఆలోచించవలసివున్నా, నివేదికలో తెలిపిన ముఖ్యాంశాలను తృతీయప్రణాళికలో చేర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాయిచ్చిందని ఆయనచెప్పారు.

20 ఏళ్ళలోనూ కొత్తరోడ్లను నిర్మించేందుకు బాగుచేసేందుకు, మొత్తం 5,200 కోట్ల రూపాయలు అవుతుందని అంచనా వెయ్యబడిందనీ, దీనివల్ల యిప్పుడున్న 3,79,000 మైళ్ళ రోడ్లు, 6,57,000 మైళ్ళకు పెరుగుతాయని శ్రీ యు. జె. భట్. తమ అధ్యక్షోపన్యాసములో తెలిపారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలోనూ, ఆతర్వాతి పంచవర్ష ప్రణాళికలలోనూ, కావలసినంత నిధులు సకాలంలో లభిస్తేనేగాని యీ ప్రణాళికలక్ష్యాలు ఫలవంతం కావనికూడా శ్రీ భట్ తెలిపారు.

రోడ్ రవాణా అభివృద్ధికి రోడ్‌కాంగ్రెస్ తన పై నున్న బాధ్యతను పూర్తిగా నిర్వహిస్తుందని ప్రభుత్వానికి ఆయన హామీ యిచ్చారు. దేశంలోని సాంకేతిక నిపుణుల సహాయంతో రోడ్ల నిర్మాణంలోనూ, నమూనాలు తయారు చేయటంలోనూ, శక్తివంచన లేకుండా కృషిచేసి, కేంద్రానికీ, రాష్ట్రాలకుకూడా ఎంతో సేవచెయ్యగల సంస్థగా ప్రభుత్వ రోడ్‌కాంగ్రెస్ తయారుకావాలని ఆయన కోరారు.

అన్ని గ్రామాలనూ, మారుమూల ప్రదేశాలనూ చాలినన్ని రోడ్లతో కలిపి, ఆ రోడ్లను సక్రమంగా నిర్వహించే విషయంపై శ్రీ రాజ్‌బహద్దూర్ ప్రత్యేకశ్రద్ధను కనపరిచారు.

దేశ ఆర్థిక వ్యవస్థనూ, భద్రతను గట్టిపునాదులపై నెలకొల్పి, సౌభాగ్యానికి దారితీసే తిన్నని బాటలు ఈ రోడ్లని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుంచి, ప్రణాళికా రచయితల దృష్టిలో రోడ్ల నిర్మాణం ప్రాముఖ్యత వహించేవుందనీ, కొంత అభివృద్ధి సాధించాననీ, అయితే, యింకా ఎన్నో గ్రామాలను బాటలతో కలుపవలసివుందని ఆయన అన్నారు. ఇరవై యేళ్ళకాలంలో రోడ్ల అభివృద్ధికి తయారుచేసిన నాగపూరు ప్రణాళికను ఆయన ప్రశంసించారు.

సప్తమ చేనేత వారోత్సవాలు

విజయవాడలో సన్నాహాలు

విజయవాడ, జనవరి 29 :— సప్తమ చేనేత వారోత్సవాలను నిర్వహించేందుకు గాంధీనగరంలో ఆంధ్ర జింఖానా మైదానంలో అన్ని సన్నాహాలు పూర్తయినాయి.

చేనేత వారోత్సవాల సందర్భంలో పెద్ద చేనేత వస్త్ర ప్రదర్శనము నొకదానిని ఆంధ్ర ప్రదేశ్ చేనేత సహకార సంఘం ఏర్పాటుచేసింది.

కేంద్ర ప్రభుత్వ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య యీ ఉత్సవాలను ప్రారంభిస్తారు. ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి వస్త్ర ప్రదర్శనములను ప్రారంభిస్తారు. కార్యక్రమాలు చేనేత సహకార సంఘాల అధ్యక్షుడు శ్రీ కాశిన బసవరాజు పతాకారోహణతో ప్రారంభమవుతాయి.

వారంరోజులు ప్రతి సాయంత్రం చేనేత వస్త్ర పరిశ్రమపై వివిధ వక్తల వుపన్యాసాలవేకాక, నాటకాలు, నాట్యములు మొదలయిన వివిధ వినోద కార్యక్రమాలు కూడా ఏర్పాటయినాయి.

ఈ సందర్భంలకి కుటీర పరిశ్రమలు మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, అసెంబ్లీ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, సహకార శాఖామాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళికూడా యీ ఉత్సవాల్లో పాల్గొంటారు.

చేనేత సహకార సంఘ ఉద్యోగులు, సిబ్బంది యీ కార్యక్రమాలను జయప్రదం చేయడానికి చాలా కృషి చేస్తున్నారు.

షిల్లాంగ్, జనవరి 30:— భారత స్వాతంత్ర్య సమర వీరుల స్మృత్యర్థం షిల్లాంగ్‌లో నేటి ఉదయం 11గం. లకు రెండు నిముషాలు నిశ్శబ్దం పాటించారు. రాకపోకలు ఎక్కడి వక్కడే బంద్ అయినవి.

హైదరాబాద్ ఫార్వర్డ్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 30:—

వేరుసెనగనూనె 1960 ఫిబ్రవరి కాంట్రాక్టు	
ఓపెనింగ్	18.88
క్లోజింగ్	18.93
వేరుసెనగ నూనె ఏప్రిల్ కాంట్రాక్టు	
ఓపెనింగ్	19.28
క్లోజింగ్	19.42
ఈ క్రిందివి రెడీ రేట్లు	
ఆముదాలు రెడీ	74.00
ఆముదాలనూనె రెడీ	16.32
వేరుసెనగ రెడీ (బోల్డు)	67.50
వేరుసెనగ రెడీ (క్వాలిటీ)	69.50
వేరుసెనగరెడీ మద్రాసు	67.50
వేరుసెనగ నూనె రెడీ	18.62
వేరుసెనగ పిట్టు	24.50
అవిసె విత్తనాలు	54.00
ప్రత్తి విత్తనాలు	45.00
,, (లక్ష్మి)	40.00

హైదరాబాద్ ధాన్యాల మార్కెట్

హైదరాబాద్, జనవరి 30:—

సన్న బియ్యం(సాంబ)	76.00 నుండి 88.00
,, (కొత్త)	67.00 నుండి 72.50
ముతకబియ్యం	61.00 నుండి 63.00
అక్కుళ్ళ బియ్యం	62.50 నుండి 64.00
19 నెం. బియ్యం	63.00 నుండి 64.00
గోధుమ (బన్సీ)	83.00 నుండి 95.00
జవార్ (గుండు)	50.00 నుండి 54.00
జవార్ (బద్ద)	42.50 నుండి 43.50
జవార్ (పసుపు)	42.00 నుండి 44.00
సెనగ	48.00 నుండి 52.00
పెసరపప్పు	68.00 నుండి 70.00
కందిపప్పు (చిన్నది)	65.00 నుండి 66.00
కందిపప్పు (పెద్దది)	75.00 నుండి 81.00
మినుములు	50.00 నుండి 53.6
మినపప్పు	70.00 నుండి 72.00
సెనగలు	48.00 నుండి 50.00
సెనగపప్పు	52.00 నుండి 60,00
బెల్లం	58.50 నుండి 68.00

హైదరాబాద్ బులియన్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 30:—

వెండి	
ఓపెనింగ్	214— 4—0
క్లోజింగ్	214—8—0
బంగారం	
ఓపెనింగ్	132— 4—0
క్లోజింగ్	132— 8—0
బంగారం రెడీ	రు 133— 5—0
,, పార్వర్డు	132—14—0
వెండి రెడీ	214—[illegible]—0
,, పార్వర్డు	213— 9—0
సావరిన్	82—12—0

క్రీడారంగంలో అంతర్జాతీయసహాయం

ప్రపంచ దేశాల మైత్రిని పెంపొందిస్తుందని వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి భావం

హైదరాబాద్, జనవరి 29 :— రాజకీయాలలోను, ఆటలలోను అంతర్జాతీయ సహాయం పొందటం మైత్రీ భావాన్ని పెంపొందింప చేస్తుందని వ్యవసాయమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి వక్కాణించారు.

నూరేమహల్ పోలీసు స్టేడియంలో శ్రీరామచంద్రారెడ్డి వాలీబాల్ తరిఫీదు శిబిరానికి నేడు ప్రారంభోత్సవం జరిపారు. తరిఫీదు మూడు వారాల పాటు యిస్తారు. అంతర్జాతీయ రష్యా తరిఫీదు ఆటగాడు శ్రీ మైకేల్ సిమెనావ్ వాలీబాల్ ఆటలో తరిఫీదు యిస్తారు.

గౌరవ కార్యదర్శి శ్రీ అహమ్మద్ మొయినుద్దీన్ అతిథులకు స్వాగత మిచ్చారు. రాజకుమారి అమృతకపూర్ తరిఫీదు పథక ప్రకారం ఆటగాండ్రకు తరిఫీదు యివ్వటానికి శ్రీ మైకేల్ ఇవటికి వచ్చారు.

భారతదేశంలో సమర్థులైన ఆటగాండ్రున్నా అనుభవం లేనందున అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన స్థాయిని అందుకోలేకపోతున్నారని శ్రీ మైకేల్ చెప్పారు.

ఈ సమావేశానికి శ్రీ శివకుమార్‌లాల్ అధ్యక్షత వహించారు.

చేనేత పారిశ్రామికుని స్థితి ఎప్పటి కింతేనా?

శ్రీ ప్రగడ కోటయ్య

గత 6 సంవత్సరాలుగా చేనేత వారోత్సవాలు జరుపుతున్నారు, శెలవిస్తున్నారు. కాని, చేనేత పారిశ్రామికుని బ్రతుకులో ఏమాత్రం మార్పులేదు. ఇట్లని చెప్పడం ఆశ్చర్యంగా కనిపించవచ్చును, అయితే, అది అతిశయోక్తి మాత్రం కాదు.

చేనేతపరిశ్రమను సహకార సంఘాల పరం చేయడం ద్వారా చేనేత పారిశ్రామికుల బ్రతుకు బాగుపడుతుందని అప్పటి పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పారు. అదే ఇండియా ప్రభుత్వం యొక్క నిర్ణయమైంది. ఈ నిర్ణయం మేరకు దేశంలో వున్న చేనేమగ్గాలను క్రమంగా సహకార సంఘాలపరం చేయటానికి ఒక కార్యక్రమము రూపొందింపబడింది. ఈ కార్యక్రమమును అనుసరించుటకు కవసరమైన సొమ్ము సమకూర్చుటకు ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

ఇండియా ప్రభుత్వం అవలంబించదలచిన విధానంవలన చేనేత సహకార సంఘాలలో పనిచేయు కొద్దిమంది చేనేత పారిశ్రామికులకు తాత్కాలికంగా కొంత ప్రయోజనం కలిగినా మొత్తం చేనేత పారిశ్రామికులకు కలుగగల ప్రయోజనం వుండదని ఆనాడే చేనేతకాంగ్రెస్ చెప్పింది.

చేనేత పరిశ్రమాభివృద్ధి పేరిట యే పథకాన్ని ప్రవేశపెట్టినా ఆ పథకం చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న చిక్కు సమస్యలను పరిష్కరించ కలిగేదిగా వుండాలి. కాని ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఇందుకు భిన్నంగా వుంది.

చేనేత సహకారోద్యమము యొక్క అవసరాన్ని ఇండియా ప్రభుత్వం అంతగా గుర్తించక పూర్వమే ఆంధ్రలోని చేనేత పారిశ్రామికులు సహకార సంఘాల స్థాపనకు పూనుకొన్నారు. అయితే, సహకార సంఘాల స్థాపనతో చేనేతకు బట్టలమిల్లుల పోటీ తొలగిపోతుందని చేనేత పారిశ్రామికులూహించలేదు. సహకారసంఘాలస్థాపన వలన మధ్యవర్తులతో నిమిత్తం లేకుండా ముడి వస్తువులను పొందగలమని సంవత్సరం పొడవునా పని కలిగి వుండటానికి కావలసిన పెట్టుబడి సమకూరగలదని వినియోగదారులకు సరాసరి బట్టలను విక్రయించడం సాధ్యపడగలదని చేనేత పారిశ్రామికులు భ్రమపడ్డారు. ఈ భ్రమ కారణంగా ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆంధ్ర ప్రాంతములో గల 3 లక్షలలో 2 లక్షల చేమగ్గాలు సహకార సంఘాలలో చేరడం జరిగింది. ఆశించిన విధంగా చేనేత పారిశ్రామికులకు సహకార సంఘాలు ఉపయోగపడలేదు. అందుకు కారణం ఆ సంఘాలకు కావలసిన వసతులు సమకూరక పోవడమే.

ప్రధానమైన నూలు కోసం యెప్పటిలాగే మిల్లులయొక్క దయాదాక్షిణ్యాలకు గురికాక తప్పడం లేదు. బట్టలకు గిరాకీ వచ్చే సమయాలలో నూలు పుష్కలంగా వుంటుంది. కాని ఆ నూలు కొని పని సాగించటానికి చేనేత పారిశ్రామికునికి చేతిలో పెట్టుబడి వుండదు. బట్టలకు గిరాకీ తగిన పని చేయుటకు అవకాశమున్న సమయాలలో చేనేత పారిశ్రామికునికి నూలు లభించదు. లభించినా గిట్టుబాటు ధరకు లభించదు. ఈ చిక్కు సమస్యను పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రయత్నించుటలేదు. ఉదాహరణకు నిన్న మొన్నటి వరకు గిరాకీ లేనందున చేనేత పారిశ్రామికులు నిరుద్యోగానికి గురికాక తప్పలేదు. ఇంతలో వంటల మాసాలు ప్రారంభమై [illegible] కొంత [illegible] సరిక మాళ్ళ ధరలు [illegible] పెరుగుతున్నాయి. [illegible] నూలు కూడ చిక్కడము లేదు. ఈ ప్రమాదం నుండి చేనేత పరిశ్రమను తప్పించాలంటున్నా చేనేత పారిశ్రామికుల మొరలన్నీ అరణ్యరోదనంగా పరిణమిస్తున్నాయే తప్ప ప్రభుత్వం కదిలినట్లు కనిపించదు.

ప్రజాస్వామిక ప్రభుత్వాలు అంత సులువుగా కదులుతాయని అనుకోవడం కూడా భ్రమే. యెంతో ఒత్తిడి వుండి కదుపరి పాలనను భంగంవాటిల్లుతుందని తోచినప్పుడు తప్ప యితర సమయాలలో ప్రజాస్వామిక ప్రభుత్వాలు కదిలేటట్లు లేవు. మన ప్రజాస్వామిక ప్రభుత్వాలు గుర్తించవలసిన సత్యం ఒకటుంది.

చేనేత పారిశ్రామికులు కూడా ప్రజలలో భాగమే. రైతుల తర్వాత హెచ్చు సంఖ్యలో వుంది కూడా చేనేత పారిశ్రామికులే. అట్టి చేనేత పారిశ్రామికులను మన ప్రభుత్వాలు యిప్పుడు నిర్లక్ష్యం చేసి ఆలస్యాన్ని యిస్తేగాకలలో సత్ఫలితాన్ని పడి ప్రయోజనం వుండదు.

చేనేత పరిశ్రమకు కావలసిన నూలు సరఫరా పరిస్థితిని చక్కచేయుటకే సహకార నూలు మిల్లుల స్థాపనను ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వము చెప్పవచ్చును. ఈవిషయంలోకూడా ఆంధ్ర చేనేత పారిశ్రామికులు వెనుకబడిలేరు. దేశం మొత్తంమీద ఆంధ్ర చేనేత పారిశ్రామికులే ముందుగా సహకార పద్ధతిపై గుంతకల్లులో ఒక నూలు మిల్లును స్థాపించు కో



కలిగారు. ఈ మిల్లు స్థాపనకు 60 లక్షల రూపాయలకు పైగా పెట్టుబడిని స్వయంగా సమకూర్చుకొన్నారు. అయితే అందుకు తగ్గ ప్రతిఫలం ముట్టడంలేదు. 25 — 50 సంవత్సరాల క్రితం కొద్ది పెట్టుబడితో నిర్మాణమై కదుళ్ళ సంఖ్యను పెంచుకొనిచాలినంత పెట్టుబడిని చేతిలో పెట్టుకొని సామర్థ్యంతో వ్యక్తులచే నిర్వహించ బడుచున్న మిల్లులతో విపరీతమైన పెట్టుబడితో యిటీవలనే సహకార పద్ధతిపై నిర్మింప బడిన మిల్లులు పోటీ చేయ కలగడం అసాధ్యం. ఈవిషయం గుంతకల్లు నూలు మిల్లు నిర్వహణలో స్పష్ట పడిపోయింది అన్ని రంగాలలోను సహకారోద్యమమును ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తున్న మన ప్రభుత్వాలు యీసహకారనూలుమిల్లులచేనేతపారిశ్రామికులకు లాభం చేకూర్చకలిగిన విధంగా పనిచేయ సాయపడటం సమంజసము. కాని అదేమీ జరగడము లేదు.

ప్రయివేటు మిల్లులపైనా ఆదుపులో పెట్టి చేనేత పరిశ్రమకు కావలయు నూలును న్యాయమైన ధరలకు అందించ టానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదా అంటే అదీ కనిపించదు. పైపెచ్చు మిల్లులకు లాభాలు తగ్గని విధంగా ప్రభుత్వ విధానం రూపొందించ బడుతూవుంది. ఒకవైపు దేశంలో 2కోట్ల ప్రజలకు జీవనాధారంగా వున్న చేనేతకు నూలు లభించడం లేదని లభించిన మేరకు ధరలు అందుబాటులో లేవని పదే పదే చెప్పుచున్నప్పటికి విదేశాలకు నూలు ఎగుమతులు స్వేచ్ఛగానే సాగుతున్నాయి దేశంలో కోట్లకొలది ప్రజలకు వృత్తి పోయినా లక్ష్యం లేదు కాని నూలు ఎగుమతి చేసి విదేశద్రవ్యమును సంపాదించాలి. ఈ విదేశ ద్రవ్యము దేశంలో ప్రజల కొరకే అయితే యే ప్రజలకోసం నోరులేని కోట్లాది ప్రజలను నిర్లక్ష్యం చేసి నోరున్న కొద్దిమందికి విపరీతమైన లాభాలు సమకూర్చడం కొరకే అయితే అది న్యాయం కాదు. నోరులేని పేద ప్రజను కొంతకాలం జోకొట్టి ఎప్పుడుతప్ప యెల్లప్పుడూ జోకొట్టడం సాధ్యంకాదు.

ఇక రంగులు రసాయనముల సరఫరా పరిస్థితిని ఆధ్వాన్నంగావుంది. మనకు కావలసిన మేరకు రంగులు రసాయనములు మన దేశంలో ఉత్పత్తి కావడం లేదు. ఇప్పటికీ రంగులు రసాయనములకొరకు విశేషంగా విదేశాలపై ఆధారపడక తప్పడం లేదు. కాని ఆరంగులు రసాయనముల దిగుమతులపై నిర్బంధాలు ప్రవేశపెట్టడముతో దిగుమతి యగుచున్న రంగులు రసాయనికములు ముందుగా మిల్లులకు ముట్టి మిగిలివుంటే చేనేత పరిశ్రమకు అందడం అప్పుడూ అందుబాటుకాని ధరలలో. దిగుమతులు తగ్గిన సందర్భాలలో నైనాముందుగా చేనేత పరిశ్రమ అవసరాలను తీర్చి, ఆ తర్వాత మిగిలివున్న వాటినిమిల్లులకు ఆర చేయడం వాంఛనీయం. అప్పుడే దేశంలో పని కలిగి వుండటానికి కూడా అవకాశం యేర్పడుతుంది. అయితే ''యెవరికి పుట్టిన బిడ్డ ఎక్కెక్కి ఏడ్చుటాని కన్నట్లు'' చేనేత పరిశ్రమ పరిస్థితులను సరిగా పరిశీలించే ప్రభుత్వం యేది?

ఇక పెట్టుబడి విషయంలో కూడా చేనేత సహకార సంఘాల స్థితి మెరుగుగా లేదు. చేనేత బట్టల వ్యాపారములో 6 మాసాలు గిరాకీ 6 మాసాలు మాంద్యం. మాంద్యమున్న 6 మాసాలలోనూ నేసినబట్టలు అప్పుడే విడుదల కావు. ఈ 6 మాసాల కాలములో నేసిన బట్టలను నిలబెట్టి కలగాలి. అప్పుడే గిరాకీ సమయాలలో ఆబట్టలను లాభసాటియైన ధరలకు అమ్ముకోవడానికి అవకాశం యేర్పడుతుంది. ఈ అవకాశాన్ని చేజిక్కించుకోవాలంటే 6మాసాలపాటు వరుసగా పని కలిగి వుండటానికి కావలసిన పెట్టుబడి కావాలి. సహకార సంఘాల స్థాపనతో కావలసిన పెట్టుబడి సమకూర గలదని చేనేత పారిశ్రామికులు ఆశించారు. కాని అదేమీ జరగలేదు. ఒకమగ్గం నెలపొడవునా పని కలిగి వుండుటకు కనీసం 5 వందల రూపాయలు పెట్టుబడి కావలసి వుంటుందని అఖిల భారత చేనేత బోర్డు అంగీకరించింది. ఆప్రకారం సహకార సంఘాలలో చేరివున్న 2 లక్షల చే మగ్గాలకు ఒకనెలపొడవునా పనివుండుటకు పదికోట్ల రూపాయల పెట్టుబడి కావాలి. కాని సహకార సంఘాలకు అన్నివిధాల సమకూరిన పెట్టుబడి ఒక కోటి రూపాయలు వుంటుంది.

1953 లో సెస్సు ప్రణాళికలను ప్రారంభించినాడు చేనేత సహకార సంఘాలకు పెట్టుబడిని సెస్సునిధినుండి సమకూర్చగలమని ఇండియా ప్రభుత్వం చెప్పింది. ఆ మేరకు 2, 8 సంవత్సరాల కాలం సెస్సునుండి సహకార సంఘాలకు సమకూర్చిన పెట్టుబడి మొత్తము 63 లక్షల రూపాయలు. ఆ తర్వాత రిజర్వు బ్యాంకునుండి ఋణం తెచ్చుకోవాలని కోసం వారు. రిజర్వు బ్యాంకు విధించే షరతులకు లోబడి చేనేత సహకార సంఘాలు ఋణాలు సమకూర్చుకోవడం అసాధ్యంగా వుండి. అప్పు తీసుకునే అధికారం చేనేత సహకార సంఘం కలిగివున్నప్పటికి, ఆ అప్పును తెచ్చి యిచ్చే అధికారం జిల్లా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు కలిగివుండాలి. అట్టి అధికారం కడపజిల్లా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు లేని కారణంగా ఆ జిల్లాలో వున్న 80 చేనేత సహకార సంఘాలకు పెట్టుబడి సౌకర్యం లేకుండా పోయింది. అవిధంగా కర్నూలు జిల్లాలోని చేనేత సహకార సంఘాలు అర్హత వున్నమేరకు పెట్టుబడిని పొందలేక పోయినాయి. ఇట్టి సంఘటనలు ప్రతి సంవత్సరం ప్రతిజిల్లాలోను యేదో ఒక ప్రాంతములో సంభవించి, యీనాడు చాలా చేనేత సహకారసంఘాలు పెట్టుబడి కొరతతో ఇబ్బంది పడుతూనే వున్నాయి.

వ్యవసాయం తర్వాత ఇప్పటికీ హెచ్చుమందికి జీవనాధారంగావున్న చేనేత పరిశ్రమకు పెట్టుబడిని సమకూర్చుటకు ప్రత్యేకంగా సహకార పద్ధతిపై ఒక సెంట్రల్ బ్యాంకును నెలకొల్పవలసిందని చేనేత పారిశ్రామికులు చేస్తున్న విజ్ఞాపనలు ఇంతవరకు ఫలించలేదు. చేనేత సహకార సంఘాలకు వెలుపల వున్న చేనేత పారిశ్రామికులకు కూడా పెట్టుబడి విషయమై ఎట్టి సహాయం లేదు.

మిల్లు బట్టల పోటీని తొలగించేటందుకు కూడా ప్రభుత్వం సరైన ప్రయత్నం ఇంతవరకు చేయులేదు. పైపెచ్చు ప్రభుత్వం అనుసరిస్తున్న వస్త్ర పరిశ్రమ విధానం చేనేత పరిశ్రమకు గొడ్డలి పెట్టుగా పరిణమిస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో తలసరి సాలు సగటు బట్ట వినియోగం 18½ గజాలవరకు వుంటుందన్న అంచనాపై 40కోట్ల ప్రజలకు కావలసిన బట్ట 740 కోట్ల గజాలని, విదేశాల ఎగుమతులకు 100 కోట్ల గజాల బట్ట కావలసి వుంటుందని — అవిధంగా కావలసిన బట్ట 840 కోట్ల గజాలకు గాను మిల్లులు 535, పవరు మగ్గాలు 40, చే మగ్గాలు, 250 కోట్ల గజాల బట్టను ఉత్పత్తి చేయాలని ఇండియా ప్రభుత్వం చెప్పింది. ఈ అంచనాల ప్రకారం 1957 చివరికే మిల్లులు, పవరు మగ్గాలు తమ తమ కోటా బట్టను ఉత్పత్తి చేయగా చేమగ్గాలుకూడా తమ ఉత్పత్తిని 200 కోట్ల గజాలు పెంచాలిగాయి. అయితే అంచనా మేరకు తలసరి సాలు సగటు బట్ట వినియోగం 18½ గజాలకు పెరగకపోగా 16 గజాలకు మించలేదు. 100 కోట్ల గజాల బట్ట విదేశాలకు ఎగుమతి కాగలదని అనుకొన్నా 70, 80 కోట్ల గజాలకు మించి ఎగుమతి కావటం లేదు. ఈ పరిస్థితులలో మిల్లుబట్టలు గుట్టలు నిలబడిపోయిందని, యీ బట్టల విడుదలకు ప్రత్యేక సౌకర్యములు కలిగించని యెడల మిల్లులు మూతపడి వేలాది కార్మికులు నిరుద్యోగులయ్యే ప్రమాదం వుందని మిల్లులు బెదిరించేసరికి ప్రభుత్వం లొంగి మిల్లుబట్టలపై విధిస్తున్న ఎక్సైజు డ్యూటీని మూడుసార్లు తగ్గించడమేకాక మిల్లుబట్టలపైగల అమ్మకం పన్నులు పూర్తిగా రద్దుచేసి అందుకుతగినంతగా ''ఎడిషనల్ ఎక్సైజుజను విధించక నూలు, బట్టల ఎగుమతులను ప్రోత్సహించుటకని చెప్పి ''ప్రతి దిగుమతి పన్ను ముదరా ఇవ్వటం అనేక రకములైన సహాయములను మిల్లులకు చేయటం జరిగింది. ఈవిధంగా మిల్లుల ప్రయోజనములకొరకు అవలంబించిన విధానము చేనేత పరిశ్రమకు తీరని నష్టాన్ని చేకూర్చింది. ఇవే నేటి చేనేత పారిశ్రామికుల పరిస్థితులు. అందుకే ''ఎదుగు బొదుగులేని చేనేత పారిశ్రామికుని బ్రతుకు అని ప్రారంభములో చెప్పాను.

అయినా, ఆంధ్ర చేనేత పారిశ్రామికుడు దురదృష్టవంతుడుకాడు. అన్ని సందర్భాలలో తమ అవసరాలకు చేనేత బట్టను వాడకం చేసే అలవాటు ఆంధ్రప్రజకు అనాదినుండి వుంది. అదే చేనేత పరిశ్రమకు శ్రీరామరక్ష.

ఆంధ్రప్రజల అవసరాలకు, అభిరుచులకు అనుగుణమైన నవ్యనూతనమైన, నాణ్యమైన నిత్యనూతనమైన వివిధ రకాల బట్టలను తయారు చేయటంలో ఆంధ్ర చేనేత పారిశ్రామికునిది సిద్ధ హస్తము. ఆంధ్రప్రజలకే కాదు ప్రపంచ ప్రజలను ఇప్పటికీ ముగ్ధుల్ని చేస్తున్న పొందూరు ఖద్దరు, కలంకారి అద్దకం, బుద్ధాఫ్యాన్ వగైరా ప్రపంచ ప్రఖ్యాతిగన్న అనేక రకాల బట్టలు ఆంధ్ర చేనేత పారిశ్రామికుని సృష్టి కావటం మనకు గర్వకారణము. ఈనాటికి అమెరికా, పశ్చిమ ఆఫ్రికా దేశాల ప్రజలను మురిపిస్తున్న పట్టీలుగన్న, మద్రాసు హ్యాండ్ కర్చీఫ్సు తయారు చేస్తున్నది. ఆంధ్ర చేనేత పారిశ్రామికులే. తూర్పు ఆసియా దేశాల ప్రజలకు అవసరమైన అనేక రకాల బట్టలను వుత్పత్తిచేసి ఇంతో, అంతో ఎగుమతి చేస్తున్నదికూడా ఆంధ్ర చేనేత పారిశ్రామికులే.

కూటికి, గుడ్డకు, లేదదే ఆంధ్ర తాంబూలము. వ్యవసాయానికి పేరెన్నికగన్నది. చారెడు భూమిలో చారెడు ధాన్యం పండించటంలో ఆంధ్ర రైతు ఎంత సిద్ధహస్తుడో ఎవరికి ఏ అవసరానికి, ఏ రకము బట్ట కావాలన్నా దాన్ని తయారు చేసి ఇవ్వగలిగిన సిద్ధహస్తుడు ఆంధ్ర చేనేత పారిశ్రామికుడు. కాని తన భార్య బిడ్డలతో కలిసి రాత్రిం బవళ్ళు చాకిరీచేసినా కడుపు నిండకుండా కూడు దొరకక దిన దినము గడ పుచున్నట్టి చేనేత పారిశ్రామికుని సంరక్షించడానికి ప్రజలు ప్రభుత్వం తోడ్పడాలి.

మన వస్త్ర విధానం మారడం అవసరం

కాశిన బసవరాజు
అధ్యక్షులు
ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం

సరైన సహాయంలేని సానుభూతివలన ప్రయోజనం వుండదు. చేనేత పరిశ్రమ విషయమై సరిగా ఇదే జరుగుచున్నది. చేనేత పరిశ్రమపట్ల ప్రభుత్వాధినేతలు సానుభూతిని ప్రకటించడం జరుగుచున్నదే తప్ప ప్రభుత్వంనుండి సరైన సహాయం లభించడంలేదు.

చేనేత పారిశ్రామికు లందరు సహకార సంఘాలలో చేరాలన్న ప్రచారం వుంది. కాని చేనేత సహకార సంఘాలు సంతృప్తికరంగా పనిచేయడానికి కావలసిన సహాయంమాత్రం లభించదు. చేనేత పరిశ్రమకు కావలసిన ముడివస్తువులను సరఫరా చేయడముగాని, సంవత్సరం పొడవునా పనికలిగి వుండడానికి కావలసిన పెట్టుబడిని సమకూర్చడంకాని, చేనేత వస్త్ర వ్యాపారంలో మాంద్యం యేర్పడి, చేనేత పారిశ్రామికులు నిరుద్యోగానికి గురియైన సందర్భములో నిల్వసరుకు క్రయవిక్రయాలకు సరైన సదుపాయం కలిగించడముగాని జరగడములేదు.

ప్రాథమిక చేనేత సహకార సంఘాలవద్ద కోట్ల కొలది రూపాయల విలువగల బట్ట నిల్వయై, సరుకు కొనుగోలుకు కేంద్ర చేనేత సహకార సంఘంపై ఒత్తిడి తీసికొని రాబడిన సందర్భములో, అందుకు కావలసిన పెట్టుబడిని సమకూర్చ వలసిందని కేంద్ర చేనేత సహకారసంఘం మొరపెట్టుకొన్నా, అటు ఇండియా ప్రభుత్వంగాని, యిటు రాష్ట్ర ప్రభుత్వంగాని కనికరించడములేదు. గత సంవత్సరములో ప్రాథమిక సంఘాలవద్ద నేసినబట్టలు విడుదలకాక, నిల్వవుండగా, కేంద్ర సంఘానికి కనీసం 25 లక్షల రూపాయలు వడ్డీలేని ఋణాన్ని మంజూరు చేయవలసిందని మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించగా 10 లక్షల రూపాయలను వడ్డీపై యివ్వటానికి అంగీకరించింది. నష్టంతో వ్యాపారం సాగించవలసిన సమయంలో, వడ్డీపై పెటుబడిని తీసికొని, నిర్వహించడము అసాధ్యంగా తోచి, ఆపెట్టుబడిని కేంద్రసంఘం తీసికొనలేక పోయింది. కాని యిదే పరిస్థితిలో మద్రాస్ కేంద్రసంఘానికి మద్రాస్ ప్రభుత్వం 25 లక్షల రూపాయల వడ్డీలేని ఋణాన్ని సమకూర్చడమేకాక, ఆ పెట్టుబడితో సాగించిన క్రయ విక్రయములో రాగలనష్టమును రెండున్నర లక్షలవరకు భరించటానికి అంగీకరించింది. మన ప్రక్కనవున్న మద్రాస్ ప్రభుత్వం అంత ఉదారంగా చేనేత పరిశ్రమకు సహాయ పడటానికి ముందుకురాగా, మన రాష్ట్ర ప్రభుత్వం చేనేత పారిశ్రామికుని బ్రతుకు విషయం తమకు పట్టనట్టు వ్యవహరించింది.

చేనేత పరిశ్రమకు సహాయం చేయుటానికే మిల్లుబట్టలపై సెస్సు విధించడం జరిగింది. ఈసెస్సు వసూళ్ళను చేనేత పరిశ్రమాభివృద్ధికి తప్పక ఖర్చుచేయడం ధర్మం. యేటేటా చేనేత పరిశ్రమాభివృద్ధికై ఆసెస్సునిధినుండి, ఋణాలు గ్రాంటులు మంజూరు చేయబడుచున్నవి.

1956 — 59 సంవత్సరాల కాలములో సెస్సునిధినుండి చేనేత పరిశ్రమాభివృద్ధికి ఇండియా ప్రభుత్వం చెప్పించిన 14 కోట్ల 89 లక్షలలోను, 6 కోట్ల 16 లక్షల రూపాయలు ప్రాథమిక, కేంద్ర చేనేత సహకార సంఘాలకు ఋణంగా యివ్వబడింది. ఇందులో యిప్పటికే ప్రాథమికకేంద్రసహకారసంఘాలు తీర్చినమొత్తం ఒక కోటి 74 లక్షల రూపాయలు. ఈ మొత్తం మరల సెస్సునిధికి చేర్చబడ్డటములేదు. ఇంతా ఇండియా ప్రభుత్వంయొక్క బొక్కసంలో కలిసిపోతున్నది. అది న్యాయం కాదని, ఋణాలుగా యిచ్చినడబ్బు, జమరాగానే సెస్సునిధికి చేర్చి, మరల చేనేత పరిశ్రమాభివృద్ధికి వినియోగించాలని చేస్తున్న ప్రతిపాదనను ఇండియా ప్రభుత్వం పరిశీలించుటకు పూనుకోకపోవడం దురదృష్టము.

చేనేతబట్టల విడుదల సరిగా జరుగుటకు మిల్లు, చేనేత పరిశ్రమల మధ్య ఉత్పత్తి విభాగం జరగాలి. ఈ విధానంవలన ఆటు మిల్లులు లేదా యిటు చేమగ్గాలు నష్ట పడటం జరగదు. రెండు పరిశ్రమలు బాగా అభివృద్ధి జెంది, ఆ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు బ్రతుక స్థిరపడుతుంది. ఈవిషయమై సిద్ధాంతాన్ని అంగీకరించడమే జరుగుచున్నది. ఆచరణలో పెట్టుటకు ప్రభుత్వం ముందుకు రాకుండా వుంది. ఈ తప్పుగా ప్రభుత్వం చేయతగిన మరో సహాయం వుంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమ తమ అవసరాలకు ఖద్దరు, చేనేతబట్టలను అందినంతవరకు కొనడానికి సిద్ధపడాలి. కొని సందర్భాలలో టెండర్లు లేకుండా ఖాదీ కమీషన్, ప్రభుత్వాధికారులు అంగీకరించిన ధరలపై కొని అవసరాలకు ఖద్దరును ఇండియా ప్రభుత్వం కొంటున్నది. అదే ప్రాతిపదికపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేనేతబట్టలను కొనవచ్చును. ఖద్దరు, చేనేత పరిశ్రమవలన సరఫరాకాని యితర రకాల బట్టలను మాత్రమే మిల్లులనుండి మన ప్రభుత్వాలు కొనాలి. చేనేతబట్టను ఆదరించండని అందరికి చెప్పుచున్న మన ప్రభుత్వాలు తమ అవసరాలకు చేనేతబట్టలను కొనకపోవడాన్ని మార్చి వేసకోవాలి.

ఇలాగే మరొక చిన్న విషయంకూడా అపరిష్కృతంగానే వుండిపోయింది. మిల్లులకు నూలు గిట్టింపు ధరలకు లభ్య మగుచున్నది. అదేనూలు చేనేత పరిశ్రమకు చేరులోపల రూపాయికి పావలా పైబడుచున్నది. పైగా అమ్మకపు పన్నులు కుటీరపరిశ్రమలు ఉపయోగించు ముడి వస్తువులపై అమ్మకంపన్ను కూడదని ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు యేనాడో వ్రాసింది. కానినూలుపైవున్న అమ్మకంపన్నును తొలగించమని మనరాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించడమే జరుగుచున్నదితప్ప యింతవరకు జరిగిన సహాయంలేదు.

గత రెండుమాసాలుగా నూళ్ల ధరలు విపరీతం పెరిగి, చేనేతపరిశ్రమ అందుబాటులో లేకుండా వున్నాయనిచెప్పుకొనగా రాష్ట్రప్రభుత్వం మాకు సంబంధించిన సమస్యకాదని అంటుంది, ఇండియా ప్రభుత్వం పట్టించుకోదు.

చేనేత పరిశ్రమ పరిస్థితులు సరిగాలేవు. అందుకు ప్రభుత్వ విధానమే కారణంతప్ప వేరు కాదు. నిజ పరిస్థితులను గుర్తించి, మిల్లులకు చేనేతకు నష్టం కలగనివిధంగా వస్త్రపరిశ్రమ విధానాన్ని రూపొందించాలి. అది జరగనంతవరకు చేనేతకు జరుగగల సహాయం వుండదు.

జంట నగరాల వార్తలు

హైదరాబాద్, జనవరి 28:— జనవరి 31నుంచి ఢిల్లీలో జరిగే పదవ అఖిలభారత పోలీసు క్రీడలకు ఆంధ్ర పోలీసుజట్టు నిన్న బయలుదేరి వెళ్ళింది. హాకీ, ఫుట్‌బాల్‌లతో సహా, అన్నిరకాల క్రీడలను, ముష్టి యుద్ధంలోను వీరు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు అడిషనల్ ఇన్‌స్పెక్టర్—జనరల్ యీ పోటీ సందర్భంగా 30 వ తేదీన ఢిల్లీ వెళతారు.

* * *

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఆఫీషియేటింగ్ కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. లతీస్ రిపబ్లిక్ దినాన జాతీయపతాకను ఎగురవేస్తూ, దేశంలోను, దేశం వెలుపలనుంచికూడాఎటువంటిప్రమాదమూ రాకుండామాతృదేశగౌరవప్రతిష్ఠలనుకాపాడేందుకు ప్రతిజ్ఞ చెయ్యాలని వుద్యోగులకు ఉద్బోధించారు. స్టేట్‌బ్యాంకు ఉద్యోగులసంఘం అధ్యక్షుడు శ్రీ ఏ. గణపతిరావు ఎంతోకష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యసంరక్షణకు ఎటువంటి త్యాగమైనా చెయ్యడానికి తాము సిద్ధంగావున్నామని హామీ యిచ్చారు. సాధారణ కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. పాఠక్ వందన సమర్పణ చేశారు.

* * *

రైలులో జేబుదొంగతనం చేసిన నేరానికిగాను అబ్దుల్‌కరీంకు సికింద్రాబాద్ రైల్వే ప్రత్యేక మేజిస్ట్రేటు నిన్న మూడునెలలకఠినశిక్ష విధించారు. నేరస్థుడు నెల్లూరులో ఒక మేస్త్రీ. జనవరి 25 న రైలు పోతూండగా యితడు ఒక ప్రయాణీకుని జేబుకత్తిరించి, 46 రూపాయలు దొంగిలించినట్లు పోలీసులు ఆరోపించారు.

* * *

ఆంధ్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య డైరెక్టర్లబోర్డు నిన్న పురపాలక, పరిశ్రమల మంత్రి శ్రీ పి.సి.సుబ్బారెడ్డికి ఆతిథ్యంయిచ్చింది. శ్రీ సుబ్బారెడ్డి యీసమాఖ్యకు మాజీఅధ్యక్షుడు. శాసనసభ్యుడు శ్రీ ఆర్. తిరుపతిరావు, సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ సుబ్బారెడ్డి చేసిన సేవలను గురించి ప్రశంసిస్తూ ప్రసంగించారు. ప్రశంసలకు సమాధానమిస్తూ, శ్రీ సుబ్బారెడ్డి ఈ సమాఖ్యకు తమ సహకారం ఎప్పుడూ వుంటుందన్నారు.

* * *

కేంద్ర శాస్త్రీయ పరిశోధనలు,సాంస్కృతిక వ్యవహారాలమంత్రి హుమయూన్‌కబీర్ జనవరి 31 వ తేదీన న్యూసైన్సు కళాశాలలో జరిగే పుత్సవంలో వక్తృత్వపోటీలో గెలుపొందినవారికి మౌలానాఆజాద్ స్మారక బహుమతి అందజేస్తారు. ఈ ట్రోఫీని నూతన విద్యాసమితివారు యిచ్చారు.

* * *

ఉస్మానియా విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. నరసింహన్ విదేశాలలో ఉన్నతవిద్యను ముగించుకుని ఫిబ్రవరి 8 వ తేదీకి హైదరాబాద్‌కు తిరిగి వస్తారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పారిశ్రామిక నిర్వహణలలో డిప్లొమా తీసుకోవడంతో హాలెండు జర్మనీలలో శ్రీ నరసింహన్ ప్రయోగాత్మక శిక్షణ ముగిసింది.

తూత్తుకుడిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

829 ఓట్ల మెజారిటీతో

తూత్తుకుడి, జనవరి 29:— మద్రాసు శాసనసభకు తూత్తుకుడి నియోజకవర్గంనుంచి జరిగిన ఉపయెన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సుందరసింగు,కమ్యూనిస్టులు బలపరచిన ద్రావిడ మున్నేత్రకజగం అభ్యర్థి శ్రీ ఎం. ఎస్. శివస్వామిపై 32281—31452 వోట్ల తేడాతో గెలిచారు. మెజారిటీ 829 వోట్లు. కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ శామ్యూల్‌నాడార్ మరణించడంవల్ల యీ ఉపయెన్నిక అవసరమయింది.

ముఖ్యమంత్రి పదవి

శ్రీ కె. వి. రంగారెడ్డి భావన

హైదరాబాదు, జనవరి 29 :— ''శ్రీ దామోదరం సంజీవయ్య వాంఛించకుండానే ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యారు. ముఖ్యమంత్రి పదవిని మేము వాంఛించాము. కాని పొందలేక పోయాము. శ్రీ సంజీవయ్య అందుకు తగినవారు. ఉదార స్వభావంగలవారు. కాబట్టి మనము [illegible] ప్రోత్సహించి బలపరచాలి,'' [illegible] రంగారెడ్డి [illegible] పత్రాన్ని చేస్తే తాము తమ పార్టీ [illegible] పంపించకలేదని తెలియజేశారని, [illegible] పూర్తిగాముఖ్యంగా జరుగడానికి ప్రభుత్వం [illegible] సహకరించాలనని,

రేడియో

ఫిబ్రవరి 1, సోమవారం

హైదరాబాద్—ఎ 405.4 మీ.

ఉదయం : 6—30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని, 7—00 తె. వా., 7—15 సిహెచ్. భీమశంకరరావు: హిందూస్థానీ గాత్రసంగీతం, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., 8—30 హిందూస్థానీ సంగీతపాఠం. మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 అలమేలూ వెంకటేశన్, 1—30 హిందూస్థానీ సంగీతం, 1—50 తె. వా., 2—00 వేణువు : నిలయ విద్వాంసుడు, 2—10 ఉ. వా. 2—20 పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 హిందీలో కదంబ కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 రూపకం (ఉర్దూ), 7—45 విజయవాడ వశే, 9—00 ఆం. వా., 9—15 ఉ. వా., 9—30 సిహెచ్. భీమశంకరరావు: హిందూస్థానీ గాత్రసంగీతం, 9—45 'రసమయి'(విజయవాడనుండి రిలే), 10—00 సిహెచ్. భీమశంకరరావు : హిందూస్థానీ గాత్రసంగీతం 10—30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి 42.02 మీ.

ఉదయం : 6—30 హైదరాబాద్ ఎ వశే, మధ్యాహ్నం : 12—30 హైదరాబాద్ ఎ వశే, 2—10 వేణువు: నిలయవిద్వాంసుడు, 2—20 అలమేలూ వెంకటేశన్, 2—50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. 3—45 హైదరాబాద్ ఎ వశే, సాయంత్రం : 6—00 హైదరాబాద్ ఎ వశే, 6—15 గ్రామస్థుల కార్యక్రమం 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వశే, 9—15 లలిత సంగీత్, 9—30 హైదరాబాద్ ఎ వశే, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం : 6—30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6—35 వాద్యసంగీతం, 6—40 భక్తిరంజని, (హైదరాబాద్‌నుండి రిలే), 7—00 తె. వా., 7—15 హైదరాబాద్ వశే, 7—45 సంగీత శిక్షణ, 8—00 ఆం. వా., 8—15 హిం. వా., మధ్యాహ్నం : 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 గానతరంగిణి, 1—50 తె.వా., 3—30 నిలయవిద్వాంసుడు, 4—15 వాతావరణసూచన, సాయంత్రం : 6—00 స్థానిక ప్రకటన, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్‌నుండి రిలే), 7—45 శ్రీరంగం గోపాలరత్నం, డి. పాండురంగరాజు: వయొలిన్, కె.హనుమంతరావు: మృదంగం, అన్నవరపు గోపాలం : ఘటం, 9—00 ఆం. వా., 9—30 జయదేవ సరస్వతి సంగీత నాటికా గీతాలు, 9—45 రసమయి, 10—00 వారి త్యాగ శంకరరావు నరసింహశాస్త్రి, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు ఎ 319.1 మీ.

ఉదయం : 6—55 మంగళగానం, 7—15 ఆ. వా., 7—30 హేమలతా బాలకృష్ణన్ 8—00 మధురగీతం, మధ్యాహ్నం : 1—30 గానమంజరి, 1—40 హిం వా., 1—50 గీతమంజరి, 2—00 ఉ. వా., 2—40 వాతావరణ సూచన, సాయంత్రం : 5—30 చిత్తూర్ వి. సుబ్రహ్మణ్యం; వయొలిన్, 7—15 ఉ. వా.,

[మిగతా 5 వ కాలంలో]

(7 వ కాలం తరువాయి)

7—50 వాద్యసంగీతం, టి. ఎస్. రాజరత్నంపిళ్లై, నాదస్వరం, 8—00 కె. వి. కృష్ణన్, 8—30 ఎం. ఎస్. లక్ష్మి, 9—00 కదంబం, 9—15 తిరుచ్చి వశే, 9—30 పర్వతవర్ధని బాలుబ్రహ్మణ్యం: వీణ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211.3 మీ.

ఉదయం : 6—55 మద్రాసు ఎ వశే, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వశే, 8—00 ఆం. వా., మధ్యాహ్నం 12—30 మద్రాస్ ఎ వశే, 1—00 కదంబం, 1—30 ఆం. వా., 1—40 గీతమంజరి, 1—50 తె.వా., 2—00 మధురగీతం, 2—10 మద్రాస్ వశే. సాయంత్రం: 5—30 శాస్త్రీయ సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు, నాటిక్ వార్తలు (ఆంగ్లము), 6—00 ఆం. వా, 6—05 మద్రాస్ ఎ వశే, 6—15 అక్కురై సచ్చై రూపకం (తమిళం), 6—30 సూకిల సత్య నారాయణ, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 తాళవాద్య కచ్చేరి, పాలఘాట్ కె. కుంజుమణి: మృదంగం, ఆర్. వి. [illegible], వెంకట్రామన్, టి. ఎస్. [illegible], ఇంజజాతి జంపెతాళం, 7—15 శ్రోతల పరిచయం, 8—00 శ్రోతలు కోరిన పాటలు 8—30 మద్రాస్ ఎ వశే, 9—00 ఆం. వా., 9—15 నిరాశలో ఆశ: రచన మల్లాది సత్యనారాయణ, నిర్వహణ 'ఉమ', 9—30 విజయవాడ వశే, 9—45 రసమయి (విజయవాడనుండి రిలే), 10—00 మద్రాస్ ఎ వశే, 10—30 ప్రసార సమాప్తి.

''ఆంధ్రప్రభ''

చందా వివరాలు

	ఆధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలోను	తపాలుద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2 40	2 65
3 నెలలకు	7 00	7 90
6 నెలలకు	14 00	15 50
సంవత్సరానికి	28 00	31 00

టెండరు నోటీసు

1960—61 సం.కు విశాఖపట్టణం గవర్నమెంటు డయిరీఫారము కోళ్ళు, పశువులకు ఆహారదినుసులు సప్లయి.

1960—61 సంవత్సరమునకు పశువులకు, కోళ్ళకు ఆహారదినుసులు సప్లయిచేయుటకు సీల్చుచేసిన టెండర్లు విశాఖపట్టణం జిల్లా, విశాఖపట్టణం—4, హనుమంతవాక (బి. ఓ.) గవర్నమెంటు డయిరీఫారం సూపరింటెండెంటుగారిచే 29—2—1960 మధ్యాహ్నము 2 గంటలవరకు కోరబడుచున్నవి. టెండరు షరతులు, మొత్తముల పెడ్యూల్ టెండరు ఫారములు పెట్టు 1 కి లరూ. 5—10 న.పై. చెల్లించి సూపరింటెండెంటువారినుండి పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. ఫారములు ఒకరివి మరియొకరికి బదిలీ చేసి కొనకూడదు.

సూపరింటెండెంట్,
గవర్నమెంటు డయిరీఫారం, విశాఖపట్టణం—4.

చిట్ టెండరు నోటీసు

తుంగభద్ర బోర్డు ఇరిగేషన్ బ్రాంచి

దిగువవానికి ''క—2 ఫారము'' తో సీల్డు టెండర్లు, ఎగ్జిక్యూటివు యింజనీర్, హైలెవెల్ కెనాల్ నం. 1 డివిజన్ వారిచే, హొస్పేట పోస్టు, అమరావతిలోని ఆయన ఆఫీసు వద్ద 24—2—60 మ. 3 గం. వరకు తీసుకొనబడును.

1. హైలెవెల్ కెనాల్ 5—6—330మై ల వద్ద ఒక అండర్ టన్నల్ త్రవ్వకం.

టెండరు ఫారములు అమ్మబడు కాలము 1—2—60 నుంచి 23—2—60 వరకు. అమ్మకంపన్నుసహా టెండరు ఖరీదు రు 5. 10 ధరావతుసొమ్ము డిపాజిట్టు రు 4450.

2. టెండర్లు అదేరోజు సా. 3—30 గం.కు అచట హాజరైన టెండరుదారుల లేదా వారి ఏజంట్లు సమక్షమున తెరవబడును.

3. కంట్రాక్టు డాక్యుమెంట్లు హొస్పేట పోస్టు, అమరావతి, హైలెవెల్ కెనాల్ నం. 1 డివిజన్, ఎగ్జిక్యూటివు యింజనీరు ఆఫీసు వద్ద, పై 3 వ కాలంలో తెలిపిన కాలంలో ఆఫీసు రోజులలో ఉ. 10—30 గం. నుంచి సా. 5—30 గం.వరకు చూచుకొనవచ్చును.

4. టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను—ప్రతులు [illegible]

అమరావతి,
ఎగ్జిక్యూటివు
హైనాల్లవకాలె
అర్ధరుద్యారా,
హైలెవెల్ కెనాల్ నం.
పతి, హొస్పేటపోస్టు, బళ్లారిజిల్లా
వలెను.

సూపరింటెండింగ్ యింజనీర్,
ఇరిగేషన్ బ్రాంచి, తుంగభద్ర బోర్డు.

నిరపాయమైన
దగ్గు మందు
పెర్టూసిన్

దగ్గు, యితర శ్వాసకోశ జబ్బులకు ప్రపంచమంతటా 70 సం. నుంచి నిరూపితమైన చికిత్స. రుచిగా ఉండును. దీనిలో మత్తుపదార్థములేదు. పిల్లలకుకూడా వాడవచ్చును.

★

ఎరుపు, పచ్చ, నలుపు కొత్త కార్టను—ఫిల్‌షర్ మూతతో సీసా, జాగ్రతగా పరిశీలించండి.

ప్రాంక్‌రాస్ అండ్ కంపెనీ లిమిటెడ్, 7, చౌరింఘీ, కలకత్తా.

వారిచేత్రపుడు ఇండియాలో తయారుచేయబడుతున్నది
ఏజంట్లు: ఖండేల్వాల్ బ్రదర్స్(ప్రై)లి. మద్రాసు.

సోవియట్ పత్రిక
గొప్ప తగ్గ[illegible]

ఉచిత బహుమతులు, ఆఖరుతేదీ ఫి[illegible]

—: సోవియట్ యూ[illegible]

ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషలలో వెలువడుతూ సోవియట్ ప్రజల జీవితాన్ని చిత్రాలలో కన్నకు[illegible]

సం.ర చందా పాతరేటు రు 6—75 [illegible]
2 సం.ల చందా పాతరేటు రు 13—50, తగ్గింపు[illegible]

బహుమతులు : ప్రతి సం.రం 2 సం.రాల చందాదారునికి అందమైన 6 షీట్ల క్యాలండరు ఇవ్వబడును. ఇది మాస్కోనుండి పంపబడును. ఇదిగాక సం.రం చందాకు 1 Blind Musician
2 Swimming Co[illegible]

పుస్తకాలు ఉచితంగా మేము పంపుతా[illegible]

2 సం.లకి 1 Virgin Soil Upturned by Sholokov
2 [illegible] Orchard by Chekov

[illegible]కాలు ఉచితంగా మేము పంపుతాము
[illegible]చురణాలయం





ఈరోడ్ హ్యాండులూం వీవర్సు
కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
(ఇ. 1216) ఈరోడ్డు.
శ్రీ ఎన్. జగన్నాథన్, ప్రెసిడెంట్

పశుగ్రాసముల టెండరు నోటీసు

గుంటూరునకు సమీపములోనున్న లాం గవర్నమెంటు శ్రీ వ్యవసాయ క్షేత్రం లాంఫారం పొస్టు, గుంటూరునకు 1960—61 సంవత్సరమునకు కావలసిన పశుగ్రాసములు సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

కనుక సప్లయి చేయుదలచినవారు 1-3-60 సోమవారం సాయంత్రము 4—0 గం.లవరకు మాత్రమే టెండర్లు దాఖలు చేయవచ్చును.

టెండరు షరతులు పశుగ్రాసముల వివరములు, రెండు టెండరు ఫారములు కలసిన సెట్ 1 కి రు 5—10 (ఐదురూపాయల పది నయాపైసలు) లాం. గవర్నమెంటు పశువుల ఫారం సూపర్నెంటుగారి ఆఫీసులో చెల్లించి పొందవచ్చును.

టెండర్లు పెట్టదలచినవారు ఆయా పశుగ్రాసములు అమ్మేటకు లైసెన్సు పొందినవారుగా నుండవలెను. టెండరు ఫారములను ట్రాన్స్‌ఫరు చేసికొనుటకు వీలులేదు.

సూపర్నెంటు,
ప్రభుత్వ పశువుల ఫారం,
లాంఫారం పోస్టు, గుంటూరు—2.

కొచ్చిన్‌లోనే నౌకా కేంద్రం

ఏర్పడగలదని శ్రీ పాటిల్ ఉద్ఘాటన

కాలికట్, జనవరి 29:— ద్వితీయ నౌకాకేంద్రాన్ని కొచ్చిన్‌లో నిర్మించడానికి కేంద్రప్రభుత్వం కావించుకున్న నిర్ణయం ఎంతమాత్రం మారలేదని ఆ నౌకాకేంద్రం విధిగా కొచ్చిన్‌లోనే నెలకొల్పబడుతుందనీ, నేడిక్కడ జరిగిన ఎన్నికలసభలో ప్రసంగిస్తూ, కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కేరళ ప్రజలకు వాగ్దానం కావించారు.

ఈ నౌకాకేంద్రాన్ని కొచ్చిన్‌లోకాక, గుజరాత్‌లో నెలకొల్పబడటానికి శ్రీ దేబర్, మొరార్జీ దేశాయ్‌లు ప్రయత్నించారని కమ్యూనిస్టు నాయకులు ఆరోపించారు, ఈ ఆరోపణను గురించి ప్రస్తావిస్తూ, శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రభుత్వంలో ఈ శాఖలను నిర్వహిస్తున్నది దేబర్, మొరార్జీలు కాదని, కొలంబో పథకం క్రింద నియమింపబడిన నిపుణుల కమిటీ, నౌకాకేంద్రాన్ని కొచ్చిన్‌లో నెలకొల్పవలసిందిగా సిఫార్సుచేసిందని, వారి సిఫార్సులను గౌరవిస్తామనితాను, రవాణా, తంతితపాలా శాఖలు ఆజమాయిషీచేస్తున్నప్పుడు ఈ నౌకాకేంద్రనిర్మాణవిషయమై పరిశీలించాననీ, స్పష్టం చేశారు.

ఆధ్యాత్మిక విభూతిని పెంపొందించుకోవాలి

అలహాబాద్, జనవరి 29:— కేంద్ర కార్మిక ప్రణాళికాశాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడిక్కడ జరిగిన భారత్‌సాధు సమాజ సమావేశాన్ని ప్రారంభిస్తూ, దేశపారిశ్రామికాభివృద్ధికిమనం అర్థికంగా కర్మాగారాలను నెలకొల్పుకుంటున్నట్లుగానే, దేశ పునర్నిర్మాణ కార్యక్రమాల బాధ్యతను వహించి, జీవనప్రమాణస్థాయి పెంచేందుకై తగిన వ్యక్తులను తయారు చేసుకోవాలని, భారతదేశం నైతిక ఆధ్యాత్మిక విభూతిని తప్ప, మరేవిధమైనా ఇతర దేశాలకు ప్రసాదించలేదని, అట్టి నైతిక, ఆధ్యాత్మికశక్తిని దేశానికి నిరవధికంగా సమకూర్చగలశక్తి, ఒకేఒక సాధుసమాజసంస్థకు కలదని ఉద్ఘాటించారు. దేశంలో భౌతిక సంపదలు కొరవడి, దారిద్ర్యం తిష్టవేసుకుని వున్నప్పటికీ, నైతిక మానసికోత్తేజానికి దేశం తహతహలాడుతున్నదని సాధుసమాజం తనసంస్థలోనున్నలవాంఛనీయులను తొలగించి, దానిపై పూర్వపు స్థాయిలో తన నిర్మాణాన్ని పటిష్ఠం చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు.

రెండు వేలమంది ఆంధ్ర రైతుల యాత్ర

ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శన సందర్శనార్థం

హైదరాబాదు, జనవరి 29 — ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనాన్ని రెండువేల మంది ఆంధ్రప్రదేశ్ రైతులు ఫిబ్రవరి 5, 8 తేదీలమధ్య సందర్శిస్తారని సమాచారమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

బ్లాక్ ప్రాంతాలనుంచి అభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంతో పాల్గొనే రైతులను ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనాన్ని సందర్శించటానికి పంపమని కేంద్ర సమాజాభివృద్ధి, సహకారం మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు. రైతులు ఢిల్లీలోనున్న కాలంలో బస, రాకపోకలు, నగర సందర్శనం, వ్యవసాయ ప్రదర్శన సందర్శనం, వీటికి తగిన ఏర్పాట్లను భారత ప్రభుత్వం చేస్తుందన్నారు. బ్లాక్ ప్రాంతాలనుంచి పదహారువందలమంది రైతులను ఒక్కొక్కజట్టుకి ఎనిమిది వందలమంది చొప్పున రెండుజట్లను పంపవలసిందిగా కేంద్రప్రభుత్వం సూచించిందని, మొదటిజట్టు ఫిబ్రవరి, 5, 6 తేదీలలోను, రెండవజట్టు ఫిబ్రవరి 7, 8 తేదీలలోను ఢిల్లీలో ఉంటాయని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

బ్లాకులలో ప్రముఖపాత్రను నిర్వహించిన బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరును, వ్యవసాయ ఉద్యోగిని, గ్రామస్థాయి కార్యకర్తను రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రదర్శనాన్ని సందర్శించబోయే జట్టులో చేర్చవచ్చు. వారిని రైతులతో పంపటం ఒక యోగ్యతగా ఎంచుకుంటారు. ఇతర రైతులు ఎవరైనా వీరితో పర్యటించాలనుకుంటే ఖర్చులను పూర్తిగా వారే భరించాలి. ఒక్కొక్క బ్లాకునుంచి నలుగురు రైతులను పంచాయతీ సమితి అధ్యక్షుడుగాని, ప్రాజెక్టునిర్వహణాధికారిగాని ఎన్నుకుంటారు. ఇదే విధంగా ప్రతిజిల్లానుంచి ఇద్దరు కార్మికులను తీసుకుంటారు. ఒక బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరును, ఒక వ్యవసాయ ఉద్యోగిని, గ్రామ [illegible] ఎంపిక చేయుటకు ప్రతిజిల్లాలోను జిల్లాపరిషత్తులను ప్రోత్సహించవలసిందిగా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి జిల్లాలోను బ్లాకులులేని ప్రాంతంనుంచి ఇరవైమంది రైతులను తీసుకున్నారు. తరిఫీదు కేంద్రాలనుండి ఇరువురు ప్రధానాధ్యాపకులను, ఇరువురు అధ్యాపకులను, ఒక వైద్యాధికారిని, ముగ్గురు ప్రాజెక్టు నిర్వహణాధికార్లను ఒక్కొక్కజట్టులో పంపుతారు. ఒక డిప్యూటీ అభివృద్ధి కమీషనరు, ఒక సహాయ కార్యదర్శి రైతులవెంట వెడతారు, అని శ్రీ రంగారెడ్డి వివరించారు.

రైతులకు కలుగజేసే వసతులను గూర్చి శ్రీ రంగారెడ్డి యిలా చెప్పారు :— రైతుకి యాభైరూపాయలు మించకుండా బ్లాకు ప్రాంతాలనుండి పంపే రైతుల కయే ఖర్చు రాష్ట్రప్రభుత్వాలు భరించటానికి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు అధికారం యిచ్చింది. ఇక బ్లాక్ ప్రాంతానికిచెందని రైతులకు ఒక్కొక్కరికి యాభైరూపాయలచొప్పున నాలుగువందల రైతులకు ఇరవైవేల రూపాయలను ఖర్చుక్రింద రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది. ప్రదర్శనానికివెళ్లే రైతులకు, వ్యవసాయకార్మికులకు ప్రత్యేక రైలులో ప్రయాణంచేసినందుకు, వచ్చేందుకుగాని, వెళ్లేందుకుగాని, ఒక చార్జీ చెల్లిస్తే సరిపోతుందని రైల్వే అధికారులు అంగీకరించారు. స్వంత ఖర్చుతో వెళ్ళదలచిన రైతులకుకూడా ఈ సౌకర్యం వర్తిస్తుంది.

మొదటి జట్టులో 760 మంది రైతులను రాష్ట్రప్రభుత్వం పంపుతుంది. 350 మంది స్వంతఖర్చుతో వెడతారు అని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఆధునిక పరికరాలతో వ్యవసాయాన్ని ఎలా సాగిస్తుందీ ఆంధ్ర రైతులు ఆ ప్రదర్శనంలో తెలుసుకోగలరనీ, అవసరమైతే తాముకూడా పాటించాలి భావిస్తారని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

భారతదేశంతో పాకిస్తాన్ మైత్రి

కాశ్మీర్ సమస్యాపరిష్కారంపై ఆధారపడి వున్నట్లు అయూబ్ ప్రకటన

రావల్పిండి, జనవరి 29— ఇండియా, పాకిస్తాన్ దేశాలమధ్య నిజమైన మైత్రి కాశ్మీర్ సమస్యా పరిష్కారంపైన ఆధారపడి వున్నదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడిక్కడ పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఢాకా నుంచి ఇక్కడికి తిరిగివచ్చిన వెంటనే రావల్పిండిలోని చాక్లాలా విమానాశ్రయంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ ప్రకటనచేసే విషయమై భారతదేశం వాంఛపై ప్రధాని శ్రీ నెహ్రూ ఇటీవల చేసిన ప్రకటనపై తన అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ బదులుచెబుతూ ఇలా అన్నాడు :—

"నేను ఇంతవరకే పెక్కుసార్లు చెప్పాను. యుద్ధాన్నిగురించివిమాట్లాడ్డం ఎందుకు? భారతదేశంతో మేము శాంతిని, మైత్రిని, కోరుతున్నాము. కాని, పాకిస్తాన్ భారత దేశాలు రెండూ మైత్రిని కోరుతున్నప్పుడు అంటే కాశ్మీర్ సమస్యా పరిష్కారాన్ని కోరుతున్నప్పుడు నిర్యుద్ధ ప్రకటన అర్థరహితం.

పాకిస్తాన్‌లో ధరల పెరుగుదలగురించి ప్రశ్నించగా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ సమాధానమిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న పాకిస్తాన్‌వంటి దేశంలో ధరలు పెరగడం సహజమని తెలిపాడు.

సంఘవిద్రోహ శక్తులకు పాకిస్తాన్ ప్రెసిడెంట్ హెచ్చరిక

ఢాకా, జనవరి 29— ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రప్రయోగ సాఫల్యానికి అనుగుణమైన ప్రస్తుత వాతావరణాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించరాదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ మార్షల్ అయూబ్ ఖాన్ నేడు హెచ్చరించారు.

తూర్పు పాకిస్తాన్ ప్రజలతో సంబంధాలు పెంపొందించుకోడానికి వారంరోజులపాటు పర్యటన జరిపినతర్వాత నేడు ఇక్కడినుంచి రావల్పిండి వెళ్ళబోయేముందు పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రేడియో సందేశమిస్తూ, కీలకమైన ప్రజాస్వామ్య సూత్రప్రయోగ విజయానికి ప్రస్తుత పరిస్థితి చాల అనుకూలంగా వున్నదని పేర్కొన్నాడు.

విపణి వీధి

మధ్యాహ్నం గం 2-30 రేట్లు

బొంబాయి, జనవరి 30:—

టాటా స్టీల్ ఆర్డినరీ	రు.	145.25
ఇండియన్ ఇనుము	రు.	22.16
వెండి (వాళం)	రు.	213.62
బంగారం (వాళం)	రు.	132.37
ప్రత్తి జరిల్లా (మార్చి)	రు.	749.25
ఆముదాలు (మే)	రు.	177.50
వేరుశనగ (ఫిబ్రవరి)	రు.	209.50
లిన్‌సీడ్ (మే)	రు.	34.75
పత్తిగింజలు (ఫిబ్రవరి)	రు.	149.50
వేరుసెనగనూనె (ఏప్రిల్—మే)		22.16

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, జనవరి 30:—

వేరుశనగ (531 పౌనుల బారువ)	
కోరమండల్	202.00
వేరుసెనగనూనె (500 పౌనుల బారువ)	
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్‌పెల్లర్	
3% ఎస్. ఎస్. ఏ. రెడీ	386.00
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (తిరువత్తూరు) ఆముదాలనూనె	
(500పౌనులబారువ)	330—00
కొబ్బరినూనె (37 పౌనుల డబ్బా)	
క్వీన్ ఎం. ఎస్.	43—00
రాజా ఆరోన్	41—50
వేరుశెనగపిట్టు (160 పౌనుల బస్తా)	27.75

మద్రాసు బులియన్ మార్కెటు

మద్రాసు, జనవరి 30:—

సావరిన్ (చిల్లర ధర)	85-8-0
ఎస్.ఎం.బంగారం రెడీ(తులం)	134-10-0
మూసా బంగారంరెడీ (తులం)	132-4-0
వెండికడ్డీ రెడీ (100 తులాలు)	217-0-0
,, (చిల్లరధర 1 తులం)	2-3-6

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, జనవరి 30:—

	రూ. నపై.
బంగారం మూసా	132.75
సావరిన్	86.50
వెండి 100 తు.	214.00
వెండి 1 తు.	2.15

చేనేత సప్తాహంలో అదనపు రిబేటు

రూపాయికి నాల్గు నయాపైసలు

హైదరాబాద్, జనవరి 29:— జనవరి 31 నుండి ఫిబ్రవరి 7 వరకు జరిగే చేనేత సప్తాహ సందర్భముగా సహకారసంఘాలచే వుత్పత్తి చేయబడిన చేనేతవస్త్రాలచిల్లర అమ్మకంలో రూపాయకు నాలుగు నయాపైసలు చొప్పున ప్రత్యేక అదనపురిబేటు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ వారోత్సవ కాలంలో మొత్తం రిబేటు రూపాయికి 10 నయాపైసలు, చిల్లర అమ్మకంలో వుంది.

కమ్యూనిస్టుల రహస్య పత్ర విడుదల ఆరోపణ

కమ్యూనిస్టుపార్టీ ఖండన

ఎర్నాకులం, జనవరి 30:— ఎన్నికలలోజన కల్లోలాన్ని రేపుగొట్టాలని రాష్ట్రంలోని తన శాఖలన్నింటినీ ఆదేశిస్తూ, కేరళ కమ్యూనిస్టుపార్టీ ఒక రహస్యపత్రాన్ని పంపించిందని కేరళప్రదేశ్ కాంగ్రెస్‌సంఘంవారు కావించిన ఆరోపణ శుద్ధఅబద్ధమని ఖండిస్తూ, కేరళ కమ్యూనిస్టు రాష్ట్రసమితి నేడొక ప్రకటన పత్రికలకు విడుదలచేసింది.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది : కేరళ వోటర్లలో తొట్రుపాటు కలిగించడానికై కాంగ్రెస్‌వారు, వారి అనుయాయులు కమ్యూనిస్టుపార్టీపై వేస్తున్న అభాండాలలో ఇదొకటి. ఎన్నికలలోజన కల్లోలాన్ని రేపుగొట్టాలనే పథకాన్ని తమ ప్రయోజనార్థమై కాంగ్రెస్‌వారు, వారి అనుయాయులు రూపొందించుకున్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా స్వేచ్ఛగా జరిగినట్లయితే తాము వోడిపోగలమని వారిభయం. ఈ భయంతోనే వారిట్టి పథకాన్ని తయారు చేసుకున్నారు. వారివద్ద కలదని చెప్పబడుతున్న కమ్యూనిస్టుపార్టీ రహస్యపత్రాన్ని యథాతథరూపంలో ప్రకటించవలసిందిగా మేము సవాల్ చేస్తున్నాము.

అల్లూరి సీతారామరాజు స్మారక సంఘం

భీమవరంలో సమావేశం

భీమవరం, జనవరి 29 — ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే నియమింపబడిన అల్లూరి సీతారామరాజు మెమోరియల్ కమిటీ నిన్న పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షతను సమావేశమై భీమవరం, మోగల్లులలో స్వర్గీయ అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాలు నిర్మించుటకు కావలసిన ధనం, సేకరించుటకు ముగ్గురుతోకూడిన ఒక ఉప సంఘాన్ని నియమించింది. భీమవరంలో స్మారక చిహ్న భవనం నిర్మించుటకు ఏబదివేలు, మోగల్లులో స్మారక చిహ్నస్థూపం నిర్మించుటకు పంధ్రెండు వేల నిధిని సేకరించవలసి వుంది. శ్రీయుతులు దెందుకూరి అప్పల నరసింహరాజు (పాలకోడేరు) అల్లూరి సత్యనారాయణ రాజు (మోగల్లు) మంతెన రాయపురాజు, కారుకొండ్లయూ సంఘ సభ్యులుగా నియమించబడ్డారు.

Printed and Published by S. V. Swami, B.A., at The Andhra Prabha Press, Gandhinagar, VIJAYAWADA-2 Editor: Neelamraju Venkata Seshaiah.

టెండరు నోటీసు

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, జనవరి 30:— బొంబాయి మార్కెట్టుకు ఈ రోజున సెలవు.

టెండరు నోటీసు

ప్రభుత్వ పశువుల ఫారము బనవాసి, ఆదోని తాలూకా, కర్నూలుజిల్లా

పశువుల ఆహారము సప్లయి

1—4—1960 నుండి 31—3—61 వరకు, పశువుల ఆహారం సప్లయిచేసే నిమిత్తం, సీలువేసిన టెండర్లు, 25—2—60 3 గం.లకు బనవాసి, పశువుల ఫారము సూపరింటెండెంట్‌గారిచే కోరబడుచున్నవి. మొత్తముల షెడ్యూలుతోసహా, టెండరు షరతులు, రెండు ఫారముల సెట్టుకు రు. 5, 10 చెల్లించి కర్నూలుజిల్లా ఆదోని తాలూకా బనవాసి, బి.ఒ. (వయా) యెమ్మిగనూరు పి. ఒ., బనవాసి ఫారము సూపరింటెండెంటునుండి పొందవచ్చును.

ఫారములు ఒకరివి, మరియొకరికి బదిలీ చేసుకోకూడదు.

సూపరింటెండెంట్,
ప్రభుత్వ పశువుల ఫారము, బనవాసి.

అమ్మకమునకు

ఒకటన్ను జర్మన్ బస్ప్లాంటు రు 13,000.

వివరములకు : ప్రతిభా జనరల్ ట్రేడింగ్ కంపెనీ, డీలర్లు : ఫోర్డ్సన్ డీజెల్ ట్రాక్టర్సు ఏలూరు, పశ్చిమగోదావరిజిల్లా.



ఉబ్బసము, గుండె జబ్బు కడుపులో పుండు, నొప్పి మధుమేహముల అస్పత్రి

పై కఠిన దీర్ఘవ్యాధుల, నర్వమేహ వికారముల 4 వారములలో స్త్రీ కుసుమాదీ ప్రసవముల వారంలోను సిద్ధౌషధ చికిత్సచే తప్పక నయమొనర్చ బడును.

డా॥ పి. భీమారావు
గుంటూరు. 10-2-60 వరకు
ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్డు.

తూర్పు గోదావరిజిల్లా వర్తక మహాజనసభ

రాజమండ్రిలో 4-2-60 తేదీ మధ్యాహ్నం 2-00 గం॥ లకు స్థలం. శ్రీ దేవతవారి భవనంలో

అమ్మకం పన్ను సవరణ బిల్లును ప్రతిఘటించుట గురించి, ఇదే మా ఆహ్వానంగా భావించి, వర్తక సోదరులందరూ వచ్చి సభలో పాల్గొని జయప్రదమొనర్చ ప్రార్థన. 4—2—60 తేదీని వర్తక సోదరులందరూ సంపూర్ణ హర్తాళ్ చేయగోరుచున్నాము.

దేవత రామమోహనరావు, బి. ఏ.
ప్రెసిడెంటు.
రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్.



కడప జిల్లాకు సోల్ డీలరు :
శ్రీకృష్ణం సుబ్బరాయ చెట్టి, స్టాన్ వాక్ ఏజంటు, పి. బి. నం. 44, కడప.



మిగులు భూములకు నష్టపరిహారం తగ్గింపు

మధ్యప్రదేశ్ వ్యవసాయ సంస్కరణల బిల్లుపై సెలెక్టు కమిటీ సూచనలు

భోపాల్, జనవరి 29 — మధ్యప్రదేశ్ వ్యవసాయపు కమతాల గరిష్ఠపరిమితి బిల్లుపై మధ్యప్రదేశ్ విధాన సభ సెలెక్టుకమిటీవారు సమర్పించిన నివేదికలో ఆ బిల్లుప్రకారం సేకరించగల మిగులుభూమికిచెల్లించే నష్టపరిహారపు మొత్తాన్ని తగ్గించాలని సూచించారు.

మధ్యప్రదేశ్ వ్యవసాయపు కమతాల గరిష్ఠపరిమితి బిల్లుపై సెలెక్టుకమిటీవారి నివేదికను నేడు శాసనసభకు సమర్పించారు.

ఒక్కొక్క యకరానికి రూపాయకు మించకుండా శిస్తుగల భూములకు యకరానికి యాభైరెట్లు భూమిశిస్తును నష్టపరిహారం మొత్తంగా నిర్ణయించాలని ఆకమిటీవారుసూచించారు.

ఎకరానికి ఆరు రూపాయలకుపైగా భూమిశిస్తుగల భూములకు 220 రూపాయలు లేక అదనంగా, యకరానికి ఆరు రూపాయలకుపైగా గల భూమిశిస్తు మొత్తానికి 20 రెట్ల సొమ్మును నష్టపరిహారంగా నిర్ణయించాలనికూడ వారు సిఫారసుచేశారు.

భూసతికి గరిష్ఠపరిమితిగా 32 స్టాండర్డు యకరాలను నిర్ణయించాలని సూచిస్తూ బిల్లులో పొందుపరచిన నిబంధనను మార్పుచేయరాదని ఈ కమిటీవారు సూచించారు.

మిగులుభూమి సేకరణకు నిర్ణయించిన గడువుకు సంబంధించిన నిబంధనను సడలించాలనికూడ వారు సిఫారసుచేశారు.

నిర్ణీతమైనరోజున మిగులుభూమిని సేకరించాలని బిల్లులో సూచించగా మిగులుభూమి పరిష్కారానికి భూస్వాములకు రెండు సంవత్సరాల వ్యవధి విచ్చాలని కమిటీవారు సిఫారసు చేశారు.

సమర్థంగా నిర్వహించే వ్యవసాయ క్షేత్రాలను బిల్లునుంచి పూర్తిగా మినహాయించరాదని, భూదాన యజ్ఞ సమితి యాజమాన్యంగల భూములను బిల్లునుంచి మినహాయించాలని వారు సూచించారు.

డాక్టర్ పట్టాభికి మధ్యప్రదేశ్ విధానసభ జోహార్లు

మధ్యప్రదేశ్ విధానసభ నేడు బడ్జెట్టు సమావేశం ప్రారంభమైనప్పుడు నూతన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి తొలిగవర్నర్‌గావుండి క్రిందటి వారంలో హైదరాబాద్‌లో మరణించిన డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారికి జోహారు లర్పించింది.

గవర్నర్ శ్రీ హెచ్. వి. పటాస్కర్ ప్రారంభోపన్యాసం చేసినతర్వాత నేడు సభను పుష్పతి పొందిన డాక్టర్ పట్టాభి సీతారామయ్యగార్ల [illegible] వారం [illegible] డాక్టర్ పట్టాభి [illegible] ప్రశంసిస్తూ స్పీకర్ ప్రసంగించారు. తర్వాత సభ్యులందరు నిల్చొని రెండు నిమిషాలసేపు మౌనం పాటించారు.

డాక్టర్ పట్టాభి స్మృతిని గురించిన ప్రస్తావనలో శ్రీ పటాస్కర్ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ, డాక్టర్ పట్టాభి రాష్ట్ర వ్యవహారాలకు నిరుపమానంగా సారథ్యం వహించడమేకాక జాతీయ స్వాతంత్ర్యోద్యమానికి ఆయన సర్వదా అగ్రగామిగా విలిచినారని ప్రశంసించారు.

గవర్నర్ తన పదకొండుపేజీల ప్రసంగంలో క్రిందటి సంవత్సరంలో రాష్ట్రవిజయాలను వివరించారు. ప్రభుత్వం తీసికొన్న వివిధచర్యల ఫలితంగా రాష్ట్రమంతటా ఆహారపరిస్థితి మెరుగుపడిందని ఆయన అన్నారు.

ఇప్పటి ప్రాథమిక సరపతి సంఘాలను నూతనమార్గాలలో పునర్నిర్మించడంద్వారా మూడువేల గ్రామసేవా, సరఫరా సహకార సంఘాలను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని తలపెట్టిందని ఆయన వెల్లడించారు.

రాష్ట్రంలో అపారంగా లభించగల ఖనిజ సంపత్తిని సద్వినియోగపరచడానికి ప్రభుత్వ రంగంలో ఖనిజపరిశ్రమ సంస్థను ఏర్పాటు చేసే ప్రతిపాదనగురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో విద్యాభివృద్ధిగురించి ప్రస్తావిస్తూ, ఉచిత ప్రాథమిక విద్యాసౌకర్యాలు అయిదువందలు, అంతకుపైగా జనాభాగల గ్రామాలన్నిటికీ విస్తరింపజేసినామని, అట్టి సౌకర్యాలను మూడువందలనుంచి అయిదువందలకుపైగా జనాభాగల గ్రామాలకు విస్తరింపజేయడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని ఆయన తెలిపారు.

పాకిస్తానీ దొంగవ్యాపారి వధ

సరిహద్దు దాటుతుండగా

పటాన్‌కోట, జనవరి 29:— పటాన్‌కోట తహసీలులోని ధింఢ్రగ్రామంవద్ద భారత సరిహద్దును దాటేందుకు ప్రయత్నిస్తుండగా, ఒక పాకిస్తాన్ దొంగవ్యాపారి చంపబడ్డాడు. పోలీసులు ఎదుర్కొన్నప్పుడు పాకిస్తానీ దొంగవ్యాపారులు తుపాకులు ప్రేల్చారు. పోలీసులుకూడా వారిపై తుపాకులు ప్రయోగించటంతో ఒకవ్యక్తి చనిపోయాడు. ఇద్దరు పారిపోయారు.